Tazkirul Qur'an

# ఖుర్‌ఆన్ ఉపదేశం

సులభ శైలిలో దివ్య ఖుర్‌ఆన్ ఉపదేశ కోణాన్ని, లోతైన అర్థాలను అవగాహన చేసుకునేందుకు ఉపయోగపడే వ్యాఖ్యానం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

# ఖుర్ఆన్ ఉపదేశం

ఉర్దూ అనువాదం

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

తెలుగు రూపం

**ముహమ్మద్ అజీజుర్రహ్మాన్**

**Goodword Books**

1, Nizamuddin West Market
New Delhi - 110 013
Tel. 9111-4182-7083, 4652-1511
e-mail : info@goodwordbooks.com
www. goodwordbooks.com
cpsglobal.org/quran

**Tazkirul Qur'an** (Urdu Version)
**Qur'an Upadesham** (Telugu)
Telugu Translation, Commentary
and Parallel Arabic Text

Urdu Translation and Commentary by
**Maulana Wahiduddin Khan**

Telugu Translation by
**Muhammad Azeez-ur-Rahman**

First Published 2024
This Translation of the Qur'an is copyright free

**Goodword Books**
A-21, Sector 4, NOIDA - 201301, Delhi NCR, India
Tel : +91 120-4314871, Mob: +91 8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com

**CPS International**
Centre for Peace and Spirituality International
1, Nizamuddin West Market, New Delhi - 110 013
Mob. +91- 9999944119
email : info@cpsglobal.org
www.cpsglobal.org

**Center for Peace and Spirituality USA**
2665 Byberry Road, Bensalem, PA 19020, USA
Cell : 617-960-7156
email : kkaleemuddin@gmail.com

**To order the Qur'an in Telugu**
Please contact the following numbers :
Mob. +91-85006 58176, 93940 03049,
95735 22690, 9885625892

Printed in India

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 00. | పీఠిక | ............... | IV |
| 01. | అల్ ఫాతిహా | ............... | 001 |
| 02. | అల్ బఖరహ్ | ............... | 004 |
| 03. | ఆలె ఇమ్రాన్ | ............... | 150 |
| 04. | అన్ నిసా | ............... | 232 |
| 05. | అల్ మాయిద | ............... | 320 |
| 06. | అల్ అన్ఆమ్ | ............... | 396 |
| 07. | అల్ ఆరాఫ్ | ............... | 482 |
| 08. | అల్ అన్ఫాల్ | ............... | 574 |
| 09. | అత్ తౌబా | ............... | 613 |
| 10. | యూనుస్ | ............... | 681 |
| 11. | హూద్ | ............... | 734 |
| 12. | యూసుఫ్ | ............... | 787 |
| 13. | అర్ రాద్ | ............... | 834 |
| 14. | ఇబ్రాహీమ్ | ............... | 859 |
| 15. | అల్ హిజ్ర్ | ............... | 885 |
| 16. | అన్ నహ్ల్ | ............... | 907 |
| 17. | అల్ ఇస్రా | ............... | 965 |
| 18. | అల్ కహ్ఫ్ | ............... | 1015 |
| 19. | మర్యమ్ | ............... | 1054 |
| 20. | తాహా | ............... | 1080 |
| 21. | అల్ అంబియా | ............... | 1116 |
| 22. | అల్ హజ్జ్ | ............... | 1150 |
| 23. | అల్ మూ'మినూన్ | ............... | 1182 |
| 24. | అన్ నూర్ | ............... | 1209 |
| 25. | అల్ ఫుర్ఖాన్ | ............... | 1241 |
| 26. | అష్ షుఅరా | ............... | 1263 |
| 27. | అన్ నమ్ల్ | ............... | 1296 |
| 28. | అల్ ఖసస్ | ............... | 1321 |
| 29. | అల్ అన్కబూత్ | ............... | 1349 |
| 30. | అర్ రూమ్ | ............... | 1371 |
| 31. | లుఖ్మాన్ | ............... | 1388 |
| 32. | అస్ సజ్దహ్ | ............... | 1399 |
| 33. | అల్ అహ్జాబ్ | ............... | 1407 |
| 34. | సబా | ............... | 1435 |
| 35. | ఫాతిర్ | ............... | 1455 |
| 36. | యాసీన్ | ............... | 1472 |
| 37. | అస్ సాఫ్ఫాత్ | ............... | 1487 |

| | | | |
|---|---|---|---|
| 38. | సాద్ | ................ | 1509 |
| 39. | అజ్ జుమర్ | ................ | 1527 |
| 40. | అల్ మూ'మిన్ | ................ | 1553 |
| 41. | ఫుస్సిలత్ | ................ | 1579 |
| 42. | అష్ షూరా | ................ | 1597 |
| 43. | అజ్ జుఖ్రుఫ్ | ................ | 1617 |
| 44. | అద్ దుఖాన్ | ................ | 1637 |
| 45. | అల్ జాసియహ్ | ................ | 1645 |
| 46. | అల్ అహ్ఖాఫ్ | ................ | 1657 |
| 47. | ముహమ్మద్ | ................ | 1671 |
| 48. | అల్ ఫత్హ్ | ................ | 1684 |
| 49. | అల్ హుజురాత్ | ................ | 1697 |
| 50. | ఖాఫ్ | ................ | 1705 |
| 51. | అజ్ జారియాత్ | ................ | 1713 |
| 52. | అత్ తూర్ | ................ | 1722 |
| 53. | అన్ నజ్మ్ | ................ | 1729 |
| 54. | అల్ ఖమర్ | ................ | 1736 |
| 55. | అర్ రహ్మాన్ | ................ | 1743 |
| 56. | అల్ వాఖిఅహ్ | ................ | 1751 |
| 57. | అల్ హదీద్ | ................ | 1759 |
| 58. | అల్ ముజాదలహ్ | ................ | 1769 |
| 59. | అల్ హష్ర్ | ................ | 1777 |
| 60. | అల్ ముమ్తహినహ్ | ................ | 1785 |
| 61. | అస్ సఫ్ | ................ | 1791 |
| 62. | అల్ జుముఅహ్ | ................ | 1795 |
| 63. | అల్ మునాఫిఖూన్ | ................ | 1798 |
| 64. | అత్ తగాబున్ | ................ | 1802 |
| 65. | అత్ తలాఖ్ | ................ | 1806 |
| 66. | అత్ తహ్రీమ్ | ................ | 1811 |
| 67. | అల్ ముల్క్ | ................ | 1816 |
| 68. | అల్ ఖలమ్ | ................ | 1822 |
| 69. | అల్ హాఖ్ఖహ్ | ................ | 1828 |
| 70. | అల్ మఆరిజ్ | ................ | 1832 |
| 71. | నూహ్ | ................ | 1836 |
| 72. | అల్ జిన్న్ | ................ | 1840 |
| 73. | అల్ ముజ్జమ్మిల్ | ................ | 1845 |
| 74. | అల్ ముద్దస్సిర్ | ................ | 1849 |
| 75. | అల్ ఖియామహ్ | ................ | 1853 |
| 76. | అద్ దహ్ర్ | ................ | 1857 |

| | | | |
|---|---|---|---|
| 77. | అల్ ముర్సలాత్ | ................ | 1861 |
| 78. | అన్ నబా | ................ | 1865 |
| 79. | అన్ నాజిఆత్ | ................ | 1868 |
| 80. | అబస | ................ | 1871 |
| 81. | అత్ తక్వీర్ | ................ | 1874 |
| 82. | అల్ ఇన్ఫితార్ | ................ | 1876 |
| 83. | అత్ తత్ఫీఫ్ | ................ | 1878 |
| 84. | అల్ ఇన్షిఖాఖ్ | ................ | 1881 |
| 85. | అల్ బురూజ్ | ................ | 1883 |
| 86. | అత్ తారిఖ్ | ................ | 1885 |
| 87. | అల్ ఆలా | ................ | 1886 |
| 88. | అల్ ఘాషియహ్ | ................ | 1887 |
| 89. | అల్ ఫజ్ర్ | ................ | 1889 |
| 90. | అల్ బలద్ | ................ | 1892 |
| 91. | అష్ షమ్స్ | ................ | 1893 |
| 92. | అల్ లైల్ | ................ | 1895 |
| 93. | అజ్ జుహా | ................ | 1896 |
| 94. | ఇన్ షరాహ్ | ................ | 1897 |
| 95. | అత్ తీన్ | ................ | 1898 |
| 96. | అల్ అలఖ్ | ................ | 1899 |
| 97. | అల్ ఖద్ర్ | ................ | 1901 |
| 98. | అల్ బయ్యినహ్ | ................ | 1902 |
| 99. | అజ్ జిల్జాల్ | ................ | 1903 |
| 100. | అల్ ఆదియాత్ | ................ | 1904 |
| 101. | అల్ ఖారిఅహ్ | ................ | 1906 |
| 102. | అత్ తకాసుర్ | ................ | 1907 |
| 103. | అల్ అస్ర్ | ................ | 1908 |
| 104. | అల్ హుమజహ్ | ................ | 1909 |
| 105. | అల్ ఫీల్ | ................ | 1910 |
| 106. | ఖురైష్ | ................ | 1911 |
| 107. | అల్ మావూన్ | ................ | 1911 |
| 108. | అల్ కౌసర్ | ................ | 1912 |
| 109. | అల్ కాఫిరూన్ | ................ | 1913 |
| 110. | అన్ నస్ర్ | ................ | 1914 |
| 111. | అల్ లహబ్ | ................ | 1914 |
| 112. | అల్ ఇఖ్లాస్ | ................ | 1915 |
| 113. | అల్ ఫలఖ్ | ................ | 1916 |
| 114. | అన్ నాస్ | ................ | 1917 |

بسم الله الرحمن الرحيم

అపార కరుణామయుడు పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

# పీఠిక

ఖుర్ఆన్ అత్యున్నత శ్రేణికి చెందిన గ్రంథం అయినప్పటికీ, ఇందులో – సహజ పరిమితుల్లో – శాస్త్రీయమైన, హేతుబద్ధమైన వినాయింపులు ఉన్నప్పటికీ, ఖుర్ఆన్‌లో ఏదేని విషయాన్ని నిరూపించడానికి ప్రఖ్యాత శాస్త్రీయ, కళాత్మక పంథా అవలంబించబడలేదు. కళాత్మక విలువలను, శాస్త్రీయ తప్సీళ్లను వదలి అసలు విషయాన్ని సందేశాత్మక శైలిలో – ప్రభావవంతంగా విడమరచి చెప్పటం ఖుర్ఆన్ విధానం. ఎందుకంటే శాస్త్రీయ అధ్యయనాన్ని సమర్పించటం ఖుర్ఆన్ లక్ష్యం కాదు. ఉపదేశించటం, హితబోధ చేయటం దీని అసలు ఉద్దేశం. హితబోధ, ఉపదేశం కొరకు ఎల్లప్పుడూ సాదాసీదా శైలియే ఉపయుక్త మవుతుంది. కళాత్మక శైలి ఉపయుక్తం కాజాలదు.

అయితే ఒక వ్యక్తి ఖుర్ఆన్‌ను అధ్యయనం చేస్తూ ఉన్నప్పుడు, అది వివరించే విషయాల వైజ్ఞానిక తప్సీళ్ళను, దాని కళాత్మక కోణాలను కూడా వీక్షించాలనుకుంటాడు. ఖుర్ఆన్ విద్యార్థిగా అది అతని అవసరం కూడా. ఇట్టి పరిస్థితిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం (తఫ్సీర్) కొరకు అవలంబించవలసిన విధానం ఏది? అన్నది ప్రశ్న. ఖుర్ఆన్ వ్యాఖ్యానం చేస్తున్నప్పుడు, దాని సాదాసీదా సందేశ ప్రధానమైన శైలిని అనుసరించినట్లయితే 'తఫ్సీర్'లో హితబోధ, ఉపదేశం స్పిరిట్ మిగిలి ఉంటుంది. ఖుర్ఆన్ ముఖ్య ఉద్దేశం కూడా ఇదే. అయితే ఇలాంటి పరిస్థితిలో కేవలం శాస్త్రీయ కోణం వాంఛించే వాటిని నెరవేర్చటం సాధ్యం కాదు. మరో వైపు శాస్త్రీయ, కళాత్మక కోణాలను దృష్టిలో ఉంచుకుని సవివరంగా తఫ్సీర్ వ్రాస్తే, కొన్ని ప్రత్యేక శిబిరాలలో దానికి ఆదరణ లభించగలదేమోగాని సామాన్య ప్రజలకు అది మింగుడు పడదు. అది వారికి దస్తావేజుగా మాత్రమే ఉండిపోతుంది. పైగా దీనివల్ల ఖుర్ఆన్ అసలు సిసలు లక్ష్యమైన 'ఉపదేశాన్ని' పణంగా పెట్టినట్లవుతుంది.

ఈ సమస్యకు సులభ పరిష్కారం ఏమిటంటే తఫ్సీర్, సామాన్య సమాచారం – ఈ రెండింటినీ ఒండొక దాని నుండి వేరుపరచాలి. ఖుర్ఆన్‌తో పాటు ప్రచురించబడే తఫ్సీర్ (వ్యాఖ్యానం) హితబోధ శైలిలో ఉండాలి. ఆ తరువాత మిగిలిన విషయాలను (సమాచారాన్ని) ఖుర్ఆన్ నిఘంటువు లేదా ఖుర్ఆన్ ఎన్‌సైక్లోపీడియా రూపంలో ప్రత్యేక పుస్తకంగా ప్రచురించాలి. ఈ

రెండవ తరహా పుస్తకంలో చారిత్రక, వైజ్ఞానిక, కళాత్మక విషయాలన్నీ కూలం కషంగా చర్చించవచ్చు. ఉదాహరణకు : దైవప్రవక్త మహనీయ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్)కు సంబంధించిన ఆయత్‌ల క్రింద వ్రాయబడే వ్యాఖ్యానంలో, ఆ మహనీయుని జీవితంలోని గుణపాఠం గరిపే కోణాలను స్పష్టపరచాలి. అవి గాకుండా ఆయనకు సంబంధించిన చారిత్రక, పురావస్తు విషయాలను ఖుర్‌ఆన్ నిఘంటువులో సేకరించాలి. వాటిని పాఠకుడు 'ఇబ్రాహీమ్' అనే పదం క్రింద చూసుకోగలడు. ఈ విధంగా వ్యాకరణ పరమైన, ఫికహ్ పరమైన పారిభాషిక పదాలకు సంబంధించిన వివరాలన్నింటినీ ఖుర్‌ఆన్ ఎన్‌సైక్లో పీడియాలో పొందుపరచవచ్చు, ఖుర్‌ఆన్ తఫ్సీర్‌లో వాటి ఆవశ్యకత అంతగా ఉండదు.

ఈ పంథాలో చేయబడిన ఖుర్‌ఆన్ సేవయే **'తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్'** (ఖుర్‌ఆన్ ఉపదేశం).

తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ (ఖుర్‌ఆన్ ఉపదేశం)ను మేము, ఖుర్‌ఆన్ వాంఛించే ముఖ్య విషయాలను జ్ఞాపకం చేయటం వరకే పరిమితం చేశాము. ఇక ఇతరత్రా వైజ్ఞానిక, కళాత్మక విషయాలంటారా, దైవచిత్తమయితే వాటిని వేరుగా మరొక పుస్తక రూపంలో ప్రచురించగలము.

ఖుర్‌ఆన్ అవలంబించిన శైలినే ఇక్కడ అనుసరించటం జరిగింది. ఖుర్‌ఆన్‌లో భౌగోళిక, ఖగోళ రెఫరెన్సులు ఉన్నాయి. కాని వాటి వివరాలను దేవుడు తరువాతి కాలాల శాస్త్రవేత్తల కొరకు వదిలేశాడు. వారు ఆ విషయాల లోతుల్లోకిపోయి, వాటిని క్రోడీకరించగలందులకు అలా చేయటం జరిగింది. ఖుర్‌ఆన్‌లో ప్రాచీన కాలపు వ్యక్తుల ప్రస్తావన ఉంది. అయితే దేవుడు ఆయా వ్యక్తుల గురించి పరిశోధనలు జరిపేందుకు భవిష్యత్కాలంలో రానున్న పురావస్తు ప్రవీణుల (Archaeologists) కొరకు ఆ అంశాన్ని మిగిల్చి ఉంచాడు. దేవుడు తలచుకుంటే ఈ సంఘటలన్నింటినీ ఖుర్‌ఆన్‌లో తీసుకునే వాడే. కాని అలా చేసినట్లయితే గుణపాఠం నేర్పే ఖుర్‌ఆన్ లక్ష్యం నెరవేరేది కాదు. అందుకే దేవుడు అన్నీ ఎరిగినవాడై ఉండి కూడా ఉపదేశానికి సంబంధించిన విషయాలకే ప్రాధాన్యత ఇచ్చి, మిగతా విషయాలను ఇతరులకు వదలి వేశాడు.

ఖుర్‌ఆన్‌లో ఒక వైపున సమాచారంతో కూడుకున్న ఎన్నో విషయాలు వదలిపెట్టబడ్డాయి. మరో వైపున హితబోధతో కూడుకున్న మౌలిక విషయాలు

పదేపదే పునరావృతం చేయబడ్డాయి. చివరకు, చెప్పిన విషయమే మాటిమాటికీ చెప్పబడిందని వాదించే చాలా మందికి అవకాశం లభించింది. ఇలా ఎందుకు చేయబడిందంటే, పాఠకులు దానిని కేవలం సమాచారం అందించే గ్రంథంగా భావించి చదవకూడదు. ఖుర్ఆన్ దైవిక విషయాలను, పరలోక విషయాలను ప్రజల ఆత్మకు ఒక టానిక్గా చేయగోరుతుంది. మనిషి ఏదేని ఒక విషయాన్ని కేవలం తెలుసుకునే ఉద్దేశంతో చదివితే పునరావృత విషయాలవల్ల అతనిలో విసుగు పుడుతుంది. కాని ఏ వస్తువు అయినా మానవ జీవితంలో, అతని ఆత్మకు ఆహారం (టానిక్)గా ప్రవేశించినప్పుడు, దాని ప్రతి పునరావృతం మనిషికి కొత్త రుచిని ఇస్తుంది. దానిని అతను తనివితీరా ఆస్వాదిస్తాడు. ఆస్వాదన ఉన్నచోట పునరావృత విషయం వల్ల విసుగుపుట్టదు. ఖుర్ఆన్ ఈ పంథాను అనుసరించటానికి ప్రధాన కారణం ఏమిటంటే, కేవలం సమాచారం కోసం, ప్రాకులాడుతూ పునరావృత విషయాల పట్ల అనాసక్తత చూపేవారు వేరైపోవాలి, ఖుర్ఆన్ వాస్తవాల మధురిమను ఆస్వాదించి, హృదయాల నెమ్మదిని పొందేవారు ప్రత్యేకంగా ఎంపిక చేసుకోబడాలి.

## సందేశ ప్రధానమైన గ్రంథం ఖుర్ఆన్

ఖుర్ఆన్ సాధారణమైన వైజ్ఞానిక రచన కాదు. అదొక సందేశ ప్రధానమయిన గ్రంథం. అల్లాహ్ తన దాసుల్లో ఒకరిని క్రీ.శ. 7వ శతాబ్ది ప్రథమార్ధంలో ఓ ప్రత్యేక జాతిలో తన ప్రత్యేక ప్రతినిధిగా చేసి నిలబెట్టాడు. ఆయనకు తన సందేశం అందజేసి, సందేశహరునిగా నియుక్తం చేశాడు. ఆ సందేశహరుడు తన పరిసరాలలో ఈ కార్యాన్ని ఆరంభించారు. ఆనాటి నుండీ ఖుర్ఆన్లోని కొద్ది కొద్దిభాగం అవసరాల కనుగుణంగా ఆయనపై అవత రించింది. చివరకు 23 సంవత్సరాల కాలంలో ఒక ప్రవక్తగా ఆయన సందేశ కార్యం పూర్తయింది. దాంతోపాటే ఖుర్ఆన్ అవతరణ కూడా పూర్తయింది.

ఖుర్ఆన్ దేవుని శాశ్వత మార్గదర్శక గ్రంథం అయినప్పటికీ దాంతోపాటే దాని అవతరణాక్రమం దానిని ఒక చారిత్రక గ్రంథంగా కూడా రూపుదిద్దింది. ఖుర్ఆన్ ఎటువంటి గ్రంథమంటే, అల్లాహ్ అందులో తన శాశ్వత మార్గ దర్శకత్వాన్ని చరిత్ర మూసలో పోసి సమర్పించాడు. ఇలాంటి పరిస్థితిలో భావి కాలంలో ఖుర్ఆన్కు, వ్యాఖ్యానం చెప్పటం అంటే మనిషి సరికొత్త సమస్యకు, సవాళ్ళకు లోను కావటమే. ఖుర్ఆన్ అవతరించిన తొలి కాలంలో దాని ఆదేశాల వెలుగులో వ్యాఖ్యానం చెబితే అది ప్రాచీన కాలపు ఒక చారిత్రక

గ్రంథం అనిపిస్తుంది. దీనికి భిన్నంగా, దీని శాశ్వత ప్రాముఖ్యత ఆధారంగా ఖుర్‌ఆన్ వ్యాఖ్యానం చెబితే, దాని చారిత్రక కోణం మరుగున పడినట్లుగా కనిపిస్తుంది. ఈ సమస్య దృష్ట్యా తరువాతి కాలంలో ఖుర్‌ఆన్‌కు వ్యాఖ్యానం చెప్పటం వ్యాఖ్యాతకు సవాలుగా పరిణమిస్తుంది. అంటే వ్యాఖ్యాత రెండు కోణాలకు కూడా విఘాతం కలగకుండా జాగ్రత్త వహించవలసి వస్తుంది.

మీ ముందున్న తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ (ఖుర్‌ఆన్ ఉపదేశం)లో ఈ రెండు కోణాలను కూడా దృష్టియందుంచుకోవటం జరిగింది. ఇందులో చారిత్రక నేపథ్యం కూడా క్లుప్తంగా వివరించటం జరిగింది. అయితే ఖుర్‌ఆన్ కేవలం ఒక చరిత్ర గ్రంథం అని స్ఫురించేలా కాకుండా జాగ్రత్తపడటం జరిగింది. అలాగే ఖుర్‌ఆన్ ప్రబోధనలను నేటి పరిస్థితులకనుగుణంగా విడమరచి చెప్పే ప్రయత్నం చేశాము. అదే సమయంలో ఖుర్‌ఆన్ తన చారిత్రక ప్రాతిపదిక నుండి పూర్తిగా వేరైపోకుండా జాగ్రత్త వహించాము.

## ఖుర్‌ఆన్ అవతరణా ఉద్దేశం

ఖుర్‌ఆన్ ఎందుకు అవతరింపజేయబడింది? ఒక్క మాటలో దీనికి సమాధానం చెప్పాలంటే, మనిషి గురించి దైవప్రణాళికను విడమరచి చెప్ప డానికి ఇది అవతరింపజేయబడింది. దేవుడు మనిషిని శాశ్వత సృష్టిగా సృష్టించాడు. ప్రస్తుత పరిమిత ప్రపంచంలో అతను యాభయ్యేళ్ళో నూరేళ్ళో గడిపి పరలోక ప్రపంచంలో ప్రవేశింపజేయబడతాడు.అక్కడ అతను శాశ్వతంగా ఉండాల్సి ఉంది. ప్రస్తుత ప్రపంచం ఒక పరీక్షాలయం. పరలోక ప్రపంచం దాని ఫలితాన్ని అనుభవించే స్థలం. నేటి ప్రాపంచిక జీవితంలో మనిషి చేసుకున్న ఆచరణను బట్టే అతను తదుపరి జీవితంలో సత్ఫలితమో దుష్ఫలితమో పొందుతాడు. ఒకరు తన సత్ప్రవర్తన ఫలితంగా శాశ్వతంగా స్వర్గంలో ప్రవేశించగా, మరొకరు తన దుష్ప్రవర్తన కారణంగా శాశ్వతంగా నరకాగ్నికి ఆహుతి అవుతాడు. సంక్లిష్టమైన, సున్నితమైన ఈ విషయాన్ని మనిషికి సావధానపరచడానికే ఖుర్‌ఆన్ అవతరింపజేయబడింది. రాబోయే ప్రపంచంలో మనిషి దుష్పరిణామం నుండి కాపాడుకోవటానికి ప్రస్తుత ప్రపంచంలో ఏం చేయాలో చెప్పడానికే ఖుర్‌ఆన్ అవతరించింది.

దేవుడు మానవుణ్ణి బుద్ధీ వివేకాల దృష్ట్యా, అతని నుండి తాను ఆశించే ప్రకృతి కనుగుణంగానే పుట్టించాడు. అంతేకాదు, అతను నివసించే పరిసర ప్రదేశాన్ని తగురీతిలో సానుకూలంగా నిర్మించాడు. అయితే ఇదంతా మౌన

భాషలో ఉంది. మానవ నైజం భావాలు భావనల రూపంలో తన పని చేస్తుంది. కాగా, ప్రకృతి దృశ్యాలు ఉపమానాల రూపంలో ప్రస్ఫుటం అవుతాయి. ప్రకృతిలో, నిఖిల జగతిలో మౌన భాషలో ఉన్న దానిని మాట్లాడే భాషలో ప్రకటించడానికే ఖుర్ఆన్ వచ్చింది. దానిని అర్థం చేసుకోవటంలో ఇబ్బంది కలగరాదన్నది అసలు ఉద్దేశం. ప్రకృతి, జగతి మనిషికి అవ్యక్తంగా మార్గదర్శకత్వం వహిస్తూ ఉండగా, ఖుర్ఆన్ తన అభివ్యక్తి ద్వారా మార్గదర్శనం చేస్తుంది.

అదీగాక ఖుర్ఆన్ అంతిమ దైవప్రవక్తపై అవతరించింది. ఆ ప్రవక్త ప్రాబల్యం, ఆధిక్యత వహించిన ప్రవక్త. వెనుకటి ప్రవక్తలు కేవలం సందేశ దాతలుగా మాత్రమే పంపబడ్డారు. దేవుని అభీష్టాన్ని సంబోధితులైన తమ జాతి వారికి తెలియపరచడంతో వారి పని పూర్తయ్యేది. వారంతా తమ జాతి ప్రజలు మాట్లాడే భాషలో సందేశం అందజేశారు. కాని మానవుడు తనకు ఉన్న స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ వారి మాట వినలేదు. తత్కారణంగా గత కాలాలలో దైవేచ్ఛ మానవ జీవితంలో క్రియాత్మక రూపం దాల్చలేకపోయింది. అయితే తన అంతిమ ప్రవక్తకు దేవుడు ప్రాబల్యం వొసగాడు. అంటే ఆయన సందేశకార్యం కేవలం ప్రజలకు చేరవేయడంతోనే పరిమితం కాకుండా, అదొక క్రియాత్మక సంఘటనగా రూపొందేలా దేవుడు నిర్ణయించాడు. అంటే మానవ జీవితంలో దేవుడు కోరుకున్న జీవన విధానం సంస్థాపితం అయ్యేలా దేవుడు తన ప్రవక్తకు తోడ్పడ్డాడు.

పూర్వకాలంలో వచ్చిన దైవప్రవక్తలంతా అంతిమ దైవప్రవక్త (సఅసం) అందజేసిన సందేశాన్నే అందజేశారు. కాని పూర్వకాలంలోని ప్రవక్తలతో సాధారణంగా ప్రజలు సహకరించలేదు. వారి సందేశాన్ని అంగీకరించలేదు. ఎందుకంటే వారు ఆ సందేశాన్ని తమ ప్రాపంచిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా భావించారు. తాము గనక దేవుడు పంపిన సత్యధర్మాన్ని నమ్మి నడుచుకుంటే తాము కల్పించుకున్న ప్రాపంచిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని అనుమానించారు. ఖుర్ఆన్ చరిత్ర ఈ అనుమానాన్ని క్రియాత్మకంగా పటాపంచలు చేసింది. ఖుర్ఆన్ ఆధారంగా నడిపింపబడిన ఉద్యమాన్ని దేవుడు తన ప్రత్యేక తోడ్పాటుతో – సందేశ కార్యం నుండి మొదలెట్టి చరిత్రలో దానిని ఒక సంఘటన దశకు చేర్చాడు. దాని సత్ఫలితాలను ప్రసాదించాడు. ఈ విధంగా దైవధర్మపు ఒక శాశ్వత చరిత్ర ఉనికిలోనికి వచ్చింది. దేవుని

సత్యధర్మాన్ని అవలంబించటం వల్ల ఏ విధంగా గగన భువనాల శుభాలు ప్రాప్తిస్తాయో ఇప్పుడు ప్రజలు ప్రళయం వరకూ చరిత్ర భాషలో చూడ గలుగుతారు.

మరి దీంతోపాటే ఖుర్‌ఆన్‌ను శాశ్వతంగా భద్రపరిచే ఏర్పాటు కూడా చేయబడింది. ఒక పెద్ద భూభాగంలో ఇస్లామ్ అనుయాయుల రాజ్యాధికారం స్థాపించబడింది. అక్కడి వారి అధికారం, సంస్కృతీ నాగరికతలు ఖుర్‌ఆన్ పరిరక్షణకు హామీగా నిలిచాయి. అందులో ఎవరూ ఎలాంటి మార్పులు చేర్పుల దుస్సాహసానికి ఒడిగట్టకుండా కట్టుదిట్టమైన వ్యవస్థ ఏర్పడింది. ఇదొక చారిత్రక సత్యం. ముస్లింల ఈ ప్రాబల్యం దాదాపు వెయ్యిన్నర ఏండ్లుగా ఖుర్‌ఆన్‌కు కాపలాగా ఉంది.

## దేవుని తరపున వడ్డించబడిన విస్తరి

ఖుర్‌ఆన్‌ను కొంతమంది మహిమల గ్రంథంగా భావిస్తున్నారు. మరి కొంతమంది నియమనిబంధనల గ్రంథంగా తలపోస్తున్నారు. ఇంకా కొందరు రాజకీయాల గ్రంథంగా ఊహించుకుంటున్నారు. ఈ మూడు విషయాలలోనూ పాక్షిక సత్యం ఉన్నమాట నిజమే. అయితే ఈ మూడు వర్గాల వారిలో ఏ ఒక్కరు కూడా ఖుర్‌ఆన్‌కు సరైన తాత్పర్యం చెప్పలేదు.

ఖుర్‌ఆన్‌ను మహిమల గ్రంథంగా భావించటంలోని అర్థం ఏమిటంటే, దీని ఆయత్‌లలో, సూరాలలో మహిమలు, శుభాలు దాగి ఉన్నాయి. ఖుర్‌ఆన్‌లోని వచనాలు కేవలం చదివితే చాలు, ఆ శుభాలు ప్రాప్తమైపోతాయి. ఒకవేళ ఈ విషయాన్ని అంగీకరించినట్లయితే ఖుర్‌ఆన్ వాక్యాలపై యోచన కొరకు మనిషికి ప్రేరేపించబడినదంతా అర్థరహితమైపోతుంది. ఖుర్‌ఆన్‌లోని ఎన్నో ఆయత్‌లలో లోతుగా ఆలోచించేందుకు ప్రయత్నించాలని పాఠకుణ్ణి కోరటం జరిగింది. అతడు ఖుర్‌ఆన్‌పై చింతన చేయాలి. ఖుర్‌ఆన్ దృష్టికోణంతో తనను తాను చూసుకోవటంతోపాటు జగతిని కూడా చూడాలి. ఈ ప్రబోధనల వెలుగులో పరికించినట్లయితే, ఖుర్‌ఆన్ లక్ష్యం ఏమిటో తెలిసివస్తుంది. అంటే మనిషిలోని ఆలోచించే శక్తులు సదా మేల్కొని ఉండాలి. ఖుర్‌ఆన్ ద్వారా అతను తన మేధకు పదును పెట్టుకోవాలి. గుణపాఠం నేర్చుకునే ఉద్దేశంతో ప్రపంచంలో జీవితం గడపాలి. ఇలాంటి పరిస్థితిలో ఖుర్‌ఆన్‌ను కేవలం శుభాల గ్రంథమని అనటం ఖుర్‌ఆన్‌ను తక్కువగా అంచనా వేయటమే (Underestimation). ఎందుకంటే ఈ విధంగా తలపోయటమంటే ఖుర్‌ఆన్

హృదయ కవాటాలను తెరిచే గ్రంథం కాదన్నమాట! అది కేవలం శుభం వొసగే గ్రంథం అన్నమాట! దానిని ముకుళించుకుపోయిన మేధతో చదివి, మూసివేయబడిన గలేవులో భద్రపరచాలన్నమాట!

అలాగే ఖుర్ఆన్‌ను నియమనిబంధనల గ్రంథం అని అనటం కూడా అన్యాయమే. "నియమ నిబంధనలు" అనే పదం ద్వారా తేటతెల్లమయ్యేదేమంటే, ఖుర్ఆన్ కేవలం కొన్ని లాంఛనపాయమైన ఆచరణల గ్రంథం. దానిని నియమబద్ధంగా పఠిస్తే చాలు, లక్ష్యం సిద్ధిస్తుంది. వాస్తవానికి ఖుర్ఆన్‌లో ఈ రకమయిన ఆదాబుల, మర్యాదల ప్రస్తావనే లేదు. ఖుర్ఆన్ మనిషిని విశ్వాసం (ఈమాన్) వైపునకు పిలుపు ఇస్తోంది. అయితే హృదయాలలోకి ప్రవేశించని విశ్వాసాన్ని (అల్ హుజురాత్ :14) అది విశ్వాసంగా అంగీకరించదు. కేవలం శాస్త్రోక్తంగా నియమబద్ధంగా విశ్వాస వచనాన్ని పఠిస్తే సరిపోదు. ఖుర్ఆన్ దృష్టిలో హృదయాంతరాళాల్లోకి చొచ్చుకుపోయి, మానవుని గుండె చప్పుడులో అంతర్లీనమైపోయిన విశ్వాసమే సిసలయిన విశ్వాసం. ఖుర్ఆన్ నమాజ్‌ను సాఫల్య సాధనంగా పేర్కొంటుంది. అయితే ఖుర్ఆన్ వాంఛించే నమాజ్‌లో అశక్తత, అణకువ, భక్తీ పారవశ్యం తొణికిసలాడాలి; అంతేగాని ఏమరుపాటుకు గురైన నమాజ్ కాదు. ప్రజలు అల్లాహ్ నామాన్ని స్మరిస్తూ ఉండాలని ఖుర్ఆన్ కోరుతుంది. అయితే నోటితో కొన్ని ప్రత్యేక పదాలు పలుకుతూ ఉంటే సరిపోదు, అల్లాహ్ నామస్మరణ సందర్భంగా అతనిలో దైవభక్తి, దైవభీతి, దైవప్రేమ పొంగిపొర్లాలి. ఖుర్ఆన్ దృష్టిలో 'ఖుర్బానీ' (త్యాగం) చాలా గొప్ప ఆచరణ. అయితే అది రక్తమాంసాల ఖుర్బానీ లాంటిది కాదు. అది మనిషిలో దైవభీతి (తఖ్వా)ని పెంపొందించేదై ఉండాలి. ఈ విధంగా అసంఖ్యాకమయిన ఆదేశాల ద్వారా అవగతమయ్యేదేమంటే, ఖుర్ఆన్ ప్రాచుర్యంలో ఉన్న నియమ నిబంధనల గ్రంథం కాదు, పైగా అది యథార్థానికి ప్రతిబింబంగా ఉన్న గ్రంథం. అది మనిషిలో సచేతనమైన ఆచరణను చూడదలుస్తుంది, లాంఛనప్రాయమైన ఆచరణను కాదు.

ఖుర్ఆన్‌లో నిస్సందేహంగా కొన్ని రాజకీయపరమైన ఆదేశాలు ఉన్నాయి. కాని ఖుర్ఆన్‌ను రాజనీతి గ్రంథంగా భావించటం సరైనది కాదు. ఇలా భావించటమంటే, కొన్ని పాక్షిక పోలికల ఆధారంగా మనిషిని ఆర్థిక పశువుగా భావించటం వంటిదే. ఈ దృష్టికోణం కలవారు వీక్షించేదేమిటంటే, అంతిమ దైవప్రవక్త (సఅసం) ద్వారా మొదలైన ధర్మప్రచార కార్యం రాజకీయం, ప్రభుత్వాధికారం వరకూ చేరుకుంది. దీని ఆధారంగా వారేమంటారంటే,

దైవప్రవక్తలు కొన్ని ప్రత్యేక ఆజ్ఞల ఆధారంగా దేవుని ప్రభుత్వాన్ని స్థాపించటానికి వస్తారు. కాని ఖుర్ఆన్ ద్వారా నిరూపితమయ్యేదేమంటే, దేవుని వద్ద నుండి పంపబడిన ప్రవక్తలందరి కార్యం (మిషన్) వేర్వేరుగా లేదు. పైగా వారందరి సందేశ కార్యం ఒక్కటే. చివరకు ఖుర్ఆన్‌లో వెనుకటి ప్రవక్తలను ప్రస్తావిస్తూ అంతిమ దైవప్రవక్త (స)తో ఇలా అనబడింది : "వారి మార్గాన్నే నీవు కూడా అనుసరించు." (6:90). ఇట్టి పరిస్థితిలో ఒక ప్రశ్న జనిస్తుంది : దేవుని ప్రభుత్వాన్ని స్థాపించటమే దైవప్రవక్తల ప్రధాన కార్యమై ఉంటే అంతిమ దైవప్రవక్తే గాకుండా ఇతర దైవప్రవక్తలు కూడా – ఆయన (స) మాదిరిగా – ప్రభుత్వాన్ని ఎందుకు స్థాపించలేదు?

ఈ దృష్టికోణం కలవారు దీనికి ఇలా సమాధానమిస్తారు – "ఆచరణకు సంబంధించినంతవరకు దైవప్రవక్తలంతా దేవుని ప్రభుత్వాన్ని స్థాపించటానికి కృషి చేశారు. కాకపోతే కొందరి ఆచరణ ప్రయత్నాల దశ వరకు మాత్రమే చేరుకుంది. మరి కొందరి ఆచరణ చివరి ఘట్టం వరకూ చేరుకుంది." – కాని ఈ సమాధానం అనేక కారణాల దృష్ట్యా సరైనది కాదు. ఉదాహరణకు : – దైవప్రవక్త మహనీయ మూసా (అలైహిస్సలామ్) నే తీసుకోండి – ఈజిప్టు అధికార పీఠం నుండి ఫిరౌన్‌ను బర్తరఫ్ చేసి దైవశాసనాల కనుగుణంగా అక్కడ ప్రభుత్వాన్ని స్థాపించటమే ఆయన ప్రధాన కర్తవ్యమై ఉంటే ఫిరౌన్‌ను, అతని సైనిక దళాన్ని దేవుడు సముద్రంలో ముంచివేసిన పిదప మూసా (అ) ఈజిప్టులో రాజ్యాధికారాన్ని ఎందుకు స్థాపించలేదు? ఆయన ఈజిప్టు రాజ్యాన్ని వదలి సినాయ్ ఎడారి ప్రాంతానికి ఎందుకు వెళ్ళిపోయారు? ఈజిప్టులో దేవుని ప్రభుత్వాన్ని స్థాపించటమే మహనీయ మూసా(అ) ప్రధాన కర్తవ్యం అయివుంటే, అక్కడ ప్రభుత్వస్థాపన ఆయనకు ఎంతో సులభ కార్యం. ఎందుకంటే ఆయనకు ప్రత్యర్థిగా కర్కశుడైన ఫిరౌన్ జీవించిలేడు. అలాంటి పరిస్థితిలో ఆయన ఈజిప్టును విడిచిపోవటంలోని ఔచిత్యం ఏమిటి?

యథార్థమేమిటంటే, ఖుర్ఆన్ దైవానుగ్రహాల శాశ్వత నిధి, ఖుర్ఆన్ దైవాన్ని పరిచయం చేసే సాధనం. అది దాసుణ్ణి దైవంతో కలుపుతుంది. కాని ఈ రకమయిన కాల్పనిక భావాల వల్ల జనుల దృష్టిలో ఖుర్ఆన్ స్థాయి తగ్గింది. అది ఆత్మకు ఆహారం అందించని గ్రంథం అయిపోయింది. లేదా ఒక కవి పుంగవుని కవితా సంపుటిలా అయిపోయింది. దాని ద్వారా ప్రతి వ్యక్తీ తన ప్రత్యేక మస్తిష్కాన్ని అనుసరించి తనకు కావలసింది పొందసాగాడు.

# ఖుర్‌ఆన్ అవగాహనకు షరతులు

ఖుర్‌ఆన్ ఓ సైద్ధాంతిక గ్రంథం. సైద్ధాంతిక గ్రంథం నుండి నిత్యం ఒకటికన్నా ఎక్కువ భావాన్వయాలకు అవకాశం ఉంటుంది. అందుకే ఖుర్‌ఆన్‌ను సరిగ్గా అవగాహన చేసుకోవటానికి పాఠకుని మదిలో ముందుగా ఏర్పరచుకున్న భావాలు, అభిప్రాయాలు ఉండకూడదు. మరో మాటలో చెప్పాలంటే అతని మస్తిష్కం ఖాళీగా ఉండాలి. ఒకవేళ పాఠకుని మదిలో ముందుగా ఏర్పరచుకున్న భావాలుంటే, అతను ఖుర్‌ఆన్ పఠిస్తున్నప్పుడు తన భావాలనే పఠిస్తాడు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవటానికి ఖుర్‌ఆన్‌లోని క్రింది ఆయత్‌ను ఉపమానంగా తీసుకోండి.

وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن دُونِ اللَّهِ أَندَادًا يُحِبُّونَهُمْ كَحُبِّ اللَّهِ ۖ وَالَّذِينَ آمَنُوا أَشَدُّ حُبًّا لِّلَّهِ ۗ (البقرة:165)

"కొందరు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా చేసుకుంటారు. వారు అల్లాహ్ పట్ల కలిగి ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తారు. కాని విశ్వాసులు అన్నిటికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు." (2:165)

రాజకీయాల్లో ఆసక్తి కల వ్యక్తి, రాజకీయరంగంలోని పరిణామాలనే సిసలైన కార్యంగా తలపోసే వ్యక్తి ఈ ఆయత్‌ని చదివినప్పుడు, అందులోని 'అందాదన్' (ప్రత్యర్థులు) అన్న పదంపై అతని దృష్టి నిలిచిపోతుంది. అతడు ఖుర్‌ఆన్ నుండి 'ప్రత్యర్థులు' అన్న పదాన్ని తీసేసుకుని, మిగిలిన భావార్థాన్ని తన మస్తిష్కంతో జోడించి, దీని అర్థం రాజకీయ ప్రత్యర్థిని నిలబెట్టడం అని భాష్యం చెబుతాడు. దైవానికి రాజకీయ ప్రత్యర్థిని నిలబెట్టడం మనిషికి ధర్మసమ్మతం కాదని వాదిస్తాడు. ఈ వివరణ ప్రకారం అతనికి ఎవరు 'దైవానికి రాజకీయ ప్రత్యర్థి'గా కనిపించినా వారికి వ్యతిరేకంగా సంఘర్షణకు దిగటం అతని దృష్టిలో సమ్మతమే. దీనికి భిన్నంగా ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు లేకుండా దీనిని పఠించిన వ్యక్తి దృష్టి **'అందాదన్'** (ప్రత్యర్థులు) పై నిలవదు. పైగా అతను పూర్తి ఆయత్ వెలుగులో దాని అర్థాన్ని నిర్ణయిస్తాడు. ఇలాంటి వ్యక్తికి విషయాన్ని గ్రహించటంలో ఏమాత్రం ఇబ్బంది కలగదు. ఇక్కడ ప్రత్యర్థులుగా నిలబెట్టడం అనేది 'ప్రేమ' దృష్ట్యానే గాని రాజకీయం దృష్ట్యా కాదన్న సంగతి అతనికి సులభంగా అర్థమైపోతుంది. అంటే మనిషికి అన్నిటికంటే ఎక్కువగా కేవలం దేవునిపట్ల ప్రేమ ఉండాలని, 'గాఢమైన ప్రేమ' విషయంలో వేరితరులను దైవానికి సహవర్తులుగా కల్పించరాదని ఆయత్ చెబుతోంది.

ఇది ఖుర్‌ఆన్‌లోని సర్వసామాన్యమైన అర్థం. దీనిని అవగతం చేసుకోవడానికి మనిషి నిర్మలమైన మనస్సుతో ఖుర్‌ఆన్ పఠించాలి. అయితే ఖుర్‌ఆన్ భావార్థాల లోతుల్లోకి పోదలచిన వ్యక్తి మరో షరతుకు కూడా కట్టుబడాల్సి ఉంటుంది. అదేమిటంటే; ఏ బాటలో పయనించే బాటసారిగా ఖుర్‌ఆన్ మనిషిని మలచగోరుతుందో ఆ బాటలో అతను నడవాలి. ఖుర్‌ఆన్ మనిషి యొక్క క్రియాత్మక జీవితపు మార్గదర్శక గ్రంథం. ఖుర్‌ఆన్ చూపే మార్గం వైపు మనిషి సాగిపోయినప్పుడే అతను ఆ గ్రంథం లోతుల్లోకి పోయి, అందలి పరమార్థాన్ని గ్రహించగలుగుతాడు.

ఈ ప్రక్రియ ఏదో రాజకీయ ప్రక్రియ గానీ, సామాజిక ప్రక్రియగానీ కాదు. పైగా ఇది ఆసాంతం మానసిక ప్రక్రియ. ఈ ప్రక్రియలో మనిషి స్వయంగా తన మనసుకు (మనో వాంఛలకు) వ్యతిరేకంగా నిలబడాల్సి ఉంటుంది. మనిషి గోచరమైన ప్రపంచం స్థాయిలో కాకుండా అగోచర ప్రపంచ స్థాయిలో జీవించాలని ఖుర్‌ఆన్ కోరుతోంది. ఈ సందర్భంగా ఏఏ దశలు ఖుర్‌ఆన్‌లో సూచించబడ్డాయో, వాటిని గుర్తించాలంటే మనిషి అందులో పూర్తిగా లీనమైపోవాలి. మనిషి కేవలం అల్లాహ్‌కే భయపడాలనీ, అల్లాహ్‌నే ప్రేమించాలనీ ఖుర్‌ఆన్ కోరుతోంది. ఇప్పుడు ఎవరి ఆంతర్యం అల్లాహ్ పట్ల ప్రేమాతిశయంతో ఉవ్విళ్ళూరదో, దైవభీతి వల్ల ఎవరి శరీరంలోని రోమాలు నిక్కబొడుచుకోవో అతనికి దైవప్రేమ గురించి, దైవభీతి గురించి ఏం తెలుస్తుంది? మనిషి దైవకార్యంలో తనను పూర్తిగా లీనం చేసుకోవాలనీ, దానిని తన స్వీయ వ్యవహారంగా చేసుకోవాలని ఖుర్‌ఆన్ అభిలషిస్తోంది. ఇప్పుడు ఏ వ్యక్తి దైవకార్యాన్ని తన స్వంత కార్యంగా చేసుకోలేదో, అతను ఆ కార్యంలో తనను తాను పూర్తిగా నిమగ్నం చేసుకోవటంలోని ఔచిత్యాన్ని ఎలా గ్రహించగలుగుతాడు? సాటి మనుషుల ద్వారా ఉసిగొల్పబడిన సమస్యల వలలో మనిషి చిక్కుకోరాదనీ, దేవుని వద్ద నుండి వర్షించే అనుగ్రహ భాగ్యాలలో తన్ను తాను నిమగ్నుణ్ణి చేసుకోవాలని ఖుర్‌ఆన్ వాంఛిస్తోంది. ఇప్పుడు ఏ వ్యక్తి ఉదయం, సాయంత్రం దేవుని అనుగ్రహ భాగ్యాల వర్షంలో జలకాలాడలేదో అతనికి దేవుని అనుగ్రహ భాగ్యాలలో తడవటంలోని హాయి ఎలా తెలిసివస్తుంది? మనిషి నరకం నుండి దూరంగా పారిపోయి, స్వర్గం వైపునకు పరుగెత్తాలని ఖుర్‌ఆన్ కోరుకుంటోంది. ఇప్పుడు ఏ వ్యక్తి నరకాన్ని తీవ్రమైన గండంగా భావించలేదో, స్వర్గం తనకు కావలసిన వర ప్రసాదమని అర్థం చేసుకోలేదో, అతనికి నరకం నుండి దూరంగా పారిపోవటం అంటే

ఏమిటో, స్వర్గం వైపునకు దూసుకుపోవటం అంటే ఏమిటో ఎలా తెలుస్తుంది? మనిషి ఆంతర్యం దేవుని ఔన్నత్యం, గొప్పతనపు భావనతో ఉవ్విళ్లూరుతూ ఉండాలని ఖుర్‌ఆన్ కాంక్షిస్తోంది. ఇప్పుడు మనిషిలోని మనసులో గనక అహంభావం, స్వోత్కర్ష, ఆత్మస్తుతి వంటి భావాలు నిండి ఉంటే అతనికి దేవుని గొప్పతనం గురించి ఏం తెలుస్తుంది?

ఖుర్‌ఆన్ ప్రక్రియ అనేది వాస్తవానికి మనసు లేదా మనిషి ఆంతర్యంలో ఉంటుంది. అయితే మనిషి ఏదో అంతరిక్షంలో జీవించడు, తనలాంటి ఎందరో మనుషుల మధ్యనే ఉంటాడు. అందువల్ల ఖుర్‌ఆన్ ప్రక్రియ వాస్తవికత రీత్యా వ్యక్తిగత ప్రక్రియ అయినప్పటికీ రెండు విధాలుగా అది ఇతర మానవులతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఒకటి: మనిషి ఏ ఖుర్‌ఆన్ మార్గాన్ని స్వయంగా అనుసరిస్తాడో దాని వైపునకు ఇతరులను కూడా పిలుస్తాడు. తత్ఫలితంగా ఒక మనిషికి – మరో మనిషికి మధ్య 'పిలిచేవాడు – పిలుపు ఇవ్వబడినవాడు' బాంధవ్యం ఏర్పడుతుంది. అంటే సంబోధకుడు – సంబోధితుడు అన్నమాట! ఈ బాంధవ్యం మనిషికి అసంఖ్యాకమయిన అనుభవాలను ఇస్తుంది. వివిధ రూపాలలో అది కడదాకా కొనసాగుతుంది. రెండవదేమిటంటే : వివిధ రకాల మనుషుల మధ్య జీవితం గడుపుతున్నప్పుడు రకరకాల సంబంధాలు ఏర్పడతాయి. వివిధ రకాల వ్యవహారాలు ఎదురవుతాయి. ఒకరికి ఇవ్వవలసి ఉంటే, ఒకరి నుండి పుచ్చుకోవలసి ఉంటుంది. ఒకరితో ఏకీభవిస్తే, ఒకరితో విభేదించవలసిన పరిస్థితి ఎదురవుతుంది. ఒకరితో అంతరాల అగాధం ఉంటే ఒకరితో సాన్నిహిత్యం ఉంటుంది. ఇలాంటి సందర్భాలలో మనిషి అవలంబించే వైఖరి ఎలా ఉండాలి? ఎలా స్పందించాలి? ఈ విషయాలలో ఖుర్‌ఆన్ పూర్తిగా మార్గదర్శనం చేస్తుంది. ఒకవేళ మనిషి గనక తన కోర్కెల కను గుణంగా నడుచుకుంటే ఖుర్‌ఆన్‌లోని ఈ ద్వారం అతని కొరకు మూసుకు పోతుంది. ఒకవేళ అతను ఖుర్‌ఆన్‌కు లోబడి మసలుకునేటట్లయితే, ఖుర్‌ఆన్‌లోని పరమ రహస్యాలు అతని కొరకు తెరుచుకుంటూపోతాయి.

ఖుర్‌ఆన్ మనిషికి ఇచ్చే మిషన్ వాస్తవానికి ఏదో "వ్యవస్థ"ను స్థాపించే మిషన్ కాదు. అది మనిషిని ఖుర్‌ఆన్ విధానానికి అనుగుణంగా మలచుకునే మిషన్ మాత్రమే. ఖుర్‌ఆన్ అసలు సంబోధితుడు వ్యక్తి మాత్రమేగాని సమాజం కాదు. అందుకే ఖుర్‌ఆన్ యొక్క మిషన్ వ్యక్తిపై విదితం చేయబడుతుంది, సమాజంపై కాదు. అయితే వ్యక్తులు చెప్పుకోదగ్గ సంఖ్యలో తమను తాము ఖుర్‌ఆన్ ప్రకారం మలచుకున్నప్పుడు, దాని సామాజిక సత్ఫలితాలు కూడా

వెలువడసాగుతాయి. ఈ ఫలితాలు ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉండవు. పరిస్థితుల దృష్ట్యా అవి మారుతూ ఉంటాయి. ఖుర్‌ఆన్‌లో వివిధ ప్రవక్తల సంఘటనలు ఈ సామాజిక స్పందనకు వివిధ రూపాలు. మనిషి గనక కళ్లు తెరచి ఉంచినట్లయితే ప్రతి పరిస్థితుల స్వరూపానికి సంబంధించి అతనికి ఖుర్‌ఆన్‌లో మార్గదర్శకత్వం లభిస్తుంది. ఖుర్‌ఆన్ మానవ నైజం వాంఛించే గ్రంథం. ఏ వ్యక్తి కొరకు ఖుర్‌ఆన్ అతని నైజంతో జత (Counterpart) గా ఉంటుందో అతను మాత్రమే ఖుర్‌ఆన్‌ను బాగా అవగాహన చేసుకోగలుగుతాడు.

## తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ ప్రత్యేకతలు

1. 'తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్' ప్రత్యేకంగా ఖుర్‌ఆన్ లక్ష్యాన్ని జ్ఞాపకం చేస్తుంది. ఖుర్‌ఆన్ అసలు సిసలు ఉద్దేశం 'ఉపదేశం'. తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ వ్యాఖ్యానంలో అన్నిటికన్నా ఎక్కువగా ఈ కోణాన్నే స్పష్టీకరించి, అది పాఠకుల కొరకు హితబోధ అయ్యేలా ప్రయత్నించటం జరిగింది.
2. ఖుర్‌ఆన్ సాధారణ పుస్తకాల మాదిరిగా అధ్యాయాల తరహాలో లేదు. ఖుర్‌ఆన్ సూరాలలో, విషయాలలో లోతైన క్రమబద్ధత ఉన్నప్పటికీ, సాధారణంగా దీని శైలి ఎటువంటిదంటే చిన్నచిన్న వాక్యాలలో పూర్తి సందేశం ఉంటుంది. ఒక్కో పేరాగ్రాఫ్‌లో ఒక్కో ముఖ్య విషయం సుబోధకం చేయటం జరిగింది. తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్‌లో కూడా ఇదే శైలిని అనుకరించే ప్రయత్నం చేశాము. అంటే ఖుర్‌ఆన్‌లోని ఒక ముక్కను లేదా ఒక 'పేరాగ్రాఫ్'ను తీసుకుని, అందులో చెప్పబడిన విషయాన్ని నిరంతరమైన వ్యాసంగా విశదీకరించటం జరిగింది. ఇలా ఎందుకు చేయబడిందంటే, సదరు వివరణను చదువుతున్నప్పుడు పాఠకుని మదిలో భావపరంపర తెగిపోకుండా ఉండాలి. ఖుర్‌ఆన్‌లోని ఉపదేశాన్ని అతను నిరంతరాయంగా గ్రహిస్తూ ఉండాలి.
3. ఈ సందర్భంగా తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్‌లో దృష్టిలో ఉంచుకోబడిన ముఖ్య విషయం ఏమిటంటే తొలుత ఖుర్‌ఆన్ మూలాన్ని పొందుపరచి, దానికి ఎదురుగా దాని తర్జుమాను తీసుకున్నాము. దాని క్రింద వ్యాఖ్యానాన్ని సెట్ చేశాము. ఆ తరువాత మళ్లీ మూలం, తర్జుమా, వివరణ వస్తాయి. అన్ని సూరాల వ్యాఖ్యానంలో ఇదే పద్ధతిని అవలంబించటం జరిగింది.
4. తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ సెట్టింగ్‌లో తీసుకోబడిన మరో జాగ్రత్త ఏమిటంటే, ప్రతి కాండం (జుజ్) లో పూర్తి విషయం వచ్చేయాలి. పాఠకుడు ఒక

పేజీ చదివినా, లేదా కొన్ని పేజీలు చదివినా దాని సారాంశం అతని మదిలో పదిలం అవ్వాలి.

5. తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్ అనువాదం సందర్భంగా దృష్టిలో ఉంచుకోబడిన ఇంకొక విషయం ఏమిటంటే, ఇది స్వేచ్ఛానువాదం లాగా ఉండకూడదు, అలా అని ఏ పదానికి ఆ పదం తర్జుమా అన్నట్టు కట్టడి కూడా ఉండకూడదు. ఈ రెండు విధానాల ప్రయోజనాలు వేటికవే ఉన్నాయి. అయితే తర్జుమాలో మేము మధ్యే మార్గాన్ని అనుసరించాము. విషయం సులభగ్రాహ్యంగా ఉండేలా జాగ్రత్త వహించాము.

6. వ్యాఖ్యానాన్ని అనవసరంగా సాగదీయకుండా ఖుర్‌ఆన్ తరహాలో క్లుప్తంగా, ముక్కుసూటిగా విషయాన్ని సమర్పించాము. ఖుర్‌ఆన్ ఒక వైపున దేవుని ప్రతాపాన్ని, వైభవాన్ని అభివ్యక్తం చేస్తుండగా, మరో వైపున మానవుని దాస్య గుణానికి దర్పణంగా ఉంది. వ్యాఖ్యానంలో ఈ కోణాలనే సూటిగా ప్రస్ఫుటం చేసే ప్రయత్నం జరిగింది.

1981, నవంబర్ 13 శుక్రవారం

www.mwkhan.com

ایاتها ٧ | ١ سورة الفاتحة مكية ٥ | ركوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿١﴾ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴿٢﴾

مٰلِكِ يَوْمِ الدِّيْنِ ﴿٣﴾ اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ

نَسْتَعِيْنُ ﴿٤﴾ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ﴿٥﴾

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ

الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ﴿٧﴾

# 1. అల్ ఫాతిహా
## (ఆరంభం)

అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో.

**1. ప్రశంసలన్నీ అల్లాహ్ కోసమే. ఆయన సర్వలోకాలకు ప్రభువు. 2. అపార కరుణామయుడు, అమిత కృపా సాగరుడు. 3. తీర్పు దినానికి అధిపతి. 4. మేము నిన్నే ఆరాధిస్తున్నాము. నీ సహాయాన్నే అర్థిస్తున్నాము. 5. మాకు రుజుమార్గం చూపు. 6. నీవు కటాక్షించిన వారి మార్గం, 7. నీ ప్రకోపానికి గురికాని వారి, దారి తప్పని వారి మార్గం చూపించు.**

దాసుడు ఏ పని చేయాలనుకున్నా దానిని తన ప్రభువు పేరుతోనే ఆరంభించాలి. ఇదే అతని కొరకు అత్యుత్తమమైన ఆరంభం. ఎందుకంటే ఆయన కరుణానుగ్రహాలకు నిధి. ఆయన అనుగ్రహభాగ్యం ఎల్లవేళలా పొంగిపొరలుతూ ఉంటుంది. ఆయన పేరుతో ఏ పనినైనా మొదలెట్టడం అంటే ఒక విధంగా ఆయన్ని ప్రార్థించటమే – 'ప్రభూ! అనంతమైన నీ కరుణానుగ్రహాల ద్వారా నాకు తోడ్పడు. నా కార్యాన్ని శ్రేయస్కరమైన రీతిలో పూర్తి గావించు' అని వేడుకోవటమే. ఇలా చేసిన మనిషి తన తరఫున తన దాస్యాన్ని అంగీకరించాడన్నమాట! అతని కార్యనిర్వహణలో దైవసహాయం తోడై, అతన్ని విజయ తీరాలకు చేర్చబోతోందన్నమాట!

దివ్యఖుర్ఆన్ విశిష్టత ఏమిటంటే, అది విశ్వాసి (మోమిన్) మనోభావాల అభివ్యక్తికి సరైన పదజాలాన్ని సమకూరుస్తుంది. బిస్మిల్లాహ్‌గాని, ఫాతిహా సూరాగాని ఆ కోవకు చెందిన ప్రార్థనాపలుకులే. సత్యాన్ని పొందిన తరువాత సహజంగానే మనిషిలో ఒక విధమైన భావన పెల్లుబుకుతుంది. ఆ భావాలకు ప్రతిరూపమే అల్ ఫాతిహా సూరాలోని వాక్యాలు.

మనిషి ఉనికి అతని పాలిట దేవుని మహదానుగ్రహం. దీని గొప్పదనాన్ని అర్థం చేసుకోవాలంటే ఈ ఉపమానం ద్వారా అర్థం చేసుకోవచ్చు; ఎవరైనా ఒక వ్యక్తితో, 'నీ రెండు కళ్ళూ తీసివేయించుకో, లేదా రెండు కాళ్ళనూ నరికి వేయించుకో. దీనికి బదులుగా నీకు రాజ్యాధికారం ప్రసాదించబడుతుంది' అని చెబితే ఏ వ్యక్తీ అందుకు సిద్ధమవడు. అంటే మానవ శరీరంలో ఉన్న ఈ రెండు వరప్రసాదాలు ఒక సార్వభౌముని సామ్రాజ్యాధి కారంకన్నా విలువైనవన్న మాట! అలాగే మనిషి తన చుట్టూ ఉన్న లోకాన్ని తిలకించినప్పుడు అతనికి సర్వత్రా దేవుని సార్వభౌమత్వం, కారుణ్యం పొంగి పొరలుతున్నట్లుగా కానవస్తుంది. నలువైపులా ఒక అసాధారణమైన నిర్వహణ గోచరిస్తుంది. ప్రపంచంలో ఉన్న వస్తువులన్నీ ఆశ్చర్యకరమైన రీతిలో మానవ జీవితానికి అనుగుణంగా మలచబడ్డాయని అతనికి అనిపిస్తుంది. విశ్వమనే ఈ బ్రహ్మాండమైన కర్మాగారం లక్ష్యరహితంగా లేదని అతనికి బోధపడుతుంది. ఒకానొకరోజు అవశ్యంగా రానున్నది. ఆ రోజున చేసిన మేలును మరచిన వారిని నిలదీసి అడగటం జరుగుతుంది. కృతజ్ఞతా పూర్వకంగా జీవించిన వారికి వారి కృతజ్ఞతకు బదులుగా బహుమానం ఇవ్వబడుతుంది అని అతనికి సుబోధకమవుతుంది. అప్పుడతను అప్రయత్నంగా ఇలా అంటాడు : 'దేవా! నీవు తీర్పుదినానికి యజమానివి. నేను బేషరతుగా నీ ముందు ఆత్మసమర్పణ చేసుకొంటున్నాను. సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాను. నన్ను నీ నీడలోకి తీసుకో, దేవా! నీ దృష్టిలో సత్యమైన మార్గాన్ని మాకు చూపించు. నీ అనుగ్రహానికి పాత్రులైన దాసుల మార్గాన్ని

అవలంబించే సద్బుద్ధిని మాకు ప్రసాదించు. దారి తప్పిన వారి మార్గం నుండి మమ్ము రక్షించు. తమ మంకుతనం చేత నీ ఆగ్రహానికి గురయ్యే వారి మార్గం నుండి మమ్ము కాపాడు.'

ఇలాంటి భావాలు, భావనలతో లోకంలో జీవించే దాసుడే దైవానికి కావలసినవాడు. ఇలాంటి దాసుని ఓ చిన్న రూపచిత్రమే ఫాతిహా సూరా. మిగిలిన ఖుర్ఆన్ ఇలాంటి దాసుని పెద్ద రూపం.

---

## 2. అల్ బఖరహ్ (ఆవు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
الٓمّٓ ۚ ذٰلِكَ الْكِتٰبُ لَا رَيْبَ ۛ فِيْهِ ۛ
هُدًى لِّلْمُتَّقِيْنَ ۙ الَّذِيْنَ يُؤْمِنُوْنَ
بِالْغَيْبِ وَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَ مِمَّا
رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۙ وَ الَّذِيْنَ
يُؤْمِنُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمَآ اُنْزِلَ
مِنْ قَبْلِكَ ۚ وَ بِالْاٰخِرَةِ هُمْ
يُوْقِنُوْنَ ۙ اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ
رَّبِّهِمْ ۗ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ○

1.అలిఫ్ – లామ్ – మీమ్. 2. ఇది దైవగ్రంథం. ఇందులో సందేహానికి తావే లేదు. భయము, భక్తి కలవారికి ఇది మార్గదర్శిని. 3. వారు అగోచరాలను నమ్ముతారు. ప్రార్థనా వ్యవస్థను నెల కొల్పుతారు. మేము వారికి ప్రసాదించిన దానిలో నుండి ఖర్చుచేస్తారు. 4. నీపై అవతరించిన దానిని, నీకు పూర్వం అవతరించిన దానినీ విశ్వసిస్తారు. ఇంకా పరలోకాన్ని కూడా గట్టిగా నమ్మి నడుచు కుంటారు. 5. ఇలాంటి వారే తమ ప్రభువు మార్గాన్ని పొందినవారు. ఇలాంటి వారే సాఫల్యం పొందేవారలు.

ఖుర్ఆన్ మార్గదర్శక గ్రంథం అనటంలో ఎలాంటి సందేహం లేదు. అయితే మార్గాన్వేషణ విషయంలో చిత్తశుద్ధి ఉన్న వ్యక్తికి మాత్రమే ఈ గ్రంథం మార్గదర్శిని అవుతుంది. మార్గాన్ని పొందాలన్న ఆరాటం, తపన తన నైజం దృష్ట్యా మొలకెత్తటానికి వేచిఉన్న విత్తనం వంటిది. సిసలైన తపన, సిసలైన ప్రాప్తి – ఇవి రెండూ ఒకే ప్రయాణంలోని ముందు – వెనుక దశలు. మరో విధంగా చెప్పాలంటే

మూయబడిన ప్రకృతి పుటలను తెరువటం వంటిదే ఇది. మనిషి దీని కోసం సత్సంకల్పం చేసుకున్నప్పుడు ప్రకృతికి అనుగుణంగా దైవసహాయం అతనికి అందగా ఉంటుంది. తన ఆంతర్యంలో అణగారి ఉన్న అస్పష్టమైన పిలుపునకు సమాధానం అతనికి లభించటం మొదలవుతుంది.

ఒక మనిషిలో నిజమైన కోరిక జాగృతమయిందంటే బాహ్యమైన లోకం వెనుక ఉన్న ఆంతర్యాన్ని చూడాలనే కృషి మొదలైనట్లే. ఈ 'అన్వేషణ'– 'ప్రాప్తి' దశకు చేరుకున్నప్పుడు అది 'అగోచరాలపై విశ్వాసం'గా పరిణమిస్తుంది. ప్రారంభంలో ఒక గొప్ప వాస్తవం ముందు ఆత్మసమర్పణ చేసుకోవటానికి తహతహలాడిన వస్తువే తరువాతి ఘట్టంలో దేవుని కొరకు నమాజ్ చేసే దానిగా రూపుదిద్దుకుంటుంది. మొదట్లో మహోన్నత శక్తికి అంకితం కావాలనే ఆరాటమే తరువాతి దశలో దైవ మార్గంలో తన సంపదను ఖర్చుపెట్టే రూపాన్ని సంతరించుకుంటుంది. జీవిత సంఘర్షణల నడుమ దాని సిసలైన ఆశయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఏ శుభాత్మలో మేల్కొన్నదో అది 'పరలోకంపై విశ్వాసం' రూపంలో తన ప్రశ్నకు సమాధానం పొందుతుంది.

సత్యాన్ని పొందటమంటే తనలోని చైతన్యాన్ని అత్యున్నత స్థాయి వాస్తవానికి చేర్చుకోవటమే. ఈ విధమైన సత్యాన్ని పొందిన వారు అన్ని రకాల మానసిక చిక్కుల నుండి, బంధనాల నుండి ముక్తి పొందుతారు. వారు సత్యాన్ని దాని స్వచ్ఛమైన రూపంలో కానగలుగుతారు. అందుచేత సత్యం ఎక్కడ ఉన్నా, ఏ దాసుని నోట సత్య ప్రకటన వెలువడినా తక్షణం వారు దానిని తెలుసుకుంటారు. ఆ పిలుపునకు స్పందిస్తూ 'హాజరయ్యాము' అంటారు. ఏ జడత్వంగానీ, మరే అనుసరణగానీ, ఇంకే దురభిమాన అడ్డుగోడ గానీ సత్య స్వీకారంలో వారికి అవరోధంగా మారదు. ఈ సుగుణాలున్న వారు దేవుని నీడలో ఆశ్రయం పొందుతారు. దేవుడు చేసిన వ్యవస్థ వారిని స్వీకరిస్తుంది. వారితో సమరసం చెందుతుంది. వారికి ప్రపంచంలో ఆ సత్యమార్గంపై నడిచే సద్బుద్ధి లభిస్తుంది. దాని చివరి మజిలీగా మనిషి పరలోకపు శాశ్వతమైన అనుగ్రహభాగ్యాలలో చేరిపోతాడు. సత్యాన్ని అన్వేషించేవాడే సత్యాన్ని పొందుతాడు.

సత్యాన్ని అన్వేషించేవాడే సత్యాన్ని పొందుతాడు. అన్వేషించేవాడు అవశ్యంగా దానిని పొందుతాడు. ఇక్కడ అన్వేషించటానికి – పొందటానికి మధ్య ఎలాంటి అంతరం లేదు.

إِنَّ الَّذِينَ كَفَرُوا سَوَاءٌ عَلَيْهِمْ
ءَأَنذَرْتَهُمْ أَمْ لَمْ تُنذِرْهُمْ لَا
يُؤْمِنُونَ ﴿٦﴾ خَتَمَ اللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَ
عَلَىٰ سَمْعِهِمْ ۖ وَعَلَىٰ أَبْصَارِهِمْ
غِشَاوَةٌ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٧﴾ ع

6. సత్యాన్ని తిరస్కరించిన వారిని నీవు హెచ్చరించినా, హెచ్చరించక పోయినా ఒకటే. వారు విశ్వసించరు. 7. అల్లాహ్ వారి హృదయాలకు, వారి చెవులకు సీలు వేశాడు. వారి కళ్ళపై పొరలు కమ్మాయి. వారికి వ్యధా భరితమయిన యాతన తథ్యం.

---

ఒక వ్యక్తి తన రెండు కళ్ళను మూసుకుంటే, అతను కళ్ళుండి కూడా సూర్యుణ్ణి చూడలేడు. ఎవరైనా ఒక వ్యక్తి తన చెవుల్లో దూది పెట్టుకుంటే, అతను బయటి శబ్దాన్ని వినలేడు. సత్య వ్యవహారం కూడా ఇంతే. సత్య ప్రకటన ఎంత స్పష్టంగా, బిగ్గరగా జరుగుతున్నప్పటికీ ఆ పరిసరాలలో ఉన్న వ్యక్తి తన హృదయ కవాటాలను తెరచి ఉంచినప్పుడే సత్యం అతనికి బోధపడుతుంది, స్వీకారయోగ్యం అవుతుంది. హృదయ కవాటాలను మూసివేసిన వ్యక్తికి నిఖిల జగతిలో దేవుని నిశ్శబ్ద పిలుపుగానీ, సత్య సందేశ ప్రదాత ఇచ్చే బిగ్గర పిలుపుగానీ ఎలాంటి ప్రయోజనాన్ని ఇవ్వదు.

సత్య సందేశం తన సిసలైన స్వరూపంలో పెల్లుబికినప్పుడు, అదెంత వాస్తవబద్ధంగా, ప్రకృతికి అనుగుణంగా ఉంటుందంటే, అది ఏ వ్యక్తికీ అర్థం కాకుండా ఉండటం అనేది జరగదు. నిష్కల్మషమైన మనసుతో దానిని గమనించిన ప్రతి వ్యక్తీ తప్పక ప్రభావితుడు అవుతాడు. అది నిలువెల్లా సత్యబద్ధమని అతని అంతరాత్మ సాక్ష్యమిస్తుంది. కాని అతను పరిస్థితుల ప్రభావానికి తల ఒగ్గుతాడు. శతాబ్దాల తరబడి కొనసాగుతూ వస్తున్న ఆచార సంప్రదాయాల ఓ ప్రత్యేక స్వరూపం అతన్ని కట్టిపడేస్తుంది. ఆ వ్యవస్థకు లోబడి కొన్ని మతపరమైన, మరి కొన్ని మతరహితమైన పీఠాలు అప్పటికే ఏర్పడి ఉంటాయి. ఆ పీఠాలను కొంత మంది అధిరోహించి ఉంటారు. గౌరవ ప్రతిష్ఠల కోసం పాకులాడేవారు ఆ సమాజంలో కొందరుంటారు. కొన్ని స్వార్థ ప్రయోజనాలు, వాణిజ్య వ్యవహారాలు వ్రేళ్ళూనుకొని ఉంటాయి. వాటిని ఆశ్రయించిన ప్రబుద్ధులు కొందరు సమాజంలో ఏ చీకూచింతా లేకుండా దర్జాగా బ్రతికేస్తూ ఉంటారు.

ఇలాంటి పరిస్థితుల్లో పేరు ప్రఖ్యాతులు అంతంత మాత్రంగా ఉన్న ఒక ప్రదేశంలో దేవుడు తన దాసుల్లో ఒకానొక వ్యక్తిని నిలబెట్టి అతని ద్వారా తన 'అభిమతాన్ని' ప్రకటిస్తాడు. ఆ ప్రకటన ఆ ప్రజలకు కొత్తగానూ, వింతగానూ తోస్తుంది. ఆ వ్యక్తి చెప్పే జీవన దృక్పథమే గనక ప్రవేశపెట్టబడితే తమ ఆశల

సౌధం కుప్పకూలిపోయే ప్రమాదం కనిపిస్తుంది. సత్యసందేశంలోని కోణాలన్నీ వారికి నిజమని అనిపించినప్పటికీ తమ చుట్టూ అల్లబడి ఉన్నటువంటి కాల్పనిక వ్యూహాలు వారికి అవరోధంగా నిలుస్తాయి. ముఖ్యంగా గర్వాహంకారం, ప్రాపంచిక వ్యామోహం వారికి అడ్డువస్తాయి. ఆచార దురాచారాల వ్యవస్థలో పెద్దరికపు పీఠాలపై ఆసీనులై ఉన్నవారికి 'ఒక సామాన్య మనిషి' చెప్పే సత్యాన్ని ఒప్పుకోవటానికి అహం అడ్డువస్తుంది. ఈ భావన వారిలోని గర్వాన్ని మరింతగా రెచ్చగొడ్తుంది. సత్యసందేశ ప్రదాతను అతను ఒక అల్పుని క్రింద జమకట్టి అతని సందేశాన్ని ఉపేక్షిస్తాడు లేదా తేలిగ్గా కొట్టిపారేస్తాడు. అలాగే ప్రాపంచిక స్వార్థప్రయోజనాలు కూడా సత్య స్వీకారంలో ప్రధాన అడ్డంకిగా నిలుస్తాయి. ఎందుకంటే సత్యసందేశ ప్రదాత సమకాలీన ఆచార దురాచారాల తరఫున వకాల్తా పుచ్చుకోడు. అతనొక నూతన విచార ధారను తీసుకొని రంగ ప్రవేశం చేస్తాడు. ప్రజలకు అపరిచితంగా ఉన్న నినాదాన్ని పూరిస్తాడు. అందువల్ల అతను చెప్పే దానిని అనుసరిస్తే తమ స్వప్రయోజనాల సౌధం కూలిపోతుందేమోనని ప్రజలు శంకిస్తారు.

ఈ అవరోధ స్థితినే దివ్యఖుర్ఆన్ హృదయాలకు ముద్రవేయటంగా అభివర్ణించింది. ఎవరు సత్యసందేశ వ్యవహారాన్ని గంభీరమైన విషయంగా తీసుకోరో, మరెవరు గర్వాహంకారంతో ప్రాపంచిక వ్యామోహంలో చిక్కుకుపోతారో వారి మనోమస్తిష్కాలపై క్రమక్రమంగా తెరలు క్రమ్ముకుంటాయి. తత్ఫలితంగా వారి మేధ ముకుళించుకు పోతుంది. సత్యబోధన వారి బుర్రకెక్కదు. ఏ విషయానికి సంబంధించి అయినా సరే మనిషిలో గనక వ్యతిరేక బోధనలు పొడసూపాయంటే, ఆ తరువాత అతను ఆ విషయంలోని సమంజసత్వాన్ని అర్థం చేసుకోలేడు. దానికి అనుకూలంగా అతని ముందు ఎన్ని ఆధారాలు సమర్పించినాసరే అతను సుముఖతను వ్యక్తం చేయడు.

8. ప్రజలలో కొందరు, ''మేము అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించాము'' అని అంటున్నారు. కాని వాస్తవానికి వారు విశ్వాసులు కారు. 9. వారు దైవాన్ని, విశ్వాసులను మోసగించదలుస్తున్నారు. కాని నిజానికి వారు తమను తామే మోసగించుకుంటున్నారు. అయితే వారు ఆ విషయాన్ని గ్రహిం

وَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ اٰمَنَّا بِاللّٰهِ وَ
بِالْيَوْمِ الْاٰخِرِ وَمَا هُمْ بِمُؤْمِنِيْنَ ۸
يُخٰدِعُوْنَ اللّٰهَ وَالَّذِيْنَ اٰمَنُوْا ۚ وَمَا
يَخْدَعُوْنَ اِلَّآ اَنْفُسَهُمْ وَمَا
يَشْعُرُوْنَ ۹ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ ۙ

చటం లేదు. 10. వారి హృదయాలలో
రోగం ఉంది. దేవుడు ఆ రోగాన్ని
మరింతగా పెంచాడు. వారు చెప్పే
అబద్ధాల కారణంగా వారి కొరకు
బాధాకరమయిన శిక్ష ఉంది. 11.
'భువిలో అరాచకాన్ని (అవ్యవస్థను)
సృష్టించకండి' అని వారితో అన్నప్పుడు,
'అయ్యో! మేము సంస్కర్తలమండీ' అని
వారు సమాధానమిస్తారు. 12. జాగ్రత్త!
అసలు అరాచక వాదులు వారే. కాని ఆ
నిజాన్ని వారు గ్రహించరు. 13. 'ఇత
రులు విశ్వసించినట్లే మీరూ విశ్వసిం
చండి' అని వారితో అన్నప్పుడు,
'ఏమిటీ, అవివేకులు విశ్వసించినట్లుగా
మేము కూడా విశ్వసించాలా?' అని
వారంటారు. నిశ్చయంగా అసలు వారే
అవివేకులు. కాని వారా విషయాన్ని
తెలుసుకోవటం లేదు. 14. వారు
విశ్వాసులను కలుసుకున్నప్పుడు,
'మేమూ విశ్వసించాము' అనంటారు.
కాని తమ దుష్ట నాయకుల వద్దకు
వెళ్ళినపుడు, 'మేమసలు మీ వారమేనండీ!
కాకపోతే వారితో పరిహాసమాడు
తున్నాము' అని సంజాయిషీ ఇచ్చు
కుంటారు. 15. దేవుడే వారిని ఆట
పట్టిస్తున్నాడు. వారికి వారి తలబిరుసు
తనంలో విడుపు ఇస్తూ పోతున్నాడు.
వారేమో (అంధ కారంలో) తచ్చాడుతూ
తిరుగుతున్నారు. 16. వీరే మార్గదర్శ
నానికి బదులుగా మార్గ భ్రష్టతను

فَزَادَهُمُ اللّٰهُ مَرَضًا ۚ وَ لَهُمْ عَذَابٌ
اَلِيْمٌ ۢ بِمَا كَانُوْا يَكْذِبُوْنَ ۝١٠ وَ اِذَا
قِيْلَ لَهُمْ لَا تُفْسِدُوْا فِي الْاَرْضِ ۙ
قَالُوْٓا اِنَّمَا نَحْنُ مُصْلِحُوْنَ ۝١١ اَلَآ
اِنَّهُمْ هُمُ الْمُفْسِدُوْنَ وَ لٰكِنْ لَّا
يَشْعُرُوْنَ ۝١٢ وَ اِذَا قِيْلَ لَهُمْ اٰمِنُوْا
كَمَآ اٰمَنَ النَّاسُ قَالُوْٓا اَنُؤْمِنُ كَمَآ
اٰمَنَ السُّفَهَآءُ ؕ اَلَآ اِنَّهُمْ هُمُ
السُّفَهَآءُ وَ لٰكِنْ لَّا يَعْلَمُوْنَ ۝١٣ وَ اِذَا
لَقُوا الَّذِيْنَ اٰمَنُوْا قَالُوْٓا اٰمَنَّا ۚۖ وَ اِذَا
خَلَوْا اِلٰى شَيٰطِيْنِهِمْ ۙ قَالُوْٓا اِنَّا
مَعَكُمْ ۙ اِنَّمَا نَحْنُ مُسْتَهْزِءُوْنَ ۝١٤
اَللّٰهُ يَسْتَهْزِئُ بِهِمْ وَ يَمُدُّهُمْ فِيْ
طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ۝١٥ اُولٰٓئِكَ الَّذِيْنَ
اشْتَرَوُا الضَّلٰلَةَ بِالْهُدٰى ۪ فَمَا
رَبِحَتْ تِّجَارَتُهُمْ وَ مَا كَانُوْا
مُهْتَدِيْنَ ۝١٦

కొనుగోలు చేసినవారు. అందుకే వారి వర్తకం వారికే మాత్రం లాభదాయకం కాలేదు. పోనీ వారు సన్మార్గాన్ని పొందారా అంటే అదీ లేదాయె.

---

ప్రాపంచిక ప్రయోజనాలకు, మతలబులకు ప్రాధాన్యతనిచ్చిన వారి ధోరణే వేరు. ఎలాంటి దాపరికం లేకుండా నిస్వార్థంగా సత్యానికి అంకితమైనవారు వారి దృషికి అవివేకులుగా, అమాయకులుగా కనిపిస్తారు. వారు ఏం చెప్పినా, ఏం చేసినా ప్రాపంచిక ప్రయోజనాలతో ముడిపెడతారు. అయితే వారు సత్యంతో కూడా నామమాత్రపు సంబంధం కలిగి ఉంటారు. అలా చేసి తాము చాలా తెలివిగా వ్యవహరించామని తలపోస్తూ ఉంటారు. ఆ విధంగా తమ ప్రాపంచిక ప్రయోజనాలు సురక్షితమవటంతోపాటు, సత్యావలంబనా పతకం కూడా తమకు లభించిందని సంతసిస్తూ ఉంటారు. కాని అది వారి పుర్రెలో పుట్టిన భ్రమ మాత్రమే. వారి మస్తిష్కానికి బయటి ప్రపంచంలో ఎక్కడా దాని ఉనికి ఉండదు. పరీక్షాఘడియలు ఆసన్నమైన ప్రతీసారీ వారు సత్య ధర్మానికి మరింత దూరం అవుతూ, తమ స్వార్ధ పూరిత జగతికి మరింత చేరువవుతుంటారు. ఆ విధంగా వారి కాపట్య రోగం పెరుగుతూ ఉంటుంది. ఇలాంటి వారు నిజ ముస్లింలను చూసినప్పుడు పాపం ఈ ముస్లింలు సత్యం కోసం కష్టాలు కొనితెచ్చుకున్నారని వారి పరిస్థితిపై మొసలి కన్నీరు కారుస్తూ ఉంటారు. తద్భిన్నంగా తాము అవలంబిస్తున్న మార్గం సంస్కరణతో కూడిన మార్గం అని సగర్వంగా చాటుకుంటూ ఉంటారు. ఎందుకంటే వారు ఎంచుకున్న మార్గాన పయనిస్తే, ఎవరితోనూ ఏ సంఘర్షణ కూడా లేకుండా జీవన యాత్రను సాఫీగా ముందుకు సాగించ వచ్చన్నది వారి ఆలోచన. కాని అది అర్థం పర్థంలేని ఆలోచన. దాసుడు తన ప్రభువు అభీష్టాన్ని తెలుసుకొని తదనుగుణంగా నడచుకోవటమే సంస్కరణా సరణి అన్న సంగతి వారికి ఆలోచిస్తే అవగతం అవుతుంది. దైవానికి – దాసునికి మధ్యగల సంబంధాన్ని సంస్కరించటానికి ప్రబలిన ఉద్యమ మార్గంలో ఆటంకాలు సృష్టించటమే 'అరాచకం' అని వారు ఆత్మావలోకనం చేసుకుంటే బోధపడుతుంది. వారు దేనిని లాభదాయకం అనుకుంటున్నారో అది దివాలాకోరు వర్తకం. ఎందుకంటే వారు కల్తీలేని స్వచ్ఛమైన సత్యాన్ని వదిలేసి కల్తీతో కూడిన సత్యాన్ని తమ కొరకు ఇష్టపడుతున్నారు. అది ఎవరికీ ఏ విధంగానూ పనికిరాదు. తమ ప్రాపంచిక వ్యవహారాలలో సావధానంగా ఉండి, పారలౌకిక వ్యవహారాలలో స్థూలదృష్టితో వ్యవహరించటం అంటే ఒక విధంగా దైవసమక్షంలో అబద్ధం చెప్పటమే. ఈ విధమైన బూటకపు విశ్వాసం, అబద్ధపు జీవితం మనిషికి

ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని, పైగా అది దైవసన్నిధిలో శిక్షకు పాత్రుల్ని చేస్తుందని వారికి త్వరలోనే తెలిసిపోతుంది.

17. వారిని నిప్పు రాజేసిన వ్యక్తితో
పోల్చవచ్చు. తీరా ఆ నిప్పు పరిసరా
లను ప్రకాశమానం చేయగానే, దేవుడు
వారి కంటిచూపును లాక్కుని, వారిని
దట్టమయిన చీకటిలో, ఏమీ కానరాని
స్థితిలో వదిలేశాడు. 18. వారు చెవిటి
వారు, మూగవారు, గుడ్డివారు. వారిక
(సన్మార్గానికి) మరలి రారు. 19. లేదా
వారి పరిస్థితి ఇలా ఉంది – ఆకాశం
నుండి భారీ వర్షం కురుస్తోంది. కారు
మబ్బులు క్రమ్ముకుని, చీకటి అలుము
కుంది. దానికి తోడు ఉరుములు, మెరు
పులు కూడా! వారు ఉరుముల గర్జనకు
భీతిల్లి మృత్యువు నుండి కాపాడుకోవ
టానికి తమ చెవులలో వ్రేళ్లు దూర్చు
కుంటున్నారు. వాస్తవానికి దేవుడు సత్య
తిరస్కారులను అన్ని వైపుల నుండీ చుట్టు
ముట్టి ఉన్నాడు. 20. మెరుపు తీగ వారి
చూపును పోగొట్టేలాగే ఉంటుంది చూడ
బోతే. వారిపై మెరుపు మెరిసినప్పుడల్లా,
ఆ వెలుగులో వారు నడ వటం మొదలెడ
తారు. చీకటి ఆవరించగానే ఆగి
పోతారు. దేవుడే గనక తలచు కుంటే
వారి వినికిడి శక్తినీ, వారి దృష్టినీ లాక్కో
గలడు. నిశ్చయంగా దేవుడు అన్నింటిపై
అధికారం కలవాడు.

مَثَلُهُمْ كَمَثَلِ الَّذِي اسْتَوْقَدَ نَارًا
فَلَمَّآ أَضَاءَتْ مَا حَوْلَهُ ذَهَبَ اللَّهُ
بِنُورِهِمْ وَتَرَكَهُمْ فِي ظُلُمَاتٍ لَّا
يُبْصِرُونَ ﴿١٧﴾ صُمٌّ بُكْمٌ عُمْيٌ فَهُمْ لَا
يَرْجِعُونَ ﴿١٨﴾ أَوْ كَصَيِّبٍ مِّنَ السَّمَاءِ
فِيهِ ظُلُمَاتٌ وَرَعْدٌ وَبَرْقٌ يَجْعَلُونَ
أَصَابِعَهُمْ فِي آذَانِهِم مِّنَ الصَّوَاعِقِ
حَذَرَ الْمَوْتِ وَاللَّهُ مُحِيطٌ
بِالْكَافِرِينَ ﴿١٩﴾ يَكَادُ الْبَرْقُ يَخْطَفُ
أَبْصَارَهُمْ كُلَّمَا أَضَاءَ لَهُم مَّشَوْا
فِيهِ وَإِذَا أَظْلَمَ عَلَيْهِمْ قَامُوا وَلَوْ
شَاءَ اللَّهُ لَذَهَبَ بِسَمْعِهِمْ
وَأَبْصَارِهِمْ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ
قَدِيرٌ ﴿٢٠﴾

ఏదైనా ఒక గదిలో నల్లని వస్తువులు, తెల్లని వస్తువులు ఉంటే, చీకటి ఉన్నంత వరకూ ఆ వస్తువులు చీకటిలో కనుమరుగై ఉంటాయి. కాని దీపం వెలిగించగానే నల్లని వస్తువులు నల్లగా, తెల్లని వస్తువులు తెల్లగా కానవస్తాయి. అల్లాహ్ తరఫున ప్రభవించిన దైవదౌత్య (సందేశ) పరిస్థితి కూడా ఇలాంటిదే. ఈ దివ్య జ్యోతి ప్రస్ఫుటమవగానే దాని వెలుగులో సన్మార్గం – మార్గభ్రష్టత్వం చాలా స్పష్టంగా కనిపిస్తాయి. సదాచరణ ఏది? దాని సత్ఫలితాలేమిటి? దుష్కర్మ ఏది? దాని దుష్పరిణామాలేమిటి? అన్నది చాలా స్పష్టంగా తేటతెల్లమవుతుంది. అయితే సత్యానికి లోబడి వ్యవహరించే బదులు సత్యాన్నే తమకు లోబరచుకున్న వారికి ఇది అయోమయంగా గోచరిస్తుంది. వారిలో కలవరం మొదలవుతుంది. వారిలో దాగిఉన్న అసూయ, అహంకారం ఒక్కసారిగా మేల్కొని వారిని దావానలంలా చుట్టుకుంటుంది. దివ్యమైన అద్దంలో తమ ముఖాన్ని చూసుకోగానే వారిలోని నకారాత్మక భావాలు ఒక్కసారిగా బుసలు కొడతాయి. వారిలో అణగారి ఉన్న దురభిమానాలు వారిని శాసించటం మొదలెడతాయి. అంతే, వారు కళ్ళుండీ అంధులై పోతారు. చెవులుండీ బధిరులైపోతారు. నోరుండి కూడా మూగవారైపోతారు. ఇప్పుడు వారు పిలిచే వాని పిలుపును వినలేరు. అతని పిలుపునకు సమాధానం కూడా ఇవ్వలేరు. ఏదైనా నిదర్శనం ఆధారంగా మార్గదర్శకత్వమూ పొందలేరు. నిజానికి వారు చేయాల్సిందేమిటి? పిలిచేవాని పిలుపును వినాల్సింది. దానిపై యోచన చేయాల్సింది. కాని వారు దానికి బదులుగా అవలంబించిన సాదాసీదా చిట్కా ఏమిటంటే, సందేశ ప్రదాత పిలుపును అసలు వినకూడదు. దానికి అసలు ప్రాధాన్యమే ఇవ్వకూడదని వారు తీర్మానించుకున్నారు.

అలాగే – సత్యస్వీకారంలో అడ్డంకిగా నిలిచే మరో మనో భావన కూడా ఉంది. అది భయాందోళనల మనస్తత్వం. వర్షం ఓ గొప్ప దైవానుగ్రహం. కాని వర్షం వచ్చే ముందు చల్లని గాలులతోపాటు ఉరుములు, మెరుపులను కూడా తీసుకువస్తుంది. ధైర్యం లేనివారు ఈ ఉరుములకు బెంబేలెత్తి పోతారు. దైవ సందేశమూ అంతే. అది ఉద్భవించినపుడు మానవత కోసం విస్తృత స్థాయిలో విజయ మార్గాలను బహిర్గతం చేస్తుంది. దాంతో పాటు అందులో కొన్ని తాత్కాలికమైన నష్టాలు కూడా కనిపిస్తాయి. ఈ సందేశాన్ని గనక ఒప్పుకుంటే మనుషులు తమ బడాయిని చాలించి, అప్పటి వరకూ తాము అలవడిన జీవనశైలిని మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పరలోకానికి సంబంధించి అప్పటి వరకూ ఏర్పడి ఉన్న

భ్రమల వలయాన్ని ఛేదించి వాస్తవాలపై నమ్మకం ఉంచాల్సి వస్తుంది. ఈ రకమైన అడ్డంకులను చూసి వారు ఒక్కోసారి ఆగిపోతుంటారు. ఒక్కోసారి తటపటాయిస్తూనే కొన్ని అడుగులు ముందుకు వేస్తుంటారు. కాని ఈ 'జాగ్రత్తలు' వారికి ఏ విధంగానూ ఉపయోగపడవు. ఎందుకంటే వారు దేవుని పిలుపునకు హృదయపూర్వకంగా స్పందించకుండా తమను దేవుని దృష్టిలో శిక్షార్హులుగా నిరూపించుకుంటున్నారు.

21. ప్రజలారా! మిమ్మల్నీ, మీ పూర్వీకుల్నీ సృష్టించిన మీ ప్రభువును ఆరాధించండి. తద్వారానే మీరు (నరకాగ్ని నుండి) రక్షించబడే అవకాశముంది. 22. ఆయనే మీ కొరకు భూమిని పరుపుగానూ, ఆకాశాన్ని కప్పుగానూ చేశాడు. పై నుండి వర్షాన్ని కురిపించి, తద్వారా మీ కొరకు ఆహారంగా (జీవనోపాధిగా) రకరకాల పండ్లను, పంటలను పండించాడు. ఇది మీకు తెలిసినపుడు నిజ దైవానికి సాటిగా ఎవరినీ కల్పించకండి. 23. మేము మా దాసునిపై అవతరింపజేసిన ఈ వాక్కు గురించి మీకేదయినా సందేహముంటే, దీని వంటి ఒక్క అధ్యాయమయినా రచించి తీసుకురండి. నిజదైవం తప్ప మీ సహాయకులందరినీ ఇందు నిమిత్తం పిలుచుకోండి – మీరు సత్యసంధులే అయితే (ఈ పని చేసి చూపాలి)! 24. మీరు గనక ఇది చేయలేకపోతే – అది ఎన్నటికీ మీ వల్ల కాదు– మనుషులు, రాళ్ళు ఇంధనంగా మారే ఆ అగ్ని గురించి భయపడండి. అది సత్యతిరస్కారుల కోసం తయారు చేయబడి

يٰۤاَيُّهَا النَّاسُ اعْبُدُوْا رَبَّكُمُ الَّذِیْ
خَلَقَكُمْ وَالَّذِیْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ
تَتَّقُوْنَ ﴿۲۱﴾ الَّذِیْ جَعَلَ لَكُمُ الْاَرْضَ
فِرَاشًا وَّالسَّمَآءَ بِنَآءً ۪ وَّاَنْزَلَ مِنَ
السَّمَآءِ مَآءً فَاَخْرَجَ بِهٖ مِنَ الثَّمَرٰتِ
رِزْقًا لَّكُمْ ۚ فَلَا تَجْعَلُوْا لِلّٰهِ اَنْدَادًا
وَّاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿۲۲﴾ وَاِنْ كُنْتُمْ فِیْ رَیْبٍ
مِّمَّا نَزَّلْنَا عَلٰی عَبْدِنَا فَاْتُوْا بِسُوْرَةٍ مِّنْ
مِّثْلِهٖ ۪ وَادْعُوْا شُهَدَآءَكُمْ مِّنْ دُوْنِ
اللّٰهِ اِنْ كُنْتُمْ صٰدِقِیْنَ ﴿۲۳﴾ فَاِنْ لَّمْ
تَفْعَلُوْا وَلَنْ تَفْعَلُوْا فَاتَّقُوا النَّارَ الَّتِیْ
وَقُوْدُهَا النَّاسُ وَالْحِجَارَةُ ۖۚ اُعِدَّتْ
لِلْكٰفِرِیْنَ ﴿۲۴﴾ وَبَشِّرِ الَّذِیْنَ اٰمَنُوْا
وَعَمِلُوا الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ جَنّٰتٍ
تَجْرِیْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۭ كُلَّمَا

ఉంది. 25. విశ్వసించి, సదాచరణ చేసే వారికి స్వర్గవనాలు ఉన్నాయని, వాటి క్రింద సెలయేరులు ప్రవహిస్తూ ఉంటాయని శుభవార్త వినిపించు. ఆ తోటలలోని పండు వారికి తినటానికి ఇవ్వబడినప్పుడల్లా, 'ఇలాంటిదే ఇంతకు మునుపు కూడా మాకు ఇవ్వబడేది' అని వారంటారు. పరస్పరం పోలి ఉండే వస్తువులే వారికి లభిస్తాయి. అక్కడ వారికి పవిత్రమయిన జంట లభిస్తుంది. వారందులో కలకాలం ఉంటారు.

رُزِقُوا مِنْهَا مِنْ ثَمَرَةٍ رِّزْقًا ۙ قَالُوا
هَٰذَا الَّذِي رُزِقْنَا مِن قَبْلُ ۖ وَأُتُوا بِهِ
مُتَشَابِهًا ۖ وَلَهُمْ فِيهَا أَزْوَاجٌ
مُّطَهَّرَةٌ ۖ وَهُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٥﴾

---

మనుషులను మాత్రమే కాకుండా భూమ్యాకాశాలలో ఉన్న సమస్తాన్ని సృష్టించిన వాడు కేవలం అల్లాహ్‌యే. ఆయన సమస్త జగతిని ఎంతో యుక్తితో నిలిపి ఉంచాడు. ఆయన అనుక్షణం తన సృష్టితాల పోషకత్వం వహిస్తున్నాడు. కనుక మనుషులు చేయాల్సిందేమిటి? వారు ఎలాంటి భాగస్వామ్యం లేకుండా అల్లాహ్‌ను సృష్టికర్తగా, అధిపతిగా, ఉపాధి ప్రదాతగా అంగీకరించాలి. ఆయన్నే తమ సర్వస్వంగా భావించాలి. కాని దేవుడు కనిపించడు గనక మనిషి తనకు కానవచ్చే వస్తువునే చాలా ముఖ్యమైనదిగా తలపోసి దానిని సృష్టికర్త స్థానంలో ప్రతిష్ఠిస్తాడు. ఆ విధంగా అతను సృష్టించబడిన దానిని సృష్టికర్త స్థానంలో ప్రతిష్ఠిస్తాడు. ఆ విధంగా అతను సృష్టించబడిన దానిని సృష్టికర్తకు సమానంగా ఎంచుతాడు. ఒక్కోసారి దానికి దేవుని పేరు పెడతాడు. ఒక్కోసారి దేవుని పేరు పెట్టకుండానే దేవునికి పోటీగా నిలుపుతాడు.

ఇదే మానవుని అసలు మార్గవిహీనత. కాగా; మనిషి ఒక్కడైన దేవునికే గొప్ప స్థానం ఇవ్వాలని దైవప్రవక్త పిలుపు ఇస్తాడు. దైవాన్ని గాకుండా ఎవరెవరికి అతను పెద్దరికాన్ని కట్టబెట్టాడో ఆ స్థానం నుంచి వారిని దించేయాలని కూడా దైవప్రవక్త చెబుతాడు. ఈ విధంగా స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసన ఉద్యమం ఉధృతమైనప్పుడు తమ మనసును ఇతర స్థానాలలో కేంద్రీకృతం చేసిన వారి శిబిరాలలో కలకలం రేగుతుంది. ఈ దైవ సందేశం తమకు వ్యతిరేకంగా ఉందని వారు భావిస్తారు. అప్పటికే కాల్పనిక దేవునితో ప్రగాఢ సంబంధం ఏర్పడి ఉన్న

కారణంగాను, ఆ మిథ్యాదేవుళ్ళ ప్రేమ వారి హృదయాలలో గూడు కట్టుకున్న కారణంగానూ వారు మానవ సముదాయంలోని ఒకానొక మనిషి (ప్రవక్త) ఇచ్చే సందేశాన్ని సత్యమని అంగీకరించటానికి సుముఖంగా ఉండరు.

దేవుని తరఫున ప్రభవించిన 'సందేశం' లో తప్పనిసరిగా దివ్యతేజస్సు, దేవుని వైభవం ఉట్టిపడుతూ ఉంటుంది. అనితర సాధ్యమైన దాని శైలి, తిరుగులేని దాని సాక్ష్యాధారాలు అది దైవసందేశమని చాటుతుంటాయి. అయినప్పటికీ దాన్ని స్వీకరించేందుకు నిరాకరించిన వారికి దేవుని సామ్రాజ్యంలో నరకం తప్ప వేరొక చోట శరణు లభించదు. అయితే దైవ వాక్కులో దైవాన్ని పొందినవారు ఒక విధంగా నేటి ప్రపంచంలోనే రేపటి లోకాన్ని కానగలిగారు. పరలోకంలోని స్వర్గవనాలలో ప్రవేశింపచేయబడేది ఇలాంటి వారే.

26. దేవుడు దేనినీ ఉపమానంగా చెప్పటానికి సిగ్గుపడడు – చివరికి దోమ లేదా అంతకంటే అల్పమయినదయినా సరే! విశ్వసించిన వారు మాత్రం దానిని తమ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యమని తెలుసుకుంటారు. కాని సత్య తిరస్కారులు, 'ఇంతకీ ఈ ఉపమానం ఇవ్వటంలో దేవుని ఉద్దేశ్యమేమిటీ?' అని అడుగుతారు. ఈ విధంగా దేవుడు దీనిద్వారా ఎంతోమందిని మార్గ విహీనుల్ని చేస్తాడు, మరెంతో మందికి సన్మార్గం చూపుతాడు. అయితే ఆయన మార్గవిహీనతకులోను చేసేది అవిధేయు లను మాత్రమే. 27. (ఎందుకంటే) వారు దేవుని ఒడంబడికను స్థిరపరచిన మీదట భంగపరుస్తారు. దేవుడు కలప మని ఆజ్ఞాపించిన దానిని త్రెంచివేస్తారు. భువిలో విచ్ఛిన్నాన్ని సృష్టిస్తారు. నష్ట పోయేది ఇలాంటి వారే. 28. అసలు

إِنَّ اللَّهَ لَا يَسْتَحْيِي أَنْ يَضْرِبَ مَثَلًا مَا
بَعُوضَةً فَمَا فَوْقَهَا ۚ فَأَمَّا الَّذِينَ
آمَنُوا فَيَعْلَمُونَ أَنَّهُ الْحَقُّ مِنْ رَبِّهِمْ ۖ
وَأَمَّا الَّذِينَ كَفَرُوا فَيَقُولُونَ مَاذَا
أَرَادَ اللَّهُ بِهَٰذَا مَثَلًا ۘ يُضِلُّ بِهِ
كَثِيرًا وَيَهْدِي بِهِ كَثِيرًا ۚ وَمَا يُضِلُّ
بِهِ إِلَّا الْفَاسِقِينَ ﴿٢٦﴾ الَّذِينَ يَنْقُضُونَ
عَهْدَ اللَّهِ مِنْ بَعْدِ مِيثَاقِهِ وَيَقْطَعُونَ
مَا أَمَرَ اللَّهُ بِهِ أَنْ يُوصَلَ
وَيُفْسِدُونَ فِي الْأَرْضِ ۚ أُولَٰئِكَ هُمُ
الْخَاسِرُونَ ﴿٢٧﴾ كَيْفَ تَكْفُرُونَ بِاللَّهِ وَ

كُنْتُمْ اَمْوَاتًا فَاَحْيَاكُمْ ۚ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ
يُحْيِيْكُمْ ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢٨﴾ هُوَ
الَّذِيْ خَلَقَ لَكُمْ مَّا فِي الْاَرْضِ جَمِيْعًا ۚ
ثُمَّ اسْتَوٰۤى اِلَى السَّمَآءِ فَسَوّٰىهُنَّ سَبْعَ
سَمٰوٰتٍ ۚ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿٢٩﴾

మీరు నిజదైవాన్ని ఎలా తిరస్కరించ గలరు? యదార్థానికి నిర్జీవులుగా ఉన్న మీకు ఆయనే జీవం పోశాడు. మరి ఆయనే మీ ప్రాణాలు తీసేవాడు. మిమ్మల్ని తిరిగి బ్రతికించే వాడు కూడా ఆయనే. కడకు మీరంతా ఆయన వైపునకే మరలించబడతారు. 29. ఆయనే మీ కొరకు ధరణిలో ఉన్న వస్తువులన్నింటినీ సృష్టించాడు. తరువాత ఆయన ఆకాశం వైపు దృష్టిని కేంద్రీకరించి,(దానిని) సప్తాకాశాలుగా సవరించాడు. ఆయన ప్రతిదీ తెలిసినవాడు.

---

ఒక దాసునిపై దేవునికి గల మొట్టమొదటి హక్కు ఏమిటంటే, అతను సృష్టికర్తకు–సృష్టించబడిన వానికి మధ్య తొలినాటి నుంచే నెలకొని ఉన్న దాస్యపు ఒడంబడికను నెరవేర్చాలి. తరువాత అతను మనుషుల మధ్య ఉంటూ ఏ ఏ సంబంధాలను ఏర్పరచుకోవలసిందిగా, మరే హక్కులను నెరవేర్చవలసిందిగా దేవుడు ఆదేశించాడో వాటిని సజావుగా నెరవేర్చాలి, ఇది రెండవది. మూడో విషయం ఏమిటంటే; దేవుడు తన దాసుల్లో నుండి ఒకానొక వ్యక్తిని ఎన్నుకొని అతని ద్వారా తన సందేశాన్ని ప్రకటించినపుడు అతనికి వ్యతిరేకంగా లేనిపోని విషయాలను కల్పించి ప్రజాబాహుళ్యంలో అతని గురించి అపోహలు సృష్టించరాదు. సత్య సందేశమివ్వటం అంటే ప్రజాబాహుళ్యాన్ని సహజ ధర్మంపై తీసుకువచ్చే కృషి చేయటమే. కాబట్టి జనులను అతని నుండి ఆపటం అంటే భువిలో కల్లోలాన్ని రేకెత్తించే నేరానికి ఒడిగట్టడమే.

దేవుడు చేసిన మహోపకారం ఏమిటంటే, ఆయన మనిషిని శూన్యంలో నుండి ఉనికిలోకి తెచ్చాడు. ఈ ఉపకారానికి గాను మనిషి నిలువెల్లా తనను ఆయనకు సమర్పించుకోవాలి. మరి అల్లాహ్ మనిషిని సృష్టించి ఇట్టే వదలిపెట్టలేదు. అతను నివసించటానికి ఎంతో సానుకూలమైన భూమండలాన్ని ప్రసాదించాడు. భౌతికంగా అతని జీవిక కోసం అద్భుతమైన ఏర్పాట్లు చేశాడు. అంతేకాదు, ఆధ్యాత్మికంగా అతనికి మార్గదర్శకత్వం వహించాడు. ఏక్షణంలోనైనా మనిషిని

మృత్యువు కబళించవచ్చు. అకస్మాత్తుగా అతను విశ్వయజమాని ఎదుట తన ప్రాపంచిక జీవితపు లెక్క కోసం హాజరు పరచబడవచ్చు. కాబట్టి మనిషి ఆపాదమస్తకం దేవుని వాడుగా జీవించాలి. ఆయన్ని స్మరించాలి. ఆయనకు విధేయుడై జీవించాలి. జీవితాంతం దేవుని దాసుడుగా గడపాలి.

దైవప్రవక్త ఇచ్చే సందేశం ఇంత స్పష్టంగా, హేతుబద్ధంగా ఉన్నప్పటికీ చాలా మంది ఎందుకు దానిని స్వీకరించరు? దీనికి అతిపెద్ద కారణం అభూత కల్పనల ఉపద్రవం. మనిషిలో ఉపదేశం గ్రహించే గుణం లేనప్పుడు అతను ఏ విషయాన్ని కూడా గంభీరంగా (సీరియస్‌గా) తీసుకోడు. అతను విషయాన్ని స్థూలదృష్టితో చూసి, అందులో తప్పులెన్నేందుకు యత్నిస్తాడు. ఆ విధంగా అతను ఈ సందేశంలో సమంజసత్వం లేదని విమర్శనాస్త్రం సంధిస్తాడు. సమంజసత్వం అనేది ఉంటే ఇందులో ఇలాంటి చిన్న చిన్న ఉపమానాలు ఉండేవి కావు అని అంటాడు. అయితే ఉపదేశాన్ని గ్రహించేవారు సకారాత్మకంగా ఆలోచిస్తారు. సత్యాన్ని తెలుసుకోవటంలో వారికి అట్టే సమయం పట్టదు. ఒక 'దోమ' ఉపమానం ద్వారా విషయాన్ని బోధపరచినాసరే!

30. 'నేను భువిలో ఒక ఖలీఫా (పరంపరానుగతంగా వచ్చేవాని)ని చేయబోతున్నాన'ని నీ ప్రభువు దైవదూతలతో అన్నప్పుడు, దైవదూతలు 'ఏమిటీ, భూలోకంలో కల్లోలాన్ని సృష్టించి, రక్తపాతానికి ఒడిగట్టే వానిని వసింపజేస్తావా (ప్రభూ)? మేమెలాగూ నిన్ను స్తుతిస్తూ, నీ పవిత్రతను కొనియాడుతూ ఉన్నాము కదా!' అన్నారు. దానికి ఆయన, 'నిశ్చయంగా మీకు తెలియనివెన్నో నాకు తెలుసు' అన్నాడు. 31. తరువాత ఆయన ఆదంకు అన్ని పేర్లనూ నేర్పాడు. ఆ తరువాత వాటిని దైవదూతల ముందు ప్రవేశపెట్టి, 'మీరు

وَاِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ اِنِّىْ جَاعِلٌ
فِى الْاَرْضِ خَلِيْفَةً ؕ قَالُوْٓا اَتَجْعَلُ
فِيْهَا مَنْ يُّفْسِدُ فِيْهَا وَيَسْفِكُ
الدِّمَآءَ ۚ وَنَحْنُ نُسَبِّحُ بِحَمْدِكَ
وَنُقَدِّسُ لَكَ ؕ قَالَ اِنِّىْٓ اَعْلَمُ مَا لَا
تَعْلَمُوْنَ ﴿۳۰﴾ وَعَلَّمَ اٰدَمَ الْاَسْمَآءَ كُلَّهَا
ثُمَّ عَرَضَهُمْ عَلَى الْمَلٰٓئِكَةِ ۙ فَقَالَ
اَنْۢبِـُٔوْنِىْ بِاَسْمَآءِ هٰٓؤُلَآءِ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿۳۱﴾ قَالُوْا سُبْحٰنَكَ لَا عِلْمَ

لَنَآ اِلَّا مَا عَلَّمْتَنَا ۭ اِنَّكَ اَنْتَ الْعَلِيْمُ
الْحَكِيْمُ ۝۳۲ قَالَ يٰٓاٰدَمُ اَنْۢبِئْهُمْ
بِاَسْمَاۗىِٕهِمْ ۚ فَلَمَّآ اَنْۢبَاَھُمْ
بِاَسْمَاۗىِٕهِمْ ۙ قَالَ اَلَمْ اَقُلْ لَّكُمْ اِنِّىْٓ
اَعْلَمُ غَيْبَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۙ
وَاَعْلَمُ مَا تُبْدُوْنَ وَمَا كُنْتُمْ تَكْتُمُوْنَ ۝۳۳

సత్యశీలురే అయితే వీరి పేర్లేమిటో చెప్పండి?' అన్నాడు. 32. దైవదూతలు ఇలా అన్నారు, '(మహాప్రభూ!) నీవు పరమ పవిత్రుడవు. నీవు మాకు తెలియ జేసినది మాత్రమే మాకు తెలుసు. నిశ్చయంగా నీవు జ్ఞాన సంపన్నుడవు. యుక్తిపరుడవు.' 33. అప్పుడు దేవుడు ఆదంతో, 'ఓ ఆదం! వారి పేర్లేమిటో తెలియజెయ్యి' అని అనగానే, ఆదం ఆ పేర్లన్నీ తెలియజేశాడు. అప్పుడు దేవుడు దైవదూతలతో ఇలా చెప్పాడు: "భూమ్యా కాశాలలో గోప్యంగా ఉన్న విషయాలన్నీ నాకు మాత్రమే తెలుసనీ, మీరు వెల్లడించేవీ, దాచిపెట్టేవి కూడా నాకు తెలుసనీ నేను మీకు చెప్పలేదా!?"

---

'ఖలీఫా' అంటే ఒకరి తదనంతరం అతని స్థానాన్ని భర్తీ చేసేవాడు అని అర్థం. అనువంశిక రాజరిక వ్యవస్థ ఉన్న కాలంలో ఈ పదం పరిపాలకుల నేపథ్యంలో విరివిగా ఉపయోగించబడేది. అంటే ఒకరి తరువాత మరొకరు అధికార పీఠాన్ని అధిష్టించేవారు అన్నమాట. ఆ విధంగా 'ఖలీఫా' అనే పదం అధికారంలో ఉన్న వ్యక్తికి చాలా దగ్గర పదంగా మారిపోయింది.

అల్లాహ్ మనిషిని సృష్టించినపుడు, అతను భువిపై స్వేచ్ఛాధికారం కల వానిగా ఉంటాడని నిర్ణయించుకున్నాడు. అధికారం కలిగిన వానిగా ఉండి మనిషి చెడిపోతాడేమో, భువిలో రక్తపాతం సృష్టిస్తాడేమోనని దైవదూతలకు అనుమానం వచ్చింది. వారి అనుమానం కొట్టివేయదగినది కాదు. అల్లాహ్‌కు కూడా ఈ విషయం తెలుసు. స్వేచ్ఛ-అధికారం పొందిన మానవాళిలో అధికులు అధికార దుర్వినియోగా నికి పాల్పడి విచ్చలవిడిగా ప్రవర్తిస్తే, కొంతమంది అధికారం ఉండి కూడా తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకుంటారని, తమ ప్రభువు ఔన్నత్యాన్ని తెలుసుకుని, ఎలాంటి నిర్బంధం లేకుండా తమ విచక్షణా జ్ఞానాన్ని అనుసరించి తనకు ఆత్మసమర్పణ చేసుకొనే వారు ఉంటారన్న విషయం కూడా అల్లాహ్‌కు తెలుసు. ఈ రెండవ రకం జనులు మానవాళిలో తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ పంట గింజల మాదిరిగా

ఎంతో విలువైన వారు. పంట కోతకు వచ్చినప్పుడు అందులో గడ్డి ఉంటుంది, పొట్టు ఉంటుంది. కాని గింజలు తక్కువే ఉంటాయి. విలువైన కొన్ని గింజల కోసం అంతగా విలువలేని గడ్డిని కూడా పెంచవలసి వస్తుంది.

అల్లాహ్ తన శక్తితో ఆదం సంతతినంతటినీ ఒకేసారి హాజరు పరిచాడు. దైవదూతలనుద్దేశించి, వీళ్ళంతా ఆదం సంతతికి చెందినవారు. వీరు ఎవరో, ఎలాంటివారో చెప్పండి అన్నాడు. తెలియక పోవటం చేత దైవదూతలు అవాక్కయ్యారు. అల్లాహ్ ఆదమ్‌కు వారి పేర్లు తెలియపరిచాడు. వారి వ్యక్తిత్వాలను పరిచయం చేశాడు. దైవదూతలకు అప్పుడు తెలిసివచ్చింది – ఆదం సంతతిలో కల్లోల జనులతోపాటు సంస్కరణాభిలాషులు, భక్తిపరులు కూడా ఉంటారని!

మనిషి చేసే మహాపరాధం ప్రభువును త్రోసిపుచ్చటం. ఆ తరువాత భువిలో కల్లోలాన్ని రేకెత్తించటం, రక్తపాతం సృష్టించటం. భూమిపై దేవుడు స్థాపించిన సహజ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసే కార్యకలాపాలను సాగించటం ఏ వ్యక్తికీ, ఏ వర్గానికీ ధర్మసమ్మతం కాదు. అన్యాయంగా ఒక మనిషి మరో మనిషిని చంపటం ధర్మం కాదు. ఈ రకమైన ప్రతి చేష్ట మనిషిని దైవకారుణ్యానికి దూరాన విసరివేస్తుంది. భువిలో దేవుడు చేసిన సహజ వ్యవస్థను నెలకొనేలా చూడటం సంస్కరణ అనిపించుకుంటుంది. భూమిలోని సహజ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయటం కల్లోలం, అరాచకం అనిపించుకుంటుంది.

34. మేము దైవదూతలతో, 'మీరు ఆదం ముందు సాష్టాంగపడండి' అని అన్నప్పుడు, వారంతా సాష్టాంగ ప్రణామం చేశారు. కాని ఇబ్లీసు (సాతాను) మాత్రం సాష్టాంగపడలేదు. అతను నిరాకరించాడు. గర్విష్టి అయి, అవిశ్వాసులలో చేరిపోయాడు. 35. మేము అతనితో, 'ఓ ఆదం! నీవూ, నీ భార్య – ఇద్దరూ కలసి స్వర్గంలో హాయిగా ఉండండి. మీరు కోరిన చోటి నుండి స్వేచ్ఛగా తినండి. అయితే ఆ చెట్టు దరిదాపులకు మాత్రం వెళ్ళకండి. వెళ్ళారో, దుర్మార్గులలో చేరిపోతారు (జాగ్రత్త!)' అని సావధాన

وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ
فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ اَبٰى
وَاسْتَكْبَرَ ٝ وَكَانَ مِنَ الْكٰفِرِيْنَ ﴿۳۴﴾ وَ
قُلْنَا يٰٓاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ
الْجَنَّةَ وَكُلَا مِنْهَا رَغَدًا حَيْثُ شِئْتُمَا ۪
وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ
الظّٰلِمِيْنَ ﴿۳۵﴾ فَاَزَلَّهُمَا الشَّيْطٰنُ عَنْهَا
فَاَخْرَجَهُمَا مِمَّا كَانَا فِيْهِ ۪ وَقُلْنَا

పర్చాము. 36. కాని షైతాన్ (ఆ చెట్టు ద్వారానే) వారిద్దరినీ ఏమార్చి, వారిని వారి (స్వర్గ) సుఖాల నుండి బయటికి తీయించాడు. అప్పుడు మేము వారితో, 'మీరు ఇక్కణ్ణుంచి దిగిపోండి. మీరు పరస్పరం శత్రువులు. ఒక నిర్ణీత గడువు వరకు మీరు భూమి మీదే ఉండి, ప్రయోజనం పొందవలసి ఉంటుంది' అని సూచించాము. 37. అప్పుడు ఆదం తన ప్రభువు నుండి కొన్ని (ప్రార్థనా) వచనాలు నేర్చుకుని ప్రార్థించగా ఆయన అతనివైపు దయతో మరిలాడు. నిశ్చయంగా ఆయన పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడూ, కృపాసాగరుడు. 38. మేమిలా అన్నాము : 'మీరంతా ఇక్కణ్ణుంచి దిగిపోండి. నా తరఫు నుండి ఏదయినా మార్గదర్శక సూచన మీ వద్దకు వచ్చినపుడు, ఆ మార్గదర్శకత్వాన్ని అనుసరించే వారికి ఎలాంటి భయం గానీ, దుఃఖంగానీ ఉండదు. 39. ఎవర యితే దానిని కాదని, మా సూచనలను అసత్యమంటూ త్రోసిపుచ్చుతారో, అలాంటివారే నరకవాసులు. వారందులో శాశ్వతంగా మగ్గుతూ ఉంటారు.

اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِي
الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿٣٦﴾
فَتَلَقّٰىٓ اٰدَمُ مِنْ رَّبِّهٖ كَلِمٰتٍ فَتَابَ
عَلَيْهِ ۗ اِنَّهٗ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿٣٧﴾
قُلْنَا اهْبِطُوْا مِنْهَا جَمِيْعًا ۚ فَاِمَّا
يَاْتِيَنَّكُمْ مِّنِّىْ هُدًى فَمَنْ تَبِعَ هُدَاىَ
فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٣٨﴾
وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ
اُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا
خٰلِدُوْنَ ﴿٣٩﴾ ع

---

అల్లాహ్ ఆదమ్‌ను దైవదూతల, ఇబ్లీస్ మధ్యన నిలబెట్టాడు. సజ్దా (సాష్టాంగ ప్రణామం) అనే పరీక్ష ద్వారా ఆదమ్‌కు క్రియాత్మకంగా ఒక పాఠం నేర్పాడు. అదేమిటంటే; భువిలో రెండు మార్గాలకు అవకాశం ఉంటుంది. ఒకటి: దైవదూతల మాదిరిగా దైవాదేశం ముందు తలొగ్గటం – రెండు: ఇబ్లీసు మాదిరిగా తమను గొప్పవారిగా ఊహించుకుని ఎదుటివారి ముందు తల ఒగ్గటానికి నిరాకరించటం. మనిషి జీవితమంతా ఈ పరీక్ష చుట్టూనే తిరుగుతుంది. ఈ లోకంలో మనిషి

రెండు వైఖరులలో ఏదో ఒక వైఖరిని ఎన్నుకోవలసి ఉంటుంది. ఒకటి: దైవదూతల వైఖరి. అంటే ప్రపంచంలో ఏ వ్యవహారం ఎదురైనా మనిషి సత్యం, న్యాయం ముందు తలవంచాలి. రెండు: షైతానీ(పైశాచిక) వైఖరి. అంటే ఏదైనా వ్యవహారం ఎదురైనప్పుడు మనిషిలోని ఓర్వలేనితనం, గర్వాహంకారం జాగృతమవటం. ఈ రకమైన మనస్తత్వం మూలంగా మనిషి ఎదుటి వాని ముందు తలవంచటానికి నిరాకరించటం.

'నిషిద్ధ వృక్షం' వ్యవహారం కూడా ఒక క్రియాత్మక గుణపాఠమే. మనిషి ఆలోచనలు పెడత్రోవ పట్టడం ఇక్కడి నుండే ప్రారంభమవుతుందని దీని ద్వారా అవగతం అవుతుంది. షైతాన్ కవ్వింపులకు దాసోహం అంటూ దేవుడు విధించిన హద్దును దాటడంతోనే మనిషి మార్గభ్రష్టుడవుతాడు. 'వారించబడిన పండు'ను తినగానే మనిషి దైవ సహాయానికి దూరమైపోయాడు. మరో మాటలో చెప్పాలంటే స్వర్గంలో ఉండే అర్హతను కోల్పోయాడు. అయితే ఈ లోటు పూరించనలవి కానిది మాత్రం కాదు. మనిషి తన ప్రభువు వైపునకు మరలే మార్గం తెరచే ఉంటుంది. ప్రభువు సమక్షంలో క్షమాభిక్షకై వేడుకునే అవకాశం ఇవ్వబడుతుంది. ఆ విధంగా దాసుడు తన వైపునకు మరలివచ్చిననాడు దేవుడు కూడా అతని వైపునకు దయాభావంతో మరలుతాడు. అతనెప్పుడూ పాపమే చేయనట్లుగా అతన్ని ప్రక్షాళనం చేసి పరిశుద్ధపరుస్తాడు.

ఏదేని మానవ సముదాయంలో లేక జనావాసంలో దైవసందేశం పరిచయం అవటం కూడా ఒక రకమైన కఠిన పరీక్షే. సత్య సందేశప్రదాత కూడా ఒక విధంగా 'ఆదమ్' వంటివాడే. అతని ముందు జనులు తలవంచాలి. వారు గనక తమలోని అసూయ కారణంగా అందుకు అంగీకరించకపోతే వారు ఇబ్లీస్ వైఖరిని అవలంబించారన్నమాట! దేవుడు ప్రత్యక్షంగా ప్రపంచంలో రాడు. ఆయన తన నిదర్శనాల ద్వారా జనులను పరికిస్తాడు. దైవ నిదర్శనంలో దైవాన్ని పొందినవాడే నిజానికి దైవాన్ని పొందాడు. దైవ నిదర్శనంలో దైవాన్ని పొందనివాడు దైవానికి దూరం అయ్యాడు.

40. ఇస్రాయీలు సంతతివారలారా! నేను మీకు చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీరు నాకిచ్చిన మాటను నిలబెట్టుకోండి. నేను మీకు చేసిన

يَٰبَنِىٓ إِسْرَٰٓءِيلَ ٱذْكُرُوا۟ نِعْمَتِىَ ٱلَّتِىٓ
أَنْعَمْتُ عَلَيْكُمْ وَأَوْفُوا۟ بِعَهْدِىٓ أُوفِ
بِعَهْدِكُمْ وَإِيَّٰىَ فَٱرْهَبُونِ ۝٤٠ وَ

వాగ్దానాన్ని నెరవేరుస్తాను. మీరు నాకు మాత్రమే భయపడండి. 41. నేను అవతరింపజేసిన దానిని (ఖుర్ఆన్ గ్రంథాన్ని) విశ్వసించండి. అది మీ వద్ద ఉన్న దానికి (తౌరాత్ గ్రంథానికి) ధ్రువీకరణగా ఉంది. అందరికంటే ముందు మీరు దానిని తిరస్కరించిన వారు కారాదు. నా సూక్తులను కొద్ది పాటి మూల్యానికి అమ్ముకోకండి. నాకు మాత్రమే భయపడండి. 42. సత్యాన్ని అసత్యంతో కలగాపులగం చేయకండి. తెలిసి కూడా సత్యాన్ని కప్పి పుచ్చకండి. 43. నమాజును స్థాపించండి, జకాత్‌ను చెల్లించండి, రుకూ చేసే (వంగే) వారితో పాటు మీరూ రుకూ చేయండి (వంగండి). 44. మీరు జనులకైతే మంచిని చేయమని ఆజ్ఞాపిస్తారు. కాని మిమ్మల్ని మీరు మరచిపోతున్నారే! వాస్తవానికి మీరు గ్రంథ పారాయణం కూడా చేస్తున్నారు. ఏమిటీ, ఆ మాత్రం అర్థం చేసుకోలేరా? 45. సహనం ద్వారా, నమాజు ద్వారా సహాయం అర్థించండి. నిశ్చయంగా అది కష్టమయిన అభ్యాసమే – కాని భయభక్తులు గల వారికి (అది కష్టమేమీ కాదు) ! 46. వారు తమ ప్రభువును కలుసు కోవలసి ఉందనీ, ఆయన వైపునకే మరలవలసి ఉందని భావిస్తుంటారు.

اٰمِنُوْا بِمَآ اَنْزَلْتُ مُصَدِّقًا لِّمَا مَعَكُمْ
وَلَا تَكُوْنُوْٓا اَوَّلَ كَافِرٍ بِهٖ ۖ وَ لَا
تَشْتَرُوْا بِاٰيٰتِيْ ثَمَنًا قَلِيْلًا ۡ وَّاِيَّايَ
فَاتَّقُوْنِ ﴿٤١﴾ وَلَا تَلْبِسُوا الْحَقَّ
بِالْبَاطِلِ وَتَكْتُمُوا الْحَقَّ وَ اَنْتُمْ
تَعْلَمُوْنَ ﴿٤٢﴾ وَ اَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا
الزَّكٰوةَ وَارْكَعُوْا مَعَ الرّٰكِعِيْنَ ﴿٤٣﴾
اَتَاْمُرُوْنَ النَّاسَ بِالْبِرِّ وَتَنْسَوْنَ
اَنْفُسَكُمْ وَاَنْتُمْ تَتْلُوْنَ الْكِتٰبَ ؕ اَفَلَا
تَعْقِلُوْنَ ﴿٤٤﴾ وَاسْتَعِيْنُوْا بِالصَّبْرِ
وَالصَّلٰوةِ ؕ وَ اِنَّهَا لَكَبِيْرَةٌ اِلَّا عَلَى
الْخٰشِعِيْنَ ۙ﴿٤٥﴾ الَّذِيْنَ يَظُنُّوْنَ اَنَّهُمْ
مُّلٰقُوْا رَبِّهِمْ وَاَنَّهُمْ اِلَيْهِ رٰجِعُوْنَ ﴿٤٦﴾ ع

ఏదైనా ఒక మానవ వర్గం వద్దకు దేవుడు తన ప్రవక్తను పంపి అతని ద్వారా వారి కొరకు శాశ్వితమైన సాఫల్యమార్గం తెరచాడంటే ఆ మార్గానికి అతి పెద్ద వరం ప్రసాదించాడన్నమాట! అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్(స) రాక పూర్వం ఈ వరం ఇస్రాయీల్ సంతతికి(యూదులకు) ప్రసాదించబడింది. కాని కాలక్రమేణా వారు ఆ వరప్రసాదాన్ని నిర్లక్ష్యం చేశారు. ధర్మం వారి దృష్టిలో ఒక రకమైన మొక్కుబడి సంప్రదాయంగా మిగిలిపోయింది. అది మనస్ఫూర్తిగా అవలంబించే ధర్మంగా మిగల లేదు. ముహమ్మద్(స) ప్రభవనంతో ధర్మావలంబన లోని వాస్తవికత తేటతెల్లమైంది. దాంతో సత్యాగ్ని కణం అణగారి వున్నవారు వెంటనే ఆయన(స) పలుకులోని సత్యాన్ని పసిగట్టి ఆయన సహచరులుగా మారిపోయారు. తాతముత్తాతల ఆచార సంప్రదాయాలనే దైవ ధర్మంగా పరిగణించేవారికి ప్రవక్త(స) పిలుపు వింతగా తోచింది. వారు ఆందోళనకు లోనయ్యారు. ఆయన(స)కు వ్యతిరేకులు అయిపోయారు.

మరి చూడబోతే తౌరాతు గ్రంథంలో ఆయన(స) దైవదౌత్యం గురించి చాలా స్పష్టమైన సూచనలు ఉన్నాయి. వాటి ఆధారంగా ముహమ్మద్(స) సందేశంలోని సత్యతను గుర్తించటం వారికి ఏ మాత్రం కష్టతరం కాదు. కాని ప్రాపంచిక స్వప్రయోజనాల, పరమార్థాల కోసం వారు ఆయన్ని ప్రవక్తగా అంగీకరించలేదు. శతాబ్దాల తరబడి సమాజంలో వ్రేళ్ళూనుకున్న ఆచార సంప్రదాయాల మూలంగా వారికి మత సారథ్యం ప్రాప్తించింది. వారు పెద్దపెద్ద పీఠాలను అలంకరించి ప్రజల శ్రద్ధాసక్తులకు కేంద్రంగా తయారయ్యారు. మతం పేరిట వారికి ఏడాది పొడుగూత రకరకాల నజరానాలు లభించేవి. అరేబియాలో ప్రభవించిన ఈ ప్రవక్త చెప్పే సత్యాన్ని అంగీకరిస్తే వారి మత పెద్దరికం అంతమవు తుంది. స్వప్రయోజనాల సౌధం ఒక్కసారిగా కుప్ప కూలిపోతుంది. ఎందుకంటే అప్పటి వరకూ యూదులకు అరేబియాలో మత ప్రాతినిధ్యపు హోదా ఉండేది. ప్రజలు వారిని అరబీ ప్రవక్త గురించి ప్రశ్నించేవారు. వారు అంతిమ దైవప్రవక్త గురించి 'అమాయకంగా' ఒక సందేహాస్త్రం సంధించేవారు. దాంతో ఆయన(స) కార్యక్రమమంతా ప్రజల దృష్టిలో అనుమానాస్పదం అయిపోయేది. 'సత్యాన్ని సేవించండి, సత్యావలంబీకులను సమర్థించండి' అని యూదులు తమ ఉపన్యాసాలలో ప్రజలకు బోధించేవారు. కాని సత్యాన్ని సమర్థించే తమ వంతు రాగానే వారు వెనుకంజవేశారు.

దేవుని పిలుపుపై 'హాజరయ్యాను' అని చెప్పేటప్పుడు మనిషి తన జీవనశైలిని మార్చుకోవలసి రావటం, గౌరవ స్థానాలను త్యాగం చేయవలసిన పరిస్థితి ఏర్పడటం నిజంగా కఠిన పరీక్షే. ముఖ్యంగా ప్రాపంచికంగా ఓ వెలుగు వెలిగిపోయిన వారికి ఇది మహాదుర్లభంగా ఉంటుంది. అయితే భయభక్తులతో జీవించే వారికి ఈ విషయాలు అవరోధంగా ఉండవు. జనులు ప్రాపంచిక ఆర్భాటాలు, వినోదాల ద్వారా పొందే తృప్తిని వారు దైవనామస్మరణ ద్వారా, దైవమార్గంలో ఖర్చుపెట్టడం ద్వారా, దైవాజ్ఞ ముందు తలొగ్గటం ద్వారా పొందుతారు. భయపడవలసింది దైవాగ్రహానికే గాని ప్రాపంచిక కష్ట నష్టాలకు కాదు అన్న సంగతిని వారు బాగా గ్రహిస్తారు.

---

47. ఇస్రాయీలు సంతతివారలారా! నేను మీకు చేసిన మేలును, లోకవాసులపై నేను మీకు ప్రసాదించిన ఆధిక్యతను (ఓసారి) జ్ఞప్తికి తెచ్చుకోండి. 48. ఏ ప్రాణీ మరో ప్రాణికి ఏ విధంగానూ తోడ్పడలేని, ఎవరి సిఫారసూ ఆమోదించబడని, ఎవరి పాప పరిహారమూ స్వీకరించబడని, ఎవరికీ ఎలాంటి సహాయమూ అందని ఆ దినానికి భయపడండి. 49. ఫిరౌను జనుల చెర నుండి మేము మిమ్మల్ని విడిపించిన సందర్భం కూడా జ్ఞాపకం చేసుకోదగినదే. వారు మిమ్మల్ని నానా యాతనలకు గురిచేసేవారు. వారు మీ మగపిల్లలను వధించి, మీ స్త్రీలను మాత్రం బ్రతికి ఉండనిచ్చేవారు. ఇది మీ ప్రభువు తరఫు నుండి మీకు పెట్టబడిన కఠిన పరీక్ష. 50. అప్పుడు మేము మీ కొరకు సముద్రాన్ని చీల్చి, మిమ్మల్ని సురక్షితంగా ఆ దరికి చేర్చాము. మీరు చూస్తూ ఉండగానే ఫిరౌను జనులను (సముద్రంలో) ముంచివేశాము. 51. మేము మూసాతో

يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ اذْكُرُوْا نِعْمَتِيَ الَّتِيْٓ
اَنْعَمْتُ عَلَيْكُمْ وَاَنِّيْ فَضَّلْتُكُمْ عَلَى
الْعٰلَمِيْنَ ﴿٤٧﴾ وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِيْ
نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْـًٔا وَّلَا يُقْبَلُ مِنْهَا
شَفَاعَةٌ وَّلَا يُؤْخَذُ مِنْهَا عَدْلٌ وَّلَا هُمْ
يُنْصَرُوْنَ ﴿٤٨﴾ وَاِذْ نَجَّيْنٰكُمْ مِّنْ اٰلِ
فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْٓءَ الْعَذَابِ
يُذَبِّحُوْنَ اَبْنَآءَكُمْ وَيَسْتَحْيُوْنَ
نِسَآءَكُمْ ۭ وَفِيْ ذٰلِكُمْ بَلَاۗءٌ مِّنْ رَّبِّكُمْ
عَظِيْمٌ ﴿٤٩﴾ وَاِذْ فَرَقْنَا بِكُمُ الْبَحْرَ
فَاَنْجَيْنٰكُمْ وَاَغْرَقْنَآ اٰلَ فِرْعَوْنَ وَ
اَنْتُمْ تَنْظُرُوْنَ ﴿٥٠﴾ وَاِذْ وٰعَدْنَا مُوْسٰٓى

నలభై రాత్రుల వాగ్దానం చేసి (పిలి పించి)నపుడు, అతని పరోక్షంలో మీరు ఆవుదూడను ఆరాధ్య దైవంగా చేసుకుని దుర్మార్గానికి పాల్పడ్డారు. 52. ఇంత జరిగిన తరువాత కూడా మేము మిమ్మల్ని క్షమించాము – బహుశా మీరు కృతజ్ఞులవుతారేమోనని! 53. (జ్ఞాపకం చేసుకోండి!) మేము మూసాకు గ్రంథాన్నీ, (సత్యా సత్యాలను స్పష్టంగా వేరుపరచే) గీటురాయినీ ప్రసాదించాము – తద్వారా మీరు సన్మార్గం పొందు తారని. 54. మూసా తన జాతి వారితో ఇలా అన్నప్పటి సంగతి : 'ఓ నా జాతి జనులారా! ఆవుదూడను ఆరాధ్య దైవంగా చేసుకుని మీరు మీ ఆత్మలకు తీరని అన్యాయం చేసుకున్నారు. కనుక పశ్చాత్తాపభావంతో మిమ్మల్ని సృష్టించిన వాని వైపునకు మరలండి. మీలోని అపరాధ జనులను హతమార్చండి. మీ సృష్టికర్త దృష్టిలో ఇదే మీ కొరకు సరైనది.' అప్పుడు దేవుడు మీ పశ్చాత్తాపాన్ని ఆమోదించాడు. నిశ్చయంగా ఆయన పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, దయా గుణం కలవాడు. 55. మీరు మూసాతో, 'ఓ మూసా! మేము మా చర్మచక్షువులతో దైవాన్ని వీక్షించనంత వరకూ నిన్ను విశ్వసించేది లేదు' అని (తెగేసి) చెప్పి నపుడు, మీరు చూస్తుండగానే అమాంతం మీపై పిడుగుపడింది. 56. అయినా మరణించిన మీదట మిమ్మల్ని తిరిగి లేపాము – మీరు కృతజ్ఞతా భావంతో మసలుకుంటారేమోనన్న ఉద్దేశంతో!

اَرْبَعِيْنَ لَيْلَةً ثُمَّ اتَّخَذْتُمُ الْعِجْلَ مِنْۢ
بَعْدِهٖ وَاَنْتُمْ ظٰلِمُوْنَ ﴿٥١﴾ ثُمَّ عَفَوْنَا
عَنْكُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ لَعَلَّكُمْ
تَشْكُرُوْنَ ﴿٥٢﴾ وَاِذْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ
وَالْفُرْقَانَ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿٥٣﴾ وَاِذْ
قَالَ مُوْسٰى لِقَوْمِهٖ
يٰقَوْمِ اِنَّكُمْ ظَلَمْتُمْ اَنْفُسَكُمْ
بِاتِّخَاذِكُمُ الْعِجْلَ فَتُوْبُوْٓا اِلٰى
بَارِىِٕكُمْ فَاقْتُلُوْٓا اَنْفُسَكُمْ ؕ ذٰلِكُمْ خَيْرٌ
لَّكُمْ عِنْدَ بَارِىِٕكُمْ ؕ فَتَابَ عَلَيْكُمْ ؕ
اِنَّهٗ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿٥٤﴾ وَاِذْ قُلْتُمْ
يٰمُوْسٰى لَنْ نُّؤْمِنَ لَكَ حَتّٰى نَرَى اللّٰهَ
جَهْرَةً فَاَخَذَتْكُمُ الصّٰعِقَةُ وَاَنْتُمْ
تَنْظُرُوْنَ ﴿٥٥﴾ ثُمَّ بَعَثْنٰكُمْ مِّنْۢ بَعْدِ
مَوْتِكُمْ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٥٦﴾ وَظَلَّلْنَا
عَلَيْكُمُ الْغَمَامَ وَاَنْزَلْنَا عَلَيْكُمُ الْمَنَّ

57. మేము మీపై మేఘాల ఛాయను కల్పించాము. మీపై మన్న్, సల్వాలను (ఆహారంగా) దించాము. 'మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమయిన వస్తువులను తినండి' (అన్నాము). (ఆజ్ఞోల్లంఘనకు ఒడిగట్టి) వారు మాకెలాంటి నష్టం కలిగించలేదు. వారు తమ ఆత్మలకే నష్టం కలిగించుకున్నారు.

وَالسَّلْوٰى ۭ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ ۭ وَمَا ظَلَمُوْنَا وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝

---

యూదులకు అల్లాహ్ యావత్ప్రపంచంపై ఆధిక్యతను, ప్రాధాన్యతను ఇచ్చాడు. అంటే ఆయన వారిని తన ప్రత్యేక కార్యం కోసం ఎన్నుకున్నాడు. వారి ద్వారా ఇతర జాతుల వారికి తన ఇచ్ఛను తెలియపరిచాడు. ఈ ప్రవక్తా పరంపర హోదా ద్వారా వారికి ఇతరత్రా భౌతిక అనుగ్రహాలు కూడా ప్రసాదించాడు. సౌకర్యాలు కల్పించాడు. శత్రువులపై వారికి ప్రాబల్యాన్ని ఇచ్చాడు. క్షణికావేశానికి లోనై చేసిన పాపాలను క్షమించాడు. అత్యవసర పరిస్థితులలో అసాధారణమైన రీతిలో సహాయపడ్డాడు. దేవుని తరఫున వారికి ఆహార ఏర్పాటు కూడా చేయటం జరిగింది. ఈ దైవానుగ్రహాల విషయంలో యూదుల తరువాతి తరాల వారు పొరబడ్డారు. తాము దైవకటాక్షానికి నోచుకున్న విశిష్ఠ సముదాయం అని వారు భ్రమపడ్డారు. ఎట్టి పరిస్థితిలోనూ తాము పరలోకంలో దేవుని చేత సత్కరించబడతామని భాష్యాలు చెప్పుకున్నారు. కాని దైవ సంప్రదాయం ఇది కాదు. ఏ మానవ సముదాయమైనాసరే అది చేసిన తప్పుల గురించి భావితరాల వారిని నిలదీయటం జరుగదు. ఎవరి తప్పులకు వారే బాధ్యులు. దేవుడు ప్రతి ఒక్కరి నుండి వేర్వేరుగా లెక్క తీసుకుంటాడు. దేవుని తీర్పు దినం చాలా కఠినంగా ఉంటుంది. అక్కడ ఎవరు చేసుకున్న కర్మలు వారి వెంట ఉంటాయి. బరువు మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు.

సిసలైన ధార్మికత ఏమిటంటే మనిషి అల్లాహ్‌ను తప్ప వేరొకరిని ఆరాధ్య దైవంగా చేసుకోకూడదు. అల్లాహ్‌ను చూడకుండానే దృఢంగా విశ్వసించాలి. లెక్కల దినానికి భయపడుతూ జీవితం గడపాలి. ధర్మసమ్మతమైన, పవిత్రమైన జీవనోపాధి ద్వారా తన దైనందిన అవసరాలను తీర్చుకోవాలి. తన మాట చెలామణి అయ్యేంత వరకూ జనులను చెడులనుండి, అపరాధాలనుండి ఆపాలి.

58. మేము మీతో ఈ విధంగా అన్న
ప్పటి విషయాన్ని కూడా జ్ఞాపకం చేసు
కోండి : "ఈ పురములో ప్రవేశించండి.
ఇక్కడ మీరు కోరిన స్థలం నుండి, మీకు
ఇష్టమయిన దానిని హాయిగా తినండి.
అయితే పట్టణ ముఖద్వారం గుండా
పోతున్నప్పుడు, తలవంచుకుని – 'మా
ప్రభూ! మా తప్పులను క్షమించు'
అంటూ సాగిపోవాలి. మేము మీ తప్పు
లను క్షమిస్తాము. సజ్జనులకు మరింతగా
అనుగ్రహిస్తాము." 59. కాని దుర్వర్త
నులు, తమతో అనబడిన ఈ మాటను
మరో మాటతో మార్చేశారు. అందువల్ల
దుర్మార్గానికి ఒడిగట్టిన వారిపై మేము,
వారి అవిధేయత కారణంగా ఆకాశం
నుండి శిక్షను అవతరింపజేశాము. 60.
మూసా తన జాతి ప్రజల కొరకు నీళ్ళను
అడిగినపుడు, 'నీ చేతి కర్రతో రాతిపై
కొట్టు' అని మేము సూచించాము.
దాంతో ఆ రాతి నుండి పన్నెండు ఊటలు
పెల్లుబికాయి. ప్రతి తెగవారు తమ తమ
నీరు త్రాగే స్థలాన్ని గుర్తించారు.
(వారితో అన్నాము) "దేవుడిచ్చిన
ఉపాధిని తినండి, త్రాగండి. భువిలో
కల్లోల జనకుల మాదిరిగా కలియ
తిరగకండి". 61. 'ఓ మూసా! ఒకే
రకమయిన అన్నం మాకు సహించటం
లేదు. మా కోసం నీ ప్రభువును
ప్రార్థించు. నేల నుండి ఉత్పత్తి అయ్యే
ఆకుకూరలు, దోసకాయలు, వెల్లుల్లి,
పప్పు దినుసులు, ఉల్లిపాయలు (తదితర
ఆహార వస్తువుల కోసం అర్థించు)' అని

وَإِذْ قُلْنَا ادْخُلُوا هَٰذِهِ الْقَرْيَةَ فَكُلُوا
مِنْهَا حَيْثُ شِئْتُمْ رَغَدًا وَادْخُلُوا
الْبَابَ سُجَّدًا وَقُولُوا حِطَّةٌ نَغْفِرْ لَكُمْ
خَطَايَاكُمْ ۚ وَسَنَزِيدُ الْمُحْسِنِينَ ﴿٥٨﴾
فَبَدَّلَ الَّذِينَ ظَلَمُوا قَوْلًا غَيْرَ الَّذِي
قِيلَ لَهُمْ فَأَنْزَلْنَا عَلَى الَّذِينَ ظَلَمُوا
رِجْزًا مِنَ السَّمَاءِ بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿٥٩﴾ ع
وَإِذِ اسْتَسْقَىٰ مُوسَىٰ لِقَوْمِهِ فَقُلْنَا
اضْرِبْ بِعَصَاكَ الْحَجَرَ ۖ فَانْفَجَرَتْ
مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ۖ قَدْ عَلِمَ
كُلُّ أُنَاسٍ مَشْرَبَهُمْ ۖ كُلُوا وَاشْرَبُوا
مِنْ رِزْقِ اللَّهِ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ
مُفْسِدِينَ ﴿٦٠﴾ وَإِذْ قُلْتُمْ يَا مُوسَىٰ لَنْ
نَصْبِرَ عَلَىٰ طَعَامٍ وَاحِدٍ فَادْعُ لَنَا رَبَّكَ
يُخْرِجْ لَنَا مِمَّا تُنْبِتُ الْأَرْضُ مِنْ
بَقْلِهَا وَقِثَّائِهَا وَفُومِهَا وَعَدَسِهَا
وَبَصَلِهَا ۖ قَالَ أَتَسْتَبْدِلُونَ الَّذِي هُوَ

أَدْنَىٰ بِالَّذِي هُوَ خَيْرٌ ۚ اهْبِطُوا مِصْرًا
فَإِنَّ لَكُم مَّا سَأَلْتُمْ ۗ وَضُرِبَتْ عَلَيْهِمُ
الذِّلَّةُ وَالْمَسْكَنَةُ وَبَاءُوا بِغَضَبٍ مِّنَ
اللَّهِ ۗ ذَٰلِكَ بِأَنَّهُمْ كَانُوا يَكْفُرُونَ
بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ النَّبِيِّينَ بِغَيْرِ
الْحَقِّ ۗ ذَٰلِكَ بِمَا عَصَوا وَّكَانُوا
يَعْتَدُونَ ﴿٦١﴾ ع

వారు నిలదీసి అడిగినపుడు, మూసా ఇలా అన్నాడు : 'ఏమిటి, మీరు ఒక మేలైన వస్తువుకు బదులుగా ఒక అధమమైన వస్తువును తీసుకోవాలనుకుంటున్నారా? అలాగయితే ఏదయినా పట్టణానికి వెళ్ళండి. అక్కడ మీరు కోరేవన్నీ మీకు దొరుకుతాయి.' ఆ క్షణం నుంచీ వారిపై పరాభవం, దారిద్ర్యం రుద్దబడింది. వారు దైవాగ్రహానికి పాత్రులయ్యారు. వారు దైవ సూచనలను తిరస్కరించటం వల్ల, దైవ ప్రవక్తలను అన్యాయంగా చంపేవారైనందువల్ల వారికి ఈ శాస్తి జరిగింది. ఇది వారి అవిధేయత, హద్దులను అతిక్రమించిన దాని పర్యవసానమే.

---

యూదులను దేవుడు ప్రత్యేకంగా కటాక్షించాడు. తత్ఫలితంగా వారు దేవుని యెడల కృతజ్ఞతా పూర్వకంగా మసలుకోవలసింది. కాని వారి వ్యవహారం దీనికి భిన్నంగా తయారయింది. ఒక పెద్ద నగరం వారికి స్వాధీనపరచబడింది. ఆ నగరంలో ప్రవేశించే సమయంలో వీర విహారం చేయకుండా వినయ వినమ్రతలతో, క్షమాపణకై దైవాన్ని వేడుకోండి అని వారికి తాకీదు చేయటం జరిగింది. కాని వారు ఆ మాటలను మార్చేసి వీరంగాలు వేస్తూ నగరప్రవేశం చేశారు. వారికి తినటానికి 'మన్ – సల్వా' అనే ఆహార పదార్థాల ఏర్పాటు దేవుని తరఫున చేయబడింది. తద్వారా వారి ఆర్థిక ఇబ్బందులు తీర్తాయని, వారు వీలైనంత ఎక్కువ సమయం దైవారాధనలో, దైవాదేశాలను పాలించటంలో గడుపుతారని ఆశించబడింది. కాని వారు మిర్చి మసాలాల ఆహార పదార్థాలు కావాలని డిమాండు చేయసాగారు. ఆ విధంగా వారు ప్రపంచంలో జీవనావసరాలకు చాలినంత దానిపై తృప్తి పడకుండా రుచులు మరగటం వైపు మొగ్గుచూపారు. వారిలో నిర్లక్ష్య ధోరణి ఎంతగా ముదిరిపోయిందంటే, అద్భుతమైన దైవ నిదర్శనాలకు కూడా వారి పాషాణ హృదయాలు కరగలేదు. వారిని హెచ్చరించటానికి నడుంబిగించిన దైవదాసులను వారు ధిక్కరించారు. పైగా కొందరిని హతమార్చారు కూడా, యూదులలో ఈ పెడసరి ధోరణికి ప్రధాన కారణం; వారు తమను తాము మోక్షంపొందిన వర్గంగా

భావించటమే. కాని దైవ సన్నిధిలో మానవ మోక్షానికి ప్రాతిపదిక వంశంగానీ, వర్ణంగానీ కాదు. ఒక యూదేతర వ్యక్తి ఏ శాసనం ద్వారా పరీక్షించబడతాడో, అదే శాసనం ద్వారా యూదువ్యక్తి కూడా పరీక్షించబడతాడు. స్వర్గంలో ప్రవేశార్హత గల పనులు చేసినవారే స్వర్గంలో ప్రవేశిస్తారు. అంతేగాని వర్గాల, జాతుల ఆధారంగా స్వర్గం ప్రాప్తించదు.

భూమి మీద కృతజ్ఞతా భావంతో, సహనంతో, వినయంతో, తృప్తితో జీవించటమే సంస్కరణామార్గం. తద్భిన్నంగా కృతఘ్నతతో, అసహనంతో, అహం కారంతో, అత్యాశతో జీవిస్తే అది 'అరాచకానికి' మూలమవుతుంది. ఎందుకంటే దీని ద్వారా దేవుడు స్థాపించిన సహజమైన వ్యవస్థ అతలాకుతలమవుతుంది. ఇది హద్దు మీరటమే. కాగా; దేవుడు హద్దుమీరకండి అని ఆదేశిస్తున్నాడు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا
وَالنَّصَارَىٰ وَالصَّابِئِينَ مَنْ آمَنَ بِاللَّهِ
وَالْيَوْمِ الْآخِرِ وَعَمِلَ صَالِحًا فَلَهُمْ
أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ
وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٦٢﴾

62. నిశ్చయంగా విశ్వాసులుగానీ, యూదులు గానీ, క్రైస్తవులు గానీ, సాబియీలు గానీ - వారిలో ఎవర యినాసరే అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించి సత్కార్యాలు చేసినట్లయితే వారి కొరకు వారి ప్రభువు వద్ద ప్రతి ఫలం ఉంటుంది. వారికెలాంటి భయం గానీ, దుఃఖంగానీ ఉండదు.

---

ఈ ఆయతులో నాలుగు వర్గాల ప్రస్తావన వచ్చింది. ఒకరు: ముస్లింలు, వారు మహాప్రవక్త ముహమ్మద్(స) అనుచరవర్గం వారు. రెండవవారు - యూదులు, తమను హజ్రత్ మూసా(అ) అనుచరవర్గంగా చెప్పుకుంటున్నవారు. మూడవవారు - నసారా, వీరు తమను హజ్రత్ మసీహ్-అ(ఏసుక్రీస్తు) అనుచరవర్గంగా చెప్పుకుంటారు. నాల్గవ వారు - సాబియీలు, వీరు తమను హజ్రత్ యహ్యా(అ) అనుచర వర్గంగా చెప్పుకుంటారు. ప్రాచీన కాలంలో ఇరాక్ ప్రాంతంలో నివసించేవారు. గ్రంథవహుల కోవకు చెందినవారు. కాబా దిక్కుకు తిరిగి దైవారాధన చేసేవారు. కాని ప్రస్తుతం సాబియి వర్గం ఎక్కడా కనిపించదు.

ఇక్కడ ముస్లింలను ప్రత్యేకంగా చూపించటం జరగలేదు. ముస్లింలను, ఇతర ప్రవక్తల అనుచర వర్గాలను ఒకే వరుసలో నిలబెట్టడం జరిగింది. దీని భావం ఏమిటంటే, వేర్వేరు వర్గాలైనా అల్లాహ్ దృష్టిలో అందరూ సమానులే. వర్గం ఆధారంగా ఎలాంటి తారతమ్యాలకు, నిమ్నోన్నతలకు తావులేదు. అందరి మోక్షానికి తిరుగులేని సూత్రం ఒక్కటే. అదే విశ్వాసం మరియు సదాచరణ. ఏ వర్గం వారైనా

– వారు తమను ముస్లింలుగా చెప్పుకున్నా, యూదులుగా దావా చేసినా, క్రైస్తవులుగా చాటుకున్నా, లేక సాబియీలుగా పరిచయం చేసుకున్నా – వారిలో ఏ ఒక్క వర్గం వారు కూడా తమది ఒక ప్రత్యేక వర్గం అయిన కారణంగా దైవ సమక్షంలో విశిష్ట స్థాయికి నోచుకోవటం అనేది జరుగదు. దైవేచ్ఛ ప్రకారం క్రియాత్మక జీవితం గడిపిన వారెవరు? అన్నదే అంతస్తుకు, విశిష్టతకు ప్రాతిపదిక.

ప్రవక్త కాలంలో అతన్ని విశ్వసించే ఒక వర్గం ఉనికి లోనికి వచ్చినప్పుడు విశ్వసించి, సదాచరణ చేయటమే దాని ప్రధాన ప్రాతిపదిక అయి ఉండేది. ఆ కాలంలో ప్రవక్త పిలుపును విన్నప్పుడు ప్రజలలో భావ విప్లవం వచ్చేది. వారిలో ఓ మానవ ఉత్తేజం ఉండేది. ఓ వినూత్న సంకల్పంతో వారు కొత్తజీవితం మొదలెట్టేవారు. అప్పటి వరకూ తమ మనోవాంఛలకు బానిసలై జీవించే ఆ ప్రజా సమూహం, ఆనాటి నుండీ దైవోపదేశాల ప్రకారం జీవించసాగేది. అలాంటి వారే నిజభావంలో ప్రవక్త అనుచర వర్గీయులు. అలాంటి వారికే ప్రవక్త నోట పరలోక సాఫల్య శుభవార్త వినిపించబడుతుంది.

కాని తరువాతి తరాలలో పరిస్థితుల స్వరూపం మారిపోతుంది. కాలక్రమేణా దైవధర్మం వారి దృష్టిలో జాతీయ – సామాజిక సంప్రదాయంగా మారిపోతుంది. ఒకప్పుడు విశ్వాసం, సదాచరణ ఆధారంగా ఇవ్వబడిన శుభవార్త ఇప్పుడు వారికి ఏదేని ఒక వర్గంతో గల సంబంధం ఆధారంగా ఇవ్వబడుతుంది. ఇతరులకు దైవంతో లేని ఓ ప్రత్యేక సంబంధం తమకు దేవునితో ఉందని వారు తెగ మురిసిపోతూ ఉంటారు. తమ వర్గంతో సంబంధం కలిగి ఉన్నవారు – క్రియాత్మకంగా, విశ్వాసపరంగా ఎంత అధ్వాన స్థితిలో ఉన్నాసరే – మోక్షం పొందుతామని, స్వర్గం తమ కొరకే ప్రత్యేకమని, ఇతరుల కోసం నరకం ఉందని చెబుతుంటారు.

కాని అల్లాహ్‌కు ఏ వర్గంతోనూ ఎలాంటి ప్రత్యేక అనుబంధం లేదు. అల్లాహ్ వద్ద ఒకే ఒక ప్రమాణ నికషం ఉంది. మనిషి విశ్వాసపరంగా, క్రియాత్మకంగా ఎలా ఉన్నాడనేది ఆ ప్రమాణ నికషం. పరలోకంలో మనిషి పరిణామ స్వరూపం అతని సిసలైన ప్రవర్తన ఆధారంగా నిర్ణయమవుతుంది, వర్గ అనుబంధాల ఆధారంగా మాత్రం కాదు.

63. (ఇస్రాయీలు వంశీయులారా!) తూరు పర్వతాన్ని మీ పైకి ఎత్తి, మీ చేత ప్రమాణం చేయించినప్పటి సందర్భాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి. అప్పుడు మేమిలా అన్నాము : 'మేము మీకు ప్రసాదించిన దానిని గట్టిగా పట్టుకోండి. అందులో

وَإِذْ أَخَذْنَا مِيثَاقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ
الطُّورَ خُذُوا مَا آتَيْنَاكُم بِقُوَّةٍ وَ
اذْكُرُوا مَا فِيهِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿٦٣﴾ ثُمَّ

تَوَلَّيْتُم مِّنۢ بَعْدِ ذٰلِكَ ۚ فَلَوْلَا فَضْلُ
اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ لَكُنْتُمْ مِّنَ
الْخٰسِرِيْنَ ﴿٦٤﴾ وَلَقَدْ عَلِمْتُمُ الَّذِيْنَ
اعْتَدَوْا مِنْكُمْ فِي السَّبْتِ فَقُلْنَا لَهُمْ
كُوْنُوْا قِرَدَةً خٰسِئِيْنَ ﴿٦٥﴾ فَجَعَلْنٰهَا
نَكَالًا لِّمَا بَيْنَ يَدَيْهَا وَمَا خَلْفَهَا
وَمَوْعِظَةً لِّلْمُتَّقِيْنَ ﴿٦٦﴾

ఉన్న విషయాలను బాగా గుర్తుంచు
కోండి. అలా చేస్తే (దౌష్ట్యాల నుండి)
మిమ్మల్ని మీరు రక్షించుకునే అవకాశం
ఉంది. 64. కాని ఆ తరువాత మీరు
దాని నుండి మరలిపోయారు. ఒకవేళ
దైవకృప, ఆయన కారుణ్యం గనక మీపై
లేకుంటే మీరు సర్వనాశనమైపోయేవారే.
65. శనివారం విషయంలో దైవాజ్ఞను
అతిక్రమించిన వారి గురించి మీకు
తెలిసిందే. మేము వారిని, 'నీచమైన కోతు
లుగా మారిపోండి' అని శపించాము.
66. మరి మేము ఆ సంఘటనను సమ
కాలికులకు, భావి తరాల వారికి గుణ
పాఠంగా చేశాము. భయభక్తులు
కలవారి కొరకు మేమందులో హిత
బోధను పొందుపరిచాము.

---

బైబిల్లో వచ్చిన దాని ప్రకారం దైవప్రవక్త మూసా(అ) కాలంలో దేవుడు యూదుల నుండి ప్రమాణం తీసుకున్నాడు : " దేవుడు పర్వతాన్ని వారి పైకి ఎత్తి, దానిని తిరగవేశాడు. తౌరాతును స్వీకరిస్తారా స్వీకరించండి. లేదా మీ అందరినీ తుదముట్టించటం జరుగుతుంది." అన్నాడు (తల్మూద్). అల్లాహ్‌ను విశ్వసించిన ప్రతి వ్యక్తి వ్యవహారం ఇంతే. అల్లాహ్‌ను విశ్వసించటం అంటే ఒక విధంగా అల్లాహ్‌తో ఒడంబడిక చేసుకోవటమే. తన జీవనం, తన మరణం దైవేచ్ఛ ప్రకారం ఉంటుందని శపథం చేయటమే. ఇది ఎంతో గంభీరమైన ఒప్పుకోలు. ఈ వ్యవహారంలో ఒకవైపు అశక్తుడైన దాసుడు ఉంటాడు. మరో వైపు భూమ్యాకాశాల సర్వశక్తులు గల దేవుడుంటాడు. దాసుడు గనక తాను చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉంటే, అతని కొరకు ఎన్నటికీ తరగని వరప్రసాదాలుంటాయి. ఒకవేళ అతను తన వాగ్దానం పట్ల విముఖత చూపితే దేవుని తరఫునుండి అతనికి ప్రమాదం పొంచి ఉంటుంది. దేవుడతన్ని నరకాగ్నికి ఆహుతి చేయవచ్చు. అతను అందులో సదా కాలుతూ ఉంటాడు. దాని నుండి బయటపడే మార్గమేదీ ఉండదు.

విశ్వాస ఒడంబడిక సందర్భంగా హజ్రత్ మూసా(అ) జాతివారు ఏ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నారో అలాంటి పరిస్థితినే ప్రతి విశ్వాసి ఎదుర్కొంటాడు. అల్లాహ్‌తో తన విశ్వాస సంబంధాన్ని ఏర్పరచుకునేందుకు దేవుని త్రాటిని ఆశ్రయించిన వ్యక్తి

బాగా ఆలోచించుకోవాలి. తాను గనక వాగ్దానానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే తనపై భూమ్యాకాశాలు విరుచుకు పడతాయని అతను భయపడాలి.

ఒక వర్గానికి అల్లాహ్ తరఫున ధర్మశాస్త్రం (షరీఅత్) ప్రసాదించబడిన మీదట ఆ వర్గం మార్గవిహీనతకు లోనయ్యే ఒక స్వరూపం ఏమిటంటే, అది క్రియాత్మకంగా ఆ షరీఅత్‌కు విరుద్ధంగా నడుచుకుంటుంది. షరీఅత్‌కు సరికొత్త భాష్యాలు చెప్పి, కొత్త మతలబులు తీసి తాను ఖచ్చితంగా దైవాదేశాల కనుగుణంగా వ్యవహరిస్తున్నానని అంటుంది. శనివారాన్ని దైవారాధన కోసం, ఉపవాసం కోసం ప్రత్యేకించుకోవాలని, ఆ రోజు ప్రాపంచిక పనులేవీ చేయరాదని దేవుడు యూదులకు ఆజ్ఞాపించాడు. కాని యూదులు ఆ నిషేధాజ్ఞను ఖాతరు చేయలేదు. వారంలోని ఇతర దినాల్లా శనివారం నాడు కూడా వారు ప్రాపంచిక లావాదేవీలను కొనసాగించారు. అయితే తాము చేసేదంతా దైవాదేశాలకు అనుగుణంగానే ఉందని వారు భాష్యాలు చెప్పేవారు. వారి వితండవాదనకు దేవుడు ఆగ్రహించి, వారిని కోతులుగా మార్చివేశాడు – మనిషి ఎప్పుడు షరీఅత్ పట్ల విముఖత చూపినా అతను వావి వరుసలు తెలియని పశువుల స్థాయికి దిగజారిపోతాడు. కాబట్టి షరీఅత్ ఆజ్ఞలతో చెలగాటమాడేవారు తమ పరిణామం గురించి భయపడాలి. దైవశాసనానుసారం తాము అదే విధంగా పరాభవానికి లోనవుతామేమోనని ఆలోచించుకోవాలి.

67. మూసా తన జాతి వారితో 'దేవుడు మిమ్మల్ని ఒక ఆవును బలివ్వవలసిందిగా ఆజ్ఞాపిస్తున్నాడ'ని అన్నప్పుడు, వారు 'ఏమిటీ, నువ్వు మాతో పరిహాస మాడుతున్నావా?' అన్నారు. దానికి మూసా, 'అలాంటి మూర్ఖుడు కావటం పట్ల నేను దేవుని శరణు కోరుతున్నాను' అన్నాడు. 68. 'అయితే ఆ ఆవు ఎలాంటిదై ఉండాలో మాకు విడమరచి చెప్పవలసిందిగా నీ ప్రభువుకు విజ్ఞప్తి చెయ్యి' అని వారన్నారు. దానికి మూసా, 'ఆ ఆవు మరీ ముసలిదిగానీ, మరీ పడుచుది గానీ కాకుండా ఆ రెంటికీ మధ్యలో ఉండాలి అని దేవుడు సెలవిస్తున్నాడు. కాబట్టి మీకివ్వబడిన ఆదేశం ప్రకారం చేయండి' అన్నాడు. 69. 'దాని

وَ اِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖٓ اِنَّ اللّٰهَ
يَاْمُرُكُمْ اَنْ تَذْبَحُوْا بَقَرَةً ؕ قَالُوْٓا
اَتَتَّخِذُنَا هُزُوًا ؕ قَالَ اَعُوْذُ بِاللّٰهِ اَنْ
اَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ ﴿۶۷﴾ قَالُوا ادْعُ لَنَا
رَبَّكَ يُبَيِّنْ لَّنَا مَا هِيَ ؕ قَالَ اِنَّهٗ
يَقُوْلُ اِنَّهَا بَقَرَةٌ لَّا فَارِضٌ وَّلَا بِكْرٌ ؕ
عَوَانٌۢ بَيْنَ ذٰلِكَ ؕ فَافْعَلُوْا مَا
تُؤْمَرُوْنَ ﴿۶۸﴾ قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّنْ
لَّنَا مَا لَوْنُهَا ؕ قَالَ اِنَّهٗ يَقُوْلُ اِنَّهَا

రంగు ఎలా ఉండాలో మాకు వివరించమని కాస్త నీ ప్రభువును అడగవయ్యా!' అని వారు మళ్ళీ పేచీ పెట్టారు. మూసా ఇలా అన్నాడు : 'అది పసుపు పచ్చగా, కంటికి ఆకర్షణీయంగా కనిపించాలన్నది దైవాజ్ఞ.' 70. వారిలా అన్నారు : 'అదెలా ఉండాలో మరింత స్పష్టంగా మాకు వివరించమని నీ ప్రభువును ప్రార్థించు. ఎందుకంటే ఆవు విషయంలో మేము మీమాంసకు లోనయ్యాము. దైవచిత్తమయితే మేము సరైన నిర్ధారణకు వస్తాము'. 71. మూసా సమాధానమిచ్చాడు : 'మీ ప్రభువు ఇలా సెలవిచ్చాడు–ఆ ఆవు పని చేయించుకోబడేది గానీ, నేల దున్నేది గానీ, పొలాలకు నీరందించేది గానీ అయి ఉండకూడదు. ఎలాంటి మచ్చ లేకుండా సురక్షితంగా ఉండాలి (సరేనా!?).' దానికి వారు, 'ఆc. ఇప్పుడు నువ్వు బాగా అర్థమయ్యేటట్లు చెప్పావ్' అన్నారు. ఎట్టకేలకు వారు దానిని బలి ఇచ్చారు. వారి ధోరణి చూస్తే అలా చేస్తారని అనిపించలేదు. 72. మీరొక వ్యక్తిని చంపినపుడు, ఆ నేరాన్ని ఒండొకరిపై మోపసాగారు. కాని మీ లోగుట్టును రట్టు చేయాలన్నదే దేవుని అభిమతం. 73. అందుకే, దాని (ఆవు) మాంసపు ముక్కతో మృతుని దేహానికేసి కొట్టండి అని మేము ఆజ్ఞాపించాము. ఇదే విధంగా దేవుడు మృతులను బ్రతికిస్తాడు. మీరు అర్థం చేసుకోగలందులకు ఆయన తన సూచనలను (మహిమలను) మీకు చూపుతున్నాడు.

بَقَرَةٌ صَفْرَآءُ فَاقِعٌ لَّوْنُهَا تَسُرُّ
النّٰظِرِيْنَ ﴿٦٩﴾ قَالُوا ادْعُ لَنَا رَبَّكَ
يُبَيِّنْ لَّنَا مَا هِيَ اِنَّ الْبَقَرَ تَشٰبَهَ
عَلَيْنَا وَاِنَّآ اِنْ شَآءَ اللّٰهُ
لَمُهْتَدُوْنَ ﴿٧٠﴾ قَالَ اِنَّهٗ يَقُوْلُ اِنَّهَا
بَقَرَةٌ لَّا ذَلُوْلٌ تُثِيْرُ الْاَرْضَ وَلَا
تَسْقِى الْحَرْثَ مُسَلَّمَةٌ لَّا شِيَةَ فِيْهَا
قَالُوا الْـٰٔنَ جِئْتَ بِالْحَقِّ فَذَبَحُوْهَا وَ
ع مَا كَادُوْا يَفْعَلُوْنَ ﴿٧١﴾ وَاِذْ قَتَلْتُمْ
نَفْسًا فَادّٰرَءْتُمْ فِيْهَا وَاللّٰهُ مُخْرِجٌ مَّا
كُنْتُمْ تَكْتُمُوْنَ ﴿٧٢﴾ فَقُلْنَا اضْرِبُوْهُ
بِبَعْضِهَا كَذٰلِكَ يُحْيِ اللّٰهُ الْمَوْتٰى
وَيُرِيْكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٧٣﴾

దైవప్రవక్త హ(జ్రత్ మూసా(అ) కాలంలో ఇస్రాయీల్ సంతతి వారిలో ఒక హత్య జరిగింది. హంతకుడెవరో తెలుసుకోవటానికి అల్లాహ్ తన ప్రవక్త ద్వారా ఒక ప్రకటన చేయించాడు. ఒక ఆవును బలి ఇచ్చి, దాని మాంసాన్ని హతుని శవానికేసి కొట్టండి, హతుడు దైవాజ్ఞతో లేచి హంతకుని పేరు చెబుతాడన్నది ఆ ప్రకటన సారాంశం. కొన్ని పరమార్థాల దృష్ట్యా ఈ 'అద్భుత' ఉపాయం ప్రతిపాదించబడింది.

1. ఇస్రాయీల్ సంతతి వారు సుదీర్ఘకాలం వరకు ఈజిప్టులో నివసించటం వల్ల వారు ఈజిప్షియన్ల సంస్కృతీ నాగరికతలకు, ఆచార సంప్రదాయాలకు బాగా ప్రభావితులయ్యారు. ఈజిప్షియన్లు ఆవును పూజించేవారు. అందువల్ల బనీ ఇస్రాయీల్‌లో కూడా ఆవు పట్ల 'పవిత్ర భావన' ఏర్పడింది. ఈ హత్యోదంతం జరిగినపుడు, ఇస్రాయీలీయుల మనసుల నుండి ఆవు పట్ల గల పవిత్ర భావనను తొలగించాలని అల్లాహ్ అభిలషించాడు. అందుకే హంతకుని ఆచూకీ తెలుసుకోవటానికి ఆవును జిబహ్ చేసే ఉపాయాన్ని అవలంబించటం జరిగింది.

2. ఇస్రాయీల్ సంతతి వారు చేసిన మరో తప్పిదం ఏమిటంటే, వారు ధర్మశాస్త్రంలోని సూక్ష్మాతి సూక్ష్మ విషయాలను తరచి చూడటంలో నిమగ్నులై దేవుని సాదా సీదా జీవిత విధానాన్ని వెనక్కి నెట్టేశారు. కనుక ఈ సంఘటన ద్వారా వారికి నేర్పించదలచిన ఓ ముఖ్యపాఠం ఏమిటంటే; మీరు దైవాదేశాలను తక్షణం అమలు పరచండి. అధిక ప్రశ్నలు వేయకండి. పాక్షిక సాపేక్షిక విషయాల వెనుక పడి అసలు ధర్మాన్ని విస్మరించకండి. అలా చేశారంటే మీరే ఇబ్బందుల్లో పడతారు. మీరు అధిక ప్రశ్నలు వేసిన కొలదీ మీపై మరిన్ని కఠిన ఆంక్షలు విధించబడతాయి. వాటికి మీరు కట్టుబడి ఉండలేరు.

3. ఈ సంఘటన ద్వారా ఇస్రాయీలీయులకు తెలుపబడిన మరో ముఖ్యవిషయం ఏమిటంటే; మీకు ఈ జీవితమే కాదు, మరో జీవితం కూడా ఉంది. అది సంభవమే. ఏ విధంగా దేవుడు ఈ హతుడ్ని బ్రతికించాడో అదే విధంగా ఆయన ప్రతి మనిషినీ మరణానంతరం మళ్ళీ బ్రతికించనున్నాడు. ఆ పరలోకంలో అతను ఇహలోకంలో చేసిన కర్మలను బట్టి సత్కరించబడటమో, శిక్షకు గురిచేయబడటమో జరుగుతుంది.

74. దీని తరువాత కూడా మీ హృదయాలు కఠినమయిపోయాయి. శిలల మాదిరిగా! లేదా వాటికంటే కఠినంగా

ثُمَّ قَسَتْ قُلُوبُكُم مِّن بَعْدِ ذَٰلِكَ فَهِيَ
كَالْحِجَارَةِ أَوْ أَشَدُّ قَسْوَةً ۚ وَإِنَّ مِنَ

الْحِجَارَةِ لَمَا يَتَفَجَّرُ مِنْهُ الْأَنْهٰرُ
وَإِنَّ مِنْهَا لَمَا يَشَّقَّقُ فَيَخْرُجُ مِنْهُ
الْمَاءُ وَإِنَّ مِنْهَا لَمَا يَهْبِطُ مِنْ
خَشْيَةِ اللّٰهِ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا
تَعْمَلُوْنَ ۝٧٤

అయిపోయాయి. కొన్ని రకాల శిలలలో నుంచి నీటి కాలువలు పుట్టుకొస్తాయి. మరికొన్ని శిలలు పగిలినపుడు వాటి నుంచి నీళ్లు చిమ్ముకొస్తాయి. ఇంకా కొన్ని శిలలయితే దైవభీతితో (కంపించి) క్రింద పడిపోతాయి. మీ కార్యకలాపాల పట్ల దేవుడు అజాగ్రత్తగా లేడు సుమా!

---

దైవాదేశాల విషయంలో పిడివాదనకు దిగి, వంకలు పెట్టేవారిలో క్రమక్రమంగా జడత్వం వచ్చేస్తుంది. వారి హృదయాలు కఠినమైపోతాయి. స్పందించే గుణం క్షీణిస్తుంది. దేవుని పేరు జగతిలో అన్నింటికంటే గొప్పది. మనిషిలో 'విశ్వాసం' ఏ మూలన అణిగి ఉన్నాసరే దైవ ప్రస్తావన వచ్చినంతనే అది అతని అంతరంగాన్ని కుదిపివేస్తుంది. కాని మనిషి హృదయం పాషాణంగా మారిపోయి, స్పందించే స్వభావమే లేకుండా పోయినప్పుడు అతను అర్థంలేని వితండవాదనకు దిగుతాడు. మానవ ప్రోక్తంపై పిడి వాదన చేసినట్లే దైవ ప్రోక్తంపై కూడా పిడివాదన మొదలెడతాడు. అతని ఈ మొండి వైఖరి రానురాను మరింత ముదిరిపోతుంది. కడకు ఇలాంటి వారి హృదయాలు రాతిగుండెలై పోతాయి. దైవ భావన వారి హృదయాలను కదిలించదు. కరిగించదు. వారిలో తహతహను పుట్టించదు. వారి హృదయాలలో ప్రకంపన పుట్టించే పని చేయదు.

ఇక్కడ రాళ్ళ ప్రస్తావన ఉపమానంగా వచ్చింది. దేవుడు నిర్మించిన ఈ విశ్వమండలం మనిషికి గుణపాఠం గరిపే సామగ్రిగా ఉంది. ఈ జగతిలోని ప్రతి వస్తువు తన మౌన భాషలో – ఉపమాన రూపంలో – మనిషికి దైవేచ్ఛను చాటి చెబుతుంది. ఆ ఇచ్ఛనే దివ్యఖుర్ఆన్ పదాల కూర్పు ద్వారా చాటి చెబుతుంది.

శిలల ద్వారా దేవుడు ఈ ప్రపంచంలో ఏ ఏ ఉపమానాలను నెలకొల్పాడో అవి మూడు విషయాలను ఈ ఆయత్‌లో ప్రస్ఫుటం చేస్తున్నాయి.

1. పర్వతాలను గమనించినప్పుడు, ముందుకు వచ్చే ఒక విషయం ఏమిటంటే; శిలల మధ్యలో నుండి నీటి ఊటలు ప్రవహిస్తుంటాయి. ఆ జల ప్రవాహాలే కడకు నదీ నదాలుగా రూపొందుతాయి. దైవభీతి ఉన్న మనిషి ఉపమానం ఇది. ఆ దైవభీతే అతని హృదయాన్ని కరిగించి కన్నీటి రూపంలో అతని కళ్ళగుండా ప్రవహింపజేస్తుంది.

2. రెండవ ఉపమానం: కటిక శిలలుగా కనిపించే రాళ్ళది. అయితే వాటిని పగులగొట్టేవారు పగుల గొట్టినప్పుడు, వాటి క్రింద కూడా ఓ

జలనిధి ఉందని బోధపడుతుంది. ఈ ఉపమానం దైవానికి దూరంగా ఉన్నాడనుకొనే మనిషిది. కాని అతనిపై వచ్చి పడిన ఒకానొక ఆపద లేక సంఘటన అతని మనస్సాక్షిని కుదిపి వేస్తుంది. అతను కన్నీటి వరదతో సహా తన ప్రభువు వైపునకు మరలుతాడు.

3. శిలల ప్రపంచంలో ఉన్న మూడవ ఉపమానం విరిగి పడే కొండ చరియలది. అప్పుడప్పుడు పర్వతాలమీద నుండి ఆ బండరాళ్ళు జారి క్రిందికి పడుతుంటాయి. సాటి మనిషి వ్యవహారంలో తప్పుచేసి, దైవాజ్ఞను తెలుసుకున్న మీదట ఆపాదమస్తకం దైవభీతితో కుప్పకూలిపోయే మనిషి ఉపమానం ఇది. అంతకు ముందు అతను సాటి మనిషి ముందు ఓ మెట్టు దిగి రావటానికి సిద్ధంగా లేడు. కాని మనిషి వ్యవహారం దైవ వ్యవహారం కాగానే అతను దాని ముందు వినమ్రతతో తల వంచాడు.

75. ఏమిటి, మీరు చెప్పినంత మాత్రాన ఈ యూదులు విశ్వసిస్తారని మీరు ఆశిస్తున్నారా? నిజానికి వారిలో కొంతమంది దైవ వాక్కును విని, అర్థం చేసుకున్న మీదట కూడా ఉద్దేశ్య పూర్వకంగా దానిని మార్చివేసేవారు. 76. వారు విశ్వాసులను కలిసినప్పుడు, 'మేమూ విశ్వాసులమేనండీ!' అనంటారు. కాని వారు ఏకాంతంలో తమ వారిని కలుసుకున్నప్పుడు, ఒండొకరితో 'దేవుడు మీకు స్పష్టపరచిన విషయాలను వారికి తెలియజేస్తారేమిటి? దాని ఆధారంగా వారు మీ ప్రభువు సమక్షంలో మీతో వాదించటానికా? ఆ మాత్రం అర్థం చేసుకోరేమిటి?' అనంటారు. 77. వారు దాచిపెట్టేదీ, చాటిచెప్పేదీ – అంతా దేవునికి తెలుసు అన్న సంగతి వారికి తెలియదా ఏమి?

أَفَتَطْمَعُونَ أَن يُؤْمِنُوا لَكُمْ وَقَدْ كَانَ
فَرِيقٌ مِّنْهُمْ يَسْمَعُونَ كَلَامَ اللَّهِ ثُمَّ
يُحَرِّفُونَهُ مِن بَعْدِ مَا عَقَلُوهُ وَهُمْ
يَعْلَمُونَ ﴿٧٥﴾ وَإِذَا لَقُوا الَّذِينَ آمَنُوا
قَالُوا آمَنَّا وَإِذَا خَلَا بَعْضُهُمْ إِلَىٰ
بَعْضٍ قَالُوا أَتُحَدِّثُونَهُم بِمَا فَتَحَ اللَّهُ
عَلَيْكُمْ لِيُحَاجُّوكُم بِهِ عِندَ رَبِّكُمْ ۚ
أَفَلَا تَعْقِلُونَ ﴿٧٦﴾ أَوَلَا يَعْلَمُونَ أَنَّ
اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ﴿٧٧﴾

---

మహా ప్రవక్త ముహమ్మద్(స)ను విశ్వసించిన మదీనా వాసులు అంత తొందరగా ఆయన్ని గుర్తించి, ఆయన(స) సందేశాన్ని ఆమోదించటానికి ప్రధాన కారణం మదీనాలోని యూదుల సహవాసమే. మదీనాలోని యూదులు తమ

ఇరుగు పొరుగు వారితో తరచూ చెబుతుండేవారు – అంతిమ దైవప్రవక్త రానున్నారని! అందువల్ల మహాప్రవక్త రాకడ వారికి సుపరిచితమైన విషయమే. అందువల్ల తమ యూదు సోదరులు కూడా మహా ప్రవక్త(స) ప్రబోధనలను విని త్వరగా ప్రభావితులవు తారని, ఇస్లాం స్వీకరిస్తారని మదీనాలోని ముస్లింలు ఆశించారు. అందుకే వారు ఎలాంటి దాపరికం లేకుండా, హెచ్చుతగ్గులు లేకుండా యూదులకు ఇస్లాం సందేశాన్ని పరిచయం చేశారు.

కాని యూదులు తాము ఆశించిన దానికి భిన్నంగా వ్యవహరించే సరికి ముస్లింలు నిర్ఘాంతపోయారు. ఈ సంఘటన ద్వారా మరో సమస్య కూడా ఎదురైంది. ముహమ్మద్ ప్రవక్త(స) పట్ల వైరభావన కలిగి ఉన్న ఇతరులు దీనిని సాకుగా తీసుకొని ముస్లిములను ఎద్దేవా చేయటం మొదలెట్టారు. “ఇస్లాం ప్రవక్త(స) వ్యవహారం మీరనుకున్నంత నిశ్చయమైనది కాదు. ఒకవేళ అదే గనక ఖచ్చితమైన వ్యవహారం అయి ఉంటే ఈ పాటికి యూదు పండితులు ఆ ప్రవక్త వైపు పరుగులు తీసి ఉండేవారు. ఎందుకంటే వారికి ఆకాశగ్రంథాల గురించి మీకన్నా ఎక్కువే తెలుసు” అని ఓ సందేహాన్ని రేకెత్తించారు.

కాని ఏదైనా ఒక విషయాన్ని ఒప్పుకోవటానికి, దానిని గురించి తెలుసు కోవటం ఒక్కటే సరిపోదు. ఆ విషయంలో చిత్తశుద్ధి చాలా అవసరం. యూదుల పరిస్థితి ఎటువంటిదంటే; వారు ఆకాశగ్రంథాలుగా విశ్వసించే గ్రంథాలలోనే మార్పులు, చేర్పులకు ఒడిగట్టారు. పవిత్ర గ్రంథాలలో తమ స్వలాభాలకు ఏ విషయం వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపించినా దానిని మార్చివేసేవారు. వారు తమ ధర్మాన్ని తమ ప్రాపంచిక స్వలాభాలకు లోబడి ఉండేట్లు మలచుకున్నారు. తమ అంతర్గత విషయాలలోనే ఇంత స్వార్థంగా వ్యవహరించిన వారు బయటి విషయాన్ని సత్యంగా అంగీకరించటానికి ఎలా ముందుకొస్తారు?

ఒక విషయం – అది ఎంత సత్య బద్ధంగా ఉన్నా దానిని నిరాకరించదలచిన మనిషి ఏదో ఒక వంక పెడతాడు. ఈ ప్రయత్నానికి పరాకాష్ఠే ‘మార్పు–చేర్పు’. ఈ రకమైన పోకడకు అలవాటుపడిన వారిలో ఏ కోశానా భక్తి, భయము ఉండదు. అతను దైవాదేశాన్ని వింటాడు. కాని అది తన స్వంత విషయానికి వర్తించదులే అని మనసుకు సర్దిచెప్పుకుంటాడు. అతను దైవాన్ని నమ్ముతాడు గాని దేవునిపై నమ్మకం లేని వ్యక్తి చేసే పనులే చేస్తాడు.

وَمِنْهُمْ أُمِّيُّونَ لَا يَعْلَمُونَ الْكِتٰبَ إِلَّآ أَمَانِيَّ وَإِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ۝٧٨

78. వారిలో నిరక్షరాస్యులు కొందరున్నారు. వారికి బొత్తిగా గ్రంథజ్ఞానం లేదు – వట్టి ఆశలు తప్ప! వారు కేవలం ఊహాలోకాల్లో విహరిస్తూ ఉంటారు.

79. తమ స్వహస్తాలతో గ్రంథం వ్రాసుకుని, ఇది దేవుని తరఫున వచ్చిన గ్రంథమని బుకాయించే వారికి వినాశం తథ్యం – తద్వారా వారు కొద్దిపాటి మూల్యం పొందజూస్తారు. వారి చేతులు లిఖించినది వారి వినాశానికే కారణ భూతమవుతుంది. వారి ఈ సంపాదన కూడా వారి ముప్పుకు కారణమవుతుంది. 80. 'లెక్కించదగిన కొన్ని దినాలు తప్ప మమ్మల్ని నరకాగ్ని తాకదు' అని వారంటున్నారు. వారిని అడుగు : "ఏమిటీ, ఆ మేరకు మీరు దేవుని నుండి వాగ్దానం పొందారా? – దానికి వ్యతిరేకంగా ఆయన వ్యవహరించక పోవటానికి? లేక దేవుని గురించి మీకు తెలియని దానిని అంటున్నారా? 81. ఖచ్చితంగా! ఎవడయితే చెడును మూటకట్టుకున్నాడో, ఎవడి పాపాలు అతనిని చుట్టుముట్టాయో – అలాంటి వారే నరకవాసులు. వారందులో శాశ్వతంగా ఉంటారు. 82. మరెవరు విశ్వసించి, సత్కార్యాలు చేశారో – వారే స్వర్గ వాసులు. వారందులో శాశ్వతంగా ఉంటారు.

فَوَيْلٌ لِّلَّذِينَ يَكْتُبُونَ الْكِتَابَ
بِأَيْدِيهِمْ ثُمَّ يَقُولُونَ هَٰذَا مِنْ عِندِ
اللَّهِ لِيَشْتَرُوا بِهِ ثَمَنًا قَلِيلًا ۖ فَوَيْلٌ
لَّهُم مِّمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ لَّهُم مِّمَّا
يَكْسِبُونَ ﴿٧٩﴾ وَقَالُوا لَن تَمَسَّنَا النَّارُ
إِلَّا أَيَّامًا مَّعْدُودَةً ۚ قُلْ أَتَّخَذْتُمْ
عِندَ اللَّهِ عَهْدًا فَلَن يُخْلِفَ اللَّهُ عَهْدَهُ
أَمْ تَقُولُونَ عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٨٠﴾
بَلَىٰ مَن كَسَبَ سَيِّئَةً وَأَحَاطَتْ بِهِ
خَطِيئَتُهُ فَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ
فِيهَا خَالِدُونَ ﴿٨١﴾ وَالَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ أُولَٰئِكَ أَصْحَابُ
الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٨٢﴾ ع

---

ఇక్కడ ఆకాంక్షలంటే, యూదులు తమ ధర్మం గురించి అల్లుకున్న పుక్కిటి పురాణాలు, కాకమ్మ కథలు అని భావం. అవి తమ బాహ్య స్వరూపం దృష్ట్యా ప్రజా బాహుళ్యంలో బాగా ప్రాచుర్యం పొందాయి. ఇస్రాయీల్ వంశీయులు ప్రపంచంలో విశిష్ఠమైన వారని, యూదుమతం చాలా గొప్ప మతం అని, అతి సామాన్యమైన ఒక పని కూడా మనిషిని నరకాగ్ని నుండి విముక్తిని కల్పించి, స్వర్గంలో ప్రవేశం కల్పించే గొప్ప మతమని ప్రచారం చేశారు.

మోక్షం పొందే కారుచవుక చిట్కాలకు సామాన్య ప్రజలు ఊరకే పడిపోతారు. ఎందుకంటే ఇలాంటి చిట్కాల ద్వారా వారి భ్రమలకు ధ్రువీకరణ లభిస్తుంది.

వీటిని గనక ఆశ్రయిస్తే ఇక తమ విశృంఖల జీవితంపై ఆంక్షలు విధించే వారెవరూ ఉండరు. పెద్దగా సాధన చేయకుండానే ఇలాంటి చమత్కారాల ద్వారా స్వర్గంలో ప్రవేశించవచ్చు. అందుకే యూదుపండితులు తమ పెద్దల ఆధారంగా ఈ కాకమ్మ కథలను వినిపించినప్పుడు ప్రజలనుండి హర్షధ్వానాలు అందేవి. ఈ విధంగా పరలోక వ్యవహారాన్ని సులభతరం చేయటం వారికి ప్రాపంచికంగా ఎంతో లాభదాయకమైన వ్యాపారం అయింది. వారి చుట్టూ జనబాహుళ్యం చేరేది. వారిపై కానుకల వర్షం కురుస్తుంటే, వారేమో ప్రజలకు ఉచితంగా స్వర్గం పొందే మార్గం చూపించేవారు. దీనికి ప్రతిగా జనులు వారికి బ్రహ్మరథం పట్టేవారు. కష్టపడకుండానే హాయిగా జీవించేంత జీవన సామగ్రిని సమకూర్చేవారు.

అన్ని కాలాల్లోనూ గ్రంథవహులైన జాతుల్లో ఈ రోగం తిష్ఠవేసి ఉండేది. ఈ రకమైన తియ్యని కలలు కనేవారు, కొన్ని ఆచార సంప్రదాయాలను నెరవేర్చటం తప్ప తమపై మరే ధార్మిక బాధ్యతా లేదని తలపోసేవారు, తమ హక్కులు శాశ్వతంగా దైవసన్నిధిలో సురక్షితమై పోయాయని భ్రమపడేవారు సత్య ధర్మ సందేశాన్ని ఎన్నటికీ స్వాగతించరు. ఎన్నటికీ దానిని సహించరు. ఎందుకంటే సత్యధర్మం కోరే విషయాలు వారి తియ్యటి నిద్రను హరిస్తాయి. జీవితపు నగ్న సత్యాలను అవి వారి ముందు ఆవిష్కరిస్తాయి.

83. మేము ఇస్రాయీలు సంతతి వారి నుండి ఈ వాగ్దానం (కూడా) తీసుకున్నాము : 'మీరు అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ పూజించకూడదు. తల్లిదండ్రుల యెడల, బంధువుల యెడల, అనాథల, అగత్యపరుల యెడల ఉత్తమంగా వ్యవహరించాలి. ప్రజలను మృదువుగా పలకరించాలి. నమాజును స్థాపించాలి. జకాత్ ఇస్తూ ఉండాలి.' అయితే మీలో కొద్దిమంది తప్ప అందరూ ఆ వాగ్దానం నుండి తిరిగిపోయారు. విముఖత చూపటం మీకు మామూలేగా!

وَإِذْ أَخَذْنَا مِيثَاقَ بَنِيٓ إِسْرَآءِيلَ
لَا تَعْبُدُونَ إِلَّا ٱللَّهَ وَبِٱلْوَٰلِدَيْنِ
إِحْسَانًا وَذِي ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ
وَٱلْمَسَٰكِينِ وَقُولُوا۟ لِلنَّاسِ حُسْنًا
وَأَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتُوا۟ ٱلزَّكَوٰةَ ثُمَّ
تَوَلَّيْتُمْ إِلَّا قَلِيلًا مِّنكُمْ وَأَنتُم
مُّعْرِضُونَ ٨٣

---

మనిషిపై గల దేవుని మొట్టమొదటి హక్కు ఏమిటంటే, అతను ఒక్కడైన దేవుని దాస్యం చేయాలి. ఆయనకు సహవర్తులుగా ఎవరినీ చేసుకోరాదు. రెండవ హక్కు సాటి మనుషుల పట్ల సత్ప్రవర్తన. ఈ వ్యవహారం తల్లిదండ్రుల నుండి మొదలవుతుంది. తరువాత బంధువులు, ఇరుగుపొరుగు వారి వంతు వస్తుంది. ఆ

తరువాత సమస్త మానవులతో వ్యవహారం తారసపడుతుంది. మనిషీ – మనిషి మధ్య ఎప్పుడు, ఏ వ్యవహారం ఎదురైనా ఎల్లకాలం అతని ప్రవర్తన సహజంగా ఉండాలి. అది సహజంగా ఉండాలంటే అతను న్యాయంగా వ్యవహరించాలి. తాను ఎదుటి వారి శ్రేయాన్ని అభిలషించాలి.

ఈ వ్యవహారంలో మనిషికి అసలు సిసలు పరీక్ష “అనాధలు – నిరుపేదలు”. మరో మాటలో చెప్పాలంటే బలహీనులు. ఎందుకంటే బలవంతుడు ఎల్లప్పుడూ జనులు తన యెడల మంచిగా వ్యవహరించాలని కాంక్షిస్తాడు. బలహీనుల పట్ల సద్వ్యవహారం గురించి పట్టించుకునే వాడే ఉండడు. ఎందుకంటే వారు బలహీనులు కాబట్టి. యదార్ధమేమిటంటే ఇలాంటి నిరాదరణ జరిగిన చోట దేవుడుంటాడు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు. కాబట్టి దైవానికి భయపడుతూ ఉండే మనిషి మాత్రమే దైవ ప్రసన్నతను ఆశించి ఇలాంటి బలహీనుల, అభాగ్యుల అభ్యున్నతికై ముందుకు వస్తాడు. ఎందుకంటే ఇక్కడ దైవప్రసన్నత మినహా మరే రకమైన అంతఃప్రేరణ ఉండదు.

వ్యవహారం బలహీనుడైన మనిషితో చేస్తున్నప్పుడు వివిధ కారణాలవల్ల ‘సద్వ్యవహార భావన’ అణగారిపోయి ‘సహాయ భావన’ జాగృతమవుతుంది. బలహీనునికి ‘సహాయం’ చేయబడుతుంది. తత్ఫలితంగా ఇచ్చేవాడు పుచ్చుకునే వానికన్నా ఉన్నతుణ్ణి అనుకుంటాడు. ఈ రకమైన భావన బలహీనుడైన మనిషి ఆత్మగౌరవానికి విఘాతంగా కూడా పరిణమిస్తూ ఉంటుంది. పుచ్చుకునే వాని తరపున ధన్యవాదాలు తగురీతిలో అభివ్యక్తం కాకపోతే, ఇచ్చేవాడి భృకుటి ముడి పడుతూ ఉంటుంది. ఆ ‘అసహనమే’ పలు సంక్లిష్ట సమయాలలో బహిర్గతం కూడా అవుతుంటుంది. ఒకట్రొండు సార్లు బలహీనునికి సాయం చేశాక; ఇక జీవితాంతం ఈ వ్యక్తి నాపైనే ఆధారపడి బ్రతికేలా ఉన్నాడన్న ఆలోచన దాతలో జనిస్తుంది. కాబట్టి అతన్ని శాశ్వతంగా వదిలించుకోవాలంటే, విదిలించటం అవసరమనిపిస్తుంది.

‘ఒక మంచి మాట’ పలకటం సకల ఆచరణల సారం వంటిది. ఎదుటి వారి శ్రేయాన్ని అభిలషించే ఒక మంచి మాట నోట పలకటం అనుకున్నంత సులభం కాదు. దానికోసం మనిషి మహా ఇబ్బంది పడిపోతాడు. మనిషి తన వాక్చాతుర్యంతో అద్భుతంగా సంభాషిస్తాడు. గొప్పగా ఉపన్యాసాలిస్తాడు. కాని తోటి సోదరునిలోని మంచితనాన్ని ఒప్పుకుంటూ అతని గురించి సదభిప్రాయాన్ని వ్యక్తపరచటంలో మాత్రం పరమ పీనాసిగా వ్యవహరిస్తాడు. ఒకవేళ ఎదుటి మనిషి బలహీనుడై ఉంటే ఇక సరేసరి. అతని గురించి మర్యాదపూర్వకమైన పదజాలం ఉపయోగించటం కూడా గగనమై పోతుంది. ఒకవేళ ఎవరితోనయినా విభేదం ఉంటే ఇక చెప్పాల్సిన పనే లేదు.

84. మీలో మీరు రక్తపాతం సృష్టించ రాదనీ, మీ తోటి వారిని ఇండ్ల నుండి గెంటివేయరాదని మేము మీ నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, దానికి మీరు ఒప్పుకున్నారు. దానికి మీరే సాక్షులు.
85. కాని మీరు ఒండొకరిని చంపు కుంటున్నారు. మీలోని ఒక వర్గం వారిని వారి స్వస్థలాల నుండి తరిమి వేస్తున్నారు. వారికి వ్యతిరేకంగా, వారి శత్రువులకు మీరు సాయం చేస్తున్నారు– పాపానికి, దౌర్జన్యానికి ఒడిగడుతూ! మరి వారు ఖైదీలుగా మీ వద్దకు వచ్చినపుడు, నష్ట పరిహారం ఇచ్చి వారిని విడిపిస్తారు. అసలు వారిని వెళ్ళగొట్టడమే అధర్మం. ఏమిటీ, మీరు దైవగ్రంథంలోని ఒక భాగాన్ని విశ్వసించి, మరో భాగాన్ని తిర స్కరిస్తున్నారా? మీలో ఇలా చేసేవారికి శిక్షగా ఇహలోక జీవితంలో పరాభవం తప్ప ఇంకేముంటుంది? ప్రళయదినాన అయితే వారు తీవ్రమయిన యాతనకు గురిచేయబడతారు. దేవుడు మీ చేష్టలను గమనించటం లేదని అనుకోకండి.
86. ఇలాంటి వారే పరలోకానికి బదులుగా ఇహలోక జీవితాన్ని కొను గోలు చేసినవారు. కనుక వారికి విధించే శిక్షను తగ్గించటం గానీ, వారికి సహాయం అందటం గానీ జరగదు.

وَإِذْ أَخَذْنَا مِيثَاقَكُمْ لَا تَسْفِكُونَ
دِمَاءَكُمْ وَلَا تُخْرِجُونَ أَنفُسَكُم مِّن
دِيَارِكُمْ ثُمَّ أَقْرَرْتُمْ وَأَنتُمْ
تَشْهَدُونَ ﴿٨٤﴾ ثُمَّ أَنتُمْ هَٰؤُلَاءِ
تَقْتُلُونَ أَنفُسَكُمْ وَتُخْرِجُونَ فَرِيقًا
مِّنكُم مِّن دِيَارِهِمْ تَظَاهَرُونَ
عَلَيْهِم بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَإِن
يَأْتُوكُمْ أُسَارَىٰ تُفَادُوهُمْ وَهُوَ مُحَرَّمٌ
عَلَيْكُمْ إِخْرَاجُهُمْ أَفَتُؤْمِنُونَ
بِبَعْضِ الْكِتَابِ وَتَكْفُرُونَ بِبَعْضٍ فَمَا
جَزَاءُ مَن يَفْعَلُ ذَٰلِكَ مِنكُمْ إِلَّا خِزْيٌ
فِي الْحَيَاةِ الدُّنْيَا وَيَوْمَ الْقِيَامَةِ
يُرَدُّونَ إِلَىٰ أَشَدِّ الْعَذَابِ وَمَا اللَّهُ
بِغَافِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿٨٥﴾ أُولَٰئِكَ
الَّذِينَ اشْتَرَوُا الْحَيَاةَ الدُّنْيَا
بِالْآخِرَةِ فَلَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَ
لَا هُمْ يُنصَرُونَ ﴿٨٦﴾

---

ప్రాచీన మదీనా నగరం చుట్టూ మూడు యూదు తెగలుండేవి. బనూ ఖురైజా, బనూ నజీర్, బనూ ఖైనుఖా. వీరంతా మూసా(అ) షరీఅత్‌ను విశ్వసించేవారే. కాని వారి అజ్ఞాన దురభిమానాలు వారిని వర్గ తెగలుగా విభజించాయి. వారు తమ ప్రాపంచిక రాజకీయం కోసం మదీనాలోని ముష్రిక్కు తెగలైన ఔస్, ఖజ్రజ్‌లతో చేతులు కలిపేవారు. బనూ నజీర్, బనూ ఖురైజా యూదులు ఔస్ తెగను

ఆశ్రయించగా, బనూ ఖైనుఖా తెగవారు ఖజ్రజ్ తెగతో స్నేహం చేశారు. ఈ విధంగా వారు రెండు కూటములుగా ఏర్పడి పరస్పరం కయ్యానికి కాలు దువ్వేవారు. బుఆస్ యుద్ధం కూడా అలాంటి ఒక యుద్ధమే. అది దైవప్రవక్త హిజ్రత్‌కు ఐదేండ్ల పూర్వం జరిగింది. ఆ యుద్ధాల్లో యూదులు ముష్రిక్కు తెగలతో పొత్తుపెట్టుకొని కత్తులు దూసుకొనేవారు. ఒక కూటమికి చెందిన యూదులు మరో కూటమిలో ఉన్న యూదులను సంహరించేవారు. వారిని వారి ఇండ్ల నుండి వెళ్లగొట్టేవారు. అయితే యుద్ధం ముగిసిన తరువాత తౌరాతు గ్రంథ ఉపదేశాలను అనుసరించి యూదులకు విరాళాలు ఇవ్వమని విజ్ఞప్తి చేసేవారు. ఎందుకయ్యా అంటే; ముష్రిక్కుల చేతుల్లో బందీలుగా ఉన్న తమ యూదు వర్గం వారిని నష్టపరిహారం ఇచ్చి విడిపించు కోవటానికి ఈ పని చేస్తున్నామనేవారు. ఇది వారి ద్వంద్వనీతికి ఒక మచ్చు తునక. మనిషి ధన ప్రాణాలను కాపాడే విషయంలో వారు ఒక వైపు దైవాజ్ఞలను ఉల్లంఘించి, మరో వైపు తమ అమానుష చర్యలకు బలైపోయిన వారిపై మొసలి కన్నీరు కార్చేవారు. తమ సోదరులను విడిపించుకుని ధార్మికంగా తాము ఘనకార్యం సాధించినట్లుగా ప్రపంచానికి చాటేవారు.

ఒక వ్యక్తిని అకారణంగా హతమార్చి షరీఅత్ ప్రకారం అతని జనాజా నమాజ్ చేయటం వంటిదే ఇది కూడా – మనిషిని అజ్ఞానాంధకారం నుండి కాపాడి దైవాదేశాల కనుగుణంగా జీవించే మార్గం సూచించటమే అసలు షరీఅత్ ఉద్దేశం. అయితే ఈ ఆదేశాలు మనిషి మనో వాంఛలపై అంకుశంగా ఉంటాయి. అతని ప్రాపంచిక రాజకీయాలకు పగ్గం వేస్తాయి. అందుకే మనిషి ఈ ఆదేశాలను ఉపేక్షిస్తాడు. తనను సిసలైన ధార్మిక మూసలో పోసుకోవటానికి అతను సులభంగా అంగీకరించడు. అయితే కొన్ని మామూలు ఆర్భాటపు పనులు చేసుకుని, ప్రజల చేత జేజేలు అందుకొని తనను పక్కా ధార్మికునిగా చాటుకునేందుకు ప్రయత్నిస్తాడు. ఆ విధంగా అతను అసలు ధర్మాన్ని ఉపేక్షించి, ధర్మానికి తన స్వీయకల్పిత ఎడిషన్ నొక దానిని తయారు చేసుకుంటున్నాడు. ఇది ధర్మంలో పరలోక కోణాన్ని విస్మరించి, ప్రాపంచిక తళుకు బెళుకులను పట్టుకొని అందులో ధార్మిక ప్రతిభను కనబరచటం వంటిదే. ధర్మావలంబన విషయంలో ఈ విధమైన 'దుస్సాహసం' మనిషిని దైవాగ్రహానికి పాత్రునిగా చేస్తుందేగాని దేవుని కానుకకు అర్హునిగా నిలబెట్టదు.

87. మేము మూసాకు గ్రంథం వొసగాము. అతని తరువాత ప్రవక్తలను ఎడతెగకుండా పంపాము. మర్యమ్ కుమారుడగు ఈసాకు స్పష్టమయిన

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَقَفَّيْنَا مِنْ
بَعْدِهٖ بِالرُّسُلِ ۫ وَاٰتَيْنَا عِيْسَى ابْنَ

సూచనలు ఇచ్చాము. పరిశుద్ధాత్మ ద్వారా అతన్ని బలపరిచాము. ఎప్పుడు, ఏ ప్రవక్త మీ మనసు మెచ్చని విషయాన్ని మీ వద్దకు తెచ్చినా మీరు అహంకారం ప్రదర్శించారు. వారిలో కొందరిని అసత్యవాదులంటూ త్రోసిపుచ్చారు. మరికొందరిని తుదముట్టించారు. 88. 'మా హృదయాలు భద్రంగా ఉన్నాయి' అని యూదులంటున్నారు. అది కాదు, వారి తిరస్కార వైఖరి కారణంగా దేవుడు వారిని శపించాడు. అందుకే వారు విశ్వసించేది బహు తక్కువ. 89. దేవుని తరఫు నుండి వారి వద్దకు ఎప్పుడు గ్రంథం వచ్చినా, అది వారి వద్ద ఉన్న గ్రంథాన్ని ధ్రువపరుస్తూ ఉన్నా వారి వైఖరి మారలేదు. అంతకు ముందైతే వారు అవిశ్వాసులపై తమకు విజయం చేకూర్చమని ప్రార్థించేవారు. తీరా అది (ఖుర్ఆన్) తమ వద్దకు వచ్చాక, దానిని గుర్తించి కూడా తిరస్కరించారు. ఇలాంటి సత్య తిరస్కారులపై దేవుని శాపం విరుచుకుపడుగాక! 90. ఏ వస్తువుకు బదులుగా వారు తమ స్వయాన్ని అమ్ముకున్నారో అది అత్యంత చెడ్డది. వారు దేవుడు అవతరింపజేసిన వాక్కును తిరస్కరిస్తున్నారు – దేవుడు తన అనుగ్రహంతో తన దాసులలో తాను కోరిన వానిపై దానిని అవతరింప జేశాడన్న అక్కసుతో! వారు ఆగ్రహంపై ఆగ్రహాన్ని ఆర్జించారు. తిరస్కారులకు అవమానకరమయిన శిక్ష కలదు.

مَرْيَمَ الْبَيِّنٰتِ وَاَيَّدْنٰهُ بِرُوْحِ
الْقُدُسِ ؕ اَفَكُلَّمَا جَآءَكُمْ رَسُوْلٌۢ بِمَا
لَا تَهْوٰٓى اَنْفُسُكُمُ اسْتَكْبَرْتُمْ ۚ فَفَرِيْقًا
كَذَّبْتُمْ ۡ وَفَرِيْقًا تَقْتُلُوْنَ ﴿٨٧﴾ وَقَالُوْا
قُلُوْبُنَا غُلْفٌ ؕ بَلْ لَّعَنَهُمُ اللّٰهُ
بِكُفْرِهِمْ فَقَلِيْلًا مَّا يُؤْمِنُوْنَ ﴿٨٨﴾ وَلَمَّا
جَآءَهُمْ كِتٰبٌ مِّنْ عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ
لِّمَا مَعَهُمْ ۙ وَكَانُوْا مِنْ قَبْلُ
يَسْتَفْتِحُوْنَ عَلَى الَّذِيْنَ كَفَرُوْا ۚۖ
فَلَمَّا جَآءَهُمْ مَّا عَرَفُوْا كَفَرُوْا بِهٖ ۫
فَلَعْنَةُ اللّٰهِ عَلَى الْكٰفِرِيْنَ ﴿٨٩﴾ بِئْسَمَا
اشْتَرَوْا بِهٖٓ اَنْفُسَهُمْ اَنْ يَّكْفُرُوْا بِمَآ
اَنْزَلَ اللّٰهُ بَغْيًا اَنْ يُّنَزِّلَ اللّٰهُ مِنْ
فَضْلِهٖ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۚ
فَبَآءُوْ بِغَضَبٍ عَلٰى غَضَبٍ ؕ
وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ مُّهِيْنٌ ﴿٩٠﴾

తౌరాతు యూదులపై అవతరించిన దైవగ్రంథం. కాని క్రమక్రమంగా తౌరాతు గ్రంథం వారి దృష్టిలో ఒక జాతీయ శుభసూచకంగా మిగిలిపోయింది. జాతీయ ఔన్నత్యం దృష్ట్యా, మోక్ష చిహ్నం రీత్యా ఇప్పటికీ యూదులు ఈ గ్రంథాన్ని తమ హృదయానికి హత్తుకుంటారు. కాని దానిని ఒక మార్గదర్శక గ్రంథపు స్థానం నుండి ఏనాడో తొలగించారు. దైవ ప్రవక్త మూసా(అ) తరువాత నిరంతరం వారిలో దైవప్రవక్తలు వచ్చారు. ఉదాహరణకు:– దావూద్(అ), జకరియ్యా(అ) యహ్యా(అ) మొదలగువారు. వారి వంశంలో వచ్చిన ఆఖరి ప్రవక్త హ్రజత్ ఈసా(అ). ఈ ప్రవక్తలంతా ఇస్రాయీల్ సంతతి వారికి, వారు మరచిన పాఠాలను జ్ఞాపకం చేయటానికే వచ్చారు. తౌరాతు గ్రంథాన్ని తమ దైనందిన జీవితంలో అనుసరించమని వారికి ప్రబోధించారు. కాని వారు తౌరాతు గ్రంథ పవిత్రత పట్ల విశ్వాసముంచుతూనే, దాని ఆదేశాలను తృణీకరించారు. ప్రవక్తల పిలుపు వారికి కర్ణకఠోరం అనిపించింది. అందుకే వారు దైవప్రవక్తలను తిరస్కరించటమే గాక, వారిని హతమార్చటానికి కూడా వెనుకాడేవారు కాదు. ఎందుకు? ఎందుకంటే, వారు తౌరాతు పేరుతో ప్రపంచాన్ని ప్రోగుచేయాలని ఆశించారు. స్వార్థపూరితమైన తమ ప్రాపంచిక జీవితానికి వారు తౌరాతు లేబిల్ అంటించారు. దైవప్రవక్త స్వచ్ఛమైన సత్యాన్ని పరిచయం చేసినపుడు, ఆ సందేశం తమదైన మతస్థాయికి విఘాతం కలిగిస్తుందని వారు భావించేవారు. అందుచేత వారిలోని అహంకారం ఒక్కసారిగా బుసలు కొట్టేది. కాబట్టి వారు ప్రవక్తల మాటను వినవలసిందిపోయి, వారిని తుదముట్టించే యత్నాలు మొదలెట్టేవారు.

అరేబియాలోని యూదులు కూడా అంతిమ దైవప్రవక్త(స) పట్ల సరిగ్గా ఇదే విధానాన్ని అనుసరించారు. వారు తమ గ్రంథాలలో అంతిమ ప్రవక్త గురించి భవిష్యవాణిని చూసినపుడు, 'ఆయనగారు వస్తే మేము ఆయనకు అండగా ఉంటాము. సత్య తిరస్కారులను, బహుదైవోపాసకులను చిత్తు చేస్తాము' అని ప్రగల్భాలు పలికేవారు. కాని తీరా 'ఆ ప్రవక్త' వచ్చాక వారి అసలు రంగు బయటపడింది. తమ వంశంలో నుండి కాకుండా బయటి నుండి 'ఆ ప్రవక్త' వచ్చాడన్న అసూయతో, వర్గ దురభిమానంతో వారు ప్రవక్త ముహమ్మద్(స)ను స్వీకరించలేదు. ఆయన(స) సత్యత గురించి దివ్యఖుర్ఆన్‌లో పదేపదే ఇవ్వబడిన సాక్ష్యాధారాలకు సమాధానం ఇచ్చే శక్తి వారిలో లేకుండా పోయింది. అందువల్ల వారు 'మీ పై పై మాటలను విని మా పూర్వీకుల ధర్మాన్ని విడిచి పెట్టలేము' అని సాకు చెప్పేవారు.

91. 'దేవుడు అవతరింపజేసిన వాక్కును
విశ్వసించండి' అని వారితో అన్నప్పుడు,
'మాపై అవతరించిన దానినే మేము
విశ్వసిస్తాము'ని వారంటారు. దాని
తరువాత వచ్చిన దానిని–వాస్తవానికి అది
సత్యమైనప్పటికీ, తమ వద్ద ఉన్న దానిని
సత్యమని అది ధ్రువీకరిస్తున్నప్పటికీ –
వారు తిరస్కరిస్తున్నారు. వారిని అడుగు:
'మీరు నిజంగా విశ్వాసులే అయితే మీకు
పూర్వం వచ్చిన దైవప్రవక్తలను ఎందుకు
హత్యచేసినట్లు?' 92. మూసా మీ వద్దకు
స్పష్టమయిన మహిమలను తీసుకు
వచ్చాడు. కాని అతను వెళ్ళగానే – అతని
వెనుక–మీరు ఆవు దూడను పూజించటం
మొదలెట్టారు. అసలు మీరు దుర్మార్గులు!
93. మేము తూరు పర్వతాన్ని మీపైకి
ఎత్తి, మీ నుండి వాగ్దానం తీసుకున్న
ప్పుడు, 'మీకు అనుగ్రహించబడిన దానిని
గట్టిగా పట్టుకోండి, బాగా వినండి'
అన్నాము. దానికి వారు, 'మేము
విన్నాముగాని ఒప్పుకోలేదు' అని జవా
బిచ్చారు. అసలు విషయం ఏమిటంటే
వారిలోని అవిశ్వాస గుణం మూలంగా
వారి హృదయాలలో ఆవు దూడ ప్రేమ
అల్లుకుపోయింది. వారితో అనండి :
'మీరు గనక విశ్వాసులే అయితే, మీ
విశ్వాసం మీకు నేర్పుతున్న విషయం
ఎంత చెడ్డది!?' 94. వారితో అను:
'ఒకవేళ దేవుని వద్ద పరలోక నిలయం
ఇతరులెవరికీ కాకుండా కేవలం మీ
కొరకే ప్రత్యేకమై ఉంటే, మీరు మీ
వాదనలో సత్యవంతులే అయితే మీరు
చావును కోరుకోండి.' 95. కాని వారు

وَاِذَا قِيۡلَ لَهُمۡ اٰمِنُوۡا بِمَاۤ اَنۡزَلَ اللّٰهُ
قَالُوۡا نُؤۡمِنُ بِمَاۤ اُنۡزِلَ عَلَيۡنَا
وَيَكۡفُرُوۡنَ بِمَا وَرَآءَهٗ وَهُوَ الۡحَـقُّ
مُصَدِّقًا لِّمَا مَعَهُمۡ ؕ قُلۡ فَلِمَ تَقۡتُلُوۡنَ
اَنۡۢبِيَآءَ اللّٰهِ مِنۡ قَبۡلُ اِنۡ كُنۡتُمۡ
مُّؤۡمِنِيۡنَ ﴿۹۱﴾ وَلَقَدۡ جَآءَكُمۡ مُّوۡسٰى
بِالۡبَيِّنٰتِ ثُمَّ اتَّخَذۡتُمُ الۡعِجۡلَ مِنۡۢ
بَعۡدِهٖ وَاَنۡتُمۡ ظٰلِمُوۡنَ ﴿۹۲﴾ وَاِذۡ اَخَذۡنَا
مِيۡثَاقَكُمۡ وَرَفَعۡنَا فَوۡقَكُمُ الطُّوۡرَ ؕ
خُذُوۡا مَآ اٰتَيۡنٰكُمۡ بِقُوَّةٍ وَّاسۡمَعُوۡا ؕ
قَالُوۡا سَمِعۡنَا وَعَصَيۡنَا وَاُشۡرِبُوۡا فِىۡ
قُلُوۡبِهِمُ الۡعِجۡلَ بِکُفۡرِهِمۡ ؕ قُلۡ بِئۡسَمَا
يَاۡمُرُكُمۡ بِهٖۤ اِيۡمَانُكُمۡ اِنۡ كُنۡتُمۡ
مُّؤۡمِنِيۡنَ ﴿۹۳﴾ قُلۡ اِنۡ كَانَتۡ لَـكُمُ الدَّارُ
الۡاٰخِرَةُ عِنۡدَ اللّٰهِ خَالِصَةً مِّنۡ دُوۡنِ
النَّاسِ فَتَمَنَّوُا الۡمَوۡتَ اِنۡ كُنۡتُمۡ
صٰدِقِيۡنَ ﴿۹۴﴾ وَلَنۡ يَّتَمَنَّوۡهُ اَبَدًاۢ بِمَا
قَدَّمَتۡ اَيۡدِيۡهِمۡ ؕ وَاللّٰهُ عَلِيۡمٌۢ

بِالظّٰلِمِيْنَ ﴿٩٥﴾ وَلَتَجِدَنَّهُمْ اَحْرَصَ
النَّاسِ عَلٰى حَيٰوةٍ ۛ وَ مِنَ الَّذِيْنَ
اَشْرَكُوْا ۛ يَوَدُّ اَحَدُهُمْ لَوْ يُعَمَّرُ اَلْفَ
سَنَةٍ ۚ وَ مَا هُوَ بِمُزَحْزِحِهٖ مِنَ
الْعَذَابِ اَنْ يُّعَمَّرَ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ بِمَا
يَعْمَلُوْنَ ﴿٩٦﴾

తమ ముందుకు పంపుకున్న స్వయంకృతాల కారణంగా, వారెన్నటికీ చావును కోరుకోరు. దుర్మార్గుల సంగతి అల్లాహ్‌కు బాగా తెలుసు. 96. జీవితం పట్ల అందరికన్నా ఎక్కువ ఆశ వారికే ఉందన్న విషయాన్ని నీవు గ్రహిస్తావు. ఈ విషయంలో వారు బహుదైవారాధకులను సయితం మించిపోయారు. వారిలో ప్రతి ఒక్కడూ వెయ్యేండ్లపాటు జీవించాలని కాంక్షిస్తున్నాడు. ఇంతటి దీర్ఘాయుష్షు పొందినా, అది వారిని (మా) శిక్ష నుండి కాపాడజాలదు. వారి చర్యలన్నింటినీ దేవుడు గమనిస్తూనే ఉన్నాడు.

---

యూదులు ఖుర్‌ఆన్ సందేశాన్ని అంగీకరించటానికి సిద్ధమవలేదు. ఎందుకంటే తాము మాత్రమే సత్యంపై ఉన్నామని, తాము అతి పెద్ద సత్య వర్గం (ఇస్రాయీల్)తో సంబంధం కలిగి ఉన్నామని వారు భావించేవారు. వాస్తవానికి వారు సత్యప్రేమికులు కారు, వర్గప్రేమికులు. వర్గ ప్రేమనే వారు సత్యప్రేమగా పరిగణించారు. ఈ కారణంగానే వారు సత్యం తమ వద్దకు సిసలైన రూపంలో వచ్చేసినపుడు దానిని స్వీకరించటానికి సంసిద్ధులు కాలేదు. సిసలైన సత్యాన్ని పొందటమే వారి లక్ష్యమై ఉంటే ఖుర్‌ఆన్ సందేశాన్ని వారు స్వాగతించి ఉండేవారు. ఎందుకంటే ఈ గ్రంథం ఆద్యంతం వారి పవిత్ర గ్రంథమైన తౌరాతు భవిష్యవాణికి అనుగుణంగా ఉంది. ఖుర్‌ఆన్ అవతరించిన తరువాత ఖుర్‌ఆనే ఇక సత్య గ్రంథంగాని వారి వర్గానికి చెందిన మత గ్రంథం కాదు.

వారి వ్యవహారం వాస్తవానికి సత్యావలంబనా వ్యవహారం కానే కాదు. దీనికి రుజువు ఏమిటంటే వారు స్వయంగా తమ వర్గానికి చెందిన ప్రవక్తలను (ఉదాహరణకు: హజ్రత్ జకరియ్యా(అ), హజ్రత్ యహ్యా(అ)లను) హతమార్చారు. ఎందుకంటే ఆ ప్రవక్తలు యూదుల జీవితాలలో తిష్టవేసిన చెడుగులను ఎండగట్టారు. దానిని వారు సహించలేకపోయారు. దైవప్రవక్త మూసా(అ) తిరుగులేని మహిమలను ప్రదర్శించారు. దాని మీదట ఆయన దైవదౌత్యంపై మీమాంసకు ఎలాంటి అవకాశం మిగల్లేదు. కాని మూసా(అ) తూరు పర్వతంపై 40 రోజుల కోసం వెళ్ళగానే వారు ఆవుదూడను పూజించడం మొదలెట్టారు. వారిపైన తూరు పర్వతం ఎత్తబడింది. ఆ

సంక్లిష్ట సమయంలో కూడా వారు తమ ప్రాణాలను కాపాడుకోవటానికి 'ఆదేశాన్ని విన్నాము' అని చెప్పారు. కాని ఆ తరువాత వారిలోని అధిక సంఖ్యాకులు తమ అవిధేయతా వైఖరిపై పాతుకుపోయారు. వారు నిజంగా దైవారాధకులై ఉంటే మరణానంతరం వచ్చే దేవుని ఆ నవలోకంపై వారి దృష్టి కేంద్రీకృతం అయిఉండేది. కాని వారు పొద్దస్తమానం ప్రాపంచిక వ్యామోహంలోనే చిక్కుకొని ఉండేవారు.

97. వారికి చెప్పు : జిబ్రీల్‌కు విరోధి అయిన వాడెవడయినాసరే (అతనొక వాస్తవం తెలుసుకోవాలి). అతను దైవాజ్ఞతోనే ఈ వాక్కు (ఖుర్ఆన్)ను నీ హృదయంపై అవతరింపజేశాడు. ఇది తనకు పూర్వం ఉన్న దానిని సత్యమని ధ్రువపరుస్తుంది. విశ్వాసుల కొరకు అది మార్గదర్శకంగా, శుభవార్తగా ఉంది. 98.ఎవడు దైవానికి, ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు, జిబ్రీల్ – మేకాయీల్‌లకు విరోధిగా ఉంటాడో అటువంటి సత్య తిరస్కారులకు దేవుడు విరోధి అవుతాడు. 99. మేము నీపై చాలా స్పష్టమయిన సూచనలను అవతరింపజేశాము. హద్దుమీరిపోయే పాపాత్ములు తప్ప ఎవరూ వాటిని తిరస్కరించరు. 100. ఏమిటీ, ఎప్పుడు వారు వాగ్దానం చేసినా, వారిలోని ఒక వర్గం దానిని భంగపరుస్తుందా? అసలు వారిలోని అనేకులు విశ్వసించేవారు కారు. 101. తమ గ్రంథాన్ని సత్యమని ధ్రువపరిచే ప్రవక్త దేవుని తరఫు నుండి వారి వద్దకు వచ్చినపుడు, గ్రంథం వొసగబడిన ప్రజలలోని ఒక వర్గం వారు, తమకసలు ఏమీ తెలియనట్లు దైవ గ్రంథాన్ని తమ వీపు వెనుక పడవేశారు.

قُلْ مَنْ كَانَ عَدُوًّا لِّجِبْرِيْلَ فَاِنَّهٗ نَزَّلَهٗ
عَلٰى قَلْبِكَ بِاِذْنِ اللّٰهِ مُصَدِّقًا لِّمَا بَيْنَ
يَدَيْهِ وَهُدًى وَّبُشْرٰى لِلْمُؤْمِنِيْنَ ۝٩٧
مَنْ كَانَ عَدُوًّا لِّلّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَرُسُلِهٖ
وَجِبْرِيْلَ وَمِيْكٰلَ فَاِنَّ اللّٰهَ
عَدُوٌّ لِّلْكٰفِرِيْنَ ۝٩٨ وَلَقَدْ اَنْزَلْنَآ اِلَيْكَ
اٰيٰتٍۢ بَيِّنٰتٍ ۚ وَمَا يَكْفُرُ بِهَآ اِلَّا
الْفٰسِقُوْنَ ۝٩٩ اَوَكُلَّمَا عٰهَدُوْا عَهْدًا
نَّبَذَهٗ فَرِيْقٌ مِّنْهُمْ ۭ بَلْ اَكْثَرُهُمْ لَا
يُؤْمِنُوْنَ ۝١٠٠ وَلَمَّا جَآءَهُمْ رَسُوْلٌ مِّنْ
عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ لِّمَا مَعَهُمْ نَبَذَ فَرِيْقٌ
مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ ۙ كِتٰبَ اللّٰهِ
وَرَآءَ ظُهُوْرِهِمْ كَاَنَّهُمْ لَا يَعْلَمُوْنَ ۝١٠١

పూర్వకాలంలో యూదుల తలబిరుసుతనం కారణంగా వారిని పలువిధాలుగా శిక్షించటం జరిగింది. దైవసంప్రదాయం ప్రకారం ప్రతి శిక్షకు ముందు ప్రవక్త ద్వారా ముందస్తు హెచ్చరిక చేయబడేది. ఈ వార్త దేవుని తరఫున జిబ్రయీల్ ద్వారా ప్రవక్తకు చేర్చబడేది. ప్రవక్త తన జాతి ప్రజలను హెచ్చరించేవాడు. ఈ రకమైన సంఘటనలలో గల గుణపాఠాన్ని మనిషి గ్రహించి దేవుని అవిధేయతకు దూరంగా ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశం. కాని యూదులు ఇలాంటి సంఘటనల నుండి గుణపాఠం నేర్చుకోలేదు సరికదా వారు జిబ్రయీల్‌ను ఆడిపోసుకోసాగారు. జిబ్రయీల్ తమ శత్రువు అన్నారు. అతను ఎల్లప్పుడూ తమకు వ్యతిరేకమైన ఆదేశాలే తీసుకువస్తాడని చెప్పారు. అల్లాహ్ జిబ్రయీల్ ద్వారా తనకు 'వహీ'(దివ్యవాణి) పంపాడని ముహమ్మద్(స) ప్రకటించినపుడు, 'జిబ్రీలా! అతను మాకు శత్రువే' అని అన్నారు. ఎందుకంటే తమ వంశానికి ప్రత్యేకమైన దైవసందేశాన్ని జిబ్రయీల్ మరో తెగకు చెందిన వ్యక్తికి చేరవేశాడన్నది వారి అక్కసు.

వాస్తవానికి పాపాలకు అలవాటుపడి, విశృంఖల జీవితం గడిపేవారే ఇలాంటి అర్థం–పర్థంలేని ప్రేలాపనలు చేస్తారు. యూదులు మనో వాంఛలకు బానిసలై, తమ తాతముత్తాతలను గుడ్డిగా అనుసరిస్తూ ఉండేవారు. జాత్యహంకారం, వర్గ దురభిమానం వారిలో మెండుగా ఉండేవి. వారు నలుగురికీ కనిపించే కొన్ని మతపరమైన లాంఛనాలను పూర్తిచేసి తమను తాము గొప్ప ధర్మావలంబీకులుగా చాటుకోవాలని ఉవ్విళ్ళూరేవారు.

ఇలాంటి బూటకపు మతావలంబీకుల ముందుకు కల్తీలేని సత్యం ఎప్పుడు వచ్చినా వారు చిందులేయటం పరిపాటి. ఎందుకంటే అలాంటి సత్యబద్ధమైన ధర్మం వస్తే వారి ప్రాపంచిక దుకాణాలు బంద్ అవుతాయి. వారి పెత్తనం అంత రిస్తుంది. అందుకే వారు రెచ్చిపోతారు. రెచ్చగొట్టే మాటలు చెబుతారు. పైకి వారి ప్రకటనలు వ్యాకరణ బద్ధంగా ఉన్నప్పటికీ వాటిలో ఏ మాత్రం పస ఉండదు. యదార్థానికి దైవదూతలు రావటమైనా, ప్రవక్తలు ప్రభవించటమైనా అంతా దైవప్రణాళికా బద్ధంగా జరుగుతుంది. అలాంటి పరిస్థితుల్లో అరేబియా ప్రవక్త(స) వద్దకు వచ్చిన విషయం, ఇబ్రాహీమ్(అ), మూసా(అ), ఈసా(అ)ల వద్దకు వచ్చిన విషయమేనని, ఇంకా అది వెనుకటి ఆకాశ గ్రంథాలలోని భవిష్యవాణికి అనుగుణంగా ఉందని నిర్ధారణ అయినపుడు అది ఖచ్చితంగా అల్లాహ్ అవతరింపజేసిన సత్యమని అంగీకరించాలి – మనిషి తాను విశ్వాసంపై స్థిరంగా ఉన్నానని చాటుకోవటానికి చాలా విషయాలు చెబుతాడు. నిజానికి ఆ మాటలు చెప్పకనే చెబుతుంటాయి – ఆ మనిషి మాటల్లో చిత్తశుద్ధి లేదని!

102. వారు సులైమాన్ రాజ్య కాలంలో షైతానులు అవలంబించిన క్షుద్రవిద్య వెనుక పడిపోయారు. యదార్థానికి సులైమాను తిరస్కారానికి ఒడిగట్టలేదు. ఈ దుష్టశక్తులు మాత్రమే అవిశ్వాస పోకడకు ఒడిగట్టాయి. వారు జనులకు చేతబడి (క్షుద్రవిద్య) నేర్పేవారు. వారు బాబిలోనియాలో హారూత్, మారూత్ అనే ఇద్దరు దైవదూతలపై అవతరించిన విషయాల వెంట పడ్డారు. వారెప్పుడు ఎవరికి ఈ విద్య నేర్పినా ఈ విధంగా చెప్పి మరీ నేర్పేవారు : "మేమొక పరీక్షగా ఉన్నాము. కాబట్టి నీవు మాత్రం సత్య తిరస్కారానికి పాల్పడకు". అయినాసరే జనులు వారి నుండి భార్యాభర్తలను విడదీసే క్షుద్రవిద్యను నేర్చుకునేవారు. యదార్థానికి వారు దైవాజ్ఞ కానంత వరకూ ఆ చేతబడి ద్వారా ఎవరికీ ఎలాంటి హాని కలిగించలేరు. తమకు నష్టమే తప్ప, ఎలాంటి లాభం కలిగించ లేని విద్యను వారు నేర్చుకుంటున్నారు. ఆ క్షుద్రవిద్యను కొనుగోలు చేసిన వారికి పరలోకంలో ఎలాంటి భాగం ఉండదన్న విషయం వారికి సయితం తెలుసు. ఎంత నికృష్టమైన వస్తువుకు బదులుగా వారు తమ ఆత్మలను అమ్ముకుంటున్నారో వారికి తెలిస్తే ఎంత బాగుండేది! 103. వారే గనక విశ్వాసులై, దైవభీతి పరాయణతను అవలంబించి ఉంటే, దేవుని వద్ద ప్రతిఫలం పొంది ఉండేవారు. ఆ విషయాన్ని వారు తెలుసుకుని ఉంటే ఎంత బావుండేది?

وَ اتَّبَعُوْا مَا تَتْلُوا الشَّيٰطِيْنُ عَلٰى مُلْكِ
سُلَيْمٰنَ ۚ وَ مَا كَفَرَ سُلَيْمٰنُ وَلٰكِنَّ
الشَّيٰطِيْنَ كَفَرُوْا يُعَلِّمُوْنَ النَّاسَ
السِّحْرَ ۗ وَمَآ اُنْزِلَ عَلَى الْمَلَكَيْنِ
بِبَابِلَ هَارُوْتَ وَمَارُوْتَ ؕ وَ مَا
يُعَلِّمٰنِ مِنْ اَحَدٍ حَتّٰى يَقُوْلَآ اِنَّمَا نَحْنُ
فِتْنَةٌ فَلَا تَكْفُرْ ؕ فَيَتَعَلَّمُوْنَ مِنْهُمَا مَا
يُفَرِّقُوْنَ بِهٖ بَيْنَ الْمَرْءِ وَزَوْجِهٖ ؕ وَمَا
هُمْ بِضَآرِّيْنَ بِهٖ مِنْ اَحَدٍ اِلَّا بِاِذْنِ
اللّٰهِ ؕ وَيَتَعَلَّمُوْنَ مَا يَضُرُّهُمْ وَلَا
يَنْفَعُهُمْ ؕ وَلَقَدْ عَلِمُوْا لَمَنِ اشْتَرٰىهُ مَا
لَهٗ فِى الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ۟ وَلَبِئْسَ مَا
شَرَوْا بِهٖٓ اَنْفُسَهُمْ ؕ لَوْ كَانُوْا
يَعْلَمُوْنَ ﴿١٠٢﴾ وَلَوْ اَنَّهُمْ اٰمَنُوْا وَاتَّقَوْا
لَمَثُوْبَةٌ مِّنْ عِنْدِ اللّٰهِ خَيْرٌ ؕ لَوْ كَانُوْا
يَعْلَمُوْنَ ﴿١٠٣﴾ ع ١٢

ఆకాశ గ్రంథంకల ప్రజలలో చెడుగు చోటుచేసుకోవటానికి ప్రధాన కారణం ఒక్కటే అయి ఉంటుంది. పరలోక సాఫల్యం సదాచరణపై ఆధారపడి ఉందని వారికి తాకీదు చేయబడి ఉంటుంది. కాని వారేమో సదాచరణను విడనాడి క్రియాశూన్యమైన జగతిలో తమ సాఫల్యాన్ని అన్వేషిస్తారు. దైవవాక్కు వాస్తవానికి 'ఆచరణ' వైపు పిలుస్తుంది. కాని ఒకజాతి పతనావస్థకు చేరువైనపుడు ఆ జాతి జనులు పవిత్ర గ్రంథాన్ని కాగితాలపై రాసుకోవటాన్ని, దాని సూక్తులను వినిపించ టాన్నే సకల శుభాలకు మూలం అని తలపోస్తారు. ఇలాంటి మనోమయభావాల గడ్డపైనే చేతబడి, జ్యోతిష్కం, మంత్ర తంత్రాలవంటి క్షుద్రవిద్యలు పుట్టుకు వస్తాయి. తాంత్రిక విద్యలతో భూలోక స్వర్గం పొందే యత్నాలు ఊపందుకుంటాయి. పెద్దలపట్ల గల నమ్మకమే ముక్తికి సోపానమని భావించే ఆత్మలతో సంబంధం ఏర్పరచుకొని తమ ప్రాపంచిక సమస్యలను పరిష్కరించుకోవటం మొదలెడతారు. కొన్ని ప్రత్యేక దీక్షల ద్వారా 'అద్భుతాలు' చేసి చిటికెలో ప్రజల తలరాతలు మారుస్తామని చెప్పే బాబాలు, స్వాములు పుట్టుకువస్తారు.

యూదులు పతనావస్థకు చేరుకొని క్రియాశూన్యులై, మూఢనమ్మకాలను ఆశ్రయించినపుడు వారి మధ్య చేతబడులు చేసేవారు, జోస్యం చెప్పేవారు పుట్టుకువచ్చారు. దుర్మార్గులు తమ ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవటానికి ఈ క్షుద్రవిద్యను దైవప్రవక్త సులైమాన్(అ) వైపు మరలించారు. సులైమాన్(అ)కు జిన్నాతులపై, వాయువుపై అపారమైన నియంత్రణాధికారం ఉందంటే అదంతా చేతబడి మూలంగానేనని కూడా ప్రచారం చేశారు. తాము కూడా కొంతమంది జిన్నాతులతో సంబంధం ఏర్పరచుకుని సులైమానీ విద్యను నేర్చుకున్నామని చెప్పేవారు. ఆ విధంగా యూదులలో ఈ క్షుద్రవిద్య బాగా ప్రబలిపోయింది.

దైవప్రవక్త హజ్రత్ లూత్(అ) జాతి స్వలింగ సంపర్క జాడ్యానికి లోనై ఉండేది. అందువల్ల వారి వద్దకు దైవదూతలు అందమైన అబ్బాయిల రూపంలో వచ్చారు. అలాగే యూదులను పరీక్షించే నిమిత్తం బాబిలోనియాలో ఇద్దరు దైవదూతలు సన్యాసుల రూపంలో వచ్చి, వారికి క్షుద్రవిద్య నేర్పేవారు. అయితే ఆ విద్య నేర్పేముందు, ఇది మీకు పరీక్షగా ఉన్న విద్య అని స్పష్టంగా సావధానపరిచేవారు. అయినప్పటికీ యూదులు ఆ క్షద్రవిద్యపై విరుచుకుపడ్డారు. కడకు ఆ విద్యను అధర్మమైన ఉద్దేశ్యాల కోసం ప్రయోగించటం మొదలెట్టారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَقُولُوا۟ رَٰعِنَا
وَقُولُوا۟ ٱنظُرْنَا وَٱسْمَعُوا۟ ۗ وَلِلْكَٰفِرِينَ

104. ఓ విశ్వాసులారా! మీరు (ప్రవక్త ముందు) 'రాయినా' అని అనకండి. 'ఉన్‌జుర్నా' అని అనండి. చెప్పేది శ్రద్ధగా వినండి. సత్య తిరస్కారులకు బాధాకర

మయిన శిక్ష ఉంటుంది. 105. సత్య తిరస్కారానికి ఒడిగట్టిన వారు – వారు గ్రంథం కలవారుగాని, ముష్రిక్కులు గానీ – నీ ప్రభువు తరపు నుండి నీపైన ఏ మంచి విషయమయినా అవతరించ టాన్ని బొత్తిగా ఇష్టపడరు. అయితే దేవుడు తాను కోరిన వారిని తన కారుణ్యం కొరకు ఎంపిక చేసుకుంటాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహభాగ్యం కలవాడు. 106. మేము ఏ సూక్తిని ఉప సంహరించుకున్నా లేదా మరపింప జేసినా దాని స్థానంలో అంతకంటే ఉత్తమమయిన లేదా అటువంటిదే మరో సూక్తిని తీసుకువస్తాము. ఏమిటి, దేవుడు ప్రతి దానిపై అధికారం కలవాడన్న సంగతి మీకు తెలియదా? 107. ఏమిటీ, భూమ్యాకాశాల రాజ్యాధికారం అల్లాహ్ దేనని, ఆయన తప్ప వేరెవరూ మీకు రక్షకుడూ, సహాయకుడూ కాదన్న సంగతి నీకు తెలియదా? 108. ఏమిటీ, పూర్వం మూసాకు అడగబడి నటువంటి ప్రశ్నలే మీరు మీ ప్రవక్తను అడగదలుస్తున్నారా? ఎవడు విశ్వాసాన్ని అవిశ్వాసంతో మార్పిడి చేశాడో నిశ్చయంగా అతడు రాచబాట నుండి తప్పిపోయాడు.

عَذَابٌ اَلِيْمٌ ﴿١٠٤﴾ مَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا
مِنْ اَهْلِ الْكِتٰبِ وَلَا الْمُشْرِكِيْنَ اَنْ
يُّنَزَّلَ عَلَيْكُمْ مِّنْ خَيْرٍ مِّنْ رَّبِّكُمْ ؕ
وَاللّٰهُ يَخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ؕ وَ
اللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿١٠٥﴾ مَا نَنْسَخْ
مِنْ اٰيَةٍ اَوْ نُنْسِهَا نَاْتِ بِخَيْرٍ مِّنْهَآ اَوْ
مِثْلِهَا ؕ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ
شَىْءٍ قَدِيْرٌ ﴿١٠٦﴾ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ
مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَا لَكُمْ
مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِىٍّ وَّلَا نَصِيْرٍ ﴿١٠٧﴾
اَمْ تُرِيْدُوْنَ اَنْ تَسْـَٔلُوْا رَسُوْلَكُمْ كَمَا
سُئِلَ مُوْسٰى مِنْ قَبْلُ ؕ وَمَنْ يَّتَبَدَّلِ
الْكُفْرَ بِالْاِيْمَانِ فَقَدْ ضَلَّ سَوَآءَ
السَّبِيْلِ ﴿١٠٨﴾

---

ఎవరికైనా దివ్య జ్ఞానం లభించి, అతను ఆ జ్ఞానాన్ని ప్రబోధించటానికి నడుం బిగించినపుడు సాధారణంగా ప్రజలు వ్యతిరేకులైపోతారు. ఎందుకంటే ఆ ప్రబోధకుని మాట వింటే తమ 'స్థాయి'కి విఘాతం కలుగుతుందని వారనుకుంటారు. ఈ విషయంలో యూదులు మరీను. ఎందుకంటే దైవప్రవక్త పదవి తమ హక్కు అని వారు తలపోసేవారు. తమ వర్గం నుండి గాకుండా వేరొక వర్గం నుండి ప్రవక్త ప్రభవించటాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. అందుకే యూదులు మహాప్రవక్త(స)

సమావేశాలలో తలాతోకా లేని సందేహాలు లేవనెత్తేవారు. ఆయన(స) చెప్పేదంతా ఆయన స్వంత కవిత్వమనే సందేహాన్ని జనసామాన్యంలో నాటుకునేలా చేయాలనేది వారి ఎత్తుగడ.

ఖుర్ఆన్‌లోని కొన్ని ఆదేశాలు తౌరాత్ ఆదేశాలకు భిన్నంగా ఉండేవి. వారు ఆ ఆజ్ఞలను ఎత్తిచూపుతూ, దేవుడు కూడా 'ఆజ్ఞాపించటంలో తప్పులు చేస్తాడా? ఒకానొక విషయంలో ఒకసారి ఒక ఆజ్ఞ జారీచేసి, మరోసారి మరో ఆజ్ఞను విధిస్తాడా?' అని ప్రశ్నించేవారు. ఈ విధంగా వారు వేసే అధిక ప్రశ్నలను చూసి, సాదాసీదా ముస్లింలు కూడా దైవప్రవక్త(స)పై ప్రశ్నల వర్షం కురిపించటం మొదలెట్టారు. అదీగాక యూదులు వేసే ద్వంద్వార్థాల ప్రశ్నలతో వారి విపరీత బుద్ధి బయటపడేది. ఉదాహరణకు:– "కాస్త మేము చెప్పేది వినండి" అని అనటానికి అరబీలో ఉన్న ఖచ్చితమైన పదం 'ఉన్‌జుర్‌నా'. కాని వారు 'ఉన్‌జుర్‌నా' అని పలకకుండా 'రాయీనా' అని "راعنا" అనేవారు. ఆ పలకటం కూడ ఎలాగంటే నాలుకను సాగదీసి 'రా... యీ... నా...' అనేవారు. దీనికి 'మా కాపరివాడా!' అని అర్థం వస్తుంది. అదే పదం చివరి అక్షరంలోని దీర్ఘాన్ని నొక్కి 'రాయిన' అని అంటే 'వెర్రి బాగులోడా!' అన్న అర్థం స్ఫురిస్తుంది. ఈ విధంగా యూదులు కుత్సిత బుద్ధితో విపరీత అర్థాలు వచ్చేవిధంగా పదప్రయోగం చేసి, ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిం చేవారు.

అందుకే ఈ విధంగా ఉపదేశించబడింది:

1. సంభాషణ సందర్భంగా చాలా స్పష్టమైన పదాలను వాడండి. సూటిగా, నిర్దిష్టంగా మాట్లాడండి. ద్వంద్వార్థాలు వచ్చే, మీమాంసలో పడవేసే పదజాలాన్ని ప్రయో గించకండి.
2. చెప్పేది శ్రద్ధగా వినండి. దానిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించండి.
3. అధిక ప్రశ్నలు మనిషిని మార్గం నుండి తప్పిస్తాయి. కాబట్టి ప్రశ్నోత్తరాలపై కంటే గుణపాఠం గ్రహించటంపై ఎక్కువ శ్రద్ధచూపండి.
4. మీ విశ్వాసాన్ని ఒడిసి పట్టుకోండి. మీరు చేసే ఒకానొక తప్పిదం మూలంగా మీ విశ్వాసం ప్రమాదంలో పడకుండా జాగ్రత్తపడండి.
5. లోకంలో ఏ ఒక్కరి వద్ద మంచిని చూసినా అసూయ చెందకండి. ఎందుకంటే అది దైవప్రసాదితం. దేవుడు తన నిర్ణయానుసారం దానిని తాను కోరిన దాసునికి ఇస్తాడు.

109. గ్రంథం కల వారిలో చాలామంది మీరు విశ్వసించిన మీదట, ఎలాగయినా సరే మిమ్మల్ని అవిశ్వాసులుగా మార్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. సత్యం వారి ముందు ప్రస్ఫుటం అయ్యాక కూడా, కేవలం తమ ఆంతర్యాలలో ఉన్న ఈర్ష్య వల్ల వారు ఆ విధంగా చేస్తున్నారు. కాబట్టి దైవాజ్ఞ వచ్చే వరకూ మన్నింపుల వైఖరిని అవలంబించండి. ఉపేక్షించండి. నిశ్చయంగా దేవుడు అన్నింటిపై అధికారం కలవాడు. 110. నమాజును స్థాపించండి. జకాత్ ఇస్తూ ఉండండి. మీరు మీ స్వయం కొరకు ఏ మేలును ముందుగా పంపుకున్నా, దానిని దేవుని వద్ద పొందుతారు. నిశ్చయంగా మీరు చేసే పనులన్నింటినీ దేవుడు గమనిస్తూనే ఉన్నాడు. 111. యూదులు లేదా క్రైస్తవులు మాత్రమే స్వర్గానికి వెళతారని వారంటున్నారు. ఇవి వారి ఆశలు, అభిలాషలు మాత్రమే. 'మీరు చెప్పేదే నిజమయితే (దానికి) మీ ప్రమాణం ఏమిటో తీసుకురండి' అని వారితో అనండి. 112. ఇది తథ్యం! ఎవరయితే తనను తాను దైవానికి సమర్పించుకున్నాడో, చిత్తశుద్ధి కూడా కలిగి ఉన్నాడో, అలాంటి వ్యక్తికి అతని ప్రభువు వద్ద మంచి ప్రతిఫలం ఉంది. అలాంటి వారికి ఏ విధమయిన భయంగానీ, దుఃఖంగానీ ఉండదు.

وَدَّ كَثِيرٌ مِّنْ أَهْلِ الْكِتٰبِ لَوْ
يَرُدُّونَكُم مِّنْ بَعْدِ إِيمَانِكُمْ كُفَّارًا ۚ
حَسَدًا مِّنْ عِندِ أَنفُسِهِم مِّنْ بَعْدِ مَا
تَبَيَّنَ لَهُمُ الْحَقُّ ۚ فَاعْفُوا وَاصْفَحُوا
حَتّٰى يَأْتِيَ اللّٰهُ بِأَمْرِهِ ۗ إِنَّ اللّٰهَ عَلٰى
كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٠٩﴾ وَأَقِيمُوا الصَّلٰوةَ وَ
اٰتُوا الزَّكٰوةَ ۗ وَمَا تُقَدِّمُوا لِأَنفُسِكُم
مِّنْ خَيْرٍ تَجِدُوهُ عِندَ اللّٰهِ ۗ إِنَّ اللّٰهَ
بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿١١٠﴾ وَقَالُوا لَن
يَدْخُلَ الْجَنَّةَ إِلَّا مَن كَانَ هُودًا أَوْ
نَصٰرٰى ۗ تِلْكَ أَمَانِيُّهُمْ ۗ قُلْ هَاتُوا
بُرْهَانَكُمْ إِن كُنتُمْ صٰدِقِينَ ﴿١١١﴾ بَلٰى ۚ
مَنْ أَسْلَمَ وَجْهَهُ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ فَلَهُ
أَجْرُهُ عِندَ رَبِّهِ ۖ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَ
لَا هُمْ يَحْزَنُونَ ﴿١١٢﴾

---

ఖుర్ఆన్ పిలుపు అప్పట్లో చాలామందికి అపరిచిత పిలుపే అయినప్పటికీ, దానిని అంతరాత్మ ప్రబోధంగా భావించి చాలామంది ఇస్లాంలో ప్రవేశించారు. ఈ పరిణామ స్వరూపం యూదులకు మింగుడు పడలేదు. తాము చాలా తేలిగ్గా తీసుకున్న ఒక విషయం మలయమారుతంలా మొదలై ఝుంఝూమారుతంలా

మారటం వారికి సహించరానిదయింది. అందుకే వారు రెండు ఎత్తుగడలు వేశారు. ఒకటి: ఇస్లాంకు వ్యతిరేకంగా అక్కడి బహుదైవారాధకులను ఉసిగొల్పి యుద్ధానికి సన్నద్ధుల్ని చేయటం. రెండు: కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారిని రకరకాల సందేహాలకు, సంశయాలకు లోనుచేసి ఖుర్ఆన్ పట్ల, ఖుర్ఆన్‌ను అందజేసిన వాని పట్ల అనుమానాలను రేకెత్తించటం. ఆ విధంగా వారు ఈ 'కొత్త ధర్మాన్ని' విడిచి పెట్టి, తమ పూర్వీకుల మతంలోకి తిరిగి వచ్చేలా చేయటం. యూదులకు వ్యతిరేకంగా ముస్లింలలో కోపోద్రేకాలు జనించటం సహజం. కాని అల్లాహ్ ముస్లింలను ఆగ్రహావేశాల నుండి వారించాడు. యూదులతో తర్జన భర్జనకు దిగటంగానీ, ప్రస్తుత పరిస్థితిలో వారికి వ్యతిరేకంగా చర్యకు పూనుకోవటం గానీ తగదని ఆదేశించబడింది. ఈ వ్యవహారాన్నంతా దైవానికే వదిలేసి, తదుపరి ఉత్తర్వుల కొరకు ఎదురు చూడాలని ఉపదేశించబడింది. అప్పటి వరకూ ముస్లింలు ఓర్పు వహించాలని, నమాజును స్థాపించాలని, జకాత్ వ్యవస్థకు కట్టుబడి ఉండాలని ప్రబోధించబడింది. ఓర్పు, సహనం మనిషిని నకారాత్మక చర్యల వల్ల కలిగే దుష్పరిణామం నుండి రక్షిస్తుంది. అల్లాహ్‌తో సంబంధాన్ని పెంపొందించుకోవటానికి నమాజ్ దోహద పడుతుంది. జకాత్ రూపేణా తన సంపదను సాటి హక్కుదారులైన సోదరులకు ఇవ్వటం వల్ల పరస్పర శ్రేయోభిలాషా భావం పెంపొందుతుంది. ఐకమత్యం పెంపొందుతుంది.

కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారిని ఉద్దేశించి యూదులు ఇలా అనేవారు: "మీరు మీ తాతముత్తాతల మతాన్ని విడిచి పెట్టాలనే అనుకుంటే యూదులుగా మారండి లేదా క్రైస్తవులుగా మారండి. ఎందుకంటే స్వర్గం యూదులు, క్రైస్తవుల కోసమే ఉంది. ప్రవక్తలు, మహాపురుషులంతా మా వర్గం నుండే వచ్చారు."

సమాధానంగా ఇలా అనబడింది: ఒకానొక వర్గంతో ఉన్న సంబంధం వల్ల మనిషి స్వర్గానికి పోడు. మనిషి ఆచరణలే స్వర్గానికి ప్రధాన ప్రాతిపదిక.

'ఎహ్సాన్' అంటే అత్యుత్తమరీతిలో మేలు చేయటం, ఒక సత్కార్యాన్ని ఉత్తమంగా నిర్వర్తించటం అని అర్థం. తనను తాను పూర్తిగా దైవ ప్రసన్నత కోసం అంకితం చేసుకొన్నవాడే ఇస్లాంలో సద్వర్తనుడు. అతను ఇస్లాం కొరకే అంకితమైనపుడు వర్గ దురభిమానాలు, వ్యక్తుల పట్లగల విశ్వాసపాత్రత, ప్రాపంచిక స్వలాభాలు దైవమార్గంలో అతనికి అవరోధంగా ఉండకూడదు.

وَقَالَتِ الْيَهُودُ لَيْسَتِ النَّصَارَىٰ عَلَىٰ
شَيْءٍ وَقَالَتِ النَّصَارَىٰ لَيْسَتِ الْيَهُودُ

113. క్రైస్తవులకు ఏ ప్రాతిపదికా లేదని యూదులంటున్నారు. యూదులకు ఏ భూమికా లేదని క్రైస్తవులు అంటున్నారు.

عَلٰى شَيْءٍ ۙ وَّهُمْ يَتْلُوْنَ الْكِتٰبَ ؕ
كَذٰلِكَ قَالَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ مِثْلَ
قَوْلِهِمْ ۚ فَاللّٰهُ يَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ
فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿١١٣﴾ وَمَنْ
اَظْلَمُ مِمَّنْ مَّنَعَ مَسٰجِدَ اللّٰهِ اَنْ يُّذْكَرَ
فِيْهَا اسْمُهٗ وَسَعٰى فِيْ خَرَابِهَا ؕ اُولٰٓئِكَ
مَا كَانَ لَهُمْ اَنْ يَّدْخُلُوْهَآ اِلَّا
خَآئِفِيْنَ ؕ۬ لَهُمْ فِي الدُّنْيَا خِزْيٌ وَّلَهُمْ
فِي الْاٰخِرَةِ عَذَابٌ عَظِيْمٌ ﴿١١٤﴾ وَلِلّٰهِ
الْمَشْرِقُ وَالْمَغْرِبُ ۚ فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ
وَجْهُ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ وَاسِعٌ عَلِيْمٌ ﴿١١٥﴾
وَقَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا ۙ سُبْحٰنَهٗ ؕ بَلْ
لَّهٗ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ كُلٌّ
لَّهٗ قٰنِتُوْنَ ﴿١١٦﴾ بَدِيْعُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ ؕ وَاِذَا قَضٰٓى اَمْرًا فَاِنَّمَا
يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿١١٧﴾

చూడబోతే వారంతా గ్రంథ పారాయణం చేసేవారే. విద్యా గంధం లేనివాళ్ళు కూడా ఇలాంటి ప్రేలాపనలే చేస్తున్నారు. కాబట్టి దేవుడు ప్రళయదినాన వారిమధ్య ఏర్పడిన భేదాభిప్రాయంపై తీర్పు చేస్తాడు. 114. దేవుని మస్జిదులలో ఆయన నామస్మరణ జరగకుండా అడ్డుకుని, వాటిని పాడు చేయటానికి ప్రయత్నించే వాడికంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? అలాంటివారు ఒకవేళ మస్జిదులలో ప్రవేశించినా దైవానికి భయపడుతూనే ప్రవేశించాల్సింది. వారికి ఇహలోకంలో పరాభవం తథ్యం. పరలోకంలోనయితే ఘోరమైన శిక్ష ఉంటుంది. 115. తూర్పు పడమరలు అల్లాహ్‌కు చెందినవే. మీరు ఎటు వైపు తిరిగినా అటు అల్లాహ్ ఉంటాడు. నిశ్చయంగా అల్లాహ్ విశాల సంపన్నుడు. సర్వం తెలిసినవాడు. 116. దేవునికి కుమారుడు ఉన్నాడని వారంటున్నారు. ఇలాంటి వాటి నుండి ఆయన పరిశుద్ధుడు. పైగా భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనదే. అన్నీ ఆయన ఆజ్ఞకు బద్ధమై ఉన్నాయి. 117. భూమ్యాకాశాలను ఆయన వినూత్నంగా సృష్టించనున్నాడు. ఆయన ఏ పనినయినా చేయాలని నిర్ధారించుకున్నప్పుడు, దానినుద్దేశించి, 'అయిపో' అంటాడు. అంతే, అది అయిపోతుంది.

---

ప్రవక్తలతో, సత్పురుషులతో గల సంబంధమే సత్యానికి గీటురాయి అని యూదులు భావించారు. ఈ కారణంగా తమ వర్గం సత్యంపై ఉన్నట్లుగా, అన్యులంతా అసత్యంపై ఉన్నట్లుగా వారికి కనిపించింది. దేవుడు తన 'ఏకైక పుత్రుడ్ని' పంపించాడని

క్రైస్తవులు తలపోశారు. ఇకపోతే మక్కాలోని బహుదైవారాధకులు; తాము దైవగృహమైన కాబా ధర్మ కర్తలం అని సంబరపడేవారు. ఈ విధంగా ప్రతి ఒకవర్గం తన సత్యతకు ఏదో ఒక ప్రాతిపదికను ఆసరాగా చేసుకుని ఇతరులను మిథ్యావర్గంగా పరిగణించేది. మరి చూడబోతే వారి ఆచరణ సత్యానికి విరుద్ధంగా ఉండేది. వారు వర్గాలుగా, తెగలుగా చీలిపోయి ఉండేవారు. వారిలో ఎప్పుడు, ఎవరికి అవకాశం లభించినా దేవుని ఆరాధనాలయం నుండి ఇతర వర్గాలను అడ్డుకునేవారు. ఆ విధంగా వారు దేవుని ఆరాధనా గృహాన్ని నిర్మానుష్యంగా ఉంచ టానికి కారకులయ్యేవారు. యదార్థానికి ఆరాధనాలయం పవిత్ర స్థలం. అక్కడకు ఏ దాసుడు వచ్చినా దైవభక్తితో, భయంతో వణికిపోతూ రావాలి. వారు నిజంగానే దైవభక్తి కలవారైతే దైవదాసులను దేవుని ఆరాధనాలయం నుండి ఎందుకు అడ్డుకుంటారు? దైవదాసులను ఎందుకు వేధిస్తారు? పైగా వారు దైవభీతితో ఎంతో అణకువతో వినమ్రతతో వ్యవహరించాల్సింది.

వారు దైవాన్ని మానవ స్వరూపంలో ఊహించారు. ఒక మనిషి తూర్పున ఉంటే, అదే సమయంలో అతను పశ్చిమాన ఉండలేడు. దేవుడు కూడా ఏదో ఒక ప్రత్యేక దిశలో ఉన్నాడని వారు భావించేవారు. కాని ప్రాక్పశ్చిమాలన్నీ అల్లాహ్‌వే. ఆయన ఒకానొక దిశను ఆరాధన కోసం నిర్ధారించిన మాట నిజమే. ఎందుకంటే ప్రార్థనా వ్యవస్థను క్రమబద్ధీకరించటానికి అది అవసరం. అంతమాత్రాన దేవుడు కేవలం అదే దిశలో ఉన్నాడని తలంచటం పొరపాటు. అలాగే వారు దైవాన్ని మానవాకారంలో అంచనా వేసుకొని అద్వితీయ దేవునికి కుమారుణ్ణి అంటగట్టారు. వాస్తవానికి దేవుడు ఇలాంటి కల్పనలకు, బలహీనతలకు అతీతుడు, పరిశుద్ధుడు. ఈ విధంగా తమ స్వీయ కల్పిత మతాన్ని దైవధర్మంగా ప్రకటించే వారికి దైవసన్నిధిలో పరాభవం తప్పదు. వారు కఠిన శిక్షకు అర్హులవుతారు.

118. జ్ఞానం లేనివారు, 'దేవుడు మాతో ఎందుకు మాట్లాడడు?' లేదా 'మా వద్దకు ఏదయినా సూచన ఎందుకు రాదు?' అనంటారు. వారి పూర్వీకులు కూడా వారి మాదిరిగానే చెప్పి ఉన్నారు. వారందరి హృదయాలు ఒకే విధమైనవి. యదార్థానికి మేము నమ్మేవారి కొరకు సూచనలను ప్రస్ఫుటం చేసే ఉంచాము.

وَقَالَ الَّذِينَ لَا يَعْلَمُونَ لَوْلَا يُكَلِّمُنَا
اللَّهُ أَوْ تَأْتِينَا آيَةٌ ۗ كَذَٰلِكَ قَالَ
الَّذِينَ مِنْ قَبْلِهِمْ مِثْلَ قَوْلِهِمْ ۘ
تَشَابَهَتْ قُلُوبُهُمْ ۗ قَدْ بَيَّنَّا الْآيَاتِ
لِقَوْمٍ يُوقِنُونَ ﴿١١٨﴾ إِنَّا أَرْسَلْنَاكَ

119. నిశ్చయంగా మేము నీకు సత్య ధర్మాన్ని ఇచ్చి, శుభవార్తను వినిపించే వానిగా, భయపెట్టేవానిగా చేసి పంపాము. నరకానికి పోయేవారి గురించి నిన్ను ఏ విధంగానూ ప్రశ్నించటం జరగదు. 120.యూదులయినా, క్రైస్తవులయినా నీవు వారి విధానాన్ని అనుసరించనంతవరకూ వారు నీ పట్ల ప్రసన్నులవరు. దేవుడు చూపిన మార్గమే సిసలయిన మార్గమని నీవు వారికి చెప్పేయ్. నీ వద్దకు (సత్య) జ్ఞానం వచ్చిన తరువాత కూడా నీవు గనక వారి కోరికలను అనుసరించావంటే, దైవానికి ప్రతిగా నీకు అండగా నిలిచే సంరక్షకుదు గానీ, సహాయకుడు గానీ ఎవడూ ఉండడు. 121. మేము గ్రంథం వొసగిన వారు దానిని పఠించవలసిన రీతిలో పఠిస్తారు. ఇలాంటివారే దానిని విశ్వసిస్తారు. మరెవరు దానిపట్ల తిరస్కార వైఖరిని అవలంబిస్తారో, అలాంటివారే నష్టపోయేవారు.

بِالْحَقِّ بَشِيْرًا وَّنَذِيْرًا ۙ وَّلَا تُسْـَٔلُ عَنْ
اَصْحٰبِ الْجَحِيْمِ ﴿۱۱۹﴾ وَلَنْ تَرْضٰى عَنْكَ
الْيَهُوْدُ وَ لَا النَّصٰرٰى حَتّٰى تَتَّبِعَ
مِلَّتَهُمْ ؕ قُلْ اِنَّ هُدَى اللّٰهِ هُوَ
الْهُدٰى ؕ وَلَئِنِ اتَّبَعْتَ اَهْوَآءَهُمْ
بَعْدَ الَّذِىْ جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ
مِنَ اللّٰهِ مِنْ وَّلِىٍّ وَّلَا نَصِيْرٍ ﴿۱۲۰﴾
اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَتْلُوْنَهٗ حَقَّ
تِلَاوَتِهٖ ؕ اُولٰٓئِكَ يُؤْمِنُوْنَ بِهٖ ؕ وَمَنْ
ع يَّكْفُرْ بِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿۱۲۱﴾

---

దేవుని దాసులు దైవధర్మాన్ని చాటిచెప్పటానికి నిలబడినప్పుడల్లా వారికి ఎదురైన ప్రధాన ప్రశ్న ఒక్కటే, అదేమంటే; "ఒకవేళ నీవు నిజంగానే దేవుని ప్రతినిధివి అయితే నీ దగ్గర ప్రాపంచిక నిధులు ఎందుకు లేవు?" పదార్ధ పూజారులుగా జీవించే వారి ఆలోచనలన్నీ ఎప్పుడూ ఇలాగే ఉంటాయి. అందుకే వారు దైవ సందేశహరులలో కూడా ప్రాపంచిక ఆర్భాటాలను చూడదలుస్తారు. సత్య సందేశకుని వద్ద అలాంటి ఆర్భాటం కనిపించక పోయేసరికి వారతన్ని త్రోసిపుచ్చుతారు. ఒక మామూలు మనిషి దైవప్రవక్త ఎలా అవుతాడు? భూమ్యాకాశాల అధిపతికి తన సందేశాన్ని మానవతకు చేరవేయటానికి ఈ సగటు మనిషే దొరికాడా! అన్న సందేహం వారి బుర్రను తొలచివేస్తూ ఉంటుంది. ఇకపోతే దేవుని ఈ సజ్జనుల జీవితాలలో, వారి ప్రబోధనలలో దైవనిదర్శనాలు

తొణికిసలాడుతూ ఉంటాయి. మరో విధంగా చెప్పాలంటే మహత్పూర్వకమైన విషయాలన్నీ వారి వ్యవహార సరళిలో ఉట్టిపడుతూ ఉంటాయి. కాని అవిశ్వాసులకు ఇవేవి కనిపించవు. అందుకే వారు ఆ మహనీయులను 'పెద్దలు'గా అంగీకరించటానికి సిద్ధమవరు. ప్రామాణిక ఆధారం తన సంపూర్ణ స్వరూపంలో ఉండి కూడా వారి మనో మస్తిష్కాలలోకి దిగదు. ఎందుకంటే అది వారు మెచ్చిన స్వరూపంలో ఉండదు.

యూదులు, క్రైస్తవులు ప్రాచీన కాలంలో ఆకాశ గ్రంథాలకు ప్రతినిధులుగా ఉండేవారు. కాని పతన దశకు చేరిన తరువాత 'దైవధర్మం' వారి దృష్టిలో 'వర్గ ధర్మం'గా మారిపోయింది. తమ వర్గంతో గల అనుబంధమే ధర్మానికి తార్కాణంగా వారు తలపోశారు. తమ వర్గాన్ని వీడిన వారిని ధర్మవిహీనులుగా పరిగణించేవారు. అందువల్ల ధర్మం తన సిసలైన, స్వచ్ఛమైన రూపంలో వారి ముందుకు వచ్చినప్పుడు, వారి వర్గ దురభిమానపు ధార్మికత వారిని అంగీకరించనివ్వలేదు. తనలోని సమంజత్వాన్ని సజీవంగా ఉంచుకున్నవాడే కల్తీలేని మేలిమి ధర్మాన్ని అవలంబిస్తాడు. మానవ నైజం వాంఛించే జ్యోతి ఆరిపోయిన వారి నుండి ఏమీ ఆశించలేము. ధర్మాన్ని అలాంటి వారికి స్వీకార యోగ్యంగా చేసేందుకు ధర్మం మార్చబడదు కదా!

122. ఓ ఇస్రాయీలు సంతతి వారలారా! నేను మీపై కురిపించిన అనుగ్రహ భాగ్యాన్ని, లోకవాసు లందరిపై మీకు వొసగిన ఆధిక్యతను గురించి స్మరించుకోండి. 123. ఎవరూ ఎవరికీ, ఏ విధంగానూ తోడ్పడలేని, ఎవరి తరఫు నుండీ ఎటువంటి పరి హారం స్వీకరించబడని, ఎవరి సిఫారసూ ఉపయోగపడని, వారికి ఏ సహాయమూ అందని ఆ దినానికి భయపడండి. 124. ఇబ్రాహీమును అతని ప్రభువు పలు విషయాలలో – పరిపరి విధాలుగా – పరీక్షించినపుడు, అతను వాటన్నింటి లోనూ నెగ్గాడు. అప్పుడు దేవుడు, 'నేను నిన్ను సమస్త మానవాళికి పీష్వాగా

يٰبَنِيْٓ اِسْرَاۗءِيْلَ اذْكُرُوْا نِعْمَتِيَ الَّتِيْٓ
اَنْعَمْتُ عَلَيْكُمْ وَاَنِّىْ فَضَّلْتُكُمْ عَلَي
الْعٰلَمِيْنَ ۝ وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِىْ
نَفْسٌ عَنْ نَّفْسٍ شَـيْـــًٔـا وَّلَا يُقْبَلُ مِنْهَا
عَدْلٌ وَّلَا تَنْفَعُهَا شَفَاعَةٌ وَّلَا ھُمْ
يُنْصَرُوْنَ ۝ وَاِذِ ابْتَلٰٓى اِبْرٰهٖمَ رَبُّهٗ
بِكَلِمٰتٍ فَاَتَمَّهُنَّ ۭ قَالَ اِنِّىْ جَاعِلُكَ
لِلنَّاسِ اِمَامًا ۭ قَالَ وَمِنْ ذُرِّيَّتِىْ ۭ

قَالَ لَا يَنَالُ عَهْدِي الظّٰلِمِيْنَ ۝١٢٤

చేస్తాన'న్నాడు. దానికి ఇబ్రాహీమ్, 'నా సంతానంలో నుండి కూడానా!?' అని (ఆశగా) అడిగాడు. 'నా వాగ్దానం దుర్మార్గులకు వర్తించదు' అని దేవు డన్నాడు.

---

ప్రపంచ జాతులను దేవుని వైపునకు పిలిచే ప్రత్యేక కార్యం కొరకు ఇస్రాయీల్ వంశీయులు ఎన్నుకోబడ్డారు. ఈ కార్య సాధన నిమిత్తం ఆ వంశం వారిలో నిరంతరం దైవ ప్రవక్తలు వస్తూ ఉండేవారు. హజ్రత్ ఇబ్రాహీం(అ), యాఖూబ్(అ), యూసుఫ్(అ), మూసా(అ), దావూద్(అ), సులైమాన్(అ), జకరియ్యా(అ), యహ్యా(అ), ఈసా(అ) మొదలగువారు ఇస్రాయీల్‌కు చెందినవారే. కాని తరువాతి కాలంలో పతనావస్థకు చేరుకున్నప్పుడు, వారు ఈ దైవదౌత్య హోదా ప్రాశస్త్యాన్ని విస్మరించారు. దానిని కేవలం జాతితో, వర్గంతో ముడిపెట్టారు. ఆ విధంగా వారు ఆ సామర్థ్యాన్ని కోల్పోయారు. మరో విధంగా చెప్పాలంటే తమను అసమర్థులుగా నిరూపించుకున్నారు. ఇస్మాయిలీ వంశంలో అంతిమ దైవప్రవక్త(స) రావటంతోనే, ప్రవక్త పదవీ స్థానం నుండి ఇస్రాయీల్ వంశీయుల్ని తొలగించినట్లయింది. బనీ ఇస్రాయీల్‌లోని సత్యప్రియులకు అంతిమ దైవప్రవక్త(స) సందేశాన్ని తెలుసుకోవటంలో అట్టే సమయం పట్టలేదు. కాని వర్గ దురభిమానం తిష్ఠవేసిన వారు మాత్రం బయటి వారికి ఆ గౌరవం దక్కటాన్ని ఓర్వలేకపోయారు. అందుకే వారు అంతిమ దైవప్రవక్త(స) సందేశాన్ని స్వీకరించలేదు.

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స) ద్వారా వారికి ఈ విధంగా సావధాన పరచటం జరిగింది: చూడండి! పరలోకంలో వర్గాలు, వంశాలు పనికిరావు. అక్కడ నిజమైన విశ్వాసం, సదాచరణ మాత్రమే చూడబడుతుంది. ప్రపంచంలో ఒక వ్యక్తి మరో వ్యక్తి బరువును ఎత్తుకుంటాడు. ఏదేని వ్యవహారంలో ఒకరు మరొకరికి సిఫారసు చేస్తారు. ఒక్కోసారి నష్టపరిహారం కూడా ఇచ్చి మనిషి బయట పడతాడు. ఒక్కోసారి ఇతరుల అండదండలతో మనిషి గట్టెక్కుతాడు. కాని పరలోకంలో ఇలాంటి సిఫారసులు, సహాయ సహకారాలు పనికిరావు. 'పరలోకం' అనేది ఏదేని ఒక జాతికి 'వారసత్వం'గా దక్కదు. అది దేవుని తరఫున నిష్పాక్షిక న్యాయం చేయబడే దినం.

దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అ) కఠిన పరీక్షలలో నికార్సుగా నెగ్గిన మీదట ఆయనకు ప్రపంచ నాయకత్వపు హోదా లభించింది. దేవుడు పెట్టిన పరీక్షలో

ఆయన స్వచ్ఛమైన ఏకోశ్వరోపాసకునిగా, విధేయునిగా నిరూపించుకున్నారు. ఈ విధేయతా గీటురాయిపై పరికించబడిన, నిగ్గుతేలిన వారికే నాయకత్వపు హోదా ఉంటుందని షరతు విధించబడింది. దేవుని ధర్మకాంటాలో అసమర్థులుగా, అపరాధులుగా తేలినవారు ప్రాపంచికంగానూ, పారలౌకికంగానూ గౌరవోన్నతులకు అర్హులు కారు. కఠిన పరీక్షలో నెగ్గిన మీదటే ఇబ్రాహీం(అ)కి 'పీష్వా'(నాయకత్వపు) పదవి వరించింది. దీనిని బట్టి తెలిసిందేమిటంటే సారథ్య బాధ్యతల కొరకు కార్యదక్షత ఉండాలి. రుజువర్తన ఉండాలి. ఉన్నత లక్ష్యాల కోసం త్యాగం చేసే గుణం ఉండాలి. 'త్యాగం' అనే మూల్యంపై ఆశయాన్ని కలిగి ఉన్నవాడు ఆశయ సాధనా మార్గంలో అందరికంటే మునుముందు ఉంటాడు. ఎందుకంటే దైవికంగా కూడా అతనే దానికి హక్కుదారుడు.

125. మేము కాబా (గృహము)ను ప్రజలు సమావేశమయ్యే స్థలంగా, ప్రశాంత క్షేత్రంగా చేసినపుడు, ఇబ్రాహీము నిలబడిన చోటును నమాజు చేసే స్థలంగా చేసుకోమని ఆదేశించాము. 'నా ఈ ఆరాధనా క్షేత్రాన్ని ప్రదక్షిణ చేసేవారి, ఏతెకాఫ్ పాటించేవారి, రుకూ సజ్దాలు చేసేవారి కొరకు పరిశుభ్రంగా (పరిశుద్ధంగా) ఉంచాలి' అని మేము ఇబ్రాహీము, ఇస్మాయీలులకు గట్టిగా తాకీదు చేశాము. 126. 'నా ప్రభూ! ఈ నగరాన్ని శాంతి నగరంగా చెయ్యి. ఇక్కడ నివసించేవారిలో దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించే వారికి పండ్లు ఫలాలను ఉపాధిగా ప్రసాదించు' అని ఇబ్రాహీము ప్రార్థించినపుడు దేవుడిలా సెలవిచ్చాడు : 'తిరస్కరించే వారికి కూడా నేను కొన్నాళ్ళపాటు ప్రయోజనం చేకూర్చుతాను. తరువాత వారిని అగ్ని యాతన వైపు ఈడుస్తాను. అది అత్యంత దుర్భరమయిన ప్రదేశం.'

وَإِذْ جَعَلْنَا الْبَيْتَ مَثَابَةً لِّلنَّاسِ وَ
أَمْنًا ۖ وَاتَّخِذُوا مِن مَّقَامِ إِبْرٰهِمَ
مُصَلًّى ۖ وَعَهِدْنَا إِلَىٰ إِبْرٰهِمَ وَإِسْمٰعِيلَ
أَن طَهِّرَا بَيْتِيَ لِلطَّائِفِينَ وَالْعٰكِفِينَ
وَالرُّكَّعِ السُّجُودِ ﴿١٢٥﴾ وَإِذْ قَالَ إِبْرٰهِمُ
رَبِّ اجْعَلْ هٰذَا بَلَدًا اٰمِنًا وَّارْزُقْ
أَهْلَهُ مِنَ الثَّمَرٰتِ مَنْ اٰمَنَ مِنْهُم
بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۖ قَالَ وَمَن كَفَرَ
فَأُمَتِّعُهُ قَلِيلًا ثُمَّ أَضْطَرُّهُ إِلَىٰ عَذَابِ
النَّارِ ۖ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٢٦﴾

యావత్ప్రపంచ ముస్లింలు ఏటేటా తమ స్వదేశాన్ని వదలి అల్లాహ్ గృహాన్ని సందర్శించటానికి మక్కా వస్తారు. ఇక్కడ ఏ ప్రాణికైనా హాని కలిగించటం నిషేధించ బడింది. పవిత్ర కాబా శాశ్వతంగా ఆరాధనాస్థలంగా చేయబడింది. ఈ క్షేత్రాన్ని అన్నిరకాల కాలుష్యాల నుండి పవిత్రంగా ఉంచటం జరిగింది. ఇక్కడ కాబా గృహ ప్రదక్షిణ జరుగుతుంది. ప్రపంచం నుండి పూర్తిగా సంబంధం త్రెంచుకొని దైవారాధనలో నిమగ్నమవటం జరుగుతుంది. అల్లాహ్ సన్నిధిలో రుకూ సజ్దాలు చేయబడతాయి. ప్రాచీన కాలంలో ఇది ప్రపంచంలోనే కటిక కొండ ప్రాంతంగా ఉండేది. ఒకవైపు ఎడారి, మరోవైపు కొండలు ఉండటంవల్ల పంటలు పండేవికావు. అదీగాక అశాంతి అలజడులకు నిలయంగా ఉండేది. అలాంటి ప్రదేశంలో తన కుటుంబాన్ని ఆ నిర్మానుష్యమైన ప్రాంతంలో వసింపజేయాలని దైవప్రవక్త ఇబ్రాహీం(అ)కు 4 వేల సంవత్సరాల క్రితం దైవాజ్ఞ అయింది. హజ్రత్ ఇబ్రాహీం(అ) ఏమాత్రం ఆలస్యం చేయకుండా దైవాజ్ఞను పాలించారు. తన ఆలుబిడ్డలను నీరూ, పచ్చికాలేని కొండల్లో వదలి పెట్టిన తరువాత ఆయన దైవాన్ని ప్రార్థించారు. దేవా! నేను నీ ఆజ్ఞను శిరసావహించాను. ఇప్పుడు నీవు నీ దాసుని మొరను ఆలకించు. ఈ నగరాన్ని శాంతి భద్రతల నగరంగా చెయ్యి. ఈ కటిక నేలలో నీవు వీళ్ళకోసం ప్రత్యేకమైన ఉపాధిని సమకూర్చు అని వేడుకున్నారు. మొర ఆలకించబడింది. తత్ఫలితంగా ఆ ప్రాంతం నేటికీ శాంతి భద్రతల నిలయంగా ఉంది. ప్రపంచం నలుమూలల నుండీ పండ్లు ఫలాలు అక్కడికి సరఫరా అవుతున్నాయి.

విశ్వాసి ప్రపంచంలో ఏ మూలన ఉన్నా – ఏదో ఒకనాడు తాను ఈ లోకాన్ని వీడి దేవుని వద్దకు ప్రస్థానం చేయవలసి ఉందన్న విషయాన్ని మననం చేసుకుంటూ ఉండాలి. తాను ఏ జనుల మధ్యన ఉన్నా కీడు తలపెట్టని వానిగా ఉండాలి. అతను భూమిని దైవారాధనా స్థలంగా భావించాలి. దానిని తన అన్నిరకాల మాలిన్యాలనుండి పరిశుభ్రంగా ఉంచాలి. అతని జీవితమంతా దేవుని చుట్టూ పరిభ్రమిస్తూ ఉండాలి. అతను పైకి ప్రపంచంలో ఊపిరి పీలుస్తున్నా అతని మనసంతా దేవుని యందు లగ్నమై ఉండాలి. అతను నిలువెల్లా దైవసమక్షంలో తనను అర్పించుకోవాలి. తరువాత ధర్మం తన నుండి దేనిని వాంఛించినా – రాతి ప్రదేశంలో ఆలుబిడ్డలను విడిచి రమ్మని కోరినా – దాసుడు పూర్తి విశ్వాసపాత్రతతో దానిని నెరవేర్చాలి. ఆజ్ఞను పాలించిన తరువాత సహాయం కొరకు దైవాన్ని అర్థించాలి. కటిక రాతి నేలలో సైతం దేవుడు జీవనోపాధి వెల్లువను ప్రవహింపజేయటం అసంభవం ఏమీకాదు.

మరో విషయం ఏమిటంటే; ప్రాపంచిక తళుకు బెళుకులు ధర్మం పేరిట ఎవరికి ప్రాప్తించినా దేవుడు అతన్ని ప్రత్యేకంగా కటాక్షించాడని భావించరాదు.

ప్రాపంచిక సామగ్రి పరీక్ష నిమిత్తమే ఉంది. అది ప్రతి ఒక్కరికీ ప్రాప్తించవచ్చు. అయితే దేవుడు ఏ దాసుడ్ని అయినా మానవ జాతుల మార్గదర్శకత్వం కోసం ఎంపిక చేసుకొని, నాయకత్వ బాధ్యత ఇచ్చాడంటే అదే గొప్ప వరం అనుకోవాలి.

وَ اِذْ يَرْفَعُ اِبْرٰهٖمُ الْقَوَاعِدَ مِنَ
الْبَيْتِ وَاِسْمٰعِيْلُ ؕ رَبَّنَا تَقَبَّلْ مِنَّا ؕ
اِنَّكَ اَنْتَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿۱۲۷﴾ رَبَّنَا وَ
اجْعَلْنَا مُسْلِمَيْنِ لَكَ وَمِنْ ذُرِّيَّتِنَاۤ
اُمَّةً مُّسْلِمَةً لَّكَ ۪ وَاَرِنَا مَنَاسِكَنَا وَ
تُبْ عَلَيْنَا ۚ اِنَّكَ اَنْتَ التَّوَّابُ
الرَّحِيْمُ ﴿۱۲۸﴾ رَبَّنَا وَابْعَثْ فِيْهِمْ رَسُوْلًا
مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِكَ وَ يُعَلِّمُهُمُ
الْكِتٰبَ وَالْحِكْمَةَ وَيُزَكِّيْهِمْ ؕ اِنَّكَ
اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿۱۲۹﴾ ع

127. ఇబ్రాహీమ్, ఇస్మాయీల్‌లు కాబా గృహ గోడలను నిర్మిస్తున్నప్పుడు, వారిరువురూ ఇలా ప్రార్థించేవారు : 'ప్రభూ! మా ఈ సేవను ఆమోదించు. నిశ్చయంగా నీవు అంతా వినేవాడవు, అన్నీ తెలిసినవాడవు. 128. ప్రభూ! మమ్ము నీ విధేయులుగా చేసుకో. మా సంతతి నుండి కూడా నీ విధేయతకు కట్టుబడి ఉండే సముదాయాన్ని ప్రభవింపజెయ్యి. మాకు మా ఆరాధనా పద్ధతులను తెలియజెయ్యి. మమ్ము క్షమించు. నిశ్చయంగా నీవు క్షమించేవాడవు. దయ చూపేవాడవు. 129. మా ప్రభూ! ఇంకా వారిలో – నీ సూక్తులను వారికి వినిపించే, గ్రంథం గురించి, వివేకం గురించి బోధపరిచే, వారిని పరిశుద్ధపరిచే ఒక ప్రవక్తను స్వయంగా వారిలో నుండే ప్రభవింపజెయ్యి. నిశ్చయంగా నీవు గొప్ప శక్తిమంతుడవు, వివేక సంపన్నుడవు.'

---

హిజాజ్ క్షేత్రాన్ని యావత్ప్రపంచం కొరకు ఇస్లాం సందేశ కేంద్రంగా చేయాలని అల్లాహ్ నిర్ణయించాడు. ఈ కేంద్ర స్థాపన కొరకు హజ్రత్ ఇబ్రాహీం(అ), హజ్రత్ ఇస్మాయీల్(అ)లు ఎన్నుకోబడ్డారు. కాబా గృహనిర్మాణం సందర్భంగా ఇబ్రాహీం(అ), ఇస్మాయీల్(అ)ల నోట వెలువడిన వాక్యాలు ఒకవైపు వేడుకోలు(దుఆ) వచనాలైతే, మరో వైపున అవి రెండు శుభాత్మలు దైవప్రణాళిక కోసం అంకితం చేస్తున్న ప్రకటన లాంటివి. దైవానికి కావలసింది ఇలాంటి వేడుకోలే! ఇలాంటి అంకిత భావమే!! అందుకే వారి ప్రార్థన యథాతథంగా ఆమోదించబడింది. అరేబియా లాంటి కటిక

ఎడారి ప్రదేశంలో 'ఇస్లాం' అనే శాశ్వితమైన ఊట పెల్లుబికింది. ధర్మ సేవకోసం ఇస్మాయిల్(అ) సంతతి హృదయాలను దేవుడు మెత్తబరిచాడు. వారిలో ఒక శక్తివంతమైన ఇస్లామీయ సందేశం ప్రభవించింది. వారి ద్వారా దేవుడు తనకు సమ్మతమైన జీవిత విధానాన్ని తన దాసులకు తెలియపరిచాడు. దీనిని అవలంబించిన వారి వైపునకు దేవుడు దయాభావంతో మరలుతాడు. ఇస్మాయిల్(అ) వంశంలో అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్(స) ప్రభవించారు. ఆయన మొట్టమొదటి సారిగా దైవదౌత్య కార్యాన్ని ఓ చారిత్రక నమూనాగా స్థాపించారు.

ప్రవక్త మొదటి పని **'తిలావత్'.** తిలావత్ అంటే పఠించటం, అనుసరించటం అని అర్థం. ఆయత్ అంటే నిదర్శనం అని కూడా అర్థం. అంటే ఏదేని విషయానికి ప్రమాణబద్ధతను ఇచ్చేదన్నమాట! మానవ నైజంలోనూ, బాహ్య జగతిలోనూ దేవుడు తనను తెలుసుకొనే అసంఖ్యాకమైన నిదర్శనాలను పొందుపరిచాడు. ఇవి సూచనల రూపంలో ఉన్నాయి. సూచన ప్రాయంగా ఉన్న ఈ విషయాలను దైవప్రవక్త విశద పరుస్తాడు. విడమరచి చెబుతాడు. అతను మనిషికి దివ్యదృష్టిని ఇస్తాడు. ఆ దృష్టితో మనిషి ప్రతి వస్తువులోనూ తన ప్రభువు నిదర్శనాలను దర్శిస్తాడు. **'గ్రంథం'** అంటే ఇక్కడ ఖుర్ఆన్ అని భావం. దైవప్రవక్త రెండవ పని ఏమిటంటే అతను దివ్యవాణిని చేరవేసే సందేశహరుడు అవుతాడు. అంటే దానిని దేవుని నుండి గ్రహించి దైవదాసులకు అందజేస్తాడు. **'హిక్మత్'** అంటే వివేకం, యుక్తి, మనో నేత్రం అనే అర్థాలు వస్తాయి. మనిషి దైవ నిదర్శనాలను తిలకించే 'దృష్టి'ని జనింపజేసుకున్నప్పుడు, తన ఆలోచనా సరళిని ఖుర్ఆన్ భావజాలానికి అనుగుణంగా మలచుకున్నప్పుడు అతని ఆంతర్యంలో ఓ 'భావనాజ్యోతి' వెలుగుతుంది. దాంతో అతని ఆంతర్యం ప్రకాశమానమవుతుంది. అతను ప్రతి వ్యవహారంలోనూ బాగా ఆలోచించి సరైన నిర్ణయానికి చేరుకుంటాడు. **'తజ్కియ'** అంటే ఏదైనా ఒక వస్తువును ప్రతికూల కారకాల నుండి వెలికి తీసి, దానిని పరిశుద్ధపరచటం. సానుకూలమైన వాతావరణంలో అది తన నైజం దృష్ట్యా పూర్ణ పరిణతికి చేరుకునేలా చేయటం. దైవప్రవక్త కృషి ఇదే అయి ఉంటుంది. దేవుని యెడల నిష్కల్మషమైన విశ్వాసంతో నిండిన శుభాత్మలను ప్రవక్త తయారుచేస్తాడు. వారికి తర్ఫీదు ఇస్తాడు. అలాంటివారే విశ్వంలోని దివ్య తేజస్సును ఆస్వాదిస్తారు. విశ్వాసుల కోసం దేవుడు విశ్వంలో పొందుపరచిన ఆధ్యాత్మిక ఉపాధిని వారు పొందుతూ ఉంటారు.

130. ఇబ్రాహీము విధానాన్ని (ధర్మాన్ని) ఇష్టపడని వాడెవడుంటాడు – వట్టి శుంఠ తప్ప! నిజానికి మేమతన్ని ప్రపంచం లోనూ ఎన్నుకున్నాము. పరలోకంలో

وَمَنْ يَّرْغَبُ عَنْ مِّلَّةِ اِبْرٰهٖمَ اِلَّا مَنْ
سَفِهَ نَفْسَهٗ ۭ وَلَقَدِ اصْطَفَيْنٰهُ فِي

కూడా అతను సజ్జనుల సరసన ఉంటాడు. 131. 'నిన్ను నీవు సమర్పించుకో' అని అతని ప్రభువు అతనితో అన్నప్పుడు, '(చిత్తం) నన్ను నేను సకల లోక ప్రభువుకు సమర్పించుకున్నాను' అని అతను సమాధానమిచ్చాడు. 132. ఈ ఉపదేశమే ఇబ్రాహీమ్ తన సంతానానికీ చేశాడు, ఇదేవిధంగా యాఖూబ్ తన పిల్లలకు, "ఓ నా కుమారులారా! దేవుడు మీ కొరకు ఈ ధర్మాన్నే ఎంపిక చేశాడు. కనుక విశ్వాస స్థితిలో తప్ప మరో స్థితిలో మీకు మరణం రాకూడదు" అని బోధపరిచాడు. 133. ఏమిటీ, యాఖూబ్‌కు మరణ ఘడియ ఆసన్నమైనపుడు మీరుగాని అక్కడ ఉన్నారా? ఆ సమయంలో ఆయన తన కుమారులతో, "నా తరువాత మీరు ఎవరిని పూజిస్తారు?" అని అడగ్గా, 'మీరు, మీ పూర్వీకులయిన ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్‌లు పూజిస్తూ వచ్చిన ఆ ఏకైక ఆరాధ్య దైవాన్నే పూజిస్తాము. మేము ఆయనకే విధేయులం' అని వారంతా అన్నారు. 134. అది గతించిన ఒక సముదాయం. వారు చేసుకున్నది వారికి లభిస్తుంది. మీరు సంపాదించుకునేది మీకు చెందుతుంది. వారి కర్మలను గురించి మిమ్మల్ని ప్రశ్నించటం జరగదు.

الدُّنْيَا ۚ وَإِنَّهُ فِي الْآخِرَةِ لَمِنَ
الصّٰلِحِيْنَ ﴿١٣٠﴾ إِذْ قَالَ لَهُ رَبُّهُ أَسْلِمْ ۙ
قَالَ أَسْلَمْتُ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿١٣١﴾
وَوَصّٰى بِهَا إِبْرٰهٖمُ بَنِيْهِ وَيَعْقُوْبُ ۗ
يٰبَنِيَّ إِنَّ اللّٰهَ اصْطَفٰى لَكُمُ الدِّيْنَ فَلَا
تَمُوْتُنَّ إِلَّا وَأَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿١٣٢﴾ أَمْ
كُنْتُمْ شُهَدَآءَ إِذْ حَضَرَ يَعْقُوْبَ
الْمَوْتُ ۙ إِذْ قَالَ لِبَنِيْهِ مَا تَعْبُدُوْنَ
مِنْ بَعْدِيْ ۗ قَالُوْا نَعْبُدُ إِلٰهَكَ وَإِلٰهَ
اٰبَآئِكَ إِبْرٰهٖمَ وَإِسْمٰعِيْلَ وَإِسْحٰقَ
إِلٰهًا وَّاحِدًا ۖ وَّنَحْنُ لَهُ مُسْلِمُوْنَ ﴿١٣٣﴾
تِلْكَ أُمَّةٌ قَدْ خَلَتْ ۚ لَهَا مَا كَسَبَتْ
وَلَكُمْ مَّا كَسَبْتُمْ ۚ وَلَا تُسْـَٔلُوْنَ عَمَّا
كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٣٤﴾

---

దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అ) సందేశాన్నే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ఇచ్చారు. కాని ఇబ్రాహీం(అ) అనుయాయులమని సగర్వంగా చెప్పుకునే యూదులు ముహమ్మద్(స) సందేశానికి బద్ధ విరోధులైపోయారు. ఎందుకు?

ఎందుకంటే; ప్రవక్త ముహమ్మద్(స) ఏ ఇబ్రాహీం(అ) విధానం వైపు పిలిచేవారో అది 'ఇస్లాం'. అంటే అల్లాహ్‌కు సంపూర్ణ స్వయం సమర్పణ. ఖుర్‌ఆన్ ప్రకారం ఇబ్రాహీం(అ) ధర్మం కూడా ఇదే. ఇబ్రాహీం(అ) తన సంతానానికి కూడా ఇదే ధర్మాన్ని అవలంబించమని తాకీదు చేశారు. తద్భిన్నంగా యూదులు అవలంబించే జీవన విధానంలో ఈ ఆత్మసమర్పణా భావమే కానరాదు. విచ్చలవిడిగా జీవిస్తూ తమ కల్పిత ఆలోచనా విధానానికి లోబడి, సులభంగా స్వర్గం పొందాలన్నదే వారి జీవినవిధానం. కాగా; అరేబియా ప్రవక్త(స) తెచ్చిన జీవన ధర్మంలో 'మోక్షం' అనేది సదాచరణపై ఆధారపడి ఉంది. కాని యూదులకు ఆచరణ అవసరంలేదు. సజ్జనులతో సంబంధం కలిగి ఉంటే చాలు, స్వర్గం లభిస్తుందని యూదులు భావించేవారు.

భూతకాలం లేక వర్తమాన కాలానికి చెందిన బాబాలు, స్వామీజీలతో సంబంధం ఏర్పరచుకొని, వారి లాగానే తాము కూడా మోక్షం పొందుతామని భావించేవారు ఎల్లప్పుడూ అధిక సంఖ్యలోనే ఉంటారు. యూదులు కూడా ఇలాగే 'వారసత్వ మోక్షం' అనే ఒక విశ్వాసాన్ని కల్పించుకున్నారు. వారు తమ నమ్మకమంతా మత పెద్దలపై పెట్టేశారు. ఇది ఆత్మవంచన తప్ప మరేమీ కాదు. వాస్తవానికి ప్రతి ఒక్కరి ముందు వారు చేసుకున్న కర్మలే ఉంటాయి. ఒకరు చేసిన నేరాల గురించి ఇంకొకరిని నిలదీయటం జరగదు. ప్రతిఒక్కరూ తాను చేసుకున్న దాని ప్రకారమే దైవసన్నిధిలో ప్రతిఫలం పొందుతారు. 'మీరు ఇస్లాంపై తప్ప మరణించ కూడదు'– అంటే మిమ్మల్ని మీరు బేషరతుగా ఇస్లాంకు అప్పగించుకున్నప్పుడు ఎన్నో అవరోధాలు ఏర్పడతాయి. మీ ఆశల పల్లకి కూలిపోతుంది. అయినాసరే మీరు అంతిమ ఘడియ వరకూ ఈ ధర్మంపై నిలకడగా ఉండాలి అని భావం.

135. యూదులుగానో, క్రైస్తవులుగానో మారితే మీరు సన్మార్గం పొందుతారని వారంటున్నారు. అనండి : 'లేదు, మేమైతే ఇబ్రాహీమ్ విధానాన్ని అనుసరిస్తున్నాము. ఆయన ఏకాగ్రచిత్తంతో దేవుని వైపునకు మరలినవాడు. ఆ మహానుభావుడు బహుదైవారాధకుడు కాడు'.
136. ఇలా అనండి : 'మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మా వైపు అవతరించ బడిన దానినీ, ఇబ్రాహీమ్, ఇస్మాయీల్,

وَ قَالُوْا كُوْنُوْا هُوْدًا اَوْ نَصٰرٰى
تَهْتَدُوْا ؕ قُلْ بَلْ مِلَّةَ اِبْرٰهٖمَ حَنِيْفًا ؕ
وَ مَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ۝ قُوْلُوْٓا
اٰمَنَّا بِاللّٰهِ وَ مَآ اُنْزِلَ اِلَيْنَا وَمَآ
اُنْزِلَ اِلٰٓى اِبْرٰهٖمَ وَ اِسْمٰعِيْلَ وَ اِسْحٰقَ
وَيَعْقُوْبَ وَالْاَسْبَاطِ وَ مَآ اُوْتِيَ

ఇస్‌హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతి వైపు అవతరించిన దానినీ, ఇంకా మూసా, ఈసాలకు వొసగబడిన దానినీ, ప్రవక్తలందరికీ వారి ప్రభువు తరఫు నుండి ప్రసాదించబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారి మధ్య ఎలాంటి భేదభావం పాటించము. మేము ఆయన విధేయతకే కట్టుబడిన వారము.' 137. వారు గనక మీరు విశ్వసించినట్లే విశ్వసిస్తే, ఖచ్చితంగా వారు సన్మార్గం పొందగలరు. ఒకవేళ వారు మరలిపోతే మంకుతనం చూపినట్లే. (వారి సంగతి చూసుకోవటానికి) నీకు అల్లాహ్ చాలు. ఆయన అంతా ఆలకించేవాడు, సమస్తం తెలిసినవాడు. 138. (అనండి) మేము అల్లాహ్ రంగును గ్రహించాము. అల్లాహ్ రంగుకన్నా మంచి రంగు ఎవరిది కాగలదు? మేము మాత్రం ఆయన్నే ఆరాధిస్తాము. 139. వారితో అను : 'ఏమిటీ, మీరు దేవుని విషయంలో మాతో పోట్లాడుతున్నారా? నిజానికి ఆయన మాకూ ప్రభువే. మీకూ ప్రభువే. మా కర్మలు మాకు. మీ కర్మలు మీకు. మేము కేవలం ఆయనకే అంకితం అయినవారము. 140. ఏమిటీ, ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాఖూబ్ ఇంకా వారి సంతానం – వీరంతా యూదులుగానో, క్రైస్తవులుగానో ఉన్నారని మీరంటున్నారా? ఏమిటి, ఈ విషయం మీకు ఎక్కువ తెలుసా? లేక అల్లాహ్‌కా?' అని వారిని (నిలదీసి) అడుగు. అల్లాహ్ తరఫు నుండి తన

مُوسٰى وَعِيسٰى وَمَآ اُوْتِيَ النَّبِيُّوْنَ مِنْ
رَّبِّهِمْ ۚ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْهُمْ ۚ
وَنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿۱۳۶﴾ فَاِنْ اٰمَنُوْا
بِمِثْلِ مَآ اٰمَنْتُمْ بِهٖ فَقَدِ اهْتَدَوْا ۚ وَاِنْ
تَوَلَّوْا فَاِنَّمَا هُمْ فِيْ شِقَاقٍ ۚ
فَسَيَكْفِيْكَهُمُ اللّٰهُ ۚ وَهُوَ السَّمِيْعُ
الْعَلِيْمُ ﴿۱۳۷﴾ صِبْغَةَ اللّٰهِ ۚ وَمَنْ اَحْسَنُ
مِنَ اللّٰهِ صِبْغَةً ۫ وَّنَحْنُ لَهٗ عٰبِدُوْنَ ﴿۱۳۸﴾
قُلْ اَتُحَآجُّوْنَنَا فِي اللّٰهِ وَهُوَ رَبُّنَا وَ
رَبُّكُمْ ۚ وَلَنَآ اَعْمَالُنَا وَلَكُمْ اَعْمَالُكُمْ ۚ
وَنَحْنُ لَهٗ مُخْلِصُوْنَ ﴿۱۳۹﴾ اَمْ تَقُوْلُوْنَ
اِنَّ اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَ
يَعْقُوْبَ وَالْاَسْبَاطَ كَانُوْا هُوْدًا اَوْ
نَصٰرٰى ۗ قُلْ ءَاَنْتُمْ اَعْلَمُ اَمِ اللّٰهُ ۗ وَ
مَنْ اَظْلَمُ مِمَّنْ كَتَمَ شَهَادَةً عِنْدَهٗ
مِنَ اللّٰهِ ۗ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا
تَعْمَلُوْنَ ﴿۱۴۰﴾ تِلْكَ اُمَّةٌ قَدْ خَلَتْ ۚ لَهَا

దగ్గరకు వచ్చిన సాక్ష్యాన్ని దాచిపెట్టేవాడి కన్నా అన్యాయపరుడు ఎవడుంటాడు? మీ చేష్టల పట్ల దేవుడు అజాగ్రత్తగా లేడు సుమా! 141. అది గతించిన ఒక సముదాయం. వారు ఆర్జించిన దానిని వారు అనుభవిస్తారు. మీరు ఆర్జించిన దానిని మీరు అనుభవిస్తారు. వారి నిర్వాకం గురించి మిమ్మల్ని ప్రశ్నించటం జరగదు.

مَا كَسَبَتْ وَلَكُمْ مَّا كَسَبْتُمْ ۚ وَلَا تُسْـَٔلُونَ عَمَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٤١﴾

---

యూదులు, క్రైస్తవులు ఏ జీవన విధానంతో తమకు సంబంధం ఉందని చెప్పుకునేవారో ఆ జీవన విధానం వైపునకే మహా ప్రవక్త ముహమ్మద్(స) కూడా పిలిచారు. మరలాంటప్పుడు వారు ఎందుకు తృణీకరించినట్లు? ఎందుకంటే; మహాప్రవక్త(స) సందేశం ప్రకారం మనిషి తన జీవితాన్ని దేవుని రంగులో రంగరించుకోవలసి ఉంటుంది. అతను అన్ని వైపులనుండీ తన దృష్టిని మరల్చుకుని దేవుని వాడైపోవాలి. కాగా; యూదుల దృష్టిలో ధర్మం అనేది జాతీయ గర్వకారణంగా, జాతీయ చిహ్నంగా మిగిలి పోయింది. ప్రవక్త ముహమ్మద్(స) తెలిపిన జీవన విధానం వారి జాత్యహంకార భావంపై వేటు వేసేదిగా ఉంది. అందుకే వాళ్ళు ఆయనకు శత్రువులై పోయారు.

వర్గ ఆధిక్యతపై దృష్టిని కేంద్రీకరించిన వారు బయటి సత్యాన్ని అంగీకరించరు. వారు తమ వర్గానికి చెందిన దైవప్రవక్తలను ఒప్పుకుంటారు. కాని అదే దేవుని ప్రవక్త బయటనుండి వస్తే మాత్రం ఒప్పుకోరు. అంటే వారు ధర్మం పేరిట అవలంబిస్తూ ఉన్నది వర్గ ఆరాధన అన్నమాట! అందుకే తమ వర్గంతో సంబంధం ఉన్నవారు మాత్రమే వారి దృష్టికి ప్రముఖులుగా కానవస్తారు. కాని దైవారాధననే ధర్మంగా భావించిన వ్యక్తి, దేవుని తరఫున వచ్చిన ప్రతి పిలుపును గుర్తు పడతాడు. దానికి 'హాజరయ్యాను' అంటూ స్పందిస్తాడు. అరేబియా ప్రవక్త దేవుని అంతిమ ప్రవక్త(స) అని, ఆయన ఇచ్చే సందేశం సత్య సందేశం అని తెలుసుకోవటం యూదులకు ఎంత మాత్రం కష్టతరం కాదు. కాని తమ బడాయిని నిలుపుకోవటం కోసం వారు తిరుగులేని సత్యాన్ని కాదన్నారు.

'పూర్వికులకు వారు చేసుకున్నదాని ప్రతిఫలం లభిస్తుంది. తరువాతి వారికి కూడా వారు సంపాదించిన దాని ప్రతిఫలం లభిస్తుంది'. – దీని భావం ఏమిటంటే సత్యం వారసత్వంగా సంక్రమించే వస్తువు కాదు. యూదులు తమ పూర్వీకులైన

పుణ్యపురుషుల పుణ్యఫలం తమకు సంక్రమిస్తుందన్న భ్రమలో ఉండేవారు. 'పాపం' ఒక తరం నుండి మరో తరానికి బదిలీ అవుతుందని క్రైస్తవులు అనుకునేవారు. ఈ రకమైన నమ్మకాల్లో పసలేదు. దైవ సన్నిధిలో ప్రతి ఒక్కరికీ అతను చేసుకున్న కర్మల ఫలమే ప్రాప్తిస్తుంది. వేరొకరి కర్మ అతని నెత్తిన రుద్దబడదు.

"మీరు విశ్వసించినట్లే వారు కూడా విశ్వసిస్తే సన్మార్గం పొందుతారు." – అంటే మహాప్రవక్త ప్రియసహచరులు తమ కాలంలో విశ్వసించిన తీరు సరైనది, దైవసమక్షంలో ప్రమాణబద్ధమైనది. ప్రవక్త ప్రియసహచరుల కాలంలో ఒకవైపు పూర్వ ప్రవక్తలకు ఘనమైన చరిత్ర ఉండగా, మరోవైపు ముహమ్మద్(స) చారిత్రకంగా ప్రథమ ఘట్టంలోనే ఉన్నారు. ఆయన(స) చుట్టూ ప్రముఖ వ్యక్తులు గాని, వర్గాలు గాని లేవు. అయినప్పటికీ వారు ఆయన్ని సత్యవాదిగా తెలుసుకున్నారు. ఆయన్ని విశ్వసించారు. ప్రాథమిక దశలో కూడా సత్యాన్ని సత్యంగా నమ్మి నడచుకోవటమే అసలైన విశ్వాసం. సత్యం చారిత్రకంగా ప్రముఖ స్థాయిని సంతరించుకొని, వర్గ సముదాయాల మీనార్లు ప్రతిష్ఠించబడ్డాక సత్యాన్ని ఒప్పుకోవటం గొప్పేమీ కాదు.

★ 142. ప్రజా బాహుళ్యంలోని (కొందరు) మూర్ఖులు అడుగుతారు: ముస్లిములను వారి ప్రార్థనా దిక్కు (ఖిబ్లా) నుండి ఏ విషయం మరల్చింది? అని. వారికి చెప్పు : 'తూర్పు పడమరలు దైవానికే చెందుతాయి. ఆయన తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు.'
143. ఈ విధంగా మేము మిమ్మల్ని ఒక మధ్యస్థ సముదాయంగా చేశాము – మీరు మానవాళిపై సాక్షులుగా ఉండాలని! ప్రవక్త (సఅసం) మీపై సాక్షిగా ఉండాలని! ఎవరు ప్రవక్తను అనుసరిస్తారో, మరెవరు మడమ తిప్పి మరలిపోతారో తెలుసుకునేందుకే మేము, పూర్వం మీరు మరలి ఉండే దిక్కును మీ 'ఖిబ్లా'గా ఖరారు చేశాము. నిశ్చయంగా ఇది కష్టమయిన విషయమే. అయితే దైవమార్గదర్శకత్వం లభించిన వారికి ఇదేమంత కష్టతరం కాదు. దేవుడు మీ

سَيَقُوْلُ السُّفَهَآءُ مِنَ النَّاسِ مَا
وَلّٰىهُمْ عَنْ قِبْلَتِهِمُ الَّتِيْ كَانُوْا عَلَيْهَا ؕ
قُلْ لِّلّٰهِ الْمَشْرِقُ وَ الْمَغْرِبُ ؕ يَهْدِيْ
مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۱۴۲﴾ وَ
كَذٰلِكَ جَعَلْنٰكُمْ اُمَّةً وَّسَطًا لِّتَكُوْنُوْا
شُهَدَآءَ عَلَى النَّاسِ وَيَكُوْنَ الرَّسُوْلُ
عَلَيْكُمْ شَهِيْدًا ؕ وَمَا جَعَلْنَا الْقِبْلَةَ الَّتِيْ
كُنْتَ عَلَيْهَآ اِلَّا لِنَعْلَمَ مَنْ يَّتَّبِعُ
الرَّسُوْلَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى عَقِبَيْهِ ؕ وَ
اِنْ كَانَتْ لَكَبِيْرَةً اِلَّا عَلَى الَّذِيْنَ
هَدَى اللّٰهُ ؕ وَمَا كَانَ اللّٰهُ لِيُضِيْعَ

إِيمَانَكُمْ إِنَّ اللَّهَ بِالنَّاسِ لَرَءُوفٌ رَّحِيمٌ ﴿١٤٣﴾

విశ్వాసాన్ని వృథా కానివ్వడు. నిశ్చయంగా దేవుడు మానవుల యెడల కనికరం కలవాడు, దయాశీలుడు.

---

'ఖిబ్లా' అనేది ఆరాధనా దృశ్యంతో ముడిపడినదె గాని, ఆరాధనా వాస్తవికతతో కాదు. ఆరాధనా వ్యవస్థను ఏర్పరచడానికి ఒకానొక 'దిశ'ను నిర్ధారించుకోవటం అవసరం. వాస్తవానికి ప్రతి 'దిక్కూ' అల్లాహ్‌దే. ఆయన తన దాసుల కోసం ఏ దిక్కును నిర్ధారిస్తే అదే ఆయనకు ప్రీతికరమైన ఆరాధనా దిశ అవుతుంది. అది తూర్పువైపున ఉన్నా, పశ్చిమం వైపు ఉన్నాసరే. కాని సుదీర్ఘ కాలంగా బైతుల్ మఖ్దిస్ వైపు అభిముఖమై నమాజ్ చేయటం వలన తొలి ఖిబ్లాకు పవిత్రత ప్రాప్తమైంది. అందుకే హి.శ.2లో ఖిబ్లా మార్పు గురించి ప్రకటన వెలువడినప్పుడు చాలా మంది మానసికంగా అందుకు సిద్ధం కావటం కష్టమైపోయింది. యూదులు దీనిని సాకుగా చేసుకొని దైవప్రవక్త(స)కు వ్యతిరేకంగా దుష్ప్రచారం మొదలెట్టారు. బైతుల్ మఖ్దిస్ తరతరాలుగా ప్రవక్తల ఖిబ్లాగా ఉన్నప్పుడు, దానిని ఎందుకు మార్చవలసి వచ్చింది? అనేది ఒక ప్రశ్న. యూదులకు వ్యతిరేకంగా వ్యవహరించటమే ఈ ఉద్యమ లక్ష్యం అని యూదులు విమర్శించారు. ఈ సందేశహరుడు స్వయంగా తన కార్యక్రమంపై డోలాయమాన స్థితిలో ఉన్నాడు. ఈయన గారు ఒక్కోసారి కాబా వైపు తిరిగి నమాజ్ చేయమంటారు, ఒక్కోసారి బైతుల్ మఖ్దిస్ వైపు తిరగమంటారు అని ఒకడంటాడు. ఒకవేళ కాబాయే అసలైన ఖిబ్లా అయినట్లయితే ఇంతకాలం బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి ముస్లింలు చేసిన నమాజులన్నీ వృథా అయినట్లేగా అని మరొకడు వ్యాఖ్యానిస్తాడు.

అయితే నిజమైన దైవారాధకులు ఎలాంటి మీమాంసకు లోను కాలేదు. అసలు విషయం ఖిబ్లా కాదని, అసలు విషయం దైవాజ్ఞాపాలన అని వారు తెలుసుకున్నారు. హిజ్రత్ చేసిన 17 నెలల తర్వాత ఖిబ్లా మార్పు ఆదేశం వచ్చిందని ఉల్లేఖనాల ద్వారా తెలుస్తుంది. ఆ సమయంలో దైవప్రవక్త(స) మదీనాలో తన సహచరులతో కలసి నమాజ్ చేస్తున్నారు. ఆజ్ఞ రాగానే – నమాజ్ స్థితిలోనే ఆయన(స) తన దిశను మరల్చుకున్నారు. ప్రియసహచరులు కూడా కాబా దిశకు తిరిగారు. అంటే ఉత్తరం నుండి దక్షిణం వైపుకు తిరిగారు. ఖిబ్లా మార్పులో కూడా ఒక సంకేతం ఉంది. దేవుడు బనీ ఇస్రాయీల్‌ను నాయకత్వ బాధ్యతల నుండి తొలగించి, ముహమ్మద్(స) అనుచర సమాజాన్ని ఆ స్థానంలో నియుక్తం చేసాడనే దానికి ఇది సంకేతం. ఇక నుండి ప్రళయదినం వరకూ బైతుల్ మఖ్దిస్ బదులు కాబాగృహం దైవధర్మానికి కేంద్రస్థానంగా, దైవదాసుల పరస్పర ఐకమత్యానికి కేంద్రస్థానంగా ఉండబోతుంది. 'వసత్' అంటే మధ్య అని అర్థం. అంటే ముస్లింలు దైవసందేశాన్ని దైవదాసుల వరకు చేరవేయటంలో మధ్యవర్తులు అని భావం.

దైవసందేశం దైవప్రవక్త వారికి అందింది. ఇప్పుడీ సందేశాన్ని ప్రళయదినం వరకూ మానవ జాతులకు చేరవేయవలసిన బాధ్యత వారిపై ఉంది. వారి ప్రాపంచిక భవితవ్యమైనా, పరలోక సాఫల్యమైనా ఈ కర్తవ్య నిర్వహణపైనే ఆధారపడి ఉంది.

قَدْ نَرٰى تَقَلُّبَ وَجْهِكَ فِي السَّمَآءِ
فَلَنُوَلِّيَنَّكَ قِبْلَةً تَرْضٰهَا فَوَلِّ
وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ وَ
حَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ
شَطْرَهٗ وَاِنَّ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
لَيَعْلَمُوْنَ اَنَّهُ الْحَقُّ مِنْ رَّبِّهِمْ وَ مَا
اللّٰهُ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿١٤٤﴾ وَ لَئِنْ
اَتَيْتَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ بِكُلِّ اٰيَةٍ
مَّا تَبِعُوْا قِبْلَتَكَ وَ مَآ اَنْتَ بِتَابِعٍ
قِبْلَتَهُمْ وَ مَا بَعْضُهُمْ بِتَابِعٍ قِبْلَةَ
بَعْضٍ وَلَئِنِ اتَّبَعْتَ اَهْوَآءَهُمْ
مِّنْۢ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ اِنَّكَ
اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿١٤٥﴾ اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ
الْكِتٰبَ يَعْرِفُوْنَهٗ كَمَا يَعْرِفُوْنَ
اَبْنَآءَهُمْ وَاِنَّ فَرِيْقًا مِّنْهُمْ
لَيَكْتُمُوْنَ الْحَقَّ وَ هُمْ يَعْلَمُوْنَ ﴿١٤٦﴾
اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ
الْمُمْتَرِيْنَ ﴿١٤٧﴾ ع

144. నీవు నీ ముఖాన్ని పదే పదే ఆకాశం వైపు ఎత్తటం మేము గమనించాము. కనుక నీవు ఇష్టపడే దిక్కు వైపునకే మేము నిన్ను త్రిప్పుతున్నాము. ఇక నీ ముఖాన్ని మస్జిదె హరామ్ వైపు మరల్చుకో. మీరెక్కడున్నాసరే, మీ ముఖాలను దాని వైపునకే త్రిప్పుకోండి. ఇది తమ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యమన్న విషయం గ్రంథం వొసగబడిన వారికి బాగా తెలుసు. దేవుడు వారి కార్యకలాపాల పట్ల ఏమరుపాటుకు గురై లేడు. 145. ఒకవేళ నీవు గ్రంథం ఇవ్వబడిన వారికి నిదర్శనాలన్నీ సమర్పించినా వారు నీ 'ఖిబ్లా'ను అంగీకరించరు. నీవు వారి 'ఖిబ్లా'ను అనుసరించవు. స్వయంగా వారిలో కూడా కొందరు మరికొందరి ఖిబ్లాను అంగీకరించరు. నీ వద్దకు జ్ఞానం వచ్చేసిన పిమ్మట కూడా నీవు గనక వారి మనోరథాన్ని ఈడేర్చావంటే నీవూ దుర్మార్గులలో ఒకడుగా పరిగణించబడతావు. 146. మేము గ్రంథం ప్రసాదించినవారు తమ కన్న కొడుకులను గుర్తుపట్టినట్లే అతనిని గుర్తుపడతారు. వారిలోని ఒక వర్గం సత్యమేదో తెలిసి కూడా దానిని కప్పిపుచ్చుతోంది. 147. నీ ప్రభువు తరఫు నుండి వచ్చినదే అసలు సత్యం. కాబట్టి నీవు సందిగ్ధంలో పడకు.

మహాప్రవక్త(స) విధానం ఏమిటంటే, ఏ ఏ విషయాల్లో స్పష్టంగా దైవవాణి అందలేదో వాటికి సంబంధించినంత వరకూ ఆయన(స) గత ప్రవక్తల పద్ధతిని అనుసరించేవారు. ఈ కారణంగానే ఆయన(స) మొదట్లో బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజ్ చేసేవారు. హ్రజత్ సులైమాన్(అ) కాలం నుండీ బైతుల్ మఖ్దిస్ ఇస్రాయీలీ ప్రవక్తలకు 'ఖిబ్లా'గా ఉంది. దేవుడు యూదులను ధార్మిక నేతృత్వం నుండి తొలగించిన తరువాత ధర్మాన్ని యూదు ఉల్లేఖనాల నుండి వేరుపరచవలసిన ఆవశ్యకత కూడా ఏర్పడింది. దైవ ధర్మం అన్ని విధాలా స్వచ్ఛంగా, సురక్షితంగా ఉండటానికి ఇది అనివార్యమైంది. ఈ పరమార్థం దృష్ట్యానే మహాప్రవక్త(స) ఖిబ్లా మార్పు ఆదేశం కొరకు ఎదురు చూసేవారు. హిజ్రీ శకం రెండవ ఏట ఈ ఆజ్ఞ రానేవచ్చింది. ఆ మాటకొస్తే యూదుల వద్దకు వచ్చిన ఇస్రాయీలీ ప్రవక్తలు ఈ భవిష్యవాణిని చెప్పే ఉన్నారు. యూదు పండితులకు ఇదంతా తెలుసు. కాని వారు మంకుతనంతో వ్యవహరించారు. వారిలో కొద్దిమంది మాత్రమే (అబ్దుల్లాహ్ బిన్ సలామ్, ముఖైరీఖ్ రజిఅల్లాహు అన్‌హుమా వంటివారు.) మహాప్రవక్త ముహమ్మద్(స) సందేశాన్ని సత్యమని ధృవీకరించి, ఇస్లాం స్వీకరించారు. యూదుల తృణీకరణ వెనుక ఉన్న ప్రధాన కారణం వారి కోర్కెల దాస్యం. వారు పొద్దస్తమానం మా జాతి, మా వర్గం అనే ఊహల్లో విహరిస్తూ ఉండేవారు. వాటి నుండి బయట పడటానికి వారు సిద్ధంగా లేరు. మనోవాంఛల దాస్యం వల్ల సత్యాన్ని తృణీకరించిన వారిని దారికి తేవటంలో ఏ నిదర్శనాలు కూడా పనికిరావు.

దేవుని తరఫున ఏ సత్యవిషయం ప్రకటించబడినా అది తిరుగులేని ప్రమాణాలతో కూడుకొని ఉంటుంది. ఏ దైవదాసుడు కూడా అందలి సత్యతను తెలుసుకోకుండా ఉండలేడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా సంశయంలో పడ్డారంటే దేవుడంటే ఎవరో తమకు తెలియదని, అందుకే దైవవాక్కును తాము తెలుసుకోలేకుండా ఉన్నామని నిరూపిస్తున్నారన్నమాట! అలాగే మరికొంతమంది సత్యానికి వ్యతిరేకంగా కొన్ని ప్రేలాపనలు చేసి, తాము ఆ సత్యాన్ని త్రోసిపుచ్చటానికి తగు కారణాలను వెతికి పట్టుకున్నామని భ్రమపడుతున్నారు. వారు ఆశ్రయించినవన్నీ బూటకపు ఆధారాలనీ, తమ మనస్సాక్షికి సర్ది చెప్పటానికి కల్పించుకున్నవన్నీ అసత్య సాకులని వారికి అనతి కాలంలోనే తెలిసిపోతుంది.

148. ప్రతి వర్గానికీ ఒక దిశ అనేది ఉంది. కనుక మీరు సత్కార్యాలలో దూసుకుపోయేందుకు కృషి చేయండి. మీరెక్కడ ఉన్నాసరే దేవుడు మిమ్మల్ని ఒకచోట సమీకరిస్తాడు. నిశ్చయంగా

وَلِكُلٍّ وِجْهَةٌ هُوَ مُوَلِّيهَا فَاسْتَبِقُوا
الْخَيْرَاتِ أَيْنَ مَا تَكُونُوا يَأْتِ بِكُمُ
اللَّهُ جَمِيعًا إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ

దేవుడు ప్రతిదీ చేయగల సమర్థుడు.
149. నీవు ఎక్కడి నుండి బయలు
దేరినా నీ ముఖాన్ని మస్జిదె హరామ్
(పవిత్ర కాబా గృహం) వైపునకు
త్రిప్పుకో. నిశ్చయంగా ఇది నీ ప్రభువు
తరఫు నుండి ఉన్న సత్యం. మీరు చేసే
దంతా దైవానికి తెలియకుండా లేదు.
150. నీవు ఏ ప్రదేశం నుండి వెడలినా
నీ దిశను మస్జిదె హరామ్ (పవిత్ర కాబా
గృహం) వైపు మరల్చుకో. మీరు ఎక్కడ
ఉన్నాసరే – మీ ముఖాలను దాని
వైపునకే త్రిప్పుకోండి. మీకు వ్యతిరేకంగా
జనులకు ఎలాంటి వాద నకు ఆస్కారం
కలగకుండా ఉండటానికి! ఇక
వారిలోని అన్యాయస్థులంటారా, మీరు
వారికి భయపడకండి, నాకు మాత్రమే
భయపడండి – నా అనుగ్రహాన్ని మీపై
పూర్తిచేయడానికి, ఇంకా మీరు సన్మార్గ
గాములు కావటానికి (మీరు ఇలా
మసలు కోవటం అవసరం). 151.
అలాగే మేము మీ మధ్య ఒక ప్రవక్తను
స్వయంగా మీలో నుండే పంపాము –
అతను మా వచనాలను మీకు చదివి
వినిపిస్తున్నాడు. మిమ్మల్ని పరిశుద్ధపరుస్తు
న్నాడు. మీకు గ్రంథాన్ని బోధిస్తు
న్నాడు. వివేకాన్ని నేర్పుతున్నాడు. మీకు
తెలియని ఎన్నో విషయాలను బోధ
పరుస్తున్నాడు. 152. కాబట్టి మీరు నన్ను
జ్ఞాపకముంచుకోండి. నేను మిమ్మల్ని
జ్ఞాపకం ఉంచుకుంటాను. నా యెడల
కృతజ్ఞతాభావంతో మసలుకోండి,
కృతఘ్నులు కాకండి.

قَدِيرٌ ﴿١٤٨﴾ وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ
وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۖ
وَإِنَّهُ لَلْحَقُّ مِن رَّبِّكَ ۗ وَمَا اللَّهُ
بِغَافِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿١٤٩﴾ وَمِنْ حَيْثُ
خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ
الْحَرَامِ ۚ وَحَيْثُ مَا كُنتُمْ فَوَلُّوا
وُجُوهَكُمْ شَطْرَهُ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ
عَلَيْكُمْ حُجَّةٌ إِلَّا الَّذِينَ ظَلَمُوا
مِنْهُمْ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِي وَ
لِأُتِمَّ نِعْمَتِي عَلَيْكُمْ وَلَعَلَّكُمْ
تَهْتَدُونَ ﴿١٥٠﴾ كَمَا أَرْسَلْنَا فِيكُمْ
رَسُولًا مِّنكُمْ يَتْلُو عَلَيْكُمْ آيَاتِنَا وَ
يُزَكِّيكُمْ وَيُعَلِّمُكُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ
وَيُعَلِّمُكُم مَّا لَمْ تَكُونُوا تَعْلَمُونَ ﴿١٥١﴾
فَاذْكُرُونِي أَذْكُرْكُمْ وَاشْكُرُوا لِي وَلَا
تَكْفُرُونِ ﴿١٥٢﴾

'కాబా' ఖిబ్లాగా నిర్ధారించబడినప్పుడు యూదులు, క్రైస్తవులు దానిపై పెద్ద రాద్ధాంతమే చేశారు. ఇంతకీ దేవుని దిశ పశ్చిమమా? తూర్పా? అనే దానిని చర్చనీయాంశం చేశారు. ఈ వ్యవహారాన్ని వారు దిశా వ్యవహారంగానే చూశారు. అది వారి అవగాహనా రాహిత్యమే. కాబాను అభిముఖంగా నిర్ణయించటం సాదా సీదా విషయం కాదు. దాని వెనుక ఓ పెద్ద చరిత్ర ఉంది. అప్పటికి రెండున్నర వేల సంవత్సరాల క్రితం దైవప్రవక్తలైన హజ్రత్ ఇబ్రాహీం(అ), హజ్రత్ ఇస్మాయీల్(అ)లు చేసిన ప్రార్థనా ఫలమిది. దానిని అప్పుడే దేవుడు సమ్మతించి ఆమోదించాడు. అంతిమ దైవప్రవక్త(స) రాకతో ఆ నిర్ణయం అమలు జరగవలసిన తరుణం ఆసన్నమైపోయింది. దైవప్రవక్తల ద్వారా పదే పదే పంపబడుతూ ఉన్న జీవన విధానం మానవత నిర్లక్ష్యం, అశ్రద్ధవల్ల వృధా అయ్యేది. ఇప్పుడా జీవన సంవిధానాన్ని దాని సంపూర్ణ స్వరూపంలో సురక్షితం చేయవలసిన సమయం కూడా వచ్చేసింది. ఏ జీవన ధర్మం ఇప్పటి వరకూ మానవత కోసం ఒక ఆదర్శవంతమైన వ్యవస్థగా ఏర్పడలేకపోయిందో దానిని ఒక సజీవమైన, ఆచరణాత్మకమైన వ్యవస్థగా ప్రజల ముందు సమర్పించవలసిన ఆవశ్యకత ఉంది. కాబట్టి ఇది దేవుని మార్గదర్శకత్వాన్ని పరిపూర్ణం గావించే ప్రక్రియేగాని 'దిశా వ్యవహారం' కాదు. ఏ దిశ పవిత్రమైనది? అనేది పాక్షికమైన విషయమే.

కాబా గృహనిర్మాణ సమయంలోనే నిర్ధారణ జరిగి పోయింది- అంతిమ దైవప్రవక్త(స) ద్వారా పరిచయం చేయబడే ధర్మానికి ఇది 'కేంద్రం' కానున్నదని. వెనుకటి ప్రవక్తలు కూడా నిరంతరం ఈ వార్తను అందిస్తూ వచ్చారు. ఇప్పుడు చిత్తశుద్ధిగలవారి కోసం ఇది అల్లాహ్ తరఫున ఒక ప్రకటన వంటిది. అయితే పరలోక భీతి లేని వారి కారుకూతలను అడ్డుకునే వస్తువేదీ లేదు. దైవభీతి, పరలోక భీతి కలవారు మాత్రమే సన్మార్గాన్ని పొందుతారు. అల్లాహ్‌ను స్మరించేవారే అల్లాహ్ కూడా తమను జ్ఞాపకం ఉంచుకునేందుకు అర్హులు. అల్లాహ్‌కు భయపడేవారిని, ఆయన ఇతరత్రా భయాందోళనల నుండి సురక్షితంగా ఉంచుతాడు.

153. విశ్వాసులారా! సహనం, నమాజు ద్వారా సహాయం పొందండి. నిశ్చయంగా దేవుడు సహన మూర్తులకు తోడుగా ఉన్నాడు. 154. దైవమార్గంలో చంప బడినవారిని మృతులు అనకండి. పైగా వారు సజీవంగానే ఉన్నారు. కాని ఆ వైనం మీకు తెలియదు. 155. మేము

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا ٱسۡتَعِينُوا بِٱلصَّبۡرِ
وَٱلصَّلَوٰةِ ۚ إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ ۝ وَ
لَا تَقُولُوا لِمَن يُقۡتَلُ فِي سَبِيلِ ٱللَّهِ
أَمۡوَٰتٌۢ ۚ بَلۡ أَحۡيَآءٌ وَلَٰكِن لَّا

తప్పకుండా మిమ్మల్ని పరీక్షిస్తాము – కొంత భయపెట్టి, ఆకలి బాధకు గురిచేసి, ధన ప్రాణాల నష్టానికి లోను చేసి, పంటలను తగ్గించి. (ఈ పరీక్షలో) నిలకడ చూపిన వారికి శుభవార్త వినిపించు. 156. వారి పరిస్థితి ఎలాంటిదంటే; వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, 'మేము అల్లాహ్‌కే చెందినవారము, మేము మరలిపోవలసి నది కూడా ఆయన వైపునకే' అనంటారు. 157. ఇలాంటి వారిపైనే దేవుని దీవెనలు, కారుణ్యం వర్షిస్తాయి. ఇలాంటి వారే సన్మార్గగాములు.

تَشْعُرُوْنَ ﴿١٥٤﴾ وَلَنَبْلُوَنَّكُمْ بِشَيْءٍ مِّنَ
الْخَوْفِ وَالْجُوْعِ وَ نَقْصٍ مِّنَ
الْأَمْوَالِ وَالْأَنْفُسِ وَالثَّمَرٰتِ ۗ وَبَشِّرِ
الصّٰبِرِيْنَ ﴿١٥٥﴾ الَّذِيْنَ إِذَآ أَصَابَتْهُمْ
مُّصِيْبَةٌ ۙ قَالُوْٓا إِنَّا لِلّٰهِ وَ إِنَّآ إِلَيْهِ
رٰجِعُوْنَ ﴿١٥٦﴾ أُولٰٓئِكَ عَلَيْهِمْ صَلَوٰتٌ مِّنْ
رَّبِّهِمْ وَرَحْمَةٌ ۗ وَ أُولٰٓئِكَ هُمُ
الْمُهْتَدُوْنَ ﴿١٥٧﴾

---

మనిషి తన సృష్టికర్తను స్మరిస్తూ, అహోరాత్రులు ఆయన పట్ల కృతజ్ఞతా భావంతో గడపాలి. ఇదే ధార్మికత. ఈ విధమైన జీవితమే సంతోషానికి, తృప్తికి మూల సరోవరం. కాని ఈ సుఖసంతోషాలు మనిషికి నిజ స్వరూపంలో లభించేది పరలోకంలోనే. ప్రస్తుత ప్రపంచాన్ని దేవుడు బహుమానం కోసం నిర్మించలేదు, పరీక్ష నిమిత్తమే నిర్మించాడు. ఈ ప్రపంచంలో దైవదాస్య మార్గంలో నడిచే వానికి కష్టాలు, అడ్డంకులు ఎదురవుతాయి. ఈ కష్టాల ద్వారా ఎవరు తమ విశ్వాస ప్రకటనలో నికార్సయినవాడో పరికించటం జరుగుతుంది. మనిషిలోని మనసు పెట్టే కవ్వింపులు, భార్యాబిడ్డల కోరికలు, ప్రాపంచిక ప్రలోభాలు, షైతాన్ ప్రేరణలు, సామాజిక స్థితిగతులు, ఒత్తిళ్ళు – ఇవన్నీ ఒక పరీక్ష రూపంలో మనిషిని చుట్టు ముడతాయి. ఇలాంటి పరిస్థితిలో మనిషి ఏది తన పాలిట ఉపద్రవమో బాగా ఆలోచించి చూడాలి. ప్రమాదకరమైన వాటి నుండి తన్ను తాను కాపాడుకోవాలి.

ఇలాంటి పరీక్షా సమయాల్లో మనిషి నమాజు ద్వారా, సహనం ద్వారా దైవ సహాయాన్ని అర్థించటమే ఏకైక సాఫల్య మార్గం. అంటే, దైవంతో తన సంబంధాన్ని దృఢం చేసుకోవటం, అన్ని రకాల కష్టనష్టాలను ఉత్తమరీతిలో సహిస్తూ దైవమార్గంలో స్థిరంగా ఉండటం అన్నమాట! వ్యతిరేక పరిస్థితులలో సయితం జంకకుండా, దైవేతర మార్గంలో ప్రాపంచిక లాభాలున్నాయని తెలిసి కూడా తమను ధర్మమార్గంలో కట్టిపడేసుకున్నవారే దైవ సంప్రదాయం ప్రకారం విజయతీరాలకు చేరుకుంటారు.

సత్యమార్గంలో ఎదురయ్యే కష్టనష్టాలకు మరో ప్రధాన కారణం విశ్వాసిలోని సందేశ ప్రదాన గుణం. ధర్మప్రచారం చేయటమంటే, మనిషి తనను విమర్శలకు లక్ష్యంగా నిలబెట్టుకోవటమే. ఇతరులకు సత్యాన్ని ఉపదేశించేవాడు జనుల ఆగ్రహానికి, కోప తాపాలకు గురవుతాడు. ధర్మం పేరిట తమ ప్రపంచాన్ని ప్రోగుచేసుకున్న వారైతే తోక తొక్కిన త్రాచుపాములా అతని పైకి లేచివస్తారు. సందేశప్రదాతలోని లోపాలను భూతద్దంలో చూసేందుకు ప్రయత్నిస్తారు. అందువల్ల ఒక వ్యక్తి సత్య సందేశ ప్రదాతగా నిలబడటమంటే తేనె తుట్టెలో చేయిపెట్టడమే అవుతుంది. సమాజంలో అడుగడుగునా అతనికి అడ్డంకులు సృష్టించబడతాయి. అతను ఆర్థికంగా చితికి పోతాడు. అతని అభివృద్ధి ద్వారాలు మూసివేయబడతాయి. ఆఖరికి అతని ప్రాణం కూడా ప్రమాదంలో పడిపోతుంది. కాని చివరకు అతనే నికార్సుగా నెగ్గుకు వస్తాడు. దైవమార్గంలో పోగొట్టుకొన్నవాడే పొందుతాడు. దైవమార్గంలో అసువులు బాసిన వాడే నిజానికి అమరుడు. దేవుని కోసం ప్రాపంచిక స్వర్గాన్ని త్యాగం చేసిన వాని కొరకే పరలోక స్వర్గం ఉంది.

158. నిశ్చయంగా సఫా మర్వాలు దైవ చిహ్నాలలోనివి. కనుక దైవ గృహ మయిన కాబాను సందర్శించి హజ్జ్ లేదా ఉమ్రహ్ చేసేవాడు వాటి ప్రదక్షిణ చేస్తే అందులో తప్పేమీ లేదు. మరెవరయినా స్వచ్ఛందంగా ఏదయినా సత్కార్యం చేస్తే, దేవుడు సత్కరించేవాడు, (సర్వం) ఎరిగినవాడు. 159. మేము గ్రంథంలో మానవుల కొరకు వాస్తవాలను క్షుణ్ణంగా విశదీకరించిన తరువాత కూడా మేము అవతరింపజేసిన నిదర్శనాలను, మార్గ దర్శనాన్ని దాచిపెట్టేవారిని దేవుడు శపిస్తాడు. శపించేవారు కూడా వారిని శపిస్తారు. 160. అయితే పశ్చాత్తాపం చెంది, తమ వైఖరిని సరిదిద్దుకుని, ఉన్నదున్నట్టు విషయాన్ని వెల్లడించేవారికి నేను క్షమాభిక్ష పెడతాను. నేనున్నదే క్షమించటానికి, దయదలచటానికి!

إِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَآئِرِ اللّٰهِ ۚ
فَمَنْ حَجَّ الْبَيْتَ أَوِ اعْتَمَرَ فَلَا جُنَاحَ
عَلَيْهِ أَنْ يَطَّوَّفَ بِهِمَا ۗ وَمَنْ تَطَوَّعَ
خَيْرًا ۙ فَإِنَّ اللّٰهَ شَاكِرٌ عَلِيمٌ ﴿١٥٨﴾ إِنَّ
الَّذِينَ يَكْتُمُونَ مَآ أَنْزَلْنَا مِنَ
الْبَيِّنٰتِ وَالْهُدٰى مِنْ بَعْدِ مَا بَيَّنّٰهُ
لِلنَّاسِ فِي الْكِتٰبِ ۙ أُولٰٓئِكَ يَلْعَنُهُمُ
اللّٰهُ وَيَلْعَنُهُمُ اللّٰعِنُونَ ﴿١٥٩﴾ إِلَّا الَّذِينَ
تَابُوا وَأَصْلَحُوا وَبَيَّنُوا فَأُولٰٓئِكَ
أَتُوبُ عَلَيْهِمْ ۚ وَأَنَا التَّوَّابُ

الرَّحِيمُ ﴿١٦٠﴾ إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا
وَهُمْ كُفَّارٌ أُولَٰئِكَ عَلَيْهِمْ لَعْنَةُ اللَّهِ
وَالْمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿١٦١﴾
خَالِدِينَ فِيهَا لَا يُخَفَّفُ عَنْهُمُ
الْعَذَابُ وَلَا هُمْ يُنظَرُونَ ﴿١٦٢﴾

161. నిశ్చయంగా సత్య తిరస్కారానికి ఒడిగట్టి, తిరస్కారులుగానే మరణించిన వారు; అలాంటి వారిపై దేవుడు, దైవ దూతలు, మానవులందరి శాపం పడుతుంది. 162. వారందులోనే ఎల్లకాలం ఉంటారు. వారి యాతనను తగ్గించటంగానీ, వారికి విడుపు ఇవ్వటం గానీ జరగదు.

---

దైవప్రవక్త ఇబ్రాహీం(అ) ఇరాఖ్ ప్రాంతానికి చెందినవారు. అల్లాహ్ ఆదేశానుసారం ఆయన తన భార్య హాజిరాను, తన చంటి పిల్లాడు ఇస్మాయీల్(అ)ను తెచ్చి నేడు మక్కాగా ప్రసిద్ధి చెందిన ప్రదేంలో విడిచి వెళ్ళారు. ఆ కాలంలో అక్కడ జనావాసంగానీ, నీరూ పచ్చికా గానీ లేదు. దాహం అవటంతో హాజిరా మంచినీటి కోసం బయలుదేరారు. తల్లడిల్లిన మనసుతో సఫా – మర్వా పర్వతాల మధ్య పరుగులు తీయసాగారు. ఏడుసార్లు ప్రదక్షిణలు చేసిన తర్వాత తిరిగి వస్తే తాము విడిచిచేసిన చోటే నీటి ఊట పెల్లుబకటం గమనించారు. ఆ నీరే తరువాతి కాలంలో జమ్–జమ్ జలంగా ప్రసిద్ధి చెందింది. ఇదొక సంకేతప్రాయమైన సంఘటన. త్యాగధనులైన దాసుల పట్ల దేవుడు ఎలా వ్యవహరిస్తాడో ఈ సంఘటన చెబుతుంది. దాసుడు దైవమార్గంలో చివరి హద్దుల వరకూ వెళ్ళిపోయినప్పుడు, అతని కాళ్ళ క్రింద కటిక ఎడారి నేల ఉన్నప్పటికీ దేవుడు తన శక్తితో అపూర్వంగా ఉపాధి ఊటలను ప్రవహింపజేయగలడు. హజ్, ఉమ్రాహ్‌ల సందర్భంగా సఫా – మర్వా పర్వతాల మధ్య ఈ యాత్రికులు 'సయీ' (ప్రదక్షిణ) చేయటంలోని ఉద్దేశం ఆ చారిత్రక ఘటనను జ్ఞప్తికి తెచ్చుకోవటమే.

అంతిమ దైవప్రవక్త(స) వారి జీవితం, ఆయన ప్రబోధనలు అమోఘం. వాటిని గమనించిన వారు ఇట్టే గ్రహిస్తారు– ఆయన నోట దైవ వాక్కులు తేనియలై జాలు వారుతున్నాయని. అయినా యూదు విద్వాంసులు అంగీకరించలేదు. అరేబియా ప్రవక్త(స)ను అంగీకరిస్తే మతపరమైన తమ పెత్తనం చేజారిపోతుందని, తమ పబ్బం గడవదని వాళ్ళు భయపడ్డారు. అందుకే వారు సత్యాన్ని కప్పిపుచ్చటంలోనే తమ శ్రేయం ఉందని భావించారు. యదార్థానికి సత్యాన్ని ప్రకటించటంలోనే వారి శ్రేయోసాఫల్యాలు ఇమిడి ఉన్నాయి. సత్యాన్ని స్వీకరించిన వారిని దైవసహాయం వెన్నంటి ఉంటుందన్న సంగతిని వారు మరచిపోయారు.

అయితే దైవ కారుణ్య ద్వారం అనునిత్యం, అనుక్షణం తెరచుకొని ఉంటుంది. మొదట్లో తప్పు చేసిన మనిషి తరువాత మేల్కొని సరైన మార్గంలో మరలి వస్తే, తాను నిర్లక్ష్యం చేసిన సత్యాన్ని చాటి చెబితే దేవుడు అతన్ని క్షమిస్తాడు. కాని కడదాకా మొండికేసి, అదే స్థితిలో తనువు చాలించినవారు మాత్రం దైవ కారుణ్యానికి దూరంగా విసరివేయబడతారు.

163. మీ దేవుడు ఒకే దేవుడు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేడు. ఆయన అపార కరుణామయుడు, కృపా సాగరుడు. 164. నిశ్చయంగా భూమ్యాకాశాల నిర్మాణంలో, రేయింబవళ్ళ రాకపోకలలో, ప్రజలకు ఉపయోగపడే వస్తువులను మోసుకుంటూ సముద్రాలలో నడిచే ఓడలలో, ఆకాశం నుండి దేవుడు కురిపించే వర్షపు నీటిలో – తద్వారా ఆయన మృతభూమికి జీవం పోశాడు. ఇంకా అందులో అన్ని రకాల జంతువులను వ్యాపింపజేశాడు – వీచే పవనాల మార్పిడిలో, నింగికి – నేలకు నడుమ దైవాజ్ఞాబద్ధమై కర్తవ్య పాలన చేసే మేఘ మాలికల్లో బుద్ధిని ఉపయోగించే జనులకు ఎన్నో సూచనలున్నాయి.

وَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ
الرَّحْمٰنُ الرَّحِيْمُ ﴿۱۶۳﴾ اِنَّ فِيْ خَلْقِ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ وَ
النَّهَارِ وَالْفُلْكِ الَّتِيْ تَجْرِيْ فِي الْبَحْرِ
بِمَا يَنْفَعُ النَّاسَ وَمَآ اَنْزَلَ اللّٰهُ مِنَ
السَّمَآءِ مِنْ مَّآءٍ فَاَحْيَا بِهِ الْاَرْضَ
بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيْهَا مِنْ كُلِّ دَآبَّةٍ
وَّتَصْرِيْفِ الرِّيٰحِ وَالسَّحَابِ الْمُسَخَّرِ
بَيْنَ السَّمَآءِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ
يَّعْقِلُوْنَ ﴿۱۶۴﴾

---

మనిషికి ఒకే ఒక దేవుడున్నాడు. మానవుని భక్తి శ్రద్ధలకు ఆయన మాత్రమే కేంద్రస్థానం కాగలడు. మన ఉనికి గానీ, భూమిపై ఉన్న సమస్త వనరులుగానీ చాటి చెప్పేదేమిటంటే; మన ఈ దేవుడు కారుణ్యాలకు, దయానుగ్రహాలకు మూలసరోవరం. అందుకే మనిషి అనేవాడు ఆయన్ని తన నిజదైవంగా చేసుకోవాలి. అతను ఆయన కొరకే జీవించాలి. ఆయన కొరకే మరణించాలి. తన ఆశలు, ఆకాంక్షలకై సతతం ఆయన్నే ఆశ్రయించాలి. ఒక పసిపిల్లవాడు తన కన్నతల్లిని సర్వస్వంగా భావించినట్లే మనిషి కొరకు దేవుడు సర్వస్వం అవ్వాలి.

మన కళ్ళెదుట విస్తరించి ఉన్న ఈ సువిశాల జగతి దైవాన్ని, ఆయన పనితనాన్ని గొప్పగా పరిచయం చేస్తుంది. భూమ్యాకాశాల రూపంలో ఓ బ్రహ్మాండమైన

ఫ్యాక్టరీ కానవస్తుంది. వాటిని నిర్మించినవాడు తప్పకుండా ఒకడున్నాడని అవి చెప్పకనే చెబుతున్నాయి. రకరకాల విభేదాలు, వైరుధ్యాలు ఉన్నప్పటికీ వస్తువులన్నీ అపురూపమైన సామరస్యంతో పనిచేయటం వెనుక ఓ యజమాని, అధిపతి ఉన్నాడని చాటిచెబుతున్నాయి. ప్రపంచంలోని వస్తుకారకాలలో లాభదాయకమైన గుణం ఉండటం వెనుక ఓ గొప్ప వ్యూహరచన ఉన్నట్లు అనిపిస్తుంది. పైకి నిర్జీవంగా కనిపించే వస్తువులు ఒక అద్భుత ప్రక్రియ ద్వారా జీవం పోసుకోవటం ద్వారా ఈ లోకంలో మరణం తాత్కాలికమని అవగతమవుతుంది. ఒకే నీరు, ఒకే ఆహారం ద్వారా రకరకాల ప్రాణులు అసంఖ్యాకంగా బ్రతుకుతున్నాయి. ఇది కూడా దేవుని అపార శక్తి సామర్థ్యానికి ప్రబల తార్కాణమే. గాలులు పూర్తిగా మనిషిని తమ నియంత్రణలో ఉంచుకోవటం చూస్తుంటే మనిషి లలాటకురులు సృష్టికర్త చెప్పుచేతుల్లో ఉన్నాయనిపిస్తుంది. విశ్వంలోని వస్తువులన్నీ మనిషి అవసరార్థమే ఉన్నట్లుగా ఉన్నాయి. ఇది కూడా ఆ సృష్టికర్త కటాక్షమే. మనిషి పుట్టుకకు ముందే ఆయన ఈ ఏర్పాట్లన్నీ చేస్తున్నాడు.

విశ్వంలోని ఈ రకమైన నిదర్శనాలన్నీ ఒక విధంగా చెప్పాలంటే సృష్టితాలలో సృష్టికర్త గుణగణాల దర్పమే. ఇవన్నీ దేవుడనేవాడున్నాడని, ఆయన ఒక్కడేనని విస్తృత ప్రాతిపదికపై చాటి చెబుతున్నాయి. కళ్ళున్న ప్రతివాడూ వాటిని చూడగలడు. బుద్ధి వివేకాలున్న ప్రతివాడూ వాటిని అర్థం చేసుకోగలడు. నిదర్శనాలపై యోచన చేయగలవాడే వాటిని పొందగలుగుతాడు. సత్యం విషయంలో గంభీరంగా ఉన్నవాడే, స్వలాభాలనుండి పైకివచ్చి ఆలోచించగలవాడే ఈ లక్ష్యాన్ని ఛేదించగలడు. కానవచ్చే వస్తువుల వెనుక మాత్రమే పడకుండా వాటి వెనుక దాగి ఉన్న అంతర్గత యదార్థాన్ని తెలుసుకొనేందుకు పరితపించేవాడే సత్యాన్ని పొందుతాడు.

165. జనులలో మరి కొంతమంది ఉన్నారు - వారు నిజదైవమయిన అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సాటి కల్పిస్తున్నారు. నిజదైవాన్ని ప్రేమించవలసిన విధంగా వారిని (మిథ్యా దేవుళ్లను) ప్రేమిస్తున్నారు. అయితే విశ్వసించినవారు అందరికన్నా అధికంగా అల్లాహ్‌ను ప్రేమిస్తారు. ఈ దుర్మార్గులు తమకు పడే శిక్షను చూసు కున్నప్పుడు, సర్వశక్తులు అల్లాహ్‌కే

وَمِنَ النَّاسِ مَنْ يَّتَّخِذُ مِنْ دُوْنِ اللّٰهِ
اَنْدَادًا يُّحِبُّوْنَهُمْ كَحُبِّ اللّٰهِ ؕ
وَالَّذِيْنَ اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ ؕ وَلَوْ
يَرَى الَّذِيْنَ ظَلَمُوْٓا اِذْ يَرَوْنَ
الْعَذَابَ ۙ اَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا ۙ وَّاَنَّ
اللّٰهَ شَدِيْدُ الْعَذَابِ ﴿١٦٥﴾ اِذْ تَبَرَّاَ

الَّذِينَ اتُّبِعُوا مِنَ الَّذِينَ اتَّبَعُوا
وَرَأَوُا الْعَذَابَ وَتَقَطَّعَتْ بِهِمُ
الْأَسْبَابُ ﴿١٦٦﴾ وَقَالَ الَّذِينَ اتَّبَعُوا لَوْ
أَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّأَ مِنْهُمْ كَمَا تَبَرَّءُوا
مِنَّا ۗ كَذَٰلِكَ يُرِيهِمُ اللَّهُ أَعْمَالَهُمْ
حَسَرَاتٍ عَلَيْهِمْ ۖ وَمَا هُمْ بِخَارِجِينَ
مِنَ النَّارِ ﴿١٦٧﴾

చెందుతాయని, అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడని తెలుసుకుంటారు.
166. ఆ సమయంలో వారు (ప్రపంచంలో) ఏ నాయకుల అడుగులకు మడుగులొత్తేవారో, వారు తమ అనుయాయుల గోడు ఏమీ పట్టనట్లే వేరైపోతారు. శిక్ష వారి కళ్ల ముందే కదలాడుతూ ఉంటుంది. వారి సంబంధాలన్నీ తెగిపోతాయి.
167. వారి అనుయాయులు ఇలా అంటారు: 'మాకే గనుక ప్రపంచం వైపు మరలే అవకాశం దొరికితే వీళ్లు (నాయకమన్యులు) మా నుండి వేరైపోయినట్లే మేము కూడా వీళ్ల నుండి వేరైపోతాము.' ఈ విధంగా దేవుడు వారి కర్మలను వారు సిగ్గుపడేటట్లుగా చూపిస్తాడు. ఇక వారు నరకాగ్ని నుండి బయటపడలేరు.

---

మానవుడు తన నైజం దృష్ట్యా, పరిస్థితుల రీత్యా పరిపూర్ణత లేని జీవి. అతను ఎల్లప్పుడూ ఒక సహారా కోరుకుంటూ ఉంటాడు. తద్వారా తనలోని వెలితిని పూరించుకోవాలని ఆశిస్తాడు. ఈ రకంగా తన జీవితంలో ఎవరికైనా చోటిచ్చాడంటే దానిని తన దైవంగా చేసుకున్నట్లే లెక్క. మనిషి ఎవరినైనా (దేనినైనా) తన ఆరాధ్య దైవంగా చేసుకున్నాడంటే అతని శ్రద్ధాభక్తులు, నమ్మకాలు, ప్రేమానురాగాలు, భావాలు భావనలు అన్నీ అతనికి ప్రత్యేకం అయిపోతాయి. మనిషి తన స్వభావ స్వరూపాల దృష్ట్యా ఎవరినో ఒకరిని గాఢంగా ప్రేమించటం అనేది తప్పనిసరి. తానెవరిని గాఢంగా అభిమానిస్తాడో అతనే అతని ఆరాధ్య దైవం. ప్రస్తుత ప్రపంచంలో దేవుడు కంటికి కనిపించడు. కాబట్టి గోచరాలను పూజించే మానవుడు సాధారణంగా కనిపించే వారిలో(వాటిలో) ఎవరో ఒకరిని దేవునిగా చేసుకుంటాడు. వాస్తవానికి అతను కానరాని దైవానికి ఇవ్వవలసిన స్థానాన్ని కానవచ్చే వాటికి ఇచ్చేస్తాడు. ఆ విధంగా వారు తమలోని ఏదైనా బాహ్యమైన విశిష్టత మూలంగా సామన్యజనుల భక్తీ విశ్వాసాలకు కేంద్రబిందువుగా తయారవుతారు. మనిషి ప్రకృతి పరంగా తనలో ఉన్న వెలితిని లోకేశ్వరుని ద్వారా పూరించుకోవలసి ఉంది. కాని అతను ఏ బాబానో, స్వామినో ఆశ్రయించి ఆ లోటును పూరించుకునే ప్రయత్నం చేస్తాడు.

ఇలా ఎందుకు జరుగుతుందంటే, ఒకానొక మనిషి చుట్టూ ఉన్న తళుకు బెళుకులను, పటాటోపాలను చూసి జనులు అతన్ని 'గొప్పవాడు'గా ఊహించు కుంటారు. మరొక వ్యక్తి అసాధారణమైన వ్యక్తిగత గుణాలద్వారా జనులను ప్రభా వితుల్ని చేస్తాడు. వేరొక వ్యక్తి ఒక పీఠాన్ని అధిరోహించి తరతరాలుగా వ్రేళ్ళూనుకొని ఉన్న ఆచార సంప్రదాయాలకు వారసుడైపోతాడు. ఒక వ్యక్తి చుట్టూ కిక్కిరిసిన జన సమూహాన్ని చూసి ప్రజలు అతనిని సాధారణ మనుషుల కన్నా ఉన్నతుడని, శక్తి స్వరూపుడని భ్రమపడతారు. కాని వాస్తవానికి ఈ లోకంలో దైవానికి తప్ప ఇతరులెవరికీ ఎలాంటి శక్తి గానీ, గొప్పతనం గానీ లేదు. దేవుడు ప్రస్ఫుటం కానంతవరకూ మనిషికి దేవుని స్థానం కట్టబెట్టే వర్తకం సాగుతూనే ఉంటుంది. దేవుడు తేజరిల్లిన నాడు పరిస్థితుల స్వరూపం అంతా ఒక్కసారిగా మారిపోతుంది. పెద్దలుగా చెలామణి అయిన వారంతా తమ పిన్నల నుండి పారిపోదలుస్తారు. పిన్నలు పెద్దలనుండి పరుగెత్తాలనుకుంటారు. ఏ సంబంధాన్ని చూసుకొని మనిషి గర్వపడేవాడో, ఎవరిని నమ్ముకొని తాను అతి పెద్ద శక్తిస్వరూపుణ్ణి ఆశ్రయించానని భావిస్తాడో పరలోకంలో వారంతా అతనికి వ్యర్థంగా కనిపిస్తారు. గడచిన తన జీవితాన్ని తలచుకొని మనిషి పశ్చాత్తాపపడతాడు. కాని ఏమీ చేయలేదు.

168. ప్రజలారా! ధరణిలోని ధర్మ సమ్మతమయిన, పరిశుద్ధమయిన వస్తువులను తినండి. షైతాన్ అడుగు జాడలలో నడవకండి. నిశ్చయంగా వాడు మీకు బద్ధ విరోధి. 169. వాడు మిమ్మల్ని కేవలం చెడు వైపు, నీతి బాహ్యత వైపు పురికొల్పుతాడు. దేవుని గురించి మీకేమాత్రం తెలియని విషయాలను ఆయన పేర చెప్పమని మిమ్మల్ని ప్రేరేపిస్తాడు. 170. 'దేవుడు అవతరింపజేసిన దానిని అనుసరించండి' అని వారితో అన్నప్పుడు, 'మేము మా తాతలు తండ్రుల మార్గాన్నే అనుసరిస్తామ'ని వారు సమాధానమిస్తారు. ఏమిటీ, వారి తాతలు తండ్రులు అవివేకులు, మార్గవిహీనులైనప్పటికీ (వారినే అనుసరిస్తారటనా)?

يَآ اَيُّهَا النَّاسُ كُلُوْا مِمَّا فِي الْاَرْضِ
حَلٰلًا طَيِّبًا ۖ وَّلَا تَتَّبِعُوْا خُطُوٰتِ
الشَّيْطٰنِ ۭ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ﴿۱۶۸﴾ اِنَّمَا
يَاْمُرُكُمْ بِالسُّوْٓءِ وَالْفَحْشَاۗءِ وَ اَنْ
تَقُوْلُوْا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿۱۶۹﴾ وَ اِذَا
قِيْلَ لَهُمُ اتَّبِعُوْا مَآ اَنْزَلَ اللّٰهُ قَالُوْا
بَلْ نَتَّبِعُ مَآ اَلْفَيْنَا عَلَيْهِ اٰبَاۗءَنَا ۭ اَوَلَوْ
كَانَ اٰبَاۗؤُهُمْ لَا يَعْقِلُوْنَ شَيْــًٔا وَّلَا
يَهْتَدُوْنَ ﴿۱۷۰﴾ وَ مَثَلُ الَّذِيْنَ كَفَرُوْا

كَمَثَلِ الَّذِي يَنْعِقُ بِمَا لَا يَسْمَعُ إِلَّا دُعَاءً وَنِدَاءً ۚ صُمٌّ بُكْمٌ عُمْيٌ فَهُمْ لَا يَعْقِلُونَ ﴿١٧١﴾

171. సత్యతిరస్కారుల ఉపమానం పశువుల వెనుక కేకలు పెట్టే, అరిచే వ్యక్తి లాంటిది. కేకను, అరుపును వినటం తప్ప అవి ఏమీ అర్థం చేసుకోలేవు. వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు. వారు బొత్తిగా గ్రహించరు.

---

షిర్క్ అంటే ఏమిటి? మనిషి తనలోని దాస్యభావనకు ఉపశమనం కలిగించుకోవటానికి నిజదైవం బదులు వేరొకరిని ఆశ్రయించటమే షిర్క్(దైవానికి భాగస్వామ్యం చేయటం). మనిషికి దేవుని అవసరం ఉంది. ఇది అతిపెద్ద అవసరం. అనివార్యమైన అవసరం. అది మానవ నైజంలో ఎంత గాఢంగా అంతర్లీనమై ఉందంటే అది లేకుండా అతను మనజాలడు. మానవుడు మార్గం తప్పాడంటే అతను దేవుణ్ణి వదలి పెట్టాడని దాని భావం కాదు, నిజదైవాన్ని వదలి కాల్పనిక దైవాలను ఆశ్రయించాడని అర్థం. కాబట్టి మానవ నైజం వాంఛించే దానిని నిజ దైవమైన అల్లాహ్ బదులు వేరొక మార్గం ద్వారా తీర్చుకొనే ప్రతి పద్ధతీ షరీఅత్‌లో నిషిద్ధం గావించబడింది.

విగ్రహారాధన చేసే జాతులు విగ్రహాల పేర జంతువులను విడిచిపెడతాయి. అలాంటి జంతువులను తినటం, వాటి ద్వారా లబ్ది పొందటం అధర్మం అని భావిస్తాయి. ఆధునిక సమాజంలో కూడా ఈ ఆచారం ఉంది. 'జాతీయ పక్షి' – 'జాతీయ జంతువు'గా ముద్రవేయటం కూడా ఇటువంటిదే. ఈ విధంగా ఒక వస్తువును నిషిద్ధంగా చేసుకోవటం ఒక సామాన్య విషయం కాదు. ఇది కూడా షిర్కే(దైవత్వంలో భాగస్వామ్యం కల్పించటమే). ఎందుకంటే ఈ విధంగా ఒక వస్తువును నిషిద్ధంగా ఖరారు చేసుకున్నప్పుడు ప్రజా బాహుళ్యంలో తమ స్వకల్పిత వస్తువుపట్ల 'పవిత్ర భావన' ఏర్పడుతుంది. ఇది కూడా దేవుని హక్కులలో వేరొకరిని భాగస్వామిగా ఎంచటమే. మనిషిలో ఉన్న భక్తీ శ్రద్ధలను వివిధ రంగాలలో విభజించి, దేవుని పట్ల గల అతని సంబంధాన్ని బలహీనం చేయాలని షైతాన్ ప్రయత్నిస్తాడు.

మనిషి ఒకసారి దైవేతరుణ్ణి పవిత్రునిగా భావించాడంటే చాలు, అతనిలోని మూఢనమ్మకం వెర్రితలలు వేస్తుంది. అతనిలో కొత్త కొత్త చెడులు పుట్టుకొస్తాయి. కేవలం నిజదైవానికి మాత్రమే ప్రత్యేకమైన ఒకానొక గుణాన్ని ఒక పశువులో పొందే ప్రయత్నం జరుగుతుంది. తద్వారా దైవ సామీప్యం పొందే యత్నం

చేయబడుతుంది. దీని ద్వారా శుభం పొందాలని, తమ వాణిజ్యాన్ని అభివృద్ధిపరచు కోవాలని చూస్తారు. ఈ ఆచారం తమ భావితరాలకు చేరే సరికి అది మరింత బలపడుతుంది. దానిని వారు తమ పూర్వీకుల పవిత్ర సంప్రదాయంగా తలపోస్తారు. అంతే, దానిని వారు గుడ్డిగా అనుసరించటం మొదలెడతారు. హేతుబద్ధంగా విషయాన్ని తరచి చూసే శక్తి క్షీణిస్తుంది. ఒక విషయాన్ని ఆధారాలు నిదర్శనాల ద్వారా బోధపరిచేందుకు కృషి చేసినా వారు పట్టించుకోరు. వారు కళ్ళుండీ చూడలేని వారైపోతారు. చెవులుండి కూడా వినలేని వారుగా తయారవుతారు. మేధ ఉండి కూడా మేధ ముకుళించుకుపోయిన వారి మాదిరిగా వ్యవహరిస్తారు.

172. ఓ విశ్వాసులారా! మీరు దైవాన్ని ఆరాధించేవారే అయితే మేము ప్రసాదించిన పవిత్రమయిన వస్తువులను తినండి. దైవానికి కృతజ్ఞతలు తెలుపండి. 173. దేవుడు మీకు మృత జంతువులను, రక్తాన్ని, పంది మాంసాన్ని దైవేతరుల పేర ఉచ్చరించబడిన దానిని మాత్రమే నిషేధించాడు. ఎవరయినా గత్యంతరం లేని పరిస్థితిలో, మక్కువ చూపకుండా, హద్దు మీరకుండా కొద్దిగా తింటే అది పాపం కాదు. నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, జాలి చూపేవాడు. 174. దేవుడు తన గ్రంథంలో అవతరింపజేసిన విషయాన్ని దాచిపెట్టేవారు, దానిని కొద్దిపాటి మూల్యానికి అమ్ముకునేవారు, తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. ప్రళయ దినాన దేవుడు వారితో మాట్లాడటం గానీ, వారిని పరిశుద్ధపరచటం గానీ చేయడు. వారికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది. 175. వీరే మార్గదర్శకత్వానికి బదులుగా మార్గ భ్రష్టత్వాన్ని, క్షమాపణకు బదులుగా శిక్షను కొనుగోలు చేసిన వారు. ఎటువంటి అగ్నిని ఆశ్రయిం

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُلُوا مِنْ طَيِّبَاتِ مَا
رَزَقْنَاكُمْ وَاشْكُرُوا لِلَّهِ إِنْ كُنْتُمْ إِيَّاهُ
تَعْبُدُونَ ﴿١٧٢﴾ إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ
وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ بِهِ
لِغَيْرِ اللَّهِ ۖ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا
عَادٍ فَلَا إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ
رَحِيمٌ ﴿١٧٣﴾ إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَا
أَنْزَلَ اللَّهُ مِنَ الْكِتَابِ وَيَشْتَرُونَ بِهِ
ثَمَنًا قَلِيلًا ۙ أُولَٰئِكَ مَا يَأْكُلُونَ فِي
بُطُونِهِمْ إِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ اللَّهُ يَوْمَ
الْقِيَامَةِ وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ
أَلِيمٌ ﴿١٧٤﴾ أُولَٰئِكَ الَّذِينَ اشْتَرَوُا
الضَّلَالَةَ بِالْهُدَىٰ وَالْعَذَابَ

చారు వారు! 176. ఇలా ఎందుకు జరిగిందంటే, దేవుడైతే తన గ్రంథాన్ని సత్యబద్ధంగానే అవతరింపజేశాడు. కాని వారు గ్రంథంలో నుండి అనేక దారులు తీసుకున్నారు. తమ పంతం నెగ్గించు కోవటానికి బహుదూరం వెళ్ళిపోయారు.

بِالْمَغْفِرَةِ ۚ فَمَا أَصْبَرَهُمْ عَلَى النَّارِ ۝
ذَٰلِكَ بِأَنَّ اللَّهَ نَزَّلَ الْكِتَابَ بِالْحَقِّ ۗ وَ
إِنَّ الَّذِينَ اخْتَلَفُوا فِي الْكِتَابِ لَفِي
شِقَاقٍ بَعِيدٍ ۝

---

స్వాదిష్టమైన ఆహారపదార్థాలను ఆరగించినపుడు, చల్లని పానీయాలు సేవించినపుడు మనిషిలో దేవుని పట్ల కృతజ్ఞతా భావం జనించాలి. దైవదాస్య భావం అతనిలో తొణికిసలాడాలి. అంటే "మేము దైవప్రసాదితమైన పదార్థాలను దైవాజ్ఞానుసారం తింటున్నాము" అనే భావన స్ఫురించాలి. ఈ భావనే మనిషిని దైవానికి సన్నిహితం చేస్తుంది. దైవదాస్య భావనను పెంపొందిస్తుంది. కాని స్వీయ కల్పిత విశ్వాసాలలో ఈ భావన ఉండదు. ఎందుకంటే ఇప్పుడు మనిషి దృష్టంతా వస్తువుల పైనే ఉంటుందిగాని వస్తువులను ప్రసాదించిన వానిపై ఉండదు. పైగా తాను కల్పించుకున్న బూటకపు దైవాలపై అతని దృష్టి కేంద్రీకృతం అవుతుంది. నిజదైవం యెడల ఉండవలసిన భక్తీ విశ్వాసాలు కాస్తా, మిథ్యా దైవాల వైపునకు మరలుతాయి. మనిషి సృష్టికర్తకు ఇవ్వవలసిన స్థానాన్ని సృష్టితాలకు ఇచ్చేస్తాడు. ఒక వస్తువుకు ధర్మమూ అధర్మమూ అనేది అతను కల్పించుకున్న కాల్పనిక విశ్వాసాల పైననో, మూఢనమ్మకాల పైననో ఆధారపడిలేదు. షరీఅత్(ధర్మశాస్త్రం) అశుద్ధంగా ఖరారు చేసిన వస్తువే అశుద్ధమైనది. షరీఅత్‌లో హలాల్‌గా(ధర్మసమ్మతంగా) పేర్కొనబడినదే హలాల్. షరీఅత్ నిషిద్ధంగా ఖరారు చేసినదే నిషిద్ధం. ఉదాహరణకు:- మృతజంతువు మాంసం, రక్తం, పందిమాంసం. ఇంకా దేవుడు సృష్టించిన జంతువును దేవుని పేరకాకుండా వేరితరుల పేర జిబహ్ చేయటం ఇత్యాదివి. గత్యంతరం లేని పరిస్థితిలో మనిషి తన ప్రాణాన్ని కాపాడుకోవటానికి నిషిద్ధ వస్తువు (హరామ్ వస్తువు)ను తినవచ్చు. ఆకలిబాధకు తాళలేక లేదా రోగగ్రస్త స్థితిలో తింటే తప్పులేదు. అయితే అతను అయిష్టంగా కొద్దిగా తినాలిగాని మక్కువతో తినరాదు.

ప్రజాబాహుళ్యంలో మూఢనమ్మకాలు బాగా ప్రబలిపోయి, ప్రజలు వాటినే సిసలైన ఆచారాలుగా భావిస్తున్నప్పుడు ఆ సముదాయానికి చెందిన పండితులు అవకాశ వాదులుగా వ్యవహరిస్తారు. దైవాదేశం ఏమిటో తెలిసి కూడా వారు ప్రజలకు భయపడుతుంటారు. ఎందుకంటే ప్రజాబాహుళ్యానికి వ్యతిరేకంగా చెబితే అప్పటి వరకూ తమకు ఉన్న పలుకుబడి, పెద్దరికం అంతరించవచ్చు. దారి తప్పిన జనసామాన్యంతో వారు రాజీపడిపోతే ప్రాపంచికంగా ఆ పండితుల పబ్బం

గడవవచ్చుగాని దేవుని దృష్టిలో మాత్రం వారు నీచమైన అపరాధులు. ప్రాపంచిక స్వప్రయోజనాలకోసం సత్యాన్ని కప్పిపుచ్చటం క్షమించరాని నేరం. ఇలాంటి అపరాధాలవల్ల మనిషి దేవుని కటాక్ష వీక్షణాలకు నోచుకోకుండా పోతాడు. తమ ముందు సత్యం తేటతెల్లమైన తరువాత కూడా, దానిని అంగీకరించేబదులు అర్ధం-పర్ధం లేని వాదన చేసేవారు మరింత నీచమైనవారు. అలాంటి వారిలో మంకుతనం ముదిరిపోతుంది. తత్కారణంగా వారు సత్యానికి ఎంత దూరమై పోతారంటే, ఇక అక్కణ్ణుంచి మరలి వచ్చే అవకాశమే ఉండదు.

177. మీరు మీ ముఖాలను తూర్పుకో లేక పడమరకో త్రిప్పుకోవటమే సత్కార్యం కాదు. సత్కార్యం అంటే మనిషి దైవాన్నీ, అంతిమదినాన్నీ, దైవ దూతలను, దైవగ్రంథాన్నీ, దైవప్రవక్త లనూ విశ్వసించటం. దైవ ప్రసన్నత నిమిత్తం బంధువులకు, అనాథలకు, అగత్యపరులకు, బాటసారులకు, యాచించే వారికి ధనాన్ని ఇవ్వటం, బానిసల విముక్తికై ధన వ్యయం చేయటం. ఇంకా నమాజును స్థాపిం చాలి, జకాత్ చెల్లించాలి. చేసిన వాగ్దా నాన్ని నెరవేర్చాలి. లేమిలో, బాధల్లో, పోరాట సమయంలో సహన స్థయిర్యా లను ప్రదర్శించాలి. ఇలాంటి వారే సత్యసంధులు. ఇలాంటివారే దైవభీతి పరులు.

لَيْسَ الْبِرَّ اَنْ تُوَلُّوْا وُجُوْهَكُمْ قِبَلَ
الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَلٰكِنَّ الْبِرَّ مَنْ اٰمَنَ
بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَالْمَلٰٓئِكَةِ
وَالْكِتٰبِ وَالنَّبِيّٖنَ ۚ وَاٰتَى الْمَالَ عَلٰى
حُبِّهٖ ذَوِى الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنَ
وَابْنَ السَّبِيْلِ ۙ وَالسَّآئِلِيْنَ وَفِى
الرِّقَابِ ۚ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى
الزَّكٰوةَ ۚ وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ اِذَا
عٰهَدُوْا ۚ وَالصّٰبِرِيْنَ فِى الْبَاْسَآءِ
وَالضَّرَّآءِ وَحِيْنَ الْبَاْسِ ؕ اُولٰٓئِكَ
الَّذِيْنَ صَدَقُوْا ؕ وَاُولٰٓئِكَ هُمُ
الْمُتَّقُوْنَ ﴿۱۷۷﴾

---

యూదులు పడమరను తమ ఖిబ్లాగా చేసుకోగా, క్రైస్తవులు తూర్పును తమ అభిముఖంగా చేసుకున్నారు. ఇరు వర్గాలవారు కూడా తమ ప్రార్థనా దిశను పవిత్రంగా భావించేవారు. దేవుని పవిత్రమైన దిశను తాము తమ ‘ఖిబ్లా’గా చేసుకున్నామని ప్రతి ఒక్కరూ తలపోసేవారు. కాని మనిషి ఏదేని ఒక ‘పవిత్ర స్తంభాన్ని’ ఆశ్రయించటమే దైవదాస్యం కాదు. మనిషి నేరుగా దేవుని శరణుపొందటమే సిసలైన దైవదాస్యం. ధార్మిక ఆచరణ పైకి ఒక రూపం ధరించినట్టు కనిపించినప్పటికీ, వాస్తవికత దృష్ట్యా అది భూమ్యాకాశాలకు వెలుగు అయిన అల్లాహ్‌ను పొందటమే.

ఆ అల్లాహ్ మనిషికి అతని బృహద్ధమని కన్నా చేరువలో ఉన్నాడు. లాంఛన ప్రాయంగా చేసే కొన్ని ధార్మిక పనులకన్నా మనిషి నిష్కల్మషమైన విశ్వాసంతో దైవప్రీతికోసం చేసే ఆచరణే దైవసన్నిధిలో స్వీకృతి పొందుతుంది. ఆపాదమస్తకం – అణువణువునా – దైవభావన పెనవేసుకుపోయిన మనిషే నిజానికి దేవుని ప్రియతమ దాసుడు. ఆ దేవుడు అతని ఆలోచనల్లో, జ్ఞాపకాల్లో అంతర్లీనం అయిపోవాలి. ఆ దేవుడు అతని సంపాదనకు యజమాని అయిపోవాలి. ఆయన అతని నీతినడవడికల్లో ఉట్టిపడుతూ ఉండాలి. గడ్డు పరిస్థితుల్లో సయితం దేవుని త్రాడు అతని నుండి చేజారకుండా ఉండేంత గట్టిగా అతను దైవాన్ని ఆశ్రయించాలి. దేవుని హక్కు అతని నిజమైన విశ్వాసపాత్రత ద్వారానే నెరవేరుతుంది గాని, ప్రాక్పశ్చిమాలను 'దిక్కు'గా చేసుకోవటం వల్ల కాదు.

మనిషి తన సర్వస్వాన్నీ అల్లాహ్‌కు అర్పించుకోవటమే ఆయనపై అతనికి గల దృఢ విశ్వాసానికి దర్పణం. పరలోకంపై విశ్వాసం అంటే అర్థం, మనిషి ప్రపంచానికి బదులు పారలౌకిక జీవితాన్నే ప్రధానాంశంగా పరిగణించడం. దైవదూతలపై విశ్వాసం అంటే భావం; వారు దైవాదేశానుసారం ప్రాపంచిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని నమ్మటం. దైవ గ్రంథంపై విశ్వాసం అంటే; దేవుడు మానవుల మార్గదర్శకత్వం కొరకు ఆ గ్రంథాన్ని పంపించాడని, దాని ఆజ్ఞలను విధిగా అమలు పరచాలని భావించటం. దైవప్రవక్తలపై విశ్వాసం అంటే; వారు దేవుని ప్రతినిధులని, దేవుడు మెచ్చిన జీవన విధానాన్ని మానవులకు తెలియపర్చటానికి వచ్చారని నమ్మటం. ఈ విశ్వాసాలు మనిషి అణువణువునూ పెనవేసుకుపోవాలి. తత్ఫలితంగా మనిషి దైవప్రేమలో తన ధనాన్ని అగత్యపరులకు, నిరుపేదలకు ఇవ్వాలి. తన సంపదను కష్టాల్లో చిక్కుకుపోయిన వారిని విడిపించడానికి ఖర్చుచేయాలి. నమాజ్‌ను స్థాపించటమంటే, తనను అల్లాహ్‌కు సమర్పించుకోవటం అన్నమాట! జకాత్‌ను ఇవ్వటమంటే తన సంపదలోనుండి నిర్ణీత సొమ్మును నిర్ణీత పద్దుల్లో చెల్లించటానికి మనస్ఫూర్తిగా శిరసావహించటమే. ఇలాంటి దాసుడు ఎప్పుడైనా, ఏదైనా వాగ్దానం చేశాడంటే దాని నుండి తిరిగిపోడు. మాట తప్పడు. ఎందుకంటే అతను ప్రతి వాగ్దానాన్ని దేవునితో చేసిన వాగ్దానంగా భావిస్తాడు. అతనికి దేవునిపై చెక్కుచెదరని విశ్వాసం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందుల్లోనయినా, యుద్ధాలవంటి విపత్కర పరిస్థితుల్లోనయినా, సర్వకాల సర్వావస్థల్లో అతను దైవ దాస్యపు మార్గంలో స్థిరంగా ఉంటాడు. ఈ సుగుణాలు ఎవరిలో జనిస్తాయో అతనే సిసలైన విశ్వాసి. నిజమైన విశ్వాసి నిత్యం దేవుని నుండే ఏదైనా ఆశిస్తాడు. మిథ్యా దేవుళ్లను ఆశ్రయించి నిర్భయంగా, నిశ్చింతగా ఉండిపోడు.

178. ఓ విశ్వాసులారా! హతుల ప్రతీకార న్యాయం (ఖిసాస్) మీపై విధిగా చేయబడింది – స్వతంత్రునికి బదులుగా స్వతంత్రుణ్ణి, బానిసకు బదులుగా బానిసను, స్త్రీకి బదులుగా స్త్రీని. ఒకవేళ హతుని సోదరుడు హంతకునికి క్షమాభిక్ష పెడితే, అతను మంచిని అనుసరిస్తూ ఉత్తమ రీతిలో (రక్త శుల్కం) చెల్లించాలి. ఇది మీ ప్రభువు తరఫు నుండి ప్రసాదించబడిన రాయితీ మరియు కారుణ్యం. ఇక దీని తరువాత కూడా ఎవరయినా హద్దు మీరి ప్రవర్తిస్తే, అతనికి వ్యధాభరితమయిన శిక్ష పడుతుంది. 179. ఓ బుద్ధిమంతులారా! ప్రతీకార న్యాయం (ఖిసాస్)లో మీకు జీవనం ఉంది. తద్వారానే మీరు సురక్షితంగా ఉంటారు. 180. మీలో ఎవరికయినా మరణ సమయం ఆసన్నమై, అతను తన వెనుక ఆస్తిని వదలివెళుతున్నట్లయితే, అతను ఉత్తమ రీతిలో తన తల్లిదండ్రుల పేర, బంధువుల పేర విల్లు వ్రాయటం విధిగా నిర్ణయించబడింది. దైవానికి భయపడేవారు ఇలా చేయటం తప్పనిసరి. 181. వీలునామాను విన్న తర్వాత ఎవరయినా దానిని మార్చివేస్తే ఆ పాపం మార్చిన వానికే చుట్టుకుంటుంది. నిశ్చయంగా దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. 182. విల్లు వ్రాసేవాడు పక్షపాతంతో వ్యవహరించాడనో లేదా అన్యాయం చేశాడనో ఎవరికయినా అనుమానం వస్తే, అతను సంబంధీకుల మధ్య రాజీ కుదుర్చటంలో తప్పు లేదు. నిశ్చయంగా దేవుడు క్షమాగుణం కలవాడు, కరుణామయుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ
الْقِصَاصُ فِي الْقَتْلَى ۖ الْحُرُّ بِالْحُرِّ وَ
الْعَبْدُ بِالْعَبْدِ وَالْأُنثَىٰ بِالْأُنثَىٰ ۚ
فَمَنْ عُفِيَ لَهُ مِنْ أَخِيهِ شَيْءٌ فَاتِّبَاعٌ
بِالْمَعْرُوفِ وَأَدَاءٌ إِلَيْهِ بِإِحْسَانٍ ۗ
ذَٰلِكَ تَخْفِيفٌ مِّن رَّبِّكُمْ وَرَحْمَةٌ ۗ
فَمَنِ اعْتَدَىٰ بَعْدَ ذَٰلِكَ فَلَهُ عَذَابٌ
أَلِيمٌ ﴿١٧٨﴾ وَلَكُمْ فِي الْقِصَاصِ حَيَاةٌ
يَا أُولِي الْأَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٧٩﴾
كُتِبَ عَلَيْكُمْ إِذَا حَضَرَ أَحَدَكُمُ الْمَوْتُ
إِن تَرَكَ خَيْرًا الْوَصِيَّةُ لِلْوَالِدَيْنِ
وَالْأَقْرَبِينَ بِالْمَعْرُوفِ ۖ حَقًّا عَلَى
الْمُتَّقِينَ ﴿١٨٠﴾ فَمَن بَدَّلَهُ بَعْدَمَا سَمِعَهُ
فَإِنَّمَا إِثْمُهُ عَلَى الَّذِينَ يُبَدِّلُونَهُ ۚ
إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ﴿١٨١﴾ فَمَنْ خَافَ مِن
مُّوصٍ جَنَفًا أَوْ إِثْمًا فَأَصْلَحَ بَيْنَهُمْ فَلَا
إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٨٢﴾

హత్యోదంతంపై ఇస్లాంలో 'ప్రతీకార న్యాయం' అనే సూత్రం నిర్ధారించబడింది. అంటే హతుని పట్ల ఏం జరిగిందో అదే హంతకుని పట్ల కూడా జరగాలి. ఇలా చేయటం వల్ల భవిష్యత్తులో నరహంతకులకు ముకుతాడు బిగించినట్లవుతుంది. ఎందుకంటే తన ప్రాణం పట్ల తీపి ఉన్న వ్యక్తి ఇతరుల ప్రాణం తీసే విషయంలో అనేక సార్లు ఆలోచిస్తాడు. వెనక్కి తగ్గుతాడు. తత్ఫలితంగా సమాజంలో అందరి ప్రాణాలకు రక్షణ ఉంటుంది. అంటే హంతకునికి మరణ దండన విధించటం వల్ల సమాజంలో అందరి ప్రాణాలకు అభయం ఇచ్చినట్టవుతుంది. మరోవైపు హతుని వారసులలో ప్రతీకారేచ్ఛ చల్లబడుతుంది. సమాజంలో మరో కొత్త ఫ్యాక్షనిజానికి అంకురార్పణ జరగకుండా ఉంటుంది. అయితే ఈ (ఖిసాస్) ప్రతీకారన్యాయం ఇస్లాంలో ఒక 'అంగీకారం'పై ఆధారపడి ఉంది. హతుని వారసులు గనక తలిస్తే హంతకుణ్ణి హతమార్చగలరు. లేదా రక్తశుల్కం(దియత్) తీసుకొని రాజీపడగలరు. లేదా తాము కోరితే క్షమించి వదలిపెట్టగలరు. ఈ రకమైన రాయితీవల్ల ఇస్లామీయ సమాజంలో ఒండొకరి యెడల సోదరభావం పెంపొందుతుంది. ఒండొకరిని ప్రత్యర్థులుగా చూసుకొనే వాతావరణం ఎంతకీ ఉండకూడదు. అదీగాక ఈ రక్తశుల్క సూత్రం వల్ల చేకూరే మరో లాభం ఏమిటంటే హతుని వారసులకు, ఆర్థిక మొత్తం రూపంలో ఒక ప్రత్యామ్నాయం లభిస్తుంది.

ఎవరైనా చనిపోయినప్పుడు అతను విడిచి వెళ్ళిన ఆస్తి(వారసత్వం)ని ఏం చేయాలన్న ప్రశ్న కూడా ఉదయిస్తుంది. ఈ వ్యవహారంలో ఇస్లాం ప్రతిపాదించే సూత్రం ఏమిటంటే మృతుని ఆస్తిని అతని రక్త సంబంధీకుల మధ్య ఉత్తమ రీతిలో పంపిణీ చేయాలి. ఇది ఒక విధంగా ధనానికి సంబంధించిన భక్తి(తఖ్వా). మృతుడు వదలి వెళ్ళిన వారసత్వపు సొమ్ము షరీఅత్ ప్రకారం ఎవరెవరికి చెందాల్సింది వారికి ఇచ్చివేస్తే, ఆ కుటుంబీకుల మధ్య కలతలు ఉండవు. వివాదాలు తలెత్తవు. ఒక కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి చట్టపరంగా ఆస్తికి హక్కుదారుడు కాదు, అయితే నైతిక కోణం నుంచి చూసినపుడు అతను హక్కుదారుడై ఉంటాడు. అలాంటి పరిస్థితిలో మరణ ఘడియలు సమీపించిన వ్యక్తి తన వీలునామా ద్వారా ఆ వ్యక్తికి కూడా ఎంతో కొంత దక్కే ఏర్పాటు చేయాలి. (అన్నిసా సూరాలో వారసత్వపు పంపిణీకి సంబంధించిన వివరాలున్నాయి.)

183. ఓ విశ్వాసులారా! మీ పూర్వీకులపై ఉపవాసం విధించబడినట్లే మీపై కూడా విధించబడింది – తద్వారా మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది.
184. లెక్కించదగిన కొన్ని దినాలు

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُتِبَ عَلَيْكُمُ
ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن
قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٨٣﴾ أَيَّامًا

مَّعۡدُوۡدٰتٍ ؕ فَمَنۡ كَانَ مِنۡكُمۡ مَّرِيۡضًا
اَوۡ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنۡ اَيَّامٍ اُخَرَ ؕ
وَعَلَى الَّذِيۡنَ يُطِيۡقُوۡنَهٗ فِدۡيَةٌ طَعَامُ
مِسۡكِيۡنٍ ؕ فَمَنۡ تَطَوَّعَ خَيۡرًا فَهُوَ خَيۡرٌ
لَّهٗ ؕ وَاَنۡ تَصُوۡمُوۡا خَيۡرٌ لَّـكُمۡ اِنۡ كُنۡتُمۡ
تَعۡلَمُوۡنَ ﴿۱۸۴﴾ شَهۡرُ رَمَضَانَ الَّذِىۡۤ
اُنۡزِلَ فِيۡهِ الۡقُرۡاٰنُ هُدًى لِّلنَّاسِ وَ
بَيِّنٰتٍ مِّنَ الۡهُدٰى وَالۡفُرۡقَانِ ۚ فَمَنۡ
شَهِدَ مِنۡكُمُ الشَّهۡرَ فَلۡيَـصُمۡهُ ؕ وَمَنۡ
كَانَ مَرِيۡضًا اَوۡ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنۡ
اَيَّامٍ اُخَرَ ؕ يُرِيۡدُ اللّٰهُ بِكُمُ الۡيُسۡرَ وَلَا
يُرِيۡدُ بِكُمُ الۡعُسۡرَ وَلِتُكۡمِلُوا الۡعِدَّةَ
وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰٮكُمۡ وَلَعَلَّكُمۡ
تَشۡكُرُوۡنَ ﴿۱۸۵﴾

మాత్రమే. మరి మీలో ఎవరయినా
వ్యాధిగ్రస్తులుగానో, ప్రయాణంలోనో
ఉంటే వేరే దినాలలో ఆ లెక్కను పూర్తి
చేసుకోవాలి. మరెవరయినా అతి కష్ట
మ్మీద ఉండవలసివస్తే, అలాంటి వారు
ఒక ఉపవాసానికి బదులుగా (పరిహా
రంగా, ఫిదియాగా) ఒక నిరుపేదకు
భోజనం పెట్టాలి. మరెవరయినా అంత
కంటే ఎక్కువే సదాచరణ చేయదలచు
కుంటే అది అతనికే మేలు చేకూరు
స్తుంది. అయినప్పటికీ మీరు గనక
తెలుసుకోగలిగితే మీరు ఉపవాసం
పాటించటమే మీకు శ్రేయోదాయకం.
185. రమజాన్ నెల–అందులోనే
ఖుర్ఆన్ అవతరింపజేయబడింది. అది
మానవులందరికీ మార్గదర్శిని. మార్గం
చూపే స్పష్టమయిన నిదర్శనాలు
అందులో ఉన్నాయి. ఇంకా అది సత్య
సత్యాలను ప్రస్ఫుటం చేసే గీటురాయి.
కాబట్టి మీలో ఈ నెలను పొందినవారు,
దాని ఉపవాసాలుండాలి. వ్యాధిగ్రస్తు
లుగా ఉన్నవారు లేదా ప్రయాణంలో
ఉన్నవారు, ఇతర దినాలలో ఈ లెక్కను
పూర్తి చేయాలి. దేవుడు మీ కొరకు
సౌలభ్యాన్ని కోరుకుంటున్నాడు. మిమ్మల్ని
కష్టపెట్టాలన్న ఉద్దేశం ఆయనకు ఎంత
మాత్రం లేదు. మీరు ఈ (ఉపవాసాల)
లెక్కను పూర్తిచేయడానికి, సన్మార్గం
చూపినందుకుగాను మీరు దేవుని
ఘనతను కొనియాడటానికి, ఇంకా–
మీరు ఆయనకు కృతజ్ఞులై ఉండ టానికి
ఆయన మీకు ఈ వెసులుబాటు
కల్పించాడు.

ఉపవాసం ఏకకాలంలో రెండు విషయాల శిక్షణ ఇస్తుంది. ఒకటి: కృతజ్ఞతా భావాన్ని పెంపొందించటం, రెండు: భయభక్తులను జనింపజేయటం. అన్న పానీయాలు దేవుని గొప్ప అనుగ్రహాలు. కాని సాధారణ పరిస్థితుల్లో మనిషి ఈ అనుగ్రహాల విలువను తెలుసుకోడు. ఉపవాసకాలంలో పగలంతా అతను అన్న పానీయాల నుండి ఆగి ఉండి సూర్యాస్తమయం తరువాత తీవ్రంగా ఆకలి దప్పులు ఉన్నప్పుడు ఉపవాసాన్ని విరమించినపుడు అతనికి తెలుస్తుంది – ఈ అన్న పానీయాలు మనిషి జీవిక కోసం ఎంత అవసరమో. ఈ అనుభవం వల్ల అతని మనసులో తన ప్రభువు పట్ల కృతజ్ఞతా భావం ఉప్పొంగుతుంది. మరో వైపు ఇవే ఉపవాసాలు మనిషిలో సాత్వికతను, భయభక్తులను పెంపొందిస్తాయి. ప్రాపంచిక జీవితంలో మనిషి దేవుడు వారించిన వస్తువుల నుండి తనను కాపాడుకోవటమే 'తఖ్వా'. అంటే దేవుడు చేయమన్న వాటినే చేయాలి. దేవుడు వారించిన వాటి జోలికి పోకుండా ఉండాలి. ఉపవాస దినాలలో కేవలం రాత్రి సమయంలోనే తినాలి. పగలంతా అన్నపానీయాలకు, కోర్కెలకు దూరంగా ఉండి దేవుడు తనను కనిపెట్టుకొని ఉన్నాడనే భావనతో గడపాలి. ఇదొక అభ్యాసం. విశ్వాసి జీవితమంతా ఒక విధంగా ఉపవాసి జీవితం లాంటిదే. రమజాన్ నెలలో తాత్కాలికంగా కొన్ని వస్తువుల నుండి మనిషిని ఆపి ఉంచి, జీవితమంతా అతను దేవునికి ఇష్టంలేని పనుల నుండి ఆగి ఉండాలనే శిక్షణ ఇవ్వబడుతుంది – ఖుర్ఆన్ దేవుని మహదానుగ్రహం. ఆయన దానిని తన దాసుల కోసం అవతరింపజేశాడు. దేవుని ఈ గొప్ప అనుగ్రహానికి గాను కృతజ్ఞతగా దాసుడు ఉపవాసం పాటిస్తాడు. ఉపవాసం ద్వారా అతను తనలో దేవుని యెడల కృతజ్ఞతా భావాన్ని పెంపొందించుకుంటాడు. ఖుర్ఆన్ చూపిన మార్గంలో భక్తితో కూడిన జీవితాన్ని గడిపే దక్షతను తనలో సృజించుకుంటాడు.

ఉపవాసం వల్ల మనిషి మనసు మెత్తబడుతుంది. జాలి గుణం పెంపొందు తుంది. ఈ కఠోర అభ్యాసం ద్వారా మనిషి ఆంతర్యంలో దేవుని యెడల కృతజ్ఞతా భావం పెల్లుబకాలి. దైవ భీతితో అతని ఆంతర్యంలో వణుకు పుట్టాలి. దాసుని నుండి దేవుడు వాంఛించేది కూడా ఇదే. మనిషి ఈ రకమైన స్థితికి చేరుకున్నప్పుడు అతను దేవుని వరప్రసాదాల విలువను గుర్తెరుగుతాడు. అతని అణువణువూ దేవునికి ధన్యవాదాలు తెలుపుకుంటుంది. దైవభీతితో అతని రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అతను దైవాన్ని అందరికంటే గొప్పవాడుగా పొందినప్పుడు తన ఉనికి, తన స్థాయి చాలా చిన్నదని గ్రహిస్తాడు.

186. నా దాసులు నా గురించి నిన్ను ప్రశ్నించినపుడు, నేను చాలా సమీపంలో ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచి నపుడు, అతని పిలుపుకు సమాధానం

وَ اِذَا سَاَلَكَ عِبَادِیْ عَنِّیْ فَاِنِّیْ
قَرِیْبٌ ؕ اُجِیْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا

دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِيْ وَلْيُؤْمِنُوْا بِيْ
لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ﴿١٨٦﴾ اُحِلَّ لَكُمْ لَيْلَةَ
الصِّيَامِ الرَّفَثُ اِلٰى نِسَآئِكُمْ ؕ هُنَّ
لِبَاسٌ لَّكُمْ وَاَنْتُمْ لِبَاسٌ لَّهُنَّ ؕ عَلِمَ
اللّٰهُ اَنَّكُمْ كُنْتُمْ تَخْتَانُوْنَ اَنْفُسَكُمْ
فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنْكُمْ ۚ فَالْـٰٔنَ
بَاشِرُوْهُنَّ وَابْتَغُوْا مَا كَتَبَ اللّٰهُ
لَكُمْ ۪ وَكُلُوْا وَاشْرَبُوْا حَتّٰى يَتَبَيَّنَ لَكُمُ
الْخَيْطُ الْاَبْيَضُ مِنَ الْخَيْطِ الْاَسْوَدِ
مِنَ الْفَجْرِ ۪ ثُمَّ اَتِمُّوا الصِّيَامَ اِلَى
الَّيْلِ ۚ وَلَا تُبَاشِرُوْهُنَّ وَاَنْتُمْ
عٰكِفُوْنَ ۙ فِي الْمَسٰجِدِ ؕ تِلْكَ حُدُوْدُ
اللّٰهِ فَلَا تَقْرَبُوْهَا ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ
اٰيٰتِهٖ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ ﴿١٨٧﴾ وَلَا
تَاْكُلُوْٓا اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ
وَتُدْلُوْا بِهَآ اِلَى الْحُكَّامِ لِتَاْكُلُوْا
فَرِيْقًا مِّنْ اَمْوَالِ النَّاسِ بِالْاِثْمِ وَ
اَنْتُمْ تَعْلَمُوْنَ ﴿١٨٨﴾

ఇస్తానని వారికి చెప్పు. కాబట్టి వారు నా ఆజ్ఞను శిరసావహించాలి. నన్ను విశ్వసించాలి. తద్వారానే వారు మార్గదర్శకత్వం పొందుతారు. 187. ఉపవాస కాలంలోని రాత్రిపూట మీరు మీ భార్యలతో రతిలో పాల్గొనటం మీకు ధర్మసమ్మతం చేయబడింది. వారు మీకు దుస్తులు. మీరు వారికి దుస్తులు. మీరు ఆత్మద్రోహానికి పాల్పడుతున్న సంగతి దేవునికి తెలిసిపోయింది. అందుకే ఆయన మీపై దయదలిచాడు. మిమ్మల్ని మన్నించాడు. కాబట్టి ఇక నుంచి మీరు మీ భార్యలతో రమించండి. దేవుడు మీకు రాసిపెట్టిన దానిని అన్వేషించండి. ఉషోదయపు తెలుపు, రాత్రి నలుపు నుండి ప్రస్ఫుటం అయ్యేవరకూ తినండి, త్రాగండి. ఆ తరువాత రాత్రి చీకటి పడేవరకూ ఉపవాసం ఉండండి. మీరు మస్జిదులలో 'ఏతెకాఫ్' (దీక్ష) పాటిస్తున్నప్పుడు మీ భార్యలతో సమాగమం జరపకండి. ఇవి దేవుడు నిర్ధారించిన హద్దులు. కాబట్టి వాటి దరిదాపులకు కూడా పోకండి. ఈ విధంగా దేవుడు తన ఆదేశాలను ప్రజలకు విశదపరుస్తున్నాడు – వారు జాగ్రత్త పడాలని! 188. మీరు ఒకరి సొమ్మును మరొకరు అధర్మంగా స్వాహా చేయకండి. ఇతరుల సొమ్ములోని కొంత భాగం అక్రమంగా తినే ఉద్దేశంతో ఆ వ్యవహారాన్ని అధికారుల వద్దకు తీసుకు పోకండి. అది (అన్యాయం అన్న సంగతి) మీకూ తెలిసిందే.

ఉపవాసం తనదైన ప్రక్రియ దృష్ట్యా సహనం సంయమనాల ప్రక్రియ. సహనం అంటే దైవాదేశాల పాలనలో ఎదురయ్యే కష్టనష్టాలను ఓపికతో సహించటం, భరించటం. ఈ ప్రక్రియలో రాటుదేలిన వ్యక్తి దైవానికి సన్నిహితుడవుతాడు. అతని నోట వెలువడే ప్రార్థనా వాక్కులు, అభ్యర్థనలు దైవసన్నిధిలో ఆమోద ముద్ర పొందుతాయి. దైవానికి తనను తాను అర్పించుకున్నవాడే దైవాన్ని పొందుతాడు. తన హృదయమనే వీణను మ్రోగించిన వాని పలుకులే దేవుని వరకూ చేరతాయి.

షరీఅత్ మనిషిపై అసహజమైన ఆంక్షల్ని విధించదు. ఉపవాసాల కాలంలో పగటిపూట లైంగిక వాంఛలు తీర్చుకోవటం నుండి వారించినప్పటికీ రాత్రివేళల్లో అందుకు అనుమతించటం జరిగింది. దేవుడు తన సర్వసామాన్యమైన హద్దులను (ఆంక్షలను) విశదీకరించి వాటికి కట్టుబడి ఉండమని మాత్రమే ఆదేశించాడు. పాక్షిక సాపేక్షిక విషయాలలో పడి విలువైన శక్తిని వృధా చేసే బదులు మనిషి తనకు ఆజ్ఞాపించబడిన దానిని చిత్తశుద్ధితో అమలు పరచటం మేలు.

'రోజా' ఆదేశాల తరువాత వెంటనే 'అధర్మమైన సొమ్మును తినకండి' అని ఆదేశించటం గమనార్హం. ఉపవాస వాస్తవికత ఏమిటో దీని ద్వారా అవగతమవు తుంది. ఆగిపొమ్మని దేవుని తరఫున ఆదేశించబడిన చోటల్లా మనిషి ఆగిపోవాలని ఉపవాసం చెబుతుంది. దైవాదేశానుసారం ఉపవాస స్థితిలో ఒక ధర్మసమ్మతమైన వస్తువు నుండి సయితం ఆగిపోయిన మనిషి, మరి ఆ దేవుని ఆజ్ఞానుసారం అధర్మమైన సంపాదన నుండి తనను ఎందుకు ఆపుకోడు?

మోమిన్ (విశ్వాసి) జీవితం ఒక విధంగా ఉపవాసి జీవితం లాంటిది. అతను జీవితాంతం కొన్ని వస్తువులను 'ఇఫ్తార్' చేయాలి. మరి కొన్ని వస్తువుల నుండి శాశ్వతంగా 'ఉపవాసం' ఉండాలి. రమజాన్ నెల ఇచ్చే అసలు శిక్షణ ఇదే.

189. వారు నిన్ను నెలవంక దశల గురించి ప్రశ్నిస్తున్నారు. అవి ప్రజల కొరకు, హజ్జ్ కాలం కొరకు నిర్ధారించ బడిన వేళలని వారికి చెప్పు. మీరు మీ ఇండ్లలోకి కప్పుపై నుండి రావటం పుణ్యకార్యం కాదు, దైవభీతితో మసలు కోవటమే అసలు పుణ్యకార్యం. కాబట్టి మీరు మీ ఇండ్లలోకి తలుపుల గుండానే రండి. దైవభీతిని కలిగి ఉండండి – తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَهِلَّةِ ۭ قُلْ هِىَ
مَوَاقِيْتُ لِلنَّاسِ وَالْحَجِّ ۭ وَلَيْسَ
الْبِرُّ بِاَنْ تَاْتُوا الْبُيُوْتَ مِنْ ظُهُوْرِهَا وَ
لٰكِنَّ الْبِرَّ مَنِ اتَّقٰى ۚ وَاْتُوا الْبُيُوْتَ
مِنْ اَبْوَابِهَا ۠ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ۝۱۸۹ وَقَاتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ

الَّذِينَ يُقَاتِلُونَكُمْ وَلَا تَعْتَدُوا ۚ إِنَّ
اللَّهَ لَا يُحِبُّ الْمُعْتَدِينَ ﴿١٩٠﴾
وَاقْتُلُوهُمْ حَيْثُ ثَقِفْتُمُوهُمْ
وَأَخْرِجُوهُمْ مِنْ حَيْثُ أَخْرَجُوكُمْ
وَالْفِتْنَةُ أَشَدُّ مِنَ الْقَتْلِ ۚ وَلَا
تُقَاتِلُوهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ حَتَّىٰ
يُقَاتِلُوكُمْ فِيهِ ۖ فَإِنْ قَاتَلُوكُمْ
فَاقْتُلُوهُمْ ۗ كَذَٰلِكَ جَزَاءُ
الْكَافِرِينَ ﴿١٩١﴾ فَإِنِ انْتَهَوْا فَإِنَّ اللَّهَ
غَفُورٌ رَحِيمٌ ﴿١٩٢﴾ وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا
تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ لِلَّهِ ۖ فَإِنِ
انْتَهَوْا فَلَا عُدْوَانَ إِلَّا عَلَى
الظَّالِمِينَ ﴿١٩٣﴾

190. దైవమార్గంలో మీతో పోరాడే వారితో మీరూ పోరాడండి. కాని మితిమీరకండి. మితిమీరే వారిని దేవుడు ఇష్టపడడు. 191. వారు ఎక్కడ తారస పడినా వధించండి. వారు మిమ్మల్ని వెళ్ళగొట్టిన చోటు నుండి మీరు కూడా వారిని వెళ్ళగొట్టండి. పీడన (ఫిత్నా) నరసంహారం కన్నా తీవ్రమైనది. 'మస్జిదె హరామ్' (కాబా పవిత్ర ఆలయం) దగ్గర మీరు వారితో యుద్ధం చేయకండి. అయితే వారు గనక మీపై కయ్యానికి కాలుదువ్వితే, అప్పుడు మీరు సంహరించవచ్చు. సత్యతిరస్కారులకు తగిన శాస్తి ఇదే. 192. మరి వారు గనక దారికి వస్తే, నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, దయాసాగరుడు. 193. వేధింపు (ఫిత్నా) సద్దుమణిగేదాకా, దైవ ధర్మం నెలకొనేదాకా వారితో పోరాటం సాగించండి. ఒకవేళ వారు తమ దమన నీతిని మానుకుంటే, వారిపట్ల కఠినంగా ప్రవర్తించకూడదు. అయితే దుర్మార్గులను మాత్రం దండించవచ్చు.

---

చంద్రుని పెరిగే తరిగే దశలు తేదీలు లెక్కించటానికే గాని, మూఢనమ్మకాలను అనుసరించి మంచి రోజులేవో, చెడ్డరోజులేవో గణించడానికి కాదు. ఇది ఆకాశాన ప్రస్ఫుటమయ్యే దైవికమైన కేలెండర్. మీరు దానిని చూసి మీ వ్యవహారాల, ఆరాధనల వ్యవస్థను ఏర్పరచుకోవటానికి ఇది నిర్ధారించబడింది. అదే విధంగా మరి కొంత మంది బాహ్యాపరమైన కొన్ని ఆచారాలనే ధార్మికతగా భావించేవారు. ప్రాచీన అరబ్బులు ఓ కొత్త ఆచారాన్ని కల్పించుకున్నారు. దాని ప్రకారం ఒకసారి హజ్జ్ కోసం ఇహ్రామ్ దీక్ష బూనిన తరువాత తమకూ – ఆకాశానికి మధ్య ఎలాంటి అడ్డు ఉండకూడదని వారు తీర్మానించుకున్నారు. అందుకే వారు తమ కాల్పనిక ఆచారం ప్రకారం ఇహ్రామ్ స్థితిలో తమ ఇంటికి రావలసి వస్తే ఇంటి తలుపుల గుండా

రాకుండా ఇంటి వెనుక నుండి గోడదూకి ఆవరణలోకి వచ్చేవారు. ధార్మికత అంటే ఇది కాదు. సిసలైన ధార్మికత ఏదంటే దాసులు దైవానికి భయపడి మసలు కోవాలి. దేవుడు విధించిన హద్దులను అతిక్రమించకుండా ఉండాలి.

విశ్వాసి అయినవాడు ధర్మప్రకారం నడుచుకోవటంతో పాటు ధర్మ సంస్థాప నార్థం యోధుడుగా కూడా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ఇక్కడ జిహాద్ ప్రస్తావన వచ్చింది. ఇక్కడ జిహాద్ అంటే దైవప్రవక్త(స) కాలంలో ఎదురైన పరిస్థితి. అరేబియా లోని బహుదైవారాధకులు ప్రామాణిక ఆధారాలతో సత్య ధర్మాన్ని నిరూ పించిన మీదట కూడా దైవదౌత్యాన్ని త్రోసిపుచ్చారు. అంతే గాకుండా, వారు ముస్లింలకు వ్యతిరేకంగా విచ్ఛిన్నకర కార్యకలాపాలకు, వేధింపులకు పాల్పడి తమపై సైనిక చర్య జరపటం అనివార్యమయ్యే పరిస్థితిని చేజేతులా సృష్టించుకున్నారు. ఈ కారణంగానే వారికి వ్యతిరేకంగా చర్య గైకొనమని ఆదేశించబడింది. “ఉపద్రవం సమసిపోయే వరకూ, దైవ ధర్మం ప్రాబల్యం వహించే వరకూ వారితో యుద్ధం చేయండి” అని అనబడింది. అరేబియా భూభాగం నుండి షిర్క్ (బహుదైవోపాసన) అంతరించేవరకూ, ఏకేశ్వరోపాసనా ధర్మం తప్ప మరో ధర్మం మిగలని పరిస్థితి ఏర్పడే వరకూ పోరాడండి అని దీని భావం. ఈ ఆజ్ఞననుసరించి అల్లాహ్ అరేబియాను శాశ్వతంగా ఏకదైవారాధనా కేంద్రంగా చేశాడు.

శత్రువర్గం వారు కవ్వింపు చర్యలకు దిగిన తరువాతనే వారితో యుద్ధం చేసే అనుమతి ముస్లింలకు ఇవ్వబడింది. మరో విషయం ఏమిటంటే ముస్లింలు శత్రువులను లొంగదీసుకున్న తరువాత వారి వల్ల గతంలో జరిగిన అపరాధాలపై నిలదీత ఉండదు. ఆత్మసమర్పణ చేసుకోగానే వారి నేరాలన్నీ మన్నించబడతాయి. ఇకమీదట కూడా ఎవరైనా శిక్షార్హమైన పనులు చేస్తేనే శిక్ష విధించబడుతుంది. సాధారణ పరిస్థితుల్లో హత్యానేరానికి గల ఆదేశం వేరు. యుద్ధం లాంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఆదేశం వేరు.

194. పవిత్ర మాసం పవిత్ర మాసానికి బదులుగా ఉన్నది. నిషేధాజ్ఞల ఉల్లం ఘనకు కూడా ప్రతీకారం (ఖిసాస్) ఉంది. కాబట్టి మీపై ఎవరన్నా దాడిచేస్తే, వారు దాడి చేసినట్లుగానే మీరు కూడా వారిపై ఎదురుదాడి చేయండి. అయితే ఈ సందర్భంగా దైవభీతితో మసలు కోవాలి సుమా! దేవుడు దైవభక్తిపరా

ٱلشَّهْرُ ٱلْحَرَامُ بِٱلشَّهْرِ ٱلْحَرَامِ
وَٱلْحُرُمَٰتُ قِصَاصٌ ۚ فَمَنِ ٱعْتَدَىٰ
عَلَيْكُمْ فَٱعْتَدُوا۟ عَلَيْهِ بِمِثْلِ مَا
ٱعْتَدَىٰ عَلَيْكُمْ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ وَ
ٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ مَعَ ٱلْمُتَّقِينَ ﴿١٩٤﴾ وَ

యణులకు తోడుగా ఉన్నాడన్న విషయాన్ని తెలుసుకోండి. 195. దైవ మార్గంలో ఖర్చుపెట్టండి. చేజేతులా మిమ్మల్ని మీరు నాశనం చేసుకోకండి. ఉపకారం చేసినా ఉత్తమ రీతిలోనే చేయండి. ఉత్తమ రీతిలో ఉపకారం చేసేవారిని దేవుడు ప్రేమిస్తాడు.

أَنْفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلَا تُلْقُوا
بِأَيْدِيكُمْ إِلَى التَّهْلُكَةِ ۛ وَأَحْسِنُوا ۛ
إِنَّ اللَّهَ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٩٥﴾

---

పవిత్ర (నిషిద్ధ) మాసాల (ముహర్రమ్, రజబ్, జీఖఅద, జిల్‌హజ్జ నెలలు)లో లేదా పవిత్ర మక్కా పరిధిలో యుద్ధం చేయటం పాపం. అయితే ఇస్లాం విరోధులు మీపై చర్య గైకొనటానికి ఈ ఆంక్షలను ఉల్లంఘించినపుడు, మీరు కూడా ప్రతీకార న్యాయం (ఖిసాస్)గా ఆ ఆంక్షలకు కట్టుబడనవసరంలేదు. అయితే శత్రువు పట్ల గల విరోధంతో మీరు హద్దు మీరకూడదు. ప్రత్యర్థి వర్గం వారు తమంతట తాముగా చర్యకు దిగే వరకూ మీరు ముందంజ వేయరాదు. రెచ్చగొట్టే సమయంలో కూడా దేవుడు విధించిన హద్దులలో ఉంటూ సంయమనం పాటించిన వారికే దైవసహాయం అందుతుంది.

ఖిసాస్‌కి – జుల్మ్‌కి మధ్య తేడా ఉంది. 'ఖిసాస్' అంటే ఎదుటి వాని వల్ల జరిగిన వేధింపు లేక చర్యకు సమానంగా ప్రతీకారం తీర్చుకోవటం. 'జుల్మ్' అంటే అకారణంగా దేవుడు విధించిన హద్దులను ఉల్లంఘించి అన్యాయంగా వ్యవహరించటం. ఒక వ్యక్తి ఎవరి తరఫునైనా బాధించబడితే అతనికి అంతే ప్రతీకారం చేసే అనుమతి ఉంటుంది. తనకు హితబోధ చేయబడినప్పుడు హితబోధ నచ్చకపోతే ఎదుటివారిని తిట్టిపోయటం, నోటితోను, వ్రాతపూర్వకంగానూ సమాధానం ఇస్తే సరిపోయేదానికి హింసకు దిగటం భయభక్తులకు విరుద్ధాంశం. అలాగే ధన నష్టానికి బదులుగా ప్రాణనష్టం కలిగించటం, చిన్న గాయానికి బదులుగా పెద్దగాయం, ఒక హత్యకు బదులుగా అనేక హత్యలు – ఇలాంటివన్నీ జుల్మ్ (అన్యాయం) క్రిందికి వస్తాయి. ఒక ముస్లింకు సమానమైన ప్రతీకారం (ఖిసాస్) సమ్మతమేగాని జుల్మ్ (అన్యాయం, దౌర్జన్యం) ఎంతకీ ధర్మ సమ్మతం కాదు.

దైవమార్గంలో సాధన చేయటం సామాన్య విషయం కాదు. దీనికోసం ధనం అవసరం. ధనపరమైన త్యాగం ఒక మనిషికి అన్నింటికంటే కష్టమైన పని. అందుకే దైవకార్యాన్ని తమ కార్యంగా భావించాలని, ఈ మార్గంలో ఇతోధికంగా ధనాన్ని వ్యయ పరచాలని ఆజ్ఞాపించబడింది. ఈ కార్యాన్ని అత్యుత్తమ రీతిలో నిర్వర్తించాలని ఉపదేశించబడింది. "మిమ్మల్ని మీరు నాశనం చేసుకోవద్దు" అని

అనటం గమనార్హం. అంటే పిసినారితనాన్ని దరి చేరనివ్వరాదు. దైవమార్గంలో ఖర్చు అనేసరికి మీ మనసులు సంకోచానికి లోను కాకూడదు. ఇది వినాశానికి తార్కాణం. తన దగ్గర ఉన్న సంపద ఖర్చు అవటం వినాశానికి మూలం అని మనిషి భావిస్తాడు. కాని వాస్తవానికి దైవమార్గంలో ధనం ఖర్చవకుండా ప్రోగు అవటమే వినాశ కారకం. మనిషి తన దగ్గర ఉన్న దానిని దైవానికి సమర్పించకపోతే, దేవుడు తన దగ్గర ఉన్న దానిని మనిషికి ఎందుకిస్తాడు?

డబ్బు ఖర్చుపెట్టడమంటే తన ఆలుబిడ్డలపై ఖర్చుపెట్టడమేనని మనిషి తల పోస్తాడు. ఈ రకమైన మనస్తత్వాన్ని ఖుర్ఆన్ 'వినాశం'గా పేర్కొంది. దీనికి బదులు అతను తన ధనాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ధార్మిక కార్యకలాపాలలో ఖర్చుపెట్టాలి. తన మనోరథాన్ని ఈడేర్చుకోవటానికి మాత్రమే డబ్బుఖర్చు పెట్టేవాడు, దైవాగ్రహాన్ని కొని తెచ్చుకుంటున్నాడని గ్రహించాలి. తద్భిన్నంగా డబ్బును దైవమార్గంలో వెచ్చిస్తే వ్యక్తులపై, సమాజంపై కూడా దైవకారుణ్యం వర్షిస్తుంది. ఖర్చుపెట్టిన వాడికి దాని లాభం అసంఖ్యాక రూపాల్లో ఇహలోకంలోనూ లభిస్తుంది, పరలోకంలో కూడా.

196. హజ్జ్, ఉమ్రహ్‌లను దేవుని (ప్రసన్నత) కొరకు నెరవేర్చండి. ఒకవేళ మీకు అవరోధం ఎదురైతే, మీ దగ్గరున్న ఖుర్బానీ పశువునే సమర్పించండి. ఖుర్బానీ పశువు దాని స్థానానికి చేరుకోనంతవరకూ శిరోముండనం చేయించుకోకండి. మీలో అస్వస్థతకు లోనైనవారు లేదా తలలో బాధ ఉన్నవారు (శిరోముండనం ముందుగానే చేయించుకుంటే) పరిహారంగా ఉపవాసం ఉండటమో, దానం ఇవ్వటమో, ఖుర్బానీ ఇవ్వటమో చేయాలి. తరువాత ప్రశాంత పరిస్థితి ఏర్పడినపుడు, ఎవరయినా హజ్జ్ (కాలం) వరకూ ఉమ్రహ్ లబ్ది పొందదలిస్తే, అలాంటివారు తమ వద్ద ఉన్న ఖుర్బానీ (పశువు)ని సమర్పించుకోవాలి. ఖుర్బానీ సమర్పించలేనివారు హజ్జ్ దినాలలో మూడు రోజులు ఉపవాసం

وَأَتِمُّوا الْحَجَّ وَالْعُمْرَةَ لِلَّهِ ۚ فَإِنْ
أُحْصِرْتُمْ فَمَا اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۖ وَلَا
تَحْلِقُوا رُءُوسَكُمْ حَتَّىٰ يَبْلُغَ الْهَدْيُ
مَحِلَّهُ ۚ فَمَنْ كَانَ مِنْكُمْ مَرِيضًا أَوْ بِهِ
أَذًى مِنْ رَأْسِهِ فَفِدْيَةٌ مِنْ صِيَامٍ أَوْ
صَدَقَةٍ أَوْ نُسُكٍ ۚ فَإِذَا أَمِنْتُمْ
فَمَنْ تَمَتَّعَ بِالْعُمْرَةِ إِلَى الْحَجِّ فَمَا
اسْتَيْسَرَ مِنَ الْهَدْيِ ۚ فَمَنْ لَمْ يَجِدْ
فَصِيَامُ ثَلَاثَةِ أَيَّامٍ فِي الْحَجِّ وَسَبْعَةٍ
إِذَا رَجَعْتُمْ ۗ تِلْكَ عَشَرَةٌ كَامِلَةٌ ۗ

ذٰلِكَ لِمَنْ لَّمْ يَكُنْ اَهْلُهٗ حَاضِرِي
الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَ اتَّقُوا اللّٰهَ وَ
اعْلَمُوْۤا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿۱۹۶﴾
اَلْحَجُّ اَشْهُرٌ مَّعْلُوْمٰتٌ ۚ فَمَنْ فَرَضَ
فِيْهِنَّ الْحَجَّ فَلَا رَفَثَ وَلَا فُسُوْقَ ۙ وَ
لَا جِدَالَ فِي الْحَجِّ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ
خَيْرٍ يَّعْلَمْهُ اللّٰهُ ؕ وَتَزَوَّدُوْا فَاِنَّ خَيْرَ
الزَّادِ التَّقْوٰى ۫ وَ اتَّقُوْنِ يٰۤاُولِي
الْاَلْبَابِ ﴿۱۹۷﴾

పాటించాలి. ఇంటికి తిరిగి వచ్చిన తరువాత ఏడు రోజులు ఉపవాసం ఉండాలి. ఇవి పూర్తిగా పది రోజులవుతాయి. మస్జిదె హరామ్‌కు దగ్గరలో నివసించని వ్యక్తికి మాత్రమే ఇది వర్తిస్తుంది. దైవానికి భయపడుతూ ఉండండి. దేవుడు కఠినంగా శిక్షించే వాడన్న సంగతిని తెలుసుకోండి. 197. హజ్జ్ నెలలు నిర్ధారితమై ఉన్నాయి. కాబట్టి ఈ నెలలలో హజ్జ్ చేయాలని సంకల్పించుకున్న వ్యక్తి – హజ్జ్ సమయంలో – రతిక్రీడలకు, పాప విషయాలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలి. మీరు ఏ మంచి పనిచేసినా దానిని దేవుడు తెలుసుకుంటాడు. ప్రయాణ సామగ్రిని సమకూర్చుకోండి. అత్యుత్తమమైన సామగ్రి దైవభీతి మాత్రమే. ఓ బుద్ధిమంతులారా! నాకు భయపడండి.

---

అజ్ఞాన కాలంలో కూడా అరబ్బులు హజ్జ్ చేసేవారు. కాని అది ఏకేశ్వరోపాసన కోసం కాకుండా మొక్కుబడిగా సాగేది. వ్యాపార కార్యకలాపాల కోసం జరిగేది. కాని హజ్జ్ అయినా, ఉమ్రహ్ అయినా కేవలం ఒక్కడైన అల్లాహ్ కోసం జరిగినప్పుడే అది విలువను సంతరించుకుంటుంది. సాధారణ దినాలలోనే అంకిత భావంతో దైవారాధన చేసే ఒక వ్యక్తి హజ్జ్ దీక్షకు పూనుకున్నప్పుడు సర్వవిధాలా దేవుని వాడైపోతాడు. అతని మనసంతా దేవుని యందే లగ్నమై ఉంటుంది. పైకి అతను కొన్ని క్రియలను ఆచరిస్తున్నట్లు కనిపించినప్పటికీ అతని అంతరాళమంతా దైవభీతితో, దైవభక్తితో ఉవ్విళ్ళూరుతూ ఉంటుంది. కేవలం రుచులు మరగటం కోసం కాకుండా లక్ష్యం కోసం జీవించేవాడే విశ్వాసి. అతడు తన వ్యవహారాలలో దైవాగ్రహం నుండి తప్పించుకునే వాడై ఉండాలి. సామూహిక జీవితంలో ఘర్షణలకు దూరంగా ఉండే వాడై ఉండాలి. ఈ సద్గుణాల పెంపుదలకై హజ్జ్ ఎంతో అవసరం. అందుకే ఇక్కడ ఈ విషయం నొక్కి వక్కాణించబడింది. అలాగే హజ్జ్ యాత్ర జనులను ప్రయాణ సామగ్రి పట్ల శ్రద్ధవహించేలా చేస్తుంది. అయితే దైవమార్గంలో బయలు దేరిన ఈ యాత్రికునికి అత్యుత్తమ సామగ్రి తఖ్వా (దైవభీతి) మాత్రమే.

ప్రయాణ సామగ్రితో సహా బయలు దేరిన వ్యక్తీను, కేవలం దైవంపై భారం మోపి బయలు దేరిన వ్యక్తి సమానులు కాలేరు.

“ఓ బుద్ధిమంతులారా! భయభక్తులు అలవరచుకోండి” అని అనబడటం గమనార్హం. తఖ్వాకి – విజ్ఞతకు అవినాభావ సంబంధం ఉంది. ‘తఖ్వా’ అనేది పైకి కనిపించే వస్తువు పేరు కాదు. మనిషి బాగా ఆలోచించి, అర్థంచేసుకుని మనస్ఫూర్తిగా తన ప్రభువును పొందినపుడు అతని మనోమస్తిష్కాలు దేవుని తేజస్సుతో ప్రకాశిస్తాయి. దేవునిలోని సౌందర్యం అతని ఆత్మను పెనవేసుకుంటుంది. అప్పుడు అతని ఆంతర్యంలో జనించే సూక్ష్మభావాలు, భావనలే ‘తఖ్వా’గా అలరారుతాయి.

198. (ఈ సందర్భంగా) మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించినా తప్పు లేదు. మరి మీరు అరఫాత్ నుండి మరలి వస్తున్నప్పుడు ‘మష్అరే హరామ్’ దగ్గర దైవాన్ని స్మరించండి. ఆయన సూచించిన విధంగానే ఆయన్ని స్మరించండి. లోగడ మీరు మార్గభ్రష్టులుగా ఉండేవారు. 199. తరువాత మీరు, ప్రజలు మరలే చోటు నుండే తవాఫ్ కొరకు మరలండి. దైవాన్ని క్షమాపణ కోరుకోండి. నిశ్చయంగా దేవుడు క్షమా భిక్ష పెట్టేవాడు, కరుణించే వాడు. 200. హజ్జ్ క్రియలన్నీ నెరవేర్చిన మీదట దైవాన్ని స్మరించండి, మీరు మీ తాత ముత్తాతలను పూర్వం జ్ఞాపకం చేసినట్లే, అంతకంటే అధికంగానే దైవాన్ని జ్ఞాపకం చేసుకోండి. జనులలో ఒకడు, ‘మా ప్రభూ! మాకు ఈ లోకంలోనే ప్రసాదించు’ అని అంటాడు. అలాంటి వానికి పరలోకంలో ఏమీ లభించదు. 201. వారిలో ఒకడు ఇలా విన్నవించు కుంటాడు: ‘మా ప్రభూ! మాకు ప్రపంచంలోనూ మేలును ప్రసాదించు, పరలోకంలోనూ మేలును ప్రసాదించు. మమ్ము అగ్ని యాతన నుండి కాపాడు.’

لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَبْتَغُوْا فَضْلًا
مِّنْ رَّبِّكُمْ ؕ فَاِذَآ اَفَضْتُمْ مِّنْ عَرَفٰتٍ
فَاذْكُرُوا اللّٰهَ عِنْدَ الْمَشْعَرِ الْحَرَامِ ۪
وَاذْكُرُوْهُ كَمَا هَدٰىكُمْ ۚ وَاِنْ كُنْتُمْ
مِّنْ قَبْلِهٖ لَمِنَ الضَّآلِّيْنَ ﴿۱۹۸﴾ ثُمَّ
اَفِيْضُوْا مِنْ حَيْثُ اَفَاضَ النَّاسُ وَ
اسْتَغْفِرُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ
رَّحِيْمٌ ﴿۱۹۹﴾ فَاِذَا قَضَيْتُمْ مَّنَاسِكَكُمْ
فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ اٰبَآءَكُمْ اَوْ
اَشَدَّ ذِكْرًا ؕ فَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ
رَبَّنَآ اٰتِنَا فِى الدُّنْيَا وَمَا لَهٗ فِى الْاٰخِرَةِ
مِنْ خَلَاقٍ ﴿۲۰۰﴾ وَمِنْهُمْ مَّنْ يَّقُوْلُ رَبَّنَآ
اٰتِنَا فِى الدُّنْيَا حَسَنَةً وَّ فِى الْاٰخِرَةِ

202. ఇలాంటి వారికే వారి సంపాదనను బట్టి వారి వాటా లభిస్తుంది. దేవుడు చాలా తొందరగా లెక్క తీసుకోనున్నాడు. 203. గణనీయమయిన ఆ దినాలలో దైవాన్ని స్మరించండి. ఎవరయినా వేగిరపడి రెండు దినాలలోనే మక్కాకు తిరిగి వచ్చినా అతనిపై ఎలాంటి దోషం లేదు. మరెవరయినా ఆగి ఉంటే అతనిపై కూడా ఎలాంటి పాపం లేదు. ఇది దైవానికి భయపడే వారికి చేయబడే సూచన. దైవానికి భయపడుతూ ఉండండి. తెలుసుకోండి! మీరంతా ఆయన వద్దకే సమీకరించబడతారు.

فِي حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ۝٢٠١ اُولٰٓئِكَ
لَهُمْ نَصِيْبٌ مِّمَّا كَسَبُوْا ۗ وَاللّٰهُ سَرِيْعُ
الْحِسَابِ ۝٢٠٢ وَاذْكُرُوا اللّٰهَ فِيْٓ اَيَّامٍ
مَّعْدُوْدٰتٍ ۗ فَمَنْ تَعَجَّلَ فِيْ يَوْمَيْنِ فَلَآ
اِثْمَ عَلَيْهِ ۚ وَمَنْ تَاَخَّرَ فَلَآ اِثْمَ عَلَيْهِ ۙ
لِمَنِ اتَّقٰى ۗ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا
اَنَّكُمْ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝٢٠٣

---

అసలు విషయం దైవభీతి. ఎవరైనా తమ ఆర్థిక ఇబ్బందిని తీర్చుకోవటానికి హజ్జ్ క్రియల అనంతరం వ్యాపారం చేసుకుంటే అది ఆక్షేపణీయం కాదు. అలాగే 'మనాసికె హజ్జ్'ను నెరవేర్చటంలో కాస్త వెనుకా ముందూ అయినా తప్పులేదు. హజ్జ్ దినాలలో దైవభీతి, దైవనామ స్మరణ, దైవానుగ్రహాలపట్ల కృతజ్ఞతా భావం, దేవుని పట్ల ఆత్మ సమర్పణా భావం – నలువైపులా తొణికిసలాడుతూ ఉండాలి. ఇది చాలా ముఖ్యం. ఈ ఆధ్యాత్మికతను హరించే ఏ చేష్టకూ హజ్జ్ దినాలలో తావివ్వరాదు. ఉదాహరణకు :– ఒక వ్యక్తి లేక ఒక జాతికి ఆరాధనను నెరవేర్చేందుకు విశిష్ట స్థానం ఇవ్వటం, తమ తాత ముత్తాతల ఘనకార్యాలను చాటుకునే అవకాశం ఏ వర్గం వారికైనా కల్పించటం తగదు. హజ్జ్ సమ్మేళనం విశ్వ మానవ సమానత్వానికి, సౌభ్రాతృత్వానికి ప్రతిరూపం. అక్కడ కేవలం దేవుని గొప్పతనం చాటబడుతుంది. హజ్జ్ దినాలలో కూడా మనిషి ఈ ఉన్నత భావాలను పుణికిపుచ్చుకోలేకపోతే, జీవితంలోని ఇతర ఘడియలలో మాత్రం అతనేం నేర్చుకుంటాడు?

దుఆలు, ముఖ్యంగా హజ్జ్‌కు సంబంధించిన దుఆలు మనిషిలోని మనోగతాన్ని వ్యక్తపరుస్తాయి. పరలోక ఔన్నత్యాన్ని మనసులో ఉంచుకున్న మనిషి హజ్జ్ సందర్భంగా దైవసన్నిధిలో ప్రార్థిస్తున్నప్పుడు, అతని నోట పరలోక సాఫల్యాన్ని ఆశించే వాక్కులే జాలువారుతుంటాయి. తద్భిన్నంగా ఎల్లప్పుడూ ప్రాపంచిక వస్తువులపైనే మోజుపడే వ్యక్తి హజ్జ్‌కు వెళ్ళినప్పటికీ అక్కడ అతను చేసే దుఆ వచనాలలో ప్రాపంచిక

కోర్కెలే ఉంటాయి. మనిషి చేసే దుఆలలో అత్యుత్తమమైన దుఆ ఇది : “దేవా! ప్రాపంచికంగా ఏ వస్తువు నీ దృష్టిలో మంచిదో దానిని నాకు ప్రపంచంలో ప్రసాదించు. పరలోకంలో నీ దృష్టిలో మేలైనదేదో దానిని నాకు పరలోకంలో ప్రసాదించు. నీ క్రోధాగ్నినుండి నన్ను కాపాడు.”

“మీరు ఆయన వద్దకే సమీకరించబడతారు”. ఇది హజ్జ్ సందర్భంగా నేర్పబడే అతి పెద్ద పాఠం. ప్రపంచం నలుమూలల నుండీ లక్షలాది మంది జనులను అరఫాత్ మైదానంలో సమీకరించి ఈ పాఠం ఇవ్వబడుతుంది. అరఫాత్ మైదానంలో జరిగే సమావేశం ప్రళయదినం నాటి సమావేశాన్ని పోలినది.

204. జనులలోని ఒకడు చెప్పే మాటలు ప్రాపంచిక జీవితంలో నిన్ను అలరించ వచ్చు. వాడు తన మనసులో ఉన్న మాటకు దైవాన్ని సాక్షిగా పెడుతున్నాడు. నిజానికి వాడు జగడాలమారి. 205. వాడు వెనుతిరగగానే భువిలో కల్లోలం సృష్టించే, పంటలను నాశనం చేసే, ప్రాణులకు అపకారం తలపెట్టే ప్రయత్నంలో ఉంటాడు. దేవుడైతే కల్లోలాన్ని ఎంతమాత్రం ఇష్టపడడు. 206. ‘దైవానికి భయపడు’ అని వాడితో అన్నప్పుడు, వాడి బడాయి వాణ్ణి పాపం పైనే తిష్ఠవేసేలా చేస్తుంది. అలాంటి వాడికి నరకం చాలు. అదెంతో చెడ్డ నివాస స్థలం. 207. దైవ ప్రసన్నతను అన్వేషించే కృషిలో తన ప్రాణాన్ని పణంగా పెట్టేవాడు కూడా ప్రజలలో ఉన్నాడు. దేవుడు తన దాసుల పట్ల అనంతమయిన కరుణగలవాడు.

وَ مِنَ النَّاسِ مَنْ يُّعْجِبُكَ قَوْلُهٗ فِي
الْحَيٰوةِ الدُّنْيَا وَ يُشْهِدُ اللّٰهَ عَلٰى مَا فِيْ
قَلْبِهٖ ۙ وَ هُوَ اَلَدُّ الْخِصَامِ ﴿٢٠٤﴾ وَ اِذَا
تَوَلّٰى سَعٰى فِي الْاَرْضِ لِيُفْسِدَ فِيْهَا
وَ يُهْلِكَ الْحَرْثَ وَ النَّسْلَ ؕ وَ اللّٰهُ لَا
يُحِبُّ الْفَسَادَ ﴿٢٠٥﴾ وَ اِذَا قِيْلَ لَهُ اتَّقِ
اللّٰهَ اَخَذَتْهُ الْعِزَّةُ بِالْاِثْمِ فَحَسْبُهٗ
جَهَنَّمُ ؕ وَ لَبِئْسَ الْمِهَادُ ﴿٢٠٦﴾ وَ مِنَ
النَّاسِ مَنْ يَّشْرِيْ نَفْسَهُ ابْتِغَآءَ
مَرْضَاتِ اللّٰهِ ؕ وَ اللّٰهُ رَءُوْفٌۢ
بِالْعِبَادِ ﴿٢٠٧﴾

---

ప్రాపంచిక పరమార్థాలను, స్వలాభాలను తన ధర్మంగా చేసుకున్న వ్యక్తి చెప్పే మాటలు జనులకు చాలా తియ్యగా ఉన్నట్టు అనిపిస్తాయి. ఎందుకంటే అతను ప్రజల ఇష్టాయిష్టాలను, వారి అభిరుచులను పసిగట్టి మాట్లాడతాడు.

సత్యాసత్యాలతో అతనికి పనిలేదు. అతనికంటూ ఒక ప్రమాణం ఉండదు. ప్రజలు మెచ్చినదానిని చెప్పటానికి, ప్రజలను ప్రభావితం చేయటానికి అతను ఎప్పుడైనా సరే ప్లేటు ఫిరాయిస్తాడు. అతనెలాగూ సత్యానికి విశ్వాసపాత్రుడు కాడు. కాబట్టి సత్యం పట్ల అతని హృదయంలో సిసలైన ప్రేమభావం లేకపోయినప్పటికీ అతను శుష్కప్రియాలు వల్లె వేయటానికి ఏ మాత్రం వెనుకాడడు.

అతను ఉపన్యాసాల వేదికపై 'సంస్కర్త'లా దర్శనమిస్తాడు. కాని క్రియాత్మక రంగంలో అతని కార్యకలాపాలు కలహానికి కారణం అవుతాయి. ఎందుకిలా? ఎందుకంటే అతని మాటలకు – చేతలకు మధ్య వైరుధ్యం ఉంది. ఆచరణాత్మక ఫలితాలు నిత్యం ఆచరణ ద్వారానే వ్యక్తమవుతాయిగాని మాటల ద్వారా కాదు. నోటితో అతను సత్య వాక్కులే చెబుతాడు. కాని క్రియాత్మకంగా అతను స్వప్రయోజనాలను ఆశించేవాడై ఉన్నాడు. ఈ విషయమే అతని మాటలకు – చేతలకు నడుమ వ్యాఘాతాన్ని సృష్టిస్తుంది. ఉపన్యాసాల వేదిక నుండి దిగివచ్చి కార్య క్షేత్రంలో అతను అడుగు పెట్టినప్పుడు, అతని మనసులో తిష్ఠివేసి ఉన్న స్వలాభాలు అతన్ని విచ్ఛిన్నకర కార్యకలాపాల వైపునకే లాక్కుపోతాయి. అక్కణ్ణుంచి అతను నిర్మాణం బదులు విచ్ఛిన్నకర రాజకీయాలకు శ్రీకారం చుడతాడు. తన స్వంత లాభం కోసం ఇతరులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తాడు. అతను జనుల నుండి జేజేలు అందుకోవటానికి భావాలు భావోద్రేకాల మత్తు మందు ఇస్తాడు. తన నాయకత్వం కోసం యావజ్జాతిని పణంగా పెట్టేస్తాడు. ఎందుకంటే ఈ విధంగా చేయటం వల్ల చాలా సులభంగా జనులు తన చుట్టూ చేర్తారు. ప్రాపంచిక స్వప్రయోజనాల కోసం తమ జీవిత వ్యాపారం చేసిన వారంటే వీరే. సత్యం తేటతెల్లమైనాక కూడా వారు సత్యాన్ని స్వీకరించరు. ఎందుకంటే అలా చేస్తే తమ కుహనా ప్రతిష్ఠల విగ్రహం కూలిపోయే ప్రమాదం ఉంది. పైకి మెత్తగా కనిపించే వారి మాటల వెనక గల అహంభావంతో కూడిన వారి మనస్తత్వం ఓ పట్టాన లొంగదు. ఒక సత్య సందేశ ప్రదాత మాట వినటం వారికి తలవంపుగా కనిపిస్తుంది.

మరో వర్గం వారున్నారు. వారేం చేసినా అల్లాహ్ ప్రీతి కోసమే చేస్తారు. ఇలాంటి వ్యక్తి తన అలవాట్లు, ఆలోచనలను మానుకుని దేవుని మాటలను స్వీకరిసాడు. అతను తన సంపదను దేవుని పరం చేసి, దానికి బదులుగా నిర్ధనుడుగా ఉండటానికి కూడా సిద్ధపడతాడు. అతను సాంప్రదాయిక మతాన్ని వదలి దేవుని స్వచ్ఛమైన ధర్మం ముందు తల ఒగ్గుతాడు. దానికి బదులుగా తన ప్రాపంచిక కీర్తి ప్రతిష్ఠలు అంతరించిపోయినా లక్ష్య పెట్టడు. అతను ప్రాపంచిక స్వలాభాలకు దాసోహం అనకుండా సత్యప్రకటనను తన అలవాటుగా చేసుకుంటాడు. తత్ఫలితంగా జనుల ఆగ్రహాన్ని కొనితెచ్చుకోవలసి వచ్చినా సరే వెనుకంజవేయడు.

208. ఓ విశ్వాసులారా! ఇస్లాంలో పూర్తిగా ప్రవేశించండి. షైతాన్ అడుగు జాడలలో నడవకండి. వాడు మీకు బహిరంగ శత్రువు. 209. మీ వద్దకు స్పష్టమయిన ఆధారాలు వచ్చేసిన తరువాత కూడా మీరు గనక డోలాయ మానానికి లోనవుతే, దేవుడు సర్వశక్తి మంతుడు, వివేక సంపన్నుడని తెలుసు కోండి. 210. ఏమిటీ, దేవుడు మేఘాల నీడలో దిగివచ్చి, దైవదూతలు కూడా ఏతెంచి వ్యవహారాన్ని తేల్చాలని వారు ఎదురుచూస్తున్నారా? సమస్త వ్యవహా రాలు (తీర్పు నిమిత్తం) దేవుని వద్దకే మరల్చబడతాయి. 211. ఇస్రాయీలు సంతతి వారిని అడగండి, మేము వారికి ఎన్నెన్ని స్పష్టమయిన నిదర్శనాలు ఇచ్చామో! దైవానుగ్రహం తన వద్దకు వచ్చిన పిమ్మట కూడా ఎవరయినా దానిని తారుమారు చేస్తే, నిశ్చయంగా దేవుడు కఠినంగా శిక్షించేవాడని మరువ రాదు. 212. సత్య తిరస్కారుల దృష్టిలో ప్రాపంచిక జీవితం అందంగా, ఆకర్షణీ యంగా చేయబడింది. వారు విశ్వసిం చిన వారిపై వెకిలిగా నవ్వుతున్నారు. వాస్తవానికి భక్తిపరులు ప్రళయ దినాన వారికన్నా ఎంతో ఉన్నత స్థితిలో ఉంటారు. దేవుడు తాను కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا ادْخُلُوا فِي السِّلْمِ
كَافَّةً ۖ وَلَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ
إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِينٌ ﴿٢٠٨﴾ فَإِنْ زَلَلْتُمْ مِنْ
بَعْدِ مَا جَاءَتْكُمُ الْبَيِّنَاتُ فَاعْلَمُوا أَنَّ
اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٠٩﴾ هَلْ يَنْظُرُونَ إِلَّا
أَنْ يَأْتِيَهُمُ اللَّهُ فِي ظُلَلٍ مِنَ الْغَمَامِ وَ
الْمَلَائِكَةُ وَقُضِيَ الْأَمْرُ ۚ وَإِلَى اللَّهِ
تُرْجَعُ الْأُمُورُ ﴿٢١٠﴾ سَلْ بَنِي
إِسْرَائِيلَ كَمْ آتَيْنَاهُمْ مِنْ آيَةٍ بَيِّنَةٍ ۗ
وَمَنْ يُبَدِّلْ نِعْمَةَ اللَّهِ مِنْ بَعْدِ مَا
جَاءَتْهُ فَإِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ﴿٢١١﴾
زُيِّنَ لِلَّذِينَ كَفَرُوا الْحَيَاةُ الدُّنْيَا وَ
يَسْخَرُونَ مِنَ الَّذِينَ آمَنُوا ۘ
وَالَّذِينَ اتَّقَوْا فَوْقَهُمْ يَوْمَ الْقِيَامَةِ ۗ
وَاللَّهُ يَرْزُقُ مَنْ يَشَاءُ بِغَيْرِ
حِسَابٍ ﴿٢١٢﴾

---

ఇస్లాంను స్వీకరించే (ఒక స్వరూపం ఏమిటంటే) మనిషి తాను ముందుగా ఏర్పరచుకున్న భావాలను ప్రక్కన పెట్టాలి. తన ప్రాపంచిక ఉద్దేశాలను విడనాడాలి. ఇస్లాం చేయమన్న దానిని చేయాలి. విడిచి పెట్టమన్న దానిని విడిచి పెట్టాలి. ఒక మనిషి సంపూర్ణంగా ఇస్లాంలో ప్రవేశించటమంటే ఇదే.

ఇకపోతే రెండవ స్వరూపం; ఇస్లాం తన ప్రాపంచిక జీవిత ఉద్దేశాలతో సమన్వయం చెందినంతవరకూ దానిని అవలంబించాలి. ఎక్కడ అది వైరుద్ధ్యంగా, వ్యాఘాతంగా కనిపించినా దానిని ఉపేక్షించాలి. తనకు లాభదాయకమైన ఇస్లాంను పుచ్చుకోవాలి. కనీసం అది తనకు నష్టం కలిగించకుండా ఉండాలి. తనకు ప్రియాతి ప్రియమైన నమ్మకాలకు, తనకు ఇష్టకరమైన అలవాట్లకు, తన ప్రాపంచిక స్వలాభాలకు, తన వ్యక్తిగత ప్రతిష్ఠకు, తన నాయకత్వ ప్రయోజనాలకు విఘాతంగా పరిణమించే ఇస్లాంను విడిచి పెట్టాలి.

మనిషి మొదట్లో దృఢసంకల్పంతోనే ఇస్లాంలోకి వస్తాడు. కాని తన మదిలో గూడుకట్టుకొని ఉన్న ఆలోచనల చట్రాన్ని త్యజించాలి, తన స్వప్రయోజనాలను త్యాగం చేయాలనే సరికి అతను నెమ్మదిగా జారుకుంటాడు. ఒక వైపు తన స్వంత లాభం దెబ్బతినకుండా, మరోవైపు ఇస్లాం పతాకం కూడా చేజారకుండా ఉండే ఇస్లాంను మాత్రమే అవలంబించాలనుకుంటాడు.

ఇస్లాం సందేశంలోని సత్యబద్ధతపై నమ్మకం ఏర్పరచటానికి కావలసిన ఆధారాలను వారు కోరితే ఆధారాలు సమర్పించబడ్డాయి. ఒకవేళ వారు తమకు మహిమలను చూపించాలని పట్టుపడితే, స్పష్టమైన ఆధారాలు నిదర్శనాలనే నమ్మని వానికి మహిమలు మాత్రం ఎలా సంతృప్త పరుస్తాయి? దేవుడు తన దూతలతో దివినుండి భువికి దిగి రావటమే తరువాయి. అలాంటి పరిస్థితే గనక ఏర్పడితే తిరస్కారులకు అది ఏమాత్రం లాభదాయకం కాజాలదు. ఎందుకంటే అది తీర్పుదినమై ఉంటుంది. కర్మలకు అప్పుడు అవకాశం ఉండదు. మనిషి చూడకుండానే, కేవలం ఆధారాల – నిదర్శనాల ప్రాతిపదికపై దైవాన్ని నమ్మి నడుచుకోవటమే అసలు పరీక్ష. ఒకవేళ అతను దైవాన్ని చూసిన మీదట విశ్వసిస్తే అలాంటి విశ్వాసానికి విలువే లేదు.

స్వలాభాలను విడనాడి ఇస్లాంను అవలంబించేవారు, స్వలాభాలను అంటి పెట్టుకుని ఉంటూనే ఇస్లాంను అవలంబించేవారు సమానులు కారు. మొదటి వర్గం సాధారణంగా ప్రాపంచికంగా ప్రాముఖ్యాన్ని కోల్పోతుంది. రెండవ వర్గం వద్ద మాత్రం అన్నిరకాల ప్రాపంచిక ఆర్భాటాలు, తళుకు బెళుకులు ఉంటాయి. ఈ వస్తువే రెండవ వర్గాన్ని అపోహలకు లోను చేస్తుంది. అది తనను తాను గొప్ప వర్గంగా ఊహించుకొని మొదటి వర్గాన్ని చిన్నచూపు చూస్తుంది. అయితే ఈ పరిస్థితి తాత్కాలికమే. ప్రస్తుత ప్రపంచాన్ని పడగొట్టి వినూత్న వ్యవస్థ స్థాపించ బడినపుడు, అక్కడ నేటి గొప్పవాళ్ళంతా అణచివేయబడతారు. నేడు చిన్నచూపు చూడబడినవారే అక్కడ ఉన్నత స్థానాలపై కనిపిస్తారు.

213. మానవులంతా ఒకే సముదాయంగా ఉండేవారు. వారు విభేదించుకోవటం వల్ల దేవుడు ప్రవక్తలను శుభ వార్త వినిపించేవారుగా, భయపెట్టేవారుగా చేసి పంపాడు. ప్రజలు విభేదించుకుంటున్న విషయాలపై తీర్పు చేయటానికి, వారి వెంట సత్యబద్ధమయిన గ్రంథాన్ని అవతరింపజేశాడు. ఈ విభేదాలు సృష్టించిన వారెవరో కాదు, సత్యం ప్రసాదించబడినవారే, తమ వద్దకు స్పష్టమయిన మార్గదర్శక సూచనలు వచ్చిన మీదటే వారు పరస్పరం పంతాలకు పోయి తలో దారి పట్టారు. అయితే దేవుడు తన అనుజ్ఞతో వారు విభేదించుకుంటున్న విషయంలో విశ్వాసులకు సత్యం వైపు దర్శకత్వం వహించాడు. దేవుడు తాను కోరిన వారికి రుజుమార్గం వైపు దర్శకత్వం వహిస్తాడు. 214. ఏమిటీ, మీరు స్వర్గంలో ఇట్టే ప్రవేశించగలమని భావిస్తున్నారా? యదార్థానికి మీ పూర్వీకులకు ఎదురైన పరిస్థితులు మీకింకా ఎదురవనే లేదు. వారెన్నో కష్టాలకు ఓర్చుకున్నారు. బాధలు భరించారు. తీవ్రంగా కుదిపి వేయబడ్డారు. చివరికి (ఆ బాధలకు తాళలేక) ప్రవక్తలు, వారితో పాటు విశ్వసించినవారు, 'ఇంతకీ దైవ సహాయం ఎప్పుడొస్తుంది?' అనేవారు. వినండి! దైవసహాయం అతి చేరువలోనే ఉంది.

كَانَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً فَبَعَثَ اللّٰهُ
النَّبِيّٖنَ مُبَشِّرِيْنَ وَ مُنْذِرِيْنَ وَ
اَنْزَلَ مَعَهُمُ الْكِتٰبَ بِالْحَقِّ لِيَحْكُمَ
بَيْنَ النَّاسِ فِيْمَا اخْتَلَفُوْا فِيْهِ وَمَا
اخْتَلَفَ فِيْهِ اِلَّا الَّذِيْنَ اُوْتُوْهُ مِنْ
بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنٰتُ بَغْيًا بَيْنَهُمْ
فَهَدَى اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا لِمَا اخْتَلَفُوْا
فِيْهِ مِنَ الْحَقِّ بِاِذْنِهٖ وَاللّٰهُ يَهْدِيْ
مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۲۱۳﴾
اَمْ حَسِبْتُمْ اَنْ تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا
يَاْتِكُمْ مَّثَلُ الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِكُمْ
مَسَّتْهُمُ الْبَاْسَآءُ وَالضَّرَّآءُ وَزُلْزِلُوْا
حَتّٰى يَقُوْلَ الرَّسُوْلُ وَالَّذِيْنَ اٰمَنُوْا
مَعَهٗ مَتٰى نَصْرُ اللّٰهِ اَلَآ اِنَّ نَصْرَ اللّٰهِ
قَرِيْبٌ ﴿۲۱۴﴾

ధర్మం(దీన్) లో తీసే మతలబులు, వ్యాఖ్యానాలలో భిన్నత్వం పొడసూపినపుడే విభేదాలు పుట్టుకువస్తాయి. ప్రతి ఒక్కడూ తన మేథలో ఉన్న మ్యాప్ ప్రకారం దైవధర్మానికి భాష్యం చెబుతాడు. ఒకే మార్గదర్శక గ్రంథాన్ని నమ్మి నడుచుకొనే వారి అభిప్రాయాలు కూడా విభిన్నంగా ఉంటాయి. ఆ సంధికాలంలో దేవుడు తాను ఎంపిక చేసుకున్న ఒకానొక దాసుని ద్వారా సత్యాన్ని ప్రకటిస్తాడు. ఈ సత్య ప్రకటన ఒక సాధారణ మనిషి చేత చేయించబడినప్పటికీ, మానవతలో నవనీతం అనదగ్గవారు, సత్యాన్వేషకులు ఆ వ్యక్తి ధ్వనిలో ఉన్న దేవుని ప్రతిధ్వనిని పసిగడతారు. తమలోని విభేదాలను మరచిపోయి అతని పిలుపుపై 'హాజరయ్యాము' అని సమాధాన మిస్తారు. మరొక వర్గం తన స్వకల్పిత ధర్మాన్ని అంటిపెట్టుకొని ఉంటుంది. మరొకని మాట వినేదేమిటి? అన్నది దాని ధోరణి. ఈ అహంభావమే తిరస్కృతికి ప్రధాన కారణంగా నిలుస్తుంది.

సత్యం జ్యోతిర్మయమైన ఆధారాలతో ముందుకు వచ్చిన తరువాత కూడా మనిషి దానిని సమర్థించ లేదంటే, దానికి ప్రధాన కారణం సతతం ఒక్కటే - దానిని గనక సమర్థిస్తే అప్పటి వరకూ తాను ఆశలు పెట్టుకున్న ఆశాసౌధం ఒక్కసారిగా కూలిపోతుంది. అతని స్వలాభాల వ్యవస్థ ఛిన్నాభిన్నమై పోతుంది. అతని సుఖప్రదమైన జీవితం ప్రమాదంలో పడిపోతుంది. అతని పరువు ప్రతిష్ఠ మిగిలి ఉండదు. కాని దేవుడు తన దాసుల నుండి కోరేది కూడా ఇదే. ఏ మార్గంలోని ప్రతిబంధకాలను చూసి మనిషి రావటానికి వెనుకాడతాడో, ఆ మార్గమే అతన్ని స్వర్గానికి చేర్చేదై ఉంటుంది. మనిషి తన అస్తిత్వాన్ని సమర్పించుకోవాలని స్వర్గం కోరుకుంటుంది. ఒక మనిషి సందేశప్రదాతగా మైదానంలో నిలబడినపుడు అతని పరీక్ష మరింత కఠినంగా ఉంటుంది. వేరే మాటల్లో చెప్పాలంటే; ఇతరులకు ఉపదేశించటానికి నడుం బిగించటమంటే, వారి ఆగ్రహానికి తనను తాను గురి చేసుకోవటమే. అతనికి వ్యతిరేకంగా ప్రజలనుండి ఎదురయ్యే ప్రతిచర్య భూప్రకంపన కన్నా తక్కువేమీ కాదు.

215. తామేం ఖర్చుపెట్టాలి? అని ప్రజలు అడుగుతున్నారు. వారికి చెప్పు, మీరేం ఖర్చుపెట్టినా అందులో మీ తల్లిదండ్రులకు, మీ సమీప బంధువులకు, అనాథలకు, అగత్యపరులకు, బాట సారులకు హక్కు ఉంటుంది. మీరేమి ఖర్చుచేసినా, నిశ్చయంగా అది అల్లాహ్

يَسْـَٔلُوْنَكَ مَاذَا يُنْفِقُوْنَ ؕ قُلْ مَاۤ
اَنْفَقْتُمْ مِّنْ خَيْرٍ فَلِلْوَالِدَيْنِ
وَالْاَقْرَبِيْنَ وَالْيَتٰمٰى وَ الْمَسٰكِيْنِ
وَابْنِ السَّبِيْلِ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ

ఫఇన్నల్లాహ బిహీ అలీమ్ — కు తెలుస్తుంది. 216. యుద్ధం చేయటం మీపై విధిగా చేయబడింది – అది మీకు కష్టం అనిపించినప్పటికీ. ఒక విషయం మీకు సహించకపోవచ్చు, కాని అదే మీ పాలిట శుభకరం కావచ్చు. అలాగే ఒక విషయాన్ని మీరు ఎంతగానో ఇష్టపడ వచ్చు. కాని అదే మీ పాలిట హానికరం కావచ్చు. అల్లాహ్‌కు తెలుసు, మీకు తెలియదు.

فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿٢١٥﴾ كُتِبَ عَلَيْكُمُ
الْقِتَالُ وَهُوَ كُرْهٌ لَكُمْ ۖ وَعَسَىٰ أَنْ
تَكْرَهُوا شَيْئًا وَهُوَ خَيْرٌ لَكُمْ ۖ وَعَسَىٰ
أَنْ تُحِبُّوا شَيْئًا وَهُوَ شَرٌّ لَكُمْ ۗ وَاللَّهُ
يَعْلَمُ وَأَنْتُمْ لَا تَعْلَمُونَ ﴿٢١٦﴾ ع ١٠

---

తన ధనప్రాణాల వ్యయానికి అత్యుత్తమ పద్దు తన భార్యాబిడ్డలని మనిషి భావిస్తాడు. అతను తన స్వంత డబ్బును తన ఆకాంక్షలకు అనుగుణంగా ఖర్చుపెట్టి సంతోషిస్తాడు. దీనికి భిన్నంగా షరీఅత్, మీ ధన ప్రాణాలను దైవమార్గంలో ఖర్చుపెట్టండి అని అంటుంది. ఈ రెండు పద్దులు ఒండొక దానికి భిన్నమైనవి. ఒకటి: తన కోసం ఖర్చుపెట్టడం. రెండవది: పరులకోసం ఖర్చుపెట్టడం.

ఒకటి: తన శక్తి సామర్థ్యాలను ప్రాపంచిక గోచర వస్తువుల ప్రాప్తికై ధారపోయడం. రెండు: పరలోకంలోని కానరాని వస్తువులకై వెచ్చించటం. అయితే మనిషి దేనిని ఇష్టపడడో అదే దేవుని దృష్టిలో మేలైనదై ఉంటుంది. ఎందుకంటే అది తన తదనంతర సువిశాల జీవితంలో లాభం చేకూర్చేదై ఉంటుంది. మనిషి దేనిని ఇష్టపడతాడో అది దేవుని దృష్టిలో చెడ్డదై ఉంటుంది. ఎందుకంటే దాని ప్రయోజనం అనేది ఏదన్నా ఉంటే అది ఈ తాత్కాలిక ప్రపంచంలోనే ఉంటుంది. పరలోకంలో దానివల్ల ఒరిగేదేమీ ఉండదు.

జీవితంలో సమస్త వ్యవహారాలకు ఈ సూత్రాలే వర్తిస్తాయి. మానవుడు విశృంఖల జీవితాన్ని ఇష్టపడతాడు. కాని అతను దేవుని త్రాటిని పట్టుకోవటంలోనే అతని బాగోగులు ఇమిడి ఉన్నాయి. మనిషి తనను ప్రశంసించే వానిని తన మిత్రునిగా చేసుకుంటాడు. కాని అతని తప్పును ఎత్తిచూపే వ్యక్తినే తన మిత్రునిగా చేసుకోవాలి. మనిషి ఒకానొక సత్యాన్ని నిరాకరించి జనుల దృష్టిలో తన పరువును నిలబెట్టు కున్నానని సంతోషిస్తాడు. కాని అతను తన గౌరవప్రపత్తులను పణంగా పెట్టి అయినాసరే హృదయపూర్వకంగా సత్యాన్ని అంగీకరించి ఉంటే అది అతని పాలిట శ్రేయస్కరం అయి ఉండేది. మనిషి కష్టం, త్యాగం గల జీవన ధర్మాన్ని కాదని సులువుగా స్వర్గమార్గం చూపించే జీవన ధర్మాన్ని ఆశ్రయిస్తాడు. కాని అతను కష్టంతో, త్యాగంతో కూడిన జీవన ధర్మాన్ని అవలంబించి ఉంటే శుభకరం అయ్యేది.

మానవుడు 'జీవిత' సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తాడు. కాని వివేకవంతమైన విషయం ఏమిటంటే 'మరణ' సమస్యలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి.

"అల్లాహ్‌కు తెలుసు, మీకు తెలియదు" అన్న వాక్యంలోని భావం ఏమిటంటే; మానవ సహజమైన భావోద్రేకాలకు, బలహీనతలకు దేవుడు అతీతుడు, ఉన్నతుడు. కాని మనిషి పరిస్థితుల ప్రభావానికి తలొగ్గిపోతాడు. అతని మనోభావాలపై పరిస్థితుల ప్రభావం ఉంటుంది. అతను ఒక్కోసారి సరైన దిశను వదలి తప్పుడు దిశకు మరలి పోతుంటాడు. దైవనిర్ణయం అన్ని రకాల సంబంధ రహిత వస్తువుల కల్తీ నుండి స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంటుంది. కనుక అది సత్యబద్ధం, న్యాయబద్ధం అయి ఉండటంలో సందేహానికి తావేలేదు. కాని మానవుని నిర్ణయం రకరకాల మానసిక చిక్కుల్లో ఇరుక్కుని ఉంటుంది. అతను అంతర్గత ప్రేరణలకు ప్రభావితమై తన అభిప్రాయం ఏర్పరచుకుంటాడు. అందుచేత మనిషి నిర్ణయం అనేక సందర్భాలలో సత్యబద్ధంగా ఉండదు. కాబట్టి దేవుడు చెప్పిన దానినే సత్యంగా భావించండి. దానికి ప్రతిగా మీ అభిప్రాయాన్ని వదలిపెట్టండి.

217. నిషిద్ధ (పవిత్ర) మాసంలో యుద్ధం చేయటం గురించి ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వారితో అను : అందులో (నిషిద్ధమాసంలో) యుద్ధం చేయటం చాలా తీవ్రమయిన విషయం. కాని దైవమార్గం నుండి ఆపటం, దైవాన్ని తిరస్కరించటం, మస్జిదె హరామ్ నుండి ఆపటం, అక్కడ నివసించే వారిని అక్కణ్ణుంచి వెళ్ళగొట్టడం దేవుని దృష్టిలో ఇంతకన్నా తీవ్రమయిన అపచారం. పీడన (ఫిత్నా) నరసంహారం కన్నా ఘోరమైనది. వారికే గనక అవకాశం చిక్కితే మిమ్మల్ని మీ ధర్మం నుండి మరల్చేవరకూ మీతో పోరాడుతూనే ఉంటారు. మీలో గనక ఎవడయినా తన ధర్మం నుండి తిరిగి పోయి, అవిశ్వాస స్థితిలో చనిపోతే, అలాంటి వారి కర్మలన్నీ ఇహపరాలలో వ్యర్థమై

يَسْـَٔلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ
فِيْهِ ۗ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ۗ وَ صَدٌّ
عَنْ سَبِيْلِ اللّٰهِ وَ كُفْرٌۢ بِهٖ وَ الْمَسْجِدِ
الْحَرَامِ ۗ وَ اِخْرَاجُ اَهْلِهٖ مِنْهُ اَكْبَرُ
عِنْدَ اللّٰهِ ۚ وَ الْفِتْنَةُ اَكْبَرُ مِنَ
الْقَتْلِ ۗ وَ لَا يَزَالُوْنَ يُقَاتِلُوْنَكُمْ حَتّٰى
يَرُدُّوْكُمْ عَنْ دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا ۗ
وَ مَنْ يَّرْتَدِدْ مِنْكُمْ عَنْ دِيْنِهٖ فَيَمُتْ وَ
هُوَ كَافِرٌ فَاُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِی
الدُّنْيَا وَ الْاٰخِرَةِ ۚ وَ اُولٰٓئِكَ اَصْحٰبُ

పోయినట్లే. ఇలాంటివారు నరకాగ్నికి ఆహుతి అవుతారు. వారందులో శాశ్వ తంగా ఉంటారు. 218. నిశ్చయంగా విశ్వసించి, హిజ్రత్ చేసినవారు (వలస పోయినవారు), దైవమార్గంలో పోరాడిన వారు– ఇలాంటివారే దైవ కటాక్షానికి అభ్యర్థులు. దేవుడు క్షమాసాగరుడు, కృపాకరుడు.

النَّارِ ۚ هُمْ فِيهَا خٰلِدُونَ ﴿٢١٧﴾ إِنَّ
الَّذِينَ آمَنُوا وَ الَّذِينَ هَاجَرُوا وَ
جٰهَدُوا فِي سَبِيلِ اللّٰهِ ۙ أُولٰٓئِكَ
يَرْجُونَ رَحْمَتَ اللّٰهِ ۗ وَ اللّٰهُ غَفُورٌ
رَّحِيمٌ ﴿٢١٨﴾

---

హిజ్రీ 2వ సంవత్సరంలో జరిగిన ఒక సంఘటన – ముస్లింల దళానికి, ఖురైష్ ముష్రిక్కులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ సంఘటన మక్కా – తాయిఫ్‌ల మధ్య 'నఖ్లా'లో జరిగింది. ఖురైష్ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ముస్లింల ద్వారా చంపబడ్డాడు. అది జమాది ఉస్సాని 30వ తేది అని ముస్లింలు భావించారు. (అరబీ క్యాలెండర్‌లో నెలకు 29 లేదా 30రోజులే ఉంటాయి.) కాని ఆ నెల 29రోజుల నెల కావటంతో రజబ్ నెల మొదలైంది. అంటే రజబ్ ఒకటవ తేది. రజబ్ మాసం పవిత్రమైన (నిషిద్ధ) మాసంగా పరిగణించబడుతుంది. తరతరాలుగా వస్తున్న ఈ ఆనవాయితీ విషయంలో అరబ్బుల మనోభావాలు చాలా తీవ్రమైనవి. అందుచేత ముస్లింలను, దైవప్రవక్త(స)ను అపఖ్యాతి పాల్జేయటానికి ముష్రిక్కులకు అవకాశం లభించింది. ముస్లింలు సత్యానికి తిలోదకాలిచ్చి, నిషిద్ధమాసాలను కూడా ఖాతరు చేయటంలేదని ప్రచారం చేయసాగారు.

సమాధానంగా ఇలా అనబడింది: నిషిద్ధమాసంలో పోరాడటం ముమ్మాటికీ పాపమే. అయితే ముస్లింల తరఫున ఈ చేష్ట మరుపు వల్ల జరిగింది. కాని మీరైతే తెలిసి కూడా ఇంతకన్నా ఘోరమైన అపరాధాలకు ఒడిగడుతున్నారు. మీ మధ్య దేవుని పిలుపు ప్రతిధ్వనించగా, దానిని మీరు తృణీకరించారు. దానిని స్వీకరించ కుండా ఇతరులను కూడా అడ్డుకుంటున్నారు. మీ శత్రుత్వం ఎంతవరకు వచ్చిందంటే దైవదాసులను కూడా దైవగృహానికి రాకుండా అడ్డగించారు. ఆఖరికి వారు తమ నివాస గృహాలలో కూడా ఉండలేని పరిస్థితిని సృష్టించారు. మీ వేధింపుల కారణంగా వారు తమ ఇల్లూ వాకిలి వదలి మరో ప్రాంతానికి వలస పోవలసివచ్చింది. వాస్తవానికి ఎవరినైనా దైవమార్గం నుండి తొలగించటం వారిని హతమార్చటం కన్నా తీవ్రమైనది. – దేవుని దృష్టిలో ఇది మహాపాతకం. మనిషి స్వయంగా పెద్ద పెద్ద నేరాలకు, ఘోరాలకు ఒడిగడుతూ ఇతరుల మామూలు తప్పులను పట్టుకుని అపఖ్యాతికి గురిచేయాలనుకోవటం చాలా తీవ్రమైన విషయం.

వ్యతిరేకత పెరిగిపోయినప్పుడు విశ్వాసులు తమ స్వస్థలాలను వదలి పోవలసి వస్తుంది. ఆఖరికి వారు తమ విశ్వాసాన్ని రక్షించుకోవటానికి ధర్మయుద్ధం కూడా చేయాల్సివస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో ఇలా జరగటం అనివార్యం. ఇది ద్వైపాక్షిక ప్రక్రియ. దైవదాసులను – దైవవిరోధుల నుండి వేరుపరచటానికి జరగవలసిన ప్రక్రియ ఇది. ఎవరు సత్య ప్రేమికులో ఎవరు పదార్థ పూజారులో తేలేది ధర్మ యుద్ధం ద్వారానే.

219. ప్రజలు నిన్ను మద్యపానం, జూదం గురించి అడుగుతున్నారు. వారికి చెప్పు : ఈ రెండింటిలోనూ పెద్ద పాపం ఉంది, ప్రజలకు కొన్ని లాభాలూ ఉన్నాయి. అయితే వీటి లాభాలకన్నా పాపమే చాలా పెద్దది. తామేం ఖర్చు పెట్టాలి? అని వారు నిన్ను అడుగు తున్నారు. ఇలా అను : 'మీ అవసరా లకు పోగా మిగిలినది.' మీరు ఆలో చించేటందుకు గాను దేవుడు ఈ విధంగా తన ఆజ్ఞలను మీకు విశదీక రిస్తున్నాడు. 220 – ప్రపంచం గురించి, పరలోకం గురించి కూడా! ఇంకా వారు నిన్ను తండ్రిలేని బిడ్డల గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు : "వారి కోసం ఏం చేసినా వారి బాగోగులను దృష్టియందుంచుకోవటం మంచిది. ఒకవేళ మీరు వారిని మీతో చేర్చుకుంటే వారూ మీ సహోదరులే. చెడగొట్టే వాడెవడో, చక్కదిద్దేవాడెవడో దైవానికి ఎరుకే. దేవుడే గనక తలచుకుంటే మిమ్మల్ని కష్టాల్లో పడవేసేవాడే. నిశ్చ యంగా దేవుడు శక్తిమంతుడు, యుక్తి పరుడు.

يَسْـَٔلُوْنَكَ عَنِ الْخَمْرِ وَ الْمَيْسِرِ ؕ قُلْ
فِيْهِمَاۤ اِثْمٌ كَبِيْرٌ وَّ مَنَافِعُ لِلنَّاسِ ۫ وَ
اِثْمُهُمَاۤ اَكْبَرُ مِنْ نَّفْعِهِمَا ؕ وَ يَسْـَٔلُوْنَكَ
مَاذَا يُنْفِقُوْنَ ؕ قُلِ الْعَفْوَ ؕ كَذٰلِكَ
يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ
تَتَفَكَّرُوْنَ ﴿۲۱۹﴾ فِى الدُّنْيَا وَ الْاٰخِرَةِ ؕ
وَ يَسْـَٔلُوْنَكَ عَنِ الْيَتٰمٰى ؕ قُلْ اِصْلَاحٌ
لَّهُمْ خَيْرٌ ؕ وَ اِنْ تُخَالِطُوْهُمْ
فَاِخْوَانُكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ الْمُفْسِدَ مِنَ
الْمُصْلِحِ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَاَعْنَتَكُمْ ؕ اِنَّ
اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿۲۲۰﴾

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇక్కడ కొన్ని మూల సూత్రాలు తెలుప బడ్డాయి. 1. ఏదైనా ఒక వస్తువు వల్ల కలిగే లాభం కన్నా నష్టం అధికంగా ఉన్నప్పుడు దానిని విడనాడాలి. 2. తన అవసరం కన్నా అధికంగా ఉన్న సొమ్మును దైవమార్గంలో ఇవ్వాలి. 3. పరస్పర వ్యవహారాలలో విచ్ఛిన్నానికి దారితీసే పద్ధతులను త్యజించి సంస్కరణకు దోహదపడే పద్ధతులను అనుసరించాలి.

సారాయి త్రాగిన మనిషికి ఒక రకమైన నిషా వస్తుంది. జూదం ఆడిన వ్యక్తికి ఒక్కోసారి కష్టపడకుండానే ఎంతో డబ్బు వచ్చేస్తుంది. ఈ రకంగా చూసినపుడు ఇవి లాభదాయకంగానే కనిపిస్తాయి. కాని మరో రకంగా వీటిలో ఎన్నో ధార్మికమైన, నైతికమైన చెడులున్నాయి. ఈ నష్టాలు లాభం కన్నా చాలా ఎక్కువ. అందుకే సారాయి, జూదం నుండి వారించటం జరిగింది. ఒక వస్తువును పుచ్చుకోవాలా? వద్దా? అనే దానికి ఈ సూత్రమే జీవితంలోని ఇతర రంగాలకు కూడా వర్తిస్తుంది.

ముస్లిం అనబడేవాడు పరలోకాన్ని తన మజిలీగా ఎంచుకోవాలి. అహోరాత్రులు అతని ఆలోచనలు దైవప్రసన్నత వైపే పరిభ్రమిస్తూ ఉండాలి. ఇలాంటి వ్యక్తికి ప్రాపంచిక సాధనా సంపత్తులు జీవిక కోసమే ఉంటాయి గాని, జీవనలక్ష్యం కోసం కాదు. అతను సంపాదిస్తాడు. ప్రాపంచిక కార్యకలాపాలలో నిమగ్నుడై ఉంటాడు. అయితే ఇవన్నీ అతని దైనందిన అవసరాలు తీరటం కోసమే గాని జీవితాశయం కోసం కాదు. తన అవసరాలు తీరగా మిగిలిన సంపదను అతను దైవమార్గంలో వెచ్చిస్తూ ఉంటాడు. ఎందుకంటే తన ప్రభువును సంతోషపరచి, ఆయన కారుణ్య ఛాయలో చోటు సంపాదించటమే అతని ప్రధాన లక్ష్యం అయి ఉంటుంది.

ఇకపోతే ప్రజల పరస్పర వ్యవహారాలు, వ్యాపార వ్యవహారాలు ఎన్ని చిక్కులతో కూడి ఉంటాయంటే, వాటికి సంబంధించి స్థూలంగా మార్గదర్శక సూచనలు మాత్రమే ఇవ్వబడతాయి. వీటికి సంబంధించిన క్రియాత్మక వివరాలన్నీ శాసన పరిభాషలో నిర్ధారించటం జరగదు. ఈ సందర్భంగా సూత్రప్రాయంగా చెప్పబడిన ఒక ముఖ్య విషయం ఏమిటంటే మీరు సంకల్పశుద్ధి కలిగి ఉండండి. మీరు గైకొనే ఏ చర్య అయినా విచ్ఛిన్నకరం కాకుండా జాగ్రత్తపడండి. పైగా మీ వ్యవహారం వల్ల ఎదుటి వానికి ఎక్కువ ప్రయోజనం చేకూరేలా చూడండి. సాటి వ్యక్తిని మీరు మీ సోదరునిగా భావిస్తున్నప్పుడు అతని ప్రయోజనాలకు విఘాతం కలగనివ్వకండి. ఏదేని వ్యవహారంలో దిద్దుబాటే మీ ప్రధాన ఉద్దేశం అయినపుడు దైవసన్నిధిలో మీరు నిలదీయబడరు.

221. బహుదైవారాధన చేసే స్త్రీలు విశ్వసించనంత వరకూ వారిని వివాహం (నికాహ్) చేసుకోకండి. బహుదైవా రాధకురాలయిన స్త్రీ మీకు నచ్చినాసరే ఆమెకంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ మేలు. మీ స్త్రీలను బహుదైవారాధకులైన పురుషులకు ఇచ్చి వివాహం చేయకండి – వారు విశ్వసించి ముస్లింలు కానంత వరకు! స్వతంత్రుడైన ఒక బహుదైవా రాధకుడు మీకు నచ్చినప్పటికీ అతనికన్నా విశ్వాసి అయిన బానిస మిన్న. వారు (మిమ్మల్ని) నరకాగ్ని వైపునకు పిలుస్తు న్నారు. కాగా; దేవుడు తన చిత్తంతో (మిమ్మల్ని) స్వర్గం వైపునకు, తన క్షమాపణ వైపునకు పిలుస్తున్నాడు. ప్రజలు గుణపాఠం గ్రహించాలని ఆయన తన ఆదేశాలను వారికి విపులీ కరిస్తున్నాడు. 222. వారు నిన్ను బహిష్టు స్థితి గురించి కూడా ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు : అదొక అశుద్ధావస్థ. ఆ అశుద్ధ స్థితిలో మీరు స్త్రీలకు దూరంగా ఉండండి. వారు పరిశుద్ధలు కానంత వరకూ వారి వద్దకు వెళ్ళకండి. వారు పరిశుద్ధతనొందిన తరువాత, దేవుడు మీకు ఆదేశించిన విధంగా వారివద్దకు వెళ్ళండి. నిశ్చయంగా దేవుడు పశ్చా త్తాపపడేవారిని ఇష్టపడతాడు, పరి శుద్ధతను పాటించేవారిని ప్రేమిస్తాడు. 223. మీ స్త్రీలు మీ పంట పొలాలు. మీరు మీ పొలాల్లోకి మీరు ఇష్టపడిన విధంగా పోవచ్చు. మీ స్వయం కొరకు ముందు జాగ్రత్తపడండి. దైవానికి భయ

وَلَا تَنْكِحُوا الْمُشْرِكٰتِ حَتّٰى يُؤْمِنَّ ؕ
وَلَاَمَةٌ مُّؤْمِنَةٌ خَيْرٌ مِّنْ مُّشْرِكَةٍ وَّلَوْ
اَعْجَبَتْكُمْ ۚ وَلَا تُنْكِحُوا الْمُشْرِكِيْنَ
حَتّٰى يُؤْمِنُوْا ؕ وَلَعَبْدٌ مُّؤْمِنٌ خَيْرٌ مِّنْ
مُّشْرِكٍ وَّلَوْ اَعْجَبَكُمْ ؕ اُولٰٓئِكَ يَدْعُوْنَ
اِلَى النَّارِ ۖۚ وَاللّٰهُ يَدْعُوْٓا اِلَى الْجَنَّةِ
وَالْمَغْفِرَةِ بِاِذْنِهٖ ۚ وَيُبَيِّنُ اٰيٰتِهٖ
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿۲۲۱﴾ وَ ع
يَسْـَٔلُوْنَكَ عَنِ الْمَحِيْضِ ؕ قُلْ هُوَ
اَذًى ۙ فَاعْتَزِلُوا النِّسَآءَ فِى الْمَحِيْضِ ۙ
وَلَا تَقْرَبُوْهُنَّ حَتّٰى يَطْهُرْنَ ۚ فَاِذَا
تَطَهَّرْنَ فَاْتُوْهُنَّ مِنْ حَيْثُ اَمَرَكُمُ
اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ التَّوَّابِيْنَ وَ
يُحِبُّ الْمُتَطَهِّرِيْنَ ﴿۲۲۲﴾ نِسَآؤُكُمْ حَرْثٌ
لَّكُمْ ۠ فَاْتُوْا حَرْثَكُمْ اَنّٰى شِئْتُمْ ۫ وَ
قَدِّمُوْا لِاَنْفُسِكُمْ ؕ وَاتَّقُوا اللّٰهَ وَ
اعْلَمُوْٓا اَنَّكُمْ مُّلٰقُوْهُ ؕ وَبَشِّرِ
الْمُؤْمِنِيْنَ ﴿۲۲۳﴾

పడండి. మీరు ఆయన్ని కలుసుకోవలసి
ఉందన్న విషయాన్ని తెలుసుకోండి.
విశ్వాసులకు శుభవార్త వినిపించు.

---

స్త్రీ పురుషులు నికాహ్ ద్వారా ఆలుమగలు అయ్యారంటే దాని లక్ష్యం కేవలం లైంగిక వాంఛల దమనం ఒక్కటే కాదు; అది అంతకన్నా ఉన్నతమైనది. ఇది రైతుకూ – పంట పొలానికి మధ్య ఉండే సంబంధం లాంటిది. పంట పండించే విషయంలో రైతు ఎంత గంభీరంగా యోచన చేస్తాడో అంతే సీరియస్‌గా ఆలుమగలు తమ భవిష్యత్ కార్యాచరణ గురించి యోచించాలి. ఈ సందర్భంగా వారు క్రింది విషయాలను తప్పక దృష్టిలో పెట్టుకోవాలి.

తమ వైవాహిక భాగస్వామిని ఎంపిక చేసుకునే సమయంలో అన్నింటికన్నా ముందు విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. భార్యాభర్తల సంబంధం చాలా సున్నితమైనది. అది భావాలు, భావోద్రేకాలతో ముడిపడి ఉంటుంది. దాని సామాజిక కోణం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటప్పుడు 'విశ్వాస' పరమైన సమన్వయం లేకుండా ఒక జంట ఏకమైందంటే వారిలో ఎవరో ఒకరు నష్టపోవలసి ఉంటుంది. ఒక విశ్వాసి ఈమాన్(విశ్వాసం) లేని తన జీవిత భాగస్వామితో విశ్వాస పరంగా రాజీపడిపోయాడంటే, అతను తన ధర్మాన్ని పాడు చేసుకున్నట్టే. ఒకవేళ ఎవరో ఒకరు రాజీపడకుండానే వివాహ బంధంలో ఇమిడినట్లయితే రానున్నకాలంలో వారి మధ్య సంఘర్షణ మొదలవుతుంది. తత్ఫలితంగా కలతలు వచ్చి కాపురం కూలిపోతుంది. మరో విషయం ఏమిటంటే; వధూవరుల మధ్య ఏర్పడే ఈ వైవాహిక సంబంధం దేవుడు నిర్మించిన ప్రకృతి శాసనానికి అనుగుణంగా ఉండాలి. ప్రకృతి కూడా దైవాదేశమే. మూడవ విషయం; అడుగడుగునా మనిషిపై దైవభీతి అలుముకుని ఉండాలి. తనేం చేసినా కడకు తాను సర్వలోక ప్రభువు సమక్షానికి వెళ్ళవలసి ఉందని ఆలోచించి మరీ చేయాలి – "మీ కోసం ముందుకు పంపుకోండి" అనే వాక్యంలోని అంతరార్థం ఏమిటంటే, మీ పరలోక సాఫల్యం కోసం సత్క్రియలాచ రించండి. ఏం చేసినా ఆలోచించుకుని చేయండి. మీరు చేసే పని కేవలం ప్రాపంచిక పని కాదు. దాని పారలౌకిక కోణం కూడా ఉంది. మరణానంతరం మీరు దాని పారలౌకిక కోణాన్ని ఎదుర్కోబోతున్నారు. ఈ విషయంలో మీరు కడు అప్రమత్తంగా ఉండాలి. మీ ఆచరణ పరలోక త్రాసులో 'సదాచరణ'గా ఖరారు కావాలి, 'దుష్కర్మ'గా కాదు సుమా!

وَلَا تَجْعَلُوا اللّٰهَ عُرْضَةً لِّاَيْمَانِكُمْ
اَنْ تَبَرُّوْا وَ تَتَّقُوْا وَتُصْلِحُوْا بَيْنَ

224. మీరు పుణ్యకార్యాలను, దైవభీతి
పరాయణతను, ప్రజల మధ్య సయోధ్య
కుదుర్చటాన్ని మానుకునే ఉద్దేశంతో

దేవుని పేరును మీ ప్రమాణాలకు లక్ష్యంగా పెట్టుకోకండి. దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. 225. మీరు అసంకల్పికంగా చేసిన ప్రమాణా లను గురించి దేవుడు మిమ్మల్ని నిల దీయడు. మనస్ఫూర్తిగా మీరు చేసే ప్రమాణాలను గురించి మాత్రం ఆయన మిమ్మల్ని తప్పకుండా నిలదీస్తాడు. దేవుడు క్షమాశీలి, సహనశీలి కూడా. 226. తమ భార్యల వద్దకు పోమని ఒట్టేసుకున్న వారికి నాలుగు నెలల వరకు గడువు ఉంది. ఒకవేళ వారు దానిని ఉపసంహరించుకుంటే (మరలి వస్తే) నిశ్చయంగా దేవుడు క్షమించే వాడు, కనికరించేవాడు. 227. ఒకవేళ వారు విడాకులు ఇవ్వాలనే దృఢ నిశ్చయం చేసుకుంటే, దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. 228. విడాకులు పొందిన మహిళలు మూడు రుతువుల వరకూ తమను తాము ఆపి ఉంచుకోవాలి. వారు దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించేవారే అయినట్లయితే దేవుడు వారి గర్భాలలో సృష్టించిన దానిని దాచి ఉంచటం వారికి ధర్మ సమ్మతం కాదు. ఈ లోగా వారితో రాజీ పడాలనుకున్న వారి భర్తలకు, తమ భార్యలను తిరిగి రప్పించుకునే హక్కు ఉంటుంది. భర్తలకు భార్యలపై హక్కు లున్నట్లే శాస్త్రం ప్రకారం భార్యలకు కూడా వారిపై హక్కులున్నాయి. కాకపోతే పురుషులకు వారిపై ఒకింత ఆధిక్యత ఉంది. దేవుడు సర్వాధికుడు, వివేక సంపన్నుడు.

النَّاسِ ۗ وَ اللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٢٢٤﴾ لَا
يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْٓ اَيْمَانِكُمْ وَ
لٰكِنْ يُّؤَاخِذُكُمْ بِمَا كَسَبَتْ قُلُوْبُكُمْ ۗ
وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ﴿٢٢٥﴾ لِلَّذِيْنَ يُؤْلُوْنَ
مِنْ نِّسَآئِهِمْ تَرَبُّصُ اَرْبَعَةِ اَشْهُرٍ ۚ
فَاِنْ فَآءُوْ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٢٦﴾
وَاِنْ عَزَمُوا الطَّلَاقَ فَاِنَّ اللّٰهَ سَمِيْعٌ
عَلِيْمٌ ﴿٢٢٧﴾ وَالْمُطَلَّقٰتُ يَتَرَبَّصْنَ
بِاَنْفُسِهِنَّ ثَلٰثَةَ قُرُوْٓءٍ ۗ وَلَا يَحِلُّ
لَهُنَّ اَنْ يَّكْتُمْنَ مَا خَلَقَ اللّٰهُ فِيْٓ
اَرْحَامِهِنَّ اِنْ كُنَّ يُؤْمِنَّ بِاللّٰهِ وَ
الْيَوْمِ الْاٰخِرِ ۗ وَبُعُوْلَتُهُنَّ اَحَقُّ
بِرَدِّهِنَّ فِيْ ذٰلِكَ اِنْ اَرَادُوْٓا
اِصْلَاحًا ۗ وَلَهُنَّ مِثْلُ الَّذِيْ
عَلَيْهِنَّ بِالْمَعْرُوْفِ ۠ وَ لِلرِّجَالِ
عَلَيْهِنَّ دَرَجَةٌ ۗ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٢٢٨﴾ ع ٢٨ ١٢

కోపావేశంలో మనిషి, నేను ఫలానా వ్యక్తికి ఉపకారం చేయను గాక చేయను అని ఒట్టేసుకుంటాడు. ప్రాచీన కాలంలో అరబ్బులు ఈ రకమైన ప్రమాణాలు ఎక్కువగా చేసేవారు. వారు మేలు చేయనని, లేదా దిద్దుబాటుకు కృషి చేయనని ప్రతిజ్ఞ చేసేవారు. అలాంటి లోకోపకారం కోసం వారికి పిలుపు ఇచ్చినప్పుడు ఈ పని చేయనని నేను ఏనాడో ఒట్టేసుకున్నాను కదా! అనేవారు. 'నేను ఉపకారం చేయను' అని అనటమే అసలు తప్పు. ఆపైన దేవుని పేరుతో ప్రమాణం చేయటం మరీ తప్పు. ఎందుకంటే దేవుడు నిలువెల్లా కారుణ్యానికి, మంచికి ప్రతిరూపం. మరి అలాంటి దేవుని పేరుతో తనను తాను సత్కార్యాల నుండి వేరు చేసుకోవటం ఎంత వరకు సమంజసం? ఎంతవరకు సహేతుకం? – చెడు ఎన్నటికైనా చెడే. కాని చెడు కార్యానికి దైవాన్ని సాక్షిగా పెట్టుకుంటే అది మరింత ఘోరం అవుతుంది.

కొంతమంది 'ప్రమాణాన్ని' ఊతపదంగా చేసుకుంటారు. వారు వెనుకా ముందూ ఆలోచించకుండానే ఒట్టేసుకుంటూ ఉంటారు. ఇది అర్థంలేని వ్యర్థమైన మాట! ప్రతి మనిషీ దీనిని విడనాడాలి. అయితే భార్యాభర్తల సంబంధాలలోని సున్నితత్వం దృష్ట్యా ఇలాంటి వ్యవహారాలలో చేసే ప్రమాణాలు శాసనపరంగా ప్రభావరహితంగా ఖరారు చేయబడ్డాయి. అయితే మనిషి బాగా ఆలోచించి, మనస్ఫూర్తిగా గనక ప్రమాణం చేసినట్లయితే ఆ విషయం వేరు. అందుకే ఎవరైనా, 'నేను నా భార్యవద్దకు పోను' అని ఉద్దేశ్యపూర్వకంగా చెబితే, దానిని పరిగణనలోకి తీసుకుని, దాన్నొక శాసనపరమైన అంశంగా చేయటం జరిగింది. దానికి సంబంధించిన ధర్మాదేశాలు వేరుగా ఉన్నాయి.

కుటుంబ వ్యవస్థలో – పురుషుడైనా, స్త్రీ అయినా – ప్రతి ఒక్కరికీ హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఇతరుల నుండి హక్కును పొందుతున్నప్పుడు, ఇతరుల పట్లగల తమ బాధ్యతను నిర్వర్తించాలి. ఎవరైనాసరే పరిస్థితుల ద్వారా లబ్ధిపొందుతూ ఎదుటి వారికి అన్యాయం చేసినట్లయితే, అతను దేవుని పట్టు నుండి తనను కాపాడుకోలేడు.

229. విడాకులు (ఇస్తున్నట్లు) రెండు సార్లు మాత్రమే ప్రకటించాలి. తరువాత నియమానుసారం ఆపుకోవాలి. లేదంటే మేలైన పద్ధతిలో సెలవు ఇవ్వాలి. మీరు వారికి ఇచ్చి ఉన్న దానిలో నుంచి ఏదయినా వాపసు తీసుకోవటం మీకు ధర్మసమ్మతం కాదు. అయితే దేవుడు

الطَّلَاقُ مَرَّتَانِ ۖ فَإِمْسَاكٌ بِمَعْرُوفٍ
أَوْ تَسْرِيحٌ بِإِحْسَانٍ ۗ وَلَا يَحِلُّ لَكُمْ
أَنْ تَأْخُذُوا مِمَّا آتَيْتُمُوهُنَّ شَيْئًا إِلَّا
أَنْ يَخَافَا أَلَّا يُقِيمَا حُدُودَ اللَّهِ ۖ

విధించిన హద్దులకు కట్టుబడి ఉండ లేమన్న భయం ఆ దంపతులిద్దరికీ ఉంటే అది వేరే విషయం. వారిరువురూ దేవుడు నిర్ణయించిన పరిమితులకు కట్టుబడి ఉండలేరన్న భయం మీకుంటే, ఆ సొమ్ములో నుండి భార్య నష్టపరిహారం రూపంలో ఇస్తే, వారిరువురిపై ఎలాంటి దోషం లేదు. ఇవి దేవుడు నిర్ధారించిన అవధులు. వాటిని మీరి పోకూడదు. ఎవరు దేవుని హద్దులను దాటి పోతారో, అలాంటివారే దుర్మార్గులు. 230. ఒకవేళ అతనామెకు (మూడవ సారి) విడాకు లిచ్చేస్తే, ఇక ఆ స్త్రీ అతనికి ధర్మసమ్మతం కాజాలదు – ఆమె మరో వ్యక్తిని వివాహమాడి, అతను ఆమెకు విడాకు లిస్తే తప్ప. అప్పుడు వారిద్దరూ, దేవుడు నిర్ధారించిన హద్దులకు కట్టుబడి ఉండ గలమన్న నమ్మకం ఉంటే మళ్లీ వివాహ బంధంలో ఏకమవటంలో తప్పు లేదు. ఇవి దేవుని నియమ నిబంధనలు. అర్థం చేసుకోగల వారికి ఆయన వీటిని విపులీ కరిస్తున్నాడు. 231. మీరు స్త్రీలకు విడాకులిచ్చినపుడు, వారు తమ గడువు (ఇద్దత్)కు చేరుకుంటూ ఉండగా, వారిని ఉత్తమ రీతిలో ఆపుకోండి లేదా ఉత్తమ రీతిలోనే సెలవు ఇప్పిం చండి. వేధించే ఉద్దేశంతో ఆపి ఉంచు కుని వారిపై దాష్టీకానికి ఒడిగట్టకండి. ఇలా చేసేవాడు తనకు తానే అన్యాయం చేసుకున్నాడు. దైవాదేశా లతో చెలగాటమాడకండి. దేవుడు మీకు

فَإِنْ خِفْتُمْ أَلَّا يُقِيمَا حُدُودَ اللَّهِ ۙ فَلَا
جُنَاحَ عَلَيْهِمَا فِيمَا افْتَدَتْ بِهِ ۗ تِلْكَ
حُدُودُ اللَّهِ فَلَا تَعْتَدُوهَا ۚ وَمَنْ يَتَعَدَّ
حُدُودَ اللَّهِ فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿٢٢٩﴾
فَإِنْ طَلَّقَهَا فَلَا تَحِلُّ لَهُ مِنْ بَعْدُ حَتَّىٰ
تَنْكِحَ زَوْجًا غَيْرَهُ ۗ فَإِنْ طَلَّقَهَا فَلَا
جُنَاحَ عَلَيْهِمَا أَنْ يَتَرَاجَعَا إِنْ ظَنَّا
أَنْ يُقِيمَا حُدُودَ اللَّهِ ۗ وَتِلْكَ
حُدُودُ اللَّهِ يُبَيِّنُهَا لِقَوْمٍ يَعْلَمُونَ ﴿٢٣٠﴾
وَإِذَا طَلَّقْتُمُ النِّسَاءَ فَبَلَغْنَ أَجَلَهُنَّ
فَأَمْسِكُوهُنَّ بِمَعْرُوفٍ أَوْ سَرِّحُوهُنَّ
بِمَعْرُوفٍ ۚ وَلَا تُمْسِكُوهُنَّ ضِرَارًا
لِتَعْتَدُوا ۚ وَمَنْ يَفْعَلْ ذَٰلِكَ فَقَدْ
ظَلَمَ نَفْسَهُ ۚ وَلَا تَتَّخِذُوا آيَاتِ اللَّهِ
هُزُوًا ۚ وَاذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ وَ
مَا أَنْزَلَ عَلَيْكُمْ مِنَ الْكِتَابِ
وَالْحِكْمَةِ يَعِظُكُمْ بِهِ ۚ وَاتَّقُوا اللَّهَ وَ
اعْلَمُوا أَنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٢٣١﴾

ప్రసాదించిన అనుగ్రహ భాగ్యాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీ హితబోధ నిమిత్తం ఆయన మీకు అవతరింపజేసిన గ్రంథాన్ని, వివేక నిధిని (గ్రహించండి). దైవం యెడల భయభక్తులు కలిగి ఉండండి. దేవుడు సర్వం ఎరిగినవాడని తెలుసుకోండి.

---

తలాఖ్(విడాకులు) ఒక అసాధారణమైన సంఘటన. అది అసాధారణమైన పరిస్థితులలోనే ఎదురవుతుంది. అయితే అత్యంత భావోద్రేకంతో కూడుకున్న ఈ వ్యవహారంలోనూ భయభక్తులకు, మేలుకు కట్టుబడి ఉండాలని ఆదేశించబడింది. దీనిని బట్టి ప్రాపంచిక జీవితంలో అల్లాహ్ ఒక విశ్వాసి నుండి ఆశించేదేమిటో అంచనా వేయవచ్చు.

వివాహబంధాన్ని ఒక్కనాటితో, ఒక్కనోటి మాటతో త్రెంచే బదులు మూడు దశలలో – దశల వారీగా – ఆ ప్రక్రియను నెరవేర్చాలని ఆజ్ఞాపించటం గమనార్హం. కొన్ని మాసాల తరువాతనే ఆ ప్రక్రియ పూర్తవుతుంది. ఇలా ఎందుకంటే తన జీవిత భాగస్వామి పట్ల గైకొనే నిర్ణయం కేవలం కోపావేశాలకు లోబడి తీసుకునే నిర్ణయం కారాదు. ఈ విధంగా 'తలాఖ్'కు సంబంధించి నిర్ధారించబడిన నిబంధనలు, మర్యాదలన్నీ మనిషి జీవితంతో పెనవేసుకొని ఉన్నాయి – వేరుపడాలని అనుకున్న మీదట కూడా మనిషి కొంత కాలం వరకు సంఘీభావానికి గల అవకాశాలపై ఆలోచిస్తాడు. విడాకులే శరణ్యం అని నిశ్చయించుకున్నప్పుడు కూడా మానవ హక్కులను మరువరాదు. పరస్పర సద్వ్యవహారం గురించి ఉన్న దైవాజ్ఞలకు ఎప్పటికీ కట్టుబడి ఉండాలి. షరీఅత్‌లోని ఒక ఆదేశాన్ని చట్టపరమైన వంకల ఆసరాతో అంతమొందించకూడదు. చట్టపరమైన ఉత్తరువును అమలు పరుస్తున్నప్పుడు కేవలం శాసన పదజాలాన్ని చూడకుండా, అందలి యుక్తిని, ఉచితానుచితాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. విడాకులకు పూర్వం తన జీవిత భాగస్వామికి ఇచ్చిఉన్న దానిని విడాకుల తరువాత వాపసు తీసుకొనేందుకు యత్నించరాదు.

232. మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చినపుడు, వారు తమ గడువు (ఇద్దత్)ను పూర్తి చేసుకున్న మీదట, శాస్త్రం ప్రకారం పరస్పరం ఇష్టపడి తమ

وَإِذَا طَلَّقْتُمُ النِّسَاءَ فَبَلَغْنَ أَجَلَهُنَّ
فَلَا تَعْضُلُوهُنَّ أَنْ يَنْكِحْنَ أَزْوَاجَهُنَّ

భర్తలను పెండ్లి చేసుకోదలిస్తే వారికి అడ్డు తగలకండి. మీలో దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించేవానికి ఈ విధంగా ఉపదేశించబడుతోంది. ఇదే మీ కొరకు అత్యంత పరిశుద్ధమైన, పరిశుభ్రమైన పద్ధతి. దైవానికి తెలుసు. మీకు తెలియదు. 233. తల్లులు తమ బిడ్డలకు గడువు కాలం పూర్తయ్యే వరకు పాలు పట్టదలచుకుంటే పూర్తిగా రెండు సంవత్సరాలు పాలు పట్టాలి. అట్టి పరిస్థితిలో  సముచితమయిన రీతిలో తల్లులకు అన్నవస్త్రాలు సమకూర్చే బాధ్యత బిడ్డ తండ్రిపై ఉంటుంది. ఈ విషయంలో ఎవరిపైన కూడా శక్తికి మించిన భారం మోపబడదు. ఏ తల్లినీ బిడ్డ కారణంగా బాధించటంగానీ, ఏ తండ్రినీ అతని సంతానం మూలంగా పీడించటం గానీ చేయరాదు. ఇదే బాధ్యత వారసునిపై కూడా ఉంటుంది. ఒకవేళ వారిరువురూ ఇష్టపూర్వకంగా, పరస్పర సంప్రతింపులతో పాలు విడిపించాలనుకుంటే వారు నిందార్హులు కారు. ఒకవేళ మీరు మీ బిడ్డలకు వేరే స్త్రీలచేత పాలు పట్టించాలనుకుంటే అందులోనూ దోషం లేదు. అయితే నియమానుసారం మీరు వారికి ఇవ్వ వలసిన ప్రతిఫలాన్ని ఇస్తూ ఉండాలి.  దేవునికి భయపడండి. తెలుసుకోండి! నిశ్చయంగా దేవుడు మీ పనులన్నింటినీ చూస్తూ ఉన్నాడు.

إِذَا تَرَاضَوْا بَيْنَهُم بِالْمَعْرُوفِ ۗ ذَٰلِكَ
يُوعَظُ بِهِ مَن كَانَ مِنكُمْ يُؤْمِنُ بِاللَّهِ
وَالْيَوْمِ الْآخِرِ ۗ ذَٰلِكُمْ أَزْكَىٰ لَكُمْ وَ
أَطْهَرُ ۗ وَاللَّهُ يَعْلَمُ وَ أَنتُمْ لَا
تَعْلَمُونَ ﴿٢٣٢﴾ وَ الْوَالِدَاتُ يُرْضِعْنَ
أَوْلَادَهُنَّ حَوْلَيْنِ كَامِلَيْنِ لِمَنْ
أَرَادَ أَن يُتِمَّ الرَّضَاعَةَ ۚ وَعَلَى
الْمَوْلُودِ لَهُ رِزْقُهُنَّ وَ كِسْوَتُهُنَّ
بِالْمَعْرُوفِ ۚ لَا تُكَلَّفُ نَفْسٌ إِلَّا
وُسْعَهَا ۚ لَا تُضَارَّ وَالِدَةٌ بِوَلَدِهَا وَلَا
مَوْلُودٌ لَّهُ بِوَلَدِهِ ۚ وَعَلَى الْوَارِثِ
مِثْلُ ذَٰلِكَ ۗ فَإِنْ أَرَادَا فِصَالًا عَن
تَرَاضٍ مِّنْهُمَا وَتَشَاوُرٍ فَلَا جُنَاحَ
عَلَيْهِمَا ۗ وَ إِنْ أَرَدتُّمْ أَن
تَسْتَرْضِعُوا أَوْلَادَكُمْ فَلَا جُنَاحَ
عَلَيْكُمْ إِذَا سَلَّمْتُم مَّا آتَيْتُم
بِالْمَعْرُوفِ ۗ وَ اتَّقُوا اللَّهَ وَ اعْلَمُوا
أَنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢٣٣﴾

ఒక స్త్రీకి ఆమె భర్త విడాకులిచ్చాడు. ఇద్దత్(గడువు) కాలంలో ఆమెను తిరిగి రప్పించుకోలేదు. ఇద్దత్ పూర్తయిన తరువాత ఇతర మగాళ్ళతోపాటు మొదటి భర్త కూడా ఆమెకు వివాహ సందేశం పంపాడు. ఆ స్త్రీ ఆమె మొదటి భర్తతో పునర్వివాహానికి అంగీకారం తెలిపింది. కాని ఆ స్త్రీ అన్నకు కోపం వచ్చింది. అతను ఈ వివాహానికి అడ్డుకున్నాడు. అప్పుడు ఈ ఆదేశం అవతరించింది – వారిరువురూ తమ దాంపత్య బంధాన్ని కొనసాగించాలనుకున్నప్పుడు మీరు అడ్డు తగలకండి అని.

విడాకుల తర్వాత కూడా చాలా సమస్యలు మిగిలి ఉంటాయి. ఒక్కోసారి మొదటి భర్తతో పునర్వివాహ సమస్య ఉంటుంది. ఒక్కోసారి విడాకులు పొందిన మహిళ మరో పురుషుడ్ని వివాహమాడగోర్తుంది. అలాంటి సందర్భాలలో ఆమె కుటుంబీకులు సమస్యల్ని సృష్టించకూడదు. ఒక్కోసారి విడాకులు పొందిన మహిళకు చిన్న చిన్న పిల్లలుంటారు. మాజీ భర్త కోరికపై పిల్లవానికి పాలు త్రాగించవలసి ఉంటుంది. అలాంటి పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు వారు ఒండొకరిని వేధించి, సాధించరాదని ఉపదేశించబడింది. వ్యవహారాన్ని భావావేశాల సమస్యగా చేయకుండా పరస్పర అంగీకారంతో పరిష్క రించుకోవాలని ఆజ్ఞాపించబడింది. ఇలాంటి విభేదాల సందర్భాలలో కూడా సమస్యను ఎలా సామరస్యంగా, సహృదయంతో పరిష్కరించు కోవాలో దీన్ని బట్టి విదితమౌతుంది. విశ్వాసం (ఈమాన్) ద్వారా ఆత్మశుద్ధి అవుతుంది. మరి అలాంటి పరిశుద్ధాత్మ తన వ్యవహారంలో అశుద్ధతా విధానాన్ని ఎలా అవలంబిస్తుంది?

ఉపదేశం ఒకరికి కేవలం అది సత్యబద్ధం అయినంత మాత్రాన అంగీకార యోగ్యం అవదు. ఉపదేశాన్ని వినేవాడు దేవునిపై నమ్మకం కలవాడై ఉండాలి. దేవుని నిలదీతకు భయపడేవాడై ఉండాలి. ఉపదేశం చేసేవాని ఉపదేశాన్ని త్రోసిపుచ్చడానికి ఈ రోజు నేను కొన్ని మాటలు నేర్చినంత మాత్రాన అసలు సమస్య సద్దుమణిగిపోదని అతను ఆలోచించాలి. ఎందుకంటే వ్యవహారం ఎట్టకేలకు దేవుని న్యాయస్థానంలో రానున్నది. ఆనాడు మాటలు నేర్చిన వారి వాదనలు వారికి ఏవిధంగానూ ఉపకరించవు.

234. మీలో ఎవరయినా చనిపోయి, తమ భార్యలను వదలిపోతే, ఆ స్త్రీలు తమను తాము నాలుగు నెలల పది రోజుల వరకు ఆపి ఉంచుకోవాలి. తరువాత వారు తమ గడువు (ఇద్దత్)కు

وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ
أَزْوَاجًا يَّتَرَبَّصْنَ بِأَنْفُسِهِنَّ أَرْبَعَةَ
أَشْهُرٍ وَّعَشْرًا ۚ فَإِذَا بَلَغْنَ أَجَلَهُنَّ

చేరుకుని, తమ స్వవిషయంలో – శాస్త్రం ప్రకారం, ఏ నిర్ణయానికి వచ్చినా, దానికి మీపై ఏ ఆక్షేపణా లేదు. మీరు చేసే దంతా దైవానికి ఎరుకే. 235. (ఇద్దత్‌లో ఉన్న) ఆ స్త్రీలను వివాహ మాడాలన్న మీ ఉద్దేశ్యాన్ని వారికి సూచనా ప్రాయంగా తెలియజేసినా లేదా మీ మనసులోనే గోప్యంగా ఉంచినా అది మీకు దోషం కాదు. మీరు తప్పకుండా వారి గురించి ప్రస్తావిస్తారని దేవునికి తెలుసు. అయితే మీరు లోపాయికారిగా వారితో ఎలాంటి అవగాహనకు రాకూడదు. మీరు వారికేమన్నా చెప్ప దలిస్తే శాస్త్రం ప్రకారమే చెప్పాలి. నిర్ధారిత గడువు (ఇద్దత్) ముగిసేవరకూ నికాహ్ (వివాహ) ఒప్పందం గురించి కృతనిశ్చయానికి రాకండి. తెలుసుకోండి! మీ ఆంతర్యాల్లో మెదిలేదంతా దైవానికి తెలుసు. కాబట్టి ఆయనకు భయపడండి. వినండి! నిశ్చయంగా దేవుడు క్షమాశీలి, సహనశీలి. 236. ఒకవేళ మీరు స్త్రీలను తాకకుండానే, మహర్ కూడా నిర్ధారించని స్థితిలోనే వారికి విడాకులిస్తే, వారి మహర్ గురించి మీపై ఎలాంటి అభియోగం ఉండదు. అయితే ఆన వాయితీ ప్రకారం వారికి ఎంతో కొంత ముట్టజెప్పండి. కలవారు తమ స్థాయికి తగ్గట్టుగా, పేదవారు తమ స్థోమతకు తగ్గట్టుగా ఇవ్వాలి. సద్వర్తనులకు ఇది అవశ్యం. 237. మీరు మీ స్త్రీలను ముట్టుకోకముందే విడాకులిస్తే, మరో వైపు మీరు వారి మహర్ సొమ్మును

فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا فَعَلْنَ فِيْۤ
اَنْفُسِهِنَّ بِالْمَعْرُوْفِ ؕ وَ اللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿۲۳۴﴾ وَلَا جُنَاحَ عَلَيْكُمْ
فِيْمَا عَرَّضْتُمْ بِهٖ مِنْ خِطْبَةِ النِّسَآءِ
اَوْ اَكْنَنْتُمْ فِيْۤ اَنْفُسِكُمْ ؕ عَلِمَ اللّٰهُ
اَنَّكُمْ سَتَذْكُرُوْنَهُنَّ وَ لٰكِنْ لَّا
تُوَاعِدُوْهُنَّ سِرًّا اِلَّاۤ اَنْ تَقُوْلُوْا
قَوْلًا مَّعْرُوْفًا ؕ وَ لَا تَعْزِمُوْا عُقْدَةَ
النِّكَاحِ حَتّٰى يَبْلُغَ الْكِتٰبُ اَجَلَهٗ ؕ وَ
اعْلَمُوْۤا اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِيْۤ اَنْفُسِكُمْ
فَاحْذَرُوْهُ ۚ وَاعْلَمُوْۤا اَنَّ اللّٰهَ غَفُوْرٌ
حَلِيْمٌ ﴿۲۳۵﴾ لَا جُنَاحَ عَلَيْكُمْ اِنْ طَلَّقْتُمُ ع ١٤
النِّسَآءَ مَا لَمْ تَمَسُّوْهُنَّ اَوْ تَفْرِضُوْا
لَهُنَّ فَرِيْضَةً ۖۚ وَّ مَتِّعُوْهُنَّ ۚ عَلَى
الْمُوْسِعِ قَدَرُهٗ وَعَلَى الْمُقْتِرِ قَدَرُهٗ ۚ
مَتَاعًا بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى
الْمُحْسِنِيْنَ ﴿۲۳۶﴾ وَاِنْ طَلَّقْتُمُوْهُنَّ مِنْ
قَبْلِ اَنْ تَمَسُّوْهُنَّ وَقَدْ فَرَضْتُمْ لَهُنَّ

فَرِيضَةً فَنِصْفُ مَا فَرَضْتُمْ إِلَّا أَن
يَعْفُونَ أَوْ يَعْفُوَ الَّذِي بِيَدِهِ عُقْدَةُ
النِّكَاحِ ۚ وَأَن تَعْفُوا أَقْرَبُ
لِلتَّقْوَىٰ ۚ وَلَا تَنسَوُا الْفَضْلَ بَيْنَكُمْ ۚ
إِنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٢٣٧﴾

నిర్ధారించి ఉంటే, మీరు నిర్ధారించిన మహర్‌లో సగభాగం వారికి చెల్లించండి. ఒకవేళ వారు (స్త్రీలు) మన్నించి వదలి పెడితే లేదా వివాహముడి తన చేతిలో ఉన్న పురుషుడు మన్నించినట్లయితే – ఈ మన్నింపుల వైఖరి దైవభక్తికి చాలా సన్నిహితమైనది. పరస్పరం ఔదార్యం చూపటాన్ని మరువకండి. నిశ్చయంగా దేవుడు మీ నిర్వాకాన్ని గమనిస్తూనే ఉన్నాడు.

---

వివాహం, విడాకులకు సంబంధించిన చట్టపరమైన అంశాలను విశదీకరిస్తూ పదేపదే తఖ్వా, ఇహ్సాన్ (భయభక్తులు, ఉపకారభావం) గురించి నొక్కి వక్కాణించటం గమనార్హం. దీనిని బట్టి అవగతమయ్యేదేమిటంటే, ఏదేని ఒక ఆదేశాన్ని దాని అసలుసిసలు స్వభావంతో సహా అమల్లోకి తీసుకురావటానికి సమాజంలోని వ్యక్తులు కేవలం చట్టపరంగానే వ్యవహరించకుండా ఒండొకరిపట్ల సద్వ్యవహారం చేసే గుణం కలిగి ఉండాలి. ఎదుటి వారికి మేలు చేయకపోవటమంటే, స్వయంగా తన ఆత్మకు అన్యాయం చేసుకోవటమే అన్న శంక కూడా వారి మదిలో మెదలుతూ ఉండాలి. ఎందుకంటే ఆ వ్యవహారమంతా ఎట్టకేలకు దేవుని న్యాయస్థానానికి నివేదించబడుతుంది. అక్కడ మనిషి వాక్చాతుర్యం అతనిని ఏ విధంగా కూడా కాపాడజాలదు. వ్యవహారానికి సంబంధించిన ఏదైనా కోణాన్ని మరుగుపరచటం కూడా ఎవరికీ సాధ్యం కాదు.

ఒకవేళ నికాహ్ సమయంలో వధువు మహర్ నిర్ధారించబడి ఉండి, ఆ నవ దంపతుల మధ్య శారీరక సంబంధం ఏర్పడక ముందే విడాకులు అయిపోయి నట్లయితే చట్టం ప్రకారం మహర్‌లో సగభాగం ఆ స్త్రీకి అవశ్యంగా చెల్లించవలసి ఉంటుంది. కాని శ్రేయోభిలాష వాంఛించేదేమిటంటే వారిరువురూ ఈ వ్యవహారంలో చట్టప్రకారం వ్యవహరించేబదులు ఔదార్యంతో మసలుకోవాలి. అసలు శారీరక సంబంధమే ఏర్పడనపుడు సగం మహర్ సొమ్ము మాత్రం నేనెందుకు తీసుకోవాలి? అని స్త్రీ భావించాలి. చట్ట పరంగా మహర్‌లో సగభాగం చెల్లించటం తన కర్తవ్య మైనప్పటికీ పూర్తి మహర్ ఇచ్చి ఉత్తమ రీతిలో ఎందుకు సాగనంపకూడదు? అని పురుషుడు ఆలోచించాలి. ఔదార్యానికి సంబంధించిన ఈ నైజం జీవితంలోని అన్ని విభాగాలలో ద్యోతకమవ్వాలి. ప్రతి ఒక్కరూ ఎదుటివారి నుండి ఏం పుచ్చుకోవాలి?

అనే బదులు ఎదుటి వారికి తాము ఏం ఇచ్చుకోవాలి అని ఆలోచించాలి. అదే అసలు సిసలు ముస్లిం సమాజం. అదీగాక ఔదార్యంతో కూడుకున్న ఈ వ్యవహారం స్నేహబంధం ఉన్నప్పుడే కాదు, విరోధ సమయంలో కూడా జరగాలి.

238. నమాజులను క్రమం తప్పకుండా చేయండి – ముఖ్యంగా మధ్యలో ఉన్న నమాజును కాపాడుకోండి. దైవ సమక్షంలో వినమ్రులై నిలబడండి. 239. ఒకవేళ ప్రమాదం పొంచి ఉంటే నడుస్తూనో లేదా వాహనంపైనో నమాజు చేయండి. శాంతిభద్రతలు నెలకొన్న తరువాత దేవుడు మీకు నేర్పిన విధంగానే ఆయన్ని ధ్యానించండి. నేర్పకముందు దాని గురించి మీకు తెలియదు. 240. మీలో ఎవరయినా చనిపోతూ, వారు తమ భార్యలను వదలిపోతుంటే, ఏడాది కాలం వరకూ వారిని ఇంట్లోనే ఉంచి, పోషణా బాధ్యత వహించాలని వారి గురించి విల్లు వ్రాయాలి. ఒకవేళ వారు తమంతట తాముగా ఇల్లు విడిచి, తమ స్వవిషయంలో ధర్మబద్ధంగా ఏ నిర్ణయం గైకొన్నా దానికి మీరు నిందార్హులు కారు. దేవుడు శక్తిమంతుడు, వివేక వంతుడు. 241. విడాకులు ఇవ్వబడిన మహిళలకు కూడా సముచిత రీతిలో ఖర్చులు ఇవ్వాలి. దైవభీతిపరులపై ఇది తప్పనిసరిగా చేయబడింది. 242. ఈ విధంగా దేవుడు తన ఆదేశాలను మీకు విడమరచి చెబుతున్నాడు – మీరు బుద్ధిగా మసలుకుంటారని.

حٰفِظُوْا عَلَى الصَّلَوٰتِ وَ الصَّلٰوةِ
الْوُسْطٰى ۗ وَ قُوْمُوْا لِلّٰهِ قٰنِتِيْنَ ﴿٢٣٨﴾ فَاِنْ
خِفْتُمْ فَرِجَالًا اَوْ رُكْبَانًا ۚ فَاِذَآ
اَمِنْتُمْ فَاذْكُرُوا اللّٰهَ كَمَا عَلَّمَكُمْ مَّا لَمْ
تَكُوْنُوْا تَعْلَمُوْنَ ﴿٢٣٩﴾ وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ
مِنْكُمْ وَيَذَرُوْنَ اَزْوَاجًا ۚۖ وَّصِيَّةً
لِّاَزْوَاجِهِمْ مَّتَاعًا اِلَى الْحَوْلِ غَيْرَ
اِخْرَاجٍ ۚ فَاِنْ خَرَجْنَ فَلَا جُنَاحَ
عَلَيْكُمْ فِيْ مَا فَعَلْنَ فِيْۤ اَنْفُسِهِنَّ مِنْ
مَّعْرُوْفٍ ۗ وَ اللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٢٤٠﴾
وَلِلْمُطَلَّقٰتِ مَتَاعٌۢ بِالْمَعْرُوْفِ ۗ حَقًّا
عَلَى الْمُتَّقِيْنَ ﴿٢٤١﴾ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ
لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٢٤٢﴾ ع

ఒక విధంగా చెప్పాలంటే నమాజ్ ధర్మానికి సారం లాంటిది. అది విశ్వాసి జీవితపు ఒక చిన్న రూపచిత్రం. అది వ్యాప్తి చెందినపుడు సంపూర్ణ ఇస్లామీయ జీవితమవుతుంది. నమాజ్ గురించి వచ్చిన ఈ చిన్న వాక్యంలో ప్రధానాంశాలు విశదీకరించబడ్డాయి – 1. నమాజ్ ఐదువేళలు ఫర్జ్‌గా(విధిగా) ఖరారవటం. 2. నమాజ్ ఒక వ్యవస్థీకృత అంశంగా రూపుదాల్చటం. 3. నమాజ్‌లోని అసలు అంశం అశక్తత, అణకువ అని నొక్కి చెప్పటం.

“నమాజును కాపాడుకోండి, ముఖ్యంగా మధ్య నమాజును” అని ప్రబోధించటం జరిగింది. ఇక్కడ ‘మధ్య’ నమాజ్ అంటే అస్ర్ నమాజ్ అని భావం. ఆ నమాజుకు అటు – ఇటు మరో రెండేసి నమాజులున్నాయి. నమాజులను రక్షించుకోవాలని వక్కాణించబడింది. మనిషి తన ధనాన్ని ఎంత జాగ్రత్తగా భద్రపరుస్తాడో తెలిసిందే. నమాజు అంతకన్నా విలువైనది. కాబట్టి అతను నమాజుల వ్యవస్థకు కట్టుబడి ఉండాలి. వేళకు నమాజు చేయాలి. చెప్పబడిన పద్ధతిలో నమాజ్ నెరవేర్చాలి. తన నమాజులకు విఘాతంగా పరిణమించే విషయాలను విశ్వాసి విడిచి పెట్టాలి. నమాజును కాపాడుకోవటంలో ఇవన్నీ ఇమిడి ఉన్నాయి. నమాజులోని మూడవ కోణం అశక్తత, అణకువ, వినమ్రత. ఇది నమాజుకు ఊపిరి వంటిది. నమాజు చేయటమంటే దాసుడు దైవసన్నిధిలో నిలబడటమే. కాబట్టి నమాజ్ చేసే ప్రతివ్యక్తీ అందరికంటే గొప్పవాని ఎదుట నిలబడినపుడు ఒక చిన్నవాని పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోవాలి.

సామాజిక ఆజ్ఞల గురించి చెబుతూ “ఇది దైవ భక్తిపరులపై ఉన్న హక్కు” అని అనబడటం కూడా గమనార్హమే. ఇది షరీఅత్‌లోని ఒక ముఖ్యకోణాన్ని చాటి చెబుతోంది. పరస్పర వ్యవహారాలకు సంబంధించి చట్టం కొన్ని హక్కులను నిర్ధారించింది. కాని ఒక మనిషిపై ఇతరుల హక్కులకు సంబంధించిన ఎల్లలు ఇక్కడితోనే ముగియవు. నిర్ధారిత హక్కులతోపాటు మరి కొన్ని హక్కులు కూడా ఉన్నాయి. మనిషిలోని భయ భక్తులు మాత్రమే వీటిని గ్రహించగలదు. మనిషిలోని మనసులో భయము, భక్తి ఎంత ఎక్కువగా ఉంటే అంతే ఎక్కువగా ఆ బాధ్యతను తనపై వేసుకుంటాడు. మనిషిలోని ఈ శక్తి బలంగా లేకుంటే అతను హక్కులను సజావుగా చెల్లించలేడు.

243. వేల సంఖ్యలో ఉండి కూడా, చావుకు భయపడి తమ ఇండ్ల నుండి పలాయనం చిత్తగించడానికి సిద్ధపడిన వారిని నీవు చూడలేదా? అందుకే దేవుడు వారితో ‘చావండి’ అన్నాడు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ خَرَجُوا مِن
دِيَارِهِمْ وَهُمْ أُلُوفٌ حَذَرَ الْمَوْتِ
فَقَالَ لَهُمُ اللَّهُ مُوتُوا ثُمَّ أَحْيَاهُمْ

إِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ
اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿٢٤٣﴾ وَقَاتِلُوْا فِيْ
سَبِيْلِ اللّٰهِ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ سَمِيْعٌ
عَلِيْمٌ ﴿٢٤٤﴾ مَنْ ذَا الَّذِيْ يُقْرِضُ اللّٰهَ
قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗٓ اَضْعَافًا
كَثِيْرَةً ۚ وَاللّٰهُ يَقْبِضُ وَيَبْصُۜطُ وَ
اِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢٤٥﴾

తరువాత వారిని మళ్లీ బ్రతికించాడు. నిశ్చయంగా దేవుడు మానవుల యెడల అనుగ్రహశాలి. కాని వారిలో చాలా మంది కృతజ్ఞత చూపరు. 244. దైవ మార్గంలో పోరాడండి. నిశ్చయంగా దేవుడు అంతా వినేవాడని, సర్వం ఎరిగిన వాడని తెలుసుకోండి. 245. మీలో దైవానికి మంచి రుణం ఇచ్చేవాడెవడు? దానిని ఆయన పెంచి, అతని కొరకు ఎన్నోరెట్లు అధికం చేస్తాడు. దేవుడే (జీవనోపాధిని) కుదిస్తాడు, వికసింప చేస్తాడు. చివరికి మీరంతా ఆయన వద్దకే మరలించబడతారు.

---

మక్కాలో సత్యతిరస్కారుల వేధింపులకు తాళలేక ముస్లింలు మదీనాకు వచ్చారు. మదీనాలో తమ ధర్మం ప్రకారం జీవించే స్వేచ్ఛ వారికి లభించింది. కాని ఇస్లాం వ్యతిరేకులు ఇప్పటికీ వారిని వదలి పెట్టలేదు. అడపా దడపా వారిపై మెరుపు దాడులు చేస్తూ భయకంపితుల్ని చేస్తున్నారు. అప్పుడు దైవాజ్ఞ వచ్చింది – ఇస్లాం వ్యతిరేకుల్ని ఎదుర్కొనమని. ఇస్లాం వ్యతిరేకులతో పోల్చుకుంటే ఆ సమయంలో ముస్లింల బలం చాలా తక్కువ. అందువల్ల కొంతమంది ముస్లింలు ప్రతిఘటించ టానికి భయపడ్డారు. అందుకే ఇక్కడ బనీ ఇస్రాయీల్‌కు చెందిన ఒక సంఘటనను ఉదాహరించి జీవన పోరాటంలో పిరికితనం చూపిన వారికి పరాభవమే గతి అని చెప్పటం జరిగింది. పూర్వం బనీ ఇస్రాయీల్‌కు పొరుగున ఉన్న ఫలస్తీ అనే ఒక జాతివారు ఇస్రాయీలీయులపై దండెత్తి వచ్చారు. ఆ దాడిలో ఇస్రాయీలీయులు ఘోరపరాజయం చవిచూశారు. ఫలస్తీలు జరిపిన రెండు దాడులలోనూ 34వేల మంది చనిపోయారు. బనీ ఇస్రాయీల్ ప్రజలు ఎంతగా భయపడి పోయారంటే, వారు తమ ఇండ్లను వదలి పారిపోయారు. బైబిల్ మాటల్లో చెప్పాలంటే ఇస్రాయీల్ సంతతిలో ఘనత, ప్రాబల్యం అంతరించసాగాయి. ఇస్రాయీల్ వంశీయులంతా భయోత్పాతానికిలోనై ఫిర్యాదు చేసుకోసాగారు. 20 ఏండ్లపాటు వారిపై ఈ దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఆ తరువాత వారు తమ పరాభవానికి కారణాన్ని ఆలోచించ సాగారు. దేవుని యెడల మీలో సన్నగిల్లిన నమ్మకమే మీ పరాభవానికి ప్రధాన కారణమని వారి ప్రవక్త అయిన సామ్యూల్ చెప్పారు. ఇస్రాయీల్ వంశీయులంతా హృదయపూర్వకంగా దేవుని వైపునకు మరల దలిస్తే, వారు తమ మధ్యన ఉన్న ఆగంతక దేవతలను దూరం చేయాలని, తమ మనసులను దేవుని యందే లగ్నంచేసి

ఆయన్ని ఆరాధించాలని ఆ ప్రవక్త బోధపరిచాడు. అలా చేసినట్లయితే దేవుడు ఫలస్తీల చెరనుండి మిమ్మల్ని విడిపిస్తాడని చెప్పారు. అప్పుడు ఇస్రాయీలీయులు తమ మధ్యన ఉన్న ఆగంతక దేవతలను దూరంచేసి, కేవలం దేవాది దేవుణ్ణి ఆరాధించ సాగారు. తరువాత ఫలస్తీలకు – ఇస్రాయీలీయులకు మధ్య యుద్ధం జరిగిననాడు దేవుడు ఫలస్తీయులపై ఉరుములు ఉరిమించి వారిని భయకంపితుల్ని చేశాడు. ఆ విధంగా ఫలస్తీలు ఇస్రాయీలీయుల చేతుల్లో ఓటమి చవిచూశారు (1వ సమూయేలు 7వ అధ్యాయం). అల్లాహ్‌పై భారం మోపే పంథాను విడిచిపెట్టిన కారణంగా వారు సామూహిక మృత్యువును చవి చూశారు. అల్లాహ్‌పై భారం మోపే మార్గాన్ని అవలంబించిన తరువాత వారికి సంఘజీవనం ప్రాప్తించింది. 'ఖర్జె హస్నా' అంటే మంచి రుణం అని అర్థం. ఇక్కడ మంచి రుణం అంటే దైవమార్గంలో ఖర్చుపెట్టడం అని భావం. ఈ ఖర్చు కేవలం దైవప్రసన్నత కోసమే చేయాలి. ఇందులో ఇతరత్రా ప్రయోజనాలు ఉండకూడదు. అందుచేత దేవుడు దీనిని తనకు ఇవ్వబడే రుణంగా ఖరారు చేశాడు. దానిని ఎన్నో రెట్లు పెంచి, తిరిగి ఇస్తానని హామీ ఇచ్చాడు. విశ్వాసి నడిచే మార్గంలో కష్టాలు ఎదురవటం అనూహ్యం కాదు. కష్టాలు ఎదురైనంత మాత్రాన నష్టం వాటిల్లిందని కూడా భావించ నవసరం లేదు. ఇది ఒక విధంగా దైవకృపయొక్క కొత్త ద్వారం తెరచుకోవటమే. ఆ తర్వాత అతను దైవమార్గంలో తన ధన ప్రాణాలను వెచ్చించి కనీ వినీ ఎరుగని దైవానుగ్రహాలకు నోచుకుంటాడు.

246. ఏమిటీ, మూసా తదనంతరం ఇస్రాయీల్ సంతతికి చెందిన పెద్దల ధోరణి ఎలా ఉందో నీవు చూడలేదా? 'మేము దైవమార్గంలో పోరాడటానికి, మాపై ఒక రాజును నియమించు' అని వారు తమ ప్రవక్తను కోరినపుడు, "తీరా మీకు యుద్ధం గురించి ఆదేశించినపుడు, మీరు వెనుకంజవేస్తారేమో!" అని అతను సందేహపడ్డాడు. దానికి వారు, 'మేము దైవమార్గంలో పోరాడకుండా ఎలా ఉంటాము? నిజానికి మేము మా ఇండ్ల నుండి వెళ్ళగొట్టబడ్డాము. మా పిల్లల నుండి విడదీయబడ్డాము' అన్నారు. కాని తీరా యుద్ధాజ్ఞ రాగానే వారిలో కొద్ది మంది తప్ప మిగిలిన వారంతా వెన్ను

اَلَمْ تَرَ اِلَى الْمَلَاِ مِنْۢ بَنِىْٓ اِسْرَآءِيْلَ
مِنْۢ بَعْدِ مُوْسٰى ۘ اِذْ قَالُوْا لِنَبِىٍّ لَّهُمُ
ابْعَثْ لَنَا مَلِكًا نُّقَاتِلْ فِىْ سَبِيْلِ اللّٰهِ ؕ
قَالَ هَلْ عَسَيْتُمْ اِنْ كُتِبَ عَلَيْكُمُ
الْقِتَالُ اَلَّا تُقَاتِلُوْا ؕ قَالُوْا وَمَا لَنَآ
اَلَّا نُقَاتِلَ فِىْ سَبِيْلِ اللّٰهِ وَقَدْ
اُخْرِجْنَا مِنْ دِيَارِنَا وَاَبْنَآئِنَا ؕ فَلَمَّا
كُتِبَ عَلَيْهِمُ الْقِتَالُ تَوَلَّوْا اِلَّا قَلِيْلًا

చూపారు. దుర్మార్గుల వ్యవహారం దైవా
నికి ఎరుకే. 247. 'దేవుడు తాలూత్‌ను
మీ రాజుగా నియమించాడ'ని ఆ ప్రవక్త
వారికి చెప్పినప్పుడు, 'మాపై అతనికి
రాజరికం ఎలా సంక్రమిస్తుంది? యదా
ర్థానికి అతనికన్నా మేమే రాజరికానికి
ఎక్కువ హక్కుదారులము. అతని దగ్గర
తగినంత సంపద కూడా లేదయ్యే'
అనన్నారు. ప్రవక్త వారిని ఇలా సము
దాయించాడు : "దేవుడు అతనినే మీపై
నాయకునిగా ఎన్నుకున్నాడు. జ్ఞానపరం
గానూ, శారీరకంగానూ అతనికే
ఆధిక్యతను వొసగాడు. దేవుడు తాను
కోరిన వారికి రాజ్యాధికారం ఇస్తాడు.
దేవుడు గొప్ప ఉదాత్తుడు, జ్ఞాన సంప
న్నుడు." 248. వారి ప్రవక్త వారితో
ఇలా అన్నాడు: 'రాజుగా తాలూత్
నియామకానికి సూచనగా ఆ పేటిక మీ
వద్దకు తిరిగివస్తుంది. అందులో మీ
ప్రభువు తరఫున మీకు నిమ్మళం
ఉంది. మూసా కుటుంబీకులు, హారూన్
కుటుంబీకులు వదలివెళ్ళిన కొన్ని
అవశేషాలు కూడా అందులో ఉన్నాయి.
ఆ పేటికను దైవదూతలు మోసుకు
వస్తారు. మీరు గనక విశ్వసించే
వారయితే ఇందులో మీకు గొప్ప సూచన
ఉంది.'

مِّنْهُمْ ۗ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ﴿۲۴۶﴾ وَ
قَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اللّٰهَ قَدْ بَعَثَ لَكُمْ
طَالُوْتَ مَلِكًا ۗ قَالُوْٓا اَنّٰى يَكُوْنُ لَهُ
الْمُلْكُ عَلَيْنَا وَنَحْنُ اَحَقُّ بِالْمُلْكِ
مِنْهُ وَلَمْ يُؤْتَ سَعَةً مِّنَ الْمَالِ ۗ قَالَ
اِنَّ اللّٰهَ اصْطَفٰىهُ عَلَيْكُمْ وَ زَادَهٗ
بَسْطَةً فِى الْعِلْمِ وَالْجِسْمِ ۗ وَاللّٰهُ يُؤْتِىْ
مُلْكَهٗ مَنْ يَّشَآءُ ۗ وَ اللّٰهُ وَاسِعٌ
عَلِيْمٌ ﴿۲۴۷﴾ وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اٰيَةَ
مُلْكِهٖٓ اَنْ يَّاْتِيَكُمُ التَّابُوْتُ فِيْهِ
سَكِيْنَةٌ مِّنْ رَّبِّكُمْ وَبَقِيَّةٌ مِّمَّا تَرَكَ
اٰلُ مُوْسٰى وَاٰلُ هٰرُوْنَ تَحْمِلُهُ
الْمَلٰٓئِكَةُ ۗ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ
كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿۲۴۸﴾

---

దైవ ప్రవక్త హ్రజత్ మూసా(అ) తదనంతరం సుమారు మూడువందల సంవత్సరాల తరువాత ఇస్రాయీల్ సంతతి వారు తమ పొరుగు జాతులైన ముష్రిక్కుల చేతిలో పరాజయం పొందారు. ఈ పరాభవ స్థితిలోనే పాతికేళ్ళు గడిపాక వారు తీవ్రంగా ఆలోచించి, కోల్పోయిన తమ ప్రాభవాన్ని తిరిగి పొందాలని నిశ్చయించు కున్నారు. శత్రువులతో పోరాడటానికి వారికి ధనవంతుడైన ఒక నాయకుని ఆవశ్యకత

ఉంది. వారి ప్రవక్త అయిన శామ్యూల్(క్రీ.పూ. 1100 – 1020) వారి కోసం ఒక వ్యక్తిని నియుక్తం చేశారు. ఖుర్ఆన్ ప్రకారం అతని పేరు తాలూత్. బైబిల్‌లో సావల్ అని వచ్చింది. వ్యక్తిగత సుగుణాల దృష్ట్యా అతను నాయకత్వానికి తగిన వ్యక్తి. కానీ ఇస్రాయీల్ సంతతివారు అతని నేతృత్వాన్ని అంగీకరించే బదులు, అతను నిమ్న జాతికి చెందిన వాడని అభ్యంతరం లేవనెత్తారు. అతని దగ్గర ధనం లేదని కూడా ఆక్షేపించారు. ఈ రకమైన విభేదాలు, పసలేని వాదనలు జాతి పతనావస్థకు నిదర్శనం. దైవ నిర్ణయం ఎప్పుడూ ఉదారత, జ్ఞానం ప్రాతిపదికగా ఉంటాయి. విశాల దృష్టితో, విషయావగాహనతో వ్యవహరించే వారినే దేవుడు ఇష్టపడతాడు. దురభిమానంతో, అవకాశవాదంతో రాజీ పడిపోయే వారికి ఆయన సారథ్య బాధ్యతలు అప్పగించడు. మొత్తానికి ఇస్రాయీలీయులు కోల్పోయిన పెట్టెను తిరిగి తెప్పించి దేవుడు, తాలూత్ నియామకం ఒక అసాధారణ విషయమని సంకేత ప్రాయంగా తెలిపాడు.

బనీ ఇస్రాయీల్ వద్ద ఒక పవిత్ర పెట్టె ఉండేది. ఈజిప్టును విడిచిన నాటి నుండి అది వారి వద్దనే ఉండేది. అందులో తౌరాతు పలకలు, మరితర శుభవంతమైన వస్తువులు కూడా ఉండేవి. ఇస్రాయీల్ సంతతి వారు ఆ పెట్టెను విజయ చిహ్నంగా భావించేవారు. ఫలస్తీలు ఆ పెట్టెను వారి నుండి లాక్కువెళ్ళారు. కాని ఫలస్తీలు దానిని ఏ ప్రదేశంలో ఉంచినా అక్కడ అంటువ్యాధులు ప్రబలేవి. అందువల్ల వారు దానిని దరిద్ర సూచకంగా భావించి, ఒక ఎడ్లబండిపై ఆ పెట్టెను ఉంచి వదలి పెట్టారు. ఆ ఎడ్లు దానిని లాక్కుంటూ వెళ్ళి యూదుల బస్తీకి చేరుకున్నాయి. అల్లాహ్ తన ప్రత్యేక దాసుని సత్యబద్ధతను వ్యక్త పరచటానికి ఒక్కోసారి అసాధారణమైన పరిస్థితులను సృష్టిస్తాడు. సాధారణ మనుషుల విషయంలో ఇలా జరుగదు.

249. తాలూత్ సైన్యాన్ని తీసుకుని బయలుదేరినపుడు ఇలా అన్నాడు: "దేవుడు ఒక కాలువ ద్వారా మిమ్మల్ని పరీక్షించబోతున్నాడు. చూడండి! అందులోని నీరు త్రాగినవాడు నా వాడు కాడు. త్రాగనివాడే నా వాడు. ఎవడయినా దోసిలితో కొంచెం తీసుకుంటే ఫరవాలేదు. కాని వారిలో కొద్దిమంది తప్ప మిగిలిన వారంతా తనివితీరా త్రాగారు. తరువాత తాలూత్, అతని

فَلَمَّا فَصَلَ طَالُوتُ بِالْجُنُودِ قَالَ إِنَّ
اللَّهَ مُبْتَلِيكُمْ بِنَهَرٍ فَمَنْ شَرِبَ مِنْهُ
فَلَيْسَ مِنِّي وَمَنْ لَمْ يَطْعَمْهُ فَإِنَّهُ
مِنِّي إِلَّا مَنِ اغْتَرَفَ غُرْفَةً بِيَدِهِ
فَشَرِبُوا مِنْهُ إِلَّا قَلِيلًا مِنْهُمْ فَلَمَّا

వెంట ఉన్న విశ్వాస సహచరులు కాలువ దాటినప్పుడు, 'ఈ రోజు మాకు జాలూత్‌తో, అతని సేనలతో పోరాడే శక్తి లేదు' అన్నారు. అయితే (ఒకానొక రోజు) అల్లాహ్‌తో సమావేశం కావలసి ఉందని భావించే విశ్వాసులు ఇలా అన్నారు : 'ఎన్నో చిన్న చిన్న సమూహాలు దైవాజ్ఞపై పెద్ద సమూహాలతో తలపడి విజయం సాధించాయి. దేవుడు సాహస వంతులకు తోడుగా ఉంటాడు.' 250. వారు జాలూత్‌ను, అతని సేనలను ఎదుర్కొన్నప్పుడు ఇలా ప్రార్థించారు : 'మా ప్రభూ! మాలో సహన స్థయిర్యా లను నూరిపొయ్యి. మా పాదాలకు నిల కడను ప్రసాదించు. తిరస్కార జనులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు.'
251. తరువాత వారు దేవుని అనుజ్ఞతో వారిని చిత్తుగా ఓడించారు. దావూదు జాలూత్‌ని వధించాడు. దేవుడు దావూదుకు రాజ్యాధికారాన్ని, యుక్తిని ప్రసాదించాడు. తాను కోరిన విషయాల పరిజ్ఞానాన్ని అనుగ్రహించాడు. దేవుడే గనక కొందరిని మరికొందరి ద్వారా తొలగించకపోతే భువిలో అరాచకం ప్రబలిపోతుంది. అయితే దేవుడు లోకవాసుల పట్ల గొప్ప అనుగ్రహం కలవాడు.

جَاوَزَهٗ هُوَ وَ الَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ ۙ
قَالُوْا لَا طَاقَةَ لَنَا الْيَوْمَ بِجَالُوْتَ وَ
جُنُوْدِهٖ ؕ قَالَ الَّذِيْنَ يَظُنُّوْنَ اَنَّهُمْ
مُّلٰقُوا اللّٰهِ ۙ كَمْ مِّنْ فِئَةٍ قَلِيْلَةٍ
غَلَبَتْ فِئَةً كَثِيْرَةًۢ بِاِذْنِ اللّٰهِ ؕ وَاللّٰهُ
مَعَ الصّٰبِرِيْنَ ﴿۲۴۹﴾ وَلَمَّا بَرَزُوْا لِجَالُوْتَ
وَجُنُوْدِهٖ قَالُوْا رَبَّنَآ اَفْرِغْ عَلَيْنَا
صَبْرًا وَّثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى
الْقَوْمِ الْكٰفِرِيْنَ ﴿۲۵۰﴾ فَهَزَمُوْهُمْ بِاِذْنِ
اللّٰهِ ۟ۙ وَقَتَلَ دَاوٗدُ جَالُوْتَ وَاٰتٰىهُ
اللّٰهُ الْمُلْكَ وَالْحِكْمَةَ وَعَلَّمَهٗ مِمَّا
يَشَآءُ ؕ وَلَوْ لَا دَفْعُ اللّٰهِ النَّاسَ
بَعْضَهُمْ بِبَعْضٍ ۙ لَّفَسَدَتِ الْاَرْضُ
وَلٰكِنَّ اللّٰهَ ذُوْ فَضْلٍ عَلَى الْعٰلَمِيْنَ ﴿۲۵۱﴾

---

దైవప్రవక్త మూసా(అ) తదనంతరం మూడు వందల ఏండ్లు గడిచాక, అంటే హజ్రత్ ఈసా(అ) రాకకు వెయ్యేండ్ల క్రితం జరిగిన సంఘటన ఇది. ఫలస్తీలు ఇస్రాయీలీయులపై దండయాత్ర చేసి పాలస్తీనాలోని అనేక ప్రాంతాలను వారి నుండి కైవసం చేసుకున్నారు. ఒక సుదీర్ఘకాలం తరువాత బనీ ఇస్రాయీల్ వారు తేరుకొని ఫలస్తీలపై సైనిక చర్య జరిపి, పోగొట్టుకున్న తమ ప్రాంతాలను తిరిగి సాధించాలనుకున్నారు. ఆ కాలంలో వారి మధ్య శామ్యూల్ అనే ప్రవక్త ఉన్నారు.

ఆయన సిరియాలోని ఒక ప్రాచీన పట్టణం రామాలో ఉండేవారు. ఆయన బనీఇస్రాయీల్ సామూహిక వ్యవహారాలను కూడా పర్యవేక్షించేవారు. బనీ ఇస్రాయీల్ ప్రతినిధి బృందం ఒకటి ఆయన దగ్గరకు వచ్చి, “తమరు వృద్ధులై పోయారు. కాబట్టి మాలోని ఒక వ్యక్తిని మాపై చక్రవర్తిగా నియమించండి. మేము అతని సారథ్యంలో యుద్ధం చేస్తాము” అని నివేదించుకున్నారు. తౌరాతు మాటల్లో చెప్పాలంటే, “మా చక్రవర్తి మా వివాదాలపై తీర్పు ఇవ్వాలి, ముందుండి మమ్మల్ని నడిపించాలి, మా తరఫున యుద్ధం చేయాలి” అని అన్నారు.

యూదుల గురించి దైవప్రవక్త శామ్యూల్‌కు ముందు నుండే సదభిప్రాయం లేదు. అయినప్పటికీ వారి కోరికపై అయన బిన్‌యామీన్ తెగకు చెందిన ఒక సాహస యువకుడు సావల్(తాలూత్)ని వారి చక్రవర్తిగా నియమించారు.

సావల్(తాలూత్) బనీ ఇస్రాయీల్ సైన్యాన్ని తీసుకొని శత్రు రాజ్యం వైపు బయలుదేరారు. దారిలో యర్దున్ అనే నది ఉంది. ఆ నదిని దాటితే గాని శత్రు రాజ్యం చేరలేరు. తాలూత్‌కు బనీ ఇస్రాయీల్ బలహీనతల గురించి బాగా తెలుసు. అందుకే వారిని పరీక్షించటానికి అతను ఒక చిట్కా ఉపయోగించాడు. నదిని దాటుతున్నప్పుడు నదిలోని నీరు త్రాగ కూడదని ఆజ్ఞాపించాడు. దోసిట్లో కొద్దిగా తీసుకొని త్రాగితే ఫరవాలేదన్నాడు. ఇస్రాయీల్ సంతతి వారిలో అత్యధికులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు. అయినప్పటికీ ఈ యుద్ధంలో దేవుడు వారికి విజయం ప్రసాదించాడు. ఆ సమయంలో ఒక యువకుడిగా ఉన్న హ్రజత్ దావూద్(అ) ఆ యుద్ధంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఫలస్తీల ప్రముఖ యోధుడైన జాలూత్‌ను వధించారు. దాంతో ఫలస్తీలు ఇస్రాయీలీయులకు లొంగిపోయారు.

యుద్ధంలో గెలవాలంటే కష్టాలకు ఓర్చుకొని, నాయకునికి విధేయత చూపే గుణం వ్యక్తుల్లో ఉండాలి. తాలూత్ తన అనుయాయూలకు పరీక్ష పెట్టడంలోని మర్మం ఇదే. బైబిల్ ప్రకారం కేవలం ఆరువందల మంది మాత్రమే నీరు త్రాగకుండా ఉన్నారు. నీరు త్రాగినవారు తమ నైతిక బలహీనతను మరింతగా పెంచుకున్నారు. అందువల్ల శత్రువు వారి కంటికి మరింత బలోపేతంగా కనిపించాడు. మరో వైపు తమ చక్రవర్తి సూచనానుసారం నీరు త్రాగకుండా ఉన్న వారిలోని విధేయతా భావం మరింతగా ఇనుమడించింది (1వ సమూయేలు 17:48).

అధికారం రుచి మరిగిన వారు కొన్నాళ్ళ తర్వాత అహంకారంతో విర్రవీగుతూ దౌర్జన్యం చేయటం మొదలెడతారు. అధికారం ఎల్లకాలం ఒకే వ్యక్తి లేక ఒకే వంశం హస్తగతం అయివుంటే వారు రాజ్యంలో అరాచకం సృష్టించే అవకాశం ఉంటుంది. అందుకే దేవుడు కొందరిని మరి కొందరి ద్వారా పదవీచ్యుతుల్ని చేస్తూ

ఉండే ఏర్పాటు చేశాడు. అధికారానికి దూరంగా అణగారి ఉన్న ఒక వర్గాన్ని లేపి, వారిచేత అధికార మదాంధులై ఉన్న వారిని తొలగిస్తూ ఉంటాడు. మరో వ్యక్తికి లేదా వర్గానికి అధికారం కట్టబెడతాడు. దీని భావం ఏమిటంటే అధికార మదాంధులై, అన్యాయానికి ఒడిగట్టే వారికి వ్యతిరేకంగా ప్రపంచంలో ఎక్కడైనా, ఏదైనా వర్గం విజృంభించిందంటే, దానికి దేవుని తోడ్పాటు అందే సమయం ఆసన్నమైందని భావించాలి. ఆ వర్గం గనక సహనంతో, విధేయతాభావంతో ముందుకు కదులుతూ దైవప్రణాళిక కనుగుణంగా మసలు కున్నట్లయితే – సంఖ్యా పరంగా తక్కువ అయినప్పటికీ దైవసహాయంతో అణచివేతకు గురైన వర్గమే గెలుస్తుంది. దైవభీతి ఒక నకారాత్మక వస్తువు కానేకాదు. అదొక 'జ్ఞానం'. అది మనిషి ఆంతర్యాన్ని జ్యోతిర్మయం చేస్తుంది. అతను ప్రతి వస్తువునూ దాని నిజస్వరూపంలో వీక్షిస్తాడు.

252. ఇవి దైవసూక్తులు. వీటిని మేము నీకు ఉన్నదున్నట్టుగా వినిపిస్తున్నాము. నిశ్చయంగా నీవు ప్రవక్తలలోని వాడవు.

◆253. ఈ ప్రవక్తలలో మేము కొందరికి మరికొందరిపై ప్రాధాన్యతను ప్రసాదించాము. వారిలో కొందరితో దేవుడు సంభాషించాడు. కొందరి స్థానాలను ఉన్నతం చేశాడు. ఇంకా మేము మర్యమ్ కుమారుడు ఈసాకు స్పష్టమయిన నిదర్శనాలు ఇచ్చాము. పరిశుద్ధాత్మ ద్వారా అతనికి తోడ్పడ్డాము. దేవుడే గనక తలచుకుంటే, వారి తరువాతి వారు స్పష్టమయిన నిదర్శనాలు వచ్చాక పోట్లాడుకునేవారు కారు. కాని వారు విభేదించుకున్నారు. తరువాత వారిలో కొందరు విశ్వసించగా, మరి కొందరు తిరస్కరించారు. దేవుడే గనక తలిస్తే వారు పరస్పరం పోట్లాడుకునేవారు కారు. కాని దేవుడు తాను తలచినదే చేస్తాడు.

تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا عَلَيْكَ
بِالْحَقِّ ۭ وَاِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿٢٥٢﴾
تِلْكَ الرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلٰي
بَعْضٍ ۘ مِنْهُمْ مَّنْ كَلَّمَ اللّٰهُ وَرَفَعَ
بَعْضَهُمْ دَرَجٰتٍ ۭ وَاٰتَيْنَا عِيْسَى ابْنَ
مَرْيَمَ الْبَيِّنٰتِ وَاَيَّدْنٰهُ بِرُوْحِ
الْقُدُسِ ۭ وَلَوْ شَاۗءَ اللّٰهُ مَا اقْتَتَلَ
الَّذِيْنَ مِنْۢ بَعْدِهِمْ مِّنْۢ بَعْدِ مَا
جَاۗءَتْهُمُ الْبَيِّنٰتُ وَلٰكِنِ اخْتَلَفُوْا فَمِنْهُمْ
مَّنْ اٰمَنَ وَمِنْهُمْ مَّنْ كَفَرَ ۭ وَلَوْ شَاۗءَ
اللّٰهُ مَا اقْتَتَلُوْا ۣ وَلٰكِنَّ اللّٰهَ يَفْعَلُ مَا
يُرِيْدُ ﴿٢٥٣﴾

అల్లాహ్ తరపున పిలిచేవాడొకడు పిలిచినపుడు ఆ పిలుపులో ఉన్న నిదర్శనాల దృష్ట్యా అది దేవుని తరపు పిలుపు అని గ్రహించటంలో జనులకు అట్టే సమయం పట్టదు. అయినప్పటికీ జనులు దానిని తృణీకరిస్తారు. అనాదిగా ఈ దైవదౌత్యాన్ని నమ్ముతున్నవారే అందరికన్నా ముందు వ్యతిరేకిస్తారు. ఎందుకంటే వారు విశ్వసించే ప్రవక్తలో ఉన్న కొన్ని వైశిష్ట్యాల దృష్ట్యా ఆ ప్రవక్తే అందరికన్నా గొప్ప ప్రవక్త అన్న భావన వారిలో ఏర్పడిపోతుంది. ఇంత గొప్ప ప్రవక్తను నమ్మి నడుచుకుంటున్న మాకు మరో ప్రవక్త మాట వినవలసిన అవసరమేముంది? అన్నది వారి మనోభావన.

ప్రతి ప్రవక్తా ఆయా కాలాల్లో ఆనాటి పరిస్థితుల దృష్ట్యా తన కర్తవ్యాన్ని నెరవేర్చటానికి వస్తాడు. ఆ పరిస్థితులు వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి ఒక్కో ప్రవక్తకు ఒక్కో విషయంలో ప్రాధాన్యత ప్రసాదించబడుతుంది. అయితే తరువాతి కాలంలో ఆ ప్రవక్తకు ఇవ్వబడిన ప్రాధాన్యతే అతని అనుచరసమాజం పాలిట పరీక్ష(ఫిత్నా)గా మారిపోతుంది. వారు తమ ప్రవక్తకు ఇవ్వబడిన ప్రాధాన్యతను (విశిష్టతను) దేవుని తోడ్పాటుగా భావించే బదులు 'తిరుగులేని ఆధిక్యత'గా తలపోస్తారు. తాము అందరికన్నా విశిష్టమైన ప్రవక్తను అనుసరిస్తున్నామని వారు భావిస్తారు. అందువల్ల తాము మరొకరి మాట వినవలసిన అవసరం లేదనుకుంటారు. దైవ ప్రవక్త మూసా(అ)ను నమ్మేవారు ఈసా(అ)ను త్రోసిపుచ్చారు. ఎందుకంటే, తమ ప్రవక్త మూసాయే అందరికంటే గొప్ప ప్రవక్త అనీ, ఆయనతో దేవుడు ప్రత్యక్ష్యంగా మాట్లాడాడని వారన్నారు. ఈసా(అ)ను నమ్మినవారు, చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్(స)ను నిరాకరించారు. ఎందుకంటే, తమ ప్రవక్త లాంటి ప్రవక్తే లేడని, దేవుడాయన్ని తండ్రి లేకుండానే పుట్టించాడని అన్నారు. అలాగే ముహమ్మద్(స) అనుచర సమాజంలో సంస్కరణకు ఉపక్రమించిన మహనీయుల పట్ల కూడా జనులు ఇలాగే వ్యవహరించారు. ఎందుకు? ఎందుకంటే తాము పుణ్యపురుషుల వారసులమని, తాము వారిని అవలంబిస్తున్నామని చెప్పుకు వచ్చారు. ఈ విధంగా అనుచర సమాజాలు పతన దిశలో పయనిస్తున్నప్పుడు జనులు ప్రాపంచిక మార్గాల్లో నడవటం మొదలెడతారు. తామెలా ఉన్నాసరే స్వర్గం మటుకు తమకు ఖచ్చితంగా లభించాల్సిందే అంటారు. అందుకే వారు సజ్జనుల సహారా పొంది, ప్రపంచంలో తామెంత విచ్చలవిడిగా ప్రవర్తించినా పరలోకంలో తమకు సాఫల్యం నిశ్చయమని తలపోసి, ఆ భ్రమలలో జీవిస్తూ ఉంటారు.

దేవుని వైపునకు పిలిచే సందేశప్రదాతల పట్ల జనులు కరకుగా వ్యవహరించటం వెనుక గల ప్రధాన కారణం ఇదే. దేవుడే గనక తలిస్తే జనుల మార్గదర్శకత్వం కోసం మరేదన్నా వ్యవస్థను కూడా ఏర్పరిచేవాడే. కాని ఇది పరీక్షా ప్రపంచం. మనిషి కానరాని దేవుణ్ణి కనుగొంటాడా? లేదా? మానవుని నోట ప్రతిధ్వనించే దైవవాక్కును తెలుసు కుంటాడా? లేదా? అనే పరీక్ష ఇక్కడ నిత్యం జరుగుతూ ఉంది.

254. విశ్వాసులారా! క్రయ విక్రయాలు
గానీ, స్నేహబంధాలుగాని ఉండని,
సిఫారసులు చెల్లని ఆ రోజు రాకముందే
మేము మీకు ప్రసాదించిన ఉపాధిలో
నుండి ఖర్చుపెట్టండి. సత్యతిరస్కారులే
అసలు దుర్మార్గులు. 255. అల్లాహ్ –
ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు.
ఆయన సజీవుడు. అందరికీ మూలా
ధారం. ఆయనకు కునుకు గానీ, నిద్ర
గానీ పట్టదు. ఆకాశాలలో, భూమిలో
ఉన్నదంతా ఆయనదే. ఆయన సమ్ము
ఖంలో ఆయన ఆనతి లేకుండా సిఫా
రసు చేయగల వాడెవడు? వారికి
ముందున్న దానినీ, వారి వెనుక ఉన్న
దానినీ ఆయన ఎరిగినవాడు. ఆయన
కోరితే తప్ప ఆయన జ్ఞాన నిధిలోని ఏ
విషయం కూడా వారి గ్రహణ పరిధి
లోకి రాదు. ఆయన సామ్రాజ్యపీఠం
భూమ్యాకాశాలను పరివేష్ఠించి ఉంది.
వాటి రక్షణ ఆయనకు అలుపు రానీ
యదు. ఆయనే సర్వోన్నతుడు, మహి
మాన్వితుడు. 256. ధర్మం విషయంలో
ఎలాంటి బలవంతం లేదు. సన్మార్గం
అపమార్గం నుండి వేరైపోయింది. కాబట్టి
షైతాన్ (తాగూత్)ని తిరస్కరించి,
దైవాన్ని విశ్వసించినవాడు గట్టి ఆధా
రాన్ని పట్టుకున్నాడు. అది తెగిపోనిది.
దేవుడు అంతా వినేవాడు. అన్నీ తెలిసిన
వాడు. 257. దేవుడు విశ్వాసుల కార్య
సాధకుడు. ఆయన వారిని చీకట్ల నుండి

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَنفِقُوا۟ مِمَّا
رَزَقْنَٰكُم مِّن قَبْلِ أَن يَأْتِىَ يَوْمٌ لَّا بَيْعٌ
فِيهِ وَلَا خُلَّةٌ وَلَا شَفَٰعَةٌ ۗ
وَٱلْكَٰفِرُونَ هُمُ ٱلظَّٰلِمُونَ ﴿٢٥٤﴾ ٱللَّهُ لَآ
إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ
سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ
وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ
عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ
أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ
بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ
كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ وَلَا
يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ
ٱلْعَظِيمُ ﴿٢٥٥﴾ لَآ إِكْرَاهَ فِى ٱلدِّينِ ۖ
قَد تَّبَيَّنَ ٱلرُّشْدُ مِنَ ٱلْغَىِّ ۚ فَمَن
يَكْفُرْ بِٱلطَّٰغُوتِ وَيُؤْمِنۢ بِٱللَّهِ فَقَدِ
ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ لَا
ٱنفِصَامَ لَهَا ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٥٦﴾ ٱللَّهُ
وَلِىُّ ٱلَّذِينَ ءَامَنُوا۟ يُخْرِجُهُم مِّنَ
ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِ ۖ وَٱلَّذِينَ كَفَرُوٓا۟

أَوْلِيٰٓـُٔهُمُ الطَّاغُوتُ يُخْرِجُونَهُم مِّنَ النُّورِ إِلَى الظُّلُمٰتِ ۗ أُولٰٓئِكَ أَصْحٰبُ النَّارِ ۖ هُمْ فِيهَا خٰلِدُونَ ﴿٢٥٧﴾

వెలికి తీసి వెలుగు వైపునకు తీసుకు వస్తాడు. మరెవరయితే విశ్వసించేందుకు నిరాకరించారో వారి మిత్రులు షైతానులే. వాళ్లు వారిని వెలుగు నుండి తీసి చీకట్ల వైపు గొనిపోతారు. ఇలాంటివారే నరకాగ్నిలో కాలేవారు. వారందులో కలకాలం ఉంటారు.

---

దైవధర్మం త్యాగాన్ని కోరుతుంది. దైవమార్గంలో ఖర్చుచేసి దైవాన్ని పొంద మంటుంది. ఏ మనిషి అయినా దైవాన్ని పొందినపుడు అతను జ్యోతిని పొందుతాడు. దాని వెలుగులో రుజుమార్గంపై నడుస్తాడు. అది అతనిని స్వర్గానికి చేరుస్తుంది. త్యాగం చేయకుండానే దైవమార్గాన్ని అవలంబించే మనిషి చీకట్లో ఉంటాడు. అక్కడ షైతాన్ అతనిని కవ్వించి, వంకర టింకర దారులపై, కాలిబాటలపై లాక్కుపోతాడు. దాని గమ్యం నరకం తప్ప మరొకటి కాదు.

అరబీలో 'ఇన్ఫాఖ్' అని వచ్చింది. ఇన్ఫాఖ్ అంటే మనిషి తన స్వయాన్ని, తన ధనాన్ని ధర్మ మార్గంలో అర్పించటం, తన ప్రాపంచిక ఉద్దేశాలను త్యాగంచేసి ధర్మం వైపునకు ముందడుగు వేయటం అని అర్థం. మనిషి 'ఇన్ఫాఖ్' మూల్యానికి బదులుగా విశ్వాసాన్ని అవలంబించినపుడు, అతను తన ధర్మావలంబనలో కపటత్వం లేని వాడై (Sincere) ఉంటాడు. ఈ నిష్కల్మషత్వం చాలా అవసరం. మనిషిలో చిత్తశుద్ధి ఉన్నప్పుడే అతనికి – ఆశయానికి మధ్య అవినాభావ సంబంధం ఏర్పడు తుంది. దీనికి భిన్నంగా అంకిత భావం లేకుండా స్థూల దృష్టితో ధర్మాన్ని అవలంబించే వ్యక్తి ఎన్నటికీ ధర్మావలంబనలో నిష్ఠగా ఉండడు. తత్కారణంగా అతను పరలోక విషయాన్ని చాలా సులభంగా తీసుకుంటాడు. పరలోకంలో మోక్షం కోసం కొందరు సజ్జనులను ఆశ్రయించి వారి సిఫారసు కోరటమో లేక ధర్మం పేరిట కొన్ని మొక్కు బడులను తీర్చుకోవటమో చేస్తే సరిపోతుందని అనుకుంటాడు. ప్రళయం (తీర్పుదినం) గురించి లోతుగా ఆలోచించక పోవటం చేత అది విశ్వసార్వభౌముడు తేజరిల్లే దినమన్న సంగతిని అతను తెలుసుకోడు – దేవుని వాక్కు మనిషి ముందు ఆధారాలు నిదర్శనాల భాషలో వచ్చినప్పుడు అతను ఏదో చెప్పేసి దానిని త్రోసి పుచ్చుతాడు. ఇదే షైతాన్ ప్రేరణ అంటే. షైతాన్ ప్రేరణ నుండి తనను కాపాడుకున్న వానికే సన్మార్గం లభిస్తుంది. దైవనిదర్శనాన్ని పసిగట్టి దాని ముందు ఆత్మ సమర్పణ చేసుకున్న వాడే సత్యామృతాన్ని ఆస్వాదిస్తాడు.

أَلَمْ تَرَ إِلَى الَّذِي حَاجَّ إِبْرَاهِيمَ فِي رَبِّهِ
أَنْ آتَاهُ اللَّهُ الْمُلْكَ إِذْ قَالَ إِبْرَاهِيمُ
رَبِّيَ الَّذِي يُحْيِي وَيُمِيتُ قَالَ أَنَا
أُحْيِي وَأُمِيتُ ۖ قَالَ إِبْرَاهِيمُ فَإِنَّ اللَّهَ
يَأْتِي بِالشَّمْسِ مِنَ الْمَشْرِقِ فَأْتِ بِهَا
مِنَ الْمَغْرِبِ فَبُهِتَ الَّذِي كَفَرَ ۗ وَاللَّهُ
لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿٢٥٨﴾

258. ఏమిటీ, ఇబ్రాహీమ్‌తో అతని ప్రభువు విషయంలో వితండ వాదనకు దిగిన ఆ వ్యక్తిని నీవు చూడలేదా? ఎందుకంటే దేవుడతనికి రాజ్యాధికారం ఇచ్చాడు. 'జీవన్మరణాలను ఇచ్చేవాడే నా ప్రభువు' అని ఇబ్రాహీమ్ చెప్పినపుడు, 'నేనూ బ్రతికిస్తాను, చంపుతాను' అని అతనన్నాడు. దానికి ఇబ్రాహీమ్, 'దేవుడు సూర్యుణ్ణి తూర్పు నుండి ఉదయింపజేస్తున్నాడు కదా, నీవు దానిని పడమర నుండి ఉదయింప జెయ్యి' అని సవాలు విసిరాడు. దీనికి ఆ సత్య తిరస్కారి ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. దేవుడు దుర్మార్గ జనులకు సన్మార్గం చూపడు.

---

ప్రస్తుత కాలంలో ప్రజల సమర్థనతో అధికారం హస్తగతమవుతుంది. కాని ప్రజాస్వామిక యుగానికి పూర్వం అనువంశిక రాజరికం ఉండేది. చాలా మంది రాజులు తమను దైవాంశ సంభూతులుగా ప్రజలకు నమ్మబలికి రాజ్యమేలేవారు. ప్రాచీన కాలంలో ఇరాఖ్ చక్రవర్తి అయిన నమ్రూద్‌దీ ఇదే పరిస్థితి. అతను దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అ) సమకాలికుడు. అతని జాతివారు సూర్యుణ్ణి దేవతల నాయకునిగా నమ్మేవారు. సూర్యుణ్ణి పూజించేవారు.

దైవప్రవక్త ఇబ్రాహీం(అ) ఇరాఖ్‌లో ఏకేశ్వరోపాసనా నినాదాన్ని పూరించినపుడు రాజకీయాలతోగాని, ప్రభుత్వాధికారంతోగానీ దానికెలాంటి సంబంధంలేదు. ఆయన ప్రజలకు ఇచ్చిన సందేశం ఇది: "మీ సృష్టికర్త, యజమాని ఒక్కడే. ఆయనే అల్లాహ్. దైవత్వంలో ఆయనకు భాగస్వామి ఎవడూ లేడు. కనుక మీరు ఆయన్నే ఆరాధించండి. ఆయనకే భయపడండి. ఆయనపైనే భారం మోపండి. ఆయన నుండే ఏదైనాసరే ఆశించండి." అయినప్పటికీ నమ్రూద్ చక్రవర్తి ఒక రాజకీయేతర సందేశంలో ప్రమాదాన్ని పసిగట్టాడు. అది తన రాజకీయ వ్యవస్థను కూకటి వ్రేళ్లతో పెకలించి వేస్తుందని భయబడ్డాడు. సూర్యుణ్ణి ఒక మామూలు దాసునిగా చిత్రించే విశ్వాసం ఎంత శక్తివంతమైందో అతనికి అర్థమైపోయింది. అదే గనక సర్వ వ్యాప్తమైందంటే తాను దైవాంశ సంభూతుణ్ణి అనే నమ్రూద్ విచార ధారను

ప్రజలు నమ్మరు. అందుకే నమ్రూద్, ప్రవక్త ఇబ్రాహీం(అ)కి బద్ధ విరోధిగా మారిపోయాడు.

దైవప్రవక్త ఇబ్రాహీం(అ) నమ్రూద్‌తో జరిపిన సంభాషణ ద్వారా ప్రవక్తల సందేశ పరిచయశైలి ఎటువంటిదో బోధపడుతుంది. నమ్రూద్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన, జీవన్మరణాలను ఇచ్చేవాడే నా ప్రభువు అన్నారు. నమ్రూద్ వాదోపవాదాలకు సిద్ధమయ్యాడు. ఆ పని నేనూ చేయగలనన్నాడు. నేను కోరిన వారిని చంపుతాను. నేను తలచుకున్న వారిని బ్రతికి ఉండేలా వదలిపెడతానన్నాడు. ఇబ్రాహీం(అ) అతనికి ధీటుగా సమాధానం ఇవ్వగలరు. కాని ఆయన చర్చ నీయాంశాన్ని మరో వైపునకు మళ్లిస్తూ, వేరొక ఉపమానం ఇచ్చారు. ఎందుకంటే దైవప్రవక్త ఇబ్రాహీం(అ) దృష్టిలో నమ్రూద్ ప్రత్యర్థి కాదు, సందేశాన్ని ఆలకించే శ్రోత మాత్రమే. అందుకే యుక్తితో వ్యవహరిస్తూ, ఎంతో సుతిమెత్తగా కొత్త ఉపమానం ఇచ్చి అతన్ని అవాక్కయ్యేలా చేశారు.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. అందుకే ఒకే వస్తువును మనిషి రెండు విధాలుగా అర్థం చేసుకునేలా ఈ ప్రపంచాన్ని చేయటం జరిగింది. ఉదా హరణకు:– ఒక వ్యక్తి ధనం, అధికారం ప్రాప్తమైనపుడు అదంతా తన తెలివితేటల, శక్తి సామర్థ్యాల వల్ల ప్రాప్తమయిందని భావించటం ఒక కోణం. తనకు ప్రాప్తమైన దంతా దేవుని కానుక అని భావించటం రెండవ కోణం. మొదటి కోణం దుర్మార్గానికి, అహంభావానికి చిహ్నం. రెండవ కోణం కృతజ్ఞతాభావానికి నిదర్శనం. దుర్మార్గుడైన వాడు ఈ లోకంలో 'మార్గభ్రష్టత' అనే మత్తు పదార్థాన్ని సేవిస్తూ ఉంటాడు. ప్రతి సంఘటన ద్వారా అతనికి గర్వాహంకారపు ఆహారం లభిస్తూ ఉంటుంది. దీనికి ప్రతిగా కృతజ్ఞతా భావం గలవానికి ప్రతి సంఘటన ద్వారా మార్గదర్శకత్వపు సామగ్రి లభిస్తూ ఉంటుంది. దేవుని ప్రపంచం అతని కోసం సమస్త వైశాల్యాలతో సహా 'ఈమాన్' అనే వడ్డించిన విస్తరి మాదిరిగా రూపు దాలుస్తుంది.

259. లేదా ఒక పట్టణం మీదుగా సాగిపోయేటి ఆ వ్యక్తి (గురించి ఆలోచిం చావా?). ఆ పట్టణంలోని ఇండ్ల కప్పులు కూలిపోయి ఉన్నాయి. 'నిర్జీవమైపోయిన తరువాత దేవుడు దీనికి ప్రాణం ఎలా పోస్తాడు?' అని అతనన్నాడు. అంతే.

اَوْ كَالَّذِىْ مَرَّ عَلٰى قَرْيَةٍ وَّهِىَ خَاوِيَةٌ
عَلٰى عُرُوْشِهَا ۚ قَالَ اَنّٰى يُحْىٖ هٰذِهِ
اللّٰهُ بَعْدَ مَوْتِهَا ۚ فَاَمَاتَهُ اللّٰهُ مِائَةَ

దేవుడు అతనిపై నూరేళ్ళ వరకూ మృత్యువును ఆవహింపజేశాడు. తరువాత అతనిని లేపి, 'నువ్వీ స్థితిలో ఎంత కాలం ఉన్నావ్?' అని అడిగాడు. 'ఒక రోజు లేదా ఒక రోజులో కొంతభాగం' అని అతను సమాధానమిచ్చాడు. దానికి దేవుడు, 'లేదు, నువ్వు నూరేళ్ళు (ఈ స్థితిలో) ఉన్నావు. కాస్త నీ అన్నపానీయాల వైపు చూడు! అవి ఏమాత్రం కుళ్ళిపోలేదు. ఇక నీ గాడిదను కూడా చూసుకో. మేము నిన్ను ప్రజలకు ఒక సూచనగా చేయదలిచాము. ఆ అస్థిపంజరం వైపు చూడు! (ఆ గాడిద) ఎముకల గూడును నిలిపి, దానిపై మాంసం ఎలా ఎక్కిస్తామో!' ఇదంతా అతనికి బోధపడిన తరువాత, 'నిశ్చయంగా దేవుడు ప్రతిదీ చేయగల దిట్ట అని నాకు తెలుసు' అన్నాడు. 260. ఇబ్రాహీమ్, 'ఓ నా ప్రభూ! నీవు మృతులను ఎలా బ్రతికిస్తావో నాకు చూపు' అని విన్నవించుకున్నప్పుడు, 'నీకు నమ్మకం లేదా?' అని దేవుడన్నాడు. దానికి ఇబ్రాహీమ్, 'నమ్మకం లేక కాదు. నమ్మకం ఉంది. కాని ఆత్మ తృప్తి కోసం అలా అన్నాను' అని సమాధానమిచ్చాడు. 'అలాగయితే నాలుగు పక్షులను తీసుకుని, వాటికి శిక్షణ ఇవ్వు. తరువాత వాటి (శరీరపు ఒక్కో మాంసపు ముక్క)ని వేర్వేరు పర్వతాలపై ఉంచి, వాటిని పిలువు. అవి ఎగిరి నీ దగ్గరకు

عَامٍ ثُمَّ بَعَثَهُ ۖ قَالَ كَمْ لَبِثْتَ ۖ قَالَ
لَبِثْتُ يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ ۖ قَالَ بَلْ
لَّبِثْتَ مِائَةَ عَامٍ فَانظُرْ إِلَىٰ طَعَامِكَ
وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ ۖ وَانظُرْ إِلَىٰ
حِمَارِكَ وَلِنَجْعَلَكَ آيَةً لِّلنَّاسِ
وَانظُرْ إِلَى الْعِظَامِ كَيْفَ نُنشِزُهَا ثُمَّ
نَكْسُوهَا لَحْمًا ۚ فَلَمَّا تَبَيَّنَ لَهُ قَالَ
أَعْلَمُ أَنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٢٥٩﴾
وَإِذْ قَالَ إِبْرَاهِيمُ رَبِّ أَرِنِي كَيْفَ تُحْيِي
الْمَوْتَىٰ ۖ قَالَ أَوَلَمْ تُؤْمِن ۖ قَالَ بَلَىٰ
وَلَٰكِن لِّيَطْمَئِنَّ قَلْبِي ۖ قَالَ فَخُذْ
أَرْبَعَةً مِّنَ الطَّيْرِ فَصُرْهُنَّ إِلَيْكَ ثُمَّ
اجْعَلْ عَلَىٰ كُلِّ جَبَلٍ مِّنْهُنَّ جُزْءًا ثُمَّ
ادْعُهُنَّ يَأْتِينَكَ سَعْيًا ۚ وَاعْلَمْ أَنَّ
اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿٢٦٠﴾ ع

వస్తాయి. దేవుడు సర్వశక్తిమంతుడు, వివేకవంతుడని తెలుసుకో' అన్నాడు దేవుడు.

---

ఇక్కడ మరణానంతరం తిరిగి బ్రతికించబడే విషయం అనుభవపూర్వకంగా సూచించటం జరిగింది. ఇద్దరు ప్రవక్తలకు సంబంధించిన రెండు సంఘటనలివి. మొదటి సంఘటన బహుశా దైవప్రవక్త హజ్రత్ ఉజైర్(అ)కి ఎదురైంది. ఆయన క్రీ.పూ. 5వ శతాబ్దికి చెందినవారు. రెండవ సంఘటన దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అ)తో ముడిపడినది. ఈయన క్రీ.పూ. 2160 – 1985 మధ్య కాలానికి చెందినవారు. అగోచర వాస్తవాలను ప్రజలకు విడమరచి చెప్పేటందుకు దైవప్రవక్త నియుక్తులవుతారు. అందువల్ల కొన్ని కొన్ని సందర్భాలలో ప్రవక్తలకు అసాధారణమైన రీతిలో అద్భుతాలను చేసి చూపించటం జరుగుతుంది. "మేము మా కళ్ళారా వీక్షించిన విషయం గురించి మిమ్మల్ని సావధాన పరుస్తున్నామ"ని వారు ప్రజలకు చెప్పేటందుకే ఈ అద్భుతాలు!

దైవప్రవక్తలకు సాధారణంగా నలభైయేళ్ళ వయస్సులో ప్రవక్తా పదవి లభిస్తుంది. దైవదౌత్యానికి పూర్వం వారి జీవితమంతా ప్రజల మధ్య గడుస్తుంది. ప్రజలు వారిని నిష్కళంకమైన వ్యక్తిగా, సత్యసంధునిగా కనుగొంటారు. దాదాపు 50 యేళ్ళు గడిచే వరకూ వారిని సత్యమూర్తులుగా ప్రజల మధ్య రుజువు చేసిన తరువాత దేవుడు వారిని ప్రజల ఎదుట అగోచర వాస్తవాల ప్రకటన గావించేటందుకు నిలబెడతాడు. వారికి చాలా తీవ్రమైన, కఠినమైన పరిస్థితులు ఎదురవుతాయి. అయినప్పటికీ వారు తమ సందేశంపై కదలని కొండలా స్థిరంగా ఉంటారు. తాము చెప్పే మాటలో ఏ మాత్రం సందేహానికి ఆస్కారం లేదు అన్నట్లుగా వారు నిలబడతారు. వారు తమ తరఫున ఎలాంటి అభూత కల్పన చేయలేదన్నట్లుగా ఉంటారు. ఎందుకంటే స్వీయ కల్పన చేసిన వారు వ్యతిరేక పవనాలకు ఎదురీత సాగించలేరు.

261. దైవమార్గంలో తమ సంపదను ఖర్చుపెట్టేవారి ఉపమానం ఒక విత్తనం లాంటిది. దాని నుండి ఏడు వెన్నులు పుట్టుకువస్తాయి. ప్రతి వెన్నులో నూరేసి గింజలుంటాయి. ఈ విధంగా దేవుడు తాను కోరినవారికి సమృద్ధిని ప్రసాదిస్తాడు. దేవుడు అనంత శుభాలు

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ
سَبِيْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ
سَنَابِلَ فِيْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ
وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ

కలవాడు, సమస్తం తెలిసినవాడు. 262. ఎవరయితే దైవమార్గంలో ఖర్చుచేసిన తరువాత, తమ దాతృత్వాన్ని చాట కుండా, (గ్రహీతకు) మనస్తాపం కలి గించకుండా ఉంటారో, వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఉంటుంది. వారికె లాంటి భయంగానీ, దుఃఖంగానీ ఉండదు. 263. దానం చేసి బాధిం చటం కన్నా మృదువుగా మాట్లాడటం, క్షమించటం మిన్న. దేవుడు నిరపేక్షా పరుడు, అత్యంత సహనశీలుడు. 264. విశ్వాసులారా! ప్రజల మెప్పుకోసం ప్రదర్శనా భావంతో తన సంపదను ఖర్చుపెడుతూ, దైవాన్నీ, అంతిమదినాన్ని విశ్వసించని వాని మాదిరిగా మీరు మీ ఉపకారాన్ని చాటుకుంటూ, (గ్రహీత లను) బాధిస్తూ మీ దానధర్మాలను వృధా చేసుకోకండి. అతని ఉపమానం కొద్దిగా మట్టి పేరుకున్న నున్నని రాయి వంటిది. దానిపై భారీ వర్షం కురవగానే మట్టంతా కొట్టుకుపోయి కేవలం రాయి మాత్రమే మిగులుతుంది. ఇలాంటి వారికి వారి సంపాదన నుండి ఏమీ దక్కదు. దేవుడు తిరస్కార జనులకు సన్మార్గం చూపడు.

وَاسِعٌ عَلِيمٌ ﴿٢٦١﴾ الَّذِينَ يُنفِقُونَ
أَمْوَالَهُمْ فِي سَبِيلِ اللَّهِ ثُمَّ لَا يُتْبِعُونَ
مَا أَنفَقُوا مَنًّا وَلَا أَذًى ۙ لَّهُمْ
أَجْرُهُمْ عِندَ رَبِّهِمْ وَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٢٦٢﴾ قَوْلٌ
مَّعْرُوفٌ وَمَغْفِرَةٌ خَيْرٌ مِّن صَدَقَةٍ
يَتْبَعُهَا أَذًى ۗ وَاللَّهُ غَنِيٌّ حَلِيمٌ ﴿٢٦٣﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُبْطِلُوا
صَدَقَاتِكُم بِالْمَنِّ وَالْأَذَىٰ ۙ كَالَّذِي
يُنفِقُ مَالَهُ رِئَاءَ النَّاسِ وَلَا يُؤْمِنُ
بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ ۖ فَمَثَلُهُ كَمَثَلِ
صَفْوَانٍ عَلَيْهِ تُرَابٌ فَأَصَابَهُ وَابِلٌ
فَتَرَكَهُ صَلْدًا ۖ لَّا يَقْدِرُونَ عَلَىٰ
شَيْءٍ مِّمَّا كَسَبُوا ۗ وَاللَّهُ لَا يَهْدِي
الْقَوْمَ الْكَافِرِينَ ﴿٢٦٤﴾

---

మనిషి చేసే సదాచరణ 'నేల'లో చల్లే విత్తనం లాంటిది. తాను చేసే సదా చరణను జనులు చూసి, ప్రశంసించాలన్నదే అతని అభిమతమై ఉంటే, అతను తన విత్తనాన్ని ప్రపంచంలోని నేలపై చల్లుతాడు. తన సదాచరణను దేవుడు 'చూసి' ప్రసన్నుడవ్వాలన్నదే అతని సంకల్పమై ఉంటే, అతను తన విత్తనాన్ని పరలోకంలోని నేలలో చల్లాడన్న మాట! దానిని అతను రాబోయే లోకంలో పండ్లు ఫలాల

రూపంలో చూసుకుంటాడు. ప్రపంచంలో ఒక విత్తనం ద్వారా వెయ్యి గింజలు ఉత్పత్తి అవుతాయి. పరలోకంలోని చేనులో చల్లిన విత్తనం పరిస్థితి కూడా ఇంతే.

ప్రాపంచిక లాభాల కోసం, ప్రాపంచిక కీర్తి ప్రతిష్ఠలకోసం ఖర్చుపెట్టేవాడు ప్రపంచంలోనే తన ప్రతిఫలం పొందగోరుతున్నాడన్నమాట! ఇలాంటి వ్యక్తికి పరలోకంలో ఏమీ లభించదు. కాని దైవప్రసన్నత కోసమే, దానధర్మాలు చేసేవాడు ఎవరిపై కూడా తన ఉపకారాన్ని చాటడు. ఎవరినీ దెప్పి పొడవడు. అతను దేవుని కోసం ఖర్చుపెట్టినపుడు మనుషులపై ఉపకారం చాటే ప్రసక్తే ఉండదు కదా! తాను పెట్టిన ఖర్చు ద్వారా జనులు లబ్ధి పొంది కూడా అతన్ని పొగడనప్పుడు అతను అన్యథా భావించడు. ఎందుకంటే తన దానధర్మాలకు పుణ్యఫలం దేవుని నుండి పొందాల్సి ఉంది. మనుషుల నుండి మెప్పు లభించినా లభించక పోయినా తనకు కలిగే నష్టమేముంది? ఒకవేళ అతను యాచకుడికి ఇచ్చేస్థితిలో లేనపుడు యాచకుణ్ణి కసిరి కొట్టడు సరికదా, మృదుభాష్యంతోనే పోయి రమ్మంటాడు. ఎందుకంటే తాను చెప్పేదంతా దేవుడు వింటున్నాడన్న సంగతి అతనికి తెలుసు. దైవభీతి అతని నోటిని నియంత్రించి ఉంటుంది.

బండరాతిపై మట్టి పేరుకు పోయినపుడు పైకి అది మట్టినేలగా కనిపిస్తుంది. కాని కాసేపు వర్షం కురవగానే పైపైన ఉన్న మట్టి పొర కాస్తా తుడిచిపెట్టుకు పోయి, ఉత్తరాయి మాత్రమే మిగులుతుంది. స్థూల దృష్టితో ధర్మాన్ని అవలంబిస్తూ పైపైన మొక్కుబడిగా కొన్ని పనులు చేసుకునే మనిషి ఉపమానం కూడా ఇటువంటిదే. ధర్మం అతని మనోభూమిలో ఇంకా నాటుకోనేలేదు. ఇలాంటి వ్యక్తిని యాచకుడు తనదైన శైలిలో ప్రశ్నించినప్పుడు అతనిలోని 'అహం' దెబ్బతింటుంది. దాంతో అతనిలోని 'బండారం' బయటపడుతుంది. అల్లాహ్ కోసం సదాచరణ చేయటమంటే గోచరంపై అగోచరానికి ప్రాధాన్యత నివ్వటమే. ఇలాంటి ఉన్నత దృష్టి కలవానిపైనే దేవుని గోప్యమైన దివ్యజ్ఞానపు ద్వారాలు తెరచుకుంటాయి.

265. దైవ ప్రసన్నతను చూరగొన టానికి, తమ మనసులు నిమ్మళించ టానికి సంపదను ఖర్చుపెట్టేవారి ఉప మానం ఎత్తయిన ప్రదేశంలో ఉన్న తోట లాంటిది. భారీ వర్షం కురిస్తే అది రెండింతల పంటను ఇస్తుంది. ఒకవేళ భారీవర్షం పడకుండా సన్నని జల్లు

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ
ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ
اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۢ بِرَبْوَةٍ اَصَابَهَا
وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ

يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ۗ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ ﴿٢٦٥﴾ اَيَوَدُّ اَحَدُكُمْ اَنْ تَكُوْنَ لَهٗ
جَنَّةٌ مِّنْ نَّخِيْلٍ وَّ اَعْنَابٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ ۙ لَهٗ فِيْهَا مِنْ كُلِّ
الثَّمَرٰتِ ۙ وَاَصَابَهُ الْكِبَرُ وَلَهٗ ذُرِّيَّةٌ
ضُعَفَآءُ ۖۚ فَاَصَابَهَآ اِعْصَارٌ فِيْهِ نَارٌ
فَاحْتَرَقَتْ ۗ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ
الْاٰيٰتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُوْنَ ﴿٢٦٦﴾ ع

కురిసినా దానికి అదే చాలు. దేవుడు మీ పనులను కనిపెట్టుకునే ఉన్నాడు.
266. ఏమిటీ, మీలో ఎవరికయినా ఖర్జూరం, ద్రాక్ష పండ్ల తోట ఉండి, దాని క్రింద పిల్లకాలువలు ప్రవహిస్తూ, అందులో అతనికి అన్ని రకాల పండ్లు లభిస్తూ ఉండి, అతను ముసలివాడైపోతే, మరోవైపు అతని పిల్లలు కూడా బలహీనులుగా ఉండగా ఆ తోటపై అకస్మాత్తుగా నిప్పులు చెరిగే వడగాలి వచ్చి ఆ తోట కాలిపోవటాన్ని అతను ఇష్టపడతాడా? ఈ విధంగా దేవుడు మీరు ఆలోచించటానికి తన సూచనలను మీకు విపులీకరిస్తున్నాడు.

---

మనిషి దేని కోసమైనా పని చేసినప్పుడు అందునిమిత్తం అతను దృఢసంకల్పం కూడా చేసుకుంటాడు. అతను తన కోరికననుసరించి పని చేసినప్పుడు తన మనసంతా ఆ కోరికపైనే లగ్నం చేస్తాడు. అలా కాకుండా దేవుడు కోరిన చోట అతను పని చేసినపుడు, అతను తన మనసును దేవుని యందే లగ్నం చేస్తాడు. ఈ రెండు మార్గాలలోనూ ఒక్కోసారి సానుకూల పరిస్థితుల్లో, ఒక్కోసారి ప్రతికూల పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తుంది. అవకాశాలు ఎంత దుర్లభంగా ఉంటే అంతే ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుంది. తన నిజధ్యేయంపై కూడా అంతే ఎక్కువగా తన మనసును కేంద్రీకరిస్తాడు. సాధారణ పరిస్థితుల్లో దైవమార్గంలో సంపదను ఖర్చు పెట్టడం కూడా పుణ్యప్రదమే కాని ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధాసక్తులతో మనిషి తన ధనాన్ని దైవమార్గంలో వెచ్చించినట్లయితే దాని పుణ్యం దైవసన్నిధిలో చాలా ఎక్కువ – ఏ పద్దులో ఖర్చుపెట్టడం ప్రాపంచికంగా నిష్ఫలమో ఆ పద్దుల్లో దైవప్రీతికోసం ఖర్చుపెట్టడం, ఇవ్వటానికి మనసొప్పని వ్యక్తికి దైవప్రసన్నత కోసం ఇవ్వటం, సద్వ్యవహారం చేయటానికి మనసు అంగీకరించని మనిషితో దేవుని కోసం సద్వ్యవహారం చేయటం గొప్పవిషయాలు. ఇవి మనిషికి దైవ దాస్యమార్గంలో సహనస్థయిర్యాలను ప్రసాదిస్తాయి. దైవకారుణ్యానికి, దైవసహాయానికి అర్హునిగా అతన్ని నిలబెడతాయి.

మనిషి యవ్వనంలో ఉండగా ఒక తోటను పెంచుతాడు. వృద్ధాప్యంలో దాని ఫలసాయాన్ని కూర్చుని తిందామని భావిస్తాడు. అటువంటి తోటపై ప్రకృతి వైపరీత్యం వచ్చి, ఆ తోట నాశనమైందనుకోండి, ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. అతనికన్నా దురదృష్టవంతుడెవడు? ధర్మకార్యాన్ని ప్రాపంచిక లాభాల కోసం చేసిన వ్యక్తుల ఉపమానం కూడా ఇలాంటిదే. వారు పైకి సత్కార్యాలే చేస్తున్నారు. కాని వారి పని చూడటానికి ధార్మికమైన పనిలా కనిపించినా, అది ప్రాపంచిక పేరు ప్రతిష్ఠల నాశించి చేయబడింది. జనులు ప్రాపంచిక కట్టడంపై ఖర్చుపెట్టి ఆశించిన పేరు ప్రఖ్యాతులను వీళ్ళు ధార్మిక సౌధంపై ఖర్చుపెట్టి, ప్రాపంచిక పేరు ప్రఖ్యాతులు ఆశించారు. ఇలాంటి వారు మరణానంతరం పరలోకానికి చేరినపుడు అక్కడ వారి కోసం ఏమీ ఉండదు. ఎందుకంటే వారేం చేసినా ఈ ప్రపంచం కోసమే చేశారు. మరలాంటప్పుడు తమ కర్మలకు ప్రతిఫలం మరో ప్రపంచంలో ఎలా పొందుతారు? – దైవనిదర్శనాలు సతతం ప్రస్ఫుటమవుతుంటాయి. అయితే అవి మూగభాషలో ఉంటాయి. తనలో ఆలోచించే, అర్థం చేసుకునే హృదయం ఉన్నవాడే వాటి ద్వారా పాఠం గ్రహిస్తాడు.

267. ఓ విశ్వసించిన వారలారా! మీ సంపాదనలోని, నేల నుండి మీ కోసం మేము ఉత్పత్తి చేసిన వస్తువులలోని మేలైన దానిని ఖర్చుచేయండి. పనికిరాని వాటిని ఇచ్చే సంకల్పం చేయకండి. కళ్లు మూసుకుని ఉంటే తప్ప మీరు సయితం అలాంటి వాటిని తీసుకోరు. దేవుడు అక్కరలేనివాడని, స్తవనీయుడని తెలుసు కోండి. 268. షైతాన్ మిమ్మల్ని దారిద్ర్యం గురించి భయపెడతాడు. సిగ్గుమాలిన పనులకై పురికొల్పుతాడు. అయితే దేవుడు మిమ్మల్ని క్షమిస్తానని, అనుగ్రహిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. దేవుడు విశాల సంపన్నుడు, సర్వం తెలిసినవాడు. 269. ఆయన తాను కోరినవారికి యుక్తిని ప్రసాదిస్తాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَنفِقُوا۟ مِن طَيِّبَٰتِ
مَا كَسَبْتُمْ وَمِمَّآ أَخْرَجْنَا لَكُم مِّنَ
ٱلْأَرْضِ ۖ وَلَا تَيَمَّمُوا۟ ٱلْخَبِيثَ مِنْهُ
تُنفِقُونَ وَلَسْتُم بِـَٔاخِذِيهِ إِلَّآ أَن
تُغْمِضُوا۟ فِيهِ ۚ وَٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ غَنِىٌّ
حَمِيدٌ ﴿٢٦٧﴾ ٱلشَّيْطَٰنُ يَعِدُكُمُ ٱلْفَقْرَ
وَيَأْمُرُكُم بِٱلْفَحْشَآءِ ۖ وَٱللَّهُ يَعِدُكُم
مَّغْفِرَةً مِّنْهُ وَفَضْلًا ۗ وَٱللَّهُ وَٰسِعٌ
عَلِيمٌ ﴿٢٦٨﴾ يُؤْتِى ٱلْحِكْمَةَ مَن يَشَآءُ ۚ

وَمَنْ يُّؤْتَ الْحِكْمَةَ فَقَدْ اُوْتِيَ خَيْرًا كَثِيْرًا ۭ وَمَا يَذَّكَّرُ اِلَّآ اُولُوا الْاَلْبَابِ ۝

యుక్తి లభించిన వానికి అగణ్యమయిన మేలు ప్రాప్తించినట్లే. బుద్ధిమంతులు మాత్రమే హితబోధను గ్రహిస్తారు.

---

మనిషి ప్రపంచంలో సంపాదించిన దానిని ఖర్చుపెట్టే మార్గాలు రెండు. ఒకటి: షైతాన్ ప్రేరేపించే మార్గంలో ఖర్చుపెట్టడం. రెండు: దేవుడు సూచించిన మార్గంలో వెచ్చించటం. షైతాన్ ఏం చేస్తాడు? వ్యక్తిగత అవసరాల, వ్యక్తిగత వాంఛల ప్రాముఖ్యాన్ని మనిషిలోని మనసులో బాగా నూరిపోస్తాడు. నీవు సంపాదించిన డబ్బును ముందు నీ వ్యక్తిగత అవసరాలకోసం, నీ మనోవాంఛల కోసం ఖర్చుపెట్టు అని పురికొల్పుతాడు. మనిషి అవసరాలు తీరిన మీదట కూడా అతని వద్ద మిగులు ధనం ఉంటే, ఆ ధనాన్ని ప్రాపంచిక పేరు ప్రఖ్యాతుల కోసం వ్యయపరచమని ప్రేరేపిస్తాడు. తత్కారణంగా మనిషి అడ్డూ ఆపూ లేకుండా తన ధనాన్ని ప్రాపంచిక ప్రదర్శనల కోసం తగలబెడతాడు. పైగా తన ధనాన్ని లోక కళ్యాణం కోసం వెచ్చించానని చెప్పుకొని సంతోషిస్తూ ఉంటాడు.

మనిషి తన దగ్గర ఉన్న డబ్బును తన స్వంత డబ్బుగా గాకుండా దైవప్రసాదితంగా భావించాలి. అతను తన సంపాదనలో నుండి తన అవసరాలకు కావలసినంతగా తీసుకొని మిగిలిన దానిని ఉన్నత ఆశయాల కోసం వెచ్చించాలి. అభాగ్య జీవుల అభ్యున్నతి కోసం, అనాధల కోసం ఖర్చుపెట్టాలి. ధార్మిక అవసరాల కోసం ఇవ్వాలి. మనిషి తన ధనాన్ని బలహీన ప్రజల బాగోగుల కోసం ఖర్చు పెట్టినపుడు పరలోకంలో దేవుని నుండి పుచ్చుకునే అర్హత సంపాదిస్తాడు. వట్టిచేతులతో తన ప్రభువు సన్నిధిలో హాజరైనపుడు ప్రభువు అతనిని నిరాశపరచడు. అతన్ని తన కరుణానుగ్రహాలతో సత్కరిస్తాడు. ఈ విధంగా అతను ధార్మిక అవసరాల కోసం ఖర్చు పెట్టినపుడు తనను తాను దైవ యంత్రాంగంలో చేర్చుకున్నవాడవుతాడు. అతను తన అల్పసొమ్మును దేవుని అపారమైన మూలధనంలో విలీనం చేస్తాడు. అది దేవుని పెట్టుబడిలో బహుగుణీకృతమై తిరిగి అతనికి ప్రాప్తిస్తుంది.

దేవుడు సూచించిన పద్దుల్లో తన ధనాన్ని కేటాయించిన వ్యక్తి క్రియాత్మకంగా ఒక విషయాన్ని రుజువు చేస్తున్నాడు – తనకు దేవుని గొప్పవరమైన 'యుక్తి'లో భాగం లభించిందని! మనిషి ధన వ్యామోహంలో చిక్కుకుని, దైవమార్గంలో ఖర్చుపెట్టడం నుండి తన చేతిని కట్టి పడేసుకోవటమే అన్నింటికన్నా పెద్ద అవివేకం. ఆర్థిక ఒడిదుడుకులను లెక్కచేయకుండా మనిషి దైవమార్గంలో ఉదారంగా ఖర్చుపెట్టడమే సిసలైన వివేకం. అతను నీలో నేను, నాలో నీవు అన్నట్లుగా దేవునిలో

తనను అంతర్లీనం చేసుకోవాలి. ప్రాపంచిక ప్రయోజనాల కోసం జీవించే వ్యక్తిలో పరమార్థాలు వీక్షించే మనో నేత్రం సృజించబడదు. దీనికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాలను లక్ష్యపెట్టకుండా దేవుని వైపు ముందడుగు వేసినవాడు తన పరిమిత హద్దులను దాటి ఎంతో ఉన్నతికి చేరుకుంటాడు. అతను తన ధార్మిక చైతన్యాన్ని స్తవనీయుడు, సర్వ జ్ఞాని, నిరపేక్షాపరుడైన దేవుని ఇష్టమైన స్థాయికి చేర్చుకుంటాడు. అతను వస్తువులను వాటి అసలు సిసలు రూపంలో తిలకిస్తూ ఉంటాడు. ఎందుకంటే అతను పరిమితులను దాటి ముందుకు పోయాడు – ఒక విషయం ఎంత సత్యబద్ధంగా ఉన్నాసరే మనిషి విశాల దృష్టి కోణంతో దానిని చూసినపుడే అందలి సత్యం స్పష్టంగా కానవస్తుంది.

270. మీరు (దానధర్మాల రూపేణా) ఏమి ఖర్చుచేసినా, ఏ మొక్కుబడి చేసుకున్నా, నిశ్చయంగా దానిని అల్లాహ్ తెలుసుకుంటాడు. దుర్మార్గులకు సహాయపడేవారెవరూ ఉండరు. 271. మీరు మీ దానధర్మాలు బహిరంగంగా ఇచ్చినా మంచిదే. అయితే మీరు వాటిని గోప్యంగా నిరుపేదల వరకూ చేరిస్తే అది మీకు మరీ మంచిది. దేవుడు మీ పాపాలను మీ నుండి తొలగిస్తాడు. మీరు చేసేదంతా దైవానికి ఎరుకే. 272. వారిని సన్మార్గానికి తీసుకొచ్చే బాధ్యత నీపైన లేదు. దేవుడు తాను కోరిన వారికి సన్మార్గం వొసగుతాడు. మీరు ఏ సొమ్మును ఖర్చుపెట్టినా అది మీ (మంచి) కొరకే. అయితే మీరు దైవప్రసన్నతను బడయటానికే ఖర్చుచేయాలి. మీరేమి ఖర్చుచేసినా అది మీకు పూర్తిగా (తిరిగి) ఇవ్వబడుతుంది. మీకు ఎంతమాత్రం అన్యాయం జరగదు. 273. దైవ మార్గంలో లీనమైపోయి, (జీవనోపాధి

وَمَآ اَنْفَقْتُمْ مِّنْ نَّفَقَةٍ اَوْ نَذَرْتُمْ مِّنْ
نَّذْرٍ فَاِنَّ اللّٰهَ يَعْلَمُهٗ ؕ وَمَا لِلظّٰلِمِيْنَ
مِنْ اَنْصَارٍ ﴿۲۷۰﴾ اِنْ تُبْدُوا الصَّدَقٰتِ
فَنِعِمَّا هِىَ ۚ وَاِنْ تُخْفُوْهَا وَتُؤْتُوْهَا
الْفُقَرَآءَ فَهُوَ خَيْرٌ لَّكُمْ ؕ وَيُكَفِّرُ عَنْكُمْ
مِّنْ سَيِّاٰتِكُمْ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرٌ ﴿۲۷۱﴾ لَيْسَ عَلَيْكَ هُدٰهُمْ وَلٰكِنَّ
اللّٰهَ يَهْدِىْ مَنْ يَّشَآءُ ؕ وَمَا تُنْفِقُوْا
مِنْ خَيْرٍ فَلِاَنْفُسِكُمْ ؕ وَمَا تُنْفِقُوْنَ اِلَّا
ابْتِغَآءَ وَجْهِ اللّٰهِ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ
خَيْرٍ يُّوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا
تُظْلَمُوْنَ ﴿۲۷۲﴾ لِلْفُقَرَآءِ الَّذِيْنَ

أُحْصِرُوا فِي سَبِيلِ اللَّهِ لَا يَسْتَطِيعُونَ
ضَرْبًا فِي الْأَرْضِ يَحْسَبُهُمُ الْجَاهِلُ
أَغْنِيَاءَ مِنَ التَّعَفُّفِ تَعْرِفُهُم
بِسِيمَاهُمْ لَا يَسْأَلُونَ النَّاسَ إِلْحَافًا
وَمَا تُنْفِقُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿٢٧٣﴾
الَّذِينَ يُنْفِقُونَ أَمْوَالَهُمْ بِاللَّيْلِ
وَالنَّهَارِ سِرًّا وَعَلَانِيَةً فَلَهُمْ أَجْرُهُمْ
عِنْدَ رَبِّهِمْ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُونَ ﴿٢٧٤﴾

కోసం) రాజ్యంలో తిరిగేందుకు వీలు పడని అగత్యపరులకే అసలు దాన ధర్మాలు చెందాలి. వారి గురించి తెలియనివాడు, వారు (నోరు విప్పి) అడగక పోవటం వల్ల వారిని స్థితిమంతులుగానే భావిస్తాడు. కాని మీరు వారి వాలకాన్ని చూసి వారి నిజ స్థితిని పసిగట్టవచ్చు. ధర్మం చేయండి బాబూ! అంటూ వారు జనుల వెంటపడరు. (అలాంటి ఆత్మాభిమానుల సహాయార్థం) మీరేమి ఖర్చు చేసినా, దానిని దేవుడు తెలుసుకుంటాడు. 274. ఎవరయితే తమ సిరి సంపదలను రేయింబవళ్ళు రహస్యంగానూ, బహిరంగంగానూ ఖర్చు పెడతారో, వారికోసం వారి ప్రభువు వద్ద ప్రతిఫలం ఉంది. వారికెలాంటి భయం గానీ, దుఃఖంగానీ ఉండదు.

---

దైవమార్గంలో ధన వ్యయం చేసే పద్దుల్లో అన్నిటికన్నా పెద్ద పద్దు ఏదంటే; ధర్మ సేవకై పూర్తిగా అంకితమైపోయిన కారణంగా ఆర్థికంగా చితికి పోయినవారు. ఒక ప్రముఖ వ్యాపారవేత్త వద్ద ఇతరత్రా వ్యాపకాల కోసం తీరిక ఉండదు. ధర్మ సేవకుని పరిస్థితి కూడా ఇటువంటిదే. ఏకాగ్రచిత్తంతో ధర్మసేవలో నిమగ్నుడైన వ్యక్తికి తన ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకునేందుకు తగినంత సమయం దొరకదు. అదీగాక ప్రతి పనీ విలక్షణంగా ఉంటుంది. ఒక పనిలో అనుభవం గడించిన వ్యక్తి దానికి సంబంధించిన ఎత్తుపల్లాలను చాలా సులువుగా బేరీజు వేస్తాడు. వ్యాపార వృత్తిలో దిగిన ఒక వ్యక్తి క్రమ క్రమంగా వ్యాపార ప్రవృత్తిని సంతరించుకుంటాడు. అలాగే ధార్మిక రంగంలో నిష్ణాతుడైన వ్యక్తి ధర్మావగాహనలో ఆరితేరి ఉంటాడు. అతను ధర్మాధర్మాలను, ఉచితానుచితాలను తేలిగ్గా పసిగట్టి ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తుంటాడు. వ్యాపారి చేసే పనిని ధర్మ సేవకుడు చేయలేడు. ధర్మసేవకుడు పోషించే పాత్రను వ్యాపారి పోషించలేడు. ఇప్పుడు సమస్యకు పరిష్కారం ఏమిటి? సమాజంలో ఈ రెండు రకాల పనులు కూడా

అవసరమే. కాబట్టి సమస్యకు పరిష్కార మార్గం ఏమిటంటే, ఆర్థిక ఒనరులు పుష్కలంగా సమకూరిన వాణిజ్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు ధార్మిక రంగంలో తలమునకలై ఉన్న కారణంగా తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోలేకుండా ఉన్న వారిపై ధనవ్యయం చేయాలి. ఇదొక నిశ్శబ్ద ఆర్థిక వికేంద్రీకరణ. దైవప్రసన్నత లక్ష్యంగా ఈ పంపిణీ ఉభయ వర్గాల మధ్య అమల్లోకి రావాలి. ధర్మసేవకుడు తనను అల్లాహ్ కోసం, సత్య ధర్మ ఉన్నతి కోసం అంకితం చేసుకున్నాడు. కాబట్టి అతను జనుల ముందు చేయి చాపడు. మరోవైపు ధనవంతుని ఆలోచన ఈ విధంగా ఉండాలి: నేను ధర్మ మార్గంలో తగినంత సమయం కేటాయించకుండా పొద్దస్తమానం డబ్బుసంపాదనలో ఉండటం చేతనే నా దగ్గర ఇంత డబ్బు ప్రోగయింది. కాబట్టి నా వల్ల జరిగిన లోటును భర్తీ చేసుకోవాలంటే ఆత్మాభిమాని అయిన ఈ ధర్మ సేవకునికి ఆర్థికంగా తోడ్పడాలి.

275. వడ్డీ తినేవారు ప్రళయదినాన దెయ్యం పట్టిన ఉన్మాదిలా లేచివస్తారు. ఈ విధంగా ఎందుకు జరుగుతుందంటే, వారు వ్యాపారం కూడా వడ్డీ లాంటిదే కదా! అన్నారు. నిజానికి దేవుడు వ్యాపారాన్ని ధర్మసమ్మతం చేశాడు. వడ్డీని నిషేధించాడు. ఇక ఎవరి వద్దకయినా అతని ప్రభువు తరఫు నుండి హితోపదేశం అంది, అతను గనక దానిని మానుకుంటే, (గతంలో) అతను తీసుకున్నదేదో తీసుకున్నాడు. అతని వ్యవహారం దైవాధీనం. ఎవడయినా మళ్లీ అదే పనికి పాల్పడితే – అలాంటివారే నరకవాసులు. అందులో వారు శాశ్వతంగా మగ్గుతూ ఉంటారు. 276. దేవుడు వడ్డీని కుంచింపజేస్తాడు, దానధర్మాలను వికసింపజేస్తాడు. మేలును మరిచేవారినీ, పాపాత్ములను దేవుడు ఎంతమాత్రం ఇష్టపడడు. 277. నిశ్చయంగా విశ్వసించి, సదాచరణ

اَلَّذِيْنَ يَاْكُلُوْنَ الرِّبٰوا لَا يَقُوْمُوْنَ
اِلَّا كَمَا يَقُوْمُ الَّذِيْ يَتَخَبَّطُهُ
الشَّيْطٰنُ مِنَ الْمَسِّ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ
قَالُوْٓا اِنَّمَا الْبَيْعُ مِثْلُ الرِّبٰوا ۘ وَاَحَلَّ
اللّٰهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبٰوا ؕ فَمَنْ جَآءَهٗ
مَوْعِظَةٌ مِّنْ رَّبِّهٖ فَانْتَهٰى فَلَهٗ مَا
سَلَفَ ؕ وَاَمْرُهٗٓ اِلَى اللّٰهِ ؕ وَمَنْ عَادَ
فَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا
خٰلِدُوْنَ ﴿۲۷۵﴾ يَمْحَقُ اللّٰهُ الرِّبٰوا وَيُرْبِي
الصَّدَقٰتِ ؕ وَاللّٰهُ لَا يُحِبُّ كُلَّ كَفَّارٍ
اَثِيْمٍ ﴿۲۷۶﴾ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا

الصّٰلِحٰتِ وَاَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ لَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝

చేసినవారికి, నమాజులను క్రమం తప్పకుండా పాటించినవారికి, జకాత్‌ను చెల్లించిన వారికి – వారి ప్రభువు వద్ద వారి ప్రతిఫలం ఉంది. వారికి ఏ విధ మయిన భయంగానీ, దుఃఖంగానీ ఉండదు.

---

మనుషుల ఆరోగ్యవంతమైన ఆర్థిక లావాదేవీలకు ప్రబల తార్కాణం 'జకాత్'. జకాత్ వ్యవస్థలో ఒక ముస్లిం సాటి ముస్లిం హక్కును మనస్ఫూర్తిగా అంగీకరిస్తాడు. దీని కోసం అతను చెమటోడ్చి సంపాదించిన దానిలోనుంచి ఒక నిర్ణీత భాగం తీసి తన సోదరునికి ఇస్తాడు. హక్కుల విషయంలో ఈ విధమైన శ్రేయోభిలాషా వాతా వరణం సృజించిన మత ధర్మం ధనపూజను ఎలా సమ్మతించగలదు? అది నిర్మించిన సమాజంలో వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు వర్తక నియమం ఆధారంగా జరుగుతాయే తప్ప, వడ్డీ ప్రాతిపదికపై కాదు. వర్తకంలో కూడా మనిషి లాభాలు గడిస్తాడు. అయితే వరక్తం ద్వారా లభించే లాభం శ్రమతో, రిస్కుతో ముడిపడి ఉంటుంది. కాని వడ్డీ లాభం కేవలం, మనిషి స్వార్థంతో, ధనపూజతో ముడిపడి ఉంటుంది.

వడ్డీ వ్యాపారం చేసేవాడు తన డబ్బును ఇతరులకు రుణంగా ఎందుకు ఇస్తాడు? అది ఎన్నో రెట్లు పెరగాలనే కదా! తన డబ్బు తన అంచనాల కనుగుణంగా దిన దిన ప్రవర్ధమానం అవటం చూసి అతను సంతోషంతో పొంగిపోతుంటాడు. ఈ విధంగా ఒక వైపు అతని డబ్బు పెరుగుతుంటే అతని మనసులో స్వార్థపరుడైన మనిషి వృద్ధిచెందుతుంటాడు. దీనికి భిన్నంగా తన కష్టార్జితాన్ని దానం చేసే వ్యక్తి, ఎదుటి వారి అవసరాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా అతని బాధల్లో పాలుపంచుకునే వ్యక్తి లోపల ఓ 'ఉపకారి' అభివృద్ధి చెందుతూ ఉంటాడు. అతను సమాజం పాలిట శ్రేయోభిలాషి అయి ఉంటాడు.

మనిషి ఈ లోకానికి పంపించబడినది సంపదను కుప్పలు తెప్పలుగా ప్రోగుచేయటానికి కాదు. మనిషి ప్రోగు చేయవలసిన చోటు పరలోకంలో ఉంది. తన విశిష్ఠ శక్తిసామర్థ్యాల దృష్ట్యా పరలోకంలో స్వర్గానికి అర్హుడు ఎవడో పరీక్షించడానికి మనిషి ఈ లోకంలో పంపబడ్డాడు. ఈ యోగ్యతను నిరూపించుకున్న వారిని దేవుడు స్వర్గంలో పౌరులుగా ఎన్నుకుంటాడు. మిగిలిన వారంతా చెత్తకుప్పల మాదిరిగా నరకంలో పడవేయబడతారు. దైవప్రసన్నత నిమిత్తం అవసరార్థునికి

తన ధనాన్ని ఇవ్వటమే సదఖా(దానం). కాగా; ఎదుటివాని అవసరాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేసుకునేందుకు వడ్డీపై రుణం ఇవ్వబడుతుంది. సదఖా ఇచ్చిన వాడు పరలోకంలో తన కొరకు దైవానుగ్రహాల రాశులను చూడదలుస్తున్నాడు. తద్భిన్నంగా వడ్డీ పుచ్చుకునేవాడు ప్రపంచంలో ధనరాశులను కూడబెట్టే కోర్కెతో ఉన్నాడు. వీరిరువురూ భిన్నమైన మనుషులు. ఇరువురి పర్యవసానం దైవసన్నిధిలో ఒకే విధంగా ఉండటం అసంభవం. ప్రపంచం కోసం కష్టపడిన వానికి ప్రపంచం దక్కుతుంది. పరలోకం కొరకు తన మూల ధనాన్ని త్యాగం చేసిన వానికే పరలోకం లభిస్తుంది.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَذَرُوْا
مَا بَقِيَ مِنَ الرِّبٰوٓا اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿۲۷۸﴾ فَاِنْ لَّمْ تَفْعَلُوْا فَاْذَنُوْا
بِحَرْبٍ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖ ۚ وَاِنْ تُبْتُمْ
فَلَكُمْ رُءُوْسُ اَمْوَالِكُمْ ۚ لَا تَظْلِمُوْنَ
وَلَا تُظْلَمُوْنَ ﴿۲۷۹﴾ وَاِنْ كَانَ ذُوْ عُسْرَةٍ
فَنَظِرَةٌ اِلٰى مَيْسَرَةٍ ۗ وَاَنْ تَصَدَّقُوْا
خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿۲۸۰﴾ وَاتَّقُوْا
يَوْمًا تُرْجَعُوْنَ فِيْهِ اِلَى اللّٰهِ ۗ ثُمَّ تُوَفّٰى
كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا
يُظْلَمُوْنَ ﴿۲۸۱﴾

278. ఓ విశ్వాసులారా! దైవానికి భయపడండి. మీరు నిజంగా విశ్వాసులే అయితే మిగిలి ఉన్న వడ్డీని వదిలేయండి. 279. ఒకవేళ మీరు అలా చేయనట్లయితే దేవుడు మరియు ఆయన ప్రవక్తతో యుద్ధానికి సిద్ధమవండి. ఒకవేళ మీరు పశ్చాత్తాపం చెందినట్లయితే మీ అసలు సొమ్ముకు మీరు హక్కుదారులవుతారు. మీరూ ఒకరికి అన్యాయం చేయకూడదు. మీకు కూడా అన్యాయం జరగకూడదు. 280. ఒకవేళ (అప్పు తీసుకున్న వ్యక్తి) ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, అతని పరిస్థితి మెరుగుపడే వరకూ గడువు ఇవ్వండి. ఒకవేళ మన్నించి వదలిపెడితే – మీరు గ్రహించ గలవారయితే – ఇది మీ కొరకు మరింత శ్రేయస్కరం. 281. మీరంతా దేవుని వైపు మరలించబడే దినానికి భయపడండి. అప్పుడు ప్రతి వ్యక్తికీ అతను సంపాదించినదంతా పూర్తిగా లభిస్తుంది. వారికెలాంటి అన్యాయం జరగదు.

---

సభ్యసమాజంలోని ఒక సభ్యుడు మరో సభ్యునికి అన్యాయం చేయకూడదు. మరో సభ్యుని వల్ల కూడా ఇతనికి అన్యాయం జరగకూడదు. సమాజ సంస్కరణకు

సంబంధించిన ముఖ్య సూత్రమిది. ఒకడు మరొకని పాలిట దుర్మార్గుడు కారాదు. మరొకని చేత తను పీడించబడరాదు. వడ్డీ ఒక సామాజిక అన్యాయం. అందుకే ఇస్లాం దీనిని నిషిద్ధం(హరామ్)గా ఖరారు చేసింది. ఆఖరికి ఇస్లామీయ ప్రభుత్వం ఆధ్వర్యంలో గనక వడ్డీ లావాదేవీలు సాగితే, దానిని నేరంగా ఖరారు చేసింది. అయినప్పటికీ – ఒక వడ్డీ వ్యాపారి ఇతరుల పట్ల అన్యాయంగా ప్రవర్తించేందుకు ఏ విధంగా అనుమతి లేదో అదేవిధంగా ఇతరులకు కూడా వడ్డీ వ్యాపారి యెడల దుర్మార్గంగా ప్రవర్తించే అనుమతి లేదు. ఒకడు ఒక విషయంలో నేరం చేసినంత మాత్రాన అతని ఇతర హక్కులను కొల్లగొట్టేందుకు ప్రయత్నించటం న్యాయం కాదు. వడ్డీ వ్యాపారిపై చర్యకు దిగినపుడు కేవలం అతని అధిక వడ్డీ మాత్రమే రద్దు చేయబడుతుంది. తన అసలు సొమ్మును పొందేందుకు అతను అప్పటికీ హక్కుదారుడే. సాధారణ చట్టంతో పాటు ఇస్లాం మానవుని ఇతర బలహీనతలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. అందుకే రుణగ్రస్తుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, అప్పు చెల్లించగలిగే స్థోమత పొందే వరకూ అతనికి గడువు ఇవ్వమని అది రుణదాతకు చెబుతుంది. దానికి తోడు రుణగ్రస్తుడు రుణం చెల్లించలేనంత దయనీయ స్థితిలో ఉన్నప్పుడు రుణాన్ని మాఫీ చేయమని కూడ ఉపదేశిస్తుంది. మాఫీ చేసేవాడు దైవసన్నిధిలో పుణ్యానికి నోచుకుంటాడు. ఈ రకమైన ఔదార్యం వల్ల సమాజంలో కలవారికి – లేనివారికి మధ్య ప్రేమైక భావాలు పెంపొందుతాయి. ఒండొకరి శ్రేయోభిలాషులుగా మసలుకుంటారు. ఇది సర్వ విధాల సమాజానికి శ్రేయస్కరం.

అయితే కేవలం శాసనాల ద్వారానే సమాజంలో మార్పు రాదు. సిసలైన సంస్కరణ కోసం సమాజంలో భయభక్తుల వాతావరణాన్ని సర్వసామాన్యం చేయాలి. అందుకే ఒక వైపు దైవాదేశాన్ని తెలుపుతూనే మరోవైపు విశ్వాసం, భక్తి, పరలోకం వంటి విషయాలను నొక్కి వక్కాణించటం జరిగింది. ఏ విధంగానయితే ఒక సెక్యులర్ రాజ్యంలోని పౌరులు జాతీయ భావజాలంతో సమన్వయం చెందనంత వరకూ ఆ వ్యవస్థ విజయవంతం కాజాలదో, అదేవిధంగా ఒక ఇస్లామీయ వ్యవస్థలోని వ్యక్తులలో భయభక్తులు లేనంత వరకూ ఆ వ్యవస్థ విజయవంతం అవదు. అంటే ప్రజలలో న్యాయ శాసనాల పట్ల సుముఖత ఉండాలి. ఆ వ్యవస్థ స్వభావ స్వరూపాలతో వారు సమరసం చెందాలి. అలా కాకుండా కేవలం అధికార బలంతో నైతిక విప్లవం తీసుకురావటం సాధ్యం కాదు.

ఇస్లాంలో వ్యక్తి సంస్కరణ అతి ముఖ్యమైన అంశం. సమాజ సంస్కరణ దాని అనుబంధ అంశమే. ఖుర్‌ఆన్ ఏ భయ భక్తులు, విశ్వాసం పరలోక చింతన

వైపు పిలుస్తుందో అవి నిజానికి వ్యక్తిలోనే ఉంటాయి. అందుకే ఖుర్ఆన్ నేరుగా వ్యక్తిని సంబోధిస్తుంది. వ్యక్తుల సంస్కరణ గనక జరిగితే అది సామూహికంగా ప్రతిబింబిస్తుంది.

282. విశ్వసించిన ప్రజలారా! మీరు ఒక నిర్ణీత గడువుపై అప్పు ఇచ్చి పుచ్చుకుంటున్నప్పుడు, దానిని వ్రాసుకోండి. వ్రాసే వ్యక్తి మీ మధ్య ఈ వ్యవహారాన్ని న్యాయబద్ధంగా వ్రాయాలి. వ్రాయగలవాడు వ్రాయటానికి నిరాకరించకూడదు. దేవుడు తనకు నేర్పిన విధంగానే అతను వ్రాయాలి. రుణగ్రహీత విషయమంతా చెప్పి మరీ వ్రాయించాలి. అతను తన ప్రభువయిన దైవానికి భయపడాలి. అందులో ఎలాంటి తగ్గింపూ చేయకూడదు. ఒకవేళ అప్పు తీసుకునే వ్యక్తి మందబుద్ధి గలవాడో, బలహీనుడో, లేదా స్వయంగా చెప్పి వ్రాయించే శక్తి లేనివాడో అయి ఉంటే, అతని సంరక్షకుడు న్యాయసమ్మతంగా చెప్పి వ్రాయించాలి. మీలోని ఇద్దరు పురుషులను సాక్షులుగా పెట్టుకోండి. ఒకవేళ పురుషులు అందుబాటులో లేకుంటే మీకు ఆమోదయోగ్యమయిన ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలను పెట్టుకోండి. వారిలో ఒకామె మరచిపోతే రెండవ స్త్రీ అయినా ఆమెకు గుర్తు చేయవచ్చు. సాక్ష్యం కొరకు పిలిచినపుడు సాక్షులు నిరాకరించకూడదు. వ్యవహారం చిన్నదయినా, పెద్దదయినా నిర్ణీత గడువుతో సహా దానిని వ్రాసుకోవటంలో బద్ధకం చూప

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا تَدَايَنتُم
بِدَيْنٍ إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى فَٱكْتُبُوهُ ۚ
وَلْيَكْتُب بَّيْنَكُمْ كَاتِبٌۢ بِٱلْعَدْلِ ۚ وَلَا
يَأْبَ كَاتِبٌ أَن يَكْتُبَ كَمَا عَلَّمَهُ ٱللَّهُ ۚ
فَلْيَكْتُبْ ۚ وَلْيُمْلِلِ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ
وَلْيَتَّقِ ٱللَّهَ رَبَّهُۥ وَلَا يَبْخَسْ مِنْهُ
شَيْـًٔا ۚ فَإِن كَانَ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ
سَفِيهًا أَوْ ضَعِيفًا أَوْ لَا يَسْتَطِيعُ أَن
يُمِلَّ هُوَ فَلْيُمْلِلْ وَلِيُّهُۥ بِٱلْعَدْلِ ۚ
وَٱسْتَشْهِدُوا۟ شَهِيدَيْنِ مِن
رِّجَالِكُمْ ۖ فَإِن لَّمْ يَكُونَا رَجُلَيْنِ
فَرَجُلٌ وَٱمْرَأَتَانِ مِمَّن تَرْضَوْنَ مِنَ
ٱلشُّهَدَآءِ أَن تَضِلَّ إِحْدَىٰهُمَا
فَتُذَكِّرَ إِحْدَىٰهُمَا ٱلْأُخْرَىٰ ۚ وَلَا
يَأْبَ ٱلشُّهَدَآءُ إِذَا مَا دُعُوا۟ ۚ وَلَا
تَسْـَٔمُوٓا۟ أَن تَكْتُبُوهُ صَغِيرًا أَوْ كَبِيرًا

إِلَىٰ أَجَلِهِ ۚ ذَٰلِكُمْ أَقْسَطُ عِندَ اللَّهِ
وَأَقْوَمُ لِلشَّهَادَةِ وَأَدْنَىٰ أَلَّا تَرْتَابُوا
إِلَّا أَن تَكُونَ تِجَارَةً حَاضِرَةً
تُدِيرُونَهَا بَيْنَكُمْ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ
أَلَّا تَكْتُبُوهَا ۗ وَأَشْهِدُوا إِذَا
تَبَايَعْتُمْ ۚ وَلَا يُضَارَّ كَاتِبٌ وَلَا
شَهِيدٌ ۚ وَإِن تَفْعَلُوا فَإِنَّهُ فُسُوقٌ
بِكُمْ ۗ وَاتَّقُوا اللَّهَ ۖ وَيُعَلِّمُكُمُ اللَّهُ ۗ
وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٢٨٢﴾ وَإِن كُنتُمْ
عَلَىٰ سَفَرٍ وَلَمْ تَجِدُوا كَاتِبًا فَرِهَانٌ
مَّقْبُوضَةٌ ۖ فَإِنْ أَمِنَ بَعْضُكُم بَعْضًا
فَلْيُؤَدِّ الَّذِي اؤْتُمِنَ أَمَانَتَهُ وَلْيَتَّقِ
اللَّهَ رَبَّهُ ۗ وَلَا تَكْتُمُوا الشَّهَادَةَ ۚ
وَمَن يَكْتُمْهَا فَإِنَّهُ آثِمٌ قَلْبُهُ ۗ وَاللَّهُ
بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٢٨٣﴾ ع

కూడదు. ఈ విధంగా వ్రాసుకోవటం దేవుని దృష్టిలో ఎంతో న్యాయమైనది. ఇది సాక్ష్యాన్ని స్థిరపరుస్తుంది. మీరు అనుమానానికి లోనుకాకుండా ఉండేం దుకు కూడా ఇది దోహదపడుతుంది. అయితే మీ మధ్య జరిగే వర్తక వ్యవ హారం అప్పటికప్పుడే తేలిపోయేదైతే, ఆ లావాదేవీల గురించి మీరు వ్రాసుకోక పోయినా తప్పులేదు. అయితే ఈ వ్యవ హారానికి కూడా సాక్షులను పెట్టుకోండి. దస్తావేజు వ్రాసే వ్యక్తికి గానీ, సాక్షులకు గానీ ఎలాంటి హాని కలిగించరాదు. ఒకవేళ మీరలా చేస్తే, అది పాపమవు తుంది. దేవునికి భయపడండి. దేవుడు మీకు (ఇదంతా) నేర్పుతున్నాడు. దేవుడు ప్రతి విషయం తెలిసినవాడు. 283. ఒకవేళ మీరు ప్రయాణంలో ఉండి, వ్రాసే వ్యక్తి అందుబాటులో లేకపోతే తాకట్టు పెట్టదగిన వస్తువులను స్వాధీన పర్చండి. మీలోని ఒకడు మరొకడిని నమ్ముతున్నట్లయితే, నమ్మకం ఉంచ బడిన వ్యక్తి దానిని–వమ్ము చేయకుండా – నెరవేర్చాలి. అతను తన నిజ ప్రభువైన దైవానికి భయపడి మసలు కోవాలి. సాక్ష్యాన్ని దాచకండి. సాక్ష్యాన్ని దాచేవాని హృదయం పాపంతో నిండిపోతుంది. మీరు చేసేదంతా దైవానికి తెలుసు.

---

ఇద్దరు వ్యక్తుల మధ్య లావాదేవీల నగదు వ్యవహారం జరిగినపుడు ఆ వ్యవ హారం అప్పటికప్పుడే ముగుస్తుంది. కాని అప్పు వ్యవహారమైతే దాని పరిస్థితి వేరు. అప్పు వ్యవహారం అంతా లిఖిత పూర్వకంగా కాకుండా మూజువాణిగా జరిగితే

తరువాత ఇరు వర్గాల మధ్య వివాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. ఇరు వర్గాల వారు కూడా తమకు అనుగుణంగా వాదిస్తారు. సరైన తీర్పు ఇవ్వటం కష్టమైపోతుంది. తత్ఫలితంగా చెల్లింపు సందర్భంగా ఒకరింకొకరిని దూషించుకుంటారు. తమకు అన్యాయం జరిగిందని గగ్గోలు చెందుతారు. ఈ సమస్యకు సరైన పరిష్కారం వ్రాతపూర్వక ఒప్పందం. నగదు వ్యవహారమైనాసరే వ్రాసుకోవటం మంచిది. కాని అప్పు వ్యవహారమైతే వ్రాసుకోవటం అనివార్యం. విభేదాలు వచ్చినప్పుడు ఈ వ్రాతపూర్వక పత్రమే నిర్ణయాత్మకం అవుతుంది. ఇది ముస్లింల మధ్య న్యాయం, భయభక్తులు వర్ధిల్లటానికి అవలంబించవలసిన ముందు జాగ్రత్త ఉపాయం. లిఖిత పూర్వక షరతులకు కట్టుబడి రుణగ్రహీత రుణాన్ని చెల్లించి దేవుని దృష్టిలోనూ, దాసుల దృష్టిలోనూ బాధ్యతల నుండి విముక్తి నొందుతాడు.

ముస్లిం దైవ ధర్మానికి సాక్షి. ఏ విధంగానైతే దైవ విషయం తెలిసి కూడా దానిని దాచిపెట్టడం ధర్మసమ్మతం కాదో, అదే విధంగా మానవ వ్యవహారాలలో కూడా ఎవరి వద్దనైనా ఏదైనా సాక్ష్యం ఉన్నప్పుడు దానిని మరుగు పరచటం ధర్మం కాదు. అతను ఆ సాక్ష్యాన్ని వ్యక్తం చేయాలి. సాక్ష్యాన్ని దాచి ఉంచటమంటే తనలో నేర ప్రవృత్తిని పెంచి పోషించటమే! నిష్పక్షపాతంతో కూడిన ఒక తీర్పు వ్యవహారంలో తన వంతు పాత్ర పోషించకుండా ఉండటమే! ఒక విషయం న్యాయం అనిపించినపుడు అది న్యాయం అని అంగీకరించమని మనిషి మనస్సాక్షి కోరుతుంది. అలాగే ఒక అన్యాయాన్ని చూసినపుడు దానిని అన్యాయంగా పరిగణించమని కూడా అంతరాత్మ ప్రబోధిస్తుంది. ఇలాంటి కీలక సమయంలోనే మనిషి తన పెద్దరికం కోసం, తన ప్రాపంచిక ప్రయోజనాల కోసం తన నోటికి తాళం వేసు కుంటాడు, అలా చేసి అతను తన నేరానికి తానే సాక్షి కాబోతున్నాడు.

284. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం దైవానిదే. మీరు మీ ఆంతర్యాలలో ఉన్న దానిని వెల్లడించినా, గోప్యంగా ఉంచినా – దేవుడు మీ నుండి దాని లెక్క తీసు కుంటాడు. తరువాత ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు. దేవునికి అన్నింటిపై పూర్తి అధికారం ఉంది. 285. దైవప్రవక్త తన ప్రభువు తరఫు నుండి తనపై అవత రించిన దానిని విశ్వసించాడు. ముస్లింలు

لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ
وَاِنْ تُبْدُوْا مَا فِيْٓ اَنْفُسِكُمْ اَوْ تُخْفُوْهُ
يُحَاسِبْكُمْ بِهِ اللّٰهُ فَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ
وَيُعَذِّبُ مَنْ يَّشَآءُ وَاللّٰهُ عَلٰى كُلِّ
شَيْءٍ قَدِيْرٌ ﴿٢٨٤﴾ اٰمَنَ الرَّسُوْلُ بِمَآ اُنْزِلَ
اِلَيْهِ مِنْ رَّبِّهٖ وَالْمُؤْمِنُوْنَ كُلٌّ اٰمَنَ

بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ ۟ لَا
نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْ رُّسُلِهٖ ۟ وَقَالُوْا
سَمِعْنَا وَاَطَعْنَا ۫ غُفْرَانَكَ رَبَّنَا وَاِلَيْكَ
الْمَصِيْرُ ﴿۲۸۵﴾ لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا
وُسْعَهَا ؕ لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا
اكْتَسَبَتْ ؕ رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ
نَّسِيْنَآ اَوْ اَخْطَاْنَا ۚ رَبَّنَا وَلَا تَحْمِلْ
عَلَيْنَآ اِصْرًا كَمَا حَمَلْتَهٗ عَلَى الَّذِيْنَ
مِنْ قَبْلِنَا ۚ رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا
طَاقَةَ لَنَا بِهٖ ۚ وَاعْفُ عَنَّا ۥ
وَاغْفِرْ لَنَا ۥ وَارْحَمْنَا ۥ اَنْتَ مَوْلٰىنَا
فَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ﴿۲۸۶﴾

కూడా (దానిని విశ్వసించారు). వారంతా దైవాన్ని, దైవదూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను విశ్వసించారు. (వారిలా అంటారు:) మేము ఆయన ప్రవక్తలలో ఎవరి మధ్యా భేదభావం పాటించము. ఇంకా వారిలా అంటారు: 'మేము విన్నాము.విధేయత చూపాము. మేము నీ క్షమాభిక్షను అర్థిస్తున్నాము ప్రభూ! మేము నీ వద్దకే మరలి రావలసి ఉంది.' 286. దేవుడు ఎవరిపైనా అతని శక్తికి మించిన భారం మోపడు. అతను సంపాదించినదే అతనికి లభిస్తుంది. అతని స్వయంకృతాలు అతని మీదే పడతాయి. (వారిలా వేడుకుంటారు), 'మా ప్రభూ! మేము మరచిపోయినా లేదా పొరపాటు చేసినా మమ్మ నిలదీయకు. మా ప్రభూ! నీవు మా పూర్వీకులపై వేసినటువంటి భారాన్ని మాపై వేయకు. మా ప్రభూ! దేనిని ఎత్తుకునే శక్తి మాలో లేదో దానిని మాపై వేయకు. మమ్మ మన్నించు. మాకు క్షమాభిక్ష పెట్టు. మాపై కరుణించు. నీవే మాకు దిక్కు. తిరస్కార జనులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు.'

---

విశ్వమండలంలోని ప్రతి వస్తువూ దైవాజ్ఞకు లోబడి ఉంది. ఒక చిన్న అణువు మొదలుకుని పెద్ద పెద్ద నక్షత్రాల వరకూ దేవుని ప్రణాళికాబద్ధమైన వ్యవస్థకు కట్టుబడి, ఆయన సూచించిన కక్ష్యలలోనే ముందుకు సాగుతున్నాయి. కాని ఒక్క మానవుడే తనను స్వేచ్ఛాయుత స్థితిలో పొందుతున్నాడు. పైకి అతను స్వేచ్ఛాజీవియే. ఏది చేసినా తన ఇష్టంతో చేస్తాడు. అయితే మనిషి స్వేచ్ఛాధికారం

నిరంకుశం కాదు. పైగా అతనికి ఇవ్వబడిన స్వేచ్ఛ అతన్ని పరీక్షించేందుకే. విశ్వంలోని ఇతరత్రా భాగాల మాదిరిగానే మనిషి కూడా దేవుడు విధించిన ఆంక్షలకు కట్టుబడి వ్యవహరించాల్సిందే. ఏ ఆంక్షలనయితే మిగతా ప్రపంచం గత్యంతరం లేక శిరసావహిస్తున్నదో, అవే ఆంక్షలను మనిషి తన ఇష్టపూర్వకంగా శిరసావహించవలసి ఉంది. మానవుడు కేవలం బాహ్య స్వరూపాన్ని చూసి, తనకు ముందూ వెనుకా ఎవరూ లేరని మోసపోరాదు. యదార్థానికి అనుక్షణం మనిషి విశ్వప్రభువు దృష్టిలో ఉన్నాడు. ఆయన మనిషి ప్రతి చిన్న పెద్ద విషయంపై నిఘావేసి ఉన్నాడు.

అల్లాహ్‌కు కావలసిన మనిషి ఎవడు? విశ్వాసం, విధేయత గల మనిషి. విశ్వాసం అంటే మనిషి మనః పూర్వకంగా ఆత్మసమర్పణ చేసుకోవటం. విధేయత అంటే క్రియాత్మకంగా అర్పించుకోవటం. మానవుడు మనఃపూర్వకంగా అల్లాహ్‌ను తన సృష్టికర్తగా, యజమానిగా తనలో వసింపజేసుకోవాలి. అతను ఈ విశ్వవ్యవస్థను జీవిలేని యంత్రం మాదిరిగా కాకుండా ఒక సజీవమైన, సచేతనమైన వ్యవస్థగా నమ్మాలి. ఈ వ్యవస్థను దేవుడు విధేయులైన తన కార్యకర్తల ద్వారా నడుపుతున్నాడని భావించాలి. దేవుడు తన మార్గదర్శకత్వం కొరకు ఎన్నుకున్న దాసులను కను గొన్నవాడుగా జీవించాలి. దేవుడు మనుషుల మార్గదర్శకత్వం కోసం అవతరింపజేసిన గ్రంథం అతని భావాలు, భావనలతో పెనవేసుకుపోవాలి. దైవదౌత్యం, దైవప్రవక్తల పరంపర యావత్తు మానవాళి చరిత్రలో ఎడతెగని సంఘటన రూపంలో అతనికి కానరావాలి. మౌలిక విశ్వాసాలను అతను ఈ విధంగా తన మనోమస్తిష్కాలలో పదిల పరచుకున్న మీదట తన జీవితాన్నంతా వాటి కనుగుణంగా మలచుకోవాలి.

మరి ఈ విశ్వాసం, విధేయత అతని కొరకు కేవలం ఒక లాంఛన ప్రాయ మైన అంశం కారాదు. అది అతని అణువణువునూ పెనవేసుకొని పోవాలి. అతని ఆంతర్యం అల్లాహ్ పిలుపుతో పులకించాలి. అతని ఉనికి దైవధ్యానంలో, దైవ నామస్మరణలో ఓలలాడాలి. అతని జీవితమంతా దేవునిపైనే ఆధారభూతమై ఉండాలి.

## 3. ఆలె ఇమ్రాన్
## (ఇమ్రాన్ పరివారం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. అలిఫ్ – లామ్ – మీమ్. 2. అల్లాహ్ – ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయన సజీవుడు. సకల చరాచర సృష్టికి

الٓمّٓ ۝ اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْحَیُّ
الْقَیُّوْمُ ۝ نَزَّلَ عَلَیْكَ الْكِتٰبَ

بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ وَأَنْزَلَ
التَّوْرٰىةَ وَالْإِنْجِيْلَ ﴿٣﴾ مِنْ قَبْلُ
هُدًى لِّلنَّاسِ وَأَنْزَلَ الْفُرْقَانَ ۗ إِنَّ
الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ لَهُمْ عَذَابٌ
شَدِيْدٌ ۗ وَاللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿٤﴾
إِنَّ اللّٰهَ لَا يَخْفٰى عَلَيْهِ شَيْءٌ فِي
الْأَرْضِ وَلَا فِي السَّمَآءِ ﴿٥﴾ هُوَ الَّذِيْ
يُصَوِّرُكُمْ فِي الْأَرْحَامِ كَيْفَ يَشَآءُ ۗ
لَآ إِلٰهَ إِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٦﴾

మూలాధారం అయినవాడు. 3. ఆయన నీపై సత్యంతో పాటు గ్రంథాన్ని అవతరింపజేశాడు. దానికి పూర్వం ఉన్న గ్రంథాలను అది ధ్రువపరుస్తుంది. ఇంకా–ఆయనే తౌరాతు, ఇన్జీలు గ్రంథాలను అవతరింపజేశాడు. 4. దీనికి పూర్వం మానవాళికి మార్గదర్శకంగా. ఆయనే గీటురాయిని (నిర్ణాయకమైన దానిని) అవతరింపజేశాడు. నిశ్చయంగా దైవ సూచనలను తిరస్కరించిన వారికి కఠిన శిక్ష తథ్యం. దేవుడు సర్వశక్తి మంతుడు, ప్రతీకారం తీర్చుకునేవాడు. 5. నిశ్చయంగా భూమ్యాకాశాలలోని ఏ వస్తువూ దేవుని నుండి దాగిలేదు. 6. ఆయనే మాతృ గర్భాలలో మీ రూపు రేఖలను తాను కోరిన విధంగా రూపొందిస్తాడు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ఆయన మహాశక్తి మంతుడు, వివేకవంతుడు.

---

ఈ విశ్వానికి కర్త, యజమాని అయిన దేవుడు ఏదో యాంత్రికమైన దేవుడు కాడు. ఆయన ఒక సజీవమైన, సచేతనమైన దేవుడు. ఆయన అన్ని కాలాల్లోనూ మానవ మార్గదర్శకత్వపు ఏర్పాటు చేశాడు. తౌరాతు, ఇన్జీలు రూపంలో వెనుకటి ప్రవక్తలపై అవతరింపజేయబడిన గ్రంథాలు కూడా ఈ మార్గదర్శకత్వంలో అంతర్భాగమే. కాని మానవుడు నిత్యం తనవైన భాష్యాలతో, వివరణలతో దేవుని ప్రబోధనలకు కొత్త కొత్త అర్థాలు తొడిగించాడు. ఒకే దైవ ధర్మాన్ని ఎన్నో ధర్మాలుగా చేసుకున్నాడు. చివరికి అల్లాహ్ తన నిర్ధారిత ప్రణాళికననుసరించి చివరి గ్రంథం (ఖుర్ఆన్) అవతరింపజేశాడు. అది మానవాళికి సరైన మార్గదర్శకత్వం, ధర్మాధర్మాల మధ్య విచక్షణారేఖ కూడా. సిసలైన దైవధర్మం ఏదో, జనులు తమ స్వీయకల్పిత వ్యాఖ్యానాలతో చేసుకున్న ధర్మమేదో ఖుర్ఆన్ స్పష్టంగా చెబుతుంది. ఇప్పుడు దైవధర్మాన్ని అంగీకరించనివారు లేదా తమ స్వంత అభిప్రాయాల ప్రకారం

కల్పించుకున్న ధర్మాన్ని పరిత్యజించనివారు శిక్షార్హులు. వీరి ఉపమానం ఎటువంటిదంటే దేవుడు కళ్ళిచ్చిన తరువాత కూడా వారు చూడలేదు. దేవుడు బుద్ధీ వివేకాలను ప్రసాదించాడు. అయినా వారు దైవ నిదర్శనాలను గ్రహించలేక పోయారు. తమ కుహనా ప్రతిష్ఠల కోసం సత్యం ముందు వంగటానికి సిద్ధమవలేదు.

అల్లాహ్ తన అస్తిత్వం ద్వారా, గుణగణాల ద్వారా ఎలాంటివాడు? ఆయన తన నిజమైన పరిచయం తానే చేయగలడు. ఆయన అస్తిత్వానికి ఇతర సృష్టితాలతో సంబంధం ఏమిటి? ఈ విషయాన్ని కూడా ఆయనే సరిగ్గా విశదీకరించగలడు. దేవుడు తన గ్రంథంలో దీనిని చాలా స్పష్టంగా వివరించాడు. తెలుసుకోదలచిన వ్యక్తి తెలుసుకోవచ్చు. మానవుని కోసం మార్గదర్శక ఏర్పాటు కూడా ఇటువంటిదే. మనిషి వాస్తవికత ఏమిటి? మనిషిని విజయతీరాలకు చేర్చే పంథా ఏది? దీనిని తెలియజేయటానికి యావత్ప్రపంచ జ్ఞానం అవసరం. జగతి వస్తువులు ఏ విధంగా పరస్పరం సమరసం చెందుతున్నాయో మనిషి గమనించాలి. తాను సయితం అదే వైఖరిని అవలంబించాలి. మనిషిని పుట్టించటమేగాకుండా, అతని మరణం వరకూ, ఆ తర్వాత కూడా సంభవించే పరిణామాలన్నింటినీ ఎరిగిన వాడే మనిషికి కావలసిన సరైన ఆచరణా మార్గాన్ని నిర్ధారించగలడు. ఆ పని ఒక్కదేవుడు మాత్రమే చేయగలడు. ఇక మనిషి కోసం వాస్తవిక దృక్పథం ఏది? అంటే ఈ వ్యవహారంలో అతను దైవాన్ని పూర్తిగా నమ్మాలి. ఆయన తరపున వచ్చిన మార్గదర్శకత్వాన్ని గట్టిగా ఆశ్రయించాలి.

7. ఆయనే నీపై ఈ గ్రంథాన్ని అవతరింపజేశాడు. అందులోని కొన్ని సూక్తులు చాలా స్పష్టమైనవి (ముహ్కమాత్). అవి గ్రంథ మూలాలు. మరికొన్ని సూక్తులు బహుళార్థ ప్రాతిపదికగలవి (ముతషాబిహాత్). హృదయాలలో వక్రత ఉన్న వారు నానార్థాలకు ఆస్కారమున్న సూక్తుల వెంటపడి – చిచ్చుపెట్టే ఉద్దేశ్యంతో– తికమకపెట్టే తాత్పర్యాలు తీస్తుంటారు. వాస్తవానికి వాటి నిజభావం దైవానికి తప్ప వేరెవరికీ తెలీదు. జ్ఞానంలో పరిపక్వత గలవారు, 'మేము వీటిని విశ్వసిస్తు

هُوَ الَّذِيْٓ اَنْزَلَ عَلَيْكَ الْكِتٰبَ مِنْهُ
اٰيٰتٌ مُّحْكَمٰتٌ هُنَّ اُمُّ الْكِتٰبِ وَاُخَرُ
مُتَشٰبِهٰتٌ ۭ فَاَمَّا الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ
زَيْغٌ فَيَتَّبِعُوْنَ مَا تَشَابَهَ مِنْهُ
ابْتِغَاۗءَ الْفِتْنَةِ وَابْتِغَاۗءَ تَاْوِيْلِهٖ ۚ وَمَا
يَعْلَمُ تَاْوِيْلَهٗٓ اِلَّا اللّٰهُ ۘ وَالرّٰسِخُوْنَ فِي
الْعِلْمِ يَقُوْلُوْنَ اٰمَنَّا بِهٖ ۙ كُلٌّ مِّنْ عِنْدِ
رَبِّنَا ۚ وَمَا يَذَّكَّرُ اِلَّآ اُولُوا

الْأَلْبَابِ ۝ رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ
إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن لَّدُنكَ
رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ۝ رَبَّنَا
إِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ
فِيهِ ۚ إِنَّ اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ۝

న్నాము. ఇవన్నీ మా ప్రభువు తరఫు నుంచే ఉన్నాయి' అనంటారు. వాస్త వానికి విజ్ఞులు మాత్రమే హితబోధను గ్రహిస్తారు. 8. (వారిలా ప్రార్థిస్తారు), 'ప్రభూ! నీవు మాకు మార్గదర్శకత్వం వహించిన మీదట మా హృదయాలను వక్రత వైపు మళ్ళించకు. మాకు నీ వద్ద నుండి కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చ యంగా నీవే గొప్ప ప్రదాతవు. 9. మా ప్రభూ! నీవు ఒకానొక దినాన ప్రజలంద రినీ సమావేశపరచనున్నావు. అందులో ఎలాంటి సందేహం లేదు. నిశ్చయంగా దేవుడు వాగ్దానానికి విరుద్ధంగా వ్యవ హరించడు.'

---

ఖుర్ఆన్‌లో రెండు రకాల అంశాలుంటాయి. మొదటిది: మనిషికి తెలిసిన ప్రపంచ విషయాలు. ఉదాహరణకు చారిత్రక విషయాలు, విశ్వనిదర్శనాలు, ప్రాపంచిక జీవన ఆదేశాలు. రెండవది: అగోచర విషయాలు. నేటి మనిషి ఊహలకు ఇవి అందనివి. ఉదాహరణకు – దేవుని గుణగణాలు, స్వర్గం, నరకంలోని విశేషాలు మొదలైనవి. మొదటి రకం విషయాలు ఖుర్ఆన్‌లో సూటిగా చెప్పబడ్డాయి. మరో విధంగా చెప్పాలంటే ప్రత్యక్షంగా విశదీకరించబడ్డాయి. రెండవ రకం విషయాలు మనిషికి తెలియని ప్రపంచానికి సంబంధించినవి. అవి మనిషి భాషకు, ఊహలకు అందనివి. అందుకే వాటిని సంకేత ప్రాయంగా, ఉపమానాల శైలిలో విశదీకరించటం జరిగింది. ఉదాహరణకు:– మనిషి చేతులు ఎక్కడుంటాయి? ఎలా ఉంటాయి? అనేవి సుస్పష్టమే. కాని అల్లాహ్ చేతులు ఎలా ఉంటాయి? అనేది వర్ణనాతీతం. ఈ వ్యత్యాసాన్ని గ్రహించినవారు 'ముతషాబిహాత్' ఆయతులను కూడా 'ముహ్కమ్' ఆయతుల భావార్థంలోనే తీసుకుంటారు. ఇది ప్రకృతి హద్దులను మీరిపోయే ప్రయత్నమే. ఈ రకమైన ప్రయత్నం చేసేవారు మార్గవిహీనతకు లోనవటం తప్ప ఎన్నటికీ గమ్యానికి చేరుకోలేరు. ఎందుకంటే మనిషి చేతులను గురించి ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. కాని దేవుని చేతులను ప్రస్తుత బుద్ధి వివేకాలతో అంచనా వేయటం అసంభవం.

**ముతషాబిహాత్** విషయంలో మనిషి అవలంబించవలసిన శాస్త్రీయ, ఆచరణా త్మక విధానం ఏమిటంటే మనిషి తన పరిమితులను ముందు ఒప్పుకోవాలి. ఏ విషయాలను అతను ఇదమిత్థంగా తన పంచేంద్రియాల పరిధిలోకి తేలేడో వాటి విషయంలో సంకేత ప్రాయంగా చెప్పబడిన దానిపైనే సంతృప్తి చెందాలి. పంచేంద్రియాల ద్వారా మనిషి విషయం లోతుల్లోకి వెళ్ళే అవకాశం లేనపుడు ఆ విషయాల ఖచ్చితత్వానికి సంబంధించి అనవసరంగా తర్జనభర్జనకు దిగకూడదు. పైగా అతను అక్కరకు రాని విషయాలలో తలదూర్చే అలవాటు నుండి కాపాడమని దైవాన్ని ప్రార్థిస్తూ ఉండాలి. బుద్ధి కుశలత ద్వారా తనకు తెలిసిన యదార్థాలను విశ్వసించే సద్గుణం ప్రసాదించమని కూడా వేడుకుంటూ ఉండాలి. ఒకానొక రోజు రానున్నది. ఆ రోజు ఈ యదార్థాలన్నీ చాలా స్పష్టంగా – తమ అసలు స్వరూపంలో – ముందుకు రానున్నాయి. అయితే మనిషి పరీక్షా ప్రపంచంలో ఉన్నంత వరకూ ఇది సంభవం కాదు.

మనిషి దారిలో ఎలా తికమక పడతాడో బుద్ధివివేకాల ప్రయాణంలో కూడా తికమక పడటం అనేది ఉంటుంది. బుద్ధి తికమక పడటమంటే అర్థం మనిషి ఏదేని విషయాన్ని దాని సరైన దృష్టికోణం నుండి చూడకపోవటం. సరైన దృష్టికోణంతో చూడగలిగినపుడే మనిషి ఆ వస్తువులోని వాస్తవికతను గ్రహించగలడు. వేరొక దృష్టికోణం నుండి చూసినపుడు అతను ఆ వస్తువును గురించి సరైన అభిప్రాయానికి రాలేక పోవచ్చు. దాని గురించి అపోహకు లోనుకావచ్చు. వస్తువును ఏ దృష్టి కోణం నుండి చూడాలో తెలుసుకోవటమే విజ్ఞతకు తార్కాణం.

إِنَّ الَّذِينَ كَفَرُوا لَن تُغْنِيَ عَنْهُمْ
أَمْوَالُهُمْ وَلَا أَوْلَادُهُم مِّنَ اللَّهِ شَيْئًا ۖ
وَأُولَٰئِكَ هُمْ وَقُودُ النَّارِ ⑩ كَدَأْبِ
آلِ فِرْعَوْنَ ۙ وَالَّذِينَ مِن قَبْلِهِمْ ۚ
كَذَّبُوا بِآيَاتِنَا ۖ فَأَخَذَهُمُ اللَّهُ
بِذُنُوبِهِمْ ۗ وَاللَّهُ شَدِيدُ الْعِقَابِ ⑪
قُل لِّلَّذِينَ كَفَرُوا سَتُغْلَبُونَ

10. నిశ్చయంగా ఎవరయితే సత్య తిరస్కారానికి ఒడిగట్టారో, వారి సిరిసంపదలు, వారి సంతానం దైవానికి వ్యతిరేకంగా ఎంతమాత్రం ఉపయోగపడవు. ఇలాంటివారే నరకాగ్నికి ఇంధనం అవుతారు. 11. ఫిరౌను జనులకు, వారి పూర్వీకులకు పట్టిన గతే వీరికీ పడుతుంది. (ఎందుకంటే) వారు మా సూచనలను అసత్యమని త్రోసిపుచ్చారు. అందువల్ల దేవుడు వారి పాపాల మూలంగా వారిని పట్టుకున్నాడు. దేవుడు ఎంతో

وَتُحْشَرُونَ إِلَىٰ جَهَنَّمَ ۚ وَبِئْسَ
الْمِهَادُ ﴿١٢﴾ قَدْ كَانَ لَكُمْ آيَةٌ فِي فِئَتَيْنِ
الْتَقَتَا ۖ فِئَةٌ تُقَاتِلُ فِي سَبِيلِ اللَّهِ
وَأُخْرَىٰ كَافِرَةٌ يَرَوْنَهُم مِّثْلَيْهِمْ رَأْيَ
الْعَيْنِ ۚ وَاللَّهُ يُؤَيِّدُ بِنَصْرِهِ مَن
يَشَاءُ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَعِبْرَةً لِّأُولِي
الْأَبْصَارِ ﴿١٣﴾

కఠినంగా శిక్షించేవాడు. 12. సత్య తిరస్కారులతో చెప్పు : 'ఇక మీకు మిగిలింది పరాజయమే. మీరు నరకం వైపు సమీకరించబడతారు. అది ఎంతో చెడ్డ నివాస స్థలం.' 13. నిశ్చయంగా (బద్ర్ సమరంలో) ముఖాముఖీ అయిన ఆ రెండు వర్గాలలో మీకు గుణపాఠ సూచన ఉంది. ఒక వర్గం దైవ మార్గంలో పోరాటం సాగించేదైతే, రెండవది సత్య తిరస్కారులది. ఈ తిరస్కారులు వారిని (విశ్వాసులను) రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు కళ్లారా తిలకించసాగారు. దేవుడు తాను తలచుకున్నవారికి, తన సహాయ శక్తిని ఇస్తాడు. నిశ్చయంగా కళ్లున్నవారికి ఇందులో గొప్ప గుణపాఠం ఉంది.

---

సత్య నినాదం ఎప్పుడు, ఎక్కడ వినిపించినా ఆరంభంలో అది ఆయా ప్రజలకు అనామకం, అప్రధానం అనిపిస్తుంది. ఒక వైపు అప్పటి వ్యవస్థ ఒకటి ఉంటుంది. దాని ఆధీనంలో సకల భౌతిక వనరులు ఉంటాయి. మరో వైపు సత్యం కొరకు ఉద్యమించిన వారు ఆర్థికంగా చాలా సాదాసీదా మనుషులుగా ఉంటారు. అలాంటి పరిస్థితులలో సత్యాన్ని ఆస్వాదించటమంటే మనిషి ప్రాపంచిక ప్రయోజనాలను వదులు కోవటమే. తన కుటుంబీకులతో, బంధుమిత్రులతో తెగత్రెంపులు చేసుకోవటమే. అందుకే మనిషి తన ప్రాపంచిక ఉద్దేశాల కోసం సత్యాన్ని అంగీకరించడు. తన బంధుమిత్రులను విడిచిపెట్టి తానొక్కడే సత్యపథగాముల సరసన నిలబడటానికి సంసిద్ధుడవడు. కాని మనిషికి నేడు ఏ విషయాలు అతి ముఖ్యంగా కనిపిస్తున్నాయో అవి నిర్ణయాత్మక దినాన ఎంత మాత్రం పనికిరావు. మనిషికి – మనిషికి మధ్య వ్యవహారం జరిగినంత వరకే ఈ వస్తువుల ప్రాముఖ్యం. కాని ప్రళయ దినమనే తెర లేచిన నాడు, వ్యవహారం దేవునికి – మనిషికి మధ్య ఉంటుంది. అప్పుడు ఈ వస్తువులకు ఏ పాటి విలువా ఉండదు. సత్య సందేశ ప్రదాత ఈ లోకంలో అశక్తుడుగా కానవస్తాడు. కాని వాస్తవానికి అతనే శక్తి మంతుడు. ఎందుకంటే అతని వెనుక దేవుడున్నాడు. సత్య తిరస్కారి ఈ లోకంలో పైకి శక్తిమంతుడుగా

కనిపిస్తాడు. కాని అతను శక్తిహీనుడు. ఎందుకంటే అతని శక్తి క్షణభంగురం అది. ఒక భ్రాంతి తప్ప మరేమీ కాదు.

మహాప్రవక్త ముహమ్మద్(స)కు దైవదౌత్యం అందిన 14 ఏండ్ల తరువాత జరిగిన బద్ర్‌యుద్ధం పరలోక సంఘటనను తలపిస్తుంది. సత్యతిరస్కారులు సంఖ్యాపరంగా, ఒనరుల దృష్ట్యా విశ్వాసుల కంటే చాలా బలోపేతంగా ఉన్నారు. విశ్వాసులు సంఖ్యా పరంగానూ, ఒనరుల దృష్ట్యాను చాలా బలహీనులు. అయి నప్పటికీ సత్యతిరస్కారులు ఓటమి చవిచూశారు. సత్యప్రేమికులకు నిర్ణయాత్మకమైన విజయం వరించింది. అల్లాహ్ సత్యావలంబీకుల వెంట ఉంటాడనే దానికి ఇదొక ప్రబల నిదర్శనం. దీనిని బట్టి బోధపడేదేమిటంటే; సత్యం ఈ లోకంలో ఒంటరిగా లేదు. సత్య సందేశకుని మాటలలోనూ, అతని జీవితంలోనూ స్పష్టమైన నిదర్శ నాలుంటాయి. అవి దైవతోడ్పాటుకు ప్రతిబింబంగా ఉంటాయి. కాని తలబిరుసులు మాత్రం ఆ సత్యాన్ని ఖండించటానికి పడరాని పాట్లన్నీ పడతారు. ఆఖరికి వారు పరలోకానికి చేరుకుంటారు– తాము చేసిన వితండవాదనలు ఎంత అర్ధరహితమైనవో తెలుసుకోవటానికి!

14. ప్రియాతి ప్రియమయిన వస్తువుల పట్ల గల మక్కువ ప్రజలకు ఆకర్షవంతం చేయబడింది – (ఉదాహరణకు) స్త్రీలు, కుమారులు, వెండిబంగారం రాశులు, అచ్చువేయబడిన గుర్రాలు, పశుసంపద, పంటపొలాలు. ఇది ప్రాపంచిక జీవన సామగ్రి. అయితే అత్యుత్తమమయిన నివాసం మాత్రం దేవుని వద్దనే ఉంది.
15. వారికి చెప్పు : 'దీనికన్నా మేలైన వస్తువు ఏదో నేను మీకు తెలుపనా? దైవానికి భయపడేవారి కొరకు వారి ప్రభువు వద్ద కాలువలు ప్రవహించే స్వర్గవనాలు ఉన్నాయి. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. అక్కడ వారి కొరకు పరిశుద్ధులైన భార్యలు ఉంటారు. వారికి దేవుని ప్రసన్నత ప్రాప్తమవు

زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ
النِّسَآءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ
مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ
الْمُسَوَّمَةِ وَالْاَنْعَامِ وَالْحَرْثِ ؕ ذٰلِكَ
مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَاللّٰهُ عِنْدَهٗ
حُسْنُ الْمَاٰبِ ﴿۱۴﴾ قُلْ اَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ
مِّنْ ذٰلِكُمْ ؕ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ رَبِّهِمْ
جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا وَ اَزْوَاجٌ مُّطَهَّرَةٌ
وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ؕ وَاللّٰهُ بَصِيْرٌ

తుంది. దేవుడు తన దాసులను కనిపెట్టు కునే ఉన్నాడు. 16. వారిలా విన్నవించు కుంటారు : 'మా ప్రభూ! మేము విశ్వసించాము.కనుక మా పాపాలను క్షమించు. మమ్మ నరకాగ్ని యాతన నుండి కాపాడు.' 17. వారు సహనమూర్తులు, సత్యసంధులు, విధేయులు (దైవ మార్గంలో) ఖర్చుపెట్టేవారలు, రాత్రి చివరి ఘడియల్లో క్షమాభిక్షను అర్థించే వారు.

بِالْعِبَادِ ۝ اَلَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ
اِنَّنَآ اٰمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَقِنَا
عَذَابَ النَّارِ ۝١٦ اَلصّٰبِرِيْنَ
وَالصّٰدِقِيْنَ وَالْقٰنِتِيْنَ وَالْمُنْفِقِيْنَ
وَالْمُسْتَغْفِرِيْنَ بِالْاَسْحَارِ ۝١٧

---

ప్రపంచం పరీక్షా స్థలం. అందుకే ఇక్కడి వస్తువులలో మనిషికి ఆకర్షణ ఉంచబడింది. ఎవడు బాహ్య ఆకర్షణలను చూసి ప్రాపంచిక వస్తువులలో మునిగిపోతాడో, మరెవడు ప్రాపంచిక ఆకర్షణలకు చిత్తవకుండా పరలోకంలోని అగోచరవస్తువులపై దృష్టిని నిలుపుతాడో దేవుడు చూడదలిచాడు. ప్రాపంచిక వస్తువుల ద్వారా మనిషికి సౌఖ్యమబ్బుతుంది. ఆ వస్తువుల ద్వారా సమాజంలో తనకొక అంతస్తు లభిస్తుందని మనిషి అనుకుంటాడు. ఆ వస్తువుల్ని తన స్టేటస్ సింబల్‌గా భావిస్తాడు. అతని శ్రద్ధాసక్తులు, కార్యకలాపాలన్నీ ఆలుబిడ్డల, సిరిసంపదల చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. ఈ ప్రాపంచిక మక్కువే మనిషిని పరలోక విషయాల గురించి ఆలోచించనివ్వదు. ప్రాపంచిక వస్తుసంపద పట్ల మక్కువ అతనిని పరలోకం విషయంలో అలసత్వానికి లోనుచేస్తుంది. ఆలుబిడ్డల 'భవిష్యత్తు' కోసం అహోరాత్రులు చింతన చేస్తూ ఉండే మనిషికి ఈ ప్రపంచం అవతల కూడా ఒక 'భవిష్యత్తు' ఉందని, దాని కోసం కూడా సన్నాహాలు చేయాలన్న స్పృహ రాదు. ప్రపంచంలో తన నివాసగృహాన్ని కళకళలాడేలా చేసుకోవాలని పరితపించే మనిషికి, ఇది కాకుండా మరో 'నివాసగృహం' ఉందన్న ఆలోచన తట్టదు. ప్రపంచంలోని ప్రాపర్టీ డీలింగ్స్ కోసం పొద్దస్తమానం పరుగులు తీసే అతనికి మరో 'ప్రాపర్టీ' కూడా ఉందని, దాని కోసం అంకితం కావలసి ఉందన్న ధ్యాస రాదు. కాని ఈ రకమైన వస్తువులన్నీ ప్రస్తుత తాత్కాలిక ప్రపంచపు తళుకుబెళుకులే. రానున్న సుదీర్ఘజీవితంలో ఇవి ఏవిధంగానూ ఉపయోగపడవు.

ఇకపోతే; పరలోకంలోని శాశ్వత జీవితాన్ని తన శ్రద్ధాసక్తులకు కేంద్రంగా చేసుకున్న వాని జీవితం ఎలాంటిదో తెలుసా? ప్రాపంచిక ఆర్భాటాలు అతని

కంటికి చాలా అల్పంగా కనిపిస్తాయి. పరలోక వ్యవహారం అంతా దేవుని చేతుల్లో ఉందన్న నమ్మకంతో అతను జీవిస్తూ ఉంటాడు. తత్ఫలితంగా అతను అందరికన్నా ఎక్కువగా అల్లాహ్‌కు భయపడతాడు. అతను అన్నిటికన్నా అధికంగా పరలోకాన్ని ఆశిస్తాడు. వ్యవహారాలలో అతను తన మనోరథం వెనుక పరుగెత్తకుండా దేవుని న్యాయస్థానాన్ని దృష్టియందుంచుకొని తన వైఖరిని మలచుకుంటాడు. అతని మాటలకు – చేతలకు మధ్య వైరుధ్యం ఉండదు. అతని మిగులు ధనం అతని స్వంతమై ఉండదు. అది దేవుని కొరకు అంకితమైపోతుంది. దైవమార్గంలో నడవటంలో ఎన్ని కష్టాలొచ్చినప్పటికీ అతను సహన స్థయిర్యాలతో నిలబడతాడు. ఎందుకంటే అల్లాహ్‌ను విడిచిపెడితే ఇక తనకు ఆశ్రయం ఇచ్చే వారెవరూ ఉండరని అతనికి తెలుసు. దేవుడు జ్ఞాపకం రాగానే అతని అంతరాళం ఆనందాతిశయంతో ఉవ్విళ్ళూరు తుంది. అతని ఒంటరితనం దేవుని సహవాసంలో గడుస్తూ ఉంటుంది. దేవుని ఔన్నత్యం ముందు అతనికి తన ఉనికి తప్పుల తడకగా కనిపిస్తుంది – “దేవా! నన్ను క్షమించు” అని అనటం తప్ప అతని వద్ద మరో పలుకు ఉండదు.

18. తాను తప్ప మరో దేవుడు లేడన్న విషయానికి స్వయంగా అల్లాహ్, ఆయన దూతలు, జ్ఞాన సంపన్నులు సాక్షులుగా ఉన్నారు. ఆయనే న్యాయపాలకుడు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ఆయన సర్వశక్తిమంతుడు, వివేక వంతుడు. 19. దేవుని దృష్టిలో నిజధర్మం ఇస్లాం మాత్రమే. గ్రంథం వొసగబడిన ప్రజలు తమ వద్దకు జ్ఞానం వచ్చేసిన మీదటే – పరస్పరం పంతాలకుపోయి – విభేదించుకున్నారు. దేవుని సూచనల పట్ల ఎవరు తిరస్కార వైఖరిని అవలం బించినా, దేవుడు శీఘ్రంగానే వారి లెక్క తీసుకుంటాడు. 20. ఆ తరువాత కూడా వారు నీతో గనక వాదులాడితే, ‘నేను దైవాజ్ఞ ముందు తల ఒగ్గాను. నా అను చరులు కూడా దైవ విధేయతకు అంగీ

شَهِدَ اللّٰهُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۙ
وَالْمَلٰٓئِكَةُ وَاُولُوا الْعِلْمِ قَآئِمًۢا بِالْقِسْطِ ؕ
لَآ اِلٰهَ اِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿١٨﴾ اِنَّ
الدِّيْنَ عِنْدَ اللّٰهِ الْاِسْلَامُ ۗ وَمَا
اخْتَلَفَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اِلَّا مِنْۢ
بَعْدِ مَا جَآءَهُمُ الْعِلْمُ بَغْيًۢا بَيْنَهُمْ ؕ
وَمَنْ يَّكْفُرْ بِاٰيٰتِ اللّٰهِ فَاِنَّ اللّٰهَ سَرِيْعُ
الْحِسَابِ ﴿١٩﴾ فَاِنْ حَآجُّوْكَ فَقُلْ
اَسْلَمْتُ وَجْهِىَ لِلّٰهِ وَمَنِ اتَّبَعَنِ ؕ
وَقُلْ لِّلَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ وَالْاُمِّيّٖنَ
ءَاَسْلَمْتُمْ ؕ فَاِنْ اَسْلَمُوْا فَقَدِ

اهْتَدَوْا ۚ وَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ
الْبَلَاغُ ۗ وَاللَّهُ بَصِيرٌ بِالْعِبَادِ ﴿٢٠﴾ إِنَّ ع
الَّذِينَ يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ
النَّبِيِّينَ بِغَيْرِ حَقٍّ وَيَقْتُلُونَ الَّذِينَ
يَأْمُرُونَ بِالْقِسْطِ مِنَ النَّاسِ
فَبَشِّرْهُمْ بِعَذَابٍ أَلِيمٍ ﴿٢١﴾ أُولَٰئِكَ
الَّذِينَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا
وَالْآخِرَةِ وَمَا لَهُمْ مِنْ نَاصِرِينَ ﴿٢٢﴾

కరించారు' అని వారికి చెప్పు. 'మీరు కూడా ఇదే విధంగా ఆత్మ సమర్పణకు సిద్ధంగా ఉన్నారా?' అని గ్రంథం కల వారిని, నిరక్షరాస్యులను అడుగు. వారు గనక సమర్పణా భావానికి అంగీకరించి నట్లయితే వారు సన్మార్గం పొందినట్లే. ఒకవేళ వారు విముఖత చూపితే సందే శాన్ని అందజేయటం వరకే నీ బాధ్యత. దేవుడు తన దాసులను గమనిస్తూనే ఉన్నాడు. 21. నిశ్చయంగా ఎవరయితే దైవ సూచనలను నిరాకరిస్తూ, అన్యా యంగా దైవప్రవక్తలను చంపుతూ, ప్రజా బాహుళ్యంలో న్యాయం ధర్మాలను గురించి ఉపదేశించేవారిని కూడా సంహరిస్తున్నారో, అలాంటి వారికి బాధాకరమయిన యాతన ఉందన్న శుభవార్తను వినిపించు. 22. అలాంటి వారి కర్మలు ఇహలోకంలోనూ, పర లోకంలోనూ వ్యర్థమైపోయాయి. వారికి సహాయపడే వారెవరూ ఉండరు.

---

విశ్వానికి దేవుడు ఒకే దేవుడు. ఆయన న్యాయాన్ని, సమత్వం సమతూకాలను ఇష్టపడతాడు. ఆకాశ గ్రంథాలన్నీ – తమ అసలు సిసలు స్వరూపంలో – ఈ విషయాన్నే చాటి చెబుతున్నాయి. సువిశాలమైన జగతిని ఈ నిజప్రభువు తన దూతల ద్వారా నడిపిస్తున్నాడు. ఆయన సంపూర్ణంగా ఉండవలసిన విధంగానే ఉన్నాడు. ఈ జగతి ఓ అవిభాజ్యమైన ఏకాంకం. దీనిని బట్టి విదితమయ్యేదేమిటంటే ఈ జగతి అంతటికీ నిర్వాహకుడు ఒక్కడే. అలాగే ఈ జగతిలోని ప్రతి వస్తువూ అది ఉండవలసిన చోటే ఉండటం, అది తన కక్ష్యను ఉల్లంఘించకపోవటాన్ని బట్టి విదితమయ్యేదేమిటంటే దీని కర్త అయిన దేవుడు సమత్వం – సమతూకాలను అమితంగా ఇష్టపడతాడు. అన్యాయాన్ని, అసమతౌల్యాన్ని ఆయన సుతరామూ ఇష్టపడడు. అలాంటి దేవుడు మానవుని వ్యవహారంలో న్యాయవిరుద్ధమైన విషయాలను ఎలా సమ్మతిస్తాడు?

జగతిలోని ప్రతి వస్తువు సంపూర్ణంగా 'ముస్లిం' (విధేయతకు తల ఒగ్గి ఉన్నది). అది తన విధి నిర్వహణలో దేవుడు నిర్ధారించిన దానిని అతిక్రమించటం లేదు. మనిషి నుండి కూడా ఇదే వైఖరి ఆశించబడుతుంది. ఇప్పుడు మనిషి చేయ వలసిందేమిటంటే, అతను తన ప్రభువును తెలుసుకోవాలి. ఆయన కోరినట్లుగా తన జీవితాన్ని మలచుకోవాలి. అల్లాహ్‌ను తప్ప వేరొకరిని తన శ్రద్ధాభక్తులకు కేంద్రంగా చేసుకోరాదు.

ఈ నిజమైన విధేయతా పిలుపే ఖుర్ఆన్ పిలుపు. దీనితో విభేదించే వారికి విషయం అర్థం కాక కాదు. దీనిని ఒప్పుకుంటే ఖుర్ఆన్ పిలుపు ఇచ్చేవాని ఆధిక్యతను అంగీకరించినట్లవుతుందన్న అసూయతో వారందుకు సుముఖంగా ఉండరు. తిన్నగా సత్యాన్ని ఒప్పుకొనే బదులు సత్యం చెప్పే వారి నోరు నొక్కేయాలని చూస్తారు. అయితే దేవుని ప్రపంచంలో ఇది సంభవం కాదు. సత్య పిలుపు ఇచ్చేవాని నోరు నొక్కేయాలన్న వారి తలబిరుసుతనం బెడిసి కొడుతుంది. దేవుని ధర్మకాంట నెలకొన్ననాడు వారిలోని తప్పొప్పుల సరుకంతా బయటపడుతుంది. వారి నమ్మకాలన్నీ వట్టి ఊహలు తప్ప మరేమీ కావని తేలిపోతుంది. నిజమైన ఆధారం దైవనిదర్శనం. నిదర్శనం ముందు తల వంచనివాడు దేవుని ముందు తలవంచడు. ఇలాంటి వారు ప్రళయదినాన దిక్కులేని వారుగా లేపబడతారు.

23. గ్రంథంలోని ఒక భాగం ఇవ్వ బడిన వారిని నీవు చూడలేదా? వారి మధ్య (గల విభేదాలపై) తీర్పు ఇచ్చేం దుకు వారిని దైవగ్రంథం వైపు పిలిచి నపుడు, వారిలోని ఒక వర్గం ముఖం త్రిప్పుకుని వెళ్ళిపోతుంది. 24. దీనికి కారణం; 'నరకాగ్ని మమ్మల్ని లెక్కించ దగిన కొన్నాళ్ళు తప్ప తాకదు' అని వారు పలకటమే. వారి ఈ కాల్పనిక విషయాలే ధర్మం విషయంలో వారిని మోసంలో పడవేశాయి. 25. మేము వారిని సమావేశపరిచే ఆ రోజు వారి పరిస్థితి ఏమిటి? ఆ రోజు రావటంలో ఎంతమాత్రం సందేహం లేదు. అప్పుడు

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ
الْكِتَٰبِ يُدْعَوْنَ إِلَىٰ كِتَٰبِ اللَّهِ لِيَحْكُمَ
بَيْنَهُمْ ثُمَّ يَتَوَلَّىٰ فَرِيقٌ مِّنْهُمْ وَهُم
مُّعْرِضُونَ ﴿٢٣﴾ ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لَن
تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَّعْدُودَٰتٍ ۖ
وَغَرَّهُمْ فِي دِينِهِم مَّا كَانُوا
يَفْتَرُونَ ﴿٢٤﴾ فَكَيْفَ إِذَا جَمَعْنَٰهُمْ
لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ وَوُفِّيَتْ كُلُّ

نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٥﴾
قُلِ اللَّهُمَّ مَالِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ
مَن تَشَاءُ وَتَنزِعُ الْمُلْكَ مِمَّن تَشَاءُ
وَتُعِزُّ مَن تَشَاءُ وَتُذِلُّ مَن تَشَاءُ
بِيَدِكَ الْخَيْرُ إِنَّكَ عَلَىٰ كُلِّ شَيْءٍ
قَدِيرٌ ﴿٢٦﴾ تُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ
وَتُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ وَتُخْرِجُ الْحَيَّ
مِنَ الْمَيِّتِ وَتُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ
وَتَرْزُقُ مَن تَشَاءُ بِغَيْرِ حِسَابٍ ﴿٢٧﴾

ప్రతి వ్యక్తికీ అతను సంపాదించుకున్న దాని పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరగదు. 26. ఇలా అను : 'ఓ అల్లాహ్! సామ్రాజ్యానికి అధిపతీ! నీవు కోరిన వారికి రాజ్యాధి కారం ప్రసాదిస్తావు. నీవు కోరిన వారి నుండి రాజ్యాధికారాన్ని లాక్కుంటావు. నీవు తలచిన వారికి గౌరవం వొసగు తావు. నీవు తలచిన వారిని పరాభవం పాల్జేస్తావు. మేలు అంతా నీ చేతుల్లోనే ఉంది. నిశ్చయంగా నీకు అన్నింటిపై పూర్తి అధికారం ఉంది. 27. నీవు రాత్రిని పగటిలోనికి ప్రవేశింప జేస్తు న్నావు. పగటిని రాత్రిలోనికి ప్రవేశపెడు తున్నావు. నీవు ప్రాణంలేని దాని నుండి ప్రాణమున్న దానిని వెలికి తీస్తున్నావు. ప్రాణమున్న దాని నుండి ప్రాణం లేని దానిని తీస్తున్నావు. నీవు కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసా దిస్తావు.'

---

దైవమార్గదర్శకత్వం ఒకే మార్గదర్శకత్వం. అది వివిధ జాతులవారు మాట్లాడే భాషల్లో ఆయా ప్రవక్తలపై అవతరింపజేయబడుతూ వచ్చింది. అదే ఖుర్ఆన్ రూపంలో అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స)పై అవతరింపజేయబడింది. ఈ సారూప్యం వల్ల ఆకాశగ్రంథాలను నమ్మి నడచుకునే వారికి ఖుర్ఆన్ సందేశాన్ని తెలుసుకోవటం కష్టమేమీ కాదు. ఖుర్ఆన్ సందేశంలోనూ, వెనుకటి ఆకాశ గ్రంథాలలోనూ వ్యత్యాసమనేది ఎక్కడైనా ఉంటే ఖుర్ఆన్ సందేశం ఆ ప్రక్షిప్తాల నుండి దైవధర్మాన్ని వేరు పరుస్తుంది. అయినప్పటికీ చాలామంది ఖుర్ఆన్ సందేశాన్ని ఎందుకు తృణీకరిస్తున్నట్లు? అంటే ఖుర్ఆన్ సందేశాన్ని వారు తమ కొరకు సీరియస్‌గా తీసుకోవటంలేదు. తమ స్వకల్పిత విశ్వాసాల ప్రాతిపదికపై వారు నరకాగ్ని నుండి సురక్షితంగా ఉన్నామని ఊహించుకున్నారు. తాము కల్పించుకున్న సిద్ధాంతం ప్రకారం

మసలుకోకపోతే తమ మోక్షం ప్రమాదంలో పడుతుందని వారనుకుంటున్నారు. కాని ధర్మకాంటా నెలకొన్ననాడు వారికి తెలిసివస్తుంది– తాము వట్టి భ్రమల వలయంలో చిక్కుకున్నామని!

అన్ని రకాల గౌరవోన్నతులు అల్లాహ్ ఆధీనంలో ఉన్నాయి. ఈనాటి పెత్తందార్ల దృష్టిలో అనామకులుగా కనిపిస్తున్న వారిని దేవుడు గౌరవ స్థానాలలో ప్రతిష్ఠింపజేయవచ్చు. ఈనాడు జ్ఞాన పీఠాలను అధిరోహించిన వారిచేత 'అజ్ఞాని'గా ముద్రవేయబడిన వ్యక్తి ద్వారానే దేవుడు జ్ఞాన సరోవరాన్ని ప్రవహింపజేయవచ్చు. దేవుడు సువిశాల ప్రాతిపదికపై అనుదినం తన అద్భుతాలను చూపిస్తున్నాడు. ఆయన చీకటిని వెలుగుపై కప్పివేస్తున్నాడు. వెలుగును చీకటిపై ఆవరింపజేస్తున్నాడు. ఆయన నిర్జీవమైన వస్తువుల నుండి సజీవమైన వాటిని వెలికి తీస్తున్నాడు. సజీవమైన వాటినుండి నిర్జీవమైన వాటిని తీస్తున్నాడు. దేవుని ఇదే అద్భుతం మానవ చరిత్రలో కూడా ప్రస్ఫుటమైనట్లయితే అందులో ఆశ్చర్యమెందుకు? సత్యం పేరిట అసత్య కార్యకలాపాలు సాగించేవారు సతతం సత్య వ్యతిరేకులుగానే వ్యవహరిస్తారు. సత్య సందేశ ప్రదాత నిలువనీడ లేకుండా చేయబడతాడు. అతని ఉపాధి అవకాశాలు కొల్లగొట్టబడతాయి. అయితే అలాంటి వ్యక్తి ప్రత్యక్షంగా దైవరక్షణలో ఉంటాడు. ఆయన అతనికి ప్రత్యేకంగా ఉపాధినిస్తాడు. ఇతరులకు వారి శ్రమను బట్టి లెక్కప్రకారం ఉపాధిని ఇస్తే ఇతనికి మాత్రం లెక్కలేనంత ఉపాధి వొసగబడుతుంది.

28. విశ్వసించినవారు, తమ తోటి విశ్వాసులను విడిచిపెట్టి సత్య తిరస్కారులను మిత్రులుగా చేసుకోరాదు. ఇలా చేసేవాడికి నిజదైవంతో ఎట్టి సంబంధం లేదు. అయితే వారి అపకారం నుండి రక్షణోపాయంగా అలా చేస్తే తప్పు లేదు. తనకు మాత్రమే భయపడవలసినదిగా దేవుడు మిమ్మల్ని సావధాన పరుస్తున్నాడు. 29. వారికి చెప్పు: 'మీ అంతర్యాల్లో ఉన్నదానిని మీరు దాచినా లేదా వెల్లడించినా దేవుడు మాత్రం దానిని తప్పక తెలుసుకుంటాడు. భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనకు తెలుసు.

لَا يَتَّخِذِ الْمُؤْمِنُوْنَ الْكٰفِرِيْنَ اَوْلِيَآءَ
مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ۚ وَمَنْ يَّفْعَلْ
ذٰلِكَ فَلَيْسَ مِنَ اللّٰهِ فِيْ شَيْءٍ اِلَّآ اَنْ
تَتَّقُوْا مِنْهُمْ تُقٰىةً ۗ وَيُحَذِّرُكُمُ اللّٰهُ
نَفْسَهٗ ۗ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿۲۸﴾ قُلْ اِنْ
تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ
يَعْلَمْهُ اللّٰهُ ۗ وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ
وَمَا فِي الْاَرْضِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ

దేవుడు సమస్తంపై సర్వాధికారం కల వాడు.' 30. ఏ రోజున ప్రతి వ్యక్తీ తాను చేసుకున్న సత్కర్మను, తన దుష్కర్మను కూడా తన ముందరే చూసుకుంటాడో, ఆనాడు ప్రతి మనిషీ తనకూ – దానికీ (ఆ దినానికి) మధ్య అంతరం ఏర్పడితే ఎంత బాగుండు! అని అభిలషిస్తాడు. తనకు భయపడవలసిందిగా దేవుడు మిమ్మల్ని సావధానపరుస్తున్నాడు. దేవుడు తన దాసుల పట్ల అమిత మయిన కనికరం కలవాడు. 31. వారికి చెప్పు :'మీరు నిజంగా దైవాన్ని ప్రేమించే వారే అయితే, మీరు నన్ను అనుసరించండి. దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను క్షమిస్తాడు. దేవుడు అపారంగా క్షమించేవాడు, అమితంగా దయ దలిచేవాడు.' 32. వారితో అను : 'దైవానికీ, దైవప్రవక్తకూ విధేయత చూపండి. ఒకవేళ వారు గనక మరలిపోతే, నిశ్చయంగా దేవుడు సత్య తిరస్కారులను ఇష్టపడడు.

قَدِيْرٌ ﴿٢٩﴾ يَوْمَ تَجِدُ كُلُّ نَفْسٍ مَّا
عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا ۚۖ وَّمَا عَمِلَتْ
مِنْ سُوْٓءٍ ۚ تَوَدُّ لَوْ اَنَّ بَيْنَهَا وَبَيْنَهٗٓ
اَمَدًا بَعِيْدًا ۗ وَيُحَذِّرُكُمُ اللّٰهُ
نَفْسَهٗ ۗ وَاللّٰهُ رَءُوْفٌ بِالْعِبَادِ ﴿٣٠﴾ قُلْ
اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ
يُحْبِبْكُمُ اللّٰهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ۗ
وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٣١﴾ قُلْ اَطِيْعُوا
اللّٰهَ وَالرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ لَا
يُحِبُّ الْكٰفِرِيْنَ ﴿٣٢﴾

---

విశ్వాసి (మోమిన్) మానవులందరి యెడల మంచిగా, న్యాయంగా ప్రవర్తించే వాడై ఉంటాడు. ఇందులో ముస్లిం అనీ, ముస్లిమేతరుడనీ ఎలాంటి విచక్షణ లేదు. అయితే ముస్లిమేతరులతో చేసే స్నేహం ముస్లింల ప్రయోజనాలను పణంగా పెట్టేలా ఉండరాదు. ఇలాంటి స్నేహం ధర్మసమ్మతం కాదు. ఒకవేళ ఒక ముస్లింగానీ, ఒక ముస్లిం వర్గం గానీ ఏ సందర్భంలోనయినా తమ రక్షణ దృష్ట్యా ముస్లిమేతరులతో సంబంధం ఏర్పరచుకుంటే అందులో తప్పులేదు. అల్లాహ్ సంకల్పాన్ని చూస్తాడు. ఇలాంటి విషయంలో సంకల్పం నిష్కల్మషంగా ఉంటే దేవుడు నిలదీయడు. అయితే ఈ వ్యవహారాలలో అత్యంత కీలకమైన అంశం దైవభీతి(తఖ్వా). మనిషి ఏ విషయంలో నయినా తన వైఖరిని అవలంబించేటప్పుడు, అల్లాహ్ తన నుండి లెక్క తీసుకోనున్నాడని

ఒకటికి నాల్గు సార్లు బాగా ఆలోచించుకోవాలి. ఆయన న్యాయ తరాజులో అన్యాయవర్తనుడుగా తేలినవాడు తప్పకుండా శిక్షార్హుడవుతాడు. దేవుని నుండి ఏ విషయం కూడా కనుమరుగై లేదు. మనిషి ఒక పనిని బహిరంగంగా చేసినా, చాటుగా చేసినా దానిని దేవుడు తెలుసుకుంటాడు. పరీక్షా తెర తొలగి, పరలోకం ముందుకు వచ్చినప్పుడు మనిషి చేసుకున్న కర్మల ఫలం అతని ఎదుట ఉంటుంది. ఆ దృశ్యం చాలా కఠోరంగా ఉంటుంది. ప్రపంచంలో మనిషి ఏ ఏ రుచులను మరిగేవాడో, వాటి నుండి ఆ రోజు బహుదూరం వెళ్ళిపోవాలనుకుంటాడు.

అల్లాహ్ ఒక మనిషిలోని ఇస్లాం కోసం అతని ఆంతర్యాన్ని చూస్తాడు. ఆంతర్యంలో అల్లాహ్ పట్ల ప్రగాఢమైన ప్రేమ ఉన్నవాడే సిసలైన విశ్వాసి. ఇలాంటి వారే దేవుని ప్రేమకు, కరుణకు పాత్రులు. ఈ విధంగా అల్లాహ్‌తో ప్రగాఢ సంబంధం ఏర్పరచుకున్న వ్యక్తి వల్ల పొరపాట్లు జరిగినా అల్లాహ్ మన్నిస్తాడు. అల్లాహ్ తల బిరుసుల పాలిట మహాకఠినుడు. అయితే వినయ వినమ్రతల వైఖరిని అవలంబించే వారి యెడల అల్లాహ్ మృదు మనస్కుడు.

ఒకరి హృదయంలో ఎవరి పట్ల అయినా ప్రగాఢమైన ప్రేమ నాటుకున్నప్పుడు ప్రేమించబడేవానికి బద్ధవిరోధిగా ఉన్న వ్యక్తి ప్రేమ కూడా ఆ హృదయంలో ఇమడజాలదు. దాంతోపాటు ప్రేమించబడేవాడు స్వామి, యజమాని అయి ఉన్నప్పుడు ఆ ప్రేమ కేవలం ప్రేమగానే ఉండిపోదు, అది విధేయతా భావాన్ని కూడా సంతరించుకుంటుంది. దైవాన్ని ప్రగాఢంగా ప్రేమించిన తరువాత కూడా దైవవిరోధుల పట్ల గల ప్రేమ హృదయంలో నుండి తొలగకపోతే ఆ ప్రేమ ప్రేమేకాదు, అదొక బూటకం. అలాంటి వ్యక్తి దైవసన్నిధిలో తిరస్కారిగానే పరిగణించబడతాడు తప్ప అంగీకరించినవాడుగా భావించబడడు. – దైవప్రవక్త ముహమ్మద్(స) పరిపూర్ణ దైవదాసుడు అని అల్లాహ్ స్వయంగా సాక్ష్యమిస్తున్నాడు. కాబట్టి దైవ దాస్యంతో కూడిన జీవనం కోసం దైవప్రవక్తనే ఆదర్శంగా తీసుకోవాలి. ఇదే ప్రపంచంలో ఏకైక ప్రమాణబద్ధమైన ఆదర్శం.

33. నిశ్చయంగా దేవుడు ఆదమ్‌ను, నూహును, ఇబ్రాహీమ్ కుటుంబీకులను, ఇమ్రాన్ పరివారాన్నీ లోకవాసులపై (మార్గదర్శకులుగా) ఎన్నుకున్నాడు. 34. వారిలో కొందరు కొందరికి సంతానం. దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసిన

إِنَّ اللّٰهَ اصْطَفٰىٓ اٰدَمَ وَنُوْحًا وَّاٰلَ
إِبْرٰهِيْمَ وَاٰلَ عِمْرٰنَ عَلَى الْعٰلَمِيْنَ ﴿٣٣﴾
ذُرِّيَّةًۢ بَعْضُهَا مِنْۢ بَعْضٍ ۗ وَاللّٰهُ سَمِيْعٌ

వాడు. 35. ఇమ్రాన్ భార్య ప్రార్థించి నప్పటి విషయం: 'నా ప్రభూ! నా గర్భంలో ఉన్న దానిని నీ సేవకు అంకితం చేయాలని మొక్కుకున్నాను. దానిని (ఆ శిశువును బాదరబందీ లన్నింటి నుండి) స్వేచ్ఛగా ఉంచుతాను. నా నుండి దీనిని స్వీకరించు. నిశ్చ యంగా నీవు సర్వం వినేవాడవు, సమస్తం తెలిసినవాడవు.' 36. తరువాత ఆమె ప్రసవించినపుడు, 'ప్రభూ! నేను ఆడపిల్లను కన్నాను' అంది. ఆమె కన్న దేదో దైవానికి బాగా తెలుసు. మగపిల్ల వాడు ఆడపిల్ల వంటివాడు కాడు – 'నేనీ బిడ్డకు మర్యమ్ అని నామకరణం చేస్తున్నాను. ఈమెనూ, ఈమె సంతానాన్ని శాపగ్రస్తుడయిన సాతాను బారి నుండి (సురక్షితంగా ఉండేందుకు) నీకు అప్ప గిస్తున్నాను' అని ఆమె అంది. 37. ఆమె ప్రభువు ఆ పసిపాపను ఉత్తమ రీతిలో స్వీకరించాడు. ఉత్తమ రీతిలోనే పెంపకం ఏర్పాట్లు చేశాడు. జక రియ్యాకు ఆమె పోషణా బాధ్యతను అప్పగించాడు. జకరియ్యా ఆమె గదిలోకి వెళ్ళినప్పుడల్లా అక్కడ ఆహార పదార్థాలు కనిపించేవి. 'మర్యమ్! ఇవన్నీ నీకు ఎక్కడి నుండి లభిస్తున్నాయి?' అని అతను అడిగితే, 'ఇవి దేవుని వద్ద నుండి' అని ఆమె చెప్పేది. నిశ్చయంగా దేవుడు తాను కోరిన వారికి లెక్కకు మించిన ఉపాధిని ప్రసాదిస్తాడు. 38. అప్పుడు

عَلِيمٌ ﴿٣٤﴾ إِذْ قَالَتِ امْرَأَتُ عِمْرَانَ
رَبِّ إِنِّي نَذَرْتُ لَكَ مَا فِي بَطْنِي
مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّي ۖ إِنَّكَ أَنْتَ
السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٥﴾ فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ
رَبِّ إِنِّي وَضَعْتُهَا أُنْثَىٰ وَاللَّهُ أَعْلَمُ
بِمَا وَضَعَتْ وَلَيْسَ الذَّكَرُ
كَالْأُنْثَىٰ ۖ وَإِنِّي سَمَّيْتُهَا مَرْيَمَ وَإِنِّي
أُعِيذُهَا بِكَ وَذُرِّيَّتَهَا مِنَ الشَّيْطَانِ
الرَّجِيمِ ﴿٣٦﴾ فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ
حَسَنٍ وَأَنْبَتَهَا نَبَاتًا حَسَنًا وَكَفَّلَهَا
زَكَرِيَّا ۖ كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا
الْمِحْرَابَ وَجَدَ عِنْدَهَا رِزْقًا ۖ قَالَ
يَا مَرْيَمُ أَنَّىٰ لَكِ هَٰذَا ۖ قَالَتْ هُوَ مِنْ
عِنْدِ اللَّهِ ۖ إِنَّ اللَّهَ يَرْزُقُ مَنْ يَشَاءُ
بِغَيْرِ حِسَابٍ ﴿٣٧﴾ هُنَالِكَ دَعَا زَكَرِيَّا
رَبَّهُ ۖ قَالَ رَبِّ هَبْ لِي مِنْ لَدُنْكَ
ذُرِّيَّةً طَيِّبَةً ۖ إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ ﴿٣٨﴾

జకరియ్యా తన ప్రభువును ప్రార్థిస్తూ ఇలా అన్నాడు : 'నా ప్రభూ! నీ వద్ద నుండి నాకు సుగుణ సంతానాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవు మొరను ఆలకించే వాడవు.' 39. అతను తన కుటీరంలో నిలబడి నమాజు చేస్తుండగా దైవ దూతలు అతనిని పిలిచి, '(జకరియ్యా!) దేవుడు నీకు యహ్యా శుభవార్త ఇస్తున్నాడు. అతను దైవవాక్కును ధ్రువీకరించే వాడై ఉంటాడు. విశిష్ఠ నాయకుడుగా ఉంటాడు. ఇంద్రియ నిగ్రహం గలవాడై ఉంటాడు. సత్పురుషుల కోవకు చెందిన ప్రవక్త అయి ఉంటాడు' అన్నారు. 40. జకరియ్యా ఇలా అన్నాడు, 'నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? నేనా ముసలి వాణ్ణి. నా భార్య గొడ్రాలు.' దానికి, 'అలాగే జరుగుతుంది. దేవుడు తలచుకున్న దానిని చేసి తీరుతాడు' అని సెలవీయబడింది. 41. 'నా ప్రభూ! నా కొరకు ఏదయినా సూచనను నిర్ధారించు' అని జకరియ్యా విజ్ఞప్తి చేసుకోగా, 'నీ కొరకు సూచన ఏమిటంటే, నువ్వు మూడు రోజుల వరకూ ప్రజలతో మాట్లాడలేవు. అయితే సైగలు చేయ గలవు. నీ ప్రభువును అత్యధికంగా ధ్యానిస్తూ ఉండు. సాయంత్రం, ఉదయం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు' అని అనబడింది. 42. దైవ దూతలు ఇలా అన్నారు : 'ఓ మర్యమ్! దేవుడు నిన్ను ఎన్నుకున్నాడు. నిన్ను పరిశుద్ధపరిచాడు. మహిళా జగతికి

فَنَادَتْهُ الْمَلٰٓئِكَةُ وَهُوَ قَآئِمٌ يُّصَلِّيْ فِي
الْمِحْرَابِ ۙ اَنَّ اللّٰهَ يُبَشِّرُكَ بِيَحْيٰى
مُصَدِّقًا ۢ بِكَلِمَةٍ مِّنَ اللّٰهِ وَسَيِّدًا
وَّحَصُوْرًا وَّنَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ﴿٣٩﴾
قَالَ رَبِّ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّقَدْ
بَلَغَنِيَ الْكِبَرُ وَامْرَاَتِيْ عَاقِرٌ ؕ قَالَ
كَذٰلِكَ اللّٰهُ يَفْعَلُ مَا يَشَآءُ ﴿٤٠﴾ قَالَ
رَبِّ اجْعَلْ لِّيْٓ اٰيَةً ؕ قَالَ اٰيَتُكَ اَلَّا
تُكَلِّمَ النَّاسَ ثَلٰثَةَ اَيَّامٍ اِلَّا رَمْزًا ؕ
وَاذْكُرْ رَّبَّكَ كَثِيْرًا وَّسَبِّحْ بِالْعَشِيِّ
ع وَالْاِبْكَارِ ﴿٤١﴾ وَاِذْ قَالَتِ الْمَلٰٓئِكَةُ
يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ اصْطَفٰكِ وَطَهَّرَكِ
وَاصْطَفٰكِ عَلٰى نِسَآءِ الْعٰلَمِيْنَ ﴿٤٢﴾
يٰمَرْيَمُ اقْنُتِيْ لِرَبِّكِ وَاسْجُدِيْ
وَارْكَعِيْ مَعَ الرّٰكِعِيْنَ ﴿٤٣﴾ ذٰلِكَ مِنْ
اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ؕ وَمَا
كُنْتَ لَدَيْهِمْ اِذْ يُلْقُوْنَ اَقْلَامَهُمْ

చెందిన వారందరిపై నీకు ప్రాధాన్యతను ఇస్తూ, నీ ఎంపిక చేశాడు. 43. ఓ మర్యమ్! నువ్వు నీ ప్రభువుకు విధేయురాలివై ఉండు. ఆయన సన్నిధిలో సాష్టాంగపడుతూ ఉండు. మోకరిల్లే వారితో పాటు నీవూ వినమ్రతతో మోకరిల్లుతూ ఉండు.' 44. ఇవి అగోచర విషయాలు. వీటిని నీకు దివ్య వాణి (వహీ) ద్వారా తెలియజేస్తున్నాము. మర్యమ్ సంరక్షకులుగా ఎవరుండాలి? అన్నదాని గురించి వారు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నప్పుడు గానీ, వారు పరస్పరం గొడవపడినప్పుడు గానీ నీవు అక్కడ లేవు కదా!

أَيُّهُمْ يَكْفُلُ مَرْيَمَ ۖ وَمَا كُنتَ لَدَيْهِمْ إِذْ يَخْتَصِمُونَ ﴿٤٤﴾

---

దేవుడు జకరియ్యాకు వృద్ధాప్యంలో సంతానమొసగాడు. హజ్రత్ మర్యమ్‌కు ఆమె గదిలో ఉపాధిని సమకూర్చాడు. హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు)ను తండ్రి లేకుండానే పుట్టించాడు. ఇబ్రాహీం సంతతిలో ప్రవక్తలుగా ఎన్నుకోదగిన సజ్జనులను సృష్టించాడు. దేవుడు తన దాసులకు ఈ కానుకలు ఊరకనే ఇవ్వలేదు. వారిలో ఉన్న ఆ యోగ్యతను ఆయన పరికించాడు. ఆ సజ్జనులలోని ఓ విశిష్ఠ గుణం ఏమిటంటే, వారు తమ సంతానాన్ని దైవమార్గంలో అంకితం చేశారు. తమ పిల్లల నుండి ప్రాపంచిక సంపాదనను ఆశించలేదు. తమ పిల్లలు దైవమార్గంలో కార్యోన్ముఖులవుతే చాలని సంతోషించారు. తమ పిల్లలు షైతాన్ కుయుక్తుల నుండి సురక్షితంగా ఉండాలని కాంక్షించారు. వారు సజ్జనుల సరసన చేరాలని పరితపించారు. ఒకరిలో ఉన్న మంచిని చూసి వారు అసూయ చెందలేదు. వారిలో ఉన్న ఈ పవిత్ర భావనల ప్రభావం వల్ల వారి పిల్లలు కూడా ప్రాపంచిక జీవితంలో మనో నిగ్రహం కలవారుగా దైవనామ స్మరణ చేసేవారుగా నెగ్గుకు వచ్చారు. మంచీ – చెడుల మధ్య గల విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించి వారు సన్మార్గాన్ని అవలంబించారు – ఇలాంటి వారికి అల్లాహ్ తన వద్దనున్న ప్రత్యేక ఉపాధిని అనుగ్రహిస్తాడు. తన ప్రత్యేక కారుణ్యం కోసం వారిని ఎన్నుకుంటాడు.

45. దైవదూతలు ఇలా అన్నప్పుడు : 'ఓ మర్యమ్! దేవుడు నీకు తన తరఫున ఒక వాక్కుకు సంబంధించి శుభవార్తను ఇస్తున్నాడు. అతని పేరు మసీహ్, మర్యమ్ కుమారుడైన ఈసా. అతను ఇహపరాలలో ఆదరణీయుడై, దైవ సామీప్యం పొందిన దాసులలో ఒకడుగా ఉంటాడు. 46. అతను తల్లి ఒడిలో ఉన్నప్పుడూ, పెద్దవాడైనప్పుడూ ప్రజలతో మాట్లాడతాడు. ఇంకా అతను సజ్జనులలోని వాడై ఉంటాడు.' 47. మర్యమ్ ఇలా అంది : 'ప్రభూ! నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? నన్ను ఏ పురుషుడూ తాకనయినా లేదే!' సెలవీయబడింది: 'అలాగే జరుగుతుంది. దేవుడు తాను కోరినది సృష్టిస్తాడు. ఆయన ఏ పని గురించయినా నిర్ణయించుకున్నప్పుడు, దాని నుద్దేశించి 'అయిపో' అంటాడు. అది అయిపోతుంది.' 48. దేవుడు అతనికి గ్రంథాన్ని, విషయం లోతుల్లోకి పోవటాన్ని నేర్పుతాడు. తౌరాతు, ఇంజీల్ గ్రంథాల జ్ఞానం బోధిస్తాడు. 49. అతను ఇస్రాయీలు సంతతి వైపు ప్రవక్తగా పంపబడతాడు. వారితో ఇలా అంటాడు : 'నేను మీ ప్రభువు తరఫు నుండి మీ వద్దకు సూచనను తీసుకువచ్చాను. నేను మీ కోసం మట్టితో పక్షి ఆకారంలో ఉన్న బొమ్మను తయారుచేసి, అందులో ఊదుతాను. అది దైవాజ్ఞతో నిజంగా పక్షి

اِذْ قَالَتِ الْمَلٰٓئِكَةُ يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ
يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ ۖ اسْمُهُ الْمَسِيْحُ
عِيْسَى ابْنُ مَرْيَمَ وَجِيْهًا فِى الدُّنْيَا
وَالْاٰخِرَةِ وَمِنَ الْمُقَرَّبِيْنَ ۙ ﴿٤٥﴾
وَيُكَلِّمُ النَّاسَ فِى الْمَهْدِ وَكَهْلًا وَّمِنَ
الصّٰلِحِيْنَ ﴿٤٦﴾ قَالَتْ رَبِّ اَنّٰى يَكُوْنُ لِىْ
وَلَدٌ وَّلَمْ يَمْسَسْنِىْ بَشَرٌ ؕ قَالَ كَذٰلِكِ
اللّٰهُ يَخْلُقُ مَا يَشَآءُ ؕ اِذَا قَضٰٓى اَمْرًا
فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿٤٧﴾ وَيُعَلِّمُهُ
الْكِتٰبَ وَالْحِكْمَةَ وَالتَّوْرٰىةَ
وَالْاِنْجِيْلَ ﴿٤٨﴾ وَرَسُوْلًا اِلٰى بَنِىْٓ
اِسْرَآءِيْلَ ۙ اَنِّىْ قَدْ جِئْتُكُمْ بِاٰيَةٍ مِّنْ
رَّبِّكُمْ ۙ اَنِّىْٓ اَخْلُقُ لَكُمْ مِّنَ الطِّيْنِ
كَهَيْـَٔةِ الطَّيْرِ فَاَنْفُخُ فِيْهِ فَيَكُوْنُ طَيْرًا
بِاِذْنِ اللّٰهِ ۚ وَاُبْرِئُ الْاَكْمَهَ
وَالْاَبْرَصَ وَاُحْىِ الْمَوْتٰى بِاِذْنِ اللّٰهِ ۚ
وَاُنَبِّئُكُمْ بِمَا تَاْكُلُوْنَ وَمَا تَدَّخِرُوْنَ ۙ
فِىْ بُيُوْتِكُمْ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ

كُنْتُمْ مُؤْمِنِينَ ﴿٤٩﴾ وَمُصَدِّقًا لِمَا بَيْنَ
يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَلِأُحِلَّ لَكُمْ بَعْضَ
الَّذِي حُرِّمَ عَلَيْكُمْ وَجِئْتُكُمْ بِاٰيَةٍ مِّنْ
رَّبِّكُمْ ۚ فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿٥٠﴾
اِنَّ اللّٰهَ رَبِّيْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ ۗ
هٰذَا صِرَاطٌ مُّسْتَقِيْمٌ ﴿٥١﴾

అయిపోతుంది. ఇంకా నేను దైవాజ్ఞతో పుట్టుగుడ్డిని, కుష్టురోగిని బాగుచేస్తాను. ఇంకా నేను దైవాజ్ఞతో మృతుణ్ణి బ్రతికిస్తాను. మీరేం తింటారో, మీ ఇండ్లలో ఏమేమి నిల్వచేసి ఉంచారో కూడా చెబుతాను. మీరే గనక విశ్వసించేవారైతే ఇందులో మీకు సూచన ఉంది. 50. ఇంకా, నాకు పూర్వం ఉన్న తౌరాతును నేను ధ్రువపరచేవాడను. మీకు నిషేధించబడిన కొన్ని వస్తువులను ధర్మ సమ్మతం గావించటానికి నేను వచ్చాను. నేను మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి సూచనను తీసుకువచ్చాను. కనుక మీరు దైవానికి భయపడండి. నాకు విధేయత చూపండి. 51. నిశ్చయంగా దేవుడు నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కాబట్టి ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం.'

---

యూదులను అల్లాహ్ ఒక ప్రత్యేక హోదా కొరకు ఎంపిక చేసుకున్నాడు. వారిపై తన మార్గదర్శకత్వాన్ని అవతరింపజేశాడు. తదనుగుణంగా వారు స్వయంగా ఆచరించి, ఇతరులకు కూడా మార్గదర్శకత్వం వహించాలని ఆయన తాకీదు చేశాడు. కాని కాల క్రమేణా యూదులలో చెడులు ప్రబలినాయి. కడకు వారు దేవుని దృష్టిలో ఆకాశ గ్రంథానికి నిజాయితీగా ప్రాతినిధ్యం వహించే దక్షతను కోల్పోయారు. అందుకే ఈ 'అమానతు'ను వారి నుండి లాక్కొని ఇబ్రాహీం(అ) సంతతిలోని మరో శాఖ (బనీ ఇస్మాయీల్) కి ఇవ్వాలని దేవుడు నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయాన్ని అమలు పరిచేముందు, ఆఖరి అవకాశంగా హజ్రత్ ఈసా(అ)ను పంపించాడు. ఈసా(అ)ను అసాధారణమైన రీతిలో పుట్టించటం, ఆయనకు అద్భుతమైన సూచనలు ఇవ్వబడటం వెనుక గల పరమార్థం ఏమిటంటే, ఆయన దైవప్రవక్త అన్న విషయంలో యూదులకు ఏ మాత్రం సంశయం ఉండకూడదు. ఆయన ఏం చెప్పినా దేవుని తరఫుననే చెబుతున్నారని వారు నమ్మాలి. దైవప్రవక్త హజ్రత్ ఈసా(అ) గొప్ప

మహిమలను కలిగి ఉండటంతోపాటు గొప్ప స్థితి ప్రజ్ఞత గల వక్త. ఆ కాలంలో ఆయన మాదిరిగా సంభాషించే వారెవరూ లేరు. మొదటి సారి ఆయన జెరూసలేము లోని హైకల్‌లో ప్రసంగించినపుడు, ఆయన మాటలు విని యూదు పండితులు అవాక్కయ్యారు (లూకా–2:47). అసలు ఆయన పుట్టుకే ఒక అసాధారణమైన విషయమనుకుంటే, ఆయన సంబోధనా తీరు మరీ అసాధారణం, అద్వితీయం. ఆయన వాక్పటిమ ముందు నోరెత్తే సాహసం ఎవరూ చేయలేకపోయారు. కాని యూదులలో స్పందనా గుణం అంతరించిపోయింది. వారిలోని తలబిరుసుతనం పరాకాష్ఠకు చేరటంవల్ల వారు తిరుగులేని నిదర్శనాలను చూసిన పిదప కూడా ఆయన్ని ప్రవక్తగా శిరసావహించలేదు. “విశ్వసించే వారికి ఇందులో నిదర్శనం ఉంది” – అంటే చూపబడిన నిదర్శనం పరిపూర్ణమైనదే అయినప్పటికీ అది ‘స్వీకృత’ స్వభావం ఉన్న వారికే నిదర్శనం కాగలదు. తన ఆలోచనల ఏకాంత కుహరం నుండి బయటికి వచ్చి ‘నిదర్శనం’పై చింతన చేసే వారికే అది ఉపయోగపడగలదు.

52. తరువాత ఈసా (యేసుక్రీస్తు) వారిలోని తిరస్కార ధోరణిని పసిగట్టి నప్పుడు, ‘దైవమార్గంలో నాకు సహాయ పడగల వారెవరు?’ అని అడిగాడు. దానికి హవారీలు, ‘దైవ సహాయకులుగా మేమున్నాం. మేము దైవాన్ని విశ్వసిం చాము. మేము విధేయులమయ్యామన్న దానికి మీరే సాక్షి. 53. మా ప్రభూ! నీవు అవతరింపజేసిన దానిని మేము విశ్వసించాము. మేము ప్రవక్తను కూడా అనుసరిస్తున్నాము. కనుక సాక్ష్య మిచ్చే వారిలో నీవు మమ్మల్ని చేర్చుకో’ అన్నారు. 54. వారు (తిరస్కారులు) రహస్యంగా ఎత్తులు వేశారు. దేవుడు కూడా వారి ఎత్తులకు పైఎత్తులు వేశాడు. ఎత్తులు వేసేవారిలో దేవుడు ఘనాపాటి. 55. అప్పుడు దేవుడు ఇలా అన్నాడు: ‘ఓ ఈసా! నేను నిన్ను వెనక్కి రప్పించుకో

فَلَمَّآ اَحَسَّ عِيْسٰى مِنْهُمُ الْكُفْرَ قَالَ
مَنْ اَنْصَارِيْٓ اِلَى اللّٰهِ ۭ قَالَ
الْحَوَارِيُّوْنَ نَحْنُ اَنْصَارُ اللّٰهِ ۚ اٰمَنَّا
بِاللّٰهِ ۚ وَاشْهَدْ بِاَنَّا مُسْلِمُوْنَ ﴿٥٢﴾
رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا
الرَّسُوْلَ فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿٥٣﴾
وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ۭ وَاللّٰهُ خَيْرُ
الْمٰكِرِيْنَ ﴿٥٤﴾ اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسٰٓى اِنِّىْ
مُتَوَفِّيْكَ وَرَافِعُكَ اِلَيَّ وَمُطَهِّرُكَ
مِنَ الَّذِيْنَ كَفَرُوْا وَجَاعِلُ الَّذِيْنَ
اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى

يَوْمِ الْقِيٰمَةِ ۚ ثُمَّ اِلَيَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ
بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿۵۵﴾
فَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا
شَدِيْدًا فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۫ وَمَا لَهُمْ
مِّنْ نّٰصِرِيْنَ ﴿۵۶﴾ وَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا
وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ ۭ
وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿۵۷﴾ ذٰلِكَ
نَتْلُوْهُ عَلَيْكَ مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ
الْحَكِيْمِ ﴿۵۸﴾

బోతున్నాను. నిన్ను నా వైపునకు లేపుకో బోతున్నాను. తిరస్కారుల (కాలుష్యం) నుండి నిన్ను పవిత్రపరుస్తాను. నిన్ను అనుసరించిన వారికి, నీ తిరస్కారులపైన ప్రళయదినం వరకూ ఆధిక్యతను వొసగు తాను. ఆ తరువాత అందరూ మరలిరా వలసినది నా వైపే. అప్పుడు నేను మీ మధ్య ఉన్న విభేదాల గురించి తీర్పు చెబుతాను. 56. ఇక తిరస్కారానికి ఒడి గట్టిన వారిని ప్రపంచంలోనూ, పర లోకంలోనూ కఠినంగా శిక్షిస్తాను. వారికి సహాయపడే వాడెవరూ ఉండరు.' 57. అయితే విశ్వసించి, సదాచరణ చేసిన వారికి, దేవుడు వారి పూర్తి పుణ్య ఫలాన్ని ఇస్తాడు. దేవుడు దుర్వర్తనులను ఎంతమాత్రం ప్రేమించడు. 58. ఇవి మేము నీకు వినిపించే ఆయత్‌లు. వివేకంతో నిండిన ప్రస్తావనలు.

---

బనీ ఇస్రాయీల్ లోని 'పెద్దలు' హజ్రత్ ఈసా(అ) సందేశాన్ని త్రోసిపుచ్చారు. ఒనరులన్నీ పెద్దల చేతుల్లో ఉంటాయి. అదీగాక మతాధిపతులుగా ఉండటం వల్ల వారి మాటే శిరోధార్యంగా ఉంటుంది. అందుచేత వారి ద్వారా త్రోసిపుచ్చబడిన వ్యక్తి సమాజంలో ఏకాకి అయిపోతాడు. అతను సత్యం కోసం తన సర్వస్వాన్నీ ధారపోసినప్పటికీ జనుల దృష్టిలో ధర్మహీనుడుగా మిగిలిపోతాడు. అలాంటి క్లిష్టతరుణంలో సత్య సందేశ ప్రదాత వెంట వచ్చే వారెవరు? అతన్ని వెన్నంటి ఉండటమంటే వ్యతిరేక పవనాలకు ఎదురొడ్డి సత్య సాక్ష్యం ఇవ్వటమే! సత్యం ఒంటరిగా ఉన్నప్పుడు సత్యానికి ఆదరువుగా నిలబడటమే!!

సత్యం పేరుతో పబ్బం గడుపుకుంటూ ఉండే అవకాశవాదులంతా స్వచ్ఛమైన సందేశం వచ్చినప్పుడు దానిని చూసి సహజంగానే జడుసుకుంటారు. అందుకే వారంతా ఏకమై సత్యసందేశ ప్రదాతను ఓడించాలనుకుంటారు. జనుల మధ్య

అతని గురించి రకరకాల సంశయాలను సృష్టించి, అతనికి వ్యతిరేకంగా రెచ్చ గొడతారు. కడకు అతన్ని కడతేర్చాలని నిశ్చయించుకుంటారు. అయితే దైవసహాయం సతతం సత్య సందేశకునికి తోడుగా ఉంటుంది. అందువల్ల ఏ వ్యతిరేకత కూడా అతని పిలుపును అణచివేయజాలదు. వ్యతిరేక పవనాల మధ్యనే అతను తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాడు. సత్య సందేశానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారే దేవుని దృష్టిలో కల్లోల జనకులు. ఎందుకంటే వారు ప్రజలను స్వర్గం వైపునకు పోకుండా అడ్డుకుంటారు. దైవదాసులను దేవుని స్వర్గం వైపునకు వెళ్ళకుండా అడ్డుకునే వానికన్నా పెద్ద దుర్మార్గుడు ఎవడూ ఉండడు.

దైవప్రవక్త హ(జ్రత్ ఈసా(అ) యూదు జాతిలో పుట్టారు. కాని యూదులే ఆయన దైవదౌత్యాన్ని నిరాకరించారు. వాళ్ళు ఆయన్ని తుదముట్టించేందుకు ఓ తప్పుడు కేసును బనాయించారు. ఆయన్ని పాలస్తీనాలోని రోము న్యాయస్థానానికి తీసుకెళ్ళారు. ఆయనకు శిలువ వేయాలని న్యాయస్థానం తీర్పు వెలువడింది. అయితే అల్లాహ్ ఆయన్ని తన వైపునకు లేపుకున్నాడు. రోము సిపాయిలు ఆయన్ని పోలిన మరో వ్యక్తిని చూసి, అతన్ని శిలువ ఎక్కించారు. యూదుల ఈ అపరాధం కారణంగా హ(జ్రత్ మసీహ్(ఏసు)ను అనుసరించేవారు ప్రళయదినం వరకూ యూదులపై ప్రాబల్యం వహిస్తారని దేవుడు తీర్పు చేశాడు. యూదుల, క్రైస్తవుల పట్ల దేవుడు చేసిన ప్రాపంచిక వ్యవహారమిది. పరలోక వ్యవహారం వేరుగానున్నది. అది దేవుని సంప్రదాయానికి కట్టుబడి ఉంటుంది.

59. నిశ్చయంగా ఈసా (క్రీస్తు) దృష్టాంతం దైవ సన్నిధిలో ఆదం దృష్టాంతం వంటిదే. దేవుడు ఆదమ్‌ను మట్టితో చేసి 'అయిపో' అన్నాడు, అతను అయిపోయాడు. 60. నీ ప్రభువు నుండి (వచ్చిన) సత్యమిది. కాబట్టి నీవు శంకించేవారిలో చేరకు. 61. ఇక నీ వద్దకు జ్ఞానం వచ్చేసిన మీదట కూడా ఈ విషయంలో నీతో ఎవరయినా వాదు లాడితే, వారితో ఇలా చెప్పేయ్: "రండి,

إِنَّ مَثَلَ عِيسَىٰ عِندَ اللَّهِ كَمَثَلِ آدَمَ ۖ
خَلَقَهُ مِن تُرَابٍ ثُمَّ قَالَ لَهُ كُن
فَيَكُونُ ﴿٥٩﴾ الْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُن
مِّنَ الْمُمْتَرِينَ ﴿٦٠﴾ فَمَنْ حَاجَّكَ فِيهِ
مِن بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ
تَعَالَوْا نَدْعُ أَبْنَاءَنَا وَأَبْنَاءَكُمْ

وَنِسَآءَنَا وَنِسَآءَكُمْ وَأَنفُسَنَا
وَأَنفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَل لَّعْنَتَ
ٱللَّهِ عَلَى ٱلْكَٰذِبِينَ ﴿٦١﴾ إِنَّ هَٰذَا لَهُوَ
ٱلْقَصَصُ ٱلْحَقُّ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا
ٱللَّهُ وَإِنَّ ٱللَّهَ لَهُوَ ٱلْعَزِيزُ
ٱلْحَكِيمُ ﴿٦٢﴾ فَإِن تَوَلَّوْا فَإِنَّ ٱللَّهَ عَلِيمٌۢ
بِٱلْمُفْسِدِينَ ﴿٦٣﴾

పిలుచుకుందాం మా కుమారులను, మీ కుమారులను. మీ స్త్రీలను, మా స్త్రీలను. స్వయంగా మేమున్నూ, మీరున్నూ సమావేశమై, అందరంకలసి, 'అబద్ధాలు చెప్పే వారిపై దేవుని శాపం పడుగాక!' అని ప్రార్థిద్దాము." 62. నిశ్చయంగా ఇదే నిజమయిన వృత్తాంతం. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేడు. నిశ్చయంగా అల్లాహ్‌యే తిరుగులేనివాడు, వివేక సంపన్నుడు. 63. అప్పటికీ వారు అంగీకరించక మరలిపోతే కల్లోల జనకుల సంగతి దైవానికి తెలిసిందే.

---

హ|జ్రత్ ఈసా(అ) దేవుని కుమారుడన్నది క్రైస్తవుల విశ్వాసం. క్రైస్తవుల వాదన ఇది: ఏసుక్రీస్తు సాధారణ మనుషుల వంటివారు కారు. ఆయన పుట్టుక ఇతర మనుషులకు భిన్నంగా–తండ్రి లేకుండానే–జరిగింది. మరలాంటప్పుడు ఆయన్ని సాధారణ మానవుల మాదిరిగా ఎలా పరిగణిస్తారు? ఆయన మానవుడు కాదని ఆయన పుట్టుకే చెబుతుంది. ఆయన మానవ కుమారుడు కారు, ఆయన దైవ కుమారుడు. సమాధానంగా ఇలా అనబడింది: మీ ప్రశ్నకు తగిన సమాధానం ఆదిమానవుడు (ఆదం)లో ఉంది. ఆదము(అ) తొలి మానవుడన్న సంగతిని మీరు స్వయంగా అంగీకరిస్తారు కదా! మరయితే ఆయన పుట్టుక స్త్రీపురుషుల కలయిక వల్ల జరగనే లేదు. ఆయన ప్రత్యక్షంగా దైవాజ్ఞతో ఉనికిలోకి వచ్చారు. తల్లి – తండ్రి ఇద్దరూ లేకుండానే పుట్టిన ఆదాము(అ) దేవుని కుమారుడు కాలేనపుడు కేవలం తండ్రి లేకుండా జన్మించిన మసీహ్(ఏసు క్రీస్తు) దేవుని కుమారుడు ఎలా అయిపోయారు?

ఖుర్ఆన్ అవతరణా కాలంలో నజరాన్(యమన్) క్రైస్తవ మతానికి ప్రధాన కేంద్రంగా ఉండేది. క్రైస్తవ మతాధిపతులు, నాయకుల బృందం ఒకటి హిజ్రీ 9వ సంవత్సరంలో మదీనా వచ్చింది. వారికి – దైవప్రవక్త ముహమ్మద్(స)కు మధ్య తర్జన భర్జన జరిగింది. దైవప్రవక్త(స) పలు ఆధారాలు, నిదర్శనాలను వారి ముందు సమర్పించారు. ఉదాహరణకు:– దేవుడు సజీవుడు, నిత్యుడు. కాని దైవప్రవక్త

ఈసా(అ)కు మరణం రానున్నది. మరణించేవారు దేవుని కుమారుడు ఎలా అవుతారు? ప్రవక్త(స) సమర్పించిన ఆధారాలకు క్రైస్తవ విద్వాంసుల సూటిగా సమాధానం ఇవ్వలేకపోయారు. కాని వితండ వాదనను ఎడతెగకుండా చేయసాగారు. వాళ్ళు ఆధారాలకు లొంగేవారు కాదని దైవప్రవక్తకు అర్థమైపోయింది. అందువల్ల ఆయన చివర్లో ఒక సవాలు విసిరారు. మీరు మీ వాదనలో సత్యవంతులనుకుంటే **ముబాహిలా** (శాప ప్రమాణాని)కి సిద్ధంకండి అని దైవప్రవక్త(స) చెప్పారు.

మరునాడు ఉదయం దైవప్రవక్త(స) తన నివాస గృహం నుండి బయలు దేరారు. ఆయన వెంట ఆయన మనుమలు హసన్, హుసైన్‌లు ఉన్నారు. వారి వెనుకే హజ్రత్ ఫాతిమా, హజ్రత్ అలీ(ర.జి) కూడా ఉన్నారు. ఈ పరిణామానికి నజరాన్ క్రైస్తవులు భీతిల్లారు. వాళ్ళలో వాళ్ళు సంప్రదించుకోవటానికి కొంత సమయం అడిగారు. వారు వేరుగా సంప్రదించుకుంటున్నప్పుడు క్రైస్తవ విద్వాంసులలో ఒక వ్యక్తి ఇలా అన్నాడు: “దేవుడు ఇస్మాయీల్(అ) సంతతిలో ఒక ప్రవక్త పంపిస్తానని వాగ్దానం చేసిన సంగతి మీకు తెలుసు. బహుశా ఆ ప్రవక్త ఈయనగారే కావచ్చు. ఒక ప్రవక్తతో ముబాహిలా(శాప ప్రమాణం) అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. మీ పిన్నలు పెద్దలంతా నాశనమైపోతారు. జాగ్రత్త! కొన్ని తరాల వరకు దాని ప్రభావం ఉంటుంది. దైవసాక్షి! నేనక్కడ కొందరి ముఖారవిందాలను గమనించాను. వారు గనక ప్రార్థన చేస్తే కొండలు సయితం తమ స్థానాలనుండి చలించిపోయేలా ఉన్నాయి. కనుక మనం ఈయన గారితో ఒడంబడిక చేసుకుని మన స్వస్థలాలకు వెళ్ళిపోవటం మంచిది.”

64. వారితో అను : ‘ఓ గ్రంథం కల ప్రజలారా! మీకూ, మాకూ మధ్య సమానంగా ఉన్న ఒక విషయంపై అంగీకారానికి రండి! అదేమిటంటే, మనం అల్లాహ్‌ను తప్ప మరెవరినీ ఆరాధించకూడదు. ఆయనకు భాగ స్వాములుగా ఎవరినీ పరిగణించ కూడదు. మనలో ఎవరూ అల్లాహ్‌ను

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ تَعَالَوْا۟ إِلَىٰ كَلِمَةٍ
سَوَآءٍۭ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا
ٱللَّهَ وَلَا نُشْرِكَ بِهِۦ شَيْـًٔا وَلَا يَتَّخِذَ
بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِّن دُونِ ٱللَّهِ ۚ
فَإِن تَوَلَّوْا۟ فَقُولُوا۟ ٱشْهَدُوا۟ بِأَنَّا

తప్ప వేరెవరినీ తమ ప్రభువుగా చేసుకో రాదు.' వారు గనక దీనిపట్ల విముఖత చూపితే, వారికి చెప్పెయ్యి : 'మేము మాత్రం దైవ విధేయులం అన్న దానికి మీరు సాక్షులుగా ఉండండి.' 65. గ్రంథ వహులారా! మీరు ఇబ్రాహీమ్ విషయంలో ఎందుకు వితండవాదన చేస్తారు? తౌరాతు, ఇన్జీలు గ్రంథాలు అవతరించినది అతని తరువాతనే కదా! ఏమిటీ, ఆ మాత్రం అర్థం చేసుకోలేరా? 66. కొద్దోగొప్పో తెలిసినదాని గురించి ఎలాగూ మీరు వాదిస్తూ వచ్చారు. కాని మీకు తెలియని విషయాల గురించి ఎందుకు వాదులాడుతున్నారు? దైవానికి తెలుసు. మీకు తెలియదు. 67. ఇబ్రాహీమ్ యూదుడూ కాదు, క్రైస్తవుడూ కాదు. అతను ఏకోన్ముఖుడైన ముస్లిం. అతను బహుదైవారాధకులలోని వాడు కాదు. 68. జనులలో ఇబ్రాహీమ్‌తో దగ్గరి సంబంధం ఎవరికయినా ఉందనుకుంటే, అది అతనిని అనుసరించేవారికే. ఇంకా ఈ ప్రవక్తకు, అతనిని విశ్వసించిన వారికే ఉంది. దేవుడు విశ్వాసులకు మాత్రమే సంరక్షకుడు. 69. గ్రంథ వహులలోని ఒక వర్గం వారు ఎలాగయినాసరే మిమ్మల్ని పెడదారి పట్టించాలని చూస్తున్నారు. వారు పెడత్రోవ పట్టించలేరు సరికదా, వారు స్వయంగా పెడత్రోవకు లోనై ఉన్నారు. కాని ఆ విషయాన్ని వారు గ్రహించటం లేదు.

مُسْلِمُوْنَ ﴿٦٤﴾ يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ
تُحَآجُّوْنَ فِيْۤ اِبْرٰهِيْمَ وَمَاۤ اُنْزِلَتِ
التَّوْرٰىةُ وَالْاِنْجِيْلُ اِلَّا مِنْۢ بَعْدِهٖ ؕ
اَفَلَا تَعْقِلُوْنَ ﴿٦٥﴾ هٰۤاَنْتُمْ هٰۤؤُلَاۤءِ
حَاجَجْتُمْ فِيْمَا لَكُمْ بِهٖ عِلْمٌ فَلِمَ
تُحَآجُّوْنَ فِيْمَا لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ ؕ
وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿٦٦﴾ مَا
كَانَ اِبْرٰهِيْمُ يَهُوْدِيًّا وَّلَا نَصْرَانِيًّا
وَّلٰكِنْ كَانَ حَنِيْفًا مُّسْلِمًا ؕ وَمَا كَانَ
مِنَ الْمُشْرِكِيْنَ ﴿٦٧﴾ اِنَّ اَوْلَى النَّاسِ
بِاِبْرٰهِيْمَ لَلَّذِيْنَ اتَّبَعُوْهُ وَهٰذَا النَّبِيُّ
وَالَّذِيْنَ اٰمَنُوْا ؕ وَاللّٰهُ وَلِيُّ
الْمُؤْمِنِيْنَ ﴿٦٨﴾ وَدَّتْ طَّآئِفَةٌ مِّنْ
اَهْلِ الْكِتٰبِ لَوْ يُضِلُّوْنَكُمْ ؕ وَمَا
يُضِلُّوْنَ اِلَّاۤ اَنْفُسَهُمْ وَمَا
يَشْعُرُوْنَ ﴿٦٩﴾ يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ
تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَاَنْتُمْ
تَشْهَدُوْنَ ﴿٧٠﴾ يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ

70. గ్రంథం కల ప్రజలారా! మీరు దైవ సూచనలకు సాక్షులుగా ఉండి కూడా వాటిని ఎందుకు తిరస్కరిస్తున్నారు? 71. గ్రంథం కల ప్రజలారా! మీరు తెలిసి కూడా సత్యాన్ని అసత్యంతో ఎందుకు కలగలుపుతున్నారు? సత్యాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు?

تَلْبِسُونَ الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُونَ
الْحَقَّ وَأَنْتُمْ تَعْلَمُونَ ۝ ع ١٥

---

ఏకదైవారాధన (తౌహీద్) కేవలం ప్రవక్తల ప్రబోధన మాత్రమే కాదు, మార్పులు చేర్పులకు లోనైన నేటి తౌరాతు, ఇంజీలు గ్రంథాలలో సయితం అదొక తిరుగులేని యదార్థంగా ఉంది. ఈ ప్రమాణ నికషంపై పరికించి చూసినపుడు ఇస్లాం మాత్రమే సంపూర్తిగా నిజ ధర్మం అన్న విషయం రూఢీ అవుతుంది. యూదుమతం గానీ, క్రైస్తవం గానీ ఈ పరీక్షలో నిగ్గుతేలవు. 'తౌహీద్' అంటే ఏమిటి? అల్లాహ్‌ను ఒకే ఒక్కడుగా అంగీకరించటం, కేవలం ఆయన్నే ఆరాధించటం, ఆయనకు సహవర్తులుగా వేరెవరినీ ఎంచకుండా ఉండటం. విశ్వసార్వభౌమునికి మాత్రమే తగిన స్థానాన్ని, ఏ మానవ మాత్రునికీ ఇవ్వకూడదు. ఇలాంటి ఏకేశ్వరోపాసన తన సిసలైన రూపంలో ఖుర్ఆన్ మరియు ఇస్లాంలో మాత్రమే సురక్షితంగా ఉంది. ఇతర మతాలు సైద్ధాంతికంగా ఒకవైపు ఏకేశ్వరోపాసనను అంగీకరిస్తూనే ఏకేశ్వరోపాసనకు విరుద్ధంగా ఉన్న విషయాలన్నీ క్రియాత్మకంగా అవలంబిస్తున్నాయి. దైవాన్ని సృష్టికర్త, ప్రభువు అని అంటూనే వారు తమ ప్రవక్తలను, పెద్దలను 'ప్రభువు' స్థానంలో కూర్చోపెట్టేశారు.

మక్కాలోని బహుదైవారాధకులు తమ మతాన్ని ఇబ్రాహీం మతంగా చెప్పుకునే వారు. యూదులు, క్రైస్తవులు కూడా తమ మత చరిత్రను ఇబ్రాహీంతో ముడి పెట్టేవారు. తరతరాలుగా జరిగేది ఇదే. అన్ని కాలాల ప్రజలు ఇదేవిధంగా తమ ప్రవక్తల, పూర్వీకుల పేర ధర్మంలో కొత్త పుంతలు తొక్కారు. ప్రక్షిప్తాలకు పాల్పడ్డారు. ఒక సుదీర్ఘకాలం గడచిన తరువాత సామాన్య జనులు ఈ ప్రక్షిప్తాల ధర్మాన్నే నిజధర్మంగా నమ్మి నడుచుకోసాగారు. ఇలాంటి పరిస్థితులలో దేవుని సిసలైన ధర్మం ప్రజల ముందుకు వచ్చినప్పుడు, వ్యతిరేకులు ఒక అస్త్రం సంధించేవారు.

‘ఈ కొత్త మతం మన తాత ముత్తాతలు అవలంబించిన మతానికి వ్యతిరేకంగా ఉంది’ అని చెప్పి ప్రజల సెంటిమెంట్‌ను సొమ్ముచేసుకొనేవారు. తాత ముత్తాతల అసలు సిసలు జీవన ధర్మాన్ని పరిచయం చేయటానికి నడుంబిగించిన వ్యక్తి, జనుల దృష్టిలో తాత ముత్తాతల విరోధిగా పరిగణించబడతాడు. సత్యంపై అసత్య ముసుగు వేయటం అంటే ఇదే. ఏకేశ్వరోపాసనా మార్గంపై ఏకాగ్రచిత్తంతో నడిచేవాడే, నికార్సయిన ముస్లిం. రుజుమార్గాన పోతూనే కుడిఎడమల అపవాదాలకు లోనై, కాలిబాటలపై పోయేవాడు ఏకాగ్రచిత్తుడైన ముస్లిం కానేకాడు. ఇలాంటి వారిలో కొందరు ధర్మంలోని ఏదో ఒక అనుబంధ విషయాన్ని తీసుకొని దాన్నే సర్వస్వంగా ఎంచి, దానినే పట్టుకొని ప్రాకులాడుతూ ఉంటారు. మరి కొందరు వేరొక పాక్షిక విషయాన్ని తీసుకొని, దానికి తమవైన భాష్యాలను జోడించి దానినే సంపూర్ణ ధర్మంగా చూడ సాగుతారు. జనులు ధర్మంలోని పాక్షిక కోణాన్నే సంపూర్ణ ధర్మంగా భావించటం, దేవుని ఏకత్వంతో కూడిన తిన్నని మార్గాన్ని వదలి వంకర టింకర దారుల్లో పరుగులు తీయటం సాఫల్యానికి సోపానం కాదు సుమా!

72. గ్రంథవహులలోని ఒక వర్గం వారు ఇలా కూడబలుక్కున్నారు: ‘విశ్వాసులపై అవతరింపజేయబడిన దానిని మీరు ఉదయం విశ్వసించి సాయంత్రం త్రోసి పుచ్చండి. బహుశా అలాగయినా వారు (విశ్వాసులు సందిగ్ధానికి లోనై) మరలి పోతారేమో! 73. మీరు మీ మతస్తుల్ని తప్ప ఎవరినీ నమ్మవద్దు సుమా!’ వారితో ఇలా అను : ‘నిశ్చయంగా దేవుని మార్గదర్శకత్వమే సిసలయిన మార్గదర్శకత్వం.’ వారి అక్కసుకు అసలు కారణం; మీకు లభించినదే వేరొకరికి కూడా ఎందుకు లభించింది? లేదా మీ ప్రభువు సన్నిధిలో వారు మీపై ఆధిక్యత ఎందుకు సాధించారు? అన్నదే. ఇలా అను: ‘అను

وَقَالَتْ طَّائِفَةٌ مِّنْ أَهْلِ الْكِتَابِ آمِنُوا
بِالَّذِي أُنْزِلَ عَلَى الَّذِينَ آمَنُوا وَجْهَ
النَّهَارِ وَاكْفُرُوا آخِرَهُ لَعَلَّهُمْ
يَرْجِعُونَ ۝ وَلَا تُؤْمِنُوا إِلَّا لِمَنْ
تَبِعَ دِينَكُمْ قُلْ إِنَّ الْهُدَىٰ هُدَى
اللَّهِ أَنْ يُؤْتَىٰ أَحَدٌ مِّثْلَ مَا أُوتِيتُمْ
أَوْ يُحَاجُّوكُمْ عِنْدَ رَبِّكُمْ قُلْ إِنَّ
الْفَضْلَ بِيَدِ اللَّهِ يُؤْتِيهِ مَنْ يَشَاءُ
وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ۝ يَخْتَصُّ

بِرَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ۗ وَاللّٰهُ ذُو الْفَضْلِ
الْعَظِيْمِ ﴿٧٤﴾ وَمِنْ اَهْلِ الْكِتٰبِ مَنْ اِنْ
تَاْمَنْهُ بِقِنْطَارٍ يُّؤَدِّهٖٓ اِلَيْكَ ۚ وَمِنْهُمْ
مَّنْ اِنْ تَاْمَنْهُ بِدِيْنَارٍ لَّا يُؤَدِّهٖٓ اِلَيْكَ
اِلَّا مَا دُمْتَ عَلَيْهِ قَآئِمًا ۗ ذٰلِكَ بِاَنَّهُمْ
قَالُوْا لَيْسَ عَلَيْنَا فِى الْاُمِّيّٖنَ
سَبِيْلٌ ۚ وَيَقُوْلُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ
وَهُمْ يَعْلَمُوْنَ ﴿٧٥﴾ بَلٰى مَنْ اَوْفٰى بِعَهْدِهٖ
وَاتَّقٰى فَاِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ﴿٧٦﴾

గ్రహమంతా దేవుని చేతుల్లో ఉంది. ఆయన తాను కోరిన వారికి దానిని ప్రసాదిస్తాడు. దేవుడు విశాల దృక్పథం కలవాడు, అన్నీ తెలిసినవాడు.
74. ఆయన తాను కోరిన వారిని తన కారుణ్యం కొరకు ప్రత్యేకించుకుంటాడు. దేవుడు మహదానుగ్రహం కలవాడు.
75. గ్రంథ వహులలో ఒకని నిజాయితీ తత్పరత ఎలాంటిదంటే, ఒకవేళ నీవు అతని వద్ద అప్పగింత (అమానతు)గా ఒక పెద్ద ధనరాశిని ఉంచినా, అతను దానిని నీకు తిరిగి ఇచ్చేస్తాడు. వారిలో మరొకని పరిస్థితి ఎటువంటిదంటే, ఒకవేళ నీవు అతని వద్ద ఒక్కగానొక్క దీనారును అమానతుగా భద్రపరచినా అతను నీకు వాపసు చేయడు – నీవు అతని నెత్తిమీద కూర్చుంటే తప్ప! వారి ఈ నైతిక దివాలాతనానికి కారణం; 'నిరక్షరాస్యుల (గ్రంథేతరుల) విషయంలో మనం నిందార్హులం కాము' అని వారు చెప్పుకోవటమే. ఇంకా – వారు తెలిసీ దైవానికి అబద్ధాలు ఆపాదిస్తున్నారు.
76. వాస్తవానికి ఏ వ్యక్తి తన వాగ్దానాన్ని నెరవేరుస్తాడో, దైవానికి భయపడుతాడో – నిశ్చయంగా అలాంటి భక్తిపరులను దేవుడు ప్రేమిస్తాడు.

---

ఒక వర్గంలో ప్రవక్తలు, మునులు, మహనీయులు జన్మించారు. ఆ వర్గం ఒక సుదీర్ఘ కాలం వరకు ధార్మిక చర్చనీయాంశాలకు కేంద్రబిందువుగా వర్ధిల్లిందనుకోండి– తరువాత ఆ వర్గం వారిలో ఒక అపోహ జనిస్తుంది – తామూ, ధర్మం

ఒక్కటే! తమను ధర్మం నుండి, ధర్మాన్ని తమ నుండి వేరు పరచి చూడటం సరైనది కాదు! ఈ భావన కారణంగా వారు దైవ మార్గదర్శకత్వాన్ని వర్గ పరమైన అంశంగానే చూస్తారు తప్ప సూత్రప్రాయమైన అంశంగా చూడరు. యూదుల విషయంలోనూ ఇదే జరిగింది. చారిత్రక ఉల్లేఖనాల ప్రభావం వల్ల వారి మనసుల్లో ఒక విషయం బాగా గూడు కట్టుకుంది. అదేమంటే; మార్గదర్శకత్వం అనేది తమ వర్గం వారి కాపీరైట్! తమ వర్గాన్ని దాటి బయట ఉన్న వారంతా మార్గదర్శకత్వం లేనివారే. ఇలాంటి వారు తమను కాదని వేరితర వర్గాల వారిలో ప్రస్ఫుటమైన సత్యాన్ని ఒప్పుకోరు. దేవుని తరఫున వచ్చేదే సత్యం గాని వ్యక్తుల, వర్గాల తరఫున వచ్చేది సత్యం కానే కాదన్న విషయాన్ని వారు విస్మరిస్తారు. వారు'దైవ ధర్మం' పేరు చెబుతారు గాని, వారి నరనరాలలో వర్గతత్వం, జాత్యహంకారం జీర్ణించుకుపోయి ఉంటుంది. వారి ఈ నైజం వారి కళ్ళపై ముసుగు పడేలా చేస్తుంది. తత్కారణంగా వారు తమ వర్గానికి ఆవల వేరొకరిలో ఉన్న గొప్పదనాన్ని తిలకించలేరు. తాము గిరిగీసుకున్న పరిధికి అవతల ప్రభవించిన సత్యవాణిని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. ప్రతిచర్యల విధానాన్ని అనుసరించి దానిని అన్ని విధాల అణచివేయ జూస్తారు. నిరాధారమైన విషయాలను ప్రచారం చేసి ఆ సత్యాన్ని జనుల దృష్టిలో అనుమానాస్పదం చేస్తారు. దేవుని షరీఅత్‌కు వ్యతిరేకంగా తాము అనుసరించే వికృత చేష్టలను వారు తమ కొరకు ధర్మసమ్మతం గావించుకుంటారు. వారు నైతికతకు సంబంధించి రెండు ప్రమాణాలను అవలంబిస్తారు. ఒకటి అన్యుల కోసం, మరొకటి తమ కోసం!

ఎవరినైనా ధర్మప్రాతినిధ్యం కొరకు స్వీకరించటం అనేది దేవుని ప్రత్యేక కృప. ఈ నిర్ణయం వర్గతెగల ప్రాతిపదికపై జరగదు. దేవుడు తన జ్ఞానాన్ని బట్టి ఇష్టపడిన వారికే ఈ భాగ్యం ప్రాప్తమవుతుంది. అనుక్షణం తనను తాను దేవుని పర్యవేక్షణలో అప్పగించి, దైవానికి భయపడుతూ, ఆయనతో చేసిన విధేయతా వాగ్దానాన్ని విస్మరించకుండా ఉండే ధన్యజీవులనే దేవుడు ఇష్టపడతాడు. దేవుని ప్రియతమ దాసులు చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉంటారు. ఎవరి సొత్తులను వారి పరం చేస్తారు. ఇలాంటి వారిపైనే దైవకారుణ్యం వర్షిస్తుంది. దీనికి భిన్నంగా ఎవరు అప్పగింతల్ని అప్పగించే విషయంలో నిర్లక్ష్యంగా ఉంటూ ఇచ్చిన మాటను నిలుపుకోరో అలాంటివారు దేవుని దృష్టిలో విలువ కోల్పోతారు. ఇలాంటి వారు దైవకారుణ్యం నుండి, దైవ తోడ్పాటు నుండి బహుదూరాన విసరివేయబడతారు.

77. నిశ్చయంగా ఎవరయితే దేవుని
వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను స్వల్ప
మయిన ధరకు అమ్ముకుంటారో
అలాంటివారికి పరలోకంలో ఎలాంటి
వాటా ఉండదు. ప్రళయదినాన దేవుడు
వారితో మాట్లాడడు సరికదా, వారి వైపు
చూడనయినా చూడడు. వారిని పరిశుద్ధ
పరచడు. వారికి వ్యధాభరితమయిన
యాతన ఉంటుంది. 78. వారిలో మరి
కొందరు, గ్రంథం పఠిస్తూ, తాము
పఠించేది గ్రంథంలోనిదేనని మిమ్మల్ని
నమ్మించటానికి తమ నాలుకను మెలి
త్రిప్పుతారు. వాస్తవానికి వారు చదివేది
గ్రంథంలోనిదై ఉండదు. అది దేవుని
తరఫున వచ్చిన విషయమని వారం
టారు. వాస్తవానికి అది దేవుని తరఫు
నుండి రాలేదు. వారు తెలిసీ దేవునిపై
అసత్యం కల్పిస్తున్నారు. 79. దేవుడు ఏ
మనిషికయినా గ్రంథాన్నీ, యుక్తినీ,
ప్రవక్తా పదవినీ ప్రసాదించినపుడు
అతను ప్రజలతో, 'మీరు దైవాన్ని వదలి
నా దాసులవండి' అని చెప్పటం అతనికి
ఎంతమాత్రం తగదు. పైగా అతను,
'మీరు దైవ సేవకులవండి' అనంటాడు.
ఎందుకంటే మీరు ఇతరులకు గ్రంథోప
దేశం చేస్తారు. మీరు స్వయంగా కూడా
దానిని పఠిస్తారు. 80. 'మీరు దైవదూత
లను, దైవప్రవక్తలను మీ ప్రభువులుగా
చేసుకోండి' అని కూడా అతను మీకు
ఆజ్ఞాపించడు. ఏమిటీ, మీరు దైవ విధే

إِنَّ الَّذِينَ يَشْتَرُونَ بِعَهْدِ اللَّهِ
وَأَيْمَانِهِمْ ثَمَنًا قَلِيلًا أُولَٰئِكَ لَا خَلَاقَ
لَهُمْ فِي الْآخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ اللَّهُ وَلَا
يَنْظُرُ إِلَيْهِمْ يَوْمَ الْقِيَامَةِ وَلَا
يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٧﴾ وَإِنَّ
مِنْهُمْ لَفَرِيقًا يَلْوُونَ أَلْسِنَتَهُمْ
بِالْكِتَابِ لِتَحْسَبُوهُ مِنَ الْكِتَابِ وَمَا
هُوَ مِنَ الْكِتَابِ وَيَقُولُونَ هُوَ مِنْ
عِنْدِ اللَّهِ وَمَا هُوَ مِنْ عِنْدِ اللَّهِ
وَيَقُولُونَ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُمْ
يَعْلَمُونَ ﴿٧٨﴾ مَا كَانَ لِبَشَرٍ أَنْ يُؤْتِيَهُ
اللَّهُ الْكِتَابَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ ثُمَّ
يَقُولَ لِلنَّاسِ كُونُوا عِبَادًا لِي مِنْ
دُونِ اللَّهِ وَلَٰكِنْ كُونُوا رَبَّانِيِّينَ بِمَا
كُنْتُمْ تُعَلِّمُونَ الْكِتَابَ وَبِمَا كُنْتُمْ
تَدْرُسُونَ ﴿٧٩﴾ وَلَا يَأْمُرَكُمْ أَنْ
تَتَّخِذُوا الْمَلَائِكَةَ وَالنَّبِيِّينَ أَرْبَابًا

أَيَأْمُرُكُم بِالْكُفْرِ بَعْدَ إِذْ أَنتُم مُّسْلِمُونَ ﴿٨٠﴾

యతకు తలఒగ్గిన మీదట కూడా అతడు మిమ్మల్ని అవిశ్వాసానికి పాల్పడమని ఆదేశించటమా? (అసంభవం).

---

ఒక వ్యక్తి ఇస్లాంను స్వీకరించినపుడు, దైవాజ్ఞలకు కట్టుబడి ఉంటానని, దైవదాసుల మధ్య జీవితం గడుపుతూ దేవుని షరీఅత్ తరఫున విధించబడిన బాధ్యతలన్నింటినీ సజావుగా నెరవేరుస్తానని వాగ్దానం చేస్తాడు. ఇదొక నిబద్ధత గల జీవితం. దీనిని వాగ్దాన బద్ధమైన జీవితంగా అభివర్ణించవచ్చు. ఈ విధమైన జీవితంపై స్థిరంగా ఉండేందుకు మనసుకోరే విచ్చలవిడితనాన్ని విడనాడవలసి ఉంటుంది. పదే పదే తన స్వప్రయోజనాలను, ప్రాపంచిక ఉద్దేశాలను త్యాగం చేయవలసి ఉంటుంది. కనుక లాభనష్టాలకు అతీతంగా మసలుకోవటానికి సిద్ధమైనవాడే ఒడంబడికకు బద్ధుడై జీవించ గలుగుతాడు. ఎవరైతే తన గుండెకు అయిన ఓ గాయానికి తట్టుకోలేడో, లేదా ప్రాపంచిక ప్రయోజనం ప్రమాదంలో పడబోతుందని అనిపించగానే దేవునితో జరిగిన ఒడంబడికను విస్మరిస్తాడో, కేవలం తన స్వలాభాల వైపునకు మొగ్గిపోతాడో అలాంటి వ్యక్తి పరలోకాన్ని ఇచ్చి ప్రపంచాన్ని కొనుగోలు చేశాడు. పరలోక ప్రధానమైన విషయాన్ని స్వీకరించాలా? లేక ప్రపంచప్రధానమైన విషయాన్ని గ్రహించాలా? అన్న ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు అతను ప్రాపంచిక విషయం వైపునకే మొగ్గు చూపాడు. పరలోకాన్ని ఇంత అగ్గువైన విషయంగా భావించిన వ్యక్తి పరలోకంలో దైవానుగ్రహాలకు హక్కుదారుడు ఎలా అవుతాడు?

పరలోకం పేరుతో ప్రాపంచిక వర్తకం చేసేవారు పరలోకాన్ని నిరాకరించరు. వారు ధర్మాన్ని, పరలోకాన్ని ఒక వైపున అంగీకరిస్తూనే ఇదంతా చేస్తారు. మరి వారు ఈ పరస్పర విరుద్ధమైన వైఖరులను ఎలా అకామడేట్ చేస్తారనేది ప్రశ్న. దానికోసం వారు 'ప్రక్షిప్తాన్ని' ఆశ్రయిస్తారు. అంటే ఆకాశగ్రంథాల ప్రబోధనలకు తమ స్వకల్పిత అర్థాలు తొడిగిస్తారు. ఇలాంటివారు తమ ప్రాపంచిక ఆధిభౌతిక తత్వాన్ని పరలోక చింతనగా, దైవదాస్యంగా నిరూపించుకోవటానికి ధర్మోపదేశాలను

తమకనుగుణంగా మలచుకుంటారు. ఒక్కోసారి దైవవాక్యాలను మార్చేసి, ఒక్కోసారి దైవవాక్యాలకు తమవైన భాష్యాలు చెప్పి అలా చేస్తారు. వారు తమను తాము మార్చుకునే బదులు దైవగ్రంథాన్నే మార్చేస్తారు. దైవగ్రంథంలో లేని విషయాన్ని దైవగ్రంథంలో ఉన్న విషయంగా చేసేందుకే ఈ ప్రక్షిప్తం. అల్లాహ్ చెప్పని దానిని అల్లాహ్‌కు ఆపాదించటం అల్లాహ్ దృష్టిలో మహాపరాధం.

ఏదైనా ఒక ఉపదేశం దైవదాసులను దేవునితో జోడించే విధంగా ఉంటే, జనులలో దైవభీతిని, దైవప్రేమను జనింపజేసేలా ఉంటే అది తప్పకుండా సత్యబద్ధమైన ఉపదేశం అని గ్రహించాలి. దీనికి భిన్నంగా ఏ ఉపదేశమైనా వ్యక్తి పూజ వైపునకో, పదార్ధపూజ వైపునకో ప్రేరేపించేదిగా ఉండి మనిషి మనోమయ భావాలను దైవేతరులవైపు ఆకర్షిస్తే అది ఖచ్చితంగా మిథ్యావాదం అని గ్రహించాలి. అది పైకి 'సత్యం' ముసుగు వేసుకున్నంత మాత్రాన సత్యోపదేశం కాజాలదు.

81. దేవుడు తన ప్రవక్తల నుండి, 'నేను మీకు గ్రంథాన్ని, వివేకాన్ని ప్రసాదించాను. ఇక దీని తరువాత మీ వద్ద ఉండే భవిష్యవాణిని సత్యమని ధ్రువీకరించే ప్రవక్త ఎవరయినా మీ వద్దకు వచ్చినట్లయితే మీరు అతనిని విశ్వసించాలి, అతనికి సహాయపడాలి' అన్న వాగ్దానం తీసుకున్నప్పుడు, 'ఏమిటీ, మీరు దీనిని అంగీకరిస్తున్నారా? ఈ బాధ్యతను స్వీకరిస్తున్నారా?' అని దేవుడు అడగ్గా, 'అంగీకరిస్తున్నాము' అని వారంతా చెప్పారు. 'అలాగయితే దీనికి మీరు సాక్షులుగా ఉండండి. మీతోపాటే నేనూ సాక్షిగా ఉంటాన'ని దేవుడన్నాడు. 82.

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ النَّبِيِّينَ لَمَا
آتَيْتُكُمْ مِنْ كِتَابٍ وَحِكْمَةٍ ثُمَّ جَاءَكُمْ
رَسُولٌ مُصَدِّقٌ لِمَا مَعَكُمْ لَتُؤْمِنُنَّ
بِهِ وَلَتَنْصُرُنَّهُ ۚ قَالَ أَأَقْرَرْتُمْ
وَأَخَذْتُمْ عَلَىٰ ذَٰلِكُمْ إِصْرِي ۖ قَالُوا
أَقْرَرْنَا ۚ قَالَ فَاشْهَدُوا وَأَنَا مَعَكُمْ
مِنَ الشَّاهِدِينَ ﴿٨١﴾ فَمَنْ تَوَلَّىٰ بَعْدَ ذَٰلِكَ
فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٨٢﴾ أَفَغَيْرَ دِينِ
اللَّهِ يَبْغُونَ وَلَهُ أَسْلَمَ مَنْ فِي
السَّمَاوَاتِ وَالْأَرْضِ طَوْعًا وَكَرْهًا

ఇకమీదట ఎవరు వెనుతిరిగిపోతారో, అలాంటివారే పరమ అవిధేయులు. 83. ఏమిటీ, వీరు దైవధర్మాన్ని కాదని మరో ధర్మాన్ని కోరుకుంటున్నారా? వాస్తవానికి భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయన ఆజ్ఞలకు లోబడి ఉన్నాయి – ఇష్టమున్నా సరే! ఇష్టం లేకపోయినాసరే! సమస్తం ఆయన వైపునకే మరలిపోవలసి ఉంది. 84. వారికి చెప్పు : ‘మేము దైవాన్ని విశ్వసించాము. ఇంకా మాపై అవతరింపజేయబడిన దానినీ, ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్హాఖు, యాఖూబులపై, యాఖూబు సంతానంపై అవతరింప జేయబడిన దానినీ, ఇంకా మూసా, ఈసా తదితర ప్రవక్తలకు వారి ప్రభువు తరఫు నుండి ప్రసాదించబడిన దానిని కూడా విశ్వసించాము. మేము వారి మధ్య ఎలాంటి భేదభావం చూపము. మేము ఆయనకే విధేయత చూపిన వారము.’ 85. ఎవడయినా ఇస్లాంను కాదని వేరొక జీవన విధానాన్ని కోరుకుంటే, అది అతని నుండి సుతరామూ స్వీకరించబడదు. అతను పరలోకంలో ఘోరంగా నష్ట పోతాడు. 86. విశ్వసించిన మీదట

وَّاِلَيْهِ يُرْجَعُوْنَ ﴿٨٣﴾ قُلْ اٰمَنَّا بِاللّٰهِ
وَمَآ اُنْزِلَ عَلَيْنَا وَمَآ اُنْزِلَ عَلٰٓى
اِبْرٰهِيْمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ
وَالْاَسْبَاطِ وَمَآ اُوْتِيَ مُوْسٰى وَعِيْسٰى
وَالنَّبِيُّوْنَ مِنْ رَّبِّهِمْ ۖ لَا نُفَرِّقُ بَيْنَ
اَحَدٍ مِّنْهُمْ ۖ وَنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿٨٤﴾
وَمَنْ يَّبْتَغِ غَيْرَ الْاِسْلَامِ دِيْنًا فَلَنْ
يُّقْبَلَ مِنْهُ ۚ وَهُوَ فِى الْاٰخِرَةِ مِنَ
الْخٰسِرِيْنَ ﴿٨٥﴾ كَيْفَ يَهْدِى اللّٰهُ قَوْمًا
كَفَرُوْا بَعْدَ اِيْمَانِهِمْ وَشَهِدُوْٓا اَنَّ
الرَّسُوْلَ حَقٌّ وَّجَآءَهُمُ الْبَيِّنٰتُ ۗ
وَاللّٰهُ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿٨٦﴾
اُولٰٓئِكَ جَزَآؤُهُمْ اَنَّ عَلَيْهِمْ لَعْنَةَ اللّٰهِ
وَالْمَلٰٓئِكَةِ وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿٨٧﴾
خٰلِدِيْنَ فِيْهَا ۚ لَا يُخَفَّفُ عَنْهُمُ
الْعَذَابُ وَلَا هُمْ يُنْظَرُوْنَ ﴿٨٨﴾ اِلَّا
الَّذِيْنَ تَابُوْا مِنْ بَعْدِ ذٰلِكَ
وَاَصْلَحُوْا ۗ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ

కూడా తిరస్కార వైఖరికి ఒడిగట్టిన జనులకు దేవుడు సన్మార్గం ఎలా చూపిస్తాడు? వాస్తవానికి వారు ఈయన సత్యప్రవక్త అని సాక్ష్యం కూడా ఇచ్చి ఉన్నారు. ఇంకా వారి వద్దకు జ్యోతిర్మ మయమయిన నిదర్శనాలు కూడా వచ్చి ఉన్నాయి. దేవుడు దుర్మార్గులకు మార్గదర్శనం చేయడు. 87. ఇలాంటి వారిపై - తగిన శాస్తిగా - దేవుని శాపం, దైవదూతల, సమస్త జనుల శాపం పడుతుంది. 88. వారా స్థితిలో ఎల్లకాలం ఉంటారు. వారి యాతనను తగ్గించటంగానీ, వారికి విరామం ఇవ్వటం గానీ జరగదు. 89. అయితే ఆ తరువాత ఎవరయినా పశ్చాత్తాపపడి, తమను సంస్కరించుకున్నట్లయితే నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, దయచూపేవాడు. 90. నిశ్చయంగా ఎవరు విశ్వసించిన మీదట తిరస్కార వైఖరికి పాల్పడతారో, ఆ తర్వాత కూడా తిరస్కార ఊబిలోనే కూరుకుపోయి ఉంటారో, వారి పశ్చాత్తాపం ఎట్టి పరిస్థితిలోనూ స్వీకరించబడదు - ఇలాంటివారే మార్గభ్రష్టులు. 91. నిశ్చయంగా ఎవరయితే తిరస్కారానికి

رَّحِيمٌ ﴿٨٩﴾ إِنَّ الَّذِينَ كَفَرُوا بَعْدَ
إِيمَانِهِمْ ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّن تُقْبَلَ
تَوْبَتُهُمْ وَأُولَٰئِكَ هُمُ الضَّالُّونَ ﴿٩٠﴾
إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ
فَلَن يُقْبَلَ مِنْ أَحَدِهِم مِّلْءُ
الْأَرْضِ ذَهَبًا وَلَوِ افْتَدَىٰ بِهِ ۗ أُولَٰئِكَ
لَهُمْ عَذَابٌ أَلِيمٌ وَمَا لَهُم مِّن
نَّاصِرِينَ ﴿٩١﴾

పొల్పడి, తిరస్కారులుగానే మర ణించారో, వారు భూమి నిండా బంగా రాన్ని పరిహారంగా ఇచ్చుకున్నా అది స్వీకరించబడదు. అలాంటివారికి బాధా కరమయిన శిక్ష ఉంటుంది. వారికి సహాయపడేవాడెవడూ ఉండడు.

---

అల్లాహ్‌ను పొందటమంటే ఒక శాశ్వతమైన యదార్థాన్ని పొందటమే. సమస్త జగతితో అనుసంధానం అవటమే. ఈ విధంగా అల్లాహ్‌ను పొందినవారు అన్నిరకాల సంకుచిత భావాల నుండి బయటపడి ఉన్నత స్థాయికి ఎదుగుతారు. వారు సత్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ పసిగడతారు. అది 'ఇస్రాయీలీ ప్రవక్త' నోట వెలువడినా లేక 'ఇస్మాయీలీ ప్రవక్త' ద్వారా జాలువారినా సరే. కాని కేవలం వర్గ దురభిమానం ఆసరాతో జీవించేవారికి తమ వర్గానికి చెందిన వ్యక్తి ద్వారా అందిన సత్యమే సత్యంగా కానవస్తుంది. తమ వర్గం వారిని కాకుండా బయటి వ్యక్తిని దేవుడు తన సందేశం కోసం ఎన్నుకుంటే, ఆ వ్యక్తి ద్వారా అందే సందేశం వారి కర్ణపుటాలకు తాకదు. అది వారి బుర్రకెక్కదు. చివరికి అది సత్యమని ఒకవేళ వారి అంతరాత్మ ప్రబోధించినప్పటికీ వారు దానిని అంగీకరించరు. ఇలాంటి వారు తమను తాము 'దేవుని వారం' అని చెప్పుకున్నప్పటికీ దైవసన్నిధిలో వారి పేరు తిరస్కారుల జాబితాలో నమోదు చేయబడుతుంది. ఎందుకంటే వారు సత్యాన్ని తమ 'వర్గం' పేరుతో తెలుసు కున్నారే తప్ప అల్లాహ్ పేరుతో తెలుసుకోలేదు. ఒక విషయం సత్యమని మనస్సాక్షి ఘోషిస్తున్నప్పటికీ మనిషి దానిని అంగీకరించకపోవటం దైవసన్నిధిలో చాలా ఘోరమైన నేరం. ఇలాంటివారు పరలోకంలో దేవుని ఎదుట పరాభవం పాలవుతారు. వాళ్ళను దేవునితోపాటు, సృష్టితాలన్నీ ధూత్కరిస్తాయి.

దేవుని సిసలైన దాసులు నిత్యం దైవానుగ్రహాన్ని ఆస్వాదిస్తూ బ్రతుకుతారు. మరలాంటప్పుడు ఆత్మస్తుతి చేసుకుంటూ, వర్గ దురభిమానంలో కూరుకుపోయిన వ్యక్తికి దైవానుగ్రహం ఎలా అందుతుంది? దేవుని తోడ్పాటే అందని వ్యక్తిలో అతని విశ్వాస పెంపుదలకు దోహదపడే ఇంకే వస్తువు ఉంటుంది?

■ 92. మీరు అమితంగా ఇష్టపడే వస్తువులలో నుండి (దైవమార్గంలో) ఖర్చుపెట్టనంతవరకూ మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు. మీరేమి ఖర్చు చేసినా అది దేవునికి తెలుస్తుంది. 93. తౌరాత్ గ్రంథం అవతరించకపూర్వం ఇస్రాయీల్ (యాఖూబ్) తనపై నిషే ధించుకున్న కొన్ని వస్తువులు తప్ప మిగి లిన ఆహార పదార్థాలన్నీ ఇస్రాయీల్ సంతతి వారికి ధర్మ సమ్మతం (హలాల్) గానే ఉండేవి. 'మీరు సత్యశీలురే అయితే తౌరాతును తీసుకురండి, దానిని చదవండి' అని వారితో చెప్పు. 94. దీని తరువాత కూడా ఎవరయినా దేవునికి అసత్యాన్ని ఆపాదిస్తే, అలాంటివారే దుర్మార్గులు. 95. ఇలా అను: 'దేవుడు నిజం చెప్పాడు. కాబట్టి ఏకోన్ముఖు డయిన ఇబ్రాహీమ్ విధానాన్ని అనుస రించండి. అతను బహుదైవోపాసకు లలోని వాడు కాడు.' 96. నిశ్చయంగా మానవాళి కొరకు నిర్మించబడిన ప్రప్రథమ (ఆరాధనా) గృహం బక్కా (మక్కా)లో ఉన్నదే. అది శుభప్రదమై నది, లోకవాసులందరికీ మార్గదర్శక కేంద్రం కూడాను. 97. అందులో చాలా స్పష్టమయిన సూచనలున్నాయి. ఇబ్రా హీమ్ నిలబడిన స్థానం ఉన్నది. అందులో ఎవరు ప్రవేశించినా, అతను సురక్షితుడే. జనులపై దేవునికి గల హక్కు ఏమిటంటే, అక్కడికి వెళ్ళే స్థోమత

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا
تُحِبُّوْنَ ۬ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَاِنَّ اللّٰهَ
بِهٖ عَلِيْمٌ ﴿۹۲﴾ كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا
لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ اِلَّا مَا حَرَّمَ
اِسْرَآءِيْلُ عَلٰى نَفْسِهٖ مِنْ قَبْلِ اَنْ
تُنَزَّلَ التَّوْرٰىةُ ؕ قُلْ فَاْتُوْا بِالتَّوْرٰىةِ
فَاتْلُوْهَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۹۳﴾ فَمَنِ
افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ مِنْۢ بَعْدِ ذٰلِكَ
فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿۹۴﴾ قُلْ صَدَقَ
اللّٰهُ ۫ فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا ؕ
وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿۹۵﴾ اِنَّ اَوَّلَ
بَيْتٍ وُّضِعَ لِلنَّاسِ لَلَّذِيْ بِبَكَّةَ
مُبٰرَكًا وَّهُدًى لِّلْعٰلَمِيْنَ ﴿۹۶﴾ فِيْهِ اٰيٰتٌۢ
بَيِّنٰتٌ مَّقَامُ اِبْرٰهِيْمَ ۚ وَمَنْ دَخَلَهٗ
كَانَ اٰمِنًا ؕ وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ
الْبَيْتِ مَنِ اسْتَطَاعَ اِلَيْهِ سَبِيْلًا ؕ
وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنِ
الْعٰلَمِيْنَ ﴿۹۷﴾ قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ

تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۖ وَاللّٰهُ شَهِيْدٌ
عَلٰى مَا تَعْمَلُوْنَ ﴿٩٨﴾ قُلْ يٰۤاَهْلَ الْكِتٰبِ
لِمَ تَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ مَنْ اٰمَنَ
تَبْغُوْنَهَا عِوَجًا وَّاَنْتُمْ شُهَدَآءُ ۗ وَمَا
اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿٩٩﴾

ఉన్నవారు ఆ గృహాన్ని సందర్శించి హజ్జ్ చేయాలి. మరెవరయినా అందుకు నిరాకరిస్తే, నిశ్చయంగా దేవుడు లోక వాసుల అవసరం లేనివాడు. 98. ఇలా అను : ఓ గ్రంథంకల ప్రజలారా! మీరు దేవుని సూచనలను ఎందుకు నిరాకరిస్తు న్నారు? వాస్తవానికి మీరు చేసే పను లన్నింటికీ దేవుడు సాక్షిగా ఉన్నాడు. 99. ఇలా అడుగు : 'గ్రంథం కల ఓ ప్రజలారా! విశ్వసించిన వారిని మీరు దైవమార్గం నుండి ఎందుకు అడ్డుకుంటు న్నారు? అందులో లోపాలు వెతికే ప్రయత్నం ఎందుకు చేస్తారు? వాస్తవానికి మీరు సాక్షులుగా చేయబడ్డారు. దేవుడు మీ చేష్టల పట్ల అజాగ్రత్తగా లేడు సుమా!'

---

యూదులు తమంతట తాముగా సంకలనం చేసుకున్న ధర్మశాస్త్రంలో ఒంటె మాంసం, కుందేలు మాంసం నిషిద్ధం(హరాం)గా ఉండేది. కాగా; ఇస్లాంలో ఇది ధర్మసమ్మతం (హలాల్). ఇస్లాం దేవుడు అవతరింపజేసిన ధర్మమే అయితే ధర్మా – ధర్మాల (హలాల్ – హరాం) విషయంలో వెనుకటి ధర్మశాస్త్రాల ప్రకారం ఎందుకు లేదు? అని యూదులు ఆక్షేపణ లేవనెత్తారు. వారు చేసిన మరో ఆక్షేపణ 'ఖిబ్లా'కు సంబంధించినది. బైతుల్ మఖ్దిస్ దైవప్రవక్తలందరికీ 'ఖిబ్లా' (దిక్కు)గా ఉండేది. మరలాంటప్పుడు మీరు అవలంబించే ఇస్లాం ధర్మంలో కాబా గృహం 'ఖిబ్లా'గా ఎందుకు ఖరారు చేయబడింది?

సత్య సందేశం తన సిసలైన రూపంలో పెల్లుబికినప్పుడు దైవధర్మం చాటున పబ్బంగడుపుకునే వారికి ప్రమాదఘంటికలు వినిపిస్తాయి. అందుకే వారు సత్యానికి వ్యతిరేకంగా కాళనాగుల్లా బుసలుకొడతారు. జనులను సత్యం నుండి మళ్ళించడానికి రకరకాల అభ్యంతరాలు లేవనెత్తుతారు. సత్యాన్ని ఎదుర్కొనే పస వారి కాల్పనిక మతంలో ఉండదు. అందుకే వారు తలాతోకాలేని ఆక్షేపణలను చేస్తారు. మనిషి వాస్తవిక జీవితంలో ఎలా ఉన్నా పై పై మెరుగులను చూసి అతని భయభక్తులను

అంచనా వేయటం పరిపాటి అయిపోతుంది. 'కుందేటి మాంసం' మా పెద్దలు తినేవారు కాదు. కాబట్టి మేము కూడా దానిని తినము అనటాన్ని గొప్ప సాత్వికతగా పరిగణించేవారు. అదేసమయంలో వారు ఎన్నో హరామ్ వస్తువులను హలాల్‌గా చేసుకుని ఉన్నారు.

'బైతుల్ మఖ్దిస్' వైపు తిరిగి ఆరాధన చేయటాన్ని చాలా ముఖ్యమైన విషయంగా భావించేవారు. కాని జీవితంలోని ఇతర విభాగాలలో అహోరాత్రులు దైవసమ్మతమైన విధానాన్ని అవలంబించాల్సిన ఆవశ్యకతను ఏ మాత్రం గుర్తించేవారు కారు. సత్యధర్మం అంటే ఇంతేనా? అది కేవలం బాహ్యపరమైన కొన్ని లాంఛనాలకు ప్రతిరూపమా? కాదు. దైవధర్మం త్యాగాన్ని కోరుతుంది. దాని శ్రద్ధాభక్తులన్నింటిని చిత్తశుద్ధితో ఘటించేవాడే సిసలైన దైవదాసుడు. అతని దృష్టిలో ఒక్కదేవుడు తప్ప మరేవస్తువుకూ విలువ ఉండకూడదు. సత్యం కోసం తన పేరు ప్రతిష్ఠలను త్యాగం చేయవలసివచ్చినా, దైవమార్గంలో ముందుకు సాగటానికి ధన త్యాగం చేయవలసి వచ్చినా, తన సంతానం భవిష్యత్తును పణంగా పెట్టవలసివచ్చినా అతను వెనుకాడ రాదు. దైవప్రీతి కోసం అతను అన్ని త్యాగాలను సంతోషంగా చేయగలగాలి. ఇలాంటి కీలక ఘడియల్లో తనకు ప్రియాతిప్రియమైన వస్తువులను ఇచ్చేసి అల్లాహ్‌ను తీసుకున్నవాడే నిజమైన దైవ దాసుడయ్యాడు.

100. ఓ విశ్వాసులారా! మీరు గనక గ్రంథవహులలోని ఏ ఒక్క వర్గం మాట విన్నా, వారు మిమ్మల్ని విశ్వాసం (ఈమాన్) తర్వాత మళ్లీ అవిశ్వాసుల్ని చేసేస్తారు. 101. మీరసలు ఎలా అవిశ్వాసానికి ఒడిగట్టగలరు? వాస్తవా నికి మీకు దైవ వచనాలు చదివి విని పించబడుతున్నాయి. మీ మధ్యన దైవ ప్రవక్త కూడా ఉన్నాడు. ఎవడు అల్లాహ్ (ధర్మము)ను గట్టిగా పట్టుకుంటాడో అతను రుజుమార్గ దర్శనం పొందినట్లే. 102. విశ్వసించిన వారలారా! దైవానికి భయపడవలసిన విధంగా భయపడండి. ముస్లింలుగా ఉన్న స్థితిలో తప్ప మీకు

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِن تُطِيعُوا۟ فَرِيقًا
مِّنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ يَرُدُّوكُم بَعْدَ
إِيمَٰنِكُمْ كَٰفِرِينَ ﴿١٠٠﴾ وَكَيْفَ تَكْفُرُونَ
وَأَنتُمْ تُتْلَىٰ عَلَيْكُمْ ءَايَٰتُ ٱللَّهِ وَفِيكُمْ
رَسُولُهُۥ ۗ وَمَن يَعْتَصِم بِٱللَّهِ فَقَدْ
هُدِىَ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ﴿١٠١﴾ يَٰٓأَيُّهَا ع
ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا
تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ﴿١٠٢﴾
وَٱعْتَصِمُوا۟ بِحَبْلِ ٱللَّهِ جَمِيعًا وَلَا

మరణం రాకూడదు. 103. మీరంతా కలసి దైవ త్రాటిని గట్టిగా పట్టుకోండి. విభేదించుకోకండి. దేవుడు మీపై కురిపించిన అనుగ్రహాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉండేవారు. అప్పుడు ఆయన మీ హృదయాలలో ప్రేమానురాగాలను నింపాడు. మరి ఆయన కృపవల్లనే మీరు అన్నదమ్ములయ్యారు. మీరు అగ్ని గుండం అంచున నిలబడి ఉండగా, దేవుడు మిమ్మల్ని కాపాడాడు. ఈ విధంగా దేవుడు తన సూచనలను మీకు విడమరచి చెబుతున్నాడు–మీరు సన్మార్గం పొందాలని.

تَفَرَّقُوا ۚ وَاذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ إِذْ كُنتُمْ أَعْدَاءً فَأَلَّفَ بَيْنَ قُلُوبِكُمْ فَأَصْبَحْتُم بِنِعْمَتِهِ إِخْوَانًا وَكُنتُمْ عَلَىٰ شَفَا حُفْرَةٍ مِّنَ النَّارِ فَأَنقَذَكُم مِّنْهَا ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٠٣﴾

---

ప్రపంచం పరీక్షా స్థలం. ఇక్కడ అనుక్షణం షైతాన్ మనిషిని తన్నుకుపోయే ప్రమాదం పొంచి ఉంటుంది. అతని హృదయంలో విశ్వాసం(ఈమాన్)లేని స్థితిలో దైవదూతలు ప్రాణం తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. అందుకే మనిషి నిత్యం అప్రమత్తంగా ఉండాలి. అతను తనను తాను పర్యవేక్షించుకుంటూ ఉండాలి. విశ్వాసం నుండి మనిషి దూరమైపోయే ఒక స్వరూపం ఏమిటంటే, మనిషి ధర్మాన్ని ఖండ ఖండాలుగా విభజించి ప్రాధాన్యంలేని వాటికి ప్రాధాన్యత కల్పించటం. ప్రాధాన్యత కలవాటిని ద్వితీయ స్థానానికి నెట్టివేయటం. ధర్మం యొక్క అసలు త్రాడు తఖ్వా (దైవభీతి, పాపభీతి). అంటే అల్లాహ్‌కు భయపడుతూ జీవించాలి. జీవితాంతం దేవుని సమక్షంలో జవాబుదారీ భావన కలిగి ఉండాలి. ఇదే రుజుమార్గం. దీనిని కాదని ఇతరత్రా వాటిని మనిషి తన భక్తిశ్రద్ధలకు కేంద్రంగా చేసుకుంటే అది 'విముఖత'కు ఆనవాలు అవుతుంది. ధర్మంలోని అతిముఖ్యమైన విషయాలను వెనక్కి నెట్టి, ప్రాధాన్యం లేని విషయాలకు పెద్దపీట వేసినపుడు సమాజంలో విభేదాలు పొడసూపి, చీలికలు రావటం అనివార్యమవుతుంది. ఈ పరిస్థితిలో ఒకడు ఒక పాక్షిక అంశానికి ప్రాధాన్యతనివ్వగా, మరొకడు వేరొక అనుబంధ అంశాన్ని పట్టుకొని వ్రేలాడుతూ ఉంటాడు. ఈ విధంగా మిల్లత్ (సంఘం) ముఠాలుగా చీలిపోతుంది. దీనికి బదులు ధర్మంలో దైవభీతికి పెద్దపీట వేసినట్లయితే,

తద్వారా పరస్పర సంఘీభావం ఏర్పడుతుంది. అలాగాకుండా పాక్షిక సాపేక్షిక విషయాల వెనుక పడితే పరస్పరం కుమ్ములాటలు మొదలై అది జనసామాన్యాన్ని నరకాగ్ని గుండం అంచున చేరుస్తుంది. ఏదేని వర్గంలో పొడసూపిన విభేదం ప్రాపంచికంగానూ నరకప్రాయమే, పారలౌకికంగా కూడా నరక ప్రాయమే.

ఇస్లాంకు పూర్వం మదీనాలో ఔస్ – ఖజ్రజ్ అనే రెండు తెగలుండేవి. ఇవి రెండూ అరబ్బుతెగలే అయినప్పటికీ పరస్పరం ఘర్షణ పడేవి. ఎడతెగని యుద్ధాలు ఈ రెండువర్గాలను బాగా బలహీన పరిచాయి. అయితే ఇస్లాం పరిధిలోకి రాగానే వారి గొడవలు సద్దుమణిగాయి. వారు పరస్పరం అన్నదమ్ముల్లా మెలగసాగారు.

కారణమేమిటంటే ఇస్లామేతర వ్యవస్థలో ప్రతి మనిషీ తనకు మాత్రమే విశ్వాసపాత్రుడుగా ఉంటాడు. కాని ఇస్లాంలో అతను దైవానికి విశ్వాసపాత్రు డవుతాడు. ఏ సమాజంలోనయితే మనిషి కేవలం తనకు లేదా తన వర్గానికి మాత్రమే విశ్వాసపాత్రుడుగా ఉంటాడో అక్కడ ఎన్నెన్నో విశ్వాసాలు ఉనికిలోకి వస్తాయి. ఈ బహుళ విశ్వాసాలు క్రియాత్మకంగా సంఘర్షణకు, విభేదాలకు కారణమవుతాయి. దీనికి భిన్నంగా సమాజంలోని సభ్యులంతా ఒకే దేవునికి విశ్వాసులుగా మారితే అందరూ ఒకే కేంద్ర స్థానం వైపు తిరుగుతారు. అందరూ ఒకే త్రాటిపై నడుస్తారు. ఈ విధంగా పరస్పర విభేదాలకు, గొడవలకు గల కారణాలు వాటంతట అవే సమసిపోతాయి.

104. మీలో మేలు వైపునకు పిలిచే, మంచి పనులు చేయమని ఆజ్ఞాపించే, చెడుల నుండి వారించే ఒక వర్గం తప్ప కుండా ఉండాలి. ఇలాంటి వారే సాఫల్యం పొందేవారలు. 105. తమ వద్దకు స్పష్టమయిన ఆదేశాలు వచ్చిన తరువాత కూడా ముఠాలుగా విడిపోయి, పరస్పరం విభేదించుకున్న వారి మాది రిగా అవకండి. అలాంటి వారికి మహా ఘోరమయినశిక్ష ఉంటుంది. 106. ఆ రోజు కొన్ని ముఖాలు దేదీప్య మానంగా ఉంటాయి. మరికొన్ని ముఖాలు నల్లబడి ఉంటాయి. ఎవరి ముఖాలపై నలుపు ఆవరించి ఉంటుందో వారితో ఇలా అన

وَلْتَكُنْ مِّنْكُمْ اُمَّةٌ يَّدْعُوْنَ اِلَى الْخَيْرِ
وَيَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ
الْمُنْكَرِ ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝
وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ تَفَرَّقُوْا وَاخْتَلَفُوْا
مِنْۢ بَعْدِ مَا جَآءَهُمُ الْبَيِّنٰتُ ؕ
وَاُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ عَظِيْمٌ ۝ يَّوْمَ
تَبْيَضُّ وُجُوْهٌ وَّتَسْوَدُّ وُجُوْهٌ ۚ فَاَمَّا
الَّذِيْنَ اسْوَدَّتْ وُجُوْهُهُمْ ۟ اَكَفَرْتُمْ

బడుతుంది : 'ఏమిటీ, మీరు విశ్వసించిన తరువాత తిరస్కారానికి పాల్పడ్డారా? అలాగైతే మీరు ఒడిగట్టిన తిరస్కారం మూలంగా శిక్షను చవిచూడండి.' 107. ఎవరి ముఖాలు దేదీప్యమానంగా ఉంటాయో వారు దైవకారుణ్యంలో ఉంటారు. వారందులో కలకాలం ఉంటారు. 108. ఇవి దైవ వచనాలు. వీటిని మేము నీకు యధాతథంగా వినిపిస్తున్నాము. లోక వాసులకు అన్యాయం చేయాలన్న తలంపు దేవునికి ఎంత మాత్రం లేదు. 109. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న సమస్తం దైవానికే చెందుతుంది. సమస్త వ్యవహారాలు దేవుని వైపునకే మరలించబడతాయి.

بَعۡدَ اِيۡمَانِكُمۡ فَذُوۡقُوا الۡعَذَابَ بِمَا
كُنۡتُمۡ تَكۡفُرُوۡنَ ﴿١٠٦﴾ وَاَمَّا الَّذِيۡنَ
ابۡيَضَّتۡ وُجُوۡهُهُمۡ فَفِىۡ رَحۡمَةِ اللّٰهِ ؕ
هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿١٠٧﴾ تِلۡكَ اٰيٰتُ اللّٰهِ
نَتۡلُوۡهَا عَلَيۡكَ بِالۡحَـقِّ ؕ وَمَا اللّٰهُ يُرِيۡدُ
ظُلۡمًا لِّلۡعٰلَمِيۡنَ ﴿١٠٨﴾ وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ
وَمَا فِى الۡاَرۡضِ ؕ وَاِلَى اللّٰهِ تُرۡجَعُ
ع الۡاُمُوۡرُ ﴿١٠٩﴾

---

"మీలో మేలు వైపునకు పిలిచే, మంచిని చెయ్యమని ఆజ్ఞాపించే, చెడుల నుండి వారించే ఒక వర్గం ఉండాలి." ఈ ఉపదేశం ఏక కాలంలో రెండు విషయాలను విశదీకరిస్తుంది. ఒకటి: సమాజంలోని ప్రత్యేక వర్గానికి సంబంధించినది. రెండు: జనసామాన్యానికి సంబంధించినది. సమాజంలోని విజ్ఞులు, మేధావులు, సంఘశ్రేయోభిలాషులలో చెడులను ఏవగించుకునే, మంచిపనులకోసం తహతహలాడే గుణం ఉండాలి. వారిలో ఉన్న సంస్కరణాభిలాష వారిని నిర్లిప్తంగా ఉండనివ్వదు. వారు తమ సోదరులను మంచిపనుల కొరకు పురికొల్పుతారు. వారిని చెడుపనుల నుండి ఆపుతారు.

అయితే ఈ ప్రక్రియ విజయవంతం కావటానికి ప్రజాబాహుళ్యంలో విధేయతా భావం కూడా ఉండాలి. సామాన్య జనులు తమ పెద్దల యెడల గౌరవభావంతో మెలగాలి. వారి సూచనలను అమలు పరచాలి. వారు ఆగమన్న చోట ఆగాలి. వారు ధార్మిక విద్వాంసుల, మార్గదర్శకుల ఆదేశాలు, నిర్దేశాల కోసం వేచి ఉండాలి. ఏ ముస్లిం వర్గంలో సామాన్యులకు – ప్రముఖులకు మధ్య ఇలాంటి సదవగాహన ఉంటుందో అది తప్పక సాఫల్యం పొందుతుంది. ఆజ్ఞను విని, దానిని శిరసావహించే శుభప్రదమైన వాతావరణం ఉన్న సమాజ సభ్యుల్లో జనించే సుగుణాలు వారిని ప్రాపంచికంగా ఎంతో బలోపేతం చేస్తాయి. పరలోకంలో అవి మోక్షప్రదాయిని అవుతాయి.

ప్రముఖులలో ఈ నిర్మాణాత్మక ధోరణి జనించినపుడు వారు ఎల్లవేళలా సదాచరణ, మేలు గురించే ఆలోచిస్తుంటారు. వారు పాక్షిక విషయాల వెనుక పడి సమయాన్ని వృధా చేయరు. దానికి తోడు మంచిని చెయ్యండి అని ఆజ్ఞాపించే, చెడుల నుండి నిరోధించే కార్యక్రమం కూడా వారిని సమాజ సంస్కరణలో తలమునకల్ని చేసి వేస్తుంది. పాక్షిక సాపేక్షిక విషయాల కోసం మేథోమధనం చేయటం నిరర్ధకమని వారికి తెలిసివస్తుంది. ఒక రైతు చదరంగం ఆటలో నిమగ్నమవటం ఎలాంటిదో ఇదీ అలాంటిదేనని వారు గ్రహిస్తారు.

ప్రజాబాహుళ్యం ఈ విధమైన విధేయతకు అంగీకరించినట్లయితే వారు చీలిపోకుండా సంగఠితంగా ఉండగలుగుతారు. ఒకే ఆదేశాన్ని అందరూ కలసి అనుసరించటం వల్ల వారిలో సంఘీభావం, సోదరభావం బలపడుతుంది. ఐకమత్యం వారి ప్రధాన ఆయుధం అవుతుంది. నిశ్చయంగా ఒకే మాట, ఒకే బాటకు మించిన బలం లోకంలో మరేదీ లేదు.

110. ఇప్పుడు మీరు మానవుల కొరకు
ఉనికిలోకి తీసుకురాబడిన అత్యుత్తమ
సముదాయం. మీరు మంచిని చెయ్య
మని ఆజ్ఞాపిస్తారు. చెడు నుండి ఆపు
తారు. దైవాన్ని విశ్వసిస్తారు. ఒకవేళ
గ్రంథవహులు కూడా విశ్వసించి ఉంటే
అది వారి కొరకు శ్రేయస్కరం అయి
ఉండేది. వారిలో కొందరు విశ్వాసులు
ఉన్నారు. కాని అత్యధికులు అవిధే
యులే. 111. వారు మిమ్మల్ని ఎంతో
కొంత వేధించటం తప్పితే మీకెలాంటి
అపకారం చేయలేరు. ఒకవేళ వారు
మీతో యుద్ధం చేయటానికి వచ్చినా,
మీకు వెన్నుచూపుతారు. ఆనక వారికి
సహాయం కూడా అందదు. 112.
వారెక్కడ ఉన్నాసరే పరాభవం వారిపై
విధించబడింది – దేవుని నుండి ఏద
యినా వాగ్దానం ఉంటే లేదా ప్రజలతో
ఏదయినా ఒడంబడిక జరిగి ఉంటే

كُنْتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ
تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ
الْمُنْكَرِ وَتُؤْمِنُونَ بِاللَّهِ ۗ وَلَوْ آمَنَ
أَهْلُ الْكِتَابِ لَكَانَ خَيْرًا لَهُمْ ۚ مِنْهُمُ
الْمُؤْمِنُونَ وَأَكْثَرُهُمُ الْفَاسِقُونَ ﴿١١٠﴾
لَنْ يَضُرُّوكُمْ إِلَّا أَذًى ۖ وَإِنْ
يُقَاتِلُوكُمْ يُوَلُّوكُمُ الْأَدْبَارَ ثُمَّ لَا
يُنْصَرُونَ ﴿١١١﴾ ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ
أَيْنَ مَا ثُقِفُوا إِلَّا بِحَبْلٍ مِنَ اللَّهِ
وَحَبْلٍ مِنَ النَّاسِ وَبَاءُوا بِغَضَبٍ مِنَ
اللَّهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ۚ ذَٰلِكَ

بِأَنَّهُمْ كَانُوا يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ
وَيَقْتُلُونَ الْأَنبِيَاءَ بِغَيْرِ حَقٍّ ۚ ذَٰلِكَ
بِمَا عَصَوا وَّكَانُوا يَعْتَدُونَ ﴿١١٢﴾

తప్పు. వారు దైవాగ్రహానికి పాత్రులయ్యారు. దైన్యావస్థ వారిపై రుద్దబడింది. ఎందుకంటే వారు దేవుని సూచనలను త్రోసిపుచ్చేవారు. అన్యాయంగా దైవప్రవక్తలను హతమార్చేవారు. ఇది వారి అవిధేయతకు, అతిక్రమణా ధోరణికి పరిణామ స్వరూపం.

---

యూదులు దైవగ్రంథ ధ్వజవాహకులుగా చేయబడ్డారు. కాని వారు దానిని చేబూని నిలబడలేక పోయారు. దానిని యథాతథంగా ఉంచటంలో కూడా విఫలురయ్యారు. ఆ తరువాత అల్లాహ్ అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ద్వారా తన జీవన సంవిధానాన్ని దాని సిసలైన రూపంలో పంపించాడు. ఇప్పుడు ముస్లిం సమాజం మానవాళి మధ్య దైవమార్గదర్శకత్వం నిమిత్తం నిలబడి ఉంది. ఈ బాధ్యతా భారం మోస్తున్న ముస్లిం సముదాయం తన కర్తవ్యాన్ని గుర్తెరగాలి. అది లోకానికి మంచిని చెయ్యమని ప్రేరేపించాలి. దైవసన్నిధిలో చెడు విషయాలేవో జనులకు సావధానపరచాలి. ఇది దైవిక కార్యం కాబట్టి దేవుడు కూడా తన సురక్షిత ఏర్పాట్లను చేశాడు. ఈ మహత్కార్యం కొరకు నడుంబిగించిన వారికి అండగా దేవుడుంటాడు. వ్యతిరేకులు మహాఅయితే వారిని కొంత వేధించగలరేమోగాని, వారి కెలాంటి కీడు తలపెట్టలేరు. ఈ సత్యధర్మోన్నతి బాధ్యతను అప్పగించిన మీదట, ఆ బాధ్యత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినవారి గతి ఏమవుతుందో యూదులను చూసి గ్రహించాలి. అలాంటి వారి అధోగతి ఇహలోకంలోనే మొదలవుతుంది. దైవకారుణ్యానికి దూరమైన కారణంగా వారిలో నిర్లిప్తత పరాకాష్ఠకు చేరుతుంది. తమ తప్పులను వేలెత్తిచూపే వారినే తుదముట్టించటానికి వారు సన్నిద్ధులవుతారు.

“యూదులపై పరాభవం రుద్దబడింది. వారికి అల్లాహ్ శరణు లభిస్తే లేదా దైవదాసుల అభయం లభిస్తే తప్ప వారికి దిక్కులేదు.” – ఇది దైవ సంప్రదాయం. దేవుడు ఏదైనా ఒక జాతిని తన ధర్మ ప్రాతినిధ్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకొన్నప్పుడు, ఆ జాతి తన బాధ్యతను సజావుగా నిర్వర్తిస్తే అది దైవసహాయంతో ప్రాబల్యం వహిస్తుంది. అది తన ధార్మిక బాధ్యతను గనక విస్మరిస్తే ప్రస్తుత ప్రపంచంలోనే పరాభవానికి గురవుతుంది. దైవధర్మ ప్రాతినిధ్యాన్ని ఉపేక్షించిన ఆ

జాతి ఇక ఎన్నటికీ కోలుకోదు. ఒకవేళ ఏ స్థాయిలోనైనా, ఎప్పుడైనా దానికి అధికారం లభించినా అది అన్యులపై ఆధారపడిన అధికారమై ఉంటుంది.

ఏ జాతికైనా ఇంతటి నికృష్ట స్థితి ఎదురవటానికి ప్రధాన కారణం అది దైవ నిదర్శనాలను నిరాకరించటమే. నిదర్శనాలను నిరాకరించటమంటే నిజమైన ఆధారాలను త్రోసిపుచ్చటమే. సత్యం ఎల్లప్పుడూ ఆధారాల రూపంలో ప్రస్ఫుటమవుతుంది. అందువల్ల సత్యబద్ధమైన ఆధారాలను త్రోసిపుచ్చేవాడు స్వయంగా దైవాన్నే కాదంటున్నాడు.

113. గ్రంథం కలవారంతా సమానులు
కారు. వారిలో ఒక వర్గం వారు తమ
మాటపై నిలబడి ఉన్నారు. వారు రాత్రి
వేళల్లో దైవ వచనాలను పారాయణం
చేస్తారు, సాష్టాంగపడతారు. 114.
దైవాన్ని, అంతిమదినాన్ని విశ్వసిస్తారు.
మంచిని చెయ్యమని ఆజ్ఞాపిస్తారు, చెడు
నుండి ఆపుతారు. సత్కార్యాలలో
ముందుకు దూసుకుపోతారు. ఇలాంటి
వారే సజ్జనులు. 115. వారు ఏ మంచి
పనిచేసినా ఆదరించకపోవటం అనేది
జరగదు. ధర్మపరాయణుల గురించి
దేవునికి బాగా తెలుసు. 116. నిశ్చ
యంగా ఎవరు సత్య తిరస్కారానికి
ఒడిగట్టినా, దైవానికి ప్రతిగా వారి సిరి
సంపదలు, వారి సంతానం వారికే
మాత్రం ఉపయోగపడవు. వారే నరకాగ్ని
వాసులు. వారందులో శాశ్వతంగా పడి
ఉంటారు. 117. వారు ఈ ప్రాపంచిక
జీవితంలో చేసిన ఖర్చు మంచు కురు
స్తున్నప్పటి శీతల పవనం వంటిది. తమ
ఆత్మలకు అన్యాయం చేసుకున్నవారి

لَيْسُوْا سَوَآءً ۭ مِنْ اَهْلِ الْكِتٰبِ اُمَّةٌ
قَاۗىِٕمَةٌ يَّتْلُوْنَ اٰيٰتِ اللّٰهِ اٰنَاۗءَ الَّيْلِ
وَھُمْ يَسْجُدُوْنَ ﴿١١٣﴾ يُؤْمِنُوْنَ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ وَيَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ
وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُسَارِعُوْنَ فِي
الْخَيْرٰتِ ۭ وَاُولٰۗىِٕكَ مِنَ الصّٰلِحِيْنَ ﴿١١٤﴾
وَمَا يَفْعَلُوْا مِنْ خَيْرٍ فَلَنْ يُّكْفَرُوْهُ ۭ
وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ﴿١١٥﴾ اِنَّ الَّذِيْنَ
كَفَرُوْا لَنْ تُغْنِيَ عَنْھُمْ اَمْوَالُھُمْ وَلَآ
اَوْلَادُھُمْ مِّنَ اللّٰهِ شَـيْـــًٔـا ۭ وَاُولٰۗىِٕكَ
اَصْحٰبُ النَّارِ ۚ ھُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿١١٦﴾
مَثَلُ مَا يُنْفِقُوْنَ فِيْ هٰذِهِ الْحَيٰوةِ
الدُّنْيَا كَمَثَلِ رِيْحٍ فِيْهَا صِرٌّ اَصَابَتْ

పొలాలపై అది వీచి సర్వనాశనం చేసే సింది. దేవుడు వారికెలాంటి అన్యాయం చేయలేదు. వాస్తవానికి వారు తమకు తామే అన్యాయం చేసుకున్నారు.

حَرْثَ قَوْمٍ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ فَاَهْلَكَتْهُ ۭ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَلٰكِنْ اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿١١٧﴾

'సత్కార్యాలలో ముందంజ వేయటం' అంటే ఈ ఆయత్‌లో గ్రంథం గల ప్రజలు విశ్వసించి చేసిన సత్క్రియలని భావం. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ద్వారా దేవుని సత్య ధర్మ ప్రకటన గావించబడగానే వారు తక్షణం దానిని తెలుసుకున్నారు. దాని వైపు వినమ్రతతో ముందడుగు వేశారు. ఆ సమయంలో ఒక వైపున మూసా(అ) అందజేసిన ధర్మం ఉంది. దాని వెనుక ఓ గొప్ప చరిత్ర ఉంది. ఆచార సంప్రదాయాలున్నాయి. మరోవైపు ముహమ్మద్(స) అందజేసిన ధర్మం ఉంది. దాని వెనుక కేవలం ఆధారాల బలం మాత్రమే ఉంది. వైభవోపేతమైన చరిత్రగానీ, సంప్రదాయబద్ధమైన ప్రాబల్యంగానీ లేదు. తాతముత్తాతల కాలం నుండీ సమాజంలో వేళ్ళూనుకుని ఉన్న ఒక జీవన విధానాన్ని వదలి దైవప్రవక్త పరిచయం చేసిన ధర్మంలో రావాలంటే ఎన్నో అడ్డంకుల్ని అధిగమించవలసి ఉంటుంది. అయితే వారు ఈ అడ్డంకులను దాటడంలో సఫలీకృతులయ్యారు.

సిరిసంపదల పట్ల, సంతానం పట్ల గల ప్రగాఢమైన ప్రేమ మనిషిని త్యాగంతో కూడిన ధర్మంపైకి రానివ్వదు. అయితే నలుగురికీ చూపే కొన్ని కార్యక్రమాలలో పాల్గొని అతను ధర్మమార్గంపై ఉన్నానని అనుకుంటాడు. కాని అతి శీతల పవనాలు ఏ విధంగా – అకస్మాత్తుగా – పంటపొలాన్ని నాశనం చేసి వేస్తాయో అదేవిధంగా ప్రళయ తుఫాను వారి ప్రదర్శనా కార్యాలను తుడిచి పెట్టేస్తుంది. యూదులలో చాలా కొద్ది మంది మాత్రమే దైవప్రవక్త ముహమ్మద్(స)ను విశ్వసించి, ముస్లింలయ్యారు. కాని దివ్యఖుర్‌ఆన్ పదేపదే వారిని కొనియాడుతూ ప్రస్తావించటాన్ని బట్టి అర్థమయ్యేదేమిటంటే దైవానికి భయపడే సజ్జనులు గుప్పెడు మంది ఉన్నాసరే వారు ఓ పెద్ద జనసమూహం కన్నా ఎక్కువ విలువ కలిగినవారు.

ఎవరైనా ఒక ప్రవక్త పేరు మీద ఓ ప్రత్యేక జాతిగానో, వంశంగానో ఏర్పడినంత మాత్రాన మోక్షం సిద్ధించదు. అసలు విషయం అది దేవునితో చేసిన ఒడంబడికకు కట్టుబడి ఉండటమే. ఒడంబడిక అంటే విశ్వాసం. 'విశ్వాసం' అనేది దాసునికీ – దైవానికి మధ్య జరిగిన ఒక ఒడంబడిక. మనిషి తన 'విశ్వాసం' ద్వారా జీవితాంతం దైవాజ్ఞలకు కట్టుబడి ఉంటానని, విధేయతా పూర్వకమైన జీవితం

గడుపుతానని వాగ్దానం చేస్తాడు. వేరే మాటల్లో చెప్పాలంటే మనిషిని దైవకారుణ్యానికి, మన్నింపుకు అర్హునిగా చేసేది అతని వ్యక్తిగత ఆచరణేగాని వర్గతెగలతో అనుబంధం కాదు.

ఈ ఒడంబడికలో విశ్వాసం వాంఛించే బాధ్యతలన్నీ చేరి ఉన్నాయి. ఏకాంతంలో దైవనామాన్ని స్మరించటం, దైవారాధనలో గడపటం, పరలోక చింతనతో జీవించటం, తన పరిసరాలలో ఉన్నవారిని మంచివైపునకు, మేలువైపునకు తీసుకు రావటం, చెడులకు ఒడిగట్టే వారిని ఆ చెడుల నుండి వారించటానికి శాయశక్తులా కృషిచేయటం, దేవుడు మెచ్చిన పనులవైపునకు దూసుకుపోవటం – ఇవన్నీ సత్క్రియలు. వీటిని ఆచరించేవారే అసలు దేవుని వారలు. వారు ఏ మంచి చేసినా అది దేవుని దృష్టిలో ఉంటుంది. ఆయన వారి సత్క్రియలకు ఉత్తమ ప్రతిఫలం ప్రసాదిస్తాడు. తీర్పుదినాన వారిని సత్కరిస్తాడు.

---

118. ఓ విశ్వాసులారా! మీ వారిని తప్ప అన్యులను మీ ఆంతరంగికులుగా చేసుకోకండి. వారు మీకు నష్టం కలిగించటానికి దొరికిన ఏ అవకాశాన్నీ జారవిడువరు. మీరు బాధపడినకొద్దీ వారు సంతోషిస్తారు. వారిలోని వైరభావం వారి మాటల ద్వారానే వెల్లడవుతుంది. ఇక వారి అంతర్యాలలో ఉన్నది ఇంతకన్నా తీవ్రమైనది. మేము మా సూచనలను మీకు చాలా స్పష్టంగా వ్యక్తపరిచాము – మీరు గనక విజ్ఞత గల వారయితే (వీటిని గ్రహించండి). 119. మీరు వారిని అభిమానిస్తున్నారు. కాని వారికి మీ పట్ల అభిమానం లేదు. మరి చూడబోతే మీరు ఆకాశ గ్రంథాలన్నింటినీ విశ్వసిస్తున్నారు. వారు మిమ్మల్ని కలసినప్పుడు 'మేము విశ్వసించాము' అనంటారు. కాని వారు పరస్పరం కలుసుకున్నప్పుడు, మీ

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا لَا تَتَّخِذُوا
بِطَانَةً مِّن دُونِكُمْ لَا يَأْلُونَكُمْ خَبَالًا
وَدُّوا مَا عَنِتُّمْ قَدْ بَدَتِ الْبَغْضَآءُ
مِنْ أَفْوَٰهِهِمْ وَمَا تُخْفِى
صُدُورُهُمْ أَكْبَرُ قَدْ بَيَّنَّا لَكُمُ
الْءَايَٰتِ إِن كُنتُمْ تَعْقِلُونَ ﴿١١٨﴾ هَٰٓأَنتُمْ
أُولَآءِ تُحِبُّونَهُمْ وَلَا يُحِبُّونَكُمْ
وَتُؤْمِنُونَ بِالْكِتَٰبِ كُلِّهِۦ وَإِذَا لَقُوكُمْ
قَالُوٓا ءَامَنَّا وَإِذَا خَلَوْا عَضُّوا عَلَيْكُمُ
الْأَنَامِلَ مِنَ الْغَيْظِ قُلْ مُوتُوا
بِغَيْظِكُمْ إِنَّ اللَّهَ عَلِيمٌۢ بِذَاتِ

الصُّدُورِ ۝١١٩ إِن تَمْسَسْكُمْ حَسَنَةٌ
تَسُؤْهُمْ وَإِن تُصِبْكُمْ سَيِّئَةٌ يَفْرَحُوا
بِهَا ۖ وَإِن تَصْبِرُوا وَتَتَّقُوا لَا يَضُرُّكُمْ
كَيْدُهُمْ شَيْئًا ۗ إِنَّ اللَّهَ بِمَا يَعْمَلُونَ
مُحِيطٌ ۝١٢٠

మీద ఉన్న కోపంకొద్దీ తమ వ్రేళ్లను కసితీరా కొరుక్కుంటారు. వారితో అను: 'చావండి మీ కోపంలోనే.' నిశ్చయంగా అంతరంగాల్లో ఉన్న దాని గురించి దేవునికి తెలుసు. 120. మీకేదయినా మంచి జరిగితే వారికి బాధ కలుగుతుంది. మీకు చెడు జరిగితే మాత్రం వారు సంతోషిస్తారు. మీరే గనక సంయమనంతో, దైవభీతితో మెలగినట్లయితే వారి పన్నాగమేదీ మీకు హాని కలిగించజాలదు. నిశ్చయంగా వారి కార్యకలాపాలన్నింటినీ దేవుడు దిగ్బంధం చేసి ఉన్నాడు.

పూర్వం గ్రంథంకల ప్రజలకు(యూదులకు) వారి ప్రవక్తల ద్వారా అందిన దైవధర్మాన్నే ముస్లింలు విశ్వసించారు. ఇరువురి ధర్మం తన వాస్తవికత రీత్యా ఒకే ధర్మం. కాని యూదులు ముస్లిములకు బద్ధ శత్రువులై పోయారు. ముస్లింలలో ఎన్ని సుగుణాలున్నప్పటికీ వారి కోసం ఒక మంచి మాట కూడా యూదుల వద్ద లేకపోయింది. ముస్లింలపై ఏదన్నా ఆపద వస్తే యూదులు లోలోపలే సంతోషించేవారు. అంటే మానవత్వం దృష్ట్యా కూడా ముస్లింలను సానుభూతికి అర్హులుగా పరిగణించలేదు. ఎందుకిలా? ఎందుకంటే యూదులు బనీ ఇస్రాయీల్ ప్రవక్తల పేరిట తమ స్వీయకల్పిత ధర్మాన్ని క్రోడీకరించుకుని, దాని ఆధారంగా ప్రజా బాహుళ్యంలో తమకంటూ ఓ కీలక స్థానాన్ని సంపాదించుకున్నారు. దైవధర్మంలో దాసుల శ్రద్ధాభక్తులకు ప్రధాన కేంద్రం దేవుడై ఉంటాడు. ప్రజలు కల్పించుకున్న ధర్మంలో భక్తుల శ్రద్ధాభక్తులకు కేంద్రంగా ఆ మతాధిపతులుంటారు. ఇలాంటి మతాధిపతులు సత్యధర్మపిలుపును సుతరామూ సహించలేరు. ఎందుకంటే దానిని గనక ఒప్పుకుంటే వారి మతాధిపత్యానికి నూకలు చెల్లుతాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైనపుడు దేవుని సిసలైన దాసులు వ్యతిరేక భావాల నుండి, ప్రతిచర్యల నుండి తమను వేరుచేసుకొని ఓర్పు వహించాలి. భయభక్తుల వైఖరిని అవలంబించాలి. ఇక్కడ ఓర్పు అంటే భావం, ఎట్టి పరిస్థితిలోనూ మనిషి తాను నమ్మే సత్యానికి

బద్ధులై ఉండాలి. భయభక్తులంటే అర్థం అల్లాహ్‌నే తిరుగులేని న్యాయనిర్ణేతగా భావించటం, ముస్లింలు గనక ఈ రకమైన సకారాత్మక వైఖరికి కట్టుబడి ఉన్నట్లయితే ఎవరి శత్రుత్వం కూడా వారికెలాంటి కీడు కలిగించదు – శత్రువులు ఎంత అధిక సంఖ్యలో ఉన్నా సరే. అయినప్పటికీ ముస్లింలు వారి జాగ్రత్తలో వారుండాలి. వారు మైత్రికి – విరోధానికి మధ్యగల విచక్షణను పాటించాలి. తమ నిష్కల్మషత్వాన్ని ఇతరులు ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా చూసుకోవాలి.

యూదుల గురించి ముస్లింల హృదయాలలో ప్రేమభావం ఉండటం, ముస్లింల గురించి యూదుల హృదయాలలో ప్రేమభావం లేకపోవటాన్ని బట్టి ఎవరు సత్యంపై ఉన్నారో, ఎవరు సత్యంపైన లేరో విదితమవుతూనే ఉంది. అల్లాహ్ మూర్తీభవించిన సత్యం, న్యాయమూను. ఆయన సమస్త మానవుల సృష్టికర్త, యజమాని. కాబట్టి హృదయపూర్వకంగా అల్లాహ్‌ను పొందినవాని హృదయం దైవదాసులందరి కోసం విప్పారుతుంది. అతని దృష్టిలో మనుషులంతా దేవుని వసుదైక కుటుంబమే. అతను తన కొరకు ఇష్టపడేదే ఎల్లరి కొరకు ఇష్టపడతాడు. కాని అల్లాహ్‌ను నిజభావంతో పొందని వారు ఎంతసేపటికీ సంకుచిత మనస్కులై ఉంటారు. వారి జీవన సామగ్రి అంతా తమ స్వార్థం, తమ వర్గ ప్రయోజనం చుట్టూ తిరుగుతూ ఉంటుంది. తమ స్వప్రయోజనానికి విరుద్ధంగా కనిపించిన ప్రతి ఒక్కరినీ వారు శత్రువుగానే చూస్తారు. వారు దైవాన్ని నమ్ముతూ కూడా ఇది దేవుడు చేసిన లోకం అన్న విషయం మరచిపోతారు. ఇక్కడ ఎవరి ఉపాయం కూడా దైవేచ్ఛతో ప్రమేయం లేకుండా ఎలాంటి ప్రభావం చూపదు.

---

121. నీవు ఉదయాన్నే ఇంటి నుండి బయలుదేరి, ముస్లిములను యుద్ధ స్థావరాలపై నియమించినపుడు (జరిగిన విషయం స్మరించుకోదగినది). దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. 122. మీలోని రెండు బృందాలు ధైర్యం వీడినపుడు, దేవుడు వారికి అండగానే ఉన్నాడు. విశ్వసించిన వారైతే సదా దైవాన్నే నమ్ముకోవాలి. 123. బద్ర్ (సంగ్రామం)లో మీరు ఎంతో బలహీ

وَاِذْ غَدَوْتَ مِنْ اَهْلِكَ تُبَوِّئُ
الْمُؤْمِنِيْنَ مَقَاعِدَ لِلْقِتَالِ ؕ وَاللّٰهُ
سَمِيْعٌ عَلِيْمٌ ﴿۱۲۱﴾ اِذْ هَمَّتْ طَّآئِفَتٰنِ
مِنْكُمْ اَنْ تَفْشَلَا ۙ وَاللّٰهُ وَلِيُّهُمَا ؕ وَ
عَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ﴿۱۲۲﴾
وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّ اَنْتُمْ

నులుగా ఉన్నప్పుడు దేవుడు మీకు సహాయపడే ఉన్నాడు కదా! కాబట్టి దైవానికే భయపడండి – తద్వారానే మీరు కృతజ్ఞులుగా ఉండగలుగుతారు. 124. (ఓ ప్రవక్తా!) నీవు విశ్వాసుల నుద్దేశించి ఇలా అన్నావు : 'ఏమిటీ, మీ ప్రభువు ఆకాశం నుండి మూడు వేల మంది దైవదూతలను పంపి మీకు సహాయపడటం మీకు చాలదా? 125. మీరే గనక ఓపికతో, ధర్మనిష్ఠతో ఉంటే, శత్రువు అకస్మాత్తుగా మీపై దండెత్తి వచ్చినా మీ ప్రభువు అయిదువేల మంది ప్రత్యేక గుర్తులు గల దైవదూతలతో మిమ్మల్ని ఆదుకుంటాడు.' 126. ఇది మీకు శుభవార్త కాగలగాలని, తద్వారా మీ హృదయాలు నెమ్మదించాలని దేవుడు ఈ విధంగా చేశాడు. అసల యిన సహాయం దేవుని వద్ద నుండి లభించేదే. ఆయన తిరుగులేనివాడు, వివేకవంతుడు. 127. సత్య తిరస్కారుల లోని ఒక వర్గం వారి కథ పరిసమాప్తం అవటానికి లేదా వారు పరాజయం పాలై, అవమానంతో వెనుతిరగటానికి (ఈ ఏర్పాటు జరిగింది). 128. దేవుడు వారి పశ్చాత్తాపాన్ని ఆమోదించినా లేదా వారిని శిక్షించినా – ఈ వ్యవహారంలో నీ ప్రమేయం ఏమీ లేదు. ఎందుకంటే వారు దుర్మార్గులు. 129. భూమ్యాకాశా లలో ఉన్నదంతా అల్లాహ్ ఏలుబడిలోనే ఉంది. ఆయన తాను కోరిన వారిని

اَذِلَّةٌ ۚ فَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ
تَشْكُرُوْنَ ﴿۱۲۳﴾ اِذْ تَقُوْلُ لِلْمُؤْمِنِيْنَ
اَلَنْ يَّكْفِيَكُمْ اَنْ يُّمِدَّكُمْ رَبُّكُمْ بِثَلٰثَةِ
اٰلٰفٍ مِّنَ الْمَلٰٓئِكَةِ مُنْزَلِيْنَ ﴿۱۲۴﴾ بَلٰٓى ۙ
اِنْ تَصْبِرُوْا وَ تَتَّقُوْا وَيَاْتُوْكُمْ مِّنْ
فَوْرِهِمْ هٰذَا يُمْدِدْكُمْ رَبُّكُمْ بِخَمْسَةِ
اٰلٰفٍ مِّنَ الْمَلٰٓئِكَةِ مُسَوِّمِيْنَ ﴿۱۲۵﴾ وَ مَا
جَعَلَهُ اللّٰهُ اِلَّا بُشْرٰى لَكُمْ وَلِتَطْمَئِنَّ
قُلُوْبُكُمْ بِهٖ ؕ وَمَا النَّصْرُ اِلَّا مِنْ عِنْدِ
اللّٰهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ﴿۱۲۶﴾ لِيَقْطَعَ طَرَفًا
مِّنَ الَّذِيْنَ كَفَرُوْٓا اَوْ يَكْبِتَهُمْ
فَيَنْقَلِبُوْا خَآئِبِيْنَ ﴿۱۲۷﴾ لَيْسَ لَكَ مِنَ
الْاَمْرِ شَيْءٌ اَوْ يَتُوْبَ عَلَيْهِمْ اَوْ
يُعَذِّبَهُمْ فَاِنَّهُمْ ظٰلِمُوْنَ ﴿۱۲۸﴾ وَلِلّٰهِ مَا فِي
السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ يَغْفِرُ لِمَنْ
يَّشَآءُ وَيُعَذِّبُ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۲۹﴾ ع ۱۳ ۲

క్షమించగలడు. తాను కోరిన వారిని
శిక్షించగలడు. అల్లాహ్ క్షమాగుణం
కలవాడు, దయాసాగరుడు.

ఉహుద్ యుద్ధం (హిజ్రీ 3వ ఏట) తర్వాత అవతరించిన వాక్యాలివి. ఉహుద్ యుద్ధంలో శత్రువుల సంఖ్య మూడువేలు. ముస్లింల తరఫున వెయ్యిమంది యోధులు శత్రువును ప్రతిఘటించటానికి బయలుదేరారు. కాని మార్గ మధ్యంలోనే అబ్దుల్లాహ్ బిన్ ఉబై విభేదించి తన మూడువందల మంది సహచరులతో వెనుతిరిగాడు. ఈ హఠాత్పరిణామంతో కొంతమంది అన్సార్ ముస్లింల ఉత్సాహం నీరుగారిపోయింది. అయితే తాము దైవంపై భారం మోపి బయలు దేరామని దైవప్రవక్త(స) తన సహచరులకు వివరించారు. ఈ యదార్థాన్ని అర్థం చేసుకోవటానికి అల్లాహ్ ముస్లింల హృదయాలను విప్పారజేశాడు. పరిస్థితుల తీవ్ర స్వరూపం దృష్ట్యా ముస్లింలలో తాత్కాలికంగా బలహీనత పొడసూపినపుడు అల్లాహ్ వారిని ఒంటరిగా వదలి పెట్టడు. వారికి తోడ్పాటునందజేసి, మళ్ళీ వారిని విశ్వాస స్థితిపై నిలబెడతాడు. దేవుని ఈ సహాయమే ఉహుద్ యుద్ధంలోనూ ముస్లింలకు అందింది. ఉహుద్ పోరాట సందర్భంగా ముస్లిం శిబిరంలో పొడసూపిన ఒక్కగానొక్క బలహీనత ద్వారా లబ్ది పొందుతూ శత్రువులు వారిపై ఆధిపత్యం వహించారు. యుద్ధానంతరం ముస్లింలను పూర్తిగా లొంగదీసుకొని, వారి యెడల ఇష్టానుసారం వ్యవహరించే అవకాశం శత్రుసేనలకు లభించింది. కాని యుద్ధ చరిత్రలో జరిగిన ఒక అనూహ్యా విషయం ఏమిటంటే; యుద్ధానంతరం శత్రుసేనలు మదీనా నగరాన్ని వశపరచుకునే బదులు, యుద్ధరంగం విడిచి మక్కా వెళ్ళిపోయాయి. ఇది అల్లాహ్ తోడ్పాటు. ఆయన శత్రువు దిశను 'మదీనా' బదులు 'మక్కా' వైపు తిప్పేశాడు. కడకు ఓడిపోయిన వారే విజేతలను వెంటాడారు. అదీ విచిత్రం, విశేషం!

విశ్వాసి అయిన వాడు తన అల్ప సంఖ్య లేదా ఒనరుల కొరతను చూసుకుని కలవరం చెందకూడదు. వారు సంఖ్యాపరంగా తక్కువగా ఉంటే దేవుడు తన దూత లను పంపించి ఆ లోటును భర్తీ చేస్తాడు. ఒకవేళ ఒనరులు తక్కువగా ఉంటే దైవంపై భారం మోపాలి. ఆయన వారికి అనూహ్యామైన రీతిలో తోడ్పడి ఆ వెలితిని కూడా పూరిస్తాడు. విజయం ఒనరులపై కాకుండా సహనస్థయిర్యాలపై, భయభక్తులపై ఆధారపడి ఉంది. అల్లాహ్‌కు భయపడి, అల్లాహ్‌నే నమ్ముకున్న వారికి అల్లాహ్ సహాయం రెండు విధాలుగా అందుతుంది. ఒకటి: తమ వ్యతిరేక వర్గంలోని ఒక

భాగాన్ని తమ మిత్రులుగా చేసుకోవటం. రెండు: వ్యతిరేకులను ఓడించి, వారిని లొంగదీసుకోవటం. మొదటి లక్ష్యం సత్యసందేశ ప్రచార మార్గం ద్వారా సిద్ధిస్తుంది. వ్యతిరేక వర్గంలో సత్యాగ్ని కణం అణిగి ఉన్న వారికి ధర్మం బోధపడే అవకాశాలను దేవుడు కల్పిస్తాడు. అందువల్ల వారు అసత్యవాదుల శిబిరానికి వీడ్కోలు చెప్పి సత్యవాదుల శిబిరంలో చేరిపోతారు. ఆ విధంగా ప్రత్యర్థి వర్గంలోని బలహీనత సత్యబలం ఉన్న వర్గానికి ఒక తోడ్పాటుగా పరిణమిస్తుంది. రెండవ పరిస్థితిలో అల్లాహ్ విశ్వాసులకు శక్తిని, ధైర్యస్థయిర్యాలను ప్రసాదించి శత్రువులకు వ్యతిరేకంగా ప్రత్యేకంగా సహాయమందిస్తాడు.

---

130. ఓ విశ్వాసులారా! వడ్డీని అనేక రెట్లు పెంచి తినకండి. దైవానికి భయ పడండి. తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు. 131. సత్యతిరస్కారుల కొరకు సిద్ధపరచబడిన అగ్నికి భయ పడండి. 132. దేవునికి, దైవప్రవక్తకు విధేయత చూపండి – మీరు కరుణించ బడవచ్చు. 133. మీ ప్రభువు క్షమాభిక్ష వైపు, స్వర్గం వైపు పరుగులు తీయండి. దాని వెడల్పు భూమ్యాకాశాలంత ఉంటుంది. అది భయభక్తులు కలవారి కోసం సిద్ధపరచబడింది. 134. వారు కలిమిలోనూ, లేమిలోనూ ఖర్చు పెడ తారు. కోపాన్ని దిగమ్రింగుతారు. ప్రజల పట్ల మన్నింపుల వైఖరిని అవలం బిస్తారు. దేవుడు పుణ్యాత్ములను ప్రేమి స్తాడు. 135. వారెలాంటి వారంటే; ఎప్పు డయినా ఏదయినా సిగ్గుమాలిన చేష్టకు ఒడిగట్టినప్పుడు లేదా తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నప్పుడు, వారు దైవాన్ని స్మరించి తమ తప్పులను

يَـٰٓأَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوا الرِّبٰوٓا
اَضْعَافًا مُّضٰعَفَةً ۪ وَّاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿۱۳۰﴾ وَاتَّقُوا النَّارَ الَّتِيْٓ
اُعِدَّتْ لِلْكٰفِرِيْنَ ﴿۱۳۱﴾ وَاَطِيْعُوا اللّٰهَ
وَالرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿۱۳۲﴾
وَسَارِعُوْٓا اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ وَ
جَنَّةٍ عَرْضُهَا السَّمٰوٰتُ وَالْاَرْضُ ۙ
اُعِدَّتْ لِلْمُتَّقِيْنَ ﴿۱۳۳﴾ الَّذِيْنَ يُنْفِقُوْنَ
فِي السَّرَّآءِ وَ الضَّرَّآءِ وَالْكٰظِمِيْنَ
الْغَيْظَ وَالْعَافِيْنَ عَنِ النَّاسِ ۭ وَاللّٰهُ
يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿۱۳۴﴾ وَالَّذِيْنَ اِذَا
فَعَلُوْا فَاحِشَةً اَوْ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ
ذَكَرُوا اللّٰهَ فَاسْتَغْفَرُوْا لِذُنُوْبِهِمْ

క్షమించమని వేడుకుంటారు. దేవుడు తప్పు తప్పులను క్షమించగలవాడెవడు న్నాడు? తెలిసి కూడా వారు తమ స్వయం కృతాలపై మంకుతనం చూపరు. 136. ఇలాంటి వారికి వారి ప్రభువు తరఫు నుండి ప్రతిఫలంగా క్షమాభిక్ష లభిస్తుంది, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలు ఉంటాయి. వారు అందులో కల కాలం ఉంటారు. సదాచరణ చేసేవారికి ప్రాప్తించే పుణ్యఫలం ఎంత చక్కనిది? 137. మీకు పూర్వం ఇలాంటి ఘటన లెన్నో సంభవించాయి. కనుక భూమిలో సంచరించి, అబద్ధీకరించే వైఖరిని అవలంబించిన వారికి పట్టిన గతేమిటో చూడండి. 138. జన సామాన్యం కొరకు ఇది (ఖుర్ఆన్) జాగృతి. దైవభీతిపరులకు ఇది మార్గదర్శనం, ఉపదేశం.

وَمَنْ يَّغْفِرُ الذُّنُوْبَ اِلَّا اللّٰهُ ۟ وَلَمْ
يُصِرُّوْا عَلٰى مَا فَعَلُوْا وَهُمْ يَعْلَمُوْنَ ۝
اُولٰٓئِكَ جَزَآؤُهُمْ مَّغْفِرَةٌ مِّنْ رَّبِّهِمْ
وَجَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا ؕ وَنِعْمَ اَجْرُ
الْعٰمِلِيْنَ ۝ قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ
سُنَنٌ ۙ فَسِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا
كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ۝ هٰذَا
بَيَانٌ لِّلنَّاسِ وَهُدًى وَّمَوْعِظَةٌ
لِّلْمُتَّقِيْنَ ۝

వడ్డీ వ్యాపారం మనిషి ధన పూజకు పరాకాష్ఠ! ధనపూజకు లోనైన మనిషి పొద్దస్తమానం తన ధనాన్ని ఎలా పెంచుకోవాలి? అనే ఆలోచనలోనే ఉంటాడు. అతను ధనాన్ని కూడబెట్టుకునే మార్గంలో పరుగులు తీస్తుంటాడు. నిజానికి మనిషి పరలోకంలోని స్వర్గం వైపునకు పరుగెత్తాల్సింది. దైవకారుణ్యం, దైవ సహాయం కోసం తహతహలాడాల్సింది. మనిషి డబ్బువెనుక ఇంతగా పరితపించటానికి ప్రధాన కారణం; అతను డబ్బుద్వారా ప్రాపంచిక కీర్తి ప్రతిష్ఠలను పొందగోరటమే. కాని ప్రస్తుత ప్రపంచంలో మనిషి కీర్తి ప్రతిష్ఠలు శాశ్వతం కావు. అవి కోరిన వారందరికీ దక్కవు కూడా. దానికి బదులు మనిషి స్వర్గం కోసం పాటుపడాలి. స్వర్గ సుఖాలు అనంతమైనవి. స్వర్గం వైపునకు దూసుకుపోయే వాడే విజ్ఞుడు. స్వర్గం వైపునకు దూసుకుపోవటమంటే ఏమిటి? మనిషి తన ధనాన్ని వీలయినంత ఎక్కువగా దైవమార్గంలో ఖర్చుపెట్టడం! ధనం 'పెరగటం' ప్రాపంచిక విజయానికి సాధనమైతే, ధనం 'తరగటం' పరలోక సాఫల్యానికి తార్కాణం. మొదటి రకం జనుల మూలధనం ధనవ్యామోహమైతే, రెండవ రకం జనుల మూలధనం దైవం మరియు దైవప్రవక్త

యెడల ప్రేమాభిమానం. మొదటి రకం ప్రజలు ప్రాపంచిక లాభాల కోసం ఎగబడితే, రెండం రకం ప్రజలు పారలౌకిక ప్రయోజనం కోసం ఆరాటపడతారు. మొదటి రకం ప్రజలు ప్రాపంచిక నష్టాన్ని తలచుకుని భయపడుతుంటారు. రెండవ రకం ప్రజలు పారలౌకిక నష్టాన్ని ఊహించుకుని భీతిల్లుతుంటారు.

దైవభీతి గలవారిలో 'ఇహ్సాన్' భావం జనిస్తుంది. ఇహ్సాన్ అంటే ఏమిటి? ఏ సత్కార్యం చేసినా, దానిని దేవుని దృష్టిలో అత్యుత్తమం కాగల రీతిలో చేయటమే అసలు ఇహ్సాన్. అందుకే వారు విశృంఖల జీవితం బదులు నియమబద్ధమైన జీవితం గడుపుతారు. దైవధర్మ అవసరాన్ని వారు తమ అవసరంగా పరిగణిస్తారు. అందుకే వారు ఎట్టి పరిస్థితిలోనూ దైవమార్గంలో ఖర్చుచేస్తుంటారు. తమ దగ్గర ధనం ఎక్కువ ఉన్నాసరే, తక్కువ ఉన్నాసరే! వారికి ఎప్పుడైనా ఎవరి మీదైనా కోపం వస్తే దానిని లోలోపలే దిగమ్రింగుతారు. ఎవరి వల్లనైనా తప్పు జరిగితే మన్నింపుల వైఖరిని అవలంబిస్తారు. తప్పులు వీరివల్ల జరగవని కాదు, వీరి వల్ల కూడా అరుదుగా తప్పులు జరుగుతాయి. కాని తప్పు జరిగిన వెంటనే వారు తేరుకుని దిద్దుబాటు కోసం దేవుని వైపునకు మరలుతారు. విలపిస్తూ తమ ప్రభువును మొరపెట్టుకుంటారు. తమకు క్షమాభిక్ష పెట్టమని, తమ తప్పులపై తెరవేయమని ప్రాధేయపడతారు. ఖుర్ఆన్‌లోని సూక్తులలో వచ్చిన ఈ విషయాలు చరిత్రలో క్రియాత్మకంగా కూడా పొందుపరచబడ్డాయి. అయితే గుణపాఠం గ్రహించాలన్న ఆకాంక్ష ఉన్నవారే గుణపాఠం గ్రహిస్తారు.

---

139. ధైర్యం వీడకండి. దుఃఖించకండి. విశ్వాసులుగా గనక ఉంటే మీరే ప్రాబల్యం వహిస్తారు. 140. మీరు క్షత గాత్రులయ్యారనుకుంటే శత్రువుకు కూడా అలాంటి గాయాలే అయ్యాయి. మేము ఈ రోజులను జనుల మధ్య త్రిప్పుతూ ఉంటాము. మీలో చిత్తశుద్ధి గల విశ్వాసు లెవరో దేవుడు తెలుసుకోవటానికి, మీలో కొందరిని సాక్షులుగా ఎంపిక చేసుకోవటానికి. దేవుడు దుర్మార్గులను ఎంతమాత్రం ఇష్టపడడు. 141. ఇంకా–దేవుడు విశ్వాసులను

وَلَا تَهِنُوا وَلَا تَحْزَنُوا وَأَنْتُمُ
الْأَعْلَوْنَ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿١٣٩﴾ إِنْ
يَمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ قَرْحٌ
مِثْلُهُ ۚ وَتِلْكَ الْأَيَّامُ نُدَاوِلُهَا بَيْنَ
النَّاسِ ۚ وَلِيَعْلَمَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَ
يَتَّخِذَ مِنْكُمْ شُهَدَاءَ ۗ وَاللَّهُ لَا
يُحِبُّ الظَّالِمِينَ ﴿١٤٠﴾ وَلِيُمَحِّصَ اللَّهُ

వేరుపరచుకుని, సత్య తిరస్కారులను తుడిచి పెట్టాలనుకున్నాడు. 142. ఏమిటీ, మీరు స్వర్గంలో సునాయాసంగా ప్రవేశించగలమని తలపోస్తున్నారా? వాస్తవానికి మీలో పోరాటపటిమ గల వారెవరో, స్థిరసంకల్పం గలవారెవరో దేవుడు ఇంకా పరికించనేలేదు. 143. మరణం ఎదురవక ముందు మీరు (వీర) మరణం పొందాలన్న తీవ్ర ఆకాంక్షతో ఉండేవారు. ఇదిగో, ఇప్పుడు మీరు దానిని కళ్లారా చూసుకున్నారు.

الَّذِينَ آمَنُوا وَيَمْحَقَ الْكٰفِرِينَ ﴿١٤١﴾
أَمْ حَسِبْتُمْ أَنْ تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا
يَعْلَمِ اللّٰهُ الَّذِينَ جٰهَدُوا مِنْكُمْ وَ
يَعْلَمَ الصّٰبِرِينَ ﴿١٤٢﴾ وَلَقَدْ كُنْتُمْ تَمَنَّوْنَ
الْمَوْتَ مِنْ قَبْلِ أَنْ تَلْقَوْهُ فَقَدْ
رَأَيْتُمُوهُ وَأَنْتُمْ تَنْظُرُونَ ﴿١٤٣﴾ ع

విశ్వసించటమంటే అల్లాహ్ కోసం జీవించటానికి, అల్లాహ్ కోసం మరణించటానికి అంగీకరించటం వంటిదే. ఎవరైతే ఈ విధంగా విశ్వాసి అవుతారో అలాంటి వారికి దేవుడు ఈ ప్రపంచంలోనూ ప్రాబల్యం ఇస్తానని, పరలోకంలో స్వర్గం ప్రసాదిస్తానని వాగ్దానం చేశాడు. ప్రపంచంలో వారిని త్రోసిపుచ్చిన వారందరిపైనా వారికి స్పష్టమైన ఆధిక్యతను పరలోకంలో ప్రసాదిస్తానని చెప్పాడు. అయితే ఈ ఉన్నత స్థానం కేవలం మాటలవల్ల ప్రాప్తం కాదు. మనిషి క్రియాత్మకంగా తనను సహనమూర్తిగా, సాధన చేసేవాడుగా నిరూపించుకోవాలి. మనిషి తన వ్యక్తిగత స్థాయిలో ఈమాన్, ఇస్లాంల జీవితంపై నిలబడినా, లేదా మానవాళి సమక్షంలో సత్యసాక్ష్యం కొరకు నిలబడినా – ఎట్టి పరిస్థితిలోనూ అతనికి కష్టాలు, కడగండ్లు ఎదురవుతాయి. ఈ కష్టాలను, కడగండ్లను అధిగమించటమే జిహాద్. ఎట్టి పరిస్థితిలోనూ తన మాట మీద నిలబడటమే స్థైర్యం (సబ్ర్). ఈ జిహాద్‌లో, సహనస్థైర్యాలలో నికార్సుగా నెగ్గుకు వచ్చిన వారే స్వర్గలోకంలో నివసించటానికి అర్హులు. ప్రాపంచిక ఔన్నత్యం కూడా ఈ మార్గం ద్వారానే లభిస్తుంది. 'జిహాద్' వారి నిరంతర సాధనకు, సంపూర్ణ ఆచరణకు ప్రబల నిదర్శనమైతే, 'సబ్ర్'(సహనం) వారి నిగ్రహం, సంయమనాలకు ప్రబలతార్కాణం. ఈ రెండు సుగుణాలు ఉన్న మానవ వర్గానికి అవశ్యంగా దేవుని తోడ్పాటు అందుతుంది. నేలలో నాటిన విత్తనం ఫలవంతమవటం ఎంత సత్యమో ఇదీ అంతే సత్యం.

ఒక వ్యక్తి దైవమార్గంలో నడవటానికి పూనుకున్నప్పుడు అతనికి రకరకాల సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్యలు ఒక్కోసారి అతన్ని అనిశ్చిత స్థితికి లోను చేస్తాయి. అవి ఒక్కోసారి అతనికి రాజీధోరణిని అవలంబించమని చెబుతాయి.

ఒక్కోసారి నకారాత్మక భావాలను రెచ్చగొొడుతుంటాయి. ప్రస్తుత ప్రపంచంలో మనిషికి పెట్టబడిన పరీక్ష ఇది. ఇలాంటి సందర్భాలలో మనిషి నోట వెలువడే మాటలే అతను విశ్వాసంలో సత్యవంతుడో, కాడో నిరూపిస్తాయి. ఒకవేళ అతని ఆచరణ అతను ప్రకటించిన విశ్వాసానికి అనుగుణంగా ఉంటే అతను సత్యవంతుడు. తద్భిన్నంగా ఉంటే అతను అసత్యవాది. అల్లాహ్ కొరకు 'సాక్షి'గా ఉండటం ఈ మార్గపు పరాకాష్ఠ. దేవుని దాసుడొకడు ప్రజల మధ్య సత్యసందేశకుడిగా నిలబడ్డాడు. తాను ఏ ధర్మం వైపునకు జనులను ఆహ్వానిస్తున్నాడో దానికి స్వయంగా కట్టుబడి ఉన్నాడు. జనులు అతన్ని అల్పుని క్రింద జమకట్టారు. కాని అతను దానిని లక్ష్యపెట్ట లేదు. అతనిపై ఎన్నో కష్టాలు వచ్చిపడ్డాయి. కాని అతను కదలని కొండలా స్థిరంగా నిలబడ్డాడు. అతను ధైర్యం వీడలేదు. నకారాత్మక భావాలకు లోనుకాలేదు. ఆఖరికి అతని ధన ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. అయినా అతను చలించలేదు. ఈ పరీక్ష గడ్డు పరీక్ష. ఈ పరీక్షలన్నింటినీ అధిగమించిన తరువాతనే దేవుడు అతన్ని మానవాళిపై సత్యసాక్షిగా నిలబెడతాడు. సర్వకాల సర్వావస్థల్లో మనిషి తన సందేశ కార్యంలో స్థిరచిత్తుడుగా నిరూపించుకున్నప్పుడే అతను సత్య సందేశ పరిచయంలో నికార్సయిన వాడుగా రాణించగలుగుతాడు. తాను చెబుతున్నది చేదు నిజమని, అదేదో ఆషామాషీ విషయం కాదని కూడా అతను చాటి చెబుతున్నాడన్నమాట!

---

144. ముహమ్మద్ ఒక దైవప్రవక్త మాత్రమే. ఇతనికి పూర్వం కూడా ప్రవక్తలు గతించారు. ఒకవేళ అతను చనిపోతే లేదా చంపబడితే మీరు మడమ త్రిప్పి (ధర్మం నుండి) మరలిపోతారా? వెనుతిరిగిపోయేవాడు దైవానికి ఎలాంటి నష్టం కలిగించలేడు. కృతజ్ఞతా భావం గలవారికి దేవుడు మంచి ప్రతిఫలం ప్రసాదిస్తాడు. 145. దైవాజ్ఞ అవనంత వరకూ ఏ ప్రాణీ చావదు. దేవుడు దీనిని రాసిపెట్టాడు. ప్రాపంచిక లాభాన్ని కాంక్షించేవానికి మేము ప్రపంచం నుండే ఇచ్చేస్తాము. పరలోక లాభాన్ని కోరుకునే

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ
مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ اَفَا۟ئِنْ مَّاتَ اَوْ
قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ ؕ وَمَنْ
يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ يَّضُرَّ اللّٰهَ
شَيْـًٔا ؕ وَ سَيَجْزِى اللّٰهُ الشّٰكِرِيْنَ ﴿۱۴۴﴾
وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تَمُوْتَ اِلَّا بِاِذْنِ
اللّٰهِ كِتٰبًا مُّؤَجَّلًا ؕ وَمَنْ يُّرِدْ ثَوَابَ
الدُّنْيَا نُؤْتِهٖ مِنْهَا ۚ وَمَنْ يُّرِدْ ثَوَابَ

వానికి మేము పరలోకంలో నుండే ప్రసాదిస్తాము. కృతజ్ఞులై ఉండేవారికి మేము వారి ప్రతిఫలాన్ని తప్పక ఇస్తాము. 146. గతంలో ఎందరో దైవప్రవక్తలతో కలసి ఎందరో దైవభక్తిపరాయణులు యుద్ధం చేశారు. దైవమార్గంలో తమపై వచ్చిపడిన కష్టాలకు వారు ధైర్యం కోల్పోలేదు. చతికిలపడలేదు. అణగారిపోలేదు. దేవుడు స్థయిర్యం కలవారిని ప్రేమిస్తాడు. 147. వారి నోట ఈ మాట తప్ప మరొకటి వెలువడలేదు : 'మా ప్రభూ! మా పాపాలను క్షమించు. కార్య నిర్వహణలో మేము మితిమీరి ఉంటే మమ్ము మన్నించు. మాకు నిలకడను ప్రసాదించు. తిరస్కార మూకలకు వ్యతిరేకంగా మాకు సహాయపడు.' 148. కనుక దేవుడు వారికి ప్రాపంచిక ప్రతిఫలాన్నీ ఇచ్చాడు, పారలౌకిక ఉత్తమ ప్రతిఫలాన్నీ ప్రసాదించాడు. ఉత్తమ రీతిలో సదాచరణ చేసేవారిని దేవుడు అమితంగా ఇష్టపడతాడు.

الْاٰخِرَةِ نُؤْتِهٖ مِنْهَا ؕ وَسَنَجْزِی
الشّٰکِرِیْنَ ﴿۱۴۵﴾ وَکَاَیِّنْ مِّنْ نَّبِیٍّ قٰتَلَ ۙ
مَعَهٗ رِبِّیُّوْنَ کَثِیْرٌ ۚ فَمَا وَهَنُوْا لِمَاۤ
اَصَابَهُمْ فِیْ سَبِیْلِ اللّٰهِ وَمَا ضَعُفُوْا وَ
مَا اسْتَکَانُوْا ؕ وَ اللّٰهُ یُحِبُّ
الصّٰبِرِیْنَ ﴿۱۴۶﴾ وَمَا کَانَ قَوْلَهُمْ اِلَّاۤ اَنْ
قَالُوْا رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَ اِسْرَافَنَا
فِیْۤ اَمْرِنَا وَ ثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا
عَلَی الْقَوْمِ الْکٰفِرِیْنَ ﴿۱۴۷﴾ فَاٰتٰىهُمُ اللّٰهُ
ثَوَابَ الدُّنْیَا وَ حُسْنَ ثَوَابِ
الْاٰخِرَةِ ؕ وَاللّٰهُ یُحِبُّ
الْمُحْسِنِیْنَ ﴿۱۴۸﴾ ع

ఉహుద్ పోరాట సందర్భంగా మహాప్రవక్త ముహమ్మద్(స) అమరగతి నొందారన్న వార్తలు నలువైపులా దావానలంలా వ్యాపించాయి. ఆ క్షణాల్లో కొంత మంది ముస్లింలు ధైర్యం వీడారు. కాని సిసలైన దైవదాసులు ఎవరంటే వారి ధార్మికత వ్యక్తి ప్రాతిపదికపై ఉండదు. దైవానికి కావలసింది ఇలాంటి ధార్మికత కాదు. మనస్ఫూర్తిగా తమ ధార్మికతను దైవానికి అంకితం చేసినవారు. ఇస్లాంలో వ్యక్తి ఆసరాతో కాకుండా, సైద్ధాంతిక సత్యనిబద్ధత ఆధారంగా ఆశ్రయించినవాడే సిసలైన విశ్వాసి(మోమిన్). ఈ విధంగా ఎవడు ఇస్లాంను పొందినా, అది అతని పాలిట మహదానుగ్రహం అయిపోతుంది. అందునిమిత్తం అతని ఆంతర్యంలో కృతజ్ఞతా భావం పొంగిపొరలుతుంది. అతను ప్రపంచాన్ని కాకుండా పరలోకాన్ని

సర్వస్వంగా భావిస్తాడు. అతని దృష్టిలో ప్రపంచం అశాశ్వతం అయిపోతుంది. ఏ క్షణంలోనయినా అది నశిస్తుందని తలపోస్తాడు. అతను విశ్వమండలాన్ని ఓ దివ్య కర్మాగారంగా చూస్తాడు. అక్కడ ప్రతి సంఘటనా దైవాజ్ఞకు లోబడి ఉంటుంది. అక్కడ ఇచ్చేవాడు, లాక్కునేవాడు కూడా దేవుడే. ఇలాంటి వారే దైవమార్గంలో నిజమైన బాటసారులు. అల్లాహ్ గనక తలచుకుంటే ప్రాపంచిక గౌరవోన్నతుల్ని, అధికారాన్ని కూడా వారికి ఇస్తాడు. ఇక పరలోకంలోని శాశ్విత వరాలైతే కేవలం వారికే ప్రత్యేకం. అయితే అన్ని రకాల పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారే ఈ స్థాయికి చేరుకోగలుగుతారు. వారెలాంటి వారంటే బాహ్యంలో కనిపించే ఆశ్రయాలన్నింటినీ కోల్పోయినప్పటికీ దేవుని యందు మనసును లగ్నంచేసి ఉంటారు. ప్రాణభయం కూడా వారి ధైర్యసాహసాలను నీరుగార్చదు. తమ ప్రపంచం నాశనమవుతున్నా వారు వెనకడుగువేయరు. వారికేదన్నా నష్టం కలిగితే, అది కేవలం తమ లోపం వల్ల జరిగిన నష్టమని భావించి దైవసన్నిధిలో క్షమాపణ కోరుకుంటారు. ఏదన్నా లాభం కలిగితే, దేవుని కానుకగా భావించి కృతజ్ఞతలు తెలుపుకుంటారు.

విశ్వాసి ప్రతిరోజూ పరీక్షించబడుతున్నాడు. ఒక్కోసారి ఈ పరీక్ష ద్వారా అతను కుదిపివేయబడుతుంటాడు. ఇలాంటి సందర్భాలలో కూడా మనిషి ధైర్యం వీడరాదు. అతను అనిశ్చిత స్థితికి లోనవటంగానీ, ధర్మవిరోధుల ముందు తన ఓటమిని అంగీకరించటం గానీ చేయరాదు. ఈ విధంగా మొక్కవోని సాహసం కనబరచినవాడే ఆఖరి ఘట్టం వరకూ పరీక్షలో నిగ్గుతేలుతాడు. ఇలాంటి వారే సకల స్వాగత సత్కారాలకు అర్హులు. ఈ విధంగా దైవాన్ని పొంది, తమను తాము దైవ ప్రణాళికలో విలీనం చేసుకున్నవారే చరిత్రలో అందరికన్నా విలువైనవారు – క్లిష్ట సమయంలో విశ్వాసులు పరస్పరం ఒకే మాటపై ఉండాలి. ఒకే బాటపై నడవాలి. సత్యంపై స్థిరంగా నిలబడాలి. ఈ పరస్పర సంఘీభావమే వారిని దైవ సహాయానికి అర్హులుగా చేస్తుంది.

---

149. విశ్వసించిన ప్రజలారా! మీరు గనక సత్య తిరస్కారులు చెప్పినట్లుగా నడుచుకుంటే, వారు మిమ్మల్ని మీ కాలి మడమలపైనే వెనక్కి త్రిప్పుతారు. తరువాత నష్టపోయేది మీరే సుమా! 150. నిజానికి దేవుడే మీకు దిక్కు. ఆయన అత్యుత్తమ సహాయకుడు. 151. మేము తిరస్కారుల గుండెల్లో భయోత్పాతం

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اِنۡ تُطِيۡعُوا
الَّذِيۡنَ كَفَرُوۡا يَرُدُّوۡكُمۡ عَلٰٓى اَعۡقَابِكُمۡ
فَتَنۡقَلِبُوۡا خٰسِرِيۡنَ ۝ بَلِ اللّٰهُ
مَوۡلٰٮكُمۡ‌ۚ وَهُوَ خَيۡرُ النّٰصِرِيۡنَ ۝
سَنُلۡقِىۡ فِىۡ قُلُوۡبِ الَّذِيۡنَ كَفَرُوا

నింపుతాము. ఎందుకంటే దేవుడు ఏ ప్రమాణాన్నీ అవతరింపజేయనప్పటికీ వారు నిజ దైవానికి సహవర్తులుగా ఇతరులను కల్పించారు. నరకాగ్నే వారి నివాసం. అది దుర్మార్గుల పాలిట ఎంతో చెడ్డ స్థలం. 152. దైవాజ్ఞతో మీరు వారిని సంహరిస్తున్నప్పుడు, దేవుడు తన వాగ్దానాన్ని మీకు నిజం చేసి చూపాడు. అయితే మీరు ఇష్టపడే దానిని దేవుడు మీకు చూపగానే మీ దౌర్బల్యం బయట పడింది. కర్తవ్య నిర్వహణలో ఘర్షణ పడి, మీరు చెప్పినట్లు చేయలేదు. (ఆ సమయంలో) మీలోని కొందరు ప్రపంచాన్ని కోరుకోగా, మరికొందరు పరలోకాన్ని కోరుకున్నారు. అప్పుడు దేవుడు మిమ్మల్ని పరీక్షించటానికి, వారి (తిరస్కారుల) చేత మీరు వెనక్కి మరలే విధంగా చేశాడు. ఇంత జరిగినా ఆయన మిమ్మల్ని క్షమించాడు. దేవుడు విశ్వాసుల పాలిట గొప్ప అనుగ్రహం కలవాడు. 153. మీరు పరుగులు తీయసాగారు. వెనుతిరిగి ఎవరినీ చూడనయినా లేదు. మీ వెనుక ప్రవక్త మిమ్మల్ని కేకవేస్తూనే ఉన్నాడు. తరువాత దేవుడు మీకు ఆవేదన వెంబడి ఆవేదనను కలిగించాడు – మీ నుండి చేజారిపోయిన దానిపై, మీపై విరుచుకు పడిన ఆపదపై మీరు దుఃఖించకుండా ఉంటారని! మీ నిర్వాకాన్ని దేవుడు కనిపెట్టుకునే ఉన్నాడు.

الرُّعْبَ بِمَا أَشْرَكُوا بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ
بِهِ سُلْطَانًا ۖ وَمَأْوَاهُمُ النَّارُ ۚ وَبِئْسَ
مَثْوَى الظَّالِمِينَ ﴿١٥١﴾ وَلَقَدْ صَدَقَكُمُ
اللَّهُ وَعْدَهُ إِذْ تَحُسُّونَهُمْ بِإِذْنِهِ ۖ
حَتَّىٰ إِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِي الْأَمْرِ
وَعَصَيْتُمْ مِنْ بَعْدِ مَا أَرَاكُمْ مَا
تُحِبُّونَ ۚ مِنْكُمْ مَنْ يُرِيدُ الدُّنْيَا وَ
مِنْكُمْ مَنْ يُرِيدُ الْآخِرَةَ ۚ ثُمَّ صَرَفَكُمْ
عَنْهُمْ لِيَبْتَلِيَكُمْ ۖ وَلَقَدْ عَفَا عَنْكُمْ ۗ
وَاللَّهُ ذُو فَضْلٍ عَلَى الْمُؤْمِنِينَ ﴿١٥٢﴾ إِذْ
تُصْعِدُونَ وَلَا تَلْوُونَ عَلَىٰ أَحَدٍ وَ
الرَّسُولُ يَدْعُوكُمْ فِي أُخْرَاكُمْ فَأَثَابَكُمْ
غَمًّا بِغَمٍّ لِكَيْلَا تَحْزَنُوا عَلَىٰ مَا فَاتَكُمْ
وَلَا مَا أَصَابَكُمْ ۗ وَاللَّهُ خَبِيرٌ بِمَا
تَعْمَلُونَ ﴿١٥٣﴾

ఉహుద్ యుద్ధంలో ముస్లిముల తాత్కాలిక ఓటమితో వ్యతిరేకులకు అవకాశం లభించింది. వారిలా వ్యాఖ్యానించటం మొదలెట్టారు: ప్రవక్త వ్యవహారం గానీ, ఆయన అనుచరుల వ్యవహారం గానీ దైవిక వ్యవహారం కానే కాదు. కొంతమంది ఆవేశపరులు కయ్యానికి కాలుదువ్వి శిక్షను అనుభవిస్తున్నారు. ఒక వేళ ఇది నిజంగానే దైవిక వ్యవహారమై ఉంటే, వీరికి శత్రువుల చేతుల్లో పరాజయం ఎందుకు ఎదురయ్యేది?

అయితే ఇలాంటి సంఘటనలు పైకి ముస్లింల తప్పిదం వల్ల పొడ సూపినప్పటికీ – అది కూడా దేవుని తరఫున పరీక్షే అయి ఉంటుంది. ప్రాపంచిక జీవితంలో 'ఉహుద్' ఉదంతం ఎదురవటం అవసరం. అల్లాహ్‌పై చెక్కుచెదరని విశ్వాసం కలవాడెవడో, జారిపోయేవాడెవడో పరికించటానికి ఇలాంటివి జరగాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో విశ్వాసి రెండు విధాలుగా పరీక్షించబడతాడు. ఒకటి: అతను జనుల వ్యతిరేక మాటలకు ప్రభావితం కాకూడదు. రెండు: అతను తాత్కాలికమైన బాధకు కృంగిపోకూడదు. సర్వకాల సర్వావస్థల్లో అతను స్థిరంగా ఉండాలి.

కష్టకాలంలో ముస్లింలు గనక సహనస్థయిర్యాలు కనబరిస్తే త్వరలోనే దైవ సహాయం అందవచ్చు. అది శత్రువుల్లో భయోత్పాతం సృష్టించవచ్చు. ఏ వ్యక్తి లేక ఏ వర్గమైతే దేవుని సత్య ధర్మంపై గాకుండా వేరితర ప్రాతిపదికపై నిలబడి ఉంటుందో అది నిజానికి పునాదిలేని నేలపై నిలబడి ఉంటుంది. ఎందుకంటే దేవుడు అవతరింపజేసిన సత్యం మినహా ప్రపంచంలో దేనికీ సిసలైన పునాదిలేదు. అందుచేత దైవధర్మంపై ఎవరైనా స్థిరంగా నిలబడినట్లయితే మిథ్యావాదుల శిబిరాల్లో త్వరలోనే కలకలం మొదలవుతుంది. అనైక్యత పొడసూపుతుంది. ఆధారాలు, నిదర్శనాల ద్వారా వారికి ఏ ప్రాతిపదికా ఉండకపోవటం చేత వారు అయోమయానికి లోనవుతారు. వారు తమను కొద్దిమందిగా, విశ్వాసులను అధికులుగా చూడ సాగుతారు. ఆ విధంగా వారిలోని మానసిక ఓటమి ఎట్టకేలకు క్రియాత్మక ఓటమికి చేరుకుంటుంది. వారు సత్యవాదులకు ప్రతిగా ఓటమిని చవిచూస్తారు.

ముస్లింలకు ఎప్పుడు ఓటమి ఎదురైనా, వారిలో ఎప్పుడు బలహీనత వ్యక్తమైనా దానికి కారణం ఎల్లప్పుడూ ఒక్కటే. అదే 'విషయంలో విభేదం'. అంటే ఏదన్నా విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసి వేర్వేరైపోవటం. మనుషుల మధ్య ఏకాభిప్రాయం సదా సాధ్యం కాదు. అందుకే భిన్నాభిప్రాయాలున్నప్పటికీ ఐకమత్యంతో ముందుకు సాగటం నేర్చుకోవాలి. ఏ సముదాయంలో నయినా ఈ ఉన్నత దృకథం ఉన్నంత కాలం అది సుసంగఠితంగా ఉంటుంది. తత్ఫలితంగా అది బలోపేతమైన సముదాయంగా రూపుదిద్దుకుంటుంది. అలా కాకుండా

భిన్నాభిప్రాయాలతో ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా వ్యవహరిస్తే బలహీనత ఏర్పడుతుంది. తత్ఫలితంగా చివరకు పరాభవమే మిగులుతుంది.

---

ثُمَّ اَنْزَلَ عَلَيْكُمْ مِّنْۢ بَعْدِ الْغَمِّ اَمَنَةً
نُّعَاسًا يَّغْشٰى طَآىِٕفَةً مِّنْكُمْ ۙ وَ
طَآىِٕفَةٌ قَدْ اَهَمَّتْهُمْ اَنْفُسُهُمْ يَظُنُّوْنَ
بِاللّٰهِ غَيْرَ الْحَقِّ ظَنَّ الْجَاهِلِيَّةِ ؕ
يَقُوْلُوْنَ هَلْ لَّنَا مِنَ الْاَمْرِ مِنْ
شَیْءٍ ؕ قُلْ اِنَّ الْاَمْرَ كُلَّهٗ لِلّٰهِ ؕ
يُخْفُوْنَ فِیْۤ اَنْفُسِهِمْ مَّا لَا يُبْدُوْنَ
لَكَ ؕ يَقُوْلُوْنَ لَوْ كَانَ لَنَا مِنَ الْاَمْرِ
شَیْءٌ مَّا قُتِلْنَا هٰهُنَا ؕ قُلْ لَّوْ كُنْتُمْ فِیْ
بُيُوْتِكُمْ لَبَرَزَ الَّذِيْنَ كُتِبَ عَلَيْهِمُ
الْقَتْلُ اِلٰى مَضَاجِعِهِمْ ۚ وَلِيَبْتَلِیَ اللّٰهُ
مَا فِیْ صُدُوْرِكُمْ وَلِيُمَحِّصَ مَا فِیْ
قُلُوْبِكُمْ ؕ وَ اللّٰهُ عَلِيْمٌۢ بِذَاتِ
الصُّدُوْرِ ﴿۱۵۴﴾ اِنَّ الَّذِيْنَ تَوَلَّوْا مِنْكُمْ
يَوْمَ الْتَقَى الْجَمْعٰنِ ۙ اِنَّمَا اسْتَزَلَّهُمُ
الشَّيْطٰنُ بِبَعْضِ مَا كَسَبُوْا ۚ وَلَقَدْ عَفَا
اللّٰهُ عَنْهُمْ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ حَلِيْمٌ ﴿۱۵۵﴾ ع

154. ఈ ఆవేదన తరువాత దేవుడు
మీపై ప్రశాంత స్థితిని అవతరింప
జేశాడు. అంటే, మీలోని ఒక బృందానికి
కునుకు పట్టసాగింది. మరోవర్గం వారికి
తమ ప్రాణాల గురించి దిగులు పట్టు
కుంది. వారు దేవుని గురించి వాస్తవ
విరుద్ధమయిన, అజ్ఞానభరితమయిన
అనుమానాలను ఏర్పరచుకోవటం
మొదలెట్టారు. 'ఇంతకీ ఈ వ్యవహారంలో
మాకేమన్నా అధికారం ఉందా?' అని
అడగనే అడిగారు. వారికి చెప్పు : 'ఈ
వ్యవహారంలో నిర్ణయాధికారమంతా
దైవానిదే.' వారు తమ అంతరంగంలో
గోప్యంగా ఉంచిన విషయాన్ని నీ
ముందు వెలిబుచ్చరు. 'ఈ వ్యవహారంలో
మాకూ ఏదన్నా అధికారం ఉండి ఉంటే
మేమిక్కడ చంపబడి ఉండేవారం కాము'
అని వారంటున్నారు. వారికి చెప్పు :
'మీరు మీ ఇండ్లలో ఉన్నాసరే –
వధించబడాలని రాసిపెట్టి ఉన్నవారు
తమ వధ్య స్థలాలకు బయలుదేరేవారే.'
మీ ఆంతర్యాలలో ఉన్న దానిని పరీక్షిం
చేందుకే, మీ హృదయాలలో ఉన్న దానిని
నిగ్గుతేల్చేందుకే ఈ విధంగా జరిగింది.
గుండెల్లోని గుట్టును గురించి దైవానికి
ఎరుకే. 155. ఇరువర్గాలు ముఖాముఖి
అయిన రోజున ఎవరు వెన్నుచూపారో,
వారి కొన్ని స్వయంకృతాల కారణంగా

షైతాన్ వారిని తడబాటుకు లోను
చేశాడు. అయినప్పటికీ దేవుడు వారిని
మన్నించాడు. నిశ్చయంగా దేవుడు
క్షమాగుణం కలవాడు, సహనశీలుడు.

జీవన పోరాటంలో అత్యంత ముఖ్యమైన విషయమేమిటంటే మనిషి స్థిమితం కోల్పోకూడదు. అతను పూర్తి ఏకాగ్రతతో తన ప్రణాళికను రచించగల వాడుగా ఉండాలి. దైవంపై విశ్వాసం కారణంగా ముస్లింల ఈ స్థిమితం చెక్కు చెదరకుండా ఉంటుంది. ఆఖరికి కుదిపివేయబడే తరుణంలో, మనిషికి భయాందోళనలతో నిద్రపట్టని సమయంలో కూడా వారు ఓ కునుకు తీసి ప్రఫుల్ల వదనంతో కార్యోన్ముఖులవుతారు. ఉహుద్ యుద్ధ సందర్భంగా అదే జరిగింది. ఓటమిని చవిచూసిన గడ్డు క్షణాలలో కూడా వారు నిద్రపోయి, మరునాడు మదీనాకు ఎనిమిది మైళ్ళ దూరాన ఉన్న హమ్రా అల్ అసద్ వరకూ శత్రువును వెంబడించారు. తత్కారణంగా విజేతలైన శత్రువులు సయితం భయపడి మక్కాకు వెనుతిరిగారు. ఇదీ నిజమైన విశ్వాసుల పరిస్థితి! కాని అల్లాహ్‌ను చిత్తశుద్ధితో తమ సంరక్షకులుగా చేసుకోని వారికి ఎల్లవేళలా ప్రాణభయం వెంటాడింది. ధర్మచింతన లేని వారిలో తమ ప్రాణచింతన అధికంగా ఉండటం కద్దు. ఇలాంటి వారి మనసులకు దేవుని తరఫున నెమ్మది ప్రాప్తించదు.

ఉహుద్ యుద్ధ సందర్భంగా మదీనా నగరంలోనే ఉండి శత్రువును ప్రతిఘటించాలని అబ్దుల్లాహ్ బిన్ ఉబై సలహా ఇచ్చాడు. కాని దైవప్రవక్త శ్రేయోభిలాషులైన ముస్లింల సలహాపై మదీనా నగరం బయటికి వచ్చి ఉహుద్ పర్వత లోయలో శత్రువును ఎదుర్కొన్నారు. గుట్టపై నియమించబడిన సైనిక దళం చేసిన ఒక పొరపాటు వల్ల ఓటమి ఎదురవటంతో అబ్దుల్లాహ్ బిన్ ఉబై మనుషులకు విమర్శించే అవకాశం లభించింది. తమ మాట విని మదీనాలోనే ఉండి యుద్ధం చేసి ఉంటే ఈ దుస్థితి ఎదురయ్యేది కాదని వాళ్ళు చెప్పసాగారు. కాని మరణం దేవుని తరఫున రాసిపెట్టి ఉన్నప్పుడు అది ఎక్కడ రావాలో అక్కడే వస్తుంది. ముందు జాగ్రత్త ఉపాయాలు ఎవరినీ మృత్యువాత నుండి కాపాడలేవు. ఇలాంటి సంఘటనల వెనుక కారణాలేమైనా అవి అల్లాహ్ తరఫున జరిగేవే. దేవుని విశ్వసనీయ దాసులు దైవం వైపునకు మరలి మరిన్ని దైవానుగ్రహాలకు పాత్రులు కావాలని, సత్యవంతులు కాని వారి బండారం బట్టబయలు కావాలని ఈ విధంగా జరుగుతుంది.

పర్వత గుట్టపై నియమితులై ఉన్న 50 మంది విలుకాండ్రు ముస్లింలకు విజయం వరించటం చూసి, వారిలో కొంతమంది విజయ ధనం ప్రోగుచేసు

కోవటానికి తొందరపడ్డారు. అయితే అబ్దుల్లాహ్ బిన్ జుబైర్(ర), వారి కొంతమంది సహచరులు వాళ్ళను వారించారు. దైవప్రవక్త(స) ఆజ్ఞానుసారం తాము అక్కడి నుండి కదలకూడదని నచ్చజెప్పారు. చివరకు 11మంది మినహా మిగిలిన వారంతా ఆ కీలక స్థానం నుండి వెళ్ళిపోయారు. పరస్పర అనైక్యత కారణంగా షైతాన్‌కు వారి పంక్తుల్లో జొరబడే అవకాశం లభించింది. మొత్తానికి వారు తమ తప్పును అంగీకరించిన మీదట అల్లాహ్ వారిని క్షమించాడు. ఆరంభంలో జరిగిన నష్టం తరువాత దేవుడు శత్రు శిబిరాల్లో భయోత్పాతాన్ని నింపి వాపసు పంపాడు. నిజానికి ఆ క్షణంలో శత్రువులు మదీనా నగరానికి చాలా దగ్గరగా ఉన్నారు.

---

156. ఓ విశ్వాసులారా! మీరు అవిశ్వా
సుల వలే అవకండి. తమ సోదరులు
ప్రయాణానికిగానీ, యుద్ధానికి గాని వెళ్ళి
ఉండగా వారికి గనక చావువస్తే, 'వారు
మా వద్దనే ఉండి ఉంటే చనిపోయేవారూ
కాదు, చంపబడేవారూ కాదు' అని
వారంటారు. దేవుడు దీనిని వారి హృద
యాలలో అంతులేని నిస్పృహకు కార
ణంగా చేస్తాడు. అసలు ప్రాణభిక్ష పెట్టే
వాడు, ప్రాణం తీసేవాడు దేవుడే. మీరు
చేసే పనులన్నింటినీ దేవుడు గమనిస్తూనే
ఉన్నాడు.
157. ఒకవేళ మీరు దైవమార్గంలో
చంపబడినా లేక చనిపోయినా దేవుని
క్షమాభిక్ష మరియు దైవకారుణ్యం వారు
కూడబెడుతున్న దానికన్నా ఎంతో
మేలైనది. 158. మీరు చచ్చిపోయినా
లేక చంపబడినా మీరు సమావేశపరచ
బడేది మాత్రం దేవుని వద్దనే. 159.
(ప్రవక్తా!) నీవు వారి యెడల మృదు
స్వభావుడవు అవటం కూడా దైవకృపే.
ఒకవేళ నువ్వే గనక కర్కశుడవు,

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا
كَالَّذِيْنَ كَفَرُوْا وَقَالُوْا لِاِخْوَانِهِمْ اِذَا
ضَرَبُوْا فِي الْاَرْضِ اَوْ كَانُوْا غُزًّى لَّوْ
كَانُوْا عِنْدَنَا مَا مَاتُوْا وَمَا قُتِلُوْا ۚ
لِيَجْعَلَ اللّٰهُ ذٰلِكَ حَسْرَةً فِيْ قُلُوْبِهِمْ ۗ
وَاللّٰهُ يُحْيٖ وَيُمِيْتُ ۗ وَاللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿١٥٦﴾ وَلَئِنْ قُتِلْتُمْ فِيْ
سَبِيْلِ اللّٰهِ اَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللّٰهِ وَ
رَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُوْنَ ﴿١٥٧﴾ وَلَئِنْ
مُّتُّمْ اَوْ قُتِلْتُمْ لَاِلَى اللّٰهِ تُحْشَرُوْنَ ﴿١٥٨﴾
فَبِمَا رَحْمَةٍ مِّنَ اللّٰهِ لِنْتَ لَهُمْ ۚ وَلَوْ
كُنْتَ فَظًّا غَلِيْظَ الْقَلْبِ لَانْفَضُّوْا مِنْ
حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ

وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ ۚ فَإِذَا عَزَمْتَ
فَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ
الْمُتَوَكِّلِينَ ﴿١٥٩﴾ إِن يَنصُرْكُمُ اللَّهُ فَلَا
غَالِبَ لَكُمْ ۖ وَإِن يَخْذُلْكُمْ فَمَن ذَا
الَّذِي يَنصُرُكُم مِّن بَعْدِهِ ۗ وَعَلَى اللَّهِ
فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٦٠﴾

కఠినాత్ముడవు అయివుంటే వారు నీ నుండి దూరంగా వెళ్ళిపోయేవారు. కనుక వారి యెడల మన్నింపుల వైఖరిని అవలంబించు. వారిని క్షమించమని (దైవాన్ని) ప్రార్థించు. కార్యనిర్వహణలో వారిని సంప్రదిస్తూ ఉండు. ఒక నిర్ణయా నికి వచ్చిన తరువాత దేవునిపై భారం మోపు. నిశ్చయంగా దేవుడు తనను నమ్ముకున్న వారిని ఇష్టపడతాడు. 160. దేవుడే గనక మీకు అండగా ఉంటే మిమ్మల్ని ఎవడూ ఓడించలేడు. ఆయనే గనక మీకు చేయూతనివ్వటం మానేస్తే, ఆనక మీకు తోడ్పడే వాడెవడు? కనుక విశ్వాసులు నిత్యం దైవాన్నే నమ్ము కోవాలి.

ప్రపంచంలో ఏం జరిగినా అది దైవాజ్ఞతోనే జరుగుతుంది. అయితే ఇక్కడ ప్రతి వస్తువుపై కారణాల ముసుగు వేయబడింది. సంఘటనలు కారణాలవల్ల సంభవించినట్లు పైకి అగుపిస్తుంది. కాని యదార్థానికి అవి దైవాజ్ఞకు లోబడి సంభవిస్తుంటాయి. ఇక మనిషి పరీక్ష ఏమిటంటే, అతను పైకి కనిపించే కారణాలను పట్టుకొని వ్రేలాడకూడదు. పైగా వాటి వెనుక పనిచేస్తున్న దైవలీలను చూడాలి. విశ్వాసి కానివాడు కారణాల అన్వేషణలో మునిగిపోతాడు. విశ్వాసి మాత్రం కారణాలను అధిగమించి యదార్థాలను వీక్షిస్తాడు. ఒక వ్యక్తి తనను తాను విశ్వాసి(మోమిన్) అని చెప్పుకుంటూ కూడా జీవన్మరణాల, సాఫల్య వైఫల్యాల వెనుక తరుణోపాయాల పాత్ర ఉందని భావించాడంటే అతని విశ్వాసం ప్రమాణ బద్ధమైనది కాదనుకోవాలి. విశ్వాసి కాని వ్యక్తి ఏదైనా ప్రమాదం జరిగినపుడు, తాను గనక ఫలానా ఉపాయంచేసి ఉంటే ఈ ప్రమాదం నుండి తప్పించుకోగలిగి ఉండేవాడి నన్న దుఃఖంలో మునిగిపోతాడు. కాని విశ్వాసికి ఇలాంటి ప్రమాదం వాటిల్లినపుడు బహుశా ఇదే దైవేచ్ఛ కాబోలు అనుకొని సంతృప్తి చెందుతాడు. ప్రాపంచిక వస్తువులకు, కారకాలకు ప్రాముఖ్యం ఇచ్చినవారు, తమ జీవితాన్నంతటినీ

ప్రాపంచిక వస్తువులను ప్రోగుచేసుకోవటంలోనే ధారపోస్తారు. 'మరణం' కన్నా 'జీవనం' వారికి ప్రియతమం అయిపోతుంది. కాని పొందవలసిన అసలు వస్తువు పరలోకంలోనే ఉంది. అంటే దేవుని స్వర్గం, దేవుని క్షమాభిక్ష! స్వర్గం ఎటువంటి వస్తువంటే దాని కోసం జీవితాన్నే ధారబోయాలి. మనిషి అస్తిత్వమే స్వర్గానికి అత్యుత్తమ మూల్యం. మనిషి గనక తన ఉనికిని ధారబోయకపోతే ఇతరత్రా వస్తువుల ద్వారా స్వర్గాన్ని కొనుగోలు చేయలేడు.

విశ్వాసుల యెడల సామూహికంగా మెలగవలసిన తీరు గురించి ప్రవక్త(స)కు చేయబడిన ఆజ్ఞే, ఒక సాధారణ ముస్లిం నాయకునికి కూడా వర్తిస్తుంది. ముస్లిం నాయకుడు మృదుభాషితోపాటు, మృదు స్వభావుడై ఉండాలి. ఈ మృదుత్వం కేవలం దైనందిన జీవితంలోనే కాదు, అసాధారణ పరిస్థితుల్లో కూడా, ఇస్లాంకు – ఇస్లామేతర శక్తులకు మధ్య ఘర్షణ జరుగుతున్నప్పుడు కూడా నాయకుడు పెద్ద మనసుతో ప్రవర్తించాలి. అనుయాయులు చేసిన ఒక చిన్న తప్పు వల్ల విజయం కాస్తా అపజయంగా మారిపోయినపుడు కూడా నాయకుడు చలించకూడదు. నాయకునిలో ఈ విశాల దృక్పథం, ఉన్నత స్వభావం లేనంత వరకూ ఒక పటిష్టమైన సామూహికత ఏర్పడదు. తప్పు ఎంత పెద్దదైనా అది ఒక తప్పు మాత్రమే. హాని తలపెట్టే, వెన్నుపోటు పొడిచే దురుద్దేశం లేకుండా ఉన్నంత వరకూ అది క్షంతవ్యమే. నాయకుడైన వాడు ఇలాంటి ప్రతి తప్పును విస్మరించి తన అనుచరులతో వ్యవహారం చేయాలి. పైగా అతను తన అనుచరుల యెడల శ్రేయోభిలాషిగా మసలుకోవాలి. వారి కొరకు దుఆ చేయాలి. అతను తన అనుచరుల విలువను గుర్తెరగాలి. వ్యవహారాలలో వారిని సంప్రదిస్తూ ఉండాలి. ఏది జరిగినా దైవ ప్రమేయంతోనే జరుగుతుందన్న సంగతి మనిషికి బోధపడినపుడు మానవ ప్రమేయాలు అతని దృష్టిలో పరిగణనలోనికి రాకూడదు.

---

161. దేనినయినా దాచిపెట్టడమనేది ప్రవక్తకు తగని పని. దాచిపెట్టిన వాడు, తాను దాచిన వస్తువును తీసుకుని ప్రళయదినాన హాజరవుతాడు. తరువాత ప్రతి ప్రాణికీ, అది సంపాదించుకున్న దాని ప్రతిఫలం పూర్తిగా లభిస్తుంది. వారికెలాంటి అన్యాయం

وَمَا كَانَ لِنَبِيٍّ أَنْ يَغُلَّ ۚ وَمَنْ يَغْلُلْ
يَأْتِ بِمَا غَلَّ يَوْمَ الْقِيٰمَةِ ۚ ثُمَّ تُوَفّٰى
كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا
يُظْلَمُوْنَ ﴿١٦١﴾ أَفَمَنِ اتَّبَعَ رِضْوَانَ اللّٰهِ

كَمَنْ بَآءَ بِسَخَطٍ مِّنَ اللّٰهِ وَ مَاْوٰىهُ
جَهَنَّمُ ۭ وَ بِئْسَ الْمَصِيْرُ ﴿١٦٢﴾ هُمْ
دَرَجٰتٌ عِنْدَ اللّٰهِ ۭ وَاللّٰهُ بَصِيْرٌۢ بِمَا
يَعْمَلُوْنَ ﴿١٦٣﴾ لَقَدْ مَنَّ اللّٰهُ عَلَى
الْمُؤْمِنِيْنَ اِذْ بَعَثَ فِيْهِمْ رَسُوْلًا مِّنْ
اَنْفُسِهِمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ
وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَ الْحِكْمَةَ ۚ وَ اِنْ
كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿١٦٤﴾

జరగదు. 162. ఏమిటీ, దైవాభీష్టానికి లోబడి నడుచుకునే వ్యక్తి దైవాగ్రహాన్ని కొనితెచ్చుకున్నవానితో సమానుడవుతాడా? నరకమే వాడి గమ్యస్థానం. అది ఎటువంటి చెడ్డ గమ్యస్థానం! 163. దేవుని వద్ద వారి స్థానాలు వేర్వేరుగా ఉంటాయి. వారు చేసేదంతా దేవుడు గమనిస్తూనే ఉన్నాడు. 164. దేవుడు విశ్వాసులకు చేసిన గొప్ప ఉపకారం ఏమిటంటే; వారి మధ్యన స్వయంగా వారిలో నుండే ఒక ప్రవక్తను ప్రభవింపజేశాడు. అతను వారికి దైవ వచనాలను వినిపిస్తున్నాడు. వారిని పరిశుద్ధుల్ని చేస్తున్నాడు. వారికి గ్రంథాన్ని, వివేకాన్ని బోధిస్తున్నాడు. నిశ్చయంగా అంతకు ముందైతే వారు స్పష్టమయిన మార్గ భ్రష్టతకు లోనై ఉండేవారు.

---

ఉహుద్ పర్వత గుట్టపై నియుక్తులైన 40 మంది అవిధేయతకు పాల్పడ్డారు. దైవప్రవక్త(స) వాళ్ళను మన్నించారు. అయినా వారి మనసు కీడు శంకిస్తోంది. బహుశా దైవప్రవక్త(స) పైకి మన్నించారని, లోలోపల ఆయనకు తమపై కోపం ఉండవచ్చని, అదను చూసి ఆయన తమపై కక్ష తీర్చుకుంటారని వారు అనుమానించసాగారు. ఈ సూక్తులలో వారికి స్పష్టం చేయబడింది– లోపల ఒక విధంగా, బయట మరో విధంగా ఉండటం ప్రవక్త విధానం కాదని.

దీనిని బట్టి ముస్లింల నాయకుడు ఎలా ఉండాలో అవగతం అవుతుంది. ముస్లిం నాయకునిలో అక్కసు, ద్వేషం, కాపట్యం, ఈర్ష్య వంటి నకారాత్మక గుణాలు ఉండకూడదు. తమ సహచరుల వల్ల ఘోరమైన తప్పిదం జరిగిపోయినప్పుడు కూడా ఈ ప్రతీకారేచ్ఛ పనికి రాదు. ముస్లింల నేత పెద్ద పెద్ద తప్పులు చేసిన సహచరులపై కూడా మనసులో దురుద్దేశం కలిగి ఉండకూడదు. నిన్నటి వరకూ వారి పట్ల ఎలా ఉన్నాడో నేడూ అలాగే ఉండాలి. అలాగే ఏ ముస్లిం సముదాయం

అయినా తమ నాయకుణ్ణి నమ్మి తమ వ్యవహారాలన్నింటినీ అతనికి అప్పగించినపుడు అతను తన స్వార్థం కోసం వారి నమ్మకాలను వమ్ముచేయకూడదు. ఇలా చేయటమంటే దైవాగ్రహాన్ని లక్ష్య పెట్టక పోవటమే. ఇకపోతే దైవాభీష్టం ప్రకారం నడచుకోండని జనులను బోధించడానికి నడుం బిగించిన వ్యక్తి ఖుద్దుగా దైవాభీష్టానికి వ్యతిరేకంగా ఎందుకు వ్యవహరిస్తాడు?

దైవప్రవక్త(స) తన జీవితం ద్వారా నెలకొల్పిన ఆదర్శం అందరికీ అనుసరణీయం. ప్రళయదినం వరకూ సంస్కర్తలంతా తదనుగుణంగానే వ్యవహరించాలి. సంస్కరణ కోసం పూనుకున్న వ్యక్తి ఆయా ప్రజలలో ఒకడిగా మసలుకోవాలి. అన్ని విధాలా అతను వారికి ఆత్మీయతను పంచిపెట్టాలి. అతని మాట, అతని సంభాషణాశైలి, అతని ప్రవర్తన – అన్నింటిలోనూ కలుపుగోలుతనం ఉండాలి. తనకూ – తన అనుయాయులకు మధ్య దూరాలను పెంచే వాతావరణాన్ని అతను సృష్టించకూడదు. అతను తన అనుయాయుల్లోని తెలివితేటలను, ప్రతిభను గుర్తించి తగు విధంగా కార్యోన్ముఖుల్ని చేయాలి. వారికీ – వారి బయటి ప్రపంచానికి మధ్య ఉన్న వ్యత్యాసమేమిటో వారు గుర్తించేలా చేయాలి. వారు దైవనిదర్శనాలను తెలుసుకొని తమ మదిలో పదిల పరచుకునేటట్టుచేయాలి. రెండవ పని పరిశుద్ధపరచటం, తీర్చిదిద్దటం. మృదు సంభాషణద్వారా, మంచి సహచర్యం ద్వారా ఈ లక్ష్యం సిద్ధిస్తుంది. సాధారణ ప్రసంగాల, రచనలకన్నా వ్యక్తిగత సంభాషణల ద్వారా వ్యక్తుల దిద్దుబాటు ఉపయుక్తం అవుతుంది. ఇంకా సత్యసందేశ ప్రదాత జీవితం కూడా ఈ ఆశయసాధనలో దోహదకారిగా ఉంటుంది. మూడవ విషయం: గ్రంథం. అంటే జీవితం గడిపే విషయంలో ఆకాశ మార్గదర్శక సూచనలను వివరించటం. దీనికి మరోపేరే షరీఅత్. నాల్గవ విషయం: హిక్మత్. అంటే యుక్తి, వివేకం. ధర్మంలోని లోతైన విషయాలను విడమరచి చెప్పటం, పరమార్ధాలను విశ్లేషించటం.

---

165. మీపై ఆపద వచ్చిపడగానే, 'ఇదెక్కడ నుండి వచ్చిపడింది?' అని అంటారేమిటి? మీ ద్వారా దీనికి రెట్టింపు ఆపదే (మీ శత్రువర్గంపై) విరుచుకు పడింది కదా! 'అలా అనుకుంటే ఇది మీరు స్వయంగా చేసుకున్నదే' అని వారికి చెప్పు. నిశ్చయంగా దేవుడు ప్రతిదీ

أَوَلَمَّآ أَصَٰبَتۡكُم مُّصِيبَةٞ قَدۡ أَصَبۡتُم
مِّثۡلَيۡهَا قُلۡتُمۡ أَنَّىٰ هَٰذَاۖ قُلۡ هُوَ مِنۡ
عِندِ أَنفُسِكُمۡۗ إِنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَيۡءٖ
قَدِيرٞ ﴿١٦٥﴾ وَمَآ أَصَٰبَكُمۡ يَوۡمَ ٱلۡتَقَى

الْجَمْعٰنِ فَبِاِذْنِ اللّٰهِ وَ لِيَعْلَمَ
الْمُؤْمِنِيْنَ ۝١٦٦ وَلِيَعْلَمَ الَّذِيْنَ
نَافَقُوْا ۚ وَقِيْلَ لَهُمْ تَعَالَوْا قَاتِلُوْا فِيْ
سَبِيْلِ اللّٰهِ اَوِ ادْفَعُوْا ۭ قَالُوْا لَوْ نَعْلَمُ
قِتَالًا لَّا اتَّبَعْنٰكُمْ ۭ هُمْ لِلْكُفْرِ يَوْمَىِٕذٍ
اَقْرَبُ مِنْهُمْ لِلْاِيْمَانِ ۚ يَقُوْلُوْنَ
بِاَفْوَاهِهِمْ مَّا لَيْسَ فِيْ قُلُوْبِهِمْ ۭ وَاللّٰهُ
اَعْلَمُ بِمَا يَكْتُمُوْنَ ۝١٦٧ اَلَّذِيْنَ قَالُوْا
لِاِخْوَانِهِمْ وَ قَعَدُوْا لَوْ اَطَاعُوْنَا مَا
قُتِلُوْا ۭ قُلْ فَادْرَءُوْا عَنْ اَنْفُسِكُمُ
الْمَوْتَ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝١٦٨

చేయగల సమర్థుడు. 166. ఇరు వర్గాలు మార్కొన్న దినాన మీకు ఏ బాధ కలిగినా అది దైవాజ్ఞతోనే కలిగింది. ఎందుకంటే దేవుడు నికార్సయిన విశ్వాసులెవరో తెలుసుకోదలిచాడు. 167. నయవంచకులు ఎవరో కూడా ఆయన తెలుసుకో దలిచాడు. 'రండి, దైవమార్గంలో పోరాడండి. లేదా శత్రువును ప్రతిఘటించండి' అని వారితో అన్నప్పుడు, 'యుద్ధం జరుగు తుందని మాకు తెలిస్తే మేము తప్ప కుండా వచ్చేవారమే' అన్నారు. వారు ఆ రోజు విశ్వాసం కన్నా అవిశ్వాసానికి చాలా సమీపంలో ఉన్నారు. వారు తమ హృదయాలలో లేని మాటను తమ నోటితో పలుకుతున్నారు.వారు గోప్యంగా ఉంచిన దానిని దేవుడెరుగు. 168. వారు స్వయంగా కూర్చుని ఉన్నది గాకుండా, తమ సోదరుల గురించి, 'వారు గనక మా మాట విని ఉంటే ఇలా చంపబడి ఉండేవారు కాదు' అని ప్రేలా పనలు చేస్తారు. వారికి చెప్పు : 'మీరు సత్యవంతులే అయితే మృత్యువు బారి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి.'

సత్యాసత్యాల సమరంలో అంతిమ విజయం సత్యానిదే అవుతుంది. ఎందుకంటే అల్లాహ్ నిత్యం సత్యం వెంట ఉంటాడు. అయితే ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ దుష్టశక్తులకు కూడా పూర్తిగా ఆచరణా స్వాతంత్ర్యం ఇవ్వబడుతుంది. అందుచేత ఒక్కోసారి సత్యావలంబీకుల ఒక బలహీనత ద్వారా లబ్ధి పొందుతూ దుష్టులు వారికి హాని కలిగిస్తూ ఉంటారు. ఉదాహరణకు:– సత్యవంతుల మధ్య ఏర్పడిన విభేదం. కాని ఈ రకమైన సంఘటనల వల్ల ఒక

మేలు కూడా జరుగుతుంది. వీటి ద్వారా స్వయంగా ముస్లిం వర్గం పరికించబడుతుంది. ప్రతికూల వాతావరణాన్ని చూసి తప్పొతాలు సరుకంతా తప్పుకుంటుంది. సిసలైన ముస్లింలు మాత్రమే దైవంపై భారం మోపి గట్టిగా నిలబడతారు. ఈ విధంగా నమ్మదగ్గవారెవరో, నమ్మశక్యం కాని వారెవరో స్పష్టమైపోతుంది. మరో విషయం ఏమిటంటే, కాకతాళీయంగా జరిగిన ఒక తప్పు తరువాత వారు రుజువర్తనులై సహనస్థయిర్యాలతో, దైవంపై భారం మోపినపుడు దేవుని కారుణ్య కడలి గతంలో కంటే కూడా ఎక్కువ ఉధృతంగా వారి వైపునకు కదలి వస్తుంది.

ధర్మాధర్మాల పోరులో తమ సర్వస్వాన్ని అర్పించటానికి సిద్ధమైన వారిని చూసి లోకులు వెకిలి నవ్వు నవ్వుకుంటారు. అతనిని పిచ్చివాని క్రింద జమకడతారు. కాని అది వారి అవివేకం. దైవమార్గంలో అర్పణే అసలైన ప్రాప్తి. ఎందుకంటే దైవ మార్గంలో తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన వారే అందరికన్నా అధికంగా దేవుని కానుకలకు పాత్రులుగా ఖరారవుతారు.

దైవమార్గంలో అమరగతి నొందిన వారిపై మూర్ఖులు మొసలి కన్నీరు కారుస్తారు. ఇతరత్రా మార్గాలలో పోరాడే వారికి మృత్యువు రాదన్నట్లే వారు మాట్లాడ తారు. వాస్తవానికి మరణం ప్రతి ఒక్కరికీ రాసిపెట్టి ఉన్నది. అది రావలసిన సమ యంలో, రావలసిన చోట తప్పక వస్తుంది. మనిషి ఒక మార్గాన పోయే బదులు మరో మార్గాన పోతున్నాసరే అతను ఎట్టి పరిస్థితిలోనూ మృత్యువాతన పడకుండా తనను కాపాడుకోలేడు.

ఈ రకమైన వాక్బాణాలు సంధించే వారిలో ఎన్నటికీ చిత్తశుద్ధి ఉండదు. సత్యం కోసం త్యాగం చేయకుండా వారు చాలా పెద్ద తప్పు చేశారని లోపలి నుండి వారి మనస్సాక్షి హెచ్చరిస్తూనే ఉంటుంది. అయినా వారు త్యాగధనులను తూలనాడి పైకి మేకపోతు గాంభీర్యం కనబరుస్తుంటారు. వారు చెప్పేవన్నీ కల్లబొల్లి మాటలని వారి ఆంతర్యం ఘోషిస్తూనే ఉంటుంది.

---

169. దైవమార్గంలో హతులైన వారిని మృతులుగా భావించకండి. వారు తమ ప్రభువు వద్ద సజీవులుగా ఉన్నారు. వారికి జీవనోపాధి లభిస్తోంది. 170. దేవుడు తన అనుగ్రహం నుండి ప్రసా దించిన దాంతో వారు సంతోషంగా ఉన్నారు. తమ వెనుక ఉండిపోయిన

وَلَا تَحْسَبَنَّ الَّذِيْنَ قُتِلُوْا فِيْ سَبِيْلِ
اللّٰهِ اَمْوَاتًا ؕ بَلْ اَحْيَآءٌ عِنْدَ رَبِّهِمْ
يُرْزَقُوْنَ ﴿۱۶۹﴾ فَرِحِيْنَ بِمَآ اٰتٰىهُمُ اللّٰهُ
مِنْ فَضْلِهٖ ۙ وَيَسْتَبْشِرُوْنَ بِالَّذِيْنَ

لَمْ يَلْحَقُوا بِهِم مِّنْ خَلْفِهِمْ ۙ أَلَّا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ
يَسْتَبْشِرُونَ بِنِعْمَةٍ مِّنَ اللَّهِ وَفَضْلٍ ۙ
وَأَنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ
الْمُؤْمِنِينَ ﴿١٧١﴾ الَّذِينَ اسْتَجَابُوا لِلَّهِ
وَالرَّسُولِ مِن بَعْدِ مَا أَصَابَهُمُ الْقَرْحُ ۚ
لِلَّذِينَ أَحْسَنُوا مِنْهُمْ وَاتَّقَوْا أَجْرٌ
عَظِيمٌ ﴿١٧٢﴾ الَّذِينَ قَالَ لَهُمُ النَّاسُ إِنَّ
النَّاسَ قَدْ جَمَعُوا لَكُمْ فَاخْشَوْهُمْ
فَزَادَهُمْ إِيمَانًا ۖ وَقَالُوا حَسْبُنَا اللَّهُ
وَنِعْمَ الْوَكِيلُ ﴿١٧٣﴾ فَانقَلَبُوا بِنِعْمَةٍ مِّنَ
اللَّهِ وَفَضْلٍ لَّمْ يَمْسَسْهُمْ سُوءٌ ۙ وَ
اتَّبَعُوا رِضْوَانَ اللَّهِ ۗ وَاللَّهُ ذُو فَضْلٍ
عَظِيمٍ ﴿١٧٤﴾ إِنَّمَا ذَٰلِكُمُ الشَّيْطَانُ يُخَوِّفُ
أَوْلِيَاءَهُ فَلَا تَخَافُوهُمْ وَخَافُونِ إِن
كُنتُم مُّؤْمِنِينَ ﴿١٧٥﴾

వారి గురించి, తమతో ఇంకా వచ్చి చేరని విశ్వాసుల గురించి, వారికె లాంటి భయంగానీ, దుఃఖంగానీ ఉండ దన్న శుభవార్తను వారు అందుకుంటు న్నారు. 171. దేవుని బహుమానాల పట్ల, ఆయన అనుగ్రహం పట్ల వారెంతో సంతోషంగా ఉన్నారు. విశ్వాసుల పుణ్య ఫలాన్ని దేవుడు వృధా కానివ్వడన్న విషయం కూడా వారిని ఆనందంలో ముంచెత్తింది. 172. ఎవరయితే తీవ్రంగా గాయపడిన తరువాత కూడా దేవుడు మరియు ప్రవక్త ఆజ్ఞలను శిరసావహించారో, వారిలో ఎవరు సజ్జనులుగా, భక్తిపరులుగా రాణించారో, వారి కొరకు గొప్ప ప్రతిఫలం ఉంది. 173. 'శత్రువులు మీకు వ్యతిరేకంగా పెద్ద శక్తిని సమీకరించుకున్నారు. దానికి భయపడండి' అని కొంతమంది వారిని జడిపించినప్పుడు, అది వారి విశ్వాసాన్ని (ఈమాన్‌ను) మరింత అధికం చేసింది. 'మాకు అల్లాహ్ చాలు. ఆయన అత్యుత్తమ కార్యసాధకుడు' అని వారు సమాధానమిచ్చారు. 174. చివరికి వారు దేవుని వరాలతో, దైవానుగ్రహంతో తిరిగి వచ్చారు. వారికెలాంటి హాని జరగలేదు. వారు దేవుని అభీష్టం ప్రకారం నడుచుకున్నారు. దేవుడు గొప్ప అనుగ్రహం కలవాడు. 175. ఈ షైతాను

మిమ్మల్ని తన స్నేహితుల ద్వారా భయ
పెడతాడు. కనుక మీరు వారికి భయ
పడకండి. విశ్వసించిన వారయితే మీరు
నాకు భయపడండి.

ఇస్లాం విరోధులతో పోరాడి, అమరగతులైన వారిని ఉద్దేశించి కపటులు, అనవసరంగా ప్రాణాల మీదికి తెచ్చుకున్నారని అనేవారు. ఒక్కగా నొక్క వ్యక్తి(స) మాటల్లో పడిపోయి వారు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారని కూడా కపట విశ్వాసులు తలపోసేవారు. ఈ వాక్యాలలో వారికి సమాధానం ఇవ్వబడింది. మీరు దేనిని మరణం అనుకుంటున్నారో అదే అసలు జీవితం. మీకు కేవలం ప్రాపంచిక లాభనష్టాల గురించే తెలుసు. అందువల్లనే పరలోక మార్గంలో ప్రాణత్యాగం చేయటం మీకు అనవసర నష్టంగా కనిపిస్తుంది. అయితే దైవమార్గంలో వీరమరణం పొందిన వారు మీకంటే మంచి జీవనం పొంది ఉన్నారు. వారు పరలోకంలో మీకన్నా ఎక్కువ సుఖసౌఖ్యాలలో ఓలలాడుతున్నారు.

షైతాన్ విధానమేమిటంటే, వాడు తన మానస పుత్రులనుకున్న వారిని అదే పనిగా కవ్విస్తాడు. ధర్మమార్గంలో పోవటం వల్ల కలిగే కష్ట నష్టాలను గురించి భయపెట్టి, వారిని ధర్మం నుండి తొలగించేందుకు ప్రయత్నిస్తాడు. వీళ్ళు వ్యతిరేకుల బలపరాక్రమాల గురించి అతిగా వివరించి విశ్వాసులలో దడ పుట్టించాలను కుంటున్నారు. అయితే ఈ రకమైన మాటలు విశ్వాసులకు మరింత ప్రయోజనకరం అవుతాయి. ఎందుకంటే వారి విశ్వాసం మరింత ఉత్తేజితం అవుతుంది. కష్టకాలంలో తమ ప్రభువు తమను ఒంటరిగా వదలిపెట్టడన్న భరోసా వారికుంటుంది.

ఉహుద్ యుద్ధం మదీనా నగరానికి సుమారు రెండు మైళ్ళ దూరాన జరిగింది. యుద్ధానంతరం అవిశ్వాసుల సైన్యం అబూసుఫ్యాన్ సారథ్యంలో వెను తిరిగింది. మదీనాకు ఎనిమిది మైళ్ళ దూరాన ఉన్న 'హమ్రా ఉల్ అసద్'లో విడిది చేశాక వారికి బోధపడింది – ఉహుద్ నుండి తిరిగి వచ్చి తాము పొరపాటు చేశామని. తిరిగి రాకుండా అక్కడి నుండే ముస్లింలను వెంటాడుతూ వెళ్ళి మదీనా నగరంపై మెరుపుదాడి చేసి ఉంటే, ముస్లింల శక్తి పూర్తిగా అంతరించేది! వారు ఈ సమీక్ష జరుపుకుంటూ ఉండగానే మదీనా వైపు వెళ్ళే అబ్దుల్ ఖైస్ అనే వర్తక బిడారు ఒకటి వారికి తారసపడింది. అవిశ్వాసులు ఆ వర్తక బృందానికి కొంతసొమ్ము ముట్టజెప్పి, మదీనా చేరుకోగానే అక్కడి ముస్లింలలో అలజడిని సృష్టించమని చెప్పారు. ఆ వర్తక బిడారు మదీనా చేరుకోగానే – ముందుగా వేసుకున్న పథకం

ప్రకారం– మక్కావారు భారీ సైన్యాన్ని సమీకరించి మళ్ళీ మదీనాపై దాడికి సన్నాహాలు చేస్తున్నారని వదంతులు వ్యాపింపజేశారు. ఇది ఒకందుకు మంచిదే అయింది. ముస్లింలు తమ శత్రువుల పట్ల అప్రమత్తం అయ్యారు. మక్కావారు దండెత్తక ముందే దైవప్రవక్త(స) తన సేనలను తీసుకుని 'హమ్రుల్ అసద్' వైపు బయలు దేరారు. ఈ విషయం తెలుసుకొని మక్కావారు జడుసుకున్నారు. బహుశా మదీనా ముస్లింలకు మరో కూటమి ఏదైనా సాయం చేస్తుందనిపించింది. అందుకే వారు అక్కడి నుండి మక్కా వైపు పలాయనం చిత్తగించారు.

---

176. తిరస్కార వైఖరిలో ముందుకు దూసుకుపోతున్న వారిని చూసి నీవు దుః ఖించకు. వారు దేవునికి ఎలాంటి నష్టం కలిగించలేరు. వారికి పరలోకంలో ఎలాంటి వాటా దక్కరాదన్నది దేవుని అభిమతం. వారికి ఘోరమయిన యాతన ఉంటుంది. 177. విశ్వాసానికి బదులుగా అవిశ్వాసాన్ని కొనుగోలు చేసినవారు దేవునికి ఎలాంటి చెరుపు చేయలేరు. వారి కోసం బాధాకర మయిన శిక్ష సిద్ధంగా ఉంది. 178. అవిశ్వాసానికి ఒడిగట్టినవారు, మేము వారికి ఇస్తున్న గడువును, తమ పాలిట శుభకరమని తలపోయరాదు. వారు తమ పాపాన్ని మరింతగా పెంచు కునేందుకే మేము వారికి గడువు ఇస్తు న్నాము. వారికి అవమానభరితమయిన శిక్ష ఉంటుంది. 179. ఇప్పుడు మీరున్న స్థితిలోనే దేవుడు విశ్వాసుల్ని వదలి పెట్టడు. నీచులను పవిత్రుల నుండి వేరుపరచే వరకూ ఆయన వదిలేవాడు కాడు. అగోచర విషయాన్ని మీకు తెలు

وَلَا يَحْزُنْكَ الَّذِيْنَ يُسَارِعُوْنَ فِي
الْكُفْرِ ۚ اِنَّهُمْ لَنْ يَّضُرُّوا اللّٰهَ شَيْـًٔا ؕ
يُرِيْدُ اللّٰهُ اَلَّا يَجْعَلَ لَهُمْ حَظًّا فِي
الْاٰخِرَةِ ۚ وَلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿۱۷۶﴾ اِنَّ
الَّذِيْنَ اشْتَرَوُا الْكُفْرَ بِالْاِيْمَانِ لَنْ
يَّضُرُّوا اللّٰهَ شَيْـًٔا ۚ وَلَهُمْ عَذَابٌ
اَلِيْمٌ ﴿۱۷۷﴾ وَلَا يَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْۤا
اَنَّمَا نُمْلِيْ لَهُمْ خَيْرٌ لِّاَنْفُسِهِمْ ؕ اِنَّمَا
نُمْلِيْ لَهُمْ لِيَزْدَادُوْۤا اِثْمًا ۚ وَلَهُمْ
عَذَابٌ مُّهِيْنٌ ﴿۱۷۸﴾ مَا كَانَ اللّٰهُ لِيَذَرَ
الْمُؤْمِنِيْنَ عَلٰى مَاۤ اَنْتُمْ عَلَيْهِ حَتّٰى
يَمِيْزَ الْخَبِيْثَ مِنَ الطَّيِّبِ ؕ وَمَا كَانَ
اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ وَلٰكِنَّ اللّٰهَ

يَجْتَبِي مِنْ رُّسُلِهِ مَنْ يَّشَاءُ ۖ فَآمِنُوا بِاللَّهِ وَرُسُلِهِ ۚ وَإِنْ تُؤْمِنُوا وَتَتَّقُوا فَلَكُمْ أَجْرٌ عَظِيمٌ ﴿١٧٩﴾

పటం కూడా దైవవిధానం కాదు. దేవుడు తన ప్రవక్తలలో తాను కోరిన వారిని (ఈ పనికోసం) ఎంపిక చేసు కుంటాడు. కాబట్టి మీరు దైవాన్ని, ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మీరు గనక విశ్వసించి, భయభక్తులతో మసలు కున్నట్లయితే మీకు గొప్ప ప్రతిఫలం లభిస్తుంది.

కంటికి కనిపిస్తున్నదే అసలు జీవిత సమస్య కాదు, అసలు సమస్య కంటికి కానరానిదే. ప్రజలు ప్రాపంచిక నరకం నుండి తప్పించుకునేందుకు కృషిచేస్తారు. ప్రాపంచిక స్వర్గాన్ని పొందేందుకు తమ సర్వస్వాన్నీ ధారబోస్తారు. కాని వివేక వంతమైన పని ఏమిటంటే మనిషి పరలోక నరకం నుండి తప్పించుకునేందుకు యత్నించాలి. అక్కడి స్వర్గం వైపునకు దూసుకుపోవాలి. ప్రపంచంలో డబ్బున్నవాడు, డబ్బులేనివాడు, ఆస్తీ అంతస్తులున్నవాడు, ఆస్తీ అంతస్తులు లేనివాడు, కీర్తి ప్రతిష్ఠలు కలవాడు, కీర్తి ప్రతిష్ఠలు లేనివాడు – ఇలాంటివన్నీ మనిషి కంటికి కానవస్తాయి. అందుకే అతను వాటిపై ఎగబడతాడు. వాటిని కోల్పోరాదన్న ఆరాటంతో తన శక్తియుక్తులన్నింటినీ వెచ్చిస్తాడు. కాని మనిషి అసలు సమస్య పరలోక సమస్యే. దానిని అల్లాహ్ పరీక్షించే నిమిత్తం మరుగు పరచి ఉంచాడు. ఈ విషయాన్ని మానవాళికి తెలియపరచటం కోసం కొంతమందిని ప్రవక్తలుగా ఎన్నుకునే విధానాన్ని అవలంబించాడు. ఇక మనిషి యొక్క అసలు పరీక్ష ఏమిటంటే అతను దైవసందేశ హరుని పిలుపులో ఉన్న సత్యాన్ని పసిగట్టాలి. దేవుని తరఫున ప్రతిధ్వనించిన ఒక ధ్వనిలో యదార్థం యొక్క రూప చిత్రాన్ని కానగలగాలి. అతను తనలాంటి ఒక మానవుని మాటల్లో దైవవాక్కులోని మధురిమను ఆస్వాదించాలి.

మనిషి ఆత్మస్తుతి చేసుకోకుండా ఉండటమే విశ్వాసం. ఎందుకంటే ఆత్మస్తుతి దేవుని గొప్పదనాన్ని ఒప్పుకోకుండా తనకే పెద్దపీట వేసుకుంటుంది. మనిషి ప్రపంచంలో మునిగిపోకూడదు. ఎందుకంటే మనిషి ప్రపంచంలో మునిగి పోయాడంటే, అతను పరలోకానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నమాట! అతను అహంకారం, పిసినారితనం, అన్యాయం, దైవేతరులపట్ల ప్రేమ, విశ్వాసం వంటి వాటి నుండి తనను కాపాడుకోవాలి. వీటికి బదులుగా దైవదాస్యం, అణకువ, ఔదార్యం, న్యాయస్వభావం మొదలగు సుగుణాలను పుణికిపుచ్చుకోవాలి. ఇలాంటి

వాడు తన విశ్వాసంలో చిత్తశుద్ధి కలవాడని నిరూపించుకున్నాడన్నమాట! అతను నిజంగా తనను తాను దైవమార్గంలో, పరలోక మార్గంలో అంకితం చేసుకున్నాడు! ఇలా చేయలేనివాడు తన విశ్వాసం (ఈమాన్) విషయంలో నిజాయితీ పరుడు కాడు. విశ్వాస ప్రకటన చేసిన పిదప కూడా అతను క్రియాత్మక భౌతిక తత్వంలోనే జీవిస్తున్నాడన్నమాట! పరలోకంలో దురాత్ములు, శుభాత్ములు వేరుపరచబడతాయి. అయితే విభజన యదార్థం ప్రాతిపదికన జరుగుతుందేగాని, వట్టిమాటల ఆధారంగా జరుగదు. – ప్రపంచంలో దుర్వర్తనులకు విడుపు ఇవ్వటం జరుగుతుంది. ఎందుకంటే వారు తమలోని దుర్మార్గాన్నంతా బయటపెట్టేసుకోవాలని. అయితే వారు ఎంత ప్రయత్నించినా సత్యవాదులను లొంగదీసుకోవటంలో కృతకృత్యులు కాలేరు. వారు తమ స్వాతంత్ర్యాన్ని తమ స్వయానికి వ్యతిరేకంగా ఉపయోగించగలరు గాని ఇతరులకు వ్యతిరేకంగా మాత్రం కాదు.

---

180. దేవుడు తన అనుగ్రహం నుండి ప్రసాదించిన దానిలో పిసినారితనం చూపేవారు, ఎట్టి పరిస్థితిలోనూ అది తమ పాలిట శుభకరమని భావించ కూడదు. పైగా అది వారి పాలిట హాని కరం. ఏ విషయంలో వారు లోభత్వం కనబరుస్తున్నారో అదే ప్రళయదినాన వారికి కంఠపాశంగా తొడిగించబడు తుంది. భూమ్యాకాశాల వారసత్వం దైవానికే చెందుతుంది. మీ పను లన్నింటిపై దేవుడు నిఘా వేసి ఉన్నాడు.
181. 'దేవుడు పేదవాడు, మేము ధన వంతులం' అని చెప్పిన వారి మాటను నిశ్చయంగా దేవుడు విన్నాడు. వారి ఈ పలుకును మేము వ్రాసుకుంటాము. అన్యాయంగా తమ ప్రవక్తలను హత మార్చటాన్ని కూడా మేము నమోదు చేసు కుంటాము. మేము వారితో అంటాము, 'ఇక అగ్ని యాతనను చవిచూడండి.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ يَبْخَلُونَ بِمَآ
اٰتٰهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ هُوَ خَيْرًا لَّهُمْ ؕ
بَلْ هُوَ شَرٌّ لَّهُمْ ؕ سَيُطَوَّقُونَ مَا بَخِلُوْا
بِهٖ يَوْمَ الْقِيٰمَةِ ؕ وَلِلّٰهِ مِيْرَاثُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿۱۸۰﴾ لَقَدْ سَمِعَ اللّٰهُ
قَوْلَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ فَقِيْرٌ وَّ
نَحْنُ اَغْنِيَآءُ ۘ سَنَكْتُبُ مَا قَالُوْا
وَقَتْلَهُمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ ۙ وَّنَقُوْلُ
ذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ﴿۱۸۱﴾ ذٰلِكَ بِمَا
قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ

بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿١٨٢﴾ الَّذِينَ قَالُوا إِنَّ
اللَّهَ عَهِدَ إِلَيْنَا أَلَّا نُؤْمِنَ لِرَسُولٍ
حَتَّىٰ يَأْتِيَنَا بِقُرْبَانٍ تَأْكُلُهُ النَّارُ ۗ
قُلْ قَدْ جَاءَكُمْ رُسُلٌ مِّن قَبْلِي
بِالْبَيِّنَاتِ وَبِالَّذِي قُلْتُمْ فَلِمَ
قَتَلْتُمُوهُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٨٣﴾
فَإِن كَذَّبُوكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّن
قَبْلِكَ جَاءُوا بِالْبَيِّنَاتِ وَالزُّبُرِ
وَالْكِتَابِ الْمُنِيرِ ﴿١٨٤﴾ كُلُّ نَفْسٍ ذَائِقَةُ
الْمَوْتِ ۗ وَإِنَّمَا تُوَفَّوْنَ أُجُورَكُمْ يَوْمَ
الْقِيَامَةِ ۖ فَمَن زُحْزِحَ عَنِ النَّارِ
وَأُدْخِلَ الْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا الْحَيَاةُ
الدُّنْيَا إِلَّا مَتَاعُ الْغُرُورِ ﴿١٨٥﴾

182. ఇది మీ చేతులారా చేసుకున్నదే. దేవుడు తన దాసులకు అన్యాయం చేసేవాడు కాడు.’
183. ‘అగ్ని హరించి వేసేటటువంటి బలి (ఖుర్బానీ)ని మా ముందు సమర్పించే వరకూ మేము ఏ ప్రవక్తనూ నమ్మరాదని దేవుడు మమ్మల్ని ఆదేశించాడు’ అని వారంటున్నారు. వారితో అను : ‘నాకు పూర్వం కూడా మీ వద్దకు ప్రవక్తలు స్పష్టమయిన నిదర్శ నాలు తీసుకుని వచ్చారు. మీరు ప్రస్తా వించిన ఈ నిదర్శనాన్ని కూడా (తెచ్చారు). మరి మీరు సత్యవంతులయి నట్లయితే వారిని ఎందుకు చంపినట్లు?’
184. ఇంత చెప్పినా వారు గనక నిన్ను అబద్ధీకరిస్తే, నీకు పూర్వం కూడా స్పష్ట మయిన నిదర్శనాలను, సహీఫాలను, జ్యోతిర్మయమయిన గ్రంథాన్ని తీసుకు వచ్చిన ప్రవక్తలు అబద్ధీకరించబడ్డారు.
185. ప్రతి వ్యక్తీ మృత్యువు రుచి చూడ వలసిందే. మీకు పూర్తి ప్రతిఫలం ప్రళయదినాన మాత్రమే లభిస్తుంది. కాబట్టి అగ్ని (యాతన) నుండి రక్షించ బడి, స్వర్గంలో ప్రవేశం కల్పించబడిన వాడే వాస్తవానికి సఫలీకృతుడు. ఈ ప్రాపంచిక జీవితమైతే మభ్యపెట్టే సరంజామా మాత్రమే.

బాహ్యంలో మనిషి ఒక మాట ఇచ్చి ‘ విశ్వాసి’ (మోమిన్) అయిపోతాడు. కాని అతను దేవుని దృష్టిలో ధన ప్రాణాలను దైవ మార్గంలో వెచ్చించినపుడే విశ్వాసి కాగలుగుతాడు. ధన ప్రాణాలను త్యాగం చేయనంతవరకూ ఎవరి త్యాగం కూడా ఇక్కడ ఎన్నదగినది కాదు. మనిషి తన ధనాన్ని ఈ లోకంలో ఎందుకు

కూడబెడతాడంటే, తద్వారానే తన భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని ఆశిస్తాడు గనక. కాని పరలోకంలో ముందుకు వచ్చేదే మనిషి యొక్క సిసలైన భవితవ్యం. మనిషి కూడబెట్టిన ధనం పరలోక జగతిలో అతనికి ఉపయోగపడదు సరికదా, అతనికి నష్టం కలిగిస్తుంది. ప్రపంచంలో ఎంతో అందమైనదిగా, గర్వకారణంగా కనిపించే ధనం పరలోకంలో దైవాజ్ఞానుసారం సర్పంగా మారి ఆ ధనవంతుణ్ణి నిత్యం కాటేస్తూ ఉంటుంది.

త్యాగం కోరే జీవన విధానాన్ని అవలంబించని వారు తమను చిత్తశుద్ధి గలవారుగా నిరూపించుకునేందుకు రకరకాల మాటలు బనాయిస్తారు. ఉదాహరణకు వారిలా అంటారు: ఆ ధనాన్ని దేవుడు మా అవసరం కోసం సమకూర్చాడు. కాబట్టి ఆ ధనం ద్వారా మేము మా అవసరాలు తీర్చుకోవాలి. మా జీవితాన్ని మేము చక్కదిద్దుకోవాలి. అందులో తప్పేముంది? అంటారు. వీళ్ళ ఈ స్వార్థం, లోభత్వం వీళ్ళను ఏ స్థితికి చేరుస్తుందంటే; వీళ్ళు సత్య సందేశ ప్రదాతనే అనుమానాస్పద వ్యక్తిగా చిత్రించేందుకు అభూత కల్పనలు చేస్తారు. అతనసలు సత్య సందేశకుడే కానపుడు మేము అతను చూపే దారిలో డబ్బు ఎందుకు ఖర్చుపెట్టాలి? అని ప్రశ్నిస్తారు. ఇలాంటి వారు చెప్పే మాటలు పైకి హేతుబద్ధంగానే కనిపిస్తాయిగాని వాస్తవానికి అవి ఈమాన్ (విశ్వాసం) వాంఛించే వాటికి ఆమడ దూరాన ఉంటాయి. కాబట్టి వారి ముందు ఎన్ని నిదర్శనాలను సమర్పించినా సరే ఏదో ఒక వంకపెట్టి విషయాన్ని తృణీకరిస్తారు. ఇలాంటి వారు తమ అంతిమ పర్యవసానం 'మరణం' అన్న సంగతిని మరచిపోయారు. మరణ దశ దాపురించేసరికి పరిస్థితుల స్వరూపం ఒక్కసారిగా తలక్రిందులవుతుంది. బూటకపు సహారాలన్నింటినీ మరణం 'మిథ్య'గా చేసేస్తుంది. అప్పుడు మనిషి తానుండవలసిన చోటే నిలబడి ఉంటాడు. ఇంతకాలంగా అతను అల్లుకున్న సుందర కట్టడాలన్నీ పేకమేడల్లా కూలిపోతాయి – ప్రస్తుత ప్రపంచంలో ఎవరైనా విజయం సాధించటం లేక అపజయం పొందటం; ఇవి రెండూ యదార్థం దృష్ట్యా ఒకే స్థాయికి చెందిన వస్తువులు. ఇక్కడి అనుగ్రహభాగ్యాలు ఒకరి సత్య బద్ధతకు గాని, ఒకరు ఎదుర్కొంటున్న కష్టనష్టాలకు గానీ నిదర్శనం కావు. ఎందుకంటే ఇవి రెండూ పరీక్షాంశాలే గాని, పరిణామ స్వరూపం కావు.

---

186. నిశ్చయంగా మీరు మీ ధన ప్రాణాల ద్వారా పరీక్షించబడతారు. మీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారిచేత, బహుదైవోపాసకుల చేత కూడా ఎన్నో బాధాకరమయిన మాటల్ని మీరు వినవలసి ఉంటుంది. మీరు గనక

لَتُبْلَوُنَّ فِيٓ اَمْوَالِكُمْ وَ اَنْفُسِكُمْ ۫
وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
مِنْ قَبْلِكُمْ وَ مِنَ الَّذِيْنَ اَشْرَكُوْٓا

أَذًى كَثِيرًا ۚ وَإِن تَصْبِرُوا وَتَتَّقُوا
فَإِنَّ ذَٰلِكَ مِنْ عَزْمِ الْأُمُورِ ﴿١٨٦﴾ وَإِذْ
أَخَذَ اللَّهُ مِيثَاقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ
لَتُبَيِّنُنَّهُ لِلنَّاسِ وَلَا تَكْتُمُونَهُ
فَنَبَذُوهُ وَرَاءَ ظُهُورِهِمْ وَاشْتَرَوْا بِهِ
ثَمَنًا قَلِيلًا ۖ فَبِئْسَ مَا يَشْتَرُونَ ﴿١٨٧﴾ لَا
تَحْسَبَنَّ الَّذِينَ يَفْرَحُونَ بِمَا أَتَوا وَّ
يُحِبُّونَ أَن يُحْمَدُوا بِمَا لَمْ يَفْعَلُوا فَلَا
تَحْسَبَنَّهُم بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۖ وَ
لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٨٨﴾ وَلِلَّهِ مُلْكُ
السَّمَاوَاتِ وَالْأَرْضِ ۗ وَاللَّهُ عَلَىٰ كُلِّ
شَيْءٍ قَدِيرٌ ﴿١٨٩﴾

సంయమనంతో, ధర్మనిష్ఠతో వ్యవహరించినట్లయితే నిశ్చయంగా ఇది వజ్ర సంకల్పంతో కూడుకున్న పనే. 187. దేవుడు గ్రంథం ప్రసాదించబడిన వారి నుండి, 'మీరు దైవగ్రంథాన్ని ప్రజలకు క్షుణ్ణంగా విశదీకరించాలి. దానిని దాచకూడదు' అని వాగ్దానం తీసుకున్నప్పటికీ, వారు దానిని వీపు వెనుక పడవేశారు. అంతేకాదు, స్వల్పమయిన మూల్యానికి దానిని అమ్ముకున్నారు. వారు చేస్తున్న ఈ వర్తకం ఎంత చెడ్డది! 188. తమ నిర్వాకంపై సంబరపడేవారు, తాము చేయని పనులకు కూడా తమకు ప్రశంసలు లభించాలని ఆకాంక్షించేవారు శిక్ష నుండి తప్పించుకుంటారని నీవు భావించకు. వారికి వ్యధాభరితమైన శిక్ష ఉంటుంది. 189. భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి దేవుడే. దేవుడు ప్రతి దానిపై తిరుగులేని అధికారం కలవాడు.

విశ్వాస ప్రయాణంలో మనిషికి ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయి. అతని గుండెకు తనవారి తరఫున, పరాయి వారి తరఫున కూడా గాయాలవుతాయి. అయినప్పటికీ విశ్వాసి (మోమిన్) ప్రతీకార భావనలకు లోనవకుండా తన జీవన యాత్రను సాగించాలి. అతను ఎల్లప్పుడూ సకారాత్మకంగా స్పందిస్తూ ముందుకు సాగిపోవాలి. ప్రజల తరఫున రెచ్చగొట్టే అవకాశాలు ఎన్నో ఎదురవుతాయి. కాని అతను మాత్రం అన్ని రకాల కుదుపులను తనే భరిస్తూ, ప్రతిచర్యకు దిగకుండా ఉండాలని అతనికి తాకీదు చేయబడింది. దేవుడు విధించిన హద్దులను అతిక్రమించి ప్రత్యర్థులపై కసి తీర్చుకోవాలని ఎన్నోసార్లు ఆంతర్యం ప్రేరేపిస్తుంది. అయితే దైవభీతి అతని కాళ్ళకు బేడీలు వేస్తుంది. అలాగే ధర్మానికి సంబంధించిన ఎన్నో అవసరాలు ఎదురవుతాయి. అవి ధన త్యాగం, ప్రాణత్యాగం కోరుతూ ఉంటాయి. అలాంటి కీలక సందర్భాలలో సులభమైన జీవన విధానాన్ని వదలి దుర్గమమైన మార్గం

గుండా సాగిపోవలసి వస్తుంది. ఈ సంఘటన 'విశ్వాస యాత్ర'లో సాహసానికి, స్థిరసంకల్పానికి కఠిన పరీక్షగా ఉంటుంది. యదార్థమేమంటే మనిషి 'విశ్వాసి'గా మారాలంటే తనను తాను సహన స్థయిర్యాల పరీక్షకు సన్నద్ధం చేసుకోవటమే. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణుడైనవాడే 'విశ్వాసి' అయ్యాడు. అతని కోసం పరలోకంలో స్వర్గ ద్వారాలు తెరువబడతాయి.

ఆకాశ గ్రంథం కల ప్రజలలో పతనావస్థ మొదలైనపుడు వారు దైవనామ స్మరణ చేయటం, దైవ ప్రవక్త పేరు ప్రస్తావించటం మానేస్తారు. లేదా దైవగ్రంథంతో తమకు సంబంధం లేనట్లే వ్యవహరిస్తారు. ఇలాంటి వారి 'ధర్మం' కొన్ని ఆచార సంప్రదాయాల క్రోడీకరణగా మాత్రమే మిగిలిపోతుంది. అది వారికి గర్వకారణంగా ఉంటుంది. ఆచార సంప్రదాయాల పట్ల వారు వల్లమాలిన ప్రేమను వ్యక్తపరుస్తూ ఉంటారు. వారు తమ ప్రాపంచిక కార్యకలాపాలను కూడా 'ధర్మం' పేరుతో సాగిస్తారు. వారు ధర్మరాహిత్య ధోరణిని అవలంబిస్తూ కూడా తమను తాము పదహారణాల ధార్మికవ్యక్తులుగా ప్రకటించుకుంటూ ఉంటారు. తాము చేయని పనులకు కూడా ప్రజల నుండి ప్రశంసలందుకోజూస్తారు. వారు పరలోక మోక్షంతో సంబంధం లేకుండా జీవితం గడుపుతూనే తమ పరలోక మోక్షం తథ్యం అని గొప్పలు చెప్పుకుంటారు. వారు స్వీయకల్పిత ధర్మంపై నడుస్తూ తమను సత్య ధర్మ ధ్వజ వాహకులుగా చెప్పుకుంటారు. వారు ప్రాపంచిక ఉద్దేశాల కోసం పనిచేస్తూ దానికి పరలోక శీర్షిక పెట్టుకుంటారు. వారు స్వీయకల్పిత రాజకీయం నడుపుతూ దానిని దేవుని రాజకీయ ఉద్యమంగా నిరూపించటానికి పడరాని పాట్లు పడు తుంటారు. వారు జాతీయ ప్రయోజనాల కోసం ఉద్యమించి సర్వమానవాళి శ్రేయాన్ని కోరుతున్నట్లు శుష్కప్రియాలు వల్లెవేస్తారు. కాని ఎవరైనా ధర్మ విహీనమైన దానిని 'ధర్మం' అని చెప్పినంత మాత్రాన అతను దేవుని నిలదీత నుండి తనను రక్షించుకోలేడు – మనిషి కేవలం ప్రపంచం వైపునకు పరుగులు తీసి, పరలోకం పట్ల నిర్లక్ష్యం వహించటం ధర్మావలంబన అనబడదు; అది కేవలం మార్గ విహీనతే. అతను తన ప్రాపంచిక కార్యకలాపాలకు దేవుని పేరు పెట్టుకున్నంత మాత్రాన అది ధర్మమై పోతుందా? కాదు. ఇది అతని హఠం తప్ప మరేమీ కాదు. మనిషి చేయని కార్యానికి జేజేలు అందుకోవాలనుకోవటం ఎటువంటిదో ఇదీ అటువంటిదే.

---

190. నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ళు వంతుల వారీగా రావటంలో విజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి. 191. వారు నిల్చొని ఉన్నా, కూర్చుని ఉన్నా, పడుకున్నా – దైవాన్ని స్మరిస్తూ ఉంటారు. భూమ్యాకాశాల

إِنَّ فِي خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ
وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ لَاٰيٰتٍ لِّأُولِي
الْأَلْبَابِ ۝ الَّذِيْنَ يَذْكُرُوْنَ اللّٰهَ

قِيَامًا وَّقُعُوْدًا وَّ عَلٰى جُنُوْبِهِمْ
وَيَتَفَكَّرُوْنَ فِيْ خَلْقِ السَّمٰوٰتِ
وَالْاَرْضِ ۚ رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا
بَاطِلًا ۚ سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ
النَّارِ ﴿١٩١﴾ رَبَّنَآ اِنَّكَ مَنْ تُدْخِلِ النَّارَ
فَقَدْ اَخْزَيْتَهٗ ؕ وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ
اَنْصَارٍ ﴿١٩٢﴾ رَبَّنَآ اِنَّنَا سَمِعْنَا مُنَادِيًا
يُّنَادِيْ لِلْاِيْمَانِ اَنْ اٰمِنُوْا بِرَبِّكُمْ
فَاٰمَنَّا ۖ رَبَّنَا فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَ
كَفِّرْ عَنَّا سَيِّاٰتِنَا وَ تَوَفَّنَا مَعَ
الْاَبْرَارِ ﴿١٩٣﴾ رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا
عَلٰى رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيٰمَةِ ؕ
اِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ ﴿١٩٤﴾

సృష్టిపై ఆలోచిస్తూ ఉంటారు. వారు (అప్రయత్నంగా) ఇలా అంటారు : 'మా ప్రభూ! నీవు ఇదంతా లక్ష్యరహితంగా సృష్టించలేదు. నీవు పరమ పవిత్రుడవు. మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి కాపాడు.
192. మా ప్రభూ! నీవు నరకాగ్నిలో పడవేసినవాణ్ణి నిజంగా నీవు అవమాన పరచినట్లే. దుర్మార్గుల సహాయకుడెవడూ ఉండడు.
193. మా ప్రభూ! పిలిచే వాడొకడు "మీ ప్రభువును విశ్వసించండి" అంటూ విశ్వాసం వైపు పిలుపు నివ్వటం విన్నాము. అంతే, మేము విశ్వసించాము. స్వామీ! మా పాపాలను క్షమించు. మా చెడుగులను మా నుండి దూరం చేయి. సజ్జనులతో పాటే మాకు మరణం వొసగు.
194. మా ప్రభూ! నీవు నీ ప్రవక్తల ద్వారా మాకు ఏ వాగ్దానాలు చేశావో వాటిని కూడా మాకు ప్రసాదించు. ప్రళయదినాన మమ్మల్ని అవమానపరచకు. నిశ్చయంగా నీవు వాగ్దానానికి విరుద్ధంగా చేసేవాడవు కావు.'

ఈ నిఖిల జగతి తన పూర్తి ఉనికితో సహా ఓ మౌన ప్రకటన గావిస్తుంది. మనిషి తన చర్మచక్షువులపై, కర్ణపుటాలపై ఉన్న కృత్రిమ పొరలను తొలగించినపుడు ఈ మౌన ప్రకటనను ఎల్లెడలా కానగలడు, వినగలడు. ఏ విశ్వమండలంలోని నక్షత్రాలు, గ్రహాలు కోట్లాది సంవత్సరాల వరకూ అంతం కాకుండా ఉంటాయో ఆ జగతిలో మానవుడు తన ఆశలు, ఆకాంక్షలను వెంటబెట్టుకుని నూరేళ్ళలోపే అంతమవటం అతనికి అసంభవం అనిపిస్తుంది. ఏ జగతిలో వృక్షజాల సౌందర్యం, పుష్పాల కోమలత్వం ఉట్టిపడుతుందో, మరే ప్రపంచంలోనయితే గాలి, నీరు, సూర్యుడు వంటి అసంఖ్యాకమైన వస్తువుల ఏర్పాటు జరిగిందో అక్కడ మానవుని కోసం చివరకు మిగిలేది దుఃఖావేదనేనా? ఇది కూడా అసంభవమే. ఏ లోకంలోనయితే

నేలలో నాటిన ఒక చిన్న విత్తనం మొలకెత్తి శాఖోపశాఖలుగా విస్తరించి ఫలిస్తుందో ఆ లోకంలో మనిషి సత్క్రియలాచరించి కూడా సత్ఫలితం పొందకపోవటం అతనికి అనూహ్యంగా తోస్తుంది. ఏ ప్రపంచంలో చీకటి రాత్రిని చీల్చుకుని పగటి వెలుగు కిరణాలు ప్రసరిస్తాయో అటువంటి ప్రపంచంలో శతాబ్దాలు గడచిపోయినా న్యాయం ధర్మాల వెలుగు ప్రకాశించకపోవటమా!? ఇది కూడా అతనికి అసంభవం గానే తోస్తుంది. ఏ లోకం ఒడిలో భూకంపాలు, తుఫానులు, సునామీలు నిద్రిస్తు న్నాయో అక్కడ మనిషి అనునిత్యం అన్యాయం అక్రమాలకు ఒడిగడుతున్నప్పటికీ అతని చేయి పట్టుకొని ఆపేవాడు రాకపోవటమా!? ఇది కూడా అర్ధంకాని విషయమే. వాస్తవాల వెలుగులో ఊపిరి పీల్చేవారికి, విషయం లోతుల్లోకి పోయి చింతన చేసేవారికి ఒక అర్ధవంతమైన ప్రపంచం అర్ధంలేని విధంగా అంతమవటమనేది నమ్మరాని విషయంగా తోస్తుంది. ఒక సత్య సందేశప్రదాత తన సంభాషణా శక్తితో ఏ విషయాన్ని చాటి చెబుతున్నాడో అదేవిషయాన్ని ఈ నిఖిల జగతి తన మౌన భాషలో అభివ్యక్తం చేస్తోందన్న సంగతిని వారు గ్రహిస్తారు. సత్యం ప్రస్ఫుటం అయిన నాడు, న్యాయం అనే సూరీడు ఉదయించిన నాడు తాము పరాజితులుగా నిలబడటమా!? ఈ విషయం వారి దృష్టిలో అతి పెద్ద సమస్యగా ఉంటుంది. అందుకే వారు తమ ప్రభువును మొరపెట్టుకుంటారు. ఆయన వైపునకు పరుగెడుతారు. వారు తమ స్వప్రయోజనాల రేఖలన్నింటినీ చెరిపివేసి సత్య సందేశ ప్రదాతకు సహకరిస్తారు – అంధకారం నుండి వెలుగు ప్రస్ఫుటమైన నాడు విశ్వసార్వభౌముడు తమకు వెలుగు ఉన్నచోట స్థానం కల్పించాలని!

బుద్ధీ వివేకాలకు సంబంధించి మనుషులు ఏర్పరచుకున్న ప్రమాణాలు ఈ లోకంలో భిన్నంగా ఉంటాయి. ఇక్కడ దైవ నామం ద్వారా ప్రేరణ పొందే వాడు, సృష్టి ప్రణాళికలో కార్యనిమగ్నమై ఉన్న వాటితో సమరసం చెందేవాడే బుద్ధి మంతుడు. దీనికి భిన్నంగా తన మనోమస్తిష్కాలను ఇతరత్రా వ్యాపకాలపై కేంద్రీకరించి, సృష్టి ప్రణాళిక గురించి తనకేమీ పట్టనట్లే ఉండేవాడు బుద్ధిహీనుడు.

---

فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ أَنِّي لَا أُضِيعُ
عَمَلَ عَامِلٍ مِّنكُم مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ ۖ
بَعْضُكُم مِّن بَعْضٍ ۖ فَالَّذِينَ هَاجَرُوا
وَأُخْرِجُوا مِن دِيَارِهِمْ وَأُوذُوا فِي

195. వారి ప్రభువు వారి ప్రార్థనను ఆమోదించాడు. ‘నేను ఎవరి కర్మనూ వృథా కానివ్వను – వారు పురుషులైనా సరే, స్త్రీలు అయినాసరే! మీరంతా ఒకే రాశికి చెందినవారు. కనుక ఎవరు వలస పోయారో (హిజ్రత్ చేశారో), తమ ఇండ్లు నుండి వెళ్లగొట్టబడ్డారో, నా మార్గంలో వేధించబడ్డారో, ఇంకా

ఎవరు ప్రాణాలకు ఒడ్డి పోరాడారో, వీరమరణం పొందారో – అలాంటివారి చెడులను నేను వారి నుండి తప్పక దూరం చేస్తాను. క్రింద సెలయేరులు ప్రవహించే స్వర్గవనాలలో వారిని ప్రవేశింపజేస్తాను. ఇదీ దేవుని వద్ద నుండి వారికి లభించే పుణ్యఫలం. అత్యుత్తమమయిన పుణ్యఫలం దేవుని వద్దనే ఉంది.'
196. రాజ్యంలో సత్య తిరస్కారుల కార్య కలాపాలు చూసి నీవు మోసపో వలదు.
197. ఇది స్వల్పమయిన లబ్ది మాత్రమే. తరువాత నరకమే వారి గమ్యస్థానం. అది పరమ దుర్భరమయిన నివాస స్థలం.
198. అయితే తమ ప్రభువుకు భయపడే వారి కోసం క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలుంటాయి. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇది దేవుని తరపున వారికి లభించే ఆతిథ్యం. సజ్జనుల కోసం దేవుని వద్ద ఉన్నదే అన్నిటి కంటే శ్రేష్ఠమైనది. 199. నిశ్చయంగా
గ్రంథవహులలో కొందరున్నారు; వారు దైవాన్ని విశ్వసిస్తారు. మీ వద్దకు పంపబడిన గ్రంథాన్ని, అంతకు ముందు స్వయంగా తమ వద్దకు పంపబడిన గ్రంథాన్ని కూడా విశ్వసిస్తారు. దైవ సన్నిధిలో వినమ్రులై ఉంటారు. వారు దైవ వచనాలను కొద్దిపాటి మూల్యానికి అమ్ముకోరు. అలాంటి వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఉంది. నిశ్చయంగా దేవుడు శీఘ్రంగా లెక్క తీసుకుంటాడు.
200. ఓ విశ్వాసులారా! ఓర్పు వహించండి. ప్రతిఘటించినపుడు స్థయిర్యం

سَبِيْلِيْ وَقٰتَلُوْا وَقُتِلُوْا لَاُكَفِّرَنَّ عَنْهُمْ
سَيِّاٰتِهِمْ وَلَاُدْخِلَنَّهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ ۚ ثَوَابًا مِّنْ عِنْدِ اللّٰهِ ۭ وَ
اللّٰهُ عِنْدَهٗ حُسْنُ الثَّوَابِ ﴿١٩٥﴾ لَا
يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِيْنَ كَفَرُوْا فِي
الْبِلَادِ ﴿١٩٦﴾ مَتَاعٌ قَلِيْلٌ ۣ ثُمَّ مَاْوٰىهُمْ
جَهَنَّمُ ۭ وَبِئْسَ الْمِهَادُ ﴿١٩٧﴾ لٰكِنِ الَّذِيْنَ
اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا نُزُلًا مِّنْ
عِنْدِ اللّٰهِ ۭ وَمَا عِنْدَ اللّٰهِ خَيْرٌ لِّلْاَبْرَارِ ﴿١٩٨﴾
وَاِنَّ مِنْ اَهْلِ الْكِتٰبِ لَمَنْ يُّؤْمِنُ
بِاللّٰهِ وَمَآ اُنْزِلَ اِلَيْكُمْ وَمَآ اُنْزِلَ
اِلَيْهِمْ خٰشِعِيْنَ لِلّٰهِ ۙ لَا يَشْتَرُوْنَ بِاٰيٰتِ
اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ۭ اُولٰۗىِٕكَ لَهُمْ اَجْرُهُمْ
عِنْدَ رَبِّهِمْ ۭ اِنَّ اللّٰهَ سَرِيْعُ
الْحِسَابِ ﴿١٩٩﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا
اصْبِرُوْا وَصَابِرُوْا وَرَابِطُوْا ۣ وَاتَّقُوا
اللّٰهَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿٢٠٠﴾ ع

కనబరచండి. అప్రమత్తంగా ఉండండి.
దైవానికి భయపడుతూ ఉండండి. మీరు
సాఫల్యం పొందుతారని ఆశించవచ్చు.

విశ్వాసుల బాధ్యతాయుతమైన జీవితం వారిని వారి మనోరథపు విచ్చలవిడితనం నుండి దూరంగా ఉంచుతుంది. వారి సత్య ప్రకటన చాలామందికి అంతులేని జంఝాటంగా కనిపిస్తుంది. అందుకే వారు తమ సత్యప్రేమికులకు శత్రువులైపోతారు. ఈ పరిస్థితి ఒక్కోసారి తీవ్ర రూపం దాల్చి వారిని స్వదేశంలోనే పరదేశీయులుగా చేసేస్తుంది. వారికి వ్యతిరేకుల దౌర్జన్యపూరిత చర్యలను ప్రతిఘటించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తమ ధన ప్రాణాలను పణంగా పెట్టి దైవ ధర్మాన్ని అవలంబించాల్సిన గడ్డు పరిస్థితి ఆసన్నమవుతుంది. ఈ పరీక్షలలో విశ్వాసులు నికార్సుగా నెగ్గుకు రావాలంటే వారు నిత్యం పారలౌకిక పరమార్థాలపై దృష్టిని నిలిపి ఉంచాలి. వారు ఈ ప్రపంచంలో అమ్ముడుపోయిన సరుకుగా ఉండరాదు. తమకు ఎదురయ్యే కష్టాలు కడగండ్లపై వారు ఓర్పు వహించాలి. తమలో రేకెత్తే నకారాత్మక భావాలను వారు అణచిపెట్టుకోవాలి. ముందుగా ఏర్పరచుకున్న అభిప్రాయాలతో ఒకరిపై చర్యకు దిగకూడదు. బయటి శక్తులను ఎదిరించినపుడు కూడా వారు మొక్కవోని సాహసాన్ని, స్థయిర్యాన్ని కనబరచాలి. ఈ స్థయిర్యమే దైవసహాయాన్ని ఆకర్షిస్తుంది. దీనికి తోడు విశ్వాసులు పరస్పరం ఒకే మాటపై నిలబడాలి. అందరూ ధర్మరక్షణ నిమిత్తం ఏకమవ్వాలి. సంఘటిత శక్తిగా రూపొంది శత్రువులను ఎదిరించాలి. విశ్వాసం (ఈమాన్) నిజానికి సహనస్థయిర్యాలకు పరీక్ష వంటిది. దైవానికి భయపడే వాడే ఈ పరీక్షలో ఉత్తీర్ణుడవుతాడు.

సాధారణంగా లోకంలో దైవభీతి, పరలోక భీతి లేకుండా విచ్చలవిడిగా జీవితం గడిపేవారే శక్తిమంతులుగా ఉంటారు. అధికారం కూడా వాళ్ళ చేతుల్లోనే ఉంటుంది. అన్నిరకాల గౌరవ ప్రతిష్ఠలు, తళుకు బెళుకులు వారి చుట్టూనే చేరి ఉంటాయి. వందిమాగధులు వారిని వెన్నంటి ఉంటాయి. మరోవైపు విశ్వాసులు బలహీనులుగా, అనామకులుగా కనిపిస్తుంటారు. వారిని పట్టించుకునే వారే ఉండరు. అయితే పరిస్థితుల ఈ స్వరూపం తాత్కాలికమే. ప్రళయంరాగానే పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. విచ్చలవిడిగా అక్రమ సొమ్మును ఆర్జించేవారు ఆనాడు పరాభవపు గోతిలో పడిఉంటారు. దైవభీతివల్ల ఒదిగి ఉన్నవారు అన్ని విధాల శాశ్వితమైన గౌరవోన్నతులను, సాఫల్యాలను పొంది ఉంటారు. వారు దేవుని అతిథులై ఉంటారు. దేవుని ఆతిథ్యానికి మించిన వస్తువు ఈ భూమ్యాకాశాలలో మరేదీ లేదు.

# 4. అన్ నిసా
## (మహిళామణులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఓ మానవులారా! మీ ప్రభువుకు
భయపడండి. ఆయన మిమ్మల్ని ఒకే
ప్రాణి నుండి పుట్టించాడు. దాని నుండే
దాని జతను కూడా సృష్టించి, వారిరువురి
ద్వారా ఎంతోమంది స్త్రీ పురుషులను
వ్యాపింపజేశాడు. దైవానికి భయపడండి.
ఆయన పేరు చెప్పుకునే మీరు పరస్పరం
మీకు కావలసిన వాటిని అడుగు
తుంటారు. బంధువుల (హక్కుల) విష
యంలో జాగ్రత్తగా ఉండండి. నిశ్చ
యంగా దేవుడు మిమ్మల్ని పర్యవేక్షిస్తూ
ఉన్నాడు. 2. అనాథలకు దక్కవలసిన
సొమ్మును వారికి అప్పగించండి.
అపవిత్రమయిన సొమ్మును పవిత్ర
మయిన సొమ్ముతో మార్పిడీ చేయకండి.
వారి సొమ్ములను మీ సొమ్ముతో కలిపి
తినకండి. నిశ్చయంగా ఇది చాలా పెద్ద
పాపం. 3. అనాథ బాలికల విషయంలో
న్యాయం చేయలేమన్న భయం మీకుంటే
మీకు నచ్చిన ఇతర వనితలలో నుండి
ఇద్దరినో, ముగ్గురినో, నలుగురినో
వివాహం చేసుకోండి. వారి మధ్య
న్యాయంగా వ్యవహరించలేమన్న భయం
ఉన్నప్పుడు ఒకే వివాహం చేసుకోండి.
లేదా మీ ఆస్తిగా ఉన్న బానిస స్త్రీతో
ధర్మబద్ధంగా గడపండి. ఇలా చేస్తే మీరు

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوۡا رَبَّكُمُ الَّذِىۡ
خَلَقَكُمۡ مِّنۡ نَّفۡسٍ وَّاحِدَةٍ وَّ خَلَقَ
مِنۡهَا زَوۡجَهَا وَ بَثَّ مِنۡهُمَا رِجَالًا
كَثِيۡرًا وَّنِسَآءً ۚ وَ اتَّقُوا اللّٰهَ الَّذِىۡ
تَسَآءَلُوۡنَ بِهٖ وَ الۡاَرۡحَامَ ؕ اِنَّ اللّٰهَ
كَانَ عَلَيۡكُمۡ رَقِيۡبًا ﴿۱﴾ وَاٰتُوا الۡيَتٰمٰٓى
اَمۡوَالَهُمۡ وَ لَا تَتَبَدَّلُوا الۡخَبِيۡثَ
بِالطَّيِّبِ ۖ وَلَا تَاۡكُلُوۡۤا اَمۡوَالَهُمۡ اِلٰٓى
اَمۡوَالِكُمۡ ؕ اِنَّهٗ كَانَ حُوۡبًا كَبِيۡرًا ﴿۲﴾ وَ
اِنۡ خِفۡتُمۡ اَلَّا تُقۡسِطُوۡا فِى الۡيَتٰمٰى
فَانۡكِحُوۡا مَا طَابَ لَكُمۡ مِّنَ النِّسَآءِ مَثۡنٰى
وَثُلٰثَ وَرُبٰعَ ۚ فَاِنۡ خِفۡتُمۡ اَلَّا تَعۡدِلُوۡا
فَوَاحِدَةً اَوۡ مَا مَلَكَتۡ اَيۡمَانُكُمۡ ؕ
ذٰلِكَ اَدۡنٰٓى اَلَّا تَعُوۡلُوۡا ﴿۳﴾ وَاٰتُوا
النِّسَآءَ صَدُقٰتِهِنَّ نِحۡلَةً ؕ فَاِنۡ طِبۡنَ

لَكُمْ عَنْ شَيْءٍ مِّنْهُ نَفْسًا فَكُلُوهُ هَنِيٓـًٔا مَّرِيٓـًٔا ④

న్యాయాన్ని వీడకుండా ఉంటారని ఆశించవచ్చు. 4. స్త్రీలకు వారి మహర్ సొమ్మును హృదయ పూర్వకంగా ఇవ్వండి. ఒకవేళ వారు ఆ సొమ్ములో నుండి అంతో ఇంతో ఇష్టపూర్వకంగా మీకు వదలిపెడితే, దానిని మీరు సంతోషంగా హాయిగా తినవచ్చు.

మానవులంతా పుట్టుక రీత్యా ఒక్కటే. ఒకే పురుషుడు, ఒకే స్త్రీ మానవులందరి తల్లిదండ్రులు. ఈ రకంగా చూసినపుడు ప్రతిమనిషీ మరో మనిషిని తనవాడుగానే భావించాలి. అందరూ ఒక ఉమ్మడి కుటుంబసభ్యుల్లాగా కలసి మెలసి ఉండాలి. ఒండొకరి యెడల శ్రేయోభిలాషులుగా ప్రవర్తించాలి. ఇకపోతే, వారిలో రక్త సంబంధం ఉన్నవారు మరింత దగ్గరి వారైపోతారు. అందుకే రక్త సంబంధీకుల హక్కుల గురించి నొక్కి వక్కాణించటం జరిగింది. మానవుల మధ్య పరస్పర సద్వ్యవహారాన్ని కేవలం నైతిక దృష్టితోనే గాకుండా మనిషి దానిని తన స్వవిషయంగా చూడాలి. ఎందుకంటే మానవులందరినీ కనిపెట్టుకునివున్న మహోన్నతుడు దేవుడు. ఆయన చివరికి అందరి నుండీ లెక్క తీసుకోనున్నాడు. ప్రపంచంలో వారు చేసిన ఆచరణను బట్టి పరలోకంలో వారి శాశ్వత తీర్పు చేయనున్నాడు. అందుకే మనిషి దీనిని కేవలం మానవతా వ్యవహారంగానే భావించకుండా దీనిని దైవ వ్యవహారంగా కూడా పరిగణించాలి. అతను దేవుని నిలదీత గురించి భయపడుతూ ఉండాలి. తనను దైవాగ్రహం నుండి కాపాడే కర్మలు చేయాలి.

హదీసె ఖుద్సీలో ఇలా ఉంది: "ఎవడు బంధుత్వ సంబంధాన్ని కలుపుతాడో నేను అతనితో కలిసి ఉంటాను. ఎవడు బంధుత్వ సంబంధాన్ని త్రెంచుతాడో నేను అతనితో తెగ త్రెంపులు చేసుకుంటాను" (من وصلها وصلته ومن قطعها قطعته) అని అల్లాహ్ సెలవిచ్చాడు. దాసుల హక్కుల విషయంలో దైవానికి భయపడేవాడే దైవభీతిపరుడు. దైవ దాసుల పట్ల తన ప్రేమను నిరూపించుకున్నవాడే దేవుని యెడల ప్రేమగలవాడు. ఈ విషయం సాధారణ మానవ సంబంధాలకు సంబంధించినది. అయితే రక్త సంబంధీకులతో సద్వ్యవహారం అనే సరికి దీని ప్రాముఖ్యం మరింత అధికమైపోతుంది. ఇది అల్లాహ్ హక్కుల తర్వాత రెండో స్థానంలో వస్తుంది.

ఏ సమాజంలోనయినాసరే అనాథ బాలబాలికలు అత్యంత బలహీన వర్గంగా పరిగణింపబడతారు. అందుకే అనాథల హక్కుల విషయంలో దైవసన్నిధిలో చాలా కఠినంగా లెక్కతీసుకోబడుతుంది. అందుకే మనిషి అనాథల విషయంలో

న్యాయబద్ధంగా వ్యవహరించాలి. వారి యెడల శ్రేయోభిలాషతో మసలుకోవాలి. వారి హక్కులకు ఎక్కడా విఘాతం కలగకుండా జాగ్రత్తపడాలి. ఉమ్మడి వస్తువుల పంపకం చేస్తున్నప్పుడు మంచి మంచి వస్తువులను తన వాటాలో ఉంచుకుని, నాసిరకం వస్తువులను ఇతరుల వాటాలో వేయటం మహా పాతకం.

---

5. మీరు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి దేవుడు మీకు ఆధారంగా చేసిన సంపదలను మానసికంగా పరిపక్వతకు చేరని వారికి అప్పగించకండి. అయితే ఆ సంపదలో నుండి వారికి అన్న వస్త్రాలు సమకూర్చండి. వారి బాగోగులను గురించి మాట్లాడండి. 6. అనాథలు పెళ్ళీడుకు వచ్చేవరకూ వారిని జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండండి. ఒకవేళ వారిలో ప్రతిభ కనిపిస్తే వారి సంపదను వారికి అప్పగించండి. వారు ఎదిగివస్తున్నారన్న భయంతో వారి ఆస్తిపాస్తులను అడ్డ గోలుగా తినకండి. సంరక్షకుడు స్థితి మంతుడైనపుడు వారి సొమ్మును ముట్టుకోకుండా ఉండటమే మంచిది. ఒకవేళ అతను అవసరార్థుడై ఉంటే, ధర్మ బద్ధంగా – సముచితమైన రీతిలో – తినవచ్చు. తరువాత మీరు వారి ఆస్తిని వారికి అప్పగించేటప్పుడు దీనిపై సాక్షుల్ని పెట్టుకోండి. లెక్క తీసుకోవటానికి దేవుడు చాలు. 7. తల్లిదండ్రులు, సమీప బంధువులు వదలి వెళ్ళిన ఆస్తిలో పురుషులకూ భాగం ఉంది. తల్లి దండ్రులు, సమీప బంధువులు వదలి వెళ్ళిన ఆస్తిలో స్త్రీలకు కూడా భాగం ఉంది – అది ఎక్కువయినాసరే, తక్కువయినాసరే. (ఇది

وَ لَا تُؤْتُوا السُّفَهَآءَ اَمْوَالَكُمُ الَّتِيْ
جَعَلَ اللّٰهُ لَكُمْ قِيٰمًا وَّارْزُقُوْهُمْ فِيْهَا وَ
اكْسُوْهُمْ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ۝
وَ ابْتَلُوا الْيَتٰمٰى حَتّٰۤى اِذَا بَلَغُوا
النِّكَاحَ ۚ فَاِنْ اٰنَسْتُمْ مِّنْهُمْ رُشْدًا
فَادْفَعُوْۤا اِلَيْهِمْ اَمْوَالَهُمْ ۚ وَ لَا
تَاْكُلُوْهَاۤ اِسْرَافًا وَّ بِدَارًا اَنْ
يَّكْبَرُوْا ؕ وَمَنْ كَانَ غَنِيًّا
فَلْيَسْتَعْفِفْ ۚ وَ مَنْ كَانَ فَقِيْرًا
فَلْيَاْكُلْ بِالْمَعْرُوْفِ ؕ فَاِذَا دَفَعْتُمْ
اِلَيْهِمْ اَمْوَالَهُمْ فَاَشْهِدُوْا عَلَيْهِمْ ؕ
وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ۝ لِلرِّجَالِ نَصِيْبٌ
مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَ الْاَقْرَبُوْنَ ۠ وَ
لِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَ
الْاَقْرَبُوْنَ مِمَّا قَلَّ مِنْهُ اَوْ كَثُرَ ؕ
نَصِيْبًا مَّفْرُوْضًا ۝ وَاِذَا حَضَرَ الْقِسْمَةَ

أُولُوا الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينُ
فَارْزُقُوهُم مِّنْهُ وَقُولُوا لَهُمْ قَوْلًا
مَّعْرُوفًا ﴿٨﴾ وَلْيَخْشَ الَّذِينَ لَوْ تَرَكُوا
مِنْ خَلْفِهِمْ ذُرِّيَّةً ضِعَافًا خَافُوا
عَلَيْهِمْ فَلْيَتَّقُوا اللَّهَ وَلْيَقُولُوا قَوْلًا
سَدِيدًا ﴿٩﴾ إِنَّ الَّذِينَ يَأْكُلُونَ
أَمْوَالَ الْيَتَامَىٰ ظُلْمًا إِنَّمَا يَأْكُلُونَ فِي
بُطُونِهِمْ نَارًا ۖ وَسَيَصْلَوْنَ سَعِيرًا ﴿١٠﴾

దేవునిచే) నిర్ధారించబడిన భాగం. 8. ఆస్తి పంపకం జరుగుతున్నప్పుడు బంధువులు, తండ్రిలేని బిడ్డలు, అగత్యపరులు అక్కడుంటే వారికీ అందులో నుంచి ఎంతోకొంత ఇవ్వండి. వారిని ఆప్యాయంగా పలకరించండి. 9. ఒక వేళ తాము తమ వెనుక పసి పిల్లలను వదలిపోతే, వారి పరిస్థితి ఎలా ఉంటుందోనని చింతించేవారు (ఈ సందర్భంగా) భయపడాలి. అందుకే వారు దైవానికి భయపడాలి. స్పష్టంగా, సూటిగా మాట్లాడాలి. 10. అనాథల సొమ్మును అన్యాయంగా భక్షించేవారు తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. త్వరలోనే వారు మండే అగ్నికి ఆహుతి చేయబడతారు.

ధనం మనిషి జీవనావసరం. అంతేకాని అది జలసాల కోసమో, అహంకారాన్ని చాటటం కోసమో లేదు. ధనం ప్రపంచంలో మానవ మనుగడకు ఉద్దేశించినది. ధనం మానవ జీవనావసరమే గాని కేవలం దానినే లక్ష్యంగా చేసుకోవటం భావ్యం కాదు. అదే సమయంలో ధనం లేక సంపద వృధా కాకుండా కాపాడటం, దానిని దాని హక్కుదారులకు అందజేయటం కూడా అవసరమే. ఒకరి సొమ్మును సజావుగా అప్పగించకపోవటమంటే దేవుడు ఏర్పాటు చేసిన ఉపాధి పంపకపు వ్యవస్థలో విచ్ఛిన్నాన్ని సృష్టించటమే. అనాథ ఏ సమాజంలోనైనా అత్యంత బలహీనుడుగా భావించబడతాడు. అందువల్ల అనాథ సొమ్మును పరిరక్షించటం, అతని వ్యవహారంలో అన్ని రకాల అన్యాయ వర్తన నుండి మనిషి తనను దూరంగా ఉంచటం చాలా అవసరం. మనిషి అనాథల పట్ల చేసే న్యాయసమ్మతమైన వ్యవహారాన్ని లిఖించి, దానిపై సాక్షుల్ని పెట్టుకోవటం మరింత మంచిది. ఇలా చేయటం వల్ల రేపటి రోజున విభేదాలు వచ్చినప్పుడు అతను ఆరోపణల నుండి గౌరవప్రదంగా విముక్తుడవుతాడు. ఒకరి వ్యవహారంలో పర్యవేక్షకుడుగా ఉన్న వ్యక్తి, తనను దేవుడు గమనిస్తూనే ఉన్నాడన్న భావనతో మెలగాలి. హక్కుదారుడు తన

బలహీనత కారణంగా అతనిపై చర్య తీసుకోకపోయినా దేవుడు మాత్రం ప్రళయ దినాన తప్పక నిలదీస్తాడని, ఆయన శిక్షనుండి తప్పించుకోవటం తన వల్లకాదన్న సంగతిని గుర్తుపెట్టుకోవాలి.

ప్రపంచంలో బలహీనుని హక్కును కాజేసి మనిషి సంబరపడతాడు. కాని మనిషి తన కడుపులో వేసుకున్న ప్రతి అధర్మ సొమ్ము నిప్పులాంటిది. అతను అగ్నితో కడుపు నింపుకుంటున్నాడు. ఇక్కడ మనిషికి ఆచరణ విషయంలో స్వేచ్ఛ ఇవ్వబడిన సంగతి నిజమేగాని ఫలితం మనిషి అదుపాజ్ఞలలో లేదు. తనను దుష్పరిణామం నుండి కాపాడు కోవాలనుకున్నవాడు ఇతరుల పట్ల దుర్వ్యవహారం చేయకూడదు. మనిషి ఇతరుల కొరకు ప్రయోజకుడుగా ఉండాలి. అతను తన స్థోమతకు తగ్గట్టుగా ఇతరులకు ఇవ్వాలి. ఒకవేళ అతను ఇవ్వలేని స్థితిలో ఉంటే ఇతరుల మనసు నొప్పించకుండా ఉండాలి. ఇస్లాం ప్రకారం ఇది అతని కనీస మర్యాద. అతను నోరు తెరిస్తే ఒక మంచి మాట పలకాలి. లేకుంటే ఊరుకోవాలి.

---

11.దేవుడు మీకు మీ సంతానం గురించి ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు : పురుషుని భాగం ఇద్దరు స్త్రీల (భాగాని)కి సమానం. ఒకవేళ (మృతుని సంతానం) ఇద్దరు ఆడపిల్లలకు మించి ఉంటే, మృతుడు వదలివెళ్ళిన ఆస్తిలో వారికి మూడింట రెండు వంతులు ఉంటుంది. ఒకవేళ ఒకే కూతురు ఉంటే ఆస్తిలో సగభాగం ఆమెకు లభిస్తుంది. మృతునికి గనక సంతానం ఉంటే; అతను వదలిపోయిన ఆస్తిలో అతని తల్లిదండ్రుల్లో ఒక్కొక్కరికి ఆరవ భాగం ఉంటుంది. ఒకవేళ మృతునికి పిల్లలు లేకుంటే, అతని తల్లిదండ్రులు మాత్రమే ఆ ఆస్తికి వారసులైనపుడు, తల్లికి మూడో భాగం దక్కుతుంది. ఒకవేళ మృతునికి సోదరులు, సోదరీ మణులు కూడా ఉంటే అట్టి పరిస్థితిలో తల్లికి ఆరవ భాగం మాత్రమే ఇవ్వబడు

يُوْصِيْكُمُ اللّٰهُ فِيْٓ اَوْلَادِكُمْ ۗ لِلذَّكَرِ
مِثْلُ حَظِّ الْاُنْثَيَيْنِ ۚ فَاِنْ كُنَّ نِسَآءً
فَوْقَ اثْنَتَيْنِ فَلَهُنَّ ثُلُثَا مَا تَرَكَ ۚ وَ
اِنْ كَانَتْ وَاحِدَةً فَلَهَا النِّصْفُ ۭ وَ
لِاَبَوَيْهِ لِكُلِّ وَاحِدٍ مِّنْهُمَا السُّدُسُ
مِمَّا تَرَكَ اِنْ كَانَ لَهٗ وَلَدٌ ۚ فَاِنْ لَّمْ
يَكُنْ لَّهٗ وَلَدٌ وَّ وَرِثَهٗٓ اَبَوٰهُ فَلِاُمِّهِ
الثُّلُثُ ۚ فَاِنْ كَانَ لَهٗٓ اِخْوَةٌ فَلِاُمِّهِ
السُّدُسُ مِنْ بَعْدِ وَصِيَّةٍ يُّوْصِيْ بِهَآ
اَوْ دَيْنٍ ۭ اٰبَاۗؤُكُمْ وَ اَبْنَاۗؤُكُمْ لَا
تَدْرُوْنَ اَيُّهُمْ اَقْرَبُ لَكُمْ نَفْعًا ۭ

فَرِيضَةً مِّنَ اللَّهِ ۗ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا
حَكِيمًا ﴿١١﴾ وَلَكُمْ نِصْفُ مَا تَرَكَ
أَزْوَاجُكُمْ إِن لَّمْ يَكُن لَّهُنَّ وَلَدٌ ۚ
فَإِن كَانَ لَهُنَّ وَلَدٌ فَلَكُمُ الرُّبُعُ مِمَّا
تَرَكْنَ مِن بَعْدِ وَصِيَّةٍ يُوصِينَ بِهَا
أَوْ دَيْنٍ ۚ وَلَهُنَّ الرُّبُعُ مِمَّا تَرَكْتُمْ
إِن لَّمْ يَكُن لَّكُمْ وَلَدٌ ۚ فَإِن كَانَ لَكُمْ
وَلَدٌ فَلَهُنَّ الثُّمُنُ مِمَّا تَرَكْتُم مِّن
بَعْدِ وَصِيَّةٍ تُوصُونَ بِهَا أَوْ دَيْنٍ ۗ وَ
إِن كَانَ رَجُلٌ يُورَثُ كَلَالَةً أَوِ امْرَأَةٌ
وَلَهُ أَخٌ أَوْ أُخْتٌ فَلِكُلِّ وَاحِدٍ مِّنْهُمَا
السُّدُسُ ۚ فَإِن كَانُوا أَكْثَرَ مِن ذَٰلِكَ
فَهُمْ شُرَكَاءُ فِي الثُّلُثِ مِن بَعْدِ وَصِيَّةٍ
يُوصَىٰ بِهَا أَوْ دَيْنٍ غَيْرَ مُضَارٍّ ۚ
وَصِيَّةً مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَلِيمٌ
حَلِيمٌ ﴿١٢﴾ تِلْكَ حُدُودُ اللَّهِ ۗ وَمَن
يُطِعِ اللَّهَ وَرَسُولَهُ يُدْخِلْهُ جَنَّاتٍ
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ

తుంది. మృతుని వీలునామాను అమలు పరచిన మీదట లేదా అతను చేసిన అప్పులను తీర్చిన మీదటే ఈ ఆస్తి పంపకం జరగాలి. మీ తండ్రులయినా లేదా మీ కుమారులయినా – వారిలో మీకు ఎవరు ఎక్కువ ప్రయోజకులో మీకు తెలీదు. ఇది దేవుడు నిర్ధారించిన విధ్యుక్త ధర్మం. నిశ్చయంగా దేవుడు జ్ఞానసంపన్నుడు, వివేకవంతుడు. 12. మీ భార్యలకు పిల్లలు లేనట్లయితే, వారు వదలి వెళ్ళిన ఆస్తిలో సగం మీది. ఒకవేళ వారికి పిల్లలుంటే, వారి ఆస్తిలో నాల్గోభాగం మీకు దక్కుతుంది. వారు వ్రాసివెళ్ళిన వీలునామాను అమలు జరిపిన మీదట లేదా వారి అప్పులు తీర్చిన మీదట ఈ పంపకం జరగాలి. ఒకవేళ మీకు సంతానం లేనిపక్షంలో మీరు వదలిపోయిన ఆస్తిలో మీ భార్యలకు నాల్గవ భాగం లభిస్తుంది. ఒకవేళ మీకు సంతానముంటే అప్పుడు మీరు వదలిన ఆస్తిలో ఎనిమిదవ వంతు మాత్రమే వారికి దక్కుతుంది. మీరు వ్రాసివెళ్ళిన వీలునామాను అమలు పరచిన పిదప లేదా మీరు చేసిన అప్పులు తీర్చిన పిదపే మిగిలి ఉన్న ఆస్తిని పంచుకోవాలి. ఒకవేళ చనిపోయిన పురుషుడు లేక స్త్రీకి కొడుకు గానీ, కూతురుగాని లేకుంటే (వారు 'కలాలా' అయి ఉంటే), వారికి ఒక సోదరుడు లేదా ఒక సోదరి మాత్రమే ఉంటే,

فِيْهَا ۭ وَذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿١٣﴾ وَمَنْ
يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَتَعَدَّ حُدُوْدَهٗ
يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيْهَا ۠ وَلَهٗ
عَذَابٌ مُّهِيْنٌ ﴿١٤﴾

వారిరువురిలో ప్రతి ఒక్కరికీ ఆరవ భాగం లభిస్తుంది. ఒకవేళ వారు అంత కన్నా ఎక్కువ మంది ఉంటే, అప్పుడు వారంతా మొత్తం ఆస్తిలో మూడవ భాగానికి వారసులవుతారు. అయితే మృతులు వ్రాసివెళ్ళిన వీలునామా ప్రకారం అమలుపరచిన తరువాత లేదా వారి అప్పులు తీర్చిన తరువాతే ఈ పంపకం జరగాలి. ఎవరికీ నష్టం జరగ కుండా వ్యవహరించాలి. ఇది దేవుని తరఫు నుండి ఉన్న ఆదేశం. దేవుడు సర్వం తెలిసినవాడు, సహనశీలుడు. 13. ఇవి దేవుడు నిర్ధారించిన హద్దులు. దైవానికి, దైవప్రవక్తకు విధేయుడై మసలుకునే వానిని, దేవుడు క్రింద కాలు వలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవే శింపజేస్తాడు. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇదే మహా గొప్ప విజయం. 14. మరెవడు దేవుని యెడల, దైవప్రవక్త యెడల అవిధేయుడై, ఆయన విధించిన పరిమితులను దాటిపోతాడో, అతనిని ఆయన అగ్నిలో పడవేస్తాడు. వాడందులో శాశ్వతంగా పడి ఉంటాడు. వాడి కొరకు అవమానకరమయిన యాతన ఉంటుంది.

మనిషి రూపొందించిన శాసన స్మృతిలో ఎక్కడో ఒక చోట, ఏదో ఒకవైపు మొగ్గిపోయిన వైనం ఉంటుంది. ప్రాచీన కాలంలో వర్గ తెగల వ్యవస్థ ఉన్నప్పుడు మగపిల్లవానికి ఎనలేని ప్రాముఖ్యం ఉండేది. ఎందుకంటే మగబిడ్డ ఆ తెగ శక్తి సంపన్నతకు ముఖ్యసాధనంగా పరిగణించబడేవాడు. అందుకే వారసత్వ ఆస్తి విషయంలో ఆడపిల్ల హక్కును త్రోసిపుచ్చి అంతా మగపిల్లలకే ఇచ్చేవారు. ప్రస్తుత కాలంలో దీనికి ప్రతిక్రియగా అబ్బాయి, అమ్మాయి – ఇద్దరినీ సమాన హక్కు

దారులుగా చేయటం జరిగింది. కాని గతకాలపు సూత్రం అన్యాయంతో కూడు కున్నదైతే ప్రస్తుత సూత్రం యదార్థ రహితమైనది. అయితే సర్వ జ్ఞాని, వివేక సంపన్నుడు సమ్మతించి ఆమోదించిన శాసనం అన్ని రకాల అతివాదాలకు, అసమతౌల్యానికి అతీతంగా–పవిత్రంగా–ఉంటుంది. ఈ విషయమై దేవుడు నిర్ధారించిన నియమావళి సామాజిక న్యాయంతోనే గాకుండా పరలోక జీవితంతో కూడ గట్టి సంబంధం కలిగి ఉంది. అనాథల హక్కును ఇవ్వటం, వీలునామాను అమలుపరచటం, వారసత్వ సొమ్మును ఆయా హక్కుదారులకు చేరవేయటం లాంటి విషయాలు పరలోకంలో స్వర్గ–నరకాలతో ముడిపడి ఉన్నాయి. మనిషి తన ఆస్తిలో మూడింట ఒక వంతు భాగాన్ని వీలునామా వ్రాయటం షరీఅత్ పరంగా ధర్మ సమ్మతం. కాని ఎవరైనా హక్కుదారునికి హక్కుదక్కకుండా చేయాలనే ఉద్దేశంతో వీలునామా చేస్తే అది పెద్ద పాపం. ఆ పాపం మనిషిని నరకాగ్నికి పాత్రునిగా చేస్తుంది. ఈ వ్యవహారంలో మనిషి దేవుడు నిర్ధారించిన నిబంధనల ప్రకారం మసలుకోవాలి గాని మనోవాంఛల ప్రకారమో, కుటుంబ ప్రయోజనాల దృష్ట్యానో కాదు.

---

15. మీ స్త్రీలలో ఎవరయినా నీతి బాహ్యమయిన చేష్టకు ఒడిగడితే మీలోని నలుగురు పురుషులను సాక్షులుగా తీసుకురండి. వారు గనక సాక్ష్యం ఇస్తే ఆ స్త్రీలను – మరణకాలం వచ్చే వరకూ లేదా దేవుడే వారి కొరకు ఏదయినా మార్గం చూపేవరకూ – గృహ నిర్బం ధంలో ఉంచండి. 16. మీలోని ఇద్దరు పురుషులు అదే సిగ్గుమాలిన పని చేస్తే వారిద్దరినీ దండించండి. ఒకవేళ వారి ద్దరూ పశ్చాత్తాపపడి, తమను సంస్క రించుకుంటే వాళ్ళను వదిలేయండి. నిశ్చయంగా దేవుడు పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, దయామయుడు. 17. తెలిసీ తెలియక ఏదయినా చెడు పని చేసేసి, వెంటనే పశ్చాత్తాపపడే వారి

وَاللَّاتِي يَأْتِينَ الْفَاحِشَةَ مِن نِّسَائِكُمْ
فَاسْتَشْهِدُوا عَلَيْهِنَّ أَرْبَعَةً مِّنكُمْ ۖ
فَإِن شَهِدُوا فَأَمْسِكُوهُنَّ فِي الْبُيُوتِ
حَتَّىٰ يَتَوَفَّاهُنَّ الْمَوْتُ أَوْ يَجْعَلَ اللَّهُ
لَهُنَّ سَبِيلًا ﴿١٥﴾ وَاللَّذَانِ يَأْتِيَانِهَا مِنكُمْ
فَآذُوهُمَا ۖ فَإِن تَابَا وَأَصْلَحَا
فَأَعْرِضُوا عَنْهُمَا ۗ إِنَّ اللَّهَ كَانَ تَوَّابًا
رَّحِيمًا ﴿١٦﴾ إِنَّمَا التَّوْبَةُ عَلَى اللَّهِ
لِلَّذِينَ يَعْمَلُونَ السُّوءَ بِجَهَالَةٍ ثُمَّ

يَتُوبُونَ مِن قَرِيبٍ فَأُولَٰئِكَ يَتُوبُ
اللَّهُ عَلَيْهِمْ ۗ وَكَانَ اللَّهُ عَلِيمًا
حَكِيمًا ﴿١٧﴾ وَلَيْسَتِ التَّوْبَةُ لِلَّذِينَ
يَعْمَلُونَ السَّيِّئَاتِ ۚ حَتَّىٰ إِذَا حَضَرَ
أَحَدَهُمُ الْمَوْتُ قَالَ إِنِّي تُبْتُ الْآنَ وَ
لَا الَّذِينَ يَمُوتُونَ وَهُمْ كُفَّارٌ ۚ
أُولَٰئِكَ أَعْتَدْنَا لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٨﴾

పశ్చాత్తాపాన్ని ఆమోదించే బాధ్యత దేవునిపై ఉంటుంది. అలాంటి వారి పశ్చాత్తాపాన్నే దేవుడు ఆమోదిస్తాడు. నిశ్చయంగా దేవుడు సర్వం తెలిసినవాడు, వివేచనాపరుడు. 18. ఎల్లకాలం చెడు పనులు చేస్తూపోయేవారికి పశ్చాత్తాపం వర్తించదు. వారిలో ఎవరయినా మరణ సమయం ఆసన్నమయినపుడు, 'ఇప్పుడు నేను పశ్చాత్తాపపడుతున్నాన'ని అంటాడు. అలాగే సత్య తిరస్కార స్థితిలో మరణించేవారి పశ్చాత్తాపం (తౌబా) కూడా స్వీకారయోగ్యమవదు. అలాంటి వారి కోసం మేము బాధాకరమయిన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

షరీఅత్ దృష్టిలో పాపంతో కూడిన పనికి ఏ పురుషుడు గానీ, ఏ స్త్రీ గాని పాల్పడితే, వారిపై చట్టబద్ధమైన చర్య మాత్రమే తీసుకోవాలి గాని ఇష్టానుసారం మాత్రం కాదు. చట్టం కోరే వాటన్నింటినీ నెరవేర్చకుండా ఎవరినైనా నేరస్థునిగా ఖరారు చేయటం సమంజసం కాదు. ఒకడు నేరం చేసినంత మాత్రాన అతని పట్ల అన్యాయంగా ప్రవర్తించే హక్కు ఎవరికీ లేదు. శిక్ష విధించటంలోని ప్రధాన ఉద్దేశం న్యాయస్థాపనే. న్యాయం అనేది అన్యాయం ద్వారా స్థాపించబడదు. ఒకవేళ తప్పుచేసిన వ్యక్తి పశ్చాత్తాపపడి, తనను సరిదిద్దుకుంటే, అతని పట్ల వాత్సల్యంతో వ్యవహరించాలి. మన్నింపుల వైఖరిని అవలంబించాలి. ఒక వ్యక్తివల్ల గతంలో జరిగిన తప్పు ఆధారంగా అతన్ని సాధిస్తూ ఉండటం సరికాదు. పశ్చాత్తాపపడే వారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ ఆమోదిస్తున్నప్పుడు, దిద్దుబాటు చేసుకున్న వారి వైపు అల్లాహ్ దయాభావంతో మరలుతున్నప్పుడు అలాంటి వారిని తూలనాడే, వ్యంగ్యాస్త్రాలు సంధించే హక్కు మనుషులకెక్కడుంటుంది? ఎవరైనా అలా చేశారంటే, వారు తమను తాము అపరాధులుగా నిరూపించుకుంటున్నారన్నమాట!

పశ్చాత్తాపం (తౌబా) అంటే ఇక్కడ నోటితో చెప్పే 'అపాలజీ' కాదు. మనిషిలో పాప భీతి తీవ్రంగా జనించటమే అసలు పశ్చాత్తాప భావన. నిజంగా మనిషిలో పశ్చాత్తాప భావన జనిస్తే, అతను తన వల్ల జరిగిన తప్పుపై బాధతో కుమిలిపోతే,

అతను తనను తాను శిక్షించుకుంటున్నాడన్నమాట! మనిషిలో ఈ భావనే గనక దైవభీతివల్ల జనిస్తే అల్లాహ్ అతనిని ఆవశ్యంగా క్షమిస్తాడు. కాని తెలిసీ తప్పుచేసే వారిని, తప్పుచేసి కూడా నిర్భయంగా ఉండేవారిని, పోయేకాలం దగ్గర పడ్డాక 'నేను పశ్చాత్తాపం చెందాను' అని పలికే వారిని అల్లాహ్ సుతరామూ క్షమించడు. అలాగే పరలోకంలో శిక్షను కళ్ళారా చూసుకున్న మీదట తమ తప్పును ఒప్పుకున్న వారి పశ్చాత్తాపం కూడా నిరుపయోగమే.

దాసుడు తన ప్రభువు వైపునకు మరలి రావటమే 'తౌబా' వాస్తవికత. అప్పుడే అతని ప్రభువు కూడా అతని వైపునకు మరలుతాడు. క్షణికావేశానికి లోనై తప్పు చేసేసి, ఆ తరువాత అంతర్మధనం చెంది, ఆ చెడును పరిత్యజించి సద్వర్తనుడై షరీఅత్ ప్రకారం జీవితం గడిపిన వాని పశ్చాత్తాపమే ఆమోదింపబడుతుంది. ఇలాంటివాడే నిజభావంలో పశ్చాత్తాపం చెందినట్లు లెక్క. ఇతని ఉపమానం ఇంటి నుండి తప్పిపోయిన వ్యక్తి మళ్ళీ తన ఇంటికి తిరిగి రావటం వంటిది.

---

19. ఓ విశ్వాసులారా! బలవంతంగా స్త్రీలకు వారసులవటం మీకు ధర్మ సమ్మతం కాదు. మీరు వారికి ఇచ్చిన దానిలో నుండి కొంతభాగం తీసుకునే ఉద్దేశంతో వారిని ఆపి ఉంచకండి – వారు బాహాటంగా ఏదయినా నీతి మాలిన చేష్టకు ఒడిగడితే తప్ప! వారితో ఉత్తమ రీతిలో కాపురం చేయండి. ఒకవేళ వారు మీకు గిట్టకపోతే, ఏదన్నా ఒక విషయం కారణంగా గిట్టక పోవచ్చు. కాని ఆ విషయంలోనే దేవుడు మీకు మేలును పొందుపరచి ఉండవచ్చు.
20. ఒకవేళ మీరు ఒక భార్య స్థానంలో మరో భార్యను తెచ్చుకోదలిస్తే, మీరు ఆమెకు ఓ పెద్ద ధనరాశి ఇచ్చి ఉన్నాసరే అందులో నుండి ఏ కాస్త కూడా వాపసు తీసుకోకండి. ఏమిటీ, మీరామెపై అపనింద మోపి, బహిరంగంగా

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا يَحِلُّ لَكُمْ أَنْ
تَرِثُوا النِّسَاءَ كَرْهًا ۖ وَلَا تَعْضُلُوهُنَّ
لِتَذْهَبُوا بِبَعْضِ مَا آتَيْتُمُوهُنَّ إِلَّا أَنْ
يَأْتِينَ بِفَاحِشَةٍ مُبَيِّنَةٍ ۚ وَعَاشِرُوهُنَّ
بِالْمَعْرُوفِ ۚ فَإِنْ كَرِهْتُمُوهُنَّ فَعَسَىٰ
أَنْ تَكْرَهُوا شَيْئًا وَيَجْعَلَ اللَّهُ فِيهِ
خَيْرًا كَثِيرًا ﴿١٩﴾ وَإِنْ أَرَدْتُمُ
اسْتِبْدَالَ زَوْجٍ مَكَانَ زَوْجٍ وَآتَيْتُمْ
إِحْدَاهُنَّ قِنْطَارًا فَلَا تَأْخُذُوا مِنْهُ
شَيْئًا ۚ أَتَأْخُذُونَهُ بُهْتَانًا وَإِثْمًا

مُّبِينًا ﴿٢٠﴾ وَكَيْفَ تَأْخُذُونَهُ وَقَدْ
أَفْضَىٰ بَعْضُكُمْ إِلَىٰ بَعْضٍ وَأَخَذْنَ
مِنكُم مِّيثَاقًا غَلِيظًا ﴿٢١﴾ وَلَا تَنكِحُوا مَا
نَكَحَ آبَاؤُكُم مِّنَ النِّسَاءِ إِلَّا مَا قَدْ
سَلَفَ ۚ إِنَّهُ كَانَ فَاحِشَةً وَمَقْتًا
وَسَاءَ سَبِيلًا ﴿٢٢﴾ ع ١٤

దౌర్జన్యం చేసి దానిని తీసుకుంటారా? 21. పరస్పరం ఏకాంత సుఖం పొందిన తరువాత కూడా, వారు మీ నుండి గట్టి వాగ్దానం పొందిన మీదట కూడా మీరు దానిని ఎలా తీసుకుంటారు? 22. మీ తండ్రులు మనువాడిన స్త్రీలను మీరు ఎట్టిపరిస్థితిలోనూ వివాహమాడకండి. పూర్వం జరిగినదేదో జరిగిపోయింది. ముమ్మాటికీ అదొక నీతిమాలిన చేష్ట. పరమ జుగుప్సాకరం.మా చెడ్డ విధానం.

మృతుని ఆస్తిలో ఖచ్చితంగా అతని వారసులకు హక్కుఉంది. అంతమాత్రాన మృతుని భార్యను కూడా వారసత్వ హక్కుగా భావించమని దీని అర్థం ఎంతమాత్రం కాదు. స్థిర చరాస్తుల విషయం వేరు. అందులో వారసత్వ హక్కు ఉంటుంది. కాని మనిషి సజీవుడు, స్వేచ్ఛాజీవి. తన ఇష్ట ప్రకారం తన భవిష్యత్తును నిర్ణయించుకునే స్వేచ్ఛాధికారం, హక్కు మనిషికి ఉంది – ఒక వేళ భార్యలో శారీరకమైన లోపం గానీ, ప్రవృత్తిలో లోపంగానీ ఉంటే ఓపిక పడుతూ, దేవుడు ప్రసాదించిన ఇతర సుగుణాల ద్వారా ఆమె తన వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకునే అవకాశం కల్పించాలి. తద్వారా ఆమెకు తన సంసారాన్ని చక్కదిద్దుకునే, గృహస్థ వాతావరణాన్ని మెరుగు పరచుకునే అవకాశం లభిస్తుంది. అందుకే భర్త బాహ్యసౌందర్యాన్ని అంతగా పట్టించుకోకుండా పరస్పర దాంపత్య బంధాన్ని ముందుకు సాగించాలి. ఏ కుటుంబమైనా, మరే సమాజమైనా – అందలి సభ్యులు ఒండొకరిలోని లోటుపాట్లను ఉపేక్షించి సర్దుకుపోయినపుడే అది ప్రగతి సాధిస్తుంది, పటిష్టంగా ఉండగలుగు తుంది. దైవం కోసం ప్రస్తుత ప్రపంచంలో సహనభావాన్ని అలవరచుకున్న వారే పరలోకంలో స్వర్గంలోని ఉద్యానవనాలలో ప్రవేశింపజేయబడతారు.

మనిషికి తన సహ ధర్మచారిణి ఇష్టంలేనపుడు, సహనం చూపకుండా వేరుపడాలనే నిశ్చయించుకున్నప్పుడు, తన వేర్పాటును సమంజసం అని రూఢీ చేసుకోవటానికి అతను తన జీవితభాగస్వామిలోని లోపాలను భూతద్దంలో చూపిస్తాడు. ఆమెపై అబద్ధపు ఆరోపణలు కూడా చేస్తాడు. కడకు ఆమె పట్ల నిర్ధాక్షిణ్యంగా ప్రవర్తించి, ఆమె స్వయంగా వెళ్ళిపోయే పరిస్థితిని సృష్టిస్తాడు. అలాగే మనిషి తన జీవిత భాగస్వామితో తెగత్రెంపులు చేసుకున్నప్పుడు పంతానికి పోయి, ఆమెకు తానిచ్చిన వస్తువులన్నింటినీ తిరిగి తీసేసుకునేందుకు యత్నిస్తాడు. అయితే

ఇదంతా చేసుకున్న ఒడంబడికకు విరుద్ధం. అల్లాహ్ దృష్టిలో ఒడంబడిక అనేది ఎంతో పవిత్రమైనది. ఒకవేళ అది వ్రాతపూర్వకంగా లేనప్పటికీని వ్రాతపూర్వకమైన ఒప్పందానికి కట్టుబడినట్లే కట్టుబడాలి.

"జరిగిందేదో జరిగిపోయింది" అనే సూత్రం కేవలం వివాహం ఒక్క దానికి మాత్రమే పరిమితం కాదు, అది సర్వసామాన్య సూత్రం. జీవన వ్యవస్థలో ఎప్పుడు మార్పువచ్చినా–అది కుటుంబ జీవితంలోనయినా లేక జాతి జీవన రంగంలోనైనా – గతంలోని ఎన్నో విషయాలు నూతన విప్లవపు గీటురాయిపై తప్పుగా కనిపిస్తాయి. అలాంటి పరిస్థితులలో గతాన్ని తవ్వితీయటం, గడచిపోయిన పొరపాట్లపై ఆజ్ఞలు జారీ చేయటం మరిన్ని అసంఖ్యాకమైన సమస్యలు ఉత్పన్నం కావటానికి కారణమవుతుంది. అందుకే గతాన్ని మరచిపోవటం వర్తమానాన్ని, భవిష్యత్తును సరిదిద్దుకోవటం పట్ల శ్రద్ధవహించటం సరైన పద్ధతి.

"వారితో ఉత్తమ రీతిలో కాపురం చేయండి. ఒకవేళ వారు మీకు నచ్చకపోతే, బహుశా మీకు ఒక విషయం నచ్చకపోవచ్చు. కాని అల్లాహ్ అందులోనే మీకోసం మేలును పొందుపరచి ఉండవచ్చు" – ఈ వాక్యం ఇక్కడ భార్యా భర్తల దాంపత్య సంబంధానికి సంబంధించి వచ్చినా, ఇందులో ఒక సర్వ సామాన్యమైన ఉపదేశం కూడా ఉంది. ఖుర్ఆన్ యొక్క సర్వసాధారణ శైలి ఇది. అది ఒకానొక విషయంలో ఆజ్ఞను జారీ చేస్తూ – మధ్యలో – మానవజీవితమంతటికీ వర్తించే మార్గదర్శక సూచనను కూడా ఇస్తుంది.

ప్రాపంచిక జీవితంలో మానవుడు కలసి మెలసి ఉండటం అనివార్యం. ఏ వ్యక్తీ వేరుపడి ఒంటరిగా జీవితం గడపలేడు. అయితే మనుషుల స్వభావాలు, అలవాట్లు వేర్వేరుగా ఉండటం వలన కొంతమంది కలసి ఒక చోట ఉంటున్నప్పుడు వారి మధ్య తప్పక అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకరిపైన గల ఫిర్యాదులను ఉపేక్షించి, సామరస్య పూర్వకంగా సంబంధాలను కొనసాగించే సూత్రాన్ని అవలంబించాలి.

సాధారణంగా జరిగేదేమిటంటే మనిషి తన సహవాసిలోని ఒక చెడుగు ముందుకు వచ్చినపుడు, దానినే ఆధారంగా చేసుకుని అతనిపై అలుగుతాడు. కాని అతను ప్రశాంతంగా ఆలోచిస్తే అర్థమవుతుంది – ప్రతి అననుకూల పరిస్థితిలో కూడా ఏదో ఒక మంచి దాగి ఉందని! ఒక్కోసారి ఒకానొక సంఘటనలో మనిషి సహన స్థయిర్యాలకు పరీక్ష ఉంటుంది. ఒక్కోసారి అందులో అల్లాహ్ వైపునకు మళ్ళించే, మేలిమలుపు తిప్పేగుణం దాగి ఉంటుంది. ఒక్కోసారి ఓ చిన్న బాధాకర సంఘటనలో చాలా పెద్ద గుణపాఠం ఉంటుంది.

23. మీకు హరామ్ (నిషిద్ధం) చేయ బడ్డారు – మీ తల్లులు, మీ కూతుళ్ళు, మీ అక్కాచెల్లెళ్ళు, మీ మేనత్తలు, మీ పిన్నమ్మలు, మీ సోదరుల కుమార్తెలు, మీ అక్కా చెల్లెళ్ళ కుమార్తెలు, మీకు పాలు పట్టిన తల్లులు, మీకు తోడుగా పాలు త్రాగిన సోదరీలు, మీ భార్యల తల్లులు, మీ పోషణలో ఉన్న, మీరు దాంపత్య సుఖం అనుభవించిన మీ భార్యల కూతుళ్ళు – కాని ఒకవేళ మీరు వారితో సమాగమం జరపకుండా ఉంటే (కేవలం పెళ్ళి చేసుకుని వదిలేసి ఉంటే, అలాంటి వారి కుమార్తెలను నికాహ్ చేసుకోవ టంలో) మీపై తప్పు లేదు. మీ వెన్ను నుండి పుట్టిన మీ కొడుకుల భార్యలు. ఏక కాలంలో అక్కా చెల్లెళ్ళిద్దరినీ వివాహ బంధంలో ఉంచటం కూడా అధర్మమే (హరామ్). కాని పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, కరుణించేవాడు. ◆ 24. వేరొకరి వివాహ బంధంలో ఉన్న స్త్రీలు కూడా మీకు నిషిద్ధమే. – యుద్ధప్రాప్తిగా మీ యాజమాన్యంలోనికి వచ్చిన బానిస స్త్రీలు తప్ప! ఇది మీపై దేవుడు విధించిన శాసనం. వీరు తప్ప మిగిలిన స్త్రీలంతా మీకు ధర్మసమ్మతమే. అయితే (మహర్ రూపేణా) మీరు మీ ధనం వెచ్చించి మరీ వారిని మీ వివాహబంధంలోకి ఆశించ వలసి ఉంటుంది. అంతేగాని కామ క్రీడల కొరకు కాదు. ఇక ఆ స్త్రీలలో ఎవరితోనయితే మీరు సుఖం పొందారో, వారికి వారి నిర్ధారిత మహర్ సొమ్మును చెల్లించండి. మహర్ నిర్ధారణ జరిగిన

حُرِّمَتْ عَلَيْكُمْ اُمَّهٰتُكُمْ وَ بَنٰتُكُمْ وَ
اَخَوٰتُكُمْ وَعَمّٰتُكُمْ وَ خٰلٰتُكُمْ وَبَنٰتُ
الْاَخِ وَبَنٰتُ الْاُخْتِ وَاُمَّهٰتُكُمُ الّٰتِيْٓ
اَرْضَعْنَكُمْ وَاَخَوٰتُكُمْ مِّنَ الرَّضَاعَةِ
وَاُمَّهٰتُ نِسَآئِكُمْ وَرَبَآئِبُكُمُ الّٰتِيْ فِيْ
حُجُوْرِكُمْ مِّنْ نِّسَآئِكُمُ الّٰتِيْ دَخَلْتُمْ
بِهِنَّ ۫ فَاِنْ لَّمْ تَكُوْنُوْا دَخَلْتُمْ بِهِنَّ فَلَا
جُنَاحَ عَلَيْكُمْ ۫ وَحَلَآئِلُ اَبْنَآئِكُمُ
الَّذِيْنَ مِنْ اَصْلَابِكُمْ ۙ وَاَنْ تَجْمَعُوْا
بَيْنَ الْاُخْتَيْنِ اِلَّا مَا قَدْ سَلَفَ ؕ
اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۙ﴿۲۳﴾
وَّالْمُحْصَنٰتُ مِنَ النِّسَآءِ اِلَّا مَا مَلَكَتْ
اَيْمَانُكُمْ ۚ كِتٰبَ اللّٰهِ عَلَيْكُمْ ۚ وَاُحِلَّ
لَكُمْ مَّا وَرَآءَ ذٰلِكُمْ اَنْ تَبْتَغُوْا
بِاَمْوَالِكُمْ مُّحْصِنِيْنَ غَيْرَ مُسٰفِحِيْنَ ؕ
فَمَا اسْتَمْتَعْتُمْ بِهٖ مِنْهُنَّ فَاٰتُوْهُنَّ
اُجُوْرَهُنَّ فَرِيْضَةً ؕ وَلَا جُنَاحَ عَلَيْكُمْ

తరువాత మీరు పరస్పరం ఒక అంగీకారానికి వచ్చినా అందులో తప్పేమీ లేదు. నిశ్చయంగా దేవుడు సర్వజ్ఞాని, వివేచనాపరుడు. 25. మీలో ఎవరికయినా స్వతంత్రులైన ముస్లిం మహిళలను నికాహ్ చేసుకునేంత శక్తీస్థోమత లేకుంటే, అప్పుడు అతను మీ యాజమాన్యంలో ఉన్న విశ్వాసులైన బానిస స్త్రీలలో నుండి ఎవరినయినా మనువాడాలి. దైవానికి మీ విశ్వాస స్థితి గురించి బాగా తెలుసు. మీరంతా పరస్పరం ఒక్కటే.కనుక వారి యజమానుల ఆనతితో వారిని వివాహం చేసుకోండి. సముచితమయిన రీతిలో వారి మహర్ సొమ్మును చెల్లించండి. ఈ విధంగా వారు – మర్యాదస్తులైన స్త్రీల మాదిరిగా – వివాహబంధంలోకి తేబడాలి. అంతేగాని విచ్చలవిడి రాసలీలల కోసమో, చాటుమాటు సరస సల్లాపాల కోసమో కాదు. ఒకవేళ ఆ బానిస స్త్రీలు వివాహబంధంలో ఒదిగిపోయిన తరువాత కూడా అక్రమ సంబంధాలకు పాల్పడితే, స్వతంత్రులైన వనితలకు విధించబడే శిక్షలో సగం శిక్ష వారికి విధించబడుతుంది. మీలో పాపభీతి (ఆత్మ నిగ్రహం చేసుకోలేనన్న భయం) ఉన్న వ్యక్తికి ఈ వెసులుబాటు ఇవ్వబడింది. ఒకవేళ మీరు గనక ఆత్మ నిగ్రహంతో ఉండగలిగితే ఇది మీకు ఎంతో శ్రేయస్కరం. దేవుడు క్షమాసాగరుడు, దయాశీలుడు.

فِيمَا تَرَاضَيْتُم بِهِ مِن بَعْدِ الْفَرِيضَةِ ۚ
إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ﴿٢٤﴾ وَمَن
لَّمْ يَسْتَطِعْ مِنكُمْ طَوْلًا أَن يَنكِحَ
الْمُحْصَنَاتِ الْمُؤْمِنَاتِ فَمِن مَّا مَلَكَتْ
أَيْمَانُكُم مِّن فَتَيَاتِكُمُ الْمُؤْمِنَاتِ ۚ وَ
اللَّهُ أَعْلَمُ بِإِيمَانِكُم ۚ بَعْضُكُم مِّن
بَعْضٍ ۚ فَانكِحُوهُنَّ بِإِذْنِ أَهْلِهِنَّ
وَآتُوهُنَّ أُجُورَهُنَّ بِالْمَعْرُوفِ
مُحْصَنَاتٍ غَيْرَ مُسَافِحَاتٍ وَلَا
مُتَّخِذَاتِ أَخْدَانٍ ۚ فَإِذَا أُحْصِنَّ فَإِنْ
أَتَيْنَ بِفَاحِشَةٍ فَعَلَيْهِنَّ نِصْفُ مَا
عَلَى الْمُحْصَنَاتِ مِنَ الْعَذَابِ ۚ ذَٰلِكَ
لِمَنْ خَشِيَ الْعَنَتَ مِنكُمْ ۚ وَأَن
تَصْبِرُوا خَيْرٌ لَّكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ
رَّحِيمٌ ﴿٢٥﴾ ع

మనిషిలో ఎన్నో సహజమైన కోర్కెలున్నాయి. వాటిలో లైంగిక వాంఛ కూడా ఒకటి. ఇది స్త్రీలలో పురుషులలో ఉంటుంది. షరీఅత్ మనిషిలోని కోర్కెలన్నింటికీ

హద్దులు విధించినట్లే, లైంగిక భావోద్రేకాలకు కూడా కొన్ని నిర్ధారిత నియమాలను ప్రతిపాదించింది. దైవ శాసనాంగం ప్రకారం స్త్రీ పురుషుల లైంగిక సంబంధం కోసం వివాహమనే పవిత్ర బంధం ఒక్కటే ధర్మ సమ్మతం. తద్వారానే ఒక కుటుంబ జీవితంలో పవిత్రత, పారిశుద్ధ్యాల వాతావరణం నెలకొంటుంది. ఈ ఆశయ సిద్ధి కోసమే కొన్ని వంశపారంపర్యమైన సంబంధాలు, పాలవరుస సంబంధాలు హరామ్(నిషిద్ధం) గావించబడ్డాయి.

మానవ గౌరవాదరణలకు, పెద్దరికానికి కొలమానం ప్రజలు భావించే వస్తువులు కావు. పెద్దరికానికి సిసలైన కొలమానం అగోచరమైన విశ్వాసం (ఈమాన్). అది కేవలం అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉంది. దీని నిజ నిర్ధారణ పరలోకంలో దేవుని న్యాయస్థానంలో జరగనున్నది. ఈ దృక్పథం మనిషిలోని 'ఆధిపత్యపు' భావనను అంతమొందిస్తుంది. ఆధిపత్య భావనే సాధారణంగా సామాజిక చెడుగులకు మూలం అనటంలో సందేహం లేదు.

---

26. దేవుడు మీకు (ఈ విషయాలను) విశదీకరించదలుస్తున్నాడు. మీ పూర్వీకుల (సద్వర్తనుల) విధానాలను మీకు తెలియపరచాలని, మీ వైపు దయతో మరలాలని అభిలషిస్తున్నాడు. దేవుడు మహా జ్ఞాని, మహా వివేకి. 27. దేవుడు తన కటాక్ష వీక్షణాలను మీపై ప్రసరించ దలుస్తున్నాడు. కాగా; మనోవాంఛలను అనుసరించేవారు, మీరు సన్మార్గం నుండి కడు దూరం వెళ్ళిపోవాలని కోరుకుంటు న్నారు. 28. మీ బరువును తగ్గించా లన్నది దేవుని అభిమతం – మానవుడు బలహీనుడుగా చేయబడ్డాడు.

يُرِيْدُ اللّٰهُ لِيُبَيِّنَ لَكُمْ وَ يَهْدِيَكُمْ
سُنَنَ الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ وَ يَتُوْبَ
عَلَيْكُمْ ۗ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٢٦﴾ وَاللّٰهُ
يُرِيْدُ اَنْ يَّتُوْبَ عَلَيْكُمْ ۗ وَ يُرِيْدُ
الَّذِيْنَ يَتَّبِعُوْنَ الشَّهَوٰتِ اَنْ تَمِيْلُوْا
مَيْلًا عَظِيْمًا ﴿٢٧﴾ يُرِيْدُ اللّٰهُ اَنْ يُّخَفِّفَ
عَنْكُمْ ۚ وَخُلِقَ الْاِنْسَانُ ضَعِيْفًا ﴿٢٨﴾

ఖుర్ఆన్‌లో తెలుపబడిన జీవనరీతులు కొత్తవేమీకావు. అన్ని కాలాల్లోనూ దేవుడు తన ప్రవక్తల ద్వారా వాటిని తెలియపరుస్తూ వచ్చాడు. సర్వకాల సర్వావస్థల్లో దేవుని సజ్జనులైన దాసులు ఆ జీవన పద్ధతుల ప్రకారం నడుచుకున్నారు. అయితే ప్రాచీన ఆకాశ గ్రంథాలు తమ సిసలైన రూపంలో సురక్షితంగా లేకపోవటం వల్ల ఆ జీవన పద్ధతులు కనమరుగై పోయాయి. అందువల్ల దేవుడు తన చివరి ప్రవక్త(స)

ద్వారా ఆ విధానాలను అరబీ భాషలో అవతరింపజేశాడు. వాటిని శాశ్వత ప్రాతిపదికపై సురక్షితం చేశాడు. ఈనాడు ఏ మానవ వర్గమైనా ఆ పద్ధతుల ప్రకారం తన జీవితాన్ని మలచుకుంటే, దైవ కటాక్షానికి నోచుకున్న సజ్జనుల కోవలో చేరుతుంది.

ప్రతి మానవ వర్గంలో కూడా శతాబ్దాల తరబడి కొన్ని వస్తువులు వ్రేళ్ళూనుకుని ఉంటాయి. అవి ప్రజల మనో మస్తిష్కాలను ఎంత గట్టిగా అల్లుకుపోయి ఉంటాయంటే, వాటికి వ్యతిరేకంగా ఊహించటం కూడా కష్టమే. దైవదాసుడెవరైనా సంస్కరణకోసం నడుం బిగించినపుడు ఇలాంటివారు ఒక్కసారిగా కాకిగోల మొదలెడతారు. తమకు సుపరిచితమై ఉన్న పద్ధతిని విడనాడి, ఓ వినూత్న పద్ధతిని అవలంబించటాన్ని వారు జీర్ణించుకోలేరు. వారు తమ తాతముత్తాతల కాలం నుండీ వస్తున్న ఆచారాలను ప్రక్షాళనం చేసే సంస్కరణోద్యమం మొదలైనప్పుడు దానికి శత్రువులైపోతారు. ఈ సందర్భంగా మత వర్గం ప్రతిస్పందన మరింత తీవ్రంగా ఉంటుంది. అసలు విషయం ఏమిటంటే ధర్మంలోని అంతర్గత వ్యవస్థ బలహీన పడిపోయినపుడు బాహ్యంలోని రీతి రివాజులు అందులో జొరబడతాయి. జీవన రీతికి సంబంధించిన ఓ కొత్త చట్రం రూపుదిద్దుకుంటుంది. ప్రజలు ధార్మికంగా బలహీన స్థితిలో ఉండటం వల్ల వారు బాహ్యాపరమైన ఆదాబులు మర్యాదలను అమలుపరచి, తాము దైవధర్మానికి కట్టుబడి ఉన్నామని భ్రమపడతారు. ఈ స్వీయకల్పిత మతమే పూర్వీకుల మతంగా చెప్పబడుతుంది. రాను రాను అది పవిత్ర మత ధర్మంగా పరిణమిస్తుంది. పరిస్థితి ఎంత వరకు వస్తుందంటే దేవుని సహజ ధర్మం కూడా ప్రజలకు అపరిచితమై ఎన్నో చిక్కుముడులతో కూడుకున్న కల్పిత మతమే వారికి సత్యబద్ధంగా కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అసలు సిసలు జీవన ధర్మాన్ని పునరుజ్జీవం చేయటానికి ఉద్యమించిన వారు ప్రజలకు శత్రువులైపోతారు. ఎందుకంటే ఈ కొత్త ఉద్యమం గనక ప్రజాబాహుళ్యంలో చొచ్చుకుపోతే వారి కాల్పనిక ధర్మానికి పుట్టగతులుండవు. ఉదాహరణకు:- దైవసమ్మతమైన షరీఅత్(శాసనాంగం) ప్రకారం బహిష్టు అయి ఉన్న భార్యతో సంభోగించటం నిషిద్ధం (హరామ్). ఒక్క సంభోగం మినహా మిగిలిన సంబంధాలన్నీ సాధారణ దినాల మాదిరిగానే ఉండవచ్చు. యూదులు ఈ సాదాసీదా ఆజ్ఞలో అతిశయిల్లారు. బహిష్టు దినాలలో స్త్రీ వండిన అన్నం తినటం, ఆమె ఇచ్చిన నీరు త్రాగటం, ఆమెతో కలసి కూర్చోవటం, ఆమెను చేత్తో తాకటం – ఇవన్నీ అధర్మంగా భావించారు. దీనిని భయభక్తులకు వ్యతిరేకంగా పరిగణించారు – ఈ విధంగా కాల్పనిక మతంపై తమ ధార్మిక సౌధాన్ని నిర్మించుకున్న వారు దేవుని సహజ

ధర్మానికి వ్యతిరేకులుగా మారిపోతారు. వారి మతాధిపత్యం చేజారినట్లుగా భావిస్తారు. పెత్తందార్లుగా చెలామణి అయ్యేవారు తమ పెత్తనం చేజారిపోతూ ఉంటే చూస్తూ సహించలేరు.

---

29. ఓ విశ్వాసులారా! ఒకరి సొమ్మును మరొకరు అధర్మంగా తినకండి. అయితే పరస్పర అంగీకారంతో జరిగే వ్యాపార లావాదేవీల వల్ల వచ్చే దానిని తిన వచ్చు. ఒండొకరిని చంపుకోకండి. నిశ్చ యంగా దేవుడు మీ యెడల పరమ కృపాశీలుడు. 30. ఎవడు బరితెగించి, అన్యాయంగా అలా చేస్తాడో, వాణ్ణి మేము నరకాగ్నిలో పడవేస్తాము. ఇలా చేయటం దైవానికి చాలా తేలిక. 31. మీరు గనక వారించబడిన పెద్ద పాపా లకు దూరంగా ఉంటే, మేము మీ చిన్న పాపాలను మన్నిస్తాము. మిమ్మల్ని గౌరవప్రదమయిన స్థానాలలో ప్రవేశింప జేస్తాము. 32. దేవుడు మీలో కొందరికి మరి కొందరిపై ఇచ్చిన వైశిష్ట్యాన్ని ఆశించకండి. పురుషులు సంపాదించు కున్న దానిని బట్టి వారి ఫలితం ఉంటుంది. స్త్రీలు సంపాదించుకున్న దానిని బట్టి వారి భాగం లభిస్తుంది. అయితే మీరు మాత్రం దేవుని నుండి ఆయన అనుగ్రహాన్ని అర్థిస్తూ ఉండండి. నిశ్చయంగా దేవుడు ప్రతి దానిని ఎరిగినవాడు. 33. మేము తల్లిదండ్రులు, సమీప బంధువులు వదలిపోయిన ప్రతి ఆస్తిలో వారసులను నిర్ధారించి ఉన్నాము. ఒకవేళ మీరు ఎవరితోనయినా ఒడం

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوْۤا
اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ اِلَّاۤ اَنْ
تَكُوْنَ تِجَارَةً عَنْ تَرَاضٍ مِّنْكُمْ ۟ وَ
لَا تَقْتُلُوْۤا اَنْفُسَكُمْ ؕ اِنَّ اللّٰهَ كَانَ بِكُمْ
رَحِيْمًا ۝٢٩ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ عُدْوَانًا
وَّظُلْمًا فَسَوْفَ نُصْلِيْهِ نَارًا ؕ وَكَانَ
ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ۝٣٠ اِنْ تَجْتَنِبُوْا
كَبَآئِرَ مَا تُنْهَوْنَ عَنْهُ نُكَفِّرْ عَنْكُمْ
سَيِّاٰتِكُمْ وَنُدْخِلْكُمْ مُّدْخَلًا
كَرِيْمًا ۝٣١ وَلَا تَتَمَنَّوْا مَا فَضَّلَ اللّٰهُ
بِهٖ بَعْضَكُمْ عَلٰى بَعْضٍ ؕ لِلرِّجَالِ نَصِيْبٌ
مِّمَّا اكْتَسَبُوْا ؕ وَلِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا
اكْتَسَبْنَ ؕ وَسْئَلُوا اللّٰهَ مِنْ فَضْلِهٖ ؕ
اِنَّ اللّٰهَ كَانَ بِكُلِّ شَيْءٍ عَلِيْمًا ۝٣٢ وَ
لِكُلٍّ جَعَلْنَا مَوَالِيَ مِمَّا تَرَكَ الْوَالِدٰنِ
وَالْاَقْرَبُوْنَ ؕ وَالَّذِيْنَ عَقَدَتْ

أَيْمَانُكُمْ فَآتُوهُمْ نَصِيبَهُمْ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدًا ﴿٣٣﴾

బడిక చేసుకుని ఉంటే, దాని ప్రకారం వారి భాగం వారికి ఇవ్వండి. నిశ్చయంగా ప్రతి వస్తువూ దేవుని ఎదుటే ఉంది.

ఒకరి సొమ్ము మరొకరి వద్దకు చేరే ఒక స్వరూపం ఏమిటంటే ఒకరు మరొకరి అవసరాలను సమకూర్చాలి. తద్వారా తన కష్టార్జితం పొందాలి. ఇది వర్తకం లేదా ఉద్యోగం. షరీఅత్ ప్రకారం ఉపాధిని సంపాదించే సరైన విధానం ఇదే. దీనికి బదులుగా దొంగతనం, మోసం, అబద్ధం, దగా, లంచగొండితనం, వడ్డీ, జూదం తదితర పద్ధతుల ద్వారా ఆర్జించే సంపాదన దేవుని దృష్టిలో అధర్మ సంపాదన. ఈ దోపిడీ అనేక రకాలు. వర్తకం బదులు దోపిడీ ద్వారా ధనాన్ని పోగుచేసిన వారు ప్రపంచంలో ఎంతగా సఫలీకృతులైనా, పరలోకంలో వారి కొరకు అగ్ని యాతన ఉంటుంది. మనిషి ప్రాణవ్యవహారం కూడా ఇంతే. ఒక మనిషి ప్రాణం తీసుకునే హక్కు ఎవరికీ లేదు – సుస్థాపితమైన ప్రభుత్వానికి తప్ప. అదైనా దైవశాసనం ప్రకారం, ఆరోపణలు నిజమని రూఢీ అయిన మీదటే, అతనికి వ్యతిరేకంగా చర్య గైకొనబడుతుంది. అలాగాకుండా ఏ వ్యక్తి అయినా మరొకని జీవితాన్ని పొట్టన బెట్టుకునే పని చేస్తే అతను ఒక హరామ్ (నిషిద్ధ) కార్యానికి ఒడిగట్టాడు. దైవసన్నిధిలో దానికి కఠినాతి కఠినమైన శిక్ష ఉంది. హద్దులను అతిక్రమించటం, అకారణంగా ఒకరిని వేధించటం అల్లాహ్ దృష్టిలో మహాపరాధం. ఈ రకమైన తలబిరుసుతనం, దౌర్జన్యం నుండి తమను కాపాడుకున్నవారి పట్ల అల్లాహ్ ప్రత్యేక వ్యవహారం చేస్తాడు. వారి చిన్న చిన్న పొరపాట్లు ప్రక్షాళనం అయిన స్థితిలో వారిని పరలోకంలో ప్రవేశింపజేస్తాడు.

ప్రపంచంలో ఒక మనిషికి – మరో మనిషికి మధ్య వ్యత్యాసం ఉంచబడింది. శారీరక, మానసిక శక్తిసామర్థ్యాలలో ఒకరు ఎక్కువగా ఉంటే, మరొకరు తక్కువగా ఉంటారు. ఒకరు మెరుగైన స్థితిలో ఉంటే, ఇంకొకరు తరుగుగా ఉంటారు. ఒకరి వద్ద పెద్ద తరహా వనరులుంటే, మరొకరి వద్ద చిన్న తరహా ఒనరులు ఉంటాయి. మనిషి తనకన్నా ఉన్నత స్థితిలో ఉన్నవారిని చూసినపుడు అతని ఆంతర్యంలో ఎదుటి వానిపై ఈర్ష్య జనిస్తుంది. తద్వారా సామూహిక జీవనంలో ఓర్వలేనితనం, విరోధ భావం, పరస్పర సంఘర్షణ మొదలవుతాయి. అయితే ఈ వస్తువుల ఆధారంగా తనను, ఇతరులతో పోల్చటం అవివేకం. ఇవన్నీ ప్రాపంచిక ప్రాముఖ్యం గల వస్తువులు. ఇవి ప్రపంచంలో ప్రాప్తించినవి. ప్రపంచంలోనే ఉండిపోయేవి. ప్రాముఖ్యం గలది పరలోక విజయమే. పరలోక సాఫల్యంలో ఈ వస్తువులకు

ఎలాంటి ప్రమేయం లేదు. మనిషి తన ఇష్టపూర్వకంగా, తన సంకల్పానుసారం చేసే సదాచరణ పైనే పరలోక సాఫల్యం ఆధారభూతమై ఉంటుంది. కాబట్టి విజ్ఞత, వివేచన ఏమిటంటే; మనిషి అసూయ నుండి తనను కాపాడుకోవాలి. సద్బుద్ధిని ప్రసాదించమని దైవాన్ని వేడుకుంటూ, పరలోకం కోసం ఉపయోగపడే పనులకై తనను అంకితం చేసుకోవాలి.

---

الرِّجَالُ قَوَّامُونَ عَلَى النِّسَاءِ بِمَا فَضَّلَ
اللَّهُ بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ وَبِمَا أَنفَقُوا
مِنْ أَمْوَالِهِمْ ۚ فَالصَّالِحَاتُ قَانِتَاتٌ
حَافِظَاتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ اللَّهُ ۚ وَاللَّاتِي
تَخَافُونَ نُشُوزَهُنَّ فَعِظُوهُنَّ
وَاهْجُرُوهُنَّ فِي الْمَضَاجِعِ
وَاضْرِبُوهُنَّ ۖ فَإِنْ أَطَعْنَكُمْ فَلَا تَبْغُوا
عَلَيْهِنَّ سَبِيلًا ۗ إِنَّ اللَّهَ كَانَ عَلِيًّا
كَبِيرًا ﴿٣٤﴾ وَإِنْ خِفْتُمْ شِقَاقَ بَيْنِهِمَا
فَابْعَثُوا حَكَمًا مِّنْ أَهْلِهِ وَحَكَمًا مِّنْ
أَهْلِهَا إِن يُرِيدَا إِصْلَاحًا يُوَفِّقِ
اللَّهُ بَيْنَهُمَا ۗ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا
خَبِيرًا ﴿٣٥﴾

34. పురుషులు స్త్రీలకు రక్షకులు. ఎందుకంటే దేవుడు ఒకరిపై ఇంకొకరికి ప్రాధాన్యతను ఇచ్చి ఉన్నాడు. అదీగాక పురుషులు తమ సంపదను ఖర్చుపెట్టారు. కాబట్టి సుగుణవతులైన స్త్రీలు విధేయతా భావంతో మసలుకుంటారు. వారు భర్తల పరోక్షంలో దేవుని రక్షణలో ఉంటూ (తమ శీలాన్ని, భర్త హక్కులను) కనిపెట్టుకుని ఉంటారు. మిమ్మల్ని ఎదిరిస్తారని భయమున్న స్త్రీలకు (తొలుత) బోధపరచండి. (పిదప) వారిని వారి పడకలపై ఒంటరిగా వదిలేయండి. (అవసరమైతే) వారిని కొట్టండి. ఆ తరువాత వారు మీకు విధేయత చూపితే, వారికి వ్యతిరేకంగా సాకులు వెతక్కండి. నిశ్చయంగా దేవుడు అత్యున్నతుడు, అందరికన్నా గొప్పవాడు. 35. ఒకవేళ భార్యాభర్తల మధ్య సంబంధాలు బెడిసి కొట్టే ప్రమాదం ఉందని మీకు అనిపించినపుడు భర్త తరఫు నుండి ఒక న్యాయశీలుడైన వ్యక్తిని, భార్య తరఫు నుండి ఒక న్యాయశీలుడైన వ్యక్తిని నిలబెట్టండి. వారిరువురు గనక సంస్కరణను అభిలషిస్తే దేవుడు వారి మధ్య రాజీ కుదిరిస్తాడు. నిశ్చయంగా దేవుడు సర్వజ్ఞాని, అప్రమత్తుడు.

ఎక్కడ ఒక మానవ సమూహం కుటుంబం రూపంలో, రాజ్యం రూపంలో ఉన్నా ఆ సమూహంపై ఒక అధినేత అవసరం ఎంతైనా ఉంటుంది. ఆ నాయకుడు ఒకడే అయి ఉండాలి. ప్రపంచం విషయంలో దేవుడు చేసిన ప్రణాళిక ప్రకారం కుటుంబ పెద్దగా పురుషుణ్ణి నియమించటం జరిగింది. తదనుగుణంగానే అతను రూపొందించబడ్డాడు. స్త్రీ – పురుషుల నిర్మాణంలో ఉన్న జీవన పరమైన, మానసికమైన వ్యత్యాసం దేవుని ఈ సృష్టి ప్రణాళికకు అనుగుణంగానే ఉంది. ఇక ఎవరైనా దేవుని ఈ ప్రణాళికకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారు విచ్ఛిన్న కారకులు అవుతారు. ఎందుకంటే దేవుని కర్మాగారమైతే స్త్రీ పురుషులను తన ప్రణాళిక ప్రకారమే ఉత్పన్నం చేస్తూ ఉంటుంది. అందులో యాజమాన్యపు దక్షత పురుషునికే ఇవ్వబడింది. విధేయతా గుణం స్త్రీకి ఇవ్వటం జరిగింది. కాగా; వీళ్ళ సామాజిక నిర్వహణలో దేవుని సృష్టికి వినాయింపు ఇవ్వబడదు. అందువల్ల వ్యాఘాతం ఏర్పడుతుంది. ప్రతి వ్యాఘాతం విచ్ఛిన్నానికి దారితీస్తుంది.

దేవుని సృష్టి ప్రణాళికతో సమరసం చెందుతూ పురుషుని ఈ ఆధిక్యతను అంగీకరించే స్త్రీయే ఉత్తమ మహిళ. అలాగే తన ఆధిక్యతపై విర్రవీగకుండా తనపై అధిపతిగా దేవుడున్నాడన్న సత్యాన్ని అంగీకరించినవాడే ఉత్తమ పురుషుడు. దేవుని న్యాయస్థానంలో స్త్రీ పురుషుల వ్యత్యాసమేదీ ఉండదు. ఈ వ్యత్యాసం ప్రాపంచిక నిర్వహణ దృష్ట్యానేగాని పరలోక బహుమానాల పంపిణీ దృష్ట్యా మాత్రం కాదు. కాబట్టి పురుషుడు స్త్రీ హక్కుల విషయంలో తన బాధ్యతను సజావుగా నెరవేర్చాలి. ఒకవేళ ఏ స్త్రీ అయినా పురుషుని నిర్వహణా ఆధిక్యతను అంగీకరించకపోతే పురుషుడు ప్రతీకారేచ్ఛతో రగిలిపోవటంగానీ, ఆమెపై అబద్ధారోపణ చేసి ఆమె ప్రతిష్ఠను మంటగలపటం గానీ చేయరాదు. ఆధిక్యత ఎవరికైనా లభించినంత మాత్రాన వారు న్యాయానికి అతీతులు కారు. కాకపోతే స్త్రీలో తలబిరుసుతనం కనిపించినపుడు ఆమె సంస్కరణ కోసం ప్రయత్నించాలి. మొదట నచ్చజెప్పాలి. తరువాత ఆమెతో మాట్లాడటం మానెయ్యాలి. శారీరకంగా ఆమెకు దూరంగా ఉండాలి. అప్పటికీ దారికి రాకపోతే చివరి దశలో తేలిగ్గా కొట్టాలి. పనుదోము పుల్లలాంటి సన్నని బెత్తంతోనే కొట్టాలి గాని తీవ్రంగా బాద కూడదు.

ఇద్దరు వ్యక్తుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చినపుడు ఒకరింకొకరి గురించి ఆలోచించే తీరులో మార్పు వస్తుంది. ఏం ఆలోచించినా ముందుగా ఏర్పరచుకున్న భావాల ప్రకారమే ఆలోచిస్తారు. అలాంటి పరిస్థితిలో వారు వ్యవహారాన్ని ఓ కొలిక్కి తీసుకురావటానికి తమ తరఫున మరో వ్యక్తిని తీర్పరిగా చేసుకోవాలి. ఆ వ్యక్తి తటస్థమైన వాడు గనక రాగద్వేషాలకు, పక్షపాతానికి లోనవకుండా ఆలోచించి, యదార్థాల వెలుగులో ఒక నిర్ణయానికి వస్తాడు.

36. నిజ దైవాన్ని ఆరాధించండి. దేనినీ ఆయనకు భాగస్వామ్యంగా ఎంచకండి. తల్లిదండ్రుల యెడల ఉత్తమ రీతిలో వ్యవ హరించండి. బంధువుల పట్ల, అనాథల పట్ల, అగత్యపరుల పట్ల, దగ్గరివారైన ఇరుగుపొరుగు పట్ల, అపరిచితులయిన పొరుగువారి పట్ల, ప్రక్కన కూర్చునే వారిపట్ల, ప్రయాణీకుల పట్ల, మీ అధీనంలో ఉన్న బానిసల పట్ల ఉదార భావంతో మసలుకోండి. నిశ్చయంగా దేవుడు స్వీయోత్కర్ష మూలంగా మిడిసి పడేవాణ్ణి, గర్వాతిశయంతో విర్రవీగే వాడిని ఇష్టపడడు. 37. వారెలాంటి వారంటే వారు స్వయంగా లోభులుగా వ్యవహరించటమే గాక, ఇతరులకు కూడా లోభత్వాన్ని నేర్పుతారు. దేవుడు తన అనుగ్రహం నుండి ప్రసాదించిన దానిని దాస్తారు. సత్య తిరస్కారుల కొరకు మేము అవమానభరితమయిన శిక్షను సిద్ధపరచి ఉంచాము. 38. మరె వరయితే తమ సొమ్ములను జనులకు చూపేందుకు ఖర్చుపెడతారో, దైవాన్ని, అంతిమదినాన్ని విశ్వసించరో (వారిని సయితం దేవుడు ఇష్టపడడు). షైతాను ఎవడికి సావాసిగా ఉన్నా వాడు మా చెడ్డ సావాసి (అని మరువరాదు). 39. వారే గనక దైవాన్నీ, అంతిమదినాన్నీ విశ్వ సించి, దేవుడు తమకు అనుగ్రహిం చిన దానిలో నుండి ఖర్చుపెట్టి ఉంటే ఏం పోయేది? దేవుడు వారి నైజాన్ని బాగా

وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوْا بِهٖ شَيْئًا وَّ
بِالْوَالِدَيْنِ اِحْسَانًا وَّ بِذِى الْقُرْبٰى وَ
الْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَالْجَارِ ذِى الْقُرْبٰى
وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْۢبِ وَ
ابْنِ السَّبِيْلِ ۙ وَمَا مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ
اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالًا
فَخُوْرَا ۙ﴿۳۶﴾ الَّذِيْنَ يَبْخَلُوْنَ وَ
يَاْمُرُوْنَ النَّاسَ بِالْبُخْلِ وَيَكْتُمُوْنَ مَاۤ
اٰتٰهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ ؕ وَ اَعْتَدْنَا
لِلْكٰفِرِيْنَ عَذَابًا مُّهِيْنًا ۚ﴿۳۷﴾ وَ الَّذِيْنَ
يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ رِئَآءَ النَّاسِ وَلَا
يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَلَا بِالْيَوْمِ الْاٰخِرِ ؕ وَ
مَنْ يَّكُنِ الشَّيْطٰنُ لَهٗ قَرِيْنًا فَسَآءَ
قَرِيْنًا ﴿۳۸﴾ وَمَاذَا عَلَيْهِمْ لَوْ اٰمَنُوْا بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ وَاَنْفَقُوْا مِمَّا رَزَقَهُمُ
اللّٰهُ ؕ وَكَانَ اللّٰهُ بِهِمْ عَلِيْمًا ﴿۳۹﴾ اِنَّ

اللَّهَ لَا يَظْلِمُ مِثْقَالَ ذَرَّةٍ ۖ وَإِن تَكُ حَسَنَةً يُضَاعِفْهَا وَيُؤْتِ مِن لَّدُنْهُ أَجْرًا عَظِيمًا ۝

ఎరిగినవాడు. 40. దేవుడు ఎవరికీ అణు వంత అన్యాయం చేయడనేది నిర్వివాదాంశం. ఒకవేళ సత్కార్యమై ఉంటే ఆయన దానిని రెండింతలు పెంచుతాడు. ఇంకా – తన వద్ద నుండి మరింత పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు.

---

మనిషి వద్ద ఉన్నదంతా దైవప్రసాదితమే. కాబట్టి మనిషి చేయాల్సిందేమిటి? తనను తాను దైవానికి సమర్పించుకోవటమే. అతను ఆయన్నే ఆరాధించాలి. దేవునివాడై పోయిన మనిషికి సహజంగానే వినయశీలం అబ్బుతుంది. అతని ఈ వినమ్రతా స్వభావం సాటి మనుషులతో జరిగే వ్యవహారంలో కూడా ద్యోకతమవుతూ ఉంటుంది. అతని ఈ అణకువ గుణం అతని తల్లి దండ్రుల యెడల సత్ప్రవర్తన రూపంలో అభివ్యక్తమవుతుంది. అతనితో వ్యవహారం చేసిన మనుషులందరికీ అతనొక దైవభీతిపరుడుగా తారసపడతాడు. ఎదుటివారి అవసరాలను, వారి స్థితిగతులను పసిగట్టి తదనుగుణంగా అతను వారి హక్కులను చెల్లిస్తాడు. తనతో సంబంధం ఉన్న వ్యక్తుల్ని అతను విస్మరించడు. విస్మరిస్తే రేపు ప్రళయదినాన దేవుడు తనను ఎక్కడ విస్మరిస్తాడోనని భీతిల్లుతాడు.

తనను తాను దైవానికి అప్పగించుకోని వ్యక్తిలో అహంకార భావం జనిస్తుంది. తన దగ్గర ఉన్నదంతా తన కష్టార్జితంగా, తన తెలివితేటల ప్రతిఫలంగా తలపోస్తాడు. తత్ఫలితంగా అతను తన ఆర్జనను కేవలం తన హక్కుగా భావిస్తాడు. బలహీనులైన బంధువులతో లేదా అవసరార్థులతో సంబంధం పెట్టుకోవటం నామోషీగా తల పోస్తాడు. అతను తన స్వప్రయోజనాల దృష్ట్యానే ఖర్చుపెడతాడు. తన మనోరథాన్ని ఈడేర్చుకునేందుకు విచ్చలవిడిగా డబ్బు తగలబెడతాడు. కాని అహంభావానికి టానిక్కుగా ఉపయోగపడని పద్దులలో మాత్రం చిల్లిగవ్వ ఇవ్వడు. నలుగురికీ చూపెట్టే పనులలో ఖర్చుపెట్టేటపుడు అతనిలోని ఔదార్యం వర్షిస్తుంది. కాని గుట్టుచప్పుడు కాకుండా దైవమార్గంలో ఖర్చుపెట్టాలనే సరికి అతనిలోని పిసినారి తనమంతా బయట పడుతుంది. ఎవరైతే దైవ ప్రసాదితాలపై అణకువ కలిగి ఉండే బదులు అదిరిపాటు పడతారో, దేవుడు సూచించిన పద్దుల్లో ఖర్చుపెట్టకుండా తమ మనసు మెచ్చిన పనులలో ఖర్చుపెడతారో, అలాంటివారు షైతాన్ సహవాసులు. షైతాన్ వారి ముందు ఒక లాభం చూపించేసరికి వారు దాని వైపునకు ఎగబడ్డారు. కాని దేవుడు వాగ్దానం చేసిన శాశ్వతమైన లాభం పట్ల వారు శ్రద్ధ వహించలేదు. వారికి దైవ సన్నిధిలో కఠిన శిక్ష తప్ప మరొకటి లభించదు. మనిషి తాను చేయని

పనిని పనికిరాని పనిగా పరిగణిస్తాడు. అతడు తన స్వవిషయాన్ని ఒక సూత్ర ప్రాయమైన విషయంగా చిత్రీకరిస్తాడు. తాను సత్యం పక్షాన ఉన్నానని నిరూపించు కునేందుకు కృషి చేస్తాడు. కాని ఈ రకమైన ప్రయత్నమేదీ దైవసన్నిధిలో అతనికి ఉపయోగపడదు.

41. మేము ప్రతి సముదాయం నుండి ఒక సాక్షిని తెచ్చి, నిన్ను వారందరిపై సాక్షిగా నిలబెట్టినప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందీ? (కాస్త ఆలోచించు!) 42. ఆ రోజు సత్యతిరస్కారులూ, ప్రవక్తను ఎదిరించినవారు తాము నేలమట్టం చేయబడితే బాగుండును కదా! అని ఆకాంక్షిస్తారు. వారు దేవుని నుండి ఏ విషయాన్నీ దాచలేరు. 43. ఓ విశ్వాసు లారా! మీరు మైకంలో ఉన్నప్పుడు నమాజు దరిదాపులకు కూడా పోవద్దు. మీరు పలికేదేమిటో మీకు అర్థం కానంత వరకూ (నమాజ్ చెయ్యకూడదు). లైంగిక అశుద్ధావస్థకు లోనై ఉన్నప్పుడు కూడా – దారిగుండా సాగిపోవలసి ఉంటే తప్ప – స్నానం చేయనంత వరకూ నమాజు చేయకూడదు. ఒకవేళ మీరు వ్యాధిగ్రస్తులై ఉంటే లేదా ప్రయాణంలో ఉంటే లేదా మలమూత్ర విసర్జన చేసి ఉంటే లేదా స్త్రీలతో సమా గమం జరిపి ఉంటే – అలాంటి పరి స్థితిలో మీకు నీరు లభించకపోతే పరి శుభ్రమయిన మట్టితో 'తయమ్ముమ్' (సంకల్పం) చేసుకోండి. దాంతో మీ ముఖాలను, మీ చేతులను తడుము కోండి. నిశ్చయంగా దేవుడు మన్నించే వాడు, క్షమాభిక్షపెట్టేవాడు.

فَكَيْفَ اِذَا جِئْنَا مِنْ كُلِّ اُمَّةٍۢ بِشَهِيْدٍ وَّ
جِئْنَا بِكَ عَلٰى هٰٓؤُلَآءِ شَهِيْدًا ﴿٤١﴾ يَوْمَئِذٍ
يَّوَدُّ الَّذِيْنَ كَفَرُوْا وَعَصَوُا الرَّسُوْلَ لَوْ
تُسَوّٰى بِهِمُ الْاَرْضُ ؕ وَلَا يَكْتُمُوْنَ
اللّٰهَ حَدِيْثًا ﴿٤٢﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا
لَا تَقْرَبُوا الصَّلٰوةَ وَاَنْتُمْ سُكٰرٰى حَتّٰى
تَعْلَمُوْا مَا تَقُوْلُوْنَ وَلَا جُنُبًا اِلَّا
عَابِرِيْ سَبِيْلٍ حَتّٰى تَغْتَسِلُوْا ؕ وَاِنْ
كُنْتُمْ مَّرْضٰٓى اَوْ عَلٰى سَفَرٍ اَوْ جَآءَ اَحَدٌ
مِّنْكُمْ مِّنَ الْغَآئِطِ اَوْ لٰمَسْتُمُ النِّسَآءَ
فَلَمْ تَجِدُوْا مَآءً فَتَيَمَّمُوْا صَعِيْدًا طَيِّبًا
فَامْسَحُوْا بِوُجُوْهِكُمْ وَاَيْدِيْكُمْ ؕ اِنَّ
اللّٰهَ كَانَ عَفُوًّا غَفُوْرًا ﴿٤٣﴾

సత్య సందేశకుడు ప్రజల్లోకి వచ్చినపుడు ఒక మామూలు మనిషిగానే వస్తాడు. అతని చుట్టూ వంది మాగధులు, ఆర్భాటాలు ఏమీ ఉండవు. అందువల్ల ఆ కాలపు పెద్దలు అతనిని ఒక అల్పుని క్రింద జమకట్టి, అతన్ని ఉపేక్షిస్తారు. ప్రాపంచిక వైభవం దృష్ట్యా తమకన్నా ఎంతో అధమస్థానంలో ఉన్న ఒక వ్యక్తి తమకన్నా ఎక్కువ సత్యవంతుడు అవటాన్ని వారు నమ్మలేరు. కాని ప్రళయం వచ్చి, దేవుని న్యాయస్థానం నెలకొన్నప్పుడు వారికి దిమ్మ తిరిగినంత పనవుతుంది. వారు ఆశ్చర్య చకితులవుతారు. ఎందుకంటే తాము ప్రపంచంలో ఏ మాత్రం విలువ ఇవ్వని వ్యక్తి పరలోక న్యాయస్థానంలో దేవుని సాక్షిగా నిలబడి ఉన్నాడు. అతని సాక్ష్యం ఆధారం గానే ప్రజలు స్వర్గవాసులో, నరకవాసులో నిర్ధారించబడనున్నారు. వాళ్లు నేరస్తులు నిలబడే చోట ఉంటే, అతనేమో దేవుని తరఫున చెప్పే స్థానంలో ఉన్నాడు. అది అత్యంత కఠినమైన ఘడియ అయి ఉంటుంది. తమ కాళ్లక్రింద భూమి చీలిపోయి, తాము నేలమట్టం అయిపోతే బావుండునని మనుషులు ఆ క్షణంలో అనుకుంటారు. కాని వారు ఆ విధంగా భావించి ప్రయోజనం ఏమీ ఉండదు. వారి మాటలు, చేతల దగ్గర నుండి వారి ఆంతర్యంలోని ఆలోచనల వరకు అన్నింటినీ రికార్డుచేసి దేవుడు వారికి చూపిస్తాడు. వారు సత్య సందేశహరుణ్ణి త్రోసిపుచ్చినది తెలియక పోవటం వల్ల కాదు, గర్వాహంకారం కారణంగా వారతన్ని త్రోసిపుచ్చారు. వారు తమను గొప్పవారుగా ఊహించుకుని, సత్య సందేశ ప్రదాతను అల్పుని క్రింద జమకట్టారు. వారు యదార్థాన్ని నగ్న స్థితిలో చూసి కూడా తమ పెత్తనానికి నూకలు చెల్లుతాయన్న భయంతో దానిని త్రోసిపుచ్చారు.

ఇస్లామీయ షరీఅత్‌లో అసాధారణ పరిస్థితులలో అసాధారణమైన రాయితీలు ఇవ్వబడ్డాయి. జబ్బు లేదా ప్రయాణం లేదా నీరు లేకపోవటం – ఇవి మూడూ మనిషి పాలిట అసాధారణ పరిస్థితులు. అందుకే ఈ పరిస్థితిలో నష్టం కలుగుతుందన్న భయం ఉంటే వుజూ, గుసుల్‌కు బదులు 'తయమ్ముమ్' చేసుకోవచ్చుని చెప్పబడింది.

"మీరు పలికేదేమిటో మీకు తెలిసిన స్థితిలోనే నమాజ్ చేయండి" – మద్యపానానికి సంబంధించిన మొదటి ఉత్తర్వు ఇది. ఇందులో నమాజ్‌కు సంబం ధించిన ఓ ముఖ్య అంశం కూడా ఉంది. నమాజ్ మనస్ఫూర్తిగా చేయవలసిన ఆరాధన. ఏవో కొన్ని వాక్యాలు పలికి, కొన్ని కదలికలను శాస్త్రోక్తంగా నెరవేర్చటం మాత్రమే నమాజ్ కాదు. నమాజులో మనిషికి మానసిక ఏకాగ్రత ఎంతో అవసరం. నమాజ్‌లో తానేం పలుకుతున్నాడో ఆలోచించుకుంటూ మరీ పలకాలి. దైవ సమక్షంలో అతని ఒక్కొక్క కదలిక శారీరకంగానే కాకుండా అది సంకల్ప బద్ధమై ఉండాలి. అతని శరీరం ఏ దైవాన్ని ఆరాధిస్తున్నదో అదే దైవాన్ని అతనిలోని మనసు కూడా సేవించాలి.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ
الْكِتَابِ يَشْتَرُونَ الضَّلَالَةَ وَيُرِيدُونَ
أَن تَضِلُّوا السَّبِيلَ ﴿٤٤﴾ وَاللَّهُ أَعْلَمُ
بِأَعْدَائِكُمْ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَلِيًّا وَ
كَفَىٰ بِاللَّهِ نَصِيرًا ﴿٤٥﴾ مِّنَ الَّذِينَ
هَادُوا يُحَرِّفُونَ الْكَلِمَ عَن مَّوَاضِعِهِ
وَيَقُولُونَ سَمِعْنَا وَعَصَيْنَا وَاسْمَعْ
غَيْرَ مُسْمَعٍ وَرَاعِنَا لَيًّا بِأَلْسِنَتِهِمْ وَ
طَعْنًا فِي الدِّينِ ۚ وَلَوْ أَنَّهُمْ قَالُوا
سَمِعْنَا وَأَطَعْنَا وَاسْمَعْ وَانظُرْنَا لَكَانَ
خَيْرًا لَّهُمْ وَأَقْوَمَ وَلَٰكِن لَّعَنَهُمُ اللَّهُ
بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُونَ إِلَّا قَلِيلًا ﴿٤٦﴾

44. గ్రంథంలో నుండి కొంతభాగం ఇవ్వబడిన వారిని నీవు చూడలేదా? వారు మార్గభ్రష్టతను కొనుగోలు చేస్తున్నారు. మీరు కూడా మార్గం తప్పి పోవాలన్నది వారి కోరిక. 45. మీ విరోధుల సంగతి దైవానికి ఎరుకే. రక్షకుడుగా దేవుడు చాలు. సహాయకుడుగా దేవుడు చాలు. 46. యూదులలోని ఒక వర్గంవారు విషయాన్ని యధాస్థానం నుండి తొలగించి, 'మేము విన్నాము గాని అంగీకరించలేదు' అనంటారు. ఇంకా ఇలా అంటారు : 'విను. అసలు నీకు వినబడకూడదు.' వారు తమ నాలుకలను మెలి త్రిప్పి, 'రాయినా' అనంటారు. సత్యధర్మంలో లోపాలు ఎంచటమే వారి ఉద్దేశ్యం. వారు గనక 'మేము విన్నాము, శిరసావహించాము' అనీ, 'వినండి, కాస్త మా వైపు కూడా చూడండి' అని పలికి ఉంటే అది వారికి శ్రేయస్కరం, సమంజసం అయి ఉండేది. కాని దేవుడు వారి తిరస్కార వైఖరి కారణంగా వారిని శపించాడు. ఇక వారిలో బహుకొద్దిమంది తప్ప విశ్వసించరు.

---

దైవగ్రంథం ఏ మానవ వర్గానికైనా వొసగబడితే, అది దాని ద్వారా తన భావాలు భావనలను సంస్కరించుకోవాలి. తన ఆచరణలను సరిదిద్దుకోవాలి. కాని గ్రంథం కల ఒక జాతి పతనావస్థకు చేరుకున్నప్పుడు – యూదుల మాదిరిగా – అది దైవగ్రంథం ద్వారా మార్గదర్శకత్వం పొందే బదులు మార్గవిహీనతా దారులు తీసుకుంటుంది. దైవాజ్ఞలు ఆ జాతి కొరకు పాక్షిక విషయాలపై అనవసర తర్జన భర్జనగా మిగిలిపోతాయి. దాంతో ఆ జాతి వారిలో విశ్వాసాలకు బదులు వేదాంత

శాస్త్రాలు పుట్టుకు వస్తాయి. దైవగ్రంథం వారికి పరలోకంతో సంబంధంలేని విష యాలను బోధించేదిగా మిగిలిపోతుంది. ఇలాంటి వారు తమ సనాతన మనోభావాల మూలంగా తమ ప్రతి మాటా దైవవాక్కుగా నిరూపితం కావాలని కోరుకుంటారు. వారు తమ ఆచరణను ధార్మికమైనదిగా రూఢీచేసేందుకు దైవగ్రంథాన్నే మార్చేస్తారు. దైవసూక్తులను వాటి సందర్భం నుండి తొలగించి, తమ స్వంత భాష్యాలను జోడిస్తుం టారు. వారు తమ మాటల గారడీ ద్వారా దైవోపదేశంతో ఏ మాత్రం సంబంధం లేని భావాన్ని తీస్తుంటారు.

"యూదులకు గ్రంథంలోని కొంత భాగం లభించింది" – దీని భావం ఏమిటంటే వారికి దైవగ్రంథ వాక్యాలైతే లభించాయి కానీ దైవగ్రంథం ప్రకారం వారు ఆచరించలేదు. 'పదాల' విషయంలో వారు గ్రంథవహులుగా ఉన్నారు గాని, ఆచరణ దగ్గరకొచ్చేసరికి వారు ధర్మరాహిత్య జాతుల మార్గాన్నే అవలంబించారు. పైగా వారు ప్రాపంచిక కార్యకలాపాలకు ఆధారంగా దైవగ్రంథాన్ని వాడుకున్నారు. అది వారి గడుసుతనానికి ఒక మచ్చుతునక!

మరి వారి మార్గవిహీనత వారితోనే ఆగలేదు. వారు దైవధర్మం తరఫున వకాల్తా పుచ్చుకున్నారు. యూదేతరులైన అరబ్బులు అంతిమ దైవప్రవక్త(స)ను సమర్థించటాన్ని ఓర్వలేక యూదులు మహాప్రవక్త(స)కు విరోధులైపోయారు. వారు ఆయన(స) జీవితంలో, ఆయన ప్రబోధనలలో రకరకాల సందేహాలను లేవనెత్తి, ప్రజలలో ఆయన్ని ఒక సందేహాస్పదమైన వ్యక్తిగా చిత్రీకరించేందుకు శతవిధాల ప్రయత్నించారు. ఆయన(స) అసలు దైవసందేశహరుడే కాదని, కేవలం తన ఆత్మ ప్రోద్బలంతో దైవధర్మ ధ్వజవాహకునిగా నిలబడ్డారని దుష్ప్రచారం మొదలెట్టారు. అయితే ఈ వ్యవహారంలో దేవుడు వేడుక చూస్తూ ఉండిపోడు. ఆయన తన శత్రువులకు వ్యతిరేకంగా తన విశ్వాసపాత్రులకు తోడ్పడతాడు.

శాపం(లానత్) అనేది ఒక విధంగా జడత్వానికి, నిర్లక్ష్యానికి ఆఖరి హద్దు. మనిషిలో సత్యాసత్యాలను, ఉచితానుచితాలను పరికించలేనంత జడత్వం తిష్ఠవేస్తే అతన్ని శాపగ్రస్తుడు అంటారు.

47. గ్రంథం ప్రసాదించబడిన ప్రజలారా! మేము అవతరింపజేసిన దానిని విశ్వసించండి. అది మీ వద్ద ఉన్న దానిని ధ్రువీకరించేది, మేము ముఖాలను చెరిపివేసి వెనక్కి త్రిప్పివేయక ముందే, లేదా 'శనివారం వాళ్ళ'ను

يَاَيُّهَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اٰمِنُوْا بِمَا
نَزَّلْنَا مُصَدِّقًا لِّمَا مَعَكُمْ مِّنْ قَبْلِ اَنْ
نَّطْمِسَ وُجُوْهًا فَنَرُدَّهَا عَلٰٓى اَدْبَارِهَآ

اَوْ نَلْعَنَهُمْ كَمَا لَعَنَّاۤ اَصْحٰبَ السَّبْتِ ؕ وَ
كَانَ اَمْرُ اللّٰهِ مَفْعُوْلًا ﴿۴۷﴾ اِنَّ اللّٰهَ
لَا يَغْفِرُ اَنْ يُّشْرَكَ بِهٖ وَيَغْفِرُ مَا دُوْنَ
ذٰلِكَ لِمَنْ يَّشَآءُ ۚ وَمَنْ يُّشْرِكْ بِاللّٰهِ
فَقَدِ افْتَرٰۤى اِثْمًا عَظِيْمًا ﴿۴۸﴾ اَلَمْ تَرَ اِلَى
الَّذِيْنَ يُزَكُّوْنَ اَنْفُسَهُمْ ؕ بَلِ اللّٰهُ
يُزَكِّيْ مَنْ يَّشَآءُ وَلَا يُظْلَمُوْنَ
فَتِيْلًا ﴿۴۹﴾ اُنْظُرْ كَيْفَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ
الْكَذِبَ ؕ وَكَفٰى بِهٖۤ اِثْمًا مُّبِيْنًا ﴿۵۰﴾

శపించినట్లుగానే వారిని శపించక ముందే దీనిని విశ్వసించండి. దైవాజ్ఞ అమలు జరగటం తథ్యం. 48. నిశ్చయంగా దేవుడు తనకు భాగస్వామ్యం కల్పించటాన్ని క్షమించడు. అయితే అది మినహా మిగతా వాటిని – ఆయన తాను కోరినవారికై క్షమిస్తాడు. దైవానికి సహవర్తుల్ని నిలబెట్టినవాడు ఘోరమయిన అపచారానికి ఒడిగడుతూ అసత్యం ఆపాదించాడు. 49. తమను తాము పవిత్రులమని చెప్పుకునే వారిని నీవు చూశావా? అసలు విషయం ఏమిటంటే దేవుడే తాను కోరినవారిని పవిత్ర పరుస్తాడు. వారికి ఏ కాస్త కూడా అన్యాయం జరగదు. 50. చూడు! వారు దేవునిపై ఎలాంటి అబద్ధాలను కల్పిస్తున్నారో! వారి మహాపరాధాన్ని ఎత్తి చూపేందుకు ఇదొక్కటి చాలు.

---

ఒక్కోసారి ఏం జరుగుతుందంటే మనిషి ఒక మాట వింటాడుగాని అతను నిజానికి వినడు. మనిషికి దానిని అర్థం చేసుకునే విషయంలో చిత్తశుద్ధి లేనపుడు, దానిని అమలుపరిచే విషయంలో ఏ మాత్రం శ్రద్ధలేనపుడు ఇలా జరుగుతుంది. ఈ ధోరణి పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు మనిషి అవగాహనా రాహిత్యం మరీ దారుణంగా తయారవుతుంది. అతను వస్తువులను చూసే పద్ధతి విచిత్రంగా ఉంటుంది. ఉదాహరణకు :– ఒక వ్యక్తి తన వెనుక భాగం నుంచి వస్తువులను చూసి, వింటున్నట్లుగా ఉంటుంది ఇతని పరిస్థితి. సత్యవిషయాన్ని గ్రహించటంలో మనిషి ఈ విధంగా గుడ్డివాడుగా, చెవిటివాడుగా మారటానికి ప్రధాన కారణం అతనిలోని మితిమీరిన అనాసక్తత, అశ్రద్ధే. అందుకే దేవుడు అతనిని సద్బుద్ధికి దూరం చేసేశాడు. దేవుడు అతనికి చెవులిచ్చినా అతను వినలేదు. దేవుడతనికి కళ్ళిచ్చినా చూడలేదు. అందువల్ల దేవుడు కూడా అతనిని అతని మానాన వదిలేశాడు – అశ్రద్ధ అవధులు మీరినపుడు అది వికృత రూపం సంతరించుకుంటుంది.

తాము ప్రవక్తల సంతతికి చెందిన వారవటం వల్ల తమ వర్గమే ప్రపంచంలో పవిత్ర వర్గమని యూదులు భావించేవారు. వారు తమ వర్గ విశిష్ఠతను, జాతి ఔన్నత్యాన్ని ధ్రువీకరించే ఎన్నో కట్టుకథలను అల్లుకున్నారు. వారు ఆ భ్రమలలోనే జీవిస్తూ ఉండేవారు. యూదుడైన ప్రతి వ్యక్తీ మోక్షం పొందటం తథ్యం అనీ, యూదుడు ఎన్నటికీ నరకానికి ఆహుతి అవడనే నమ్మకాన్ని వారు తమంతట తాముగా ఏర్పరచుకున్నారు.

"వారు తమను తాము పవిత్రులుగా చెప్పుకుంటున్నారు. వాస్తవానికి అల్లాహ్ తాను కోరిన వారిని పవిత్రులుగా చేస్తాడు" అనే ఆయత్ యూదుల భావనను త్రోసిపుచ్చుతుంది. దీని భావం ఏమిటంటే ఏదేని ఒక వర్గంతోనో, ఒక జాతితోనో ఉన్న సంబంధం కారణంగా ఎవరికీ గౌరవోన్నతులు లభించవు. ఈ విషయం దేవుని న్యాయశాసనంతో ముడిపడినది. దైవ శాసనానుసారం గౌరవ మర్యాదలకు పాత్రుడైనవాడే గౌరవనీయుడు. ఈ యోగ్యతను నిరూపించుకోలేనివాడు కేవలం ఒకానొక వర్గంతో తనకున్న అనుబంధం ఆధారంగా గౌరవాదరణలకు నోచుకోలేడు.

వర్గ మోక్షపు నమ్మకాన్ని యూదులు ఏర్పరచుకున్నా, వేరెవరు ఏర్పరచుకున్నా అది ముమ్మాటికీ మిధ్యే. ఇలాంటి నమ్మకాన్ని ఏర్పరచుకున్నవారు దానిని దైవానికి ఆపాదిస్తుంటారు. కాని ఇది దైవానికి అబద్ధాన్ని అంటగట్టడమే. ఎందుకంటే దేవుడెన్నడూ ఈ విధంగా ఉపదేశించలేదు. దేవుడు గనక ఒక మనిషికీ – మరో మనిషికీ మధ్య వర్గ సంబంధం ఆధారంగా విచక్షణ చూపసాగితే అది అన్యాయం అవుతుంది. కాగా; దేవుడు న్యాయానికి ప్రతిరూపం. ఆయన ఎన్నడూ, ఎవరికీ అన్యాయం చేయడు.

51. ఏమిటీ, గ్రంథంలో నుండి కొంత భాగం ఇవ్వబడిన వారిని నీవు చూడ లేదా? వారు క్షుద్రవిద్య (జిబ్త్, బాణామతి, చేతబడి మొదలగు వాటి) యందు, మిధ్యాదైవాల (పైశాచిక శక్తుల, ప్రేతాత్మల) యందు నమ్మకం కలిగి ఉన్నారు. వారు అవిశ్వాసుల గురించి మాట్లాడుతూ, 'ముస్లిములకంటే వారే చాలావరకు సరైన మార్గంలో ఉన్నార'ని అంటారు. 52. ఇలాంటి వారినే దేవుడు శపించాడు. దైవశాపానికి

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ
الْكِتٰبِ يُؤْمِنُونَ بِالْجِبْتِ
وَالطَّاغُوتِ وَيَقُولُونَ لِلَّذِينَ
كَفَرُوا هٰؤُلَاءِ أَهْدٰى مِنَ الَّذِينَ
اٰمَنُوا سَبِيلًا ﴿٥١﴾ أُولٰئِكَ الَّذِينَ لَعَنَهُمُ
اللّٰهُ وَمَن يَّلْعَنِ اللّٰهُ فَلَن تَجِدَ لَهُ

نَصِيْرًا ﴿٥٢﴾ اَمْ لَهُمْ نَصِيْبٌ مِّنَ الْمُلْكِ
فَاِذًا لَّا يُؤْتُوْنَ النَّاسَ نَقِيْرًا ﴿٥٣﴾ اَمْ
يَحْسُدُوْنَ النَّاسَ عَلٰى مَآ اٰتٰىهُمُ اللّٰهُ
مِنْ فَضْلِهٖ ۚ فَقَدْ اٰتَيْنَآ اٰلَ اِبْرٰهِيْمَ
الْكِتٰبَ وَالْحِكْمَةَ وَاٰتَيْنٰهُمْ مُّلْكًا
عَظِيْمًا ﴿٥٤﴾ فَمِنْهُمْ مَّنْ اٰمَنَ بِهٖ وَمِنْهُمْ مَّنْ
صَدَّ عَنْهُ ۭ وَكَفٰى بِجَهَنَّمَ سَعِيْرًا ﴿٥٥﴾
اِنَّ الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِنَا سَوْفَ
نُصْلِيْهِمْ نَارًا ۭ كُلَّمَا نَضِجَتْ
جُلُوْدُهُمْ بَدَّلْنٰهُمْ جُلُوْدًا غَيْرَهَا
لِيَذُوْقُوا الْعَذَابَ ۭ اِنَّ اللّٰهَ كَانَ
عَزِيْزًا حَكِيْمًا ﴿٥٦﴾ وَالَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ سَنُدْخِلُهُمْ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ
اَبَدًا ۭ لَهُمْ فِيْهَآ اَزْوَاجٌ مُّطَهَّرَةٌ ۡ وَّ
نُدْخِلُهُمْ ظِلًّا ظَلِيْلًا ﴿٥٧﴾

గురయిన వారికి సహాయపడేవాణ్ణి నీవు కనుగొనలేవు. 53. ఏమిటీ, దేవుని రాజ్యాధికారంలో వారి ప్రమేయం ఏమన్నా ఉందా? ఒకవేళ ఉంటే వారు ప్రజలకు రవంత వాటా కూడా ఇవ్వరు. 54. ఏమిటి, దేవుడు తన అనుగ్రహం నుండి జనులకు ప్రసాదించిన దానిపై వారు ఈర్ష్య చెందుతున్నారా? అలా అనుకుంటే మేము ఇబ్రాహీము కుటుంబీకులకు గ్రంథాన్నీ, వివేకాన్ని వొసగాము. మహా సామ్రాజ్యాన్ని కూడా ప్రసాదించాము. 55. తరువాత వారిలో కొందరు దానిని విశ్వసించగా, మరికొందరు దాన్నుండి ఆగిపోయారు. ఇలాంటి వారికి మండే నరకాగ్ని చాలు. 56. నిశ్చయంగా మా సూచనలను తిరస్కరించిన వారిని మేము నరకాగ్నిలో పడవేస్తాము. వారి చర్మాలు కాలిపోయినప్పుడల్లా మేము వారి చర్మాలను మార్చి వేరే చర్మాలను సృష్టిస్తాము – వారు ఆ శిక్షను చవిచూస్తూ ఉండేందుకు! నిశ్చయంగా దేవుడు సర్వశక్తిమంతుడు, వివేకవంతుడు. 57. మరెవరు విశ్వసించి, సదాచరణ చేస్తారో వారికి మేము క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశం కల్పిస్తాము. అందులో వారు శాశ్వతంగా ఉంటారు, అక్కడ వారికి పవిత్రులైన జంటలుంటాయి. ఇంకా, మేము వారిని దట్టమయిన నీడల్లో ఉంచుతాము.

---

దైవగ్రంథం పొందిన ఏదేని జాతి పతనావస్థకు చేరుకున్నప్పుడు అది కేవలం ఆశలు ఆకాంక్షలపై జీవించసాగుతుంది. తత్ఫలితంగా ఆ జాతి జీవనంలో

మూఢనమ్మకాలు చోటుచేసుకుంటాయి. నిజమైన ఆచరణ ద్వారా లభించవలసిన వస్తువును వారు క్షుద్ర విద్యల ద్వారా, కాల్పనిక విశ్వాసాల ద్వారా, మంత్ర తంత్రాల ద్వారా పొందటానికి యత్నిస్తారు. ఈ విధంగా నోటితో ధర్మం పేరు చెబుతూనే తమ ఆచరణాత్మక జీవితాన్ని షైతాన్ పరం చేస్తారు. వారు నిజ జీవితంలో మనో వాంఛలను అనుసరిస్తారు. షైతాన్ ప్రేరేపణలకు అనుగుణంగా నడుచుకుంటారు. ఈ విధంగా ప్రవర్తిస్తూనే వారు తమ పనులకు ధర్మం లేబిల్‌ని తగిలించి, తాము చేసేదే సిసలైన ధర్మకార్యమని భావిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి మధ్య స్వచ్ఛమైన సత్యసందేశం ప్రబలినప్పుడు అందరికన్నా ఎక్కువగా వారే దానికి విరోధులైపోతారు. ఎందుకంటే ఈ నూతన సత్య ధర్మం తమ ధార్మిక ప్రాబల్యానికి విఘాతంగా పరిణమించగలదని వారు భయపడతారు. సత్యతిరస్కారులకు వారు భయపడరు. వారు సత్య తిరస్కారుల పట్ల కూడా మృదువైఖరినే అవలంబిస్తారు. కాని సత్య సందేశహరుని పట్ల మాత్రం వారి హృదయాలలో మృదుత్వం ఏ కోశానా ఉండదు. వారిలో అసూయాగ్ని ఒక్కసారిగా రాజుకుంటుంది. ఇప్పటి వరకూ మత ధర్మం పై తమ గుత్తాధిపత్యం ఉందనుకుంటే మరో వ్యక్తికి ధర్మ ప్రాతినిధ్య హోదా ఎలా దక్కింది? అన్నది వారి ఉక్రోశం. దేవుడు మనిషిలోని మనోస్థితిని బట్టి ఎవరినైనా తన ధర్మ ప్రతినిధిగా ఎన్నుకుంటాడు గాని పై పై మెరుగుల ఆధారంగా కాదన్న సంగతిని వారు మరచిపోతారు.

దేవుడు మనిషిని ధూత్కరించటం (శపించటం) అంటే భావం తన కరుణానుగ్రహాలకు, సహాయానికి దూరంగా విసరివేయటం అన్నమాట! అన్నపానీయాలకు దూరం అవటం వల్ల ఏ విధంగా మనిషి భౌతిక జీవితం అంతమైపోతుందో అదేవిధంగా దైవ సహాయానికి దూరమైన తరువాత మనిషి విశ్వాస జీవితం అంతమైపోతుంది. శాపగ్రస్తుడైన మనిషిలో న్యాయాన్యాయాలను, ధర్మాధర్మాలను పరికించే సునిశిత జ్ఞానం అంతరిస్తుంది. స్పష్టమైన నిదర్శనాలు తన ముందుకు వచ్చిన తరువాత వాటిని ఒప్పుకునే సద్బుద్ధి అతనికి ప్రాప్తమవదు. అతను వ్యర్థమైన మాటలకు – నిజమైన ఆధారాలకు మధ్యగల విచక్షణను కూడా పాటించలేడు.

58. అమానతులను వారి హక్కుదారులకు ఇవ్వమని, ప్రజల మధ్య తీర్పు చేస్తున్నప్పుడు న్యాయంగా తీర్పు చెయ్యమని దేవుడు మీకు ఆజ్ఞాపిస్తున్నాడు. నిశ్చయంగా దేవుడు మీకు చాలా చక్కని ఉపదేశం చేస్తున్నాడు. నిశ్చయంగా

إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَنْ تُؤَدُّوا الْأَمَانَاتِ
إِلَىٰ أَهْلِهَا وَإِذَا حَكَمْتُمْ بَيْنَ النَّاسِ
أَنْ تَحْكُمُوا بِالْعَدْلِ ۚ إِنَّ اللَّهَ نِعِمَّا

దేవుడు వినేవాడు, చూసేవాడు. 59. ఓ విశ్వాసులారా! దైవానికి విధేయత చూపండి. దైవ ప్రవక్తకు కూడా విధేయత చూపండి. మీలోని అధికారులకు విధేయత కనబరచండి. తరువాత మీ మధ్య ఏ విషయంలోనయినా భేదాభిప్రాయం వస్తే దానిని దైవం మరియు దైవప్రవక్త వైపునకు మరల్చండి – మీరు నిజంగా దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించేవారే అయితే ఇదే మేలైన విధానం. పరిణామం దృష్ట్యా కూడా ఇదే ఉత్తమమైనది. 60. ఏమిటీ, నీపై అవతరించిన దానినీ, నీకు పూర్వం అవతరించిన దానిని మేము విశ్వసించామని చెప్పే వారిని నీవు చూడలేదా? కాని వారు తమ వివాదాలను షైతాన్ వద్దకు తీసుకుపోదలుస్తున్నారు. వాస్తవానికి షైతాన్‌ను తిరస్కరించమని వారికి ఆజ్ఞాపించబడింది. షైతానేమో వారిని ఏమార్చి మార్గభ్రష్టతలో బహుదూరాన పడవేయాలని కోరుకుంటున్నాడు. 61. 'దేవుడు అవతరింపజేసిన గ్రంథం వైపునకు, దైవప్రవక్త వైపునకు రండి' అని వారికి పిలుపు ఇచ్చినపుడు, ఈ నయవంచకులు నీ నుండి తప్పించుకుపోవటం నీవు చూస్తావు. 62. మరైతే, వారు తమ చేజేతులా కొనితెచ్చుకున్న ఆపద వారిపై వచ్చిపడినపుడు ఏమవుతుంది? ఆ సమయంలో వారు నీ వద్దకు ప్రమాణాలు చేస్తూ వచ్చి, 'దేవుని తోడు!

يَعِظُكُمْ بِهٖ ؕ اِنَّ اللّٰهَ كَانَ سَمِيْعًاۢ
بَصِيْرًا ۝٥٨ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اَطِيْعُوا
اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ وَاُولِي الْاَمْرِ
مِنْكُمْ ۚ فَاِنْ تَنَازَعْتُمْ فِيْ شَيْءٍ فَرُدُّوْهُ
اِلَى اللّٰهِ وَالرَّسُوْلِ اِنْ كُنْتُمْ تُؤْمِنُوْنَ
بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ ذٰلِكَ خَيْرٌ
وَّاَحْسَنُ تَاْوِيْلًا ۝٥٩ اَلَمْ تَرَ اِلَى
الَّذِيْنَ يَزْعُمُوْنَ اَنَّهُمْ اٰمَنُوْا بِمَاۤ اُنْزِلَ
اِلَيْكَ وَمَاۤ اُنْزِلَ مِنْ قَبْلِكَ يُرِيْدُوْنَ
اَنْ يَّتَحَاكَمُوْۤا اِلَى الطَّاغُوْتِ وَقَدْ
اُمِرُوْۤا اَنْ يَّكْفُرُوْا بِهٖ ؕ وَيُرِيْدُ
الشَّيْطٰنُ اَنْ يُّضِلَّهُمْ ضَلٰلًاۢ بَعِيْدًا ۝٦٠
وَاِذَا قِيْلَ لَهُمْ تَعَالَوْا اِلٰى مَاۤ اَنْزَلَ
اللّٰهُ وَاِلَى الرَّسُوْلِ رَاَيْتَ الْمُنٰفِقِيْنَ
يَصُدُّوْنَ عَنْكَ صُدُوْدًا ۝٦١ فَكَيْفَ
اِذَاۤ اَصَابَتْهُمْ مُّصِيْبَةٌۢ بِمَا قَدَّمَتْ
اَيْدِيْهِمْ ثُمَّ جَآءُوْكَ يَحْلِفُوْنَ ۖۗ بِاللّٰهِ

మేము కేవలం పరోపకారం చేసే, సంఘీభావం ఏర్పరిచే ఉద్దేశంతోనే అలా చేశాం' అనంటారు. 63. వారి హృదయాలలో ఉన్న దాని గురించి దైవానికి తెలుసు. కనుక నీవు వారిని ఉపేక్షించు. కాకపోతే బోధపరుస్తూ ఉండు. వారి మనసులలో నాటుకు పోయే విధంగా వారితో మాట్లాడు.

إِنْ أَرَدْنَآ إِلَّآ إِحْسَانًا وَتَوْفِيقًا ﴿٦٢﴾
أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ يَعْلَمُ ٱللَّهُ مَا فِى
قُلُوبِهِمْ فَأَعْرِضْ عَنْهُمْ وَعِظْهُمْ وَقُل
لَّهُمْ فِىٓ أَنفُسِهِمْ قَوْلًۢا بَلِيغًا ﴿٦٣﴾

---

ప్రతి బాధ్యతాయుతుడైన వ్యక్తిపై అమానతు (అప్పగింతల) బాధ్యత ఉంటుంది. దానిని అతడు సజావుగా – ఎవరివి వారికి – అప్పగించటం అవసరం. అలాగే ఎవరితోనైనా ఏదైనా వ్యవహారం చేయవలసి వచ్చినప్పుడు 'న్యాయం' వాంఛించేదే చేయాలి – వ్యవహారం తన మిత్రునిదైనా సరే, శత్రువుదైనా సరే. తాను చేసే తీర్పు, తాను ఇచ్చే సాక్ష్యం తన స్వప్రయోజనాలకు విఘాతంగా పరిణమించినా సరే సత్యానికి, న్యాయానికే బద్ధుడై ఉండాలి. ఎందుకంటే దేవుడు తెలియజేసిన దానిలోనే మేలుందిగాని, మన మనసు వాంఛించే దానిలో మేలు లేదు. ఒకవేళ ప్రభుత్వ వ్యవస్థకు అవకాశముంటే ముస్లింలు ఇస్లామీయ వ్యవస్థ స్థాపనకు కృషి చేయాలి. ఒకవేళ ప్రభుత్వ స్థాపనకు అవకాశం లేనపుడు వారు తమలోని నమ్మకస్తులైన వ్యక్తులను తమ నాయకునిగా చేసుకొని, వారి నుండి మార్గదర్శక సూచనలు పొందుతూ ధార్మిక జీవితం గడపాలి. ఏ విషయంలోనైనా అభిప్రాయ భేదం తలెత్తినపుడు ఆ విషయంలో దైవం మరియు దైవప్రవక్త తరఫున ఉన్న ఆజ్ఞను విధిగా శిరసావహించాలి. ప్రతి మనిషికీ విభేదించే స్వేచ్ఛ ఉంది. అయితే సామూహిక తీర్పును త్రోసిపుచ్చే స్వేచ్ఛ మాత్రం ఎవరికీ లేదు. సామూహిక వ్యవస్థ ముస్లిం సమాజం యొక్క సామాజిక అవసరం.

మదీనా నగరంలో – తొలికాలంలో – వివాదాస్పద విషయాలపై తీర్పు కొరకు రెండు న్యాయస్థానాలుండేవి. ఆ రెండింటిలో ఒకటి: యూదుల ఆధ్వర్యంలో మొదటి నుండే ఉన్న న్యాయస్థానం. రెండవది: దైవప్రవక్త ముహమ్మద్(స) హిజ్రత్ (మదీనా వలస) అనంతరం నెలకొల్పిన న్యాయస్థానం. ముస్లింలలో ఎవరైతే స్వార్థాన్ని వీడటానికి సిద్ధంగా లేరో, వారు తీర్పు తమకు అనుకూలంగా రాదనుకున్న కేసులను యూదుడైన కాబ్ బిన్ అష్రఫ్ ధర్మాసనానికి తీసుకెళ్ళేవారు. ఇది 'ఈమాన్' – (విశ్వాసాని)కి పూర్తిగా విరుద్ధం. మనిషి దైవనిర్ణయంపై సంతృప్తి చెందకుండా తన మనసు మెచ్చిన తీర్పును కాంక్షిస్తున్నట్లయితే. అతను ప్రకటించిన విశ్వాసం

విశ్వాసమే కాదు. అదొక బూటకం! అతను తన వైఖరిని సమర్ధించుకోవటానికి ఎన్ని అందమైన పదజాలాలు ప్రయోగించినా సరే అసత్యం సత్యమైపోదు. అయి నప్పటికీ అలాంటి వారితో పిడి వాదనకు దిగకుండా చేయాల్సిన ఉపదేశం చేస్తూ ఉండాలి.

64. మేము ఏ ప్రవక్తను పంపినా దైవాజ్ఞ ననుసరించి వారు అతనికి విధేయత చూపాలనే పంపాము. వారు తమ స్వయానికి అన్యాయం చేసుకున్నప్పుడు, వారు గనక నీ దగ్గరకు వచ్చి, క్షమాపణకై దైవాన్ని వేడుకుని ఉంటే, దైవప్రవక్త కూడా వారి క్షమాపణకై ప్రార్థించి ఉంటే, నిశ్చయంగా వారు దైవాన్ని క్షమాశీలిగా, కరుణాసాగరునిగా పొంది ఉండేవారు. 65. కనుక నీ ప్రభువు తోడు! వారు తమ మధ్యగల తగాదాలపై నిన్ను న్యాయనిర్ణేతగా అంగీకరించ నంతవరకూ, నీవు ఇచ్చిన తీర్పుపై తమ మనసులలో ఎలాంటి సంకోచానికి తావీయకుండా, దానిని హృదయ పూర్వ కంగా శిరసావహించనంత వరకూ వారు విశ్వాసులు కాజాలరు. 66. ఒకవేళ మేము గనక 'మీలో మీరు కొట్టుకు చావండి' లేదా 'మీ ఇండ్ల నుండి వెళ్ళి పోండి' అని వారిని ఆదేశించి ఉంటే, వారిలో అతి కొద్దిమంది మాత్రమే ఆజ్ఞాపాలన చేసి ఉండేవారు. దీనికి బదులు వారు తమకు ఆజ్ఞాపించబడిన విధంగా ఆచరించి ఉంటే, అది వారి పాలిట శ్రేయస్కరం అయి ఉండేది. విశ్వాసంలో అది వారికి స్థిరత్వాన్ని ఇచ్చి

وَمَآ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا لِيُطَاعَ
بِاِذْنِ اللّٰهِ ؕ وَلَوْ اَنَّهُمْ اِذْ ظَّلَمُوْٓا
اَنْفُسَهُمْ جَآءُوْكَ فَاسْتَغْفَرُوا اللّٰهَ
وَاسْتَغْفَرَ لَهُمُ الرَّسُوْلُ لَوَجَدُوا اللّٰهَ
تَوَّابًا رَّحِيْمًا ۝٦٤ فَلَا وَرَبِّكَ لَا
يُؤْمِنُوْنَ حَتّٰى يُحَكِّمُوْكَ فِيْمَا شَجَرَ
بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوْا فِيْٓ اَنْفُسِهِمْ حَرَجًا
مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوْا تَسْلِيْمًا ۝٦٥ وَلَوْ
اَنَّا كَتَبْنَا عَلَيْهِمْ اَنِ اقْتُلُوْٓا اَنْفُسَكُمْ اَوِ
اخْرُجُوْا مِنْ دِيَارِكُمْ مَّا فَعَلُوْهُ اِلَّا
قَلِيْلٌ مِّنْهُمْ ؕ وَلَوْ اَنَّهُمْ فَعَلُوْا مَا
يُوْعَظُوْنَ بِهٖ لَكَانَ خَيْرًا لَّهُمْ وَاَشَدَّ
تَثْبِيْتًا ۝٦٦ وَّاِذًا لَّاٰتَيْنٰهُمْ مِّنْ لَّدُنَّآ
اَجْرًا عَظِيْمًا ۝٦٧ وَّلَهَدَيْنٰهُمْ صِرَاطًا
مُّسْتَقِيْمًا ۝٦٨ وَمَنْ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوْلَ
فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ

مِنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ وَالشُّهَدَآءِ
وَالصّٰلِحِيْنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ
رَفِيْقًا ۝٦٩ ذٰلِكَ الْفَضْلُ مِنَ اللّٰهِ ۚ وَ
كَفٰى بِاللّٰهِ عَلِيْمًا ۝٧٠

ఉండేది. 67. అప్పుడు మేము మా వద్ద నుండి వారికి గొప్ప ప్రతిఫలం ప్రసాదించేవారము. 68. ఇంకా – వారికి రుజుమార్గదర్శనం చేయించేవారం. 69. ఎవడు దైవానికి, దైవ ప్రవక్తకు విధేయత చూపుతాడో, అతను దైవ కటాక్షం పొందినవారితో ఉంటాడు – అంటే ప్రవక్తలు, సత్యసంధులు, అమరవీరులు, సజ్జనులు. వారి సహచర్యం ఎంత మంచిది! 70. ఇది దేవుని తరఫు నుండి ప్రాప్తించే అనుగ్రహం. (నిజం గ్రహించటానికి) దేవుని జ్ఞానం చాలు.

---

దైవ ప్రవక్త వచ్చేది ప్రజలు అతని పట్ల భక్తి శ్రద్ధలు కనబరచాలని కాదు. అతని సన్నిధిలో మాటల ముత్యాల హారం సమర్పించుకోవాలని కూడా కాదు. మనిషి అతని ద్వారా జీవన విధానాన్ని తెలుసుకొని, ఆచరించేందుకే దైవప్రవక్త ఏతెంచుతాడు. ఈ విషయంలో మనిషి చాలా సెన్సెటివ్‌గా (సున్నితంగా) ఉండాలి. క్లిష్టతరుణంలో కూడా అతను ప్రవక్త విధేయత నుండి తప్పుకోరాదు. ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ తలెత్తినపుడు, వారిరువురి మధ్య మాటా మాటా పెరిగినపుడు కూడా మనిషి తన మనసును నిగ్రహించుకోవాలి. ఆ క్షణంలో కూడా అతను దైవప్రవక్త విధానానికే బద్ధుడై ఉండాలి. ఘర్షణ సమయంలో కూడా ప్రవక్త మార్గ దర్శకత్వాన్ని అనుసరించిన వ్యక్తే నిజానికి ప్రవక్తకు విధేయుడు. ప్రవక్త విధానం తన అభిరుచికి, తన ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నా సరే అతను హృదయపూర్వకంగా దానిని అంగీకరించాలి. అతను తన మనోమయ భావనను ఎల్లప్పుడూ సచేతనంగా ఉంచాలి. క్షణికావేశం వల్ల తప్పు జరిగినా వెంటనే తేరుకొని, తాను షైతాన్ అడుగులకు మడుగులొత్తానని గ్రహించాలి. అతను వెంటనే తన ప్రభువు వైపు మరలి వచ్చి, క్షమాపణ కోరుకోవాలి. ఎవరైతే తన మనోరథానికి ఎదురు దెబ్బ తగిలినపుడు ధర్మపథంపై నిలబడలేడో అతను గడ్డు సమయాలలో ధర్మంపై స్థిరంగా ఉంటాడని ఎలా ఆశించగలం? ఈ మార్గంలో అవసరమైతే స్వస్థలం వదలి హిజ్రత్ చేయవలసి ఉంటుంది. ధన ప్రాణాలను కూడా త్యాగం చేసి తన విశ్వాసాన్ని కాపాడుకోవలసి ఉంటుంది.

మనోవాంఛల దాస్యం, స్వీయ ప్రయోజనాల దాస్యం చేయటం వల్ల మనిషి కోల్పోయే అతి పెద్ద భాగ్యం రుజుమార్గం. అంటే ఏ రాచబాటను అనుసరించి మనిషి తన ప్రభువును చేరుకుంటాడో దానికి దూరమైపోతాడు. ఈ మార్గం ఏది? అనేది దైవగ్రంథంలో, దైవప్రవక్త(స) విధానంలో సుస్పష్టంగా ఉంది. కాని మనిషి తన ఆలోచనను ముందుగా ఏర్పరచుకున్న కొన్ని భావాలకు పరిమితం చేసుకున్నప్పుడు, విడమరచి చెప్పిన తరువాత కూడా అతను రుజుమార్గాన్ని చూడలేకపోతాడు. అతను మతధర్మాన్ని అధ్యయనం చేసినా తన కాంక్షలకు లోబడి చేస్తాడే తప్ప నిర్మలమైన మనసుతో చేయడు. అతని మదిలో ధర్మం గురించి తనదైన ఒక స్వీయ కల్పిత రూపచిత్రం నెలకొని ఉంటుంది. తాను విశ్వాసినని ప్రకటించుకుని కూడా అతను విశ్వాసానికి దూరంగా ఉంటాడు. ఇలాంటి వారు స్వర్గానికి ఎలా అర్హులవుతారు? అన్నిరకాల స్వప్రయోజనాలకు అతీతంగా, దేవునితో చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ, కడదాకా సత్యానికి సాక్షులుగా ఉంటూ, పవిత్రజీవితం గడిపిన వారే స్వర్గంలో నివసించేందుకు అర్హులు.

71. ఓ విశ్వాసులారా! ముందుగానే జాగ్రత్త పడండి. ఆ తరువాత వేర్వేరుగా గానీ, కలసికట్టుగా గానీ బయలు దేరండి. 72. మీలో జాప్యం చేసేవాడు కూడా ఉన్నాడు. పిదప ఏదయినా ఆపద వచ్చిపడితే, 'దేవుడు నాపై దయదలి చాడు. అందుకే నేను వారి వెంట లేను' అనంటాడు. 73. ఒకవేళ దేవుని అను గ్రహం మీకేదయినా ప్రాప్తిస్తే, మీకూ – అతనికీ మధ్య ఎలాంటి ప్రేమ బంధమే లేనట్లుగా మాట్లాడుతూ, 'అరెరె! నేను కూడా వారితోపాటే ఉంటే ఘన విజ యమే పొంది ఉండేవాడినే!' అంటాడు. 74. కాబట్టి పరలోకానికి బదులుగా ప్రాపంచిక జీవితాన్ని అమ్మి వేసినవారు దైవమార్గంలో పోరాడాలి. దైవమార్గంలో పోరాడినవారు చంపబడినా లేదా

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ خُذُوا۟ حِذْرَكُمْ
فَٱنفِرُوا۟ ثُبَاتٍ أَوِ ٱنفِرُوا۟ جَمِيعًا ۝ وَ
إِنَّ مِنكُمْ لَمَن لَّيُبَطِّئَنَّ فَإِنْ
أَصَٰبَتْكُم مُّصِيبَةٌ قَالَ قَدْ أَنْعَمَ ٱللَّهُ
عَلَىَّ إِذْ لَمْ أَكُن مَّعَهُمْ شَهِيدًا ۝ وَلَئِنْ
أَصَٰبَكُمْ فَضْلٌ مِّنَ ٱللَّهِ لَيَقُولَنَّ كَأَن لَّمْ
تَكُنۢ بَيْنَكُمْ وَبَيْنَهُۥ مَوَدَّةٌ يَٰلَيْتَنِى
كُنتُ مَعَهُمْ فَأَفُوزَ فَوْزًا عَظِيمًا ۝
فَلْيُقَٰتِلْ فِى سَبِيلِ ٱللَّهِ ٱلَّذِينَ
يَشْرُونَ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا بِٱلْءَاخِرَةِ

విజయం సాధించినా మేమతనికి గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాము. 75. అసలు మీకేమయింది? దైవమార్గంలో మీరెందుకు బలహీన స్త్రీ పురుషుల కోసం, పసిపిల్లల కోసం పోరాటం సలపటం లేదు? మరోవైపు వారు, 'ఓ ప్రభూ! దుర్మార్గులు ఉండే ఈ నగరం నుండి మమ్ము బయటికి తియ్యి. మా కొరకు నీ వద్ద నుండి ఒక రక్షకుణ్ణి నియమించు. మాకు అండగా నీ వద్ద నుండి ఒక సహాయకుణ్ణి ఏర్పాటు చెయ్యి' అని అర్థిస్తూ ఉన్నప్పటికీ (మీరు నిర్లిప్తంగా ఎందుకు ఉండిపోతున్నారు)? 76. విశ్వసించినవారు దైవమార్గంలో పోరాడుతారు. సత్యతిరస్కారులు షైతాను (తాగూత్) మార్గంలో పోరాడుతారు. కాబట్టి మీరు షైతాను సావాసులతో పోరాడండి. నిశ్చయంగా షైతాను రణనీతి చాలా బలహీనమైనది.

وَمَنْ يُّقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ فَيُقْتَلْ اَوْ
يَغْلِبْ فَسَوْفَ نُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ۝ وَ
مَا لَكُمْ لَا تُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ
وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ
وَالْوِلْدَانِ الَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ
اَخْرِجْنَا مِنْ هٰذِهِ الْقَرْيَةِ الظَّالِمِ
اَهْلُهَا ۚ وَاجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ وَلِيًّا ۚ
وَّاجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ نَصِيْرًا ۝
اَلَّذِيْنَ اٰمَنُوْا يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ
اللّٰهِ ۚ وَالَّذِيْنَ كَفَرُوْا يُقَاتِلُوْنَ فِيْ
سَبِيْلِ الطَّاغُوْتِ فَقَاتِلُوْٓا اَوْلِيَآءَ
الشَّيْطٰنِ ۚ اِنَّ كَيْدَ الشَّيْطٰنِ كَانَ ضَعِيْفًا ۝ ع

---

ఈ ప్రపంచం పరీక్షానిలయం. అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరికీ ఆచరణా స్వాతంత్ర్యం ఇవ్వబడింది. ఇక్కడ దుష్ట శక్తులకు కూడా అవకాశం కల్పించబడింది. వారు దైవదాసులను తమ దుష్ట చేష్టలకు గురి చేస్తుంటారు. అలాగే ఇక్కడ దేవుని సజ్జన దాసులు దుర్మార్గుల ద్వారా ఎదురయ్యే బాధలపై సహనం వహిస్తూ తమ విశ్వాసం (ఈమాన్) పై స్థిరంగా నిలబడవలసి ఉంటుంది. విశ్వాసులు దైవవిరోధుల విషయంలో సదా అప్రమత్తంగా ఉండాలి. శాంతియుతమైన ఉపాయాల ద్వారా, తమ యుద్ధ సన్నాహాల ద్వారా కూడా తమ రక్షణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి. విడివిడిగానూ, కలసి కట్టుగానూ శత్రువును ఎదిరించాలి. అదలా వుంచితే ముస్లింల శ్రేణులలో కూడా తప్పాతాలు సరుకు ఉంటుంది. ఉహుద్ యుద్ధ సందర్భంగా ఇది వెల్లడయ్యింది కూడా. అలాంటి వారు ప్రపంచంలో ఏవిధమైన రిస్కు తీసుకోకుండానే పరలోక సుఖాలను జుర్రుకోవాలను కుంటున్నారు.

వారు ప్రాపంచిక లాభాలు ఉన్న పనుల కోసం సర్వ శక్తుల్ని ఒడ్డుతారు. కాని ప్రాపంచిక లాభం లేదనుకున్న పని నుండి మెల్లగా జారుకుంటారు. అందుకోసం చాలా అందమైన సంజాయిషీ కూడా ఇచ్చుకుంటారు. ఇలా ఎందుకంటే వారు ఇస్లాంను స్వీకరించినప్పటికీ వారు ఈ ప్రాపంచిక వ్యామోహంలోనే ఊపిరి పీలుస్తున్నారు. పరలోకమే అసలు ప్రాధాన్యత ఇవ్వదగిన వస్తువు అని వారికి అవగతమైనట్లయితే వారి ధోరణి ఈ విధంగా ఉండేది కాదు. దైవమార్గంలో పోరాడే అసలు సిసలు యోధుడు కేవలం పరలోకాన్ని ఆశిస్తాడు. అతను ఇహలోక సుఖసౌఖ్యాలను, స్వలాభాలను త్యాగం చేసి దైవమార్గంలో ముందుకు దూసుకు పోతాడు. తన శరీరానికి ఓ చిన్న గాయమైనా అవకుండానే గొప్ప జేజేలు అందు కోవాలన్న కాంక్ష అతనిలో ఉండదు.

కేవలం దైవ ప్రీతికోసం నడుంబిగించిన దైవదాసునికి ఎదురయ్యే బాధలే అసలు దైవమార్గంలో పోరాటం అంటే. అతడు జనులను నరకయాతన గురించి భయపెడతాడు. జనులను స్వర్గం వైపునకు పిలుస్తాడు. ఎవరితోనూ భౌతికమైన లేదా రాజకీయ పరమైన కొట్లాటలకు దిగడు. అయినాసరే దుష్టులు అతనిపై కయ్యానికి కాలు దువ్వుతారు. ఇలాంటి వారే షైతాన్ అడుగులకు మడుగులొత్తేవారు. ఎందుకంటే అతని మాటను వినటం వల్ల తమలోని 'అహం' దెబ్బతిన్నట్లు ఉంటుంది. అతని సందేశం గనక సర్వవ్యాప్తమైతే తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని వారికి భయం. అతను సమర్పించిన నిదర్శనాలను ఎదుర్కోవటానికి వారి దగ్గర ఏ ప్రమాణమూ ఉండదు. అందుకే వారు కయ్యానికి కాలు దువ్వుతారు. కవ్వింపు చర్యలు మొదలెడతారు.

77. 'మీ చేతుల్ని ఆపి ఉంచండి, నమాజును స్థాపించండి. జకాత్ ఇవ్వండి' అని ఆజ్ఞాపించబడిన వారిని నీవు చూడలేదా? ఇప్పుడు యుద్ధం చేయమని వారిని ఆదేశిస్తే జనులలోని ఒక వర్గం దైవానికి భయపడవలసిన రీతిలో జను లకు భయపడసాగింది. లేదా అంత కంటే ఎక్కువగానే! వారిలా అంటున్నారు: 'నీవు మాపై యుద్ధాన్ని ఎందుకు రుద్దావు? మరికొంత వ్యవధి మాకు ఎందుకు ఇవ్వలేదు?' వారితో ఇలా అను:

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ قِيلَ لَهُمْ كُفُّوا
أَيْدِيَكُمْ وَأَقِيمُوا الصَّلَوٰةَ وَآتُوا
الزَّكَوٰةَ ۚ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ الْقِتَالُ
إِذَا فَرِيقٌ مِّنْهُمْ يَخْشَوْنَ النَّاسَ
كَخَشْيَةِ اللَّهِ أَوْ أَشَدَّ خَشْيَةً ۚ وَقَالُوا
رَبَّنَا لِمَ كَتَبْتَ عَلَيْنَا الْقِتَالَ ۚ لَوْلَا
أَخَّرْتَنَا إِلَىٰ أَجَلٍ قَرِيبٍ ۗ قُلْ مَتَاعُ

الدُّنْيَا قَلِيلٌ ۚ وَالْآخِرَةُ خَيْرٌ لِّمَنِ
اتَّقَىٰ وَلَا تُظْلَمُونَ فَتِيلًا ﴿٧٧﴾ أَيْنَمَا
تَكُونُوا يُدْرِككُّمُ الْمَوْتُ وَلَوْ كُنتُمْ فِي
بُرُوجٍ مُّشَيَّدَةٍ ۗ وَإِن تُصِبْهُمْ حَسَنَةٌ
يَقُولُوا هَٰذِهِ مِنْ عِندِ اللَّهِ ۖ وَإِن
تُصِبْهُمْ سَيِّئَةٌ يَقُولُوا هَٰذِهِ مِنْ
عِندِكَ ۚ قُلْ كُلٌّ مِّنْ عِندِ اللَّهِ ۖ
فَمَالِ هَٰؤُلَاءِ الْقَوْمِ لَا يَكَادُونَ
يَفْقَهُونَ حَدِيثًا ﴿٧٨﴾ مَّا أَصَابَكَ مِنْ
حَسَنَةٍ فَمِنَ اللَّهِ ۖ وَمَا أَصَابَكَ مِن
سَيِّئَةٍ فَمِن نَّفْسِكَ ۚ وَأَرْسَلْنَاكَ
لِلنَّاسِ رَسُولًا ۚ وَكَفَىٰ بِاللَّهِ
شَهِيدًا ﴿٧٩﴾

'ప్రాపంచిక లాభం బహు స్వల్పం. ధర్మ పరాయణుడైన వ్యక్తికి పరలోకమే మేలైనది. మీకు అణువంత అన్యాయం కూడా జరగదు.
78. మీరెక్కడ ఉన్నాసరే, మీరు పటిష్టమయిన కోటలలో ఉన్నాసరే, మృత్యువు మిమ్మల్ని కబళిస్తుంది. ఒకవేళ వారికి గనక ఏదయినా మంచి జరిగితే, 'ఇది దేవుని తరఫు నుండి' అంటారు. అదే వారికేదయినా చెడు జరిగితే, 'ఇది నీ మూలంగానే వాటిల్లింది' అంటారు. వారికి చెప్పు: 'ఇదంతా దేవుని తరఫుననే జరుగుతుంది.' అసలు వారికేమయింది, వారు ఈ మాత్రం విషయాన్నీ అర్థం చేసుకోరేమిటి?
79. నీకు ఏ మేలు ఒనగూడినా అది దేవుని తరఫుననే. నీకు ఏ కీడు కలిగినా అది నీ మూలంగానే. (ఓ ప్రవక్తా!) మేము నిన్ను ప్రజల వద్దకు సందేశహరునిగా చేసి పంపాము. దీనికి దేవుని సాక్ష్యమే చాలు.

---

హిజ్రత్‌కు పూర్వం ఇస్లాం వ్యతిరేకులు ముస్లింలను తీవ్రంగా వేధించేవారు. వారిని కొట్టడం, వారి ఆర్థిక ఒనరులను కొల్లగొట్టడం, మస్జిదె హరాంలో వారు ఆరాధన చేయకుండా అడ్డుకోవటం, వారికి ధర్మప్రచారం చేసుకునే అనుమతి ఇవ్వకపోవటం, వారు తమ ఇల్లూ – వాకిలి విడిచిపోయే అనివార్య పరిస్థితిని సృష్టించటం మొదలగు చర్యలన్నింటినీ వారు తమ కొరకు ధర్మసమ్మతంగా భావించేవారు. ఏ వ్యక్తి ఇస్లాం స్వీకరించినా అతనిపై నలువైపుల నుండీ ఒత్తిడిని పెంచి, అతను తన పూర్వాశ్రమానికి తిరిగి రాక తప్పని పరిస్థితిని సృష్టించేవారు. ఇస్లాం వ్యతిరేకుల ఈ ఆగడాలకు ప్రతిగా వారిపై యుద్ధం చేయటం ముస్లింలకు సూత్రప్రాయంగా ధర్మ సమ్మతమే. అందుకే ముస్లింలు యుద్ధానికి అనుమతించమని దైవప్రవక్త(స)కు పదేపదే విజ్ఞప్తి చేసేవారు. కాని దైవప్రవక్త(స) అందుకు సమ్మతించేవారు కాదు. నాకింకా యుద్ధాజ్ఞ రాలేదు అని చెప్పేవారు. మీరు ఓపిక

పట్టండి. నమాజు చేయండి. జకాత్ చెల్లిస్తూ ఉండండి అని బోధించేవారు. ఎందుకంటే సమయానికి ముందే చర్యకు దిగటం ఇస్లాం పద్ధతి కాదు. తమ శత్రువుకు వ్యతిరేకంగా సైనిక చర్య తీసుకొనే శక్తి అప్పట్లో మక్కాలోని ముస్లింలకు లేదు. ఆ సమయంలో మక్కా వారికి వ్యతిరేకంగా కరవాలం చేబూనటమంటే తమ కష్టాలను మరింతగా పెంచుకోవటమే. వ్యక్తిగత స్థాయిలో వేధిస్తున్న శత్రువులను కవ్వించి, వారంతా కలసికట్టుగా తమకు వ్యతిరేకంగా యుద్ధ సన్నాహాలను చేసేందుకు 'కారణాన్ని' సమకూర్చటమే. ఎవరిపై నైనా సైనిక చర్య గైకొనాలంటే సామూహికంగా తగు సన్నాహాలు చేసుకోవాలి. ఆ స్థితి లేదు గనుక ముస్లింలకు తొలుత వ్యక్తిగత స్థాయి ఆదేశాలు ఇవ్వబడ్డాయి. అంటే దైవానికి భయపడుతూ జీవించండి. సాటి మానవుల హక్కులు నెరవేర్చండి. నమాజు ద్వారా దైవంతో సంబంధాన్ని దృఢతరం చేసుకోండి. దైవమార్గంలో ఎదురయ్యే కష్టనష్టాలను సహిస్తూ ఉండండి.

దివ్యఖుర్ఆన్‌లో 'త్యాగానికి సిద్ధంగా ఉండండి' అనే ఆజ్ఞలు వచ్చినపుడు స్వలాభాన్ని ఆపేక్షించే వారికి తమ ఆశాసౌధం కుప్పకూలుతున్నట్లే కనిపించింది. వారు తమ బలహీనతను కప్పిపుచ్చుకోవటానికి రకరకాల కబుర్లు చెప్పసాగారు. ఉహుద్ యుద్ధంలో జరిగిన ఓటమికి దైవప్రవక్త(స) రణనీతే కారణమని చెప్పి, ప్రవక్త యెడల ప్రజలలో అనుమానాలు రేకెత్తించసాగారు. లాభం చేకూరినపుడు, దానిని దైవకృపగా అభివర్ణించి తమ ధార్మికతను చాటుకునే వారు – దైవాన్ని నమ్మిన మనిషి తన మనోవాంఛ ప్రకారం పోవటానికి అవకాశం ఉంటుందేమోగాని, దైవసందేశహరుని నమ్మిన తరువాత మాత్రం అతనితో సహకరించటం అవశ్యమై పోతుంది. ఇదే మనిషికి చాలా కష్టమైన పని.

80. ప్రవక్తకు విధేయత చూపినవాడు దేవునికి విధేయత చూపినట్లే. మరెవడు వెనుతిరిగిపోయాడో అలాంటి వారిపై మేము నిన్ను కాపలాదారుగా చేసి పంపలేదు. 81. 'సరే, మేము విధేయతకు ఒప్పుకున్నాము' అని వారంటున్నారు. నీ దగ్గరి నుండి నిష్క్రమించిన తరువాత వారిలోని ఒక వర్గం, తాను చెప్పిన దానికి వ్యతిరేకంగా సంప్రతింపులు సాగిస్తుంది. దేవుడు వారి రహస్య మంతనాలను వ్రాసుకుంటు

مَنْ يُّطِعِ الرَّسُوْلَ فَقَدْ اَطَاعَ اللّٰهَ ۚ وَ
مَنْ تَوَلّٰى فَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ
حَفِيْظًا ۝ وَيَقُوْلُوْنَ طَاعَةٌ ۡ فَاِذَا
بَرَزُوْا مِنْ عِنْدِكَ بَيَّتَ طَآئِفَةٌ مِّنْهُمْ
غَيْرَ الَّذِيْ تَقُوْلُ ۭ وَاللّٰهُ يَكْتُبُ مَا
يُبَيِّتُوْنَ ۚ فَاَعْرِضْ عَنْهُمْ وَتَوَكَّلْ عَلَى
اللّٰهِ ۭ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ۝ اَفَلَا

న్నాడు. కనుక నీవు వారిని పట్టించుకోకు. దేవునిపైనే భారం మోపు. భారం మోపటానికి దేవుడు చాలు. 82. ఏమిటి, వారు ఖుర్ఆన్‌పై చింతన చేయరా? ఒకవేళ ఇది దేవుని నుండి గాక వేరొకరి తరపు నుండి వచ్చి ఉంటే ఇందులో తీవ్రమయిన విభేదం (వైరుధ్యం) కానవచ్చేది. 83. వారికేదయినా శాంతియుతమయిన లేదా భీతిగొలిపే విషయం అందినపుడు దానిని ఇట్టే వ్యాపింపజేస్తారు. ఒకవేళ వారు దానిని దైవప్రవక్త వద్దకుగానీ, తమలోని బాధ్యతాయుతులయిన వ్యక్తుల వరకు గానీ చేరవేస్తే, వారిలో విషయావగాహన కలవారు దాని వాస్తవికతను తెలుసుకునేవారు. మీపై దైవానుగ్రహం, ఆయన కారుణ్యం గనక లేక పోయినట్లయితే కొద్దిమంది తప్ప మీరంతా షైతాను వెంటపడేవారు.

يَتَدَبَّرُوْنَ الْقُرْاٰنَ ۭ وَلَوْ كَانَ مِنْ
عِنْدِ غَيْرِ اللّٰهِ لَوَجَدُوْا فِيْهِ اخْتِلَافًا
كَثِيْرًا ۝82 وَاِذَا جَاۗءَھُمْ اَمْرٌ مِّنَ
الْاَمْنِ اَوِ الْخَوْفِ اَذَاعُوْا بِهٖ ۭ وَلَوْ
رَدُّوْهُ اِلَى الرَّسُوْلِ وَاِلٰٓى اُولِي الْاَمْرِ
مِنْھُمْ لَعَلِمَهُ الَّذِيْنَ يَسْتَنْۢبِطُوْنَهٗ
مِنْھُمْ ۭ وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ
وَرَحْمَتُهٗ لَاتَّبَعْتُمُ الشَّيْطٰنَ اِلَّا
قَلِيْلًا ۝83

---

దైవ సందేశహరుణ్ణి నమ్మటమంటే “తనలాంటి ఒక మానవ మాత్రుణ్ణి” నమ్మటమే. ఈ కారణంగానే మనిషి దేవుణ్ణి నమ్ముతాడు గాని దైవసందేశహరుణ్ణి నమ్మటానికి ముందుకు రాడు. కాని మనిషికి ఇదే అసలు పరీక్ష. అతను దైవ సందేశహరుణ్ణి తెలుసుకొని, అతని పక్షాన నిలబడ్డవాడే ఆ పరీక్షలో ఉత్తీర్ణత పొందుతాడు. దైవసందేశహరుని వ్యవహారాన్ని మనిషి దైవవ్యవహారంగా భావించనపుడు అతను ఆ విషయంలో గంభీరంగా ఆలోచించలేడు. ముందర ‘సరే’ అంటాడు. కాని వెనకాల మాత్రం తన పూర్వ వైఖరి పైనే పాతుకు పోతాడు. దైవసందేశహరునికి వ్యతిరేకంగా ఎంతో అనుచితమైన వ్యాఖ్యలు చేస్తాడు. దైవసందేశహరునికి వ్యతిరేకంగా ఈ రకంగా వ్యవహరించిన వారు, దైవసన్నిధిలో తమకేమీ తెలియదని చెప్పి తప్పించుకోలేరు. మనిషి గనక ప్రశాంత చిత్తంతో ఆలోచిస్తే దైవ సందేశహరుని సత్యతను తెలుసుకోవటానికి తాను పారాయణం చేసే దైవగ్రంథమే చాలు.

ఖుర్ఆన్ దైవ వాక్కు అనటానికి ఒక స్పష్టమైన ఆధారం ఏమిటంటే; అందులోని ఏ విషయం కూడా సత్యవిరుద్ధంగా ఉండదు. మానవ నైజానికి విరుద్ధమైన అంశం కూడా అందులో ఎక్కడా కనిపించదు. పూర్వ ఆకాశ గ్రంథాలలోని ఏదేని యదార్థంతో వ్యాఘాతం చెందే విషయం కూడా ఇందులో లేదు. వాస్తవిక సంఘటనలతో ఇది పూర్తిగా సమన్వయం చెందుతుంది. ఇది దైవవాక్కు అనటానికి ఖచ్చితమైన నిరూపణ. ఇలాంటి సత్యం ముందుకు వచ్చేసినపుడు మనిషి చిత్తశుద్ధితో దానిని అర్థం చేసుకొనేందుకు కృషి చేయాలి. ఖుర్ఆన్‌పై 'యోచన' చేసిన వానికి తెలిసివస్తుంది – అది ఎన్నో విషయాలలో విభేదాలకు తావులేనిదని. యోచన చేయని వానికి ప్రళయం వరకూ ఆక్షేపణలు తెలిపే ద్వారం తెరచుకునే ఉంటుంది.

ఇస్లామీయ సమాజంలోని వ్యక్తులు ఆత్మ విమర్శ చేసుకునేవారై ఉండాలి. వారు ఏ వ్యవహారాన్ని అయినా తమలోని సమంజసమైన వ్యక్తికి అప్పగించి, అతని మార్గదర్శకత్వానికి అంగీకరించాలి. ఈ సుగుణమే సామూహిక జీవనంలో వారిని షైతాన్ ప్రమేయం నుండి కాపాడుతుంది. మనిషి గనక తన్ను తాను తెలుసుకోకపోతే, తన వద్ద ప్రతిభ లేకపోయినప్పటికీ సున్నితమైన విషయాలలో తలదూర్చి, తన ఆత్మకు అన్యాయం చేసుకుంటాడు. ఇతరులను కూడా ఇరకాటంలో పెట్టేస్తాడు. సామూహిక వ్యవహారాలలో చెప్పటం కన్నా నిశ్శబ్దంగా ఉండటం చాలా అవసరం. మనిషి తాను విన్న దానిని నలుగురి ముందూ చెప్పుకుంటూ తిరగటమంటే షైతాన్‌కు ఊతమివ్వటమే.

84. కనుక నీవు దైవమార్గంలో పోరాడు. నీవు నీ స్వవిషయంలో తప్ప మరెవరి విషయంలోనూ బాధ్యుడవు కావు. అయితే నీవు విశ్వాసులను (దుష్టశిక్షణ, శిష్ట రక్షణ నిమిత్తం) ప్రేరేపిస్తూ ఉండు. త్వరలోనే దేవుడు అవిశ్వాసుల పీచాన్ని అణచవచ్చు. దేవుడు మహాశక్తిశాలి, చాలా కఠినంగా శిక్షించేవాడు. 85. ఎవరయినా ఒక మంచి విషయం కొరకు సిఫారసు చేస్తే, అందులో అతనికీ వాటా ఉంటుంది. మరెవరయినా దానికి వ్యతి రేకంగా మాట్లాడితే, అందులో అతనికీ భాగం ఉంటుంది. దేవుడు సమస్తాన్నీ పర్యవేక్షిస్తూ ఉన్నాడు. 86. ఎవరయినా మిమ్మల్ని దీవించినపుడు, మీరు కూడా

فَقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ ۚ لَا تُكَلَّفُ إِلَّا
نَفْسَكَ ۚ وَحَرِّضِ الْمُؤْمِنِينَ ۖ عَسَى
اللَّهُ أَن يَكُفَّ بَأْسَ الَّذِينَ كَفَرُوا ۚ وَ
اللَّهُ أَشَدُّ بَأْسًا وَأَشَدُّ تَنكِيلًا ﴿٨٤﴾ مَّن
يَشْفَعْ شَفَاعَةً حَسَنَةً يَكُن لَّهُ نَصِيبٌ
مِّنْهَا ۖ وَمَن يَشْفَعْ شَفَاعَةً سَيِّئَةً
يَكُن لَّهُ كِفْلٌ مِّنْهَا ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ
كُلِّ شَيْءٍ مُّقِيتًا ﴿٨٥﴾ وَإِذَا حُيِّيتُم

بِتَحِيَّةٍ فَحَيُّوا بِأَحْسَنَ مِنْهَا أَوْ
رُدُّوهَا ۗ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَيْءٍ
حَسِيبًا ﴿٨٦﴾ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ
لَيَجْمَعَنَّكُمْ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ لَا رَيْبَ
فِيهِ ۗ وَمَنْ أَصْدَقُ مِنَ اللَّهِ حَدِيثًا ﴿٨٧﴾

వారిని అంతకంటే ఉత్తమ రీతిలో దీవించండి. లేదా కనీసం అదే విధం గానయినా స్పందించండి. నిశ్చయంగా దేవుడు ప్రతి దానికీ లెక్క తీసుకోను న్నాడు. 87. అల్లాహ్‌యే నిజ ఆరాధ్య దైవం. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేదు. ఆయన మీ అందరినీ ప్రళయదినాన సమావేశ పరుస్తాడు. అది రావటంలో సందేహానికి తావేలేదు. అల్లాహ్ మాటను మించిన నిజమయిన మాట మరెవరిది కాగలదు?

---

ధార్మికత యొక్క ఒక స్వరూపం ఏమిటంటే మనిషి ఆచరణాత్మకంగా యథాస్థితిలో ఉండటం, తన నిజ జీవితంలో ఎలాంటి పరివర్తన చేయకుండా ఉండటం. అయితే పైపైన కొన్ని పనులు చేసుకొని తాను ధార్మికుణ్ణి అయిపోయానని తలపోయటం సరికాదు. ఇలాంటి ధర్మావలంబన వల్ల ఎవరికీ ఎలాంటి అడ్డంకి ఏర్పడదు. అలాంటి వ్యక్తిని ఎవరూ తమ వ్యతిరేకిగా భావించరు. అయితే ధర్మం త్యాగాన్ని కోరినపుడు, మనిషి తాను నిర్మించుకున్న ఆశాసౌధాన్ని కూల్చివేయాల్సిన పరిస్థితి ఏర్పడినపుడు మనుషులు రెండు వర్గాలుగా చీలిపోతారు. వారిలో ఒక వర్గం సత్య సందేశాన్ని వ్యతిరేకించే వర్గం. వీళ్ళు కొన్ని చవుకబారు ప్రదర్శనల ద్వారా తమ ధార్మికతను చాటుకుని ఉంటారు. అందుకే వీరు త్యాగాలతో కూడుకున్న ధర్మానికి విరోధులైపోతారు. ఎందుకంటే ఇలాంటి ధర్మాన్ని అవలంబించటమంటే వారి పెద్దరికానికి నీళ్లు వదులు కోవటమే. ఇకపోతే రెండవ వర్గం: అది సత్య బలం ఉన్నది. దాని నైజంలో చేవ ఉంది. అది వస్తువుల్ని స్వప్రయోజనాల నుండి పైకి వచ్చి, ఉన్నత దృష్టితో చూస్తుంది. ఒక విషయం సత్యమని రూఢీ అయిందంటే చాలు, దానిని గ్రహించటానికి ఆ ఒక్క సంఘటనే దానికి సరిపోతుంది. పరిస్థితుల స్వరూపం ఒక్కోసారి ఎంత భయానకంగా మారిపోతుందంటే సత్యానికి సమర్ధనగా నోరుతెరచి ఒక మాట అనటం కూడా జిహాద్‌కు సమానంగా ఉంటుంది. దానికి బదులుగా సత్యం విషయంలో మౌనంగా ఉండిపోవటం లేదా వ్యతిరేక వైఖరిని అవలంబించటం బహుమానానికి పాత్రునిగా నిలుపుతుంది. మొత్తానికి సిసలైన విశ్వాసులకు ఎల్లప్పుడూ ఒకే విధమైన ఆజ్ఞ ఉంటుంది–అదేమంటే, వారు సాధారణ సామాజిక సంబంధాలను ప్రభావితం కాకుండా చూడటం. సైద్ధాంతిక విభేదాలు

ఉన్నప్పటికీ అవతలి వారితో నైతికంగా మంచిగానే మెలగాలి. ముస్లింలు తమ వైఖరిని అన్యుల ప్రతిచర్యను పురస్కరించుకుని అవలంబించకూడదు. పైగా వారి వైఖరి ఇలాంటి విషయాలను ఉపేక్షించేదిగా ఉండాలి. ఎవరికి ఏ ప్రతిఫలం ఇవ్వాలి? ఎవరికోసం ఏ నిర్ణయం గైకొనాలి? అనేది దైవాధీనం.

గడ్డు పరిస్థితులలో సత్య సందేశ ప్రక్రియను సజీవంగా ఉంచటానికి సందేశ ప్రదాత చేయాల్సిందేమిటంటే – జనులు తన వెంట వచ్చినా లేదా తనను అంటరానివాడుగా చూసినా అతను మాత్రం తానున్న స్థితిపై నిలకడగా ఉండాలి. క్లిష్టపరిస్థితుల్లో సత్యసందేశకుడు కనబరచే స్థయిర్యం అతన్ని దేవుని ప్రత్యేక సహాయానికి పాత్రునిగా చేస్తుంది. దీనికి ఒక ఉదాహరణ ఉహుద్ యుద్ధం తర్వాత 'బద్రె సుగ్రా'లో సంభవించిన సంఘటన! మదీనా ప్రజలు గడ్డు పరిస్థితిలో ఉన్నారు. కేవలం 70మంది మాత్రమే దైవప్రవక్త(స) వెంట బయలు దేరారు. అయితే ఈ చిన్న బృందానికి దేవుని అపూర్వ తోడ్పాటు లభించింది. మక్కావారి గుండెల్లో దడ పుట్టింది. అందుకే వారు ప్రవక్త సహచరులను ఎదుర్కోవటానికి భయపడి తోక ముడిచారు. సత్యతిరస్కారుల పీచమణచాలన్నది దైవ సంప్రదాయం. అయితే దైవధర్మ ధ్వజవాహకులు పరిమిత ఒనరులున్నప్పటికీ దైవవిరోధులను ప్రతిఘటించ టానికి సన్నద్ధులైనపుడే దేవుని ఈ సంప్రదాయం సంభవిస్తుంది.

88. మరి మీకేమైపోయింది, కపటుల విషయంలో మీరెందుకు రెండు వర్గా లుగా విడిపోతున్నారు? వాస్తవానికి దేవుడు వారు మూటకట్టుకున్న దాని కారణంగా వారిని వెనక్కి మరల్చివేశాడు. ఏమిటి, దేవుడు అపమార్గం పట్టించిన వారిని మీరు సన్మార్గానికి తేదలుస్తు న్నారా? దేవుడు దారి తప్పించిన వారి కోసం నీవు ఎన్నటికీ దారి కనుగొనలేవు. 89. వారు తిరస్కరించినట్లుగానే మీరూ తిరస్కారులు కావాలని, వారూ మీరూ అంతా సమానులైపోవాలని వారు కోరు కుంటున్నారు. కాబట్టి వారు దైవ మార్గంలో హిజ్రత్ (ప్రస్థానం) చేయ

فَمَا لَكُمْ فِي الْمُنٰفِقِيْنَ فِئَتَيْنِ وَاللّٰهُ
أَرْكَسَهُمْ بِمَا كَسَبُوْا ۚ أَتُرِيْدُوْنَ أَنْ
تَهْدُوْا مَنْ أَضَلَّ اللّٰهُ ۖ وَمَنْ يُّضْلِلِ
اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ سَبِيْلًا ﴿٨٨﴾ وَدُّوْا لَوْ
تَكْفُرُوْنَ كَمَا كَفَرُوْا فَتَكُوْنُوْنَ سَوَآءً
فَلَا تَتَّخِذُوْا مِنْهُمْ أَوْلِيَآءَ حَتّٰى
يُهَاجِرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ ۚ فَإِنْ تَوَلَّوْا
فَخُذُوْهُمْ وَ اقْتُلُوْهُمْ حَيْثُ
وَجَدْتُّمُوْهُمْ ۖ وَ لَا تَتَّخِذُوْا مِنْهُمْ

నంతవరకూ, వారిలో ఎవరినీ మీ మిత్రులుగా చేసుకోకండి. వారు గనక ఇందుకు అంగీకరించకపోతే, వారెక్కడ కనబడితే అక్కడ పట్టుకుని తుదముట్టించండి. వారిలో ఎవరినీ మీ స్నేహితునిగా, సహాయకునిగా చేసుకోకండి.

90. అయితే మీతో ఒడంబడిక జరిగి ఉన్న వారితో చేరిపోయిన వారికి దీని నుండి మినహాయింపు ఉంది. లేదా ఇటు మీతోనూ, అటు తమ వర్గం వారితోనూ యుద్ధం చేయటానికి మనసొప్పక మీ వద్దకు వచ్చేసిన వారికి కూడా దీని నుండి మినహాయింపు ఉంది. దేవుడే గనక కోరుకుని ఉంటే వారికి మీపై ప్రాబల్యం వొసగేవాడే. అప్పుడు వారూ మీతో పోరాడి ఉండేవారు. కనుక వారు మీ జోలికి రాకుండా ఉంటే, మీపై కయ్యానికి కాలుదువ్వకుండా, మీతో సంధికి ప్రయత్నిస్తూ ఉన్నట్లయితే, దేవుడు మీకున్నూ వారికి వ్యతిరేకంగా చర్య గైకొనేందుకు అనుమతిని ఇవ్వడు.

91. మరో రకం జనులు కూడా మీకు తారసపడతారు. వారు ఇటు మీతోనూ శాంతియుతంగా ఉండాలని, అటు తమ జాతి జనులతోనూ శాంతియుతంగా ఉండాలని కోరుకుంటారు. కాని ఉపద్రవం జనించినపుడు మాత్రం అందులో ఉరుకుతారు. వారు గనక మీ యెడల తటస్థంగా ఉండకపోతే, మీతో సంధికి యత్నించకపోతే, మీ నుండి తమ

وَلِيًّا وَّ لَا نَصِيْرًا ﴿٨٩﴾ اِلَّا الَّذِيْنَ
يَصِلُوْنَ اِلٰى قَوْمٍ ۢ بَيْنَكُمْ وَ بَيْنَهُمْ مِّيْثَاقٌ
اَوْ جَآءُوْكُمْ حَصِرَتْ صُدُوْرُهُمْ اَنْ
يُّقَاتِلُوْكُمْ اَوْ يُقَاتِلُوْا قَوْمَهُمْ ؕ وَ لَوْ
شَآءَ اللّٰهُ لَسَلَّطَهُمْ عَلَيْكُمْ فَلَقٰتَلُوْكُمْ ۚ
فَاِنِ اعْتَزَلُوْكُمْ فَلَمْ يُقَاتِلُوْكُمْ وَ اَلْقَوْا
اِلَيْكُمُ السَّلَمَ ۙ فَمَا جَعَلَ اللّٰهُ لَكُمْ
عَلَيْهِمْ سَبِيْلًا ﴿٩٠﴾ سَتَجِدُوْنَ اٰخَرِيْنَ
يُرِيْدُوْنَ اَنْ يَّاْمَنُوْكُمْ وَ يَاْمَنُوْا
قَوْمَهُمْ ؕ كُلَّمَا رُدُّوْۤا اِلَى الْفِتْنَةِ
اُرْكِسُوْا فِيْهَا ۚ فَاِنْ لَّمْ يَعْتَزِلُوْكُمْ وَ
يُلْقُوْۤا اِلَيْكُمُ السَّلَمَ وَ يَكُفُّوْۤا اَيْدِيَهُمْ
فَخُذُوْهُمْ وَ اقْتُلُوْهُمْ حَيْثُ
ثَقِفْتُمُوْهُمْ ؕ وَ اُولٰٓئِكُمْ جَعَلْنَا لَكُمْ
عَلَيْهِمْ سُلْطٰنًا مُّبِيْنًا ﴿٩١﴾ ع

చేతులను ఆపి ఉంచకపోతే మీరు వారిని పట్టుకోండి. ఎక్కడ దొరికితే అక్కడే వారిని సంహరించండి. వారికి వ్యతిరేకంగా చర్య గైకొనేందుకు మేము మీకు స్పష్టమయిన ప్రమాణాన్ని ఇచ్చాము.

---

మనిషి దైవధర్మాన్ని అవలంబించిన మీదట అతని జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వస్తాయి. ఎన్నో పరీక్షల ద్వారా అతను తన ధర్మావలంబనలో చిత్తశుద్ధి కలవాడో కాడో తేల్చటం జరుగుతుంది. అలాంటి పరీక్షలలో ఒకటి 'హిజ్రత్' (ప్రస్థానం, వలస). అంటే ధర్మమార్గంలో ప్రాపంచిక ప్రయోజనాలు, ఉద్దేశ్యాలు తారసపడినపుడు వాటిని వదలి దైవమార్గం వైపునకు ముందడుగు వేయటం. ఆఖరికి బంధుమిత్రులను, ఇల్లూవాకిలిని వదలిపోవలసి వచ్చినాసరే వెనుకంజ వేయకపోవటం. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనపుడు తన స్వలాభాలను వదలి సత్య ధర్మం వైపునకు వెళ్ళినవాడు సత్యంతో తన హృదయపూర్వక సంబంధాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. తద్భిన్నంగా మనిషి ఇలాంటి సందర్భాలలో తన స్వంత ప్రయోజనాలను, పదవులను అంటి పెట్టుకొని ఉంటే, అతను సత్యం పట్ల గల తన సంబంధాన్ని బలహీనపరచుకున్నాడు. మొదటి మార్గాన్ని అవలంబించిన వానిలో సత్యం మరింతగా పెంపొందుతుంది. అతను సత్యపథంలో ముందడుగు వేస్తూపోతాడు. రెండవ మార్గాన్ని అవలంబించిన వ్యక్తిలో సత్య స్వీకార గుణం క్షీణిస్తూ ఉంటుంది. కడకు అతనిలో ఎంత నిర్లిప్తత చోటు చేసుకుంటుందంటే, సత్యాన్ని స్వీకరించే గుణమే లేకుండా పోతుంది.

ధర్మం వాంఛించే త్యాగాలు చేయాల్సివచ్చినపుడు ప్రజలు వివిధ ముఠాలుగా చీలిపోతారు. వారిలో కొందరు చిత్తశుద్ధి కలవారయితే, మరి కొందరు వ్యతిరేకులు, అవకాశవాదులు. ఇంకా కొందరు పై నుండి సత్యావలంబీకులుగా కానవస్తారు గాని లోపలి నుండి సత్యానికి దూరంగా ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విశ్వసించిన వారు ఆయా వర్గాల వారితో వారి పరిస్థితిని బట్టి తమ విధానాన్ని అవలంబించాలి. కల్లోల జనకుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. కాని నైతిక బాధ్యతల నిర్వహణలో మాత్రం మృదువుగానే మసలుకోవాలి. వారు బలహీనుల పట్ల సడలింపుల వైఖరిని అవలంబించాలి. ఇతరుల భావజాలానికి ప్రభావితం అయ్యే బదులు ఇతరులను ప్రభావితం చేయటానికి ప్రయత్నించాలి. దేవుడు ఎవరి చేతులనయినా కట్టిపడేసి నట్లయితే వారితో యుద్ధం చేయకూడదు.

92. పొరపాటుగా తప్ప, ఒక విశ్వాసి
మరో విశ్వాసిని చంపటం ఎంతమాత్రం
తగదు. ఎవరయినా ఒక విశ్వాసిని
పొరపాటుగా చంపినట్లయితే దానికి
పరిహారంగా ఒక ముస్లిం బానిసను
బానిసత్వం నుండి విడిపించాలి. హతుని
వారసులకు రక్తశుల్కం ఇవ్వాలి. ఒకవేళ
వారు దానిని మన్నించి వదలిపెడితే అది
వేరే విషయం. అయితే ఆ ముస్లిం
హతుడు మీ శత్రువర్గానికి చెందినవాడై
ఉంటే, అట్టి పరిస్థితిలో ఒక విశ్వాసిని
బానిసత్వం నుండి విడిపిస్తే సరి
పోతుంది. ఒకవేళ అతను మీతో ఒడం
బడిక జరిగి ఉన్న జాతికి చెందిన
వాడైనపుడు, అతని వారసులకు రక్త
శుల్కం చెల్లించటంతో పాటు, ఒక
విశ్వాసికి బానిసత్వం నుండి స్వేచ్ఛను
వొసగాలి. బానిసను విడిపించే స్థోమత
లేనివాడు రెండు నెలల పాటు ఎడతెగ
కుండా ఉపవాసాలు పాటించాలి. ఇది
దేవుని తరఫున నిర్ధారించబడిన పశ్చా
త్తాప విధానం.దేవుడు జ్ఞాన సంపన్నుడు,
వివేకసంపన్నుడు. 93. ఇక ఎవరయితే
ఒక విశ్వాసిని ఉద్దేశ్య పూర్వకంగా
చంపుతాడో అతనికి శిక్ష నరకం.
అతనందులో ఎల్లకాలం ఉంటాడు.
అతనిపై దేవుని ఆగ్రహం, ఆయన
శాపం పడుతుంది. దేవుడు అతని కొరకు
తీవ్రమయిన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.

وَمَا كَانَ لِمُؤْمِنٍ اَنْ يَّقْتُلَ مُؤْمِنًا اِلَّا
خَطَـًٔا ۚ وَ مَنْ قَتَلَ مُؤْمِنًا خَطَـًٔا
فَتَحْرِيْرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ وَّ دِيَةٌ مُّسَلَّمَةٌ
اِلٰٓى اَهْلِهٖٓ اِلَّآ اَنْ يَّصَّدَّقُوْا ۭ فَاِنْ
كَانَ مِنْ قَوْمٍ عَدُوٍّ لَّكُمْ وَ هُوَ مُؤْمِنٌ
فَتَحْرِيْرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ ۭ وَ اِنْ كَانَ
مِنْ قَوْمٍۢ بَيْنَكُمْ وَ بَيْنَهُمْ مِّيْثَاقٌ فَدِيَةٌ
مُّسَلَّمَةٌ اِلٰٓى اَهْلِهٖ وَ تَحْرِيْرُ رَقَبَةٍ
مُّؤْمِنَةٍ ۚ فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ
مُتَتَابِعَيْنِ ۡ تَوْبَةً مِّنَ اللّٰهِ ۭ وَكَانَ اللّٰهُ
عَلِيْمًا حَكِيْمًا ﴿۹۲﴾ وَمَنْ يَّقْتُلْ مُؤْمِنًا
مُّتَعَمِّدًا فَجَزَآؤُهٗ جَهَنَّمُ خٰلِدًا فِيْهَا وَ
غَضِبَ اللّٰهُ عَلَيْهِ وَ لَعَنَهٗ وَ اَعَدَّ لَهٗ
عَذَابًا عَظِيْمًا ﴿۹۳﴾

ఒక ముస్లింపై మరో ముస్లింకు గల హక్కులలోని అతి పెద్ద హక్కు అతని ప్రాణానికి అభయం కల్పించటం. ఒక ముస్లిం సాటి ముస్లింను హతమార్చాడంటే అతను అతిపెద్ద సామాజిక నేరానికి పాల్పడ్డాడు. ఒక వ్యక్తి మరో వ్యక్తిని చంపాడంటే అతను పూర్తిగా బరితెగించి పోయాడన్న మాట! అందుకే ఉద్దేశ్యపూర్వకంగా సాటి సోదరుని ప్రాణాన్ని పొట్టన పెట్టుకున్న వానికి శిక్ష నరకానికి ఆహుతి చేయటం అని చెప్పబడింది. అయితే పొరపాటున జరిగిన హత్యకు తేలికపాటి శిక్ష విధించబడింది. ఎవరైనా సాటి ముస్లిం సోదరుణ్ణి పొరపాటున చంపి, తరువాత తన తప్పును తెలుసుకుంటే, అతను దైవ సన్నిధిలో విలపించి, నియమానుసారం పరిహారం చెల్లిస్తే, అల్లాహ్ అతన్ని క్షమించే అవకాశం ఉంటుంది. తప్పు చేసిన పిదప ధనాన్ని వెచ్చించటం, నిరంతరం ఉపవాసాలు ఉండటం అంటే తన స్వహస్తాలతో తనను శిక్షించుకోవటమే. తన వల్ల తప్పు జరిగిపోయిందన్న భావన మనిషిలో తీవ్రంగా ఏర్పడినపుడు అతను దిద్దుబాటుకు యత్నిస్తాడు. ఇలాంటి పరిస్థితిలో ఆ వ్యక్తి ఏం చేయాలో అల్లాహ్ తెలియపరిచాడు.

ఇక్కడ అసలు హత్యా ఆదేశం వచ్చింది. దాంతో పాటు అటువంటివే ఇతరత్రా సామాజిక నేరాలు కూడా ఉన్నాయి. వాటి విషయంలో షరీఅత్ కోరేదేమిటో అంచనా వేసుకోవాలి.

సాటి ముస్లింకు గల జీవించే హక్కును కాలరాయకుండా చూడటం ఒక ముస్లిం బాధ్యత. అలాగే ఒక ముస్లింకు మరో ముస్లింపై గల హక్కు ఏమిటంటే అతని మాన మర్యాదలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడాలి. అతని సంపదను కొల్లగొట్టరాదు. అతన్ని నిరాశ్రయుణ్ణి చేయరాదు. అతని జీవనోపాధిని అడ్డుకోరాదు. అతని సుఖ శాంతులను హరించే కుట్రలు పన్నకూడదు. అతని ఉపాధి సముపార్జనకు సాధనంగా ఉన్న వాటిని అతన్నుండి లాక్కునే ప్రయత్నం చేయకూడదు. ఎవరైనా పొరపాటు వల్ల తన ముస్లిం సోదరునికి హాని కలిగించే ఏదన్నా చేష్టకు పాల్పడినట్లయితే, వెంటనే తన తప్పును గ్రహించి, దైవ సన్నిధిలో క్షమాపణ కోరుకోవాలి. తన వల్ల బాధించబడిన సోదరునికి జరిగిన నష్టాన్ని పూరించాలి. దీనికి భిన్నంగా ఉద్దేశ్యపూర్వకంగా సాటి సోదరుణ్ణి వేధించే, నష్టం కలిగించే, మానసిక క్షోభకు గురి చేసే చేష్టలకు పాల్పడితే వాటి తీవ్రతను బట్టి ఇది కూడా హత్యా నేరాన్ని పోలి ఉంటుంది.

94. ఓ విశ్వాసులారా! మీరు దైవ మార్గంలో పయనిస్తున్నప్పుడు ఆచితూచి వ్యవహరించండి. మీకు సలాం చేసిన

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا ضَرَبْتُمْ فِى
سَبِيلِ ٱللَّهِ فَتَبَيَّنُوا۟ وَلَا تَقُولُوا۟ لِمَنْ

వ్యక్తిని 'నీవు విశ్వాసివి కావు' అని అనెయ్యకండి. మీరు ప్రాపంచిక జీవితపు సామగ్రిని కోరుకునేటట్లయితే, దేవుని వద్ద పుష్కలంగా విజయధనా లున్నాయి. ఒకప్పుడు మీరూ ఇలాగే ఉండేవారు. తరువాత దేవుడు మిమ్మల్ని కటాక్షించాడు. కాబట్టి మీరు నిజానిజా లను తెలుసుకుని మసలుకోండి. నిశ్చయంగా దేవుడు మీ నిర్వాకాన్నంత టినీ కనిపెట్టుకునే ఉన్నాడు. 95. విశ్వాసులలో అకారణంగా (ఇంటి పట్టున) కూర్చుని ఉండిపోయేవారూ, దైవమార్గంలో తమ ధన ప్రాణాలకు తెగించి పోరాడేవారు ఎన్నటికీ సమా నులు కాలేరు. ధన ప్రాణాలకు తెగించి పోరాడేవారి అంతస్తును దేవుడు కూర్చుని ఉండే వారికన్నా పెంచాడు. ఆ మాట కొస్తే దేవుడు ప్రతి ఒక్కరికీ మేలు చేస్తానని వాగ్దానం చేసినప్పటికీ గొప్ప ప్రతిఫలం దృష్ట్యా ధర్మయుద్ధం చేసే యోధులకు కూర్చుని ఉండేవారిపై ఆధి క్యతను ప్రసాదించాడు. 96. వారి కొరకు దేవుని తరఫున ఉన్నత స్థానాలు ఉన్నాయి. క్షమాపణ, కారుణ్యం ఉన్నాయి. దేవుడు క్షమాగుణం కల వాడు, కరుణాసాగరుడు.

أَلْقَىٰ إِلَيْكُمُ السَّلَٰمَ لَسْتَ مُؤْمِنًا
تَبْتَغُونَ عَرَضَ الْحَيَوٰةِ الدُّنْيَا فَعِنْدَ
اللَّهِ مَغَانِمُ كَثِيرَةٌ ۚ كَذَٰلِكَ كُنْتُمْ مِنْ
قَبْلُ فَمَنَّ اللَّهُ عَلَيْكُمْ فَتَبَيَّنُوا ۚ إِنَّ
اللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿٩٤﴾ لَا
يَسْتَوِي الْقَٰعِدُونَ مِنَ الْمُؤْمِنِينَ غَيْرُ
أُولِي الضَّرَرِ وَالْمُجَٰهِدُونَ فِي سَبِيلِ
اللَّهِ بِأَمْوَٰلِهِمْ وَأَنْفُسِهِمْ ۚ فَضَّلَ اللَّهُ
الْمُجَٰهِدِينَ بِأَمْوَٰلِهِمْ وَأَنْفُسِهِمْ عَلَى
الْقَٰعِدِينَ دَرَجَةً ۚ وَكُلًّا وَعَدَ اللَّهُ
الْحُسْنَىٰ ۚ وَفَضَّلَ اللَّهُ الْمُجَٰهِدِينَ عَلَى
الْقَٰعِدِينَ أَجْرًا عَظِيمًا ﴿٩٥﴾ دَرَجَٰتٍ
مِنْهُ وَمَغْفِرَةً وَرَحْمَةً ۚ وَكَانَ اللَّهُ
غَفُورًا رَحِيمًا ﴿٩٦﴾ ع ١٣ ١٠

---

అరేబియాలో కొంత మంది లోపలి నుండి ముస్లింలుగా ఉన్నప్పటికీ, ఇంకా వారు హిజ్రత్ చేసి తమ తెగ వారితో తెగత్రెంపులు చేసుకోలేదు. ఒకానొక యుద్ధంలో ఆ కోవకు చెందిన ఒక వ్యక్తి ముస్లింల ఖడ్గ వ్రేటు క్రిందికి వచ్చేశాడు. ఆ క్షణంలో అతను 'అస్సలాము అలైకుమ్' అని పలికి నేను కూడా మీ ధార్మిక సోదరుణ్ణే అని

సంకేత ప్రాయంగా తెలియపరిచాడు. కాని కొంత మంది ఔత్సాహిక ముస్లింలు ఆ వ్యక్తిని హతమార్చారు. అతను ముస్లిం కాదని, తన ప్రాణాన్ని కాపాడు కోవటానికే 'సలాం' చేశాడని వారనుకున్నారు. అయితే 'అస్సలాము అలైకుమ్' "السلام عليكم" అనే స్థాయిలో ఎవరైనా ముస్లింగా ఉన్నా అతనిపై చెయ్యెత్తటం ధర్మ సమ్మతం కాదు. ఆఖరికి యుద్ధంలో కూడా! ఒక ముస్లిం హతమార్చ బడటం అల్లాహ్ దృష్టిలో ఎంత ఘోరమైన సంఘటన అంటే సమస్త ప్రపంచం నాశనమవటం కూడా ఆ లోటును భర్తీ చేయజాలదు.

ఎవరైనా ఎప్పుడైనా ఈ రకమైన అత్యుత్సాహం కనబరిచాడంటే, అతను ఎదుటి వ్యక్తిలోని 'ఇస్లాం'ను శంకించాడన్నమాట! అతనిలోని 'ఇస్లాం'ను స్వీకార యోగ్యంగా పరిగణించలేదన్నమాట! అతనలా చేశాడంటే, దాని వెనుక తప్పకుండా ఏవైనా ప్రాపంచిక ఉద్దేశ్యాలు ఉండి ఉంటాయి. ప్రాపంచిక ప్రలోభంగానీ, ప్రతీకారేచ్ఛగాని, తన ప్రత్యర్థిని రంగం నుండి తొలగించుకోవాలనే స్వార్థంగాని ఉండి ఉంటాయి. మనిషి ఆంతర్యంలో గనక దైవానికి భయపడే 'హృదయం' ఉంటే, అవతలి వ్యక్తి ఇస్లాం ప్రకటన చేయగానే అతని మాటను అంగీకరిస్తాడు. ఆ వ్యవహారాన్ని అల్లాహ్‌కు అప్పగించి తాను నిశ్శబ్దంగా ఉండిపోతాడు.

ఆచరణ రీత్యా ముస్లింలలో రెండు అంతస్తులు గల వారుంటారు. ఒక వర్గం వారు విధుల పరిధిలో ఉంటూ ఇస్లామీయ జీవితం గడుపుతుంటారు. వారు దైవారాధన చేస్తారు. హలాల్– హరామ్ పరిమితులకు కట్టుబడి ఉంటారు. రెండవ వర్గం వారు 'త్యాగం' అనే స్థాయికి ఎదిగి ఇస్లాంను అవలంబిస్తారు. వారు స్వయంగా ఇస్లాంను అవలంబించటమే గాకుండా ఇతరులను కూడా ఇస్లాం వైపు పిలుపు ఇస్తారు. ఆ మార్గంలో ఎదురయ్యే కష్టనష్టాలను ఓర్పుతో సహిస్తారు. వారు ఇస్లాం మైదానంలో తమ ధన ప్రాణాలతో సహా హాజరవుతారు. వారు కేవలం 'విధుల నిర్వహణ' తోనే సంతృప్తి చెందరు. అంతకన్నా ముందుకు వెళ్ళి ధర్మసేవకోసం తమను అంకితం చేసుకుంటారు. ఈ ఇరు వర్గాల వారు కూడా చిత్తశుద్ధి గలవారే. ఇరు వర్గాల వారికీ అల్లాహ్ తన కారుణ్య నిధి నుండి అనుగ్రహిస్తాడు. అయితే రెండవ వర్గం వ్యవహారం మౌలికంగా భిన్నమైనది. వీరు దైవమార్గంలో ఏమిచ్చినా ఆచితూచి ఇవ్వలేదు. అందుకే దేవుడు కూడా వారికి లెక్కలేనంతగా ప్రసాదిస్తాడు. వారు తమ స్వప్రయోజనాలను లక్ష్యపెట్టకుండా దేవుని మహత్కార్యంలో పాల్గొన్నారు. కాబట్టి దేవుడు కూడా వీరిని ఏమాత్రం సంకోచించకుండా విస్తృతమైన తన కారుణ్య పరిధిలోకి తీసుకుంటాడు.

97. తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటున్న వారి ప్రాణాలను దైవ దూతలు వశపరచుకునేటప్పుడు వారిని ఇలా అడుగుతారు : 'మీరు ఏ స్థితిలో ఉండేవారు?' సమాధానంగా వారు, 'ధరిత్రిపై మేము నిస్సహాయులుగా ఉండేవారమ'ని అంటారు. అప్పుడు దైవదూతలు,'ఏమిటి, మీరు వలసపోవ టానికి దేవుని భూమి విశాలంగా లేదా?' అని అడుగుతారు. నరకమే నివాస స్థలమయిన జనులు వీరు. అది మా చెడ్డ నివాసస్థలం. 98. అయితే నిజంగానే నిస్సహాయులై ఉన్న పురు షులు, స్త్రీలు, చిన్నపిల్లలు, తరుణో పాయం తోచక, దారీతెన్నూ కానక ఉండిపోయిన వారు (క్షంతవ్యులే). 99. దేవుడు అలాంటి వారిని మన్నించే ఆశ ఉంది. దేవుడు మన్నించేవాడు, క్షమాభిక్ష పెట్టేవాడు. 100. మరెవరయితే దైవ మార్గంలో హిజ్రత్ చేస్తాడో (స్వస్థలం వదలిపోతాడో), అతను భూమిలో పెద్ద పెద్ద నివాస స్థలాలను, విస్తృతమయిన జీవిత ఒనరులను పొందుతాడు. తన స్వగృహం నుండి దేవుడు మరియు దైవప్రవక్త వైపునకు బయలుదేరిన వ్యక్తి మార్గం మధ్యంలోనే మృత్యువాతన పడితే, అతని ప్రతిఫలం దైవసన్నిధిలో ఖరారైనట్లే. దేవుడు అమితంగా క్షమించే వాడు, అపారంగా కరుణించేవాడు.

إِنَّ الَّذِينَ تَوَفَّاهُمُ الْمَلَائِكَةُ ظَالِمِي
أَنفُسِهِمْ قَالُوا فِيمَ كُنتُمْ ۖ قَالُوا كُنَّا
مُسْتَضْعَفِينَ فِي الْأَرْضِ ۚ قَالُوا أَلَمْ
تَكُنْ أَرْضُ اللَّهِ وَاسِعَةً
فَتُهَاجِرُوا فِيهَا ۚ فَأُولَٰئِكَ مَأْوَاهُمْ
جَهَنَّمُ ۖ وَسَاءَتْ مَصِيرًا ﴿٩٧﴾ إِلَّا
الْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَاءِ
وَالْوِلْدَانِ لَا يَسْتَطِيعُونَ حِيلَةً وَلَا
يَهْتَدُونَ سَبِيلًا ﴿٩٨﴾ فَأُولَٰئِكَ عَسَى
اللَّهُ أَن يَعْفُوَ عَنْهُمْ ۚ وَكَانَ اللَّهُ عَفُوًّا
غَفُورًا ﴿٩٩﴾ وَمَن يُهَاجِرْ فِي سَبِيلِ اللَّهِ
يَجِدْ فِي الْأَرْضِ مُرَاغَمًا كَثِيرًا
وَسَعَةً ۚ وَمَن يَخْرُجْ مِن بَيْتِهِ مُهَاجِرًا
إِلَى اللَّهِ وَرَسُولِهِ ثُمَّ يُدْرِكْهُ الْمَوْتُ
فَقَدْ وَقَعَ أَجْرُهُ عَلَى اللَّهِ ۗ وَكَانَ اللَّهُ
غَفُورًا رَّحِيمًا ﴿١٠٠﴾ ع

తాను నమ్మి నడుచుకునే దైవాన్ని ఆరాధించే స్వేచ్ఛాయుత వాతావరణం తనకు లభించాలని విశ్వాసి (మోమిన్) కోరుకుంటాడు. అలాంటి శుభప్రదమైన వాతావరణం తనకు లభించినపుడు మనిషి ఆ ప్రదేశం నుండి తనకు సానుకూలంగా ఉండే మరో ప్రదేశానికి వెళ్ళిపోవాలి. ఇదే హిజ్రత్. ఒక సంస్థ లేక వ్యవస్థలో కొంత మంది వ్యక్తుల పెత్తనం ఉంటుంది. అక్కడ ఉండే ఒక వ్యక్తి, తాను ఇక్కడ వ్యక్తి పూజ చేస్తూ నెట్టుకురాగలనేమోగాని, దైవపూజ చేస్తూ మాత్రం నిలదొక్కుకోలేనని భావిస్తాడు. ఇప్పుడా వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం పరిస్థితులతో రాజీపడిపోయి అక్కడే పడి ఉంటే, తనకు సత్యం అనిపించిన దానిని సత్యమని చాటకపోతే, కడకు అతను అదే స్థితిలో చనిపోతే అతను ఒక విధంగా తన ఆత్మకు అన్యాయం చేసుకున్నవాడవుతాడు.

అలాగే ఒక జాతి ఉంటుంది. దానికొక జాతీయ మతం ఉంటుంది. జాతీయ మతాన్ని అవలంబించిన వ్యక్తినే అది ఆదరిస్తుంది. అలా చేయని వ్యక్తిని అది భరించదు. అలాంటి పరిస్థితిలో ఒక వ్యక్తి, ఆ జాతి వెంట ఉండి, అదే స్థితిలో చనిపోతే అతను తన ఆత్మకు అన్యాయం చేసుకున్నాడు. అలాగే ఒక ప్రాంతంలో సత్య సందేశం ప్రబలుతుంది. అలాంటి పరిస్థితిలో అక్కడ చెల్లాచెదరుగా ఉన్న విశ్వాసులు ఆ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలవాలి. వారు తమ శక్తి సామర్థ్యాలను ఆ ఉద్యమానికి అంకితం చేయాలి. వారు తమ ధనంతో దానికి సహాయపడాలి. కాని విశ్వాసులు కేవలం తమ స్వలాభాలను అంటి పెట్టుకుని ఉండి, తామున్న స్థితిలోనే పడి ఉండిపోతే, సత్య బృందంలో చేరి దానిని బలోపేతం చేయకపోతే, అదే స్థితిలో వారు మృత్యువాతన పడితే, వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న స్థితిలో తమ ప్రభువును కలుసుకుంటారు. అయితే పరిస్థితులు ఏ మాత్రం అనుకూలించక చిక్కుకుపోయిన వారు మాత్రం క్షంతవ్యులు.

మనిషి ప్రతికూల వాతావరణాన్ని చూసి ప్రపంచమంతా ఇలాగే అననుకూలంగా ఉందని తలపోస్తాడు. కాని దేవుని సువిశాల జగతిలో రకరకాల మనుషులు నివసిస్తున్నారు. ఇక్కడ సత్య సందేశ ప్రదాతపై రాళ్ళురువ్వే "మక్కా" ఉంటే, అక్కడ సత్యసందేశకుణ్ణి స్వాగతించే "యస్రిబ్" కూడా ఉంది. కాబట్టి మనిషి తన పరిసరాల వారితో రాజీపడిపోయే బదులు మరో ప్రదేశానికి వెళ్ళే సూత్రాన్ని అవలంబించాలి. కొత్త ప్రదేశాన్ని కార్య క్షేత్రంగా చేసుకోవటం అతనికి కొత్త అవకాశాల ద్వారం తెరచుకునేందుకు దోహదపడుతుందేమో!

101. భువిలో ప్రయాణం చేస్తున్నప్పుడు మీరు నమాజును కుదించుకుంటే (ఖస్ర్ చేస్తే) అందులో తప్పేమీ

وَ اِذَا ضَرَبْتُمْ فِي الْاَرْضِ فَلَيْسَ
عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَقْصُرُوْا مِنَ

లేదు. సత్యతిరస్కారులు మిమ్మల్ని బాధి స్తారనే భయం ఉన్నప్పుడు కూడా (అలా చేయవచ్చు). నిశ్చయంగా తిరస్కారులు మీ బద్ధవిరోధులే. 102. (ప్రవక్తా!) నీవు వారి మధ్యన ఉన్నప్పుడు (యుద్ధ సమయాన), వారికి నమాజ్ చేయించ వలసివస్తే; వారిలోని ఒక వర్గం నీతో పాటు నిలబడాలి. వారు ఆయుధాలు ధరించి ఉండాలి. వారు సజ్దా చేయగానే నీ వద్ద నుండి వెనక్కి వెళ్ళిపోవాలి. అప్పటివరకూ నమాజ్ చేయని రెండవ వర్గం వచ్చి నీతోపాటు నమాజ్ చేయాలి. వారు కూడా తమ ఆత్మ రక్షణా సామగ్రిని, ఆయుధాలను సమకూర్చు కుని అప్రమత్తంగా ఉండాలి. మీరు మీ ఆయుధాలు, రక్షణ సామగ్రి పట్ల అజాగ్రత్తకు లోనై ఉంటే, ఒక్కసారిగా మీపై విరుచుకుపడాలని తిరస్కారులు కోరుకుంటున్నారు. కాని వర్షం కారణంగా మీకు అసౌకర్యంగా ఉంటే లేదా మీరు వ్యాధిగ్రస్తులై ఉంటే ఆయు ధాలను విడిచినా తప్పులేదు. అయినా సరే మీ జాగ్రత్తలో మీరుండటం మంచిది. నిశ్చయంగా దేవుడు తిరస్కా రులకు అవమానకరమయిన యాతనను సిద్ధం చేసి ఉంచాడు. 103. ఇక మీరు నమాజును ముగించిన తరువాత నిలుచుని ఉన్నా, కూర్చుని ఉన్నా, మేను వాల్చి ఉన్నా దైవాన్ని స్మరిస్తూ ఉండండి. అయితే పరిస్థితులు సద్దుమణిగిన

الصَّلٰوةِ ۖ اِنْ خِفْتُمْ اَنْ يَّفْتِنَكُمُ
الَّذِيْنَ كَفَرُوْا ؕ اِنَّ الْكٰفِرِيْنَ كَانُوْا
لَكُمْ عَدُوًّا مُّبِيْنًا ۝١٠١ وَاِذَا كُنْتَ فِيْهِمْ
فَاَقَمْتَ لَهُمُ الصَّلٰوةَ فَلْتَقُمْ طَآئِفَةٌ
مِّنْهُمْ مَّعَكَ وَلْيَاْخُذُوْٓا اَسْلِحَتَهُمْ ۫
فَاِذَا سَجَدُوْا فَلْيَكُوْنُوْا مِنْ وَّرَآئِكُمْ ۪
وَلْتَاْتِ طَآئِفَةٌ اُخْرٰى لَمْ يُصَلُّوْا
فَلْيُصَلُّوْا مَعَكَ وَلْيَاْخُذُوْا حِذْرَهُمْ
وَاَسْلِحَتَهُمْ ۚ وَدَّ الَّذِيْنَ كَفَرُوْا لَوْ
تَغْفُلُوْنَ عَنْ اَسْلِحَتِكُمْ وَاَمْتِعَتِكُمْ
فَيَمِيْلُوْنَ عَلَيْكُمْ مَّيْلَةً وَّاحِدَةً ؕ وَلَا
جُنَاحَ عَلَيْكُمْ اِنْ كَانَ بِكُمْ اَذًى مِّنْ
مَّطَرٍ اَوْ كُنْتُمْ مَّرْضٰٓى اَنْ تَضَعُوْٓا
اَسْلِحَتَكُمْ ۚ وَخُذُوْا حِذْرَكُمْ ؕ اِنَّ
اللّٰهَ اَعَدَّ لِلْكٰفِرِيْنَ عَذَابًا مُّهِيْنًا ۝١٠٢ فَاِذَا
قَضَيْتُمُ الصَّلٰوةَ فَاذْكُرُوا اللّٰهَ قِيٰمًا
وَّقُعُوْدًا وَّعَلٰى جُنُوْبِكُمْ ۚ فَاِذَا اطْمَاْنَنْتُمْ
فَاَقِيْمُوا الصَّلٰوةَ ۚ اِنَّ الصَّلٰوةَ كَانَتْ

عَلَى الْمُؤْمِنِينَ كِتَابًا مَّوْقُوتًا ﴿١٠٣﴾ وَلَا
تَهِنُوا فِي ابْتِغَاءِ الْقَوْمِ ۖ إِنْ تَكُونُوا
تَأْلَمُونَ فَإِنَّهُمْ يَأْلَمُونَ كَمَا تَأْلَمُونَ ۖ
وَتَرْجُونَ مِنَ اللَّهِ مَا لَا يَرْجُونَ ۗ
وَكَانَ اللَّهُ عَلِيمًا حَكِيمًا ﴿١٠٤﴾ ع ١٥ ١٢

తరువాత (నియమానుసారం) నమాజును నెలకొల్పండి. నిశ్చయంగా నమాజ్, విశ్వాసులపై నిర్ధారిత వేళలకు కట్టుబడి విధించబడిన విధ్యుక్త ధర్మం. 104. (శత్రు) జాతిని వెంబడించటంలో ధైర్యం వీడకండి. ఒకవేళ మీరు దుఃఖ పూరితులై ఉన్నారనుకుంటే మీ మాదిరిగానే వారు కూడా దుఃఖ పూరితులై ఉన్నారు. పైగా దేవుని నుండి వారు ఆశించని దానిని మీరు ఆశిస్తున్నారు. దేవుడు సర్వజ్ఞాని, వివేచనాపరుడు.

---

ధర్మం (దీన్)లో తెలుపబడిన ఆచరణలన్నీ – అవి నమాజ్ అయినా, జకాత్ అయినా, తబ్లీగ్(ధర్మ ప్రచారం), జిహాద్ కోవలకు చెందినవైనా – వాటన్నింటి అసలు లక్ష్యం దైవ స్మరణే. దేవుడు అతని జ్ఞాపకాల్లో, ఆలోచనల్లో నిత్యం మెదలుతూ ఉండాలి. జీవితంలోని ప్రతి మలుపూ అతనికి దేవుడు జ్ఞప్తికి వచ్చేలా చేయాలి. విపత్కరస్థితి అతనిలో దైవభీతిని రగుల్గొల్పాలి. ఆశాభావంతో కూడిన క్షణాలు అతనిని దైవానికి సన్నిహితం చేస్తూ ఉండాలి. అతను దైవాన్నే నమ్ముకోవాలి. అతని శ్రద్ధాసక్తులన్నీ దైవంపైనే కేంద్రీకృతం కావాలి. తనకు లభించిన దానిని అతను దేవుని తరఫున వరప్రసాదంగా భావించాలి. తనకు దక్కకుండా పోయిన దానిని దైవాజ్ఞా ఫలితంగా తలపోయాలి. అతని అంతరంగం దేవుని సౌందర్యాన్ని, వైభవాన్ని తలచుకుని తాదాత్మ్యం చెందాలి. ఈ వ్యవహారం ఎంత ముఖ్యమైనదంటే యుద్ధం లాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా – ఏదో ఒక విధంగా నమాజ్ చేయాలి. మృత్యువు ఒడ్డున నిలబడి ఉన్నప్పుడు కూడా ఈ ఆదేశం మనిషికి గుర్తు చేసేదేమిటంటే, ఈ లోకం నుండి అతను తీసుకు వెళ్ళేది ఈ సత్కర్మలే.

విశ్వాసులు సతతం అల్లాహ్‌పై భారం వేసే వారైనప్పటికీ, శత్రువు నుండి ఆత్మరక్షణ చేసుకునేందుకు తగు ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ఆజ్ఞాపించబడింది. ఎందుకంటే దైవసహాయం అందాలంటే ముందు మనం మన వంతు సాధన చేయాలి.అవసరమైన సామగ్రిని ఏర్పాటు చేసుకోవాలి. అలాచేయకుండానే దైవ సహాయం అందాలంటే అది జరగని పని. విశ్వాసికి ప్రపంచంలో ఏ కష్టం వచ్చినా, ఏ విపత్కర స్థితి ఎదురైనా అది దైవప్రణాళిక ననుసరించే ఉంటుంది. పరీక్షా

సమయంలో సత్యంపై నిలబడేదెవరో, ఇతరులను అకారణంగా వేధిస్తున్నదెవరో దేవుడు చూడదలిచాడు.

ఇస్లాంకి – ఇస్లామేతర శక్తికి మధ్య జరిగిన సంఘర్షణలో ఒక్కోసారి ఇస్లాం అనుయాయులకు కూడా పరాజయం ఎదురవుతుంది. ధన నష్టం, ప్రాణ నష్టం జరుగుతుంది. అలాంటి సందర్భాలలో కొందరు ధైర్యం కోల్పోతారు. అయితే ఇలాంటి చేదు అనుభవాలలో కూడా దేవుని పరమార్థం దాగి ఉంటుంది. దాసునిలో రుజు వర్తనను, పశ్చాత్తాప భావనను పెంపొందించటానికే ఈ పరిణామాలు జరుగు తుంటాయి. తత్ఫలితంగా దాసుడు దేవుని వైపునకు మరలివచ్చి కడు దీనంగా విలపిస్తాడు. ఆ విధంగా అతను మరిన్ని దైవానుగ్రహాలకు పాత్రుడవుతాడు.

105. మేము ఈ గ్రంథాన్ని నీ వద్దకు సత్యంతో పాటు అవతరింపజేశాము – దేవుడు నీకు చూపిన విధంగా నీవు జనుల మధ్య తీర్పు ఇవ్వాలని! నమ్మక ద్రోహుల పక్షాన వాదిగా నిలబడకు. 106. క్షమాపణకై దైవాన్ని వేడుకుంటూ ఉండు. నిశ్చయంగా దేవుడు క్షమించే వాడు, జాలి చూపేవాడు. 107. ఆత్మ ద్రోహానికి ఒడిగట్టే వారి పక్షాన నీవు వాదించకు. ద్రోహబుద్ధిగల వాడిని, పాపాత్ముణ్ణి దేవుడు ఇష్టపడడు. 108. వారు మనుషుల ముందు సిగ్గుపడు తున్నారు. దేవుని ముందు సిగ్గుపడటం లేదు. వాస్తవానికి వారు దేవుడు ఇష్ట పడని విషయాలపై రహస్య మంతనాలు జరుపుతున్నప్పుడు ఆయన వారితోపాటే ఉంటాడు. దేవుడు వారి కార్యకలాపా లన్నింటినీ పరివేష్ఠించి ఉన్నాడు.

إِنَّآ أَنزَلْنَآ إِلَيْكَ ٱلْكِتَـٰبَ بِٱلْحَقِّ
لِتَحْكُمَ بَيْنَ ٱلنَّاسِ بِمَآ أَرَىٰكَ ٱللَّهُ ۚ
وَلَا تَكُن لِّلْخَآئِنِينَ خَصِيمًا ﴿١٠٥﴾
وَٱسْتَغْفِرِ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ كَانَ غَفُورًا
رَّحِيمًا ﴿١٠٦﴾ وَلَا تُجَـٰدِلْ عَنِ ٱلَّذِينَ
يَخْتَانُونَ أَنفُسَهُمْ ۚ إِنَّ ٱللَّهَ لَا يُحِبُّ
مَن كَانَ خَوَّانًا أَثِيمًا ﴿١٠٧﴾ يَسْتَخْفُونَ
مِنَ ٱلنَّاسِ وَلَا يَسْتَخْفُونَ مِنَ ٱللَّهِ وَ
هُوَ مَعَهُمْ إِذْ يُبَيِّتُونَ مَا لَا يَرْضَىٰ مِنَ
ٱلْقَوْلِ ۚ وَكَانَ ٱللَّهُ بِمَا يَعْمَلُونَ
مُحِيطًا ﴿١٠٨﴾

---

మనిషికి సంఘజీవితం ఎంతో అవసరం. ఈ అవసరమే ఒక జాతిని లేదా ఒక వర్గాన్ని ఉనికిలోకి తీసుకువస్తుంది. సామూహిక వ్యవస్థతో సంబంధం ఏర్పరచుకుని మనిషి తన బలాన్ని వేల లక్షల రెట్లు పెంచుకుంటాడు. అయితే

సామూహిక అవసరం కోసం ఏర్పడిన వస్తువే రానురాను సామూహిక మత ధర్మంగా రూపొందుతుంది. అదే ప్రజల లక్ష్యంగా మారిపోతుంది. తరువాత ప్రజలు వర్గ దురభిమానానికి, జాతీయ దురభిమానానికి లోనవుతారు. "తప్పయినా ఒప్పయినా నా వర్గం – సత్యమైనా సరే, అసత్యమైనా సరే నా జాతి" అనే వరకూ వెళతారు. అందువల్ల ప్రజల దృష్టిలో తమ వర్గమే ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. అన్యులు అప్రధానం అన్న ఆలోచన ప్రబలుతుంది. తమ వర్గానికి చెందిన వ్యక్తి సత్యంపై లేనప్పటికీ అతన్ని సమర్థించటం వారికి అవసరమని భావించబడుతుంది. అవతలి వ్యక్తి సత్యంపై ఉన్నప్పటికీ అతన్ని ఆదుకోవటం జరగదు.

ఏ వర్గంలోనయినా ఈ రకమైన మనస్తత్వం వచ్చేస్తే, అది తన వర్గం వారి ప్రయోజనాలనే లక్ష్యంగా పెట్టుకుని, వర్గ దురభిమానంతో తన వారిని గుడ్డిగా సమర్థిస్తుంది. వాస్తవానికి మనిషి చేయాల్సిందేమిటంటే, అతను దైవమార్గదర్శకత్వాన్ని ప్రమాణంగా తీసుకొని, దాని వెలుగులోనే విషయాన్ని తరచి చూడాలి. వర్గ ప్రయోజనాలను ప్రక్కన పెట్టి 'న్యాయం' అనే గీటురాయిపై కేసును పరిశీలించాలి. మనిషి గనక తప్పుచేస్తే, అతను తన వాడైనాసరే అతన్ని నిలదీయాలి. ఒక వ్యక్తి సత్యబద్ధమైన మాట చెప్పినపుడు, అతను పరాయివాడైనాసరే అతన్ని సమర్థించాలి. ఏదేని ఒక వ్యవహారంలో ఒక వ్యక్తి తమ వర్గం వాడై ఉండి, మరో వ్యక్తి పరవర్గం వాడై ఉన్నప్పుడు కూడా పక్షపాతం వహించకుండా సత్యాసత్యాల ఆధారంగా వివాదాన్ని పరిశీలించాలి. ఎలాంటి ఒత్తిడికి, పక్షపాతానికి లోనవకుండా న్యాయం ఉన్న వారి పక్షాన నిలబడాలి.

సత్యాన్ని, న్యాయాన్ని విడనాడటమంటే తమ్ముతాము విడనాడటమే. మనిషి ఇతరులకు ద్రోహం చేసినపుడు, అతను మొట్టమొదట తన ఆత్మకు ద్రోహం చేసుకున్నాడని గ్రహించాలి. ఎందుకంటే ప్రతి ఒక్కరి రొమ్ములో దేవుడు ఒక ప్రతినిధిని కూర్చోబెట్టాడు. అదే మానవుని మనస్సాక్షి. మనిషి న్యాయానికి విరుద్ధంగా చేయదలచుకున్నప్పుడల్లా అతనిలోని ప్రతినిధి (మనస్సాక్షి) అతన్ని హెచ్చరిస్తూ ఉంటాడు. ఆ హెచ్చరికను మనిషి అణచిపెడుతూ ఉంటాడు, పెడచెవిన పెడుతూ ఉంటాడు. పెడచెవిన పెట్టినపుడే మనిషి న్యాయాన్ని వీడి అన్యాయ మార్గాన పోయే అవకాశముంటుంది.

మరో విషయమేమిటంటే, అన్యాయం విషయంలో మనిషి ఎవర్నైనా సమర్థిస్తున్నాడంటే అతను ఆ మనిషి పట్ల అభిమానంతోనో, మొగమాటంతోనో అలా చేస్తాడు. అతనితో తనకున్న సంబంధాల దృష్ట్యా, ప్రయోజనాల దృష్ట్యా

తప్పయినాసరే అతన్ని సమర్థిస్తాడు. తాను చేసేది అన్యాయమని తెలిసి కూడా ఒక వ్యక్తిని గుడ్డిగా సమర్థించినవాడు పర లోకంలో దేవుని తోడ్పాటుకు నోచుకోకుండా పోతాడు.

109. మీరు ప్రాపంచిక జీవితంలో నయితే వారి తరఫున వాదులాడారు. కాని ప్రళయదినాన దైవసమక్షంలో వారి తరఫున ఎవరు వాదిస్తారు? వారి తరఫున ఎవరు వకాల్తా పుచ్చుకుంటారు? 110. ఒకవేళ ఎవరయినా చెడు పనికి పాల్పడి లేదా తనకు తానే అన్యాయం చేసుకుని తరువాత దేవుణ్ణి క్షమాపణ కోరుకుంటే అతను దైవాన్ని క్షమాశీలునిగా, కృపా సాగరునిగా కనుగొంటాడు. 111. కాని మరెవడయినా పాపాన్ని మూటకట్టు కుంటే, అది అతని స్వయానికే చేటు తెస్తుంది. దేవుడు మహాజ్ఞాని, మహా వివేకి. 112. మరెవరయినా ఏదయినా తప్పుచేసి లేదా పాపానికి ఒడిగట్టి, తరు వాత ఆ ఆరోపణను ఎవరో ఒక నిర్దోషిపై రుద్దితే అతడు పెద్ద అభాం డాన్ని, స్పష్టమయిన పాపాన్ని తనపై మోపుకున్నవాడవుతాడు. 113. (ప్రవక్తా!) నీపైన గనక దైవానుగ్రహం, ఆయన కారుణ్యం లేకపోయినట్లయితే, వారిలోని ఒక వర్గం నిన్ను పెడత్రోవ పట్టించాలని కృతనిశ్చయంతో ఉంది. నిజానికి అది తనను తానే పెడత్రోవ పట్టించుకుంటుంది. వారు నీకు ఎలాంటి చెరుపు చేయలేరు. దేవుడు నీపై గ్రంథాన్నీ, వివేకాన్నీ అవతరింపజేశాడు.

هَٰٓأَنتُمْ هَٰٓؤُلَآءِ جَٰدَلْتُمْ عَنْهُمْ فِى ٱلْحَيَوٰةِ
ٱلدُّنْيَا فَمَن يُجَٰدِلُ ٱللَّهَ عَنْهُمْ يَوْمَ
ٱلْقِيَٰمَةِ أَم مَّن يَكُونُ عَلَيْهِمْ وَكِيلًا ١٠٩
وَمَن يَعْمَلْ سُوٓءًا أَوْ يَظْلِمْ نَفْسَهُۥ ثُمَّ
يَسْتَغْفِرِ ٱللَّهَ يَجِدِ ٱللَّهَ غَفُورًا
رَّحِيمًا ١١٠ وَمَن يَكْسِبْ إِثْمًا فَإِنَّمَا
يَكْسِبُهُۥ عَلَىٰ نَفْسِهِۦ ۚ وَكَانَ ٱللَّهُ عَلِيمًا
حَكِيمًا ١١١ وَمَن يَكْسِبْ خَطِيٓـَٔةً أَوْ
إِثْمًا ثُمَّ يَرْمِ بِهِۦ بَرِيٓـًٔا فَقَدِ ٱحْتَمَلَ
بُهْتَٰنًا وَإِثْمًا مُّبِينًا ١١٢ وَلَوْلَا فَضْلُ ع
ٱللَّهِ عَلَيْكَ وَرَحْمَتُهُۥ لَهَمَّت طَّآئِفَةٌ
مِّنْهُمْ أَن يُضِلُّوكَ وَمَا يُضِلُّونَ إِلَّآ
أَنفُسَهُمْ ۖ وَمَا يَضُرُّونَكَ مِن شَىْءٍ ۚ
وَأَنزَلَ ٱللَّهُ عَلَيْكَ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ

وَعَلَّمَكَ مَا لَمْ تَكُنْ تَعْلَمُ ۚ وَكَانَ فَضْلُ اللَّهِ عَلَيْكَ عَظِيمًا ﴿١١٣﴾

నీకు తెలియని వాటిని నీకు బోధ పరిచాడు. నీపైన గల దైవానుగ్రహం చాలా గొప్పది.

---

ప్రపంచం పరీక్షాస్థలం. ఇక్కడ ప్రతి ఒక్కరి వల్ల దేవుని విషయంలోనూ, దాసుల విషయంలోనూ తప్పు జరిగేందుకు ఆస్కారముంది. ఎవరివల్లనయినా ఏదైనా తప్పు జరిగినప్పుడు, మనిషి తన తప్పుపై సిగ్గుపడాలి. అతను తన ప్రభువు వైపునకు పశ్చాత్తాప భావంతో మరలాలి. తన తప్పును క్షమించమని భయపడుతూ ప్రార్థించాలి. సదాచరణ చేసే సద్బుద్ధిని వొసగమని వేడుకోవాలి. ఇదే సరైన పద్ధతి. ఈ విధంగా దేవుని శరణు కోరిన వ్యక్తికి దేవుడు తన ఆశ్రయం కల్పిస్తాడు. అతనిలోని ధార్మిక భావనను జాగృతంచేసి, గతంలో కన్నా అతను మరింత జాగ్రత్త పడేలా చేస్తాడు, ఇదొక పద్ధతి.

దీనికి భిన్నంగా మరో పద్ధతి కూడా ఉంది. దాని ప్రకారం మనిషి తన తప్పును ఒప్పుకోవటానికి ససేమిరా అంటాడు. పైగా తానే కరెక్టు అని బుకాయిస్తాడు. పైగా తన తప్పును ఎత్తిచూపిన వారితోనే తగాదా పడతాడు. ఈ విధంగా తమ తప్పుపై మొండికేసిన వాడు, అతనికి అండగా నిలిచినవారు దైవసన్నిధిలో నీచమైన నేరస్తులు. వారు తమ తప్పుపై ముసుగు కప్పటానికి చేసిన ప్రయత్నాలన్నీ ప్రళయ దినాన్న అర్థరహితంగా రుజువు అవుతాయి. ఏ సమర్థకుల అండ చూసుకొని వారు బీరాలు పోయేవారో, వారు దేనికీ పనికిరాని వారని చివరకు తెలుసుకుంటారు.

ఒక వ్యక్తి ఒకరి సొమ్మును దొంగలిస్తాడు. పట్టుబడే భయం ఉన్నప్పుడు, ఆ సొమ్మును మరొకరి ఇంట్లో పెట్టేసి ఆ వ్యక్తే ఆ సొమ్మును దొంగిలించాడని అబద్ధం చెబుతాడు. ఒక వ్యక్తి తన కామతాపం చల్లార్చుకోవటానికి ఒకానొక మహిళను కవ్విస్తాడు. శీలవతి అయిన ఆ మహిళ అతన్ని తిరస్కరించటంతో ఆమెపై కట్టుకథలు అల్లి ఆమెను దుర్నడత గలదిగా దుష్ప్రచారం చేస్తాడు. ఇద్దరు వ్యక్తులు కలిసి ఒక వ్యాపారం మొదలెడతారు. ఆ తరువాత వారిలో ఒక వ్యక్తికి తన వ్యక్తిగత సమస్యలేవో ఉత్పన్నమవుతాయి. ఈ కారణంగా అతను ఆ ఉమ్మడి వ్యాపారాన్ని నిలిపివేస్తాడు. అయితే ఆ వ్యాపారం సాగకపోవటానికి కారకుడు అవతలి వ్యక్తేనని నిష్ఠూరంగా మాట్లాడుతాడు. ఇవన్నీ తన నేరాన్ని ఇతరులపైకి నెట్టే ప్రయత్నాలే. అయితే ఇలాంటి ప్రయత్నాలు కేవలం మనిషిలోని నేరప్రవృత్తిని పెంచుతాయే తప్ప అతనిని నిర్దోషిగా నిరూపించలేవు. ఇప్పుడు దేవుని అతిపెద్ద అనుగ్రహం ఏమిటంటే ఆయన సన్మార్గ

ద్వారాలు తెరవటం! తప్పు చేసిన మీదట నీ తప్పును ఒప్పుకో, మొండిగా వాదించకు అని మనిషికి బోధపరచటం! ఎవరితోనయినా ఏదన్నా సమస్య ఎదురైనపుడు నీ సహాయకుల అండ చూసుకొని విర్రవీగకు, పైగా దైవానికి భయపడి అణకువ అలవరచుకో అని ఉపదేశించటం! ఎవరిపై నైనా చర్య తీసుకునే అవకాశం లభిస్తే నిన్ను విజేతగా ఊహించుకొని సంతోషించకు, అన్యాయానికి ఒడిగట్టకుండా రక్షించమని అల్లాహ్‌ను వేడుకో అని మందలించటం!

لَا خَيْرَ فِي كَثِيرٍ مِّن نَّجْوَاهُمْ إِلَّا مَنْ
أَمَرَ بِصَدَقَةٍ أَوْ مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ
بَيْنَ النَّاسِ ۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ
ابْتِغَاءَ مَرْضَاتِ اللَّهِ فَسَوْفَ نُؤْتِيهِ
أَجْرًا عَظِيمًا ﴿١١٤﴾ وَمَن يُشَاقِقِ الرَّسُولَ
مِن بَعْدِ مَا تَبَيَّنَ لَهُ الْهُدَىٰ وَيَتَّبِعْ
غَيْرَ سَبِيلِ الْمُؤْمِنِينَ نُوَلِّهِ مَا تَوَلَّىٰ
وَنُصْلِهِ جَهَنَّمَ ۖ وَسَاءَتْ مَصِيرًا ﴿١١٥﴾ ع

114. వారు జరిపే ఎన్నో సమాలోచనలలో ఏ మేలూ ఉండదు. దానధర్మాలు చేయమని, లేదా మంచి చెయ్యమని లేదా ప్రజల మధ్య సత్సంబంధాల కోసం పాటుపడమని చెప్పేవాని రహస్య సమాలోచన మాత్రమే మేలుతో కూడుకున్నది. ఏ వ్యక్తి కేవలం దైవ ప్రసన్నత నిమిత్తం ఇలా చేస్తాడో అతనికి మేము గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాము. 115. కాని ఎవరయినా మార్గదర్శనం స్పష్టమయిన తరువాత కూడా దైవప్రవక్తను ఎదిరించి, విశ్వాసుల మార్గాన్ని కాదని, మరో మార్గాన్ని అనుసరిస్తే, అతనిని మేము అతను మరలిన దిశలోనే నడిపిస్తాము. కడకు అతనిని నరకంలో పడవేస్తాము. అది పరమ దుర్భరమయిన నివాస స్థలం.

---

స్వచ్ఛమైన సత్యసందేశ వాణి ప్రతిధ్వనించిందంటే అది ఒక విధంగా భువిలో దేవుని 'ధర్మకాంటాను' ప్రతిష్ఠించటం వంటిదే. ఆ త్రాసులో ప్రతి మనిషీ తనను తాను తూచుకుంటున్నట్లు అనుభూతి చెందుతాడు. సత్య సందేశం ప్రతి ఒక్కరి మీది నుండి అతని పైన ఉన్న ముసుగును తొలగిస్తుంది. పరిస్థితుల ఈ స్వరూపం ఎంత చేదైనదంటే జనులు ఒక్కసారిగా గగ్గోలు చెందుతారు. సత్యసందేశ ప్రదాతపై నిప్పులు చెరుగుతారు. తాను నిప్పు కణికల మధ్య నిలబడినట్లే ఉంటుంది అతనికి.

సత్య పిలుపు అనే త్రాసులో తన బరువు ఏమీ లేదని గ్రహించిన వారిలోని అహం దెబ్బతింటుంది. ఒక్కసారిగా వారిలోని నకారాత్మక భావాలు బుసలు కొడతాయి. అంతే. వారు వ్యతిరేక దిశలో చాలా వేగంగా పావులు కదుపుతారు. తమ అంతస్తుకు విఘాతంగా పరిణమించే ఆ 'పిలుపు'ను కాటేయటానికి వారు సన్నద్ధులవుతారు. వారు తమ వాక్చాతుర్యంతో ఆ సందేశ ప్రదాతను సందేహాస్పదమైన వ్యక్తిగా చిత్రీకరిస్తారు. అతనిపై నీలాపనిందలు మోపుతారు. అతన్ని ఓడించే పథకాలు రూపొందిస్తారు. అతనికి ధనసహాయం చేయకండి అని ప్రజలను ఉసిగొల్పుతారు. దైవ త్రాటిని ఆశ్రయించి సంగఠితమవుతున్న దైవదాసులలో ఆ సందేశహరుని పట్ల లేనిపోని శంకలు రేకెత్తించజూస్తారు.

దీనికి భిన్నంగా ఎవరి నైజంలో సత్యాగ్ని కణం ఉందో, ఎవరు సత్యాన్ని ఆస్వాదించడానికి తహతహలాడుతూ ఉన్నారో వారికి దేవుని తరఫున సద్బుద్ధి లభిస్తుంది. వారు సత్యం ముందు లొంగిపోతారు. వారు దానికి సహాయకులుగా నిలుస్తారు. వారు తమ జీవితాలను దానికనుగుణంగా మలచుకోవటం మొదలెడ తారు. ఇలాంటివారు తమ నోటితో ఆ సత్యాన్ని ధ్రువీకరిస్తారు. వారు జనులతో ఇలా అంటారు: ఇది దైవ కార్యం, దీనికోసం మీ ధనాన్ని త్యాగం చేయండి. మీ సమయాన్ని వెచ్చించండి. మీ శక్తి సామర్థ్యాలను సత్కార్యాల కోసం, మేలుకోసం అర్పించండి. వారు ప్రజల మధ్య అరమరికలను, పొరపొచ్చాలను దూరం చేసి అందరినీ ఏకం చేస్తారు. ఇదంతా సత్య స్వీకార మహిమ, తద్వారా వారిలో జనించిన సుగుణమిది.

సత్యసందేశాన్ని వ్యతిరేకించటం, సత్యసందేశం చుట్టూ చేరిన వారిని తమ శత్రుత్వపు అగ్నిలో దహించి వేయాలని ప్రయత్నించటం అల్లాహ్ దృష్టిలో క్షమించరాని నేరం. ఇతరత్రా పాపాల విషయంలో మనిషి అలసత్వానికి, లేదా బలహీనతకు ప్రమేయం ఉంటుంది. కాని సత్య సందేశ వ్యతిరేకత అనేది తలబిరుసు తనం మూలంగా జరుగుతుంది. మనిషి తలబిరుసుతనం క్షమార్హం కాని నేరం, మనిషి తన ఈ తప్పిదాన్ని ఒప్పుకొని, తలబిరుసుతనాన్ని మానుకుంటే తప్ప అల్లాహ్ ఆ మనిషిని క్షమించడు. సత్య సందేశం ఎప్పుడు తన స్వచ్ఛమైన రూపంలో ప్రభవించినా, అదొక దైవిక కార్యమై ఉంటుంది. అది దేవుని ప్రత్యేక తోడ్పాటుతోనే ఆరంభమవుతుంది. అలాంటి కార్యాన్ని వ్యతిరేకించటమంటే ఒక విధంగా దైవాన్ని ఎదిరించటమే. దేవునితో తలపడి విజయం సాధించేవాడెవడు?

116. తనకు భాగస్వామ్యం కల్పించటాన్ని (షిర్క్ చేయటాన్ని) దేవుడు

إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ

సుతరామూ క్షమించడు. ఇదొక్కటి తప్ప ఆయన తాను కోరినవారి ఇతర పాపాలను క్షమిస్తాడు. నిజ దైవానికి భాగస్వాముల్ని చేర్చినవాడు, దారి తప్పి బహుదూరం వెళ్ళిపోయినట్లే. 117. వారు అల్లాహ్‌ను వదలి స్త్రీ దేవతలను మొరపెట్టుకుంటున్నారు. తలబిరుసు అయిన షైతాన్‌ను పిలుస్తున్నారు. 118. కాగా; దేవుడు వాణ్ణి శపించి ఉన్నాడు. వాడు దేవునితో ఇలా చెప్పి ఉన్నాడు : 'నేను నీ దాసులలో నుండి ఒక నిర్ణీత భాగాన్ని సాధించి తీర్తాను. 119. నేను వారిని దారి మళ్ళిస్తాను. వారిలో ఆశలు నూరిపోస్తాను. పశువుల చెవులు చీల్చమని వారికి నేర్పుతాను. దాంతో వారు ఆ పని చేస్తారు.దైవిక నిర్మాణంలో మార్పులు చేయమని వారికి ప్రేరేపిస్తాను. వారు తదనుగుణంగా చేస్తారు.' ఎవరయితే నిజ దైవాన్ని కాదని షైతాన్‌ను తన స్నేహితునిగా చేసుకుంటాడో అతను నిలువునా నష్టపోయినట్లే. 120. వాడు వారికి కేవలం వాగ్దానాలు చేస్తాడు. వారిలో ఆశలు రేపుతాడు. షైతాన్ చేసే వాగ్దానాలన్నీ మోసపూరితమైనవే. 121. అలాంటివారి నివాస స్థలం నరకమే. వారు దాన్నుండి విముక్తి పొందే దారి ఏదీ కనుగొనలేరు. 122. ఇక విశ్వసించి సత్కార్యాలు చేసిన వారు; వారిని మేము క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశం

مَا دُوْنَ ذٰلِكَ لِمَنْ يَّشَآءُ ۭ وَمَنْ
يُّشْرِكْ بِاللّٰهِ فَقَدْ ضَلَّ ضَلٰلًاۢ
بَعِيْدًا ﴿۱۱۶﴾ اِنْ يَّدْعُوْنَ مِنْ دُوْنِهٖٓ اِلَّآ
اِنٰثًا ۚ وَ اِنْ يَّدْعُوْنَ اِلَّا شَيْطٰنًا
مَّرِيْدًا ﴿۱۱۷﴾ لَّعَنَهُ اللّٰهُ ۘ وَ قَالَ
لَاَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيْبًا
مَّفْرُوْضًا ﴿۱۱۸﴾ وَّلَاُضِلَّنَّهُمْ وَلَاُمَنِّيَنَّهُمْ وَ
لَاٰمُرَنَّهُمْ فَلَيُبَتِّكُنَّ اٰذَانَ الْاَنْعَامِ وَ
لَاٰمُرَنَّهُمْ فَلَيُغَيِّرُنَّ خَلْقَ اللّٰهِ ۭ وَمَنْ
يَّتَّخِذِ الشَّيْطٰنَ وَلِيًّا مِّنْ دُوْنِ اللّٰهِ فَقَدْ
خَسِرَ خُسْرَانًا مُّبِيْنًا ﴿۱۱۹﴾ يَعِدُهُمْ وَ
يُمَنِّيْهِمْ ۭ وَمَا يَعِدُهُمُ الشَّيْطٰنُ اِلَّا
غُرُوْرًا ﴿۱۲۰﴾ اُولٰۗىِٕكَ مَاْوٰىهُمْ جَهَنَّمُ ۡ وَ
لَا يَجِدُوْنَ عَنْهَا مَحِيْصًا ﴿۱۲۱﴾ وَالَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدْخِلُهُمْ
جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۭ وَعْدَ اللّٰهِ حَقًّا ۭ
وَمَنْ اَصْدَقُ مِنَ اللّٰهِ قِيْلًا ﴿۱۲۲﴾

కల్పిస్తాము. వారందులో కలకాలం
ఉంటారు. దేవుని వాగ్దానం సత్యం.
ఆడిన మాటను నిలుపుకోవటంలో
అల్లాహ్ కన్నా సత్యసంధుడెవడు?

---

ఒక వ్యక్తి అల్లాహ్‌తో దృఢ సంబంధం ఏర్పరచుకున్నప్పుడు అతని ఆచరణా వ్రేళ్లు దైవ క్షేత్రంలో వ్రేళ్లూనుకుంటాయి. అతని వల్ల తాత్కాలికంగా పొరపాట్లు జరిగినప్పటికీ, ఆ తరువాత అతను మరలి వచ్చినప్పుడు సరైన చోటికే వచ్చేస్తాడు. అల్లాహ్ యందు మనసు లగ్నం చేయకుండా ఇతరత్రా చోట్ల వ్రేలాడుతున్నవాడు సిసలైన దేవుని భూమికకు నోచుకోకుండా పోయాడు. పైకి అతను సదాచరణ చేసినప్పటికీ అది దేవుని సరోవరం నుండి జాలువారిన ఆచరణ కాజాలదు. పైగా అదొక పైపైన నాటుకున్న కలుపు మొక్కలాంటిది. ఒక్క ఊపుకే అది ఊడివస్తుంది. ఈ కారణంగానే దేవుని ఏకత్వపు (తౌహీద్) ప్రాతిపదికపై చేయబడిన ఆచరణ పరలోకంలో ఫలవంతమవుతుంది. షిర్క్‌తో పాటు చేయబడిన ఆచరణ ఈ ప్రపంచంలోనే వ్యర్థమై పోతుంది. అది పరలోకం వరకూ చేరదు.

ఈ ప్రపంచంలో మనిషికి ప్రధాన ప్రత్యర్థి షైతాన్. అయితే షైతాన్ వద్ద బలమేదీ లేదు. వాడు మాటలతో కేవలం మనిషిని మోసగించగలడు. కాల్పనిక ఆకాంక్షలతో చిక్కుకు పోయేలా చేయగలడు. ఆ విధంగా అతను జనులను సత్యానికి దూరం చేయగలడు. షైతాన్ మార్గ విహీనతకు లోనుచేసే విధములు రెండు. ఒకటి: మూఢనమ్మకాల దాస్యం. రెండు: దేవుని సృష్టిలో తేడాపాడాలు కల్పించటం. మూఢ నమ్మకాల దాస్యమంటే భావం; ఏదైనా ఒక వస్తువు ద్వారా శకునాలు తీసి తదనుగుణంగా ఫలితాలు ఆశించటం. వాస్తవానికి ఆ వస్తువుకు – ఆ ఫలితానికి ఎలాంటి సంబంధమే ఉండదు. తమ కాల్పనిక విషయాల ఆధారంగా అల్లాహ్‌ను గాకుండా మరో వస్తువును ప్రభావవంతమైన శక్తిగా పరిగణించటం. మరి వాస్తవానికి ఈ లోకంలో అల్లాహ్ తప్ప వేరెవరివద్దా ఎలాంటి శక్తి లేదు. లేదా తన జీవితాన్నంతటినీ ప్రాపంచిక సుఖసంతోషాల కోసం ధారబోసి, పరలోకంలో తనకంతా మంచే జరుగుతుందిలే అన్న భ్రమలో ఉండిపోవటం. ఇక షైతాన్ దుష్ప్రేరణల రెండవ పద్ధతి: దేవుడు చేసిన సృష్టిలో మార్పులు చేయగోరటం! దేవుడు మనిషి నైజంలో దైవదాస్య భావనను పొందుపరిచాడు. ఈ నైజాన్ని మార్చటమంటే మనిషి శ్రద్ధాసక్తులను నిజ దైవం తప్ప ఇతరత్రా వ్యాపకాల వైపు మళ్ళించటం అన్నమాట! లేదా ఒకానొక ఆశయ ప్రాప్తి కోసం నిర్ధారించబడిన సహజమైన ప్రక్రియను మార్చివేసి స్వీయకల్పిత పద్ధతులను అనుసరించేలా ప్రయత్నించటం!! జగతిలో

మానవ మనుగడకు సంబంధించి దేవుడు ఒక చిత్రపటాన్ని రూపొందించి ఉండగా, ఆ చిత్రపటాన్ని తల క్రిందులు చేసేందుకు యత్నించటం!!!

لَيْسَ بِاَمَانِيِّكُمْ وَلَآ اَمَانِيِّ اَهْلِ
الْكِتٰبِ ۗ مَنْ يَّعْمَلْ سُوْٓءًا يُّجْزَ بِهٖ ۙ وَ
لَا يَجِدْ لَهٗ مِنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّ لَا
نَصِيْرًا ﴿١٢٣﴾ وَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ
مِنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ
يَدْخُلُوْنَ الْجَنَّةَ وَ لَا يُظْلَمُوْنَ
نَقِيْرًا ﴿١٢٤﴾ وَ مَنْ اَحْسَنُ دِيْنًا مِّمَّنْ
اَسْلَمَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ وَّاتَّبَعَ
مِلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا ۗ وَاتَّخَذَ اللّٰهُ
اِبْرٰهِيْمَ خَلِيْلًا ﴿١٢٥﴾ وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ
وَمَا فِي الْاَرْضِ ۗ وَكَانَ اللّٰهُ بِكُلِّ
شَيْءٍ مُّحِيْطًا ﴿١٢٦﴾ ع

123. సాఫల్యమనేది మీ ఆశలు అభిలాషలపై గానీ, గ్రంథవహుల ఆకాంక్షలపైగానీ ఆధారభూతమై లేదు. చెడు చేసినవాడు ఎవడయినా సరే దాని ఫలితం అనుభవిస్తాడు. అతను దేవునికి ప్రతిగా తనను బలపరిచేవాణ్ణి గానీ, సహాయం చేసేవాణ్ణి గానీ పొందలేడు. 124. సదాచరణ చేసే వ్యక్తి – పురుషుడైనా, స్త్రీ అయినా – విశ్వసించినవారై ఉంటే, అలాంటివారు అవశ్యంగా స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి ఇసుమంత అన్యాయం కూడా జరగదు. 125. దేవుని వైపు ఏకోన్ముఖుడై, సదమరవర్తనుడై, ఏకాగ్రచిత్తుడైన ఇబ్రాహీమ్ విధానాన్ని అనుసరించేవాని ధర్మంకన్నా శ్రేష్ఠమయిన ధర్మం మరెవరిది కాగలదు? ఆ ఇబ్రాహీమ్‌ను దేవుడు తన ప్రియనేస్తంగా చేసుకున్నాడు. 126. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం అల్లాహ్‌దే. అల్లాహ్ ప్రతి దానినీ పరివేష్ఠించి ఉన్నాడు.

---

దైవాన్ని, పరలోకాన్ని విశ్వసించిన ప్రజలు ప్రాపంచిక వ్యామోహంలో మునిగిపోయారంటే, దాని అర్థం వారు దైవాన్ని, పరలోకాన్ని తిరస్కరించారని కాదు. వారు పరలోక వ్యవహారాన్ని కేవలం లాంఛనప్రాయంగా పరిగణించి, తమ శక్తియుక్తులన్నింటినీ ప్రాపంచిక ప్రాప్తికై వెచ్చిస్తారు. ప్రాపంచిక లాభాలను కూడబెట్టే విషయంలో వారు చాలా సీరియస్‌గా ఉంటారు. వాటిని ఆర్జించాలంటే సర్వశక్తులూ ఒడ్డాలని వారికి తెలుసు. అయితే పరలోక ప్రాప్తికోసం కేవలం ఆశల పల్లకిలో విహరిస్తే చాలనుకుంటారు. ఒక సత్పురుషుని సిఫార్సు ద్వారానో, ఒకానొక

వర్గం వెన్నుదన్నుతోనో, కొన్ని సద్వచనాలు వల్లె వేయటం ద్వారానో నరకాగ్ని గుండం నుంచి గట్టెక్కవచ్చుని, స్వర్గలోక సుఖాలలో ఓలలాడవచ్చని ఊహించు కుంటారు. కాని ఈ రకమైన ఊహలు ఎన్ని అందమైనవైనా అవి దేనికీ పనికిరావు. దేవుని పాలనా వ్యవస్థ ఎంతో దృఢమైనది. ఆయన చేసే తీర్పులన్నీ వాస్తవాల ఆధారంగా ఉంటాయేగాని ఆకాంక్షల ప్రకారం కాదు. దేవుని న్యాయస్థానంలో ప్రతి మనిషి ఆచరణ చూడబడుతుంది. అతని ఆచరణను బట్టే అతని వ్యవహార నిర్ణయం జరుగుతుంది. దేవుని న్యాయశాసనం తప్ప మరొక వస్తువేదీ ఆయన దర్బారులో తీర్పుకు ప్రాతిపదిక కాజాలదు.

దైవ కారుణ్య వర్షం కురిసేది ఏ దాసునిపై? దీనికొక చారిత్రక దృష్టాంతం దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అలైహిస్సలాం). ఆయన ప్రపంచంలో నికార్సయిన విశ్వాసిగా జీవితం గడిపారు. ఆయన ఏకాగ్ర చిత్తంతో తన ప్రభువు వైపునకు మరలారు. తన ఆరాధనలు, ఉపాసనలన్నింటినీ, తన విశ్వసనీయతను పూర్తిగా అల్లాహ్‌కే అంకితం చేసుకున్నారాయన.

'ముఖం' మనిషి ఉనికికి ప్రతినిధి లాంటిది. ముఖాన్ని దేవుని వైపునకు త్రిప్పటం అంటే భావం మనిషి తన అస్తిత్వాన్ని నఖశిఖ పర్యంతం దేవుని వైపు మళ్ళించటం అన్నమాట!

అల్లాహ్ విశ్వమంతటికీ అధిపతి, యజమాని. ఆయన వద్ద అన్ని రకాల శక్తులున్నాయి. అయితే ప్రస్తుత ప్రపంచంలో అల్లాహ్ తనను అగోచర తెరలో మరుగు పరచి ఉంచుకున్నాడు. మనిషి దైవాన్ని తన చర్మ చక్షువులతో వీక్షించటంలేదు గనకనే ప్రపంచంలో సమస్త చెడుగులు జనిస్తున్నాయి. తాను స్వేచ్ఛాజీవినని, తాను కోరినదల్లా ఇక్కడ చేయగలనని మనిషి అనుకుంటాడు. మనిషి చెప్పుచేతల్లో ఏమీ లేదన్న యదార్థాన్ని గనక అతను తెలుసుకుంటే, ప్రళయ దినాన సంభవించేది ఈనాడే అతనిపై సంభవిస్తుంది.

127. ప్రజలు నిన్ను స్త్రీల విషయమై ధర్మాదేశం ఏమిటి? అని అడుగు తున్నారు. వారికి చెప్పు : దేవుడు మీకు స్త్రీల విషయంలో ఆదేశాలను ఇస్తు న్నాడు. ఇంకా – అనాథ స్త్రీల గురించి ఈ గ్రంథంలో ఉన్న వచనాలు మీకు చదివి వినిపించబడుతున్నాయి. వారి

وَيَسْتَفْتُونَكَ فِي النِّسَآءِ ۖ قُلِ اللّٰهُ
يُفْتِيكُمْ فِيهِنَّ ۙ وَمَا يُتْلٰى عَلَيْكُمْ فِي
الْكِتٰبِ فِي يَتٰمَى النِّسَآءِ الّٰتِي لَا
تُؤْتُونَهُنَّ مَا كُتِبَ لَهُنَّ وَتَرْغَبُونَ

కొరకు వ్రాయబడి ఉన్న దానిని మీరు ఇవ్వరు సరికదా వారిని మీ వివాహ బంధంలో తెచ్చుకోగోర్తున్నారు. బల హీనులైన బాలలకు సంబంధించిన ఆదేశాలు కూడా ఇవ్వబడ్డాయి. ఇంకా అనాథల పట్ల న్యాయంగా వ్యవహరించమని ఆదేశించబడింది. మీరు ఏ మంచి పని చేసినా నిశ్చయంగా దేవుడు దానిని తెలుసుకుంటాడు. 128. ఒకవేళ ఏ స్త్రీకయినా తన భర్తను గురించి, అతడు దుర్వ్యవహారం చేస్తాడనో, ఉపేక్షిస్తాడనో భయం ఉంటే వారిరువురూ పరస్పరం ఒక అంగీకారానికి రావటంలో తప్పులేదు. అంగీకారమే శ్రేయస్కరం. అత్యాశ మానవ నైజంలో అంతర్లీనమై ఉంది. మీరు గనక ఉత్తమ రీతిలో వ్యవహరించి, భయభక్తులతో మసలుకున్నట్లయితే, మీ ఈ వ్యవహార సరళిని దేవుడు తప్పక తెలుసుకుంటాడు. 129. మీరు ఎంతగా కోరుకున్నప్పటికీ భార్యల మధ్య సమభావంతో మెలగటమన్నది మీ వల్ల కాని పని. కాబట్టి మీరు ఒకామె వైపు పూర్తిగా మొగ్గిపోయి, మరొకామెను అనిశ్చితస్థితిలో – వ్రేలాడుతున్నట్లుగా – వదలకండి. ఒకవేళ మీరు మీ వైఖరిని సంస్కరించుకుని, దైవ భీతితో మసలుకుంటే నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, దయ చూపేవాడు. 130. ఒకవేళ ఆ దంపతులు (మార్గాంతరం లేని స్థితిలో) విడిపోతే,

اَنْ تَنْكِحُوْهُنَّ وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ
الْوِلْدَانِ ۙ وَ اَنْ تَقُوْمُوْا لِلْيَتٰمٰى
بِالْقِسْطِ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ فَاِنَّ
اللّٰهَ كَانَ بِهٖ عَلِيْمًا ﴿۱۲۷﴾ وَ اِنِ امْرَاَةٌ
خَافَتْ مِنْۢ بَعْلِهَا نُشُوْزًا اَوْ اِعْرَاضًا
فَلَا جُنَاحَ عَلَيْهِمَآ اَنْ يُّصْلِحَا بَيْنَهُمَا
صُلْحًا ؕ وَالصُّلْحُ خَيْرٌ ؕ وَ اُحْضِرَتِ
الْاَنْفُسُ الشُّحَّ ؕ وَ اِنْ تُحْسِنُوْا وَ
تَتَّقُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرًا ﴿۱۲۸﴾ وَلَنْ تَسْتَطِيْعُوْٓا اَنْ
تَعْدِلُوْا بَيْنَ النِّسَآءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا
تَمِيْلُوْا كُلَّ الْمَيْلِ فَتَذَرُوْهَا
كَالْمُعَلَّقَةِ ؕ وَ اِنْ تُصْلِحُوْا وَتَتَّقُوْا
فَاِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿۱۲۹﴾
وَاِنْ يَّتَفَرَّقَا يُغْنِ اللّٰهُ كُلًّا مِّنْ
سَعَتِهٖ ؕ وَكَانَ اللّٰهُ وَاسِعًا حَكِيْمًا ﴿۱۳۰﴾

దేవుడు తన విస్తృత భాగ్యంతో వారిలో ప్రతి ఒక్కరికీ మరొకరిపై ఆధారపడే అవసరం లేకుండా చేస్తాడు. అల్లాహ్ విశాల సంపన్నుడు, వివేక ధనుడు.

---

అడిగే వారు కొందరు కొన్ని సామాజిక విషయాల గురించి, షరీఅత్ (ధర్మశాస్త్రం) ఆజ్ఞ ఏమిటని అడిగారు. ఈ విషయమై దైవాజ్ఞ ఏమిటో తెలుపుతూ న్యాయం, దైవభీతి, సర్దుబాటు వైఖరి గురించి నొక్కి వక్కాణించటం జరిగింది. ఎందుకంటే ఏ శాసనమైనాసరే దాని లక్ష్యం సిద్ధించాలంటే, దానిని అమల్లోకి తెచ్చే వ్యక్తి న్యాయశీలుడు, దైవానికి భయపడే వాడై ఉండాలి. ఒకవేళ అలా కాకుంటే చట్టం ఎంత గొప్పదైనా దానివల్ల అనుకున్నంత మేలు జరుగదు. సమాజంలో నిజంగా సంస్కరణ జరగాలంటే, చెడు చేసేవాడు దానిని దైవ వ్యవహారంగా భావించాలి. ఈ చెడు చేసిన తరువాత తాను దేవుని పట్టునుండి బయటపడలేనని భయపడాలి. అలాగే ఒక మంచిపని చేసేవాడు దేవుని నుండి మాత్రమే దాని ప్రతిఫలాన్ని ఆశించాలి. ఈ లోకంలోని వారు తనకు ప్రతిఫలం ఇవ్వకపోయినా ఫరవాలేదు, దేవుడు మాత్రం తప్పక తనను సత్కరిస్తాడని ఆశించాలి. నరక భయం మనిషిని అన్యాయం అక్రమాల నుండి ఆపుతుంది. అలాగే స్వర్గం లభిస్తుందన్న ఆశ మనిషిని త్యాగానికి సమాయాత్తం చేస్తుంది. సత్య నిబద్ధతతో కూడుకున్న జీవన విధానం వల్ల తనకు కలిగే కష్టనష్టాలను అతను సంతోషంగా సహిస్తాడు.

భార్యాభర్తల మధ్యగానీ, లేదా ఇరువురు వ్యక్తుల మధ్యగానీ విభేదానికి ప్రధాన కారణం అత్యాశ. ఒక వ్యక్తి మరో వ్యక్తి సాధక బాధకాలను అర్థం చేసుకోకుండా తన కోర్కెలను సాధించాలనుకుంటాడు. ఈ రకమైన మనస్తత్వం ఒండొకరి మధ్య అసంతృప్తికి కారణమవుతుంది. సరైన ధోరణి ఏమిటంటే ఒకరింకొకరి ఇబ్బందిని అర్థం చేసుకోవాలి. ఒండొకరి యెడల సడలింపుల వైఖరిని అవలంబిస్తూ ఒక పరస్పర అవగాహనకు రావాలి. ఒక మనిషి మరో మనిషితో సర్దుకుపోవాలని ఆశిస్తున్న దేవుడు సయితం తన దాసుల పట్ల గరిష్ట స్థాయిలో సడలింపు ఇస్తున్నాడు. దేవుడు మనిషి దౌర్బల్యాలపై నిలదీయడు; అతను తెలిసీ తలబిరుసుతనం అవలంబించటం పైనే దేవుడు నిలదీస్తాడు. మనిషి గనక దైవానికి భయపడుతూ, మనసులో సంస్కరణాభావం కలిగి ఉంటే, చిత్తశుద్ధితో అతనేం చేసినా దైవ సన్నిధిలో క్షమార్హుడుగా నిలుస్తాడు. తాను ఇతరుల కార్యసాధకుణ్ణి అన్న భావన మనిషిలో ఏ కోశానా ఉండకూడదు. ఎట్టి పరిస్థితిలోనూ కార్యసాధకుడు దేవుడు మాత్రమే.

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۗ
وَلَقَدْ وَصَّيْنَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ
قَبْلِكُمْ وَاِيَّاكُمْ اَنِ اتَّقُوا اللّٰهَ ۗ وَاِنْ
تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۗ وَكَانَ اللّٰهُ غَنِيًّا
حَمِيْدًا ﴿١٣١﴾ وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۗ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿١٣٢﴾ اِنْ
يَّشَاْ يُذْهِبْكُمْ اَيُّهَا النَّاسُ وَيَاْتِ
بِاٰخَرِيْنَ ۗ وَكَانَ اللّٰهُ عَلٰى ذٰلِكَ
قَدِيْرًا ﴿١٣٣﴾ مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا
فَعِنْدَ اللّٰهِ ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ۗ وَ
كَانَ اللّٰهُ سَمِيْعًا ۢ بَصِيْرًا ﴿١٣٤﴾ ع

131. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం దేవునిదే. దైవానికి భయపడవలసినదిగా మేము మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారికీ, మీకూ ఆజ్ఞాపించాము. ఒకవేళ మీరు దీనిని అంగీకరించకపోతే, భూమ్యాకాశాలలో ఉన్న సమస్తానికి అధిపతి దేవుడు మాత్రమే. దేవుడు నిరపేక్షాపరుడు. సద్గుణ సంపన్నుడు. 132. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ దేవునికే చెందుతాయి. నమ్ముకోవటానికి దేవుడు చాలు. 133. ఆయన గనక తలచుకుంటే మిమ్మల్ని తొలగించి ఓ ప్రజలారా! మీ స్థానంలో ఇతరుల్ని తీసుకువస్తాడు. ఇలా చేయగల శక్తిసామర్థ్యం ఆయనకు ఉంది. 134. ఎవరయితే కేవలం ప్రాపంచిక ప్రతిఫలాన్ని కోరుకుంటు న్నాడో అతను దేవుని వద్ద ప్రాపంచిక ప్రతిఫలంతో పాటు పరలోక ప్రతిఫలం కూడా ఉందని తెలుసుకోవాలి. దేవుడు సర్వం వినేవాడు, సర్వాన్నీ గమనించేవాడు.

---

మనిషి దేవుని వాడుగా రాణించినపుడే ప్రపంచంలో సజ్జనునిగా జీవితం గడపగలుగుతాడు. అతను అల్లాహ్‌ను విశ్వయజమానిగా పొందటం, కేవలం అల్లాహ్‌కే భయపడటం, ఆయన పైనే భరోసాచేయటం, పరలోకాన్నే అసలైనదిగా భావించి ఆయన వైపునకు మరలటం – ఈ విషయాలే మనిషిని ఈ లోకంలో దేవుడు మెచ్చిన జీవన విధానం వైపునకు పురికొల్పుతాయి. ఇవే ఇహపరాలలో అతని సాఫల్యానికి దోహదపడతాయి. అందుకే దైవప్రవక్తల ప్రబోధనలలో సతతం దీని గురించే ఎక్కువగా నొక్కివక్కాణించటం జరిగింది.

ప్రస్తుత ప్రపంచం పరీక్ష నిమిత్తం ఉన్నది. ఇక్కడ ఎవడు మంచివాడో, ఎవడు చెడ్డవాడోనని ప్రతి మనిషినీ పరీక్షించటం జరుగుతుంది. ఈ ఆశయం కోసమే ప్రస్తుత ప్రపంచంలో మనిషికి అన్ని రకాల స్వేచ్ఛ ఇవ్వబడింది. ఆఖరికి అతనికి తన వద్దనున్న నల్లనైన వస్తువును తెల్లదిగా, పనికి రాని దానిని పనికి వచ్చేదిగా చెప్పుకునే స్వేచ్ఛ కూడా అతనికి ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి చెడులకు పాల్పడుతూ కూడా దానిని మంచిపనిగా అభివర్ణించుకోగలడు. ఇక్కడ ఒక మనిషి స్పష్టమైన సత్యాన్ని త్రోసిపుచ్చి, తాను దానిని ఎందుకు త్రోసిపుచ్చాడో అందమైన సంజాయిషీ ఇచ్చుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి పదవి కోసం, కీర్తి కోసం, లాభాల కోసం, ప్రాపంచిక పరమార్థాల కోసం తన జీవితాన్ని నిర్మించు కుంటాడు. అయినప్పటికీ తాను కేవలం సత్య ధర్మ ఉన్నతికై పాటు పడుతున్నానని జనులకు నమ్మబలకటంలో కృతకృత్యుడయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి దైవ ధర్మాన్ని తన ప్రాపంచిక, భౌతిక ప్రగతికి సాధనంగా చేసుకుని అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. ఇక్కడ మనిషి హలాల్‌ని (ధర్మసమ్మతమైన దానిని) విడిచి పెట్టి, హరామ్ (నిషిద్ధమైన) మార్గాలను అవలంబించినా, న్యాయాన్ని విడిచి, అన్యాయాన్ని అనుసరించినా అతని చేయి పట్టుకుని ఆపేవారు ఉండక పోవచ్చు. ఈ సందర్భాలన్నింటిలోనూ మనిషి తాను కోరితే న్యాయం ధర్మాలకు కట్టుబడి ఉండగలడు, తాను కోరితే అన్యాయం అక్రమాలకు ఒడిగట్టగలడు. దైవ ధర్మ ఆదేశాలన్నింటిలోనూ మనిషి దైవానికి భయపడతాడా లేదా అన్నదే చూడదగిన అసలు విషయం. దైవభీతి ఒక్కటే అతనిని బాధ్యతాయుతమైన జీవితం గడిపేలా చేస్తుంది.

135. విశ్వసించిన ప్రజలారా! న్యాయానికి గట్టిగా నిలబడేవారు, దైవం కొరకు సాక్ష్యమిచ్చేవారు అవండి – ఒకవేళ అది మీ స్వయానికి, లేదా మీ తల్లిదండ్రులకు లేదా మీ బంధువులకు వ్యతిరేకంగా పరిణమించినాసరే. ఒకవేళ అతడు (ప్రత్యర్థి) ధనికుడయినా, పేదవాడైనా, దేవుడు మీకన్నా అధికంగా వారిద్దరి యెడల శ్రేయోభిలాషి. కాబట్టి మీ మనోవాంఛల వెనుక పరుగెత్తి, న్యాయం నుండి వైదొలగకండి. ఒకవేళ మీరు

يَآيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ
بِالْقِسْطِ شُهَدَآءَ لِلّٰهِ وَلَوْ عَلٰٓى اَنْفُسِكُمْ
اَوِ الْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ ۚ اِنْ يَّكُنْ
غَنِيًّا اَوْ فَقِيْرًا فَاللّٰهُ اَوْلٰى بِهِمَا ۖ فَلَا
تَتَّبِعُوا الْهَوٰٓى اَنْ تَعْدِلُوْا ۚ وَاِنْ تَلْوٗٓا
اَوْ تُعْرِضُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرًا ﴿١٣٥﴾

సాక్ష్యాన్ని వక్రీకరించినా లేదా సాక్ష్యానికి విముఖత చూపినా, మీరు చేసేదంతా దైవానికి తెలుసు.

---

దైనందిన జీవితంలో మనిషికి ఎన్నో సార్లు ఎదురయ్యే సమస్య ఇది – అతని ముందు తన స్వలాభాలు, మనోవాంఛల మార్గం ఒక వైపు ఉండగా, న్యాయం ధర్మాల మార్గం మరోవైపున ఉంటుంది. అలాంటి సమయంలో దేవుని తరఫున అలసత్వానికి గురై, అనుక్షణం దేవుడు తమను కనిపెట్టుకుని ఉన్నాడనే భావన లేనివారు కోర్కెల మార్గాన వెళ్ళిపోతారు. వారు సత్యం–గిత్యం ఏమీ జాన్తానై, మాకు కావలసింది స్వలాభమే అంటారు. ఇకపోతే అనుక్షణం దేవుడు తమను కనిపెట్టుకుని ఉన్నాడని భావించేవారు న్యాయాన్యాయాలను, ఉచితానుచితాలను బాగా పరికించి చూస్తారు. న్యాయం, ధర్మం కోరే దానినే చేస్తారు. తమకు ఏ క్షణంలో మరణం వచ్చినా అన్యాయవర్తనులుగా ఉన్నప్పుడు రాకూడదని కాంక్షిస్తారు. తాము సర్వకాల సర్వావస్థల్లో నీతికి, న్యాయానికి కట్టుబడి ఉండేలా జాగ్రత్త పడతారు.

వారిలోని న్యాయశీల గుణం ఎంత దృఢంగా ఉంటుందంటే, అన్యాయంతో కూడిన ఏ పనినీ వారు సుతరామూ సహించలేరు. ఒక వ్యక్తి మరో వ్యక్తిపై అన్యాయానికి ఒడిగట్టడం చూసి వారు సహించలేరు. అలాంటి సమయంలో వారు నిర్భయంగా న్యాయాన్ని ప్రకటిస్తారు. ఒకవేళ వారు చెప్పే న్యాయం వారి ఆత్మీయులకు వ్యతిరేకంగా పరిణమిస్తున్నాసరే లెక్కచేయకుండా న్యాయానికే కట్టుబడి ఉంటారు. వారు నోరు తెరిస్తే దైవం కోసమే తెరుస్తారు గాని మరో దాని కోసం కాదు. వ్యవహారం ధనవంతునిదైతే అతనికి న్యాయం చేసి, వ్యవహారం పేదవాడిదైతే అతనికి న్యాయం చేయకపోవటం కూడా చాలా పెద్ద తప్పు. బలవంతుడికైనా, బల హీనుడికైనా – సమంగా న్యాయం చేసేవాడే సిసలైన విశ్వాసి (మోమిన్).

ఒక వ్యక్తి అన్యాయానికి వత్తాసు పలుకుతున్నప్పుడు అతను నా వాడు గనక ఇలా చేస్తున్నానని చెప్పడు. పైగా అతను తన అన్యాయానికి 'న్యాయం' రంగు పులుముతాడు. ఇలాంటి సందర్భాలలో ప్రతి మనిషీ రెండింటిలో ఏదో ఒక వైఖరిని అవలంబిస్తాడు. ఒకటి: అతను మాట మార్చేస్తాడు. తాను చెప్పింది అన్యాయం కాదని, అది పూర్తిగా న్యాయబద్ధమైనదని, ఆ వ్యక్తికి అన్ని విధాలా న్యాయం జరగటం అవసరమని తన వాక్చాతుర్యంతో నమ్మబలుకుతాడు. రెండవది: మనిషి నిర్లిప్తంగా ఉండిపోవటం. అక్కడ జరిగేది పచ్చి అన్యాయమని తెలిసి కూడా నోరు మెదపకుండా అక్కడి నుండి సాగిపోవటం. ఈ రకమైన వైఖరి నిరూపించేదేమిటంటే మనిషి అల్లాహ్‌ను తన పర్యవేక్షకునిగా భావించటం లేదు.

136. ఓ విశ్వాసులారా! దైవాన్నీ, దైవ
ప్రవక్తను, దేవుడు తన ప్రవక్తపై అవత
రింపజేసిన గ్రంథాన్ని, ఇంతకు పూర్వం
అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసిం
చండి. ఎవడు దైవాన్ని, ఆయన దూత
లను, ఆయన గ్రంథాలను, ఆయన
ప్రవక్తలను, అంతిమ దినాన్ని తిరస్కరిం
చాడో, అతను మార్గం తప్పి, మార్గ
భ్రష్టతలో బహుదూరం వెళ్ళిపోయాడు.
137. ఎవరయితే విశ్వసించి మళ్ళీ తిరస్క
రించారో, మళ్ళీ విశ్వసించి తిరిగి మళ్ళీ
తిరస్కరించారో, ఆ తర్వాత తిరస్కార
వైఖరిపైనే పాతుకుపోయారో అలాంటి
వారిని దేవుడు ఎట్టి పరిస్థితిలోనూ
క్షమించడు. వారికి సన్మార్గం కూడా
చూపడు. 138. కపటులకు వ్యధాభరిత
మయిన శిక్ష సిద్ధంగా ఉందన్న శుభ
వార్తను వినిపించు. 139. వారు విశ్వాసు
లను వదలి తిరస్కారుల్ని తమ స్నేహి
తులుగా చేసుకుంటున్నారు. ఏమిటి,
వారు వాళ్ల దగ్గర గౌరవాన్ని వెతుకు
తున్నారా? గౌరవమంతా దైవానికే చెందు
తుంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ ءَامِنُوا۟ بِٱللَّهِ
وَرَسُولِهِۦ وَٱلْكِتَٰبِ ٱلَّذِى نَزَّلَ عَلَىٰ
رَسُولِهِۦ وَٱلْكِتَٰبِ ٱلَّذِىٓ أَنزَلَ مِن
قَبْلُ ۚ وَمَن يَكْفُرْ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ
وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ فَقَدْ
ضَلَّ ضَلَٰلًۢا بَعِيدًا ﴿١٣٦﴾ إِنَّ ٱلَّذِينَ
ءَامَنُوا۟ ثُمَّ كَفَرُوا۟ ثُمَّ ءَامَنُوا۟ ثُمَّ كَفَرُوا۟
ثُمَّ ٱزْدَادُوا۟ كُفْرًا لَّمْ يَكُنِ ٱللَّهُ لِيَغْفِرَ
لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ سَبِيلًۢا ﴿١٣٧﴾ بَشِّرِ
ٱلْمُنَٰفِقِينَ بِأَنَّ لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿١٣٨﴾
ٱلَّذِينَ يَتَّخِذُونَ ٱلْكَٰفِرِينَ أَوْلِيَآءَ
مِن دُونِ ٱلْمُؤْمِنِينَ ۚ أَيَبْتَغُونَ
عِندَهُمُ ٱلْعِزَّةَ فَإِنَّ ٱلْعِزَّةَ لِلَّهِ
جَمِيعًا ﴿١٣٩﴾

---

"విశ్వసించిన వారలారా! విశ్వసించండి." ఈ వాక్యం "ముస్లిములారా! ముస్లిములవ్వండి" అని అన్నట్లే ఉంది. ఒక వ్యక్తి తనను ముస్లిం అని చెప్పుకున్నంత మాత్రాన, ముస్లింని అని భావించినంత మాత్రాన సరిపోదు. అతను అల్లాహ్‌ను హృదయపూర్వకంగా విశ్వసించి, తన భక్తి శ్రద్ధలన్నింటినీ అల్లాహ్ పైనే కేంద్రీకరించిన వాడై ఉండాలి. అతను అంతిమ దైవప్రవక్త(స)ను దృఢంగా నమ్మి నడుచుకునే వాడై ఉండాలి. దైవప్రవక్త తప్ప మరొకరి మార్గదర్శకత్వం అతనికి అవసరం ఉండకూడదు. అతను ఆకాశగ్రంథాన్ని విశ్వసించి తదనుగుణంగానే తన భావాలు,

భావనలను మలచుకోవాలి. అనుక్షణం తన కుడి వైపున, ఎడమ వైపున కాపలా దారులు పహరా కాస్తున్నారన్నట్లుగా అతను దైవదూతలను విశ్వసించాలి. పరలోకంపై అతని విశ్వాసం ఎంత దృఢంగా ఉండాలంటే తాను చేసే ప్రతి ఆచరణను అతను పరలోక త్రాసులో పరీక్షించుకుంటూ ఉండాలి. ఈ విధంగా విశ్వాసి అయినవాడే దేవుని సన్మార్గాన ఉన్నవాడు. అదే సాఫల్య మార్గం. ఈ విధంగా విశ్వాసి కానివాడు దారి తప్పినవాడు–తన్ను తాను ఎంత గొప్ప విశ్వాసిగా, ముస్లింగా భావించుకున్నాసరే!

ఒప్పుకోవటం – ఒప్పుకోకపోవటం అనే ఈ భేటి మనిషి జీవితంలో ఎల్లవేళలా జరుగుతూ ఉంటుంది. ఎప్పుడు ఏ వ్యవహారం ఎదురైనా మనిషి ఆలోచన రెండింటిలో ఏదో ఒక దిశలో సాగిపోతుంది. అది కోర్కెల వైపుకయినా పోతుంది లేదా సత్యం వాంఛించే దిశలోనైనా సాగిపోతుంది. ఆ సమయంలో మనిషి ఆలోచన గనక కోర్కెల దిశలో సాగిపోతే అతను విశ్వసించిన వాడై ఉండి కూడా విశ్వాసాన్ని నిరాకరించినట్లే. దానికి బదులు అతను తన ఆలోచనను సత్యానికి కట్టుబడి ఉండేలా చేస్తే, అతను వినమ్రతతో సత్యాన్ని స్వీకరించిన వాడవుతాడు. అతను ఒక ముస్లింగా ప్రాపంచిక జీవితంలో అడుగుపెడతాడు. ఆ తరువాత అతని జీవితంలో ఒక సత్య విషయం ఎదురవుతుంది. దానిని అతను శిరసావహిస్తాడు. రెండవ వ్యక్తిలో అహంకార భావం జాగృతమవుతుంది. దానిని అతను త్రోసిపుచ్చుతాడు. మొదటి స్వరూపం విశ్వాసం (ఈమాన్)తో కూడుకున్నదైతే, రెండవది తిరస్కారంతో కూడినది. విశ్వాసంలో కల్తీ ఉన్నవాడు ప్రాపంచిక పదవుల కోసం, కుహనా ప్రతిష్ఠల కోసం ప్రాకులాడతాడు. అందుకే అతను తనకు కావలసిన వాటి కోసం ఏ ఎండకు ఆ గొడుగు పడతాడు. ధర్మాధర్మాలు అతనికేమీ పట్టవు. అందుకే అతను తన గౌరవ ప్రతిష్ఠలు పెంచని సత్యవంతుల వెంట రాడు. వారిని అంటరానివారుగానే చూస్తాడు.

140. దేవుడు ఇదివరకే తన గ్రంథంలో ఆజ్ఞను అవతరింపజేశాడు – మీరెప్పుడయినా దైవ సూచనలను తిరస్కరించే, పరిహాసమాడే మాటలు విన్నప్పుడు, వారు ఆ విషయాన్ని వదలి మరో విషయంపై మాట్లాడనంతవరకూ మీరు వారితో కలసి కూర్చోకండి. అన్యథా మీరు కూడా వారిలాంటి వారుగానే పరిగణించబడతారు. దేవుడు కపటులను, సత్యతిరస్కారులను నరకంలో

وَقَدْ نَزَّلَ عَلَيْكُمْ فِي الْكِتٰبِ اَنْ إِذَا
سَمِعْتُمْ اٰيٰتِ اللّٰهِ يُكْفَرُ بِهَا وَيُسْتَهْزَاُ بِهَا
فَلَا تَقْعُدُوْا مَعَهُمْ حَتّٰى يَخُوْضُوْا فِيْ
حَدِيْثٍ غَيْرِهٖٓ ۖ اِنَّكُمْ اِذًا مِّثْلُهُمْ ۗ
اِنَّ اللّٰهَ جَامِعُ الْمُنٰفِقِيْنَ وَالْكٰفِرِيْنَ فِيْ
جَهَنَّمَ جَمِيْعًا ۝ۙ الَّذِيْنَ يَتَرَبَّصُوْنَ

ఒకచోట సమీకరించనున్నాడు. 141. ఆ కపటులు మీ పరిణామ స్వరూపం కొరకు నిరీక్షిస్తున్నారు. ఒకవేళ దేవుని తరఫున మీకేదన్నా విజయం వరిస్తే, 'ఏమిటి,మేము మీతో లేమా?' అంటారు. ఒకవేళ తిరస్కారులకు ఏదన్నా భాగం లభిస్తే, 'ఏమిటి, మీకు వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యం మాకు లేదను కున్నారా? అయినప్పటికీ మేము మిమ్మల్ని ముస్లింల బెడద నుండి రక్షించావము' అనంటారు. దేవుడే మీరందరి మధ్య ప్రళయదినాన తీర్పు చేస్తాడు. దేవుడు ముమ్మాటికీ తిరస్కారు లకు విశ్వాసులపై ప్రాబల్యం వహించే దారి ఇవ్వడు.

بِكُمْ ۚ فَاِنْ كَانَ لَكُمْ فَتْحٌ مِّنَ اللّٰهِ قَالُوْٓا
اَلَمْ نَكُنْ مَّعَكُمْ ۖ وَاِنْ كَانَ لِلْكٰفِرِيْنَ
نَصِيْبٌ ۙ قَالُوْٓا اَلَمْ نَسْتَحْوِذْ عَلَيْكُمْ وَ
نَمْنَعْكُمْ مِّنَ الْمُؤْمِنِيْنَ ۗ فَاللّٰهُ يَحْكُمُ
بَيْنَكُمْ يَوْمَ الْقِيٰمَةِ ۗ وَلَنْ يَّجْعَلَ اللّٰهُ
لِلْكٰفِرِيْنَ عَلَى الْمُؤْمِنِيْنَ سَبِيْلًا ﴿١٤١﴾ ع

---

ఏ మానవ వర్గంలోనయినా దేవుని పిలుపు ప్రతిధ్వనించినపుడు అదెంతో శక్తిమంతంగా ఉంటుంది. లాజిక్‌తో ఎవరూ దానిని ఖండించలేకపోతారు. అందుకే దానిని స్వీకరించదలచని వారు దానిని పరిహసించి, సమాజంలో అది ఏ మాత్రం పట్టించుకోదగని వస్తువుగా చేయదలుస్తారు. ఆ విధంగా చేసేవారు సత్య విషయమై గంభీరంగా లేరని క్రియాత్మకంగా నిరూపించుకుంటున్నారన్నమాట! ఏదైనా విషయంలో మనిషి చిత్తశుద్ధి కలిగి లేనపుడు దాని గురించి అసలు అతనితో మాట్లాడటం వ్యర్థం. అలాంటి సమయంలో మనిషి మౌనంగా ఉండిపోవాలి. చర్చించే అవకాశం కోసం ఎదురుచూడాలి. సత్యాన్ని పరిహసించే సమావేశంలో కూర్చోకూడదు. ఎవరైనా సత్యానికి అవమానం జరిగే సమావేశంలో కూర్చుని ఉన్నాడంటే అతనిలో పౌరుషం లేదన్నమాట!

కపట విశ్వాసికి ఒక నీతి నియమం ఉండదు. వాడికి కావలసింది స్వలాభం. అది ఏ వైపున ఉంటే ఆ వైపునకే మొగ్గిపోతాడు. అతను తన ప్రాపంచిక స్వప్రయోజ నాలు నెరవేరే బృందంలో చేరిపోతాడు – అది విశ్వాసుల బృందమూ కావచ్చు, అవిశ్వాసుల బృందమూ కావచ్చు. అతను ఏ సమావేశంలో హాజరైతే వారిని సంతోషపరిచే మాటలు చెబుతాడు. తన స్వార్థప్రయోజనాల దృష్ట్యా అతను ఎప్పుడైనా

ఏదైనా ముస్లిం వర్గం పంచన చేరినప్పటికీ హృదయపూర్వకంగా ఆ ముస్లింల శ్రేయాన్ని అభిలషించడు. ఎందుకంటే నికార్సయిన విశ్వాసుల ఉనికి ఏ సమాజానికయినాసరే సత్యానికి కొలమానంలా ఉంటుంది. కాబట్టి ధర్మం పేరిట నాటకమాడేవారు తమ ధార్మికతను కొలిచే వారిని ఇష్టపడరు. వారు తమ మాదిరిగానే కల్తీ సరకుగా ఉండాలని కోరుకుంటారు. ఇలాంటి వంచకులు ఏ కీడు తలపెట్టాలనుకున్నా ఈ లోకం వరకే. పరలోకంలో వారి ఆటలు సాగవు.

'కపటి' అయినవాడు పైకి ధార్మికుడుగా కనిపించినా, లోపలినుండి ధర్మ విహీనుడై ఉంటాడు. ఇలాంటి వ్యక్తి పరిణామం సత్యతిరస్కారితో పాటే ఉంటుందని చెప్పటాన్ని బట్టి తెలిసేదేమిటంటే దేవుడు మనిషి బాహ్యాన్ని కాదు, అంతరంగాన్ని చూస్తాడు.

142. ఈ కపటులు దైవాన్ని మోసగిస్తున్నారు. వాస్తవానికి దేవుడే వారిని మోసంలో పడవేశాడు. వారు నమాజు కోసం నిలబడుతున్నప్పుడు మరీ బద్ధకంతో – జనులకు చూపే ఉద్దేశ్యంతో నిలబడతారు. బహుకొద్దిగానే దైవాన్ని స్మరిస్తారు. 143. వారు రెంటికీ (ఈమాన్‌కి–కుఫ్ర్‌కి) మధ్య వ్రేలాడుతున్నారు. పూర్తిగా ఇటూ లేరు – అటూ లేరు. దేవుడే దారి తప్పించిన వానికై నీవు ఏ దారినీ కనుగొనలేవు. 144. ఓ విశ్వాసులారా! విశ్వసించిన వారిని కాదని సత్యతిరస్కారులను మీ సావాసులుగా చేసుకోకండి. ఏమిటి, మీకు వ్యతిరేకంగా మీరే స్పష్టమయిన ప్రమాణం దైవానికి అందజెయ్య దలుస్తున్నారా? 145. నిశ్చయంగా కపటులు నరకంలోని అన్నింటికన్నా అధమ శ్రేణిలో ఉంటారు. వారికి సహాయపడే వారెవరినీ నీవు కానలేవు.

إِنَّ الْمُنٰفِقِيْنَ يُخٰدِعُوْنَ اللّٰهَ وَ هُوَ
خَادِعُهُمْ ۚ وَإِذَا قَامُوْٓا إِلَى الصَّلٰوةِ
قَامُوْا كُسَالٰى ۙ يُرَآءُوْنَ النَّاسَ وَلَا
يَذْكُرُوْنَ اللّٰهَ إِلَّا قَلِيْلًا ﴿١٤٢﴾
مُّذَبْذَبِيْنَ بَيْنَ ذٰلِكَ ۖ لَآ إِلٰى
هٰٓؤُلَآءِ وَلَآ إِلٰى هٰٓؤُلَآءِ ۗ وَمَنْ يُّضْلِلِ
اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ سَبِيْلًا ﴿١٤٣﴾ يٰٓأَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا الْكٰفِرِيْنَ
أَوْلِيَآءَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ۗ
أَتُرِيْدُوْنَ أَنْ تَجْعَلُوْا لِلّٰهِ عَلَيْكُمْ
سُلْطٰنًا مُّبِيْنًا ﴿١٤٤﴾ إِنَّ الْمُنٰفِقِيْنَ فِى
الدَّرْكِ الْأَسْفَلِ مِنَ النَّارِ ۚ وَلَنْ

تَجِدَ لَهُمْ نَصِيرًا ﴿١٤٥﴾ إِلَّا الَّذِينَ تَابُوا
وَأَصْلَحُوا وَاعْتَصَمُوا بِاللَّهِ وَأَخْلَصُوا
دِينَهُمْ لِلَّهِ فَأُولَٰئِكَ مَعَ الْمُؤْمِنِينَ ۖ
وَسَوْفَ يُؤْتِ اللَّهُ الْمُؤْمِنِينَ أَجْرًا
عَظِيمًا ﴿١٤٦﴾ مَا يَفْعَلُ اللَّهُ بِعَذَابِكُمْ إِنْ
شَكَرْتُمْ وَآمَنتُمْ ۚ وَكَانَ اللَّهُ شَاكِرًا
عَلِيمًا ﴿١٤٧﴾

146. అయితే వారిలో పశ్చాత్తాపపడి, తమను సంస్కరించుకుని, దేవుని ఆధారాన్ని గట్టిగా పట్టుకుని, తమ ధర్మాన్ని కేవలం దేవుని కొరకే ప్రత్యేకించుకున్న వారు – అలాంటివారు మాత్రం విశ్వాసులతోనే ఉంటారు. దేవుడు విశ్వాసులకు గొప్ప ప్రతిఫలం ఇస్తాడు. 147. మీరు కృతజ్ఞతా పూర్వకంగా మెలగి, విశ్వాస పంథాను అనుసరిస్తే దేవునికి మిమ్మల్ని శిక్షించాల్సిన పనేం పడింది? దేవుడు అమితంగా ఆదరించేవాడు, సర్వం తెలిసినవాడు.

---

తమను తాము అల్లాహ్‌కు అప్పగించుకోని వారు తమను ప్రాపంచిక స్వలాభానికి అప్పగించుకుంటారు. ఎవరితో ప్రాపంచిక లాభం ముడిపడి ఉంటే వారితోనే స్నేహం చేస్తారు – వారు ధార్మికులేనా కాదా? అన్నది వారికి అప్రస్తుతం. ఇలాంటి వారు ఇస్లాం గురించి తియ్యని కబుర్లు చెబుతారు. పైకి కొన్ని ఇస్లామీయ కర్మలు కూడా ఆచరిస్తారు. కాని వారి కర్మ అల్లాహ్ కోసమై ఉండదు. జనుల దృష్టిలో ముస్లిం అనిపించుకోవటానికే వారా పనులు చేస్తారు. వారి అసలు ధార్మికత అవకాశవాదమై ఉంటుంది. కాని వారు ప్రజల దృష్టిలో తమను మంచి దైవ దాసులుగా వ్యక్త పరచుకుంటూ ఉంటారు. ఇలాంటి వారు ఒక విధంగా దైవాన్ని మోసగిస్తున్నారు. వారు దేవునివారు కాకపోయినప్పటికీ, తమను దేవుని వారలుగా నిరూపించుకోదలుస్తున్నారు. వారు ఇస్లాంను సత్య ధర్మంగా కనుగొన్నారు. అయినప్పటికీ తమ స్వార్థప్రయోజనాలను వదులు కోవటానికి సిద్ధంగా లేరు. అందుకే వారు ఆ రెండింటికీ మధ్య ఊగిసలాడుతున్నారు. పూర్తిగా తమ విశ్వాసానికీ అంకితం కాలేకపోతున్నారు. పూర్తిగా తమ స్వప్రయోజనాలకూ పరిమితం కావటం లేదు. ఇలాంటి వారు దైవసహాయానికి దూరమైపోతారు. ఎందుకంటే దైవ సహాయానికి నోచుకోవాలంటే దైవమార్గంలో స్థిరంగా నిలబడటం అవసరం. వారిలో లోపించింది సరిగ్గా ఇదే–సత్యాన్ని అంగీకరించేవారు, సత్యాన్ని తిరస్కరించేవారు వేర్వేరై పోయినపుడు, ఎవరైనా సత్యతిరస్కారులకు అండగా నిలవటమంటే దైవ వ్యతిరేకులుగా నిరూపించుకోవటమే. అలాంటివారు శిక్షార్హులనటానికి ఈ ఒక్క ఆధారం చాలు.

ఇలాంటి వారు తమ ప్రదర్శనా కార్యాల ఆధారంగా దేవుని పట్టునుండి తప్పించుకోలేరు. వారు ఇస్లాం పేరిట కొన్ని ఆర్భాటపు పనులు చేసుకున్నప్పటికీ వాస్తవికత దృష్ట్యా వారు ఇస్లాంకు బహుదూరాన ఉండేవారు. కాబట్టి వారి పర్యవసానం కూడా వారి వాస్తవికత ఆధారంగానే ఉంటుంది గాని వారి ఆర్భాటాల రీత్యా మాత్రం కాదు. అయితే ఒకరి మార్గ విహీనత కారణంగా దేవుడు వారికి శత్రువు అయిపోడు. ఇలాంటి వారు గనక తమ తప్పుపై సిగ్గుతో కుమిలిపోయి, తమ జీవితాన్ని చక్కదిద్దుకుంటే, వారు తమ శ్రద్ధాభక్తులను అన్ని వైపుల నుండి మరల్చుకుని అల్లాహ్‌కు అంకితం చేసుకుంటే, ఏకాగ్రతతో ధర్మపథంలో పయనించసాగితే నిశ్చయంగా అల్లాహ్ వారిని క్షమిస్తాడు.

لَا يُحِبُّ اللّٰهُ الْجَهْرَ بِالسُّوْٓءِ مِنَ
الْقَوْلِ اِلَّا مَنْ ظُلِمَ ؕ وَكَانَ اللّٰهُ
سَمِيْعًا عَلِيْمًا ﴿148﴾ اِنْ تُبْدُوْا خَيْرًا اَوْ
تُخْفُوْهُ اَوْ تَعْفُوْا عَنْ سُوْٓءٍ فَاِنَّ اللّٰهَ كَانَ
عَفُوًّا قَدِيْرًا ﴿149﴾ اِنَّ الَّذِيْنَ يَكْفُرُوْنَ
بِاللّٰهِ وَرُسُلِهٖ وَيُرِيْدُوْنَ اَنْ يُّفَرِّقُوْا
بَيْنَ اللّٰهِ وَرُسُلِهٖ وَيَقُوْلُوْنَ نُؤْمِنُ
بِبَعْضٍ وَّنَكْفُرُ بِبَعْضٍ ۙ وَّيُرِيْدُوْنَ اَنْ
يَّتَّخِذُوْا بَيْنَ ذٰلِكَ سَبِيْلًا ﴿150﴾ اُولٰٓئِكَ
هُمُ الْكٰفِرُوْنَ حَقًّا ۚ وَاَعْتَدْنَا
لِلْكٰفِرِيْنَ عَذَابًا مُّهِيْنًا ﴿151﴾ وَالَّذِيْنَ
اٰمَنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ وَلَمْ يُفَرِّقُوْا
بَيْنَ اَحَدٍ مِّنْهُمْ اُولٰٓئِكَ سَوْفَ يُؤْتِيْهِمْ
اُجُوْرَهُمْ ؕ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ﴿152﴾

◆ 148. దేవుడు దుర్భాషలాడటాన్ని ఎంతమాత్రం ఇష్టపడడు – ఎవరిపై నయినా జులుం జరిగితే తప్ప. దేవుడు అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. 149. మీరు మేలును వ్యక్తం చేసినా లేక దాచినా లేదా ఏదయినా చెడును మన్నించినా – దేవుడు మన్నించేవాడు, సర్వాధికారం కలవాడు. 150. నిశ్చయంగా ఎవరయితే దైవాన్ని, దైవ ప్రవక్తను తిరస్కరిస్తున్నారో, దైవం మరియు ఆయన ప్రవక్తల మధ్య భేద భావం చూపుతున్నారో, 'మేము కొందరిని విశ్వసిస్తాము, కొందరిని విశ్వసించము' అని అంటూ దానికి మధ్యన మరో దారిని తీయగోరుతారో, 151. అలాంటివారే కరడుగట్టిన తిరస్కారులు. మేము తిరస్కారుల కొరకు అవమానకరమయిన యాతనను సిద్ధంగా ఉంచాము. 152. మరెవరయితే దైవాన్ని, దైవప్రవక్తలందరినీ విశ్వసించి, వారి మధ్య ఎలాంటి విచక్షణ చూపకుండా ఉంటారో – అలాంటి వారికి దేవుడు వారి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు, దేవుడు క్షమాశీలి, దయాశీలి.

ఎవరిలోనైనా ఏదైనా ధార్మిక లోపంగానీ, ప్రాపంచిక బలహీనతగానీ ఉందని తెలిసినపుడు దానిని ప్రచారం చేయటం దేవుని దృష్టిలో చాలా అయిష్టకరమైనది. హితబోధ చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అయితే ఒకరి పేరు ప్రస్తావించకుండా సర్వసాధారణమైన రీతిలో బోధపరచాలి. లేదా లోపమున్న వ్యక్తిని కలుసుకుని ఏకాంతంలో నచ్చజెప్పాలి. దేవుడు అహోరాత్రులు తన దాసుల ఎన్నో తప్పులను ఉపేక్షిస్తున్నాడు. దాసులు కూడా ఈ విధమైన గుణాన్నే అలవరచు కోవాలి. అయితే ఒక వ్యక్తికి అన్యాయం జరిగినపుడు, తనకు అన్యాయం చేసిన వ్యక్తిని గురించి ప్రజల దృష్టికి తీసుకువచ్చే హక్కు ఆ పీడితునికి ఉంది. అవసరమైతే అతను గట్టిగా మాట్లాడటం కూడా సమ్మతమే. కాని ఆ పీడితుడు సహనం వహించి, తన పాలిట దుర్మార్గునిగా ఉన్నవాడిని మన్నించి వదలి పెడితే అది అతనికి మరీ మంచిది. ఆ విధంగా అతను తనకు ప్రాపంచిక చింతన కన్నా పరలోక చింతన అధికంగా ఉన్నట్లు రుజువు చేసుకున్నట్లు అవుతుంది. పెద్ద దుఃఖంలో మునిగి ఉన్న వానికి చిన్న దుఃఖం గురించి లెక్కే ఉండదు. రానున్న ఆ దినాన్ని (ప్రళయం) తలచుకుని భీతిల్లుతూ ఉండే వాని మనోమయ స్థితి ఇలాగే ఉంటుంది.

మక్కా వాసులు దైవప్రవక్త ఇబ్రాహీం(అ) దైవదౌత్యాన్ని అంగీకరించేవారు. అలాగే యూదులు కూడా దైవప్రవక్త మూసా(అ)ను ప్రవక్తగా అంగీకరించేవారు. క్రైస్తవులు ఈసా(అ) దైవదౌత్యాన్ని ఆమోదించేవారు. కాని ఈ మూడు వర్గాల వారు కూడా అరేబియా ప్రవక్త(స) దైవదౌత్యాన్ని అంగీకరించటానికి సిద్ధమవలేదు. వీళ్ళంతా తమ తమ మాజీ ప్రవక్తలను ఒప్పుకున్నారుగాని తమ కాలంలో వచ్చిన ప్రవక్త ముహమ్మద్(స)ను ఒప్పుకోలేదు. మరి చూడబోతే వారంతా నమ్మి నడుచుకునే ప్రవక్తలు తమ తమ కాలాల్లో అరేబియా ప్రవక్త(స)కు ఎదురైన వ్యతిరేకతనే ఎదుర్కొన్నారు.

అసలు విషయం ఏమిటంటే మాజీ కాలంలోని దైవదౌత్యం ఆమోద ముద్ర పొందిన, ధ్రువీకరించబడిన దైవదౌత్యంగా ఉంటుంది. కాగా; అప్పుడే ముందుకు వచ్చిన దైవప్రవక్తను అంగీకరించటమంటే, అది మనిషికి మానసికంగా ఓ కొత్త ప్రయాణంలా తోస్తుంది. మాజీలోని దైవదౌత్యం ఒక సుదీర్ఘకాలం గడచిపోయినందువల్ల అందరూ సమ్మతించిన దైవదౌత్యంగా ఉంటుంది. పుట్టుకతోనే మనిషి మస్తిష్కాన్ని అది అల్లుకుపోతుంది. కాని కొత్తగా నియుక్తుడైన ప్రవక్త ప్రజల దృష్టిలో ఒక వివాదాస్పద వ్యక్తిగా ఉంటాడు. అతను చూచేవారికి “ఒక సాధారణ మనిషి”లా కానవస్తాడు. కాబట్టి అతన్ని నమ్మి నడుచుకోవటమంటే మనిషి మానసి కంగా ఓ కొత్త ప్రయాణానికి సన్నద్ధుడవటమే. అతను నిజదైవాన్ని పరిశీలించి,

పరిశోధించి పొందటం వంటిది. మాజీ ప్రవక్తను నమ్మటమనేది, అనుసరణా విశ్వాసానికి లోబడి జరుగుతుంది. తన కాలపు నూతన ప్రవక్తను విశ్వసించటమనేది సంకల్ప పూర్వకమైన విశ్వాసానికి లోబడి ఉంటుంది. కాని దైవసన్నిధిలో చాలా విలువైనది సంకల్ప పూర్వకమైన విశ్వాసమే.

153. ఆకాశం నుండి తమపై ఒక గ్రంథాన్ని అవతరింపజేయమని గ్రంథ వహులు నిన్ను అడుగుతున్నారు. వారు మూసాను ఇంతకంటే పెద్ద వస్తువే కోరి ఉన్నారు. 'దేవుణ్ణి మా ఎదుటే ప్రత్యక్ష పరచు' అని వారన్నారు. వారి ఈ అతి వాదం మూలంగా వారిపై పిడుగు పడింది. తరువాత వారి వద్దకు స్పష్ట మయిన నిదర్శనాలు వచ్చాయి. అయినాసరే వారు ఆవు దూడను ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. మేము ఈ చేష్టను కూడా మన్నించాము. ఇంకా మూసాకు మేము స్పష్టమయిన ప్రమా ణాన్ని ప్రసాదించాము. 154. మేము వారిపైకి తూరు పర్వతాన్ని లేపాము – వారిచేత ప్రమాణం చేయించటానికి. 'తలదించుకుని ముఖద్వారంలో ప్రవేశిం చండి' అని మేము వారిని ఆదేశిం చాము. 'సబ్త్ (శనివారం) విషయంలో హద్దు మీరకండి' అని కూడా మేము వారికి నిర్దేశించాము. ఈ నేపథ్యంలో మేము వారి నుండి గట్టి వాగ్దానం తీసు కున్నాము.

يَسْأَلُكَ أَهْلُ الْكِتَابِ أَنْ تُنَزِّلَ عَلَيْهِمْ
كِتَابًا مِنَ السَّمَاءِ فَقَدْ سَأَلُوا مُوسَىٰ
أَكْبَرَ مِنْ ذَٰلِكَ فَقَالُوا أَرِنَا اللَّهَ
جَهْرَةً فَأَخَذَتْهُمُ الصَّاعِقَةُ بِظُلْمِهِمْ ۚ
ثُمَّ اتَّخَذُوا الْعِجْلَ مِنْ بَعْدِ مَا
جَاءَتْهُمُ الْبَيِّنَاتُ فَعَفَوْنَا عَنْ ذَٰلِكَ ۚ
وَآتَيْنَا مُوسَىٰ سُلْطَانًا مُبِينًا ﴿١٥٣﴾ وَ
رَفَعْنَا فَوْقَهُمُ الطُّورَ بِمِيثَاقِهِمْ وَقُلْنَا
لَهُمُ ادْخُلُوا الْبَابَ سُجَّدًا وَقُلْنَا لَهُمْ لَا
تَعْدُوا فِي السَّبْتِ وَأَخَذْنَا مِنْهُمْ
مِيثَاقًا غَلِيظًا ﴿١٥٤﴾

---

దైవప్రవక్త మానవులలోని ఒక మానవుడే అయి ఉంటాడు. అతను ఒక మానవ మాత్రుని రూపంలోనే ప్రజల ముందుకు వస్తాడు. అందుకే తమలాంటి ఒక సాధారణ మనిషిని దేవుని ప్రతినిధిగా ఎలా అంగీకరించాలో ప్రజలకు

అర్ధమవదు. తమ ఎదుట ఉన్న ఒక వ్యక్తి దేవుని సందేశహరుడుగా మాట్లాడటానికి నియుక్తుడయ్యాడంటే ఎలా నమ్మేది? అందుకే వారు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. నీ వద్దకు వచ్చే దైవ వాక్కు ఆకాశం నుండి ఎలా దిగుతున్నదో కాస్త మాకు చూపించు! లేదా దేవుడయినా దివినుండి భువికి దిగివచ్చి నిన్ను ప్రవక్తగా ధ్రువపరచాలి. అప్పుడుగాని మేము నిన్ను ప్రవక్తగా అంగీకరించలేము అంటారు. అయితే ఈ రకమైన కోరిక మరీ అనుచితమైనది. ఎందుకంటే కానవచ్చే దైవాన్ని విశ్వసించటం మనిషికి పరీక్ష కాదు. అతను కానరాని దైవాన్ని విశ్వసించటమే అసలు పరీక్ష. అతను యదార్ధాలను వాటి భావార్థాల రూపంలో పొందాలి. అలాంటప్పుడు అంతా అతనికి చూపించి అంగీకరించేలా చేస్తే అందులో గొప్పతనం ఏముంది? ప్రయోజనం ఏముంది? ఎందుకంటే ఈ చూపించటమనేది తాత్కాలికమైనదే గాని శాశ్వితమైనది కాదు. ఎందుకంటే చూసిన తరువాత కూడా మనిషి ఓ పట్టాన అంగీకరించడు. అతనికి ఇవ్వబడిన స్వేచ్ఛ తలబిరుసుతనానికే పురికొల్పుతూ ఉంటుంది. అతను తన కళ్ళారా చూస్తున్నంతసేపు ఒదిగి ఉంటాడు. తరువాత తిరగబడతాడు. యూదుల చరిత్ర ఇందుకు ప్రబల సాక్ష్యంగా ఉంది.

దేవుడు తూరు పర్వతంపై అసాధారణ పరిస్థితిని సృష్టించి యూదుల చేత ప్రమాణ స్వీకారం చేయించాడు. వారు తమ ఆరాధనాలయం (ద్వారం)లో వినమ్రతతో వంగి ప్రవేశించాలని, అత్యంత అణకువతో దైవారాధన చేయాలని, దేవుడు విధించిన పరిమితులకు కట్టుబడి జీవనోపాధిని సముపార్జించాలని వారిచేత మాట తీసుకో బడింది. కాని యూదులు ఈ రకమైన నియమాలన్నింటినీ ఉల్లంఘించారు.

"మూసాకు మేము స్పష్టమైన ప్రమాణం ఇచ్చాము" – దేవుని ఈ విధమైన వ్యవహారం ప్రతి ఒక్క ప్రవక్త పట్ల జరిగింది. ప్రవక్త ఒక సాధారణ మనిషిలా కనిపించినా అతని వాక్కులో, అతని స్థితిగతులలో ఉండే కొన్ని అద్భుతమైన నిదర్శనాలు అతని దైవదౌత్యానికి తిరుగులేని సాక్ష్యాలుగా ఉంటాయి. కాని దుర్మార్గుడైన మనిషి ప్రతి దైవ నిదర్శనాన్ని కొట్టివేసే ఒక 'వంక'ను అన్వేషిస్తాడు. ఆ తరువాత పెడసరి తనంతో తన ఇష్టారాజ్యాన్ని సాగిస్తాడు.

فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ وَ كُفْرِهِمْ بِاٰيٰتِ
اللّٰهِ وَ قَتْلِهِمُ الْاَنْبِيَآءَ بِغَيْرِ حَقٍّ وَّ
قَوْلِهِمْ قُلُوْبُنَا غُلْفٌ ۗ بَلْ طَبَعَ اللّٰهُ

155. కాని వారు వాగ్దానభంగం చేశారు. దైవ సూచనలను త్రోసి పుచ్చారు. దైవప్రవక్తలను అన్యాయంగా హత్య చేశారు. ఇంకా 'మా హృదయాలు ముకుళితమై ఉన్నాయి' అని చెప్పారు. ఈ కారణంగానే వారికి ఈ శాస్తి జరిగింది.

عَلَيْهَا بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُونَ إِلَّا
قَلِيلًا ﴿١٥٥﴾ وَبِكُفْرِهِمْ وَقَوْلِهِمْ عَلَىٰ مَرْيَمَ
بُهْتَانًا عَظِيمًا ﴿١٥٦﴾ وَقَوْلِهِمْ إِنَّا قَتَلْنَا
الْمَسِيحَ عِيسَى ابْنَ مَرْيَمَ رَسُولَ
اللَّهِ وَمَا قَتَلُوهُ وَمَا صَلَبُوهُ وَلَٰكِنْ
شُبِّهَ لَهُمْ ۚ وَإِنَّ الَّذِينَ اخْتَلَفُوا فِيهِ
لَفِي شَكٍّ مِنْهُ ۚ مَا لَهُمْ بِهِ مِنْ عِلْمٍ إِلَّا
اتِّبَاعَ الظَّنِّ ۚ وَمَا قَتَلُوهُ يَقِينًا ﴿١٥٧﴾ بَلْ
رَفَعَهُ اللَّهُ إِلَيْهِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا
حَكِيمًا ﴿١٥٨﴾

వాస్తవమేమిటంటే దేవుడు వారి తిరస్కార వైఖరి కారణంగా వారి హృదయాలకు సీలు వేశాడు. అందువల్ల వారు బహు స్వల్పంగానే విశ్వసిస్తారు. 156. వారి తిరస్కారం వల్ల, వారు మర్యమ్‌పై తీవ్ర మయిన అపవాదు మోపటం వల్ల, 157. 'మేము మర్యమ్ కుమారుడగు ఈసాను, దైవప్రవక్తను హత్య చేశాము' అని వారు చెప్పటం వల్ల (వారు శిక్షకు పాత్రులయ్యారు). వాస్తవానికి వారు అతన్ని చంపనూ లేదు, శిలువపైకి ఎక్కించనూ లేదు. పైగా ఆ వ్యవహారం వారికి సందేహాస్పదం చేయబడింది. ఈ విషయమై విభేదించినవారు కూడా ఇందులో సంశయానికి లోనై ఉన్నారు. దీని గురించిన ఎలాంటి జ్ఞానం వారికి లేదు. వారు కేవలం ఊహలను అనుస రిస్తున్నారు. నిశ్చయంగా వారు అతనిని చంపలేదు. 158. పైగా దేవుడు అతనిని తన వైపునకు లేపుకున్నాడు. దేవుడు మహాశక్తిమంతుడు, వివేక సంపన్నుడు.

---

యూదులపై దైవమార్గదర్శకత్వం అవతరింపజేయబడింది. వారు గనక ప్రపంచంలో దైవేచ్ఛ ప్రకారం నడుచుకున్నట్లయితే దేవుడు వారికి స్వర్గం ప్రసాదిస్తాడని అందులో చెప్పబడింది. వారు ఆ ప్రబోధనంలోని మొదటి భాగాన్ని మరచిపోయారు. కాని రెండవ భాగాన్ని మాత్రం (స్వర్గం) తమ జన్మ హక్కుగా భావించారు. యూదులు అన్ని రకాల చెడుగులకు ఆలవాలంగా తయారయ్యారు. అయినప్పటికీ తమ మోక్షం గురించి మితిమీరిన ధీమాతో ఉండేవారు. అందుకే వారు కొత్త ప్రవక్తను విశ్వ సించాల్సిన అవసరం లేదనుకున్నారు. 'మా హృదయాలు మూసుకున్నాయి' అని వారు వెటకారంగా చెప్పేవారు. దాని భావం దైవప్రవక్త ముహమ్మద్(స)ను విశ్వసించే విషయంలో తమ అయోగ్యతను వ్యక్త పరచటం కాదు, ప్రవక్త పట్ల ఏ విధంగా ప్రవర్తించినా తమ స్వర్గ ప్రాప్తికి ఎలాంటి ఢోకా లేదన్నదే వారి ధీమా.

ఇలాంటి బూటకపు విశ్వాసాలను పెంచిపోషించుకున్నవారు ఏ అపరాధమైనా నిర్భయంగా చేస్తారు. దైవంపై గల విశ్వాసం వారిని నియమబద్ధులుగా చేస్తుంది. కాని నియమోల్లంఘనకు పాల్పడటం అంటే వారికి లెక్కేలేదు. దేవుని తరఫున నిదర్శనాలు తేటతెల్లమైన తరువాత కూడా వారు వాటిని అంగీకరించటానికి సిద్ధమవరు. సత్యం వైపునకు పిలిచేవారు వారి ధర్మరాహిత్య ధోరణిని ఎండగట్టినప్పుడు వారు సహించలేరు. సత్య సందేశకులకు వ్యతిరేకంగా నిర్భయంగా చర్యకు దిగుతారు. కడకు సత్యసందేశహరునిపై అపనిందలు మోపి, అతన్ని నలుగురిలో నవ్వులపాలు చేయటానికి కూడా వెనుకాడరు. యూదులు దైవప్రవక్త ఈసా(అ)పై హత్యా యత్నం చేశారు. ఆ తరువాత వారు సగర్వంగా "తనను ప్రవక్తగా చెప్పుకున్న మర్యమ్ కుమారుడగు మసీహ్‌ని మేము చంపేశాము" అని ప్రకటించారు. అయితే దైవసందేశహరులకు వ్యతిరేకంగా ఈ రకమైన కుట్రలు పన్నినవారు ఎన్నటికీ కృతకృత్యులు కాలేరు. దైవ శక్తి, ఆయన యొక్క వివేకవంతమైన వ్యవస్థ నిత్యం సత్యసందేశహరులకు వెన్ను దన్నుగా ఉంటుంది. కాగల కార్యాన్ని పూర్తి చేసే వరకూ వారు దేవుని సద్బుద్ధి, తోడ్పాటుతో అన్ని రకాల కుట్రల నుండి సురక్షితంగా ఉంటారు.

సత్యానికి విరుద్ధంగా తలబిరుసుతనం అవలంబించిన వారి నుండి దేవుడు సత్య స్వీకార గుణాన్ని లాక్కుంటాడు. వారు తమ నేరపూరిత కార్యకలాపాలను ఒక వైపునుంచి కొనసాగిస్తూనే ఉంటారు. కడకు దైవదూతలు వారిని నేరస్తులుగా పట్టుకుని దేవుని న్యాయస్థానంలో హాజరు పరుస్తారు.

وَإِنْ مِّنْ أَهْلِ الْكِتٰبِ إِلَّا لَيُؤْمِنَنَّ
بِهٖ قَبْلَ مَوْتِهٖ ۚ وَيَوْمَ الْقِيٰمَةِ يَكُوْنُ
عَلَيْهِمْ شَهِيْدًا ﴿١٥٩﴾ فَبِظُلْمٍ مِّنَ الَّذِيْنَ
هَادُوْا حَرَّمْنَا عَلَيْهِمْ طَيِّبٰتٍ أُحِلَّتْ
لَهُمْ وَبِصَدِّهِمْ عَنْ سَبِيْلِ اللّٰهِ
كَثِيْرًا ﴿١٦٠﴾ وَّأَخْذِهِمُ الرِّبٰوا وَقَدْ نُهُوْا
عَنْهُ وَأَكْلِهِمْ أَمْوَالَ النَّاسِ

159. గ్రంథం కల ప్రజలలో ఏ ఒక్కడూ అతని (క్రీస్తు) మరణానికి ముందు అతనిని విశ్వసించకుండా ఉండడు. ప్రళయదినాన అతను వారిపై సాక్షిగా ఉంటాడు. 160. యూదుల దుర్వర్తన కారణంగా మేము వారికి ధర్మ సమ్మతంగా ఉన్న ఎన్నో పవిత్ర వస్తువులను నిషేధించాము. ఇంకా వారు దైవ మార్గంలో ఎక్కువగా అవరోధాలు సృష్టించటం వల్లనూ, 161. వారు తమ కొరకు నిషేధించబడిన వడ్డీని పుచ్చు

بِالْبَاطِلِ ۚ وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ مِنْهُمْ
عَذَابًا أَلِيمًا ﴿١٦١﴾ لَّٰكِنِ الرَّاسِخُونَ فِي
الْعِلْمِ مِنْهُمْ وَالْمُؤْمِنُونَ يُؤْمِنُونَ
بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِن قَبْلِكَ ۚ
وَالْمُقِيمِينَ الصَّلَاةَ ۚ وَالْمُؤْتُونَ
الزَّكَاةَ وَالْمُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ
الْآخِرِ أُولَٰئِكَ سَنُؤْتِيهِمْ أَجْرًا عَظِيمًا ﴿١٦٢﴾

కోవటం వల్లనూ, ప్రజల సొత్తును అధర్మంగా స్వాహా చేయటం వల్లనూ (వారికి ఈ శాస్తి జరిగింది). వారిలోని తిరస్కారుల కొరకు మేము బాధాకర మయిన శిక్షను సిద్ధం చేసి ఉంచాము.
162. అయితే వారిలో లోతైన జ్ఞానం కలవారు, విశ్వసించినవారు నీపై అవతరింపజెయ్యబడిన దానిని నీకు పూర్వం అవతరింపజెయ్యబడిన దానిని విశ్వసిస్తారు. వారు నమాజ్‌ను సక్ర మంగా పాటిస్తారు. జకాత్ ఇస్తారు. దైవాన్ని, అంతిమదినాన్ని విశ్వసించేవారై ఉంటారు. అలాంటివారికి మేము తప్పకుండా గొప్ప ప్రతిఫలం ప్రసా దిస్తాము.

---

"ముహమ్మద్(స)ను విశ్వసించనంతవరకూ ఏ యూదుడూ, ఏ క్రైస్తవుడూ మరణించడు" (لايموت النصراني ولا اليهودي حتى يؤمن بمحمد صلى الله عليه وسلم) అని ఇక్రిమా అంటున్నారు. యూదుల, క్రైస్తవుల వద్ద దైవగ్రంథ జ్ఞానం ఉంది. అలాంటి వారు అరేబియా ప్రవక్త ముహమ్మద్(స) సందేశాన్ని అర్థం చేసుకోవటంలో పొరబడేందుకు ఆస్కారం లేదు. కాని అరేబియా ప్రవక్త(స)ను విశ్వసిస్తే వారి ప్రాపంచిక ప్రయోజనాలు దెబ్బ తినవచ్చని పించింది. ఈ కారణంగా వారు ప్రవక్త ముహమ్మద్(స) వెంట రాలేదు. అయితే మనిషికి మరణ ఘడియలు ఆసన్నమైనపుడు అతని ప్రాపంచిక స్వలాభాలన్నీ మిథ్యగా కనిపిస్తాయి. ఆ సమయంలో మనిషి మస్తిష్కంపై పడి ఉన్న కృత్రిమ తెరలన్నీ తొలగిపోతాయి. సత్యం తన స్పష్టమైన రూపంలో ముందుకు వచ్చేస్తుంది. మరణానికి పూర్వం మనిషి త్రోసిపుచ్చిన విషయాన్ని మృత్యువు వాకిట అంగీకరిస్తాడు. కాని ఆ క్షణంలోని అంగీకారానికి దేవుని దృష్టిలో ఎలాంటి విలువ ఉండదు.

ఏదైనా ఒక వర్గం దైవ ధర్మాన్ని కాదని తన స్వీయకల్పిత ధర్మాన్ని అవలం బించినపుడు అది తన విశిష్ఠతను చాటుకునేందుకు కొన్ని 'కాల్పనిక చిహ్నాల'ను కూడా నెలకొల్పుతుంది. అది తన నైజం దృష్ట్యా, పరిస్థితుల స్వరూపం రీత్యా

ధర్మాధర్మాల (హలాల్ – హరామ్)కు సంబంధించిన కొన్ని సూత్రాలను కూడా రూపొందిస్తుంది. వాటిని నిష్ఠగా పాటిస్తూ ధర్మావలంబనలో తాను ఇతరుల కన్నా మెరుగైనదని నిరూపించుకునేందుకు యత్నిస్తుంది. ఇలాంటి వారి ధర్మం ఆర్భాటం జాస్తి – ఫలితం నాస్తి అన్నట్టుంటుంది. ఎందుకంటే అది దైవం సమ్మతించిన ధర్మం కాదు గనక. ఇలాంటి వారి పర్యవసానం దైవసన్నిధిలో ధర్మవిహీనుల సరసన ఉంటుంది, ధర్మావలంబీకుల సరసన కాదు.

యూదులలో కొందరు అబ్దుల్లాహ్ బిన్ సలాం లాంటి వారు మహాప్రవక్త ముహమ్మద్(స)ను విశ్వసించి, ఆయన(స)కు తోడ్పడ్డారు. ఎవరైతే మానవ ప్రక్షిప్తాలను అధిగమించి స్వచ్ఛమైన ఆకాశ ధర్మానికి చేరువ అవుతారో, మరెవరైతే దురభిమానం, అంధానుసరణ, స్వలాభాల మనస్తత్వం నుండి విముక్తులవుతారో అలాంటి వారికి సత్య ధర్మాన్ని అర్థం చేసుకోవటంలో ఏ వస్తువూ అవరోధంగా ఉండదు. వారు అన్ని రకాల మానసిక బంధనాల నుండి బయటపడి సత్యాన్ని వీక్షిస్తారు. ఇలాంటి వారే దేవుని స్వర్గంలో ప్రవేశింపజేయబడతారు.

163. మేము నూహ్ వైపు, అతని తరువాతి ప్రవక్తల వైపు పంపినట్లే నీ వైపునకు కూడా దివ్యవాణి (వహీ)ని పంపాము. ఇంకా మేము ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్, యాఖూబ్ సంతానం, ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్, సులైమాన్‌ల వైపునకు దివ్య వాణి (వహీ) పంపి ఉన్నాము. ఇంకా మేము దావూదుకు జబూర్ వొసగాము. 164. మేము పంపిన ప్రవక్తలలో కొందరి స్థితిగతులను ఇదివరకే నీకు వినిపించాము. మరికొందరు ప్రవక్తల వృత్తాంతాలను నీకు వినిపించలేదు. ఇక మూసా విషయానికి వస్తే, దేవుడు అతనితో సంభాషించాడు. 165. దేవుడు తన ప్రవక్తలను శుభవార్తల్ని వినిపించే వారుగా, భయపెట్టేవారుగా చేసి పంపాడు. ఈ ప్రవక్తల తరువాత ప్రజల

إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ
نُوحٍ وَّالنَّبِيّٖنَ مِنۢ بَعْدِهٖ ۚ وَأَوْحَيْنَآ
إِلَىٰٓ إِبْرٰهِيمَ وَإِسْمٰعِيلَ وَإِسْحٰقَ وَ
يَعْقُوبَ وَالْأَسْبَاطِ وَعِيسٰى وَأَيُّوبَ وَ
يُونُسَ وَهٰرُونَ وَسُلَيْمٰنَ ۚ وَءَاتَيْنَا
دَاوُۥدَ زَبُورًا ﴿١٦٣﴾ وَرُسُلًا قَدْ قَصَصْنٰهُمْ
عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ
عَلَيْكَ ۚ وَكَلَّمَ اللَّهُ مُوسٰى تَكْلِيمًا ﴿١٦٤﴾
رُّسُلًا مُّبَشِّرِينَ وَمُنذِرِينَ لِئَلَّا
يَكُونَ لِلنَّاسِ عَلَى اللَّهِ حُجَّةٌۢ بَعْدَ
الرُّسُلِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٦٥﴾

వద్ద దైవానికి వ్యతిరేకంగా వాదించ టానికి ఏ ఆధారమూ మిగులకూడ దని. దేవుడు తిరుగులేనివాడు, వివేచనా పరుడు.

---

అల్లాహ్ మనిషిని సృష్టించాడు. మరి ఆయనే స్వర్గ నరకాలను కూడా సృష్టించాడు. ఆ తరువాత మనిషిని భూమిపై వసింపజేశాడు. ఇక్కడ మనిషికి తాను కోరినట్లుగా చేసుకునే స్వేచ్ఛాధికారం ఉంది. అయితే ఈ స్వేచ్ఛ శాశ్వితమైనది కాదు, అది తాత్కాలికమైనది. పరీక్షించే నిమిత్తం ఇవ్వబడిన స్వేచ్ఛ అది. మంచి వారిని – చెడ్డవారిని వేరు పరిచేందుకే ఒకింత స్వేచ్ఛ ఇవ్వబడింది. స్వేచ్ఛ ఉండి కూడా జనులలో యదార్థంతో కూడిన వైఖరిని అవలంబించే వాడెవడో దేవుడు చూడదలుస్తున్నాడు. తన స్వేచ్ఛాధికారాన్ని దుర్వియోగపరచి తలబిరుసుగా మారే మనిషి ఎవరో కూడా ఆయన చూడదలుస్తున్నాడు. ఈ ప్రపంచంలో రెండు రకాల ప్రజలు కూడా కలగలసి ఉన్నారు. ప్రపంచం ఇరు వర్గాల వారికీ దైవానుగ్రహాల ద్వారా లబ్ధిపొందే అవకాశాలు సమానంగా కల్పించబడ్డాయి. కాని పరీక్షా గడువు ముగియగానే ఇరు వర్గాల వారు ఒండొకరి నుండి వేరు పరచబడతారు. మొదటి వర్గం వారు శాశ్వతంగా స్వర్గంలో ప్రవేశం కల్పించబడతారు. రెండవ వర్గం వారు శాశ్వతంగా నరకానికి ఆహుతి చేయబడతారు.

జీవితానికి సంబంధించిన ఈ దైవ ప్రణాళిక మనిషికి ప్రశ్నార్థకంగా తయారవుతుంది. ఎందుకంటే క్లుప్తమైన ఈ ప్రాపంచిక జీవితం రెండు పెద్ద పరిణా మాలకు దారితీస్తుంది. శాశ్వత సౌఖ్యం లేదా శాశ్వత యాతన. అందుకే దేవుడు తన దాసుల మార్గదర్శకత్వం కోసం సహజమైన ఏర్పాట్లు చేయటంతో పాటు తన ప్రవక్తలను పంపాడు. తన గ్రంథాలను అవతరింపజేశాడు. జీవిత వాస్తవికత ఏమిటో నాకు తెలియదు, ఎలా జీవించాలో నాకు తెలియజేయబడలేదు అని ప్రళయదినాన మానవుడు సాకు చూపించకూడదని ఈ ఏర్పాటు చేయటం జరిగింది.

తీర్పుదినాన అందరికీ ఎదురయ్యే పరిస్థితి ఒక్కటే గనక దేవుడు ఆది నుంచి అంతం వరకూ మానవాళికి ఒకే విధమైన సందేశం పంపవలసిన ఆవశ్యకత ఉండింది. అందుకే ప్రవక్తలంతా మానవతకు ఒకే సందేశం ఇచ్చారు. మానవులంతా ఒకే పరీక్షా క్లాసులో నిలబెట్టబడినపుడు వారికి ఇవ్వబడే ప్రశ్నాపత్రం కూడా ఒకే విధంగా ఉండాలి కదా! వాస్తవానికి దైవప్రవక్తలందరి సందేశం ఒక్కటే. ఒకే సందేశం ద్వారా వారు మానవజాతులను సావధాన పరిచారు. అదేమిటంటే; ప్రతి మనిషీ ఒక కీలకమైన స్థానాన నిలబడి ఉన్నాడు. అతనికి ఒక వైపున స్వర్గం ఉంటే,

మరో వైపున నరకం ఉంది. అతను ఒక వైపున వెళితే స్వర్గానికి చేరుకుంటాడు. మరో వైపున వెళితే నరకాగ్నిలో పడతాడు – మొత్తానికి దైవప్రవక్తలందరి సందేశం ఒక్కటే. ఆయితే ఆయా కాలాల అవసరాల దృష్ట్యా వారికి దైవతోడ్పాటు వివిధ రూపాల్లో లభించేది. దేవుని ఈ సంప్రదాయం నేటికీ సజీవంగా ఉంది. దైవదాసులకు శుభవార్త వినిపించే, హెచ్చరించే ఈ మహత్కార్యానికి – ప్రవక్తల కార్యానికి – ఎవరు పూనుకున్నా పరిస్థితులను బట్టి వారికి దేవుని ప్రత్యేక తోడ్పాటు ఇప్పటికీ ఉంటుంది.

166. దేవుడు ఈ గ్రంథం ద్వారా నీపై అవతరింపజేసినదంతా, తన జ్ఞానంతో అవతరింపజేశానని సాక్ష్యమిస్తున్నాడు. దైవదూతలు కూడా దీనికి సాక్షులుగా ఉన్నారు. అసలు సాక్షిగా దేవుడు చాలు. 167. నిశ్చయంగా – ఎవరు సత్యతిరస్కారానికి పాల్పడి, దైవమార్గం నుండి (ఇతరులను కూడా) నిరోధించారో వారు దారి తప్పి అపమార్గంలో బహుదూరం వెళ్ళిపోయారు. 168. నిశ్చయంగా – ఎవరు తిరస్కారానికి ఒడిగట్టి, దౌర్జన్యం చేస్తారో, వారిని దేవుడు సుతరామూ క్షమించడు. వారికి మార్గం కూడా చూపడు – 169. నరక బాట తప్ప. వారందులో శాశ్వతంగా ఉండిపోతారు. ఇలా చేయటం దేవునికి చాలా తేలిక. 170. ప్రజలారా! ప్రవక్త మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి సత్యం తీసుకు వచ్చాడు. కనుక విశ్వసించండి. అది మీకే మేలు. ఒకవేళ మీరు త్రోసిపుచ్చితే భూమ్యాకాశాలలో ఉన్నదంతా దైవానికే చెందుతుంది. దేవుడు జ్ఞానధనుడు, వివేక సంపన్నుడు.

لٰكِنِ اللّٰهُ يَشْهَدُ بِمَآ اَنْزَلَ اِلَيْكَ
اَنْزَلَهٗ بِعِلْمِهٖ ۚ وَالْمَلٰٓئِكَةُ يَشْهَدُوْنَ ؕ
وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿١٦٦﴾ اِنَّ الَّذِيْنَ
كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ قَدْ
ضَلُّوْا ضَلٰلًا بَعِيْدًا ﴿١٦٧﴾ اِنَّ الَّذِيْنَ
كَفَرُوْا وَظَلَمُوْا لَمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ
لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ طَرِيْقًا ﴿١٦٨﴾ اِلَّا
طَرِيْقَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ وَ
كَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿١٦٩﴾ يٰۤاَيُّهَا
النَّاسُ قَدْ جَآءَكُمُ الرَّسُوْلُ بِالْحَقِّ مِنْ
رَّبِّكُمْ فَاٰمِنُوْا خَيْرًا لَّكُمْ ؕ وَاِنْ تَكْفُرُوْا
فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَ
كَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٧٠﴾

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ప్రభవించే నాటికి యూదులకు దైవధర్మ ప్రతినిధులనే స్థాయి, స్థానం ఉండేది. వారు మతం యొక్క పెద్ద పెద్ద పీఠాలను అలంకరించి ఉండేవారు. కనుక వారు తమను తప్ప వేరొకరి పెద్దరికాన్ని అంగీ కరించలేదు. మహమ్మద్(స) దేవుని తరఫున దైవదాసులకు దైవసందేశం అంద జేయటానికి పంపబడ్డారన్న విషయాన్ని వారు జీర్ణించుకోలేక పోయారు. ధర్మానికి గుత్తాధిపత్యం మాదే అని వారు తలపోసేవారు. తాము ఏ వ్యక్తి ధార్మికతను ధ్రువ పరచమో అతన్ని ఎవరూ ఆమోదించరని వారు భావించేవారు. కాని ఈ జగతి దేవుని జగతి అన్న సంగతిని వారు మరచిపోయారు. ఈ వ్యవస్థను దేవుని విధేయులైన దైవదూతలు నడుపుతున్నారని, దేవుని ఆమోద ముద్ర పొందిన వారికే ఈ లోకంలో సమర్థన, స్వీకృతి లభింస్తుందన్న విషయాన్ని వారు విస్మరించారు. నిశ్చయంగా దైవం మరియు ఆయన విశ్వమండలమంతా ఆయన ప్రవక్తకు అండగా ఉన్నారు.

మరెవరైతే దేవుని పిలుపుకు నకారాత్మకంగా స్పందిస్తారో, విముఖత చూపుతారో, ప్రజలను ఆ సందేశం నుండి అడ్డుకుంటారో వారు మార్గవిహీనత, మార్గభ్రష్టతల చివరి అంచులకు చేరిపోయామని నిరూపించుకుంటున్నారు. అంటే వారు భూమ్యాకాశాల సృష్టికర్త ప్రణాళికకు వ్యతిరేకంగా ఓ కూటమిగా ఏర్పడు తున్నారన్నమాట! ఇలాంటి వారు ధర్మం పేరిట అన్నిటి కన్నా పెద్ద అధర్మ పోకడకు పాల్పడుతున్నారని గమనించాలి. ఇలాంటి దుర్మార్గ వైఖరికి ఒడిగట్టే వారి ఆలోచనలు స్వీకృతి బదులు తిరస్కృతి దిశలో సాగుతుంటాయి. వారు అనుదినం సత్యానికి దూరమవుతూ పోతారు. కడకు వారు శాశ్వతమైన అగాధంలో పడిపోతారు. దైవ సందేశాన్ని తిరస్కరించటమంటే దైవాన్ని తిరస్కరించటమే. దైవసందేశం ఎంతో సహేతుకంగా, నిర్ధిష్టంగా ఉంటుంది. దానిని అర్థం చేసుకోవటం ఎవరికీ కష్టతరం కాదు. అయినప్పటికీ దైవసందేశాన్ని నిరాకరించేవారు మంకుతనం ప్రదర్శిస్తు న్నారనుకోవాలి. మంకుతనం అల్లాహ్ దృష్టిలో అన్నిటికన్నా పెద్ద నేరం.

మనిషి గనక తన హృదయ కవాటాలను తెరచి ఉంచినట్లయితే, దేవుని పిలుపు అతని సత్యాన్వేషణకు సమాధానం అనిపిస్తుంది. మనుషుల మాటల్లో మరుగున పడిపోయిన సత్యాన్ని ఇప్పుడు స్వచ్ఛమైన రూపంలో దేవుడు ప్రకటించాడన్న సంగతిని అతను గ్రహిస్తాడు. ఇది దేవుని తరఫున అయిన జ్ఞానోదయం! ఇది ఒకానొక వ్యక్తి భావోద్రేకాల వ్యవహారం కాదు.

171. గ్రంథం కల ప్రజలారా! మీ ధర్మంలో మీరు అతిశయిల్లకండి. దేవుని గురించి సత్యం తప్ప మరో మాటను అనకండి. మర్యమ్ కుమారుడగు ఈసా

يَا أَهْلَ الْكِتَابِ لَا تَغْلُوا فِي دِينِكُمْ وَلَا
تَقُولُوا عَلَى اللَّهِ إِلَّا الْحَقَّ ۚ إِنَّمَا

మసీహ్ (ఏసుక్రీస్తు) దైవప్రవక్త, ఆయన
వాక్కు మాత్రమే. దానిని ఆయన మర్యమ్
వైపు పంపాడు. ఇంకా – ఆయన తరఫు
నుండి ఒక ఆత్మ. కనుక మీరు దైవాన్ని,
ఆయన ప్రవక్తలను విశ్వసించండి.
'దేవుళ్ళు ముగ్గురు' అని అనకండి.
(దీనిని) మానుకోండి. ఇదే మీ కొరకు
శ్రేయస్కరం. ఆరాధ్య దైవమైతే ఒక్కడైన
అల్లాహ్‌యే. ఆయనకు సంతానం ఉంది
అనే విషయానికి ఆయన అతీతుడు,
పవిత్రుడు. ఆకాశాలలోనూ, భూమి
లోనూ ఉన్న సమస్తం ఆయనదే. కార్య
సాధకునిగా అల్లాహ్ చాలు. 172.
తానొక దైవదాసుడు కావటంపై మసీహ్
(ఏసుక్రీస్తు) చిన్నబుచ్చుకోలేదు. దైవ
సామీప్యం పొందిన దూతలు కూడా
దీనిని అగౌరవంగా తలపోయలేదు.
దైవదాస్యం చేయటాన్ని తలవంపుగా
భావించి, గర్వాతిశయం ప్రదర్శించే
వారిని దేవుడు అవశ్యంగా తన సమ
క్షంలో సమావేశపరుస్తాడు. 173. మరె
వరు విశ్వసించి, సదాచరణ చేశారో,
వారికి వారి పూర్తి ప్రతిఫలం ఇస్తాడు.
తన అనుగ్రహం నుండి మరింతగా
వొసగుతాడు. మరెవరయితే దైవ
దాస్యాన్ని నామోషీగా భావించి, అహం
కారం ప్రదర్శించారో, వారిని బాధా
కరమయిన యాతనకు గురిచేస్తాడు.
వారు దేవునికి ప్రతిగా తమను ఆదుకునే
ఏ స్నేహితుణ్ణిగానీ, సహాయకుణ్ణిగానీ
పొందలేరు.

الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ رَسُولُ اللَّهِ
وَكَلِمَتُهُ أَلْقَاهَا إِلَىٰ مَرْيَمَ وَرُوحٌ
مِّنْهُ فَآمِنُوا بِاللَّهِ وَرُسُلِهِ وَلَا
تَقُولُوا ثَلَاثَةٌ انتَهُوا خَيْرًا لَّكُمْ
إِنَّمَا اللَّهُ إِلَٰهٌ وَاحِدٌ سُبْحَانَهُ أَن
يَكُونَ لَهُ وَلَدٌ لَّهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا
فِي الْأَرْضِ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿١٧١﴾
لَّن يَسْتَنكِفَ الْمَسِيحُ أَن يَكُونَ
عَبْدًا لِّلَّهِ وَلَا الْمَلَائِكَةُ الْمُقَرَّبُونَ وَ
مَن يَسْتَنكِفْ عَنْ عِبَادَتِهِ وَيَسْتَكْبِرْ
فَسَيَحْشُرُهُمْ إِلَيْهِ جَمِيعًا ﴿١٧٢﴾ فَأَمَّا
الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
فَيُوَفِّيهِمْ أُجُورَهُمْ وَيَزِيدُهُم مِّن
فَضْلِهِ وَأَمَّا الَّذِينَ اسْتَنكَفُوا وَ
اسْتَكْبَرُوا فَيُعَذِّبُهُمْ عَذَابًا أَلِيمًا وَلَا
يَجِدُونَ لَهُم مِّن دُونِ اللَّهِ وَلِيًّا وَلَا
نَصِيرًا ﴿١٧٣﴾

మనిషిలోని బలహీనత ఏమిటంటే, అతను ఏదైనా వస్తువులో విశిష్ఠమైన కోణాన్ని తిలకించినప్పుడు, దాని గురించి అతిశయోక్తితో కూడిన 'భావన'ను ఏర్పరచుకుంటాడు. దానికి ఒక స్థానం నిర్ధారించటంలో హద్దుమీరిపోతాడు. దీనినే అతివాదం, అతిశయిల్లటం అంటారు. బహుదైవారాధన, వ్యక్తిపూజకు సంబంధించిన రకాలన్నీ ఈ 'అతి' నుండి పుట్టినవే.

ధర్మంలో అతిశయిల్లటం అంటే ఏదైనా ఒక వస్తువుకు గల స్థాయిని యధాతథంగా ఉంచకుండా, దానికి మించిన స్థాయిని కల్పించేందుకు యత్నించటం – దేవుడు తన దాసుల్లో ఒకరిని తండ్రి లేకుండా పుట్టించేసరికి అతన్ని దేవుని కుమారుడుగా తలపోయటం! దేవుడు ఎవరికైనా ఒక గొప్ప అంతస్తును ప్రసాదించటం చూసి, అతన్ని మానవ దౌర్బల్యాలకు అతీతమైన, పరిశుద్ధమైన అస్తిత్వంగా భావించటం!! ప్రాపంచిక వ్యామోహానికి, తళుకుబెళుకులకు దూరంగా ఉండండి అన్న ప్రబోధనకు విపరీతార్థాలు తీసి భవబంధాలను త్రెంచుకుని సన్యాసత్వాన్ని అవలంబించటం!!! జీవితంలోని ఏదైనా ఒక కోణం గురించి ఆదేశాలు ఇవ్వబడేసరికి వాటి అనుసరణలో అతిశయిల్లి రాగానపడి, వాటి ప్రాతిపదికపై ఒక కొత్త మత భావనకు శ్రీకారం చుట్టడం!!!! ఈ రకమైన వాటన్నింటిలోనూ వాటి అసలు స్థానాన్ని పెంచేసి, వాటిని అతిశయోక్తి జాబితాలో చేర్చటమే ధర్మంలో అతిశయిల్లటమంటే.

174.ప్రజలారా! మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి ఒక స్పష్టమయిన నిదర్శనం వచ్చేసింది. మేము మీ వైపునకు చాలా స్పష్టమయిన జ్యోతిని అవతరింపజేశాము. 175. కనుక దేవుని యందు విశ్వాసం కలిగి, ఆయన ఆధారాన్ని గట్టిగా పట్టుకున్నవారిని ఆయన తప్పకుండా తన కారుణ్యంలో, అనుగ్రహంలో ప్రవేశింపజేస్తాడు. వారికి తన వైపు వచ్చే రుజుమార్గం చూపుతాడు. 176. వారు నిన్ను ('కలాలా' గురించి) ధర్మాదేశం ఏమిటని అడుగుతున్నారు. వారికి చెప్పు : దేవుడు 'కలాలా' (సోదరుడు, సోదరి

يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمْ بُرْهَانٌ مِّنْ
رَّبِّكُمْ وَ اَنْزَلْنَاۤ اِلَيْكُمْ نُوْرًا
مُّبِيْنًا ﴿۱۷۴﴾ فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَ
اعْتَصَمُوْا بِهٖ فَسَيُدْخِلُهُمْ فِيْ رَحْمَةٍ مِّنْهُ
وَفَضْلٍ ۙ وَّ يَهْدِيْهِمْ اِلَيْهِ صِرَاطًا
مُّسْتَقِيْمًا ﴿۱۷۵﴾ يَسْتَفْتُوْنَكَ ؕ قُلِ اللّٰهُ
يُفْتِيْكُمْ فِي الْكَلٰلَةِ ؕ اِنِ امْرُؤٌا هَلَكَ
لَيْسَ لَهٗ وَلَدٌ وَّلَهٗۤ اُخْتٌ فَلَهَا نِصْفُ

مَا تَرَكَ ۚ وَهُوَ يَرِثُهَآ إِن لَّمْ يَكُن لَّهَا
وَلَدٌ ۚ فَإِن كَانَتَا ٱثْنَتَيْنِ فَلَهُمَا
ٱلثُّلُثَانِ مِمَّا تَرَكَ ۚ وَإِن كَانُوٓا۟ إِخْوَةً
رِّجَالًا وَنِسَآءً فَلِلذَّكَرِ مِثْلُ حَظِّ
ٱلْأُنثَيَيْنِ ۗ يُبَيِّنُ ٱللَّهُ لَكُمْ أَن
تَضِلُّوا۟ ۗ وَٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمٌۢ ﴿١٧٦﴾

తప్ప మరో వారసుడు లేని వ్యక్తి) గురించి మీకు ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు. ఎవరయినా ఒక వ్యక్తి చనిపోతే, అతనికి సంతానం లేకుంటే, అతనికి ఒక సోదరి మాత్రమే ఉంటే, అతను వదలిన ఆస్తిలో ఆమెకు సగభాగం ఉంటుంది. ఒకవేళ సంతానం లేని సోదరి మరణిస్తే ఆమె సోదరుడు ఆమె ఆస్తికి వారసుడవుతాడు. ఒకవేళ మృతునికి ఇద్దరు సోదరీలు ఉంటే; అతను వదలిపోయిన మొత్తం ఆస్తిలో మూడింట రెండు వంతులకు వారు వారసులవుతారు. ఒకవేళ అనేకమంది సోదరసోదరీమణులుంటే ఒక పురుషునికి ఇద్దరు స్త్రీల వాటాకు సమానంగా లభిస్తుంది. మీరు దారి తప్పకుండా ఉండేటందుకు దేవుడు మీకు (ఈ ధర్మాదేశాలను) విపులీకరిస్తున్నాడు. దేవుడు ప్రతిదీ క్షుణ్ణంగా తెలిసినవాడు.

---

అన్ని రకాల శక్తులు దైవాధీనం. ఆయన తప్ప మిగిలిన వస్తువులన్నీ అశక్తమైనవి, లోబడి ఉన్నవి. మానవుడు త్రికరణశుద్ధితో చేసిన పరిశీలన, పరిశోధనల ప్రకారం అవగతమయ్యేదేమిటంటే దేవుడు తిరుగులేని అధికారి, శక్తిమంతుడు. కాగా; తను మాత్రం అశక్తుడు, దైవానికి లోబడి ఉన్నవాడు. ఈ జ్ఞానోదయం విషయంలో దైవప్రవక్తలు, దైవదూతలు అందరికన్నా ముందుంటారు. అందుకే వారు తమ అశక్తతను, దాస్యభావనను అంగీకరించటంలో కూడా ముందు వరుసలో ఉంటారు. ఈ ఒప్పుకోలే మనిషి పాలిట అసలు పరీక్ష! తన అశక్తతను తెలుసుకున్నవాడు దైవానికి ప్రతిగా తన స్థానమేమిటో గ్రహించాడు. తన అశక్తతను తెలుసుకోనివాడు దైవానికి ప్రతిగా తన స్థానాన్ని పొందటంలో విఫలుడయ్యాడు. మొదటి వ్యక్తి కళ్ళున్నవాడు. అతడు క్షేమంగా తన గమ్యానికి చేరుకుంటాడు. రెండవ వ్యక్తి అంధుడు. అతను గమ్యాన్ని చేరుకోకుండా తచ్చాడుతూ ఉంటాడు. ఆఖరికి పరాభవపు గోతిలో పడతాడు.

దేవుని తరఫు నుండి ఆయన పిలుపు మానవుల మధ్య ప్రతిధ్వనించినపుడు, అది అక్కడి అంధకారాన్ని ఛేదించి వాస్తవాలను ఆఖరిహద్దు వరకూ ప్రకాశమానం చేస్తుంది. దాని వద్ద ఉండే నిదర్శనాలు తిరుగులేనివై ఉంటాయి. జనులు ఆ సందేశాన్ని పరిహసించగలరేమో గాని హేతుబద్ధంగా దానిని ఖండించలేరు. దేవుడు సూర్యుణ్ణి వెలికి తీసినపుడు వెలుగు–చీకట్లు ఒండొక దాని నుండి వేరైపోతాయి. దేవుని ఈ వాస్తవమే ఈ పిలుపులోనూ ప్రస్ఫుటమవుతుంది. ఆ తరువాత సత్యాసత్యాలు ఒకదాని నుండి మరొకటి స్పష్టంగా వేరుపడిపోతాయి. కళ్ళున్నవాడికి దానిని గ్రహించటం కష్టం కాబోదు. అయితే సూర్యుణ్ణి చూడటానికి మనిషి తన కళ్ళు తెరవవలసి వస్తుంది. అలాగే దేవుని పిలుపు నుండి మార్గదర్శకత్వం పొందటానికి మనిషి తన మనో నేత్రాన్ని ఉపయోగించవలసి ఉంటుంది. తన మనో మస్తిష్కాలను ఉపయోగించనివాడు దేవుని పిలుపు విని కూడా దానిని ఆస్వాదించలేడు.

దాంతో పాటు మనిషి సత్యాన్ని గట్టిగా ఆశ్రయించటం అవసరం. ఎందు కంటే ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ షైతాన్ ప్రతి మనిషిని వెన్నంటి ఉన్నాడు. వాడు రకరకాలుగా మనిషిని కవ్వించి, సత్యం నుండి దూరం చేయగోరు తున్నాడు. మనిషి గనక షైతాన్ ప్రేరణలను తిప్పికొట్టి, సత్యానికి అండగా నిలవాలని కృత నిశ్చయం చేసుకోకపోయినట్లయితే, షైతాన్ మధ్యలోనే మనిషిని తన్నుకు పోగలడు. అయితే పరీక్షా నిలయమైన ఈ ప్రపంచంలో మనిషి ఒంటరివాడు కాడు. దైవ మార్గాన నడవదలచిన వారికి ప్రతి మలుపులోనూ దైవ మార్గదర్శకత్వం ప్రాప్తిస్తుంది. వారు దైవసహాయంతో గమ్యానికి చేరుకోవటంలో సఫలీకృతులవుతారు. కేవలం సత్యానికే ప్రాధాన్యత నివ్వాలని మనిషి దృఢంగా సంకల్పించుకున్నప్పుడు, దేవుని తోడ్పాటు అతనికి అడుగడుగునా లభిస్తుంది. ముఖ్యంగా అతనికి ఈ రుజు మార్గంలో స్థయిర్యం ప్రాప్తమవుతుంది. అతను కుడి ఎడమల అపవాదాల నుండి సురక్షితంగా ఉండగలుగుతాడు.

వారసత్వ ఆస్తికి సంబంధించి ఆజ్ఞాపిస్తూ "మీరు మార్గ విహీనతకు లోను కారాదని అల్లాహ్ మీకు తన ఆదేశాన్ని విశదపరుస్తున్నాడు" అని అనటం గమనార్హం. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే వారసత్వ పంపకం వ్యవహారం మామూలు వ్యవహారం కాదు. ఈ వ్యవహారంలో గనక దేవుడు ఆదేశించిన నియమాన్ని మనిషి పాటించక పోతే అతడు మార్గ విహీనత అనే అగడ్తలో పడిపోతాడు.

# 5. అల్ మాఇదహ్
## (ఆహార పళ్ళెం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. విశ్వసించిన ప్రజలారా! ఒప్పందాలను పూర్తిగా నెరవేర్చండి. మీ కొరకు పశు కోవకు చెందిన జంతువులన్నీ ధర్మసమ్మతం (హలాల్) గావించబడ్డాయి – మున్ముందు ప్రస్తావించబడేవి తప్ప. అయితే ఇహ్రామ్ దీక్ష బూని ఉన్నప్పుడు వేటాడటాన్ని ధర్మసమ్మతంగా భావించకండి. దేవుడు తాను కోరినదానిని ఆజ్ఞాపిస్తాడు.

2. ఓ విశ్వాసులారా! దైవ చిహ్నాలను గానీ, పవిత్ర (నిషిద్ధ) మాసాలనుగానీ అగౌరవపరచకండి. (పుణ్యక్షేత్ర పరిధిలో) ఖుర్బానీ పశువుల జోలికి పోవటం గానీ, మొక్కుబడికి సూచనగా మెడలలో పట్టాలున్న జంతువులపై దాడిచేయటం గానీ చేయకండి. తమ ప్రభువు అనుగ్రహాన్ని, ఆయన ప్రసన్నతను అన్వేషిస్తూ పవిత్ర గృహం వైపు బయలుదేరిన వారిని బాధించకండి. అయితే మీరు ఇహ్రామ్ దీక్ష నుండి బయటపడిన తరువాత వేటాడవచ్చు. ఏదయినా ఒక వర్గం మిమ్మల్ని పవిత్ర ఆరాధనాలయం (మస్జిదె హరామ్) నుండి అడ్డుకుందన్న కక్ష మిమ్మల్ని వారిపై అత్యాచారానికి పాల్పడేలా చేయరాదు సుమా!

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اَوْفُوْا بِالْعُقُوْدِ ؕ
اُحِلَّتْ لَكُمْ بَهِيْمَةُ الْاَنْعَامِ اِلَّا مَا
يُتْلٰى عَلَيْكُمْ غَيْرَ مُحِلِّى الصَّيْدِ وَاَنْتُمْ
حُرُمٌ ؕ اِنَّ اللّٰهَ يَحْكُمُ مَا يُرِيْدُ ①
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحِلُّوْا شَعَآئِرَ
اللّٰهِ وَلَا الشَّهْرَ الْحَرَامَ وَلَا الْهَدْىَ وَ
لَا الْقَلَآئِدَ وَلَاۤ اٰمِّيْنَ الْبَيْتَ الْحَرَامَ
يَبْتَغُوْنَ فَضْلًا مِّنْ رَّبِّهِمْ وَرِضْوَانًا ؕ وَ
اِذَا حَلَلْتُمْ فَاصْطَادُوْا ؕ وَلَا يَجْرِمَنَّكُمْ
شَنَاٰنُ قَوْمٍ اَنْ صَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ
الْحَرَامِ اَنْ تَعْتَدُوْا ۘ وَتَعَاوَنُوْا عَلَى
الْبِرِّ وَالتَّقْوٰى ۖ وَلَا تَعَاوَنُوْا عَلَى
الْاِثْمِ وَالْعُدْوَانِ ۖ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ
اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ②

సత్కార్యం, దైవభక్తి లాంటి పనులలో మీరు సహకరించుకోండి. పాపం, అత్యాచారం వంటి పనులలో ఎంత మాత్రం సహకరించవద్దు. దైవానికి భయపడండి. నిశ్చయంగా దేవుడు కఠినంగా దండించేవాడు.

---

విశ్వాసి జీవితం నియమబద్ధమైన జీవితం. అతను ప్రపంచంలో స్వేచ్ఛాజీవియే అయినప్పటికీ అతను అల్లాహ్‌ను యజమానిగా, సర్వాధికారిగా అంగీకరిస్తూ, తనను తాను నియమబద్ధునిగా చేసుకుంటాడు. తనను 'ఒడంబడిక' అనే త్రాటితో బంధించుకుంటాడు. దేవుని వ్యవహారమైనా లేదా దాసుల వ్యవహారమైనా – రెండింటి విషయంలోనూ అతను తనను కట్టివేసుకున్నాడు. అంటే విచ్చలవిడిగా వ్యవహరించకుండా దైవాదేశానికి కట్టుబడి మసలుకునేలా చేసుకున్నాడు. దేవుడు తన కొరకు ధర్మ సమ్మతం(హలాల్) గావించిన వస్తువులనే తన ఆహారంగా చేసుకుంటాడు. దేవుడు నిషేధించిన (హరామ్ గావించిన) వాటిని తినటం మానేస్తాడు. ఏదేని సందర్భంలో ఏదైనా ధర్మసమ్మతమైన వస్తువునుండి ఆపినా – ఉదాహరణకు ఇహ్రామ్ దీక్ష బూని ఉన్నప్పుడు నిషేధించిన వస్తువులు–అతను దైవాజ్ఞను మారు మాట్లాడకుండా శిరసావహిస్తాడు. ఏదైనా వస్తువు ధార్మిక చిహ్నంగా ఉంటే దానిని గౌరవిస్తాడు. ఎందుకంటే ఆ వస్తువును గౌరవించటమంటే ధర్మాన్ని గౌరవించటమే. అదంతా అతను దైవభీతితోనే చేస్తాడు గాని ఇతరత్రా ఉద్దేశాలతో మాత్రం కాదు.

మనిషి సాధారణ పరిస్థితులలో దైవాదేశాలపై అమలు పరుస్తాడు. కాని అసాధారణ పరిస్థితులు ఎదురైనపుడు మాత్రం అతనిలోని మరో మనిషి మేల్కొంటాడు. అప్పటి వరకూ దైవభీతితో వ్యవహరించేవాడు కాస్తా ఒక్కసారిగా నిర్భయుడుగా మారిపోతాడు. ఎదుటి వారు తనకు వ్యతిరేకంగా ప్రవర్తించినపుడు, తనను రెచ్చగొట్టినపుడు తోక త్రొక్కిన త్రాచుపాములా కస్సున లేస్తాడు. న్యాయ పరిమితులను మరచిపోతాడు. ఎలాగైనాసరే తన ప్రత్యర్థిని పరాభవం పాల్జేయాలన్న ప్రతీకారేచ్ఛతో రగిలిపోతాడు. అయితే ఈ విధమైన అనుచితమైన చర్య దైవం దృష్టిలో సమ్మతం కాదు. కడకు మస్జిదె హరామ్ సందర్శన లాంటి పవిత్ర కార్యం నుండి ఎవరైనా జనులను అడ్డుకున్నప్పుడు కూడా అతను అవధులు మీరకూడదు. ఎవరైనా ఈ రకమైన దుర్మార్గానికి ఒడిగట్టడానికి పూనుకుంటే, మరెవరైనా వారికి సహాయం

చేస్తే అది పాపకార్యంలో తోడ్పాటుగానే భావించబడుతుంది. కాగా; దైవభీతిపరులు పాపకార్యాలలో పరస్పరం సహకరించుకోరు. వారు దైవభీతితో కూడుకున్న పనులలో, సత్కార్యాలలో మాత్రమే సహాయ సహకారాలందించుకుంటారు. నీతికి నిలబడిన వారికి తోడ్పడటం, అవినీతిని వ్యాపింపజేసే వారిని నిలువరించటం ఈ లోకంలో క్లిష్టమైన కార్యమే. అయితే ఈ క్లిష్టకార్యం ఆధారంగానే మనిషి పరలోక సాఫల్య వైఫల్యాలు నిర్ధారించబడతాయి.

حرمت عليكم الميتة والدم ولحم
الخنزير وما أهل لغير الله به
والمنخنقة والموقوذة والمتردية
والنطيحة وما أكل السبع إلا ما
ذكيتم وما ذبح على النصب وأن
تستقسموا بالأزلام ذلكم فسق
اليوم يئس الذين كفروا من
دينكم فلا تخشوهم واخشون
اليوم أكملت لكم دينكم وأتممت
عليكم نعمتي ورضيت لكم الإسلام
دينا فمن اضطر في مخمصة غير
متجانف لإثم فإن الله غفور
رحيم ③

3. మీ కొరకు నిషేధించబడ్డాయి : మృత జంతువు, రక్తం, పందిమాంసం, దేవుని పేరున గాక వేరొకరి పేరిట జిబహ్ చేయబడిన పశువు, గొంతు పిసకటం వల్ల చచ్చిపోయినది, లేదా గాయం వల్ల చచ్చిపోయినది లేదా పైనుండి పడటం వల్ల మరణించినది లేదా కొమ్ము తగిలిన కారణంగా ప్రాణం విడిచినది లేదా క్రూరమృగం చీల్చి తిన్నది. అయితే బ్రతికి ఉండగా మీరు జిబహ్ చేసినది మాత్రం నిషిద్ధం కాదు – ఇంకా దైవేతర పీఠాల దగ్గర బలి ఇచ్చినది కూడా నిషిద్ధమే. ఇంకా బాణాల ద్వారా అదృష్టాన్ని పరీక్షించుకోవటం కూడా అధర్మమే. ఇది పాపకార్యం. నేడు సత్య తిరస్కారులు మీ ధర్మావలంబన మూలంగా హతాశులయ్యారు. కనుక మీరు వారికి భయపడకండి, నాకు మాత్రమే భయపడండి. ఈ రోజు నేను మీ కొరకు మీ ధర్మాన్ని పూర్తి చేశాను. మీపై నా అనుగ్రహాన్ని కూడా పూర్తిగావించాను. ఇంకా మీ కోసం ఇస్లాంను జీవన ధర్మంగా సమ్మతించాను. అయితే ఎవరయినా ఆకలి

బాధకు తట్టుకోలేక, పాపానికి పాల్పడే ఉద్దేశం లేకుండా – వాటిలో దేన్నయినా తింటే (అతని పాలిట) దేవుడు క్షమా శీలుడు, దయాకరుడు.

---

కొన్ని రకాల జంతువులు వైద్య పరంగా, నైతికంగా కూడా హానికరమైనందు వల్ల మనిషి వాటిని తన ఆహారంగా చేసుకోకూడదు. ఉదాహరణకు :– పంది మాంసాన్ని ఈ కారణంగానే అల్లాహ్ నిషేధించాడు. అలాగే జంతుమాంసంతో పాటు మరికొన్ని వస్తువులు కూడా మనిషికి హానికరంగా పరిణమిస్తాయి. వాటిలో రక్తం ఒకటి. అందుకే ఇస్లాంలో పశువును జిబహ్ చేసే ఒక ప్రత్యేక పద్ధతి సూచించబడింది. ఆ పద్ధతి ప్రకారం కోస్తే పశువులోని రక్తమంతా, దాని శరీరం నుండి వేగంగా బయటపడుతుంది. 'జిబహ్' తప్ప వేరొక పద్ధతిలో జంతువును చంపితే, దాని రక్తం మాంసంలోనే ఉండిపోతుంది. అది పూర్తిగా వేరు పడదు. అందుకే షరీఅతులో అన్ని రకాల మృత జంతువుల మాంసం హరామ్ (నిషిద్ధం) గావించబడింది. ఎందుకంటే చచ్చిన జంతువు రక్తం క్షణాల్లో దాని మాంసంలో లీనమై పోతుంది. అలాగే బహుదైవోపాసనా విశ్వాసం మిళితమై ఉన్న జంతువు మాంసం కూడా హరామ్ గావించబడింది. ఉదాహరణకు:– దైవేతరుని పేరుతో కోసిన జంతువు, లేదా దైవేతరుల సామీప్యం పొందేందుకు బలి ఇచ్చిన జంతువు. అయితే ఈ విషయంలో అల్లాహ్ తన దయతో 'అసాధారణ పరిస్థితి'కి మినహాయింపు ఇచ్చాడు. అంటే మనిషి తీవ్రమైన ఆకలిబాధతో ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడినపుడు, తన ప్రాణాన్ని కాపాడుకోవటానికి కొద్దిగా తినవచ్చు.

"ఈ రోజు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం గావించాను" – అంటే మీకు ఇవ్వవలసిన ఆదేశాలన్నింటినీ ఇవ్వటం జరిగింది. అంటే ముహమ్మద్(స) అనుచర సమాజంపై ఖుర్ఆన్ అవతరణ ప్రక్రియ పూర్తయింది. ఇక్కడ అవతరణా ప్రక్రియను పూర్తిచేయటం గురించి మాత్రమే చెప్పబడింది గాని ధర్మం పరిపూర్ణమై పోయింది అని మాత్రం అనబడలేదు. అందుకే "ఈ రోజు నేను ధర్మాన్ని పరిపూర్ణం చేశాను" అనే పదప్రయోగం జరగలేదు. దానికి బదులు "ఈ రోజు నేను మీ ధర్మాన్ని 'మీ కొరకు' పరిపూర్ణం చేశాను" అని అనబడింది. యదార్థ మేమిటంటే దైవధర్మం అన్ని కాలాలలో దాని పరిపూర్ణ రూపంలోనే మానవతకు ప్రసాదించ బడింది. దేవుడు ఎన్నడూ అసంపూర్ణమైన, వెలితితో కూడుకున్న ధర్మాన్ని మానవుని వద్దకు పంపలేదు.

ఖుర్ఆన్‌ను నమ్మి నడుచుకునే మానవసముదాయాన్ని అల్లాహ్ ఎంతో పటిష్టమైన పునాదులపై స్థాపించాడు. అది సైద్ధాంతికంగా అన్ని రకాల ప్రమాదాలను అధిగమించింది. ఇప్పుడు ఆ సముదాయానికి ప్రమాదమనేది ఏదైనా ఉంటే అది అంతర్గత బలహీనతల వల్లనే గాని బయటి దాడుల నుండి మాత్రం కాదు. అంతర్గత బలహీనతలను అధిగమించే ఏకైక మార్గం వ్యక్తులు దైవానికి భయపడటమే.

4. తమ కొరకు ధర్మ సమ్మతం (హలాల్) గావించబడినవి ఏవి? అని వారు నిన్ను అడుగుతున్నారు. వారికి చెప్పు : పరిశుద్ధ మయిన వస్తువులన్నీ మీకు ధర్మసమ్మతం చెయ్యబడ్డాయి. మీరు శిక్షణ ఇచ్చిన వేటాడే జంతువులు – దేవుడు మీకు నేర్పిన జ్ఞానం ఆధారంగా మీరు వాటికి శిక్షణ ఇచ్చి ఉంటే – అవి మీ కొరకు వేటాడి పట్టుకున్న జంతువులను కూడా మీరు తినవచ్చు. అయితే వాటి మీద దైవ నామం స్మరించండి. దైవానికి భయ పడండి. నిశ్చయంగా దేవుడు శీఘ్రంగా లెక్క తీసుకోనున్నాడు. 5. ఈ రోజు పరిశుద్ధ వస్తువులన్నీ మీకు ధర్మసమ్మతం (హలాల్)గా నిర్ణయించబడ్డాయి. గ్రంథం వొసగబడిన వారి భోజనం మీకు, మీ భోజనం వారికి హలాల్. విశ్వాసులలోని శీలవతులు, మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారిలోని శీలవతులు కూడా మీకు ధర్మ సమ్మతమే. అయితే మీరు వారికి వారి మహర్ చెల్లించి, వివాహం ద్వారా వారికి రక్షణ కల్పించాలి. అంతేగాని విచ్చలవిడిగా కామక్రీడలకు పాల్పడటమో, చాటు మాటుగా సరససల్లాపాలు సాగించటమో

يَسْـَٔلُوْنَكَ مَاذَآ اُحِلَّ لَهُمْ ؕ قُلْ اُحِلَّ
لَكُمُ الطَّيِّبٰتُ ۙ وَ مَا عَلَّمْتُمْ مِّنَ
الْجَوَارِحِ مُكَلِّبِيْنَ تُعَلِّمُوْنَهُنَّ مِمَّا
عَلَّمَكُمُ اللّٰهُ ۫ فَكُلُوْا مِمَّآ اَمْسَكْنَ
عَلَيْكُمْ وَ اذْكُرُوا اسْمَ اللّٰهِ عَلَيْهِ ۪ وَ
اتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ
الْحِسَابِ ۝ اَلْيَوْمَ اُحِلَّ لَكُمُ الطَّيِّبٰتُ ؕ
وَطَعَامُ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ حِلٌّ
لَّكُمْ ۪ وَطَعَامُكُمْ حِلٌّ لَّهُمْ ۫ وَ
الْمُحْصَنٰتُ مِنَ الْمُؤْمِنٰتِ
وَالْمُحْصَنٰتُ مِنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
مِنْ قَبْلِكُمْ اِذَآ اٰتَيْتُمُوْهُنَّ اُجُوْرَهُنَّ
مُحْصِنِيْنَ غَيْرَ مُسٰفِحِيْنَ وَ لَا
مُتَّخِذِيْٓ اَخْدَانٍ ؕ وَ مَنْ يَّكْفُرْ

చేయరాదు. ఎవడయితే విశ్వాసాన్ని తిరస్కరిస్తాడో అతను చేసు కున్న కర్మలన్నీ వృథా అయిపోతాయి. అతను పరలోకంలో ఘోరంగా నష్ట పోతాడు.

بِالْاِيْمَانِ فَقَدْ حَبِطَ عَمَلُهٗ وَهُوَ فِي
الْاٰخِرَةِ مِنَ الْخٰسِرِيْنَ ۝

---

ప్రకృతి దృష్టిలో పరిశుద్ధమైన, స్వాదిష్టమైన వస్తువులు, మానవ నైజంతో పొసగే జంతువులు మానవుని కోసం ధర్మసమ్మతం (హలాల్) గావించబడ్డాయి.

ధర్మాధర్మాలకు సంబంధించిన శాసనాలు ఎంతగా విడమరచి చెప్పినా మనిషికి సంకల్పబలం లేనంతవరకూ అతను ఈ ఆదేశాలకు కట్టుబడలేడు. మనిషిని ఆపిఉంచేవి శాసన ప్రకరణలు కావు, అతని ఆత్మబలమే. మనిషిలోనే గనక సంకల్ప శుద్ధి, సంకల్ప బలం లేకుంటే అతను ఒకవైపు చట్టాలను శిరసావహిస్తూనే వాటి నుండి పలాయనం చిత్తగిస్తాడు. ఒక్క దైవభీతి మాత్రమే మనిషికి శాసనాలకు కట్టుబడి ఉండేలా చేస్తుంది. అందుకే హలాల్ – హరామ్‌ల ఆదేశాలను విశదీకరిస్తూనే "అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ త్వరలోనే లెక్క తీసుకోనున్నాడు" అని ఉప దేశించటం జరిగింది.

ఒక ముస్లిం మహిళ ఎట్టి పరిస్థితిలోనూ ముస్లిమేతర పురుషుణ్ణి వివాహ మాడటం ధర్మసమ్మతం కాదు. అయితే ముస్లిం పురుషులకు మాత్రం కొన్ని నిర్ధారిత షరతులకు కట్టుబడి ఇందుకు అనుమతి ఇవ్వబడింది. వారు గ్రంథవహులైన స్త్రీలను నికాహ్ చేసుకోవచ్చు. ఈ విధంగా అనుమతి ఇవ్వటంలోని ఔచిత్యం ఏమిటంటే సహజంగా స్త్రీలో ప్రభావితమయ్యే గుణం ఉంటుంది. ముస్లిం పురుషునితో పెండ్లి జరిగిన పిమ్మట ఆమె క్రియాత్మక జీవితంలో ముస్లిం సమాజ ఆచారవ్యవహారాలకు ప్రభావితురాలై ముస్లిం సమాజంలో పూర్తిగా అంతర్లీనం కావచ్చు.

"విశ్వాసాన్ని నిరాకరించిన వాని కర్మలు వ్యర్థమైపోతాయి"– అంటే విశ్వాసం (ఈమాన్) లేని కర్మలకు ఎలాంటి విలువ ఉండదు. కేవలం అల్లాహ్ ప్రీతికోసం చేసే కర్మలే సిసలైనవి. అల్లాహ్ కొరకు చేయని కర్మలు మనిషి స్వయం కోసమై ఉంటాయి. మనిషి తన స్వయం కోసం చేసుకున్న కర్మలకు మూల్యం దేవుడెందుకు ఇస్తాడు?

6. విశ్వాసులారా! మీరు నమాజు కొరకు లేచినపుడు మీ ముఖాలను, మోచేతుల సమేతంగా మీ రెండు చేతు లను కడుక్కోండి. మీ తలల మసహ్ చేయండి. చీలమండల సమేతంగా మీ

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا قُمْتُمْ اِلَى
الصَّلٰوةِ فَاغْسِلُوْا وُجُوْهَكُمْ وَاَيْدِيَكُمْ
اِلَى الْمَرَافِقِ وَامْسَحُوْا بِرُءُوْسِكُمْ وَ

اَرْجُلَكُمْ اِلَى الْكَعْبَيْنِ ۚ وَ اِنْ كُنْتُمْ
جُنُبًا فَاطَّهَّرُوْا ۚ وَ اِنْ كُنْتُمْ مَّرْضٰۤى اَوْ
عَلٰى سَفَرٍ اَوْ جَآءَ اَحَدٌ مِّنْكُمْ مِّنَ
الْغَآئِطِ اَوْ لٰمَسْتُمُ النِّسَآءَ فَلَمْ تَجِدُوْا
مَآءً فَتَيَمَّمُوْا صَعِيْدًا طَيِّبًا فَامْسَحُوْا
بِوُجُوْهِكُمْ وَ اَيْدِيْكُمْ مِّنْهُ ۚ مَا يُرِيْدُ
اللّٰهُ لِيَجْعَلَ عَلَيْكُمْ مِّنْ حَرَجٍ وَّ لٰكِنْ
يُّرِيْدُ لِيُطَهِّرَكُمْ وَ لِيُتِمَّ نِعْمَتَهٗ عَلَيْكُمْ
لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝٦

కాళ్లను కడగండి. ఒకవేళ మీరు లైంగిక అశుద్ధావస్థకు గురై ఉంటే స్నానం చేయండి. ఒకవేళ మీరు వ్యాధిగ్రస్తులైతే లేదా ప్రయాణంలో ఉంటే లేదా మీలో ఎవరయినా కాలకృత్యాలు తీర్చుకుని వస్తే లేదా మీరు భార్యతో సమాగమం జరిపి ఉంటే – అట్టి పరిస్థితిలో మీకు నీరు లభ్యం కాకపోతే పరిశుభ్రమయిన మట్టితో 'తయమ్ముమ్' చేసుకోండి. మీ ముఖాలను, చేతులను దాంతో తడుము కోండి. మిమ్మల్ని ఇబ్బందుల పాలు చేయాలని దేవుడు కోరుకోవటం లేదు. మిమ్మల్ని పరిశుద్ధపరచాలన్నది, మీపై తన వరాన్ని పరిపూర్తి గావించాలన్నది ఆయన అభిలాష – తద్వారా మీరు కృతజ్ఞులవుతారని.

---

మనిషిని చెడుల నుండి ప్రక్షాళనం చేయాలన్నది నమాజ్ లక్ష్యం. ఆ లక్ష్య సిద్ధికి ఒక బాహ్య సన్నాహమే వుజూ. మనిషి నమాజ్ చేయాలని సంకల్పించు కున్నప్పుడు మొదట నీళ్ళ వద్దకు వెళతాడు. నీరు దేవుని గొప్ప అనుగ్రహం. అది అతనిలోని అన్ని రకాల మాలిన్యాలను దూరం చేయటంలో తోడ్పడుతుంది. అలాగే నమాజ్ కూడా ఆ పరమ ప్రభువు యొక్క శుభాల సరోవరం. అందులో జలకాలాడిన మనిషి అన్ని రకాల చెడు భావాలనుండి, అంతర్గత మాలిన్యాల నుండి తనను పరిశుద్ధపరచుకుంటాడు.

మనిషి 'వుజూ' చేయటం ప్రారంభించి తన రెండు అరచేతులపై నీరు పోసుకున్నప్పుడు, అతను తన క్రియాత్మక భాషలో ఇలా ప్రార్థిస్తాడు: దేవా! నా ఈ చేతుల్ని చెడుల నుండి కాపాడు. ఈ చేతుల వల్ల జరిగిపోయిన పాపాలను ప్రక్షాళనం చెయ్యి. తరువాత అతను నీళ్ళతో పుక్కిలించి తన ముఖాన్ని కడిగేటప్పుడు అతని ఆంతర్యం ఇలా ఘోషిస్తుంది: ప్రభూ! నేను నా నోట్లో వేసుకున్న చెడు ఆహారాన్ని నేను నా నోటితో పలికిన చెడు మాటలను, నా కళ్ళు చూసిన చెడులను నా నుండి దూరం చెయ్యి. తరువాత అతను నీళ్ళు తీసుకొని తన రెండు చేతులతో తలను తుడుచుకున్నప్పుడు, దేవా! 'నా మస్తిష్కంలో రేకెత్తిన చెడు విషయాల, దుష్ట పథకాల

ప్రభావం నుండి నన్ను కడిగి వెయ్యి' అని నఖశిఖ పర్యంతం అతని ఉనికి వేడుకుంటుంది. మరి అతను తన రెండు కాళ్ళను కడుగుతున్నప్పుడు అతని ఈ ఆచరణ అతని కొరకు తన ప్రభువును ఇలా అభ్యర్థిస్తుంది: ప్రభూ! ఇతని పాదాలకు తగిలి ఉన్న చెడుల దుమ్ముధూళిని కడిగి వెయ్యి. ఇతను ఎల్లకాలం సత్యమార్గాన, ధర్మమార్గాన నడిచేలా చెయ్యి. ఆ విధంగా అతను చేసే పూర్తి వుజూ మనిషి పాలిట ప్రార్థనకు ఒక క్రియాత్మక రూపంగా మారిపోతుంది: దేవా! నన్ను చెడుల నుండి మంచి వైపునకు మరలే వానిగా చెయ్యి. నన్ను చెడుల నుండి పవిత్రునిగా ఉండేలా చెయ్యి.

సాధారణ పరిస్థితుల్లో పరిశుద్ధభావన జనించటానికి వుజూ సరిపోతుంది. కాని లైంగిక అశుద్ధావస్థ ఒక అసాధారణ స్థితి. అందుకే ఈ స్థితికి లోనైన వారు పూర్తి శరీరాన్ని కడగటం (గుసుల్ చేయటం) అవసరం. 'వుజూ' ఒక చిన్న తరహా గుసుల్ అయితే, గుసుల్ (స్నానం) ఓ పెద్ద తరహా వుజూ. అయితే తన దాసులను ఇబ్బందులపాలు చేయాలన్నది దేవుని అభిమతం ఎంతమాత్రం కాదు. అందుకే గత్యంతరం లేని పరిస్థితుల్లో పరిశుద్ధ (తహారత్) భావనను సజీవంగా ఉంచటానికి 'తయమ్ముమ్' చేస్తే సరిపోతుందని చెప్పబడింది. వుజూ మరియు గుసుల్‌ల సాదాసీదా పద్ధతి కూడా గొప్ప దైవానుగ్రహమే. ఈ విధంగా భౌతికపరమైన పరిశుభ్రతను, షరీఅత్ పరమైన పరిశుద్ధతతో అనుసంధానం చేయటం జరిగింది. అనివార్య పరిస్థితిలో 'తయమ్ముమ్' వెసులుబాటు కూడా ఒ గొప్ప వరమే. ఎందుకంటే తయమ్ముమ్ భావన మనిషిని ధర్మంలో అతిశయిల్లకుండా కాపాడుతుంది.

7. మీపై దేవుడు కురిపించిన వరాన్ని జ్ఞాపకం చేసుకోండి. ఆయన మీ నుండి తీసుకున్న వాగ్దానాన్ని కూడా స్మరించుకోండి. అప్పుడు మీరు, 'మేము విన్నాము, శిరసావహించాము' అని చెప్పారు. దైవానికి భయపడండి. నిశ్చయంగా దేవుడు ఆంతర్యాల్లోని రహస్యాలను సయితం ఎరిగినవాడు. 8. విశ్వసించిన వారలారా! దేవుని కోసం (నీతికి) నిలబడేవారు, న్యాయానికి సాక్ష్యమిచ్చే వారు అవండి. ఏదయినా ఒక వర్గంతో

وَاذْكُرُوا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ وَمِيثَاقَهُ
الَّذِي وَاثَقَكُمْ بِهٖ إِذْ قُلْتُمْ سَمِعْنَا وَ
أَطَعْنَا وَاتَّقُوا اللّٰهَ إِنَّ اللّٰهَ عَلِيمٌ
بِذَاتِ الصُّدُورِ ۝ يَا أَيُّهَا الَّذِينَ
آمَنُوا كُونُوا قَوَّامِينَ لِلّٰهِ شُهَدَاءَ
بِالْقِسْطِ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَى
أَلَّا تَعْدِلُوا اعْدِلُوا هُوَ أَقْرَبُ

لِلتَّقْوٰى ۡ وَاتَّقُوا اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ
بِمَا تَعْمَلُوْنَ ۝٨ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا
وَعَمِلُوا الصّٰلِحٰتِ ۙ لَهُمْ مَّغْفِرَةٌ وَّاَجْرٌ
عَظِيْمٌ ۝٩ وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا
بِاٰيٰتِنَآ اُولٰۗىِٕكَ اَصْحٰبُ الْجَحِيْمِ ۝١٠
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوْا نِعْمَتَ
اللّٰهِ عَلَيْكُمْ اِذْ هَمَّ قَوْمٌ اَنْ يَّبْسُطُوْٓا
اِلَيْكُمْ اَيْدِيَهُمْ فَكَفَّ اَيْدِيَهُمْ عَنْكُمْ ۚ
وَاتَّقُوا اللّٰهَ ۭ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُوْنَ ۝١١ ع

ఉన్న శత్రుత్వం మిమ్మల్ని వారిపై అన్యా
యానికి పురికొల్పరాదు సుమా! న్యాయం
చెయ్యండి. అది దైవభక్తికి సన్నిహితమై
నది. దైవానికి భయపడండి. నిశ్చయంగా
మీరు చేసే పనులన్నీ దైవానికి ఎరుకే. 9.
విశ్వసించి, సదాచరణ చేసే వారికి క్షమా
పణతో పాటు మహత్తర ప్రతిఫలం
ఉంటుందని దేవుడు వాగ్దానం చేశాడు.
10. మరెవరు సత్యాన్ని తిరస్క రించారో,
మా సూచనలను అసత్యమంటూ త్రోసి
పుచ్చారో– అలాంటివారే నరకవాసులు.
11. ఓ విశ్వాసులారా! దేవుడు మీకు
చేసిన ఉపకారాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి.
అప్పుడు ఒక వర్గం మీపై చేయి చేసు
కోవాలని అనుకుంది. అయితే దేవుడు
వారి చేతులు మీపై లేవకుండా ఆపాడు.
దైవానికి భయపడండి. విశ్వాసులు
నమ్ముకోవలసింది దైవాన్నే.

---

విశ్వాసం (ఈమాన్) అనేది దైవానికి–దాసునికి మధ్య జరిగిన ఒక ఒడంబడిక. ఈ ఒడంబడిక ప్రకారం దాసుడు ప్రపంచంలో దైవానికి భయపడుతూ జీవిస్తానని మాటిస్తాడు. దేవుడు ఇహపరాలలో దాసునికి సంరక్షకునిగా ఉంటానని హామీ ఇస్తాడు. దాసుడు తానిచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే అతను సదా రెండు విషయాలను నిరూపించుకోవాలి. ఒకటి: అతను దేవుని ఉపదేశాలపై స్థిరంగా ఉండాలి. అతని ఉనికి ఎల్లప్పుడూ దేవుని ప్రశ్నలకు సరైన సమాధానం ఇచ్చేదిగా ఉండాలి. అతడు విశ్వమండలాన్ని చూసినప్పుడల్లా దేవుని శక్తి సామర్థ్యాలను, మహిమలను తలచుకుని అతని మేను పులకించాలి. అతడు తనను తాను చూసుకున్నప్పుడు అతని జీవితం నిలువెల్లా దైవానుగ్రహంగా, ఉపకారంగా కాన రావాలి. అతని భావాలు, భావనలు దేవుని కోసమే పెల్లుబకాలి. అతని శ్రద్ధాసక్తులకు కేవలం దేవుడే కేంద్ర స్థానంగా అలరారాలి. అతని ప్రేమాదరణలు దేవుని కొరకే అయి ఉండాలి. అతని జ్ఞాపకాలలో దేవుడు అంతర్లీనమై ఉండాలి. అతను దైవాన్ని

ఆరాధించే వాడై ఉండాలి. దైవ విధేయుడై ఉండాలి. అతడు దైవమార్గంలో నిస్సం కోచంగా తన ధనాన్ని వెచ్చించగలగాలి. అతడు తనను తాను దైవమార్గంలో అంకితం చేసి సంతోషించే వాడై ఉండాలి.

రెండవది: దైవదాసుల యెడల న్యాయం చేయటం. అంటే సాటి మనుషుల పట్ల హెచ్చుతగ్గులు, నిమ్నోన్నతలు లేకుండా సమభావంతో మెలగాలి. వ్యవహారం చేస్తున్నప్పుడు మనోవాంఛలకు కాకుండా న్యాయానికి, ధర్మానికి కట్టుబడాలి. శత్రువుతో, మిథ్యావాదులతో వ్యవహారం చేస్తున్నప్పుడు సయితం దాసుడు న్యాయాన్ని వీడకూడదు. ఒక వర్గంతో లేక ఒక వ్యక్తితో ఉన్న వైరవైఖరి, చేదు జ్ఞాపకాలు తన ఆంతర్యాన్ని తొలచివేస్తున్నప్పటికీ న్యాయం నుండి వైదొలగకుండా ఉండటమే న్యాయశీలతకు ప్రతీక.

లోకంలో దేవుడు నిదర్శనాల, చిహ్నాల రూపంలో ప్రస్ఫుటం అవుతాడు. అంటే మనిషి త్రోసిపుచ్చలేని–తిరుగులేని–నిదర్శనాల రూపంలో! మనిషి ఎదుట దేవుని నిదర్శనం వచ్చేసిన మీదట కూడా అతను దానిముందు తలవంచే బదులు మొండిగా వాదించటం మొదలెట్టాడంటే అతను దైవనిదర్శనాన్ని త్రోసిపుచ్చాడన్న మాట! ఇలాంటి వారు దైవసన్నిధిలో కఠినంగా శిక్షించబడతారు. దీనిని శిరసా వహించిన వారు దేవుని బహుమానానికి పాత్రులవుతారు.

12. దేవుడు ఇస్రాయీల్ సంతతి వారి చేత గట్టి (విధేయతా) ప్రతిజ్ఞ చేయించాడు. మేము వారిలో నుండి పన్నెండు మంది పర్యవేక్షకుల్ని నియమించాము. దేవుడిలా అన్నాడు: 'నేను మీకు అండగా ఉన్నాను. మీరు గనక నమాజును స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే, నా ప్రవక్తలను విశ్వసించి, వారికి ఆదరువుగా నిలిస్తే, దేవునికి మంచి రుణం ఇస్తే, నేను మీ పాపాలను మీ నుండి అవశ్యంగా దూరం చేస్తాను. క్రింద సెలయేరులు పారే స్వర్గవనాలలో మిమ్మల్ని ప్రవేశింపజేస్తాను. ఇక దీని తరువాత కూడా మీలో ఎవరయినా తిరస్కార వైఖరికి ఒడిగడితే, అతను రాచబాట నుండి తప్పిపోయినట్లే.'

وَلَقَدْ اَخَذَ اللّٰهُ مِيْثَاقَ بَنِيْٓ
اِسْرَآءِيْلَ ۚ وَبَعَثْنَا مِنْهُمُ اثْنَيْ عَشَرَ
نَقِيْبًا ؕ وَقَالَ اللّٰهُ اِنِّيْ مَعَكُمْ ؕ لَئِنْ
اَقَمْتُمُ الصَّلٰوةَ وَ اٰتَيْتُمُ الزَّكٰوةَ
وَاٰمَنْتُمْ بِرُسُلِيْ وَعَزَّرْتُمُوْهُمْ وَ
اَقْرَضْتُمُ اللّٰهَ قَرْضًا حَسَنًا لَّاُكَفِّرَنَّ
عَنْكُمْ سَيِّاٰتِكُمْ وَ لَاُدْخِلَنَّكُمْ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۚ فَمَنْ كَفَرَ
بَعْدَ ذٰلِكَ مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ

السَّبِيْلِ ﴿١٢﴾ فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ لَعَنّٰهُمْ
وَ جَعَلْنَا قُلُوْبَهُمْ قٰسِيَةً ۚ يُحَرِّفُوْنَ
الْكَلِمَ عَنْ مَّوَاضِعِهٖ ۙ وَنَسُوْا حَظًّا مِّمَّا
ذُكِّرُوْا بِهٖ ۚ وَ لَا تَزَالُ تَطَّلِعُ عَلٰى
خَآئِنَةٍ مِّنْهُمْ اِلَّا قَلِيْلًا مِّنْهُمْ فَاعْفُ
عَنْهُمْ وَ اصْفَحْ ۭ اِنَّ اللّٰهَ يُحِبُّ
الْمُحْسِنِيْنَ ﴿١٣﴾

13. కాని తరువాత వారు తాము చేసిన బాసను నిలుపుకోలేదు. ఈ కారణంగా మేము వారిని శపించాము. వారి హృదయాలను కఠినం చేసేశాము. వారు దైవ వాక్కును దాని స్థానం నుండి తొలగించి సందర్భ రహితం చేసేస్తారు. వారికి చేసిన ఉపదేశంలోని ఓ పెద్ద భాగాన్ని వారు మరచిపోయారు. వారు నిత్యం ఏదో ఒక విద్రోహానికి పాల్పడుతున్న సమాచారం నీకు అందుతూనే ఉంటుంది – వారిలో కొద్దిమంది మాత్రమే ఇలాంటి చేష్టలకు దూరంగా ఉన్నారు. వారిని మన్నించు. వారిని ఉపేక్షించు. నిశ్చయంగా దేవుడు సదాచార ధనులను ప్రేమిస్తాడు.

---

ఇస్రాయీల్ సంతతి వారి నుండి – వారి ప్రవక్త సాక్షిగా – దైవదాస్య భావనతో కూడిన జీవితం గడుపుతామన్న వాగ్దానం తీసుకోవటం జరిగింది. వారి 12 తెగల నుండి 12 మంది సర్దారులు వారి పర్యవేక్షకులుగా నియుక్తులయ్యారు. బనీ ఇస్రాయీల్ నుండి తీసుకోబడిన వాగ్దానమిది:

1. వారు నమాజ్ ద్వారా తమను తాము దేవుని వారలుగా తీర్చిదిద్దుకోవాలి.
2. వారు జకాత్ రూపంలో దాసుల హక్కులు ఇవ్వాలి.
3. ప్రవక్తలకు తోడ్పాటునందించి, తద్వారా దైవధర్మ ఉన్నతికి పాటుపడాలి.
4. వారు దైవ ధర్మం కోసం తమ మూలధనాన్ని ఖర్చుచేయాలి.

ఈ విద్యుక్త ధర్మాలను నెరవేర్చి, వాటి పర్యవేక్షణ నిమిత్తం తమ మధ్యన ఒక సామూహిక వ్యవస్థను నెలకొల్పిన మీదటే వారు దేవుని తోడ్పాటుకు అర్హులవుతారు. అప్పుడే దేవుడు వారిని పరిశుద్ధపరచి స్వర్గం యొక్క కోమలమైన వాతావరణంలో ప్రవేశం కల్పిస్తాడు. ఎవరికైనా సరే స్వర్గం ఆచరణ ద్వారానే సిద్ధిస్తుంది గాని వర్గ అనుబంధం ద్వారా కాదు.

ఈ ఒడంబడికలో ఉన్న ముఖ్యాంశాలే దైవధర్మంలోని కీలకాంశాలు! దైవదాసులను దేవుని స్వర్గానికి చేర్చే రాచబాట ఇదే. అయితే గ్రంథం కల ప్రజలలో చెడుగు చోటు చేసుకున్నప్పుడు వారు ఈ రాచబాటను వీడి, కుడి ఎడమల అప

మార్గాలకు, కాలిబాటలకు లోనైపోతారు. స్వీయ కల్పనల ద్వారా దైవ ధర్మానికి వక్రభాష్యాలు చెప్పి ప్రజాబాహుళ్యాన్ని పక్కదారి పట్టించే ప్రబుద్ధులు కూడా అప్పుడే పుట్టుకువస్తారు. ఆ విధంగా ధార్మిక భావనను మార్చివేయటం జరుగుతుంది. ఆరాధనల పేరిట తలాతోకాలేని వాదనలు జరుగుతాయి. సాటి మానవుల హక్కులను ఇవ్వకుండానే మనిషిని మోక్షానికి చేర్చే దొడ్డిదారులు కనుగొనబడతాయి. సత్యధర్మం పేరిట వారి మధ్యన అర్థంపర్థంలేని ఆర్భాటపు కార్యక్రమాలు చేపట్టబడతాయి. వారు ప్రాపంచిక ఖర్చులకోసం అనేక పద్దులను పుట్టించి, వాటికే 'దైవమార్గంలో ఖర్చు' అని నామకరణం చేసేస్తారు. మరో విధంగా చెప్పాలంటే వారు ప్రాపంచిక స్వప్రయోజనాల కనుగుణంగా ఒక జీవన విధానాన్ని కల్పించుకొని దానినే దైవధర్మం అని పిలవటం మొదలెడతారు. ఏ మానవ వర్గమైనా మార్గవిహీనత, మార్గభ్రష్టతల చివరి అంచులకు చేరుకున్నప్పుడు దేవుడు ఆ వర్గాన్ని పట్టించుకోవటం మానేస్తాడు. ఇక దేవుడు ప్రసాదించే సద్బుద్ధికి దూరమైపోయిన ఆ మానవ వర్గం కేవలం తన మనోవాంఛల భాషను మాత్రమే అర్థం చేసుకోగలుగుతుంది. అందులోనే మునిగి తేలుతూ ఉంటుంది. కడకు ఆ ప్రజలను పట్టుకుని దేవుని న్యాయస్థానంలో హాజరు పరిచే మృత్యుదూత వచ్చేస్తాడు.

وَمِنَ الَّذِينَ قَالُوا إِنَّا نَصَارَىٰ أَخَذْنَا مِيثَاقَهُمْ فَنَسُوا حَظًّا مِّمَّا ذُكِّرُوا بِهِ فَأَغْرَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ وَسَوْفَ يُنَبِّئُهُمُ اللَّهُ بِمَا كَانُوا يَصْنَعُونَ ﴿١٤﴾

14. 'మేము నసారాలము (క్రైస్తవులము)' అని అంటున్న వారిచేత కూడా మేము వాగ్దానం తీసుకున్నాము. కాని వారు కూడా తమకు చేయబడిన హితోపదేశంలోని అత్యధిక భాగాన్ని మరచిపోయారు. మరి మేము ప్రళయదినం వరకూ, వారి మధ్య శత్రుత్వం, వైషమ్యం పొందుపరిచాము. కడకు దేవుడు వారికి వారు కల్పిస్తూ ఉన్నదంతా తెలియపరుస్తాడు.

---

గ్రంథవహులలో చెడుగు చోటుచేసుకున్నప్పుడు, వారు ధర్మంలోని చాలా స్పష్టమైన విషయాలను వదిలేసి అస్పష్టంగా ఉన్న విషయాలపై కుతూహలం పెంచుకుంటారు. తత్ఫలితంగా ప్రపంచంలో విభేదాలు పొడసూపుతాయి. పరలోకంలో పరాభవం ఎదురవుతుంది.

దైవప్రవక్త ఈసా(అ) తండ్రి లేకుండానే శీలవతి అయిన ఒక మహిళామణి కడుపున పుట్టారు. పుట్టిన తర్వాత అయన స్వయంగా తన నోటితో తన పరిచయం

ఈ విధంగా చేసుకున్నారు: "నేను అల్లాహ్ దాసుడను. ఆయన సందేశహరుడను." ఇప్పుడు ఈసా(అ) గురించి అభిప్రాయం ఏర్పరచుకునే ఒక విధానం ఏమిటంటే; ఆయన తన గురించి చాలా స్పష్టంగా చెప్పుకున్నట్లుగా ఆయన్ని నమ్మాలి. తదను గుణంగానే వ్యవహరించాలి. రెండవ విధానం ఏమిటంటే; ఈసా(అ) చెప్పిన మాటలను ప్రక్కన పెట్టేసి మన అంచనాలకు ఆస్కారం కల్పించటం. మనకుగా మనం కాకిలెక్కలు వేసి, ఒక తండ్రికి పుట్టినవాడే మనిషి అవుతాడని, ఈసా(అ) ఏ తండ్రికీ పుట్టలేదు గనక ఆయన దేవుని కుమారుడని తీర్మానించడం! మొదటి అభిప్రాయానికి ప్రాతిపదిక స్వయంగా ఈసా(అ) మాటలు. ఇది ప్రామాణిక మైనది. సందేహానికి తావులేనిది. దీనిని గనక యదాతథంగా అవలంబిస్తే అభిప్రాయభేదానికి ఆస్కారమే ఉండదు. రెండవ అభిప్రాయానికి ప్రాతిపదిక కేవలం మానవ ఊహాస్త్రం. కాబట్టి రెండవ అభిప్రాయాన్ని అనుసరించినట్లయితే అభిప్రాయభేదాలు సహజంగా వస్తాయి. ఈసా(అ)ను నమ్మినడుచుకునే వారిలో తరువాత కాలంలో జరిగింది కూడా ఇదే.

గ్రంథం కల ప్రజలలో పతనావస్థ వచ్చినప్పుడు వారిలో ఈ రకమైన చెడుగులు ప్రబలిపోతాయి. వారు స్పష్టమైన ధర్మాదేశాలను కాదని ఊహలపై నిలబడి ఉన్న ధర్మాన్ని అనుసరిస్తారు. అక్కడి నుండే పలు కూటములు సృష్టించ బడతాయి. పలు భేదాభిప్రాయాలు పుట్టుకువస్తాయి. ధర్మశాస్త్రం, ఆధ్యాత్మికత, రాజకీయాలు తదితర అంశాలపై దైవం మరియు దైవప్రవక్త ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో అనుయాయులు సంతృప్తి చెందకుండా తమంతట తాముగా కొత్తచర్చలకు తెరలేపుతారు. ఒక్కోసారి పరిస్థితుల ప్రభావానికి లోనై, ఒక్కోసారి తమ మనో వాంఛలకు ధార్మికమైన ఆమోదముద్ర వేయటానికి వారలా చేస్తారు. ఈ విధంగా కొంగ్రొత్త ధార్మిక ఎడిషన్లు వెలువడతాయి – ఆధ్యాత్మిక ఎడిషన్లు, రాజకీయ ఎడిషన్లు, వేదాంత ఎడిషన్లు ఇలా పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తుంటాయి! ప్రతి ఒక్కదాని చుట్టూ ఆ అభిరుచి గల జనులు గుమిగూడుతారు. ఎట్టకేలకు వారిదంటూ ఒక వర్గం ఏర్పడుతుంది. ఆ తరువాత వారి భావితరాలు దానిని తమ పూర్వకాలపు సజ్జనుల వారసత్వ సంపదగా భావించి వాటిని 'రక్షించటం' మొదలవుతుంది. ఆ విధంగా అది ప్రళయదినం వరకూ అంతరించని ఒక ఫిలాసఫీగా వ్రేళ్లూనుకుంటుంది. ఎందుకంటే మానవుడు గతకాలపు విషయాన్ని పవిత్రమైనదిగా తలపోస్తాడు. పవిత్రత ఆపాదించబడినదేదీ అంతరించదు – మతం పేరిట ఈ ముఠా కల్పన ఒక వైపు పవిత్రమైనదిగా రూపొందటమే గాకుండా మరో వైపు దైవాదేశంగా కూడా పరి గణించబడి అన్యులకు వ్యతిరేకంగా విద్వేషానికి, వైషమ్యానికి కారణభూతం అవుతుంది.

15. గ్రంథం కల ప్రజలారా! మీ వద్దకు మా ప్రవక్త విచ్చేశాడు. మీరు కప్పి పుచ్చుతూ ఉన్న దైవగ్రంథంలోని ఎన్నో విషయాలను అతను మీకు విడమరచి చెబుతున్నాడు. మరెన్నో విషయాలను మన్నిస్తున్నాడు. నిశ్చయంగా మీ వద్దకు దేవుని తరఫు నుండి ఒక జ్యోతి, ప్రస్ఫుటమయిన గ్రంథం వచ్చేసింది. 16. దాని ద్వారా దేవుడు, తన ప్రసన్నతను ఆశించేవారికి శాంతిమార్గాలను చూపుతాడు. ఇంకా తన అనుజ్ఞతో వారిని కారుచీకట్ల నుండి వెలికితీసి వెలుగు వైపునకు తీసుకువస్తున్నాడు. రుజుమార్గం వైపునకు వారికి దర్శకత్వం వహిస్తున్నాడు. 17. నిశ్చయంగా దేవుడే మర్యమ్ కుమారుడైన మసీహ్ (ఏసు క్రీస్తు) అని అన్నవారు సత్య తిరస్కారానికి పాల్పడ్డారు. వారికి చెప్పు : దేవుడే గనక మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను, అతని తల్లిని, భూమండలంలో ఉన్న వారందరినీ నాశనం చేయగోరితే, ఆయన్ని ఈ సంకల్పం నుండి ఆపగల శక్తి ఎవరికుంది? ఆకాశాలలోనూ, భూమిలోనూ, వాటిమధ్య నున్న సమస్త వస్తువులపై సర్వసత్తాధికారం దైవానికే చెందుతుంది. ఆయన తాను కోరిన దానిని సృష్టిస్తాడు. దేవునికి ప్రతి వస్తువుపై సర్వాధిపత్యం ఉంది.

يٰۤاَهۡلَ الۡكِتٰبِ قَدۡ جَآءَكُمۡ رَسُوۡلُنَا
يُبَيِّنُ لَكُمۡ كَثِيۡرًا مِّمَّا كُنۡتُمۡ تُخۡفُوۡنَ مِنَ
الۡكِتٰبِ وَيَعۡفُوۡا عَنۡ كَثِيۡرٍ ۙ قَدۡ
جَآءَكُمۡ مِّنَ اللّٰهِ نُوۡرٌ وَّكِتٰبٌ مُّبِيۡنٌ ١٥
يَّهۡدِىۡ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضۡوَانَهٗ
سُبُلَ السَّلٰمِ وَيُخۡرِجُهُمۡ مِّنَ الظُّلُمٰتِ
اِلَى النُّوۡرِ بِاِذۡنِهٖ وَيَهۡدِيۡهِمۡ اِلٰى
صِرَاطٍ مُّسۡتَقِيۡمٍ ١٦ لَقَدۡ كَفَرَ الَّذِيۡنَ
قَالُوۡۤا اِنَّ اللّٰهَ هُوَ الۡمَسِيۡحُ ابۡنُ مَرۡيَمَ ؕ
قُلۡ فَمَنۡ يَّمۡلِكُ مِنَ اللّٰهِ شَيۡـًٔا اِنۡ
اَرَادَ اَنۡ يُّهۡلِكَ الۡمَسِيۡحَ ابۡنَ مَرۡيَمَ
وَاُمَّهٗ وَمَنۡ فِى الۡاَرۡضِ جَمِيۡعًا ؕ وَلِلّٰهِ
مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ وَمَا
بَيۡنَهُمَا ؕ يَخۡلُقُ مَا يَشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى
كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ١٧

---

గ్రంథంకల ప్రజలు తమ మత ధర్మంలో రెండు రకాల తప్పులు చేశారు. ఒకటి: కొన్ని ప్రబోధనలకు వక్రభాష్యాల ద్వారానో, ప్రక్షిప్తాల ద్వారానో వాటిని ధర్మం నుండి తొలగించారు. ఉదాహరణకు:- వారు తమ గ్రంథంలో ఎలాంటి

మార్పులు చేశారంటే, వాటి ప్రకారం వారు తమ మోక్షం కోసం మరో ప్రవక్తను అంగీకరించవలసిన అవసరం లేదు. వారి పూర్వీకుల మతాన్ని అంటిపెట్టుకుని ఉంటే చాలు, అది వారి మోక్షానికి సరిపోతుంది. రెండు: వారు ధర్మం పేరిట దేవుడు విధించని కొన్ని కట్టుబాట్లను తమపై విధించుకున్నారు. ఉదాహరణకు:– ఖుర్బానీ (త్యాగం) చేయటానికి సంబంధించి, వారి ప్రవక్తలు ప్రబోధించని పాక్షిక సాపేక్షిక విషయాలను వారి విద్వాంసులు తమ ఊహాగానాలతో కల్పించుకున్నారు.

ఖుర్ఆన్ వారి పాలిట ఒక మహదానుగ్రహంగా విచ్చేసింది. అది వారి కొరకు దైవధర్మాన్ని 'నవీనం' చేసింది. దివ్యఖుర్ఆన్ వారిని కటిక చీకట్లనుండి వెలికి తీసి కాంతిరేఖల్లోకి తెచ్చింది. వారు చీకటిలో నడుస్తూ అదే స్వర్గానికి పోయే బాట అని భ్రమపడేవారు. కాని వాస్తవానికి ఆ బాట వారిని దైవాగ్రహం వైపునకు తీసుకుపోతుండేది. ఖుర్ఆన్ ఒకవైపున వారు పోగొట్టుకున్న ప్రబోధనలను వారికి అసలు సిసలు రూపంలో సమర్పించటంతో పాటు మరోవైపున వారు అనవసరంగా తమపై విధించుకున్న కట్టుబాట్లనుండి వారికి విముక్తిని ప్రసాదించింది. ఇక మీదట కూడా ఎవరైనా తమ మనోవాంఛల వెనుక పరుగులు తీస్తే వారు అంధకారంలోనే తచ్చాడుతూ ఉంటారు. మరెవరైతే దైవ ప్రసన్నత కోసం తహతహలాడుతున్నారో వారు సన్మార్గం పొందిన వారవుతారు. వారు దేవుడిచ్చిన సద్బుద్ధితో తమను అంధకారం నుండి వెలికి తీసి వెలుగులోకి తీసుకురావటంలో సఫలీకృతులవుతారు. సత్యం సత్యంగా, అసత్యం అసత్యంగా సంపూర్ణ రూపంలో ప్రస్ఫుటం గావించబడుతుంది. అయితే అది ఎల్లప్పుడూ 'ప్రమాణం' అనే భాషలోనే ఉంటుంది. మేధ వికసించిన వారికే ఆ భాష అర్థమవుతుంది. మేధ ముకుళించుకు పోయిన వారికి అది అర్థమవదు.

నిజదైవాన్ని వదలి మనుషులు వేటినయితే దేవుళ్లుగా చేసుకున్నారో అవి స్వయంగా దేనినీ సృష్టించటం గానీ, దేనినైనా అంతమొందించటం గానీ చేయలేవు. ఏకేశ్వరుడైన అల్లాహ్ తప్ప మరో దేవుడు లేడనడానికి ఈ ఒక్క సంఘటన చాలు. జీవన్మరణాలపై శక్తి అధికారం లేని వాటికి దేవుడయ్యే యోగ్యత ఎలా ఉంటుంది?

18. 'మేము దేవుని కుమారులము, ఆయనకు ప్రీతిపాత్రులము' అని యూదులూ, క్రైస్తవులు అంటారు. వారిని అడుగు : 'మరైతే ఆయన మీ పాపాలకు గాను మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు? అది కాదు. అసలు విషయమేమంటే;

وَقَالَتِ الْيَهُودُ وَالنَّصَارَىٰ نَحْنُ أَبْنَاءُ
اللَّهِ وَأَحِبَّاؤُهُ ۚ قُلْ فَلِمَ يُعَذِّبُكُم
بِذُنُوبِكُم ۖ بَلْ أَنتُم بَشَرٌ مِّمَّنْ خَلَقَ

يَغْفِرُ لِمَنْ يَّشَآءُ وَ يُعَذِّبُ مَنْ
يَّشَآءُ ؕ وَ لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَ مَا بَيْنَهُمَا ؗ وَ اِلَيْهِ
الْمَصِيْرُ ﴿۱۸﴾ يٰۤاَهْلَ الْكِتٰبِ قَدْ جَآءَكُمْ
رَسُوْلُنَا يُبَيِّنُ لَكُمْ عَلٰى فَتْرَةٍ مِّنَ
الرُّسُلِ اَنْ تَقُوْلُوْا مَا جَآءَنَا مِنْۢ بَشِيْرٍ
وَّ لَا نَذِيْرٍ ؗ فَقَدْ جَآءَكُمْ بَشِيْرٌ وَّ
نَذِيْرٌ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿۱۹﴾

మీరు కూడా ఆయనచే సృష్టించబడిన జీవుల్లాగా సామాన్యజనులు. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు. భూమ్యాకాశాల, వాటి మధ్యనున్న సమస్తానికి సామ్రాజ్యాధిపతి దేవుడే. ఆయన వద్దకే (అందరూ) మరలవలసి ఉంది.
19. గ్రంథవహులారా! మీ వద్దకు మా ప్రవక్త వచ్చాడు. అతను మీకు అన్నీ విడమరచి చెబుతున్నాడు. ప్రవక్తల ఆగమనంలో ఓ సుదీర్ఘ విరామం తరువాత (ఇది మేలి మలుపు). 'మా వద్దకు శుభవార్త వినిపించేవాడు, హెచ్చరిక చేసేవాడు ఎవడూ రాలేదే!' అని మీరు అనకుండా ఉండాలని (మేమీ మహత్తర ఏర్పాటు చేశాము). ఇదిగో, శుభవార్తను అందజేసేవాడు, సావధాన పరచేవాడు ఇప్పుడు మీ వద్దకు విచ్చేశాడు. దేవుడు ప్రతిదీ చేయగల దిట్ట.

---

ఏ జాతికైనా దైవగ్రంథం ప్రసాదించబడితే, దైవప్రవక్త కూడా వారి వద్దకు వస్తే వారు గనక తదనుగుణంగా నమ్మి నడుచుకున్నట్లయితే దైవానుగ్రహాలెన్నో వారిపై వర్షిస్తాయి – వ్యతిరేకులకు ప్రతిగా వారికి దైవసహాయం అందుతుంది. భువిపై రాజ్యాధికారం లభిస్తుంది. దేవుని మన్నింపు, స్వర్గం ఇత్యాది బహుమానాలు ప్రాప్తిస్తాయి. ఆ జాతిలోని తొలికాలపు ప్రజలకు వారి కర్మల మూలంగా దేవుడిచ్చే వరాలివి. ఎందుకంటే వారు తమను తాము దైవానికి అంకితం చేసుకున్నారు. అందువల్ల దేవుడు వారిపై ప్రత్యేకంగా తన వరాల వర్షం కురిపించాడు. కాని తరువాతి తరాల వారిలో మార్పు వస్తుంది. వారు జాత్యాభిమానాన్నే అసలు సిసలు వ్యవహారంగా చేసుకుంటారు. తొలికాలపు జనులకు ఏ ఆచరణ మూలంగా పురస్కారాలు లభించాయో, వాటిని అర్థం చేసుకోవటంలో భావితరాలవారు పొరబడ్డారు. వారు వర్గం మరియు జాతితో గల సంబంధాన్నే ధర్మావలంబనగా

భ్రమపడ్డారు. తాము దేవుని ప్రియతమ దాసులమని వారు ఊహించుకుంటారు. తామేం చేసినా తమకు దేవుని వరాలు లభించితీర్తాయని వారు కలలుగంటారు. గ్రంథవహులైన జాతులను ఈ భ్రమ నుండి బయటికి తీయటానికి దేవుడు ఒక ప్రత్యేక నిబంధనావళిని నిర్ధారించాడు. దాని ప్రకారం వారి ప్రతిఫలం ఈ లోకం నుండే ఆరంభమవుతుంది. తమ ప్రభువు తమ పట్ల పరలోకంలో వ్యవహరించే తీరు ఎలా ఉండబోతుందో విజ్ఞులకు ఈ లోకంలోనే తెలిసివస్తుంది. వారే గనక ప్రపంచంలో తమ శత్రువులపై ప్రాబల్యం వహిస్తున్నట్లయితే, వారు దేవునిచే ఆమోద ముద్ర పొందిన వారుగా భావించవచ్చు. ఒక వేళ వారి శత్రువులు వారిపై ప్రాబల్యం వహించినట్లయితే వారు దేవుని తరఫున స్వీకృతి పొందని వారు. గ్రంథం కల ఏ వర్గమైనా సరే అధిక సంఖ్యలో ఉండి కూడా ప్రపంచంలో ఓటమికి, పరాభవానికి లోనవుతున్నట్లయితే అది పరలోకంలో గౌరవోన్నత స్థానాలు పొందగలదని ఆశించనవసరంలేదు.

ఏ జాతి వారైనాసరే తమ జాతీయత ఆధారంగా దేవునికి ప్రీతిపాత్రులం అని భావించటమనేది ఒక మిథ్యాభావన. దైవసన్నిధిలో ఒక్కో వ్యక్తినుండి లెక్కతీసుకో బడుతుంది గాని ఒక్కోజాతి చొప్పున కాదు. ప్రతి మనిషీ తాను చేసిన కర్మల ప్రకారమే దైవసన్నిధిలో ప్రతిఫలం పొందుతాడు. ప్రతి ఒక్కడూ దేవుని దృష్టిలో మానవుడే – అతను ఏ జాతికి చెందినవాడైనాసరే! పరీక్షా ప్రపంచంలో అతను ఎలాంటి వాడుగా నిరూపించుకున్నాడన్న దానినిబట్టే అతని భవితవ్యం నిర్ధారించ బడుతుంది. స్వర్గం ఏదేని ఒక జాతి స్వస్థలం కాదు. అలాగే నరకం ఏదేని ఒక జాతికి చెందిన కారాగారం కాదు. దేవుని తీర్పు ఎలా ఉంటుందంటే ఆయన తన తరఫు నుండి కొంతమంది ప్రత్యేక వ్యక్తులను ప్రభవింపజేస్తాడు. వారు జనులకు జీవిత వాస్తవికతను ఎరుక పరుస్తారు. వారిని నరకం గురించి హెచ్చరిస్తారు. స్వర్గలోక శుభవార్తను వినిపిస్తారు. దేవుని ఈ శుభవార్తాహరునితో, హెచ్చరిక చేసే వానితో సహకరించిన వాడే దైవాన్ని పొందుతాడుగాని మరో పద్ధతిని అనుసరించిన వాడు కాదు.

20. మూసా తన జాతి జనులతో ఇలా చెప్పిన సందర్భాన్ని మననం చేసుకోండి! 'ఓ నా జాతి వారలారా! దేవుడు మీకు చేసిన మహోపకారాన్ని జ్ఞాపకం చేసు కోండి. ఆయన మీలో ప్రవక్తల్ని ప్రభ వింపజేశాడు. మిమ్మల్ని రాజులుగా

وَ اِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ
اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ جَعَلَ
فِيْكُمْ اَنْۢبِيَآءَ وَجَعَلَكُمْ مُّلُوْكًا ۖۗ وَّ اٰتٰىكُمْ
مَّا لَمْ يُؤْتِ اَحَدًا مِّنَ الْعٰلَمِيْنَ ۝

يٰقَوۡمِ ادۡخُلُوا الۡاَرۡضَ الۡمُقَدَّسَةَ
الَّتِىۡ كَتَبَ اللّٰهُ لَـكُمۡ وَلَا تَرۡتَدُّوۡا عَلٰٓى
اَدۡبَارِكُمۡ فَتَـنۡقَلِبُوۡا خٰسِرِيۡنَ ﴿۲۱﴾ قَالُوۡا
يٰمُوۡسٰٓى اِنَّ فِيۡهَا قَوۡمًا جَبَّارِيۡنَ ‌ۖ وَاِنَّا
لَنۡ نَّدۡخُلَهَا حَتّٰى يَخۡرُجُوۡا مِنۡهَا ۚ فَاِنۡ
يَّخۡرُجُوۡا مِنۡهَا فَاِنَّا دٰخِلُوۡنَ ﴿۲۲﴾ قَالَ
رَجُلٰنِ مِنَ الَّذِيۡنَ يَخَافُوۡنَ اَنۡعَمَ
اللّٰهُ عَلَيۡهِمَا ادۡخُلُوۡا عَلَيۡهِمُ الۡبَابَ‌ ۚ
فَاِذَا دَخَلۡتُمُوۡهُ فَاِنَّكُمۡ غٰلِبُوۡنَ ۚ وَعَلَى
اللّٰهِ فَتَوَكَّلُوۡۤا اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿۲۳﴾
قَالُوۡا يٰمُوۡسٰٓى اِنَّا لَنۡ نَّدۡخُلَهَاۤ اَبَدًا مَّا
دَامُوۡا فِيۡهَا فَاذۡهَبۡ اَنۡتَ وَرَبُّكَ
فَقَاتِلَاۤ اِنَّا هٰهُنَا قٰعِدُوۡنَ ﴿۲۴﴾

చేశాడు. లోకవాసులలో ఎవరికీ ప్రసా
దించని దానిని మీకు ప్రసాదించాడు.
21. నా జాతి జనులారా! దేవుడు మీకు
రాసిపెట్టిన ఈ పవిత్ర భూభాగంలో ప్రవే
శించండి. వెనుతిరగకండి. వెనక్కి మరలి
వచ్చారంటే మీరే నష్టపోతారు.' 22.
సమాధానంగా వారిలా అన్నారు:
'మూసా! అక్కడ పరాక్రమశాలురైన
జనులున్నారు. వారు అక్కణ్ణుంచి తొలగి
పోనంత వరకూ మేము అందులో
ప్రవేశించేది లేదు. వారు గనక అక్కడి
నుంచి నిష్క్రమిస్తే అప్పుడు మేము
ప్రవేశించగలము.' 23.వారిలో దైవానికి
భయపడే ఇద్దరు మగధీరులున్నారు.
వారిరువురినీ దేవుడు కటాక్షించాడు.
వారిలా అన్నారు: 'మీరు వారిపై మెరుపు
దాడి చేసి, నగర ముఖద్వారంలో జొర
బడితే చాలు, గెలుపు మీదే అవుతుంది.
మీరు గనక విశ్వసించినవారైతే దేవుణ్ణే
నమ్ముకోండి.' 24. వారిలా అన్నారు :
'ఓ మూసా! వారు అక్కడ ఉన్నంత
వరకూ మేము వెళ్ళలేము. కావాలంటే
నువ్వూ, నీ ప్రభువూ పోయి పోరాడండి.
మేమిక్కడే కూర్చుని ఉంటాము.'

---

దేవుని విధానమేమంటే, ఆయన తన సందేశాన్ని మానవతకు అందజేయ టానికి ఏదైనా ఒక వర్గాన్ని, సముదాయాన్ని ఎన్నుకుంటాడు. ఆ వర్గం వారికి తన గ్రంథాన్ని వొసగుతాడు. వారివద్దకు తన ప్రవక్తను పంపుతాడు. ఆ సందేశాన్ని ఇతరులకు చేర్చే బాధ్యతను వారిపై మోపుతాడు. ఏ విధంగానైతే దివ్యవాణి (వహీ) ఒక ప్రత్యేక వ్యక్తిపై అవతరిస్తుందో, అదే విధంగా దివ్యవాణిని మోసే బాధ్యత ఒక సముదాయంపై మోపబడుతుంది. ప్రాచీన కాలంలో ఈ ప్రత్యేక హోదా (స్థాయి)

ఇస్రాయీల్ సంతతి వారికి కల్పించబడింది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) తరువాత ఈ ప్రత్యేక బాధ్యత ముహమ్మద్(స) అనుచర సమాజానికి ఇవ్వబడింది.

ప్రపంచంలో ఏ జాతివారు తన ధర్మానికి ప్రాతినిధ్యం వహించాలని దేవుడు కోరుకుంటాడో, ఆ జాతి వారు ప్రపంచంలో గౌరవోన్నతులతో వర్ధిల్లాలని కూడా దేవుడు కాంక్షిస్తాడు. ఎందుకు? ఎందుకంటే మరణానంతరం స్థాపించబడే శాశ్వితమైన నవలోకంలో సత్యం బలం ఉన్న వర్గం మాత్రమే బహుమానాలు అందుకుంటుందన్న విషయం సంకేత ప్రాయంగా మానవాళికి తెలియాలి గనక! అయితే ఆ వర్గానికి దేవుని బహుమానాలు ఊరకే – ఏక పక్షంగా – ఇవ్వబడవు. ఆ జాతిని యోగ్యతా పరీక్షలో నిలబెట్టి పరికించటం జరుగుతుంది. అది ఎట్టి పరిస్థితిలోనూ దేవునిపై విశ్వాసముంచి, ఎంత కాలితే అంతే కుందనంలా, మేలిమి బంగారంలా మెరిసిపోయే గుణమున్న జాతిగా రుజువు చేసుకోవలసి ఉంటుంది.

ఇస్రాయీల్ సంతతి వారు ఈ ప్రమాణ నికషంపై నిగ్గుదేలినంత కాలం దేవుడు ప్రత్యర్థులపై వారికి ఆధిక్యతను ప్రసాదించాడు. వారు ఒక సుదీర్ఘ కాలం వరకు సభ్య ప్రపంచంలో అందరికన్నా ఎక్కువ గౌరవోన్నతులు గల వారుగా వర్ధిల్లారు. కాని దైవప్రవక్త మూసా(అ) వచ్చే నాటికి ఇస్రాయీల్ సంతతిపై పతనావస్థ దాపురించింది. ఎందుకంటే పరీక్షా సమయంలో బనీ ఇస్రాయీల్ లోని అత్యధికులు దైవంపై గల విశ్వాసాన్ని, స్థయిర్యాన్ని నిరూపించుకోవటానికి సిద్ధపడలేదు. వారిలోని ఒక వర్గం వారు దైవం మరియు దైవప్రవక్త సమక్షంలోనే అనుచితంగా ప్రవర్తించ సాగారు. వారి హృదయాలలో అల్లాహ్ కన్నా ప్రపంచ జాతుల భయం అధికంగా తిష్ఠవేసింది – దైవధర్మానికి ప్రాతినిధ్యం వహించే ఏ వర్గమైనా దైవకార్యం కోసం త్యాగం చేయటానికి సిద్ధంగా లేదంటే, అది ఒక విధంగా దేవుడే దివి నుండి భువికి దిగివచ్చి తన ధర్మాన్ని కాపాడుకోవాలని సంకేతప్రాయంగా తెలియ జేస్తోందన్న మాట!

---

25. అప్పుడు మూసా ఇలా విన్నవించు కున్నాడు : 'నా ప్రభూ! స్వయంగా నేనూ, నా సోదరుడు తప్ప వేరెవరూ నా అదు పాజ్ఞలలో లేరు. కనుక నీవు మాకూ – ఈ అవిధేయ జనులకు మధ్య వేర్పాటు చెయ్యి.' 26. అప్పుడు దేవుడిలా సెల విచ్చాడు: "ఇక ఈ ప్రదేశం వీరికి నలభై

قَالَ رَبِّ إِنِّي لَآ أَمْلِكُ إِلَّا نَفْسِي وَ
أَخِي فَافْرُقْ بَيْنَنَا وَ بَيْنَ الْقَوْمِ
الْفٰسِقِينَ ﴿٢٥﴾ قَالَ فَإِنَّهَا مُحَرَّمَةٌ
عَلَيْهِمْ أَرْبَعِينَ سَنَةً يَتِيهُونَ فِي

الْاَرْضِ ۚ فَلَا تَاْسَ عَلَى الْقَوْمِ الْفٰسِقِيْنَ ۝٢٦ ع

ఏండ్ల వరకూ నిషేధించబడింది. వీళ్లు భువిపై నిరాశ్రయులై తిరుగుతుంటారు. కనుక నీవు ఈ అవిధేయ జనులపై విచారపడకు.”

---

ఇస్రాయీల్ సంతతి వారు దైవప్రవక్త మూసా(అ) సారథ్యంలో ఈజిప్టును విడిచిపెట్టి సినాయ్ ప్రదేశానికి చేరుకున్న కాలంలో సిరియా, పాలస్తీనా ప్రాంతాలను దుర్మార్గులకు ఒడిగట్టే ఒక జాతి (అమాల్ఖా) పరిపాలించేది. దేవుని తరఫున ఇస్రాయీల్ సంతతికి అయిన ఆజ్ఞ ఇది: “ ఈ దుర్మార్గ జనులకు రోజులు దగ్గర పడ్డాయి. మీరు వారి రాజ్యంలో ప్రవేశించండి. మీకు దైవ సహాయం అందుతుంది మామూలు ప్రతిఘటన తరువాత వారు మీకు లొంగిపోతారు.” కాని ఇస్రాయీల్ సంతతివారు భయాందోళనకు లోనయ్యారు. అందుకే వారు ఆ రాజ్యంలో ప్రవేశించ టానికి వెనుకాడారు. అంటే వారు దేవుని కన్నా మనుషులకు ఎక్కువగా భయపడ్డారన్న మాట! ఈ సంఘటన తరువాత దేవుని దృష్టిలో వారు విలువ కోల్పోయారు. వారు నలభై సంవత్సరాల పాటు (క్రీ.పూ. 1440 – 1400) తూర్పు జోర్డాన్ – ఫారాను ఎడారుల్లో తచ్చాడుతూ ఉండిపోయారు. 20 ఏళ్లు పైబడిన వారిలో చాలా మంది చనిపోతారు. ఈ లోగా వారిలోని నవతరం వారు నూతన పరిస్థితుల్లో పెరిగి పెద్దవారవుతారు. జరిగింది కూడా అదే. 40 ఏళ్ల ఎడారి జీవిత కాలంలో వారిలోని పెద్దవయస్సుగలవారు చనిపోయారు. ఆ తరువాత వారి నవతరం వారు యోషే బిన్ నూన్ నేతృత్వంలో పాలస్తీనా, సిరియా ప్రాంతాలను జయించారు. ఈ యోషే బిన్ నూన్ ఎవరో కాదు, ఒకప్పుడు తన జాతి వారి నుద్దేశించి “ మీరు దైవంపై భారం మోపి అమాలిఖా రాజ్యంలో జొరబడండి” అని ప్రోత్సహించిన ఇద్దరు ఇస్రాయీలీ సజ్జనులలో ఒకరు.

బనీ ఇస్రాయీల్ వారు దైవప్రవక్త మూసా(అ) నుద్దేశించి, మేము గనక ఆ రాజ్యంపై దండెత్తామంటే మాకు పరాజయం ఎదురవుతుంది. ఆ తరువాత “మా పిల్లలు లూటీకి గురవుతారు” అని చెప్పి ఉన్నారు. కాని ఆ పిల్లలే పెద్దవారై అమాలిఖా రాజ్యంలో ప్రవేశించి, శత్రువును ఓడించారు. అదీ విచిత్రం, విశేషం! పిల్లల్లో ఆ శక్తి, ఆ తెగింపుకు కారణం ఏమిటి? అంటే వారు ఓ సుదీర్ఘకాలం పాటు ఎడారి జీవితంలోని కష్టాలను భరించారు. పిల్లల తండ్రులు తమ సంతానానికి ఏ ప్రమాదాలు ఎదురు కారాదని అనుకున్నారో అవే ప్రమాదాల మధ్య వారు రాటుదేలారు. ఆ ప్రమాదాలకు ఎదురీత సాగించటంలోనే వారి విజయరహస్యం దాగి ఉంది.

సానుకూల పరిస్థితుల్లో జీవించటం పైకి రమ్యంగానే కనిపిస్తుంది. కాని ప్రతికూల పరిస్థితులకు ఎదురీత సాగించినపుడే మనిషిలోని ఉన్నత గుణాలు బయటపడతాయి. ఈజిప్టులో బనీ ఇస్రాయీల్ వారు శతాబ్దాల తరబడి సుఖ సౌఖ్యాలతో జీవించారు. తత్ఫలితంగా వారిలో చేవ చచ్చిపోయింది. అయితే ఈజిప్టు నుండి వెడలిన పిదప వారు ఎడారి ప్రదేశాలలో కఠోరమైన జీవితం గడపాల్సి వచ్చింది. ఈ కాలంలో బాల్యదశ నుండి యుక్తవయసుకు చేరుకునే వరకూ పరిస్థితులకు రాటుదేలిన వారి జీవితం నిజంగా శూరుల జీవితం. ఎడారి వాతావరణం వారిలో నిరాడంబరత్వాన్ని, ధైర్యసాహసాలను, తెగింపును ప్రసాదించింది. ఏ జాతికైనా ఇవే ముఖ్యాయుధాలు. వాటి ద్వారానే ఆ జాతిలో చైతన్యం వస్తుంది. ఏ జాతిలో నైనా పరిస్థితుల ప్రభావం వల్ల చేవ చచ్చిపోతే, మళ్ళీ దానిని చైతన్యవంతమైన జాతిగా మలచటానికి 'అసాధారణమైన' పరిస్థితులకు లోనుచేయటం జరుగుతుంది.

27. వీరికి ఆదమ్ కుమారులిద్దరి (హాబీల్, ఖాబీల్) యదార్థగాథను వినిపించు. వారిరువురూ బలిదానాన్ని సమర్పించుకోగా, వారిలో ఒకరి బలిదానం స్వీకరించబడింది. రెండవవాని బలిదానం స్వీకరించబడలేదు. దాంతో రెండవ అతను, 'నేను నిన్ను చంపేస్తాన'న్నాడు. దానికి సమాధానంగా అతనిలా అన్నాడు : 'దేవుడు భక్తిపరుల సేవలనే స్వీకరిస్తాడు. 28. ఒకవేళ నువ్వు నన్ను చంపటానికి చెయ్యి ఎత్తినా, నేను మాత్రం నిన్ను చంపటానికి చెయ్యి ఎత్తను. నేను సర్వలోక ప్రభువు అయిన దైవానికి భయపడుతున్నాను. 29. నా పాపాన్నీ, నీ పాపాన్ని కూడా నువ్వే ఎత్తుకుని, నువ్వు నరకవాసులలో చేరిపోవాలని నేను భావిస్తున్నాను. దుర్మార్గులకు తగిన శాస్తి ఇదే.'

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ ابْنَيْ اٰدَمَ بِالْحَقِّ ۘ اِذْ
قَرَّبَا قُرْبَانًا فَتُقُبِّلَ مِنْ اَحَدِهِمَا وَلَمْ
يُتَقَبَّلْ مِنَ الْاٰخَرِ ؕ قَالَ لَاَقْتُلَنَّكَ ؕ
قَالَ اِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِيْنَ ﴿۲۷﴾
لَئِنْۢ بَسَطْتَّ اِلَيَّ يَدَكَ لِتَقْتُلَنِيْ مَاۤ اَنَا
بِبَاسِطٍ يَّدِيَ اِلَيْكَ لِاَقْتُلَكَ ۚ اِنِّيْۤ
اَخَافُ اللّٰهَ رَبَّ الْعٰلَمِيْنَ ﴿۲۸﴾ اِنِّيْۤ
اُرِيْدُ اَنْ تَبُوْٓاَ بِاِثْمِيْ وَ اِثْمِكَ
فَتَكُوْنَ مِنْ اَصْحٰبِ النَّارِ ۚ وَ ذٰلِكَ
جَزٰٓؤُا الظّٰلِمِيْنَ ﴿۲۹﴾

అల్లాహ్ కోసం ఏ సదాచరణ చేసినా దాని అసలు ప్రతిఫలం పరలోకంలో లభిస్తుంది. అయితే కొన్ని కొన్ని సందర్భాలలో ప్రపంచంలో సంభవించే కొన్ని సంఘటనలు మనిషి సదాచరణ దైవసన్నిధిలో స్వీకృతి పొందిందో లేదో సంకేత ప్రాయంగా తెలుపుతుంటాయి. ఆదమ్(అ) కుమారులైన ఖాబీల్, హాబీల్‌లకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురయింది. ఖాబీలు ఒక రైతు. హాబీల్ గొర్రెల కాపరిగా ఉండే వాడు. హాబీల్ తన కష్టార్జితాన్ని దైవసన్నిధిలో నజరానాగా సమర్పించాడు. దానిని దేవుడు సమ్మతించి ఆమోదించాడు. తత్ఫలితంగా అతని కార్యకలాపాలలో, అతని జీవితంలో శుభాలు పొంగి పొర్లాయి. ఖాబీలు కూడా తన వ్యవసాయోత్పత్తులలో నుండి కొంత భాగాన్ని దైవసన్నిధిలో సమర్పించాడు. కాని అది స్వీకృతి పొందలేదు. అందువల్ల అతను దేవుని శుభాలకు నోచుకోకుండా పోయాడు. ఇది చూసి ఖాబీలు హృదయంలో తన తమ్ముడైన హాబీలు పట్ల అసూయ జనించింది. ఈ అసూయ రానురాను ఎంత అధికమైపోయిందంటే, ఒక రోజు అతను హాబీల్‌నుద్దేశించి 'నేను నిన్ను చంపేస్తాన'న్నాడు. సమాధానంగా హాబీల్ ఇలా అన్నాడు: "నీ ఖుర్బానీ ఆమోద ముద్ర పొందక పోవటానికి ప్రధాన కారణం నీ మనసులో దైవభీతి లేకపోవటమే. కాబట్టి నీవు ఓర్వలేనితనంతో నన్ను వెంబడించే బదులు నీ స్వీయసంస్కరణ చేసుకో." కాని ఎవరిలోనైనా అసూయాగ్ని, ఓర్వలేనితనం రాజుకుంటే అతనికి తన తప్పులు తెలిసిరావు. అతనికి తెలిసిందల్లా ఒక్కటే. అదేమిటంటే; ఎలాగయినా సరే తన ప్రతిద్వంది నాశనమైపోవాలి!

హాబీల్ తన అన్న ఖాబీల్‌తో ఇలా అన్నాడు: "నీవు నన్ను చంపటానికి ప్రయత్నించినప్పటికీ నేను మాత్రం నిన్ను వధించే ప్రయత్నం చేయను." ఎందుకంటే ముస్లిం – ముస్లిం మధ్య పరస్పర సంఘర్షణని అల్లాహ్ నిషేధించాడు. ఆఖరికి సాటి ముస్లిం సోదరుడు చంపటానికి వచ్చినాసరే అతను ఎదుటివాణ్ణి చంపటానికి ప్రయత్నించరాదు. అతను ఎదురు దాడికి దిగకుండా పరస్పర సంఘర్షణను ఆదిలోనే త్రుంచివేయాలి. దీనికి భిన్నంగా అతను ఎదురు దాడికి దిగాడంటే ముస్లిం సమాజంలో చర్య – ప్రతిచర్యల ఎడతెగని పరంపర మొదలవుతుంది. కాని దాడి చేసినవాడు ముస్లిమేతరుడైనపుడు ఈ విధంగా చేయటం భావ్యం కాదు. అలాగే ధర్మవిరోధుల తరఫు నుండి దాడి జరిగినపుడు ముస్లిం – ముస్లిమేతరుడన్న విచక్షణ చూపకుండా వారిని తీవ్రంగా ప్రతిఘటించటం జరుగుతుంది.

ఇద్దరు ముస్లింలు ఒండొకరి వినాశానికి సిద్ధమైనపుడు ఆ పాపం ఇద్దరి మధ్య సమానంగా పంచబడుతుంది. అలా గాకుండా ఒక ముస్లిం మరో ముస్లింను సర్వనాశనం చేయటానికి పూనుకున్నప్పుడు అవతలి ముస్లిం సహనం, సంయమనం

పాటిస్తే మొదటి వ్యక్తి పాపాత్ముడుగా పరిగణించబడతాడు. అంతేకాదు, అవతలి వ్యక్తి పాపాల భారం కూడా కొంత ఇతని నెత్తిమీద వేయబడుతుంది.

فَطَوَّعَتْ لَهُ نَفْسُهُ قَتْلَ أَخِيهِ فَقَتَلَهُ
فَأَصْبَحَ مِنَ الْخَاسِرِينَ ﴿٣٠﴾ فَبَعَثَ اللَّهُ
غُرَابًا يَبْحَثُ فِي الْأَرْضِ لِيُرِيَهُ كَيْفَ
يُوَارِي سَوْءَةَ أَخِيهِ ۚ قَالَ يَا وَيْلَتَىٰ
أَعَجَزْتُ أَنْ أَكُونَ مِثْلَ هَٰذَا
الْغُرَابِ فَأُوَارِيَ سَوْءَةَ أَخِي ۖ
فَأَصْبَحَ مِنَ النَّادِمِينَ ﴿٣١﴾

30. తరువాత అతని మనసు తన సోదరుని హత్యకే ప్రేరేపించింది. అంతే. అతను అతనిని చంపేసి, నష్టపోయిన వారిలో చేరిపోయాడు. 31. తరువాత దేవుడు ఒక కాకిని పంపాడు. అది నేలను త్రవ్వసాగింది – తన సోదరుని శవాన్ని ఎలా (భూమిలో) మరుగు పరచాలో అతనికి చూపించటానికి! (అది చూసిన) అతను, 'అయ్యో! నా పరిస్థితి ఎంత దయనీయం. నా సోదరుని శవాన్ని మరుగుపరిచే విషయంలో ఈ కాకి లాంటివాణ్ణి కూడా కాలేక పోయానే!' అన్నాడు. ఆ తరువాత అతను సిగ్గుతో కుమిలిపోయాడు.

---

ప్రపంచంలో ఎవరికి ఏది ప్రాప్తమైనా అది దేవుని తరఫుననే ప్రాప్తమవుతుంది. కాబట్టి మంచి స్థితిలో ఉన్న వారిని చూసి అసూయాగ్నిలో దహించుకుపోవటం, అతనిని సర్వనాశనం చేయాలని అనుకోవటం, ఒక విధంగా దైవ ప్రణాళికను ఛిన్నాభిన్నం చేయాలనుకోవటమే. ఇలాంటి వ్యక్తి ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో కొంత వరకు ముందుకు పోయినప్పటికీ దేవుని దృష్టిలో అతడు నీచాతినీచమైన అపరాధి. హాబీల్ కూడా తన అన్నకు ఈ వాస్తవాన్ని కొంతవరకు విశదపరిచాడు. ఆ తర్వాత అతని మనసులో తటపటాయింపు వచ్చింది. తాను అకారణంగా తన తమ్ముణ్ణి పొట్టన బెట్టుకుంటున్నానన్న సంగతి అతనికి బోధపడింది. అయినాసరే అతనిలోని అసూయాగ్ని చల్లారలేదు. అతను తన మనసుకు ఎంతగా సర్ది చెప్పుకున్నా ఆఖరికి అది తమ్ముని హత్యకే పురికొల్పింది. అతని మనసులో జరిగిన సంఘర్షణలో చెడులవైపు పురికొల్పే భావాలే జయించాయి. కడకు అతను తన తమ్ముణ్ణి కడతేర్చాడు – అంతరాత్మ ప్రబోధం కూడా దైవప్రబోధనమే. ఏదేని ఒక ఆచరణకు సంబంధించి అంతరాత్మ ప్రశ్నించిందంటే అతను పరీక్షా స్థానంలో నిలబడినట్లే. అప్పుడు మనిషి గనక తన అంతరాత్మ ప్రబోధాన్ని విని, తదనుగుణంగా

మెలిగాడంటే అతను ఆ పరీక్షలో ఉత్తీర్ణుడైనట్లే. ఒకవేళ అతను తప్పుడు సంజాయిషీల సహారాతో అంతరాత్మ ప్రబోధాన్ని అణచివేస్తే విఫలుడైనట్లే.

అత్యాచారం, రక్త సంబంధాలను త్రెంచటం ఎటువంటి పాపమంటే, దాని శిక్ష ఈ ప్రపంచం నుండే మొదలవుతుందని హదీసులో అనబడింది. ఖాబీల్ తన తమ్మునిపై అకారణంగా చేసిన దౌర్జన్యానికి శిక్ష కేవలం పరలోకంలోనే కాకుండా ఈ ప్రపంచం నుండే దాని పర్యవసానం మొదలైంది. ముజాహిద్, జుబైర్ తాబయీల కథనం ప్రకారం హత్య అనంతరం ఖాబీల్ కాలి పిక్కలు అతని తొడలకు అతుక్కుపోయాయి. అతడు నిస్సహాయుడుగా మట్టికొట్టుకుని పడి ఉండేవాడు. కడకు అతను అదే స్థితిలో అవమానితుడై మృతి చెందాడు (ఇబ్నెకసీర్).

శవాన్ని నేలలో పాతిపెట్టాలన్న విషయం ఖాబీల్‌కు కాకి ద్వారా తెలియజేయ బడింది. ప్రకృతి వాంఛించే మార్గాన్ని తెలుసుకునే విషయంలో మానవుడు జంతువు కన్నా తెలివి మాలిన వాడని ఈ సంఘటన ద్వారా సంకేతప్రాయంగా తెలుపటం జరిగింది. అయినప్పటికీ అతను తన భావోద్రేకాల వెనుక పరుగెత్తుతున్నట్లయితే దానికన్నా పెద్ద దుర్మార్గం మరొకటి ఉండబోదు. ఈ సంఘటన ద్వారా బోధపడే మరో సూక్ష్మమైన విషయం ఏమిటంటే; మనిషి తన ఆంతర్యంలో రేకెత్తిన అపరాధ భావనను ఆంతర్యంలోనే అణచిపెట్టేస్తే, అతను నలుగురిలో నవ్వులపాలు కావలసిన పరిస్థితి రాదు. కాబట్టి మనిషి తన మనసులోని దుష్ట భావనలను మనసులోనే పాతిపెట్టేయాలి. దానిని మనసులో నుండి బయటకు తీసి ఒక సంఘటనగా మార్చకూడదు. గుండెలోనే పాతిపెట్టేస్తే సరిపోయే దానిని గొంతుదాటి వచ్చేదాక వదిలేసినట్లయితే ఒక సజీవమైన మనిషి 'శవాన్ని' పాతిపెట్టాల్సిన సమస్య అతనికి ఎదురవుతుంది. ఒకవేళ దానిని ఇక్కడ పూడ్చిపెట్టినా దైవసన్నిధిలో అది పూడుకోదు.

32. ఈ కారణంగానే మేము ఇస్రాయీల్ సంతతి వారి కొరకు ఈ ఫర్మానాను వ్రాసిపెట్టాము : 'ఒక మనిషిని హత్య చేసినందుకో లేదా భువిలో కల్లోలాన్ని రేకెత్తించి నందుకో గాక ఎవరయినా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతను సమస్త మానవాళిని చంపినట్లే. మరెవడయితే ఒక ప్రాణాన్ని కాపాడాడో అతను సమస్త జనులను కాపాడినట్లే.'

مِنْ اَجْلِ ذٰلِكَ ۚۛ كَتَبْنَا عَلٰى بَنِيْٓ
اِسْرَآءِيْلَ اَنَّهٗ مَنْ قَتَلَ نَفْسًا بِغَيْرِ
نَفْسٍ اَوْ فَسَادٍ فِي الْاَرْضِ فَكَاَنَّمَا
قَتَلَ النَّاسَ جَمِيْعًا ؕ وَمَنْ اَحْيَاهَا
فَكَاَنَّمَآ اَحْيَا النَّاسَ جَمِيْعًا ؕ وَلَقَدْ

مَّ اِنَّ جَآءَتْهُمْ رُسُلُنَا بِالْبَيِّنٰتِ ثُ
كَثِيْرًا مِّنْهُمْ بَعْدَ ذٰلِكَ فِى الْاَرْضِ
لَمُسْرِفُوْنَ ﴿۳۲﴾ اِنَّمَا جَزٰٓؤُا الَّذِيْنَ
يُحَارِبُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَسْعَوْنَ فِى
الْاَرْضِ فَسَادًا اَنْ يُّقَتَّلُوْٓا اَوْ يُصَلَّبُوْٓا
اَوْ تُقَطَّعَ اَيْدِيْهِمْ وَاَرْجُلُهُمْ مِّنْ
خِلَافٍ اَوْ يُنْفَوْا مِنَ الْاَرْضِ ؕ ذٰلِكَ
لَهُمْ خِزْىٌ فِى الدُّنْيَا وَلَهُمْ فِى الْاٰخِرَةِ
عَذَابٌ عَظِيْمٌ ﴿۳۳﴾ لا اِلَّا الَّذِيْنَ تَابُوْا مِنْ
قَبْلِ اَنْ تَقْدِرُوْا عَلَيْهِمْ ۚ فَاعْلَمُوْٓا
اَنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۳۴﴾ ع

మా ప్రవక్తలు వీరి వద్దకు ఎన్నో స్పష్ట మయిన ఆదేశాలను తీసుకువచ్చారు. అయినప్పటికీ వీరిలోని అధికులు భువిలో అత్యాచారాలు జరుపుతున్నారు. 33. దేవునితో, దైవప్రవక్తతో పోరాడే వారికి, భువిలో అరాచకం సృష్టించ టానికి ఎగబడేవారికి శిక్ష ఇదే : వారిని సంహరించాలి లేదా వారిని శిలువ నెక్కించాలి లేదా వారి కాళ్ళు చేతులు ప్రతికూల దిశలో నరకాలి లేదా వారిని వారి దేశం నుండి బహిష్కరించాలి. ఇది ప్రపంచంలో వారికి లభించే పరాభవం. పరలోకంలోనయితే వారికి మహా ఘోరమయిన యాతన ఉంటుంది. 34. అయితే మీరు అదుపులోకి తీసుకోక ముందే ఎవరయినా పశ్చాత్తాపపడితే తెలుసుకోండి! నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, కరుణించేవాడు.

---

ఎవరైనా ఒక వ్యక్తి మరోవ్యక్తిని – అకారణంగా – హత్యచేస్తే అతను ఒక్క మనిషిని గాకుండా మనుషులందరినీ చంపిన వాడవుతాడు. ఎందుకంటే అతను నిషేధాజ్ఞను ఉల్లంఘించి మానవులందరి జీవితాలతో ముడిపడి ఉన్న బంధాన్ని త్రెంచాడు. అలాగే ఎవరైనా ఒక వ్యక్తి మరో వ్యక్తిని అన్యాయం, దౌర్జన్యం నుండి విముక్తిని ప్రసాదిస్తే, అతను కేవలం ఒక్క వ్యక్తికి విమోచన ప్రసాదించిన వాడుగా కాకుండా సమస్త మానవాళిని అన్యాయం నుండి విముక్తి నిచ్చిన వాడవుతాడు. ఎందుకంటే అతను సమస్త మానవుల ప్రాణం పవిత్రం అన్న సూత్రాన్ని రక్షించాడు. ఎవరికీ ఎవరిపైనా చెయ్యి ఎత్తే అధికారం లేదు. ఎవరైనా వేరొకరి మాన మర్యాద లపై, ధనంపై, ప్రాణంపై దాడికి దిగాడంటే సమాజంలో అరాచకం మొదలైనట్లే. అలాంటి ఒక్క సంఘటన జరిగినా ముస్లింలు దానిని యావత్తు సమాజ సమస్యగా చూడాలి. అందరి మానమర్యాదలు, ధనప్రాణాలు ప్రమాదంలో పడినట్లుగా పరిగణించాలి. సమాజంలో ఒకరింకొకరిని గౌరవించుకోవాలనే సంప్రదాయం

ఒక సుదీర్ఘ చారిత్రక ప్రక్రియ ద్వారానే నెలకొంటుంది. ఆ పరంపర గనక ఒకసారి తెగిపోయిందంటే మళ్ళీ అది గాడిలో పడటానికి చాలా కాలం పడుతుంది. కాబట్టి సమాజంలో కల్లోలాన్ని, అరాచకాన్ని సృష్టించేవారు ఆ సమాజం పాలిట చీడపురుగులు.

దేవుడు తన ప్రాపంచిక వ్యవస్థను నెలకొల్పిన సూత్రం ప్రకారం ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించవలసి ఉంటుంది. ఎవరూ మరొకరి కార్య పరిధిలో అనవసరంగా, అనుచితంగా జోక్యం చేసుకోరాదు. సమస్త జంతు జాలం, వృక్షజాలం ఈ ప్రకృతి సూత్రం ప్రకారమే అమలుపరుస్తున్నాయి. మానవులకు కూడా ప్రవక్తల ద్వారా ఈ మార్గదర్శక సూచనలు స్పష్టంగా అవగతం చేయబడ్డాయి. అయితే మానవుడు ఇతర సృష్టితాలకు భిన్నంగా – తాత్కాలికంగా – స్వేచ్ఛాజీవిగా ఉంచబడ్డాడు. అందుకే అతను పెడసరిగా ప్రవర్తిస్తాడు. ప్రకృతి వ్యవస్థలో కల్లోలం సృష్టిస్తాడు. ఇలాంటివారు దేవుని దృష్టిలో నేరస్తులు. దైవానికి, దైవ ప్రవక్తకు వ్యతిరేకంగా యుద్ధం చేసేవారు ఇంతకన్నా పెద్ద నేరస్తులు. ఇలాంటి వారి కొరకు ప్రపంచంలో గుణపాఠంతో కూడిన శిక్ష ఉంది. పరలోకంలో మండే అగ్నియాతన ఉంటుంది.

35. విశ్వసించిన ప్రజలారా! దేవునికి భయపడండి. ఆయన సాన్నిధ్యాన్ని అన్వేషించండి. ఆయన మార్గంలో సాధన చేయండి – మీరు సాఫల్యం పొంద వచ్చు. 36. నిశ్చయంగా తిరస్కార వైఖరికి ఒడిగట్టినవారి వద్ద భూమిలో ఉన్న వస్తుసంపద అంతా ఉన్నా, మరి అంతకు అంత ఉన్నా, ఆ మొత్తం వస్తు సంపదను వారు పరిహారంగా ప్రళయ దినపు శిక్ష నుండి తప్పించుకోవటానికి ఇవ్వగోరినా, అది వారి నుండి స్వీకరించ బడదు. వారి కొరకు వ్యధాభరితమయిన శిక్ష సిద్ధంగా ఉంటుంది. 37. వారు నరకాగ్ని నుండి బయటపడాలను కుంటారు. కాని దాన్నుండి బయటపడ

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ
وَابْتَغُوْٓا اِلَيْهِ الْوَسِيْلَةَ وَجَاهِدُوْا فِيْ
سَبِيْلِهٖ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ اِنَّ الَّذِيْنَ
كَفَرُوْا لَوْ اَنَّ لَهُمْ مَّا فِي الْاَرْضِ
جَمِيْعًا وَّمِثْلَهٗ مَعَهٗ لِيَفْتَدُوْا بِهٖ مِنْ
عَذَابِ يَوْمِ الْقِيٰمَةِ مَا تُقُبِّلَ مِنْهُمْ ۚ
وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝ يُرِيْدُوْنَ اَنْ
يَّخْرُجُوْا مِنَ النَّارِ وَمَا هُمْ بِخٰرِجِيْنَ
مِنْهَا ۡ وَلَهُمْ عَذَابٌ مُّقِيْمٌ ۝ وَ

లేరు. వారికి ఎన్నడూ వీడని శిక్ష ఉంటుంది. 38. దొంగతనం చేసిన పురుషుడు, దొంగతనం చేసిన స్త్రీ – ఇద్దరి చేతినీ ఖండించండి. ఇది వారికి తగిన శాస్తి. దేవుని తరఫున గుణ పాఠంతో కూడుకున్న శిక్ష. దేవుడు తిరుగులేనివాడు, వివేచనాపరుడు. 39. మరెవడు అన్యాయానికి ఒడిగట్టిన మీదట పశ్చాత్తాపపడతాడో, తన వైఖరిని సరి దిద్దుకుంటాడో, అటువంటి వాని వైపు దేవుడు దయతో మరలుతాడు. నిశ్చయంగా దేవుడు క్షమాశీలుడు, కరుణా సాగరుడు. 40. ఏమిటి, భూమ్యాకాశాల సార్వభౌమత్వానికి అధిపతి అల్లాహ్‌యే నన్న సంగతి నీకు తెలీదా? ఆయన తాను కోరిన వారిని శిక్షించగలడు. తాను కోరినవారిని క్షమించగలడు. దేవుడు అన్నింటిపై తిరుగులేని అధికారం కలవాడు.

السَّارِقُ وَ السَّارِقَةُ فَاقْطَعُوْٓا
اَيْدِيَهُمَا جَزَآءًۢ بِمَا كَسَبَا نَكَالًا مِّنَ
اللّٰهِ ؕ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿۳۸﴾ فَمَنْ تَابَ
مِنْۢ بَعْدِ ظُلْمِهٖ وَ اَصْلَحَ فَاِنَّ اللّٰهَ
يَتُوْبُ عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ
رَّحِيْمٌ ﴿۳۹﴾ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ
السَّمٰوٰتِ وَ الْاَرْضِ ؕ يُعَذِّبُ مَنْ
يَّشَآءُ وَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى
كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿۴۰﴾

---

దాసుని కొరకు అన్నిటికంటే గొప్ప వస్తువు దైవసామీప్యం. ఈ సామీప్యం తన సంపూర్ణ స్వరూపంలో పరలోకంలో ప్రాప్తిస్తుంది. అయితే ఏ దాసుడికైనా అతని ఆచరణ అతనిని దైవసామీప్యానికి చేర్చినపుడు అదొక కోమలమైన అనుభూతి రూపంలో ఈ ప్రపంచంలోనే కలుగుతుంది. ఈ సామీప్య సాధనకు దోహదపడేదే తఖ్వా మరియు జిహాద్. అంటే దైవభీతి మరియు సాధన. మనిషి జీవితంలో సత్యాసత్యాల నడుమ నిలబడి ఉన్న సందర్భాలు ఎదురవుతాయి. సత్యం వైపునకు మొగ్గటానికి అతని అహం అడ్డుపడుతుంది. సత్యాన్ని సమర్థిస్తే అతని ప్రాపంచిక ప్రయోజనాల కట్టడం కుప్పకూలిపోయే ప్రమాదం ఉంటుంది. కాగా; అసత్యాన్ని అన్యాయాన్ని సమర్థిస్తే అతని అహంభావం సురక్షితంగా ఉంటుంది. అతని స్వప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలగదనిపిస్తుంది. అలాంటి సమయంలో ఎవరైనా దైవానికి భయపడి, ఇతరత్రా ప్రయోజనాలను విస్మరించి దైవాన్ని

ఆశ్రయించినట్లయితే, ప్రతి కష్టాన్ని, అవాంఛనీయమైన దానిని భరిస్తూ దేవుని వైపునకు సాగిపోయినట్లయితే ఆ త్యాగం మనిషిని దైవానికి చేరువ చేస్తుంది. ఈ సామీప్యపు మధురిమ – నగదుగా – ఈ ప్రపంచంలోనే ఆ దాసుని ఇంద్రియాలకు సుతారంగా తాకుతుంది. అతను అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతాడు. దీనికి భిన్నంగా భయభక్తుల మార్గాన్ని వీడి, దైవాన్ని తిరస్కరించినవాడు దైవానికి దూరమై ఈ లోకంలోనే చిక్కుల్లో పడిపోతాడు.

సామాజిక నేరాలకు ఇస్లాం నిర్ధారించిన శిక్షల వెనుక రెండు కోణాలను దృష్టియందుంచుకోవటం జరిగింది. ఒకటి: మనిషి చేసిన నేరానికి తగిన శిక్ష. రెండు: ఆ శిక్ష ఇతరులకు గుణపాఠం నేర్పేదిగా ఉండాలి, అది నేరస్తుల ఆత్మ విశ్వాసాన్ని కొల్లగొట్టాలనేది. అయితే నేరస్తుడు నేరం చేసిన తరువాత తన చేష్టపై సిగ్గుపడితే, అతను దైవాన్ని క్షమాపణ కోరుకుంటే, ఇక మీదట అలాంటి చేష్టలకు దూరంగా ఉంటే పరలోకంలో దేవుడతనికి క్షమాభిక్ష పెట్టే అవవాశముంది.

41. ఓ ప్రవక్తా! అవిశ్వాస పంథాలో దూకుడు ప్రదర్శిస్తున్న వారిని చూసి నీవు దిగులు చెందకు. 'మేము విశ్వసించాము' అని వారు తమ నోటితో చెప్పినాసరే లేదా వారు యూదులయినా సరే వారి హృదయాలు మాత్రం విశ్వసించలేదు. వారు అసత్యాలను శ్రద్ధతో వింటారు. ఇంకా నీ వద్దకు రాని వారి కోసం (సమాచారం సేకరించేందుకు) వింటారు. వారు దైవ వాక్కును దాని సందర్భం (స్థానం) నుండి తొలగించి, తారుమారు చేస్తారు. ప్రజలతో, 'మీకు ఆజ్ఞ ఈ విధంగా లభిస్తే ఒప్పుకోండి. ఆదేశం ఈ విధంగా లభించకపోతే మటుకు, దానిపట్ల జాగ్రత్తపడండి' అంటారు. దేవుడు ఉపద్రవానికి గురి చేయదలచిన వానిని అతని వ్యవహారంలో నీవు దైవానికి ప్రతిగా ఏమీ

يَا أَيُّهَا الرَّسُولُ لَا يَحْزُنْكَ الَّذِينَ
يُسَارِعُونَ فِي الْكُفْرِ مِنَ الَّذِينَ قَالُوا
آمَنَّا بِأَفْوَاهِهِمْ وَلَمْ تُؤْمِنْ قُلُوبُهُمْ ۛ مع
وَمِنَ الَّذِينَ هَادُوا ۛ سَمَّاعُونَ لِلْكَذِبِ
سَمَّاعُونَ لِقَوْمٍ آخَرِينَ لَمْ يَأْتُوكَ ۖ
يُحَرِّفُونَ الْكَلِمَ مِنْ بَعْدِ مَوَاضِعِهِ ۖ
يَقُولُونَ إِنْ أُوتِيتُمْ هَٰذَا فَخُذُوهُ
وَإِنْ لَمْ تُؤْتَوْهُ فَاحْذَرُوا ۚ وَمَنْ يُرِدِ
اللَّهُ فِتْنَتَهُ فَلَنْ تَمْلِكَ لَهُ مِنَ اللَّهِ
شَيْئًا ۚ أُولَٰئِكَ الَّذِينَ لَمْ يُرِدِ اللَّهُ أَنْ

يُطَهِّرَ قُلُوبَهُمْ ۚ لَهُمْ فِي الدُّنْيَا خِزْيٌ ۖ
وَلَهُمْ فِي الْآخِرَةِ عَذَابٌ عَظِيمٌ ﴿٤١﴾

చేయఁజాలవు. ఇలాంటివారి హృదయాలనే దేవుడు పరిశుద్ధపరచదలచలేదు. వారికి ప్రపంచంలో పరాభవం ఎదురు కానున్నది. పరలోకంలోనూ వారికి మహా ఘోరమైన యాతన ఉంటుంది.

---

మదీనాలో అంతర్గతంగా ఇస్లాంను వ్యతిరేకించే వర్గాలు రెండు ఉండేవి. ఒకటి: కపట విశ్వాసుల వర్గం. రెండు: యూదుల వర్గం. కపట విశ్వాసులు ఇస్లాం స్వీకరించినట్లు పైకి నటించేవారు. చిత్తశుద్ధితో ఇస్లాంను అవలంబించినట్లయితే వారి స్వలాభాలు దెబ్బతినేలా కనిపించేవి. ఇకపోతే యూదులు; వారు ధర్మానికి ప్రతినిధులుగా చెలామణీ అయ్యేవారు. ఇస్లాం ధర్మాన్ని గనక అవలంబిస్తే అప్పటి వరకూ మతంపై వారికి గల గుత్తాధిపత్యం దెబ్బతినే ప్రమాదం కనిపించింది. ఈ ఇరువర్గాల వారు కూడా సత్య ధర్మ సందేశాన్ని తమ 'ఉమ్మడి శత్రువు'గా భావించేవారు. అందువల్ల ఇస్లాంకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపేందుకు వారుభయులూ ఒక్కటైపోయారు. వారి 'పెద్దలు' దైవప్రవక్త(స) సమావేశాలకు రావటం నామోషీగా భావించేవారు. అందుకే వారు స్వయంగా వచ్చేవారుకారు. కాని వారి 'చిన్నలు' మాత్రం ఆయన(స) మాటలు విని, వాటిని తమ పెద్దలకు చేరవేసేవారు. వారేమో ఆ విషయాలకు వక్ర భాష్యాలు చేర్చి, దైవప్రవక్త(స)ను, ఆయన ఉద్యమాన్ని అపఖ్యాతి పాల్జేయాలని ప్రయత్నించేవారు. వారి తలబిరుసుతనం ఎంత వరకూ పోయిందంటే, వారు దైవ వాక్యాలను వాటి సందర్భం నుండి తొలగించి, వాటి ద్వారా తమకు పనికి వచ్చే మతలబులు తీసుకునేవారు.

వారు దైవానికి, దైవప్రవక్తకు విధేయత చూపే రకం కాదు. వారు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్న దానిని గ్రహించి, తమ అభిరుచికి అనుగుణంగా లేని దానిని విడిచిపెట్టేసే రకం. ఈ రకమైన మనస్తత్వం ఏ మనిషికైనాసరే ఉపద్రవంగా పరిణమిస్తుంది. ఎవరైతే సత్యానికి ప్రతిగా స్వలాభాలకు ప్రాధాన్యత ఇస్తారో, ఎట్టిపరిస్థితిలోనూ పెద్ద పెద్ద పదవులపై ఉండాలని కాంక్షిస్తారో, సత్యాన్ని దెబ్బ తీసేందుకు దానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతారో, ఆఖరికి తమ చర్యను సమర్థించుకోవటానికి దైవవాక్కును కూడా మార్చివేస్తారో అలాంటి వారి ఆలోచనలు చచ్చుబడిపోతాయి. వారు సత్యాన్ని స్వీకరించే దక్షతను కూడా కోల్పోతారు. వారు దేవునికి తోడ్పడలేదు. కనుక దేవుడు కూడా వారికి తోడ్పడలేదు. ఇలాంటి వారు

దేవుడు ప్రసాదించే సద్బుద్ధికి దూరమై అధర్మ కార్యకలాపాలలో మునిగిపోతారు. కడకు వారు మండే అగ్నిలోకంలో ప్రవేశిస్తారు.

దేవుని సత్యధర్మ ధ్వజవాహకుడుగా నిలబడిన వ్యక్తి వ్యతిరేకతలకు భయ పడరాదు. వ్యతిరేకించే వారి కార్యకలాపాలు నిజానికి సందేశప్రదాతకు వ్యతిరేకం కాదు, యదార్థానికి అవి దైవానికే వ్యతిరేకం. అందువల్ల వారెన్నటికీ సఫలీకృతులు కాలేరు. సత్యసందేశ కార్యం ద్వారా దేవుడు కోరుకునే ప్రధానాంశం 'విషయం' అత్యుత్తమ రీతిలో ప్రజలకు చేరాలన్నదే. ఈ కార్యం దైవ సహాయంతో తప్పకుండా నెరవేరుతుంది.

42. వారు వినేది అబద్ధం. వారు తినేది అధర్మం. ఒకవేళ వారు నీ వద్దకు (వ్యాజ్యాలు తీసుకు) వస్తే, వారి మధ్య తీర్పు చెప్పినా, చెప్పకపోయినా అది నీ ఇష్టం. ఒకవేళ నువ్వు దాటవేసినా వారు నీకెలాంటి అపకారం చెయ్యలేరు. ఒకవేళ తీర్పు చెప్పాలనుకుంటే వారి మధ్య న్యాయబద్ధంగా తీర్పు చెప్పు. నిశ్చయంగా దేవుడు న్యాయశీలురను ప్రేమిస్తాడు. 43. అసలు వారు నిన్నెలా న్యాయనిర్ణేతగా చేసుకుంటారు? నిజానికి వారివద్ద తౌరాతు ఉంది. అందులో దైవా దేశాలు పొందుపరచబడి ఉన్నాయి. (విచిత్రమేమిటంటే) ఆ తర్వాత కూడా వారు దాన్నుండి మరలిపోతున్నారు. వారసలు విశ్వాసులే కారు.

سَمّٰعُوْنَ لِلْكَذِبِ اَكّٰلُوْنَ لِلسُّحْتِ ؕ
فَاِنْ جَآءُوْكَ فَاحْكُمْ بَيْنَهُمْ اَوْ
اَعْرِضْ عَنْهُمْ ۚ وَاِنْ تُعْرِضْ عَنْهُمْ
فَلَنْ يَّضُرُّوْكَ شَيْـًٔا ؕ وَاِنْ حَكَمْتَ
فَاحْكُمْ بَيْنَهُمْ بِالْقِسْطِ ؕ اِنَّ اللّٰهَ
يُحِبُّ الْمُقْسِطِيْنَ ﴿۴۲﴾ وَكَيْفَ يُحَكِّمُوْنَكَ
وَعِنْدَهُمُ التَّوْرٰىةُ فِيْهَا حُكْمُ اللّٰهِ ثُمَّ
يَتَوَلَّوْنَ مِنْۢ بَعْدِ ذٰلِكَ ؕ وَمَاۤ اُولٰٓئِكَ
بِالْمُؤْمِنِيْنَ ﴿۴۳﴾ ع

---

ఇక్కడ హరామ్ (సుహ్త్) అంటే 'లంచం' అని అర్థం. యూదు పండితులు ధార్మిక వ్యవహారాలలో లంచం పుచ్చుకుని తప్పుడు అంశాలు ప్రజలకు చెప్పేవారు. అత్యంత శోచనీయమైన విషయం ఏమిటంటే; వారు మత ధర్మాన్ని ప్రజలు ఇష్టపడే రీతిలో పరిచయం చేసేవారు. ఆ విధంగా వారు ప్రజాబాహుళ్యంలో తమ పలుకు బడిని పెంచుకోజూసేవారు. ప్రజల నుండి మరిన్ని నజరానాలు దండుకోవాలని ఆశించేవారు.

మనిషి ప్రజాబాహుళ్యంలో తన పేరు ప్రతిష్ఠలను లెక్కచేయకుండా ఉన్నప్పుడే ధర్మాన్ని హెచ్చుతగ్గులు లేకుండా–దాని సిసలైన రూపంలో – పరిచయం చెయ్యగలుగుతాడు. జీవితంలో ఎలాంటి మార్పు లేకుండా, మనిషికి ధర్మమార్గం లభించే మత ధర్మాన్ని పరిచయం చేసే పక్షంలో ఆ సందేశ ప్రదాత చుట్టూ పెద్ద సమూహం గుమిగూడుతుంది – తమ ప్రాపంచిక జీవితంలో ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా కొన్ని చవుకబారు పనుల ద్వారా స్వర్గం ప్రాప్తించే ధర్మం, తమ ప్రాపంచిక ఆర్భాటాలకు, ఉత్సవాలకు 'ధర్మం' అనే ముద్ర వేసే ధర్మం, తమ పదవుల పందేరంలో ఎలాంటి ఆక్షేపణ తెలుపకుండా ఉండే ధర్మం, తామేం చేసినా దానిని మత ధర్మం అనే పద్దులో చేర్చే ధర్మం – ఇలాంటి ధర్మాన్ని ప్రజలకు పరిచయం చేసేవారు అచిరకాలంలోనే ప్రజాబాహుళ్యంలో ప్రేమాదరణలకు నోచుకుంటారు.

యూదు విద్వాంసులు ఈ రకమైన మత ధర్మాన్నే నడుపుతూ ప్రజల ప్రేమాదరణలకు కేంద్ర బిందువుగా మారారు. వారు ప్రజలకు ఇష్టమైన మతధర్మం సమర్పించేవారు. ప్రజలేమో వారిని కళ్లు చెదిరే పారితోషికాలతో సత్కరించేవారు. అలాంటి పరిస్థితులలో దైవప్రవక్త(స) సత్య ధర్మ వాణిని వినిపించటం వారికి సహించరానిదయింది. ఎందుకంటే అది వారి స్వలాభాల సౌధాన్ని కూల్చివేసే ప్రయత్నంలా కనిపించింది. ఆయన(స) యెడల వారి వైరభావం ఎంతగా పెరిగిపోయిందంటే, ఆయన(స) గురించి ప్రతి మంచి వార్తా వారికి కర్ణకఠోరం అయిపోయింది. అయితే ఆయన(స)కు సంబంధించిన ఏదన్నా చెడువార్త విన్నప్పుడు సంతోషంతో చంకలు గుద్దుకుంటూ చర్చించుకుంటారు. ఒకవేళ వారు ధార్మిక తీర్పుల కోసం ఆయన(స) దగ్గరకు వచ్చినా తీర్పు తమ ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్న ఆశతోనే వస్తారు. ఒకవేళ తీర్పు తమకు అనుకూలంగా లేకుంటే – అది దైవం మరియు దైవప్రవక్త తీర్పు అని తెలిసి కూడా – దానిని శిరసావహించరు. ఈ విధంగా చేయటం కేవలం ఒక న్యాయ నిర్ణయాన్ని తృణీకరించటమే కాదు, అది విశ్వాసాన్ని, ఇస్లాంను తృణీకరించటమే అన్న విషయాన్ని వారు విస్మరిస్తున్నారు.

44. మేము తౌరాతును అవతరింపజేశాము. అందులో మార్గదర్శనమూ ఉంది, జ్యోతీ ఉంది. దాని ననుసరించే దైవ విధేయులయిన ప్రవక్తలు యూదుల మధ్య తీర్పులు చేసేవారు. వారి ధర్మ భిక్షువులు, విద్వాంసులు కూడా తదనుగుణంగానే వ్యవహరించేవారు.

إِنَّآ أَنزَلْنَا التَّوْرٰىةَ فِيهَا هُدًى وَّ
نُورٌ ۚ يَحْكُمُ بِهَا النَّبِيُّونَ الَّذِينَ
أَسْلَمُوا لِلَّذِينَ هَادُوا وَالرَّبّٰنِيُّونَ
وَالْأَحْبَارُ بِمَا اسْتُحْفِظُوا مِنْ كِتٰبِ

ఎందుకంటే వారు దైవ గ్రంథానికి పరి
రక్షకులుగా నియమితులయ్యారు. దానికి
వారు సాక్షులు కూడా. కాబట్టి మీరు
మనుషులకు భయపడకండి. మీరు
నాకు భయపడండి. నా వచనాలను
అల్పమయిన మూల్యానికి అమ్మకండి.
ఎవరు దేవుడు అవతరింపజేసిన దాని
ప్రకారం తీర్పు చెయ్యరో అలాంటివారే
సత్య తిరస్కారులు. 45. మేము తౌరాతు
గ్రంథంలో వారి కొరకు లిఖించిన
శాసనం ఇది: ప్రాణానికి బదులు
ప్రాణం, కంటికి బదులు కన్ను,
ముక్కుకు బదులు ముక్కు, చెవికి
బదులు చెవి, పంటికి బదులు పన్ను,
గాయాలకు బదులు వాటికి సమాన
మయిన ప్రతీకారం. మరెవరయినా
మన్నించి (దానంగా) వదలిపెడితే, అది
అతని పాలిట పాపపరిహారం (కఫ్ఫారా)
అవుతుంది. ఎవరు దేవుడు అవతరింప
జేసిన శాసనానికనుగుణంగా తీర్పు
ఇవ్వరో – అలాంటివారే దుర్వర్తనులు.
46. వారి తర్వాత మేము వారి అడుగు
జాడలలోనే నడిచే మర్యమ్ కుమారుడైన
ఈసాను పంపాము. అతను తనకు
పూర్వం ఉన్న తౌరాతు గ్రంథాన్ని ధ్రువ
పరిచేవాడు. మేమతనికి ఇన్జీల్‌ని
ఇచ్చాము. అందులో నిర్దేశిక నియ
మాలు, జ్యోతీ ఉండినవి. అది తనకు
పూర్వం ఉన్న తౌరాతు గ్రంథాన్ని ధ్రువ
పరిచేది. ఇంకా అది మార్గదర్శినిగా,

اللّٰهِ وَكَانُوْا عَلَيْهِ شُهَدَآءَ ۚ فَلَا تَخْشَوُا
النَّاسَ وَ اخْشَوْنِ وَ لَا تَشْتَرُوْا بِاٰيٰتِيْ
ثَمَنًا قَلِيْلًا ۭ وَمَنْ لَّمْ يَحْكُمْ بِمَآ اَنْزَلَ
اللّٰهُ فَاُولٰٓئِكَ هُمُ الْكٰفِرُوْنَ ﴿٤٤﴾ وَكَتَبْنَا
عَلَيْهِمْ فِيْهَآ اَنَّ النَّفْسَ بِالنَّفْسِ ۙ وَ
الْعَيْنَ بِالْعَيْنِ وَ الْاَنْفَ بِالْاَنْفِ وَ
الْاُذُنَ بِالْاُذُنِ وَالسِّنَّ بِالسِّنِّ ۙ
وَالْجُرُوْحَ قِصَاصٌ ۭ فَمَنْ تَصَدَّقَ بِهٖ
فَهُوَ كَفَّارَةٌ لَّهٗ ۭ وَمَنْ لَّمْ يَحْكُمْ بِمَآ
اَنْزَلَ اللّٰهُ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿٤٥﴾
وَقَفَّيْنَا عَلٰٓى اٰثَارِهِمْ بِعِيْسَى ابْنِ مَرْيَمَ
مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرٰىةِ
وَاٰتَيْنٰهُ الْاِنْجِيْلَ فِيْهِ هُدًى وَّنُوْرٌ ۙ وَّ
مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرٰىةِ
وَهُدًى وَّمَوْعِظَةً لِّلْمُتَّقِيْنَ ﴿٤٦﴾

వَلْيَحْكُمْ أَهْلُ الْإِنجِيلِ بِمَا أَنزَلَ اللَّهُ فِيهِ ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَا أَنزَلَ اللَّهُ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٤٧﴾

భయభక్తులు కలవారికి నిలువెల్లా హితోపదేశంగా ఉండేది. 47. ఇన్జీలు గ్రంథం కలవారు కూడా, దేవుడు ఇన్జీలులో అవతరింపజేసిన దానికను గుణంగానే తీర్పు ఇవ్వాలి. ఎవరు దేవుడు అవతరింపజేసిన దానికను గుణంగా తీర్పు ఇవ్వరో – అలాంటి వారే అవిధేయులు.

---

ప్రజలకు వారి శాశ్వత సాఫల్య మార్గం చూపించటానికే దైవగ్రంథం వస్తుంది. కోర్కెల దాస్యపు అంధకారం నుండి వెలికితీసి, సత్యమనే కాంతిలో తీసుకురావటానికి అది పంపబడుతుంది. దైవభీతికలవారు దైవగ్రంథాన్ని దైవానికి – దాసునికి మధ్య ఒక పవిత్ర ఒప్పందంగా భావిస్తారు. తమ తరఫున అందులో ఎలాంటి హెచ్చుతగ్గులు చేయటం సమ్మతం కాదని అనుకుంటారు. వారు దాని ఆజ్ఞలను శిరసావహిస్తారు. దానిని ఇతరులకు అందజేయవలసిన ఒక సొత్తుగా పరిగణిస్తారు. దైవగ్రంథం దాసుల పాలిట దైవనిర్ణయం అయి ఉంటుంది. జీవన వ్యవహారాలలో దాని మార్గ దర్శక సూచనలను అనుసరించవలసి ఉంటుంది. పరస్పర వివాదాలలో దాని ఆజ్ఞల ప్రకారమే తీర్పు చేయవలసి ఉంటుంది. దైవగ్రంథానికి గనక ఈ ఉన్నత స్థానం ఇవ్వకపోతే, తమ వ్యవహారాలను, తమ వివాదాలను తమ ప్రాపంచిక ప్రయోజనాలకే లోబడి పరిష్కరించుకుంటే అది ఒక విధంగా దైవధర్మాన్ని నిరాకరిం చటం క్రిందికే వస్తుంది – వారు 'శుభం' కొరకు ఆ గ్రంథాన్ని అటకపై పెట్టినంత మాత్రాన దాని హక్కు నెరవేరదు. తమను ముస్లింలుగా ప్రకటించుకునేవారు, అవకాశం ఉండి కూడా తమ వ్యవహారాలను దైవగ్రంథానుసారం చక్కదిద్దకుండా, మనోవాంఛలను అనుసరిస్తే వారు దేవుని దృష్టిలో అవిశ్వాసులుగా, అన్యాయ పరులుగా, అవిధేయులుగా పరిగణించబడతారు. వారు దేవుని తిరుగులేని తీర్పును త్రోసిపుచ్చిన వారవుతారు. వారు హక్కును హరించిన వారవుతారు. వారు దైవ విధేయతా పరిధిని అతిక్రమించిన వారవుతారు. షరీఅత్ ఆదేశాన్ని ఉద్దేశ్యపూర్వకంగా ఉపేక్షించిన మీదట దేవుని దృష్టిలో మనిషికి ఎలాంటి విలువ ఉండదు.

'ఖిసాస్' (ప్రతీకార న్యాయం) విషయంలో షరీఅత్ కోరేదేమిటంటే, ఎవరి స్థాయినీ లెక్కచేయకుండా దానిని అమలుపరచి తీరాలి. అయితే ఒక్కోసారి మనిషి దుర్మార్గ బుద్ధితో కాకుండా క్షణికావేశానికి లోనై అనుచిత చర్యకు పూనుకుంటాడు. అలాంటి పరిస్థితిలో బాధితుడు గనక బాధపెట్టిన వానిని క్షమించి వదలిపెడితే,

అది అతని తరఫున సదఖా (దానం) అవుతుంది. దానివల్ల సమాజంలో విశాల దృక్పథం పెంపొందుతుంది.

48. మేము ఈ గ్రంథాన్ని నీ వైపు సత్యంతోపాటే పంపాము. ఇది తనకు పూర్వం ఉన్న గ్రంథాన్ని ధ్రువ పరిచేదిగా, అందలి అంశాలను పరి రక్షించేదిగా ఉంది. కనుక నీవు వారి పరస్పర వివాదాలపై దేవుడు అవత రింపజేసిన దాని ప్రకారమే తీర్పు ఇవ్వు. నీ వద్దకు వచ్చిన సత్యాన్ని వీడి, వారి మనోవాంఛలను అనుసరించకు. మేము మీలోని ప్రతి ఒక్కరికీ ఒక శాస నాంగాన్ని, ఒక విధానాన్ని నిర్ధా రించాము. దేవుడే గనక తలచుకుంటే మిమ్మల్ని అందరినీ ఒకే సముదా యంగా చేసి ఉండేవాడు. అయితే తాను ఇచ్చి ఉన్న ఆజ్ఞలలో మిమ్మల్ని పరీక్షించా లన్నది ఆయన అభిమతం. కనుక మీరు సత్కార్యాల వైపు శరవేగంతో దూసుకు పోండి. ఎట్టకేలకు మీరంతా దేవుని వైపునకు మరలిపోవలసి ఉంది. తరువాత ఆయన మీరు విభేదించుకున్న దాని గురించి మీకు తెలియపరుస్తాడు.

وَاَنْزَلْنَاۤ اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ الْكِتٰبِ وَمُهَيْمِنًا
عَلَيْهِ فَاحْكُمْ بَيْنَهُمْ بِمَاۤ اَنْزَلَ اللّٰهُ وَلَا
تَتَّبِعْ اَهْوَآءَهُمْ عَمَّا جَآءَكَ مِنَ
الْحَقِّ ؕ لِكُلٍّ جَعَلْنَا مِنْكُمْ شِرْعَةً وَّ
مِنْهَاجًا ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَجَعَلَكُمْ اُمَّةً
وَّاحِدَةً وَّلٰكِنْ لِّيَبْلُوَكُمْ فِىْ مَاۤ اٰتٰىكُمْ
فَاسْتَبِقُوا الْخَيْرٰتِ ؕ اِلَى اللّٰهِ مَرْجِعُكُمْ
جَمِيْعًا فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيْهِ
تَخْتَلِفُوْنَ ۙ﴿۴۸﴾

---

ఇక్కడ 'గ్రంథం' అంటే ధర్మం యొక్క మౌలిక ఆదేశాలు, ఉపదేశాలని భావం. దేవుని ఈ గ్రంథం ఒకే గ్రంథం. ఆ ఒక్క గ్రంథమే భాషా వ్యత్యాసంతో, క్రమబద్ధతలో గల వ్యత్యాసంతో ప్రవక్తలందరి వద్దకు పంపటం జరిగింది. అయితే ధార్మిక వాస్తవికత ఆయా ప్రవక్తలకు అందిన తీరులో, దాని స్వరూపంలో వ్యత్యాసం కనిపిస్తుంది. ఈ వ్యత్యాసం కారణంగా ధర్మావతరణలో ఏదో పరిణామ సిద్ధాంతం ఉందని భావించనవసరం లేదు. అంటే మొదట్లో అసంపూర్ణంగా వచ్చిందని, తరువాతి కాలంలో అభివృద్ధి చెంది పరిపూర్ణ రూపంలో వచ్చిందని, దీని భావం ఎంత

మాత్రం కాదు. ఖుర్ఆన్ ప్రకారం ఈ విధంగా జరగటానికి ప్రధాన కారణం ప్రజల్ని పరీక్షించటమే. ఒక సుదీర్ఘకాలం గడచిన తరువాత ధర్మం (దీన్) లోని అంతర్గత వాస్తవం మరుగున పడిపోయి, బాహ్యపరమైన ఆచార సంప్రదాయాలు 'పవిత్రత'ను సంతరించుకుంటాయి. ఒక ప్రత్యేకమైన చట్రాన్ని కొన్ని షరతులకు కట్టుబడి ఆచరించటమే అసలు ఆరాధన అని జనులు భావిస్తారు. అందుకే ఆ 'చట్రం'లో పదే పదే మార్పులు చేయబడ్డాయి. ఆరాధనల అసలు ఉద్దేశం దైవ ప్రసన్నత మాత్రమే గాని, ఫలానా స్వరూపం కాదన్న యదార్థాన్ని అవగతం చేయ టానికే ఈ పరివర్తన అనివార్యమైంది. ఉదాహరణకు:ఖిబ్లా మార్పు. బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి దైవారాధన చేయాలని లోగడ ఇస్రాయీల్ సంతతి వారికి ఆదేశించ బడింది. ఈ ఆదేశం కేవలం దిశానిర్దేశం కొరకే. కాని రాను రాను వారి ఆలోచన ఎలా తయారయిందంటే, బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి ప్రార్థన చేయటమే అసలు దైవారాధన అనుకున్నారు. గతంలోని ఉత్తర్వును మార్చి 'కాబా'ను ఖిబ్లాగా చేసినపుడు కొందరు పాత సంప్రదాయాన్ని అంటిపెట్టుకుని ఉండిపోయారు. మరి కొందరు దైవాదేశాన్ని శిరసావహించారు. ఈ విధంగా ఖిబ్లా మార్పు ద్వారా ఎవరు దిశను పూజించేవారో, ఎవరు దైవాన్ని పూజించేవారో తేలిపోయింది. (అల్ బఖరహ్–143)

ఇక మీదట (దిశకు సంబంధించి) మార్పుకు ఆస్కారం లేదు. ఎందుకంటే చట్రాన్ని మార్చేది దైవప్రవక్తే. ఇక ఏ ప్రవక్తా రాబోడు. ధర్మంలో బాహ్యస్వరూపంపై ఉన్న వివాదాలకు ప్రధాన కారణం ప్రజల అలసత్వమే. వారు యదార్థాలను విస్మరించారు. యదార్థాన్ని పరలోకంలో కానవచ్చేలా వారు పొందగలిగితే వివాదా లన్నీ ఇక్కడే సమసిపోతాయి.

49. (ఓ ముహమ్మద్!) దేవుడు అవత రింపజేసిన దానికనుగుణంగానే నీవు వారి మధ్య తీర్పు ఇవ్వు. వారి ఆకాంక్ష లను అనుసరించకు. వారి విషయంలో జాగ్రత్త సుమా! దేవుడు నీపై అవతరింప జేసిన ఏదేని ఆజ్ఞ విషయంలో వారు నిన్ను ప్రక్కకు మళ్ళించకుండా చూసుకో. ఒకవేళ వారు గనక వెనుతిరిగిపోతే, వారి కొన్ని పాపాల మూలంగా దేవుడు వారిని శిక్షించదలిచాడని తెలుసుకో. నిశ్చ

وَاَنِ احْكُمْ بَيْنَهُمْ بِمَآ اَنْزَلَ اللّٰهُ وَلَا
تَتَّبِعْ اَهْوَآءَهُمْ وَ احْذَرْهُمْ اَنْ
يَّفْتِنُوْكَ عَنْۢ بَعْضِ مَآ اَنْزَلَ اللّٰهُ
اِلَيْكَ ؕ فَاِنْ تَوَلَّوْا فَاعْلَمْ اَنَّمَا يُرِيْدُ
اللّٰهُ اَنْ يُّصِيْبَهُمْ بِبَعْضِ ذُنُوْبِهِمْ ؕ
وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ لَفٰسِقُوْنَ ﴿٤٩﴾

యంగా ప్రజాబాహుళ్యంలో అత్యధికులు అవిధేయులే అయి ఉంటారు. 50. ఏమిటీ, వారు అజ్ఞానపు తీర్పును కోరుకుంటున్నారా? నమ్మి నడుచుకునే జనుల కోసం దేవుని తీర్పుకన్నా ఉత్తమ తీర్పు మరెవరిది కాగలదు?

أَفَحُكْمَ الْجَاهِلِيَّةِ يَبْغُونَ ۚ وَمَنْ
ع أَحْسَنُ مِنَ اللَّهِ حُكْمًا لِقَوْمٍ يُوقِنُونَ ۝٥٠

---

ఖుర్‌ఆన్ మరియు ఇతర ఆకాశ గ్రంథాలు వేర్వేరు గ్రంథాలు కావు. అవన్నీ ఒక దైవ గ్రంథపు విభిన్న ఎడిషన్లు. దానిని ఇక్కడ 'అల్ కితాబ్'గా వ్యవహరించటం జరిగింది. దేవుని తరఫున ఎన్ని గ్రంథాలు వచ్చినా, అవి ఏ భాషలో వచ్చినా వాటన్నింటి ఉమ్మడి విషయం ఒక్కటే, అయితే వెనుకటి గ్రంథాల ప్రజలు, భావితరాల కోసం ఆ గ్రంథాలను వాటి సిసలైన రూపంలో – సురక్షితంగా – ఉంచలేకపోయారు. అందువల్ల దేవుడు ఒక సురక్షిత గ్రంథం (ఖుర్‌ఆన్) అవతరింపజేశాడు. ఇది దేవుని తరఫున వచ్చిన శాశ్వితమైన ఎడిషన్. ఆ కారణంగా అదొక గీటురాయి కూడా. దీని మీద పరికించి, పరీక్షించి మిగతా ఆకాశగ్రంథాలలోని ఏ భాగం సిసలైన రూపంలో ఉందో, మరే భాగం మార్పుకు గురయిందో తెలుసుకోవచ్చు.

యూదులు సత్య ధర్మంలో తమ తరఫున కొన్ని విషయాలను కలగాపులగం చేసి ఓ సరికొత్త, స్వీయకల్పిత మతధర్మం తయారు చేసుకున్నారు. ఈ స్వీయకల్పిత మతంతో వారి విశ్వాసాలతో పాటు, వారి స్వలాభాలు కూడా ముడిపడి ఉండేవి. అందువల్ల వారు ఆ మత ధర్మాన్ని వదలి అంతిమ దైవప్రవక్త(స) తెచ్చిన స్వచ్ఛమైన ధర్మాన్ని అంగీకరించటానికి సుతరామూ సిద్ధంగా లేరు. వారు సత్యం ముందు తలవంచే బదులు సత్య ధర్మ ధ్వజవాహకుణ్ణి వేధించటం మొదలెట్టారు. నిరంతరం అతనిని వేధించి, అతను తమ ముందు తల వంచేలా చేయాలనుకున్నారు. వారు దేవుని సత్య ధర్మాన్ని కాదని తాము కల్పించుకున్న ధర్మాన్ని అవలంబించారు. దేవుడు గనక తలచుకుంటే ఆరంభ దశలోనే ఆ దుర్మార్గులను నిలువరించేవాడు. వారు సత్యధర్మ ధ్వజవాహకుణ్ణి వేధించటంలో కృతకృత్యులయ్యేవారు కారు. అయితే అల్లాహ్ వారికి విడుపును ఇచ్చి తమ దుష్ట పథకాలను ప్రయోగించే అవకాశం కల్పించాడు. ధర్మావలంబీకులం అని బాకా ఊదే ఈ ప్రబుద్ధులే అసలు ధర్మ విహీనులు అనే విషయం బట్టబయలు కావటానికే ఈ విధంగా జరుగుతుంది. దేవుని ఈ సంప్రదాయం సత్య సందేశహరులకు ఒక కఠిన పరీక్షగా ఉంటుందన్నది నిజమే. అయితే ఈ ప్రక్రియ ద్వారానే స్వర్గానికి అర్హులెవరో, నరకానికి తగిన వారెవరో నిర్ణయించటం జరుగుతుంది మరి.

మానవుని బలహీనత ఏమిటంటే, అతను తన కోరికల వెనుక పోవాలనుకుంటాడు. దైవాదేశానికి బద్ధుడై ఉండటం అతనికి సహించదు. ఆఖరికి అతను దైవధర్మానికి తనదైన వక్ర భాష్యం అద్ది దానిని కూడా తన మనోరథానికి కట్టుబడి ఉండేలా మలచుకుంటాడు. ఇలాంటి పరిస్థితుల్లో తమ మనోవాంఛల వెనుక పరుగెత్తకుండా, వాస్తవిక దృక్పథంతో విషయాన్ని తరచి చూసే వారే స్వచ్ఛమైన ధర్మాన్ని విశ్వసిస్తారు. దైవవాక్కు నిస్సందేహంగా సిసలైన వాక్కు. అయితే ప్రస్తుత ప్రపంచంలో ప్రతి సత్యంపై ఒక అనుమానపు ఆచ్ఛాదన కప్పబడి ఉంటుంది. మనిషి ముందున్న పరీక్ష ఏమిటంటే అతను ఆ ఆచ్ఛాదనను తొలగించి దానిని నమ్మాలి. అతను అగోచరాన్ని గోచరమైన దానిలో వీక్షించాలి. బాహ్యపరమైన సందేహాల లోనే చిక్కుకుపోయినవాడు విఫలుడయ్యాడు. బాహ్యంలో ఉన్న అనుమానాల మబ్బులను చీల్చి సత్యాన్ని పొందగలిగిన వాడే సఫలీకృతుడయ్యాడు.

51. ఓ విశ్వాసులారా! యూదులను, నసారాలను మీ స్నేహితులుగా చేసుకో కండి. వారు తమలో తామే – ఒండొకరికి – స్నేహితులు. మీలో ఎవరయినా వారితో స్నేహం చేస్తే, అతను కూడా వారిలోని ఒకడుగానే భావించబడతాడు. నిశ్చయంగా దేవుడు దుర్మార్గ జనులకు సన్మార్గ దర్శనం చేయడు. 52. హృద యాలలో కాపట్య రోగం ఉన్నవారు, వారి వైపే పరుగెత్తటం నీవు గమనిస్తావు. 'మేము ఏదయినా ఆపదలో చిక్కుకు పోతామేమోనన్న భయం మాకుంది' అని వారంటున్నారు. దేవుడు విజయం ప్రసాదించటమో లేదా తన తరఫు నుండి ఏదయినా ప్రత్యేక విషయాన్ని వ్యక్త పరచటమో సంభవిస్తే, వీళ్లు తమ అంతర్యాల్లో దాచి ఉంచిన కపట నీతిపై సిగ్గుతో కుంచించుకుపోతారు. 53. ఆ సమయంలో విశ్వసించిన వారు ఇలా

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا
الْيَهُوْدَ وَالنَّصٰرٰٓى اَوْلِيَآءَ ۘ بَعْضُهُمْ
اَوْلِيَآءُ بَعْضٍ ؕ وَمَنْ يَّتَوَلَّهُمْ مِّنْكُمْ
فَاِنَّهٗ مِنْهُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِى
الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝٥١ فَتَرَى الَّذِيْنَ فِىْ
قُلُوْبِهِمْ مَّرَضٌ يُّسَارِعُوْنَ فِيْهِمْ
يَقُوْلُوْنَ نَخْشٰٓى اَنْ تُصِيْبَنَا دَآئِرَةٌ ؕ
فَعَسَى اللّٰهُ اَنْ يَّاْتِىَ بِالْفَتْحِ اَوْ اَمْرٍ مِّنْ
عِنْدِهٖ فَيُصْبِحُوْا عَلٰى مَآ اَسَرُّوْا فِىْٓ
اَنْفُسِهِمْ نٰدِمِيْنَ ۝٥٢ وَيَقُوْلُ الَّذِيْنَ

آمَنُوا أَهٰؤُلَاءِ الَّذِينَ أَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ إِنَّهُمْ لَمَعَكُمْ حَبِطَتْ أَعْمَالُهُمْ فَأَصْبَحُوا خَاسِرِينَ ﴿٥٣﴾

అంటారు: 'ఏమిటి, మేము మీతోపాటే ఉన్నామండీ! అని దేవునిపై గట్టిగా ప్రమాణాలు చేసి నమ్మబలికిన వారు వీరేనా?' – వారి కర్మలన్నీ వృథా అయి పోయాయి. వారు ఘోరంగా నష్ట పోయారు.

---

అరేబియాలో ఇప్పుడిప్పుడే ముస్లిములు ఒక కొత్త శక్తిగా ఆవిర్భవించారు. అదే సమయంలో ఒకవైపు వారి వ్యతిరేకులు వారిని నిలువనీడ లేకుండా చేసేందుకు అహోరాత్రులు ప్రయత్నిస్తుండగా, మరోవైపు రాజ్యంలోని అధిక భాగం ఆర్థిక ఒనరులు యూదుల, క్రైస్తవుల స్వాధీనంలో ఉన్నాయి. ఎన్నో శతాబ్దాల ఘనమైన చరిత్ర వారిది. ప్రజల హృదయాలలో వారికి చెక్కు చెదరని స్థానముంది. అలాంటి శక్తి రాజ్యం నుండి తుడిచి పెట్టుకుపోతుందని అంటే ప్రజలు సులభంగా నమ్మరు. అందుకే ముస్లిం సముదాయంలో కొందరు బలహీన విశ్వాసులు యూదులతో, క్రైస్తవులతో ఘర్షణకు సిద్ధంగా లేరు. ఒకవైపు ఇస్లాం ధర్మోన్నతి కోసం పాటుపడుతూనే, మరోవైపు యూదులతో, క్రైస్తవులతో తగవు లేకుండా వ్యవహరించాలన్నది వారి ఉద్దేశం. రేపటి రోజున తాము వారి చేతుల్లో ఓటమి చవిచూస్తే, వారు తమపై ప్రతీకారం తీర్చుకోవచ్చని వీళ్లు భయపడ్డారు. వారు భవిష్యత్తులో ఎదురయ్యే ఊహాజనిత ప్రమాదం నుండి తప్పించుకునేందుకు తమ ముందున్న వర్తమానపు ప్రమాదానికి తమను ఆహుతి చేసుకోబోయారు. ఇది వారి ద్వంద్వ విశ్వాస పాత్రతకు మచ్చుతునక. అంటే నష్టం లేని వ్యవహారాలలో సత్యప్రేమికులుగా ఉండి, నష్టం కలిగించే ప్రమాదం ఉన్నచోట మిథ్యావాదులతో సహకరించటమన్నమాట! దైవ సన్నిధిలో దీని పర్యవసానం ఏమిటో తెలుసా? దేవుడు వారిని మిథ్యావాదుల సరసన నిలబెడతాడు.

ఎవరి జీవితంలోనైనా ఇస్లాంపై స్థిరంగా ఉండేందుకు త్యాగం చేయవలసిన పరిస్థితి వస్తే అది అతని కొరకు చాలా సంక్లిష్టమైన ఘడియ అయి ఉంటుంది. ఆ సమయంలో అతడు ఇస్లాంను ధ్రువపరుస్తాడా? లేక తృణీకరిస్తాడా? అనేది తేలిపోతుంది. సాధారణ పరిస్థితులలో ఇస్లాంపై నిలకడగా ఉన్న మనిషి అసాధారణ పరిస్థితులలో కూడా తన ధన ప్రాణాలను పణంగా పెట్టి ఇస్లాంపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని దేవుడు అభిలషిస్తున్నాడు. ఈ పరీక్షలో నికార్సుగా నెగ్గిన మీదటే మనిషి దేవుని విశ్వాస పాత్రుల జాబితాలో తన పేరు నమోదు చేయించుకో గలుగుతాడు. ఇలాంటి సందర్భాలలో అతను గనక తన 'ఇస్లామీయత'ను నిరూపించుకో

లేకపోతే, అతను తన వెనుక చేసుకున్న కర్మలన్నింటినీ వృథా చేసుకున్నాడన్నమాట!

ప్రపంచంలోని ప్రతి పరీక్ష సంకల్పంతో కూడుకున్నదే. మనిషి చేయవలసిందల్లా ప్రమాదాలను పట్టించుకోకుండా తన వజ్ర సంకల్పాన్ని నిరూపించుకోవటమే. అతను అల్లాహ్ వైపు తన తొలి అడుగు వేయగానే దైవసహాయం అతనికి తోడవుతుంది. ఎవడైతే తన సంకల్ప నిరతిని రుజువు చేసుకోలేడో, ఎవడైతే దైవం వైపు తన తొలి అడుగు వేయడో అతను దేవుని దృష్టిలో అన్యాయపరుడు. అలాంటి వారికి దేవుడు ఏకపక్షంగా తన తోడ్పాటును అందించడు.

54. విశ్వసించిన ప్రజలారా! మీలో ఎవడయినా సరే తన ధర్మం నుండి తిరిగిపోతే, దేవుడు త్వరలోనే మరో జాతిని తీసుకువస్తాడు. వారు దైవానికి ప్రీతిపాత్రులై ఉంటారు. దేవుడు వారికి ప్రియతముడై ఉంటాడు. వారు విశ్వాసుల యెడల మృదు స్వభావులై, అవిశ్వాసుల పాలిట కఠినులై ఉంటారు. వారు దైవమార్గంలో నిరంతర సాధన చేస్తారు. నిందించేవారి నిందలకు వారు ఎంత మాత్రం భయపడరు. ఇది దైవానుగ్రహం. దీనిని ఆయన తాను తలచుకున్న వారికి ప్రదానం చేస్తాడు. దేవుడు విశాల సంపన్నుడు, సర్వం తెలిసినవాడు. 55. మీకు నమ్మదగ్గ నేస్తాలు దేవుడు, ఆయన ప్రవక్త మరియు విశ్వసించినవారే–వారు నమాజును నెలకొల్పుతారు. జకాత్‌ను చెల్లిస్తారు. దైవసన్నిధిలో వినమ్రతతో వంగుతారు. 56. ఎవడు దైవాన్ని, ఆయన ప్రవక్తను, విశ్వసించిన వారిని తన స్నేహితులుగా చేసుకుంటాడో (అతను ఒక విషయం తెలుసుకోవాలి) – నిశ్చయంగా దేవుని పక్షమే గెలుస్తుంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ مَن يَرْتَدَّ مِنكُمْ
عَن دِينِهِۦ فَسَوْفَ يَأْتِى ٱللَّهُ بِقَوْمٍ
يُحِبُّهُمْ وَيُحِبُّونَهُۥٓ أَذِلَّةٍ عَلَى
ٱلْمُؤْمِنِينَ أَعِزَّةٍ عَلَى ٱلْكَٰفِرِينَ
يُجَٰهِدُونَ فِى سَبِيلِ ٱللَّهِ وَلَا
يَخَافُونَ لَوْمَةَ لَآئِمٍ ۚ ذَٰلِكَ فَضْلُ
ٱللَّهِ يُؤْتِيهِ مَن يَشَآءُ ۚ وَٱللَّهُ وَٰسِعٌ
عَلِيمٌ ﴿٥٤﴾ إِنَّمَا وَلِيُّكُمُ ٱللَّهُ وَرَسُولُهُۥ وَ
ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱلَّذِينَ يُقِيمُونَ ٱلصَّلَوٰةَ
وَيُؤْتُونَ ٱلزَّكَوٰةَ وَهُمْ رَٰكِعُونَ ﴿٥٥﴾ وَ
مَن يَتَوَلَّ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلَّذِينَ
ءَامَنُوا۟ فَإِنَّ حِزْبَ ٱللَّهِ هُمُ ٱلْغَٰلِبُونَ ﴿٥٦﴾

విశ్వసించిన తరువాత విశ్వాసం కోరే కర్తవ్యాన్ని నెరవేర్చనివాడు అల్లాహ్ దృష్టిలో ఇస్లాం స్వీకరించి ధర్మభ్రష్టుడైనవాడే. అల్లాహ్ దృష్టిలో సిసలైన విశ్వాసులు ఎవరంటే, వారి మనోక్షేత్రంలో ఈమాన్ (విశ్వాసం) గట్టిగా నాటుకుపోవాలి. వారి అంతరాళం అల్లాహ్‌పట్ల గల ప్రేమాభిమానంతో ఉవ్విళ్ళూరాలి. ఇస్లామీయ ఆశయాల పరిపూర్తి వారికి ప్రియతమం కావాలి. ఇస్లామీయ మార్గంలో తమ సోదరులైన వారిని వారు నిష్కల్మశంగా ప్రేమించాలి. తమ ధార్మిక సోదరుల యెడల వారి మనసుల్లో మృదుత్వం, సానుభూతి, ఉపకారభావం తప్ప మరొకటి ఉండకూడదు. వారు ముస్లిముల యెడల అమితమైన వాత్సల్యం కలిగి ఉండాలి. వారి శక్తియుక్తులు ముస్లిం సోదరులకు వ్యతిరేకంగా వినియోగం కాకూడదు. వారు ధార్మికంగా ఎంత గట్టివారై ఉండాలంటే ఇస్లామేతర భావాలకు, సిద్ధాంతాలకు వారెన్నడూ ప్రభావితం కారాదు. సాటి ముస్లింల యెడల వారి భావాలు కోమలంగా ఉండాలి. అదే సమయంలో అన్యుల యెడల వారు కఠినంగా ఉండాలి. అన్యులెవరూ వారిని తమ ఉద్దేశాల కోసం వాడుకోలేనంత కరాకండీగా ఉండాలి.

ఇస్లామీయ జీవితం ఒక లక్ష్యబద్ధమైన జీవితం. అందుకే అది సాధనతో కూడిన జీవితం అయింది. దైవధర్మాన్ని దైవదాసులందరి వరకూ చేర్చాలన్నది ముస్లిం దినచర్య కావాలి. నరకం వైపు వెళ్ళే లోకాన్ని స్వర్గం వైపు తీసుకెళ్ళే కృషి చేయాలి. ఈ మహత్కార్యం అంత సులభమైనది కూడా కాదు. ఇందులో మనిషి రకరకాల బాధలను భరించవలసి వస్తుంది. రకరకాల నిందలను సహించవలసి వస్తుంది. కడకు వారు వేర్వేరు వర్గాలుగా చీలిపోతారు. ఒక వర్గం ప్రపంచ పూజారులదైతే, మరొకటి పరలోక యాత్రికులది. వారి మధ్య ఓ నిరంతర సంఘర్షణ మొదలవుతుంది. ఈ క్లిష్ట సందర్భాలన్నింటిలోనూ మనిషి తన నిజాయితీని నిరూపించుకోవాలన్నదే అసలు పరీక్ష. అతడు దైవంపై భారం మోపి ముందుకు సాగిపోతాడా? లేదా? ఇతరత్రా కష్ట నష్టాలను పట్టించుకోకుండా తన ఇస్లామీయ యాత్రను కొనసాగిస్తాడా? లేదా? జీవితపు ఆఖరి ఘడియ వరకూ అతని ఈ యాత్ర సాగుతుందా? లేదా? అనేది గమనించటం జరుగుతుంది.

ఇలాంటి త్యాగధనులు ధరిత్రిలో ఎక్కడ తగు సంఖ్యలో ఆవిర్భవించినా రాజ్యాధికారం కూడా వాళ్ళనే వరిస్తుంది. వారు నమాజును స్థాపిస్తారు. అంటే వారి శ్రద్ధాభక్తులకు కేంద్ర స్థానం దేవుడవుతాడు. వారు జకాత్ చెల్లిస్తారు. అంటే వారి పరస్పర సంబంధాలు 'శ్రేయోభిలాష' ప్రాతిపదికపై ఏర్పడతాయి. వారు దైవసన్నిధిలో వినమ్రతతో వంగే వారై ఉంటారు. అంటే ప్రాపంచిక వ్యవహారాలలో ఏ విషయం కూడా వారిని అహంకారం కొరకు పురికొల్పదు. వారు ఎల్లవేళలా దేవుడు వాంఛించిన దానినే చేస్తారు. వారు వినయశీలురుగా వ్యవహరిస్తారేగాని గర్వంతో విర్రవీగరు.

57. ఓ విశ్వాసులారా! మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారిలో మీ ధర్మాన్ని పరిహసించి, ఆట వస్తువుగా చేసుకునే వారిని, తిరస్కారులనూ మీ స్నేహితులుగా చేసుకోకండి. మీరు విశ్వాసులే అయితే దేవునికి భయపడుతూ ఉండండి. 58. మీరు నమాజు కొరకు పిలుపు ఇచ్చినపుడు వారు దానిని ఎగతాళి చేస్తారు. నవ్వులాటగా తీసుకుంటారు. దీనికి కారణం వారు బుద్ధివమాలినవారు కావటమే. 59. వారితో అను: 'గ్రంథవహులారా! మేము దైవాన్ని, మా వైపు అవతరింపజేయబడిన దానిని, మాకు పూర్వం అవతరించిన దానిని విశ్వసిస్తున్నామన్న నెపంతోనే, అటు మీలోని అత్యధికులు అవిధేయులుగా ఉన్నారన్న కారణంతోనే మీరు మాపై కినుక వహించారా?' 60. ఇలా అను : 'పరిణామం రీత్యా దైవసన్నిధిలో దీనికన్నా నికృష్టమైనదేదో నేను మీకు తెలుపనా? వారే దైవశాపానికి, దైవాగ్రహానికి గురైనవారు. వారిలో కొందరు కోతులుగా, పందులుగా చెయ్యబడ్డారు. వారు షైతాన్‌ను పూజించారు. ఇలాంటివారి స్థానం అధమాతి అధమం. వారు రాచబాట నుండి తప్పి బహుదూరం వెళ్ళిపోయారు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا
الَّذِيْنَ اتَّخَذُوْا دِيْنَكُمْ هُزُوًا وَّ لَعِبًا
مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَ
الْكُفَّارَ اَوْلِيَآءَ ۚ وَاتَّقُوا اللّٰهَ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿۵۷﴾ وَ اِذَا نَادَيْتُمْ اِلَى
الصَّلٰوةِ اتَّخَذُوْهَا هُزُوًا وَّ لَعِبًا ؕ ذٰلِكَ
بِاَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُوْنَ ﴿۵۸﴾ قُلْ يٰۤاَهْلَ
الْكِتٰبِ هَلْ تَنْقِمُوْنَ مِنَّاۤ اِلَّاۤ اَنْ اٰمَنَّا
بِاللّٰهِ وَمَاۤ اُنْزِلَ اِلَيْنَا وَمَاۤ اُنْزِلَ مِنْ
قَبْلُ ۙ وَاَنَّ اَكْثَرَكُمْ فٰسِقُوْنَ ﴿۵۹﴾ قُلْ
هَلْ اُنَبِّئُكُمْ بِشَرٍّ مِّنْ ذٰلِكَ مَثُوْبَةً
عِنْدَ اللّٰهِ ؕ مَنْ لَّعَنَهُ اللّٰهُ وَ غَضِبَ
عَلَيْهِ وَجَعَلَ مِنْهُمُ الْقِرَدَةَ وَ الْخَنَازِيْرَ
وَعَبَدَ الطَّاغُوْتَ ؕ اُولٰٓئِكَ شَرٌّ مَّكَانًا وَّ
اَضَلُّ عَنْ سَوَآءِ السَّبِيْلِ ﴿۶۰﴾

---

తమ అభూత కల్పనల ఆధారంగా దైవదాస్యపు గుత్తాధిపత్యం పొందినవారు సత్య ధర్మ సందేశం ప్రభవించినపుడు, దానికి వ్యతిరేకంగా విద్వేషాన్ని వెదజల్లటం సహజమే. విద్వేషంలో వారు ఎంతగా ముందుకెళ్ళి పోతారంటే, వారికి ఉచితానుచితాల విచక్షణ కూడా ఉండదు. చివరకు అందరూ గౌరవించవలసిన

విషయాలను కూడా వారు పరిహసించటం మానుకోరు. మదీనాలోని యూదులు కూడా అదే పని చేశారు. వారు ముస్లింల 'అజాన్' పిలుపును కూడా ఎగతాళి చేశారు. మరీ ఇంతగా బరితెగించిన వారితో ఒక ముస్లిం సందేశ ప్రధానమైన సంబంధం పెట్టుకోగలడు గాని మైత్రీ సంబంధం మాత్రం పెట్టుకోలేడు.

దైవభీతి బొత్తిగా లేకపోవటం చేత వారు నిజమైన ముస్లింలను నేరస్తులుగా భావిస్తారు. ఇక తమ స్వవిషయానికి వస్తే, తామెలా తైతక్కలాడినా దేవుని దృష్టిలో తమ వైఖరి సరైనదే అంటారు. వారు తమ స్వీయ సంస్కరణ గురించి ఏ మాత్రం పట్టించుకోక పోవటం చేత వారిలో ఒక విధమైన స్తబ్ధత చోటుచేసుకుంది. వారి బుద్ధి సత్యాసత్యాలను పరికించలేనంతగా మందగిస్తుంది. వారు పైకి మానవాకారంలో కనిపించినప్పటికీ అంతర్గత పరిస్థితి రీత్యా హీనమైన పశువుల్లా తయారవుతారు. మనిషిలో అనుక్షణం అప్రమత్తంగా ఉండి, అతనిని చెడుల నుండి ఆపుతూ ఉండే సూక్ష్మమైన భావనలు, అనుభూతులు వారిలో అంతరిస్తాయి. ఉదాహరణకు: లజ్జ, బిడియం, మర్యాద, విశాలదృక్పథం, పరిశుద్ధతను ఇష్టపడే గుణం మొదలగునవి. ఈ పతనావస్థ యొక్క ఆఖరి అంచు ఏదంటే మనిషి జీవితమంతా షైతాన్ మార్గంలో సాగిపోవటం! ఏ వర్గమైనా ఈ స్థితికి చేరుకుందంటే అతను అభిశాపానికి పాత్రుడవుతాడు. అతను దైవకారుణ్యానికి బహుదూరమైపోతాడు. అతనిలోని మానవత్వం మసకబారిపోతుంది. అతను ప్రకృతి నిర్దేశించిన రాచబాటను వదలి పశువుల్లా జీవించసాగుతాడు.

మనిషి తన కోరికల వెనుక గుడ్డిగా పరుగెత్తకుండా ఆపేవి అతని బుద్ధీ వివేకాలు. అయితే మనిషిలో మంకుతనం, విరోధభావం పెచ్చరిల్లినప్పుడు, అతని బుద్ధీ వివేకాలు అతని కోరికల క్రింద నలిగిపోతాయి. అతడు పైకి మనిషిలా ఉన్నా లోపలి నుండి మాత్రం పశువులాంటి వాడే. మనోనేత్రం ఉన్న మనిషి అతనిని చూడగానే  అతని లోపల ఏ పశువు దాగి ఉందో కూడా పసిగట్టగలుగుతాడు.

61. వారు మీ వద్దకు వచ్చినప్పుడు, 'మేము విశ్వసించిన వారమే' అనంటారు. నిజానికి వారు తిరస్కార స్థితిలోనే వచ్చారు. తిరస్కారులుగానే వెళ్ళారు. వారు దాస్తున్న దానిని దేవుడు బాగా ఎరుగు. 62. వారిలో చాలామందిని నీవు చూస్తావు; వారు పాపం, అన్యాయం వైపు పరుగులు తీస్తారు. అధర్మమయిన

وَإِذَا جَاءُوكُمْ قَالُوا آمَنَّا وَقَدْ
دَخَلُوا بِالْكُفْرِ وَهُمْ قَدْ خَرَجُوا بِهِ ۚ وَ
اللَّهُ أَعْلَمُ بِمَا كَانُوا يَكْتُمُونَ ﴿٦١﴾ وَتَرَىٰ
كَثِيرًا مِنْهُمْ يُسَارِعُونَ فِي الْإِثْمِ وَ

الْعُدْوَانِ وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ
مَا كَانُوا يَعْمَلُونَ ﴿٦٢﴾ لَوْلَا يَنْهَاهُمُ
الرَّبَّانِيُّونَ وَالْأَحْبَارُ عَن قَوْلِهِمُ
الْإِثْمَ وَأَكْلِهِمُ السُّحْتَ ۚ لَبِئْسَ مَا
كَانُوا يَصْنَعُونَ ﴿٦٣﴾

సొమ్ము తినటానికి ఎగబడతారు. వారు చేస్తున్న ఈ పనులు ఎంత నీచమయినవి!
63. వారు ఇలాంటి పాపపు మాటలు అనకుండా, అధర్మమైన సొమ్ము తిన కుండా వారి ఆధ్యాత్మిక గురువులు, పండి తులు వారిని ఎందుకు ఆపరు? వారి ఈ కల్పనలు ఎంత ఘోరమైనవి!?

---

మదీనాలోని యూదుల్లో కొంత మంది మానసికంగా ఇస్లాంచే ప్రభావి తులయ్యారు. నానాటికీ పెరుగుతున్న ఇస్లాం ప్రాబల్యాన్ని చూసి వారు బాహాటంగా ప్రత్యర్థులుగా ఉండదలచుకోలేదు. వారు లోపలి నుండి తమ పూర్వికుల మతాన్ని అంటిపెట్టుకుని ఉన్నప్పటికీ పైకి మాత్రం 'విశ్వాసులు'గా నటించేవారు. ఇలాంటివారు ఒక విషయం మరచిపోతారు. అదేమంటే ఈ వ్యవహారం దైవంతో ముడిపడినదేగాని, మనుషులకు సంబంధించినది కాదు. దేవుడు గుండెల్లోని గుట్టును గురించి బాగా ఎరిగిన వాడు. ఆయన ఎవరితో ఏ వ్యవహారం చేసినా వాస్తవాల ఆధారంగానే చేస్తాడు గాని మనిషి వాక్పటిమ రీత్యా మాత్రం కాదు.

యూదులలోని ప్రముఖులలో రెండు రకాల వారుండేవారు. ఒకరు: మతా చార్యులు. రెండు: విద్వాంసులు. ఇరు వర్గాల వారు కూడా రేయింబవళ్ళు ధర్మ బోధనల్లోనే నిమగ్నులై ఉండేవారు. ధర్మం (దీన్) పేరుమీద వారి నాయకత్వం వర్థిల్లేది. ధర్మం పేరుమీదనే వారికి మంచి మంచి పారితోషికాలు ముట్టేవి. అయితే ప్రజాబాహుళ్యంలో వారి ఆదరణకు ప్రధానకారణం వారు ప్రజలు మెచ్చిన, ప్రజలకు నచ్చిన జీవన విధానాన్ని నిర్దేశించటమేనన్నది గమనార్హం. దేవుడు మెచ్చిన జీవన విధానాన్ని వారు ప్రజలకు నిర్దేశించేవారు కారు. వారు ఏది మాట్లాడినా, ఏది చేసినా ధర్మం కోసమే అన్నట్లుగా పైకి కనిపించినా వాస్తవానికి అది ధర్మం ముసుగులో వారు సాగించే ప్రాపంచిక వాణిజ్యమే. వారు 'ధర్మం'తో నిమిత్తం లేకుండా తమ స్వయం కొరకు ఇష్టపడే దానినే ధర్మం పేరుతో ప్రజలకు ఇస్తూ ఉండేవారు.

దేవుడు మెచ్చిన జీవన ధర్మం (దీన్) భయభక్తుల ధర్మం. అంటే ఒక మనిషి సాటిజనుల మధ్యన ఉంటూ చెడు అనరాదు. అతను తన దైనందిన జీవితంలో అధర్మమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. సాటి మనుషులతో వ్యవహారం చేయవలసివచ్చినప్పుడు న్యాయబద్ధంగా వ్యవహరించాలి. అన్యాయం అక్రమాలకు పాల్పడకూడదు.

కాని మనిషిలోని మనసు నిత్యం అతనిని ప్రాపంచిక వ్యామోహం వైపునకే లాక్కుపోతుంది. ధర్మాధర్మాలను, ఉచితానుచితాలను చూడకుండా కేవలం తన స్వప్రయోజనాలను చూసుకునే జీవితమే గడపాలనుకుంటాడు. యూద ప్రజలు కూడా సరిగ్గా అదే చేశారు. అప్పుడు యూదు ప్రముఖులు చేయాల్సిందేమిటి? ప్రజలను అనుచితమైన, అపసవ్యమైన విధానాల నుండి ఆపాల్సింది. కాని వారు ప్రజలతో నిశ్శబ్దంగా రాజీపడిపోయారు.

ప్రజాబాహుళ్యంలో పరివర్తనతో నిమిత్తం లేకుండానే మోక్షానికి గ్యారంటీ ఇచ్చే ధర్మ పద్ధతిని వారికి పంచిపెట్టడం మొదలెట్టారు. ఈ పండితులు సామాన్య ప్రజల నిజ జీవితాల జోలికి పోకుండా యూదు సమాజం ప్రాశస్త్యం గురించి కట్టు కథలు వినిపించేవారు. యూదు జాతీయ కార్యక్రమాలకు వారి మతం రంగు రంగరించి ఉపన్యాసాలిచ్చేవారు. లాంఛనప్రాయంగా జరిగే ఈ కార్యక్రమాలను ఉదాహరించి, వాటి ఆధారంగా స్వర్గంలో మేడలు మిద్దెలు నిర్మించబడుతున్నాయని శుభవార్తలు వినిపించేవారు. ప్రజాజీవితాల్లో ఏ మాత్రం 'పరివర్తన' తీసుకురాని ఇలాంటి మతధర్మాన్ని పంచిపెట్టడం దేవుని దృష్టిలో చాలా చెడ్డ విషయం.

64. 'దేవుని చేతులు నిర్బంధమై ఉన్నాయి' అని యూదులు అంటున్నారు. వారి చేతులే నిర్బంధమవుగాక! వారి ఈ ప్రేలాపనకుగాను వారు శాపగ్రస్తులవు గాక! వాస్తవానికి దేవుని రెండు చేతులూ బహు విశాలంగా ఉన్నాయి. ఆయన తాను కోరిన విధంగా ఖర్చుపెడతాడు. నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరించిన దివ్య సందేశం వారిలోని చాలా మంది తలబిరుసుతనాన్ని, తిరస్కారాన్నే వృద్ధిచేస్తోంది. (తత్కారణంగా) మేము వారి మధ్యన ప్రళయదినం వరకూ శత్రుత్వాన్నీ, విద్వేషాన్నీ పాదుగొల్పాము. వారెప్పుడు యుద్ధ జ్వాలలను రేపినా, దేవుడు దాన్ని ఆర్పివేస్తుంటాడు. వారు భువిలో అరాచకాన్ని, అస్థిరతను

وَقَالَتِ الْيَهُودُ يَدُ اللّٰهِ مَغْلُولَةٌ ۚ
غُلَّتْ أَيْدِيهِمْ وَلُعِنُوا بِمَا قَالُوا ۘ بَلْ
يَدَاهُ مَبْسُوطَتَانِ ۙ يُنفِقُ كَيْفَ يَشَاءُ ۚ
وَلَيَزِيدَنَّ كَثِيرًا مِّنْهُم مَّا أُنزِلَ
إِلَيْكَ مِن رَّبِّكَ طُغْيَانًا وَكُفْرًا ۚ وَ
أَلْقَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ
يَوْمِ الْقِيَامَةِ ۚ كُلَّمَا أَوْقَدُوا نَارًا
لِّلْحَرْبِ أَطْفَأَهَا اللّٰهُ ۙ وَيَسْعَوْنَ فِي
الْأَرْضِ فَسَادًا ۚ وَاللّٰهُ لَا يُحِبُّ
الْمُفْسِدِينَ ﴿٦٤﴾

వ్యాపింపజేయటంలో నిమగ్నులై ఉన్నారు. కాగా; దేవుడు అరాచకవాదులను ఎంతమాత్రం ఇష్టపడడు.

---

దివ్యఖుర్ఆన్‌లో దైవమార్గంలో ఖర్చుపెట్టడం గురించి పురికొల్పినపుడు, అల్లాహ్‌కు మంచి రుణం ఇవ్వండి అని ప్రబోధించబడినపుడు యూదులు దానిని ఎగతాళి చేశారు. 'అల్లాహ్ పేదవాడూనూ, ఆయన దాసులేమో ధనికులు' అని ఎద్దేవా చేశారు. ఈ మధ్య అల్లాహ్ చేతుల్లో చిల్లిగవ్వ కూడా లేనట్లుంది అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వారి ఈ మాటలు అసలు దైవాన్ని దృష్టిలో పెట్టుకుని చెప్పినవి కావు, దైవప్రవక్తను, ఖుర్ఆన్‌ను దృష్టిలో పెట్టుకుని చెప్పినవే. అల్లాహ్ నిరపేక్షాపరుడు, అపారమైన నిధి నిక్షేపాలకు యజమాని అన్న సంగతి వారికి తెలుసు. ఈ ప్రవక్త సత్యవంతుడు కాడు, ఈ ఖుర్ఆన్ గ్రంథం సత్యబద్ధమైనది కాదు అని ప్రజల్లో సంశయాలు రేకెత్తించటానికే వారు ఇలాంటి విషపూరిత వాక్బాణాలు సంధించేవారు. ఈ రకమైన మాటలు చెప్పేవారు తమ ఆంతర్యాలలో నిజమైన ధార్మిక భావన ఏ కోశానా లేదని, వారిలో జడత్వం తిష్ఠవేసిందని నిరూపించుకుంటున్నారు.

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషికి ఆచరణా స్వాతంత్ర్యం ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి "ఖుర్ఆన్ దైవగ్రంథం" అని అనగలడు. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి "ఖుర్ఆన్ ఒక కాల్పనిక గ్రంథం" అని అనదలిస్తే ఆ మేరకు అతనికీ స్వాతంత్ర్యం ఉంటుంది. ఈ కారణంగానే ఈ లోకంలో ఒకవ్యక్తి ఒకానొక సంఘటన ఆధారంగా సన్మార్గం పొందగలడు. అదే సంఘటన ద్వారా మరో వ్యక్తి తలబిరుసుగా మారనూ గలడు.

యూదులు ఖుర్ఆన్ మార్గదర్శకత్వాన్ని నిరాకరించినపుడు, అది సాధారణ పరిభాషలో కేవలం నిరాకరణ మాత్రమే కాదు, పైగా దాని వెనుక వారి అహంభావం అంతర్లీనమై ఉంది. మేము ముందు నుంచే సన్మార్గగాములం అయినపుడు మరో మార్గదర్శకత్వం అవసరం మాకేముంది? అన్న ధోరణి వారిచేత అలా చేయించింది. ఇలాంటి గర్వాహంకార భావాలకు ఆలవాలం అయిన వారిలో చాలా తీవ్రమైన 'అహం' జనిస్తుంది. దైనందిన జీవితంలో వారు ఇతరులతో వ్యవహారం చేస్తున్నప్పుడు కూడా వారు తమలోని "నేను – నాది"ని వదలి పెట్టడానికి సిద్ధమవరు. తత్కారణంగా మొత్తం సమాజంలో విభేదాలు తీవ్రతరమవుతాయి. విరోధ భావం జనిస్తుంది.

జగతిలోని వస్తువులన్నీ ఏ దైవధర్మానికి తలొగ్గి ఉన్నాయో అదే దైవధర్మానికి మానవుడు కూడా విధేయత చూపాలని ప్రవక్త పిలుపు ఇస్తాడు. ధరణిలో దిద్దుబాటు

అంటే ఇదే. ఇక దైవప్రవక్త సందేశ మార్గంలో అవరోధాలు సృష్టించేవారు దేవుని ధరిత్రిపై కల్లోలం సృష్టించగోరుతున్నారని భావం. మనిషికి తనలోని అరాచకాన్ని, అక్కసును వెళ్లగ్రక్కేంత వరకే అతనికి స్వేచ్ఛ ఉంది. ఇతరుల అదృష్టానికి యజమానిగా మారే స్వాతంత్ర్యం మటుకు అతనికి లేదు.

وَلَوْ أَنَّ أَهْلَ الْكِتَابِ آمَنُوا وَاتَّقَوْا
لَكَفَّرْنَا عَنْهُمْ سَيِّئَاتِهِمْ وَلَأَدْخَلْنَاهُمْ
جَنَّاتِ النَّعِيمِ ﴿٦٥﴾ وَلَوْ أَنَّهُمْ أَقَامُوا
التَّوْرَاةَ وَالْإِنجِيلَ وَمَا أُنزِلَ إِلَيْهِم
مِّن رَّبِّهِمْ لَأَكَلُوا مِن فَوْقِهِمْ وَمِن
تَحْتِ أَرْجُلِهِم ۚ مِّنْهُمْ أُمَّةٌ
مُّقْتَصِدَةٌ ۖ وَكَثِيرٌ مِّنْهُمْ سَاءَ مَا
يَعْمَلُونَ ﴿٦٦﴾

65. ఒకవేళ గ్రంథంకల ప్రజలు విశ్వసించి, దైవభీతితో మసలుకునే మాటైతే, మేము తప్పకుండా వారి చెడులను వారి నుండి దూరం చేసేవారము. ఇంకా వారిని అనుగ్రహాలతో నిండిన స్వర్గంలో ప్రవేశింపజేసేవారము. 66. వారు గనక తౌరాతును, ఇన్జీలును, ఇంకా తమ ప్రభువు తరఫు నుండి అవతరింపజేయబడిన దానిని నెలకొల్పి ఉంటే; వారు తమ పైనుండీ, తమ పాదాల క్రింది నుండి (పుష్కలంగా జీవనోపాధిని) తినేవారు. వారిలో కొందరు సన్మార్గగాములు కూడా ఉన్నారు. కాని వారిలో అధికులు దుష్కర్మలకు పాల్పడేవారే.

---

సకల మార్గవిహీనతలకు మూలం మనిషిలోని మంకుతనమే. మనిషి గనక దైవానికి భయపడినట్లయితే, దేవుని తరఫున వచ్చిన విషయమేదో గ్రహించటంలో అతనికి ఎక్కువ సమయం పట్టదు. భయభక్తుల భావన అతనిలోని ఇతరత్రా కవ్వింపులను అణచివేస్తుంది. అప్పుడు మనిషి దేవుని విషయాన్ని వెంటనే తెలుసుకుని, దానిని ఒప్పుకుంటాడు.

ఈ మేరకు గనక మనిషి తనను దేవుని వైపునకు మరల్చుకుంటే, అతను కూడా దేవుని కటాక్షానికి పాత్రుడవుతాడు. దేవుడు అతని మానవ సహజమైన దౌర్బల్యాలను ప్రక్షాళనం చేస్తాడు. మరణానంతరం అతనిని అనుగ్రహాలతో నిండిన స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు. మనిషిలోని బలహీనతలు – వేరే మాటల్లో చెప్పాలంటే – అతని మానసిక బలహీనతలు అతనిని స్వర్గం వైపునకు పోనివ్వవు. దేవుడిచ్చిన సద్బుద్ధితో తన మానసిక బలహీనతలను జయించినవాడే స్వర్గమనే మజిలీ వరకూ చేరుకోగలుగుతాడు.

సత్యసందేశం వెల్లువికినప్పుడల్లా పూర్వకాలపు వ్యవస్థననుసరించి నాయకత్వ స్థానాలలో ఉన్నవారు అయోమయంలో పడిపోతారు. ఈ కొత్తధర్మాన్ని గనక స్వీకరిస్తే తమ ఆర్థిక ప్రయోజనాలు, నాయకత్వ వైభవానికి నూకలు చెల్లుతాయని వారికి భయం. కాని ఇది వారి హ్రస్వ దృష్టి మాత్రమే. రానున్న కాలంలో ఏం జరగనున్నది? అనేది సత్య సందేశం పట్ల వారు వ్యవహరించే తీరుపైనే ఆధారపడి ఉంటుంది. సత్య సందేశాన్ని ఎదిరించి వారు తమ ఏ అధికార పీఠాలను నిలుపు కోవాలనుకుంటున్నారో అవి చేజారిపోయే అవకాశం ఉంది. ఎందుకంటే సత్యాన్ని విశ్వసించి, సత్య సమర్థకులుగా నిరూపించుకున్న వారికే దేవుడు గౌరవోన్నతులను ప్రసాదిస్తాడు.

గ్రంథవహులైన జాతులలో నిత్యం పొడసూపిన ఒక బలహీనత ఏమిటంటే; వారు దైవోపదేశాలలో రెండు రకాల అతివాదాలకు పాల్పడతారు (అంటే వారు దైవ ధర్మంలో హెచ్చుతగ్గులకు పాల్పడతారు). వారు ఒక స్వీయ కల్పిత మత ధర్మం క్రోడీకరించు కుంటారు. ఒక సుదీర్ఘకాలం గడచిన తరువాత వారి అనుయా యులు కాల్పనిక ధర్మాన్నే సిసలైన దైవ ధర్మంగా నమ్మి నడుచుకోసాగుతారు.

అలాంటి పరిస్థితుల్లో దేవుని సత్య ధర్మం సాదాసీదా రూపంలో వారి ముందుకు వచ్చినపుడు, వారు దానిని ఒక అపరిచిత ధర్మంగా భావించి బెంబేలెత్తి పోతారు. యూదుల, క్రైస్తవుల విషయంలో కూడా ఇదే జరిగింది. వారిలోని ఒక పెద్ద వర్గం ఇస్లాంలోని సత్యామృతాన్ని ఆస్వాదించలేకపోయింది. కేవలం కొద్ది మంది మాత్రమే (ఉదాహరణకు – అబిసీనియా చక్రవర్తి నజాషీ, అబ్దుల్లాహ్ బిన్ సలామ్(రజి) తదితరులు) ఇస్లాంలోని సత్యాన్ని గ్రహించారు.

67. ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరించిన దాన్నంతటినీ (జను లకు) చేరవెయ్యి. నువ్వు గనక అలా చేయకపోతే, నీవు దైవసందేశాన్ని అంద జేయనట్లే. దేవుడు నిన్ను జనుల (కీడు) నుండి కాపాడుతాడు. నిశ్చయంగా దేవుడు తిరస్కార జనులకు మార్గం చూపడు.

يَا أَيُّهَا الرَّسُولُ بَلِّغْ مَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ وَإِن لَّمْ تَفْعَلْ فَمَا بَلَّغْتَ رِسَالَتَهُ ۚ وَاللَّهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ ۗ إِنَّ اللَّهَ لَا يَهْدِي الْقَوْمَ الْكَافِرِينَ ﴿٦٧﴾

---

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) అరేబియాలో వచ్చినపుడు, అక్కడ మతధర్మం ఊసి ఎత్తని వారెవరూ లేరని ఎవరూ అనరు. ఆ మాటకు వస్తే అరేబియా

సమాజమంతా మత ధర్మం పేరు మీదనే నెలకొని ఉన్నది. మత ధర్మం పేరుతో అనేక మంది పీష్వాలుగా, నాయకులుగా వెలుగొందుతున్నారు. మతం పేరుతో జనులకు భారీ నజరానాలు లభించేవి. ధర్మ పీఠాన్ని అధిరోహించటమంటే ఆనాడు కీలకమైన పదవిగా భావించబడేది. అయినప్పటికీ మహాప్రవక్త ముహమ్మద్(స)కు అరబ్బుల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదురైంది. దీనికి కారణమేమిటంటే, దైవధర్మం పేరుతో ఆ సమాజంలో కాల్పనిక మత ధర్మం చలామణిలో ఉండేది. శతాబ్దాల తరబడి వ్రేళ్లూనుకున్న ఆచార సంప్రదాయాల ఫలితంగా మతం పేరిట పీఠాలు, పదవులు ఏర్పడి ఉన్నాయి. ప్రాపంచిక స్వలాభాలతో కూడుకున్న ఎన్నెన్నో పనులు మూడుపువ్వులు ఆరుకాయలుగా పరిఢవిల్లేవి. ఇలాంటి వాతావరణంలో ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స) స్వచ్ఛమైన దైవసందేశం అందజేయటాన్ని ఆ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఈ సత్య ధర్మం మూలంగా వారి వైభవం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ సత్యధర్మం గనక పరి వ్యాప్తమైనట్లయితే తమ సాంప్రదాయిక వ్యవస్థ కుప్పకూలిపోయి, తమ పెద్దరికానికి నూకలు చెల్లేట్టు కనిపించింది వారికి.

ఇలాంటి పరిస్థితి సత్యసందేశహరునికి ఎంతో క్లిష్టమైనది. తన సందేశ కార్యక్రమాన్ని బాహాటంగా నిర్వర్తించటమంటే, ఆ కాలపు మత శక్తులతో తలపడటమే. ఏ విధంగానూ రాజీ పడకుండా సత్య ధర్మాన్ని ప్రచారం చేస్తే తీవ్రమైన ప్రతిఘటన తప్పదని అతనికి అనిపిస్తుంది. తాను పరిహసించబడవచ్చు, తన పరువు ప్రతిష్ఠలు మంట గలపబడవచ్చు. తాను ఆర్థికంగా దివాలా తీయాల్సిన గడ్డు పరిస్థితి ఎదురు కావచ్చు. పోనీ ప్రాపంచికంగా వారితో రాజీపడి తన సందేశ కార్యక్రమాన్ని ముందుకు సాగిద్దామనుకుంటే, అలా కుదరదు. ఇక్కడ దేవుని వాగ్దానం సత్యసందేశహరునికి ఏకాగ్రతను ప్రసాదిస్తుంది. సత్య సందేశకుడు గనక అంకిత భావంతో దైవసందేశాన్ని దైవదాసులకు చేరవేయటానికి నడుం బిగించినట్లయితే ప్రజలు కల్పించే అవరోధాలన్నింటికీ తానొక్కడినే సరిపోతానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. కాబట్టి సందేశ ప్రదాత ఏకాగ్ర చిత్తంతో ఆ మహత్కార్యంలో నిమగ్నుడైపోవాలి. ప్రజల ద్వారా ఎదురయ్యే కష్టాల విషయంలో అతను దైవాన్నే నమ్ముకోవాలి.

సంబోధితుల నుండి ప్రతిస్పందన ఎదురవటం సహజం. సందేశ ప్రదాతకు ఎట్టి పరిస్థితిలోనూ ఇది ఎదురవవలసిందే. అయితే దాని ప్రభావం ఎంత వరకు ఉండాలో అంతవరకే ఉంటుంది. దేవుడు ఏ ప్రాణిపైనా దాని శక్తికి మించిన భారం వేయడు. అల్లాహ్ జ్యోతిని ప్రసరించకుండా వ్యతిరేకులు అడ్డుకోలేరు. ఒక సత్య సందేశం తన లక్ష్యాన్ని ఛేదించటమనేది దైవికమైన ప్రణాళిక అని మరువరాదు. కాబట్టి అది నెరవేరటం తథ్యం.

68. వారికి చెప్పు : గ్రంథం కల ప్రజ
లారా! మీరు తౌరాతునూ, ఇన్జీలునూ,
మీ ప్రభువు తరఫు నుండి మీపై అవత
రించిన దానిని స్థాపించనంత వరకూ
మీకంటూ ఒక ప్రాతిపదిక లేనట్లే, నీ
ప్రభువు తరఫున నీ వద్దకు పంపబడినది,
వారిలోని అనేకుల తలబిరుసుతనాన్ని,
తిరస్కారాన్ని మరింత పెంచుతుంది.
కనుక నీవు ఈ తిరస్కార జనుల స్థితిపై
విచారపడకు. 69. నిశ్చయంగా విశ్వ
సించిన వారయినా,యూదులయినా,
సాబియీలయినా, క్రైస్తవులయినా–
వారిలో ఎవరయినాసరే దైవాన్ని,
అంతిమ దినాన్ని విశ్వసించి, సత్కార్యాలు
చేసినట్లయితే వారికెలాంటి భయంగానీ,
చింతగానీ ఉండదు.

قُلْ يٰۤاَهْلَ الْكِتٰبِ لَسْتُمْ عَلٰى شَيْءٍ حَتّٰى
تُقِيْمُوا التَّوْرٰىةَ وَ الْاِنْجِيْلَ وَ مَاۤ
اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ ؕ وَ لَيَزِيْدَنَّ
كَثِيْرًا مِّنْهُمْ مَّاۤ اُنْزِلَ اِلَيْكَ مِنْ رَّبِّكَ
طُغْيَانًا وَّ كُفْرًا ۚ فَلَا تَاْسَ عَلَى الْقَوْمِ
الْكٰفِرِيْنَ ﴿٦٨﴾ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَ
الَّذِيْنَ هَادُوْا وَ الصّٰبِـُٔوْنَ وَ النَّصٰرٰى
مَنْ اٰمَنَ بِاللّٰهِ وَ الْيَوْمِ الْاٰخِرِ وَ عَمِلَ
صَالِحًا فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَ لَا هُمْ
يَحْزَنُوْنَ ﴿٦٩﴾

---

యూదుల పరిస్థితి ఎలాంటిదంటే వారు క్రియాత్మకంగా దైవ ధర్మంపై లేరు. వారు తమ మనోరథాన్ని, తమ జీవన వ్యవహారాలను దైవానికి లోబరచలేదు. అయితే దైవ సన్నిధిలో తమకు మోక్షం తథ్యమనే భ్రమను మాత్రం పెంచుకున్నారు. వారు తమ జాతి శ్రేష్ఠతకు సంబంధించిన గాథలను, తమ పూర్వీకుల గొప్పతనాన్ని చెప్పుకుని మురిసిపోయేవారు. కాని దైవసన్నిధిలో ఇలాంటి ఊహాగానాలకు ఎలాంటి విలువ ఉండదు. దైవానికి కావలసిందల్లా మనిషి దైవాజ్ఞలకు బద్ధుడై ఉండి, తన నిజజీవితాన్ని దైవ ధర్మం ప్రకారం గడపటమే.

కేవలం ఆకాంక్షలలో ఊపిరి పీల్చే జనులు నిజధర్మాన్ని సులభంగా జీర్ణించుకోజాలరు. దైవసన్నిధిలో 'ఆచరణ'కు మాత్రమే విలువ ఉంటుంది గాని వట్టి ఆకాంక్షలకు కాదన్న విషయం విన్నప్పుడు వారు చాల తీవ్రంగా స్పందిస్తారు. అలాంటి సందేశం వారి ఆశల, ఆకాంక్షల గాలిమేడలను కూల్చివేసేలా కనిపిస్తుంది. పరిస్థితుల ఈ స్వరూపం వారికొక పరీక్షగా పరిణమిస్తుంది. వారు అటువంటి సందేశానికి బద్ధ విరోధులైపోతారు. ప్రదర్శనా బుద్ధితో కూడిన వారి దైవదాస్యంలో దాగి ఉన్న మనోవాంఛల దాస్యం ఒక్కసారిగా బయటపడిపోతుంది. ఏ సందేశం ద్వారా వారు దివ్యానుభూతి పొందాలో దాని ద్వారా వారు కేవలం తలబిరుసుతనపు ధోరణిని పుణికి పుచ్చుకుంటారు.

ప్రాచీన కాలంలో వచ్చిన ప్రవక్తల అనుయాయులు క్రమక్రమంగా ఒక జాతిగా రూపొందుతారు. వారి సమక్షంలో ప్రవక్తలైతే ఉండరు. కనుక వారు తమ గత వైభవాన్ని నెమరు వేసుకునే గీతాలు ఆలపిస్తారు. తమ జాత్యహంకారాన్ని చాటుకునే ధోరణి వారిలో ప్రబలుతుంది. తామే అందరికన్నా గొప్పవారమని ప్రతి మానవ సముదాయం భావిస్తూ ఉంటుంది. తమ మోక్షం తథ్యమని చాటుకుంటుంది. దైవ సన్నిధిలో తమ స్థాయి అన్యులకంటే గొప్పదని తలపోస్తూ ఉంటుంది. అయితే ఈ విధమైన వర్గపరమైన మతాలకు దైవసన్నిధిలో ఎలాంటి విలువా ఉండదు. దైవసన్నిధిలో ప్రతి వ్యక్తి కేసు వ్యక్తిగత స్థాయిలోనే సమర్పించబడుతుంది. అతని భవితవ్యాన్ని నిర్ణయించేది అతని ఆచరణలేగాని మరొకటి కాదు.

దైవగ్రంథాన్ని స్థాపించటం అనేది దైవంపై దృఢ నమ్మకానికి, పరలోకభీతికి, మానవుల మధ్య సఖ్యతతో జీవించే సద్భావనకు ప్రతిరూపం. ఇదే అసలు ధర్మం (జీవన విధానం). ప్రతి ఒక్కరూ తమ జీవితంలో చేయాల్సింది ఇదే. దైవగ్రంథం కల ప్రజల గౌరవోన్నతులు ఆ దైవ ధర్మ సంస్థాపనతోనే ముడిపడి ఉన్నాయి. దీని నుండి గనక వారు వైదొలగినట్లయితే దేవుని దృష్టిలో వారికెలాంటి విలువ ఉండదు. ఆఖరికి వారు అవిశ్వాసుల కంటే, బహుదైవోపాసకుల కంటే కూడా అధమం అయిపోతారు.

---

لَقَدْ أَخَذْنَا مِيثَاقَ بَنِي إِسْرَاءِيلَ وَ
أَرْسَلْنَا إِلَيْهِمْ رُسُلًا ۖ كُلَّمَا جَاءَهُمْ
رَسُولٌ بِمَا لَا تَهْوَىٰ أَنْفُسُهُمْ فَرِيقًا
كَذَّبُوا وَفَرِيقًا يَقْتُلُونَ ۝ وَحَسِبُوا
أَلَّا تَكُونَ فِتْنَةٌ فَعَمُوا وَصَمُّوا ثُمَّ تَابَ
اللَّهُ عَلَيْهِمْ ثُمَّ عَمُوا وَصَمُّوا كَثِيرٌ
مِنْهُمْ ۚ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ۝

70. మేము ఇస్రాయీల్ సంతతివారి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము. ఇంకా–వారివద్దకు ఎంతోమంది ప్రవక్తలను పంపాము. అయితే ఏ ప్రవక్త అయినా వారి మనసుకు నచ్చని ఆజ్ఞను వారివద్దకు తీసుకువచ్చినప్పుడు, వారు ప్రవక్తలలో కొందరిని అసత్యవాదులంటూ త్రోసిపుచ్చారు. కొందరిని హతమార్చారు. 71. అయినా తమకేమీ నష్టం జరగదని తలపోశారు. అందువల్ల వారు గ్రుడ్డివారు, చెవిటివారు అయిపోయారు. తరువాత దేవుడు వారి వైపు దయతో మరలాడు. అయినప్పటికీ వారిలో చాలామంది గ్రుడ్డివారు, చెవిటివారుగానే ప్రవర్తించారు. వారి చేష్టలను దేవుడు గమనిస్తూనే ఉన్నాడు.

అల్లాహ్ యూదుల నుండి – ప్రవక్త మూసా(అ) ద్వారా – విశ్వాసం, విధేయతలకు సంబంధించిన ప్రమాణం తీసుకున్నాడు. వారు కొంత కాలం పాటు దీనికి కట్టుబడి ఉన్నారు. ఆ తరువాత వారిలో చెడుగు చోటు చేసుకుంది. అందువల్ల అల్లాహ్ వారి మధ్యన వారి ఒడంబడికను జ్ఞాపకం చేసే సంస్కర్తలను ప్రభవింపజేశాడు. కాని యూదుల మార్గవిహీనత, తలబిరుసుతనం పెరుగుతూనే పోయింది. వారు ఉపదేశకుల నోరు మూయించే కుట్రలు పన్నారు. కడకు కొంత మందిని కడతేర్చారు కూడా. ఆ విధంగా వారి దుర్మార్గం బరితెగించటంతో అల్లాహ్ బాబిలోనియా, నైన్వాల (ఇరాఖ్) చక్రవర్తి అయిన నెబూచెద్ నెజ్రన్ను వారిపై విధించాడు. అతను క్రీ.పూ. 586లో జెరూసలేంపై దండయాత్ర చేసి, యూదుల పవిత్ర నగరాన్ని ధ్వంసం చేశాడు. యూదులను నిర్బంధించి తన దేశం తీసుకెళ్ళాడు. ఈ సంఘటన తర్వాత యూదుల హృదయాలు మెత్తబడ్డాయి. వారు క్షమాపణకై దైవాన్ని వేడుకున్నారు. అప్పుడు అల్లాహ్ (ఈరాన్ చక్రవర్తి) సైరస్ ద్వారా వారికి సహాయం అందించాడు. సైరస్ క్రీ.పూ. 539లో కల్దానీలపై దండెత్తి వారి రాజ్యాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తరువాత అతను యూదులకు విముక్తిని ప్రసాదించి, వారిని వారి రాజ్యానికి వెళ్ళి నివసించే అనుమతిని ప్రదానం చేశాడు.

దాంతో యూదులకు నవజీవనం లభించింది. సమధికోత్సాహంతో వారు నవనిర్మాణాలు చేపట్టారు. కాని కొంత కాలం గడిచాక మళ్లీ వారిలో అలసత్వం, తలబిరుసుతనం తిష్ఠవేశాయి. దేవుడు మళ్ళీ ప్రవక్తల, సంస్కర్తల ద్వారా వారికి భయబోధ చేయించాడు. కాని వారు ఎంతకీ దారికి రాలేదు. కడకు వారు ప్రవక్త యహ్యా(అ)ను హతమార్చారు. దైవప్రవక్త హజ్రత్ మసీహ్(అ) – ఏసుక్రీస్తు– పై హత్యాయత్నం చేశారు. అందువల్ల అల్లాహ్ ప్రకోపం వారిపై పడింది. క్రీ.శ. 70లో రోము చక్రవర్తి టైటస్ను దేవుడు వారిపై విధించాడు. టైటస్ యూదుల రాజ్యంపై దండెత్తి వారిని సర్వ నాశనం చేశాడు. ఆనాటి నుండీ యూదులు తమ స్వంత పునాదులపై (ఇతరుల సహకారం లేకుండా) నిలదొక్కుకోలేకపోయారు.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوٓا إِنَّ اللّٰهَ هُوَ
الْمَسِيحُ ابْنُ مَرْيَمَ ۖ وَقَالَ الْمَسِيحُ
يٰبَنِىٓ إِسْرَآءِيلَ اعْبُدُوا اللّٰهَ رَبِّى وَ
رَبَّكُمْ ۖ إِنَّهُۥ مَنْ يُّشْرِكْ بِاللّٰهِ فَقَدْ
حَرَّمَ اللّٰهُ عَلَيْهِ الْجَنَّةَ وَ مَأْوٰىهُ

72. మర్యమ్ కుమారుడైన మసీహ్ (ఏసుక్రీస్తు)యే దేవుడు అని అన్నవారు ఖచ్చితంగా తిరస్కారానికి ఒడిగట్టారు. నిజానికి మసీహ్, 'ఇస్రాయీల్ సంతతి వారలారా! దైవాన్నే ఆరాధించండి. ఆయనే నాకూ ప్రభువు, మీకూ ప్రభువు' అని ఉపదేశించాడు. ఎవడు దైవానికి ఇతరులను సాటి కల్పిస్తాడో, అతనికి దేవుడు స్వర్గాన్ని నిషేధించాడు. అతని

النَّارُ ۖ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ ۝
لَّقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ ثَالِثُ
ثَلَاثَةٍ ۘ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا إِلَٰهٌ وَاحِدٌ ۚ
وَإِن لَّمْ يَنتَهُوا عَمَّا يَقُولُونَ لَيَمَسَّنَّ
الَّذِينَ كَفَرُوا مِنْهُمْ عَذَابٌ أَلِيمٌ ۝
أَفَلَا يَتُوبُونَ إِلَى اللَّهِ
وَيَسْتَغْفِرُونَهُ ۚ وَاللَّهُ غَفُورٌ
رَّحِيمٌ ۝ مَّا الْمَسِيحُ ابْنُ مَرْيَمَ إِلَّا
رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ
الرُّسُلُ وَأُمُّهُ صِدِّيقَةٌ ۖ كَانَا
يَأْكُلَانِ الطَّعَامَ ۗ انظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ
الْآيَاتِ ثُمَّ انظُرْ أَنَّىٰ يُؤْفَكُونَ ۝ قُلْ
أَتَعْبُدُونَ مِن دُونِ اللَّهِ مَا لَا يَمْلِكُ
لَكُمْ ضَرًّا وَلَا نَفْعًا ۚ وَاللَّهُ هُوَ
السَّمِيعُ الْعَلِيمُ ۝

నివాసం నరకాగ్ని. దుర్మార్గులకు సహాయ పడే వాడెవడూ ఉండడు. 73. 'దేవుడు ముగ్గురిలో మూడవవాడు' అని అన్న వారు ముమ్మాటికీ తిరస్కారానికి ఒడి గట్టారు. వాస్తవానికి ఒక్కడైన నిజ ఆరాధ్య దైవం తప్ప మరో దేవుడు లేడు. వారు గనక ఇలా పలకటం మానుకోకపోతే, వారిలోని సత్య తిరస్కారులను వ్యధా భరితమయిన శిక్ష చుట్టుకుంటుంది. 74. వీరు దైవ సమక్షంలో ఎందుకు పశ్చాత్తాపపడరు? క్షమాపణ ఎందుకు కోరుకోరు? దేవుడు క్షమాశీలుడు, దయామయుడు కదా! 75. మర్యమ్ కుమారుడైన మసీహ్ (క్రీస్తు) ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా ఎంతో మంది ప్రవక్తలు గతించారు. అతని తల్లి సత్యసంధురాలయిన స్త్రీ. వారిరువురూ అన్నం తినేవారు. చూడు! మేము ఏ విధంగా వీరి ముందు సూచనలను విశ దీకరిస్తున్నామో. మరి చూడు! వారెటు తిరిగిపోతున్నారో. 76. వారితో అను : 'ఏమిటి, మీరు నిజదైవాన్ని కాదని మీకు నష్టంగానీ, లాభంగానీ కలిగించలేని దానిని పూజిస్తారా? సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు దేవుడు మాత్రమే.

---

దైవప్రవక్త మసీహ్–అ (ఏసు క్రీస్తు)కు అల్లాహ్ అసాధారణమైన మహిమలను ప్రసాదించాడు. జనులు ఆయనను ప్రవక్తగా ధ్రువీకరించి, ఆయన్ని విశ్వసిస్తారనే ఈ మహిమలు వొసగబడ్డాయి. కాని జరిగింది మరొకటి (మసీహ్ ఎత్తుకోబడిన తరువాత) క్రైస్తవులు ఆయన గారి మహిమల వల్ల ఆయన్నే దేవుడని నమ్మారు. ఆయనలో దేవుడు ప్రకాశించాడని సూత్రీకరించారు. యూదులేమో ఆయన్ని మాంత్రికుడంటూ తిరస్కరించారు. నిజానికి దైవప్రవక్త హజ్రత్ ఈసా(అ) మానవ

మార్గదర్శకత్వం కొరకు పంపబడ్డారు. కాని మానవుల్లోని ఒక వర్గం ఆయన పేరుతో షిర్క్ (బహుదైవారాధన)ను పుణికి పుచ్చుకుంటే, మరో వర్గం తిరస్కార వైఖరిని పుణికిపుచ్చుకుంది.

తాను స్వయంగా అక్కరలేని వాడై ఉండి, ఇతరులకు లాభనష్టాలు కలిగించగల శక్తివంతుడే ఆరాధ్యుడు కాగలడు. అన్నపానీయాలు మనిషి అవసరానికి ప్రతీక. అన్నపానీయాలు పుచ్చుకునేవాడు ప్రతి విషయంలోనూ అవసరార్థుడై ఉంటాడు. అలాంటి వ్యక్తి దేవుడెలా అవుతాడు? లాభనష్టాల వ్యవహారం కూడా ఇంతే. ఒకరికి లాభం చేకూరాలన్నా లేదా నష్టం వాటిల్లాలన్నా దానికి సంబంధించి సమస్త విశ్వ మండలం కదలాలి, కదిలించాలి. దీనికి సంబంధించిన కారకాలను సమకూర్చే శక్తి ఒక మానవ మాత్రునిలో లేదు. కనుక మానవ మాత్రుల్లో ఏ ఒక్కడికీ ఆరాధ్య దైవం అయ్యే అర్హత లేనేలేదు.

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో దేవుడు తప్ప వేరే వస్తువుల నిస్సహాయ స్థితి బహిర్గతమై లేదు. అందువల్ల ఇక్కడే మనిషి బోల్తా కొడుతూ ఉంటాడు. కాని పరలోకంలో బండారం బయటపడిపోతుంది. తాను నిజదైవాన్ని కాదని ఏ ఏ వస్తువుల ఆసరా పొందాడో అవన్నీ శక్తిహీనమైనవన్న యదార్థం అతని కళ్లకు కనిపిస్తుంది.

77. వారికి చెప్పు : ఓ గ్రంథవహులారా! మీరు మీ ధర్మం విషయంలో – అన్యాయంగా– అతిశయిల్లకండి. పూర్వం తాము స్వయంగా మార్గం తప్పటమే గాక, మరెందరినో మార్గభ్రష్టుల్ని చేసి, రాచబాటను వీడిపోయిన వారి ఊహలను అనుసరించకండి.

قُلْ يَا أَهْلَ الْكِتَابِ لَا تَغْلُوا فِي دِينِكُمْ
غَيْرَ الْحَقِّ وَلَا تَتَّبِعُوا أَهْوَاءَ قَوْمٍ
قَدْ ضَلُّوا مِنْ قَبْلُ وَأَضَلُّوا كَثِيرًا وَ
ضَلُّوا عَنْ سَوَاءِ السَّبِيلِ ۝

---

తొలి శిష్యుల దృష్టిలో ఏసుక్రీస్తు "దేవుని తరఫున నియుక్తుడైన మానవుడు" మాత్రమే. వారు ఆయన్ని ఒక మానవ మాత్రునిగా, దైవప్రవక్తగా నమ్మేవారు. అయితే ఆయన అందజేసిన ధర్మం సిరియా ప్రాంతం దాటి బయటి ప్రపంచంలోకి వచ్చినపుడు అది ఈజిప్టు, గ్రీకు తత్వశాస్త్రాలను ఎదుర్కొనవలసి వచ్చింది. తమ కాలపు ఫిలాసఫీలకు ప్రభావితులై ఉన్నవారు క్రైస్తవ మతంలో ప్రవేశించారు. ఈ విధంగా అంతర్గత కారకాలకు, బాహ్య ప్రేరణలు కూడా తోడయ్యాయి. క్రైస్తవ మతంలో ఓ కొత్త యుగం ఆరంభమైంది. క్రైస్తవ మతాన్ని సమకాలీన ఫిలాసఫీల శైలిలో వివరించే ప్రయత్నం మొదలైంది.

ఆ కాలంలో సభ్య ప్రపంచంలో గ్రీకు, ఈజిప్టు తత్వశాస్త్రాలు తిరుగులేనివిగా ఉండేవి. మేధావులు ఏం ఆలోచించినా సాధారణంగా ఆ తత్వాల వెలుగులోనే ఆలోచించేవారు. ముఖ్యంగా గ్రీకు తత్వవేత్తలు తమ అంచనాల ఆధారంగా ఒక ఊహాచిత్రం రూపొందించుకున్నారు. వారు యదార్థాన్ని త్రిమూర్తుల ఆధారంగా సూత్రీకరించేవారు. ఉనికి, జీవం, జ్ఞానం! ఆ కాలపు క్రైస్తవ విద్వాంసులు సయితం ఈ భావాలు, భావనలకు ప్రభావితులై ఉండేవారు. ఇంకా వారు ఆనాటి మేధావి వర్గాన్ని క్రైస్తవ మతం వైపు ఆకర్షించే యత్నంలో ఉన్నారు. అందువల్ల వారు తమ మతాన్ని ఆనాడు ప్రాచుర్యంలో ఉన్న తత్వానికి అనుగుణంగా మలచటానికి సమ్మతించారు. అందుకే వారు క్రైస్తవ మతంలో 'త్రిత్వానికి' పచ్చజండా ఊపారు. ప్రజలు దానిని తమ తమ ఆలోచనల కనుగుణంగా గ్రహించారు. ధార్మిక వాస్తవికత కూడా త్రిత్వానికి ప్రతిరూపం అని వారు వక్కాణించారు. త్రిమూర్తుల్లో 'ఉనికి' తండ్రికి చిహ్నామని, 'జీవం' కొడుకుకు ప్రతీక అని, 'జ్ఞానం' పరిశుద్ధాత్మకు తార్కాణమని సూత్రీకరించారు. ఈ వాదనకు బలాన్ని, పరిపూర్ణతను చేకూర్చటానికి అందులో మరిన్ని భావాలు కూడా జొప్పించబడ్డాయి. ఉదాహరణకు:- ఏసుక్రీస్తు 'వాక్కు'ను శరీరాకారం అన్నారు. ఆదం వల్ల జరిగిన తప్పు మూలంగా ప్రతి మనిషీ పాపాత్ముడయ్యాడనీ, అటువంటి మానవుని పాప విమోచన కోసం దేవుని కుమారుడు శిలువ ఎక్కి పాపపరిహారం ఇవ్వవలసి వచ్చిందని చెప్పారు. ఈ విధంగా క్రీ.శ.నాల్గవ శతాబ్దిలో రోమను, గ్రీకు, ఈజిప్షియన్ల ఆలోచనలో మూస పోయబడి ఓ సరికొత్త ఉత్పాదన వెలుగులోకి వచ్చింది. అదే నేడు క్రైస్తవ మతంగా పిలువ బడుతోంది.

మానవత రాచబాటను వీడిపోవటానికి ప్రధాన కారణం ప్రజలు మార్గ విహీన జాతులకు ప్రభావితమై తమ ధర్మాన్ని వారి ఆలోచనల మూసలో పోయటమే. వారు ఒకవైపు తమ మతధర్మాన్ని నమ్ముతూనే, మరోవైపు అది ఆనాటి ప్రాచుర్యంలో ఉన్న సిద్ధాంతాలకు అనుగుణంగా కనిపించాలని ఉబలాటపడటమే. ఆ విధంగా వారు దైవధర్మం పేరిట దైవేతర ధర్మాన్ని అవలంబిస్తారు. క్రైస్తవులు తమ మతాన్ని తమ కాలపు ముష్రిక్కు జాతుల ఆలోచనలకు అనుగుణంగా మలచుకున్నారు. అదే అసలు దైవసమ్మతమైన జీవన విధానం(ధర్మం) అని కూడా ఉద్ఘాటించారు. ఇదే ఒక్కోసారి ధర్మాన్ని తమ జాతీయ ఉద్దేశ్యాల కనుగుణంగా మలచుకోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. మరోవైపు ప్రక్షిప్తాలకు ఉపమానంగా యూదులున్నారు. వారు తమ ప్రాపంచిక జీవితాన్ని ధ్రువపరచేవిధంగా దైవధర్మానికి వ్యాఖ్యానాలు జోడించారు. ముస్లిములకు మాత్రం దైవగ్రంథంలోని 'మూలం'లో ఇలాంటి మతలబులు జోడించే అనుమతి లేదు. 'మూలం' బయట వారు ఏదన్నా చేయదలిస్తే చేసే స్వాతంత్ర్యం వారికి ఉంది.

لُعِنَ الَّذِينَ كَفَرُوا مِنْ بَنِيٓ
إِسْرَآءِيلَ عَلٰى لِسَانِ دَاوٗدَ وَعِيسَى
ابْنِ مَرْيَمَ ۚ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوا
يَعْتَدُونَ ﴿٧٨﴾ كَانُوا لَا يَتَنَاهَوْنَ عَنْ
مُّنْكَرٍ فَعَلُوهُ ۚ لَبِئْسَ مَا كَانُوا
يَفْعَلُونَ ﴿٧٩﴾ تَرٰى كَثِيرًا مِّنْهُمْ
يَتَوَلَّوْنَ الَّذِينَ كَفَرُوا ۚ لَبِئْسَ مَا
قَدَّمَتْ لَهُمْ أَنْفُسُهُمْ أَنْ سَخِطَ اللّٰهُ
عَلَيْهِمْ وَفِي الْعَذَابِ هُمْ خٰلِدُونَ ﴿٨٠﴾
وَلَوْ كَانُوا يُؤْمِنُونَ بِاللّٰهِ وَالنَّبِيِّ وَمَآ
أُنْزِلَ إِلَيْهِ مَا اتَّخَذُوهُمْ أَوْلِيَآءَ وَ
لٰكِنَّ كَثِيرًا مِّنْهُمْ فٰسِقُونَ ﴿٨١﴾

78. ఇస్రాయీల్ సంతతివారిలోని సత్య తిరస్కారులను దావూదు నోట, మర్యమ్ కుమారుడయిన ఈసా నోట శపించటం జరిగింది. ఎందుకంటే వారు ఆజ్ఞోల్లంఘనకు పాల్పడేవారు. హద్దుమీరి పోయేవారు. 79. వారు, తాము చేసే చెడు పనుల నుండి ఒండొకరిని ఆపేవారు కారు. వారి చేష్ట మహా చెడ్డది. 80. వారిలో అనేకులు సత్య తిరస్కారులతో స్నేహం చేయటం నీవు చూస్తావు. వారు తమ కొరకు ముందుగా చేసి పంపుకున్నది ఎంత చెడ్డది!? వారిపై దైవాగ్రహం పడుగాక! వారు ఎల్లకాలం యాతనలో మ్రగ్గుతూ ఉంటారు. 81. వారు నిజంగా దైవాన్ని, దైవప్రవక్తను, ఆయన వైపు అవతరించిన దానిని విశ్వసించేవారేఅయితే వారు సత్య తిరస్కారులను స్నేహితులుగా చేసుకునేవారే కాదు. కాని వారిలో అనేకులు అవిధేయతకు ఒడిగట్టేవారే.

---

అన్యాయం, అత్యాచారం విషయంలో విశ్వాసం(ఈమాన్) మనిషిని చాలా సెన్సిటివ్‌గా చేసేస్తుంది. ఎవరైనా చెడుకు, దౌర్జన్యానికి ఒడిగట్టడం చూసి అతను తల్లడిల్లిపోతాడు. తక్షణం దానిని అడ్డుకోవాలని అతను కోరుకుంటాడు. చెడ్డవారికి అతను దూరంగా ఉంటాడేగాని, వారితో స్నేహసంబంధాలు పెట్టుకోడు. కాని తనలోని విశ్వాసం బలహీనమై పోయినపుడు అతను తన స్వవిషయాన్ని మాత్రమే పట్టించుకుంటాడు. తన మీద విరుచుకుపడిన చెడునే చెడుగా భావిస్తాడు. ఇతరులపై జరిగే దౌర్జన్యాన్ని, దౌష్ట్యాన్ని అతను చూసి కూడా చూడనట్లుగానే ఉండిపోతాడు.

ఇస్రాయీల్ సంతతి వారు పతనావస్థకు గురైన కాలంలో వారు తమ నోటితో మంచి మాటలు పలకటం మానేశారని భావం ఎంత మాత్రం కాదు. వారి ప్రముఖులు అప్పటికీ అందమైన ఉపన్యాసాలిచ్చేవారు. కాని వారి వ్యవహారాలలోనే చిత్తశుద్ధి లోపించింది. ఎవరిపై అయినా దౌర్జన్యం జరుగుతుంటే, దానిని అడ్డుకునే వారు కారు. దైవప్రవక్త హజ్రత్ దావూద్(అ) తన కాలపు యూదుల గురించి

చెబుతూ, వారిలో ఒక సజ్జనుడూ, ఒక్కడంటే ఒక్కడు కూడా లేడన్నారు. కాని ఆయన మాటల ద్వారానే తెలిసేదేమిటంటే; యూదులు తమ ఇరుగు పొరుగు వారితో సంధి సంప్రదింపుల గురించి మాట్లాడేవారు. అదే సమయంలో వారి హృదయాలలో కల్మషం ఉండేది(28). వారు దేవుని సంవిధానం గురించి మాట్లాడే వారు. దేవుని ఒడంబడికను ప్రస్తావించే వారు(50). దైవ ప్రవక్త ఈసా(అ) తన కాలపు యూదుల గురించి ఇలా అన్నారు: అయ్యో, వేషధారులైన శాస్త్రులారా! పరిసమ్యులారా! మీరు పుదీనాలోను, సోపులోనూ జీలకర్రలోనూ పదియవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును, కనికరమును, విశ్వాసమును విడిచిపెట్టితిరి. అంధులైన మార్గదర్శకులారా! దోమ లేకుండునట్లు వడియగట్టి ఒంటెను మ్రింగువారు మీరే. అయ్యో, వేషధారులైన శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగబడుచున్నారు గాని, లోపల వేషధారణతోనూ, అక్రమముతోనూ నిండి ఉన్నారు. (మత్తయి : 23వ అధ్యాయం నుండి)

యూదులు దేవుని సంవిధానాన్ని వివరించేవారు. వారు సుదీర్ఘమైన ప్రార్థనలు చేసేవారు. వ్యవసాయోత్పత్తులలో 10వ భాగాన్ని (దానంగా) తీసేవారు. కాని వారి నీతులు ఎదుటి వారికి చెప్పేటందుకు మాత్రమే. వారు నష్టం లేని ఉప దేశాలపై బాగానే ఆచరించేవారు. కాని ఒకరికి న్యాయం చేయాల్సిన పరిస్థితి ఎదురైనపుడు, బలహీనుణ్ణి ఆదుకోవాల్సి వచ్చినపుడు, తమ మనోవాంఛను అణచిపెట్టి దైవాదేశాన్ని శిరసావహించ వలసిన సమయం ఆసన్నమైనపుడు వారు మెల్లగా జారుకునేవారు. ఎవరైనా వారి తప్పులను వేలెత్తి చూపితే, అతనికి విరోధులై పోయేవారు. ఈ ధోరణే వారిని దైవశాపానికి, దైవాగ్రహానికి పాత్రుల్ని చేసింది.

82. విశ్వాసుల పట్ల విరోధంలో నీవు యూదులను, బహుదైవారాధకులను అందరికన్నా ఎక్కువ కఠినులుగా కనుగొంటావు. ఇక విశ్వాసుల పట్ల మైత్రి విషయానికి వస్తే; తమను 'నసారా' (క్రైస్తవులు)గా ప్రకటించుకునే వారిని నీవు అందరికన్నా ఎక్కువ సన్నిహితులుగా కనుగొంటావు. ఇలా ఎందుకంటే వారిలో విద్వాంసులు, సన్యాసులు ఉన్నారు. అదీగాక వారు గర్విష్టులై ఉండరు.

لَتَجِدَنَّ اَشَدَّ النَّاسِ عَدَاوَةً لِّلَّذِيْنَ
اٰمَنُوا الْيَهُوْدَ وَالَّذِيْنَ اَشْرَكُوْا ۚ وَ
لَتَجِدَنَّ اَقْرَبَهُمْ مَّوَدَّةً لِّلَّذِيْنَ اٰمَنُوا
الَّذِيْنَ قَالُوْٓا اِنَّا نَصٰرٰى ۭ ذٰلِكَ بِاَنَّ
مِنْهُمْ قِسِّيْسِيْنَ وَرُهْبَانًا وَّاَنَّهُمْ لَا
يَسْتَكْبِرُوْنَ ﴿٨٢﴾

وَإِذَا سَمِعُوا مَا أُنْزِلَ إِلَى الرَّسُولِ
تَرَى أَعْيُنَهُمْ تَفِيضُ مِنَ الدَّمْعِ مِمَّا
عَرَفُوا مِنَ الْحَقِّ يَقُولُونَ رَبَّنَا آمَنَّا
فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴿٨٣﴾ وَمَا لَنَا لَا
نُؤْمِنُ بِاللَّهِ وَمَا جَاءَنَا مِنَ الْحَقِّ وَ
نَطْمَعُ أَنْ يُدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ
الصَّالِحِينَ ﴿٨٤﴾ فَأَثَابَهُمُ اللَّهُ بِمَا قَالُوا
جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ
خَالِدِينَ فِيهَا وَذَٰلِكَ جَزَاءُ
الْمُحْسِنِينَ ﴿٨٥﴾ وَالَّذِينَ كَفَرُوا وَ
كَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿٨٦﴾

◆ 83. దైవప్రవక్తపై అవతరించిన దానిని వారు విన్నప్పుడు, సత్యాన్ని గ్రహించిన కారణంగా వారి కళ్ళ నుండి కన్నీరొలకటం నీవు చూస్తావు. వారు అప్రయత్నంగా ఇలా అంటారు : 'మా ప్రభూ! మేము విశ్వసించాము. కనుక మా పేర్లను (సత్య) సాక్ష్య మిచ్చేవారిలో వ్రాసుకో. 84. మేము అల్లాహ్‌ను, మా వద్దకు వచ్చిన సత్యాన్ని విశ్వసించక పోవటానికి ఇక మా వద్ద కారణ మేముందనీ? మా ప్రభువు మమ్మల్ని సజ్జనులలో చేరుస్తాడన్న ఆశ మాకుంది.' 85. వారి ఈ మాటకు ప్రతిఫలంగా దేవుడు వారికి క్రింద కాలువలు ప్రవ హించే స్వర్గవనాలను అనుగ్రహిస్తాడు. వాటిలో వారు ఎల్లకాలం ఉంటారు. సదాచరణ చేసేవారికి లభించే ప్రతిఫలం ఇదే. 86. ఇకపోతే సత్యతిరస్కారానికి ఒడిగట్టి, మా సూచనలను త్రోసిపుచ్చిన వారు – ఇలాంటి వారే నరకవాసులు.

---

ఈ ఆయతులో స్వర్గాన్ని 'ఆడిన మాట'కు ప్రతిఫలంగా ఖరారు చేయటం జరిగింది. ఇంతకీ ఆ మాటేమిటి?

వారు దైవ వాక్కును విని అందలి సత్యాన్ని పూర్తిగా గ్రహించారు. అది వారి మనోమస్తిష్కాలలో బాగా నాటుకుపోయింది. అది వారిలో ఒక విప్లవాన్ని సృష్టిం చింది. అది వారి ఆశయాలకు, ఆకాంక్షలకు కేంద్రబిందువుగా మారిపోయింది. దురభిమానంతో, స్వలాభాలతో కూడుకున్న గోడలు కుప్పకూలిపోయాయి. వారు సత్యంలో ఎంతగా లీనమై పోయారంటే అది తప్ప వారికి మరో ధ్యాస లేకపోయింది. వారు దానికి సాక్షులయ్యారు. ఒక యదార్థానికి సాక్షిగా మారటం మనిషి పాలిట చాలా గొప్పవిషయం. ఇప్పుడు వారి దృష్టిలో ఖుర్‌ఆన్ కేవలం ఒక గ్రంథంగానే మిగలలేదు. అది విశ్వప్రభువు తరఫున ఒక సజీవమైన చిహ్నంగా మారిపోయింది.

దివ్యానుభూతితో కూడుకున్న ఈ 'అనుభవం' మాటలకు అందనిది! అది అస్తిత్వాన్ని కుదిపివేసిన ప్రకంపన! కడకు వారి నయనాల నుండి అశ్రుధారలు ప్రవహించాయి.

ఒక నిజమైన మాట మనిషి జీవితంలో అన్నింటికన్నా నిశితమైనది, అన్నిటికన్నా అర్థవంతమైన సంఘటన! మాట మనిషి వ్యక్తిత్వానికి అతిపెద్ద అభివ్యక్తి. మాట ఆచరణకు సోపానం. అందుకే మనిషి ఎప్పుడైనా ఇచ్చిన మాట ప్రకారం తన దాస్యాన్ని నిరూపించుకున్నాడంటే అతను తప్పకుండా స్వర్గానికి యోగ్యతను పొందుతాడు.

మనిషి సత్యాన్ని అంగీకరించకపోవటానికి నిత్యం ప్రధాన కారణంగా నిలిచేది గర్వాహంకారమే. ఆంతర్యంలో అహంకారం తిష్ఠవేసి ఉన్నవారు సత్య సందేశంపై చాలా తీవ్రంగా స్పందిస్తారు. మనసులో అహంకారం లేకుండా ఇతరత్రా మార్గ విహీనతలకు లోనై ఉన్నవారు సత్యానికి విరుద్ధంగా మరీ అంత తీవ్రంగా స్పందించరు. శత్రుత్వంలో కూడా వారు అంత కఠినాత్ములుగా ఉండరు.

87. విశ్వసించిన ప్రజలారా! దేవుడు మీ కోసం ధర్మసమ్మతం (హలాల్) చేసిన పరిశుద్ధమయిన వస్తువులను మీ అంతట మీరుగా నిషేధించుకోకండి. హద్దుమీరకండి. నిశ్చయంగా దేవుడు హద్దుమీరే వారిని ఇష్టపడడు. 88. దేవుడు మీకు ప్రసాదించిన ధర్మసమ్మత మయిన, పరిశుద్ధమయిన వాటిలో నుండి తినండి. మీరు విశ్వసించిన దేవుని యెడల భయభక్తులు కలిగి ఉండండి. 89. మీరు చేసే అర్థంలేని (అనాలోచిత) ప్రమాణాల గురించి దేవుడు మిమ్మల్ని నిలదీయడు. అయితే మీరు దృఢపరచిన ప్రమాణాల గురించి మాత్రం ఆయన మిమ్మల్ని తప్పకుండా నిలదీస్తాడు. ఇలాంటి ప్రమాణాలను భంగపరిస్తే గనక మీరు మీ ఇంటివారికి

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحَرِّمُوْا طَيِّبٰتِ
مَاۤ اَحَلَّ اللّٰهُ لَكُمْ وَلَا تَعْتَدُوْا ؕ اِنَّ
اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ﴿٨٧﴾ وَكُلُوْا مِمَّا
رَزَقَكُمُ اللّٰهُ حَلٰلًا طَيِّبًا ۪ وَّاتَّقُوا اللّٰهَ
الَّذِيْۤ اَنْتُمْ بِهٖ مُؤْمِنُوْنَ ﴿٨٨﴾ لَا
يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْۤ اَيْمَانِكُمْ وَ
لٰكِنْ يُّؤَاخِذُكُمْ بِمَا عَقَّدْتُّمُ الْاَيْمَانَ ۚ
فَكَفَّارَتُهٗۤ اِطْعَامُ عَشَرَةِ مَسٰكِيْنَ مِنْ
اَوْسَطِ مَا تُطْعِمُوْنَ اَهْلِيْكُمْ اَوْ
كِسْوَتُهُمْ اَوْ تَحْرِيْرُ رَقَبَةٍ ؕ فَمَنْ لَّمْ

يَجِدْ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ ۗ ذٰلِكَ
كَفَّارَةُ اَيْمَانِكُمْ اِذَا حَلَفْتُمْ ۗ
وَاحْفَظُوْٓا اَيْمَانَكُمْ ۗ كَذٰلِكَ يُبَيِّنُ
اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٨٩﴾

పెట్టే సగటు అన్నంలాంటిదే పదిమంది నిరుపేదలకు పెట్టాలి. లేదా వారికి బట్టలు పెట్టాలి లేదా ఒక బానిసను విడుదల చేయాలి. ఇవేవీ చేయలేనివారు మూడు దినాల పాటు ఉపవాసం ఉండాలి. మీరు ప్రమాణాలు చేసి (భంగపరచి)నప్పుడు, చెల్లించుకోవలసిన ప్రమాణ పరిహారమిది. మీ ప్రమాణాలను కాపాడుకోండి. ఈ విధంగా దేవుడు తన ఆదేశాలను మీకు విపులీకరిస్తున్నాడు – మీరు కృతజ్ఞతలర్పిస్తారని.

దాసునికీ – దైవానికి మధ్య గల సంబంధం సజీవమైనది. అది మానసిక స్థాయిలో ఏర్పడుతుంది. అదంతా మనోమయమైన సంఘటన. అయితే మతపరమైన పతనం మొదలైన కాలంలో ఈ మనోమయమైన బంధం బలహీనపడిపోయి, బాహ్యపరమైన సాధనాల ద్వారా ఆ లోటును పూరించుకోవాలన్న కోరిక ప్రజల్లో రేకెత్తుతుంది. ప్రాపంచిక భవబంధాలను పరిత్యజించటం కూడా వాటిలో ఒకటి. దీనినే సన్యాసత్వంగా వ్యవహరిస్తారు. మనిషి భౌతిక పదార్థాలకు, వాంఛలకు దూరంగా ఉంటే దైవసామీప్యం సులభంగా పొందవచ్చని ఆశించబడింది. మహాప్రవక్త ప్రియసహచరుల్లోని కొంతమంది కూడా ఈ రకమైన భావాలకు ప్రభావితులయ్యారు. వారు మాంసాహారం తినకూడదని, రాత్రిపూట నిద్రించరాదని నిశ్చయించుకున్నారు. సంసార జంఝాటాలకు దూరంగా ఉండే ఉద్దేశంతో తమను తాము నపుంసకులుగా మార్చుకోవాలనుకున్నారు. కొంత మందైతే ఆ మేరకు ప్రతిజ్ఞ కూడా చేసుకున్నారు. ఈ అతివాదం నుండి వారిని వారించటం జరిగింది. హలాల్ వస్తువులను హరామ్ (నిషిద్ధం)గా చేసుకున్నంత మాత్రాన ఎవరికీ దైవసామీప్యం లభించదని, మనిషి ప్రకృతి పరిమితుల్లో ఉండి చేసే ఆరాధనే సిసలైనదని ప్రబోధించబడింది.

ఇస్లాం ప్రకారం సిసలైన 'సన్యాసత్వం' దైవభీతి (తఖ్వా), కృతజ్ఞతా భావం. తఖ్వా అంటే; మనిషి దేవుడు వారించిన వాటికి దూరంగా ఉండటం అని అర్థం.

ఒక నిషిద్ధమైన వస్తువు ద్వారా రుచి మరగాలని అతని మనసు కోరుతుంది. కాని అతడు దైవభీతి వల్ల ఆగిపోతాడు. అతనికి ఒకరిపై కోపం వస్తుంది. అతన్ని సర్వ నాశనం చేసివేయాలని మనసు కోరుతుంది. కాని దైవభీతి కారణంగా అతను తన సోదరునిపై వినాశకర చర్యకు పూనుకోడు. విచ్చలవిడిగా జీవించాలని అతని మనసు ఉబలాట పడుతుంది. కాని దేవుడు నిలదీస్తాడన్న భావన అతన్ని కట్టి పడేస్తుంది. అంతే, అతను దేవుడు విధించిన హద్దులకు కట్టుబడి పోతాడు. ఇదే సహనం, కృతజ్ఞతాభావం. మనిషికి ఏదైనా ప్రాపంచిక వస్తువు లభిస్తుంది. ఆరోగ్య సంపద, సిరిసంపద, అధికారం, పదవి, సాధనా సంపత్తులు, పేరు ప్రతిష్ఠలు మొదలగునవి ప్రాప్తిస్తాయి. కాని అతను ఆత్మ స్తుతికి, గర్వాహంకారానికి లోనవ కుండా ప్రతిదానిని దైవకానుకగా భావించి, దేవుని మహోపకారాన్ని అంగీకరిస్తాడు. తత్ఫలితంగా అతనిలో వినమ్రత ఉట్టి పడుతుంది. మనసు కృతజ్ఞతా భావంతో నిండిపోతుంది. ఈ భావమే అతనిలో దైవానుబంధం పెంచుతుంది. దైవానికి భయ పడటం వల్లనూ, కృతజ్ఞతాంజలి ఘటించటం వల్లనూ మనిషికి దైవసామీప్యం ప్రాప్తమవుతుంది. ఐహిక వస్తువుల పట్ల అనాసక్తత కొంత వరకు వాంఛనీయమే. అయితే ఈ అనాసక్తత మానసికమైనదే గాని శారీరకమైనది కారాదు.

90. ఓ విశ్వాసులారా! మద్యం, జూదం, దైవేతర పీఠాలు, బాణాల ద్వారా అదృష్టాన్ని పరీక్షించుకోవటం – ఇవన్నీ దుర్గంధభరితమయిన పైశాచిక పనులు. కనుక వాటికి దూరంగా ఉండండి – కృతార్థులవుతారు. 91. మద్యం, జూదాల ద్వారా మీ మధ్య విరోధాన్ని, వైషమ్యాన్ని నాటాలని, మిమ్మల్ని దైవ ధ్యానం నుండి, నమాజ్ నుండి నిరో ధించాలని షైతాన్ కోరుకుంటున్నాడు. మరైతే మీరు వీటిని మానుకుంటారా?

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِنَّمَا الْخَمْرُ
وَالْمَيْسِرُ وَ الْاَنْصَابُ وَ الْاَزْلَامُ
رِجْسٌ مِّنْ عَمَلِ الشَّيْطٰنِ فَاجْتَنِبُوْهُ
لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝٩٠ اِنَّمَا يُرِيْدُ
الشَّيْطٰنُ اَنْ يُّوْقِعَ بَيْنَكُمُ الْعَدَاوَةَ
وَالْبَغْضَآءَ فِي الْخَمْرِ وَ الْمَيْسِرِ
وَيَصُدَّكُمْ عَنْ ذِكْرِ اللّٰهِ وَعَنِ الصَّلٰوةِ
فَهَلْ اَنْتُمْ مُّنْتَهُوْنَ ۝٩١ وَاَطِيْعُوا اللّٰهَ

وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا ۚ فَإِن
تَوَلَّيْتُمْ فَاعْلَمُوا أَنَّمَا عَلَىٰ رَسُولِنَا
الْبَلَاغُ الْمُبِينُ ﴿٩٢﴾ لَيْسَ عَلَى الَّذِينَ
آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ جُنَاحٌ فِيمَا
طَعِمُوا إِذَا مَا اتَّقَوا وَّآمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ ثُمَّ اتَّقَوا وَّآمَنُوا ثُمَّ اتَّقَوا
وَّأَحْسَنُوا ۗ وَاللَّهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿٩٣﴾

92. దేవునికి విధేయత చూపండి, దైవ
ప్రవక్తకు విధేయులై ఉండండి. (చెడు
లను) విడనాడండి. ఒకవేళ మీరు
విముఖత చూపేటట్లయితే, మా ప్రవక్త
బాధ్యతల్లా విషయాన్ని విడమరచి
చెప్పటం వరకేనని తెలుసుకోండి. 93.
ఎవరయితే విశ్వసించి, సదాచరణ
చేశారో, వారు పూర్వం తిన్నదాని
గురించి అభిశంసించటం జరగదు.
అయితే వారు ఇకమీదట భయభక్తులతో
మెలగాలి, విశ్వసించి మంచిపనులు
చేయాలి. ఆపైన కూడా దైవభీతి
పరులుగా, విశ్వాసులుగా రాణించాలి.
దరిమిలా ధర్మపరాయణులుగా, సదా
చార సంపన్నులుగా నెగ్గుకురావాలి –
దేవుడు సదమరవర్తనులను అమితంగా
ఇష్టపడతాడు.

---

మద్యపానం, జూదం, దైవేతరుల దాస్యానికి ఉద్దేశించిన మందిరాలు, లేదా వేరొకరి పేరిట జరిగే బలిదానాలు, పాచికల, బాణాల ద్వారా అదృష్టాన్ని పరీక్షించుకోవటం, దైవేతరుల సహాయాన్ని కోరటం – ఇవన్నీ పరమ నీచమైన పైశాచిక పోకడలు. ఈ పనులు మనిషిని నైతికంగా అధోగతికి చేరుస్తాయి. అతనిలో సోమరితనాన్ని, పిరికితనాన్ని పెంచుతాయి. మద్యపానం మనిషిలోని సునిశితమైన దృష్టిని క్షీణింపజేస్తుంది. జూదం నిస్వార్ధ భావాన్ని పొట్టన బెట్టుకుంటుంది. అలాగే దైవేతర ఆస్థానాలు, పాచికల ద్వారా జోస్యం వంటివి మనిషిని అనుమానాల అయ్యగానూ, సందేహాల స్వామిగానూ తయారుచేస్తాయి.

కాగా; ఇస్లాం మనిషిని దైవధ్యానం చేసేవానిగా, దైవారాధన చేసే వానిగా మలచగోరుతుంది. అతను దైవ విధేయుడుగా, ప్రవక్త విధేయుడుగా రాణించాలని అభిలషిస్తుంది. ఈ పనుల కొరకు మనిషిలో చిత్తశుద్ధి అవసరం. అయితే పైన

ప్రస్తావించబడిన పనులు మనిషిలోని చిత్తశుద్ధిని, సంకల్ప నిరతిని హరిస్తాయి. ఇస్లాం మనిషిలో యదార్థాలను అవలోకనం చేయగల అవగాహనా శక్తిని సృజించగోరుతుంది. కాగా; మద్యం మనిషిని మత్తులో ముంచెత్తి అతనిలోని విచక్షణా జ్ఞానాన్ని కాలరాస్తుంది. మనిషి ఆధిభౌతిక తత్వాన్ని జయించి ఉన్నత మానవతా శిఖరాలను అధిరోహించాలని ఇస్లాం కోరుకుంటుంది. కాని జూదం మనిషిని పచ్చి స్వార్థప్రియునిలా చేసి, అతనిని నేరాలకు పాల్పడేలా తయారుచేస్తుంది. యదార్థాల ప్రాతిపదికపై మనిషిని నిలబెట్టాలని ఇస్లాం కాంక్షిస్తుంది. కాని దైవేతర ఆస్థానాలు, పాచికల ద్వారా జోస్యం మనిషిని మూఢనమ్మకాల అంధకార లోయల్లో పడవేస్తాయి.

మద్యసేవనం నీతిబాహ్యతకు పురికొల్పితే, జూదమేమో స్వార్థబుద్ధిని ప్రేరేపిస్తుంది. ఇవి రెండూ చెడుగుకు మూలాలే. నీతి బాహ్యత, సిగ్గుమాలిన తనం పెచ్చరిల్లినపుడు మనుషులు ఎదుటివారి మానమర్యాదలను గురించి అస్సలు ఆలోచించరు. ఇతరుల దగ్గర ఉన్న వస్తువును వస్తువుగా భావించరు. ఇలాంటివారు అన్యాయం, అత్యాచారం విషయంలో అవధులు మీరిపోతారు. అలాగే జూదం దోపిడీకి నిలువెత్తు నిదర్శనం! స్వార్థబుద్ధికి వికృత స్వరూపం!! ఎందుకంటే జూదరిగా మారినవాడు ఎందరినో దోచుకుని తన జోలె నింపుకోవాలనుకుంటాడు. ఎన్నో కొంపలను కూల్చివేసి తన కోసం అందమైన భవంతిని కట్టాలనుకుంటాడు. ఇక త్రాగుబోతు అంటారా, ఇతరుల కళ్ళల్లో ఉన్న ఆవేదనను, కన్నీటిని అతను కానలేడు. ఇలాంటివారు ఏ సమాజంలోనైనా ఏకత్రమవుతే అక్కడ అపనమ్మకాల వాతావరణం ఏర్పడుతుంది. అక్కడ పరస్పర ఆరోపణలు, పరస్పర సంఘర్షణ, వైరభావం తప్ప మరొకటి పరిఢవిల్లజాలదు.

94. ఓ విశ్వాసులారా! దేవుడు మీ చేతులకు, మీ బల్లెములకు ఎదురుగా ఉన్న వేట ద్వారా మిమ్మల్ని పరీక్షకు లోను చేస్తాడు – తద్వారా తనను చూడ కుండానే భయపడేవారెవరో తెలుసు కోవటానికి. ఇక దీని తరువాత కూడా అతిక్రమించేవానికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది. 95. విశ్వాసులారా! మీరు ఇహ్రామ్ దీక్షబూని ఉన్నప్పుడు వేట జంతువులను చంపకండి. మీలో ఎవర యినా తెలిసి కూడా ఇలా చేసినట్లయితే,

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَيَبْلُوَنَّكُمُ ٱللَّهُ
بِشَىْءٍ مِّنَ ٱلصَّيْدِ تَنَالُهُۥٓ أَيْدِيكُمْ وَ
رِمَاحُكُمْ لِيَعْلَمَ ٱللَّهُ مَن يَخَافُهُۥ
بِٱلْغَيْبِ ۚ فَمَنِ ٱعْتَدَىٰ بَعْدَ ذَٰلِكَ فَلَهُۥ
عَذَابٌ أَلِيمٌ ﴿٩٤﴾ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟
لَا تَقْتُلُوا۟ ٱلصَّيْدَ وَأَنتُمْ حُرُمٌ ۚ وَمَن

قَتَلَهُ مِنْكُمْ مُتَعَمِّدًا فَجَزَآءٌ مِّثْلُ مَا
قَتَلَ مِنَ النَّعَمِ يَحْكُمُ بِهٖ ذَوَا عَدْلٍ
مِّنْكُمْ هَدْيًا بٰلِغَ الْكَعْبَةِ اَوْ كَفَّارَةٌ
طَعَامُ مَسٰكِيْنَ اَوْ عَدْلُ ذٰلِكَ صِيَامًا
لِّيَذُوْقَ وَبَالَ اَمْرِهٖ ؕ عَفَا اللّٰهُ عَمَّا
سَلَفَ ؕ وَمَنْ عَادَ فَيَنْتَقِمُ اللّٰهُ مِنْهُ ؕ وَ
اللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿۹۵﴾

అతను చంపిన జంతువుకు బదులుగా అటువంటి జంతువునే (పరిహారంగా) సమర్పించుకోవాలి. దానిని మీలోని ఇద్దరు న్యాయశీలురు నిర్ణయించాలి. ఈ నజరానాను కాబాకు చేర్చాలి. లేదా దానికి పరిహారంగా కొంతమంది పేద లకు అన్నం పెట్టాలి లేదా దానికి సమానంగా ఉపవాసాలు ఉండాలి – తాను చేసిన తప్పిదానికి శిక్షను చవి చూసేందుకు ఇది విధించబడింది. గతంలో జరిగిన దానిని దేవుడు మన్నిం చాడు. ఎవరయినా మళ్లీ అదే చేష్టకు పాల్పడితే దేవుడు అతనిపై ప్రతీకారం తీర్చుకుంటాడు. దేవుడు అన్నింటిపై ఆధిపత్యం గలవాడు, ప్రతీకారం తీర్చు కునేవాడూను.

---

హజ్జ్ లేదా ఉమ్రహ్ కొరకు వెళ్ళేవారు కాబా గృహాన్ని చేరుకోక ముందే నిర్ధారిత స్థలాలలో ఇహ్రామ్ కట్టుకోవలసి ఉంటుంది. ఆ తరువాత కాబా చేరుకునే వరకూ వేట జంతువులు కనబడినా, పక్షులు కనబడినా, వాటిని సులభంగా వేటాడే అవకాశం ఉన్నా వేటాడటం నిషిద్ధం (హరామ్). అతను స్వయంగా వేటాడినా లేక వేటాడటంలో ఇతరులకు తోడ్పడినా – ఇవి రెండు కూడా ఇహ్రామ్ స్థితిలో నిషిద్ధమే. ఉల్లేఖనాల ప్రకారం ఈ సూక్తి హుదైబియా ప్రయాణం సందర్భంగా అవతరించింది. ముస్లింలు అప్పుడు 'ఉమ్రహ్' చేసే సంకల్పంతో ఇహ్రామ్ దీక్ష బూని ఉన్నారు. ఆ సమయంలో పక్షులు, జంతువులు పెద్ద సంఖ్యలో తారసపడ్డాయి. బాణాల ద్వారా గాని, ఈటెల ద్వారా గాని వాటిని చాలా సులువుగా వేటాడే అవకాశం అది. ముస్లింలు తమ అవసరం దృష్ట్యా వేటాడాలని కూడా కోరుకున్నారు. కాని దైవాజ్ఞ అవతరించగానే వారంతా ఆగిపోయారు.

ఈ ఆజ్ఞలోని అసలు ఉద్దేశం "అల్లాహ్‌ను చూడకుండానే అల్లాహ్‌కు భయపడేవారెవరో అల్లాహ్ చూడదలిచాడు" అనేదే. ప్రపంచంలో మనిషిని వసింపజేసి దేవుడు అతని కంటికి కనిపించకుండా పోయాడు. ఇప్పుడు తనను చూడక పోయినప్పటికీ, సర్వశక్తులుగల దైవాన్ని చూస్తున్నట్లుగా మసలుకునే వాడెవడో

ఆయన చూడదలుస్తున్నాడు. దైవాన్ని పొందిన మీదట కూడా నిర్లక్ష్యంగా, నిర్భయంగా వ్యవహరించేవాడెవడో కూడా ఆయన చూడదలిచాడు. హజ్జ్ దినాలలో ఈ విషయం బాగా అనుభవంలోకి వస్తుంది. ఆ కొద్ది దినాలు మనిషికి కఠిన పరీక్షగా ఉంటాయి. విస్తృత ప్రాతిపదికపై మానవ సంబంధాలు ఏర్పడినపుడు ఒండొకరి వ్యవహారశైలి ఎలా ఉంటుందో బయట పడుతుంది. ఒకరి ద్వారా మరొకరికి అవాంఛనీయాలు ఎదురవుతాయి. ఒకరి ద్వారా ఇంకొకరికి నష్టం కలిగేలా ఉంటుంది. మనిషిలో ప్రతీకార భావన చోటు చేసుకుంటుంది. ఎదుటి వాడిని అవమాన పరిచే మాటలు చెప్పాలని మనసు పురికొల్పుతుంది. అప్పుడు ఒక వ్యక్తి దైవభీతి వల్ల తన నోటిని అదుపులో ఉంచుకుంటాడు. తన వల్ల ఎదుటి వానికి నష్టం జరగకుండా తన చేతులను ఆపుకుంటాడు. మరొక వ్యక్తి తనకు అవకాశం చిక్కగానే ఎదుటి వ్యక్తిని కించపరుస్తాడు. అతనిపై చేయి చేసుకుంటాడు. వారిలో మొదటి వ్యక్తి అల్లాహ్‌ను చూడకపోయినప్పటికీ ఆయనకు భయపడుతున్నానని నిరూపించుకున్నాడు. రెండవ వ్యక్తి తద్భిన్నమయిన వాడుగా నిరూపించుకున్నాడు. మొదటి వ్యక్తి కొరకు దేవుని వద్ద అసంఖ్యాకమైన బహుమానాలు ఉన్నాయి. రెండవ వ్యక్తి కొరకు బాధాకరమైన శిక్ష ఉంది.

---

96. మీ కొరకు సముద్రపు వేట, దాన్ని తినటం ధర్మసమ్మతం (హలాల్) చేయ బడింది. మీ ప్రయోజనార్థం, మీ పయన బృందాల కోసం కూడా. అయితే మీరు ఇహ్రామ్ దీక్షలో ఉన్నప్పుడు నేలపై చేసే వేట మాత్రం మీకు నిషిద్ధమే. దైవానికి భయపడండి. ఆయన వద్దకే మీరు హాజరుపరచబడతారు. 97. పవిత్ర గృహమైన కాబాను దేవుడు ప్రజలు నిలదొక్కుకునే సాధనంగా చేశాడు. ఇంకా–పవిత్ర మాసాలను, ఖుర్బానీ పశువులను, మెడలలో పట్టాలు వేయ బడిన పశువులను కూడా. ఇదంతా ఎందుకంటే; భూమ్యాకాశాలలో ఉన్న

أُحِلَّ لَكُمْ صَيْدُ الْبَحْرِ وَطَعَامُهٗ مَتَاعًا
لَّكُمْ وَلِلسَّيَّارَةِ ۚ وَحُرِّمَ عَلَيْكُمْ صَيْدُ
الْبَرِّ مَا دُمْتُمْ حُرُمًا ۗ وَاتَّقُوا اللّٰهَ
الَّذِيْٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ﴿٩٦﴾ جَعَلَ اللّٰهُ
الْكَعْبَةَ الْبَيْتَ الْحَرَامَ قِيٰمًا لِّلنَّاسِ
وَالشَّهْرَ الْحَرَامَ وَ الْهَدْيَ
وَالْقَلَآئِدَ ۗ ذٰلِكَ لِتَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ وَ
اَنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿٩٧﴾ اِعْلَمُوْٓا

اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ وَ اَنَّ اللّٰهَ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٩٨﴾ مَا عَلَى الرَّسُوْلِ اِلَّا
الْبَلٰغُ ؕ وَ اللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ وَ مَا
تَكْتُمُوْنَ ﴿٩٩﴾ قُلْ لَّا يَسْتَوِى الْخَبِيْثُ وَ
الطَّيِّبُ وَ لَوْ اَعْجَبَكَ كَثْرَةُ الْخَبِيْثِ ۚ
فَاتَّقُوا اللّٰهَ يٰۤاُولِى الْاَلْبَابِ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿١٠٠﴾ ع

దంతా దైవానికి తెలుసనీ, ఆయనకు అన్ని విషయాల పరిజ్ఞానం ఉందన్న సంగతి మీరు తెలుసుకోవాలనీని. 98. తెలుసుకోండి! దేవుని శిక్ష చాలా కఠినమయినది. మరైతే దేవుడు అమితంగా క్షమించేవాడు, అపారంగా కనికరించేవాడు కూడా. 99. ప్రవక్త బాధ్యతల్లా సందేశాన్ని చేరవేయటమే. మీరు వ్యక్తపరిచేది, గోప్యంగా ఉంచేదీ – అంతా దేవునికి తెలుసు. 100. వారికి చెప్పు : అశుద్ధమయినది, పరిశుద్ధమయినది (రెండూ) ఎన్నటికీ సమానం కాలేవు – అశుద్ధమయిన వస్తువులు పుష్కలంగా ఉండటం నీకు బాగా అనిపించినప్పటికీ! కనుక ఓ విజ్ఞులారా! దైవానికి భయపడండి. తద్వారా మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది.

'ఇహ్రామ్' స్థితిలో వేటాడటం నిషిద్ధమే. అయితే సముద్రమార్గాల ద్వారా కాబా గృహ సందర్శనకు బయలుదేరిన వారికి వేట ధర్మసమ్మతమే. అంటే వారు జలచరాలను వేటాడవచ్చు, వాటిని తినవచ్చు. ఎందుకంటే, దేవుడు ఇహ్రామ్ స్థితిలో వేటను పరీక్షించే నిమిత్తమే నిషేధించాడు గాని మరొక ఉద్దేశంతో కాదు. మనిషిని పరీక్షించేందుకు దేవుడు సంకేత ప్రాయంగా కొన్నింటిని నిర్ధారించాడు. అందుకే మహాప్రవక్త ముహమ్మద్(స) పరీక్షగా ఉన్న కొన్ని వస్తువులకు సంబంధించి, అవి ప్రజలకు కంటకం కారాదన్న ఉద్దేశంతో శాసనంలో సడలింపుల వైఖరిని అవలంబించారు. ఎందుకంటే సముద్ర ప్రయాణంలో ఆహార సామగ్రి లేనపుడు మనిషి తన జీవితాన్ని నిలుపు కోవటానికి జలచరాలను వేటాడటం వినా మార్గాంతరం ఉండదు.

'కాబా' ఇస్లాంకు, ఇస్లామీయ సమాజానికి కేంద్రస్థానం. నమాజు సందర్భంగా కాబా వైపు అభిముఖమవటం తప్పనిసరిగా చేసి, అల్లాహ్ ఒక్కో ముస్లింను కాబా కేంద్రంతో అనుసంధానం చేశాడు. హజ్జ్ రూపంలోనయితే దానిని ఇస్లాం యొక్క

అంతర్జాతీయ సమ్మేళనంగా చేశాడు. కాబా సందర్శన క్రింద ఏ ఏ చిహ్నాలను గౌరవించాలని సూచించటం జరిగిందో దానికి ప్రధాన కారణం వాటి స్వయం పవిత్రత కాదు. మనిషిని పరీక్షించేందుకే ఈ సంకేతాలున్నాయి. దాసుడు ఈ చిహ్నాలకు సంబంధించి దైవాజ్ఞను నెరవేరుస్తున్నప్పుడు, అల్లాహ్ తన కంటికి కానరాకపోయినప్పటికీ ఆయన నిత్య సజీవుడుగా ఉన్నాడనే యదార్థం అతని మదిలో మెదలుతుంది. ఆయన ఆజ్ఞాపిస్తున్నాడని, ఆయన దాసులను పర్యవేక్షిస్తున్నాడని, ఆయన తమ కార్యకలాపాలన్నింటినీ కనిపెట్టుకుని ఉన్నాడని భావిస్తాడు. ఈ భావనే మనిషిలో దైవభీతిని సృజిస్తుంది. అది జీవితపు అన్ని ఘట్టాలలోనూ అతనిని సిసలైన దాసునిగా మలుస్తుంది.

మానవుని బలహీనత ఏమిటంటే అతను ఎక్కడ సాధనాసంపత్తులు ఎక్కువగా ఉంటే, జనసందోహం ఏ వైపున అధికంగా ఉంటే దానిని ముఖ్యమైనదిగా తలపోస్తాడు. కాని దైవ సన్నిధిలో పరిమాణానికి ఎలాంటి ప్రాధాన్యత లేదు. వస్తువు నాణ్యతకు, వైనానికి మాత్రమే ఆయన దృష్టిలో ప్రాధాన్యత ఉంటుంది. ఎవరైతే 'ఎక్కువ' వైపు పరుగులు తీసి, 'తక్కువ'ను ఉపేక్షిస్తున్నారో వారు తమ అతి తెలివిని ప్రదర్శిస్తున్నారు. కాని వాస్తవికత దృష్ట్యా అది అత్యంత అవివేకం. దైవభీతితో తన వైఖరిని నిర్ధారించుకునేవాడే సఫలీకృతుడు గాని ప్రాపంచిక లాభనష్టాలను చూసి తన విధి విధానాన్ని నిర్ణయించుకునే వాడు ఎంత మాత్రం కాదు.

101. విశ్వసించిన ప్రజలారా! బహిర్గతం చేస్తే మీకు సయితం బాధ కలిగించే విషయాలను గురించి ప్రశ్నించకండి. అయితే ఖుర్ఆన్ అవతరించే సమయంలో గనక మీరు వాటికి సంబంధించిన ప్రశ్నలు వేస్తే, అవి మీకు విశదీకరించబడతాయి. దేవుడు (లోగడ జరిగిన) వాటిని మన్నించాడు. దేవుడు క్షమాశీలుడు, సహనశీలుడు. 102. మీకు పూర్వం కూడా ఒక వర్గం వారు ఇలాంటి (అధిక) ప్రశ్నలే వేశారు. తరువాత వారే వాటిని తిరస్కరించారు. 103. దేవుడు బహీరా, సాయిబా, వసీలా, హామ్ (వంటి విగ్రహాల పేర

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَسْأَلُوا عَنْ
أَشْيَاءَ إِنْ تُبْدَ لَكُمْ تَسُؤْكُمْ وَإِنْ
تَسْأَلُوا عَنْهَا حِينَ يُنَزَّلُ الْقُرْآنُ
تُبْدَ لَكُمْ عَفَا اللَّهُ عَنْهَا وَاللَّهُ غَفُورٌ
حَلِيمٌ ﴿١٠١﴾ قَدْ سَأَلَهَا قَوْمٌ مِنْ قَبْلِكُمْ ثُمَّ
أَصْبَحُوا بِهَا كَافِرِينَ ﴿١٠٢﴾ مَا جَعَلَ اللَّهُ
مِنْ بَحِيرَةٍ وَلَا سَائِبَةٍ وَلَا وَصِيلَةٍ وَ
لَا حَامٍ وَلَٰكِنَّ الَّذِينَ كَفَرُوا
يَفْتَرُونَ عَلَى اللَّهِ الْكَذِبَ وَ

జంతువులను వదలిపెట్టటం)ను విధించ లేదు. కాని తిరస్కారానికి పాల్పడినవారే దేవునికి అసత్యాలను ఆపాదిస్తున్నారు. వారిలో అనేకులు వివేకవంతులు కారు. 104. 'దేవుడు అవతరింపజేసిన దాని వైపునకు, దైవప్రవక్త వైపునకు రండి' అని వారితో అనబడినప్పుడు, 'మా పెద్దలు అవలంబిస్తూ ఉండగా మేము చూసినదే మాకు చాలు' అని వారంటారు. ఏమిటి, వారి పెద్దలు ఏమీ ఎరుగని వారైనప్ప టికీ, వారు సన్మార్గాన లేకపోయినప్పటికీ (వీరు వారినే ఆదర్శంగా తీసు కుంటారా)? 105. ఓ విశ్వాసులారా! మీరు మీ స్వయం గురించి ఆలోచిం చండి. మీరు గనక సన్మార్గాన ఉంటే, ఇతరులు మార్గభ్రష్టులవటం వల్ల మీకు వాటిల్లే నష్టం ఏమీ ఉండదు. ఎట్టకేలకు మీరంతా దేవుని వద్దకే మరలిపోవలసి ఉన్నది. అప్పుడాయన మీరేమేమి చేస్తూ ఉండేవారో తెలుపుతాడు.

أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿١٠٣﴾ وَإِذَا قِيلَ
لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنزَلَ اللَّهُ وَإِلَى
الرَّسُولِ قَالُوا حَسْبُنَا مَا وَجَدْنَا عَلَيْهِ
آبَاءَنَا ۚ أَوَلَوْ كَانَ آبَاؤُهُمْ لَا
يَعْلَمُونَ شَيْئًا وَلَا يَهْتَدُونَ ﴿١٠٤﴾ يَا أَيُّهَا
الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنفُسَكُمْ ۖ لَا
يَضُرُّكُم مَّن ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ ۚ إِلَى
اللَّهِ مَرْجِعُكُمْ جَمِيعًا فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ
تَعْمَلُونَ ﴿١٠٥﴾

హజ్జ్ ఆదేశం అవతరించినపుడు దైవప్రవక్త ముహమ్మద్(స) తన సహచరులను ద్దేశించి ప్రసంగిస్తూ, "ప్రజలారా! హజ్జ్ చేయటం మీపై విధిగా చేయబడింది" అన్నారు. ఇది విని బనీ అసద్‌కు చెందిన ఒక వ్యక్తి నిలబడి, 'ఓ దైవప్రవక్తా(స) ఇది ఏటేటా ఉంటుందా'? అని ప్రశ్నించాడు. అతని ప్రశ్న విని దైవప్రవక్త(స) కోపగించుకున్నారు. ఆయన ఇలా అన్నారు: "ఎవరి ఆధీనంలో నా ప్రాణముందో ఆ శక్తి స్వరూపుని సాక్షిగా! నేను గనక 'అవును' అని అన్నానంటే అది ప్రతి సంవత్సరం విధిగా చేయబడుతుంది. మరి మీరు ఏటేటా దానిని చేయలేరు. తరువాత మీరు ఆజ్ఞను నిరాకరిస్తారు. కాబట్టి నేను విడిచిపెట్టిన దానిని మీరూ విడిచి పెట్టండి. నేను దేని గురించి అయినా ఆజ్ఞాపిస్తే దానిని చేయండి. నేను దేని నుండ యినా ఆపితే ఆగిపోండి". (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఖుర్ఆన్ అవతరణా కాలంలో అనవసర ప్రశ్నలు వేయరాదని ఆదేశించ బడింది. ఈ ఆదేశం నేటికీ వర్తిస్తుంది. ఏ ఆదేశం ఏ విధంగా వచ్చిందో దానిని అదేవిధంగా శిరసావహించాలి. అధిక ప్రశ్నలు వేసి, కూపీలు లాగి అనవసరమైన చిక్కుల్ని సృష్టించుకోరాదు. క్లుప్తంగా ఉన్న ఆజ్ఞను సాగదీయటానికి యత్నించటం, విస్తారంగా ఉన్నదానికి కొన్ని పరిమితులు విధించాలనుకోవటం, అనిశ్చితంగా ఉన్న దానిని నిశ్చితంగా మార్చాలనుకోవటం, షరీఅత్తో చెలగాటమే. దీని నుండి దైవం మరియు దైవప్రవక్త వారించారు.

ఏ సమాజంలోనయినా గతించిన పుణ్య పురుషులు, ఒక సుదీర్ఘ కాలం తరువాత పవిత్ర స్థాయిని సంతరించుకుంటారు. ధర్మంలో అనేక మార్గ విహీన చేష్టలు ఆ పుణ్య పురుషుల పేరుతోనే నిర్వహించబడతాయి. కడకు ఆ మహనీయులు గొర్రెలను, ఒంటెలను గౌరవించాలన్న ఆచారాన్ని నెలకొల్పి ఉన్నా, తరువాతి తరాల వారు ఏ మాత్రం ముందూ వెనుకా ఆలోచించకుడా వాటిని ఆచరిస్తారు. గతంలో 'పవిత్రత' పేరిట నెలకొల్పబడిన ఆచారాలు అంత గట్టిగా వ్రేళ్లూనుకుని ఉంటాయి మరి! వాటిని కూకటి వ్రేళ్లతో పెకలించటం అంత సులభం కాదు. మనిషిలో విశ్వాస బలిమిని పాదుగొల్పినపుడే, తాను ఏదో ఒకనాడు తన ప్రభువు ఎదుట నిలబడి జవాబు ఇచ్చుకోవలసి ఉందన్న భావన గట్టిగా నాటుకున్నప్పుడే మనిషి ఈ భ్రమల వలయం నుండి బయటపడగలుగుతాడు. అలాంటి వ్యక్తి రేపు మరణానంతరం ఒప్పుకోక తప్పని చేదు నిజాన్ని నేడే ఒప్పుకుంటాడు. ఆనాడు ఒప్పుకోవటం వల్ల ఒరిగేదేమీ ఉండదు కదా!

106. ఓ విశ్వాసులారా! మీలో ఎవరి కయినా మరణ ఘడియ ఆసన్నమై అతను వీలు ప్రకటించదలిస్తే, ఆ సమయంలో మీలోని ఇద్దరు న్యాయశీలురయిన వ్యక్తులు దానికి సాక్షులుగా ఉండాలి లేదా ఒకవేళ మీరు ప్రయాణంలో ఉండగా మీకు మరణ విపత్తు ఎదురయి నట్లయితే, మీలోని అన్యులిద్దరిని కూడా సాక్షులుగా తీసుకోవచ్చు. ఒకవేళ మీకు వారి సాక్ష్యంపై ఏదన్నా సందేహం ఉంటే, ఆ సాక్షులిద్దరినీ నమాజ్ అనం తరం ఆపుకోండి. వారిద్దరూ దేవునిపై

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا شَهَادَةُ بَيْنِكُمْ إِذَا
حَضَرَ أَحَدَكُمُ الْمَوْتُ حِينَ الْوَصِيَّةِ
اثْنَانِ ذَوَا عَدْلٍ مِّنكُمْ أَوْ آخَرَانِ مِنْ
غَيْرِكُمْ إِنْ أَنتُمْ ضَرَبْتُمْ فِي الْأَرْضِ
فَأَصَابَتْكُم مُّصِيبَةُ الْمَوْتِ
تَحْبِسُونَهُمَا مِن بَعْدِ الصَّلَاةِ فَيُقْسِمَانِ
بِاللَّهِ إِنِ ارْتَبْتُمْ لَا نَشْتَرِي بِهِ ثَمَنًا وَ

لَوْ كَانَ ذَا قُرْبٰى ۙ وَلَا نَكْتُمُ شَهَادَةَ ۙ
اللّٰهِ اِنَّآ اِذًا لَّمِنَ الْاٰثِمِيْنَ ﴿١٠٦﴾ فَاِنْ
عُثِرَ عَلٰٓى اَنَّهُمَا اسْتَحَقَّآ اِثْمًا فَاٰخَرٰنِ
يَقُوْمٰنِ مَقَامَهُمَا مِنَ الَّذِيْنَ اسْتَحَقَّ
عَلَيْهِمُ الْاَوْلَيٰنِ فَيُقْسِمٰنِ بِاللّٰهِ
لَشَهَادَتُنَآ اَحَقُّ مِنْ شَهَادَتِهِمَا وَمَا
اعْتَدَيْنَآ ۖ اِنَّآ اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿١٠٧﴾
ذٰلِكَ اَدْنٰٓى اَنْ يَّاْتُوْا بِالشَّهَادَةِ عَلٰى
وَجْهِهَآ اَوْ يَخَافُوْٓا اَنْ تُرَدَّ اَيْمَانٌۢ
بَعْدَ اَيْمَانِهِمْ ۗ وَاتَّقُوا اللّٰهَ
وَاسْمَعُوْا ۗ وَاللّٰهُ لَا يَهْدِى الْقَوْمَ
الْفٰسِقِيْنَ ﴿١٠٨﴾

ప్రమాణం చేసి ఇలా చెప్పాలి : "మేము మూల్యానికి బదులుగా దీనిని (సాక్ష్యాన్ని) అమ్ముకునేవారం కాము – అతను మా సమీపబంధువు అయినాసరే. మేము దేవుని సాక్ష్యాన్ని దాచివుంచే వారమూ కాము. మేముగాని అలా చేస్తే పాపాత్ములలో చేరిపోతాము." 107. తరువాత వారిరువురూ హక్కు కాజేశారని తెలిస్తే, వారి స్థానంలో హక్కు కాజెయ్యబడిన వారిలోని ఇద్దరు వ్యక్తులు నిలబడి, దేవునిపై ప్రమాణం చేస్తూ, "మా సాక్ష్యం వారిద్దరి సాక్ష్యంకన్నా సత్యబద్ధమైనది. మేము ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడలేదు. మేము గాని అలా చేసి ఉంటే దుర్మార్గుల్లో చేరిన వారమవుతాము" అని చెప్పాలి. 108. ప్రజలు సాక్ష్యం సరిగ్గా ఇవ్వటానికి అనువైన పద్ధతి ఇది. లేదా తమ ప్రమాణం ఎదుటివారి ప్రమాణాల తరువాత ఎక్కడ బెడిసికొడుతుందోనన్న భయమన్నా కనీసం వారికి ఉంటుంది. దేవునికి భయపడండి. (చెప్పింది శ్రద్ధగా) వినండి. అవిధేయ జనులకు దేవుడు మార్గదర్శనం చేయడు.

---

ఒక వ్యక్తి ప్రయాణంలో ఉన్నాడు. అతని వద్ద ధనం ఉంది. దారిలో అతనికి మరణ ఘడియలు ఆసన్నమయ్యాయి. అప్పుడు అతనికి సమీపంలో ఇద్దరు ముస్లింలు ఉంటే, వారికి తన ధనాన్ని అప్పగించి, దానికి సంబంధించి వసీయతు (వీలునామ) చేయాలి. ఒకవేళ ఆ సమయంలో ఇద్దరు ముస్లింలు లభ్యం కాకపోతే ఇద్దరు ముస్లిమేతరులను ఎంపిక చేసుకుని ఆ వ్యవహారం వారికి అప్పగించాలి. ఆ ఇద్దరు వ్యక్తులు ఆ మృతుని వారసులకు ఆ సొమ్మును ఇచ్చివేయాలి. ఆ క్షణంలో వారసులకు ఆ ఇద్దరు వ్యక్తులు చెబుతున్న దానిపై ఏదన్నా అనుమానం వస్తే,

నమాజు అనంతరం ఆ ఇరువురు సాక్షుల్ని మస్జిదులో ఆపుకుని, ముస్లిముల సమక్షంలో వారిచేత ప్రమాణం చేయించాలి. మృతుని తరఫున తాము చెప్పేదంతా నిజం అని ఆ ఇరువురు వ్యక్తులు దేవునిపై ప్రమాణం చేసి మరీ చెప్పాలి. ఒకవేళ వారసులు అప్పటికీ వారి మాటలను నమ్మకపోతే, వారసుల తరఫున ఇరువురు వ్యక్తులు ప్రమాణం చేసి స్టేట్‌మెంట్ ఇవ్వాలి. అప్పుడు వారి ప్రమాణం ఆధారంగా తీర్పు ఇవ్వబడుతుంది. ద్రోహబుద్ధి గల వారు ద్రోహం చేయడానికి సాహసించరాదనే వారసులకు కీలకమైన ఈ హక్కు ఇవ్వబడింది.

దైనందిన వ్యవహారాలలో మనిషి విస్తృత జీవితానికి గుణపాఠంగా ఉండే ఆదేశాలు ఇవ్వాలని షరీఅతు వాంఛించటం ప్రత్యేకంగా గమనార్హం. ఒక వ్యక్తి మరణించిన పిదప అతని సొమ్ము అతని హక్కుదారులకు చెందాలనేది, కుటుంబ పరమైన, ఆర్థికమైన వ్యవహారం. అయితే దీనిని రెండు ముఖ్య విషయాల శిక్షణా సాధనంగా చేయటం జరిగింది. ఒకటి: వ్యవహారాలలో పక్షపాతం, బంధుప్రీతి వంటి వాటికి ఏ మాత్రం తావివ్వకుండా న్యాయానికి కట్టుబడి ఉండాలన్న స్వభావాన్ని ప్రజలలో పెంపొందించటం. అంటే వ్యవహారం ఎవరికి అనుకూలంగా ఉంది, ఎవరికి వ్యతిరేకంగా ఉంది అని చూడకుండా సత్యాన్ని, న్యాయాన్ని మాత్రమే చూడాలి. రెండు: ప్రతి విషయాన్ని దైవసాక్షిగా పరిగణించటం. మనిషి వద్ద ఏ 'విషయం' ఉన్నా అది దేవుని అమానతు (అప్పగింత). ఎందుకంటే మనిషి దానిని దైవప్రసాదిత నేత్రంతో చూశాడు. దైవప్రసాదితమైన 'జ్ఞాపకం'లో (మదిలో) దానిని భద్రపరచుకున్నాడు. ఇప్పుడు దేవుడిచ్చిన నోటితో దానికి సంబంధించి సాక్ష్యమిస్తు న్నాడు. ఇప్పుడు అతను గనక తాను చూసింది చూసినట్లుగా, జ్ఞాపకం ఉంచుకున్నది జ్ఞాపకం ఉంచుకున్నట్లుగా చెప్పకపోతే అతను ఆ 'అమానతు' విషయంలో నమ్మకద్రోహానికి పాల్పడినవాడవుతాడు.

109. దేవుడు తన ప్రవక్తలందరినీ సమావేశపరచి, 'మీకు ఏం సమా ధానం లభించింది?' అని అడిగిననాడు, 'మాకేమీ తెలీదు. గోప్యమైన విషయా లన్నీ తెలిసిన వాడవు నీవే' అని వారం టారు. 110. అప్పుడు దేవుడిలా అంటాడు : 'మర్యమ్ కుమారుడవైన

يَوْمَ يَجْمَعُ اللّٰهُ الرُّسُلَ فَيَقُوْلُ مَاذَآ
أُجِبْتُمْ ؕ قَالُوْا لَا عِلْمَ لَنَا ؕ إِنَّكَ أَنْتَ
عَلَّامُ الْغُيُوْبِ ﴿١٠٩﴾ إِذْ قَالَ اللّٰهُ يٰعِيْسَى
ابْنَ مَرْيَمَ اذْكُرْ نِعْمَتِيْ عَلَيْكَ وَعَلٰى

وَالِدَتِكَ ۘ إِذْ أَيَّدتُّكَ بِرُوحِ
الْقُدُسِ ۖ تُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَ
كَهْلًا ۖ وَإِذْ عَلَّمْتُكَ الْكِتَابَ وَالْحِكْمَةَ
وَالتَّوْرَاةَ وَالْإِنجِيلَ ۖ وَإِذْ تَخْلُقُ مِنَ
الطِّينِ كَهَيْئَةِ الطَّيْرِ بِإِذْنِي فَتَنفُخُ
فِيهَا فَتَكُونُ طَيْرًا بِإِذْنِي ۖ وَتُبْرِئُ
الْأَكْمَهَ وَالْأَبْرَصَ بِإِذْنِي ۖ وَإِذْ
تُخْرِجُ الْمَوْتَىٰ بِإِذْنِي ۖ وَإِذْ كَفَفْتُ بَنِي
إِسْرَائِيلَ عَنكَ إِذْ جِئْتَهُم بِالْبَيِّنَاتِ
فَقَالَ الَّذِينَ كَفَرُوا مِنْهُمْ إِنْ هَٰذَا
إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿١١٠﴾

ఈసా! నేను నీకూ, నీ మాతృశ్రీకి ప్రసాదించిన వరాన్ని జ్ఞాపకం చేసుకో. అప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా నీకు తోడ్పడ్డాను. నీవు ఊయలలో ఉన్నప్పుడూను, పెద్దవాడివయిన తరువాతనూ జనులతో మాట్లాడేవాడివి. అప్పుడు నేను నీకు గ్రంథాన్ని, విజ్ఞతను, తౌరాతు, ఇన్జీలులను బోధపరిచాను. అప్పట్లో నీవు నా అనుజ్ఞతో మట్టితో పక్షిలాంటి ఆకారాన్ని రూపొందించి, అందులో ఊదేవాడివి. అది నా ఆజ్ఞతో పక్షి అయిపోయేది. ఇంకా – నీవు గ్రుడ్డివాడినీ, కుష్ఠురోగిని నా ఆజ్ఞానుసారం నయం చేసే వాడివి. ఇంకా నీవు అప్పుడు నా ఆనతితో మృతులను తీసి నిలబెట్టేవాడివి. నీవు ఇస్రాయీల్ సంతతి వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలతో వచ్చినప్పుడు, వారిలోని సత్యతిరస్కారులు, 'ఇది పచ్చి మాయాజాలం తప్ప మరేమీ కాదు' అని అన్నారు. ఆ సమయంలో నేనే వారిని నీ జోలికి రాకుండా ఆపాను.

---

దైవప్రవక్తలను విశ్వసించిన ప్రజలలో–తరువాతి కాలంలో చెడుగు చోటు చేసుకుంది. వారు తమ తరఫున ఒక ధర్మాన్ని సృష్టించుకుని, దానిని తమ ప్రవక్త అందజేసిన ధర్మంగా చెప్పుకున్నారు. అయినప్పటికీ ప్రతి మానవ వర్గం తనను తాను తన ప్రవక్త అనుచరసమాజంగా చెప్పుకునేది. వాస్తవానికి ప్రవక్త ప్రబోధనల నుండి వైదొలగిన పిమ్మట ఆ మానవ వర్గానికి ప్రవక్తతో సంబంధం ఉండదు. యూదులు తమను మూసా(అ) అనుయాయులుగా చెప్పుకుంటారు. క్రైస్తవులు తమను ఈసా(అ) – ఏసుక్రీస్తు అనుయాయులుగా చెప్పుకుంటారు. యదార్థానికి వారి కాల్పనిక మత ధర్మానికి ఆ ప్రవక్తలతో ఎటువంటి సంబంధమే లేదు. ఈ యదార్థం ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో దాగి ఉన్నది. కాని ప్రళయ దినాన ఆ

గుట్టు రట్టవుతుంది. ఆనాడు దైవప్రవక్తలు, వారి అనుచర సమాజాల వారు సమీ కరించబడతారు. ఆ రోజు ఆ అనుచర వర్గాల సమక్షంలో ఆ ప్రవక్తలు ప్రశ్నించ బడతారు. మీరు కూడా మీ అనుయాయులకు చేసిన ఉపదేశాలేమిటి? ఆ ఉపదేశా లను వారు ఏ మేరకు పాటించారు? అని దేవుడు అడుగుతాడు. ఆ సమయంలో ఆయా అనుచర వర్గాలు తమ ప్రవక్తల ప్రబోధనలకు వ్యతిరేకంగా చేసిన వ్యవహారమంతా చర్చకు వస్తుంది. ఏ విధంగా వారు అభూత కల్పనలు చేసి, వాటిని తమ ప్రవక్తలకు ఆపాదించారో కూడా తేటతెల్లమవుతుంది.

ఆ ప్రవక్తలలో హజ్రత్ ఈసా(అ) కూడా ఒకరు. ఆయన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స)కు – పూర్వ ప్రవక్తలకు మధ్యన ఉన్నవారు. దైవప్రవక్త ఈసా(ఏసుక్రీస్తు – అలైహిస్సలాం)కు విశేషమైన మహిమలు ప్రసాదించబడ్డాయి. అయినా ఆయనను విశ్వసించిన శిష్యుల సంఖ్య బహు స్వల్పం. అదే సమయంలో ఆయన వ్యతిరేకులు (యూదులు) అన్ని రకాల ప్రాపంచిక సరంజామాతో వెలుగొందుతుండేవారు. అయినప్పటికీ వారు దైవప్రవక్త ఈసా(అ)కు ఎలాంటి కీడు కలిగించలేకపోయారు. ఆయన శిష్యులను మట్టుపెట్టడంలో కూడా వారు కృతకృత్యులు కాలేకపోయారు. నిజానికి జరగవలసిందేమిటి? ఈసా(అ) మహిమలను చూచి ప్రజలు ఆయన తెలిపిన ధర్మాన్ని స్వీకరించాల్సింది. కాని క్రియాత్మకంగా జరిగింది మరొకటి. ఆయన చూపే మహిమలన్నీ మాంత్రిక బలంతో చేసినవి తప్ప మరొకటి కాదని వారు తేల్చి చెప్పేశారు. ఇక ఆయన్ని విశ్వసించినవారు, తరువాతి కాలంలో ఆయన్ని ప్రవక్త స్థానం నుండి ఏకంగా దేవుని స్థానంలో ప్రతిష్ఠించారు. ప్రళయ దినాన ఈసా(అ) అనుయాయుల ముందు ఈ వాస్తవం విప్పబడుతుంది. దైవప్రవక్త ఈసా(అ) చూపిన మహిమలన్నీ దైవాజ్ఞతో చూపించినవే. ఆయన శత్రువులు ఆయనకు ఏ అపాయాలకు గురి చేశారో వాటి నుండి కూడా అల్లాహ్‌యే ఆయన్ని కాపాడాడు. పరిస్థితుల నిజస్వరూపం ఇదైనప్పుడు, దైవప్రవక్త ఈసా(అ) స్వయంగా నిలబడి దీనిని ధ్రువపరుస్తున్నప్పుడు, ఆయనకు తాము ఆపాదించిన ధర్మాన్ని తమకు ఇచ్చిందెవరో ఏసుక్రీస్తు అనుయాయులే చెప్పాలి.

111. 'నన్నూ, నా ప్రవక్తను విశ్వసిం చండి' అని నేను హవారీల ఆంతర్యా లలో ప్రేరణ కలగజేసినపుడు, 'మేము విశ్వసించాము, మేము విధేయుల మయ్యాము అన్న విషయానికి నీవే సాక్షివి' అని వారన్నారు. 112. హవా

وَ اِذْ اَوْحَيْتُ اِلَى الْحَوَارِيّٖنَ اَنْ
اٰمِنُوْا بِيْ وَ بِرَسُوْلِيْ ۚ قَالُوْٓا اٰمَنَّا
وَاشْهَدْ بِاَنَّنَا مُسْلِمُوْنَ ﴿١١١﴾ اِذْ قَالَ
الْحَوَارِيُّوْنَ يٰعِيْسَى ابْنَ مَرْيَمَ هَلْ

రీలు, 'మర్యమ్ కుమారుడవైన ఈసా! నీ ప్రభువు మా కొరకు ఆకాశం నుండి ఆహారపళ్ళెము దించగలడా?' అని అడిగి నపుడు, 'మీరు గనక విశ్వసించిన వారే అయితే దైవానికి భయపడండి' అని ఈసా చెప్పాడు. 113. దానికి వారు, 'ఆ పళ్ళెము నుండి మేము ఆహారం తినా లని, తద్వారా మా మనసులు కుదుట పడాలని మేము కోరుకుంటున్నాము. నీవు మాకు చెప్పినదంతా నిజమని గ్రహించి, దానికి మేము సాక్షులుగా ఉండాలన్నదే మా అభిలాష' అని వారన్నారు. 114. మర్యమ్ కుమారు డయిన ఈసా (క్రీస్తు) ఇలా ప్రార్థించాడు, 'ఓ దేవా! మా ప్రభువా! నీవు ఆకాశం నుండి మాపై ఆహారంతో నిండిన పళ్ళాన్ని దింపు. అది మా పూర్వీకులకు, తరువాతి వారికీ పండుగ కాగలగాలి. నీ తరఫున అదొక సూచనగా ఉండాలి. మాకు జీవనోపాధిని ప్రసాదించు. నీవు మాత్రమే అత్యుత్తమ ఉపాధి ప్రదాతవు.' 115. దేవుడిలా సెలవిచ్చాడు : 'నేను దానిని తప్పకుండా మీ కొరకు దించు తాను. ఆ తరువాత మీలో ఎవడయినా తిరస్కార వైఖరికి ఒడిగడితే గనక ప్రపం చంలో ఎవరికీ విధించనటువంటి శిక్షను అతనికి విధిస్తాను.'

يَسْتَطِيعُ رَبُّكَ أَنْ يُنَزِّلَ عَلَيْنَا
مَائِدَةً مِنَ السَّمَاءِ ۖ قَالَ اتَّقُوا اللَّهَ
إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿١١٢﴾ قَالُوا نُرِيدُ أَنْ
نَأْكُلَ مِنْهَا وَتَطْمَئِنَّ قُلُوبُنَا وَنَعْلَمَ
أَنْ قَدْ صَدَقْتَنَا وَنَكُونَ عَلَيْهَا مِنَ
الشَّاهِدِينَ ﴿١١٣﴾ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ
اللَّهُمَّ رَبَّنَا أَنْزِلْ عَلَيْنَا مَائِدَةً مِنَ
السَّمَاءِ تَكُونُ لَنَا عِيدًا لِأَوَّلِنَا وَآخِرِنَا
وَآيَةً مِنْكَ ۖ وَارْزُقْنَا وَأَنْتَ خَيْرُ
الرَّازِقِينَ ﴿١١٤﴾ قَالَ اللَّهُ إِنِّي مُنَزِّلُهَا
عَلَيْكُمْ ۖ فَمَنْ يَكْفُرْ بَعْدُ مِنْكُمْ فَإِنِّي
أُعَذِّبُهُ عَذَابًا لَا أُعَذِّبُهُ أَحَدًا مِنَ
الْعَالَمِينَ ﴿١١٥﴾

---

ప్రజలను సత్యం వైపునకు పిలిచే కర్తవ్యాన్ని సత్యసందేశహరుడు నెర వేర్చినప్పటికీ, ఆ పిలుపుకు 'హాజరయ్యాము' అని ప్రజలు పలకటం మాత్రం దేవుడిచ్చే సద్బుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ప్రవక్తల పిలుపులోని సత్యతను

తెలుసుకున్న మీదట కూడా ఎన్నో అడ్డంకులు ఉంటాయి. అవి మనిషిని ముందుకు వెళ్ళనివ్వవు – సత్యసందేశహరుడు ఒక సాధారణ మానవ రూపంలో రావటం, సత్య సందేశాన్ని స్వీకరించిన మీదట తాను అల్లుకున్న సుందరమైన జీవిత సౌధం కూలిపోతుందన్న భయం, ఇదే సత్యమైతే మరి ఫలానా ఫలానా పెద్దవారు సత్యానికి దూరమైనట్టేనా? అన్న సందేహం మనిషి బుర్రను తొలచివేస్తూ ఉంటుంది. ఇదొక సంక్లిష్టమైన, కీలకమైన మలుపుగా ఉంటుంది! అక్కడ మనిషి నిర్ణయం గైకొనబోయి కూడా నిర్ణయించుకోలేడు. సరిగ్గా అక్కడే అతనికి దేవుని తోడ్పాటు లభిస్తుంది. ఏ వ్యక్తిలో 'మంచి' అన్నది ఉంటుందో అతని చేయి పట్టుకుని సందేహాల సరిహద్దును దాటించే పనిని దేవుడు చేస్తాడు. ఆయన అతన్ని నిశ్చయపు పరిధిలో ప్రవేశింప జేస్తాడు.

దేవుని తరఫున ఎల్లవేళలా మనిషికి జీవనోపాధి సమకూర్చబడుతుంది. సమస్త భూమండలం మనిషి కొరకు వడ్డించిన విస్తరిలా పరచబడి ఉంది. కాని ఈసా(అ) అనుయాయులు మాత్రం ఆకాశం నుండి భోజనం దింపమని కోరటంతో వారిని గట్టిగా మందలించటం జరిగింది. సాధారణ పరిస్థితులలో మనకు లభించే ఉపాధి, కారకాల తెరలో చుట్టబడి ఉంటుంది. అయితే ఈసా(అ) అనుయాయులు కారకాల తెరను తొలగించి మరీ ఆహార పళ్ళెం దించమని కోరారు. ఇది దైవ సంప్రదాయానికి విరుద్ధం. ఎందుకంటే కారకాల బాహ్య ముసుగును తొలగిస్తే ఇక 'పరీక్ష'కు అర్థమేముందీ?

వాస్తవానికి దివి నుంచి భువికి వడ్డించిన విస్తరి దిగిరావటం ఎటువంటి మహిమో పంట పొలాల్లో నిగనిగలాడే ఆహార ధాన్యాలు లేదా నేల నుండి మొలకెత్తి నవనవలాడే వృక్షజాలు కూడా అటువంటి మహిమే. అయితే ఈ సంఘటనలు మనకు అద్భుతంగా ఎందుకు కానరావటం లేదంటే అవి తెరమరుగున ఉండి వ్యక్త మవుతున్నాయి. ఇక మనిషి చేయవలసిందేమిటంటే, అతను తెరను చీల్చి వాస్తవాన్ని వీక్షించాలి. అదే అతని పరీక్ష. అతను 'భూమి' నుండి మొలకెత్తే ఉపాధిని 'ఆకాశం' నుండి అవతరించే ఉపాధి రూపంలో పొందాలి. నేను కళ్ళారా చూసిన మీదటే ఒప్పుకుంటానని ఎవరైనా పట్టుబడితే, అతను పరీక్షకు హాజరు కాకుండానే దైవ కారుణ్యంలో ప్రవేశిస్తానని బొంకుతున్నాడన్నమాట! దైవ సంప్రదాయం ప్రకారం ఇలా జరగటం సంభవం కాదు.

116. "మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నీవుగాని ప్రజలతో, 'దేవుణ్ణి గాకుండా నన్నూ, నా తల్లిని కూడా

وَ اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسَى ابْنَ مَرْيَمَ
ءَاَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُوْنِيْ وَ اُمِّيَ

పూజనీయులుగా చేసుకోండి అని చెప్పావా?' అని దేవుడు అడిగినప్పుడు అతను (ఈసా) ఇలా విన్నవించు కుంటాడు: 'నీవు పరమ పవిత్రుడవు. ఏ మాటను అనే అధికారం నాకు లేదో దానిని అనటం నాకు తగని పని. ఒకవేళ నేనలా అని ఉంటే అది నీకు తప్పక తెలుస్తుంది. నా మనసులో ఏముందో నీకు తెలుసు. కాని నీలో ఏముందో నాకు తెలియదు. నిశ్చయంగా నీవు గోప్యంగా ఉన్న విషయాలన్నింటినీ ఎరిగినవాడవు. 117. నీవు నాకు ఆజ్ఞా పించిన విషయం తప్ప మరొకటి నేను వారితో అనలేదు. అదేమంటే; 'దైవ దాస్యమే చేయండి. ఆయన నాకూ ప్రభువే, మీకూ ప్రభువే' అన్నది. నేను వారి మధ్యన ఉన్నంత వరకే వాళ్లపై సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను లేపుకున్న తరువాత నీవే వారిపై పర్యవేక్ష కునిగా ఉన్నావు. నీవు ప్రతి విషయానికీ సాక్షిగా ఉండేవాడవు. 118. నీవు గనక వారిని శిక్షిస్తే వారు నీ దాసులే. ఒకవేళ నీవు వారిని క్షమిస్తే నిశ్చయంగా నీవు సర్వశక్తి మంతుడవు, యుక్తిపరుడవు.' 119. దేవుడు ఈ విధంగా సెలవిస్తాడు: 'ఈ రోజు సత్యసంధులకు వారి సత్య సంధతే ఉపయోగపడుతుంది. వారి కోసం క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనా లున్నాయి. వారందులో సదా శాశ్వ తంగా ఉంటారు. దేవుడు వారి పట్ల

إِلٰهَيْنِ مِن دُونِ اللّٰهِ ۖ قَالَ سُبْحٰنَكَ
مَا يَكُونُ لِيٓ أَنْ أَقُولَ مَا لَيْسَ لِي ۚ
بِحَقٍّ ۚ إِن كُنتُ قُلْتُهُۥ فَقَدْ عَلِمْتَهُۥ ۚ
تَعْلَمُ مَا فِي نَفْسِي وَلَآ أَعْلَمُ مَا فِي
نَفْسِكَ ۚ إِنَّكَ أَنتَ عَلّٰمُ الْغُيُوبِ ﴿١١٦﴾
مَا قُلْتُ لَهُمْ إِلَّا مَآ أَمَرْتَنِي بِهِۦٓ أَنِ
اعْبُدُوا اللّٰهَ رَبِّي وَرَبَّكُمْ ۚ وَكُنتُ
عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ ۖ فَلَمَّا
تَوَفَّيْتَنِي كُنتَ أَنتَ الرَّقِيبَ عَلَيْهِمْ ۚ
وَأَنتَ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿١١٧﴾ إِن
تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ ۖ وَإِن
تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنتَ الْعَزِيزُ
الْحَكِيمُ ﴿١١٨﴾ قَالَ اللّٰهُ هٰذَا يَوْمُ يَنفَعُ
الصّٰدِقِينَ صِدْقُهُمْ ۚ لَهُمْ جَنّٰتٌ تَجْرِي
مِن تَحْتِهَا الْأَنْهٰرُ خٰلِدِينَ فِيهَآ أَبَدًا ۚ
رَّضِيَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ۚ ذٰلِكَ
الْفَوْزُ الْعَظِيمُ ﴿١١٩﴾ لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ
وَالْأَرْضِ وَمَا فِيهِنَّ ۚ وَهُوَ عَلٰى كُلِّ
شَيْءٍ قَدِيرٌ ﴿١٢٠﴾

ప్రసన్నుడయ్యాడు. వారు దేవుని పట్ల సంతుష్టులయ్యారు. ఇదే మహత్తర సాఫల్యం' 120. భూమ్యాకాశాలపై, ఇంకా వాటిలో ఉన్న వాటన్నింటిపై సర్వసత్తాధికారం దేవునికే చెందుతుంది. ఆయనకు అన్నింటిపై సర్వాధిపత్యం ఉంది.

---

ప్రళయం వచ్చినప్పుడు యదార్థాలన్నీ బట్టబయలవుతాయి. అప్పుడు మనిషి తప్పేదో – ఒప్పేదో ఖుద్దుగానే తెలుసుకుంటాడు. సమస్త అధికారాలు, శక్తియుక్తులు దైవాధీనమై ఉన్న సంగతిని జనులు తమ కళ్ళతో వీక్షిస్తారు. ఒక సృష్టికర్తగా, యజమానిగా, సర్వాధికారిగా, ఆరాధ్యదైవంగా ఆయనకు సహవర్తులు ఎవరూ లేరన్న సత్యం అందరికీ తేటతెల్లమవుతుంది. అప్పుడు దేవుడు తన ప్రవక్తలనుద్దేశించి, నేను మీకు ఏ సందేశం ఇచ్చి ప్రపంచానికి పంపించాను? అని అడుగుతాడు. ఈ ప్రశ్న అనూహ్యం కూడా కాదు. దీనికి సమాధానం కూడా అనూహ్యం కాదు. ఎవరూ చెప్పకుండానే ప్రళయదినం నాటి ఆ వాతావరణమంతా ఎలుగెత్తి చాటుతూనే ఉంటుంది. కాకపోతే జనుల పరాభవం కోసమే ఈ ప్రశ్న వేయబడుతుంది. ప్రవక్తల సమక్షంలో మానవాళిని నిలబెట్టి ఈ విధంగా ప్రశ్నించటంలోని ఔచిత్యం ఏమిటంటే; ప్రవక్తల పేర్లను అడ్డం పెట్టుకుని మీరు ఏ ఏ కాల్పనిక ధర్మాలను రూపొందించుకున్నారో వాటికి సిసలైన ప్రబోధనలతో ఎలాంటి పొంతనే లేదని అవగతం చేయడానికే.

ఈ ప్రపంచం పరీక్షించడానికే నిర్మించబడింది. అందువల్ల ఇక్కడ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంది. ఇక్కడ మనిషి దైవంతో, దైవ ప్రవక్తతో ఎలాంటి సంబంధం లేని ఒక మతధర్మాన్ని దైవం మరియు దైవప్రవక్త పేరు చెప్పుకుని కూడా వెలుగొందుతాడు. ఈ లోకంలో కాల్పనిక ఆశలు, బూటకపు ఆకాంక్షల ఆధారంగా కూడా స్వర్గాన్ని తన జన్మ హక్కుగా చాటుకోవచ్చు. ఇక్కడ మనిషి నేతృత్వపు గొడవను సృష్టించి, తాను చేసేదంతా దైవధర్మమేనని నిరూపించుకునే అవకాశం కూడా ఉంది. కాని ప్రళయదినాన ఇలాంటి అన్వయింపులు ఏ విధంగానూ ఉప యోగపడవు. ప్రళయదినాన పనికి వచ్చేదల్లా మనిషి దేవుని దృష్టిలో సత్యసంధుడుగా రుజువవటమే. దైవగ్రంథంకల ప్రజలు తాము విశ్వాసులం అని చెప్పుకున్నంత మాత్రాన సరిపోదు. తమ విశ్వాస ప్రకటన ఎంతవరకు సత్యమైనదో వారు రుజువు చేసుకోవాలి. అదే అసలు పరీక్ష.

# 6. అల్ అన్ ఆమ్
## (పశువులు)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భూమ్యాకాశాలను సృష్టించి, చీకట్లను
వెలుగును కూడా చేసిన దైవానికే సర్వ
స్తోత్రములు. అయినప్పటికీ సత్య తిర
స్కారులు తమ ప్రభువుకు సహవర్తులను
కల్పిస్తున్నారు.
2. ఆయనే మిమ్మల్ని
మట్టితో సృష్టించాడు. తరువాత మీ
కొరకు ఒక గడువును నిర్ధారించాడు.
నిర్ధారిత గడువు ఆయన జ్ఞానపరిధిలోనే
ఉంది. అయినప్పటికీ మీరు సందేహిస్తు
న్నారు.
3. ఆ ఒక్క దేవుడే ఆకాశాల
లోనూ, భూమిపైన కూడా ఉన్నాడు.
మీరు దాచేదీ, వెల్లడించేది–అంతా
ఆయనకు తెలుసు. మీరేమి ఆర్జిస్తున్నారో
కూడా ఆయనకు ఎరుకే.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝
اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِىۡ خَلَقَ السَّمٰوٰتِ وَ
الۡاَرۡضَ وَجَعَلَ الظُّلُمٰتِ وَالنُّوۡرَ ؕ ثُمَّ
الَّذِيۡنَ كَفَرُوۡا بِرَبِّهِمۡ يَعۡدِلُوۡنَ ۝١ هُوَ
الَّذِىۡ خَلَقَكُمۡ مِّنۡ طِيۡنٍ ثُمَّ قَضٰٓى
اَجَلًا ؕ وَاَجَلٌ مُّسَمًّى عِنۡدَهٗ ثُمَّ اَنۡتُمۡ
تَمۡتَرُوۡنَ ۝٢ وَهُوَ اللّٰهُ فِى السَّمٰوٰتِ وَفِى
الۡاَرۡضِ ؕ يَعۡلَمُ سِرَّكُمۡ وَجَهۡرَكُمۡ وَ
يَعۡلَمُ مَا تَكۡسِبُوۡنَ ۝٣

---

భూమ్యాకాశాల వ్యవస్థ ఎంతో సువిశాలమై ఉండి కూడా ఎంతో పటిష్టంగా, ఏకత్వానికి ప్రతీకగా ఉంది. దీని సృష్టికర్త, నిర్వాహకుడు ఏకైక దేవుడు తప్ప మరొకడు కాదని అది చెప్పకనే చెబుతుంది. మరి భూమ్యాకాశాల ఈ జగతి తన విస్తృతి, తన ఔచిత్యం దృష్ట్యా ఊహించశక్యం కానంత గొప్పదిగా ఉంది. సూర్యుని జ్యోతిర్మయమైన గోళం చుట్టూ భూమి శూన్యంలో పరిభ్రమించటం, తద్వారా భూమండలంపై వెలుగు చీకట్లు, రేయింబవళ్ళు రావటం మానవుని అంచనాలకు అందని సంఘటన! ఇంతటి బ్రహ్మాండమైన విశ్వ కర్మాగారాన్ని ఇంత అద్భుతంగా నడుపుతున్న ఆ దైవానికి దైవత్వంలో భాగస్వాములు కలిగి ఉండవలసిన అవసర మేముంటుంది? ఇంతకీ ఆయనలో ఏ వెలితి ఉందని? యదార్థానికి మన ఈ ప్రపంచం, ఈ ప్రపంచంలో నెలకొని ఉన్న అద్భుతమైన వ్యవస్థే ఆ దేవుని తిరుగులేని శక్తి సామర్థ్యాలకు సాక్షీభూతంగా ఉన్నాయి. ఆయనకు వేరొక సహాయకుని అవసరం లేదని అవి చాటి చెబుతున్నాయి.

ప్రస్తుత ప్రపంచం ఆయుషు పరిమితమైనది. ఇక్కడ దుఃఖావేదనలు లేని జీవితం ఉండదు. ఇక్కడ ఆహ్లాదకరమైన ప్రతి కార్యంతోనూ ఆవేదనాభరితమైన కోణం కూడా పెనవేసుకుని ఉంది. ఇక్కడ మనం కీడును మేలు నుండి, మేలును కీడు నుండి స్పష్టంగా వేరుపరచలేము. ఇలాంటి పరిస్థితిలో పరలోకంలోని దుఃఖ రహితమైన శాశ్వత జీవితం (ఫాతిర్ : 34) ఎలా రూపొందగలదన్నది మనిషికి అంతుబట్టదు.

మానవుని శరీరమంతా మట్టితో (భూభాగాలతో) చేయబడింది. కాని ఏ మట్టిలోనూ లేని విశిష్ఠమైన గుణాలు మనిషిలో ఉన్నాయి. మనిషి వింటాడు, మాట్లాడతాడు, ఆలోచిస్తాడు, రకరకాల అద్భుతమైన వ్యూహాలు రచిస్తాడు. కొంగ్రొత్త ఆవిష్కరణలు చేస్తాడు. నిజానికి అతడు ఏ మట్టితో చేయబడ్డాడో, అది అలాంటి పని ఏదీ చేయజాలదు. భూమిలోని వివిధ భాగాలతో – ఆశ్చర్యకరమైన రీతిలో, ఒక మట్టేతర సృష్టి ఉనికిలోకి వచ్చింది. ఇది అనుదినం మనిషికి అనుభవైక విషయమే. అలాంటప్పుడు మనిషి పరలోకాన్ని శంకించటం విచిత్రం కదూ! మట్టితో ఒక సజీవమైన మనిషి ఉనికిలోకి రాగలిగినపుడు, మట్టి నుండి సువాసన గల పూలు, రుచికరమైన పండ్లు ఉత్పత్తి అవగలిగినపుడు, మన ఈ ప్రపంచం నుండి మరో పరిపూర్ణమైన, ఇంతకన్నా ప్రమాణబద్ధమైన ప్రపంచం ఎందుకు ప్రస్ఫుటం కాదు?

4. వారి ప్రభువు సూచనలలో నుండి ఏ సూచన వారి వద్దకు వచ్చినా, వారు దానిపట్ల విముఖత చూపేవారు. 5. ఇప్పుడు వారి వద్దకు వచ్చిన సత్యాన్ని కూడా వారు అసత్యమంటూ త్రోసిపుచ్చుతున్నారు. కాబట్టి వారు ఎగతాళి చేసే విషయానికి సంబంధించిన అసలు సమాచారం త్వరలోనే వారికి చేరుతుంది. 6. ఏమిటి, మేము వారికి పూర్వం ఎన్ని తరాలను తుదముట్టించామో వారు చూడలేదా? మేము మీకు సయితం ఇవ్వనంతటి స్థిరత్వాన్ని భువిలో వారికి ఇచ్చాము. మేము వారిపై ఆకాశం నుండి ధారాపాతంగా వర్షం కురిపిం

وَمَا تَأْتِيهِم مِّنْ آيَةٍ مِّنْ آيَاتِ رَبِّهِمْ إِلَّا
كَانُوا عَنْهَا مُعْرِضِينَ ۝ فَقَدْ كَذَّبُوا
بِالْحَقِّ لَمَّا جَاءَهُمْ ۖ فَسَوْفَ يَأْتِيهِمْ
أَنبَاءُ مَا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ۝ أَلَمْ
يَرَوْا كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّن قَرْنٍ
مَّكَّنَّاهُمْ فِي الْأَرْضِ مَا لَمْ نُمَكِّن لَّكُمْ وَ
أَرْسَلْنَا السَّمَاءَ عَلَيْهِم مِّدْرَارًا
وَجَعَلْنَا الْأَنْهَارَ تَجْرِي مِن تَحْتِهِمْ

فَأَهْلَكْنَاهُم بِذُنُوبِهِمْ وَأَنشَأْنَا مِن بَعْدِهِمْ قَرْنًا آخَرِينَ ٦

చాము. వారి దిగువన ప్రవహించే నదీ నదాలను ఏర్పాటు చేశాము. కాని వారి దురాగతాల కారణంగా మేము వారిని తుదముట్టించాము. వారి తరువాత వేరితర సముదాయాలను ప్రభవింపజేశాము.

---

దేవుని ప్రత్యక్ష తోడ్పాటుతో పెల్లుబికిన దేవుని ఏకత్వపు, పరలోకపు సందేశంలో కొన్ని ప్రస్ఫుటమైన సూచనలుంటాయి. ఇది దైవసందేశమని, సత్య ప్రధానమైన పిలుపు అని అవి సూచిస్తూ ఉంటాయి. అందులో సహజత్వం ఉట్టిపడుతూ ఉంటుంది. అది తిరుగులేని ఆధారాలు, నిదర్శనాలపై నెలకొని ఉంటుంది. వాటిని ఎవరూ తృణీకరించలేరు. దాని వెనుక సచ్ఛీలుడు, సంకల్పశుద్ధి గల సందేశహరుడు ఉంటాడు. అతని సత్యసంధతను ఎవరూ శంకించలేరు. ఆ ఉద్యమంతో ఎలాంటి సంఘటనలు ముడిపడి ఉంటాయంటే; వ్యతిరేక శక్తులు బలోపేతంగా ఉండి కూడా దానిని మట్టుబెట్టే పథకాల్లో సఫలీకృతం కాలేవు. ఇలాంటి ఘటనలెన్నో ఆ ఉద్యమం సత్యప్రధానమైనదని చాటి చెబుతుంటాయి. అయినప్పటికీ మానవుడు దానిని నమ్మడు. దాంతో సహకరించడు. ఎందుకంటే ఈ సమర్ధనా సంఘటనలన్నీ ఎంత స్పష్టంగా ఉన్నప్పటికీ అవి నిత్యం కారకాల తెరలలోనే ద్యోతకమవుతాయి. మనిషి ముందు ఇలాంటి సంఘటనలు వచ్చినపుడు అతను వాటిని ప్రత్యేక ఘటనలుగా అభివర్ణించి ఉపేక్షిస్తాడు. అతని ఆలోచన ఒప్పుకోలు వైపు ముందుకుసాగదు. ఈ సందేశం గనక నిజమైనదైతే దైవం మరియు దైవదూతలు దాని వెంట ఉండాల్సిందికదా! అంటాడు. ఈ ఆలోచన పూర్తిగా అసత్యం. ఎందుకంటే దేవుడు, దైవదూతలు ప్రత్యక్షంగా – కళ్ళెదుట – సాక్షాత్కరించారంటే అది తీర్పు సమయం అయి ఉంటుంది; అది సందేశ ప్రచార సమయమై ఉండదు.

ధరిత్రిపై నిలదొక్కుకున్నవారు, ఆర్థికంగా బలపడినవారు, తమ చుట్టూ ఓ సుందరమైన వలయాన్ని అల్లుకున్నవారు ఎల్లప్పుడూ భ్రమలకు లోనై ఉంటారు. వారు తమకు సమకూరి ఉన్న సాధనా సంపత్తులను చూసుకుని మురిసిపోతుంటారు. సత్య సందేశహరుని చుట్టూ దేవుడు సమకూర్చిన ఒనరులను చూసి వారు నవ్వుకుంటారు. ఆ ఒనరులు వారి కంటికి చాలా అల్పంగా కనిపిస్తాయి. వారిలోని ఈ మితిమీరిన ధీమా వారిని దేవుని విషయంలో కూడా నిర్భయులుగా చేసేస్తుంది. సరిగ్గా అదే సమయంలో దైవసందేశహరుడు వారి వద్దకు వచ్చి భయబోధ చేస్తాడు. మీరు తలబిరుసుతనాన్ని మానుకోకపోతే మీ ఈ భౌతిక ప్రగతి దేవుని పట్టునుండి మిమ్మల్ని కాపాడజాలదు అని సందేశహరుడు హెచ్చరిస్తాడు. కాని పొగరుబోతులైన ఆ జనులు ఆ సత్యసందేశహరుణ్ణి పరిహసిస్తారు. సత్యసందేశహరుణ్ణి చిన్నచూపు

చూడటమంటే అర్థం అతని హెచ్చరికలను కూడా పెడచెవిన పెట్టడమే. గతించిన సమాజాలను దేవుడు ఎలా తుదముట్టించాడో కూడా వారికి తెలియజేయటం జరుగుతుంది– ధరిత్రిలో ఒక జాతి పాతాళానికి పడిపోవటం, మరో జాతి ఉన్నతికి చేరటం చాటి చెప్పేదేమిటంటే; ఈ లోకంలో ప్రతీకార శాసనం అమలులో ఉంది. అయినా మనిషి గుణపాఠం నేర్చుకోడు. పూర్వీకులు ఏ చేష్టల వల్ల నాశనమయ్యారో వాటినే తరువాతి వారు పునరావృతం చేస్తుంటారు.

7. ఒకవేళ మేము కాగితంపై లిఖించబడి ఉన్న గ్రంథాన్ని నీపై అవతరింపజేసినా, వారు దానిని తమ స్వహస్తాలతో తాకి చూసుకున్నా, తిరస్కరించినవారు 'ఇది పచ్చి మాయాజాలం తప్ప మరేమీ కాదు' అనే అంటారు. 8. 'ఇతని కొరకు ఒక దైవదూతను ఎందుకు దించటం జరగలేదు?' అని వారంటున్నారు. మేమే గనక దైవదూతను దించి ఉంటే, ఈ పాటికి వ్యవహారం తేలిపోయి ఉండేది. వారికి ఎలాంటి గడువు ఇవ్వబడేది కాదు. 9. ఒకవేళ మేము ఏ దైవదూత నయినా ప్రవక్తను చేసి పంపినా, అతనిని కూడా మానవాకారంలోనే పంపి ఉండే వారము. ఈ విధంగా వీరిని ప్రస్తుతం వీరు లోనై ఉన్న సంశయంలోనే పడవేసే వారము. 10. నీకు పూర్వం కూడా అనేకమంది ప్రవక్తలను పరిహసించటం జరిగింది. వారిలో ఎవరెవరు పరిహసించారో వారిని, వారు పరిహసించినదే చుట్టుముట్టింది. 11. వారికి చెప్పు : 'భువిలో సంచరించి సత్యాన్ని త్రోసి పుచ్చిన వారి పర్యవసానం ఏమయిందో చూడండి.'

وَلَوْ نَزَّلْنَا عَلَيْكَ كِتٰبًا فِيْ قِرْطَاسٍ
فَلَمَسُوْهُ بِاَيْدِيْهِمْ لَقَالَ الَّذِيْنَ
كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ۝٧ وَ
قَالُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ مَلَكٌ ۗ وَلَوْ
اَنْزَلْنَا مَلَكًا لَّقُضِيَ الْاَمْرُ ثُمَّ لَا
يُنْظَرُوْنَ ۝٨ وَلَوْ جَعَلْنٰهُ مَلَكًا لَّجَعَلْنٰهُ
رَجُلًا وَّلَلَبَسْنَا عَلَيْهِمْ مَّا يَلْبِسُوْنَ ۝٩
وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ
فَحَاقَ بِالَّذِيْنَ سَخِرُوْا مِنْهُمْ مَّا
كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝١٠ ع
قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ ثُمَّ انْظُرُوْا
كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ۝١١

ప్రపంచంలో మానవుడు మార్గవిహీనుడవటానికి ప్రధాన కారణం ఇక్కడ అతనికి సత్యాన్ని తిరస్కరించే పూర్తి స్వాతంత్ర్యం ఉండటమే. అంతేకాదు, తన భావాలు భావనలను ఎంతో అందమైన రూపంలో విశ్లేషించుకునే అవకాశం కూడా ఇక్కడ అతనికి ఉంది. పరీక్షతో కూడుకున్న ఈ ప్రపంచం ఎంత విస్తృతమైందంటే, ఇక్కడ మనిషి తన మాటల మంత్రంతో ఏమైనా చేయగలడు. సందేశ ప్రదాత అతనికి ఒక సాధారణ మానవుని రూపంలో తారసపడితే, అతన్ని అధికారం కోసం ప్రాకులాడే వ్యక్తిగా అభివర్ణిస్తాడు. ఒకవేళ ఆకాశం నుండి గ్రంథం అవతరిస్తే దాన్నొక మంత్రజాలంగా చెబుతాడు.

మక్కావాసులు కూడా అదే అన్నారు. ఈ ప్రవక్తే గనక దేవుని తరఫున సందేశం మోసుకు వచ్చిన వాడైతే, ఇతన్ని ధ్రువపరిచే దైవదూతలు ఇతని వెంట లేరేమిటి? అని వారు ప్రశ్నించారు. మనిషి సత్య సందేశం విషయాన్ని సీరియస్‌గా తీసుకోనపుడే ఇలాంటి మాటలంటాడు. అతను గనక దీనిని సీరియస్‌గా తీసుకుని ఉంటే ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం అన్న సంగతి అతనికి బోధపడేది. అగోచర యదార్థాలపై తెరపడి ఉన్నప్పుడే పరీక్షకు అర్థముంటుంది. అగోచర యదార్థాలు బట్టబయలైనపుడు, దైవం మరియు దైవదూతలు తేజరిల్లినపుడు దైవప్రవక్తలు రావలసిన అవసరంగానీ, సందేశం అందజేయాల్సిన ఆవశ్యకతగానీ ఉండదు. ఎందుకంటే యదార్థాలు తేటతెల్లం అయ్యాక వాటిని నిరాకరించే ధైర్యం ఎవరికీ ఉండదు – ప్రస్తుత ప్రపంచంలో ప్రజలు కనిపించే వాటిని పూజించటం వల్ల దైవసందేశహరుని మాటల్లోని ఔన్నత్యాన్ని కానలేరు. పైగా వారతనిని ఎగతాళి చేస్తారు. ఒక మామూలు మనిషి లేచి నిలబడి ఒక అసాధారణమైన విషయం ప్రకటించటం ఎలాంటిదో ఇదీ అలాంటిదే అన్నట్లుగా వారు దైవ సందేశహరుని విషయంలో ఊహిస్తారు.

ఈ లోకంలో సత్య సందేశాన్ని చేరవేసే వ్యవహారమంతా దైవశాసనానికి కట్టుబడి ఉంటుంది. ఇక్కడ సత్యంపై అనుమానపు కోణం కూడా ఆవరించబడి ఉంటుంది. ఎందుకంటే మనిషి స్వీకృతికి సంబంధించిన ఆధారాలు పొందటంతో పాటు, తిరస్కృతికి సంబంధించిన కారణాలు కూడా ఉండాలన్నదే దీని ఉద్దేశం. అదే పరీక్ష మరి. అతను ఈ అనుమానపు తెరను చీల్చి 'విశ్వాసం' అనే స్థానానికి చేరుకోవాలి. అతను అనుమానపు కోణాలను పక్కన పెట్టి, నమ్మకం అనే కోణాలను గ్రహించాలి. మనిషి చూడకుండానే నమ్మాలి. యదార్థాన్ని కళ్లముందు ప్రత్యక్షపరచిన తరువాత నమ్మటంలో గొప్పతనం ఏముందీ? దానికి విలువ ఏముంది?

12. వారిని అడుగు : 'భూమ్యాకాశా
లలో ఉన్నదంతా ఎవరిది?' అను :
'సమస్తం అల్లాహ్‌దే'. కనికరించటాన్ని
ఆయన తనపై విధిగా వ్రాసుకున్నాడు.
ఆయన మిమ్మల్ని ప్రళయదినాన తప్ప
కుండా సమావేశ పరుస్తాడు. ఇందులో
సందేహమే లేదు. తమను తాము
నష్టంలో పడవేసుకున్నవారు మాత్రమే
దీనిని నమ్మరు. 13. రాత్రివేళ విశ్ర
మించేది, పగటిపూట స్థిరపడేదంతా
ఆయనదే. ఆయన సర్వం వినేవాడు,
సర్వం తెలిసినవాడు. 14. వారిని
అడుగు: 'ఏమిటి, భూమ్యాకాశాల
సృష్టికర్త అయిన ఆ దైవాన్ని కాదని నేను
ఇతరులను సహాయకులుగా చేసు
కోవాలా? ఆయనే అందరికీ తినిపిస్తు
న్నాడు. ఆయనకు ఎవరూ తినిపించటం
లేదు.' వారికి చెప్పు : 'అందరికన్నా
ముందు నేను ముస్లింను కావాలని, షిర్క్
చేసే వారిలో చేరకూడదని నేను ఆజ్ఞా
పించబడ్డాను.' 15. ఇలా అను : 'నేనే
గనక నా ప్రభువును ఎదిరించినట్లయితే,
ఒక మహా దినమున శిక్షను అనుభవించ
వలసి ఉంటుందని భయపడుతున్నాను.'
16. ఏ వ్యక్తి నుండి ఆ రోజు శిక్ష తొల
గించబడుతుందో, అతనిని దేవుడు అపా
రంగా కరుణించినట్లే. ఇదే స్పష్టమయిన
సాఫల్యం.

قُلْ لِّمَنْ مَّا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ
قُلْ لِّلّٰهِ ؕ كَتَبَ عَلٰى نَفْسِهِ الرَّحْمَةَ ؕ
لَيَجْمَعَنَّكُمْ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ
فِيْهِ ؕ اَلَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ فَهُمْ لَا
يُؤْمِنُوْنَ ﴿١٢﴾ وَلَهٗ مَا سَكَنَ فِي الَّيْلِ وَ
النَّهَارِ ؕ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿١٣﴾ قُلْ
اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا فَاطِرِ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ ؕ قُلْ
اِنِّيْٓ اُمِرْتُ اَنْ اَكُوْنَ اَوَّلَ مَنْ
اَسْلَمَ وَلَا تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٤﴾
قُلْ اِنِّيْٓ اَخَافُ اِنْ عَصَيْتُ رَبِّيْ
عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ﴿١٥﴾ مَنْ يُّصْرَفْ
عَنْهُ يَوْمَئِذٍ فَقَدْ رَحِمَهٗ ؕ وَ ذٰلِكَ
الْفَوْزُ الْمُبِيْنُ ﴿١٦﴾

---

మనిషి స్పష్టమైన సత్యాన్ని తిరస్కరిస్తాడు. అతను అధికారం పొంది ఇతరులను అవమానపరుస్తాడు. ఒక మనిషి మరో మనిషిపై దౌర్జన్యానికి దిగుతాడు. ఎందుకిలా?

ఏమిటి, ఈ లోకంలో మనిషికి తిరుగులేని అధికారం లభించిందా? ఇక్కడ అతని చేయి పట్టుకొని నిలదీసేవాడు ఎవడూ లేడా? ఏమిటి, దేవుని ప్రణాళికలో వైరుధ్యం ఉందా? ఆయన మిగతా ప్రపంచాన్ని కారుణ్యంతో, ఔచిత్యంతో నింపి, కేవలం మానవ జగతినే అన్యాయం అక్రమాలకు ఆలవాలం చేశాడా? అలాంటిదేమీ లేదు. భూమ్యాకాశాలకు సార్వభౌముడైన దేవుడే, పగటిపూట క్రియాశీలంగా ఉండి, రాత్రిపూట విశ్రమించే సృష్టితాలకు కూడా యజమానిగా ఉన్నాడు. దేవుడు మిగతా ప్రపంచానికి నిలువెల్లా కారుణ్యమైనట్లే మానవులకు కూడా ఆపాదమస్తకం కారుణ్యంగా ఉన్నాడు. వ్యత్యాసమల్లా ఒక్కటే – మిగతా ప్రపంచంలో దైవకారుణ్యం ఆదినుండే అభివ్యక్తమై ఉంది. మానవ జగతిలో ఆయన సంపూర్ణ కారుణ్యం ప్రళయదినాన ప్రస్ఫుటం అవుతుంది.

మానవుడు సంకల్పం గల జీవి. అందుకే అతన్నుండి ఇష్టపూర్వకమైన ఆరాధన ఆశించబడింది. దీన్ని బట్టి విదతమయ్యేదేమిటంటే తమ ఇష్టాన్ని (సంకల్పాన్ని) సద్వినియోగపరచని వారు దైవకారుణ్యంలో వాటా పొందేందుకు హక్కుదారులు కారు. ఎందుకంటే వారు తమను సృష్టించటం వెనుక గల ఉద్దేశాన్ని నెరవేర్చలేదు. పరీక్షా గడువు ముగియగానే జనులంతా ఒక నవలోకంలో సమీకరించ బడతారు. దేవుడు ఈనాడు మిగతా ప్రపంచ పగ్గాలు తన చేతుల్లో ఉంచుకున్నట్లే ఆనాడు ప్రపంచ నిర్వహణా పగ్గాలు తన స్వాధీనంలో ఉంచుకుంటాడు. ఆ రోజు దేవుని ధర్మకాంటా నెలకొల్పబడుతుంది. యదార్థాన్ని ఒప్పుకొని తమను తాము దైవవిధేయతకు సమర్పించుకున్న వారే ఆ రోజు సత్కరించబడతారు. యదార్థాన్ని అంగీకరించకుండా దైవ సామ్రాజ్యంలో తలబిరుసుతనం ప్రదర్శించినవారు ఆనాడు ఘోరంగా నష్టపోతారు.

మానవుడు ఎప్పుడు గర్వాహంకారం ప్రదర్శించినా ఏదో ఒక దానిని చూసుకునే అలా విర్రవీగుతాడు. కాని మానవుడు ఏ వస్తువులను చూసుకుని తల బిరుసుతనం చూపుతాడో వాటికి జగతిలో ఏపాటి విలువా లేదు. ఇక్కడ ప్రతిదీ శక్తిహీనమైనదే. శక్తిమంతుడు ఒక్కడైన దేవుడే. అందరూ ఆయనపై ఆధారపడి ఉన్నారు. ఆయన మాత్రం ఎవరిపైనా ఆధారపడిలేదు. కనుక నిజమైన ఆసరాను ఆశ్రయించినవాడే తీర్పుదినాన సాఫల్యం పొందుతాడు.

17. ఒకవేళ దేవుడు నీకు ఏదయినా ఆవేదనకు గురిచేస్తే, దానిని దూరం చేసేవాడు ఆయన తప్ప మరొకడు లేడు. ఒకవేళ ఆయన నీకేదయినా మేలు

وَإِنْ يَمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ
لَهٗٓ إِلَّا هُوَ ۗ وَإِنْ يَمْسَسْكَ بِخَيْرٍ فَهُوَ

చేకూర్చినట్లయితే, ఆయన ప్రతిదీ
చేయగల సమర్థుడు. 18. ఆయన తన
దాసులపై తిరుగులేని అధికారం కల
వాడు. ఆయన వివేచనాపరుడు,
అందరినీ కనిపెట్టుకుని ఉన్నవాడు. 19.
వారిని అడుగు : 'అందరికన్నా గొప్ప
సాక్షి ఎవరు?' చెప్పు : అల్లాహ్ –
ఆయన నాకూ మీకూ మధ్య సాక్షి. ఈ
ఖుర్ఆన్ నా వద్దకు వహీ (దివ్యవాణి)
ద్వారా పంపబడింది – దీనిద్వారా నేను
మిమ్మల్నీ, ఇంకా ఈ ఖుర్ఆన్ ఎవరె
వరికి చేరుతుందో వారందరినీ సావ
ధానపరచాలని. ఏమిటి, అల్లాహ్‌తో
పాటు ఇంకా ఇతర దైవాలు కూడా
ఉన్నాయని మీరు నిజంగా సాక్ష్యమివ్వ
గలరా? చెప్పు : 'నేనైతే ఇలాంటి సాక్ష్యం
ఇవ్వలేను.' ఇలా అను : 'ఆయనైతే ఒకే
ఆరాధ్యదేవుడు. మీరు చేసే బహుదైవో
పాసన (షిర్క్)తో నాకెలాంటి సంబంధం
లేదు.'

عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿١٧﴾ وَهُوَ الْقَاهِرُ
فَوْقَ عِبَادِهٖ ۚ وَهُوَ الْحَكِيْمُ
الْخَبِيْرُ ﴿١٨﴾ قُلْ اَيُّ شَيْءٍ اَكْبَرُ
شَهَادَةً ۚ قُلِ اللّٰهُ ۙ شَهِيْدٌۢ بَيْنِيْ وَ
بَيْنَكُمْ ۚ وَاُوْحِيَ اِلَيَّ هٰذَا الْقُرْاٰنُ
لِاُنْذِرَكُمْ بِهٖ وَمَنْۢ بَلَغَ ۚ اَئِنَّكُمْ
لَتَشْهَدُوْنَ اَنَّ مَعَ اللّٰهِ اٰلِهَةً اُخْرٰى ۚ
قُلْ لَّآ اَشْهَدُ ۚ قُلْ اِنَّمَا هُوَ اِلٰهٌ وَّاحِدٌ
وَّاِنَّنِيْ بَرِيْٓءٌ مِّمَّا تُشْرِكُوْنَ ﴿١٩﴾

---

మన కళ్ల ముందర విస్తరించి ఉన్న ఈ బ్రహ్మాండమైన విశ్వంలోని వివిధ భాగాలు పరస్పరం ఎంతగానో సమన్వయం చెందుతున్నాయి. ఈ జగతిలో ఏ ఒక్క సంఘటన ఉనికిలోనికి రావాలన్నా జగతిలోని ఈ విభిన్న భాగాలన్నీ ఒక దానితో ఒకటి సమరసం చెందటం, సహకరించటం చాలా అవసరం. ఈ కారణంగా ఏ మనిషి కూడా ఈ విశ్వంలో ఘటనా ఘటన సమర్థుడు కాజాలడు. ఎందుకంటే ఏ మనిషికి కూడా ఈ విశ్వమండలంపై పూర్తి పట్టులేదు. ఇక్కడ ఏ ఒక్క చిన్న వస్తువు ఉనికిలోకి రావాలన్నా అసంఖ్యాకమైన విశ్వకారకాలు దాని నేపథ్యంలో ఏకమవ్వాలి. ఈ కారకాలపై సంపూర్ణ ఆధిపత్యం కలవాడు ఒక్క దేవుడు తప్ప మరొకడు లేడు. విశ్వకారకాల నడుమ మానవుడు కేవలం ఒక చిన్న సంకల్పానికి మాత్రమే యజమాని. యదార్థానికి ఈ లోకంలో ఎవరికి సుఖం ప్రాప్తించినా,

మరెవరికి దుఃఖం కలిగినా – రెండూను ప్రత్యక్షంగా దేవుని ఆజ్ఞకు లోబడి ఉంటాయి. అలాంటప్పుడు ఎవరైనాసరే నేను ఫలానా వారిని బాగుపరుస్తానని గానీ, ఫలానా వారిని సర్వనాశనం చేస్తానని గాని ఆలోచించటం కూడా అతని మూర్ఖత్వమే. అలాగే దేవుడు గాకుండా ఫలానా మనిషికి భయపడవచ్చని, లేదా దేవుడితో పాటు ఫలానా వ్యక్తిపై ఆశలు పెట్టుకోవచ్చని చెప్పటం, నమ్మటం కూడా హాస్యాస్పదమే.

ప్రపంచంలో సత్యవంతులకు – మిథ్యావాదులకు మధ్య జరిగే సంఘర్షణ విషయంలో నిర్ణయాత్మకమైన వస్తువు ఏదన్నా ఉందంటే అది దైవగ్రంథమే. దైవానికి తప్ప వేరెవరికీ యదార్థాల జ్ఞానం లేదు. దైవానికి తప్ప ఎవరికీ ఎలాంటి శక్తి, అధికారం లేదు. కనుక ఈ సంఘర్షణలో సిసలైన మధ్యవర్తి, ఏకైక తీర్పరి దేవుడే. దేవుడు ఖుర్ఆన్ రూపంలో ఈ మధ్యవర్తిని ప్రజాబాహుళ్యం నడుమ ఉంచాడు. ఇక మనిషి ముందు రెండే రెండు అవకాశాలున్నాయి. అతను గనక ఖుర్ఆన్ సత్యత గురించి ఏమీ తెలియనివాడైతే, అతను పరిశోధన చేసి అది దైవగ్రంథం అవునో కాదో తెలుసుకోవాలి. అది నిజంగా దైవగ్రంథం అన్న విషయం అతనికి అవగతమైనపుడు అవశ్యంగా దాని నిర్ణయాన్ని శిరసావహించాలి. ఖుర్ఆన్ తీర్పుపై రాజీపడనివాడు ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నాడు. ప్రళయదినం నాడు యాతన, అవమానం అనే మూల్యాన్ని చెల్లించి మరీ దాని తీర్పుపై రాజీ పడవలసి ఉంటుంది.

తీర్పు సమయం ఏతెంచక ముందే జనానికి ఆ సమయం గురించి సావధాన పరిచేందుకే ఖుర్ఆన్ గ్రంథం అవతరింపజేయబడింది. దైవప్రవక్త ముహమ్మద్(స) కూడా తన కాలంలో ఇదే పని చేశారు. ఆయన(స) తదనంతరం ఆయన అనుచర సమాజం కూడా ఇదే పనిని – ప్రళయదినం వరకూ – చేయవలసి ఉన్నది. పరలోకపు శాశ్వత ప్రపంచంలో మానవుల ప్రభువు మానవుల పట్ల ఎలాంటి వ్యవహారం చేయనున్నాడో ఖుర్ఆన్ ముందస్తుగా తెలియపరుస్తుంది. చేరవేయవలసిన వారు ఈ లోకంలో తమ కర్తవ్యాన్ని నెరవేర్చి, తమ బాధ్యత నుండి విముక్తులవుతారు. అయితే విన్నవారు దానిని విశ్వసించి, తదనుగుణంగా ఆచరించినపుడే దైవసమక్షంలో విముక్తి పొందగలరు. ధర్మబోధకుని బాధ్యత 'ప్రచారం'తో పూర్తవుతుంది. శ్రోతల బాధ్యత 'విధేయత'పై పూర్తవుతుంది.

20. మేము గ్రంథం ప్రసాదించినవారు, తమ కన్న కొడుకులను గుర్తుపట్టినట్లే అతనిని గుర్తుపడతారు. తమను తాము నష్టానికి గురిచేసుకున్నవారే అతనిని

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْرِفُوْنَهٗ كَمَا
يَعْرِفُوْنَ اَبْنَآءَهُمْ ۘ اَلَّذِيْنَ خَسِرُوْٓا

ع
اَنۡفُسَهُمۡ فَهُمۡ لَا يُؤۡمِنُوۡنَ ۝٢٠ وَمَنۡ
اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوۡ
كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اِنَّهٗ لَا يُفۡلِحُ
الظّٰلِمُوۡنَ ۝٢١ وَيَوۡمَ نَحۡشُرُهُمۡ جَمِيۡعًا
ثُمَّ نَقُوۡلُ لِلَّذِيۡنَ اَشۡرَكُوۡۤا اَيۡنَ
شُرَكَآؤُكُمُ الَّذِيۡنَ كُنۡتُمۡ تَزۡعُمُوۡنَ ۝٢٢
ثُمَّ لَمۡ تَكُنۡ فِتۡنَتُهُمۡ اِلَّاۤ اَنۡ قَالُوۡا وَاللّٰهِ
رَبِّنَا مَا كُنَّا مُشۡرِكِيۡنَ ۝٢٣ اُنۡظُرۡ كَيۡفَ
كَذَبُوۡا عَلٰٓى اَنۡفُسِهِمۡ وَضَلَّ عَنۡهُمۡ مَّا
كَانُوۡا يَفۡتَرُوۡنَ ۝٢٤

నమ్మరు. 21. దైవానికి అసత్యాలను ఆపాదించే వానికంటే లేదా దైవ సూచనలను త్రోసిపుచ్చే వానికంటే దుర్మార్గుడు మరెవడు కాగలడు? నిశ్చయంగా దుర్మార్గులకు సాఫల్య భాగ్యం ప్రాప్తించదు. 22. వారందరినీ మేము సమీకరించిన రోజున, షిర్క్‌కు పాల్పడిన వారినుద్దేశించి, 'మీరు మీ దైవాలని ధీమాగా ప్రకటించుకున్న ఆ భాగస్వాములు ఎక్కడున్నారు?' అని అడుగుతాము. 23. అప్పుడు వారి వద్ద ఏ మోసపూరితమైన సాకూ మిగిలి ఉండదు. కాని వారిలా అంటారు : 'మా ప్రభువైన దేవుని తోడు! మేము బహుదైవారాధన చేయలేదు.' 24. చూడండి! వారెలా అబద్ధం చెప్పారో! వారి కాల్పనిక విషయాలన్నీ వారి నుండి మటుమాయమైపోయాయి.

---

యదార్థం మనిషి కొరకు గుర్తెరిగిన వస్తువే. ఎందుకంటే అది మానవ నైజంలో అంతర్లీనమై ఉంది. జగతిలో ఎల్లెడలా అది తన మౌనభాషలో చెబుతూనే ఉన్నది. ఈ విషయంలో యూదుల, క్రైస్తవుల సంగతి మరింత సుస్పష్టం. ఎందుకంటే వారి ప్రవక్తలు, వారి సహీఫాలు వారికి ఖుర్‌ఆన్ గురించి, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) గురించి భవిష్యవాణిని విశదపరచటం జరిగింది. వారికి తమ కన్న కొడుకును గుర్తు పట్టడం ఎటువంటిదో ఇదీ అటువంటిదే.

విషయం ఇంత సుస్పష్టం అయినప్పటికీ మానవుడు యదార్థాన్ని ఎందుకు అంగీకరించడు? దీనికి ముఖ్య కారణం తాత్కాలికంగా కలిగే నష్టమే. సత్యాన్ని అంగీకరించేందుకు మనిషి తన పెద్దరికపు స్థానం నుండి ఓ మెట్టు క్రిందికి దిగాల్సి ఉంటుంది. అతను అంధానుసరణ నుండి బయట పడాల్సి ఉంటుంది. అతను స్వలాభాలను వదులు కోవలసి ఉంటుంది. మనిషి ఈ త్యాగాలకు సిద్ధపడడు. అందుకే అతను సత్యాన్ని స్వీకరించడు. తాత్కాలిక ప్రయోజనం కోసం అతను శాశ్వతమైన నష్టంలో పడవేసుకుంటాడు.

మనిషి దైవాన్ని వదలి ఇతరత్రా వస్తువులను తన శ్రద్ధాభక్తులకు కేంద్రంగా చేసుకున్నప్పుడు క్రమక్రమంగా ఆ వస్తువుల చుట్టూ – వాటిని సమర్థించే – కొన్ని ‘చమత్కార పూరిత’ కథలు ప్రాచుర్యంలోకి వస్తాయి. అతను వట్టి అనుమానాస్పదమైన ఆశలు, బూటకపు ఆకాంక్షలతో కూడిన ఊహాచిత్రాన్ని రూపొందించుకుంటాడు. తానొక పటిష్టమైన ఆశ్రయం పొంది ఉన్నానన్న భ్రమల్లో అవి అతన్ని ముంచెత్తుతూ ఉంటాయి. కాని ప్రళయదినాన ఈ ముసుగులన్నీ తొలగిపోయి, దేవుడు తప్ప మరే ఆశ్రయం లేదన్న వాస్తవం తేటతెల్లమైనపుడు మనిషికి మార్గాంతరమేదీ ఉండదు. తన నోటితో చెప్పిన మాటలను తాను స్వయంగా ఖండించటం తప్ప! అంటే ఇలాంటివారు – ఒక విధంగా – తమకు వ్యతిరేకంగా తామే సాక్షులవుతారన్నమాట! ప్రపంచంలో వారు ఎవరిని నమ్ముకున్నారో, ఎవరి ఆశ్రయం తమకు గర్వకారణమను కున్నారో వారంతా పరలోకంలో వీళ్ళను తిరస్కరిస్తారు. ఈ విధంగా విశ్వాసాలకు, వివరణలకు సంబంధించి వీళ్ళు కట్టుకున్న ‘కబుర్ల కోట’ ఒక్కసారిగా కుప్పకూలి పోతుంది.

25. వారిలో మరి కొందరున్నారు, వారు చెవియొగ్గి నీ మాట వింటున్నట్లు అభి నయం చేస్తారు. మేము వారి హృద యాలపై తెరవేసేశాము. తత్కారణంగా వారు దానిని అర్థం చేసుకోలేరు. వారి చెవులలో భారం ఉంది. వారు నిదర్శ నాలన్నింటినీ చూసినాసరే విశ్వసించ బోరు. చివరికి వారు నీ దగ్గరికి, నీతో తర్జనభర్జన చేయటానికి వచ్చినపుడు, వారిలో తిరస్కారానికి ఒడిగట్టినవారు, ‘ఇవి పూర్వీకుల కట్టుకథలు తప్ప మరేమీ కావు’ అని తీర్మానించుకుంటారు. 26. వారు (దీని నుండి) జనులను ఆపటమే గాక, వారు సయితం దీనికి దూరంగా ఉంటారు. ఈ విధంగా వారు తమను తామే నాశనం చేసుకుంటున్నారు. కాని వారికి ఆ ధ్యాసే లేదు. 27. వారిని

وَمِنْهُمْ مَّنْ يَّسْتَمِعُ اِلَيْكَ ۚ وَجَعَلْنَا
عَلٰى قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَفِيْٓ
اٰذَانِهِمْ وَقْرًا ۭ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا
يُؤْمِنُوْا بِهَا ۭ حَتّٰٓى اِذَا جَاۗءُوْكَ
يُجَادِلُوْنَكَ يَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ
هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ﴿٢٥﴾ وَهُمْ
يَنْهَوْنَ عَنْهُ وَيَنْـــَٔوْنَ عَنْهُ ۚ وَاِنْ
يُّهْلِكُوْنَ اِلَّآ اَنْفُسَهُمْ وَمَا
يَشْعُرُوْنَ ﴿٢٦﴾ وَلَوْ تَرٰٓى اِذْ وُقِفُوْا عَلَى

النَّارِ فَقَالُوا يٰلَيْتَنَا نُرَدُّ وَلَا نُكَذِّبَ
بِاٰيٰتِ رَبِّنَا وَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿٢٧﴾
بَلْ بَدَا لَهُمْ مَّا كَانُوْا يُخْفُوْنَ مِنْ
قَبْلُ ۖ وَلَوْ رُدُّوْا لَعَادُوْا لِمَا نُهُوْا
عَنْهُ وَاِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿٢٨﴾

అగ్నిపై నిలబెట్టబడిన సమయంలో నీవు వారిని చూస్తే (ఎంత బాగుంటుంది!) అప్పుడు వారిలా అంటారు: 'మేము మళ్లీ వెనక్కి పంపబడితే ఎంత బాగుండేది? అదే గనక జరిగితే మేము మా ప్రభువు సూచనలను త్రోసిపుచ్చబోము. మేము విశ్వసించినవారిలో చేరిపోతాము'. 28. అదీ సంగతి. దీనికి పూర్వం వారు కప్పిపుచ్చిన విషయం ఇప్పుడు బట్టబయలైపోయింది. ఒకవేళ వారు తిరిగి పంపబడినా, చేయరాదని చెప్పినవన్నీ మళ్లీ చేస్తారు. వారు పచ్చి అబద్ధాలకోరులు.

---

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషికి ప్రతి విషయానికి తనకు నచ్చిన భాష్యాలు చెప్పుకునే అవకాశం ఉంది. అందుకే దురభిమానంతో కూడిన మనస్తత్వంతో విషయాన్ని వినే వారి చెవులకు చెవుడు ఉంటుంది. వారి హృదయాలపై తెరలు క్రమ్ముకుని ఉంటాయి. వారు విని కూడా వినరు. విషయం బోధించినా వారికి అర్థమవదు. నిదర్శనాలు ఎంత స్పష్టంగా ఉన్నప్పటికీ వారిని సంతృప్తి పరచలేవు. ఎందుకంటే వారు ఏది విన్నా పిడివాదనా దృష్టితోనే వింటారు గాని ఉపదేశం గ్రహించే ఉద్దేశంతో వినరు. విషయాన్ని విని, అర్థం చేసుకోవాలన్న ఉద్దేశం వారిలో ఏ కోశానా ఉండదు. తత్ఫలితంగా ఏదేని విషయంలోని అసలు కోణం వారి గ్రాహ్య పరిధిలోనికి రాదు. తద్భిన్నంగా ప్రతి విషయానికి వక్ర భాష్యం చెప్పే ఏదో ఒక సాకు వారికి దొరికిపోతుంది. నిదర్శనాలు వారి మేధలో చోటు చేసుకోవు. తమ వ్యతిరేక మనస్తత్వం మూలంగా వారు ప్రతి విషయంలోనూ ఏదో ఒక వంక పెట్టి, పెడర్థాలు ఆపాదించి, తమ వరకు తాము సత్యంపై ఉన్నామని సర్ది చెప్పుకుంటూ ఉంటారు.

ఇలాంటి స్వభావం గలవారికి ఎన్ని నిదర్శనాలున్నా లాభం ఉండదు. ఎందుకంటే ఈ పరీక్షా ప్రపంచంలో తిరకాసుగా వ్యవహరించగోరే మనిషికి ఏ నిదర్శనం కూడా సంతృప్తి పరచజాలదు. ఒకవేళ ఏ నిదర్శనమూ దొరక్కపోతే, "ఇదేమి కొత్త విషయం!? ఇది మేము పూర్వం నుండి వింటూ వస్తున్న పాత

విషయమే కదా! ” అని పరిహాసంగా మాట్లాడతాడు. మొత్తానికి మనిషి సత్యాన్ని గ్రహించి కూడా దానిని ఖండించే ఏదో ఒక వంకను వెతుక్కుంటాడు. ఇలాంటి వారు దైవ సన్నిధిలో రెట్టింపు నేరస్తులు. ఎందుకంటే వారు సత్యం నుండి తమను ఆపుకోవటమే గాక, ఒక దైవనిదర్శనానికి పెడర్థాలు ఆపాదించి జనుల దృష్టిలో కూడా దానిని సందేహాస్పదంగా చేయటానికి ప్రయత్నించారు.

ప్రాపంచిక జీవితంలో ఇలాంటి వారు తమ వాగ్ధాటిని బాగానే నిరూపించు కుంటారు. ప్రపంచంలో సత్యాన్ని నిరాకరించిన వానికి నష్టం ఏమీ వాటిల్లదు. అందుచేత అతను తనకేమీ కాదని భ్రమ చెందుతాడు. అయితే ప్రళయదినాన అతన్ని నిప్పులపై నిలబెట్టి ప్రశ్నించినపుడు వాస్తవాలన్నీ బట్టబయలవుతాయి. ప్రపంచంలో తాను త్రోసిపుచ్చిన విషయాలన్నీ ఒక్కొక్కటిగా ఒప్పుకుంటాడు.

وَقَالُوْٓا اِنْ هِيَ اِلَّا حَيَاتُنَا الدُّنْيَا وَمَا
نَحْنُ بِمَبْعُوْثِيْنَ ۝٢٩ وَلَوْ تَرٰٓى اِذْ
وُقِفُوْا عَلٰى رَبِّهِمْ ۭ قَالَ اَلَيْسَ هٰذَا
بِالْحَقِّ ۭ قَالُوْا بَلٰى وَرَبِّنَا ۭ قَالَ
فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ۝٣٠ ع
قَدْ خَسِرَ الَّذِيْنَ كَذَّبُوْا بِلِقَاۗءِ اللّٰهِ ۭ
حَتّٰٓي اِذَا جَاۗءَتْهُمُ السَّاعَةُ بَغْتَةً
قَالُوْا يٰحَسْرَتَنَا عَلٰي مَا فَرَّطْنَا فِيْهَا ۙ
وَهُمْ يَحْمِلُوْنَ اَوْزَارَهُمْ عَلٰي
ظُهُوْرِهِمْ ۭ اَلَا سَاۗءَ مَا يَزِرُوْنَ ۝٣١ وَ
مَا الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا لَعِبٌ وَّلَهْوٌ ۭ وَ

29. వారంటారు : ‘జీవితమంటే అసలు ఈ ప్రాపంచిక జీవితమే. మళ్ళీ మేము లేపబడటం అనేది జరగదు.’ 30. వారు తమ ప్రభువు సమక్షంలో నిలబెట్టబడి నప్పుడు వారి పరిస్థితిని నీవు చూస్తే ఎంత బాగుండు! ‘ఇది సత్యం కాదా?’ అని ఆయన వారిని అడిగినపుడు, ‘అవును. మా ప్రభువు తోడుగా ఇది సత్యమే’ అని వారు బదులిస్తారు. ‘అలాగైతే మీరు పాల్పడిన తిరస్కారానికి బదులుగా శిక్షను రుచి చూడండి’ అని దేవుడంటాడు. 31. దైవాన్ని కలుసు కోవలసి ఉందనే విషయాన్ని త్రోసిపుచ్చిన వారు ఖచ్చితంగా నష్టపోయారు. కడకు ఆ ఘడియ అకస్మాత్తుగా వచ్చిపడి నపుడు, ‘అయ్యో! మా దురవస్థ. ఈ విషయంలో మేము ఎలాంటి తప్పు చేశాం!’ అంటారు. ఆ సమయంలో వారు తమ బరువులను తమ వీపులపై మోస్తూ ఉంటారు. చూడండి! వారు మోసే ఆ

لَلدَّارُ الْاٰخِرَةُ خَيْرٌ لِّلَّذِيْنَ يَتَّقُوْنَ ۗ
اَفَلَا تَعْقِلُوْنَ ﴿٣٢﴾

బరువు ఎంత చెడ్డది!? 32. ప్రాపంచిక జీవితమైతే ఒక ఆట, వినోదం లాంటిది. భయభక్తులు కలవారికి పరలోక నిలయమే మేలైనది. ఏమిటి, మీరు ఆ మాత్రం తెలివిని ఉపయోగించరా?

---

ఎప్పుడు, ఏ మనిషి సత్యాన్ని త్రోసిపుచ్చినా లేదా మనోవాంఛల వెనుక పరుగెత్తినా దానికి ప్రధాన కారణం ఒక్కటే – మరణానంతరం తాను తిరిగి బ్రతికించబడతానని గానీ, విశ్వ ప్రభువు సమక్షంలో లెక్కల కోసం నిలదీయబడతానని గానీ అతడు భావించకపోవటమే. ప్రపంచంలో తనకు లభించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మనిషి యథేచ్ఛగా వాడుకుంటాడు. అతనికి ఆస్తిపాస్తులు, సిరిసంపదలు, స్నేహితులు, వందిమాగధులు లభించినాయి. అతను ఎంతసేపటికీ వాటినే నమ్ముకుంటాడు. తనకు లభించిన తెలివితేటలతో విధ్వంస రచన చేస్తాడు. అన్యాయంతో కూడిన చేష్టలకు అందమైన భాష్యం చెప్పుకుంటాడు. ఈ వస్తువులు అతన్ని మోసంలో పడవేస్తాయి. అతను దైవం తప్ప ఇతరత్రా వస్తువులపై వట్టి నమ్మకం పెంచుకుంటాడు. తాను నేడు ఉన్నట్లుగానే ఎల్లకాలం ఉండగలనని ఆశిస్తాడు. ప్రపంచంలో తనకు లభించినదంతా పరీక్ష నిమిత్తమే లభించింది గాని తన యోగ్యత దృష్ట్యా కాదన్న విషయం మరచిపోతాడు.

ఈ రకమైన జీవితం – అది పరలోకాన్ని తిరస్కరించి జీవించినా లేక తిరస్కార మాటలు చెప్పకుండా జీవించినా – అది మనిషి వల్ల జరిగిన మహాపరాధమే. ప్రాపంచిక వస్తువులను చూసి మనిషి తన సర్వస్వం అనుకుని వాటిపై విరుచుకుపడుతున్నాడు. అది సరేగాని, దేన్ని చూసుకొని అతనలా చేస్తున్నట్టు? మనిషి ఏ వెలుగులో నడుస్తున్నాడో, ఏ గాలిలో ఊపిరిపీలుస్తున్నాడో దాని వెలను అతను చెల్లించనే లేదు. అతను నేలనుండి ఏ ఉపాధిని వెలికి తీస్తున్నాడో, దానికి సంబంధించిన ఏ భాగం కూడా అతను నిర్మించినది కాదు. ఏ ఏ ఇష్టకరమైన వస్తువులను జుర్రుకోవటానికి అతను అహోరాత్రులు ఆరాటపడుతున్నాడో వాటిలో ఏ ఒక్కటీ అతని సొత్తు కాదు. ఈ వస్తువులేవీ మనిషివి కానపుడు, మరి ఆ వస్తువులకు యజమాని అయిన దైవానికి మనిషిపై ఎలాంటి హక్కూ ఉండదా? యదార్థమేమిటంటే ప్రస్తుత ప్రపంచంలో మనిషి ఈ వస్తువులను ఉపయోగించటం ఒక్కటి చాలు – ఒకానొకనాడు అతను తన ప్రభువు సమక్షంలో వాటి లెక్క ఇచ్చుకోవటానికి.

ఎవరైతే ప్రపంచాన్ని దేవుని ప్రపంచంగా భావించి జీవితం గడుపుతారో, వారి జీవితం భయభక్తుల జీవితం అయి ఉంటుంది. మరెవరైతే దీనిని దేవుని ప్రపంచంగా భావించరో వారి జీవితం విషయలోలత్వంతో కూడిన జీవితమై

ఉంటుంది. భోగలాలస జీవితం మూన్నాళ్ళ ముచ్చటే! మరణంతోనే అది అంతమై పోతుంది. భయభక్తుల జీవితం దేవుని శాశ్వత సూత్రాల ప్రాతిపదికపై నెలకొంటుంది. అందువల్ల అది శాశ్వతంగా మనిషికి ఆసరాగా ఉంటుంది. ప్రస్తుత ప్రపంచంలో మనిషి ఈ యదార్థాలను తిరస్కరిస్తాడు. అయితే పరీక్షా స్వాతంత్ర్యం ముగియగానే అతను యదార్థాన్ని ఒప్పుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఆ సమయంలో ఒప్పుకొని లాభం ఏమిటి?

33. వారు చెప్పే మాటల వల్ల నీకు
దుఃఖం కలుగుతుందన్న సంగతి మాకు
తెలుసు. అసలు వారు అబద్ధీకరిస్తున్నది
నిన్ను కాదు, ఆ దౌర్జన్యపరులు దైవ
సూచనలను తిరస్కరిస్తున్నారు. 34. నీకు
పూర్వం కూడా ప్రవక్తలను అబద్ధీ
కరించటం జరిగింది. అయితే వారు ఈ
ధిక్కార వైఖరిపై, తమకు పెట్టబడిన
బాధలపై ఓపిక పట్టారు. కడకు వారికి
సహాయం అందింది. దైవవాక్కులను
మార్చగల శక్తి ఎవరికీ లేదు. గత
ప్రవక్తలకు సంబంధించిన కొన్ని వార్తలు
నీకు అందే ఉంటాయి. 35. ఒకవేళ
వారి వైముఖ్య ధోరణి నీకు సహించ
రానిదైతే, నీకు శక్తి ఉంటే భూమిలో
ఏదయినా సొరంగం వెతుక్కో లేదా
ఆకాశానికి నిచ్చెన వేసి, వారి కోసం
ఏదయినా సూచనను తేగలిగితే తెచ్చుకో.
దేవుడే గనక తలిస్తే వారందరినీ
సన్మార్గంపై ఏకం చేసేవాడే. కనుక (ఓ
ప్రవక్తా!) నీవు అజ్ఞానుల్లోని వాడివి
అవకు. 36. వినేవారు మాత్రమే అంగీ
కరిస్తారు. ఇక మృతుల విషయానికి వస్తే,
దేవుడే వారిని లేపుతాడు. తరువాత
వారంతా ఆయన వైపునకు మరలించ
బడతారు.

قَدْ نَعْلَمُ اِنَّهٗ لَيَحْزُنُكَ الَّذِيْ
يَقُوْلُوْنَ فَاِنَّهُمْ لَا يُكَذِّبُوْنَكَ وَلٰكِنَّ
الظّٰلِمِيْنَ بِاٰيٰتِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٣٣﴾ وَ
لَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِّنْ قَبْلِكَ
فَصَبَرُوْا عَلٰى مَا كُذِّبُوْا وَاُوْذُوْا حَتّٰى
اَتٰىهُمْ نَصْرُنَا ۚ وَلَا مُبَدِّلَ لِكَلِمٰتِ اللّٰهِ ۚ
وَلَقَدْ جَآءَكَ مِنْ نَّبَاِى الْمُرْسَلِيْنَ ﴿٣٤﴾
وَاِنْ كَانَ كَبُرَ عَلَيْكَ اِعْرَاضُهُمْ فَاِنِ
اسْتَطَعْتَ اَنْ تَبْتَغِيَ نَفَقًا فِي الْاَرْضِ اَوْ
سُلَّمًا فِي السَّمَآءِ فَتَاْتِيَهُمْ بِاٰيَةٍ ؕ وَلَوْ
شَآءَ اللّٰهُ لَجَمَعَهُمْ عَلَى الْهُدٰى فَلَا
تَكُوْنَنَّ مِنَ الْجٰهِلِيْنَ ﴿٣٥﴾ اِنَّمَا يَسْتَجِيْبُ
الَّذِيْنَ يَسْمَعُوْنَ ؔ وَالْمَوْتٰى يَبْعَثُهُمُ
اللّٰهُ ثُمَّ اِلَيْهِ يُرْجَعُوْنَ ﴿٣٦﴾

ఒక ఉల్లేఖనం ప్రకారం అబూజహల్ దైవప్రవక్త(స)ను ఉద్దేశించి, "ఓ ముహమ్మద్! దైవసాక్షిగా! మేము నిన్ను త్రోసిపుచ్చటం లేదు. నీవు మా మధ్యన ఒక సత్యవంతుడుగా ఉన్నావు. అయితే నీవు తెచ్చిన సందేశాన్ని మాత్రం మేము త్రోసిపుచ్చుతున్నాం" అన్నాడు. మక్కాలోని సత్య తిరస్కారులు సయితం ఆయన్ని ఒక మంచి మనిషిగా అంగీకరించేవారు. కాని ఎవరైనా ఒకరి నోట సత్యవాక్కు జాలువారటాన్ని ధ్రువీకరిస్తే అది మహాగొప్ప ఆదరణగా పరిగణించబడుతుంది. మక్కాతిరస్కారులు ఇందుకు సిద్ధమవలేదు. వారు ముహమ్మద్(స)ను 'సత్యసంధుడు'గా, 'నిజాయితీ పరుడు'గా అంగీకరించారు. అయితే ఆయన నోట దైవ వాక్కు వెలువడు తుందన్న విషయాన్ని మాత్రం అంగీకరించలేదు. ఈ ఒప్పుకోలే మనిషికి చాలా కష్టం.

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు ప్రత్యక్షంగా – నిజస్వరూపంలో ముందుకు రాడు. ఆయన నిదర్శనాల రూపంలోనే మనిషి ముందు సాక్షాత్కరిస్తూ ఉంటాడు. కనుక సత్య నిదర్శనాలను ఒప్పుకోకపోవటమంటే ఒక విధంగా దైవాన్ని ఒప్పుకోక పోవటమే. దేవుడు అద్భుతమైన చమత్కారాలతో ముందుకు వచ్చి మనిషి ఒప్పుకోక తప్పని పరిస్థితి సృష్టించటం మాత్రం జరగదు. అలాచేస్తే మనిషికి ఇవ్వబడిన స్వాతంత్ర్యాన్ని హరించినట్లవుతుంది. అదే గనక జరిగితే ప్రపంచంలో మనిషికి పెట్టబడిన పరీక్షకు అర్థమే ఉండదు. తన వద్ద కేవలం ఆధారాలు, నిదర్శనాలే తప్ప అసాధారణమైన వశీకరణ శక్తులు లేనందుకు సత్యసందేశ ప్రదాత దిగులు చెందరాదు. దిగులు చెందే బదులు అతను ఓర్పు వహించాలి. సత్యసందేశ కృషి ఒకవైపు ధర్మబోధకుని సహనానికి పరీక్షగా ఉంటే, మరో వైపు సంబోధితులలోని గ్రహణాశక్తికి కూడా అది పరీక్షగానే ఉంటుంది. అంటే వారు తమలాంటి ఒక మానవ మాత్రునిలో దేవుని ప్రాతినిధ్యపు జీవకళ ఉట్టిపడటం పసిగడతారా? లేదా? మానవుని నోట వెలువడే వాక్కులో దైవ వాక్కు ఔన్నత్యాన్ని ఆస్వాదించగలుగు తారా? లేదా? అన్నదే ఆ పరీక్ష! – సజీవులైన వారి కొరకు జగమంతా నిదర్శనాలతో నిండి ఉన్నది. తమ భావాలు, భావనలను చంపుకున్నవారు ప్రళయం నాటి భూకంపం తప్ప మరో వస్తువు ద్వారా గుణపాఠం పొందరు.

37. ప్రవక్తపై అతని ప్రభువు తరపు నుండి ఏదయినా సూచన ఎందుకు అవతరించలేదు? అని వారడుగు తున్నారు. వారికి చెప్పు : 'దేవుడు ఏ సూచన అయినాసరే దించగల సమ

وَقَالُوْا لَوْلَا نُزِّلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ
قُلْ اِنَّ اللّٰهَ قَادِرٌ عَلٰۤى اَنْ يُّنَزِّلَ اٰيَةً وَّ
لٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿۳۷﴾ وَمَا مِنْ

ర్థుడే.' కాని వారిలోని అధికులు తెలి
యనివారు. 38. నేలపై నడిచే (ప్రాకే)
జంతువుగానీ, తన రెక్కలతో గాలిలో
ఎగిరే పక్షిగానీ – అవన్నీ మీలాంటి
జీవరాశులే. మేము దేనినీ వ్రాయకుండా
వదలలేదు. తరువాత అంతా తమ
ప్రభువు వద్దకే సమీకరించబడతారు.
39. మా సూచనలను అసత్యమంటూ
త్రోసిపుచ్చేవారు బధిరులు, మూగవారు.
వారు అంధకారంలో క్రమ్మగ్గుతున్నారు.
దేవుడు తాను కోరిన వానిని అపమార్గం
పట్టిస్తాడు, తాను కోరిన వానిని రుజు
మార్గంపై నడిపిస్తాడు.

دَآبَّةٍ فِي الْأَرْضِ وَلَا طَائِرٍ يَطِيرُ
بِجَنَاحَيْهِ إِلَّا أُمَمٌ أَمْثَالُكُمْ ۚ مَا
فَرَّطْنَا فِي الْكِتَابِ مِنْ شَيْءٍ ۚ ثُمَّ إِلَىٰ
رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾ وَالَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا صُمٌّ وَبُكْمٌ فِي الظُّلُمَاتِ ۗ مَنْ يَشَإِ
اللَّهُ يُضْلِلْهُ وَمَنْ يَشَأْ يَجْعَلْهُ عَلَىٰ
صِرَاطٍ مُسْتَقِيمٍ ﴿٣٩﴾

---

ఈ సూక్తులలోని సంక్షిప్తాన్ని విప్పారజేస్తే పూర్తి అంశం ఇలా ఉంటుంది – ఇతని సందేశాన్ని సత్యమని ధ్రువపరిచే గొప్ప నిదర్శనమేదైనా ఈ ప్రవక్త వెంట ఎందుకు లేదు? అని వారంటున్నారు. అల్లాహ్ అన్ని రకాల నిదర్శనాలను అవత రింపజేయగలడు. కాని అసలు ప్రశ్న నిదర్శనానిది కాదు, ప్రజల అజ్ఞానానిదే అసలు సమస్య. నిదర్శనాలైతే ఎల్లెడలా సర్వవాప్తమై ఉన్నాయి. ఉన్న నిదర్శనాలతోనే జనులు గుణపాఠం నేర్చుకోనపుడు మరేదైనా కొత్త నిదర్శనం దింపితే వారికి ప్రయోజనం ఏమిటి? నేలపై నడిచే, భూమిపై ప్రాకే రకరకాల జంతువులు, గాలిలో ఎగిరే అసంఖ్యాకమైన పక్షులు కూడా మీ కొరకు నిదర్శనంగానే ఉన్నాయి కదా! దేవుడు మీ నుండి ఆశించేదే ఆ ప్రాణులన్నింటి నుండి ఆశిస్తున్నాడు. పక్షులు, జంతువులు సయితం దేవుడు రాసి పెట్టిన దాని ప్రకారం ఖచ్చితంగా అమలు పరుస్తున్నాయి. కాని ఈ మానవుడే దేవుడు లిఖించిన దానిని అంగీకరించటానికి సిద్ధంగా లేడు. కాబట్టి ఈ వ్యవహారం నిదర్శనానికి సంబంధించినది కాదు, ఇది గుడ్డితనానికి సంబంధించినది. వాస్తవానికి ఆచరించదలచిన వారు ఆధారాలు, నిదర్శనాల కోసం డిమాండు చేయటంలేదు. ఆచరణకు సిద్ధంగా లేని వారే లెక్కలేనన్ని నిదర్శనాల మధ్యన ఉంటూ కూడా నిదర్శనాలు కావాలంటున్నారు. అలాంటి వారి పర్యవసానం ఏమిటంటే; వారిని ప్రళయదినాన సమీకరించి, అన్ని రకాల జంతువులు ఏవిధంగా వాస్తవిక దృక్పథంతో పద్ధతిని అవలంబించి దైవ మార్గంపై నడిచాయో

చూపెట్టడం జరుగుతుంది. ఒక్క మానవుడే ఈ విధానం పట్ల వైముఖ్య ధోరణి ప్రదర్శించాడు.

జంతు ప్రపంచం సంపూర్ణంగా ప్రకృతికి అనుగుణమైన ప్రపంచం. అవి తమ జీవనోపాధిని అన్వేషిస్తాయే తప్ప దోపిడీకి, దొమ్మీలకు దిగవు. వాటికి అవసరం మాత్రమే ఉంది గాని పేరాశ, స్వార్థప్రియత్వం లేదు. వాటి మధ్య పరస్పర సహకార భావమే ఉంది గాని విధ్వంసకర ధోరణి లేదు. వాటిలో హెచ్చుతగ్గులున్నమాట నిజమే గాని అసూయాద్వేషాలు, గర్వాతిశయం లేవు. వాటిలో ఒండొకటి ద్వారా బాధకలుగుతుంది గాని అక్కసు, విరోధ భావం మాత్రం లేదు. వాటి మధ్య కూడా కార్యసాధనా కృషి జరుగుతుంది గాని కీర్తి గడించాలన్న బుద్ధి వాటికి లేదు. ఈ మానవుడే తలబిరుసుతనం ప్రదర్శిస్తాడు. వాడు దేవుని ప్రణాళికకు కట్టుబడి ఉండేందుకు సిద్ధమవడు. మానవుని నుండి ఏది ఆశించబడుతున్నదో అదే జంతు జాలం నుండి కూడా ఆశించబడుతుంది. జంతువులు మాత్రం దానికి బద్ధమై ఉన్నాయి. మరలాంటప్పుడు మహిమలు చూపమని అడిగే నైతిక హక్కు ఇతనికి ఎక్కడుంది? దైవ శాసనానికి బద్ధమై పశువుల రూపంలో సంచరించే నిదర్శనాలు మనిషి గుణపాఠం కొరకు చాలవా?

قُلْ أَرَءَيْتَكُمْ إِنْ أَتَىٰكُمْ عَذَابُ اللَّهِ أَوْ
أَتَتْكُمُ السَّاعَةُ أَغَيْرَ اللَّهِ تَدْعُونَ
إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٤٠﴾ بَلْ إِيَّاهُ
تَدْعُونَ فَيَكْشِفُ مَا تَدْعُونَ إِلَيْهِ إِن
شَاءَ وَتَنسَوْنَ مَا تُشْرِكُونَ ﴿٤١﴾

40. వారిని అడుగు : 'చూడండి! దేవుని తరఫున మీపైన ఏదయినా విపత్తు వచ్చిపడితే లేదా ప్రళయ ఘడియే ఆసన్న మైతే అప్పుడు మీరు అల్లాహ్‌ను కాదని వేరెవరినయినా మొరపెట్టుకుంటారా? మీరు సత్యసంధులే అయితే (నిజం) చెప్పండి. 41. పైగా మీరు ఆయననే మొరపెట్టుకుంటారు. ఏ విపత్తు గురించి మీరు ఆయనను మొరపెట్టుకున్నారో దానిని ఆయన తలచుకుంటే మీ నుండి తొలగిస్తాడు. ఆ సమయంలో మీరు భాగస్వాములుగా ఎంచిన వారందరినీ మరచిపోతారు.

---

అబూజహల్ కుమారుడు ఇక్రిమా ఇస్లాంకు బద్ధవిరోధిగా ఉండేవారు. మక్కా విజయం వరకూ ఆయన ఇస్లాంకు వ్యతిరేకంగానే ఉన్నారు. మక్కా విజయం

నాడు కూడా ఆయన ఒక ముస్లింపై బాణం ప్రయోగించి వధించారు. మక్కా విజయం నాడు దైవ ప్రవక్త ముహమ్మద్(స) కొద్ది మంది బద్ధ విరోధులను మాత్రమే ఎక్కడ కనబడితే అక్కడ వధించమని ఆజ్ఞాపించారు. ఆ విరోధుల జాబితాలో ఇక్రిమా కూడా ఉన్నారు.

మక్కాలో ముస్లింలు విజయకేతనం ఎగురవేయటంతోనే ఇక్రిమా భయపడి జెద్దా వైపు పలాయనం చిత్తగించారు. పడవ ద్వారా ఎర్ర సముద్రం దాటి అబిసీనియా దేశం వెళ్ళాలని ఆయన నిశ్చయించుకున్నారు. కాని ఆయన పడవ ప్రయాణం మొదలెట్టగానే పెనుగాలుల్లో చిక్కుకు పోయారు. పడవ ప్రమాదంలో పడిపోయింది ప్రయాణీకులంతా ముష్రిక్కులే. వారు తమ ఆరాధ్య దైవాలైన లాత్ ఉజ్జాలను మొరపెట్టుకోసాగారు. కాని తుఫాను తగ్గలేదు సరికదా అంత కంతకూ ఉధృతమవ సాగింది. పడవ మునిగిపోవటం తథ్యమని ప్రయాణీకులంతా అనుకున్నారు. అప్పుడు వారంతా లాత్ ఉజ్జాల వల్ల ప్రయోజనం ఏమీలేదని, ఒక్కడైన దేవుణ్ణి మొరపెట్టుకోండి అనీ, ఆయన మాత్రమే మిమ్మల్ని రక్షిస్తాడని చెప్పుకున్నారు. అందరూ కలసి ఒక్కడైన అల్లాహ్‌ను ప్రార్థించారు. తుఫాను ఉధృతి తగ్గింది. పడవ తీరానికి చేరుకుంది. ఇక్రిమా ఈ సంఘటన ద్వారా అమితంగా ప్రభావితులయ్యారు. ఆయన అప్రయత్నంగా ఇలా అన్నారు: దైవసాక్షి! సముద్రంలో ఒక్కడైన దైవం తప్ప వేరొకడు పనికి రానపుడు, భూమిపైన కూడా ఆ ఒక్క దైవమే అందరినీ కాపాడాలి కదా! దేవా! నీవు గనక ఈ గండం నుండి నన్ను గట్టెక్కిస్తే, నేను ముహమ్మద్ వద్దకు వెళ్ళి, నా చేతిని ఆయన చేతిలో వేసి ప్రతిజ్ఞ చేస్తానని మాటిస్తున్నాను. ఆయన నన్ను క్షమించి వదలిపెడతారని, నా యెడల దయార్ద్రతతో వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను.

తరతరాల చరిత్ర చాటి చెప్పేదేమిటంటే; మానవుడు గడ్డు కాలంలో దైవాన్ని కలత చెందిన మనసుతో మొరపెట్టుకుంటాడు. సాధారణ జీవితంలో దైవాన్ని వదలి ఇతరులను నమ్ముకున్న వారు, అసలు దైవాన్నే నమ్మనివారు సయితం ఆ క్షణంలో దేవుని వైపుకు మరలి కడుదీనంగా వేడుకుంటారు. ఇది దేవుని అస్తిత్వానికి, ఆయన తిరుగులేని శక్తికి ఒక మచ్చుతునక మాత్రమే. గత్యంతరం లేని స్థితిలో ప్రతి మనిషీ దైవాన్ని నమ్ముతున్నట్లు ఒప్పుకుంటాడు. ఎవరూ బలవంతం చేయని సాధారణ స్థితిలో కూడా మనిషి ఆ దైవాన్ని ఒప్పుకోవాలని ఖుర్ఆన్ కోరుతోంది.

మిగతా జంతువులు స్వాభావికంగా వాస్తవబద్ధమైన జీవితం గడపుతుండగా, మానవుడేమో భయం కొద్దీ వాస్తవిక జీవితానికి అంగీకరిస్తున్నాడు. జంతుప్రపంచంలో 'స్వభావం' చేసే పనిని మానవ జగతిలో 'తఖ్వా' (దేవుని పట్ల భీతి) నెరవేరుస్తుంది.

42. నీకు పూర్వం ఎన్నో జాతుల వద్దకు మేము ప్రవక్తలను పంపాము. మరి మేము వారిని ఇబ్బందులకు, బాధలకు గురిచేశాము – వారు మా సమక్షంలో తమ దీనావస్థను వ్యక్తపరచాలని. 43. కాని మా తరఫున వారిపై కష్టాలు వచ్చి పడినపుడు, వారు మా సన్నిధిలో దీనంగా ఎందుకు విన్నవించుకోలేదు? పైపెచ్చు వారి హృదయాలు కఠినమై పోయాయి. షైతాన్ వారి ఆచరణను వారి దృష్టికి అందమైనదిగా చిత్రీకరించే వాడు. 44. తమకు చేయబడిన ఉపదేశాన్ని వారు విస్మరించినపుడు, వారి కొరకు మేము సకల (సిరి సంపదల) ద్వారాలు తెరచివేశాము. కడకు తమకు ప్రసాదించబడిన దానిపై వారు ఉబ్బితబ్బిబ్బవుతుండగా, అకస్మాత్తుగా మేము వారిని పట్టు కున్నాము. దాంతో వారు హతాశు లయ్యారు. 45. అంతే. దుర్మార్గంలో చెల రేగిపోయిన వారి వేరు త్రెంచివేయ బడింది. సర్వస్తోత్రములు సకల చరాచర లోకేశ్వరుడైన అల్లాహ్‌కే శోభాయ మానం.

وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ مِّن قَبْلِكَ
فَأَخَذْنَاهُم بِالْبَأْسَاءِ وَالضَّرَّاءِ لَعَلَّهُمْ
يَتَضَرَّعُونَ ﴿٤٢﴾ فَلَوْلَا إِذْ جَاءَهُم
بَأْسُنَا تَضَرَّعُوا وَلَٰكِن قَسَتْ قُلُوبُهُمْ وَ
زَيَّنَ لَهُمُ الشَّيْطَانُ مَا كَانُوا
يَعْمَلُونَ ﴿٤٣﴾ فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ
فَتَحْنَا عَلَيْهِمْ أَبْوَابَ كُلِّ شَيْءٍ حَتَّىٰ
إِذَا فَرِحُوا بِمَا أُوتُوا أَخَذْنَاهُم بَغْتَةً
فَإِذَا هُم مُّبْلِسُونَ ﴿٤٤﴾ فَقُطِعَ دَابِرُ
الْقَوْمِ الَّذِينَ ظَلَمُوا ۚ وَالْحَمْدُ لِلَّهِ
رَبِّ الْعَالَمِينَ ﴿٤٥﴾

---

మనిషి ముందు సత్యం వచ్చినపుడు అతను దానిని స్వీకరించకపోతే, దేవుడతన్ని వెంటనే దండించడు. అతన్ని ధనరూపేణా, ఆరోగ్య రూపేణా కొంత నష్టానికి గురిచేసి, ఆలోచించుకునే అవకాశం ఇస్తాడు. అతను ఆలోచించుకుని, తన ప్రవర్తనను సరిదిద్దుకుంటాడేమోనని చూస్తాడు. జీవితంలో ఎదురయ్యే సంఘటనలు కేవలం సంఘటనలు కావు. అవి దేవుని తరఫున పంపబడిన సంకేతాలు. ఆదమరచి నిద్రిస్తున్న మనిషికి అవి మేల్కొలుపు వంటివి. కాని సాధారణంగా మనిషి ఇలాంటి

సంఘటనల నుండి గుణపాఠం నేర్చుకోడు. వాటిని అతను కాలచక్రపు ఎగుళ్ళు దిగుళ్ళుగా భావిస్తాడు. ఇలాంటి ఎగుళ్ళు దిగుళ్ళు జీవితంలో వస్తూపోతుంటాయని తన మనసుకు సర్దిచెప్పుకుంటాడు. ఈ విధంగా ప్రతి మలుపులోనూ షైతాన్ అందమైన సంజాయిషీ సమర్పించి మనిషి మనసును ఉపదేశం నుండి అలసత్వం వైపునకు మరల్చుతాడు. మనిషి మాటి మాటికీ ఇలా చేసినపుడు ధర్మాధర్మాల, ఉచితానుచితాలను పరికించే విషయంలో అతనిలోని సునిశిత దృష్టి మందగిస్తుంది. స్పందించే గుణం అంతరిస్తుంది. అతను నిర్లిప్తతకు, జడత్వానికి లోనవుతాడు.

మనిషి దేవుని తరఫున వచ్చిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేసినపుడు, అతని వ్యవహారంలో దేవుని వైఖరి కూడా మారిపోతుంది. అతనిపై సౌలభ్యాల, వెలుసుబాట్ల గేట్లు తెరచివేయాలని నిర్ణయించబడుతుంది. అతనిపై సిరిసంపదల వర్షం పుష్కలంగా కురిపించబడుతుంది. అతని మానమర్యాదలు, గౌరవోన్నతులు ఎన్నోరెట్లు పెంచబడ తాయి. ఇది బహుమానం కానేకాదు. ఇది ఒక విధంగా శిక్ష! అతనిలోని 'దానవుణ్ణి' బయటికి తీయటానికే ఇదంతా! అతనికి ఎంతగా విడుపు ఇవ్వాలో ఇచ్చి, హద్దులన్నీ మీరిపోయిన మీదట అతన్ని శిక్షకు పాత్రుడిగా చేయటానికి దేవుడిచ్చిన వెసులుబాటు ఇది! ఆ దశకు చేరుకున్న తరువాత అకస్మాత్తుగా అతనిపై దేవుని శిక్ష విరుచుకు పడుతుంది. అతన్ని ప్రాపంచిక జీవితానికి దూరం చేసి పరలోక న్యాయస్థానంలో హాజరు పరచటం జరుగుతుంది. అతని తలబిరుసుతనానికి శాస్తిగా నరకాగ్నికి ఆహుతి చేయటానికే ఈ ఏర్పాటంతా!

ఈ ప్రపంచం దేవుని ప్రపంచం. ఇక్కడ అన్ని రకాల గొప్పతనం, ప్రశంస ఆ ఒక్క దైవానికే శోభాయమానం. కాబట్టి ఎవరైనా దేవుని తరఫున వచ్చిన సత్యాన్ని ఉపేక్షించాడంటే, వాస్తవానికి అతను దైవాన్ని నిరాదరణకు గురి చేశాడన్న మాట! అతను దేవుని ఔన్నత్యాల జగతిలో తన ఔన్నత్యాన్ని స్థాపించదలుస్తున్నాడన్న మాట!! ఆ విధంగా అతను పెద్ద అన్యాయానికి ఒడిగట్టాడు. అతను వినమ్రతతో తల వంచేబదులు దైవసన్నిధిలో అమర్యాదగా ప్రవర్తించాడు!

46. వారికి చెప్పు : 'చూడండి! దేవుడే గనక మీ వినికిడిని, మీ కంటిచూపును మీ నుండి లాక్కుంటే, మీ హృదయాలపై ముద్రవేసేస్తే, ఆ నిజ దైవం తప్ప వీటిని మీకు తిరిగి ఇచ్చే దేవుడెవడు?' చూడు! మేము రకరకాలుగా సూచనలను ఎలా వారికి విశదీకరిస్తున్నామో! అయినప్పటికీ

قُلْ اَرَءَيْتُمْ اِنْ اَخَذَ اللّٰهُ سَمْعَكُمْ وَ
اَبْصَارَكُمْ وَخَتَمَ عَلٰى قُلُوْبِكُمْ مَّنْ اِلٰهٌ
غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِهٖ ؕ اُنْظُرْ كَيْفَ

نُصَرِّفُ الْاٰيٰتِ ثُمَّ هُمْ يَصْدِفُوْنَ ﴿٤٦﴾
قُلْ اَرَءَيْتَكُمْ اِنْ اَتٰىكُمْ عَذَابُ اللّٰهِ
بَغْتَةً اَوْ جَهْرَةً هَلْ يُهْلَكُ اِلَّا الْقَوْمُ
الظّٰلِمُوْنَ ﴿٤٧﴾ وَمَا نُرْسِلُ الْمُرْسَلِيْنَ
اِلَّا مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ فَمَنْ اٰمَنَ
وَاَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُوْنَ ﴿٤٨﴾ وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
يَمَسُّهُمُ الْعَذَابُ بِمَا كَانُوْا
يَفْسُقُوْنَ ﴿٤٩﴾ قُلْ لَّآ اَقُوْلُ لَكُمْ عِنْدِيْ
خَزَآئِنُ اللّٰهِ وَلَآ اَعْلَمُ الْغَيْبَ وَلَآ
اَقُوْلُ لَكُمْ اِنِّيْ مَلَكٌ اِنْ اَتَّبِعُ اِلَّا مَا
يُوْحٰٓى اِلَيَّ قُلْ هَلْ يَسْتَوِي الْاَعْمٰى
وَالْبَصِيْرُ اَفَلَا تَتَفَكَّرُوْنَ ﴿٥٠﴾ ع

వారు లక్ష్యపెట్టడం లేదు. 47. వారిని అడుగు : 'చూడండి! ఒకవేళ దేవుని శిక్ష మీపై అమాంతం విరుచుకుపడినా లేదా ముందస్తు హెచ్చరికతో వచ్చినా ముష్కర మూక తప్ప ఎవరు నాశనమవుతారు?' 48. ప్రవక్తలను మేము శుభవార్తను వినిపించే వారుగానో, హెచ్చరించేవారి గానో మాత్రమే పంపాము. కనుక ఎవరు విశ్వసించి, తమను సంస్కరించు కుంటారో, వారికెలాంటి భీతిగానీ, జంకుగానీ ఉండదు. 49. మరెవ రయితే మా సూచనలను బూటక మంటూ కొట్టివేశారో వారిని శిక్ష చుట్టు కుంటుంది. ఎందుకంటే వారు అవిధేయ తకు ఒడిగట్టారు. 50. వారితో అను : 'నా వద్ద దేవుని నిధులున్నాయనిగానీ, నాకు అగోచర విషయాలు తెలుసు అని గానీ నేను మీతో అనటం లేదు. నేను దైవదూతనని కూడా చెప్పటం లేదు. అయితే నా వద్దకు వచ్చిన దివ్యవాణి (వహీ)ని మాత్రమే నేను అనుసరిస్తాను.' వారిని అడుగు : 'గుడ్డివాడూ, కళ్లున్న వాడూ – ఇద్దరూ సమానులేనా? ఏమిటి, మీరు యోచించరా?'

---

మనిషికి కళ్ళు, చెవులు, హృదయం వంటి శక్తులు ఇవ్వబడ్డాయంటే అతని సృష్టికర్త అతన్నుండి ఏం కోరుతున్నాడో అర్థమవుతూనే ఉంది. మనిషి విషయాన్ని వినాలని, చూడాలని, సహృదయంతో ఆలోచించి శిరసావహించాలని సృష్టికర్త ఆశిస్తున్నాడు. మానవుడు ఈ దైవప్రసాదిత శక్తుల ద్వారా దేవుడాశించే పని చేయకపోతే తనను వట్టి అసమర్థుడుగా, చేతకాని దద్దమ్మగా నిరూపించుకుంటున్నాడని అర్థం. తన దగ్గరున్న ఈ శక్తులను తిరిగి తీసేసుకోమని చెప్పకనే చెబుతున్నాడు!

గుడ్డి వాడుగా, చెవిటి వాడుగా, బుద్ధి హీనుడుగా మార్చబడినవాడు ఎంత దురదృష్ట వంతుడు! ఎందుకంటే ఇలాంటి మనిషి లోకంలో దేనికీ పనికిరానివాడుగా ఉంటాడు. వాడికి కళ్ళున్నా సత్యాన్ని కానలేని గుడ్డివాడు. వాడి ఎదలో హృదయం ఉన్నా సత్యాన్ని ఆస్వాదించే శక్తి అందులో లేదు. మనిషి శక్తిసామర్థ్యాలను జప్తు చేసుకునే ఈ స్థితి చాలా ఘోరమైనది. ఎందుకంటే ఈ స్థితి మనిషిని పారలౌకికంగా వట్టి శుంఠగా, పనికిమాలిన వాడుగా చేసేస్తుంది. ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదు.

సత్య తిరస్కారం వల్ల ఎదురయ్యే దుష్పరిణామం గురించి మనిషిని హెచ్చరించినపుడు మంకుతనం ఉన్నవాడు నిర్భయంగా జవాబిస్తాడు. ప్రాపంచికంగా తన మంచి స్థితిని చూసుకుని అతను మురిసిపోతాడు. దేవుని నిలదీత నుండి తనకు మినహాయింపు ఉందని భ్రమ చెందుతాడు. ఈ పొగరు బాగా ముదిరిన వారైతే మరింత నిర్లక్ష్యంగా స్పందిస్తారు. నీవు నీ వాదనలో సత్యవంతుడవైతే, నీవు బెదిరిస్తున్న ఆ శిక్షను తీసుకురా చూద్దాం అని అంటారు. దైవ శిక్ష అనేదే వస్తే అది వారిపైనే విరుచుకుపడుతుందని అర్థం చేసుకోరు.

దైవసందేశహరుడు భయబోధ చేసేవాడుగా, శుభవార్త వినిపించే వాడుగా వస్తాడు. మరో విధంగా చెప్పాలంటే; మనిషి హెచ్చరిక భాషలో సత్యాన్ని తెలుసుకుని, స్వీయసంస్కరణ చేసుకోవాలి. అతను గనక హెచ్చరికగా వచ్చిన సత్యాన్ని తెలుసుకోక, అద్భుతాలు చూపిస్తేనే అంగీకరిస్తానని మొండికేస్తే అతను అంధుడుగా నిరూపించుకుంటున్నాడన్నమాట! దేవుని ప్రపంచంలో అంధులకు తచ్చాడుతూ ఉండటం, నాశనమవటం తప్ప మార్గాంతరం లేదు.

51. ఎవరయితే తమ ప్రభువు వద్ద సమావేశపరచబడతామని, అప్పుడు దేవుడు తప్ప తమను ఆదుకునే రక్షకుడుగానీ, సిఫారసు చేసేవాడు గానీ ఉండడని భావించి భయపడతారో వారిని నీవు ఈ దివ్యవాణి (వహీ) ద్వారా హెచ్చరించు. బహుశా వారు దైవానికి భయపడవచ్చు.
52. (ఓ ప్రవక్తా!) తమ ప్రభువును ఉదయం, సాయంత్రం ప్రార్థిస్తూ, ఆయన ప్రసన్నతను చూరగొనేందుకు తహతహ

وَ اَنْذِرْ بِهِ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْ
يُّحْشَرُوْٓا اِلٰى رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِّنْ
دُوْنِهٖ وَلِيٌّ وَّلَا شَفِيْعٌ لَّعَلَّهُمْ يَتَّقُوْنَ ﴿٥١﴾
وَ لَا تَطْرُدِ الَّذِيْنَ يَدْعُوْنَ رَبَّهُمْ
بِالْغَدٰوةِ وَ الْعَشِيِّ يُرِيْدُوْنَ وَجْهَهٗ ؕ
مَا عَلَيْكَ مِنْ حِسَابِهِمْ مِّنْ شَيْءٍ وَّ مَا

مِنْ حِسَابِكَ عَلَيْهِمْ مِّنْ شَيْءٍ
فَتَطْرُدَهُمْ فَتَكُوْنَ مِنَ الظّٰلِمِيْنَ ۝ وَ
كَذٰلِكَ فَتَنَّا بَعْضَهُمْ بِبَعْضٍ لِّيَقُوْلُوْٓا
اَهٰٓؤُلَآءِ مَنَّ اللّٰهُ عَلَيْهِمْ مِّنْ بَيْنِنَا ؕ
اَلَيْسَ اللّٰهُ بِاَعْلَمَ بِالشّٰكِرِيْنَ ۝

లాడే వారిని నీ నుండి దూరం చేసుకోకు. ఎందుకంటే వారి లెక్కలోని ఏ వస్తువు బాధ్యత కూడా నీపైన లేదు. నీ లెక్కలోని ఏ వస్తువు బాధ్యత కూడా వారిపైన లేదు – నీవు వారిని నీ నుండి దూరం చేసుకుని అన్యాయస్థుల్లో చేరటానికి! 53. ఈ విధంగా మేము వారిలో కొందరిని మరికొందరి ద్వారా పరీక్షించాము – 'ఏమిటి, మన మధ్యన దేవుడు కటాక్షించినది వీళ్లనేనా!?' అని వారు ఎద్దేవా చేయటానికి. ఏమిటి, కృతజ్ఞతాభావం గల వారెవరో దేవునికి తెలియదా?

---

భయము, భక్తితో జీవించే వారికే ఉపదేశం ప్రయోజనకరం అవుతుంది. ఎవరైనా ఒకానొక విషయమై చింతాగ్రస్తుడై ఉన్నప్పుడు ఆ విషయానికి సంబంధించి అతనిని సావధాన పరచవచ్చు. తద్భిన్నంగా నిర్భయంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఉపదేశం పట్ల ఎన్నడూ గంభీరంగా ఉండరు. అందుకే వారు ఉపదేశం గ్రహించటానికి సిద్ధమవరు.

నిర్భయం, నిశ్చింత స్థితికి కారణాలు ప్రధానంగా రెండు. ఒకటి: ప్రాపంచిక లాలస. రెండు: పెద్దల పట్ల పూజాభావం. ప్రాపంచిక వస్తుసామగ్రిలో మునిగి పోయినవారు, లేదా ప్రపంచంలో దేనినైనా సాధించి అదే సర్వస్వమనుకున్నవారు, తాము ఒకానొకరోజు మరణించి తమ సృష్టికర్త సమక్షంలో హాజరు కావలసి ఉందన్న విషయాన్ని సయితం మరచిపోయినవారు – ఇలాంటివారు పరలోకాన్ని అస్సలు పరిగణనలోకి తీసుకోరు. అందుకే పరలోక ప్రస్తావన వారి హృదయ కవాటాలను తట్టదు. ఇలాంటి విషయాలను వారు అప్రధానమైనవిగా భావించి విస్మరిస్తారు.

రెండవ రకం ప్రజలు : వీరు పరలోక వ్యవహారాన్ని సిఫారసు వ్యవహారంగా భావిస్తారు. ఏ పెద్దలతో తాము సంబంధం కలిగి ఉన్నామో వారు తమకు సహాయకులుగా ఉంటారని, ఎలాంటి గడ్డు పరిస్థితిలోనైనాసరే తమ కొరకు సిఫారసు చేసి ఆదుకుంటారని వారు ధీమాగా ఉంటారు. ఈ భరోసాతోనే వారు తమకు గురి

ఉన్న 'గొప్పోళ్ళను' ఆశ్రయించారు. తాము దేవుని ప్రియతములైన దాసుల ప్రాపకంలో ఉన్నామని, వారి అండదండలున్నంత వరకూ తమకెలాంటి గండం రాదని చెబుతుంటారు. ఈ భావనే వారిని పరలోకం విషయంలో నిర్భయుల్ని చేసేసింది. పరలోకంలో తమ పరిణామ స్వరూపాన్ని ప్రశ్నార్థకంగా చేసే ఏ విషయాన్ని కూడా వారు వినటానికి సిద్ధమవరు.

ప్రపంచంలో స్వప్రయోజనాల కొరకు రాజీ పడిపోయి ధనార్జన చేసినవారు, పరుల ప్రాపకంతో పదవులను నిలుపుకుంటున్న వారు స్వచ్ఛమైన సత్యసందేశాన్ని సుతరామూ సమర్ధించరు. ఎందుకంటే వారు గనక సత్యాన్ని సమర్ధిస్తే వారి స్వార్థ ప్రయోజనాల కట్టడం కూలిపోతుంది. ఇదిలావుండగా సత్యాన్ని సమర్ధించిన వారంతా సామాన్య జనులై ఉండటం వారిని మీమాంసకు గురిచేస్తుంది. తాము కూడా సత్యాన్ని సమర్ధిస్తే, ఈ సగటు మనుషుల సరసన నిలబడాల్సి వస్తుందని, సమాజంలో తమ పెద్దరికం దెబ్బతింటుందని కూడా ఆలోచిస్తారు. ఆ విధంగా వారు సత్యాన్ని సత్యమనే గీటురాయిపై పరికించకుండా తమ గీటురాయిపై పరికిస్తారు. అది తమ గీటురాయిపై నిగ్గుతేలక పోయేసరికి దానిని నిర్లక్ష్యం చేస్తారు.

وَإِذَا جَاءَكَ الَّذِينَ يُؤْمِنُونَ بِآيَاتِنَا
فَقُلْ سَلَامٌ عَلَيْكُمْ كَتَبَ رَبُّكُمْ عَلَىٰ
نَفْسِهِ الرَّحْمَةَ أَنَّهُ مَنْ عَمِلَ مِنْكُمْ
سُوءًا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِنْ بَعْدِهِ
وَأَصْلَحَ فَأَنَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿٥٤﴾
وَكَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ وَلِتَسْتَبِينَ
سَبِيلُ الْمُجْرِمِينَ ﴿٥٥﴾ ع ١٢

54. మా సూక్తులను విశ్వసించినవారు నీ దగ్గరకు వచ్చినపుడు, 'మీకు శాంతి కలుగుగాక! మీ ప్రభువు దయాదాక్షిణ్యాలు చూపటాన్ని తనపై వ్రాసిపెట్టుకున్నాడు. మీలో ఎవరయినా తెలియని స్థితిలో ఏదయినా తప్పుచేసి, తరువాత పశ్చాత్తాపపడితే, తన నడవడికను చక్కదిద్దుకుంటే నిశ్చయంగా ఆయన క్షమిస్తాడు, దయచూపుతాడు' అని చెప్పు.
55. ఈ విధంగా మేము మా సూచనలను విడమరచి చెబుతాము – తద్వారా అపరాధుల పంథా ఎటువంటిదో తేటతెల్లం కావాలని!

---

మహాప్రవక్త ముహమ్మద్ (స) కాలంలో రెండు రకాల ప్రజలుండేవారు. ఒక రకం జనులు ఆయన్ని ప్రవక్తగా విశ్వసించేందుకు అద్భుతాలు చూపించమని కోరేవారు. మరో రకం ప్రజలు ఖుర్ఆన్ సూక్తులను విని ఆయన్ని విశ్వసించారు.

ఈ పరీక్ష అన్ని కాలాల్లో ప్రజలకు ఉంటుంది. ప్రస్తుత ప్రపంచంలో దేవుడు నేరుగా మన ముందుకు రాడు. ఆయన తన సందేశహరుని ద్వారా తన నిదర్శనాల ప్రకటన గావిస్తాడు. ఆయన తన సత్యతను పదాల రూపంలో మలచి మనిషి ముందుకు తీసుకువస్తాడు. ఇక ఎవరి నైజం సజీవంగా ఉందో అతను ఆ నిదర్శనా లలోనే దైవాన్ని దర్శిస్తాడు. అతను ఆయన అస్తిత్వాన్ని అంగీకరించి, ఆయన సమక్షంలో తలవంచుతాడు. దీనికి భిన్నంగా తమ నైజంపై కృత్రిమ ముసుగులు కప్పి ఉంచిన వారు 'పదాల' రూపంలో దైవాన్ని పొందటంలో విఫలురౌతారు. వారు దైవాన్ని నిదర్శనాల రూపంలో కానలేరు. అందుకే వారు దేవుడు తమ కళ్ళెదుట ప్రత్యక్షమవ్వాలని కోర్తారు. కాని ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో ఇలా జరగటం అసంభవం. ఇక్కడ అగోచర స్థితిలో దైవాన్ని పొందేవాడే ధన్యుడు. ఎవడైతే దైవాన్ని ప్రత్యక్షంగా చూడాలని కోరుతున్నాడో అతనికి ఈ లోకంలో ఏమీ దక్కదు.

తమలోని వక్రవైఖరి వల్ల సత్యానికి దూరమైనవారు సత్యామృతాన్ని ఆస్వాదించిన వారిపై రకరకాల ఆరోపణలు చేస్తారు. ఆ విధంగా ఆరోపణాస్త్రాలు సంధించి తమను గొప్పవారుగా నిరూపించుకోజూస్తారు. వారికి తమ నేరాలు కని పించవు. అయితే సత్యవంతుల చేత ఎప్పుడైనా, ఏదైనా తప్పు జరిగితే మాత్రం గోరంతను కొండంతగా చేసి ప్రచారం చేస్తారు. ఈ సందేశాన్ని ప్రచారం చేసేవారు నమ్మదగ్గవారు కారని నిందించటం అసలు వారి ఉద్దేశం. కాని పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అసత్యాన్ని వీడి సత్యాన్ని స్వీకరించినవారు తమ ఈ ఆచరణ ద్వారా విశ్వాసమార్గాన్ని అవలంబిస్తున్నట్లు నిరూపించుకున్నారు. ఆ విధంగా వారు దైవ శాసనానుసారం దైవకారుణ్యంలో భాగం పొందటానికి యోగ్యులయ్యారు. దీనికి భిన్నంగా సత్యం నుండి పలాయనం చిత్తగించినవారు విశ్వాస మార్గంతో తమకెలాంటి ఆసక్తి లేదని క్రియాత్మకంగా నిరూపించుకున్నారు. ఇలాంటి వారు దేవుని సద్బుద్ధికి దూరమైపోయారు.వారి మంకుతనం అలాగే ఉంటుంది. మంకుతనమే దేవుని ప్రపంచంలో చాలా పెద్ద అపరాధం.

దేవుడు 'నిదర్శనాల' భాషలో చెబుతాడు. అధ్యయనం చేయగోరే వారికే నిదర్శనాలు ఉపయోగకరం అవుతాయి. సన్మార్గం కూడా అంతే. సన్మార్గం కోసం పరితపించే వారికి అది ప్రాప్తమవుతుంది. సన్మార్గాన్ని ఆశించని వ్యక్తికి దేవుని ఈ ప్రపంచంలో మార్గ విహీనత తప్ప మరో పర్యవసానం ఉండదు.

56. వారికి చెప్పు : 'నిజ దైవాన్ని కాదని మీరు మొరపెట్టుకునే వాటి నుండి నన్ను వారించటం జరిగింది.' ఇలా అను :

قُلْ اِنِّيْ نُهِيْتُ اَنْ اَعْبُدَ الَّذِيْنَ
تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ۭ قُلْ لَّآ اَتَّبِعُ

أَهْوَآءَكُمْ ۙ قَدْ ضَلَلْتُ إِذًا وَّمَآ أَنَا
مِنَ الْمُهْتَدِينَ ﴿٥٦﴾ قُلْ إِنِّي عَلَىٰ بَيِّنَةٍ
مِّن رَّبِّي وَكَذَّبْتُم بِهِ ۚ مَا عِندِي مَا
تَسْتَعْجِلُونَ بِهِ ۚ إِنِ الْحُكْمُ إِلَّا لِلَّهِ ۖ
يَقُصُّ الْحَقَّ ۖ وَهُوَ خَيْرُ الْفَاصِلِينَ ﴿٥٧﴾
قُل لَّوْ أَنَّ عِندِي مَا تَسْتَعْجِلُونَ بِهِ
لَقُضِيَ الْأَمْرُ بَيْنِي وَبَيْنَكُمْ ۗ وَاللَّهُ
أَعْلَمُ بِالظَّالِمِينَ ﴿٥٨﴾ وَعِندَهُ مَفَاتِحُ
الْغَيْبِ لَا يَعْلَمُهَا إِلَّا هُوَ ۚ وَيَعْلَمُ مَا فِي
الْبَرِّ وَالْبَحْرِ ۚ وَمَا تَسْقُطُ مِن وَرَقَةٍ

'నేను మీ కోరికలను అనుసరించలేను. ఒకవేళ నేనలా చేశానంటే మార్గభ్రష్టుణ్ణి అవుతాను. అప్పుడు నేను సన్మార్గగాములలో ఉండను.'
57. ఇలా చెప్పు : 'నేను నా ప్రభువు తరఫున ఒక స్పష్టమయిన ప్రమాణంపై ఉన్నాను. మీరేమో దీనిని అసత్యమంటూ త్రోసిపుచ్చారు. మీరు దేనికోసం ఆత్రం చేస్తున్నారో, అది నా దగ్గర లేదు. నిర్ణయాధికారం దేవునికి మాత్రమే ఉంది. ఆయనే యదార్థాన్ని విశదీకరిస్తాడు. ఆయనే అత్యుత్తమ తీర్పరి.'
58. చెప్పు : 'మీరు తొందర పెడుతున్నది నా అదుపాజ్ఞలలో ఉండి ఉంటే మీకూ – నాకూ మధ్య వ్యవహార నిర్ణయం జరిగిపోయి ఉండేది. దుర్మార్గుల సంగతి దేవుడు బాగా ఎరుగు.'

---

నిజదైవాన్ని తప్ప మనిషి దేనినైనా తన ఆరాధ్య దైవంగా చేసుకున్నాడంటే అది అతని కోరిక అయి ఉంటుంది. దానికతను కార్యరూపం ఇస్తాడు. ఒక్కోసారి అతను తన క్రియాశూన్యం యొక్క పరిణామం నుండి తప్పించుకోవటానికి ఎవరినో ఒకరిని దేవుని సామీప్యం పొందినవానిగా తలంచుతాడు. అతను దైవసన్నిధిలో తన కోసం సిఫారసు చేస్తాడన్న ఆశతో అతన్ని ఆరాధించటం మొదలెడతాడు. ఒక్కోసారి అతను ఒకానొక ప్రముఖుని గురించి మహిమల భావన ఏర్పరచుకుంటాడు. అతని పంచన చేరితే తన లోపాలు పూరించబడతాయని ఆశిస్తాడు. ఒక్కోసారి తన బద్ధకం వల్ల కలిగే నష్టాన్ని భర్తీచేసుకోవటానికి సరళమార్గం చూపే దేవుణ్ణి కల్పించుకుంటాడు. అంటే అతి తక్కువ మూల్యంపై తన ధార్మిక లక్ష్యాలు సిద్ధించే మార్గం చూపే దేవుణ్ణి సృష్టించుకుంటాడన్న మాట!

అయితే ఇవన్నీ వట్టి కల్పనలు. కల్పనలు ఎన్నటికీ వాస్తవాలను అందుకోలేవు. కాని మానవుడు తన సోమరితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి మరీ గుడ్డిగా మారిపోయి, నిజప్రభువు తరఫున నిలబడిన వారికే సవాలు విసురుతాడు. గొప్పతనమంతా నీవు ప్రాతినిధ్యం వహిస్తున్న దైవానికే అయితే, మరి మాలాంటి

అవిధేయులపై శిక్షను ఎందుకు తీసుకురావు? అని పెడసరిగా మాట్లాడతాడు. వారంత ధైర్యంగా మాట్లాడటానికి ప్రధాన కారణం దేవుని ఏకత్వపు సందేశం ఇచ్చేవారికన్నా తమ వద్ద ప్రాపంచిక సాధన సంపత్తులు, ఆకర్షణలు అధికంగా ఉండటమే. తమ వద్ద ఉన్న ఆస్తులు అంతస్తులన్నీ తమ ధన పిపాస మూలంగా, అవకాశవాదం మూలంగానే ప్రాప్తించాయని, సత్య సందేశకుల వద్ద అవి లేకపోవటానికి కారణం వారు పరలోక ప్రధానమైన జీవితం గడపటమేనన్న సంగతిని వారు మరచిపోతారు.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. కాబట్టి ఇక్కడ చూడవలసింది మనిషి భౌతిక స్థితిగతులను కాదు, అతను సిసలైన ప్రాతిపదికపై ఉన్నాడా లేక కాల్పనికమైన నమ్మకాలపై నిలబడి ఉన్నాడా? అనేదే చూడాలి. సిసలైన ఆధారంపై ఉన్నవాడే ఎట్టకేలకు సఫలీకృతుడవుతాడు. కాల్పనిక సిద్ధాంతాలపై ఆధారపడినవారు దేవుని ప్రపంచంలో నిరాశ్రయులుగా ఉండిపోతారు.

59. అగోచర విషయాల బీగాలు ఆయన వద్దనే ఉన్నాయి. ఆయనకు తప్ప వాటి గురించి ఇతరులెవరికీ తెలీదు. భూమి లోనూ, సముద్రంలోనూ ఉన్న వాటి గురించి ఆయనకు తెలుసు. చెట్టు నుండి రాలే ఏ ఆకు కూడా ఆయనకు తెలియకుండా లేదు. భూమిలోని చీకటి పొరలలో పడే ఏ గింజ కూడా – అది తడి గాని, పొడిగాని – అన్నీ ఒక స్పష్ట మయిన గ్రంథంలో నమోదై ఉన్నాయి.
60. ఆయనే రాత్రి పూట మిమ్మల్ని మరణావస్థకు లోను చేస్తాడు. పగటి పూట మీరేం చేస్తారో తెలిసినవాడు ఆయనే. మళ్లీ ఆయనే మిమ్మల్ని లేపుతాడు – నిర్ధారిత గడువు పూర్తి కావటానికి. తరువాత ఆయన వైపునకే మీరు మరలవలసి ఉంది. అప్పుడు మీరు చేస్తూ ఉండినదంతా ఆయన మీకు

إِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِي ظُلُمَٰتِ الْأَرْضِ
وَلَا رَطْبٍ وَلَا يَابِسٍ إِلَّا فِي كِتَٰبٍ
مُّبِينٍ ﴿٥٩﴾

وَهُوَ الَّذِي يَتَوَفَّىٰكُم بِالَّيْلِ وَيَعْلَمُ مَا
جَرَحْتُم بِالنَّهَارِ ثُمَّ يَبْعَثُكُمْ فِيهِ
لِيُقْضَىٰ أَجَلٌ مُّسَمًّى ثُمَّ إِلَيْهِ مَرْجِعُكُمْ
ثُمَّ يُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٦٠﴾ وَهُوَ
الْقَاهِرُ فَوْقَ عِبَادِهِ وَيُرْسِلُ عَلَيْكُمْ

حَفَظَةً ۭ حَتّٰۤى اِذَا جَاۤءَ اَحَدَكُمُ
الْمَوْتُ تَوَفَّتْهُ رُسُلُنَا وَهُمْ لَا
يُفَرِّطُوْنَ ﴿٦١﴾ ثُمَّ رُدُّوْۤا اِلَى اللّٰهِ مَوْلٰىهُمُ
الْحَقِّ ۭ اَلَا لَهُ الْحُكْمُ ۣ وَهُوَ اَسْرَعُ
الْحٰسِبِيْنَ ﴿٦٢﴾

ఎరుకపరుస్తాడు. 61. ఆయన తన దాసులపై పూర్తి అధికారం కలవాడు. ఆయన మీపై పర్యవేక్షకులను నియమించి పంపిస్తాడు. చివరికి మీలో ఎవరికయినా మరణ సమయం ఆసన్నమైనపుడు, మేము పంపిన దూతలు అతని ప్రాణాలు తీసుకుంటారు. వారు కర్తవ్య నిర్వహణలో ఏ లోటూ చేయరు. 62. తరువాత అందరూ తమ నిజస్వామి అయిన దేవుని వైపునకు రప్పించబడతారు. వినండి! నిర్ణయాధికారమంతా ఆయనదే. ఆయన శీఘ్రంగా లెక్క తీసుకోనున్నాడు.

---

దేవుడు ఈ లోకాన్ని ఏ విధంగా నిర్మించాడంటే, ఏ ఏ విషయాల వైపు మనిషిని పిలవటం జరుగుతున్నదో అవి ఆ యదార్థాలకు క్రియాత్మక ధ్రువీకరణగా మారాయి. మనిషి గనక తన కళ్ళను మూసుకోకుండా, తన బుద్ధి వివేకాలపై కృత్రిమ ముసుగులు వేయకుండా ఉన్నట్లయితే యావజ్జగతి అతనికి ఖుర్ఆన్ యొక్క సైద్ధాంతిక పిలుపుకు క్రియాత్మక దృశ్యంగా కానవస్తుంది.

చెట్టు కాండంలో నుంచి కొమ్మలు పుట్టుకొస్తాయి. ఆ కొమ్మల్లో నుండి రెమ్మలు, ఆకులు పుట్టుకు వస్తాయి. అయితే వాటి పొందికలో వ్యత్యాసముంటుంది. దాని నిర్మాతకే తెలుసు – కొమ్మ కాండానికి అమరి ఉండటం అవసరమని, ఆకు వేరైపోయి, రాలిపోయేదేనని. ఈ వ్యత్యాసమే గనక లేకుండినట్లయితే ఆకు కొమ్మ నుండి వేర్పడదు. చెట్టుకు ఏటేటా నవజీవనం ఇచ్చే వ్యవస్థ పనికి రాకుండా పోతుంది. అలాగే ఒక విత్తనాన్ని నేలలో చల్లినపుడు, ఆ నేలలో ముందునుంచే మొలకెత్తబోయే మొక్కకు ఆహారమందించే కారకాలన్నీ సిద్ధంగా ఉంటాయి. ఆ మొక్క నేలలోని ఆహారాన్ని గ్రహిస్తూ, అది పెరిగి పెద్దదై శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది. మహావృక్షమవుతుంది. ఆకు నుండి గింజ వరకు ఒక్కొక్క దాని గురించి క్షుణ్ణంగా తెలిసిన దైవానికి మానవుల స్థితిగతులు తెలియకుండా ఎలా ఉంటాయి?

మన ఈ ధరిత్రి విశ్వమండలంలోనే విలక్షణమైనది. ఇక్కడి వ్యవస్థ అంతా మానవుడనే సృష్టికి సానుకూలంగా నిర్మించబడింది. భూమి లోపల ఒక పెద్ద భాగంలో అగ్ని ఉంది. కాని అది బ్రద్దలవదు. సూర్యుడు ఎంతో సక్రమంగా –

తగినంత దూరంలో ఉంచబడింది. అది నిర్ధారిత దూరం కన్నా దగ్గరకు రావటం గానీ, దూరం జరగటంగానీ జరగదు. మనిషికి ఎల్లవేళలా గాలి, నీరు అవసరం. అందుకే గాలిని వాయువు రూపంలో సర్వత్రా వ్యాపింపజేయటం జరిగింది. నీటిని జలనిధిగా భూమిలో పొందుపరచటం జరిగింది. ఈ రకంగా భూమిలో లెక్క లేనన్ని నిక్షేపాలు ఉంచబడ్డాయి. వాటిలో ఏ కాస్త తేడా వచ్చినా భూమిపై మానవ మనుగడ దుర్లభమైపోతుంది.

నిద్ర కూడా కడు విచిత్రమైనదే. మనిషి సంచరిస్తాడు, చూస్తాడు, మాట్లాడు తాడు. కాని అతను నిద్రించినపుడు అతని ఇంద్రియాలన్నీ స్తంభింపజేయబడతాయి – చూడబోతే అతను ప్రాణం పోయిన వానిలా ఉంటాడు. కాని అతను నిద్ర నుండి మేల్కొనగానే పూర్వపు మనిషిలా లేచి నిలబడతాడు. ఇది ఒక విధంగా జీవన్మరణాల ఉపమానం. మనిషి ఏ విధంగా మరణిస్తాడు, ఏ విధంగా మళ్ళీ బ్రతికించబడతాడు అనే దానికి ఇది సజీవ తార్కాణం. దైనందిన జీవితంలోని ఈ సంఘటనలు నిరూపించేదేమిటంటే; సమస్త మానవులు దేవుని అధీనంలో ఉన్నారు. ఆయన అధికారానికి లోబడి ఉన్నారు. దేవుడు తన అధికారం ప్రకారం మానవుల తీర్పుచేసే సమయం త్వరలోనే రానున్నది.

63. వారిని అడుగు : 'భూమిపైన, సముద్రంపైన అలుముకున్న చీకట్ల నుండి మిమ్మల్ని రక్షించేవాడెవడు? దేవుడే గనక మమ్మల్ని ఈ గండం నుండి గట్టెక్కిస్తే, మేము ఆయనకు కృతజ్ఞులమై ఉంటాము అని కడు దీనంగా మీరు మొరపెట్టుకునేది,లోలోపలే విలపిస్తూ విన్నవించుకునేది ఎవరిని?' 64. దేవుడే మిమ్మల్ని ఈ గండం నుండీ, అన్ని రకాల కడగండ్ల నుండీ విముక్తిని ప్రసాదిస్తు న్నాడు. ఆనక మీరేమో దైవత్వంలో భాగస్వాముల్ని చేరుస్తున్నారు. 65. వారికి చెప్పు : 'ఏదైనా విపత్తును మీపై నుండి పంపటానికయినా లేదా మీ కాళ్ళ క్రింది నుండి పెల్లుబికేలా చేయడాని

قُلْ مَنْ يُّنَجِّيْكُمْ مِّنْ ظُلُمٰتِ الْبَرِّ
وَالْبَحْرِ تَدْعُوْنَهٗ تَضَرُّعًا وَّ خُفْيَةً ۚ
لَئِنْ اَنْجٰنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ
الشّٰكِرِيْنَ ﴿٦٣﴾ قُلِ اللّٰهُ يُنَجِّيْكُمْ مِّنْهَا وَ
مِنْ كُلِّ كَرْبٍ ثُمَّ اَنْتُمْ تُشْرِكُوْنَ ﴿٦٤﴾
قُلْ هُوَ الْقَادِرُ عَلٰٓى اَنْ يَّبْعَثَ عَلَيْكُمْ
عَذَابًا مِّنْ فَوْقِكُمْ اَوْ مِنْ تَحْتِ
اَرْجُلِكُمْ اَوْ يَلْبِسَكُمْ شِيَعًا وَّيُذِيْقَ
بَعْضَكُمْ بَاْسَ بَعْضٍ ۗ اُنْظُرْ كَيْفَ

نُصَرِّفُ الْاٰيٰتِ لَعَلَّهُمْ يَفْقَهُوْنَ ﴿٦٥﴾ وَ
كَذَّبَ بِهٖ قَوْمُكَ وَهُوَ الْحَقُّ ۭ قُلْ
لَّسْتُ عَلَيْكُمْ بِوَكِيْلٍ ﴿٦٦﴾ لِكُلِّ نَبَاٍ
مُّسْتَقَرٌّ ۡ وَّسَوْفَ تَعْلَمُوْنَ ﴿٦٧﴾

కయినా లేదా మిమ్మల్ని వర్గాలుగా ముఠాలుగా విభజించి ఒకరికి ఇంకొకరి తడాఖాను చవిచూపించడానికయినా దేవుడు సమర్థుడే.' చూడు! వారు అర్థం చేసుకునేటందుకు మేము వివిధ కోణాల నుండి సూచనలను ఎలా విశదీకరిస్తున్నామో! 66. ఇది సత్యమైనప్పటికీ నీ జాతివారు దీనిని అసత్యమంటూ త్రోసిపుచ్చారు. వారితో అను : 'నేను మీపై కావలివాణ్ణి కాను.' 67. ప్రతి వార్తకూ ఒక సమయం నిర్ధారితమై ఉంది. త్వరలోనే మీరు దీనిని తెలుసుకుంటారు.

---

ఈ ప్రపంచంలో మానవునిపై వచ్చినన్ని ఆపదలు మరో ప్రాణిపై రావు. అతనిలో ఉన్న కృత్రిమ భావాలన్నీ అంతరించి, అతను తన సహజత్వం పైకి రావటానికి ఈ పరిస్థితులు కల్పించబడతాయి. అందుకే మనిషి తనపై ఆపద వచ్చి పడినప్పుడల్లా అతను ఏకాగ్రతతో తన నిజ దైవాన్ని మొరపెట్టుకోసాగుతాడు. ఆ క్షణంలో అతనిలోని కృత్రిమ తెరలన్నీ తొలగిపోతాయి. ఈ ప్రపంచంలో మానవుడు అశక్తుడనీ, శక్తులన్నీ ఒక్క దేవుని అధీనంలోనే ఉన్నాయని అతను ఆ సమయంలో తెలుసుకుంటాడు. కాని ఆపద తొలగిపోగానే మళ్ళీ మామూలే. తాను అంతకు ముందు ఎలా ఉన్నాడో అలాగే అలసత్వానికి లోనవుతాడు.

అల్లాహ్ తప్ప వేరొక వస్తువును నమ్ముకోవటమే షిర్క్ వాస్తవికత. ఇక తౌహీద్ విషయానికి వస్తే మనిషి కేవలం అల్లాహ్‌నే నమ్ముకుంటాడు. అల్లాహ్ పైనే భారం మోపుతాడు. విగ్రహాలను, కనిపించే వస్తువులను పూజించటం, మొక్కుకోవటం కూడా షిర్కే. కృతజ్ఞతా భావానికి బదులు కృతఘ్నతా వైఖరిని అవలంబించటం కూడా ఒక విధమైన షిర్కే. అయితే దానికన్నా తీవ్రమైన షిర్క్ మనిషి తన్ను తాను విగ్రహంగా చేసుకోవటం! తన్ను తాను నమ్ముకోవటం!! మనిషి గర్వంతో నిక్కుతూ నడిచాడంటే అతనికి తన స్వయంపై ఎక్కడ లేని ధీమా ఉందన్నమాట! మనిషి తన దగ్గరవున్న సంపదను కేవలం తన ప్రతిభాఫలంగా భావించాడంటే, అతను తన శక్తి సామర్థ్యాలనే నమ్ముకున్నాడని అర్థం. మనిషి ఒక

సత్యాన్ని కొట్టిపారేస్తున్నాడంటే, తానేం చేసినా తనను ఎవరూ ఏమీ చేసుకోలేరని తలపోశాడన్నమాట! మనిషి వేరొకరిపై అన్యాయానికి, దౌర్జన్యానికి ఒడిగట్టడానికి సాహసించాడంటే, తనను నిలదీసే శక్తి ఎవరికీ లేదని భావించాడు! ఎదుటి వ్యక్తిని తానెంతగా వేధించినా తనను అడ్డుకునే వాడెవడూ లేడని అనుకుంటున్నాడు! ఈ చేష్టలన్నీ గర్వాతిశయానికి నిదర్శనాలు. గర్వం దేవుని దృష్టిలో అతి పెద్ద షిర్క్. ఎందుకంటే ఇది ఒక రకంగా మనిషి తనను తాను దేవుని సరసన నిలబెట్టుకోవటం వంటిదే.

మనిషి తన పరిస్థితిపై ఆలోచించుకుంటే అతను గర్వపడేంత గొప్పతనం ఏమీ లేదు. అతను నలువైపుల నుండీ గాలుల మధ్య చిక్కుకుని ఉన్నాడు. ఆ గాలులు గనక ఉధృత రూపం దాల్చి ఏ క్షణంలోనయినా అతన్ని ధ్వంసం చేయవచ్చు. అతను ఏ భూమి పైన నిలబడి ఉన్నాడో అది ఏ క్షణంలోనైనా భూకంపం రూపంలో బీటలు వారవచ్చు. అతను నివసించే సమాజంలో ఉన్న కక్షలు కార్పణ్యాలు కూడా సాధారణమైనవి కావు. ఏ క్షణంలోనైనా ఓ చిన్న ఉపద్రవం మొత్తం సమాజంలో దావానలంలా వ్యాపించి భస్మీపటలం చేసెయ్యవచ్చు.

68. (ఓ ప్రవక్తా!) మా సూక్తులలో తప్పు లెన్నువారిని నీవు చూసినపుడు, వారి నుండి తొలగిపో – వారు ఆ విషయాన్ని వదలి ఇతర విషయాలపై మాట్లాడనంత వరకూ (వారి వద్దకు వెళ్ళకు). ఒకవేళ షైతాన్ నిన్ను మరపునకు గురిచేసి నట్లయితే, జ్ఞాపకం వచ్చిన మీదట ఆ దుర్వర్తనుల వద్ద కూర్చోకు. 69. దైవభీతిగల వారిపై వీరి (ఈ దుర్వర్తనుల) లెక్కలోని ఏ విషయం బాధ్యతా లేదు. కాకపోతే హితబోధ చేస్తూ ఉండాలి. బహుశా వారూ భయపడ వచ్చు. 70. ఎవరు తమ ధర్మాన్ని ఆటగా, తమాషాగా చేసుకున్నారో, ఎవరిని ప్రాపంచిక జీవితం మోసపుచ్చిందో అలాంటి వారిని వదలివెయ్యి. కాకపోతే

وَ اِذَا رَاَیْتَ الَّذِیْنَ یَخُوْضُوْنَ فِیْٓ
اٰیٰتِنَا فَاَعْرِضْ عَنْهُمْ حَتّٰی یَخُوْضُوْا فِیْ
حَدِیْثٍ غَیْرِهٖ ؕ وَ اِمَّا یُنْسِیَنَّكَ
الشَّیْطٰنُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرٰی مَعَ
الْقَوْمِ الظّٰلِمِیْنَ ﴿۶۸﴾ وَمَا عَلَی الَّذِیْنَ
یَتَّقُوْنَ مِنْ حِسَابِهِمْ مِّنْ شَیْءٍ وَّلٰكِنْ
ذِكْرٰی لَعَلَّهُمْ یَتَّقُوْنَ ﴿۶۹﴾ وَذَرِ
الَّذِیْنَ اتَّخَذُوْا دِیْنَهُمْ لَعِبًا وَّ لَهْوًا
وَّغَرَّتْهُمُ الْحَیٰوةُ الدُّنْیَا وَ ذَكِّرْ بِهٖٓ اَنْ

تُبْسَلَ نَفْسٌ بِمَا كَسَبَتْ ۖ لَيْسَ لَهَا
مِنْ دُونِ اللّٰهِ وَلِيٌّ وَّلَا شَفِيعٌ ۚ وَاِنْ
تَعْدِلْ كُلَّ عَدْلٍ لَّا يُؤْخَذْ مِنْهَا ۗ
اُولٰٓئِكَ الَّذِيْنَ اُبْسِلُوْا بِمَا كَسَبُوْا ۚ
لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيْمٍ وَّعَذَابٌ اَلِيْمٌ بِمَا
كَانُوْا يَكْفُرُوْنَ ۝ ع

ఖుర్ఆన్ ద్వారా వారికి బోధపరుస్తూ ఉండు – తద్వారా ఏ వ్యక్తి అయినా తన స్వయంకృతాలలో చిక్కుబడకుండా ఉంటాడేమో! ఆ చిక్కుబడటం కూడా ఎంత సంక్లిష్టంగానంటే, దేవుని పట్టు నుండి రక్షించే ఏ సహాయకుడూ, ఏ సిఫారసు చేసేవాడూ అతనికి లభించదు, అతను ప్రపంచంలో ఉన్నదంతా పరిహారంగా ఇచ్చినా అది స్వీకరించబడదు. ఇలాంటివారే తమ సముపార్జనలో చిక్కుబడి ఉన్నారు. వీరి కొరకు త్రాగటానికి మరిగే నీరు ఉంటుంది. వ్యధాభరితమయిన శిక్ష ఉంటుంది. ఎందుకంటే వారు సత్యాన్ని తిరస్కరించేవారు.

---

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్(రజి) కథనం: "దేవుడు ప్రతి సముదాయం కొరకు ఒక పర్వదినాన్ని నిర్ధారించాడు – వారు దేవుని గొప్పదనాన్ని కీర్తించడానికి, ఆయన్ని ఆరాధించటానికి, దైవనామాన్ని స్మరించటానికి ఈ దినం ఉద్దేశించబడినది. కాని తరువాతి తరాలవారు తమ పండుగను (ధార్మిక ఉత్సవాన్ని) క్రీడలకు, వినోదాలకు ప్రత్యేకించుకున్నారు."(తఫ్సీరె కబీర్)

ప్రతి ధార్మిక కార్యానికి ఒక ఆశయం, లక్ష్యం ఉంటుంది. దానికంటూ ఒక బాహ్యాపరమైన కోణం ఉంటుంది. పండుగ అసలు ఉద్దేశం దేవుని గొప్పతనాన్ని కొనియాడటం, ఆయన్ని స్మరించే ఓ సామూహిక సమ్మేళనం ఏర్పాటు చేసుకోవటం. అయితే పండుగ జరుపుకునే కొన్ని బాహ్యమైన కోణాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు:– కొత్త బట్టలు ధరించటం, శుభాకాంక్షలు తెలుపుకోవటం, అందరూ ఒకచోట సమావేశమై తమ మంచీ చెడ్డలను విచారించుకొనటం! ఇక పండుగను ఆటవస్తువుగా, వినోదంగా చేసుకోవటం అంటే అర్థం పండుగ పరమార్థంపై దృష్టిని కేంద్రీకరించకుండా కేవలం ఆటపాటల్లో, విందులు వినోదాల్లో నిమగ్నమైపోవటం అన్నమాట! అంటే ఎంతసేపటికీ కొత్త బట్టల ప్రదర్శన, క్రయవిక్రయాలు చేయటం, తమ అంతస్తును, వైభవాన్ని చాటుకోవటానికి పోటీ పడటం!

ఏ సముదాయమైనా పతనావస్థకు చేరుకుందంటే ఇలాంటి తమాషాలు అక్కడ అధికమైపోతాయి. జనులు ధార్మిక కార్యంలోని వాస్తవికతను వేరుచేసి,

కేవలం దాని పై పై విషయాలను పట్టుకుని వ్రేలాడతారు. ఎవరైతే 'ధర్మం'లోని అసలు విషయాన్ని ఉపేక్షించి, కేవలం ప్రాపంచిక తళుకు బెళుకులను పట్టుకుని వ్రేలాడతారో, వారు ధర్మం విషయంలో చిత్తశుద్ధిగలవారు కారని క్రియాత్మకంగా చాటుకుంటున్నారన్నమాట! ఏదేని విషయంలో చిత్తశుద్ధిలేని వారిని బోధపరచటం చాలా కష్టం. వారు తమ స్వభావానికి విరుద్ధంగా ఉన్న ఏ విషయాన్నీ అంగీకరించరు. తమ వద్ద ఉన్న భౌతిక వస్తువులను చూసుకుని వారు మిడిసి పడుతుంటారు. తాము ఏ విధంగా ఆ వస్తువులకు యజమానులమో అదే విధంగా సత్యానికి కూడా ఆసాములమని తలపోస్తుంటారు. ఈ ప్రపంచంలో తమ అవసరాలు కోరుకున్న విధంగా నెరవేరుతున్నాయి. తామెక్కడికి వెళ్ళినా జనులు నీరాజనం పడుతున్నారు. తమ జీవితంలో ఏ విధమైన వెలితీ లేదు. అందువల్ల పరలోకంలోనూ తాము ఇలాగే స్వాగత సత్కారాలకు నోచుకుంటామని వారు భావిస్తుంటారు. ఇలాంటివారు తమ ఈ మనోమయమైన భావాల కారణంగానే పరలోకం గురించి చిత్తశుద్ధి కలిగి ఉండరు. అయితే వారు ఒక విషయం తెలుసుకోవాలి – వారు ఏదైతే చేస్తున్నారో అది ఇక్కడితోనే అంతమయ్యేది కాదు. వారి ఆచరణ వారిని చుట్టముట్టనున్నది. అతి త్వరలోనే వారు తమ స్వయంకృతాలలో చిక్కుకుంటారు. ఎట్టి పరిస్థితిలోనూ వారు దాన్నుండి బయట పడలేరు.

71. వారిని అడుగు: 'మేము నిజ దైవాన్ని వదలి, మాకు లాభాన్నిగాని, నష్టాన్ని గాని కలిగించలేని వాటిని మేము మొరపెట్టుకోవాలా? దేవుడు మాకు సన్మార్గం చూపిన తరువాత మేము మా కాలి మడమలపై వెనక్కి తిరిగి పోవాలా? షైతానులు ఎడారిలో పెడ త్రోవ పట్టించగా, దిక్కుతోచక ఆందోళనతో తచ్చాడుతూ ఉన్నవానిలా, అతని స్నేహితులు "మా వద్దకు రా" అని అతనిని సన్మార్గం వైపు పిలుస్తూ ఉన్నప్పటికీ పట్టించుకోని వానిలా మేమూ కావాలా?' ఇలా అను : నిశ్చయంగా మార్గదర్శకత్వమంటే అది దైవమార్గదర్శకత్వమే. మేము సకల లోకాల

قُلْ أَنَدْعُوا مِنْ دُونِ اللَّهِ مَا لَا يَنْفَعُنَا
وَلَا يَضُرُّنَا وَنُرَدُّ عَلَىٰ أَعْقَابِنَا بَعْدَ إِذْ
هَدَانَا اللَّهُ كَالَّذِي اسْتَهْوَتْهُ الشَّيَاطِينُ
فِي الْأَرْضِ حَيْرَانَ لَهُ أَصْحَابٌ
يَدْعُونَهُ إِلَى الْهُدَى ائْتِنَا ۗ قُلْ إِنَّ
هُدَى اللَّهِ هُوَ الْهُدَىٰ ۖ وَأُمِرْنَا
لِنُسْلِمَ لِرَبِّ الْعَالَمِينَ ﴿٧١﴾ وَأَنْ أَقِيمُوا
الصَّلَاةَ وَاتَّقُوهُ ۚ وَهُوَ الَّذِي إِلَيْهِ
تُحْشَرُونَ ﴿٧٢﴾ وَهُوَ الَّذِي خَلَقَ

السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ۖ وَيَوْمَ
يَقُوْلُ كُنْ فَيَكُوْنُ ۚ
قَوْلُهُ الْحَقُّ ۖ وَلَهُ الْمُلْكُ يَوْمَ يُنْفَخُ
فِي الصُّوْرِ ۖ عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ ۖ
وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ﴿٧٣﴾

ప్రభువైన దైవానికే విధేయులమై ఉండాలని మాకు ఆజ్ఞాపించటం జరిగింది. 72. ఇంకా; నమాజును స్థాపించండి, దైవానికి భయపడండి, ఆయన వైపునకే మీరంతా సమీకరించబడతారని (ఆదేశించబడింది). 73. ఆయనే భూమ్యాకాశాలను సత్యబద్ధంగా సృష్టించినవాడు. ఏ రోజున ఆయన 'అయిపో' అని అంటాడో అప్పుడది అయిపోతుంది. ఆయన మాట సత్యం. శంఖం ఊదబడిన నాడు రాజ్యాధికారం ఆయనదే. ఆయన గోప్యంగా ఉన్న దానినీ, బహిర్గతంగా ఉన్నదానినీ ఎరిగినవాడు. ఆయన వివేకవంతుడు, కడు అప్రమత్తుడు.

---

అల్లాహ్‌ను వదలి ఇతరులపై ఆధారపడి తమ జీవితాన్ని నెలకొల్పిన వారి ఉపమానం అగమ్యగోచరమైన ఎడారిలో తచ్చాడే బాటసారుల వంటిది. ఎడారిలో దారి తప్పిన బాటసారికి అప్పుడే తెలిసిపోతుంది– తాను దారి తప్పానని. దారి కనిపించగానే అతను దాని వైపు పరుగులు తీస్తాడు. కాని అల్లాహ్‌ను వదలి ఇతరులను నమ్ముకున్న వారికి తాము మార్గం తప్పామన్న సంగతి తెలిసిరాదు. వారి పరిసరాలలో ఉన్నవారు వారినుద్దేశించి, 'సరైన మార్గం ఇది! మీరు దీని వైపునకు రండి' అని కేకేసి పిలుస్తూ ఉంటారు. కాని వారు ఈ పిలుపును పట్టించుకోరు. ఈ తేడాకి కారణమేమిటంటే, మొదటి వ్యవహారంలో మనిషి బుద్ధీ వివేకాలు తెరచుకుని ఉంటాయి. సరైన మార్గాన్ని గ్రహించటంలో వారికేదీ అటంకంగా ఉండదు. కాని రెండవ పరిస్థితిలో మనిషి బుద్ధీ వివేకాలు షైతాన్ ప్రభావానికి లోబడి ఉంటాయి. కాబట్టి అతని ఆలోచనలు అతని స్వభావానికి అనుగుణంగా పనిచేయజాలవు. ఈ కారణంగా అతను వినీ విననట్లుగా, చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తాడు.

నిజదైవాన్ని కాదని ఇతరత్రా వస్తువులను కోరుకోవటమంటే ఈ లోకంలో లాభనష్టాలు కలిగించే శక్తి లేనటువంటి వస్తువులను కోరుకోవటమే. ఇక్కడ ఒక్కడైన ఆ శక్తిమంతునికి తప్ప వేరొకరికి శక్తి లభించే విషయాన్ని భూమ్యాకాశాలు ఒక్కటై

నిరాకరిస్తున్నాయి. ఈ విధంగా ఏ ప్రాపంచిక తళుకుబెళుకులను మనిషి తన లక్ష్యంగా చేసుకుంటున్నాడో, వాటిని సాధించేందుకు న్యాయం ధర్మాలను త్రొక్కివేస్తు న్నాడో అది కూడా పూర్తిగా మిధ్యే. ఎందుకంటే మానవ జీవితం గనక ఈ దౌర్జన్యపూరిత స్థితిలో అంతమైపోతే ఈ ప్రపంచం నిరర్థకం అవుతుంది. అంటే ఈ ప్రపంచం స్వార్ధపరుల, గర్విష్టుల ప్రదర్శనశాల అయినట్లే నన్నమాట! వాస్తవానికి విశ్వ వ్యవస్థ ఉన్నది ఇందు నిమిత్తం కాదు. ఈ ప్రపంచం కేవలం తమాషా కోసం స్థాపించబడలేదు.

ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితి తాత్కాలికమైనది. దేవుడు ఏ రోజైనా తన నూతన ఆదేశాన్ని జారీచేసి ఈ వ్యవస్థను తునాతునకలు చేసేస్తాడు. ఆ తరువాత నేడు మనిషికి ఉన్న స్వాతంత్ర్యం అంతమైపోతుంది. నేడు జగతిలోని ఇతరత్రా వస్తువులపై దేవుని తిరుగులేని అధికారం ఉన్నట్లే ఆనాడు మానవులపై దేవుని అధికారం ఉంటుంది. పరీక్షా కాలంలో తమను దైవానికి సమర్పించుకున్నవారే ఆ రోజు సఫలీకృతులవుతారు. ఏ ఒత్తిడికీ లొంగకుండా, ఇష్టపూర్వకంగా దైవసన్నిధిలో సాష్టాంగపడినవారే ఆనాడు దేవుని చేత సన్మానించబడతారు.

74. ఇబ్రాహీమ్ తన తండ్రి ఆజర్‌తో, 'ఏమిటి, నీవు విగ్రహాలను ఆరాధిస్తావా? నేను నిన్నూ, నీ జాతి వారిని స్పష్ట మయిన మార్గభ్రష్టత్వంలో పడి ఉండటం చూస్తున్నాను' అని చెప్పినప్పుడు (జరిగిన సంఘటన కూడా స్మరించుకోదగినదే). 75. ఇదేవిధంగా మేము ఇబ్రాహీముకు భూమ్యాకాశాల పాలనా వ్యవస్థను చూపాము – అతనికి దృఢ నమ్మకం కలగాలని. 76. తరువాత రాత్రి చీకటి అతనిపై ఆవరించినపుడు, అతనొక నక్షత్రాన్ని చూసి 'ఇది నా ప్రభువు' అన్నాడు. తరువాత అది అస్తమించగానే, 'అస్తమించే వాటిని నేను ప్రేమించను' అన్నాడు. 77. తరువాత చంద్రుడు ప్రకాశించటం చూసి 'ఇదిగో, ఇదే నా

وَإِذْ قَالَ إِبْرٰهِيمُ لِأَبِيهِ ءَازَرَ أَتَتَّخِذُ
أَصْنَامًا ءَالِهَةً إِنِّيٓ أَرٰىكَ وَقَوْمَكَ فِي
ضَلٰلٍ مُّبِينٍ ﴿٧٤﴾ وَكَذٰلِكَ نُرِيٓ إِبْرٰهِيمَ
مَلَكُوتَ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَلِيَكُونَ
مِنَ الْمُوقِنِينَ ﴿٧٥﴾ فَلَمَّا جَنَّ عَلَيْهِ الَّيْلُ
رَءَا كَوْكَبًا قَالَ هٰذَا رَبِّي فَلَمَّآ أَفَلَ
قَالَ لَآ أُحِبُّ الْأٰفِلِينَ ﴿٧٦﴾ فَلَمَّا رَءَا
الْقَمَرَ بَازِغًا قَالَ هٰذَا رَبِّي فَلَمَّآ
أَفَلَ قَالَ لَئِن لَّمْ يَهْدِنِي رَبِّي

ప్రభువు' అన్నాడు. తరువాత అది కూడా అస్తమించటంతో 'నా ప్రభువే గనక నాకు మార్గదర్శకత్వం వహించకపోతే నేను మార్గవిహీన జనులలో చేరిపోయేవాణ్ణి' అని చెప్పాడు. 78. తరువాత అతను దేదీప్యమానమయిన సూర్యుణ్ణి చూసి నపుడు, 'ఇదీ నా ప్రభువు. ఇది అన్నింటి కంటే పెద్దది' అన్నాడు. కాని అది కూడా అస్తమించేసరికి, అతను తన జాతి వారితో ఇలా అన్నాడు : 'నా జాతి వార లారా! మీరు దైవానికి కల్పించే భాగ స్వామ్యాలన్నింటితో నేను తెగత్రెంపులు చేసుకుంటున్నాను. 79. నేను పూర్తి ఏకాగ్రతతో నా ముఖాన్ని భూమ్యా కాశాలను సృష్టించిన వాని వైపునకు మరల్చుకున్నాను. నేను బహు దైవా రాధకులలోని వాణ్ణి కాను.'

لَاَكُوْنَنَّ مِنَ الْقَوْمِ الضَّآلِّيْنَ ﴿٧٧﴾
فَلَمَّا رَاَ الشَّمْسَ بَازِغَةً قَالَ هٰذَا رَبِّيْ
هٰذَآ اَكْبَرُ ۚ فَلَمَّآ اَفَلَتْ قَالَ يٰقَوْمِ
اِنِّيْ بَرِيْٓءٌ مِّمَّا تُشْرِكُوْنَ ﴿٧٨﴾ اِنِّيْ
وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمٰوٰتِ وَ
الْاَرْضَ حَنِيْفًا وَّ مَآ اَنَا مِنَ
الْمُشْرِكِيْنَ ﴿٧٩﴾

---

ఇక్కడ పేర్కొనబడిన ఇబ్రాహీమ్(అలైహిస్సలాం) గాథ 'సత్యాన్వేషణా' గాథ కాదు, సత్య వీక్షణా గాథ. హజ్రత్ ఇబ్రాహీమ్(అ) నాలుగు వేల సంవత్సరాల క్రితం ఇరాక్‌లో సూర్యచంద్రులను, నక్షత్రాలను ప్రజలు పూజించే కాలంలో పుట్టారు. అయితే మానవ నైజం వాంఛించే మార్గదర్శకత్వం, దేవుని అసాధారణమైన తోడ్పాటు ఆయన్ని షిర్క్ నుండి రక్షించింది. ఆయనలోని అంతఃచక్షువులు విశ్వంలో వ్యాపించి ఉన్న దృశ్యాలలో దేవుని ఏకత్వపు చిహ్నాలను తిలకించాయి. విశ్వమనే అద్దంలో ఆయనకు ఎల్లెడలా ఒకే దేవుని మోము కానరాసాగింది. ఆయన తన జాతి జనుల స్థితిపై విచారపడ్డారు. స్పష్టమైన సత్యాన్ని చూస్తూ కూడా గుడ్డివారుగా ఎందుకు వ్యవహరిస్తున్నారని తన జాతివారిని నిలదీశారు.

రాత్రి వేళ అది! హజ్రత్ ఇబ్రాహీం(అ) ఆకాశంలో ఒక్కడైన దేవుని నిదర్శనాలను వీక్షిస్తున్నారు. అదే స్థితిలో జుహ్‌రా అనే గ్రహం ప్రకాశిస్తూ కనిపిం చింది. ఆ గ్రహాన్ని ఆయన జాతి వారు పూజించేవారు. 'ఇదేనా నా ప్రభువు!? మేము ప్రార్థించవలసిన దైవం ఇదేనా?' అన్న ఆలోచన ఆయన మదిలో కలిగింది. కాని ఆయన కళ్ళ ముందరే అది అస్తమించటంతో, 'కొద్దిసేపు మెరిసి, ఆ తర్వాత

అస్తమించేది ఆరాధ్య దైవం ఎలా అవుతుంది?' అన్న ప్రశ్న ఆయనలో జనించింది. సూర్య చంద్రుల విషయంలో కూడా ఆయనకు సరిగ్గా అదే అనుభవం ఎదురయింది. వాటిలో ప్రతిదీ కొంత సమయం దేదీప్యమానంగా వెలుగొంది ఆశ్చర్యపరుస్తుంది. ఆ తర్వాత కనుమరుగై పోతుంది. ఈ ఖగోళ పరిశోధన ఆయనకు జ్ఞానోదయం కలిగించింది. وَانظُرْ إِلَىٰ إِلَٰهِكَ الَّذِي ظَلْتَ عَلَيْهِ عَاكِفًا (20:97) ఈ స్వానుభవాన్నే ఆయన తన ఏక దైవారాధనా సందేశ పరిచయం సందర్భంగా జనులకు వివరించేవారు.

80. ఇబ్రాహీమ్ జాతివారు అతనితో వాదులాటకు దిగారు. అతనిలా అన్నాడు: 'ఏమిటి, మీరు దేవుని విషయంలో నాతో వాదులాడుతున్నారా? వాస్తవానికి నాకు సన్మార్గం చూపినవాడు ఆయనే. మీరు నిజ దైవానికి భాగస్వాములుగా కల్పించే వారికి (వాటికి) నేను భయపడను. అయితే నా ప్రభువు కోరుకున్నది మాత్రమే జరుగుతుంది. నా ప్రభువు పరిజ్ఞానం ప్రతి దానినీ ఆవరించి ఉంది. ఏమిటి, మీరు తేరుకోరా? 81. మీరు దైవానికి సాటి కల్పించుకున్న వాటికి అసలు నేనెందుకు భయపడాలి? దేవుడు మీకు ఏ ప్రమాణమూ అందజెయ్యకపోయినప్పటికీ, మీరు ఆయనకు సాటి కల్పిస్తూ కూడా భయపడటం లేదెయ్యే. ఇక ఇప్పుడు ఈ రెండు పక్షాలలో నిశ్చింత స్థితికి ఎక్కువ హక్కు దారులెవరో తెలిస్తే మీరే చెప్పండి. 82. ఎవరయితే విశ్వసించారో, తమ విశ్వాసాన్ని దుర్వర్తనతో కలుషితం చేయలేదో – అలాంటి వారే నిర్భయంగా, నిశ్చింతగా ఉండదగినవారు. వారే సన్మార్గాన

وَحَاجَّهُ قَوْمُهُ ۚ قَالَ أَتُحَاجُّونِّي فِي
اللَّهِ وَقَدْ هَدَانِ ۚ وَلَا أَخَافُ مَا
تُشْرِكُونَ بِهِ إِلَّا أَن يَشَاءَ رَبِّي
شَيْئًا ۗ وَسِعَ رَبِّي كُلَّ شَيْءٍ عِلْمًا ۗ أَفَلَا
تَتَذَكَّرُونَ ﴿٨٠﴾ وَكَيْفَ أَخَافُ مَا
أَشْرَكْتُمْ وَلَا تَخَافُونَ أَنَّكُمْ أَشْرَكْتُم
بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ عَلَيْكُمْ سُلْطَانًا ۚ
فَأَيُّ الْفَرِيقَيْنِ أَحَقُّ بِالْأَمْنِ ۖ إِن
كُنتُمْ تَعْلَمُونَ ﴿٨١﴾ الَّذِينَ آمَنُوا وَلَمْ
يَلْبِسُوا إِيمَانَهُم بِظُلْمٍ أُولَٰئِكَ لَهُمُ
الْأَمْنُ وَهُم مُّهْتَدُونَ ﴿٨٢﴾ وَتِلْكَ
حُجَّتُنَا آتَيْنَاهَا إِبْرَاهِيمَ عَلَىٰ قَوْمِهِ ۚ

نَرْفَعُ دَرَجٰتٍ مَّنْ نَّشَآءُ ۗ اِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ﴿٨٣﴾

ఉన్నవారు.’ 83. ఇదీ మా ప్రమాణం. దీనిని మేము ఇబ్రాహీమ్‌కు, అతని జాతివారికి వ్యతిరేకంగా ఇచ్చాము. (ఈ విధంగా) మేము కోరిన వారికి పదోన్నతిని అనుగ్రహిస్తాము. నిశ్చయంగా నీ ప్రభువు వివేకధనుడు, జ్ఞాన సంపన్నుడు.

---

ఎప్పుడైనా ఏదైనా వస్తువుకు లేక వ్యక్తికి ‘ఆరాధ్య దైవం’ స్థాయిని కల్పించినపుడు సహజంగానే ఆ వస్తువు (లేక ఆ వ్యక్తి) పట్ల పవిత్ర భావన ప్రజల్లో ఏర్పడిపోతుంది. ఆ వస్తువుకు ఈ జగతిలో ఇతరులకు లేని ఏదో విశిష్ఠ స్థానం ఉందని, దానిని ప్రసన్నం చేసుకుంటే తమ అదృష్టం పండుతుందని, దానికి ఆగ్రహం కలిగిస్తే తమకు దౌర్భాగ్యకర స్థితి తప్పదని ప్రజలు నమ్మకాలు పెంచుకుంటారు. ఇబ్రాహీం(అ) తన జాతి వారితో, ఈ చిల్లర వస్తువులకు ఎలాంటి అధికారంలేదని, దేవుని ఈ ప్రపంచంలో వారి ఏ మాటా చెల్లదని చెప్పినపుడు ప్రజలు ‘అపచారం – అపచారం’ అన్నారు. ఈ విధంగా మాట్లాడటం వల్ల తమపై ఏదన్నా మహమ్మారి విరుచుకుపడుతుందేమోనని వారు భయపడ్డారు. అందుకే వారు ఇబ్రాహీంతో మొండిగా వాదించారు. ‘చాలించు నీ అధిక ప్రసంగం! లేకపోతే ఈ ఆరాధ్య దైవాల ఆగ్రహం నీపై విరుచుకు పడుతుంది. నీ కళ్ళుపోతాయి. నువ్వు పిచ్చివాడవై పోతావు. నువ్వు సర్వనాశనమై పోతావు’ అంటూ హెచ్చరించారు.

ఈ లోకంలో కేవలం ఆ ఏకేశ్వరుని గొప్పతనం మాత్రమే ఆధారాలతో, నిదర్శనాలతో సహా నెలకొని ఉన్నది. ఆయన మినహా పెద్దరికానికి, దైవత్వానికి సంబంధించిన రకాలన్నీ మూఢనమ్మకాలపైననే నిలిచి ఉన్నాయి. దేవుని దైవత్వం దానంతట అదే నెలకొని ఉండగా, మిగిలిన దైవత్వాలన్నీ వారి అనుయాయుల అండదండలతో నిలబడి ఉన్నాయి.

పైకి కనిపించే ఆర్భాటాన్ని చూసి, ఆ మిథ్యా దైవాల అనుయాయులు, తాము సరైన ఆధారాలపై ఉన్నామని భావిస్తూ ఉంటారు. కాని ఇది వారి వట్టి భ్రమ మాత్రమే. సరైన ప్రమాణంపై ఉన్నవాని స్థితి మాత్రమే పటిష్టమైనది. ప్రాపంచిక ఆచార వ్యవహారాలతో ఎవరైనా రాజీపడిపోయి, తన చుట్టూ ఒక పటిష్టమైన గోడను నిర్మించుకున్నంత మాత్రాన అతను పరలోక పరిణామం దృష్ట్యా సురక్షితంగా ఉన్నాడని అర్థం ఎంత మాత్రం కాదు.

మిథ్యా దైవాల ఆధిపత్యం ఒక్కోసారి ఎంత ఉధృతంగా ఉంటుందంటే నిజ దైవారాధకులు కూడా భయపడి వారితో అంగీకారానికి వస్తుంటారు. సమాజంలో గౌరవ ప్రదమైన జీవితం గడపాలంటే ఈ కాల్పనిక వ్యవస్థతో సర్దుబాటు చేసుకోవటం తప్ప గత్యంతరం లేదన్న పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ఈ రకమైన వైఖరి విశ్వాస పరంగా దివాలా తీయటం వంటిదే. ఇలాంటి విశ్వాసం దేవుని దృష్టిలోనూ అనుమానాస్పదంగా చేయటమే.

84. ఇంకా మేము ఇబ్రాహీమ్‌కు
ఇస్‌హాఖును, యాఖూబును ప్రసాదిం
చాము – ప్రతి ఒక్కరికీ మేము మార్గ
దర్శకత్వం వహించాము. అంతకు
మునుపు నూహ్‌కు కూడా మేము
మార్గదర్శనం చేసి ఉన్నాము. ఇంకా
అతని సంతతిలో నుండి దావూద్,
సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్,
మూసా, హారూనులకు కూడా (మార్గ
దర్శకత్వం వహించాము). సదాచార
సంపన్నులకు మేము ఇలాగే మంచి
ప్రతిఫలం ఇస్తూ ఉంటాము. 85.
జకరియ్యా, యహ్యా, ఈసా, ఇల్యాస్‌లను
కూడా మేము కటాక్షించాము. వారిలోని
ప్రతి ఒక్కడూ సాత్వికుడే. 86. ఇస్మా
యీల్, అల్ యస్అ, యూనుస్, లూత్
లను కూడా మేము అనుగ్రహించాము
– వీరిలో ప్రతి ఒక్కరికీ మేము సమ
కాలీన లోకవాసులపై ఆధిక్యతను ప్రసా
దించాము. 87. ఇంకా – వీరి పితా
మహుల్ని, వీరి సంతానాన్ని, వీరి
సహోదరుల్లో కొందరిని కూడా మేము
కటాక్షించాము. వారిని (మా సేవ
కొరకు) ఎన్నుకున్నాము. వారందరికీ

وَ وَهَبْنَا لَهٗۤ اِسْحٰقَ وَ يَعْقُوْبَ ؕ كُلًّا
هَدَيْنَا ۚ وَنُوْحًا هَدَيْنَا مِنْ قَبْلُ وَ مِنْ
ذُرِّيَّتِهٖ دَاوٗدَ وَ سُلَيْمٰنَ وَ اَيُّوْبَ وَ
يُوْسُفَ وَ مُوْسٰى وَ هٰرُوْنَ ؕ وَ كَذٰلِكَ
نَجْزِى الْمُحْسِنِيْنَ ۙ﴿۸۴﴾ وَ زَكَرِيَّا وَ
يَحْيٰى وَعِيْسٰى وَ اِلْيَاسَ ؕ كُلٌّ مِّنَ
الصّٰلِحِيْنَ ۙ﴿۸۵﴾ وَ اِسْمٰعِيْلَ وَ الْيَسَعَ وَ
يُوْنُسَ وَ لُوْطًا ؕ وَ كُلًّا فَضَّلْنَا عَلَى
الْعٰلَمِيْنَ ۙ﴿۸۶﴾ وَ مِنْ اٰبَآئِهِمْ وَ ذُرِّيّٰتِهِمْ
وَ اِخْوَانِهِمْ ۚ وَ اجْتَبَيْنٰهُمْ وَ هَدَيْنٰهُمْ اِلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۸۷﴾ ذٰلِكَ هُدَى اللّٰهِ
يَهْدِىْ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَ لَوْ
اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَّا كَانُوْا

يَعْمَلُونَ ﴿٨٨﴾ أُولَٰٓئِكَ الَّذِينَ آتَيْنَٰهُمُ
الْكِتَٰبَ وَ الْحُكْمَ وَ النُّبُوَّةَ ۚ فَإِنْ
يَكْفُرْ بِهَا هَٰٓؤُلَآءِ فَقَدْ وَكَّلْنَا بِهَا قَوْمًا
لَّيْسُوا بِهَا بِكَٰفِرِينَ ﴿٨٩﴾ أُولَٰٓئِكَ الَّذِينَ
هَدَى اللَّهُ فَبِهُدَىٰهُمُ اقْتَدِهْ ۗ قُلْ لَّآ
أَسْـَٔلُكُمْ عَلَيْهِ أَجْرًا ۖ إِنْ هُوَ إِلَّا
ذِكْرَىٰ لِلْعَٰلَمِينَ ﴿٩٠﴾

రుజుమార్గం వైపునకు దర్శకత్వం వహించాము. 88. ఇదీ దైవ మార్గదర్శకత్వం. ఆయన తన దాసులలో తాను కోరిన వారికి దానిని అనుగ్రహిస్తాడు. ఒకవేళ వారు గనక దైవత్వంలో భాగస్వామ్యానికి ఒడిగట్టి ఉంటే, వారు చేసుకున్నదంతా వ్యర్థమైపోయి ఉండేది. 89. మేము గ్రంథాన్నీ, యుక్తినీ, దైవదౌత్యాన్నీ ప్రసాదించినది వీరికే. ఒకవేళ ఈ (మక్కా) జనులు దీనిని గనక నిరాకరిస్తున్నట్లయితే, దానిని ఎన్నటికీ నిరాకరించని వారిని మేము నియుక్తం చేసి ఉన్నాము. 90. వారే దేవుడు మార్గదర్శన భాగ్యం ప్రసాదించినవారు. కనుక నీవు కూడా వారి మార్గాన్నే అనుసరించు. వారితో చెప్పు : 'దీనికి గాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అపేక్షించటం లేదు. ఇది లోకవాసులందరికీ వర్తించే హితబోధన.'

---

'ఆధిక్యత లేక ప్రాధాన్యత' అనేది – ఒక జాతికి లేక ఒక సంతతికి ఇవ్వబడిన 'బిరుదు' కాదు. ఇది దేవుని వరం. దైవ మార్గదర్శకత్వం ప్రకారం నడుచుకుని, తమను సజ్జనులుగా నిరూపించుకున్న వారికి, షిర్క్ నుండి తమను పూర్తిగా కాపాడుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. ఇలాంటి వారు దైవ గ్రంథాన్ని తమ అసలుసిసలు మార్గదర్శకంగా చేసుకుంటారు. వారు జీవితంలోని సకల విభాగాలను దైవ గ్రంథంతో అనుసంధానం చేస్తారు. తత్ఫలితంగా 'యుక్తి, వివేకం' అనే పరమ రహస్యాలు వారి చేత ఛేదించబడుతుంటాయి. ఇలాంటి వారిని దేవుడు తన కార్యం కొరకు ఎన్నుకుంటాడు. వారిలో తాను కోరుకున్నవారికి తన సందేశాన్ని చేరవేసే సద్బుద్ధిని వొసగుతాడు – ప్రవక్తలు ఏతెంచే కాలంలో తన ప్రత్యేక ప్రవక్తగా ఎన్నుకుంటాడు. దైవదౌత్యం సమాప్తం అయ్యాక దేవుని సాధారణ సందేశ ప్రదాతగా ఎన్నుకుంటాడు. దేవుని వరప్రసాదం – అది దైవప్రవక్తల కొరకైనా, సామాన్య

మనుషులకైనా – సదాచరణ ఆధారంగానే లభిస్తుందిగాని ఇతరత్రా ప్రాతిపదికలపై కాదు.

తమ శ్రోతల నుండి ఎలాంటి భౌతిక ప్రతిఫలాన్ని, ప్రయోజనాన్ని ఆశించని నిస్వార్థపరులు, ఏకాగ్రచిత్తం కలవారు మాత్రమే సత్యసందేశ పరిచయ కార్యక్రమాన్ని సజావుగా నిర్వర్తించగలుగుతారు. ఏ వ్యక్తికి లేక మానవ వర్గానికి మీరు పరలోక సందేశం అందజేస్తున్నారో వారికి వ్యతిరేకంగా మీరు హక్కులకు, కోర్కెలకు సంబంధించిన నిరసన కార్యక్రమాలు చేపట్టలేరు. సమ్మెలు చేయలేరు. తన సందేశ కార్యాన్ని సంబోధితుల దృష్టిలో హాస్యాస్పదం చేయగోరే వాడే ఈ విధమైన నిరసనలు చేస్తాడు.

మక్కాలో కొంతమంది ఆయన(స)ను విశ్వసించారు. కాని ఒక 'జాతి' పరంగా మక్కావారు ఆయన్ని త్రోసిపుచ్చారు. ఆ తరువాత అల్లాహ్ మదీనా వాసుల హృదయాలను ఆయన సందేశం కొరకు మెత్తబరిచాడు. వారంతా ఒక జాతిగా ఆయన్ని విశ్వసించారు. తత్ఫలితంగా ఆయన(స) మక్కా నుండి మదీనాకు వలసపోయి అక్కడ ఇస్లాం కొరకు ఒక కేంద్రాన్ని నెలకొల్పగలిగారు. దేవుని ఈ తోడ్పాటు మహాప్రవక్త(స)కు సంపూర్ణ స్థాయిలో అందింది. అయితే ఆయన(స) అనుచర సమాజంలో కూడా సత్యసందేశ పరిచయకర్తలుగా సన్నద్ధులైన వారికి దేవుడు ఈ విధంగా తోడ్పడతాడు.

91. 'దేవుడు ఏ మానవమాత్రునికీ ఏదీ అవతరింపజేయలేదు' అని పలికినప్పుడు, వారు దేవుని గురించి తప్పుడు అంచనా వేశారు. వారిని అడుగు : 'మూసా తీసుకువచ్చిన గ్రంథాన్ని ఎవరు అవతరింపజేసినట్లు? అది జ్యోతిగా, జనులకు మార్గదర్శకంగా ఉండేది. దానిని మీరు వేర్వేరు కాగితాలుగా (విభజించి) పెట్టారు. వాటిలోని కొన్ని విషయాలను వ్యక్త పరుస్తారు, మరెన్నింటినో దాచిపెడుతున్నారు. దాని ద్వారా మీకుగానీ, మీ తాతముత్తాతలకు గానీ తెలియని ఎన్నో విషయాలు

وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖۤ اِذْ قَالُوْا
مَاۤ اَنْزَلَ اللّٰهُ عَلٰى بَشَرٍ مِّنْ شَیْءٍ ؕ قُلْ
مَنْ اَنْزَلَ الْكِتٰبَ الَّذِیْ جَآءَ بِهٖ
مُوْسٰى نُوْرًا وَّ هُدًى لِّلنَّاسِ تَجْعَلُوْنَهٗ
قَرَاطِیْسَ تُبْدُوْنَهَا وَ تُخْفُوْنَ كَثِیْرًا ۚ
وَ عُلِّمْتُمْ مَّا لَمْ تَعْلَمُوْۤا اَنْتُمْ وَ لَاۤ
اٰبَآؤُكُمْ ؕ قُلِ اللّٰهُ ۙ ثُمَّ ذَرْهُمْ فِیْ
خَوْضِهِمْ یَلْعَبُوْنَ ﴿۹۱﴾ وَ هٰذَا كِتٰبٌ

أَنزَلْنَاهُ مُبَارَكٌ مُّصَدِّقُ الَّذِي بَيْنَ
يَدَيْهِ وَلِتُنذِرَ أُمَّ الْقُرَىٰ وَمَنْ
حَوْلَهَا ۚ وَالَّذِينَ يُؤْمِنُونَ بِالْآخِرَةِ
يُؤْمِنُونَ بِهِ ۖ وَهُمْ عَلَىٰ صَلَاتِهِمْ
يُحَافِظُونَ ﴿٩٢﴾

నేర్పటం జరిగింది.' వారికి చెప్పు: 'దేవుడే దానిని అవతరింపజేశాడు.' ఆ తరువాత వారిని వారి తిరకాసు వాదన ల్లోనే పడి ఆడుకునేలా వదలివెయ్యి. 92. ఈ గ్రంథం కూడా మేము అవతరింప జేసినదే. శుభదాయకమైనది. దానికి పూర్వం ఉన్న వాటిని ధ్రువపరిచేది – తద్వారా నీవు పల్లెల తల్లి (మక్కా) వాసు లను, దాని పరిసరాలలో నివసించే వారిని సావధానపరచాలని. పర లోకాన్ని నమ్మేవారే దీనిని విశ్వసిస్తారు. వారు నమాజును కాపాడుకునే వారై ఉంటారు.

---

అంతిమ దైవప్రవక్త(స) మక్కా ప్రజల ముందుకు వచ్చినపుడు వారిలో కొంత మంది యూదుల వద్దకు వెళ్ళి, దీని గురించి మీ అభిప్రాయమేమిటి? ముహమ్మద్(స)పై నిజంగానే దైవసందేశం అవతరించిందంటారా? అని అడిగారు. దానికి సమాధానంగా యూదులు, "దేవుడు ఏ మానవ మాత్రునిపైనా ఏమీ అవతరింపజేయడు" అన్నారు. వారి ఈ మాట ఆశ్చర్యకరంగా ఉంది. ఎందుకంటే యూదులు దైవప్రవక్తలను విశ్వసించే జనులు. మానవ మాత్రునిపై దైవసందేశం అవతరిస్తుందని వారు అంగీకరించేవారే. కాని మనిషి ఒకరి వ్యతిరేకతలో గుడ్డివాడుగా మారినపుడు విచక్షణా జ్ఞానం కోల్పోయి ఏమైనా చెప్పేస్తాడు.

యూదులలో ఇంతటి కాఠిన్యం జనించటానికి ముఖ్యకారణం వారు దైవగ్రంథాన్ని ఖండఖండాలుగా విభజించటమే. వారు దైవగ్రంథంలోని కొన్ని ఉపదేశాలను ప్రజల ముందుకు తెచ్చి, మిగతా వాటిని మరుగుపరిచేవారు. ఉదా హరణకు:– బహుమానాలు, అనుగ్రహాలకు సంబంధించిన సూక్తులను శ్రద్ధగా ఆలకించేవారు. ఆచరణకు సంబంధించిన సూక్తులను పెడచెవిన పెట్టేవారు. వారి ఆర్భాటాలకు, రాజకీయాలకు అనుకూలంగా ఉన్నాయనుకున్న వాక్యాలను పదే పదే ప్రస్తావించేవారు. స్వీయ సంస్కరణ గురించి నొక్కి వక్కాణించిన సూక్తులను మాత్రం విస్మరించేవారు. తమ వాక్చాతుర్యాన్ని ప్రదర్శించేందుకు దోహదపడే వాక్యాలను అత్యుత్సాహంతో పునరావృతం చేసేవారు. తమ బాధ్యతలను గుర్తుచేసే

వాక్యాల జోలికి మాత్రం పోయేవారు కాదు. ఈ విధంగా దైవ గ్రంథాలను 'ఖండ ఖండాలు'గా చేసే వారిలో నిర్భయం, మంకుతనం సహజంగానే వచ్చేస్తుంది. వారు అర్థం పర్థం లేకుండా వాదిస్తారు. పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తారు. వారి నుండి ఏ విధమైన సహకారాన్నీ ఆశించేందుకు వీలుండదు. దైవగ్రంథం పట్లనే న్యాయం చేయలేని వారు సాటి మనుషుల పట్ల మాత్రం న్యాయంగా ఎలా వ్యవహరిస్తారు?

ధర్మసందేశం నిజానికి జనులను సావధానపరిచే సందేశం. ఈ విధమైన సందేశం ఎంతటి సంపూర్ణ మానవుని తరపున అందజేయబడినా వినే వాని ఎదలో చైతన్యవంతమైన హృదయం ఉన్నప్పుడే, పరలోక వ్యవహారాన్ని అతను సీరియస్‌గా తీసుకున్నప్పుడే అది అతని మనోభూమిలో నాటుకుంటుంది. వినే వాడి మనోభూమిలో ఈ సారం లేనపుడు వినిపించేవాడు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదు.

93. దేవునిపై అసత్యాన్ని కల్పించేవాడి కంటే, తనకు దివ్య వాణి (వహీ) అనేది ఏదీ అవతరించకపోయినప్పటికీ, 'నాపై వహీ అవతరించింది' అని బొంకేవాడి కంటే, దేవుడు అవతరింపజేసినటు వంటిదే నేనూ అవతరింప జేయగలను అని అనేవాడికంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? ఈ దుర్మార్గులు మృత్యువు కాఠిన్యంలో కొట్టుమిట్టా డుతున్నప్పుడు, దైవదూతలు చేతులు చాచి, 'ఇక మీ ప్రాణాలు బయటికి తీయండి. మీరు దేవునికి అసత్యాలను ఆపాదించినందుకు, ఆయన వచనాల పట్ల అహంకారం ప్రదర్శించినందుకు శాస్తిగా ఈ రోజు మీకు పరాభవంతో కూడిన శిక్ష విధించబడుతుంది' అని అంటూ ఉండగా నీవు చూడగలిగితే ఎంత బాగుండేది! 94. మేము తొలిసారి మిమ్మల్ని ఒంటరిగా పుట్టించినట్లే,

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا
أَوْ قَالَ أُوحِيَ إِلَيَّ وَلَمْ يُوحَ إِلَيْهِ شَيْءٌ
وَمَنْ قَالَ سَأُنْزِلُ مِثْلَ مَا أَنْزَلَ
اللَّهُ ۗ وَلَوْ تَرَىٰ إِذِ الظَّالِمُونَ فِي غَمَرَاتِ
الْمَوْتِ وَالْمَلَائِكَةُ بَاسِطُوا أَيْدِيهِمْ
أَخْرِجُوا أَنْفُسَكُمُ ۖ الْيَوْمَ تُجْزَوْنَ
عَذَابَ الْهُونِ بِمَا كُنْتُمْ تَقُولُونَ عَلَى
اللَّهِ غَيْرَ الْحَقِّ وَكُنْتُمْ عَنْ آيَاتِهِ
تَسْتَكْبِرُونَ ﴿٩٣﴾ وَلَقَدْ جِئْتُمُونَا فُرَادَىٰ
كَمَا خَلَقْنَاكُمْ أَوَّلَ مَرَّةٍ وَتَرَكْتُمْ مَا
خَوَّلْنَاكُمْ وَرَاءَ ظُهُورِكُمْ ۖ وَمَا نَرَىٰ

مَعَكُمْ شُفَعَاءَكُمُ الَّذِينَ زَعَمْتُمْ أَنَّهُمْ
فِيكُمْ شُرَكَاءُ ۚ لَقَد تَّقَطَّعَ بَيْنَكُمْ وَ
ضَلَّ عَنكُم مَّا كُنتُمْ تَزْعُمُونَ ﴿٩٤﴾ ع

మీరిప్పుడు మా వద్దకు ఒక్కొక్కరుగా వచ్చేశారు. మేము మీకు ప్రసాదించిన వస్తుసామగ్రినంతటినీ మీ వెనకే వదిలేసి వచ్చారు. ఇప్పుడు మీ వెంట మీ సిఫారసుదారులను కూడా మేము చూడటం లేదు. మీ పనులు చేసి పెట్టడంలో వారి పాత్ర కూడా ఉందని వారి గురించి మీరు తలపోసేవారు. మీ మధ్యగల సంబంధాలన్నీ తెగిపోయాయి. వేటిని చూసుకుని మీరు ధీమాతో ఉండేవారో అవన్నీ మీ నుండి నిష్క్రమించాయి.

---

దేవుడు తన దాసులలో ఎవరినైనా తన పిలుపును ప్రతిధ్వనింప జేసేందుకు నిలబెట్టినపుడు, అతనికి ప్రత్యేకంగా సద్బుద్ధిని కూడా అనుగ్రహిస్తాడు. అతని నడవడికలో పరలోక భీతి తొణికిసలాడుతూ ఉంటుంది. అతని మాటలలో దైవికమైన ఆధారాల బలం గోచరిస్తూ ఉంటుంది. తీవ్రమైన ప్రతికూల వాతావరణంలో సయితం అతను తన సందేశ ప్రదాన కార్యక్రమాన్ని అత్యుత్తమ రీతిలో కొనసాగించటంలో సఫలీకృతుడవుతాడు. అతను తన పూర్తి అస్తిత్వంతో దేవుని భువిపై దైవ నిదర్శనంగా ఉంటాడు. కాని కేవలం ప్రాపంచిక పటాటోపాలపైనే దృష్టి నిలిపిన వారు పరలోక సందేశ ప్రదాతలోని ఔన్నత్యాన్ని కానలేరు. పైగా వారి భౌతిక కొలమానంలో వారికి తమ వ్యక్తిత్వం ఉన్నతమైనదిగా, దైవసందేశహరుని వ్యక్తిత్వం అల్పమైనదిగా కనిపిస్తుంది. ఈ వస్తువే వారిని గర్వాహంకారానికి లోనుచేస్తుంది. గర్వాతిశయంతో విర్రవీగే వారిలో ఉచితానుచితాలను పరికించే ఇంగిత జ్ఞానం ఉండదు. దేవుని తరఫున దైవదాసునిపై అవతరించేటటువంటి సందేశాన్నే తామూ సృష్టించగలమన్న భ్రమకు వారు లోనవుతారు – వారు దైవాన్ని అద్భుతాల, చమత్కారాల రూపంలో చూడదలుస్తున్నారు. అందువల్ల వారు నిత్యజీవితంలో కానవచ్చే అనేకానేక నిదర్శనాలలో ప్రస్ఫుటమయ్యే దైవాన్ని గుర్తుపట్టలేరు.

ఈ గర్వం ఏ మనిషిలో జనించినా, అది అతనికి లభించిన ప్రాపంచిక అంతస్తు, ప్రాపంచిక సాధన సంపత్తుల కారణంగానే జనిస్తుంది. ఈ లోకంలో

తనకు ఏది ప్రాప్తమై ఉన్నా అది పరీక్ష నిమిత్తమేనని, ఒక నియమిత గడువు వరకే అది ఉంటుందన్న యదార్ధాన్ని అతను మరచిపోతాడు. మరణ ఘడియ ఆసన్నమవగానే ఈ సంపత్తులన్నీ అతన్నుండి లాక్కోబడతాయి. ఆ తరువాత మనిషి తాను పుట్టినపుడు ఎలా ఒంటరి వానిగా ఉన్నాడో అలాగే ఒంటరి వాడైపోతాడు. ఆత్మ శరీరాన్ని వీడి నంతనే మనిషి ఓ నూతన అవస్థలో ప్రవేశిస్తాడు. అక్కడ అతని సిరిసంపదలుగాని, అతని అంతస్తులుగానీ ఉండవు. అక్కడ అతని వందిమాగధులుగానీ, సిఫారసు దారులుగానీ ఉండరు. అతనుంటాడు, అతని దేవుడుంటాడు. ఇహలోకంలో అతను ఏ ఏ వస్తువులను చూసుకుని గర్వపడే వాడో, వాటిలో ఏ ఒక్కటీ ఆనాడు అతనిని దేవుని పట్టునుండి రక్షించలేవు.

ఇహలోకంలో మనిషి మాటలు నేర్చి బ్రతుకుతాడు. తనను తాను ఎంతో సత్యవంతుడుగా, నిజాయితీ పరుడుగా నిరూపించుకునే పదజాలాన్ని అతను వెతు క్కుంటాడు. తన దారే రహదారిలా అతనికి గోచరిస్తుంది. కాని పరలోక విప్లవం యదార్ధాలపై పడివున్న తెరలను తొలగించినపుడు జనుల ఈ మాటల మూటలకు ఎలాంటి విలువా ఉండదు.

95. నిశ్చయంగా విత్తనాన్ని, టెంకను చీల్చేవాడు దేవుడే. ఆయన ప్రాణమున్న దానిని ప్రాణం లేని దాని నుండి తీస్తాడు. ప్రాణం లేని దానిని ప్రాణ మున్న దాని నుండి తీస్తాడు. ఆయనే మీ ఆరాధ్య దేవుడు. మరలాంటప్పుడు మీరు ఎటు తప్పిపోతున్నారు? 96. ఉదయాన్ని వెలికితీసేది ఆయనే. ఆయనే రాత్రిని ప్రశాంత సమయంగా చేశాడు. సూర్యచంద్రులను లెక్క ప్రకారం ఉంచాడు. ఇదంతా ఆ అపార శక్తిమంతుడు, అనంత జ్ఞానసంపన్నుడు నిర్ధారించిన వ్యవస్థ. 97. ఆయనే మీ కొరకు నక్షత్రాలను ఏర్పరచాడు – వాటిద్వారా మీరు భూసముద్రాల చీకట్లలో మార్గం తెలుసుకుంటారని.

إِنَّ اللَّهَ فَالِقُ الْحَبِّ وَالنَّوَىٰ ۖ يُخْرِجُ
الْحَيَّ مِنَ الْمَيِّتِ وَمُخْرِجُ الْمَيِّتِ مِنَ
الْحَيِّ ۚ ذَٰلِكُمُ اللَّهُ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ ﴿٩٥﴾
فَالِقُ الْإِصْبَاحِ وَجَعَلَ اللَّيْلَ سَكَنًا
وَالشَّمْسَ وَالْقَمَرَ حُسْبَانًا ۚ ذَٰلِكَ
تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ﴿٩٦﴾ وَهُوَ الَّذِي
جَعَلَ لَكُمُ النُّجُومَ لِتَهْتَدُوا بِهَا فِي
ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ ۗ قَدْ فَصَّلْنَا
الْآيَاتِ لِقَوْمٍ يَعْلَمُونَ ﴿٩٧﴾

తెలుసుకోగోరిన జనుల కొరకు మేము
మా సూచనలను ఈ విధంగా విపులీ
కరించాము.

---

మానవుడు ఏదన్నా మోటారు వాహనాన్నిగానీ, యంత్రాన్నిగానీ నిర్మించి నపుడు ప్రతి భాగాన్ని వేర్వేరుగా చేస్తాడు. ఆ తర్వాత ఆ విడి భాగాలను జోడించి కోరుకున్న వస్తువును రూపొందిస్తాడు. కాని దేవుడు ఒక మొక్కను మొలకెత్తించినా లేక ఒక మనిషిని సృష్టించినా ఆ వైనం పూర్తిగా భిన్నం. ఆయన ఏదేని వస్తువును దాని పూర్తి అవయవాలతో సహా ఒకే సమయంలో సమకూరుస్తాడు. దేవుని కర్మా గారంలో పూర్తి వృక్షంగానీ, లేక పూర్తి మానవుడుగానీ ఒకే విత్తనం లేక ఒకే వీర్య బిందువుతో క్రమక్రమంగా ఉనికిలోకి వస్తుంది. ఇది ఎంతో విశిష్టమైన, విలక్షణమైన సాంకేతిక పరిజ్ఞానం. ఇది అనితర సాధ్యమైనది. ఏ మనిషికీ దీనిపై ఎలాంటి అవగాహనలేదు. దీనిని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే ఇక్కడ మనిషి కంటే ఉన్నతమైన ఒక అస్తిత్వం ఉన్నది. ఆయన ప్రణాళిక ఇతరుల ప్రణాళికలన్నింటి కంటే గొప్పది.

సూర్యుని పరిమాణం భూమికన్నా 12 లక్షల రెట్లు అధికం. భూమి చంద్రునికన్నా 4 రెట్లు పెద్దది. ఈ గ్రహాలన్నీ నిరంతరం పనిచేస్తున్నాయి. చంద్ర గ్రహం భూమి కన్నా సుమారు రెండున్నర లక్షల మైళ్ళదూరంలో ఉండి భూమి చుట్టూ తిరుగుతుంది. భూమి సూర్యునికి సుమారు తొమ్మిదిన్నర కోట్ల మైళ్ళ దూరాన ఉండి సూర్యుని చుట్టూ – రెండు విధాలుగా – పరిభ్రమిస్తోంది. ఒకటి: తన కక్ష్యలో ఉండి, రెండు: సూర్యుని చుట్టూత. నక్షత్రాల పరిభ్రమణ వ్యవహారం కూడా ఇంతే. ఈ విశ్వజనీన వ్యవస్థ నుండే రేయింబవళ్ళు పుట్టుకు వస్తున్నాయి. తద్వారానే వేళలు నిర్ధారితం అవుతున్నాయి. దీని ద్వారానే నేలపైనా, నీటిలోనూ మానవుని కొరకు అతని జీవనాన్ని క్రమబద్ధం చేయటం సంభవమవుతుంది. ఇంత బ్రహ్మాండమైన ఈ వ్యవస్థ ఎంత పకడ్బందీగా నడుస్తున్నదంటే వేలాది ఏండ్లు గడచినా ఇందులో ఎలాంటి వ్యత్యాసం రాదు. దీనిని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే అనంతమైన శక్తియుక్తులుగల ఒకానొక అస్తిత్వం దీని వెనుక ఉన్నది.

దేవుని ఈ నిదర్శనాలు తెలియజెప్పేదేమిటంటే; ఈ కర్మాగారాన్ని నిర్మించిన వాడు మహాజ్ఞాని. జ్ఞానం లేనివాడు ఇంత బ్రహ్మాండమైన వ్యవస్థను నిలబెట్టలేడు. ఆయన తిరుగులేని ఆధిక్యం కలవాడు. ఆయన లేకుండా ఇంత బ్రహ్మాండమైన వ్యవస్థ నడవటం అసంభవం. ఆయన ప్రణాళికా రచన అత్యంత సమగ్రమైనది. అదే గనక లేకుంటే ఈ గొప్ప విశ్వ వ్యవస్థలో సామరస్యం, పొంతన ఉండేవి కావు.

దేవుని ప్రపంచం దైవిక నిదర్శనాలతో నిండి ఉంది. అయితే నిదర్శనం అనేది సూత్రప్రాయమైన ఔచిత్యానికి నామాంతరమే గాని అది ఒక కత్తికో సుత్తికో

మారు పేరు కాదు. కాబట్టి మనిషి నిజంగా విషయాన్ని చిత్తశుద్ధితో అవలోకనం చేసినపుడే నిదర్శనాన్ని అంగీకరిస్తాడు. అది తనకు అనుకూలంగా ఉన్నాసరే లేక ప్రతికూలంగా పరిణమించినా సరే అది నిజంగా ఉన్న పక్షంలో తాను దానిని అంగీకరించాల్సిందేనన్న సంసిద్ధత మనిషిలో ఉన్నప్పుడే అతను దానిని అంగీకరిస్తాడు.

98. ఆయనే మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. తరువాత ప్రతి ఒక్కరికీ ఆగి ఉండే స్థలం ఒకటుంది. అప్పగించ బడే స్థలం కూడా ఒకటుంది. అర్థం చేసుకోగల జనులకు మేము మా సూచనలను స్పష్టంగా విడమరచి చెప్పాము. 99. ఆయనే ఆకాశం నుండి వర్షం కురిపించాడు. మరి దాని ద్వారా మేమే అన్ని రకాల మొక్కలను మొలకెత్తిం చాము. వాటి నుండి పచ్చని శాఖోప శాఖలను వెలికి తీశాము. తద్వారా మేము ఒకదానిపై ఒకటి దట్టంగా పేరుకుని ఉన్న ఆహార ధాన్యాలను పండించాము. ఖర్జూర చెట్ల నుండి, వాటి పాళీల నుండి క్రిందికి వ్రేలాడే పండ్ల గెలలు, ద్రాక్ష తోటలు, ఆలివ్, దానిమ్మ తోటలు ఉత్పన్నం చేశాము. వాటిలో కొన్ని పరస్పరం పోలి ఉంటాయి. కొన్ని వేర్వేరుగా కూడా ఉంటాయి. ఆ చెట్లకు కాసిన కాయలు పెద్దవి అవుతున్నప్పుడు, పండుతున్న ప్పుడు శ్రద్ధగా గమనించండి. విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదించదలచిన వారికి ఇందులో పలు సూచనలున్నాయి.

وَهُوَ الَّذِيْٓ اَنْشَاَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ
فَمُسْتَقَرٌّ وَّ مُسْتَوْدَعٌ ۭ قَدْ فَصَّلْنَا
الْاٰيٰتِ لِقَوْمٍ يَّفْقَهُوْنَ ﴿٩٨﴾ وَهُوَ الَّذِيْٓ
اَنْزَلَ مِنَ السَّمَاۗءِ مَاۗءً ۚ فَاَخْرَجْنَا بِهٖ
نَبَاتَ كُلِّ شَيْءٍ فَاَخْرَجْنَا مِنْهُ خَضِرًا
نُّخْرِجُ مِنْهُ حَبًّا مُّتَرَاكِبًا ۚ وَمِنَ
النَّخْلِ مِنْ طَلْعِهَا قِنْوَانٌ دَانِيَةٌ وَّجَنّٰتٍ
مِّنْ اَعْنَابٍ وَّالزَّيْتُوْنَ وَالرُّمَّانَ
مُشْتَبِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ۭ اُنْظُرُوْٓا اِلٰى
ثَمَرِهٖٓ اِذَآ اَثْمَرَ وَيَنْعِهٖ ۭ اِنَّ فِيْ ذٰلِكُمْ
لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٩٩﴾

ఒక యంత్రాన్ని తయారుచేసి, ఆ యంత్రం ద్వారా అదే రకమైన అసంఖ్యాకమైన యంత్రాలను ఉత్పత్తి చేయటం మానవ కర్మాగారాల వల్ల అయ్యే పనికాదు. మన కర్మాగారాలను ప్రతి యంత్రం విడివిడిగా చేయాల్సి వస్తుంది. కాని దేవుని కర్మాగారం విలక్షణమైనది. ఒక మహా వృక్షం విత్తనం నేలలో నాట బడుతుంది. ఆ విత్తనం అసంఖ్యాకమైన వృక్షాలకు మూలమవుతుంది. మానవుని వ్యవహారం కూడా ఇంతే. ఒక స్త్రీ, ఒక పురుషుని నుండి మొదలై కోటానుకోట్ల మనుజ జాతి ఉత్పత్తి జరుగుతూ ఉంది. ఈ పరంపర ఆగేది కాదు. ఈ అనుభవం ద్వారా విదితమయ్యేదేమిటంటే ఈ విశ్వ మండలాన్ని సృష్టించిన దేవుని శక్తి అనంతమైనది. ఆయన శూన్యం నుండి ఒకానొక వస్తువును ఉనికిలోకి తీసుకువస్తాడు. ఆ వస్తువు నుండి లెక్కలేనన్ని అదే కోవకు చెందిన వస్తువులు వెలికి వస్తుంటాయి. ఇదే విధంగా దేవుడు ప్రస్తుత ప్రపంచం నుండి ఒక బ్రహ్మాండమైన, ఇంత కన్నా ప్రామాణికమైన ప్రపంచాన్ని వెలికి తీయగలడు. పరలోక విశ్వాసం సుదూర విషయమేమీ కాదు. అది సంభవించటాన్ని మనం అనుదినం చూస్తూనే ఉన్నాము. ఆ సంభావిత విషయాన్ని భవిష్యత్తులోని ఒక నిజమైన సంఘటనగా మనం అంగీకరించాలి.

మట్టినే చూడండి. అదొక నిర్జీవమైన జడపదార్థం. దానిపై వర్షం కురుస్తుంది. ఆ నీటిని పీల్చగానే మట్టిలో నుండి ఓ సస్యశ్యామలమైన ప్రపంచం పుట్టుకువస్తుంది. దాని నుండి రకరకాల పంటలు, పండ్లు ఫలాలు గల వృక్షాలు ఉత్పన్నమవుతాయి. ఈ సంఘటన కూడా ప్రస్తుత ప్రపంచం తర్వాత రాబోయే ప్రపంచానికి ఒక ఉప మానం లాంటిదే. మట్టిపై నీరు పడగానే నేలపై రంగురంగుల మొక్కలు మొలకెత్తటం, సువాసనను వెదజల్లే పువ్వులు, రుచికరమైన పండ్లు ఉత్పత్తి అవటం చాటి చెప్పేదేమిటంటే; దేవుడు ఏ ప్రపంచాన్ని ఇక్కడ పొందుపరచి ఉన్నాడో అటువంటి ప్రపంచాన్నే పరలోకంలోనూ సిద్ధం చేసి ఉంచాడు. ఈ లోకంలో సదాచరణ చేసే మానవుడు పరలోకంలో అందమైన, అనుగ్రహభరితమైన లోకం కొరకు తనను యోగ్యునిగా తయారు చేసుకుంటున్నాడు. దేవుని కారుణ్య జల్లు కురవగానే ఆ సంభావిత లోకం సస్యశ్యామలమై పరలోక పంట రూపంలో ముందుకు వస్తుంది.

మానవుడు తొలుత మాతృ గర్భానికి అప్పగించబడతాడు. ఆ తర్వాత ఈ ప్రపంచంపై అడుగుపెడతాడు. సమాధి కూడా ఇదే విధంగా ఒక 'గర్భం' లాంటిది. మానవుడు సమాధికి అప్పగించబడిన మీదట 'మరో ప్రపంచం'లో కళ్ళు తెరుస్తాడు – తన ఆచరణను బట్టి స్వర్గంలో ప్రవేశించేందుకో లేదా నరకాగ్నికి ఆహుతి అయ్యేందుకో! ఏ అగోచర ప్రపంచాన్ని నమ్మి నడుచుకో అని మానవుణ్ణి కోరబడు

తుందో దానికి సంబంధించిన కొన్ని నిదర్శనాలు చూచాయగా ఈ ప్రపంచంలో పొందుపరచబడి ఉన్నాయి. అయితే, ముందు నుండే నమ్మటానికి సిద్ధమైనవాడే నమ్ముతాడు. 'విశ్వాస'(ఈమాన్) మార్గంలో మనిషి సగం ప్రయాణం చేసి ఉన్నప్పుడే విశ్వాస సందేశం అతని హృదయకవాటాలను తాకుతుంది. తత్ఫలితంగా అతను దానిని స్వీకరిస్తాడు. విశ్వాసానికి (ఈమాన్‌కి) వ్యతిరేక దిశలో పయనించే వ్యక్తికి విశ్వాస పిలుపు ఎంత మాత్రం ప్రయోజనకారి కాజాలదు.

100. వారు జిన్నాతులను దైవానికి భాగస్వాములుగా ఖరారు చేసుకున్నారు. వాస్తవానికి వారిని సృష్టించినది కూడా దేవుడే. వారు జ్ఞానంతో నిమిత్తం లేకుండానే ఆయనకు కొడుకుల్నీ, కూతుళ్ళనీ కల్పించుకున్నారు. వీళ్ల చెప్పే కాల్పనిక విషయాల నుండి ఆయన పవిత్రుడు, ఉన్నతుడు. 101. భూమ్యాకాశాలను ఆవిష్కరించినవాడు ఆయనే. ఆయనకంటూ ఒక సహధర్మచారిణి లేనప్పుడు ఆయనకు కొడుకు ఎలా ఉంటాడు? ప్రతి దానినీ ఆయనే సృష్టించాడు. ఆయన ప్రతి ఒక్కదానిని గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు. 102. ఈయనే అల్లాహ్! మీ ప్రభువు. ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయనే అన్నింటినీ సృష్టించినవాడు. కనుక ఆయన్నే ఆరాధించండి. మరాయనే అన్నింటి కార్యసాధకుడు. 103. చూపులు ఆయన్ని అందుకోలేవు. కాని ఆయన చూపులను అందుకుంటాడు. ఆయన కడు సూక్ష్మగ్రాహి. సమస్త సమాచారం ఉన్నవాడు. 104. నిశ్చయంగా మీ వద్దకు మీ ప్రభువు తరఫు

وَجَعَلُوا لِلَّهِ شُرَكَاءَ الْجِنَّ وَخَلَقَهُمْ
وَخَرَقُوا لَهُ بَنِينَ وَبَنَاتٍ بِغَيْرِ عِلْمٍ
سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يَصِفُونَ ﴿١٠٠﴾ بَدِيعُ
السَّمَاوَاتِ وَالْأَرْضِ أَنَّىٰ يَكُونُ لَهُ
وَلَدٌ وَلَمْ تَكُن لَّهُ صَاحِبَةٌ وَخَلَقَ كُلَّ
شَيْءٍ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٠١﴾ ذَٰلِكُمُ
اللَّهُ رَبُّكُمْ لَا إِلَٰهَ إِلَّا هُوَ خَالِقُ كُلِّ
شَيْءٍ فَاعْبُدُوهُ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ
وَكِيلٌ ﴿١٠٢﴾ لَّا تُدْرِكُهُ الْأَبْصَارُ وَهُوَ
يُدْرِكُ الْأَبْصَارَ وَهُوَ اللَّطِيفُ
الْخَبِيرُ ﴿١٠٣﴾ قَدْ جَاءَكُم بَصَائِرُ مِن
رَّبِّكُمْ فَمَنْ أَبْصَرَ فَلِنَفْسِهِ وَمَنْ
عَمِيَ فَعَلَيْهَا وَمَا أَنَا عَلَيْكُم بِحَفِيظٍ ﴿١٠٤﴾

నుండి సత్యాన్ని దర్శించే నిదర్శనాలు వచ్చేశాయి. కనుక వాటిని తన కళ్లతో వీక్షించినవాడు తన స్వయానికే లాభం చేకూర్చుకుంటాడు. గుడ్డిగా వ్యవహరించినవాడు తన స్వయానికే నష్టం కలిగించుకుంటాడు. నేను మీపై పర్యవేక్షకుణ్ణి కాను.

---

అనాదిగా మనిషిలో ఉన్న ఒక బలహీనత ఏమిటంటే అతను ఏ విశిష్ఠమైన వస్తువును చూసినా లేదా ప్రభావిత గుణం గల దానిని చూసినా దానిని దైవానికి భాగస్వామిగా తలపోస్తాడు. దాని సహాయం పొందే ఉద్దేశంతోనో లేక ఆపదల నుండి తనను రక్షించుకునేందుకో ఆ వస్తువును పూజించటం మొదలెడతాడు. ఈ ఆలోచనతోనే జనులలో అనేక మంది దైవదూతలను, నక్షత్రాలను, జిన్నాతులను పూజించసాగారు. యదార్థానికి ఈ వస్తువులు 'దైవం' కావు అనటానికి ప్రబల నిదర్శనం ఏమిటంటే; వాటిలో 'సృష్టించే' గుణం లేదు. అవి తమనూ సృష్టించుకోలేవు, ఇతరులను సృష్టించే శక్తి కూడా వాటికి లేదు. వాటిని పుట్టించినవాడు వేరే ఉన్నాడు. మరలాంటప్పుడు సృష్టించినవాడు దేవుడవుతాడా? లేక సృష్టించబడినవాడు దేవుడవుతాడా?

వృక్షాన్నే చూడండి. దాని మనుగడకు కావలసిన పదార్థాలన్నీ సంపూర్తిగా – తగు పాళ్ళలో – అందుతూ ఉంటాయి. జగతిలోని వస్తువులన్నింటి పరిస్థితీ ఇంతే. మరి ఈ వస్తువులన్నింటికీ లభించేదంతా ఒకానొక ప్రదాత తరఫున లభిస్తున్నప్పుడు, నిశ్చయంగా ఆ ప్రదాతే ప్రతి పాక్షిక, సంపూర్ణ విషయాన్ని ఎరిగినవాడన్నది వాస్తవం. ఆయనకే గనక దీని గురించి తెలియకపోతే, ప్రతి వస్తువుకు తగినంతగా ఎలా ఇస్తాడు? దేవుడు ఇన్ని సంపూర్ణ గుణాలు కల వాడైనపుడు, మరాయన దేని కొరకు తన దైవత్వంలో వేరొకరిని భాగస్వామిగా చేసుకుంటాడు?

మానవుడు దైవాన్ని తాను కోరిన ఆకృతిలో చూడగోర్తాడు. మరి దేవుడు అతనికి కావలసిన రూపంలో కానరానపుడు అతను ఇతరత్రా కానవచ్చే వస్తువులను ఆరాధ్య దైవంగా చేసుకుని, వాటిని సేవించి తృప్తినొందుతాడు. అయితే ఇది గొప్పవాడైన దేవుని పట్ల చాలా అల్పమైన భావన. ఇంత బ్రహ్మాండమైన జగతిని సృష్టించి, దానిని ఎంతో సజావుగా నడిపించే ఆ అద్వితీయ దేవుడు ఒక బలహీన మానవుని కంటికి కనిపించేటంత, తన చేత్తో తాకేంత సాధారణమైన వాడెలా అవుతాడు? అయితే మనిషి తన హృదయ మార్గం ద్వారా దైవాన్ని పొందగలడు.

'నమ్మకం' అనే నేత్రం ద్వారా ఆయన్ని కానగలడు. మనోనేత్రం ద్వారా చూసి నమ్మటానికి అంగీకరించినవాడే దైవాన్ని పొందగలడు. చర్మచక్షువులతో వీక్షించాలని పట్టుపట్టేవాడు దైవాన్ని పొందలేడు. పుష్పాలను రసాయనిక ప్రక్రియ ఆధారంగా పరికించేవాడు ఎలా వాటి సువాసనను ఆఘ్రాణించలేడో అలాగే ఇతను కూడాను.

105. ఈ విధంగా మేము మా సూచనలను పలు విధాలుగా వివరిస్తూ ఉంటాము – నీవు ఎక్కడో చదివి వచ్చావని వారు అనాలని. ఇంకా తెలుసుకోగోరిన వారికి విషయాన్ని స్పష్టపరచాలని. 106. నీవు మాత్రం నీ ప్రభువు తరఫున నీపై అవతరించిన దివ్యవాణి (వహీ)ని అనుసరిస్తూ ఉండు. ఆయన తప్ప మరో దేవుడు లేడు. బహుదైవోపాసకులను పట్టించుకోకు. 107. దేవుడే గనక తలచుకుంటే వారిని షిర్క్‌కు ఒడిగట్టకుండా చేసేవాడే. మేము నిన్ను వారిపై కావలివానిగా నియమించలేదు. నువ్వు వారి నిర్వాకానికి బాధ్యుడవు కూడా కావు. 108. అల్లాహ్‌ను కాదని వారు ఎవరెవరినయితే మొరపెట్టుకుంటున్నారో, వారిని మీరు దూషించకండి. ఎందుకంటే వారు మరింతగా హద్దుమీరి పోయి, అజ్ఞానం మూలంగా అల్లాహ్‌ను దూషించవచ్చు. ఈ విధంగా మేము అన్ని సముదాయాల వారి దృష్టిలో వారి పనులను అందమైనవిగా చేశాము. తరువాత వారంతా తమ ప్రభువు వైపునకే మరలవలసి ఉంది. అప్పుడు వారు చేసుకున్నదంతా ఆయన వారికి తెలుపుతాడు.

وَكَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ وَلِيَقُوْلُوْا
دَرَسْتَ وَلِنُبَيِّنَهٗ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿١٠٥﴾
اِتَّبِعْ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنْ رَّبِّكَ ۚ لَآ
اِلٰهَ اِلَّا هُوَ ۚ وَاَعْرِضْ عَنِ
الْمُشْرِكِيْنَ ﴿١٠٦﴾ وَلَوْ شَآءَ اللّٰهُ مَآ
اَشْرَكُوْا ۗ وَمَا جَعَلْنٰكَ عَلَيْهِمْ حَفِيْظًا ۚ
وَمَآ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ﴿١٠٧﴾ وَلَا تَسُبُّوا
الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ فَيَسُبُّوا
اللّٰهَ عَدْوًاۢ بِغَيْرِ عِلْمٍ ۗ كَذٰلِكَ زَيَّنَّا
لِكُلِّ اُمَّةٍ عَمَلَهُمْ ۪ ثُمَّ اِلٰى رَبِّهِمْ
مَّرْجِعُهُمْ فَيُنَبِّئُهُمْ بِمَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿١٠٨﴾

ఒక వ్యక్తిలో సత్యాన్ని పొందాలన్న కోరిక ఉంటుంది. మరో రకం జనులు సిరిసంపదలను లేదా అధికారాన్ని పొంది, తమను సౌభాగ్యవంతులుగా భావించు కుంటారు. తమలో ఏ లోటూ లేదనుకుంటారు. సత్య సందేశం ప్రబలినపుడు దానిని స్వీకరించేవారు మొదటి కోవకు చెందిన వారై ఉంటారు. దీనికి భిన్నంగా రెండవ కోవకు చెందినవారు దీనిని అసలు ఎన్నదగ్గ వస్తువుగానే చూడరు. వారెన్నడూ దాని గురించి గంభీరంగా ఆలోచించరు. అందువల్ల దాని ప్రాముఖ్యం కూడా వారికి తెలిసిరాదు. ఇట్టి పరిస్థితిలో సత్య సందేశం ఉద్దేశాలు ప్రధానంగా రెండు 1. సత్యాన్వేషకులైన వారికి వారు కోరిన దానిని సమకూర్చటం. 2. కోరని వారిపై రేపటి రోజున ఫిర్యాదుకు ఆస్కారంలేని పరిస్థితిని నెలకొల్పటం. మొదటి రకం జనులకు సత్యాన్ని బోధించి, వారు దానిని అంగీకరించేలా చేయాలి. రెండవ రకం జనులకు, 'మీరు మాకు విషయాన్ని చేరవేయలేదేమి?' అని నిందించేందుకు అవకాశం ఇవ్వకుండా ఉండటం.

సత్యాన్ని తృణీకరించేవారు, తమ తృణీకారానికి అవసరమైన సాకులెన్నింటినో వెతుకుతారు. ఇలాంటి పరిస్థితిలో సందేశ ప్రదాత మదిలో ఎన్నెన్నో ఆలోచనలు వస్తాయి. తాను సందేశ పరిచయ కార్యక్రమంలో పారదర్శకంగా వ్యవహరించి, తన మాటల్ని మార్చి ఈ సందేశాన్ని శ్రోతలకు స్వీకార యోగ్యంగా మలచాలన్నది ఒక ఆలోచన! అయితే ఈ రకమైన 'ఉదారవాదం' సరైనది కాదు. సత్యసందేశ ప్రదాత ఎల్లకాలం దేవుడు నిర్దేశించిన విధానానికే కట్టుబడి ఉండాలి. ఎందుకంటే ఈ మహత్కార్యం యొక్క ప్రధాన ఉద్దేశం దైవ దాసులను దైవంతో అనుసంధానం చేయటమే గాని, జనులను తన గుంపులో చేర్చుకోవటం కానేకాదు. అదే సమయంలో శ్రోతల వైఖరికి రెచ్చిపోయి, వారిని దూషణలకు, వెకిలి చేష్టలకు ఒడిగట్టే విధంగా ధర్మబోధకుడు మాట్లాడటం కూడా సరికాదు.

మనిషి ఏ వాతావరణంలో పుట్టి పెరుగుతాడో, ఏ ఆచార సంప్రదాయాల మధ్య ఊపిరి పీలుస్తూ ఉంటాడో వాటి పట్ల అతనికి ఓ ప్రత్యేకమైన అభిమానం, సాన్నిహిత్యం ఉంటుంది. రానురాను అదే దురభిమానంగా కూడా పరిణమిస్తుంది. వాటికనుగుణంగా అతనిలో ఒక భావనా స్రవంతి జనిస్తుంది. అతని విచారధార కూడా దానికనుగుణంగానే ఉంటుంది. ఈ సైద్ధాంతిక కట్టుబాట్లే సత్య స్వీకారం విషయంలో అతిపెద్ద అవరోధంగా మారుతాయి. మనిషి తన అంతరంగంలోని ఈ అడ్డుకట్టను కూల్చనంతవరకూ అతనిలో సత్యవాణి జొరబడే హృదయ కవాటం తెరచుకోదు.

109. వీళ్లు దేవునిపై గట్టిగా ప్రమాణం చేసి, తమ వద్దకు ఏదయినా సూచన వస్తే, దానిని తప్పకుండా విశ్వసిస్తామని అంటారు. వారికి చెప్పు : 'సూచనలైతే దేవుని వద్దనే ఉన్నాయి.' నీకేం తెలుసు? ఒకవేళ సూచనలు వచ్చినా వారు విశ్వసించే రకం కాదు. 110. తొలిసారి ఏ విధంగానయితే వీరు వాటిని విశ్వసించలేదో అదేవిధంగా మేము వారి హృదయాలను, వారి చూపులను మళ్లిస్తాము. ఇంకా మేము వారిని వారి తలబిరుసుతనంలో తచ్చాడుతూ ఉండేలా వదలిపెడతాము. ◆ 111. ఒకవేళ మేము వారిపై దైవదూతలను దింపినా, మృతులు వారితో మాట్లాడినా, లోకంలోని సమస్త వస్తువులను వారి ముందు ప్రోగుచేసిపెట్టినా అప్పటికీ వారు విశ్వసించేవారు కాదు – దైవచిత్తమయితే తప్ప! అయితే వారిలో అనేకులు మూర్ఖంగా మాట్లాడతారు.

وَ اَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ
جَآءَتْهُمْ اٰيَةٌ لَّيُؤْمِنُنَّ بِهَا ؕ قُلْ اِنَّمَا
الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ وَمَا يُشْعِرُكُمْ ۙ اَنَّهَآ
اِذَا جَآءَتْ لَا يُؤْمِنُوْنَ ﴿۱۰۹﴾ وَنُقَلِّبُ
اَفْئِدَتَهُمْ وَاَبْصَارَهُمْ كَمَا لَمْ يُؤْمِنُوْا
بِهٖۤ اَوَّلَ مَرَّةٍ وَّ نَذَرُهُمْ فِىْ طُغْيَانِهِمْ
يَعْمَهُوْنَ ﴿۱۱۰﴾

وَلَوْ اَنَّنَا نَزَّلْنَاۤ اِلَيْهِمُ الْمَلٰۤئِكَةَ وَ
كَلَّمَهُمُ الْمَوْتٰى وَحَشَرْنَا عَلَيْهِمْ كُلَّ
شَىْءٍ قُبُلًا مَّا كَانُوْا لِيُؤْمِنُوْۤا اِلَّاۤ اَنْ
يَّشَآءَ اللّٰهُ وَلٰكِنَّ اَكْثَرَهُمْ يَجْهَلُوْنَ ﴿۱۱۱﴾

---

సత్యం ఒక వ్యక్తి ముందు తేటతెల్లమైనపుడు అతడు దానిని గనక నిరాకరించాడంటే దానికి ఒక కారణం; అతడు విషయాన్ని సరైన దృష్టికోణం నుంచి చూచే బదులు, దానిని వ్యతిరేక దిశ నుండి చూడటం అయి ఉంటుంది. ఒక విషయం ఎంత ప్రామాణికంగా, సహేతుకంగా ఉన్నప్పటికీ మనిషి గనక దానిని అంగీకరించరాదనుకుంటే, దానిని త్రోసిపుచ్చేందుకు ఏదో ఒక వంక పెడతాడు. ఉదాహరణకు:– సందేశ ప్రదాత చూపిన ఆధారాలను ఆధారాలుగా పరిగణించకుండా పిడివాదనకు దిగుతాడు. ఏమి, నీవు తప్ప మరణించిన మన పెద్దలంతా సత్యంపై లేనట్లేనా? అని ప్రశ్నిస్తాడు.

ఇలాంటి మనస్తత్వం గల మనిషి సన్మార్గంపైకి రావటం చాలా కష్టం. అతను ప్రతి విషయాన్నీ పెడత్రోవ పట్టించి, దానిని త్రోసిపుచ్చేందుకు కారణం వెతుకుతాడు. కళ్ళ ముందున్న నిదర్శనాలను త్రోసిపుచ్చాలనుకున్నప్పుడు, ఇది తమ పూర్వీకుల విధానం కాదని అంటాడు.

ఇలాంటి వారు తమ మనోమయ భావాల దృష్ట్యా మహా గడసరులై ఉంటారు. వారు ఎట్టి పరిస్థితిలోనూ తమదే పైచేయిగా ఉండాలనుకుంటారు. ఒక సత్య సందేశ ప్రదాత ఇలాంటి వారి ముందు సత్య సందేశం తీసుకుని వచ్చినప్పుడు, అతను ఆ వాతావరణానికి కొత్తవాడై ఉంటాడు. అతని వెనుక వందిమాగధులు ఉండరు. అందుచేత ఆ వ్యక్తి చెప్పినట్లుగా నడుచుకుంటే సమాజంలో తమ స్థాయి తగ్గిపోతుందని వారనుకుంటారు. అందుకే తమను గొప్పగా భావించుకునేవారు దీనిని స్వీకరించటానికి సిద్ధపడరు. వారు రకరకాల కారణాలు చెప్పి, దానిని విశ్వసించేందుకు నిరాకరిస్తారు.

మనిషి దేవుని అభిమతానికి తల ఒగ్గి, తదనుగుణంగా మసలుకోవటమే విజ్ఞత. తద్భిన్నంగా దేవుని అభిమతానికి బదులు తన స్వీయకల్పిత ప్రమాణాలను నెలకొల్పుకుని, ఈ విధంగా ఉంటేనే ఒప్పుకుంటాను, ఇలా లేకుంటే ఒప్పుకోను అని అనటం అవివేకం. ఇలాంటి వ్యక్తి లోకంలో దారీ తెన్నూ కానక తచ్చాడుతూ ఉంటాడు. దేవుని ఈ ప్రపంచంలో మనిషి దేవుడు నిర్ధారించిన విధానాన్ని అనుసరించి మాత్రమే గమ్యం చేరుకుంటాడుగాని ఆయన నిర్ధారించిన విధానాన్ని వదలి మాత్రం కాదు.

112. ఇదే విధంగా మేము దుష్ట మనుషులను, దుష్ట షైతానులను ప్రతి ప్రవక్తకూ శత్రువులుగా చేశాము. వారు ఒండొకరిని మోసపుచ్చే ఉద్దేశంతో రమ్యమయిన మాటలతో ప్రేరేపించుకుంటూ ఉంటారు. నీ ప్రభువే గనక తలచుకుంటే వారలా చేసి ఉండేవారు కాదు. వారిని వారి కాల్పనిక విషయాలలో పడి ఉండేలా వదలిపెట్టు. 113. పరలోకాన్ని విశ్వసించని వారి హృదయాలు దాని వైపునకే మొగ్గాలని, దానిపైనే వారు మోజుపడాలని, తాము సంపాదించుకుంటున్న చెడులను సంపాదించుకోవాలని ఈ విధంగా వారిని వదిలిపెట్టడం జరిగింది.

وَ كَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ عَدُوًّا
شَيٰطِيْنَ الْاِنْسِ وَ الْجِنِّ يُوْحِيْ
بَعْضُهُمْ اِلٰى بَعْضٍ زُخْرُفَ الْقَوْلِ
غُرُوْرًا ؕ وَ لَوْ شَآءَ رَبُّكَ مَا فَعَلُوْهُ
فَذَرْهُمْ وَ مَا يَفْتَرُوْنَ ﴿۱۱۲﴾ وَ لِتَصْغٰۤى
اِلَيْهِ اَفْـِٕدَةُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِالْاٰخِرَةِ وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوْا مَا هُمْ
مُّقْتَرِفُوْنَ ﴿۱۱۳﴾

ఇబ్నె జరీర్ మహనీయ అబూజర్ నుండి సంగ్రహించిన కథనమిది: అబూజర్ ఇలా తెలిపారు– నేను దైవప్రవక్త (స) సమావేశంలో పాల్గొన్నాను. అదొక సుదీర్ఘమైన సమావేశం. ఆయన (స) నన్నుద్దేశ్యించి, "అబూజర్ ! నువ్వు నమాజ్ చేసుకున్నావా?" అని అడిగారు. 'లేదు దైవప్రవక్తా(స)!' అని నేను సమాధానమిచ్చాను. "అయితే వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసుకునిరా" అని ఆయన(స) నన్ను పురమాయించారు. నేను నమాజ్ చేసి వచ్చి, సమావేశంలో కూర్చున్నాక, "అబూజర్! నీవు జిన్నుల్లోని, మానవుల్లోని షైతానులకు ప్రతిగా అల్లాహ్ శరణు వేడుకున్నావా?" అని మహాప్రవక్త(స) అడిగారు. 'లేదు దైవప్రవక్తా(స)! ఏమిటి, మనుషుల్లో కూడా షైతానులుంటారా?' అని నేనన్నాను. "అవును, వాళ్ళు జిన్నుల్లోని షైతానుల కన్నా చెడ్డవారై ఉంటారు" (జరీర్ అల్ తబ్రీ, జిల్ద్ 9, సఫా 500) (نعم هم شر من شياطين الجن، تفسير ابن) అని దైవప్రవక్త(స) తెలిపారు.

ఇక్కడ 'మానవుల్లోని షైతాను'లంటే, సత్య సందేశాన్ని నిరాధారమైనదిగా నిరూపించటానికి కీలకపాత్ర పోషించే వారని భావం. వారు స్వీయకల్పిత ధర్మం పునాదులపై సమాజంలో బడా బాబులుగా వర్ధిల్లుతున్నవారు. సత్య సందేశం తన అసలు సిసలు రూపంలో వచ్చినపుడు తమ బండారం ఎక్కడ బయటపడు తుందోనని వారు భీతిల్లుతారు. ఇలాంటివారు సత్యం సుబోధకం అయిన మీదట దానిని శిరసావహిస్తే అది వారి కొరకు సన్మార్గం అయి ఉండేది. కాని సత్యానికి ప్రతిగా వారి అంతస్తే వారికి ముఖ్యమై ఉంటుంది. వారు తమ అంతస్తును కాపాడు కునేందుకు ఏకంగా సత్య సందేశ ప్రదాతనే లక్ష్యంగా పెట్టుకుంటారు. అతని సందేశాన్నే అనుమానాస్పదంగా చిత్రీకరిస్తారు. ఈ లక్ష్యం కొరకు వారు అనర్గళంగా ఉపన్యాసాలిస్తారు. అందమైన పదాలతో ఆడుకుంటారు.

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో సత్యసంధులకు – అసత్య వాదులకు కూడా వాదించే అవకాశం ఇవ్వబడింది. సత్య సందేశ ప్రదాత సత్యాన్ని ఆధారాలు నిదర్శనాల భాషలో పరిచయం చేస్తే, దానిని ఖండించే మిథ్యావాది కూడా సత్యానికి వ్యతిరేకంగా తన వాక్పటిమను ప్రదర్శించి జనసామాన్యాన్ని గందరగోళంలో పడవేస్తాడు. మనిషిని పరీక్షించేందుకే ఈ పరిస్థితి! ప్రళయం వరకూ ఈ పరిస్థితి నెలకొని ఉంటుంది. ఈ ప్రపంచంలో మానవుడు పరీక్షకు తట్టుకుని నిలబడవలసి ఉంది. సత్యాసత్యాల, ఉచితానుచితాల మధ్యనున్న వ్యత్యాసాన్ని పసిగట్టి అతను నిరాధారమైన వాటిని పరిత్యజించాలి. సత్య నిదర్శనాలను మాత్రమే స్వీకరించాలి.

మనుషుల్లోని పైశాచిక ప్రవృత్తి గలవారు సత్యానికి వ్యతిరేకంగా చేసే అభూత కల్పనలకు అందరూ ప్రభావితులు అవరు. పరలోక చింతన లేనివారు

మాత్రమే ఈ కల్లబొల్లి కబుర్లలో పడిపోతారు. పరలోక చింతన మనిషిలో చిత్తశుద్ధిని సృజిస్తుంది. చిత్తశుద్ధి కలవాడు మాటల్లోని యదార్థాన్ని పసిగట్టకుండా ఉండలేడు. అయితే పరలోక చింతన లేనివారు సత్యం విషయంలో సీరియస్‌గా ఉండరు. అందుకే వారు ఉచితానుచితాల మధ్య గల విచక్షణను గ్రహించలేరు.

114. ఏమిటి, నేను దైవాన్ని కాదని మరో న్యాయాధికారిని వెతుక్కోవాలా? యదార్థానికి ఆయన ఒక సవివర మయిన గ్రంథాన్ని మీ వద్దకు అవత రింపజేశాడు. ఎవరికయితే మేము పూర్వం గ్రంథం వొసగి ఉన్నామో వారికి తెలుసు – ఈ గ్రంథం నీ ప్రభువు తరఫు నుండి సత్యసమేతంగా అవతరించిందని. కనుక నీవు శంకించేవారిలో చేరకు. 115. నిజం దృష్ట్యాగానీ, న్యాయం రీత్యాగాని నీ ప్రభువు వాక్కు పరిపూర్ణ మైనది. ఆయన వాక్కును మార్చగల వాడెవడూ లేడు. ఆయన సర్వం వినే వాడు, సర్వం తెలిసినవాడు. 116. (ఓ ప్రవక్తా!) ప్రపంచంలో నివసించే జను లలో అనేకులు చెప్పినట్లుగా నువ్వు అనుసరించినట్లయితే, వారు నిన్ను దైవ మార్గం నుండి తప్పిస్తారు. వారు కేవలం అనుమానాలను అనుసరిస్తారు. అంచ నాల జగతిలో విహరిస్తూ ఉంటారు. 117. నిశ్చయంగా నీ ప్రభువుకు తన మార్గం నుండి తప్పిపోయే వారి గురించి తెలుసు. సన్మార్గం పొందినవారెవరో కూడా ఆయనకు బాగా తెలుసు.

أَفَغَيْرَ اللَّهِ أَبْتَغِي حَكَمًا وَهُوَ الَّذِي
أَنْزَلَ إِلَيْكُمُ الْكِتَابَ مُفَصَّلًا
وَالَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْلَمُونَ أَنَّهُ
مُنَزَّلٌ مِنْ رَبِّكَ بِالْحَقِّ فَلَا تَكُونَنَّ
مِنَ الْمُمْتَرِينَ ﴿١١٤﴾ وَتَمَّتْ كَلِمَتُ
رَبِّكَ صِدْقًا وَعَدْلًا لَا مُبَدِّلَ
لِكَلِمَاتِهِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١١٥﴾ وَ
إِنْ تُطِعْ أَكْثَرَ مَنْ فِي الْأَرْضِ
يُضِلُّوكَ عَنْ سَبِيلِ اللَّهِ إِنْ
يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ هُمْ إِلَّا
يَخْرُصُونَ ﴿١١٦﴾ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ مَنْ
يَضِلُّ عَنْ سَبِيلِهِ وَهُوَ أَعْلَمُ
بِالْمُهْتَدِينَ ﴿١١٧﴾

---

ఖుర్ఆన్‌లో 'జబీహ' (కోయబడిన జంతువు) ఆదేశాలు వచ్చాయి. మృత జంతువు మాంసం తినరాదని, జిబహ్ చేసిన చేసిన (కోసిన జంతువు) దానినే

తినాలని ఈ సందర్భంగా ఆజ్ఞాపించబడింది. అప్పుడు కొంత మంది ఇలా వ్యాఖ్యానించారు: ముస్లింల మతం కడు విచిత్రంగా ఉందే! వారు తమ స్వహస్తాలతో చంపిన జంతువును హలాల్(ధర్మ సమ్మతం) అంటున్నారు. దేవుడు చంపిన దానిని హరామ్ (అధర్మం, నిషిద్ధం) అంటున్నారు. ఈ వాక్యంలో పదాల కూర్పు తప్ప పస ఏమీ లేదు. చాలా మంది ఈ మాట విని మోసపోయారు. వారు ఇస్లాంను అదో రకంగా చూడసాగారు. సాధారణంగా జరిగేదే అది. అన్ని కాలాల్లోనూ చాలా కొద్ది మంది మాత్రమే విషయాన్ని యదార్థ దృష్టితో అర్థం చేసుకునేందుకు యత్నిస్తారు. ఎక్కువ మంది వాక్యాల వెల్లువలో కొట్టుకుపోతుంటారు. వారు ఊహాత్మకమైన మాటలను వాస్తవమనుకుంటూ ఉంటారు. ఎందుకంటే అవి అందాలు జాలు వారే పదబంధంలో ఉన్నాయి గనక!

కాని ఈ లోకం ఎటువంటి లోకమంటే, ఇక్కడ మౌలిక వాస్తవాలన్నింటి గురించి దేవుని స్పష్టమైన వివరణలు వచ్చాయి. అందువల్ల ఇక్కడ ఎవరూ ఈ రకమైన మార్గ విహీనతలో పడిపోవటం క్షంతవ్యం కాజాలదు. దైవ వాక్కు ఒక స్పష్టమైన గీటురాయి. ప్రతి వ్యక్తీ ఆ గీటురాయిపై ఏదేని ఒక విషయాన్ని పరిశీలించి, పరికించి అది వట్టి మాటో లేక వాస్తవికమైనదో తెలుసుకోగలడు. దేవుడు భూత భవిష్యత్ వర్తమానాలకు సంబంధించిన సమస్త వ్యవహారాలలో సత్య ప్రకటన గావిస్తున్నాడు. ఆయన మానవ సంబంధాల గురించిన అన్ని కోణాలకు సంబంధించి న్యాయబద్ధమైన మార్గం చూపించాడు. మానవుడు గనక చిత్తశుద్ధి గలవాడైతే సత్యమేదో, అసత్యమేదో తెలుసుకోవటం మరీ అంత కష్టమేమీకాదు. ఇకపోతే దైవవాక్కు గాకుండా ఇతరత్రా విషయాలకు తీవ్రంగా ప్రభావితం అయి ఉన్న వ్యక్తి మాత్రమే అనుమానానికి లోనవుతాడు. ఎవరైతే తన ఆలోచనలను దైవిక వాస్తవాల కనుగుణంగా మలచుకున్నాడో అతనెలాంటి ఇబ్బందికీ లోనవడు.

దేవుని తరఫున విషయం ఇంత వివరంగా విశదీకరించబడిన తరువాత కూడా ఏ మనిషైనా పెడత్రోవ పడితే, దైవానికి అతని పరిస్థితి గురించి బాగా తెలుసు. తన పెద్దరికాన్ని కాపాడుకునేందుకు సత్యాన్ని అణచాలని ప్రయత్నించిన వాడెవడో ఆయన చూస్తూనే ఉన్నాడు. దురభిమానం వల్ల గుడ్డిగా ప్రవర్తించినదెవరో కూడా ఆయనకు తెలుసు. చవుకబారు ప్రదర్శనల్లో పడిపోయి, సత్యాన్ని పట్టించుకోకుండా ఉండిపోయిన వారి గురించీ ఆయనకు తెలుసు. అసూయ మూలంగా సత్యానికి దూరమైపోయిన వారి గురించి కూడా ఆయనకు తెలుసు.

118. కనుక మీరు దైవ వచనాలను విశ్వసించేవారయితే అల్లాహ్ పేరు ఉచ్చరించబడిన పశువు మాంసాన్ని

فَكُلُوا مِمَّا ذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ إِنْ كُنْتُمْ
بِآيَاتِهِ مُؤْمِنِينَ ﴿١١٨﴾ وَمَا لَكُمْ أَلَّا تَأْكُلُوا

مِمَّا ذُكِرَ اسْمُ اللَّهِ عَلَيْهِ وَقَدْ فَصَّلَ
لَكُمْ مَا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا مَا اضْطُرِرْتُمْ
إِلَيْهِ ۗ وَإِنَّ كَثِيرًا لَيُضِلُّونَ
بِأَهْوَائِهِمْ بِغَيْرِ عِلْمٍ ۗ إِنَّ رَبَّكَ هُوَ
أَعْلَمُ بِالْمُعْتَدِينَ ﴿١١٩﴾ وَذَرُوا ظَاهِرَ
الْإِثْمِ وَبَاطِنَهُ ۚ إِنَّ الَّذِينَ يَكْسِبُونَ
الْإِثْمَ سَيُجْزَوْنَ بِمَا كَانُوا
يَقْتَرِفُونَ ﴿١٢٠﴾ وَلَا تَأْكُلُوا مِمَّا لَمْ
يُذْكَرِ اسْمُ اللَّهِ عَلَيْهِ وَإِنَّهُ لَفِسْقٌ ۗ وَ
إِنَّ الشَّيَاطِينَ لَيُوحُونَ إِلَىٰ أَوْلِيَائِهِمْ
لِيُجَادِلُوكُمْ ۖ وَإِنْ أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ
لَمُشْرِكُونَ ﴿١٢١﴾ ع

తినండి. 119. అల్లాహ్ పేరు ఉచ్చరించ బడిన పశువు మాంసాన్ని మీరు తినక పోవటానికి కారణమేమిటి? వాస్తవానికి దేవుడు మీ కొరకు నిషేధించిన వస్తువు లన్నింటి వివరాలు ఇదివరకే మీకు తెలిపి ఉన్నాడు – గత్యంతరం లేని పరిస్థితిలో మీరు వాటిని తినవలసివస్తే తప్ప. యదార్థమేమిటంటే చాలామంది జ్ఞానంతో నిమిత్తం లేకుండానే, కేవలం తమ ఆకాంక్షల ఆధారంగా పెడత్రోవ పట్టిస్తూ ఉంటారు. నిశ్చయంగా నియ మోల్లంఘనకు పాల్పడే వారి గురించి నీ ప్రభువుకు బాగా తెలుసు. 120. మీరు పాపం యొక్క బాహ్యాన్ని, దాని లోపలి దానిని కూడా విడనాడండి. పాపాన్ని సముపార్జిస్తున్నవారికి, శీఘ్రంగానే వారు చేసుకున్న దాని ప్రతిఫలం లభిస్తుంది. 121. అల్లాహ్ పేరు ఉచ్చరించబడని పశువు మాంసాన్ని తినకండి. నిశ్చ యంగా ఇది పాపం. మీతో వితండ వాదనకు దిగమని షైతానులు తమ అనుంగు అనుచరులకు నూరిపోస్తుం టారు. మీరుగాని వారిని అనుసరించా రంటే మీరు కూడా బహుదైవారాధ కుల్లోని వారవుతారు.

---

ప్రపంచంలో ఏదైతే ఉందో అది మన పాలిట "పరుల సొమ్ము". ఎందుకంటే ఇక్కడ ఉన్నదంతా దైవానిది. దానిని మన కొరకు ధర్మసమ్మతం చేసుకునే ఏకైక పద్ధతి ఏమిటంటే, దానిని దేవుడు నిర్దేశించిన మార్గంలో సాధించాలి. దానిని దేవుడు సూచించిన పద్ధతి ప్రకారమే వినియోగపర్చాలి. పశువుల వ్యవహారం కూడా ఇంతే.

పశువులు మన కొరకు విలువైన ఆహారంగా ఉన్నాయి. అయితే వాటిని ఆహారంగా చేసుకునే హక్కు మనకెలా లభించిందనేది ప్రశ్న. పశువులను దేవుడే సృష్టించాడు. ఆయనే వాటిని పెంచి పోషిస్తున్నాడు కూడా. మరలాంటప్పుడు వాటిని మన ఆహారంగా చేసుకునే అనుమతి, హక్కు మనకెవరిచ్చారు? 'జిబహ్' సందర్భంగా అల్లాహ్ నామం స్మరించటమే ఈ ప్రశ్నకు సమాధానం. అల్లాహ్ నామాన్ని ఉచ్చరించటమనేది ఏదో లాంఛనప్రాయం కాదు. ఇది వాస్తవానికి ఆ పశువుపై దైవానికి గల యజమాన్యపు స్థాయిని అంగీకరించటమన్నమాట! జిబహ్ సందర్భంగా అల్లాహ్ పేరును స్మరించటం స్వీకృతికి, కృతజ్ఞతాభావానికి సంకేతం వంటిది. ఈ కృతజ్ఞతాభావాన్ని 'మూల్యం'గా చెల్లించటం వల్ల, ప్రభువు దృష్టిలో ఆ పశువు మన కొరకు ధర్మసమ్మతం(హలాల్) అవుతుంది. అయితే గత్యంతరం లేని పరిస్థితి ఎదురైన వ్యక్తికి ఈ ఆంక్ష నుండి సడలింపు కూడా ఇవ్వబడింది.

ధర్మాధర్మాల (హలాల్ – హరామ్) విషయంలో గనక మనిషి దైవాదేశాన్ని విడిచిపెట్టాడంటే, అతనిలో క్రమేణా మూఢ నమ్మకాలు చోటు చేసుకుంటాయి. జనులు మూఢనమ్మకాల ఆధారంగా వస్తువుల గురించి రకరకాల అభిప్రాయాలు ఏర్పరచుకుంటారు. ఈ మూఢనమ్మకాల వెనుక కొన్ని కాల్పనిక ఫిలాసఫీలు కూడా ఉంటాయి. వాటి ఆధారంగా కొన్ని ఆచార దురాచారాలు వ్యాపిస్తాయి. ఎవరైతే దేవుని విధేయులుగా ఉండాలనుకుంటారో వారు ఈ మూఢ భావనలను సైద్ధాంతికంగా, క్రియాత్మకంగా కూడా పూర్తిగా విడనాడవలసి ఉంటుంది.

అన్నపానీయాలు, తదితర విషయాలలో ప్రతి జాతికీ ఒక సాంప్రదాయిక పద్ధతి ఉంటుంది. ఈ సాంప్రదాయిక వ్యవస్థ పట్ల ఆ ప్రజల మనోభావాలు చాలా సున్నితంగా ఉంటాయి. ఎందుకంటే ఈ సంప్రదాయాలతో వారి పూర్వీకుల ధ్రువీకరణలు ముడిపడి ఉంటాయి. వాటి నుంచి వైదొలగటమంటే తమ పూర్వీకుల మతాచారం నుండి తొలగిపోవటమే! అందుకే సత్యసందేశం సాంప్రదాయిక మత ధర్మంతో వ్యాఘాతం చెందినపుడు సత్య సందేశానికి విరుద్ధంగా రకరకాల ఆక్షేపణలు చేయబడతాయి. ఆనాటి పెద్దలు తమ అనుయాయులకు తియ్యటి కబుర్లు చెప్పి వారి మనోమయభావాలతో ఆడుకుంటారు. మీరు అవలంబిస్తున్న ఈ సాంప్రదాయిక మతమే సరైనది, ఈ 'కొత్త ధర్మం' సరైనది కాదని రెచ్చగొడతారు. అయితే అల్లాహ్‌కు ప్రతిదీ తెలుసు. ప్రళయదినాన ఆయన యదార్థాలను బట్ట బయలు చేసినపుడు, ఎవరు వాస్తవాలపై నిలబడి ఉన్నారో, ఎవరు మూఢనమ్మకాలపై ఆధారపడి ఉన్నారో ప్రతి మనిషికీ అర్థమైపోతుంది.

أَوَمَنْ كَانَ مَيْتًا فَأَحْيَيْنَاهُ وَجَعَلْنَا لَهُ
نُورًا يَمْشِي بِهِ فِي النَّاسِ كَمَنْ مَثَلُهُ
فِي الظُّلُمَاتِ لَيْسَ بِخَارِجٍ مِنْهَا
كَذَٰلِكَ زُيِّنَ لِلْكَافِرِينَ مَا كَانُوا
يَعْمَلُونَ ﴿١٢٢﴾ وَكَذَٰلِكَ جَعَلْنَا فِي كُلِّ
قَرْيَةٍ أَكَابِرَ مُجْرِمِيهَا لِيَمْكُرُوا
فِيهَا وَمَا يَمْكُرُونَ إِلَّا بِأَنْفُسِهِمْ وَمَا
يَشْعُرُونَ ﴿١٢٣﴾ وَإِذَا جَاءَتْهُمْ آيَةٌ قَالُوا
لَنْ نُؤْمِنَ حَتَّىٰ نُؤْتَىٰ مِثْلَ مَا أُوتِيَ
رُسُلُ اللَّهِ اللَّهُ أَعْلَمُ حَيْثُ يَجْعَلُ
رِسَالَتَهُ سَيُصِيبُ الَّذِينَ أَجْرَمُوا
صَغَارٌ عِنْدَ اللَّهِ وَعَذَابٌ شَدِيدٌ بِمَا
كَانُوا يَمْكُرُونَ ﴿١٢٤﴾

122. మృతుడుగా ఉన్న ఒక వ్యక్తికి మేము జీవన దానం చేసి, అతనికొక జ్యోతిని ప్రసాదించాము. దాని వెలుగులో అతను ప్రజల మధ్య సాగి పోతున్నాడు. ఇలాంటి వ్యక్తి, చీకట్లలో పడి వాటి నుండి ఎన్నటికీ బయటపడ లేని వానితో సమానుడవుతాడా? ఇదేవిధంగా సత్య తిరస్కారుల దృష్టిలో వారి కర్మలు రమ్యమయినవిగా చేయ బడ్డాయి. 123. ఇంకా ఇదేవిధంగా మేము ప్రతి పట్టణంలోనూ పాపాత్ముల సర్దారులను ఉంచాము. అక్కడ వారు పన్నాగాలు పన్నటానికి. వాస్తవానికి వారు పన్నే పన్నాగాలు వారికే వ్యతి రేకంగా పరిణమిస్తాయి. కాని వారికి ఆ ధ్యాసే లేదు. 124. వారి వద్దకు ఏద యినా సూచన వచ్చినప్పుడు, 'దైవప్రవక్త లకు ఇవ్వబడినదే మాకూ ఇవ్వబడనంత వరకూ మేము నమ్మబోము' అని అంటారు. తన సందేశాన్ని ఎవరికి ప్రదానం చేయాలో దేవునికే బాగా తెలుసు. అపరాధులయిన వారికి దైవ సన్నిధిలో పరాభవం తప్పదు, కఠిన యాతన కూడా. ఎందుకంటే వారు కుయుక్తులకు పాల్పడేవారు.

---

తన ముందు సన్మార్గ జ్యోతి రాగానే, ఆ జ్యోతిని తన పయన మార్గానికి ఉపయోగించుకున్న వ్యక్తి దేవుని దృష్టిలో సజీవుడు. దీనికి ప్రతిగా సన్మార్గ జ్యోతికి దూరమై మిథ్యా అంధకారాలలో తచ్చాడే వ్యక్తి మృతుని లాంటివాడు.

ఇలాంటి మృతుడు మూఢ నమ్మకాల, దురభిమానాల వలయంలో చిక్కుకుని ఉంటాడు. యదార్థాలు అతని గ్రహణా పరిధిలోకి రావు. అతను వస్తు ప్రపంచంలో

ఎంతగా లీనమై ఉంటాడంటే వట్టి మాటలకు – యదార్థాలకు మధ్యగల వ్యత్యాసాన్ని అతను పసిగట్టలేడు. అతను ఎంతసేపటికీ ఆత్మస్తుతిలోనే నిమగ్నుడై ఉంటాడు. ఇతరుల తరఫున అందిన సత్యాన్ని స్వీకరించటం చిన్నతనంగా భావిస్తాడు. అతని మస్తిష్కాన్ని ఆచార సంప్రదాయాలు ఎంతగా అలముకుని ఉంటాయంటే, అవి మినహా మరో ప్రమాణ నికషంపై అతను వస్తువులను పరికించడు. తన ఈ బలహీనతల కారణంగా అతను చీకట్లలో తచ్చాడుతూ ఉంటాడు. అతను పైకి సజీవమైన మనిషి అయినప్పటికీ జీవచ్ఛవమైపోతాడు.

దీనికి భిన్నంగా మార్గదర్శకత్వం కొరకు తహతహలాడే వ్యక్తి అన్ని రకాల మానసిక బంధనాల నుండి విముక్తుడవుతాడు. సత్యాన్ని తెలుసుకోవటంలో అతనివల్ల ఏ మాత్రం ఆలస్యం అవదు. మాటల ముసుగులు యదార్థాన్ని వీక్షించటంలో అతనికి ఎన్నడూ అవరోధంగా మారవు. అతని అలవాట్లు, అభిరుచులు అతనికి – సత్యానికి మధ్య అడ్డుగోడగా మారేంత సంక్లిష్టంగా ఉండవు. సత్యం అతని కొరకు ఒక జ్యోతిర్మయమైన విషయంగా ఉంటుంది. దానిని చూడటంలో అతని వల్ల ఎలాంటి పొరపాటు జరగదు. దానిని ఆస్వాదించటంలో అతనెన్నడూ బద్ధకం వహించడు. అతను స్వయంగా సత్యం వెలుగులో నడవటమే గాకుండా ఇతరులను కూడా ఆ వెలుగులో నడిపించేందుకు కృషి చేస్తాడు.

ఇకపోతే, తమ కాల్పనిక వస్తువులను దైవధర్మంగా చెప్పుకుని ప్రజలచే నీరాజనాలు అందుకునే ప్రబుద్ధులు సత్యవాణికి బద్ధ విరోధులై పోతారు. అలాంటి ప్రతి పిలుపు వారికి, తమకు వ్యతిరేకంగా విజృంభించిన ఉద్యమంగానే కనిపిస్తుంది. ఆ కాలపు పెత్తందార్లు సత్య సందేశ కార్యక్రమంలో ఏదో ఒక అనుమానాన్ని రేకెత్తించి ప్రజలను దానికి దూరం చేసేందుకు యత్నిస్తారు. వారు సత్య నిదర్శనాలను ప్రజల దృష్టినుండి మళ్ళించే వ్యూహాలు రచిస్తారు. ఆఖరికి నిరాధారమైన మాటలలో సత్య సందేశ ప్రదాత వ్యక్తిత్వాన్నే సందేహాస్పదం చేయజూస్తారు. కాని ఇలాంటి కుయుక్తులు వారి అపరాధాన్నే పెంచుతాయిగాని వారు సత్యసందేశానికి, సందేశ హరునికి ఎలాంటి కీడు కలిగించలేరు.

125. దేవుడు సన్మార్గం చూపదలచిన వాని ఆంతర్యాన్ని ఇస్లాం కొరకు విప్పార జేస్తాడు. అపమార్గాన వదలి వేయదల చిన వాని ఆంతర్యాన్ని కుంచింపజేస్తాడు. (ఇస్లాం ప్రస్తావన రాగానే) అతనికి ఆకాశానికి ఎక్కిపోతున్నంత కష్టంగా

فَمَنْ يُّرِدِ اللّٰهُ اَنْ يَّهْدِيَهٗ يَشْرَحْ صَدْرَهٗ لِلْاِسْلَامِ ۚ وَمَنْ يُّرِدْ اَنْ يُّضِلَّهٗ يَجْعَلْ صَدْرَهٗ ضَيِّقًا حَرَجًا كَاَنَّمَا يَصَّعَّدُ فِى السَّمَآءِ ۗ كَذٰلِكَ

తోస్తుంది. ఈ విధంగా దేవుడు విశ్వ సించని వారిపై మాలిన్యాన్ని వేస్తాడు.
126. ఇదీ నీ ప్రభువు మార్గం - తిన్ననిది. పరిశీలించేవారి కొరకు మేము మా సూచనలను ప్రస్ఫుటం చేశాము.
127. వారి కోసం వారి ప్రభువు వద్ద ప్రశాంత నిలయం ఉంది. వారి సదా చరణ మూలంగా దేవుడు వారికి రక్ష కుడుగా ఉంటాడు.

يَجْعَلُ اللّٰهُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا
يُؤْمِنُوْنَ ﴿١٢٥﴾ وَ هٰذَا صِرَاطُ رَبِّكَ
مُسْتَقِيْمًا ۗ قَدْ فَصَّلْنَا الْاٰيٰتِ لِقَوْمٍ
يَّذَّكَّرُوْنَ ﴿١٢٦﴾ لَهُمْ دَارُ السَّلٰمِ عِنْدَ
رَبِّهِمْ وَهُوَ وَلِيُّهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٢٧﴾

---

సత్యం స్వతహాగా అతి స్పష్టమైనది. దానిని అర్థం చేసుకోవటం ఎన్నటికీ, ఏ మనిషికీ కష్టతరం కాదు. అయినప్పటికీ - అన్ని కాలాలలో - ఎంతో మంది సత్యాన్ని తేటతెల్లం చేసిన తరువాత కూడా దానిని స్వీకరించరు. దానికి ప్రధాన కారణం; వారు తమ భావాలు భావనల్లో సృష్టించుకునే అడ్డంకులే. వారిలో కొందరు కొంతమంది పుణ్యపురుషులతో దృఢ సంబంధం ఏర్పరచుకుని ఉంటారు. వారిని గనక వదిలేస్తే తాము సర్వనాశన మైపోతామన్న భయం ఉంటుంది. మరి కొంత మంది తమ స్వార్థ ప్రయోజనాలు దెబ్బతింటాయేమోనన్న భయంతో సత్యం వైపునకు రారు. సత్యానికి అండగా నిలిస్తే సమాజంలో తమ పెద్దరికాన్ని చేజేతులా అంతమొందించుకున్నట్లేనని కొందరు భావిస్తారు. ఈ రకమైన భావాలు మనిషిపై ఒత్తిడి పెంచుతాయి. తాను సత్యాన్ని స్వీకరించటమంటే ఓ దుర్లభమైన –కఠినాతి కఠినమైన – పర్వత మార్గాన్ని దాటి పోవటమేనని అతను తలపోస్తాడు.

దీనికి భిన్నంగా మానసిక చిక్కుముడుల నుండి బయటపడి, సత్యాన్ని వేరితర వస్తువుల కన్నా ఉన్నతమైనదని భావించేవారు; వారు మొదటినుండీ సత్యాన్వేషణలో ఉంటారు. అందువల్ల వారు సత్యం తమ ముందుకు రాగానే ఏ మాత్రం తటపటాయించకుండా దానిని స్వీకరిస్తారు.

దేవుడు సత్యాన్ని 'నిదర్శనాల రూపంలో' (సంకేత ప్రాయంగా) ప్రజల ముందుకు తీసుకువస్తుంటాడు. తమ మనసులలో బలహీనత ఉన్నవారు ఈ నిదర్శనాలకు (సంకేతాలకు) తమవైన భాష్యాలు చెప్పి, తామెందుకు వాటిని నిరాకరిస్తున్నామో చెబుతారు. అయితే హృదయ విశాలత ఉన్నవారు మాత్రం ఈ సంకేతాలను వాటి లోతుపాతులతో సహా గ్రహిస్తారు. వాటి ద్వారా తమ సత్య దాహాన్ని తీర్చుకుంటారు. తద్వారా వారి జీవితం సన్మార్గాన పడుతుంది. అది

ప్రత్యక్షంగా దేవుని మార్గదర్శకత్వంలో సాగిపోతుంది. ఎట్టకేలకు అది మనిషిని శాశ్వతమైన సాఫల్యస్థానానికి చేర్చుతుంది.

దైవసన్నిధిలో ఆచరణకు మాత్రమే విలువ ఉంటుంది. ఆచరణాత్మకంగా దైవ విధేయుడనని నిరూపించుకున్నవాడే దేవుని దృష్టిలో ఆదరణీయుడు. దేవుడు అతనికి అడుగడుగునా తోడ్పడతాడు. అతన్ని శాంతి నిలయం వరకూ చేరుస్తాడు. ఈ శాంతి నిలయమే దేవుని స్వర్గం. అక్కడ మనిషి అన్ని రకాల దుఃఖావేదనల నుండి సురక్షితంగా ఉండి, శాశ్వతంగా సుఖప్రదమైన జీవితం గడుపుతాడు. దేవుని ఈ తోడ్పాటు వ్యక్తులకు వారి ఆచరణను బట్టి మరణానంతరం రాబోయే జీవితంలో లభిస్తుంది. అయితే వ్యక్తులు తగినంత సంఖ్యలో దైవవిధేయులుగా ఈ ప్రపంచంలో రాణిస్తే అలాంటి సమూహానికి (జమాఅత్‌కు) ప్రపంచంలో కూడా ఆ సుఖ సౌఖ్యాలలో ఒకింత భాగం లభిస్తుంది.

128. దేవుడు వారందరినీ సమీకరించిననాడు, 'ఓ జిన్నాతు వర్గీయులారా! మీరు మనుషుల్లోని చాలా మందిని తీసేసుకున్నారు' అని అంటాడు. అప్పుడు వారి సహవాసులైన మనుషులు ఇలా అంటారు : 'ఓ మా ప్రభూ! మాలోని ప్రతి ఒక్కరు ఇంకొకరిని బాగా వాడుకున్నారు. కడకు నీవు మా కొరకు నిర్ధారించిన ఘడియకు చేరుకున్నాము.' దేవుడంటాడు : 'ఇక అగ్నే మీ నివాసం. మీరు ఎల్లకాలం ఇందులోనే ఉంటారు.' దేవుడు మరేదయినా తలిస్తే అది వేరే విషయం. నిశ్చయంగా మీ ప్రభువు వివేచనాపరుడు, జ్ఞానవంతుడు. 129. ఈ విధంగా మేము దుర్వర్తనులను – వారు సముపార్జించిన దురాగతాల కారణంగా – ఒండొకరికి సహవాసులుగా చేస్తాము. 130. ఓ జిన్నులు, మానవుల వర్గీయులారా! చెప్పండి,

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا يٰمَعْشَرَ الْجِنِّ
قَدِ اسْتَكْثَرْتُمْ مِّنَ الْاِنْسِ وَقَالَ
اَوْلِيٰٓؤُهُمْ مِّنَ الْاِنْسِ رَبَّنَا اسْتَمْتَعَ
بَعْضُنَا بِبَعْضٍ وَّبَلَغْنَآ اَجَلَنَا الَّذِيْٓ
اَجَّلْتَ لَنَا قَالَ النَّارُ مَثْوٰىكُمْ
خٰلِدِيْنَ فِيْهَآ اِلَّا مَا شَآءَ اللّٰهُ اِنَّ
رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ﴿۱۲۸﴾ وَكَذٰلِكَ نُوَلِّيْ
بَعْضَ الظّٰلِمِيْنَ بَعْضًا بِمَا كَانُوْا
يَكْسِبُوْنَ ﴿۱۲۹﴾ يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ
اَلَمْ يَأْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ يَقُصُّوْنَ
عَلَيْكُمْ اٰيٰتِيْ وَيُنْذِرُوْنَكُمْ لِقَآءَ

يَوْمِكُمْ هٰذَا ۚ قَالُوْا شَهِدْنَا عَلٰٓى
اَنْفُسِنَا وَ غَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا وَ
شَهِدُوْا عَلٰٓى اَنْفُسِهِمْ اَنَّهُمْ كَانُوْا
كٰفِرِيْنَ ﴿١٣٠﴾ ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ
مُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّ اَهْلُهَا غٰفِلُوْنَ ﴿١٣١﴾

మీకు నా వచనాలను వినిపించే, ఈ రోజు గురించి భయపెట్టే ప్రవక్తలు మీ వద్దకు స్వయంగా మీలో నుండే రాలేదా?' వారు సమాధానమిస్తారు, 'మాకు వ్యతిరేకంగా మేమే సాక్షులము.' ప్రాపంచిక జీవితం వారిని మభ్య పెట్టింది. నిశ్చయంగా మేము తిరస్క రించామంటూ వారు తమకు వ్యతి రేకంగా తామే సాక్ష్యం పలుకుతారు. 131. ఇలా ఎందుకంటే; బస్తీలలో నివసించే జనులు సత్యం గురించి తెలి యని స్థితిలో ఉండగా – వారి దుర్వర్తన కారణంగా – వారిని తుదముట్టించటం నీ ప్రభువు విధానం కాదు.

---

ఒకడు అపమార్గం పట్టించటం వల్ల మరొకడు అపమార్గం పట్టినపుడు అది ఏక పక్ష వ్యవహారమై ఉండదు. వారిరువురూ తాము చేసేది సరైనదేనని భావిస్తారు. షైతాన్ మనిషిని పచ్చని తోటను చూపించి తన వైపునకు తీసుకెళ్ళాడంటే, నీ ప్రాణులలోని ఓ పెద్ద భాగాన్ని నా సమర్ధకులుగా చేసుకుంటానని సృష్టి ఆరంభంలో దైవానికి విసిరిన సవాలును వాడు నిజమని నిరూపించుకోగోరుతున్నాడన్నమాట (అల్ ఇస్రా–61). మరో వైపు తమను తాము షైతాన్‌కు అప్పగించుకునే వారి ముందు కూడా కొన్ని స్పష్టమైన స్వార్ధప్రయోజనాలుంటాయి. కొంత మంది జిన్నుల పేరుతో తమ క్షుద్ర విద్యను పెంచుకుంటారు. లేదా ఒకానొక జిన్ను గురువు సాయంతో జ్యోతిష్యాన్ని చెబుతూ జనసామాన్యంపై తమ పెత్తనం చెలాయిస్తుంటారు. ఈ విధంగా పైశాచిక ప్రేరణలతో పుట్టే ఉద్యమాలకు సహకరించే వారంతా ప్రజాబాహుళ్యంపై తమ పెత్తనం నడవాలన్న ఉద్దేశంతోనే అలా చేస్తారు. ఎందుకంటే దేవుని పిలుపుపై స్పందించే వారికన్నా షైతానీ నినాదాలకు ఆకర్షితులయ్యేవారే అధికంగా ఉంటారు.

ప్రళయ దినాన వాస్తవాలపైని ముసుగు తొలగిపోయినపుడు తేటతెల్లమయ్యే చేదు సత్యం ఏమిటంటే అపమార్గం పట్టినవారు గానీ లేదా ఇతరులను అపమార్గం పట్టించిన వారుగానీ పొరపాటు వల్ల అలా చేయలేదు. వారు సత్యాన్ని ఉద్దేశ్య

పూర్వకంగానే నిర్లక్ష్యం చేశారు. వారు ప్రాపంచిక తమాషాలను వదలిపెట్టలేదు. వారు తాత్కాలిక ప్రయోజనాలను త్యాగం చేయలేదు. దేవుడు తన ప్రత్యేక దాసుల ద్వారా వారికి విదితం చేసిన మార్గదర్శకత్వం ఎంత స్పష్టమైనదంటే, వారిలో ఏ ఒక్కడూ దానిని తెలుసుకోకుండా ఉండలేదు. కాని వారి ప్రాపంచిక వ్యామోహంతో వారి కళ్ళు బైర్లుక్రమ్మాయి. వారు తెలిసి కూడా తెలియనట్లుగా నటించారు. విని కూడా విననట్లుగా వ్యవహరించారు.

ఏ కృత్రిమ ప్రాపకాలను చూసుకుని వారు యదార్థాన్ని విస్మరించారో అవన్నీ ప్రళయదినాన పటాపంచలై పోతాయి. వారంతా గతాన్ని నెమరు వేసుకుంటారు. ఒకప్పుడు సత్యం తమ కళ్ళ ముందు తేటతెల్లమైనప్పటికీ దానిని తాము త్రోసి పుచ్చినందుకే తమకు ఈ గతి పట్టిందని వారికి తెలిసివస్తుంది.

132. ప్రతి వ్యక్తి శ్రేణి అతని ఆచరణను బట్టి ఉంటుంది. నీ ప్రభువు జనుల ఆచరణల పట్ల అజాగ్రత్తగా లేడు. 133. నీ ప్రభువు నిరపేక్షాపరుడు. కరుణించేవాడు. ఆయన గనక తలచుకుంటే – వేరొక తరం నుండి మిమ్మల్ని ప్రభవింపజేసినట్లే – మీ అందరినీ తొలగించి మీ తదనంతరం తాను కోరిన వారిని మీ స్థానంలో తేగలడు. 134. మీకు వాగ్దానం చేయబడుతున్నది వచ్చి తీరుతుంది. మీరు దేవుణ్ణి అశక్తుణ్ణి చేయలేరు. 135. వారితో అను : 'నా జాతివారలారా! మీరు మీ స్థానాన ఆచరిస్తూ ఉండండి. నేనూ ఆచరిస్తూ ఉన్నాను. పరిణామం దృష్ట్యా ఎవరి ఆచరణ మేలైనదో శీఘ్రంగానే మీరు తెలుసుకుంటారు. నిశ్చయంగా దుర్వర్తనులు ఎన్నటికీ సఫలీకృతులు కారు.'

وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ۚ وَمَا
رَبُّكَ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿١٣٢﴾ وَرَبُّكَ
الْغَنِيُّ ذُو الرَّحْمَةِ ۚ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَ
يَسْتَخْلِفْ مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ
اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ قَوْمٍ اٰخَرِيْنَ ﴿١٣٣﴾
اِنَّ مَا تُوْعَدُوْنَ لَاٰتٍ ۙ وَّمَآ اَنْتُمْ
بِمُعْجِزِيْنَ ﴿١٣٤﴾ قُلْ يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى
مَكَانَتِكُمْ اِنِّيْ عَامِلٌ ۚ فَسَوْفَ
تَعْلَمُوْنَ ۙ مَنْ تَكُوْنُ لَهٗ عَاقِبَةُ الدَّارِ ۗ
اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿١٣٥﴾

---

ప్రపంచంలో ఒక వ్యక్తికీ, మరో వ్యక్తికి మధ్య అంతస్తులో తేడా ఉండటం మనం చూస్తూ ఉంటాం. ఒక మనిషికీ – మరో మనిషికీ మధ్య కృషిలో ఉండే

వ్యత్యాసం లాంటిదే ఇది కూడా. ఒక వ్యక్తికి అతని అంకిత భావం, కఠోర పరిశ్రమ, తెలివితేటల దృష్ట్యా తగిన విజయమే అతనికి లభిస్తుంది.

పరలోక వ్యవహారం కూడా ఇటువంటిదే. పరలోకంలో వ్యక్తుల అంతస్తులు కూడా ఇదే విధమైన నిష్పత్తిలో నిర్ధారించబడతాయి. మనిషి ప్రపంచం కోసం తన సమయాన్ని, ధనాన్ని వెచ్చించినట్లే పరలోకం కోసం కూడా తన సమయాన్ని, ధనాన్ని వెచ్చించవలసి ఉంటుంది. ప్రపంచం కోసం అతను జాగ్రత్త పడినట్లే పర లోకం కోసం కూడా జాగ్రత్త పడవలసి ఉంటుంది. ఏ దేవుని చేతిలో పరలోక తీర్పు ఉన్నదో ఆయనకు ఒక్కో వ్యక్తి గురించి క్షుణ్ణంగా తెలుసు. ఎవరికి ఏది ఇవ్వాలో, ఎంత ఇవ్వాలో అతని అర్హతను బట్టి ఇస్తాడు. ఇలా చేయటం ఆయనకు ఏ మాత్రం కష్టతరం కాదు.

పరీక్ష మరియు ఆచరణ కోసం దేవుడు నిర్మించిన ఈ ప్రపంచం ద్వారా మనిషి కొరకు ఒక విలువైన అవకాశాన్ని తెరిచాడు. దీని ప్రకారం మనిషి కొన్నాళ్ళ జీవితంలో సదాచరణ చేసి శాశ్వతమైన జీవితంలో దాని సత్ఫలితం పొందగలడు. ఈ వ్యవస్థను నెలకొల్పటం వల్ల దైవానికి కలిగే ప్రయోజనం ఏమీ లేదు. ఇప్పుడున్న ప్రజలు గనక ఆయన సృష్టి ప్రణాళికను అంగీకరించకపోతే ఆయనకు కలిగే నష్టం ఏమీలేదు. ఆయన వారి స్థానంలో తన ప్రణాళికను అంగీకరించి, దాంతో సహకరించే మరో సముదాయాన్ని తీసుకురాగలడు. ఆయన గనక తలచుకుంటే ఎడారి రేణువులను, చెట్ల ఆకులను తన విధేయులైన దాసులుగా నిలబెట్టగలడు.

సమత్వం సమతూకాలపై, న్యాయం ధర్మాలపై నెలకొని ఉన్న ప్రపంచంలో దుర్మార్గులకు విడుపు లభించటం ఆశ్చర్యం కలిగించవచ్చు. కాని ఈ విడుపు బహుమానంగా ఇవ్వబడలేదు, వారిని వారి గమ్యానికి చేర్చటానికే వారిని విడిచిపెట్టటం జరిగింది. ఒక వ్యక్తి సత్యాన్ని త్రోసిపుచ్చినప్పటికీ అతనికేమీ నష్టం జరగదు. ఈ పరిస్థితిని తలచుకుని అతను మిడిసిపడరాదు. ఇది తాత్కాలిక పరిస్థితి మాత్రమే. దేన్ని చూసుకుని అతను మిడిసి పడుతున్నాడో అదంతా అతన్నుండి కొల్లగొట్టబడుతుంది. అతన్ని ఎన్నటికీ బయట పడలేని వినాశానికి గురిచేయటం జరుగుతుంది. అక్కడ అతనికి సదాచరణ చేసుకునేందుకు మరో అవకాశం కూడా ఇవ్వబడదు.

136. దేవుడు పండించిన పంట పొలాలలో నుండి, పశువులలో నుండి వీరు కొంత దేవుని వాటాగా నిర్ధా రించారు. 'ఇది దేవుని వాటా. ఇదేమో

وَ جَعَلُوْا لِلّٰهِ مِمَّا ذَرَاَ مِنَ الْحَرْثِ وَ
الْاَنْعَامِ نَصِيْبًا فَقَالُوْا هٰذَا لِلّٰهِ

بِزَعْمِهِمْ وَهٰذَا لِشُرَكَآئِنَا ۚ فَمَا كَانَ
لِشُرَكَآئِهِمْ فَلَا يَصِلُ إِلَى اللّٰهِ ۚ وَمَا
كَانَ لِلّٰهِ فَهُوَ يَصِلُ إِلٰى شُرَكَآئِهِمْ ۗ
سَآءَ مَا يَحْكُمُونَ ﴿١٣٦﴾ وَكَذٰلِكَ زَيَّنَ
لِكَثِيرٍ مِّنَ الْمُشْرِكِينَ قَتْلَ أَوْلَادِهِمْ
شُرَكَآؤُهُمْ لِيُرْدُوهُمْ وَلِيَلْبِسُوا
عَلَيْهِمْ دِينَهُمْ ۖ وَلَوْ شَآءَ اللّٰهُ مَا فَعَلُوهُ
فَذَرْهُمْ وَمَا يَفْتَرُونَ ﴿١٣٧﴾

మా భాగస్వాములది' అని ధీమాగా చెబుతారు. తరువాత వారి భాగస్వాముల పేర ఉన్న వాటా ఎలాగూ దైవానికి చేరదు. కాని దేవునికి కేటాయించబడిన భాగం మాత్రం వారి భాగస్వాముల (దేవతల) పద్దులో చేరిపోతుంది. వారి ఈ తీర్పు ఎంత చెడ్డది!? 137. ఈ విధంగా ఎంతో మంది బహుదైవారాధకుల దృష్టిలో వారి భాగస్వాములు, వారి సంతాన హత్యను ఆకర్షణీయమైనదిగా చేసిపెట్టారు – తద్వారా వారిని వినాశానికి గురిచెయ్యటానికి, వారి మతధర్మాన్ని వారికి సందేహాస్పదం చేయటానికి. దేవుడు కోరుకుంటే వారు ఆ విధంగా చేసి ఉండేవారు కాదు. కనుక వారిని వారి అభూత కల్పనలలోనే కొట్టుమిట్టాడుతూ ఉండేలా వదలిపెట్టు.

---

తమ పంటలలో నుండి, పశుసంపదలో నుండి అల్లాహ్ వాటాను, విగ్రహాల వాటాను తీసే ఆచారం బహుదైవారాధకులలో ఉండేది. వాటాలు వేసిన తరువాత అల్లాహ్ వాటాలోకి వచ్చిన పశువులు, ఆహార ధాన్యాలు నాణ్యమైనవిగా కనిపిస్తే వాటిని విగ్రహాల వైపు తరలించేవారు. కాని విగ్రహాల వైపు ఉన్న మంచి వాటాను దేవుని వైపు తరలించేవారు కారు. వ్యవసాయోత్పత్తులను పంపిణీ చేసే సమయంలో కాకతాళీయంగా విగ్రహాలకు చెందిన కొంత భాగం అల్లాహ్ భాగంలో కలసిపోతే, దానిని వేరుచేసి విగ్రహాల పద్దులో జమ చేసేవారు. అయితే అల్లాహ్ పద్దులో చేరవలసిన భాగం పొరపాటున విగ్రహాల పద్దులో చేరితే మాత్రం దానిని అల్లాహ్ పద్దుకు మళ్ళించేవారు కాదు. అలాగే ఎప్పుడైనా మొక్కుబడుల ఆహారధాన్యం ఉపయోగించుకోవలసిన అగత్యం ఏర్పడితే, అల్లాహ్ వాటాలో ఉన్న దానిని నిస్సంకోచంగా తీసేసుకునేవారు కాని విగ్రహాల వాటాను మాత్రం ముట్టుకునేవారు కాదు. విగ్రహాల వాటా తీసుకుంటే తమపై ఏదన్నా ఆపద విరుచుకుపడుతుందేమోనని భయపడేవారు. పైకి మాత్రం వారు దైవారాధకులుగా చెప్పుకునేవారు గాని వారి భక్తీ శ్రద్ధలన్నీ విగ్రహాల పైనే ఉండేవి. ఇది వారి ద్వంద్వ వైఖరికి, బూటకపు విశ్వాసానికి ఒక మచ్చుతునక.

నోటితో అల్లాహ్‌ను విశ్వసిస్తున్నట్లు ప్రకటించి తన మనసు వేరొక చోట లగ్నం చేసిన వ్యక్తి పరిస్థితి కూడా ఇటువంటిదే. బ్రతికి ఉన్న వారిని లేదా చచ్చిన వారిని తమ భక్తీ శ్రద్ధలకు కేంద్రంగా చేసుకున్న వారి ధోరణిని మీరు కూడా గమనించండి. వారు నిజదైవాన్ని స్మరించవలసిన సమయంలో తమ 'భాగస్వామి'ని కూడా ఆ ధ్యానంలో చేర్చుకుంటారు. అయితే తమ 'భాగస్వామి'ని స్మరించే సమయంలో మాత్రం అల్లాహ్ ప్రస్తావనను రానిస్తే ఒట్టు. వారు తమ భాగస్వామికి ఏ నజరానాలు, నైవేద్యాలు అవసరమనుకుంటారో వాటి భాగమేదీ నిజదైవానికి చేరదు. అయితే నిజదైవం పద్దులో చేరవలసిన ధన ధాన్యాలలోని భాగమేదైనా చాలా సులువుగా 'భాగస్వాముల' ఖాతాలోనికి బదిలీ అయిపోతుంది. ఎంత దారుణమైన పంపకం ఇది! నిజదైవాన్ని ధ్యానించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారి 'భాగస్వాముల' విశిష్ఠత ఏదో ఒక విధంగా చర్చకు వస్తూ ఉంటుంది. కాని భాగస్వాముల జ్ఞాపకార్థం నిర్వహించబడే ప్రోగ్రాములలో మాత్రం నిజదైవం గురించి అస్సలు ప్రస్తావించరు.

భాగస్వాముల ప్రాముఖ్యత వారి మనో మస్తిష్కాలలో ఎంతగా ఉంటుం దంటే మనిషి తన సంతానాన్ని సయితం వారికి అర్పించటానికి సిద్ధమవుతాడు. తన సంతానాన్ని దేవుని కొరకు అర్పించటానికి మాత్రం సిద్ధమవడు గాని తన 'భాగస్వాముల' సేవలో అర్పించటానికైతే హృదయపూర్వకంగా అంగీకరిస్తాడు.

ఇలాంటి పనులన్నీ దైవధర్మం పేరుతో చేయబడతాయి. కాని వాస్తవానికి అదొక కల్పన. ఎందుకంటే ఇది దేవుడెన్నడూ ఉపదేశించని దానిని దైవం వైపునకు మరల్చటం వంటిదే.

138. 'ఈ పశువులు, ఈ వ్యవసాయో త్పత్తులు నిషిద్ధం. మేము కోరినవారు తప్ప వేరెవరూ వాటిని తినలేరు' అని కూడా అంటున్నారు. ఇవన్నీ తమకు తాముగా చేసుకున్న తీర్మానాలే. ఫలానా పశువులపై స్వారీ చేయటం నిషిద్ధం అన బడింది. మరికొన్ని పశువులపై వారు దైవనామాన్ని స్మరించరు. ఇవన్నీ వారు దేవునిపై కల్పించిన అసత్యాలే. వారి ఈ అసత్య కల్పనకుగాను దేవుడు శీఘ్రం గానే తగిన ప్రతిఫలం ఇస్తాడు.

وَقَالُوا هَٰذِهِ أَنْعَامٌ وَحَرْثٌ حِجْرٌ لَا
يَطْعَمُهَا إِلَّا مَنْ نَشَاءُ بِزَعْمِهِمْ وَأَنْعَامٌ
حُرِّمَتْ ظُهُورُهَا وَأَنْعَامٌ لَا يَذْكُرُونَ
اسْمَ اللَّهِ عَلَيْهَا افْتِرَاءً عَلَيْهِ ۚ
سَيَجْزِيهِمْ بِمَا كَانُوا يَفْتَرُونَ ﴿١٣٨﴾
وَقَالُوا مَا فِي بُطُونِ هَٰذِهِ الْأَنْعَامِ

139. ఇంకా ఇలా అంటున్నారు : 'ఫలానా పశువుల కడుపులలో(బ్రతికి) ఉన్నది మా పురుషులకే ప్రత్యేకం. అది మా స్త్రీలకు నిషిద్ధం. ఒకవేళ అది చనిపోయినదైతే అందులో అందరూ భాగస్థులే. వారి ఈ ప్రేలాపనకుగాను దేవుడు శీఘ్రంగానే శిక్ష విధిస్తాడు. నిశ్చయంగా దేవుడు వివేకసంపన్నుడు, జ్ఞాన ధనుడు. 140. తమ సంతానాన్ని మూర్ఖత్వం వల్లనూ, అజ్ఞానం వల్లనూ హత్యచేసిన వారు ఘోరమైన నష్టంలో పడిపోయారు. వారు దేవునికి అసత్యాలను అంటగడుతూ, ఆయన వారికి ప్రసాదించిన జీవనోపాధిని నిషేధించుకున్నారు. ముమ్మాటికీ వారు మార్గం తప్పారు. ఇక వారు సన్మార్గం పొందరు.

خَالِصَةٌ لِّذُكُوْرِنَا وَمُحَرَّمٌ عَلٰٓى
اَزْوَاجِنَا ۚ وَاِنْ يَّكُنْ مَّيْتَةً فَهُمْ فِيْهِ
شُرَكَآءُ ۗ سَيَجْزِيْهِمْ وَصْفَهُمْ ۗ اِنَّهٗ
حَكِيْمٌ عَلِيْمٌ ﴿١٣٩﴾ قَدْ خَسِرَ الَّذِيْنَ
قَتَلُوْٓا اَوْلَادَهُمْ سَفَهًاۢ بِغَيْرِ عِلْمٍ
وَّحَرَّمُوْا مَا رَزَقَهُمُ اللّٰهُ افْتِرَآءً عَلَى
اللّٰهِ ۗ قَدْ ضَلُّوْا وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ﴿١٤٠﴾ ع

---

ప్రాచీన అరబ్బులు తాము మతపరంగా దైవప్రవక్తలైన హజ్రత్ ఇబ్రాహీం(అ), ఇస్మాయీల్(అ) అనుయాయులమని చెప్పుకునేవారు. కాని క్రియాత్మకంగా మాత్రం వారి మధ్యన వారి కాల్పనిక మతమే ఉండేది. వారి మత పెద్దలు కల్పించి ప్రవేశ పెట్టిన మతం అది! వారు దైవానికి లేదా తమ 'భాగస్వాములకు' సమర్పించుకునే వ్యవసాయోత్పత్తులలో, పశువులలో ఎన్నో ఆంక్షలు ఉండేవి. ఉదాహరణకు:– బహీరా లేదా సాయిబా వంటి జంతువులను జిబాహ్ చేసినపుడు, వాటి కడుపులో బ్రతికి ఉన్న దూడ గనక ఉంటే, దాని మాంసం మగవారు మాత్రమే తినాలి. స్త్రీలు తినకూడదు. ఒక వేళ దూడ చనిపోయి ఉంటే మాత్రం దానిని స్త్రీ – పురుషులు ఉభయులూ తినవచ్చు. అలాగే కొన్ని రకాల పశువుల వీపుపై కూర్చుని స్వారీ అవటం లేదా వాటి వీపులపై బరువు మోపటాన్ని వారు నిషేధించుకున్నారు. మరి కొన్ని పశువులపై స్వారీ అయ్యేటప్పుడు గానీ, వాటిని జిబహ్ చేసేటప్పుడుగానీ, లేదా వాటి పాలు పిండేటప్పుడు గానీ దైవ నామం స్మరించరాదన్న నమ్మకం కూడా వారిలో ఉండేది.

ఇలాంటి వారు ధర్మం వాంఛించే అసలు విషయాల (దైవంతో సంబంధం, పరలోక చింతన)కు చాలా దూరంగా ఉంటారు. వారు అనుదినం అల్లాహ్ హద్దులను

అతిక్రమిస్తూ ఉంటారు. కాకపోతే ప్రాధాన్యం లేని కొన్ని పాక్షిక విషయాలలో మాత్రం చాలా ఖచ్చితంగా వ్యవహరిస్తారు. ఇది కూడా షైతాన్ ఎత్తుగడే. వాడు జనులను అసలు ధర్మం నుండి దూరం చేసి కొన్ని ఇతరత్రా విషయాలను ధర్మం పేరుతో వారి మధ్య ప్రవేశపెడతాడు. వాటికి సంబంధించి ప్రజలలో ఎనలేని భక్తిని నూరిపోసి, తాము మాత్రమే సిసలైన ధర్మావలంబీకులం అన్న భ్రమను వారిలో కలిగిస్తాడు. ఆరాధనల బాహ్య స్వరూపంపై కనబరచబడే తీవ్రత కూడా ఈ రకమైనదే. ఆరాధనల సమయంలో మనిషి భక్తి, అణకువ, వినమ్రత వంటి వాటికి ప్రాముఖ్యమిచ్చే బదులు కొన్ని బాహ్య కదలికలపై చాలా పకడ్బందీగా వ్యవహరించి తాను అత్యుత్తమ రీతిలో ఆరాధన చేశానని అనుకుంటాడు.

ఇలాంటి వారు సంతాన హత్య వంటి అమానుష చర్యను కూడా తమ కొరకు సమంజసంగా భావించారు. వారు దేవుని పరిశుద్ధమైన, ధర్మసమ్మతమైన ఆహారం నుండి కూడా ప్రజాసామాన్యాన్ని దూరం చేస్తారు. వారు ప్రజలందరికీ సులభంగా బోధపడే మౌలిక విషయాలను విడిచి పెట్టి పాక్షిక సాపేక్షిక విషయాలపై గొడవపడుతుంటారు.

141. ఆయనే రకరకాల తోటలను ఉత్పన్నం చేశాడు. వాటిలో కొన్ని తడికలపై ఎక్కించబడతాయి, మరికొన్ని ఎక్కించబడవు. ఇంకా ఖర్జూర వృక్షాలను, పంట పొలాలను సృజించాడు. వాటి ద్వారా లభ్యమయ్యే ఆహార పదార్థాలు విభిన్నం. ఇంకా ఆలివ్, దానిమ్మ వృక్షాలు –వాటిలో పరస్పరం పోలినవీ ఉంటాయి, విభిన్నమైనవీ ఉంటాయి. ఈ ఉత్పా దనలు పండినప్పుడు వాటిని తినండి. పంటకోసిన నాడు దేవుని హక్కును అవశ్యంగా చెల్లించండి. దుబారా ఖర్చు చేయకండి. దుబారాగా ఖర్చుపెట్టేవారిని దేవుడు ఇష్టపడడు. 142. ఆయన పశువులలో బరువును మోసేవాటినీ సృష్టించాడు, నేలకు అతుక్కుని ఉండే వాటినీ సృష్టించాడు. దేవుడు మీకు

وَهُوَ الَّذِيْٓ اَنْشَاَ جَنّٰتٍ مَّعْرُوْشٰتٍ وَّ
غَيْرَ مَعْرُوْشٰتٍ وَّالنَّخْلَ وَالزَّرْعَ
مُخْتَلِفًا اُكُلُهٗ وَالزَّيْتُوْنَ وَالرُّمَّانَ
مُتَشَابِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ۭ كُلُوْا مِنْ
ثَمَرِهٖٓ اِذَآ اَثْمَرَ وَاٰتُوْا حَقَّهٗ يَوْمَ
حَصَادِهٖ ڮ وَلَا تُسْرِفُوْا ۭ اِنَّهٗ لَا يُحِبُّ
الْمُسْرِفِيْنَ ١٤١ وَمِنَ الْاَنْعَامِ حَمُوْلَةً
وَّفَرْشًا ۭ كُلُوْا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ وَلَا
تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ۭ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ
مُّبِيْنٌ ١٤٢

ప్రసాదించిన జీవనోపాధిలో నుండి
తినండి. షైతాన్ అడుగులకు మడుగు
లొత్తకండి. నిశ్చయంగా వాడు మీకు
బద్ధ విరోధి.

---

దేవుడు మనిషి కోసం రకరకాల ఆహార వస్తువులను సృష్టించాడు. వాటిలో కొన్ని నేలపై ప్రాకేవి. ఉదాహరణకు:– పుచ్చకాయలు, దోసకాయలు. కొన్ని వస్తువులు పందిళ్ళపై ఎక్కించబడతాయి. ఉదాహరణకు:– ద్రాక్ష. కొన్ని ఆహారవస్తువులు వాటి కాండంపై నిలబడతాయి. ఉదాహరణకు:– ఖర్జూరం, మామిడి మొదలగునవి. అలాగే మనిషి అవసరాల కోసం రకరకాల చిన్న పెద్ద జంతువులు, పశువులు పుట్టించబడ్డాయి. ఉదాహరణకు:–ఒంటె, ఆవు, గేదె, గుర్రం, మేక, గొర్రె మొదలగునవి.

మనిషి ఒక రకమైన – సృష్టి – మిగతావి వేరైన సృష్టితాలు. రెండూ వేర్వేరుగా సృష్టించబడ్డాయి. అయితే ఆ రెంటిలోనూ ఒక గొప్ప సామరస్యం ఉండటం మనిషి గమనిస్తాడు. మానవ శరీరానికి ఆహారం అవసరమనుకుంటే, బయట పచ్చగా కనిపించే పచ్చికలో, చెట్లలో–అబ్బురపరచే విధంగా–ఆహార ప్యాకెట్లు వ్రేలాడు తున్నాయి. అతని నోటికి రుచి అవసరమైతే పండ్లు ఫలాల ద్వారా అత్యుత్తమ రీతిలో ఆ ఏర్పాటు చేయబడి ఉన్నది. ఒక వేళ అతని కళ్ళల్లో అందాన్ని ఆస్వాదించే అభిరుచి ఉంటే దేవుని ఈ విశ్వమంతా అతని కనులకు విందు చేసే విధంగా పరచబడి ఉంది. ఒక వేళ అతను స్వారీ చేయాలనుకున్నా, వస్తువులను తరలించా లనుకున్నా వాహనాలుగా ఉపయోగపడే పశువులున్నాయి. ఈ విధంగా ఈ విశ్వవ్యవస్థ అంతా తన పూర్తి ఉనికితో సహా దేవుని ఏకత్వాన్ని (తౌహీద్‌ను) చాటుతోంది.

మనిషి తన పరిసరాలపై దృష్టిని సారించినపుడు ఒక బ్రహ్మాండమైన జగతి తన కోసం తన ప్రమేయం ఏమీలేకుండానే నడుస్తుందనిపిస్తుంది. ఏక పక్షమైన ఈ బహుమానంపై అతని హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోతుంది. దాంతో పాటే ఈ వ్యవహారమంతా మనిషి కోసం భయభక్తుల సామగ్రిగా పరిణమిస్తుంది. ప్రతి సౌలభ్యం, బహుమానం (Privilege)తో పాటే బాధ్యత (Responsibility) ఉండాలని మానవ నైజం వాంఛిస్తుంది. ఈ విషయమే మనిషికి శిక్షాబహుమానాలను జ్ఞాపకం చేస్తుంది. ఈ భావనే ఏదో ఒకనాడు దేవుని సమక్షంలో లెక్క ఇవ్వటానికి నిలబడవలసి ఉందన్న సంగతిని గుర్తుచేస్తూ ఉంటుంది. ఈ భావాలే గనక మనిషిలో నిజంగా జాగృతమైనట్లయితే అవశ్యంగా అతనిలో రెండు విషయాలు జనిస్తాయి. ఒకటి: తనకు ఏది ప్రాప్తించినా అందులో తన యజమానికీ హక్కు ఉందని భావిస్తాడు.

రెండు: అవసరం ఉన్నంత మేరకే ఖర్చుపెడతాడు. సందర్భరహితంగా గానీ, దుబారాగా గానీ ఖర్చుపెట్టడు. కాని షైతాన్ మాత్రం మనిషిని అసలు దిశ నుండి మరల్చి అర్ధం పర్ధం లేని అనవసర విషయాల్లో ఇరికిస్తాడు.

143. దేవుడు ఎనిమిది జతలను పుట్టించాడు – గొఱ్ఱెలలో రెండు రకాలు, మేకలలో రెండు రకాలు. వారిని అడుగు : దేవుడు నిషేధించినది రెండు మగ వాటినా? రెండు ఆడవాటినా? లేక ఆ గొఱ్ఱెల, మేకల కడుపులలో ఉన్న వాటినా? మీరు చెబుతున్నది నిజమే అయితే నాకు ప్రామాణిక ఆధారాలతో సహా తెలుపండి. 144. అలాగే ఒంటెలలో రెండు రకాలు, ఆవులలో రెండు రకాలున్నాయి. వారిని అడుగు : దేవుడు నిషేధించినది రెండు మగవాటినా? రెండు ఆడవాటినా? లేక ఆ ఆడ ఒంటెల, ఆవుల కడుపులలో ఉన్న పిల్లలనా? ఏమిటి, దేవుడు మీకు దీని గురించి ఆదేశించినపుడు మీరుగాని అక్కడ ఉన్నారా? జ్ఞానంతో నిమిత్తం లేకుండానే జనులను పెడదారి పట్టించే ఉద్దేశంతో దైవానికి అసత్యాలను అంటగట్టే వాని కంటే దుర్మార్గుడు ఎవడుంటాడు? నిశ్చయంగా దేవుడు దుర్మార్గ జనులకు మార్గదర్శకత్వం వహించడు. 145. వారితో అను : 'నాకు అందజేయబడిన దివ్యవాణి (వహీ)లో, తినేవారి కోసం నిషిద్ధమయినదేదీ కనిపించటం లేదు – ఇవి తప్ప. అది మృత జంతువు (ముర్దార్) లేదా ప్రవహింపజేయబడిన రక్తం లేదా

ثَمٰنِيَةَ اَزْوَاجٍ ۚ مِنَ الضَّاْنِ اثْنَيْنِ وَ
مِنَ الْمَعْزِ اثْنَيْنِ ۗ قُلْ ءٰٓالذَّكَرَيْنِ
حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا اشْتَمَلَتْ
عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ۗ نَبِّـُٔوْنِيْ بِعِلْمٍ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿١٤٣﴾ وَ مِنَ الْاِبِلِ
اثْنَيْنِ وَ مِنَ الْبَقَرِ اثْنَيْنِ ۗ قُلْ
ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا
اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ۗ
اَمْ كُنْتُمْ شُهَدَآءَ اِذْ وَصّٰىكُمُ اللّٰهُ
بِهٰذَا ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى
اللّٰهِ كَذِبًا لِّيُضِلَّ النَّاسَ بِغَيْرِ عِلْمٍ ۗ
اِنَّ اللّٰهَ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿١٤٤﴾ ع
قُلْ لَّآ اَجِدُ فِيْ مَآ اُوْحِيَ اِلَيَّ مُحَرَّمًا
عَلٰى طَاعِمٍ يَّطْعَمُهٗٓ اِلَّآ اَنْ يَّكُوْنَ
مَيْتَةً اَوْ دَمًا مَّسْفُوْحًا اَوْ لَحْمَ خِنْزِيْرٍ

فَإِنَّهُ رِجْسٌ أَوْ فِسْقًا أُهِلَّ لِغَيْرِ اللَّهِ
بِهِ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَإِنَّ
رَبَّكَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٤٥﴾

పంది మాంసం – అది పరమ అశుద్ధ మయినది గనక – లేదా అధర్మమయిన కారణంగా దైవేతరుల పేరు ఉచ్చరించి కోయబడిన జంతువు. ఒకవేళ ఏ వ్యక్తి అయినా ఆకలి బాధకు తట్టుకోలేక, మోతాదుకు మించకుండా, పాపానికి పాల్పడే ఉద్దేశం లేకుండా (కొద్దిగా తింటే) నీ ప్రభువు క్షమాశీలుడు, కృపా సాగరుడు.

---

అరేబియాలో పాల కోసం పెంచే పశువులలో నాలుగు ముఖ్యమైనవి. 1. గొఱ్ఱెలు 2. మేకలు 3. ఒంటెలు 4. ఆవులు. వీటికి సంబంధించి వారు రకరకాల నిషేధ సూత్రాలు కల్పించుకున్నారు. అయితే ఈ నిషిద్ధ సూత్రాల వెనుక వారి మూఢాచారాలు, బహుదైవోపాసనా భావాలు తప్ప సరైన ఆధారం ఏదీ లేదు. గొఱ్ఱెలు, మేకలు, ఒంటెలు, ఆవులు – అవి పెంటి వైనా, పోతు అయినా – వాటి నిషిద్ధం వెనుక సహేతుకమైన ఆధారమేదీ లేదు. వాటి మాంసం మానవుని కొరకు అత్యుత్తమమైన ఆహారం. మానవ స్వభావానికి సరిపడని ఏదైనా జుగుప్సాకరమైన అలవాటు కూడా ఈ పశువులకు లేదు. ఆకాశం నుండి అవతరించిన 'జ్ఞానం'లో కూడా ఇలాంటి ప్రస్తావన ఎక్కడా లేదు.

మరలాంటప్పుడు ఈ పశువుల గురించి ప్రజాబాహుళ్యంలో రకరకాల నిషేధాజ్ఞలు ఎలా జొరబడ్డాయి? దీనికి ప్రధాన కారణం షైతాన్ ప్రేరణలే. మానవ నైజంలో దైవభావన, ధర్మాధర్మాల (హలాల్–హరామ్‌ల) విచక్షణా జ్ఞానం పొందు పరచబడి ఉంది. మానవుడు తన అంతఃచేతన దృష్ట్యా ఏదైనా ఒక అస్తిత్వాన్ని దైవంగా చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతాడు. అతను వస్తువుల మధ్యగల ధర్మాధర్మాల విచక్షణా రేఖ గీయాలనుకుంటాడు. షైతాన్‌కు ఈ సంగతి బాగా తెలుసు. సాదాసీదా పరిస్థితిలో ఆచరించే అవకాశం లభిస్తే మనిషి సహజ మార్గాన్ని ఎన్నుకుంటాడని అతనికి తెలుసు. అందుకే వాడు మానవ నైజాన్ని మసక బారేలా చేయటానికి రక రకాల తప్పుడు ఆచారాలను ప్రవేశపెడతాడు. వాడు దేవుని పేరుతో కొందరు కాల్పనిక దేవుళ్ళను కల్పిస్తాడు. వాడు ధర్మాధర్మాల (హలాల్ – హరామ్‌ల) పేరిట కొన్ని నిషేధాజ్ఞలను క్రోడీకరిస్తాడు. ఈ విధంగా మానవుడు కాల్పనిక విషయాలలో చిక్కుకుని సత్యాన్ని చేరుకోకుండా చేయాలని షైతాన్ కోరుకుంటాడు. మానవుడు

వక్రమార్గంపై, కాలిబాటలపై నడుస్తూనే తాను రుజుమార్గంపై ఉన్నట్లు భ్రమపడాలి – ఇదీ షైతాన్ ఎత్తుగడ.

షైతాన్ యొక్క ఈ జిత్తులకు బలైపోయిన వారు దేవుని దృష్టిలో దుర్మార్గులు, ఆత్మ ద్రోహులు. దేవుడు వారికి సత్యాసత్యాల మధ్య విచక్షణను పాటించే జ్ఞానం వొసగాడు. కాని వారి దురభిమానాలు వారి పాలిట అడ్డుగోడలయ్యాయి. అర్థం చేసుకునే సామర్థ్యం ఉండి కూడా వారు అర్థం చేసుకోలేకపోయారు.

146. యూదులకు మేము గోళ్ళు గల జంతువులన్నింటినీ నిషేధించాము. ఆవు క్రొవ్వునూ, మేక క్రొవ్వును కూడా నిషేధించాము. అయితే వాటి వీపులకు, ప్రేగులకు, ఎముకలకు అంటుకొని ఉన్న దానిని మాత్రం మినహాయించాము. వారి దుష్ట పోకడ కారణంగా మేము వారికి ఈ శిక్ష విధించాము. మేము చెప్పేది ముమ్మాటికీ నిజం. 147. ఒక వేళ ఇప్పటికీ వారు నిన్ను అసత్యవాదిగా చిత్రీకరిస్తే, వారికి చెప్పేయ్: 'మీ ప్రభువు సువిశాలమైన కారుణ్యం కలవాడు. ఆయన శిక్ష అపరాధ జనుల నుండి తొలగటం అసంభవం.'

وَعَلَى الَّذِينَ هَادُوا حَرَّمْنَا كُلَّ ذِي
ظُفُرٍ ۚ وَمِنَ الْبَقَرِ وَالْغَنَمِ حَرَّمْنَا
عَلَيْهِمْ شُحُومَهُمَا إِلَّا مَا حَمَلَتْ
ظُهُورُهُمَا أَوِ الْحَوَايَا أَوْ مَا اخْتَلَطَ
بِعَظْمٍ ۚ ذَٰلِكَ جَزَيْنَاهُم بِبَغْيِهِمْ ۖ وَإِنَّا
لَصَادِقُونَ ﴿١٤٦﴾ فَإِن كَذَّبُوكَ فَقُل
رَّبُّكُمْ ذُو رَحْمَةٍ وَاسِعَةٍ ۚ وَلَا يُرَدُّ
بَأْسُهُ عَنِ الْقَوْمِ الْمُجْرِمِينَ ﴿١٤٧﴾

---

దేవుని షరీఅత్‌లో అసలు నిషిద్ధమైన వస్తువులైతే పైన పేర్కొనబడిన ఆయతు(145)లోనివే. అంటే మృతజంతువు, ప్రవహింపజేయబడిన రక్తం, పంది మాంసం, దైవేతరుల పేరిట జిబహ్ చేయబడిన జంతువు.

అయితే దీంతోపాటే దేవుని నిషిద్ధ సంప్రదాయం మరొకటి ఉంది. గ్రంథవహులైన జాతుల వారు దైవాజ్ఞను శిరసావహించే బదులు తలబిరుసుతనం ప్రదర్శిస్తే, వారి తలబిరుసుతనానికి శాస్తిగా వారిని కొంగ్రొత్త కష్టాలకు లోను చేయటం జరుగుతుంది. దేవుని షరీఅతులో హరామ్ (నిషిద్ధం) గావించబడని వస్తువులు కూడా ఇప్పుడు వారి కొరకు హరామ్ చేయబడతాయి.

ఈ నిషిద్ధం ఏ రూపంలో ఉంటుంది? ఒక రూపం ఏమిటంటే ఆ జాతి వారిలో ధార్మిక వాస్తవికత గురించి బొత్తిగా తెలియనివారు నాయకులై కూర్చుంటారు.

వారికి స్థూలమైన విషయాలు మాత్రమే తెలుసు. వారు మౌలికాంశాలకు అన్వయింపజేయవలసిన సూత్రాలను స్థూల విషయాలకు అన్వయిస్తారు. తత్ఫలితంగా ధర్మంలో కొత్త ఇబ్బందులు, కొత్త చిక్కులు ఎదురవుతాయి. అప్పుడు వారు ధర్మంలో అతివాదానికి పోయి, సరళమైన విషయాలను సంక్లిష్టంగా మార్చేస్తారు. ధర్మసమ్మతమైన దానిని నిషిద్ధంగా ఖరారు చేసేస్తారు.

ఉదాహరణకు:– యూదులలో పెడసరితనం పెరిగి పోయినపుడు వారిలో కొంత మంది పండితులు వచ్చి – తమ ఊహాగానాలతో – చతుష్పాద జంతువులు ధర్మసమ్మతం కావటానికి ఏకకాలంలో రెండు షరతులు నెరవేరాలన్నారు. ఒకటి: దాని పాదాలు చీలి ఉండాలి. రెండు: అది నెమరువేసేదై ఉండాలన్నారు. ఈ రెండింటిలో ఏ ఒక్కటి నెరవేరకపోయినా ఆ జంతువు హరామ్‌గా పరిగణించబడు తుందని చెప్పారు. ఈ స్వీయకల్పిత నిబంధన కారణంగా ఒంటె, కుందేలు వంటి జంతువులు నిషిద్ధం అయిపోయాయి. అలాగే 'గోళ్ళు' విషయంలో కూడా వారు అతిశయిల్లి అనవసరంగా నిప్పుకోడి, బాతు, హంస వంటి వాటిని కూడా నిషేధించుకున్నారు. ఈ విధంగా లేని పోని కట్టుబాట్ల మూలంగా దేవుడు సులభతరం గావించిన విషయాలు కూడా వారి కొరకు ఇబ్బందికరంగా పరిణమించాయి.

సత్యాన్ని త్రోసిపుచ్చిన మనిషి తక్షణం దేవుని పట్టులోకిరాడు. అతనికి మరింత విడుపు ఇవ్వబడుతుంది. అందువల్ల అతనిలో మితిమీరిన ధీమా వచ్చేస్తుంది. నేను సత్యాన్ని తృణీకరించినప్పటికీ నాకేమీ కాలేదుకదా అనుకుంటాడు. కేవలం దైవకారుణ్యం మూలంగానే తాను 'బతికిపోతున్నానన్న' సంగతిని అతను మరచి పోతాడు. మనిషి పెడసరిగా ప్రవర్తించినప్పటికీ దేవుడు చివరిహద్దు వరకూ అతనికి విడుపు ఇస్తాడు. అయినప్పటికీ అతని వైఖరిలో పరివర్తన రాకపోతే, దేవుని శిక్ష అతన్ని అమాంతం కబళిస్తుంది – ఒక్కోసారి ఇహలోకంలో! ఒక్కోసారి ఇహపరాలు రెండింటిలో కూడా!

148. బహుదైవోపాసనకు ఒడిగట్టిన వారిలా అంటారు : 'దేవుడే గనక తలచు కుని ఉంటే మేముగానీ, మా తండ్రీ తాతలుగాని షిర్క్ చేసి ఉండేవారం కాము. ఏ వస్తువునూ నిషిద్ధం (హరామ్)గా చేసుకునేవారం కాము.' వీరికి పూర్వం గడచిన వారు కూడా ఇలాగే ధిక్కార వైఖరిని అవలంబించారు.

سَيَقُولُ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ اللَّهُ
مَا أَشْرَكْنَا وَلَا آبَاؤُنَا وَلَا حَرَّمْنَا مِن
شَيْءٍ ۚ كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ مِن
قَبْلِهِمْ حَتَّىٰ ذَاقُوا بَأْسَنَا ۗ قُلْ هَلْ

عِنْدَكُمْ مِّنْ عِلْمٍ فَتُخْرِجُوْهُ لَنَا ؕ اِنْ
تَتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَ اِنْ اَنْتُمْ اِلَّا
تَخْرُصُوْنَ ﴿۱۴۸﴾ قُلْ فَلِلّٰهِ الْحُجَّةُ
الْبَالِغَةُ ۚ فَلَوْ شَآءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ﴿۱۴۹﴾
قُلْ هَلُمَّ شُهَدَآءَكُمُ الَّذِيْنَ
يَشْهَدُوْنَ اَنَّ اللّٰهَ حَرَّمَ هٰذَا ۚ فَاِنْ
شَهِدُوْا فَلَا تَشْهَدْ مَعَهُمْ ۚ وَ لَا تَتَّبِعْ
اَهْوَآءَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَ
الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ وَ هُمْ
بِرَبِّهِمْ يَعْدِلُوْنَ ﴿۱۵۰﴾ ع ۱۸

చివరికి వారు మా యాతనను చవి చూశారు. వారిని అడుగు: 'మీ వద్ద ఏదయినా జ్ఞానాధారం ఉందా? ఉంటే సమర్పించండి. మీరు కేవలం అను మానాన్ని అనుసరిస్తున్నారు. అంచ నాలపై పొద్దుపుచ్చుతున్నారు. 149. ఇలా అను : తుది వాదన అల్లాహ్‌దే. ఆయన గనక కోరితే మీ అందరికీ సన్మార్గం ప్రసాదించేవాడే. 150. వారితో అను: 'దేవుడు ఈ వస్తువులను నిషే ధించాడని సాక్ష్యం పలికే మీ సాక్షులను తీసుకు రండి.' ఒకవేళ వారు అసత్య సాక్ష్యం పలికితే, నీవు మటుకు వారితో పాటే సాక్ష్యమివ్వకు. మా సూచనలను అబద్ధమంటూ త్రోసిపుచ్చిన వారి, పరలోకాన్ని నమ్మనివారి, ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిల బెట్టినవారి కాంక్షలను అనుసరించకు.

---

స్వచ్ఛమైన సత్య సందేశం తన పరిసరాలలో ఓ అపరిచిత సందేశంగానే ఉంటుంది. ఒక వైపు చెలామణిలో ఉన్న మత ధర్మం ఉంటుంది. సామూహిక సంస్థలు, వ్యవస్థలన్నీ దానికి వెన్ను దన్నుగా ఉంటాయి. మరోవైపు సత్య సందేశానికి ఈ 'అదనపు హంగులు' ఉండవు. జనులు సయితం అయోమయంలో పడిపోతారు. దేవుని సహాయ సహకారాలే గనక లేకుంటే తమ మతానికి ఇంత ప్రాచుర్యం ఎలా లభిస్తుంది? అని ప్రశ్నించుకుంటారు.

కాని సత్యాసత్యాల నిర్ణయం వాస్తవికమైన నిదర్శనాలపై జరుగుతుంది గాని అంచనాల ఆధారంగా కాదు. దేవుడు ఈ లోకాన్ని పరీక్షా హాలుగా చేశాడు. ఇక్కడ మనిషికి తాను కోరిన దానిని అవలంబించే స్వేచ్ఛ ఇవ్వబడింది. ఈ వ్యవహారమంతా మనిషిపై ఆధారపడి ఉంటుంది. ఏది సత్యం? ఏది అసత్యం అనేది నిదర్శనాల ఆధారంగా జరుగుతుంది గాని సాంప్రదాయిక ఆచరణ ఆధా రంగా కాదు.

ప్రపంచాన్ని దేవుడు పరీక్షా స్థలంగా చేశాడు. ఆయన మనిషిపై తన అభిమతాన్ని బలవంతంగా రుద్దేబదులు మనిషికి తప్పొప్పులను పరికించే జ్ఞానం ప్రసాదించాడు. ఇక అతను తప్పును గ్రహిస్తాడా? లేక ఒప్పును అనుసరిస్తాడా? అనే దానిని అతని స్వయం నిర్ణయానికే వదిలేశాడు. దీనిని బట్టి అవగతమయ్యే దేమిటంటే ప్రాపంచిక జీవితంలో నిదర్శనం(ఆధారం) దేవుని ప్రతినిధి వంటిది. మనిషి ఒక సహేతుకమైన విషయం ముందు తలవంచాడంటే, అతను దైవసమక్షంలో తల వంచాడన్నమాట! అతనొక సత్యబద్ధమైన నిదర్శనాన్ని నిరాకరించాడంటే దైవాన్నే నిరాకరించాడన్నమాట!

నిదర్శనం ముందు తల వంచని వ్యక్తి, తన మనోవాంఛలను జయించలేడు. అతను తన కర్మను నిజమని రుజువు చేసుకోవటానికి అసత్యాన్ని కూడా సత్యంగా ఖరారు చేయటానికి సిద్ధమవుతాడు. అతనిలోని హఠం అతన్ని దైవనిదర్శనాల విషయంలో కూడా గుడ్డివాణ్ణి చేసేస్తుంది. ఒకానొక నాడు తాను దైవసమక్షంలో నిలదీయబడతానన్న విషయాన్ని కూడా అతను విస్మరిస్తాడు.

قُلْ تَعَالَوْا أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ
أَلَّا تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالْوَالِدَيْنِ
إِحْسَانًا ۚ وَلَا تَقْتُلُوا أَوْلَادَكُم مِّنْ
إِمْلَاقٍ ۖ نَّحْنُ نَرْزُقُكُمْ وَإِيَّاهُمْ ۚ وَ
لَا تَقْرَبُوا الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا
بَطَنَ ۚ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ
اللَّهُ إِلَّا بِالْحَقِّ ۚ ذَٰلِكُمْ وَصَّاكُم بِهِ
لَعَلَّكُمْ تَعْقِلُونَ ۝

151. వారికి చెప్పు : 'రండి ..... మీ ప్రభువు మీకు నిషేధించినవేవో నేను మీకు వినిపిస్తాను – దైవానికి సహ వర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లి దండ్రుల యెడల ఉత్తమ రీతిలో వ్యవహ రించండి. మీ సంతానాన్ని దారిద్ర్య భయంతో హత్యచేయకండి. మేము మీకూ ఉపాధిని ఇస్తున్నాము, వారికీ ఇస్తాము. సిగ్గుమాలిన పనుల దరిదాపు లకు కూడా పోకండి – అవి బహిర్గత మైనవైనా, గోప్యమైనవైనా. ధర్మబద్ధంగా తప్ప దేవుడు పవిత్రమైనదిగా (నిషిద్ధ మైనదిగా) చేసిన ఏ ప్రాణినీ హతమార్చ కండి – మీరు బుద్ధిగా మసలుకుంటారని దేవుడు మీకు గట్టిగా ఆదేశిస్తున్నాడు.

---

దేవుని కట్టుబాట్ల పేరుతో ప్రజలు రకరకాల ఆచారాలను, కట్టుబాట్లను రూపొందించుకుంటారు. వాటిని ప్రత్యేకంగా పాటించి తాము దేవుడు విధించిన

వాటన్నింటినీ ఖచ్చితంగా నెరవేర్చామని సంతృప్తి చెందుతారు. అయితే దేవుడు మానవుని నుండి ఆశించేది నిజమైన కట్టుబాట్లనేగాని ఉత్తుత్తి ఆచారాలను కాదు.

మొట్ట మొదటి కట్టుబాటు ఏమిటంటే ఒక్కడైన అల్లాహ్‌ను తన ఆరాధ్య దైవంగా చేసుకోవాలి. అల్లాహ్ మినహా వేరితరుల గొప్పతనం ప్రభావం అతని మేధపై ఉండకూడదు. అతను అల్లాహ్ తప్ప వేరితరులను నమ్ముకోరాదు. అల్లాహ్ తప్ప వేరితరుల నుండి ఆశించరాదు. ఆయన తప్ప వేరొకరికి భయపడరాదు. ఆయన తప్ప వేరొకరిని గాఢంగా ప్రేమించరాదు. పలు సందర్భాలలో సంతానం బలవంతులుగా ఉండగా తల్లిదండ్రులు బలహీనులుగా ఉంటారు. వారితో సద్వ్యవహారానికి ప్రేరణ ఇచ్చేది హక్కును గుర్తించే గుణమే గాని స్వలాభం కాదు. తల్లిదండ్రుల యెడల అతను వ్యవహరించే తీరు కూడా అతనిలోని ధార్మికతకు ఒక పరీక్షే. అతను తన తల్లిదండ్రుల బలహీనతను చూడకుండా వారి హక్కుకు ప్రాముఖ్యమిస్తే, అతని ఆలుబిడ్డల పట్ల గల ప్రేమ అతన్ని తల్లిదండ్రుల నుండి దూరం చేయకుండా ఉంటే అతను ధార్మికంగా, నైతికంగా కృతకృత్యుడయ్యాడని భావించవచ్చు. అన్యథా అతను స్వార్థానికి, స్వప్రయోజనాలకు తలొగ్గినట్లే.

మనిషి పేరాశ మూలంగా, అన్యాయం కారణంగా దేవుడిచ్చిన ఉపాధిని దైవదాసులందరి వరకూ న్యాయసమ్మతంగా చేరనివ్వడు. తన మూలంగా రాజ్యంలో 'కృత్రిమ కొరత' ఏర్పడగానే తినే వారిని చంపండి. పుట్టబోయే వారిని పుట్టనివ్వకండి అంటాడు. ఈ రకమైన మాటలు – ఒక విధంగా – దేవుని జీవనోపాధి వ్యవస్థపై అపనింద వంటిదే.

సమాజంలో ఎన్నో చెడులు ఎటువంటివంటే, అవి చెడులు అని తెలుసు కోవటానికి పెద్ద జ్ఞాన సంపద అక్కరలేదు. అది మనిషి చేయదగినదో కాదో అతని మనస్సాక్షే చెప్పేస్తుంది. ఇలాంటి పరిస్థితిలో ఏ మనిషి అయినా అశ్లీలమైన, నీతిబాహ్యమైన చేష్టకు ఒడిగట్టాడంటే, అతను మానవ జగతిలో, సభ్య సమాజంలో నివసించే యోగ్యత తనకు లేదని నిరూపించుకుంటున్నా డన్నమాట!

ప్రతి మానవుని ప్రాణం గౌరవ ప్రదమైనది.ఏ మనిషినీ చంపటం ఎవరికీ ధర్మ సమ్మతం కాదు. ఎవడైనా సృష్టికర్త నియమించిన శాసనాన్ని ఉల్లంఘించి, అకారణంగా ఒకరిని హత్య చేయనంతవరకూ అతను చంపదగినవాడు కాదు.

152. సమంజసమయిన రీతిలో తప్ప, తండ్రిలేని బిడ్డల ఆస్తి జోలికి పోకండి. అదైనా (అనాథలు) యుక్త వయస్సుకు చేరుకునేవరకే. కొలతలు, తూనికలలో

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ
أَحْسَنُ حَتَّىٰ يَبْلُغَ أَشُدَّهُ ۖ وَأَوْفُوا

الْكَيْلَ وَالْمِيزَانَ بِالْقِسْطِ ۖ لَا نُكَلِّفُ
نَفْسًا إِلَّا وُسْعَهَا ۖ وَإِذَا قُلْتُمْ
فَاعْدِلُوا وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ ۖ وَبِعَهْدِ
اللَّهِ أَوْفُوا ۚ ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ
تَذَكَّرُونَ ﴿١٥٢﴾ وَأَنَّ هَٰذَا صِرَاطِي
مُسْتَقِيمًا فَاتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا
السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَنْ سَبِيلِهِ ۚ
ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٥٣﴾

పూర్తిగా న్యాయాన్ని పాటించండి. మేము ఏ వ్యక్తిపైన కూడా శక్తికి మించిన భారం మోపము. ఏదయినా చెప్పవలసి వచ్చినపుడు న్యాయ సమ్మతంగా చెప్పండి – వ్యవహారం మీ సమీప బంధువుదయినా సరే. దేవునితో చేసిన బాసను నెరవేర్చండి. మీరు విజ్ఞతతో వ్యవహరిస్తారని దేవుడు మీకీవిధంగా నిర్దేశిస్తున్నాడు. 153. ఇంకా (ఆయన నిర్దేశన ఇది) 'ఇదే నా రుజుమార్గం. కాబట్టి మీరు దీనినే అనుసరించండి. (అడ్డ)దారుల్లో పోకండి. అవి మిమ్మల్ని ఆయన మార్గం నుండి వేరు చేస్తాయి. మీరు జాగ్రత్తగా మసలుకుంటారని ఆయన మీకు చేసిన తాకీదు ఇది'.

---

ఏ సమాజంలో నైనా తండ్రిలేని బిడ్డ అత్యంత బలహీనుడు. నీతి మంతుడు, బాధ్యతాయుతుడైన వ్యక్తి మాత్రమే 'అనాధ' పట్ల తన కర్తవ్యాన్ని సజావుగా నిర్వర్తించ గలుగుతాడు. స్వప్రయోజనాల ఆధారంగా వ్యవహారం చేసేవాడు అనాధలకు న్యాయం చేయలేడు. తండ్రి లేని బిడ్డల యెడల శ్రేయోభిలాషతో వ్యవహరించే వ్యక్తి సమాజంలోని ఇతరుల పట్ల అత్యుత్తమంగా వ్యవహరిస్తాడనటంలో సందేహం ఉండదు.

మానవుడు ఈ లోకంలో సమత్వం, సమతూకాలను సదా దృష్టియందుంచుకోవాలి. ఇతరులకు కొలచి గానీ, తూకం వేసి గాని వస్తువులను ఇస్తున్నప్పుడు సరిగ్గా–ఖచ్చితంగా–వ్యవహరించాలి. తన కోసం ఒక కొలమానమూను, పరుల కోసం మరో కొలమానం ఉండకూడదు.

ఒక వ్యక్తి గురించి అభిప్రాయం వ్యక్త పరిచే అవకాశం జీవితంలో పదేపదే వస్తూ ఉంటుంది. ఇలాంటి సందర్భాలలో దేవుడు మెచ్చిన విధానం ఏమిటంటే మనిషి న్యాయబద్ధమైన మాటనే పలకాలి–ఆ వ్యక్తి తన వాడైనా లేక పరాయి వాడైనా సరే. ఆ వ్యక్తితో స్నేహ సంబంధాలున్నాసరే లేదా వైర భావం ఉన్నా సరే. అతనితో తన ప్రయోజనాలు ముడిపడి ఉన్నాసరే, లేకపోయినా సరే – ఎట్టి పరిస్థితిలోనూ ఉన్నదున్నట్టుగా చెప్పాలి.

ప్రతి మనిషీ ఒడంబడికకు కట్టుబడి ఉన్నాడు. కొన్ని వాగ్దానాలు వ్రాతపూర్వకంగా ఉంటాయి. కొన్ని మాటల రూపంలోనే ఉంటాయి. మానవ నైజం వాంఛించేదేమిటంటే అతను రెండు రకాల వాగ్దానాలను కూడా నెరవేర్చాలి – ఈ విషయాలన్నీ సుస్పష్టమే. ఇవి సత్యమని దివ్యవాణితో పాటు, మానవ బుద్ధి కూడా సాక్ష్యమిస్తోంది. అయితే ఉపదేశం గ్రహించదలచిన వాడే ఈ ఉపదేశాలను గ్రహిస్తాడు.

ఈ ఆజ్ఞలు (151 – 153) దేవుని షరీఅతులోని మౌలికాదేశాలు. వీటిని ఖచ్చితంగా పాలించటం దేవుని రుజుమార్గంపై నడవటమే. వీటిలో స్వంత మతలబులు తీసి, కొత్త కొత్త దారులు తీసుకుంటే ఆ దారులు అపమార్గం పట్టిస్తాయి. ఆ కాలిబాటలు, వంకరటింకర దారులు ఎన్నటికీ దేవుని వద్దకు చేర్చలేవు.

154. తరువాత మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము – సదాచరణ చేసే వారిపై మా అనుగ్రహాన్ని పూర్తి చేయటానికి, ఇంకా ప్రతి విషయం సవివరంగా ఉండేది, మార్గదర్శకత్వం, కారుణ్యం – తద్వారా వారు తమ ప్రభువును కలుసుకోవటం పట్ల దృఢ విశ్వాసం కలిగి ఉంటారని. 155. ఇంకా ఇదేవిధంగా మేము ఈ గ్రంథాన్నీ (ఖుర్ఆన్‌ను) అవతరింపజేశాము – శుభప్రదమయిన గ్రంథం. కనుక మీరు దీనిని అనుసరించండి. దైవానికి భయపడండి – తద్వారా మీరు కరుణించబడవచ్చు. 156. 'గ్రంథమైతే మాకు పూర్వం రెండు వర్గాల (యూదులు, క్రైస్తవులు)కు ఇవ్వబడింది. వారు ఏం చదివేవారో, ఏం చదివించేవారో మాకేమీ తెలియదు' అని మీరు అనకుండా ఉండేటందుకే ఈ ఏర్పాటు చేయబడింది. 157. లేదా 'మాపైనే గనక గ్రంథం అవతరింపజేయబడి ఉంటే మేము వారికన్నా బాగా

ثُمَّ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ تَمَامًا عَلَى
الَّذِيْٓ اَحْسَنَ وَتَفْصِيْلًا لِّكُلِّ شَيْءٍ وَّ
هُدًى وَّ رَحْمَةً لَّعَلَّهُمْ بِلِقَآءِ رَبِّهِمْ
ع يُؤْمِنُوْنَ ﴿١٥٤﴾
وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ فَاتَّبِعُوْهُ
وَ اتَّقُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿١٥٥﴾ اَنْ
تَقُوْلُوْٓا اِنَّمَآ اُنْزِلَ الْكِتٰبُ عَلٰى
طَآئِفَتَيْنِ مِنْ قَبْلِنَا ۪ وَاِنْ كُنَّا عَنْ
دِرَاسَتِهِمْ لَغٰفِلِيْنَ ﴿١٥٦﴾ اَوْ تَقُوْلُوْا لَوْ اَنَّآ
اُنْزِلَ عَلَيْنَا الْكِتٰبُ لَكُنَّآ اَهْدٰى
مِنْهُمْ ۚ فَقَدْ جَآءَكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ
وَهُدًى وَّ رَحْمَةٌ ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنْ

كَذَّبَ بِاٰيٰتِ اللّٰهِ وَصَدَفَ عَنْهَا ؕ
سَنَجْزِي الَّذِيْنَ يَصْدِفُوْنَ عَنْ اٰيٰتِنَا
سُوْٓءَ الْعَذَابِ بِمَا كَانُوْا يَصْدِفُوْنَ ﴿١٥٧﴾
هَلْ يَنْظُرُوْنَ اِلَّآ اَنْ تَاْتِيَهُمُ الْمَلٰٓئِكَةُ
اَوْ يَاْتِيَ رَبُّكَ اَوْ يَاْتِيَ بَعْضُ اٰيٰتِ
رَبِّكَ ؕ يَوْمَ يَاْتِيْ بَعْضُ اٰيٰتِ رَبِّكَ لَا
يَنْفَعُ نَفْسًا اِيْمَانُهَا لَمْ تَكُنْ اٰمَنَتْ
مِنْ قَبْلُ اَوْ كَسَبَتْ فِيْٓ اِيْمَانِهَا خَيْرًا ؕ
قُلِ انْتَظِرُوْٓا اِنَّا مُنْتَظِرُوْنَ ﴿١٥٨﴾

సన్మార్గాన నడిచి ఉండేవారము' అని అంటారేవెూనని (ఇలా చేశాము). ఇదిగో, మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి ప్రకాశమానమయిన నిదర్శనం, మార్గదర్శకత్వం, కారుణ్యం వచ్చేసింది. ఇక దీని తరువాత కూడా దైవ సూచనలను అసత్యమంటూ త్రోసిపుచ్చే వాని కంటే, వాటి నుండి ముఖం త్రిప్పుకునే వాని కంటే దుర్మార్గుడు ఎవడు? మా సూచనల పట్ల విముఖత చూపేవారికి వారి ఈ వైముఖ్య ధోరణి కారణంగా దుర్భరమయిన యాతనకు గురి చేస్తాము. 158. ఇంతకీ వారు దేని కోసం నిరీక్షిస్తున్నారు? తమ వద్దకు దైవ దూతలు రావాలనో లేదా నీ ప్రభువే ప్రత్యక్షమవ్వాలనో లేదా నీ ప్రభువు సూచనలలో ఏదయినా సూచన ప్రస్ఫుటం కావాలనో వారు ఎదురు చూస్తున్నారా? నీ ప్రభువు చూపే సూచనలలోని ఏదయినా సూచన ప్రస్ఫుటమయిన నాడు, అంతకు ముందే విశ్వసించకుండా ఉండిన ఏ వ్యక్తి విశ్వాసం లేదా విశ్వసించి కూడా ఏ సత్కార్యమూ చేయనివాని విశ్వాసం అతనికెలాంటి ప్రయోజనం చేకూర్చదు. ఇలా అను: 'మీరూ ఎదురు చూడండి. మేమూ ఎదురు చూస్తున్నాము.'

---

దేవుని తరఫున వచ్చిన గ్రంథంలో అనేక వివరాలుంటాయి. అయినప్పటికీ అంతిమంగా దాని ప్రధాన ఉద్దేశం ఒక్కటే. అదేమిటంటే మనిషి తన ప్రభువును కలుసుకోవటంపై దృఢ నమ్మకం కలిగి ఉండటం. అంటే ప్రపంచంలో తాను చేసే ప్రతి పనికి, దేవుని వద్ద సమాధానం ఇవ్వవలసి ఉందన్న భావనతో మనిషి

జీవితం గడపాలి. అతని జీవితం ఒక విశృంఖల జీవితంగా కాకుండా బాధ్యతాయుతమైన జీవితంలా ఉండాలి. వెనుకటి గ్రంథాల ఉద్దేశం కూడా ఇదే. ఖుర్ఆన్ బోధించేది కూడా ఇదే.

దేవుడు మిగతా ప్రపంచాన్ని నేరుగా – తన ఆజ్ఞకు కట్టుబడి ఉండేలా చేశాడు. కాని మానవునికి మాత్రం అతను పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చాడు. ఆయన మానవ మార్గ దర్శకత్వం కొరకు మహత్తర ఏర్పాటు చేశాడు. దానికోసం తన ప్రవక్తలను, గ్రంథాలను పంపాడు. ప్రపంచంలో దైవేచ్ఛ ఏమిటన్నది ప్రజల సమక్షంలో నిదర్శనం రూపంలో ప్రస్ఫుటం అవుతుంది. ఇక్కడ నిదర్శనాన్ని నమ్మటం దైవాన్ని నమ్మటం వంటిది. నిదర్శనాన్ని త్రోసిపుచ్చటం దైవాన్ని త్రోసి పుచ్చటం వంటిది.

ప్రళయ విస్ఫోటనం జరిగిన తరువాత అగోచరంగా ఉన్న యదార్థాలన్నీ ప్రజల ముందుకు వచ్చేస్తాయి. ఆ సమయంలో ప్రతి మనిషీ దైవాన్ని, ఆయన విష యాలను ఒప్పుకోవటం తప్ప మార్గాంతరం ఉండదు. కాని ఆ సమయంలో ఒప్పుకుని ప్రయోజనం ఏమీ ఉండదు. అగోచర స్థితిలో ఒప్పుకోవటమే సిసలైన ఒప్పుకోలు. కళ్ళారా చూసిన పిదప నమ్మినవాడు అసలు నమ్మనట్లే.

ఈనాడు తమకు ఎంపిక స్వేచ్ఛ ఉండి కూడా దేవుడు సమ్మతించిన జీవన విధానానికి కట్టుబడిన వారికి దేవుని వద్ద స్వర్గం లభిస్తుంది. దీనికి భిన్నంగా ప్రళయం వచ్చిన తరువాత దైవసమక్షంలో తలవంచిన వారు తమ నేరాన్ని అంగీ కరించినట్లవుతుంది. అంటే అంగీకరించవలసిన విషయాన్ని తాము అంగీకరించ లేదని, చేయవలసిన పనిని తాము చేయలేదని ఒప్పుకున్నట్లు అర్థం.

159. నిశ్చయంగా ఎవరయితే తమ ధర్మంలో చీలికలు తీసుకువచ్చి, వేర్వేరు ముఠాలుగా విడిపోయారో వారితో నీకెలాంటి సంబంధం లేదు. వాళ్ళ వ్యవ హారం దైవాధీనం. వారు చేసుకున్న దానిని గురించి ఆయనే వారికి తెలుపు తాడు. 160. సత్కార్యం చేసి వచ్చిన వానికి పదిరెట్ల ప్రతిఫలం లభిస్తుంది. దుష్కార్యంతో వచ్చిన వానికి దానికి సమానమయిన ప్రతిఫలం (మాత్రమే) లభిస్తుంది. వారికెలాంటి అన్యాయం జరుగదు.

إِنَّ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا شِيَعًا
لَّسْتَ مِنْهُمْ فِي شَيْءٍ ۚ إِنَّمَا أَمْرُهُمْ
إِلَى اللَّهِ ثُمَّ يُنَبِّئُهُم بِمَا كَانُوا
يَفْعَلُونَ ﴿١٥٩﴾ مَن جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ
عَشْرُ أَمْثَالِهَا ۖ وَمَن جَاءَ بِالسَّيِّئَةِ فَلَا
يُجْزَىٰ إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦٠﴾

మనిషి తన జీవితంలో ఒక్కడైన అల్లాహ్‌కు తప్ప వేరొకరికి అత్యున్నత స్థానం ఇవ్వకూడదు. ఇదే అసలు ధర్మం. అతను హక్కుల ఆధారంగా దైవదాసులతో – తగురీతిలో – సంబంధాలు కలిగి ఉండాలి. అంతేగాని తన స్వప్రయోజనాల ఆధారంగా కాదు. దీనికి ప్రథమ నిదర్శనం తల్లిదండ్రులు. అతను జీవనోపాధిని దైవకానుకగా తలంచాలి. దైవికమైన వ్యవస్థలో జోక్యం చేసుకోకూడదు. ఈ వ్యవహారంలో మనిషి పెడదారి పట్టాడంటే, అది అతన్ని మానవ హత్యకు పురికొల్పు తుంది. అతను నీతి బాహ్యమైన పనులకు, చెడు చేష్టలకు దూరంగా ఉండాలి. చెడుల విషయంలో అతను సదా సెన్సెటివ్‌గా ఉండాలి. అతను బలహీనుల హక్కు దోచుకోరాదు. ముఖ్యంగా అనాథలను ఆదరించాలి. అతడు హక్కులను ఇవ్వటం లోనూ, కొలతలు తూనికల్లోనూ న్యాయసమ్మతంగా వ్యవహరించాలి. అతను పలికితే సత్యబద్ధమైన మాటనే పలకాలి. తాను సర్వకాల సర్వావస్థల్లో దేవుని ఒడంబడికకు కట్టుబడి ఉండాలన్న భావనతోనే జీవితం గడపాలి. దేవుడు సమ్మతించిన జీవన విధానమిదే. ఇదే దేవుని రుజుమార్గం. కాబట్టి మానవుడు కుడి ఎడమల అపమార్గా లకు లోనవకుండా, సదా రుజుమార్గంపై స్థిరంగా ఉండాలి.

పైన పేర్కొనబడిన పది ఆజ్ఞలన్నీ(151–153) సహజమైన ఆదేశాలు. అవి అక్షరసత్యమని ప్రతి మనిషిలోని మనస్సాక్షి సాక్ష్యమిస్తుంది. ఈ కొన్ని ఆదేశాలను మనిషి ఖచ్చితంగా అవలంబించినా చాలు – సమాజంలో వ్యక్తుల మధ్య చీలికలు రావు. ముఠాలు ఏర్పడవు. కాని జాతులు పతనావస్థకు చేరుకున్నప్పుడు వారిలో అసమర్థులైన నాయకులు పుట్టుకు వస్తారు.వారు ఈ సహజమైన ఆదేశాలకు కృత్రిమ రంగులు పులుముతారు. ఈ కొత్తపుంతే ధార్మిక ఏకత్వాన్ని దెబ్బతీస్తుంది. దానిని ముక్క చెక్కలుగా చేసేస్తుంది.

ఉదాహరణకు:– దేవునికి శరీరం ఉందా? లేదా? అనే వాదనకు తెర లేపటం! ఒక వ్యక్తి 'అనాథ' అనటానికి ఏ ఏ షరతులు ఉండాలి? అనటం. లేదా రాజ్యాధికారం చేజిక్కించుకోనంత వరకూ దైవాజ్ఞలను అమలు పరచలేమని వాదించి, అన్నింటికన్నా ముందు 'ఇస్లామేతర' ప్రభుత్వాన్ని మార్చాలని పిలుపు ఇవ్వటం – ఈ రకమైన తర్జనభర్జనలకు తావిస్తే వాటికి ఒక హద్దూ పద్దూ ఉండదు. వీటిపై ఏకాభిప్రాయ సాధన కూడా సాధ్యమవదు. దీని తరువాత అనేక సైద్ధాంతిక మండలులు ఏర్పడతాయి. వేర్వేరు ముఠాలు, జమాతులు పుట్టుకువస్తాయి. పరస్పర సంఘీభావం కాస్తా పరస్పర అనైక్యతగా పరిణమిస్తుంది.

అందుకే మనిషి సహజమైన ఈ దైవాజ్ఞలను చిత్తశుద్ధితో అవలంబించాలి. అయితే దీనికోసం మనిషి తన మనోరథానికి ఎదురొడ్డి నిలబడాలి. పరిస్థితులు

సానుకూలంగా లేనప్పటికీ సహనంతో, త్యాగభావంతో ఈ మార్గంపై నిలకడ చూపాలి. నిశ్చయంగా ఇదొక కష్టతరమైన ప్రక్రియే. దీనికి ప్రతిఫలం కూడా దైవసన్నిధిలో ఎన్నోరెట్లు పెంచబడుతుంది. ఎవరైతే చెడుకు ఒడిగడతారో, దేవుడు నిర్దేశించిన మార్గాన్ని వీడి ఇతరత్రా దారులపై నడుస్తారో వారు పెద్ద నేరానికి పాల్పడుతున్నారు. అయినప్పటికీ దేవుడు వారిపై ప్రతీకార చర్యకు పూనుకోడు. వారు చేసిన నేరాన్ని బట్టే వారిని శిక్షిస్తాడు.

161. వారికి చెప్పు : 'నిశ్చయంగా నా ప్రభువు నాకు రుజుమార్గం వైపు దర్శకత్వం వహించాడు. సరైన ధర్మం, ఇబ్రాహీమ్ విధానం వైపునకు – ఆయన ఏకోన్ముఖుడు, ఆయన బహుదైవారాధకులలోని వాడు కాడు.' 162. ఇలా చెప్పు : 'నా నమాజ్, నా త్యాగం, నా జీవనం, నా మరణం–సర్వలోక ప్రభువైన దేవుని కొరకే. 163. ఆయనకు భాగస్వామి అంటూ ఎవడూ లేడు. నాకు లభించిన ఆజ్ఞ ఇదే. విధేయతా భావంతో తలవంచే వారిలో నేను తొలివాడను'. 164. వారిని అడుగు : 'దేవుడు సమస్తానికీ పాలకుడు, పోషకుడు అయినప్పుడు, నేను ఆయన్ని కాదని వేరొక ప్రభువును దేవులాడుకోవాలా? ప్రతి వ్యక్తీ తాను సముపార్జించుకున్నదే పొందుతాడు. బరువును మోసేవాడెవడూ వేరొకని బరువును మోయడు. కడకు మీరంతా మీ ప్రభువు వైపునకే మరలవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు విభేదించు కుంటున్న విషయంలోని వాస్తవికతను మీకు తెలియపరుస్తాడు. 165. ఆయనే మిమ్మల్ని భువిలో ఒకరి తరువాత ఒకరి

قُلْ إِنَّنِي هَدَانِي رَبِّي إِلَىٰ صِرَاطٍ
مُّسْتَقِيمٍ ۚ دِينًا قِيَمًا مِّلَّةَ إِبْرَاهِيمَ
حَنِيفًا ۚ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٦١﴾
قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَ
مَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿١٦٢﴾ لَا شَرِيكَ
لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ وَأَنَا أَوَّلُ
الْمُسْلِمِينَ ﴿١٦٣﴾ قُلْ أَغَيْرَ اللَّهِ أَبْغِي رَبًّا
وَهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ۚ وَلَا تَكْسِبُ كُلُّ
نَفْسٍ إِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ
أُخْرَىٰ ۚ ثُمَّ إِلَىٰ رَبِّكُم مَّرْجِعُكُمْ
فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿١٦٤﴾
دِرَاسَتِهِمْ لَغَافِلِينَ ﴿١٥٦﴾ أَوْ تَقُولُوا لَوْ أَنَّا
أُنزِلَ عَلَيْنَا الْكِتَابُ لَكُنَّا أَهْدَىٰ

لِّيَبْلُوَكُمْ فِي مَا آتَاكُمْ ۗ إِنَّ رَبَّكَ سَرِيعُ الْعِقَابِ وَإِنَّهُ لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٦٥﴾

వారసులుగా చేశాడు. మీలో కొందరికి మరికొందరిపై ఉన్నతిని ప్రసాదించాడు – తాను ప్రసాదించిన దానిలో మిమ్మల్ని పరీక్షించాలని. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించటంలో శీఘ్రగామి. నిశ్చయంగా ఆయన క్షమాభిక్ష పెట్టేవాడు, దయ దలిచేవాడు కూడా.

---

దేవుడు ఇబ్రాహీమ్(అ)కు, ఇంకా ఇతర ప్రవక్తలకు ఇచ్చిన స్వచ్ఛమైన ధర్మాన్నే ఖుర్‌ఆన్ రూపంలో ప్రసాదించాడు. ఇక ఏ వ్యక్తి దైవకారుణ్యంలో, దైవసహాయంలో భాగస్థుడు కావాలనుకుంటున్నాడో అతను ఈ ధర్మాన్ని ఆశ్రయించాలి. అతను తన ఆరాధనలను, ఉపాసనలను తన నిజదైవానికే ప్రత్యేకించుకోవాలి. దైవప్రీతి కోసం త్యాగాలకు సిద్ధంగా ఉండాలి. అతను దేవుని కొరకే జీవించాలి. అతనికి మరణం వచ్చినా అతను ఆసాంతం దైవదాసునిగా ఉన్న స్థితిలోనే మరణం రావాలి. మనిషికి ఇదిగాక మరో మార్గమేదైనా ఎలా ఉంటుంది? దైవ విధేయతా జగతిలో దైవంపై తిరుగుబాటు చేసే విధానం సాఫల్యానికి సోపానమెలా అవుతుంది? ఈ వ్యవహారం ప్రతి వ్యక్తికీ వ్యక్తిగత వ్యవహారం. ఎవరూ ఒకరి బహుమానంలో గానీ, శిక్షలోగానీ భాగస్థులు కాజాలరు. మానవుడు ప్రపంచంలో తన వ్యక్తిగత వ్యవహారంలో చివరి క్షణం వరకూ ఎలా చిత్తశుద్ధి కలిగి ఉంటాడో అలాగే పరలోక వ్యవహారంలో కూడా అతను చిత్తశుద్ధి కలిగి ఉండాలి.

ప్రాపంచిక వ్యవస్థ ఎటువంటిదంటే; ఇక్కడ ఒక వ్యక్తి పోతే మరో వ్యక్తి ఆ స్థానాన్ని భర్తీ చేస్తాడు. ఒక జాతి వెనక్కి నెట్టివేయబడుతుంది. దానికి బదులు వేరొక జాతి భూవనరులను ఆక్రమించుకుంటుంది. ఈ సంఘటన మనకు పదే పదే చాటి చెప్పేదేమిటంటే ఇక్కడి అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కాని మనిషి స్వభావం ఎటువంటిదంటే, తనకు అవకాశం చిక్కినప్పుడు గతించిన వారి పర్యవసానాన్ని మరచిపోతాడు. అతను తన అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని సమంజసం అని నిరూపించుకోవటానికి రకరకాల ఆధారాలను కల్పించుకుంటాడు. అయితే దేవుడు యదార్థాలను బట్ట బయలు చేసినపుడు తాను చూపించుకున్న ఆధారాలలో ఏ మాత్రం వాస్తవం లేదని తెలుసుకుంటాడు.

ప్రపంచంలో మనిషి తలబిరుసుతనానికి ప్రధాన కారణం: అతను ప్రాపంచిక వస్తువులను తన పాలిట దేవుని వరంగా భావించుకోవటమే. వాస్తవానికి ప్రపంచంలో ఎవరికి ఏది లభించినా అది పరీక్షగానే లభిస్తుందిగాని కానుకగా

కాదు. ప్రాపంచిక వస్తువులను మనిషి గనక కానుకలుగా తలపోస్తే అతనిలో ఒకింత గర్వం జనిస్తుంది. వాటిని 'పరీక్ష'గా భావిస్తే మాత్రం అతనిలో వినయ వినమ్రతలు పెంపొందుతాయి. గర్వాహంకారం మనిషిలో మంకుతనాన్ని సృజిస్తే, వినయవినమ్రతలు విధేయతను పెంపొందిస్తాయి.

## 7. అల్ ఆరాఫ్
## (ఎత్తయిన ప్రదేశం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. అలిఫ్, లామ్, మీమ్, సాద్. 2. ఇది నీ వైపునకు అవతరింపజెయ్యబడిన గ్రంథం. కాబట్టి దీని గురించి నీ మనసులో ఎలాంటి తటపటాయింపు కలగరాదు – దీనిద్వారా నీవు జనులను సావధానపరచాలని (ఇది పంపబడింది). విశ్వసించిన వారికి ఇది జ్ఞాపిక. 3. మీ ప్రభువు తరఫున మీ వైపునకు అవతరింపజేయబడిన దానిని అనుసరించండి. ఆయన తప్ప వేరితర సంరక్షకులను అనుసరించకండి. మీరు హితబోధను గ్రహించేది బహు స్వల్పం. 4. మేము ఎన్నో జనావాసాలను తుదముట్టించాము. వారిపై మా విపత్తు రాత్రివేళనో, మధ్యాహ్నం పూట వారు విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో వచ్చిపడింది. 5. మా ఆపద వారిపై వచ్చిపడినప్పుడు, 'నిజంగానే మేము దుర్మార్గులం' అనే మాట తప్ప వారు మరొకటి అనలేదు. 6. ప్రవక్తలు పంపబడిన వారిని మేము తప్పకుండా ప్రశ్నించవలసి ఉంది. ప్రవక్త

الٓمّٓصٓ ﴿۱﴾ كِتٰبٌ اُنْزِلَ اِلَيْكَ فَلَا
يَكُنْ فِيْ صَدْرِكَ حَرَجٌ مِّنْهُ لِتُنْذِرَ بِهٖ
وَذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿۲﴾ اِتَّبِعُوْا مَآ
اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوْا مِنْ
دُوْنِهٖٓ اَوْلِيَآءَ ؕ قَلِيْلًا مَّا
تَذَكَّرُوْنَ ﴿۳﴾ وَكَمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا
فَجَآءَهَا بَاْسُنَا بَيَاتًا اَوْ هُمْ
قَآئِلُوْنَ ﴿۴﴾ فَمَا كَانَ دَعْوٰىهُمْ اِذْ
جَآءَهُمْ بَاْسُنَآ اِلَّآ اَنْ قَالُوْٓا اِنَّا كُنَّا
ظٰلِمِيْنَ ﴿۵﴾ فَلَنَسْئَلَنَّ الَّذِيْنَ اُرْسِلَ
اِلَيْهِمْ وَلَنَسْئَلَنَّ الْمُرْسَلِيْنَ ﴿۶﴾
فَلَنَقُصَّنَّ عَلَيْهِمْ بِعِلْمٍ وَّمَا كُنَّا

غَآئِبِيْنَ ۝٧ وَالْوَزْنُ يَوْمَئِذِ ࣙالْحَقُّ
فَمَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ هُمُ
الْمُفْلِحُوْنَ ۝٨ وَمَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ
فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ بِمَا
كَانُوْا بِاٰيٰتِنَا يَظْلِمُوْنَ ۝٩

లను కూడా మేము తప్పక ప్రశ్నించ వలసి ఉంది. 7. తరువాత మేము వారి ముందు పూర్తి ఎరుకతో అంతా వివరి స్తాము. ఎందుకంటే మేము ఎప్పుడూ, ఎక్కడా లేకుండా లేము. 8. ఆ రోజు సత్యం మాత్రమే బరువైనదై ఉంటుంది. కనుక ఎవరి తూకాలు బరువైనవై ఉంటాయో, వారే సఫలీకృతులుగా నిలుస్తారు. 9. మరెవరి తూకాలు తేలికగా ఉంటాయో – అలాంటి వారే తమను నష్టానికి గురిచేసుకున్నవారు. ఎందుకంటే వారు మా సూచనల పట్ల అన్యాయంగా ప్రవర్తించేవారు.

---

దైవగ్రంథం తన వాస్తవికత రీత్యా ఒక ఉపదేశం. కాని అది క్రియాత్మకంగా తమలోని సహజమైన శక్తి సామర్థ్యాలను సజీవంగా ఉంచుకున్న వారికే ఉపదేశం కాగలదు. తమ తలబిరుసుతనంలో ముందుకు దూసుకుపోతున్న వారి పాలిట అది ఒక హెచ్చరికగానే ఉండిపోతుంది. తనకు సంపూర్ణ సత్యంగా కానవచ్చే వస్తువును చాలా మంది మిథ్యగా భావించి తిరస్కరించటం చూసి ఒక సత్య సందేశహరుడు కలత చెందుతాడు. తన దృష్టిలో ఒక పర్వతం కన్నా ఎక్కువ ప్రాముఖ్యత గల విషయాన్ని జనులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండటం అతన్ని మానసికంగా కృంగదీస్తుంది.

ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ ప్రతి మనిషికీ ఎంపిక స్వేచ్ఛ ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి ఒక విషయాన్ని స్వీకరించనూగలడు, దానిని త్రోసిపుచ్చటానికి అందమైన సంజాయిషీని సమర్పించనూ గలడు. అయితే పరిస్థితుల ఈ స్వరూపం తాత్కాలికమైనది. పరీక్షా గడువు ముగియగానే సత్యసందేశ ప్రదాత మాట తిరుగులేని సత్యం అన్న విషయం రూఢీ అవుతుంది. సత్య సందేశకునికి వ్యతిరేకంగా చెప్పబడిన మాటలన్నీ మోసపూరితమైనవని కూడా తేలిపోతుంది.

ప్రపంచంలో సిరిసంపదలు, ఆస్తిపాస్తులు ఉన్న వ్యక్తి చుట్టూ హంగులు ఆర్భాటాలు ఉంటాయి. నదీ ప్రవాహంలా పరవళ్ళు తొక్కే ప్రసంగాలు చేసేవాడు తన చుట్టూ జనసమూహం కూడగట్టుకుంటాడు. కాని సత్య సందేశ ప్రదాత దగ్గర

ఈ ఒనరులు ఉండవు. అందువల్ల లోకుల దృష్టిలో అతని మాటకు విలువ ఉండదు. కాని ప్రళయ దినం ఈ కృత్రిమ తెరలను చీల్చివేసినపుడు, పరిస్థితుల స్వరూపం తారుమారవుతుంది. అప్పుడు బరువు అంతా సత్యం వైపున ఉంటుంది. అసత్యం ఏమాత్రం విలువలేనిదిగా మిగిలిపోతుంది.

10. మేము మీకు భువిలో చోటు కల్పిం
చాము. ఇంకా అందులో మీకు జీవన
సామగ్రిని సమకూర్చాము. కాని మీరు
కృతజ్ఞులవటమనేది బహు స్వల్పం. 11.
వాస్తవానికి మేము మిమ్మల్ని సృష్టిం
చాము. మరి మేమే మీ రూపురేఖలను
తీర్చిదిద్దాము. తరువాత ఆదమ్‌కు సజ్దా
చెయ్యండని దైవదూతలకు చెప్పాము.
వారంతా సజ్దా చేశారు – ఒక్క ఇబ్లీసు
తప్ప. వాడొక్కడే సజ్దా చేసే వారిలో
చేరలేదు. 12. దేవుడు అతనిని 'నేను
నిన్ను ఆదేశించినప్పటికీ, సజ్దా చేయ
కుండా ఏ విషయం నిన్ను ఆపింది?'
అని ప్రశ్నిస్తే, 'నేను అతనికంటే శ్రేష్ఠు
డను. నీవు నన్ను అగ్నితో సృష్టించావు.
అతన్నేమో మట్టితో సృష్టించావు' అని
ఇబ్లీసు బదులిచ్చాడు. 13. 'అలా అను
కుంటే ఇక్కణ్ణుంచి దిగిపో. ఇక్కడ
ఉండి గర్వపడే అధికారం నీకెంత
మాత్రం లేదు. పో ఇక్కడి నుండి. నిశ్చ
యంగా నువ్వు తుచ్ఛుడవు' అని దేవుడు
సెలవిచ్చాడు 14. ఇబ్లీసు నివేదించు
కున్నాడు: 'అలాగయితే అందరూ తిరిగి
లేపబడే దినం వరకూ నాకు వ్యవధి
ఇవ్వు.' 15. దేవుడు సెలవిచ్చాడు : 'నీకు
వ్యవధి ఇవ్వబడింది.' 16. ఇబ్లీసు

وَلَقَدْ مَكَّنّٰكُمْ فِي الْاَرْضِ وَجَعَلْنَا لَكُمْ
ع فِيْهَا مَعَايِشَ ۭ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ۝١٠
وَلَقَدْ خَلَقْنٰكُمْ ثُمَّ صَوَّرْنٰكُمْ ثُمَّ قُلْنَا
لِلْمَلٰۗىِٕكَةِ اسْجُدُوْا لِاٰدَمَ ڰ فَسَجَدُوْٓا
اِلَّآ اِبْلِيْسَ ۭ لَمْ يَكُنْ مِّنَ
السّٰجِدِيْنَ ۝١١ قَالَ مَا مَنَعَكَ اَلَّا
تَسْجُدَ اِذْ اَمَرْتُكَ ۭ قَالَ اَنَا خَيْرٌ
مِّنْهُ ۚ خَلَقْتَنِيْ مِنْ نَّارٍ وَّخَلَقْتَهٗ مِنْ
طِيْنٍ ۝١٢ قَالَ فَاهْبِطْ مِنْهَا فَمَا يَكُوْنُ
لَكَ اَنْ تَتَكَبَّرَ فِيْهَا فَاخْرُجْ اِنَّكَ مِنَ
الصّٰغِرِيْنَ ۝١٣ قَالَ اَنْظِرْنِيْٓ اِلٰى يَوْمِ
يُبْعَثُوْنَ ۝١٤ قَالَ اِنَّكَ مِنَ
الْمُنْظَرِيْنَ ۝١٥ قَالَ فَبِمَآ اَغْوَيْتَنِيْ
لَاَقْعُدَنَّ لَهُمْ صِرَاطَكَ الْمُسْتَقِيْمَ ۝١٦
ثُمَّ لَاٰتِيَنَّهُمْ مِّنْۢ بَيْنِ اَيْدِيْهِمْ وَمِنْ

خَلْفِهِمْ وَ عَنْ اَيْمَانِهِمْ وَ عَنْ
شَمَآئِلِهِمْ ۖ وَ لَا تَجِدُ اَكْثَرَهُمْ
شٰكِرِيْنَ ﴿١٧﴾ قَالَ اخْرُجْ مِنْهَا
مَذْءُوْمًا مَّدْحُوْرًا ۖ لَمَنْ تَبِعَكَ
مِنْهُمْ لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنْكُمْ
اَجْمَعِيْنَ ﴿١٨﴾

అన్నాడు : 'చిత్తం, నీవు నన్ను దారి తప్పించావు గనక నేను కూడా జనుల కోసం నీ రుజుమార్గంపై పొంచి ఉంటాను. 17. తరువాత వారి ముందు నుంచీ, వెనుక నుంచీ, వారి కుడివైపు నుంచీ, ఎడమ వైపు నుంచీ వారిపై దాడి జరుపుతాను. నీవు వారిలో అత్యధికుల్ని కృతజ్ఞులుగా పొందవు.' 18. సెలవీయ బడింది: 'పో, ఇక్కణ్ణుంచి. నీచుడవై, ధూర్తుడవై. వారిలో ఎవడు నిన్ను అనుస రించినా, నేను మీ అందరితో నరకాన్ని నింపుతాను.'

---

దేవుడు ఈ లోకంలో మనిషికి ఏది ప్రసాదించినా దానికతను కృతజ్ఞుడై ఉంటాడనే ప్రసాదించాడు. కాని మనిషి దైవసన్నిధిలో కృతజ్ఞతాంజలిని ఘటించడు. ఎందుకంటే షైతాన్ అతని ఆంతర్యంలో ఇతరత్రా ఆలోచనలను రేకెత్తించి 'కృతజ్ఞతాభావం' నుండి అతన్ని దూరం చేశాడు.

ప్రపంచంలో సన్మార్గం – అపమార్గానికి సంబంధించిన సంఘర్షణ అసలు ఎక్కడి నుండి మొదలయిందో ఆదమ్(అ) – ఇబ్లీస్‌ల గాథ ద్వారా అవగతం అవుతుంది. మనిషిలో అసూయాగ్ని ప్రబలినపుడు, అహంకారం కట్టలు త్రెంచుకున్నప్పుడు ఈ ఘర్షణకు తెరలేస్తుంది. ఈ పరీక్షా ప్రపంచంలో భౌతికంగా ఒక మనిషి మరో మనిషికన్నా ఎదగటం పదే పదే జరిగేదే. ఒక వ్యక్తి మరో వ్యక్తి కన్నా ఎక్కువ సిరి సంపదలను, కీర్తి ప్రతిష్ఠలను గడిస్తాడు. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యవహారం జరుగుతుంది. కాని ఒక వ్యక్తి అవతలి వ్యక్తికి చెందవలసిన హక్కును ఇవ్వవలసివచ్చినపుడు తనకు అవమానకరంగా భావిస్తాడు. ఇలాంటి సందర్భాలో షైతాన్ మనిషిలో అసూయను, గర్వాన్ని జనింపజేస్తాడు. "నేను అతనికంటే ఘనుడను" అనే భావానికి లోనై అతను సాటి సోదరుని సుగుణాన్ని ఒప్పుకోవటానికి సిద్ధపడడు. దేవుని దృష్టిలో షైతాన్ మార్గాన్ని అవలంబించటమంటే ఇదే. ఇలాంటి సందర్భాలలో అసూయకు, గర్వానికి లోనైన వ్యక్తి తనను నరకాగ్నికి పాత్రుడుగా నిరూపించు కుంటున్నాడు. అంటే షైతాన్ కొరకు రాసి పెట్టి ఉన్న దానినే అతను కోరుకుంటున్నాడన్న మాట! ఇలాంటి సందర్భాలలో షైతాన్ దుష్ప్రేరణలను తన మనసులోనే అణచి

పెట్టేసిన వాడు స్వర్గంలోని ఉద్యానవనాల మధ్య నివాసానికి యోగ్యుడినని రుజువు చేసుకుంటున్నాడు.

ఎవరికి ఏది ప్రాప్తించినా అది దైవం తరఫుననే ప్రాప్తమవుతుంది. కాబట్టి ఒకరి శ్రేష్ఠతను అంగీకరించటమంటే వాస్తవానికి దేవుని పంపిణీ వ్యవస్థ న్యాయ బద్ధమని అంగీకరించటమే. అతని శ్రేష్ఠతను అంగీకరించకపోవటమంటే దేవుని పంపిణీని అంగీకరించకపోవటమే. అలాగే ఒక వ్యక్తి ఒక సత్యం ఆధారంగా వేరొక మాటను శిరసావహిస్తున్నాడంటే, నిజానికతను ఆ వ్యక్తి ఆజ్ఞను శిరసావహించటం లేదు, దైవాజ్ఞను శిరసావహిస్తున్నాడు.

19. 'ఓ ఆదమ్! నువ్వూ, నీ భార్య స్వర్గంలో ఉండండి. కోరిన చోటు నుండి తినండి. కాని ఆ చెట్టు దగ్గరకు మాత్రం పోవద్దు. పోయారంటే, మీరు దుర్వర్తనుల్లో చేరిపోతారు.' 20. తరువాత షైతాన్ వారిరువురినీ కవ్వించాడు – ఒండొకరికి కనబడకుండా చేయబడిన వారి మర్మాంగాలు బహిర్గతం చేయటానికి. వాడు వారిద్దరితో ఇలా అన్నాడు: 'మీరిద్దరూ దైవదూతలు అయిపోతారేమోనని లేదా మీరు అమరజీవులైపోతారేమోనని మాత్రమే మీ ప్రభువు మిమ్మల్ని ఆ చెట్టు నుండి ఆపాడు! 21. వాడు ఒట్టేసుకుని మరీ చెప్పాడు, 'నేను మీ శ్రేయోభిలాషిని' అని.

وَيٰٓاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ
فَكُلَا مِنْ حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هٰذِهِ
الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ﴿١٩﴾
فَوَسْوَسَ لَهُمَا الشَّيْطٰنُ لِيُبْدِيَ لَهُمَا
مَا وٗرِيَ عَنْهُمَا مِنْ سَوْاٰتِهِمَا وَقَالَ مَا
نَهٰىكُمَا رَبُّكُمَا عَنْ هٰذِهِ الشَّجَرَةِ اِلَّآ
اَنْ تَكُوْنَا مَلَكَيْنِ اَوْ تَكُوْنَا مِنَ
الْخٰلِدِيْنَ ﴿٢٠﴾ وَقَاسَمَهُمَآ اِنِّيْ لَكُمَا
لَمِنَ النّٰصِحِيْنَ ﴿٢١﴾

---

స్వర్గం ఆదమ్(అ) కొరకు, ఆయన భార్య కొరకు తెరచుకుని ఉండేది. అందులో రకరకాల వస్తువులు ఉండేవి. వాటిని తమ ఇష్ట ప్రకారం ఉపయోగించుకునే అనుమతి కూడా దేవుని తరఫున వారికి ప్రదానం చేయబడింది. ధర్మసమ్మతమైన అసంఖ్యాక వస్తువుల మధ్య ఒక్కగా నొక్క వస్తువు మాత్రమే వారికి నిషేధించబడింది. షైతాన్ ఆ నిషిద్ధ స్థానం నుండే వారిపై దాడి చేశాడు. దేని నుండి మిమ్మల్ని వారించటం జరిగిందో అదే స్వర్గంలోని అత్యంత ముఖ్యమైన వస్తువు, అందులోనే పవిత్రత, దాస్యభావనల సారం ఇమిడి ఉందని శంకలు రేకెత్తించాడు. షైతాన్ యొక్క ఈ

నిరంతర ప్రేరణలకు ఆదమ్(అ) హవ్వాలు ప్రభావితులయ్యారు. ఎట్టకేలకు వారు ఆ నిషిద్ధ వృక్ష ఫలం తిన్నారు. అయితే ఫలితం మాత్రం వారు ఆశించిన దానికి భిన్నంగా వెలువడింది. వారి ఈ 'నియమోల్లంఘన' వారిని వివస్త్రను చేసింది. అప్పటి వరకూ అన్ని వైపుల నుండీ సౌలభ్యాలు, రక్షణ ఏర్పాట్లు గల లోకంలో ఉన్న వారిప్పుడు నిస్సహాయులైపోయారు.

దీనిని బట్టి మనిషిని దైవ కారుణ్యం నుండి, దేవుని తోడ్పాటు నుండి దూరం చేయటానికి షైతాన్ దగ్గర ఉన్న ప్రత్యేక అస్త్రం ఏదో అర్థమవుతోంది – వాడు నలువైపులా విస్తరించి ఉన్న హలాల్ వస్తువులను మనిషి దృష్టికి అల్పంగా చేసి చూపెడతాడు. హరామ్ వస్తువులను మాత్రం అందమైనవిగా చూపెట్టి, విజయ రహస్యమంతా వాటిలోనే దాగి ఉందని మభ్యపెడతాడు.

షైతాన్ తన ఈ అస్త్రాన్ని అందరిపై ప్రయోగిస్తాడు. కాకపోతే ఆయా వ్యక్తుల అభిరుచిని, వారి స్థితిగతులను చూసి, తదనుగుణంగా చేస్తాడు. కొందరిలో స్వాదిష్టమైన ఆహార పదార్థాల పట్ల అనాసక్తతను కలిగించి, 'మీరు ఆరోగ్యంగా ఉండాలంటే మద్య సేవనం చేయండి' అంటాడు. లక్షలాది మంది నిరుద్యోగులైన పురుషులుంటారు. వారు ఉపాధిని అన్వేషించే ప్రయత్నాల్లో ఉంటారు. వాడు ఆ పురుషులనుద్దేశించి,'మీరు తొందరగా ప్రగతి శిఖరాలను అందుకోదలిస్తే, మీ ఆడ వాళ్ళను బయటకు తెచ్చి వివిధ జీవన విభాగాలలో నిమగ్నుల్ని చేయండి' అని ప్రేరేపిస్తాడు. ఎవరైనా తమ ప్రత్యర్థిని మించిపోవాలనుకుంటే, దానికి సరైన మార్గం తనను తాను బలోపేతం చేసుకోవాలి. సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. కాని షైతాన్ ఆ వ్యక్తిని పెడదారి పట్టిస్తూ, 'నీవు నీ ప్రత్యర్థిని చిత్తు చేయాలంటే, అతనికి వ్యతిరేకంగా విధ్వంస రచనను మొదలెట్టు' అని అతని చెవులలో నూరిపోస్తాడు. 'నీ విజయమెట్లను నీవే ఎక్కాలి' అనే సూత్రం ఒక కార్య క్షేత్రంలో ఉండగా, షైతాన్ వచ్చి 'అబ్బే అలాంటిదేమీ లేదు. ఎదుటి వారికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టు. అదే నీ అభివృద్ధికి సోపానం' అంటూ మునగ చెట్టు ఎక్కిస్తాడు. ప్రభుత్వంతో ఘర్షణా వైఖరిని అవలంబించకుండా ఎన్నో ధార్మిక పథకాలను అమలు పరిచే అవకాశం ఒకరికి లభిస్తుంది. అప్పుడే షైతాన్ రంగ ప్రవేశం చేసి, 'ఇస్లామేతర పరిపాలకులను ఏదో ఒక విధంగా ఉరికంబం ఎక్కించు. లేదా వారిని తుపాకీ గుళ్ళకు ఆహుతి చేయించు. ఆ తరువాత దానంతట అదే ఇస్లామీయ వ్యవస్థ రాజ్యమంతటా నెలకొంటుంది' అని ఉసిగొల్పుతాడు.

22. మొత్తానికి తన మాయోపాయంతో వారిని లొంగదీసుకున్నాడు. తరువాత వారిద్దరూ ఆ చెట్టు ఫలం రుచి చూడ

فَدَلّٰىهُمَا بِغُرُوْرٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ
بَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا وَ طَفِقَا يَخْصِفٰنِ

عَلَيْهِمَا مِنْ وَّرَقِ الْجَنَّةِ ۖ وَ نَادٰىهُمَا
رَبُّهُمَآ اَلَمْ اَنْهَكُمَا عَنْ تِلْكُمَا الشَّجَرَةِ
وَ اَقُلْ لَّكُمَآ اِنَّ الشَّيْطٰنَ لَكُمَا عَدُوٌّ
مُّبِيْنٌ ۝٢٢ قَالَا رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ۚ وَ
اِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ
الْخٰسِرِيْنَ ۝٢٣ قَالَ اهْبِطُوْا بَعْضُكُمْ
لِبَعْضٍ عَدُوٌّ ۚ وَ لَكُمْ فِي الْاَرْضِ
مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ۝٢٤ قَالَ فِيْهَا
تَحْيَوْنَ وَفِيْهَا تَمُوْتُوْنَ وَ مِنْهَا
تُخْرَجُوْنَ ۝٢٥

గానే వారి మర్మాంగాలు ఒండొకరి ముందు బహిర్గతమైపోయాయి. వారు తోటలోని ఆకులతో తమను కప్పుకో సాగారు. అప్పుడు వారి ప్రభువు వారిని పిలిచి, 'ఆ చెట్టు వద్దకు పోవద్దని అన్నానా? షైతాన్ మీ బద్ధ విరోధి అని కూడా చెప్పానా లేదా?' అన్నాడు. 23. వారిలా విన్నవించుకున్నారు : 'మా ప్రభూ! మేము మా స్వయానికి తీరని అన్యాయం చేసుకున్నాము. ఇప్పుడు నీవు గనక మమ్మల్ని క్షమించకపోతే, మమ్మల్ని కనికరించకపోతే, మేము తీవ్ర నష్టానికి గురవుతాము.' 24. దేవుడు సెల విచ్చాడు :'దిగిపోండి. మీరు పరస్పరం శత్రువులు. మీరు ఒక నిర్ణీత వ్యవధి వరకు భువిలోనే ఉండి, లబ్ది పొంద వలసి ఉంటుంది.' 25. ఇంకా ఇలా సెలవిచ్చాడు : 'మీరు అందులోనే బ్రత కాలి. అందులోనే చావాలి. అందులో నుండే మీరు వెలికి తీయబడతారు.'

---

ఆదమ్(అ)–షైతాన్ లిరువురూ ఒండొకరి శత్రువులుగా భువిపైకి పంపబడ్డారు. ప్రళయదినం వరకూ వారిద్దరి మధ్య ఈ సంఘర్షణ సాగుతూనే ఉంటుంది. ఎలాగైనాసరే మనిషిని తన దారికి తెచ్చుకోవాలని, తాను దైవ కారుణ్యానికి దూరం చేయబడినట్లే మనిషిని కూడా దూరం చేయాలని షైతాన్ ప్రయత్నిస్తూ ఉంటాడు. దీనికి ప్రతిగా మనిషి చేయాల్సిందేమిటంటే – అతను షైతాన్ వ్యూహాలను తిప్పి కొట్టాలి. అతను షైతాన్ పిలుపుకు స్పందించకుండా దేవుని పిలుపు వైపు పరుగెత్తాలి.

ఆదం(అ) – షైతాన్‌ల మధ్య ఈ పోరు క్రియాత్మకంగా మనుషులు రెండు వర్గాలుగా చీలిపోయిన స్వరూపంలో పొడసూపుతుంది. కొంత మంది షైతాన్ ప్రేరణలకు లోనై అతని శ్రేణిలో చేర్తారు. మరి కొంత మంది దేవుని పిలుపుకు సకారాత్మకంగా స్పందించి షైతాన్ అనుచరుల దాష్టీకాలను భరించటానికి సిద్ధమవు

తారు. తరతరాల చరిత్ర చాటి చెప్పేదేమిటంటే సత్యప్రేమికులు నిత్యం అల్పసంఖ్యలోనే ఉంటారు. వారు జనుల వేధింపులకు, దాష్టీకాలకు గురవుతూ ఉంటారు. దీనంతటికీ కారణం ఆ మాయలమారి శత్రుత్వ కార్యకలాపాలే. వాడు ప్రజాబాహుళ్యాన్ని సత్యప్రేమికులకు వ్యతిరేకంగా రెచ్చగొడ్తాడు. వాడు వివిధ పద్ధతుల ద్వారా జనుల ఆంతర్యాలలో సత్యప్రేమికులకు విరుద్ధంగా విద్వేషాగ్నిని రాజేస్తాడు. అందువల్ల ప్రజలు షైతాన్ ఆయుధంగా మారి ఇలాంటి మానవ నవనీతాన్ని సాధించటం మొదలెడతారు.

షైతాన్ చేసిన మహాపరాధం ‘తిరస్కృతి’. అందుకే వాడు ప్రతి మనిషిలోనూ ఈ తిరస్కార ధోరణిని జనింపజేయాలని ప్రయత్నిస్తాడు. పెద్దలను ఆదరించకండి అని వాడు పిన్నలను ఉసిగొల్పుతాడు. వ్యవహారాల సమయంలో ఒకరి హక్కును ఇవ్వవలసిన బాధ్యత మరొకరిపై ఉన్నప్పుడు ‘హక్కుదారునికి హక్కు ఇవ్వకు’ అని నూరిపోస్తాడు. ఏ దైవదాసుడైనా సత్య సందేశాన్ని తీసుకుని ప్రజా బాహుళ్యంలోకి వచ్చినప్పుడు, వాడు ప్రజల ఆంతర్యాలలో రకరకాల శంకలు రేకెత్తించి, ‘అతని మాట వినకండి’ అని చెబుతాడు. ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం ఏర్పడి, ఆ ఇరువురిలో ఒకడు తన ప్రతిద్వందికి ఎంతో కొంత నష్టపరిహారం ఇచ్చి రాజీపడాలను కుంటాడు. కాని షైతాన్ జోక్యం చేసుకుని, ‘అతని నష్టపరిహారాన్ని పుచ్చుకోకు. అతను ఇవ్వలేనంత ధనాన్ని డిమాండు చేయి’ అని ప్రతి ద్వందికి నూరిపోస్తాడు. వారిద్దరి మధ్య ఉన్న వివాదం అలాగే ఉండాలన్నది వాడి అభిమతం.

ఈ విధంగా షైతాన్ కవ్వింపుల వల్ల సర్వత్రా ప్రజల మధ్య శత్రుత్వాలు రాజుకుంటూ ఉంటాయి. మానవుల్లో రెండు కూటములు ఏర్పడతాయి. వాటి మధ్య ఎన్నటికీ ఆరని చిచ్చు మొదలవుతుంది.

26. ఓ ఆదం సంతానమా! మీ శరీరం లోని లజ్జాకరమయిన భాగాలను కప్ప టానికి, మీ ఒంటికి శోభాయమానంగా కూడా ఉండటానికి మేము మీపై దుస్తులను అవతరింపజేశాము. అయితే భయభక్తులు ఉట్టిపడే దుస్తులు ఇంత కన్నా మేలైనవి. ఇవి దైవ సూచనల లోనివి – జనుల గుణపాఠం నిమిత్తం.
27. ఓ ఆదం సంతతి వారలారా! షైతాన్ మీ మాతాపితలను మరులు

يٰبَنِيْۤ اٰدَمَ قَدْ اَنْزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا
يُّوَارِيْ سَوْاٰتِكُمْ وَرِيْشًا ۭ وَلِبَاسُ
التَّقْوٰى ۙ ذٰلِكَ خَيْرٌ ۭ ذٰلِكَ مِنْ اٰيٰتِ
اللّٰهِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿٢٦﴾ يٰبَنِيْۤ اٰدَمَ لَا
يَفْتِنَنَّكُمُ الشَّيْطٰنُ كَمَآ اَخْرَجَ اَبَوَيْكُمْ

مِّنَ الْجَنَّةِ يَنزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا
لِيُرِيَهُمَا سَوْآتِهِمَا ۗ إِنَّهُ يَرَاكُمْ هُوَ وَ
قَبِيلُهُ مِنْ حَيْثُ لَا تَرَوْنَهُمْ ۗ إِنَّا
جَعَلْنَا الشَّيَاطِينَ أَوْلِيَاءَ لِلَّذِينَ لَا
يُؤْمِنُونَ ﴿٢٧﴾

గొల్పి, వారి వలువలను విప్పించి, వారి మర్మాంగాలను వారికి చూపి, వారిని స్వర్గం నుండి బయటికి తీయించినట్లే, వాడు మిమ్మల్ని పెడత్రోవ పట్టించకూడదు సుమా! వాడూ, వాడి ముష్కరమూక మీరు కానలేని చోటు నుండి మిమ్మల్ని చూస్తున్నారు. మేము షైతానులకు విశ్వ సించని వారితో స్నేహబంధం ఏర్పర చాము.

---

దేవుడు ఈ ప్రాపంచిక వ్యవస్థను ఏ విధంగా రూపొందించాడంటే, దాని బాహ్యంలోని వస్తువులు దానిలోని వాస్తవాలకు ప్రతీక వంటివి. బాహ్య వస్తువులపై యోచన చేసి మనిషి దాగి ఉన్న యదార్థాల వరకు చేరుకోగలుగుతాడు. అటువంటి ఒక వస్తువే వస్త్రధారణ.

దేవుడు మనిషికి ప్రసాదించిన వస్తువులు అతన్ని కాపాడటమే గాక, అతని అందాన్ని, సంస్కారాన్ని ఇనుమడింపజేస్తాయి. దీని ద్వారా సంకేతప్రాయంగా బోధపడేదేమిటంటే మనిషి ఆధ్యాత్మక వికాసానికి కూడా వస్త్రధారణ అవసరం. అదే భయభక్తుల వస్త్రధారణ. 'తఖ్వా' మనిషి పాలిట అర్థవంతమైన వస్త్రధారణ. అది ఒక వైపు అతనిని షైతాన్ దాడుల నుండి రక్షించటంతో పాటు, మరోవైపున అతని ఆత్మను పరిశుద్ధ పరచి, అతన్ని 'స్వర్గం' అనే కోమలమైన, పవిత్రమైన లోకంలో నివసించటానికి యోగ్యునిగా చేస్తుంది.

ఇంతకీ భయ భక్తుల దుస్తులు అంటే ఏమిటి? – దైవభీతి, సత్యాన్ని ఒప్పుకోవటం, తన కోసం–పరుల కోసం కూడా ఒకే ప్రమాణం కలిగి ఉండటం, తనను నిత్యం దాసుడుగానే భావించటం, వినయ వినమ్రతలను కలిగి ఉండటం, పొద్దస్తమానం ప్రపంచంలోనే మునిగి ఉండే బదులు పరలోకాన్ని గురించి కూడా ఆలోచించటం! మనిషి ఈ విషయాలను అవలంబించినపుడు, అతను తన లోపలి అస్తిత్వానికి దుస్తులు తొడిగించినట్లు లెక్క. ఒకవేళ అతని వైఖరి తద్భిన్నంగా ఉంటే అతను తన లోపలి అస్తిత్వాన్ని నగ్నంగా ఉంచినట్లే! బాహ్య శరీరానికి కుట్టిన దుస్తులు ఆచ్ఛాదనగా ఉంటే, లోపలి శరీరానికి తఖ్వా(భయభక్తులు) ఆచ్ఛాదనగా ఉంటాయి.

మనిషిని అపమార్గం పట్టించేందుకు షైతాన్ అతన్ని కవ్విస్తాడు. దేవుడు నిషేధించిన వృక్షమే అసలు శుభాల సరోవరం అని ప్రేరేపిస్తాడు. మనిషి

ఊహించనైనా లేని వైపుల నుండి షైతాన్ దాడి చేస్తాడు. మనిషి ఏ ఏ చోట్ల బలహీనంగా ఉంటాడో షైతాన్‌కు తెలుసు. సరిగ్గా అదే చోటినుండి వాడు జొరబడ తాడు. ఒక్కోసారి అర్థంపర్థంలేని సిద్ధాంతాన్నే అందమైన రూపంలో సమర్పిస్తాడు. ఒక్కోసారి పాక్షికమైన యదార్థాన్ని సంపూర్ణమైన యదార్థంగా ముందుకు తెస్తాడు. ఒక్కోసారి విచ్ఛిన్నకరమైన పనినే నిర్మాణాత్మకమైన కార్యంగా చిత్రీకరిస్తాడు.

కీలక ఘడియల్లో తమ విశ్వాసాన్ని రుజువు చేసుకోలేని బలహీనులనే షైతాన్ లక్ష్యంగా పెట్టుకుంటాడు. దైవ నిదర్శనాలపై చింతన చేయని వారిపై ప్రామాణిక ఆధారాలతో తమ ముందుకు వచ్చిన విషయాన్ని అర్థం చేసుకునేందుకు యత్నించని వారిపై, తమ స్వంత ప్రయోజనాలకు ప్రతిగా సత్యానికి ప్రాధాన్యత ఇవ్వటానికి సిద్ధంగాలేని వారిపై ఆ మాయలోడు దాడి చేస్తుంటాడు.

28. వారేదయినా నీతిమాలిన పని చేసినప్పుడు, 'మేము మా పెద్దలను ఇలాగే చేస్తుండగా చూశాము. దేవుడే మాకు ఈ మేరకు ఆజ్ఞాపించాడు' అని అంటారు. వారికి చెప్పు : 'దేవుడు ఎన్నటికీ లజ్జావిహీనమయిన పనుల గురించి ఆజ్ఞాపించడు. ఏమిటి, మీకు తెలియని దానిని దైవానికి అంటగడు తున్నారా?' 29. ఇలా అను: 'నా ప్రభువైతే న్యాయం గురించి ఆదే శించాడు. ఇంకా ప్రతి నమాజు సమ యంలో మీ అభిముఖాన్ని సరైన దిశలో ఉంచాలని, మీ ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకించుకుని ఆయన్నే మొరపెట్టు కోవాలని ఆయన ఆజ్ఞాపించాడు. ఆయన మిమ్మల్ని మొదటిసారి పుట్టించి నట్లే, మీరు మలిసారి కూడా పుట్టించ బడతారు. 30. ఒక వర్గానికి ఆయన మార్గదర్శకత్వం వహించాడు. మరో వర్గంపై మార్గభ్రష్టత రూఢీ అయింది.

وَإِذَا فَعَلُوا فَاحِشَةً قَالُوا وَجَدْنَا
عَلَيْهَا آبَاءَنَا وَاللَّهُ أَمَرَنَا بِهَا ۗ قُلْ
إِنَّ اللَّهَ لَا يَأْمُرُ بِالْفَحْشَاءِ ۖ
أَتَقُولُونَ عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٢٨﴾
قُلْ أَمَرَ رَبِّي بِالْقِسْطِ ۖ وَأَقِيمُوا
وُجُوهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَادْعُوهُ
مُخْلِصِينَ لَهُ الدِّينَ ۚ كَمَا بَدَأَكُمْ
تَعُودُونَ ﴿٢٩﴾ فَرِيقًا هَدَىٰ وَفَرِيقًا حَقَّ
عَلَيْهِمُ الضَّلَالَةُ ۗ إِنَّهُمُ اتَّخَذُوا
الشَّيَاطِينَ أَوْلِيَاءَ مِنْ دُونِ اللَّهِ
وَيَحْسَبُونَ أَنَّهُمْ مُهْتَدُونَ ﴿٣٠﴾

ఎందుకంటే వారు దైవాన్ని కాదని షైతానులను తమ సావాసులుగా చేసుకున్నారు. అయినప్పటికీ తాము సన్మార్గాన ఉన్నామని వారు తల పోస్తున్నారు.

---

ప్రాచీన కాలంలో అరబ్బులు నగ్నంగా కాబాగృహ ప్రదక్షిణ చేసేవారు. అదేమంటే దైవారాధన చేసే సమయంలో ప్రాపంచిక వైభోగాలకు దూరంగా – సహజస్థితిలో – ఉండాలని సమర్థించుకునేవారు. నిజానికి నగ్నత్వం ఒక స్పష్టమైన నీతి బాహ్యత. అది చెడు అని ఇంగిత జ్ఞానమున్న ప్రతి మనిషీ అంగీకరిస్తాడు. అలాగే – తాను సదాచరణ చేయకపోయినప్పటికీ విచ్చలవిడిగా జీవించినప్పటికీ సిఫార్సుల ఆధారంగా దేవుడు తనను సత్కరిస్తాడని మనిషి నమ్ముతాడు. మరి వాస్తవానికి అతను ఒకరి సిఫారసుపై, పొగరుబోతులైన తన సేవకులతో ఉదారంగా వ్యవహరిస్తాడా? అంటే అలాంటిదేమీ లేదు. ఎవరి మాటల ద్వారానయితే ఈ ప్రపంచంలో ఒక చిన్న మొక్క కూడా మొలవదో, అలాంటి వాడు పరలోకంలో తన కోసం స్వర్గవనాలు, మేడలు మిద్దెలు నిర్మిస్తారని ఊహాలోకాల్లో విహరిస్తాడు.

అరబీ మూలంలో 'ఖిస్త్' అనే పదం వచ్చింది. ఖిస్త్ అంటే న్యాయవైఖరి అని అర్థం. అది నిష్పాక్షికమైన న్యాయమై ఉండాలి. ఆరాధన, దాస్యం(ఇబాదత్) అనేది దాసుని నైజం వాంఛించే విషయం. ఒకానొక అస్తిత్వాన్ని అత్యున్నతమైనదిగా భావించి,తనను తాను దాని ఎదుట అర్పించుకోవటమే ఆరాధన. ఈ విషయంలో మనిషి తనను సృష్టించి, తన పోషణ కర్తగా ఉన్న దైవాన్ని ఆరాధించటమే 'న్యాయం' (ఖిస్త్). అలాగే మరణానంతరం జీవితం ఉందని అంగీకరించటం న్యాయం. ఎందుకంటే మనిషి పుట్టినపుడు, శూన్యం నుండి ఉనికిని సంతరించుకుంటాడు. కాబట్టి తొలిసారి పుట్టుక సందర్భంగా ఒక మనిషి పట్ల జరిగే దానిని నమ్మటం వంటిదే మరణానంతర జీవితాన్ని నమ్మటం!

సత్య సందేశహరుణ్ణి తిరస్కరించటానికి మనిషి పూర్వకాలపు మహనీయుల ఆసరా పొందుతాడు. ప్రాచీన కాలపు మహనీయుల గొప్పతనం చారిత్రకంగా నిరూపితం అయి ఉంటుంది. ప్రతి ఒక్కరూ వారిని సత్య మూర్తులుగా చూస్తారు. కాగా; కొత్తగా రంగ ప్రవేశం చేసిన ఈ సత్య సందేశహరుని వెనుక అలాంటి చరిత్ర ఉండదు. అతనిని సమర్థించే మంది మార్బలం కూడా ఉండదు. అందువల్ల ప్రజలు నూతన సందేశహరుణ్ణి నిరాకరించి, సన్మార్గంపై ఉన్నామని భావిస్తారు.

కాని ఈ భావన దైవసన్నిధిలో పనికిరాదు. ఇది దేవుని అనుసరణ కాదు, దేవుని పేరిట షైతాన్ అనుసరణ మాత్రమే.

يٰبَنِيْٓ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ كُلِّ
مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا ۚ
اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ﴿٣١﴾ قُلْ مَنْ ع ١٠
حَرَّمَ زِيْنَةَ اللّٰهِ الَّتِيْٓ اَخْرَجَ لِعِبَادِهٖ وَ
الطَّيِّبٰتِ مِنَ الرِّزْقِ ۭ قُلْ هِىَ لِلَّذِيْنَ
اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا خَالِصَةً يَّوْمَ
الْقِيٰمَةِ ۭ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ
يَّعْلَمُوْنَ ﴿٣٢﴾ قُلْ اِنَّمَا حَرَّمَ رَبِّيَ
الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَ
الْاِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ وَاَنْ تُشْرِكُوْا
بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّاَنْ
تَقُوْلُوْا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿٣٣﴾

31. ‘ఓ ఆదం సంతానమా! ప్రతి ఆరాధన సమయంలో మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి. తినండి, త్రాగండి. కాని మితిమీరకండి. నిశ్చయంగా మితిమీరే వారిని దేవుడు ఇష్టపడడు.’ 32. వారిని అడుగు : ‘దేవుడు తన దాసుల కొరకు సృజించిన అలంకరణను, పరిశుద్ధమయిన ఆహార వస్తువులను నిషేధించినదెవరు?’ వారితో అను : ‘అవి ప్రాపంచిక జీవితంలోనూ విశ్వసించిన వారికి ఉన్నాయి. ప్రళయ దినాన అయితే అవి వారికి మాత్రమే ప్రత్యేకం. ఈ విధంగా మేము తెలుసుకోగోరిన వారికి మా సూచనలను విశదీకరిస్తూ ఉంటాము. 33. చెప్పు : ‘నా ప్రభువు నిషేధించినవైతే ఇవి : లజ్జా విహీనమయిన పనులు–అవి బహిరంగంగా జరిగేవి గానివ్వండి, గుట్టు చప్పుడు కాకుండా జరిగేవి గానివ్వండి. పాపిష్ఠి పనులు, అన్యాయంగా ఒకరిని వేధించటం. ఇంకా దేవుడు ఏ ప్రమాణాన్నీ అవతరింపజెయ్యక పోయినప్పటికీ ఇతరుల్ని ఆయనకు భాగస్వాములుగా పరిగణించటం. దేని గురించయినా మీకు తెలీకపోయినప్పటికీ దానిని మీరు దైవానికి ఆపాదించటం.’

---

అరేబియాలోని కొన్ని తెగలు దిగంబరులై కాబా గృహ ప్రదక్షిణ చేయటమేగాక, దానిని దైవ సామీప్య సాధనంగా భావించేవారు. అలాగే అజ్ఞాన కాలంలో కొంత

మంది హజ్జ్ యాత్రకు బయలు దేరినప్పుడు మేక పాలు, మాంసం వంటి వాటిని ఉపయోగించటం మానేసేవారు. అలా చేసి తామేదో పవిత్ర కార్యం చేసినట్లుగా భావించేవారు. ఈ రకమైన అపమార్గానికి అన్ని కాలాల ప్రజలు లోనై ఉన్నారు. ఇలాంటి వారు తమ నిజ జీవితంలో ధర్మం కోరే అసలు విషయాలను అవలంబించరు. కాకపోతే కొన్ని ప్రత్యేక సందర్భాలలో నిరర్థకమైన విషయాలను భక్తి శ్రద్ధలతో పాటించి తాము గొప్ప నిష్ఠాపరులమని, ధర్మంలో ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించే వారమని నిరూపించుకోజూస్తారు.

మనిషి నుండి దేవుడు కోరుకునే అసలు విషయాలేమిటో తెలుసా!? అతను అతివాదానికి, దుబారాఖర్చుకు దూరంగా ఉండాలి. దేవుడు విధించిన హద్దులను అతిక్రమించకుండా ఉండాలి. అతను హలాల్‌ను హరామ్‌గా చేసుకోరాదు. దేవుడు హరామ్‌గావించిన వాటిని హలాల్‌గా భావించరాదు. నీతి బాహ్యమైన పనులకు దూరంగా ఉండాలి. చెడుల నుండి తనను కాపాడుకోవాలి. దౌర్జన్యాన్ని, అత్యాచారాన్ని విడనాడాలి. తన ముందుకు ఎప్పుడు సత్యం వచ్చినా ఇతరత్రా వస్తువులను ప్రక్కన పెట్టి సత్యాన్ని అవలంబించాలి. అతను షిర్క్ నుండి తనను పవిత్రంగా ఉంచుకోవాలి. ఒక్కడైన అల్లాహ్‌నే మహోన్నతునిగా నమ్మాలి. తనకు నచ్చిన ఒక పద్ధతిని అవలం బించి, దానిని దైవానికి ఆపాదించకూడదు. తన స్వీయ కల్పిత విధానానికి దైవధర్మం అని నామకరణం చేయరాదు. ఒక దాసునిగా తనకు శోభించని ఏ వైఖరినీ అవలంబించరాదు.

పరలోకంలో ఎవరికి ఏ అనుగ్రహాలు ప్రాప్తించినా అవి కానుకల రూపేణా ప్రాప్తమవుతాయి. దేవుడు స్వర్గంలో ప్రవేశం కల్పించదలచిన దాసులకు మాత్రమే అవి లభిస్తాయి. అయితే ప్రపంచంలో లభించే అనుగ్రహాలు పరిమితమైనవి. లభించినా అవి పరీక్షించేందుకే లభిస్తాయి. కాబట్టి ఇక్కడి అనుగ్రహాలు ప్రతి ఒక్కరికీ ప్రశ్నా పత్రానికి తగినట్లుగానే లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకునే సరైన పద్ధతి ఏమిటంటే, వాటి నిర్ధారిత పరిమితుల ప్రకారం వినియోగించుకోవాలి. వాటిని పొందినపుడు కృతజ్ఞతా పూర్వక జవాబు ఇవ్వాలి. నిర్లక్ష్యంగా, పెడసరిగా జవాబు ఇవ్వకూడదు.

---

34. ప్రతి సముదాయానికి ఒక గడువు నిర్థారితమై ఉంది. తరువాత ఆ గడువు వచ్చేసినపుడు, అది ఒక్క క్షణం వెనక్కి జరగటం గానీ, ముందుకు జరగటం గానీ సంభవం కాదు. 35. ఓ ఆదం

وَلِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۚ فَإِذَا جَاءَ أَجَلُهُمْ
لَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا
يَسْتَقْدِمُونَ ﴿٣٤﴾ يَا بَنِي آدَمَ إِمَّا

సంతానమా! ఒకవేళ మీ వద్దకు మీలో నుండే నా వచనాలను వినిపించే ప్రవక్తలు వచ్చినపుడు, ఎవడు భయ భక్తుల వైఖరిని అవలంబించి, స్వీయ సంస్కరణ చేసుకుంటాడో – అలాంటి వారికి ఎలాంటి భీతి ఉండదు. వారు దుః ఖితులై ఉండరు. 36. మరెవరయితే మా వచనాలను అబద్ధాలుగా చిత్రీకరిం చారో, వాటిపట్ల అహంకారం ప్రదర్శిం చారో – అలాంటివారే నరకవాసులు. వారందులో శాశ్వతంగా ఉంటారు. 37. దైవానికి అబద్ధాలను ఆపాదించేవాని కంటే లేదా ఆయన సూచనలను అబద్ధంగా చిత్రీకరించేవానికంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? అలాంటి వారి జాతకంలో వ్రాసిపెట్టిన భాగం వారికి లభించి తీరుతుంది. కడకు మేము పంపిన దూతలు వారి ప్రాణాలు తీసు కోవటానికి వారి వద్దకు వచ్చినపుడు, 'దైవాన్ని కాదని మీరు మొరపెట్టుకునే వారు ఎక్కడున్నారు?' అని అడుగుతారు. 'వారంతా మమ్మల్ని విడిచి ఎటో వెళ్ళి పోయారు' అని వారు సమాధాన మిస్తారు. వారు తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యం పలుకుతూ, తాము సత్య తిరస్కారానికి ఒడిగట్టామని అంటారు.

يٰۤاٰتِيَنَّكُمۡ رُسُلٌ مِّنۡكُمۡ يَقُصُّوۡنَ
عَلَيۡكُمۡ اٰيٰتِىۡ ۙ فَمَنِ اتَّقٰى وَاَصۡلَحَ فَلَا
خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُوۡنَ ﴿٣٥﴾ وَ
الَّذِيۡنَ كَذَّبُوۡا بِاٰيٰتِنَا وَاسۡتَكۡبَرُوۡا
عَنۡهَاۤ اُولٰۤٮِٕكَ اَصۡحٰبُ النَّارِ ۚ هُمۡ فِيۡهَا
خٰلِدُوۡنَ ﴿٣٦﴾ فَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى
عَلَى اللّٰهِ كَذِبًا اَوۡ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اُولٰۤٮِٕكَ
يَنَالُهُمۡ نَصِيۡبُهُمۡ مِّنَ الۡكِتٰبِ ؕ حَتّٰٓى اِذَا
جَآءَتۡهُمۡ رُسُلُنَا يَتَوَفَّوۡنَهُمۡ ۙ قَالُوۡۤا
اَيۡنَ مَا كُنۡتُمۡ تَدۡعُوۡنَ مِنۡ دُوۡنِ اللّٰهِ ؕ
قَالُوۡا ضَلُّوۡا عَنَّا وَشَهِدُوۡا عَلٰٓى اَنۡفُسِهِمۡ
اَنَّهُمۡ كَانُوۡا كٰفِرِيۡنَ ﴿٣٧﴾

---

ప్రస్తుత ప్రపంచంలో ఎవరికైనాసరే, వారి నిర్ధారిత పరీక్షా గడువు ముగిసే వరకే ఆచరణకు అవకాశం కల్పించబడుతుంది. వ్యక్తి గడువు అతని ఆయుషుతో పాటే ముగుస్తుంది. కాని జాతి విషయంలో దైవ నిర్ణయం భిన్నంగా ఉంది. సత్యం ముందుకు వచ్చేసినపుడు ఆ జాతివారు దాని పట్ల ఎలా వ్యవహరిస్తారనే దానిని

బట్టి ఆ నిర్ణయం ఉంటుంది. ఒక జాతికి ఇవ్వబడిన గడువు ముగిసినపుడు అసాధారణమైన శిక్షను పంపి దానిని తుదముట్టించటమో, లేదా దానిని గౌరవోన్నతుల స్థానం నుండి తొలగించటమో జరుగుతుంది.

ఒక వ్యక్తికి స్వర్గంలో ప్రవేశం కల్పించాలా? లేక నరకాగ్నికి ఆహుతి చేయాలా? అనేది ఆ వ్యక్తి సత్యం పట్ల వ్యవహరించే తీరును బట్టి ఉంటుంది. సత్యం తన వద్దకు స్పష్టమైన ఆధారాలతో, నిదర్శనాలతో వచ్చిన మీదట కూడా మనిషి దానిని త్రోసిపుచ్చాడంటే, అతను గర్వంతోనే అలా చేశాడని అర్థం. ఇలాంటి వ్యక్తికి దైవసన్నిధిలో నరకమే గతి.

మనిషి ఎప్పుడు సత్యాన్ని తృణీకరించినా ఏదో ఒక దానిని చూసుకునే అలా చేస్తాడు. ఒకరికి తన సిరిసంపదలపై, అధికారంపై మితి మీరిన ధీమా ఉంటుంది. మరొకడు తన గౌరవ ప్రతిష్ఠలను చూసుకుని మిడిసి పడుతుంటాడు. ఇంకొకడు సత్యాన్ని త్రోసిపుచ్చినంత మాత్రాన తనకు వాటిల్లే నష్టం ఏమీలేదులే అన్న నిర్లక్ష్యంతో అలా చేస్తాడు. కాని ఇదంతా మనిషి అజాగ్రత్తకు నిదర్శనం. అతను 'పరీక్ష'గా ఉన్న వస్తువులను నమ్మదగ్గ వస్తువులుగా భావిస్తున్నాడు. ప్రళయ దినాన ఈ బూటకపు ఆశ్రయాలన్నీ ఇతన్ని వీడిపోయినప్పుడు మనిషికి దిమ్మ తిరిగినంత పనవుతుంది. తన తలబిరుసుతనంతోనే తానీ విధంగా ప్రవర్తించానని అతను అర్థం చేసుకుంటాడు.

38. దేవుడంటాడు : 'మీకు పూర్వం గతించిన జిన్నాతుల, మనుషుల సమూహాలు పోయి చేరిన ఆ నరకాగ్నిలోనికే మీరూ పోండి.' ప్రతి గుంపు నరకాగ్నికి ఆహుతి అవుతున్నప్పుడు, అది తన సహవాస గుంపుకు శాపనార్థాలు పెడుతుంది. కడకు వారంతా అందులో గుమిగూడినప్పుడు, తరువాత వారు తమ పూర్వీకులను గురించి, 'మహా ప్రభూ! అసలు మమ్మల్ని అపమార్గం పట్టించింది వాళ్ళే. కాబట్టి నీవు వారిని రెట్టింపు నరకాగ్ని యాతనకు గురిచేయి' అని ఫిర్యాదు చేస్తారు. అప్పుడు దేవుడు,

قَالَ ادْخُلُوا فِيٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ
قَبْلِكُمْ مِّنَ الْجِنِّ وَالْاِنْسِ فِي النَّارِ ؕ
كُلَّمَا دَخَلَتْ اُمَّةٌ لَّعَنَتْ اُخْتَهَا ؕ
حَتّٰٓى اِذَا ادَّارَكُوْا فِيْهَا جَمِيْعًا ۙ قَالَتْ
اُخْرٰىهُمْ لِاُوْلٰىهُمْ رَبَّنَا هٰٓؤُلَآءِ اَضَلُّوْنَا
فَاٰتِهِمْ عَذَابًا ضِعْفًا مِّنَ النَّارِ ؕ۬ قَالَ
لِكُلٍّ ضِعْفٌ وَّلٰكِنْ لَّا تَعْلَمُوْنَ ۝٣٨

'అందరికీ రెట్టింపు యాతనే ఉంటుంది. కాని అది మీకు తెలియదు' అంటాడు.
39. వారిలోని మొదటివారు చివరి వారి నుద్దేశించి ఇలా అంటారు : 'మీకు మాపై ఎలాంటి ఆధిక్యత లభించలేదు. కనుక మీరు సముపార్జించుకున్న దానికి బదులుగా యాతనను రుచి చూడండి.'

وَقَالَتْ أُولَاهُمْ لِأُخْرَاهُمْ فَمَا كَانَ لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍ فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْسِبُونَ ﴿٣٩﴾

---

ఈ ఆయత్‌లో 'గుంపు' అంటే అపమార్గం పట్టించే నాయకులని అర్థం. 'సహవాస గుంపు' అంటే అపమార్గానికి గురైన వారు. పరలోకంలో అన్ని కాలాలకు చెందిన మార్గవిహీన నాయకులు, వారి అనుయాయులైన మార్గవిహీన జనులు నరకాగ్నికి ఆహుతి చేయబడుతున్నప్పుడు, అదొక గుణపాఠంతో కూడిన దృశ్యంగా ఉంటుంది. ఇహలోకంలోనయితే వారు ఒండొకరి శ్రేయోభిలాషులుగా, వీరాబి మానులుగా ఉండేవారు. నాయకులు తమ ప్రజల ప్రతి కాంక్షను గౌరవించేవారు. ప్రజలు తమ నాయకులను'హీరోలు'గా పరిగణించేవారు. కాని నరకాగ్ని తాకినపుడు వారి కళ్ళపై ఉన్న తెరలన్నీ తొలగిపోతాయి. వారు అప్పుడు ఒండొకరిని నిజ స్వరూపంలో చూసుకుంటారు. అనుయాయులు నాయకుల నుద్దేశించి,'మీరు నాశనమవ్వ! అరచేతిలో స్వర్గం చూపించిన మీ నేతృత్వం ఎంత చెడ్డది! మిమ్మల్ని నమ్ముకున్నందుకు ఈ రోజు మాకీ శాస్తి జరిగింద'ని నిందిస్తారు. సమాధానంగా నాయకమన్యులు ఇలా అంటారు: 'మీరు మీకిష్టమైన ధర్మం కోసం ఎదురు చూశారు. అలాంటి ధర్మం మా వద్ద ఉండటం చూసి మా అడుగులకు మడుగులొత్తారు. అది మీ తప్పు గాని మా తప్పు కాదు'.

అనుయాయుల సమూహం తమ నాయకమన్యుల గురించి ఫిర్యాదు చేసుకుంటూ తమ ప్రభువుతో ఇలా అంటుంది: 'మమ్మల్ని దారి తప్పించింది వాళ్ళే. కాబట్టి వారికి రెట్టింపు శిక్షను విధించు: 'మీ నేతలలో ప్రతి ఒక్కరూ రెట్టింపు శిక్షే అనుభవిస్తున్నారు. కాని మీకది తెలియదు' అని వారికి సమాధానం ఇవ్వ బడుతుంది. వాస్తవమేమిటంటే నరకంలో శిక్షను అనుభవించే ప్రతివ్యక్తీ, తనకు విధించబడినంత కఠిన శిక్ష ఎవరికీ విధించబడలేదని అనుకుంటాడు. ఆ శిక్ష తీవ్రత అటువంటిది మరి!

ప్రపంచంలో స్వార్థపరులైన నాయకులు, స్వార్థపరులైన వారి అనుయాయులు ఒండొకరి ప్రాణమిత్రులుగా ఉన్నారు. ఒకరింకొకరిని పొగడ్తల్లో ముంచెత్తుతుంటారు. ఒండొకరికి అండగా ఉంటారు. కాని పరలోకంలో ఒండొకరిని ద్వేషించుకుంటారు. ఒండొకరిని కఠినాతి కఠిన శిక్షకు గురిచేయాలనుకుంటారు.

40. నిశ్చయంగా ఎవరు మా సూచనలను అసత్యాలంటూ కొట్టివేసి, వాటిపట్ల దురహంకారం ప్రదర్శించారో వారికోసం ఆకాశ ద్వారాలు తెరువబడవు. సూది రంధ్రంలో నుండి ఒంటె దూరిపోవటం సంభవం కానంత వరకూ ఇది జరగని పని. నేరస్తులకు మేము ఇచ్చే ప్రతిఫలం ఇలాగే ఉంటుంది. 41. ఇక నరకమే వారి పరుపు, నరకమే వారి దుప్పటి అయి ఉంటుంది. దుర్మార్గుల కొరకు మా వద్ద ఇలాంటి ప్రతిఫలమే ఉంటుంది. 42. మరెవరయితే విశ్వసించి, సదాచరణ చేశారో – మేము ప్రతి వ్యక్తి పైనా అతని శక్తికి తగిన బరువే మోపు తాము – అలాంటివారే స్వర్గవాసులు. వారందులో కలకాలం ఉంటారు. 43. వారి అంతర్యాలలో ఏ కాస్త కల్మషం ఉన్నా దానిని మేము తీసి వేస్తాము. వారికి దిగువన సెలయేరులు ప్రవహిస్తూ ఉంటాయి. వారిలా అంటారు: 'మమ్మల్ని ఇక్కడి వరకూ చేర్చిన దైవానికే సర్వస్తోత్ర ములు. దేవుడే గనక మాకు మార్గ దర్శకత్వం వహించి ఉండకపోతే, మేము సన్మార్గం పొంది ఉండేవాళ్ళం కాము. నిశ్చయంగా మా ప్రభువు తరఫు సందేశహరులు సత్యం తీసుకువచ్చారు.' అప్పుడు పిలుపు విన వస్తుంది: 'ఇదిగో, స్వర్గం. మీరు చేసు కున్న కర్మలకు బదులుగా మీరు దీనికి వారసులయ్యారు.'

اِنَّ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَاسْتَكْبَرُوْا
عَنْهَا لَا تُفَتَّحُ لَهُمْ اَبْوَابُ السَّمَآءِ وَلَا
يَدْخُلُوْنَ الْجَنَّةَ حَتّٰى يَلِجَ الْجَمَلُ فِيْ
سَمِّ الْخِيَاطِ ؕ وَكَذٰلِكَ نَجْزِي
الْمُجْرِمِيْنَ ﴿۴۰﴾ لَهُمْ مِّنْ جَهَنَّمَ مِهَادٌ وَّ
مِنْ فَوْقِهِمْ غَوَاشٍ ؕ وَكَذٰلِكَ نَجْزِي
الظّٰلِمِيْنَ ﴿۴۱﴾ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ لَا نُكَلِّفُ نَفْسًا اِلَّا
وُسْعَهَآ ۫ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ
فِيْهَا خٰلِدُوْنَ ﴿۴۲﴾ وَنَزَعْنَا مَا فِيْ
صُدُوْرِهِمْ مِّنْ غِلٍّ تَجْرِيْ مِنْ تَحْتِهِمُ
الْاَنْهٰرُ ۚ وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ
هَدٰىنَا لِهٰذَا ۟ وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَآ
اَنْ هَدٰىنَا اللّٰهُ ۚ لَقَدْ جَآءَتْ رُسُلُ
رَبِّنَا بِالْحَقِّ ؕ وَنُوْدُوْٓا اَنْ تِلْكُمُ
الْجَنَّةُ اُوْرِثْتُمُوْهَا بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۴۳﴾

దేవుని సందేశహరులకు వ్యతిరేకంగా సంబోధితులలో అహంకారభావం జనించటానికి కారణమేమిటి? అనేది ఒక ప్రశ్న. కారణమేమిటంటే సందేశ ప్రదాత వైపు కేవలం నిదర్శనం(ఆధారం) ఉంటుంది. సంబోధితుని వైపు భౌతిక వైభవాలుంటాయి. సందేశ ప్రదాత నిదర్శనమనే పునాదిపై నిలబడి ఉంటాడు. అతని సంబోధితుడు ప్రాపంచిక వస్తువులపై నిలబడి ఉంటాడు. నిదర్శన(ఆధార) బలం కంటికి కానరాదు. భౌతిక బలం కంటికి కానవస్తుంది. ఈ వ్యత్యాసమే జనులలో గర్వం పెంచుతుంది. జనులు సత్యసందేశ ప్రదాతను తమ కన్నా అల్పుడు అని భావిస్తారు.

ఇలాంటి వారు దైవకారుణ్యంలో ప్రవేశించటం అసంభవం. ఒక ఒంటె సూది రంధ్రంలో జొరబడటం ఎంత అసంభవమో ఇదీ అంతే. వారు దైవాన్ని విస్మరించారు. అందుకే దేవుడు కూడా వారిని ఉపేక్షించాడు. దేవుడు తన సందేశ హరుని ద్వారా తన సూచనలు కొన్నింటిని చూపించాడు. దేవుడు వారి ముందు నిదర్శనాల రూపంలో తేజరిల్లాడు. కాని వారు వాటిని పట్టించుకోలేదు. వారు దైవ నిదర్శనాల ముందు తలవంచటానికి నిరాకరించారు. ఇలాంటివారు దైవ కారుణ్యంలో ఎలా ప్రవేశించగలుగుతారు?

ఇహలోకంలో పరస్పరం స్నేహితులుగా ఉన్న నరకవాసులు అక్కడ మాత్రం ఒండొకరిని ద్వేషించుకుంటారు. ఒకరింకొకరికి శాపనార్థాలు పెడతారు. అయితే స్వర్గ వాతావరణం దీనికి పూర్తిగా భిన్నం. అక్కడ అందరి హృదయాలు ఒండొకరి శ్రేయస్సును కోరుకుంటూ ఉంటాయి. పరస్పరం ప్రేమైక భావాలు కలిగి ఉంటాయి.

దుష్టుల తదుపరి జీవితం వర్ణనాతీతం. వారి ఆంతర్యం శోక సంతప్త శ్మశానవాటికలా ఉంటుంది. వారి గత జీవితం వారికొక చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుంది. మరోవైపున సజ్జనులు సుఖసౌఖ్యాలలో ఓలలాడుతూ ఉంటారు. వారి అధరాలు దేవుని పవిత్రతను కొనియాడుతూ ఉంటాయి. వారు సత్య ధర్మ ధ్వజవాహకుల శుభవార్తను తలచుకుని సంతోషిస్తూ ఉంటారు. సత్య సందేశహరులకు సహాయపడే సద్బుద్ధిని ఇచ్చి దేవుడు తమకు మహోపకారం చేశాడని భావిస్తూ ఉంటారు.

44. ఆ తరువాత స్వర్గవాసులు నరకవాసులను కేకవేసి అంటారు : 'మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాన్ని మేము సత్యమైనదిగా పొందాము. మరి మీరు కూడా మీ ప్రభువు వాగ్దానాన్ని సత్యంగా

وَنَادَىٰ أَصْحَابُ الْجَنَّةِ أَصْحَابَ النَّارِ
أَنْ قَدْ وَجَدْنَا مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا
فَهَلْ وَجَدْتُمْ مَا وَعَدَ رَبُّكُمْ حَقًّا

పొందారా?'దానికివారు 'అవున'ంటారు. అప్పుడు ప్రకటించే వాడొకడు వారి మధ్యన ఇలా ప్రకటిస్తాడు :'దుర్మార్గులపై దేవుని శాపం పడుగాక!' 45. వారు దైవమార్గం నుండి (ప్రజలను) అడ్డుకునే వారు. అందులో వక్రతను అన్వేషించే వారు. ఇంకా వారు పరలోకాన్ని త్రోసి పుచ్చేవారు.

قَالُوا نَعَمْ ۚ فَأَذَّنَ مُؤَذِّنٌ بَيْنَهُمْ أَن
لَّعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ ﴿٤٤﴾ الَّذِينَ
يَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ وَيَبْغُونَهَا
عِوَجًا وَهُم بِالْآخِرَةِ كَافِرُونَ ﴿٤٥﴾

---

ఈ సూక్తులపై ప్రాచీన కాలపు అరబ్బులు ఒక ప్రశ్నను లేవనెత్తారు. స్వర్గ నరకాలు ఒండొక దానికి బహు దూరాన ఉంటాయి. స్వర్గం ఆకాశాలపై ఉండగా, నరకం పాతాళంలో ఉంటుంది. మరలాంటప్పుడు స్వర్గవాసుల శబ్దం నరకవాసులకు ఎలా వినబడుతుంది? అన్నదే ఆ ప్రశ్న. దూరదర్శన్, దూరవాణి గల ఈ యుగంలో ఈ ప్రశ్న ఒక ప్రశ్నే కాదు. తనకు కొన్ని వేల కిలోమీటర్ల దూరాన ఉన్న మనిషిని ఈ రోజు చూడటం, అతను చెప్పేది వినటం చాలా సులభం. ప్రాచీన కాలంలో అర్థమవని ఒక విషయం ఈనాడు అనుభవపూర్వకంగా అర్థమయింది. దీన్ని బట్టి బోధపడేదేమంటే ఖుర్ఆన్‌లోని ఒక విషయం ఈనాటి పరిజ్ఞానం వెలుగులో అర్థమవకపోతే అదొక అనూహ్య విషయమని తీర్పు ఇవ్వకూడదు. విజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత ఆ విషయం మనకు సులువుగా బోధపడవచ్చు.

మనిషి ఏ విషయంలోనయినాసరే సీరియస్‌గా ఆలోచించినపుడే తత్సంబంధితమైన ఆధారాలు, నిదర్శనాలను అవగతం చేసుకోగలుగుతాడు. పరలోకానికి అసలు ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వని వారికి పరలోకం గురించి ఎలాంటి ఆధారాలు చూపినా వారు దానిని గ్రహించరు. వారు రకరకాల ఆక్షేపణలను లేవనెత్తి వారు ఖుద్దుగా సందేహంలో పడటమే గాకుండా, ఇతరులను కూడా సందేహానికి లోను చేస్తారు. ఇలాంటి వారు దేవుని దృష్టిలో మహాపరాధులు. వారు ఈ లోకంలో తమను దైవానుగ్రహానికి పాత్రులమని ఎన్ని గొప్పలు చెప్పుకున్నా పరలోకంలో మాత్రం వారు దేవునిచే ధూత్కరించబడతారు.

ఏదైనా ఆధారం(నిదర్శనం) ఎంత ప్రబలంగా, తిరుగులేనిదిగా ఉన్నప్పటికీ ఏదో ఒక సాకుచెప్పి, దాని సత్యతను సందేహాస్పదం చేసే అవకాశం మనిషికి ఎల్లప్పుడూ ఉంటుంది. జన సామాన్యం ఒక నిజమైన నిదర్శనానికి – ఒక సందేహాస్పద విషయానికి మధ్య వ్యత్యాసం కనుగొనలేదు. అందువల్ల వారు ఇలాంటి

మాటల్ని విని సత్యానికి దూరమైపోతుంటారు. అయితే విషయాన్ని అర్థం చేసుకునే తెలివితేటలు ఉండి కూడా ఈ విధమైన సందేహాలను, అనుమానాలను సృష్టించి జనులను పెడత్రోవ పట్టించేవారు అంతిమ దినాన దైవానుగ్రహాల నుండి బహుదూరాన విసరి వేయబడతారు.

46. ఆ ఇరువర్గాల మధ్య ఒక అడ్డు (గోడ) ఉంటుంది. ఎత్తయిన ప్రదేశం (ఆరాఫ్)పై కొంతమంది ఉంటారు. వారు ప్రతి ఒక్కరినీ వారి ఆనవాళ్ళను బట్టి గుర్తుపడతారు. వారు స్వర్గవాసులను పిలుస్తూ, 'మీకు శాంతి కలుగుగాక! (సలామున్ అలైకుమ్)' అంటారు. వారింకా స్వర్గంలో ప్రవేశించలేదుగాని, దానిని ఆశించే అభ్యర్థులై ఉంటారు. 47. నరకవాసులపై వారి దృష్టిని మరల్చ బడినప్పుడు, 'మా ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గ జనులలో చేర్చకు' అని ప్రార్థి స్తుంటారు. 48. ఇంకా ఆరాఫ్ వారు, అనేకమంది నరకవాసులను వారి ఆన వాళ్ళ ఆధారంగా కేకవేసి, 'మీరు కూడ గట్టిన ముఠాలు గానీ, మీ బడాయి పోకడగానీ మీకు పనికి రాలేదే! 49. ఎలాంటి దైవ కారుణ్యం లభించదని మీరు ఒట్టేసుకుని మరీ చెబుతూ ఉండేది వీరి గురించే కదూ! (ఇప్పుడు వారికి ఎలాంటి స్వాగత సత్కారాలు లభిస్తు న్నాయో మీరే చూడండి!)' "స్వర్గంలో ప్రవేశించండి. ఇక మీకు ఎలాంటి భయం ఉండదు. దుఃఖమూ ఉండదు."

وَبَيْنَهُمَا حِجَابٌ ۚ وَعَلَى الْأَعْرَافِ
رِجَالٌ يَعْرِفُونَ كُلًّا بِسِيمَاهُمْ ۚ وَنَادَوْا
أَصْحَابَ الْجَنَّةِ أَنْ سَلَامٌ عَلَيْكُمْ ۚ لَمْ
يَدْخُلُوهَا وَهُمْ يَطْمَعُونَ ﴿٤٦﴾ وَإِذَا
صُرِفَتْ أَبْصَارُهُمْ تِلْقَاءَ أَصْحَابِ
النَّارِ قَالُوا رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ
الْقَوْمِ الظَّالِمِينَ ﴿٤٧﴾ وَنَادَىٰ أَصْحَابُ ع
الْأَعْرَافِ رِجَالًا يَعْرِفُونَهُمْ بِسِيمَاهُمْ
قَالُوا مَا أَغْنَىٰ عَنْكُمْ جَمْعُكُمْ وَمَا كُنْتُمْ
تَسْتَكْبِرُونَ ﴿٤٨﴾ أَهَٰؤُلَاءِ الَّذِينَ
أَقْسَمْتُمْ لَا يَنَالُهُمُ اللَّهُ بِرَحْمَةٍ ۚ
ادْخُلُوا الْجَنَّةَ لَا خَوْفٌ عَلَيْكُمْ وَلَا
أَنْتُمْ تَحْزَنُونَ ﴿٤٩﴾

ప్రపంచంలో దైవానుగ్రహాలతో పాటు, దేవుని తరఫున వచ్చిన కష్టాలు కడ గండ్లకు అవిశ్వాసులు, ముస్లింలు సమానంగా లోనవుతుంటారు. కాని పరలోకంలో అలా జరగదు. అక్కడ వాటికి మధ్య 'అడ్డు' ఏర్పరచబడుతుంది. అక్కడ విశ్వాసులకు లభించే వరాల సువాసన అవిశ్వాసులకు ఏమాత్రం సోకదు. అలాగే అవిశ్వాసులకు కలిగే బాధల ప్రభావం స్వర్గవాసులకు ఎంత మాత్రం సోకదు.

అరబీ భాషలో 'అరఫ్' అంటే ఎత్తైనది అని అర్థం. 'ఆరాఫ్ వారు' అంటే ఎత్తైన ప్రదేశంలో ఉన్నవారని అర్థం. అంటే వివిధ కాలాల్లో ప్రజలకు సత్య సందేశం అందజేసిన ప్రవక్తల, సందేశప్రదాతల వర్గం అన్నమాట! ప్రళయదినాన అందరి లెక్క తీసుకోబడినపుడు, తన పరిణామం ఏమిటో ప్రతి ఒక్కరికీ తెలిసి పోయినపుడు, ప్రపంచంలో సత్య సందేశ ప్రదాత చెప్పే మాటలు అక్షర సత్యమని రుజువైనపుడు– అప్పుడు ప్రతి సత్య సందేశ ప్రదాత తన జాతి వారిని ఉద్దేశించి ప్రసంగిస్తాడు. దైవాజ్ఞననుసరించి పరలోకంలో వారి కొరకు ఎత్తయిన వేదిక ఏర్పరచబడుతుంది. దానిపై నిలబడి వారు తొలుత తమను విశ్వసించిన వారి నుద్దేశ్యించి ఉపన్యసిస్తారు. వారప్పటికి ఇంకా స్వర్గంలో ప్రవేశించి ఉండరు. అయితే తమకు స్వర్గం లభించగలదన్న ఆశాభావంతో ఉంటారు. ఆ తరువాత వారి దృష్టి తమను త్రోసి పుచ్చిన వారి వైపునకు మళ్ళించబడుతుంది. వారు వారి దుస్థితిని చూసి, సంపూర్ణ దాస్య గుణం కారణంగా అప్రయత్నంగా 'ప్రభూ!' మమ్మ దుర్మార్గు లలో చేర్చకు' అనంటారు. వారు తిరస్కారుల నాయకమన్యులను వారి వాలకం చూసి గుర్తపడతారు. వారితో ఇలా అంటారు: 'చూశారా! మీరు ఏ మంది మార్బలాన్ని, ఏ సాధన సంపత్తులను చూసుకుని గర్వాతిశయంతో విర్రవీగారో, వేటి మూలంగా మీరు మా సత్య సందేశాన్ని త్రోసిపుచ్చారో అవి ఈ రోజు మీకే విధంగానూ పనికి రాలేదు'.

సత్యాన్ని త్రోసిపుచ్చేవారు తమ కాలం నాటి 'వ్యవస్థ' అండదండలతో పెచ్చరిల్లి పోతుంటారు. ఇహలోకంలో వారి పరిస్థితి బలోపేతంగా ఉంటుంది. అదే సమయంలో సత్య సందేశ ప్రదాతలను సమర్థించిన వారికి అడుగడుగునా కష్టాలే ఎదురవుతుంటాయి. అందువల్ల సత్య తిరస్కారులు సత్యామృతాన్ని ఆస్వాదించిన శుభాత్ములను చూసి ఎగతాళి చేస్తుంటారు. దేవుని స్వర్గ వనాలలో ప్రవేశించేది వీళ్ళేనా!?' అని పరిహసిస్తారు. ఎత్తయిన ప్రదేశంలో ఉన్నవారు ప్రళయదినాన ఇలాంటి తిరస్కారులను ఉద్దేశించి, 'ఇప్పుడు చూడండి! యదార్థం ఏమిటి? దానిని గురించి మీరు అనుకున్న దేమిటి? ఎట్టకేలకు సాఫల్యం పొందినదెవరు? పరాభవం పాలైన వారెవరు?' అని ప్రశ్నిస్తారు.

50. నరకవాసులు స్వర్గవాసులను కేక వేసి, ‘మాపైన కాస్త నీరయినా పడ వెయ్యండి లేదా దేవుడు మీకు ఆహారంగా ప్రసాదించిన దానిలో నుండైనా కొద్దిగా ఇటు విసరండి’ అని ప్రాధేయపడతారు. వారిలా అంటారు : ‘దేవుడు ఈ రెండింటిని కూడా సత్య తిరస్కారుల కోసం నిషేధించాడు.’ 51. వారు తమ మత ధర్మాన్ని ఒక ఆటగా, వినోద వస్తువుగా చేసుకున్నారు. ప్రాపంచిక జీవితం వారిని మభ్యపెట్టింది. కనుక వారు ఈనాటి సమావేశాన్ని మరచిపోయినట్లే, ఇంకా వారు మా సూచనలను తిరస్కరించినట్లే ఈ రోజు మేము వీళ్ళను మరచి పోతాము.

وَنَادٰٓى اَصْحٰبُ النَّارِ اَصْحٰبَ الْجَنَّةِ
اَنْ اَفِيْضُوْا عَلَيْنَا مِنَ الْمَآءِ اَوْ مِمَّا
رَزَقَكُمُ اللّٰهُ ۭ قَالُوْٓا اِنَّ اللّٰهَ حَرَّمَهُمَا
عَلَى الْكٰفِرِيْنَ ۝ الَّذِيْنَ اتَّخَذُوْا
دِيْنَهُمْ لَهْوًا وَّلَعِبًا وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ
الدُّنْيَا ۚ فَالْيَوْمَ نَنْسٰىهُمْ كَمَا نَسُوْا لِقَاۗءَ
يَوْمِهِمْ هٰذَا ۙ وَمَا كَانُوْا بِاٰيٰتِنَا
يَجْحَدُوْنَ ۝

ప్రపంచం రెండు రకాల ఆహార వస్తువుల విస్తరి. ఒకటి: ప్రాపంచికమైనది. రెండు: పారలౌకికమైనది. ఒక వ్యక్తి ఎలాంటి వాడంటే; అతను ఎంత సేపటికీ తన ఎదుగుదలను చూసుకుని ఆత్మ తృప్తి చెందుతూ ఉంటాడు. ప్రాపంచిక తళుకుబెళుకులు తన చుట్టూ చేరి ఉండటం చూసి ముసి ముసి నవ్వులు చిందిస్తాడు. ప్రాపంచిక సాధన సంపత్తులకు యజమాని అయి తనను గొప్ప విజేతగా భావించుకుంటాడు. ఇలాంటి వ్యక్తి దైవాన్ని, పరలోకాన్ని మరచిపోయి ఉంటాడు. అతని ముందు ఎప్పుడన్నా దేవుని ప్రస్తావన వచ్చినా దానికి ఏ మాత్రం ప్రాముఖ్యం ఇవ్వడు. తన దృష్టిలో దాన్నొక ఆటగా, తమాషాగా భావిస్తాడు.

ఇలాంటి వ్యక్తికి పరలోక వరాలలో ఎలాంటి భాగం ఉండదు. అతను తన లోపల ప్రాపంచిక ఆహారంతో మాత్రమే జీవించి ఉండే ఆత్మను పోషించాడు. అలాంటప్పుడు అతని ఆత్మకు పరలోక ఉపాధి ఎలా ప్రాప్తమవుతుంది?

మరో వ్యక్తి అగోచర వాస్తవాలలో లీనమై ఉండేవాడు. అతని ఆత్మ పరలోక స్మరణ ద్వారా తృప్తి నొందేది. అతను దైవ భావనలోనే జీవించేవాడు, దేవుని వాతావరణంలోనే ఊపిరి పీల్చేవాడు. ఇలాంటి మనిషి కోసమే పరలోకం వడ్డించిన విస్తరిగా తయారవుతుంది. అతను స్వర్గ వనాలలో తన జీవన సామగ్రిని పొందుతాడు.

దేవుని ప్రపంచంలో మనిషి దైవాన్నే ఎందుకు విస్మరిస్తాడు? ఎందుకంటే దేవుడు నిదర్శనాల ద్వారానే ముందుకు వస్తాడు. వాటి గురించి ఆలోచిస్తేనేగాని అవి బుర్రకెక్కవు. కాగా; ప్రపంచంలోని వస్తువులు మనిషి కళ్ళెదుట సమస్తహంగులతో కదలాడుతూ ఉంటాయి. మనిషి బాహ్య వస్తువులను చూసి పడిపోతాడు. కాని దేవుని సంకేత ప్రాయమైన నిదర్శనాలను మాత్రం ఉపేక్షిస్తాడు. అయితే ఇలాంటి ఆచరణ ప్రాపంచిక మూల్యంపై పరలోకాన్ని వదులుకోవటం వంటిదే. మరణానికి ముందు పరలోక జీవితాన్ని విస్మరించినవాడు మరణానంతర జీవితంలో పరలోకానికి నోచుకోకుండా పోతాడు.

ప్రపంచంలో సత్యాన్ని ఉపేక్షించటం వల్ల మనిషికి ఎలాంటి నష్టం వాటిల్లక పోవచ్చు. సత్యం వెనుక ఉన్న దైవిక శక్తులు కూడా అగోచరంగా ఉన్నందున అవి అతనికి కానరావు. పరిస్థితుల ఈ స్వరూపం అతన్ని మోసంలో పడవేస్తుంది. ఈ విధంగా సత్యాన్ని ఉపేక్షించిన వారు, దేవుడు కూడా పరలోకంలో తమను ఉపేక్షించే ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారు.

52. మేము వారి వద్దకు ఒక గ్రంథాన్ని తీసుకువచ్చాము. దానిని మేము జ్ఞానం ఆధారంగా సవివరమయినదిగా చేశాము. విశ్వసించిన వారి కొరకు దానిని మార్గదర్శనంగా, కారుణ్యంగా కూడా చేశాము. 53. మరైతే ఇప్పుడు వారు, దాని విషయం సుస్పష్టం కావా లనేనా నిరీక్షిస్తున్నది? ఏ రోజున ఆ విషయం పొడసూపుతుందో, దానిపట్ల అలసత్వం ప్రదర్శించిన వారు ఇలా అంటారు : 'నిశ్చయంగా మా ప్రభువు యొక్క సందేశహరులు సత్యం తీసుకు వచ్చారు. ఇక ఇప్పుడు మా కొరకు సిఫారసు చెయ్యడానికి సిఫారసుదారులు ఎవరయినా ఉన్నారా? లేదా మమ్మల్ని మళ్లీ వెనక్కి పంపించటమయినా జరుగు తుందా – మేము పూర్వం ఆచరించిన

وَلَقَدْ جِئْنٰهُمْ بِكِتٰبٍ فَصَّلْنٰهُ عَلٰى عِلْمٍ
هُدًى وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٥٢﴾
هَلْ يَنْظُرُوْنَ اِلَّا تَاْوِيْلَهٗ ؕ يَوْمَ يَاْتِيْ
تَاْوِيْلُهٗ يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ
قَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ۚ
فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا لَنَآ اَوْ
نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ ؕ
قَدْ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا
كَانُوْا يَفْتَرُوْنَ ﴿٥٣﴾ ع ١٢

దానికి భిన్నంగా ఆచరించటానికి?'
యదార్థమేమిటంటే వీళ్లు తమను తాము
నష్టానికి గురి చేసుకున్నారు. వీళ్లు
కల్పించుకున్నదంతా వీళ్ల నుండి మటు
మాయమై పోయింది.

---

మరణానంతరం రాబోయే జీవితం గురించి ఖుర్‌ఆన్ సావధానపరుస్తుంది. పరలోకంలో ఎదురయ్యే లెక్కాచారం గురించి అది హెచ్చరిస్తుంది. కాని మనిషి జాగ్రత్త పడడు. ఖుర్‌ఆన్‌లోని ఈ సమాచారం వట్టి సమాచారం కాదు, అది జగతిలో తిరుగులేని యదార్థం. అయితే అది ఇంకా సంఘటన రూపంలో ముందుకు రాలేదు. ఇంకా అది భవిష్యత్తు తెరలోనే దాగి ఉంది. అందువల్ల అలసత్వానికి గురైన మనిషి ఇవన్నీ వట్టి మాటలేనని అనుకుంటాడు.

అయితే ఈ విషయాలు సర్వజ్ఞాని అయిన అల్లాహ్ తరఫు నుండి వచ్చినవి. తమ స్వభావాన్ని చెడగొట్టుకోకుండా ఉన్నవారు, తమ కళ్లపై కృత్రిమ ముసుగులు వేసుకోకుండా ఉన్నవారు దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ ప్రబోధనలను తమ అంతరాత్మ ప్రబోధంగా పొందుతారు. ఖుర్‌ఆన్ వారి కొరకు జీవితం మరియు నిశ్చయం యొక్క నిక్షేపంగా మారిపోతుంది.

ఇకపోతే ఖుర్‌ఆన్ చేసే హెచ్చరికలను ఖాతరు చేయనివారు; వారు ఎల్లకాలం అజాగ్రత్తలోనే పడిఉంటారు. కడకు ఆ నిశ్చయమైనది రానే వస్తుంది. ఆ సమయంలో మనిషి తనను నిరాశ్రయుడుగా భావిస్తాడు. తాను ఏ ఏ విషయాలను అత్యంత ముఖ్యమైనవిగా తలపోసేవాడో అవన్నీ అతనికి నిరర్థకమైనవిగా కానవస్తాయి. తాను వేటిని ఇంతకాలంగా నమ్ముకున్నాడో అవన్నీ అతన్ని వీడి పోతాయి. అతను ఏ ఏ వస్తువులపై ఆశలు పెట్టుకుని ఉండేవాడో అవన్నీ భ్రాంతి అని తేలిపోతాయి.

పరలోక వ్యవహారం నేడు ఒక సిద్ధాంతంగా మాత్రమే ఉంది. అది పైకి ఒక సంక్లిష్టమైన వ్యవహారంగా తోచదు. అందుకే మనిషి దాని గురించి సీరియస్‌గా ఆలోచించడు. కాని మరణానంతర జీవితంలో పరలోకం తన భయానక రూపంలో ప్రస్ఫుటం అయినప్పుడు, ప్రతి మనిషీ తాను అంతకు ముందు ఒప్పుకోని దానిని ఒప్పుకుంటాడు. ఒకప్పుడు ఆధారం(నిదర్శనం) భాషలో తెలుపబడిన విషయం తిరుగులేని వాస్తవమని, తాను దాని పట్ల అశ్రద్ధ కనబరచి ఘోర తప్పిదం చేశానని తెలుసుకుంటాడు.

మరోసారి తనను ప్రపంచానికి వాపసు పంపిస్తే పవిత్ర జీవితం గడుపుతానని కోరుకుంటాడు. కాని ఈ జీవితావకాశం ఎవరికీ మళ్ళీ లభించదు.

54. నిశ్చయంగా భూమ్యాకాశాలను ఆరు రోజులలో సృష్టించిన అల్లాహ్‌యే మీ ప్రభువు. తరువాత ఆయన అర్ష్ (సింహాసనం)పై ఆసీనుడయ్యాడు. ఆయనే రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. పగలు దానిని వెంబడించుకుంటూ వస్తుంది. ఆయనే సూర్యచంద్రులను, నక్షత్రాలను సృష్టించాడు. అవన్నీ ఆయన ఆజ్ఞకు లోబడి ఉన్నాయి. గుర్తుంచు కోండి! సృష్టించటంగానీ, శాసించటం గాని ఆయనకే చెల్లు. నిఖిల జగతికి స్వామి అయిన అల్లాహ్ ఎంతో శుభ కరుడు. 55. మీ ప్రభువును వేడుకోండి – కడు దీనంగా విలపిస్తూనూ, గోప్యం గానూ. నిశ్చయంగా ఆయన హద్దులను అతిక్రమించేవారిని ఇష్టపడడు. 56. భువిలో సంస్కరణ జరిగిన మీదట అరా చకాన్ని సృష్టించకండి. ఆయన్నే మొర పెట్టుకోండి–భయంతోనూ, ఆశతోనూ. నిశ్చయంగా దైవకారుణ్యం సదమ రవర్తనులకు సమీపంలోనే ఉంది.

إِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَ
الْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى
الْعَرْشِ ۚ يُغْشِي الَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ
حَثِيثًا ۙ وَّ الشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ
مُسَخَّرٰتٍ بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَ
الْأَمْرُ ۗ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِينَ ﴿٥٤﴾
اُدْعُوْا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً ۗ إِنَّهُ لَا
يُحِبُّ الْمُعْتَدِينَ ﴿٥٥﴾ وَلَا تُفْسِدُوْا فِي
الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا وَادْعُوْهُ
خَوْفًا وَّطَمَعًا ۗ إِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيبٌ
مِّنَ الْمُحْسِنِينَ ﴿٥٦﴾

---

భూమ్యాకాశాలను, వాటిలోని సమస్త వస్తువులను సృష్టించినవాడు అల్లాహ్‌యే. అయితే ఈ సృష్టించబడిన వస్తువులను చెల్లా చెదురుగా వదలివేయలేదు. ఆయన ఈ వస్తువులన్నింటినీ అత్యంత క్రమబద్ధంగా, తన వివేకవంతమైన వ్యవస్థ ననుసరించి పొందుపరిచాడు. ప్రతి వస్తువూ తాను నిర్దేశించిన విధంగా పనిచేసేలా వ్యవస్థీకృతం చేశాడు.

మానవుడు కూడా ఈ నిఖిల జగతిలో ఓ చిన్న భాగమే. మరి ఇటువంటి తీర్చిదిద్దబడిన జగతిలో అతని వైఖరి ఎలా ఉండాలి? లోకంలోని మిగతా వస్తువుల మాదిరిగానే ఉండాలి కదా!

విశ్వమండలంలోని వస్తువులన్నీ అత్యంత ఉత్తమరీతిలో తమను తాము దేవుని ప్రణాళికలో అంతర్లీనం చేసుకుని ఉన్నాయి. కనుక మానవుడు కూడా అత్యుత్తమమైన విధంగా తన్ను తాను ఈ ప్రణాళికాబద్ధమైన వ్యవస్థకు అప్పగించు కోవాలి. ఇక్కడ ఏ వస్తువూ తన నిర్ధారిత కక్ష్యను దాటిపోదు. కాబట్టి మానవుడు కూడా న్యాయం, సమత్వం వంటి పరిమితులను మీరి పోకుండా ఉండటం అనివార్యం. పైగా మానవుడు విచక్షణా జ్ఞానం, చైతన్యం ఉన్న జీవి. కాబట్టి అతని అంకిత భావం కూడా అదే స్థాయిలో ఉండాలి. ఒక దాసుడు తన సృష్టికర్తను, యజమానిని మొరపెట్టుకునే విధంగానే అతను దైవాన్ని వేడుకోవాలి.

దాసుని అతి గొప్ప సాఫల్యం ఏమిటంటే అతనికి దైవ కారుణ్యం ప్రాప్తిం చాలి. అయితే ఈ భాగ్యం అందరికీ ప్రాప్తమవదు. తమను తాము పూర్తిగా దైవానికి అంకితం చేసుకుని జీవించే వారికి, కేవలం ఆయన్నే వేడుకునే వారికి, ఆయన సమక్షంలో కడుదీనంగా విలపించే వారికి, ఆయన పైనే పూర్తిగా నమ్మకం ఉంచిన వారికి, ఆయనకు మాత్రమే భయపడి జీవించే వారికి ఈ భాగ్యం ప్రాప్తిస్తుంది. ఇలాంటివారే నిజంగా దైవసామీప్యం కోరిన వారలు. అందుకే దేవుడు కూడా వీరికి తనకు సమీపంలో చోటిచ్చాడు.

وَهُوَ الَّذِي يُرْسِلُ الرِّيَاحَ بُشْرًا بَيْنَ
يَدَيْ رَحْمَتِهِ ۖ حَتَّىٰ إِذَا أَقَلَّتْ
سَحَابًا ثِقَالًا سُقْنَاهُ لِبَلَدٍ مَّيِّتٍ
فَأَنزَلْنَا بِهِ الْمَاءَ فَأَخْرَجْنَا بِهِ مِن كُلِّ
الثَّمَرَاتِ ۚ كَذَٰلِكَ نُخْرِجُ الْمَوْتَىٰ لَعَلَّكُمْ
تَذَكَّرُونَ ﴿٥٧﴾ وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ
نَبَاتُهُ بِإِذْنِ رَبِّهِ ۖ وَالَّذِي خَبُثَ لَا

57. తన కారుణ్యానికి ముందుగా గాలులను శుభవార్త సూచనగా పంపేవాడు ఆయనే. తరువాత అవి బరువైన మేఘాలను ఎత్తుకున్నప్పుడు, మేము వాటిని నిర్జీవంగా ఉన్న ప్రదేశం వైపునకు నెడతాము. తద్వారా వర్షం కురిపిస్తాము. ఆ తరువాత అన్ని రకాల పండ్లను ఉత్పన్నం చేస్తాము. ఇదే విధంగా మేము మృతులను కూడా వెలికి తీస్తాము – మీరు గుణపాఠం గ్రహిస్తారని (మీకు ఇదంతా విపులీకరిస్తున్నాము). 58. సారవంతమైన భూమి తన ప్రభువు అనుజ్ఞతో మంచి దిగు

يَخْرُجُ اِلَّا نَكِدًا ۗ كَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ﴿٥٨﴾ ع

బడినే ఇస్తుంది. నిస్సారమైన నేల నుండి వచ్చే దిగుబడి చాలా తక్కువగానే ఉంటుంది. ఈ విధంగా మేము కృత జ్ఞత చూపే జనులకు మా సూచనలను పలు కోణాల నుండి విశదపరుస్తూ ఉంటాము.

---

దేవుడు ప్రపంచాన్ని చేసిన వైనం ఎలా ఉందంటే అందలి భౌతిక సంఘ టనలెన్నో ఆధ్యాత్మిక కోణాలకు ఉపమానంగా పరిణమించాయి.

ఎక్కడైనా వర్షం కురిసినపుడు ఆ ప్రదేశంలోని ప్రతి భాగానికి దాని నీరు చేరుతుంది. కాని ఆ నీటిని పీల్చి లబ్ధిపొందే గుణం మాత్రం నేలల్లో వేర్వేరుగా ఉంటుంది. ఒక భూభాగానికి నీరు అందగానే అది పులకిస్తుంది. నవనవలాడే పచ్చిక బయళ్ళు ఉత్పన్నమవుతాయి. మరో భూభాగం వర్షపు నీటిని గ్రహించి కూడా బంజరుగానే పడి ఉంటుంది. అక్కడ ముళ్ల వృక్షాలు తప్ప మరేమీ ఉండవు.

దేవుని తరఫున 'మార్గదర్శకత్వం' రూపంలో అవతరించే ఆధ్యాత్మిక వర్షం పరిస్థితి కూడా ఇటువంటిదే. ఆ సన్మార్గ సందేశం ప్రతి మనిషికీ చేరుతుంది. కాని దాని వల్ల లాభం చేకూరడమనేది ఆయా వ్యక్తుల శక్తి సామర్థ్యాలను బట్టి ఉంటుంది. సత్య స్వీకార గుణం ఉన్న వ్యక్తి ఆ సందేశం ద్వారా పూర్తిగా లబ్ధి పొందుతాడు. తద్వారా అతనికి ఓ నూతన జీవితం లభిస్తుంది. అతనిలోని సహజ శక్తులు ఒక్క సారిగా జీవం పోసుకుంటాయి. మహోన్నత ప్రభువుతో అతనికి సంబంధం ఏర్పడు తుంది. ఎండి బీటలు వారిన అతని మనోక్షేత్రంలో దైవ భావనల పూవనం వికసిస్తుంది.

తన సహజ గుణాన్ని కోల్పోయిన వ్యక్తి పరిస్థితి తద్భిన్నంగా ఉంటుంది. సన్మార్గ వర్షం పుష్కలంగా వర్షించినప్పటికీ అతనికి ఎట్టి ప్రయోజనం చేకూరదు. దాని తరువాత కూడా అతను పూర్వం ఉన్నట్లే ఉంటాడు. ఒకవేళ అతని మనోభూమిలో ఏవైనా మొక్కలు మొలకెత్తినా అవి ముళ్ల మొక్కలు, కలుపు మొక్కలై ఉంటాయి. సన్మార్గ జల్లు కురిసిన తరువాత అతనిలో అసూయ, ఓర్వలేనితనం, గర్వం, వితండ వాదన, సత్య విరోధం వంటి భావాలు జనిస్తాయి. సత్యాన్ని సమర్థించే సద్గుణం మాత్రం జనించదు.

వర్షపు నీటిని గ్రహించటానికి నేల పొడిగా, మెత్తగా ఉండాలి. లేకుంటే నీరు దాని ఉపరితలం నుండే వెళ్ళిపోతుంది. అది లోపలికి దిగదు. దేవుని మార్గ దర్శకత్వం కూడా ఇంతే. సన్మార్గాన్ని గ్రహించాలన్న తహతహ, దాహం ఉన్నవాడే

దానిని తనివి తీరా ఆస్వాదిస్తాడు. దేవుని మార్గ దర్శకత్వం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించేవాని, తన హృదయంలో దైవేతరులకు చోటు కల్పించి ఉన్నవాని వద్దకు దేవుని మార్గదర్శకత్వం వచ్చినప్పటికీ అతని హృదయాంతరాళాల్లో అది జొరబడదు. అది అతని ఆత్మకు శక్తినిచ్చే టానిక్కుగా ఉపయోగపడదు. అది అతనిలోని మనోక్షేత్రాన్ని తడిపి, అందులో దేవుని వనాన్ని మొలకెత్తించదు.

59. మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపాము. అతనిలా అన్నాడు: 'ఓ నా జాతి వారలారా! దైవాన్ని ఆరా ధించండి. ఆయన తప్ప మీకు మరో దేవుడు లేడు. ఒక మహా దినమున మీపై విరుచుకుపడే ఆపద గురించి నేను భయపడుతున్నాను.' 60. దానికి అతని జాతి పెద్దలు, 'నీవు స్పష్టమయిన మార్గ భ్రష్టతకు లోనై ఉన్నట్లు మేము చూస్తు న్నాము' అన్నారు. 61. నూహ్ చెప్పాడు: 'నా జాతి సోదరులారా! నాలో ఎటు వంటి మార్గవిహీనతా లేదు. నేను సర్వ లోక ప్రభువు తరఫున పంపబడిన సందేశహరుణ్ణి. 62. మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తున్నాను. మీ మేలును కోరుకుంటున్నాను. మీరెరుగని ఎన్నో విషయాలు నాకు దేవుని తరఫున తెలుస్తున్నాయి. 63. ఏమిటి, మిమ్మల్ని సావధానపరచటానికి, తద్వారా మీరు జాగ్రత్తపడటానికి, ఆపైన మీరు కరుణించబడటానికి, మీ ప్రభువు యొక్క జ్ఞాపికను స్వయంగా మీలో నుండే ఒక వ్యక్తి మీ వద్దకు తీసుకురావటం మిమ్మల్ని ఆశ్చర్యానికి లోను చేసిందా?' 64. ఏమైనప్పటికీ వారతనిని అసత్యవాది

لَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَقَالَ
يَٰقَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ
غَيْرُهُ إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ
يَوْمٍ عَظِيمٍ ﴿٥٩﴾ قَالَ الْمَلَأُ مِن قَوْمِهِ
إِنَّا لَنَرَىٰكَ فِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿٦٠﴾ قَالَ
يَٰقَوْمِ لَيْسَ بِي ضَلَٰلَةٌ وَلَٰكِنِّي رَسُولٌ
مِّن رَّبِّ الْعَٰلَمِينَ ﴿٦١﴾ أُبَلِّغُكُمْ رِسَٰلَٰتِ
رَبِّي وَأَنصَحُ لَكُمْ وَأَعْلَمُ مِنَ اللَّهِ مَا لَا
تَعْلَمُونَ ﴿٦٢﴾ أَوَعَجِبْتُمْ أَن جَآءَكُمْ
ذِكْرٌ مِّن رَّبِّكُمْ عَلَىٰ رَجُلٍ مِّنكُمْ
لِيُنذِرَكُمْ وَلِتَتَّقُوا وَلَعَلَّكُمْ
تُرْحَمُونَ ﴿٦٣﴾ فَكَذَّبُوهُ فَأَنجَيْنَٰهُ
وَالَّذِينَ مَعَهُ فِي الْفُلْكِ وَأَغْرَقْنَا

الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۭ اِنَّهُمْ كَانُوْا قَوْمًا عَمِيْنَ ۝64

అంటూ త్రోసిపుచ్చారు. తరువాత మేము నూహ్‌ను, అతనితో పాటు పడవలో ఉన్నవారిని కాపాడాము. మా సూచనలను అబద్ధంగా చిత్రీకరించిన వారందరినీ ముంచివేశాము. నిశ్చయంగా వారు మరీ గుడ్డి జనులు.

---

దైవప్రవక్త హ(జ్రత్ ఆదమ్(అ) తరువాత దాదాపు వెయ్యేండ్ల వరకు ఆదం సంతతి అంతా దేవుని ఏకత్వంపై స్థిరంగా ఉండింది. హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్(ర) కథనం ప్రకారం, ఆ తరువాతి వారు తమ పూర్వీకుల్లోని సజ్జనుల రూప చిత్రాలను తయారు చేశారు. వారిని చూసినప్పుడల్లా వారిలోని భక్తితత్పరత తమకు జ్ఞాపకం వస్తుందని, అది తమకు స్ఫూర్తి నిస్తుందని వారు భావించారు. అందుకే వారు వద్, సువా, యగూస్, యవూఖ్ నస్ర్ అనే మహనీయుల చిత్రాలను తయారు చేశారు. క్రమక్రమంగా ఆ మహనీయులు వారి మనసులలో ఆరాధ్య దైవాలుగా నిలిచిపోయారు. వీరు ప్రాచీన ఇరాక్ ప్రాంతంలో నివసించేవారు. వారిలో ఈ చెడుగు ప్రబలినపుడు దేవుడు వారి సంస్కరణ నిమిత్తం హ(జ్రత్ నూహ్(అ)ను ప్రవక్తగా చేసి పంపాడు. కాని వారు నూహ్(అ)ని తిరస్కరించారు. ఎంతగా నచ్చజెప్పినా వారు భయభక్తుల మార్గాన్ని అవలంబించేందుకు సిద్ధపడలేదు.

ఈ తిరస్కారానికి ప్రధాన కారణం; తమలాంటి ఒక సాధారణ మనిషి దైవ సందేశహరుడనని ప్రకటించటమే. వారు ఏ మహనీయులను తమ మార్గదర్శకులుగా ఊహించుకునేవారో, వారితో పోల్చుకున్నప్పుడు హ(జ్రత్ నూహ్(అ) చాలా సాదాసీదా మనిషిగా కనిపించారు. అందుకే ఆ జాతి వారు నూహ్(అ)ను త్రోసిపుచ్చారు. ఆఖరికి ఆయన్ని అవివేకిగా, మార్గ విహీనునిగా చిత్రీకరించటానికి కూడా వారు వెనుకాడలేదు. ఎందుకంటే వారి అభిప్రాయం ప్రకారం హ(జ్రత్ నూహ్(అ) పెద్దల మతం నుండి తిరిగిపోయారు! హ(జ్రత్ నూహ్(అ)లోని శ్రేయోభిలాషి గాని, ఆయన వెనుక ఉన్న నిదర్శనాలుగాని, ఆయనలోని నిజాయితీ తత్పరత గాని వారిని ఏ మాత్రం ప్రభావితం చేయలేకపోయాయి.

హ(జ్రత్ నూహ్(అ) సర్వ విధాల వారి దిద్దుబాటుకు ప్రయత్నించినప్పటికీ వారు దారికి రాలేదు. అందువల్ల ఆ జాతి వారు ముంచివేయబడ్డారు. వారి ఈ ముంపుకు ప్రధాన కారణం, వారు దైవ నిదర్శనాలను త్రోసిపుచ్చటమే. దేవుడు మానవునికి మనోనేత్రం ప్రసాదించటంలోని ప్రధాన ఉద్దేశం అతను 'నిదర్శనం' రూపంలో ఉన్న సత్యాన్ని తెలుసుకుంటాడనే. నిదర్శనం రూపంలో ఉన్న సత్యాన్ని

తెలుసుకోలేని వారు దేవుని దృష్టిలో కళ్ళుండి కూడా గుడ్డివారే. ఇలాంటి వారికి దైవకారుణ్యంలో ఎలాంటి భాగం ఉండదు.

65. ఇంకా– ఆద్ వైపునకు మేము వారి సహోదరుడైన హూద్‌ను పంపాము. అతనిలా అన్నాడు: 'నా జాతి వారలారా! దైవాన్ని ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో దైవం లేదు. ఏమిటి, మీరు భయపడరా?' 66. తిరస్కార వైఖరిని అవలంబించిన అతని జాతి సర్దారులు ఇలా అన్నారు: 'నీవు మాకు తెలివి తక్కువ దద్దమ్మలా కని పిస్తున్నావు. పైగా నీవు అబద్ధం పలుకు తున్నావని మా అనుమానం.' 67. హూద్ ఇలా నచ్చ జెప్పాడు: 'నా జాతి ప్రజలారా! నేను తెలివి తక్కువవాణ్ణి కాను. నేను లోకేశ్వ రుని తరఫున పంపబడిన ప్రవక్తను. 68. మీకు నా ప్రభువు సందేశాలను చేరవేస్తు న్నాను. మీరు నమ్మదగ్గ మీ శ్రేయోభి లాషిని. 69.ఏమిటి, మిమ్మల్ని సావధాన పరచటానికి స్వయంగా మీలో నుండే ఒక వ్యక్తి ద్వారా మీ వద్దకు మీ ప్రభువు తరఫున జ్ఞాపిక రావటం మిమ్మల్ని ఆశ్చర్య పరచిందా? జ్ఞాపకం చేసుకోండి! నూహ్ జాతి తరువాత ఆయన మిమ్మల్ని దానికి వారసులుగా చేశాడు. మీ దేహదారుఢ్యాన్ని ఇతోధి కంగా పెంచాడు. కాబట్టి మీపైన గల దైవానుగ్రహాలను స్మరించుకుంటూ ఉండండి – తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.'

وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۗ قَالَ يَٰقَوْمِ
اعْبُدُوا اللَّهَ مَا لَكُمْ مِنْ إِلَٰهٍ غَيْرُهُ ۚ
أَفَلَا تَتَّقُونَ ﴿٦٥﴾ قَالَ الْمَلَأُ الَّذِينَ
كَفَرُوا مِنْ قَوْمِهِ إِنَّا لَنَرَاكَ فِي
سَفَاهَةٍ وَإِنَّا لَنَظُنُّكَ مِنَ الْكَاذِبِينَ ﴿٦٦﴾
قَالَ يَٰقَوْمِ لَيْسَ بِي سَفَاهَةٌ وَلَٰكِنِّي
رَسُولٌ مِنْ رَبِّ الْعَالَمِينَ ﴿٦٧﴾ أُبَلِّغُكُمْ
رِسَالَاتِ رَبِّي وَأَنَا لَكُمْ نَاصِحٌ
أَمِينٌ ﴿٦٨﴾ أَوَعَجِبْتُمْ أَنْ جَاءَكُمْ
ذِكْرٌ مِنْ رَبِّكُمْ عَلَىٰ رَجُلٍ مِنْكُمْ
لِيُنْذِرَكُمْ ۚ وَاذْكُرُوا إِذْ جَعَلَكُمْ
خُلَفَاءَ مِنْ بَعْدِ قَوْمِ نُوحٍ وَزَادَكُمْ فِي
الْخَلْقِ بَصْطَةً ۖ فَاذْكُرُوا آلَاءَ اللَّهِ
لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٦٩﴾

హ|జ్రత్ నూహ్(అ) ఓడలో రక్షించబడిన విశ్వాసులలో, ఆయన మనవడైన ఇరమ్ ఒకడు. అతని సంతానం ద్వారా మానవ జాతి పరంపర ముందుకు సాగింది. వారు యమన్‌లో నివసించేవారు. ఆద్ జాతిగా వ్యవహరించబడేవారు. వీరు మొదట్లో హ|జ్రత్ నూహ్(అ) ధర్మంపై ఉండేవారు. వారిలో మార్గ విహీనత ప్రబలగానే దేవుడు హ|జ్రత్ హూద్(అ)ను వారిపై ప్రవక్తగా నియుక్తం చేశాడు. కాని ఆ జాతి నాయకుల దృష్టికి దైవప్రవక్త ఒక మామూలు మనిషిగా కనిపించారు. ఈ వ్యక్తి అబద్ధం చెబుతున్నాడని వారు భావించారు.

"నేను మీ శ్రేయోభిలాషిని, నమ్మదగ్గ వాడిని" అన్న ప్రవక్త పలుకుల ద్వారా విదితమయ్యేదేమిటంటే ధర్మబోధకునికి – సంబోధితులకు మధ్య ఉండే సంబంధం అనుపమమైనది. అది జాతీయ ప్రత్యర్థిలాంటిదో లేదా రాజకీయ ప్రతిపక్షం లాంటిదో కాదు. ఇది శ్రేయోభిలాష, నిజాయితీ తత్పరతతో పెనవేసుకున్న బంధం! సత్య సందేశ ప్రదాత (ధర్మ బోధకుడు) ఎల్లప్పుడూ సంబోధితుల శ్రేయాన్ని తీవ్రంగా అభిలషించాలి. అది తప్ప మరో భావన అతని మనసులో ఉండరాదు. సంబోధితుని తరఫున ఎలాంటి అవాంఛనీయ స్పందన వచ్చినా, సందేశ ప్రదాత ఆఖరి ఘడియ వరకూ అతని బాగోగులనే కోరుకోవాలి. తానిచ్చే ఈ సందేశాన్ని తన సందేశంగా భావించటంగాని, తాను ఇతరులకు ఉపకారం చేస్తున్నాననిగానీ మనసులో అనుకో రాదు. పైగా దానిని ఇతరుల సొత్తుగా పరిగణించాలి. దేవుని ఈ అమానతును ఇతరులకు చేరవేసి, తన కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నట్లుగా మాత్రమే భావించాలి.

దైవానుగ్రహాలను ప్రజలకు జ్ఞాపకం చేయటం, చేసిన మేలును మరిస్తే దేవుడు పట్టుకుంటాడని హెచ్చరించటం ప్రవక్తల సందేశంలోని ప్రధానాంశం. జాతి ప్రజల మధ్య ఉన్న ఘర్షణలను, భౌతిక సమస్యలను ప్రవక్తలు తమ సందేశ శీర్షికగా పెట్టుకోరు. సాధ్యమైనంతవరకు దైవదాసులకు దైవసందేశం అంద జేయాలన్న ధ్యాసే ప్రవక్తలకు ఉంటుంది. సంబోధితులు తమను ఏకదైవారాధన వైపు, పరలోక చింతన వైపు పిలిచే సందేశహరులుగా చూడాలన్నదే వారి కాంక్ష అయి ఉంటుంది.

"దైవానుగ్రహాలను స్మరించుకోండి–తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు"– దీని ద్వారా అవగతమయ్యేదేమిటంటే, ఈ ప్రపంచంలో దేవుని వరాలను అంగీకరించిన వాడే పరలోకపు వరాలకు అర్హుడు. స్వర్గం దేవుని ఉపకారానికి, బహుమానానికి అతి పెద్ద తార్కాణం. కాబట్టి ఇహలోకంలో దైవాన్ని మహోప కారిగా, వరప్రదాతగా పొందినవాడే పరలోకపు స్వర్గాన్ని పొందుతాడు. ఈ ఎరుకే స్వర్గం యొక్క అసలు మూల్యం.

70. హూద్ జాతివారు ఇలా అన్నారు: ‘ఏమిటి, మేము ఒక్కగానొక్క అల్లాహ్‌నే ఆరాధించాలని, మా తాతముత్తాతలు పూజిస్తూ వచ్చిన వాటన్నింటినీ వదలి పెట్టాలని చెప్పటానికే నువ్వు మా వద్దకు వచ్చావా? నువ్వు చెప్పేదే నిజమైతే అస్త మానం నువ్వు మమ్మల్ని బెదిరిస్తున్న ఆ శిక్షను తీసుకు రా.’ 71. హూద్ అన్నాడు: ‘ఇక మీపైన మీ ప్రభువు శిక్ష, ఆయన ఆగ్రహం విరుచుకుపడినట్లే. ఏమిటి, మీరూ, మీ తాతముత్తాతలు పెట్టుకున్న ఆ పేర్ల విషయంలో మీరు నాతో వాదులాడుతారా? వాటికి సంబం ధించి దేవుడు ఏ ప్రమాణాన్నీ అవత రింపజేయలేదు. కనుక మీరూ నిరీక్షిం చండి. నేనూ మీతోపాటు నిరీక్షిస్తాను.’ 72. తరువాత మేము అతనినీ, అతని వెంట ఉన్నవారిని మా దయాను గ్రహంతో కాపాడాము. మా సూచన లను అసత్యాలుగా చిత్రీకరించిన వారి వేరు త్రెంచేశాము. ఎందుకంటే వారు విశ్వసించే రకం కాదు.

قَالُوْٓا اَجِئْتَنَا لِنَعْبُدَ اللّٰهَ وَحْدَهٗ وَ
نَذَرَ مَا كَانَ يَعْبُدُ اٰبَآؤُنَا ۚ فَاْتِنَا بِمَا
تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝ قَالَ
قَدْ وَقَعَ عَلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ رِجْسٌ وَّ
غَضَبٌ ؕ اَتُجَادِلُوْنَنِيْ فِيْٓ اَسْمَآءٍ
سَمَّيْتُمُوْهَآ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ مَّا نَزَّلَ اللّٰهُ
بِهَا مِنْ سُلْطٰنٍ ؕ فَانْتَظِرُوْٓا اِنِّيْ مَعَكُمْ
مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ
مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَقَطَعْنَا دَابِرَ الَّذِيْنَ
كَذَّبُوْا بِاٰيٰتِنَا وَمَا كَانُوْا مُؤْمِنِيْنَ ۝ ع

---

మానవుడు పేర్ల ద్వారా ఏదేని వస్తువు ఆకృతిని ఊహించుకుంటాడు. ఒక వ్యక్తికి మంచి బిరుదు ఉంటే అతను మంచివాడు అనిపిస్తాడు. చెడు బిరుదు ఉంటే చెడ్డవాడే అనిపిస్తాడు. దేవుడు గాకుండా ఇతరత్రా వస్తువులు లేక ఇతరత్రా వ్యక్తులు ప్రజల భక్తీ శ్రద్ధలకు కేంద్రం కావటానికి ప్రధాన కారణం కూడా ఈ పేర్లు, బిరుదులే. ప్రజలు ఎవరినైనా గౌసెపాక్, గంజ్ బక్ష్, గరీబ్ నవాజ్, ముష్కిల్ కుషా లాంటి బిరుదులతో పిలవటం మొదలెడతారు. రాను రాను ఈ బిరుదులే ఆయా వ్యక్తులకు శాశ్వతం అయిపోతాయి. ఎవరినైతే తాము గౌస్ (ఫిర్యాదులను ఆలకించే వాడు) అని పిలుస్తున్నామో, అతను నిజంగానే ఫిర్యాదులను ఆలకిస్తాడని, తామెవరిని

ముష్కిల్‌కుషా అని పిలుస్తున్నామో అతను నిజంగానే కష్టాలు తీరుస్తాడని ప్రజలు నమ్ముతారు. కాని యదార్థం ఏమిటంటే ఈ రకమైన పేర్లన్నీ మనుషుల తరఫున పెట్టబడినవే. నిజంగా అలాంటివారు లేరు. షరీఅతు పరంగాగానీ, బౌద్ధికంగా గానీ ఆ మేరకు ఆధారమేదీ లేదు.

బిరుదులను తగిలించటంలో మనవాళ్ళు పోటీ పడుతుంటారు. నిరక్షరాస్యులే కాదు, విద్యాధికులు కూడా ఈ విషయంలో ముందున్నారు. ఉదాహరణకు:– మహబూబ్ ఖుదా, మహ్‌బూబ్ సుభాని, సుతూనె ఇస్లాం, నజాత్ దెహిందా మిల్లత్ మొదలగునవి. ఈ రకమైన బిరుదులు కాలక్రమేణా ఆ వ్యక్తుల పేర్లలో భాగం అయిపోతాయి. వారికి గల ఆ పేర్ల మాదిరిగానే ప్రజలు వారిని అసాధారణ మైన వ్యక్తులుగా తలపోస్తారు.

'తాత ముత్తాతల' కాలం నుండి చెలామణిలో ఉన్న ఆచారం భావితరాల వారి దృష్టిలో మహత్పూర్వకం అయిపోతుంది. దాని సమక్షంలో నేటి సందేశ ప్రదాత చెప్పేది చిన్న విషయం అనిపిస్తుంది. వారు వర్తమాన కాలంలోని సందేశ ప్రదాతకు విలువ ఇవ్వరు. మహాత్ముల గొప్పతనానికి వారసులమైన తమను ఎవడేం చేసుకుంటాడన్న ధీమా కూడా వారికి ఉంటుంది.

దేవుని విషయంలో చూపే మంకుతనం మనిషిని అచేతనుడుగా చేసేస్తుంది. బోధనలకు అతను స్పందించడు. అలాంటి వారు 'శిక్షా భాష'లో దేవుడు తమ ముందు సాక్షాత్కరించాలని ఎదురు చూస్తున్నారన్నమాట!

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا ۘ قَالَ يَٰقَوْمِ
اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ
قَدْ جَاءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ هَٰذِهِ
نَاقَةُ اللَّهِ لَكُمْ ءَايَةً ۖ فَذَرُوهَا تَأْكُلْ فِي
أَرْضِ اللَّهِ ۖ وَلَا تَمَسُّوهَا بِسُوٓءٍ
فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيمٌ ۝ وَاذْكُرُوٓا
إِذْ جَعَلَكُمْ خُلَفَاءَ مِنۢ بَعْدِ عَادٍ وَ

73. ఇంకా – సమూద్ వైపునకు మేము వారి సోదరుడైన సాలిహ్‌ను పంపాము. అతనిలా అన్నాడు: 'నా జాతి వారలారా! దైవారాధన చేయండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేడు. మీ వద్దకు మీ ప్రభువు తరపు నుండి ఒక స్పష్టమయిన నిదర్శనం వచ్చేసింది. దేవుని ఈ ఆడ ఒంటె మీకొక సూచనగా ఉన్నది. దేవుని భూమి మీద మేస్తూ తిరిగేలా దానిని వదలిపెట్టండి. దురుద్దేశ్యంతో దాని జోలికి పోకండి. పోయారంటే బాధాకరమయిన శిక్ష మిమ్మల్ని

بَوَّأَكُمْ فِي الْأَرْضِ تَتَّخِذُونَ مِنْ
سُهُولِهَا قُصُورًا وَّ تَنْحِتُونَ الْجِبَالَ
بُيُوتًا ۚ فَاذْكُرُوْٓا اٰلَآءَ اللّٰهِ وَلَا تَعْثَوْا
فِي الْأَرْضِ مُفْسِدِيْنَ ۝

చుట్టుకుంటుంది. 74. జ్ఞప్తికి తెచ్చు కోండి! ఆద్ జాతి తదనంతరం దేవుడు మిమ్మల్ని వారి వారసులుగా చేశాడు. భువిలో మీకు స్థిరత్వాన్ని ఇచ్చాడు. తత్ఫలితంగా మీరు దాని మైదానాలలో మేడలు నిర్మిస్తున్నారు. పర్వతాలను తొలచి నివాస గృహాలుగా చేసుకుంటు న్నారు. కనుక మీరు దైవానుగ్రహాలను నెమరువేసుకుంటూ ఉండండి. భువిలో కల్లోల జనకుల మాదిరిగా స్వైరవిహారం చేయకండి.'

---

ఆద్ జాతి తుదముట్టించబడిన తరువాత, ఆ జాతిలోని సజ్జనులు అరేబియా ద్వీపం ఉత్తర ప్రాంతంలోని పశ్చిమ భాగంలో నివసించారు. వారి సంతతి పెరిగింది. వారు వ్యవసాయం, భవన నిర్మాణాలలో అభివృద్ధి చెందారు. వారు మైదానాలలో పెద్ద పెద్ద మేడలు కట్టారు. ఏకంగా పర్వతాలనే తొలచి వాటిని బ్రహ్మాండమైన రాతి గృహాలుగా మలిచారు. తరువాతి కాలంలో వారి ఆలోచనలు గాడి తప్పాయి. భౌతిక ప్రగతి వల్ల మానవ జాతులలో జనించే చెడుగులే వారిలోనూ జనించాయి. భోగలాలసత్వం, పరలోక విస్మరణ, దేవుని హద్దులను అతిక్రమించటం, దేవుని గొప్పతనాన్ని మరిచి తమ గొప్పతనాన్ని చాటుకోవటం వంటి చెడుగులు వారిలో చోటు చేసుకున్నాయి. ఆ సమయంలో దేవుడు హజ్రత్ సాలెహ్(అ)ను ప్రవక్తగా చేసి, వారిని హెచ్చరించటానికి నిలబెట్టాడు. కాని వారు ఆయన భయబోధను స్వీకరించలేదు. వారు తమలోని చెడుగులను సంస్కరించుకోవటానికి సిద్ధమవలేదు. అన్ని వస్తువులూ దైవానికి విధేయత చూపుతున్న ఈ ధరణిలో వారు తలబిరుసులుగానే ఉండదలిచారు. ఇక్కడి ప్రతివస్తువూ తన హద్దుల్లో ఉంటుండగా, వారేమో దేవుని హద్దులను అతిక్రమించి మనుగడ సాగించాలనుకున్నారు. ఈ ధోరణి సరైనదికాదు. సంస్కరణ జరిగిన చోట సంక్షోభం సృష్టించటమంటే ఇదే. అందుకే వారు ఈ ప్రపంచంలో జీవించి ఉండే హక్కును కోల్పోయారు.

సమూద్ జాతిని పరీక్షించటానికి దేవుడు ఒక ఆడ ఒంటెను నియమించి, దానికి ఎలాంటి హాని చేయరాదని సూచించాడు. దేవుడే గనక తలచుకుంటే ఒక పులిని కూడా నియమించేవాడే. కాని క్రూరమృగం బదులు ఆయన ఒంటెనే నియ మించాడు. ఎందుకంటే మనుషులను పరీక్షించాలి. పులిని పంపితే ఆ పరీక్షకు అర్థమే ఉండదు.

సమూద్ జాతి వారు భవన నిర్మాణాలలో నైపుణ్యం సంపాదించారు. బహుశా వారిలో ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, గణిత శాస్త్రజ్ఞులు కూడా ఉండి ఉంటారు. లేకుంటే ఇన్ని అద్భుతాలు చేయలేరు. అయితే వారి ఈ 'నైపుణ్యం' వారిని ఆదుకోలేక పోయింది. వారు భువిలో కల్లోలం సృష్టించి మహాపరాధానికి ఒడిగట్టారు. ధర్మ సమ్మతమైన పరిధిలో ఉండి ప్రగతి శిఖరాలను అధిరోహించటాన్ని దేవుడు అడ్డుకోడు. కాని జీవనవ్యవహారాలలో మనిషి జగతిలో నెలకొల్పిన 'సంస్కరణ'కు కట్టుబడి ఉండాలి.

75. ఆ జాతిలోని గర్విష్ఠులైన ప్రముఖులు బలహీనవర్గంగా పరిగణించబడే విశ్వాసులనుద్దేశ్యించి, 'ఏమిటి, సాలిహ్ తన ప్రభువు తరఫున పంపబడిన వాడేనన్న నమ్మకం మీకు ఉందా?' అని అడిగారు. దానికి వారు, 'ఆయనకు ఇచ్చి పంపబడిన దానిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది' అని బదులిచ్చారు. 76. 'అయితే మీరు విశ్వసించిన దానిని మేము తిరస్కరిస్తున్నాం' అని ఆ దురహంకారులు చెప్పారు. 77. తరువాత వారు ఆ ఆడ ఒంటెను కోసివేశారు. తమ ప్రభువు ఆజ్ఞను ఖాతరు చేయలేదు. పైగా వారిలా అన్నారు : 'ఓ సాలిహ్! నీవు నిజంగా దైవప్రవక్తవే అయితే మాటిమాటికీ నీవు మమ్మల్ని భయపెడుతున్న ఆ శిక్షను తీసుకు రా.' 78. దాంతో వారిని భూకంపం కబళించింది. వారు తమ ఇండ్లలో బోర్లాపడిన వారు పడినట్లే ఉండిపోయారు. 79. సాలిహ్ ఈ విధంగా చెబుతూ ఆ బస్తీల నుండి వెళ్ళిపోయాడు : 'ఓ నా జాతి వారలారా! నేను మీకు నా ప్రభువు సందేశాన్ని చేరవేశాను. నేను మీ శ్రేయాన్ని అభిలషించాను. కాని శ్రేయోభిలాషుల పొడ మీకు గిట్టదాయె.'

قَالَ الْمَلَأُ الَّذِينَ اسْتَكْبَرُوا مِنْ
قَوْمِهِ لِلَّذِينَ اسْتُضْعِفُوا لِمَنْ آمَنَ
مِنْهُمْ أَتَعْلَمُونَ أَنَّ صٰلِحًا مُّرْسَلٌ مِّنْ
رَّبِّهِ ۚ قَالُوا إِنَّا بِمَا أُرْسِلَ بِهِ
مُؤْمِنُونَ ﴿٧٥﴾ قَالَ الَّذِينَ اسْتَكْبَرُوا
إِنَّا بِالَّذِي آمَنْتُمْ بِهِ كٰفِرُونَ ﴿٧٦﴾
فَعَقَرُوا النَّاقَةَ وَعَتَوْا عَنْ أَمْرِ رَبِّهِمْ
وَقَالُوا يٰصٰلِحُ ائْتِنَا بِمَا تَعِدُنَا إِنْ كُنْتَ
مِنَ الْمُرْسَلِينَ ﴿٧٧﴾ فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ
فَأَصْبَحُوا فِي دَارِهِمْ جٰثِمِينَ ﴿٧٨﴾ فَتَوَلّٰى
عَنْهُمْ وَقَالَ يٰقَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ
رِسَالَةَ رَبِّي وَنَصَحْتُ لَكُمْ وَلٰكِنْ لَّا
تُحِبُّونَ النّٰصِحِينَ ﴿٧٩﴾

దైవప్రవక్త తన కాలంలో వచ్చినపుడు ఒక వివాదాస్పద వ్యక్తిగానే ఉండేవాడు గాని ధ్రువీకరించబడిన వ్యక్తిగా కాదు. అదలా వుంచితే అతని వెంట ప్రాపంచిక తళుకు బెళుకులుండవు. అతను ప్రపంచ సింహాసనాలను అధీష్టించి ఉండడు. అందుకే ప్రవక్త కాలం నాటి సమకాలికులు ప్రవక్తను ప్రవక్తగా భావించరు. వారతన్ని తిరస్కరిస్తారు. తాము తమ తోటి సామాన్య మనిషిగా భావించే వానికి దేవుడు సత్య సందేశమిచ్చి పంపాడంటే వారికి నమ్మశక్యం కాదు.

"సాలిహ్‌కు ఇచ్చి పంపబడిన దానిపై మాకు నమ్మకం ఉంది" (إِنَّا بِمَا أُرْسِلَ بِهِ)– హజ్రత్ సాలిహ్(అ) సహచరుల ఈ సమాధానం వారికీ – ఇతరులకు మధ్యగల వ్యత్యాస మేమిటో స్పష్టం చేస్తుంది. సత్య తిరస్కారులు సాలిహ్(అ) వ్యక్తిత్వాన్ని చూడగా, విశ్వాసులు ఆయన సందేశాన్ని చూశారు. తిరస్కారులకు సాలిహ్(అ) వ్యక్తిత్వంలో బాహ్య వైభవం ఏదీ కానరాలేదు. అందుకే వారాయన్ని తిరస్కరించారు. దీనికి ప్రతిగా విశ్వాసులు సాలిహ్(అ) సందేశంలోని సత్యనిదర్శనాలను చూశారు. అందుకే వెంటనే వారు ఆయన సహచరులైపోయారు. సత్యం ఎల్లప్పుడూ నిదర్శనాల శక్తిపై ప్రస్ఫుటం అవుతుంది. ప్రాపంచిక ఔన్నత్యాల శక్తిపై ప్రస్ఫుటం అవదు. ఎవరైతే నిదర్శనాల రూపంలో సత్యాన్ని వీక్షించే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారో, వారు తక్షణం దానిని పొందుతారు. కేవలం ఆర్భాటాలను, వైభవాలను మాత్రమే చూసేవారు సందేహాలలోనే ఊగిసలాడుతూ ఉంటారు. వారికి సత్యాన్ని సమర్థించే సద్బుద్ధి ఎన్నటికీ ప్రాప్తమవదు.

ఆడ ఒంటెను చంపినది సమూద్ జాతిలోని ఒక తలబిరుసు వ్యక్తి మాత్రమే. కాని యిక్కడ యావజ్జాతిని ఉద్దేశించి "వారు ఆడ ఒంటెను చంపేశారు" అని అనబడింది. దీన్ని బట్టి అవగతమయ్యేదేమిటంటే, ఏదైనా ఒక వర్గానికి చెందిన ఒక వ్యక్తి దారుణమైన చేష్టకు ఒడిగట్టినపుడు, ఆ వర్గం వారంతా దానికి సుముఖంగా ఉంటే, వారంతా ఆ పాపాన్ని మూటగట్టుకున్న వారవుతారు.

మనో వాంఛల దాస్యానికి లోనైన జాతికి వాస్తవికతతో కూడుకున్న విష యాలు పట్టవు. సదాచరణ వైపునకు పిలిచే వ్యక్తికి వారు సహాయపడరు. దీనికి భిన్నంగా తియ్యని కబుర్లు చెప్పే వారిని, ఊహాలోకాల్లో విహారం చేయించే వారిని సమర్థిస్తారు. అలాంటి వారి చుట్టూ పెద్ద సంఖ్యలో జనం చేర్తారు. ఎందుకంటే సత్యవంతుడైన శ్రేయోభిలాషి మాటల్లో వారికి ఎలాంటి ఆకర్షణ కనిపించదు. తమను దోచుకోవటానికి వచ్చిన వారి వైపు మాత్రం అమాంతం ఎగబడతారు.

80. మేము లూత్‌ను పంపాము. అతను తన జాతివారితో, 'మీకు పూర్వం లోకంలో ఎవరూ చేయని సిగ్గుమాలిన పనిని మీరు చేస్తున్నారేమిటి? 81. మీరు స్త్రీలను వదలి పురుషులతో మీ కామ వాంఛను తీర్చుకుంటారా? మీరు మరీ బరితెగించిన జనంలా ఉన్నారు' అన్నాడు. 82. దానికి అతని జాతివారు ఇచ్చిన జవాబు ఇది తప్ప మరొకటి కాదు : 'వీళ్ళను మన బస్తీల నుండి వెళ్ళగొట్టండి. వీళ్ళు మహా శీలవంతులుగా చెలామణీ కాగోరుతున్నారు'. 83. తరువాత మేము లూత్‌ను, అతని పరివారం వారినీ రక్షించాము – అతని ఇల్లాలిని తప్ప. ఆవిడ వెనుక ఉండి పోయే వారి పంచన చేరింది. 84. మేము వారిపై రాళ్ళ వాన కురిపించాము. ఇక చూడు! అపరాధులకు ఏ గతి పట్టిందో!

وَ لُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖٓ اَتَاْتُوْنَ
الْفَاحِشَةَ مَا سَبَقَكُمْ بِهَا مِنْ اَحَدٍ مِّنَ
الْعٰلَمِيْنَ ﴿٨٠﴾ اِنَّكُمْ لَتَاْتُوْنَ الرِّجَالَ
شَهْوَةً مِّنْ دُوْنِ النِّسَآءِ ؕ بَلْ اَنْتُمْ
قَوْمٌ مُّسْرِفُوْنَ ﴿٨١﴾ وَ مَا كَانَ جَوَابَ
قَوْمِهٖٓ اِلَّآ اَنْ قَالُوْٓا اَخْرِجُوْهُمْ مِّنْ
قَرْيَتِكُمْ ۚ اِنَّهُمْ اُنَاسٌ يَّتَطَهَّرُوْنَ ﴿٨٢﴾
فَاَنْجَيْنٰهُ وَ اَهْلَهٗٓ اِلَّا امْرَاَتَهٗ ۖ كَانَتْ
مِنَ الْغٰبِرِيْنَ ﴿٨٣﴾ وَ اَمْطَرْنَا عَلَيْهِمْ
مَّطَرًا ؕ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُجْرِمِيْنَ ﴿٨٤﴾ ع

---

హ|జ్రత్ లూత్(అ), హ|జ్రత్ ఇబ్రాహీం(అ) గారి భ్రాతృజుడు. ఆయన జోర్డాన్ సముద్ర తీరాన, దక్షిణ సిరియా ప్రాంతంలో నివసించే జాతి వైపు ప్రవక్తగా పంపబడ్డారు. ఆ జాతి వారి కలిమి వారిని విషయలోలత్వం వైపు తీసుకెళ్ళింది. ఆఖరికి వారి సిగ్గుమాలిన తనం ఏ స్థాయికి చేరిందంటే; వారు తమ లైంగిక వాంఛను తీర్చుకోవటానికి స్వలింగ సంపర్కానికి ఒడిగట్టారు. బాహాటంగా జరిగే ఈ నీతిబాహ్యమైన చేష్ట గురించి దైవప్రవక్త లూత్(అ) తన జాతివారిని హెచ్చరించారు.

లోక రక్షణ కొరకు సహజమైన ప్రక్రియ ఒకటి ఉంది. ఈ ప్రక్రియనే ఖుర్ఆన్‌లో 'సంస్కరణ'గా పేర్కొనటం జరిగింది. ఈ సంస్కరణకు వ్యతిరేకంగా పోవటమే కల్లోలం, సంక్షోభం, అరాచకం, విచ్ఛిన్నం! లోకంలోని వస్తువులన్నీ సంస్కరణా సరణిలోనే నడుస్తున్నాయి. ఈ మానవుడొక్కడే తనకు లభించిన

స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసుకుంటూ, సహజ మార్గానికి విరుద్ధంగా తనదైన దానిని తీసుకుంటాడు. హ(జ్రత్ లూత్(అ) జాతి వారు కూడా ఈ విధమైన ఒక చెడుగుకు లోనయ్యారు. లైంగిక వాంఛల పరిపూర్తికి ఉద్దేశించిన సహజ మార్గం ఒక పురుషుడు – ఒక స్త్రీ భార్యాభర్తలుగా ఉండటం. సంస్కరణా సరణి మాత్రం యిదే. దీనికి భిన్నంగా పురుషుడు పురుషునితో, స్త్రీ స్త్రీతో లైంగిక సంబంధం ఏర్పరచుకుంటే, అది దేవుడు నిర్ధారించిన హద్దును అతిక్రమించటమే. ఇదే ఖుర్ఆన్‌లో ఫసాద్ (అరాచకం, ఉపద్రవం)గా అభివర్ణించబడింది.

హ(జ్రత్ లూత్(అ)ను ఆయనకు దగ్గరగా ఉండే కొద్ది మంది మాత్రమే విశ్వసించారు. మిగిలిన వారంతా తమ కామ దాహంలో మునిగిపోయారు. వారిలా అన్నారు: “ఈయన గారు మమ్మల్ని అందరినీ అశుద్ధుల క్రింద జమకట్టి, తనను మాత్రం పరిశుద్ధుడుగా భావించుకుంటున్నారు. అపవిత్రులతో పవిత్రులకు పనేమిటంట!? అందుకే ఈయన మా బస్తీని వీడి పోవాలి”. వాళ్ళ ఈ మాట గర్వంతో కూడుకున్నది. వారి ఈ గర్వం వెనుక వారి సిరి సంపదలే ప్రధాన కారణం. తాము ఎంతో సురక్షిత స్థితిలో ఉన్నామని వారు భావించారు. ఇలాంటి వారు బలహీనులైన పొరుగు వారిని చూసినపుడు చులకనగా మాట్లాడతారు. తమ ప్రదేశాన్ని వదలి పొమ్మని కూడా బెదిరిస్తారు. దేవుని ప్రపంచంలో దుర్మార్గానికి, షిర్క్‌కు ఒడిగట్టడమంటే యిదే. షిర్క్ (దైవానికి భాగస్వాములు కల్పించటం) మహాపరాధమన్నది గమనార్హం.

హ(జ్రత్ లూత్(అ) జాతిపై దైవాగ్రహం విరుచుకుపడినపుడు, ఆ శిక్షకు గురైన వారిలో దైవప్రవక్త భార్య కూడా ఉంది. శిక్షా బహుమానాల పర్వంలో దేవుని న్యాయశాసనం ఎంతో దృఢంగా, మరెంతో నిష్పక్షపాతంగా ఉంటుందన్న దానికి ఇదొక మచ్చుతునక. దేవుని ‘న్యాయ త్రాసులో’ బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం వంటి వాటికి చోటులేదు. దేవుని న్యాయం ఎంత ఖచ్చితమైనదంటే, ఆయన హ(జ్రత్ నూహ్(అ) కుమారుణ్ణి, హ(జ్రత్ ఇబ్రాహీమ్(అ) తండ్రిని, హ(జ్రత్ లూత్(అ) భార్యను, హ(జ్రత్ ముహమ్మద్(స) పెత్తండ్రిని కూడా క్షమించలేదు. అదే సమయంలో దైవధిక్కారి అయిన ఫిర్ఔన్ భార్య విశ్వసించి, సదాచరణ చేసినందున ఆమెకు దేవుడు స్వర్గంలో ప్రవేశం కల్పించాడు.

85. ఇంకా– మద్‌యన్ వైపునకు మేము వారి సోదరుడైన షుఐబ్‌ను పంపాము. అతనిలా అన్నాడు: ‘ఓ నా జాతి వార లారా! మీరు దైవాన్ని ఆరాధించండి.

وَاِلٰى مَدْيَنَ اَخَاهُمْ شُعَيْبًا ۗ قَالَ
يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ

غَيْرُهُ قَدْ جَاءَتْكُمْ بَيِّنَةٌ مِنْ رَبِّكُمْ
فَأَوْفُوا الْكَيْلَ وَالْمِيزَانَ وَلَا تَبْخَسُوا
النَّاسَ أَشْيَاءَهُمْ وَلَا تُفْسِدُوا فِي
الْأَرْضِ بَعْدَ إِصْلَاحِهَا ذَٰلِكُمْ خَيْرٌ
لَكُمْ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ ﴿٨٥﴾ وَلَا
تَقْعُدُوا بِكُلِّ صِرَاطٍ تُوعِدُونَ وَ
تَصُدُّونَ عَنْ سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ بِهِ
وَتَبْغُونَهَا عِوَجًا وَاذْكُرُوا إِذْ كُنْتُمْ
قَلِيلًا فَكَثَّرَكُمْ وَانْظُرُوا كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿٨٦﴾ وَإِنْ كَانَ
طَائِفَةٌ مِنْكُمْ آمَنُوا بِالَّذِي
أُرْسِلْتُ بِهِ وَطَائِفَةٌ لَمْ يُؤْمِنُوا
فَاصْبِرُوا حَتَّىٰ يَحْكُمَ اللَّهُ بَيْنَنَا وَهُوَ
خَيْرُ الْحَاكِمِينَ ﴿٨٧﴾

ఆయన తప్ప మీకు మరో దేవుడు లేడు. మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి నిదర్శనం వచ్చేసింది. కనుక కొలతలు, తూనికలలో సరిగ్గా (న్యాయంగా) వ్యవహరించండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భువిలో సంస్కరణ జరిగిన మీదట విచ్ఛిన్నాన్ని సృష్టించకండి. మీరు గనుక విశ్వాసులయితే ఇదే మీ పాలిట శ్రేయస్కరం. 86. (చూడండి!) విశ్వసించిన వారిని భయ పెట్టి, వారిని దైవమార్గం నుండి అడ్డుకునే ఉద్దేశంతో, అందులో వక్రతను అన్వేషించే ఆలోచనతో రాకపోకల మార్గాలలో బైఠాయించకండి. జ్ఞాపకం చేసుకోండి! మీరు బహుకొద్దిమందే ఉండే వారు. దేవుడు మీ జన సంఖ్యను పెంచాడు. కల్లోల జనకులకు పట్టిన దుర్గతిని కూడా కాస్త చూడండి. 87. నేను ఏ సందేశంతో పంపబడ్డానో దానిని మీలోని ఒక వర్గం వారు విశ్వసించి, మరొక వర్గం వారు విశ్వసించకపోతే, దేవుడు మన మధ్య తీర్పు చేసేవరకూ ఓర్పు వహించండి. ఆయన తీర్పు చేసే వారందరిలోకీ ఉత్తముడు.

---

హజ్రత్ ఇబ్రాహీం(అ) గారి ఒక కుమారుని పేరు మద్‌యాన్. ఆయన మూడవ భార్య అయిన ఖతూరా కడుపున పుట్టారు మద్‌యాన్. మద్‌యాన్ ప్రజలు ఈయన సంతతివారే. ఈ జాతి వారు అరేబియాలోని ఎర్ర సముద్ర తీరాన నివసించేవారు. వీళ్ళంతా దేవుణ్ణి నమ్మేవారే. తమను ఇబ్రాహీం(అ) అనుయాయులుగా భావించేవారు. కాని ఇబ్రాహీం(అ) పరమపదించిన ఐదువందల సంవత్సరాల తరువాత వారిలో చెడులు ప్రబలినాయి. వర్తకం వారి ప్రధాన వృత్తి. వారిలో

ఎక్కువ అవినీతి ఈ వాణిజ్య కోణం నుంచే ప్రబలింది. వారు లావాదేవీలలో, కొలతలు, తూనికల్లో న్యాయసమ్మతంగా వ్యవహరించేవారు కాదు.

ఇతరులతో వ్యవహారం చేస్తున్నప్పుడు అన్యాయంగా ప్రవర్తించటం దేవుని దిద్దుబాటు వ్యవస్థకు విరుద్ధం. దేవుడు తన లోకాన్ని పూర్తిగా సమత్వం, సమతూకాలపై స్థాపించాడు. ఇక్కడ ఒకరి నుండి పుచ్చుకునేటప్పుడు ఎక్కువగా పుచ్చుకుని, ఇచ్చేటప్పుడు మాత్రం వారికి తగ్గించి ఇవ్వటం అనేది న్యాయ విరుద్ధం. ఈ లోకంలో ప్రతిదీ ఓ లెక్క ప్రకారం – న్యాయ సూత్రానికి అనుగుణంగా ఉంది. అలాంటప్పుడు తన పరిసరాలలోని ప్రపంచంలో నెలకొని ఉన్న న్యాయ సూత్రాన్నే మానవుడు కూడా పాటించాలి. అలా చేయకపోవటమంటే దేవుడు తీర్చిదిద్దిన లోకంలో అస్తవ్యస్త స్థితిని సృష్టించటమే.

మద్‌యన్ వాసుల లావాదేవీల వ్యవహారంలో అవినీతి పెచ్చరిల్లినపుడు, దేవుడు హజ్రత్ షుఐబ్(అ)కు తన సందేశమిచ్చి, ఆ జాతి వద్దకు పంపాడు. వ్యవహారాలలో నీతి నియమాలను పాటించమని, అన్యాయం చేయరాదని ఆయన వారికి ఉపదేశించారు. చాలా స్పష్టమైన ఆధారాలతో వారికి బోధపరిచారు. కాని వారు ఉపదేశాన్ని స్వీకరించలేదు. పైగా హజ్రత్ షుఐబ్(అ) సందేశాన్నే నామరూపాల్లేకుండా చేయాలనుకున్నారు. వారు ప్రవక్త మాటల్లోనే తప్పులెన్ని, ఆయన్ని ఒక అనుమానాస్పద వ్యక్తిగా చిత్రీకరించారు. ఆయన్ని అనుసరించవద్దని ప్రజలపై ఒత్తిడి తీసుకువచ్చేవారు. ప్రజలను భయపెట్టేవారు. ఎట్టకేలకు వారిపై దైవాగ్రహం విరుచుకుపడింది. వారు అంతమొందించబడ్డారు. దాసుల హక్కులను ఇవ్వటం, పరస్పర వ్యవహారాలను సజావుగా సాగించటం దేవుని దృష్టిలో అత్యంత కీలకమైన విషయం. దీనిని వ్యతిరేకించిన ఒక జాతి – తమను విశ్వసించిన జాతిగా చెప్పుకుని కూడా – తుదముట్టించబడింది. దేవుడు అత్యుత్తమ న్యాయ నిర్ణేత. ఉత్తమ తీర్పులో పక్షపాతానికి తావుండదు. దేవుడు తనను నమ్మని వారిని 'అన్యాయం' ఆధారంగా నిలదీసి, తనను నమ్మినడుచుకునే వారిని మాత్రం అదే 'అన్యాయం' ప్రాతిపదికపై వదలిపెట్టడమా!? ఇది అసంభవం.

◆ 88. గర్విష్టులైన ఆ జాతి నాయకులు ఇలా అన్నారు : 'ఓ షుఐబ్! మేము నిన్నూ, నీతోపాటు విశ్వసించిన వారిని మా పురము నుండి వెళ్లగొడ్తాము. లేదంటావా మీరంతా మా జీవన

قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ
قَوْمِهٖ لَنُخْرِجَنَّكَ يٰشُعَيْبُ وَ الَّذِيْنَ
اٰمَنُوْا مَعَكَ مِنْ قَرْيَتِنَآ اَوْ لَتَعُوْدُنَّ فِيْ

స్రవంతిలోకి తిరిగి వచ్చేయండి.' దానికి షుఐబ్ ఇలా అన్నాడు : 'ఏమిటి, మాకు ఎంతమాత్రం ఇష్టం లేకపోయి నప్పటికీ (తిరిగి రావలసిందేనా)? 89. దేవుడు మాకు మీ జీవన స్రవంతి నుండి విముక్తిని ప్రసాదించిన మీదట కూడా మేము మళ్లీ అందులోనే కలిసిపోతే, మేము దైవానికి పెద్ద అసత్యాన్ని ఆపా దించిన వారమవుతాము. మేమింక అందులో తిరిగి విలీనమవటమనేది జరగని పని. మా ప్రభువైన దేవుడే తలిస్తే అది వేరే విషయం. మా ప్రభువు ప్రతి విషయాన్నీ తన పరిజ్ఞానంతో పరి వేష్టించి ఉన్నాడు. మేము మా దైవాన్నే నమ్ముకున్నాము. ఓ మా ప్రభూ! మాకూ – మా జాతివారికీ మధ్య సత్యబద్ధంగా తీర్పు చెయ్యి. నీవు అత్యుత్తమ తీర్పరివి.' 90. అప్పుడు ఆ జాతికి చెందిన అవిశ్వాస నాయకులు, 'మీరు గనక షుఐబ్‌ను అనుసరించారంటే తీవ్రంగా నష్టపోతారు జాగ్రత్త!' అని హెచ్చ రించారు. 91. తరువాత వారిని అకస్మా త్తుగా భూకంపం ముట్టడించింది. అంతే, వారు తమ నివాస గృహాలలో బోర్లాపడి ఉండిపోయారు. 92. షుఐబ్‌ను అసత్య వాదిగా చిత్రీకరించిన వారు ఎన్నడూ ఆ పురములో నివసించనట్లే నామరూపాల్లే కుండా పోయారు. షుఐబ్‌ను త్రోసిపుచ్చిన వారే నష్టపోయారు. 93. ఆ సమ యంలో షుఐబ్, వారి నుండి ముఖం

مِلَّتِنَا ۚ قَالَ أَوَلَوْ كُنَّا كَارِهِينَ ﴿٨٨﴾ قَدِ
افْتَرَيْنَا عَلَى اللَّهِ كَذِبًا إِنْ عُدْنَا فِي
مِلَّتِكُم بَعْدَ إِذْ نَجَّانَا اللَّهُ مِنْهَا ۚ وَمَا
يَكُونُ لَنَا أَن نَّعُودَ فِيهَا إِلَّا أَن
يَشَاءَ اللَّهُ رَبُّنَا ۚ وَسِعَ رَبُّنَا كُلَّ شَيْءٍ
عِلْمًا ۚ عَلَى اللَّهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا افْتَحْ
بَيْنَنَا وَبَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَأَنتَ خَيْرُ
الْفَاتِحِينَ ﴿٨٩﴾ وَقَالَ الْمَلَأُ الَّذِينَ
كَفَرُوا مِن قَوْمِهِ لَئِنِ اتَّبَعْتُمْ شُعَيْبًا
إِنَّكُمْ إِذًا لَّخَاسِرُونَ ﴿٩٠﴾ فَأَخَذَتْهُمُ
الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ
جَاثِمِينَ ﴿٩١﴾ الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا كَأَن مع
لَّمْ يَغْنَوْا فِيهَا ۚ الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا
كَانُوا هُمُ الْخَاسِرِينَ ﴿٩٢﴾ فَتَوَلَّىٰ عَنْهُمْ وَ
قَالَ يَا قَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ رِسَالَاتِ رَبِّي
وَنَصَحْتُ لَكُمْ ۖ فَكَيْفَ آسَىٰ عَلَىٰ قَوْمٍ
كَافِرِينَ ﴿٩٣﴾ ع

త్రిప్పుకుని వెళుతూ ఇలా అన్నాడు : 'ఓ నా జాతి వారలారా! నేనైతే మీకు నా ప్రభువు సందేశాలను చేరవేశాను. నేను మీ బాగోగులను కోరుకున్నాను. ఇక ఈ తిరస్కార జనం గురించి నేనెందుకు బాధపడాలి?'

---

షుఐబ్(అ) జాతి వారు దైవాన్ని తిరస్కరించిన అపరాధులు కారు. దైవంపై అసత్యాలు కల్పించిన అపరాధులు. అంటే దేవుడు అవతరింపజేయని విషయాలను వారు ధర్మంలో కల్పించారు. ప్రవక్తల జాతులందరిదీ సాధారణంగా ఇదే పరిస్థితి. వారు దైవ ధర్మాన్ని తమ మనోవాంఛల ధర్మంగా చేసుకున్నారు. పైగా అదే దైవధర్మం అని బుకాయించారు.

తమ కాలంలో ఉన్న మత ధర్మం ద్వారా పెద్దరికం పొందిన వారికి దైవప్రవక్త నిదర్శనాలను ఎదుర్కొనే పస లేదు. అయితే అధికార పగ్గాలన్నీ వారి చేతుల్లో ఉండేవి. అందుకే బలప్రయోగం ద్వారా ప్రవక్త నోటికి తాళం వేయించాలని వారు కోరుకున్నారు. తమ మిథ్యా వ్యవస్థలో ఉన్న యంత్రాంగాన్నంతటినీ ప్రవక్తకు, ప్రవక్త అనుయాయులకు వ్యతిరేకంగా ఉపయోగించాలనుకున్నారు. కాని దేవుడు తమకన్నా శక్తివంతుడన్న సంగతిని వారు మరచిపోయారు. దేవుడే ఆగ్రహించిన వారికి లోకంలో నిలువ నీడ ఎక్కడుంటుందని?

ఎవరికైనాసరే సత్యం సుబోధకం కానంత వరకూ విడుపు – సడలింపు – ఉంటుంది. సత్యం సుబోధకం అయిన తరువాత కూడా మనిషి తలబిరుసుతనం ప్రదర్శిస్తే, అతను సానుభూతికి నోచుకోడు.

94. మేము ఏ పురములో ప్రవక్తను పంపినా అక్కడి జనులను ఇక్కట్లకు, బాధలకు లోను చేశాము – వారు అణకువతో మెలగుతారని. 95. తరువాత వారి అభాగ్యాన్ని సౌభాగ్యంగా మార్చివేశాము. తుదకు వారు బాగా అభివృద్ధి చెందిన మీదట, 'కష్ట సుఖాలు (కలిమి లేములు) మా తాతముత్తాతలకు కూడా ఎదురయ్యాయిలెండి (ఇదేమన్నా కొత్త

وَمَآ أَرْسَلْنَا فِى قَرْيَةٍ مِّن نَّبِىٍّ إِلَّآ
أَخَذْنَآ أَهْلَهَا بِالْبَأْسَآءِ وَالضَّرَّآءِ
لَعَلَّهُمْ يَضَّرَّعُونَ ﴿٩٤﴾ ثُمَّ بَدَّلْنَا مَكَانَ
السَّيِّئَةِ الْحَسَنَةَ حَتَّىٰ عَفَوا وَّقَالُوا قَدْ
مَسَّ آبَآءَنَا الضَّرَّآءُ وَالسَّرَّآءُ

విషయమా?)' అన్నారు. ఆ తరువాత మేము వారిని అకస్మాత్తుగా పట్టు కున్నాము. దానిని గురించి వారు ఊహించి కూడా ఉండరు. 96. ఒకవేళ బస్తీలలోని వారు విశ్వసించి, భయ భక్తులతో మెలగి ఉంటే మేము వారిపై భూమ్యాకాశాల శుభాలను తెరచేవారం. కాని వారు ధిక్కార వైఖరికి ఒడిగట్టారు. అందువల్ల మేము వారి సముపార్జనకు బదులుగా పట్టుకున్నాము. 97. మరైతే ఈ బస్తీల వారు రాత్రిపూట తాము నిద్రిస్తుండగా– ఎప్పుడయినా – మా శిక్ష విరుచుకుపడదని నిర్భయంగా ఉన్నారా? 98. లేదా పట్టపగలు తాము ఆటలాడు కుంటూ ఉండగా హటాత్తుగా మా ఆపద విరుచుకుపడదని ఈ బస్తీల ప్రజలు నిశ్చింతగా ఉన్నారా? 99. ఏమిటి, వీరు దేవుని వ్యూహరచన పట్ల నిర్భయులై పోయారా? నిలువునా మునిగిపోయే జనులు తప్ప వేరెవరూ దేవుని వ్యూహ రచన పట్ల నిర్భయులై ఉండరు.

فَاَخَذْنٰهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿٩٥﴾ وَ
لَوْ اَنَّ اَهْلَ الْقُرٰۤى اٰمَنُوْا وَ اتَّقَوْا
لَفَتَحْنَا عَلَيْهِمْ بَرَكٰتٍ مِّنَ السَّمَآءِ وَ
الْاَرْضِ وَلٰكِنْ كَذَّبُوْا فَاَخَذْنٰهُمْ بِمَا
كَانُوْا يَكْسِبُوْنَ ﴿٩٦﴾ اَفَاَمِنَ اَهْلُ
الْقُرٰۤى اَنْ يَّاْتِيَهُمْ بَاْسُنَا بَيَاتًا وَّهُمْ
نَآىِٕمُوْنَ ﴿٩٧﴾ اَوَ اَمِنَ اَهْلُ الْقُرٰۤى اَنْ
يَّاْتِيَهُمْ بَاْسُنَا ضُحًى وَّهُمْ يَلْعَبُوْنَ ﴿٩٨﴾
اَفَاَمِنُوْا مَكْرَ اللّٰهِ ۚ فَلَا يَاْمَنُ مَكْرَ
اللّٰهِ اِلَّا الْقَوْمُ الْخٰسِرُوْنَ ﴿٩٩﴾ ع

---

హదీసులో ఉంది: విశ్వాసిపై ఆపదలు వస్తుంటాయి. కడకు అతను పాపాల నుండి ప్రక్షాళనం చేయబడతాడు. కపటి (మునాఫిక్) ఉపమానం గాడిద వంటిది. తన యజమాని దానిని ఎందుకు కట్టి ఉంచాడో, ఎందుకు విడిచి పెట్టాడో కూడా దానికి తెలీదు.

(لا یزال البلاء بالمومن حتی یخرج نقیا من ذنوبہ والمنافق مثلہ کمثل الحمار لایدری فیم ربطہ اھلہ ولا فیم ارسلوہ۔ تفسیر ابن کثیر)

దేవుడు మనిషిని రకరకాల కష్టాలకు గురిచేస్తాడు. ఆ విధంగానయినా అతని హృదయం మెత్తబడాలని! దేవుడు తప్ప ఇతరత్రా వస్తువులపై అతనికి గల భరోసా వమ్ముకావాలని! ఈ విధంగా దైవికమైన వ్యవస్థననుసరించి మనిషిలో అశక్తత, నిస్సహాయ భావనలు జనింపజేయబడతాయి. ఎందుకంటే అతను సత్యవాణిని

చెవియొగ్గి వింటాడని. దేవుని ఈ వ్యవహారం సామాన్య జనుల పట్లనే గాకుండా ప్రవక్తల యెడల కూడా జరుగుతుంది. అయితే దైవసంప్రదాయాన్ని అనుసరించి వచ్చే ఈ కష్టాలు చాలా మంది పాలిట 'పరీక్ష'గా పరిణమిస్తాయి. ఇలా రాసి పెట్టి ఉన్నది గనక ఇలా జరిగింది అని వారంటారు. ఈ కష్టాల ద్వారా కూడా వారు గుణపాఠం గ్రహించక పోవటం వల్ల దేవుడు వారి అభాగ్యాన్ని సౌభాగ్యంగా మార్చుతాడు. అప్పుడు వాళ్ళు మరింతగా చెలరేగిపోతారు. ఇవన్నీ కాలపు మెట్టపల్లాలే, ఇలా జరుగుతూనే ఉంటుందని తేలిగ్గా తీసుకుంటారు. వారు మొదటి మందలింపు నుండీ గుణపాఠం నేర్చుకోలేదు. రెండవ మందలింపు నుండి కూడా నేర్చుకోలేదు.

తలబిరుసుతనం చూపిన మీదట కూడా ఎవరికైనా అభివృద్ధి లభించిందంటే, అది చాలా ప్రమాదకరమని భావించాలి. అంటే తనను నిలదీసే వారెవరూ ఇకలేరని మనిషి భావిస్తున్న తరుణంలో దేవుడు అకస్మాత్తుగా పట్టుకోబోతున్నాడన్న మాట!

విశ్వాసానికి, సదాచరణకు అసలు ప్రతిఫలమైతే పరలోకంలోనే లభించ నున్నది. అయితే దేవుడు తలచుకుంటే ప్రపంచంలో కూడా ఇలాంటి సద్వర్తనులకు కలిమిని, గౌరవాన్ని అడ్వాన్సుగా ప్రసాదించగలడు.

100. ఏమిటి, తమ పూర్వీకుల తరువాత భూమికి వారసులైన వారికి గుణపాఠం కలగలేదా? మేము గనక తలచుకుంటే వారి దురాగతాల కారణంగా వారిని పట్టుకుని శిక్షించగలం. మేము వారి హృదయాలపై సీలు వేసేశాము. కనుక వారు వినలేరు. 101. ఇవీ ఆ బస్తీలు. వాటి స్థితిగతులు కొన్నింటిని మేము నీకు వివరిస్తున్నాము. వారి వద్దకు మా ప్రవక్తలు నిదర్శనాలు తీసుకుని వచ్చారు. కాని వారు మొదట ఒక సారి అసత్యమని త్రోసిపుచ్చిన తరువాత ఇక దానిని విశ్వసించటమనేది జరగలేదు. ఈ విధంగానే దేవుడు తిరస్కారుల హృదయాలపై ముద్ర వేసేస్తాడు. 102. మేము వారిలో అత్యధికు

أَوَلَمْ يَهْدِ لِلَّذِينَ يَرِثُونَ الْأَرْضَ
مِنْ بَعْدِ أَهْلِهَا أَنْ لَوْ نَشَاءُ أَصَبْنٰهُمْ
بِذُنُوبِهِمْ ۚ وَنَطْبَعُ عَلٰى قُلُوبِهِمْ فَهُمْ لَا
يَسْمَعُونَ ﴿١٠٠﴾ تِلْكَ الْقُرٰى نَقُصُّ
عَلَيْكَ مِنْ أَنْبَائِهَا ۚ وَلَقَدْ جَاءَتْهُمْ
رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ۚ فَمَا كَانُوا لِيُؤْمِنُوا
بِمَا كَذَّبُوا مِنْ قَبْلُ ۚ كَذٰلِكَ يَطْبَعُ
اللّٰهُ عَلٰى قُلُوبِ الْكٰفِرِينَ ﴿١٠١﴾ وَمَا
وَجَدْنَا لِأَكْثَرِهِمْ مِنْ عَهْدٍ ۚ وَإِنْ

وَجَدْنَآ أَكْثَرَهُمْ لَفٰسِقِيْنَ ﴿١٠٢﴾

లను మాట నిలుపుకునేవారుగా పొంద లేదు. ఇంకా – వారిలో అత్యధికులను మేము అవిధేయులుగానే కనుగొన్నాము.

---

ఒక జాతికి ఈ లోకంలో సిరిసంపదలు, గౌరవోన్నతులు ఇవ్వబడతాయి. తరువాత దానిపై పతనావస్థ వస్తుంది. అది రంగం నుండి తొలగించబడుతుంది. దాని స్థానంలో మరో జాతి వచ్చి ఆ ఉన్నత స్థానాలను ఆక్రమించుకుంటుంది. ధరిత్రిపై పదే పదే పునరావృతమయ్యే సంఘటన ఇది.

ఈ సంఘటన దేవుని నిదర్శనం. అది మనిషికి దైవాన్ని జ్ఞాపకం చేస్తుంది. ప్రాప్తమయినా, ప్రాప్తించక పోవటమైనా – అంతా ఓ మహోన్నతుని అధీనంలో ఉందని అది తెలియజేస్తుంది. ఆయన కోరిన వారికి అనుగ్రహిస్తాడు. కోరిన వారి నుండి వరాలను లాక్కుంటాడు. దేవుడు ప్రసాదించిన చూచే, అర్థం చేసుకునే శక్తులను వినియోగించుకుని అతను సులభంగా ఈ యదార్థాన్ని గ్రహించగలడు. మనిషి గనక ఈ గుణపాఠం గ్రహించినట్లయితే జాతుల ఉత్థాన పతనాల గాథ ద్వారా అతనికి కనువిప్పు కలుగుతుంది. కాని జరిగేదేమిటి? ఒక జాతి పతనమై మరో జాతి దాని స్థానాన్ని ఆక్రమించినపుడు, ఆ జాతికి చెందిన వ్యక్తులు గతం గతః అనుకుంటారు. వెనుకటి జాతి పట్ల జరిగిన వ్యవహారం తమ విషయంలో జరగదని అనుకుంటారు. ఇదే అసలు పొరపాటు.

దేవుడు మనిషికి కళ్లు, చెవులు, బుద్ధీ వివేకాలను ప్రసాదించినది గుణపాఠం నిమిత్తమే. అతను వీటి ద్వారా దైవ సంకేతాలను పసిగట్టాలి. మానవుడు గనక ఈ శక్తులను సానబెట్టకపోతే, దైవ శాసనాన్ని అనుసరించి క్రమ క్రమంగా అతనిలో చేవ చచ్చిపోతుంది. అతనిలోని భావాలు భావనలు చచ్చుబడిపోతాయి. అతని మనోమస్తిష్కాలు ముకుళించుకుపోతాయి. చివరకు అతని పరిస్థితి ఎలా తయారవు తుందంటే అతను చూచి కూడా చూడలేడు. వినీ వినలేడు. అతను బుద్ధి ఉండి కూడా విషయాన్ని అర్థం చేసుకోలేడు. అతను మనిషై ఉండి కూడా మనిషిగా ప్రవర్తించడు.

హజ్రత్ ఆదమ్ కాలంనాటి విశ్వాసులతో మానవత ఆరంభమైంది. ఆ తరువాత మార్గభ్రష్టత ప్రబలినప్పుడల్లా దైవప్రవక్తలు వచ్చారు. సంస్కరణకు అంగీకరించిన మానవ నవనీతాన్ని విడిచి పెట్టి మంకుతనం ప్రదర్శించిన వారిని తుదముట్టించటం జరిగేది. అయితే ఆ తరువాతి వారు ప్రవక్తతో చేసిన బాసను మరచిపోవటం వల్ల చరిత్ర పునరావృతం అయ్యేది. ఈ పరిస్థితి పదే పదే ఎదు రయ్యేది. ఆ విధంగా మానవజాతిలోని అత్యధికుల చరిత్ర, అవిధేయుల చరిత్రగా – వాగ్దాన భంగానికి పాల్పడే వారి గాథగా మారిపోయింది.

103. ఇక వారి తరువాత మేము మూసాకు మా సూచనలను ఇచ్చి ఫిరౌన్ వద్దకు, అతని ఆస్థాన ప్రముఖుల వద్దకు పంపాము. కాని వారు మా సూచనల పట్ల అన్యాయంగా వ్యవహరించారు. మరైతే ఆ కల్లోల జనకుల అంతిమ పర్యవసానం ఏమయిందో చూడు! 104. మూసా ఇలా అన్నాడు: 'ఓ ఫిరౌన్! నేను లోకేశ్వరుని తరఫున పంపబడిన వాడను. 105. దేవుని పేర సత్యం తప్ప మరోమాట అనకుండా ఉండటమే నాకు శోభాయమానం. నేను మీ వద్దకు మీ ప్రభువు తరఫున స్పష్టమయిన నిదర్శనం తీసుకువచ్చాను. కనుక నీవు ఇస్రాయీల్ వంశీయులను నాతో పోనివ్వు. 106. ఫిరౌన్ అన్నాడు: 'నువ్వు చెప్పేదే నిజమైతే, నువ్వు గనక ఏదన్నా సూచనను తెచ్చివుంటే, దానిని చూపించు.' 107. అప్పుడు మూసా తన చేతికర్రను పడవేశాడు – అకస్మాత్తుగా అదొక సర్పం అయిపోయింది. 108. అతను తన చేతిని తీయగానే అది చూసేవారికి ధగధగా మెరిసిపోతున్నట్లు కనిపించింది. 109. ఫిరౌన్ జాతి నాయకులు అన్నారు : 'ఖచ్చితంగా ఇతగాడు ఆరితేరిన మాంత్రికుడే. 110. ఇతను మీ రాజ్యం నుండి మిమ్మల్ని వెళ్ళగొట్టాలనుకుంటున్నాడు. ఇప్పుడేం చేయాలో మీరే చెప్పండి.' 111. వారన్నారు : 'మూసాకు, అతని సోదరునికి కొంత

ثُمَّ بَعَثْنَا مِنْۢ بَعْدِهِمْ مُّوْسٰى بِاٰيٰتِنَآ اِلٰى
فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَظَلَمُوْا بِهَا ۚ فَانْظُرْ
كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ﴿١٠٣﴾ وَقَالَ
مُوْسٰى يٰفِرْعَوْنُ اِنِّىْ رَسُوْلٌ مِّنْ رَّبِّ
الْعٰلَمِيْنَ ﴿١٠٤﴾ حَقِيْقٌ عَلٰٓى اَنْ لَّآ اَقُوْلَ
عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ۗ قَدْ جِئْتُكُمْ بِبَيِّنَةٍ
مِّنْ رَّبِّكُمْ فَاَرْسِلْ مَعِىَ بَنِىْٓ
اِسْرَآءِيْلَ ﴿١٠٥﴾ قَالَ اِنْ كُنْتَ جِئْتَ
بِاٰيَةٍ فَاْتِ بِهَآ اِنْ كُنْتَ مِنَ
الصّٰدِقِيْنَ ﴿١٠٦﴾ فَاَلْقٰى عَصَاهُ فَاِذَا هِىَ
ثُعْبَانٌ مُّبِيْنٌ ﴿١٠٧﴾ وَّنَزَعَ يَدَهٗ فَاِذَا هِىَ
بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ﴿١٠٨﴾ قَالَ الْمَلَاُ مِنْ ع ١٣
قَوْمِ فِرْعَوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ﴿١٠٩﴾
يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ اَرْضِكُمْ ۚ
فَمَاذَا تَاْمُرُوْنَ ﴿١١٠﴾ قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ
وَاَرْسِلْ فِى الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿١١١﴾

يَأْتُوكَ بِكُلِّ سَاحِرٍ عَلِيمٍ ﴿١١٢﴾

గడువు ఇవ్వండి. ఈలోగా పట్టణాలకు భటులను పంపండి. 112.వారు నిపుణులైన మాంత్రికులందరినీ తీసుకువస్తారు'.

---

దైవప్రవక్తలు తొలుత తమ కాలపు నాయకులను సంబోధిస్తారు. సమాజంలో వారి మాటకు విలువ ఉంటుంది. వారు సమాజంలో ఉన్నత స్థానంలో ఉండటం వల్ల విషయాన్ని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆలోచించి, దాని లోతుల్లోకి వెళ్ళే అవకాశం ఉంటుంది. కాని తరతరాల చరిత్ర చాటి చెప్పేదేమిటంటే, ఇలాంటి వారు ప్రవక్తల సందేశంపట్ల నిత్యం అన్యాయంగా వ్యవహరించారు. అంటే వారు తమ తెలివి తేటలను సత్య సందేశాన్ని వక్రీకరించటానికే ఉపయోగించారు. ఉదాహరణకు:– ఒక నిదర్శనం దైవశక్తితో ప్రస్ఫుటమైతే, అది కనికట్టు వల్ల అలా కనిపిస్తుందని చెప్పటం. లేదా ఉద్యమాన్ని అపఖ్యాతి పాల్జేయటానికి దానిని రాజకీయాలతో ముడిపెట్టడం, అధికారాన్ని చేజిక్కించు కోవటానికే వారలా చేస్తున్నారని విమర్శించటం. సామాన్య జనులు ఈ విషయాలను తరచి చూడరు. అందువల్ల ఈ రకమైన విమర్శలు విని వారు సత్యాన్ని అనుమానిస్తారు. అయితే సత్యసందేశహరునికి వ్యతిరేకంగా ఈ రకమైన కల్పన చేయటం చాలా పెద్ద నేరం. ఈ విధంగా చేసి కాలపు ప్రముఖులు తమ పదవులను సురక్షితం చేసుకుంటారేమోగాని, వారి పరలోకం మాత్రం శాశ్వతంగా ప్రమాదంలో పడిపోతుంది.

దేవుడు నిలువెల్లా సత్యం. అందువల్ల దేవుని తరఫున నిలబడినవాడు సత్యం, న్యాయం తప్ప మరో మాట అనటం ధర్మసమ్మతం కాదు. అతను గనక సత్యం తప్ప వేరొక మాట అంటే, దేవుని తరఫున ప్రాతినిధ్యం వహించే అర్హతను కోల్పోతాడు. దైవసన్నిధిలో బహుమానం పొందే బదులు శిక్షకు పాత్రుడవుతాడు.

దైవప్రవక్త హజ్రత్ మూసా(అ) ఏక కాలంలో ఒక వైపు ఇస్రాయీల్ సంతతి వారికి, మరోవైపు ఫిరౌన్ మరియు అతని జాతి వారైన ఖిబ్తీల వైపునకు కూడా ప్రవక్తగా పంపబడ్డారు. ఇస్రాయీల్ సంతతిలో ఆ కాలంలో చాలా బలహీనతలు ఉన్నప్పటికీ వారు మూసాకు సమర్ధకులుగా నిలిచారు. ఫిరౌన్ మరియు అతని జాతి వారు మాత్రం ఆయన్ని ధిక్కరించారు. ఎట్టకేలకు 40 సంవత్సరాల ధర్మప్రచారం తరువాత ఆయన బనీ ఇస్రాయీల్‌ను తీసుకుని ఈజిప్టు నుండి వలస పోవాలని నిశ్చయించుకున్నారు. ఇస్రాయీల్ సంతతి వారిని దేశం విడిచి తనతో వెళ్ళేందుకు అనుమతిని ఇవ్వమని, ఆ విధంగానైనా వారు ఎడారి ప్రదేశంలో – నిర్మలమైన వాతావరణంలో – ఏకేశ్వరోపాసన చేసుకుంటారని మూసా ఫిరౌన్‌ను అభ్యర్ధించారు

(నిర్గమ కాండము: 16) దైవప్రవక్త మూసా సత్యంపై ఉన్నారు. కాని ఫిరౌన్ ఆయన్ని మాంత్రికునిగా ఊహించాడు. మాంత్రికుల ద్వారానే ఆయన్ని చిత్తు చేయాలని సంకల్పించుకున్నాడు.

113. ఆ విధంగా మాంత్రికులు ఫిరౌన్ వద్దకు వచ్చి, 'మేము గెలిస్తే మాకు పారితోషికం తప్పక లభిస్తుంది కదా!' అన్నారు. 114. ఫిరౌన్ అన్నాడు: 'అవును. నిశ్చయంగా మీరు నా సన్నిహితుల్లో చేర్తారు.' 115. మాంత్రికులు అడిగారు : 'ఓ మూసా! నువ్వయినా పడవెయ్యి. లేదా మేమైనా పడవేస్తాం.' 116. మూసా అన్నాడు : 'మీరే పడ వెయ్యండి.' అప్పుడు వారు తమ మంత్ర జాలాన్ని పడవేసి, జనులకు కనికట్టు చేశారు. వారిని భయకంపితుల్ని చేశారు. మొత్తానికి వారు మహా గారడి చేశారు. 117. అప్పుడు మేము మూసాకు 'నీ చేతి కర్రను పడవెయ్యి' అని ఆజ్ఞ పంపాము. అప్పుడది, వారి కనికట్టు విన్యాసాన్ని మింగివేయ సాగింది. 118. దాంతో సత్యం తేట తెల్లమయింది. వారు కల్పించినదంతా అసత్యమని తేలిపోయింది. 119. అంతే. వారు అక్కడే ఓడిపోయారు. పరాభవం పాలయ్యారు. 120. మాంత్రికులు మాత్రం సాష్టాంగపడిపోయారు. 121. వారు అప్రయత్నంగా ఇలా అన్నారు: 'మేము సకల లోకాల ప్రభువును విశ్వసించాము! 122. మూసా, హారూనుల ప్రభువును!'

وَجَآءَ السَّحَرَةُ فِرْعَوْنَ قَالُوْٓا اِنَّ لَنَا
لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ﴿١١٣﴾
قَالَ نَعَمْ وَ اِنَّكُمْ لَمِنَ الْمُقَرَّبِيْنَ ﴿١١٤﴾
قَالُوْا يٰمُوْسٰٓى اِمَّآ اَنْ تُلْقِيَ وَ اِمَّآ اَنْ
نَّكُوْنَ نَحْنُ الْمُلْقِيْنَ ﴿١١٥﴾ قَالَ اَلْقُوْا ۚ
فَلَمَّآ اَلْقَوْا سَحَرُوْٓا اَعْيُنَ النَّاسِ وَ
اسْتَرْهَبُوْهُمْ وَجَآءُوْ بِسِحْرٍ عَظِيْمٍ ﴿١١٦﴾
وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اَنْ اَلْقِ عَصَاكَ ۚ
فَاِذَا هِيَ تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ﴿١١٧﴾ فَوَقَعَ
الْحَقُّ وَبَطَلَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١١٨﴾
فَغُلِبُوْا هُنَالِكَ وَانْقَلَبُوْا صٰغِرِيْنَ ﴿١١٩﴾ وَ
اُلْقِيَ السَّحَرَةُ سٰجِدِيْنَ ﴿١٢٠﴾ قَالُوْٓا اٰمَنَّا
بِرَبِّ الْعٰلَمِيْنَ ﴿١٢١﴾ رَبِّ مُوْسٰى وَ
هٰرُوْنَ ﴿١٢٢﴾

ఏ సమాజంలోనైనా ప్రజల మనోమస్తిష్కాలపై ఏదైనా ఒక విషయం ప్రాముఖ్యం సంతరించుకుని ఉంటే, దానికి సంబంధించిన మహిమలే వారి ప్రవక్తకు ఇవ్వబడతాయి. ప్రాచీన ఈజిప్టులో మంత్రజాలం ఎక్కువ ప్రాచుర్యంలో ఉండేది. అందువల్ల మూసా(అ)కు దానికి సంబంధించిన అద్భుతాలే ఇవ్వబడ్డాయి.

ఫిరౌన్ నిర్ధారించిన కార్యక్రమం ప్రకారం ఈజిప్షియన్ల జాతీయ ఉత్సవం నాడు వారి పెద్ద పెద్ద మాంత్రికులు సమీకరించబడ్డారు. ముందు మా విన్యాసాలను ప్రదర్శించమంటావా? లేక నువ్వు చూపదలచిన దానిని చూపిస్తావా? అని మాంత్రికులు మూసా(అ)ను అడిగారు. ముందు మీరే మీ విన్యాసాలను ప్రదర్శించండని మూసా(అ) చెప్పారు. అలాగే ప్రదర్శించారు. దీనిని బట్టి తెలిసే ఒక ముఖ్య విషయం ఏమిటంటే; ప్రవక్తలు ఎన్నటికీ తమ ప్రత్యర్థికి వ్యతిరేకంగా చర్యగైకొనటంలో ముందంజవేయరు. చివరి క్షణం వరకూ వారు ప్రత్యర్థికి అవకాశం ఇస్తారు. ప్రత్యర్థి చర్యకు దిగిన తరువాతే ప్రవక్త తన శక్తినంతటినీ కూడదీసుకుని ప్రత్యర్థిని చిత్తు చేస్తారు. సైద్ధాంతిక (సందేశ) వ్యవహారంలో ప్రవక్త విధానం ముందస్తుగా ఉంటుంది. క్రియాత్మక సంఘర్షణ అనివార్యమైనపుడు మాత్రం ప్రతిఘటనా వైఖరి ఉంటుంది.

ఈజిప్టులో మూసా(అ) సందేశ పరిచయ కార్యక్రమం నలభై ఏండ్ల పాటు సాగింది. మాంత్రికులతో పోటీ ఈ కాలంలోని చివరి ఘట్టంలో జరిగింది. మాంత్రికులు అప్పటికీ మూసా(అ) గురించి విని ఉంటారు. కాని వారి కళ్ళపై ఉన్న తెర తొలగలేదు. కాని ఒక ప్రత్యేక పోటీ సందర్భంగా మూసా(అ) ఆధిక్యతను కళ్లారా తిలకించగానే వారి అపార్థాల తెరలన్నీ తొలగిపోయాయి. అది తాంత్రిక వ్యవహారం కానే కాదని, అదొక దైవిక వ్యవహారమని వారు గ్రహించారు. వారు నిస్సహాయులై దైవ సన్నిధిలో పడిపోయారు.

మాంత్రికులు తమ త్రాళ్ళను, కర్రలను పడవేసినపుడు వారి కనికట్టు విద్య మూలంగా అవి జనులకు ప్రాకే సర్పాలుగా కనిపించసాగాయి. అయితే మూసా(అ) గారి కర్ర సర్పంగా మారి రంగ ప్రవేశం చేయగానే మాంత్రికుల త్రాళ్ళు, లాఠీలన్నీ యథా స్థితిలోకి వచ్చేశాయి. మాంత్రికులకు తమ పరిమితిలేమిటో బాగా తెలుసు. మానవ ఉపాయాలు పరాకాష్ఠకు చేరాక కూడా ఎంత అల్పమైనవో, దేవుడు ఎంత ఉన్నతమైనవాడో మాంత్రికులకు బోధ పడింది. యదార్థం తేటతెల్లమయ్యాక అధికార మదాంధుడైన ఫిరౌన్ వారి కంటికి ఎంతో అధముడుగా కానవచ్చాడు. పోటీ జరగక ముందు ఫిరౌన్ నుండి పారితోషికం కొరకు ఆశపడిన మాంత్రికులే పోటీ తరువాత ఫిరౌన్ విధిస్తానన్న కఠినమైన శిక్షలకు కూడా భయపడలేదు. అదీ ఈమాన్ లోని విశేషం!

قَالَ فِرْعَوْنُ اٰمَنْتُمْ بِهٖ قَبْلَ اَنْ اٰذَنَ
لَكُمْ ۚ اِنَّ هٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوْهُ فِى
الْمَدِيْنَةِ لِتُخْرِجُوْا مِنْهَآ اَهْلَهَا ۚ فَسَوْفَ
تَعْلَمُوْنَ ﴿١٢٣﴾ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ
وَاَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ ثُمَّ لَاُصَلِّبَنَّكُمْ
اَجْمَعِيْنَ ﴿١٢٤﴾ قَالُوْٓا اِنَّآ اِلٰى رَبِّنَا
مُنْقَلِبُوْنَ ﴿١٢٥﴾ وَمَا تَنْقِمُ مِنَّآ اِلَّآ اَنْ
اٰمَنَّا بِاٰيٰتِ رَبِّنَا لَمَّا جَآءَتْنَا ۚ رَبَّنَآ
اَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّتَوَفَّنَا مُسْلِمِيْنَ ﴿١٢٦﴾

123. ఫిరౌన్ ఇలా అన్నాడు: 'నా ఆనతి పొందకముందే మీరు మూసాను విశ్వసించారా? నిశ్చయంగా మీరంతా ఒక్కటై ఈ నగరవాసులను ఇక్కడి నుండి వెళ్ళగొట్టడానికి పన్నిన కుట్ర ఇది. దీని పరిణామం ఏమిటో మీరు శీఘ్రంగానే తెలుసుకుంటారు. 124. నేను మీ చేతుల్ని, కాళ్లను భిన్న దిశల నుండి నరికిస్తాను. ఆ తరువాత మీ అందరినీ శిలువ నెక్కిస్తాను.' 125. వారిలా బదులిచ్చారు : 'మేము మరలిపోవలసింది మా ప్రభువు వైపునకే. 126. ఇంతకీ నీవు మాకు శిక్ష ఎందుకు విధిస్తున్నట్లు? మా ప్రభువు సూచనలు మా సమక్షంలో వచ్చినప్పుడు, మేము వాటిని విశ్వసించినందుకేగా! మా ప్రభూ! మాపై ఓరిమిని పుష్కలంగా కురిపించు. మాకు ఇస్లాంపై మరణం వొసగు.'

---

సత్యం కోసం ప్రాణాలకు తెగించటం అది సత్యమనటానికి ఆఖరి సాక్ష్యం. దేవుని తోడ్పాటుతో మాంత్రికులకు కలిగిన జ్ఞానోదయమిది! మాంత్రికులు తమను కఠినాతి కఠిన దండనకు సమర్పించుకుని మూసా(అ)పై తమ విశ్వాస వ్యవహారం అల్లాటప్పా వ్యవహారమో, లేక పన్నాగమో కాదని, ఇది చిత్తశుద్ధితో కూడిన సత్య స్వీకార వ్యవహారమని రూఢీ చేశారు. అయితే మాంత్రికుల ఈ నిర్ణయం గర్విష్ఠి అయిన ఫిరౌన్‌కు శరాఘాతంగా పరిణమించింది. మాంత్రికులు ఫిరౌన్ కళ్ళెదుటే మూసా(అ)ను విశ్వసించి యావజ్జాతి ముందు అతన్ని పరాభవం పాల్జేశారు. అందుకే ఫిరౌన్ ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఒక గర్విష్ఠి ప్రవర్తించినట్లే అతను మాంత్రికులపట్ల క్రూరంగా ప్రవర్తించాడు. నిదర్శనాల మైదానంలో మాంత్రికులు కూడా ఓడిపోయారు, ఫిరౌన్ కూడా ఓటమి చవిచూశాడు. అయితే మాంత్రికులు తమ ఓటమిని హుందాగా అంగీకరించి దేవుని శాశ్వత అనుగ్రహాలకు పాత్రులయ్యారు.

ఫిరౌన్ మాత్రం దానిని తన పరువు ప్రతిష్ఠల సమస్యగా తీసుకున్నాడు. అతను తన కుహనా ప్రతిష్ఠ, బూటకపు అహంభావాల ఉపశమనం కోసం ప్రపంచంలో సత్యామృతాన్ని ఆస్వాదించిన వారికి చిత్రహింసలు పెట్టాడు. అలా చేసి వాడు దేవుని శాశ్వత శిక్షకు ఆహుతి చేయబడ్డాడు.

ఫిరౌన్ మూసా(అ) సందేశాన్ని స్వీకరించటం లేక స్వీకరించకపోవటాన్ని తన 'అనుమతి'తో ముడిపడి ఉన్న సమస్యగా భావించాడు. మాంత్రికులేమో దానిని 'నిదర్శనం'తో సంబంధం ఉన్న సమస్యగా తలపోశారు. గర్విష్ఠి సదా తన ఇచ్ఛను అన్నిటికన్నా ముఖ్యమైన అంశంగా భావిస్తాడు. ఆధారాలు, నిదర్శనాలు అతనికి అనవసరం. ఇలాంటివారు ఎన్నటికీ సత్యాన్ని స్వీకరించే సద్బుద్ధికి నోచుకోరు.

"దేవా! మాపై ఓరిమిని వర్షింపజేయి. ఇస్లాంపైనే మాకు మరణమొసగు" అని మాంత్రికులు చెప్పటం గమనార్హం. దైవదాసుడు ఎప్పుడు ధర్మమార్గంలో హృదయపూర్వకంగా ఈ ప్రార్థన చేసినా నిశ్చయంగా దేవుడు అతని కష్టాలలో అతని కొరకు సరిపోతాడు.

127. ఫిరౌన్ జాతి నాయకులు ఇలా అన్నారు : 'ఏమిటి, నీవు మూసాను, అతని వర్గీయులను రాజ్యంలో అరాచకం సృష్టిస్తూ నిన్నూ, నీ దేవతలను విడిచి తిరిగేలా వదలిపెడతావా?' సమాధానంగా ఫిరౌన్ అన్నాడు: 'ఇక నుండి మేము వీళ్ళ మగ పిల్లలను చంపేస్తాము. వీళ్ల స్త్రీలను మాత్రం బ్రతికి ఉండనిస్తాము. వారిపై మాకు తిరుగులేని అధికారం ఉంది.' 128. మూసా తన జాతి వారితో అన్నాడు : 'దైవ సహాయం అర్థించండి. సహనం వహించండి. నిశ్చయంగా భూభాగం దేవునిది. ఆయన తన దాసుల్లో తాను కోరిన వారిని దానికి వారసులుగా చేస్తాడు. అంతిమ విజయం మాత్రం దైవానికి భయపడే వారిదే. 129. మూసా జాతి ప్రజలు

وَقَالَ الْمَلَأُ مِنْ قَوْمِ فِرْعَوْنَ أَتَذَرُ
مُوسَىٰ وَقَوْمَهُ لِيُفْسِدُوا فِي الْأَرْضِ
وَيَذَرَكَ وَآلِهَتَكَ ۚ قَالَ سَنُقَتِّلُ
أَبْنَاءَهُمْ وَنَسْتَحْيِي نِسَاءَهُمْ وَإِنَّا
فَوْقَهُمْ قَاهِرُونَ ﴿١٢٧﴾ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ
اسْتَعِينُوا بِاللَّهِ وَاصْبِرُوا ۖ إِنَّ
الْأَرْضَ لِلَّهِ يُورِثُهَا مَنْ يَشَاءُ مِنْ
عِبَادِهِ ۖ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ﴿١٢٨﴾ قَالُوا
أُوذِينَا مِنْ قَبْلِ أَنْ تَأْتِيَنَا وَمِنْ بَعْدِ

مَا جِئْتَنَا ۚ قَالَ عَسَىٰ رَبُّكُمْ أَنْ
يُهْلِكَ عَدُوَّكُمْ وَيَسْتَخْلِفَكُمْ فِي
الْأَرْضِ فَيَنْظُرَ كَيْفَ تَعْمَلُونَ ﴿١٢٩﴾ ع

ఇలా వాపోయారు: 'మేము నీ రాకకు పూర్వం కూడా వేధింపులకు గురయ్యాము. నీవు వచ్చిన తరువాత కూడా వేధించబడుతున్నాము.' మూసా వారిని ఇలా ఓదార్చాడు: 'త్వరలోనే మీ ప్రభువు మీ శత్రువులను తుదముట్టించి, వారికి బదులు మిమ్మల్ని ఈ భూమికి యజమానులుగా చేయవచ్చు. ఆ తరువాత మీ నిర్వహణ ఎలా ఉంటుందో ఆయన చూస్తాడు.'

---

బనీ ఇస్రాయీల్ తమ ప్రవక్త ముందు సమర్పించిన సమస్య అసలు ప్రభుత్వం సృష్టించిన సమస్య. అయితే ప్రవక్త ఆ సమస్యకు చూపిన పరిష్కారం ఏమిటి? 'దైవం వైపునకు మరలండి' అని ప్రవక్త సూచించారు. దీనిని బట్టి జాతీయ సమస్యల విషయంలో ప్రాపంచిక నాయకుల ఆలోచనా సరళికి, ప్రవక్త ఆలోచనా సరళికి మధ్యగల వ్యత్యాసం తెలిసి వస్తుంది. ప్రభుత్వాధికారం ఎవరికి ఇవ్వబడినా వాస్తవానికి అది వారి పట్ల ఒక పరీక్ష అయి ఉంటుంది. ఈ ప్రపంచంలో బలహీనత కూడా పరీక్షే. బలం కూడా పరీక్షే. నేడు ఎవరి వద్దనైనా అధికారం ఉంటే, అతన్ని పరీక్షించేందుకే అధికారం ఇవ్వబడింది – అతడు అధికారాన్ని దుర్వినియోగపరచి దౌర్జన్యపరుడుగా, గర్విష్టిగా వ్యవహ రిస్తాడా? లేక వినయశీలునిగా ప్రవర్తిస్తాడా? అని చూడటం జరుగుతుంది. ఒకవేళ రేపటి రోజున అధికారం మీకు ఇవ్వబడినా దాని ప్రధాన ఉద్దేశం మిమ్మల్ని పరీక్షించటమేనని మరువకండి. అధికారం పొందిన ఒక వర్గం తన అసమర్ధతను చాటుకుంటే, అధికారం దానినుండి లాక్కొని మరో వర్గానికి ఇవ్వటం జరుగుతుంది. ఆ వర్గం కూడా తన చేతకానితనాన్ని బయట పెట్టుకుంటే దానిని కూడా తొలగించి ఇంకొక వర్గాన్ని తీసుకురావటం జరుగుతుంది.

అధికారాన్ని, కలిమిని ఈ లోకంలో పొందాలని మనిషి ఎంతగానో ఆరాటపడతాడు. వాస్తవానికి అది పరలోకంలో లభించే వస్తువు. ఎందుకంటే ఇహలోకంలో ఈ వస్తువు లభించినా పరీక్ష నిమిత్తమే లభిస్తుంది. కాని అదే వస్తువు పరలోకంలో బహుమానంగా – సజ్జనులకు లభిస్తుంది.

وَلَقَدْ أَخَذْنَا آلَ فِرْعَوْنَ بِالسِّنِينَ وَ
نَقْصٍ مِنَ الثَّمَرَاتِ لَعَلَّهُمْ

130. మేము ఫిరౌనీయులను దుర్భిక్షానికి లోను చేశాము. వ్యవసాయోత్పత్తుల కొరతకు గురి చేశాము – ఆ

يَذَّكَّرُوْنَ ﴿١٣٠﴾ فَاِذَا جَآءَتْهُمُ الْحَسَنَةُ
قَالُوْا لَنَا هٰذِهٖ ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ
يَّطَّيَّرُوْا بِمُوْسٰى وَمَنْ مَّعَهٗ ؕ اَلَاۤ اِنَّمَا
طٰٓئِرُهُمْ عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ﴿١٣١﴾ وَقَالُوْا مَهْمَا تَاْتِنَا بِهٖ مِنْ
اٰيَةٍ لِّتَسْحَرَنَا بِهَا ۙ فَمَا نَحْنُ لَكَ
بِمُؤْمِنِيْنَ ﴿١٣٢﴾

విధంగానయినా వారు గుణపాఠం గ్రహిస్తారని. 131. కాని వారికి సుభిక్షం వచ్చినపుడు, 'ఇదంతా మా వల్లనే' అనేవారు. కాని వారిపై గడ్డుకాలం వచ్చినపుడు, 'ఇదంతా మూసా మరియు అతని సహచరుల దరిద్రమే'నంటూ వారిపై ఎగదోసేవారు. వినండి! వారి దరిద్రమేదో దేవుని వద్ద ఉంది. కాని వారిలో అనేకులకు ఆ సంగతి తెలీదు. 132. వారు మూసాతో ఇలా అన్నారు : 'మమ్మ్మ ఆకట్టుకోవటానికి నీవు ఏ సూచనను తెచ్చినా, మేము నిన్ను నమ్మ బోము.'

---

ఈ పరీక్షా ప్రపంచంలో మనిషికి ఇవ్వబడిన స్వాతంత్ర్యంలో అత్యంత సున్నితమైన స్వాతంత్ర్యం ఏదో తెలుసా? సత్యాన్ని అసత్యంగా, అసత్యాన్ని సత్యంగా చిత్రీకరించటానికి మనిషి మాటల మంత్ర దండాన్ని తిప్పటం! అతను ఒక ప్రవక్త చూపిన స్పష్టమైన మహిమను జాల విద్య అంటూ కొట్టిపారేస్తాడు. దేవుడు అతనిని కటాక్షించినపుడు, తన వద్ద ఉన్నదంతా తన తెలివి తేటల మూలంగా లభించిందేనని బీరాలు పోతాడు. సత్యాన్ని తిరస్కరించినందుకు శాస్తిగా దేవుడు అతనిపై – హెచ్చరికగా – ఆపదను పంపిస్తే, ఇదంతా ఈ దైవదాసుల మూలంగా చుట్టుకున్న దరిద్రమని నిందిస్తాడు. నిజానికి దేవుని తరఫున ఏది వచ్చినా, తద్వారా మనిషి హితబోధ గ్రహించాలన్నదే దాని ఉద్దేశమై ఉంటుంది. కాని మనిషి తన మాటల మంత్రంతో ప్రతి హితబోధను పక్కదారి పట్టిస్తాడు. అందులో ఉన్న గుణపాఠానికి దూరమైపోతాడు.

"నీవు ఏ సూచనను చూపెట్టినా మేము నమ్మబోము" అన్న ఫిరౌనీయుల మాట ద్వారా అవగతమయ్యేదేమిటంటే, సత్యం తన సంపూర్ణ స్వరూపంలో సాక్షాత్కరించినప్పటికీ, అది దానిని ఆస్వాదించదలచిన వారికే స్వంతమవుతుంది. వేరేమాటల్లో చెప్పాలంటే, సత్యం విషయంలో చిత్తశుద్ధి కలిగి ఉన్న వ్యక్తికి, సత్యం ఎక్కడ ఏ రూపంలో లభించినా దానిని గ్రహించాలన్న తహతహతో ఉన్న వానికి మాత్రమే సత్యం లభిస్తుంది. దీనికి భిన్నంగా సత్యం పట్ల నిర్లక్ష్యవైఖరిని కనబరచి,

తన వద్ద ఉన్న దాంతోనే సంతృప్తి చెందేవాడు సత్యానికి నోచుకోకుండా పోతాడు. అతను తెలిసి కూడా తెలుసుకోడు. అతను విని కూడా వినడు.

మనిషి నిష్కల్మషమైన హృదయంతో ఆలోచించినట్లయితే యదార్థాన్ని తప్పకుండా పొందుతాడు. కాని చాలా మంది ముందుగా ఏర్పరచుకున్న తమ మనోభావాలకు తలొగ్గి ఒక అభిప్రాయానికి వస్తుంటారు. అందుకే వారు యదార్థాన్ని పొందటంలో విఫలమవుతుంటారు.

133. తరువాత మేము వారి పైకి తుఫాను పంపాము. మిడతల దండును వదిలాము. పేలు, కప్పలు, రక్తం ఇత్యాదివి ప్రబలినాయి. ఈ సూచనలన్నింటినీ వేర్వేరుగా చూపాము. అయినా వారు అహంకారమే ప్రదర్శించారు. వారసలు అపరాధ జనులు.
134. వారిపై ఏదన్నా విపత్తు వచ్చిపడినపుడు, 'ఓ మూసా! నీ ప్రభువు నీకు చేసి ఉన్న వాగ్దానాన్ని అనుసరించి మా కోసం కాస్త నీ ప్రభువును ప్రార్థించు. నీవు గనక ఈ విపత్తును మా నుండి తొలగిస్తే, మేము నిన్ను అవశ్యంగా విశ్వసిస్తాము. బనీ ఇస్రాయీల్‌ను కూడా నీతో పోనిస్తాము' అనేవారు. 135. కాని
ఎట్టి పరిస్థితిలోనూ వారు ఒక నిర్ణీత గడువుకు చేరుకోవలసిన ఆపదను మేము వారి నుండి తొలగించగానే వారు మాట తప్పేవారు.

فَاَرْسَلْنَا عَلَيْهِمُ الطُّوْفَانَ وَالْجَرَادَ
وَالْقُمَّلَ وَالضَّفَادِعَ وَالدَّمَ اٰيٰتٍ
مُّفَصَّلٰتٍ فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا
مُّجْرِمِيْنَ ﴿١٣٣﴾ وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ
قَالُوْا يٰمُوْسَى ادْعُ لَنَا رَبَّكَ بِمَا عَهِدَ
عِنْدَكَ لَئِنْ كَشَفْتَ عَنَّا الرِّجْزَ
لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِيْٓ
اِسْرَآءِيْلَ ﴿١٣٤﴾ فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ
الرِّجْزَ اِلٰٓى اَجَلٍ هُمْ بٰلِغُوْهُ اِذَا هُمْ
يَنْكُثُوْنَ ﴿١٣٥﴾

---

హజ్రత్ మూసా(అ) ఈజిప్టులో 40 ఏండ్లు దైవప్రవక్తగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఆయన కార్యక్రమంలో రెండు భాగాలు ముఖ్యమైనవి. ఒకటి: ఫిరౌన్‌ను ఏక దైవారాధన వైపు పిలవడం. రెండు: ఇస్రాయీల్ సంతతి వారిని ఈజిప్టు నుండి తీసుకెళ్ళి సినాయ్ పర్వత క్షేత్రంలో వసింపజేసి, నిర్మలమైన వాతావరణంలో వారికి ధార్మిక శిక్షణ ఇవ్వటం. బనీ ఇస్రాయీల్(యాఖూబ్ సంతతి) బ్రతుకులు ఆ కాలంలో

ఖిబ్తీ చక్రవర్తి(ఫిరౌన్) ఏలుబడిలో బాగా చితికిపోయాయి. ఖిబ్తీలు వారిని వ్యవసాయసాయ పనులలో, భవన నిర్మాణాలలో కూలీలుగా వాడుకునేవారు. అందుకే ఖిబ్తీ పరిపాలకులు బనీ ఇస్రాయీల్‌ను ఈజిప్టు నుండి పోనివ్వటానికి సిద్ధంగా లేరు.

ఇస్రాయీల్ సంతతి వారిని నా వెంట పోనివ్వు అని హజ్రత్ మూసా మొదట్లో ఫిరౌన్ చక్రవర్తిని కోరినప్పుడు ఫిరౌనీయులు ఈ డిమాండుకు రాజకీయ రంగు పులిమారు. మూసా ఖిబ్తీలను ఈజిప్టులో నిలువ నీడలేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఇది అర్థంలేని ఆరోపణ. ఎందుకంటే హజ్రత్ మూసా(అ) కోరినది ఒకటి. ఫిరౌన్ ఊహించినది మరొకటి. మూసా తన జనులను తీసుకుని వెళ్ళిపోవా లనుకుంటున్నప్పుడు, ఏలిన వారి కుర్చీలకు వాటిల్లిన ముప్పేమిటట!? అసలు విషయం ఏమిటంటే ఆ సమయంలో ఫిరౌనీయులు అధికార మదాంధులై ఉన్నారు. వారికి సరైన మాటలో కూడా ఏదో తిరకాసు ఉందనిపిస్తుంది.

కాని ఆ తరువాతి కాలంలో దేవుడు ఫిరౌనీయులపై రకరకాల విపత్తులను అవతరింపజేశాడు. అనేక సంవత్సరాలు అక్కడ కరువు ఏర్పడింది. తీవ్రమయిన ఉరుములు మెరుపులతో వడగళ్ళ తుఫాను వచ్చింది. మిడతల దండు వచ్చి పంట లను నాశనం చేసేది. ఇండ్లల్లో, పడకలో, దుస్తుల్లో ఎక్కడ చూసినా పేలు ఉండేవి. దారిలో ఎక్కడ చూసిన కప్పల కుప్పలు కనిపించేవి. చెరువులు, నదులలోని నీరు రక్తంలా అయిపోయింది. ఫిరౌనీయులు ఈ విచిత్రమైన ఆపదలకు బెంబేలెత్తి పోయారు. దేవుడే గనక ఈ విపత్కర పరిస్థితి నుండి తమకు విముక్తినిస్తే, ఇస్రాయీల్ సంతతి వారిని మూసా వెంట పోనిస్తామని హామి యిచ్చారు.

మనిషి తనకు నిశ్చింత స్థితి ఉన్నప్పుడు రకరకాల సాకులు వెతుకుతాడు. కాని అతనికి రక్షణ లేకుండా పోయినపుడు, దిక్కులేని స్థితి దాపురించినపుడు మాత్రం యదార్థాన్ని గ్రహిస్తారు. అయితే విషయాన్ని త్రోసిపుచ్చే శక్తి ఉండి కూడా దానిని గుర్తించి స్వీకరించటమే సిసలైన స్వీకృతి.

136. తరువాత మేము వారిపై ప్రతీ కారం తీర్చుకున్నాము. వారిని సము ద్రంలో ముంచివేశాము. ఎందుకంటే వారు మా సూచనలను అసత్యమంటూ త్రోసిపుచ్చేవారు. వాటిపట్ల నిర్లక్ష్యం వహించారు. 137. ఎవరయితే అత్యంత బలహీనులుగా పరిగణించబడేవారో,

فَانْتَقَمْنَا مِنْهُمْ فَاَغْرَقْنٰهُمْ فِي الْيَمِّ
بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا
غٰفِلِيْنَ ۝ وَاَوْرَثْنَا الْقَوْمَ الَّذِيْنَ
كَانُوْا يُسْتَضْعَفُوْنَ مَشَارِقَ الْاَرْضِ

وَمَغَارِبَهَا الَّتِي بَارَكْنَا فِيهَا ۖ وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ الْحُسْنَىٰ عَلَىٰ بَنِي إِسْرَائِيلَ بِمَا صَبَرُوا ۖ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ فِرْعَوْنُ وَقَوْمُهُ وَمَا كَانُوا يَعْرِشُونَ ﴿١٣٧﴾

వారిని మేము శుభాలు పొందుపరచిన భూభాగపు తూర్పు పడమరలకు వారసులుగా చేశాము. ఆ విధంగా ఇస్రాయీల్ వంశీయులకు నీ ప్రభువు చేసిన ఉత్తమ వాగ్దానం వారు వహించిన ఓర్పు కారణంగా పూర్తయింది. మరోవైపు ఫిరౌన్, అతని జాతివారు చేసిన నిర్మాణాలను, వారి ఎత్తయిన కట్టడాలను మేము ధ్వంసం చేశాము.

---

దైవప్రవక్తలు ప్రభవించిన జాతులపై ఏ విపత్తు వచ్చినా దైవ సూచనలను నిరాకరించిన కారణంగానే వస్తుంది. దానికి ప్రతిగా ప్రవక్త సహచరులకు ఏ ప్రత్యేక సహాయం అందినా వారు వహించిన ఓర్పు వల్లనే అందుతుంది. అంటే తమ ఆగ్రహావేశాలను దిగమ్రింగి దైవ మార్గంపై నిలకడ కలిగి ఉన్నందుకు వారు ఈ సహాయానికి అర్హులవుతారు.

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు నిదర్శనాల, ఆధారాల ఆచ్ఛాదనలో తేజరిల్లుతాడు. పరలోకంలో మాత్రం ఎలాంటి అడ్డూ లేకుండా ప్రత్యక్షంగా ప్రస్ఫుటం అవుతాడు. అయితే తెరలోపల ఉన్న సత్యాన్ని మనిషి పొందటమే అసలు సిసలు విశ్వాసం.

దేవుని విశ్వాస పాత్రులైన దాసులలో ఉండే విశిష్ఠ గుణం నిగ్రహం, సంయమనం. వాస్తవానికి 'విశ్వాసం'తో కూడిన జీవితమంతా నిగ్రహంతో కూడిన జీవితమే. తమలాంటి ఒక మానవ మాత్రుని నోట గావించబడిన సత్య ప్రకటనను విని, దానిని శిరసావహించటం, అలవాట్లపై, తన స్వప్రయోజనాలపై నిలబడి ఉన్న జీవితాన్ని సత్యం మరియు నియమబద్ధంగా మలచుకోవటం, ప్రజల తరఫున ఎదురయ్యే వేధింపులను, బాధలను దేవుని కొరకు ఉపేక్షించటం, సత్య వ్యతిరేకులు కలిగించే మనస్తాపాన్ని దిగమ్రింగటం – ఇవన్నీ విశ్వాస మార్గంలోని అనివార్య ఘట్టాలే. ఓర్పు, సహనం లేనంత వరకూ మనిషి ఈ దశలను అధిగమించలేడు.

ఫిరౌన్‌కు తన తోటలపై, భవనాలపై మితిమీరిన ధీమా ఉండేది. దైవప్రవక్త మూసా వలసపోయిన తరువాత ఫిరౌన్ మరియు అతని సేనావాహిని సముద్రంలో ముంచి వేయబడ్డారు. వడగళ్లు, మిడతలు ఈజిప్టులోని పచ్చని తోటలను, పంట పొలాలను ధ్వంసం చేశాయి. భూకంపాలు వారి బ్రహ్మాండమైన ఆకాశ హర్మ్యాలను

నేలమట్టం చేశాయి. మరోవైపు హజ్రత్ మూసా తరువాత దావూద్(అ), సులైమాన్ (అ)ల కాలంలో ఇస్రాయీల్ సంతతి వారు ఈజిప్టు పరిసర ప్రాంతాల (సిరియా, పాలస్తీనా)ను ఆక్రమించుకున్నాడు. దైవ నిదర్శనాలను త్రోసిపుచ్చేవారు నిత్యం దైవాగ్రహానికి పాత్రులవుతారు. కాగా; ఓర్పు వహించిన వారు ఎల్లప్పుడూ దైవ సహాయానికి అర్హులవుతారు.

وَجٰوَزْنَا بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتَوْا
عَلٰى قَوْمٍ يَّعْكُفُوْنَ عَلٰٓى اَصْنَامٍ لَّهُمْ ۚ
قَالُوْا يٰمُوْسَى اجْعَلْ لَّنَآ اِلٰهًا كَمَا لَهُمْ
اٰلِهَةٌ ۗ قَالَ اِنَّكُمْ قَوْمٌ تَجْهَلُوْنَ ﴿١٣٨﴾
اِنَّ هٰٓؤُلَآءِ مُتَبَّرٌ مَّا هُمْ فِيْهِ وَبٰطِلٌ
مَّا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٣٩﴾ قَالَ اَغَيْرَ اللّٰهِ
اَبْغِيْكُمْ اِلٰهًا وَّهُوَ فَضَّلَكُمْ عَلَى
الْعٰلَمِيْنَ ﴿١٤٠﴾ وَاِذْ اَنْجَيْنٰكُمْ مِّنْ اٰلِ
فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْٓءَ الْعَذَابِ ۚ
يُقَتِّلُوْنَ اَبْنَآءَكُمْ وَيَسْتَحْيُوْنَ
نِسَآءَكُمْ ۗ وَفِيْ ذٰلِكُمْ بَلَآءٌ مِّنْ رَّبِّكُمْ
عَظِيْمٌ ﴿١٤١﴾ ع

138. మేము ఇస్రాయీల్ సంతతివారిని సముద్రానికి అవతలి వైపున చేర్చాము. తరువాత వారు విగ్రహాల పూజలో కూర్చుని ఉన్న ఒక సమూహం మీదుగా సాగిపోతున్నప్పుడు, 'ఓ మూసా! వీరికి ఉన్న దేవుళ్ళ లాంటిదే మాకూ ఒక దేవుణ్ణి (విగ్రహాన్ని) చేసి పెట్టవా?' అన్నారు. దానికి మూసా, 'మీరు మరీ మూర్ఖ జనులు. 139. వారు చేస్తున్న దంతా నాశనమయ్యేది. వారు పాల్పడే పని వ్యర్థమైనది' అన్నాడు. 140. అతనిలా అన్నాడు : 'ఏమిటి, అల్లాహ్‌ను కాదని నేను మీ కోసం మరో పూజ నీయుణ్ణి వెతకాలా? నిజానికి ఆయన మీకు సమస్త లోకవాసులపై ప్రాధాన్య తను ఇచ్చాడు.' 141. మేము మిమ్మల్ని ఫిరౌన్ జనుల నుండి విముక్తిని ప్రసా దించినపుడు (ఏం జరిగిందో గుర్తుకు తెచ్చుకోండి). వారు మిమ్మల్ని దారు ణంగా వేధించేవారు. మీ మగ పిల్లలను చంపేసి, మీ ఆడబిడ్డలను మాత్రం బ్రతికి ఉండనిచ్చేవారు. ఈ విషయంలో మీకు మీ ప్రభువు తరఫున కఠిన పరీక్ష ఉండేది.

---

ఇస్రాయీల్ సంతతి వారు ఎర్రసముద్రం ఉత్తర తీరం దాటి సినాయ్ ద్వీపానికి చేరుకున్నారు. తరువాత ఉత్తరం నుండి దక్షిణం వైపు సముద్ర తీరం వెంబడి తమ ప్రయాణం ముందుకు సాగించారు. ఆ సందర్భంగానే వారు విగ్రహారాధనలో ఉన్న

ఒక జాతిని చూశారు. అప్పుడు బనీ ఇస్రాయీల్‌లోని కొంతమంది (అందరూ కాదు) తమ కోసం అలాంటిదే ఒక విగ్రహం చేసిపెట్టమని కోరారు.

మానవుని అతి పెద్ద బలహీనత ఏమిటంటే అతను కానవచ్చేదానిని పూజించాలనుకుంటాడు. అతను తెరచాటున ఉన్న దేవునిపై తన మనసును పూర్తిగా లగ్నం చేయలేడు. అందుకే ఏదో ఒక బాహ్యామైన వస్తువుపై దృష్టిని నిలుపుతాడు. కొంతమంది రాతి విగ్రహాల ముందు, మరి కొంత మంది కంచు విగ్రహాల ముందు మోకరిల్లుతుంటారు. నాగరీకులనబడే వారిలోనూ కొంత మంది వ్యక్తి పూజ చేస్తారు. తమ జాతీయ, సాంస్కృతిక చిహ్నాలను తమ భక్తీ శ్రద్ధలకు కేంద్రంగా చేసుకుంటారు.

ఇస్రాయీల్ సంతతిలోని కొందరు ఇలాంటి విగ్రహాలను చేసి పెట్టమని మూసాను కోరినపుడు, వీళ్ళు ఏ పనిలో నిమగ్నులై ఉన్నారో అదంతా నాశనమయ్యేదే అని ఆయన సమాధానమిచ్చారు. అంటే విగ్రహారాధనను ఖండించటమే, మనిషిని ఏక దైవారాధకునిగా మలచటమే మా ప్రధాన కర్తవ్యం. మరలాంటప్పుడు అటువంటి ఒక కనిపించే విగ్రహాన్ని మీకు ఎలా కల్పించను? అని ఆయన చెప్పారు.

"బనీ ఇస్రాయీల్‌కు సమస్త లోకవాసులపై ప్రాధాన్యత ఇచ్చాము"అంటే భావం, అది వంశపరమైన ఆధిక్యత కాదు, అది పదవీపరమైన ఆధిక్యతే. "మీరొక శ్రేష్ఠ సమాజం" అని ముహమ్మద్(స) అనుచర సమాజాన్ని ఉద్దేశించి చెప్పినటువంటిదే ఇది కూడా. దేవుని సంప్రదాయం ఏమిటంటే, ఆయన ఏదేని ఒక సముదాయానికి తన గ్రంథాన్ని వొసగి, ఆ వర్గం ద్వారా ఇతర జాతులకు తన సందేశాన్ని అందజేస్తాడు. ప్రాచీన కాలంలో ఈ హోదా బనీ ఇస్రాయీల్(యూదుల)కు ఉండేది. దైవదౌత్య పరిసమాప్తం తరువాత ఈ హోదా ఉమ్మతె ముహమ్మదీకి (ముహమ్మద్ అనుచర సమాజానికి) ఇవ్వబడింది.

బనీ ఇస్రాయీల్‌పై దౌర్జన్యానికి ఒడిగట్టే అవకాశం ఫిరౌన్‌కు లభించిందంటే, ఒక విధంగా యిది బనీ ఇస్రాయీల్‌ను పరీక్షించటానికే గాని, శిక్షగా కాదు. విశ్వాసులను బాగా కుదిపివేసి, వారిని మేల్కొల్పడానికే ఇలాంటి పరిణామాలు సంభవిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో దైవధర్మం నుండి మరలిపోయే వారెవరో, ఓర్పుతో దైవ ధర్మంపై నిలకడ చూపే వారెవరో పరికించటం జరుగుతుంది.

142. మేము మూసాతో ముప్ఫయి రాత్రుల వాగ్దానం చేశాము. అదనంగా మరో పది రాత్రులతో దానిని పూర్తి చేశాము. ఆ విధంగా అతని ప్రభువు పెట్టిన గడువు నలభై రాత్రులలో పూర్త

وَوٰعَدْنَا مُوسٰى ثَلٰثِيْنَ لَيْلَةً وَّاَتْمَمْنٰهَا
بِعَشْرٍ فَتَمَّ مِيْقَاتُ رَبِّهٖٓ اَرْبَعِيْنَ
لَيْلَةً ۚ وَقَالَ مُوسٰى لِاَخِيْهِ هٰرُوْنَ

اخْلُفْنِيْ فِيْ قَوْمِيْ وَاَصْلِحْ وَلَا تَتَّبِعْ
سَبِيْلَ الْمُفْسِدِيْنَ ﴿١٤٢﴾ وَلَمَّا جَآءَ
مُوْسٰى لِمِيْقَاتِنَا وَكَلَّمَهٗ رَبُّهٗ ۙ قَالَ
رَبِّ اَرِنِيْۤ اَنْظُرْ اِلَيْكَ ؕ قَالَ لَنْ
تَرٰىنِيْ وَلٰكِنِ انْظُرْ اِلَى الْجَبَلِ فَاِنِ
اسْتَقَرَّ مَكَانَهٗ فَسَوْفَ تَرٰىنِيْ ۚ فَلَمَّا
تَجَلّٰى رَبُّهٗ لِلْجَبَلِ جَعَلَهٗ دَكًّا وَّخَرَّ
مُوْسٰى صَعِقًا ۚ فَلَمَّاۤ اَفَاقَ قَالَ
سُبْحٰنَكَ تُبْتُ اِلَيْكَ وَاَنَا اَوَّلُ
الْمُؤْمِنِيْنَ ﴿١٤٣﴾

యింది. మూసా తన సహోదరుడైన
హారూనుతో ఇలా అన్నాడు : 'నా
పరోక్షంలో నీవు నా జాతివారి మధ్య నా
స్థానంలో పనిచెయ్యి. వీళ్ళను సంస్కరిస్తూ
ఉండు. విచ్ఛిన్నకారుల మార్గాన్ని అనుస
రించకు.' 143. మేము నిర్ధారించిన
సమయానికి మూసా వచ్చినపుడు, అతని
ప్రభువు అతనితో సంభాషించాడు.
(తాదాత్మ్యం చెందిన మనసుతో మూసా)
ఇలా అన్నాడు : 'నా ప్రభూ! నాకు నీ
దర్శన భాగ్యం కలిగించు. నిన్ను చూసు
కుంటాను.' సెలవీయబడింది: 'ఎట్టి
పరిస్థితిలోనూ నీవు నన్ను చూడలేవు.
అదిగో ఆ పర్వతం వంక చూడు. అది
గనక తన స్థానంలో నిలదొక్కుకుంటే
నువ్వు కూడా నన్ను చూడగలుగుతావు."
తరువాత అతని ప్రభువు ఆ పర్వతంపై
తన తేజస్సును ప్రసరించగానే, అది
దానిని తుత్తునియల్ని చేసేసింది. మూసా
స్పృహతప్పి పడిపోయాడు. స్పృహలోకి
వచ్చిన మీదట, 'ప్రభూ! నీవు పరిశుద్ధు
డవు. నేను నీ వైపునకే మరలుతున్నాను.
విశ్వసించేవారిలో నేను తొలి వాడనవు
తాను' అని విన్నవించుకున్నాడు.

---

హజ్రత్ హారూన్ హజ్రత్ మూసా అన్నయ్య. మూసా హారూన్ కన్నా మూడేండ్లు చిన్నవారు. అయితే దైవదౌత్యం మాత్రం అసలు మూసాకే లభించింది. హారూన్ ఆయనకు సహాయకులుగా మాత్రమే నియుక్తులయ్యారు. దీనిని బట్టి విదితమయ్యే దేమిటంటే ధార్మిక హోదాలు శక్తి సామర్థ్యాల ఆధారంగానే ఇవ్వబడతాయి తప్ప వయసు ఆధారంగా కాదు.

హ(జత్ మూసాకు ఈజిప్టులో సందేశ ప్రధానమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. సినాయ్ ద్వీపానికి చేరుకున్న మీదట ఆయన్ని పర్వతంపై పిలిచి శాసనాలు ఇవ్వబడ్డాయి. దీనిని బట్టి దైవాదేశాల క్రమబద్ధీకరణ ఎలా ఉంటుందో తెలియ వస్తోంది. సాధారణ పరిస్థితులలో దైవ దాసుల నుండి వాంఛించబడే దేమిటంటే, వారు తమ వ్యక్తిగత జీవితాన్ని సంస్కరించుకోవాలి. నిష్ఠగా జీవించాలి. దాంతో పాటు ఇతరులను కూడా దేవుని ఏకత్వం, పరలోకం వైపు ఆహ్వానించాలి. కాని విశ్వాసులు సినాయ్ ద్వీపంలో మాదిరిగా స్వతంత్ర ప్రతపత్తిని పొందినపుడు, వారు సామూహిక జీవితాన్ని షరీఅత్ శాసనాంగం పునాదిపై నెలకొల్పుకోవలసి ఉంటుంది.

హ(జత్ మూసా(అ) తాను లేని సమయంలో బనీ ఇస్రాయీల్‌ను కనిపెట్టు కుని ఉండే బాధ్యతను హారూన్‌కు ఇస్తూ, اَصْلِحْ ولا تتبع سبيل المفسدين "వీళ్ళను సంస్కరిస్తూ ఉండు. విచ్ఛిన్న కారుల మార్గాన్ని అనుసరించకు" అని చెప్పటం గమనించదగిన విషయం. దీనిని బట్టి సంఘానికి పెద్దగా ఉన్న వ్యక్తి తన బాధ్యతా నిర్వహణ సందర్భంగా గుర్తుంచుకోవలసిన అతి ముఖ్యమైన సూత్రం ఏమిటో తెలుస్తోంది. 'సంస్కరణ' అంటే వివిధ వ్యక్తుల మధ్య సమత్వం, సమతూకాలకు విఘాతం కలగకుండా జాగ్రత్త పడటం. న్యాయసమ్మతంగా ఎవరికి ఏం లభించాలో అవి లభించేలా చేయటం. ఈ 'దిద్దు బాటు'లో గనక నాయకుడు విచ్ఛిన్నకారులకు బాసటగా నిలిస్తే కల్లోలం పుడుతుంది. ఆంతరంగికులు, సన్నిహితులు తమ స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా చెప్పిన చెప్పుడు మాటలను ఒక్కోసారి నాయకుడు విని తప్పు చేస్తుంటాడు. ఒక్కోసారి విచ్ఛిన్నకారుల బలానికి భయపడి మౌనంగా ఉండిపోతాడు. ఇలాంటివన్నీ సమాజంలో చెడుగుకు దారి తీస్తుంటాయి.

హ(జత్ మూసా(అ) అల్లాహ్‌ను చూడదలిచారు. దైవాన్ని చూడటం అసంభవం అని తెలిసి రాగానే ఆయన పశ్చాత్తాప పడ్డారు. చూడకుండానే విశ్వసిస్తు న్నట్లు ప్రకటించారు – ఇదే అసలు మనిషికి పరీక్ష. అతను చూడకుండానే దేవుణ్ణి నమ్మాలి. దైవ దర్శన భాగ్యం పరలోకంలో మాత్రమే – బహుమానంగా – లభిస్తుంది. మరలాంటప్పుడు ప్రస్తుత ప్రపంచంలో ఈ దర్శనం ఎలా సాధ్యం?

144.దేవుడు సెలవిచ్చాడు: 'ఓ మూసా! జనులపై నీకు ప్రాధాన్యతనిచ్చి నిన్ను ప్రవక్తగా ఎన్నుకున్నాను. నీతో సంభా షణ జరిపి నిన్ను సత్కరించాను. కనుక నేను ప్రసాదించిన దానిని గ్రహించు.

قَالَ يٰمُوْسٰٓى اِنِّى اصْطَفَيْتُكَ عَلَى
النَّاسِ بِرِسٰلٰتِىْ وَبِكَلَامِىْ ۖ فَخُذْ مَآ

కృతజ్ఞుడవై ఉండు.' 145. మేము అతని కొరకు పలకలపై సర్వవిధాల హితవులను, ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను వ్రాసి ఇచ్చాము. ఇలా తాకీదు చేశాము : 'వీటిని గట్టిగా పట్టుకో. వీటి ఉత్తమ భావాన్ని అనుసరించమని నీ జాతి వారిని ఆదేశించు. త్వరలోనే నేను మీకు పాపాత్ముల నివాసాన్ని చూపిస్తాను.'

اٰتَيْتُكَ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿١٤٤﴾ وَكَتَبْنَا
لَهٗ فِى الْاَلْوَاحِ مِنْ كُلِّ شَيْءٍ مَّوْعِظَةً
وَّتَفْصِيْلًا لِّكُلِّ شَيْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ
وَّاْمُرْ قَوْمَكَ يَاْخُذُوْا بِاَحْسَنِهَا ۗ
سَاُورِيْكُمْ دَارَ الْفٰسِقِيْنَ ﴿١٤٥﴾

---

హజ్రత్ మూసా(అ)కు తొలిసారి పర్వతం మీదనే దైవ దౌత్యం లభించింది. రెండవసారి కూడా తౌరాతు ఆజ్ఞలు ఆయనకు పర్వతం మీదకే పిలిపించి ఇవ్వబడ్డాయి. దీనిని బట్టి అవగతమయ్యే ఒక ముఖ్యవిషయం ఏమిటంటే దేవుని ప్రసాదాన్ని పొందటానికి అన్నిటికన్నా సముచితమైన ప్రదేశం జనావాసాలకు దూరంగా ఉండే సహజమైన ప్రదేశమే. కిక్కిరిసిన జనారణ్యం దానికి అనువైన ప్రదేశం కాదు. మనిషి రణగొణ ధ్వనులను వీడి ప్రశాంతమైన పర్వత ప్రాంతానికి చేరుకున్నప్పుడు తనను దైవానికి ఎంతో సమీపంలో ఉన్నట్లుగా భావిస్తాడు. అతను కృత్రిమ భావనల నుండి విముక్తుడై ప్రకృతి వాతావరణంలో వాయువు పీలుస్తుంటాడు. మనిషి ఏకాగ్రతతో ఆలోచించి, తన ప్రభువుతో అనుసంధానం చెందే విలువైన క్షణాలై ఉంటాయి అవి.

దైవ ప్రవక్త కూడా మానవుడే. అతను ఏ విధంగానూ మానవేతర జీవి కాడు. అతని ప్రత్యేకత ఏమిటంటే, అతను జన్మతః అబ్బిన గుణగణాలను కలుషితం కాకుండా సురక్షితం చేసుకున్న వాడై ఉంటాడు. అందుకే దేవుడతన్ని తన కార్యం కొరకు ఎన్నుకుంటాడు. హజ్రత్ మూసా(అ) కూడా అలనాటి ప్రజలలో కెల్లా అత్యుత్తములు. అందుకే దేవుడాయన్ని తన ప్రవక్తగా ఎన్నుకుని, ఆయనపై తన వాక్కును అవతరింపజేశాడు.

**"త్వరలోనే నేను మీకు అవిధేయుల నివాసం చూపిస్తాను"** అంటే ఈ మార్గంలో ముందుకు పోయినపుడు మీరు దైవమార్గదర్శకత్వం ప్రసాదించబడిన జాతుల శిథిలాలను చూస్తారు. వారు దానిని గట్టిగా పట్టుకోవటంలో విఫలురయ్యారు. వారు పరిస్థితుల ప్రభావానికి లోనై, కాలం వేసిన కళ్ళెంలో ఇరుక్కుని రుజుమార్గాన్ని వీడారు. అందుకే వారు అంతమొందించబడ్డారు. మీరు ఒకవేళ అలా చేశారంటే,

ఇహపరాలలో మీకూ అదే గతిపడుతుంది సుమా! దేవుడు ఒకజాతి పట్ల వ్యవహరించినట్లే ఇతర జాతుల పట్ల కూడా వ్యవహరిస్తాడు. దేవుని న్యాయత్రాసులో ఒక జాతికి – మరో జాతికి మధ్య ఎలాంటి విచక్షణ ఉండదు.

ఈ ప్రపంచంలో మనిషి దేవుని అత్యుత్తమ వాక్కు నుండి అసమంజనమైన మతలబు తీసుకోవటానికి ఆస్కార ముంటుంది. ఇది ఒక విధమైన దుస్సాహసమే. ఈ చేష్ట మనిషిని విధేయుల జాబితా నుండి తొలగించి అవిధేయుల జాబితాలో చేర్చుతుంది.

146. నేను భువిలో అకారణంగా అహంకారం ప్రదర్శించే వారి దృష్టిని నా సూచనల నుండి మళ్ళిస్తాను. వారు అన్ని రకాల సూచనలను చూసినప్పటికీ విశ్వసించరు. సన్మార్గం వారికి కాన వచ్చినా సరే దానిని వారు అవలంబించరు. కాని వారికి అపమార్గం కాన వస్తే మాత్రం దానిని అవలంబిస్తారు. ఎందువల్లనంటే వారు మా సూచనలను త్రోసిపుచ్చారు. వాటిపట్ల నిర్లక్ష్యం వహించారు. 147. ఎవరు మా సూచనలను, పరలోక సమావేశాన్ని అసత్యాలుగా చిత్రీకరించారో, వారి కర్మలన్నీ వ్యర్థమయిపోయాయి. ప్రతిఫలంగా వారు చేసుకున్నదిగాక వేరొకటి వారికి దొరుకునా?'

سَاَصْرِفُ عَنْ اٰيٰتِيَ الَّذِيْنَ يَتَكَبَّرُوْنَ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ؕ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا يُؤْمِنُوْا بِهَا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الرُّشْدِ لَا يَتَّخِذُوْهُ سَبِيْلًا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الْغَيِّ يَتَّخِذُوْهُ سَبِيْلًا ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا غٰفِلِيْنَ ﴿۱۴۶﴾ وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَلِقَآءِ الْاٰخِرَةِ حَبِطَتْ اَعْمَالُهُمْ ؕ هَلْ يُجْزَوْنَ اِلَّا مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿۱۴۷﴾ ع

---

ప్రపంచంలో జీవితం గడిపే స్వరూపాలు రెండు. ఒకటి: మనిషి తన కళ్ళు, చెవులను తెరచి ఉంచుతాడు. అతను వస్తువులను వాటి అసలు రంగులో చూస్తాడు. వాటిని గురించి వింటాడు. అలాంటి వ్యక్తి ముందు సత్యం వచ్చినపుడు అతను దానిని గుర్తుపడతాడు. లోకంలో సర్వవ్యాప్తమై ఉన్న దైవనిదర్శనాలు అతనికి ఇచ్చిన పాఠాన్ని గ్రహిస్తాడు. రెండవ స్వరూపం: మనిషి అహంభావంతో జీవిస్తుంటాడు. అతను భువికి ఏకైక యజమాని అన్నట్లే నడుస్తుంటాడు. అతనికి తన స్వయం గురించి తప్ప రెండవ దాని గురించి ఏమీ పట్టదు. ఈ ప్రపంచంలో

తనకు లభించేదంతా తన ప్రతిభ మూలంగానే లభిస్తుందని అతను అనుకుంటాడు. తనకు ప్రాప్తించిన వస్తువులలో వేరొకరి ఇచ్ఛ గురించి అతనికేమీ పట్టదు. రెండవ వ్యక్తిలోని ఈ నిర్లక్ష్య వైఖరే సత్య స్వీకారంలో అతనికి ప్రధాన అడ్డంకిగా నిలుస్తుంది.

మొదటి వ్యక్తి మనస్తత్వం గ్రహించే మనస్తత్వం. అతను తన విశాల దృక్పథం కారణంగా దేవుని ప్రతి రహదారిని అధ్యయనం చేస్తాడు. వెంటనే తదనుగుణంగా తనను మలచుకుంటాడు. తద్భిన్నంగా రెండవ వ్యక్తి మనస్తత్వం నిర్లపేక్ష్య మనస్తత్వం. అతని ముందు సత్య నిదర్శనాలు వచ్చినప్పటికీ తనకు అనవసరం అనుకుని ఉపేక్షిస్తాడు. అతని సమక్షంలో ప్రకృతి తన నిశ్శబ్ద భాషలో తన గీతాలాపన చేస్తుంది. కాని అతని ధ్యాస దాని వైపునకు మళ్ళదు. అతనికి తన లోకమేదో తనదే. బయటి లోకం గురించి తనకు అవసరం లేదనుకుంటాడు – మరణానంతరం వచ్చే లోకం కేవలం మొదటి కోవకు చెందిన వారి కోసమే. రెండవ కోవకు చెందిన వారిని దేవుని శాశ్వత లోకంలో పట్టించుకునే వారెవరూ ఉండరు. వారు ఈ పరీక్షా ప్రపంచంలో దేవుని విషయాన్ని ఉపేక్షించినట్లుగానే పరలోకంలో వారిని ఉపేక్షించటం జరుగుతుంది.

ఆంతర్యంలోని ప్రేరణలననుసరించే అపమార్గం ఏర్పడుతుంది. కాగా; సన్మార్గం అనేది మనో వాంఛలను, పరిస్థితుల ప్రభావాన్ని జయించి కేవలం దైవం కోసం ఏర్పడుతుంది. ఇక కేవలం తమ మనోమయ భావాలననుసరించి నిర్ణయాలు గైకొనే వారు అపమార్గాన్నే ఎంచుకుంటారు. సన్మార్గం వారి స్వభావానికి సరిపడదు. అది వారికి తెలియని మార్గం అనిపిస్తుంది. అందుకే వారు ఆ రాచబాట వైపు పోలేరు.

పెద్దరికం, హుందాతనం గల వారు తమకు శోభాయమానమైన వస్తువునే ఎంపిక చేసుకుంటారు. తమకు సందిగ్ధం, సంశయం ఉన్న దానివైపునకు వారు పోరు.

148. మూసా జాతివారు, అతను అటు వెళ్ళగానే ఇటు తమ నగలతో ఆవు దూడ లాంటి విగ్రహం తయారు చేశారు. అందులో నుండి ఎద్దు స్వరం వంటిది వెలువడేది. అది తమతో మాట్లాడటం గానీ, తమకు మార్గం చూపటం గానీ చేయజాలదని వారికి తెలియదా? అయి నప్పటికీ వారు దానిని ఆరాధ్య దైవంగా

وَاتَّخَذَ قَوْمُ مُوسٰى مِنْۢ بَعْدِهٖ مِنْ
حُلِيِّهِمْ عِجْلًا جَسَدًا لَّهٗ خُوَارٌ ؕ
اَلَمْ يَرَوْا اَنَّهٗ لَا يُكَلِّمُهُمْ وَلَا يَهْدِيْهِمْ
سَبِيْلًا ۘ اِتَّخَذُوْهُ وَكَانُوْا ظٰلِمِيْنَ ﴿۱۴۸﴾

وَلَمَّا سُقِطَ فِيْٓ اَيْدِيْهِمْ وَرَاَوْا اَنَّهُمْ
قَدْ ضَلُّوْا ۙ قَالُوْا لَئِنْ لَّمْ يَرْحَمْنَا رَبُّنَا
وَيَغْفِرْ لَنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿١٤٩﴾ وَ
لَمَّا رَجَعَ مُوْسٰٓى اِلٰى قَوْمِهٖ غَضْبَانَ
اَسِفًا ۙ قَالَ بِئْسَمَا خَلَفْتُمُوْنِيْ مِنْۢ
بَعْدِيْ ۚ اَعَجِلْتُمْ اَمْرَ رَبِّكُمْ ۚ وَاَلْقَى
الْاَلْوَاحَ وَاَخَذَ بِرَاْسِ اَخِيْهِ يَجُرُّهٗٓ
اِلَيْهِ ۭ قَالَ ابْنَ اُمَّ اِنَّ الْقَوْمَ
اسْتَضْعَفُوْنِيْ وَكَادُوْا يَقْتُلُوْنَنِيْ ڮ فَلَا
تُشْمِتْ بِيَ الْاَعْدَاۗءَ وَلَا تَجْعَلْنِيْ مَعَ
الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿١٥٠﴾ قَالَ رَبِّ
اغْفِرْ لِيْ وَلِاَخِيْ وَاَدْخِلْنَا فِيْ
ع ١٨ ٨ رَحْمَتِكَ ڮ وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿١٥١﴾

చేసుకున్నారు. మొత్తానికి వారు ఘోర అన్యాయానికి ఒడిగట్టారు. 149. చివరకు వారు జరిగిన దానిపై సిగ్గు పడ్డారు. తాము దారి తప్పామన్న సంగతి గ్రహించిన మీదట ఇలా అన్నారు: 'మా ప్రభువే గనక ఇప్పుడు మమ్మల్ని కరు ణించక పోతే, మమ్ము క్షమించకపోతే నిశ్చ యంగా మేము ఘోరంగా నష్ట పోతాము. 150. మూసా తన జాతి వారి వద్దకు ఆగ్రహంతో, ఆవేదనతో తిరిగి వచ్చినప్పుడు ఇలా అన్నాడు : 'మీరు నా పరోక్షంలో ఇంత దారుణంగా ప్రవర్తిస్తారా? ఏమిటి, మీ ప్రభువు ఆజ్ఞ రాక ముందే వేగిరపడతారా?' అతను పలకలను అక్కడ పడవేసి, తన సోదరుని జుట్టు పట్టుకుని తన వైపు లాగాడు. హారూన్ ఇలా అన్నాడు: 'ఓ నా మాతా పుత్రుడా! ఈ జనులు నన్ను లొంగదీసు కున్నారు. నన్ను చంపటానికి సిద్ధ మయ్యారు. కనుక శత్రువులకు నా పరి స్థితిపై నవ్విపోయే అవకాశం కల్పించకు. నన్ను ఈ దుర్మార్గ జనుల సరసన చేర్చకు.' 151. మూసా ఇలా ప్రార్థిం చాడు: 'నా ప్రభూ! నన్నూ, నా సోద రుణ్ణి క్షమించు. మమ్మల్ని నీ కారు ణ్యంలో చేర్చుకో. నీవు కరుణించే వారం దరిలోకీ అధికంగా కరుణించేవాడవు.'

---

ఇస్రాయీల్ సంతతిలో– ఆ కాలంలో– సామ్రీ అనే ఓ దేవాంతకుడు ఉండే వాడు. హజ్రత్ మూసా(అ) తన అన్నగారైన హారూన్(అ)ను తన జాతి వారిపై పర్యవేక్షకునిగా నియమించి, కొండపైకి వెళ్లినప్పుడు, సామ్రీ జనులను మభ్యపెట్టాడు.

వాడు జనుల నుండి వారి ఆభరణాలను సేకరించి వాటిని ఆవుదూడగా మలిచాడు. ప్రాచీన ఈజిప్టు శిల్పకళననుసరించి చేయబడిన ఈ విగ్రహం లోపల గాలి జొరబడి నపుడు, దాని నోటి నుండి ఒక విధమైన శబ్దం (ఎద్దు త్రేంపినపుడు వచ్చే శబ్దం లాంటిది) వచ్చేది. ప్రజలు సాధారణంగా అద్భుతాలు, చమత్కారాల వైపు ఆకర్షితు లవుతారు. అందుకే వారు ఆ విగ్రహం గురించి ఏదేదో ఊహించుకున్నారు. దాని గురించి దైవ భావన ఏర్పరచుకున్నారు. జిత్తుల మారి అయిన ఒక వ్యక్తి తన మాటలతో జనులను బోల్తా కొట్టించాడు. ఓ పెద్ద జనసమూహాన్ని తన చుట్టూ చేర్చుకున్నాడు. అతని ప్రాబల్యం ఎంతగా పెరిగిపోయిందంటే, హజ్రత్ హారూన్, కొద్దిమంది సహచరులు తప్ప ఎవరూ మిగల లేదు. కనీసం వారి ధోరణిని ఖండించే వారు కూడా లేకపోయారు. ఒక పెద్ద జనసమూహంలో ప్రవక్త సహాయకుని గోడు సయితం వినిపించుకోనపుడు వేరెవరు మాత్రం ఎలా నిరసన ప్రకటించగలుగుతారు?

అన్ని కాలాల్లోనూ ప్రజల అభిరుచి ఇలాగే ఉండింది. నేటికీ అలాగే ఉంది. నేటికీ ఒక తెలివైన వ్యక్తి తన వాక్పటిమతో, శక్తివంతమైన రచనలతో ప్రజా బాహుళ్యాన్ని తన చుట్టూ చేర్చుకోగలుగుతాడు. తాము ఏ విషయం వైపు సమీకరించ బడుతున్నామో అదొక వేడుక తప్ప వాస్తవం కాదన్న సంగతిని జనసామాన్యం ఆలోచించదు. ఆ క్షణంలో చిత్తశుద్ధి గల వ్యక్తి ఎవరైనా ముందుకు వచ్చి ఆ వేడుక లోని వాస్తవాన్ని విడమరిస్తే, అలనాడు బనీఇస్రాయీల్ వారి మధ్యన హారూన్‌కు పట్టిన గతే ఇతనికీ పడుతుంది.

ఇస్రాయీల్ సంతతి వారు షిర్క్ చేష్టలో నిమగ్నమై ఉండటం చూసినపుడు దైవప్రవక్త మూసా(అ)కు కోపం వచ్చింది. ప్రజలను సంస్కరించే పనిలో హారూన్ లోటు కనబరచారని ఆయన భావించారు. అందుకే ఆగ్రహంతో తన అన్నగారి జుట్టు పట్టుకున్నారు. అయితే తన కర్తవ్యపాలనలో తానే లోటూ చేయలేదని ఆయన సంజాయిషీ ఇచ్చిన మీదట ఆయన కోపం చల్లారింది. హారూన్ కొరకు ఆయన దైవాన్ని వేడుకున్నారు – ఒక విశ్వాసికి మరో విశ్వాసి గురించి చాలా పెద్ద అపార్థమే జనించవచ్చు. కాని జరిగిందేమిటో విడమరచి చెప్పిన తరువాత, అసలేమీ జరగనట్లే అపార్థం తొలగిపోతుంది.

إِنَّ الَّذِينَ اتَّخَذُوا الْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ مِّن رَّبِّهِمْ وَذِلَّةٌ فِي الْحَيَاةِ الدُّنْيَا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُفْتَرِينَ ﴿١٥٢﴾

152. నిశ్చయంగా ఆవు దూడను ఆరాధ్య దైవంగా చేసుకున్నవారు తమ ప్రభువు ఆగ్రహానికి పాత్రులవుతారు. ప్రాపంచిక జీవితంలోనే వారికి పరా భవం ఎదురవుతుంది. అసత్యాన్ని

وَالَّذِينَ عَمِلُوا السَّيِّئَاتِ ثُمَّ تَابُوا مِن بَعْدِهَا وَآمَنُوا إِنَّ رَبَّكَ مِن بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٥٣﴾

కల్పించేవారికి మేము ఇలాగే శిక్షిస్తాము. 153. ఇకపోతే దుష్కర్మలకు ఒడిగట్టినవారు; ఆ తరువాత వారు గనక పశ్చాత్తాపపడితే, విశ్వసిస్తే, నిశ్చయంగా నీ ప్రభువు దాని మీదట వారిని క్షమించే వాడు, కరుణించేవాడు.

---

ఇస్రాయీల్ సంతతి వారు ఆవుదూడను నిర్మించటాన్ని ఇక్కడ 'అసత్యాన్ని ఆపాదించటం'గా పేర్కొనటం జరిగింది. ఎందుకిలా? ఎందుకంటే; వారీ అసత్యాన్ని సత్యం పేరిట చేశారు. వారు దైవాన్ని నిరాకరించి చేసిన పని కాదిది. దైవధర్మాన్ని అంగీకరిస్తూనే పాల్పడిన చేష్ట ఇది! తమ ఈ ధర్మ విహీన పోకడను వారు ధర్మావలంబనా ముసుగులో జరిపారు. బహుదైవారాధకులు నమ్మినట్లుగా, దేవుడు తాము నిర్మించిన ఆ విగ్రహంలో ప్రవేశించాడని, అందువల్ల ఆ విగ్రహపూజ చేస్తే దైవారాధన చేసినట్లేనని చెప్పేవారు. చివరికి ఈ చేష్టకు పితామహుడైన సామ్రీ దీనికి అనుకూలంగా మహిమను కూడా వెతికి పట్టుకున్నాడు. అతనిలా అన్నాడు: నేనొక కల గన్నాను. కలలో జిబ్రీల్ వచ్చారు. ఆయన గుర్రం అడుగు పడిన చోటు నుండి నేను గుప్పెడు మన్ను తీసుకుని, ఆవుదూడలో ఆ మన్ను పోశాను. పవిత్రమైన ఆ మట్టి శుభంతో ఆ ఆవుదూడ పలకసాగింది – అంటే దేవుడు చెప్పని దానిని సామ్రీ మరియు అతని అనుయాయులు దైవానికి ఆపాదించారన్న మాట! ఈ రకమైన కల్పనే ఇఫ్తెరా (దైవానికి అసత్యాన్ని అంటగట్టడం)గా చెప్పబడింది.

ధర్మావలంబీకులు అనబడేవారు ఈ రకమైన ధర్మ విహీన పోకడను ధర్మం పేరుతో చేయటం క్షంతవ్యం కాని నేరం. ఈ చేష్ట దైవాగ్రహాన్ని – రాజుకునేలా చేస్తుంది. ఇలాంటి వారిని పరలోకానికి ముందే–ఇహలోకంలోనే పరాభవం పాల్జేయాలని నిర్ణయించటం జరుగుతుంది. బనీ ఇస్రాయీల్‌కూ అదే గతి పట్టింది. మూసా(అ) ఆదేశానుసారం బనీ ఇస్రాయీల్‌కు చెందిన ప్రతి తెగలోని సజ్జన నాయకులు ఆవుదూడ నిర్మాణంలో నేరుగా సహకరించిన వారిని పట్టుకున్నారు. ప్రతి తెగవారు తమ తెగలోని అపరాధులను హతమార్చారు. చేసిన తప్పిదంపై సిగ్గుతో కుమిలిపోయిన వారు, పశ్చాత్తాప పడినవారు మాత్రమే ఈ వ్యధాభరితమైన శిక్ష నుండి తప్పించుకోగలిగారు.

తప్పు చేసిన మీదట మనిషి సిగ్గుతో కుమిలిపోవటమే పశ్చాత్తాపం. ఈ సిగ్గు ఇక మీదట ఆ తప్పు జోలికి పోనన్న దానికి సంకేతం. ఏ పాపాత్ముడైనా ఈ విధంగా సిగ్గుతో బాధపడి, భవిష్యత్తులో ఆ పాపానికి ఒడిగట్టకుండా ఉన్నాడంటే,

అతను తిరిగి విశ్వాసిగా మారాడన్న మాట! ధర్మం పరిధిని దాటి పోయిన తరువాత
అతను మళ్లీ దైవధర్మంలో ప్రవేశించాడన్న మాట!!

154. మూసా కోపావేశం చల్లారిన తరు
వాత అతను ఆ పలకలను ఎత్తు
కున్నాడు. వాటిలో వ్రాయబడి ఉన్న
దానిలో తమ ప్రభువుకు భయపడేవారి
కొరకు మార్గదర్శకత్వం, కారుణ్యం
ఉండింది. 155. మేము నిర్ధారించిన
సమయానికి హాజరయ్యేందుకు మూసా
తన జాతి వారిలో నుండి డెబ్బయి
మందిని ఎంపిక చేసుకున్నాడు. తరువాత
వారిని భూకంపం కబళించినపుడు
మూసా ఇలా నివేదించుకున్నాడు : 'ఓ
ప్రభూ! నీవు గనక తలచుకుంటే ఇంతకు
ముందే వారినీ, నన్నూ అంతమొందించి
ఉండేవాడివి. మాలోని కొందరు
మూర్ఖులు చేసిన పనికి శిక్షగా మమ్మల్ని
తుదముట్టిస్తావా (ప్రభూ!). ఇది నిజానికి
నీవు పెట్టిన పరీక్ష. దీనిద్వారా నీవు
కోరిన వారిని అపమార్గం పట్టిస్తావు.
నీవు కోరినవారికి సన్మార్గం చూపగలవు.
నీవే మా రక్షకుడవు. కనుక మమ్మ
క్షమించు, మాపై దయజూపు. నీవు
అందరికన్నా శ్రేష్ఠుడైన క్షమాశీలివి. 156.
మా కొరకు ఈ ప్రపంచంలోనూ, పర
లోకంలోనూ మేలును వ్రాసిపెట్టు. మేము
నీ వైపునకే రుజువర్తనులమ య్యాము.'
దేవుడు సెలవిచ్చాడు: 'నేను కోరిన వారికే
శిక్ష విధిస్తాను. ఇక నా కరుణ విషయా
నికి వస్తే, అది ప్రతి వస్తువును ఆవరించి

وَلَمَّا سَكَتَ عَنْ مُّوْسَى الْغَضَبُ اَخَذَ
الْاَلْوَاحَ ۚ وَفِيْ نُسْخَتِهَا هُدًى وَّ
رَحْمَةٌ لِّلَّذِيْنَ هُمْ لِرَبِّهِمْ يَرْهَبُوْنَ ﴿١٥٤﴾
وَاخْتَارَ مُوْسٰى قَوْمَهٗ سَبْعِيْنَ رَجُلًا
لِّمِيْقَاتِنَا ۚ فَلَمَّآ اَخَذَتْهُمُ الرَّجْفَةُ قَالَ
رَبِّ لَوْ شِئْتَ اَهْلَكْتَهُمْ مِّنْ قَبْلُ وَ
اِيَّايَ ؕ اَتُهْلِكُنَا بِمَا فَعَلَ السُّفَهَآءُ
مِنَّا ۚ اِنْ هِيَ اِلَّا فِتْنَتُكَ ؕ تُضِلُّ بِهَا
مَنْ تَشَآءُ وَتَهْدِيْ مَنْ تَشَآءُ ؕ اَنْتَ
وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَاَنْتَ خَيْرُ
الْغٰفِرِيْنَ ﴿١٥٥﴾ وَاكْتُبْ لَنَا فِيْ هٰذِهِ
الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَآ
اِلَيْكَ ؕ قَالَ عَذَابِيْٓ اُصِيْبُ بِهٖ مَنْ
اَشَآءُ ۚ وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ؕ
فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ وَيُؤْتُوْنَ
الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا
يُؤْمِنُوْنَ ﴿١٥٦﴾

ఉంది. నేను దానిని భయభక్తులు గల వారికి, జకాత్ ఇచ్చేవారికి, మా సూచనలను విశ్వసించేవారికి వ్రాసిపెడ తాను.'

---

బనీ ఇస్రాయీల్ ఆవుదూడ విగ్రహం తయారుచేయటాన్ని బట్టి విదితమయ్యే దేమిటి? నిజదైవంపై వారికి దృఢనమ్మకం లేదనేగా! అందుకే వారు కొండపైకి పిలువనంపబడ్డారు. దైవ ప్రవక్త మూసా(అ) నిర్ధారిత సమయం ప్రకారం బనీ ఇస్రాయీల్‌లోని 70 మంది ప్రతినిధులను వెంట బెట్టుకుని తూరు పర్వతం పైకి వెళ్ళారు. అక్కడ దేవుడు తీవ్రమైన ఉరుములు, మెరుపులు, భూకంపం ద్వారా భయంకరమైన పరిస్థితిని సృష్టించాడు. ఎందుకు? ఇస్రాయీల్ సంతతి వారిలో రుజువర్తన, భయభక్తులు జనింపజేయాలని. అలాగే జరిగింది కూడా. వారు దైవ సమక్షంలో విలపించారు, రోదించారు. సామూహికంగా పశ్చాత్తాపం చెందారు. తౌరాతు ఆదేశాలను చిత్తశుద్ధితో అమలు పరుస్తామని వారు వాగ్దానం కూడా చేశారు.

ఆ సందర్భంగా మూసా(అ) "మా ప్రభూ! మా కొరకు ఇహపరాలలో మేలు లిఖించు" అని ప్రార్థించారు. సమాధానంగా దేవుడేమన్నాడో చూడండి! "నేను కోరిన వారిని శిక్షిస్తాను. నా కరుణ ప్రతి దానిని ఆవరించి ఉంది". దైవప్రవక్త మూసా(అ) తన అనుచర సమాజ సభ్యులందరి కొరకు ప్రార్థించారు. కాని దేవుడు, దానికి ఇలా స్పందించాడు: మోక్షం, సాఫల్యం, ఏదేని ఒక వర్గానికి సంబంధించినది కాదు. అది ఆయా వ్యక్తుల వ్యక్తిగత ఆచరణను బట్టి నిర్ణయించటం జరుగుతుంది. నా కరుణ అన్నింటినీ ఆవరించి ఉన్న విషయం వాస్తవమే. అయితే సదాచార సంపన్నునిగా నిరూపించుకోలేనివాడు నా పట్టు నుండి తప్పించుకోలేడు – అతను ఏ వర్గానికి చెందిన వాడైనా సరే!

దైవగ్రంథం మార్గదర్శిని, కారుణ్య వాహిని. అది ప్రాపంచిక జీవితంలో మనిషి కొరకు అత్యుత్తమ మార్గదర్శకం. పరలోకంలో దైవకారుణ్యానికి తగిన సాధనం. అయితే 'భయం' ఉన్న వ్యక్తి మాత్రమే దైవగ్రంథం ద్వారా లబ్ధి పొందగలడు. తన పట్ల దేవుని వ్యవహారం ఎలా ఉంటుందోనన్న చింతన గలవాడే ఈ గ్రంథంలోని ఉపదేశాన్ని ఆస్వాదిస్తాడు. ఇలాంటి వారు నిజంగా సత్యాన్ని కోరే వారై ఉంటారు. ఆ తరువాత దేవుడు వారి శ్రద్ధాభక్తులకు కేంద్రస్థానం అయిపోతాడు. వారిలోని దైవభీతి వారి చైతన్యాన్ని మేల్కొల్పుతుంది. వారి దృష్టి నుండి కృత్రిమ పదాలన్నీ తొలగిపోతాయి. దేవుని తరఫున ప్రస్ఫుటమయ్యే నిదర్శనాలను తెలుసుకోవటంలో వారివల్ల పొరపాటు జరగదు.

157. ఈ సందేశహరుణ్ణి, నిరక్షరాసి అయిన ఈ ప్రవక్తను అనుసరించేవారు (ఈ కారుణ్యానికి అర్హులు). వారు ఈయన గురించి తమ వద్ద నున్న తౌరాతు, ఇన్జీలు గ్రంథాలలో వ్రాయబడి ఉన్నట్లు కనుగొంటారు. అతను వారికి మంచిని చెయ్యమని ఆజ్ఞాపిస్తాడు. చెడు నుండి నిరోధిస్తాడు. వారి కొరకు పరిశుద్ధ మయిన వస్తువులను ధర్మసమ్మతంగా ఖరారు చేస్తాడు. అపరిశుద్ధమయిన వాటిని అధర్మంగా నిర్ధారిస్తాడు. వారిపై ఉన్న బరువులను దించుతాడు. వారికి పెనవేసుకుని ఉన్న శృంఖలాలను త్రెంచు తాడు. కనుక ఎవరు అతనిని విశ్వసించి, అతనికి ఆదరువుగా నిలుస్తారో, అతనికి సహాయపడతారో, ఇంకా అతనితో పాటు అవతరింపజేయబడిన జ్యోతిని అనుస రిస్తారో – అలాంటివారే సాఫల్యం పొందుతారు.

الَّذِيْنَ يَتَّبِعُوْنَ الرَّسُوْلَ النَّبِيَّ الْاُمِّيَّ
الَّذِيْ يَجِدُوْنَهٗ مَكْتُوْبًا عِنْدَهُمْ فِي
التَّوْرٰىةِ وَالْاِنْجِيْلِ يَاْمُرُهُمْ
بِالْمَعْرُوْفِ وَ يَنْهٰىهُمْ عَنِ الْمُنْكَرِ وَ
يُحِلُّ لَهُمُ الطَّيِّبٰتِ وَ يُحَرِّمُ عَلَيْهِمُ
الْخَبٰٓئِثَ وَيَضَعُ عَنْهُمْ اِصْرَهُمْ
وَالْاَغْلٰلَ الَّتِيْ كَانَتْ عَلَيْهِمْ
فَالَّذِيْنَ اٰمَنُوْا بِهٖ وَعَزَّرُوْهُ وَنَصَرُوْهُ
وَ اتَّبَعُوا النُّوْرَ الَّذِيْٓ اُنْزِلَ مَعَهٗٓ
اُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿١٥٧﴾ ع

---

ఎందరు ప్రవక్తలు వచ్చినా వారు తమ జాతికి చెందినవారే అయి ఉండటం ఇస్రాయీల్ సంతతివారు గమనిస్తూ వస్తున్నారు. అంతిమ ప్రవక్త దేవుని ప్రణాళికననుసరించి ఇస్మాయీల్ సంతతి నుండి రావలసి ఉంది. అందుకే దేవుడు బనీ ఇస్రాయీల్‌కు ఈ విషయాన్ని తన ప్రవక్తల ద్వారా ముందుగానే తెలియజేశాడు. వారి గ్రంథాలలో ఆ ప్రవక్తకు సంబంధించిన భవిష్యవాణులు ఇప్పటికీ ఎన్నో ఉన్నాయి. అంతిమ దైవప్రవక్త వచ్చినపుడు వారు ఊగిసలాటకు లోనుకారాదని, సులభంగా ఆయన్ని గుర్తుపట్టగలగాలని దేవుడు ఈ 'ఏర్పాటు' చేశాడు.

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స) చదువుకున్నవారు కారు. ఆయన ఉమ్మీ ప్రవక్త. నిరక్షరాస్యతతో పాటే ప్రవక్తా పదవి అంతిమ దైవప్రవక్త(స)కు ప్రత్యేకించ బడింది.

ధర్మానికి అసలు ఊపిరి దైవభీతి, పరలోక చింతన. కాని తదుపరికాలంలో అంతఃచేతన చచ్చుబడినప్పుడల్లా బాహ్య పరమైన విషయాలు శక్తిని పుంజుకుంటాయి. అంతే, అనవసరమైన ఉపాయాలతో కొంగ్రొత్త విషయాలు ఆవిష్కరించబడతాయి. ఆధ్యాత్మికత పేరుతో కఠోర అభ్యాసాల, సాధనల వ్యవస్థ ఒకటి రూపొందించ బడుతుంది. ప్రజల్లోని మూఢ నమ్మకాలు పవిత్రతను సంతరించుకుని ఓ కొత్త షరీఅత్‌గా రూపొందుతాయి. యూదుల విషయంలో జరిగింది కూడా యిదే. వారు దైవ ధర్మం పేరుతో మూఢనమ్మకాల, కట్టుబాట్ల స్వీయకల్పిత చట్రం ఒకటి తయారుచేసుకుని దానినే దైవసమ్మతమైన జీవన విధానం అనుకునేవారు. ఇస్లాం ప్రవక్త దైవధర్మాన్ని వారికి, దాని సిసలైన రూపంలో పరిచయం చేశారు. అనవసరమైన ఆంక్షలను ఎత్తివేసి సహజమైన సత్య ధర్మం వైపునకు మార్గదర్శకత్వం వహించారు.

దైవప్రవక్త ఏతెంచినపుడు, ప్రజలు చేయవలసిన అతిపెద్ద సత్కార్యం అతన్ని నమ్మి నడుచుకోవటం. అయితే ఈ నమ్మకం లేక విశ్వాసం సాధారణ పరిభాషలో 'కలిమా' పఠించటం కాదు. ఇది నిర్జీవమైన వ్యవస్థ నుండి సజీవమైన – సత్యప్రధానమైన – వ్యవస్థలోకి ప్రవేశించటం! మాజీ మత వ్యవస్థతో మనిషికి గల సంబంధం కేవలం చారిత్రక ఉల్లేఖనాల, వంశాచారాల ప్రోద్బలంపై ఉంటుంది. కాని నూతన ప్రవక్త ధర్మాన్ని అతను స్వీకరించాడంటే హృదయపూర్వకంగా ఆలోచించి స్వీకరిస్తాడు. అతను ఆచార దురాచారాల నుండి బయటపడి వాస్తవాల పరిధిలో అడుగు పెడతాడు. పైకి ఇదొక సాదాసీదా విషయంగానే అనిపిస్తుంది. కాని ఈ సాదాసీదా విషయమే ప్రతి యుగంలోనూ మనిషి పాలిట అత్యంత కష్టమైన విషయంగా రూఢీ అవుతుంది.

158. వారికి చెప్పు : 'ప్రజలారా! నిశ్చయంగా నేను మీ అందరి వైపునకు పంపబడిన దైవ సందేశహరుడను. భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపతి ఆయనే. ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయనే జీవన్మరణాల ప్రదాత. కనుక దైవాన్ని, ఆయన సందేశహరుణ్ణి నిరక్షరాసి అయిన ఆయన ప్రవక్తను విశ్వసించండి. అతను (సయితం)

قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللَّهِ
إِلَيْكُمْ جَمِيعًا الَّذِي لَهُ مُلْكُ
السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ
يُحْيِي وَيُمِيتُ ۖ فَآمِنُوا بِاللَّهِ وَ
رَسُولِهِ النَّبِيِّ الْأُمِّيِّ الَّذِي يُؤْمِنُ

దైవాన్ని, దైవవాక్కులను విశ్వసిస్తాడు. అతన్ని అనుసరించండి – తద్వారా మీరు సన్మార్గం పొందవచ్చు. 159. మూసా జాతిలో ఒక వర్గం వారున్నారు. వారు సత్యం ప్రకారం మార్గదర్శకత్వం వహిస్తారు. దాని కనుగుణంగానే న్యాయ నిర్ణయాలు గైకొంటారు.

بِاللّٰهِ وَ كَلِمٰتِهٖ وَ اتَّبِعُوْهُ لَعَلَّكُمْ
تَهْتَدُوْنَ ﴿۱۵۸﴾ وَمِنْ قَوْمِ مُوْسٰۤى اُمَّةٌ
يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ ﴿۱۵۹﴾

---

**"ప్రజలారా! నేను మీ అందరి వైపునకు పంపబడిన దైవ సందేశహరుడను"** అని చెప్పు. మిగతా ప్రవక్తలంతా జాతీయస్థాయి ప్రవక్తలనీ, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) మాత్రమే అంతర్జాతీయ స్థాయి ప్రవక్త అని దీని భావం కాదు. ఈ మాట పోలికగా చెప్పబడినది కాదు, ఒక నిజమైన సంఘటనగా మాత్రమే అనబడింది.

అసలు విషయం ఏమిటంటే ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స) ప్రభవనంలో రెండు కోణాలు ప్రధానంగా ఉన్నాయి. ఒకటి ప్రత్యక్షం. రెండవది పరోక్షం. ఆయన ప్రత్యక్షంగా అరబ్బుల కొరకు పంపబడ్డారు(అల్ అన్ఆమ్ :92). పరోక్షంగా ఆయన సమస్త లోకవాసుల కొరకు ప్రభవించారు.(అల్ హజ్జ్ :78) దైవ ప్రవక్తలందరి ప్రభవనంలోని ఉద్దేశం కూడా యిదే. అయితే మిగతా ప్రవక్తల ధర్మం సురక్షిత స్థితిలో ఉండలేదు. అందువల్లనే వారు సమస్త లోకవాసుల కొరకు శుభవార్తాహరులుగా, భయబోధ చేసేవారుగా ఉండలేకపోయారు. ఈనాడు క్రైస్తవం పేరుతో ప్రజల వరకూ చేరే ధర్మం వాస్తవానికి సెంట్ పాల్ ధర్మమే. అది ఏసుక్రీస్తు (ఈసా<sup>అ</sup>) తెచ్చిన ధర్మం కాదు.

"భూమిపై నున్న తెగలన్నీ ఆయన ద్వారా శుభం పొందుతాయి" అని బైబిల్ లో అరబీ ప్రవక్త (స) గురించి భవిష్యవాణి వచ్చింది. (ఆదికాండం 12:1-3). అన్ని జాతుల వరకూ ఆయన శుభం ఎలా చేరగలిగిందంటే ఆయన(స) తెచ్చిన ధర్మం సురక్షితంగా ఉంది. హ్రజత్ మూసా(అ), హ్రజత్ ఈసా(అ)ల ధర్మం మాత్రం సురక్షితంగా లేదు.

అరేబియాలో యూదు తెగలు నివసించేవి. తమ వద్ద దేవుని పవిత్ర గ్రంథం ఉందని వారు గర్వపడేవారు. ఇలాంటి వారు తమ పరిధిని దాటి ఉన్న ఏ సత్యాన్నీ అంత సులభంగా అంగీకరించరు. ఎందుకంటే తాము అన్నిటికన్నా పెద్ద సత్యాన్ని మోస్తున్నామన్న భావన వారిలో ఉంటుంది. అది ఇతరుల ద్వారా అందిన సత్యాన్ని స్వీకరించటంలో ప్రధాన అవరోధం అవుతుంది. యూదుల విషయంలో

అదే జరిగింది. వారిలోని అత్యధికులు మంకుతనం, ఓర్వలేనితనం వల్ల సత్యానికి దూరం అయ్యారు. అబ్దుల్లాహ్ బిన్ సలాం వంటి బహుకొద్దిమంది మాత్రమే విశాల మనసుతో ఇస్లాంను తరచి చూశారు. వారు తమ ప్రాపంచిక గౌరవాన్ని లెక్కచేయకుండా అందలి సత్యాన్ని ధ్రువీకరించారు. తమ ప్రాపంచిక జీవితాన్ని ఇస్లాంకు అంకితం చేశారు.

**"దైవప్రవక్త దైవాన్ని, దైవ వాక్కులను విశ్వసిస్తాడు".** తత్వవేత్తల దేవునిలో, ప్రవక్తల దేవునిలో ఉన్న వ్యత్యాసమేమిటో ఈ వాక్యం ద్వారా సుబోధకం అవుతుంది. తత్వవేత్త నమ్మే దేవుడు జడపదార్థం వంటివాడు. అతన్ని నమ్మటమనేది జగతిలో ఆకర్షణా శక్తిని నమ్మటం వంటిదే. ఆకర్షణా శక్తి మాట్లాడటంగానీ, ఆజ్ఞాపించటం గానీ చేయదు. అయితే ప్రవక్త విశ్వసించే దేవుడు సజీవుడు, చైతన్యవంతుడు, ఆయన మానవులతో ఊసులాడతాడు. తన దాసులకు ఆజ్ఞలు జారీ చేస్తాడు. తన ఆజ్ఞలను నమ్మటం లేక నమ్మకపోవటాన్ని బట్టి బహుమానం ఇవ్వాలో, శిక్ష విధించాలో నిర్ణయిస్తాడు.

160. మేము వారిని పన్నెండు వంశాలుగా విభజించి, ఒక్కో వంశానికి ఓ ప్రత్యేక వర్గ స్థాయిని కల్పించాము. మూసా జాతివారు నీళ్లు కావాలని అడిగినప్పుడు, ఫలానా బండరాయి మీద లాఠీతో కొట్టమని సంకేతం పంపాము. అప్పుడు ఆ బండరాయి నుండి పన్నెండు ఊటలు చిమ్ముకొచ్చాయి. ప్రతి వర్గం వారు తాము నీరు త్రాగవలసిన స్థలాన్ని కనుగొన్నారు. మేము వారిపై మేఘాల ఛాయను కల్పించాము. వారిపై మన్న్ సల్వాలను (ఆహారంగా) దించాము. 'మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన వస్తువులను తినండి' (అన్నాము). తరువాత వారు మాకెట్టి అపకారం చెయ్యలేకపోయారు. వారు తమ ఆత్మలకే హాని చేకూర్చుకున్నారు. 161. 'మీరు ఈ పురములోకి వెళ్ళి నివసించండి. అక్కడ

وَ قَطَّعْنٰهُمُ اثْنَتَيْ عَشْرَةَ اَسْبَاطًا
اُمَمًا ؕ وَ اَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰۤى اِذِ
اسْتَسْقٰىهُ قَوْمُهٗۤ اَنِ اضْرِبْ بِّعَصَاكَ
الْحَجَرَ ۚ فَانْۢبَجَسَتْ مِنْهُ اثْنَتَا
عَشْرَةَ عَيْنًا ؕ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ
مَّشْرَبَهُمْ ؕ وَ ظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَ
اَنْزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ وَ السَّلْوٰى ؕ
كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ ؕ وَمَا
ظَلَمُوْنَا وَ لٰكِنْ كَانُوْۤا اَنْفُسَهُمْ
يَظْلِمُوْنَ ۝۱۶۰ وَ اِذْ قِيْلَ لَهُمُ اسْكُنُوْا

హాజిహిల్ ...

هٰذِهِ الْقَرْيَةَ وَكُلُوْا مِنْهَا حَيْثُ شِئْتُمْ
وَقُوْلُوْا حِطَّةٌ وَّادْخُلُوا الْبَابَ سُجَّدًا
نَّغْفِرْ لَكُمْ خَطِيْٓـٰٔتِكُمْ ۭ سَنَزِيْدُ
الْمُحْسِنِيْنَ ﴿١٦١﴾ فَبَدَّلَ الَّذِيْنَ ظَلَمُوْا
مِنْهُمْ قَوْلًا غَيْرَ الَّذِيْ قِيْلَ لَهُمْ
فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِجْزًا مِّنَ السَّمَاۗءِ بِمَا
كَانُوْا يَظْلِمُوْنَ ﴿١٦٢﴾ ع

కోరిన చోటు నుండి తినండి. "మమ్ము మన్నించు" అని ప్రార్థిస్తూ, వినమ్రులై ముఖద్వారం గుండా ప్రవేశించండి. మేము మీ పాపాలను క్షమిస్తాము. మేము సదాచార సంపన్నులకు మరింత అధికంగా అనుగ్రహిస్తాము' అని చెప్పినపుడు (జరిగిందేమిటో జ్ఞాపకం చేసుకోండి)'. 162. కాని దుర్మార్గులు తమకు ఆజ్ఞాపించబడిన దానిని మరో మాటతో మార్చివేశారు. తరువాత మేము వారిపై ఆకాశం నుండి విపత్తును పంపాము. ఎందుకంటే వారు దుర్మార్గానికి ఒడిగట్టేవారు.

---

ఈజిప్టులోని బహుదైవోపాసనా వాతావరణం నుండి వెలికితీసి దేవుడు ఇస్రాయీల్ సంతతి వారిని సినాయ్ ద్వీపానికి చేర్చాడు. అక్కడ వారికంటూ ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. వారిని 12 వర్గాలుగా విభజించటం జరిగింది. ప్రతి వర్గంపై ఓ పర్యవేక్షకుడు నియుక్తుడయ్యాడు. హజ్రత్ మూసా(అ) వారందరిపై పర్యవేక్షకులుగా ఉండేవారు.

అంతేకాదు, ఇస్రాయీల్ సంతతి వారికి – ప్రత్యేకంగా – వారి జీవనావసరాలు సమకూర్చబడ్డాయి. పర్వత ఊటలు వెలికి తీసి వారికి నీటి సరఫరా చేయటం జరిగింది. బహిరంగ ఎడారి ప్రదేశంలో వారికి నీడగా నిరంతరం మేఘాల ఛాయ కల్పించబడింది. వారికి ఆహారంగా మన్ – సల్వాలు అవతరింపజేయబడ్డాయి. అది వారికి వారి గుడారాల ముందరే సులువుగా లభ్యమయ్యేది. వారి స్థిరనివాసం కొరకు (జోర్డాన్ లోయలో) అరీహా అనే ఒక పట్టణమే పూర్తిగా వారికి అప్పగించటం జరిగింది.

మీకు కావలసినవన్నీ సమకూర్చబడ్డాయని, కనుక పేరాశకు లోనై అశుద్ధ వస్తువుల వైపు ఎగబడరాదని, సంతృప్తితో జీవించాలని, దైవ సన్నిధిలో కృతజ్ఞతాంజలి ఘటించాలని అల్లాహ్ వారికి ఉపదేశించాడు.

"వినమ్రులై ముఖద్వారం గుండా ప్రవేశించండి" అంటే ఇక్కడ అర్థం నగర ముఖద్వారం అని కాదు, అది హైకలే సులైమానీ అని భావం. భువిపై రాజ్యాధికారం

వొంగిన పిమ్మట, తమ ఆరాధనాగృహంలో అణకువతో ప్రవేశించాలని, పాపాల మన్నింపుకై ప్రార్థించాలని బనీ ఇస్రాయీల్‌కు ఆదేశించటం జరిగింది. ముస్లిం సమాజంలో కాబాను ఏ విధంగా 'బైతుల్లాహ్' (దైవగృహం)గా పిలుస్తారో, అదే విధంగా యూదు సమాజంలో 'హైకల్'ను 'దైవద్వారం'గా వ్యవహరిస్తారు. మీ ఆరాధనాలయంలో వినయ వినమ్రతలతో ప్రవేశించి, మీ ప్రభువును ఆరాధించండి అనీ, దేవుని ఔన్నత్యాన్ని స్మరించి ఆయన సన్నిధిలో తమ తప్పులకు క్షమాపణ కోరుకోండి అని యూదులకు ఆజ్ఞాపించటం జరిగింది. కాని వారు దేవుడు చూపిన మార్గాన్ని కాదని కొత్త పుంతలు తొక్కసాగారు. వారు వినయ శీలురుగా వ్యవహరించే బదులు అపసవ్యమైన ప్రేలాపనలు చేశారు.

యూదులు మార్గ విహీనత, మార్గ భ్రష్టతల ఆఖరి అంచులకు చేరు కున్నప్పుడు దేవుడు తన వరప్రసాదాలను వారి నుండి లాక్కున్నాడు. దైవకారుణ్యం బదులు వారిని రకరకాల ఆపదలు చుట్టుకున్నాయి.

163. సాగర తీరాన నివసించిన ఆ బస్తీ వాసుల గురించి వారిని అడుగు. వారు శనివారం విషయంలో ఆజ్ఞోల్లంఘనకు ఒడిగట్టేవారు. (విచిత్రమేమిటంటే) ఆ శనివారం నాడే చేపలు నీటిపైకి వచ్చేవి. శనివారం కాని దినాలలో పైకి వచ్చేవి కావు. వారి అవిధేయతా వైఖరి కారణం గానే మేము వారిని ఈ విధంగా పరీక్షించేవారము. 164. వారిలోని ఒక వర్గం వారు (మరో వర్గం వారిని ఉద్దే శ్యించి) 'దేవుడు అంతమొందించ బోతున్న వారికి లేదా కఠినంగా శిక్షించ బోతున్న వారికి మీరెందుకు బోధ పరుస్తారు?' అని చెప్పినపుడు, వారిలా అన్నారు: 'మీ ప్రభువు సమక్షంలో కనీసం సంజాయిషీ ఇచ్చుకోవటానికి ఇలా చేస్తున్నాము. ఒకవేళ వారు భయపడినా భయపడవచ్చు.'

وَسْئَلْهُمْ عَنِ الْقَرْيَةِ الَّتِي كَانَتْ
حَاضِرَةَ الْبَحْرِ إِذْ يَعْدُونَ فِي
السَّبْتِ إِذْ تَأْتِيهِمْ حِيتَانُهُمْ يَوْمَ
سَبْتِهِمْ شُرَّعًا وَيَوْمَ لَا يَسْبِتُونَ لَا
تَأْتِيهِمْ كَذَٰلِكَ نَبْلُوهُمْ بِمَا كَانُوا
يَفْسُقُونَ ﴿١٦٣﴾ وَإِذْ قَالَتْ أُمَّةٌ مِّنْهُمْ لِمَ
تَعِظُونَ قَوْمًا اللَّهُ مُهْلِكُهُمْ أَوْ
مُعَذِّبُهُمْ عَذَابًا شَدِيدًا قَالُوا
مَعْذِرَةً إِلَىٰ رَبِّكُمْ وَلَعَلَّهُمْ يَتَّقُونَ ﴿١٦٤﴾

వారానికి ఒక రోజు (శనివారం) దైవారాధన, దైవ నామస్మరణ కోసం ప్రత్యే కించుకోండి అని యూదులకు ప్రబోధించబడింది. ఆ రోజు జీవనోపాధికి సంబం ధించిన ఏ పనీ చేయరాదని కూడా ఆజ్ఞాపించటం జరిగింది. బైబిల్ ప్రకారం శనివారం నాటి ఆజ్ఞోల్లంఘనకు పాల్పడినవాడు అంతమొందించబడతాడని కూడా ఆదేశించబడింది (నిర్గమ: 31:14). కాని యూదులలో చెడుగు చోటు చేసుకున్నప్పుడు వారు ఈ నియమాన్ని ఉల్లంఘించసాగారు. వారి సంస్కర్తలు ఎంత నచ్చజెప్పినా వినలేదు. అయితే సంస్కరణా వాదులు మాత్రం తమ కృషిని నిరంతరం కొనసాగించారు. సంస్కరణా కార్యం పైకి ఇతరుల సంస్కరణలా కనిపించినప్పటికీ యదార్థానికి అది తమ స్వయం కోసమే అయి ఉంటుంది. రేపు దైవసన్నిధిలో తమ బాధ్యతను తాము నిర్వర్తించామని చెప్పవలసి ఉంటుంది. ఈ ప్రేరణే గనక లేకుంటే మనిషి మంచిని పెంపొందించే, చెడుల నుండి వారించే కార్యక్రమాన్ని మధ్యలోనే ఆపేస్తాడు. తన దిద్దుబాటు కార్యక్రమాన్ని ఆఖరి వరకూ కొనసాగించడు.

యూదుల తలబిరుసుతనం కారణంగా ఆ వ్యవహారం వారికి మరింత క్లిష్టతరం చేయబడింది. ఖుల్జుమ్ సముద్రానికి (ఎర్ర సముద్రానికి చెందిన ఒక శాఖ. ఇది అరేబియా పశ్చిమ తీరానికి, సినాయ్ ద్వీపకల్పం తూర్పు తీరానికి పాయలా పోతుంది.) తూర్పుతీరాన 'అయ్‌లా' అనే ఒక పట్టణంలో యూదులు నివసించేవారు. చేపల వేటే వారి ముఖ్య జీవనాధారం. దైవాజ్ఞానుసారం శనివారం నాడే సముద్ర తీరానికి చేపలు అత్యధికంగా వచ్చేవి. మిగిలిన ఆరుదినాలలో చాలా తక్కువగా వచ్చేవి. నిషిద్ధ దినానే (శనివారం నాడే) అవి నీటి ఉపరితలంపై కనిపించటం నిజంగా ఒక పరీక్షే.

యూదులు ఈ పరీక్షలో నెగ్గుకు రాలేక పోయారు. వారు హరామ్‌ను హలాల్ చేయటానికి ఉపాయం ఆలోచించారు. సముద్ర జలాన్ని చిన్న చిన్న పాయలుగా చీల్చి, ఆ నీటిని తమ కోనేరులోకి రానిచ్చేవారు. శనివారం నాడు ఆ చేపలు ఆ పాయల ద్వారా వారు నిర్మించుకున్న కోనేటిలోకి వచ్చేసేవి. తీరా ఆ సరస్సు చేపలతో నిండిపోయాక, సరస్సుకు నీరు వచ్చే పాయలకు కట్ట వేసేవారు. మరునాడు (ఆదివారం) వెళ్ళి ఆ చేపలను పట్టుకునేవారు. ఈ విధంగా వారు అధర్మమైన ఒక పనిని ధర్మ బద్ధం గావించేందుకు దొడ్డిదోవలు వెతికి, తాము శనివారం నాటి ఆజ్ఞను ఉల్లంఘించలేదనిపించేవారు.

దీనిని బట్టి విదితమయిందేమిటంటే, ధర్మ సమ్మతమైన మార్గాల ద్వారా తీరే అవసరాలపై తృప్తి చెందనివాడు మరింత కఠినంగా పరీక్షించబడతాడు. అతని కొరకు ధర్మ సమ్మతమైన ద్వారాలు మూసుకుంటాయి. అక్రమ మార్గాల ద్వారా జీవనోపాధిని ఆర్జించటం వినా మార్గాంతరం లేని పరిస్థితి సృష్టించబడుతుంది.

فَلَمَّا نَسُوْا مَا ذُكِّرُوْا بِهٖٓ اَنْجَيْنَا الَّذِيْنَ يَنْهَوْنَ عَنِ السُّوْٓءِ وَاَخَذْنَا الَّذِيْنَ ظَلَمُوْا بِعَذَابٍۭ بَـِٔيْسٍۭ بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ﴿١٦٥﴾ فَلَمَّا عَتَوْا عَنْ مَّا نُهُوْا عَنْهُ قُلْنَا لَهُمْ كُوْنُوْا قِرَدَةً خٰسِـِٕيْنَ ﴿١٦٦﴾

165. తరువాత వారి జ్ఞాపకార్థం చేయ బడిన ఉపదేశాన్ని వారు విస్మరించి నపుడు, మేము చెడుల నుండి నిరోధించే వారిని రక్షించి, తమ ఆత్మలకు అన్యాయం చేసుకునే వారిని ఘోరమైన శిక్షగా పట్టుకున్నాము. ఎందుకంటే వారు అవిధేయతకు ఒడిగట్టేవారు. 166. మరి వారు తమకు వారించబడిన విష యంపై నిర్లక్ష్యంగా బరితెగించినపుడు 'మీరిక నీచమయిన కోతులుగా మారి పోండి' అన్నాము.

---

దేవుడు ఒక పని నుండి వారించినపుడు, దానిని చేయటం పాపం. కుంటి సాకులతో, వంకలతో అధర్మాన్ని ధర్మసమ్మతంగా చేసుకుని దానికి పాల్పడటం మరింత ఘోరం. అంటే ఒకే సమయంలో అది పాపకార్యంతో పాటు, తలబిరుసుతనం కూడా అవుతుంది. శనివారం నాటి శాసనాన్ని వ్యతిరేకించి యూదులు ఈ రకమైన నేరానికి ఒడిగట్టారు. ఇలాంటి వారు దేవుని శాపానికి పాత్రులవుతారు. అంటే దేవుడు ప్రపంచంలో కేవలం మానవులకు మాత్రమే ప్రత్యేకించిన అనుగ్రహ భాగ్యాలకు దూరమైపోతారు. ఇలాంటివారు మానవ స్థాయి నుండి దిగజారి జంతువుల స్థాయికి వచ్చేస్తారు.

శనివారం నాటి శాసనాన్ని ఉల్లంఘించిన వారికి అదే గతి పట్టింది. "అల్లాహ్ వారిని కోతులుగా మార్చివేశాడు" అంటే భావం వారి ఆకారాలు కోతుల మాదిరిగా అయిపోయాయని కాదు. వారి బుద్ధి కోతి బుద్ధి అయిపోయిందని మాత్రమే దీని భావం. వారి ఆలోచనలు, వారి మనస్తత్వం మనుషుల మాదిరిగా కాకుండా కోతుల మాదిరిగా తయారయింది. (قیل بل جعل اخلاقهم کا خلاقها وان لم تکن صورتهم کصورتها، مفردات امام راغب۔

رُوی عن مجاهد انه انما مسخت قلوبهم وردّت افهامهم کافهام القردة، تفسیر قرطبي)

మానవుడు ఈ లోకంలో శ్రేష్ఠుడు. సృష్టికర్త అతనికి బుద్ధివివేకాలను వొసగటంతో పాటు, అతనిలో అంతరాత్మను కూడా పొందుపరిచాడు. నరునిలో ఎప్పుడైనా, ఏదైనా కోరిక చెలరేగినపుడు తక్షణం అతనిలోని వివేకం, మనస్సాక్షి మేల్కొని ఇలా చేయటం సమంజసమా? కాదా? అనే ప్రశ్నను అతని ముందు లేవనెత్తుతాయి. వానరుని పరిస్థితి తద్భిన్నం. దాని కోర్కెకి, దాని కార్యాచరణకి మధ్య మూడో

వస్తువేదీ అవరోధంగా ఉండదు. తన మనసులో వచ్చిన దానిని అది చేసి తీరుతుంది. తన కోరిక గురించి ఆలోచించాల్సిన అవసరంగానీ, ఆచరణలో పెట్టిన తరువాత సిగ్గుపడాల్సిన పనిగానీ దానికి ఉండదు. 'అసలే కోతి, దానికి తోడు కల్లు తాగింది, ఆపై నిప్పులు తొక్కింది' అన్నట్లు అదేమైనా చేస్తుంది.

చెడుల నుండి నిరోధించటం ఒక విధంగా తన బాధ్యతను తాను నిర్వర్తించటం వంటిది. అందుకే ఏజాతి పైనయినా దైవ శిక్ష అవతరించినపుడు, చెడులను అసహ్యించుకోవటమే గాక, ఆ చెడుల నుండి జనులను ఆపేవారు ఆ శిక్షనుండి రక్షించబడతారు.

وَإِذْ تَأَذَّنَ رَبُّكَ لَيَبْعَثَنَّ عَلَيْهِمْ إِلَىٰ
يَوْمِ الْقِيَامَةِ مَن يَسُومُهُمْ سُوءَ
الْعَذَابِ ۗ إِنَّ رَبَّكَ لَسَرِيعُ
الْعِقَابِ ۖ وَإِنَّهُ لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٦٧﴾
وَقَطَّعْنَاهُمْ فِي الْأَرْضِ أُمَمًا ۖ مِّنْهُمُ
الصَّالِحُونَ وَمِنْهُمْ دُونَ ذَٰلِكَ ۖ وَ
بَلَوْنَاهُم بِالْحَسَنَاتِ وَالسَّيِّئَاتِ لَعَلَّهُمْ
يَرْجِعُونَ ﴿١٦٨﴾

167. నీ ప్రభువు ఈ విధంగా ప్రకటించిన సందర్భం కూడా స్మరించుకోదగినదే; 'యూదులపై ప్రళయదినం వరకూ ఘోర యాతనకు గురిచేసే వారిని పంపిస్తూ ఉంటాను.' నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించటంలో శీఘ్రగామి. ఇంకా నిశ్చయంగా ఆయన క్షమించేవాడు, కనికరించేవాడూను. 168. మేము వారిని వర్గ తెగలుగా విభజించి భూమండలంలో చెల్లాచెదురు చేసేశాము. వారిలో కొందరు మంచివారైతే మరి కొందరు తద్భిన్నంగా ఉన్నారు. మేము వారిని మంచీ చెడు స్థితిగతుల ద్వారా పరీక్షించాము – బహుశా వారు దారికి వస్తారని.'

---

ఈ సూక్తులలో యూదుల కొరకు ప్రకటించబడిన శిక్షతో పాటు الى يوم القيامه "ప్రళయ దినం వరకూ" అనే షరతు కూడా ఉంది. దీనిని బట్టి అవగతమయ్యేదేమిటంటే ఈ శిక్ష ప్రాపంచిక జీవితానికి సంబంధించినది. పరలోక పర్యవసానం వేరే ఉంది.

ఏదైనా ఒక పనిని చేసినందుకు ఒక పెద్ద బహుమతి ప్రదానం చేయబడుతున్నప్పుడు, ఆ పనిని చేయనందుకు శిక్ష కూడా ఉంటుంది. దైవ గ్రంథం వొసగబడిన జాతి వ్యవహారం కూడా ఇటువంటిదే. యూదులకు దేవుడు అత్యున్నత స్థానాన్ని

ప్రసాదించాడు. పరలోక వాగ్దానాలతోపాటు వారికి ఈ ప్రపంచంలో కూడా అసాధారణమైన కానుకలను ఇచ్చాడు. అయితే యూదులు నిరంతరం అవిధేయతకు ఒడిగట్టారు. వారు ధర్మం చాటున అధర్మానికి పాల్పడేవారు. అందుకే దేవుడు వారిని 'ఆధిక్యతా' స్థానం నుండి తొలగించాడు. ఈ ప్రపంచం ఉన్నంతవరకూ వారు దైవ శిక్షను రుచి చూస్తూనే ఉంటారని నిర్ణయించబడింది. పరలోకంలో జరిగేది వేరుగా ఉంది.

అంటే ప్రళయదినం వరకూ వారిపై మంచి రోజులు రావని కూడా దీని అర్థం కాదు. మంచి రోజులు కూడా వస్తుంటాయి. అయితే ఈ సుభిక్షం కూడా వారిని పరీక్షించేందుకే అయి ఉంటుంది. ఈ సమయంలో వారు మరింత తల బిరుసుతనం ప్రదర్శించి, శిక్షకు పాత్రులవ్వాలన్నదే దాని ఉద్దేశ్యమై ఉంటుంది.

ఈ ఆయతులలో యూదులకు సంబంధించిన రెండు రకాల శిక్ష ప్రస్తావనకు వచ్చింది. ఒకటి: వారిని రాచి రంపాన పెట్టే జాతులు వారిపై విధించబడుతుంటాయి. దీనికి చరిత్రే సాక్షి. ఒక్కోసారి బఖ్త్ నసర్, ఒక్కోసారి టైటస్ రూమీలు వారిని తీవ్రంగా హింసించారు. ఒక్కోసారి వారు ముస్లింల ఏలుబడిలోకి వచ్చారు. 20వ శతాబ్దిలో వారు తూర్పు ఐరోపాలో ఆర్థికంగా బలపడేసరికి హిట్లర్ వారిపై నరమేధం సాగించాడు. ప్రస్తుతం 'పవిత్ర భూమి'లో వారి సమీకరణ పైకి ఒక శక్తిగా కాన వస్తున్నప్పటికీ, అది ఎటువంటి వినాశకర పరిణామానికి సంకేతమో!

ఇక వారికి విధించబడిన రెండవ శిక్ష : వారిని చెల్లా చెదురుగా చేయటం. అంటే యూదు జాతిని వివిధ వర్గాలుగా విభజించి ప్రపంచంలోని వేర్వేరు స్థలాలలో చిందర వందరగా చేయటం. ఈ రెండవ సంఘటన కూడా వారి పట్ల చరిత్రలో పదే పదే జరిగింది.

దేవుని ఈ శాసనం ఒక్క యూదులకే పరిమితం కాదు సుమా! యూదుల స్థానభ్రంశం తరువాత సత్య సాక్ష్యమిచ్చే హోదా ప్రసాదించబడిన సముదాయాలకు కూడా ఈ శాసనం వర్తిస్తుంది. ముస్లింలు పరాధీనతకు లోనే, భౌగోళికంగా చిట్టి పొట్టి రాజ్యాలుగా విభజించబడటం జరిగినట్లయితే వారు తమ ప్రభువు వైపునకు మరలాలి. వారు దేవుని నిలదీతకు గురవుతున్నారన్న దానికి ఇది సంకేతం!

169. వారి తరువాతి తరాలలో అస మర్థులయిన వారు గ్రంథానికి వారసు లయ్యారు. వారు ఎంతసేపటికీ ఇహలోక సామగ్రిని పోగు చేసుకోవటంలోనే ఉంటారు. పైగా 'మేము తప్పకుండా

فَخَلَفَ مِنْۢ بَعْدِهِمْ خَلْفٌ وَّرِثُوا
الْكِتٰبَ يَاْخُذُوْنَ عَرَضَ هٰذَا الْاَدْنٰى
وَيَقُوْلُوْنَ سَيُغْفَرُ لَنَا ۚ وَاِنْ يَّاْتِهِمْ

క్షమించబడతామ'ని అంటారు. అలాంటి సంపదే మళ్లీ వారి ముందుకు వచ్చినా మళ్లీ దానిని తీసేసుకుంటారు. ఏమిటి, అల్లాహ్ పేరుతో సత్యం తప్ప మరో మాట అనరాదని గ్రంథంలో వారిచేత ప్రమాణం చేయించబడలేదా? అందులో వ్రాసి ఉన్న దానిని వారు చదివారు కూడా. భయభక్తులు కలవారికి పరలోక నిలయమే మేలైనది. ఆ మాత్రం మీరు అర్థం చేసుకోలేరా? 170. ఎవరయితే దైవగ్రంథాన్ని గట్టిగా పట్టుకుంటారో, నమాజును స్థాపిస్తారో – నిశ్చయంగా ఇలాంటి సంస్కరణాభిలాషుల పుణ్య ఫలాన్ని మేము వృధా చెయ్యము. 171. మేము పర్వతాన్ని వారిపైకి ఎత్తి – దానిని ఒక నీడగా చేసినప్పుడు, అది తమపైకి పడుతుందేమోనని వారు అనుమానించారు. 'మేము ప్రసాదించిన దానిని గట్టిగా పట్టుకోండి. అందులో ఉన్న దానిని బాగా గుర్తుంచుకోండి – తద్వారా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు' అని మేము వారికి తాకీదు చేశాము.

عَرَضٌ مِّثْلُهٗ يَاْخُذُوْهُ ؕ اَلَمْ يُؤْخَذْ
عَلَيْهِمْ مِّيْثَاقُ الْكِتٰبِ اَنْ لَّا يَقُوْلُوْا
عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ وَدَرَسُوْا مَا فِيْهِ ؕ
وَالدَّارُ الْاٰخِرَةُ خَيْرٌ لِّلَّذِيْنَ
يَتَّقُوْنَ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿۱۶۹﴾ وَالَّذِيْنَ
يُمَسِّكُوْنَ بِالْكِتٰبِ وَاَقَامُوا الصَّلٰوةَ ؕ
اِنَّا لَا نُضِيْعُ اَجْرَ الْمُصْلِحِيْنَ ﴿۱۷۰﴾ وَاِذْ
نَتَقْنَا الْجَبَلَ فَوْقَهُمْ كَاَنَّهٗ ظُلَّةٌ وَّظَنُّوْۤا
اَنَّهٗ وَاقِعٌۢ بِهِمْ ۚ خُذُوْا مَاۤ اٰتَيْنٰكُمْ بِقُوَّةٍ
ع وَّاذْكُرُوْا مَا فِيْهِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿۱۷۱﴾

---

మహనీయ మూసా(అ) కాలంలో యూదులకు దైవ శాసనాలు వొసగబడినపుడు, ఈ వ్యవహారమంతా పర్వత ఒడిలోనే జరిగింది. ఆ క్షణంలో పర్వతం విరిగి తమ మీద పడుతున్నట్లే అనిపించింది యూదులకు. దేవునితో జరిగే ఒడంబడిక మామూలు వ్యవహారం కాదని, అదొక సున్నితమైన వ్యవహారమని, మీరు గనక దీనికి కట్టుబడి ఉండకపోతే మహోన్నతుడైన దేవుడు ఈ పర్వతాన్ని మీ పైన పడవేసి మిమ్మల్ని అంతమొందించగలడన్న విషయానికి అది సంకేతం!

ఆ కాలంలో యూదులలో దైవానికి భయపడేవారు చాలా మంది ఉండేవారు. కాని తరువాతి కాలంలో వారు క్రమక్రమంగా ప్రపంచాన్నే తమ జీవిత లక్ష్యంగా

చేసుకున్నారు. వారు ధర్మాధర్మాలతో నిమిత్తం లేకుండా సంపదను ప్రోగుచేయ సాగారు. చూడబోతే వారు గ్రంథపారాయణం చేసేవారు. కాని వారు దైవోపదేశాలకు తమ స్వంత భాష్యాలు జోడించుకున్నారు. కడకు వారి నిర్లక్ష్యం ఏ స్థాయికి చేరిందంటే; "మేము ఎన్నుకోబడిన వారము. మేము ప్రవక్తల సంతతికి చెందినవారము. దేవుడు తన ప్రియతమ దాసుల మూలముగా మమ్మల్ని తప్పకుండా క్షమిస్తాడు" అని ప్రకటించే వరకూ పోయారు.

ఈ సంఘటన ప్రతి ప్రవక్త అనుచర సమాజం పట్ల కూడా జరుగుతుంది. తొలి కాలంలో ఆ సమాజంలోని వ్యక్తులు దైవభీతిపరులు, సత్క్రియలాచరించేవారై ఉంటారు. కాని భావితరాలలో ఈ స్ఫూర్తి ఉండదు. వారు కూడా ఇతర ప్రాపంచిక వాసుల మాదిరిగానే తయారవుతారు. చూడబోతే వారు ధర్మావలంబీకులుగానే కనిపిస్తారు. దైవగ్రంథాన్ని భక్తితో పఠిస్తారు.

అయితే ఇదంతా జాతీయవారసత్వంగా జరుగుతుందేగాని నిజంగా దేవుని ఒడంబడికను నెరవేర్చేదిగా జరగదు. వారు క్రియాత్మకంగా పరలోకాన్ని విస్మరించి ప్రపంచం వెనుక పరుగెడుతుంటారు. వారు తప్పొప్పులను, ఉచితానుచితాలను పట్టించుకోకుండా తమ మనోరథాన్నే తమ మత ధర్మంగా చేసుకుంటారు. పైగా తామొక శ్రేష్ఠసముదాయం అన్న మితిమీరిన ధీమా వారికి ఉంటుంది. తాము దేవుని ప్రియతముని ఉమ్మతీలమని, దైవగ్రంథానికి వారసులమని, కలిమయె తౌహీద్ శుభం వల్ల తాము తప్పకుండా క్షమించబడతామని సగర్వంగా చెప్పుకుంటూ ఉంటారు.

కాని చేయాల్సిందేమిటంటే మనిషి దైవగ్రంథాన్ని ఆశ్రయించాలి. నమాజును స్థాపించాలి. దైవగ్రంథాన్ని ఆశ్రయించి, నమాజును స్థాపించటమంటే భావం, మనిషి 'సంస్కర్త'గా మారాలి. అతనిలో పరివర్తన రావాలి. దైవగ్రంథంతో గల అనుబంధం, దైవారాధన మనిషిని మానవునిగా మలుస్తుంది, దానవుడుగా కాదు.

172. నీ ప్రభువు ఆదమ్ సంతతి వీపుల నుండి వారి సంతానాన్ని తీసి, స్వయంగా వారినే వారికి సాక్షులుగా పెట్టి 'నేను మీ ప్రభువును కానా?' అని అడిగినప్పుడు, 'అవును, దీనిని మేము అంగీకరిస్తు న్నాము' అని వారన్నారు. ఇలా ఎందుకు అడగబడిందంటే, ప్రళయదినాన 'ఏమో!

وَإِذْ أَخَذَ رَبُّكَ مِنْ بَنِي آدَمَ مِنْ
ظُهُورِهِمْ ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَىٰ
أَنْفُسِهِمْ أَلَسْتُ بِرَبِّكُمْ ۖ قَالُوا بَلَىٰ ۛ
شَهِدْنَا ۛ أَنْ تَقُولُوا يَوْمَ الْقِيَامَةِ إِنَّا

كُنَّا عَنْ هٰذَا غٰفِلِيْنَ ۝ اَوْ تَقُوْلُوْٓا
اِنَّمَآ اَشْرَكَ اٰبَآؤُنَا مِنْ قَبْلُ وَكُنَّا
ذُرِّيَّةً مِّنْۢ بَعْدِهِمْ ۚ اَفَتُهْلِكُنَا بِمَا
فَعَلَ الْمُبْطِلُوْنَ ۝ وَكَذٰلِكَ نُفَصِّلُ
الْاٰيٰتِ وَلَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۝

దీని గురించి మాకేమీ తెలియదు' అని మీరు అనకూడదని. 173. లేదా ఇలా అంటారేమోనని : 'మా తాతముత్తాతలు మొదటి నుండే – బహుదైవారాధన చేసే వారు. మేము వారి సంతతి తరువాత పుట్టినవారము. దుర్వర్తనులు చేసిన పనికి నీవు మమ్ము శిక్షిస్తావా?' 174. ఈ విధంగా మేము మా సూచనలను విడమరచి చెబుతున్నాము – వారు రుజువర్తనులవుతారని.

---

ఒక జంతువును దాని తల్లిదండ్రుల నుండి వేరు చేసి, జంతు ప్రపంచానికి దూరంగా ఉంచి పెంచినా, అది పెరిగి పెద్దదై సంపూర్ణంగా తన జాతి లక్షణాలనే పుణికి పుచ్చుకుంటుంది. అది సమస్త వ్యవహారాలలో దాని అంతర్బుద్ధిలో ఉన్న పద్ధతినే (Instinct) అవలంబిస్తుంది. మానవుని పరిస్థితీ అంతే. మనిషి అంతరాత్మలో ఒకే సృష్టికర్త, ఒకే యజమానికి సంబంధించిన చైతన్యం ఎంత గట్టిగా నాటబడిందంటే, అది ఎట్టి పరిస్థితిలోనూ అతన్నుండి వేర్పడదు.

అయితే మనిషికీ – జంతువుకీ మధ్య ఒక తేడా ఉంది. తన నైజానికి విరుద్ధంగా పోయే శక్తి జంతువుకు లేదు. తమ లోపలి నైజం చెప్పేదానినే అవి చేస్తాయి. దీనికి భిన్నంగా మానవుడు తనలోని నైజం గురించి అంతా తెలిసి ఉన్నప్పటికీ, ఆచరణ దగ్గరకొచ్చేసరికి అతను సంపూర్ణంగా స్వతంత్రుడు. అతని ముందు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తప్పేమిటో, ఒప్పేమిటో అతని బుద్ధీ వివేకాలు సూచిస్తాయి. అతని మనస్సాక్షి కూడా హెచ్చరిస్తుంది. అయినప్పటికీ మనిషికి స్వాతంత్ర్యం ఉంది. అతను తన అంతరాత్మ ప్రబోధం ప్రకారం ఆచరించనూ గలడు, దానిని నిర్లక్ష్యం చేసి తన ఇష్టానుసారం కూడా ప్రవర్తించగలడు.

మానవుడు పరీక్షించబడేది ఇక్కడే. దీని ఆధారంగానే స్వర్గ నరకాల తీర్పు జరుగుతుంది. దేవుని పిలుపుపై చెవియొగ్గి, ప్రకృతి భాషలో దేవుడు చెప్పినట్లుగా మసలుకున్నవాడు పరీక్షలో నెగ్గాడు. అతని మరణానంతరం అతని కొరకు స్వర్గ ద్వారాలు తెరువబడతాయి. మరెవరైతే ప్రకృతి స్థాయిలో ప్రసారమయ్యే దేవుని పిలుపును నిర్లక్ష్యం చేస్తాడో అతను దేవుని దృష్టిలో నేరస్తుడు. మరణానంతరం అతను నరకానికి ఆహుతి చేయబడతాడు. అతను దైవాన్ని నిర్లక్ష్యం చేసినట్లే దేవుడతన్ని నిర్లక్ష్యం చేస్తాడు.

175. మేము మా సూచనలను ప్రసాదించిన ఆ వ్యక్తి వృత్తాంతాన్ని వారికి చదివి వినిపించు. అయితే అతను వాటి నుండి పారిపోయాడు. అప్పుడు షైతాన్ అతని వెంట పడటంతో అతను దారి తప్పిన వారిలో చేరిపోయాడు. 176. మేమే గనక తలచుకుంటే ఆ సూచనల ద్వారా అతనిని ఉన్నతికి చేర్చి ఉండే వారం. కాని అతను మాత్రం నేలకే అతుక్కుపోయాడు, తన కోర్కెలనే అనుసరించసాగాడు. అతని ఉపమానం కుక్క లాంటిది. నీవు దానిపై బరువు మోపినా అది రొప్పుతూనే ఉంటుంది. దానిని దాని మానాన వదలిపెట్టినా రొప్పుతూనే ఉంటుంది. మా సూచనలను అసత్యాలని త్రోసిపుచ్చిన వారి ఉపమానం ఇలాంటిదే. కనుక నీవు ఈ గాథలను వారికి వినిపిస్తూ ఉండు – బహుశా వారు యోచన చేస్తారేమో! 177. మా సూచనలను త్రోసిపుచ్చినవారి ఉపమానం ఎంత చెడ్డది! వారు తమ స్వయానికే నష్టం చేకూర్చుకుంటూ ఉండిపోయారు. 178. దేవుడు ఎవరికి మార్గదర్శకత్వం వహిస్తాడో అతనే నిజానికి సన్మార్గం పొందుతాడు. మరెవరినయితే ఆయన మార్గభ్రష్టత్వంలో వదలి వేస్తాడో –అలాంటివారే నష్టపోయినవారు.

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ الَّذِيْٓ اٰتَيْنٰهُ اٰيٰتِنَا
فَانْسَلَخَ مِنْهَا فَاَتْبَعَهُ الشَّيْطٰنُ فَكَانَ
مِنَ الْغٰوِيْنَ ۝ وَلَوْ شِئْنَا لَرَفَعْنٰهُ بِهَا
وَلٰكِنَّهٗٓ اَخْلَدَ اِلَى الْاَرْضِ وَاتَّبَعَ
هَوٰىهُ ۚ فَمَثَلُهٗ كَمَثَلِ الْكَلْبِ ۚ اِنْ
تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ اَوْ تَتْرُكْهُ
يَلْهَثْ ۭ ذٰلِكَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ
كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ فَاقْصُصِ الْقَصَصَ
لَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ۝ سَاۗءَ مَثَلَا
الْقَوْمُ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
وَاَنْفُسَهُمْ كَانُوْا يَظْلِمُوْنَ ۝ مَنْ يَّهْدِ
اللّٰهُ فَهُوَ الْمُهْتَدِيْ ۚ وَمَنْ يُّضْلِلْ
فَاُولٰۗىِٕكَ هُمُ الْخٰسِرُوْنَ ۝

---

మహాప్రవక్త ముహమ్మద్(స) కాలంలో ఉమయ్యా బిన్ ఉబై సలత్ అనే ఒక వ్యక్తి ఉండేవాడు. గుణవంతుడు, వివేకవంతునిగా మాట్లాడేవాడు. యూదుల, క్రైస్తవుల మత గ్రంథాలలో ఒక ప్రవక్త రానున్నాడన్న భవిష్యవాణి ఉందని అతనికి

తెలిసినపుడు, బహుశా ఆ ప్రవక్త తనేనని అతను ఊహించాడు. కాని ఆ తర్వాత ముహమ్మద్(స) దైవదౌత్య ప్రకటన చేశారని విన్నప్పుడు, అతను ప్రవక్త ముహమ్మద్(స) నోట జాలువారే ఉత్తమ వాక్కును విని తీవ్రంగా నిరాశచెందాడు. ఆనాటి నుండీ అతను ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స)కు విరోధిగా మారాడు. ఉమయ్య బిన్ ఉబై సలత్‌కు దేవుడు ఉన్నత మానవీయ గుణాలను ప్రసాదించాడు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ అతను దైవప్రవక్తను తెలుసుకుని, ఆయన(స) సహచరునిగా మారాల్సింది. అదే అతనికి తగినది. కాని అతను దైవకటాక్షాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాడు. దేవుడు తనను తప్ప వేరొకరిని ఉన్నతునిగా చేయాల్సింది కాదని భావించాడు. దైవప్రవక్తను అంగీకరించకుండా ఉండటంలో అతనికి ప్రాపంచిక లాభం ఉందనిపించింది. దైవప్రవక్తను నమ్మి నడుచుకుంటే పారలౌకిక ప్రయోజనం ఉంది. అతను పారలౌకిక ప్రయోజనానికి బదులు ప్రాపంచిక ప్రయోజనం వైపునకే మొగ్గు చూపాడు. అతను గనక 'స్వీకృత' దిశలో పోయి ఉంటే దైవదూతలను సహవాసులుగా పొంది ఉండేవాడు. కాని అతను అసూయ, గర్వాహంకారాల మార్గాన నడవసాగాడు. ఆ మార్గంలో అతనికి షైతాన్ తప్ప మరో సహవాసి కనిపించలేదు. అసూయ, ఓర్వలేనితనం వల్ల సత్యాన్ని ఖాతరు చేయని వారందరికీ ఈ ఉపమానం వర్తిస్తుంది.

ఒక మనిషి ఈ విధంగా ప్రవర్తించటం తనను 'మానవత్వపు' స్థాయి నుండి కుక్క స్థాయికి దిగ జార్చుకోవటం వంటిదే. కుక్క తనతో మంచిగా వ్యవహరించినా రొప్పుతుంది. ఛీత్కరించినా రొప్పుతూనే ఉంటుంది. ఇలాంటి మనిషి పరిస్థితి కూడా కుక్కలాంటిదే. దేవుడు అతనిని కటాక్షించినపుడు కూడా తలబిరుసుగానే వ్యవహరించాడు. కటాక్షించనప్పుడు కూడా తలబిరుసుగానే ఉండిపోయాడు. నిజానికి అతను దైవానుగ్రహం పొందినపుడు కృతజ్ఞుడుగా మెలగాల్సింది, దేవుడు తనకు ఇవ్వనప్పుడు దేవుని పంపకంపై రాజీపడి, ఆయన వైపునకు రుజువర్తనుడు అవవలసింది.

ఒకరికి మార్గం చూపటానికి దేవుడు స్వయంగా ముందుకు రాడు. ఆయన నిదర్శనాల (సూచనల) రూపంలో తన మార్గాన్ని ప్రజలకు ఎరుకపరుస్తాడు. నిదర్శ నాల రూపంలో ప్రస్ఫుటం అయ్యే సత్యాన్ని పసిగట్టగల సామర్థ్యం ఉన్నవారు, తమను తాము ఆ సత్యానికి సమర్పించుకోవాలి. అలాంటి వారే సన్మార్గగాములు. నిదర్శనాలను ఖాతరు చేయని వారికి శాశ్వతమైన వినాశం తప్ప మరొకటి ఉండదు.

179. మేము మానవులు, జిన్నాతులలో ఎంతోమందిని నరకం కోసం పుట్టించాము. వారికి హృదయాలున్నప్పటికీ

وَلَقَدْ ذَرَأْنَا لِجَهَنَّمَ كَثِيرًا مِّنَ الْجِنِّ
وَالْإِنسِ ۖ لَهُمْ قُلُوبٌ لَّا يَفْقَهُونَ بِهَا

وَلَهُمْ أَعْيُنٌ لَّا يُبْصِرُونَ بِهَا ۖ وَلَهُمْ
آذَانٌ لَّا يَسْمَعُونَ بِهَا ۚ أُولَٰئِكَ
كَالْأَنْعَامِ بَلْ هُمْ أَضَلُّ ۚ أُولَٰئِكَ هُمُ
الْغَافِلُونَ ﴿١٧٩﴾ وَلِلَّهِ الْأَسْمَاءُ الْحُسْنَىٰ
فَادْعُوهُ بِهَا ۖ وَذَرُوا الَّذِينَ يُلْحِدُونَ
فِي أَسْمَائِهِ ۚ سَيُجْزَوْنَ مَا كَانُوا
يَعْمَلُونَ ﴿١٨٠﴾ وَمِمَّنْ خَلَقْنَا أُمَّةٌ
يَهْدُونَ بِالْحَقِّ وَبِهِ يَعْدِلُونَ ﴿١٨١﴾ وَ
الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا سَنَسْتَدْرِجُهُم
مِّنْ حَيْثُ لَا يَعْلَمُونَ ﴿١٨٢﴾ وَأُمْلِي لَهُمْ ۚ
إِنَّ كَيْدِي مَتِينٌ ﴿١٨٣﴾

వాటితో వారు అర్థం చేసుకోరు. వారికి కళ్లున్నప్పటికీ వాటితో వారు చూడరు. వారికి చెవులున్నప్పటికీ వాటితో వారు వినరు. వారు పశువుల్లాంటివారు. కాదు, వాటికన్నా మరీ హీనం. అలాంటివారే పరధ్యానానికి లోనైనవారు. 180. ఉత్తమ నామాలన్నీ అల్లాహ్‌కే చెందుతాయి. కాబట్టి వాటితోనే ఆయన్ని పిలవండి. ఆయన పేర్ల విషయంలో వక్రవైఖరిని అవలంబించేవారిని వదలిపెట్టండి. తాము చేసుకున్న దానిని వారు అనుభవించి తీర్తారు. 181. మేము సృష్టించిన వారిలో ఒక వర్గం వారున్నారు. వారు సత్యం ప్రకారం జనులకు మార్గదర్శకత్వం వహిస్తారు. సత్యం ప్రకారమే న్యాయ నిర్ణయాలు గైకొంటారు. 182. మరెవరయితే మా సూచనలను అసత్యాలుగా చిత్రీకరించారో వారిని మేము అంచెల వారీగా, వారు ఊహించనయినా లేనిచోటు నుండి వారిపై ఉచ్చు బిగిస్తాము. 183. వారికి కొంత విడుపు ఇస్తున్నాము. నిశ్చయంగా నా ఎత్తుగడ చాలా గట్టిది.

---

సత్యం ఎటువంటి వస్తువంటే ప్రతి మనిషి దానిని స్వయంగా పొందవలసి ఉంటుంది. దేవుడు ప్రతి మనిషికీ కళ్లు, చెవులు, హృదయం ఇచ్చాడు. మనిషి ఈ శక్తులనే సద్వినియోగం చేసుకుని సత్యాన్ని ఆస్వాదిస్తాడు. ఈ శక్తులను వినియోగించుకోని వాడు సత్యాన్ని పొందటంలో విఫలుడౌతాడు.

సత్యాన్ని పొందటమనేది ప్రతి మనిషి యొక్క సంకల్పంపై, అంతఃప్రేరణపై ఆధారపడి ఉంటుంది. తన హృదయ కవాటాలను సత్యం కొరకు తెరచి ఉంచిన వాడే దానిని పొందుతాడు. తన కళ్లపై కృత్రిమ ముసుగులు వేయనివాడే దానిని

కానగలుగుతాడు. తన చెవులలో సీసం పోసుకోనివాడే దానిని వినగలుగుతాడు. అలాంటి వారు సత్యాన్ని పసిగట్టి, తమను తాము దానికి అర్పించుకుంటారు. మరెవడి వ్యవహారం దీనికి భిన్నంగా ఉందో వాడు చతుష్పాద జంతువుల మాదిరిగా–అవివేకిగా–ఉంటాడు. పర్వతాల్లాంటి నిదర్శనాలను కూడా అతను ఆఘ్రాణించ లేకపోతాడు. అతని ముందు దివ్య తేజస్సు ప్రస్ఫుటం అవుతూ ఉంటుంది. కాని అతను దానిని కానలేకపోతాడు. అతని ఎదుట దేవుని స్తుతి గీతిక ఆలాపించబడు తుంది. కాని అతను దానిని వినడు. సత్యం సదా మేల్కొన్న వారికే లభిస్తుంది. ప్రమత్తతకు, అజాగ్రత్తకు లోనై ఉన్న వారిని సత్యం తట్టిలేపదు.

దేవుని విషయంలో మనిషి పెడదారి పట్టడానికి ప్రధాన కారణం; అతను దైవాన్ని నమ్ముతూనే దేవుని గురించి తన మదిలో తప్పుడు ఊహాచిత్రం పెట్టుకోవటమే. అతను దేవునికి ఏ మాత్రం శోభించని విషయాలను ఆయనకు ఆపాదిస్తూ ఉంటాడు. ఉదాహరణకు:–రాజులు, చక్రవర్తులను చూచి, రాజులకు సహాయకులు, సలహా దారులు ఉన్నట్లే దేవునికి కూడా సహాయకులు, సలహాదారులు ఉంటారని ఊహించుకుంటాడు, ఈ ఊహే ఒక నమ్మకంగా మారిపోతుంది.

మనిషి వక్ర వైఖరిపై దేవుడు వెంటనే నిలదీయడు. అతనికి కొంత వ్యవధి ఇవ్వబడుతుంది. ఈ లోగా అతను దేవుని హెచ్చరికలను, మందలింపులను చూసి దారికి వస్తాడా లేక మంకుతనంతో తన నేరంపైనే పాతుకుపోతాడా? అని చూడటం జరుగుతుంది.

184. ఏమిటి, తమ సహచరుని (ప్రవక్త)కి మతి చలించటం లాంటిది ఏమీ లేదన్న విషయం గురించి వారు ఆలోచించటం లేదా? అతనయితే స్పష్టంగా హెచ్చరించేవాడు మాత్రమే. 185. ఏమిటి, వారు భూమ్యాకాశాల పరిపాలనా వ్యవస్థపై దృష్టిని సారించ లేదా? దేవుడు సృష్టించిన ఇతర వస్తువు లను చూడటం లేదా? తమ జీవన వ్యవధి పూర్తి కావచ్చిందేమోనన్న ఆలో చన కూడా వారికి తట్టడం లేదా? ఇక ఈ విషయం తరువాత వారు విశ్వసించ టానికి మరేముందనీ? 186. దేవుడే

أَوَلَمْ يَتَفَكَّرُوا ۗ مَا بِصَاحِبِهِم مِّن
جِنَّةٍ ۚ إِنْ هُوَ إِلَّا نَذِيرٌ مُّبِينٌ ﴿١٨٤﴾ أَوَ
لَمْ يَنظُرُوا فِي مَلَكُوتِ السَّمَاوَاتِ وَ
الْأَرْضِ وَمَا خَلَقَ اللَّهُ مِن شَيْءٍ وَ
أَنْ عَسَىٰ أَن يَكُونَ قَدِ اقْتَرَبَ
أَجَلُهُمْ ۖ فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ
يُؤْمِنُونَ ﴿١٨٥﴾ مَن يُضْلِلِ اللَّهُ فَلَا هَادِيَ
لَهُ ۚ وَيَذَرُهُمْ فِي طُغْيَانِهِمْ

మార్గవిహీనతకు లోనుచేసిన వానికి, సన్మార్గం చూపేవాడెవడూ ఉండడు. దేవుడు వారిని వారి తలబిరుసుతనం లోనే తచ్చాడుతూ ఉండేలా వదలి పెడ్తాడు. 187. వారు నిన్ను ప్రళయం గురించి, 'ఇంతకీ అదెప్పుడు వస్తుంది?' అని ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు : 'దాని జ్ఞానం మాత్రం నా ప్రభువు వద్దనే ఉంది. ఆ ఘడియ ఆసన్నమైనపుడు ఆయనే దానిని బహిర్గతం చేస్తాడు. అది భూమ్యాకాశాలలో బరువుగా పరిణ మిస్తోంది. అది మీపై రావలసినప్పుడు అమాంతం వచ్చిపడుతుంది.' నీవు దాని పరిశోధన చేసి ఉన్నట్లే వారు నిన్ను ప్రశ్నిస్తున్నారు. చెప్పు : 'దాని జ్ఞానం దేవునికే పరిమితం. కాని అనేకులు ఈ విషయాన్ని ఎరుగరు.' 188. వారితో అను : 'నేను నా స్వయానికి లాభంగానీ, నష్టంగానీ చేకూర్చుకునే అధికారం నాకు లేదు. కాని దేవుడు తలచినది అవు తుంది. నాకే గనక గోప్యమయిన విష యాల పరిజ్ఞానం ఉండి ఉంటే, నేను నా స్వంత విషయంలో ఎన్నో లాభాలు పొందేవాడిని.నాకెలాంటి నష్టం వాటిల్లేది కాదు. నేనయితే నమ్మినడుచుకునే జను లకు హెచ్చరిక చేసేవాణ్ణి, శుభవార్తలు వినిపించేవాణ్ణి మాత్రమే.'

يَعْمَهُونَ ﴿١٨٦﴾ يَسْـَٔلُونَكَ عَنِ السَّاعَةِ
أَيَّانَ مُرْسٰىهَا ۖ قُلْ إِنَّمَا عِلْمُهَا عِنْدَ
رَبِّيْ ۚ لَا يُجَلِّيْهَا لِوَقْتِهَآ إِلَّا هُوَ ۚ ثَقُلَتْ
فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ لَا تَأْتِيْكُمْ
إِلَّا بَغْتَةً ۗ يَسْـَٔلُونَكَ كَأَنَّكَ حَفِيٌّ عَنْهَا ۖ
قُلْ إِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ أَكْثَرَ
النَّاسِ لَا يَعْلَمُونَ ﴿١٨٧﴾ قُلْ لَّآ أَمْلِكُ
لِنَفْسِيْ نَفْعًا وَّلَا ضَرًّا إِلَّا مَا شَآءَ
اللّٰهُ ۚ وَلَوْ كُنْتُ أَعْلَمُ الْغَيْبَ
لَاسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ ۛ وَمَا مَسَّنِيَ
السُّوْٓءُ ۛ إِنْ أَنَا إِلَّا نَذِيْرٌ وَّبَشِيْرٌ
لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿١٨٨﴾

---

ఆశయబద్ధుడై జీవించే మనిషి ముక్కు సూటిగా, నిష్కర్షగా వ్యవహరిస్తాడు. పరిస్థితులతో స్వప్రయోజనాలతో రాజీపడడు. అతను తన కాలం నాటి రీతి రివాజుల స్థాయి నుండి పైకి ఎదిగి ఆలోచిస్తాడు. అతను తన లక్ష్యం కోసం ధన ప్రాణాలను,

సర్వస్వాన్ని అర్పించటానికి సిద్ధంగా ఉంటాడు. ప్రపంచంలో తనకేమీ ప్రాప్తించక పోయినాసరే లెక్కచేయడు. అందుకే సమకాలికుల తరఫున 'పిచ్చివాడు' అనే బిరుదును పొందుతాడు. దైవప్రవక్త తన కాలంలో అందరికన్నా అధికంగా లక్ష్య బద్ధుడైన వాడై ఉంటాడు. అందుకే దైవప్రవక్తలను అన్ని కాలాల ప్రజలు "ఇతను పిచ్చివాడై పోయాడు" అన్నారు.

దైవ సందేశ ప్రదాతను పిచ్చివాడుగా అభివర్ణించటం అతి పెద్ద అన్యాయం. ఎందుకంటే అతను తీసుకుని వచ్చిన సందేశాన్ని భూమ్యాకాశాలు సత్యమని ధ్రువీ కరిస్తాయి. అతను నిఖిల జగతికి కర్త, పాలకుడు, పోషకుడు అయిన దైవం వైపునకు ప్రజలను పిలుస్తున్నాడు. అతను భూమ్యాకాశాలలోనే అత్యంత కఠోరమైన పరలోక వాస్తవం గురించి మానవులను సావధానపరుస్తున్నాడు. అసలు విషయం ఏమిటంటే జనులకు సత్యం విషయంలో చిత్తశుద్ధి లేదు. అందుకే వారు సత్యం కోసం సర్వస్వాన్ని ధారపోస్తున్న వానిని పిచ్చివాని క్రింద జమకడుతున్నారు. వారే గనక సత్యం విలువను గుర్తెరిగినవారై ఉంటే ఎన్నటికీ అలా అనే వారు కారు.

"ప్రళయం ఏ తేదీన వస్తుంది?" లాంటి ప్రశ్నలు చిత్తశుద్ధిలేని వారి నోట మాత్రమే వెలువడుతాయి. ఈ ప్రపంచం పరీక్షా స్థలం అయినప్పుడు ప్రళయం హెచ్చరికల భాషలోనే తెలియజేయబడుతుంది, తేదీలు నిశ్చయించి చెప్పటం జరగదు.

189. ఆయనే మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. దాని నుండే దాని జతను కూడా చేశాడు– మీరు దాని వద్ద సుఖం పొందాలని. మరి పురుషుడు స్త్రీని కప్పివేసినప్పుడు ఆమె తేలికపాటి గర్భం దాల్చింది. తరువాత ఆమె దానిని మోసు కుంటూ తిరిగింది. తరువాత ఆ బరువు పెరిగినప్పుడు వారిరువురూ కలిసి తమ ప్రభువును వేడుకోసాగారు – 'నీవు గనక మాకు ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసాదిస్తే మేము నీకు కృతజ్ఞులమై ఉంటాము' అని. 190. కాని దేవుడు వారికి మంచి (ఆరోగ్యవంతమైన) బిడ్డను ప్రసాదించి

هُوَ الَّذِىْ خَلَقَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ
وَّجَعَلَ مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ اِلَيْهَا ۚ
فَلَمَّا تَغَشّٰىهَا حَمَلَتْ حَمْلًا خَفِيْفًا
فَمَرَّتْ بِهٖ ۚ فَلَمَّآ اَثْقَلَتْ دَّعَوَا اللّٰهَ
رَبَّهُمَا لَئِنْ اٰتَيْتَنَا صَالِحًا لَّنَكُوْنَنَّ مِنَ
الشّٰكِرِيْنَ ﴿١٨٩﴾ فَلَمَّآ اٰتٰىهُمَا صَالِحًا
جَعَلَا لَهٗ شُرَكَآءَ فِيْمَآ اٰتٰىهُمَا ۚ فَتَعٰلَى
اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ﴿١٩٠﴾ اَيُشْرِكُوْنَ مَا لَا

నపుడు, ఆయన ప్రసాదించిన దానిలో
వారు ఇతరులను భాగస్వాములుగా
పరిగణించసాగారు. వారు కల్పించే
భాగస్వామ్యాలకు దేవుడు అతీతుడు,
ఉన్నతుడు. 191. ఏమిటి, దేనినీ సృష్టించ
లేనివారినీ, తాము స్వయంగా సృష్టించ
బడినవారిని వారు దైవానికి భాగస్వాము
లుగా నిలబెడుతున్నారా? 192. వారె
వరికీ సహాయం చేయలేరు సరికదా
తమకు తాము కూడా సహాయం చేసుకో
లేరు. 193. ఒకవేళ మీరు వారిని దారికి
రమ్మని పిలిస్తే, వారు మీ పిలుపును
అనుసరించరు. మీరు వారికి పిలుపు
ఇచ్చినా, మౌనంగా ఉండిపోయినా –
రెండూ ఒక్కటే. 194. మీరు నిజ దైవాన్ని
వదలి వేటిని పిలుస్తున్నారో అవన్నీ
మీలాంటి దాసులే. మీరు వాటిని
పిలుస్తూనే ఉండండి. వాటి గురించి మీ
ఊహలు సరైనవే అయితే అవి మీకు
సమాధానం ఇవ్వాలి మరి.

يَخْلُقُ شَيْـًٔا وَّ هُمْ يُخْلَقُوْنَ ﴿۱۹۱﴾ وَ لَا
يَسْتَطِيْعُوْنَ لَهُمْ نَصْرًا وَّ لَآ اَنْفُسَهُمْ
يَنْصُرُوْنَ ﴿۱۹۲﴾ وَ اِنْ تَدْعُوْهُمْ اِلَى
الْهُدٰى لَا يَتَّبِعُوْكُمْ سَوَآءٌ عَلَيْكُمْ
اَدَعَوْتُمُوْهُمْ اَمْ اَنْتُمْ صَامِتُوْنَ ﴿۱۹۳﴾
اِنَّ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
عِبَادٌ اَمْثَالُكُمْ فَادْعُوْهُمْ
فَلْيَسْتَجِيْبُوْا لَكُمْ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿۱۹۴﴾

---

ఈ జగతి తనను సృష్టించిన వాని గురించి చేసే పరిచయం ఎటువంటి పరిచయమంటే అది షిర్క్ భావనను అంగీకరించదు. జగతిలో అసంఖ్యాకమైన భాగాలు వేర్వేరుగా ఉన్నాయి. కాని ఆ భాగాలన్నీ కలసి సమన్వయంతో పనిచేస్తున్నాయి. వాటి మధ్య ఎక్కడా ఎలాంటి వ్యాఘాతం గానీ, ఘర్షణ గానీ ఏర్పడదు. దాని సృష్టికర్త, యజమాని ఒక్కడై ఉన్నప్పుడే ఈ సంపూర్ణ సమన్వయం సాధ్యమవుతుంది. ఆ ఒక్కడే దీనిని నడిపిస్తున్నాడు.

స్త్రీ పురుషుల వ్యవహారాన్నే చూడండి! ఒక స్త్రీకి – ఒక పురుషునికి మధ్య ఏర్పడే సంపూర్ణ అనుబంధం అద్వితీయమైనది. ఇది జగతి మొత్తంలోనే ఒక అద్భుతమైన సంఘటన. పురుషునిది ఒక విలక్షణమైన ఉనికి. స్త్రీ దాని కన్నా వేరైన మరో ఉనికి. అయితే ఈ స్త్రీ పురుషులిద్దరూ భార్యాభర్తలుగా ఒక్కటైనపుడు ఆ

ఇరువురి కలయిక జగతిలోనే అపురూపమైనది. అందులో ద్విత్వం మిగిలి ఉండదు. తాము ఒకరింకొకరి కోసమే ఉన్నామని వారికి అనిపిస్తుంది. దంపతులిద్దరి మధ్య గల ఈ అన్యోన్నత దేనికి సంకేతమంటే ఒకే సంకల్పం తన భవిష్య ప్రణాళిక ననుసరించి ఒక ప్రత్యేక తరహాలో వారిద్దరినీ మలచింది. జగతిలో గనక ఒకరి కన్నా ఎక్కువ మంది సృష్టికర్తలు, నిర్వాహకులు ఉంటే రెండు వేర్వేరు వస్తువుల మధ్య ఈ సంపూర్ణ సమన్వయం సాధ్యమయ్యేది కాదు.

కాని విచిత్రం ఏమిటంటే, ఏకత్వానికి సంబంధించిన ఇన్ని గొప్ప నిదర్శ నాలున్న ఈ జగతిలో మనిషి షిర్క్ (బహు దైవారాధన)ను తన మతంగా చేసుకున్నాడు. ఇద్దరు మనుషుల మధ్య అపురూప 'ఏకత్రం' ద్వారా మూడో శిశువు జన్మించినపుడు, ఆ శిశువు ఫలానా మహాత్ముని శుభం వల్లనో లేక ఫలానా మృతుని దీవెన వల్లనో జన్మించిందని మనిషి నమ్ముతాడు. మరి కొందరు ఆ శిశువు తమ కాల్పనిక దేవుళ్ళ చలువ అంటారు. ఇంకా కొందరైతే దానిని తమ స్వయం సముపార్జనగా తలపోస్తారు.

195. ఏమిటి, వారికి (వాటికి) కాళ్ళు గాని ఉన్నాయా వాటితో నడవటానికి? వాటికేమన్నా చేతులున్నాయా వాటితో పట్టుకోవటానికి? వాటికి కళ్ళున్నాయా వాటితో చూడగలగటానికి? వాటికేమన్నా చెవులున్నాయా వాటితో వినటానికి? వారితో అను : 'మీరు మీ భాగస్వాము లను పిలుచుకోండి. తరువాత మీరంతా కలిసి నాకు వ్యతిరేకంగా వ్యూహరచనలు చేయండి. నాకు వ్యవధి కూడా ఇవ్వ కండి. 196. నిశ్చయంగా దేవుడే నా సంరక్షకుడు. ఆయనే గ్రంథాన్ని అవత రింపజేశాడు. సజ్జనులకు ఆయన అండగా ఉంటాడు. 197. ఆయన్ని వదలి మీరు మొరపెట్టుకుంటున్నవారు మీకు ఏ విధంగానూ సహాయపడలేరు. వారు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు. 198. ఒకవేళ మీరు వాటిని సన్మార్గం వైపు పిలిచినా అవి మీ మాట

أَلَهُمْ أَرْجُلٌ يَمْشُونَ بِهَا ۖ أَمْ لَهُمْ
أَيْدٍ يَبْطِشُونَ بِهَا ۖ أَمْ لَهُمْ أَعْيُنٌ
يُبْصِرُونَ بِهَا ۖ أَمْ لَهُمْ آذَانٌ يَسْمَعُونَ
بِهَا ۗ قُلِ ادْعُوا شُرَكَاءَكُمْ ثُمَّ
كِيدُونِ فَلَا تُنْظِرُونِ ﴿١٩٥﴾ إِنَّ وَلِيِّيَ
اللَّهُ الَّذِي نَزَّلَ الْكِتَابَ ۖ وَهُوَ يَتَوَلَّى
الصَّالِحِينَ ﴿١٩٦﴾ وَالَّذِينَ تَدْعُونَ مِنْ
دُونِهِ لَا يَسْتَطِيعُونَ نَصْرَكُمْ وَلَا
أَنْفُسَهُمْ يَنْصُرُونَ ﴿١٩٧﴾ وَإِنْ تَدْعُوهُمْ
إِلَى الْهُدَىٰ لَا يَسْمَعُوا ۖ وَتَرَاهُمْ

يَنْظُرُوْنَ اِلَيْكَ وَهُمْ لَا يُبْصِرُوْنَ ﴿١٩٨﴾

వినలేవు. అవి నీ వైపు చూస్తున్నట్లే నీకు కనిపిస్తుంది. కాని అవేమీ చూడలేవు.

---

విగ్రహారాధకులు రాతి విగ్రహాలనో, లోహపు విగ్రహాలనో తయారు చేసుకున్నప్పుడు సూత్రీకరించేదేమిటంటే, ఇవి కేవలం పైకి కనబడే ఆకారాలు. వీటి లోపల తమ ఇష్ట దేవత ప్రవేశిస్తాడు. అంటే తాము ఊహించుకునే దైవాలను వారు విగ్రహాల రూపంలో కొలుస్తారు. వాటిని పవిత్రమైనవిగా భావిస్తారు. ఈ విగ్రహాలలో నడిచే శక్తిగానీ, పట్టుకునే శక్తిగానీ, చూచే శక్తిగానీ, వినే శక్తి గానీ లేదు. అయితే అవి తమ అక్కరలు తీరుస్తాయని, తమ పనులు చేసిపెడ్తాయని మనిషి గుడ్డిగా నమ్ముతున్నాడు.

ఈ వ్యవహారం ఒక్క విగ్రహాలకే ప్రత్యేకం కాదు. బ్రతికిఉన్నవారి పట్ల, మృతుల పట్ల మనిషి కలిగి ఉన్న మూఢనమ్మకం కూడా ఈ కోవకు చెందినదే. దైవత్వం ఒక అల్లాహ్‌కే స్వంతం. ఆయన తప్ప వేరితరులకు ఎలాంటి శక్తి లేదు. కళ్లున్నవాడుగానీ, కాళ్లున్నవాడుగానీ, చేతులున్నవాడు గానీ అవి తన స్వంతమని అనలేడు. అవన్నీ దైవప్రసాదితాలే. 'కాలు' ఉన్న వాడెవడైనా సరే ఆ కాలు ఇవ్వబడినదే. ఆ కాలు గనక పనికి రాకుండాపోతే అతడు దానిని తిరిగి పొందలేడు. ప్రతి 'చెయ్యి'గల వానికి ఆ చేయి ఇవ్వబడినదే. ఆ చెయ్యి గనక తెగిపోతే దానిని అతడు తిరిగి నిర్మించుకోలేడు. కళ్ళున్న వానికి కూడా ఆ కళ్లు ప్రసాదించబడినవే. అతని కళ్లు గనక కనబడకుండాపోతే వాటిని అతను స్వయంగా చేసుకోలేడు.

దైవేతరులను పూజించేవారు తమ విగ్రహాల భరోసాపై నిత్యం ఏక దైవారాధకులను వేధిస్తూ ఉంటారు. అయితే దేవుని ప్రపంచంలో వారు తమ విగ్రహాలపై పెట్టుకున్న నమ్మకం ఎంత అవాస్తవికమైనదో శీఘ్రంగానే వారికి తెలిసిపోతుంది.

خُذِ الْعَفْوَ وَاْمُرْ بِالْعُرْفِ وَاَعْرِضْ
عَنِ الْجٰهِلِيْنَ ﴿١٩٩﴾ وَاِمَّا يَنْزَغَنَّكَ مِنَ
الشَّيْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ؕ اِنَّهٗ سَمِيْعٌ
عَلِيْمٌ ﴿٢٠٠﴾ اِنَّ الَّذِيْنَ اتَّقَوْا اِذَا
مَسَّهُمْ طٰٓئِفٌ مِّنَ الشَّيْطٰنِ تَذَكَّرُوْا

199. మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని ఆజ్ఞాపించు. మూర్ఖులను పట్టించుకోకు. 200. ఒకవేళ నీకు షైతాన్ తరఫున ఏదన్నా దుష్ప్రేరణ కలిగితే దేవుని శరణు వేడుకో. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. 201.నిశ్చయంగా దైవభీతి కలవారు, తమకు షైతాన్ తరఫున ఏదన్నా చెడు ప్రేరణ కలిగినప్పుడు

فَإِذَا هُم مُّبْصِرُونَ ﴿٢٠١﴾ وَإِخْوَانُهُمْ يَمُدُّونَهُمْ فِي الْغَيِّ ثُمَّ لَا يُقْصِرُونَ ﴿٢٠٢﴾

వెంటనే తేరుకుంటారు. అప్పటికప్పుడే వారికి దిశానిర్దేశం అయిపోతుంది. 202. ఇకపోతే షైతాన్ సోదరులు; వారు వారిని మార్గవిహీనత వైపునకు లాక్కుపోతారు. అందులో వారు ఏ లోటూ చేయరు.

---

ఏకేశ్వరోపాసన వైపు, పరలోకం వైపు, సత్కార్యం, న్యాయం వైపు పిలవటం అంటే మానవ నైజం వాంఛించే 'మంచి'వైపు పిలవటమే. అయితే సాధారణమైనదిగా కనిపించే ఈ కార్యం అన్ని కాలాల్లోనూ కష్టతరమైన కార్యంగానే ఉంది. మానవుడు తొందరగా లభించే ఫలితాన్ని ఇష్టపడతాడు. తత్కారణంగా అన్ని కాలాల ప్రజలు తమ జీవన వ్యవస్థను ప్రాపంచిక ప్రయోజనాల ఆధారంగా నిర్మించుకున్నారు. వారు సత్యం పేరు చెప్పి మిథ్యారాధనలో మునిగిపోతారు. ఇలాంటి పరిస్థితిలో ఎప్పుడు సత్యం తన స్వచ్ఛమైన సందేశంగా ప్రబలినా మనిషి ఉలిక్కిపడతాడు. అతని స్వలాభాలు ప్రమాదంలో పడినట్లుగా అతనికి అనిపిస్తుంది. అందుకే అతను వ్యతిరేకిస్తాడు.

ఇలాంటి పరిస్థితుల్లో సందేశ ప్రదాత చేయాల్సిందేమిటి? దీనికి సమాధానం ఒక్కటే – మన్నింపుల వైఖరిని అవలంబించాలి. అంటే జనులతో వాదులాటకు దిగకుండా ప్రశాంత మనసుతో తన కార్యక్రమాన్ని ముందుకు సాగించాలి. సందేశ ప్రదాత గనక జనుల వితండ వాదనకు సమాధానం ఇవ్వటానికి కూర్చుంటే అతని సందేశం సంవాదనగా, తర్జన భర్జనగా తయారవుతుంది. జనుల అనవసరమైన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఉంటే సందేశ ప్రదాత తన సమయాన్ని, తన శక్తిని వృథా చేసుకున్నట్లే, జనులు పెట్టే బాధలపై అతను ప్రతీకార చర్యకు దిగితే అతనిచ్చే సందేశం సత్యసందేశంగా మిగిలి ఉండదు. పైగా అదొక రాజకీయ, ఆర్థిక పోరాటంగా తయారవుతుంది. అందుకే సత్య సందేశాన్ని దాని సహజ రూపంలో మిగిల్చి ఉంచటానికి అజ్ఞానుల ద్వారా ఎదురయ్యే అవాంఛనీయాలను సందేశప్రదాత ఓర్పుతో భరించాలి. వారితో ఘర్షణకు దిగకుండా తన కార్యక్రమాన్ని కొనసాగించాలి.

అయినప్పటికీ ప్రస్తుత ప్రపంచంలో ఎంతటి మహానుభావుడైనా షైతాన్ దాడులను ఎదుర్కోక తప్పదు. ఇలాంటి సందర్భాలలో మనిషిని కాపాడేది కేవలం దైవభీతి మాత్రమే. దైవభీతి మనిషిని ఎంతో సున్నితంగా మారుస్తుంది. ఈ జాగరూక భావనే ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషి పాలిట అతి పెద్ద రక్షాకవచం. మనిషిలో ఎప్పుడు చెడు తలంపు వచ్చినా లేదా అతనిలో నకారాత్మక భావాలు రేకెత్తినా

అతనిలోని జాగరూక భావన అతన్ని హెచ్చరిస్తుంది – తను జారిపోతున్నాడని! క్షణికమైన అలసత్వం నుండి అతను తేరుకుంటాడు. అతను క్షమాపణకై దైవాన్ని వేడుకుంటూ, తనను సంస్కరించుకుంటాడు. దీనికి భిన్నంగా షైతాన్ ప్రేరణలకు దాసోహం అన్నవారు తమకు తెలియకుండానే పతనాల లోయల్లో పడిపోతారు.

وَإِذَا لَمْ تَأْتِهِم بِآيَةٍ قَالُوا لَوْلَا
اجْتَبَيْتَهَا ۚ قُلْ إِنَّمَا أَتَّبِعُ مَا يُوحَىٰ
إِلَيَّ مِن رَّبِّي ۚ هَٰذَا بَصَائِرُ مِن رَّبِّكُمْ
وَهُدًى وَرَحْمَةٌ لِّقَوْمٍ يُؤْمِنُونَ ۝ وَ
إِذَا قُرِئَ الْقُرْآنُ فَاسْتَمِعُوا لَهُ
وَأَنصِتُوا لَعَلَّكُمْ تُرْحَمُونَ ۝ وَاذْكُر
رَّبَّكَ فِي نَفْسِكَ تَضَرُّعًا وَخِيفَةً وَ
دُونَ الْجَهْرِ مِنَ الْقَوْلِ بِالْغُدُوِّ
وَالْآصَالِ وَلَا تَكُن مِّنَ الْغَافِلِينَ ۝
إِنَّ الَّذِينَ عِندَ رَبِّكَ لَا يَسْتَكْبِرُونَ
عَنْ عِبَادَتِهِ وَيُسَبِّحُونَهُ وَلَهُ
يَسْجُدُونَ ۩ ۝ السجدة

203. నీవు వారి ముందుకు ఏదయినా సూచన(మహిమ)ను తీసుకురాలేకపోయినప్పుడు, 'నీవు నీ తరఫునే ఏదన్నా ఎంపిక చేసుకోలేకపోయావా?' అని వారు అంటారు. వారికి చెప్పు: 'నా ప్రభువు తరఫున నాకు పంపబడిన దానినే నేను అనుసరిస్తాను. ఇవి మీ ప్రభువు వద్ద నుండి వచ్చే వివేకవంతమయిన విషయాలు. విశ్వసించేవారికి మార్గదర్శకం, కారుణ్యప్రదం. 204. ఖుర్ఆన్ పారాయణం జరుగుతున్నప్పుడు దానిని శ్రద్ధగా వినండి. నిశ్శబ్దంగా ఉండండి. అలా చేస్తే మీరూ కరుణకు నోచుకోవచ్చు. 205. ఉదయం, సాయంత్రం నీ ప్రభువును స్మరిస్తూ ఉండు – నీ మనసులోనే విలపిస్తూను, భయపడుతూను, మరీ బిగ్గరగా కాకుండా ఓ మోస్తరు శబ్దంతో! పరధ్యానానికి లోనైన వారిలో చేరకు. 206. నిశ్చయంగా నీ ప్రభువుకు సమీపంలో ఉన్నవారు ఆయన దాస్యం చేయటం పట్ల గర్వం వహించరు. ఆయన పవిత్రతను ప్రస్తుతిస్తూ ఆయనకు సాష్టాంగ పడుతూ ఉంటారు.

---

మక్కావాసులు దైవప్రవక్త(స)నుద్దేశించి, నీవు నిజంగా దైవప్రవక్తవే అయినట్లయితే, దేవుని వద్దనుండి ఏదైనా మహిమను ఎందుకు తీసుకురావు?

అని ప్రశ్నించేవారు. ఆయన(స)కు మహిమ ఇవ్వటం దైవానికి కష్టమేమీకాదు. కాని దానివల్ల ఉద్దేశం నెరవేరదు.

మహిమలలో, చమత్కారాలలో తలమునకలవటం ధర్మం కాదు. మనిషి దైవ వాక్కుపై శ్రద్ధ వహించటమే అసలు ధర్మం. దానిని ఆలోచిస్తూ అధ్యయనం చేయాలి. శ్రద్ధగా వినాలి. దైవంతో మనిషికి దృఢ సంబంధం ఏర్పడటమే అతని ధార్మికతకు ప్రబల నిదర్శనం.

అతని మనసులో ధర్మ చింతన జనించాలి. అతను దైవనామస్మరణ చేసేవాడు కావాలి. అతను దేవుని ఔన్నత్యాన్ని తలచుకుని నిలువెల్లా దైవభీతితో కంపించాలి. దైవనామాన్ని స్మరిస్తున్నప్పుడు అతని అధరాలు వణకాలి. అతని కంఠస్వరం అణగారుతూ ఉండాలి. అతను ప్రమత్తత నుండి తేరుకుని అప్రమత్తుడవ్వాలి.

సూరా చివర్లో దైవదూతల ప్రస్తావన వచ్చింది. మీకు వారి సహవాసం కావాలంటే, మీరు కూడా వారిలాగే దైవారాధన చేయండి. మనిషి తనలోని అహం కారాన్ని దూరం చేసుకున్నప్పుడు, దేవుని ఘనత్వానికి తాదాత్మ్యం చెందినపుడు, అతని హృదయాంతరాళాల నుండి ఎల్లవేళలా దైవ స్మరణ పొంగి పొర్లుతున్నప్పుడు అతను దైవదూతల స్థాయికి ఎదుగుతాడు. అతను ఇహలోకంలో ఉంటూ కూడా దైవదూతల పొరుగున జీవితం గడుపుతూ ఉంటాడు.

## 8. అల్ అన్‌ఫాల్
## (యుద్ధప్రాప్తి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. వారు నిన్ను యుద్ధప్రాప్తి (అన్‌ఫాల్) గురించి అడుగుతున్నారు. వారికి చెప్పు: 'యుద్ధప్రాప్తి దైవానికి, దైవప్రవక్తకు చెందినది. కనుక మీరు దైవానికి భయ పడండి. మీ పరస్పర సంబంధాలను సరిదిద్దుకోండి. మీరు గనక విశ్వసిం చిన వారే అయితే దైవానికి, దైవప్రవక్తకు విధేయులై ఉండండి. 2. నిజమయిన విశ్వాసులు ఎవరంటే; దైవప్రస్తావన రాగానే వారి హృదయాలు భీతితో కంపి

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَنْفَالِ ۗ قُلِ

الْاَنْفَالُ لِلّٰهِ وَالرَّسُوْلِ ۚ فَاتَّقُوا اللّٰهَ وَ

اَصْلِحُوْا ذَاتَ بَيْنِكُمْ ۖ وَاَطِيْعُوا اللّٰهَ

وَرَسُوْلَهٗۤ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ① اِنَّمَا

الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ

وَجِلَتْ قُلُوبُهُمْ وَإِذَا تُلِيَتْ عَلَيْهِمْ
آيٰتُهٗ زَادَتْهُمْ إِيمَانًا وَّعَلٰى رَبِّهِمْ
يَتَوَكَّلُوْنَ ۝٢ الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ
وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۝٣ أُولٰٓئِكَ هُمُ
الْمُؤْمِنُوْنَ حَقًّا ۚ لَهُمْ دَرَجٰتٌ عِنْدَ
رَبِّهِمْ وَمَغْفِرَةٌ وَّرِزْقٌ كَرِيْمٌ ۝٤

స్తాయి. దైవ వచనాలు వారి సమక్షంలో పారాయణం చేయబడినప్పుడు, అవి వారి విశ్వాసాన్ని అధికం చేస్తాయి. వారు తమ ప్రభువుపై నమ్మకం కలిగి ఉంటారు. 3. వారు నమాజ్‌ను స్థాపిస్తారు. మేము వారికి ప్రసాదించిన దానిలో నుండి ఖర్చుచేస్తారు. 4. ఇలాంటివారే సిసలయిన విశ్వాసులు. వారి కొరకు వారి ప్రభువు వద్ద ఉన్నత తరగతులున్నాయి. క్షమాపణ ఉంది. ఇంకా వారికి గౌరవప్రదమయిన జీవనోపాధి ఉంది.

---

అన్ఫాల్ సూరా బద్ర్ యుద్ధం అనంతరం (హిజ్రీ 2వ సంవత్సరం) అవతరించింది. ఈ యుద్ధంలో ముస్లింలు విజయం సాధించారు. యుద్ధరంగం నుండి పుష్కలంగా 'యుద్ధ ప్రాప్తి' లభించింది. అయితే ఈ విజయ ధనం క్రియాత్మకంగా ఒక వర్గం అధీనంలో ఉంది. యుద్ధానంతరం 'యుద్ధప్రాప్తి' పంపిణీపై వివాదం తలెత్తింది. యుద్ధ సందర్భంగా కొంత మంది వెనుక శ్రేణిలో ఉండగా, మరి కొంత మంది దైవప్రవక్త భద్రతా సిబ్బందిగా ఉన్నారు. మరి కొంత మంది ఆఖరి ఘట్టంలో శత్రువును వెంబడిస్తూ ముందుకు దూసుకుపోయారు. ఈ విధంగా యుద్ధరంగంలో విజయప్రాప్తిని చేజిక్కించుకునే అవకాశం ఒక ప్రత్యేక బృందానికి లభించింది. కదన రంగానికి దూరాన ఉన్నవారు శత్రువు వదలి వెళ్ళిన సొమ్ములను పొందలేక పోయారు.

యుద్ధంలో పాల్గొన్న వారందరికీ సూత్రప్రాయంగా విజయప్రాప్తిలో భాగం ఉంటుందని అంతా అనుకున్నారు. కాని ఆ సొమ్ము క్రియాత్మకంగా ఒక వర్గం వారికి కైవసం అయింది. ఒక వర్గం వద్ద హేతుబద్ధత ఉండగా మరో వర్గం వద్ద ధనం ఉంది. ఒక వర్గం వద్ద తమ హక్కును నిరూపించుకునేందుకు కేవలం వాదన ఉంది. మరో వర్గం వద్ద ఆధారాలు, నిరూపణలతో నిమిత్తం లేకుండా విజయసొత్తుపై కబ్జా ఉంది.

ఈ రకమైన తర్జన భర్జనలన్నీ దైవభీతికి విరుద్ధం. దైవభీతి మనిషిలో బాధ్యతా భావాన్ని రేకెత్తిస్తుంది. ఇలాంటి వ్యక్తి హక్కుల కన్నా ముందు బాధ్యతలను

గురించి ఆలోచిస్తాడు. అతను తన వైపు చూచే బదులు దేవుని వైపు దృష్టిని సారిస్తాడు. అతని మనసు దైవం మరియు దైవప్రవక్త విధేయత కొరకు మెత్తబడుతుంది. అతను దేవుని నికార్సయిన దాసుడుగా రాణిస్తాడు. అతను జనుల నుండి కొల్లగొట్టే బదులు, జనులకు ఇచ్చి సంతోషిస్తాడు. ఈ సుగుణాలు మనిషిలో వాస్తవిక దృష్టిని, సత్య స్వీకార భావాన్ని జనింపజేస్తాయి. దీనివల్ల వ్యక్తుల మధ్య పరస్పర సంఘర్షణలు అంతరిస్తాయి. ఎప్పుడైనా కాకతాళీయంగా అలాంటి ఘర్షణ చోటుచేసుకున్నా ఒక్కగానొక్క మందలింపు వారి సంస్కరణకు సరిపోతుంది.

5. (ఓ ప్రవక్తా!) నీ ప్రభువు నిన్ను సత్య బద్ధంగానే నీ ఇంటి నుండి బయటికి తీసుకువచ్చాడు – విశ్వాసులలోని ఒక వర్గానికి ఇది నచ్చలేదు. 6. ఈ సత్యం విషయంలో వారు నీతో వాదులాడ సాగారు – వాస్తవానికి అది తేటతెల్లమై పోయినప్పటికీ, తమను మృత్యువు వైపునకు బలవంతంగా త్రోసుకు పోతు న్నట్లే, దానిని తాము కళ్లారా తిలకి స్తున్నట్లే భావించారు. 7. ఆ రెండు సమూహాలలో ఏదో ఒకటి మీ చేతికి చిక్కుతుందని దేవుడు ఒక వైపు మీతో వాగ్దానం చేస్తుండగా, కనీసం ముల్ల యినా గుచ్చుకోనిది మీకు తారసపడా లని మీరు కోరుకున్నారు. కాని దేవుని తలంపు మరో విధంగా ఉంది. ఆయన తన వాక్కు ద్వారా సత్యాన్ని సత్యంగా రూఢీ చేయాలని, సత్యతిరస్కారుల దుంప త్రెంచివేయాలని నిశ్చయించుకున్నాడు– 8 – తద్వారా సత్యం సత్యంగా, అసత్యం అసత్యంగా రుజువు కావలసిన ఆవశ్య కత ఎంతైనా ఉండింది – అపరాధులకు అది సహించరానిదయినాసరే.

كَمَآ اَخْرَجَكَ رَبُّكَ مِنْۢ بَيْتِكَ
بِالْحَقِّ ۠ وَاِنَّ فَرِيْقًا مِّنَ الْمُؤْمِنِيْنَ
لَكٰرِهُوْنَ ۝٥ۙ يُجَادِلُوْنَكَ فِي الْحَقِّ بَعْدَ
مَا تَبَيَّنَ كَاَنَّمَا يُسَاقُوْنَ اِلَى الْمَوْتِ وَهُمْ
يَنْظُرُوْنَ ۝٦ۭ وَاِذْ يَعِدُكُمُ اللّٰهُ
اِحْدَى الطَّاۗىِٕفَتَيْنِ اَنَّهَا لَكُمْ وَ
تَوَدُّوْنَ اَنَّ غَيْرَ ذَاتِ الشَّوْكَةِ تَكُوْنُ
لَكُمْ وَيُرِيْدُ اللّٰهُ اَنْ يُّحِقَّ الْحَقَّ
بِكَلِمٰتِهٖ وَيَقْطَعَ دَابِرَ الْكٰفِرِيْنَ ۝٧ۙ
لِيُحِقَّ الْحَقَّ وَيُبْطِلَ الْبَاطِلَ وَلَوْ كَرِهَ
الْمُجْرِمُوْنَ ۝٨ۚ

అది హిజ్రీ 2వ సంవత్సరం షాబాన్ నెల. ఖురైషుల వర్తక బిడారు ఒకటి సిరియా నుండి మక్కాకు తిరుగు ప్రయాణం చేస్తోందని తెలిసింది. ఈ వర్తక బిడారు వెంట దాదాపు 50వేల బంగారు నాణెములంత విలువైన సామగ్రి ఉంది. వారు పయనించే మార్గం మదీనాకు సమీపంలోనే ఉంది. ముస్లింలు తమ వర్తక బృందంపై దాడి చేయవచ్చన్న అనుమానంతో ఆ బృందం నాయకుడు అబూసుఫ్యాన్ వేగంగా పరుగెత్తే ఒక ఒంటె ద్వారా మక్కా వారికి కబురు పంపాడు – మా సహాయం కోసం వెంటనే బయలు దేరండి. లేకపోతే ముస్లింలు వర్తక బిడారును దోచుకుంటారన్నది దాని సారాంశం. ఈ వార్త అందగానే మక్కా వారి ఆవేశం కట్టలు త్రెంచుకుంది. 950 మంది సాయుధులై మదీనా వైపు బయలు దేరారు. వారిలో 600 మందికి యుద్ధ కవచాలున్నాయి.

దైవప్రవక్త ముహమ్మద్(స)కు కూడా వారి కదలికలకు సంబంధించిన సమాచారం అందుతూనే ఉంది. ఇప్పుడు మదీనా ముస్లింలు రెండు వర్గాలకు మధ్యన ఉన్నారు. ఒకటేమో సిరియా నుండి మక్కా వైపు వెళుతున్న వాణిజ్య బృందం. రెండోది: మక్కానుండి మదీనా వైపు దూసుకువస్తున్న యుద్ధ సైన్యం. తాము వర్తక బిడారు వైపు వెళ్లితే బావుంటుందని ముస్లింలలోని ఒక వర్గం ఆశించింది. ఆ వాణిజ్య బృందం వెంట 40 మందికి మించి రక్షకులు లేరు. అవలీలగా వారిని లొంగదీసుకుని వర్తక సామగ్రిని కైవసం చేసుకోవచ్చు. కాని దేవుడు మరొకటి తలంచాడు. ఆర్థిక లాభం పొందటంకన్నా సత్య తిరస్కారుల మెడలు వంచటం చాలా అవసరం అన్నది దైవాభిమతం. అందుకే దేవుడు అసాధారణమైన పరిస్థితుల్ని సృష్టించి మక్కాకు చెందిన ఎన్నదగ్గ శత్రు సర్దారులంతా మక్కా నుండి బయలుదేరేలా చేశాడు. వారు మదీనాకు 60 మైళ్ళ దూరాన ఉన్న బద్ర్ మైదానంలో మోహరించారు. ముస్లింలకు – సత్య తిరస్కారులకు మధ్య ముఖాముఖీ జరగాలన్నదే దైవేచ్ఛ. దేవుని ఈ ప్రణాళిక గురించి దైవప్రవక్త ముస్లింలకు తెలియపరచినపుడు, అందరూ ఏకాభిప్రాయంతో బద్ర్ వైపు బయలు దేరారు. ముస్లింల సంఖ్య 313 మాత్రమే. వారి దగ్గర తగినన్ని ఆయుధాలు కూడా లేవు. అయితే అల్లాహ్ వారికి ప్రత్యేకంగా సహాయం చేశాడు. వారు ఖురైషు సైన్యాన్ని చిత్తుగా ఓడించారు. ఖురైషుల 70 మంది సర్దారులు వధించబడ్డారు. బద్ర్ రణరంగం ఇస్లాం పాలిట విజయరంగంగా రూపొందింది. కుఫ్ర్(తిరస్కార వైఖరి) పై ముస్లింలకు లభించిన కీలక విజయమిది – ఒక వైపు భౌతిక ప్రయోజనం, మరోవైపు ధార్మిక ప్రయోజనం ఉన్నప్పుడు ధార్మిక ప్రయోజనంలోనే దైవ ప్రీతి ఇమిడి ఉందని ఈ సంఘటన రుజువు చేస్తోంది.

ఇస్లామీయ సాధనా లక్ష్యం ఎన్నడూ ఆర్థిక ప్రయోజనాలపై ఉండదు. అసత్యం మెడలు వంచాలన్నదే ఎల్లప్పుడూ దాని లక్ష్యమై ఉంటుంది. అది సైద్ధాంతిక శక్తి ద్వారా కానివ్వండి, లేదా పరిస్థితుల స్వరూపం దృష్ట్యా భౌతిక శక్తి ద్వారా కానివ్వండి.

9. మీరు మీ ప్రభువును ఎంతో ఆర్ద్రంగా సహాయం కొరకు నివేదించుకున్నప్పుడు, ఆయన మీ నివేదనకు స్పందిస్తూ, 'నేను మీ సహాయార్థం వెయ్యిమంది దైవదూతలను నిరాఘాటంగా పంపిస్తాన'న్నాడు. 10. ఇది మీకు శుభవార్త కాగలగాలని, తద్వారా మీకు గుండె నిబ్బరం కలగాలని దేవుడు ఇలా చేశాడు. దేవుని వద్ద నుండి లభించే సహాయమే అసలైన సహాయం. నిశ్చయంగా దేవుడు శక్తిమంతుడు, వివేకవంతుడు. 11. అప్పుడు మీరు స్థిమితంగా ఉండగలందులకు ఆయన తన తరపు నుండి మీపై కునుకును ఆవహింపజేశాడు. ఆకాశం నుండి మీపై వర్షం కురిపించాడు – తద్వారా మిమ్మల్ని పరిశుద్ధపరచాలని, షైతాన్ మాలిన్యాన్ని మీ నుండి దూరం చేయాలని, మీ మనసులను కుదుటపరచాలని, మీ పాదాలకు స్థిరత్వాన్ని కలుగజేయాలనీని. 12. అప్పుడు నీ ప్రభువు దైవదూతలకు ఇచ్చిన సంకేతం ఇది : "నేను మీ వెంట ఉన్నాను. మీరు విశ్వాసుల్లో స్థయిర్యం నింపండి. నేను తిరస్కారుల గుండెల్లో దడ పుట్టిస్తాను. మీరు వారి మెడలపై యాత వేయండి. వారి కణుపులపై కొట్టండి. 13. ఎందు

إِذْ تَسْتَغِيثُونَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ أَنِّي
مُمِدُّكُم بِأَلْفٍ مِّنَ الْمَلَٰٓئِكَةِ
مُرْدِفِينَ ۝٩ وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا
بُشْرَىٰ وَلِتَطْمَئِنَّ بِهِ قُلُوبُكُمْ ۚ وَمَا
النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ ۚ إِنَّ اللَّهَ
عَزِيزٌ حَكِيمٌ ۝١٠ ع
إِذْ يُغَشِّيكُمُ النُّعَاسَ أَمَنَةً مِّنْهُ
وَيُنَزِّلُ عَلَيْكُم مِّنَ السَّمَآءِ مَآءً
لِّيُطَهِّرَكُم بِهِ وَيُذْهِبَ عَنكُمْ رِجْزَ
الشَّيْطَٰنِ وَلِيَرْبِطَ عَلَىٰ قُلُوبِكُمْ وَيُثَبِّتَ
بِهِ الْأَقْدَامَ ۝١١ إِذْ يُوحِي رَبُّكَ إِلَى
الْمَلَٰٓئِكَةِ أَنِّي مَعَكُمْ فَثَبِّتُوا الَّذِينَ
آمَنُوا ۚ سَأُلْقِي فِي قُلُوبِ الَّذِينَ
كَفَرُوا الرُّعْبَ فَاضْرِبُوا فَوْقَ
الْأَعْنَاقِ وَاضْرِبُوا مِنْهُمْ كُلَّ

బَنَانٍ ﴿١٢﴾ ذٰلِكَ بِاَنَّهُمْ شَآقُّوا اللّٰهَ وَ
رَسُوْلَهٗ ۚ وَمَنْ يُّشَاقِقِ اللّٰهَ وَرَسُوْلَهٗ
فَاِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿١٣﴾ ذٰلِكُمْ
فَذُوْقُوْهُ وَ اَنَّ لِلْكٰفِرِيْنَ عَذَابَ
النَّارِ ﴿١٤﴾

వల్లనంటే వారు దైవాన్ని, దైవ సందేశహరుణ్ణి ఎదిరించారు. ఎవడు దైవాన్ని, దైవసందేశహరుణ్ణి ఎదిరించినా దేవుడు శిక్షించటంలో చాలా కఠినుడు. 14. కనుక ఇప్పుడు (శిక్షను) చవిచూడండి. సత్య తిరస్కారులకు నరక యాతన తథ్యమని తెలుసుకోండి.

---

బద్ర్ యుద్ధం గడ్డు పరిస్థితుల్లో జరిగింది. దాదాపు వెయ్యి మంది సాయుధులైన శత్రు సేనల ముందు కేవలం 313 మంది ముస్లింలు ఉన్నారు. వారి వద్ద సరైన ఆయుధాలు కూడా లేవు. శత్రువులు యుద్ధ స్థలానికి ముందే చేరుకుని తమకు సానుకూలమైన స్థలంలో మోహరించారు. అక్కడి నీటి చెలమను ఆక్రమించుకున్నారు. ఈ పరిస్థితిని చూచి ముస్లింల ఆంతర్యాలలో రకరకాల అనుమానాలు, శంకలు రేకెత్తాయి. ఏ జీవిత లక్ష్యం కోసం తాము తమ సర్వస్వాన్నీ ధారబోస్తున్నామో దానికి దేవుని తోడ్పాటు లేనట్టుంది. ఒకవేళ సత్యం తమ పక్షాన ఉంటే ఇలాంటి సంక్లిష్ట ఘడియల్లో దేవుడు తమకు ఎందుకు సహాయం చెయ్యడు? సానుకూలమైనవన్నీ శత్రు పక్షానే ఎందుకు ఉంటాయి? లాంటి ఆలోచనలు వారి ఆంతర్యాన్ని కెలకసాగాయి.

సరిగ్గా అదే సమయంలో అల్లాహ్ బద్ర్ ప్రదేశంలో భారీ వర్షం కురిపించాడు. ముస్లింలు చిన్న గోతులు త్రవ్వి వర్షపు నీటిని జమచేసుకున్నారు. శత్రువులు ముస్లింలను భువిలోని నీటికి దూరం చేస్తే దేవుడు ఆకాశం నుండి నీళ్ళ సరఫరా చేశాడు. దేవుడు ముస్లింలకు చేసిన ఇంకొక మహోపకారం ఏమిటంటే, ఆయన ముస్లింలపై గాఢ నిద్రను ఆవరింపజేశాడు. మనిషి సమధికోత్సాహంతో పనిచేయడానికి నిద్ర చాలా అవసరం. కాని రణరంగం పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందంటే ఆ సమయంలో నిద్రపట్టదు. అయినప్పటికీ దేవుడు యుద్ధానికి ఒక రోజు ముందు రాత్రిపూట వారు నిశ్చింతగా నిద్రపోయే ఏర్పాటు చేశాడు. ఆ విధంగా వారు మరునాడు ఉదయం ప్రఫుల్ల వదనంతో మేల్కొన్నారు – అంతకు ముందు ఆంతర్యంలో శంకలు రేకెత్తిన వారిలోనే దేవుడు ఆత్మ విశ్వాసాన్ని నింపాడు.

శత్రువుతో ముఖాముఖీ అయినప్పుడు కావలసింది ధైర్యం, స్థయిర్యమే. ఆ సమయంలో యోధుడు జంకకూడదు. ధైర్యం వీడరాదు. మొక్కవోని సాహసాన్ని, కదలని కొండలాంటి స్థిరత్వాన్ని చూపినపుడు దేవుని తరఫున ఒక కానుక లభిస్తుంది.

అదేమంటే శత్రువు గుండెల్లో భయోత్పాతం నింపబడుతుంది. ప్రత్యర్థికి భయపడిన వర్గాన్ని ఎవరూ ఓటమి నుండి కాపాడలేరు.

15. ఓ విశ్వాసులారా! మీరు యుద్ధ
రంగంలో అవిశ్వాసులను మార్కొన్న
ప్పుడు వారికి వెన్నుచూపకండి. 16.
ఎవరయినా – రణతంత్రపు టెత్తులతో వెనక్కి తగ్గటమో లేదా వేరొక సైనిక దళంలో చేరటానికో తప్ప – ఆ సందర్భంలో వెన్నుచూపి పారిపోయినవాడు దైవాగ్రహానికి పాత్రుడవుతాడు. అతని నివాసస్థలం నరకం అవుతుంది. అది పరమదుర్భరమయిన ఆశ్రయం.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا لَقِيْتُمُ
الَّذِيْنَ كَفَرُوْا زَحْفًا فَلَا تُوَلُّوْهُمُ
الْاَدْبَارَ ۝ وَمَنْ يُّوَلِّهِمْ يَوْمَىِٕذٍ
دُبُرَهٗۤ اِلَّا مُتَحَرِّفًا لِّقِتَالٍ اَوْ مُتَحَيِّزًا
اِلٰى فِئَةٍ فَقَدْ بَآءَ بِغَضَبٍ مِّنَ اللّٰهِ
وَمَاْوٰىهُ جَهَنَّمُ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ۝

---

ఇస్లాంకు – ఇస్లామేతర శక్తులకు మధ్యగల సంఘర్షణ యుద్ధరంగం వరకూ చేరుకున్నప్పుడు అది ఇరువర్గాల మధ్య నిర్ణయాత్మకమైన సమయం అయి ఉంటుంది. అలాంటి కీలక ఘడియలో ఒక వ్యక్తి గానీ, ఒక బృందం గానీ కదన రంగం వీడి వెళ్ళిపోతే అది అత్యంత నీచమైన అపరాధం అవుతుంది. ఎందుకంటే అతను సత్యాన్ని కాపాడవలసింది పోయి తన్ను తాను కాపాడుకోవటం ముఖ్యం అనుకున్నాడు. అతను ఆశయాన్ని వీడి ఆత్మ రక్షణకు ప్రాముఖ్యం ఇచ్చాడు. అదీ ఎప్పుడు? తన సర్వస్వాన్నీ ఒడ్డి తన విశ్వాసాన్ని, తాను నమ్మిన ధర్మాన్ని కాపాడవలసిన తరుణంలో!

మరో విషయం ఏమిటంటే, ఇలాంటి కీలక ఘడియల్లో చేసే ఒక చిన్న పొరపాటు చాలా పెద్ద అపాయానికి కారణభూతమవుతుంది. ఒక వ్యక్తి లేక బృందం యుద్ధరంగం నుండి పారిపోతే సైనికులందరి ఆత్మ విశ్వాసం సన్నగిల్లుతుంది.

కేవలం యుద్ధ తంత్రంలో భాగంగా ఒక సిపాయిగాని, లేక ఒక సైనిక దళం గానీ వెనుకంజ వేస్తే అందుకు అనుమతి ఉంటుంది. అలాగాకుండా పలాయనం చిత్తగించే ఉద్దేశంతో ఎవరైనా వెనక్కి తగ్గితే అది క్షమార్హం కాని నేరం.

యుద్ధరంగం నుండి పారిపోవటమనేది ఉద్దేశపూర్వకంగానే జరుగుతుంది. కాని యుద్ధరంగానికి అవతల ఉన్న జీవనపోరాటంలో మనిషి పలాయన వాదిగా తయారవటం ఒక ఉద్దేశరహిత విషయం. సహజంగా మనిషి ఫలితాన్ని కాంక్షించేవాడై ఉంటాడు. అతను తన కృషికి గుర్తింపు లభించాలనుకుంటాడు. త్వరగా ఫలితాలు కనిపించని కార్య క్షేత్రం నుండి నెమ్మదిగా తప్పుకుంటాడు. నిజానికి అతను ఉద్దేశపూర్వకంగా అలా చేయడు. కాని త్వరగా తనకు కీర్తి ప్రతిష్ఠల్ని

తెచ్చిపెట్టే పనులవైపు అతను ఆకర్షితుడవుతాడు. ఈ రకమైన ప్రతి విముఖతా – తన వాస్తవికత దృష్ట్యా – యుద్ధరంగం నుండి పారిపోవటం వంటిదే.

17. వాస్తవానికి మీరు వారిని వధించ లేదు, దేవుడే వారిని వధించాడు. నీవు వారిపై మన్ను విసిరినప్పుడు, విసిరింది నీవు కాదు, దేవుడు ఆ మన్ను విసిరాడు – తద్వారా విశ్వసించిన వారికి దేవుడు ఇతోధికంగా ఉపకారం చేయాలని. నిశ్చయంగా దేవుడు సర్వం వినేవాడు, సర్వం ఎరిగినవాడు. 18. ఇదైతే అయి పోయింది. ఇక అవిశ్వాసుల విష యానికివస్తే దేవుడు వారి పన్నాగా లన్నింటినీ నిర్వీర్యం చేసితీర్తాడు. 19. మీరు తీర్పును కోరుతున్నట్లయితే ఇదిగో, తీర్పు మీ ముంగిట వచ్చేసింది. ఇక నయినా మీరు(మీ దమన నీతిని) మాను కుంటే, అది మీకే మేలు. కాని మీరు మళ్లీ అలాగే చేశారంటే మేమూ అలాగే చేస్తాము. మీ కూటమి ఎంత పెద్ద దయినా అది మీకు ఏ విధంగానూ పనికిరాదు. నిశ్చయంగా దేవుడు విశ్వా సులకు తోడుగా ఉన్నాడు.

فَلَمْ تَقْتُلُوهُمْ وَلَٰكِنَّ اللَّهَ قَتَلَهُمْ ۚ وَمَا
رَمَيْتَ إِذْ رَمَيْتَ وَلَٰكِنَّ اللَّهَ رَمَىٰ ۚ
وَلِيُبْلِيَ الْمُؤْمِنِينَ مِنْهُ بَلَاءً
حَسَنًا ۚ إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ﴿١٧﴾ ذَٰلِكُمْ
وَأَنَّ اللَّهَ مُوهِنُ كَيْدِ الْكَافِرِينَ ﴿١٨﴾
إِنْ تَسْتَفْتِحُوا فَقَدْ جَاءَكُمُ الْفَتْحُ ۖ
وَإِنْ تَنْتَهُوا فَهُوَ خَيْرٌ لَكُمْ ۖ وَإِنْ
تَعُودُوا نَعُدْ وَلَنْ تُغْنِيَ عَنْكُمْ
فِئَتُكُمْ شَيْئًا وَلَوْ كَثُرَتْ وَأَنَّ اللَّهَ
مَعَ الْمُؤْمِنِينَ ﴿١٩﴾ ع

---

ఉల్లేఖనాల ప్రకారం బద్ర్ మైదానంలో ఇరుసేనలు ముఖాముఖీ అయినపుడు దైవప్రవక్త(స) దుఆ చేశారు. ఆయన నోట ఈ పదాలు జాలు వారాయి: **یارب ان تُهلک هذه العصابة فلن تعبد فی الارض ابداً** "నా ప్రభూ! ఈ చిన్న సమూహం గనక అంతమైపోతే ధరిత్రిపై నీ ఆరాధన జరగదు". తరువాత ఆయన తన చేతిలో గుప్పెడు మన్ను తీసుకుని ముష్రిక్కు సేనల వైపు విసురుతూ 'మీ ఆకృతులు వికృతమవుగాక!' అన్నారు. అంతే!

శత్రుసేనల కళ్ళల్లో ఇసుక పడినట్లే అయింది. ముస్లింలు తేలిగ్గా శత్రువులపై విరుచుకుపడి తాము కోరిన వారిని వధించసాగారు. తాము కోరిన వారిని ఖైదీలుగా పట్టుకున్నారు.

విశ్వాసులకు సహాయపడటం దేవుని బాధ్యత. వారి శత్రువులు ఎన్ని కుట్రలు పన్నినా దేవుడు తన ఉపాయంతో శత్రుసేనల కుట్రలను భగ్నం చేస్తాడు. ఆయన వారిని చిత్తుచేసి విశ్వాసులకు వారిపై ప్రాబల్యం ఒసగుతాడు. కాని ఇలా ఎప్పుడు జరుగుతుంది? విశ్వాసులు దైవేచ్ఛతో సమరసం చెందినపుడు! దైవ ప్రణాళిక, విశ్వాసుల ప్రణాళిక కూడా ఒక్కటైనప్పుడు!! దాసుడు ఈ విధంగా తనను తాను దైవానికి అనుగుణంగా మలచుకున్నప్పుడు దైవానిదంతా అతనిదవుతుంది. ఎందుకంటే అతను తనదైనదంతా దైవానికి ఇచ్చేసి ఉంటాడు గనక.

మక్కా నుండి బద్ర్ మైదానానికి బయలుదేరే ముందు మక్కా నాయకులు కాబా గృహ పరదాను పట్టుకుని ఇలా ప్రార్థించారు: "దేవా! ఇరుసైన్యాలలో ఉన్నతమైన దానికి, ఇరువర్గాలలో ప్రియతమమైనదానికి, ఇరు తెగలలో శ్రేష్ఠమైన దానికి సహాయం చెయ్యి". (اللّٰهم انصر اعلى الجندين واكرم الفئتين وخير القبيلتين) బద్ర్ యుద్ధంలో మక్కా నాయకులకు ఘోర పరాజయం ఎదురయింది. ముస్లింలకు స్పష్టమైన విజయం వరించింది. ఆ విధంగా మక్కా నాయకుల ప్రమాణాన్ని అనుసరించి దైవసన్నిధిలో ప్రియతమమైన, శ్రేష్ఠమైన వర్గమేదో రుజువైపోయింది. అంటే ఇస్లామీయ వర్గమే శ్రేష్ఠమైనదని తేలిపోయింది. అయినప్పటికీ వారు ఇస్లాం స్వీకరించలేదు. ఈ విధంగా ప్రవర్తించిన వారికి పరలోకంలో కఠిన శిక్ష ఉంటుంది. దాంతోపాటే ప్రపంచంలోనూ పరాభవం తప్పదు.

"ఇరువురిలో శ్రేష్ఠులైన వారికి, ఆదరణీయులైన వారికి విజయం ప్రసాదించు" – ఈ వాక్యం పైకి వేడుకోలు వచనంగా కనిపిస్తున్నప్పటికీ ఇందులో ఒకింత గర్వం తొణికిసలాడుతోంది. తమ శక్తి సామర్థ్యాలపై మితిమీరిన ధీమా కూడా ఆ మాటల్లో తొంగిచూస్తోంది. తాము కాబా గృహ సేవకులమని, ఇబ్రాహీం ఇస్మాయీల్‌లతో సంబంధమున్న వారమని, తమకు ఇంత ప్రాశస్త్యం ఉన్నప్పుడు తాము గాక మరెవరు గెలుస్తారన్న భావన కూడా వారిలో బలంగా నాటుకుంది. అయితే దైవసన్నిధిలో వ్యక్తిగత ఆచరణకే విలువ ఉంటుంది గానీ తాత ముత్తాతల సంబంధాలకు కాదు.

20. ఓ విశ్వాసులారా! దైవానికి, ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. అంతా వింటూ కూడా అతని నుండి మరలి పోకండి. 21. నిజానికి ఏమీ వినకపోయి

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَطِيْعُوا اللّٰهَ
وَرَسُوْلَهٗ وَلَا تَوَلَّوْا عَنْهُ وَاَنْتُمْ
تَسْمَعُوْنَ ﴿٢٠﴾ وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ

నప్పటికీ 'మేము విన్నాము' అని అనే వారిలా అవకండి. 22. నిశ్చయంగా దేవుని దృష్టిలో బుద్ధిని ఉపయోగించని చెవిటివారు, మూగజనులు అత్యంత హీనమైన జంతువుల్లాంటివారు. 23. ఒకవేళ వారిలో ఏ కాస్త మంచి ఉందని పించినా దేవుడు వారిని తప్పకుండా వినేటట్లు చేసేవాడు. (ఆ సద్బుద్ధి వారిలో లేదు. కనుక) ఇప్పుడు ఒకవేళ వారికి వినిపించినా వారు ముఖం త్రిప్పుకుని పోతారు.

قَالُوْا سَمِعْنَا وَهُمْ لَا يَسْمَعُوْنَ ۝٢١ اِنَّ
شَرَّ الدَّوَآبِّ عِنْدَ اللّٰهِ الصُّمُّ الْبُكْمُ
الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝٢٢ وَلَوْ عَلِمَ اللّٰهُ
فِيْهِمْ خَيْرًا لَّاَسْمَعَهُمْ ۭ وَلَوْ اَسْمَعَهُمْ
لَتَوَلَّوْا وَّهُمْ مُّعْرِضُوْنَ ۝٢٣

---

మనిషి ముందుకు సత్యం వచ్చేసినపుడు అతనేంచేయాలి? ఒకటేమంటే; అతను దైవ ప్రసాదితమైన తన తెలివి తేటలన్నింటినీ ఉపయోగించి శ్రద్ధగా వినాలి. దాని గురించి ఆలోచించాలి. అందులో ఉన్న సత్యం బరువును అంచనా వేయాలి. ఆ తరువాత తన నోటి ద్వారా సత్యం గురించి మానవ నైజం వాంఛించే దానిని ప్రకటించాలి. ఈ విధంగా చేసినవాడు మానవునిలా వ్యవహరించాడు. రెండవ దేమంటే; వినటానికి తనకు చెవులు లేనట్లుగా, తన దగ్గర ఉన్న తెలివితేటలు సత్యాన్ని గ్రహించేంత శక్తిమంతంగా లేవని నిరూపించుకోవటం. ఈ విధంగా చేసినవాడు పశువు మాదిరిగా విన్నాడు.

ఒక విషయం ఎంత సత్యబద్ధమైనదైనప్పటికీ హృదయపూర్వకంగా విన్నవానికే అది అర్థమవుతుంది. మరెవరైతే అసూయ, గర్వం, స్వార్థబుద్ధి, బాహ్యవస్తువులను ఆరాధించే స్వభావం కలిగి ఉంటాడో అతను సత్యాన్ని గమనార్హ విషయంగా పరిగణించడు. దానిని గురించి శ్రద్ధగా వినడు. అందుకే అతను అందలి సత్యాన్ని ఆస్వాదించటంలో ఖచ్చితంగా విఫలుడౌతాడు.

'విశ్వాసం' పైకి ఒక పలుకులాగానే ఉండొచ్చు. కాని అది తన వాస్తవికత రీత్యా ఓ మానవ నిర్ణయం. విశ్వాసం(ఈమాన్) కేవలం సాక్ష్య వచనం కాదు, అది తన అర్థవంతమైన స్థితికి,అంతఃప్రేరణకు ప్రతిరూపం. మనిషి వచన రూపంలో చేస్తున్న ప్రకటన లాగానే అతని అంతరంగం కూడా ఉన్నప్పుడే అతను దేవుని

దృష్టిలో నిజమైన విశ్వాసి. విశ్వాసి చాలా చిత్తశుద్ధి గల వాడై ఉంటాడు. చిత్తశుద్ధి కలిగి ఉన్న మనిషి లోపలి నుండి ఒక విధంగానూ, బయటినుండి మరో విధంగానూ ఉండడు.

నోటితో మనిషి చేసే విశ్వాస ప్రకటన అతని పయన దిశను నిర్దేశిస్తుంది. ఎందుకంటే అది కేవలం శుష్కప్రియం కాదు. తద్భిన్నంగా మరో వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందంటే, అతను విషయాన్ని వింటాడు. తిరుగులేని దాని ఆధారాలు, నిదర్శనాల ముందు అవాక్కవుతాడు. కాని ఆ విషయం అతని మనోభూమిలో గట్టిగా నాటుకోదు. అది అతని అణువణువునూ పెనవేసుకుపోదు. కాకపోతే అతను నోటితో 'సరే' అంటాడు. కాని అతని జీవితం మునుపటి లాగానే ఉంటుంది. ఎలాంటి పరివర్తనా రాదు. ఈ రెండవ పరిస్థితి కాపట్యంతో కూడుకున్నది. దైవసన్నిధిలో ఇలాంటి కపట విశ్వాసానికి ఎలాంటి విలువా ఉండదు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اسْتَجِيبُوا لِلَّهِ
وَلِلرَّسُولِ إِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيكُمْ ۖ وَ
اعْلَمُوا أَنَّ اللَّهَ يَحُولُ بَيْنَ الْمَرْءِ وَ
قَلْبِهِ وَأَنَّهُ إِلَيْهِ تُحْشَرُونَ ﴿٢٤﴾
وَاتَّقُوا فِتْنَةً لَّا تُصِيبَنَّ الَّذِينَ ظَلَمُوا
مِنكُمْ خَاصَّةً ۖ وَاعْلَمُوا أَنَّ اللَّهَ
شَدِيدُ الْعِقَابِ ﴿٢٥﴾

24. ఓ విశ్వసించిన వారలారా! దైవ ప్రవక్త మీకు జీవితాన్నిచ్చే విషయం వైపు పిలిచినప్పుడు మీరు దైవం మరియు దైవప్రవక్త పిలుపునకు సానుకూలంగా స్పందించండి. తెలుసుకోండి! దేవుడు మనిషికి – అతని మనసుకి మధ్య అడ్డు పడతాడు. మీరంతా ఆయన వద్దకే సమీ కరించబడతారు. 25. మీరు ఆ ఉపద్రవా నికి భయపడండి. అది మీలోని దుర్మార్గు లకు మాత్రమే పరిమితం కాదు. దేవుడు చాలా కఠినంగా శిక్షించేవాడని తెలుసు కోండి.

---

**"జీవితాన్ని ఇచ్చే విషయం వైపు పిలవటం"** అంటే జిహాద్ వైపునకు పిలుపు అని భావం. అంటే సత్యాన్ని ఇతరుల వరకూ చేర్చే నిరంతర కృషి. ఈ కృషి తొలుత కలము ద్వారా, నోటి ద్వారా 'ఉపదేశం'గా మొదలవుతుంది. కాని సంబోధితుల

'ప్రతిస్పందన' దానిని వివిధ దశలకు చేర్చుతుంది. చివరకు హి(జత్ వరకూ, ధర్మయుద్ధం వరకూ చేర్చుతుంది.

మనిషి వ్యక్తిగత స్థాయిలో తన ఆలోచననుసరించి ఒక ధార్మిక జీవితం నిర్మించుకుంటాడు. ఆ జీవితం తన పాలిట సుఖశాంతుల నిలయంగా వర్ధిల్లేలా తన స్థితిగతులను మలచుకుంటాడు. అట్టి పరిస్థితిలో తాను ఇతరుల సంస్కరణ కొరకు నడుంబిగిస్తే తన పొదరిల్లు కాస్తా కూలిపోతుందనిపిస్తుంది. నిలదొక్కుకున్న అతని జీవితం అస్తవ్యస్తంగా మారిపోయేలా ఉంటుంది. అతను తన స్వంత అవసరాల కోసం రచించుకున్న ఆర్థిక ప్రణాళిక అప్పుడు మిగిలి ఉండదు.

ఇలాంటి భయాలు, శంకలు ధర్మ సంస్థాపనా మార్గంలో, సంస్కరణా సరణిలో అతన్ని బయలుదేరకుండా చేస్తాయి. కాని ఇదంతా అవివేకం, మూర్ఖత్వం. యదార్థానికి మనిషి ఏ శ్రీనిలయాన్ని తన 'జీవితం' అనుకుంటున్నాడో అది శ్మశానవాటిక. ఏ 'త్యాగం'లో అతనికి మృత్యువు ఉందనిపిస్తుందో అది మృత్యువు కాదు, అందులోనే అసలు అతని జీవన రహస్యం దాగి ఉంది.

అయితే ఈ 'సందేశ, సంస్కరణా కార్యం' పరలోకం కొరకు జరగాలి, ప్రపంచం కొరకు కాదు. ఇది ఎంతో ముఖ్యమైన కార్యం. ఇది మనిషి నిర్జీవ ధర్మాన్ని సజీవ ధర్మంగా మలుస్తుంది. అది అత్యున్నత స్థాయిలో మనిషిని దైవంతో అనుసంధానం చేస్తుంది.

మానవ జీవితం ఓ సాంఘీక జీవితం. ఏ వ్యక్తీ అందులో తన వ్యక్తిగత ద్వీపాన్ని నిర్మించుకుని – వేరుగా – ఉండలేడు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత స్థాయిలోనే ధర్మాన్ని అవలంబిస్తే, దాంతోనే సంతృప్తి చెందితే సామాజిక చెడుగులు, వైపరీత్యాలు ప్రబలినపుడు ఆ దావానలం నుండి తనను రక్షించుకోలేడు. అతను సయితం దానికి ఆహుతి అయిపోతాడు.

ఏ చెడుగు అయినా నిత్యం చిన్నస్థాయిలోనే మొదలవుతుంది. తరువాత క్రమక్రమంగా పెరుగుతుంది. కాబట్టి చెడు మొదటి దశలో ఉండగానే సమాజంలోని కొంత మంది కలిసి దానిని నిరోధించటానికి కృషి చేస్తే, ఆదిలోనే దానిని త్రుంచి వేయవచ్చు. కాని చెడు బాగా పెచ్చరిల్లిపోయి, సమాజంలో వ్రేళ్లూనుకున్నప్పుడు దానిని నిర్మూలించటం సాధ్యం కాదు.

26. జ్ఞాపకం చేసుకోండి! ఒకప్పుడు మీరు అల్పసంఖ్యలో ఉండేవారు. రాజ్యంలో మరీ బలహీన వర్గంగా పరిగణించబడేవారు. ప్రజలు అకస్మాత్తుగా మీపై విరుచుకుపడతారేమోనని మీరు భీతిల్లుతూ ఉండేవారు. తరువాత దేవుడు మీకు నిలువ నీడ ఇచ్చాడు. తన తోడ్పాటుతో మిమ్మల్ని బలపరిచాడు. మీకు పరిశుద్ధమయిన వస్తువులను జీవనోపాధిగా ఇచ్చాడు – మీరు కృతజ్ఞులవుతారని! 27. ఓ విశ్వాసులారా! తెలిసీ దైవానికి, దైవప్రవక్తకు ద్రోహం చేయకండి. తెలిసీ మీ అప్పగింతలలో కూడా నమ్మక ద్రోహానికి పాల్పడకండి. 28. మీ సిరి సంపదలు, మీ పిల్లలు మీ పాలిట ఒక పరీక్ష అన్న సంగతిని తెలుసుకోండి. అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం ఉందనే విషయాన్ని మరువకండి.

وَاذْكُرُوْٓا اِذْ اَنْتُمْ قَلِيْلٌ مُّسْتَضْعَفُوْنَ
فِي الْاَرْضِ تَخَافُوْنَ اَنْ يَّتَخَطَّفَكُمُ
النَّاسُ فَاٰوٰىكُمْ وَاَيَّدَكُمْ بِنَصْرِهٖ وَ
رَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ لَعَلَّكُمْ
تَشْكُرُوْنَ ﴿٢٦﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا
تَخُوْنُوا اللّٰهَ وَالرَّسُوْلَ وَتَخُوْنُوْٓا
اَمٰنٰتِكُمْ وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿٢٧﴾ وَاعْلَمُوْٓا
اَنَّمَآ اَمْوَالُكُمْ وَاَوْلَادُكُمْ فِتْنَةٌ ۙ وَّاَنَّ
اللّٰهَ عِنْدَهٗٓ اَجْرٌ عَظِيْمٌ ﴿٢٨﴾ ع

---

మక్కాలో ఉన్నప్పుడు ముస్లింలు కడు నిస్సహాయస్థితిలో ఉండేవారు. ఎవరు, ఎప్పుడు తమపై దాడి జరిపి తుడిచి పెట్టేస్తారోనన్న భయం ఎల్లప్పుడూ పీడిస్తూ ఉండేది. ఎట్టకేలకు వారి కోసం మదీనా మార్గం తెరచుకుంది. మదీనాకు ప్రస్థానం చేసి తమకంటూ ఒక కేంద్రాన్ని నిర్మించుకునే అవకాశం వారికి కల్పించబడింది. అక్కడ వారు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విశ్వాసాన్ని కాపాడుకుంటూ, గౌరవంగా జీవించే అవకాశాన్ని దేవుడు కలుగజేశాడు.

కష్టాల తర్వాత దేవుడు సుఖాలను సమకూర్చటంలోని ఉద్దేశం మనిషిలో కృతజ్ఞతాభావం జనించాలన్నదే. మనిషి కడు నిస్సహాయస్థితికి చేరుకున్నప్పుడు దైవసహాయం అంది మనిషి స్థితిగతులను చక్కదిద్దుతుంది. అంతా దేవుని తోడ్పాటుతోనే జరిగిందన్న నమ్మకం మనిషిలో కలగాలనే ఇలా జరుగుతుంది.

మనిషి దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసిస్తాడు. ఆ విధంగా అతను దైవమార్గంలో నడుస్తానని వాగ్దానం చేస్తాడు. కాని ఈమాన్ విధానాన్ని అవలంబించటంలో

ఆస్తిపాస్తుల, ఆలుబిడ్డల కోర్కెలు అడ్డుపడినపుడు అతను ఈమాన్ వాంఛించేదానిని వదిలేసి ఆస్తిపాస్తులు, ఆలుబిడ్డల కోర్కెలను పట్టుకుంటాడు. ఇది విశ్వాస ఒడంబడిక పట్ల జరిగిన పచ్చిమోసం, ద్రోహం. ఏ వస్తువు కోసం అతను దైవద్రోహానికి పాల్పడ్డాడో అది కూడా దేవుని వరప్రసాదమేనని మరువరాదు.

మనిషి వద్ద ఉన్న సంపదగానీ, సంతానంగానీ ఏమిటి? అవి దేవుడిచ్చిన కానుకలే. అవి మనిషి దగ్గర దేవుని అమానతుగా ఉన్నాయి. ఈ అమానతులు సరైన పద్ధతిలో వెచ్చించబడాలంటే, వాటిని ఇచ్చినవాడు అడగగానే సంతోషంగా అతని పరం చేయాలి. కాని దేవుడు, 'నా ధర్మం కొరకు సిద్ధమవండి. మీ శక్తి యుక్తులను దాని కొరకు వెచ్చించండి' అని అన్నప్పుడు మనిషి వెనుకంజ వేస్తాడు. తన దగ్గర ఉన్న వాటిని తన స్వంత ఆస్తిగా భావిస్తాడు. ఆ విధంగా అతను విజయం అంచులకు చేరుకుని, తనను అపజయం పొందిన వారి జాబితాలో చేర్చుకుంటాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن تَتَّقُوا اللَّهَ
يَجْعَل لَّكُمْ فُرْقَانًا وَيُكَفِّرْ عَنكُمْ
سَيِّئَاتِكُمْ وَيَغْفِرْ لَكُمْ ۗ وَاللَّهُ
ذُو الْفَضْلِ الْعَظِيمِ ﴿٢٩﴾ وَإِذْ يَمْكُرُ بِكَ
الَّذِينَ كَفَرُوا لِيُثْبِتُوكَ أَوْ يَقْتُلُوكَ
أَوْ يُخْرِجُوكَ ۚ وَيَمْكُرُونَ وَيَمْكُرُ
اللَّهُ ۖ وَاللَّهُ خَيْرُ الْمَاكِرِينَ ﴿٣٠﴾

29. ఓ విశ్వాసులారా! మీరు గనక దైవానికి భయపడినట్లయితే, ఆయన మీకు మంచీ చెడుల విచక్షణా జ్ఞానాన్ని (గీటురాయిని) సమకూరుస్తాడు. మీ నుండి మీ చెడుగులను దూరం చేస్తాడు. మిమ్మల్ని క్షమిస్తాడు. దేవుడు గొప్ప అనుగ్రహశీలి. 30. (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారులు నీకు వ్యతిరేకంగా రహస్య పన్నాగాలు పన్నిన సందర్భం కూడా స్మరించదగినదే. నిన్ను నిర్బంధించాలా, లేదా నిన్ను హతమార్చాలా, లేదా నిన్ను దేశం నుండి వెళ్లగొట్టాలా అని వారు వ్యూహ రచన చేసుకుంటూ ఉండగా, దేవుడేమో తన వ్యూహాన్ని రచించు కుంటూ ఉన్నాడు. దేవుడు అత్యుత్తమ వ్యూహరచయిత.

ఫుర్ఖాన్ (గీటురాయి) అంటే వేరుపరిచే వస్తువు అని అసలు అర్థం. ఇక్కడ ఫుర్ఖాన్ అంటే సత్యాసత్యాల మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా వేరుపరిచేది అని భావం. మనిషి గనక దైవానికి భయపడితే, దేవుడు చేయమన్నదానినే చేసి, వారించిన దాని జోలికి పోకుండా ఉంటే, అతనికి సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను పరికించే విచక్షణా జ్ఞానం, సద్బుద్ధి ప్రాప్తమవుతుంది. (من اتقی بفعل اوامرہ وترک زواجرہ وُفّق لمعرفۃ من الباطل، ابن کثیر)

మానవ శక్తులను, సుగుణాలను జాగృతం చేసే అతిపెద్ద వస్తువు 'భయం'. ఏ విషయంలోనైనా మనిషిలో గనక భయభక్తులు జనిస్తే ఆ విషయంలో అతను యదార్థ దృష్టిని పొందుతాడు. భీతి భావన అతని మస్తిష్కంపై పేరుకుపోయిన దుమ్ముధూళిని తొలగించి, ఆ విషయంలో అతన్ని అప్రమత్తం చేస్తుంది. అతను అలసత్వం, అపార్థాల నుండి బయటపడి ఖచ్చితమైన అవగాహనకు వస్తాడు. లోకేశ్వరుని యెడల భయభక్తుల సంబంధం కలిగి ఉన్న దాసుని విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుంది.

ఈ ఫుర్ఖాన్ ఒక విధంగా మనోనేత్రం (బసీరత్) లేక వాస్తవ జ్ఞానం వంటిది. మనోనేత్రం మనిషి ఆంతర్యాన్ని ప్రకాశమానం చేస్తుంది. అతను బాహ్యాకోణాలను చూసి మోసపోకుండా, ప్రతి విషయాన్ని దాని సిసలైన రూపంలో చూడగలుగుతాడు. ఈ వ్యవహారం ప్రతి వ్యక్తికీ ఎదురవుతుంది – అతను ధార్మికుడైనా, వర్తకుడైనా, డాక్టరైనా, ఇంజనీరు అయినా సరే. ఏ మనిషి అయినా తన కార్య పరిధిలో భయ భక్తుల స్థాయిలో సంబంధం కలిగి ఉన్నప్పుడు అతనికి ఒక స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. అతను కుడిఎడమల అపవాదాలకు లోనవకుండా దాని వాస్తవానికి చేరుకుంటాడు.

ఎవరైనా ఒక మనిషిలో ఈ నిజ జ్ఞానం (గీటురాయి – ఫుర్ఖాన్) జనించిందనటానికి నిదర్శనం ఏమిటంటే, అలాంటి వ్యక్తి చెడులకు ఆమడ దూరాన ఉంటాడు. అతడు దేవునితో గల తన సంబంధాన్ని దృఢతరం చేసుకుని దైవానుగ్రహానికి పాత్రుడవుతాడు. ఆ వ్యక్తి సత్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తాడు. అతనే సత్యం, సత్యమే అతనన్నట్టుగా ఉంటాడు. ఇలాంటి వారు ప్రత్యక్షంగా దేవుని రక్షణలో ఉంటారు. ఇప్పుడు ఇలాంటి వారికి వ్యతిరేకంగా పన్నాగాలు పన్నటమంటే సత్యానికి వ్యతిరేకంగా పన్నాగం పన్నటమే. దైవానికి వ్యతిరేకంగా పన్నాగం పన్నినవాడు ఎప్పటికీ ఓటమిపాలు కావలసిందే. అతనెన్ని కుయుక్తులు పన్నినప్పటికీ!

31. వారి సమక్షంలో మా వచనాలు పఠించబడినప్పుడు 'మేము విన్నాములే. తలచుకుంటే మేమూ ఇలాంటి వాక్కు సమర్పించగలం. ఇవన్నీ పూర్వీకుల పుక్కిటి పురాణాలే' అంటారు. 32. వారు పలికిన ఈ మాట (కూడా మరువదగినది కాదు) : 'దేవా! ఇది నిజంగా నీ తరఫున వచ్చిన సత్యమే అయితే మా మీద ఆకాశం నుండి రాళ్ళ వాన కురిపించు లేదా ఏదయినా బాధాకరమయిన శిక్షను మాపైకి తీసుకు రా.' 33. (ఓ ప్రవక్తా!) వారి మధ్యన నీవు ఉన్నంత కాలం దేవుడు ఇలా చేయడమనేది అసంభవం. ఇంకా – వారు క్షమాపణ కొరకు ప్రార్థిస్తూ ఉండగా వారిపై శిక్షను తీసుకురావటం కూడా దేవుని విధానం కాదు. 34. మరైతే దేవుడు (ఇప్పుడు) వారిని ఎందుకు శిక్షించకూడదు? వారు మస్జిదె హరామ్‌కు (పవిత్ర కాబా గృహానికి) ధర్మకర్తలు కాకపోయినప్పటికీ, వారు జనులను దాని నుండి ఆపుతున్నారు. వాస్తవానికి ధర్మపరాయణులు తప్ప వేరితరులు దాని ధర్మకర్తలు కాలేరు. కాని చాలామందికి ఈ విషయం తెలియదు. 35. దైవగృహం (కాబా) వద్ద వారి నమాజ్ ఈలలు వేయటం, చప్పట్లు కొట్టడం తప్ప మరొకటి కాదు. కనుక మీ తిరస్కార వైఖరికి శాస్తిగా ఇప్పుడు శిక్షను చవి చూడండి.

وَ اِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا قَالُوْا قَدْ
سَمِعْنَا لَوْ نَشَآءُ لَقُلْنَا مِثْلَ هٰذَآ ۙ اِنْ
هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ﴿٣١﴾ وَ اِذْ
قَالُوا اللّٰهُمَّ اِنْ كَانَ هٰذَا هُوَ الْحَقَّ مِنْ
عِنْدِكَ فَاَمْطِرْ عَلَيْنَا حِجَارَةً مِّنَ
السَّمَآءِ اَوِ ائْتِنَا بِعَذَابٍ اَلِيْمٍ ﴿٣٢﴾ وَ مَا
كَانَ اللّٰهُ لِيُعَذِّبَهُمْ وَ اَنْتَ فِيْهِمْ ؕ وَ مَا
كَانَ اللّٰهُ مُعَذِّبَهُمْ وَ هُمْ يَسْتَغْفِرُوْنَ ﴿٣٣﴾
وَ مَا لَهُمْ اَلَّا يُعَذِّبَهُمُ اللّٰهُ وَ هُمْ
يَصُدُّوْنَ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ وَ مَا
كَانُوْۤا اَوْلِيَآءَهٗ ؕ اِنْ اَوْلِيَآؤُهٗۤ اِلَّا
الْمُتَّقُوْنَ وَ لٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ﴿٣٤﴾ وَ مَا كَانَ صَلَاتُهُمْ عِنْدَ
الْبَيْتِ اِلَّا مُكَآءً وَّ تَصْدِيَةً ؕ فَذُوْقُوا
الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ﴿٣٥﴾

మేమూ అలాంటి వాక్కును సమర్పించగలం. ఒక వేళ మేము సత్యంపై లేనట్లయితే మాపై రాళ్ళ వాన ఎందుకు కురవదు ----- ఇవన్నీ తల పొగరుతో కూడిన మాటలు. మనిషి ప్రపంచంలో నిక్షేపంగా ఉన్నప్పుడు, సత్యాన్ని నిరాకరించినప్పటికీ తనకేమీ కానప్పుడు అతనిలో అహంభావం పుడుతుంది. నేను చేసేదంతా కరెక్టే అన్న భావన అతనికి కలుగుతుంది. ఆ భావనే అతని చేత ఇలాంటి మాటల్ని చెప్పిస్తుంది.

దైవశాసనంలో ఉన్న వ్యవధి కారణంగానే ఇలాంటి వారు ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నారు. దేవుడు నిశ్చయంగా అపరాధులను శిక్షిస్తాడు. అయితే మనిషికి ధర్మాధర్మాలను విడమరచి చెప్పే కార్యం పూర్తయిన మీదటే అతనిని పట్టుకోవాలనేది దైవసంప్రదాయం.

సముదాయాలలో చెడుగు చోటుచేసుకున్నప్పుడు వారి మధ్యన ధార్మిక స్వరూపమే మారిపోతుంది. ఆర్భాటం జాస్తి, భక్తి నాస్తి అయిపోతుంది. ప్రజలలో ఆచరణ ఉండదు. పూర్వీకుల ఘనకార్యాలను చెప్పుకుని గర్వపడే ధోరణి ప్రబలుతుంది. పైన పటారం లోన లొటారం అన్నట్లు తయారవుతుంది పరిస్థితి. ప్రదర్శనా బుద్ధితో కొన్ని పనులు కానిచ్చి తాము ధార్మికంగా చాలా పెద్ద కృషి చేసినట్లుగా సంబర పడుతుంటారు.

మక్కావారు కూడా ఇలాంటి భావాలు భావనలలోనే ఉన్నారు. తాము బైతుల్లాహ్ (అల్లాహ్ గృహం)కు వారసులమన్న గర్వం వారిలో ఉండేది. తమ పూర్వీకులు ఇబ్రాహీం(అ), ఇస్మాయీల్(అ) లాంటి గొప్ప ప్రవక్తలు అన్న ధీమా కూడా ఉండేది. పైగా తాము కాబా గృహసేవకులుగా కూడా ఉన్నారు. ఇన్ని ధార్మిక ప్రాశస్త్యాలు కలిగి ఉన్న తమకు దేవుడు నరకాగ్నికి ఎలా ఆహుతి చేస్తాడు? అన్నది వారి మితిమీరిన ధీమా.

36. నిశ్చయంగా సత్య తిరస్కారులు దైవ మార్గం నుండి జనులను ఆపటానికే తమ ధనాన్ని ఖర్చుపెడుతున్నారు. వారు ఖర్చు పెడుతూనే ఉంటారు. అయితే ఈ విఫల యత్నాలే వారిని కృంగదీస్తాయి. తరువాత వారు పరాజయం పాలవుతారు. తిరస్కారానికి ఒడిగట్టిన వారిని నరకం

إِنَّ الَّذِينَ كَفَرُوا يُنفِقُونَ أَمْوَالَهُمْ
لِيَصُدُّوا عَن سَبِيلِ اللَّهِ ۚ
فَسَيُنفِقُونَهَا ثُمَّ تَكُونُ عَلَيْهِمْ حَسْرَةً
ثُمَّ يُغْلَبُونَ ۗ وَالَّذِينَ كَفَرُوا إِلَىٰ
جَهَنَّمَ يُحْشَرُونَ ﴿٣٦﴾ لِيَمِيزَ اللَّهُ

الْخَبِيثَ مِنَ الطَّيِّبِ وَيَجْعَلَ الْخَبِيثَ بَعْضَهُ عَلَىٰ بَعْضٍ فَيَرْكُمَهُ جَمِيعًا فَيَجْعَلَهُ فِي جَهَنَّمَ ۚ أُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ﴿٣٧﴾ ع ١٨

వైపు సమీకరించటం జరుగుతుంది 37 – దేవుడు పవిత్రమైన దానిని అపవిత్రం నుండి వేరుపరచటానికి! అపవిత్రాన్ని ఒకదానిపై ఒకటిగా పేర్చి, ఆ కుప్పను నరకంలో పడవెయ్యటానికి! ఇలాంటి వారే ఘోరంగా నష్టపోయేవారు.

---

మనుషులలో కొందరు పరిశుద్ధులు, మరి కొందరు అశుద్ధులు ఉంటారు. కొన్ని ఆత్మలకు దైవానికి ఇష్టమైన ఆహారం లభిస్తుంది. మరి కొన్ని ఆత్మలు షైతాన్‌కు ఇష్టమైన ఆహారాన్నే గ్రహిస్తాయి.

సాధారణ పరిస్థితులలో ఈ రెండు రకాల జనులు కలుసుకునే ఉంటారు. పైకి వారి మధ్య ఎలాంటి వ్యత్యాసం కానరాదు. అందుకే అల్లాహ్ జనుల మధ్య సత్యాసత్యాల, ధర్మాధర్మాల సంఘర్షణను జనింపజేస్తాడు. రెండు రకాల జనులు ఒండొకరి నుండి వేరు కావాలని! ఎవరెటువంటి వారో స్పష్టం కావాలని!!

ఎవరైతే సత్యాన్ని వీడి ఇతరత్రా మార్గాలలో తమ ప్రయత్నాలను సాగిస్తారో, వారి ప్రయత్నాలను షైతాన్ వారి దృష్టికి చాలా అందమైనవిగా చిత్రీకరిస్తాడు. అందుకే వారు, తాము చేసేవి ఘనకార్యాలని తలపోస్తారు. తాము ఉజ్వలమైన భవిష్యత్తు వైపు పురోగమిస్తున్నామని భావిస్తారు. అయితే ఈ భావన మూన్నాళ్ళ ముచ్చటే. తాను చేసినదంతా వ్యర్థమని, తాను తన ధర్మాన్ని, శక్తియుక్తులను అనవసరంగా ఆ మార్గంలో వెచ్చించానని శీఘ్రంగానే మనిషి తెలుసుకుంటాడు.

కల్తీ ధర్మం పునాదులపై పెత్తనం చెలాయించే వారికి మేలిమి ధర్మం అచ్చి రాదు. మేలిమి ధర్మాన్ని అవలంబిస్తే తమ పెత్తనానికి నూకలు చెల్లుతాయని వారు భయపడతారు. అందుకే వారు సాంప్రదాయకమైన తమ జీవన విధానాన్ని, వైభవాన్ని నిలుపుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతారు. అయినప్పటికీ వారికి మిగిలేది పరాభవమే.

ప్రస్తుత ప్రపంచంలో సంభవించే పరిణామాలన్నీ పవిత్ర ఆత్మలను అపవిత్ర ఆత్మల నుండి వేరుపరచటానికే. ఈ విభజన ప్రక్రియ పూర్తయిన తరువాత దేవుడు పవిత్రాత్మలను స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. అపవిత్ర ఆత్మలను కట్టకట్టి నరకంలో పడవేస్తాడు.

38. తిరస్కారులతో చెప్పు : 'వారు గనక తమ తిరస్కార ధోరణిని మానుకుంటే, గతంలో వారివల్ల జరిగినదంతా క్షమించబడుతుంది. కాని వారు మళ్లీ అదే పనిచేస్తే, పూర్వీకుల పట్ల మా వ్యవహారం ఎలా ఉందో విదితమే.' 39. పీడన (ఫిత్నా) సమసిపోనంతవరకూ, ధర్మం పూర్తిగా దైవానిదే కానంత వరకూ వారితో పోరాడండి. తరువాత వారు గనక దారికివస్తే దేవుడు వారి ఆచరణా విధానాన్ని చూస్తాడు. 40. ఒకవేళ వారు లక్ష్యపెట్టకపోతే, దేవుడు మీ రక్షకుడని తెలుసుకోండి. ఎంత మంచి రక్షకుడాయన! ఎంత మంచి సహాయకుడాయన!

قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْٓا اِنْ يَّنْتَهُوْا
يُغْفَرْ لَهُمْ مَّا قَدْ سَلَفَ ۚ وَاِنْ
يَّعُوْدُوْا فَقَدْ مَضَتْ سُنَّتُ
الْاَوَّلِيْنَ ﴿٣٨﴾ وَقَاتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ
فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ كُلُّهٗ لِلّٰهِ ۚ فَاِنِ
انْتَهَوْا فَاِنَّ اللّٰهَ بِمَا يَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿٣٩﴾
وَاِنْ تَوَلَّوْا فَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
مَوْلٰىكُمْ ۭ نِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ ﴿٤٠﴾

---

ఎవరెటువంటి ఆచరణ చేశారో అటువంటి ప్రతిఫలాన్నే పొందాలనేది ఇస్లామీయ సూత్రం. అయితే అల్లాహ్ ఈ సర్వసాధారణ సూత్రంలో తన ప్రత్యేక దయతో ఒక వినాయింపును పొందుపరిచాడు. అదేమంటే మనిషి పశ్చాత్తాపపడి, రుజువర్తనుడైతే అతని వెనుకటి పనులపై నిలదీత ఉండదు. ఒక వ్యక్తి దైవానికి దూరమై జీవితం గడిపేవాడు. తరువాత అతనికి సన్మార్గ జ్యోతి లభించింది. అతను నిజమైన విశ్వాసి అయి, సదాచరణ చేయసాగాడు. అట్టి పరిస్థితిలో పూర్వం అతని వల్ల జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. అతని పూర్వ పాపాల కారణంగా అతన్ని నిలదీయటం, శిక్షించటం జరగదు.

సామాజిక, రాజకీయ వ్యవహారాలకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఏదైనా ఒక చోట సత్యాసత్యాల మధ్య సంఘర్షణ జరుగుతుంది. జనులు పరస్పరం మార్కొంటారు. ఆ సంఘర్షణలో మిథ్యావాదులు సత్యకాముకులపై దౌర్జన్యానికి దిగుతారు. వ్యవహారం యుద్ధం వరకూ వస్తుంది. సత్యప్రేమికులు విజయం

సాధిస్తారు. అసత్య (మిథ్యా)వాదులు ఓటమి పాలవుతారు. ఈ వ్యవహారంలో కూడా ఇస్లాం సూత్రం ఇంతకు ముందు ప్రస్తావించినదే. విజయం తరువాత వెనుకటి హింసాదౌర్జన్యాలపై నిలదీత ఉండదు. (కాకపోతే మిథ్యావాదులు తమ తప్పును తెలుసుకుని సత్యాన్ని హృదయపూర్వకంగా అవలంబించాలి.) అయితే ఎవరైనా విజయానంతరం కూడా ఇస్లాం శాసనాలకు విరుద్ధమైన చేష్టలకు ఒడిగడితే షరీఅత్ సూచించిన విధంగా శిక్షార్హులవుతారు.

'ఫిత్నా' అంటే వేధించటం, పీడించటం (Persecution) అని అర్థం. ప్రాచీన కాలంలో షిర్క్ పునాదులపై అధికారం, ప్రభుత్వం ఏర్పడేది. నేడు పరిపాలించేవారు ప్రజల ప్రతినిధులై పాలిస్తున్నారు. కాని పూర్వ కాలంలో పరిపాలకులు దేవుళ్ళయి లేదా దేవుళ్ళ భాగస్వాముల ప్రతినిధులై ప్రజలను ఏలేవారు. తత్ఫలితంగా ప్రాచీన సమాజంలో షిర్క్ (బహుదైవోపాసన)కు ఒక ప్రతిపత్తి ఉండేది. బహుదైవారాధకులు ఏకేశ్వరోపాసకులను వేధించేవారు. అందుకే షిర్క్‌కి – అధికారానికి మధ్య గల అవినాభావ సంబంధాన్ని త్రుంచి వేయమని, అప్పుడు ముష్రిక్కులు ఏకేశ్వరోపాసకులను పీడించే శక్తిని కోల్పోతారని దేవుడు తన ప్రవక్తకు, ప్రవక్త సహచరులకు ఆదేశించాడు. అందుకే ఆయన(స) ద్వారా వచ్చిన ప్రపంచ విప్లవం షిర్క్‌కు రాజకీయ వ్యవస్థతో గల సంబంధాన్ని శాశ్వతంగా అంతమొందించింది. ఇప్పుడు షిర్క్ యావత్ప్రపంచంలో కేవలం ఒక మతపరమైన విశ్వాసంగా మాత్రమే ఉంది; అధికార స్థాపనకు దోహదపడే రాజకీయ సిద్ధాంతంగా మాత్రం లేదు.

అయితే అరేబియాకు సంబంధించినంత వరకు దాని పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ షిర్క్‌ను, ముష్రిక్కులను కూడా తుద ముట్టించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉండేది. ఎందుకంటే పవిత్ర క్షేత్రాలను శాశ్వతంగా స్వచ్ఛమైన ఏకేశ్వరో పాసనా కేంద్రంగా చేయవలసి ఉంది. అందుకే అరేబియా ద్వీపం నుండి ముష్రిక్కులను తీసివేయమని దైవప్రవక్త(స) ఆదేశించారు. ఈ పని దైవప్రవక్త(స) కాలంలో మొదలై తృతీయ ఖలీఫా హ్రజత్ ఉమర్ ఫారూఖ్ (రజి) కాలంలో పూర్తయింది.

وَاعْلَمُوْٓا اَنَّمَا غَنِمْتُمْ مِّنْ شَيْءٍ فَاَنَّ
لِلّٰهِ خُمُسَهٗ وَلِلرَّسُوْلِ وَلِذِي الْقُرْبٰى وَ
الْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَابْنِ السَّبِيْلِ اِنْ
كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ وَمَآ اَنْزَلْنَا عَلٰى
عَبْدِنَا يَوْمَ الْفُرْقَانِ يَوْمَ الْتَقَى
الْجَمْعٰنِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٤١﴾

◆ 41. తెలుసుకోండి! 'యుద్ధప్రాప్తి'గా మీకు ఏది లభించినా సరే, అందులో అయిదవ భాగం (ఖుముస్) దైవానికి, దైవప్రవక్తకు, (ప్రవక్త) సమీప బంధువులకు, అనాథలకు, నిరుపేదలకు, బాటసారులకు చెందుతుంది. మీరు దైవాన్ని, నిర్ణయాత్మకమయిన దినాన మేము మా దాసుని (ముహమ్మద్) పైన అవతరింపజేసిన దానిని విశ్వసించే వారే అయితే (మీరు దీనిని శిరసావహించాలి). ఆ దినాన రెండు సమూహాలు మార్కొన్నాయి. దేవుడు ప్రతిదీ చేయగల దిట్ట.

---

యుద్ధ రంగంలో శత్రువుతో పోరాడి సాధించిన ధనాన్ని అరబీలో 'యుద్ధప్రాప్తి' (మాలె గనీమత్) అంటారు. ప్రాచీన కాలంలో యుద్ధానంతరం వస్తువు ఎవరికి దక్కితే అది వారి ఆస్తిగా భావించబడేది. అయితే ఈ విషయంలో ఇస్లాం నూతన ఒరవడిని ప్రసాదించింది. దాని ప్రకారం యుద్ధరంగంలో ఎవరికి ఏమి లభించినా అదంతా తెచ్చి నాయకుని వద్ద జమ చేయాలి. ఎవరూ చిన్న దారం కూడా దాచి పెట్టకూడదు.

ఈ విధంగా యుద్ధ ప్రాప్తి అంతా ప్రోగయిన తరువాత అందులోని అయిదవ భాగం (ఖుముస్) దైవానికి చెందాలి. దానికి దైవప్రవక్త ధర్మకర్తగా ఉండి అయిదు పద్దుల్లో ఖర్చుపెడతాడు. ఆ అయిదు పద్దులు ఇవి:– ఒకటి: తన స్వంత అవసరాల కోసం, బంధుత్వప్రాతిపదికపై కష్టకాలంలో ఆయన(స) ధార్మిక కార్యక్రమానికి ఆదరువుగా నిలిచిన బంధువులకు, అనాథలు, అగత్య పరులు, బాటసారుల కొరకు, – మిగిలిన నాలుగు భాగాలు సైనికులందరి మధ్య పంపిణీ చేయబడతాయి. అందులో వాహనం గలవారికి రెండేసి వాటాలు, వాహనం లేని వారికి ఒక వాటా చొప్పున ఇవ్వబడుతుంది.

ఏది ప్రాప్తమైనా అది దేవుని తరఫున ప్రాప్తమైన వస్తువు అన్న భావన మనిషిలో కలిగించేందుకు ఇస్లాం ప్రయత్నిస్తుంది. ఈ ప్రపంచంలో ఏ ఒక్క సంఘటన జరగాలన్నా దాని వెనుక అసంఖ్యాకమైన కారకాలు ఏకకాలంలో సమన్వయం చెందవలసి ఉంటుంది. ఇది ఒక్క మనిషి వల్ల సంభవమయ్యే పని

కాదు. బద్ర్ రణ రంగంలో ఒక బలహీనమైన దళం ఓ బలోపేతమైన సైనికదళంపై నిర్ణయాత్మకమైన విజయం సాధించటం దేన్ని సూచిస్తోంది? అంటే దాని వెనుక దైవప్రమేయం ఉంది. అలాంటప్పుడు విజయానంతరం లభించిన వస్తువులను దేవుని తరఫున లభించిన ప్రసాదంగా భావించటం ధర్మం.

'యుద్ధ ప్రాప్తి'లో ఇతర అవసరార్థులైన సోదరులకు కూడా భాగం కల్పించటం గమనించదగిన విషయం. దీని ద్వారా లభించే ఒక పాఠం ఏమిటంటే మనిషి వస్తువులను దేవుని వస్తువులుగా భావించాలే తప్ప తన వస్తువులుగా భావించరాదు.

'యుద్ధ ప్రాప్తి' చట్టం ద్వారా లభించే మరో గొప్ప గుణపాఠం ఏమిటంటే వస్తువులపై యాజమాన్యానికి ప్రాతిపదిక 'స్వాధీనం' కాదు, 'సూత్రమే' తగిన ప్రాతిపదిక. ఒక వస్తువు కాకతాళీయంగా ఒకరి కబ్జాలోకి వచ్చినంత మాత్రాన అతను దానికి యజమాని అయిపోడు. కబ్జాలోకి వచ్చినప్పటికీ అతను దానిని బాధ్యతాయుతులైన వ్యక్తులకు అప్పగించాలి. నియమానుసారం అందులో తనకు దక్కిన దానిపై సంతృప్తి చెందాలి.

إِذْ أَنتُم بِالْعُدْوَةِ الدُّنْيَا وَهُم
بِالْعُدْوَةِ الْقُصْوَىٰ وَالرَّكْبُ أَسْفَلَ
مِنكُمْ ۚ وَلَوْ تَوَاعَدتُّمْ لَاخْتَلَفْتُمْ فِي
الْمِيعَادِ ۙ وَلَٰكِن لِّيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ
مَفْعُولًا لِّيَهْلِكَ مَنْ هَلَكَ عَن بَيِّنَةٍ
وَيَحْيَىٰ مَنْ حَيَّ عَن بَيِّنَةٍ ۗ وَإِنَّ اللَّهَ
لَسَمِيعٌ عَلِيمٌ ۝ إِذْ يُرِيكَهُمُ اللَّهُ فِي
مَنَامِكَ قَلِيلًا ۖ وَلَوْ أَرَاكَهُمْ كَثِيرًا
لَّفَشِلْتُمْ وَلَتَنَازَعْتُمْ فِي الْأَمْرِ وَلَٰكِنَّ

42. మీరు లోయకు సమీప అంచున ఉన్నప్పుడు, వారు దూరపు అంచున ఉన్నారు. (అవిశ్వాసుల వర్తక) బిడారు మాత్రం మీ దిగువ వైపున (తీర ప్రాంతాన) ఉంది. ఒకవేళ మీరునూ, వారున్నూ (యుద్ధానికి) ముందుగానే సమయం నిర్ధారించుకునేట్లయితే, ఆ నిర్ధారణ గురించి మీలో తప్పకుండా విభేదం ఏర్పడేది. అయితే జరగవలసి ఉన్న దానిని జరిపించాలని, అంత మయ్యేవాడు స్పష్టమయిన నిదర్శనంపై అంతం కావాలని, జీవితం పొందవలసిన వాడు స్పష్టమయిన నిదర్శనంతోనే జీవించాలని దేవుడు తన ప్రణాళికను అమలు పరిచాడు. నిశ్చయంగా దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.

43. దేవుడు నీ కలలో వారి సంఖ్యను తగ్గించి చూపాడు. ఒకవేళ ఆయన వారిని ఎక్కువ సంఖ్యలో చూపి ఉంటే మీరంతా ధైర్యం వీడి, ఈ వ్యవహారంలో పరస్పరం గొడవపడేవారు. కాని దేవుడు మిమ్మల్ని రక్షించాడు. నిశ్చయంగా ఆయన అంతర్యాల్లోని రహస్యాలను సయితం ఎరిగినవాడు. 44. కాగల కార్యాన్ని నెరవేర్చేందుకు దేవుడు మీరు పరస్పరం తలపడిన తరుణంలో వారిని మీ కళ్లకు తగ్గించి చూపాడు, మిమ్మల్ని వారి కళ్లకు తగ్గించి చూపాడు. కడకు సమస్త వ్యవహారాలు దేవుని వైపునకే మరల్చబడతాయి.

اللّٰهَ سَلَّمَ ؕ اِنَّهٗ عَلِيْمٌۢ بِذَاتِ
الصُّدُوْرِ ۝٤٣ وَ اِذْ يُرِيْكُمُوْهُمْ اِذِ
الْتَقَيْتُمْ فِيْٓ اَعْيُنِكُمْ قَلِيْلًا وَّيُقَلِّلُكُمْ
فِيْٓ اَعْيُنِهِمْ لِيَقْضِيَ اللّٰهُ اَمْرًا كَانَ
مَفْعُوْلًا ؕ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ۝٤٤ ع

---

సత్యం సత్యంగా, అసత్యం అసత్యంగా జనులకు తేటతెల్లం కావాలని దేవుడు కోరుతున్నాడు. ఈ పని ఆరంభంలో సందేశ ప్రధానమైన కృషిగా సాగుతుంది. సందేశ ప్రదాత స్పష్టమైన ఆధారాలతో, చాలా సూటిగా విషయాన్ని విడమరచి చెబుతాడు. సత్యాసత్యాలను విశ్లేషిస్తాడు. అయితే ఎట్టకేలకు ఈ సత్యాసత్యాలను పరిపూర్తి చేసే పనికోసం అసాధారణమైన సంఘటనలే అవసరమవుతాయి – అది దివి నుండి సంభవించే అద్భుతం కానివ్వండి, భువిపై జరిగే నిర్ణయాత్మకమైన సైనిక చర్య కానివ్వండి.

సిరియా నుండి వస్తున్న తమ వర్తక బృందానికి సహాయపడాలని మక్కా నుండి ఖురైషులు బయలుదేరారు. మదీనా నుండి ముస్లిములేమో వర్తక బిడారుపై దాడి చేయాలని బయలుదేరారు. కాని వర్తక బిడారు సుప్రసిద్ధ రహదారిని విడిచి పెట్టి సముద్ర తీరం గుండా మక్కావైపు సాగిపోయింది. కాగా; ఈ రెండు వర్గాలు మాత్రం 'బద్ర్'కు చేరుకుని ఎదురెదురయ్యాయి. దైవేచ్ఛ ప్రకారమే ఇలా జరిగింది. ఒకరింకొకరిని ఢీ కొనేలా చేసి విశ్వాసులకు విజయం ప్రసాదించటం జరిగింది. దైవప్రవక్త(స) సందేశ కార్యక్రమంలోని సత్యబద్ధత ప్రజలకు సుస్పష్టం అయింది. సత్యాన్వేషకులుగా ఉన్న వారికి ఈ విషయం బాగా సుబోధకం అయింది. ఇప్పటికీ మానసికంగా చిక్కుముడులలో ఉన్నవారు ఈ యుద్ధం తరువాత కూడా తమ

జీవన విధానంపైనే ఉండిపోయి తమ వినాశానికి తామే కారకులం అనిపించు కున్నారు.

బద్ర్‌లో ఖురైషు సైనికుల సంఖ్య అధికంగా ఉంది. ముస్లిములు గనక వారి సంఖ్యను తెలుసుకుంటే యుద్ధం చేయాలా? వద్దా? అనే విషయంపై విభేదించు కునేవారు. తత్ఫలితంగా కావలసిన కార్యం జరిగేది కాదు. దేవుడు సందర్భాన్ని బట్టి ఈ సంఖ్యను ఒక్కోసారి తగ్గించి, ఒక్కోసారి అధికంచేసి చూపాడు. అందువల్లనే ముస్లింలు వీరోచితంగా పోరాడటం సాధ్యమయింది. దేవుడు ఏదేని ఒక పనిని చేయగోరినపుడు ఈ విధంగానే తన తోడ్పాటును అందించి ఆ పనిని పూర్తి చేస్తాడు.

ప్రక్రియ (చర్య) సందర్భంగా ఎదురయ్యే పరిస్థితులన్నీ దేవుని తరఫుననే అయి ఉంటాయి. ఏ వ్యక్తి ఎలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాడో చూసేందుకే ఇదంతా.

45. ఓ విశ్వాసులారా! మీరు ఏ వర్గాన్న యినా మార్కొన్నప్పుడు నిలకడ చూపండి. దైవాన్ని అత్యధికంగా స్మరిం చండి–తద్వారా మీరు విజయం సాధించ వచ్చు. 46. దైవానికి, దైవప్రవక్తకు విధేయత చూపండి. పరస్పరం తగాదా పడకండి. తగాదాలకు తావిచ్చారంటే మీ శ్రేణుల్లో బలహీనత పొడసూపు తుంది. మీ ప్రభంజనం మందగిస్తుంది. ఓర్పు వహించండి. నిశ్చయంగా దేవుడు ఓర్పు వహించేవారికి తోడుగా ఉన్నాడు. 47. తమ నివాస గృహాల నుండి నిక్కుతూ, జనుల ముందు డాబును ప్రద ర్శిస్తూ బయలుదేరిన వారివలే అవ కండి. దైవమార్గంలో అడ్డంకులు సృష్టిం చటం వారి వైఖరి. నిజానికి వారి చేష్ట లన్నింటినీ దేవుడు దిగ్బంధం చేసి ఉంచాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا لَقِيتُمْ فِئَةً
فَٱثْبُتُوا۟ وَٱذْكُرُوا۟ ٱللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ
تُفْلِحُونَ ﴿٤٥﴾ وَأَطِيعُوا۟ ٱللَّهَ وَرَسُولَهُۥ
وَلَا تَنَٰزَعُوا۟ فَتَفْشَلُوا۟ وَتَذْهَبَ
رِيحُكُمْ ۖ وَٱصْبِرُوٓا۟ ۚ إِنَّ ٱللَّهَ مَعَ
ٱلصَّٰبِرِينَ ﴿٤٦﴾ وَلَا تَكُونُوا۟ كَٱلَّذِينَ
خَرَجُوا۟ مِن دِيَٰرِهِم بَطَرًا وَرِئَآءَ
ٱلنَّاسِ وَيَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ ۚ
وَٱللَّهُ بِمَا يَعْمَلُونَ مُحِيطٌ ﴿٤٧﴾

దైవసహాయంతోనే విజయం వరిస్తుంది. అయితే దైవ సహాయం ఊరకే అందదు. ముస్లిములు తాము చేయగలిగిందంతా చేసినపుడు మిగతా లోటు దేవుని తరఫున పూరించబడుతుంది. అలాగాకుండా అంతా దేవుడే చూసుకుంటాడులే అని గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే లక్ష్యం సిద్ధించదు.

ఇంతకీ చేయాల్సిందేమిటి? – ముస్లింలు చర్య గైకొనటంలో తమ తరఫున ముందంజ వేయరాదు. వారు తమ ఒనరులను బలోపేతం చేసుకుంటూ ఉండాలి. శత్రువు స్వయంగా తమపై దండెత్తి వచ్చే వరకూ వేగిర పడకూడదు. యుద్ధం అనివార్యమైనపుడు సహన స్థయిర్యాలతో శత్రువుకు ఎదురొడ్డి నిలబడాలి. కీలక ఘడియల్లో దైవనామస్మరణ చేసి ఆత్మ బలం పొందుతూ ఉండాలి. నాయకుని ఆదేశాలను శిరసావహిస్తూ సంఘటితంగా ఉండాలి. పరస్పర విభేదాలను మరచి కలసికట్టుగా ముందడుగు వేస్తూ శత్రువు గుండెల్లో దడ పుట్టించాలి. ఆగ్రహావేశాలకు లోనయ్యే బదులు సంయమనం పాటించాలి. విజయకేతనం ఎగురవేసే ఆత్రుతతో పొరపాట్లు చేయరాదు. తమ దృష్టి ఎల్లప్పుడూ ఆఖరి మజిలీపై ఉండాలి. తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆశ పడకూడదు. చేయాల్సింది ఇది. ఈ కట్టుదిట్టమైన ఏర్పాట్ల ఆచ్ఛాదనలోనే దైవసహాయం అందుతుంది.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ దేవుడు తెర వెనుక నుండే తాను చేయాల్సిందంతా చేస్తాడు. అందుకే ఆయన ముస్లిములకు ఏ సహాయం చేసినా ప్రయత్నాల (కారకాల, ఏర్పాట్ల) పరదాలో నుండి చేస్తాడు. ముస్లింలు తమ వంతు కృషి చేయకుండా, కనీస సన్నాహాలు కూడా చేసుకోకుండా చర్యకు దిగితే, లేదా వారు విభేదాలకు లోనైతే వారాశించిన దేవుని తోడ్పాటు ఎన్నటికీ అందదు.

ముస్లింలు ప్రత్యర్థికన్నా శక్తిమంతంగా ఉన్నప్పటికీ అవిశ్వాసుల మాదిరిగా వారెన్నడూ తమ బలంపై గర్వం ప్రదర్శించరాదు. అహంకారంతో అనుచితమైన ప్రకటనలు చేయరాదు.

48. అప్పుడు షైతాన్ వారికి వారి పనులను అందమైనవిగా చిత్రీకరించాడు. వాడిలా అన్నాడు : 'ఈ రోజు జనులలో ఎవడూ మిమ్మల్ని నిలువరించ లేడు. మీకు అండగా నేనున్నాను కదా!' కాని తీరా ఆ ఇరువర్గాల వారు ముఖాముఖి అయినప్పుడు, వాడు తన మడిమలపై వెనుతిరిగి పోయాడు. 'ఇక మీతో

وَاِذْ زَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ
وَقَالَ لَا غَالِبَ لَكُمُ الْيَوْمَ مِنَ النَّاسِ
وَاِنِّيْ جَارٌ لَّكُمْ ۚ فَلَمَّا تَرَآءَتِ
الْفِئَتٰنِ نَكَصَ عَلٰى عَقِبَيْهِ وَقَالَ اِنِّيْ

بَرِیْۤءٌ مِّنْكُمْ اِنِّیْۤ اَرٰی مَا لَا تَرَوْنَ
اِنِّیْۤ اَخَافُ اللّٰهَ ؕ وَاللّٰهُ شَدِیْدُ
الْعِقَابِ ﴿۴۸﴾ اِذْ یَقُوْلُ الْمُنٰفِقُوْنَ ع
وَالَّذِیْنَ فِیْ قُلُوْبِهِمْ مَّرَضٌ غَرَّ هٰۤؤُلَآءِ
دِیْنُهُمْ ؕ وَمَنْ یَّتَوَكَّلْ عَلَی اللّٰهِ فَاِنَّ
اللّٰهَ عَزِیْزٌ حَكِیْمٌ ﴿۴۹﴾

నాకెలాంటి పొత్తు లేదు. మీరు చూడని దానిని నేను చూస్తున్నాను. నాకు దేవుని పట్ల భయమేస్తోంది. దేవుడు చాలా కఠినంగా శిక్షించేవాడు’ అన్నాడు. 49. ఆ సమయంలో వంచనా శిల్ప నిష్ణాతులు, హృదయాలలో రోగం ఉన్నవారు ఇలా అన్నారు : ‘వీళ్ళను వీళ్ళ ధర్మం (దీన్) మోసపుచ్చింది.’ మరెవరయినా దైవాన్నే నమ్ముకుంటే, నిస్సందేహంగా దేవుడు గొప్ప శక్తిమంతుడు, వివేకవంతుడు.

---

మక్కాలోని ఇస్లాం వ్యతిరేకులు తమను తాము సత్యవంతులుగా, ప్రవక్త సహచరులను మిధ్యావాదులుగా భావించేవారు. దీనిపై వారెంత ధీమాగా ఉన్నారంటే, కాబాగృహం ముందు నిలబడి “దేవా! ఇరువర్గాలలో సత్యంపై ఎవరున్నారో వారికి విజయం ప్రసాదించు. అసత్యంపై ఉన్నవారిని అంతమొందించు” అని ప్రార్థించారు. జరిగింది కూడా అదే. అసత్య వాదులే అంతమయ్యారు. సత్యమే గెలిచింది. వారి నమ్మకం అసత్యమని రూఢీ అయింది. ఈ విధమైన నమ్మకం ఎల్లప్పుడూ షైతాన్ ప్రేరణ వల్లనే ఏర్పడుతుంది.

షైతాన్ మక్కా వారికి ఈ విధంగా ఉసిగొల్పాడు. మీరు చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రవక్తల (ఇబ్రాహీం, ఇస్మాయీల్)ను నమ్మేవారలు. కాగా; ముస్లింలు విశ్వసించే ప్రవక్త ఇంత వరకు ప్రజల చేత ప్రవక్తగా గుర్తింపు పొందలేదు. మీరు కాబా గృహానికి వారసులు. ముస్లిములు కాబా ఉన్న పుణ్య భూమి నుండి వెళ్ళగొట్టబడ్డారు. మీరు పూర్వీకులైన పుణ్యపురుషుల ఆచారాలను నిలబెట్టడానికి పోరాడుతున్నారు. ముస్లిములేమో పూర్వీకుల ఆచార సంప్రదాయాలను నిర్మూలించగోరుతున్నారు – మక్కావాసుల ఆంతర్యాలలో ఈ రకమైన ఆలోచనలను షైతాన్ రేకెత్తించి వారికి ఉత్తుత్తి నమ్మకం కలిగించాడు. తాము చేసేదంతా సరైనదని, తమకు దైవసహాయం ఎట్టి పరిస్థితిలోనూ అందుతుందని వారు అనుకున్నారు.

అదే సమయంలో వారు ప్రవక్త సహచరుల ద్విగుణీకృత ఉత్సాహాన్ని, తెగువను చూసి ఎద్దేవా చేశారు. ముస్లిములదంతా కేవలం మత పిచ్చి అనీ, వారు ఒకానొక వ్యక్తి (ప్రవక్త) చెప్పిన అందమైన మాటల్లో పడిపోయి ఇలా ఉన్మాదులుగా

తయారయ్యారని, అంతకు మించి వారి త్యాగాల వెనుక మరే వాస్తవమూలేదని తలపోశారు.

కాని తీరా ఇరు వర్గాలవారు మార్కొన్ననాడు, దైవసహాయం నిరంతరం అవతరించటం చూసి షైతాన్ తోకముడిచాడు. ఒకవైపు దైవసహాయంతో ముస్లింల ఆత్మ విశ్వాసం రెట్టించగా, మరో వైపు ఇస్లాం వ్యతిరేకుల తలబిరుసుతనం బెడిసి కొట్టింది. వారి మితి మీరిన ధీమా కాస్తా నీరుగారిపోయింది. ఎందుకంటే వారు షైతాన్ను నమ్ముకున్నారు. షైతాన్ వారిని విడిచి పలాయనం చిత్తగించాడు.

అల్లాహ్ను నమ్ముకున్నవారికి అల్లాహ్ తప్పకుండా తోడ్పడతాడు. అయితే అల్లాహ్ తోడ్పాటు అందేదెప్పుడు? విశ్వాసులు తమ వంతు ప్రయత్నం చేసిన మీదట అల్లాహ్పై పూర్తిగా భారం మోపినప్పుడు! ముస్లింల ఈ భరోసాను చూసి అవిశ్వాసులు వారిని పిచ్చివారి క్రింద జమకట్టేంతగా అల్లాహ్ను నమ్ముకున్నప్పుడు!!

50. (ఓ ప్రవక్తా!) దైవదూతలు ఈ తిరస్కారుల ప్రాణాలను వశపర్చు కుంటున్నప్పుడు నీవు చూడగలిగితే ఎంత బాగుండేది! వారు వారి చెంప లపై, నడుములపై వాయిస్తూ, ఇలా అంటారు : 'ఇక మండే అగ్ని యాతనను రుచి చూడండి. 51. ఇది మీరు స్వయంగా మీ చేజేతులా చేసి పంపుకున్న కర్మల ప్రతిఫలం. దేవుడు మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ తన దాసులకు అన్యాయం చేసేవాడు కాడు.' 52. వీళ్ల వ్యవహారం కూడా అచ్చం ఫిరౌనీయుల, వారి పూర్వీకుల మాదిరిగానే ఉంది. వారు కూడా దైవ సూచనలను తిరస్క రించారు. దేవుడు వారి పాపాల కార ణంగా వారిని పట్టుకున్నాడు. నిశ్చ యంగా దేవుడు మహాబలుడు. శిక్షించటంలో మహా కఠినుడు. 53. ఈ విధంగా ఎందుకు జరిగిందంటే,

وَلَوْ تَرٰٓى اِذْ يَتَوَفَّى الَّذِيْنَ كَفَرُوا ۙ
الْمَلٰٓئِكَةُ يَضْرِبُوْنَ وُجُوْهَهُمْ وَ
اَدْبَارَهُمْ ۚ وَ ذُوْقُوْا عَذَابَ
الْحَرِيْقِ ﴿٥٠﴾ ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ
وَ اَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ﴿٥١﴾ ۙ
كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَ الَّذِيْنَ مِنْ
قَبْلِهِمْ ؕ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ فَاَخَذَهُمُ
اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ اِنَّ اللّٰهَ قَوِيٌّ شَدِيْدُ
الْعِقَابِ ﴿٥٢﴾ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ لَمْ يَكُ
مُغَيِّرًا نِّعْمَةً اَنْعَمَهَا عَلٰى قَوْمٍ حَتّٰى

يُغَيِّرُوْا مَا بِاَنْفُسِهِمْ ۙ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌ
عَلِيْمٌ ﴿۵۳﴾ كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ
وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَذَّبُوْا بِاٰيٰتِ
رَبِّهِمْ فَاَهْلَكْنٰهُمْ بِذُنُوْبِهِمْ وَاَغْرَقْنَآ
اٰلَ فِرْعَوْنَ ۚ وَكُلٌّ كَانُوْا ظٰلِمِيْنَ ﴿۵۴﴾

దేవుడు ఏ జాతివారికయినా వర ప్రసాదాన్ని ఇచ్చినపుడు, ఆ జాతివారు స్వయంగా తమ స్థితిని మార్చుకోనంత వరకూ దేవుడు దానిని మార్చడు. నిశ్చయంగా దేవుడు అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. 54. వీళ్ల వ్యవహారం కూడా అచ్చం ఫిరౌనీయుల, వారి పూర్వీకుల మాదిరిగానే ఉంది. వారు కూడా తమ ప్రభువు సూచనలను అసత్యమంటూ త్రోసిపుచ్చారు. అందువల్ల మేము వారి పాపాలకు గాను వారిని అంతమొందించాము. ఇంకా మేము ఫిరౌనీయులను ముంచివేశాము. వారంతా దుర్మార్గులే.

---

వర ప్రసాదం యోగ్యతపై ఆధారపడి ఉంటుంది. జాతీయస్థాయిలో ఎవరికైనా ఏ వరప్రసాదాలు లభించినా అవి వాటి మనోమయ స్థితిని బట్టి ఉంటాయి. 'మనసు' అనేది వ్యక్తిలో ఉంటుంది గనక, ఈ విషయాన్ని వేరే మాటల్లో, సామూహిక బహుమానాలు వ్యక్తిగత స్థితిపై ఆధారపడి ఉంటాయని చెప్పవచ్చు. అంటే వ్యక్తుల స్థాయిలో జాతి ఏ స్థితిలో ఉంటే, దానికి తగ్గట్టుగానే దానికి సామూహిక బహుమానాలు వొసగబడతాయి. దీని భావం ఏమిటంటే ఏ సముదాయమైనా దేవుని వరప్రసాదాలకు నోచుకోవాలనుకుంటే, అది తన వ్యక్తుల అంతర్గత సంస్కరణకై తీవ్రంగా కృషి చెయ్యాలి. అలాగే ఏ జాతి అయినా తన సామూహిక వరాలు లాక్కోబడుతున్నాయని గ్రహించినపుడు అది స్వయంగా ఆ వరాల వెనుక పరుగెత్తే బదులు తన వ్యక్తుల దిద్దుబాటు కోసం పరుగులు తీయాలి. ఎందుకంటే వ్యక్తుల లోని చెడుగు మూలంగానే దాని వరప్రసాదాలు వెనక్కి తీసుకోబడ్డాయి. వ్యక్తుల శీలనిర్మాణం ద్వారానే అవి పునః ప్రాప్తమవుతాయి.

ఏ జాతి అయినా న్యాయానికి బదులు అన్యాయాన్ని అవలంబించినపుడు, వినయ వినమ్రతలకు బదులు తలబిరుసు వైఖరిని అనుసరించినపుడు హెచ్చరికగా దేవుని తరఫున ఆ జాతి ముందు సత్య ప్రకటన గావించబడుతుంది. ఈ ప్రకటన దేవుని తరఫున ఒక నిదర్శనం లాంటిది. దానిని శిరసావహించటం దైవాజ్ఞను

శిరసావహించటం వంటిది. దానిని శిరసావహించక పోవటం అంటే దైవాన్ని త్రోసిపుచ్చటం వంటిదే. దైవ సందేశం ఒక నిదర్శనం రూపంలో – చాలా స్పష్టంగా – ప్రజల ముందుకు వచ్చేసిన మీదట కూడా వారు దానిని తృణీకరిస్తే, వారు తప్పక శిక్షార్హులవుతారు. ఆ శిక్ష ఈ లోకంలోనే ఆరంభం కావచ్చు. కాని ప్రపంచంలో విధించబడే శిక్ష మరణానంతరం ఎదురయ్యే శిక్షకన్నా చాలా స్వల్పం.

మానవుడు అన్యాయం, అత్యాచారాల వైఖరిని అవలంబిస్తున్నప్పుడు తొలుత అతని కొరకు హెచ్చరికలు – సంకేతప్రాయంగా – బహిర్గతం అవుతాయి. అతను ఆ సంకేతాల ద్వారా గుణపాఠం నేర్చుకుంటే సరి. లేకుంటే అతను దేవుని నిర్ణయాత్మకమైన శిక్షకు గురికావటం తథ్యం.

55. నిశ్చయంగా దేవుని దృష్టిలో జీవ రాశులలోకెల్లా అత్యంత నీచమయిన వారు సత్యాన్ని త్రోసిపుచ్చేవారే. వారింక విశ్వసించరు. 56. (ప్రవక్తా!) ఇక నీవు ఒప్పందం చేసుకున్నవారు ; తరువాత వారు ప్రతిసారీ ఒప్పందాన్ని భంగపరుస్తారు. వారికి బొత్తిగా భయం లేదు. 57. వారు గనక రణరంగంలో నీకు ఎదురుపడితే, వారి వెనుక ఉన్నవారు సయితం చూసి పలాయనం చిత్తగించేలా వారిని దండించు – ఆ విధంగానయినా వారికి గుణపాఠం కలగవచ్చు. 58. ఒకవేళ ఏ జాతివారయినా వాగ్దాన భంగానికి పాల్పడ తారన్న అనుమానం నీకుంటే ఉభయ వర్గాల వారు సమాన స్థితిలో ఉండేలా – వారి ఒడంబడికను వారి వైపు విసిరికొట్టు. నిశ్చయంగా దేవుడు వెన్నుపోటు పొడిచే వారిని ఇష్టపడదు.

إِنَّ شَرَّ الدَّوَآبِّ عِنْدَ اللّٰهِ الَّذِيْنَ
كَفَرُوْا فَهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿٥٥﴾ اَلَّذِيْنَ
عٰهَدْتَّ مِنْهُمْ ثُمَّ يَنْقُضُوْنَ عَهْدَهُمْ
فِيْ كُلِّ مَرَّةٍ وَّهُمْ لَا يَتَّقُوْنَ ﴿٥٦﴾ فَإِمَّا
تَثْقَفَنَّهُمْ فِي الْحَرْبِ فَشَرِّدْ بِهِمْ مَّنْ
خَلْفَهُمْ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿٥٧﴾ وَ إِمَّا
تَخَافَنَّ مِنْ قَوْمٍ خِيَانَةً فَانْبِذْ إِلَيْهِمْ
عَلٰى سَوَآءٍ ۚ إِنَّ اللّٰهَ لَا يُحِبُّ
الْخَآئِنِيْنَ ﴿٥٨﴾

---

మదీనా యూదులు అంతిమ దైవప్రవక్త(స) దైవదౌత్యాన్ని నిరాకరించి, దేవుని దృష్టిలో అపరాధులయ్యారు. ఈ అపరాధానికి తోడుగా వాగ్దాన భంగం

మరొకటి. హిజ్రత్ అనంతరం దైవప్రవక్త(స)కి – యూదులకు మధ్య వ్రాతపూర్వకమైన ఒప్పందం ఒకటి జరిగింది. దాని ప్రకారం ఇరువర్గాలవారు ఒండొకరి వ్యవహారంలో తటస్థంగా ఉండాలి. కాని యూదులు రహస్యంగా బహుదైవారాధకులతో కుమ్మక్కు అయి దైవప్రవక్త(స)కు వ్యతిరేకంగా కుట్రలు పన్నసాగారు. వారి అవిశ్వాసానికి తోడుగా ఈ వాగ్దానభంగం అదనపు నేరం. అంటే వారు దైవప్రవక్తను నమ్మకపోగా, నమ్మకద్రోహానికి ఒడిగట్టారు. ఇలాంటి వారి కొరకు పరలోకంలో భయంకరమైన శిక్ష ఉంటుంది. దాంతోపాటు ప్రపంచంలో కూడా వారి పీచమణిచే కఠిన చర్యగైకొన వలసి ఉంటుంది.

ఒకవేళ ముస్లింలు ఏ జాతివారితోనైనా ఒడంబడిక చేసుకుని ఉంటే, వారు వాగ్దాన భంగానికి పాల్పడే అవకాశం ఉందన్న అనుమానంతో ఆ ఒడంబడికను రద్దు చేయదలిస్తే, అట్టి పరిస్థితిలో ఈ విషయం వారికి ముందుగా తెలియజేయాలి. అమీర్ ముఆవియాకు, రోమను పరిపాలకులకు మధ్య ఒకసారి ఒక నిర్ణీత గడువు కొరకు ఒప్పందం జరిగింది. ఒప్పందం గడువు సమీపిస్తున్నపుడు అమీర్ ముఆవియా తన సైన్యాన్ని సరిహద్దులపై మోహరించటం మొదలెట్టారు. ఒప్పందం ముగిసిన మరునాడు ఉదయమే రోము ప్రాంతంపై దాడి చేయాలన్నది ఆయన ఉద్దేశం. ఆ సమయంలో ప్రవక్త ప్రియసహచరుల్లో ఒకరైన హజ్రత్ అమ్ర్ బిన్ అన్‌బిస గుర్రంపై స్వారీ అయి అక్కడికి వచ్చి “అల్లాహు అక్బర్, ఒప్పందాన్ని పూర్తి చేయండి, ఒప్పందాన్ని భగ్న పరచకండి” అన్నారు. الله اکبر الله اکبر وفاءً لا غدر తరువాత ఆయన సైనికులకు దైవప్రవక్త(స) వారి హదీసును వినిపించారు.

من كان بينه وبين قوم عهد فلا يحلن عقدة ولا يشدها حتى ينقضى امدها او ينبذ اليهم على سواء

ఎవరైనా ఏదైనా జాతితో ఒడంబడిక జరిగి ఉన్నప్పుడు దాని ముడిని విప్పటం గానీ, కట్టడం గానీ చేయరాదు. ఒడంబడిక గడువు ముగిసేవరకూ యధాతథంగా ఉండాలి. లేదా సమాన స్థితిలో ఉండేలా ఒడంబడికను దాని వైపు విసరి కొట్టాలి. (ముస్నద్ అహ్మద్)

రెండవ పరిస్థితి : అవతలి పక్షంవారు చాలా స్పష్టంగా ఒడంబడికను ఉల్లంఘించినపుడు, వారికి తెలియజేయకుండానే చర్య గైకొనే అనుమతి ఉంటుంది. మక్కాయుద్ధం ఉపమానం ఇలాంటిదే. ఖురైషులు ప్రవక్త మిత్రపక్షమైన బనూఖుజాఅకు వ్యతిరేకంగా బనూబకర్‌తో కుమ్మక్కయి సైనిక చర్యలో పాల్గొన్నారు. ఆ విధంగా వారు హుదైబియా ఒప్పందాన్ని ఏకపక్షంగా ఉల్లంఘించారు. అందుకే దైవప్రవక్త(స) ఖురైషులకు ముందుగా తెలియపరచకుండానే వారికి వ్యతిరేకంగా సైనిక చర్య గైకొన్నారు.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا سَبَقُوا
إِنَّهُمْ لَا يُعْجِزُونَ ﴿٥٩﴾ وَأَعِدُّوا لَهُم
مَّا اسْتَطَعْتُم مِّن قُوَّةٍ وَمِن رِّبَاطِ
الْخَيْلِ تُرْهِبُونَ بِهِ عَدُوَّ اللَّهِ
وَعَدُوَّكُمْ وَآخَرِينَ مِن دُونِهِمْ لَا
تَعْلَمُونَهُمُ اللَّهُ يَعْلَمُهُمْ وَمَا
تُنفِقُوا مِن شَيْءٍ فِي سَبِيلِ اللَّهِ يُوَفَّ
إِلَيْكُمْ وَأَنتُمْ لَا تُظْلَمُونَ ﴿٦٠﴾ وَإِن
جَنَحُوا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ عَلَى
اللَّهِ إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦١﴾ وَإِن
يُرِيدُوا أَن يَخْدَعُوكَ فَإِنَّ حَسْبَكَ
اللَّهُ هُوَ الَّذِي أَيَّدَكَ بِنَصْرِهِ وَ
بِالْمُؤْمِنِينَ ﴿٦٢﴾ وَأَلَّفَ بَيْنَ
قُلُوبِهِمْ لَوْ أَنفَقْتَ مَا فِي الْأَرْضِ
جَمِيعًا مَّا أَلَّفْتَ بَيْنَ قُلُوبِهِمْ وَلَٰكِنَّ
اللَّهَ أَلَّفَ بَيْنَهُمْ إِنَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٦٣﴾

59. సత్యతిరస్కారులు, తాము పారిపోగలమని భావించరాదు. వారు ఎన్నటికీ దేవుణ్ణి లొంగదీసుకోలేరు. 60. మీరు వారిని ఎదుర్కొనేందుకు శాయశక్తులా మీ బలాన్ని సమకూర్చుకోండి. ప్రత్యేకంగా పోషించిన గుర్రాలను సిద్ధంగా ఉంచండి. తద్వారా దైవవిరోధులలో, మీ విరోధులలో, మీకు తెలియకుండా దైవానికి మాత్రమే తెలిసివున్న ఇతర విరోధులలో కూడా భయం ఉండటానికి. మీరు దైవమార్గంలో ఏం ఖర్చుచేసినా అది మీకు పూర్తిగా ఇవ్వబడుతుంది. మీకెలాంటి అన్యాయం జరగదు. 61. ఒకవేళ వారు సంధికి మొగ్గుచూపితే, నీవు కూడా దానికి సుముఖత చూపు. దేవునిపై భారం మోపు. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు. అన్నీ తెలిసిన వాడు. 62. ఒకవేళ వారు నిన్ను మోసగించదలిస్తే, నీకు దేవుడే చాలు. ఆయనే తన తోడ్పాటు ద్వారా, విశ్వాసుల ద్వారా నిన్ను బలోపేతం చేశాడు. 63. ఇంకా వారి హృదయాలను కలిపాడు. ఒకవేళ నీవు భూమండలంలో ఉన్నదంతా ఖర్చుచేసినా వారి హృదయాలను కలపలేకపోయేవాడివి. అయితే దేవుడు వారి మధ్య ఐకమత్యాన్ని సృజించాడు. నిశ్చయంగా ఆయన (తన ప్రణాళికా రచనలో) తిరుగులేనివాడు, వివేకవంతుడు.

---

ఇస్లాం దృష్టిలో బలప్రయోగం కన్నా బలప్రదర్శన ప్రధానం. అందుకే ముస్లింలు తమకు అవసరమైన బలాన్ని కూడగట్టుకోవాలని ఆదేశించబడింది.

అంటే ప్రత్యర్థి తమ యుద్ధసామగ్రిని, ఒనరులను చూసి ఎన్నడూ కయ్యానికి కాలుదువ్వకుండా ఉండాలి. ఇస్లాం కాలపు అవసరాలను, ప్రమాణాలను బట్టి శక్తిని సమకూర్చుకోమని అంటుంది. దీని అర్థం అవశ్యంగా యుద్ధం చేయమని కాదు. వారి సైనిక బలగాలను, ఆయుధాలను చూసి శత్రువు భయపడాలన్నదే దీని ముఖ్యోద్దేశం. ఇస్లాంను ఆయా కాలాల అవసరాలకు అనుగుణంగా సైద్ధాంతికంగా, క్రియాత్మకంగా కూడా బలోపేతం చేయటానికి తమ సంపదను వెచ్చించే వారికి దేవుడు ఎన్నోరెట్లు అధికంగా దాని ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

ఇస్లాం విజయరహస్యం అసలు రణతంత్రంలో లేదు, దాని నియమ నిబంధనల పరిచయంలోనే ఉంది. అందుకే ప్రత్యర్థులు సంధి కొరకు సిద్ధమైనపుడు ఏ మాత్రం సంకోచించకుండా అంగీకరించండి అని ఆదేశించబడింది. దానివల్ల జరిగే నష్టం కన్నా కలిగే ప్రయోజనం అధికం. నిర్యుద్ధ సంధి వల్ల శాంతియుత వాతావరణంలో ఇస్లాం సందేశ ప్రధానమైన కృషి మొదలవుతుంది. ఈ విధంగా ప్రశాంత పరిస్థితులు ఇస్లాం సైద్ధాంతిక పరివ్యాప్తికి దోహదపడతాయి.

ఇస్లాం స్వతహాగా ఒక అతి పెద్దశక్తి. ఏ వర్గ ప్రజలలో అయినా దైవభావన, పరలోక చింతన పూర్తి స్థాయిలో నాటుకుంటే, అనైక్యతకు, పరస్పర సంఘర్షణకు కారణభూతమయ్యే మానసిక చెడుగులన్నీ, వారి నుండి దూరమవుతాయి. తత్ఫలితంగా వారు పరస్పరం ఒక్కటవుతారు. ఐకమత్యం అతి పెద్దబలం అన్నది వాస్తవం. ఐకమత్యం ఉన్న వర్గం సంఖ్యా పరంగా చిన్నదైనా సరే, అది తన కన్నా పెద్ద సమూహంపై విజయం సాధిస్తుంది.

పరస్పర సంఘీభావం, ఐకమత్యం కష్టతరమైనదే. కాని ఏ వర్గమైనా దైవ సహాయానికి నోచుకోవాలంటే దాని వ్యక్తులు పరస్పరం సంగఠితంగా ఉండటం అవసరం.

64. ఓ ప్రవక్తా! నీకు అల్లాహ్‌యే చాలు. ఇంకా నీ వెంట ఉన్న విశ్వాసులు (చాలు). 65. ఓ ప్రవక్తా! విశ్వాసులను ధర్మయుద్ధానికై ప్రేరేపించు. మీలో గనక ఇరవైమంది ధైర్యస్థయిర్యాలు కలవారుంటే వారు రెండొందల మందిని ఓడిస్తారు. ఒకవేళ మీరు వందమంది ఉంటే వెయ్యి మంది తిరస్కారులపై ప్రాబల్యం వహి

يٰۤاَيُّهَا النَّبِيُّ حَسْبُكَ اللّٰهُ وَ مَنِ
اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِيْنَ ۞ يٰۤاَيُّهَا ع
النَّبِيُّ حَرِّضِ الْمُؤْمِنِيْنَ عَلَى
الْقِتَالِ ؕ اِنْ يَّكُنْ مِّنْكُمْ عِشْرُوْنَ
صٰبِرُوْنَ يَغْلِبُوْا مِائَتَيْنِ ۚ وَ اِنْ يَّكُنْ

స్తారు. ఎందుకంటే వారు అవగాహన లోపించిన జనులు. 66. ఇప్పుడు దేవుడు మీపై గల ఒత్తిడిని తగ్గించాడు. మీలో కొంత బలహీనత ఉన్న విషయాన్ని ఆయన పసిగట్టాడు. కనుక ఇప్పుడు మీలో వందమంది ధైర్య స్థయిర్యాలు గలవారుంటే, వారు రెండొందల మందిని జయించగలరు. ఒకవేళ వెయ్యిమంది ఉంటే వారు దైవాజ్ఞానుసారం రెండువేల మందిని జయిస్తారు. దేవుడు సహన స్థయిర్యాలు గల వారికి తోడుగా ఉంటాడు.

مِّنكُم مِّائَةٌ يَغْلِبُوا أَلْفًا مِّنَ الَّذِينَ
كَفَرُوا بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿٦٥﴾ الْآنَ
خَفَّفَ اللَّهُ عَنكُمْ وَعَلِمَ أَنَّ فِيكُمْ
ضَعْفًا ۚ فَإِن يَكُن مِّنكُم مِّائَةٌ صَابِرَةٌ
يَغْلِبُوا مِائَتَيْنِ ۚ وَإِن يَكُن مِّنكُم
أَلْفٌ يَغْلِبُوا أَلْفَيْنِ بِإِذْنِ اللَّهِ ۗ وَ
اللَّهُ مَعَ الصَّابِرِينَ ﴿٦٦﴾

---

విశ్వాసుల అల్ప సంఖ్య అవిశ్వాసుల అధిక సంఖ్యపై విజయానికి ఒక కారణం విశ్వాసుల్లో గల బుద్ధికుశలత అని చెప్పబడింది. కాగా; అవిశ్వాసులలో అవగాహనా మాంద్యం ఉంటుంది. అంటే విశ్వాసం(ఈమాన్) మూలంగా ఒక వ్యక్తికి దూరదృష్టి, వివేచన మెండుగా ప్రసాదించబడుతుంది. చీకటి గదిలో బల్బు వెలగటం లాంటిదే ఇది కూడా. విశ్వాసం వల్ల మనిషి ఆంతర్యం జ్యోతిర్మయం అవుతుంది. దాంతో అతను దైవమార్గాన్ని చూడగలుగుతాడు. దైవేచ్ఛను తొందరగా ఆకళింపు చేసుకోగలుగుతాడు.

విశ్వాసం (ఈమాన్) వల్ల మనిషి జీవన్మరణాల వాస్తవికతను అర్థం చేసుకుంటాడు. అసలు వస్తువు ప్రపంచం కాదని, అసలు వస్తువు పరలోకమని అతను తెలుసుకుంటాడు. ఈ విషయమే అతన్ని నిర్భయునిగా చేస్తుంది. అతను మృత్యువును స్వర్గలోక ద్వారంగా చూస్తాడు. విశ్వాసి అమరగతిని స్వర్గానికి వెళ్ళే దగ్గరి దారిగా భావిస్తాడు. దైవమార్గంలో ప్రాణం ఇవ్వటం అతనికి ప్రియమైన వస్తువు అవుతుంది. కాని అవిశ్వాసికి ఈ ప్రపంచమే స్వర్గం. తన స్వర్గంలోని అందాలను ఆస్వాదించటానికి అతను బ్రతికి ఉండాలనుకుంటాడు. అవిశ్వాసి జాతీయ భావాలననుసరించి పోరాడతాడు. విశ్వాసి స్వర్గలోకాన్ని ఆశించి పోరాడతాడు.

విశ్వాసి దైవానికి భయపడే వాడై ఉంటాడు. అతను పరలోక చింతన కలిగి ఉంటాడు. ఈ స్వభావం అతన్ని అన్ని రకాల నకారాత్మక భావాల నుండి పవిత్రంగా ఉంచుతుంది. అతను మంకుతనం, ద్వేషం, ప్రతీకారం, గర్వం వంటి వాటి నుండి

పైకి వచ్చి ఆలోచిస్తాడు. అవిశ్వాసి వ్యవహారం తద్భిన్నంగా ఉంటుంది. తత్ఫలితంగా అవిశ్వాసి గైకొనే చర్యలన్నీ నకారాత్మక భావాలకు లోబడి ఉంటాయి. కాగా; విశ్వాసి చర్యలు సకారాత్మకంగా ఉంటాయి. అవిశ్వాసి భావోద్రేకాలకు లోబడి అమలుపరచగా, విశ్వాసి వాస్తవిక దృష్టితో అమలు పరుస్తాడు. అవిశ్వాసి మనుషుల విరోధి అయి ఉంటాడు. విశ్వాసి మనుషుల్లోని చెడుకు విరోధి అయి ఉంటాడు. అవిశ్వాసి సంకుచిత స్వభావంతో వ్యవహారం చేస్తే, విశ్వాసి మాత్రం ఉదార స్వభావంతో వ్యవహరిస్తాడు.

వెయ్యి మందికి ప్రతిగా వంద మంది, రెండు వేల మందికి ప్రతిగా వెయ్యి మంది – ఈ పలుకులు యుద్ధం నేపథ్యంలో చెప్పబడినవి. ఒకరిద్దరు మనుషులున్నప్పుడు కూడా ఈ సూత్రాన్ని అన్వయించుకోవటం వివేకవంతం కాదు.

مَا كَانَ لِنَبِيٍّ أَنْ يَكُونَ لَهُ أَسْرَىٰ
حَتَّىٰ يُثْخِنَ فِي الْأَرْضِ ۚ تُرِيدُونَ
عَرَضَ الدُّنْيَا وَاللَّهُ يُرِيدُ الْآخِرَةَ ۗ
وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٦٧﴾ لَوْلَا كِتَابٌ مِنَ
اللَّهِ سَبَقَ لَمَسَّكُمْ فِيمَا أَخَذْتُمْ
عَذَابٌ عَظِيمٌ ﴿٦٨﴾ فَكُلُوا مِمَّا غَنِمْتُمْ
حَلَالًا طَيِّبًا ۚ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ
غَفُورٌ رَحِيمٌ ﴿٦٩﴾

67. రాజ్యంలో రక్తపాతంతో కూడిన యుద్ధం జరగనంత వరకూ యుద్ధఖైదీలను తన వద్ద ఉంచుకోవటం ఏ ప్రవక్తకూ శోభించదు. మీరు ప్రాపంచిక సాధన సంపత్తులపై మోజుపడుతున్నారు. కాని దేవుడు (మీ కోసం) పరలోకాన్ని కోరుకుంటున్నాడు. దేవుడు అపార శక్తిమంతుడు, వివేకవంతుడు. 68. ఒకవేళ దేవుని తరపున ముందునుండే ఒకటి లిఖించబడి ఉండకపోతే, మీరు అవలంబించిన దానికిగాను, మీకు కఠిన శిక్ష విధించబడేది. 69. కాబట్టి (యుద్ధ ప్రాప్తిగా) ఇప్పుడు మీరు సాధించుకున్న సొమ్మును తినండి. అది మీకు ధర్మ సమ్మతం, పరిశుద్ధం. దైవానికి భయపడండి. నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, కరుణించేవాడు.

---

బద్ర్ యుద్ధంలో ముస్లింలు 70 మంది హేమా హేమీలైన అవిశ్వాసులను వధించారు. దాంతో వారి సైనికులు చిందర వందరయ్యారు. అప్పుడు మరో 70మంది ఖైదీలుగా పట్టుకోబడ్డారు. ఖైదీలుగా పట్టుబడిన వారిలో అత్యధికులు

ఖురైష్ సర్దారులే. యుద్ధానంతరం ఆ ఖైదీల పట్ల ఎలా వ్యవహరించాలన్న ప్రశ్న ఉత్పన్నమయింది. నష్టపరిహారం తీసుకుని విడిచిపెట్టాలని చాలామంది సహాబా సూచించారు. నష్ట పరిహారం రూపంలో వచ్చిన సొమ్ముతో యుద్ధసామగ్రి కొనవచ్చని భావించటం జరిగింది. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి), హజ్రత్ సాద్ బిన్ ముఆజ్(రజి)లు ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఉమర్ (రజి) ఇలా అన్నారు: "ఓ దైవప్రవక్తా! ఈ ఖైదీలు అవిశ్వాసుల నాయకులు. ముష్రిక్కుల సర్దారులు, అంటే ఈ క్షణంలో శత్రువుల జుట్టు మన చేతుల్లో ఉంది. వీళ్ళను వధిస్తే శాశ్వతంగా శత్రువుల సమస్య సద్దుమణిగిపోతుంది" అన్నది ఆయన ఉద్దేశం. అయితే దైవప్రవక్త(స) మొదటి సలహానే అమలు పరిచారు.

తరువాత యుద్ధాన్ని సమీక్షించే వాక్యాలు అవతరించాయి. అందులో అల్లాహ్ నష్టపరిహారంగా వచ్చిన సొమ్మును ధర్మసమ్మతంగా ఖరారు చేస్తూనే, ఈ వైఖరిపై తన అయిష్టతను వ్యక్తం చేశాడు. నష్టపరిహారం తీసుకుని యుద్ధఖైదీలను విడిచి పెట్టడం పైకి దయార్ద్రతతో కూడిన వ్యవహారంగా ఉన్నప్పటికీ, అది దేవుని దీర్ఘకాలిక ప్రణాళికకు అనుగుణంగా లేదు. ఎందుకంటే అవిశ్వాసం, బహుదైవో పాసనల వేరు త్రెంచివేయాలన్నదే దైవాభిమతం. ఈ లక్ష్యం కొరకే దేవుడు ఖురైషుల సర్దారులందరినీ (అబూసుఫ్యాన్, అబూలహబ్ మినహా) బద్ర్ రణరంగంలో సమీకరించాడు. వారు పూర్తిగా ముస్లింలకు చేజిక్కే పరిస్థితులను కూడా సృష్టించాడు. ఆ నాయకులనే గనక ఆ సమయంలో అంతమొందించి ఉంటే, కుఫ్ర్, షిర్క్‌ల శక్తి అక్కడితోనే అణగారిపోయేది. కాని ఖురైషు సర్దారులను విడిచి పెట్టడం వల్ల వారు మళ్ళీ సంఘటితమై, తమ వ్యతిరేక ఉద్యమాన్ని ముందుకు నడిపారు.

మొత్తానికి యుద్ధఖైదీలను విడిచి పెట్టాలన్న నిర్ణయం రణనీతికి విరుద్ధమైనది. అది ముస్లింల పాలిట పెద్ద ఉపద్రవంగా మారేది. విడుదలైన ఆ లీడర్లు తమ జనులను ఒకత్రాటిపై తెచ్చి, ఇస్లాంకు వ్యతిరేకంగా విజృంభించేవారు. కాని దైవేచ్ఛ మరో విధంగా ఉంది. ముస్లింలకు విజయం ప్రసాదించాలని, శత్రువుల మెడలు వంచాలని దేవుడు నిర్ణయించాడు. అందుకే రణతంత్రంలో ముస్లింల వల్ల పొరపాట్లు జరిగినప్పటికీ ఖురైషులు ముస్లింలను ఓడించలేకపోయారు. చివరకు దేవుడు రాసిపెట్టినదే అయింది. ముస్లింలు గెలిచారు. ఇస్లాం ప్రాబల్యం వహించింది.

يٰۤاَيُّهَا النَّبِيُّ قُلْ لِّمَنْ فِيْۤ اَيْدِيْكُمْ مِّنَ
الْاَسْرٰۤى ۙ اِنْ يَّعْلَمِ اللّٰهُ فِيْ قُلُوْبِكُمْ

70. ఓ ప్రవక్తా! నీ చేతికి చిక్కిన ఖైదీలతో ఇలా అను : 'దేవుడు మీ మనసులలో ఏదన్నా మంచి ఉన్నట్లు గమనిస్తే మీ వద్ద నుండి పుచ్చుకున్న దానికన్నా

خَيْرًا يُؤْتِكُمْ خَيْرًا مِّمَّآ أُخِذَ مِنكُمْ وَيَغْفِرْ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٧٠﴾ وَإِن يُرِيدُوا خِيَانَتَكَ فَقَدْ خَانُوا اللَّهَ مِن قَبْلُ فَأَمْكَنَ مِنْهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٧١﴾

మేలైనదే ఆయన మీకు ఇస్తాడు. మిమ్మల్ని క్షమిస్తాడు. దేవుడు క్షమాశీలుడు, దయా శీలుడు. 71. ఒకవేళ వారు నీకు నమ్మక ద్రోహం చేసినట్లయితే, గతంలో వారు దేవుని పట్ల కూడా ద్రోహం తలపెట్టి ఉన్నారు. దానికి శాస్తిగానే దేవుడు వారిని నీ చెప్పుచేతల్లో ఉంచాడు. దేవుడు జ్ఞాన సంపన్నుడు, వివేకధనుడు.

---

బద్ర్ యుద్ధఖైదీల నుండి నష్టపరిహారం తీసుకుని విడిచి పెట్టడం ముస్లింల వల్ల జరిగిన ఒక పొరపాటు. అయితే ఖైదీల పట్ల ఇది ఓ నవజీవనం వంటిది. సత్య విరోధం కారణంగా వారు దాదాపు మృత్యువుకు చేరువయ్యారు. అలాంటి వారికి ఒక అవకాశం లభించింది. ఇస్లాం సందేశంపై, దానికి వ్యతిరేకంగా తాము అవలంబించిన దమన నీతిపై పునరాలోచించుకునేందుకు వీలు చిక్కింది. ఈ గడువు వారి స్వీయసంస్కరణకు దారి తెరిచింది.

ఇప్పుడు వారి ముందు రెండు అవకాశాలున్నాయి. ఒకటి: బద్ర్ రంగంలో తమకు కలిగిన పరాజయానికి గాను ప్రతీకారాగ్ని వారి హృదయాలలో ప్రజ్వలించ వచ్చు. ఫిదియా(నష్టపరిహారం) ఇచ్చిన కారణంగా వారికి కలిగిన అవమానానికి, నష్టానికిగాను ప్రతీకారం తీర్చుకోవాలన్న కోరిక వారిలో జనించవచ్చు. అట్టి పరిస్థితిలో వారు మళ్లీ అదే తప్పుచేసి, దైవాగ్రహానికి పాత్రులు కావచ్చు.

రెండవ పరిస్థితి: వారు బద్ర్ యుద్ధ మైదానంలో సంభవించిన అసాధారణ పరిణామాలపై ఆలోచించుకోవచ్చు. ముస్లింలు సంఖ్యాపరంగానూ, ఒనరుల దృష్ట్యాను బలహీనులుగా ఉన్నప్పటికీ విజయం వారినే ఎందుకు వరించింది? దీని అర్థం ఏమిటంటే దేవుడు ముస్లింలకు అండగా ఉన్నాడేగాని, ఖురైషులకు అండగా లేడు. ఈ రెండవ ఆలోచన గనక వారి ఆంతర్యంలో నాటుకుంటే, వారు తమ పాత వైఖరిని మార్చుకుని, ఇస్లాం ధర్మాన్ని అవలంబించవచ్చు. తద్వారా తాము ఇహపరాలలో దేవుని బహుమానాలకు అర్హులు కావచ్చు.

ఖురైషులలో ఈ ఆలోచన జాగృతమయిందన్న దానికి చరిత్రే సాక్షి. వారిలో కొందరు త్వరగా, మరి కొందరు ఆలస్యంగానయినా ఇస్లాంలో ప్రవేశించారు. హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ ఖైదీగా ఉన్నప్పుడే ఇస్లాం స్వీకరించారు. మరి కొంత మంది తరువాత ఇస్లాంలోకి వచ్చారు. వారు దురభిమానం దృష్టిలో

పరాభవం పాలైనప్పటికీ దేవుని దృష్టిలో గౌరవం పొందారు. వారు ప్రాపంచిక నష్టాన్ని భరించి పారలౌకిక ప్రయోజనం పొందారు.

ఖైదీలను విడిచిపెట్టి తాము పొరపాటు చేశామని ముస్లింలు భావించారు. విడుదలైన యుద్ధఖైదీలు తమకు వ్యతిరేకంగా కుట్రలు పన్ని మళ్ళీ విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడతారని, ఇస్లాం ధర్మానికి హాని కలిగిస్తారని ముస్లింలు కీడు శంకించారు. అయితే ఖుర్ఆన్ ఈ కీడెంచటానికి అంతగా ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఎందుకంటే కేవలం సత్యం కొరకు ప్రబలే ఉద్యమం సాధారణమైన మానవ ఉద్యమమై ఉండదు. అదొక దైవిక వ్యవహారం. దాని వెనుక దేవుడు ఉంటాడు. దేవునితో పోరాడటం ఎవరి తరమూ కాదు.

72. నిశ్చయంగా విశ్వసించి, వలస పోయినవారు, తమ ధన ప్రాణాలతో పోరాడినవారు, వారికి ఆశ్రయమిచ్చి సహాయపడినవారు – వారంతా పర స్పరం స్నేహితులు. కాని ఎవరయితే విశ్వసించి నప్పటికీ వలసపోలేదో, వారు తమ స్వస్థలాలను వదలి మీ వద్దకు రానంత వరకూ వారితో మీకెలాంటి స్నేహబంధం ఉండదు. అయితే ధార్మిక వ్యవహారంలో వారెప్పుడు మీ సహాయం కోరినా మీరు వారికి తప్పనిసరిగా సహాయం చేయాలి. కాని మీతో ఒడంబడిక చేసుకుని ఉన్న వారికి వ్యతిరేకంగా మాత్రం సహాయ పడకూడదు. మీ కార్యకలాపాలన్నింటినీ దేవుడు చూస్తూనే ఉన్నాడు. 73. సత్య తిరస్కారులు ఒండొకరికి స్నేహితులు. మీరు కూడా ఇలాగే వ్యవహరించకపోతే భువిలో ఉపద్రవం జనిస్తుంది. పెద్ద కల్లోలమే ప్రబలుతుంది.

إِنَّ الَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا
بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ فِي سَبِيلِ اللَّهِ وَ
الَّذِينَ آوَوا وَّنَصَرُوا أُولَٰئِكَ بَعْضُهُمْ
أَوْلِيَاءُ بَعْضٍ ۚ وَالَّذِينَ آمَنُوا وَلَمْ
يُهَاجِرُوا مَا لَكُم مِّن وَلَايَتِهِم مِّن
شَيْءٍ حَتَّىٰ يُهَاجِرُوا ۚ وَإِنِ
اسْتَنصَرُوكُمْ فِي الدِّينِ فَعَلَيْكُمُ النَّصْرُ
إِلَّا عَلَىٰ قَوْمٍ بَيْنَكُمْ وَبَيْنَهُم مِّيثَاقٌ ۗ وَ
اللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝ وَالَّذِينَ
كَفَرُوا بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ ۚ إِلَّا
تَفْعَلُوهُ تَكُن فِتْنَةٌ فِي الْأَرْضِ وَفَسَادٌ
كَبِيرٌ ۝

---

సాధారణంగా ఒక వ్యక్తి మరో వ్యక్తికి సహాయ పడతాడంటే, దానికి కారణం, ఆ వ్యక్తి ఇతని కుటుంబీకుడో, వంశస్థుడో లేక తన సమూహానికి చెందినవాడో

అయి ఉండటమే. కాని హిజ్రత్ తరువాత మదీనాలో రూపొందిన సమాజం ధార్మిక సౌభ్రాత్రం ఆధారంగా రూపొందినది. మదీనా వారు తమ నివాస గృహాలను మక్కావారికి ధార్మిక అనుబంధం కారణంగా ఇచ్చారు. తమ ఇల్లూ వాకిలిని వదలి మదీనా వచ్చిన వారు కూడా అల్లాహ్ కోసం, పరలోకం కోసం వచ్చారు. దూరప్రదేశం నుండి వచ్చిన తమ అపరిచిత సోదరులకు తమ సిరిసంపదలలో, తమ ఆస్తి పాస్తులలో భాగం కల్పించిన వారు కూడా దైవప్రీతి కోసమే కల్పించారు. దేవుడు పరలోకంలో తమకు స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడని ఆశించి మరీ ఈ పని చేశారు.

అది కుటుంబం, వంశం ఆధారంగా ఉనికిలోనికి వచ్చిన సమాజం కాదు, అది విశ్వాసం(ఈమాన్), ఇస్లాంల ఆధారంగా రూపొందిన సమాజం! వారు ప్రాపంచిక ప్రయోజనాలను ఆశించి పరస్పరం సహాయం చేసుకోలేదు, వారు పారలౌకిక సాఫల్యాన్ని ఆశించి పరస్పరం సహాయ సహకారాలందించుకున్నారు. వారు ఒకరింకొకరికి ఇచ్చిపుచ్చుకునే వారు. అయితే స్వార్థబుద్ధితో కాకుండా దేవుని వద్ద బహుమానం పొందాలన్న ఆకాంక్షతోనే ఈ లావాదేవీలు జరిపేవారు. కుటుంబ సంబంధాల, వర్గ సంబంధాల ప్రాతిపదికపై కాకుండా కేవలం సత్యం ప్రాతిపదికపై, ధార్మిక అనుబంధంపై ఏర్పడే సమాజమే సిసలైన ఇస్లామీయ సమాజం.

ఒక ముస్లిం మరో ముస్లిం నుండి సత్యం విషయంలో సహాయం కోరినపుడు అతనికి అవశ్యంగా సహాయపడాలి. ముస్లింలలో గనక ఈ పరస్పర సహాయ సహకారాల భావన లేకుంటే దుష్టులు బలహీన ముస్లింలను వేధిస్తారు. అట్టి పరిస్థితిలో దుర్మార్గుల మధ్యన ఉంటూ వారు తమ విశ్వాసాన్ని కాపాడుకోవటం దుర్లభమై పోతుంది. సత్య వ్యతిరేకులు తమ సహచరులకు తోడ్పడటంలో కడు దురభిమానంతో వ్యవహరిస్తున్నప్పుడు సత్యాన్ని అవలంబించే తమ సోదరులకు ఎందుకు తోడ్పడకూడదు?

'హిజ్రత్' (వలస, ప్రస్థానం) స్వర్గానికి ద్వారం వంటిది. ఒక దాసుడు దేవుడు ఇష్టపడని ఒక ప్రదేశాన్ని విడిచి పెట్టి దేవునికి ఇష్టమైన ప్రదేశానికి వెళ్ళాడంటే, అతను స్వర్గం కాని దానిని వదలి స్వర్గంలో ప్రవేశించాడు.

74. ఎవరు విశ్వసించి హిజ్రత్ చేశారో, దైవమార్గంలో పోరాటం సాగించారో, మరెవరయితే (ముహాజిర్లకు) ఆశ్రయమిచ్చి ఆదుకున్నారో – ఇలాంటివారే నిజమయిన విశ్వాసులు. వారికి క్షమాభిక్షతో పాటు, గౌరవ ప్రదమయిన జీవనోపాధి

وَالَّذِينَ آمَنُوا وَهَاجَرُوا وَجَاهَدُوا فِي
سَبِيلِ اللَّهِ وَالَّذِينَ آوَوا وَّنَصَرُوا
أُولَٰئِكَ هُمُ الْمُؤْمِنُونَ حَقًّا لَّهُم
مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٧٤﴾ وَالَّذِينَ

కూడా ఉంటుంది. 75. మరెవరయితే తరువాతి కాలంలో విశ్వసించి, హిజ్రత్ చేశారో, మీతో కలసిపోరా డారో – వారూ మీలోని వారే. కాని దైవ గ్రంథం ప్రకారం రక్త సంబంధీకులు పర స్పరం ఎక్కువ హక్కుదారులు. నిశ్చ యంగా దైవానికి ప్రతిదీ తెలుసు.

اٰمَنُوْا مِنْۢ بَعْدُ وَهَاجَرُوْا وَجٰهَدُوْا
مَعَكُمْ فَاُولٰٓئِكَ مِنْكُمْ ۚ وَاُولُوا
الْاَرْحَامِ بَعْضُهُمْ اَوْلٰى بِبَعْضٍ فِيْ
كِتٰبِ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝٧٥

---

దైవాన్ని విశ్వసించటమంటే దైవం కొరకు, దైవం మెచ్చిన జీవితం గడపాలని నిర్ణయించుకోవటమే. ఇలాంటి వారు తరచూ దైవాన్ని కాదని ఇతరత్రా వాటి కోసం జీవించే వారి కొరకు అపరిచితులైపోతారు. ఈ అపరిచితం ఒక్కోసారి ఎంతగా పెరిగిపోతుందంటే, స్వస్థలం వదలి పోవలసిన అగత్యం ఏర్పడుతుంది. పరిసరాలలో ఉన్న వారి వ్యతిరేకత వల్ల బ్రతుకు దుర్భరం అవుతుంది. జీవితాంతం కష్టాలకు ఎదురీత సాగించవలసి వస్తుంది. ఇలాంటి వారే దేవుని దృష్టిలో సిసలైన విశ్వాసులు. ఆ తరువాతి స్థానం దైవధర్మం కోసం సర్వస్వాన్ని అర్పించిన వారికి అండగా నిలిచే త్యాగధనులది. వారు తమ వద్ద ఉన్న దానిని ఈ ముహాజిర్ ముస్లింల కోసం అర్పించటానికి సిద్ధపడతారు.

దీనిని బట్టి తెలిసేదేమిటంటే నిజమైన ముస్లిం కావటానికి మనిషి రెండింటిలో కనీసం ఏదోఒకటి నిరూపించుకోవాలి. మనిషి ఇస్లాం కొరకు తన సర్వస్వాన్నీ అర్పించటానికి సిద్ధపడాలి. విశ్రాంతితో కూడిన జీవితం అవిశ్రాంత జీవితంగా మారిపోవటాన్ని సంతోషంగా భరించాలి. రెండవది: దైవధర్మం కోసం తమ దగ్గర ఉన్నదంతా వదలి వచ్చిన వారిని ఆదుకోవటమైనా చేయాలి. అవసరమైతే తమ సంపదలో, తమ ఆస్తిపాస్తుల్లో సయితం వారిని భాగస్థులుగా చేసుకోవాలి – సిసలైన విశ్వాసం ఎవరికైనాసరే వలసపోవటం ద్వారానైనా ప్రాప్తిస్తుంది లేదా సహాయకుడు కావటం ద్వారానైనా సిద్ధిస్తుంది.

ఇలాంటి ఇరువర్గాల వారికే దేవుని వద్ద మన్నింపు ఉంది, మేలైన జీవనోపాధి ఉంది. పరలోకంలో లభించే స్వర్గం ఎంతో పవిత్రమైనది, పరిశుద్ధమైనది. అదొక సంపూర్ణమైన లోకం. సంపూర్ణలోకంలో వసింపజేయబడేవారు కూడా ఆ సంపూర్ణతను సంతరించుకోవాలి. ఒక మనిషి తన మానవ సహజమైన దౌర్బల్యం కారణంగా సంపూర్ణతను సంతరించుకోలేడు. అయితే పైన పేర్కొనబడిన రెండు ప్రమాణ నికషాలలో మనిషి ఏ ఒక్క దానిని నిరూపించుకున్నా దేవుడు ఆ లోటును పూరించి దేవుడతనికి స్వర్గంలో స్థానం కల్పిస్తాడు. ఇది దేవుని వాగ్దానం.

ధార్మిక ప్రాతిపదికపై సోదరబంధం ఏర్పడిన వారికి సహాయం చేయటం చాలా అవసరం. అయితే దాని ప్రభావం రక్త సంబంధాల హక్కులపై, వారసత్వ ఆస్తి పంపకాలపై పడకుండా జాగ్రత్త వహించాలి. దేవుడు తన గ్రంథంలో కుటుంబీకుల కోసం, వారసుల కోసం నిర్ధారించిన శాసనం ఎట్టి పరిస్థితిలోనూ అమలు కావలసిందే.

## 9. అత్ తౌబా
## (పశ్చాత్తాపం)

1. మీరు ఒడంబడిక చేసుకున్న బహు దైవోపాసకులతో ఇకమీదట ఎలాంటి పొత్తు ఉండబోదని దేవుని తరఫున, దైవప్రవక్త తరఫున స్పష్టంగా ప్రకటించ బడుతోంది. 2. కనుక మీరు రాజ్యంలో నాలుగు మాసాల వరకూ  నిరాటం కంగా తిరుగాడండి. తెలుసుకోండి! మీరు దేవుణ్ణి అశక్తుణ్ణి చేయలేరు. దేవుడు సత్యతిరస్కారులను పరాభవం పాల్జే స్తాడు. 3. దేవుని తరఫున, దైవప్రవక్త తరఫున పెద్ద హజ్జ్ దినాన ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించబడునదే మనగా;  దేవుడు మరియు దైవప్రవక్త బహు దైవారాధకుల రక్షణకు బాధ్యత వహించరు. మీరు గనక పశ్చాత్తాప పడితే అది మీకే మంచిది. ఒకవేళ మీరు పెడసరి వైఖరిని అవలంబిస్తే మీరు దేవుణ్ణి లొంగదీసుకోలేరన్న సంగతిని తెలుసుకోండి. (ప్రవక్తా!) సత్య తిరస్కా రులకు బాధాకరమయిన యాతన ఉందనే శుభవార్తను వినిపించు.

بَرَآءَةٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖۤ اِلَى الَّذِيْنَ
عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ ۝ فَسِيْحُوْا فِى
الْاَرْضِ اَرْبَعَةَ اَشْهُرٍ وَّاعْلَمُوْۤا
اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ۙ وَاَنَّ اللّٰهَ
مُخْزِى الْكٰفِرِيْنَ ۝ وَاَذَانٌ مِّنَ اللّٰهِ وَ
رَسُوْلِهٖۤ اِلَى النَّاسِ يَوْمَ الْحَجِّ الْاَكْبَرِ
اَنَّ اللّٰهَ بَرِىْٓءٌ مِّنَ الْمُشْرِكِيْنَ ۙ
وَرَسُوْلُهٗ ؕ فَاِنْ تُبْتُمْ فَهُوَ خَيْرٌ لَّكُمْ
وَاِنْ تَوَلَّيْتُمْ فَاعْلَمُوْۤا اَنَّكُمْ غَيْرُ
مُعْجِزِى اللّٰهِ ؕ وَبَشِّرِ الَّذِيْنَ كَفَرُوْا
بِعَذَابٍ اَلِيْمٍ ۝ اِلَّا الَّذِيْنَ عٰهَدْتُّمْ
مِّنَ الْمُشْرِكِيْنَ ثُمَّ لَمْ يَنْقُصُوْكُمْ شَيْـًٔا

4. అయితే మీతో ఒడంబడిక చేసుకున్న బహుదైవారాధకులు గనక మీకు ఎలాంటి హాని కలిగించకుండా, మీకు వ్యతిరేకంగా ఎవరికీ తోడ్పడకుండా ఉంటే వారి ఒడంబడికను వ్యవధి పూర్తయ్యేవరకూ కొనసాగించండి. నిశ్చయంగా దేవుడు భక్తి పరాయణులను ప్రేమిస్తాడు.

وَلَمْ يُظَاهِرُوا عَلَيْكُمْ أَحَدًا فَأَتِمُّوا إِلَيْهِمْ عَهْدَهُمْ إِلَىٰ مُدَّتِهِمْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَّقِينَ ﴿٤﴾

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి నివసించటానికి ఇవ్వబడిన అవకాశం, అదేదో హక్కుగా కాదు. పరీక్షించే నిమిత్తమే అతనికి అవకాశం కల్పించబడింది. దేవుడు తాను కోరినంత కాలం ఎవరినైనా ఈ భూమిపై ఉంచగలడు. ఆయన జ్ఞానం ప్రకారం అతని పరీక్షా గడువు ముగియగానే, అతనిపై మృత్యువును విధించి, ఈ ప్రపంచం నుండి అతన్ని లేపుకోవటం జరుగుతుంది.

ఇదే వ్యవహారం ప్రవక్త పిలుపును అందుకున్న వారి పట్ల మరో రూపంలో జరుగుతుంది. ప్రవక్త తాను పంపబడిన జనసముదాయంపై కడదాకా సత్య సాక్ష్యం ఇస్తాడు. ప్రవక్త తన సందేశ కార్యాన్ని పూర్తి చేసిన తరువాత కూడా విశ్వసించని వారు దేవుని ధరణిపై బ్రతికి ఉండే హక్కును కోల్పోతారు. ఎందుకంటే వారు పరీక్షించే నిమిత్తం ఇక్కడ వసింపజేయబడ్డారు. దైవప్రవక్త బాధ్యత నెరవేరిన మీదట పరీక్షా వ్యవధి పూర్తయింది. మరలాంటప్పుడు జీవించే హక్కు దేని కొరకు? ఈ కారణంగానే దైవప్రవక్తల పని పూర్తయిన తరువాత వారిపై ఏదోఒక ప్రాణాంతక విపత్తు వస్తుంది. తద్వారా వారు రూపుమాపబడతారు.

మహాప్రవక్త(స) పిలుపును విన్నవారి పట్ల కూడా ఇదే వ్యవహారం జరిగింది. అయితే వారిపై ఆకాశం నుండి ఎలాంటి విపత్తు రాలేదు. తొలుత వారికి దివ్యఖుర్ఆన్ మహత్తర శైలి ద్వారా, దైవ ప్రవక్త(స) గారి ఉత్తమ గుణగణాల ద్వారా వారికి సందేశం అందజేయటం జరిగింది. ఆ తరువాత ఏకేశ్వరోపాసకులకు మక్కా బహుదైవారాధకులపై ప్రాబల్యం వొసగి కార్యక్రమం పూర్తి చేయబడింది. ఇంత జరిగిన తరువాత కూడా వారిలో కొందరు తమ తిరస్కార వైఖరిపై పాతుకుపోయి, నిరంతరం వాగ్దాన భంగానికి, నమ్మక ద్రోహానికి పాల్పడుతుండటం వల్ల అల్టిమేటం ఇవ్వవలసి వచ్చింది – నాలుగు మాసాలలోగా మీరు దిద్దుబాటు చేసుకుంటే సరి, అన్యథా ముస్లింల ఖడ్గాల వేటు మీపై పడనున్నదని ప్రకటన గావించబడింది.

అయితే ఈ వ్యవహారమంతా భయభక్తుల నియమాన్ని అనుసరించే చేయబడింది తప్ప జాతీయ రాజకీయ సూత్రాన్ని అనుసరించి మాత్రం కాదు – ముష్రిక్కులకు సహేతుకంగా హెచ్చరిక చేయబడింది. ఆలోచించుకునేందుకు కొన్ని మాసాల వ్యవధి కూడా ఇవ్వబడింది. పశ్చాత్తాపపడి, దేవుని అనుగ్రహాలకు నోచుకున్న దాసులలో చేరడానికి ఆఖరి ఘడియ వరకు ద్వారం తెరచి ఉంచబడింది. ఒడంబడికను భగ్నం చేయకుండా ఉండిన తెగలకు ఈ వ్యవహారం నుండి మినహాయింపు కూడా యివ్వబడింది.

5. ఇక నిషిద్ధ మాసాలు గడచిన తరువాత ముష్రిక్కులు ఎక్కడ కనబడితే అక్కడే సంహరించండి. ఎక్కడ తారసపడితే అక్కడే వారిని పట్టుకోండి. వారిని ముట్టడించండి. ప్రతి చోటా వారి కోసం మాటేసి కూర్చోండి. తరువాత వారు గనక పశ్చాత్తాపపడితే, నమాజ్‌ను స్థాపిస్తే, జకాత్‌ని చెల్లిస్తే వారి దారిన వారిని పోనివ్వండి. దేవుడు క్షమాశీలి, దయాశీలి. 6. ఒకవేళ బహుదైవారాధకులలోని ఏ వ్యక్తి అయినా నీ శరణు కోరితే, అతను దైవవాక్కును వినగలందులకు అతనికి ఆశ్రయం కల్పించు. ఆ తర్వాత అతన్ని సురక్షితంగా అతని గమ్యస్థానానికి చేర్చాలి. ఎందుకంటే వారు తెలియనివారు.

فَإِذَا انْسَلَخَ الْأَشْهُرُ الْحُرُمُ فَاقْتُلُوا
الْمُشْرِكِينَ حَيْثُ وَجَدْتُمُوهُمْ وَ
خُذُوهُمْ وَاحْصُرُوهُمْ وَاقْعُدُوا لَهُمْ
كُلَّ مَرْصَدٍ ۚ فَإِنْ تَابُوا وَ أَقَامُوا
الصَّلَاةَ وَ آتَوُا الزَّكَاةَ فَخَلُّوا
سَبِيلَهُمْ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ ﴿٥﴾
وَإِنْ أَحَدٌ مِنَ الْمُشْرِكِينَ اسْتَجَارَكَ
فَأَجِرْهُ حَتَّىٰ يَسْمَعَ كَلَامَ اللَّهِ ثُمَّ أَبْلِغْهُ
مَأْمَنَهُ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَا يَعْلَمُونَ ﴿٦﴾ ع

---

నాలుగు మాసాల గడువు ముగిసిన తరువాత ఆదేశించబడిన యుద్ధం మామూలు యుద్ధం కాదు. దైవ శాసనానుసారం దైవప్రవక్తను ధిక్కరించిన పర్యవసానంగా విధించబడిన శిక్ష యిది. సందేశ కార్యం పరిపూర్తి అయిన తరువాత కూడా వారు దైవప్రవక్తను త్రోసిపుచ్చి తమ ముందు రెండే రెండు అవకాశాలు మిగుల్చుకున్నారు – వారికి మరణ దండన అయినా విధించబడాలి లేదా వారు ఇస్లాంలోకి ప్రవేశించటమైనా చేయాలి. ఇది తప్ప మార్గాంతరం లేదు. దేవుని ఈ ప్రత్యేక శాసనం ప్రవక్త పిలుపును అందుకున్న వారికే వర్తిస్తుంది. సామాన్య జనులకు ఇది వర్తించదు. అయినప్పటికీ ఈ ఆదేశం వెంటనే అమలు పరచబడలేదు.

ఆఖరి దశలో మరో నాలుగు మాసాల గడువు కూడా ఇవ్వబడింది.

ప్రతీకారానికి క్షమాభిక్ష పెట్టడం తెలీదు. ప్రతీకారేచ్ఛతో చర్య గైకొన్నవాడు ప్రత్యర్థిని అవమానించి, సర్వ నాశనం చేసినపుడే శాంతిస్తాడు. అయితే అరబ్బు ముష్రిక్కులకు వ్యతిరేకంగా గైకొనబడిన చర్య ప్రతీకార భావంతో కూడినది కాదు, అది యదార్ధ దృష్టితో గైకొనబడినది. అందుకే ఇంత తీవ్రమైన అల్టిమేటం ఇవ్వబడినప్పటికీ ఆఖరి నిమిషం వరకూ వారికి ఇస్లాంను అవలంబించి శిక్ష నుండి తప్పించుకునే అవకాశం యివ్వబడింది. ఒకరి పశ్చాత్తాపం స్వీకార యోగ్యం అవటానికి రెండు షరతులు నెరవేరితే సరిపోతుంది – నమాజ్ మరియు జకాత్.

యుద్ధ సందర్భంగా ఎవరైనా, నేను ఇస్లాంను అర్థం చేసుకోదలిచాను అని అంటే, అతనికి భద్రత కల్పించి తమ బస్తీకి వచ్చే అవకాశం కల్పించాలని ముస్లింలకు ఆజ్ఞాపించబడింది. ఇస్లాం సందేశాన్ని అతనికి క్షణ్ణంగా వివరించాలి. అప్పటికీ అతను ఇస్లాంను స్వీకరించకపోయినప్పటికీ అతనిని సురక్షితంగా అతని స్థావరానికి చేర్చాలి. అతను ఇస్లాంను అంగీకరించకపోయినంత మాత్రాన అతన్ని వధించ కూడదు. ఒక వ్యక్తి రక్షణలో ఉన్నప్పుడు అతనిపై చేయిచేసుకోవటం ధర్మ సమ్మతం కాదు.

యుద్ధ సమయంలో శత్రువుకు ఇటువంటి వెసులుబాటు కల్పించటం సున్నితమైన విషయం. ఎందుకంటే శత్రు వర్గానికి చెందిన వ్యక్తి గూఢచర్యం కొరకు ముస్లింల శిబిరాల్లోకి రావచ్చు. వారి సేనా రహస్యాలను తెలుసుకోవచ్చు. అయినప్పటికీ ఇస్లాం దృష్టిలో సందేశ పరిచయ కార్యక్రమానికి గల అసాధారణమైన ప్రాముఖ్యత దృష్ట్యా ఈ ప్రమాదాన్ని సయితం లెక్కచేయకుండా ద్వారం తెరచి ఉంచటం జరిగింది.

7. దేవునితోనూ, దైవప్రవక్తతోనూ బహు దైవారాధకులకు ఒప్పందం ఏమిటి? అది ఏ విధంగా సమంజసం? కాకపోతే మస్జిదె హరామ్ వద్ద మీతో ఒప్పందం జరిగి ఉన్నవారు, మీతో సజావుగా వ్యవహరించినంత వరకూ మీరూ వారితో సజావుగానే వ్యవహరించండి. నిశ్చయంగా దేవుడు దైవభీతిపరులను ఇష్ట పడతాడు. 8. అసలు వారితో పొత్తు ఎలా కుదురుతుంది? వారికి మీపై ఏ కాస్త

كَيْفَ يَكُوْنُ لِلْمُشْرِكِيْنَ عَهْدٌ عِنْدَ
اللّٰهِ وَ عِنْدَ رَسُوْلِهٖٓ اِلَّا الَّذِيْنَ
عٰهَدْتُّمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ ۚ فَمَا
اسْتَقَامُوْا لَكُمْ فَاسْتَقِيْمُوْا لَهُمْ ۗ اِنَّ
اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ۝ كَيْفَ وَاِنْ
يَّظْهَرُوْا عَلَيْكُمْ لَا يَرْقُبُوْا فِيْكُمْ اِلًّا وَّلَا

ذِمَّةً ۚ يُرْضُوْنَكُمْ بِاَفْوَاهِهِمْ وَ تَاْبٰى
قُلُوْبُهُمْ ۚ وَاَكْثَرُهُمْ فٰسِقُوْنَ ﴿٨﴾
اِشْتَرَوْا بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا فَصَدُّوْا
عَنْ سَبِيْلِهٖ ۚ اِنَّهُمْ سَآءَ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿٩﴾ لَا يَرْقُبُوْنَ فِيْ مُؤْمِنٍ اِلًّا وَّ
لَا ذِمَّةً ۚ وَاُولٰٓئِكَ هُمُ الْمُعْتَدُوْنَ ﴿١٠﴾
فَاِنْ تَابُوْا وَ اَقَامُوا الصَّلٰوةَ وَ اٰتَوُا
الزَّكٰوةَ فَاِخْوَانُكُمْ فِي الدِّيْنِ ۗ
وَنُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿١١﴾

అదుపు అజమాయిషీ లభించినా వారు మీ పట్ల ఎలాంటి బంధుత్వ సంబంధాన్నీ గౌరవించరు. ఒప్పంద మర్యాదను కూడా ఖాతరు చేయరు. వారు మూజువాణిగా మిమ్మల్ని సంతృప్తపరచదలుస్తున్నారు. కాని వారి హృదయాలు మాత్రం సమ్మతించటం లేదు. వారిలో అత్యధికులు వాగ్దాన భంగానికి ఒడిగట్టేవారే.
9. వారు దైవ వాక్యాలను అత్యల్పమయిన మూల్యానికి అమ్ముకున్నారు. దైవమార్గం నుండి (జనులను) అడ్డుకుంటారు. వారి నిర్వాకం చాలా చెడ్డది.
10. ఏ విశ్వాసి వ్యవహారంలోనయినా వారు బంధుత్వాన్నిగానీ, ఒడంబడికనుగానీ ఖాతరు చేయరు. వీరు బరితెగించినవారు. 11. వారు గనక పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే వారు మీ ధార్మిక సోదరులవుతారు. తెలుసుకోగల జనులకు మేము మా నియమాలను ఇలాగే విడమరచి చెబుతాము.

---

ముస్లింలకు ప్రాబల్యం లభించటం గమనించి ఖురైషులు వారితో ఒడంబడికలు చేసుకున్నారు. అయితే ఈ ఒడంబడికల పట్ల వారు సంతోషంగా లేరు. 'శత్రువు'తో ఒడంబడిక చేసుకుని తమ వినాశాన్ని కొని తెచ్చుకున్నామని వారు భావించేవారు. అందుకే వారు అవకాశం చిక్కినప్పుడల్లా ఒడంబడికను ఉల్లంఘించి ముస్లింలకు నష్టం చేకూర్చాలని లేదా వారిని అపఖ్యాతి పాల్జేయాలని ప్రయత్నించేవారు. ఒక పక్షంవారు ఈ విధంగా నమ్మక ద్రోహానికి పాల్పడినపుడు అవతలి పక్షం వారు ఆ ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సిన అవసరంలేదు కదా!

ఇదీ ఖురైషుల పరిస్థితి! ముస్లింల ఉత్థానంలో వారు తమ పతనాన్ని వీక్షించారు. అయితే కొన్ని ఇతర అరబ్బుతెగల (బనూ కినాన, బనూ ఖుజాఅ,

బనూ జమ్రా) మాత్రం ఈ రకమైన సంకుచిత భావాలకు లోనుకాలేదు. వారు ముస్లింలతో చేసుకున్న సంధులకు కట్టుబడి ఉన్నారు.

నాలుగు మాసాల గడువు ప్రకటించినపుడు వారి ఒడంబడిక ముగియటానికి ఇంకా 9 మాసాల సమయం ఉంది. వారితో గల ఒప్పందాన్ని ఆఖరి క్షణం వరకూ కొనసాగించాలని ముస్లింలకు ఆజ్ఞాపించటం జరిగింది. ఎందుకంటే తఖ్వా (భయభక్తులు) వాంఛించేది కూడా ఇదే. అయితే ఈ గడువు ముగిసిన పిమ్మట మరే రకమైన ఒడంబడిక కూడా అరబ్బులతో జరగలేదు – ముష్రిక్కుల ముందు రెండే రెండు ఆప్షన్లు మిగిలాయి. వారు ఇస్లాం స్వీకరించనన్నా స్వీకరించాలి లేదా యుద్ధానికైనా సిద్ధమవ్వాలి.

సామాజిక జీవితం ఎల్లప్పుడూ రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది – బంధుత్వం లేదా ఒప్పందం. రక్త సంబంధీకుల పట్ల మనిషి ఆ సంబంధం ప్రకారం హక్కులను నెరవేరుస్తాడు. ఒడంబడిక జరిగి ఉన్న వారితో ఆ ఒడంబడిక షరతుల ప్రకారం వ్యవహరిస్తాడు. కాని మనిషి ప్రాపంచిక వ్యామోహంలో పడి తన స్వార్థాన్ని చూసుకున్నప్పుడు ఈ రెండు విషయాలను కూడా విస్మరిస్తాడు.

అతను తన అల్ప ప్రయోజనాల కోసం రక్త సంబంధీకుల హక్కులతో పాటు చేసిన వాగ్దానాలను కూడా మరచిపోతాడు. ఇలాంటి వారే హద్దుమీరినవారు. వారు దేవుని దృష్టిలో నేరస్తులు. ఒకవేళ వారు ప్రపంచంలో తప్పించుకున్నా పరలోకంలో మాత్రం దేవుని పట్టునుండి తప్పించుకోలేరు.

అయితే తమ తలబిరుసుతనాన్ని మానుకున్న వారికి వినాయింపు ఉంది. ఒక వ్యక్తి మాజీలో ఎంత చెడ్డ వాడైనా సరే, అతను గనక తనను సంస్కరించుకుంటే, అతను ఇస్లామీయ సభ్య సమాజంలోని ఒక ఆదరణీయుడైన సభ్యుడైపోతాడు. ఇక ఆ తరువాత అతనిలో – ఇతర ముస్లింలలో ఎలాంటి తేడా ఉండదు.

12. ఒకవేళ వారు ఒడంబడిక జరిగిన మీదట తమ ప్రమాణాలను భంగపరిస్తే, మీ ధర్మంలో తప్పులెన్నితే అవిశ్వాస నాయకులతో యుద్ధం చేయండి. ఇక వారి ప్రమాణాలకు ఏ విలువా ఉండదు (బుద్ధి చెప్పిన మీదటే) బహుశా వారు దారికి రావచ్చు. 13. ఏమిటి, ఆడిన మాటను తప్పిన వారితో, ప్రవక్తను

وَإِن نَّكَثُوا أَيْمَانَهُم مِّن بَعْدِ عَهْدِهِمْ
وَطَعَنُوا فِي دِينِكُمْ فَقَاتِلُوا أَئِمَّةَ
الْكُفْرِ ۙ إِنَّهُمْ لَا أَيْمَانَ لَهُمْ لَعَلَّهُمْ
يَنتَهُونَ ﴿١٢﴾ أَلَا تُقَاتِلُونَ قَوْمًا
نَّكَثُوا أَيْمَانَهُمْ وَهَمُّوا بِإِخْرَاجِ

الرَّسُوْلِ وَ هُمْ بَدَءُوْكُمْ اَوَّلَ مَرَّةٍ ؕ
اَتَخْشَوْنَهُمْ ۚ فَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشَوْهُ
اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿١٣﴾ قَاتِلُوْهُمْ
يُعَذِّبْهُمُ اللّٰهُ بِاَيْدِيْكُمْ وَ يُخْزِهِمْ
وَ يَنْصُرْكُمْ عَلَيْهِمْ وَ يَشْفِ صُدُوْرَ
قَوْمٍ مُّؤْمِنِيْنَ ﴿١٤﴾ وَ يُذْهِبْ غَيْظَ
قُلُوْبِهِمْ ؕ وَ يَتُوْبُ اللّٰهُ عَلٰى مَنْ
يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿١٥﴾

రాజ్యం నుండి వెళ్ళగొట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారితో మీరు పోరాడరా? మొదటిసారి మీపై కయ్యానికి కాలు దువ్వింది కూడా వారే కదా! ఏమిటి, వారంటే మీకు భయమా? నిజానికి మీరు భయపడవలసింది దైవానికే. మీరు గనక విశ్వాసులయితే (ఈ యదార్థాన్ని గ్రహించండి). 14. వారితో యుద్ధం చేయండి. దేవుడు మీ చేతుల మీదుగా వారిని శిక్షిస్తాడు. వారిని పరాభవం పాల్జేస్తాడు. వారికి వ్యతిరేకంగా మీకు సహాయం చేస్తాడు. విశ్వాసుల గుండెలను చల్లబరుస్తాడు. 15. వారి హృదయాల్లోని క్రోధాగ్నిని ఆర్పుతాడు. దేవుడు తాను కోరినవానికి పశ్చాత్తాపం చెందే భాగ్యం ప్రసాదిస్తాడు. దేవుడు మహా జ్ఞాని, మహా వివేకి.

---

అవిశ్వాస నాయకులంటే ఖురైషులన్నమాట. వారు తమకుగల నాయకత్వ హోదా కారణంగా అరేబియాలో ఇస్లాంకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి సారథ్యం వహించేవారు. ఖురైషుల ఈ భూమికను బట్టి ఇస్లామీయ ఉద్యమం ప్రబలినప్పుడల్లా దానిని వ్యతిరేకించే ప్రప్రథమ వర్గం ఏదో విదితమవుతుంది. ఎందుకంటే సమాజంలోని నాయకమన్యుల వద్దనే ఇస్లాం సందేశహరులను అణచివేసే ఒనరులు ఉంటాయి. వారు సత్య ప్రేమికులను వారి ఇండ్ల నుండి వెళ్ళగొట్టే అధికార బలం కూడా కలిగి ఉంటారు. ఇస్లాంను అవలంబించే వారికి వ్యతిరేకంగా యుద్ధాగ్నిని రాజేసేది కూడా ఈ పెత్తందార్లే.

**"వారి ప్రమాణాలకు ఏ విలువా ఉండదు".** ఇది ఎంతో లోతైన అర్థం కల వాక్యం. శత్రుత్వంపై, మంకుతనంపై నిలబడి ఉన్నవారి వాగ్దానాలు నమ్మశక్యం కావు. ప్రత్యర్థిని రెచ్చగొడుతూ ఉండాలన్న భావన వారి అణువణువునూ పెనవేసుకుని ఉంటుంది. వారిలో నిలకడ ఉండదు. ఒకవేళ వారు సంధి చేసుకున్నా ఎక్కువ కాలం దానిపై నిలబడరు. శీఘ్రంగానే వారు నకారాత్మక భావాలకు లొంగిపోయి

ఒడంబడికను భగ్నం చేస్తారు. ఒక విధంగా వారు సత్య ప్రేమికులకు తగు కారణాలు సమకూర్చి వారికి విరుద్ధంగా సైనిక చర్య అనివార్యమయ్యే వాతావరణం స్వయంగా సృష్టించుకుంటారు. ఆ విధంగా దేవుని తోడ్పాటుతో వారి పీచమణగిపోతుంది.

సమస్త విజ్ఞతా వివేచనలకు మూలసరోవరం దైవభీతి. దైవభీతి మనిషిలో స్వీకృత భావాన్ని జనింపజేస్తుంది. యదార్థాలను వాటి నిజరూపంలో వీక్షించే చైతన్యాన్ని అది కలుగజేస్తుంది. ఈ కారణంగానే దైవానికి భయపడే వ్యక్తికి దైవప్రణాళికను అర్థం చేసుకునేందుకు అట్టే సమయం పట్టదు. అతను దైవేచ్ఛను తెలుసుకుని పూర్తి నమ్మకంతో తనను తాను దానికి అంకితం చేసుకుంటాడు. అతను సరైన మార్గాన్ని ఎంచుకుంటాడు. ఎట్టకేలకు అది విజయతీరాలకు చేర్చుతుంది. దైవభీతి మనిషిని కంటతడి పెట్టిస్తుంది. అల్లాహ్ కోసం చెమ్మగిల్లిన కళ్లకు మాత్రమే కంటి చలువ ప్రాప్తమవుతుంది – ఇహంలోనూ, పరంలోనూ!

16. ఏమిటి, మిమ్మల్ని ఇట్టే వదలి వేయటం జరుగుతుందని భావిస్తున్నారా? వాస్తవానికి మీలో సిసలయిన యోధులెవరో, దైవాన్ని, దైవప్రవక్తను, తోటి విశ్వాసులను తప్ప మరెవరినీ తమ ప్రాణమిత్రులుగా చేసుకోని వారెవరో దేవుడు ఇంకా పరీక్షించనే లేదు. మీరు చేసేదంతా దేవుడు కనిపెట్టుకునే ఉన్నాడు.

أَمْ حَسِبْتُمْ أَنْ تُتْرَكُوا وَلَمَّا يَعْلَمِ
اللّٰهُ الَّذِينَ جٰهَدُوا مِنْكُمْ وَلَمْ
يَتَّخِذُوا مِنْ دُونِ اللّٰهِ وَلَا رَسُولِهٖ وَ
لَا الْمُؤْمِنِينَ وَلِيجَةً ۚ وَاللّٰهُ خَبِيرٌۢ
بِمَا تَعْمَلُونَ ⑯ ع ۸

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి ఏ వస్తువునైనా తన జీవిత లక్ష్యంగా చేసుకున్నప్పుడు దానిని సాధించే మార్గంలో రకరకాల సమస్యలు, అడ్డంకులు ఎదురవుతాయి. వాటిని అధిగమించటానికి మనిషి తన సర్వశక్తులనూ ధారబోస్తాడు. దీని పేరే జిహాద్. ఈ రకమైన జిహాద్ (కృషి, సాధన, పోరాటం, ప్రయత్నం) ప్రతి మనిషికీ ఎదురవుతుంది. వ్యత్యాసమల్లా ఒక్కటే. అవిశ్వాసి ప్రపంచ మార్గంలో పోరాటం సాగిస్తాడు. విశ్వాసి పరలోక మార్గంలో పోరాటం సాగిస్తాడు.

మనిషి తన లక్ష్య సాధనా మార్గంలో ఎంతటి అకుంఠిత దీక్ష కలవాడో అతని పోరాటమే చెబుతుంది. తనను విశ్వాసిగా ప్రకటించుకునే వ్యక్తికి ఆ విశ్వాసాన్ని నిరూపించుకునే వివిధ అవకాశాలు పలుమార్లు వస్తాయి. ఒక్కోసారి అతని అంతర్యం ఇతరుల పట్ల అసూయాద్వేషాలతో కలుషితం అవుతుంటుంది. తనలోని ఈ చెడు

భావాలను తీసిపారవెయ్యమని అతని విశ్వాసం పదే పదే అతన్ని కోరుతుంటుంది. ఒక్కోసారి అతని నోట అయిష్టకరమైన మాటలు వెలువడుతాయి. అలాంటి సందర్భంలో నోటిని అదుపులో పెట్టుకోమని అతని విశ్వాసం కోరుతుంది.

లావాదేవీల వ్యవహారంలో ఒక్కోసారి ఒకానొక వ్యక్తికి అతని హక్కు ఇవ్వ టానికి మనసొప్పదు. కాని విశ్వాసం (ఈమాన్) మాత్రం అతనికి నొక్కి చెబు తుంది. ఆ వ్యక్తి హక్కును న్యాయబద్ధంగా చెల్లించమని. అలాగే ఇస్లామీయ సందేశం ఓ కీలక దశకు చేరుకుని, దానిని విజయవంతం చేసేందుకు తన ధన ప్రాణాల త్యాగం చేయమని విశ్వాసం వాంఛిస్తుంది. అలాంటి సందర్భాలలో మనిషి పలాయన వాదం అవలంబించకుండా ఇస్లాం వాంఛించే దానిని, ఈమాన్ కాంక్షించే దానిని నెరవేర్చాలి. దీని పేరే జిహాద్.

ఏ వ్యక్తి అయినా ఇస్లాం కొరకు పాటుపడే వాడైనపుడు అతని భావాలు భావనలన్నీ దైవంతో, దైవప్రవక్తతో, విశ్వాసులతో పెనవేసుకుపోతాయి. అతను వారిని తప్ప వేరొకరిని తన ప్రియనేస్తాలుగా చేసుకోడు.

మనిషి తన జీవితంలో ఏదైనా విశాల ధ్యేయాన్ని పెట్టుకున్నప్పుడు అతను నిత్యం తన ధ్యేయ సాధనా మార్గాన్ని అంటిపెట్టుకుని ఉండటం చాలా అవసరం. అతను తన నాయకునికి విశ్వాస పాత్రుడై ఉండాలి. ఆ మార్గంలో కృషి చేసే వారితో అతను మంచి సంబంధాలు కలిగి ఉండాలి. ఇది లేకుండా తాను లక్ష్యబద్ధంగా జీవిస్తున్నానని చెప్పుకుంటే అది వట్టి మాటే అవుతుంది. ఈ విధంగా మనిషి చిత్తశుద్ధితో ధర్మాన్ని (దీన్‌ను) అవలంబించినపుడు, దైవం, దైవప్రవక్త, విశ్వాసులు అతనికి ఎంతో ప్రియతములు అవుతారు.

ఈ వ్యవహారాన్ని సూక్ష్మద్రష్ట, సర్వ జ్ఞాని అయిన అల్లాహ్ గమనిస్తున్నాడని తెలుసుకున్నప్పుడు ఇది మరింత సున్నిత విషయమైపోతుంది.

17. బహుదైవారాధకులు తమ తిరస్కార వైఖరికి తాము స్వయంగా సాక్షులుగా ఉన్నప్పుడు దేవుని మస్జిదుల నిర్వహణా బాధ్యతను చేపట్టే అర్హత వారికి ఎంత మాత్రం లేదు. వారి కర్మలన్నీ వ్యర్థమై పోయాయి. వారు ఎల్లకాలం నరకాగ్నిలో ఉంటారు. 18. దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించి, నమాజును

مَا كَانَ لِلْمُشْرِكِيْنَ اَنْ يَّعْمُرُوْا مَسٰجِدَ
اللّٰهِ شٰهِدِيْنَ عَلٰٓى اَنْفُسِهِمْ بِالْكُفْرِ ۭ
اُولٰۗىِٕكَ حَبِطَتْ اَعْمَالُهُمْ ښ وَفِي
النَّارِ هُمْ خٰلِدُوْنَ ﴿17﴾ اِنَّمَا يَعْمُرُ
مَسٰجِدَ اللّٰهِ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ

స్థాపించి, జకాత్‌ను చెల్లించి, దైవానికి
తప్ప వేరితరులకు భయపడకుండా
ఉండేవారు మాత్రమే దేవుని మస్జిదుల
నిర్వహణకు తగినవారు – ఇలాంటివారే
సన్మార్గగాములవుతారని ఆశించవచ్చు.
19. ఏమిటి, మీరు హజ్జ్ యాత్రీకులకు
నీరు త్రాపటాన్ని, మస్జిదె హరామ్
నిర్వహణా సేవలు చేయటాన్ని, దైవాన్ని,
అంతిమ దినాన్ని విశ్వసించి, దైవ
మార్గంలో పోరాడేవానితో సమానంగా
పరిగణిస్తున్నారా? దేవుని దృష్టిలో
వీరిరువురూ సమానులు కారు. దేవుడు
దుర్మార్గులకు సన్మార్గం చూపడు. 20.
విశ్వసించి, దైవమార్గంలో ప్రస్థానం
(హిజ్రత్) చేసి, దైవమార్గంలో తమ
ధనప్రాణాలకు ఒడ్డి పోరాడిన వారికి
దేవుని వద్ద గొప్ప అంతస్తు ఉంది.
ఇలాంటివారే సఫలీకృతులు. 21. వారి
ప్రభువు వారికి తన కారుణ్యం, ప్రసన్నత,
శాశ్వత అనుగ్రహాలతో కూడిన స్వర్గ
వనాల శుభవార్తను అందజేస్తున్నాడు.
22. వాటిలో వారు కలకాలం ఉంటారు.
నిశ్చయంగా దేవుని వద్ద గొప్ప ప్రతి
ఫలం ఉంది.

الْاٰخِرِ وَ اَقَامَ الصَّلٰوةَ وَ اٰتَى الزَّكٰوةَ وَ
لَمْ يَخْشَ اِلَّا اللّٰهَ فَعَسٰۤى اُولٰٓئِكَ اَنْ
يَّكُوْنُوْا مِنَ الْمُهْتَدِيْنَ ﴿١٨﴾ اَجَعَلْتُمْ
سِقَايَةَ الْحَآجِّ وَ عِمَارَةَ الْمَسْجِدِ
الْحَرَامِ كَمَنْ اٰمَنَ بِاللّٰهِ وَ الْيَوْمِ
الْاٰخِرِ وَ جٰهَدَ فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ لَا
يَسْتَوٗنَ عِنْدَ اللّٰهِ ؕ وَ اللّٰهُ لَا يَهْدِي
الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿١٩﴾ اَلَّذِيْنَ اٰمَنُوْا وَ
هَاجَرُوْا وَ جٰهَدُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ
بِاَمْوَالِهِمْ وَ اَنْفُسِهِمْ ۙ اَعْظَمُ دَرَجَةً
عِنْدَ اللّٰهِ ؕ وَ اُولٰٓئِكَ هُمُ
الْفَآئِزُوْنَ ﴿٢٠﴾ يُبَشِّرُهُمْ رَبُّهُمْ
بِرَحْمَةٍ مِّنْهُ وَ رِضْوَانٍ وَّ جَنّٰتٍ لَّهُمْ
فِيْهَا نَعِيْمٌ مُّقِيْمٌ ۙ ﴿٢١﴾ خٰلِدِيْنَ فِيْهَاۤ
اَبَدًا ؕ اِنَّ اللّٰهَ عِنْدَهٗۤ اَجْرٌ عَظِيْمٌ ﴿٢٢﴾

---

ఖుర్ఆన్ అవతరణాకాలంలో పరిస్థితి ఎలా ఉండేదంటే ముస్లింలు దైవ ప్రవక్త(స) చుట్టూ గుమిగూడి ఉంటే, అరబ్బు ముష్రిక్కులు కాబా గృహం చుట్టూ చేరి ఉండేవారు. ఆనాడు దైవప్రవక్త(స)కు నేడున్న చారిత్రక ఔన్నత్యం లేదు. జనులకు ఆయన ఓ మామూలు మనిషిలాగే కనిపించేవారు. మరోవైపు మస్జిదె హరామ్ వేల సంవత్సరాల చరిత్ర కారణంగా పవిత్రతను, ఘనతను సంతరించుకుని ఉండేది. తాము ఈ పుణ్యక్షేత్రం సేవకులమని, దాని ధర్మకర్తలం అని ముష్రిక్కులు

ఊహించుకుని సంతోషించేవారు. అదే సమయంలో ముస్లింల స్థితిని చూసి వారు నవ్వుకునేవారు. కొంత మంది అమాయకులు ఒక పిచ్చివాని చుట్టూ చేరారన్నది వారి అభిప్రాయం.

కాని ముష్రిక్కుల ఈ అభిప్రాయం తప్పు. వారు బాహ్య విషయాలను పరమార్థాలతో పోల్చిచూసుకుంటున్నారు. మస్జిదె హరామ్ సందర్శకులకు నీరు త్రాపటం, దీపాలు వెలిగించటం, పరిశుభ్ర పనులు చేయటం, కాబా గృహానికి గిలాఫు తొడిగించటం, మస్జిద్‌కు మరమ్మత్తు పనులు చేయటం–ఇవన్నీ పైకి కనిపించే పనులు. మరైతే ఈ పనులు మనిషి దైవాన్ని పొందటంతో, పరలోక చింతనతో జీవించటంతో, తన జీవితాన్ని, తన ధన సంపత్తిని దైవమార్గం కొరకు అర్పించటంతో, ఇతరత్రా పెద్దరికాలన్నింటినీ తిరస్కరించి ఒక్కడైన దైవాన్ని గొప్పవాడుగా ఎంచటంతో సమానం కాగలవా? (ఎట్టి పరిస్థితిలోనూ కాలేవు.)

అల్లాహ్‌తో సంబంధం రెండు విధాలు. ఒకటి: లాంఛనప్రాయమైన నామకా సంబంధం. దీని ప్రకారం మనిషి కొన్ని పనులు నలుగురికీ చూపించటానికి చేస్తాడు. కాని తన జీవితాన్ని, తన సంపదను దైవ మార్గంలో అర్పించడు. రెండు: దైవంతో దృఢమైన సంబంధం. దీని ప్రకారం మనిషి తన విశ్వాసం (ఈమాన్)లో చాలా సిన్సియర్‌గా ఉంటాడు. ఈ మార్గంలో తనకు ప్రియాతి ప్రియమైన వస్తువులను అర్పించటానికి సదా సిద్ధంగా ఉంటాడు. ఇలాంటి రెండవ రకపు దాసులే మరణానంతరం దైవసన్నిధిలో గొప్ప బహుమానాలు పొందుతారు.

23. విశ్వసించిన ఓ ప్రజలారా! మీ పెద్దలు, మీ సహోదరులు గనక విశ్వాసానికి బదులు అవిశ్వాసాన్ని ప్రియతమంగా భావిస్తున్నట్లయితే వారిని మీ స్నేహితులుగా చేసుకోకండి. మీలో ఎవరయినా వారిని గనక స్నేహితులుగా చేసుకుంటే, అలాంటివారే దుర్వర్తనులు.
24. వారికి చెప్పు: "ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సహోదరులు, మీ భార్యలు, మీ దగ్గరి బంధువులు, మీరు సంపాదించిన మీ ఆస్తిపాస్తులు, కుంటుపడుతుందేమోనని మీరు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوْۤا
اٰبَآءَكُمْ وَ اِخْوَانَكُمْ اَوْلِيَآءَ اِنِ
اسْتَحَبُّوا الْكُفْرَ عَلَى الْاِيْمَانِ ؕ وَ مَنْ
يَّتَوَلَّهُمْ مِّنْكُمْ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿۲۳﴾
قُلْ اِنْ كَانَ اٰبَآؤُكُمْ وَ اَبْنَآؤُكُمْ
وَ اِخْوَانُكُمْ وَ اَزْوَاجُكُمْ وَ عَشِيْرَتُكُمْ
وَ اَمْوَالُ ۨاقْتَرَفْتُمُوْهَا وَ تِجَارَةٌ
تَخْشَوْنَ كَسَادَهَا وَ مَسٰكِنُ تَرْضَوْنَهَاۤ

أَحَبَّ إِلَيْكُم مِّنَ اللَّهِ وَرَسُولِهِ وَ
جِهَادٍ فِي سَبِيلِهِ فَتَرَبَّصُوا حَتَّىٰ يَأْتِيَ
اللَّهُ بِأَمْرِهِ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ
الْفَاسِقِينَ ﴿٢٤﴾ ع

భయపడుతున్న మీ వర్తకం, మీరు ఇష్ట పడే మీ లోగిళ్ళు – ఇవన్నీ మీకు దేవుడు, దైవప్రవక్త, దైవమార్గంలో సలిపే పోరాటం కంటే ప్రియతమమైనవైతే, దేవుడు తన తీర్పును పంపేవరకు నిరీక్షించండి. దేవుడు అవిధేయ జనులకు మార్గదర్శకత్వం వహించడు.

---

ప్రజల కొరకు వారి కుటుంబాలు, వారి ఆస్తిపాస్తులు, వారి ఆర్థిక ప్రయోజనాలు అన్నింటికన్నా విలువైనవై ఉంటాయి. వారు వాటికే అత్యధిక ప్రాముఖ్యత ఇస్తారు. వాటి కొరకు వారు సర్వస్వాన్ని ఒడ్డేందుకు మానసికంగా సన్నద్ధులై ఉంటారు. ఈ రకమైన జీవితం ప్రపంచ ప్రధానమైన జీవితం. ఇలాంటి వ్యక్తి ఏం పొందినా ఈ ప్రపంచంలోనే పొందుతాడు. మరణానంతర జీవితంలో అతని కోసం ఏమీ ఉండదు. దీనికి భిన్నంగా ఉన్న మరో జీవితంలో మనిషి దైవాన్ని మరియు దైవ ప్రవక్తను, దైవ మార్గంలో నిరంతర సాధనను అన్నింటికన్నా ఎక్కువ ముఖ్యంగా భావిస్తాడు. దాని కోసం ప్రతి దానిని వదులు కోవటానికి సిద్ధంగా ఉంటాడు. ఈ రెండవ జీవితమే దైవ దాస్యంతో కూడుకున్న జీవితం. ఇలాంటి వారి కొరకే పరలోకపు శాశ్వత స్వర్గ వనాల ద్వారాలు తెరచుకుని ఉంటాయి.

ఒక జీవితమేమో ప్రాపంచిక ప్రయోజనాల ప్రాతిపదికపై నెలకొని ఉన్నది. మరో జీవితం విశ్వాసం (ఈమాన్) పునాదిపై నెలకొని ఉంది. రెండింటిలో ఏ ఒక్క దానిని మనిషి తన జీవిత ప్రాతిపదికగా చేసుకున్నా అతను నిత్యం దాని కొరకు ఇతర వస్తువులను వదులుకోవలసి ఉంటుంది. అతను కొన్ని వస్తువుల మనుగడ కోసం, వాటి ప్రగతి కోసం తన సమయాన్ని, తెలివితేటలను పూర్తిగా వెచ్చించవలసి ఉంటుంది. అవసరమైతే తన ప్రాణాలను సయితం వెచ్చించి వాటిని కాపాడుకోవలసి ఉంటుంది. ప్రపంచం కోసం తన సర్వస్వాన్ని అర్పించిన వానికే ప్రపంచం ప్రాప్తిస్తుంది. అలాగే పరలోకం కోసం ఇతర వస్తువులను త్యాగం చేసిన వానికే పరలోక లక్ష్యం సిద్ధిస్తుంది.

ప్రయారిటీ (ఒక దాని కోసం మరో దానిని వదలుకునే వ్యవహారం) అత్యంత సున్నితమైనది, సంక్లిష్టమైనది. చివరకు అదే ఒక మనిషి విశ్వాసాన్ని – అవిశ్వాసాన్ని నిర్ణయిస్తుంది. దేవుని ప్రపంచంలో ఏ విధంగానయితే అవిశ్వాసులకు ఖచ్చితంగా సాఫల్యం లేదో అదే విధంగా విశ్వాసినని చెప్పుకుంటూ గడ్డుకాలం

ఎదురవగానే పరలోక మార్గాన్ని వదలి ప్రపంచ ప్రధానమైన వైఖరిని అవలంబించే అవకాశవాదికి కూడ సాఫల్యం లభించే గ్యారంటీ లేదు. ఈ విధమైన నామమాత్రపు విశ్వాసులు తమ గురించి లేనిపోని ఆశల్లో తేలియాడుతూ ఉన్నట్లయితే, దేవుడు తీర్పు వినిపించిన నాడు చేదు అనుభవం ఎదురవ్వక తప్పదు.

25. నిశ్చయంగా దేవుడు పలు సందర్భాలలో మీకు సహాయం చేసి ఉన్నాడు – హునైన్ (సంగ్రామం జరిగిన) దినాన మీరు మీ అధిక సంఖ్యను చూసుకుని మితిమీరిన ధీమాతో ఉన్నప్పుడు కూడా. కాని మీ అధిక సంఖ్య మీకేవిధంగానూ పనికి రాలేదు. భూమి ఎంతో విశాలంగా ఉండి కూడా మీ కొరకు ఇరుకైపోయింది. మీరు వెన్నుచూపి లగెత్తారు. 26. ఆ తరువాత దేవుడు తన ప్రవక్తపై, విశ్వాసులపై తన తరఫున ప్రశాంత స్థితిని నెలకొల్పాడు. మీకు కానరాని సేనా వాహినిని దింపాడు. ఆ విధంగా దేవుడు సత్య తిరస్కారులను శిక్షించాడు. తిరస్కారులకు తగిన శాస్తి ఇదేను. 27. ఆ తరువాత దేవుడు తాను కోరిన వారికి పశ్చాత్తాపపడే సద్బుద్ధిని వొసగుతాడు. దేవుడు క్షమించేవాడు, కరుణించేవాడు. 28. ఓ విశ్వాసులారా! నిశ్చయంగా బహు దైవోపాసకులు అపరిశుద్ధులు. కనుక వారు ఈ ఏడాది తరువాత మస్జిదె హరామ్ దరిదాపుల్లోకి కూడా రాకూడదు. ఒకవేళ మీకు దారిద్ర్యం చుట్టుకుంటుందేమోనన్న భయం ఉంటే, దైవం తలిస్తే ఆయన తన అనుగ్రహంతో మిమ్మల్ని స్థితిమంతుల్ని చేస్తాడు.

لَقَدْ نَصَرَكُمُ اللّٰهُ فِيْ مَوَاطِنَ كَثِيْرَةٍ ۙ وَّ
يَوْمَ حُنَيْنٍ ۙ اِذْ اَعْجَبَتْكُمْ كَثْرَتُكُمْ
فَلَمْ تُغْنِ عَنْكُمْ شَيْـًٔا وَّضَاقَتْ عَلَيْكُمُ
الْاَرْضُ بِمَا رَحُبَتْ ثُمَّ وَلَّيْتُمْ
مُّدْبِرِيْنَ ﴿۲۵﴾ ثُمَّ اَنْزَلَ اللّٰهُ سَكِيْنَتَهٗ
عَلٰى رَسُوْلِهٖ وَعَلَى الْمُؤْمِنِيْنَ وَاَنْزَلَ
جُنُوْدًا لَّمْ تَرَوْهَا وَعَذَّبَ الَّذِيْنَ
كَفَرُوْا ۗ وَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ﴿۲۶﴾
ثُمَّ يَتُوْبُ اللّٰهُ مِنْۢ بَعْدِ ذٰلِكَ عَلٰى مَنْ
يَّشَآءُ ۗ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۲۷﴾
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِنَّمَا الْمُشْرِكُوْنَ
نَجَسٌ فَلَا يَقْرَبُوا الْمَسْجِدَ الْحَرَامَ
بَعْدَ عَامِهِمْ هٰذَا ۚ وَاِنْ خِفْتُمْ عَيْلَةً
فَسَوْفَ يُغْنِيْكُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖۤ اِنْ
شَآءَ ۗ اِنَّ اللّٰهَ عَلِيْمٌ حَكِيْمٌ ﴿۲۸﴾

నిశ్చయంగా దేవుడు అన్నీ తెలిసినవాడు,
వివేక సంపన్నుడు.

---

హిజ్రీ 8వ సంవత్సరం రమజాన్ నెలలో ముస్లిములు ఖురైషులను ఓడించి మక్కాను సునాయాసంగా కైవసం చేసుకున్నారు. కాని ఆ ఏడాది మరుసటి నెలలోనే (షవ్వాల్ నెలలో) ముస్లింలు హవాజిన్, సఖీఫ్ తెగల చేతిలో ఓటమిని ఎదుర్కో వలసి వచ్చింది. మరి చూడబోతే మక్కా విజయం సందర్భంగా ముస్లింల సంఖ్య 10 వేలుండగా హవాజిన్, సఖీఫ్‌లతో తలపడినపుడు వారి సంఖ్య 12 వేలకు చేరు కుంది. అయినా ఎందుకు పరాజయం పాలైనట్టు? దీనికి ప్రధాన కారణమేమంటే మక్కాకు బయలుదేరినపుడు ముస్లింలు కేవలం అల్లాహ్‌పై భారం మోపి వెళ్ళారు. కాని హవాజిన్, సఖీఫ్ తెగలపై దండెత్తటానికి బయలుదేరినపుడు, తాము మక్కా విజేతలం అన్న ధీమా వారిలో పెరిగింది. తమ వెంట 12 వేల మంది సైనికులున్నా రన్న మితిమీరిన ఆత్మ విశ్వాసం కూడా ఉంది. వారు దైవంపై భారం మోపినపుడు విజయపతాకం ఎగురవేశారు. కాని తమ స్వయం శక్తిపై ఎగిరెగిరి పడగానే ఎదురుదెబ్బ తిన్నారు.

తమ స్వయం శక్తిపై ధీమా పెరగగానే మనిషిలోని అహం జాగృతమవు తుంది. అతను క్రమశిక్షణ విషయంలో కించిత్ అజాగ్రత్తకు లోనవుతాడు. అనుచితమైన తన మితిమీరిన ధీమా కారణంగా వాస్తవ విరుద్ధమైన చర్యలు గైకొంటాడు. తత్కా రణంగా పరాజయం అనివార్యమవుతుంది. దీనికి భిన్నంగా దేవునిపై నమ్మకం అతి పెద్ద శక్తిపై నమ్మకం. దీనివల్ల మనిషిలో అణకువ జనిస్తుంది. అతను తన పరిమితులను తెలుసుకుంటాడు. ఈ వాస్తవాల ఎరుకే విజయానికి సోపానం.

కాబా పుణ్యక్షేత్రంలో బహుదైవారాధకుల ప్రవేశంపై ఆంక్ష విధించబడి నపుడు ముస్లిములు మొదట్లో కీడెంచారు. ఎందుకంటే అరబ్బు ద్వీపం వ్యవసాయానికి అనువైన ప్రదేశం కాదు. అది అప్పట్లో పూర్తిగా వాణిజ్యంపై ఆధారపడినది. బహు దైవారాధకుల రాకపై ఆంక్ష విధించటం వల్ల తమ వర్తక సంబంధాలు కుంటు పడ తాయని కొందరు ముస్లింలు భయపడ్డారు. కాని నేటి ముష్రిక్కులే రేపటి ముస్లిము లవుతారన్న విషయాన్ని వారు ఆలోచించలేదు. చివరకు జరిగింది కూడా అదే. అరబ్బులు తండోపతండాలుగా ఇస్లాం స్వీకరించటం వల్ల వాణిజ్య కార్యకలాపాలు యధాలాపంగా సాగాయి. మొదట్లో కొన్నాళ్ళపాటు చేసిన త్యాగాల ఫలితంగా ఇస్లాం ధర్మం అంతర్జాతీయ స్థాయిని సంతరించుకున్నది. స్థానిక స్థాయిలో మూసు కుంటున్నట్లుగా కనిపించిన వాణిజ్య ద్వారాలు అంతర్జాతీయ స్థాయిలో తెరచు కున్నాయి.

29. గ్రంథం ప్రసాదించబడిన వారిలో ఎవరయితే దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించరో, దైవం మరియు దైవ సందేశహరుడు నిషిద్ధం (హరామ్) గా ఖరారు చేసిన వాటిని నిషిద్ధంగా పరిగణించరో, ఇంకా సత్యధర్మాన్ని తమ జీవన ధర్మంగా అంగీకరించరో – వారు తమ స్వహస్తాలతో జిజ్‌యాను చెల్లించి, మీకు లోబడి ఉండనంత వరకూ వారితో యుద్ధం చేయండి. 30. 'ఉజైర్ దేవుని కుమారుడ'ని యూదులు అంటారు. 'మసీహ్ (క్రీస్తు) దేవకుమారుడ'ని క్రైస్తవులు అంటారు. ఇవి వారి నోటి మాటలే. తమ పూర్వీకులయిన సత్య తిరస్కారులు పలికిన మాటలనే వీళ్ళూ అనుకరిస్తున్నారు. దేవుడు వారిని నాశనం చెయ్యి! వారెటు తచ్చాడుతున్నారు? 31. వారు నిజ దైవాన్ని కాదని తమ పండితులను, సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు – మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. వాస్తవానికి వారికి ఒక్కడైన దైవాన్ని మాత్రమే ఆరాధించమని ఆదేశించటం జరిగింది. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. వారు కల్పించే భాగస్వామ్యాల నుండి ఆయన పరమ పవిత్రుడు.

قَاتِلُوا الَّذِينَ لَا يُؤْمِنُونَ بِاللَّهِ وَلَا
بِالْيَوْمِ الْآخِرِ وَلَا يُحَرِّمُونَ مَا حَرَّمَ
اللَّهُ وَرَسُولُهُ وَلَا يَدِينُونَ دِينَ
الْحَقِّ مِنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ حَتَّىٰ
يُعْطُوا الْجِزْيَةَ عَن يَدٍ وَهُمْ صَاغِرُونَ ﴿٢٩﴾
وَقَالَتِ الْيَهُودُ عُزَيْرٌ ابْنُ اللَّهِ وَقَالَتِ
النَّصَارَى الْمَسِيحُ ابْنُ اللَّهِ ۖ ذَٰلِكَ
قَوْلُهُم بِأَفْوَاهِهِمْ ۖ يُضَاهِئُونَ قَوْلَ
الَّذِينَ كَفَرُوا مِن قَبْلُ ۚ قَاتَلَهُمُ اللَّهُ ۚ
أَنَّىٰ يُؤْفَكُونَ ﴿٣٠﴾ اتَّخَذُوا أَحْبَارَهُمْ
وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِّن دُونِ اللَّهِ وَ
الْمَسِيحَ ابْنَ مَرْيَمَ وَمَا أُمِرُوا إِلَّا
لِيَعْبُدُوا إِلَٰهًا وَاحِدًا ۖ لَّا إِلَٰهَ إِلَّا
هُوَ ۚ سُبْحَانَهُ عَمَّا يُشْرِكُونَ ﴿٣١﴾

---

మనిషి విశ్వాసం (ఈమాన్) గనక సజీవంగా ఉంటే అతను సంఘటనను దేవుని వైపునకు మరల్చుతాడు. అతను పువ్వులోని సువాసనను ఆఘ్రాణించాలంటే అందుకు అతనికి దేవుని గుబాళింపు ప్రాప్తించాలి. ప్రతి దాని గొప్పతనంలో

అతనికి దైవకానుక కానవస్తుంది. ప్రతి సుగుణం అతనికి దేవుని మహోపకారాన్ని జ్ఞాపకం చేస్తుంది. దీనికి భిన్నంగా దైవంతో మనిషి సంబంధం కుంచించుకుపోతే అతను దైవాన్ని తెలుసుకోవటంలో పొరబడతాడు. ప్రపంచంలో కంటికి కనిపించే వస్తువులతో దైవాన్ని పోల్చుకుంటాడు.

ఈ రెండవ రకపు జనులు తమ సృష్టికర్తను సృష్టితాల స్థాయికి దించేస్తారు. యూదులు, క్రైస్తవుల పరిస్థితి కూడా వారి పతనావస్థలో ఇలాగే తయారయింది. వారు తమ కళ్లముందున్న నాయకులు, మతాచార్యులలో అగోచర దైవాన్ని చూసుకోవటం మొదలెట్టారు. ఆ కాలంలో గ్రీకులు, రోమనులు సూర్యుణ్ణి దేవుడుగా చేసుకుని, అతనికి కుమారుణ్ణి కల్పించటం చూసి, తాము కూడా తమ మత పెద్దలకు అలాంటి గౌరవ స్థానం ఇవ్వాలనుకున్నారు. వారు తమ ఆకాశ గ్రంథాలలో ప్రక్షిప్తాలకు సాహసించి దేవుణ్ణి తండ్రి గానూ, తమ ప్రవక్తను దేవుని కుమారునిగానూ పిలువటం మొదలెట్టారు. వాస్తవానికి దేవుడు ఒక్కడే. ఆయన అన్ని రకాల పోలికలకు అతీతుడు, పవిత్రుడు. పెద్దరికం ఆయన ఒక్కనికే స్వంతం. ఆయన సర్వస్తోత్రములకు అర్హుడు. ఆరాధ్యుడు.

దైవప్రవక్తకు వ్యతిరేకంగా తిరుగుబాటు ధోరణిని అవలంబించేవారిలో ముష్రిక్కులూ (ఇస్మాయీల్ సంతతి వారు) ఉన్నారు. గ్రంథంకల ప్రజలు (ఇస్రాయీల్ సంతతి వారు) కూడా ఉన్నారు. అయితే ఇరువర్గాల వారితో వేర్వేరు వ్యవహారం చేయబడింది. ముష్రిక్కులతో యుద్ధం లేదా ఇస్లాం అవలంబనా సూత్రం ప్రతిపాదించబడింది. గ్రంథం కల ప్రజలు జిజ్‌యా చెల్లించటానికి అంగీకరిస్తే, వారిని వదలి పెట్టమని ఆదేశించబడింది.

32. వారు దేవుని జ్యోతిని తమ నోటితో ఊది ఆర్పివేయాలనుకుంటున్నారు. కాని దేవుడు తన జ్యోతిని పరిపూర్ణం చేయనంతవరకు ఊరుకోడు – సత్య తిరస్కారులకు అది ఎంతగా సహించ రానిదయినాసరే. 33. ఆయనే తన సందేశహరునికి మార్గదర్శకత్వాన్ని, సత్యధర్మాన్ని ఇచ్చి పంపాడు – దానిని ఇతర మత ధర్మాలన్నింటిపై పై చేయిగా చేయటానికి. ఇది బహు దైవారాధకులకు జీర్ణం కాకపోయినాసరే!

يُرِيدُونَ أَنْ يُّطْفِـُٔوْا نُوْرَ اللهِ
بِأَفْوَاهِهِمْ وَيَأْبَى اللهُ إِلَّا أَنْ يُّتِمَّ
نُوْرَهٗ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ﴿٣٢﴾ هُوَ
الَّذِيْٓ أَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَ
دِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ
وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ ﴿٣٣﴾

ఈ ఆయతులలో అల్లాహ్ తన శాశ్వతమైన విధాన నిర్ణయాన్ని ప్రకటించాడు. అంటే ఆయన తన ధర్మాన్ని (దీన్‌ను) ప్రళయ దినం వరకూ సంపూర్ణంగా – సురక్షితంగా – ఉంచుతాడు. జనులు తమ ప్రక్షిప్తాలతో, మార్పులు చేర్పులతో దైవధర్మంతో చెలగాట మాడటం, లేదా దానిని పూర్తిగా చెరపివేయటం అనేది ఇక మీదట జరగనేరదు.

దేవుడు మనిషిని ఈ భూమండలంపై వసింపజేసినప్పుడు, తన మార్గదర్శక నియమావళిని కూడా మనిషికి ఇచ్చాడు. తరువాతి కాలంలో ప్రజలు అలసత్వానికి, ప్రాపంచిక వ్యామోహానికి లోనైనపుడు, దైవవచనాలను మార్చేసి, వాటిని తమ మనోకాంక్షలకు అనుగుణంగా మలచుకున్నారు. ఉదాహరణకు: – వారు తమ మత పెద్దలను దైవసన్నిధిలో సిఫార్సు చేసేవారుగా తలపోసి, తామేం చేసినా ఫరవాలేదు, తమ పెద్దలు తమ సిఫారసు శక్తితో దైవసన్నిధిలో తమకు మోక్షం ఇప్పిస్తారనే నమ్మకాన్ని కల్పించుకున్నారు. లేదా స్వర్గమైనా, నరకమైనా ఈ ప్రపంచంలోనే ఉన్నాయని, దీని తరువాత ఇక ఏమీలేదని నిర్ధారించుకున్నారు. ఈ విధంగా ప్రజలు తమకు నచ్చిన, తమ మనసు మెచ్చిన మాటలను దైవగ్రంథంలో లిఖించి, వాటిని దైవానికి ఆపాదించేవారు. ఆ తరువాత దేవుడు మరో ప్రవక్తను పంపాడు. అతను దైవ ధర్మాన్ని మానవ కల్తీల నుండి వేరుపరచి, మళ్ళీ దానిని సరైన స్థితిలో సమర్పించాడు. కాని ఆ తరువాతి తరాల వారు మళ్ళీ దానిని మార్చి వేశారు. ఈ విధంగా పదే పదే జరిగేది. ఎట్టకేలకు అల్లాహ్ తన అంతిమ దైవ ప్రవక్తను పంపి దైవధర్మాన్ని శాశ్వతంగా సురక్షితంగా ఉంచే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాడు. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ద్వారా జరిగిన అత్యంత గొప్ప చారిత్రక కార్యమిది!

అంతిమ దైవప్రవక్త(స) వచ్చే నాటికి జనులు తమ స్వీయ కల్పిత మతాలు అనేకం సృష్టించుకుని ఉన్నారు. అరబ్బు బహుదైవారాధకులు ఒక మత ధర్మాన్ని అవలంబించేవారు, దానిని వారు ఇబ్రాహీమీ ధర్మంగా వ్యవహరించేవారు. యూదులు తమ మత ధర్మాన్ని మూసా ధర్మంగా పేర్కొనేవారు. క్రైస్తవులు తమ మత ధర్మాన్ని ఏసుక్రీస్తు ధర్మంగా చెప్పేవారు. నిజానికి ఇవన్నీ దైవ ధర్మానికి వారు చేర్చుకున్న అనుబంధాలే. దానిని వారు దైవ సమ్మతమైన ధర్మం అని చెప్పేవారుగాని, నిజానికి అది వారి కాల్పనిక ధర్మమే. దేవుడు ఈ ధర్మాలన్నింటినీ రద్దు పరచి, అరేబియా ప్రవక్త(స) ద్వారా తన ధర్మాన్ని పంపాడు. ఆ ధర్మాన్ని ప్రళయదినం వరకూ నెలకొని ఉండేలా సమ్మతించి ఆమోదించాడు.

నేడు ఎలాంటి మార్పులు చేర్పులకు లోను కాకుండా యధాతథంగా ఉన్న ఏకైక దైవ ధర్మం ఇస్లాం మాత్రమే. కాగా; మిగిలిన మతాలన్నీ మానవుల

ప్రక్షిప్తాలకు లోనై తమ నిజస్థితిని కోల్పోయాయి. ఒక్క ఇస్లాం ధర్మ ప్రబోధనలు మాత్రమే నేడు ఒక సజీవమైన భాషలో సురక్షితంగా ఉన్నాయి. కాని మిగిలిన మత ధర్మాలు ఏ భాషలో అవతరించాయో అవి ప్రజాబాహుళ్యంలో చెలామణీలో లేవు. ఇస్లాం రూపంలో దేవుడు వెలిగించిన జ్యోతి ఎన్నటికీ ఆరిపోదు. అది తన సంపూర్ణ వెలుగుతో ప్రపంచం ముందు ఉన్నది. అది తన సైద్ధాంతిక ఆధిక్యతను నిలుపుకొంటూ వస్తోంది.

34. ఓ విశ్వాసులారా! గ్రంథవహుల్లోని ఎందరో పండితులు, మతాచార్యులు అక్రమ పద్ధతిలో ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్నారు. ప్రజలను దైవమార్గం నుండి ఆపుతున్నారు. ఎవరయితే వెండీ బంగారాలను ప్రోగుచేసి ఉంచుతారో, వాటిని దైవమార్గంలో ఖర్చుచేయరో, వారికి వ్యధాభరితమయిన శిక్ష కలదనే శుభవార్తను అందజెయ్యి. 35. ఆ రోజు ఆ సొమ్ముపైన నరకాగ్ని రాజేయబడు తుంది. దాంతో వారి నొసళ్ళపై, పార్శ్వా లపై, వీపులపై వాతలు వేయబడతాయి. 'మీరు మీ కోసం కూడబెట్టుకున్నదే ఇది. మీరు కూడబెడుతూ వచ్చిన దానిని ఇప్పుడు రుచి చూడండి' అని వారితో అన బడుతుంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِنَّ كَثِيرًا مِّنَ
ٱلْأَحْبَارِ وَٱلرُّهْبَانِ لَيَأْكُلُونَ أَمْوَٰلَ
ٱلنَّاسِ بِٱلْبَٰطِلِ وَيَصُدُّونَ عَن
سَبِيلِ ٱللَّهِ ۗ وَٱلَّذِينَ يَكْنِزُونَ
ٱلذَّهَبَ وَٱلْفِضَّةَ وَلَا يُنفِقُونَهَا فِى
سَبِيلِ ٱللَّهِ فَبَشِّرْهُم بِعَذَابٍ
أَلِيمٍ ﴿٣٤﴾ يَوْمَ يُحْمَىٰ عَلَيْهَا فِى نَارِ
جَهَنَّمَ فَتُكْوَىٰ بِهَا جِبَاهُهُمْ وَجُنُوبُهُمْ
وَظُهُورُهُمْ ۖ هَٰذَا مَا كَنَزْتُمْ
لِأَنفُسِكُمْ فَذُوقُوا۟ مَا كُنتُمْ
تَكْنِزُونَ ﴿٣٥﴾

---

ఇతరుల సొమ్మును తీసుకునే ఒక పద్ధతి న్యాయసమ్మతంగా తీసుకోవటం. అంటే ఇతరులకు సేవలందించి లేదా వారికి నిజంగా ఏదైనా లాభం చేచూర్చి దానికి ప్రతిఫలంగా వారి నుండి సొమ్ము తీసుకోవటం. ఇది ధర్మ బద్ధమే. ఇతరులను మోసగించి, లేదా అబద్ధం చెప్పి ఇతరుల సొమ్ముతీసుకోవటం మరో పద్ధతి. ఇది నిషిద్ధం, అధర్మం, దైవాగ్రహానికి కారణమయ్యే విధానం.

అధర్మమైన పద్ధతిలో ఇతరుల సొమ్మును స్వాహా చేయటాన్నే వర్తమాన కాలంలో దోపిడీ (Exploitation)గా వ్యవహరిస్తున్నారు. యూదు నాయకులు భారీ ఎత్తున జన సామాన్యాన్ని దోచుకునేవారు. వారు ప్రజా బాహుళ్యంలో కట్టుకథలను

ప్రచారం చేశారు. సామాన్య ప్రజలు వాటిని నిజమని నమ్మి, వాటి కనుగుణంగా తమ మత పెద్దలపై భక్తీ విశ్వాసాలను పెంచుకునేవారు. వారి దీవెనలు పొందేందుకు ముడుపులు, నజరానాలు సమర్పించుకునేవారు. వారు దైవధర్మ సేవ పేరుతో ప్రజల నుండి ధనం వసూలు చేసి తమ పబ్బం గడుపుకునేవారు. మరి వారు ప్రజలకు అందజేసే ధర్మోపదేశాలు దేవునివి కావు. అవి వారి పుర్రెల్లో పుట్టిన ఆలోచనలే అయి ఉండేవి. వారు 'యూదు సమాజ పునరుజ్జీవనం' పేరుతో తమ అనుయాయుల నుండి భారీమొత్తాలను పిండేవారు. కాని వారు పునరుజ్జీవనం పేరిట చేసేదేమిటయ్యా అంటే ప్రజలను భ్రమల వలయంలో పడవేయటం, తాయెత్తులు చేసి ప్రజలకు అమ్మటం! కాని వారు స్వయంగా గడ్డుకాలంలో తావీజులపై నమ్మకం ఉంచేవారు కాదు.

మనిషి తన ధనాన్ని ఖర్చుపెట్టే ధర్మ సమ్మతమైన విధానాలు రెండే రెండు. ఒకటి: తన అవసరాలకై ఖర్చు పెట్టడం. రెండు: అవసరానికి మించి ఉన్న ధనాన్ని దైవమార్గంలో ఇవ్వటం. ఇవి గాక మిగిలిన మార్గాలన్నీ మనిషి పాలిట యాతనగానే పరిణమిస్తాయి – అతను దుబారాఖర్చు చేసినాసరే లేక నిల్వ చేసినాసరే.

36. నిశ్చయంగా నెలల లెక్క దేవుని దృష్టిలో – దైవగ్రంథంలో – పన్నెండు నెలలే. ఆయన భూమ్యాకాశాలను సృష్టించిన నాటి నుండీ ఈ లెక్క ఇలాగే ఉంది. వీటిలో నాలుగు నెలలు నిషిద్ధ మయినవి (పవిత్రమైనవి). ఇదే స్థిర మయిన సంవిధానం. కాబట్టి మీరు వీటిలో మీ ఆత్మలకు అన్యాయం చేసుకో కండి. బహుదైవారాధకులంతా ఒక్కటై మీతో ఎలా పోరాడుతున్నారో అలాగే మీరు కూడా వారితో పోరాడండి. దేవుడు భక్తిపరులకు తోడుగా ఉన్నాడని తెలుసుకోండి. 37. నెలలను ఇష్టమొచ్చి నట్లు (వెనక్కీ, ముందుకీ) జరపటం తిరస్కార వైఖరిలో మరో అదనపు వెకిలి చేష్ట. దీనివల్ల తిరస్కారులు మరింతగా

إِنَّ عِدَّةَ الشُّهُورِ عِنْدَ اللَّهِ اثْنَا
عَشَرَ شَهْرًا فِي كِتَابِ اللَّهِ يَوْمَ خَلَقَ
السَّمَاوَاتِ وَالْأَرْضَ مِنْهَا أَرْبَعَةٌ
حُرُمٌ ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ فَلَا
تَظْلِمُوا فِيهِنَّ أَنْفُسَكُمْ وَقَاتِلُوا
الْمُشْرِكِينَ كَافَّةً كَمَا يُقَاتِلُونَكُمْ
كَافَّةً وَاعْلَمُوا أَنَّ اللَّهَ مَعَ
الْمُتَّقِينَ ﴿٣٦﴾ إِنَّمَا النَّسِيءُ زِيَادَةٌ فِي
الْكُفْرِ يُضَلُّ بِهِ الَّذِينَ كَفَرُوا

يُحِلُّونَهُ عَامًا وَّيُحَرِّمُونَهُ عَامًا لِّيُوَاطِـُٔوا عِدَّةَ مَا حَرَّمَ اللَّهُ فَيُحِلُّوا مَا حَرَّمَ اللَّهُ ۚ زُيِّنَ لَهُمْ سُوٓءُ أَعْمَالِهِمْ ۗ وَاللَّهُ لَا يَهْدِى الْقَوْمَ الْكٰفِرِينَ ﴿٣٧﴾

భ్రష్టుపట్టే ప్రమాదం ఉంది. వారు ఒక్కో సంవత్సరం నిషిద్ధ మాసాన్ని ధర్మ సమ్మతం చేసేసుకుంటారు. ఒక్కో సంవత్సరం దానిని నిషిద్ధంగా ఖరారు చేసుకుంటారు. ఈ విధంగా దేవుడు నిషేధించిన వాటి లెక్కను పూర్తిచేసుకుని, మరో వైపు ఆయన నిషేధించిన వాటిని ధర్మ సమ్మతంగా కూడా చేసుకోవాలని వారిలా చేస్తారు. వారి దురాగతాలు వారికి అందమైనవిగా చేయబడ్డాయి. దేవుడు తిరస్కార జనులకు మార్గ దర్శకత్వం వహించడు.

---

ధర్మాదేశాలను ప్రతి వ్యక్తీ వేర్వేరుగా – వ్యక్తి స్థాయిలో – కూడా పాటించ గలడు. కాని విశ్వాసులందరూ ఏక కాలంలో కొన్ని ఆదేశాలను సామూహికంగా పాటించాలన్నది అల్లాహ్ అభిమతం. ఆ విధంగా వారిలో సామూహికత పెంపొం దేందుకు కొన్ని ఆరాధనల తేదీలను, వేళలను ఆయన నిర్ధారించాడు. ఈ తేదీలు సూర్యమానం ప్రకారం పెట్టినట్లయితే ఏటేటా ఒకే కాలంలో ఆ ఆరాధనలు వస్తాయి. ఉదాహరణకు:– ఉపవాసం వేసవికాలంలో ఉంటే ప్రతి సంవత్సరం వేసవి కాలంలో వస్తుంది. అలాగే హజ్జ్ కూడా ప్రతి ఏడాది ఏదో ఒక నిర్ధారిత కాలంలో వస్తుంది. కాని ఈ పరిస్థితి మనిషిలో జడత్వాన్ని జనింపజేస్తుంది. దానికి బదులు పరివర్తన ఉంటే సమధి కోత్సాహంతో ఆచరణకు నడుంబిగిస్తాడు మనిషి. ఈ కారణంగానే ధార్మిక విషయాల సామూహిక వ్యవస్థ కోసం చంద్రమాసం కేలెండర్‌ను అవలం బించటం జరిగింది.

ఈ నియమాన్ననుసరించి హజ్జ్ దినాలు వేర్వేరు కాలాల్లో వస్తుంటాయి – కొన్ని మాసాలు చలి కాలంలో, కొన్ని మాసాలు వేసవి కాలంలో. ప్రాచీన కాలంలో హజ్జ్ సమ్మేళనం వాణిజ్యపరంగా గొప్ప ప్రాధాన్యతను సంతరించుకున్నది. అయితే వివిధ కాలాల్లో హజ్జ్ తేదీలు రావటం వాణిజ్య పరంగా నష్టకరం అనిపించింది. అరబ్బులకు ధార్మిక పరమార్థాల కన్నా ప్రాపంచిక ప్రయోజనాలు ముఖ్యంగా కనిపించినాయి. అందుకే హజ్జ్ దినాలు ఎల్లప్పుడూ ఒకే సానుకూలమైన సీజనులో వస్తే బావుంటుందని వారు భావించారు. ఈ సందర్భంగా వారికి యూదుల,

క్రైస్తవుల లెక్క గుర్తుకు వచ్చింది. అది తమ కాంక్షలకు అనుగుణంగా ఉండటం చేత వారు ఆ పద్ధతిని ప్రవేశ పెట్టారు. అంటే నెలలను ఒక చోటి నుండి మరో చోటికి జరుపు కోవటం అన్నమాట. ఉదాహరణకు:– ముహర్రమ్ నెలను సఫర్ నెల ఉన్న చోట సర్దుబాటు చేసి, సఫర్ నెలను ముహర్రమ్ నెల ఉండే చోట సర్దటం.

దీనినే వారు 'నసీ'గా వ్యవహరించారు. ఈ పద్ధతివల్ల అరబ్బులకు రెండు లాభాలు చేకూరాయి. ఒకటి: హజ్జ్ సీజన్‌ను తమ వ్యాపార లాభాల కనుగుణంగా వెనక్కీ ముందుకీ జరుపుకోవటం. రెండు: పవిత్ర (నిషిద్ధ) మాసాల (ముహర్రమ్, రజబ్, జీఖఅద, జుల్‌హిజ్జ నెలల)లో ఎవరితోనైనా యుద్ధం చేయాలనుకుంటే పవిత్రమాసాల స్థానంలో ఇతర మాసాలను తెచ్చిపెట్టి, యుద్ధాన్ని తమ కొరకు ధర్మసమ్మతం చేసేసుకోవటం. వారు గనక తలచుకుంటే హజ్రత్ ఇబ్రాహీం గారి విధానాన్ని కూడా అవలంబించగలిగేవారు. కాని వారి ధ్యాసంతా వ్యాపారంపైనే ఉంది. అందుకే వారికి 'నసీ' పద్ధతి లాభదాయకం అనిపించింది. అందుకే వారు దానినే అవలంబించారు.

"వారు మీతో పోరాడుతున్నట్లే మీరు కూడా కలసికట్టుగా వారితో పోరాడండి". దీని భావం ఏమిటంటే అవిశ్వాసులు దేవుని పట్ల భయభక్తులు లేకుండా ఏకమవుతున్నారు. మీరేమో దేవుని పట్ల భక్తి కొద్దీ ఏకమవ్వండి. వారు నకారాత్మక ధ్యేయాల కోసం పరస్పరం సంగఠితం అవుతున్నారు. మీరేమో సకారాత్మక లక్ష్యాల కోసం పరస్పరం సంగఠితం అవండి. వారు ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఒక్కటవుతున్నారు. మీరు పారలౌకిక పరమార్థాల కోసం ఒక్కటవండి.

38. ఓ విశ్వాసులారా! మీకేమై పోయింది? 'దైవమార్గంలో బయలు దేరండి' అని మీతో అన్నప్పుడు మీరు నేలకు అతుక్కుపోతారేమిటి? ఏమిటి, మీరు పరలోకానికి బదులు ప్రాపంచిక జీవితంతోనే సంతృప్తి చెందారా? పర లోకంతో పోల్చుకున్నప్పుడు ప్రాపంచిక జీవిత సామగ్రి బహు స్వల్పం. 39. మీరు గనక బయలుదేరకపోతే దేవుడు మిమ్మల్ని బాధాకరమయిన శిక్షకు గురి

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا مَا لَكُمْ إِذَا قِيلَ
لَكُمُ انْفِرُوا فِي سَبِيلِ اللَّهِ اثَّاقَلْتُمْ
إِلَى الْأَرْضِ ۚ أَرَضِيتُمْ بِالْحَيَاةِ
الدُّنْيَا مِنَ الْآخِرَةِ ۚ فَمَا مَتَاعُ الْحَيَاةِ
الدُّنْيَا فِي الْآخِرَةِ إِلَّا قَلِيلٌ ﴿٣٨﴾ إِلَّا
تَنْفِرُوا يُعَذِّبْكُمْ عَذَابًا أَلِيمًا

చేస్తాడు. మీ స్థానంలో ఆయన మరో జాతిని తీసుకువస్తాడు. మీరు దైవానికి ఎలాంటి కీడు కలిగించలేరు. దేవుడు ఏదయినా సరే చేయగల దిట్ట. 40. మీరు గనక దైవప్రవక్తకు సహాయం చేయకపోతే (ఒక విషయం గుర్తుంచుకోండి), తిరస్కారులు అతనిని వెళ్ళగొట్టినపుడు దేవుడు ఖుద్దుగా అతనికి సహాయపడ్డాడు. అతను వారిద్దరిలో రెండవవాడు మాత్రమే. వారిరువురూ గుహలో ఉన్నప్పుడు, అతను తన సహచరునితో, 'దుఃఖించకు. అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు' అని ఓదార్చుతున్నప్పుడు – అల్లాహ్‌యే అతనిపై తన తరఫున ప్రశాంతతను అవతరింపజేశాడు. మీకు కానరాని సైన్యాలతో అతనికి తోడ్పడ్డాడు. ఆ విధంగా దేవుడు సత్యతిరస్కారుల వాక్కును అవనతం చేశాడు. దైవవాక్కు మాత్రమే ఉన్నతికి చేరుకుంది. దేవుడు అపార శక్తిమంతుడు, వివేక సంపన్నుడు.

وَّيَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ وَلَا تَضُرُّوْهُ
شَيْـًٔا ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٣٩﴾
اِلَّا تَنْصُرُوْهُ فَقَدْ نَصَرَهُ اللّٰهُ اِذْ
اَخْرَجَهُ الَّذِيْنَ كَفَرُوْا ثَانِيَ اثْنَيْنِ
اِذْ هُمَا فِي الْغَارِ اِذْ يَقُوْلُ لِصَاحِبِهٖ لَا
تَحْزَنْ اِنَّ اللّٰهَ مَعَنَا ۚ فَاَنْزَلَ اللّٰهُ
سَكِيْنَتَهٗ عَلَيْهِ وَاَيَّدَهٗ بِجُنُوْدٍ لَّمْ
تَرَوْهَا وَجَعَلَ كَلِمَةَ الَّذِيْنَ كَفَرُوا
السُّفْلٰى ؕ وَكَلِمَةُ اللّٰهِ هِيَ الْعُلْيَا ؕ وَ
اللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٤٠﴾

---

తబూక్ పోరాటం నేపథ్యంలో అవతరించిన సూక్తులివి (హిజ్రీ 9వ సంవత్సరం). ఆ సందర్భంగా మదీనాలోని కపట విశ్వాసుల తరఫున అభివ్యక్తమైన స్పందనకు సమాధానంగా ఈ ఆయతులు అవతరించాయి. బలహీన విశ్వాసులు ఇస్లామీయ సమాజంలో జొరబడినపుడు కీలక సమయాలలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయోనన్నదానికి ఈ సంఘటన ఒక తార్కాణం.

ఇస్లాంతో మనిషికి గల సంబంధం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి: మనిషి విశ్వాస పాత్రత అంతా దాంతోనే ముడిపడి ఉండటం. అది మనిషి పాలిట జీవన్మరణాల సమస్యగా పరిణమించటం. రెండు: మనిషి యొక్క శ్రద్ధాసక్తులు వేరొక చోట ఉండటం. అతను నామకా ఇస్లాం ప్రకటన చేయటం. మొదటి కోవకు చెందిన వారు నిజమైన ముస్లింలు. రెండవ కోవకు చెందిన వారు షరీఅత్

పరిభాషలో మునాఫిక్‌లు (కపటులు, వంచకులు, ద్వంద్వ స్వభావులు, గోముఖ వ్యాఘ్రాలు). సిసలైన విశ్వాసి సాధారణ పరిస్థితిలోనూ, అసాధారణ పరిస్థితుల్లోనూ ఒకే విధంగా ధర్మానికి కట్టుబడి ఉంటాడు. దీనికి భిన్నంగా కపటి నష్టం లేని ధార్మిక కార్యాలలో మున్ముందు ఉంటాడు. కాని ఇస్లాం కోసం త్యాగం చేయాల్సి వచ్చినపుడు మెల్లగా జారుకుంటాడు.

దీనికి కారణమేమిటంటే విశ్వాసి దృష్టిలో నిత్యం పరలోకం ఉంటుంది. కపటి దృష్టిలో నిత్యం ప్రాపంచిక ప్రయోజనాలే ఉంటాయి. అందుకే ఇస్లాం కోసం ఏదన్నా ప్రాపంచిక నష్టానికి గురి కావలసి వస్తుందనుకుంటే కుంటి సాకులు చెప్పి ప్రపంచం వైపు మొగ్గు చూపుతాడు.

ఇస్లాం – ఇస్లామేతర శక్తులకు మధ్య సంఘర్షణ నెలకొన్న గడియలలో చూసే వారికి మామూలుగా రెండు వర్గాల మధ్య ఘర్షణగానే కనిపిస్తుంది. కాని వాస్తవికత దృష్ట్యా అదొక దైవిక వ్యవహారం. ఇలాంటి ప్రతి సందర్భంలోనూ దేవుడు స్వయాన ఇస్లాం తరఫున నిలబడతాడు.

انْفِرُوا خِفَافًا وَثِقَالًا وَجَاهِدُوا
بِأَمْوَالِكُمْ وَأَنْفُسِكُمْ فِي سَبِيلِ اللَّهِ
ذَٰلِكُمْ خَيْرٌ لَكُمْ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ ﴿٤١﴾ لَوْ
كَانَ عَرَضًا قَرِيبًا وَسَفَرًا قَاصِدًا
لَاتَّبَعُوكَ وَلَٰكِنْ بَعُدَتْ عَلَيْهِمُ
الشُّقَّةُ وَسَيَحْلِفُونَ بِاللَّهِ لَوِ
اسْتَطَعْنَا لَخَرَجْنَا مَعَكُمْ يُهْلِكُونَ
أَنْفُسَهُمْ وَاللَّهُ يَعْلَمُ إِنَّهُمْ لَكَاذِبُونَ ﴿٤٢﴾

41. తేలిగ్గా అయినాసరే బరువుగా అయినాసరే బయల్దేరండి. మీ ధన ప్రాణాలతో దైవమార్గంలో పోరాడండి. మీరు గనక తెలుసుకోగలిగితే ఇదే మీ కొరకు మేలైనది. 42. ఒకవేళ తొందరగా లాభం చేకూరి, ప్రయాణం తేలిగ్గా ఉంటుందనుకుంటే వారు తప్పకుండా నీ వెంట వచ్చేవారే. కాని ఈ మజిలీ వారికి కష్టంగా తోచింది. ఇప్పుడు వారు దేవుని పై ప్రమాణం చేసి 'మా వల్ల వీలు పడితే మేము తప్పకుండా మీ వెంట వచ్చేవారం' అని చెబుతారు. వారు తమను తాము వినాశానికి లోను చేసుకుంటున్నారు. వారు చెప్పేది అబద్ధం అన్న సంగతి దైవానికి తెలుసు.

---

మదీనాలోని ముస్లిములలో బలహీన విశ్వాసం గల వర్గం కూడా ఒకటుంది. అదే కపటుల వర్గం. వారు ఇస్లాంను సత్యం అనుకుని అంగీకరించారు. తమ

ప్రాపంచిక ప్రయోజనాలకు విరుద్ధంగా లేని ఇస్లాం ఉపదేశాలన్నింటినీ వారు పాటించేవారు. కాని ఇస్లాం వాంఛించేది వారి ప్రాపంచిక ప్రయోజనాలకు విరుద్ధంగా కనిపించినపుడు మాత్రం ఇస్లాంను వదిలి తమ స్వప్రయోజనాలను ఆశ్రయించేవారు. మదీనా సమాజంలో ధర్మం కొరకు త్యాగాలు చేసేవాడే విశ్వాసిగా (మోమిన్‌గా) పరిగణించబడేవాడు. ధర్మం కొరకు త్యాగం చేయని వాడు, ద్వంద్వ వైఖరి అవలంబించేవాడు కపటి (మునాఫిక్)గా ఎంచబడేవాడు.

దేవుని దృష్టిలో విశ్వాసి ఎలాంటి వాడై ఉంటాడో, కపటి ఎలాంటివాడై ఉంటాడో తబూక్ వ్యవహారం సంకేత ప్రాయంగా తెలియజేసింది– ఆ సమయంలో రోము లాంటి ఒక అగ్రరాజ్యాన్ని ఎదుర్కోవటానికి బయలుదేరాల్సి వచ్చింది. తీవ్రమైన వేసవికాలం. పంట కోతకు వచ్చి ఉంది. అన్ని రకాల వ్యయప్రయాసల కోర్చి సిరియా లాంటి దూర ప్రదేశ సరిహద్దుల వరకూ వెళ్ళాలి. ముస్లింల దగ్గర తగిన యుద్ధసామగ్రి కూడా లేదు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ బయలుదేరాల్సిందేనని ఆజ్ఞాపించటం జరిగింది. అల్లాహ్ దృష్టిలో పరిమాణం చూడబడదు. చిత్తశుద్ధి మాత్రమే చూడబడుతుంది. ఇదే వాస్తవానికి స్వర్గ మూల్యం.

కపట విశ్వాసి ఆలోచనా విధానం మరోలా ఉంటుంది. ప్రయాస పడకుండానే కీర్తి లభిస్తుందనుకుంటే అతను తక్షణం ప్రయాణానికి సిద్ధమవుతాడు. కాని వ్యయ ప్రయాసలే తప్ప మరొకటి ఏమీ లభించదనుకుంటే మాత్రం ఆ ప్రయాణానికి సిద్ధమవడు. ఏదో ఒక సాకు చూపి తప్పించుకుంటాడు.

అత్యంత కీలకమైన ఒక సామూహిక కార్యం ముందుండగా ఆ సమాజంలోని ఒక సభ్యుడు కుంటి సాకులు చూపి తప్పించుకున్నాడంటే దాని అర్థం ఏమిటి? అతను తన జీవితంలో దైవ ధర్మానికి గౌరవం, విలువ ఇవ్వలేదనేగా! ఇది కాపట్యానికి చిహ్నం. కపట స్వభావం అంటే దేవుని పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించి, దాసులను లక్ష్యపెట్టడం. మనిషి గనక దేవుని శక్తిని తెలుసుకుంటే ఎన్నటికీ అలా చేయడు.

43. (ఓ ప్రవక్తా!) దేవుడు నిన్ను క్షమించుగాక! నిజం చెప్పేవారెవరో, అబద్ధాలకోరులెవరో నీ సమక్షంలో రూఢీ అవకుండానే నీవు వారికి అనుమతిని ఎందుకు ప్రదానం చేసినట్టు? 44. ఎవరయితే దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసిస్తారో, వారెన్నడూ తమ

عَفَا اللّٰهُ عَنْكَ ۚ لِمَ اَذِنْتَ لَهُمْ حَتّٰى
يَتَبَيَّنَ لَكَ الَّذِيْنَ صَدَقُوْا وَ تَعْلَمَ
الْكٰذِبِيْنَ ﴿۴۳﴾ لَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ
يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَ الْيَوْمِ الْاٰخِرِ اَنْ

يُجَاهِدُوا بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ ۗ وَاللَّهُ
عَلِيمٌ بِالْمُتَّقِينَ ﴿٤٤﴾ إِنَّمَا يَسْتَأْذِنُكَ
الَّذِينَ لَا يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ
الْآخِرِ وَارْتَابَتْ قُلُوبُهُمْ فَهُمْ فِي
رَيْبِهِمْ يَتَرَدَّدُونَ ﴿٤٥﴾ وَلَوْ أَرَادُوا
الْخُرُوجَ لَأَعَدُّوا لَهُ عُدَّةً وَلَٰكِن كَرِهَ
اللَّهُ انبِعَاثَهُمْ فَثَبَّطَهُمْ وَقِيلَ اقْعُدُوا
مَعَ الْقَاعِدِينَ ﴿٤٦﴾

ధన ప్రాణాలతో పోరాడటం నుండి తప్పించుకునేందుకు అభ్యర్థించుకోరు. భక్తిపరాయణుల గురించి దైవానికి బాగా తెలుసు. 45. దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించని వారు మాత్రమే నీ నుండి సెలవు కోర్తారు. వారి హృద యాలు సంశయానికి లోనై ఉన్నాయి. ఆ సంశయంలోనే వారు ఊగిసలాడు తున్నారు. 46. వారే గనక బయలుదేరా లనుకుంటే తప్పకుండా వీలైన ప్రయాణ సన్నాహాలు చేసుకునేవారే. కాని వారు బయలుదేరటాన్ని దేవుడే ఇష్ట పడలేదు. అందుకే వారిలో స్తబ్ధతను ఆవరింపజేశాడు. 'కూర్చుని ఉండే వాళ్ళతో మీరూ కూర్చొని ఉండండి' అని వారితో అనబడింది.

---

ఇస్లాం ద్వారా లాభం చేకూరుతుందన్నంత సేపూ కపట విశ్వాసి ముమ్ముందు ఉంటాడు. ఏ కార్యం ద్వారానైనా నష్టం వాటిల్లుతుందనుకుంటే వెనక్కి తగ్గుతాడు. ఇలాంటి సందర్భాలలో ఈ వంచకులు సాకులు వెతుకుతారు. వారు తమ క్రియాశూన్యతను అందమైన సంజాయిషీల ద్వారా కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తారు. ముస్లింల నాయకుడు సామూహిక పరమార్థాల దృష్ట్యా వారి సంజాయిషీని ఆమోదిస్తే వారు సంతోషిస్తారు. ఆ విధంగా వారు తమ వాక్పటిమ ముసుగులో అత్యంత విజయవంతంగా తమ క్రియా శూన్యతను దాచిపెట్టుకున్నారు. కాని అసలు వ్యవ హారం మనిషిది కాదు, దైవానిది అన్న యదార్థాన్ని వారు మరచిపోతున్నారు. దేవుడు ఒక్కోసారి ఈ ప్రపంచంలో కూడా వారి గుట్టును రట్టు చేస్తుంటాడు. పరలోకంలోనైతే ప్రతి ఒక్కరి గుట్టు రట్టు కావలసిందే.

మనిషి పరిస్థితి ఎటువంటిదంటే; తన కుమారునికి జబ్బుచేసినా లేదా తన కూతురు వివాహమైనా తన డబ్బు గురించి ఏ మాత్రం ఆలోచించకుండా ఖర్చు పెడతారు. అవసరానికి పనికిరాని డబ్బెందుకు? అన్నది అతని భావన. ఆ సమయంలో అతను సాకులు చెప్పటం గానీ, తాత్సారం చేయటంగానీ చేయడు. ధార్మిక వ్యవహారం

కూడా ఇలాంటిదే. తన ధర్మం విషయంలో చిత్తశుద్ధి కల వ్యక్తి ధర్మం కోసం త్యాగం చేయాల్సి వచ్చినపుడు సాకులు వెతకడు. ఆ క్షణం కోసమే ఎదురుచూస్తున్న ట్లుగా, తన దగ్గర ఉన్నదంతా సమర్పించుకుని దేవుని దృష్టిలో తన విశ్వాసపాత్రతను నిరూపించుకుంటాడు.

విశ్వాసి దైవానికి భయపడేవాడై ఉంటాడు. ఆ భావనే అత్యంత శక్తివంతమైనది. దైవభీతి ఇతరత్రా భావాలు భావనలన్నింటిపై ఆధిపత్యం వహిస్తుంది. మనిషికి ఏ విషయంలో భయం ఉంటుందో దానికి సంబంధించి చివరి క్షణం వరకూ గంభీరంగా ఉంటాడు.

لَوْ خَرَجُوا فِيكُم مَّا زَادُوكُمْ إِلَّا خَبَالًا
وَلَأَوْضَعُوا خِلَالَكُمْ يَبْغُونَكُمُ الْفِتْنَةَ
وَفِيكُمْ سَمَّاعُونَ لَهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ
بِالظَّالِمِينَ ﴿٤٧﴾ لَقَدِ ابْتَغَوُا الْفِتْنَةَ مِن
قَبْلُ وَقَلَّبُوا لَكَ الْأُمُورَ حَتَّىٰ جَاءَ
الْحَقُّ وَظَهَرَ أَمْرُ اللَّهِ وَهُمْ كَارِهُونَ ﴿٤٨﴾

47. ఒకవేళ వారు మీతో బయల్దేరి వచ్చినా మీలో విచ్ఛిన్నాన్ని పెంచటం తప్ప మరొకటి చేసేవారు కాదు. వారు మీ మధ్య కలతలు రేపేందుకు పాద రసంలా పారుతారు. మీలో వారి చెప్పుడు మాటలు వినేవారు కూడా ఉన్నారు. దుర్మార్గుల గురించి దేవునికి బాగా తెలుసు. 48. వారు గతంలోనూ ఉపద్రవానికి యత్నించి ఉన్నారు. నీ పథకాలను తలక్రిందులు చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు సత్యం వచ్చేసింది. దైవాజ్ఞే ఆధిపత్యం వహించింది – అది వారికి మింగుడు పడకపోయినప్పటికీ.

---

ఏ మనిషికైనా సరే తన తప్పును ఒప్పుకోవటం, తనను ఎదుటివాని కన్నా చిన్నవానిగా భావించటం అనేది గొప్ప ఒప్పుకోలే గాని, ఇది చాలా కష్టతరమైనది. ఎందుకంటే మనిషి ఏదో ఒక విధంగా తన విధానాన్ని సరైనదిగా నిరూపించు కునేందుకు నానా తంటాలు పడతాడు. అందుకే కపటబుద్ధితో ఇస్లాంను స్వీకరించిన వారు అవకాశం దొరికినప్పుడల్లా చిత్తశుద్ధిగల ముస్లింలను కించపరిచేందుకు యత్నిస్తూ ఉంటారు. వారు ఎంతసేపటికీ తమను గొప్పవారుగా చిత్రీకరించు కునేందుకు తాపత్రయపడుతుంటారు.

మదీనాలోని కపటులు కూడా సరిగ్గా ఇలాగే చేశారు. ఉదాహరణకు:– ఉహుద్ యుద్ధ సందర్భంగా ముస్లింలకు పరాజయం ఎదురైనప్పుడు, ముస్లింలకు

యుద్ధ తంత్రం గురించి బొత్తిగా తెలీదని మదీనాలో కూర్చుని ఉన్న కపటులు ఎద్దేవా చేశారు. అనాలోచితంగా తమ జాతికి చెందిన నవయువకులను రణరంగానికి తీసుకెళ్ళి వారిని చంపించారని కూడా విమర్శించారు.

మనుషులలో చాలా కొద్ది మంది మాత్రమే సమస్యల లోతుల్లోకి పోయి విశ్లేషిస్తారు. అధిక సంఖ్యాకులు స్థూలదృష్టితోనే విషయాన్ని చూస్తారు. ఎవరైనా తమ వాక్పటిమతో ఒక విషయాన్ని అందంగా చిత్రీకరిస్తే మాత్రం దానికి తొందరగా ప్రభావితులవుతారు. ఇలాంటి పరిస్థితుల్లో ముస్లింల వర్గంలో కపట విశ్వాసులు గనక ఉంటే వారు సామాన్య ప్రజానీకాన్ని తమ మాయమాటలతో బోల్తా కొట్టించి సమాజాన్ని బలహీనపరుస్తారు. సాదా సీదా జనులు కపటుల భావజాలానికి లోనై వారు చెప్పేదే నిజం అనుకుంటారు.

కపటుల వ్యతిరేక ప్రయత్నాల తరువాత కూడా బద్ర్ యుద్ధంలో ముస్లింలకు విజయం వరించినపుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై తన అసహనాన్ని ఈ విధంగా వెళ్ల గక్కాడు. اِنَّ هذا امر قد توجّه "ఇది ఇప్పుడు చెల్లుబడి అయిపోయింది". ఇస్లాం ప్రాబల్యం వహించిన తరువాత అయినా వారు దాని సత్యతను ధ్రువీకరించాల్సింది. కాని ఆ క్షణంలో కూడా వారు తమ అసూయను బయటపెట్టుకున్నారు.

وَمِنْهُمْ مَّنْ يَّقُوْلُ ائْذَنْ لِّيْ وَلَا
تَفْتِنِّيْ ؕ اَلَا فِي الْفِتْنَةِ سَقَطُوْا ؕ وَاِنَّ
جَهَنَّمَ لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ ﴿۴۹﴾ اِنْ تُصِبْكَ
حَسَنَةٌ تَسُؤْهُمْ ۚ وَاِنْ تُصِبْكَ مُصِيْبَةٌ
يَّقُوْلُوْا قَدْ اَخَذْنَاۤ اَمْرَنَا مِنْ قَبْلُ
وَيَتَوَلَّوْا وَّهُمْ فَرِحُوْنَ ﴿۵۰﴾ قُلْ لَّنْ
يُّصِيْبَنَاۤ اِلَّا مَا كَتَبَ اللّٰهُ لَنَا ۚ هُوَ

49. 'మాకు సెలవు ఇవ్వండి. మమ్మల్ని పరీక్షకు లోను చెయ్యకండి' అని అనే వారు కూడా వారిలో ఉన్నారు. వినండి! వారెలాగూ పరీక్షకు లోనయ్యారు. సత్య తిరస్కారులను నరకం ముట్టడించటం తథ్యం. 50. నీకేదన్నా మంచి జరిగితే అది వారిని బాధిస్తుంది. ఒకవేళ నీకేదన్నా ఆపద ఎదురయితే, 'మేము ముందుగా జాగ్రత్తపడ్డాము కాబట్టి సరిపోయింది' అని హర్షాతిరేకంతో మరలుతారు. 51. వారికి చెప్పు : 'దేవుడు మాకు వ్రాసిపెట్టి ఉన్నదే మాకు ఎదురవుతుంది. ఆయనే మా సంరక్ష కుడు. విశ్వాసులు ఆయన్నే నమ్ము

مَوْلٰنَا ۚ وَ عَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُوْنَ ﴿51﴾ قُلْ هَلْ تَرَبَّصُوْنَ بِنَآ
اِلَّآ اِحْدَى الْحُسْنَيَيْنِ ۗ وَ نَحْنُ
نَتَرَبَّصُ بِكُمْ اَنْ يُّصِيْبَكُمُ اللّٰهُ بِعَذَابٍ
مِّنْ عِنْدِهٖۤ اَوْ بِاَيْدِيْنَا ۖ فَتَرَبَّصُوْۤا اِنَّا
مَعَكُمْ مُّتَرَبِّصُوْنَ ﴿52﴾

కోవాలి.' 52. ఇలా అను : 'మీరు మా విషయంలో రెండు మేళ్లలో ఏదో ఒక మేలు కోసం నిరీక్షిస్తున్నారు. కాని మేము మీ విషయంలో ఒకే ఒక్క విషయం కొరకు నిరీక్షిస్తున్నాము – దేవుడు తన తరఫున మీపై శిక్షను పంపిస్తాడా లేక మా చేతుల మీదుగా శిక్షిస్తాడా అన్నదే. కనుక మీరూ నిరీక్షించండి. మీతో పాటుగా మేమూ నిరీక్షిస్తూ ఉంటాము.'

---

మదీనాలో జుద్ బిన్ ఖైస్ అనే వ్యక్తి ఒకడుండేవాడు. తబూక్ యుద్ధానికి బయలుదేరండి అన్న ప్రకటన వెలువడినప్పుడు అతను దైవప్రవక్త(స) వద్దకు వచ్చి, 'ఈ వ్యవహారంలో మటుకు నేను క్షంతవ్యుణ్ణి. ఎందుకంటే అది రోమను ప్రదేశం. రోమను స్త్రీలను చూసి నేను పరీక్షకు గురవుతాను' అన్నాడు. కాని ఇలాంటి కీలక సందర్భాలలో కుంటి సాకులు చెప్పటం కూడా పరీక్షలో పడటమే. ఎందుకంటే కఠిన సమయంలో మనిషిలో ధర్మం కోసం తనను అర్పించుకునే త్యాగభావన జనించాలేగాని కామవాంఛ కాదు. ఇలాంటి సందర్భాలలో పసలేని ఒక విషయానికి నైతిక రంగు పులమటానికి యత్నించటం మరీ ఘోరం. ఎందుకంటే ఇది క్రియాశూన్యతను కప్పిపుచ్చుకునేందుకు చెప్పే మోసపూరితమైన మాట తప్ప మరొకటి కాదు.

ఈ రకమైన స్వభావం మనిషిలో ఎందుకు జనిస్తుందంటే అతను తన ప్రపంచాన్ని పరలోకంకన్నా ఎక్కువ ప్రియమైనదిగా చేసుకున్నాడు. ప్రమాదాలు పొంచి ఉన్నప్పుడు ఇలాంటి వారు ధర్మ మార్గంలో ముందడుగు వేయరు. అంతేకాదు, నిస్వార్థపరులైన సత్యావలంబీకులకు ఎప్పుడైనా ఏదైనా నష్టం వాటిల్లితే ఈ స్వార్థపరులు ఆనందంతో చంకలు గుద్దుకుంటారు. మేము జాగ్రత్త పడ్డాము కాబట్టి సరిపోయింది. లేకుంటే మాకూ అదే గతి పట్టేది అంటారు. దీనికి భిన్నంగా సత్యావలంబీకులు ప్రమాదాలను అధిగమించి విజయాలు సాధించినపుడు వీళ్ళ గుండెలు తరుక్కుపోతాయి – వారి సంకుచిత బుద్ధికి ఇది ప్రబల తార్కాణం అన్నమాట!

నికార్సయిన విశ్వాసులకు ఈ లోకంలో పరాజయం అన్న ప్రశ్నే తలెత్తదు. ఎందుకంటే దేవుడు వారితో ప్రసన్నుడవుతాడు. అది ఎట్టి పరిస్థితిలోనూ వారికి ప్రాప్తిస్తుంది. విశ్వాసిపై ఎప్పుడైనా, ఏదైనా ఆపద వస్తే అతను హృదయపూర్వకంగా

తన సృష్టికర్త వైపునకు మరలుతాడు. ఒకవేళ అతనికేదైనా సుఖం, సంతోషం కలిగితే అతని ఆంతర్యంలో కృతజ్ఞతాభావం పెల్లుబుకుతుంది. అతను కృతజ్ఞతలర్పించి, మరిన్ని దైవానుగ్రహాలకు పాత్రుడవుతాడు.

"మీరూ నిరీక్షించండి. మీతోపాటు మేమూ నిరీక్షిస్తూ ఉంటాము" – పైకి ఇవి విశ్వాసులు పలికిన పలుకులే. కాని యదార్థానికి ఇవి దేవుని తరఫున చెప్పబడిన పలుకులు. ఎందుకంటే దేవుడు వారితో హెచ్చరించే ధోరణిలో చెబుతున్నాడు – మీరు సత్యప్రేమికుల వినాశాన్ని కోరుకుంటున్నారు కదూ! నిజానికి దేవుని విధివ్రాత ప్రకారం వారికి శాశ్వతమైన విజయం లభించనున్నది. కాని మీరు మీ పర్యవసానం గురించి ఊహించారా? ఆఖరి నిమిషం వరకూ ఆయన మీకు అవకాశం ఇచ్చి కడకు మిమ్మల్ని శాశ్వతమైన పరాభవానికి, శిక్షకు లోను చేస్తాడు.

53. వారితో అను : 'మీరు ఇష్టపూర్వకంగా ఖర్చుపెట్టినా, అయిష్టంగా ఖర్చుపెట్టినా అది మీ నుండి స్వీకరించబడదు. నిశ్చయంగా మీరు అవిధేయ జనులు. 54. వారి ఖర్చు స్వీకారయోగ్యం కాకపోవటానికి ప్రధాన కారణమేమంటే వారు దైవాన్ని, దైవప్రవక్తను తిరస్కరించారు. వారు నమాజుకు వచ్చినా మరీ బద్ధకంతో వస్తారు. (దైవమార్గంలో) ఖర్చుపెట్టినా అయిష్టంగానే ఖర్చుపెడతారు. 55. మీరు వారి సిరిసంపదలకు, వారి సంతానానికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకండి. వాటి ద్వారా ఈ ప్రాపంచిక జీవితంలోనే వారిని శిక్షించాలని, వారి ప్రాణాలుపోయినా అవిశ్వాస స్థితిలోనే పోవాలని దేవుడు కోరుకుంటున్నాడు. 56. తాము మీలోని వారమేనని వారు దేవునిపై ప్రమాణం చేసి మరీ చెబుతారు. కాని వాస్తవానికి వారు మీలోని

قُلْ اَنْفِقُوْا طَوْعًا اَوْ كَرْهًا لَّنْ يُّتَقَبَّلَ
مِنْكُمْ ؕ اِنَّكُمْ كُنْتُمْ قَوْمًا فٰسِقِيْنَ ﴿۵۳﴾ وَ
مَا مَنَعَهُمْ اَنْ تُقْبَلَ مِنْهُمْ نَفَقٰتُهُمْ
اِلَّاۤ اَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَ بِرَسُوْلِهٖ وَلَا
يَاْتُوْنَ الصَّلٰوةَ اِلَّا وَ هُمْ كُسَالٰى وَلَا
يُنْفِقُوْنَ اِلَّا وَ هُمْ كٰرِهُوْنَ ﴿۵۴﴾ فَلَا
تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَلَاۤ اَوْلَادُهُمْ ؕ اِنَّمَا
يُرِيْدُ اللّٰهُ لِيُعَذِّبَهُمْ بِهَا فِي الْحَيٰوةِ
الدُّنْيَا وَ تَزْهَقَ اَنْفُسُهُمْ وَ هُمْ
كٰفِرُوْنَ ﴿۵۵﴾ وَيَحْلِفُوْنَ بِاللّٰهِ اِنَّهُمْ
لَمِنْكُمْ ؕ وَمَا هُمْ مِّنْكُمْ وَلٰكِنَّهُمْ قَوْمٌ

يَفْرَقُونَ ﴿٥٦﴾ لَوْ يَجِدُونَ مَلْجَأً أَوْ
مَغَارَاتٍ أَوْ مُدَّخَلًا لَّوَلَّوْا إِلَيْهِ وَهُمْ
يَجْمَحُونَ ﴿٥٧﴾

వారు కారు. కాకపోతే మీరంటే వారికి భయముంది, అంతే. 57. ఒకవేళ వారికి ఏదయినా తలదాచుకునే చోటు దొరికితే లేదా ఏదయినా గుహ లేదా తల దూర్చి కూర్చునే స్థలం దొరికితే లగెత్తుకు వెళ్ళి అందులో దాక్కుంటారు.

---

మదీనాలో జనులు గుంపులు గుంపులుగా వచ్చి ఇస్లాం స్వీకరించారు. వారిలో అత్యధికులు సంకల్పశుద్ధితో కలిమా పఠించిన వారే. అయితే మరి కొంత మంది పరిస్థితుల ప్రభావం వల్ల ఇస్లాం స్వీకరించారు గాని వారిలో ఇస్లాం వాంఛించే అంకిత భావం, నిజమైన విశ్వాసం ఇంకా జనించలేదు. వారే కపట విశ్వాసులు.

ఈ కపటులలో చాలా మంది మదీనాలోని షావుకార్లు. వారి సిరిసంపదలే అసలు వారిలోని కాపట్య గుణానికి ప్రధాన కారణం. జేబునుండి పైసా ఖర్చుకాకుండా ఉండే మాటైతే వారు ఆ వ్యవహారంలో ముందుకు ఉరుకుతారు. కాని తాము నమ్మే ధర్మం కోసం ఏదన్నా ఇచ్చుకోవలసి ఉంటే మాత్రం తటపటాయిస్తారు. హాని కలగని పనులు చేయమన్నప్పుడు ఆజ్ఞను శిరసావహిస్తారు. త్యాగాలు చేయాల్సి వచ్చినపుడు మాత్రం గోళ్ళు గిల్లుకుంటారు.

త్యాగాలకు సిద్ధంకాని వారు 'నమాజ్ – ఉపవాసాలు' పాటించి మాత్రం లాభమేమిటి? అందుకే వారి ఆరాధనలకు విలువలేదు. మస్జిద్ లోపల చేసే ఆరాధనల ప్రగాఢ సంబంధం మస్జిద్ వెలుపలి ఆరాధనలతో ఉంది. మస్జిద్ వెలుపల మనిషి జీవితంలో ధార్మికతలేని పక్షంలో మస్జిద్ లోపల కూడా అతనిలో నిజమైన ధార్మికత లేనట్లే, దేవుడు నిజమైన ఆచరణనే స్వీకరిస్తాడు, ఉత్తుత్తి ఆచరణను స్వీకరించడు.

ఒక వ్యక్తి వద్ద సిరిసంపదలు ఉండి, అతని చుట్టూ మందిమార్బలం ఉంటే, అది చూసి చాలా మంది ఆ వ్యక్తి పట్ల ఈర్ష్య చెందుతుంటారు. కాని యదార్థానికి అలాంటివారు అందరికన్నా ఎక్కువ దురదృష్టవంతులు. సాధారణంగా వారి ఆస్తిపాస్తులు, వారి పదవులు పటాటోపాలు వారిని దైవధర్మం వైపు పూర్తిగా పోనివ్వవు. వారు దైవాన్ని మరచి తమ లోకంలోనే మునిగి ఉంటారు. కడకు మృత్యువు కబళించి వారిని వారి ఆస్తిపాస్తుల నుండి, పదవుల నుండి వేరు చేసేస్తుంది.

وَمِنْهُم مَّن يَلْمِزُكَ فِي الصَّدَقَاتِ

58. దానధర్మాల పంపకం విషయంలో నిన్ను ఎత్తిపొడిచే వారు కూడా వారిలో

فَإِنْ أُعْطُوا مِنْهَا رَضُوا وَ إِنْ لَّمْ
يُعْطَوْا مِنْهَآ إِذَا هُمْ يَسْخَطُونَ ٥٨ وَ لَوْ
أَنَّهُمْ رَضُوا مَآ ءَاتٰىهُمُ اللّٰهُ وَرَسُولُهُ
وَ قَالُوا حَسْبُنَا اللّٰهُ سَيُؤْتِينَا اللّٰهُ مِنْ
فَضْلِهِ وَ رَسُولُهُ إِنَّآ إِلَى اللّٰهِ
رٰغِبُونَ ٥٩ إِنَّمَا الصَّدَقٰتُ لِلْفُقَرَآءِ
وَالْمَسٰكِينِ وَالْعٰمِلِينَ عَلَيْهَا وَالْمُؤَلَّفَةِ
قُلُوبُهُمْ وَ فِي الرِّقَابِ وَ الْغٰرِمِينَ وَ فِي
سَبِيلِ اللّٰهِ وَابْنِ السَّبِيلِ فَرِيضَةً
مِّنَ اللّٰهِ وَاللّٰهُ عَلِيمٌ حَكِيمٌ ٦٠

కొందరున్నారు. అందులో నుండి వారికి ఇస్తే సంతోషిస్తారు. ఇవ్వకపోతే కినుక వహిస్తారు. 59. దైవం మరియు దైవ ప్రవక్త వారికి ఇచ్చిన దాంతో వారు సంతృప్తి చెంది, 'మాకు దేవుడే చాలు. దేవుడు తన అనుగ్రహంతో మాకు మరింతగా ప్రసాదిస్తాడు. ఆయన ప్రవక్త కూడా మాకు ఇస్తాడు. మేము దేవుని వైపునకే మొగ్గుతున్నామ'ని వారు అని ఉంటే ఎంత బాగుండేది! 60. దానాలు (జకాత్ సొమ్ములు) కేవలం వీరికి మాత్రమే చెందాలి : నిరుపేదలు, అగత్య పరులు, జకాత్ వసూళ్ళ నిమిత్తం నియమితులైన కార్యకర్తలు, మనసులను జయించవలసి ఉన్నవారు, బానిసత్వం నుండి విముక్తి పొందవలసి ఉన్నవారు, అప్పుల భారం క్రింద నలిగిపోతున్న వారు, దైవమార్గం కొరకు, బాటసారుల సహాయార్థం. ఇది దేవుని తరఫున నిర్ధారించబడిన విధి. దేవుడు జ్ఞానధనుడు, వివేక సంపన్నుడు.

---

ఇక్కడ జకాత్ పద్దులు సూచించబడ్డాయి. ఖుర్ఆన్ ప్రకారం ఈ పద్దులు ఇవి:

| | | |
|---|---|---|
| ఫుఖరా | = | ఏమీ లేని వారు, నిరుపేదలు. |
| మసాకీన్ | = | కష్టపడినప్పటికీ కనీస అవసరాలకు సరిపడినంత సొమ్ము లభించనివారు. |
| ఆమిలీన్ | = | ఇస్లామీయ వ్యవస్థ తరఫున జకాత్, సదఖాత్ వసూళ్ళ నిమిత్తం, లెక్కల నిమిత్తం నియమితులైన కార్యకర్తలు. |
| ముఅల్లఫతుల్ ఖులూబ్ | = | ఇస్లాం ధర్మం వైపు ప్రోత్సహించాలని భావించబడిన వారు, హృదయాలను జయించవలసి ఉన్నవారు. |

రిఖాబ్ = బానిసలను బానిసత్వం నుండి విముక్తి కల్పించటం కొరకు, నిర్బంధితుల విడుదల కోసం సొమ్ము చెల్లించటం.

గారిమీన్ = రుణభారం క్రింద నలిగిపోతున్నవారు.

సబీలిల్లాహ్ = దైవ సందేశ పరిచయం కొరకు, దైవ ధర్మ ఉన్నతికై ఖర్చుపెట్టడం.

ఇబ్నిస్సబీల్ = ప్రయాణంలో డబ్బు అవసరం ఏర్పడిన వాడు – అతను తన ఊళ్ళో ధనవంతుడైనా సరే.

సామూహిక వ్యవస్థ క్రింద జకాత్, దానధర్మాల పంపిణీ జరిగినప్పుడు కొంత మంది తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తారు. అయితే ఈ రకమైన ఆరోపణ ఆరోపించే వాని బలహీనతనే వ్యక్త పరుస్తుంది. పంపిణీ చేసేవాడు ఎంత నిజాయితీ పరుడైనా సరే ప్రజల అత్యాశ, సంకుచిత మనస్తత్వం కారణంగా ఆరోపణలకు తావు ఏర్పడుతూనే ఉంటుంది.

స్వయంగా ఫిర్యాదు చేసే వాని వ్యక్తిత్వానికి విఘాతంగా అది పరిణమిస్తుంది. అది అతని ఎదుగుదలకు అవరోధం అవుతుంది. మనిషి గనక ఆరోపించే, ఫిర్యాదులు చేసే ధోరణిని మానుకుని, తనకు లభించిన దానితో సంతృప్తిచెంది, దేవుని వైపునకు మరలినట్లయితే అతని వ్యక్తిత్వం ఇనుమడిస్తుంది. అతనిలో ఆత్మ విశ్వాసం కూడా పెంపొందుతుంది. అతనిలో దాగి ఉన్న స్వీకృత గుణాలు మేల్కొంటాయి. ఎంత సేపటికీ పారితోషికాలపై ఆధారపడే బదులు తన కష్టార్జితంపై నిలదొక్కుకునే అలవాటు పెంపొందుతుంది. అతను దైవంపై భారం మోపి నూతన ఆర్థిక అవకాశాల వైపు దృష్టిని కేంద్రీకరిస్తాడు. ఇతరులంటే విసుగు చెందే బదులు ఇతరులను సహవాసులుగా చేసుకుని పరిశ్రమించే స్వభావం అతనిలో జనిస్తుంది.

61. దైవప్రవక్తకు మనస్తాపం కలిగించేవారు కూడా వారిలో కొందరున్నారు. 'ఈయన గారు చెప్పుడు మాటలు వింటాడ'ని వారంటారు. వారికి చెప్పు : 'అతను ఏది విన్నా అది మీ శ్రేయం కొరకే అయి ఉంటుంది. అతను దైవాన్ని విశ్వసిస్తాడు. విశ్వసించిన వారిపై నమ్మకం ఉంచుతాడు. మీలోని విశ్వాసుల పాలిట అతను కారుణ్యమూర్తి.

وَمِنْهُمُ الَّذِيْنَ يُؤْذُوْنَ النَّبِيَّ
وَيَقُوْلُوْنَ هُوَ اُذُنٌ ۭ قُلْ اُذُنُ خَيْرٍ
لَّكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَيُؤْمِنُ لِلْمُؤْمِنِيْنَ
وَرَحْمَةٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ ۭ
وَالَّذِيْنَ يُؤْذُوْنَ رَسُوْلَ اللّٰهِ لَهُمْ

మరెవరయితే దైవప్రవక్తకు మనస్తాపం కలిగిస్తారో వారికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది.’ 62. వారు మిమ్మల్ని సంతోషపరచటానికి మీ సమక్షంలో అదే పనిగా దేవుని మీద ప్రమాణాలు చేస్తారు. వారు నిజమయిన విశ్వాసులే అయితే వారి ఈ సంతోషపరిచే యత్నాలకు దైవం, దైవసందేశహరులే ఎక్కువ హక్కుదారులు. 63. ఎవడు దైవాన్ని, దైవప్రవక్తను ఎదిరించినా అతని కొరకు నరకాగ్ని సిద్ధంగా ఉంటుందని, అందులో అతను శాశ్వతంగా పడి ఉంటాడని వారికి తెలియదా? ఇది అత్యంత ఘోర మయిన అవమానం.

عَذَابٌ اَلِيْمٌ ۝٦١ يَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ
لِيُرْضُوْكُمْ ۚ وَاللّٰهُ وَرَسُوْلُهٗٓ اَحَقُّ اَنْ
يُّرْضُوْهُ اِنْ كَانُوْا مُؤْمِنِيْنَ ۝٦٢ اَلَمْ
يَعْلَمُوْٓا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللّٰهَ وَرَسُوْلَهٗ
فَاَنَّ لَهٗ نَارَ جَهَنَّمَ خَالِدًا فِيْهَا ۭ ذٰلِكَ
الْخِزْيُ الْعَظِيْمُ ۝٦٣

---

మదీనాలోని కపటులు తమ ప్రైవేటు సమావేశాలలో ఇస్లామీయ ప్రముఖులను పరిహసించేవారు. కాని వారు ముస్లిముల ముందుకు వచ్చినప్పుడు మాత్రం పదేపదే ప్రమాణాలు చేసి తమ విశ్వాస పాత్రతను చాటుకుంటూ ఉంటారు. దీనికి కారణం ముస్లిములు మదీనాలో బలోపేతంగా ఉండటమే. అందుకే కపటులు వారి ముందు భయపడేవారు. కాని వెనుక నుండి హాని తలపెట్టేవారు.

దీనిని బట్టి కపటుల నడవడిక ఎటువంటిదో తెలుస్తుంది. వారు మనుషులకు భయపడతారు గాని దైవానికి భయపడరు. ఎదుటివారు బలవంతులు అనుకున్నప్పుడు, వారి పట్ల భయభక్తులతో మెలగుతారు. వారి ముందు న్యాయం ధర్మం గురించి మాట్లాడుతారు. కాని ఇలాంటి పరిస్థితి లేనపుడు మాత్రం వారి ప్రవర్తన తద్భిన్నంగా ఉంటుంది. అక్కడ వారిలోని మరో మనిషి మేల్కొంటాడు. ఆ మనిషికి నీతి నడవడిక, న్యాయ ధర్మం అంటే గిట్టదు.

స్వప్రయోజనాల వలయంలో చిక్కుకుని, దైవధర్మానికి తోడ్పడలేకపోయే వారిలో చాలా వరకు సమాజంలోని స్థితిమంతులే అయి ఉంటారు. వారు తమ అంతస్తును కాపాడుకునేందుకు సత్యధర్మ ధ్వజవాహకులపై బురద జల్లేందుకు యత్నిస్తుంటారు. వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తుంటారు. వారి మాటల్లో అర్థం పర్థంలేని ఆక్షేపణలు వెలికి తీస్తుంటారు.

ఇలాంటి వారు తాము చేసే పని చాలా నీచమైనదన్న సంగతిని మరచి పోతుంటారు. అది విశ్వాసులపై వ్యతిరేకత కాదు, అది స్వయంగా దైవంపై వ్యతిరేకత! వారు తమ అమాయకత్వాన్ని నిరూపించుకునేందుకు తంటాలుపడటం విడ్డూరం. నిజానికి వారు తమ తప్పును ఒప్పుకుంటే అది వారికే లాభదాయకం అయ్యేది. కనీసం ఇస్లాం సందేశకుల యెడల మనస్ఫూర్తిగా శ్రేయోభిలాషులై ఉంటే బహుశా క్షమార్హులయ్యే వారేమో! కాని హఠం చేసి, వ్యతిరేక ధోరణిని అవలంబించి వారు దైవ విరోధుల జాబితాలో తమ పేరు నమోదు చేసుకున్నారు. ఇక వారికి పరాభవం, యాతన కలిగించే నివాసం తప్ప మరొకటి లభించదు.

దైవభీతి మనిషి హృదయాన్ని మెత్తబరుస్తుంది. అతను లోకుల నిరాధారమైన మాటల్ని కూడా మౌనంగా వింటాడు.

64. తమ హృదయాలలో ఉన్న రహస్యాలను బట్టబయలుచేసే సూరా ఏదయినా విశ్వాసులపై అవతరిస్తుందేమోనని కపటులు భయపడిపోతున్నారు. వారికి చెప్పు : 'మీరు పరిహసిస్తూనే ఉండండి. మీరు దేని గురించి భయపడుతున్నారో దానిని దేవుడు ఎలాగూ బహిర్గతం చేస్తాడు. 65. ఏమిటిదంతా? అని నీవు వారిని ప్రశ్నిస్తే, 'ఏదో వేళాకోళానికి, నవ్వులాటకు అలా అన్నామ'ని అంటారు. వారితో అను : 'ఏమిటి, మీరు దేవునితో, దైవవచనాలతో, ఆయన ప్రవక్తతో పరిహాసమాడుతున్నారా? 66. కుంటిసాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన మీదట తిరస్కార వైఖరికి ఒడిగట్టారు. మేము మీలోని ఒక వర్గం వారిని మన్నించి వదలిపెట్టినా, మరో వర్గం వారిని తప్పక శిక్షిస్తాము. ఎందుకంటే వారు నేరస్తులు.'

يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ
سُوْرَةٌ تُنَبِّئُهُمْ بِمَا فِيْ قُلُوْبِهِمْ ؕ قُلِ
اسْتَهْزِءُوْا ۚ اِنَّ اللّٰهَ مُخْرِجٌ مَّا
تَحْذَرُوْنَ ﴿۶۴﴾ وَلَئِنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ
اِنَّمَا كُنَّا نَخُوْضُ وَنَلْعَبُ ؕ قُلْ اَبِاللّٰهِ
وَاٰيٰتِهٖ وَرَسُوْلِهٖ كُنْتُمْ تَسْتَهْزِءُوْنَ ﴿۶۵﴾
لَا تَعْتَذِرُوْا قَدْ كَفَرْتُمْ بَعْدَ
اِيْمَانِكُمْ ؕ اِنْ نَّعْفُ عَنْ طَآئِفَةٍ
مِّنْكُمْ نُعَذِّبْ طَآئِفَةً بِاَنَّهُمْ كَانُوْا
مُجْرِمِيْنَ ﴿۶۶﴾

తబూక్ యుద్ధ సందర్భంగా మదీనా నగరంలో ఓ విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. దైవ ప్రవక్త(స) వెంట తబూక్ ప్రయాణానికి బయలుదేరిన వారు సాహసవంతులుగా పరిగణించబడ్డారు. సాకులు చెప్పి తమ ఇండ్లల్లో ఉండిపోయిన వారు పిరికి వారుగా, కపటులుగా భావించబడేవారు. ఇంటి పట్టున ఉండిపోయిన కపటులు దైవప్రవక్త(స)ను, ప్రవక్త వెంట వెళ్ళిన యోధుల ఆచరణను దిగజార్చి, వారి గురించి చులకనగా మాట్లాడేవారు. ఖుర్‌ఆన్ పఠించేవారు అందరికన్నా ఎక్కువ పస్తులున్నవారుగా, అబద్ధీకులుగా, పిరికి పందలుగా మాకు అగుపిస్తున్నారు అని ఒకడు కూస్తే, "రోమనులతో పోరాటం కూడా అరబ్బులు పరస్పరం పోరాడు కోవటం వంటిదేనని మీరనుకుంటున్నారా? దైవసాక్షి! రేపటి రోజున వీళ్ళంతా త్రాళ్ళతో బంధించబడి ఉంటారు" అని మరొకడు ప్రేలుతాడు. "ఈయన గారు రోము మేడలను, వారి కోటలను జయించటానికి వెళుతున్నారు. ఈయన పరిస్థితి కడు విచారకరం" అని ఇంకొకడు మొసలి కన్నీరు కారుస్తాడు. ఈ విషయం తెలిసి దైవప్రవక్త(స) కపటులను పిలిచి వాకబుచేయగా,"అబ్బే అదేం లేదండి. మేమేదో పరాచికానికి అలా చెప్పుకున్నాం"అని వారన్నారు. (انما كنا نخوض ونلعب) దీనికి సమాధానంగా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఏమిటి, అల్లాహ్‌తో, ఆయన ఆదేశాలతో, ఆయన ప్రవక్త వ్యవహారంతో మీరు పరిహాసమాడుతున్నారా?"

కాపట్యం, ధర్మ భ్రష్టత – ఇవి రెండూ ఒకే నాణానికి ఇరువైపుల వంటివి. మనిషి ఇస్లాం స్వీకరించిన మీదట బాహాటంగా దానిని నిరాకరిస్తే అది ధర్మభ్రష్టత (ఇర్తెదాద్) క్రిందికి వస్తుంది. ఒకవేళ మనిషి మానసికంగా ఇస్లాంకు దూరమైపోయి, జనుల ముందు మాత్రం ముస్లింగా నటిస్తే ఇది కాపట్యం, ద్వంద్వ స్వభావం (నిఫాఖ్)గా పరిగణించబడుతుంది. దైవసన్నిధిలో ధర్మభ్రష్టునికి పట్టే గతే కపటికి కూడా పడుతుంది. మరణానికి ముందు అతను తన తప్పిదాన్ని ఒప్పుకుని,తనను సంస్కరించుకుంటే అది వేరే విషయం.

اَلْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ بَعْضُهُمْ مِّنْ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمُنْكَرِ وَيَنْهَوْنَ عَنِ الْمَعْرُوْفِ وَيَقْبِضُوْنَ اَيْدِيَهُمْ ۗ نَسُوا اللّٰهَ فَنَسِيَهُمْ ۗ اِنَّ الْمُنٰفِقِيْنَ هُمُ

67. కపటులైన పురుషులు, కపటులైన స్త్రీలు – అందరూ ఒకే తరహాకు చెందిన వారు. వారు చెడులు చెయ్యమని ఆదేశిస్తారు. మంచి నుండి వారిస్తారు. తమ చేతులను బంధించి ఉంచుకుంటారు. వారు దైవాన్ని మరచిపోయారు. అందు వల్ల దేవుడు కూడా వీళ్ళను విస్మరిం

చాడు. నిశ్చయంగా కపటులు అవిధేయతలో బాగా ముదిరిపోయారు. 68. కపటులైన పురుషులతో, కపటులైన స్త్రీలతో, సత్య తిరస్కారులతో దేవుడు నరకాగ్ని వాగ్దానం చేశాడు. వారందులో సదా ఉంటారు. వారికదే చాలు. వారిపై దేవుని అభిశాపం ఉంది. స్థిరంగా ఉండే యాతన వారిని చుట్టుకుంటుంది. 69. మీ పరిస్థితి కూడా అచ్చం మీ పూర్వీకుల లాగే ఉంది. వారు మీకన్నా ఎక్కువ బలవంతులు. సిరిసంతానాదులలో మిమ్మల్ని మించిపోయినవారే. వారు తమ వంతు లబ్ధిని పొందారు. మీ పూర్వీకులు తమ వంతు సుఖాలను జుర్రుకున్నట్లే మీరు కూడా మీ వంతు సుఖాన్ని జుర్రుకున్నారు. వారేవిధమయిన పిడివాదన చేసేవారో మీరూ అదేవిధమయిన పిడివాదన చేశారు. ఇలాంటివారి కర్మలు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ వ్యర్థమైపోయాయి. ఇలాంటివారే నష్టపోయేవారలు. 70. ఏమిటి, తమకు పూర్వం గతించిన జాతుల సమాచారం వారికి చేరలేదా? – నూహ్, ఆద్, సమూద్ జాతులు, ఇబ్రాహీమ్ జాతి వారి, మద్‌యన్ వారి, తలక్రిందులుగా చేయబడిన బస్తీల వారి (వృత్తాంతం వారికి అందలేదా?) వారివద్దకు వారి ప్రవక్తలు నిదర్శనాలతో సహా వచ్చారు. దేవుడు వారికెలాంటి అన్యాయం చేయలేదు. కాని వారే తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటూ ఉండేవారు.

الْفٰسِقُوْنَ ﴿٦٧﴾ وَعَدَ اللّٰهُ الْمُنٰفِقِيْنَ وَ
الْمُنٰفِقٰتِ وَالْكُفَّارَ نَارَ جَهَنَّمَ خٰلِدِيْنَ
فِيْهَا ؕ هِيَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ اللّٰهُ ۚ
وَلَهُمْ عَذَابٌ مُّقِيْمٌ ﴿٦٨﴾ كَالَّذِيْنَ مِنْ
قَبْلِكُمْ كَانُوْۤا اَشَدَّ مِنْكُمْ قُوَّةً وَّاَكْثَرَ
اَمْوَالًا وَّاَوْلَادًا ؕ فَاسْتَمْتَعُوْا بِخَلَاقِهِمْ
فَاسْتَمْتَعْتُمْ بِخَلَاقِكُمْ كَمَا اسْتَمْتَعَ
الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ بِخَلَاقِهِمْ وَخُضْتُمْ
كَالَّذِيْ خَاضُوْا ؕ اُولٰٓئِكَ حَبِطَتْ
اَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَاُولٰٓئِكَ
هُمُ الْخٰسِرُوْنَ ﴿٦٩﴾ اَلَمْ يَاْتِهِمْ نَبَاُ الَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ قَوْمِ نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ ۙ
وَقَوْمِ اِبْرٰهِيْمَ وَاَصْحٰبِ مَدْيَنَ
وَالْمُؤْتَفِكٰتِ ؕ اَتَتْهُمْ رُسُلُهُمْ
بِالْبَيِّنٰتِ ۚ فَمَا كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ وَ
لٰكِنْ كَانُوْۤا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿٧٠﴾

పూర్వీకులకు దేవుడు సిరిసంపదలను, అంతస్తులను ప్రసాదించగా వారేమో గర్వంతో విర్రవీగారు. కాని ఆ తరువాతి వారన్నా దీని నుండి గుణపాఠం గ్రహించారా అంటే అదీలేదు. వీరు కూడా తమ పూర్వీకుల పాదచిహ్నాలలోనే నడుచుకున్నారు. ప్రతియుగంలోనూ మనిషి పరిస్థితి ఇదే. అతను సత్యం కోరే దానిని పట్టించుకోలేదు. ఆస్తి పాస్తులు, ఆలుబిడ్డలే అతని దృష్టిలో అతి పెద్ద వస్తువైపోయింది.

కపటి (మునాఫిక్) పరిస్థితి ఇటువంటిదే. వాడు పైకి ముస్లిం మాదిరిగానే ఉంటాడు. కాని వాడి జీవనశైలికి – ప్రపంచ వ్యామోహపరుల జీవనశైలికి మధ్య వ్యత్యాసం ఉండదు. కపటుల శ్రద్ధాసక్తులు, అభిరుచులు, అలవాట్లు ధార్మికులతో పొసగవు. వారి అభిరుచులన్నీ ప్రపంచ వ్యామోహపరులతో కలుస్తూ ఉంటాయి. పరలోక కార్యాలలో ఖర్చుపెట్టాలంటే కపటి ప్రాణం మీదికి వస్తుంది. ప్రాపంచిక కార్యకలాపాలలో ఖర్చుపెట్టమంటే మనస్ఫూర్తిగా ఖర్చుపెడతాడు. మంచి పరిఢవిల్లటం అంటే అతనికి ఇష్టముండదు. చెడులు ప్రబలితే మాత్రం మనస్ఫూర్తిగా సహిస్తాడు. పైకి పక్కా ధార్మికుడుగా కనిపించినప్పటికీ దైవాన్ని మరచిపోయి ఉంటాడు. పరలోక చింతన బొత్తిగా ఉండదు.

ఇలాంటి వారు తమ బాహ్య ఇస్లాం కారణంగా దేవుని పట్టునుండి తప్పించుకోలేరు. ప్రపంచంలో వారి కొరకు ధూత్కారం ఉంది. పరలోకంలో వారికి యాతన తథ్యం. వారు ప్రపంచంలోనూ పరలోకంలోనూ దైవకారుణ్యానికి దూరమవుతారు.

దేవునితో సంపూర్ణమైన సంబంధమే మనిషి ఆచరణకు విలువను ప్రసాదిస్తుంది. సంపూర్ణ సంబంధం లేకుండా చేసిన ఆచరణ – అది ధార్మికమైనదైనా సరే – పరలోకంలో విలువ పొందదు. అది ఆత్మ లేని శరీరం వంటిది.

71. విశ్వాసులైన పురుషులు, విశ్వాసులైన స్త్రీలు ఒకరికొకరు సహాయకులు. వారు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడు నుండి నిరోధిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తూ ఉంటారు. దైవానికి, దైవప్రవక్తకు విధేయులై ఉంటారు. దేవుడు తన దయాదాక్షిణ్యాలను వర్షింపజేసేది ఇలాంటివారిపైనే. నిశ్చయంగా దేవుడు సర్వశక్తిమంతుడు, వివేకవంతుడు.
72. దేవుడు విశ్వ

وَالْمُؤْمِنُوْنَ وَالْمُؤْمِنٰتُ بَعْضُهُمْ
اَوْلِيَآءُ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ
وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُقِيْمُوْنَ
الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَيُطِيْعُوْنَ
اللّٰهَ وَرَسُوْلَهٗ ۗ اُولٰٓئِكَ سَيَرْحَمُهُمُ
اللّٰهُ ۗ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝ وَعَدَ

اللّٰهُ الْمُؤْمِنِيْنَ وَ الْمُؤْمِنٰتِ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا
وَ مَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ؕ وَ
رِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ ؕ ذٰلِكَ هُوَ
الْفَوْزُ الْعَظِيْمُ ۝ ع ۱۵

సించిన పురుషులకు, విశ్వసించిన స్త్రీలకు క్రింద సెలయేరులు ప్రవహించే స్వర్గవనాల వాగ్దానం చేశాడు. వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు. ఇంకా శాశ్వతంగా ఉండే ఆ ఉద్యాన వనాలలో నిర్మలమైన నివాస గృహాల వాగ్దానం కూడా ఉంది. వీటన్నింటికంటే గొప్ప దైన దైవప్రసన్నత ప్రాప్తమవుతుంది. ఇదే మహా గొప్ప సాఫల్యం.

---

కపటనీతితో ఇస్లాం పట్ల సంబంధం కలిగి ఉండే వారిలో కనిపించే ఉమ్మడి లక్షణాలు ఇవి: పరలోకం పట్ల అశ్రద్ధ, ప్రాపంచిక అవసరాల పట్ల శ్రద్ధ, సత్కార్యాలలో సహాయ నిరాకరణ, ప్రదర్శనా కార్యాల పట్ల ఆసక్తి. ఈ ఉమ్మడి ప్రత్యేకతల కారణంగా కపటులు ఒకే గూటి పక్షులై ఉంటారు. వారు ఎక్కడ సమావేశమైనా, ఏం మాట్లాడుకున్నా చర్చనీయాంశం ఒక్కటే అయి ఉంటుంది. వారికి నచ్చిన పనులలోనే వారు పరస్పరం సహాయ సహకారాలందించుకుంటారు.

సరిగ్గా ఇలాంటి వ్యవహారమే విశ్వాసుల మధ్య మరో రూపంలో ఉంటుంది. వారి మనసు దేవుని యందే లగ్నమై ఉంటుంది. వారికి అన్నిటికన్నా ఎక్కువగా పరలోక చింతన ఉంటుంది. ప్రపంచంతో వారి సంబంధం అవసరం మేరకే ఉంటుంది. ఆశయబద్ధంగా ఉంటుంది. దేవుడు మెచ్చిన కార్యం ఎక్కడ జరుగుతున్నా వారు దాని వైపునకు ఆకర్షితులవుతారు. చెడు పనులను వారు అసహ్యించుకుంటారు. వారి జీవితం దైవదాస్యం కొరకే అయి ఉంటుంది. వారు దైవనామాన్ని స్మరించేవారు, దైవమార్గంలో ఖర్చుపెట్టేవారై ఉంటారు.

విశ్వాసులలోని ఈ ఉమ్మడి సద్గుణాలే వారిని పరస్పరం దగ్గర చేస్తాయి. వారంతా కలసి దైవ కార్యాల వైపు పరుగిడతారు. వారందరికీ విధేయతా కేంద్రంగా దైవ ప్రవక్త ఉంటాడు. వారంతా ఒకచోట సమావేశమైనపుడు ఈ విషయాలే మాట్లాడుకుంటారు. ఈ సద్గుణాల ఆధారంగానే వారు ఒండొకరిని గుర్తుపడతారు. ఈ ప్రాతిపదికపైనే వారి పరస్పర సంబంధాలు ఏర్పడతాయి. దీని ఆధారంగానే వారి ఉమ్మడి లక్ష్యాలు సిద్ధిస్తాయి. ఈ సంఘీభావంతోనే వారు తమ ధ్యేయం వైపు సాగిపోతారు.

ప్రపంచంలో విశ్వాసుల జీవితం వారి పరలోక జీవితాన్ని పోలినది. ఒక ఉద్యానవనంలో ఎన్నో పచ్చని వృక్షాలున్నట్టే వారు ప్రపంచంలో కలసిమెలసి ఉంటారు.

ఒకరింకొకరి అందాన్ని పెంచుతూ ఉంటారు. ఒక ముస్లిం మరో ముస్లిం యెడల శ్రేయోభిలాషిగా, సహచరునిగా మారి మొత్తం సమాజాన్ని సుఖశాంతుల నెలవుగా మార్చుతాడు. దైవభావనతో కూడిన ఈ జీవితమే పరలోకంలో స్వర్గలోక జీవితంగా మారుతుంది. అక్కడ మనిషి కేవలం తాను నాటిన పంటను పొందటం మాత్రమేగాకుండా, తాను ఊహించనైనా లేని బహుమానాలను దేవుని ప్రత్యేక కారుణ్యం నుండి పొందుతాడు.

73. ఓ ప్రవక్తా! సత్య తిరస్కారులతో, కపట విశ్వాసులతో పోరాడు. వారిపట్ల కఠినంగా వ్యవహరించు. వారి నివాస స్థలం నరకం. అది అత్యంత చెడ్డ స్థలం.
74. తాము ఆ విధంగా అనలేదని వారు దేవునిపై ప్రమాణం చేస్తున్నారు. వాస్తవానికి వారు అవిశ్వాసంతో కూడిన మాట అన్నారు. వారు ఇస్లాం స్వీక రించిన మీదట తిరస్కారానికి పాల్ప డ్డారు. వారు కోరుకున్నది వారికి దక్క లేదు. దేవుడు, ఆయన ప్రవక్త తన అను గ్రహంతో వారిని సుసంపన్నుల్ని చేసి నందుకేనా ఈ 'ప్రతిఫలం?' వారు గనక పశ్చాత్తాపపడితే అది వారికే శ్రేయస్కరం. ఒకవేళ వారు లక్ష్యపెట్టకపోతే దేవుడు ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వారిని బాధాకరమయిన శిక్షకు లోను చేస్తాడు. భువిలో వారిని ఆదుకునే నాధుడుగానీ, సహాయకుడుగానీ ఎవడూ ఉండడు.

يَاأَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنَافِقِينَ
وَاغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَأْوَاهُمْ جَهَنَّمُ ۖ
وَبِئْسَ الْمَصِيرُ ﴿٧٣﴾ يَحْلِفُونَ بِاللَّهِ مَا
قَالُوا وَلَقَدْ قَالُوا كَلِمَةَ الْكُفْرِ
وَكَفَرُوا بَعْدَ إِسْلَامِهِمْ وَهَمُّوا بِمَا لَمْ
يَنَالُوا ۚ وَمَا نَقَمُوا إِلَّا أَنْ أَغْنَاهُمُ
اللَّهُ وَرَسُولُهُ مِنْ فَضْلِهِ ۚ فَإِنْ
يَتُوبُوا يَكُ خَيْرًا لَهُمْ ۖ وَإِنْ يَتَوَلَّوْا
يُعَذِّبْهُمُ اللَّهُ عَذَابًا أَلِيمًا فِي الدُّنْيَا وَ
الْآخِرَةِ ۚ وَمَا لَهُمْ فِي الْأَرْضِ مِنْ
وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٧٤﴾

---

ఒక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త(స) కాలంలో మదీనాలో 80 మంది కపటులు ఉండేవారు. దీనిని బట్టి అవగతమయ్యే దేమిటంటే కపటులతో పోరాడమని జారీ చేయబడిన ఆదేశం 'యుద్ధానికి' సంబంధించినది కాదు. (امر بالجهاد مع المنافقين باللسان وشدة الزجر والتغليظ، قرطبی عن ابن عباس) ఒకవేళ ఆదేశం అదే

అయివుంటే ఆయన(స) ఆ కపటులను వెంటనే సమూలంగా తుడిచిపెట్టేసేవారు. ఇక్కడ జిహాద్ అంటే భావం మాటల్లో, చేతల్లో కఠినంగా వ్యవహరించమని మాత్రమే.

కపటులకు నికార్సయిన విశ్వాసుల పొడ గిట్టదు. చిత్తశుద్ధితో కూడిన వారి సత్కార్యాలను నీరుగార్చేందుకు కపటులు పొంచిఉంటారు. విశ్వాసులను చూసి వేళాకోళంగా మాట్లాడతారు. వారిని దెప్పిపొడుస్తూ ఉంటారు. ఇస్లాం సందేశ ప్రదాతలకు వ్యతిరేకంగా ప్రజలలో వ్యతిరేకతను సృష్టిస్తూ ఉంటారు. విశ్వాసుల త్యాగాలను వక్రీకరిస్తారు. వారి మాటలకు బూటకపు రంగులు పులుముతారు.

ఈ విధంగా విశ్వాసులు చేసే మంచి పనులను ఎండగట్టి ప్రజాబాహుళ్యంలో వారిని అనుమానాస్పద వ్యక్తులుగా మార్చాలన్నది వారి ఎత్తుగడ అయి ఉంటుంది. తబూక్ ప్రయాణ సందర్భంగా ఒక మజిలీ వద్ద దైవప్రవక్త(స) గారి ఒంటె కనబడకుండా పోయింది. కొంతమంది ముస్లింలు దానిని వెతకటానికి బయలు దేరారు. ఈ విషయం తెలుసుకున్న కపటులు ఇలా వ్యాఖ్యానించారు: "ఈయన మనకు ఆకాశ విశేషాలు తెలియజేస్తారట. మరి చూడబోతే తన ఒంటె ఈ సమయంలో ఎక్కడుందో కూడా ఈయనకు తెలీదు."

కపట విశ్వాసులు ఇస్లాం సందేశ ప్రచారకుల కృషిని విఫలం చేయటానికి షైతాన్ పనిముట్లుగా ఉపయోగపడతారు. అయితే నిజమైన ఇస్లాం ధర్మబోధకులకు అండగా అల్లాహ్ ఉంటాడు. కపటులు ఎన్ని కుయుక్తులు పన్నినా వారి బారి నుండి అల్లాహ్ వారిని రక్షిస్తాడు. కపటులకు మిగిలేది పరాభవమే. వారు తమ అపరాధాల మూలంగా ఇహలోకంలోనూ పరలోకంలోనూ శిక్షను అనుభవిస్తారు.

75. వారిలో (కపట విశ్వాసులలో) మరి కొందరున్నారు – 'దేవుడే గనక తన అనుగ్రహంతో మాకు ప్రసాదిస్తే మేము ఉదారంగా దానధర్మాలు చేస్తాము. సజ్జనుల మాదిరిగా ఉంటాము' అని వారు దేవునితో వాగ్దానం చేశారు. 76. కాని దేవుడు తన అనుగ్రహంతో వారికి కలిమిని ప్రసాదించినపుడు వారు పిసినారితనం చూపారు. చాలా నిర్ల క్ష్యంగా తమ వాగ్దానం నుండి తిరిగి పోయారు. 77. ఫలితంగా దేవుడు వారి

وَمِنْهُمْ مَّنْ عٰهَدَ اللّٰهَ لَئِنْ اٰتٰىنَا مِنْ
فَضْلِهٖ لَنَصَّدَّقَنَّ وَلَنَكُوْنَنَّ مِنَ
الصّٰلِحِيْنَ ﴿۷۵﴾ فَلَمَّاۤ اٰتٰىهُمْ مِّنْ فَضْلِهٖ
بَخِلُوْا بِهٖ وَتَوَلَّوْا وَّهُمْ مُّعْرِضُوْنَ ﴿۷۶﴾
فَاَعْقَبَهُمْ نِفَاقًا فِيْ قُلُوْبِهِمْ اِلٰى يَوْمِ
يَلْقَوْنَهٗ بِمَاۤ اَخْلَفُوا اللّٰهَ مَا وَعَدُوْهُ وَ

بِمَا كَانُوا يَكْذِبُونَ ﴿٧٧﴾ أَلَمْ يَعْلَمُوا أَنَّ
اللَّهَ يَعْلَمُ سِرَّهُمْ وَنَجْوَاهُمْ وَأَنَّ اللَّهَ
عَلَّامُ الْغُيُوبِ ﴿٧٨﴾ الَّذِينَ يَلْمِزُونَ
الْمُطَّوِّعِينَ مِنَ الْمُؤْمِنِينَ فِي
الصَّدَقَاتِ وَالَّذِينَ لَا يَجِدُونَ إِلَّا
جُهْدَهُمْ فَيَسْخَرُونَ مِنْهُمْ ۙ سَخِرَ
اللَّهُ مِنْهُمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٩﴾
اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ إِن
تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِينَ مَرَّةً فَلَن يَغْفِرَ
اللَّهُ لَهُمْ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَفَرُوا بِاللَّهِ وَ
رَسُولِهِ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ
الْفَاسِقِينَ ﴿٨٠﴾

హృదయాలలో కపట బుద్ధిని నాటాడు. వారు దైవాన్ని కలుసుకునే దినం వరకూ అది వారిలో తిష్ఠవేసి ఉంటుంది. వారు దేవునితో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చని కారణంగానూ, అబద్ధాలు చెప్పినందు వల్లనూ వారికి ఈ దురవస్థ పట్టింది.
78. ఏమిటి, దేవునికి వారి లోపాయి కారి వ్యవహారాలన్నీ, వారి రహస్య మంతనాలన్నీ తెలుసు అన్న సంగతి వారికి తెలీదా? నిశ్చయంగా దేవుడు అగోచర విషయాలన్నీ ఎరిగినవాడు.
79. వారు మనస్ఫూర్తిగా దానధర్మాలు చేసే విశ్వాసులను ఎత్తిపొడుస్తున్నారు. తాము చెమటోడ్చి సంపాదించిన దానితో సంతృప్తి చెందే స్వాభిమానులను వారు పరిహసిస్తున్నారు. దేవుడు ఈ పరిహాసకులను పరిహసిస్తున్నాడు. వారికి వ్యథాభరితమయిన యాతన తథ్యం.
80. (ఓ ప్రవక్తా!) నీవు వారి క్షమాపణకై ప్రార్థించినా, ప్రార్థించక పోయినా, వారి క్షమాపణ కోసం నీవు డెబ్భయిసార్లు ప్రార్థించినా దేవుడు వారిని క్షమించడు. ఎందుకంటే వారు దైవాన్ని, ఆయన ప్రవక్తను తిరస్కరించారు. దేవుడు అవిధేయ జనులకు మార్గదర్శకత్వం వహించడు.

---

సాలబా బిన్ హాతిబ్ అన్సారీ అనే సహాబి దైవప్రవక్త(స) వద్దకు వచ్చి, 'అయ్యా దైవప్రవక్తా! దేవుడు నాకు సంపదను ప్రసాదించమని దుఆ చేయండి' అని విన్నవించుకున్నారు. దానికి ఆయన(స), "సంపద ఎక్కువగా ఉండి నీవు కృతజ్ఞతలు తెలుపుకోకపోవటం కన్నా, తక్కువ సంపదపైనే సంతృప్తి చెంది, కృతజ్ఞుడవై

ఉండటం మేలు" అని సూచించారు. కాని సాలబా పదే పదే విజ్ఞప్తి చేయటంతో, "దేవా! సాలబాకు పుష్కలంగా సంపదను ప్రసాదించు" అని దైవప్రవక్త(స) ప్రార్థించారు. ఆ తరువాత సాలబా మేకలు పెంచారు. ఆ పశుసంపదలో ఎంత సమృద్ధి జరిగిందంటే మదీనా వీధులు మేకలతో ఇరుకైపోయాయి. అందువల్ల సాలబా మదీనా నగరం బయట ఒక లోయలో ఉండసాగారు. క్రమక్రమంగా ఆయనలో ధార్మికత క్షీణించసాగింది. మొదట ఆయన సామూహిక నమాజ్‌కు రాలేకపోయేవారు. ఆ తరువాత జుమా నమాజుకు కూడా రావటం మానేశారు. చివరకు ఆయన పరిస్థితి ఎలా తయారయిందంటే జకాత్ వసూళ్ళ కోసం దైవప్రవక్త(స) తరఫున వెళ్ళిన కార్యకర్తకు జకాత్ ఇవ్వలేదు సరికదా సాలబా ఇలా అన్నారు: "నాకు ఈ జకాత్ సొమ్ము కూడా జిజ్‌యా తోబుట్టువులాగే కనిపిస్తుంది".

(ماهذه الا جزية، ماهذه الا اخت الجزية)

సిరిసంపదల కోసం దైవాన్ని దీనాతి దీనంగా ప్రార్థించి, తీరా దేవుడు సంపదను ప్రసాదించిన తరువాత దేవుని హక్కును విస్మరించిన వాడు దేవుని దృష్టిలో కపటియే. మనిషి వద్ద ధనం లేనపుడు, ధనవంతులను చూసి, వారి దుబారా ఖర్చును గురించి తీవ్రంగా విమర్శిస్తాడు. నా దగ్గరే గనక ధనం ఉంటే, నేను దానిని ప్రజోపయోగపనులలో, సత్కార్యాలలో వెచ్చిస్తానని గొప్పలు చెబుతాడు. కాని అతని వద్ద ధనం రాగానే అతని ఉద్దేశం మారిపోతుంది. తాను ఒకప్పుడు చెప్పిన మాటలను మరచిపోతాడు. ఇప్పుడేమో ఆ ధనమంతా తన తెలివితేటల వల్ల లభించిందని అంటాడు. అందులో నుండి దేవుని హక్కు చెల్లించాలన్న ఆలోచనే అతనికి రాదు.

ఇలాంటి వారు తమ పిసినారితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు తలబిరుసులుగా మారి దాతృస్వభావం కల ప్రజలను పరిహసించటం మొదలెడతారు. ఎవరైనా దైవమార్గంలో విరివిగా ఇస్తే వారిని ప్రదర్శనా బుద్ధికలవారుగా చిత్రీకరిస్తారు. ఎవరైనా తమ తాహతుకు తగ్గట్లుగా–తక్కువ–ఇస్తే దేవునికి ఇతగాడి దానమే కావలసివచ్చిందా!? అని ఎగతాళి చేస్తారు. అసలు విషయం ఏమిటంటే తమ లోకంలోనే మునిగిపోయిన వారికి, తమకు బయట ఉన్న ఉన్నత విలువలు కంటికి కానరావు.

81. వెనుక ఉండిపోయినవారు, దైవ ప్రవక్త వెనుక కూర్చుని ఉండే అవకాశం దొరికినందుకు సంబరపడిపోయారు. దైవమార్గంలో తమ ధనప్రాణాలతో పోరాడటం వారికి సుతరామూ ఇష్టం

فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ
رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا
بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَ

قَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ؕ قُلْ نَارُ
جَهَنَّمَ اَشَدُّ حَرًّا ؕ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ﴿٨١﴾
فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ
جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿٨٢﴾ فَاِنْ
رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَآئِفَةٍ مِّنْهُمْ
فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ
تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ تُقَاتِلُوْا مَعِيَ
عَدُوًّا ؕ اِنَّكُمْ رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ
مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ الْخٰلِفِيْنَ ﴿٨٣﴾ وَلَا
تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنْهُمْ مَّاتَ اَبَدًا وَّلَا
تَقُمْ عَلٰى قَبْرِهٖ ؕ اِنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ
وَرَسُوْلِهٖ وَمَاتُوْا وَهُمْ فٰسِقُوْنَ ﴿٨٤﴾

లేదు. పైగా వారు 'ఇంత తీవ్రమైన వేసవిలో వెళ్ళకండి' అంటూ ఉచిత సలహాలు ఇచ్చారు. వారికి చెప్పు : "నరకాగ్ని దీనికంటే ఎక్కువ వేడిగా ఉంటుంది." వారు దీనిని అర్థం చేసు కుంటే ఎంత బావుండేది! 82. కాబట్టి ఇప్పుడు వారు సముపార్జించిన దానికి గాను తక్కువగా నవ్వాలి. ఎక్కువగా ఏడ్వాలి. 83. ఒకవేళ దేవుడు నిన్ను వీరిలోని ఏ వర్గం వారి వద్దకయినా వాపసు తీసుకువస్తే, అప్పుడు వారు గనక యుద్ధానికి వెళ్ళటానికి నీ అను మతి కోరితే, వారితో ఇలా చెప్పేసేయ్: 'మీరు ఇక నా వెంట ఎప్పటికీ రాకూ డదు. నాతో కలసి శత్రువుతో పోరా డనూరాదు. మీరు మొదటిసారి కూడా కూర్చుని ఉండటానికే ఇష్టపడ్డారు. ఇప్పుడు కూడా మీరు వెనుక ఉండే వారితోనే కూర్చుని ఉండండి. 84. వారిలో ఎవరు మరణించినా నీవు వారి అంత్యక్రియల నమాజ్ చెయ్యకు. వారి సమాధి వద్ద నిలబడకు. ఎందుకంటే వారు దైవాన్ని, దైవప్రవక్తను తిరస్క రించినవారు. అవిధేయులుగా ఉన్న స్థితిలోనే వారు మరణించారు.

---

తబూక్ యుద్ధం మండుటెండల్లో జరిగింది. మదీనా నుండి సిరియా సరిహద్దుల వరకూ దాదాపు మూడు వందల మైళ్ళు వేసవికాలంలో ప్రయాణం చేయాలి. 'ఇంత వేడిలో ఇంతటి సుదీర్ఘప్రయాణం చేయకండి' అని కపటులు సలహా ఇచ్చారు. కాని దేవుని తరఫున పిలుపు అందిన తరువాత వెళ్ళకుండా ఉండటం అంటే మరింత పెద్ద ప్రమాదాన్ని కొనితెచ్చుకోవటమే అన్న సంగతిని

వారు మరచిపోయారు. ఇది ఎండ వేడి నుండి పారిపోయి అగ్ని కీలల శరణు పొందటం వంటిదే.

ఎవరైతే దైవానికి ప్రతిగా తమను, తమ సొమ్ములను ఎక్కువ ప్రియతమంగా భావిస్తారో వారు తమ అందమైన మాటల ద్వారా అటు ముస్లింల దృష్టిలోనూ మంచివారుగా గుర్తింపు పొందేందుకు, ఇటు తమ ధనం కూడా సురక్షితంగా ఉంచుకునేందుకు యత్నిస్తారు. తమ ఈ ఎత్తుగడలో వారు సఫలీకృతులు కూడా అవుతారు. అలా చేసి వారు తమను బుద్ధిమంతులుగా భావిస్తారు. దైవప్రసన్నత కోసం పోరాడే వారిని అవివేకుల క్రింద జమకడతారు.

కాని వారి ఈ ధోరణి మూర్ఖత్వంతో కూడుకున్నది. వారి ఈ నవ్వులాట విషాదాంతంగా పరిణమిస్తుంది. ఎందుకంటే మరణానంతరం రాబోయే ప్రపంచంలో ఈ రకమైన 'అతి తెలివి' పెద్ద అవివేకంగా మారుతుంది. ఆనాడు మనిషి బాధపడతాడు. స్వర్గాన్ని కోరుకున్న తాను స్వర్గం మూల్యాన్ని చెల్లించలేక పోయానే! అని కుమిలిపోతాడు.

పైకి ముస్లింలుగా చెలామణీ అవుతూ లోపలి నుండి స్వార్థపరులుగా వ్యవహరిస్తున్నారని తెలిసిన వారిని సభ్యసమాజం నమ్మదు. ఇస్లామీయ సమాజం వారిని ఎన్నటికీ గౌరవించి, కీలక పదవులు అప్పగించదు. అలాంటి వారు ఇస్లామీయ ఉత్సవాలలో, సంతోష సమావేశాలలో వెనక సీట్లలోనే కూర్చోవలసి ఉంటుంది. ముస్లింల సామూహిక వ్యవహారాలలో వారికెలాంటి ప్రమేయం ఉండదు. ధార్మిక పదవుల కొరకు వారు అనర్హులుగా పరిగణించబడతారు. ఏ సమాజంలోనైతే ఇలాంటి వారికి గౌరవం లభిస్తుందో అది దేవుడు మెచ్చిన సమాజం కాజాలదు.

85. వారి సిరిసంపదలు, వారి సంతానం నిన్ను ఆశ్చర్యానికిలోను చెయ్యరాదు. దేవుడు వీటిద్వారా ఈ ప్రపంచంలోనే శిక్షించాలని, వారు సత్య తిరస్కారులుగా ఉన్న స్థితిలోనే వారి ప్రాణాలు పోవాలని అభిలషిస్తున్నాడు.
86. 'దైవాన్ని విశ్వసించండి. ఆయన ప్రవక్తతో కలిసి పోరాటం సలపండి' అని ప్రేరేపించే అధ్యాయం ఏదయినా అవత రించినపుడు వారిలోని స్థితిమంతులు నీ

وَلَا تُعْجِبْكَ أَمْوَالُهُمْ وَأَوْلَادُهُمْ
إِنَّمَا يُرِيدُ اللَّهُ أَنْ يُعَذِّبَهُمْ بِهَا فِي
الدُّنْيَا وَتَزْهَقَ أَنْفُسُهُمْ وَهُمْ
كٰفِرُونَ ﴿٨٥﴾ وَإِذَا أُنْزِلَتْ سُورَةٌ أَنْ
اٰمِنُوا بِاللَّهِ وَجَاهِدُوا مَعَ رَسُولِهِ
اسْتَأْذَنَكَ أُولُوا الطَّوْلِ مِنْهُمْ وَقَالُوا

దగ్గరకు వచ్చి అనుమతి కోర్తారు. 'ఇక్కడ ఆగి ఉండేవారితో పాటే మమ్మల్ని ఆగి ఉండేలా విడిచిపెట్టు' అంటారు. 87. వెనుక ఉండిపోయే ఆడవారితో పాటే వారు ఉండిపోవటానికి ఇష్ట పడ్డారు. వారి హృదయాలపై సీలు వేయ బడింది. ఇక వారేమీ అర్థం చేసుకోలేరు. 88. కాని ప్రవక్తను, అతనితో పాటే విశ్వసించిన వారిని చూడండి – వారు తమ ధన ప్రాణాలతో పోరాడారు. ఇలాంటివారే సదాచరణ గలవారు. సాఫల్యం పొందేది కూడా వారే. 89. దేవుడు వారి కోసం క్రింద సెల యేరులు ప్రవహించే స్వర్గవనాలను సిద్ధంగా ఉంచాడు. వాటిలో వారు కల కాలం కళకళలాడుతూ ఉంటారు. ఇదే మహా గొప్ప సాఫల్యం.

ذَرْنَا نَكُنْ مَّعَ الْقٰعِدِيْنَ ﴿۸۶﴾ رَضُوْا
بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ وَطُبِعَ عَلٰى
قُلُوْبِهِمْ فَهُمْ لَا يَفْقَهُوْنَ ﴿۸۷﴾ لٰكِنِ
الرَّسُوْلُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ جٰهَدُوْا
بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ وَاُولٰٓئِكَ لَهُمُ
الْخَيْرٰتُ ز وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿۸۸﴾
اَعَدَّ اللّٰهُ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ ذٰلِكَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿۸۹﴾ ع

---

కపటి తన ప్రాపంచిక వ్యామోహం మూలంగా తన చుట్టూ ప్రాపంచిక సాధన సంపత్తులను కూడబెట్టుకుంటాడు. అతని చుట్టూ వంది మాగధులు చేరి ఉంటారు. ఈ వస్తువుల్ని చూసి స్థూలదృష్టి కలవారు ఎంతగానో ప్రభావితులవుతారు. కాని నిశిత దృష్టితో పరిశీలించిన వారు ఈ తళుకు బెళుకుల్ని చూసి ఈర్ష్య చెందరు సరికదా వాటి ద్వారా గుణపాఠం నేర్చుకుంటారు. ఎందుకంటే ఈ వస్తువుల్ని ప్రోగుచేసుకున్న వారిని అవి దైవం వైపునకు పోవటంలో అవరోధంగా మారతాయి. ఎలాంటి స్వప్రయోజనాన్ని ఆశించకుండా దేవుని వైపు ముందడుగు వేసినవాడే దైవానికి ప్రియతముడు. కాని ప్రాపంచిక తళుకు బెళుకులలో చిక్కుకుపోయిన వారు, వాటి నుండి బయటపడలేరు. వారు దేవుని వైపు ముందడుగు వేసినప్పుడల్లా తమ సర్వస్వాన్ని పోగొట్టుకున్నట్లుగానే భావిస్తుంటారు. అందుకే వారు త్యాగం చేయటానికి సాహసించరు. అందుకే వారు దేవునికి విశ్వాసపాత్రులు కూడా కాలేరు.

మీలోని అహాన్ని అణచివేసి దైవాన్ని ఆశ్రయించండి అని అలాంటివారితో అన్నప్పుడు వారు తమలోని అహాన్ని అణచలేరు. కీర్తి ప్రతిష్ఠలు ఏమాత్రంలేని

దారిలో నడవండి అని దైవ ధర్మం వారిని కోరినప్పుడు, వారు తమ కీర్తి ప్రతిష్ఠల్ని నిలుపుకోవటానికి వెనుక ఉండిపోతారు.

రాను రాను పరిస్థితి ఎలా పరిణమిస్తుందంటే వారి ఆంతర్యాలలోని చేవ చచ్చిపోతుంది. నిర్లిప్తత ఆవహిస్తుంది. దైవ మార్గంలో తమ గురుతర బాధ్యతను గుర్తించే శక్తి వారిలో మిగిలి ఉండదు.

దీనికి భిన్నంగా విశ్వాసులు దైవానికి అత్యున్నత స్థానం ఇచ్చి ఉంటారు. వారి దృష్టిలో దేవునికి ప్రతిగా ఇతరత్రా వస్తువులన్నీ దిగదిడుపే. వారు త్యాగాలు చేసి మరీ దైవం వైపు దూసుకు పోవటానికి సిద్ధంగా ఉంటారు. దైవానుగ్రహాలు, దైవకారుణ్యం ఉన్నది ఇలాంటి వారి కోసమే. వారికీ, దేవుని శాశ్వతమైన స్వర్గానికి మధ్య మృత్యువు తప్ప మరో వస్తువు అడ్డుగా ఉండదు.

90. పల్లెటూరి అరబ్బుల్లో నుండి కూడా కుంటిసాకులు చెప్పేవారు వచ్చి సెలవు ఇవ్వమని కోరారు. దేవునితో, దైవ ప్రవక్తతో అబద్ధం చెప్పినవారు ఎలాగూ కూర్చుండిపోయారు. వారిలో తిరస్కార వైఖరికి పాల్పడిన వారికి బాధాకర మయిన శిక్ష చుట్టుకోవటం ఖాయం. 91. ఇకపోతే బలహీనులు, రోగగ్రస్తులు, ఖర్చుపెట్టడానికి ఏమీ లేనివారు – వారు గనక దైవం యెడల, దైవప్రవక్త యెడల శ్రేయోభిలాషులై ఉంటే అలాంటివారు నిందార్హులు కారు. సదాచార సంపన్ను లపై ఆరోపణకు తావు ఉండదు. దేవుడు క్షమాశీలుడు, కరుణాసాగరుడు. 92. నీ దగ్గరకు వచ్చి తమకు వాహనాలు సమ కూర్చమని ప్రాధేయపడేవారిపై కూడా అభిశంసనకు ఎలాంటి ఆస్కారం లేదు. 'మీకు ఇచ్చి పంపటానికి నా వద్ద వాహనమేదీ లేద'ని నీవు వారితో అన్న పుడు, అయ్యో! మేము ఏదన్నా త్యాగం

وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ الْاَعْرَابِ
لِيُؤْذَنَ لَهُمْ وَقَعَدَ الَّذِيْنَ كَذَبُوا اللّٰهَ
وَرَسُوْلَهٗ ؕ سَيُصِيْبُ الَّذِيْنَ كَفَرُوْا
مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝ لَيْسَ عَلَى
الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى وَلَا عَلَى
الَّذِيْنَ لَا يَجِدُوْنَ مَا يُنْفِقُوْنَ حَرَجٌ
اِذَا نَصَحُوْا لِلّٰهِ وَرَسُوْلِهٖ ؕ مَا عَلَى
الْمُحْسِنِيْنَ مِنْ سَبِيْلٍ ؕ وَاللّٰهُ غَفُوْرٌ
رَّحِيْمٌ ۝ وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَآ
اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَآ اَجِدُ مَآ
اَحْمِلُكُمْ عَلَيْهِ ۪ تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ
تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا

يُنْفِقُوْنَ ﴿٩٢﴾ إِنَّمَا السَّبِيْلُ عَلَى الَّذِيْنَ يَسْتَأْذِنُوْنَكَ وَهُمْ أَغْنِيَاءُ ۚ رَضُوْا بِأَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ ۙ وَطَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٩٣﴾

చేయటానికి మా వద్ద ఏమీలేదే! అన్న బాధతో వారు కంట తడి పెట్టుకుని వెను తిరిగిపోతారు. 93. అన్నీ ఉండి కూడా అనుమతిని కోరేవారు మాత్రమే అసలు నిందార్హులు. వెనుక ఉండిపోయే ఆడంగులతో ఉండిపోవటానికే వారు ఇష్టపడ్డారు. దేవుడు వారి హృదయాలకు సీలు వేశాడు. ఇక వారు తెలుసుకోరు.

---

సందేశ ప్రధానమైన ఉద్యమం ప్రజల నుండి వారి జీవితాన్ని, వారి ధనాన్ని కోరినప్పుడు అన్నీ ఉండి కూడా సాకులు చెప్పి తప్పించుకోవటం మహాపరాధం. ఇది ఒక విధంగా ధార్మిక పిలుపును ఖాతరు చేయలేకపోవటం వంటిదే. ఒక వ్యక్తి ముస్లిం అయి ఉండి కూడా ఆ విధంగా వ్యవహరించాడంటే అతను దైవానికి, దైవ ప్రవక్తకు మోసం చేశాడు. ఇలాంటి వారు దైవ కారుణ్యానికి నోచుకోరు.

అయితే వికలాంగులు మాత్రం దైవసన్నిధిలో క్షమార్హులే. వ్యాధిగ్రస్తులను, ఆర్థిక యిబ్బందుల్లో ఉన్నవారిని, వాహనాలు లేనివారిని అల్లాహ్ మన్నిస్తాడు. అంతేకాదు, వారు ఏమీ చేయకపోయినప్పటికీ వారి ఖాతాలో అన్నీ లిఖించబడవచ్చు! ఒక హదీసు ప్రకారం దైవప్రవక్త(స) తబూక్ పోరాటం నుండి తిరిగి వస్తూ తన సహచరులతో ఇలా అన్నారు: "మదీనాలో కొంత మంది ఉన్నారు. వారు మీ మాదిరిగా దారిలో నడవలేరు. మీలాగా వారు ఏ లోయనూ దాట లేదు. అయి నప్పటికీ వారు మీతోనే ఉన్నారు". (إن بالمدينة أقواما ما سرتم مسيرا ولا قطعتم واديا إلا كانوا معكم)

సాధన చేయకపోయినప్పటికీ చేసిన వారితో సమానంగా బహుమానం పొందిన ఈ అదృష్టవంతులు ఎవరు? వారే వికలాంగులు. వారికి అంగవైకల్యం ఉండి కూడా మూడు విషయాలలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. 1. క్రియాత్మకంగా యుద్ధంలో పాల్గొనలేక పోయినప్పటికీ వారి మనసంతా తబూక్‌లోనే ఉండటం. 2. వారు యుద్ధంలో పాల్గొనలేక పోయినప్పటికీ పాల్గొన్న సోదరుల బాగోగులను కోరుకోవటం, వారి కోసం కనీసం ప్రార్థించటం. 3. తమ హీన స్థితిపై బాధతో కుమిలిపోతూ కంటతడి పెట్టడం.

ఏ మనిషైనాసరే తన క్రియాత్మక జీవితంలో ఏదేని ఒక వస్తువుకు ఏ మాత్రం ప్రాముఖ్యత యివ్వకుండా ఉంటే, రాను రాను అతని మనసులో నుండి ఆ వస్తువుకు గల ప్రాముఖ్యం తొలగిపోతుంది. ఆ వస్తువు వాంఛించేవి నిరంతరం

అతని దృష్టికి వస్తుంటాయి. కాని తన మనసులో ఆ వస్తువుకు అసలే మాత్రం ప్రాధాన్యత లేక పోవటంవల్ల అతను దానిని గురించి పట్టించుకోడు. ఇదే నిర్లిప్తత అంటే. ఇదే ఖుర్‌ఆన్‌లో హృదయాలపై సీలు పడిపోవటంగా చెప్పబడింది.

◆ 94. మీరు (యుద్ధం నుండి) వారి వద్దకు తిరిగి వచ్చినపుడు వారు మీ సమక్షంలో సాకుల చిట్టా విప్పుతారు. వారికి చెప్పు : "సాకులు కట్టిపెట్టండి. మీ మాటలను మేము నమ్మబోము. నిశ్చయంగా దేవుడు మీ లోగుట్టునంతా మాకు ఎరుకపరిచాడు. ఇక మీదట దైవం మరియు దైవప్రవక్త మీ ప్రవర్తనను గమనిస్తూ ఉంటారు. ఆ తరువాత మీరంతా గోచర అగోచర విషయాలను ఎరిగినవాని వైపునకు మరలించబడతారు. మీరు చేసినదంతా అప్పుడు ఆయన మీకు తెలియపరుస్తాడు.' 95. మీరు తిరిగి వచ్చినపుడు వారు మీ సమక్షంలో దేవునిపై ప్రమాణం చేస్తారు – మీరు వారి యెడల మన్నింపుల వైఖరిని అవలంబించాలని! మొత్తానికి మీరు వారి పట్ల చూసీ చూడనట్లుగానే వ్యవహరించండి. వారు పరమ చెండాలురు. వారు సముపార్జించిన దాని ఫలితంగా నరకమే వారి నివాసం. 96. మిమ్మల్ని ప్రసన్నుల్ని చేసుకునేందుకు వారు మీ సమక్షంలో ప్రమాణాలు చేస్తారు. ఒకవేళ మీరు వారి పట్ల ప్రసన్నులయినా దేవుడు మాత్రం అవిధేయ జనుల పట్ల సుతరామూ ప్రసన్నుడవడు.

يَعْتَذِرُوْنَ اِلَيْكُمْ اِذَا رَجَعْتُمْ
اِلَيْهِمْ ؕ قُلْ لَّا تَعْتَذِرُوْا لَنْ نُّؤْمِنَ
لَكُمْ قَدْ نَبَّاَنَا اللّٰهُ مِنْ اَخْبَارِكُمْ ؕ
وَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ ثُمَّ
تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ
فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۹۴﴾
سَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ اِذَا انْقَلَبْتُمْ
اِلَيْهِمْ لِتُعْرِضُوْا عَنْهُمْ ؕ فَاَعْرِضُوْا
عَنْهُمْ ؕ اِنَّهُمْ رِجْسٌ ۫ وَّمَاْوٰىهُمْ
جَهَنَّمُ ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿۹۵﴾
يَحْلِفُوْنَ لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۚ فَاِنْ
تَرْضَوْا عَنْهُمْ فَاِنَّ اللّٰهَ لَا يَرْضٰى عَنِ
الْقَوْمِ الْفٰسِقِيْنَ ﴿۹۶﴾

---

"మీ లోగుట్టునంతా దేవుడు మీకు ఎరుక పరిచాడు" అనే వాక్యాన్ని బట్టి ఈ కపటులు ఖుర్‌ఆన్ అవతరించే కాలం నాటి వారని తెలుస్తూనే ఉంది. ఎందుకంటే

ప్రత్యక్షంగా ఒకరి రహస్యం గురించి అల్లాహ్ తరఫున తెలియటం అన్నది దైవదౌత్య కాలంలోనే సంభవం కాగలదు. తరువాతి కాలంలో ఇది అసంభవం. ఇబ్నె సాద్ గారి 'తబఖాత్' ప్రకారం ఈ కపటులు మొత్తం 82 మంది. వారి కాపట్యం గురించి అల్లాహ్ 'వహీ' (దివ్యవాణి) ద్వారా తెలియపరిచాడు.

ఈ విషయం తెలిసి కూడా వారి పట్ల చూచీ చూడనట్లుగా వ్యవహరించమని ప్రవక్త ప్రియసహచరులకు సూచించటం జరిగింది. వారిని శిక్షించే విషయాన్ని అల్లాహ్ తన చేతుల్లోనే ఉంచుకున్నాడు. మదీనాకు చెందిన కపటుల సాకులను ఆమోదించని మాట నిజమే. చివరకు సాలబా బిన్ హాతిబ్ అన్సారీ కపట వైఖరి అవలంబించిన మీదట జకాత్ చెల్లించగా ఆ జకాత్ స్వీకరించబడలేదు. వారి పట్ల ఇంత కఠినంగా వ్యవహరించినప్పటికీ ఆయన(స) వారిలో ఎవరినీ సంహరించమని ఆజ్ఞాపించలేదు. అబ్దుల్లాహ్ బిన్ ఉబై కుమారుడు అబ్దుల్లాహ్, తన తండ్రి కపట చేష్టలకు గాను ఆగ్రహించి అతనికి వ్యతిరేకంగా కఠిన చర్య గైకొనాలని నిర్ణయించు కున్నప్పుడు దైవ ప్రవక్త(స) ఆయనను వారించారు. పైగా ఇలా అన్నారు: "అతన్ని విడిచి పెట్టు. దైవసాక్షి! అతను మా మధ్యన ఉన్నంత వరకూ మేమతని పట్ల మంచిగానే ప్రవర్తిస్తాం". (دعه فلعمری لنحسنن صحبته مادام بین اظهرنا، طبقات ابن سعد) ఆ తరువాతి కాలాల కపటుల విషయంలో కూడా ఇదే ఆదేశం ఉంది. అయితే వారి వ్యవహారం అల్లాహ్‌కు అప్పగించటం జరుగుతుంది.

స్వర్గం ఎవరికైనా సరే వారి వ్యక్తిగత కర్మల ఆధారంగా లభిస్తుంది. ముస్లిముల సమూహంలో చేరటం వల్లనో, ఏదైనా ఒక జమాఅత్‌తో సంబంధం కలిగి ఉండటం వల్లనో స్వర్గం ప్రాప్తించదు. కపటులంతా ముస్లిం సమూహంలో చేరినవారే. ముస్లిము లతో కలిసి వారు నమాజ్ చేసేవారు. ఉపవాసం పాటించేవారు. అయినప్పటికీ వారు నరకవాసులని ప్రకటించబడింది.

97. పల్లెటూరి బైతులు అవిశ్వాసంలో, కపటత్వంలో కరడు గట్టిన వారు. దేవుడు తన ప్రవక్తపై అవతరింప జేసిన దాని పరిధికి వారు వెలుపల ఉండటం ఒకందుకు మంచిదే. దేవుడు గొప్ప జ్ఞాని, మహా వివేకి. 98. ఈ పల్లెటూరి బైతులలో కొందరున్నారు. దైవమార్గంలో తాము చేస్తున్న ఖర్చును

اَلْاَعْرَابُ اَشَدُّ كُفْرًا وَّنِفَاقًا وَّ
اَجْدَرُ اَلَّا يَعْلَمُوْا حُدُوْدَ مَآ اَنْزَلَ
اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ ۗ وَ اللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ﴿٩٧﴾ وَمِنَ الْاَعْرَابِ مَنْ يَّتَّخِذُ
مَا يُنْفِقُ مَغْرَمًا وَّ يَتَرَبَّصُ بِكُمُ

الدَّوَآبِرَ ۚ عَلَيۡهِمۡ دَآبِرَةُ السَّوۡءِ ۚ وَ
اللّٰهُ سَمِيۡعٌ عَلِيۡمٌ ﴿٩٨﴾ وَ مِنَ الۡاَعۡرَابِ
مَنۡ يُّؤۡمِنُ بِاللّٰهِ وَ الۡيَوۡمِ الۡاٰخِرِ وَ
يَتَّخِذُ مَا يُنۡفِقُ قُرُبٰتٍ عِنۡدَ اللّٰهِ
وَصَلَوٰتِ الرَّسُوۡلِ ؕ اَلَاۤ اِنَّهَا قُرۡبَةٌ
لَّهُمۡ ؕ سَيُدۡخِلُهُمُ اللّٰهُ فِىۡ رَحۡمَتِهٖ ؕ اِنَّ
اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿٩٩﴾

వారొక జరిమానాగా భావిస్తున్నారు. మీపై గడ్డుకాలం ఎప్పుడొస్తుందా? అని వారు ఎదురు చూస్తున్నారు. గడ్డుకాలం వారిపైనే వ్రేలాడుతూ ఉంది. దేవుడు సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.
99. ఈ పల్లె జనులలో దైవాన్ని, అంతిమ దినాన్ని విశ్వసించేవారు కూడా ఉన్నారు. తాము దైవమార్గంలో చేస్తున్న ఖర్చును వారు దైవ సాన్నిహిత్యానికి, దైవప్రవక్త దీవెనలకు సాధనంగా తల పోస్తున్నారు. నిశ్చయంగా అది వారి పాలిట సామీప్య సాధనమే. దేవుడు ఎలాగూ వారిని తన కారుణ్యంలో ప్రవే శింపజేస్తాడు. నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, కనికరించేవాడు.

---

పల్లెటూళ్ళలో నివసించేవాడు కఠిన స్వభావం కలిగి ఉంటాడని హదీసులో వచ్చింది. (من سكن البادية جفا) పట్టణాలలో విద్యాగంధం ఎక్కువగా ఉంటుంది. విద్యాసంస్థలుంటాయి. విద్యావిషయిక చర్చలు జరుగుతుంటాయి. కాని పల్లెసీమల్లో ప్రజలకు ఇలాంటి అవకాశాలు లభ్యం కావు. దీంతోపాటు పల్లె ప్రజల జీవన ప్రమాణాలు కూడా పట్టణ వాసుల కన్నా అంతంత మాత్రమే. తత్కారణంగా పల్లెవాసుల్లో చైతన్యం తక్కువ. వారి స్వభావంలో కరకుదనం ఉంటుంది. వారి దృష్టి స్థూలదృష్టి అయి ఉంటుంది. ధర్మంలోని సూక్ష్మ విషయాలను వారు ఆకళింపు చేసుకోవటం కష్టతరమవుతుంది.

అల్లాహ్‌కు ప్రతిదీ తెలుసు. దీనికి తోడు ఆయన వివేకవంతుడు, కరుణా మయుడు. ఆయనకు ప్రజల బలహీనతల గురించి బాగా తెలుసు. అందుకే ఆయన తన విజ్ఞత, దయార్ద్రత ననుసరించి సడలింపుల వైఖరిని అవలంబిస్తాడు. అందుకే ఇలాంటి వారిని దేవుడు ధర్మం లోతుపాతుల గురించి నిలదీయడు. వారు సంకల్పశుద్ధి కలిగి ఉంటే చాలు, దాని ప్రకారం వారి నుండి తేలికపాటి లెక్క తీసుకుంటాడు.

ప్రజాసామాన్యం ధార్మికత ఏమిటంటే వారు హృదయ పూర్వకంగా దైవాన్ని నమ్మాలి. ఒకానొక నాడు తాము పరలోకంలో తమ ప్రభువు ఎదుట నిలబడి జవాబు ఇచ్చుకోవలసి ఉందన్న భావన వారి మదిలో మెదలుతూ ఉండాలి. వారు తమ సంపాదన లోని ఒక నిర్ణీత భాగాన్ని దైవ మార్గంలో ఇవ్వాలి. తద్వారా తమకు దైవసామీప్యం, శుభం లభిస్తుందని భావించాలి. వారు దైవం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రవక్తను సంతోషపెట్టి అతని దీవెనలు పొందుతూ ఉండాలి. ఇది ప్రజాస్థాయి ధార్మికత. మనిషిలో గనక సంకల్పశుద్ధి ఉంటే ఈ పాటి ధార్మికతను కూడా దేవుడు సమ్మతించి ఆమోదిస్తాడు.

కాని ప్రజాబాహుళ్యం గనక దైవాన్ని, దైవాదేశాలను విస్మరిస్తే, దైవమార్గంలో ఖర్చుపెట్టడమనేది వారికి ఒక జరిమానాలా అనిపిస్తే, ఇస్లాం ప్రగతి వారికి కంటగింపుగా ఉంటే – అది క్షమార్హం కాదు. ప్రజలలో అవగాహనా మాంద్యం ఉంటే వారి పట్ల సడలింపుల వైఖరిని అవలంబించవచ్చు గాని, ఆ అవగాహనా లోపం తలబిరుసుతనంగా, విశ్వాస ఘాతుకంగా పరిణమిస్తే మాత్రం అది ఎట్టి పరిస్థితిలోనూ క్షంతవ్యం కాజాలదు.

100. ముహాజిర్లలో, అన్సార్లలో విశ్వాస భాగ్యాన్ని ఆస్వాదించటంలో ముందంజ వేసిన ప్రథమశ్రేణి ధన్య జీవులు, చిత్త శుద్ధితో వారిని అనుసరించినవారు. దేవుడు వారి యెడల ప్రసన్నుడయ్యాడు. వారు దేవుని యెడల సంతుష్టులయ్యారు. దేవుడు వారి కొరకు క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలను సిద్ధం చేసి ఉంచాడు. వారందులో సదా – శాశ్వ తంగా–ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం.
101. మీ చుట్టు ప్రక్కల ఉన్న పల్లెటూరి జనులలో కొందరు కపటులు (మునా ఫిక్‌లు) ఉన్నారు. మదీనా వాసులలో కూడా కొందరు కపటులు ఉన్నారు. వారు కాపట్యంపై పాతుకుపోయారు. వాళ్ళ సంగతి నీకు తెలియదు. మాకు

وَالسّٰبِقُوْنَ الْاَوَّلُوْنَ مِنَ الْمُهٰجِرِيْنَ
وَالْاَنْصَارِ وَالَّذِيْنَ اتَّبَعُوْهُمْ
بِاِحْسَانٍ رَّضِيَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوْا
عَنْهُ وَاَعَدَّ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ تَحْتَهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ذٰلِكَ
الْفَوْزُ الْعَظِيْمُ ﴿۱۰۰﴾ وَمِمَّنْ حَوْلَكُمْ مِّنَ
الْاَعْرَابِ مُنٰفِقُوْنَ وَمِنْ اَهْلِ
الْمَدِيْنَةِ مَرَدُوْا عَلَى النِّفَاقِ لَا
تَعْلَمُهُمْ نَحْنُ نَعْلَمُهُمْ

సَنُعَذِّبُهُمْ مَّرَّتَيْنِ ثُمَّ يُرَدُّوْنَ اِلٰى عَذَابٍ عَظِيْمٍ ﴿۱۰۱﴾

వాళ్ళ సంగతి బాగా తెలుసు. మేము వారికి రెట్టింపు శిక్ష విధిస్తాము. తరువాత వారు వ్యధాభరితమయిన శిక్ష వైపునకు తరలించబడతారు.

---

దైవధర్మ సందేశం ఎప్పుడు మొదలైనా రెండింటిలో ఏదో ఒక పరిస్థితి తప్పక ఎదురవుతుంది. పరిసర ప్రాంతం దానికి వ్యతిరేకంగానైనా తయారవుతుంది. అట్టి ప్రదేశం ధర్మ బోధకులు అపరిచితులుగా మారిపోతారు. వారు తమ స్వస్థలాల నుండే వెళ్ళగొట్టబడతారు. ఇలాంటివారే 'ముహాజిర్లు' అనబడతారు. రెండవ పరిస్థితి దైవ ధర్మ సందేశం కొరకు సానుకూలంగా ఉండటం. ఇటువంటి ప్రాంతంలో ధర్మ బోధకులుగా నడుంబిగించిన వారికి వ్యతిరేక పవనాలు ఎదురవవు. వారి ఆస్తిపాస్తులకు కూడా ఎలాంటి ప్రమాదం ఉండదు. ఈ రెండవ రకం జనులు మొదటి కోవకు చెందిన వారికి (ముహాజిర్లకు) సహాయకులుగా నిలబడాలి. ఈ విధంగా నిలబడేవారే అన్సార్లు (సహాయకులు) అనబడతారు. తొలి కాలంలో మక్కా పరిస్థితులు అక్కడి ముస్లిములను ముహాజిర్లుగా మార్చివేయగా, మదీనా పరిస్థితులు అక్కడి ముస్లిములకు 'అన్సార్' స్థాయిని కల్పించాయి.

దైవ ప్రసన్నత, దేవుని స్వర్గం ఎవరికైనా ఊరకే లభించదు. దాని కొరకు మనిషి ముహాజిర్ గానో, అన్సార్‌గానో మారాలి. అతను దైవమార్గంలో అవసరమైతే తన సర్వస్వాన్ని వదలి ఏకాగ్రతతో వేరొక చోటికి ప్రస్థానం చేయటమైనా జరగాలి లేదా తన వద్ద ఆర్థికస్థోమత ఉంటే ప్రస్థానం చేసి వచ్చిన వారికి చేదోడు వాదోడుగా నయినా నిలబడాలి. తొలి కాలపు ముస్లింలు (ప్రవక్త ప్రియసహచరులు) ఈ ప్రస్థానంలోనూ, ఆర్థిక సహాయంలోనూ సాటిలేని మేటి అనిపించుకున్నారు.

**"వారు దేవుని యెడల సంతుష్టులయ్యారు"**. అంటే దైవ మార్గంలో ఎదురైన కష్టనష్టాలన్నింటినీ వారు సంతోషంతో భరించారు. ఏనాడూ పరిస్థితులకు తలొగ్గకుండా మొక్కవోని సాహసం ప్రదర్శించారు. అలాగే మరి కొందరి పరిస్థితి ఎలాంటి దంటే దైవమార్గంలో తమ ఇల్లూ వాకిలిని వదలి వచ్చిన ధార్మిక సోదరులకు ఆదరువుగా నిలబడ్డారు. తమ ఇండ్లు, తోటలలో వారికి భాగం కల్పించారు. ఇలాంటివారే దేవుని ప్రసన్నతను చూరగొన్నవారు. స్వర్గంలోని శాశ్వతమైన ఉద్యానవనాలలో ప్రవేశింపజేయబడేది ఇలాంటి వారినే.

కపటి పరిస్థితి తద్భినం. అతను పైకి ముస్లింగా చెప్పుకుంటాడు. కాని హిజ్రత్ చేయాలన్నా, ముహాజిర్లకు ఆర్థికంగా చేయూత నివ్వాలన్నా ముందుకు రాడు.

102. తమ తప్పులను ఒప్పుకున్న వారు మరి కొందరున్నారు. వారి కర్మలు మిశ్రమమైనవి – కొన్ని సత్కర్మలు. మరికొన్ని దుష్కర్మలు. దేవుడు వారి వైపు దయాభావంతో మరలే అవకాశం ఉంది. నిశ్చయంగా దేవుడు క్షమించే వాడు, కరుణించేవాడు. 103. నీవు వారి సంపదల నుండి సదఖా తీసుకుని, తద్వారా వారిని పరిశుద్ధపరచు. వారి జీవితాలను తీర్చిదిద్దు. వారి కోసం ప్రార్థించు. నిశ్చయంగా నీ ప్రార్థన వారికి సుఖశాంతులనిస్తుంది. దేవుడు అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. 104. ఏమిటి, దేవుడే తన దాసుల పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడని, ఆయనే వారి దానధర్మాలకు ఆమోద ముద్రవేస్తాడని వారికి తెలియదా? నిశ్చయంగా అల్లాహ్ పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, దయామయుడు. 105. వారితో అను: "ఆచరించి చూపండి. దేవుడు, దైవప్రవక్త, విశ్వాసులు మీ ఆచరణలను గమనిస్తూ ఉన్నారు. దరిమిలా మీరు గోచర అగోచర విషయాలన్నింటినీ ఎరిగినవాని వైపునకు మరలించబడతారు. మీరేమేమి చేస్తూ ఉండేవారో ఆయన మీకు తెలియ పరుస్తాడు. 106. మరి కొంతమంది ఉన్నారు –వారి వ్యవహారం దైవాజ్ఞ వచ్చే వరకూ నిలిపివేయబడింది. ఆయన వారిని శిక్షించనూవచ్చు లేదా క్షమించి వదలిపెట్టనూవచ్చు. దేవుడు జ్ఞాన ధనుడు, వివేక సంపన్నుడు.

وَاٰخَرُوْنَ اعْتَرَفُوْا بِذُنُوْبِهِمْ خَلَطُوْا
عَمَلًا صَالِحًا وَّاٰخَرَ سَيِّئًا ۭ عَسَى اللّٰهُ
اَنْ يَّتُوْبَ عَلَيْهِمْ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ
رَّحِيْمٌ ﴿١٠٢﴾ خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً
تُطَهِّرُهُمْ وَتُزَكِّيْهِمْ بِهَا وَصَلِّ
عَلَيْهِمْ ۭ اِنَّ صَلٰوتَكَ سَكَنٌ لَّهُمْ ۭ وَاللّٰهُ
سَمِيْعٌ عَلِيْمٌ ﴿١٠٣﴾ اَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ هُوَ
يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهٖ وَيَاْخُذُ
الصَّدَقٰتِ وَاَنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ
الرَّحِيْمُ ﴿١٠٤﴾ وَقُلِ اعْمَلُوْا فَسَيَرَى اللّٰهُ
عَمَلَكُمْ وَرَسُوْلُهٗ وَالْمُؤْمِنُوْنَ ۭ
وَسَتُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَ
الشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿١٠٥﴾ وَاٰخَرُوْنَ مُرْجَوْنَ لِاَمْرِ
اللّٰهِ اِمَّا يُعَذِّبُهُمْ وَاِمَّا يَتُوْبُ
عَلَيْهِمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿١٠٦﴾

జనులలో కొందరి పరిస్థితి ఎటువంటిదంటే స్వతహాగా వారు చెడ్డవారు కారు. దైనందిన జీవితంలో కూడా వారు ధర్మావలంబీకులుగానే ఉంటారు. అయితే దైవధర్మం కోసం అసాధారణ త్యాగం చేయాల్సివచ్చినపుడు మాత్రం ఊగిసలాటకు గురవుతారు. నిర్ణయం గైకొనటంలో తెగువ లేకపోవటం వల్ల నైతేనేమి, ప్రాపంచిక పనులలో తలమునకలై ఉండటం వల్ల నైతేనేమి దైవమార్గంలో వారు తమ వంతు పాత్రను సజావుగా పోషించరు. ఇలాంటి వారు తప్పుచేసిన మాట నిజమే. అయితే ఆ తప్పును ఎత్తిచూపినపుడు వారు దానిని ఒప్పుకుంటారు. పశ్చాత్తాపభావంతో తిరిగి ధర్మం వైపునకు మరలుతారు.

వారిలో పశ్చాత్తాప భావన, ఒప్పుకోలు భావన జనించిందనటానికి తార్కాణం వారిలో మళ్ళీ జాగృతమైన ధార్మిక భావనే. వారు తమ పాపభావనను ప్రక్షాళనం చేసుకోవటానికి తమకు ప్రియాతి ప్రియమైన సంపదలోని ఒక భాగాన్ని దైవమార్గంలో సమర్పిస్తారు. వారి తరఫున ఇలాంటి స్పందనను గమనించినపుడు వారిని నిందించ రాదని, మానసికంగా వారిని ప్రోత్సహించాలని దైవప్రవక్తకు ఉపదేశించబడింది. వారి కొరకు ప్రార్థించాలని తద్వారా వారిలోని గుండె బరువు తగ్గి అది విశ్వాస బలాన్ని పెంచగలదని చెప్పబడింది.

దేవుని దృష్టిలో అసలు చెడుగు తప్పు చేయటం కాదు, జరిగిపోయిన తప్పును సమర్థించుకోవటానికి ప్రయత్నించటం. తప్పు చేసిన మీదట దానిని సమర్థించు కునేందుకు ఉపాయాలను వెతికినవాడు సర్వనాశనమయ్యాడు. తన తప్పును ఒప్పుకుని స్వీయసంస్కరణ చేసుకున్నవాడు దైవసన్నిధిలో క్షమార్హుడవుతాడు.

తప్పు చేశాక మనిషి నిత్యం రెండు పరిస్థితుల నడుమ ఉంటాడు. ఒకటి: తన తప్పును అంగీకరించటం. రెండు: తప్పు చేయలేదని హఠం చేయటం. తప్పును అంగీకరించిన వానిలో వినమ్రతా స్వభావం జనిస్తుంది. అతను మళ్ళీ దైవకారుణ్యానికి పాత్రుడవుతాడు. దీనికి బదులు తనవల్ల తప్పే జరగదని బుకాయించేవాడు దైవా గ్రహాన్ని రగుల్గొల్పే దారిన పోయాడు. అతను తనను నిర్దోషిగా నిరూపించుకునేందుకు తప్పు మీద తప్పు చేస్తూపోతాడు. మొదటి వ్యక్తి కొరకు దైవ కారుణ్యం ఉండగా, రెండవ వాని కొరకు దేవుని శిక్ష సిద్ధంగా ఉంటుంది.

---

107. వారిలో (ఆ వంచకులలో) మరి కొందరున్నారు; వారు (ముస్లిం సము దాయానికి) నష్టం కలిగించటానికి, అవిశ్వాసానికి ఒడిగట్టడానికి, విశ్వా

وَالَّذِينَ اتَّخَذُوا مَسْجِدًا ضِرَارًا وَّ
كُفْرًا وَّ تَفْرِيقًا بَيْنَ الْمُؤْمِنِينَ
وَإِرْصَادًا لِّمَنْ حَارَبَ اللّٰهَ وَرَسُولَهُ

مِنْ قَبْلُ ۚ وَلَيَحْلِفُنَّ إِنْ أَرَدْنَا إِلَّا
الْحُسْنَىٰ ۖ وَاللَّهُ يَشْهَدُ إِنَّهُمْ
لَكَاذِبُونَ ﴿١٠٧﴾ لَا تَقُمْ فِيهِ أَبَدًا ۚ
لَمَسْجِدٌ أُسِّسَ عَلَى التَّقْوَىٰ مِنْ
أَوَّلِ يَوْمٍ أَحَقُّ أَنْ تَقُومَ فِيهِ ۚ فِيهِ
رِجَالٌ يُحِبُّونَ أَنْ يَتَطَهَّرُوا ۚ وَاللَّهُ
يُحِبُّ الْمُطَّهِّرِينَ ﴿١٠٨﴾ أَفَمَنْ أَسَّسَ
بُنْيَانَهُ عَلَىٰ تَقْوَىٰ مِنَ اللَّهِ وَرِضْوَانٍ
خَيْرٌ أَمْ مَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ
شَفَا جُرُفٍ هَارٍ فَانْهَارَ بِهِ فِي نَارِ
جَهَنَّمَ ۗ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ
الظَّالِمِينَ ﴿١٠٩﴾ لَا يَزَالُ بُنْيَانُهُمُ الَّذِي
بَنَوْا رِيبَةً فِي قُلُوبِهِمْ إِلَّا أَنْ تَقَطَّعَ
قُلُوبُهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١١٠﴾ ع ١٣

సులలో చీలిక తీసుకురావటానికి, ముందునుంచే దేవునితో, దైవప్రవక్తతో పోరాడేవానికి ఆశ్రయం కల్పించటానికి వారు ఒక మస్జిద్‌ని నిర్మించారు. మేము మేలు కోరి ఇలా చేశామని వారు ప్రమాణాలు చేస్తారు. వారు అబద్ధాలకోరులన్న విషయానికి దేవుడే సాక్షి. 108. నీవు ఆ కట్టడంలో ఎన్నడూ నిలబడకు. అయితే తొలినాటి నుండే దైవభీతి ప్రాతిపదికపై నిర్మించబడిన మస్జిద్ నీవు నిలబడటానికి అన్నివిధాలా తగినది. పరిశుద్ధతను ఇష్టపడేవారు అందులో ఉన్నారు. పరిశుద్ధతను అవలంబించేవారంటే దేవునికి ఎంతో ఇష్టం. 109. తన కట్టడ పునాదిని దైవభీతి, దైవప్రసన్నతలపై ఉంచినవాడు ఉత్తముడా? లేక తన కట్టడ పునాదిని కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న పర్వత కనుమ అంచున ఉంచినవాడు ఉత్తముడా? ఆ తరువాత అది అతన్ని తీసుకుని నరకాగ్నిలో కూలిపోయింది. దేవుడు దుర్మార్గ జనులకు సన్మార్గం చూపడు. 110. వారు నిర్మించిన ఆ కట్టడం ఎల్ల కాలం వారి మనసులను మధన పడేలా చేస్తూనే ఉంటుంది. ఒకవేళ వారి హృదయాలు పగిలి తునాతునకలైపోతే అది వేరే విషయం. దేవుడు సర్వజ్ఞాని, మహా వివేకి.

---

జీవన నిర్మాణానికి రెండు పునాదులున్నాయి. ఒకటి: భయము, భక్తి(తఖ్వా). రెండవది: అన్యాయం, దుర్మార్గం (జుల్మ్). మొదటి పరిస్థితిలో దైవభీతి ఆధారంగా జీవన సౌధం నిర్మించబడుతుంది. దీని ప్రకారం మనిషి కార్యకలాపాలన్నీ ఒక

విచారధార ననుసరించి ఉంటాయి. తాను తన సమస్త పనులకు గాను ఒకా నొక శక్తి ముందు సమాధానం ఇచ్చుకోవలసి ఉందన్న భావన అడుగడుగునా అతన్ని ఆపుతుంటుంది. ఇలాంటి వ్యక్తి ఒక పటిష్టమైన రాతి ప్రదేశంపై తన కట్టడాన్ని నిర్మించుకున్నాడు. రెండవ పరిస్థితిలో మనిషికి ఈ రకమైన ఆలోచన ఏమీ ఉండదు. అతను ఈ ప్రపంచంలో విశృంఖల జీవితం గడుపుతాడు. అతను ఏ ఆంక్షనూ అంగీకరించకుండా ఇష్టమొచ్చింది చెబుతాడు. ఇష్టమొచ్చింది చేస్తాడు. ఇలాంటి వ్యక్తి జీవిత ఉపమానం అగాథం అంచున కూలి పోవటానికి సిద్ధంగా ఉన్న కొండచరియపై నిర్మించిన కట్టడం వంటిది. ఒకానొక నాడు అతని గృహం గృహస్థుల సమేతంగా అగాథంలో కూలి పడుతుంది.

ఎవరైతే అన్యాయం, అధర్మం (జుల్మ్) ఆధారంగా తమ జీవన భవంతిని నిర్మిస్తారో, వారి నేరాలలో అన్నిటికన్నా పెద్ద నేరం మదీనాలో 'మస్జిదె జిరార్' రూపంలో వెలిసిన కట్టడం లాంటిది. ఆ కాలంలో మదీనాలో రెండే రెండు మస్జిదులుండేవి. ఒకటి: మస్జిదె నబవి. ఇది జనావాసం నడిబొడ్డున ఉండేది. రెండవది: మస్జిదె ఖుబా. ఇది మదీనా పొరమేరల్లో ఉండేది. కపట విశ్వాసులు దీనికి విరుగుడుగా మూడవ మస్జిద్‌ని నిర్మించారు. ఈ రకమైన చర్య పైకి ధార్మిక కార్యంగా కనిపించినా యదార్థానికి దాని వెనుక ఉద్దేశం కొంతమంది తమ నేతృత్వాన్ని నిలుపుకోవటానికి సత్యసందేశాన్ని వ్యతిరేకించటమే. తమ స్వయంపూజ కారణంగా సత్యాన్ని అంగీకరించని వారు దానికి వ్యతిరేకంగా కొంగ్రొత్త కూటమిని రూపొందిస్తారు. సత్యానికి వ్యతిరేకంగా విధ్వంస రచన చేస్తారు. వారి నకారాత్మక కార్యకలాపాలు ముస్లిములను రెండు వర్గాలుగా విభజిస్తాయి. ఇలాంటివారు తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలను దీన్ (ధర్మం) పేరుతో సాగిస్తారు. ఆఖరికి వారు ఎన్నదగిన ధార్మిక ప్రముఖులను కూడా తమ వేదికలపైకి ఆహ్వానించి, తద్వారా జనుల విశ్వాసం చూరగొనేందుకు యత్నిస్తారు.

వీళ్ళు తమ శత్రుత్వంలో గుడ్డివారైపోయి సత్యానికి వ్యతిరేకంగా వ్యవహరించటమంటే దైవానికి వ్యతిరేకంగా వ్యవహరించటమేనన్న సంగతిని మరచి పోతుంటారు. ఈ రకమైన పోకడ దేవుని ప్రపంచంలో ఎన్నటికీ విజయవంతం అవదు. ఇలాంటివారు నిరాశా నిస్పృహలతో, దుఃఖావేదనతో తనువు చాలించటం తప్ప మరొకటి సాధించరు. దైవకారుణ్యానికి వారు సదా దూరమైపోతారు.

---

111. నిశ్చయంగా దేవుడు విశ్వాసుల నుండి వారి ధన ప్రాణాలను స్వర్గానికి బదులుగా కొనుగోలు చేశాడు. వారు

إِنَّ اللَّهَ اشْتَرَىٰ مِنَ الْمُؤْمِنِينَ
أَنفُسَهُمْ وَأَمْوَالَهُم بِأَنَّ لَهُمُ الْجَنَّةَ

يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ فَيَقْتُلُوْنَ وَ
يُقْتَلُوْنَ وَعْدًا عَلَيْهِ حَقًّا فِي التَّوْرٰىةِ
وَ الْاِنْجِيْلِ وَ الْقُرْاٰنِ ؕ وَ مَنْ اَوْفٰى
بِعَهْدِهٖ مِنَ اللّٰهِ فَاسْتَبْشِرُوْا بِبَيْعِكُمُ
الَّذِيْ بَايَعْتُمْ بِهٖ ؕ وَ ذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿۱۱۱﴾ اَلتَّآئِبُوْنَ الْعٰبِدُوْنَ
الْحٰمِدُوْنَ السَّآئِحُوْنَ الرّٰكِعُوْنَ
السّٰجِدُوْنَ الْاٰمِرُوْنَ بِالْمَعْرُوْفِ وَ
النَّاهُوْنَ عَنِ الْمُنْكَرِ وَ الْحٰفِظُوْنَ
لِحُدُوْدِ اللّٰهِ ؕ وَ بَشِّرِ الْمُؤْمِنِيْنَ ﴿۱۱۲﴾

దైవమార్గంలో పోరాడుతారు. చంపుతారు, చంపబడతారు. ఇది దేవుని తరఫున ఉన్న సత్య వాగ్దానం – తౌరాతులోనూ, ఇంజీలులోనూ, ఖుర్ఆన్‌లోనూ. వాగ్దానాన్ని నెరవేర్చటంలో దైవాన్ని మించిన వాడెవడు? కాబట్టి మీరు దేవునితో చేసిన ఈ వ్యవహారానికి గాను సంతోషపడండి. ఇదే ఆ గొప్ప విజయం.
112. వారు పశ్చాత్తాపం చెందేవారై ఉంటారు. ఆరాధనలు చేసేవారై ఉంటారు. దైవస్తోత్రం చేసేవారు, దైవ మార్గంలో సంచరించేవారై ఉంటారు. దైవసమక్షంలో వినమ్రులై వంగేవారు, సాష్టాంగపడేవారై ఉంటారు. మంచిని చెయ్యమని ఆదేశించేవారు, చెడుల నుండి నిరోధించేవారై ఉంటారు. దేవుని హద్దులను కాపాడే వారై ఉంటారు. (ఓ ప్రవక్తా! ఇలాంటి) విశ్వాసులకు శుభ వార్తను వినిపించు.

---

దేవుని విశ్వాసి అవటమంటే దేవునికి తనను తాను అమ్ముకోవటమే. దాసుడు స్వర్గం పొందటానికి తన ధనాన్ని, తన జీవితాన్ని అల్లాహ్‌కు ఇచ్చుకుంటాడు. ఇది ఒక విధంగా అర్పణ లాంటిదే. ఏ వస్తువుతోనైనా నిజమైన సంబంధం అంకిత భావంతో, ఆత్మసమర్పణా భావంతోనే ఏర్పడుతుంది. దేవుని విషయంలో కూడా ఇంతే. సంపూర్ణ ఆత్మసమర్పణా భావం లేకుండా ఎవరికీ స్వర్గం యొక్క శాశ్వత అనుగ్రహాలు లభించవు.

మనిషి దైవ ధర్మాన్ని ఈ విధంగా అవలంబించినపుడు ధార్మిక వ్యవహారం అతని కొరకు స్వంత వ్యవహారం అయిపోతుంది. అదే ఇప్పుడు అతని శ్రద్ధాసక్తులకు, భయాందోళనలకు కేంద్రం అయిపోతుంది. ధర్మం గనక అతన్నుండి ధనం కోరితే అతను తన ధనాన్ని హాజరుపరుస్తాడు. ధర్మం కోసం తన సమయాన్ని, శక్తి సామర్థ్యాలను త్యాగం చేయాల్సివస్తే సంతోషంగా వాటిని త్యాగం చేస్తాడు. కడకు ధర్మం కోసం తన సమస్తాన్ని ధారబోయవలసి వచ్చినా అందుకు వెనుకాడడు.

ఈ విధంగా తమను తాము దైవానికి అర్పించుకున్న వారి జీవితమే మారిపోతుంది. తమ వల్ల ఎప్పుడైనా ఏదైనా పొరబాటు జరిగినా వెంటనే దానిని తెలుసుకుని, తప్పును ఒప్పుకుంటారు. వారు అల్లాహ్ ఔన్నత్యాన్ని మనసారా అంగీ కరిస్తారు. వారి ఆంతర్యాల్లో జనించిన దైవభక్తి భావన వారి అధరాల మీదుగా జాలువారుతుంటుంది. మానవ జగతిని వీడి దేవుని జగతిలో విహరించటం వల్ల వారి మనసులకు నెమ్మది ప్రాప్తిస్తుంది. దైవసన్నిధిలో వినమ్రతతో వంగటం అంటే వారికి మహా యిష్టం. వారికి ఎవరు తారసపడినా వారిని సన్మార్గాన నడిపించాలని కాంక్షిస్తారు. తమ కళ్ళెదుటే ఎవరైనా చెడుకు పాల్పడితే వారిని అడ్డుకునేందుకు నిలబడతారు. వారు దేవుని హద్దుల విషయంలో కడు అప్రమత్తంగా ఉంటారు. తోట మాలి తోటకు కాపలా కాసినట్లే వారు దేవుడు విధించిన హద్దులను కనిపెట్టుకుని ఉంటారు – ఇలాంటి వారి కొరకే దైవ కానుకల శుభవార్త కలదు.

దేవుని స్వర్గం విలువైన వస్తువులలోకెల్లా విలువైనది. అయితే దేవుని స్వర్గం ఒడంబడికకు బద్ధమై ఉన్న బహుమానం. అది నగదు బహుమానం కాదు.

113. బహుదైవారాధకులు సమీప బంధువులయినాసరే – వారు నరకానికి పోయేవారన్న విషయం స్పష్టం అయి పోయిన మీదట, వారి క్షమాభిక్షకై దైవాన్ని ప్రార్థించటం దైవప్రవక్తకు గానీ, విశ్వాసులకుగానీ ఎంతమాత్రం శోభించదు. 114. ఇబ్రాహీమ్ తన తండ్రి క్షమాపణకై ప్రార్థించాడంటే అతను తండ్రికిచ్చిన మాటకు కట్టుబడి అలా చేశాడు. అయితే తన తండ్రి దైవ విరోధి అన్న సంగతి రూఢీ అయిన తరు వాత అతనితో తెగత్రెంపులు చేసు కున్నాడు. నిశ్చయంగా ఇబ్రాహీమ్ మృదు మనస్కుడు, సహనశీలుడు. 115. నిశ్చయంగా దేవుడు ఏ జాతి వారి కయినా మార్గదర్శకత్వం వహించిన తరువాత, వారు జాగ్రత్తపడవలసిన విష యాలను వారికి కూలంకషంగా వివ

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَن
يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا أُولِي
قُرْبَىٰ مِن بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ
أَصْحَابُ الْجَحِيمِ ﴿١١٣﴾ وَمَا كَانَ
اسْتِغْفَارُ إِبْرَاهِيمَ لِأَبِيهِ إِلَّا عَن
مَّوْعِدَةٍ وَعَدَهَا إِيَّاهُ فَلَمَّا تَبَيَّنَ لَهُ
أَنَّهُ عَدُوٌّ لِّلَّهِ تَبَرَّأَ مِنْهُ ۚ إِنَّ إِبْرَاهِيمَ
لَأَوَّاهٌ حَلِيمٌ ﴿١١٤﴾ وَمَا كَانَ اللَّهُ لِيُضِلَّ
قَوْمًا بَعْدَ إِذْ هَدَاهُمْ حَتَّىٰ يُبَيِّنَ لَهُم مَّا
يَتَّقُونَ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١١٥﴾
إِنَّ اللَّهَ لَهُ مُلْكُ السَّمَاوَاتِ

وَالْأَرْضِ ۚ يُحْيِي وَيُمِيتُ ۚ وَمَا لَكُم
مِّن دُونِ اللَّهِ مِن وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿١١٦﴾

రించనంతవరకూ, వారిని మార్గ విహీ నతకులోను చెయ్యడు. నిశ్చయంగా దేవుడు ప్రతి విషయం తెలిసినవాడు.
116. నిశ్చయంగా భూమ్యాకాశాలలో దేవుని సార్వభౌమత్వమే ఉంది. ఆయనే జీవనదానం చేస్తున్నాడు. ఆయనే చంపు తున్నాడు. ఆ దేవుడు తప్ప మీకు మరో స్నేహితుడు గానీ, సహాయకుడు గానీ లేడు.

---

బహుదైవారాధకుడు లేక అవిశ్వాసి అయిన ఒక వ్యక్తి వద్దకు ఆధారాలు, నిదర్శనాలతో సహా దైవసందేశం వచ్చినప్పటికీ అతను విశ్వసించకపోతే, దైవ శాసనానుసారం అతను నరకవాసి అవుతాడు. అలాంటి వ్యక్తి మోక్షం కొరకు దుఆ చేయటం అంటే విశ్వాసానికి (ఈమాన్‌కు)విలువ ఇవ్వక పోవటమే! దేవుని న్యాయ శాసనాన్ని నిరాకరించటమే! అందుకే ఇలాంటి వేడుకోలు నుండి వారించటం జరిగింది.

అయితే ఈ సూక్తిలో **مِن بعدِ ما تَبَيَّن** "అల్లాహ్‌కు సాటికల్పించేవారు (ముష్రికులు), దగ్గరి బంధువులైనా, వారు నరకవాసులని వ్యక్తమైన తరువాత కూడా, ప్రవక్తకు మరియు విశ్వాసులకు వారి క్షమాపణకై ప్రార్థించటం తగదు" అనే వాక్యం దైవదౌత్య కాలం నాటి ముష్రిక్కులకు మాత్రమే వర్తిస్తుందని తెలుస్తుంది. ఈ సూక్తి అవతరణానేపథ్యం యిది: వారిలో (కపటులలో) ఎవరు మరణించినా నీవు వారి అంత్యక్రియల నమాజ్ చెయ్యకు. వారి సమాధి వద్ద నిలబడకు (వారి మన్నింపు కొరకు ప్రార్థించకు). (సూరహ్ తౌబా:84) అని దైవప్రవక్త(స)కు ఆజ్ఞాపించటం జరిగింది. ఈ విషయం మదీనాలోని కపటులకు జీర్ణం కాలేదు. వారు ఈ విషయాన్ని తీసుకుని ఆయనకు వ్యతిరేకంగా దుష్ప్రచారం సాగించారు. వారిలా చెప్పేవారు: ఈ ప్రవక్త తనను కారుణ్య ప్రవక్తగా, ఇబ్రాహీమ్ అనుయాయి అని చెప్పుకుంటూనే తమ సోదరుల మన్నింపు కొరకు ప్రార్థించకుండా ముస్లింలను ఎందుకు వారిస్తున్నట్లు? మరి ఇబ్రాహీమ్(అ) గారైతే ముష్రిక్కు అయిన తన తండ్రి మన్నింపు కొరకు కూడా ప్రార్థించారు కదా!

సమాధానంగా ఇలా అనబడింది: ఇబ్రాహీమ్(అ) మృదు స్వభావి. మాన వత అపమార్గం పట్టడంపై దుఃఖంతో విలపించేవారు. ఈ భావనతోనే ఆయన

బహుదైవారాధకుడైన తన తండ్రి క్షమాపణ కొరకు ప్రార్థిస్తానని వాగ్దానం చేసి ఉన్నారు. అయితే 'వహీ' (దైవ వాణి) ద్వారా మందలించగానే ఆయన దానిని మానుకున్నారు.

దేవుడు ప్రతి మనిషిలోనూ చెడును పరికించే విచక్షణా జ్ఞానం పొందు పరిచాడు. చెడు నుండి నిరోధించే సందేశం మనిషి ముందు వచ్చినప్పుడు అతని అంతరాత్మ దానిని సత్యమని ధ్రువీకరిస్తుంది. అతని హృదయంలో ఒక నిశ్శబ్ద ఘోష జనిస్తుంది. మనిషి గనక ఆ ఘోషను ఉపేక్షించి, తన మనస్సాక్షి సాక్ష్యమిచ్చి నప్పటికీ ఆ పనిని వీడకపోతే అతనిలోని స్పందనా గుణం బలహీన పడుతుంది. క్రమక్రమంగా అది నిర్జీవమైపోతుంది. దీనినే అపమార్గం పట్టించటంగా పేర్కొనటం జరిగింది. "సన్మార్గం ప్రసాదించిన పిమ్మట అపమార్గం పట్టించటం" అనే వాక్యాన్ని బట్టి అవగతమయ్యేదేమిటంటే, ఈ ప్రమాదం ముస్లిమేతరుల మాదిరిగానే, ముస్లిములకూ ఉంటుంది.

117. నిశ్చయంగా దేవుడు తన ప్రవక్త వైపునకు, కష్టకాలంలో తన ప్రవక్తను వెన్నంటి ఉన్న ముహాజిర్ల, అన్సార్ల వైపునకు దయతో మరలాడు. తరువాత వారిలో కొందరి హృదయాలు వక్రతవైపు మొగ్గటానికి సిద్ధంగా ఉన్నప్పుడు కూడా దేవుడు వారిపై దయదలిచాడు. నిశ్చయంగా దేవుడు కనికరం కలవాడు, కృపాసాగరుడు. 118. ఏ ముగ్గురి వ్యవహారం ప్రక్కన పెట్టబడిందో వారిపై కూడా ఆయన దయతో మరలాడు. భూమి ఎంతో విశాలంగా ఉండి కూడా వారికి ఇరుకైపోయింది. స్వయంగా వారి ప్రాణాలే వారికి బరువైపోయాయి. అలాంటి పరిస్థితిలో దేవుని పట్టునుండి తమను కాపాడుకోవటానికి దేవుని శరణు వేడటం తప్ప మార్గాంతరం లేదని వారు అర్థం చేసుకున్నారు. అప్పుడు

لَقَدْ تَّابَ اللّٰهُ عَلَى النَّبِيِّ وَالْمُهٰجِرِيْنَ
وَالْاَنْصَارِ الَّذِيْنَ اتَّبَعُوْهُ فِيْ سَاعَةِ
الْعُسْرَةِ مِنْۢ بَعْدِ مَا كَادَ يَزِيْغُ قُلُوْبُ
فَرِيْقٍ مِّنْهُمْ ثُمَّ تَابَ عَلَيْهِمْ ؕ اِنَّهٗ
بِهِمْ رَءُوْفٌ رَّحِيْمٌ ﴿۱۱۷﴾ وَّعَلَى الثَّلٰثَةِ
الَّذِيْنَ خُلِّفُوْا ؕ حَتّٰۤى اِذَا ضَاقَتْ
عَلَيْهِمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ وَضَاقَتْ
عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْۤا اَنْ لَّا مَلْجَاَ
مِنَ اللّٰهِ اِلَّاۤ اِلَيْهِ ؕ ثُمَّ تَابَ عَلَيْهِمْ
لِيَتُوْبُوْا ؕ اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ
الرَّحِيْمُ ﴿۱۱۸﴾ ع

దేవుడు వారి వైపు దయతో మరలాడు
– వారు ఆయన వైపు పశ్చాత్తాపంతో
మరలగలందులకు. నిశ్చయంగా
దేవుడు పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు,
దయచూపేవాడూను.

---

తబూక్ యుద్ధ సందర్భంగా ముస్లింలలోని ఒక వర్గం తన దగ్గరున్న మూలధనాన్ని అంతా ఇస్లాం కొరకు సమర్పించుకుంది. వారి పంట కోతకు వచ్చి ఉన్నప్పటికీ, వారు దానిని వదలి తీవ్రమైన వేసవిలో కఠోరమైన ప్రయాణానికి సిద్ధ మయ్యారు. వారి వద్ద ఒనరులు లేవు. వాహనాలు లేవు. ఒక్కో ఒంటెపై అనేక మంది వంతుల వారీగా కూర్చునేవారు. ఒక్కోసారి తినటానికి ఒక్కో మనిషికి ఒక్కో ఖర్జూరం మాత్రమే వచ్చేది. అసలు ఈ పరిస్థితి వారి అంతర్గతాన్ని పరీక్షించేందుకే కల్పించబడింది. అయినప్పటికీ తాము యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, ఎట్టి పరిస్థితి లోనూ తాము వెనుకాడేది లేదని ముస్లింలు నిరూపించుకోగానే శత్రువు గుండెల్లో దడపుట్టింది. శత్రుసేనలు తోకముడిచాయి. రక్తపాతం జరగకుండానే ముస్లిములు విజేతలుగా తిరిగివచ్చారు.

ముస్లింలలోని రెండవ వర్గం తప్పు ఒప్పుకున్న వారిది (తౌబా : 102). వీరు తమ ప్రాపంచిక పనుల కారణంగా ప్రయాణానికి సిద్ధం కాలేదు. తాము ఘోరమైన తప్పిదానికి పాల్పడ్డామన్న సంగతిని వారు తొందరగానే గ్రహించారు. వారు సిగ్గుతో కుమిలిపోయారు. వారి కన్నీటి ధార వారి ఆచరణా లోటును పూరించింది. దేవుడు వారికి కూడా తన కారుణ్య ఛాయలో చోటు కల్పించాడు. ఎందుకంటే వారు కడు వినమ్రతతో తమ తప్పును ఒప్పుకున్నారు.

మూడవ వర్గం 'వాయిదా వేయబడిన వారిది' (తౌబా : 118). వీరు ముగ్గురు ముస్లింలు–కాబ్ బిన్ మాలిక్, మురారా బిన్ రబీ, హిలాల్ బిన్ ఉమయ్య. వారు ప్రయాణానికి బయలు దేరకపోవటం తమ నిర్లక్ష్యమని భావించేవారు. అయితే ఈ ముగ్గురిలో రుజువర్తన, పశ్చాత్తాపభావం మొదట్లో అంత తీవ్రంగా జనించలేదు. అందుకే వారి వ్యవహారం వాయిదా వేయబడింది. వారిని సంఘం నుండి బహిష్కరించటం జరిగింది. వారు గనక తలచుకుంటే ఈ చర్య తరువాత కూడా నిశ్చింతగా ఉండిపోగలరు. వారు తమ ఇండ్లలో, తోటలలో ఉండిపోగలరు. వారు పబ్లిగా తిరుగుబాటు వైఖరిని ప్రదర్శించగలరు. వారు అసమ్మతి వాదులతో కుమ్మక్కు అయి వేరే పార్టీ పెట్టగలరు. కాని వారలా చేయలేదు. అల్లాహ్ మరియు

ఆయన ప్రవక్తకు దూరమై జీవించటం వారికి దుర్లభమై పోయింది. ఇంటా బయటా వారికి ఎక్కడా మనశ్శాంతి లభించలేదు. వారి గుండె అవిసిపోయింది. ఈ విధంగా 50 రోజులు గడచిన తరువాత వారి పశ్చాత్తాపం దైవసన్నిధిలో ఆమోదించబడింది.

119. ఓ విశ్వాసులారా! దైవానికి భయ పడండి. సత్యవంతులకు చేదోడు వాదో డుగా ఉండండి. 120. దైవప్రవక్తను విడిచిపెట్టి వెనుక కూర్చుండి పోవటం, తమ ప్రాణాలను అతని (ప్రవక్త)ప్రాణం కన్నా మిన్నగా ఎంచటం మదీనా వాసులకుగానీ, చుట్టు ప్రక్కల ఉండే పల్లెటూరి బైతులకు గానీ శోభాయ మానం కాదు. ఎందుకంటే దైవ మార్గంలో వారికి దప్పికగొన్నా, అలసట కలిగినా, ఆకలిగొన్నా, సత్య తిర స్కారు లలో దడ పుట్టించేలా కదము తొక్కినా – ఎందు కాలిడినా – శత్రువుల నుండి వారు (యుద్ధప్రాప్తిగా) ఏ వస్తువును కొల్లగొట్టినా – ఇలా ఒక్కొక్కదానికి ఒక్కో సత్కార్యం వారి పేర లిఖించబడుతుంది. నిశ్చయంగా దేవుడు సదమర వర్తనుల సదాచరణను వృధా కానివ్వడు. 121. వారు (దైవమార్గంలో) చిన్న ఖర్చు చేసినా, పెద్ద ఖర్చుచేసినా, వారు ఏ మైదా నాన్ని దాటిపోయినా – అదంతా వారి పేర వ్రాయబడుతుంది – దేవుడు వారి సదాచరణకుగాను అత్యుత్తమ ప్రతిఫలం ఇవ్వటానికి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَكُونُوا
مَعَ الصَّادِقِينَ ﴿١١٩﴾ مَا كَانَ لِأَهْلِ
الْمَدِينَةِ وَمَنْ حَوْلَهُم مِّنَ الْأَعْرَابِ
أَن يَتَخَلَّفُوا عَن رَّسُولِ اللَّهِ وَلَا
يَرْغَبُوا بِأَنفُسِهِمْ عَن نَّفْسِهِ ۚ ذَٰلِكَ
بِأَنَّهُمْ لَا يُصِيبُهُمْ ظَمَأٌ وَلَا نَصَبٌ وَلَا
مَخْمَصَةٌ فِي سَبِيلِ اللَّهِ وَلَا يَطَئُونَ
مَوْطِئًا يَغِيظُ الْكُفَّارَ وَلَا يَنَالُونَ مِنْ
عَدُوٍّ نَّيْلًا إِلَّا كُتِبَ لَهُم بِهِ عَمَلٌ
صَالِحٌ ۚ إِنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ
الْمُحْسِنِينَ ﴿١٢٠﴾ وَلَا يُنفِقُونَ نَفَقَةً
صَغِيرَةً وَلَا كَبِيرَةً وَلَا يَقْطَعُونَ
وَادِيًا إِلَّا كُتِبَ لَهُمْ لِيَجْزِيَهُمُ اللَّهُ
أَحْسَنَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٢١﴾

---

మానవ జీవితం సంఘజీవితం. ఈ కారణంగానే ప్రతి మనిషి తన అభి రుచిని, ఆసక్తిని బట్టి ఏదో ఒక సమూహం చుట్టూ చేర్తాడు. దాంతోనే అతని

రేయింబవళ్ళు గడుస్తుంటాయి. కాబట్టి అల్లాహ్‌కు భయపడేవారు, విశ్వాస మార్గాన నడవదలిచేవారు సత్యవంతులను, సజ్జనులను తమ సహవాసులుగా ఎంచుకోవాలి. అంటే దైవభీతితో జీవించేవారిని ఎన్నుకోవాలి. మాటలకు– చేతలకు మధ్య పొంతన ఉన్న వారినే తమ స్నేహితులుగా చేసుకోవాలి. సత్యవంతుల సహచర్యంలో ఉన్నవాడు సత్యవంతుడవుతాడు. అలాగాకుండా మనిషి అసత్యవాదుల చుట్టూ చేరితే, ఇతను కూడా అసత్య వాదిగానే తయారవుతాడు.

ఒక్కోసారి మనిషి తన ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని ధర్మ సేవ చేయవలసిన తరుణం ఆసన్నమవుతుంది. ఆకలి దప్పులకు ఓర్చుకుని ఇస్లాం కొరకు తన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చవలసి ఉంటుంది. శత్రువుల ప్రమాదాలను ఎదుర్కొంటూ ఇస్లాం శ్రేణిలో చేరవలసి ఉంటుంది. ప్రశాంతమైన తన జీవితాన్ని అస్థిరతకు లోను చేసుకుని దైవం మరియు దైవప్రవక్త మార్గాన నడవవలసి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మనిషి ఆత్మరక్షణా విధానాన్ని అవలంబించి వెనక్కి తగ్గుతాడు. దైవంతో తన ప్రగాఢ సంబంధాన్ని నిరూపించుకునే కీలక సమయం ఇదేనన్న విషయాన్ని అతను మరచిపోతాడు. స్వర్గం కొరకు తన అభ్యర్థిత్వం సరైనదేనని దేవుని దృష్టిలో రుజువు చేసుకునే తరుణం ఇదేనని గుర్తించడు.

తబూక్ యుద్ధ సందర్భంగా వెనుక ఉండిపోయిన వారిలో అబూఖసీమా అన్సారీ ఒకరు. దైవప్రవక్త(స) తబూక్‌కు బయలుదేరిన తరువాత ఆయన తన తోటలో ప్రవేశించారు. అక్కడ ఆహ్లాదకరమైన నీడ ఉంది. ఆయన భార్య నేలపై నీరు చల్లి చాప వేసింది. తాజా ఖర్జూరాలను తెచ్చి సమర్పించింది. త్రాగటానికి చల్లని నీరు తెచ్చింది. ఈ ప్రాపంచిక సౌకర్యాల దృష్ట్యానే అబూఖసీమా తబూక్ ప్రయాణానికి బయలుదేరలేదు. అయితే దైవమార్గంలో వెళ్ళిన వారికి – ఇంటి పట్టున ఉండిపోయిన వారికి మధ్యగల వ్యత్యాసాన్ని ఆయన బేరీజు వేసుకోవటం మొదలెట్టారు. ఈ వ్యత్యాసం ఆయనలో కలవరం కలిగించింది. "అక్కడ దైవదాసులు మండుటెండలో మాడుతూ ఎడారిలో ప్రయాణం చేస్తుంటే, నేనిక్కడ తోటనీడలో సేద దీరటమా!?" అంటూ ఆయన లేచి నిలబడ్డారు, ఖడ్గం చేబూని, వేగంగా పరుగెత్తే ఒంటెపై స్వారీ అయ్యారు. దుమ్ము రేపుతూ వెళ్ళి తబూక్ పయన బృందాన్ని కలుసుకున్నారు.

122. విశ్వాసులంతా కట్టకట్టుకుని (యుద్ధానికి) బయలుదేరటం సాధ్యం కాదు. కనుక వారి ప్రతి వర్గం నుండి కొంతమంది బయలుదేరి, ధర్మావ

وَمَا كَانَ الْمُؤْمِنُونَ لِيَنفِرُوا كَافَّةً ۚ
فَلَوْلَا نَفَرَ مِن كُلِّ فِرْقَةٍ مِّنْهُمْ طَائِفَةٌ

గాహనను పెంపొందించుకుని, తిరిగి వెళ్ళి తమ వర్గం వారికి భయబోధ చేయాల్సింది. అలాచేస్తే బహుశా వారు కూడా ధర్మ నిష్ఠను అలవరచుకునేవారు. కాని అలా ఎందుకు జరగలేదు?

لِّيَتَفَقَّهُوا فِي الدِّينِ وَلِيُنذِرُوا قَوْمَهُمْ إِذَا رَجَعُوا إِلَيْهِمْ لَعَلَّهُمْ يَحْذَرُونَ ﴿١٢٢﴾

---

దివ్య ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి చాలా ముఖ్యమైనది. యుద్ధ నేపథ్యంలో చర్చ జరుగుతుండగా 'ధర్మావగాహన' గురించి నొక్కి వక్కాణించటం గమనార్హం. ఈ సూక్తి ఒక వైపు మదీనా చుట్టూ నివసించే పల్లెటూరి ప్రజల విద్యా శిక్షణలు ఏ విధంగా జరగాలో తెలియజేస్తుంది. మరో వైపు నవతరాల శిక్షణా వ్యవస్థ ఏ ప్రాతిపదికపై నెలకొనాలో కూడా ఈ సూక్తి తెలియజేస్తుంది.

విద్యా శిక్షణ కోసం మనిషి ఇతర వ్యాపకాలన్నింటినీ మానుకుని దాని కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంటుంది. జనులంతా ఏక కాలంలో శిక్షణా వ్యవస్థపై దృష్టిని కేంద్రీకరిస్తే ఇతర వ్యాపకాలు ఉదాహరణకు:– ఆర్థిక ప్రయత్నాలు కుంటుపడతాయి. ఒక రంగాన్ని కాయిలా పడవేసి మరో రంగంపై శ్రద్ధ వహించటం ఇస్లాం విధానం కాదు. అందుకే వంతుల వారీ సూత్రం ప్రతిపాదించబడింది. ఒక సమయంలో కొంత మంది విద్యా రంగంలో ప్రావీణ్యం సంపాదిస్తూ ఉంటే మరి కొందరు వేరితర రంగాలను చూసుకుంటూ ఉండాలి. ఆ విధంగా ఏక కాలంలో రెండు పనులూ సజావుగా సాగాలి.

ఈ సూక్తిలో ఇస్లామీయ శిక్షణ నిమిత్తం **'ధర్మంలో అవగాహనను పెంపొందించుకోవటం'** అనే వాక్యం ప్రయోగించబడింది. దీని భావం కేవలం ఫికహ్‌కు (ధర్మశాస్త్రానికి) సంబంధించిన విద్య మాత్రమే కాదు. ఇక్కడ **تفقه فی الدین** 'ధర్మంలో అవగాహన' అంటే దేవుడు పంపిన ధర్మ మూలాలను తెలుసుకోవటం, అందులో నిష్ణాతులవటం అని అర్థం. అంటే సత్యాన్ని తెలుసుకునే, మౌలిక వాస్తవాలను గ్రహించే, పరలోక ప్రాతిపదికపై జీవితాన్ని నిర్మించుకునే విద్యను నేర్చుకోవటం, నేర్పటం అన్నమాట.

ఈ సూక్తి నేపథ్యంలో 'ధార్మిక శిక్షణ' ప్రధాన ఉద్దేశం మనిషి తన జాతి ప్రజలను హెచ్చరించేవాడు కావాలి. అంటే భయబోధ చేయటం అన్నమాట. ఖుర్ఆన్‌లో ఈ పదం పరలోకం గురించి సావధానపరచే నేపథ్యంలో వచ్చింది. దీనిని బట్టి అవగతమయ్యేదేమిటంటే ఇస్లామీయ విద్యా శిక్షణల ద్వారా దేవుని తరఫున జాతులను సావధానపరిచే ఉత్తమ వ్యక్తులు రంగంలోకి రావాలి. తద్వారా

ప్రజల్లో దైవభీతి, పరలోక భీతి పెంపొందాలి. ఇస్లామీయ శిక్షణ అంటే అల్లాహ్ వైపు పిలుపు ఇచ్చే మహత్కార్యానికి ప్రతిరూపం. అది కేవలం ఫికహ్ (ధర్మశాస్త్రభాగం) కాదు.

ఈ రకంగా ఇస్లామీయ బోధనాంశాలు రెండు ప్రత్యేక శాఖలుగా ఉండాలి:

1. ఖుర్ఆన్ మరియు సున్నత్.
2. సంబోధితులకు సంబంధించిన అంశాలు. ఉదాహరణకు:– సంబోధితుల భాష, వారి ఆలోచనా సరళి, వారి మనస్తత్వం ఇత్యాది విషయాలు.

---

123. ఓ విశ్వాసులారా! మీ సమీపంలో
ఉన్న సత్య తిరస్కారులతో పోరాడండి.
వారు మీలోని పరాక్రమాన్ని తెలుసు
కోవాలి. దేవుడు భక్తికలవారికి తోడుగా
ఉంటాడని తెలుసుకోండి. 124. ఏదైనా
సూరా అవతరించినపుడు వారిలోని
(కపటులలోని) కొందరు, “ఇంతకీ ఇది
మీలోని ఎవరి విశ్వాసాన్ని అధికం
చేసింది?” అని ఎద్దేవా చేస్తారు. వాస్త
వానికి అది విశ్వసించినవారి విశ్వాసాన్ని
అధికం చేసింది. దానికి వారు సంతో
షిస్తున్నారు. 125. మరెవరి హృదయా
లలో (కాపట్య) రోగం ఉందో, అది
వారిలోని మాలిన్యంపై మరింత మాలి
న్యాన్ని పేర్చింది. వారు చచ్చేదాకా సత్య
తిరస్కారులుగానే ఉంటారు. 126.
ఏమిటి, వారు ప్రతి సంవత్సరం ఒక
సారో, రెండుసార్లో పరీక్షించబడటాన్ని
గమనించటం లేదా? అయినా వారు
పశ్చాత్తాపపడటం గానీ, గుణపాఠం
నేర్చుకోవటంగానీ చేయటం లేదు.
127. ఏదైనా సూరా అవతరింపజేయ
బడినపుడు వారు ఒకరినొకరు చూసు

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قَاتِلُوا الَّذِينَ
يَلُونَكُمْ مِنَ الْكُفَّارِ وَلْيَجِدُوا فِيكُمْ
غِلْظَةً ۚ وَاعْلَمُوا أَنَّ اللَّهَ مَعَ الْمُتَّقِينَ ﴿١٢٣﴾
وَإِذَا مَا أُنْزِلَتْ سُورَةٌ فَمِنْهُمْ مَنْ
يَقُولُ أَيُّكُمْ زَادَتْهُ هَٰذِهِ إِيمَانًا ۚ
فَأَمَّا الَّذِينَ آمَنُوا فَزَادَتْهُمْ إِيمَانًا وَ
هُمْ يَسْتَبْشِرُونَ ﴿١٢٤﴾ وَأَمَّا الَّذِينَ فِي
قُلُوبِهِمْ مَرَضٌ فَزَادَتْهُمْ رِجْسًا إِلَىٰ
رِجْسِهِمْ وَمَاتُوا وَهُمْ كَافِرُونَ ﴿١٢٥﴾ أَوَ
لَا يَرَوْنَ أَنَّهُمْ يُفْتَنُونَ فِي كُلِّ عَامٍ مَرَّةً
أَوْ مَرَّتَيْنِ ثُمَّ لَا يَتُوبُونَ وَلَا هُمْ
يَذَّكَّرُونَ ﴿١٢٦﴾ وَإِذَا مَا أُنْزِلَتْ سُورَةٌ
نَظَرَ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ هَلْ يَرَاكُمْ

مِّنْ اَحَدٍ ثُمَّ انْصَرَفُوْا ۭ صَرَفَ اللّٰهُ
قُلُوْبَهُمْ بِاَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُوْنَ ﴿١٢٧﴾

కుంటారు– ఎవడయినా తమను చూడటం లేదు కదా! అన్నది దాని అంతరార్థమై ఉంటుంది. ఆ తరువాత అక్కణ్ణుంచి మెల్లగా జారుకుంటారు. దేవుడు వారి హృదయాలను త్రిప్పి వేశాడు. ఎందుకంటే వారు అర్థం చేసుకునే జనులు కారు.

---

"సమీపంలో ఉన్న సత్య తిరస్కారులతో పోరాడండి" అనే వాక్యం ద్వారా సుబోధకం అయ్యేదేమిటంటే; ఇస్లామీయ కృషి ప్రణాళికా రహితమైనది కాదు. పైగా అదొక ప్రణాళికా బద్ధమైన కృషి. ఇందులో ప్రతిదీ అంచెల వారీగా ఉంటుంది. తొలుత దగ్గరలోని ప్రతి బంధకాలపై అదుపు అవసరం. ఆ తరువాత దూరపు అవరోధాల సంగతి వస్తుంది. దీని ద్వారా తెలిసే మరో విషయం ఏమిటంటే, అన్నిటి కంటే ముందు మనిషి తన మనసుపై పోరాటం సాగించవలసి ఉంటుంది. ఎందుకంటే మనిషికి అందరికన్నా చేరువలో ఉన్నది అతని మనసే. బయటి శత్రువుల సంగతి తరువాత వస్తుంది. తరువాత ఇస్లాం శత్రువులలో కూడా తొలుత కరుడుగట్టిన శత్రువులను లొంగదీసుకోవలసి ఉంటుంది.

(اذ كان ذلك يوقع المهابة لنا فی صدورهم والرعب فی قلوبهم (تفسير جصاص)

శత్రువుపై ఏ చర్య గైకొన్నా 'తఖ్వా' ఆధారంగానే గైకొనాలి. ఎందుకంటే దైవభీతి ప్రాతిపదికగా గైకొనే చర్యే ముస్లింలకు దైవసహాయం అందేలా చేస్తుంది. దైవభీతి (తఖ్వా) నుండి తొలగిపోగానే వారు దైవసహాయానికి నోచుకోకుండా పోతారు.

ఖుర్ఆన్‌ను విన్నప్పుడు విశ్వాసుల ఈమాన్ (విశ్వాసం) అధికమవుతుందని చెప్పబడింది. అయితే విశ్వాసం అధికమవటమనేది మనిషి హృదయంలో ఉన్న గ్రహణా శక్తిపై ఆధారపడి ఉంటుంది; కేవలం ఖుర్ఆన్ సూక్తులను విన్నంత మాత్రాన విశ్వాసం పెరగదు. వెయ్యిన్నరేండ్ల క్రితం ఖుర్ఆన్ సూక్తులు అవతరించినపుడు, వాటి వెనుక చారిత్రక వైభవం ఏమీలేదు. యదార్థాన్ని దాని నిజరూపంలో కానగలిగే దక్షత ఉన్న వారు మాత్రమే ఆనాడు ఖుర్ఆన్ ప్రాముఖ్యతను అర్థం చేసుకో గలరు. ప్రదర్శనా తత్వం గల కపటులలో ఈ దక్షత లేదు. వారికి ఖుర్ఆన్ వాక్యాలు కేవలం వాక్యాలుగానే కనిపించాయి. అందుకే వారు ఏదన్నా కొత్త సూక్తి అవతరించినపుడు, ఈ అరబీ పదాల వల్ల మీలో ఎవరి విశ్వాసం పెరిగింది? అంటూ ఎగతాళి చేసేవారు.

ఖుర్ఆన్ అవతరణా కాలంలో అది కేవలం ఒక గ్రంథంగానే ఉండింది. ఆ సమయంలో బాహ్య దృష్టి గల మనిషి దానిని కేవలం ఒక 'గ్రంథం' గానే చూశాడు. చరిత్ర సృష్టించే గ్రంథంగా చూడలేదు.

దేవుడు ఇలాంటి వారిని రకరకాల ఒడిదుడుకులకు లోను చేస్తాడు. ఆ విధంగానైనా వారిలో చైతన్యం వస్తుందని, వారు ఈ విషయాలను చిత్తశుద్ధితో ఆశ్రయిస్తారని ఆశించబడుతుంది. కాని మనిషి స్వయంగా హితబోధ గ్రహించటానికి సిద్ధంగా లేనపుడు బాహ్యవస్తువులు అతన్ని దారికి తేలేవు.

"వారు ఏటేటా ఒకటి లేక రెండు సార్లు పరీక్షకు లోను చేయబడుతూనే ఉన్నారు. అయినా వారు పశ్చాత్తాప పడటంగానీ, గుణపాఠం గ్రహించటం గానీ జరగటం లేదు"– ఇక్కడ పరీక్ష అంటే భావం దుర్భిక్షం, రోగాలు, ఆకలి మొదలగునవి. ఈ రకమైన ఆపదలు జీవితంలో మనిషికి పదే పదే ఎదురవుతూ ఉంటాయి. అయినప్పటికీ అతను ఈ సంఘటనల ద్వారా గుణపాఠం గ్రహించడు. పశ్చాత్తాప భావంతో దేవుని వైపు మరలడు.

ఏడాదికి ఒకట్రొండు సార్లు మనిషికి అసాధారణమైన సంఘటనలు ఎదురవు తుంటాయి. ఈ సంఘటనలు దైవిక వాస్తవాలను తలపించేవి అయి ఉంటాయి. ఒక్కోసారి అవి దేవుని సమక్షంలో మనిషి దీనావస్థను జ్ఞాపకం చేస్తాయి. ఒక్కోసారి అవి పరలోకం ముందు ప్రాపంచిక జీవితం యొక్క బుద్బుద ప్రాయాన్ని గుర్తు చేస్తుంటాయి. ఇలాంటి సంఘనలు మనిషి పాలిట పరీక్ష వంటివి. వాటిని అతను గుణపాఠంగా గ్రహించాలి.

గుణపాఠంతో కూడుకున్న వస్తువు ద్వారా మనిషి గుణపాఠం ఎందుకు గ్రహించడు? ఎందుకంటే అతను ఒక విషయాన్ని మరో విషయంతో జోడించడు. ప్రాపంచిక సంఘటనల ద్వారా గుణపాఠం గ్రహించేటందుకు మనిషి వద్ద ఒక విషయాన్ని మరో విషయంతో జోడించి పరిశీలించే సామర్థ్యం ఉండాలి. అతను బాహ్యపరమైన ఒక సంఘటనను దాగి ఉన్న వాస్తవంతో కలిపి చూడాలి.

128. మీ వద్దకు ఒక ప్రవక్త విచ్చే శాడు. అతను స్వయంగా మీలోనివాడే. మీరు నష్టానికి లోనవటం అతన్ని తీవ్రంగా బాధిస్తుంది. అతను మీ మేలును తీవ్రంగా కాంక్షిస్తున్నాడు. విశ్వా సుల పాలిట అతను అమిత వాత్సల్యం కలవాడు, కారుణ్యమూర్తి. 129. అప్పటికీ వారు గనక విముఖత చూపితే వారితో

لَقَدْ جَآءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ
عَزِيزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم
بِالْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾ فَإِن
تَوَلَّوْا فَقُلْ حَسْبِيَ اللَّهُ لَآ إِلَٰهَ إِلَّا

ఇలా అను : “నాకు అల్లాహ్ చాలు. ఆయన తప్ప మరో దేవుడు లేడు. నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయనే మహోన్నత సింహాసనానికి (అర్ష్‌కు) అధిపతి.

هُوَ ۖ عَلَيْهِ تَوَكَّلْتُ ۖ وَهُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿١٢٩﴾

---

ఈ సూక్తిలో దైవప్రవక్త(స) స్వభావం తెలుపబడింది. ఇస్లాం కృషికి సంబంధించినంతవరకూ ఆ ప్రవక్త ఒక్కగా నొక్క అల్లాహ్‌పైనే ఆధారపడి ఉన్నారు. ఆయన ఏ దేవుని వైపు జనులను పిలుస్తున్నారో ఆ దేవుడు విశ్వసార్వభౌముడు. సమస్త ఖజానాల బీగాలు ఆయన వద్దనే ఉన్నాయి. ఈ విశ్వాసం, నమ్మకాల ధరిత్రి పైనే దైవప్రవక్త నిలబడి ఉన్నాడు. అందుకే ఆయన కేవలం ఆ ఒక్క దైవం పైనే భారం మోపటమనేది సహజం. ఆయన అన్ని రకాల స్వార్థాల, స్వప్రయోజనాల నుండి ముఖం త్రిప్పుకుని సత్య సేవలో నిమగ్నుడై ఉన్నాడు.

దైవప్రవక్తలోని మరో సుగుణం ఏమిటంటే అతను ప్రజల పాలిట అమిత వాత్సల్యం కలవాడై ఉంటాడు. పరులకు కలిగే కష్టాన్ని అతను తన ఆత్మకు కలిగిన కష్టంగానే భావించి కృంగిపోతాడు. జనులు సన్మార్గాన నడవాలని అతను తీవ్రంగా కాంక్షిస్తాడు. ప్రజల యెడల అతని శ్రేయోభిలాషా భావమే అతన్ని సత్యసందేశ పోరాట పథంలో ప్రేరేపిస్తుంది.

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) కథనం ప్రకారం మహాప్రవక్త(స) ఇలా ఉద్బోధించారు: జనులు దీపపు పురుగుల వలే అగ్నితి ఆహుతి చేసుకుంటున్నారు. నేనేమో వారి నడుము పట్టుకుని వారిని అగ్నిలో పడకుండా ఆపుతున్నాను.

(الا وانی آخذ بحجزکم ان تہافتوا فی النار کتہافت الفراش والذباب) مسند احمد

దైవప్రవక్త(స) సమగ్ర జీవితంలో సత్యసందేశహరుని కోణం ఎల్లప్పుడూ ప్రస్ఫుటంగా కానవస్తుంది. దీని ద్వారా అవగతమయ్యేదేమిటంటే ఇస్లాం సందేశ ప్రదాతలో రెండు గుణాలు చాలా స్పష్టంగా ఉండాలి. ఒకటి: అతను కేవలం దైవాన్ని నమ్ముకున్నవాడై ఉండాలి. రెండు: సంబోధితుల యెడల అతని మనసులో ప్రేమైక భావం, శ్రేయోభిలాషా భావం పుష్కలంగా ఉండాలి. సంబోధితుల తరఫున అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పటికీ, సందేశ ప్రదాతకు – సంబోధితులకు మధ్య భౌతికమైన, జాతీయ పరమైన ఘర్షణలు తలెత్తినప్పటికీ సందేశ ప్రదాత వాటన్నింటినీ మరచి పెద్ద మనసుతో వ్యవహరించాలి. ఆహూతుల పట్ల అతని ఆంతర్యంలో జాలి, కరుణ, వాత్సల్యం తప్ప మరొకటి ఉండకూడదు.

సత్య సందేశ ప్రదాత ప్రతిక్రియ, ప్రతిస్పందనా భావాల నుండి పైకి ఎదగాలి. అతను ఏకపక్షంగా ఆహూతుల శ్రేయోభిలాషిగా మారాలి. ఎందుకంటే సందేశ ప్రదాత దైవం కోసం జీవిస్తాడు.

# 10. యూనుస్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అలిఫ్ లామ్ రా. ఇవి వివేకవంత మైన గ్రంథసూక్తులు. 2. ఏమిటీ, మేము మానవులలో నుండే ఒక వ్యక్తికి దివ్య సంకేతం ఇచ్చి జనులను హెచ్చరించ మని, విశ్వసించిన వారికి వారి ప్రభువు వద్ద సిసలయిన ఉన్నత స్థానం ఉందన్న శుభవార్తను వినిపించమని చెప్పటం వారికి ఆశ్చర్యం కలిగించిందా? 'ఖచ్చి తంగా ఇతగాడు మాంత్రికుడే' అని తిర స్కారులన్నారు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
الٓرٰ تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ الۡحَكِيۡمِ
اَكَانَ لِلنَّاسِ عَجَبًا اَنۡ اَوۡحَيۡنَاۤ اِلٰى
رَجُلٍ مِّنۡهُمۡ اَنۡ اَنۡذِرِ النَّاسَ وَبَشِّرِ
الَّذِيۡنَ اٰمَنُوۡۤا اَنَّ لَهُمۡ قَدَمَ صِدۡقٍ
عِنۡدَ رَبِّهِمۡ قَالَ الۡكٰفِرُوۡنَ اِنَّ هٰذَا
لَسٰحِرٌ مُّبِيۡنٌ ○

---

ప్రవక్త సందేశం తిరుగులేని ఆధారాలతో కూడుకుని ఉంటుంది. అతను అసాధారణమైన, అద్వితీయమైన తన సంబోధనాశైలి దృష్ట్యా దేవుని తరఫున మాట్లాడు తున్నాడని తెలిసిపోతుంది. అయినప్పటికీ అన్ని కాలాల ప్రజలు దైవప్రవక్తను తిరస్కరించారు. దీనికి ప్రధాన కారణం మనిషి కనిపించే వాటిని పూజించటమే. దైవప్రవక్త తన సమకాలికుల దృష్టిలో ఒక సాధారణ మనిషి మాదిరిగానే ఉంటాడు. అతని చుట్టూ అప్పటికీ ఒక ఘనమైన చరిత్ర ఉండదు. అందుకే ప్రవక్త కాలపు ప్రజలు ప్రవక్తను ఒక సాధారణ మనిషిగా భావించి, అతన్ని ఉపేక్షిస్తారు. వారు ప్రవక్తను దైవ ప్రతినిధిగా గానీ, రానున్న కాలంలో తరగని వెలుగులా మారే మహోన్నత వ్యక్తిగా గానీ చూడరు.

దైవప్రవక్త మాటలో హుందాతనం ఉట్టిపడుతుంటుంది. కాని అవిశ్వాసులు ఈ ఔన్యత్యాన్ని దిగజార్చే దుర్బుద్ధితో అతన్ని మాంత్రికుడంటారు. వారు ఆధారాలు, నిదర్శనాల రంగంలో అతన్ని ఎదుర్కొనే శక్తి లేక, అడ్డదారిలో అతనిపై అపనిందలు మోపుతారు. ఆ విధంగా ప్రవక్త పలుకుల్లోని సత్యాన్ని సందేహాస్పదంగా మారుస్తారు.

దైవప్రవక్త అసలు పని ప్రజలకు భయబోధ చేయటం, శుభవార్త వినిపిం చటం. ప్రజలకు వారి జీవిత వాస్తవికతను విశదీకరించటానికి ప్రవక్త ఏతెంచుతాడు. మరణంతోనే వారి జీవితం అంతమైపోదని, మరణానంతరం శాశ్వతమైన జీవితం

ఉందని, మనిషి అన్నిటికన్నా ఎక్కువగా ఆ జీవితం గురించే శ్రద్ధ వహించాలని ప్రవక్త ప్రబోధిస్తాడు. ఇహలోక జీవితంలో మరుపుకు, అజాగ్రత్తకు, తలబిరుసుతనానికి లోనైన వ్యక్తికి మరణానంతర జీవితంలో దు:ఖావేదన తప్ప మరొకటి లభించదని హెచ్చరిస్తాడు.

ప్రపంచంలో డబ్బు అధికారం ఉన్న వ్యక్తి మాత్రమే ఆదరణీయుడని మనిషి అనుకుంటాడు. ఇదంతా వట్టి మోసమని, ఇది కేవలం ప్రస్తుత తాత్కాలిక జీవితంలో మనుషుల మధ్య లభించేదేనని, అసలు సిసలు గౌరవమైతే మరణానంతర జీవితంలో దేవుని వద్ద లభించేదేనని దైవప్రవక్త తెలియజేస్తాడు.

3. నిశ్చయంగా మీ ప్రభువు అల్లాహ్‌యే. ఆయన ఆరు దినాల (యుగాల) లో భూమ్యాకాశాలను సృష్టించాడు. తరువాత ఆయన అర్ష్ (సింహాసనం) పై స్థిర పడ్డాడు. ఆయనే వ్యవహారాల నిర్వాహకుడు. ఆయన ఆనతి లేకుండా (ఆయన సమ్ముఖంలో) సిఫారసు చేయ గలవాడు ఎవడూ లేడు. ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. కనుక మీరు ఆయననే సేవించండి. ఏమిటి, మీరు ఆలోచించరా? 4. ఆయన వైపునకే మీరంతా మరలిపోవలసి ఉంది. దేవుని ఈ వాగ్దానం సత్యం. ఆయనే పుట్టుకను ఆరంభిస్తాడు. మరోసారి కూడా ఆయనే పుట్టిస్తాడు – విశ్వసించి, సదాచరణ చేసిన వారికి న్యాయ సమ్మతంగా ప్రతిఫలం ఇవ్వటానికి. తిరస్కరించిన వారికి, వారి తిరస్కారానికి బదులుగా మరిగే నీరు, వ్యధాభరితమయిన యాతన ఉంటుంది.

إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ
وَالْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى
عَلَى الْعَرْشِ يُدَبِّرُ الْأَمْرَ ۖ مَا مِنْ
شَفِيعٍ إِلَّا مِنْ بَعْدِ إِذْنِهِ ۚ ذٰلِكُمُ اللَّهُ
رَبُّكُمْ فَاعْبُدُوهُ ۚ أَفَلَا تَذَكَّرُونَ ③
إِلَيْهِ مَرْجِعُكُمْ جَمِيعًا ۖ وَعْدَ اللَّهِ حَقًّا ۚ
إِنَّهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ
لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصّٰلِحٰتِ بِالْقِسْطِ ۚ وَالَّذِينَ كَفَرُوا
لَهُمْ شَرَابٌ مِنْ حَمِيمٍ وَعَذَابٌ أَلِيمٌ بِمَا
كَانُوا يَكْفُرُونَ ④

---

జగతిలో వివిధ రకాల వస్తువులున్నాయి. ఈ వస్తువులు ఒకేసారి ఉనికిలోకి రాలేదని, అంచెల వారీగా – ఒకదాని తరువాత ఒకటిగా – వచ్చాయని అధ్యయనం

ద్వారా తెలుస్తుంది. క్రమబద్ధంగా జరిగిన ఈ సృష్టి ప్రక్రియను ఖుర్ఆన్ ఆరు (Periods) దశలుగా విభజించింది. ఈ దశల వారీ సృష్టి నిరూపించేదేమిటంటే విశ్వసృష్టి ఒకానొక నిర్ణీత ప్రణాళిక ననుసరించి జరిగింది. ఈ విశ్వ వ్యవస్థ ఒక పటిష్టమైన శాసనాంగం ప్రకారం నడుస్తుందని కూడా అధ్యయనం ద్వారా తెలుస్తోంది. ఈ విశ్వ మండలంలోని ప్రతి వస్తువు దానికి నిర్దేశించబడిన దాని ప్రకారమే పనిచేస్తుంది. ఈ విశ్వ కర్మాగారం వెనుక ఒక సజీవుడైన నిర్వాహకుడున్నాడని, అనుక్షణం ఆయన దీని యంత్రాంగాన్ని పర్యవేక్షిస్తున్నాడన్న దానికి అది ప్రబల తార్కాణం.

ఈ విశ్వ సారభౌముడు అత్యంత పరిపూర్ణుడని, మహోన్నతుడని, ఆయన సన్నిధిలో ఎవరి సిఫారసు కూడా చెల్లనేరదని ఈ విశ్వ వ్యవస్థ స్వయంగా చాటి చెబుతోంది. విశ్వ మండలం తన ప్రత్యేకతల దర్పణంలో తన సృష్టికర్త విశిష్ఠతలను ప్రతిబింబిస్తోంది.

ఈ విశ్వ వ్యవస్థ అంతటా న్యాయం, సమతూకం నెలకొని ఉంది. ఇక్కడ ఎవరేం చేస్తే దానికి తగిన ఫలితమే వస్తూ ఉంది. ప్రతి ఒక్కరికీ చేసుకున్నదే ప్రాప్త మవుతుంది. భూమండలంలోని ఏ ఏ భాగాలు రాత్రి కారకాలను సమకూర్చు కుంటున్నాయో అక్కడ చీకటి క్రమ్ముకుంటోంది. అలాగే ధరణిలోని ఏ భాగం పగటి కారకాలను సమకూర్చుకుంటున్నదో అక్కడ సూర్య కిరణాలు ప్రసరిస్తున్నాయి.

ఇవి భౌతిక ఫలితాలు. కాని నైతిక పరిణామాల విషయంలో ప్రపంచ స్వరూపం భిన్నంగా ఉంది. మనిషి మంచి పనులు చేస్తాడు. కాని అతనికి దాని ఫలితం లభించదు. మనిషి ఇక్కడ తలబిరుసుగా ప్రవర్తిస్తాడు. కాని ఆ తలబిరుసుతనం యొక్క దుష్ఫలితం కానరాకుండానే లోకం నడుస్తూ ఉంటుంది. విశ్వంలోని ఇతరత్రా సృష్టితాలపై సృష్టికర్త అభీష్టం చెలామణి అవుతుంది. కాని మానవ వ్యవహారాలలో ఎందుకు చెలామణీ అవదు?

దీనికి సమాధానం ఏమిటంటే మానవ జీవితంలో దేవుడు చేసే న్యాయం రానున్న జీవితం కొరకు వాయిదా వేయబడింది. మొదటిసారి జీవితం మనిషికి ఆచరణ నిమిత్తం యివ్వబడింది. మలిసారి జీవితం అతనికి అతను చేసుకున్న దానిని అనుభవించేందుకు యివ్వబడుతుంది. తొలిసారి జీవితం నిశ్చయమైనట్లే మలిసారి జీవితం కూడా నిశ్చయమైనది.

5. ఆయనే సూర్యుణ్ణి ప్రకాశమానంగా, చంద్రుణ్ణి కాంతిమంతంగా చేశాడు. చంద్రుని మజిలీలను నిర్ధారించాడు – మీరు సంవత్సరాల గణనను, లెక్కను

هُوَ الَّذِي جَعَلَ الشَّمْسَ ضِيَاءً وَالْقَمَرَ
نُورًا وَقَدَّرَهُ مَنَازِلَ لِتَعْلَمُوا عَدَدَ
السِّنِينَ وَالْحِسَابَ ۚ مَا خَلَقَ اللَّهُ

ذٰلِكَ اِلَّا بِالْحَقِّ ۚ يُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ۝٥ اِنَّ فِي اخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ وَمَا خَلَقَ اللّٰهُ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَّقُوْنَ ۝٦

తెలుసుకోవటానికి! అల్లాహ్ ఇదంతా లక్ష్యరహితంగా చేయలేదు. బుద్ధిజీవుల కొరకు ఆయన తన సూచనలను విశదీ కరిస్తున్నాడు. 6. నిశ్చయంగా రేయిం బవళ్ళ మార్పులో, భూమ్యాకాశాలలో దేవుడు సృష్టించిన వాటన్నింటిలో భయ భక్తులు గల జనులకు పలు సూచన లున్నాయి.

---

సూర్యుడు మనం నివసించే భూమికి తగినంత దూరాన ఉన్నాడు. ఈ కారణంగానే మనకు వెలుగు, వేడిమి వంటి అనుగ్రహాలు లభ్యమవుతున్నాయి. ఈ దూరంలో గనక సమతౌల్యం దెబ్బతింటే సూర్యుడు మన పాలిట సూర్యుడుగా కాకుండా నరకాగ్ని అయిపోతాడు. చంద్రుడు ఓ ఖచ్చితమైన లెక్క ప్రకారం తన కక్ష్యలో పరిభ్రమిస్తున్నాడు. ఈ కారణంగానే చంద్రుడు స్వతహాగా కాంతి హీనమై ఉండి కూడా మనకు చల్లని వెన్నెలను ఇవ్వటమే గాక మాసాల, సంవత్సరాల లెక్కను కూడా సమకూరుస్తున్నాడు. ఈ ఖగోళ చిహ్నాలు నిరూపించేదేమిటంటే ఈ జగతి లక్ష్య బద్ధంగా నడుస్తుంది. లక్ష్యబద్ధమైన జగతి అంతిమ పరిణామం లక్ష్య రహితం కాజాలదు.

ఇక మన ఈ ప్రపంచంలో రాత్రి తరువాత పగలు రావటం ఉపమానాల భాషలో నైతిక వాస్తవికతను చాటి చెబుతుంది. అంధకారం తర్వాత ఇక్కడ కాంతి కిరణాలు ప్రసరించినట్లే హక్కులు కొల్లగొట్టబడిన తర్వాత హక్కులను చెల్లించే వ్యవస్థ ఏర్పడనున్నది. మానవుని తలబిరుసుతనం చెలామణీ అయిన చోటే దేవుని న్యాయం ప్రాబల్యం వహించనున్నది. అన్యాయం అక్రమాల స్థానే న్యాయం ధర్మాలు నలువైపులా స్థాపితమయ్యే వ్యవస్థ ఏర్పాటవుతుంది.

పరలోక వాస్తవాలను దేవుడు నిదర్శనాల ద్వారా బహిర్గతం చేశాడు. వేరే మాటల్లో చెప్పాలంటే దేవుడు ప్రస్తుత ప్రపంచంలో నిదర్శనాల రూపంలో ప్రస్ఫుటం అవుతాడు; ప్రత్యక్షంగా కానరాడు. మరైతే దేవుడు ఏ రూపంలో తేజరిల్లుతాడో ఆ రూపంలోనే మనం ఆయన్ని పొందగలం గాని వేరితర రూపాల్లో కాదు.

దేవుడు ఈ ప్రపంచంలో మార్గదర్శక ద్వారాలు తెరచి ఉంచాడు. అయితే దేవుడు సూచించిన విధంగా అనుసరించే వారికి మాత్రమే ఈ మార్గదర్శన భాగ్యం ప్రాప్తిస్తుంది. ఇక్కడ నిదర్శనాల భాషలో విషయాన్ని అర్థం చేసుకుని, దానిని

అంగీకరించే వారికే సన్మార్గాన నడిచే సద్బుద్ధి లభిస్తుంది. నిజమైన నిదర్శనం ముందు తలవంచని వారు ఒక విధంగా దేవుని ముందు తలవంచలేదని అర్థం. వారు దైవాన్ని ఎదిరించారు. అలాంటి వారు నరకం కొరకు కాక మరి దేనికోసం నిరీక్షిస్తారు?

సమస్త జగతి ఒక బ్రహ్మాండమైన సృష్టి సమతూకానికి బద్ధమై ఉంది. ఈ విశ్వ ప్రభువు మనిషిని నిలదీస్తే శక్తి కలిగి ఉన్నాడనటానికి ఇదీ ఒక తార్కాణమే. అలాగే ఈ జీవితం మాదిరిగానే మరో జీవితం ఉంది. ఈ జీవితంలో భౌతిక పరిణామాలే వెలువడుతున్నాయిగాని నైతిక పరిణామాలు వెలువడటంలేదు. కాబట్టి నైతిక ఫలితాలు పూర్తి స్థాయిలో వెలువడే మరో ప్రపంచం నెలకొనటం అవసరం. ఇవన్నీ తిరుగులేని విషయాలు.

إِنَّ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا وَ
رَضُوا بِالْحَيَوٰةِ الدُّنْيَا وَاطْمَأَنُّوا بِهَا وَ
الَّذِينَ هُمْ عَنْ اٰيٰتِنَا غٰفِلُونَ ﴿٧﴾
أُولٰٓئِكَ مَاْوٰىهُمُ النَّارُ بِمَا كَانُوا
يَكْسِبُونَ ﴿٨﴾ إِنَّ الَّذِينَ اٰمَنُوا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ يَهْدِيهِمْ رَبُّهُمْ
بِإِيمَانِهِمْ تَجْرِي مِنْ تَحْتِهِمُ الْأَنْهٰرُ
فِي جَنّٰتِ النَّعِيمِ ﴿٩﴾ دَعْوٰىهُمْ فِيهَا
سُبْحٰنَكَ اللّٰهُمَّ وَتَحِيَّتُهُمْ فِيهَا سَلٰمٌ
وَاٰخِرُ دَعْوٰىهُمْ أَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ
الْعٰلَمِينَ ﴿١٠﴾ ع

7. ఎవరయితే మాతో సమావేశమవటాన్ని ఆశించటం లేదో, ప్రాపంచిక జీవితంతోనే సంతుష్టులైపోయారో, మరెవరయితే మా సూచనల పట్ల నిర్లక్ష్యం వహించారో, 8. ఇలాంటి వారి నివాస స్థానం వారి సముపార్జన కారణంగా నరకం అవుతుంది. 9. నిశ్చయంగా ఎవరయితే విశ్వసించి, సదాచరణ చేశారో, వారి విశ్వాసం మూలంగా వారి ప్రభువు వారికి మార్గదర్శనం చేస్తాడు –అనుగ్రహాలతో నిండిన స్వర్గవనాలలోకి! వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. 10. 'అల్లాహ్! నీవు పరమ పవిత్రుడవు' అన్న పలుకు అందులో ఎల్లెడలా మార్మోగుతూ ఉంటుంది. వారు పరస్పరం కలుసుకున్నప్పుడల్లా 'మీకు శాంతి కలుగుగాక!' అనే వాక్కుతో అభివాదం చేసుకుంటారు. 'సర్వలోక ప్రభువైన అల్లాహ్‌కే స్తోత్రాలు' అనేది వారి తుది పలుకు అయి ఉంటుంది.

నరకం ఎవరి కోసం? – దైవంతో సమావేశం కావలసి ఉన్న దినాన్ని మరచిన వారి కోసం! పరలోకంలోని శాశ్వత అనుగ్రహాలను కాదని ప్రపంచంలోని అశాశ్వత వస్తువులతోనే సంతృప్తి చెందిన వారి కోసం!! వీరి పరిస్థితి ఎలాంటిదంటే ప్రపంచంలో పరీక్షగా దొరికిన దాంతోనే వారు సంబరపడ్డారు. దైవేతర వస్తువుల మోజులో పడి దేవుని తరఫున ప్రస్ఫుటం అయ్యే యదార్థాలను వారు విస్మరించారు. ఇదంతా దేవుని దృష్టిలో నరకబాటలో పయనించటమే! నరకబాటల్లో పయనించేవారు ఎట్టకేలకు నరకంలో చేరక మరెక్కడికి చేరుకుంటారు?

"అల్లాహ్ వారిని వారి విశ్వాసం మూలంగా స్వర్గ మజిలీ వరకు చేరుస్తాడు" – దీనిని బట్టి విదితమయ్యేదేమిటంటే విశ్వాసం (ఈమాన్) మనిషికి మార్గదర్శిని. అది మనిషిని అపమార్గాల నుండి రక్షించి సన్మార్గాన నడిపిస్తూ ఉంటుంది – ఎట్టకేలకు అతన్ని సిసలైన గమ్యానికి చేరుస్తుంది.

విశ్వాస భాగ్యం లభించిందంటే దైవాన్ని కనుగొన్నట్లే. విశ్వాసం ప్రాప్తించిన వాడు జ్ఞాన సరోవరాన్ని కనుగొన్నట్లే. అతడు ప్రతి వ్యవహారంలోనూ సరైన చోటి నుండి ఆలోచించ గలుగుతాడు. అతను సైద్ధాంతికంగా మార్గ విహీనత నుండి రక్షించబడి సరైన విచారధారను పొందుతాడు. దైవాన్ని నమ్మటమంటే ఏదో పుస్తకం లోని తత్వాన్ని నమ్మటం వంటిది కాదు. అదొక సజీవుడైన దైవాన్ని నమ్మటం. ఆ దేవుడు ఎట్టకేలకు మానవులందరినీ తన వద్ద సమావేశపరచి, వారి నుండి లెక్క తీసుకోనున్నాడు. ఈ విధంగా విశ్వాసం మనిషిలో ఓ ప్రత్యేక నడవడికి ప్రాతిపదిక అవుతుంది. దాంతో అతను అత్యంత చిత్తశుద్ధిగల వ్యక్తిగా రాణిస్తాడు. అతను ప్రతి విషయంలోనూ ఉచితానుచితాలను తరచి చూస్తాడు. అతనెప్పుడూ సరైన దిశలోనే తన ప్రయాణం సాగిస్తాడు.

ఈ విధంగా విశ్వాసం మనిషికి సరైన విచారధారను ప్రసాదించటంతోపాటు, అతనికి నిర్ణాయక శక్తిని కూడా వొసగుతుంది.

పరలోకంలోని 'స్వర్గం' ఎవరి కోసం? అందులో నివసించేందుకు యోగ్యులమని ఇహలోకంలో నిరూపించుకున్న వారి కోసం. పరలోకం దేవుని ప్రత్యక్ష తేజస్సుతో తాదాత్మ్యం చెందే స్థలం. ఇహలోకంలో దేవుని పరోక్ష తేజస్సును ఆస్వాదించిన ధన్య జీవులకే అక్కడ నివసించే చోటు లభిస్తుంది. పరలోకంలో (స్వర్గంలో) ప్రజల హృదయాలు పరస్పర శ్రేయోభిలాషాభావంతో నిండి ఉంటాయి. ప్రపంచంలో ఒండొకరి బాగోగులను, రక్షణను కోరుకున్నవారే అక్కడి శాశ్వతమైన శాంతి నిలయంలో చోటు పొందుతారు.

وَلَوْ يُعَجِّلُ اللّٰهُ لِلنَّاسِ الشَّرَّ
اسْتِعْجَالَهُمْ بِالْخَيْرِ لَقُضِيَ اِلَيْهِمْ
اَجَلُهُمْ فَنَذَرُ الَّذِيْنَ لَا يَرْجُوْنَ
لِقَآءَنَا فِيْ طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ﴿١١﴾ وَاِذَا
مَسَّ الْاِنْسَانَ الضُّرُّ دَعَانَا لِجَنْۢبِهٖۤ اَوْ
قَاعِدًا اَوْ قَآئِمًا فَلَمَّا كَشَفْنَا عَنْهُ
ضُرَّهٗ مَرَّ كَاَنْ لَّمْ يَدْعُنَاۤ اِلٰى
ضُرٍّ مَّسَّهٗ كَذٰلِكَ زُيِّنَ لِلْمُسْرِفِيْنَ مَا
كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٢﴾

11. ప్రజలకు మేలును కలిగించటంలో వేగిరపడినట్లే దేవుడు వారికి కీడును కలిగించటంలో కూడా వేగిరపడితే వారి గడువు ఎప్పుడో పూర్తయి పోయి ఉండేది. అయితే మేము, మాతో సమావేశమవటం పట్ల ఆశాభావం లేని వారికి, వారి తలబిరుసుతనంలో తచ్చాడుతూ ఉండేలా వదలిపెడుతున్నాము.

12. మనిషి పరిస్థితి ఎటువంటిదంటే, అతనికేదయినా బాధ కలిగినప్పుడు నిలుచుని ఉన్నా, కూర్చుని ఉన్నా, పరుండినా మమ్మల్ని మొరపెట్టుకుంటూనే ఉంటాడు. తరువాత మేము అతని బాధను అతన్నుండి తొలగించగానే, తనకు ఎదురయిన ఏ ఆపద సమయంలోనూ అసలు మమ్మల్ని మొరపెట్టుకోనే లేదన్నట్లుగా వ్యవహరిస్తాడు. ఈ విధంగా బరితెగించిపోయే వారికి వారి చేష్టలు ఇంపైనవిగా చేయబడ్డాయి.

---

దేవుని శాసనం ఎటువంటిదంటే ఏ వ్యక్తి అయినా బహుమానం పొందే ఆచరణ ఏదైనా చేస్తే తక్షణం అతని కర్మల పత్రంలో అది నమోదు చేయబడుతుంది. కాని ఏ వ్యక్తి అయినా శిక్షార్హమైన చేష్టకు ఒడిగడితే దేవుడతనికి విడుపు ఇస్తాడు – ఏదో ఒక మలుపులో మేల్కొని తనను సరిదిద్దుకుంటాడేమోనని! దేవుని ఈ సడలింపుల శాసనం మానవత పాలిట గొప్ప కారుణ్య ప్రదాయిని. అన్యధా మానవుడు ఎంత అన్యాయస్థుడంటే, అతను ప్రతినిత్యం చెడుకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంటాడు. జనులను గనక వారి చెడులపై తక్షణం నిలదీయటం జరిగితే వారి గడుపు ఏనాడో ముగిసిపోయి ఉండేది. ధరిత్రిపై బ్రతికి బట్టకట్టే వారే కరువయ్యేవారు.

మరణానంతరం లెక్కాగిక్కా ఏమీ లేదన్న ధీమాతో ఉండేవారే ఈ ప్రాపంచిక జీవితంలో అహంకారంతో విర్రవీగుతారు. తాము స్వేచ్ఛాజీవులమని, తమను నిలదీసి అడిగే వారెవరూ లేరని వారు భావిస్తారు. యదార్థానికి జనుల మధ్య న్యాయబద్ధంగా,

ధర్మబద్ధంగా వ్యవహారం చేయటానికి పురికొల్పే నిజమైన వస్తువు ఒక్కటే. అదే శక్తి మంతులందరిపై ఓ గొప్ప శక్తిమంతుడున్నాడని, ప్రతి మనిషీ అతని సమక్షంలో అశక్తుడని, ఆయన ఒకానొక నాడు మానవులందరినీ నిలదీస్తాడని, ఆయన తీర్పును ప్రతి ఒక్కరూ శిరసావహించక తప్పదని నమ్మటం.

ఈ ప్రపంచ వ్యవస్థ ఎలాంటిదంటే ఇక్కడ ప్రతి మనిషీ పదే పదే ఏదో ఒక బాధకు లేక సంఘటనకు లోనవుతూ ఉంటాడు. బాహ్యాశక్తుల ముందు తాను నిస్సహాయుడనని మనిషి అనుకుంటాడు. ఆ సమయంలో మనిషి కలత చెందిన మనసుతో దైవాన్ని మొరపెట్టుకుంటాడు. అతను దేవుని శక్తి ముందు తన అశక్తతను అంగీకరిస్తాడు. అయితే అతను ఆపదలలో చిక్కుకుని ఉన్నంతసేపే అతని ఈ దీనావస్థ. కాని గండం నుండి గట్టెక్కగానే మునుపటి మాదిరిగానే తలబిరుసుగా మారిపోతాడు. లేదా పరధ్యానంలో పడిపోతాడు. ఇలాంటి వారి దాస్య భావనను దేవుడు సమ్మతించడు. ఎందుకంటే సాధారణ స్థితిలో అభివ్యక్తమయ్యే దాస్యభావమే నిజమైనది. దైవానికి కావలసింది కూడా అదే. గత్యంతరం లేని స్థితిలో వ్యక్తపరచబడే దాస్యానికి దేవుని దృష్టిలో అంతగా విలువ ఉండదు.

మనిషి ప్రతి పనికీ కారణం వెతుకుతాడు. చివరకు అతను తలబిరుసుతనాన్ని ఇష్టపడితే, దానిని సరైనదిగా నిరూపించుకునేందుకు అందమైన పదాలు అల్లు కుంటాడు. తమ చేష్టలను అందమైనవిగా చిత్రీకరించటం అంటే ఇదే. మనిషి తన తప్పును అందంగా ముస్తాబుచేసి అది కరక్టేనని సంతృప్తి చెందుతాడు. ఇది ఎటు వంటిదంటే ఒక వ్యక్తి నిప్పు కణికను తన చేత్తో పట్టుకుని, అది తనను కాల్చదని, ఎందుకంటే తాను దానికి మోదుగపువ్వు అని పేరు పెట్టుకున్నానని అనటం వంటిదే.

13. మేము మీకు పూర్వం ఎన్నో తరాల వారిని, వారి దౌర్జన్య వైఖరి మూలంగా తుదముట్టించాము. వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని వచ్చారు. అయినా వారు విశ్వ సించిన వారు కాలేదు. మేము అపరాధ జనులకు ఇలాంటి ప్రతిఫలాన్నే ఇస్తాము. 14. మరి మేము వారి తర్వాత మిమ్మల్ని రాజ్యంలో వారసులుగా చేశాము–మీ నిర్వాకం ఎలా ఉంటుందో చూద్దామని.

وَلَقَدْ أَهْلَكْنَا الْقُرُونَ مِنْ قَبْلِكُمْ لَمَّا
ظَلَمُوا ۙ وَجَاءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ وَ
مَا كَانُوا لِيُؤْمِنُوا ۚ كَذٰلِكَ نَجْزِي
الْقَوْمَ الْمُجْرِمِينَ ⑬ ثُمَّ جَعَلْنٰكُمْ
خَلٰٓئِفَ فِي الْأَرْضِ مِنْ بَعْدِهِمْ لِنَنْظُرَ
كَيْفَ تَعْمَلُونَ ⑭

"దైవప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన నిదర్శనాలతో వచ్చారు. కాని వారు విశ్వసించలేదు". దీనిని బట్టి తెలిసేదేమంటే దైవ సందేశహరుడు నిరాధారంగా మాట్లాడడు. ప్రజలకు అతను ఆధారాలతో సహా విషయాన్ని చేరవేయవలసి ఉంటుంది. దైవసందేశహరుణ్ణి ఆర్భాటాల, హంగుల మధ్య చూడదలచిన వారు ఎన్నటికీ అతనిని తెలుసుకోలేరు. దైవప్రవక్త మహిమలు చూపిస్తాడుగాని ఆఖరి ఘట్టంలో మాత్రమే చూపిస్తాడు. సందేశ పరిచయ దశలో అతను ఆధారాలు నిదర్శనాల ద్వారానే విషయాన్ని విడమరచి చెబుతాడు.

గత కాలంలో జాతులపై దైవదౌత్యాన్ని నిరాకరించిన నేరానికి వారిపై దైవ శిక్ష అవతరించింది. అయితే వారు దైవదౌత్యాన్ని ఆసాంతం నిరాకరించలేదు. ఈ జాతులన్నీ ఎవరో ఒక ప్రవక్తను విశ్వసించేవి. కాకపోతే వారు తమ కాలపు ప్రవక్తను నమ్మేవారు కాదు. వెనుకటి ప్రవక్త వెనుక ఓ ఘనమైన చరిత్ర ఉండేది. చారిత్రక ధ్రువీకరణలు కోకొల్లలుగా ఉండేవి. జాతీయ దురభిమానం కూడా దానికి తోడై ఉంటుంది. కాని సమకాలీన ప్రవక్త వెనుక ఈ విశిష్ఠత ఏమీ ఉండదు. తరతరాల కథనాల ఆధారంగా తమ జాతికి చెందిన ప్రవక్తను వారు నమ్మి నడుచుకుంటున్నారు. ఆ ప్రవక్త అనుయాయులమని చెప్పుకోవటానికి గర్వపడు తున్నారు. కాని కేవలం ఆధారాలు, నిదర్శనాల ద్వారా తమ వద్దకు వచ్చిన ప్రవక్తను మాత్రం త్రోసిరాజన్నారు.

ఈ నేరం దేవుని దృష్టిలో ఎంత తీవ్రమైనదంటే, వారు ప్రవక్త తిరస్కారులుగా ఖరారు చేయబడి, అంతమొందించబడ్డారు.

"వారి తర్వాత మేము మిమ్మల్ని రాజ్యంలో ఖలీఫాగా చేశాము". ఖలీఫా అంటే తరువాత వచ్చేవాడు అని అర్థం. ఈ పదం వారసుడు, ముఖ్యంగా అధికారానికి వారసుడు అన్న భావంలో ఉంది. ఈ వారసత్వం మనిషిదేగాని దైవానిది కాదు. ఏ మానవుడూ రాజ్యాధికారంలో దైవానికి వారసుడు కాజాలడు. దివ్యఖుర్ఆన్‌లో ఎక్కడ 'ఖిలాఫత్' అనే పదం వచ్చినా అది సృష్టితాల వారసత్వం కొరకు ఉద్దేశించినదే గాని దేవుని వారసత్వానికి సంబంధించినది కాదు.

ఎవరినైనా ఖలీఫా'గా చేయటమనేది కేవలం సన్మానం కోసం కాదు, పరీక్షించేందుకే. ఎవరికైనా వారసత్వం ఇవ్వబడిందంటే ఒకరి తర్వాత మరొకరికి పనిచేసే అవకాశం కల్పించటమే. ఒక జాతి తర్వాత మరో జాతిని పరీక్షా రంగంలో నిలబెట్టడమే. ఉదాహరణకు:– భారతదేశంలో దేశీయ రాజుల స్థానంలో మొగలులకు అధికారం ఇవ్వబడింది. తరువాత వారిని తొలగించి ఆంగ్లేయులను వారి వారసులుగా చేయటం జరిగింది. ఆ తర్వాత వారిని దేశం నుండి వెళ్లగొట్టి అధిక సంఖ్యాక వర్గం

కొరకు స్థానం ఖాళీ చేయబడింది. వీరిలో తరువాత వచ్చే ప్రతివాడూ తన పూర్వీకులకు వారసుడు.

وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيَاتُنَا بَيِّنٰتٍ ۙ قَالَ
الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا ائْتِ
بِقُرْاٰنٍ غَيْرِ هٰذَاۤ اَوْ بَدِّلْهُ ؕ قُلْ مَا
يَكُوْنُ لِيْۤ اَنْ اُبَدِّلَهٗ مِنْ تِلْقَآئِ
نَفْسِيْ ۚ اِنْ اَتَّبِعُ اِلَّا مَا يُوْحٰۤى اِلَيَّ ۚ
اِنِّيْۤ اَخَافُ اِنْ عَصَيْتُ رَبِّيْ عَذَابَ
يَوْمٍ عَظِيْمٍ ﴿۱۵﴾ قُلْ لَّوْ شَآءَ اللّٰهُ مَا
تَلَوْتُهٗ عَلَيْكُمْ وَلَاۤ اَدْرٰىكُمْ بِهٖ ۖ فَقَدْ
لَبِثْتُ فِيْكُمْ عُمُرًا مِّنْ قَبْلِهٖ ؕ اَفَلَا
تَعْقِلُوْنَ ﴿۱۶﴾ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى
عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اِنَّهٗ لَا
يُفْلِحُ الْمُجْرِمُوْنَ ﴿۱۷﴾

15. వారికి మా స్పష్టమయిన ఆయతులను చదివి వినిపించినపుడు, మమ్మల్ని కలుసుకోవటంపై నమ్మకం లేనివారు, 'దీనికి బదులు మరో ఖుర్ఆన్ తీసుకు రా లేదా ఇందులో మార్పులయినా చెయ్యి' అనంటారు. వారికి చెప్పు: 'నా మనసుకు తోచిన విధంగా ఇందులో మార్పులు చేయటం నా పని కాదు. నా వద్దకు పంపబడిన దివ్యవాణి (వహీ)ని యథాతథంగా అనుసరించటం వరకే నా పని. నేను గనక నా ప్రభువు ఆజ్ఞను ఎదిరిస్తే ఒక మహా (గడ్డు) దినాన పడే శిక్షకు నేను భయపడుతున్నాను.' 16. వారితో అను : ఒకవేళ దైవేచ్ఛ అదే అయివుంటే నేను దీనిని మీకు వినిపించటంగానీ, దేవుడు దీనిని గురించి మీకు తెలియపరచటం గానీ జరిగి ఉండేదే కాదు. ఇంతకుముందు నేను మీ మధ్య ఒక వయోకాలం గడిపి ఉన్నాను. అయినా మీరు బుద్ధిని ఉపయోగించరా? 17. దైవానికి అసత్యాన్ని ఆపాదించేవాని కన్నా, ఆయన వచనాలను అసత్యాలని త్రోసిపుచ్చేవానికన్నా దుర్మార్గుడు ఎవడుంటాడు? నిశ్చయంగా నేరస్తులకు ఎన్నటికీ సాఫల్యం ప్రాప్తించదు.

---

మక్కాలోని ఖురైషులు దైవాన్ని, దైవప్రవక్తను నమ్మేవారు. వారు తమను ఇబ్రాహీమ్ సముదాయానికి చెందినవారుగా చెప్పుకునేవారు. ఆఖరికి ఎన్నో ధార్మిక పదజాలాలు, ఉదాహరణకు:- సలాత్ (నమాజ్), సౌమ్(ఉపవాసం), జకాత్, హజ్జ్

వంటి పదాలు పూర్వం నుండీ చెలామణీలో ఉండేవి. అయినప్పటికీ వారు, మరో ఖుర్ఆన్‌ను అయినా తీసుకురా లేదా ఈ ఖుర్ఆన్‌లో మార్పులు చేర్పులయినా చెయ్యి. అలా చేసినట్లయితే మేము దీనిని విశ్వసిస్తామని ఎందుకన్నట్టు?

ఎందుకంటే ఖుర్ఆన్‌లో కేవలం దైవధర్మ ప్రస్తావన మాత్రమే ఉంది. కాగా; ఖురైషులు దైవధర్మం పేరుతో ఓ కల్తీ ధర్మాన్ని అవలంబించేవారు.

ఖుర్ఆన్‌లోని ఏకేశ్వరోపాసనకు – వారి బహుదైవోపాసనకు మధ్య వ్యాఘాతం ఏర్పడేది. ఖుర్ఆన్‌లోని ఆరాధనాభావం వెలుగులో చూస్తే వారి ఆరాధనలు వినోదంగా, తమాషాగా అనిపిస్తాయి. వారు దైవప్రవక్తను జాతీయ చిహ్నంగా, గర్వకారణంగా చేసుకుని ఉన్నారు. కాగా; ఖుర్ఆన్ వారి నుండి ఆచరణను కోరింది. క్రియాత్మక జీవితంలో ఆదర్శంగా ఉండే ప్రవక్తను విశ్వసించమని ఖుర్ఆన్ కోరింది. ఖురైషులు కాబా గృహసేవలనే తమ ధార్మికతకు అతిపెద్ద రుజువుగా తలపోసేవారు. అయితే మనిషి దైవభీతితో మెలుగుతూ, ఏం చేసినా దైవ ప్రసన్నతను, పరలోక సాఫల్యాన్ని ఆశించి చేయటమే నిజమైన ధార్మికత అని ఖుర్ఆన్ ప్రకటించింది.

మనిషి కొన్ని మాటలు చెప్పేసి సత్యాన్ని దాటవేస్తాడు. ఎందుకంటే అతని మనసులో సంకోచం కలగలేదు. నిజంగా అతని మనస్సాక్షి అతన్ని హెచ్చరించి ఉంటే తన మాటలు చేతల గురించి దైవసమక్షంలో జవాబు ఇవ్వవలసి ఉందన్న భావన అతనిలో కలిగేది. తత్ఫలితంగా అతనిలో చిత్తశుద్ధి జనించేది. చిత్తశుద్ధి ఉన్న మనిషి వ్యవహారాన్ని వాస్తవిక దృష్టితో చూస్తాడు.

18. వారు నిజ దైవాన్ని కాదని తమకు నష్టాన్నిగానీ, లాభాన్నిగానీ కలిగించలేని వాటిని పూజిస్తున్నారు. పైపెచ్చు, 'వీరు దైవసన్నిధిలో మాకు సిఫారసు చేస్తార'ని అంటున్నారు. వారిని అడుగు : 'ఏమిటీ, ఆకాశాలలో, భూమిలో దైవానికి తెలియనటువంటి సమాచారాన్ని మీరు ఆయనకు తెలుపగోరుతున్నారా?' వారు కల్పించే భాగస్వామ్యాలకు(షిర్క్ చేష్టలకు) ఆయన పవిత్రుడు, ఉన్నతుడు. 19. మానవులంతా (ఆదిలో) ఒకే సముదాయంగా ఉండేవారు. తరువాత వారు

وَ يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا
يَضُرُّهُمْ وَ لَا يَنْفَعُهُمْ وَ يَقُوْلُوْنَ
هٰٓؤُلَآءِ شُفَعَآؤُنَا عِنْدَ اللّٰهِ ؕ قُلْ
اَتُنَبِّـُٔوْنَ اللّٰهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمٰوٰتِ وَ
لَا فِي الْاَرْضِ ؕ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا
يُشْرِكُوْنَ ﴿۱۸﴾ وَ مَا كَانَ النَّاسُ اِلَّاۤ اُمَّةً
وَّاحِدَةً فَاخْتَلَفُوْا ؕ وَ لَوْ لَا كَلِمَةٌ

سَبَقَتْ مِنْ رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ فِيْمَا فِيْهِ يَخْتَلِفُوْنَ ۝١٩

విభేదించుకున్నారు. ఒకవేళ నీ ప్రభువు తరఫున ముందుగానే ఒక విషయం ఖరారై ఉండకపోతే వారు విభేదించు కుంటున్న విషయమై ఎప్పుడో తీర్పు జరిగిపోయి ఉండేది.

---

మన ఈ ప్రపంచంలో జరిగే సంఘటనలన్నీ పైకి భౌతిక కారకాలకు లోబడి జరుగుతున్నాయి. కాని యదార్థానికి సంఘటనలన్నింటి వెనుక దైవ ప్రమేయం ఉంది. ఈ ప్రపంచంలో ఎవరికీ స్వంత అధికారం అంటూ లేదు. మనిషి బాహ్య వస్తువుల గుండా సాగిపోయి, అగోచరంలో దాగివున్న దైవాన్ని పొందటమే తౌహీద్ (దేవుని ఏకత్వం, ఏకేశ్వరోపాసన). దీనికి ప్రతిగా మనిషి బాహ్య వస్తువుల మధ్యనే చిక్కుబడి పోయి, ఆ వస్తువులనే సృష్టికర్తగా నమ్మటమే షిర్క్ (బహుదైవోపాసన).

ఈ ప్రపంచంలో ఒక్క దైవానికి తప్ప వేరెవరికీ లాభనష్టాలు కలిగించే శక్తి లేదు. ఈ యదార్థాన్ని గ్రహించిన మనిషి తన శ్రద్ధాసక్తులన్నింటినీ దేవుని యందే లగ్నం చేస్తాడు. అతను కేవలం దైవాన్నే సేవిస్తాడు. ఆయనకే భయపడతాడు. ఆయన్నే నమ్ముకుంటాడు. తన ఆశలన్నీ ఆయనపైనే పెట్టుకుంటాడు. దీనికి భిన్నంగా ఇతరత్రా వస్తువుల మధ్య చిక్కుకున్న వారు తమ అభిరుచిని బట్టి దైవేతరుల్ని తమ ఆరాధ్య దైవంగా చేసుకుంటారు. ఒక్కడైన దేవునిపై పెట్టుకోవలసిన ఆశలు దైవే తరులపై పెట్టుకుంటారు. ఒక్కడైన దైవంతో ఏ విధమైన సంబంధం కలిగి ఉండాలో ఆ విధమైన సంబంధం దైవేతరులతో ఏర్పరచుకుంటారు. వాటిలో ఒకటి సిఫారసుకు సంబంధించిన విశ్వాసం. మానవులలో లేదా మానవేతరులలో కొందరు ఉత్తము లున్నారని, దేవుని దృష్టిలో వారు పవిత్రులని, దేవుడు వారి సిఫారసును ఆమోదిస్తాడని, వారి సిఫారసు ఫలితంగా పరలోకంలో మోక్షం సిద్ధిస్తుందని ప్రజలు కల్పించు కున్నారు. కాని ఈ రకమైన విశ్వాసం మిథ్యా విశ్వాసం. ఈ విధంగా ఊహించటం దేవుని దైవత్వాన్ని తక్కువగా అంచనా వేయటమే.

దేవుడు ఈ రకమైన ప్రతి షిర్క్‌కు అతీతుడు, పరిశుద్ధుడు. దేవుడు తన గుణగణాలను గురించి ఈ బ్రహ్మాండమైన విశ్వంలో చేసిన పరిచయం దృష్ట్యా ఈ రకమైన విశ్వాసం కలిగి ఉండటంలో అర్థమే లేదు.

దేవుడు సహజధర్మంతోనే మానవతకు ఆరంభం చేశాడు. ఆ సమయంలో మానవులందరి ధర్మం ఒక్కటే. ఆ తర్వాత ప్రజలు వ్యత్యాసాలు ఏర్పరచి ధర్మాన్ని వివిధ రూపాలుగా చేసుకున్నారు. దీనికి ప్రధాన కారణం మానవుణ్ణి పరీక్షించేందుకు

ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని అతను దుర్వినియోగం చేసుకోవటమే. దేవుడే గనక ఈ లోకంలో సాక్షాత్కరిస్తే ఆయన అపారమైన శక్తుల్ని చూసి ప్రజలు దారికి రావచ్చు. వారి మధ్యగల విభేదాలన్నీ సమసిపోయి ఐకమత్యం ఏర్పడవచ్చు. ఎందుకంటే భయం ఉన్నచోట భిన్నాభిప్రాయాలుండవు. అయితే దేవుడు ప్రళయానికి ముందు ఇక్కడున్న పరిస్థితిలో తలదూర్చడు. ఎందుకంటే ఆయన ఈ ప్రపంచాన్ని పరీక్షాలయంగా చేసి మనిషిని పరీక్షిస్తున్నాడు. పరీక్ష జరగాలంటే యదార్థం దాగి ఉండాలి. ప్రజలు తమ బుద్ధీ వివేకాలను సరైన దిశలో వినియోగించే అవకాశం కల్పించాలి.

20. ప్రవక్తపై అతని ప్రభువు తరఫు నుండి ఏదయినా సూచన ఎందుకు అవతరింపజేయబడలేదు? అని వారంటున్నారు. వారికి చెప్పు : 'అగోచర విషయాలు అల్లాహ్‌కే పరిమితం, కనుక మీరూ నిరీక్షించండి. మీతోపాటు నేను కూడా నిరీక్షిస్తాను.' 21. కష్టాలు ఎదురయిన తరువాత మేము ప్రజలకు మా కారుణ్యం రుచిని చూపించినపుడు, వారు వెంటనే మా సూచనల విషయంలో జిత్తులు వేయటం మొదలెడతారు. వారికి చెప్పు: 'ఎత్తులు వేయటంలో దేవుడు అందరికన్నా వడిగలవాడు. నిశ్చయంగా మా దూతలు మీ జిత్తులన్నింటినీ వ్రాసుకుంటున్నారు.'

وَيَقُولُونَ لَوْلَا أُنزِلَ عَلَيْهِ آيَةٌ مِّن
رَّبِّهِ ۖ فَقُلْ إِنَّمَا الْغَيْبُ لِلَّهِ
ع فَانتَظِرُوا ۚ إِنِّي مَعَكُم مِّنَ الْمُنتَظِرِينَ ﴿٢٠﴾
وَإِذَا أَذَقْنَا النَّاسَ رَحْمَةً مِّن بَعْدِ
ضَرَّاءَ مَسَّتْهُمْ إِذَا لَهُم مَّكْرٌ فِي آيَاتِنَا ۚ
قُلِ اللَّهُ أَسْرَعُ مَكْرًا ۚ إِنَّ رُسُلَنَا
يَكْتُبُونَ مَا تَمْكُرُونَ ﴿٢١﴾

---

మక్కా ప్రజలు నిరంతరం తిరస్కారవైఖరిని అవలంబించటం వల్ల దేవుడు వారిపై కరువు కాటకాలు పంపాడు. అవి నిరంతరం ఏడేళ్ళపాటు వారిని పీడించాయి. ఎట్టకేలకు దైవప్రవక్త(స) ప్రార్థించిన మీదట కరువు దూరమైంది. ఇది కూడా ఒక నిదర్శనమే. దీనిద్వారా వారు గుణపాఠం నేర్చుకోవలసింది. కాని వారి పరిస్థితి ఎలా ఉందంటే కరువు తాండవించినంతకాలం వారు హాహాకారాలు చేశారు. కాని కరువు కాలం పోయిన తరువాత, ఇవన్నీ కాలచక్రంలోని ఎగుళ్ళు దిగుళ్ళేనని, ప్రతి ఒక్కరికీ ఇలాంటివి ఎదురవుతుంటాయి అని, దైవప్రవక్తను విశ్వసించటం లేక విశ్వసించక పోవటంతో దీనికెలాంటి సంబంధం లేదని చెప్పుకున్నారు.

జనులు ప్రవక్తను నిదర్శనం చూపించమని అడుగుతున్నారు. కాని అసలు ప్రశ్న నిదర్శనానిది కాదు, దాని ద్వారా గుణపాఠం గ్రహించటం. ఎందుకంటే నిదర్శనం అనేది చూసేందుకే గాని, బలవంతం చేయటానికి కాదు.

దేవుని ఆఖరి నిదర్శనం ప్రస్ఫుటం అయిన తరువాత ఇక మనిషికి ఏ స్వేచ్ఛాధికారమూ ఉండదు. ఈ ఆఖరి నిదర్శనం దేవుని న్యాయస్థానం రూపంలో వస్తుంది. వివిధ ప్రవక్తల కొరకు వివిధ రూపాల్లో వస్తుంది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) కొరకు వచ్చిన నిదర్శనం పలు పరమార్థాల రీత్యా – సత్య తిరస్కారులను ఓడించి విశ్వాసులకు వారిపై విజయం చేకూర్చే రూపంలో వచ్చింది.

మనిషి తలబిరుసుతనం చూపినప్పటికీ అతనికేమీ నష్టం జరగక పోయేసరికి అతను మరింత మొండి ఘటంగా తయారవుతాడు. తాను దేవుని చేతికి చిక్కనని అనుకుంటాడు. వాస్తవానికి ఇది దేవుని ఉపాయం అయి ఉంటుంది. తలబిరుసు అయిన మనిషికి దేవుడు విడుపు ఇస్తాడు. అతను తలబిరుసుతనానికి ఒడిగడుతున్నప్పుడు దేవుని కార్యకర్తలు తెర వెనుక ఉండి అతని మాటలను, చేష్టలను నిశ్శబ్దంగా నమోదు చేసుకుంటూ ఉంటారు. కడకు అతని గడువు ముగియగానే మృత్యుదూత అతన్ని అమాంతం కబళిస్తాడు. ఎందుకంటే అతనికి తన కర్మల లెక్క ఇచ్చుకునేందుకు దేవుని ఎదుట హాజరుపరచవలసి ఉంటుంది.

22. ఆయనే మిమ్మల్ని భూమిలోనూ, సముద్రంలోనూ సైరు చేయిస్తున్నాడు. మీరు ఓడలలో పయనమైనప్పుడు, ఓడలు జనులను మోసుకుంటూ సానుకూలమయిన పవనాలలో సాగిపోతూ ఉన్నప్పుడు(ఆ చల్లని గాలులకు) జనులు ఆనంద డోలికల్లో తేలియాడుతూ ఉంటారు. అప్పుడు అకస్మాత్తుగా గాలి ఉధృతమవుతుంది. అన్ని వైపుల నుండీ వారిపై కెరటాలు ఎగిసిపడుతుంటాయి. తాము (సముద్ర కెరటాల మధ్య దారుణంగా) చిక్కుకుపోయామని వారు భావిస్తుంటారు. ఆ క్షణంలో వారు తమ ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని ఇలా

هُوَ الَّذِيْ يُسَيِّرُكُمْ فِي الْبَرِّ وَالْبَحْرِ ۖ
حَتّٰۤى اِذَا كُنْتُمْ فِي الْفُلْكِ ۚ وَجَرَيْنَ
بِهِمْ بِرِيْحٍ طَيِّبَةٍ وَّفَرِحُوْا بِهَا جَآءَتْهَا
رِيْحٌ عَاصِفٌ وَّجَآءَهُمُ الْمَوْجُ مِنْ كُلِّ
مَكَانٍ وَّظَنُّوْۤا اَنَّهُمْ اُحِيْطَ بِهِمْ ۙ دَعَوُا
اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۚ لَئِنْ
اَنْجَيْتَنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ
الشّٰكِرِيْنَ ﴿٢٢﴾ فَلَمَّاۤ اَنْجٰىهُمْ اِذَا هُمْ

يَبْغُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ ۗ يَا أَيُّهَا النَّاسُ إِنَّمَا بَغْيُكُمْ عَلَىٰ أَنفُسِكُم ۖ مَّتَاعَ الْحَيَاةِ الدُّنْيَا ۖ ثُمَّ إِلَيْنَا مَرْجِعُكُمْ فَنُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٣﴾

మొరపెట్టుకుంటారు : '(ఓ అల్లాహ్!) నీవు గనక ఈ గండం నుండి మమ్మల్ని గట్టెక్కిస్తే మేము నీకు కృతజ్ఞులమై ఉంటాము.' 23. తరువాత ఆయన వారిని ఆ విపత్తు నుండి రక్షించగానే వారు భువిలో అకారణంగా తిరుగు బాటు చేస్తారు. మానవులారా! మీ ఈ తిరుగుబాటు వైఖరి మీకే వ్యతిరేకంగా పరిణమిస్తుంది. (కొన్నాళ్ళపాటు) ప్రాపంచిక జీవితపు లబ్ది పొందండి. ఆ తరువాత మీరు మా వైపునకే మరలి రావలసి ఉన్నది. అప్పుడు మీరు చేసిన దంతా మేము మీకు తెలియపరుస్తాము.

---

మానవుడు చాలా సున్నిత స్వభావుడు. అతను కష్టాలకు ఓర్చుకోలేడు. అందుకే అతను తనపై కష్టాలు కడగండ్లు విరుచుకుపడగానే కలవరం చెందుతాడు. ఆ క్షణంలో అతని మస్తిష్కంపై పడి ఉన్న కృత్రిమ తెరలన్నీ పటాపంచలైపోతాయి. నిశ్చింతగా ఉన్నప్పుడు అతను అంగీకరించని యదార్థాలను చింతాగ్రస్తుడైనపుడు అంగీకరిస్తాడు.

దీనికి ఒక ఉదాహరణ సముద్ర ప్రయాణం. సముద్రంలో చల్లని గాలులు వీస్తూ, ఓడ తన గమ్యం వైపు సాగిపోతున్నప్పుడు ప్రయాణీకులకు అది ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆ క్షణంలో వారిలో ఒక బూటకపు విశ్వాసం జనిస్తుంది. తమ వ్యవహారం అంతా సజావుగా ఉందనీ, దానిని చెడగొట్టే వాడెవడూ లేడనీని!

ఆ తర్వాత సముద్రపు గాలులు ఉధృతమవుతాయి. ఉగ్రరూపం దాలుస్తాయి. పర్వతాల్లాంటి కెరటాలు ప్రయాణీకులను నలుదిక్కుల నుండీ చుట్టుముడతాయి, ఆ కెరటాల ముందు బ్రహ్మాండమైన ఓడలు సయితం ప్రమాదంలో పడిపోతాయి. వినాశం తప్ప మరో మార్గం లేదనిపిస్తుంది. ఆ క్షణంలో దైవ తిరస్కారులు దైవాన్ని నమ్ముతారు. అప్పటి వరకూ దేవీ దేవతలను పూజించిన వారు ఒక్కడైన దైవాన్ని మొరపెట్టుకుంటారు. తమ శక్తిపై, తమ ఉపాయంపై మితిమీరిన విశ్వాసం కలిగి ఉన్నవారు కాస్తా కేవలం దైవాన్ని వేడుకుంటారు. తౌహీద్ (దేవుని ఏకత్వం) ఒక సహజమైన విశ్వాసం అనే దానికి, తౌహీద్ వినా మిగిలిన వన్నీ బూటకపు విశ్వాసాలనే దానికి ఇది అనుభవ పూర్వకమైన రుజువు.

మానవుడు దేవుని ప్రతాపాన్ని చూసి గజగజా వణికిపోయే, దైవిక విషయాలన్నింటినీ అంగీకరించే సమయం రానున్నది. అయితే ప్రస్తుత జీవితానుభవాలలో రాబోయే జీవితంలోని వాస్తవాలను వీక్షించగలిగే వాడే బుద్ధిమంతుడు. రేపు అంగీకరించకతప్పని విషయాన్ని ఈ రోజే అంగీకరించిన వాడే విజ్ఞుడు. ఎందుకంటే రేపటి రోజున అంగీకరించి ప్రయోజనం ఏమీ ఉండదు.

إِنَّمَا مَثَلُ الْحَيٰوةِ الدُّنْيَا كَمَآءٍ
أَنْزَلْنٰهُ مِنَ السَّمَآءِ فَاخْتَلَطَ بِهٖ نَبَاتُ
الْأَرْضِ مِمَّا يَأْكُلُ النَّاسُ
وَالْأَنْعَامُ ۭ حَتّٰٓى إِذَآ أَخَذَتِ
الْأَرْضُ زُخْرُفَهَا وَازَّيَّنَتْ وَظَنَّ
أَهْلُهَآ أَنَّهُمْ قٰدِرُوْنَ عَلَيْهَآ ۙ أَتٰىهَآ
أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنٰهَا
حَصِيْدًا كَأَنْ لَّمْ تَغْنَ بِالْأَمْسِ ۭ
كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ
يَّتَفَكَّرُوْنَ ﴿٢٤﴾

24. ప్రాపంచిక జీవితపు ఉపమానం నీరు వంటిది. దానిని మేము ఆకాశం నుండి కురిపించాము. తత్ఫలితంగా మనుషులకు, పశువులకు తినటానికి ఉపయోగపడే మొక్కలు భూమిలో బాగా మొలకెత్తాయి. కడకు ఆ భూమి సస్య శ్యామలంగా ముస్తాబై, అందాలు చిందుతున్నప్పుడు, ఇక ఈ పంట మా చేతికి చిక్కినట్లేనని భూమి యజమానులు అనుకుంటూ ఉంటారు. అప్పుడు అకస్మాత్తుగా దానిపై మా తరఫున రాత్రి పూటనో, పగటి పూటనో మా ఆజ్ఞ (విపత్తు) విరుచుకుపడుతుంది. అంతే! మేము దానిని కోతకోసిన చేను మాదిరిగా – అసలు నిన్న అక్కడ ఏమీ లేనట్లుగా – చేసివేశాము. ఈ విధంగా మేము ఆలోచించేవారి కొరకు మా సూచనలను విపులీకరిస్తున్నాము.

---

ప్రాపంచిక జీవితం పరీక్షగా ఉంది. అందుకే ఇక్కడ మనిషికి సంపూర్ణ స్వాతంత్ర్యం, అవకాశాలు ఇవ్వబడ్డాయి. పైకి మనిషి స్వేచ్ఛాజీవిలా అగుపిస్తాడు. తాను కోరిన దానిని చేసే అవకాశం ఇవ్వబడినట్లే ఉంటుంది. కాని ఈ పరిస్థితుల మధ్య అతనికి ఎదురయ్యే కొన్ని సంఘటనలు ఆలోచించే వారికి హితబోధగా ఉన్నాయి. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఈ అవకాశాలు తాత్కాలికమని, అతి త్వరలోనే అవి అతన్నుండి కొల్లగొట్టబడతాయని ఆలోచించే వారికి అర్థమవుతుంది.

వాటిలో ఒకటి భూమిపై మొలకెత్తే పచ్చిక. వర్షం కురిసినపుడు భూమి రకరకాల మొక్కలతో నవనవలాడుతూ ఉంటుంది. వాటిని చూసి మనిషి ఆనందిస్తాడు.

వ్యవహారమంతా తన గుప్పెట్లోనే ఉందని, తాను శీఘ్రంగానే పంటకు యజమాని నవుతానని మనిషి అనుకుంటాడు. సరిగ్గా అదే సమయంలో ఏదన్నా ఆపద విరుచుకుపడుతుంది. ఉదాహరణకు:- ప్రకృతి వైపరీత్యమో, తుఫానో, తెగులో వస్తుంది లేదా వడగళ్ళ వాన పడుతుంది. లేదా మిడతల దండు వచ్చి క్షణాల్లో ఆ పంటను నాశనం చేసివేయవచ్చు.

మనిషి జీవితం కూడా ఇంతే. మనిషి అందమైన ఆకారంలో పుడతాడు. ప్రపంచ కారకాలు అతని పెరుగుదలలో తోడ్పడతాయి. అతను తన కోసం ఓ అందమైన జీవితం నిర్మించుకుంటాడు. దాంతో అతనిలో ధీమా పెరుగుతుంది. వ్యవహారమంతా తన చెప్పు చేతల్లో ఉందని మనిషి భావిస్తాడు. అంతలోనే అకస్మాత్తుగా అతన్ని మృత్యువు కబళిస్తుంది. అప్పటి వరకూ తనను సర్వాధికారిగా భావించిన మనిషి తనను అశక్తునిగా భావిస్తాడు – ఈ యదార్థాన్ని గనక మనిషి సదా దృష్టిలో ఉంచుకుంటే అతనిలో గర్వం ఉండదు. అతనెప్పుడూ ఇతరులపై దౌర్జన్యం చేయడు. అన్యాయానికి ఒడిగట్టడు.

25. దేవుడు శాంతి నిలయం వైపు పిలుస్తున్నాడు. ఆయన తాను కోరిన వారికి రుజుమార్గం వైపు దర్శకత్వం వహిస్తాడు. 26. మేలు చేసిన వారికి చేసుకున్నంత మేలు, ఇంకా అధికంగా కూడా(మేలు) లభిస్తుంది. వారి ముఖారవిందాలపై నలుపుగానీ, పరాభవం గానీ ఆవరించదు. వారే స్వర్గవాసులు. వారందులో సదా ఉంటారు. 27. మరెవరయినా చెడులను సముపార్జిస్తే వారి చెడులకు సమానంగా ప్రతిఫలం ఉంటుంది. అవమానం వారిని క్రమ్ముకుని ఉంటుంది. దేవుని పట్టు నుండి వారిని రక్షించేవాడెవడూ ఉండడు. ఒక విధంగా వారి ముఖాలు చీకటి రాత్రి దొంతరలతో కప్పబడినట్లుగా ఉంటాయి. వారే నరకవాసులు. వారందులో ఎల్ల కాలం పడి ఉంటారు.

وَاللّٰهُ يَدْعُوْٓا اِلٰى دَارِ السَّلٰمِ ۗ وَ
يَهْدِيْ مَنْ يَّشَاۤءُ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿٢٥﴾ لِلَّذِيْنَ اَحْسَنُوا الْحُسْنٰى
وَزِيَادَةٌ ۗ وَلَا يَرْهَقُ وُجُوْهَهُمْ قَتَرٌ وَّ
لَا ذِلَّةٌ ۗ اُولٰۤىِٕكَ اَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ
فِيْهَا خٰلِدُوْنَ ﴿٢٦﴾ وَ الَّذِيْنَ كَسَبُوا
السَّيِّاٰتِ جَزَاۤءُ سَيِّئَةٍ ۢ بِمِثْلِهَا ۙ وَ
تَرْهَقُهُمْ ذِلَّةٌ ۗ مَا لَهُمْ مِّنَ اللّٰهِ مِنْ
عَاصِمٍ ۚ كَاَنَّمَآ اُغْشِيَتْ وُجُوْهُهُمْ قِطَعًا
مِّنَ الَّيْلِ مُظْلِمًا ۗ اُولٰۤىِٕكَ اَصْحٰبُ
النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿٢٧﴾

ప్రపంచంలోని పైన పటారాలను చూసి మనిషి మోసపోతుంటాడు. అతను తాత్కాలికమైన దానిని శాశ్వతమైనదిగా భ్రమపడతాడు. తాను కోరుకునే సుఖ సంతోషాలు ఇక్కడే తనకు ప్రాప్తిస్తాయని అనుకుంటాడు. కాని మనిషి ఆశల ఆకాంక్షల లోకం వాస్తవానికి పరలోకంలో నిర్మితమవుతుంది. దేవుడు చూపిన పద్ధతిలో దానిని పొందటానికి ప్రయత్నించేవాడే చివరకు దానిని పొందుతాడు.

ఈ ప్రపంచంలో మనిషి ఎన్నెన్ని లక్ష్యాలు ఛేదించినా తన జీవితాన్ని దుఃఖావేదనల నుండి రక్షించుకోలేడు. ఇక్కడ ప్రతి సంతోషంతో పాటే దుఃఖం కూడా వెంటాడుతూ ఉంటుంది.ఇక్కడ ప్రతి విజయం శీఘ్రంగానే వేరొకరి ఆవేదనకు అర్పితమవుతుంది. దుఃఖానికి, ఆవేదనకి అతీతమైన జీవితం కేవలం స్వర్గంలోనే మనిషికి ప్రాప్తించగలదు. ఈ రహస్యాన్ని తెలుసుకున్నవారే స్వర్గలోక మార్గాన్ని అవలంబిస్తారు.

సుఖ సంతోషాల జీవితాన్ని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అది దేవుని విశ్వాసపాత్రులైన దాసులకు స్వర్గంలో లభిస్తుంది. అయితే మనసుకు తృప్తిని, ఆనందాన్ని ఇచ్చే మరో అంతస్తు కూడా ఉంది. అదే దైవదర్శన భాగ్యం. స్వర్గవాసులకు ఈ భాగ్యం ప్రత్యేకంగా లభిస్తుంది. హదీసులో వచ్చింది – స్వర్గవాసులు స్వర్గంలో, నరక వాసులు నరకంలో ప్రవేశించినపుడు ప్రకటించే వాడొకడు ఈ విధంగా ప్రకటిస్తాడు: “ఓ స్వర్గవాసులారా! మీ కొరకు దేవుని మరో వాగ్దానం మిగిలి ఉంది. ఇప్పుడాయన దానిని నెరవేరుస్తాడు”. ఈ మాట విని స్వర్గవాసులు ‘ఏమిటది? మా త్రాసులు బరువుగా చేయబడలేదా? మా ముఖారవిందాలు దేదీప్యమానంగా చేయబడలేదా? దేవుడు మమ్మల్ని స్వర్గంలో చేర్చలేదా? మమ్మల్ని ఆయన నరకం నుండి కాపాడలేదా?’ అనంటారు. ఆ తర్వాత వారిపైనుండి ఆచ్ఛాదన తొలిగించబడుతుంది. వారు తమ ప్రభువును తిలకించసాగుతారు. దైవసాక్షి! దేవుడు వారికి ప్రసాదించిన ఏ వరం కూడా దైవ దర్శన భాగ్యంకన్నా ఎక్కువ ప్రీతికరంగా ఉండదు. దీనికన్నా అధికంగా వారి కంటికి చలువ ప్రసాదించే వస్తువేదీ ఉండదు.

(తఫ్సీర్ ఇబ్నె కసీర్)

మనిషి అత్యంత నికృష్టమైన, వ్యధాభరితమైన స్థితికి లోనై, ఇక దాని నుండి ఎన్నటికీ బయట పడలేడని అనబడితే – మనిషికి అంతకన్నా దుర్భరమైన స్థితి మరొకటి ఉండదు. పరలోకంలో నరక పౌరులుగా ఖరారు చేయబడిన వారు సరిగ్గా ఇదే పరిస్థితికి లోనవుతారు. ఉదాసీనత వల్ల కాబోలు వారి ముఖాలు నల్లగా మారిపోతాయి. దట్టమైన చీకటి పొరలలో మునిగి పోయినట్లుగా ఉంటాయి వారి ముఖాలు. మనిషికి అతను చేసుకున్న చెడుకు తగ్గ దుష్ఫలితమే ఇవ్వబడుతుంది.

కాని శాశ్వతమైన దౌర్భాగ్యం తనను వీడదన్న ఆలోచన అతన్ని బాగా కృంగదీస్తుంది. దాంతో అతని ముఖం మసకబారి పోతుంది.

28. మేము వారందరినీ సమావేశపరిచే రోజున షిర్క్ చేసే వారితో అంటాము : "ఆగండి మీరూ, మీరు సాటి కల్పించిన వారున్నూ." ఆ తరువాత మేము వారి మధ్య వేర్పాటు చేస్తాము. వారు కల్పించిన భాగస్వాములు వారినుద్దే శించి, 'మీరు మమ్మల్ని ఆరాధించలేదు కదా! 29. మన మధ్య సాక్షిగా దేవుడే చాలు. మీరు మమ్మల్ని ఆరాధించిన సంగతి మాకస్సలు తెలీదు' అంటారు. 30. అప్పుడు ప్రతి వ్యక్తీ తాను ముందుగా చేసి పంపుకున్న కర్మలకు లోనవుతాడు. జనులు తమ నిజ రక్షకు డయిన దేవుని వైపునకు మరలించబడ తారు. వారు కల్పించుకున్న అసత్యాలన్నీ వారి నుండి నిష్క్రమిస్తూ ఉంటాయి.

وَيَوْمَ نَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ نَقُولُ
لِلَّذِينَ أَشْرَكُوا مَكَانَكُمْ أَنْتُمْ وَ
شُرَكَاؤُكُمْ ۚ فَزَيَّلْنَا بَيْنَهُمْ وَقَالَ
شُرَكَاؤُهُمْ مَا كُنْتُمْ إِيَّانَا
تَعْبُدُونَ ﴿٢٨﴾ فَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنَنَا
وَبَيْنَكُمْ إِنْ كُنَّا عَنْ عِبَادَتِكُمْ
لَغَافِلِينَ ﴿٢٩﴾ هُنَالِكَ تَبْلُو كُلُّ نَفْسٍ مَا
أَسْلَفَتْ وَرُدُّوا إِلَى اللَّهِ مَوْلَاهُمُ الْحَقِّ
وَضَلَّ عَنْهُمْ مَا كَانُوا يَفْتَرُونَ ﴿٣٠﴾ ع

---

షిర్క్ వ్యవహారాలన్నీ బూటకపు ఆశలపై ఆధారపడి ఉంటాయి. దేవుని తరఫున జరిగిన సంఘటనలను మనిషి బూటకపు దైవాల వైపునకు మరల్చుతాడు. ఆ విధంగా అతను తన స్వీయకల్పిత భావన కనుగుణంగా వాటిని తన నమ్మకాలకు, శ్రద్ధాభక్తులకు కేంద్రంగా చేసుకుంటాడు. తన దేవతలపై అతనికి నమ్మకం ఎంతగా పెరిగిపోతుందంటే, పరలోకంలో కూడా వారు తప్పకుండా దైవానికి ప్రతిగా తనకు తోడ్పడతాయని భావిస్తాడు.

ఇవన్నీ ఉత్తుత్తి ఆశలు. దగాకోరు భావనలు. అయితే ప్రాపంచిక జీవితంలో వాటి బూటకం బట్టబయలవదు. ఎందుకంటే ఇక్కడ పరీక్ష కారణంగా ప్రతి వస్తువుపై అగోచర పరదా పడి ఉంది. ఇక్కడ జరిగే సంఘటనలను కాల్పనిక దైవాల వైపునకు మరల్చే అవకాశం మనిషికి ఉంటుంది. కాని పరలోకంలో యదార్థా లన్నీ బట్టబయలవుతాయి. విశ్వంలో ఒక్క దైవానికి తప్ప వేరెవరికీ ఎలాంటి శక్తి అధికారం లేదని అక్కడ సుస్పష్టమైపోతుంది.

తన కాల్పనిక దైవాల, తన ఇలవేల్పుల సహాయంతో పరలోకంలో గండం నుండి గట్టెక్కుతానని మనిషి ఈ ప్రపంచంలో కలలు గంటున్నాడు. కాని తన కలలన్నీ కల్లలని పరలోకంలో తేలిపోతుంది. తాను చేసుకున్నది మాత్రమే తనకు లభిస్తుందని అర్థమవుతుంది. తన కాల్పనిక దైవాలన్నీ అతన్నుండి నిష్క్రమిస్తాయి.

قُلْ مَنْ يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالْأَرْضِ
أَمَّنْ يَمْلِكُ السَّمْعَ وَالْأَبْصَارَ وَمَنْ
يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ
الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَنْ يُدَبِّرُ الْأَمْرَ
فَسَيَقُولُونَ اللَّهُ فَقُلْ أَفَلَا
تَتَّقُونَ ﴿٣١﴾ فَذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمُ الْحَقُّ
فَمَاذَا بَعْدَ الْحَقِّ إِلَّا الضَّلَالُ فَأَنَّىٰ
تُصْرَفُونَ ﴿٣٢﴾ كَذَٰلِكَ حَقَّتْ كَلِمَتُ
رَبِّكَ عَلَى الَّذِينَ فَسَقُوا أَنَّهُمْ لَا
يُؤْمِنُونَ ﴿٣٣﴾

31. వారిని అడుగు : 'మీకు ఆకాశం నుండి, భూమి నుండి జీవనోపాధిని ప్రసాదించేవాడెవడు? మీ చెవులపై, కళ్లపై అదుపు అధికారం ఎవరికుంది? ప్రాణం లేని దాన్నుండి ప్రాణమున్న దానిని, ప్రాణమున్న దాని నుండి ప్రాణం లేని దానిని వెలికి తీసేవాడెవడు? సమస్త వ్యవహారాల నిర్వహణకర్త ఎవరు?' **"అల్లాహ్‌యే"** అని వారు వెంటనే సమాధానమిస్తారు. 'మరైతే మీరు (ఆయనకు) భయపడరా?' అని వారిని అడుగు. 32. ఆ అల్లాహ్‌యే మీ నిజపాలకుడు. సత్యదర్శనం అయిన తరువాత మార్గభ్రష్టత తప్ప మరేముంటుంది? మరి మీరు (సత్యాన్ని వదలి) ఎటు కొట్టుకుపోతున్నారు? 33. ఇదే విధంగా వారు విశ్వసించేవారు కారన్న నీ ప్రభువు వాక్కు పొగరుబోతుల విషయంలో సత్యమని రూఢీ అయింది.

---

మనిషికి జీవనోపాధి అవసరం. ఈ ఉపాధి మనిషికి ఎలా లభిస్తుంది? అతనికి జీవనోపాధి సమకూరటంలో విశ్వంలోని సమస్త యంత్రాంగం సహకరిస్తోంది. తద్వారానే భూమండలంపై అతని మనుగడ సంభవమైంది. దైవత్వంలో భాగస్వాములుగా కల్పించబడిన వారుగాని, దేవీ దేవతలుగానీ మనిషి కొరకు ఆహారం సమకూర్చలేవు. ఎందుకంటే ప్రతి కాల్పనిక భాగస్వామి ఏదో ఒక పాక్షిక విభాగానికి మాత్రమే ఆరాధ్యుడుగా వెలుగొందుతున్నాడు. ఒక్కగా నొక్క భాగానికి

దేవుడైన వాడు సమస్త యంత్రాంగంపై అదుపు అజమాయిషీని సాధించి, అనుకున్న పని చేయలేడు.

ఉదాహరణకు: మనిషిలో వినే, చూచే శక్తులున్నాయి. అవి కూడా దేవతల ద్వారా లభించినవి కావు. దేవీ దేవతలకు స్వతహాగా ఈ శక్తులు లేవు. ఒకవేళ ఏ కాల్పనిక దేవునిలోనయినా ఇలాంటి శక్తులున్నా అవి గనక లాక్కోబడితే, వాటిని ఆ దేవుడు తిరిగి పొందలేడు. అలాగే నిర్జీవమైన వస్తువులలో జీవం పోయటం, జీవమున్న వాటిని నిర్జీవంగా చేయటం కాల్పనిక దైవాల వల్ల అయ్యే పని కాదు. మరలాంటప్పుడు ఆ వస్తువులు ఈ చిల్లర దైవాల ద్వారా మనిషికి లభించటం ఎలా సాధ్యం?

మానవుడు మహోన్నతుడైన దైవాన్ని విశ్వసిస్తూ కూడా ఆయన స్థాయికి ఏ మాత్రం శోభించని విషయాలను ఆయనకు ఆపాదించటం కడు విచిత్రం కదూ! దీనికి ప్రధాన కారణం అతనిలో దైవభీతి లేకపోవటమే. దేవుడు తనను నిలదీయడు అని అతను మిథ్యా భావనలను ఏర్పరచుకున్నాడు. ఒక వేళ తన నిలదీత తప్పనిసరి అయినప్పటికీ తనను ఆదుకునే సిఫారసుదారులు ఉన్నారని అతను నమ్ముతున్నాడు – 'భయం' ఒక్కటే మనిషిని 'నిజాయితీపరునిగా' మలుస్తుంది. మనసులో భయము భక్తి లేకుండా పోయినపుడు అతనిని అన్యాయం నుండి అడ్డుకునే వస్తువేదీ ఉండదు. అలాంటి మనిషి తలబిరుసుగా తయారవుతాడు. తలబిరుసు అయిన వాడు సత్యాన్ని ఎన్నటికీ అంగీకరించడు.

34. వారితో అను : 'మీరు కల్పించుకున్న భాగస్వాములలో తొలిసారి సృష్టించిన వాడు, మలిసారి కూడా దానిని పునరావృతం చేసేవాడు ఎవడయినా ఉన్నాడా?' ఇలా అను : అల్లాహ్‌యే తొలిసారి సృష్టిస్తాడు. మలిసారి సృష్టించే వాడు కూడా ఆయనే. మరి మీరు ఎటు తిరిగిపోతున్నారు? 35. వారిని అడుగు: 'మీ భాగస్వాములలో సత్యం వైపు మార్గ దర్శకత్వం వహించేవాడెవడయినా ఉన్నాడా?' చెప్పు: 'అల్లాహ్‌యే సత్యం వైపునకు మార్గదర్శకత్వం వహిస్తాడు.

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّبْدَؤُا
الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ؕ قُلِ اللّٰهُ يَبْدَؤُا
الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ فَاَنّٰى تُؤْفَكُوْنَ ﴿۳۴﴾
قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّهْدِيْۤ اِلَى
الْحَقِّ ؕ قُلِ اللّٰهُ يَهْدِيْ لِلْحَقِّ ؕ اَفَمَنْ
يَّهْدِيْۤ اِلَى الْحَقِّ اَحَقُّ اَنْ يُّتَّبَعَ اَمَّنْ لَّا

يَهِدِّيْٓ اِلَّآ اَنْ يُّهْدٰى ۚ فَمَا لَكُمْ
كَيْفَ تَحْكُمُوْنَ ﴿٣٥﴾ وَمَا يَتَّبِعُ اَكْثَرُهُمْ
اِلَّا ظَنًّا ۭ اِنَّ الظَّنَّ لَا يُغْنِيْ مِنَ الْحَقِّ
شَيْـــًٔا ۭ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ﴿٣٦﴾

అలాంటప్పుడు సత్యం వైపు దర్శకత్వం వహించేవాడు అనుసరణీయుడా? లేక మార్గదర్శకత్వం వహిస్తేనే తప్ప స్వయంగా సన్మార్గం పొందలేనివాడా? మీకేమైపోయింది? మీరు ఎలాంటి నిర్ణయాలు గైకొంటున్నారు?' 36. వారిలో అధికులు కేవలం అనుమానాలను అనుసరిస్తున్నారు? సత్యం విషయంలో అనుమానం ఏ విధంగానూ నిలువజాలదు. వారి చేష్టలన్నీ దైవానికి ఎరుకే.

---

అల్లాహ్‌కు తప్ప ఎవరికయితే దైవత్వపు స్థానం కల్పించబడిందో– అతను మానవుడైనా లేక మానవేతరుడైనా– అతనికి శూన్యం నుండి అస్థిత్వాన్ని ఉనికిలోకి తెచ్చే శక్తిలేదు. ఒక్క అల్లాహ్ మాత్రమే ఈ సృష్టి ప్రక్రియను ముందుకు సాగిస్తాడు. సృష్టించేవాడు అల్లాహ్ అని రూఢీ అయినప్పుడు, దానిని పునరావృతం చేసే శక్తి కూడా ఆయనకే ఉంటుంది. తొలిసారి, మలిసారి కూడా ఉనికిని ప్రసాదించేవాడు అల్లాహ్ అని తెలిసినప్పుడు ఇతరత్రా భాగస్వాముల వైపు మళ్ళటం అర్థం లేని పని. వీళ్ల ద్వారా మనిషికి ఇహలోకంలోగానీ, పరలోకంగానీ ఒరిగేదేమీ ఉండదు.

"అల్లాహ్ సత్యం వైపునకు మార్గదర్శకత్వం వహిస్తాడు"– ఈ విషయం ప్రవక్తల దర్శకత్వం ద్వారా రూఢీ అయింది. దైవప్రవక్తలు ఏ మార్గదర్శకత్వాన్ని దైవమార్గదర్శకత్వమని పేర్కొన్నారో, దేని వైపునకు వారు నడిపించారో అది తిరుగులేని దర్శకత్వం. దీనికి భిన్నంగా 'భాగస్వాములకు' ఈ పరిజ్ఞానం బొత్తిగా లేదు. సత్యమేదో అసత్యమేదో కూడా అవి మనిషికి తెలుపలేవు. ఉదాహరణకు : విగ్రహాలు. అవి స్వయంగా తమ పరిమితుల కారణంగా వేరొకరి మార్గదర్శకత్వంపై ఆధారపడి ఉన్నాయి. అలాంటప్పుడు మనిషన్న వాడు చేయాల్సిందేమిటి? అతను ఒక్కడైన దేవుని వైపునకే మరలాలి గాని కాల్పనిక భాగస్వాముల వైపునకు మరలకూడదు.

షిర్క్ (బహుదైవోపాసన లేక దైవత్వంలో భాగస్వామ్య) వ్యవహారం నిజ జ్ఞానంపై ఆధారపడి లేదు. అది వట్టి కల్పనలపై, అంచనాలపైనే ఆధారభూతమై ఉంది. కొందరు ప్రముఖుల గురించి నిరాధారంగా అభిప్రాయం ఏర్పరచుకోవటం జరిగింది. వారికి దైవిక గుణాలు ఉన్నాయని. నిజానికి ఇంత గొప్ప అభిప్రాయం వాస్తవంగా జ్ఞానం ఆధారంగానే ఏర్పరచుకోబడాలిగాని కాకి లెక్కల ఆధారంగా కాదు.

وَمَا كَانَ هَٰذَا الْقُرْآنُ أَن يُفْتَرَىٰ مِن
دُونِ اللَّهِ وَلَٰكِن تَصْدِيقَ الَّذِي بَيْنَ
يَدَيْهِ وَتَفْصِيلَ الْكِتَابِ لَا رَيْبَ فِيهِ
مِن رَّبِّ الْعَالَمِينَ ﴿٣٧﴾ أَمْ يَقُولُونَ
افْتَرَاهُ ۖ قُلْ فَأْتُوا بِسُورَةٍ مِّثْلِهِ وَ
ادْعُوا مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ
إِن كُنتُمْ صَادِقِينَ ﴿٣٨﴾ بَلْ كَذَّبُوا بِمَا لَمْ
يُحِيطُوا بِعِلْمِهِ وَلَمَّا يَأْتِهِمْ تَأْوِيلُهُ ۚ
كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۖ فَانظُرْ
كَيْفَ كَانَ عَاقِبَةُ الظَّالِمِينَ ﴿٣٩﴾

37. ఈ ఖుర్ఆన్ దేవుడు తప్ప మరొకరి ద్వారా చేయతరం కాదు. పైగా ఇది తనకు పూర్వం ఉన్న భవిష్యవాణులను సత్యమని ధ్రువపరిచేది. గ్రంథానికి విపులీకరణ వంటిది. ఇది లోకేశ్వరుని తరఫున ఉందన్న విషయంలో మీమాంసకు తావే లేదు. 38. ఏమిటీ, 'ఇతనే (ప్రవక్తే) దీనిని కల్పించు కున్నాడ'ని వారంటున్నారా? వారికి చెప్పు: 'మీరు దీనిని పోలిన ఒక్క సూరా నయినా (రచించి) తీసుకురండి. మీరు గనక సత్యవంతులే అయితే అల్లాహ్ తప్ప ఎవరెవరిని పిలుచుకుంటారో పిలుచుకోండి.' 39. పైగా, వారు తమ జ్ఞాన పరిధిలో లేని విషయాన్ని, తమపై తేటతెల్లం కాని యదార్థాన్ని అసత్య మని త్రోసిపుచ్చుతున్నారు. వీరికి పూర్వం గడచినవారు కూడా ఇలాగే త్రోసిపుచ్చారు. మరి దుర్మార్గులకు పట్టిన దుర్గతి ఎటువంటిదో చూడు!

---

ఖుర్ఆన్ తనకు తానేసాటి. దాని వాక్కు విలక్షణమైనది. దాని శైలి అనితర సాధ్యమైనది. ఖుర్ఆన్ మానవ రచన కాదని చెప్పటానికి ఇదొక్కటి చాలు. ఒకవేళ ఇది మానవ రచన అయి ఉంటే నిశ్చయంగా ఇతర మనుషులు కూడా అలాంటి వాక్కును రచించగలిగేవారు.

ఒకవేళ ఏ వ్యక్తి అయినా 'ఖుర్ఆన్ మానవ రచనే' అని అంటే, అతను తన సవాలును సత్యమని క్రియాత్మకంగా నిరూపించుకోవాలి. ఈ లక్ష్యం కోసం అతను తన వంతు కృషి చేయటంతోపాటు ఇతరుల సహాయం కూడా పొందవచ్చు. పూర్తి గ్రంథం కాకపోయినా అటువంటి ఒక అధ్యాయమైనా తయారు చేయవచ్చు. ఖుర్ఆన్ యొక్క ఈ సవాలును ఇంతవరకూ ఎవరూ క్రియాత్మకంగా నిరూపించుకోలేక పోయారు.

40. వారిలో కొందరు ఖుర్‌ఆన్‌ను విశ్వసించేవారూ ఉన్నారు. విశ్వసించని వారు కూడా ఉన్నారు. విచ్ఛిన్నకారు లెవరో నీ ప్రభువుకు బాగా తెలుసు. 41. ఒకవేళ వారు నిన్ను అసత్యవాదిగా చిత్రీకరిస్తే, వారికి ఇలా చెప్పేయి : 'నా కర్మలు నాకు. మీ కర్మలు మీకు. నా కర్మల బాధ్యత మీపై లేదు. మీ కర్మల బాధ్యత నాపై లేదు.' 42. వారిలో నీ మాటలను చెవియొగ్గి వినేవారు కూడా కొందరున్నారు. ఏమిటి, బొత్తిగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నించని చెవిటి వారికి నీవు వినిపిస్తావా? 43. వారిలో మరికొందరున్నారు. వారు నిన్ను ఆసక్తితో గమనిస్తూ ఉంటారు. (కాని అది వారి నటన మాత్రమే). మరైతే నీవు కానరాని అంధులకు మార్గం చూపగలవా? 44. దేవుడు తన జనులకు రవంత అన్యాయం కూడా చేయడు. కాని జనులే తమ ఆత్మ లపై అన్యాయానికి ఒడిగడుతున్నారు.

وَمِنْهُمْ مَنْ يُؤْمِنُ بِهٖ وَمِنْهُمْ مَنْ لَا
يُؤْمِنُ بِهٖ ۚ وَرَبُّكَ اَعْلَمُ بِالْمُفْسِدِيْنَ ﴿٤٠﴾
وَاِنْ كَذَّبُوْكَ فَقُلْ لِّيْ عَمَلِيْ وَلَكُمْ
عَمَلُكُمْ ۚ اَنْتُمْ بَرِيْٓـُٔوْنَ مِمَّآ اَعْمَلُ وَ
اَنَا بَرِيْٓءٌ مِّمَّا تَعْمَلُوْنَ ﴿٤١﴾ وَمِنْهُمْ
مَّنْ يَّسْتَمِعُوْنَ اِلَيْكَ ۚ اَفَاَنْتَ تُسْمِعُ
الصُّمَّ وَلَوْ كَانُوْا لَا يَعْقِلُوْنَ ﴿٤٢﴾ وَمِنْهُمْ
مَّنْ يَّنْظُرُ اِلَيْكَ ۚ اَفَاَنْتَ تَهْدِى
الْعُمْىَ وَلَوْ كَانُوْا لَا يُبْصِرُوْنَ ﴿٤٣﴾ اِنَّ
اللّٰهَ لَا يَظْلِمُ النَّاسَ شَيْـًٔا وَّلٰكِنَّ النَّاسَ
اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿٤٤﴾

---

40–44 విశ్వసించని వారు దేవుని దృష్టిలో కల్లోల జనకులు, ఎందుకంటే ఎవరయినాసరే తమలోని సహజత్వాన్ని చెరిపి వేసినప్పుడే సత్యాన్ని త్రోసి పుచ్చే దుస్సాహసం జనిస్తుంది. అలాంటి వ్యక్తి తన అంతరాత్మ ప్రబోధాన్ని అణచిపెడతాడు. అతను తనలోని ఆలోచించే శక్తిని వినియోగం చేసుకోడు. అతను స్పష్టమయిన నిదర్శనాలను కూడా కల్లబొల్లి కబుర్లతో దాటవేస్తాడు. అతను విని కూడా విననట్లుగా నటిస్తాడు. అతను అర్థం చేసుకుని కూడా అర్థమవనట్లే అభినయం చేస్తాడు. అతను సత్యానికి ప్రతిగా తన దురభిమానానికి, స్వప్రయోజనాలకు పెద్ద పీట వేస్తాడు.

వాదోపవాదాలకు దిగిన వారు ఆఖరి క్షణం వరకూ వాదిస్తూనే ఉంటారు. "నా వ్యవహారం నాకు. మీ వ్యవహారం మీకు" – ఇలాంటి వాక్యం ఎదుటి వారికి మన ఓటమిలా అగుపిస్తుంది. కాని సత్యసందేశహరుడు జయాపజయాల భావనకు

అతీతంగా పని చేస్తాడు. ఎందుకంటే సంబోధితుడు (ఆహూతుడు) వితండవాదనకు దిగినప్పుడు, అతనితో సుదీర్ఘంగా చర్చించి లాభం లేదనుకుని, అతన్నుండి వేరైపోతాడు. అతని వ్యవహారాన్ని అల్లాహ్‌కే వదలిపెడతాడు.

సత్యాన్ని అంగీకరించిన వారిలో ఒక వర్గం వారు మొదటి నుండే తమ తిరస్కారవైఖరిని ప్రకటిస్తారు. కాని అతి తెలివిని ప్రదర్శించేవారు కూడా కొంద రుంటారు. వారు విషయాన్ని చాలా శ్రద్ధగా వింటున్నట్లు నటిస్తారు. కాని వారి మనసుల్లో ఉన్నదొకటి, వారు చేసేది మరొకటి. సత్యాన్ని గ్రహించాలన్న కాంక్ష వారి ఆంతర్యంలో ఏ కోశానా ఉండదు. ఇలాంటి వారి వాలకాన్ని చూసి సత్యసందేశ ప్రదాత మంచిని ఆశిస్తాడు. వారు సత్యానికి చాలా చేరువలో ఉన్నారని అనుకుంటాడు. కాని దేవుని దృష్టిలో వారు చెవులుండి కూడా వినలేని బధిరులు. కళ్లుండి కూడా చూడలేని అంధులు. ఇలాంటి వారికి దేవుని తరఫున సత్యాన్ని స్వీకరించే సద్బుద్ధి లభించదు.

దేవుడు మనిషికి అత్యుత్తమమయిన శక్తిసామర్థ్యాలను ప్రసాదించాడు. అతను గనక ఆ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుంటే మార్గవిహీనుడయ్యే ప్రసక్తే ఉండదు. కాని మానవుడు తనకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దుర్వినియోగ పర్చుకుంటాడు. అతను అనుచితమైన రీతిలో గర్వాహంకారం ప్రదర్శిస్తాడు. ఎందుకంటే అతను దైవ ప్రణాళికను అర్థం చేసుకోలేదు. తనను పరీక్షించటానికి యివ్వబడిన వస్తువును తన హక్కుగా భావించాడు.

45. దేవుడు వారిని సమావేశపరిచే రోజున, దినములో ఒక గడియ కాలం కన్నా ఎక్కువ సేపు ప్రపంచంలో గడప లేదని వారికి అనిపిస్తుంది. వారు పర స్పరం గుర్తుపడతారు. దేవునితో సమా వేశమవటాన్ని త్రోసిపుచ్చిన వారు ముమ్మాటికీ నష్టపోయారు. వారు సన్మార్గానికి రాలేదు. 46. మేము వారికి వాగ్దానం చేసిన దానిలో ఏ కాస్త భాగాన్ని నీకు చూపించినా లేక (అంతకు ముందే) నీకు మరణ మొసగినా – వారు మరలి రావలసింది మాత్రం మా

وَيَوْمَ يَحْشُرُهُمْ كَاَنْ لَّمْ يَلْبَثُوْٓا اِلَّا
سَاعَةً مِّنَ النَّهَارِ يَتَعَارَفُوْنَ
بَيْنَهُمْ ۭ قَدْ خَسِرَ الَّذِيْنَ كَذَّبُوْا
بِلِقَاۗءِ اللّٰهِ وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ۝۴۵ وَ
اِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِيْ نَعِدُهُمْ اَوْ
نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ اللّٰهُ
شَهِيْدٌ عَلٰي مَا يَفْعَلُوْنَ ۝۴۶ وَلِكُلِّ اُمَّةٍ

رَسُولٌ ۚ فَإِذَا جَاءَ رَسُولُهُمْ قُضِيَ
بَيْنَهُمْ بِالْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُونَ ⑰

వద్దకే కదా! ఇక వారి చేష్టలన్నింటికీ దేవుడు సాక్షిగా ఉన్నాడు. 47. ప్రతి సముదాయానికీ ఒక ప్రవక్త ఉన్నాడు. వారి ప్రవక్త వారి వద్దకు వచ్చేసినపుడు వారి మధ్య న్యాయబద్ధంగా తీర్పు చేయ బడుతుంది. వారికెలాంటి అన్యాయం జరగదు.

---

నేడు పరలోకం మనిషి కళ్ళెదుట లేదు. నేడు చూచేవాడొకడు దానిని ఊహాత్మకంగానే చూడాల్సి వస్తుంది. అందువల్ల పరలోకం విషయంలో చిత్తశుద్ధిలేని వ్యక్తికి పరలోకం సుదూర విషయం అనిపిస్తుంది. అయితే పరలోకం అన్నిటికన్నా పెద్ద వాస్తవంగా మనిషిపై విరుచుకుపడినప్పుడు, అతడు దానిని దాని నిజరూపంలో వీక్షించినప్పుడు అతని తల పొగరు కాస్తా దిగిపోతుంది. ప్రపంచంలోని ఏ ఆకర్షణ లను చూసుకుని నిర్లక్ష్యవైఖరి అవలంచించాడో అవన్నీ అతనికి క్షణికమైనవిగా అనిపిస్తాయి.

పరలోకం అనేది ఏదో మనకు అపరిచితమైన లోకంలో నెలకొనదు. అది మనకు సుపరిచితమైన లోకంలోనే సంభవిస్తుంది. అతను ఇంతకు ముందు ఏ వాతావరణంలో సత్యాన్ని తృణీకరించాడో అదే వాతావరణంలో నిలదీయబడతాడు. ఎవరిని చూసుకుని ప్రపంచంలో చెలరేగిపోయేవాడో వారి మధ్యనే అతను పరలోకంలో లేపబడతాడు. కాని ఆనాడు వారు అతనికి ఏ విధంగానూ పనికి రారు. అతను జరిగినదంతా నెమరువేసుకుంటాడు. అంతా నిన్న మొన్ననే జరిగినట్లుగా ఊహించుకుంటాడు.

ఆహ్వానకుడికి – ఆహూతునికి (సందేశ ప్రదాతకీ– సంబోధితునికి) మధ్య గల వ్యవహారం నింగి క్రింద సంభవించే వ్యవహారాలన్నింటిలోకీ అత్యంత సున్నితమైనది. సందేశప్రదాత అనేవాడు నిజంగా సత్యాన్ని తీసుకుని నిలబడిన వాడైతే అతను ఈ ప్రపంచంలో దేవుని ప్రతినిధి. అతన్ని అంగీకరించటం దైవాన్ని అంగీకరించటం వంటిది. అతన్ని నిరాకరించటం దైవాన్ని నిరాకరించటం వంటిది. ఇలాంటి ఒక సంఘటనకు పరిణామం లేకుండా ఉండదు. సత్యసందేశహరుడు ప్రభవించిన తరువాత, అతని నోట జాలువారే దివ్యవాక్కు ముందు జనులంతా అవాక్కవటం అవశ్యం. అసత్యంపై సత్యానికి లభించిన తొలి విజయమది. రెండవ విజయం పరలోకంలో లభిస్తుంది. అప్పుడు ప్రవక్త వ్యతిరేకులు దైవాజ్ఞతో అతని ముందు నిస్సహాయులై నిలబడతారు.

48. 'ఇంతకీ ఆ వాగ్దానం ఎప్పుడు
పూర్తవుతుందో! మీరు సత్యసంధులే
అయితే(చెప్పండి)!' అని వారంటున్నారు.
49. వారితో అను : 'దైవచిత్తమయితే
తప్ప నేను నా స్వయానికి కూడా
ఎలాంటి మంచీ చెడులు చేసుకోలేను.
ప్రతి సముదాయానికి ఒక గడియ
ఉంది. ఆ గడియ వచ్చేసినపుడు అది
ఒక్క క్షణం వెనకా ముందూ అవదు.
50. వారిని అడుగు: 'చెప్పండి! దైవశిక్ష
మీపై రాత్రికి రాత్రే విరుచుకుపడినా
లేదా పగటివేళ వచ్చిపడినా దానికంటే
ముందు అపరాధులు ఏం చేసుకుంటా
రట!? 51. ఏమిటి, అది సంభవించి
నపుడే దానిని నమ్ముతారా? ఇప్పుడా
ఒప్పుకునేది? దీనికోసం మహా ఆత్రం
చేశారు కదా!' 52. తర్వాత దుర్వర్తను
లతో ఇలా అనబడుతుంది : 'ఇప్పుడు
శాశ్వతంగా ఉండే శిక్షను రుచిచూడండి.
మీరు సముపార్జించుకున్న దాని ప్రతి
ఫలం తప్ప వేరొకటి మీకు దొరుకునా?'

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ
صَادِقِينَ ﴿٤٨﴾ قُل لَّا أَمْلِكُ لِنَفْسِي ضَرًّا
وَلَا نَفْعًا إِلَّا مَا شَاءَ اللَّهُ ۗ لِكُلِّ أُمَّةٍ
أَجَلٌ ۚ إِذَا جَاءَ أَجَلُهُمْ فَلَا
يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا
يَسْتَقْدِمُونَ ﴿٤٩﴾ قُلْ أَرَأَيْتُمْ إِنْ
أَتَاكُمْ عَذَابُهُ بَيَاتًا أَوْ نَهَارًا مَّاذَا
يَسْتَعْجِلُ مِنْهُ الْمُجْرِمُونَ ﴿٥٠﴾ أَثُمَّ إِذَا
مَا وَقَعَ آمَنتُم بِهِ ۚ آلْآنَ وَقَدْ كُنتُم بِهِ
تَسْتَعْجِلُونَ ﴿٥١﴾ ثُمَّ قِيلَ لِلَّذِينَ ظَلَمُوا
ذُوقُوا عَذَابَ الْخُلْدِ هَلْ تُجْزَوْنَ
إِلَّا بِمَا كُنتُمْ تَكْسِبُونَ ﴿٥٢﴾

---

మానవుడు ప్రస్తుత ప్రపంచంలో తనను స్వతంత్రునిగా కనుగొంటాడు. తానేం చేసినా తనను నిలువరించే వారు లేరనుకుంటాడు. తనను శిక్షించే వారు కూడా లేరని తలపోస్తాడు. పరిస్థితుల ఈ స్వరూపమే అతన్ని పరధ్యానంలో పడ వేస్తుంది. కడకు దైవసందేశహరుడు అతన్ని అతని చేష్టల గురించి హెచ్చరించినప్పుడు కూడా అతను దైవ సందేశహరుణ్ణి పరిహసిస్తాడు– మా తలబిరుసుతనంపై నీవు బెదిరించే శిక్ష ఇంతకీ ఎప్పుడొస్తుందీ!? అని వెటకారంగా అడుగుతాడు.

ఈ రకమయిన మాటలకు కారణం మూర్ఖత్వం తప్ప మరొకటి కాదు. ఎందుకంటే ఈ నిలదీత దైవసందేశహరుని తరఫున కాదు, దేవుని తరఫున జరుగుతుంది. అయితే తన విధానం తొందరపడే విధానం కాదని దేవుడు అనుక్షణం ఈ లోకంలో చాటి చెబుతూనే ఉన్నాడు.

నావకు రంధ్రం ఉన్నప్పటికీ నావికుడు లక్ష్యపెట్టకుండా తన నావను సముద్రంలో నడిపితే ప్రకృతి శాసనం ప్రకారం అది సముద్రంలో మునిగిపోతుంది. కాని ఆ నావ వెంటనే మునగదు, దైవసంప్రదాయం ప్రకారం నిర్ధారిత సమయానికే ముంపుకు గురవుతుంది. ఈ రకమయిన దృష్టాంతాలు లోకంలో సర్వవ్యాప్తమై ఉన్నాయి. అవి మనిషికి దైవసంప్రదాయం గురించి ఎరుక పరుస్తున్నాయి. కాని అతనేమనుకుంటున్నాడో తెలుసా? ఒకవేళ నేను చేసే పనులపై దైవశిక్ష ఉంటే, ఆ శిక్ష తొందరగా ఎందుకు రాదు? అని పెడసరి ప్రశ్న వేస్తున్నాడు. ఎందుకంటే మనిషి దేవుని పట్టు విషయంలో గంభీరంగా ఆలోచించటం లేదు.

భూకంపాలు, వరదలు, తుఫానులు దైవికమయిన వైపరీత్యాలు. ఈ వైపరీత్యాలు చాటి చెప్పేదేమిటి? ఈ వ్యవహారం దైవానికి– మనిషికి మధ్య ఉన్నప్పుడు నిర్ణయాధికారం దైవానికే ఉంటుంది. కాని మనిషి ఈ కోణం నుంచి ఆలోచించడు. దైవశాసనం (దేవుని చర్య) వెంటనే అమలులోకి రావటం లేదు కదా! అనుకుంటాడు. అందుకే అజాగ్రత్తకు లోనవుతాడు. కాని దైవనిర్ణయం అమలు పరచబడినప్పుడు మనిషి నిస్సహాయుడై అన్నీ అంగీకరిస్తాడు. కాని ఆ సమయంలో అంగీకరించి లాభమేమీ ఉండదు. ఎందుకంటే అది ఫలితం అనుభవించే సమయమై ఉంటుంది, ఆచరించే సమయం కాదు.

وَيَسْتَنْۢبِـُٔوْنَكَ اَحَقٌّ هُوَ ؕ قُلْ اِيْ
وَرَبِّيْۤ اِنَّهٗ لَحَقٌّ ؕ وَمَاۤ اَنْتُمْ
بِمُعْجِزِيْنَ ۝ وَلَوْ اَنَّ لِكُلِّ نَفْسٍ ظَلَمَتْ
مَا فِي الْاَرْضِ لَافْتَدَتْ بِهٖ ؕ وَاَسَرُّوا
النَّدَامَةَ لَمَّا رَاَوُا الْعَذَابَ ۚ وَقُضِيَ
بَيْنَهُمْ بِالْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُوْنَ ۝
اَلَاۤ اِنَّ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ؕ اَلَاۤ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ

53. 'ఇది నిజమేనా?' అని వారు నిన్ను అడుగుతున్నారు. వారికి చెప్పు: 'అవును. నా ప్రభువు తోడుగా! ఇది నిజం. దానిని నిలువరించే శక్తి మీలో లేదు.' 54. తన ఆత్మకు అన్యాయం చేసుకున్న ప్రతి వ్యక్తీ తన వద్ద భూమి నిండిపోయేంత ధనం ఉన్నా, దాన్నంతటినీ పరిహారంగా ఇచ్చి తాను మాత్రం విముక్తి పొందాలనుకుంటాడు. వారు ఆ శిక్షను చూసుకున్నప్పుడు తమ మనసులోనే పశ్చాత్తాప పడతారు. దరిమిలా వారి మధ్య న్యాయ సమ్మతంగా తీర్పు చేయబడుతుంది. వారికెట్టి అన్యాయం జరగదు. 55. గుర్తుంచుకోండి! భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం అల్లాహ్‌దే. వినండి! దేవుని

وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٥٥﴾ هُوَ يُحْيٖ
وَيُمِيْتُ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٥٦﴾

వాగ్దానం సత్యం. కాని చాలామంది దీనిని తెలుసుకోరు. 56. ప్రాణం పోసే వాడు, ప్రాణాలు తీసేవాడు ఆయనే. ఆయన వైపునకే మీరంతా మరలించ బడతారు.

---

అంతిమ దైవప్రవక్త (సఅసం) అరబ్బులనుద్దేశించి, మీరు గనక మిమ్మల్ని సంస్కరించుకోకపోతే పరలోక శిక్ష మిమ్మల్ని చుట్టుకుంటుందని హెచ్చరించారు. దీనికి సమాధానంగా అరబ్బులు ఆయన్ని పరిహసించారు. అంటే వారికి పరలోకంపై నమ్మకం లేకకాదు. కాకపోతే వారు ఇస్లాం ప్రవక్త (సఅసం) మాటకు విలువ ఇవ్వదలచలేదు. ఎందుకంటే వారి దృష్టిలో అప్పటికి అంతిమ దైవప్రవక్త (స) ఔన్నత్యం చరిత్ర ప్రసిద్ధిగాంచినది కాదు. వారి దృష్టిలో ఆయన(స) ఒక మామూలు మనిషి మాత్రమే. అలాంటి ఒక మామూలు మనిషి మాట వినకపోయినంతమాత్రాన తమపై దేవుని శిక్ష ఎలా విరుచుకుపడగలదు? అన్నది వారి ధోరణి. వారికి దైవంపై గానీ, పరలోకంపై గానీ సందేహం లేదు, వారి సందేహమల్లా ఆయన (స) దైవప్రవక్త కావటంపైనే.

మనిషి ఒక సున్నిత మనస్కుడు. అతను కష్టాలకు ఓర్చుకోడు. ప్రపంచంలో శిక్ష ఎదురుపడనంతవరకూ అతను సత్యాన్ని పరిహసిస్తూ ఉంటాడు. దానిని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తాడు. కాని పరలోక శిక్షను చూసుకోగానే అతని కంటికి ప్రతిదీ అధమంగానే కానవస్తుంది. తన దగ్గర సమస్త ప్రపంచ ధనరాసులు ఉన్నా ఆ శిక్ష ముందు చాలా అల్పమైన వస్తువే అనిపిస్తుంది. ఈ సమస్తాన్నీ ఇచ్చేసి శిక్ష నుండి బయటపడితే చాలనుకుంటాడు.

అయితే పరలోక వ్యవహారం వర్తక వ్యవహారం కాదు. చేసుకున్న దానిని అనుభవించే వ్యవహారమది. జీవన్మరణాలకు సంబంధించి దైవప్రణాళికలో ఇది అనివార్య అంశం. దేవుని న్యాయం వాంఛించే పరిణామమది. కనుక అది జరిగి తీరుతుంది.

అది రావటంలో కొంత సమయం పడుతుంది. పరీక్షా గడువు ముగిసినంతనే సమస్త మానవులు దైవసమక్షంలో అంతిమ తీర్పు వినేందుకు హాజరుపరచబడతారు.

يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَتْكُمْ مَّوْعِظَةٌ
مِّنْ رَّبِّكُمْ وَشِفَآءٌ لِّمَا فِي الصُّدُوْرِ ۙ وَ

57. ప్రజలారా! మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి హితోపదేశం వచ్చేసింది. అంతర్యాలలో తిష్ఠవేసిన వాటికి (వ్యాధులకు) అది నివారిణి (షిఫా).

هُدًى وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ﴿٥٧﴾ قُلْ
بِفَضْلِ اللّٰهِ وَ بِرَحْمَتِهٖ فَبِذٰلِكَ
فَلْيَفْرَحُوْا ۭ هُوَ خَيْرٌ مِّمَّا يَجْمَعُوْنَ ﴿٥٨﴾
قُلْ اَرَءَيْتُمْ مَّآ اَنْزَلَ اللّٰهُ لَكُمْ مِّنْ
رِّزْقٍ فَجَعَلْتُمْ مِّنْهُ حَرَامًا وَّ حَلٰلًا ۭ
قُلْ آٰللّٰهُ اَذِنَ لَكُمْ اَمْ عَلَى اللّٰهِ
تَفْتَرُوْنَ ﴿٥٩﴾ وَ مَا ظَنُّ الَّذِيْنَ
يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ يَوْمَ
الْقِيٰمَةِ ۭ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى
النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَشْكُرُوْنَ ﴿٦٠﴾ ع

విశ్వసించిన వారికి మార్గదర్శనం, కారుణ్యం. 58. వారితో అను: 'ఇది దైవానుగ్రహం. దైవ కారుణ్యం. ఇందుకు గాను ప్రజలు సంబరపడాలి. వారు కూడబెట్టే దానికంటే ఇది ఎంతో మేలైనది.' 59. వారిని అడుగు : 'మీరే చెప్పండి– దేవుడు మీ కోసం అవతరింప జేసిన జీవనోపాధిలో నుండి మీరంతట మీరే కొన్నింటిని అధర్మంగానూ, కొన్నిం టిని ధర్మసమ్మతంగానూ ఖరారు చేసు కున్నారు (ఇది ధర్మమేనా)?' వారిని అడుగు: 'ఏమిటి, ఈ మేరకు దేవుడు గాని మీకు ఆజ్ఞాపించాడా? లేక మీకుగా మీరే దేవునికి అసత్యాన్ని ఆపాదిస్తు న్నారా? 60. దైవానికి అసత్యాన్ని ఆపాదించేవారు ప్రళయదినం గురించి ఏమనుకుంటున్నారు? నిశ్చయంగా దేవుడు జనుల యెడల గొప్ప అనుగ్రహ శీలి. కాని చాలామంది కృతజ్ఞతాపూర్వ కంగా మసలుకోరు.

---

మానవుడు ఓ మానసిక జీవి. మనోమయ భావాలు సజావుగా ఉంటే అతను బాగుంటాడు. మనోమయ భావాలు చెడితే అతను కూడా అస్వస్థతకు లోనవుతాడు. దైవగ్రంథం రూపంలో అవతరించిన మార్గదర్శకత్వం మానవుని పాలిట నిలువెల్లా కారుణ్యం. అందులో మానవుని కొరకు గొప్ప హితోపదేశం ఉంది. అయితే ఈ హితోపదేశాన్ని పొందటానికి మనిషి తనలోని సహజ భావనను కోల్పోకుండా ఉండాలి. తనలోని సహజ భావనను, అంతఃశక్తిని చెడగొట్టిన వాని కొరకు దైవోపదేశం ప్రభావవంతం కాజాలదు.

ప్రస్తుత ప్రపంచంలోని వస్తువులు, దాని తళుకు బెళుకులు మనిషికి 'నగదు' రూపంలో ఉంటాయి. మనిషి అనుక్షణం వాటి రుచులను, అందాలను ఆస్వాదించదలచుకుంటాడు. దీనికి ప్రతిగా పరలోక అనుగ్రహాలు 'వాగ్దానం' రూపంలో ఉంటాయి. మనిషి వాటి గురించి కేవలం వింటాడు. వాటిని అనుభ

వించాడు. ఈ కారణంగానే ప్రపంచంలోని అత్యధిక మంది 'నగదు' వస్తువులపై విరుచుకుపడుతుంటారు. కాని లోతుగా ఆలోచించేవాడు దేవుడు తన కొరకు మార్గదర్శినిని అవతరింపజేసి తన కోసం శాశ్వతమయిన అనుగ్రహభాగ్యాల ద్వారం తెరిచాడని సంతోషిస్తాడు.

దేవుడు మానవునికి ప్రసాదించినదంతా– అది వ్యవసాయోత్పత్తుల రూపంలోనయినా, వేరితర రూపంలోనయినా– అదంతా జీవనోపాధియే. మనిషి గనక ఆ వస్తువులను దైవప్రసాదితంగా భావించి, వాటిని దేవుడు సూచించిన పద్ధతి ప్రకారం ఉపయోగించుకున్నట్లయితే అతనిలో దేవునిపట్ల కృతజ్ఞతాభావం జనిస్తుంది. కాని షైతాన్‌కు ఇది గిట్టదు. ఈ 'ఉపాధి'ని ఉపయోగించే సమయంలో మనిషికి దేవుడు జ్ఞాపకం రాకుండా చేయాలి, దేవుని బదులు ఇతరత్రా విషయాలు జ్ఞప్తికి తేవాలి– ఇదీ షైతాన్ ఎత్తుగడ! ప్రాచీన కాలంలో షైతాన్ కాల్పనిక దేవీదేవతల ఆచారాలను నిర్ధారించాడు. మనిషి ఆ దేవతలను తలచుకుని నిజదైవాన్ని మరచిపోవాలన్నది దీని అంతరార్థం. వర్తమాన కాలంలో కూడా షైతాన్ తన మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నాడు. దైవప్రసాదితమయిన అనేక వస్తువుల గురించి షైతాన్ భౌతిక కారకాల ద్వారా లభించే వస్తువులుగా చిత్రీకరించి ఆధునిక మానవుణ్ణి బోల్తా కొట్టిస్తున్నాడు.

61. (ప్రవక్తా!) నీవు ఏ స్థితిలో ఉన్నా, ఖుర్‌ఆన్‌లోని ఏ భాగాన్ని నీవు పఠించినా, (ప్రజలారా!) మీరు ఏ పనిలో నిమగ్నులై ఉన్నా, మేము మీపై సాక్షిగా ఉంటాము – భూమ్యాకాశాలలో ఉన్న అణువంత వస్తువు అయినా– దానికంటే చిన్నదయినాసరే, దానికంటే పెద్దదయినా సరే – నీ ప్రభువు నుండి దాగి లేదు. అదొక స్పష్టమయిన గ్రంథంలో నమోదై ఉంది. 62. వినండి! దేవునికి ప్రియతములైన వారికి ఎలాంటి భయంగానీ, దుఃఖంగానీ ఉండదు. 63. వారు విశ్వాసులై, భయభక్తులు కలవారై ఉంటారు. 64. వారికి ఇహలోక జీవితంలోనూ, పరలోక జీవితంలోనూ శుభవార్త కలదు.దేవుని మాటల్లో

وَمَا تَكُوْنُ فِيْ شَاْنٍ وَّمَا تَتْلُوْا مِنْهُ
مِنْ قُرْاٰنٍ وَّلَا تَعْمَلُوْنَ مِنْ عَمَلٍ اِلَّا
كُنَّا عَلَيْكُمْ شُهُوْدًا اِذْ تُفِيْضُوْنَ فِيْهِ ؕ
وَمَا يَعْزُبُ عَنْ رَّبِّكَ مِنْ مِّثْقَالِ
ذَرَّةٍ فِي الْاَرْضِ وَلَا فِي السَّمَآءِ وَلَآ
اَصْغَرَ مِنْ ذٰلِكَ وَلَآ اَكْبَرَ اِلَّا فِيْ
كِتٰبٍ مُّبِيْنٍ ۝ اَلَآ اِنَّ اَوْلِيَآءَ اللّٰهِ لَا
خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝
الَّذِيْنَ اٰمَنُوْا وَكَانُوْا يَتَّقُوْنَ ۝ لَهُمُ
الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي

الْاٰخِرَةِ ؕ لَا تَبْدِيْلَ لِكَلِمٰتِ اللّٰهِ ؕ
ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ۞ وَلَا يَحْزُنْكَ
قَوْلُهُمْ ۘ اِنَّ الْعِزَّةَ لِلّٰهِ جَمِيْعًا ؕ هُوَ
السَّمِيْعُ الْعَلِيْمُ ۞

ఎలాంటి పరివర్తన ఉండదు. ఇదే అసలు గొప్ప విజయం. 65. (ఓ ప్రవక్తా!) వారి మాటలకు నీవు ఆవేదన చెందకు. నిశ్చయంగా సర్వాధిపత్యం దైవానికే చెందుతుంది. ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.

దైవసందేశ కార్యం ఈ లోకంలోని కార్యాలన్నింటిలోకీ క్లిష్టతరమైనది. సందేశ ప్రదాత తన అస్తిత్వాన్నంతటినీ సందేశ కార్యానికి వెచ్చిస్తాడు. ఆ తరువాతే అతను ఏదేని ఒక సందేశం వైపు ఆహ్వానించేవాడవుతాడు. ఆహూతుల తరఫున ఎదురయ్యే వ్యతిరేకతల దశ మరింత కఠినమైనదై ఉంటుంది.

సందేశహరుడు దైవధర్మాన్ని స్వచ్ఛమయిన రూపంలో సమర్పించినప్పుడు కాల్పనిక ధర్మాన్ని దైవధర్మంగా చెప్పుకునేవారు లేదా ధార్మికరంగానికి నేతృత్వం వహిస్తున్నవారు బెదిరిపోతారు. వారంతా కలసి సందేశహరుణ్ణి ఓడించేందుకు ప్రయత్నిస్తారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కుట్రలు పన్నుతారు. కఠిన చర్యలకు సిద్ధమవుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి పనిని తమ కోసం ధర్మబద్ధం అనుకుంటారు. ప్రస్తుత ప్రపంచంలో వారికి లభించిన స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకుంటూ సందేశప్రదాతకు వ్యతిరేకంగా చేయాలనకున్నదంతా చేసేస్తారు. పరిస్థితి ఎలా తయారవుతుందంటే ఆధారాలు నిదర్శనాల శక్తి అంతా ఒక వైపున ఉండగా, భౌతిక శక్తులన్నీ మరో వైపున ఉంటాయి.

పరిస్థితుల ఈ స్వరూపం నిశ్చయంగా చాలా కఠినమైనది. ఎందుకంటే సత్యవ్యతిరేకులంతా ఒక పక్షాన నిలబడతారు. వారి ఆత్మవిశ్వాసం పెరుగుతూ పోతుంది. వారు విజయహాసం చేస్తుంటారు. మరో వైపున సత్యసందేశ ప్రదాత ఆలోచనలు మరో విధంగా ఉంటాయి. ఏమిటి, దేవుడు ఈ వ్యవహారంలో తటస్థంగా ఉండిపోయాడా? ఆయన నన్ను సత్యాసత్యాల రంగంలో దించి తను మాత్రం తప్పుకున్నాడా!? అన్న సంశయం కలుగుతుంటుంది.

కాని అలా జరగదు. దేవుడు సత్యానికి అండగా ఉండకపోవటం అనేది అసంభవం. వ్యతిరేకుల వద్ద ఎలాంటి ఆధారం లేకపోవటం, ఆధారాల బలమంతా సందేశప్రదాత పక్షాన ఉండటం ఒక్కటి చాలు– దేవుడు అతనికి తోడుగా ఉన్నాడన టానికి! ఆధారాలు ఉన్నవాని వెంట దేవుడున్నాడు. ఎందుకంటే ఆధారం (నిదర్శనం) ప్రస్తుత ప్రపంచంలో దేవుని ప్రతినిధి వంటిది.... దేవుని నిజమయిన సందేశ ప్రదాతల వర్గం దేవుని ప్రియతముల వర్గం. దేవుడు వారికి పరలోకంలో అత్యుత్తమ జీవితం లభిస్తుందని శుభవార్త అందజేస్తున్నాడు. వారికి గత జీవితం గురించి గానీ, రానున్న జీవితం గురించి గానీ ఎలాంటి దుఃఖం ఉండదు.

66. వినండి! భూమ్యాకాశాలలో ఉన్న దంతా దైవానికే చెందుతుంది. నిజ దైవాన్ని కాదని తాము కల్పించుకున్న సహవర్తులను పిలిచేవారు దేనిని అనుస రిస్తున్నారో తెలుసా? వారు వట్టి అను మానాన్ని అనుసరిస్తున్నారు. వారు కేవలం ఊహాస్త్రాలను సంధిస్తున్నారు.
67. ఆయనే మీ కొరకు రాత్రిని చేశాడు – తద్వారా మీకు సౌఖ్యమబ్బాలని. ఇంకా, పగటిని ప్రకాశమానంగా చేశాడు. నిశ్చయంగా ఇందులో వినగల జనులకు సూచనలున్నాయి.

أَلَآ إِنَّ لِلَّهِ مَن فِى ٱلسَّمَٰوَٰتِ وَمَن فِى
ٱلْأَرْضِ ۗ وَمَا يَتَّبِعُ ٱلَّذِينَ يَدْعُونَ
مِن دُونِ ٱللَّهِ شُرَكَآءَ ۚ إِن يَتَّبِعُونَ
إِلَّا ٱلظَّنَّ وَإِنْ هُمْ إِلَّا يَخْرُصُونَ ﴿٦٦﴾
هُوَ ٱلَّذِى جَعَلَ لَكُمُ ٱلَّيْلَ لِتَسْكُنُوا۟ فِيهِ
وَٱلنَّهَارَ مُبْصِرًا ۚ إِنَّ فِى ذَٰلِكَ لَءَايَٰتٍ
لِّقَوْمٍ يَسْمَعُونَ ﴿٦٧﴾

---

భూమ్యాకాశాలను నిలిపి ఉంచిన దెవరు? వాటి నిర్వాహకుడెవరు? ఈ ప్రశ్న అన్ని కాలాల్లో మనిషి అన్వేషణలో ముఖ్యాంశంగా ఉంది. కాని ఈ ప్రశ్నకు సరైన సమాధానం పొందాలనుకుంటే కేవలం చర్మ చక్షువులు సరిపోవు. దానికోసం అంతఃచక్షువులు కూడా కావాలి. ఎందుకంటే మనిషి తనంతట తానుగా ఏర్పరచుకునే సమాధానం అంచనాలపై ఊహలపై ఆధారపడినదే గాని వాస్తవిక జ్ఞానంతో కూడినది కాదు.

ఈ ప్రపంచంలో వాస్తవిక జ్ఞానం ఆధారంగా మాట్లాడేవారు ప్రవక్తలు మాత్రమే. ఊర్ధ్వలోకాలతో సంబంధం ప్రవక్తలకు మాత్రమే ఉంటుంది. దేవుడు స్వయంగా వారికి తన తరఫున యదార్థాలు తెలియజేస్తూ ఉంటాడు. అందుచేత ఈ ప్రపంచంలో ప్రవక్త జ్ఞానం మాత్రమే ఖచ్చితంగా నమ్మదగినది.

ప్రవక్తలు చెప్పే మాటల్లోని నిజాన్ని పరికించే సాధనం మన వద్ద ఏమీ లేకపోవచ్చు. కాని ఒక పరోక్ష సాధనం మాత్రం ఉంది. అదే జగతిలోని సూచనలు (నిదర్శనాలు). ఈ సూచనలు ప్రవక్తలు తెలిపే నిజాలకు సాక్షీభూతంగా ఉన్నాయి.

ఉదాహరణకు మన ఈ భూమిపై రాత్రి తరువాత పగలు రావటం, పగటి తరువాత రాత్రి క్రమ్ముకోవటం మనం అనునిత్యం చూస్తూ ఉన్నాము. ఈ పరిభ్రమణం అత్యంత పటిష్టమయిన ఒక వ్యవస్థననుసరించి ఉనికిలోకి వస్తోంది. ఇది అత్యంత గణాంక పద్ధతిలో ఉండటమేగాక, మన జీవితాలకు అనుగుణంగా ఉంది. దీని వెనుక ఒక లక్ష్యబద్ధమైన ప్రణాళిక పనిచేస్తున్నట్లు మనకు కనిపిస్తోంది. పరిస్థితుల

ఈ స్వరూపం చాటి చెప్పేదేమిటంటే, దీని వెనుక ఖచ్చితంగా ఒక శక్తిమంతుడు, అపార కరుణామయుడు ఉన్నాడు. ఈ విషయాన్నే ప్రవక్తలు మనకు తెలియజేస్తున్నారు.

ఎవరయితే తమ ఊహల ప్రకారం “భాగస్వాములను” అనుసరిస్తున్నారో, వారు ఏదేని యదార్థాన్ని అనుసరించటం లేదు. వారు కేవలం తమ ఊహాలను, అంచనాలను అనుసరిస్తున్నారు. ప్రవక్తల ద్వారా అభివ్యక్తమయ్యే యదార్థాన్ని సమస్త జగతి సత్యమని ధ్రువీకరిస్తోంది. కాని “ముష్రిక్కులు” అవలంబించే దానిని ధ్రువ పరిచేది ఏదీ లేదు.

68. ‘దేవుడు (తన కొరకు) కొడుకును చేసుకున్నాడ’ని వారంటున్నారు. ఆయన పరమ పవిత్రుడు. నిరపేక్షాపరుడు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం ఆయనదే. దీనికి సంబంధించిన ఏ ఆధారమూ మీ దగ్గర లేదు. ఏమిటి, దైవానికి సంబంధించి మీకు తెలియని విషయాన్ని అంటగడుతున్నారా? 69. వారికి చెప్పు: ‘నిశ్చయంగా దైవానికి అసత్యాలను అంటగట్టేవారు కృతార్థులు కాలేరు. 70. వీళ్ళ కొరకు ప్రపంచంలో కొద్దిపాటి లబ్ధి మాత్రమే ఉంది. తరువాత మా వైపునకే వారు మరలవలసి ఉంది. మరి మేము వారికి వారి తిరస్కారానికి బదులుగా కఠిన శిక్షను రుచి చూపి స్తాము.

قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ ؕ هُوَ
الْغَنِيُّ ؕ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ؕ اِنْ عِنْدَكُمْ مِّنْ سُلْطٰنٍۭ
بِهٰذَا ؕ اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ مَا لَا
تَعْلَمُوْنَ ﴿۶۸﴾ قُلْ اِنَّ الَّذِيْنَ يَفْتَرُوْنَ
عَلَى اللّٰهِ الْكَذِبَ لَا يُفْلِحُوْنَ ﴿۶۹﴾
مَتَاعٌ فِي الدُّنْيَا ثُمَّ اِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ
نُذِيْقُهُمُ الْعَذَابَ الشَّدِيْدَ بِمَا كَانُوْا
يَكْفُرُوْنَ ﴿۷۰﴾ ع

---

దైవానికి కొడుకులు కూతుళ్ళు ఉన్నారని భావించటం అంటే దైవాన్ని మానవ మాత్రునిగా ఊహించుకోవటం వంటిదే. మానవుడు బలహీనుడు, పరిమితులు కలవాడు. అందువల్ల అతనికి సంతతి అవసరం. సంతానం అతని లోటును పూరిస్తుంది. కాని దేవుని విషయంలో ఈ రకమయిన అంచనా శుద్ధ తప్పు.

సృష్టితాల వ్యవస్థ స్వయంగా ఈ రకమయిన సృష్టికర్తను అంగీకరించదు. సృష్టితాల విశ్వ వ్యవస్థ సాక్ష్యమిచ్చేదేమిటంటే, నిశ్చయంగా ఈ జగతిని నిర్మించినవాడు పరిపూర్ణుడు. ఆయన అన్ని రకాల దోషాలకు, దౌర్బల్యాలకు అతీతుడు. దేవుడే

గనక తన అస్తిత్వంలో పరిపూర్ణుడు కానట్లయితే ప్రస్తుతమున్న విశ్వాన్ని ఆయన చేయలేకపోయేవాడు. ప్రస్తుతం ఆయన దీనిని నడుపుతున్నంత గొప్పగా నడపలేపోయేవాడు.

దీని భావమేమిటంటే దైవప్రవక్త ఏ ఏకేశ్వరవాదాన్ని సమర్పిస్తున్నాడో దానిని భూమ్యాకాశాలలోని నిదర్శనాలు కూడా సత్యమని ధ్రువపరుస్తునాయి. అయితే దైవానికి సంబంధించి బహుదైవారాధకులు ఏర్పరచుకున్న భావనకు ఈ జగతిలో ఏ రుజువూ లేదు.

ప్రస్తుత ప్రపంచంలో ఎవరయినా తిరస్కార వైఖరినో లేక బహుదైవోపాసనా వైఖరినో అవలంబించినంత మాత్రాన వారికే నష్టం వాటిల్లకపోవచ్చు. అందుకే మనిషిలో ధీమా పెరిగిపోయింది. అయితే పరీక్షా గడువు నిర్ధారించబడినందువల్లనే ఈ పరిస్థితి ఉంది. ప్రస్తుత ప్రపంచంలో పరీక్ష మూలంగా ఆచరణా స్వేచ్ఛ ఇవ్వ బడింది. పరీక్షా సమయం ముగిసినంతనే పరిస్థితుల ఈ స్వరూపం కూడా ముగిసి పోతుంది. ఆ సమయంలో ఏ వస్తువులను చూసుకుని మానవుడు దానవుడుగా మారాడో వాటిలో ఏ ఒక్కటీ తన వద్ద లేకుండాపోవటం గమనించి అతను కుదేలవు తాడు.

హదీసు ప్రకారం అల్లాహ్ బుద్ధిని ఉద్దేశించి, "ఓ బుద్ధీ! ఈ జగతిలో నేను నీకన్నా శ్రేష్ఠమైన దానిని, నీకన్నా అందమైన దానినీ, నీకన్నా ఉత్తమ సృష్టిని సృష్టించలేదు" అన్నాడు. అటువంటి మహదానుగ్రహం (బుద్ధి) మనిషికి ప్రసాదించ బడినప్పుడు, మనిషి బాధ్యత కూడా అలాగే ఉండాలి మరి. అందుకే దైవసన్నిధిలో సత్య తిరస్కారం అతి పెద్ద అపరాధం.

71. వారికి నూహ్ సమాచారాన్ని విని పించు. అతను తన జాతి వారితో ఇలా అన్నాడు : 'ఓ నా జాతి ప్రజలారా! నేను మీ మధ్యన నిలబడి, దైవవాక్యాల ద్వారా మీకు బోధపరచటం మీకు సహించరానిదిగా ఉంటే, నేను మాత్రం దైవాన్నే నమ్ముకున్నాను. మీరందరూ ఒక నిర్ణయానికి రండి. మీ సహవర్తు లను కూడా వెంటబెట్టుకోండి. మీకు మీ ఏకాభిప్రాయంలో ఎలాంటి సంశయా నికి తావుండకూడదు. ఆ తరువాత మీరు

وَاتْلُ عَلَيْهِمْ نَبَأَ نُوحٍ إِذْ قَالَ
لِقَوْمِهِ يٰقَوْمِ إِنْ كَانَ كَبُرَ عَلَيْكُمْ
مَّقَامِي وَتَذْكِيرِي بِاٰيٰتِ اللّٰهِ فَعَلَى اللّٰهِ
تَوَكَّلْتُ فَاَجْمِعُوْٓا اَمْرَكُمْ وَشُرَكَآءَكُمْ
ثُمَّ لَا يَكُنْ اَمْرُكُمْ عَلَيْكُمْ غُمَّةً ثُمَّ
اقْضُوْٓا اِلَيَّ وَلَا تُنْظِرُوْنِ ﴿٧١﴾ فَاِنْ

تَوَلَّيْتُمْ فَمَا سَأَلْتُكُمْ مِّنْ أَجْرٍ ۖ إِنْ
أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ ۙ وَأُمِرْتُ أَنْ
أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٧٢﴾ فَكَذَّبُوهُ
فَنَجَّيْنَاهُ وَمَنْ مَّعَهُ فِي الْفُلْكِ وَجَعَلْنَاهُمْ
خَلَائِفَ وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا
بِآيَاتِنَا ۚ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُنْذَرِينَ ﴿٧٣﴾

నాకు వ్యతిరేకంగా ఏం చేసుకుంటారో
చేసుకోండి. నాకు వ్యవధి ఇవ్వనవ
సరమూ లేదు. 72. మీరు గనక విము
ఖత చూపేటట్లయితే, నేను మీ నుండి
ఎలాంటి ప్రతిఫలాన్ని అడగలేదు. నాకు
ప్రతిఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌ది.
విధేయత చూపేవారిలో ఒకడిని కావా
లని మాత్రమే నేను ఆజ్ఞాపించబడ్డాను.'
73. అయినా వారతన్ని అసత్యవాది
అంటూ త్రోసిపుచ్చారు. అందువల్ల
మేము నూహునూ, అతనితో పాటు
నావలో ఉన్నవారిని రక్షించాము. వారిని
వారసులుగా చేశాము. మా సూచనలను
అసత్యాలుగా చిత్రీకరించిన వారిని
ముంచివేశాము. చూశావుగా! హెచ్చ
రించబడిన వారి పర్యవసానం ఏమ
యిందో!

---

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) ప్రాచీన కాలపు ప్రవక్త. ఆయన మౌనం వహించినంత కాలం ఆయన జాతివారు ఆయన్ని గౌరవించారు. కాని ఆయన సత్యసందేశహరుడుగా నిలబడి ఇవి చేయండి, ఇవి చేయకండి అని చెప్పేసరికి తన జాతి దృష్టితో ఆయన సహించరాని వారైపోయారు. కడకు పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే, 'నీవు నీ ఉపదేశాన్ని మానుకుంటేసరి. అన్యథా మేము నిన్ను మా రాజ్యం నుండి వెళ్ళగొడతాము' అన్నారు.

ప్రవక్త నూహ్ ఇలా అన్నారు: మీరు నా వ్యవహారాన్ని ఒక మామూలు మనిషి వ్యవహారంగా భావిస్తున్నారు. అందుకే అలా అంటున్నారు. కాని ఈ వ్యవహారం దేవుని వ్యవహారం. మీరు నాతో పోరాడటమంటే దేవునిపై పోరాడటమే. మీకు నమ్మశక్యం కాకపోతే మీరు మీ సహచరులతో కలిసి నాకు వ్యతిరేకంగా ఏదన్నా వ్యూహం రచించండి. మీ శక్తియుక్తులన్నింటినీ ప్రదర్శించండి. కాని నాకు వ్యతి రేకంగా మీ పథకం బెడిసికొడుతుంది.

ప్రస్తుత ప్రపంచంలో సత్యసందేశ ప్రదాత మాటల్లోని నిజాన్ని పరికించే ఏకైక ప్రమాణం ఏమిటంటే, అతను ఎట్టి పరిస్థితిలోనూ తన కర్తవ్యాన్ని నెరవేరుస్తాడు. అతన్ని ఓడించటంలో ఎవరూ కృతకృత్యులు కాలేరు.

దేవుని తరఫున సత్యసందేశం తీసుకుని వచ్చిన వ్యక్తి నిత్యం ఆధారం (నిదర్శనం) ప్రాతిపదికపైనే వస్తాడు. ఆధారం బౌద్ధికమైన విషయం అవటం వల్ల బాహ్యార్థ గ్రాహులు దాని ఔన్నత్యాన్ని గ్రహించలేరు. వారు మానసికంగా దానిని ఎదుర్కొనే శక్తి లేకపోయినప్పటికీ దానిని శిరసావహించేందుకు ముందుకు రారు.

సత్యసందేశ ప్రదాత పాటించవలసిన నియమ నిబంధనలలో ఒకటేమంటే; అతను ఎట్టి పరిస్థితిలోనూ ఆహూతుల నుండి ఏ విధమైన ఆర్థిక పరమయిన భౌతికమయిన కోరికలను కోరరాదు. తన ఆర్థిక పరిస్థితి ఎంత చితికిపోయి ఉన్నాసరే. ఆహ్వానకుడికి – ఆహ్వానితులకు మధ్య ఆఖరి సమయం వరకూ సందేశ ప్రధానమైన సంబంధం చెక్కు చెదరకుండా ఉండాలంటే ఈ జాగ్రత్త అవసరం. అతను ఎట్టి పరిస్థితిలోనూ ఆహూతులను ప్రత్యర్థిగా భావించటంగానీ, లేదా వారితో తన ప్రాపంచిక స్వప్రయోజనాలను ముడిపెట్టడం గానీ చేయరాదు.

హజ్రత్ నూహ్ ఆఖరి సమయం వరకూ నిగ్రహంతో తన సందేశాన్ని అంద జేశారు. అయినప్పటికీ ఆ జాతి ప్రజలు తమ తలబిరుసుతనంపై పాతుకు పోవటం వల్ల ముంపుకు గురి చేసి, భూమి నుండి వారిని ఖాళీ చేయించటం జరిగింది. నూహ్‌ను నమ్మి నడుచుకున్న వారికి అవకాశం యివ్వటం జరిగింది. వారు భూమికి వారసులై మనుగడ సాగించారు. దీనినే ఖుర్ఆన్ పరిభాషలో 'ఖిలాఫత్' అనటం జరిగింది. తుఫానుకు పూర్వం నూహ్ జాతివారు భువిలో ఖలీఫా (వారసులు)గా ఉండేవారు. తుఫాను తర్వాత నూహ్‌ను విశ్వసించినవారు ఖలీఫాగా ఖరారయ్యారు.

74. మరి నూహ్ తరువాత కూడా మేము ఎందరో ప్రవక్తలను వారి జాతుల వైపు పంపాము. వారు వారి వద్దకు చాలా స్పష్టమయిన నిదర్శనా లను తీసుకువచ్చారు. కాని వారు తొలుత అబద్ధమంటూ త్రోసిపుచ్చిన దానిని మళ్లీ విశ్వసించటమంటూ జరగలేదు. ఇదే విధంగా మేము బరి తెగించిన వారి హృదయాలపై ముద్ర వేసేశాము.

ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ فَجَاءُوهُمْ بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا بِهِ مِنْ قَبْلُ ۚ كَذَٰلِكَ نَطْبَعُ عَلَىٰ قُلُوبِ الْمُعْتَدِينَ ﴿٧٤﴾

ఈ సూక్తిలో "బరి తెగించినవారు" ఎవరంటే వారు ఒకసారి సత్యాన్ని తిరస్కరించిన తరువాత ఇక ఎన్నడూ దానిని అంగీకరించరు. అంగీకరిస్తే తమ పరువు పోతుందనుకుంటారు.

ఈ విధంగా వ్యవహరించిన వారికి ప్రపంచంలో లభించే శిక్ష ఏమిటంటే, వారి హృదయాలపై సీలు వేయబడుతుంది. అంటే దైవశాసనానుసారం క్రమక్రమంగా వారిలో స్పందన లేకుండా పోతుంది. కడకు సత్యం విషయంలో వారి ఆంతర్యంలో చైతన్యం అనేదే లేకుండాపోతుంది. సత్యాసత్యాల, ధర్మాధర్మాల విషయంలో ఆసక్తి చూపే గుణం ఉండదు. అసత్యాన్ని పరిత్యజించాలన్న ధ్యాసే వారిలో ఉండదు. దైవప్రవక్త నూహ్, ఆయన తరువాత వచ్చిన ప్రవక్తల గాధల ద్వారా విదితమయ్యే విషయమిదే.

ثُمَّ بَعَثْنَا مِنْۢ بَعْدِهِمْ مُّوْسٰى وَهٰرُوْنَ اِلٰى فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ بِاٰيٰتِنَا فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا مُّجْرِمِيْنَ ۝٧٥ فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْۤا اِنَّ هٰذَا لَسِحْرٌ مُّبِيْنٌ ۝٧٦ قَالَ مُوْسٰۤى اَتَقُوْلُوْنَ لِلْحَقِّ لَمَّا جَآءَكُمْ ؕ اَسِحْرٌ هٰذَا ؕ وَلَا يُفْلِحُ السّٰحِرُوْنَ ۝٧٧ قَالُوْۤا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ فِى الْاَرْضِ ؕ وَمَا نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ ۝٧٨

75. ఇక మేము వారి తరువాత మూసా హారూనులను ఫిరౌను వద్దకు, అతని సర్దారుల వద్దకు మా సూచనలను ఇచ్చి పంపాము. కాని వారు గర్వం ప్రదర్శించారు. వారసలు అపరాధ జనులు. 76. తరువాత మా తరఫు నుండి వారి వద్దకు సత్యం చేరినపుడు 'మున్మాటికీ ఇది మంత్రజాలమే' అని వారన్నారు. 77. మూసా ఇలా అన్నాడు: 'ఏమిటి, మీ వద్దకు వచ్చిన సత్యాన్ని మంత్రజాలమంటారా? ఇది మంత్రజాలమా? యదార్థానికి మాంత్రికులు ఎన్నటికీ కృతకృత్యులు కాలేరు.' 78. వారిలా అన్నారు : 'ఏమిటి, మా పూర్వీకులు అవలంబిస్తూ ఉండగా చూసిన మార్గం నుండి మమ్మల్ని మళ్లించటానికేనా మీరిద్దరూ మా వద్దకు వచ్చినది? ఏమిటి, ఈ రాజ్యంలో మీ పెత్తనమే నడవాలనుకుంటున్నారా? మేమెన్నటికీ మీరిరువురి మాటను నమ్మబోము.'

ఫిరౌన్, అతని జాతి సర్దారులు తమ అపరాధ మనస్తత్వం కారణంగా మూసా హారూనుల సందేశాన్ని అంగీకరించలేదు. వారు విషయాన్ని నిదర్శనాల ఆధారంగా చూసే బదులు పదవులు, అధికారం ఆధారంగా చూడసాగారు. ఈ స్వకల్పిత ప్రమాణంపై వారు తమను ఉన్నతులుగా, మూసా హారూనులను అధము లుగా పరిగణించారు. వారి ఈ మనస్తత్వమే సత్యస్వీకారంలో వారికి అవరోధంగా పరిణమించింది.

మూసా (అలైహిస్సలాం) సహేతుకంగా చేసిన వాదన ఫిరౌన్‌కు అర్థం కాక పోవటంతో ఆయన మహిమలను ప్రదర్శించారు. ఆ మహిమలకు విరుగుడు ఫిరౌన్ వద్ద లేకపోయింది. అందుకే అతను దానిని మంత్ర జాలమంటూ కొట్టివేశాడు. ఈ విధంగా ఫిరౌన్ మూసా సమక్షంలో కలిగిన ఓటమిని అసత్యారోపణతో కప్పి పుచ్చాలనుకున్నాడు. మూసా వ్యవహారం సత్యవ్యవహారం కాదని, అదంతా కనికట్టు విన్యాసమని ప్రజలకు నమ్మబలికాడు. మంత్రజాలానికి– మహిమలకు మధ్య కొంత సామ్యం ఉన్న సంగతి నిజమే. అయితే మంత్రజాలం వట్టి కనికట్టు విద్య అనీ, అందులో యదార్థం లేదని తొందరగానే అర్థమైపోతుంది. దీనికి ప్రతిగా మహిమకు శాశ్వతమయిన విజయం చేకూరుతుంది. జాలవిద్య జాల విద్యే. మహిమ మహిమే.

ఈ సందర్భంగా జనులను మూసా నుండి విముఖుల్ని చేయటానికి ఫిరౌన్ రెండు ఎత్తుగడలు వేశాడు. ఒకటి : మూసా మనల్ని మన పూర్వీకుల మతధర్మం నుండి మరల్చగోరుతున్నాడనేది. నిజానికి ఫిరౌన్ దైవప్రవక్త మూసా (అలైహి) సందేశాన్ని సత్యాసత్యాల గీటురాయిపై పరికించాల్సింది. కాని అతను ఆ విషయాన్ని తాతముత్తాతల ప్రమాణనికషంపై గీసి చూశాడు. ఎందుకు? ఎందుకంటే సత్యాసత్యాల గీటురాయిపై పరిశీలించి ఉంటే అతను తన తప్పును ఒప్పుకోవాల్సి వచ్చేది.

ఫిరౌన్ ప్రయోగించిన రెండవ అస్త్రం ఏమిటంటే; "మూసా హారూనులు ఈ రాజ్యంలో తమ పెద్దరికం స్థాపించాలనుకుంటున్నారు." ఇది కూడా ప్రజాబాహుళ్యాన్ని రెచ్చగొట్టే రాజకీయ ఎత్తుగడే. ఎందుకంటే హజ్రత్ మూసా (అలైహి) తొలి దశలోనే ఫిరౌన్ ముందు ఒక విషయం స్పష్టం చేశారు– తన ప్రధాన ఆశయం ఫిరౌన్‌కు దైవసందేశం అందజేయటమని, ఆ తరువాత ఇస్రాయీల్ సంతతి వారిని ఈజిప్టు రాజ్యం నుండి బయటకు తీసి, వారిని సినాయ్ ప్రాంతానికి తీసుకెళ్ళటమని ఆయన స్పష్టంగా చెప్పారు. అలాంటప్పుడు మూసా ఈజిప్టు రాజ్యంలో అధికారం పొందాలను కుంటున్నారని అనటం వాస్తవ విరుద్ధం తప్ప మరొకటి కాదు.

79. ఫిరౌన్ అన్నాడు : 'జాలవిద్యలో నిష్ణాతులైన వారందరినీ నా దగ్గరకు తీసుకు రండి.' 80. మాంత్రికులు వచ్చిన

وَقَالَ فِرْعَوْنُ ائْتُونِي بِكُلِّ سٰحِرٍ عَلِيمٍ ۝٧٩ فَلَمَّا جَاءَ السَّحَرَةُ قَالَ لَهُمْ

مُّوسَىٰٓ أَلْقُوا۟ مَآ أَنتُم مُّلْقُونَ ﴿٨٠﴾ فَلَمَّآ
أَلْقَوْا۟ قَالَ مُوسَىٰ مَا جِئْتُم بِهِ
ٱلسِّحْرُ ۖ إِنَّ ٱللَّهَ سَيُبْطِلُهُۥٓ ۖ إِنَّ ٱللَّهَ لَا
يُصْلِحُ عَمَلَ ٱلْمُفْسِدِينَ ﴿٨١﴾ وَيُحِقُّ ٱللَّهُ
ٱلْحَقَّ بِكَلِمَٰتِهِۦ وَلَوْ كَرِهَ ٱلْمُجْرِمُونَ ﴿٨٢﴾

తరువాత మూసా వారితో, 'మీరు ప్రయోగించేవేవో ప్రయోగించండి' అన్నాడు. 81. మాంత్రికులు తమ జాల విద్యను ప్రయోగించగానే మూసా ఇలా అన్నాడు : 'మీరు తెచ్చినదంతా కనికట్టు మాత్రమే. నిశ్చయంగా దేవుడు దానిని మటు మాయం చేస్తాడు. ఎట్టి పరిస్థితిలోనూ దేవుడు అరాచకవాదుల కార్యాలను చక్కబరచడు. 82. దేవుడు తన అనుజ్ఞతో సత్యాన్ని సత్యంగా రూఢీ చేస్తాడు– నేరస్తులకు అది మింగుడు పడకపోయినా సరే!'

---

మాంత్రికుల ద్వారా మూసాను లొంగదీసుకోగలనన్న నమ్మకం ఫిరౌన్‌కు మొదటి నుండీ లేదు. కాని ఎట్టి పరిస్థితిలోనూ మూసా చెప్పేదానిని వినరాదన్నదే అతని విధానం. దైవప్రవక్తలను మాంత్రికుల ద్వారా చిత్తు చేయాలనుకునే పథకానికి ఓటమి తప్పదు. కాని మనిషి ఒక సత్యాన్ని తృణీకరించాలని నిర్ణయించుకున్నప్పుడు ఆఖరి క్షణం వరకూ విఫలయత్నాలు చేస్తాడు. మనిషి వరద ప్రవాహానికి గడ్డిపోచల ద్వారా ఆనకట్ట వేయాలనుకుంటాడు. వరద ఉధృతి ముందు గడ్డిపోచలు నిలవజాలవన్న సంగతి స్వయంగా అతనికీ తెలుసు.

చివరకు జరగవలసినదే జరిగింది. మాంత్రికులు విసిరిన లాఠీలు, త్రాళ్ళు ప్రాకుతున్న సర్పాల మాదిరిగా చూసేవారికి కనిపించాయి. ఆ తరువాత మూసా తన కర్రను విసరగానే అది అతిపెద్ద సర్పంలా మైదానంలో కలియ తిరిగింది. దైవప్రవక్త మూసా గారి ఈ 'సర్పం' కేవలం సర్పం కాదు, వాస్తవానికి అది దేవుని శక్తి. సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా రుజువు చేయటానికే ఆ శక్తి ప్రస్ఫుటం అయ్యింది. అందుకే అది ముందుకు రాగానే మాంత్రికుల కనికట్టు విన్యాసం మటుమాయమైపోయింది.

ఫిరౌన్ కోరితెచ్చుకున్న పరాజయమిది. అయినా ఫిరౌన్ తన ఓటమిని అంగీకరించలేదు. ఇప్పుడతను మూసా (అలైహిస్సలాం) మహిమలను ఖండించటానికి కొత్త వాక్భాణాలను సంధించాడు.

فَمَآ ءَامَنَ لِمُوسَىٰٓ إِلَّا ذُرِّيَّةٌ مِّن قَوْمِهِۦ
عَلَىٰ خَوْفٍ مِّن فِرْعَوْنَ وَمَلَإِي۟هِمْ أَن
يَفْتِنَهُمْ ۚ وَإِنَّ فِرْعَوْنَ لَعَالٍ فِى

83. ఇక మూసాను అతని జాతి వారిలో కొద్దిమంది యువకులు తప్ప ఎవరూ విశ్వసించలేదు – ఫిరౌను భయం వల్ల, స్వయంగా తమ జాతిలోని ప్రముఖుల

భయం వల్ల – వారు తమను వేధి
స్తారేమోనని! అసలే ఫిరౌను రాజ్యంలో
అధికార మదాంధుడు, దానికి తోడు
బరితెగించినవాడు. 84. మూసా ఇలా
అన్నాడు : 'నా జాతి ప్రజలారా! మీరు
నిజంగా దైవాన్ని నమ్మేవారే అయితే,
చిత్తశుద్ధిగల దైవవిధేయులే అయితే
మీరు ఆయనపైనే భారం మోపండి.'
85. దానికి సమాధానంగా వారిలా
అన్నారు: 'మేము అల్లాహ్‌పైనే భారం
మోపాము. మా ప్రభూ! మమ్మల్ని
దుర్మార్గ జనుల చేత పరీక్షించకు. 86.
నీ కృపతో మమ్మల్ని తిరస్కార జనుల
చెర నుండి విముక్తిని ప్రసాదించు.'

الْاَرْضِ ۚ وَاِنَّهٗ لَمِنَ الْمُسْرِفِيْنَ ﴿۸۳﴾
وَقَالَ مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ
بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ
مُّسْلِمِيْنَ ﴿۸۴﴾ فَقَالُوْا عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ۚ
رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿۸۵﴾ وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ
الْقَوْمِ الْكٰفِرِيْنَ ﴿۸۶﴾

---

నూతన సిద్ధాంతాన్ని స్వీకరించటమంటే సమాజంలో కొంగ్రొత్త సమస్యలను ఎదుర్కోవటమే. ఈ కారణంగానే వయసు మీదపడిన వారు చాలా వరకు నూతన జీవన దృక్పథాన్ని అవలంబించేందుకు వెనుకాడతారు. వారు నూతన సిద్ధాంతం ప్రమాణబద్ధమైందని తెలిసి కూడా తెగువచూపరు.

కాని నవ యువకులలో ఈ ఊగిసలాట ఉండదు. చరిత్ర చాటి చెప్పేదేమి టంటే ఎప్పుడు ఏ విప్లవాత్మక సందేశం ప్రబలినా వృద్ధులకన్నా నవ యువకులే దానిని స్వీకరించేందుకు ముందుకు వచ్చారు. హజ్రత్ మూసా(అలైహి) పట్ల కూడా ఇదే జరిగింది.

మూసా (అలైహి)కు సహాయకులుగా నిలిచిన నవ యువకులకు రెండు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఒకటి : వారికి ఫిరౌన్ తరఫున అడుగడుగునా ప్రమాద ఘంటికలే. రెండు: స్వయంగా తమ జాతి పెద్దలు కూడా వారిని ప్రోత్స హించలేదు. మరి చూడబోతే ఈ పెద్దలు మూసా సందేశాన్ని స్వీకరించిన వారే. కాని తమ పిల్లలు సమధికోత్సాహంతో మూసా పక్షం వహించి ఏలిన వారి ఆగ్రహానికి గురవటం వారికి ఇష్టం లేదు.

పరిస్థితుల ఈ స్వరూపం దృష్ట్యా సత్యవిరోధులకు భయపడి మౌనం వహిం చటం కూడా సమంజసం కాదు. ఇట్టి పరిస్థితిలో దైవసహాయంపై భరోసా ఉంచి కర్తవ్యోన్ముఖులవ్వాలి. అదే ధీరగుణం.

87. మేము మూసాకు, అతని సోద
రునికి సంకేతం పంపాము – 'మీ జాతి
వారి కొరకు ఈజిప్టులో కొన్ని గృహాలను
ప్రత్యేకించుకోండి. ఆ గృహాలను మీ
ఖిబ్లాగా చేసుకోండి. నమాజును స్థాపిం
చండి. విశ్వసించిన వారికి శుభవార్తను
వినిపించు.'

وَاَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰى وَاَخِيْهِ اَنْ تَبَوَّاٰ
لِقَوْمِكُمَا بِمِصْرَ بُيُوْتًا وَّاجْعَلُوْا بُيُوْتَكُمْ
قِبْلَةً وَّاَقِيْمُوا الصَّلٰوةَ ؕ وَبَشِّرِ
الْمُؤْمِنِيْنَ ۝٨٧

---

అరబీ భాషలో ఖిబ్లా అంటే అభిముఖం అవటం లేదా కేంద్ర స్థానంగా చేసుకోవటం అని అర్థం. ఇండ్లను 'ఖిబ్లా'గా చేసుకోవటమంటే ఇస్రాయీల్ సంతతి వాడలలోని కొన్ని నివాస గృహాలను లేదా గృహాలలోని కొన్ని భాగాలను దైవధర్మ లక్ష్యాల కోసం ప్రత్యేకించుకోవాలని భావం. ఆ స్థలాలు (ఇండ్లు) హజ్రత్ మూసా (అ) సందేశ ప్రధానమయిన కృషికి కేంద్రాలుగా ఉండాలి. అక్కడ సంస్థాగత సమావేశాలు జరగాలి. పరస్పర సంప్రతింపులకు అవి వేదికలుగా ఉపయోగపడాలి. సందేశ కార్యకలాపాలు నిశ్శబ్దంగా– పథకం ప్రకారం జరగాలి.

మహనీయ మూసా (అలైహిస్సలాం) ఏక దైవారాధనా సందేశం, పరలోక విషయాలు ఫిరౌన్‌కు సహించేవి కావు. అతను వారిపై అత్యంత కఠినమయిన ఆంక్షలు విధించాడు. బాహాటంగా ధార్మిక కార్యకలాపాలు కొనసాగించేందుకు అనుమతి ఉండేది కాదు. ఆ సమయంలో ఆదేశించబడింది– ఫిరౌన్‌తో ఘర్షణ పడే బదులు మీ సంస్థాగత కార్యకలాపాలను పరిమిత పరిధిలోనే కొనసాగించుకోండి అని. చిన్నచిన్న కేంద్రాలను నెలకొల్పుకుని, నిశ్శబ్దంగా మీ కార్యకలాపాలను సాగిస్తూ ఉండండి అని సూచించబడింది.

అదే సమయంలో వారికి నమాజ్‌ను స్థాపించండి అని కూడా ఆజ్ఞాపించబడింది. అంటే దైవంతో సంబంధం కలిగి ఉండటానికి, ఆయన సహాయం అర్థించటానికి వ్యక్తిగత స్థాయిలోనూ, సామూహిక స్థాయిలోనూ నమాజ్ చేయటం అవసరం. నమాజ్ వాస్తవానికి దైవానికి దగ్గరై, ఆయన సహాయ మర్థించే అత్యుత్తమ స్వరూపం (సాధనం). నమాజులో లీనమైనప్పుడు మనిషిలో అశక్తత, అణకువ జనిస్తాయి. అశక్తత అణకువలే మనిషిని దైవానికి సమీపం చేస్తాయి. నమాజులో మనిషి దైవానికి దగ్గరైనంతగా మరే స్థితిలోనూ దగ్గరవడు.

ఇస్రాయీల్ సంతతి వారికి ఏ కార్యక్రమం చూపించబడిందో అందులోనే వారి శ్రేయోసాఫల్యాలు ఇమిడి ఉన్నాయి. ఒక విధంగా ఇది వారికి శుభ సంకేతం. మీరు లోనై ఉన్న స్థితి నుండి దేవుడు త్వరలోనే మిమ్మల్ని వెలికి తీసి, స్వేచ్ఛను ప్రసాదించనున్నాడన్న సూచన అందులో అంతర్లీనమై ఉంది.

وَقَالَ مُوسَىٰ رَبَّنَا إِنَّكَ آتَيْتَ فِرْعَوْنَ
وَمَلَأَهُ زِينَةً وَأَمْوَالًا فِي الْحَيَاةِ
الدُّنْيَا رَبَّنَا لِيُضِلُّوا عَنْ سَبِيلِكَ
رَبَّنَا اطْمِسْ عَلَىٰ أَمْوَالِهِمْ وَاشْدُدْ عَلَىٰ
قُلُوبِهِمْ فَلَا يُؤْمِنُوا حَتَّىٰ يَرَوُا
الْعَذَابَ الْأَلِيمَ ﴿٨٨﴾ قَالَ قَدْ أُجِيبَتْ
دَعْوَتُكُمَا فَاسْتَقِيمَا وَلَا تَتَّبِعَانِّ سَبِيلَ
الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٨٩﴾

88. మూసా ఇలా విన్నవించుకున్నాడు: 'మా ప్రభూ! నీవు ఫిరౌనుకు, అతని సర్దారులకు ప్రాపంచిక జీవితంలో అందమైన స్థాయిని, ఐశ్వర్యాన్ని ప్రసాదించావు. ప్రభూ! వారు జనులను నీ మార్గం నుండి తప్పించటానికే ఇలా చేశావా!? మా ప్రభూ! వారి సిరిసంపదలను నాశనం చెయ్యి. బాధాకరమయిన శిక్షను చూసేవరకూ వారు విశ్వసించకుండా ఉండేలా వారి హృదయాలను కఠినంగానే ఉంచు.' 89. సెలవీయబడింది: 'మీరిద్దరి ప్రార్థన ఆమోదించబడింది. కనుక మీరిరువురూ (మీ కార్యక్రమంపై) నిలకడగా ఉండండి. అజ్ఞానులైన వారి మార్గాన్ని అనుసరించకండి.'

---

పరలోక చింతన కలవారు ప్రాపంచిక సాధన సంపత్తులను సమకూర్చుకోవటంలో ఎల్లప్పుడూ వెనుకబడి ఉంటారు. ప్రాపంచికంగా వారికి ఉన్న ఈ లోటే వారిని పరలోకం పట్ల శ్రద్ధగల వారిగా చేసింది. ప్రాపంచిక వ్యామోహం పరలోకం పట్ల అలసత్వానికి, అజాగ్రత్తకు లోను చేస్తుంది.

దానికితోడు ప్రాపంచిక సిరిసంపదలు, సాధనా సంపత్తులు ప్రోగు అయినవారిలో బడాయి ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు ఇతరుల నోట వెలువడిన సత్యవాక్కును ఖాతరు చేయరు. వారే గనక తమ వద్ద ఉన్న ఒనరులను, సాధనాలను దైవ ప్రసాదితంగా తలపోసి ఉంటే ఎదిగే కొద్దీ ఒదిగి ఉండేవారే. కాని వారు ఈ సిరిసంపదలు తమ తెలివితేటల వల్లనే లభించాయని బీరాలు పోతారు. ఆ సంపదను సత్యాన్ని అణచివేసేందుకు వెచ్చించి, తమ పెద్దరికాన్ని చాటుకుంటారు.

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్‌కు, అతని సహచరులకు సత్యసందేశం వినిపించారు. ఆయన తన ఉత్తమ శక్తి సామర్థ్యాల ద్వారా, దైవసహాయం ద్వారా చేయగలిగిందంతా చేశారు. అయినప్పటికీ ఫిరౌనీయులు ఆయన సందేశాన్ని వినలేదు. అప్పుడు హజ్రత్ మూసా (అలైహిస్సలాం) దైవాన్ని ప్రార్థించారు. ఇలాంటి

పరిస్థితిలో ప్రవక్త నోట వెలువడే పలుకులు దైవనిర్ణయానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. అవి ఆ జాతి పతనాన్ని శాసించేవై ఉంటాయి.

మహనీయ మూసా (అలైహిస్సలాం) దుఆ ఆమోదించబడింది. హజ్రత్ మూసా ప్రార్థనకు– ఫిరౌన్ వినాశానికి మధ్య 40 ఏండ్ల అంతరం ఉందని కొన్ని ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది (తఫ్సీరె నస్ఫీ). దీని భావం ఏమిటంటే ఈ దుఆ చేసిన తరువాత కూడా ఓ సుదీర్ఘకాలం వరకు మూసా మరియు ఆయన సహచరులు నిస్సహాయులుగా గడిపారు. మరోవైపు ఫిరౌన్ మరియు అతని అనుంగు అనుచరులు రాజ్యంలో వీరవిహారం చేస్తూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో మనిషి గనక దైవసంప్రదాయాన్ని మరచి ఇతరత్రా ఆలోచనలు చేసినట్లయితే తన అసలు కర్తవ్యాన్ని వదలిపెట్టినవాడవుతాడు. నిరాశా నిస్పృహలకు లోనైనవాడవుతాడు.

90. మేము ఇస్రాయీల్ సంతతి వారిని సముద్రం దాటించాము. వారిపై దౌర్జన్యం చేసి, కక్ష తీర్చుకోవాలన్న ఉద్దేశంతో ఫిరౌను, అతని సైనికులు వెంబడించారు–చివరకు ఫిరౌన్ మునిగి పోతున్నప్పుడు, “ఇస్రాయీల్ వంశీయులు నమ్ముకున్న దేవుడు తప్ప మరో ఆరాధ్య దైవం లేదని నమ్ముతున్నాను. ఇంకా నేను ఆయన విధేయులలో (ముస్లింలలో) చేరుతున్నాను’ అన్నాడు.
91. ‘ఇప్పుడా నవ్మేది? ఇంతకు ముందైతే తలబిరుసుగా చెలరేగిపోతూ, అరాచకవాదిగా వ్యవహరించావు కదా!
92. అందుకే ఈ రోజు మేము నీ పార్థివ శరీరాన్ని నీ భావితరాల వారికి ఒక సూచనగా భద్రపరుస్తాము’ – యదార్థమేమిటంటే జనులలో అనేకులు మా సూచనల పట్ల అలసత్వం ప్రదర్శిస్తారు.

وَجٰوَزْنَا بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ
فَاَتْبَعَهُمْ فِرْعَوْنُ وَجُنُوْدُهٗ بَغْيًا وَّ
عَدْوًا ۭ حَتّٰٓي اِذَآ اَدْرَكَهُ الْغَرَقُ ۙ
قَالَ اٰمَنْتُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا الَّذِيْٓ
اٰمَنَتْ بِهٖ بَنُوْٓا اِسْرَآءِيْلَ وَاَنَا مِنَ
الْمُسْلِمِيْنَ ۝۹۰ اٰۗلْـٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ
وَكُنْتَ مِنَ الْمُفْسِدِيْنَ ۝۹۱ فَالْيَوْمَ
نُنَجِّيْكَ بِبَدَنِكَ لِتَكُوْنَ لِمَنْ خَلْفَكَ
اٰيَةً ۭ وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ عَنْ
اٰيٰتِنَا لَغٰفِلُوْنَ ۝۹۲ ع

ఈజిప్టులో మూసా ఉద్యమం ద్విపాక్షికమైనది. ఒకటి : ఫిరౌన్‌కు దేవుని ఏకత్వం, పరలోకం వైపునకు పిలవటం. రెండు : బనీ ఇస్రాయీల్‌ను ఈజిప్టు

నుండి తీసుకెళ్ళి, ఎడారి వాతావరణంలో వారిని తీర్చిదిద్దటం. ఫిరౌన్‌కు అందజేయవలసిన సందేశకార్యం పూర్తయిన తర్వాత ఆయన దైవసూచనానుసారం ఈజిప్టు నుండి ఇస్రాయీల్ సంతతి వారిని తీసుకుని బయలుదేరారు. సినాయ్ ద్వీపానికి చేరటానికి ఆయన ఎర్ర సముద్రం దాటవలసి వచ్చింది. మూసా మార్గదర్శకత్వంలో బనీ ఇస్రాయీల్ సముద్ర తీరానికి చేరుకోగానే దైవాజ్ఞానుసారం మూసా తన లాఠీని సముద్రంలో కొట్టారు. సముద్రం రెండుగా చీలింది. ఇరు వైపులా నీరు నిలిచిపోయి, సముద్రంలో దారి ఏర్పడింది. దైవప్రవక్త మూసా తన అనుచర వర్గంతో సహా సులువుగా సముద్రం దాటారు.

ఫిరౌన్ తన సేనలతో బనీ ఇస్రాయీల్‌ను వెంబడిస్తూ వచ్చాడు. అతను సముద్ర తీరానికి వచ్చేటప్పుటికి మూసా తన సహచరులతో సముద్రం మధ్యలో ఏర్పడిన రహదారి మీదుగా సాగిపోవటం చూశాడు. ఈ సంఘటన వాస్తవానికి ఒక దైవసూచన. దానిని చూసిన ఫిరౌన్‌కు జ్ఞానోదయం అవవలసింది. మూసా సత్యంపై ఉన్నారని, దేవుడు ఆయనకు అండగా ఉన్నాడని గ్రహించాల్సింది. కాని అతను సముద్రం చీలటాన్ని దైవిక సంఘటనగా భావించకుండా సాధారణ సంఘటనగా తలపోశాడు. తనకు – మూసాకు మధ్య ఫిరౌన్‌కు కేవలం సముద్రమే కానవచ్చింది. వాస్తవానికి అక్కడ దేవుడు నిలబడి ఉన్నాడు. ఫలితం సుస్పష్టమే. ఏ సంఘటనలో ఫిరౌన్‌కు విధేయత, రుజువర్తనల సందేశం ఉన్నదో అది అతని తలబిరుసుతనాన్నే అధికం చేసింది. అతను 'సముద్రాన్నే' చూశాడు గాని 'దైవాన్ని' చూడలేదు. మూసా తన అనుచరులతో సముద్రం దాటినట్లే తాను కూడా తన సేనలతో దాటి పోగలనని అతననుకున్నాడు.

ఫిరౌన్ సముద్ర బాటపై అడుగుపెట్టాడు. సముద్రం రెండుగా చీలింది మూసా కోసం, ఆయన అనుయాయుల కోసమేగాని, ఫిరౌనీయులకోసం కాదు కదా! అందుకే ఆ దైవ విరోధులు నడి సముద్రంలోకి చేరుకోగానే దైవాజ్ఞపై రెండు వైపులా పర్వతంలా నిలిచి ఉన్న నీటి పాయలు కలిసి పోయాయి. ఫిరౌన్ తన సైన్యంతో సహా సముద్రంలో మునిగిపోయాడు. తీరా మునిగిపోయే సమయంలో అతను విశ్వసించాడు. దాని ఆ విశ్వాసం నిష్ప్రయోజనమయింది. ఎందుకంటే దైవానికి కావలసింది ఐచ్ఛికమయిన విశ్వాసమేగాని గత్యంతరం లేని విశ్వాసం కాదు.

దేవుని పట్ల అవిధేయత, తల బిరుసుతనం వహించిన వారికి వినాశమే గతి. ఈ దృష్టాంతం దైవదౌత్య కాలంలో మాటిమాటికీ మనిషి ముందు పునరావృతం అవుతూ ఉంటుంది. ఫిరౌన్ (రెండవ రామ్‌సేస్) చారిత్రక ఘటన కూడా ఆ కోవకు చెందినదే. 'మమ్మీ' గా చేయబడిన అతని శవం పురావస్తు శాఖ నిపుణులకు ప్రాచీన ఈజిప్టు పట్టణమయిన థెబస్ (Thebes)లో లభ్యమయింది. ఇప్పుడది కైరోలోని మ్యూజియంలో ప్రదర్శించబడుతోంది.

وَلَقَدْ بَوَّأْنَا بَنِيٓ إِسْرَآءِيلَ مُبَوَّأَ
صِدْقٍ وَرَزَقْنَٰهُم مِّنَ ٱلطَّيِّبَٰتِ فَمَا
ٱخْتَلَفُوا۟ حَتَّىٰ جَآءَهُمُ ٱلْعِلْمُ ۚ إِنَّ
رَبَّكَ يَقْضِى بَيْنَهُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ فِيمَا
كَانُوا۟ فِيهِ يَخْتَلِفُونَ ﴿٩٣﴾

93. మేము ఇస్రాయీల్ సంతతివారికి చక్కని నివాస స్థలాన్ని ఇచ్చాము. తినటానికి పరిశుద్ధమయిన ఆహార వస్తువులను ప్రసాదించాము. కాని (విచిత్రమేమిటంటే) వారివద్దకు జ్ఞానజ్యోతి వచ్చిన మీదటే వారిలో విభేదాలు పొడసూపాయి. నిశ్చయంగా నీ ప్రభువు ప్రళయదినాన వారు విభేదించుకునే విషయమై వారి మధ్య తీర్పు చేస్తాడు.

---

ఇస్రాయీల్ సంతతి వారు ప్రాచీన కాలంలో దైవధర్మావలంబీకులుగా ఉండేవారు. దేవుడు వారికి చేసిన ఒక మహోపకారం ఏమిటంటే, వారి శత్రువు (ఫిరౌన్) నుండి వారికి విముక్తిని ప్రసాదించాడు. ఆ తర్వాత వారిని సినాయ్‌లోని నిర్మలమైన వాతావరణంలోకి చేర్చాడు. అక్కడ వారికి విశేషమైన రీతిలో ఆహారాన్ని, నీటి ఒనరులను సమకూర్చాడు. ఎడారి ప్రదేశంలో ఓ ప్రత్యేకమయిన తర్ఫీదు ద్వారా వారి మధ్య ఓ శక్తివంతమయిన నవతరాన్ని తయారు చేశాడు. ఈ నవతరం దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) తదనంతరం ఓ మహా సామ్రాజ్యాన్ని జయించింది. సిరియా, జోర్డాన్, పాలస్తీనాలాంటి సస్యశ్యామల ప్రాంతాలలో బనీ ఇస్రాయీల్ సామ్రాజ్యం స్థాపించబడింది. కొన్ని శతాబ్దాల పాటు వారి పరిపాలన వినా అప్రతిహతంగా సాగింది.

ఈ మహోపకారానికిగాను ఇస్రాయీల్ సంతతి వారు దైవ విధేయతా భావాన్ని, కృతజ్ఞతా భావాన్ని పుణికిపుచ్చుకోవాల్సింది. దైవధర్మ సేవే తమ జీవిత పరమావధిగా భావించాల్సింది. కాని స్పష్టమయిన మార్గదర్శకత్వం పొంది ఉండి కూడా వారు మార్గ విహీనులయ్యారు.

వారి మార్గవిహీనతకు ప్రధాన కారణం ఏమిటి? పరస్పర విభేదాలే. వారివద్ద దేవుడు అవతరింపజేసిన జ్ఞాన జ్యోతి ఉండేది. కాని వారు ఆ జ్ఞానానికి వక్ర బాష్యాలు జోడించి, కొత్త పుంతలు తొక్కారు. ధర్మాన్ని ముక్క చెక్కలు చేసుకున్నారు (తఫ్సీరె నసఫీ). ఏ సముదాయమైనా దేవుడు పంపిన జీవన విధానానికి కట్టుబడి ఉన్నంత కాలం సంఘటితంగా ఉంటుంది. కాని తరువాతి కాలాల్లో వారి మధ్య ధర్మాన్ని (జ్ఞానాన్ని) విశ్లేషించుకోవటంలో వైవిధ్యం వస్తుంది. ఆ వైవిధ్యమే విభేదానికి దారి తీస్తుంది. కొంతమంది ఒక అభిప్రాయానికి ప్రాధాన్యత యివ్వగా, మరి కొంతమంది మరో అభిప్రాయాన్ని గట్టిగా పట్టుకుంటారు. ప్రతి ఒక్కరూ తమ అభిమతాన్ని (పంథాను) సరైనదిగా రుజువు చేసుకోవటానికి తర్జన భర్జనకు దిగుతారు.

సింపోజియంలు, సెమినార్లు పోటీపడి నిర్వహిస్తారు. కడకు పరిస్థితి ఎంతవరకు వస్తుందంటే అసలు జ్ఞానం గ్రంథాల్లో నిక్షిప్తమై ఉంటే, వారేమో పాక్షిక సాపేక్షిక విషయాలను పట్టుకుని వాటిపైనే వాదించుకుంటూ కాలక్షేపం చేస్తారు. ఈ విధంగా మౌలిక ధార్మిక ప్రబోధనలలో(జ్ఞానంలో) ఏకాభిప్రాయం ఉండి కూడా ప్రజలు పాక్షిక విషయాలలో పడిపోయి తలోదారి పడతారు.

"అల్లాహ్ ప్రళయదినాన తీర్పు చేస్తాడు"–ప్రళయ దినాన అల్లాహ్ తేజరిల్లి నప్పుడు ప్రతి వ్యక్తీ తన విభేదాన్ని మరచి ఏకైక సత్యాన్ని అంగీకరిస్తాడు. వారు గనక దైవానికి భయపడే వారైతే ఈ రోజే అందరూ ఏకాభిప్రాయానికి వచ్చేవారు. కాని దైవభయం లేకుండా వారు వేర్వేరు మార్గాలపై వెళ్ళిపోయారు. నిర్భయం భిన్నాభిప్రాయాలకు దారితీయగా భయం ఏకాభిప్రాయానికి సోపానమవుతుంది.

فَإِنْ كُنْتَ فِيْ شَكٍّ مِّمَّآ أَنْزَلْنَآ إِلَيْكَ
فَسْئَلِ الَّذِيْنَ يَقْرَءُوْنَ الْكِتٰبَ مِنْ
قَبْلِكَ ۚ لَقَدْ جَآءَكَ الْحَقُّ مِنْ رَّبِّكَ
فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ﴿٩٤﴾ وَلَا
تَكُوْنَنَّ مِنَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ
فَتَكُوْنَ مِنَ الْخٰسِرِيْنَ ﴿٩٥﴾

94. మేము నీపై అవతరింపజేసిన దానిపై ఒకవేళ నీకేదన్నా సందేహ ముంటే, నీకు పూర్వం వచ్చిన గ్రంథాన్ని పారాయణం చేస్తున్న వారిని అడిగి తెలుసుకో. వాస్తవానికి నీ ప్రభువు తరఫు నుండి నీ వద్దకు సత్యం వచ్చేసింది. కాబట్టి నీవు శంకించేవారిలో చేరకు.
95. దైవ సూచనలను అసత్యాలంటూ కొట్టివేసిన వారిలో నీవు చేరకు. ఒకవేళ నీవలా చేశావంటే నష్టపోయినవారిలో ఒకడివవు తావు.

---

దైవప్రవక్త స్వచ్ఛమైన సత్యం తీసుకొని వస్తాడు. స్వచ్ఛమయిన, కల్తీలేని మేలిమి సత్యాన్ని స్వీకరించటమనేది నిత్యం మనిషికి కష్టమయిన పనిగానే ఉంటుంది. సాధారణంగా ప్రజలు కల్తీ ఉన్న సత్యంపై నిలబడి ఉంటారు. వారు తమ ప్రాపంచిక వ్యామోహంతో కూడిన జీవితంపై సత్యం లేబిల్‌ని అంటించుకుంటారు.

సత్యసందేశహరునికి ఈ పరిస్థితిని చూసినప్పుడు ఒక్కోసారి తనపైనే అనుమానం కలగటం సహజం. తానేమైనా పొరబడుతున్నానా!? అని అనుకుంటాడు. ఇలాంటి అనుమానానికి లోనుకారాదని ఈ సూక్తిలో సందేశహరునికి తాకీదు చేయటం జరిగింది.

మానవుని బుద్ధీ వివేకాలు ఏదయినా విషయాన్ని నిజమని సాక్ష్యమిచ్చినప్పటికీ అతను ప్రజల వ్యతిరేకతకు భయపడి ఆ విషయాన్ని వదలివేస్తే అది దైవ నిదర్శనాలను

త్రోసిపుచ్చటం లాంటిదే. అల్లాహ్ నిదర్శనాల (ఆధారాల) రూపంలో మానవుని ఎదుట సాక్షాత్కరిస్తాడు. అందుకే ఏ వస్తువు సత్యతపై ఆధారం రుజువయిందో దానిని శిరసావహించటం మనిషికి అనివార్యం. అది అతనిపై దేవునికి గల హక్కు. మరలాంటప్పుడు ఏ వ్యక్తి అయినా దేవుని హక్కును నెరవేర్చకపోతే అతనికి నష్టం, వినాశం తప్ప మరేం కలుగుతుంది?

إِنَّ الَّذِينَ حَقَّتْ عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ
لَا يُؤْمِنُونَ ﴿٩٦﴾ وَلَوْ جَاءَتْهُمْ كُلُّ آيَةٍ
حَتَّىٰ يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٩٧﴾ فَلَوْلَا
كَانَتْ قَرْيَةٌ آمَنَتْ فَنَفَعَهَا إِيمَانُهَا إِلَّا
قَوْمَ يُونُسَ لَمَّا آمَنُوا كَشَفْنَا عَنْهُمْ
عَذَابَ الْخِزْيِ فِي الْحَيَاةِ الدُّنْيَا وَ
مَتَّعْنَاهُمْ إِلَىٰ حِينٍ ﴿٩٨﴾

96. నిశ్చయంగా ఎవరి విషయంలో నీ ప్రభువు వాక్కు పూర్తయిందో, వారు ఇక విశ్వసించబోరు -97 - వారి వద్దకు సూచనలన్నీ వచ్చేసినాసరే - వారు వ్యథా భరితమయిన యాతనను చూసుకోనంత వరకూ (అంగీకరించరు). 98. విశ్వాస ప్రకటన చేసేవారి విశ్వాసం - ఒక్క యూనుస్ జాతి వారికి తప్ప వేరితర బస్తీల వారికి లాభదాయకం కాలేక పోయింది. వారు విశ్వసించినందువల్ల మేము వారి నుండి ప్రాపంచిక జీవితంలో అవమానకరమయిన శిక్షను తొల గించాము. ఒక నిర్ణీత గడువు వరకు వారికి ప్రయోజనం పొందే అవకాశం ఇచ్చాము.

---

మనిషి ముందు ఒక సత్య విషయం వచ్చినప్పుడు అది నిజమని స్వయంగా అతని బుద్ధి సాక్ష్యమిస్తుంది. అయితే ఏదయినా హక్కు పొందటానికి మనిషి ఏదో ఒకటి ఇచ్చుకోవలసి ఉంటుంది. ఈ ఇచ్చుకోవటానికే మనిషి సిద్ధమవడు. దీనికొరకు మనిషి ఎదుటి వాని ముందు తనను చిన్నవాడుగా భావించవలసి ఉంటుంది. తన స్వలాభాన్ని పణంగా పెట్టవలసి వస్తుంది. తన అభిప్రాయాన్ని ఉపసంహరించు కోవలసి వస్తుంది. ఈ నష్టాలు మనిషికి సత్యస్వీకారంలో అవరోధంగా తయారవు తాయి. ఏ విషయానికి సమాధానం అతను 'అవును' అని ఇవ్వాల్సివస్తుందో, దానికి అతను 'కాదు' అని ఇస్తాడు.

మనిషి మనోభావాలు ఎలాంటివంటే, అతను ఒకసారి ఏదన్నా దిశలో నడవసాగితే, ఆ దిశలోనే అతని ఆలోచనలు సాగిపోతూ ఉంటాయి. అందుకే ఒకసారి సత్యం పట్ల విముఖత చూపిన మీదట మళ్లీ మనిషి సత్యం వైపునకు

మరలి రావటమనేది అరుదుగానే జరుగుతుంది. ఎందుకంటే రానున్న ప్రతి రోజు అతని భావాలు భావనలు ముదురుతూ పోతాయి.

గత కాలంలో ఎందరు ప్రవక్తలు వచ్చినా వారి సమకాలిక ప్రజలు ఆఖరి సమయం వరకు విశ్వసించలేదు. అయితే వారిపై దైవశిక్ష అవతరించినప్పుడు 'మేము ఇప్పుడు విశ్వసిస్తున్నామ'ని అనేవారు. దేవుడు వారిని నిదర్శనాల భాషలో పిలుపు ఇస్తున్నంతసేపు వారు ఆ పిలుపు అంగీకరించలేదు. అయితే దేవుడు వారికి తన ప్రతాపం రుచి చూపించగానే, 'చిత్తం మేము శిరసావహిస్తున్నాము' అనేవారు. కాని ఇలాంటి విశ్వాసం దైవసన్నిధిలో ఎన్నదగినది కాదు.

దైవప్రవక్త హజ్రత్ యూనుస్ (అలైహిస్సలాం) ఇరాక్‌లోని ఓ ప్రాచీన పట్టణం నైన్వాకు పంపబడ్డారు. ఆయన అక్కడ దైవసందేశాన్ని పరిచయం చేశారు. కాని ప్రజలు విశ్వసించలేదు. ఎట్టకేలకు దైవప్రవక్త యూనుస్(అలైహి) ప్రవక్తల సంప్రదాయాన్ననుసరించి వలసపోయారు. 'ఇక మీరు దైవశిక్ష కోసం ఎదురు చూడండి' అంటూ ఆయన ఆ పట్టణం నుండి వెళ్ళిపోయారు. హజ్రత్ యూనుస్ వెళ్ళిపోయాక శిక్షా సూచనలు ప్రస్ఫుటం అయ్యాయి. అయితే వారు హూద్ జాతి వారి మాదిరిగా తల తిక్క వ్యాఖ్యలు చేయకుండా తమ తప్పిదాన్ని గ్రహించారు. వారంతా తమ పశువులను, స్త్రీలను, పసిపిల్లలను తీసుకుని ఒక బహిరంగ ప్రదేశానికి చేరుకుని కడుదీనంగా విలపిస్తూ ప్రార్థించారు. ఆ తర్వాత వారిపై నుండి శిక్ష తొలగించబడింది.

وَلَوْ شَاءَ رَبُّكَ لَآمَنَ مَنْ فِي الْأَرْضِ
كُلُّهُمْ جَمِيعًا ۚ أَفَأَنْتَ تُكْرِهُ النَّاسَ حَتَّىٰ
يَكُونُوا مُؤْمِنِينَ ﴿٩٩﴾ وَمَا كَانَ لِنَفْسٍ
أَنْ تُؤْمِنَ إِلَّا بِإِذْنِ اللَّهِ ۚ وَيَجْعَلُ
الرِّجْسَ عَلَى الَّذِينَ لَا يَعْقِلُونَ ﴿١٠٠﴾

99. నీ ప్రభువే గనక కోరుకుంటే భూమండలంపై ఉన్న జనులంతా విశ్వసించేవారే. మరైతే (ఓ ప్రవక్తా!) నీవు ప్రజలను విశ్వాసులవ్వమని బలవంతం చేస్తావా ఏమి? 100. ఏ వ్యక్తి అయినా సరే దైవాజ్ఞ కానంత వరకూ విశ్వసించటమనేది అసంభవం. వివేచనతో వ్యవహరించని వారిపై దేవుడు మాలిన్యాన్ని పడవేస్తాడు.

---

"నీ ప్రభువే గనక తలచుకుంటే భూమండలంలో ఉన్నవారంతా విశ్వాసులయ్యేవారే". దీని భావమేమిటంటే దేవుడు కోరితే మిగతా ప్రపంచాన్ని చేసినట్లే మానవ ప్రపంచాన్ని కూడా చేసి ఉండేవాడు. మానవుడు కూడా తనకు ఇష్టమున్నా లేకున్నా దైవాజ్ఞలకు తల ఒగ్గి ఉండేవాడు. కాని మానవుని విషయంలో దేవుడు

తలచింది ఇది కాదు. అతన్ని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉంచి, అతనికి ఆప్షన్ ఇచ్చి తన వ్యక్తి గత వ్యవహారాన్ని నిర్ణయించుకునే అవకాశం మానవునికి ఇవ్వబడింది. మిగతా ప్రపంచంలో మార్గాంతరం లేక చేసే పనిని మానవుడు ఎంపిక స్వేచ్ఛ కలిగి ఉండి కూడా చేయాలన్నది దేవుని అభిలాష.

"ఏ వ్యక్తి అయినా సరే దైవాజ్ఞ కానంత వరకూ విశ్వసించడు." అంటే ప్రస్తుత ప్రపంచంలో ఎవరికయినా సరే విశ్వాస భాగ్యం దేవుడు నిర్ధారించిన పద్ధతిని అవలంబించటం ద్వారానే లభిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో విశ్వాసాన్ని పొందే మార్గమేది? అంటే మనిషి విశ్వాస సందేశాన్ని తన బుద్ధీవివేకాల ద్వారా గ్రహించాలి. ఎవరి బుద్ధీ వివేకాలపై ప్రాపంచిక స్వప్రయోజనాలు ఆధిపత్యం వహించి ఉంటాయో అతని బుద్ధి బురద రొంపిలో కూరుకుపోయిందన్నమాట! అలాంటి వ్యక్తి ఈ ప్రపంచంలో విశ్వాస భాగ్యం పొందటమనేది కల్ల.

101. (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : 'ఆకాశాలలో, భూమిలో ఉన్నవాటిని కాస్త చూడండి. అసలు విషయం ఏమి టంటే విశ్వసించని జనులకు సూచనలు గానీ, హెచ్చరికలుగానీ ఏమాత్రం లాభం చేకూర్చవు. 102. వారు తమకు పూర్వం గడచిన వారికి ఎదురయిన రోజుల కొరకు ఎదురు చూస్తున్నారు. వారితో అను: 'మీరూ నిరీక్షించండి. నేను కూడా మీతో పాటే నిరీక్షిస్తూ ఉంటాను.' 103. తరువాత మేము మా ప్రవక్తలను, విశ్వసించిన వారిని కాపాడుకుంటాము. ఇదే విధంగా విశ్వాసులను కాపాడ వలసిన బాధ్యత మాపై ఉంది.

قُلِ انْظُرُوْا مَاذَا فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ؕ وَمَا تُغْنِي الْاٰيٰتُ وَالنُّذُرُ
عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ۝ فَهَلْ
يَنْتَظِرُوْنَ اِلَّا مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا
مِنْ قَبْلِهِمْ ؕ قُلْ فَانْتَظِرُوْٓا اِنِّيْ مَعَكُمْ
مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝ ثُمَّ نُنَجِّيْ رُسُلَنَا وَ
الَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ ۚ حَقًّا عَلَيْنَا نُنْجِ
الْمُؤْمِنِيْنَ ۝ ع

---

మనకు నలువైపులా విస్తరించి ఉన్న జగతిలో దేవుని ఉనికి చాటి చెప్పే అసంఖ్యాకమయిన నిదర్శనాలు ఉన్నాయి. దాంతోపాటే ఈ విశ్వం గురించి దేవుని ప్రణాళిక ఏమిటో కూడా తెలియజేయబడింది. ప్రపంచంలో హెచ్చరికలు (తుఫానులు, భూకంపాలు, సునామీలు) కూడా తరచూ వస్తుంటాయి. ఇవి దేవుని విషయంలో, పరలోకం విషయంలో మనిషిని ఆలోచింపజేస్తుంటాయి. అయితే ఇదంతా పరీక్షా ప్రపంచంలోనే జరుగుతుంది. అంటే మనిషి తాను అంగీకరించే

లేక తృణీకరించే స్వేచ్ఛ ఉన్న లోకంలో ఈ వ్యవహారం జరుగుతుంది. అందుకే మనిషి ఇలాంటి హెచ్చరికలు వచ్చినప్పుడు, వాటికి తనదైన భాష్యాలు చెప్పి ప్రక్కదారి పట్టిస్తాడు. ఆ విధంగా అతను హితోపదేశానికి నోచుకోకుండా పోతాడు.

మనిషి నిదర్శనాల భాషను అంగీకరించలేదంటే, పరీక్షా గడువు ముగిసే రోజు కోసం ఎదురు చూస్తున్నాడని అర్థం. కాని ఆ రోజు నేటి దినానికి భిన్నంగా ఉంటుంది. నేడు అంగీకరించేవారు – తిరస్కరించేవారు ఉభయులూ ఒక్కలాగే కనిపిస్తున్నారు. కాని తీర్పుదినాన అలా ఉండదు. ఆనాడు సత్యప్రేమికులు మాత్రమే శాంతి నిలయంలో ఉంటారు. మిగిలిన వారంతా అగ్నికీలల మధ్య చిక్కుకుంటారు. వాటి నుండి బయట పడే మార్గమేదీ కనిపించదు.

104. వారికి చెప్పు : ప్రజలారా! నా ధర్మం పట్ల మీకు సందేహం ఉంటే (వినండి!) నిజదైవాన్ని కాదని మీరు పూజించేవాటిని నేనెన్నటికీ పూజించను. మీ మరణం ఎవరి స్వాధీనంలో ఉందో ఆ దైవాన్ని మాత్రమే నేను ఆరాధిస్తాను. విశ్వాసులలో ఒకడుగా ఉండాలని మాత్రమే నేను ఆజ్ఞాపించబడ్డాను. 105. ఇంకా ఏకాగ్రతతో ధర్మం వైపునకు అభి ముఖం కావాలని, ముష్రిక్కులలో చేరకూడదని (నాకు ఆదేశించబడింది). 106. నిజదైవాన్ని వదలి నీకు లాభం గానీ, నష్టంగానీ కలిగించలేని వారిని మొరపెట్టుకోకు. ఒకవేళ నీవు గనక అలా చేశావంటే నిశ్చయంగా నీవు దుర్వర్తనులలో చేరిపోతావు(అని నాకు సూచించబడింది). 107. ఒకవేళ దేవుడు నిన్ను ఏదైనా బాధకు లోనుచేస్తే, ఆయన తప్ప దానిని దూరం చేసే వాడె

قُلْ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِن كُنتُمْ فِى شَكٍّ مِّن
دِينِى فَلَآ أَعْبُدُ ٱلَّذِينَ تَعْبُدُونَ مِن
دُونِ ٱللَّهِ وَلَٰكِنْ أَعْبُدُ ٱللَّهَ ٱلَّذِى
يَتَوَفَّىٰكُمْ ۖ وَأُمِرْتُ أَنْ أَكُونَ مِنَ
ٱلْمُؤْمِنِينَ ﴿١٠٤﴾ وَأَنْ أَقِمْ وَجْهَكَ
لِلدِّينِ حَنِيفًا ۖ وَلَا تَكُونَنَّ مِنَ
ٱلْمُشْرِكِينَ ﴿١٠٥﴾ وَلَا تَدْعُ مِن دُونِ ٱللَّهِ
مَا لَا يَنفَعُكَ وَلَا يَضُرُّكَ ۖ فَإِن فَعَلْتَ
فَإِنَّكَ إِذًا مِّنَ ٱلظَّٰلِمِينَ ﴿١٠٦﴾ وَإِن
يَمْسَسْكَ ٱللَّهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهُۥٓ إِلَّا
هُوَ ۖ وَإِن يُرِدْكَ بِخَيْرٍ فَلَا رَآدَّ لِفَضْلِهِۦ

يُصِيبُ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۭ وَهُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿١٠٧﴾

వడూ లేడు. ఒకవేళ ఆయన మీకే దయినా మేలు చేయదలిస్తే, ఆయన అనుగ్రహాన్ని అడ్డుకోగలిగే వాడు కూడా ఎవ్వడూ లేడు. ఆయన తన అనుగ్రహాన్ని తన దాసులలో తాను కోరినవారికి ఇస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడు.

---

సందేశహరుడు తొలుత తన సందేశాన్ని నిదర్శనాల (ఆధారాల) భాషలో ఎరుక పరుస్తాడు. కాని జనులు నిదర్శనాలను విన్న మీదట కూడా సంశయంలో ఉంటే అప్పుడు హెచ్చరించే ధోరణిలో విశదీకరిస్తాడు.

"మీరు పూజించే వాటిని నేను పూజించను" అని సత్యసందేశహరుడు ముష్రిక్కులతో చెప్పటం గమనార్హం. ఇది కేవలం సవాలు మాత్రమే కాదు, ఒక నిదర్శనం కూడా–దీని భావమేమిటంటే; నేను కూడా మీలాంటి మానవ మాత్రుణ్ణే. మీకున్న బుద్ధివివేకాలే నాకూ ఉన్నాయి. మరలాంటప్పుడు నాకు సత్యంగా బోధపడిన విషయం మీకెందుకు బోధపడటం లేదు?

మరణం తథ్యం. మనిషి ఈ లోకంలో నిస్సహాయుడనే దానికి అది ప్రబల తార్కాణం. మనిషి ఈ లోకంలో వేటిని చూసుకుని తలబిరుసుతనం ప్రదర్శించాడో అవన్నీ మిథ్య అని మరణం రూఢీ చేస్తుంది. మరణం ఒకవైపు మనిషికి తన అశక్తతను, మరోవైపు దేవుని శక్తిని పరిచయం చేస్తుంది. అది మనిషిని ప్రపంచ వస్తువుల నుండి తెగత్రెంపులు చేయించి దేవుని వైపునకు తీసుకెళ్తుంది. అది మనిషిని సంపూర్ణ దైవదాసునిగా మలుస్తుంది. మనిషిలో గనక గుణపాఠం నేర్చుకునే దక్షత ఉంటే అతని దిద్దుబాటు కొరకు ఒక్క మరణ సంఘటనే చాలు.

మనిషి చేయునది లేక తనను తాను మృత్యువుకు అప్పగించుకునే గడియ ప్రతి ఒక్కరికీ ఎదురవుతుంది. అలాగే లాభనష్టాలు చేకూర్చుకునే శక్తి కూడా మనిషి వశంలో లేదు. కోరుకున్న లాభాన్ని పొంది తీరుతానని, కోరుకోని నష్టం నుండి ఎట్టి పరిస్థితిలోనూ సురక్షితంగా ఉంటానని ఎవడూ అనలేడు.

మానవుని శక్తి, అధికారం బహు పరిమితమని పరిస్థితుల ఈ స్వరూపం చెప్పకనే చెబుతోంది. అతను నివసించే ఈ లోకంలో అతనిపై మరో సార్వభౌముడు ఉన్నాడు.

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الْحَقُّ مِنْ
رَّبِّكُمْ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِيْ
لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ
وَمَآ اَنَا عَلَيْكُمْ بِوَكِيْلٍ ﴿١٠٨﴾ وَاتَّبِعْ مَا
يُوْحٰٓى اِلَيْكَ وَاصْبِرْ حَتّٰى يَحْكُمَ اللّٰهُ ۚ وَ
هُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿١٠٩﴾

108. (ప్రవక్తా!) వారికి చెప్పు: 'ప్రజ
లారా! మీ ప్రభువు తరఫు నుండి మీ
వద్దకు సత్యం వచ్చేసింది. కాబట్టి
ఇప్పుడు సన్మార్గాన్ని అవలంబించినవాడు
తన మేలు కోసమే అవలంబిస్తాడు. మరెవ
డయితే మార్గభ్రష్టుడవుతాడో దాని
దుష్పరిణామానికి అతనే బాధ్యుడు. నేను
మీపై పర్యవేక్షకుణ్ణి మాత్రం కాను. 109.
(ప్రవక్తా!) నీకు పంపబడే దివ్యవాణి
(వహీ)ని నీవు అనుసరించు.దేవుని తీర్పు
వచ్చే వరకూ ఓర్పు వహించు. ఆయన
అత్యుత్తమమైన తీర్పును ఇచ్చేవాడు.

---

సందేశ పరిచయ కార్యం వాస్తవానికి సత్యప్రకటనా కార్యం. ఏ వర్గానికయినా సత్య విషయాన్ని సహేతుకంగా బోధపరచి, ఆ వ్యవహారంలో తాను చిత్తశుద్ధిగల వాడనని సందేశ ప్రదాత ప్రకటించటంతోనే అతని బాధ్యత నెరవేరుతుంది.

సత్యసందేశహరుని అసలు పని వహీ (దివ్యవాణి)ని అనుసరించటం. అంటే తాను క్రియాత్మకంగా దైవేచ్ఛకనుగుణంగా మసలుకుంటూ, ఇతరులను కూడా దైవేచ్ఛ వైపు ఆహ్వానించటం అన్నమాట. ఈ పనిని ఎట్టి పరిస్థితిలోనూ సహనంతో, శ్రేయోభిలాషాభావంతో నెరవేర్చవలసి ఉంటుంది. దైవాజ్ఞ కానంతవరకూ లేదా అలాంటి సూచనలు ప్రస్ఫుటం కానంతవరకూ సందేశహరుడు తన తరఫున ఎలాంటి చర్యకు పూనుకోరాదు.

దైవనిర్ణయం ఎల్లప్పుడూ పరిస్థితుల రూపంలో అభివ్యక్తమవుతుంది. దేవుని దృష్టిలో సందేశహరుని కర్తవ్యం నెరవేరిందనుకున్నప్పుడు దేవుడు పరిస్థితుల స్వరూపాన్ని మార్చుతాడు. వాటిననుసరించి సందేశహరుడు తన కార్యాచరణ విధానాన్ని రూపొందించుకుంటాడు.

# 11. హూద్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అలిఫ్ లామ్ రా. ఇది ఒక గ్రంథం. దీని సూక్తులు తొలుత నిర్దిష్టమైనవి. తరువాత అవి యుక్తిపరుడు, సర్వం తెలిసినవాని తరఫు నుండి విశదీక రించబడ్డాయి. 2. మీరు నిజదైవాన్ని తప్ప వేరితరులను ఆరాధించకండి. నేను మిమ్మల్ని ఆయన తరఫున హెచ్చరించే వాడను, శుభవార్తలు వినిపించేవాడను (అని అందులో తెలుపబడింది). 3. (ఇంకా ఏమనబడిందంటే) మీరు మీ తరఫున మీ ప్రభువును క్షమాపణకై అర్థించండి. ఆయన వైపునకు మరలి రండి. ఆయన మీకు ఒక నిర్ణీత కాలం వరకు బాగా లబ్ది పొందే అవకాశం ఇస్తాడు. ఎక్కువ పొందే అర్హత ఉన్న వారికి తన తరఫున ఎక్కువగానే ప్రసా దిస్తాడు. ఒకవేళ మీరు మరలిపోతే ఒకానొక మహా దినమున మీపై పడే శిక్ష గురించి నేను భయపడుతున్నాను. 4. మీరంతా దేవుని వైపునకే మరలవలసి ఉంది. ఆయన సర్వసత్తాధికారి.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

الٓرٰ كِتٰبٌ اُحۡكِمَتۡ اٰيٰتُهٗ ثُمَّ فُصِّلَتۡ
مِنۡ لَّدُنۡ حَكِيۡمٍ خَبِيۡرٍۙ ﴿۱﴾ اَلَّا تَعۡبُدُوۡۤا
اِلَّا اللّٰهَ ؕ اِنَّنِىۡ لَـكُمۡ مِّنۡهُ نَذِيۡرٌ
وَّبَشِيۡرٌۙ ﴿۲﴾ وَّاَنِ اسۡتَغۡفِرُوۡا رَبَّكُمۡ ثُمَّ
تُوۡبُوۡۤا اِلَيۡهِ يُمَتِّعۡكُمۡ مَّتَاعًا حَسَنًا اِلٰٓى
اَجَلٍ مُّسَمًّى وَّيُـؤۡتِ كُلَّ ذِىۡ فَضۡلٍ
فَضۡلَهٗ ؕ وَاِنۡ تَوَلَّوۡا فَاِنِّىۡۤ اَخَافُ
عَلَيۡكُمۡ عَذَابَ يَوۡمٍ كَبِيۡرٍ ﴿۳﴾ اِلَى اللّٰهِ
مَرۡجِعُكُمۡ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ﴿۴﴾

ఒక్కడైన అల్లాహ్‌ను తప్ప మనిషి వేరెవరినీ ఆరాధించకూడదన్నదే ఖుర్‌ఆన్ సందేశం. అతను అల్లాహ్‌నే తన సర్వాధికారిగా ఎంచాలి. అతను ఆయనకే భయ పడాలి. ఆయన్నే నమ్ముకోవాలి. అతని మనోమస్తిష్కాలలో సతతం ఆయన ఆలోచనలే ఉండాలి. తన జీవన వ్యవహారాలలో అతను అన్నిటికన్నా అధికంగా దైవాభీష్టాన్నే పరిగణనలోకి తీసుకోవాలి. అతను తన్నుతాను దాసుని స్థానంలో ఉంచి, అల్లాహ్‌కు ఆరాధ్యుని స్థానం ఇవ్వాలి.

దైవప్రవక్తల సందేశం కూడా ఇదే. దివ్యఖుర్‌ఆన్‌లో ఈ విషయం చాలా స్పష్టంగా, తిరుగులేని విధంగా చెప్పబడింది. ఇప్పుడు మానవుడు చేయవలసిందల్లా దానికి సకారాత్మకంగా స్పందించటమే. అతను అసూయ, గర్వం, స్వార్థప్రియత్వం, వర్గదురభిమానం వంటి వాటికి లోనై దీనిని ఉపేక్షించకూడదు. దీనిని విశ్వసించి దేవుని వైపునకు మరలాలి. గతంలో తన వల్ల జరిగిన తప్పులకు గాను దైవాన్ని క్షమాపణ కోరుకోవాలి. భవిష్యత్తుకై దైవసహాయం వేడుకోవాలి.

మనిషికి విందు భోజనానికి ఆహ్వానించినప్పుడు, అతను విందును ఆరగిస్తే తన శరీరానికి పుష్టినిచ్చే ఆహారం గ్రహించాడని అర్థం. ఒకవేళ అతను భోజనం చేయకపోతే తన శరీరానికి కావలసిన ఆహారాన్ని గ్రహించలేదనుకోవాలి. సత్య సందేశం విషయం కూడా ఇటువంటిదే. అతను గనక ఈ సత్యాన్ని స్వీకరిస్తే తన ఆధ్యాత్మిక వికాసానికి కావలసిన దివ్య ఔషధాన్ని గ్రహించాడు. అది గనక అతని మనోక్షేత్రంలోనికి చేరితే, అది అతని అంతరంగాన్ని జ్యోతిర్మయం చేసి, అతనిలో సవ్యమయిన భావాలను సృజిస్తుంది. అతన్ని స్వర్గానికి చేర్చేబాటలో నడిపిస్తుంది.

సత్యసందేశాన్ని స్వీకరించనివాడు ఒక విధంగా తన ఆత్మవికాసానికి అవసర మయిన ఔషధానికి దూరమైనట్లే. సత్యాన్ని గ్రహించిన వ్యక్తి వినయశీలునిగా జీవిస్తే, ఇతనేమో గర్విష్టిగా జీవిస్తాడు. సత్యాన్ని అంగీకరించిన వాని జీవిత క్షణాలు దైవధ్యానంలో గడుస్తుంటే, ఇతని జీవిత ఘడియలు దైవేతరుల స్మరణలో గడుస్తుం టాయి. తత్ఫలితంగా మొదటి వ్యక్తి ఈ లోకం నుండి శుభాత్మగా ప్రస్థానం చేస్తే, అతను స్వర్గంలో ప్రవేశార్హత పొందిన వానిగా ఖరారవుతే, రెండవ వ్యక్తి ఈ లోకం నుండి దరిద్రునిగా నిష్క్రమిస్తాడు. అతను నరకంలోని చెత్తాచెదారంలో పడవేయ దగినవాడుగా ఉంటాడు.

5. చూశావా! వారు ఆయన నుండి దాక్కుందామని తమ రొమ్ములను ఎలా మరల్చుకుంటున్నారో! జాగ్రత్త! వారు తమ వస్త్రాలతో తమను తాము కప్పు కున్నప్పుడు కూడా వారు దాచేదీ,

أَلَآ إِنَّهُمْ يَثْنُونَ صُدُورَهُمْ
لِيَسْتَخْفُوا مِنْهُ ۚ أَلَا حِينَ
يَسْتَغْشُونَ ثِيَابَهُمْ يَعْلَمُ مَا يُسِرُّونَ

وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ
الصُّدُورِ ﴿٥﴾
وَمَا مِن دَابَّةٍ فِي الْأَرْضِ إِلَّا عَلَى اللَّهِ
رِزْقُهَا وَيَعْلَمُ مُسْتَقَرَّهَا وَ
مُسْتَوْدَعَهَا ۚ كُلٌّ فِي كِتَابٍ مُّبِينٍ ﴿٦﴾

బహిర్గతం చేసేది – అంతా ఆయనకు తెలుసు. నిశ్చయంగా ఆయన ఆంత ర్యాల్లో ఉన్న విషయాలను సయితం ఎరిగినవాడు. ◆ 6. నేలపై నడిచే ఏ జీవీ తన జీవనోపాధికై దేవునిపై ఆధార పడకుండా లేదు. అది ఎక్కడ ఆగి ఉంటుందో, ఎక్కడ అప్పగించబడు తుందో ఆయనకు తెలుసు – అంతా ఒక స్పష్టమయిన గ్రంథంలో ఉంది.

---

దైవప్రవక్త (సఅసం) ఖురైషు సర్దారులకు ఏకదైవారాధనా సందేశం వినిపించినప్పుడు వారిలో కొంతమంది కడు నిర్లక్ష్యంగా లేచి నిలబడి, తమ దుప్పటిని తమపైన కప్పుకుని వెళ్ళిపోయారు.

ఏదైనా ఒక విషయాన్ని నిర్లక్ష్యంగా దాటవేసేందుకు అవలంబించే ఒక పద్ధతి అది! ఎవరయినా సందేశహరుణ్ణి చిన్నచూపు చూసి, తనను తాను ఘనాపాటీగా తలపోసినప్పుడు ఇలా చేసేవారు. కాని మనిషి ఏ ఉద్దేశంతో ఇలా చేస్తున్నాడో దైవానికి తెలియదని భావించరాదు. ఇది ఒక మనిషి (సందేశ ప్రదాత)ని నిర్లక్ష్యం చేయటం కాదు సుమా! ఇది సర్వజ్ఞాని, సూక్ష్మ గ్రాహి అయిన దైవాన్ని నిర్లక్ష్యం చేయటమే.

మరి ఈ మనిషి దేవుని ఎదుట హాజరైనప్పుడు పరిస్థితి ఏమిటో ఊహించాలి. మానవుడు దేవుని ప్రపంచంలో ఉన్నాడు. ఎట్టకేలకు దేవుని వైపునకే వెళ్ళనున్నాడు. కాని అతను దైవంతో అసలు తనకు సంబంధం లేనట్లే, ఎన్నడూ ఆయనతో తనకు పని లేదన్నట్లే బ్రతుకుతున్నాడు.

وَهُوَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ
فِي سِتَّةِ أَيَّامٍ وَكَانَ عَرْشُهُ عَلَى
الْمَاءِ لِيَبْلُوَكُمْ أَيُّكُمْ أَحْسَنُ عَمَلًا ۗ
وَلَئِن قُلْتَ إِنَّكُم مَّبْعُوثُونَ مِن بَعْدِ
الْمَوْتِ لَيَقُولَنَّ الَّذِينَ كَفَرُوا إِنْ

7. ఆయనే ఆకాశాలనూ, భూమినీ ఆరు రోజులలో సృష్టించాడు. ఆయన సింహా సనం నీటిపైన ఉండేది. మీలో ఉత్త మంగా ఆచరించే వారెవరో పరీక్షించ టానికే ఆయన ఈ సృష్టిని మొదలెట్టాడు. 'మరణానంతరం మీరు మళ్లీ లేపబడ తార'ని నీవు గనక అంటే 'ఇది మాయా జాలం తప్ప మరేమీ కాదు' అని సత్య

هَٰذَآ إِلَّا سِحْرٌ مُّبِينٌ ۝ وَلَئِنْ أَخَّرْنَا
عَنْهُمُ الْعَذَابَ إِلَىٰٓ أُمَّةٍ مَّعْدُودَةٍ
لَّيَقُولُنَّ مَا يَحْبِسُهُۥٓ ۗ أَلَا يَوْمَ يَأْتِيهِمْ
لَيْسَ مَصْرُوفًا عَنْهُمْ وَحَاقَ بِهِم مَّا
كَانُوا۟ بِهِۦ يَسْتَهْزِءُونَ ۝ ع

తిరస్కారులంటారు. 8. ఒకవేళ వారికి పడవలసిన శిక్షను మేము కొంతకాలం పాటు వాయిదా వేస్తే, 'ఇంతకూ దానిని ఆపి ఉంచిందేమిటి?' అని వారు ఎద్దేవా చేస్తారు. జాగ్రత్త! అది వారిపై వచ్చిపడిన నాడు, దానిని మరలించటం సంభవం కాదు. వారు పరిహసిస్తూ ఉండినదే వారిని ముట్టడిస్తుంది.

---

ప్రస్తుత ప్రపంచాన్ని దేవుడు ఆరు దినాలలో – అంటే ఆరు యుగాల (Periods)లో సృష్టించాడు. ఒకప్పుడు భూమి ఉపరితలం నీటితో కప్పబడి ఉండేది. దేవుని మహాసామ్రాజ్యంలోని ఈ (భూ)భాగంలో ఒకప్పుడు కేవలం నీరు మాత్రమే కనిపించేది. ఆ తర్వాత దైవాజ్ఞతో భూభాగాలు ఉబికి వచ్చాయి. నీరంతా సముద్రం అడుగుభాగాల్లో చేరిపోయింది. ఆ విధంగా భూభాగంలో ప్రస్తుతమున్న జీవరాసులు ఉనికిలోకి రాగలిగాయి.

దేవుడు ఏ సంఘటననైనా అకస్మాత్తుగా సంభవించేలా చేయగలడు. అయితే ఈ ప్రపంచం మనిషి పాలిట పరీక్షగా చేయబడింది. ఈ కారణంగానే ఆయన ప్రస్తుత ప్రపంచాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్మించి తన సృష్టితాలపై కారకాల తెరను కప్పి ఉంచాడు.

ఈ ప్రపంచంలో మనిషిని వసింపజేయటంలో గల దేవుని ఉద్దేశం 'సదాచరణ' చేసే వారిని ఎంపిక చేయటమే. ఎవరి ప్రోద్బలమూ, ఎవరి ఒత్తిడీ లేకుండా మనిషి స్వచ్ఛందంగా ఈ సదాచరణ చేయాలని దేవుడు కోరుతున్నాడు. పైకి అధికారం కల జీవిగా కనిపించినప్పటికీ, తనను తాను ఏ అధికారమూ లేని నిస్సహాయునిగా భావించుకునేవాడే ఈ లోకంలో వాస్తవిక దృక్పథం కలవాడు. తలబిరుసుగా జీవించే అవకాశం ఉన్నప్పటికీ తలవంచుకుని జీవించటం నేర్చుకున్నవాడే దేవుని దృష్టిలో ఎన్నదగినవాడు.

ప్రస్తుత ప్రపంచంలో ఇలాంటి వాస్తవిక దృక్పథం గల మనుషుల ఎంపికే జరుగుతోంది. ఈ ఎంపిక గడువు పూర్తవగానే ఈ ప్రాపంచిక వ్యవస్థను అంత మొందించి మరో ప్రామాణిక వ్యవస్థను నిర్మించటం జరుగుతుంది. అక్కడి మంచి వస్తువులన్నీ సదాచరణ చేసిన వారి కొరకే ప్రత్యేకించబడతాయి. చెడు వస్తువులన్నీ దుష్కర్మలాచరించిన వారికి కేటాయించబడతాయి.

అల్లాహ్ తన గడువు శాసనం దృష్ట్యా సత్య తిరస్కారులను, గర్విష్ఠులను తక్షణం పట్టుకోడు. వారికి ఆఖరి హద్దు వరకూ అవకాశం ఇస్తాడు. వారు జాగ్రత్తపడి

తమ స్వీయసంస్కరణ అయినా చేసుకోవచ్చు లేదా తమను అపరాధులుగానయినా నిరూపించుకోవచ్చు. ఈ గడువును అర్థం చేసుకోవటంలో గర్విష్టులు పొరబడుతూ ఉంటారు. వారు తమ పరిమితులను మరచి వ్యర్థ ప్రేలాపనలు చేస్తుంటారు. కాని వారు దేవునిచే పట్టుబడినప్పుడు వారెంతో, వారి జోరెంతో వారికి తెలిసి వస్తుంది.

وَلَئِنْ اَذَقْنَا الْاِنْسَانَ مِنَّا رَحْمَةً ثُمَّ
نَزَعْنٰهَا مِنْهُ ۚ اِنَّهٗ لَيَئُوْسٌ كَفُوْرٌ ﴿٩﴾ وَ
لَئِنْ اَذَقْنٰهُ نَعْمَآءَ بَعْدَ ضَرَّآءَ مَسَّتْهُ
لَيَقُوْلَنَّ ذَهَبَ السَّيِّاٰتُ عَنِّیْ ؕ اِنَّهٗ
لَفَرِحٌ فَخُوْرٌ ﴿١٠﴾ اِلَّا الَّذِيْنَ صَبَرُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ ؕ اُولٰٓئِكَ لَهُمْ مَّغْفِرَةٌ
وَّ اَجْرٌ كَبِيْرٌ ﴿١١﴾

9. ఒకవేళ మేము మనిషికి మా కారుణ్యంతో సత్కరించి, ఆ తరువాత అతనిని దానికి దూరం చేసినట్లయితే అతను నిరాశ చెందుతాడు, కృతఘ్నుడవుతాడు. 10. అతనికి కలిగిన ఏదయినా కష్టం తరువాత మేమతనికి మా అనుగ్రహాన్ని రుచి చూపిస్తే, 'ఇక నా దరిద్రమంతా వదలినట్లే' అంటాడు. అసలు విషయమేమిటంటే మానవుడు కాస్తంత దానికే ఉబ్బిపోయి, బీరాలు పోయేవాడు. 11. అయితే సహనం వహిస్తూ, సదాచరణ చేసేవారు మాత్రం అలాంటి వారు కారు – ఇలాంటి వారి కొరకు మన్నింపుతో పాటు గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి కొంతకాలం కష్టాలు, కొంతకాలం సుఖాలు ఇవ్వబడతాయి. కాని ఇక్కడి సుఖం కానుకగా గానీ, ఇక్కడి కష్టం శిక్షగా గానీ లేవు. ఈ రెండింటి ఉద్దేశం మనిషిని పరీక్షించటమే. ఈ ప్రపంచం పరీక్షా నిలయం. ఇక్కడ మనిషికి ఏ పరిస్థితి ఎదురయినా దానికి అతను ఎలా స్పందిస్తాడో చూడటానికే!

దేవుని తరఫున సుఖశాంతులు ప్రసాదించబడినప్పుడు గర్వాహంకారం ప్రదర్శించినవాడు పరీక్షలో విఫలుడయ్యాడు. ఎందుకంటే అతను తన కంటికి చిన్నవారుగా కనిపించినవారిపై తన బడాయిని చాటాడు. అలాగే తన దగ్గర ఉన్నది లాక్కోబడినప్పుడు, తాను కష్టాలకు గురైనప్పుడు దేవుని యెడల కృతఘ్నత కనబరచినవాడు కూడా విఫలుడైనట్లే ఏదయినా పోగొట్టుకున్న తర్వాత కూడా దైవప్రసాదాలెన్నో మనిషి వద్ద ఉంటాయి. కాని మనిషి వాటిని మరచిపోయి, కోల్పోయిన దానిని అదే పనిగా తలచుకుని విలపిస్తూ ఉంటాడు.

దానికి బదులు ఓరిమి వహించి, సత్క్రియలాచరించే వారే నికార్సయిన విశ్వాసులు. అంటే జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ వారు సమతూకంపై ఉంటారు. ఒక దైవదాసునిగా ఏం చేయాలో అదే చేస్తారు.

సహనం, నిగ్రహం అంటే ఏమిటి? మనిషి మనోభావాలు పరిస్థితులకు తల ఒగ్గకూడదు. అవి సిద్ధాంతాలకు, ఆదర్శాలకు తల ఒగ్గేలా జాగ్రత్త పడాలి. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నాసరే అతను వాటన్నింటి నుండి పైకి వచ్చి కేవలం సత్యం, న్యాయం వెలుగులోనే ఒక నిర్ణయానికి రావాలి. ఇలాంటి జీవితమే సదాచరణతో కూడిన జీవితం. ఈ సదాచరణను నిరూపించుకున్నవారే మరో ప్రపంచంలో దైవకారుణ్యంలో భాగస్థులవుతారు; దేవుని శాశ్వత స్వర్గవనాలలో చోటు సంపాదిస్తారు.

12. (ఓ ప్రవక్తా!) నీ వైపునకు పంప బడిన దివ్యవాణిలో దేన్నయినా నీవు వదలివెయ్యటం జరగరాదు. 'ఇతనిపై ఏదయినా నిధి ఎందుకు దింపబడ లేదు?' లేదా 'ఇతని వెంట దైవదూత ఎవరయినా ఎందుకు రాలేదు?' అని వారు చెప్పే మాటలకు నీ మనస్సు చివుక్కుమంటుందేమో! (అలా జరగ రాదు) నీవు హెచ్చరించేవాడవు మాత్రమే. ప్రతి దానికీ బాధ్యుడు దేవుడు మాత్రమే. 13. ప్రవక్త స్వయంగా ఈ గ్రంథాన్ని కల్పించుకున్నాడని వారంటు న్నారా? వారికి చెప్పేయ్:'మీరు కూడా ఇలాంటి పది సూరాలు రచించి తీసుకు రండి. దైవాన్ని వదలి ఎవరెవరిని పిలుచుకుంటారో పిలుచుకోండి. మీరు సత్యవంతులే అయితే (ఈ సవాలును స్వీకరించండి)'. 14. ఒకవేళ వారు, మీరు చెప్పినట్లు చేయలేకపోతే, ఇది దివ్య జ్ఞానంతోనే అవతరించిందని, ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదని తెలుసు కోండి. మరైతే మీరు ఇప్పటికయినా ఆజ్ఞాపాలన చేస్తారా?

فَلَعَلَّكَ تَارِكٌۢ بَعْضَ مَا يُوْحٰۤى اِلَيْكَ وَ
ضَآئِقٌۢ بِهٖ صَدْرُكَ اَنْ يَّقُوْلُوْا لَوْلَاۤ
اُنْزِلَ عَلَيْهِ كَنْزٌ اَوْ جَآءَ مَعَهٗ مَلَكٌ ؕ
اِنَّمَاۤ اَنْتَ نَذِيْرٌ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ
وَّكِيْلٌ ﴿۱۲﴾ اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ؕ قُلْ
فَاْتُوْا بِعَشْرِ سُوَرٍ مِّثْلِهٖ مُفْتَرَيٰتٍ وَّ
ادْعُوْا مَنِ اسْتَطَعْتُمْ مِّنْ دُوْنِ اللّٰهِ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۱۳﴾ فَاِلَّمْ يَسْتَجِيْبُوْا
لَكُمْ فَاعْلَمُوْۤا اَنَّمَاۤ اُنْزِلَ بِعِلْمِ اللّٰهِ وَاَنْ
لَّاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ فَهَلْ اَنْتُمْ
مُّسْلِمُوْنَ ﴿۱۴﴾

మహా ప్రవక్త (సఅసం) షిర్క్‌ను ఖండించి, ఏకేశ్వరోపాసన వైపు ప్రజలను పిలిచినప్పుడు ఆహూతులు ఆగ్రహించారు. ఎందుకంటే ఆయన(స) చెప్పిన మాటలు వారి పూర్వీకులు అవలంబించిన మత ధర్మానికి వ్యతిరేకంగా కనిపించాయి. పూర్వీకుల ఘన కార్యాలను చెప్పుకుని గర్వపడే సంస్కృతి వారిది. కాగా; అప్పటికింకా ఇస్లాం ప్రవక్త (సఅసం) వెంట ఘనమయిన చరిత్ర లేదు. ఆ సమయంలో ఆయన(స) అరబ్బుల కంటికి ఒక సామాన్య మనిషిలాగానే కనిపించారు. అలాంటి ఒక సామాన్య వ్యక్తి తమ పూర్వీకుల ప్రతిష్ఠకు విఘాతం కలిగించే మాటలు చెప్పటాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు.

అలాంటి సమయంలో సందేశప్రదాత మదిలో ఒక ఆలోచన మెదలుతుంది– తాత్కాలికంగానయినా సరే తాను విమర్శనా ధోరణికి స్వస్తి పలికి, సకారాత్మక (Positive) పంథాలో సందేశాన్ని అందజేయాలనుకుంటాడు. అయితే విషయాన్ని స్పష్టంగా విడమరచి చెప్పాలన్నది దైవాభిమతం. విమర్శ లేకుండా విషయం తేటతెల్లం కాదు. విశ్వాసాల సంస్కరణ విషయంలో దాపరికం మంచిది కాదు. విషయాన్ని నిర్ద్వంద్వంగా, నిష్కర్షగా చెప్పటం వల్ల ప్రజలు సందేశ ప్రదాతను తూలనాడవచ్చు. వ్యతిరేకత పెరగవచ్చు.అయినాసరే కలవరం చెందనవసరం లేదు. వ్యతిరేక స్పందన సహజమే. స్వచ్ఛమయిన సత్యసందేశాన్ని అందజేయటానికి నడుం బిగించిన వ్యక్తి పని నల్లేరుపై నడక కాజాలదు. దానికోసం వ్యతిరేక పవనాలకు ఎదురీత తప్పదు. గుండెకు ఓ గాయమైనా అవకుండా ఈ కార్యం నెరవేరటం సంభవం కాదు.

దైవసందేశహరుడు సత్యవంతుడనటానికి తిరుగులేని సాక్ష్యాధారం అనితర సాధ్యమైన అతని పలుకే. అందుకే అరబ్బులతో అనబడింది– భౌతికంగా దైవ సందేశహరుడు ఎలా ఉన్నాడనే దానిని చూడకండి, ఏ వాక్కును ఆయన మీకు వినిపిస్తున్నాడో దానిని నిశిత దృష్టితో పరిశీలించండి. ఆ వాక్కు ఎంత గొప్పదంటే మీరూ, మీ నాయకులందరూ కలిసి కూడా అటువంటి వాక్కును రచించలేరు. ప్రవక్త ఏం చెప్పినా దేవుని తరఫున చెబుతున్నాడనే దానికి ఇది ప్రబలనిదర్శనం. ప్రవక్త సత్యంపై ఉన్నాడని ఇంత స్పష్టంగా అవగతమైన తరువాత కూడా జనులు దైవాజ్ఞకు తల ఒగ్గకపోవటంలో ఉన్న అవరోధం ఏమిటి?

مَنْ كَانَ يُرِيْدُ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا
نُوَفِّ اِلَيْهِمْ اَعْمَالَهُمْ فِيْهَا وَهُمْ فِيْهَا
لَا يُبْخَسُوْنَ ﴿١٥﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ لَيْسَ

15.ఎవరయితే ప్రాపంచిక జీవితాన్ని, దాని అందాలను జుర్రుకోవాలని పరితపిస్తారో, వారి కర్మల ఫలాన్ని మేము ప్రపంచంలోనే వారికి ఇచ్చేస్తాము. అందులో మేము వారికి ఏ లోటూ రానివ్వము. 16. ఇలాంటి వారికి పర

لَهُمْ فِي الْآخِرَةِ إِلَّا النَّارُ ۖ وَحَبِطَ مَا صَنَعُوا فِيهَا وَبَاطِلٌ مَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٦﴾

లోకంలో నరకాగ్ని తప్ప మరొకటి లభించదు. వారు ప్రపంచంలో నిర్మించుకున్న దంతా (పరలోకంలో) సర్వనాశనమయి పోయింది. వారు సముపార్జించినదంతా వ్యర్థమైపోయింది.

---

ధర్మంలో రెండు రకాలున్నాయి. ఒకటి : కల్తీ ధర్మం. రెండు : స్వచ్ఛమయిన (మేలిమి) ధర్మం. కల్తీ ధర్మం అంటే 'ప్రపంచం'పై 'ధార్మిక' లేబిల్‌ని అంటించటం అన్నమాట! ప్రపంచంతో రాజీపడినప్పుడు అలాంటి ఒక ధర్మం ఉనికిలోకివస్తుంది. ఈ కారణంగానే అన్ని కాలాల్లోనూ కల్తీ ధర్మం పునాదిపై రకరకాల సంస్థలు స్థాపించబడతాయి. స్వార్ధపరులు వీటి ద్వారా ధర్మం పేరుతో ప్రపంచ ప్రయోజనాలు పొందుతుంటారు.

స్వచ్ఛమయిన ధర్మం దీనికి భిన్నమైనది. స్వచ్ఛమయిన ధర్మం ఏ ప్రాంతంలో పెల్లుబికినా అది కేవలం సైద్ధాంతిక సత్యం అయి ఉంటుంది. ఆర్థిక ప్రయోజనాలుగాని, నాయకత్వ పరమార్ధాలుగాని దానితో ముడిపడి ఉండవు. అందుకే కల్తీ ధర్మాన్ని ఆశ్రయించి ప్రాపంచిక ప్రయోజనాలు ఆర్జించే ప్రబుద్ధులు ఈ స్వచ్ఛమయిన ధర్మావలంబీకుల్ని చూసి కలవరం చెందుతారు. ఎందుకంటే ఈ మేలిమి ధర్మం గనక ప్రజా బాహుళ్యంలో సర్వసామాన్యం అయినట్లయితే వారి ఆటలు సాగవు.

ఎందుకంటే వారు పైకి ధార్మిక కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు కనిపిస్తున్నప్పటికీ యదార్ధానికి వారు ప్రాపంచిక కార్యకలాపాలలోనే తలమునకలై ఉన్నారు. వారి ప్రధానాశయం ప్రపంచాన్ని జుర్రుకోవటమే.ఇలాంటి ప్రయత్నాలకు పర లోకంలో లభించే సత్ఫలితం శూన్యం.

వారు తమ ప్రాపంచిక వ్యవహారాలకు ధార్మిక రంగు పులిమారు. వారు తమ జాతీయ ఉత్సవాల వేదికలపై ధార్మిక ఉత్సవాల బ్యానర్లు కట్టేవారు. వారు తమ జాతీయ, వర్గపోరాటాలకు 'పవిత్ర యుద్ధం' అని నామకరణం చేసేవారు. వారు తమ నాయకత్వ ప్రదర్శనలకు ధార్మిక సదస్సు అని పేరుపెట్టేవారు. వారు తమ ప్రాపంచిక భావాలతో ఆర్భాటాలు చేసి వాటిని దైవంతో, దైవ ప్రవక్తతో జోడించేవారు అయితే ఈ నిర్మాణాలన్నీ ప్రాపంచిక భూమిపై జరిగాయిగాని పరలోక భూమిపై కాదు. అందువల్ల ప్రళయ దినపు భూకంపం వాటిని నేలమట్టం చేసేస్తుంది. రాబోయే ప్రపంచంలో వారి వాటాగా వారికి మిగిలేదేమీ ఉండదు.

أَفَمَن كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِ وَيَتْلُوهُ شَاهِدٌ مِّنْهُ وَمِن قَبْلِهِ كِتَابُ مُوسَىٰ

17. ఒక వ్యక్తి తన ప్రభువు తరఫు నుండి ఒక నిదర్శనంపై ఉన్నాడు. ఆ తరువాత దేవుని తరఫున అతని వద్దకు ఒక సాక్ష్యం

إِمَامًا وَرَحْمَةً ۚ أُولَٰئِكَ يُؤْمِنُونَ
بِهِ ۚ وَمَن يَكْفُرْ بِهِ مِنَ الْأَحْزَابِ
فَالنَّارُ مَوْعِدُهُ ۚ فَلَا تَكُ فِي مِرْيَةٍ
مِّنْهُ ۚ إِنَّهُ الْحَقُّ مِن رَّبِّكَ وَلَٰكِنَّ أَكْثَرَ
النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿١٧﴾

కూడా వచ్చేసింది. అంతకుముందు నుండే మూసా గ్రంథం (కూడా) మార్గ దర్శకంగా, కారుణ్యంగా అతని వద్ద ఉంది–ఇలాంటివారే దీనిని (ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు. (మానవ) సముదాయాలలో ఎవరయినా దీనిని కాదంటే, వారి వాగ్దాన స్థలం నరకాగ్నే. కనుక నీవు దీని విషయంలో ఎలాంటి సంశయానికి లోనవకు. ఇది నీ ప్రభువు తరఫు నుండి (వచ్చిన) సత్యం. కాని చాలామంది నమ్మరు.

---

ఇస్లాం ప్రవక్త (సఅసం) అరేబియాలో ఏక దైవారాధనా సందేశం అందజేసినప్పుడు కొంతమంది దానిని స్వీకరించారు, అత్యధిక మంది త్రోసిపుచ్చారు. అన్ని కాలాల్లోనూ సత్యసందేశం పట్ల ఇదే జరిగింది.

దేవుడు ప్రతి మనిషినీ ప్రకృతి ధర్మంపై పుట్టించాడు. మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని ఎన్నో నిదర్శనాలు సృష్టికర్త ఉన్నాడని ప్రకటించటంతోపాటు ఆయన సృష్టి ప్రణాళికను కూడా సూచిస్తున్నాయి. అదీగాక ఈ ప్రపంచంలో మానవతకు ఆరంభం జరిగినప్పటి నుండే దైవప్రవక్తలు వచ్చి, దైవాభిమతాన్ని తెలియజేసేవారు. అలాంటి ప్రవక్తలలో మూసా (అలైహిస్సలాం) ఒకరు. ఆయన తెచ్చిన గ్రంథం ఏదో ఒక రూపంలో ఇప్పటి వరకూ ఉంది. ఇప్పుడు చిత్తశుద్ధితో విషయాల ద్వారా గుణపాఠం గ్రహించదలిచినవాడు సత్యసందేశహరుని సందేశం విన్నప్పుడు దానిని సులువుగా గ్రహిస్తాడు. అతని మనోమస్తిష్కాలు సత్యాన్ని సత్యమని ధ్రువపరుస్తాయి. అది తన అంతరాత్మ ప్రబోధం అనుకుని సంతోషంగా దానిని అవలంబిస్తాడు.

కాని ప్రజలలో చాలామంది వస్తువులను నిశిత దృష్టితో చూడరు. వారు ప్రాపంచిక వినోదాలలో, వ్యర్థ విషయాలలో పడి తమ శక్తి యుక్తులను, సమయాన్ని వృధా చేస్తారు. అనవసర విషయాలలో వారు కనబరచే ఆసక్తి వల్ల సత్యసందేశ ప్రదాత మాటలను గురించి యోచించే సమయం, అవకాశం వారికి లభించదు. అందుకే వారి ముందు సత్య విషయం వచ్చినప్పుడు దానిని పసిగట్టలేరు. పైగా దానిని తిరస్కరిస్తారు. వ్యతిరేకిస్తారు. ఆ విధంగా వారు దైవానికి, దైవ ప్రణాళికకు విలువ ఇవ్వలేదు. ఇలాంటి వారికి పరలోకంలో నరకాగ్ని తప్ప మరొకటి లభించదు.

ఖుర్‌ఆన్ సత్యమని వెనుకటి ఆకాశ గ్రంథాలు ధ్రువపరుస్తున్నాయి. మానవ నైజం, భూమ్యాకాశాలు కూడా ఈ మేరకు సాక్ష్యమిస్తున్నాయి. అయినప్పటికీ, ప్రజాబాహుళ్యంలో చాలా మంది దీనిని తిరస్కరిస్తే, దానికి కారణం ఏమిటో తిరస్కారులలోనే తరచి చూడాలి.

18. దేవునిపై అసత్యాన్ని కల్పించే వాని కంటే దౌర్జన్యపరుడు ఎవడుంటాడు? ఇలాంటివారు తమ ప్రభువు సమ్ముఖంలో హాజరు పరచబడతారు. 'వీళ్ళే తమ ప్రభువుపై అసత్యాన్ని కల్పించినవాళ్ళు' అని సాక్ష్యమిచ్చే వారంటారు. వినండి! దౌర్జన్యపరులపై దేవుని అభిశాపం పడుతుంది. 19. వారు దైవ మార్గం నుండి ప్రజలను అడ్డుకుంటారు. అందులో వక్రతను అన్వేషిస్తారు. అలాంటివారే పరలోకాన్ని తిరస్కరించే వారై ఉంటారు. 20. భువిలో దైవాన్ని అశక్తుణ్ణి చేయటం వారి తరం కాదు. దైవానికి వ్యతిరేకంగా వారిని ఆదుకోగల సంరక్షకులు కూడా లేరు. వారికి రెండింతల శిక్ష పడుతుంది. వారు విన లేరు, కానలేరు. 21. వారే తమ స్వయానికి నష్టం చేకూర్చుకున్నవారు. వారు కల్పించుకున్నదంతా వారి నుండి నిష్క్రమించింది. 22. పరలోకంలో అందరి కన్నా ఎక్కువగా నష్టపోయేది వీరే అనటంలో ఎలాంటి సందేహం లేదు.

وَ مَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ
كَذِبًا ؕ اُولٰٓئِكَ يُعْرَضُوْنَ عَلٰى رَبِّهِمْ
وَيَقُوْلُ الْاَشْهَادُ هٰٓؤُلَآءِ الَّذِيْنَ
كَذَبُوْا عَلٰى رَبِّهِمْ ۚ اَلَا لَعْنَةُ اللّٰهِ عَلَى
الظّٰلِمِيْنَ ﴿١٨﴾ الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ
سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ؕ وَ هُمْ
بِالْاٰخِرَةِ هُمْ كٰفِرُوْنَ ﴿١٩﴾ اُولٰٓئِكَ لَمْ
يَكُوْنُوْا مُعْجِزِيْنَ فِى الْاَرْضِ وَ مَا
كَانَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ اَوْلِيَآءَ ۘ
يُضٰعَفُ لَهُمُ الْعَذَابُ ؕ مَا كَانُوْا
يَسْتَطِيْعُوْنَ السَّمْعَ وَ مَا كَانُوْا
يُبْصِرُوْنَ ﴿٢٠﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا
اَنْفُسَهُمْ وَ ضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا
يَفْتَرُوْنَ ﴿٢١﴾ لَا جَرَمَ اَنَّهُمْ فِى الْاٰخِرَةِ
هُمُ الْاَخْسَرُوْنَ ﴿٢٢﴾

---

"దేవునిపై అసత్యాన్ని కల్పించటం" అంటే అర్థం దైవవాక్కును అసత్యంగా చిత్రీకరించటం. దేవుడు తన సందేశాన్ని అందజేయటానికి స్వయంగా దిగిరాడు. పైగా ఆయన ఒక మానవ మాత్రుని ద్వారానే ఆ సందేశ ప్రకటన చేయిస్తాడు. ప్రకటన చేసే సందేశప్రదాత ఆ సమయంలో ఒక మామూలు మనిషిగానే కనిపిస్తాడు.

కాని అతని వాక్కులో దివ్య తేజస్సు ఉట్టిపడుతూ ఉంటుంది. జనులు గనక అతన్ని అతని ప్రబోధనం దృష్ట్యా తరచిచూస్తే అందలి ఔన్నత్యంలో వారు దైవాన్ని పొందుతారు. కాని ప్రజలలోని స్థూలదృష్టి, బాహ్యావస్తువుల పట్ల ఆరాధనా భావం వల్ల వారి చూపులు సందేశ ప్రకటన చేసేవాని 'స్థాయి' పైనే ఉంటాయి. వారు సందేశ వాహకుణ్ణి ఒక 'సాధారణ' మనిషిగానే చూస్తారు తప్ప ఆ సందేశంలోని 'అసాధారణ' అంశాన్ని తరచిచూడరు. అందుకే వారతన్ని ఒక మామూలు మనిషిగా ఎంచి ఎగతాళి చేస్తారు. అతని సందేశంపై అర్థంలేని అభ్యంతరాలు లేవనెత్తుతారు.

అన్యాయంతో కూడుకున్న ఈ వైఖరికి ప్రధాన కారణం దైవభీతి లేకపోవటం. జనులకు పరలోకంపై నమ్మకం లేదు. వారి ఆంతర్యాలలో ప్రచండుడైన దైవం పట్ల బొత్తిగా భయం లేదు. అందుకే వారు ఈ సందేశాన్ని గంభీరంగా తీసుకోవటం లేదు. మనిషి ఏ విషయంలో సీరియస్‌గా ఉండడో దానికి సంబంధించి అతను సజావుగా స్పందించడు.

అయితే జనులు ప్రళయ దిన అధినేత సమక్షంలో నిలబడినప్పుడు వారిలోని ఆషామాషీ పోకడ అంతా అంతమవుతుంది. ఆ సమయంలో వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలన్నీ హరించబడతాయి. వారు ఏ ఏ సాధనాలను, శక్తులను చూసుకుని పొగరుబోతులుగా తయారయ్యారో ఆ సాధనాలన్నీ ఆనాడు టేప్ రికార్డర్ మాదిరిగా వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి.

అల్లాహ్ మనిషికి అత్యుత్తమమైన శక్తి సామర్థ్యాలను, ప్రజ్ఞాపాటవాలను ప్రసాదించాడు. వాటిని గనక అతను సద్వినియోగపరచుకుంటే ప్రతి విషయాన్ని తరచి చూడగలడు. దాని లోతుల్లోకి వెళ్ళి ఆలోచించగలడు. అతను తన ప్రాపంచిక విషయాల్లో అదే చేస్తాడు. కాని పరలోక విషయంలోనే ఈ పరధ్యానం. అతను చెవులుండి కూడా చెవిటి వాడుగా వ్యవహరిస్తాడు. కళ్ళుండి కూడా గుడ్డివాడు అనిపించుకుంటాడు.

మనిషి విజయ రహస్యమంతా అతని నిజాయితీ (Sincerity) పైనే ఆధారపడి ఉంది. ప్రపంచ వ్యవహారాలలో నిజాయితీగా వ్యవహరించే వారే ప్రపంచంలో విజయ శిఖరాలను అధిరోహిస్తారు. అలాగే పరలోకం విషయంలో చిత్తశుద్ధి కలవారు పరలోకంలో సాఫల్యం పొందుతారు.

23. నిశ్చయంగా ఎవరు విశ్వసించి, సదాచరణ చేసి, తమ ప్రభువు సమక్షంలో వినమ్రులై ఉన్నారో – ఇలాంటి వారే స్వర్గవాసులు. వారందులో కలకాలం ఉంటారు. 24. ఈ ఇరువర్గాల

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
وَأَخْبَتُوا إِلَىٰ رَبِّهِمْ أُولَٰئِكَ أَصْحَابُ
الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٣﴾ مَثَلُ

దృష్టాంతం ఇలా ఉంది : ఒకడు గుడ్డి వాడు, చెవిటివాడు. మరొకడు చూడ గలుగుతాడు, వినగలుగుతాడు. ఏమిటి, వారిరువురూ సమానులు కాగలరా? మీరు ఆలోచించరా?

الْفَرِيقَيْنِ كَالْأَعْمَىٰ وَالْأَصَمِّ وَالْبَصِيرِ وَالسَّمِيعِ ۚ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٤﴾

---

**'అఖ్బాత్'** అంటే వినమ్రత, అణకువ అని అర్థం. అరబీలో (هو خبيت القلب) (వారు శోక సంతప్త హృదయులు, భగ్న హృదయులు) అనంటారు. ఇదే అసలు 'విశ్వాస' సారాంశం. విశ్వాసమనేది వారసత్వమో, పద సముదాయానికి ప్రతి రూపమో కాదు. విశ్వాసం (ఈమాన్) ఒక ఎరుక. ఒక అన్వేషణా ఫలం. అదొక ఆవిష్కరణ. మనిషి తన కనే, వినే శక్తులను ఉపయోగించి దైవాన్ని పొందినప్పుడు, ఆయనకు ప్రతిగా తను ఏ పాటివాడో తెలుసుకుంటాడు. ఆ క్షణంలో అతనిలో ఒక అనిర్వచనీయమైన భావన ఏర్పడుతుంది. దాని పేరే అశక్తత, అణకువ, వినమ్రత.

విశ్వాసం, వినమ్రత, సదాచరణ– ఇవి మూడూ ఒకే యదార్థం యొక్క వివిధ పార్శ్వాలు. దేవుని అస్తిత్వాన్ని, ఆయన సంపూర్ణ గుణగణాలను కనుగొనటమే 'విశ్వాసం' (ఈమాన్). దైవాన్ని కనుగొన్న కారణంగా మనిషి అంతరంగాన అవశ్యంగా జనించే భయభక్తులు, సాత్వికతే 'అణకువ.' ఈ విశ్వాసం మరియు అణకువలు సృజించే క్రియాత్మక నడవడియే సదాచరణ (అమలె సాలెహ్). మనిషి దైవిక భావనతో ఆలోచించినప్పుడు, అతని అంతరంగం దైవిక భావనలతో నిండిపోయి నప్పుడు సహజంగానే అది ప్రతిఫలించి అతని బాహ్య జీవితంలో అనూహ్యమైన పరివర్తన వస్తుంది. దాని పేరే సదాచరణ (అమలె సాలెహ్). మూర్తీభవించిన విశ్వాసంగా, అణకువగా, సదాచరణగా రూపొందినవారే దైవానికి కావలసినవారు. అలాంటి వారినే ఆయన స్వర్గంలో వసింపజేస్తాడు.

ప్రపంచంలో అత్యున్నత స్థాయి పరీక్షా వాతావరణాన్ని సృష్టించి ఎవడు తనను ఏ విధంగా నిరూపించుకుంటున్నాడో గమనించబడుతోంది. వారిలో ఒక వర్గం వారు తమ చూచే, వినే శక్తులను సద్వినియోగం చేసుకుని యదార్థాన్ని తెలుసుకున్నారు. తమను తదనుగుణంగా మలచుకున్నారు. మరో వర్గం వారు తమ చూచే, వినే శక్తులను సద్వినియోగం చేసుకోలేదు. వారు గుడ్డివారు, చెవిటివారు. ఈ రెండు వర్గాల వారు ఒండొకరికి భిన్నమైనవారు. ఇద్దరు విభిన్న మనుషుల పర్యవసానం ఒకే విధంగా ఎలా ఉంటుంది?

25. మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపాము. (అతనిలా అన్నాడు)

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ إِنِّي

لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٢٥﴾ أَن لَّا تَعْبُدُوا إِلَّا
اللَّهَ ۖ إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ
أَلِيمٍ ﴿٢٦﴾ فَقَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا
مِن قَوْمِهِ مَا نَرَاكَ إِلَّا بَشَرًا مِّثْلَنَا وَ
مَا نَرَاكَ اتَّبَعَكَ إِلَّا الَّذِينَ هُمْ
أَرَاذِلُنَا بَادِيَ الرَّأْيِ وَمَا نَرَىٰ لَكُمْ
عَلَيْنَا مِن فَضْلٍ بَلْ نَظُنُّكُمْ كَاذِبِينَ ﴿٢٧﴾

'నేను మిమ్మల్ని చాలా స్పష్టంగా సావధానపరిచేవాడను. 26. మీరు అల్లాహ్‌ను తప్ప వేరితరులను ఆరాధించకండి. నేను మీ విషయంలో ఒక బాధాకర దినపు శిక్ష గురించి భయపడుతున్నాను. 27. సత్యతిరస్కారులయిన అతని జాతి నాయకులు ఇలా అన్నారు: 'మా దృష్టిలో నువ్వు కూడా మాలాంటి ఒక సామాన్య మనిషివే. మాలోని వెనుకబడిన వర్గాల వారు, మందమతి గల వారు తప్ప వేరెవరూ నిన్ను అనుసరిస్తున్నట్లు మాకు కనిపించటం లేదు. మాపై నీకు ఏదన్నా ఆధిక్యత ఉన్నట్లు కూడా మాకు కానరావటం లేదు. పైగా మేము మీ అందరినీ అసత్యవాదులని భావిస్తున్నాము.

---

దైవప్రవక్తలందరి సందేశం ఒక్కటే. వారంతా దేవుని సృష్టి ప్రణాళికను, అందరి ఉద్దేశాన్ని మానవాళికి తెలియపరచారు. ఇంతకీ ఆ ప్రణాళిక ఏమిటంటే, మానవుడు పరీక్షించే నిమిత్తం ఈ ప్రపంచంలో వసింపజేయబడ్డాడు. ఇక్కడ వివిధ వస్తువుల ఆరాధనకు అవకాశం ఉన్నప్పటికీ దైవానికి కావలసింది మానవుడు దైవారాధకుడు అవటమే. దైవారాధకులు కానివారు పరీక్షలో తప్పినట్లే. ఇలాంటివారికి మరణానంతరం జీవితంలో కఠిన శిక్ష ఉంది. హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) కూడా తన జాతి వారికి చెప్పిందిదే. ఆయన తన జాతి వారిని స్పష్టంగా హెచ్చరించారు. కాని వారాయన సందేశాన్ని నిరాకరించారు.

దానికి ప్రధాన కారణం ప్రజల బాహ్యపూజ. మానవాళి సైద్ధాంతికంగా పలు రకాల మార్గవిహీనతకు గురైన విషయం వాస్తవమే అయినప్పటికీ వాస్తవికత రీత్యా అన్ని కాలాల్లో మానవాళి అపమార్గం ఒక్కటే. అదే బాహ్యపూజ లేదా ప్రాపంచిక వ్యామోహం. ప్రాపంచిక వ్యామోహం గలవారు తమ నైజం దృష్ట్యా సత్యాసత్యాలకు ప్రాతిపదికగా ప్రాపంచిక వస్తువులనే తీసుకుంటారు. ప్రాపంచిక వస్తువులు పుష్కలంగా సమకూరి ఉన్నవారిని సత్యవాదులుగానూ, ప్రాపంచిక తళుకు బెళుకులు లేని వారిని అసత్యవాదులుగానూ వారు పరిగణిస్తారు.

దైవసందేశహరుడు తన లక్ష్య సాధన కోసం రంగంలోకి వచ్చినప్పుడు సమకాలీన ప్రజలకు అతను అందరిలాంటి ఒక మనిషిగానే కానవస్తాడు. ప్రాపంచికంగా ఆ ప్రవక్త చుట్టూ ఎలాంటి ఒనరులుగానీ, ఆర్భాటాలు గానీ కనిపించవు. మరోవైపు అతను ఏ సత్యధర్మానికి ధ్వజవాహకుడుగా నిలబడి ఉన్నాడో దాంతో ఎలాంటి ప్రాపంచిక ప్రయోజనాలూ ముడిపడి ఉండవు. అందుకే సాధారణంగా అతని చుట్టూ బీదాబిక్కీ జనం, దళిత జనం చేర్తారు. పరిస్థితుల ఈ స్వరూపం కాలపు అయ్యవార్లకు కంటగింపుగా మారుతుంది. ప్రాపంచిక సిరిసంపదలు లేని జనం సత్యంపై ఎక్కడుంటుంది? అన్నది వారి ఆలోచన.

28. నూహ్ ఇలా అన్నాడు : 'నా జాతి వారలారా! నేనే గనక నా ప్రభువు తరఫు నుండి ఒక స్పష్టమయిన నిదర్శనంపై ఉంటే, ఆయన తన వద్ద నుండి ఓ ప్రత్యేక కారుణ్యాన్ని కూడా పంపి ఉంటే, కాని అది మీకు కానరాకపోతే, అట్టి పరిస్థితిలో మీకు సహించకపోయి నప్పటికీ బలవంతంగా దానిని మేము మీ మీద ఎలా రుద్దగలం? 29. నా జాతి ప్రజలారా! దీనికి గాను నేను మీ నుండి ఎలాంటి ధనాన్ని అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌ది. ఎట్టి పరిస్థితిలోనూ నేను విశ్వసించిన వారిని నా నుండి దూరం చేసుకోలేను. వారు తమ ప్రభువును కలుసుకోవలసిన వారే. కాని ఎటొచ్చీ మీరే మూర్ఖజనంలా కనిపిస్తున్నారు. 30. నా జాతి వారలారా! నేను గనక వీళ్ళను (విశ్వసించిన ఈ పేద ప్రజలను) దూరం చేసుకున్నట్లయితే, దైవానికి ప్రతిగా నాకు సహాయపడే వాడెవడు? ఏమిటి, మీరు గుణపాఠం గ్రహించరా? 31.నా వద్ద

قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى
بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَاٰتٰىنِيْ رَحْمَةً مِّنْ
عِنْدِهٖ فَعُمِّيَتْ عَلَيْكُمْ ؕ اَنُلْزِمُكُمُوْهَا وَ
اَنْتُمْ لَهَا كٰرِهُوْنَ ﴿۲۸﴾ وَ يٰقَوْمِ لَآ
اَسْـَٔلُكُمْ عَلَيْهِ مَالًا ؕ اِنْ اَجْرِيَ اِلَّا
عَلَى اللّٰهِ وَ مَآ اَنَا بِطَارِدِ الَّذِيْنَ
اٰمَنُوْا ؕ اِنَّهُمْ مُّلٰقُوْا رَبِّهِمْ وَ لٰكِنِّيْٓ
اَرٰىكُمْ قَوْمًا تَجْهَلُوْنَ ﴿۲۹﴾ وَيٰقَوْمِ مَنْ
يَّنْصُرُنِيْ مِنَ اللّٰهِ اِنْ طَرَدْتُّهُمْ ؕ اَفَلَا
تَذَكَّرُوْنَ ﴿۳۰﴾ وَ لَآ اَقُوْلُ لَكُمْ عِنْدِيْ
خَزَآئِنُ اللّٰهِ وَ لَآ اَعْلَمُ الْغَيْبَ وَ لَآ
اَقُوْلُ اِنِّيْ مَلَكٌ وَّ لَآ اَقُوْلُ لِلَّذِيْنَ
تَزْدَرِيْٓ اَعْيُنُكُمْ لَنْ يُّؤْتِيَهُمُ اللّٰهُ

خَيْرًا ۖ اللَّهُ أَعْلَمُ بِمَا فِي أَنفُسِهِمْ ۖ
إِنِّي إِذًا لَّمِنَ الظَّالِمِينَ ﴿٣١﴾

దేవుని నిధులున్నాయని గానీ, నాకు అగోచర సమాచారం ఉందని గానీ నేను మీతో అనటం లేదు. నేను దైవదూతనని కూడా అనటం లేదు. మీ దృష్టిలో అల్పులుగా కనిపిస్తున్న వారికి దేవుడు ఏ మేలూ చెయ్యడని కూడా నేను అన జాలను. వారి ఆంతర్యాలలో ఏముందో దైవానికి బాగా తెలుసు. ఒకవేళ నేను అలా అంటే నేనే దుర్వర్తనుణ్ణి అవు తాను.'

---

ఈ సూక్తిలో 'బయ్యినహ్' అంటే నిదర్శనం (ప్రమాణం) అని అర్థం. 'రహ్మత్' అంటే దైవదౌత్యం (తఫ్సీరె నసఫీ). దీనినిబట్టి బోధపడేదేమిటంటే దైవప్రవక్త ఏ జాతి వారికయినా సందేశం ఇస్తున్నప్పుడు రెండు వస్తువులను ప్రాతిపదికలుగా చేసుకుంటాడు– (1) నిదర్శనం (2) దైవదౌత్యం.

జాతి ప్రజలు ఒక వైపు ప్రవక్తను ఏమీ లేనివాడని చెప్పి నిరాకరిస్తున్నప్పుడే అతని వద్ద ఓ అతి పెద్ద వస్తువు ఉంటుంది. అదే నిదర్శనం మరియు మార్గదర్శకత్వం. అయితే ఈ గొప్పతనం అర్థవంతమైనది. కేవలం బాహ్యవస్తువులపై దృష్టిని కేంద్రీకరించే జనానికి అర్థవంతమైన గొప్పతనం అర్థమవదు.

దేవుని వైపు ఆహ్వానించే కార్యం పూర్తిగా పరలోక కార్యం. ఈ కార్యం సజావుగా సాగాలంటే ఆహ్వానకుడికి– ఆహూతులకు మధ్య సుహృద్భావపూరిత వాతావరణం నెలకొనాలి. ముఖ్యంగా ఇరువురి మధ్య ఆస్తి తగాదాలు గానీ, భూమి వివాదాలు గానీ ఉండకూడదు. ఈ బాధ్యతను సత్యసందేశహరుడు స్వయంగా – ఏకపక్షంగా–తీసుకోవలసి ఉంటుంది. తనకీ–తాను సంబోధించే ప్రజలకు మధ్య సౌహార్ద వాతావరణం నెలకొనేలా సందేశహరుడు చూసుకోవాలి. ఏ సందేశ ప్రదాత ఒకవైపు సందేశ పరిచయం చేస్తూనే, మరోవైపు ఆహూతులకు వ్యతిరేకంగా హక్కుల నిరసనలు చేస్తున్నాడో అతడు అసలు సందేశ ప్రదాతే కాదు. అతనొక ప్రహసనం చేస్తున్నాడన్నమాట! ఆహూతుల దృష్టిలో గానీ దేవుని దృష్టిలో గానీ అతనికెలాంటి విలువ ఉండదు.

ఆహూతుని పాలిట 'పరీక్ష' ఏమిటంటే అతను ఒక నిరాడంబర జీవిలో సత్య ఔన్నత్యాన్ని పసిగట్టడం! అలాగే ఒక సందేశ ప్రదాత 'పరీక్ష' ఏమిటంటే ఆస్తి అంతస్తులు గల ఒక మనిషిని చూసి, అతడు కార్మికుడు కాదని ఊహించి అతనిని ధర్మం వైపునకు ఆహ్వానించకపోవటం! ఒకవేళ సందేశహరుడు అలా చేస్తే అతను

నోటితో పరలోక విషయాలను ప్రబోధిస్తున్నాడుగాని చేతల ద్వారా ప్రపంచానికి ప్రాముఖ్యత నిస్తున్నాడన్నమాట! ఇది ఒండొక దానికి విరుద్ధమైనది. మనిషి తాను చెప్పేదానిని తానే క్రియాత్మకంగా ఖండిస్తే ఇతరుల దృష్టిలో దానికి విలువ ఏముంటుంది?

32. వారిలా అన్నారు : 'ఓ నూహ్! నువ్వు మాతో వాదించావు. చాలా ఎక్కువే వాదించావు. నీవు చెప్పేది నిజమయితే నీవు మమ్మల్ని దేని గురించి భయపెడు తున్నావో, దానిని తీసుకురా' 33. నూహ్ అన్నాడు : 'దేవుడు తలచుకుంటే దానిని మీపైకి తప్పకుండా తీసుకువస్తాడు. మీరు ఆయన అదుపాజ్ఞల పరిధిని దాటి పోలేరు. 34. మిమ్మల్ని అపమార్గాన వదలివెయ్యాలన్నదే దేవుని అభిమతమై ఉంటే, నేను మీకు ఎంతగా ఉపదే శించినా, నా ఉపదేశం మీకు లాభ దాయకం కాజాలదు. ఆయనే మీ ప్రభువు. ఆయన వైపునకే మీరంతా మరలవలసి ఉంది.'

قَالُوا يَا نُوحُ قَدْ جَادَلْتَنَا فَأَكْثَرْتَ
جِدَالَنَا فَأْتِنَا بِمَا تَعِدُنَا إِن كُنتَ مِنَ
الصَّادِقِينَ ﴿٣٢﴾ قَالَ إِنَّمَا يَأْتِيكُم بِهِ اللَّهُ
إِن شَاءَ وَمَا أَنتُم بِمُعْجِزِينَ ﴿٣٣﴾ وَلَا
يَنفَعُكُمْ نُصْحِي إِنْ أَرَدتُّ أَنْ أَنصَحَ
لَكُمْ إِن كَانَ اللَّهُ يُرِيدُ أَن يُغْوِيَكُمْ ۚ
هُوَ رَبُّكُمْ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٣٤﴾

---

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) తన జాతివారితో గొడవ పడలేదు. ఆయన ఎంతో సౌమ్యంగా, సహేతుకంగా తన సందేశాన్ని వారికి వినిపించారు. కాని ఆయన గారి శాంతిసందేశం వారికి వాదులాటగా కనిపించింది. దీనికి కారణ మేమిటంటే ఏదేని ఒక విషయం మనిషి స్వలాభానికి వ్యతిరేకంగా అనిపిస్తే దానికి అతను దురుసుగా స్పందిస్తాడు. ఇది అతని బలహీనత. ఆ విషయాన్ని అతను ఆధారాలు, రుజువుల వెలుగులో చూడడు. ముందూ వెనుకా ఆలోచించకుండా దానిని ఖండిస్తాడు. సత్యసందేశ ప్రదాత సమర్పించే బలమైన ఆధారం కూడా అతనికి వాదులాటగానే కనిపిస్తుంది.

"చాలా ఎక్కువే వాదించావు" అని వారు చెప్పటాన్ని బట్టి నూహ్ సందేశం వారికి ఎంతగా సహించరానిదయిందో తెలుస్తోంది.

అలాగే నూహ్ వ్యతిరేకులు శిక్షను తీసుకు రమ్మని కోరారంటే వారు నిజంగా శిక్షను కోరుకోలేదు. నూహ్‌ను పరిహసించే ఉద్దేశంతోనే వారలా చెప్పారు. చూడండి!

ఈ వ్యక్తి అసంభవమైన విషయం గురించి మాకు చెబుతున్నాడు అని ఎగతాళి చేశారు. అంటే వారి దృష్టిలో అలాంటి శిక్ష ఎన్నటికీ రాదన్నది దాని భావం. మరో విధంగా చెప్పాలంటే మేము సత్యంపై ఉన్నాము. నువ్వే అసత్యంపై ఉన్నావని వారు చెప్పదలిచారు.

సమాధానంగా నూహ్ (అలైహిస్సలాం) ఏమన్నారంటే, మీరు నన్ను దృష్టిలో పెట్టుకుని సవాలు విసరకండి. మీరు గనక దైవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ రకంగా మాట్లాడరు. ఎందుకంటే సూర్యుడు ఉదయించటం ఎంత నిశ్చయమో, అగ్ని పర్వతం బ్రద్దలవటం ఎంత సత్యమో ప్రపంచంలో దుర్మార్గులపై దైవశిక్ష విరుచుకుపడటం కూడా అంతే సత్యం.

సత్యసందేశ ప్రదాత చెప్పేదానిని విశ్వసించటం అనేది దేనిపై ఆధారపడి ఉంటుందంటే; చెప్పేవాడెవడు అని చూడకుండా, ఏం చెప్పబడింది? అనే దృష్టి కోణంతో చూడాలి. హజ్రత్ నూహ్ జాతి వారు ఆయన మాటను ఒక మామూలు మనిషి మాటగానే పరిగణించారు. అందుకే ఆయన వారికి చెప్పారు – ఈ రకంగా ఆలోచిస్తే మీరు నా మాట విలువను తెలుసుకోలేరు అని.

35. ఏమిటి, ప్రవక్త స్వయంగా దీనిని (ఖుర్ఆన్‌ను) కల్పించుకున్నాడని వారంటున్నారా? వారితో అను : 'ఒకవేళ నేనే దీనిని కల్పించుకుని ఉంటే నా నేరం నా మీదే పడుతుంది. మీరు ఒడిగట్టే నేరాలకు నేను బాధ్యుణ్ణి కాను.'

أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ قُلْ إِنِ افْتَرَيْتُهُ فَعَلَيَّ إِجْرَامِي وَأَنَا بَرِيءٌ مِّمَّا تُجْرِمُونَ ﴿٣٥﴾

---

ఇది దేవుని తరఫున వచ్చిన వాక్కు కాదు, దీనిని ప్రవక్త స్వయంగా కల్పించు కున్నాడని చెప్పిన వారు దివ్యవాణిని తిరస్కరించిన వారు కారు. పైగా వారు గత కాలంలోని ప్రవక్తలను విశ్వసించేవారు. మరలాంటప్పుడు వారెందుకు అలా చెప్పినట్టు? అంటే వారు తిరస్కరించింది దైవవాణిని కాదు, దైవ సందేశహరుణ్ణి! దేవుని తరఫున సందేశాన్ని అందజేసే వ్యక్తి వారి కంటికి ఒక మామూలు మనిషిగా కనిపించాడు. ఇలాంటి ఒక వ్యక్తిని దేవుడు తన సందేశం కొరకు ఎలా ఎన్నుకున్నాడు? అని వారు మీమాంసకు లోనయ్యారు. ఎందుకంటే వారు గోచరాలను పూజించే వారు.

"నా నేరం నా మీద పడుతుంది. మీ నేరం మీ మీద పడుతుంది". ఇది వాస్త వానికి తుది పలుకు.ఎంత సహేతుకంగా బోధపరచినప్పటికీ సంబోధితుడు వినకుండా తిరకాసుగా మాట్లాడినప్పుడు సత్యసందేశ ప్రదాత చివర్లో చెప్పవలసిన మాట

ఇది. మనమిద్దరం నిజసార్వభౌముని ఎదుట హాజరు కానున్నాము. అక్కడ ప్రతి ఒక్కరి స్థితి తేటతెల్లమవుతుంది. అక్కడ ప్రతి వ్యక్తికీ అతని వాస్తవికతను బట్టే ప్రతిఫలం వొసగబడుతుంది అన్నది ఈ పలుకులోని సారాంశం.

وَأُوحِيَ إِلَىٰ نُوحٍ أَنَّهُ لَن يُؤْمِنَ مِن
قَوْمِكَ إِلَّا مَن قَدْ آمَنَ فَلَا تَبْتَئِسْ بِمَا
كَانُوا يَفْعَلُونَ ﴿٣٦﴾ وَاصْنَعِ الْفُلْكَ
بِأَعْيُنِنَا وَوَحْيِنَا وَلَا تُخَاطِبْنِي فِي
الَّذِينَ ظَلَمُوا ۚ إِنَّهُم مُّغْرَقُونَ ﴿٣٧﴾ وَ
يَصْنَعُ الْفُلْكَ وَكُلَّمَا مَرَّ عَلَيْهِ مَلَأٌ مِّن
قَوْمِهِ سَخِرُوا مِنْهُ ۚ قَالَ إِن تَسْخَرُوا
مِنَّا فَإِنَّا نَسْخَرُ مِنكُمْ كَمَا تَسْخَرُونَ ﴿٣٨﴾
فَسَوْفَ تَعْلَمُونَ مَن يَأْتِيهِ عَذَابٌ
يُخْزِيهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ مُّقِيمٌ ﴿٣٩﴾

36. నూహ్‌కు ఈ సంకేతం ఇవ్వబడింది: 'ఇక నీ జాతిలో (ఇంత వరకూ) విశ్వసించిన వారు తప్ప వేరెవరూ విశ్వసించబోరు. కాబట్టి వారి చేష్టలపై నీవు దుఃఖించవలదు. 37. మా సమక్షం లోనే, మా ఆదేశానుసారం నీవు ఓడను నిర్మించుకో. దుర్మార్గుల పక్షాన నాకు విజ్ఞాపన చేసుకోకు. ముమ్మాటికీ వారు ముంచివేయబడతారు.' 38. నూహ్ ఓడ నిర్మించుకోసాగాడు. అతని జాతికి చెందిన ఏ నాయకుడయినా అతని వద్ద నుండి సాగిపోతున్నప్పుడు, అతన్ని ఎగతాళి చేసేవాడు. దానికి నూహ్ ఇలా అనేవాడు: 'ఇప్పుడు మీరు మమ్మల్ని చూసి నవ్వుతున్నారు. (చూస్తూ ఉండండి) మేము కూడా మీ స్థితిపై నవ్వుతాము. 39. తనను పరాభవానికి లోనుచేసే శిక్ష ఎవరిపై విరుచుకుపడుతుందో, శాశ్వత మయిన శిక్ష కూడా ఎవరిపై వస్తుందో మీకు అతి త్వరలోనే తెలిసిపోతుంది.'

---

మనిషి బాగా ఆలోచించుకుని, ఎలాంటి నిర్బంధానికి తావు లేకుండా స్వచ్ఛందంగా విశ్వాసాన్ని స్వీకరించాలి. మనిషి నుండి వాంఛించబడేది ఇటువంటి విశ్వాసమే (ఈమాన్). దైవప్రవక్త తమ మధ్యన ఓ సుదీర్ఘకాలం సత్యసందేశం అందజేసినప్పటికీ జనులు విశ్వసించలేదంటే, వారు స్వచ్ఛందంగా దేవుని విశ్వాసులు కావటానికి సిద్ధంగా లేరని నిరూపించుకుంటున్నారు. అలాంటివారి నుండి, వారి స్వేచ్ఛను లాక్కుని, వారిని వారి ప్రభువు సమక్షంలో హాజరుపరచటం వినా మార్గాంతరం లేదు. దేవుని న్యాయస్థానంలో వారు తమ నేరాన్ని అంగీకరించి, తమ తల బిరుసుతనానికి శిక్ష అనుభవించాలి.

హ(జత్ నూహ్ వందలాది సంవత్సరాలు సందేశ ప్రచారం చేసిన తరువాత ఓడను నిర్మించుకోమని ఆయనకు సూచించబడింది.

దైవప్రవక్త నూహ్ (అలైహిస్సలాం) మూడంతస్తుల పెద్ద ఓడను నిర్మించారు. దాని నిర్మాణానికి అనేక సంవత్సరాలు పట్టింది. ఆయన తన సహచరులతో కలిసి ఓడ నిర్మాణంలో నిమగ్నులై ఉంటే అటు వైపుగా వచ్చేపోయే తలబిరుసులు ఆయన్ని ఎగతాళి చేసేవారు. ఓహో! ప్రచార కార్యక్రమం ముగించి నిర్మాణ పనులు మొదలెట్టావా? అంటే నీవు ఇంతకాలంగా బెదిరిస్తున్న ఆ శిక్ష రాబోతోందన్నమాట! అని వెటకారంగా చెప్పేవారు.

తలబిరుసు అయిన ఒక మనిషి అన్యాయంగా, అక్రమంగా డబ్బు కూడబెడుతుంటే బాహ్యార్థగ్రాహులైన వారు అతన్ని చూసి గొప్ప విజేత అనుకుంటారు. కాని నిశిత దృష్టి కలవాడు, నైతికపు విలువలను ఎరిగినవాడు మాత్రం ఇలాంటి ఉదాహరణలకు మోసపోడు. పైగా అతను ఆ వ్యక్తి భవిష్యత్తును తలచుకుని పెదవి విరుస్తాడు. నూహ్ జాతికి చెందిన బాహ్యార్థగ్రాహులు ప్రవక్త నూహ్‌ను ఎగతాళి చేశారేగాని, జరగనున్న సంఘటన స్వయంగా వారిని ఎగతాళిని చేస్తూ ఉండటం గమనించలేకపోయారు. అవును మరి. వినాశకాలే విపరీత బుద్ధి!

40. కడకు మా ఆజ్ఞ వచ్చేసింది. ఉప్పెన ఉప్పొంగినపుడు మేము నూహ్‌తో ఇలా అన్నాము:'అన్ని రకాల జంతువుల్లో నుండి ఒక్కొక్క జతను ఓడలో ఎక్కించుకో. నీ పరివారాన్ని కూడా తీసుకో. విశ్వసించిన వారిని కూడా నీ వెంట బెట్టుకో. అయితే ముందుగానే (శిక్ష) ఖరారయిన వారిని మాత్రం వదిలేయ్' –నిజానికి నూహ్‌తో పాటు విశ్వసించిన వారు చాలా కొద్దిమంది మాత్రమే. 41. నూహ్ ఇలా అన్నాడు: ఓడలోకి ఎక్కండి. దైవనామంతోనే దీని పయనం, దీని ఆగటం కూడా. నిశ్చయంగా నా ప్రభువు క్షమాశీలుడు, దయాకరుడు. 42. పర్వతాల్లాంటి అలల మధ్య ఓడ వారిని తీసుకుని పయనించసాగింది. తన

حَتّٰۤى اِذَا جَآءَ اَمْرُنَا وَفَارَ التَّنُّوْرُ ۙ
قُلْنَا احْمِلْ فِيْهَا مِنْ كُلٍّ زَوْجَيْنِ
اثْنَيْنِ وَ اَهْلَكَ اِلَّا مَنْ سَبَقَ عَلَيْهِ
الْقَوْلُ وَ مَنْ اٰمَنَ ؕ وَ مَاۤ اٰمَنَ مَعَهٗۤ
اِلَّا قَلِيْلٌ ﴿۴۰﴾ وَقَالَ ارْكَبُوْا فِيْهَا بِسْمِ
اللّٰهِ مَجْرٖٮهَا وَ مُرْسٰٮهَا ؕ اِنَّ رَبِّىْ
لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿۴۱﴾ وَهِىَ تَجْرِىْ بِهِمْ فِىْ
مَوْجٍ كَالْجِبَالِ ۟ وَنَادٰى نُوْحُ ۨابْنَهٗ وَ
كَانَ فِىْ مَعْزِلٍ يّٰبُنَىَّ ارْكَبْ مَّعَنَا وَلَا

నుండి వేరైపోయిన తన కుమారుణ్ణి
ఉద్దేశ్యించి నూహ్, 'ఒరేయ్ నా చిట్టి
తండ్రీ! మాతోపాటే వచ్చేసేయ్. తిర
స్కారుల వెంట వెళ్ళకు' అన్నాడు.
43.అతనిలా అన్నాడు: '(ఫరవాలేదు)
నేను ఏదన్నా పర్వతాన్ని ఆశ్రయిస్తాను.
అది నన్ను జల ప్రళయం నుండి
రక్షిస్తుంది.' దానికి నూహ్, 'ఈ రోజు
దైవాజ్ఞ నుండి రక్షించేవాడెవడూ లేడురా!
ఆయన దయదలచిన వాడు మాత్రమే
రక్షించబడతాడురా!' అన్నాడు. అప్పుడు
వారిద్దరి మధ్యన ఒక కెరటం ఉవ్వెత్తున
ఎగిసిపడింది. అంతే. అతను కూడా
ముంపునకు గురయిన వారిలో ఒక
డయ్యాడు. 44. ఈ విధంగా సెలవీయ
బడింది: 'ఓ ధరణీ! నీ నీళ్ళను మ్రింగి
వెయ్యి. ఓ ఆకాశమా! శాంతించు.'
అప్పుడు నీరు ఇంకిపోయింది. వ్యవహార
నిర్ణయం జరిగిపోయింది. ఓడ జూదీ
పర్వతంపై ఆగిపోయింది. 'దుర్మార్గ
జనం దూరమవుగాక!' అని సెలవీయ
బడింది.

تَكُنْ مَّعَ الْكٰفِرِيْنَ ۝ قَالَ سَاٰوِيْٓ اِلٰى
جَبَلٍ يَّعْصِمُنِيْ مِنَ الْمَاۗءِ ۭ قَالَ لَا
عَاصِمَ الْيَوْمَ مِنْ اَمْرِ اللّٰهِ اِلَّا مَنْ
رَّحِمَ ۚ وَحَالَ بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ
الْمُغْرَقِيْنَ ۝ وَقِيْلَ يٰٓاَرْضُ ابْلَعِيْ
مَاۗءَكِ وَيٰسَمَاۗءُ اَقْلِعِيْ وَغِيْضَ الْمَاۗءُ
وَقُضِيَ الْاَمْرُ وَاسْتَوَتْ عَلَي الْجُوْدِيِّ
وَقِيْلَ بُعْدًا لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۝

---

ఓడ నిర్మాణం పూర్తవగానే దైవాజ్ఞానుసారం తుఫాను గాలులు వీయటం మొదలెట్టాయి. భూమిలో నుండి నీటి ఊటలు పెల్లుబికాయి. ఆకాశం నుండి కుండపోతగా వర్షం కురవసాగింది. ఎటుచూసినా జలప్రళయమే. నూహ్ ఓడలో ఎక్కిన కొంతమంది మనుషులు, కొన్ని రకాల పశువులు తప్ప మిగిలిన వారంతా ముంపుకు గురయ్యారు– ఆఖరికి నూహ్ కుమారుడు కూడా మునిగిపోయాడు– దేవుని దృష్టిలో ఎవరయినాసరే వారి కర్మల రీత్యా ఆదరణకు నోచుకుంటారే తప్ప బంధుత్వాల ఆధారంగా కాదు; అది ప్రవక్త బంధుత్వం అయినాసరే.

మునగవలసిన వారంతా మునిగిపోయాక 'శాంతించు' అని దేవుడు తుఫానును ఆదేశించాడు. తుఫాను ఆగిపోయింది. నీరంతా సముద్రాలలో, నదీనదాలలోకి వెళ్ళిపోయింది. భూమి మళ్లీ నివాస యోగ్యంగా తయారయింది.

ఆ పెను తుఫాను సందర్భంగా జనులు తిలకించిన విచిత్ర దృశ్యం ఏమిటంటే ఎత్తయిన పర్వతాలపై ఎక్కేవారు సయితం నీట మునిగిపోయారు. భయంకరమయిన అలల మధ్య ఓడల్లో కూర్చుని ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. దీనికి కారణం పర్వతాలో, ఓడనో కాదు. అసలు అదొక దైవిక వ్యవహారం. దైవాజ్ఞ గనక పర్వతం ఎక్కేవారికి అండగా ఉంటే వారు ప్రాణాలతో బయటపడేవారే. ఓడ ఎక్కిన వారు అంతమయ్యేవారే. కాని ఆ సమయంలో దేవుని అండదండలు ఓడలోని వారికి తోడుగా ఉన్నాయి. అందుకే ఓడలోని వారు సురక్షితంగా ఉన్నారు. ఇతరత్రా వస్తువులను నమ్ముకున్నవారు ముంపునకు గురయ్యారు.

ఈ ప్రపంచంలో కారకాల (ఏర్పాట్ల) వ్యవస్థ ఒక పరదా మాత్రమే. అన్యథా ఇక్కడ ఏం జరిగినా దైవాజ్ఞ ప్రకారమే జరుగుతుంది. ఇక మనిషికి పెట్టబడిన పరీక్ష ఏమిటంటే, అతను బాహ్యంలో ఉన్న ఆచ్ఛాదనను అధిగమించి అసలు విషయాన్ని పసిగట్టాలి. కారకాల (ఏర్పాట్ల) లోపల ఉన్న దైవికమయిన శక్తులను అతను కనుగొనాలి.

45. అప్పుడు నూహ్ తన ప్రభువును మొరపెట్టుకుంటూ ఇలా అన్నాడు: 'ప్రభూ! నా పుత్రరత్నం కూడా నా పరివారంలోని వాడేకదా! నిశ్చయంగా నీ వాగ్దానం సత్యమైనది. నీవు అందరి కన్నా గొప్ప పరిపాలకుడవు.' 46. దేవుడిలా సెలవిచ్చాడు: 'నూహ్! వాడు నీ పరివారంలోని వాడు కాడు. వాడొక దుర్వర్తనుడు. కాబట్టి నీకు తెలియని దాని గురించి నన్ను అడగకు. నీవు మూర్ఖుల్లో ఒకడివి కారాదని తాకీదు చేస్తున్నాను.' 47. నూహ్ ఇలా నివేదించుకున్నాడు : 'ప్రభూ! నాకు తెలియని దాని గురించి నిన్ను నివేదించుకోవటం నుండి నీ

وَنَادٰى نُوْحٌ رَّبَّهٗ فَقَالَ رَبِّ اِنَّ ابْنِيْ
مِنْ اَهْلِيْ وَاِنَّ وَعْدَكَ الْحَقُّ وَاَنْتَ
اَحْكَمُ الْحٰكِمِيْنَ ۝٤٥ قَالَ يٰنُوْحُ اِنَّهٗ
لَيْسَ مِنْ اَهْلِكَ ۚ اِنَّهٗ عَمَلٌ غَيْرُ
صَالِحٍ ۖ فَلَا تَسْـَٔلْنِ مَا لَيْسَ لَكَ بِهٖ
عِلْمٌ ۭ اِنِّيْٓ اَعِظُكَ اَنْ تَكُوْنَ مِنَ
الْجٰهِلِيْنَ ۝٤٦ قَالَ رَبِّ اِنِّيْٓ اَعُوْذُ بِكَ
اَنْ اَسْـَٔلَكَ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ ۭ وَاِلَّا

శరణు వేడుతున్నాను. ఇప్పుడు నీవు గనక నన్ను క్షమించకపోతే, నన్ను కరుణించకపోతే నేను సర్వనాశనమై పోతాను.'

تَغْفِرْ لِيْ وَ تَرْحَمْنِيْٓ اَكُنْ مِّنَ
الْخٰسِرِيْنَ ﴿٤٧﴾

---

తుఫానులో మునిగిపోయిన వారిలో స్వయంగా ప్రవక్త కుమారుడు కన్ఆన్ ఉన్నాడు. ప్రవక్త నూహ్ తన కన్న కొడుకును తన ఓడలో ఎక్కించుకోవాలనుకున్నారు. అయితే అతను కూడా మునిగిపోయే వారిలో ఒకడుగా పరిగణించబడ్డాడు. అందుకే ఓడలో ఎక్కలేదు. పుత్రరత్నం కొరకు ఆయన దీనంగా ప్రార్థించారు. మూర్ఖంగా వాదించరాదని ఆయన్ని మందలించటం జరిగింది.

పుణ్య పురుషుల ప్రాపకం కోసం ప్రాకులాడే వారికి ఇది కనువిప్పు వంటిది. సజ్జనుల సహచర్యం మంచిదే. కాని సత్క్రియలాచరించకుండా ఆ గొప్పవాళ్ళు తమను కాపాడుకుంటారని ఆశించటం నిర్హేతుకం.ఎందుకంటే దైవనిర్ణయం బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం వంటి వాటికి అతీతమైనది.ఆఖరికి ప్రవక్తల సంతానానికి కూడా మినహాయింపు లేదు. దైవసమక్షంలో మోక్షం లభించేది కేవలం సదాచరణ ఆధారంగానే గాని కులగోత్రాల ఆధారంగానో, మహనీయుల ప్రాపకం ఆధారంగానో కాదు.

ప్రపంచంలో వంశపరంపర ప్రాధాన్యతను సంతరించుకుంటే పరలోకంలో నైతిక బంధాలే పనికి వస్తాయి. నూహ్ కాలం నాటి తుఫాన్ ద్వారా లభించే నీతి ఇదే. సదాచరణ చేసినవారు దైవసూచనానుసారం ఓడలో (ఎక్కి) రక్షించబడ్డారు. ఇతరులంతా నిర్దాక్షిణ్యమైన తుఫాను కెరటాల వాతన పడ్డారు. ఇదే సంఘటన మళ్ళీ ప్రళయదినాన ఇంతకన్నా భారీ ఎత్తున పునరావృతం అవుతుంది.

48. ఈ విధంగా సెలవీయబడింది: 'నూహ్! మా తరఫు నుండి సురక్షితంగా దిగండి. నీపైన, నీ వెంట ఉన్న వారిపైన మా తరఫున శుభాలు! వీరి ద్వారా ఉనికి లోకి వచ్చే సముదాయాలకు కూడా మేము మా అనుగ్రహ భాగ్యాన్ని ఇస్తాము. ఆ తరువాత వారిని మా తరఫున బాధాకరమయిన శిక్ష కబళిస్తుంది.' 49.(ఓ ప్రవక్తా!) ఇవి అగోచర సమాచారాలు. వీటిని మేము నీకు

قِيْلَ يٰنُوْحُ اهْبِطْ بِسَلٰمٍ مِّنَّا وَ بَرَكٰتٍ
عَلَيْكَ وَعَلٰٓى اُمَمٍ مِّمَّنْ مَّعَكَ ؕ وَ اُمَمٌ
سَنُمَتِّعُهُمْ ثُمَّ يَمَسُّهُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ﴿٤٨﴾
تِلْكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهَآ
اِلَيْكَ ۚ مَا كُنْتَ تَعْلَمُهَآ اَنْتَ وَ لَا

قَوْمُكَ مِنْ قَبْلِ هٰذَا ۛ فَاصْبِرْ ۛ إِنَّ الْعَاقِبَةَ لِلْمُتَّقِينَ ﴿٤٩﴾

దివ్యవాణి (వహీ) ద్వారా తెలియ పరుస్తున్నాము. ఇంతకు మునుపు నీకుగానీ, నీ జాతి వారికి గానీ వీటి గురించి ఏమీ తెలియదు. కనుక నీవు ఓపిక పట్టు. నిశ్చయంగా అంతిమ ఫలితం దైవభీతిపరుల పక్షాన ఉంటుంది.

---

అందరూ నీట మునిగిన తరువాత తుఫాను ఆగింది. నీరు నెమ్మదిగా నేల లోనూ, సముద్రంలోనూ ఇంకిపోయింది. నూహ్‌గారి ఓడ జూదీ పర్వతంపై నిలిచింది. ఆయన (అలైహిస్సలాం) తన సహచరులతో పాటు ఓడ నుండి దిగారు. భూమి మళ్ళీ దైవాజ్ఞతో సస్యశ్యామలంగా మారింది.

నూహ్ ఏ జాతి వారి వద్దకు పంపబడ్డారో, వారంతా హజ్రత్ ఆదమ్ (అలైహిస్సలాం)ను విశ్వసించేవారే. ఆయన తదనంతరం ఆయన అనుచరులు కొంతకాలం వరకు సన్మార్గం పైనే ఉన్నారు. ఆ తరువాతే భావితరాల వారిలో చెడుగు చోటు చేసుకుంది. అందువల్లనే దేవుడు మళ్ళీ ప్రవక్తను పంపవలసి వచ్చింది. నూహ్‌ను నమ్మినడుచుకునేవారిలో కూడా మార్గవిహీనత ప్రబలినప్పుడు దేవుడు ప్రవక్తలను పంపాడు. ఏ జాతి వారు దైవ ప్రవక్తను ఎదిరించినా వారు తుదముట్టించబడ్డారు. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే, ఎవరయినాసరే తాము ప్రవక్త సంతతి వారమనో లేక ఫలానా వర్గం వారమనో చెప్పుకున్నంత మాత్రాన వారికి సాఫల్యం సిద్ధించదు. దానికోసం నిష్కల్మషమయిన విశ్వాసం కావాలి. అది మనిషి జీవితంలో ఓ ప్రత్యేక నడవడికకు ప్రాతిపదిక కాగలగాలి.

దైవప్రవక్త నూహ్ (అలైహిస్సలాం) చరిత్ర చాటి చెప్పేదేమిటంటే, మిథ్యా వాదులు ఎంత శక్తి మంతులైనా, వారి జీవితం ఎంత సుదీర్ఘమైనదైనా చివరకు వారికి మిగిలేది పరాభవమే. అంతిమ విజయం సత్యబలం ఉన్న వర్గానిదే– ప్రపంచంలోనయినా, పరలోకంలోనయినా!

وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۚ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ إِلٰهٍ غَيْرُهُ ۖ إِنْ أَنْتُمْ إِلَّا مُفْتَرُونَ ﴿٥٠﴾ يٰقَوْمِ لَا

50. ఇంకా ఆద్ జాతి వైపునకు మేము వారి సహోదరుడయిన హూద్‌ను పంపాము. అతనిలా అన్నాడు : 'ఓ నా జాతి జనులారా! దైవారాధన చేయండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు. మీరు కేవలం అబద్ధాలను

అల్లుకుంటున్నారు. 51. నా జాతి వారలారా! ఇందుకుగాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అపేక్షించటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత నా సృష్టికర్తపైనే ఉంది. ఏమిటి, మీరు అర్థం చేసుకోరా!? 52. నా జాతి ప్రజలారా! క్షమించమని మీ ప్రభువును వేడుకోండి. ఆయన వైపునకే మరలండి. ఆయన మీపై పుష్కలంగా వర్షం కురిపిస్తాడు. మీకున్న శక్తికి మరింత శక్తిని సమకూరుస్తాడు. మీరు అపరాధులై విముఖత చూపకండి.'

اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا ۭ اِنْ اَجْرِيَ اِلَّا
عَلَى الَّذِيْ فَطَرَنِيْ ۭ اَفَلَا تَعْقِلُوْنَ ۝51
وَيٰقَوْمِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا
اِلَيْهِ يُرْسِلِ السَّمَاۗءَ عَلَيْكُمْ
مِّدْرَارًا وَّيَزِدْكُمْ قُوَّةً اِلٰى قُوَّتِكُمْ وَ
لَا تَتَوَلَّوْا مُجْرِمِيْنَ ۝52

---

ఆద్ జాతి మార్గదర్శకత్వం కొరకు స్వయంగా వారి సహోదరుడైన హజ్రత్ హూద్ (అలైహిస్సలాం) పంపబడ్డారు. ప్రవక్తల అధ్యాయంలో గమనార్హమయిన దైవ సంప్రదాయమిది. ఇందులోని ఔచిత్యం ఏమిటంటే ప్రవక్త స్వయంగా ఆ జాతికి చెందిన వాడవటంచేత, ఆ ప్రజల మనస్తత్వం గురించి, వారి స్థితిగతుల గురించి అతనికి క్షుణ్ణంగా తెలిసి ఉంటుంది. అందువల్ల అతను ఆశించినంత ప్రభావవంతంగా తన జాతివారిలో పని చేయగలడు.

హజ్రత్ హూద్ తన జాతి వారికి ఏకేశ్వరోపాసన సందేశం అందజేశారు. వారి ధర్మంలో ఉన్న దురాచారాలను ఆయన ఎండగట్టారు. దీనిని బట్టి అవగత మయిందేమిటంటే, ప్రవక్త కేవలం సకారాత్మకంగా ఉపదేశం చేసి ఊరుకోడు. ఆ జాతి జనులలో ఉన్న తప్పులను ఎత్తి చూపుతాడు. విమర్శిస్తాడు. ఎందుకంటే విమర్శ ద్వారా, విశ్లేషణ ద్వారా అసత్యాన్ని అసత్యంగా రూఢీ చేయనంతవరకూ సత్యమేదో ప్రజలకు బోధపడదు.

తరతరాల చరిత్ర చాటి చెప్పేదేమిటంటే ప్రవక్త వ్యతిరేకులు ప్రవక్తను విశ్వసించటానికి అతని అంతస్తును చూశారు. అతని వద్ద ఎలాంటి హోదా ఉంది? ఎంత ధనం ఉంది? అతను నివసించే మేడ ఎలాంటిది? అని ఆరా తీశారు. కాని సత్యసందేశహరుణ్ణి పరికించే ఈ ప్రమాణనికషం సరైనది కాదు. సందేశహరునిలోని సత్య నిబద్ధతను పరికించే సిసలయిన గీటురాయి ఏమిటంటే అతను తన కార్యక్రమంలో చిత్తశుద్ధి గలవాడై ఉండాలి. అతను చెప్పే ప్రతి మాటా ప్రమాణ బద్ధంగా ఉండాలి. అతను అన్ని రకాల ప్రాపంచిక ఉద్దేశాలకు అతీతంగా పనిచేసే వాడై ఉండాలి. అతను చెప్పే ప్రతి విషయం వాస్తవానికి అనుగుణంగా ఉండాలి.

అతని సందేశం విశ్వవ్యవస్థతో సంపూర్ణంగా సమరసం చెందేదై ఉండాలి. అతని మాటలకు – చేతలకు మధ్య వ్యాఘాతం కనిపించరాదు.

"మీ శక్తికి అదనంగా మరింత శక్తిని సమకూరుస్తాడు"– అంటే ఇక్కడ భావం భౌతిక పరమయిన శక్తి కాదు. ఆద్ జాతివారు తమ కాలంలో అత్యంత బలిష్టులుగా ప్రసిద్ధిచెందారు. ఖుర్ఆన్ ద్వారా తెలిసేదేమిటంటే, ప్రవక్త వారిని శిక్ష గురించి హెచ్చరించినప్పుడు 'మాకన్నా బలవంతులెవరు?' అని వారన్నారు.

(من اشد منا قوة، حم السجدة 15)

ఈ ఆయతులో 'మీ శక్తికి అదనంగా మరింత శక్తిని సమకూరుస్తాడు' అంటే మీ కండ బలానికి విశ్వాస (ఈమాన్) బలం కూడా తోడవుతుంది అని భావం. ప్రవక్త వారికి చెప్పదలచిన ముఖ్య విషయం ఏమిటంటే; మీరు గనక దైవాన్ని విశ్వసించినట్లయితే మీకు నైతిక, ఆధ్యాత్మిక శక్తి కూడా లభిస్తుంది. ప్రస్తుతం మీకున్న శక్తి సామర్థ్యాలకు ఆధ్యాత్మిక, నైతికబలం కూడా తోడైతే అది మీ ఉన్నతికి దోహదపడుతుంది.

53. వారిలా సమాధానమిచ్చారు : 'ఓ హూద్! నీవు మా వద్దకు స్పష్టమయిన నిదర్శనమేదీ తీసుకు రాలేదు. నీవు మాటలు చెప్పినంత మాత్రాన మేము మా ఆరాధ్య దేవతలను వదులుకోవటం, నిన్ను విశ్వసించటం అనేది జరగని పని. 54. మేము అనేదొక్కటే – మా దేవతలలో ఎవరో ఒకరి దెబ్బ నీ మీద పడింది.' హూద్ ఇలా అన్నాడు: 'మీరు నిలబెట్టే సహవర్తులతో నాకెట్టి సంబంధం లేదు. దీనికి నేను అల్లాహ్‌ను సాక్షిగా పెడుతున్నాను. మీరు కూడా సాక్షులుగా ఉండండి. 55. మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా పన్నాగాలు పన్నండి. నాకు గడువు ఇవ్వవలసిన అవసరమూ లేదు. 56. నేను మటుకు దైవాన్నే నమ్ముకున్నాను. ఆయన నాకూ

قَالُوْا يٰهُوْدُ مَا جِئْتَنَا بِبَيِّنَةٍ وَّمَا نَحْنُ
بِتَارِكِيْٓ اٰلِهَتِنَا عَنْ قَوْلِكَ وَمَا نَحْنُ
لَكَ بِمُؤْمِنِيْنَ ۝ اِنْ نَّقُوْلُ اِلَّا
اعْتَرٰىكَ بَعْضُ اٰلِهَتِنَا بِسُوْٓءٍ ۗ قَالَ
اِنِّيْٓ اُشْهِدُ اللّٰهَ وَاشْهَدُوْٓا اَنِّيْ بَرِيْٓءٌ
مِّمَّا تُشْرِكُوْنَ ۝ مِنْ دُوْنِهٖ فَكِيْدُوْنِيْ
جَمِيْعًا ثُمَّ لَا تُنْظِرُوْنِ ۝ اِنِّيْ تَوَكَّلْتُ
عَلَى اللّٰهِ رَبِّيْ وَرَبِّكُمْ ۗ مَا مِنْ دَآبَّةٍ
اِلَّا هُوَ اٰخِذٌ ۢ بِنَاصِيَتِهَا ۗ اِنَّ رَبِّيْ عَلٰى

صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿٥٦﴾

ప్రభువే, మీకూ ప్రభువే. ఏ జీవి లలాట కురులయినా అతని పట్టు నుండి దూరంగా లేవు. నిశ్చయంగా నా ప్రభువు రుజుమార్గాన ఉన్నాడు.

---

నీవు సత్యవంతుడవు అనదగ్గ ఆధారం నీ వద్ద ఏదీ లేదు అని ఆద్ జాతివారు తమ ప్రవక్తతో అన్నారు. హ్రజత్ హూద్ (అలైహి) వద్ద నిజంగానే ఆధారమేదీ లేదు అని దీని భావం కాదు. మహనీయ హూద్ వద్ద ఖచ్చితంగా ఆధారం ఉంది. కాని ఆ ఆధారం ఆహుతూల కంటికి కానరాలేదు. సాధారణంగా ప్రతి మనిషీ విషయం లోతుల్లోకి పోలేడు. తనకు సందేశం అందజేసే వ్యక్తి పైకి ఎలా ఉన్నాడనేదే అతను చూస్తాడు. దైవసందేశహరుడు అతని కంటికి ఎన్నదగ్గ ప్రముఖునిలా కనిపించక పోతే అతను చెప్పే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోడు.

ఒక వ్యక్తి ఆ కాలపు సుప్రసిద్ధ మతధర్మాన్ని వీడి, ఓ స్వచ్ఛమయిన మత సిద్ధాంతాన్ని పరిచయం చేయటానికి నడుం బిగించినప్పుడు, ఆ వ్యక్తి ఒక అపరిచితునిగా, అల్పునిగా కానవస్తాడు. జనులు అతన్ని ఒక మతి చలించిన వానిలా చూస్తారు. హ్రజత్ హూద్ విషయంలో కూడా ఇదే జరిగింది. "నీపై మా పెద్దల దెబ్బ పడిందని మా అనుమానం" అని ఆద్ జాతి వారన్నారంటే ప్రవక్త గురించి వారు ఎంత తీవ్రంగా స్పందించారో ఊహించవచ్చు. అయినప్పటికీ సత్యసందేశ ప్రదాత తన వద్ద ఉన్న సత్యసంధత ద్వారా, సైద్ధాంతిక బలం ద్వారా వ్యతిరేకుల కుయుక్తులను చిత్తుచేశాడు. అంతిమంగా అతనిదే విజయమవుతుంది.

దైవప్రవక్తలు పంపబడిన జాతులన్నీ దైవాన్ని నమ్మి నడుచుకునేవే. సందేశహరుడు కూడా దైవారాధకుడినని చెప్పుకుంటే, సందేశం అందుకునే వారు కూడా తమను తాము దైవారాధకులుగానే చెప్పుకునేవారు. మరలాంటప్పుడు దేవుడు ఇరు వర్గాలలో ఎవరి పక్షాన ఉన్నాడనేది ప్రశ్న. దీనికి సులభమైన జవాబు ఒక్కటే – దేవుడు రుజుమార్గంపై ఉన్నాడు. కాబట్టి ధర్మం యొక్క సరళ రేఖపై నడిచేవాడు నేరుగా దైవం వద్దకు చేరుకుంటాడు. కుడి ఎడమలపై, వంకర టింకర దారులపై నడిచేవాడు పెడదారి పడతాడు. అతను దైవం వద్దకు చేరుకోవటంలో ఎన్నటికీ సఫలీకృతుడవ్వడు.

"నా ప్రభువు రుజుమార్గంపై ఉన్నాడ"ని హ్రజత్ హూద్ చెప్పారు. అంటే నేను పిలిచే మార్గమే సన్మార్గం (ధర్మం యొక్క రాచబాట) అని, మీరు దేవుని ధర్మం అనుకుని ఏ బాటను అవలంబిస్తున్నారో అది రాచబాటకు ఇరువైపులా తీసుకున్న కాలి బాటలని ఆయన చెప్పదలిచారు.

ఈ సూక్తుల వెలుగులో ఆలోచిస్తే హ(జత్ హూద్ (అలైహిస్సలాం) చూపిన రుజుమార్గం – ఏకేశ్వరోపాసన, పశ్చాత్తాపం, దైవప్రసాదితాల పట్ల కృతజ్ఞతాభావం, అల్లాహ్‌పై భారం మోపటం, దైవాన్ని తమ పాలకునిగా విశ్వసించటం, దైవాన్నే సర్వాధికారిగా ఎంచటం, దైవాన్నే తమపైన పర్యవేక్షకునిగా చేసుకోవటం, అహం భావానికి బదులు విధేయతాభావాన్ని అవలంబించటం వైపునకు తీసుకుపోతుంది.

ఇవన్నీ ధర్మం యొక్క మౌలిక ఉపదేశాలు. ఈ ఉపదేశాల ప్రకారం నడచు కోవటం అంటే ధర్మం యొక్క రాచబాటపై నడవటమే. దీనిపై నడచినవాడు సరాసరి దైవం వరకూ చేరుకుంటాడు. ఇవిగాక మనిషి తొక్కే కొత్త పుంతలు, చేసే హంగా మాలన్నీ వంకర టింకర దారులే. ఈ వంకర టింకర దారులు మనిషిని దైవం నుండి దూరం చేస్తాయి.

فَإِنْ تَوَلَّوْا فَقَدْ أَبْلَغْتُكُمْ مَا أُرْسِلْتُ
بِهِ إِلَيْكُمْ ۚ وَيَسْتَخْلِفُ رَبِّي قَوْمًا
غَيْرَكُمْ وَلَا تَضُرُّونَهُ شَيْئًا ۚ إِنَّ
رَبِّي عَلَىٰ كُلِّ شَيْءٍ حَفِيظٌ ﴿٥٧﴾ وَلَمَّا جَاءَ
أَمْرُنَا نَجَّيْنَا هُودًا وَالَّذِينَ آمَنُوا
مَعَهُ بِرَحْمَةٍ مِنَّا وَنَجَّيْنَاهُمْ مِنْ عَذَابٍ
غَلِيظٍ ﴿٥٨﴾ وَتِلْكَ عَادٌ ۖ جَحَدُوا بِآيَاتِ
رَبِّهِمْ وَعَصَوْا رُسُلَهُ وَاتَّبَعُوا أَمْرَ
كُلِّ جَبَّارٍ عَنِيدٍ ﴿٥٩﴾ وَأُتْبِعُوا فِي هَٰذِهِ
الدُّنْيَا لَعْنَةً وَيَوْمَ الْقِيَامَةِ ۗ أَلَا إِنَّ

57. ఒకవేళ మీరు విముఖులై పోదలిస్తే, మీ వైపునకు నాకిచ్చి పంపబడిన సందే శాన్ని నేను చేరవేశాను. నా ప్రభువు మీ స్థానంలో, మీకు బదులు మరొకరిని వారసులుగా తెస్తాడు. మీరు ఆయనకు ఎలాంటి హాని కలిగించలేరు. నిశ్చ యంగా నా ప్రభువు ప్రతిదానిపై పర్య వేక్షకునిగా ఉన్నాడు.' 58. మరి మా ఆజ్ఞ వచ్చేసినపుడు మేము హూద్‌ను, అతనితో పాటే విశ్వసించిన వారిని మా కారుణ్యంతో కాపాడాము. మేము వారిని ఘోర విపత్తు నుండి రక్షించాము. 59. ఇదీ ఆద్ వారి సంగతి. వీరు తమ ప్రభువు సూచనలను నిరాకరించారు. ఆయన సందేశహరులను ఎదిరించారు. ప్రతి తలబిరుసు మరియు బద్ధవిరోధిని అనుసరించారు. 60. ఈ ప్రపంచం లోనూ వారిని శాపం వెంటాడేలా చేయ బడింది. ప్రళయదినాన కూడా (అదే జరుగుతుంది). వినండి! ఆద్ వారు

తమ ప్రభువును తిరస్కరించారు. వినండి! హూద్ జాతివారైన ఆద్ జనులు దూరాన విసిరివేయబడ్డారు.

عَادًا كَفَرُوا رَبَّهُمْ ۗ أَلَا بُعْدًا لِّعَادٍ
قَوْمِ هُودٍ ﴿٦٠﴾

---

దైవవాక్కును ఉపేక్షించిన వారిని దేవుడు కూడా ఉపేక్షిస్తాడు. ఈ విషయం ప్రపంచంలో పాక్షికంగానే ముందుకు వస్తుంది. కాని ఇది పరలోకంలో సంపూర్ణ స్వరూపంలో ముందుకు వస్తుంది. ఆ సమయంలో తలబిరుసులంతా దైవకారుణ్యానికి దూరం చేయబడతారు. ప్రాపంచిక జీవితంలో దైవానికి లోబడి, దేవుని విశ్వాస పాత్రులుగా ఉన్నవారే దైవకారుణ్యంలో భాగస్థులవుతారు.

ఈ ప్రపంచంలో దేవుడు "ఇస్తెఖ్‌లాఫ్" సూత్రాన్ని ప్రవేశపెట్టాడు. అంటే ఒక జాతిని తొలగించిన పిమ్మట, దాని స్థానంలో మరో జాతిని తీసుకు వస్తాడు. ప్రపంచంలో పరీక్షించే ఉద్దేశంతో– ఈ ప్రత్యామ్నాయ అవకాశం తాత్కాలికంగా ఇవ్వబడుతుంది. పరలోకంలో మాత్రం ఇది శాశ్వత కానుకగా ప్రసాదించబడుతుంది.

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషి మేలుకి–కీడుకి మధ్యన ఉంటాడు. ఆ రెండింటిలో ఏదో ఒక మార్గాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ అతనికి ఉంటుంది. మరో విషయం ఏమిటంటే, చాలా వరకు చెడు ప్రాబల్యం వహిస్తూ ఉంటుంది. మంచి వైపు కేవలం నిదర్శనాలు మాత్రమే సంకేతప్రాయంగా ఉంటాయి. అదే సమయంలో చెడు వైపు భౌతిక శక్తి ఉంటుంది. ఇట్టి పరిస్థితిలో మనిషి సత్యం వైపునకు మొగ్గుచూపే అవకాశాలు బహుస్వల్పంగా ఉంటాయి.

61. సమూదు వైపునకు మేము వారి సహోదరుడైన సాలెహ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు: 'నా జాతి జనులారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు. ఆయనే మిమ్మల్ని నేల నుండి ప్రభవింపజేశాడు. అందులోనే మిమ్మల్ని వసింపజేశాడు. కాబట్టి (మీ తప్పుల) క్షమాపణకై ఆయన్నే వేడుకోండి. ఆయన వైపునకే పశ్చాత్తాపభావంతో మరలండి. నిశ్చయంగా నా ప్రభువు చాలా సమీపంలోనే ఉన్నాడు. (విన్నపాలను) స్వీక

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا ۚ قَالَ يَا قَوْمِ
اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ هُوَ
أَنشَأَكُم مِّنَ الْأَرْضِ وَاسْتَعْمَرَكُمْ
فِيهَا فَاسْتَغْفِرُوهُ ثُمَّ تُوبُوا إِلَيْهِ ۚ
إِنَّ رَبِّي قَرِيبٌ مُّجِيبٌ ﴿٦١﴾ قَالُوا يَا صَالِحُ
قَدْ كُنتَ فِينَا مَرْجُوًّا قَبْلَ هَٰذَا ۖ
أَتَنْهَانَا أَن نَّعْبُدَ مَا يَعْبُدُ آبَاؤُنَا وَإِنَّنَا

రిస్తాడు.' 62. వారిలా అన్నారు: 'ఓ సాలిహ్! ఇంతకు ముందు మేము నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. ఏమిటి, మా తండ్రులు తాతలు పూజించిన వాటిని పూజించకుండా నువ్వు మమ్మల్ని ఆపుతావా? నువ్వు ఏ విషయం వైపునకు మమ్మల్ని పిలుస్తున్నావో, దాని గురించి మాకు తీవ్రమయిన సంశయం ఏర్పడింది. మేము సందిగ్ధంలో పడిపోయాము.' 63. అతనిలా అన్నాడు: 'నా జాతి వారలారా! మీరే చెప్పండి. నేనే గనక నా ప్రభువు తరఫు నుండి స్పష్టమయిన నిదర్శనంపై ఉంటే, ఆయన తన వద్ద నుండి నాకు కారుణ్యం ప్రసాదించి ఉండగా నేను ఆదేశాన్ని ఎదిరిస్తే నన్ను ఆయన బారినుండి కాపాడేవాడెవడు? మీరు నాకు మరింత నష్టం కలిగించటం తప్ప మరేవిధంగానూ తోడ్పడలేరు.

لَفِيْ شَكٍّ مِّمَّا تَدْعُوْنَآ اِلَيْهِ مُرِيْبٍ ﴿٦٢﴾
قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى
بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَاٰتٰىنِيْ مِنْهُ رَحْمَةً
فَمَنْ يَّنْصُرُنِيْ مِنَ اللّٰهِ اِنْ عَصَيْتُهٗ
فَمَا تَزِيْدُوْنَنِيْ غَيْرَ تَخْسِيْرٍ ﴿٦٣﴾

---

దైవప్రవక్త హ్రజత్ సాలెహ్ (అలైహిస్సలాం) తన జాతి వారిని దేవుని ఏకత్వం, దైవారాధన వైపు పిలిచారు. అన్ని కాలాల్లోనూ దైవప్రవక్తల ప్రధాన కర్తవ్యం ఇదే. కాని సాలెహ్ జాతి వారు ఆయన సందేశాన్ని త్రోసిపుచ్చారు. ఎందుకంటే ప్రవక్త సాలెహ్ నేరుగా దైవదాసులను దైవంతో సంబంధం ఏర్పరచదలిచారు. కాని వారేమో దైవం పేరుతో తమ మత పెద్దలతో, పూర్వీకులతో సంబంధం ఏర్పరచుకుని ఉన్నారు.

ఇలాంటి ప్రజల మనస్తత్వం ఎటువంటిదై ఉంటుందంటే ధర్మసందేశంతోపాటు వారిని వారి పెద్ద పూర్వీకుల ఆచారాలతో కూడా ముడివేయాలి. వారి ముందుకు ఏ సందేశం వచ్చినా దానిని తమ తాత ముత్తాతల ఆచార సంప్రదాయాలతో పోల్చి చూసుకుంటారు. కాని హ్రజత్ సాలెహ్ (అలైహిస్సలాం) వద్ద ఆధారాలు నిదర్శనాలు మాత్రమే ఉన్నాయి. జాతి ప్రజలు కోరుకునేవి వారికి లభించలేదు. అందుకే వారు మీన మేషాలు లెక్కించటం మొదలెట్టారు.

హజ్రత్ సాలెహ్ ఇతర ప్రవక్తల మాదిరిగానే బహుముఖ ప్రజ్ఞాశాలిగా, స్థిత ప్రజ్ఞునిగా ఉండేవారు. ఆయన పెరిగి పెద్దవారై అసాధారణ వ్యక్తిగా రాణిస్తారని సమూద్ జాతివారు అంచనా వేశారు. కాని ఆయన పెద్దవారై తన జాతి ప్రజల మూఢ నమ్మకాలపై, చెడుగులపై ధ్వజమెత్తారు. ఇది చూసి జాతి ప్రజలు నిరాశ చెందారు. వారు ఆ విషయాన్నే వెళ్ళగ్రక్కారు. నీవు పెద్దవాడై మా మత వ్యవస్థకు ఒక ప్రధాన స్తంభంగా ఉంటావని అనుకున్నాం. కాని నీవు మా ఆశలకు అభిలాషలకు విరుద్ధంగా మా మత వ్యవస్థనే కూకటి వ్రేళ్లతో పెకలించేలా ఉన్నావు- అన్ని కాలాల్లోనూ దేవుని సందేశహరులకు వారి జాతుల తరఫున ఎదురయిన ప్రతిస్పందన ఇదే.

64. 'నా జాతి ప్రజలారా! దేవుని ఈ ఆడ ఒంటె మీకొక సూచనగా ఉంది. అది దేవుని భూమిలో నిరాటంకంగా మేస్తూ తిరిగేలా వదలిపెట్టండి. దాని కెలాంటి హాని కలిగించకండి. అన్యథా శీఘ్రంగానే మిమ్మల్ని ఆపద చుట్టు కుంటుంది.' 65. అయినప్పటికీ వారు దాని కాళ్లను నరికివేశారు. అప్పుడు సాలిహ్ వారితో ఇలా అన్నాడు : 'మూడు రోజుల పాటు మీ ఇండ్లలోనే ఉండి జీవితాన్ని అనుభవించండి. ఇదొక వాగ్దానం. ఇది అబద్ధం కానేరదు'. 66. తరువాత మా ఆజ్ఞ రాగానే మేము మా కారుణ్యంతో సాలిహ్‌ను, అతనితో పాటు విశ్వసించిన వారిని ఆ దినపు పరాభవం నుండి రక్షించాము. నిశ్చయంగా నీ ప్రభువే మహా బలుడు, సర్వాధికుడు. 67. మరెవరయితే దౌర్జన్యానికి ఒడి గట్టారో వారిని ఒక భయంకరమయిన కేక కబళించింది. దాంతో వారు తెల్లవారే సరికల్లా తమ నివాస గృహాలలో బోర్లా పడిపోయారు. 68 – అసలు వాటిలో

وَيٰقَوْمِ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَكُمْ اٰيَةً
فَذَرُوْهَا تَاْكُلْ فِيْٓ اَرْضِ اللّٰهِ وَلَا
تَمَسُّوْهَا بِسُوْٓءٍ فَيَاْخُذَكُمْ عَذَابٌ
قَرِيْبٌ ۝٦٤ فَعَقَرُوْهَا فَقَالَ تَمَتَّعُوْا فِيْ
دَارِكُمْ ثَلٰثَةَ اَيَّامٍ ۭ ذٰلِكَ وَعْدٌ غَيْرُ
مَكْذُوْبٍ ۝٦٥ فَلَمَّا جَاۗءَ اَمْرُنَا نَجَّيْنَا
صٰلِحًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا
وَمِنْ خِزْيِ يَوْمِىِٕذٍ ۭ اِنَّ رَبَّكَ هُوَ
الْقَوِيُّ الْعَزِيْزُ ۝٦٦ وَاَخَذَ الَّذِيْنَ ظَلَمُوا
الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ دِيَارِهِمْ
جٰثِمِيْنَ ۝٦٧ كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ۭ اَلَآ

వారెన్నడూ నివసించనే లేదన్నట్లుగా! వినండి!సమూదు వారు తమ ప్రభువును తిరస్కరించారు. వినండి! సమూదు వారు దూరాన విసిరివేయబడ్డారు.

إِنَّ ثَمُودَا۟ كَفَرُوا۟ رَبَّهُمْ ۗ أَلَا بُعْدًا لِّثَمُودَ ٦٨

---

చూడండి! నేను దైవప్రవక్తను. మీ దిద్దుబాటు కోసం వచ్చిన వాడను. మీరు గనక నా మాట వినకపోతే దేవుని పట్టు నుండి మీరు బయటపడలేరు అని దైవప్రవక్త సాలెహ్ తన జాతి వారికి నచ్చజెప్పేవారు. మరి చూడబోతే సమూద్ జాతివారు దైవాన్ని, దైవదౌత్యాన్ని నిరాకరించే జనులు కారు. అయినప్పటికీ వారు సాలెహ్ మాటలపై నవ్వి పోయారు. ఎందుకంటే హజ్రత్ సాలెహ్ వద్ద కేవలం సైద్ధాంతిక ఆధారం మాత్రమే ఉంది. తాను ప్రవక్తనని సమూదు జనుల ముందు నిరూపించుకోవటానికి ఇదొక్కటే సరిపోలేదు.

హజ్రత్ సాలెహ్‌ను సమూదు జాతివారు ప్రవక్తగా నమ్మకపోవటంతో ఆఖరి ఘట్టంలో దేవుడు ఒక సూచనగా ఆడ ఒంటెను ప్రస్ఫుటం చేశాడు. అందరూ చూస్తుండగానే ఆ ఒంటె బండరాయి నుండి వెలికి వచ్చింది. ఇలాంటి సూచనలు ప్రస్ఫుటమైనప్పుడు దైవసంప్రదాయం ఏమిటంటే; ఇక ఆ తర్వాత కూడా ఆ జనులు విశ్వసించకపోతే వారికి మూడినట్లే. అందుకే హజ్రత్ సాలెహ్ తన జాతి ప్రజలకు నిర్ద్వంద్వంగా చెప్పారు: మీరు ఇకనయినా పశ్చాత్తాపం చెందండి. నేను చెప్పినట్లు నడుచుకోండి. లేకుంటే మీకు వినాశం తప్పదు అని.

కాని జరిగిందేమిటి? సైద్ధాంతిక నిదర్శనాల శక్తిని గ్రహించలేని వారు ఒంటెను చూసి కూడా గుణపాఠం గ్రహించలేదు. పైగా వారు దేవుని సూచనగా ఉన్న ఆ ఆడ ఒంటెను కిరాతకంగా చంపేశారు. ఇంత జరిగిన తరువాత కూడా వారికి మరింత గడువు ఇచ్చే అవకాశమే లేదు. అందుకే వారు అంతమొందించబడ్డారు.

సమూద్ జాతివారు పశ్చిమ అరేబియా (అల్ హిజ్ర్)లో నివసించేవారు. నీవు ఆ జనావాసాన్ని విడిచి పో అని హజ్రత్ సాలెహ్‌కు ఆజ్ఞాపించబడింది. అందువల్ల ఆయన తన ప్రియ సహచరులను తీసుకుని సిరియా ప్రాంతం వైపు వెళ్ళిపోయారు. ఆ తరువాత ఓ తీవ్రమయిన భూకంపం వచ్చింది. సమూద్ జాతి వారంతా దాని వాతన పడ్డారు.

69. ఇబ్రాహీమ్ వద్దకు మా దూతలు శుభవార్త మోసుకువచ్చారు. వారతనిని ఉద్దేశ్యించి, 'నీకు శాంతి కలుగుగాక!' అన్నారు. 'మీపైన కూడా శాంతి

وَلَقَدْ جَآءَتْ رُسُلُنَآ إِبْرَٰهِيمَ بِٱلْبُشْرَىٰ قَالُوا۟ سَلَـٰمًا ۖ قَالَ سَلَـٰمٌ ۖ فَمَا لَبِثَ أَن جَآءَ بِعِجْلٍ حَنِيذٍ ٦٩ فَلَمَّا رَءَآ

اَيْدِيَهُمْ لَا تَصِلُ اِلَيْهِ نَكِرَهُمْ وَاَوْجَسَ
مِنْهُمْ خِيْفَةً ۭ قَالُوْا لَا تَخَفْ اِنَّآ
اُرْسِلْنَآ اِلٰى قَوْمِ لُوْطٍ ۝ وَامْرَاَتُهٗ
قَاۗىِٕمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنٰهَا بِاِسْحٰقَ ۙ وَ
مِنْ وَّرَاۗءِ اِسْحٰقَ يَعْقُوْبَ ۝ قَالَتْ
يٰوَيْلَتٰٓى ءَاَلِدُ وَاَنَا عَجُوْزٌ وَّھٰذَا بَعْلِيْ
شَيْخًا ۭ اِنَّ ھٰذَا لَشَيْءٌ عَجِيْبٌ ۝
قَالُوْٓا اَتَعْجَبِيْنَ مِنْ اَمْرِ اللّٰهِ رَحْمَتُ
اللّٰهِ وَبَرَكٰتُهٗ عَلَيْكُمْ اَهْلَ الْبَيْتِ ۭ
اِنَّهٗ حَمِيْدٌ مَّجِيْدٌ ۝

కలుగుగాక!' అని ఇబ్రాహీమ్ బదులిచ్చాడు. ఇట్టే, ఆలస్యం కాకుండానే అతను వేయించిన దూడను తీసుకు వచ్చాడు. 70. అయితే వారి చేతులు ఆ భోజనాన్ని ముట్టకపోవటంతో అతను సంకోచానికి లోనయ్యాడు. లోలోపలే భయపడి పోయాడు. అప్పుడు వారు, 'భయపడకు. మేము లూత్ జాతి వైపు పంపబడిన వారము' అన్నారు. 71. అక్కడ నిలబడి ఉన్న అతని భార్య నవ్వసాగింది. అప్పుడు మేము ఆమెకు ఇస్హాఖ్‌ను గురించి, ఇస్హాఖ్ తరువాత యాఖూబ్‌ను గురించి శుభవార్త వినిపించాము. 72. ఆమె ఇలా అన్నది : 'అయ్యో, నా దౌర్భాగ్యం! నాకిప్పుడు పిల్లాడా! నేనా వృద్ధురాలిని. నా భర్త కూడా ముసలివాడే. ఇది చాలా విచిత్రంగా ఉందే!' 73. దైవదూతలు ఇలా సమాధానమిచ్చారు : 'ఏమిటి, నీవు దైవాజ్ఞపైనే అచ్చెరువొందుతున్నావా అమ్మా! ఇబ్రాహీము కుటుంబీకులారా! మీపై దైవకారుణ్యం, శుభాలు ఉన్నాయి. నిశ్చయంగా దేవుడు అత్యంత ప్రశంసనీయుడు, ఘనాఘనుడు.'

---

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) కు దాదాపు నూరేళ్ళు కావస్తున్నాయి. ఒక రోజు ఎంతో అందమైన యువకులు కొందరు ఆయన ఇంటికి విచ్చేశారు. ఇబ్రాహీం వారిని అతిథులు అనుకుని వెంటనే వారికి భోజన ఏర్పాట్లు చేశారు. కాని వచ్చినవారు మనుషులు కారు, వారు దైవదూతలు. వారు ఏక కాలంలో రెండు లక్ష్యాలతో వచ్చారు. ఒకటి: హజ్రత్ ఇబ్రాహీం (అలైహి)కి సంతాన శుభవార్తను వినిపించటం. రెండు: తిరస్కారధోరణిలో ముదిరిపోయిన లూత్ జాతి వారిని అంతమొందించటం.

హ'జ్రత్ ఇబ్రాహీంకు, ఆయన సతీమణికి ఇస్‌హాఖ్ (కొడుకు) మరియు యాఖూబ్ (మనవడు) కలుగుతాడన్న శుభవార్త వినిపించటం సాధారణ భావంలో కేవలం ఒక శుభవార్త కాదు. ఒక సజ్జన సమూహాన్ని, సందేశహరుల బృందాన్ని ఈ ధరణిపై ఉనికిలోకి తీసుకువస్తున్నానని దేవుడు తన దూతల ద్వారా సూచించాడు. చరిత్ర చాటి చెప్పే ఒక నిజం ఏమిటంటే సత్యధర్మ సేవ కోసం ఏదో ఒక కుటుంబీకులు లేక వంశీయులు నడుం బిగిస్తారు. ప్రవక్త చరిత్ర కూడా ఇదే చెబుతోంది. కాని సామాన్య ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవటంలో పొరబడతారు. తమలాంటి ఒక సాధారణ మనిషి తమకు దైవసందేశం అందజేయటమేమిటి? అంటారు. అందుకే వారు ఆ ప్రవక్తను ఆదరించరు.

74. ఇబ్రాహీములోని భయాందోళన దూరమై, అతనికి శుభవార్త లభించిన తరువాత, అతను మాతో లూత్ జాతి గురించి వాదించటం మొదలెట్టాడు. 75. నిశ్చయంగా ఇబ్రాహీమ్ ఎంతో సౌమ్యుడు, మృదు మనస్కుడు, మా వైపునకు మరలేవాడు. 76. 'ఇబ్రాహీమ్! దానిని వదలిపెట్టు. నీ ప్రభువు ఆదేశం వచ్చేసింది. మళ్ళించతరం కాని శిక్ష వారిపై రానున్నది' (అని దైవదూతలు అతనికి స్పష్టం చేశారు).

فَلَمَّا ذَهَبَ عَنْ إِبْرٰهِيمَ الرَّوْعُ
وَجَآءَتْهُ الْبُشْرٰى يُجَادِلُنَا فِي قَوْمِ
لُوطٍ ﴿٧٤﴾ إِنَّ إِبْرٰهِيمَ لَحَلِيمٌ أَوَّاهٌ
مُّنِيبٌ ﴿٧٥﴾ يٰٓإِبْرٰهِيمُ أَعْرِضْ عَنْ هٰذَا ۚ
إِنَّهُ قَدْ جَآءَ أَمْرُ رَبِّكَ ۚ وَإِنَّهُمْ
ءَاتِيهِمْ عَذَابٌ غَيْرُ مَرْدُودٍ ﴿٧٦﴾

---

లూత్ జాతి వారిని అంతమొందించటానికి వచ్చిన దైవదూతలతో హ'జ్రత్ ఇబ్రాహీం చేసిన వాదన ఇది. ఆ దైవదూతలు దేవుని తరఫున, దైవాజ్ఞను అమలు పరచటానికి వచ్చినవారు కావటంచేత, దేవుడు ఆ విషయాన్ని తన వైపునకు మళ్లించుకున్నాడు. ప్రవక్తకు– దైవదూతలకు మధ్య జరిగిన ఇలాంటి సంభాషణలో ఒక భాగం (అన్ కబూత్ ఆయత్ నెం. 32)లో కూడా ప్రస్తావనకు వచ్చింది. బైబిల్‌లో కూడా ఈ ప్రస్తావన (ఆదికాండము–అధ్యాయం: 18) వచ్చింది.

లూత్ జాతి గురించి హ'జ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన విజ్ఞప్తి ఆమోదించబడలేదు. అలాగే ఇంతకు ముందు తన కన్న కొడుకు కోసం హ'జ్రత్ నూహ్ చేసిన దుఆ కూడా ఆమోద ముద్ర పొందలేదు. ఎందుకు?

దుఆ (వేడుకోలు, ప్రార్థన) అనేది ఖుద్దుగా తన కొరకు ప్రార్థించటం, తనను తాను దైవం ముందు సమర్పించుకోవటం వంటిది. ఒకవేళ నూహ్

కుమారునిలో లేదా లూత్ జాతి ప్రజలలో పశ్చాత్తాప భావం జనించి వారు స్వయంగా తమ కొరకు ప్రార్థించుకుని ఉంటే దేవుడు నిశ్చయంగా వారిని క్షమించి, వారిపై దయదలచి ఉండేవాడు. శిక్షను తొలగించటం సంభవమే. యూనుస్ జాతి జనుల విషయంలో ఇది నిజమని రుజువయింది కూడా. అయితే శిక్షార్హులైన వారిలో పరివర్తన వచ్చి, వారు స్వయంగా కడుదీనంగా ప్రార్థించినప్పుడే ఆ శిక్ష తొలగించబడుతుంది. ఈ విషయంలో ఇతరుల దుఆ స్వీకార యోగ్యమవదు.

అయితే ఒక వ్యక్తి మరో వ్యక్తి కోసం దుఆ చేయటం కూడా అవసరమే. పైగంబరులు, సజ్జనులు అన్ని కాలాలలో ఇతరుల కోసం దుఆ చేశారు. అయితే ఈ దుఆ ఖుద్దుగా దుఆ చేసేవాని మృదుత్వాన్ని, దయార్ద్రతను, రుజువర్తనను వ్యక్తపరుస్తుంది. దైవానికి భయపడే ఒక దాసుడు దైవశిక్షను చూసినప్పుడు భయంతో వణికిపోతాడు. అతను తన కోసం, పరుల కోసం కూడా ప్రార్థించసాగుతాడు. కాని ఇతరుల కోసం అతను చేసే దుఆ స్వీకరించబడాలంటే ఇతరులలో కూడా పరివర్తన తప్పనిసరిగా రావాలి. వారు కూడా దైవానికి భయపడాలి.

77. మా దూతలు లూత్ వద్దకు చేరుకున్నప్పుడు అతను కలవరం చెందాడు. వారి రాకవల్ల అతని మనసు కుంచించుకుపోయింది. 'ఇది మహా గడ్డు దినం' అన్నాడు. 78. అతని జాతి ప్రజలు అతని దగ్గరకు పరుగులు తీస్తూ వచ్చారు. వారు మొదటి నుండే ముదనష్టపు పనికి అలవాటుపడినవారు. లూత్ ఇలా అన్నాడు: 'నా జాతి వారలారా! వీరు నా కుమార్తెలు. వీరు మీ కొరకు ఎక్కువ పరిశుద్ధులు. కనుక మీరు దైవానికి భయపడండి. నన్ను నా అతిథుల ముందు అవమానించకండి. ఏమిటి, మీలో ఒక్కడైనా మంచివాడు లేడా?' 79. వారిలా అన్నారు: 'నీ కూతుళ్ళతో మాకు పనిలేదన్న సంగతి నీకు బాగా తెలుసు. మేము కోరేదేమిటో కూడా నీకు తెలుసు.'

وَلَمَّا جَاءَتْ رُسُلُنَا لُوطًا سِيءَ بِهِمْ وَ
ضَاقَ بِهِمْ ذَرْعًا وَقَالَ هَٰذَا يَوْمٌ
عَصِيبٌ ﴿٧٧﴾ وَجَاءَهُ قَوْمُهُ يُهْرَعُونَ
إِلَيْهِ وَمِن قَبْلُ كَانُوا يَعْمَلُونَ
السَّيِّئَاتِ ۚ قَالَ يَا قَوْمِ هَٰؤُلَاءِ بَنَاتِي
هُنَّ أَطْهَرُ لَكُمْ فَاتَّقُوا اللَّهَ وَلَا تُخْزُونِ
فِي ضَيْفِي ۖ أَلَيْسَ مِنكُمْ رَجُلٌ
رَّشِيدٌ ﴿٧٨﴾ قَالُوا لَقَدْ عَلِمْتَ مَا لَنَا فِي
بَنَاتِكَ مِنْ حَقٍّ ۚ وَإِنَّكَ لَتَعْلَمُ مَا نُرِيدُ ﴿٧٩﴾

హజ్రత్ లూత్ వద్దకు వచ్చిన దైవదూతలు శిక్షించే దూతలు. కాని వారు అందమైన యువకుల రూపంలో వచ్చారు. లూత్ జాతివారిని అపరాధులుగా నిరూపించటానికి జరిగిన చివరి ప్రయత్నమిది. మనిషి నిరంతరం ఒక పాపకార్యానికి ఒడిగడుతూ ఉన్నప్పుడు అతని కళ్లు మూసుకుపోతాయి. అతనిలో బొత్తిగా సిగ్గూ ఎగ్గూ ఉండదు. అతను బాహాటంగా చెడుకు ఒడిగడుతూ ఉంటాడు. లూత్ జాతివారి పరిస్థితి కూడా అంతే. హజ్రత్ లూత్ ఇంటికి అందమైన అబ్బాయిలు వచ్చారని తెలియగానే వారంతా కామ వాంఛతో పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆ కుర్రాళ్ళను తమకు అప్పగించమని సిగ్గు విడిచి డిమాండు చేశారు.

దుర్మార్గులు తన ఇంటి వైపునకు రావటం గమనించి దైవప్రవక్త లూత్ (అలైహిస్సలాం) సిగ్గుతో కుమిలిపోయారు. తన అతిథులకు ఎలాంటి అపకారం జరగకూడదన్నది ఆయన అభిలాష. “ఇదిగో నా (జాతివారి) కూతుళ్ళు ఉన్నారు. కావాలంటే మీరు వారిని వివాహమాడి సహజ పద్ధతిలో మీ లైంగిక వాంఛ తీర్చు కోండి” అన్నారు. ఏ జాతి ప్రముఖులు, నాయకులయినా ఆ జాతికి చెందిన మహిళలను తన కూతుళ్ళుగానే సంబోధిస్తారు. ఈ భావంలోనే హజ్రత్ లూత్ తన జాతి స్త్రీలను, ‘నా కూతుళ్ళు’ అన్నారు.

కాని కామంతో కళ్లు మూసుకుపోయిన ఆ జనులు ప్రవక్త మాటను పెడ చెవిన పెట్టి, అధర్మమయిన పని వైపు ఎగబడ్డారు. ఆ విధంగా వారు అపరాధంలో హద్దుమీరిన వారమని నిరూపించుకున్నారు. అంటే తాము అంతమొందించదగిన వారమని రుజువు చేసుకున్నారు. అందుకే వారంతా తుదముట్టించబడ్డారు.

“మీలో ఒక్కడైనా మంచి వాడు లేడా?” దుష్ట శక్తులను ప్రతిఘటించే శక్తి లేనప్పుడు, ఎదుటివారు తన ప్రబోధనలను ఖాతరు చేయనప్పుడు ఒక సత్పురుషుని నోట వెలువడే మాటలిలా ఉంటాయి. ఆ విధంగానయినా తన జాతివారిలో పౌరుషాన్ని, ఆత్మాభిమానాన్ని మేల్కొల్పాలని అతను ఆఖరి ప్రయత్నం చేస్తాడు. ఆ తర్వాత కూడా వారిలో ఎలాంటి స్పందన కలగకుండా వారు చెడు వైపునకే మొగ్గు చూపితే, ఇక వారిలో మానవత్వం, మంచితనం అన్నది ఏమీ మిగులలేదని భావం.

80. లూత్ ఇలా అన్నాడు : ‘మిమ్మల్ని ప్రతిఘటించే శక్తి నా వద్ద ఉంటే ఎంత బాగుండేది! లేదా నేను ఏదయినా పటిష్ఠ మయిన ఆశ్రయం పొందగలిగి ఉంటే ఎంత బాగుండేది!’ 81. దైవ దూతలు ఇలా అన్నారు: ‘ఓ లూత్! మేము నీ ప్రభువు తరఫున పంపబడినవారము.

قَالَ لَوْ أَنَّ لِي بِكُمْ قُوَّةً أَوْ آوِي إِلَىٰ
رُكْنٍ شَدِيدٍ ۝ قَالُوا يَا لُوطُ إِنَّا
رُسُلُ رَبِّكَ لَن يَصِلُوا إِلَيْكَ فَأَسْرِ
بِأَهْلِكَ بِقِطْعٍ مِّنَ اللَّيْلِ وَلَا يَلْتَفِتْ

مِنكُمْ أَحَدٌ إِلَّا امْرَأَتَكَ ۖ إِنَّهُ
مُصِيبُهَا مَا أَصَابَهُمْ ۚ إِنَّ مَوْعِدَهُمُ
الصُّبْحُ ۚ أَلَيْسَ الصُّبْحُ بِقَرِيبٍ ﴿٨١﴾
فَلَمَّا جَاءَ أَمْرُنَا جَعَلْنَا عَالِيَهَا سَافِلَهَا
وَأَمْطَرْنَا عَلَيْهَا حِجَارَةً مِّن سِجِّيلٍ
مَّنضُودٍ ﴿٨٢﴾ مُّسَوَّمَةً عِندَ رَبِّكَ ۖ وَمَا
هِيَ مِنَ الظَّالِمِينَ بِبَعِيدٍ ﴿٨٣﴾

వాళ్లు సుతరామూ నీ జోలికి రాలేరు. కనుక నీవు నీ వారిని తీసుకుని, కొంత రాత్రి ఉండగానే వెళ్ళిపో. మీలో ఎవ్వరూ వెనుతిరిగి చూడకూడదు. అయితే నీ భార్య మాత్రం (మీ వెంట రాకూడదు. ఎందుకంటే) వీళ్ళందరికీ పట్టే గతే ఆవిడకూ పట్టనున్నది. వీరి వినాశానికి ప్రభాత సమయం నిర్ధారించ బడింది. ఏమిటి, ప్రభాత సమయం దగ్గరలోనే లేదా?' 82. తరువాత మా ఉత్తర్వు రాగానే మేము ఆ జనావాసాన్ని తలక్రిందులుగా చేసి, దానిపై కంకర రాళ్లను ఎడతెగకుండా కురిపించాము. 83. అవి నీ ప్రభువు వద్ద గుర్తు వేయ బడిన రాళ్లు. ఆ జనావాసం ఈ దుర్మార్గు లకు మరీ అంత దూరాన కూడా లేదు.

---

మొదట్లో హజ్రత్ లూత్ ఈ అతిథులను మనుషులు అనుకున్నారు. కాని లూత్ గారి ఆవేదనను అర్థం చేసుకున్న దైవదూతలు అసలు విషయాన్ని ఆయనకు తెలియపరిచారు. తాము దేవుని తరఫున పంపబడిన దైవదూతలమని, దుర్మార్గులను శిక్షించటానికి వచ్చామని. అంటే ఈ వ్యవహారం మానవ వ్యవహారం కాదు, ఇప్పుడిది దేవుని వ్యవహారం. వారు నీకు గాని, మాకు గాని ఎలాంటి అపకారం తలపెట్టలేరు. అందుకే ఒక కథనం ప్రకారం; ఎంత నచ్చజెప్పినా వారు వినకుండా అతిథుల వైపుకు రావటంతో ఒక దైవదూత తన రెక్క విదిలించాడు. దాంతో వారంతా అంధులైపోయారు. "పరుగెత్తండి. లూత్ అతిథులు మహా మాంత్రికుల్లా ఉన్నార"ంటూ వెళ్ళిపోయారు.

దేవుడు ఏ జాతి వారినయినా, వారి దురాగతాల కారణంగా అంతమొందించా లని నిర్ణయించినప్పుడు, అది ఆ ప్రాంతం వారందరి కొరకు ఒక సర్వసాధారణ ఆజ్ఞ అయి ఉంటుంది. అలాంటి సందర్భంలో అక్కడ నివసించే వారంతా ఆ దైవ శిక్ష వాతన పడతారు. అయితే దేవుడు తన ప్రత్యేక ఏర్పాట్లతో ఆ దుర్మార్గులకు వ్యతిరేకంగా ధ్వజమెత్తిన సత్య ప్రేమికులను కాపాడుకుంటాడు. సత్య ప్రకటన

దేవుని పట్టు నుండి కాపాడుకునే ఏకైక సాధనం– ప్రస్తుత ప్రపంచంలోనయినా, పరలోకంలోనయినా!

హజ్రత్ లూత్ భార్య గురించి ఒక కథనం ఇలా ఉంది : ఆవిడ మనస్ఫూర్తిగా లూత్ వెంట లేదు. కాని హజ్రత్ లూత్ ఆఖరి క్షణంలో తెల్లవారేసరికల్లా ఈ ప్రదేశం దైవశిక్షకు గురై ఉంటుంది అని చెప్పినప్పుడు, ఆమె కూడా ప్రవక్త వెంటే బయలుదేరింది. రాత్రి వాళ్ళంతా ఆ బస్తీ నుండి బయలుదేరారు. దారిలో ఉండగానే వెనుక నుండి భూకంపం తుఫాను జోరు వినబడింది. దైవదూతల సూచన ప్రకారం హజ్రత్ లూత్ గానీ, ఆయన ప్రియ సహచరులు గానీ వెనక్కి తిరిగి చూడలేదు. కాని లూత్ ఇల్లాలు మాత్రం వెనక్కి తిరిగి ఆ దృశ్యాన్ని చూసింది. అప్రయత్నంగా ఆమె నోట, واقوماه "అయ్యో! నా జాతి" అనే మాట వెలువడింది. అంతే, ఆమెపై ఒక శిక్ష రాయి పడింది. దాంతో ఆమె కథ ముగిసింది.

దీని ద్వారా లభించే నీతి ఏమిటంటే దైవం మరియు దైవప్రవక్త విశ్వాస పాత్రుడు కాని ఒక వ్యక్తి– తన స్వప్రయోజనం కోసం– సత్యప్రేమికుల బృందంలో వచ్చి చేరినంత మాత్రాన అతడు సాఫల్యం పొందలేదు. అతని బలహీనత ఎక్కడో ఒకచోట బయటపడుతుంది. అక్కడితోనే అతని వ్యవహారం అంతమవుతుంది.

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۚ قَالَ
يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ
غَيْرُهُ ۖ وَلَا تَنقُصُوا الْمِكْيَالَ
وَالْمِيزَانَ ۚ إِنِّي أَرَاكُم بِخَيْرٍ وَإِنِّي
أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ مُّحِيطٍ ﴿٨٤﴾ وَ
يَا قَوْمِ أَوْفُوا الْمِكْيَالَ وَالْمِيزَانَ
بِالْقِسْطِ ۖ وَلَا تَبْخَسُوا النَّاسَ أَشْيَاءَهُمْ
وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ﴿٨٥﴾
بَقِيَّتُ اللَّهِ خَيْرٌ لَّكُمْ إِن كُنتُم

84. ఇంకా, మేము మద్యన్ వారి వైపునకు వారి సహోదరుడయిన షుఐబ్‌ను పంపాము. అతనిలా అన్నాడు: నా జాతి ప్రజలారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీ ఆరాధ్యుడు ఎవడూ లేడు. కొలతలు, తూనికలలో తగ్గింపునకు పాల్పడకండి. ప్రస్తుతం నేను మిమ్మల్ని మంచి స్థితిలో చూస్తున్నాను. అయితే నేను మిమ్మల్ని దిగ్బంధం చేసే దినపు శిక్ష గురించి భయపడుతున్నాను. 85. నా జాతివార లారా! కొలతలు, తూనికలలో న్యాయ సమ్మతంగా వ్యవహరించండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. ధరణిలో కల్లోలాన్ని వ్యాపింపజేయకండి. 86. మీరు గనక విశ్వసించిన వారయితే,

مُّؤْمِنِيْنَ ۚ وَ مَآ اَنَا عَلَيْكُمْ بِحَفِيْظٍ ﴿٨٦﴾

దైవప్రసాదితమయిన దానిలో మిగిలినదే, మీ కొరకు మేలైనది. నేను మీపై పర్యవేక్షకుణ్ణి కాను.

---

'మద్‌యన్' ప్రాంతం హిజాజ్‌– సిరియా క్షేత్రాలకు మధ్యలో ఉంది. "మీరు నిజంగా విశ్వాసులే అయితే....." అని దైవప్రవక్త షుఐబ్ తన జాతి వారితో అనటాన్ని బట్టి, ఆయన జాతి ప్రజలు విశ్వాసులమని ప్రకటించుకునేవారు. మరో విధంగా చెప్పాలంటే వారు ఆ కాలంలోని ముస్లిములు. షుఐబ్‌కు ముందు వచ్చిన ప్రవక్తలను నమ్మి నడుచుకునేవారు. కాకపోతే ఒక సుదీర్ఘకాలం గడచిన పిమ్మట ఆ జాతి వారిలో ధర్మరాహిత్యం, నీతి రాహిత్యం ప్రబలింది.

దైవప్రవక్త తన జాతివారితో ఇలా అన్నారు: మిమ్మల్ని మీరు విశ్వాసులుగా ప్రకటించుకుంటున్నప్పుడు, విశ్వాసం (ఈమాన్) వాంఛించే నైతిక నడవడి మీ జీవితాల్లో ద్యోతకం కావాలి. మీరు ఒకే దైవాన్ని ఆరాధించాలి. లావాదేవీల వ్యవహారాలలో నిజాయితీకి కట్టుబడి ఉండాలి. ఒండొకరి హక్కులను సజావుగా నెరవేర్చాలి. ఎవరూ ఎవరికీ అన్యాయం చేయకూడదు. ఈ ధరణిపై దేవుని సిసలయిన దాసుల్లా మెలగండి. ధర్మ సమ్మతంగా ఆర్జించిన సంపదతో తృప్తి పడండి. అన్యాయంగా ఒకరి సొమ్మును ఆర్జించకండి. మీరు ఈ విధంగా మసలుకున్నప్పుడే దేవుని దృష్టిలో నిజమయిన విశ్వాసులవుతారు. అన్యథా దైవశిక్షకు పాత్రులవుతారు.

దైవప్రవక్త షుఐబ్ వారికి ఒక వైపు "జనులకు తగ్గించి ఇవ్వకండి" అని ఉపదేశించటంతోపాటు, "నేను మిమ్మల్ని ఈనాడు మంచి స్థితిలో ఉండటం చూస్తున్నాను" అని కూడా చెప్పారు. దీనినిబట్టి విదితమయ్యే దేమిటంటే, షుఐబ్ జాతి ప్రజలలో కొందరు పేదవారుంటే, మరి కొందరు ధనికులుండేవారు. కొందరు దోచుకునేవారుంటే, మరి కొందరు దోపిడీకి గురయ్యేవారు.

దైవప్రవక్తలు జాతి ప్రజలందరి మార్గదర్శకత్వం కోసం వచ్చినప్పటికీ అన్యాయానికి, అవినీతికి ఒడిగట్టే వారిని ఉద్దేశించి వారు నొక్కి వక్కాణిస్తారు. ముఖ్యంగా సమాజంలో పెత్తందార్లుగా చెలామణీ అయ్యేవారికి వారి నైతిక బాధ్యతలను గుర్తు చేస్తారు. సమాజంలోని ఈ ప్రముఖులలో గనక పరివర్తన వస్తే జాతి ప్రజలంతా వారి అడుగుజాడలలో నడుచుకుంటారన్నదే దీని ఉద్దేశం.

قَالُوْا يٰشُعَيْبُ اَصَلٰوتُكَ تَاْمُرُكَ اَنْ نَّتْرُكَ مَا يَعْبُدُ اٰبَآؤُنَآ اَوْ اَنْ نَّفْعَلَ فِيْٓ

87. వారిలా అన్నారు : 'ఓ షుఐబ్! నీ నమాజు ఆజ్ఞాపించేది ఇదేనా? మా పెద్దలు పూజిస్తూ వచ్చిన దైవాలను మేము వదలిపెట్టాలని లేదా మా

سوموں سమ్ములను మా ఇష్ట ప్రకారం ఖర్చు పెట్టడం మానుకోవాలని అది నీకు బోధిస్తోందా? ఎటొచ్చీ, నీవు ఒక్కడివే బుద్ధిమంతుడవు, సద్వర్తనుడవులా ఉన్నావే!?'

اَمْوَالِنَا مَا نَشٰٓؤُا ۭ اِنَّكَ لَاَنْتَ الْحَلِيْمُ الرَّشِيْدُ ﴿٨٧﴾

---

ఒక్కోసారి నమాజ్ పేరుతో మనిషి ధర్మాన్ని ప్రస్తావించటం జరుగుతుంది. అంటే మీ ధర్మం మీకు ఆజ్ఞాపించేది ఇదేనా? అన్నది దాని అంతరార్థం. వారు ప్రత్యేకించి 'నమాజ్' పదం ఎందుకు ఉపయోగించారంటే నమాజ్ మత ధర్మం యొక్క అతి పెద్ద చిహ్నం. (قد يراد بالصلاة الدين۔ والمعنى دينك يأمرك بذلك واطلق عليه الصلاة لانها اظهر شعار الدين، صفوة التفاسير)

షుఐబ్ జాతి వారు తమను ధర్మావలంబీకులుగా చెప్పుకునేవారు. దైవారాధన కూడా చేసేవారు. కాని వారు మతావలంబనతో పాటే షిర్క్‌కూ పాల్పడేవారు. అవినీతికి కూడా ఒడిగట్టేవారు. దైవ ప్రవక్త వారిని రెండు ప్రధాన విషయాల వైపునకు పిలుపు ఇచ్చారు. ఒకటి: స్వచ్ఛమైన ఏక దైవారాధన. రెండు : ప్రజల హక్కులలో న్యాయసమ్మతంగా వ్యవహరించటం. దైవధర్మంలో షిర్క్ ఉన్నా, ప్రజల హక్కులను కొల్లగొట్టినా అటువంటి ధర్మం అసలు ధర్మమే కాదని ఆయన చెప్పారు.

ఇలాంటి మాటల వల్ల ప్రజల ధార్మికతలోని లొటారం బయటపడుతుంది. అవినీతికి, మోసానికి పాల్పడుతూ కూడా తమను గొప్ప ధర్మావలంబీకులమని ప్రకటించుకునే వారి అహం దెబ్బతింటుంది. అందుకే వారు రెచ్చిపోయారు. నువ్వు ఒక్కడివే ఏకేశ్వరోపాసకుడివా? మా పెద్దలు అజ్ఞానులా? నువ్వు తప్ప వేరొకరికి ధర్మం గురించి తెలీదా? లోకంలో నీవు ఒక్కడివే గొప్ప విజ్ఞుడవని భావిస్తున్నావా? లాంటి ప్రశ్నలు లేవనెత్తారు.

88. షుఐబ్ ఇలా అన్నాడు : 'ఓ నా జాతి జనులారా! నేను నా ప్రభువు తరఫున ఒక స్పష్టమయిన నిదర్శనాన్ని పొంది ఉండగా, ఆయన నాకు అత్యుత్తమమయిన జీవనోపాధిని కూడా ఇచ్చి ఉండగా, మిమ్మల్ని మానుకోమని చెబుతున్న పనులనే నేను స్వయంగా చేయదలచుకోలేదు. నేను శాయశక్తులా మీ దిద్దుబాటుకు యత్నిస్తున్నాను. నాకు దేవుని తరఫుననే సద్బుద్ధి లభిస్తుంది.

قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَرَزَقَنِيْ مِنْهُ رِزْقًا حَسَنًا ۭ وَمَآ اُرِيْدُ اَنْ اُخَالِفَكُمْ اِلٰى مَآ اَنْهٰىكُمْ عَنْهُ ۭ اِنْ اُرِيْدُ اِلَّا الْاِصْلَاحَ مَا اسْتَطَعْتُ ۭ وَمَا تَوْفِيْقِيْٓ

إِلَّا بِاللَّهِ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ وَإِلَيْهِ أُنِيبُ ﴿٨٨﴾ وَيَا قَوْمِ لَا يَجْرِمَنَّكُمْ شِقَاقِي أَن يُصِيبَكُم مِّثْلُ مَا أَصَابَ قَوْمَ نُوحٍ أَوْ قَوْمَ هُودٍ أَوْ قَوْمَ صَالِحٍ ۚ وَمَا قَوْمُ لُوطٍ مِّنكُم بِبَعِيدٍ ﴿٨٩﴾ وَاسْتَغْفِرُوا رَبَّكُمْ ثُمَّ تُوبُوا إِلَيْهِ ۚ إِنَّ رَبِّي رَحِيمٌ وَدُودٌ ﴿٩٠﴾

నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయన వైపునకే మరలుతున్నాను. 89. నా జాతి వారలారా! నాకు వ్యతిరేకంగా మీరు చూపుతున్న మంకుతనం, కడకు మిమ్మల్ని కూడా నూహ్ జాతివారిపై లేదా హూద్ జాతివారిపై లేదా సాలిహ్ జాతివారిపై విరుచుకుపడిన శిక్షకే లోను చేస్తుందేమో! మరి లూత్ జాతివారయితే మీకు ఎంతో దూరాన కూడా లేరు. 90. మీరు మీ ప్రభువు సన్నిధిలో క్షమాపణ కోరుకోండి. పశ్చాత్తాపభావంతో ఆయన వైపునకు మరలండి. నిశ్చయంగా నా ప్రభువు దయామయుడు, ప్రేమ మయుడు.

---

విషయాన్ని ఒప్పుకునే విధానాలు రెండు. ఒకటి : ఒకరిని అనుసరించే రూపంలో అంగీకరించటం. రెండు : దానిని సరైనదని భావించి అంగీకరించటం. మొదటి స్వరూపంలో మనిషి ఇతరులను చూసి అంగీకరిస్తాడు. రెండవ స్వరూపంలో అతను విషయాన్ని ఆధారాల ప్రాతిపదికపై పరిశీలించి దానిని సరైనదిగా అంగీకరిస్తాడు. మొదటిది సాంప్రదాయక స్వీకారమైతే, రెండవది అంతః పరిశోధన.

సత్యాన్ని ఆధారాల ప్రాతిపదికపై పొందటమే విశ్వాసి అసలు మూలధనం. తద్వారానే అతనికి దృఢ నమ్మకం ఏర్పడుతుంది. అప్పుడే మనిషి అన్నింటి నుండీ సంబంధం త్రెంచుకుని, మానవాళి సమక్షంలో సత్యానికి ప్రాతినిధ్యం వహిస్తాడు.

సాధారణ మనిషి 'కూటి' కోసం బ్రతుకుతాడు. కాని విశ్వాసి అయినవాడు సత్యనిదర్శనం కోసం జీవించి ఉంటాడు. అది లభించిన పిదప అతను దానికి విరుద్ధంగా వ్యవహరించటమనేది కల్ల.లాంఛనప్రాయంగా విశ్వాస ప్రకటన చేసిన వాని మాటలకు–చేతలకు మధ్య వైరుధ్యం ఉంటుందమోగాని, హృదయ పూర్వకంగా విశ్వాస ప్రకటన చేసిన వాని మాటలలో– చేతలలో ఎలాంటి వైరుధ్యం ఉండదు. పైగా అతని మాటలు –చేతలు పరస్పరం సమన్వయం, సమరసం చెందుతూ ఉంటాయి.

షిఖాఖ్ (మంకుతనం, హఠం) గురించి హ్రజత్ హసన్ బస్రీ ఇలా అంటారు: నా శత్రుత్వం మిమ్మల్ని విశ్వాస మార్గం విడిచి పెట్టేలా ఉసిగొల్పరాదు. ఆ తర్వాత మీకు అవిశ్వాసులకు పడిన శిక్షే పడకూడదు.

(لا یحملنکم معاداتی علی ترک الایمان فیصیبکم ما اَصاب الکفّار، القرطبی)

సత్య సందేశహరుడు తన కాలపు ప్రజలకు ఒక సాదాసీదా మనిషిలా అగుపిస్తాడు. అందుకే అతని మాటలకు సొసైటీలో గొప్పవారుగా చెలామణీ అయ్యేవారు భుజాలు తడుముకుంటారు. ఒక సాధారణ మనిషి తమ ఎదుట నిలబడి ఇంత ధైర్యంగా మాట్లాడతాడా? తమ పూర్వీకులను గురించి ఇంత సూటిగా విమర్శిస్తాడా? అని వారు భృకుటి ముడి వేస్తారు. వారి మంకుతనం, విద్వేషాల వెనుక ఉన్న అసలు కారణం యిదే.

ఏ వ్యక్తిలోనయినా ఈ రకమయిన నకారాత్మక భావాలు జనించాయంటే, అతను కఠిన పరీక్షకు గురయ్యాడన్న మాటే, ఎందుకంటే అతను ఒక మనిషిని ఉపేక్షించే సంఘటనలో స్వయంగా దైవాన్ని ఉపేక్షిస్తున్నాడు.

91.సమాధానంగా వారిలా అన్నారు: 'ఓ షుఐబ్! నీవు చెప్పేదానిలో అధికాంశం మాకు బోధపడటం లేదు. చూస్తుంటే నీవు మాలో మరీ బలహీనునిలా కనిపిస్తున్నావు. నీ వర్గీయులే గనక లేకుంటే, నిన్ను ఎప్పుడో రాళ్ళు రువ్వి అంత మొందించేవాళ్ళం. నీవు పెద్ద మొనగాడివి ఏమీ కావు.' 92. షుఐబ్ ఇలా అన్నాడు: 'నా జాతి వారలారా! నా వర్గీయులు మీ దృష్టిలో దేవునికంటే ఎక్కువ శక్తిమంతులా? మీరు దైవాన్నే వెనక్కి నెట్టేశారు! నిశ్చయంగా మీరు చేసేదంతా నా ప్రభువు నియంత్రణ లోనే ఉంది. 93. నా జాతి సోదరులారా! మీరు మీ విధానాన్ని అనుసరించి ఆచ రించండి. నేను నా విధానాన్ని అనుసరించి ఆచరిస్తూ ఉంటాను. పరాభవం పాల్జేసే శిక్ష ఎవరిపై విరుచుకు పడుతుందో, అబద్ధాలకోరు ఎవరో మీకు శీఘ్రంగానే తెలిసిపోతుంది. మీరూ వేచి ఉండండి. నేనూ మీతోపాటే వేచి ఉంటాను.'

قَالُوْا يٰشُعَيْبُ مَا نَفْقَهُ كَثِيْرًا مِّمَّا
تَقُوْلُ وَاِنَّا لَنَرٰىكَ فِيْنَا ضَعِيْفًا ۚ وَلَوْ
لَا رَهْطُكَ لَرَجَمْنٰكَ ۫ وَمَآ اَنْتَ عَلَيْنَا
بِعَزِيْزٍ ﴿٩١﴾ قَالَ يٰقَوْمِ اَرَهْطِيْٓ اَعَزُّ
عَلَيْكُمْ مِّنَ اللّٰهِ ؕ وَاتَّخَذْتُمُوْهُ
وَرَآءَكُمْ ظِهْرِيًّا ؕ اِنَّ رَبِّيْ بِمَا
تَعْمَلُوْنَ مُحِيْطٌ ﴿٩٢﴾ وَيٰقَوْمِ اعْمَلُوْا
عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ عَامِلٌ ؕ سَوْفَ
تَعْلَمُوْنَ ۙ مَنْ يَّاْتِيْهِ عَذَابٌ يُّخْزِيْهِ وَ
مَنْ هُوَ كَاذِبٌ ؕ وَارْتَقِبُوْٓا اِنِّيْ مَعَكُمْ
رَقِيْبٌ ﴿٩٣﴾

హదీసులో హజ్రత్ షుఐబ్ 'ఖతీబుల్ అంబియా' (ప్రవక్తలలో మంచి వాక్పటిమ కలవారు)గా అభివర్ణించబడ్డారు. ఆయన తన జాతి వారికి విషయాన్ని చాలా స్పష్టంగా అర్థమయ్యేలా వివరించేవారు. అయినప్పటికీ వారికి విషయం ఎందుకు అర్థమవలేదు? దీనికి కారణమేమిటంటే ఆ జాతి భావ దారిద్ర్యానికి గురైంది. ఆ జాతివారి ఆలోచనలు ఒక విధంగా ఉంటే, ప్రవక్త షుఐబ్ ఆలోచన మరో విధంగా ఉంది. అందుకే ప్రవక్త చెప్పిన మాట వారికి మింగుడు పడలేదు.

జాతి జనులు మానవుల భక్తీ శ్రద్ధలలో లీనమై ఉండగా, ఆయనేమో వారిని ఒక్కడైన దేవుని భక్తీ శ్రద్ధల వైపునకు పిలుపు ఇచ్చారు. విశ్వాసం ఉంటే చాలు, మోక్షం సిద్ధిస్తుందని వారనుకునేవారు. (విశ్వాసంతోపాటు) ఆచరణ అవసరం అని ఆయన వక్కాణించారు. తామెలాగూ విశ్వాసులమే కదా! అని జాతి జనులు తలపోసేవారు. కాని దేవుని త్రాసులో 'విశ్వాసి'గా ఖరారయిన వాడే సిసలయిన విశ్వాసి అని ప్రవక్త ప్రకటించారు. జాతి జనుల దృష్టిలో నమాజ్ ఒక లాంఛన ప్రాయమైన పని. కాని షుఐబ్ ప్రవక్త దృష్టిలో నమాజ్ మనిషి జీవితంలో ఓ విప్లవాత్మక మార్పుకు ప్రేరణ ఇవ్వాలి. లేకుంటే అది నమాజే కాదు.

ఈ విధంగా దైవప్రవక్త షుఐబ్‌కి – ఆయన జాతివారికి మధ్య ఒక అనిర్వచ నీయమైన అంతరం (Gap) ఏర్పడింది. ఈ మానసిక అంతరమే విషయావగాహనలో అవరోధంగా మారింది.

"నీ వారు గనక లేకుంటే నిన్ను రాళ్ళురువ్వి అంతమొందించేవారం." ఈ వాక్యాన్ని బట్టి హజ్రత్ షుఐబ్ (అలైహిస్సలాం) జాతివారు నైతికంగా ఎంత దివాలా తీశారో, వారిలో ఎంతటి విచ్చలవిడితనం వచ్చేసిందో విదితమవుతోంది. అసలు విషయం ఏమిటంటే షుఐబ్ తన జాతి వారిలోని అవినీతిని ఎండగట్టేసరికి, వారిలోని అక్కసు అంతా బయటపడింది. ఆ సమయంలో హజ్రత్ షుఐబ్ (అలైహిస్సలాం) వెంట శత్రువును ప్రతిఘటించగల పెద్ద జనసమూహంగానీ, ఆర్థిక ఒనరులుగానీ లేవు. ఆయన వద్ద సత్యం మాత్రమే ఉంది. కాని మార్గ విహీనతలో ముదిరిపోయిన వారు సత్యానికి, సమంజసత్వానికి ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వరు.

అలాంటి పరిస్థితిలో వారు నిస్సంకోచంగా ఆయన్ని హత్య చేసేందుకు పూనుకునేవారే. కాని షుఐబ్ తెగవారు ప్రతీకారం తీర్చుకుంటారేమోనన్న అను మానంతోనే ఆగిపోయారు. పూర్వం ట్రైబల్ సంవిధానం ప్రకారం ఒక తెగకు చెందిన ఏ వ్యక్తిని చంపినా, ఆ వ్యక్తి తరఫున మొత్తం తెగవారు ప్రతీకారానికి పూనుకునేందుకు అవకాశముండేది. అందుకే షుఐబ్ జాతి వారు ఆయనపై హత్యాయత్నానికి సాహసించలేదు.

وَلَمَّا جَاءَ أَمْرُنَا نَجَّيْنَا شُعَيْبًا وَ
الَّذِينَ آمَنُوا مَعَهُ بِرَحْمَةٍ مِّنَّا
وَأَخَذَتِ الَّذِينَ ظَلَمُوا الصَّيْحَةُ
فَأَصْبَحُوا فِي دِيَارِهِمْ جَاثِمِينَ ﴿٩٤﴾ كَأَن
لَّمْ يَغْنَوْا فِيهَا ۗ أَلَا بُعْدًا لِّمَدْيَنَ كَمَا
بَعِدَتْ ثَمُودُ ﴿٩٥﴾

94. తీరా మా ఆజ్ఞా సమయం ఆసన్నమయినపుడు మేము షుఐబ్‌ను, అతనితో పాటే విశ్వసించిన వారిని, మా కారుణ్యంతో కాపాడుకున్నాము. అన్యాయానికి ఒడిగట్టిన వారిని భయంకరమయిన కేక కబళించింది. అంతే! వారంతా తమ ఇండ్లలోనే బొక్కబోర్లా పడిపోయారు. 95.- వారెన్నడూ అక్కడ నివసించనే లేదన్నట్లుగా! వినండి! సమూదు వారు విసిరివేయబడినట్లే మద్‌యన్ వారు కూడా విసిరివేయబడ్డారు.

---

'మద్‌యన్' తమ స్వంతమని షుఐబ్ జాతివారు భావించారు. తమకు పరీక్షగా ప్రసాదించబడిన వస్తువులను తమ జన్మహక్కుగా తలపోశారు. ఈ భావనతోనే వారు తమ ప్రవక్తను ఆడిపోసుకున్నారు. నిన్నూ, నీ సహచరులను ఈ గడ్డ పైనుండి వెళ్ళగొడతామని కూడా వారు వార్నింగ్ ఇచ్చారు (అల్ ఆరాఫ్-88). కాని వారు ఏ గడ్డను తమ స్వంత గడ్డ అనుకుని విర్రవీగారో అదే గడ్డ గడగడలాడేలా భూకంపం వచ్చింది. తత్ఫలితంగా ఆ ప్రాంతమంతా సర్వనాశనమైపోయింది. వారు స్వయంగా ఈ గడ్డపై ఎన్నడూ నివసించనే లేదన్నట్లుగా తుడిచిపెట్టుకు పోయారు.

అయితే ప్రవక్త షుఐబ్ చెప్పినట్లుగా విన్నవారు ఆయన వెంట అక్కడి నుండి వెళ్ళిపోయారు. దైవసహాయంతో వారంతా రక్షించబడ్డారు.

وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِآيَاتِنَا وَسُلْطَانٍ
مُّبِينٍ ﴿٩٦﴾ إِلَىٰ فِرْعَوْنَ وَمَلَئِهِ
فَاتَّبَعُوا أَمْرَ فِرْعَوْنَ ۖ وَمَا أَمْرُ
فِرْعَوْنَ بِرَشِيدٍ ﴿٩٧﴾ يَقْدُمُ قَوْمَهُ يَوْمَ
الْقِيَامَةِ فَأَوْرَدَهُمُ النَّارَ ۖ وَبِئْسَ

96. ఇంకా, మేము మూసాకు మా సూచనలను, స్పష్టమయిన ప్రమాణాన్ని ఇచ్చి పంపాము. 97. ఫిరౌన్ వద్దకు, అతని నాయకుల వద్దకు. అయితే వారు మాత్రం ఫిరౌన్ ఆదేశాలనే పాటించారు. చూడబోతే ఫిరౌన్ ఆదేశమేదీ సజావుగా లేదు. 98. ప్రళయదినాన అతను తన జాతి జనులకు ముందుండి మరీ వారిని నరకాగ్నికి చేరుస్తాడు. వారు చేరుకునే ఆ

స్థలం ఎంత చెడ్డది!? 99. ఈ లోకం
లోనూ వారిని శాపం వెంటాడింది.
ప్రళయదినాన కూడా (అదే జరగ
నున్నది). వారికి దొరికిన ఆ బహు
మానం ఎంత చెడ్డది!?

الْوِرْدُ الْمَوْرُوْدُ ﴿٩٨﴾ وَ اُتْبِعُوْا فِيْ هٰذِهٖ
لَعْنَةً وَّ يَوْمَ الْقِيٰمَةِ ؕ بِئْسَ الرِّفْدُ
الْمَرْفُوْدُ ﴿٩٩﴾

---

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) సత్యసందేశాన్ని హెచ్చుతగ్గులు లేకుండా అందజేశారు. ఆయన ఫిరౌన్ ముందు, అతని అనుంగు అనుయాయుల ముందు సైద్ధాంతిక ఆధారాలతో పాటు, అద్భుతమయిన మహిమల ద్వారా కూడ సత్యాన్ని బహిర్గతం చేశారు. అయినప్పటికీ ఫిరౌన్ జనులు ఫిరౌన్ అడుగులకే మడుగులొత్తారు. వారు మూసా (అలైహిస్సలాం)కు ఆదరువుగా నిలబడలేదు.

ఎందుకంటే వారి ప్రయోజనాలన్నీ అధికారంతో, పదవులతో, సిరిసంపదలతో ముడిపడి ఉండేవి. తమకు కావలసిన వస్తువులు వారికి మూసాలో కనబడలేదు. వారు ఆయన మాటలకు అవాక్కయిన సంగతి నిజమే. కాని వారు మూసాను ఫిరౌన్‌తో పోల్చుకున్నప్పుడు మూసాలో లేని ప్రాపంచిక తళుకుబెళుకులు, ఆర్భాటాలు వారికి ఫిరౌన్‌లో కనిపించేవి. అందుకే వారు నిదర్శనాలు, మహిమలు చూసినప్పటికీ మూసాకు సహాయకులుగా నిలువలేకపోయారు. ఎందుకంటే వారు ప్రాపంచిక సాధనా సంపత్తుల వైపునకే మొగ్గారు.

ఎవరయితే ప్రపంచంలో కేవలం ప్రాపంచిక సిరిసంపదల, పదవుల ఆధారంగా ఒకరికి సహాయం చేశారో వారు పరలోకంలో కూడా వారి వెంటే ఉంచబడతారు. అయితే ఇది చాలా చెడ్డ సహవాసం అయి ఉంటుంది. ఆనాడు ఆ వ్యక్తి అధికారం, సాధనా సంపత్తులన్నీ అతన్నుండి కొల్లగొట్టబడతాయి. అతడు అడుగడుగునా అవమానం, పరాభవాలను ఎదుర్కొంటూ ఉంటాడు. అతను తానెదు ర్కొంటున్న నరకాగ్నికే తన అనుయాయులను తన సారథ్యంలో ఆహుతి చేస్తాడు.

100. ఇవీ ఆ బస్తీలకు సంబంధించిన
కొన్ని సమాచారాలు. వీటిని మేము నీకు
వినిపిస్తున్నాము.వాటిలో కొన్ని బస్తీలు
ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. మరికొన్ని
పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి.
101. మేము వారికెలాంటి అన్యాయం
చేయలేదు. పైగా వారే తమ ఆత్మలకు
అన్యాయం చేసుకున్నారు. మరి నీ

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْقُرٰى نَقُصُّهٗ عَلَيْكَ
مِنْهَا قَآئِمٌ وَّ حَصِيْدٌ ﴿١٠٠﴾ وَ مَا ظَلَمْنٰهُمْ وَ
لٰكِنْ ظَلَمُوْۤا اَنْفُسَهُمْ فَمَاۤ اَغْنَتْ عَنْهُمْ
اٰلِهَتُهُمُ الَّتِيْ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ

مِن شَيْءٍ لَّمَّا جَاءَ أَمْرُ رَبِّكَ ۖ وَمَا زَادُوهُمْ غَيْرَ تَتْبِيبٍ ﴿١٠١﴾

ప్రభువు ఆజ్ఞ వచ్చేసినపుడు, నిజ దైవాన్ని కాదని వారు మొరపెట్టుకునే చిల్లర దేవుళ్ళు వారికేవిధంగానూ ఉపయోగ పడలేదు. అవి వారి పాలిట వినాశం తప్ప దేనినీ వృద్ధి చేయలేదు.

---

ప్రాచీన చరిత్ర పుటల్లో రాజుల, సేనాధిపతుల స్థితిగతులు నమోదు చేయబడి ఉన్నాయి. కాని ప్రవక్తల, వారి జాతుల ఉత్థానపతనాల గాథలు చరిత్రలో గ్రంథస్థమై లేవు. అదే సమయంలో ఖుర్ఆన్‌ని చూడండి. అందులో దైవప్రవక్తల, వారి జాతుల విశేషాలు సమగ్రంగా పొందుపరచబడ్డాయి. మిగతా విషయాలను అది అంతగా పట్టించుకోలేదు. మానవ చరిత్రకారులు దేవుని దృష్టిలో అత్యంత ముఖ్యమైన విషయాలను వదిలేసి, మిగతా విషయాలను చరిత్ర పుస్తకాల్లో నమోదు చేశారు.

దైవదౌత్య కాలంలో అంతమొందించబడిన కొన్ని జనావాసాలు ఇప్పటికీ ఉన్నాయి. ఉదాహరణకు : ఫిరౌన్ స్వస్థలం. మరో వైపు హూద్ జాతి, లూత్ జాతి వారు నివసించిన బస్తీలను తీసుకోండి; అవి తమ పౌరులతో సహా నేలమట్టం చేయబడ్డాయి. కాకపోతే అక్కడక్కడా వాటి అవశేషాలు ఇప్పటికీ మిగిలి ఉన్నాయి లేదా పురావస్తు శాఖ వారి త్రవ్వకాల్లో బయటపడ్డాయి.

ఆ బస్తీలను అంతమొందించటం పైకి ఒక దౌర్జన్యకరమయిన సంఘటనగా కానవస్తుంది. కాని అలా ఎందుకు జరిగింది? అని ప్రశ్నించుకుని ఆరా తీస్తే వారికి తగిన శాస్తి జరిగిందన్న విషయం బోధపడుతుంది. ఎందుకంటే అదంతా వారి స్వయంకృతాపరాధం. వారికేం జరిగినా వారి పాపం పండిన తరువాతే జరిగింది.

మనిషి ఎప్పుడు అన్యాయానికి, అత్యాచారానికి ఒడిగట్టినా వేరొకరి అండ దండలను చూసుకుని ఒడిగడతాడు. అతడు కొందరు వ్యక్తులనో, శక్తులనో చూసుకుని కష్టకాలంలో అవి తనకు వెన్నుదన్నుగా ఉంటాయని తలపోసి స్వైరవిహారం చేస్తాడు. కాని ఈ అండదండలు ఎప్పటి వరకు? దేవుడు విడుపు ఇచ్చినంత వరకే కదా! దైవ శాసనానుసారం దాని గడువు ముగియగానే, దేవుడు తన అంతిమ నిర్ణయం ప్రకటిస్తాడు. మనిషికి అప్పుడు జ్ఞానోదయం అవుతుంది– తాను తన మూర్ఖత్వం వల్ల ఆశ్రయించినవన్నీ వట్టి కాల్పనిక ఆసరాలని!

وَكَذَٰلِكَ أَخْذُ رَبِّكَ إِذَا أَخَذَ الْقُرَىٰ وَهِيَ ظَالِمَةٌ ۚ إِنَّ أَخْذَهُ أَلِيمٌ

102. బస్తీలను వారి దుర్మార్గాలకు గాను పట్టుకున్నప్పుడు నీ ప్రభువు పట్టు ఇలాగే ఉంటుంది. నిశ్చయంగా ఆయన పట్టు

شَدِيْدٌ ﴿١٠٢﴾ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّمَنْ
خَافَ عَذَابَ الْاٰخِرَةِ ۭ ذٰلِكَ يَوْمٌ
مَّجْمُوْعٌ ۙ لَّهُ النَّاسُ وَ ذٰلِكَ يَوْمٌ
مَّشْهُوْدٌ ﴿١٠٣﴾ وَ مَا نُؤَخِّرُهٗٓ اِلَّا لِاَجَلٍ
مَّعْدُوْدٍ ﴿١٠٤﴾ يَوْمَ يَاْتِ لَا تَكَلَّمُ نَفْسٌ
اِلَّا بِاِذْنِهٖ ۚ فَمِنْهُمْ شَقِيٌّ وَّسَعِيْدٌ ﴿١٠٥﴾

వ్యధాభరితంగా, కఠినంగా ఉంటుంది.
103. పరలోక శిక్షకు భయపడేవారికి ఇందులో సూచన ఉంది. అది మానవు లంతా సమీకరించబడే రోజు! జను లంతా హాజరుపరచబడే రోజు!! 104.
మేము దానిని (ఆ రోజును) నిర్ధారితమై ఉన్న ఒక వ్యవధి కొరకు వాయిదా వేస్తున్నాము. 105. ఆ రోజు ఆసన్న
మయినపుడు, దేవుని అనుజ్ఞలేకుండా ఏ ప్రాణీ మాట్లాడజాలదు. వారిలో కొందరు దౌర్భాగ్యులుంటే, మరికొందరు సౌభాగ్య వంతులుంటారు.

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి నివసించే అవకాశం పరీక్షగా మాత్రమే కల్పించబడింది. ప్రవక్తల ద్వారా విషయం తేటతెల్లం చేయబడినమీదట కూడా తిరస్కారులుగా ఉండిపోయినవారు, దేవుని భూమిపై బ్రతికిబట్టకట్టే హక్కును కోల్పోతారు. ఈ కారణంగానే ప్రవక్తలను త్రోసిపుచ్చిన వారిని దేవుడు అంత మొందించాడు (అన్ కబూత్–40). ఈ వినాశ కార్యం సాధారణంగా ప్రకృతి వైపరీత్యాల ద్వారానే జరిగింది. ఉదాహరణకు: తుఫాను, ఉప్పెన, వరదలు, భూకంపాలు. ఇవి తరచూ సంభవించేవే. కాని దేవుడు ఏదేని జాతిని అంత మొందించాలనుకున్నప్పుడు ఈ ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను పెంచుతాడు.

గతంలో ఈ విధంగా జాతులు అంతమొందించబడిన సంఘటనలను భౌగోళిక చరిత్రకారులు వాతావరణ మార్పులు (Climatic Pulsations) గా పేర్కొంటారు. అంటే జరిగినదంతా భౌగోళిక అతలాకుతలం వల్ల జరిగిందని అంటారు. ఈ అతలాకుతలానికి గల కారణమేమిటో అవి మాజీలోనే ఎందుకు సంభవించాయో, దైవదౌత్యపరిసమాప్తం తరువాత ఎందుకు అలాంటివి జరగటం లేదో వారు స్వయంగా కూడా చెప్పలేకపోతారు.

వాస్తవమేమంటే ఈ సంఘటనలు సాధారణ పరిభాషలో భౌగోళిక సంఘటనలు కావు. అవి దైవాజ్ఞలకు దర్పణాలు. వీటిని బట్టి బోధపడే దేమిటంటే ప్రస్తుత ప్రాపంచిక వ్యవస్థ సమత్వం, సమతూకాలపై నెలకొని ఉంది. ఈ ధరణిపై సయితం అన్యాయం ఎక్కువకాలం జరగటాన్ని దేవుడు సహించలేడు. దుర్మార్గునికి శిక్ష లభించాలి, న్యాయశీలు నికి అతని న్యాయఫలం లభించాలన్నది దైవేచ్ఛ. ఈ సంఘటనలను కేవలం భౌగోళిక మార్పులని చెప్పటం అంటే వాటిని భౌగోళిక శాలలో పడవేయటం వంటిదే. దీనికి భిన్నంగా వాటిని దైవికమయిన పరిణామాలుగా అంగీకరిస్తే మనిషిలో అవి దైవభీతిని,

పరలోక చింతనను జనింపజేసి, అతనికి పాఠం నేర్పుతాయి.

ప్రవక్తల కాలంలో సంభవించిన ఈ సంఘటనలు పెద్ద ప్రళయానికి ముందు చిరు ప్రళయాల వంటివి. పూర్వం జరిగిందేమిటంటే సత్యతిరస్కారులకు ఒక సుదీర్ఘ కాలం విడుపు ఇవ్వటం జరిగింది. ఆ తరువాత దేవుని తీర్పు ప్రస్ఫుటం అయ్యింది. దాంతో వారంతా తుదముట్టించబడ్డారు. సత్యాన్ని సమర్ధించిన కారణంగా దేవుని దృష్టిలో సద్వర్తనులుగా ఖరారైన వారే రక్షించబడ్డారు. తద్భిన్నంగా దేవుని ధర్మ కాం టాలో దుర్వర్తనులుగా, పొగరుబోతులుగా ఖరారైనవారంతా అనివార్యంగా శిక్షకు లోనుచేయబడ్డారు. ఆఖరికి ప్రవక్తల సిఫారసు కూడా వారికి పనిరాకుండా పోయింది. హ(జత్ నూహ్, హ(జత్ ఇబ్రాహీం (అలైహిముస్సలాం)ల ఉదాహరణ ఈ సందర్భంగా చిరస్మరణీయం.

فَأَمَّا الَّذِينَ شَقُوا فَفِي النَّارِ لَهُمْ فِيهَا
زَفِيرٌ وَشَهِيقٌ ۝١٠٦ خَالِدِينَ فِيهَا مَا
دَامَتِ السَّمَاوَاتُ وَالْأَرْضُ إِلَّا
مَا شَاءَ رَبُّكَ ۚ إِنَّ رَبَّكَ فَعَّالٌ لِمَا
يُرِيدُ ۝١٠٧ وَأَمَّا الَّذِينَ سُعِدُوا فَفِي
الْجَنَّةِ خَالِدِينَ فِيهَا مَا دَامَتِ
السَّمَاوَاتُ وَالْأَرْضُ إِلَّا مَا شَاءَ
رَبُّكَ ۖ عَطَاءً غَيْرَ مَجْذُوذٍ ۝١٠٨
فَلَا تَكُ فِي مِرْيَةٍ مِمَّا يَعْبُدُ هَٰؤُلَاءِ ۚ
مَا يَعْبُدُونَ إِلَّا كَمَا يَعْبُدُ آبَاؤُهُمْ
مِنْ قَبْلُ ۚ وَإِنَّا لَمُوَفُّوهُمْ نَصِيبَهُمْ
غَيْرَ مَنْقُوصٍ ۝١٠٩ ع

106. దౌర్భాగ్యులయిన వారు నరకాగ్నిలో ఉంటారు. వారక్కడ అరుస్తూ, పెడబొబ్బలు పెడుతూ ఉంటారు. 107. భూమ్యాకాశాలు నెలకొని ఉన్నంత కాలం వారందులోనే పడి ఉంటారు – నీ ప్రభువు మరేదన్నా తలిస్తే తప్ప! నిశ్చయంగా నీ ప్రభువు తాను కోరినది చేస్తాడు. 108. సౌభాగ్యవంతులు భూమ్యాకాశాలున్నంత వరకూ స్వర్గం లోనే ఉంటారు – అయితే నీ ప్రభువు మరేదయినా తలిస్తే తప్ప! అది ఎన్నటికీ తరగని ప్రసాదం! 109. కనుక (ఓ ప్రవక్తా!) వారు పూజించే వాటి విషయంలో నీవు ఎన్నడూ శంకకు లోను కాకు. వీరికి పూర్వం వీరి ముత్తాతలు పూజించినట్లే వీళ్లు కూడా పూజిస్తూ పోతున్నారు. మేము వారి వాటాను ఏమాత్రం తగ్గించ కుండా వారికి ఇస్తాము.

---

ఖుర్ఆన్‌లో పదేపదే పునరావృతం అయిన విషయమిది. మరణానంతరం మానవులు దేవుని న్యాయ స్థానంలో హాజరు పరచబడతారు. అక్కడ ప్రతి ఒక్కరూ తమ కార్యాచరణను బట్టి స్వర్గవాసిగానో, నరకవాసిగానో నిర్ధారించబడతారు.

ఈ విషయం ఇంత ప్రముఖంగా, మాటిమాటికీ చెప్పటానికి ముఖ్యకారణం మనిషికి కలిగే 'అనుమానమే.' ఇక్కడ మనుషులు గమనిస్తున్నారు– ఎంతో మంది దైవోపదేశాలను ఖాతరు చేయటం లేదు. ఎంతో మంది దేవుని మార్గదర్శకత్వాన్ని కాదని తమకు నచ్చిన మార్గాన్ని ఎన్నుకుంటున్నారు. చాలామంది దేవుడు మెచ్చిన విధానాన్ని విడిచిపెట్టి తమ మనసు మెచ్చిన జీవన విధానాన్ని అవలంబిస్తున్నారు. అయినా వారికేమీ కావటం లేదు. వారంతా ఈ లోకంలో సక్సెస్ అవుతున్నారు. పోనీ దేవుని విశ్వాస పాత్రులకయినా ఏమైనా ప్రత్యేక కానుకలు లభిస్తున్నాయా? అంటే అదీ లేదాయె. దేవుని అవిధేయులకు ఇక్కడ ఎదురు దెబ్బలు తగులుతున్నాయా అంటే అలాంటిదేమీ లేదు.

అందుకే మనిషికి కలిగెను సందేహం. దైనందిన జీవితంలో తాను లెక్కలేనంత మందిని చూస్తున్నాడు. వారు దేవుని హద్దులను అతిక్రమించినప్పటికీ హాయిగా బ్రతికిపోతున్నారు. ఇది మినహా మరో పర్యవసానం ఉంటుందన్న గ్యారంటీ ఏమిటి?

దీనికి ప్రధాన కారణం 'పరీక్షా గడువు'. భూమిపై మరణానికి ముందు ఉన్న జీవితం పరీక్షా జీవితం. అందుకే యిక్కడ మరణ ఘడియల వరకూ మనిషికి విడుపు ఇవ్వబడుతుంది. అప్పటి వరకూ అతనేం మాట్లాడినా, ఏం చేసినా అతని స్వేచ్ఛపై ఆంక్ష ఉండదు. మరణంతోనే అతని గడువు ముగుస్తుంది. మరణం వచ్చిందంటే మనిషిని పరీక్షా హాలు నుండి ఎత్తుకెళ్ళి న్యాయస్థానం బోనులో నిలబెట్టబడినట్లే. అక్కడ ప్రతి ఒక్కడికీ తాను చేసుకున్నదే లభిస్తుంది. ఎవరికీ రవంత అన్యాయం జరగదు.

110. మేము మూసాకు గ్రంథం ప్రసాదించాము. దరిమిలా అందులో విభేదం పొడసూపింది. ఒకవేళ నీ ప్రభువు తరఫు నుండి ముందుగానే ఒక విషయం రాకుండా ఉంటే ఎప్పుడో వారి మధ్య తీర్పు జరిగిపోయేది. ఈ విషయంలో వారికి ఏర్పడిన సందేహం వారిని కుదుట పడనివ్వదు. 111. నిశ్చయంగా నీ ప్రభువు ప్రతి ఒక్కరికీ వారి కర్మల ఫలాన్ని పూర్తిగా ఇస్తాడు. మీ నిర్వాకమంతా ఆయనకు ఎరుకే.

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ فَاخْتُلِفَ
فِيْهِ ؕ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ
لَقُضِيَ بَيْنَهُمْ ؕ وَاِنَّهُمْ لَفِيْ شَكٍّ مِّنْهُ
مُرِيْبٍ ﴿١١٠﴾ وَاِنَّ كُلًّا لَّمَّا لَيُوَفِّيَنَّهُمْ
رَبُّكَ اَعْمَالَهُمْ ؕ اِنَّهٗ بِمَا يَعْمَلُوْنَ
خَبِيْرٌ ﴿١١١﴾

---

"మూసా గ్రంథంలో విభేదం పొడసూపటం" అంటే ఏమిటి? అంటే దానిని అవలంబించే వారు దాని ఉపదేశాలకు నానార్థాలకు తావు కల్పించారు.

భిన్నాభిప్రాయాలు ఏర్పరచుకున్నారు. వారిలో కొందరు త్రోసిపుచ్చగా, కొందరు స్వీకరించారు. (فاختلف فی ذلک الکتاب، فکذّب بہ بعضھم وصدّق بہ بعضھم، الطبری)

ఎప్పుడు మనిషి ఎదుట విషయం వచ్చినా అతను ఎల్లప్పుడూ రెండు వస్తువుల మధ్య ఉంటాడు. ఒకటి : సరైన మతలబు తీయటం. రెండు : తప్పుడు మతలబు తీయటం. వినేవారు చిత్తశుద్ధిగల వారైతే నిత్యం సరైన నిర్ధారణకే వస్తారు. వారి చిత్తశుద్ధి వారిలో ఏకాభిప్రాయానికి మార్గం సుగమం చేస్తుంది. తద్భిన్నంగా వారు ఆ విషయాన్ని గంభీరంగా తీసుకోకపోతే దానికి నానార్ధాలు తీస్తారు. ఒకడు ఒక విధంగా అంటే, మరొకడు మరో విధంగా వ్యాఖ్యానిస్తాడు. ఈ విధంగా వారిలో లోపించిన చిత్తశుద్ధి వారిని భిన్నాభిప్రాయాలకు లోనుచేస్తుంది.

ఈ పరిస్థితి ప్రవక్తలందరికీ ఎదురయింది. అయినా దేవుడు దీనిని సహించడు. ఎందుకంటే దేవుడు ఈ లోకాన్ని 'దారుల్ అమల్' (కర్మ క్షేత్రం) గా చేశాడు, రాబోయే లోకాన్ని 'దారుల్ జజా' (ప్రతిఫలం పొందే స్థలం)గా ఉంచాడు. దేవుని ఈ సంప్రదాయం మూలంగా యిక్కడ ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించి ఉంది. ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణం ఈ పరీక్షా గడువే సుమా! దేవుడు అశక్తుడనో, లేక జనుల యోగ్యత వల్లనే వారికి దుర్మార్గాల లైసెన్సు లభించిందనో దీని అర్థం ఎంతమాత్రం కాదు.

112. కనుక (ఓ ప్రవక్తా!) నీవూ, పశ్చాత్తాపపడి నీ వెంట వచ్చిన నీ సహచరులూ నీకు ఆదేశించబడిన విధంగా స్థిరంగా ఉండండి. అవధులు మీరకండి. నిశ్చయంగా మీ ఆచరణను ఆయన చూస్తూ ఉన్నాడు. 113. అన్యాయానికి ఒడిగట్టిన వారి వైపు మొగ్గకండి. మొగ్గారో, నరకాగ్ని మిమ్మల్ని చుట్టుకుంటుంది. తరువాత దేవుడు తప్ప మిమ్మల్ని ఆదుకునే వాడెవడూ ఉండడు. మరి మీకు ఎక్కడా సహాయం లభించదు. 114. నమాజును స్థాపించండి -పగటి రెండు అంచులలోనూ, రాత్రి కొంత భాగంలోనూ! నిశ్చయంగా సత్కార్యాలు దుష్కార్యాలను దూరం చేస్తాయి.

فَاسْتَقِمْ كَمَآ اُمِرْتَ وَمَنْ تَابَ مَعَكَ
وَلَا تَطْغَوْا ۭ اِنَّهٗ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ ۝ وَلَا تَرْكَنُوْٓا اِلَى الَّذِيْنَ
ظَلَمُوْا فَتَمَسَّكُمُ النَّارُ ۙ وَمَا لَكُمْ مِّنْ
دُوْنِ اللّٰهِ مِنْ اَوْلِيَاۗءَ ثُمَّ لَا
تُنْصَرُوْنَ ۝ وَاَقِمِ الصَّلٰوةَ طَرَفَيِ
النَّهَارِ وَزُلَفًا مِّنَ الَّيْلِ ۭ اِنَّ
الْحَسَنٰتِ يُذْهِبْنَ السَّيِّاٰتِ ۭ ذٰلِكَ

ذِكْرٰى لِلذّٰكِرِيْنَ ۝ وَاصْبِرْ فَاِنَّ اللّٰهَ
لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۝

ఇది హితబోధను గ్రహించే వారికి ఒక హితోపదేశం. 115. సంయమనం పాటించు. దేవుడు సజ్జనుల ప్రతిఫలాన్ని వృధా కానివ్వడు.

---

సత్యసందేశం పట్ల మొదట్లో ఉపేక్ష కనబరచబడుతుంది. ఆ తరువాత వ్యతిరేకత మొదలవుతుంది. కడకు ఈ వ్యతిరేకత చివరి బిందువు వరకూ చేరుతుంది. అది సందేశ ప్రదాతలకు గడ్డు కాలం అయి ఉంటుంది. ఆ సమయంలో వారి మధ్య రెండు రకాల ఆలోచనలు గలవారు ముందుకు వస్తారు. కొంతమంది భావోద్రేకాలకు లోనై వ్యతిరేకులతో తాడోపేడో తేల్చుకోవాలనుకుంటారు. మరి కొంతమంది ఆహూతులకు ఆమోద యోగ్యమయ్యేలా తమ సందేశంలో కొన్ని మార్పులు చేర్పులు చేద్దామనుకుంటారు. అంటే శ్రోతలకు సహించరానివిగా ఉండే కొన్ని అంశాలను ప్రస్తావించకుండానే తమ పని కానిచ్చేద్దామన్నది వారి అభిమతం.

మొదటి వైఖరి హద్దు మీరిన వైఖరి అయితే, రెండవ వైఖరి అసత్యవాదులతో రాజీపడిపోవటం వంటిది. ఇవి రెండూ కూడా అల్లాహ్ దృష్టిలో తప్పుడు విధానాలే. ముఖ్యంగా రెండవ వైఖరి (ఎదుటివారికి ఆమోద యోగ్యంగా ఉండేలా తమ సందేశాన్ని మార్చుకోవటం) అపరాధంతో కూడుకున్నది. ఎందుకంటే అల్లాహ్‌కు అన్నిటికన్నా ఎక్కువ ప్రీతికరమైనది 'సత్యప్రకటన'. మనిషి రాజీ ధోరణిని అవలం బించినప్పుడు సత్యాన్ని నిర్దిష్టంగా ప్రకటించలేడు.

సందేశ ప్రదాన మార్గంలో ఎప్పుడు కష్టాలు, కడగండ్లు ఎదురయినా సందేశ ప్రదాత దేవుని వైపునకు మరలాలి. ఎందుకంటే దేవుడే ఏదయినా సరే చేయగల సమర్థుడు. దేవుని తోడ్పాటే అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారం.

فَلَوْلَا كَانَ مِنَ الْقُرُوْنِ مِنْ قَبْلِكُمْ
اُولُوْا بَقِيَّةٍ يَّنْهَوْنَ عَنِ الْفَسَادِ فِي
الْاَرْضِ اِلَّا قَلِيْلًا مِّمَّنْ اَنْجَيْنَا
مِنْهُمْ ۚ وَاتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْا مَا
اُتْرِفُوْا فِيْهِ وَكَانُوْا مُجْرِمِيْنَ ۝ وَمَا

116. మీకు పూర్వం గతించిన వారిలో, భువిలో కల్లోలం రేకెత్తించకుండా ఆపే సదాచార సంపన్నులు ఎందుకు లేక పోయారు? అలాంటి వారు (ఉన్నా) బహుకొద్దిమంది మాత్రమే ఉండేవారు. వారిని మేము వాళ్లలో నుండి కాపాడు కున్నాము. దుర్మార్గులు మాత్రం తమకు లభించిన సుఖసౌఖ్యాలలో మునిగి ఉన్నారు. వారు నేరస్తులు. 117. బస్తీల లోని పౌరులు సంస్కరణాభిలాషులై

ఉండగా, ఆ బస్తీలను అకారణంగా తుద ముట్టించటం నీ ప్రభువు విధానం కానేకాదు.

كَانَ رَبُّكَ لِيُهْلِكَ الْقُرَى بِظُلْمٍ وَ
أَهْلُهَا مُصْلِحُونَ ﴿١١٧﴾

---

ఇక్కడ పూర్వం గతించిన వారంటే భావం వెనుకటి సమాజాలు. మరో మాటలో చెప్పాలంటే ముస్లిం జాతులు. సాధారణంగా జాతులలో చెడుగుకు ప్రధాన కారణం ప్రాపంచిక సాధన సంపత్తులే. వారిలో కృతజ్ఞతాభావం జనించా లన్న ఉద్దేశంతో దేవుడు వారిని పుష్కలంగా అనుగ్రహిస్తాడు. కాని వారు మేలును మరచి పొగరుబోతులుగా, పదార్ధపూజారులుగా తయారవుతారు.

ఇలాంటి పరిస్థితిలో ముస్లిం జాతి సంస్కరణ కోసం చేయవలసిన అతి ముఖ్యమైన పని– షరీఅత్ పరిభాషలో– మంచిని పెంపొందించటం, చెడుల నుండి నిరోధించటం. తన పరిసరాలలో నివసించే వారిపట్ల ఇది ఒక ముస్లిం ప్రధాన కర్తవ్యం. దీని భావం ఏమిటంటే ముస్లిం సముదాయంలో ఎల్లప్పుడూ ముస్లింలకు దైవం గురించి, పరలోకం గురించి జ్ఞాపకం చేసే వ్యక్తులు ఉండాలి. వారు తమ సముదాయంలోని జనుల నైతికతను పర్యవేక్షిస్తూ ఉండాలి. వారు సమస్య వ్యవహారాలలో ముస్లింలకు సరైన దిశానిర్దేశం చేస్తూ ఉండాలి.

ఏ జాతిలోనయినా ఇలాంటి సజ్జనులు లేకపోవటానికి ప్రధాన కారణాలు రెండు. ఒకటి: యావజ్జాతి చెడిపోయి ఉండటం. లేదా రెండు: సజ్జనులు ఆ జాతిలో ఉన్నప్పటికీ చెడుల వెల్లువలో నోరు విప్పి మాట్లాడే సాహసం చేయకపోవటం, నోరు తెరచి సత్యం చెబితే ఆ జాతి ప్రజలు తమను నలుగురిలో నవ్వుల పాలు చేస్తారని భయపడటం.

ఈ రెండు పరిస్థితుల్లోనూ ఆ జాతి దేవుని దృష్టిలో నమ్మకం కోల్పోతుంది. అది దైవాగ్రహానికి పాత్రురాలని నిరూపించుకుంటుంది.

118. నీ ప్రభువు గనక తలచుకుంటే, మానవులందరినీ ఒకే సముదాయంగా చేసి ఉండేవాడు. కాని వారి విధానాలు నిత్యం విభిన్నంగా ఉంటాయి. 119. – నీ ప్రభువు కారుణ్యానికి నోచుకున్నవారు మాత్రం వీటి నుండి సురక్షితంగా ఉంటారు. ఇందు నిమిత్తమే ఆయన

وَلَوْ شَاءَ رَبُّكَ لَجَعَلَ النَّاسَ أُمَّةً
وَاحِدَةً وَلَا يَزَالُونَ مُخْتَلِفِينَ ﴿١١٨﴾ إِلَّا
مَنْ رَحِمَ رَبُّكَ وَلِذَٰلِكَ خَلَقَهُمْ وَ

వారిని పుట్టించాడు. 'నేను నరకాన్ని జిన్నులు, మానవులతో కలిపి నింపుతాను' అని చెప్పిన నీ ప్రభువు మాట ఈ విధంగా పూర్తయింది.

تَمَّتْ كَلِمَةُ رَبِّكَ لَأَمْلَئَنَّ جَهَنَّمَ مِنَ
الْجِنَّةِ وَالنَّاسِ أَجْمَعِينَ ۝١١٩

---

మన ఈ ప్రపంచంలో మనుషులతోపాటు మరెన్నో జీవరాసులున్నాయి. అవన్నీ ప్రకృతి సమ్మతించిన ఒకే మార్గంలో పోతున్నాయి. అలాగే మానవుని కోసం కూడా దేవుడు ఒకే రుజుమార్గానికి కట్టుబడి ఉండేలా చేసేవాడే. కాని మానవుని విషయంలో దైవప్రణాళిక ఇది కానేకాదు. ప్రపంచంలో ఒక విశిష్ఠమయిన జీవిని ఆవిష్కరించాలని, ఆ జీవి తన ఇష్టంతో ఒక వస్తువును పుచ్చుకోవటమో లేక వదలి వేయటమో చేసేదై ఉండాలని దేవుడు అభిలషించాడు. మానవ జగతిలో విభేదం (ఒకరు ఒక మార్గాన, మరొకరు మరో మార్గాన నడవటం అనేది) వాస్తవానికి దేవుని ఈ విశిష్ఠ ప్రణాళిక ననుసరించే ఉంది.

ఈ ప్రణాళిక నిశ్చయంగా ప్రమాదంతో కూడుకున్నదే. చాలా మంది ఈ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుని తమను తాము నరకాగ్నికి పాత్రులుగా చేసుకునే అవకాశం ఉంది. అయితే ప్రమాదకరమయిన ఈ ప్రణాళిక ద్వారానే దేవుడు తన కారుణ్యానికి పాత్రులయ్యే శుభాత్మలను కూడా ఎంపిక చేయవచ్చు. దేవుడు తన కరుణానుగ్రహాలను యావజ్జగతికి కానుక రూపేణా ఇచ్చి ఉన్నాడు. అయితే ఈ కానుకలకు నిజమయిన హక్కు దారులెవరో నిగ్గుతేల్చి, 'ఇదిగో ఇది మీ హక్కు' అని చెప్పటానికే దేవుడు తనదైన ప్రణాళికను అమలుపరిచాడు.

స్వేచ్ఛాయుతమైన ఈ పరీక్షా క్షేత్రంలో తనను తాను కట్టి పడేసుకుని దేవుడు మెచ్చిన విధానాన్ని అవలంబించిన వ్యక్తి మాత్రమే దైవ కారుణ్యానికి నిజమయిన హక్కుదారుడు.

120. (ఓ ప్రవక్తా! ఈ విధంగా) మేము ప్రవక్తల స్థితిగతులలోని ప్రతి విషయం నీకు వినిపిస్తున్నాము – తద్వారా నీకు మనోనిబ్బరం కలగాలని! ఇందులో (ఈ సూరాలో) నీ వద్దకు సత్యం వచ్చింది. విశ్వసించిన వారికి ఇది హితోపదేశం, జ్ఞాపిక! 121. విశ్వసించని వారితో ఇలా

وَكُلًّا نَّقُصُّ عَلَيْكَ مِنْ أَنبَاءِ الرُّسُلِ
مَا نُثَبِّتُ بِهِ فُؤَادَكَ ۚ وَجَاءَكَ فِي
هَٰذِهِ الْحَقُّ وَمَوْعِظَةٌ وَذِكْرَىٰ
لِلْمُؤْمِنِينَ ۝١٢٠ وَقُل لِّلَّذِينَ لَا

يُؤْمِنُونَ اعْمَلُوا عَلَىٰ مَكَانَتِكُمْ إِنَّا
عَامِلُونَ ﴿١٢١﴾ وَانتَظِرُوا إِنَّا
مُنتَظِرُونَ ﴿١٢٢﴾ وَلِلَّهِ غَيْبُ السَّمَاوَاتِ
وَالْأَرْضِ وَإِلَيْهِ يُرْجَعُ الْأَمْرُ كُلُّهُ
فَاعْبُدْهُ وَتَوَكَّلْ عَلَيْهِ وَمَا رَبُّكَ
بِغَافِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿١٢٣﴾

చెప్పు : 'మీకు తోచిన పద్ధతి ప్రకారం మీరు మీ పని చేసుకోండి. మేము మా పద్ధతి ప్రకారం చేసుకుంటూ ఉంటాము. 122. మీరూ నిరీక్షించండి. మేమూ నిరీక్షిస్తున్నాము. 123. భూమ్యాకాశా లలో నిక్షిప్తమై ఉన్న ప్రతి విషయం దేవుని వద్ద ఉంది. సమస్త వ్యవహారాలు ఆయన వద్దకే మరలించబడతాయి. కనుక మీరు ఆయన్నే ఆరాధించండి. ఆయనపైనే భారం మోపండి. మీరు చేసే పనుల గురించి నీ ప్రభువు పర ధ్యానంలో లేదు.

---

దివ్యఖుర్ఆన్‌లో దైవప్రవక్తల స్థితిగతులు వివరించబడటంలోని ప్రధాన ఉద్దేశం తరువాతి తరాల సందేశ ప్రదాతలకు గుణపాఠం లభించాలన్నదే. దైవప్రవక్తల గాథలను, సంఘటనలను అధ్యయనం చేస్తున్నప్పుడు వారి సంబోధిత జాతులు ఎలా ఘర్షణకు దిగాయో, సరైన విషయాన్ని ఏ విధంగా పక్కదారి పట్టించాయో అవగతం అవుతుంది. ప్రవక్తలను ఎలా రకరకాలుగా వేధించాయో, వారి మాటలను ఎలా ఖండించాయో కూడా కనబడుతుంది.

అయితే ఎట్టకేలకు వారికి దైవసహాయం అందింది. ప్రవక్తల వాక్కు అన్నిటికన్నా ఉన్నతమైనదిగా రూఢీ అయింది. వ్యతిరేకుల కుట్రలు, కార్యాచరణలన్నీ విఫలమయ్యాయి. ఇరువర్గాల ఈ విభిన్న పరిణామం ఈ ప్రపంచంలోనే సాక్షికంగా ముందుకు వచ్చింది. పరలోకంలోనయితే అది సంపూర్ణంగా ముందుకు వస్తుంది.

ఈ దృష్టాంతాల ద్వారా ఒక సత్యసందేశ ప్రదాతలో ఆత్మవిశ్వాసం పెంపొందు తుంది. సందేశ పరిచయ మార్గంలో ఎదురయ్యే ఈ కష్టనష్టాలు శాశ్వతం కావని, ఈ మార్గంలో నిరాశా నిస్పృహలకు లోనుకారాదని అతనికి అర్థమవుతుంది. దైవ సందేశ మార్గంలో ఈ అవరోధాలు సర్వసాధారణమే. లోగడ దేవుని సత్యసందేశ హరులకు లభించిన విజయమే తనకూ లభించగలదన్న నమ్మకం, ధైర్యం అతన్ని కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తుంది.

# 12. యూసుఫ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1.అలిఫ్ లామ్ రా. ఇవి సుస్పష్ట
మయిన గ్రంథ సూక్తులు. 2. మేము
దీనిని అరబీ ఖుర్ఆన్‌గా చేసి అవతరింప
జేశాము – మీరు అర్థం చేసుకుంటారని!
3. మేము దివ్యవాణి (వహీ) ద్వారా నీ
వద్దకు పంపిన ఈ ఖుర్ఆన్ మూల
ముగా నీకు అత్యుత్తమమయిన గాథను
వినిపిస్తున్నాము. లోగడ దీని గురించి
నీకు అసలేమీ తెలీదు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
الٓرٰ تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ الۡمُبِيۡنِ ①
اِنَّاۤ اَنۡزَلۡنٰهُ قُرۡءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمۡ
تَعۡقِلُوۡنَ ② نَحۡنُ نَقُصُّ عَلَيۡكَ
اَحۡسَنَ الۡقَصَصِ بِمَاۤ اَوۡحَيۡنَاۤ اِلَيۡكَ
هٰذَا الۡقُرۡاٰنَ ‌ۖ وَاِنۡ كُنۡتَ مِنۡ قَبۡلِهٖ
لَمِنَ الۡغٰفِلِيۡنَ ③

ఖుర్ఆన్ సమస్త మానవాళికి మార్గదర్శకంగా వచ్చిన గ్రంథం అయినప్పటికీ, దాని తొట్టతొలి సంబోధితులు అరబ్బులే. అందుకే అది అరబీ భాషలో అవతరించింది. ఇప్పుడు దీనిని విశ్వసించే వారి బాధ్యత ఏమిటంటే, వారు దీని ప్రబోధనలను అన్ని భాషలలోనూ అనువదించాలి. దీనిని ప్రపంచంలోని అని జాతుల వరకూ చేర వేయాలి.

ఖుర్ఆన్ ప్రబోధనలు ఖుర్ఆన్‌లో విభిన్న రకాలుగా విశదీకరించబడ్డాయి. వాటి శైలి కూడా వైవిధ్యంతో కూడుకున్నది. కొన్నిచోట్ల విషయం విశ్వమండలంలోని నిదర్శనాల ద్వారా విశదీకరించబడుతుంది. కొన్ని చోట్ల హెచ్చరికల భాషలో, కొన్ని చోట్ల శుభవార్తల భాషలో ఉంటుంది. యూసుఫ్ సూరాలో ఈ సందేశం హ్రజత్ యూసుఫ్ (అలైహిస్సలాం) యదార్థగాథ రూపంలో ముందుకు వచ్చింది. దేవుడు ఏదయినాసరే చేయగలడని, ఆయన సర్వశక్తుడని ఈ సూరాలో హ్రజత్ యూసుఫ్ (అలైహి)గాథ ద్వారా విశ్వాసులకు సుబోధకం చేయటం జరిగింది. ఆయన(దేవుడు) సత్యం కొరకు నడుం బిగించిన వారికి తోడ్పడతాడని, వ్యతిరేక శక్తులు ఎన్ని వీరంగాలు వేసినా ఎట్టకేలకు సత్యప్రేమికులకే విజయం చేకూరుతుందని ఈ సూరా సందేశమిస్తోంది. కాకపోతే విశ్వాసులలో సాత్వికత, సహనశీలం ఉండాలి. అంటే వారు ఎట్టి పరిస్థితిలోనూ అల్లాహ్‌కు భయపడే వారై సత్యమార్గంలో స్థిరచిత్తం కనబరిచేవారై ఉండాలి.

إِذْ قَالَ يُوسُفُ لِأَبِيهِ يَا أَبَتِ إِنِّي
رَأَيْتُ أَحَدَ عَشَرَ كَوْكَبًا وَالشَّمْسَ وَ
الْقَمَرَ رَأَيْتُهُمْ لِي سَاجِدِينَ ٤ قَالَ
يَا بُنَيَّ لَا تَقْصُصْ رُؤْيَاكَ عَلَىٰ إِخْوَتِكَ
فَيَكِيدُوا لَكَ كَيْدًا ۖ إِنَّ الشَّيْطَانَ
لِلْإِنسَانِ عَدُوٌّ مُّبِينٌ ٥ وَكَذَٰلِكَ
يَجْتَبِيكَ رَبُّكَ وَيُعَلِّمُكَ مِن تَأْوِيلِ
الْأَحَادِيثِ وَيُتِمُّ نِعْمَتَهُ عَلَيْكَ وَعَلَىٰ
آلِ يَعْقُوبَ كَمَا أَتَمَّهَا عَلَىٰ أَبَوَيْكَ
مِن قَبْلُ إِبْرَاهِيمَ وَإِسْحَاقَ ۚ إِنَّ رَبَّكَ
عَلِيمٌ حَكِيمٌ ٦ ع

4. యూసుఫ్ తన తండ్రితో, 'ఓ నాన్నా! నేను కలలో పదకొండు నక్షత్రాలను, సూర్యచంద్రులను చూశాను. అవి నా సమక్షంలో ప్రణమిల్లటం కూడా గమనించాను' అని చెప్పినప్పుడు, 5. అతని తండ్రి ఇలా అన్నాడు : 'నా చిట్టి తండ్రీ! నీవు ఈ స్వప్నం గురించి నీ సోదరులకు చెప్పకు. బహుశా వారు నీకు వ్యతిరేకంగా ఏదన్నా పన్నాగం పన్నవచ్చు. నిశ్చయంగా షైతాన్ మానవునికి బద్ధ విరోధి. 6. ఇలాగే (జరుగుతుంది). నీ ప్రభువు నిన్ను ఎన్నుకుంటాడు. విషయాల వాస్తవాల్లోకి వెళ్ళే విద్యను నీకు నేర్పుతాడు. నీ పితామహులయిన ఇబ్రాహీమ్, ఇస్హాఖ్‌లపై తన అనుగ్రహ భాగ్యాన్ని పూర్తిచేసినట్లే నీపైన, యాఖూబ్ సంతతిపైన కూడా తన వర ప్రసాదాన్ని పరిపూర్తి చేస్తాడు. నిశ్చయంగా నీ ప్రభువు జ్ఞానధనుడు, వివేక సంపన్నుడు.

---

హదీసు ప్రకారం కలలు మూడు రకాలు– 1) తన మనసులోని మాట. 2) షైతాన్ భయపెట్టడం. 3) దేవుని శుభవార్త. సాధారణ మనిషికి వచ్చే కల మూడింటిలో ఏదో ఒకటి అయి ఉంటుంది. కాని దైవ ప్రవక్తకు వచ్చే కల సతతం దేవుని తరఫున శుభవార్తే అయి ఉంటుంది. ఒక్కోసారి అది ప్రత్యక్షంగానే వస్తుంది. ఒక్కోసారి ఉదాహరణ రూపంలో (సంకేత ప్రాయంగా) వస్తుంది.

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) కాలం క్రీ.పూ. 19వ శతాబ్ది కాలం. ఆయన తండ్రి హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం) పాలస్తీనా ప్రాంతంలో ఉండేవారు. హజ్రత్ యూసుఫ్, ఆయన సోదరుడు బిన్ యామీన్ ఒకే తల్లి బిడ్డలు. మిగిలిన 10 మంది సోదరులు వేరొక తల్లి బిడ్డలు. ఈ కలలో సూర్యచంద్రులంటే ఆయన తల్లిదండ్రులన్నమాట. 11 నక్షత్రాలంటే యూసుఫ్ గారి సోదరులు. ఆయన ప్రవక్త కాబోతున్నారని ఈ కలలో సంకేత ప్రాయంగా తెలుపబడింది. అలాగే ఆయన

ఉత్థానాన్ని, రాజ్యాధికారాన్ని కూడా ఈ కల సూచించింది. ఆయన ఈజిప్టు చేరుకున్న తరువాత ఆ స్వప్నం సాకారమయింది. ఆయన ఔన్నత్యాన్ని ఆయన కుటుంబీకులంతా అంగీకరించటం తప్ప మార్గాంతరం లేకపోయింది.

హజ్రత్ యూసుఫ్ సవతి సోదరులు ఆయన వ్యక్తిత్వాన్ని, ఖ్యాతిని చూసి అసూయ చెందారు. అందుకే ఈ కలను గురించి వినగానే సవతి సోదరులకు ఆ విషయం చెప్పరాదని తండ్రి తాకీదు చేశారు. తెలిస్తే వారి శత్రుత్వం మరింతగా పెరిగిపోతుందని ఆయన శంకించారు.

ఒకరి గొప్పతనాన్ని చూసి ఓర్వలేకపోవటం అనేది కేవలం షైతానీ (పైశాచిక) చేష్ట. ఈ గుణం ఉన్నవారు దైవసన్నిధిలో పశ్చాత్తాపపడాలి. ఎందుకంటే దేవుని నిర్ణయం ఆ వ్యక్తి సంతోషంగా లేడనటానికి ఇది (అసూయ) ఒక ప్రబల తార్కాణం. అంటే అతను షైతాన్ సూచనల ప్రకారం మసలుకుంటున్నాడు, దేవుని నిర్దేశం ప్రకారం నడవటం లేదు.

ఇక్కడ 'వర ప్రసాదాన్ని పూర్తి చేసే' ప్రస్తావన రాజ్యాధికారం లభించిన యూసుఫ్ విషయంలో కూడా వచ్చింది. రాజ్యాధికారం లభించని ఇబ్రాహీం విషయంలో కూడా వచ్చింది. మరైతే ఈ ఉభయుల మధ్య గల ఉమ్మడి విషయం ఏమిటి? ఏ కారణంగా 'వర ప్రసాదం పరిపూర్తి' గురించి ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించబడింది? అంటే అదే నబువ్వత్ (దైవదౌత్యం, ప్రవక్తా పదవి). దేవుడు ఎవరికి ఈ విశిష్టతను అనుగ్రహించినా అది పరలోకంలో అత్యున్నత అంతస్తులకు చేర్చుతుంది. దేవుని మార్గదర్శన భాగ్యమే ఒక మనిషిపై వరప్రసాదాల పరిపూర్తికి ప్రబల నిదర్శనం. ఈ అనుగ్రహభాగ్యం ప్రవక్తలకు ప్రత్యక్షంగా లభించగా, సాధారణ సజ్జనులకు పరోక్షంగా లభిస్తుంది.

7. యదార్థానికి యూసుఫ్‌లోనూ, అతని సోదరులలోనూ అడిగే వారికి గొప్ప సూచనలున్నాయి. 8.అప్పుడు అతని సోదరులు పరస్పరం ఇలా కూడబలుక్కున్నారు : 'వాస్తవానికి మనం ఒక జట్టుగా ఉన్నప్పటికీ, మన తండ్రి గారికి యూసుఫ్‌పైనా, అతని తమ్మునిపైనే ఎక్కువ మమకారం ఉంది. నిశ్చయంగా మన నాన్నగారి ధోరణిలో తప్పు ఉంది. 9. యూసుఫ్‌ను చంపేయండి లేదా

لَقَدْ كَانَ فِيْ يُوْسُفَ وَاِخْوَتِهٖٓ اٰيٰتٌ
لِّلسَّآئِلِيْنَ ۝ اِذْ قَالُوْا لَيُوْسُفُ وَ
اَخُوْهُ اَحَبُّ اِلٰٓى اَبِيْنَا مِنَّا وَنَحْنُ
عُصْبَةٌ ؕ اِنَّ اَبَانَا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنِ ۝
اقْتُلُوْا يُوْسُفَ اَوِ اطْرَحُوْهُ اَرْضًا
يَّخْلُ لَكُمْ وَجْهُ اَبِيْكُمْ وَتَكُوْنُوْا مِنْ

بَعْدِهٖ قَوْمًا صٰلِحِيْنَ ۝ قَالَ قَآئِلٌ
مِّنْهُمْ لَا تَقْتُلُوْا يُوْسُفَ وَاَلْقُوْهُ فِيْ
غَيٰبَتِ الْجُبِّ يَلْتَقِطْهُ بَعْضُ السَّيَّارَةِ
اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ۝

అతన్ని ఏదయినా దూర ప్రదేశంలో విసరివేయండి – అలాగయినా మీ నాన్న శ్రద్ధాసక్తులు మీ వైపునకు మళ్లవచ్చు. ఆ తరువాత మీరు సజ్జనులుగా రాణించాలి.' 10. వారిలో చెప్పేవాడొకడు ఇలా చెప్పాడు: 'యూసుఫ్‌ను చంపకండి. ఒకవేళ మీరు ఏదన్నా చేయాలనే అనుకుంటే, అతన్ని ఏదయినా పాడుబడిన బావిలో పడవెయ్యండి. దారినపోయే బిడారు ఏదయినా అతన్ని తీసుకుపోతుంది.'

---

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) మక్కాలో తన సందేశాన్ని అందజేసే కార్యంలో నిమగ్నులై ఉన్నారు. అబూతాలిబ్, హజ్రత్ ఖదీజాల మరణం తర్వాత మక్కా వారి వ్యతిరేకత తారస్థాయికి చేరింది. ఆ కాలంలోనే కొంతమంది ఆయన్ని (సఅసం) హజ్రత్ యూసుఫ్ గురించి ప్రశ్నించారు. ఎందుకంటే వారు ప్రయాణ సందర్భాలలో దైవప్రవక్త యూసుఫ్ గురించి, యూదుల ద్వారా విని ఉన్నారు. వారు ఈ ప్రశ్న వేయటంలోని ఉద్దేశం ప్రవక్తను ఇరకాటంలో పెట్టటమే. అయితే అల్లాహ్ ఈ ప్రశ్నను ప్రశ్నించేవారిపైనే (హెచ్చరికగా) మళ్ళించాడు. యూసుఫ్ సోదరుల ధోరణికి, మీకూ ఏ మాత్రం వ్యత్యాసం లేదని, యూసుఫ్ సోదరులకు ఎదురయిన పరాభవమే మీకూ ఎదురుకానున్నదని పరోక్షంగా ఈ సూరా ద్వారా హెచ్చరించటం జరిగింది. అలాగే దైవప్రవక్త యూసుఫ్‌కు ఈజిప్టు రాజ్యంలో లభించిన గౌరవోన్నతుల్లాంటివే అంతిమ దైవప్రవక్త (సఅసం)కు లభించనున్నాయని కూడా శుభవార్త ఇవ్వబడింది.

తన పిల్లలలో అందరికన్నా ఎక్కువ సద్గుణ సంపన్నుడు, యోగ్యుడు హజ్రత్ యూసుఫ్ అని తండ్రి యాఖూబ్ బాల్యంలోనే పసిగట్టారు. కాగల ప్రవక్త లక్షణాలు ఆయనకు యూసుఫ్‌లో ప్రస్ఫుటంగా కనిపించాయి. అందుకే ఆయనకు యూసుఫ్ పట్ల అమితమైన శ్రద్ధాసక్తులు ఉండేవి. కాని ఆయన గారి పది మంది కుమారులు విషయాన్ని ప్రాపంచిక దృష్టికోణంతో చూసేవారు. సంఖ్యాపరంగా బలోపేతమైన జట్టుగా ఉన్న మనం మన తండ్రి అవ్యాజానురాగాలకు ఎక్కువ హక్కుదారులం. ఎందుకంటే రేపటి రోజున మన కుటుంబాన్ని ఆదుకోవలసినవారం మనమేనాయె. ఈ విషయాన్ని మన పిచ్చి తండ్రి అర్థం చేసుకోడే! అసూయతో రగిలిపోసాగారు ఈ

పదిమంది సవతి సోదరులు. చివరకు వారు తీర్మానించుకున్నారు – యూసుఫ్‌ను రంగం నుండి తొలగించాలి. అప్పుడే నాన్నగారు మనల్ని పట్టించుకుంటారు.

వారు యూసుఫ్‌కు వ్యతిరేకంగా వ్యూహరచన చేయటానికి కూర్చున్నప్పుడు వారి సోదరుల్లో ఒకడు (యహూద) ఒక ప్రతిపాదన చేశాడు– 'యూసుఫ్‌ను చంపేబదులు అతన్ని ఏదయినా బావిలో పడవేయండి.' ఇది దేవుని తరఫున జరిగిన ఓ ప్రత్యేక ఏర్పాటు. ఏదయినా ఒక వర్గం ఒకానొక దాసునికి వ్యతిరేకంగా అన్యాయంగా విజృంభించినప్పుడు, ఆ వర్గంలో నుండే ఎవరో ఒకరు ముందుకు వచ్చి తన వాళ్ళను మధ్యేమార్గం కొరకు ఒప్పిస్తాడు. ఆ పథకంలోనే ఆ దాసుని ఉజ్వల భవిష్యత్తు దాగి ఉంటుంది. ఇది దేవుని సంవిధానం.

11. వారు తమ తండ్రితో ఇలా అన్నారు: 'నాన్నగారూ! యూసుఫ్ వ్యవహారంలో మీరు మమ్మల్ని బొత్తిగా నమ్మరేమిటి? వాస్తవానికి మేమతని శ్రేయోభిలాషులము. 12. రేపు అతనిని మాతో పాటు పంపించండి. (వనభోజనం) ఆరగిస్తాడు, ఆడుకుంటాడు. అతనిని కనిపెట్టుకుని ఉండే బాధ్యత మాది.' 13. తండ్రి ఇలా అన్నాడు : 'మీరతన్ని తీసుకువెళ్ళటం నన్ను చింతాగ్రస్తుణ్ణి చేస్తుంది. మీరు అతని విషయంలో ఏమరుపాటుకు గురై ఉన్నప్పుడు ఏదయినా తోడేలు వచ్చి, అతన్ని తినేస్తుందేమోనన్న భయం నాకుంది.' 14. వారిలా అన్నారు: మేము ఒక బలవత్తరమయిన జట్టుగా ఉండి కూడా, తోడేలు వచ్చి ఇతన్ని తినేస్తే, ఇక మేము వట్టి దద్దమ్మలమే అవుతాము.'

قَالُوْا يٰۤاَبَانَا مَا لَكَ لَا تَاْمَنَّا عَلٰى
يُوْسُفَ وَ اِنَّا لَهٗ لَنٰصِحُوْنَ ﴿۱۱﴾
اَرْسِلْهُ مَعَنَا غَدًا يَّرْتَعْ وَ يَلْعَبْ وَ
اِنَّا لَهٗ لَحٰفِظُوْنَ ﴿۱۲﴾ قَالَ اِنِّيْ
لَيَحْزُنُنِيْۤ اَنْ تَذْهَبُوْا بِهٖ وَ اَخَافُ اَنْ
يَّاْكُلَهُ الذِّئْبُ وَ اَنْتُمْ عَنْهُ
غٰفِلُوْنَ ﴿۱۳﴾ قَالُوْا لَئِنْ اَكَلَهُ الذِّئْبُ وَ
نَحْنُ عُصْبَةٌ اِنَّاۤ اِذًا لَّخٰسِرُوْنَ ﴿۱۴﴾

---

ఎందుకో హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం) మనసు కీడు శంకించింది. ఇదేదో వన భోజన వ్యవహారం కాదని, యూసుఫ్‌కు వ్యతిరేకంగా ఏదో కుట్ర జరుగుతోందని అనుమానించారాయన. అయితే అల్లాహ్‌కు భయపడే మనిషి

అల్లాహ్‌పై భారం కూడా మోపుతాడు కదా! హ|జ్రత్ యాఖూబ్ తన దూరదృష్టితో పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టినప్పటికీ దేవుని శక్తి ముందు తల ఒగ్గక తప్పదు. ఆయనకు దేవుని ఔన్నత్యంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. అందుకే ఆయన తన ముద్దుల కొడుకు యూసుఫ్‌ను దేవుని భరోసాపై వారికి అప్పగించారు.

ఇదీ దైవానికి భయపడే మానవోత్తముని ముఖ చిత్రం! అదే సమయంలో హ|జ్రత్ యూసుఫ్ గురించి అతని సోదరుల ముఖ చిత్రాన్ని కూడా వీక్షిస్తే, వారిలో దైవభీతి బొత్తిగా కానరాదు. వాళ్ళు ఒక దైవదాసుణ్ణి అన్యాయంగా సర్వనాశనం చేయడానికి సిద్ధమయ్యారు. ఒక్కడైన దైవానికి తప్ప మరెవరికీ నిర్ణయాధికారం లేని లోకంలో తాము నివసిస్తున్నామన్న వాస్తవాన్ని ఆ సమయంలో వారు మరచి పోయారు. వాళ్ళు తమ తియ్యని మాటల ద్వారా తాము యూసుఫ్ శ్రేయోభిలాషులమని నమ్మబలికారు. నిజానికి క్రియాత్మకంగా తనను శ్రేయోభిలాషిగా రుజువు చేసుకున్నవాడే దేవుని దృష్టిలో సిసలయిన శ్రేయోభిలాషి.

15. ఆ విధంగా వారు అతనిని తీసుకు వెళ్ళి, ఒక పాడుబడిన బావిలో పడ వేద్దామని నిర్ణయించుకున్నారు. అప్పుడు మేము యూసుఫ్‌కు 'వహీ' (దివ్యవాణి) పంపాము – 'నీవు వారిని ఈ దుశ్చేష్ట గురించి ఎత్తిచూపే సమయం వస్తుంది. అప్పుడు వారు నిన్ను గుర్తుపట్టరు.' 16. వాళ్లు సాయంత్రం తమ తండ్రి వద్దకు ఏడుస్తూ వచ్చారు. 17.'పితాశ్రీ! మేము పరుగుపోటీలో పడిపోయి, యూసుఫ్‌ను మా సామాను వద్దనే విడిచి పెట్టే శాము. అంతలోనే తోడేలు వచ్చి అతన్ని తినేసింది. మేము నిజం చెప్పినా మీరు మా మాటను నమ్మకపోవచ్చు.' 18. వారు యూసుఫ్ చొక్కాకు బూటకపు రక్తం అంటించి తెచ్చారు. వాళ్ళ తండ్రి ఇలా అన్నాడు : 'లేదు. మీ మనసు ఒక దారుణమయిన విషయాన్ని మీ కోసం

فَلَمَّا ذَهَبُوْا بِهٖ وَ اَجْمَعُوْٓا اَنْ يَّجْعَلُوْهُ
فِيْ غَيٰبَتِ الْجُبِّ ۚ وَ اَوْحَيْنَآ اِلَيْهِ
لَتُنَبِّئَنَّهُمْ بِاَمْرِهِمْ هٰذَا وَ هُمْ لَا
يَشْعُرُوْنَ ﴿١٥﴾ وَ جَآءُوْٓ اَبَاهُمْ عِشَآءً
يَّبْكُوْنَ ﴿١٦﴾ قَالُوْا يٰٓاَبَانَآ اِنَّا ذَهَبْنَا
نَسْتَبِقُ وَ تَرَكْنَا يُوْسُفَ عِنْدَ مَتَاعِنَا
فَاَكَلَهُ الذِّئْبُ ۚ وَمَآ اَنْتَ بِمُؤْمِنٍ لَّنَا
وَ لَوْ كُنَّا صٰدِقِيْنَ ﴿١٧﴾ وَ جَآءُوْ عَلٰى
قَمِيْصِهٖ بِدَمٍ كَذِبٍ ۭ قَالَ بَلْ سَوَّلَتْ
لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ۭ فَصَبْرٌ جَمِيْلٌ ۭ وَ

కల్పించింది. ఇక ఓపిక పట్టడమే ఉత్తమం. మీరు కల్పించే విషయానికి సంబంధించి దైవసహాయాన్నే అర్థిస్తాను.'

ٱللَّهُ ٱلْمُسْتَعَانُ عَلَىٰ مَا تَصِفُونَ ⑱

---

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) యదార్ధగాథ ఇంతకన్నా వివరణగా ఉంది. ఖుర్ఆన్ అసలు ఉద్దేశం హితోపదేశం చేయటమే గనక అది వివరాల్లోకి పోకుండా చాలా క్లుప్తంగా – కాని సమగ్రంగా– విషయాన్ని మనకు అందజేస్తుంది. మనకు గుణపాఠం నేర్పే కోణాలను మాత్రమే మన కళ్ళ ముందు చిత్రీకరిస్తుంది. మిగతా విషయాలను చరిత్రకారులకు వదిలేస్తుంది.

చారిత్రక కథనాల ప్రకారం హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) మూడు రోజుల వరకూ పాడుబడిన బావిలోనే ఉన్నారు. ఆ మూడు రోజుల్లో ఆయనకు స్వప్నం ద్వారా బహుశా ఆయన ఉజ్వల భవిష్యత్తు చూపించబడి ఉండవచ్చు.

యూసుఫ్ సోదరులు తమ తమ్ముని పట్ల చేసిన వ్యవహారం దారుణమైంది. కాని అదే సమయంలో యూసుఫ్ రెచ్చిపోకుండా ఆ వ్యవహారాన్ని దైవాధీనం చేశారు. నిర్మానుష్యమైన బావిలో నిశ్శబ్దంగా కూర్చుని దైవసహాయం కోసం ఎదురు చూశారు. మరో వైపు యాఖూబ్ ఉత్తమ సహనం వహిస్తున్నారు. కొన్ని వ్యాఖ్యాన గ్రంథాల ప్రకారం యాఖూబ్ తన కుమారులతో ఇలా అన్నారు: యూసుఫ్‌ను తోడేలు తినేసి ఉంటే అతని చొక్కాను కూడా చించేసి ఉండాల్సింది కదా! (لو اكله السبع لخرق القميص) ఆ తోడేలు కూడా ఎంత సంస్కార వంతమైనది! అది యూసుఫ్‌నయితే లాక్కెళ్ళింది. కాని రక్తసిక్తమయిన అతని చొక్కాను మాత్రం సురక్షితంగా మీకు అప్పగించిందన్నమాట! వాహ్!

19. ఒక బిడారు అటువైపుగా వచ్చింది. వారు నీళ్లు తెచ్చే తమ మనిషిని పంపారు. అతను బావిలో చేద వేయగానే, (యూసుఫ్‌ను చూసి) 'శుభవార్త! ఇందులో ఒక బాలున్నాడ'ని అరిచాడు. వాళ్లు అతనిని వర్తక సామగ్రిగా భావించి, భద్రపరచుకున్నారు. వారు చేసేదంతా దైవానికి ఎరుకే. 20. వాళ్లు అతనిని కొద్దిపాటి మూల్యానికే, కొన్ని దిర్హములకే అమ్మివేశారు. ఈ విష యంలో వారు పెద్దగా ఆసక్తిని కనబరచ లేదు.

وَجَآءَتْ سَيَّارَةٌ فَأَرْسَلُوا۟ وَارِدَهُمْ فَأَدْلَىٰ دَلْوَهُۥ ۖ قَالَ يَٰبُشْرَىٰ هَٰذَا غُلَٰمٌ ۚ وَأَسَرُّوهُ بِضَٰعَةً ۚ وَٱللَّهُ عَلِيمٌۢ بِمَا يَعْمَلُونَ ⑲ وَشَرَوْهُ بِثَمَنٍۭ بَخْسٍ دَرَٰهِمَ مَعْدُودَةٍ وَكَانُوا۟ فِيهِ مِنَ ٱلزَّٰهِدِينَ ⑳

యూసుఫ్‌ను అతని సోదరులు నిర్మానుష్యమైన బావిలో పడవేసి వెళ్ళిన మూడు రోజుల తరువాత మద్‌యన్ నుండి ఈజిప్టు వెళ్ళే ఒక వర్తక బిడారు అటువైపు వచ్చింది. ఆ బిడారుకు చెందిన ఒక వ్యక్తి త్రాగునీటి కోసం బావిలో చేదవేయగానే యూసుఫ్ (అప్పటికి ఆయనకు 16 సంవత్సరాలు) చేదపట్టుకుని బయటకు వచ్చేశారు.

అది బానిసలను, సేవకులను అమ్ముకునే కాలం. ఈజిప్టు మార్కెట్‌కు వెళ్ళి ఆ అబ్బాయిని అమ్మకానికి పెట్టవచ్చని ఆ ప్రయాణీకులు సంతోషించారు. మార్కెట్టుకు చేరుకోగానే వాళ్ళు తమ వర్తక సామగ్రితోపాటు యూసుఫ్‌ను కూడా అమ్మకానికి పెట్టారు. అక్కడ ఒక వ్యక్తి అందమైన ఆ కుర్రాణ్ణి చూసి 20 దిర్హములకు అతన్ని కొనుగోలు చేశాడు.

యూసుఫ్ సోదరులు యూసుఫ్‌ను స్వదేశానికి దూరం చేసి బావిలో పడవేసి వెళ్ళిపోయారు. వర్తకులేమో ఆయన్ని ఒక బానిసగా అమ్మేశారు. ఆ తరువాత ఈజిప్టుకు చెందిన ఒక ఉన్నతాధికారి భార్య (జులైఖా) ఆయన్ని కారాగారంలో నిర్బంధించింది. కాని అల్లాహ్ ఈ గడ్డు దశలన్నింటినీ ఆయన పాలిట అత్యున్నత శిఖరాలను అధిరోహించే సోపానాలుగా మలిచాడు. ఆయన గౌరవోన్నతులను పెంచాడు. అదే మానవ పరిజ్ఞానానికి – దైవ పరిజ్ఞానానికి మధ్యగల వ్యత్యాసం!

21. ఈజిప్టు వాసులలో అతనిని కొనుగోలు చేసిన వ్యక్తి తన భార్యతో, 'ఇతన్ని బాగా చూసుకో. బహుశా ఇతను మనకు ప్రయోజకుడు కావచ్చు. లేదా మనం ఇతన్ని కొడుకుగానయినా చేసుకోవచ్చు' అన్నాడు. ఈ విధంగా మేము యూసుఫ్‌కు ఈ రాజ్యంలో చోటు కల్పించాము – విషయాల లోతుల్లోకి వెళ్ళే విద్యను నేర్పటానికి! తన కార్యాన్ని నెరవేర్చటంలో దేవుడు తిరుగులేనివాడు. కాని చాలామంది (దైవ లీలను) తెలుసుకోలేరు. 22. అతను యుక్త వయస్సుకు చేరుకునేసరికి మేము తనికి నిర్ణయ శక్తినీ, జ్ఞానాన్ని వొసగాము. సదాచరణ చేసే వారికి

وَقَالَ الَّذِي اشْتَرَاهُ مِن مِّصْرَ
لِامْرَأَتِهِ أَكْرِمِي مَثْوَاهُ عَسَىٰ أَن
يَنفَعَنَا أَوْ نَتَّخِذَهُ وَلَدًا ۚ وَكَذَٰلِكَ
مَكَّنَّا لِيُوسُفَ فِي الْأَرْضِ وَلِنُعَلِّمَهُ
مِن تَأْوِيلِ الْأَحَادِيثِ ۚ وَاللَّهُ غَالِبٌ
عَلَىٰ أَمْرِهِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُونَ ﴿٢١﴾ وَلَمَّا بَلَغَ أَشُدَّهُ آتَيْنَاهُ
حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي

మేము ఇలాగే మంచి ప్రతిఫలం ప్రసాదిస్తూ ఉంటాము.

الْمُحْسِنِينَ ﴿٢٢﴾

---

ఉల్లేఖనాల ప్రకారం ఈజిప్టు ప్రభుత్వాధికారి (ఫోతీఫార్) హజ్రత్ యూసుఫ్‌ను కొనుగోలు చేశాడు. నిరాడంబర దుస్తులలో దాగివున్న ఆయనలోని అసాధారణ వ్యక్తిత్వాన్ని అతను ఒక్క చూపులోనే పసిగట్టేశాడు. ఇతను సాధారణ బానిస కాదని, ఇతనొక ఉన్నత వంశానికి చెందిన ఆణిముత్యమని, గత్యంతరం లేని స్థితిలో వర్తక బిడారుకు చేజిక్కాడని, వాళ్ళు డబ్బుకోసం ఇతన్ని అమ్ముకుంటున్నారని గ్రహించాడు ఆ ఈజిప్టు అధికారి. ఆ మాటే తన ఇల్లాలితో కూడా అన్నాడు: ఇతన్ని ఒక బానిస లాగా చూడకు. ఇతను సద్గుణ సంపన్నునిలా ఉన్నాడు. బహుశా ఇతను మాకు తగిన వారసుడు కావచ్చు అన్నాడు. అదీగాక ఫోతీఫార్‌కు పిల్లలు లేరు. అందుకే యూసుఫ్‌ను దత్తత తీసుకుందామనుకున్నాడు.

హజ్రత్ యూసుఫ్ 40 ఏళ్ళ ప్రాయానికి చేరుకున్న తర్వాత దేవుడాయనకు దైవదౌత్యం ప్రసాదించటంతోపాటు, అధికారం కూడా వొసగాడు. ఆయనకు ఈ పురస్కారం ఆయన సదాచరణ మూలంగానే లభించింది. దైవ కానుకల ద్వారం ఎల్లప్పుడూ సదాచర సంపన్నుల కోసమే తెరచుకుని ఉంటుంది.

23. యూసుఫ్ ఏ స్త్రీ ఇంట ఉండేవాడో, ఆమె అతనిని కవ్వించటం మొదలెట్టింది. ఒకనాడు ఆమె తలుపులు మూసేసి, 'రా ... రా' అంటూ అతన్ని వివశుణ్ణి చేయజూసింది. యూసుఫ్ ఇలా అన్నాడు : 'దేవుని శరణు! ఆయన నా ప్రభువు. ఆయన నన్ను మంచి స్థితిలో ఉంచాడు. నిశ్చయంగా దుర్మార్గులు ఎన్నటికీ కృత కృత్యులు కాలేరు.' 24. ఆ స్త్రీ అతనిని మోహించింది. అతను కూడా ఆమెకు లొంగిపోయేవాడే – ఆ క్షణంలో అతను తన ప్రభువు నిదర్శనాన్ని చూసి ఉండక పోతే. మేమతని నుండి చెడుగును, నీతి బాహ్యతను దూరం చేయటానికి ఇలా జరిగింది. నిశ్చయంగా అతను మేము ఎన్నుకున్న ప్రత్యేక దాసుల్లోని వాడు.

وَرَاوَدَتْهُ الَّتِي هُوَ فِي بَيْتِهَا عَن نَّفْسِهِ
وَغَلَّقَتِ الْأَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ۚ
قَالَ مَعَاذَ اللَّهِ ۖ إِنَّهُ رَبِّي أَحْسَنَ
مَثْوَايَ ۖ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿٢٣﴾ وَ
لَقَدْ هَمَّتْ بِهِ ۖ وَهَمَّ بِهَا لَوْلَا أَن رَّأَىٰ
بُرْهَانَ رَبِّهِ ۚ كَذَٰلِكَ لِنَصْرِفَ عَنْهُ
السُّوءَ وَالْفَحْشَاءَ ۚ إِنَّهُ مِنْ عِبَادِنَا
الْمُخْلَصِينَ ﴿٢٤﴾

ఈజిప్టు అధికారి భార్య జులైఖా యూసుఫ్‌పై మనసు పారేసుకుంది. అదను చూసి అతన్ని కవ్వించేది. ఆఖరికి ఒకనాడామె గది తలుపులు మూసేసి, అతని వైపు రాసాగింది.

అవివాహితుడైన ఒక యువకుడికి ఇది అగ్ని పరీక్షే. అయితే హ॥జ్రత్ యూసుఫ్ దేవుని రక్షణలో ఉన్నారు. మానవ నైజం వాంఛించే సహజత్వాన్ని (శీలాన్ని) కాపాడు కుంటూ వస్తున్నారు. ఆయనలోని ఈ గుణశీలమే ఆ క్షణంలో ఉపయోగపడింది. సత్యాసత్యాలను, మంచీ చెడులను పరికించే ఈ శక్తి ప్రతి మనిషిలో జన్మతః పొందుపరచబడి ఉంటుంది. అది ప్రతి మలుపులోనూ మనిషిని సావధానపరుస్తూ ఉంటుంది. దీనిని ఖాతరు చేయని వ్యక్తి దైవాన్నే ఖాతరు చేయలేదనాలి. ఇలాంటి వ్యక్తి దైవసహాయానికి దూరమై క్రమక్రమంగా తన సహజత్వాన్ని బలహీన పరచుకుంటాడు. దీనికి భిన్నంగా దేవుని పిలుపు వినగానే దాని ముందు ఆత్మసమర్పణ చేసుకున్న వ్యక్తికి దైవసహాయం అడుగడుగునా అందుతూ ఉంటుంది. అతని శక్తి సామర్థ్యాలను పెంచుతూ ఉంటుంది. అతను మరింత సమధికోత్సాహంతో, ధైర్యంతో చెడులను ప్రతిఘటించగల్గుతాడు.

దైవభీతి మాత్రమే హ॥జ్రత్ యూసుఫ్‌ను చెడు నుండి ఆపింది. కాని ఆ క్షణంలో దైవప్రస్తావన జులైఖాపై ఎలాంటి ప్రభావం చూపలేదు. అది సత్య ప్రకటనా సందర్భం కూడా కాదు, అత్యంత సున్నితమైన పరిస్థితి నుండి మానమర్యాద లను కాపాడుకోవలసిన క్షణాలవి! ఈ పరిస్థితి దృష్ట్యానే ఆయన జులైఖాకు ఆమె భర్త రెఫరెన్సు ఇచ్చారు. చూడమ్మా! నీ భర్త నా యజమాని. ఆయన నన్ను ఎంతో గౌరవంగా తన ఇంట్లో ఉంచాడు. నాకు మేలు చేసిన వానికి ద్రోహం తలపెట్టడమా? ఇది నా వల్ల కాదు అన్నారు.

25. వారిద్దరూ తలుపు వైపు పరుగెత్తారు. ఆ స్త్రీ యూసుఫ్ చొక్కాను వెనుక నుండి చింపివేసింది. వారిద్దరికీ తలుపు వద్ద ఆమె భర్త ఎదురుపడ్డాడు. ఆమె (తన భర్తతో) ఇలా చెప్పింది : 'నీ ఇల్లాలి పట్ల దురుద్దేశం కలవాడిని చెరసాలలో వేయటమో లేదా కఠినంగా శిక్షించటమో తప్ప మరే శిక్ష కాగలదు?'
26. సంజాయిషీగా యూసుఫ్ ఇలా అన్నాడు: 'ఈవిడగారే నన్ను కవ్విం

وَاسْتَبَقَا الْبَابَ وَقَدَّتْ قَمِيصَهُ مِنْ
دُبُرٍ وَّأَلْفَيَا سَيِّدَهَا لَدَا الْبَابِ ۚ قَالَتْ
مَا جَزَآءُ مَنْ أَرَادَ بِأَهْلِكَ سُوْٓءًا إِلَّآ
أَنْ يُّسْجَنَ أَوْ عَذَابٌ أَلِيْمٌ ﴿٢٥﴾ قَالَ
هِيَ رَاوَدَتْنِيْ عَنْ نَّفْسِيْ وَشَهِدَ
شَاهِدٌ مِّنْ أَهْلِهَا ۚ إِنْ كَانَ قَمِيْصُهُ

قُدَّ مِنْ قُبُلٍ فَصَدَقَتْ وَهُوَ مِنَ
الْكٰذِبِيْنَ ﴿٢٦﴾ وَاِنْ كَانَ قَمِيْصُهٗ قُدَّ
مِنْ دُبُرٍ فَكَذَبَتْ وَهُوَ مِنَ
الصّٰدِقِيْنَ ﴿٢٧﴾ فَلَمَّا رَاٰ قَمِيْصَهٗ قُدَّ مِنْ
دُبُرٍ قَالَ اِنَّهٗ مِنْ كَيْدِكُنَّ ۗ اِنَّ
كَيْدَكُنَّ عَظِيْمٌ ﴿٢٨﴾ يُوْسُفُ اَعْرِضْ
عَنْ هٰذَا ۜ وَاسْتَغْفِرِيْ لِذَنْۢبِكِ ۖ
اِنَّكِ كُنْتِ مِنَ الْخٰطِـِٕيْنَ ﴿٢٩﴾

చేందుకు యత్నించింది.' అప్పుడు ఆ స్త్రీ వంశీయుల్లోని ఒక వ్యక్తి సాక్ష్యమిస్తూ, 'ఒకవేళ ఇతని చొక్కా ముందు నుండి చిరిగి ఉంటే స్త్రీ చెప్పేది నిజం, ఇతను అబద్ధం చెబుతున్నాడు. 27. ఒకవేళ ఇతని చొక్కా వెనకాల నుండి చిరిగి ఉంటే స్త్రీ చెప్పేది అబద్ధం, ఇతను చెప్పేది నిజం.' 28. అతని చొక్కా వెనుక నుండి చిరిగి ఉండటాన్ని అజీజ్ గమనించి ఇలా అన్నాడు : 'ఖచ్చితంగా ఇది మీ ఆడవాళ్ళ కుయుక్తే. నిశ్చయంగా మీ కుయుక్తులు మహా ఘోరంగా ఉంటాయి. 29.యూసుఫ్! ఈ విషయాన్ని మన్నించు. ఓ స్త్రీ! నీవు నీ తప్పుకుగాను క్షమాపణ కోరుకో. ముమ్మాటికీ తప్పు నీదే.'

---

హ్రజత్ యూసుఫ్ (అలైహిస్సలాం) తనను కాపాడుకునేందుకు తలుపు వైపు పరుగెత్తారు. జులైఖా కూడా ఆయన వెనకే పరుగెత్తింది. ఆయన చొక్కా వెనుక నుండి పట్టుకుంది. ఆ గుంజులాటలో చొక్కా వెనుక నుండి చిరిగిపోయింది. మొత్తానికి యూసుఫ్ తలుపు తెరుచుకుని బయటపడటంలో సఫలీకృతులయ్యారు. తలుపు బయటే జులైఖా భర్త ఎదురుపడ్డాడు. భర్తను చూడగానే జులైఖా తప్పంతా యూసుఫ్‌పై నెట్టేసింది. ఒక్క నిమిషం ముందు యూసుఫ్‌పై ప్రేమను ఒలకబోసిన ఆ నెరజాణే నిమిషం తరువాత ఆయనపై నిందారోపణ మోపేసింది.

అసలు జరిగిందేమిటో యూసుఫ్ వివరించాడు. కాని తీర్పు ఏ ఆధారంగా ఇచ్చేది? తప్పెవరిదో ఎలా తెలిసేది? జరిగిన దానిని కళ్లారా చూసిన మూడవ వ్యక్తి ఎవరూ లేరు. ఆ సమయంలో ఆమె కుటుంబీకుడయిన ఒక విజ్ఞుడు సమస్యకు పరిష్కారమార్గం సూచించాడు. బహుశా ఆ వ్యక్తి ముందు నుండే పరిస్థితులను గమనిస్తూ ఉండి ఉండవచ్చు! యూసుఫ్ చొక్కా ముందు వైపు నుండి గాకుండా వెనుక వైపు నుండి చినిగి ఉండటం కూడా ఆ వ్యక్తి గమనించాడు. కాని ఆ వ్యక్తి మధ్యవర్తిగా ఉండి ఓ చక్కని పరిష్కార మార్గం సూచించాడు. జరిగిన దానిని కళ్లారా చూసిన వారు లేనప్పుడు అంచనాల ఆధారంగా (Circumstantial evidence) తీర్పు ఇవ్వండి అని చెప్పాడా వ్యక్తి. యూసుఫ్ చొక్కా వెనుక వైపు నుండి చిరిగి ఉండటంతో, ఈ వ్యవహారంలో తప్పంతా జులైఖాదేనని అర్థమైపోయింది.

30. నగర స్త్రీలు పరస్పరం చెప్పుకో
సాగారు: 'అజీజ్ భార్య తన యువ
బానిస వెంటపడింది. ఆమె అతని
ప్రేమలో మరీ పిచ్చిదై పోయింది.
ఏమైనా మా దృష్టిలో ఆమె చేసేది శుద్ధ
తప్పు.' 31.ఆమె వారి టక్కరి మాటలు
విని (తట్టుకోలేక పోయింది), వారిని
పిలువనంపింది. వారి కోసం ఓ సద
నాన్ని ఏర్పాటు చేసింది. వారిలో ప్రతి
ఒక్కరికీ ఒక్కో కత్తి ఇచ్చింది. (సరిగ్గా
వారు పండ్లు కోసుకుంటున్నప్పుడు)
యూసుఫ్‌ను ఉద్దేశించి, 'వారి
ముందుకు రా' అని ఆజ్ఞాపించింది. ఆ
స్త్రీలు అతనిని చూడగానే ఆశ్చర్య చకితు
లయ్యారు. వాళ్లు తమ చేతులను కోసేసు
కున్నారు. 'హాషాలిల్లాహ్! ఇతను మనిషి
కాదు, ఇతనెవరో గొప్ప దైవదూతే' అన
సాగారు. 32. అప్పుడు (అజీజ్ భార్య)
ఇలా చెప్పింది: 'అతనే ఇతను. మీరంతా
నా గురించి ఏవేవో చెప్పుకుంటున్నది
ఇతని గురించే. నేనితన్ని మోహించ
టానికి ప్రయత్నించిన సంగతి నిజమే.
కాని ఇతను తప్పించుకున్నాడు. ఇతను
గనక నేను చెప్పినట్లు నడుచుకోకపోతే,
తప్పకుండా చెరసాల పాలై, అవమాని
తుడవుతాడు.' 33. యూసుఫ్ ఇలా
ప్రార్థించాడు: 'నా ప్రభూ! నాకు ఆ
కారాగారమే మిన్న, వీళ్ళు పిలిచే పాడు

وَ قَالَ نِسْوَةٌ فِي الْمَدِيْنَةِ امْرَاَتُ
الْعَزِيْزِ تُرَاوِدُ فَتٰىهَا عَنْ نَّفْسِهٖ ۚ قَدْ
شَغَفَهَا حُبًّا ۭ اِنَّا لَنَرٰىهَا فِيْ ضَلٰلٍ
مُّبِيْنٍ ﴿٣٠﴾ فَلَمَّا سَمِعَتْ بِمَكْرِهِنَّ
اَرْسَلَتْ اِلَيْهِنَّ وَاَعْتَدَتْ لَهُنَّ مُتَّكَاً
وَّاٰتَتْ كُلَّ وَاحِدَةٍ مِّنْهُنَّ سِكِّيْنًا وَّ
قَالَتِ اخْرُجْ عَلَيْهِنَّ ۚ فَلَمَّا رَاَيْنَهٗ
اَكْبَرْنَهٗ وَ قَطَّعْنَ اَيْدِيَهُنَّ وَقُلْنَ
حَاشَ لِلّٰهِ مَا هٰذَا بَشَرًا ۭ اِنْ هٰذَآ اِلَّا
مَلَكٌ كَرِيْمٌ ﴿٣١﴾ قَالَتْ فَذٰلِكُنَّ الَّذِيْ
لُمْتُنَّنِيْ فِيْهِ ۭ وَلَقَدْ رَاوَدْتُّهٗ عَنْ
نَّفْسِهٖ فَاسْتَعْصَمَ ۭ وَلَىِٕنْ لَّمْ يَفْعَلْ مَآ
اٰمُرُهٗ لَيُسْجَنَنَّ وَ لَيَكُوْنًا مِّنَ
الصّٰغِرِيْنَ ﴿٣٢﴾ قَالَ رَبِّ السِّجْنُ اَحَبُّ
اِلَيَّ مِمَّا يَدْعُوْنَنِيْٓ اِلَيْهِ ۚ وَ اِلَّا
تَصْرِفْ عَنِّيْ كَيْدَهُنَّ اَصْبُ اِلَيْهِنَّ وَ
اَكُنْ مِّنَ الْجٰهِلِيْنَ ﴿٣٣﴾ فَاسْتَجَابَ لَهٗ

رَبُّهُ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ۚ إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٤﴾

పనికి పాల్పడటం కన్నా. నీవు గనక వీళ్ల కుయుక్తులను నా నుండి తొల గించకపోతే, నేను వీళ్ల వలలో చిక్కుకునే ప్రమాదముంది. (అదే జరిగితే) నేను అజ్ఞానుల్లో ఒకడినై పోతాను.' 34. అతని ప్రభువు అతని ప్రార్థనను ఆమో దించాడు. వాళ్ల మాయోపాయాన్ని అతన్నుండి తొలగించాడు. నిశ్చయంగా ఆయన (మొరలను) ఆలకించేవాడు, అన్నీ తెలిసినవాడు.

---

ఈ వ్యవహారంలో ఒకవైపు ఈజిప్టుకు చెందిన కులీన మహిళలుంటే, మరో వైపు హజ్రత్ యూసుఫ్ (అలైహి) ఉన్నారు. మహిళలు ఆయన్ని కేవలం ఒక అందమైన యువకుని రూపంలోనే చూస్తున్నారు. వారిలాగే యూసుఫ్ కూడా ఆ ఆడవాళ్ళను తనకు సుఖం ఇచ్చే సామగ్రిలా చూడగలిగేవారే. కాని ఉద్రేకం కట్టలు త్రెంచుకునే క్షణాల్లో సయితం ఆయన అలా చేయలేదు.

ఈజిప్టు మహిళలు ఆకర్షణీయమైన యూసుఫ్ వ్యక్తిత్వానికి ముగ్ధులైపోయారు. వారెంతగా ఆకర్షితులయ్యారంటే కత్తితో పండ్లు కోసుకోబోయి తమ చేతులనే కోసేసుకున్నారు. కాని యూసుఫ్ ఆ రసవత్తర సన్నివేశంలో కూడా తన మనసును అల్లాహ్ యందే లగ్నం చేసి ఉన్నారు. దేవుని ఔన్నత్యం, ఆయన భక్తి భావన ఆయన్ని ఎంతగా నియంత్రించిందంటే ఆ క్షణంలో మరో విషయమేదీ ఆయన్ని తన వైపునకు లాక్కోలేకపోయింది. ఒక మనిషికి, మరో మనిషికీ మధ్య ఎంత వ్యత్యాసం!?

ثُمَّ بَدَا لَهُم مِّن بَعْدِ مَا رَأَوُا الْآيَاتِ لَيَسْجُنُنَّهُ حَتَّىٰ حِينٍ ﴿٣٥﴾ وَدَخَلَ مَعَهُ السِّجْنَ فَتَيَانِ ۖ قَالَ أَحَدُهُمَا إِنِّي

35. నిదర్శనాలన్నింటినీ చూసిన తర్వాత కొంతకాలం పాటు అతనిని కారా గారంలో ఉంచటమే నయమని వారికి (అధికారులకు) అనిపించింది. 36. కారాగారానికి అతనితో పాటే మరో ఇద్దరు యువకులు కూడా వచ్చారు.

إِنِّيٓ أَرٰىنِيٓ أَعْصِرُ خَمْرًا ۖ وَقَالَ الْاٰخَرُ إِنِّيٓ
أَرٰىنِيٓ أَحْمِلُ فَوْقَ رَأْسِيْ خُبْزًا تَأْكُلُ
الطَّيْرُ مِنْهُ ۗ نَبِّئْنَا بِتَأْوِيْلِهٖ ۖ إِنَّا
نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ﴿٣٦﴾

వారిలో ఒకతను (ఒకనాడు), 'నేను సారాయి పిండుతున్నట్లు కలగన్నాను' అన్నాడు. రెండవ వ్యక్తి, 'నేను నా తలపై రొట్టెలు మోస్తున్నట్లు కలలో చూశాను. వాటిని పక్షులు తింటున్నాయి'. 'మాకు ఈ కలల భావార్థం చెప్పండి. చూస్తుంటే మీరు పుణ్యపురుషునిలా కనిపిస్తున్నార'ని (వారిద్దరూ) అభ్యర్థించారు.

---

ఈజిప్టులోని ఉన్నత వంశీయులైన వనితలు యూసుఫ్‌ను తమ వైపుకు ఆకర్షించడంలో విఫలమవగానే వారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోయారు. మమ్మ్మి కాదన్న నీకు కారాగారమే గతి అన్నారు. వాళ్ళ కామ పిశాచానికి బలైపోవటం కన్నా నాకు ఆ కారాగార జీవితమే మిన్న అని ఆ సజ్జన యువకుడు అనుకున్నాడు. ఆ సమయంలో ఆయన ఒక బానిస మాత్రమే. ప్రాచీన సంప్రదాయం ప్రకారం ఒక బానిస వ్యక్తిని చెరసాల పాల్జేయటానికి న్యాయస్థానంలో విచారణ జరపనవసరం లేదు. బానిస యజమాని ఒక్కడే ఆ నిర్ణయం గైకొనగలడు.

అయితే ఆ కారాగారమే ఆయన కార్యదక్షతకు ఓ గొప్ప క్షేత్రాన్ని ప్రసాదించింది. అప్పటి వరకూ యూసుఫ్ వ్యక్తిత్వం గురించి ఈజిప్టులోని కొద్దిమంది ఉన్నతాధి కారులకు, కొన్ని రాజవంశ కుటుంబాలకు మాత్రమే తెలుసు. కాని ఇప్పుడు ఆయన గొప్పతనం ఈజిప్టు రాజదర్బారు వరకూ మార్మోగిపోయే తరుణం ఆసన్నమయింది.

ఇంతకీ జరిగిందేమిటో చూడండి – ఆయన నిర్బంధించబడిన కారాగారంలో మరో ఇద్దరు నవ యువకులు కూడా ఖైదీలుగా వచ్చారు. వారిరువురూ రాజవంశంతో సంబంధం ఉన్నవారే. వారిద్దరూ కలగన్నారు. ఆ కలల భావార్థం ఏమిటో చెప్పమని యూసుఫ్‌ను అడిగారు. ఆయన వారికి ఆ కలల భావం తెలియజేశారు. ఆ భావార్థం అక్షర సత్యమయింది. వారిద్దరిలో ఒక వ్యక్తి జైలు నుండి విడుదల అయ్యాక మళ్లీ రాజదర్బారులో ఉద్యోగిగా చేరాడు. అతను రాజుగారితో చెప్పాడు– జైల్లో ఓ పుణ్యపురుషుడున్నాడు; విషయాల లోతుల్లోకి వెళ్ళటంలో ఆయన దిట్ట అని. ఈ విధంగా ఆయనకు విధించబడిన జైలు శిక్షే ఆయన పలుకుబడి రాజుదర్బారు వరకు విస్తరించటంలో దోహదపడింది.

37. యూసుఫ్ ఇలా చెప్పాడు : 'ఇక్కడ మీకు ఇవ్వబడే భోజనం రాక ముందే నేను మీకు ఈ కలల నిగూఢార్థం చెబు తాను. ఇది నా ప్రభువు నాకు ప్రసాదించిన జ్ఞాన సంపదలోనిది. వాస్తవానికి నేను నిజ దైవాన్ని విశ్వసించనివారి, పరలోకాన్ని తిరస్కరించేవారి జీవన విధానాన్ని పరిత్యజించాను. 38. నేను నా పెద్దలయిన ఇబ్రాహీమ్, ఇస్హాఖ్, యాఖూబ్‌ల విధానాన్ని అనుసరించాను. అల్లాహ్‌కు సహవర్తులుగా వేటినయినా సరే కల్పించే హక్కు మనకు లేదు. మన పైనా, సమస్త మానవులపైనా గల దైవానుగ్రహమిది. కాని జనులలో చాలామంది కృతజ్ఞులుగా మసలుకోరు. 39. 'ఓ నా కారాగార సహచరులారా! విభిన్న ఆరాధ్య దైవాలు ఉండటం మంచిదా? లేక తిరుగులేని అధికారి అయిన అల్లాహ్ ఒక్కడే ఉండటం మంచిదా (మీరే చెప్పండి)? 40. ఆయనను కాదని మీరు వేటినయితే పూజిస్తున్నారో, అవి కొన్ని పేర్లు తప్ప మరేమీ కావు – అవి కూడా మీరూ, మీ పూర్వీకులు కల్పించుకున్నవే. దేవుడు వాటికి సంబంధించిన ఏ ప్రమాణాన్నీ అవతరింపజేయలేదు. పరిపాలనాధికారం ఒక్క ఆ దైవానికే చెందుతుంది. తనను తప్ప వేరెవరినీ ఆరాధించ

قَالَ لَا يَأْتِيكُمَا طَعَامٌ تُرْزَقٰنِهٖٓ اِلَّا
نَبَّاْتُكُمَا بِتَاْوِيْلِهٖ قَبْلَ اَنْ يَّاْتِيَكُمَا ؕ
ذٰلِكُمَا مِمَّا عَلَّمَنِيْ رَبِّيْ ؕ اِنِّيْ تَرَكْتُ
مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَ هُمْ
بِالْاٰخِرَةِ هُمْ كٰفِرُوْنَ ﴿۳۷﴾ وَاتَّبَعْتُ مِلَّةَ
اٰبَآءِيْٓ اِبْرٰهِيْمَ وَ اِسْحٰقَ وَيَعْقُوْبَ ؕ
مَا كَانَ لَنَآ اَنْ نُّشْرِكَ بِاللّٰهِ مِنْ شَيْءٍ ؕ
ذٰلِكَ مِنْ فَضْلِ اللّٰهِ عَلَيْنَا وَ عَلَى
النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَشْكُرُوْنَ ﴿۳۸﴾ يٰصَاحِبَيِ السِّجْنِ
ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ
الْوَاحِدُ الْقَهَّارُ ﴿۳۹﴾ مَا تَعْبُدُوْنَ مِنْ
دُوْنِهٖٓ اِلَّآ اَسْمَآءً سَمَّيْتُمُوْهَآ اَنْتُمْ وَ
اٰبَآؤُكُمْ مَّآ اَنْزَلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطٰنٍ ؕ
اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ اَمَرَ اَلَّا تَعْبُدُوْٓا
اِلَّآ اِيَّاهُ ؕ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ وَلٰكِنَّ

రాదన్నదే ఆయన ఆదేశం. ఇదే సరయిన, స్థిరమయిన ధర్మం. కాని అనేకులు ఈ విషయాన్ని తెలుసుకోరు.

أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝

---

చెరసాలలోని ఇద్దరు యువకులు తమ కలల భావార్థం తెలుసుకోవటానికి యూసుఫ్ వద్దకు వచ్చారు. వారిద్దరూ ప్రశ్నించిన తీరును బట్టి ఆయన వ్యక్తిత్వానికి వారెంతగానో ప్రభావితులయ్యారని అర్థమవుతుంది. వారికి ఆయన చెప్పేదానిపై నూరుశాతం నమ్మకం ఉంది. హ్రజత్ యూసుఫ్ (అలైహి) లాంటి సద్వర్తనుని, ధర్మపరాయణుని సహచర్యంలో కొంతకాలం గడిపిన తరువాత అటువంటి అభిప్రాయం ఏర్పడటం సహజమే కదా!

ఆ యువకులు ప్రశ్న వేయగానే హ్రజత్ యూసుఫ్ (అలైహిస్సలాం)లోని 'సత్యసందేశహరుడు' మేల్కొన్నాడు. ఈ సువర్ణావకాశాన్ని పురస్కరించుకుని ఆ యువకులిద్దరికీ సత్యధర్మం అందజేయాలన్న కాంక్ష ఆయనలో తీవ్రంగా కలిగింది. కాబట్టి కలల భావార్థం చెప్పక ముందే వారికి సత్యధర్మ సందేశం అందజేయాలి. కలల సారాంశం తెలుసుకున్న మీదట అయితే వారు తన సందేశం శ్రద్ధగా ఆలకించకపోవచ్చు. అందుకే కలల భావార్థాన్ని కొన్ని క్షణాలపాటు వాయిదావేసి, దేవుని ఏకత్వం గురించి క్లుప్తంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా సంబోధితుల మనోభావాలను అధ్యయనం చేస్తూ సందర్భోచితంగా, సహేతుకంగా మాట్లాడారు.

41. నా చెరసాల సహవాసులారా! మీలోని ఒకడు తన దొరగారికి (చక్రవర్తికి) సారా త్రాగిస్తాడు. మరొకరికి శిలువ వేయబడుతుంది. తరువాత పక్షులు అతని తలను పొడిచి తింటాయి. మీరు అడిగిన వ్యవహారంపై తీర్పు ఇదే.'
42. వారిరువురిలో విముక్తి పొందుతాడని భావించిన వ్యక్తినుద్దేశించి యూసుఫ్, 'నీ దొరగారి వద్ద నా గురించి ప్రస్తావించు' అన్నాడు. కాని

يٰصَاحِبَيِ السِّجْنِ اَمَّآ اَحَدُكُمَا فَيَسْقِيْ
رَبَّهٗ خَمْرًا ۚ وَاَمَّا الْاٰخَرُ فَيُصْلَبُ
فَتَاْكُلُ الطَّيْرُ مِنْ رَّاْسِهٖ ۭ قُضِيَ
الْاَمْرُ الَّذِيْ فِيْهِ تَسْتَفْتِيٰنِ ۝ وَقَالَ
لِلَّذِيْ ظَنَّ اَنَّهٗ نَاجٍ مِّنْهُمَا اذْكُرْنِيْ
عِنْدَ رَبِّكَ ۡ فَاَنْسٰىهُ الشَّيْطٰنُ ذِكْرَ

ع رَبِّهٖ فَلَبِثَ فِي السِّجْنِ بِضْعَ سِنِينَ ﴿٤٢﴾

షైతాన్ అతన్ని తన దొరగారి సమక్షంలో ప్రస్తావన తీసుకురాకుండా మరుపునకు లోనుచేశాడు. అందువల్ల అతను ఏండ్ల తరబడి కారాగారంలోనే ఉండి పోయాడు.

---

చెరసాలకు వచ్చిన ఆ ఇద్దరు యువకులు ఈజిప్టు చక్రవర్తి (రయ్యాన్ బిన్ వలీద్) ఆంతరంగిక సేవకులు. వారిరువురూ చక్రవర్తికి విషాహారం ఇవ్వటానికి ప్రయత్నించారన్న ఆరోపణపై జైలుకు పంపబడ్డారు. వారిద్దరిలో ఒకడు చక్రవర్తికి సారాయి త్రాపేవాడు. విచారణలో అతను నిర్దోషి అని తేలింది. అందువల్ల అతను జైలు నుండి విడుదలై మళ్ళీ రాజుగారికి సారాయి త్రాపే సేవలో నియుక్తుడయ్యాడు. అంటే జైలులో అతను కన్న కల నిజమయింది. మరో వ్యక్తి దోషి అని తేలింది. అతనికి శిలువ ఎక్కించి అలాగే వదలి పెట్టడం జరిగింది – అతని తలను పక్షులు పొడిచి తినాలని, ఆ దృశ్యం ప్రజలకు గుణపాఠం కావాలని అలా చేయబడింది.

ఈ విధంగా హజ్రత్ యూసుఫ్ (అలైహి) విశదీకరించిన ఆ రెండు కలల భావార్థం నిజమని రుజువయ్యింది. కాని జైలు నుంచి విడుదలైన వ్యక్తి రాజుగారి ముందు యూసుఫ్ ప్రస్తావన తీసుకురాకుండా షైతాన్ మరుపునకు గురిచేశాడు. రాజుగారికి కల వచ్చినప్పుడు, ఆ కల భావార్థం ఏమిటని అతను తన సభికులను అడిగినప్పుడు ఆ సంగతి అతనికి జ్ఞాపకం వచ్చింది.

وَقَالَ الْمَلِكُ إِنِّي أَرَىٰ سَبْعَ بَقَرَاتٍ
سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعَ
سُنبُلَاتٍ خُضْرٍ وَأُخَرَ يَابِسَاتٍ ۖ يَا أَيُّهَا
الْمَلَأُ أَفْتُونِي فِي رُؤْيَايَ إِن كُنتُمْ
لِلرُّؤْيَا تَعْبُرُونَ ﴿٤٣﴾ قَالُوا أَضْغَاثُ
أَحْلَامٍ ۖ وَمَا نَحْنُ بِتَأْوِيلِ الْأَحْلَامِ

43. చక్రవర్తి ఇలా చెప్పాడు : 'నేనొక కల గన్నాను. ఏడు బలిసిన ఆవులున్నాయి. వాటిని ఏడు బక్కచిక్కిన ఆవులు తినివేస్తున్నాయి. ఏడు ధాన్యపు వెన్నులు పచ్చగా ఉండగా, మరో ఏడు ధాన్యపు వెన్నులు ఎండిపోయాయి. సభాసదులారా! మీరు కలల భావా న్వయం తెలిసిన వారయితే, నేను కన్న కలకు భావార్థం ఏమిటో చెప్పండి!' 44. 'ఇది ఊహాత్మకమయిన కల మాత్రమే.

بِعٰلِمِينَ ﴿٤٤﴾ وَقَالَ الَّذِي نَجَا مِنْهُمَا وَادَّكَرَ بَعْدَ أُمَّةٍ أَنَا أُنَبِّئُكُمْ بِتَأْوِيلِهِ فَأَرْسِلُونِ ﴿٤٥﴾

ఇలాంటి కలల భావార్థం మాకు తెలియదు’ అని వారన్నారు. 45. అప్పుడు ఆ ఇద్దరు ఖైదీలలో (జైలు) నుండి విడుదల అయిన వ్యక్తికి, సుదీర్ఘకాలం తర్వాత (యూసుఫ్‌ విషయం) గుర్తుకు వచ్చింది. వెంటనే అతనిలా అన్నాడు : ‘నేను మీకు దీని భావార్థం తెలుపుతాను. కాస్త నన్ను (యూసుఫ్‌ వద్దకు) వెళ్ళనివ్వండి.’

---

ఈజిప్టు చక్రవర్తి బహు దైవారాధకుడు, మద్యపాన ప్రియుడు అయినప్పటికీ దేవుని తరఫున అతనికి దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఓ నిజమయిన కల చూపించటం జరిగింది. దీనినిబట్టి దేవుడు సత్యసందేశహరులకు ఏ ఏ రీతిలో సహాయపడతాడో విదితమవుతోంది. వాటిలో ఒకటేమంటే; అవతలి వ్యక్తికి మింగుడు పడని ఒక కల చూపాలి. ఆ కల భావార్థం కోసం అతను సందేశహరుని వద్దకు రావాలి. ఆ కల భావాన్వయం గురించి తెలుసుకుని సత్యసందేశహరుని ఔన్నత్యాన్ని అతను గుర్తించాలి. అతని పట్ల ఆ వ్యక్తి హృదయంలో మృదుత్వం జనించాలి. తద్వారా సత్యసందేశహరుని కొరకు ఆ రాజ్యంలో కొంగ్రొత్త మార్గాలు తెరచుకోవాలి.

చక్రవర్తి కలగన్నాడని తెలిసినప్పుడు, సారా త్రాగించే వ్యక్తి మస్తిష్కంలో చెరసాల సంఘటన తళుక్కున మెరిసింది. అతను చక్రవర్తి ముందు హజ్రత్‌ యూసుఫ్‌ గురించి ప్రస్తావించాడు. గతంలో ఇద్దరు ఖైదీలు కన్న కలలకు యూసుఫ్‌ చెప్పిన భావాన్వయం ఖచ్చితంగా నిజమయిందని కూడా తన స్వానుభవం చెప్పుకున్నాడు. తరువాత అతను చక్రవర్తి ఆనతితో జైలుకు వచ్చి, చక్రవర్తి కన్న కలకు భావార్థం ఏమిటో చెప్పమని కోరాడు.

హజ్రత్‌ యూసుఫ్‌లోని సామర్థ్యంతోపాటు ఆయన మంచితనం బహిర్గతమయ్యే సమయమిది! దీనిద్వారానే ఆయన జైలు నుండి విడుదలయ్యేందుకు మార్గం సుగమం అయ్యింది. దేవుడే గనక తలచుకుంటే ఇన్నాళ్ళ వరకు యూసుఫ్‌ను జైలులో ఉంచేవాడేకాడు. రాజుగారి సేవలో ఉన్న ఆ వ్యక్తి ఇన్నాళ్ళపాటు మరుపుకు

లోనవటంలో కూడా పరమార్థం ఉంది. అసలు విషయం ఏమిటంటే దేవుని ప్రతి పని నిర్ధారిత సమయంలో జరుగుతుంది. సమయానికి ముందు ఏ పనినయినా చేయటం దైవ విధానం కాదు.

يُوسُفُ أَيُّهَا الصِّدِّيقُ أَفْتِنَا فِي سَبْعِ
بَقَرَاتٍ سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَّ
سَبْعِ سُنْبُلَاتٍ خُضْرٍ وَّأُخَرَ يَابِسَاتٍ
لَّعَلِّي أَرْجِعُ إِلَى النَّاسِ لَعَلَّهُمْ
يَعْلَمُونَ ﴿٤٦﴾ قَالَ تَزْرَعُونَ سَبْعَ
سِنِينَ دَأَبًا فَمَا حَصَدْتُّمْ فَذَرُوهُ فِي
سُنْبُلِهِ إِلَّا قَلِيلًا مِّمَّا تَأْكُلُونَ ﴿٤٧﴾ ثُمَّ
يَأْتِي مِنْ بَعْدِ ذَٰلِكَ سَبْعٌ شِدَادٌ يَّأْكُلْنَ
مَا قَدَّمْتُمْ لَهُنَّ إِلَّا قَلِيلًا مِّمَّا
تُحْصِنُونَ ﴿٤٨﴾ ثُمَّ يَأْتِي مِنْ بَعْدِ ذَٰلِكَ
عَامٌ فِيهِ يُغَاثُ النَّاسُ وَفِيهِ
يَعْصِرُونَ ﴿٤٩﴾

46. 'యూసుఫ్, సత్యసంధుడా! కాస్త నాకు ఈ స్వప్న సారాంశం వివరించవా! ఏడు బలిసిన ఆవులున్నాయి. వాటిని ఏడు బక్కచిక్కిన ఆవులు భక్షిస్తున్నాయి. ఏడు ధాన్యపు వెన్నులు పచ్చగా ఉంటే, మరో ఏడు ఎండిపోయి ఉన్నాయి. (నీవు గనక దీని అన్వయం తెలిపితే) నేను వారి వద్దకు వెళతాను – తద్వారా వారు విషయం తెలుసుకుంటారు' అని విన్నవించుకున్నాడు. 47. యూసుఫ్ వివరించాడు : 'మీరు ఏడేండ్లపాటు నిరాఘాటంగా సేద్యం చేస్తారు. పంట కోసిన పిదప మీరు తినటానికి అవసర మయిన కొంత ధాన్యం తీసుకుని, మిగిలినదంతా కంకుల సమేతంగా భద్రపరచండి. 48. ఆ తర్వాతి ఏడేండ్లు మహా గడ్డుగా ఉంటాయి. ఆ దుర్భిక్ష సమయంలో మీరు ఇప్పుడు నిల్వచేసు కున్న ధాన్యాన్నంతా తినేస్తారు. కొద్దో గొప్పో మిగిలినా అది మీరు భద్రపరచు కున్నదే అయి ఉంటుంది. 49. అటు పిమ్మట ఒక సంవత్సరం వస్తుంది–ఆ ఏడు ప్రజల కొరకు వర్షాలు పుష్కలంగా కురుస్తాయి. అప్పుడు వారు (ద్రాక్ష) రసం పిండుతారు.

హజ్రత్ యూసుఫ్ (అలైహి) చక్రవర్తి కన్న కలకు చెప్పిన భావాన్వయం ఇది : ఏడు బలిసిన ఆవులు, ఏడు పచ్చని ధాన్యపు వెన్నులు అంటే పాడిపంటలు పొంగి పొరలే ఏడు సంవత్సరాలు. ఈ ఏడు సంవత్సరాలలో పంటలు విరగ పండుతాయి. మంచి దిగుబడులు వస్తాయి. పశుసంపద, వృక్ష సంపద బాగా పెరుగుతుంది. ఆ తరువాతి ఏడు సంవత్సరాలలో కరువు కాటకాలు ఏర్పడతాయి. మీరు భద్రపరచుకున్న ఆహార నిల్వలన్నీ ఈ ఏడేళ్ళలో తినేస్తారు. కొద్దోగొప్పో మిగిలినా విత్తనాలకోసం సరిపడా ఆహార ధాన్యాలే ఉంటాయి. ఈ తరువాతి ఏడు సంవత్సరాలు బక్కచిక్కిన ఆవులకు, ఎండిపోయిన వెన్నులకు చిహ్నాలు. అవి ఈ మొదటి ఏడేండ్ల అభివృద్ధిని స్వాహా చేస్తాయి.

ఆ తరువాత హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) ఈ సంక్షోభం నుండి గట్టెక్కే మార్గం కూడా చూపెట్టారు. మొదటి ఏడేండ్లలో మీరు పండించిన ఆహార ధాన్యాలను చాలా పొదుపుగా వాడుకుని, మిగిలినవన్నీ భద్రపరచండి. ఆహార ధాన్యాలు పురుగులను, కీటకాలను ఆశించకుండా ఉండేందుకు వాటిని కంకుల సమేతంగా నిల్వచేయండి. ఈ ఆహార నిల్వలు మీకు తరువాతి ఏడేండ్లలో పనికి వస్తాయి. ఈ కరువు కాటకాల వ్యవధి ముగిసిన పిదప మళ్ళీ వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, వ్యవసాయోత్పత్తులు విరివిగా లభ్యమవుతాయని కూడా ఆయన శుభవార్త వినిపించారు.

దేవుడు చక్రవర్తికి ఒక విచిత్ర కలను చూపించి, యూసుఫ్ (అ) ద్వారా ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనే ఉపాయం చూపించాడు. ఆ విధంగా ఈజిప్టు పరిపాలనా వ్యవస్థలో ఆయనకు అత్యంత కీలకమయిన స్థానం లభించే అవకాశం కూడా కల్పించాడు.

---

50. 'అతనిని నా వద్దకు తీసుకు రండి' అని చక్రవర్తి ఆదేశించాడు. రాజదూత యూసుఫ్ వద్దకు వచ్చినపుడు అతనిలా అన్నాడు : 'నువ్వు నీ దొరగారి వద్దకే తిరిగి వెళ్లు. తమ చేతులు కోసుకున్న వనితల వ్యవహారం గురించి విచారించ

وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ ۖ فَلَمَّا جَاءَهُ
الرَّسُولُ قَالَ ارْجِعْ إِلَىٰ رَبِّكَ فَاسْأَلْهُ
مَا بَالُ النِّسْوَةِ اللَّاتِي قَطَّعْنَ
أَيْدِيَهُنَّ ۚ إِنَّ رَبِّي بِكَيْدِهِنَّ

عَلِيمٌ ﴿٥٠﴾ قَالَ مَا خَطْبُكُنَّ إِذْ رَاوَدتُّنَّ
يُوسُفَ عَن نَّفْسِهِ ۚ قُلْنَ حَاشَ لِلَّهِ مَا
عَلِمْنَا عَلَيْهِ مِن سُوءٍ ۚ قَالَتِ امْرَأَتُ
الْعَزِيزِ الْآنَ حَصْحَصَ الْحَقُّ أَنَا
رَاوَدتُّهُ عَن نَّفْسِهِ وَإِنَّهُ لَمِنَ
الصَّادِقِينَ ﴿٥١﴾

మని చెప్పు. నిశ్చయంగా నా ప్రభువుకు వారి కుయుక్తుల గురించి బాగా తెలుసు.' 51. చక్రవర్తి వారిని (ఆ స్త్రీలను) విచారిస్తూ, 'మీరు యూసుఫ్‌ను కవ్వించటానికి ప్రయత్నించినపుడు అసలేం జరిగింది?' అని అడగ్గా, దానికి వారంతా, 'హాషాలిల్లాహ్! మేమతనిలో ఏ దోషాన్నీ చూడలేదు' అన్నారు. అజీజు భార్య ఇలా అంది: 'ఇప్పుడు నిజం బయటపడింది. అతన్ని వివశుడ్ని చేయ టానికి యత్నించింది నేనే. నిశ్చయంగా అతను సత్యవంతుడు.'

---

కారాగారం నుండి బయటికి వచ్చి యూసుఫ్ రాజ్యాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించవలసిన తరుణం ఆసన్నమయింది. అందుకే ఆయన వ్యక్తిత్వం జాతీయస్థాయిలో నిష్కళంకమయిన వ్యక్తిత్వం అయి ఉండాలి. రాజుగారి కలతో యుద్ధ ప్రాతిపదికపై ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. రాజుగారు దేశంలోని మేధావులను, ఆలోచనా పరులను తన దర్బారులో సమావేశ పరచి తాను కన్న కల గురించి చెప్పాడు. దానికి భావార్థం చెప్పమన్నాడు. కాని అందరూ అశక్తతను వెలిబుచ్చారు. ఆ విధంగా ఆ కల ఈజిప్టులో తీవ్ర సంచలనం సృష్టించింది. కడకు యూసుఫ్ ఆ కలకు భావాన్వయం చేయటంతో రాజుగారు యూసుఫ్ పట్ల అమితాసక్తి కనబరిచాడు. దాంతో హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) దేశ ప్రజలందరి దృష్టికి వచ్చేశారు.

రాజుగారు యూసుఫ్ విజ్ఞప్తిని విని, సంబంధిత మహిళలను పిలిచి విచారణ జరపగా, వారంతా ముక్త కంఠంతో హజ్రత్ యూసుఫ్ నిర్దోషిత్వాన్ని గురించి సాక్ష్యమిచ్చారు. ఈజిప్టు అధికారి భార్య (జులైఖా) అయితే సత్యాన్ని ఒప్పుకోవటంలో మరింత ముందంజవేసింది. "నిజం ఎట్టకేలకు బయటపడింది. యదార్థానికి

తప్పంతా నాదే. ఇందులో యూసుఫ్ తప్పేమీ లేదు” అని చాలా స్పష్టంగా ప్రకటించిందామె. అజీజె మిసర్ (ఈజిప్టు అధికారి) భార్య చేసిన ఈ సత్య ప్రకటన ఎంత గొప్పదంటే, ఈ సంఘటన తర్వాత దేవుడామెకు విశ్వాస (ఈమాన్) సౌభాగ్యం ప్రసాదించినా ఆశ్చర్యం లేదు.

52. (యూసుఫ్ ఇలా అన్నాడు) ‘నేనిలా విచారణ జరపమని ఎందుకన్నానంటే; (అజీజ్) పరోక్షంలో నేను ఎలాంటి నమ్మకద్రోహానికి పాల్పడలేదన్న సంగతి తెలిసిరావాలి. నిశ్చయంగా దేవుడు స్వామి ద్రోహం తలపెట్టేవారి ఎత్తుగడలను సాగనీయడు.

ذٰلِكَ لِيَعْلَمَ اَنِّيْ لَمْ اَخُنْهُ بِالْغَيْبِ وَ اَنَّ اللّٰهَ لَا يَهْدِيْ كَيْدَ الْخَآئِنِيْنَ ۝٥٢

---

రాజుగారు హజ్రత్ యూసుఫ్‌ను పిలువనంపగానే ఆయన జైలు నుండి బయటికి రాలేదు. ముందు నన్ను ఏ నేరంపై నిర్బంధించారో, ఆ విషయంలోని నిజానిజాలేమిటో విచారణ జరిపించండి అని ఆయన కోరారు. దేవుని దృష్టిలో ఆయన నిర్దోషియే. కాని అసలు విషయం ఏమిటంటే ప్రజా బాహుళ్యం మధ్యన ఉండి దైవసందేశహరునిగా తన బాధ్యతలను నిర్వర్తించవలసి ఉంది. అంటే దేవుడు తనకు అప్పగించిన మార్గదర్శకత్వ అమానతును ప్రజలకు అప్పగించవలసి ఉంది. కాని ఆయనపై ఒక నిందారోపణ ఉంది. అదీ మామూలు నింద కాదు, తనకు ఆశ్రయం కల్పించిన యజమానికే ద్రోహం తలపెట్టాడన్న ఆరోపణ అది! ఇది చాలా సున్నితమైన విషయం. తాను ప్రజల ముందుకు రాక ముందే తనపై ఉన్న ఈ నింద అసత్యమని తేలాలి. ఎందుకంటే మానవుల విషయంలోనే నిజాయితీ పరుడు కాని వ్యక్తి దేవుని విషయంలో మాత్రం నిజాయితీ పరుడై ఉంటాడా? అని ప్రజలు అనుమానిస్తారు.

وَمَآ أُبَرِّئُ نَفْسِىٓ ۚ إِنَّ ٱلنَّفْسَ
لَأَمَّارَةٌۢ بِٱلسُّوٓءِ إِلَّا مَا رَحِمَ رَبِّىٓ ۚ
إِنَّ رَبِّى غَفُورٌ رَّحِيمٌ ﴿٥٣﴾

◆ 53. నేను నా మనసు పవిత్రతను గురించి చాటు కోవటం లేదు. మనసైతే చెడులు చేయమనే ప్రేరేపిస్తూ ఉంటుంది. నా ప్రభువు కరుణించిన వారు మాత్రమే దీని నుండి సురక్షితంగా ఉండగలుగుతారు. నిశ్చయంగా నా ప్రభువు క్షమించేవాడు, కరుణించేవాడు.'

---

విశ్వాసి ఒకే సమయంలో రెండు వస్తువుల మధ్యన ఉంటాడు. అంటే మానవునికి– దైవానికి మధ్యన. ఒక్కోసారి మనుషుల గురించి ఏదన్నా విషయంలో వివరణ యివ్వవలసి వచ్చినప్పుడు, అతను చెప్పే ఒక మాట కరకుగా అనిపించవచ్చు లేదా ఆరోపించే విధంగా ఉండవచ్చు. కాని ఆ సమయంలో కూడా అతని మనసులో అణకువ భావం ఉంటుంది. ఎందుకంటే అతను తనను దేవునితో పోల్చుకుని చూసుకున్నప్పుడు, దేవుని ముందు ఎంతో అశక్తుడుగా కనిపిస్తాడు. దైవభావన మనిషిని అనుక్షణం నియంత్రణలో ఉంచుతుంది. దైవప్రవక్త హ్జ్రత్ యూసుఫ్ గారి ఈ పలుకు (నేను నా మనసు పవిత్రతను గురించి చాటుకోవటం లేదు అనే పలుకు) ఒక విశ్వాసిలోని రెండు పార్శ్వాలనూ ప్రతిబింబిస్తుంది.

وَقَالَ ٱلْمَلِكُ ٱئْتُونِى بِهِۦٓ أَسْتَخْلِصْهُ
لِنَفْسِى ۖ فَلَمَّا كَلَّمَهُۥ قَالَ إِنَّكَ ٱلْيَوْمَ
لَدَيْنَا مَكِينٌ أَمِينٌ ﴿٥٤﴾ قَالَ ٱجْعَلْنِى
عَلَىٰ خَزَآئِنِ ٱلْأَرْضِ ۖ إِنِّى حَفِيظٌ
عَلِيمٌ ﴿٥٥﴾ وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِى
ٱلْأَرْضِ ۚ يَتَبَوَّأُ مِنْهَا حَيْثُ يَشَآءُ ۚ
نُصِيبُ بِرَحْمَتِنَا مَن نَّشَآءُ ۖ وَلَا نُضِيعُ

54. చక్రవర్తి ఇలా చెప్పాడు : 'అతనిని నా దగ్గరకు తీసుకు రండి. నేనతనిని నా ఆంతరంగిక సలహాదారుగా నియమించుకుంటాను.' యూసుఫ్ అతనితో సంప్రదింపులు జరిపిన పిమ్మట చక్రవర్తి ఇలా చెప్పాడు : 'ఈ రోజు నుండి మీరు మా వద్ద ఆదరణీయులుగా, ఆంతరంగిక కార్యదర్శిగా ఉంటారు.' 55. యూసుఫ్ ఇలా అన్నాడు : 'నన్ను ఈ రాజ్యంలోని ఒనరులపై పర్యవేక్షకునిగా నియమించండి. నేను వాటిని కనిపెట్టుకుని ఉంటాను. ఆ పరిజ్ఞానం నాకుంది.' 56. ఈ విధంగా మేము యూసుఫ్‌కు రాజ్యంలో అధికారం ప్రసాదించాము.

أَجْرَ الْمُحْسِنِينَ ﴿٥٦﴾ وَلَأَجْرُ الْآخِرَةِ
خَيْرٌ لِّلَّذِينَ آمَنُوا وَكَانُوا يَتَّقُونَ ﴿٥٧﴾ ع

రాజ్యంలో తాను కోరిన చోట ఉండే సౌకర్యం కల్పించాము. ఈ విధంగా మేము కోరిన వారికి మా కారుణ్య భాగ్యం ఇస్తాము. సజ్జనుల ప్రతిఫలాన్ని మేము వృధా చేయము. 57. విశ్వసించి, భయభక్తుల వైఖరిని అవలంబించిన వారికి లభించే పరలోక ప్రతిఫలం ఇంతకన్నా శ్రేష్ఠమైనది.

"నన్ను ఈ రాజ్యంలోని ఒనరులపై పర్యవేక్షకులుగా నియమించండి." ఇక్కడ ఒనరులు (ఖజానాలు) అంటే భావం ఆహార గిడ్డంగులు అన్నమాట! హజ్రత్ యూసుఫ్ (అలై) ఈజిప్టు చక్రవర్తితో సంప్రతింపులు జరిపిన మీదట, చక్రవర్తి ఉత్సుకతను గమనించి, పౌర సరఫరాల వ్యవస్థను క్రమబద్ధీకరించే, ఆహార ధాన్యాలను నిల్వచేసి ఉంచే పోర్టు ఫోలియోపై తనను నియమించమని కోరారు. ఎందుకంటే రాజ్యం మొత్తంలో మొదటి ఏడు సంవత్సరాలలో రైతులు పండించే పంటల్లోని మిగులు ధాన్యాలను రానున్న గడ్డుకాలం కొరకు ఎక్కడికక్కడే భద్రపరచి ఉంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఈజిప్టు చక్రవర్తి బహుదైవారాధకుడు. 76వ సూక్తిని బట్టి హజ్రత్ యూసుఫ్ నియామకం జరిగిన తరువాత పదేళ్ళ వరకు కూడా ఆ రాజు ఆమోదించిన శాసనమే ఆ రాజ్యంలో నడిచేది. దైవప్రవక్త గారి ఈ ఉదాహరణ ద్వారా స్పష్టమయ్యే ఒక ముఖ్య విషయమేమిటంటే ముస్లిమేతర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక పదవీబాధ్యతను స్వీకరించటం ఇస్లాంకు విరుద్ధం కాదు. ఈ కారణంగానే పూర్వకాలపు మహనీయ విద్వాంసులు నిరంకుశ చక్రవర్తుల ఆధ్వర్యంలో ఉన్న న్యాయమూర్తి హోదాలను స్వీకరించారు. (తఫ్సీరె నసఫీ)

ఈజిప్టులో పదవీ బాధ్యతలను స్వీకరించటం వెనుక హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) లక్ష్యం ఏమిటి? ఖుర్ఆన్ తెలిపిన దాని ప్రకారం రెండు లక్ష్యాలు ముందుకొస్తాయి. ఒకటి: దైవదాసులను ఓ సుదీర్ఘమయిన దుర్భిక్షం నుండి కాపాడటం. రెండు : తద్వారా బనీ ఇస్రాయీల్‌కు ఈజిప్టులో నివసించే అవకాశాలను సమకూర్చటం.

విశ్వసించి, భయభక్తుల వైఖరిని అవలంబించే వారి కొరకు దేవుడు శాశ్వతమైన స్వర్గసుఖాల వాగ్దానం చేశాడు. ఇలాంటి వారికి ప్రాపంచిక జీవితంలో కూడా దేవుని తోడ్పాటు లభిస్తుంది. కాకపోతే ఒక్క తేడా ఉంది. సత్య ప్రకటనకు సంబంధించినంతవరకు ఆయన తరఫున సద్బుద్ధి అందరికీ సమానంగా వర్తిస్తుంది. కాని ఆచరణాత్మక విషయంలో మాత్రం ఆయన ద్వారా లభించే 'తోడ్పాడు' అందరికీ సమానంగా వర్తించదు. ఆచరణాత్మక సహాయం కొందరికి కొన్ని విధాలుగా అందితే, మరి కొందరికి మరి కొన్ని విధాలుగా అందుతుంది.

58. యూసుఫ్ సోదరులు ఈజిప్టు వచ్చి, అతని ఎదుట హాజరయ్యారు. యూసుఫ్ వాళ్ళను గుర్తుపట్టాడు. కాని వారు యూసుఫ్‌ను గుర్తుపట్టలేదు. 59. అతను వారి సామానును సిద్ధపరచిన తరువాత, '(మరోసారి వచ్చేటప్పుడు) మీ సవతి సోదరుణ్ణి కూడా తీసుకురండి. నేను ఏ విధంగా ధాన్యం (పూర్తిగా) కొలిచి ఇస్తున్నానో, అతిథులకు ఎలా మర్యాద చేస్తున్నానో మీరు చూడటం లేదా? 60. మీరు గనక అతనిని తీసుకు రాకపోతే, నా దగ్గర మీకు ధాన్యం లభించదు. అసలు మీరు నా దగ్గరకు రానవసరం లేదు' అన్నాడు. 61. దానికి వారు, 'ఈ విషయమై మేము అతని తండ్రిని ఒప్పించటానికి కృషి చేస్తాము. ఎలా గయినా మేము ఈ పని చేయాల్సిందే' అన్నారు.

وَجَآءَ إِخْوَةُ يُوسُفَ فَدَخَلُوا عَلَيْهِ
فَعَرَفَهُمْ وَهُمْ لَهُۥ مُنكِرُونَ ﴿٥٨﴾ وَلَمَّا
جَهَّزَهُم بِجَهَازِهِمْ قَالَ ٱئْتُونِى بِأَخٍ
لَّكُم مِّنْ أَبِيكُمْ ۚ أَلَا تَرَوْنَ أَنِّىٓ أُوفِى
ٱلْكَيْلَ وَأَنَا۠ خَيْرُ ٱلْمُنزِلِينَ ﴿٥٩﴾ فَإِن
لَّمْ تَأْتُونِى بِهِۦ فَلَا كَيْلَ لَكُمْ عِندِى وَلَا
تَقْرَبُونِ ﴿٦٠﴾ قَالُوا سَنُرَٰوِدُ عَنْهُ أَبَاهُ
وَإِنَّا لَفَـٰعِلُونَ ﴿٦١﴾

---

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) అధికారం చేపట్టిన మొదటి ఏడు సంవత్సరాలలో పంటలు బాగా పండాయి. ఆయన రాజ్యమంతటా పెద్దపెద్ద

ఆహార గిడ్డంగులు నిర్మించారు. రైతుల నుండి వారి మిగులు ఆహారోత్పత్తులను కొనుగోలు చేసి గోడౌనులలో భద్రపరిచేవారు. ఆ తరువాత కరువు కాటకాలు మొదలైనప్పుడు ఆయన ఆ ఆహార ధాన్యాలను రాజధాని నగరానికి తెప్పించి సముచితమైన ధరకు అమ్మటం మొదలెట్టారు.

ఈ దుర్భిక్షం ఒక్క ఈజిప్టుకే పరిమితం కాలేదు. చుట్టుప్రక్కల దేశాలలో (సిరియా, పాలస్తీనా, తూర్పు జోర్డాన్‌లలో) కూడా కరువు తాండవించింది. ఈజిప్టులో ఆహార ధాన్యాలు తక్కువ ధరకు లభిస్తున్నాయన్న వార్త తెలుసుకుని యూసుఫ్ సోదరులు కూడా ధాన్యం కోసం ఈజిప్టు వచ్చారు. ఇరవై ఏళ్ళ తర్వాత కూడా ఆయన రూపురేఖల్లో వారికి తమ తమ్ముని పోలికలు కనిపించాయి. కాని వారు ఆ విషయాన్ని తమ మస్తిష్కం నుండి తీసేశారు. ఎందుకంటే ఈ విషయం అనూహ్యం అనుకున్నారు. పాడుబడిన బావిలో పడవేసిన వ్యక్తి ఈజిప్టు రాజ్యపీఠాన్ని అలంకరించటమేమిటి? తమ పిచ్చిగాని అనుకున్నారు.

హజ్రత్ యూసుఫ్ తన సోదరులందరికీ ఒక్కొక్కరికి ఒక్కో ఒంటె మోయగలిగేంత ధాన్యం ఇప్పించారు. అది గమనించిన సోదరుల్లో బిన్ యామీన్ పేరు మీద కూడా మరో ఒంటె మోయగలిగేంత ధాన్యం పొందాలన్న ఆశ జనించింది. వారంతా కలిసి ఇలా విన్నవించుకున్నారు: మాకు మరో సోదరుడు (బిన్ యామీన్) కూడా ఉన్నాడు. అతన్ని మా ముసలి తండ్రి అక్కడే ఆపుకున్నాడు. అతని వాటా ధాన్యం కూడా ఇస్తే మీకు రుణపడి ఉంటాము. దానికి యూసుఫ్, ఇక్కడకు రాని వ్యక్తి పేర ధాన్యం కొలవటం మా విధానం కాదు. మీరు మరోసారి వచ్చేటప్పుడు అతన్ని కూడా వెంటబెట్టుకుని రండి. అప్పుడు మీకు అతని వంతు ధాన్యం కూడా కొలవబడుతుంది. నేనెలా ఉదారంగా వ్యవహరిస్తున్నానో మీరు గమనించారు కదా! అయినా అతన్ని ఇక్కడకు తీసుకురావటంలో సందిగ్ధం ఎందుకు? ఏ తమ్ముడి గురించి మీరు అంతగా చెబుతున్నారో అతన్ని ఈసారి అవశ్యంగా తీసుకు రావాలి సుమా! అన్యధా మీకు ధాన్యం కొలవబడదు అన్నారు.

62. యూసుఫ్ తన కార్యకర్తలనుద్దేశ్యించి, 'వాళ్ళ ధనాన్ని వాళ్ల సామాను లోనే పెట్టేయండి. వారు తమ ఇంటికి

وَقَالَ لِفِتْيٰنِهِ اجْعَلُوْا بِضَاعَتَهُمْ فِيْ
رِحَالِهِمْ لَعَلَّهُمْ يَعْرِفُوْنَهَآ إِذَا انْقَلَبُوْٓا

إِلَىٰٓ أَهۡلِهِمۡ لَعَلَّهُمۡ يَرۡجِعُونَ ﴿٦٢﴾ فَلَمَّا
رَجَعُوٓاْ إِلَىٰٓ أَبِيهِمۡ قَالُواْ يَٰٓأَبَانَا مُنِعَ مِنَّا
ٱلۡكَيۡلُ فَأَرۡسِلۡ مَعَنَآ أَخَانَا نَكۡتَلۡ وَ
إِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ﴿٦٣﴾ قَالَ هَلۡ ءَامَنُكُمۡ
عَلَيۡهِ إِلَّا كَمَآ أَمِنتُكُمۡ عَلَىٰٓ أَخِيهِ مِن
قَبۡلُ فَٱللَّهُ خَيۡرٌ حَٰفِظًا وَهُوَ أَرۡحَمُ
ٱلرَّٰحِمِينَ ﴿٦٤﴾

చేరుకున్నప్పుడు దానిని గమనించి, బహుశా మళ్లీ తిరిగి రావచ్చు' అన్నాడు.
63. వారు తమ తండ్రి వద్దకు తిరిగి వచ్చినపుడు, 'నాన్నగారూ! ఇకమీదట మనకు ధాన్యం ఇవ్వటంపై ఆంక్ష విధించబడింది. మేము ధాన్యం తెచ్చుకోవాలంటే మా తమ్ముణ్ణి (బిన్ యామీన్‌ను) మీరు మా వెంట పంపక తప్పదు. అతనికి రక్షకులుగా మేమున్నాము కదా!' అన్నారు. 64. యాఖూబ్ ఇలా చెప్పాడు: 'లోగడ ఇతని సోదరుని వ్యవహారంలో మిమ్మల్ని నమ్మినట్లే ఇతని వ్యవహారంలో కూడా మిమ్మల్ని నమ్మమంటారా? అసలు దేవుడే సర్వోత్తమ రక్షకుడు. ఆయనే అందరినీ మించిన కరుణాకరుడు.'

---

సోదరుల నుండి ధాన్యం వెల తీసుకోవటానికి యూసుఫ్‌కు మనసొప్పలేదు. లేదా ఆర్థిక ఇబ్బంది పెరిగితే వారు రెండవసారి తన వద్దకు రారేమోనని భావించి ఉంటారు. ధాన్యానికి మూల్యంగా వారు ఇచ్చిన సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా వారి సామానులోనే పెట్టేయండి అని యూసుఫ్ తన సిబ్బందికి సూచించారు. ఎందుకంటే వారు తమ ఇంటికి వెళ్ళాక, తమ సొమ్ము తిరిగి ఇవ్వబడిందన్న విషయం గ్రహించి, సంతోషంగా మరోసారి (బిన్ యామీన్‌తో సహా) తన వద్దకు వస్తారని యూసుఫ్ ఆశించారు.

హజ్రత్ యాఖూబ్ ఒక వైపు బిన్ యామీన్ విషయంలో తన కొడుకులను నమ్మలేదు సరికదా అసలు మీకు గానీ, మరొకరికి గానీ ఎలాంటి శక్తిలేదని చెప్పటం గమనార్హం. దేవుడు తలచినదే జరుగుతుంది. కాని జరిగేదేమిటో అది మనిషి చేతనే చేయించటం జరుగుతుంది– చెడ్డవాడు తన చెడుకు ప్రతిఫలం అనుభవించాలని! మంచివాడు తన మంచికిగాను సజ్జనుల జాబితాలో చేర్చబడాలని!!

وَ لَمَّا فَتَحُوْا مَتَاعَهُمْ وَ جَدُوْا
بِضَاعَتَهُمْ رُدَّتْ اِلَيْهِمْ ؕ قَالُوْا يٰۤاَبَانَا
مَا نَبْغِيْ ؕ هٰذِهٖ بِضَاعَتُنَا رُدَّتْ اِلَيْنَا ۚ
وَ نَمِيْرُ اَهْلَنَا وَ نَحْفَظُ اَخَانَا وَ نَزْدَا
دُ كَيْلَ بَعِيْرٍ ؕ ذٰلِكَ كَيْلٌ يَّسِيْرٌ ﴿۶۵﴾
قَالَ لَنْ اُرْسِلَهٗ مَعَكُمْ حَتّٰى تُؤْتُوْنِ
مَوْثِقًا مِّنَ اللّٰهِ لَتَاْتُنَّنِيْ بِهٖۤ اِلَّاۤ اَنْ
يُّحَاطَ بِكُمْ ۚ فَلَمَّاۤ اٰتَوْهُ مَوْثِقَهُمْ قَالَ
اللّٰهُ عَلٰى مَا نَقُوْلُ وَكِيْلٌ ﴿۶۶﴾

65. వారు తమ సామానును విప్పినపుడు, తమ సొమ్ము కూడా వాపసు చేయబడిన సంగతిని గమనించారు. వారిలా అన్నారు : 'నాన్నా! మనకు ఇంకేం కావాలి? మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇచ్చేయబడింది. ఇప్పుడు మళ్లీ వెళ్ళి మన ఇంటివారలకు కావలసిన ఆహార ధాన్యాన్ని తెచ్చుకుంటాం. మా తమ్ముణ్ణి జాగ్రత్తగా చూసుకుంటాం. ఒక ఒంటె బరువు ధాన్యం అదనంగా కూడా తెచ్చుకుంటాం. ఇప్పుడు తెచ్చిన ధాన్యం తక్కువే.' 66. యాఖూబ్ ఇలా అన్నాడు: 'మీరతన్ని సురక్షితంగా నా దగ్గరకు తీసుకువస్తామని దైవసాక్షిగా వాగ్దానం చేయనంతవరకూ నేనితన్ని మీతో పంపను. మీరంతా ముట్టడించబడితే అది వేరే విషయం.' వారంతా తండ్రి సమక్షంలో గట్టిగా మాటిచ్చినపుడు అతనిలా అన్నాడు: 'మనం ఆడిన మాటను దేవుడు కనిపెట్టుకునే ఉన్నాడు.'

---

ఇంటికి తిరిగి వచ్చాక వారు తమ సామానులో తమ సొమ్ము ఉండటం చూసి అమితంగా సంతోషించారు. వారు తమ తండ్రినుద్దేశించి, నాన్నా! తమరు బిన్ యామీన్‌ను మా వెంట తప్పక పంపించాలి. మేమతన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మా వాటా క్రింద వచ్చే ధాన్యంతోపాటు ఇతని వాటా ధాన్యం కూడా తెచ్చుకుంటాము. ఇప్పుడు మేము తెచ్చిన ధాన్యం తక్కువే అన్నారు.

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) విధించిన నియంత్రణ ప్రకారం విదేశాల నుండి వచ్చిన వారికి – ఒక్కొక్కరికి– ఒక ఒంటె మోసేంత ధాన్యం మాత్రమే బహుశా అమ్మబడేది.

67. యాఖూబ్ ఇలా అన్నాడు : 'నా కుమారులారా! మీరంతా ఒకే ముఖ ద్వారం గుండా (ఈజిప్టు నగరంలో) ప్రవేశించకండి. వేర్వేరు ద్వారాల గుండా వెళ్ళండి. నేను మిమ్మల్ని దైవ నిర్ణయం నుండి ఏ విధంగానూ రక్షించలేను. దైవాదేశం మాత్రమే చెల్లుబాటు అవు తుంది. నేను ఆయన్నే నమ్ముకున్నాను. నమ్ముకునే వారంతా ఆయన్నే నమ్ము కోవాలి.' 68. వారు తమ తండ్రి సూచిం చిన విధంగానే (ఈజిప్టు రాజ్యంలో) ప్రవేశించారు. దేవుడు నిర్ణయించిన దాని నుండి అతను వారిని ఏ విధంగానూ రక్షించలేడు. కాకపోతే యాఖూబ్ తన ఆంతర్యంలో రేకెత్తిన ఒక మాటను వ్యక్త పరిచాడంతే. నిశ్చయంగా అతను మేము ప్రసాదించిన జ్ఞానంతో జ్ఞాన సంపన్ను డయ్యాడు. అయితే చాలామంది (ఈ పరమార్థాన్ని) తెలుసుకోరు.

وَقَالَ يٰبَنِيَّ لَا تَدْخُلُوْا مِنْۢ بَابٍ وَّاحِدٍ
وَّادْخُلُوْا مِنْ اَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ؕ وَمَاۤ
اُغْنِيْ عَنْكُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ
الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ
فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ﴿۶۷﴾ وَلَمَّا دَخَلُوْا
مِنْ حَيْثُ اَمَرَهُمْ اَبُوْهُمْ ؕ مَا كَانَ
يُغْنِيْ عَنْهُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ اِلَّا حَاجَةً
فِيْ نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ؕ وَاِنَّهٗ لَذُوْ
عِلْمٍ لِّمَا عَلَّمْنٰهُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُوْنَ ﴿۶۸﴾ ع

---

ఈజిప్టు ప్రాచీన రాజధాని నగరం చుట్టూ ఎత్తయిన గోడలు ఉండేవి. వేర్వేరు దిశలలో నగరానికి ప్రవేశ ద్వారాలు ఉండేవి. మీరంతా ఒకే ద్వారం గుండా కాకుండా వేర్వేరు ద్వారాల గుండా నగరంలో ప్రవేశించండి అని యాఖూబ్ తన కుమారులకు సూచించటంలోని మర్మం వారు ఒకేసారి శత్రువుల వాతన పడరాదన్నదే. (قیل انہ احب ان لا یفطن بھم اعداؤھم فیحتالوا الاھلاکھم، تفسیر النسفی)۔

యూసుఫ్ సోదరులు మరో ప్రాంతం నుండి ఈజిప్టుకు వచ్చారు. వారి వేషధారణ స్థానికుల వేషధారణకు భిన్నంగా ఉంది. వారు తమ వస్త్రధారణ ద్వారాగానీ, వాలకం ద్వారా గానీ ఈజిప్షియన్లకు ఆగంతకులుగా కనిపిస్తారు. అలాంటి పదకొండు మంది ఒకేసారి ఒకే ద్వారం గుండా ప్రవేశిస్తే అక్కడి ప్రజలకు వారిపై అనుమానం

రావచ్చు. అందుకే స్థానిక వ్యక్తులతో అనవసరంగా ఘర్షణపడి అఘాయిత్యాన్ని కొనితెచ్చుకోవటం మంచిది కాదు. అందుకే వేర్వేరు ద్వారాలగుండా ప్రవేశించండి అన్నది యాఖూబ్ (అలైహిస్సలాం) ఉపదేశంలోని ఆంతర్యం అయి ఉండవచ్చు.

విశ్వాసి దృష్టి ఒక వైపున దేవుని సంపూర్ణ శక్తిపై ఉంటుంది. ఈ జగతిలో దైవానికి తప్ప వేరొకరికి ఎలాంటి అధికారం లేదన్న విషయాన్ని అతను గమనిస్తాడు. అలాగే ఈ ప్రపంచం పరీక్షా స్థలమని, ఇక్కడ పరీక్షా పరమార్థం దృష్ట్యా దేవుడు ప్రతి విషయాన్ని కారకాలకు లోబరచి ఉంచాడని కూడా అతనికి తెలుసు. అందుకే హజ్రత్ యాఖూబ్ తన కొడుకులకు ఒక వైపున ప్రాపంచిక ఉపాయాన్ని సూచిస్తూనే, మరో వైపు ఏం జరిగినా దైవాదేశంతోనే జరుగుతుందని ఉపదేశించారు. ఎందుకంటే ఇక్కడ ఒక్కడైన దైవానికి తప్ప ఇతరులెవరికీ ఎలాంటి అధికారం లేదు.

69. వారంతా యూసుఫ్ వద్దకు చేరుకున్నప్పుడు, యూసుఫ్ తన సోదరుణ్ణి (బిన్ యామీన్‌ను) తన దగ్గరే ఉంచుకుని, 'నేను నీ సోదరుణ్ణి. కాబట్టి ఇప్పటి వరకూ వారు చేస్తూ వచ్చిన దానిపై దుఃఖించకు' అన్నాడు. 70. మరి వారి సామానును సిద్ధం చేసిన మీదట, తన సోదరుని సామానులో నీరు త్రాగే గిన్నెను పెట్టించాడు. తరువాత ప్రకటించే వాడొకడు, 'ఓ బిడారు జనులారా! మీరు దొంగలు' అని ప్రకటించాడు. 71. వారు వాళ్ళ వైపు తిరిగి, 'ఇంతకీ మీ వస్తువు ఏమయినా పోయిందా?' అని అడిగారు. 72.'మా రాజ కొలమానం ఒకటి కనిపించటం లేదు. దానిని తెచ్చి ఇచ్చిన వారికి ఒక ఒంటె బరువు ధాన్యం బహుమానంగా లభిస్తుంది. ఆ బాధ్యత నాది' అని ఆ వ్యక్తి చెప్పాడు. 73. సమా

وَلَمَّا دَخَلُوا عَلَىٰ يُوسُفَ آوَىٰ إِلَيْهِ
أَخَاهُ قَالَ إِنِّي أَنَا أَخُوكَ فَلَا تَبْتَئِسْ
بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٦٩﴾ فَلَمَّا جَهَّزَهُمْ
بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِي رَحْلِ
أَخِيهِ ثُمَّ أَذَّنَ مُؤَذِّنٌ أَيَّتُهَا الْعِيرُ
إِنَّكُمْ لَسَارِقُونَ ﴿٧٠﴾ قَالُوا وَأَقْبَلُوا
عَلَيْهِمْ مَاذَا تَفْقِدُونَ ﴿٧١﴾ قَالُوا نَفْقِدُ
صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَاءَ بِهِ حِمْلُ
بَعِيرٍ وَأَنَا بِهِ زَعِيمٌ ﴿٧٢﴾ قَالُوا تَاللَّهِ
لَقَدْ عَلِمْتُمْ مَا جِئْنَا لِنُفْسِدَ فِي
الْأَرْضِ وَمَا كُنَّا سَارِقِينَ ﴿٧٣﴾ قَالُوا
فَمَا جَزَاؤُهُ إِنْ كُنْتُمْ كَاذِبِينَ ﴿٧٤﴾

قَالُوا جَزَاؤُهُ مَن وُجِدَ فِي رَحْلِهِ فَهُوَ
جَزَاؤُهُ ۚ كَذَٰلِكَ نَجْزِي الظَّالِمِينَ ﴿٧٥﴾
فَبَدَأَ بِأَوْعِيَتِهِمْ قَبْلَ وِعَاءِ أَخِيهِ ثُمَّ
اسْتَخْرَجَهَا مِن وِعَاءِ أَخِيهِ ۚ كَذَٰلِكَ
كِدْنَا لِيُوسُفَ ۖ مَا كَانَ لِيَأْخُذَ
أَخَاهُ فِي دِينِ الْمَلِكِ إِلَّا أَن يَشَاءَ
اللَّهُ ۚ نَرْفَعُ دَرَجَاتٍ مَّن نَّشَاءُ ۗ وَ
فَوْقَ كُلِّ ذِي عِلْمٍ عَلِيمٌ ﴿٧٦﴾

ధానంగా వారిలా అన్నారు : 'దైవసాక్షి! మీకు తెలుసు – మేము ఈ రాజ్యంలో అరాచకం సృష్టించటానికి రాలేదు. మేము దొంగలం కూడా కాము.' 74. 'ఒకవేళ మీరు అబద్ధం చెబుతున్నారని రుజువయితే, దొంగతనం చేసిన వాడికి శిక్ష ఏమిటి?' అని (రాజ భటులు) ప్రశ్నించారు. 75. 'ఎవడి సంచిలో ఆ కొలమానం దొరుకుతుందో అతనికే ఆ శిక్ష పడాలి. మేము దుర్మార్గులను ఇలాగే శిక్షిస్తాము' అని వారన్నారు. 76. అప్పుడు అతను తన తమ్ముని సామాను సోదా చేయకముందు, వారి సంచులను సోదా చేయటం మొదలెట్టాడు. ఆఖరికి తన తమ్ముని సామానులో నుండి ఆ కొలమానాన్ని బయటికి తీశాడు. ఈ విధంగా మేము యూసుఫ్‌కు ఉపాయాన్ని సూచించాము. అన్యథా అతను అక్కడి రాజధర్మం (శాసనం) ప్రకారం తన తమ్ముణ్ణి తన వద్ద ఆపుకోలేడు – దైవచిత్తమయితే తప్ప! (ఈ విధంగా) మేము తలచిన వారి అంతస్తులను పెంచుతాము. జ్ఞానులందరినీ మించిన జ్ఞాని ఒకడున్నాడు సుమా!

---

యూసుఫ్ సోదరులు తమ దేశానికి ప్రయాణమవుతున్నప్పుడు యూసుఫ్ ప్రేమ పూర్వకంగా తాను నీరు త్రాగే గిన్నెను (బహుశా అది వెండి గిన్నె అయి ఉండవచ్చు) తన తమ్ముడు బిన్ యామీన్ సామానులో పెట్టారు. ఆ సంగతి బిన్ యామీన్‌కు గానీ, దర్బారులోని సిబ్బందికి గానీ తెలీదు. ఆ తర్వాత దైవవశాత్తు ధాన్యం కొలిచే పాత్ర కూడా (అది కూడా విలువైనదే)ఎక్కడో(Misplace) కనబడకుండా

పోయింది. ఎంత వెతికినా కనబడకపోవటంతో భద్రతా సిబ్బందికి యూసుఫ్ సోదరులపై అనుమానం వచ్చింది. వారు అప్పటికే అక్కడి నుండి బయలుదేరారు. అంతలో ఒక కార్యకర్త కేకేసి వారిని పిలిచాడు. వారి సామాను సోదా చేయక ముందే ప్రశ్నోత్తరాల సందర్భంగా తమ రాజ్యంలో ఇలాంటి దొంగతనం చేసిన వానికి– ఇబ్రాహీమీ షరీయతు ప్రకారం ఏడాదికాలం పాటు యజమాని వద్దనే బానిసగా ఉండి సేవలు చేయాల్సి ఉంటుందని వారు శిక్షను సూచించారు.

ఆ తర్వాత రాజభటులు సోదా మొదలెట్టారు. ధాన్యం కొలిచే కొలపాత్ర మాత్రం అక్కడ లభ్యమవలేదు గాని దర్బారులోని ఒక వస్తువు (వెండి గిన్నె) మాత్రం బిన్ యామీన్ సామానులో బయటపడింది. అందువల్ల వారు సూచించిన శిక్ష ప్రకారమే బిన్ యామీన్‌ను ఆయన సోదరుడైన యూసుఫ్‌కు అప్పగించటం జరిగింది. ఒకవేళ ఈజిప్ట్ రాజధర్మం (శాసనం) ప్రకారం తీర్పు ఇవ్వాల్సి ఉంటే హ/జ్రత్ యూసుఫ్ తన తమ్ముణ్ణి పొంది ఉండేవారు కారు. ఎందుకంటే ఈజిప్ట రాజధర్మం ప్రకారం దొంగతనం చేసిన వ్యక్తిని దండించి, దొంగిలించబడిన వస్తువు మూల్యాన్ని వసూలు చేయటం జరుగుతుంది. ఈ సంఘటనలో యూసుఫ్ ప్రమేయం ఏమీ లేదు. ఇదంతా దైవికమయిన ఉపాయం. అందుకే అల్లాహ్ దీనిని తన వైపు మరల్చుకున్నాడు.

قَالُوْٓا اِنْ يَّسْرِقْ فَقَدْ سَرَقَ اَخٌ لَّهٗ
مِنْ قَبْلُ ۚ فَاَسَرَّهَا يُوْسُفُ فِيْ نَفْسِهٖ
وَلَمْ يُبْدِهَا لَهُمْ ۚ قَالَ اَنْتُمْ شَرٌّ
مَّكَانًا ۚ وَاللّٰهُ اَعْلَمُ بِمَا تَصِفُوْنَ ﴿٧٧﴾
قَالُوْا يٰٓاَيُّهَا الْعَزِيْزُ اِنَّ لَهٗٓ اَبًا شَيْخًا
كَبِيْرًا فَخُذْ اَحَدَنَا مَكَانَهٗ ۚ اِنَّا
نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ﴿٧٨﴾ قَالَ مَعَاذَ
اللّٰهِ اَنْ نَّاْخُذَ اِلَّا مَنْ وَّجَدْنَا مَتَاعَنَا
عِنْدَهٗٓ ۙ اِنَّآ اِذًا لَّظٰلِمُوْنَ ﴿٧٩﴾ ع

77. వారిలా అన్నారు : 'ఒకవేళ ఇతను దొంగతనం చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. లోగడ ఇతని అన్న కూడా దొంగ తనానికి పాల్పడినవాడే.' వారి ఈ మాటను విని యూసుఫ్ లోలోపలే బాధను దిగమ్రింగాడు. దానిని వ్యక్త పరచలేదు. మనసులోనే ఇలా అ(నుకు) న్నాడు: 'ఎంతగా దిగజారిపోయారు మీరు! మీరు కల్పించి చెబుతున్న మాటలు దైవానికి ఎరుకే.' 78. తరువాత వారిలా అభ్యర్థించారు : 'ఓ అజీజ్! ఇతని తండ్రి చాలా ముసలివాడు. కాబట్టి మీరు ఇతని స్థానంలో మాలో ఎవరినయినా ఆపు కోండి (ఇతన్ని మాత్రం విడిచిపెట్టండి). మాకు తమరు మహా పురుషునిలా

కానవస్తున్నారు.' 79. యూసుఫ్ ఇలా అన్నాడు : 'అల్లాహ్ శరణు! మరో వ్యక్తిని మేమెలా ఆపుకోగలం? ఎవరి వద్ద మా వస్తువు దొరికిందో, అతన్నిగాక మరొకరిని నిర్బంధించినట్లయితే మేము అన్యాయానికి ఒడిగట్టిన వారవుతాము.'

---

ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు ఇలా వ్రాశారు : హజ్రత్ యూసుఫ్ (పసి తనంలో) తన అమ్మమ్మల్లో ఒకామె వద్ద ఉన్న ఒక విగ్రహం బొమ్మను చెప్పాపెట్టకుండా తెచ్చి దానిని విరగ్గొట్టారు. ఆ సంఘటనను ఆసరాగా తీసుకుని యూసుఫ్ సోదరులు, "ఇతని అన్న కూడా లోగడ దొంగతనం చేసి ఉన్నాడు లెండి" అన్నారు.

యూసుఫ్ సోదరుల పరిస్థితి ఎలా ఉందంటే, ఈజిప్ట్ అధికార పీఠాన్ని అలంకరించి ఉన్న యూసుఫ్‌నైతే వాళ్ళు అజీజ్! (మహాప్రభూ! సామ్రాట్!) అని సంబోధిస్తున్నారు. అతని ముందు అతి వినయాన్ని ప్రదర్శిస్తున్నారు. కాని కన్ఆన్‌లో తమ కళ్ళ ముందరే పెరిగిన పల్లెటూరి బాల యూసుఫ్‌పై మాత్రం అన్యాయంగా దొంగతనపు ఆరోపణ చేస్తున్నారు!

తాను పెట్టిన ఒక గిన్నె మూలంగా బిన్ యామీన్ అనవసరంగా దొంగతనపు ఆరోపణను ఎదుర్కొంటున్నాడన్న బాధ లోలోన ఆయన్ని కృంగదీస్తూనే ఉంది. అయినాసరే సందర్భోచితంగా మౌనం వహించవలసిన అవసరం ఉంది. అందుకే తన సోదరులకు భద్రతా సిబ్బందికి మధ్య జరుగుతున్న తంతును జరగనిచ్చారాయన. ఒకసారి మాత్రం ఆయనకు చెప్పే అవకాశం లభించినప్పుడు " మా వస్తువును దొంగిలించినవాడు" అని చెప్పలేదు, "ఎవరి వద్ద మేము మా గిన్నెను కనుగొన్నామో" అని చెప్పారు.

80. వారీ వ్యవహారంలో సర్వవిధాలా నిరాశకు లోనయినపుడు, అక్కడి నుండి వేరై పరస్పరం సంప్రతించుకున్నారు. వారందరిలోకీ పెద్దవాడు, 'మీ తండ్రి మీచేత దేవుని పేరుతో గట్టిగా ప్రమాణం చేయించిన విషయం మీకు తెలియదా? గతంలో యూసుఫ్ వ్యవహారంలో మీరు పాల్పడిన దురంతం కూడా మీకెరుకే. కాబట్టి నాన్నగారు స్వయంగా అను

فَلَمَّا اسْتَيْأَسُوا مِنْهُ خَلَصُوا نَجِيًّا ۖ قَالَ
كَبِيرُهُمْ أَلَمْ تَعْلَمُوا أَنَّ أَبَاكُمْ قَدْ
أَخَذَ عَلَيْكُم مَّوْثِقًا مِّنَ اللَّهِ وَمِن قَبْلُ
مَا فَرَّطتُمْ فِي يُوسُفَ ۖ فَلَنْ أَبْرَحَ
الْأَرْضَ حَتَّىٰ يَأْذَنَ لِي أَبِي أَوْ يَحْكُمَ

اللَّهُ لِي ۖ وَهُوَ خَيْرُ الْحَاكِمِينَ ﴿٨٠﴾
ارْجِعُوا إِلَىٰ أَبِيكُمْ فَقُولُوا يَا أَبَانَا إِنَّ
ابْنَكَ سَرَقَ وَمَا شَهِدْنَا إِلَّا بِمَا
عَلِمْنَا وَمَا كُنَّا لِلْغَيْبِ حَافِظِينَ ﴿٨١﴾
وَاسْأَلِ الْقَرْيَةَ الَّتِي كُنَّا فِيهَا وَالْعِيرَ
الَّتِي أَقْبَلْنَا فِيهَا ۖ وَإِنَّا لَصَادِقُونَ ﴿٨٢﴾

మతిని ప్రదానం చేయనంత వరకూ లేదా దేవుడే నా గురించి ఏదయినా నిర్ణయం చేయనంత వరకు నేనీ భూభాగం నుండి రానుగాక రాను. ఆయన అందరికన్నా గొప్ప తీర్పరి. 81. మీరు నాన్నగారి వద్దకు వెళ్ళి ఆయనతో ఇలా చెప్పండి : 'ఓ నాన్నా! మీ కుమారుడు దొంగతనం చేశాడు. మాకు తెలిసిన విషయమే మీతో చెబుతున్నాము. రహస్య విషయాలకు మేము పర్యవేక్షకులం కాము కదా! 82. కావాలంటే మేము విడిది చేసిన ఆ నగర ప్రజలను అడిగి తెలుసుకోండి. మేము కలిసివచ్చిన బిడారు జనులను కూడా దర్యాప్తు చేసుకోండి. మేము నిజం చెబుతున్నాము.'

---

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) సవతి సోదరులలో బహుశా ఒక సోదుడు మిగతా వారికన్నా కొంత భిన్న స్వభావం కలవాడు. ఇతనే తొలిసారి కూడా, 'యూసుఫ్‌ను చంపకండి. అంతగా ఏదన్నా చేయాలనుకుంటే అతన్ని ఒక పాడుబడిన బావిలో పడవెయ్యండి– వచ్చేపోయే బిడారు ఏదన్నా అతన్ని తీసుకుపోతుంది' అని సలహా ఇచ్చి ఉన్నాడు. ఇప్పుడు కూడా అతను మిగతా సోదరుల నుండి వేరుపడిపోయాడు. ఏ తండ్రి దృష్టిలో తాము ఇప్పటికే ఒక సోదరుణ్ణి పోగొట్టుకున్న నేరస్తులుగా ఉన్నామో, అదే తండ్రి ఎదుట మరో సోదరుణ్ణి కూడా పోగొట్టుకున్న నేరస్తులుగా హాజరవటాన్ని అతను సహించలేకపోయాడు.

قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ أَنفُسُكُمْ أَمْرًا ۖ
فَصَبْرٌ جَمِيلٌ ۖ عَسَى اللَّهُ أَن يَأْتِيَنِي
بِهِمْ جَمِيعًا ۚ إِنَّهُ هُوَ الْعَلِيمُ

83. తండ్రి ఇలా అన్నాడు : 'లేదు. మీరు మీ మనోకల్పిత విషయం చెబుతున్నారు. సరే కానివ్వండి. నేను ఉత్తమ రీతిలో ఓర్పు వహిస్తాను. అల్లాహ్ వారందరినీ నా దగ్గరకు తీసుకువస్తాడని ఆశిస్తున్నాను. ఆయన అన్నీ తెలిసిన

వాడు, వివేకవంతుడు.' 84. తరువాత
అతను వారందరి నుండీ ముఖం త్రిప్పు
కుని, 'అయ్యో, యూసుఫ్!' అన్నాడు.
దుఃఖంతో అతని కళ్లు తెల్లగా పాలి
పోయాయి. బాధను లోలోపలే దిగ
మ్రింగుతూ ఉండిపోయాడు. 85.
(కొడుకులు) చెప్పేవారు : 'దేవుని తోడు!
మీరు యూసుఫ్‌నే గుర్తుచేసుకుంటూ,
కృశించిపోయేలా లేదా ప్రాణాలు కోల్పో
యేలా ఉన్నారు.' 86. దానికతను, 'నేను
నా దుఃఖాన్ని, నా ఆవేదనను కేవలం
దైవానికే నివేదించుకుంటాను. దేవుని
తరఫున మీకు తెలియని విషయాలు నాకు
తెలుసు. 87. నా కుమారులారా! వెళ్ళి
యూసుఫ్‌ను గురించి, అతని సోదరుని
గురించి ఆరా తీయండి. దైవకారుణ్యం
పట్ల నిరాశ చెందకండి. సత్య తిరస్కా
రులు మాత్రమే ఆయన కారుణ్యం పట్ల
నిరాశకు లోనవుతారు' అన్నాడు.

الْحَكِيْمُ ۝٨٣ وَ تَوَلّٰى عَنْهُمْ وَ قَالَ
يٰۤاَسَفٰى عَلٰى يُوْسُفَ وَ ابْيَضَّتْ عَيْنٰهُ
مِنَ الْحُزْنِ فَهُوَ كَظِيْمٌ ۝٨٤ قَالُوْا تَاللّٰهِ
تَفْتَؤُا تَذْكُرُ يُوْسُفَ حَتّٰى تَكُوْنَ
حَرَضًا اَوْ تَكُوْنَ مِنَ الْهٰلِكِيْنَ ۝٨٥
قَالَ اِنَّمَاۤ اَشْكُوْا بَثِّيْ وَ حُزْنِيْۤ اِلَى اللّٰهِ
وَ اَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝٨٦ يٰبَنِيَّ
اذْهَبُوْا فَتَحَسَّسُوْا مِنْ يُّوْسُفَ وَ اَخِيْهِ
وَ لَا تَايْـَٔسُوْا مِنْ رَّوْحِ اللّٰهِ ؕ اِنَّهٗ لَا
يَايْـَٔسُ مِنْ رَّوْحِ اللّٰهِ اِلَّا الْقَوْمُ
الْكٰفِرُوْنَ ۝٨٧

---

"మీరు ఒక మాట కల్పించుకున్నారు" అని చెప్పి హజ్రత్ యాఖూబ్ తన కొడుకుల మనసుల్లోని కల్మషాన్ని ఎత్తి చూపారు. ఎందుకంటే వారు తండ్రి నుండి సెలవు తీసుకుంటున్నప్పుడు, పూర్తి రక్షణా బాధ్యత వహిస్తామని మాటిచ్చారు. కాని బిన్ యామీన్ సామానులో గిన్నె దొరికినప్పుడు కనీసం వాదించవలసిన విధంగా కూడా వాదించలేకపోయారు. కేవలం ఒక గిన్నె లభ్యమైనంత మాత్రాన అతన్ని అపరాధిగా ఎలా ఖరారు చేస్తారని నిలదీసి అడగలేకపోయారు. బహుశా ఎవరయినా పొరపాటున ఆ గిన్నెను అతని సామానులో పెట్టేసి ఉంటారని అయినా చెప్పలేకపోయారు. పైగా, "ఇతని అన్న కూడా దొంగతనం చేసి ఉన్నాడు' అని చెప్పి ఈజిప్షియన్ల దృష్టిలో బిన్ యామీన్‌ను పచ్చి దొంగగా ఖరారు చేశారు.

హజ్రత్ యాఖూబ్ (అలైహి) ప్రియాతి ప్రియమైన తన పుత్ర రత్నాలిద్దరిని పోగొట్టుకున్నానన్న ఆవేదనతో కృంగిపోయిన సంగతి నిజమేగాని, ఆయన అల్లాహ్ కారుణ్యం పట్ల మాత్రం నిరాశకు లోను కాలేదు. ఎందుకంటే యూసుఫ్ పసితనంలో

కన్న కల నిజమయ్యే రోజు వస్తుందన్న నమ్మకం ఆయనకు ఉంది. ఎందుకంటే ఆ కల దేవుని తరఫున ఇవ్వబడిన శుభవార్త. దేవుడు దానిని తప్పక నెరవేర్చుతాడని ఆయన ఆశిస్తున్నారు. అందుకే ఆయన తన కొడుకుల నుద్దేశించి, “వెళ్ళి యూసుఫ్‌ను వెతకండి. బిన్ యామీన్ విడుదల కోసం ప్రయత్నించండి” అని సూచించారు.

88. తరువాత వారంతా యూసుఫ్ దగ్గరకు వచ్చి ఇలా విజ్ఞప్తి చేశారు: ‘ఓ అజీజ్! మేమూ, మా కుటుంబీకులము, అంతా కష్టాల పాలయ్యాము. కొద్దిపాటి మొత్తాన్ని మాత్రమే తెచ్చాము. మాకు పూర్తి ధాన్యం కొలవండి. మాకు ధర్మం కూడా చేయండి. దేవుడు దానధర్మాలు చేసేవారికి మంచి ప్రతిఫలం ప్రసాదిస్తాడు.’ 89. అతనిలా అడిగాడు : ‘మీరు అజ్ఞాన స్థితిలో యూసుఫ్ పట్ల, అతని తమ్ముని పట్ల ఎలా వ్యవహరించారో తెలుసా?’ 90. దానికి వారు ఉలిక్కిపడి, ‘ఏమిటి, నిజంగా నువ్వే యూసుఫువా?’ అన్నారు. ‘అవును. నేనే యూసుఫ్‌ను. ఇతనేమో నా తమ్ముడు. దేవుడు మమ్మల్ని కటాక్షించాడు. నిశ్చయంగా ఎవడు దైవభీతితో మసలుకుంటాడో, ఓర్పు వహిస్తాడో – అలాంటి సద్వర్తనుల ప్రతిఫలాన్ని దేవుడు వృథా పోనివ్వడు’ అని అతను చెప్పాడు.

فَلَمَّا دَخَلُوْا عَلَيْهِ قَالُوْا يٰۤاَيُّهَا الْعَزِيْزُ
مَسَّنَا وَ اَهْلَنَا الضُّرُّ وَجِئْنَا بِبِضَاعَةٍ
مُّزْجٰىةٍ فَاَوْفِ لَنَا الْكَيْلَ وَتَصَدَّقْ
عَلَيْنَا ؕ اِنَّ اللّٰهَ يَجْزِى
الْمُتَصَدِّقِيْنَ ﴿۸۸﴾ قَالَ هَلْ عَلِمْتُمْ مَّا
فَعَلْتُمْ بِيُوْسُفَ وَ اَخِيْهِ اِذْ اَنْتُمْ
جٰهِلُوْنَ ﴿۸۹﴾ قَالُوْۤا ءَاِنَّكَ لَاَنْتَ
يُوْسُفُ ؕ قَالَ اَنَا يُوْسُفُ وَ هٰذَاۤ
اَخِىْ ؗ قَدْ مَنَّ اللّٰهُ عَلَيْنَا ؕ اِنَّهٗ مَنْ
يَّتَّقِ وَ يَصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ
الْمُحْسِنِيْنَ ﴿۹۰﴾

---

“దైవభీతితో మసలుకుంటూ, నిగ్రహం పాటించేవారి ప్రతిఫలాన్ని దేవుడు వృథా కానివ్వడు”– ఈ వాక్యమే యూసుఫ్ గాథ అంతటికీ కేంద్ర బిందువు. ఇదే ఇందలి ప్రధాన నీతి. ప్రాపంచిక వ్యవహారాలలో దైవానికి భయపడుతూ, అసహనం అపసవ్యతలకు దూరంగా ఉండే వ్యక్తియే అంతిమ విజయం సాధిస్తాడన్న సూత్రానికి దేవుడు ఓ స్పష్టమయిన ఉదాహరణ నెలకొల్పదలిచాడు. దానికోసం ఆయన తన ప్రవక్త యూసుఫ్ (అలైహిస్సలాం)ను ఎంపిక చేసుకున్నాడు.

ఈజిప్టులో ఏడు సంవత్సరాలు మంచి రోజులుగా, మరో ఏడు సంవత్సరాలు గడ్డు రోజులుగా– దైవాజ్ఞతో గడిచాయి.. దేవుడు గనక తలచుకుంటే ఈ దినాలన్నింటినీ మంచి దినాలుగానే చేసి ఉండేవాడు. అలాగే యూసుఫ్ బావిలో పడవేయబడటం, ఆ తరువాత ఆయన ఈజిప్టుకు చేర్చబడటం కూడా దేవుని పర్యవేక్షణలోనే జరిగింది. దేవుడే గనక కోరుకుంటే బావిలో పడవేయబడకుండానే ఆయన్ని ఈజిప్టు రాజ్యాధికారానికి చేర్చి ఉండేవాడు. కాని ఈ అసాధారణ పరిస్థితులను ఎదుర్కోనంత వరకూ కారకాల ఈ ప్రపంచంలో దైవసహాయం ప్రాముఖ్యత తెలిసిరాదు. సహనమూర్తులను, సాత్వికులను దేవుడు వెన్నంటి ఉంటాడనే విషయం సామాన్య జనానికి బోధపడదు.

సంఘటనలు రెండు రకాలు. ఒక రకం సంఘటనల్లో 'ఖ్యాతి' పుష్కలంగా ఉంటుంది. మరో రకం సంఘటనల్లో ఖ్యాతి ఉండదు. రెండు సంఘటనలు ఒకే స్థాయికి చెందినవై ఉంటాయి. అయితే ఒక సంఘటన ఖ్యాతి గడిస్తుంది. మరో సంఘటన అనామకంగా ఉండిపోతుంది. హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం)కు అందినటువంటి దైవసహాయం ఇతర సత్పురుషులకు, మహనీయులకు కూడా అందింది. అయితే యూసుఫ్ (అలైహిస్సలాం) సంఘటనలోని విశిష్ఠత ఏమిటంటే ఇందులో 'ఖ్యాతి' అనే పదార్థం పుష్కలంగా ఉంది. అందుకే అది ప్రజాబాహుళ్యంలో బాగా ప్రాచుర్యం పొందింది.

91. 'దేవుని తోడు! దేవుడు నీకు మాపై ఔన్నత్యాన్ని వొసగాడు. నిశ్చయంగా మేమే అపరాధులము' అని సోదరులు ఒప్పుకున్నారు. 92. యూసుఫ్ ఇలా అన్నాడు : 'ఈ రోజు మీపై ఎలాంటి నిందారోపణ లేదు. దేవుడు మిమ్మల్ని క్షమించుగాక! ఆయన అందరికన్నా ఎక్కువగా కరుణించేవాడు. 93. మీరు నా ఈ చొక్కాను తీసుకెళ్ళి, నాన్నగారి ముఖారవిందంపై వేయండి. ఆయనకు చూపు తిరిగి వస్తుంది. మీరు సపరివార సమేతంగా నా దగ్గరకు వచ్చేయండి.'

قَالُوْا تَاللّٰهِ لَقَدْ اٰثَرَكَ اللّٰهُ عَلَيْنَا
وَاِنْ كُنَّا لَخٰطِـِٕيْنَ ﴿٩١﴾ قَالَ لَا تَثْرِيْبَ
عَلَيْكُمُ الْيَوْمَ ۭ يَغْفِرُ اللّٰهُ لَكُمْ ۡ وَهُوَ
اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿٩٢﴾ اِذْهَبُوْا بِقَمِيْصِيْ
هٰذَا فَاَلْقُوْهُ عَلٰي وَجْهِ اَبِيْ يَاْتِ
بَصِيْرًا ۚ وَاْتُوْنِيْ بِاَهْلِكُمْ اَجْمَعِيْنَ ﴿٩٣﴾ ع

---

యదార్థం బట్టబయలవగానే యూసుఫ్ సోదరులు ఆయన గొప్పతనాన్ని అంగీకరిస్తూ తమ తప్పును ఒప్పుకున్నారు. మరో వైపు యూసుఫ్ కూడా ఒక

నిజమైన దైవదాసునిలా ఉత్తమోత్తమ సహనాన్ని పాటిస్తూ ఒక గొప్ప ఆదర్శం నెలకొల్పారు. ఆయన తన సోదరులపై ఎలాంటి నిందారోపణ చేయలేదు. ఆయన గతంలో జరిగిన చేదు సంఘటనలన్నింటినీ మరచిపోయి, వారితో మళ్ళీ సోదర సంబంధాలను ఏర్పరచుకున్నారు.

ఈ సంఘటనలో వ్యక్తిగత తోడ్పాటుతో పాటు సామూహిక తోడ్పాటు ఉదా హరణ కూడా అంతర్లీనమై ఉంది. ఈ సంఘటన ద్వారా ఇస్రాయీల్ సంతతి వారు పాలస్తీనా నుండి ఈజిప్టు రాజ్యానికి చేరుకునే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. అక్కడ వారు గౌరవోన్నతులతో జీవితం గడపసాగారు. హజ్రత్ యూసుఫ్ కాలంలో హజ్రత్ యాఖూబ్ కుటుంబమంతా ఈజిప్టుకు వలస వచ్చింది. దాదాపు 500 ఏళ్ళ వరకు ఈ కుటుంబీకులు ఈజిప్టులో గౌరవోన్నతమైన జీవితం గడిపారు. బైబిల్ ప్రకారం ఆ సమయంలో ఈజిప్టుకు చేరుకున్న యాఖూబ్ (ఇస్రాయీల్) కుటుంబ సభ్యులు మొత్తం 67 మంది.

94. ఇటు బిడారు (ఈజిప్టు నుండి) బయలుదేరటమే ఆలస్యం, అటు (కన్ఆన్‌లో ఉన్న) తండ్రి ఇలా అనసాగాడు: 'ఈ ముసలాడికి మతి చలించిందని మీరు అనుకోనంటే ఒక మాటంటాను. నేను యూసుఫ్ పరిమళాన్ని ఆఘ్రాణిస్తున్నాను'. 95. 'దేవుని తోడు! ఇప్పటికీ మీరు ఆ పాత భ్రమల వలయంలోనే పడి ఉన్నారు' అని అక్కడున్న వారన్నారు. 96. తరువాత శుభవార్త అందించే వ్యక్తి రాగానే, ఆ చొక్కాను యాఖూబ్ ముఖం మీద వేశాడు. అంతే! అతని కంటిచూపు తిరిగి వచ్చేసింది. అతనిలా అన్నాడు : 'మీకు తెలియని విషయాలు నాకు దేవుని తరఫున తెలుస్తాయని నేను మీతో అనలేదా?' 97. యూసుఫ్ సోదరులు ఇలా విన్నవించుకున్నారు: 'నాన్నా! మా పాపాల క్షమాపణకై ప్రార్థించండి.

وَلَمَّا فَصَلَتِ الْعِيرُ قَالَ أَبُوهُمْ إِنِّي
لَأَجِدُ رِيحَ يُوسُفَ لَوْلَا أَنْ
تُفَنِّدُونِ ﴿٩٤﴾ قَالُوا تَاللَّهِ إِنَّكَ لَفِي
ضَلَالِكَ الْقَدِيمِ ﴿٩٥﴾ فَلَمَّا أَنْ جَاءَ
الْبَشِيرُ أَلْقَاهُ عَلَىٰ وَجْهِهِ فَارْتَدَّ
بَصِيرًا ۖ قَالَ أَلَمْ أَقُلْ لَكُمْ إِنِّي
أَعْلَمُ مِنَ اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٩٦﴾ قَالُوا
يَا أَبَانَا اسْتَغْفِرْ لَنَا ذُنُوبَنَا إِنَّا كُنَّا
خَاطِئِينَ ﴿٩٧﴾ قَالَ سَوْفَ أَسْتَغْفِرُ لَكُمْ
رَبِّي ۖ إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴿٩٨﴾

అసలు మేమే అపరాధులము.' 98. 'మీ క్షమాపణకై నేను నా ప్రభువును తప్పక వేడుకుంటాను. నిశ్చయంగా ఆయన ఎంతగానో క్షమించేవాడు, కరుణించే వాడు.'

---

హజ్రత్ యూసుఫ్ తన తండ్రికి దూరం చేయబడి 20 ఏళ్ళకు పైనే అయింది. ఇంత కాలంగా ఆయన పొరుగు దేశమైన ఈజిప్టులో ఉన్నారు. కాని హజ్రత్ యాఖూబ్‌కు ఈ విషయం తెలియలేదు. అయితే చివరి ఘట్టంలో ఆయన దుస్తులు తీసుకుని బయలుదేరగానే యాఖూబ్‌కు తన పుత్రరత్నం పరిమళం సోకింది. దీనినిబట్టి తెలిసేదేమిటంటే ప్రవక్తల జ్ఞానం వారి స్వంత జ్ఞానం కాదు, అది దైవ కానుక. ఒకవేళ ఆయనకు స్వంత జ్ఞానం ఉండి ఉంటే, తన కుమారుడు ఈజిప్టు దేశంలో ఉన్నాడన్న సంగతి ఆయనకు ముందుగానే తెలిసేది. కాని అలా జరగలేదు. అల్లాహ్ ఆయనకు తెలియజేసిన పిమ్మటే ఆయనకు యూసుఫ్ గురించిన సమాచారం తెలిసింది.

హజ్రత్ యాఖూబ్ (అలైహిస్సలాం) ఆయన కుటుంబ సభ్యులు జరిపిన సంభాషణలు ఈ సూరాలో అనేక చోట్ల వచ్చాయి. ఆ సంభాషణా తీరునుబట్టి అర్థమయ్యే ఒక విషయమేమిటంటే, ఆయన కుటుంబీకులు ఒక ప్రవక్త పట్ల మెలగవలసిన రీతిలో మెలగలేదు. లోకం పోకడ ఇది. గతించిన తమ పూర్వీకుల గొప్పతనాన్ని తలచుకుని ఆరాధించే వారే, బ్రతికి ఉన్న మహనీయుల ఔన్నత్యాన్ని అంగీకరించేందుకు సిద్ధపడరు. ఎందుకని? ఎందుకంటే మృతి చెందిన పుణ్య పురుషుల చుట్టూ అతిశయోక్తులతో కూడిన కథలు అల్లబడతాయి. వారికి మహిమలు, చమత్కారాలు ఆపాదించబడి ఉంటాయి. తత్కారణంగా ప్రజల మస్తిష్కాల్లో ఓ రకమయిన కృత్రిమ పవిత్ర భావన ఏర్పడిపోతుంది. బ్రతికి ఉన్న పుణ్య పురుషుడు వారి కృత్రిమ భావనకు అనుగుణంగా కనిపించడు.

99. వారంతా యూసుఫ్ వద్దకు వచ్చినపుడు, యూసుఫ్ తన తల్లిదండ్రులను తన సమీపంలో కూర్చోబెట్టుకున్నాడు.

فَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰٓى اِلَيْهِ
اَبَوَيْهِ وَقَالَ ادْخُلُوْا مِصْرَ اِنْ شَآءَ

اللّٰهِ اٰمِنِيْنَ ۝٩٩ وَرَفَعَ اَبَوَيْهِ عَلَى
الْعَرْشِ وَخَرُّوْا لَهٗ سُجَّدًا ۚ وَقَالَ
يٰٓاَبَتِ هٰذَا تَاْوِيْلُ رُءْيَايَ مِنْ قَبْلُ ۫
قَدْ جَعَلَهَا رَبِّيْ حَقًّا ۭ وَقَدْ اَحْسَنَ بِيْٓ
اِذْ اَخْرَجَنِيْ مِنَ السِّجْنِ وَجَاۗءَ بِكُمْ
مِّنَ الْبَدْوِ مِنْۢ بَعْدِ اَنْ نَّزَغَ الشَّيْطٰنُ
بَيْنِيْ وَبَيْنَ اِخْوَتِيْ ۭ اِنَّ رَبِّيْ لَطِيْفٌ
لِّمَا يَشَاۗءُ ۭ اِنَّهٗ هُوَ الْعَلِيْمُ
الْحَكِيْمُ ۝١٠٠

'ఈజిప్టులో ప్రవేశించండి. దైవచిత్తమయితే మీరు ఇక్కడ సుఖశాంతులతో ఉండగలరు' అన్నాడు. 100. అతను తన తల్లిదండ్రులను ఉన్నత పీఠాలపై కూర్చో బెట్టుకున్నాడు. అందరూ అతని గౌరవార్థం వినమ్రతతో అభివాదం చేశారు. అప్పుడు యూసుఫ్ ఇలా అన్నాడు : 'నాన్నగారూ! నేను లోగడ కన్న కలకు భావార్థం ఇదే. నా ప్రభువు దీనిని నిజం చేసి చూపాడు. నన్ను చెరసాల నుండి విడుదల చేసి ఆయన నాకు మహోపకారం చేశాడు. నాకూ – నా అన్నదమ్ములకు మధ్య షైతాన్ చిచ్చుపెట్టిన మీదట, ఆయన మిమ్మల్ని పల్లెసీమ నుండి ఇక్కడకు తీసుకువచ్చి మనందరినీ ఏకం చేశాడు. నిశ్చయంగా నా ప్రభువు తాను చేయదలచుకున్న దానిని గొప్ప ఉపాయంతో – యుక్తితో – చేస్తాడు. ఆయన జ్ఞాన ధనుడు, వివేక సంపన్నుడు.

---

ఇక్కడ 'పీఠం' అంటే రాజుగారి అధికార పీఠం అని కాదు అర్థం. హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) తన పదవీ బాధ్యతలను నిర్వర్తించటానికి కూర్చున్న పీఠం అది. అలాగే అరబీలో 'సజ్దా' అనే పదం వచ్చింది. దీని అర్థం సాష్టాంగ ప్రణామం కాదు. వినయంగా వంగి చేసే అభివాదం మాత్రమే. పెద్దల ముందు గౌరవంతో ఈ విధంగా వంగి అభివాదం చేయటం రాజుల కాలంలో ఆనవాయితీగా ఉండేది.

انّ ربی لطیف لمایشاء (నా ప్రభువు తాను తలచుకున్న దానిని ఎంతో యుక్తితో చేస్తాడు)– అంటే మనం ఊహించనయినా లేని రహస్య మార్గాలను ఆయన తెరుస్తాడు.

رَبِّ قَدْ آتَيْتَنِي مِنَ الْمُلْكِ وَعَلَّمْتَنِي
مِن تَأْوِيلِ الْأَحَادِيثِ ۚ فَاطِرَ
السَّمَاوَاتِ وَالْأَرْضِ أَنتَ وَلِيِّي فِي
الدُّنْيَا وَالْآخِرَةِ ۖ تَوَفَّنِي مُسْلِمًا وَ
أَلْحِقْنِي بِالصَّالِحِينَ ﴿١٠١﴾

101. 'ఓ నా ప్రభూ! నీవు నాకు పరిపాలనాధికారంలో భాగం ఇచ్చావు. నాకు విషయాలను అన్వయించే విద్యను నేర్పావు. ఓ భూమ్యాకాశాల సృష్టికర్తా! నీవే నా రక్షకుడవు – ఇహంలోనూ, పరంలోనూ! నీకు విధేయుడనై (ముస్లిమునై) ఉన్న స్థితిలోనే నాకు మరణమొసగు. ఇంకా నన్ను సజ్జనులలో చేర్చుకో.

---

అవిశ్వాసి ప్రతి విషయాన్నీ మనిషిగానే చూస్తాడు. విశ్వాసి ప్రతి విషయాన్ని దైవికంగా చూస్తాడు. హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) కు ఉన్నత ప్రభుత్వ హోదా లభిస్తే, దానిని కూడా ఆయన దైవకానుకగానే ఖరారు చేశారు. ఆయనకు విషయాల లోతుల్లోకి వెళ్ళే విద్య అబ్బితే, అది నాకు దేవుడు నేర్పిన విద్య అన్నారు. అయినా వారే ఆయన్ని ఆపదలకు గురి చేసినప్పుడు, ఇవన్నీ దేవుని సూక్ష్మాతి సూక్ష్మమైన ఉపాయాలు, వీటి ద్వారానే ఆయన నన్ను ఉన్నత శిఖరాలకు చేరుస్తున్నాడని భావించారు.

దేవుని ఔన్నత్యపు భావన ఆయనలో అనుపమమైన అణకువను సృజించింది. ప్రాపంచికంగా అత్యున్నత శిఖరాలకు చేరుకున్నప్పుడు కూడా ఈయన నోట వెలువడిన వాక్యాలివి: దేవా! నీవే సకల శక్తులకు అధిపతివి. నా కార్యాలన్నింటినీ చక్కదిద్దేవాడవు నీవే. నీవు ఇహపరాలలో నాకు సహాయం చెయ్యి. ప్రపంచంలో నీవు మెచ్చిన మార్గంపై నడిచే సద్బుద్ధిని పొందిన వారి సరసన నన్ను నిలబెట్టు.' పరలోకంలో నీ శాశ్వత కానుకను పొందిన వారిలో నన్ను చేర్చు.'

ذَٰلِكَ مِنْ أَنبَاءِ الْغَيْبِ نُوحِيهِ إِلَيْكَ ۖ
وَمَا كُنتَ لَدَيْهِمْ إِذْ أَجْمَعُوا أَمْرَهُمْ
وَهُمْ يَمْكُرُونَ ﴿١٠٢﴾ وَمَا أَكْثَرُ النَّاسِ
وَلَوْ حَرَصْتَ بِمُؤْمِنِينَ ﴿١٠٣﴾ وَمَا تَسْأَلُهُمْ

102. (ఓ ప్రవక్తా!) ఇది అగోచర సమాచారాలలోనిది. దీనిని మేము నీకు దివ్య వాణి (వహీ) రూపంలో తెలియపరుస్తున్నాము. యూసుఫ్ సోదరులు కూడబలుక్కుని, కుట్రలు పన్నుతున్నప్పుడు నీవు అక్కడ లేవు కదా! 103. నీవు ఎంతగా పరితపించినా అనేకులు విశ్వ

عَلَيْهِ مِنْ اَجْرٍ ۭ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ۝۱۰۴

సించరు. 104. ఇందుకుగాను నీవు వారి నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. ఇది సమస్త లోకాలకు హితోపదేశం తప్ప మరొకటి కాదు.

---

హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) గాథ అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) నోట జాలువారింది. ఖుర్ఆన్ దివ్యవాణి అనీ, అది మానవ వాక్కు కాదని అనటానికి ఇదొక తార్కాణం. ఈ సంఘటన మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)కు సుమారు రెండున్నర వేల సంవత్సరాల క్రితం జరిగింది. ఈ సంఘటనను ఆయన (సఅసం) స్వయంగా వినలేదు. ఏ చరిత్ర గ్రంథంలోనూ చదవలేదు. లేదా ఇతరులచేత చదివించనూలేదు. అది కేవలం తౌరాతు పేజీలలోనే ఉంది. ముద్రణా యుగానికి పూర్వం తౌరాతు గ్రంథం సర్వసామాన్యం కాలేదు. అది కేవలం యూదు కేంద్రాల్లోని కొద్దిమంది యూదు విద్వాంసుల వరకే పరిమితమై ఉండేది.

అదీగాక ఖుర్ఆన్‌లో వచ్చిన యూసుఫ్ గాథ తౌరాతు గ్రంథానికి అనుగుణంగానే ఉన్నప్పటికీ, వివరాల దృష్ట్యా భిన్నంగా, విలక్షణంగా ఉంది. ఇది దైవవాక్కు అనటానికి ఈ వైవిధ్యం కూడా ఒక రుజువే. ఎక్కడెక్కడ వైవిధ్యం ఉందో అక్కడ ఖుర్ఆన్ వివరణ మరింత స్పష్టంగా, బుద్ధికి అందే విధంగా ఉంది. ఖుర్ఆన్ లోని యూసుఫ్ గాథను చదివినప్పుడు అది యాఖూబ్–యూసుఫ్‌ల ప్రవక్తాస్థాయికి శోభాయమానంగా ఉందనిపిస్తుంది. కాగా తౌరాతులో ఉన్న యూసుఫ్ గాథను చదివినప్పుడు ఇలాంటి స్ఫురణ రాదు. (ఉదాహరణకు: కారాగారంలో ఇద్దరు ఖైదీలను ఉద్దేశించి యూసుఫ్ చేసిన ప్రసంగం.–ఆయత్ నెం. 37–40). బైబిల్‌లోగానీ, తల్మూద్‌లోగానీ ఈ ప్రస్తావన ఎక్కడా లేదు. కడకు బైబిల్‌లో ఉన్న కొన్ని చారిత్రక తప్పుల్ని కూడా ఖుర్ఆన్ పునరుద్ఘాటించలేదు. ఉదాహరణకు : హజ్రత్ యూసుఫ్ కాలం నాటి ఈజిప్టు చక్రవర్తిని బైబిల్ 'ఫిరౌన్'గా పేర్కొన్నది. కాని వాస్తవానికి ఫిరౌన్ రాజవంశం హజ్రత్ యూసుఫ్ తదనంతరం 500 ఏండ్ల తరువాతే అధికారంలోకి వచ్చింది. హజ్రత్ యూసుఫ్ కాలంలో ఈజిప్టులో ఒక అరబ్బు కుటుంబం

పరిపాలన చేసేది. వారు పశుపాలక జాతి రాజులు (Hyksos Kings)గా పిలువ బడేవారు. (వివరాలకు చూడండి: బైబిల్‌లోని ఆదికాండము).

సత్యాన్ని అంగీకరించకపోవటానికి తగు కారణం 'ఆధారం' లేకపోవటమే అనుకుంటే, ఆధారం ముందుకు వచ్చిన తరువాత మనిషి తక్షణం సత్యాన్ని అంగీకరించాలి. కాని చాలా సందర్భాలలో సత్యతిరస్కారానికి ప్రధాన కారణం మంకుతనం, హఠం అయి ఉంటుంది. వాళ్ళు సత్యాన్ని ఎందుకు అంగీకరించరంటే, దానిని వారు అంగీకరించదలచుకోలేదు. సత్యాన్ని ఒప్పుకుంటే దాని ముందు మనిషి తనను చిన్నబుచ్చుకున్నట్టవుతుంది. తనను చిన్నవాడుగా చేసుకోవటం మనిషికి సుతరామూ ఇష్టముండదు. ఈ కారణంగానే ఇలాంటివారు అన్ని రకాల నిదర్శనాలు ముందుకు వచ్చినా మీదట కూడా తమ పెడసరి వైఖరిని మానుకోరు. ప్రపంచంలో ఒదిగి ఉన్నవాడు పరలోకంలో బాగా ఎదిగి ఉంటాడన్న సంగతిని వారు మరచి పోతుంటారు. ప్రపంచంలో అణగిమణగి ఉండని వాడు రానున్న లోకంలో కూడా సదా అల్పుడై ఉంటాడు.

105. భూమ్యాకాశాలలో ఎన్నో సూచనలున్నాయి. వాటి మీదుగా జనులు సాగిపోతూ ఉంటారు. కాని వాటిని గురించి అస్సలు పట్టించుకోరు. 106. జనులలో చాలామంది దైవాన్ని విశ్వసిస్తూనే ఆయనకు భాగస్వాములుగా ఇతరులను నిలబెడుతున్నారు. 107. ఏమిటి, దైవశిక్షలో భాగంగా ఏదయినా విపత్తు తమపై వచ్చిపడదనీ లేదా తాము తెలియని స్థితిలో ఉన్నప్పుడు అకస్మాత్తుగా ప్రళయం రాదని వారు ధీమాగా ఉన్నారా? 108. వారికి చెప్పు : 'ఇది నా

وَكَأَيِّن مِّنْ آيَةٍ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ
يَمُرُّونَ عَلَيْهَا وَهُمْ عَنْهَا مُعْرِضُونَ ﴿١٠٥﴾
وَمَا يُؤْمِنُ أَكْثَرُهُم بِاللَّهِ إِلَّا وَهُم
مُّشْرِكُونَ ﴿١٠٦﴾ أَفَأَمِنُوا أَن تَأْتِيَهُمْ
غَاشِيَةٌ مِّنْ عَذَابِ اللَّهِ أَوْ تَأْتِيَهُمُ
السَّاعَةُ بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١٠٧﴾
قُلْ هَٰذِهِ سَبِيلِي أَدْعُو إِلَى اللَّهِ ۚ عَلَىٰ
بَصِيرَةٍ أَنَا وَمَنِ اتَّبَعَنِي ۖ وَسُبْحَانَ

اللّٰهِ وَمَآ اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٨﴾

మార్గం. నా దార్శనికత ఆధారంగా నేను దేవుని వైపునకు పిలుస్తున్నాను. నా వెంట ఉన్న సహచరులు కూడా (అదే చేస్తున్నారు). దేవుడు పరమ పవిత్రుడు, బహు దైవారాధన చేసేవారితో నాకెట్టి సంబంధం లేదు.'

---

సత్యం వచ్చేసిన తరువాత కూడా దానిని విశ్వసించని వారు ఎల్లప్పుడూ చెప్పేదొక్కటే- మేము కోరిన నిదర్శనం సత్యం తరఫున మా వద్దకు రాలేదని. ఒకవేళ అలాంటి నిదర్శనమేదైనా వచ్చి ఉంటే తాము తప్పకుండా విశ్వసించి ఉండేవారమని వారంటారు. అంటే వారి విముఖతకు లేక తిరస్కృతికి గల కారణం తమలో లేదని, అది బయటే ఉందని వారు నమ్మబలుకుతారు.

కాని యదార్ధ స్థితి అందుకు భిన్నంగా ఉంది. సత్యం ఎంత స్పష్టంగా ఉంటుందంటే, అది బహిర్గతమైనప్పుడు భూమ్యాకాశాలలోని నిదర్శనాలన్నీ దానిని సత్యమని ధ్రువీకరిస్తాయి. అది యావజ్జగతిలో అన్నిటికన్నా తిరుగులేని విషయంగా రూఢీ అవుతుంది. అయితే సత్యాన్ని పొందటానికి కావలసింది చూసే వాని నేత్రం, గుణపాఠం గ్రహించే వాని మస్తిష్కం. సత్యతిరస్కారులకు సరిగ్గా ఇవే లోపించాయి.

సత్యానికి వ్యతిరేకంగా మనిషి తలబిరుసుతనం చూపటానికి చాలా సందర్భాలలో ప్రధాన కారణం 'షిర్క్' (బహుదైవోపాసన) అయి ఉంటుంది. చాలా మంది దైవాన్ని నమ్ముతూనే మరెందరో సజీవులను, మృతులను తమ ఆరాధ్య దైవాలుగా కల్పించుకుని ఉంటారు. వారికి 'పెద్దరికం' ఇచ్చి ఉంటారు. ఈ విధంగా ప్రతి ఒక్కడూ దైవాన్నే కాకుండా మరి కొందరిని కూడా 'పెద్దలు'గా చేసుకున్నారు. వారు ఆ పెద్దల భరోసాపైనే బ్రతుకుతుంటారు. వాస్తవానికి వారు దేవుని దృష్టిలో అందరికన్నా చిన్నవారు. పరలోకంలో మనిషిని ఆదుకునేవి అతను చేసుకున్న కర్మలేగాని కాల్పనిక పెద్దల పెద్దరికం కాదు.

అల్లాహ్ తరఫున దాసులను అల్లాహ్ వైపునకు పిలవటమే ప్రవక్త పని. అదే అతని ప్రధాన కార్యక్రమం. ఈ మహత్కార్యాన్ని అతను తన మనోనేత్రంతో

అవలంబించాడేగాని, ఎవరినో అనుకరిస్తూ అవలంబించలేదు. మరో విధంగా చెప్పాలంటే దైవదాసులను దేవునితో సంబంధం ఏర్పరచటమే ప్రవక్త ప్రధాన కర్తవ్యం. అలాగే ప్రజలు తమ ప్రవక్తను అంతఃచక్షువులతో పొందాలి. దేవుని ఏకత్వం (తౌహీద్) స్థాయిలో దానిని ప్రకటించాలి.

మనిషి తన తాత్కాలిక సుఖశాంతులను శాశ్వత సుఖశాంతులుగా భావిస్తాడు. యదార్థానికి ఎవరు ఎప్పటివరకు బ్రతికి ఉంటారో ఎవరికీ తెలీదు. మృత్యువు ఎవరిని ఎప్పుడు కబళించి అతని పొగరు అణచివేస్తుందో తెలీదు. ఎప్పుడు ప్రళయం అతని ఆశా సౌధాన్ని కుప్పకూల్చి వేస్తుందో ఎవరూ ఊహించలేరు. మనిషి తాను నిశ్చయమైన ప్రపంచంలో ఉన్నట్లు భావించుకుంటాడు. నిజానికి అతను ఒక అనిశ్చితమైన పర్యవసానం అంచున నిలబడి ఉన్నాడు.

109. (ఓ ప్రవక్తా!) నీకు పూర్వం మేము వివిధ జనావాసాల నుండి పంపిన ప్రవక్తలంతా మానవులే. మేము వారి వద్దకు వహీ (దివ్యవాణి) పంపేవారము. ఏమిటి, వారు ధరణిలో సంచరించి, తమ పూర్వీకుల పర్యవసానం ఏమయిందో గమనించటం లేదా? అయితే దైవానికి భయపడేవారికి పరలోక నెలవు ఎంతో శ్రేష్ఠమైనది. మీరు ఆ మాత్రం అర్థం చేసుకోలేరా? 110. కడకు ప్రవక్తలు నిస్పృహకు లోనయి, తమతో అబద్ధం పలకబడిందని వారు తలపోసినపుడు, (అనూహ్యంగా) మా సహాయం వారికి అందింది. అప్పుడు మేము తలచిన వారికి విముక్తి లభించింది. అపరాధ జనుల నుండి మా శిక్ష తొలగిపోవటం అసంభవం.

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا رِجَالًا
نُّوْحِیْٓ اِلَيْهِمْ مِّنْ اَهْلِ الْقُرٰى ؕ اَفَلَمْ
يَسِيْرُوْا فِی الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ
كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ
وَلَدَارُ الْاٰخِرَةِ خَيْرٌ لِّلَّذِيْنَ اتَّقَوْا ؕ
اَفَلَا تَعْقِلُوْنَ ۝١٠٩ حَتّٰٓى اِذَا اسْتَيْـَٔسَ
الرُّسُلُ وَظَنُّوْٓا اَنَّهُمْ قَدْ كُذِبُوْا
جَآءَهُمْ نَصْرُنَا ۙ فَنُجِّیَ مَنْ نَّشَآءُ ؕ وَلَا
يُرَدُّ بَاْسُنَا عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ ۝١١٠

చరిత్ర చెప్పేదేమిటంటే; దైవదౌత్యాన్ని, ప్రవక్తల పరంపరను విశ్వసించే వారు కూడా, తమ జాతిలో నుండి ఒక వ్యక్తి ప్రవక్తగా నియుక్తుడై నిలబడినప్పుడు నిర్ద్వంద్వంగా అతన్ని త్రోసిపుచ్చారు. దీనికి కారణమేమిటంటే, మాజీలోని ప్రవక్త చారిత్రకంగా ధ్రువీకరించబడిన ప్రవక్తగా ఉండేవాడు. కాగా; వర్తమానకాలంలోని ప్రవక్త వివాదాస్పద వ్యక్తిగా కనిపించేవాడు. చారిత్రక ప్రవక్తను విశ్వసించటం ఎల్లప్పుడూ మనిషికి సులభమే. వివాదాస్పదంగా ఉన్న ప్రవక్తను విశ్వసించటమే కష్టతరం.

ఆద్; సమూద్, మద్యన్; లూత్ జాతుల విధ్వంసమైన బస్తీలు ఖురైషులు నివసించే ప్రాంతానికి మరీ దూరాన కూడా లేవు. వారు తమ ప్రయాణ సందర్భాలలో నిర్మానుష్యంగా పడివున్న ఆ బస్తీలను తిలకించేవారు. తమ కాలంలో వివాదాస్పద వ్యక్తిగా కనిపించిన ప్రవక్తను తిరస్కరించినందువల్లనే ఆ జాతులకు ఈ దుర్గతి పట్టిందని గతం వర్తమానానికి చెప్పకనే చెబుతోంది. అయినప్పటికీ ఖురైషులు వాటి నుండి గుణపాఠం నేర్చుకోలేదు.

యూసుఫ్ సూరాలోని 110 వ సూక్తికి వివరణ అల్ బఖర సూరా 214వ ఆయత్ ద్వారా లభిస్తుంది. "ఏమిటి, మీరు స్వర్గంలో ఇట్టే ప్రవేశించగలమని భావిస్తున్నారా? యదార్థానికి మీ పూర్వీకులకు ఎదురైన పరిస్థితులు మీకింకా ఎదురవనే లేదు. వారెన్నో కష్టాలకు ఓర్చుకున్నారు. బాధలు భరించారు. తీవ్రంగా కుదిపి వేయబడ్డారు. చివరికి (ఆ బాధలకు తాళలేక) ప్రవక్తలు, వారితోపాటు విశ్వసించినవారు, 'ఇంతకీ దైవసహాయం ఎప్పుడొస్తుంది?' అనేవారు. వినండి! దైవసహాయం అతి చేరువలోనే ఉంది."

దేవుడు సదా సత్య సందేశహరునికి తోడ్పడతాడు. అయితే ఈ తోడ్పాటు ఆహూతునికి వ్యతిరేకంగా– సందేశ ప్రదాత పక్షాన దేవుని తీర్పు అయి ఉంటుంది.

అందుకే సందేశ ప్రధానమయిన కృషి శాయశక్తులా చేసినప్పుడు, అది ఆఖరి ఘట్టానికి చేరుకున్నప్పుడు మాత్రమే ఈ సహాయం వస్తుంది.

"పరలోక నిలయం దైవభీతి కలవారికి ఎంతో శ్రేష్ఠమైనది."

ప్రపంచంలో దేవుడు సత్యసందేశ ధ్వజవాహకులకు ఎంతగా తోడ్పడతాడంటే, వారి వాక్కు ఇతర వాక్కులన్నింటిపై ఉన్నతమైనదిగా, తిరుగులేనిదిగా రూఢీ అవుతుంది. ప్రపంచంలో తమ శత్రువులు ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ వారు తమ సందేశ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు. ఇదే గౌరవం, ఇదే ఉన్నతి వారికి పరలోకంలో మరింత పరిపూర్ణంగా, ప్రామాణిక స్వరూపంలో ప్రాప్తమవుతుంది.

لَقَدْ كَانَ فِي قَصَصِهِمْ عِبْرَةٌ لِّأُولِي
الْأَلْبَابِ ۗ مَا كَانَ حَدِيثًا يُفْتَرَىٰ وَ
لَٰكِن تَصْدِيقَ الَّذِي بَيْنَ يَدَيْهِ وَ
تَفْصِيلَ كُلِّ شَيْءٍ وَهُدًى وَرَحْمَةً
لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿١١١﴾ ع

111. వీరి గాథలలో విజ్ఞులకు గొప్ప గుణపాఠం ఉంది. ఇదేదో కాల్పనిక విషయం కాదు. పైగా ఇది (ఖుర్ఆన్) తనకు పూర్వం ఉన్న వాటికి ధ్రువీకరణ. ప్రతి విషయానికి కూలంకషమయిన వివరణ; విశ్వసించే జనులకు మార్గ దర్శనం, కారుణ్యం.

---

గతించిన ప్రవక్తల, వారి జాతుల గాథలు గుణపాఠం రీత్యా సమస్త మానవాళికి సంబంధించిన గాథలే. మనిషి గనక వివేచనతో వ్యవహరిస్తే గతంలోని సంఘటనల ద్వారా వర్తమానంలో ఉపదేశం పొందుతాడు. ఇతరుల పరిణామాన్ని చూసి అతను తన స్థితిగతులను చక్కదిద్దుకుంటాడు.

ఖుర్ఆన్ ఏ మానవ మాత్రుడో కల్పించుకున్న గ్రంథం కాదు. అది దేవుని తరఫున అవతరించిన గ్రంథం. అది వెనుకటి ఆకాశ గ్రంథాలలో చెప్పబడిన భవిష్యవాణి ప్రకారం వచ్చింది. ఇందులో మార్గదర్శకత్వానికి సంబంధించిన ప్రతి వస్తువు గురించి చర్చించబడింది. అది తన ఆరంభం దృష్ట్యా మానవుల కొరకు మార్గదర్శిని. తన అంతిమ పర్యవసానం దృష్ట్యా వారి పాలిట కారుణ్యం.

# 13. అ్రరాద్
## (ఉరుము)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝
الٓمّٓرٰ ۚ تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ ؕ وَالَّذِىۡۤ
اُنۡزِلَ اِلَيۡكَ مِنۡ رَّبِّكَ الۡحَـقُّ وَلٰـكِنَّ
اَكۡثَرَ النَّاسِ لَا يُؤۡمِنُوۡنَ ۝١ اَللّٰهُ
الَّذِىۡ رَفَعَ السَّمٰوٰتِ بِغَيۡرِ عَمَدٍ
تَرَوۡنَهَا ثُمَّ اسۡتَوٰى عَلَى الۡعَرۡشِ وَ
سَخَّرَ الشَّمۡسَ وَالۡقَمَرَ ؕ كُلٌّ يَّجۡرِىۡ
لِاَجَلٍ مُّسَمًّى ؕ يُدَبِّرُ الۡاَمۡرَ يُفَصِّلُ
الۡاٰيٰتِ لَعَلَّكُمۡ بِلِقَآءِ رَبِّكُمۡ
تُوۡقِنُوۡنَ ۝٢

1. అలిఫ్ లామ్ మీమ్ రా. ఇవి దైవ గ్రంథ వాక్యాలు.నీ ప్రభువు తరఫు నుండి నీపైన అవతరించినదంతా సత్యం. కాని చాలామంది నమ్మరు. 2. అల్లాహ్‌యే ఆకాశాలను మీకు కనిపించే స్తంభాలు లేకుండా అంతేసి ఎత్తున నిలిపి ఉంచిన వాడు. తరువాత ఆయన తన అధికార పీఠాన్ని అలంకరించాడు. ఆయనే సూర్య చంద్రులను శాసననిబద్ధత కలిగి ఉండేలా చేశాడు– ప్రతిదీ ఒక్కో నిర్ధారిత వేళ ప్రకారం నడుస్తోంది. దేవుడే సమస్త వ్యవహారాలను నిర్వహిస్తున్నాడు. ఆయన తన సూచనలను స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు – మీరు మీ ప్రభువును కలుసుకోవటంపై దృఢనమ్మకం కలిగి ఉండాలని.

---

ఖుర్‌ఆన్ ఒకే దేవుని విశ్వాసం వైపు ఆహ్వానిస్తోంది. దైవాన్ని నమ్మని వారి వద్ద ఉన్న అతి పెద్ద లాజిక్ ‘ఒకవేళ దేవుడే గనక ఉంటే మాకెందుకు కనిపించడు?’ అనేదే. కాని మనకు తెలిసిన ప్రపంచం చాటి చెప్పేదేమిటంటే, ఏదేని ఒక వస్తువు కానరాకపోయినంత మాత్రాన దానికి అసలు ఉనికే లేదని అర్థం ఎంతమాత్రం కాదు. దానికొక దృష్టాంతం ఆకర్షణాశక్తి. గగనంలో అసంఖ్యాకమయిన నక్షత్రాలు, గ్రహాలు ఉన్నాయి. ఒక విధమయిన అయస్కాంత శక్తి మాత్రమే వాటిని శూన్యంలో నిలిపి ఉంచిందని మానవ పరిజ్ఞానం చెబుతోంది. మరి మానవుడు కానరాని అయస్కాంత శక్తిని నమ్మినప్పుడు దేవుని అస్థిత్వాన్ని ఎందుకు నమ్మడు?

వహీ (దివ్యవాణి), దైవదౌత్యం విషయం కూడా ఇటువంటిదే. ఈ జగతిని అధ్యయనం చేసే వ్యక్తికి, ఇక్కడ ప్రతి వస్తువూ ఒక ప్రత్యేక ఆజ్ఞకు కట్టుబడి

ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ 'ఆజ్ఞ' ఖుద్దుగా ఆ వస్తువులలో లేదు. నిశ్చయంగా అది బయటి నుండి వస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే యావజ్జగతి తన కార్యాచరణ నిమిత్తం 'బయటి' నుండి సూచనలు పొందుతోంది. మనిషి మినహా మిగతా ప్రపంచంలో ఈ బయటి సూచలకు నామాంతరమే ప్రకృతి శాసనం. మానవ జగతిలో దీని పేరే వహీ (దివ్యవాణి). 'వహీ' వాస్తవానికి ఈ వెలుపలి మార్గదర్శకత్వా నికి ప్రతిరూపం. ఇది మానవ జగతి వరకే విస్తరించి ఉంది. దీనిని మిగతా ప్రపంచంలో ప్రకృతి శాసనం అంటారు.

జగతి (ప్రపంచం) ఒక యంత్రమైతే, ఖుర్‌ఆన్ దాని గైడ్‌బుక్. మొదటిది దేవుని వ్యూహ రచనకు ఉపమానమైతే, రెండవది మార్గదర్శక సూచనలకు దృష్టాంతం. ఈ రెండింటి మధ్య సంపూర్ణ సమన్వయం, అపురూప సామరస్యం ఉంది. జగతిలో ఆచరణాత్మకంగా కనిపించేదంతా ఖుర్‌ఆన్‌లో పద సముదాయం రూపంలో ఉంది. ఈ సమన్వయం ఏక కాలంలో రెండు విషయాలను రూఢీ చేస్తోంది. ఒకటేమంటే సువిశాలమైన ఈ విశ్వానికి ఒక కర్త ఉన్నాడు. రెండవది: ఆ సృష్టికర్త గ్రంథమే ఖుర్‌ఆన్. అది పరిమితమైన మానవ మేధ నుండి పుట్టినది కాదు.

3. ఆయనే భూమిని సువిశాలంగా పరచాడు. అందులో పర్వతాలను నెల కొల్పాడు. నదీనదాలను ప్రవహింప జేశాడు. అన్ని రకాల పండ్లు ఫలాల జత లను అందులో సృష్టించాడు. ఆయన రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. నిశ్చ యంగా ఇందులో చింతన చేసే వారికి సూచనలున్నాయి.

وَهُوَ الَّذِي مَدَّ الْأَرْضَ وَجَعَلَ فِيهَا رَوَاسِيَ وَأَنْهَارًا ۖ وَمِن كُلِّ الثَّمَرَاتِ جَعَلَ فِيهَا زَوْجَيْنِ اثْنَيْنِ ۖ يُغْشِي اللَّيْلَ النَّهَارَ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَتَفَكَّرُونَ ③

---

ఆకాశంలోని నిదర్శనాల తర్వాత భూమి స్థితిగతులపై దృష్టిని సారించినప్పుడు, అది మానవ నివాసానికి అత్యంత అనువైన, అర్థవంతమైన స్థలంగా కానవస్తుంది.

భూమి ఒక ప్రకృతి పాన్పు మాదిరిగా మానవుని కాళ్ళ క్రింద పరచబడి ఉంది. అందులో ఒకవైపు మానవ అవసరాలకు తగ్గట్టుగా సముద్రపు అగాధాలుంటే, మరో వైపు పర్వతాల ఎత్తులున్నాయి. అవి రెండూ కలిసి ఈ భూమండలాన్ని సమతౌల్యంలో ఉంచుతున్నాయి. వృక్షాలు వేర్వేరుగా కూడా ఉండగలవు. కాని వాటిని జతలుగా చేయటం జరిగింది. వాటి మధ్యగల సంపర్క ప్రక్రియ ద్వారా పండ్లు ఫలాలు, గింజలు ఉత్పత్తి అవుతున్నాయి. భూమి నిరంతరం సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తూ 24 గంటలలో తన ప్రయాణ దూరాన్ని చేరుకుంటుంది. దానివల్ల రేయింబవళ్ళు వస్తున్నాయి.

ఈ రకమయిన నిదర్శనాలపై గంభీరంగా ఆలోచించిన వ్యక్తి ఈ ప్రపంచం తిరుగులేని అధికారంగల ఒకానొక అధిపతి ఆధ్వర్యంలో నడుస్తోందని, ఆయన తన సంకల్పానికనుగుణంగా ఒక లక్ష్యబద్ధమైన ప్రణాళికను రూపొందించాడని అంగీకరించక తప్పదు. పకడ్బందీగా సాగే ప్రణాళిక లేకుండా ధరిణిపై ఇంతటి అపురూపమైన వ్యవస్థ సంభవం కాదు.

وَفِي الْأَرْضِ قِطَعٌ مُتَجَاوِرَاتٌ وَجَنَّاتٌ مِنْ أَعْنَابٍ وَزَرْعٌ وَنَخِيلٌ صِنْوَانٌ وَغَيْرُ صِنْوَانٍ يُسْقَىٰ بِمَاءٍ وَاحِدٍ وَنُفَضِّلُ بَعْضَهَا عَلَىٰ بَعْضٍ فِي الْأُكُلِ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ يَعْقِلُونَ ⊙

4. భూమిలో కూడా దగ్గర దగ్గరగానే పలు క్షేత్రాలున్నాయి. ద్రాక్ష తోటలు, పంట పొలాలున్నాయి. ఖర్జూర చెట్లున్నాయి. వాటిలో కొన్ని ఒంటిగా ఉంటే, మరికొన్ని జతగా ఉన్నాయి. వాటన్నింటికీ సరఫరా అయ్యే నీరు ఒక్కటే. అయితే మేము వాటిలో ఒకదానికి మరో దానిపై ప్రాధాన్యతను ఇస్తున్నాము. యోచన చేసేవారికి ఇందులో పలు సూచనలున్నాయి.

---

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్(రజి) ఇలా అన్నారు: ఒక నేల సారవంతమైనదైతే మరొకటి బంజరు భూమి అయి ఉంటుంది. ఒకటి మొలకెత్తుతుంది, మరొకటి మొలవదు.

ارض طيبة و ارض سبخة تنبت هذه و هذه الى جنبها لا تنبت. ఆదం సంతతి వ్యవహారం కూడా ఇటువంటిదేనని, వారిలో మంచివారితోపాటు, చెడ్డవారు కూడా ఉంటారని ముజాహిద్ అభిప్రాయపడ్డారు. మరి చూడబోతే అందరి మూలం ఒక్కటే. ఇది ఆదం సంతానం అంతరంగాల కొరకు అల్లాహ్ ఇచ్చిన ఉపమానం అని హసన్ బస్రీ వ్యాఖ్యానించారు. هذا مثل ضرب الله لقلوب بني آدم

భూమిలో ఒక విచిత్రమయిన నిదర్శనం ఉంది. అది ఒకే రకమయిన మట్టి. ఒకే రకమయిన నీరు దానికి సరఫరా అవుతుంది. అయితే ఒక ప్రదేశంలో ఒక మొక్క మొలిస్తే, దాని సమీపంలోనే మరో మొక్క మొలుస్తుంది. కాని ఒక దాని పండు తియ్యగా ఉంటే, మరో చెట్టు పండు పుల్లగా ఉంటుంది. ఒకటి అధిక దిగుబడినిస్తే, మరొకటి తక్కువ దిగుబడి నిస్తుంది.

ఇది మానవ సంఘటనకు సంబంధించిన నేల ఉపమానం. దీనిద్వారా అవగతమయ్యేదేమిటంటే మానవులంతా పైకి ఒక్కటే అయినా, వారందరి వద్దకు

ఒకే మార్గదర్శకత్వం వచ్చినప్పటికీ ఆ మార్గదర్శకత్వం ద్వారా లబ్ధి పొందే విషయంలో ఒక మనిషికీ–మరో మనిషికీ మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకడు దాని ద్వారా సన్మార్గం పొందితే, మరొకడు దానిని త్రోసి రాజంటాడు. ఒకడు కొద్దిగానే మార్గదర్శనం పొందితే, ఇంకొకడి జీవితం సన్మార్గం ద్వారా పూర్తిగా ధన్యమవుతుంది. నేలను బట్టే ఉత్పత్తి అన్న సూత్రం ఇక్కడా అక్కడా ఒక్కటే.

وَإِنْ تَعْجَبْ فَعَجَبٌ قَوْلُهُمْ ءَإِذَا كُنَّا
تُرَٰبًا ءَإِنَّا لَفِي خَلْقٍ جَدِيدٍ ۗ أُولَٰٓئِكَ
الَّذِينَ كَفَرُوا بِرَبِّهِمْ ۖ وَأُولَٰٓئِكَ
الْأَغْلَٰلُ فِيٓ أَعْنَاقِهِمْ ۖ وَأُولَٰٓئِكَ أَصْحَٰبُ
النَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ⑤

5. ఒకవేళ నీవు ఆశ్చర్యపడేవాడవైతే, వారి (అవిశ్వాసుల) ఈ పలుకు నిన్ను ఆశ్చర్యపరచాలి. వారిలా అంటారు : మేము (మరణించి) మట్టిగా మారిన తరువాత కూడా మళ్లీ సరికొత్తగా సృష్టించబడతామా? – అలాంటివారే తమ ప్రభువును నిరాకరించినవారు. అలాంటివారి మెడలలోనే కంఠపాశాలు పడేవి. వారే నరకాగ్నివాసులు. వారందులో కలకాలం ఉంటారు.

---

మరణానంతర జీవితాన్ని త్రోసిపుచ్చే వారి వ్యవహారం కడు విచిత్రమైనది! వారు ఏ సంఘటన ప్రస్ఫుటం కావటాన్ని ఒకసారి అంగీకరిస్తున్నారో, అది మలిసారి ప్రస్ఫుటం కావటాన్ని తిరస్కరిస్తున్నారు.

మలిసారి జీవితాన్ని అంగీకరించని వారు మలిసారి జీవితం ఉందని విశ్వసించే వారిపై తమ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తారు. మరో జీవితాన్ని విశ్వసించటమంటే అసంభవమైన విషయాన్ని నమ్మటమేనన్నది వారి అభిప్రాయం. కాని వాస్తవానికి పరిస్థితుల స్వరూపం తద్భిన్నంగా ఉంది. ఎందుకంటే ఏ తిరస్కారి అయినా మరణానంతర జీవితాన్ని మాత్రమే తిరస్కరించగలడు. మొదటి జీవితాన్ని తిరస్కరించటం ఎవరికీ సంభవం కాదు. ఎందుకంటే అదొక సజీవమయిన సంఘటనగా మనిషి ముందున్నది. మరి తొలిసారి జీవితం ఉనికిలోకి రావటం సంభవం అయినప్పుడు మలిసారి జీవితం ఉనికిలోకి రావటం ఎందుకు సంభవం కాదు?

దైవాన్ని కాదనేవారు లోకంలో బహు కొద్దిమంది మాత్రమే. చాలా మంది సృష్టికర్త ఒక్కడేనని ఒప్పుకుంటారు. కాని పరలోకాన్ని నమ్మరు. అయితే పరలోకాన్ని నిరాకరించిన మీదట సృష్టికర్తను అంగీకరించి మాత్రం ప్రయోజనం ఏమిటి? దేవుడు ఈ విశ్వానికి కర్త మాత్రమే కాదు, ఆయన స్వతహాగా సత్యం కూడా.

దేవుడు మూర్తీభవించిన సత్యం మరియు న్యాయం అవటం చేత ఆయన ఏం చేసినా సత్యబద్ధంగానే, న్యాయబద్ధంగానే చేస్తాడనేది సత్యం. ఇది అవశ్యం కూడా. పరలోకం వాస్తవానికి దేవుని న్యాయ శీలానికి ఒక ప్రబల తార్కాణం. పరలోకాన్ని నమ్మినప్పుడే దేవునిపై నమ్మకానికి అర్థం, పరమార్థం ఉంది. పరలోకాన్ని విశ్వసించ నంతవరకూ దేవునిపై విశ్వాసం సంపూర్ణమవదు.

మెడలలో కంఠపాశాలు పడటం అనేది బానిసత్వానికి సంకేతం. ఒక విధంగా వారు తమ మనోభావాలకు బానిసలుగా ఉన్నారు. ఎవరయితే ఈ లోకంలో ఈ రకంగా తమను తాము బందీలుగా చేసుకున్నారో. వారికి పరలోకంలో కూడా అదే గతి పడుతుంది.

وَيَسْتَعْجِلُونَكَ بِالسَّيِّئَةِ قَبْلَ الْحَسَنَةِ
وَقَدْ خَلَتْ مِنْ قَبْلِهِمُ الْمَثُلٰتُ ۗ وَإِنَّ
رَبَّكَ لَذُوْ مَغْفِرَةٍ لِّلنَّاسِ عَلٰى
ظُلْمِهِمْ ۚ وَإِنَّ رَبَّكَ لَشَدِيْدُ الْعِقَابِ ﴿٦﴾

6. వారు మేలుకు ముందే కీడు కొరకు తొందరపెడుతున్నారు. వాస్తవానికి వీరికి పూర్వం కూడా ఇలాంటి దృష్టాంతాలు గడచి ఉన్నాయి. ప్రజలు దుర్మార్గాలకు ఒడిగట్టినప్పటికీ నీ ప్రభువు క్షమించే వాడే. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించ టంలో కూడా చాలా కఠినుడే.

---

మీరు దేవుని ఉపదేశాన్ని శిరసావహించండి. లేకుంటే మీరు దేవునిచే నిలదీయబడతారని మహాప్రవక్త ముహమ్మద్(ససం) మక్కా వారికి నచ్చజెప్పేవారు. దానికి సమాధానంగా వారిలా అన్నారు: “దేవా! ముహమ్మద్ చెప్పేదే నిజమైతే నీవు మాపై ఆకాశం నుండి రాళ్ళ వాన కురిపించు.” ఈ ప్రార్థన పైకి దైవంతో చేసుకున్న వినతిలా కనిపించినప్పటికీ, వాస్తవానికి ఇది ముహమ్మద్(స)ను ఉద్దేశించి చేసిన సవాలు! ఆ సమయంలో ఆయన (సఅసం) మక్కా వారి దృష్టిలో మామూలు మనిషిలా కనిపించేవారు. అలాంటి ఒక సాదాసీదా మనిషిని తిరస్కరించినంత మాత్రాన తమకు దైవశిక్ష పడుతుందా? అనుకునేవారు. ఏ శిక్ష గురించి నీవు మమ్మల్ని బెదిరిస్తున్నావో దానిని మాపైకి తీసుకురా అని వారు వేళాకోళం చేసేవారు.

మీ సత్యతిరస్కారం కారణంగా మీపై శిక్ష ఎలాగూ రానున్నది. మీరు దానికోసం హడావిడి చేస్తున్నారు. మీకు దొరికిన ఈ గడువును ఖుర్ఆన్‌పై యోచన చేసేటందుకు సద్వినియోగం చేసుకోండి. అంతేగాని శిక్ష కోసం ఆత్రం చేయకండి అని వారికి ఉపదేశించబడింది.

దైవశిక్షను కళ్ళారా చూసిన పిదప దానిని విశ్వసించాలని ప్రజలు

కోరుకుంటున్నారు. ఇది కేవలం మూర్ఖత్వపు కోరిక. తమకు పూర్వం ఎన్ని జాతులు గతించాయో, వారి పర్యవసానం ఏమయిందో వారు చూసి గుణపాఠం నేర్చుకోవాలి.

దైవశాసనం ఏమిటంటే ఆయన మనిషికి ఆచరణావ్యవధిని ప్రసాదిస్తాడు. ఈ గడువే జనుల తలబిరుసుతనాన్ని పెంచింది. కాని గడువుకు కూడా ఒక హద్దూపద్దూ ఉంటుంది. ఈ హద్దుకు చేరుకున్న మీదట, వారి కొరకు వ్యథా భరితమైన యాతన వేచి ఉంటుంది. దాన్నుండి వారు తమను కాపాడుకోలేరు.

7. సత్య తిరస్కారానికి పాల్పడినవారు, 'ఇతనిపై ఇతని ప్రభువు తరఫున ఏదయినా సూచన ఎందుకు అవతరించ లేదు?' అని అంటున్నారు. (ప్రవక్తా!) నీవు సావధానపరిచేవాడవు మాత్రమే. ప్రతి జాతికీ ఒక మార్గదర్శకుడు ఉన్నాడు.

وَيَقُولُ الَّذِينَ كَفَرُوا لَوْلَا أُنزِلَ عَلَيْهِ آيَةٌ مِّن رَّبِّهِ ۗ إِنَّمَا أَنتَ مُنذِرٌ ۖ وَلِكُلِّ قَوْمٍ هَادٍ ع

---

నేడు యావత్ప్రపంచంలో వందకోట్లకన్నా ఎక్కువమందే ముహమ్మద్ (సఅసం)ను అంతిమ దైవప్రవక్తగా విశ్వసిస్తున్నారు. కాని ఆయన జీవిత కాలంలో ఈ విషయం మక్కా వారికి అర్థం కాలేదు. దేవుడు ఆయన్ని ప్రవక్తగా చేసి పంపాడంటే అది వారికి నమ్మశక్యం కాలేదు. దీనికి కారణమేమిటంటే; ఆయన ప్రవక్తగా ప్రభవించిన తొలికాలంలో ఆయన ప్రవక్తా పదవి వివాదాస్పదం (Controversial) అయింది. కాని ఇప్పుడు ఆయన ప్రవక్తా పదవి వ్యవస్థీకృతం (Established) అయింది. వివాదాస్పద యుగంలో ప్రవక్తను తెలుసుకోవటం ఎంత కష్టమో, వ్యవస్థీ కృతమైన యుగంలో ఆయన్ని తెలుసుకోవటం అంతే సులభం.

మక్కా వారి వద్ద ఉన్న కొలమానం ధనం, అధికారం, పేరు ప్రఖ్యాతుల కొలమానం. ఆ రకంగా చూసినప్పుడు ఆయన (స) వారికి మహా మనీషిగా కనిపించలేదు. అందుకే వారు ఆయన వెంట ఏదయినా అసాధారణమయిన నిదర్శనం ఉండాలని కోరారు. ఆ నిదర్శనం ఆయన ప్రవక్తా పదవికి చిహ్నంగా ఉండాలన్నారు. దానికి సమాధానంగా చెప్పబడింది – వారు దైవప్రణాళికకు అనుగుణంగా లేని దానిని డిమాండు చేస్తున్నారని.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. పరీక్షా ప్రపంచంలో మనిషి పరీక్షించ బడతాడు. ప్రతిదీ అతను కోరిన విధంగా అతని ఎదుట ప్రత్యక్ష పరిస్తే ఇక పరీక్షకు అర్థమేముంది? ఇక్కడ మనిషి తనకు తెలియజేయబడిన ఒకానొక విషయంపై

తన విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. ప్రవక్త మార్గదర్శకత్వాన్ని నమ్మి నడుచుకోవాలి.

దేవుడు ప్రతి జాతిలోనూ, స్వయంగా వారికే చెందిన ఒక వ్యక్తిని వారి మధ్యన నిలబెడతాడు. ఎందుకంటే ఆ వ్యక్తి ఆ జాతికే చెందిన వాడై ఉన్నప్పుడు వారితో చనువుగా ఉంటాడు. వారి భాషలో వారికి దేవుని మార్గాన్ని ఎరుకపరుస్తాడు. కాని ఎన్నో జాతులవారు ఈ సౌలభ్యాన్ని అర్థం చేసుకోవటంలో పొరబడ్డారు. నిన్న మొన్నటి దాకా తమ మధ్యనే ఒక మామూలు మనిషిగా ఉన్నవాడు, ఉన్నట్టుండి ప్రవక్త ఎలా అయిపోయాడు? అని సందేహ పడ్డారేగాని అతను ఇస్తున్న సందేశం లోని వైశిష్ట్యాన్ని పసిగట్టలేకపోయారు.

اَللّٰهُ يَعْلَمُ مَا تَحْمِلُ كُلُّ اُنْثٰى وَمَا
تَغِيْضُ الْاَرْحَامُ وَمَا تَزْدَادُ ۭ وَكُلُّ
شَيْءٍ عِنْدَهٗ بِمِقْدَارٍ ۝ عٰلِمُ الْغَيْبِ
وَالشَّهَادَةِ الْكَبِيْرُ الْمُتَعَالِ ۝ سَوَاۗءٌ
مِّنْكُمْ مَّنْ اَسَرَّ الْقَوْلَ وَمَنْ جَهَرَ بِهٖ وَ
مَنْ هُوَ مُسْتَخْفٍۢ بِالَّيْلِ وَسَارِبٌۢ
بِالنَّهَارِ ۝

8. ప్రతి స్త్రీ గర్భంలో ఏముందో దైవానికి తెలుసు. గర్భాలలో పెరిగే తరిగే వాటిని కూడా ఆయన ఎరుగు. ఆయన వద్ద ప్రతి దానికీ ఒక పరిమాణం నిర్ధారితమై ఉంది. 9. ఆయన గోప్యంగా ఉన్న దానినీ, బహిర్గతమై ఉన్నదానినీ ఎరిగిన వాడు; అందరికన్నా గొప్పవాడు, మహోన్నతుడు. 10. మీలో ఎవరయినా తన మాటను మెల్లగా పలికినా, బిగ్గరగా పలికినా,రాత్రి చీకటిలో దాగినదయినా, పగటి వెలుగులో నడిచేదయినా – దైవానికి అన్నీ సమానమే.

---

మాతృగర్భం కడు విచిత్రమైన కర్మాగారం. దేవుడు చేసిన ఈ ఫ్యాక్టరీలో జరిగే మానవోత్పత్తిలోని ఓ విశేషమయిన కోణం ఏమిటంటే ఒక 'నిర్ధారిత పరిమాణం' ప్రకారం ప్రక్రియ జరుగుతూ ఉంటుంది. ఆ ఫ్యాక్టరీ నుండి ఉత్పత్తి అయ్యే వారంతా మగవారో లేక అందరూ ఆడవారో అయి ఉండటం అనేది ఎన్నడూ జరగదు. నేటి అర్థశాస్త్ర పరిభాషలో చెప్పాలంటే ఈ డిమాండు మరియు సప్లయ్ (Demand and Supply) మధ్య నిరంతరం సమతౌల్యం (Equilibrium) నెలకొని ఉంటుంది.

ఉదాహరణకు :ఈ ఫ్యాక్టరీ వేనవేల సంవత్సరాల నుండి పనిచేస్తూ ఉంది. దీని నుండి పురుషులూ పుడుతున్నారు, స్త్రీలూ పుడుతున్నారు. అయితే ఈ రెండు లింగాల సంఖ్యలో ఎల్లప్పుడూ తగు నిష్పత్తి నెలకొని ఉంది. యుద్ధం లాంటి

సంఘ టనలు ఈ నిష్పత్తిని ఎప్పుడన్నా అతలాకుతలం చేస్తాయేమోగాని, ప్రకృతి ఫ్యాక్టరీ మాత్రం తన నిష్పత్తిలో ఎగుళ్ళు దిగుళ్ళు రానీయదు. ఒకవేళ యుద్ధం లాంటి సంఘటనల వల్ల అసమతౌల్యం ఏర్పడినా వచ్చే కొన్నేండ్లలోనే అద్భుతమయిన రీతిలో ప్రకృతి కార్ఖానా ఈ అసమతౌల్యాన్ని సరి చేసేస్తుంది. అదీ విచిత్రం, విశేషం!

ఈ ఫ్యాక్టరీ నుండి ఉత్పత్తి అయ్యే స్త్రీ పురుషుల మధ్యగల శక్తి సామర్థ్యాలలో, తెలివితేటలలో కూడా సమతౌల్యం ఉండటం గమనార్హం. అధ్యయనం ద్వారా తేటతెల్లమయ్యే దేమిటంటే పుట్టే స్త్రీ పురుషులందరిలో ఒకే విధమయిన శక్తీ స్థోమత ఉండదు. వారి శక్తి సామర్థ్యాలలో చాలా వైవిధ్యం ఉంటుంది. ఈ వైవిధ్యానికి అసాధారణమయిన నాగరికతా ప్రాముఖ్యం ఉంది. ఎందుకంటే నాగరికతను ముందుకు నడిపించటానికి వివిధ రకాల శక్తిసామర్థ్యాలు గల మనుషుల అవసరం ఎంతైనా ఉంది. మాతృగర్భం అనే కర్మాగారం ఎంతో క్రమశిక్షణతో రకరకాల ప్రతిభ ఉన్న మనుషులను విజయవంతంగా ఉత్పత్తి చేస్తూపోతుంది. చూడబోతే అది బయటి నుండి వచ్చిన "ఉత్తర్వు"ను గప్‌చిప్‌గా శిరసావహిస్తోందనిపిస్తుంది. మానవోత్పత్తిలో ఈ వైవిధ్యమే గనక లేనట్లయితే సంస్కృతీ నాగరికతల వ్యవస్థ ఒక్కసారిగా కాయిలా పడిపోతుంది. ప్రగతి కుంటుపడుతుంది.

దీని ద్వారా రూఢీ అయ్యేదేమిటంటే ఈ విశ్వానికి కర్త, పాలకుడు, యజమాని అయినవాడు సర్వజ్ఞాని. ఆయనకు అంతర్బాహ్యాలన్నీ తెలుసు. మాతృగర్భంలో ఉండేది ఒక గోప్యమయిన వస్తువు. కాని ఈ సంఘటన ద్వారా తెలిసేదేమిటంటే దైవానికి దీని గురించి క్షుణ్ణంగా తెలుసు. ఒకానొక విషయంలోని అంతర్బాహ్యాలను గురించి తెలిసిన అస్థిత్వానికి వేరితర విషయాల అంతర్బాహ్యాల గురించి మాత్రం ఎందుకు తెలియదు?

11. ప్రతి వ్యక్తికి ముందూ వెనుకా అతని కావలివాళ్ళు ఉన్నారు. వారు దైవాదేశానుసారం అతన్ని కనిపెట్టుకుని ఉంటారు. ఏ జాతి అయినా – మన స్ఫూర్తిగా – తనను తాను మార్చుకోనంత వరకూ దేవుడు కూడా దాని స్థితిని మార్చడు. దేవుడు ఏ జాతి వారినయినా ఏదేని ఒక విపత్తుకు లోను చేయదలిస్తే, అది వారిపై నుండి తొలగిపోయే ప్రసక్తే

لَهٗ مُعَقِّبٰتٌ مِّنْۢ بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهٖ
يَحْفَظُوْنَهٗ مِنْ اَمْرِ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا
يُغَيِّرُ مَا بِقَوْمٍ حَتّٰى يُغَيِّرُوْا مَا
بِاَنْفُسِهِمْ ؕ وَاِذَاۤ اَرَادَ اللّٰهُ بِقَوْمٍ
سُوْٓءًا فَلَا مَرَدَّ لَهٗ ۚ وَمَا لَهُمْ مِّنْ دُوْنِهٖ

ఉండదు. దైవానికి వ్యతిరేకంగా వారికి తోడ్పడేవాడు కూడా ఎవడూ ఉండడు.

مِنْ وَّالٍ ﴿١١﴾

---

ప్రపంచంలో జాతుల ఉత్థానపతనాలు ఊరకే– అల్లాటప్పాగా జరగవు. ఇదంతా దేవుని పర్యవేక్షణలో, ఆయన నిర్ణయానుసారమే జరుగుతుంది సుమా! దేవుడు ఏ జాతికయినా ఏదనా వరప్రసాదం ఇస్తే, ఆ జాతిలో దానికి సంబంధించిన యోగ్యత, దక్షత ఉన్నంత వరకూ దేవుడు ఆ వరాన్ని దాన్నుండి తిరిగి లాక్కోడు. యోగ్యతను కోల్పోయిన తరువాత ఆ జాతి అవశ్యంగా దేవుని వరాన్ని కూడా కోల్పోతుంది.

ఉదాహరణకు : ఐకమత్యాన్నే తీసుకోండి. తమ మధ్య ఐకమత్యం, సంఘటితత్వం కోల్పోయిన జాతికి బాహ్యప్రపంచం ఎన్నడూ భయపడదు.

ప్రపంచంలో ఏ జాతి దేనికి నోచుకున్నా దైవశాసనానుసారం నోచుకుంటుంది. మరే జాతి దేనిని కోల్పోయినా దైవశాసనానుసారమే కోల్పోతుంది. దేవుడు తప్ప ఇక్కడ ఇచ్చేవాడుగానీ, కొల్లగొట్టేవాడుగానీ లేడు.

12. ఆయనే మీకు మెరుపు తీగను చూపిస్తున్నాడు– దానివల్ల మీలో భయం కలగటంతోపాటు ఆశలు కూడా చిగురిస్తాయి. మరాయనే నీటితో నిండిన బరువైన మేఘాలను లేపుతున్నాడు. 13. ఉరుముల గర్జన సయితం ఆయన స్తోత్రంతో సహా ఆయన పవిత్రతను కొనియాడుతోంది. దైవదూతలు కూడా ఆయన పట్ల భయంతో (వణుకుతూ ఆయన్ని కీర్తిస్తూ ఉంటారు). ఆయన పిడుగులను పంపిస్తాడు. వాటిని తాను కోరిన వారిపై పడవేస్తుంటాడు. వారు దేవుని విషయంలో జగడమాడుతున్నారు. వాస్తవానికి ఆయన పట్టు చాలా గట్టిది.

هُوَ الَّذِىْ يُرِيْكُمُ الْبَرْقَ خَوْفًا وَّطَمَعًا وَّ
يُنْشِئُ السَّحَابَ الثِّقَالَ ﴿١٢﴾ وَيُسَبِّحُ
الرَّعْدُ بِحَمْدِهٖ وَالْمَلٰٓئِكَةُ مِنْ خِيْفَتِهٖ ۚ
وَيُرْسِلُ الصَّوَاعِقَ فَيُصِيْبُ بِهَا مَنْ
يَّشَآءُ وَهُمْ يُجَادِلُوْنَ فِى اللّٰهِ ۚ وَهُوَ
شَدِيْدُ الْمِحَالِ ﴿١٣﴾

---

ఆకాశంలో పిడుగుల గర్జన వినబడినప్పుడు అది ఒక్కోసారి ఆహ్లాదకరమయిన వాతావరణానికి సంకేతమవుతే, ఒక్కోసారి భయంకరమయిన శబ్దంతో భూమిపై

పడుతుంది. పరిసరాలలో ఉన్న వస్తువులను సయితం కాల్చివేస్తుంది. అలాగే ఆకాశంలో కారుమబ్బులు క్రమ్ముకున్నప్పుడు ఒక్కోసారి అవి లాభదాయకమైన వర్షం కురిపిస్తాయి, ఒక్కోసారి పెనుతుఫానుగా, ఉధృతమయిన వరదగా పరిణమిస్తాయి.

దీని భావమేమిటంటే ఈ ప్రపంచంలో ఒకే వస్తువులో భయము, ఆశ అనే రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఈ జగత్తుకు నిర్వాహకుడుగా ఉన్నవాడు ఏ వస్తువు ద్వారా లోకవాసులకు కారుణ్యం పంపుతాడో, అదే వస్తువు ద్వారా వినాశకరమయిన శిక్షను కూడా పంపగలడు. పరిస్థితుల ఈ స్వరూపం వాంఛించే దేమిటంటే మనిషి ఎన్నడూ తాను దేవుని పట్టునుండి సురక్షితంగా ఉన్నానని భావించకూడదు.

అజాగ్రత్తకు, అలసత్వానికి లోనై ఉన్న జనులు ఎల్లప్పుడూ చమత్కార భరితమైన నిదర్శనాల కోసం ఎదురు చూస్తూ ఉంటారు. కాని చైతన్యం గల వారు దైనందిన జీవితంలోని ఎన్నో సంఘటనల్లో రకరకాల నిదర్శనాలను వీక్షిస్తూ ఉంటారు. ఉరుముల మెరుపులు, పిడుగుల గర్జన వారి హృదయస్పందనను వేగవంతం చేస్తాయి. వర్షపు చినుకులను చూసినప్పుడు వారి కళ్ళ నుండి కన్నీటి వరద పారుతుంది. దేవుని శక్తులను ప్రత్యక్షంగా చూసినప్పుడు దైవదూతల పరిస్థితి ఎలా ఉంటుందో అలాంటి పరిస్థితే మనసున్న మనుషులది అవుతుంది.

لَهٗ دَعْوَةُ الْحَقِّ ۗ وَالَّذِيْنَ يَدْعُوْنَ
مِنْ دُوْنِهٖ لَا يَسْتَجِيْبُوْنَ لَهُمْ بِشَيْءٍ اِلَّا
كَبَاسِطِ كَفَّيْهِ اِلَى الْمَآءِ لِيَبْلُغَ فَاهُ وَمَا
هُوَ بِبَالِغِهٖ ۗ وَمَا دُعَآءُ الْكٰفِرِيْنَ اِلَّا فِيْ
ضَلٰلٍ ۝

14. ఆయన్ని మొరపెట్టుకోవటమే సత్యం. ఆయన్ని కాదని జనులు మొర పెట్టుకుంటున్న వారంతా వారి మొరను ఆలకించలేరు. వారిని మొరపెట్టు కోవటం అనేది ఒక వ్యక్తి నీళ్ళ వైపు తన రెండు చేతుల్నీ చాపి, అవి తన నోటి దాకా రావాలని ఆశించటం వంటిదే. అది అతని నోటిదాకా రానే రాదు. సత్య తిరస్కారుల మొరలన్నీ నిరర్థకమైనవే.

---

మీరు గనక చేతులు చాపి సముద్రపు నీరు మీ వైపు రావాలని పిలిస్తే, అది మీ పిలుపును అందుకుని మీ వద్దకు కదలి రావటమనేది జరగని పని. కాని అదే సముద్రం దైవ శాసనానుసారం, తన ఉప్పు భాగాన్ని వదలి గాలిలోకి వెళ్ళి పోతుంది. ఆ తరువాత అది వేడి, ఆకర్షణ, గాలి ప్రక్రియతో చలించి, మేఘోమధనం చెంది, మీరు నివసించే ప్రదేశం వైపు కారుణ్యం మోసుకువస్తుంది. తియ్యని నీటి రూపంలో

కురిసి మీ భూములను తడుపుతుంది. దీనినిబట్టి అవగతమయ్యే దేమిటంటే సముద్రం ఓ మహా సాగరంలా కానవస్తున్నప్పటికీ అది ఎంతో అణకువతో మీ సేవలో నిమగ్నమై ఉంది. దానికంటూ స్వతంత్ర ప్రతిపత్తి, అధికారం ఏదీ లేదు.

ఈ ప్రపంచంలోని వస్తువులన్నీ ఇంతే. ఇట్టి పరిస్థితిలో వివేకవంతుడయిన మనిషి చేయాల్సిందేమిటి? అతను సృష్టిని కాదు, సృష్టికర్తను పూజించాలి. వస్తువుల ప్రభువును కొలవాలి గాని వస్తువులను కొలవరాదు.

15. ఆకాశాలలో, భూమిలో ఉన్నవన్నీ – తమకు ఇష్టం ఉన్నా, ఇష్టం లేక పోయినా దైవానికే సాష్టాంగపడు తున్నాయి. వాటి నీడలు కూడా ఉదయం, సాయంత్రం ఆయనకు ప్రణ మిల్లుతున్నాయి. 16. 'ఆకాశాలకు, భూమికి ప్రభువు ఎవరు?' అని వారిని అడుగు. **'అల్లాహ్‌యే'** అని చెప్పు. 'అయిననూ మీరు ఆయనను కాదని, తమ స్వయానికి సయితం లాభంగానీ, నష్టంగానీ చేకూర్చుకోలేని వాటిని మీ సహాయకులుగా చేసుకుంటున్నారా?' అని వారిని నిలదీసి అడుగు. ఇలా అడుగు: 'ఏమిటి, అంధుడు – కంటి చూపు ఉన్నవాడూ సమానులు కాగ లరా? లేదా కారు చీకట్లూ – కాంతి రేఖలు సమానం కాగలవా? వారు దైవా నికి సహవర్తులుగా నిలబెట్టుకున్నవారు దేవుడు సృష్టించిన విధంగా ఏదన్నా సృష్టించారా? ఆ తరువాత పుట్టుక విష యంలో వారికి సందేహం గాని కలి గిందా?' వారికి చెప్పు: 'అల్లాహ్‌యే అన్నింటినీ సృష్టించినవాడు. ఆయన ఒక్కడే, ఎల్లరిపై తిరుగులేని ఆధిక్యత కలవాడు.

وَ لِلّٰهِ يَسْجُدُ مَنْ فِي السَّمٰوٰتِ
وَالْاَرْضِ طَوْعًا وَّكَرْهًا وَّظِلٰلُهُمْ
بِالْغُدُوِّ وَالْاٰصَالِ ۩ ﴿١٥﴾ قُلْ مَنْ رَّبُّ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قُلِ اللّٰهُ ؕ قُلْ
اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖۤ اَوْلِيَآءَ لَا
يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ؕ
قُلْ هَلْ يَسْتَوِي الْاَعْمٰى وَالْبَصِيْرُ ۙ اَمْ
هَلْ تَسْتَوِي الظُّلُمٰتُ وَالنُّوْرُ ۚ اَمْ جَعَلُوْا
لِلّٰهِ شُرَكَآءَ خَلَقُوْا كَخَلْقِهٖ فَتَشَابَهَ
الْخَلْقُ عَلَيْهِمْ ؕ قُلِ اللّٰهُ خَالِقُ كُلِّ
شَيْءٍ وَّهُوَ الْوَاحِدُ الْقَهَّارُ ﴿١٦﴾

మనిషి తన ముందు వంగాలని దేవుడు కోరుతున్నాడు. ఈ 'వంగటమే' సమస్త విశ్వధర్మం. ఈ విశ్వంలోని ప్రతి వస్తువు దైవాజ్ఞ ముందు వంగి ఉన్నది. వస్తువుల నీడ చాటి చెప్పేది కూడా అదే.

సువిశాలమైన ఈ విశ్వ అధ్యయనం ద్వారా విదితమయ్యేదేమిటంటే సమస్త విశ్వం ఒకే విశ్వజనీన శాసనానికి బద్ధమై ఉంది. దీని సృష్టికర్త, యజమాని ఒక్కడే అన్నదానికి ఇది ప్రబల నిదర్శనం. ఈ విశ్వం వెనుక ఒకరికన్నా ఎక్కువమంది ప్రమేయం ఉన్నట్లు మనిషి అధ్యయనంలో ఎక్కడా వెల్లడి కాదు. ఇట్టి పరిస్థితిలో ఒకే దైవంతోపాటు మరింత మందిని విశ్వసించటం నిరాధారం, వట్టి కల్పన మాత్రమే.

'కంటిచూపు' కూడా ఒకే దేవుని చిరునామా చూపిస్తుంది. కాబట్టి ఆ ఒక్క దైవాన్ని కాదని అనేకమంది దేవుళ్ళను ఆశ్రయించే వారు అంధులుగా నిరూపించు కుంటున్నారన్నమాట! వారు తమ అంధత్వం కారణంగా అనేక మంది దేవుళ్ళను కల్పించుకున్నారుగాని నిజభావంలో– జ్ఞానం మరియు సాక్ష్యాధారాల ప్రాతిపదికపై వారలా చేయలేదు.

17. ఆయనే ఆకాశం నుండి నీళ్ళను కురిపించాడు. ఆ తరువాత కాలువలు, ఏరులు తమ తమ పరిమాణాన్నిబట్టి (నీటిని గ్రహించి) ప్రవహించాయి. అటు పిమ్మట ఉద్భృతమయిన వరద నీటిపై నురుగు పేరుకుంది. జనులు ఆభరణా లను లేదా లోహపు పని ముట్లను తయారు చేయటానికి వస్తువులను అగ్నిలో కాల్చినపుడు కూడా ఇలాగే నురుగు పైకి వస్తుంది. ఈ విధంగా దేవుడు సత్యాసత్యాల ఉపమానాన్ని విశదీ కరిస్తున్నాడు. మొత్తానికి నురుగు అంతా ఆవిరైపోతుంది. ప్రజాబాహుళ్యానికి పనికివచ్చే వస్తువు మాత్రం ధరిత్రిపై మిగిలి ఉంటుంది. ఇదే విధంగా దేవుడు ఉదాహరణలను ఇస్తున్నాడు.

أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَالَتْ أَوْدِيَةٌ
بِقَدَرِهَا فَاحْتَمَلَ السَّيْلُ زَبَدًا
رَابِيًا ۚ وَمِمَّا يُوقِدُونَ عَلَيْهِ فِي النَّارِ
ابْتِغَاءَ حِلْيَةٍ أَوْ مَتَاعٍ زَبَدٌ مِثْلُهُ ۚ
كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ الْحَقَّ وَالْبَاطِلَ ۚ
فَأَمَّا الزَّبَدُ فَيَذْهَبُ جُفَاءً ۖ وَأَمَّا مَا
يَنْفَعُ النَّاسَ فَيَمْكُثُ فِي الْأَرْضِ ۚ
كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ الْأَمْثَالَ ﴿١٧﴾

దేవుడు ఈ ప్రపంచాన్ని నిర్మించిన తీరు ఎలా ఉందంటే ఇక్కడి భౌతిక సంఘటనలు నైతిక వాస్తవాలకు ఉపమానంగా ఉన్నాయి. అల్లాహ్ మనిషి నుండి మనస్ఫూర్తిగా ఏదయితే వాంఛిస్తున్నాడో దానినే మిగతా ప్రపంచంలో భౌతిక స్థాయిలో చూపిస్తున్నాడు.

ఇక్కడ ఖుర్‌ఆన్‌లో ప్రకృతి యొక్క రెండు సంఘటనలు సంకేతప్రాయంగా తెలుపబడ్డాయి. ఒకటి : వర్షం కురిసినప్పుడు ఆ నీరు నదీనదాలలో, కాలువలలో చేరుకున్నప్పుడు, దానిపై నురుగు పేరుకుంటుంది. అలాగే వెండి, తదితర ఖనిజ పదార్థాలను శుద్ధి చేయటానికి నిప్పులపై కాల్చినప్పుడు, అందలి వ్యర్థపదార్థాలన్నీ నురుగు రూపంలో పైకి వస్తాయి. కానీ తొందరగానే మనిషికి ఏమాత్రం ఉపయోగ పడని నురుగు గాల్లో ఎగిరిపోతుంది. ఉపయోగకరమయిన నీరు మరియు మేలిమి లోహ పదార్థాలు మిగిలి ఉంటాయి.

ఇవి ప్రాకృతిక సంఘటనలు. వీటి ద్వారా దేవుడు జీవిత సాఫల్య–వైఫల్యాలకు సంబంధించిన నియమాలను ఉపమానాల రూపంలో చూపిస్తున్నాడు. దీనిద్వారా మనకు లభించే నీతి ఏమిటంటే ఈ లోకంలో ఇతరులకు ఉపయోగపడే వ్యక్తికి లేదా జాతికి మాత్రమే మనుగడ సాగించే హక్కు ఉంది. సాటి మనుషులకు ఉప యోగపడే గుణం లేని వ్యక్తికి దేవుడు చేసిన జగతిలో ఎలాంటి స్థానం లేదు.

لِلَّذِيْنَ اسْتَجَابُوْا لِرَبِّهِمُ الْحُسْنٰى ۚ وَ
الَّذِيْنَ لَمْ يَسْتَجِيْبُوْا لَهٗ لَوْ اَنَّ لَهُمْ مَّا
فِى الْاَرْضِ جَمِيْعًا وَّ مِثْلَهٗ مَعَهٗ
لَافْتَدَوْا بِهٖ ۚ اُولٰٓئِكَ لَهُمْ سُوْٓءُ
الْحِسَابِ ۙ وَ مَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ وَبِئْسَ
الْمِهَادُ ﴿١٨﴾

18. తమ ప్రభువు పిలుపునకు సకారాత్మకంగా స్పందించిన వారికి శుభం కలుగుతుంది. మరెవరయితే ఆయన పిలుపుకు నకారాత్మకంగా స్పందించారో, వారి వద్ద భూమిలో ఉన్న సంపదంతా ఉన్నా, దాంతోపాటు దానికి సమానంగా మరి అంత ఉన్నా, దాన్నంతటినీ వారు పరిహారంగా సమర్పించుకున్నా (చాలదు). వారి లెక్క బహు కఠినంగా ఉంటుంది. వారి నివాస స్థలం నరకమే. అది మా చెడ్డ నివాసం.

---

తాత్కాలికంగా వ్యర్థపదార్థాలు పైకి వచ్చినప్పటికీ ఎట్టకేలకు ఉపయోగ కరమైనదిగా నిరూపించుకునే వస్తువుకే ఈ లోకంలో విలువ ఉంటుంది. దైవ శాసనమిదే. పరలోకం రీత్యా కూడా మానవుల వ్యవహారం ఇంతే. ప్రపంచంలో

కొంతమంది తమ అదనపు అర్హత కారణంగా బాగా ఎక్స్‌పోజ్ కావచ్చు. కాని పరలోకంలో మాత్రం నిజంగా సుగుణాలు ఉన్నవారు మాత్రమే ఉన్నతస్థానాలు పొందుతారు.

ప్రపంచంలో సత్యం పిలుపుపై సకారాత్మకంగా స్పందించకపోవటానికి ప్రధాన కారణం ఒక్కటే– స్వచ్ఛమయిన సత్యాన్ని అవలంబిస్తే తమ ప్రాపంచిక స్వలాభాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి వారు సత్యాన్ని తృణీకరించి నందుకు వారికి ప్రాపంచిక మూల్యం లభిస్తుంది. ప్రపంచంలో వారికి గౌరవం లభిస్తుంది. ఉన్నత పదవులు వరిస్తాయి.

అయితే ఈ కీర్తి ప్రతిష్ఠల స్థాయి 'నురుగు' లాంటిదే. అంతకు మించి మరేమీ లేదు. పరలోకంలో ఇలాంటి వారంతా తాత్కాలిక వ్యర్థ పదార్థాల మాదిరిగా అల్లంత దూరాన విసరివేయబడతారు. తాత్కాలిక ప్రయోజనాలను విస్మరించి సత్యాన్ని అవలంబించినవారే ఆనాడు ఉన్నత స్థానాలను అధిరోహించి ఉంటారు.

19. నీ ప్రభువు తరఫున నీపై అవతరింప జేయబడినదంతా సత్యమని తెలుసుకున్న వ్యక్తి గుడ్డివానితో సమానుడవుతాడా? విజ్ఞులైన వారే ఉపదేశాన్ని గ్రహిస్తారు.

أَفَمَن يَعْلَمُ أَنَّمَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ الْحَقُّ كَمَنْ هُوَ أَعْمَىٰ ۚ إِنَّمَا يَتَذَكَّرُ أُولُو الْأَلْبَابِ ⑲

---

మనుషులలో రెండు రకాల వారుంటారు. ఒక రకం మనిషి ఎలాంటి వాడంటే; అతను దేవుడిచ్చిన వివేకంతో ఆలోచించి, వాస్తవాల వెలుగులో ఒక ఖచ్చితమయిన నిర్ణయానికి వస్తాడు. ఈ విధంగా స్వతంత్రంగా విశ్లేషించుకున్న మీదట అతని మనసు ఏ విషయంతో సంతృప్తి చెందుతుందో దానిని హృదయ పూర్వకంగా అవలంబిస్తాడు.

రెండవ రకం మనుషులు ఎంతసేపటికీ జాతీయ సంప్రదాయాల, అనుకరణా భావాల పరిధిలోనే ఆలోచిస్తారు. వారు వస్తువులను సహేతుకంగా గాకుండా సాంప్రదాయిక దృష్టితో చూస్తారు. ఆ తరువాత ప్రజా బాహుళ్యంలో విరివిగా ప్రాచుర్యంలో ఉన్న వాటినే సత్యంగా తలపోస్తారు.

ఖుర్‌ఆన్ దృష్టిలో మొదటిరకం మనిషి శాస్త్రీయ వెలుగులో విశ్వసించాడు. దీనికి ప్రతిగా రెండవ రకం మనిషి ఖుర్‌ఆన్ దృష్టిలో గుడ్డివాడు. మొదటి వ్యక్తి తన విజ్ఞతతో, మనో నేత్రంతో సత్యాసత్యాలను పరికించాడు. కాగా; రెండవ వ్యక్తి కేవలం చెప్పుడు మాటలపై ఆధారపడ్డాడు. ప్రజలు మిథ్య అనుకున్న దానిని

ఇతను కూడా మిథ్యగానే భావించాడు. ప్రజలు సత్యం అనుకున్న దానిని ఇతను కూడా సత్యమని నమ్మాడు.

20. (వారెలాంటివారంటే) వారు దేవునితో చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తారు. వాగ్దాన భంగానికి పాల్పడరు. 21. దేవుడు కలపమని ఆజ్ఞాపించిన సంబంధాలను కలుపుతారు. ఇంకా వారు తమ ప్రభువుకు భయపడుతూ ఉంటారు. కఠినంగా లెక్క తీసుకోబడుతుందేమోనని భీతిల్లుతూ ఉంటారు. 22. ఇంకా– వారు తమ ప్రభువు ప్రసన్నత నిమిత్తం ఓర్పు వహిస్తారు. నమాజును స్థాపిస్తారు. మేము ప్రసాదించిన జీవనోపాధిలో నుండి గోప్యంగానూ, బహిరంగంగానూ ఖర్చుచేస్తుంటారు. చెడును మంచితో నిర్మూలిస్తారు. ఇలాంటి వారి కోసమే పరలోక నెలవు. 23. శాశ్వతమైన ఉద్యానవనాలు, వాటిలో వారు ప్రవేశిస్తారు. వారి తాత ముత్తాతలు, వారి భార్యలు, వారి సంతానంలో ఎవరెవరు సద్వర్తనులో వారు కూడా వారితోపాటే ఉంటారు. దైవదూతలు అన్ని ద్వారాల నుండి వారి వద్దకు వస్తారు. 24. ఇలా అంటారు : 'మీరు వహించిన సహనానికి బదులుగా మీకు శాంతి కలుగుగాక! ఎంత మంచిది ఈ పరలోక నెలవు!'

الَّذِيْنَ يُوْفُوْنَ بِعَهْدِ اللّٰهِ وَ لَا
يَنْقُضُوْنَ الْمِيْثَاقَ ﴿٢٠﴾ وَالَّذِيْنَ
يَصِلُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَ
يَخْشَوْنَ رَبَّهُمْ وَيَخَافُوْنَ سُوْٓءَ
الْحِسَابِ ﴿٢١﴾ وَالَّذِيْنَ صَبَرُوا ابْتِغَآءَ
وَجْهِ رَبِّهِمْ وَ اَقَامُوا الصَّلٰوةَ وَ اَنْفَقُوْا
مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً وَّ
يَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ اُولٰٓئِكَ
لَهُمْ عُقْبَى الدَّارِ ﴿٢٢﴾ جَنّٰتُ عَدْنٍ
يَّدْخُلُوْنَهَا وَ مَنْ صَلَحَ مِنْ اٰبَآئِهِمْ
وَاَزْوَاجِهِمْ وَ ذُرِّيّٰتِهِمْ وَ الْمَلٰٓئِكَةُ
يَدْخُلُوْنَ عَلَيْهِمْ مِّنْ كُلِّ بَابٍ ﴿٢٣﴾ سَلٰمٌ
عَلَيْكُمْ بِمَا صَبَرْتُمْ فَنِعْمَ عُقْبَى
الدَّارِ ﴿٢٤﴾

---

దేవుడు మనిషిని సృష్టించాడు. నివసించటానికి అతనికి శ్రేష్ఠమయిన ప్రపంచం ఇచ్చాడు. అనుక్షణం ఆయన అతనిని పోషిస్తున్నాడు. ఈ సంఘటన మనిషిని తన

సృష్టికర్తతో, యజమానితో అవినాభావ సంబంధం ఏర్పరస్తుంది. ఈ సంబంధం వాంఛించేదేమిటంటే మనిషి తలబిరుసుగా మారకూడదు; పైగా అతను వాస్తవాన్ని ఒప్పుకుంటూ దేవుని ముందు ప్రణమిల్లాలి.

ప్రపంచంలో మానవజీవితం వివిధ రకాల సంబంధాల, అనుబంధాల మధ్య నడుస్తుంది. అయితే ఒక దాసుడుగా మానవుడు చేయాల్సిందేమిటంటే ఎవరితో సత్సంబంధాలు కలిగి ఉండటం దైవానికి సమ్మతమో వారితోనే సత్సంబంధాలు పెంపొందించుకోవాలి. దేవుడు ఎవరితో తెగత్రెంపులు చేసుకోమని ఆజ్ఞాపించాడో వారితో సంబంధాలు త్రెంచుకోవాలి. దేవుని ఔన్నత్యాన్ని తలచుకుని అతను తాదాత్మ్యం చెందాలి. ఆయన సన్నిధిలో భక్తిభావంతో సాష్టాంగపడాలి. దానికొక నిర్ధారిత నామమే నమాజ్. దేవుడు తన ధనాగారం నుండి అతనికి ఎలా ప్రసాదించాడో, అలాగే అతను కూడా తన సొమ్ములో నుండి ఇతరులకు– అవసరార్థులకు ఇవ్వాలి. ఎవరయినా తన పట్ల దుర్వ్యవహారం చేసి ఉంటే తాను సద్వ్యవహారం ద్వారా దానికి సరైన సమాధానం ఇవ్వాలి. ఎందుకంటే దేవుడు పరలోకంలో తన చెడులను ఉపేక్షించి తన పట్ల దయాదాక్షిణ్యాలతో మెలగాలని తాను కోరుకుంటున్నాడు గనక.

ఇదంతా ఏమిటి? సహనం, సంయమనం వాంఛించేది. ఆంతర్యంలో జనించే నకారాత్మక ప్రేరణలకు ప్రతిగా సహనం! స్వలాభాల ప్రకోపానికి ప్రతిగా సహనం!! పరిస్థితుల ఒత్తిడికి ప్రతిగా సహనం!!! అయితే విశ్వాసి స్వర్గం కోసం ఈ విషయాలన్నింటిపై సహనం వహించాలి. సహనమే స్వర్గానికి మూల్యం. సహన మూల్యం చెల్లించనంత వరకూ దేవుని స్వర్గం ఎవరికీ ప్రాప్తించదు.

25. ఇకపోతే ఎవరు దేవుని ప్రమాణాన్ని దృఢపరచిన మీదట భంగపరుస్తారో, దేవుడు కలుపమని ఆజ్ఞాపించిన వాటిని (బంధుత్వ సంబంధాలను) త్రెంచుతారో, భువిలో కల్లోలాన్ని సృష్టిస్తారో అలాంటి వారు అభిశాపానికి పాత్రులు. వారికి (పరలోకంలో) అతి చెడ్డ నెలవు ఉంటుంది. 26. దేవుడు తాను కోరిన వారికి జీవనోపాధిని ఇతోధికంగా ఇస్తాడు, తాను కోరిన వారికి కుదిస్తాడు.

وَالَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْ بَعْدِ
مِيْثَاقِهٖ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ
يُّوْصَلَ وَيُفْسِدُوْنَ فِي الْاَرْضِ ۙ
اُولٰٓئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوْٓءُ الدَّارِ ﴿٢٥﴾
اَللّٰهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ
وَيَقْدِرُ ۭ وَفَرِحُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا ۭ وَ

వారు ప్రాపంచిక జీవితంపైనే సంబర పడుతున్నారు. వాస్తవానికి ప్రాపంచిక జీవితం పరలోకం ముందు అత్యల్ప మయిన సామగ్రి తప్ప మరేమీ కాదు.

مَا الْحَيٰوةُ الدُّنْيَا فِي الْاٰخِرَةِ اِلَّا
مَتَاعٌ ﴿٢٦﴾

---

మానవుడు ఒక వైపు దేవునితోనూ, మరోవైపు మానవులతోనూ ఒడంబడికకు కట్టుబడి ఉన్నాడు. ఈ రెండు ఒడంబడికలను భగ్నం చేయటమంటే భువిలో కల్లోలం రేకెత్తించటమే. ఈ రెండు ఒడంబడికలకు కట్టుబడి జీవించినవాడు ధరణిపై సంస్కరణాభిలాషిగా జీవించినట్లు అర్థం. ఈ రెండింటినీ ఖాతరు చేయనివాడు భువిపై కల్లోల జనకుడుగా బ్రతికినట్లే అర్థం. దేవుని హక్కులన్నా, మానవ హక్కులన్నా అతని దృష్టిలో ఎలాంటి గౌరవం ఉండదు.

ఇలాంటివారు దేవుని దృష్టిలో శాపగ్రస్తులు. వీరు దేవుని కరుణానుగ్రహాలలో భాగస్థులు కాజాలరు. వారు దేవుని భూమిని కలుషితం చేశారు. కాబట్టి వారు రానున్న జీవితంలో దుర్భరమైన చోటే నివసించదగినవారు.

ప్రపంచంలో ఒకరికి తక్కువ లభిస్తే ఒకరికి ఎక్కువ లభిస్తుంది. ఎక్కువ లభించినవాడు అహంభావానికి లోనైతే, తక్కువ లభించినవాడు ఆత్మన్యూనతా భావానికి లోనయ్యాడు. కాని ఇది సరైనది కాదు. సరైన భావన ఏమిటంటే ఎక్కువ లభించినవాడు కృతజ్ఞతాభావాన్ని అలవరచుకోవాలి. తక్కువ లభించినవాడు సహనభావం అలవరచుకోవాలి. ఉన్నదాంతో సంతృప్తి చెందాలి.

పదార్థ పూజారులు ఎల్లప్పుడూ సత్యసందేశ హరుణ్ణి చిన్నచూపు చూస్తారు. ఎందుకంటే పదార్థపూజారి ఎంతసేపటికీ బాహ్య పటాటోపాలను మాత్రమే చూస్తాడు. సత్యసందేశహరునిలో బాహ్య వైభవం ఉండదు. అతనిలో ఆత్మసౌందర్యమే ఉంటుంది. కాబట్టి అతను దానిని కానలేకపోతాడు. అతన్ని అల్పుడనుకొని ఉపేక్షిస్తాడు. కాని యదార్థం బట్టబయలైనప్పుడు, తాను ఏ బాహ్యపటాటోపాన్ని సర్వస్వం అనుకున్నాడో దానికెలాంటి విలువలేదన్న సంగతి మనిషి తెలుసుకుంటాడు.

27. తిరస్కరించిన వారు ఇలా అంటారు : 'ఇతనిపై ఇతని ప్రభువు తరఫు నుండి ఏదయినా సూచన ఎందుకు అవతరించలేదు?' (ఓ ప్రవక్తా!) ఇలా అను: 'దేవుడు తాను కోరిన వారిని అపమార్గం పట్టిస్తాడు. సంకల్ప శుద్ధితో తన వైపునకు

وَ يَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَآ اُنْزِلَ
عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ۗ قُلْ اِنَّ اللّٰهَ يُضِلُّ
مَنْ يَّشَآءُ وَ يَهْدِيْٓ اِلَيْهِ مَنْ

మరలేవారికే ఆయన మార్గదర్శకత్వం వహిస్తాడు.' 28. విశ్వసించిన వారి హృదయాలు దైవస్మరణ వల్ల కుదుటపడ తాయి. వినండి! దైవ స్మరణవల్ల హృద యాలకు నెమ్మది ప్రాప్తిస్తుంది. 29. ఎవరయితే విశ్వసించి, సదాచరణ చేశారో వారికి శుభవార్త, మంచి నివాస స్థానం ఉంటుంది.

أَنَابَ ﴿٢٧﴾ اَلَّذِيْنَ اٰمَنُوْا وَ تَطْمَئِنُّ
قُلُوْبُهُمْ بِذِكْرِ اللّٰهِ ؕ اَلَا بِذِكْرِ اللّٰهِ
تَطْمَئِنُّ الْقُلُوْبُ ﴿٢٨﴾ اَلَّذِيْنَ اٰمَنُوْا
وَعَمِلُوا الصّٰلِحٰتِ طُوْبٰى لَهُمْ وَحُسْنُ
مَاٰبٍ ﴿٢٩﴾

---

మనిషి సత్యాన్ని దాని సిసలయిన రూపంలో చూసి, తనను తాను దానికి సమర్పించుకోవాలని దేవుడు కోరుతున్నాడు. కాని ఏ వ్యక్తి మహిమలు, చమత్కారాలు లేని సత్యాన్ని నమ్మనని అంటాడో అతనికి దైవశాసనానుసారం ఈ లోకంలో సత్యం ప్రాప్తించదు. అతను శాశ్వతంగా సత్యానికి దూరమైపోతాడు.

ఈ ప్రపంచం పరీక్షా నిలయం. ఇక్కడ మనిషి కేవలం "స్మరణ" స్థాయిలోనే దైవాన్ని పొందగలడు. అతను దైవాన్ని కళ్ళారా చూడలేడు. దైవప్రణాళికతో సంతుష్టు లైన వారే దైవాన్ని పొందుతారు. దైవప్రణాళికతో ఏకీభవించని వారు దైవాన్ని ఎన్నటికీ పొందలేరు.

దైవ ప్రణాళికను నమ్మి, దానికనుగుణంగా తన జీవన యాత్రను సాగించ టానికి యత్నించిన వాడే ఈ లోకంలో సఫలీకృతుడవుతాడు. ఎందుకంటే ఈ లోకాన్ని నిర్మించినవాడు దేవుడేగాని మనిషి కాడు.

30. ఇదే విధంగా మేము నిన్ను ఒక సముదాయంలో పంపాము – మేము నీ వైపు పంపిన సందేశాన్ని నీవు వారికి వినిపించటానికి. నిజానికి దానికి పూర్వం కూడా ఎన్నో సముదాయాలు గతించాయి. వారు కరుణామయుడయిన దైవాన్ని తిరస్కరిస్తున్నారు. వారికి చెప్పు : 'ఆయనే నా ప్రభువు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయన వైపునకే మరలి పోవలసి ఉంది.'

كَذٰلِكَ اَرْسَلْنٰكَ فِيْۤ اُمَّةٍ قَدْ خَلَتْ
مِنْ قَبْلِهَاۤ اُمَمٌ لِّتَتْلُوَا۟ عَلَيْهِمُ الَّذِيْۤ
اَوْحَيْنَاۤ اِلَيْكَ وَ هُمْ يَكْفُرُوْنَ
بِالرَّحْمٰنِ ؕ قُلْ هُوَ رَبِّيْ لَاۤ اِلٰهَ اِلَّا
هُوَ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ وَاِلَيْهِ مَتَابِ ﴿٣٠﴾

ఈ ప్రపంచం పరీక్షా నిలయమైనప్పుడు ప్రకృతి వాంఛించేదేమిటంటే మానవులు కోరినట్లుగా మహిమలు చూపించబడిన తరువాత (జనులు గనక వాటిని నమ్మకపోతే) వారు వెంటనే దైవాగ్రహానికి పాత్రులవుతారు. లోకంలో మనుగడ సాగించే అర్హత వారికి ఉండదు. కాని కరుణామయుడైన దేవుని కృప ఏమిటంటే, ఆయన మనుషులు కోరిందే తడవుగా మహిమలు చూపెట్టడు. ఉపదేశం మరియు ఆధారాల వెలుగులో సత్యసందేశం అందజేస్తూ ఉంటాడు. ఈ విధంగా ప్రజలు తమను సంస్కరించుకుని, దైవకారుణ్యానికి నోచుకునేందుకు కావలసినంత వ్యవధి లభిస్తుంది.

ఇలాంటి పరిస్థితిలో సందేశ ప్రదాత జనుల మూర్ఖత్వపు డిమాండ్లకు కలత చెందరాదు. అతను దైవ ప్రణాళికపై సంతృప్తి చెంది, జనులను సత్యం వైపు పిలిచే తన కార్యక్రమాన్ని కొనసాగించాలి.

31. ఒకవేళ ఖుర్ఆన్ అవతరించి దాని ఒత్తిడి వల్ల పర్వతాలు చలించినా లేదా భూమి తునాతునకలయిపోయినా లేదా మృతులు మాట్లాడసాగినా (తిరస్కారులు నమ్మబోరు). వాస్తవానికి అధికారమంతా దైవాధీనమై ఉంది. దేవుడే గనక తలచుకుంటే మానవులందరికీ సన్మార్గం చూపగలడు. విశ్వాసులు సంతృప్తి చెందటానికి ఇది చాలదా? సత్య తిరస్కారులపై – వారి చేష్టల కారణంగా ఏదో ఒక విపత్తు వచ్చిపడుతూనే ఉంటుంది. లేదా వారి వాడకు పమీపంలోనే అది అవతరిస్తూ ఉంటుంది. దేవుని వాగ్దానం సంభవించే వరకూ పరిస్థితి ఇలాగే ఉంటుంది. నిశ్చయంగా దేవుడు వాగ్దానానికి విరుద్ధంగా చేయడు. 32. (ప్రవక్తా!) నీకు పూర్వం కూడా ఎంతోమంది ప్రవక్తలను పరిహసించటం జరిగింది. నేను తిర

وَلَوْ اَنَّ قُرْاٰنًا سُيِّرَتْ بِهِ الْجِبَالُ اَوْ
قُطِّعَتْ بِهِ الْاَرْضُ اَوْ كُلِّمَ بِهِ
الْمَوْتٰى ۗ بَلْ لِّلّٰهِ الْاَمْرُ جَمِيْعًا ۗ اَفَلَمْ
يَايْـَٔسِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْ لَّوْ يَشَآءُ
اللّٰهُ لَهَدَى النَّاسَ جَمِيْعًا ۗ وَلَا يَزَالُ
الَّذِيْنَ كَفَرُوْا تُصِيْبُهُمْ بِمَا صَنَعُوْا
قَارِعَةٌ اَوْ تَحُلُّ قَرِيْبًا مِّنْ دَارِهِمْ
حَتّٰى يَاْتِيَ وَعْدُ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ لَا
يُخْلِفُ الْمِيْعَادَ ۝ وَلَقَدِ اسْتُهْزِئَ
بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَاَمْلَيْتُ لِلَّذِيْنَ

స్కారులకు తగినంత వ్యవధి ఇచ్చాను. తరువాత వారిని (అమాంతం) పట్టు కున్నాను. మరైతే నా శిక్ష ఎలా ఉంది?

كَفَرُوا ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ كَانَ
عِقَابِ ﴿٣٢﴾

---

సత్యాన్ని విశ్వసించకపోవటానికి అసలు కారణం ఆధారలోపం కాదు. మానవునికి ఇవ్వబడిన స్వేచ్ఛే దీనికి అసలు కారణం. ఏదైనా విషయాన్ని త్రోసిపుచ్చే స్వేచ్ఛాధికారం మనిషికి ఉన్నంత వరకూ అతను దేనినయినా తిరస్కరించగలడు. తిరస్కరించేందుకు సాకులను వెతకగలడు.

అతని ముందు సహేతుకంగా చర్చ మొదలెడితే, ఏదో ఒకటి చెప్పి టాపిక్‌ని మార్చేస్తాడు. కడకు అతని కళ్ళెదుటే కొండలను కదిలించినా, నేలను చీల్చివేసినా, మృతులను బ్రతికించినా అతను నమ్మడు.అదేమంటే ఇదంతా కనికట్టు విన్యాసమంటూ తేలిగ్గా కొట్టివేస్తాడు.

33. ఏమిటి, ప్రతి వ్యక్తి నుండి, అతను సముపార్జించిన దాని లెక్క తీసుకునే వాడూను (ఏ విషయంపైన కూడా ఏమాత్రం అధికారం లేనివాడూ సమాను లవుతారా?) ప్రజలు దైవానికి సహవర్తు లను కల్పించుకున్నారు. (ప్రవక్తా!) వారిని అడుగు : 'కాస్త వారి పేర్లేమిటో చెప్పండి! ఏమిటి, భువిలో దేవుడెరుగని సమాచారాన్ని మీరు ఆయనకు తెలియ జేస్తున్నారా? లేక మీరు పైపై మాట లంటున్నారా? అసలు విషయం ఏమి టంటే తిరస్కారులకు వారి వంచన అందమైనదిగా చేయబడింది. వారు సన్మార్గం నుండి నిలువరించ బడ్డారు. దేవుడు అపమార్గాన వదలివేసిన వారికి ఎవరూ సన్మార్గం చూపలేరు. 34. వారికి ప్రాపంచిక జీవితంలోనూ శిక్ష తప్పదు. పరలోకంలో విధించబడే శిక్ష మరీ

أَفَمَنْ هُوَ قَائِمٌ عَلَىٰ كُلِّ نَفْسٍ بِمَا
كَسَبَتْ ۗ وَجَعَلُوا لِلَّهِ شُرَكَاءَ ۖ قُلْ
سَمُّوهُمْ ۚ أَمْ تُنَبِّئُونَهُ بِمَا لَا يَعْلَمُ فِي
الْأَرْضِ أَمْ بِظَاهِرٍ مِنَ الْقَوْلِ ۗ بَلْ
زُيِّنَ لِلَّذِينَ كَفَرُوا مَكْرُهُمْ وَصُدُّوا
عَنِ السَّبِيلِ ۗ وَمَنْ يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ
مِنْ هَادٍ ﴿٣٣﴾ لَهُمْ عَذَابٌ فِي الْحَيَاةِ
الدُّنْيَا ۖ وَلَعَذَابُ الْآخِرَةِ أَشَقُّ ۖ وَمَا
لَهُمْ مِنَ اللَّهِ مِنْ وَاقٍ ﴿٣٤﴾

తీవ్రంగా ఉంటుంది. వారిని దైవశిక్ష నుండి కాపాడే వాడెవడూ ఉండడు.

---

విశ్వంలో రికార్డింగ్ ఏర్పాటు ఉందని అధ్యయనం చెబుతోంది. మనిషి చెప్పేది, చేసేది అంతా విశ్వవ్యవస్థ క్రింద నమోదు అయిపోతుంది. ఇలాంటి పరిస్థితిలో 'వినే', 'చూసే' శక్తులు గల అస్థిత్వాన్నే విశ్వకర్తగా విశ్వసించవలసి ఉంటుంది. కాని ఇప్పటి వరకూ మనుషులు కల్పించుకున్న భాగస్వాములలో వినే శక్తిగానీ, చూసే శక్తిగానీ లేదు. అలాంటప్పుడు వారు ప్రస్తుత విశ్వవ్యవస్థకు సృష్టికర్త, యజమాని ఎలా అవుతారు?

అలాగే ఈ విశ్వమండలంలో 'ఏకత్వం' ఎంత అధికంగా ఉందంటే అది భాగస్వామ్యాన్ని అంగీకరించదు. ఏ భాగస్వాముని పేరెత్తినా విశ్వం దానిని స్వీకరించటానికి సిద్ధంగా లేదు.

తిరస్కారుల కొరకు వారి 'కుయుక్తి' అందమైనదిగా చేయబడింది– ఇక్కడ కుయుక్తి అంటే భావం వారు చెప్పే ఉత్తుత్తి 'మాట'. మనిషి సత్యాన్ని నిరాకరించినప్పుడల్లా, అతని మనసు తన నిరాకరణను సమ్మతమైనదిగా నిరూపించుకునేందుకు ఏదో ఒక 'మాట' కల్పిస్తుంది. ఈ మాట అవాస్తవికమైనది తప్ప మరొకటి కాదు. కాని సత్యాన్ని దాటవేయటానికి ఇలాంటి కల్లబొల్లి మాటలు చెప్పిన వారు మాత్రం తామేదో ఘనకార్యం చేశామని అనుకుంటారు.

ఇలాంటి కల్లబొల్లి కబుర్లు ఏ మనిషికయినా ఈ ప్రపంచంలో ఆశ్రయం ఇవ్వవచ్చునేమోగాని పరలోకంలో ప్రతి వస్తువు యొక్క నిజానిజాలు తేట తెల్లమైనప్పుడు వీళ్ళ మొహాలపై కత్తివాటుకు నెత్తురు చుక్క ఉండదు. వారు సిగ్గుతో, అవమానభారంతో కృంగిపోతారు.

35. భయభక్తులు కలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గపు ఉపమానం ఎటువంటిదంటే, దాని క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. దాని పండ్లు సదా ఉంటాయి. దాని నీడ శాశ్వతమైనది. దైవభీతి కలవారికి లభించే అంతిమ పరిణామం ఇది. ఇక సత్యతిరస్కారుల అంతిమ పరిణామం నరకాగ్నే.

مَثَلُ الْجَنَّةِ الَّتِي وُعِدَ الْمُتَّقُونَ ۖ
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ أُكُلُهَا
دَائِمٌ وَظِلُّهَا ۚ تِلْكَ عُقْبَى الَّذِينَ
اتَّقَوا ۖ وَّعُقْبَى الْكَافِرِينَ النَّارُ ﴿٣٥﴾

స్వర్గానికి మూల్యం భయభక్తులు. అంటే దేవుని ఔన్నత్యపు భావన తీవ్రతరమై అది మనిషిలోని మనసులో భయము, భక్తి రూపంలో తిష్ఠ వేసుకోవాలి. ప్రపంచంలో దైవానికి భయపడినవారే పరలోకంలో ఎలాంటి భయాందోళనలేని నిలయాలలో వసింపజేయబడతారు. వాటికి నలువైపులా పచ్చని వృక్షాలు, తోటలు ఆ ఇండ్ల సౌందర్యాన్ని మరింతగా పెంచుతూ ఉంటాయి.

దీనికి భిన్నంగా ప్రపంచంలో నిర్భయంగా, యధేచ్ఛగా స్వైరవిహారం చేసేవారు పరలోకంలో అగ్ని జగత్తులో ఉండటం చూసుకుంటారు.

36. ఎవరికయితే మేము గ్రంథం ప్రసాదించి ఉన్నామో, వారు నీపై అవతరించిన దానిపట్ల సంతోషంగా ఉన్నారు. వారిలో కొన్ని కూటములకు చెందిన వారు అందులోని కొన్ని భాగాలను నిరాకరిస్తారు. వారితో అను: 'అల్లాహ్‌నే ఆరాధించాలని, ఆయనకు భాగస్వాములను కల్పించరాదని నేను ఆజ్ఞాపించబడ్డాను. నేను ఆయన వైపునకే ఆహ్వానిస్తున్నాను. నేను మరలిపోవలసింది కూడా ఆయన వద్దకే.' 37. ఇదేవిధంగా మేము దీనిని (ఖుర్‌ఆన్‌ను) ఒక శాసన స్థాయిలో, అరబీ భాషలో అవతరింపజేశాము. నీ వద్దకు (సత్య) జ్ఞానం వచ్చేసిన పిమ్మట కూడా ఒకవేళ నీవు వారి ఆకాంక్షలను అనుసరించావంటే, దేవునికి ప్రతిగా నీకు తోడ్పడే వాడుగానీ, రక్షించేవాడుగానీ ఎవడూ ఉండడు.

وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَفْرَحُوْنَ بِمَآ
اُنْزِلَ اِلَيْكَ وَمِنَ الْاَحْزَابِ مَنْ يُّنْكِرُ
بَعْضَهٗ ۭ قُلْ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ
اللّٰهَ وَلَآ اُشْرِكَ بِهٖ ۭ اِلَيْهِ اَدْعُوْا وَ
اِلَيْهِ مَاٰبِ ۝٣٦ وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ حُكْمًا
عَرَبِيًّا ۭ وَلَىِٕنِ اتَّبَعْتَ اَهْوَاۗءَهُمْ
بَعْدَ مَا جَاۗءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ مِنَ
اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا وَاقٍ ۝٣٧ ع

---

దివ్యఖుర్‌ఆన్ అవతరించినప్పుడు యూదులు, క్రైస్తవులు రెండుగా చీలిపోయారు. వారిలో దైవానికి భయపడేవారు, మూసా ఈసా (అలైహిముస్సలాం) ప్రబోధనలను అనుసరించేవారు ఖుర్‌ఆన్ వాణిని తమ అంతరాత్మ ప్రబోధంగా భావించారు. వారు దానిని మనస్ఫూర్తిగా స్వీకరించారు. కాని మత దురభిమానం,

వర్గదురభిమానం అనే వలయంలో చిక్కుకుపోయినవారు, బయటి నుండి వచ్చిన సత్యాన్ని తెలుసుకోలేకపోయారు. పైగా వారు దానికి వ్యతిరేకంగా నిలబడ్డారు.

'తప్పయినా ఒప్పయినా నా వర్గం' అనే ధోరణిని పుణికిపుచ్చుకుని సత్యాన్ని వ్యతిరేకించేవాడు వాస్తవానికి దైవాన్ని కాదని తన కోరికలను అనుసరిస్తాడు. ఇలాంటి వారి మనోవాంఛల కనుగుణంగా సత్యధర్మంలో రాయితీలు, మినహాయింపులు చేయటం సందేశహరునికి ధర్మసమ్మతం కాదు. ఎట్టి పరిస్థితిలోనూ సత్యసందేశ ప్రదాత సైద్ధాంతికంగానూ, ఆచరణాత్మకంగానూ సత్యంపై తొణకకుండా స్థిరంగా ఉండాలి.

ఎదుటి మనిషికి అర్థమయ్యే భాషలో సులభగ్రాహ్యంగా, సత్యసందేశం పరిచయం కావాలి. ఆ తరువాత కూడా ఆ వ్యక్తి మనోవాంఛల వెనుక పరుగెత్తినట్లయితే దాని పర్యవసానానికి అతనే బాధ్యుడు. ఇంత చేసిన తరువాత కూడా ఆ వ్యక్తి హఠం చేస్తే అతను దైవసహాయానికి దూరాన విసరివేయబడతాడు.

38. మేము నీకు పూర్వం ఎంతోమంది సందేశహరులను పంపి ఉన్నాము. మేము వారికి ఆలుబిడ్డలను కూడా ప్రసాదించాము. దేవుని ఆనతి లేకుండా ఏదయినా సూచనను తీసుకురావటమనేది ప్రవక్త వల్ల కాని పని. ప్రతి వాగ్దానం లిఖించబడి ఉంది. 39. దేవుడు తాను కోరిన దానిని చెరిపి వేస్తాడు. తాను కోరిన దానిని ఉండనిస్తాడు. మాతృగ్రంథం ఆయన వద్దనే ఉన్నది.

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ وَ
جَعَلْنَا لَهُمْ أَزْوَاجًا وَذُرِّيَّةً ۚ وَمَا
كَانَ لِرَسُولٍ أَن يَأْتِيَ بِآيَةٍ إِلَّا بِإِذْنِ
اللَّهِ ۗ لِكُلِّ أَجَلٍ كِتَابٌ ﴿٣٨﴾ يَمْحُو اللَّهُ
مَا يَشَاءُ وَيُثْبِتُ ۖ وَعِندَهُ أُمُّ
الْكِتَابِ ﴿٣٩﴾

---

దేవుని తరఫున వచ్చిన ప్రవక్తలంతా మానవులే. వారికి ప్రపంచంతో సంబంధాలుండేవి. భవబంధాలుండేవి. మరైతే ప్రజలు గత కాలంలోని ప్రవక్తలను విశ్వసించి సమకాలీన ప్రవక్తలను ఎందుకు తిరస్కరించినట్టు? ఎందుకంటే సమకాలీన ప్రవక్తల వద్ద లేని ఒక విషయం గత కాలపు ప్రవక్తల వద్ద ఉండేది. అదే చారిత్రక వైభవం. మానవ జాతులు చారిత్రక ఔన్నత్యం ఆధారంగా వెనుకటి ప్రవక్తలను నమ్మారు. చారిత్రక ఔన్నత్యం లేని కారణంగా తమ సమకాలీన ప్రవక్తలను త్రోసిరాజన్నారు.

మానవుని బలహీనత ఏమిటంటే అతను యదార్థాన్ని కేవలం దాని ఒంటరి రూపంలో కానలేడు. తమ ముందున్న ప్రవక్త వెంట యదార్థం ఒంటరి రూపంలో ఉండేది. అందుకే మనిషి దానిని తెలుసుకోలేకపోయాడు. కాని చారిత్రక ప్రవక్త వెంట యదార్థంతోపాటు అదనపు ప్రాముఖ్యతలు కూడా చేరాయి. అందువల్ల అతను వాటిని గుర్తించి, నమ్మి నడుచుకోసాగాడు.

“ఉమ్ముల్ కితాబ్” అంటే దేవుని వద్దనే ఉన్న అసలు గ్రంథం, మూలప్రతి. అందులో మానవ మార్గదర్శకత్వానికి సంబంధించిన నియమ నిబంధనలన్నీ నమోదై ఉన్నాయి. వివిధ దైవప్రవక్తలపై అవతరింపజేయబడిన గ్రంథాలన్నీ ఆ మాతృగ్రంథం నుండి గ్రహించబడినవే. దేవుడు తన ఈ గ్రంథాన్ని వివిధ భాషల్లో అవతరింపజేశాడు. ఒక్కోసారి ఈ గ్రంథం అవతరింపజేయబడిన తరువాత దానిని రక్షించే బాధ్యత మానవాళికి అప్పగించబడగా, ఒక్కోసారి దానిని రక్షించే బాధ్యతను దేవుడు స్వయంగా స్వీకరించాడు.

40. (ప్రవక్తా!) మేము వారికి వాగ్దానం చేసి ఉన్న దానిలో కొంతభాగాన్ని మేము నీకు చూపించినా లేదా మేము నీకు మరణమొసగినా, (సందేశాన్ని) చేర వేయటం వరకే నీ పని. లెక్క తీసు కోవటం మా పని. 41. ఏమిటి, మేము (వారి) రాజ్యభాగాన్ని దాని అన్ని వైపుల నుండీ కుదించుకుంటూ రావటాన్ని వారు గమనించటం లేదా? దేవుడే తీర్పరి. ఆయన తీర్పును (ఆజ్ఞను) తొలగించటం ఎవరితరం కాదు. ఆయన శీఘ్రంగా లెక్క తీసుకుంటాడు. 42. వారి పూర్వీ కులు కూడా ఎత్తుగడలు వేశారు. అయితే ఎత్తుగడలన్నీ దైవాధీనమై ఉన్నాయి. ప్రతి ఒక్కడూ ఏమేమి సంపాదించుకుంటు న్నాడో ఆయనకు తెలుసు.పరలోక నెలవు అసలు ఎవరికోసం ఉందో సత్య తిరస్కా రులు శీఘ్రంగానే తెలుసుకుంటారు.

وَإِن مَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِي نَعِدُهُمْ
أَوْ نَتَوَفَّيَنَّكَ فَإِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ وَ
عَلَيْنَا الْحِسَابُ ﴿٤٠﴾ أَوَلَمْ يَرَوْا أَنَّا نَأْتِي
الْأَرْضَ نَنقُصُهَا مِنْ أَطْرَافِهَا ۚ وَاللّٰهُ
يَحْكُمُ لَا مُعَقِّبَ لِحُكْمِهِ ۚ وَهُوَ سَرِيعُ
الْحِسَابِ ﴿٤١﴾ وَقَدْ مَكَرَ الَّذِينَ مِن
قَبْلِهِمْ فَلِلّٰهِ الْمَكْرُ جَمِيعًا ۖ يَعْلَمُ مَا
تَكْسِبُ كُلُّ نَفْسٍ ۗ وَسَيَعْلَمُ الْكُفّٰرُ
لِمَنْ عُقْبَى الدَّارِ ﴿٤٢﴾

దైవధర్మాన్ని అవలంబించకపోవటం వల్ల కలిగే పర్యవసానం సాధారణంగా పరలోకంలోనే ఎదురవుతుంది. కాని ప్రవక్త పిలుపును ప్రత్యక్షంగా అందుకున్న ప్రజలు ప్రవక్త సందేశాన్ని తృణీకరించి, అతన్ని బద్ధవిరోధులుగా మారితే, దాని దుష్పరిణామం ఈ లోకం నుండే మొదలవుతుంది.

అయితే ఈ దుష్పరిణామానికి ఒక నిర్ధారిత కొలబద్ధ లేదు. అది పలువురు ప్రవక్తల కాలంలో పలువిధాలుగా పొడసూపుతుంది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) కాలంలో జరిగిందేమిటంటే అల్లాహ్ ప్రవక్త అనుయాయులకు ప్రవక్త విరోధులపై విజయం ప్రసాదించాడు. ఈ ప్రపంచంలోనే ప్రవక్త విరోధులకు పరాభవం ఎదురైంది.

మహాప్రవక్త మక్కాలో ఉండగా ఒక వైపు మక్కా సర్దారులు ఆయన్ని తిరస్కరిస్తూ ఉంటే, మరోవైపు మదీనా నగరంలోనూ, దాని పరిసర ప్రాంతాలలోనూ ఇస్లాం బలపడసాగింది. ఒక విధంగా చెప్పాలంటే ఇస్లాం నలువైపుల నుండీ అరేబియా భూభాగాన్ని జయిస్తూ మక్కా వైపుకు వస్తోంది. అంతిమ దైవప్రవక్త (స) యెడల దేవుని తోడ్పాటు సందేశ ప్రధానమైన విజయాల రూపంలో అందింది.

ఖురైషులు మహాప్రవక్త (స)ను మక్కా నుండి వెళ్ళగొట్టి, ఆయన పీడ విరగడయిందనుకుని సంబర పడ్డారు. ప్రవక్త "సమస్య'ను శాశ్వతంగా పాతిపెట్టే శామని వారనుకున్నారు. కాని సత్యసందేశహరుని అతి పెద్ద ఆయుధం 'సందేశం' అని వారు గ్రహించలేకపోయారు. ఆ వస్తువును ఎవరూ, ఎప్పుడూ సందేశ ప్రదాత నుండి కొల్లగొట్టలేరు. ఇతరత్రా వస్తువుల నుండి అతన్ని దూరం చేసిన కొలదీ అతనిలోని సందేశహరుడు మరింత శక్తిని పుంజుకుంటాడు. జరిగింది కూడా అదే. మక్కాలోని కురైషులు ముహమ్మద్ (స) నుండి అతని సర్వస్వాన్నీ కొల్లగొట్టామని భావించిన తరుణంలోనే ఆయన (స) సందేశం అరేబియా నలుదిశలా (తెగలలో) వ్యాపించసాగింది. ప్రజల హృదయాలను ఆ సందేశం జయిస్తూ పోయింది. ఈ ప్రక్రియ నిశ్శబ్దంగా – నిరంతరం– కొనసాగింది. వాస్తవానికి ఈ ప్రక్రియకు పరాకాష్ఠే 'మక్కా విజయం'. మక్కా వారు ఏ ప్రజలనయితే 'పది వందలు' అనుకుని స్వస్థలం నుండి వెళ్ళగొట్టారో, వారు కేవలం కొన్నేండ్లలోనే 'పదివేలు' అయి మక్కాలో పునఃప్రవేశం చేశారు. మక్కావారు వారిని ప్రతిఘటించే సాహసం కూడా చేయలేక పోయారు.

స్వప్రయోజనాలను కాపాడుకునేందుకు కొంతమంది సత్యసందేశానికి వ్యతి రేకంగా ఎత్తులు వేస్తుంటారు. కాని ఎత్తులన్నీ దేవుని హస్తగతమై ఉన్నాయి. ఆయనకు

అందరిపై సంపూర్ణ అధికారం ఉంది. దేవుని ఈ తిరుగులేని ఆధిపత్యం ఈ ప్రపంచంలోనే కొంతవరకు ప్రస్ఫుటం అవుతుంది. ఆయన సంపూర్ణ ప్రతాపం పరలోకంలో బహిర్గతమవుతుంది. దానిని గుడ్డివారూ చూసుకుంటారు. చెవిటివారు కూడా వింటారు.

43. 'నీవు దేవుని తరఫున పంపబడిన వాడవు కావు' అని తిరస్కారులు అంటున్నారు. వారితో అను : 'మీకూ – నాకూ మధ్య సాక్షిగా దేవుడే చాలు. గ్రంథ జ్ఞానం కలవాని సాక్ష్యం కూడా సరిపోతుంది.

وَيَقُولُ الَّذِينَ كَفَرُوا لَسْتَ
مُرْسَلًا ۚ قُلْ كَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنِي
وَبَيْنَكُمْ ۙ وَمَنْ عِندَهُ عِلْمُ
الْكِتَابِ ﴿٤٣﴾ ع

---

గోచర శక్తులను పూజించేవారు సత్యసందేశ హరునిలోని నిదర్శనాలను కానలేక అతని సత్యసంధతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న సమయంలోనే అతనిలోని అర్థవంతమైన నిదర్శనాలు అతని సత్యసంధతను ధ్రువపరుస్తూ ఉంటాయి. సత్యం తిరుగులేనిది. దాని కదేసాటి. అయితే బాహ్య విషయాలను దాటి వాస్తవాలను వీక్షించే నిశిత దృష్టి కలవాడే దానిని గ్రహించగలుగుతాడు. కాని ఎవరి చూపులు బాహ్య వస్తువుల మధ్యనే ఇరుక్కుపోయి ఉన్నాయో వారు సత్యాన్ని నిరాధారం అనుకుని దానిని త్రోసిపుచ్చుతారు. నిజానికి అదే సమయంలో నిదర్శనాల రాశులు దానిని సత్యమని ధ్రువపరచటానికి సిద్ధంగా ఉంటాయి.

# 14. ఇబ్రాహీమ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. అలిఫ్ లామ్ రా. ఇది ఒక గ్రంథం. దీనిని మేము నీ వైపు అవతరింపజేశాము– తద్వారా నీవు జనులను కటిక చీకట్ల నుండి వెలికి తీసి వెలుగులోకి తెస్తావని! వారి ప్రభువు ఆజ్ఞానుసారం శక్తిమాన్యుడు, స్తవనీయుడు అయిన దైవమార్గానికి తెస్తావని!! 2. ఆ దేవుని

الٓرٰ ۚ كِتَابٌ أَنزَلْنَاهُ إِلَيْكَ لِتُخْرِجَ
النَّاسَ مِنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ ۙ بِإِذْنِ
رَبِّهِمْ إِلَىٰ صِرَاطِ الْعَزِيزِ الْحَمِيدِ ﴿١﴾ ۙ
اللَّهِ الَّذِي لَهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي
الْأَرْضِ ۗ وَوَيْلٌ لِّلْكَافِرِينَ مِنْ

عَذَابٍ شَدِيدٍ ۝ الَّذِينَ يَسْتَحِبُّونَ
الْحَيٰوةَ الدُّنْيَا عَلَى الْآخِرَةِ وَيَصُدُّونَ
عَنْ سَبِيلِ اللّٰهِ وَيَبْغُونَهَا عِوَجًا ۚ
أُولٰٓئِكَ فِي ضَلٰلٍ بَعِيدٍ ۝

వైపునకు! భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం ఆయనదే. తిరస్కారులకు ఓ కఠినమయిన శిక్ష యొక్క వినాశం ఖాయం. 3. వారు పరలోకం కన్నా ప్రాపంచిక జీవితం పైనే మోజుపడు తున్నారు. దైవమార్గం నుండి (జనులను) ఆపుతున్నారు. అందులో వక్రతను వెతికి పట్టుకునే తాపత్రయంలో ఉన్నారు. వారు దారి తప్పి బహుదూరం వెళ్ళి పోయారు.

---

ఈమాన్ (విశ్వాసం) అంటే ఏమిటి? మనిషి సమస్త శక్తులకు యజమాని, సమస్త శుభాలకు మూల సరోవరం అయిన దైవాన్ని పొందటం! ఇది మనిషి పాలిట కేవలం ఒక లాంఛన ప్రాయమైన నమ్మకం కాదు. ఇది ఒక మనిషి అజ్ఞానాంధకారం నుండి జ్ఞాన జ్యోతిలోనికి రావటం వంటిది. ఇది ప్రపంచంలోనే ఉంటూ పరలోక జీవితాన్ని ఊహించటం వంటిది. ఈమాన్ (విశ్వాసం) తన వాస్తవికత రీత్యా హృదయపూర్వక ఆవిష్కరణ. అదేదో పసలేని కొన్ని పదజాలాల పునరుద్ఘాటన కాదు. మానవుణ్ణి ఈ అత్యున్నత స్థాయిలో ఆవిష్కరించేందుకే ఖుర్‌ఆన్ వస్తుంది.

దైవాజ్ఞతోనే మార్గదర్శనం లభిస్తుందనేది వాస్తవం. కాని అది మనిషి తపననుబట్టే ఉంటుంది. ఈ లోకంలో ఏ వ్యక్తికి సన్మార్గం లభించినా అది కేవలం సందేశహరుని సందేశ ప్రధానమైన కృషి వల్ల లభించదు, అది దైవశాసనానికి లోబడి లభిస్తుంది. మరైతే దైవశాసనం ఏమిటి; అంటే సన్మార్గ భాగ్యం కొరకు పరితపించే వ్యక్తికి మాత్రమే ఆ భాగ్యం వరిస్తుంది. అతను వ్యక్తిగతంగా దానిని కోరనిదే అతనికి లభించదు.

సన్మార్గాన్ని దేవుడు అత్యంత స్పష్టంగా, దేదీప్యమానంగా ఉంచాడు. భూమ్యా కాశాలలో దాని నిదర్శనాలు విస్తరించి ఉన్నాయి. దైవగ్రంథం దాని కనుకూలంగా తిరుగులేని సాక్ష్యాధారాలను సమకూర్చింది. మానవ నైజం కూడా దాని సత్యతను ధ్రువీకరిస్తోంది. ఇట్టి పరిస్థితిలో సన్మార్గాన్ని అవలంబించేందుకు నిరాకరించేవారు నిశ్చయంగా ప్రాపంచిక ప్రయోజనాలకు లొంగిపోయి అలా చేస్తున్నారన్నమాట! ఇలాంటివారు తమ వైఖరిని సమర్థించుకోవటానికి తమవైన 'ఆధారాలు' సమర్పించి

నప్పటికీ అవి రాచబాటలో నుండి వంకర టింకర కాలిబాటలు తీసేవి అయి ఉంటాయి. జనుల దృష్టిలో తమ నిరాకరణకు గల కారణాలను చూపించేందుకు ఉద్దేశించిన 'సాకులు' మాత్రమే అవి.

ఇలాంటి పరిస్థితిలో స్వార్ధ ప్రియత్వంలో, ప్రాపంచిక వ్యామోహంలో గుడ్డివాడు, చెవిటివాడైపోయిన వ్యక్తి మాత్రమే సన్మార్గానికి దూరమవుతాడు.

4. మేము ఏ ప్రవక్తను పంపినా, అతని జాతివారు మాట్లాడే భాషలోనే (సంభాషించేవానిగా) పంపాము – అతను విషయాన్ని వారికి విడమరచి చెప్పాలని. తరువాత దేవుడు తాను తలచిన వారిని అపమార్గాన వదలిపెడతాడు, తాను తలచిన వారికి మార్గదర్శనం చేస్తాడు. ఆయన శక్తిమంతుడు, వివేకవంతుడు.

وَمَآ أَرْسَلْنَا مِن رَّسُولٍ إِلَّا بِلِسَانِ قَوْمِهِۦ لِيُبَيِّنَ لَهُمْ ۖ فَيُضِلُّ ٱللَّهُ مَن يَشَآءُ وَيَهْدِى مَن يَشَآءُ ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ۝

---

దేవుని విధానమేమంటే, ఆయన తన ప్రవక్తలను ఆహూతులైన ప్రజలలో నుండే ప్రభవింపజేస్తాడు. ఆ ప్రవక్త తన జాతి ప్రజల మనస్తత్వాన్ని, వారి అభిరుచిని ఎరిగి, వారికి అర్ధమయ్యే భాషలో సత్యాన్ని బాగా విడమరచి చెప్పేటందుకు ఈ విధమైన ఏర్పాటు చేయబడింది. కాని విచిత్రమేమిటంటే మానవుడు తన సౌలభ్యం కోసం చేయబడిన ఈ ప్రత్యేక ఏర్పాటును అర్ధం చేసుకోవటంలో పొరబడ్డాడు. ఈ ప్రవక్త కూడా తమ లాంటి మనిషే, తాము మాట్లాడే భాషలోనే ఈయన దైవసందేశం అందజేస్తున్నాడు. ఇంతటి సాదాసీదా వ్యక్తి దైవప్రవక్త ఎలా అవుతాడు? అన్న మీమాంస మనిషి పుర్రెలో పుట్టింది. ఏ వస్తువు మనుషుల మార్గదర్శకత్వం కొరకు సులభతరం చేయబడిందో అదే వారి మార్గవిహీనతకు సాధనమవుతుంది!

మానవులను తన వైపునకు ఆకర్షించుకోవటానికి గారడి చేయటం, చమత్కారాలు ప్రదర్శించటం దైవవిధానం కాదు. ప్రజలకు తెలియని భాషలో మాట్లాడే ప్రవక్తలను పంపి, జంతర్‌మంతర్ తరహాలో ప్రజలను గందరగోళానికి లోనుచేయటం కూడా ఆయన పద్ధతి కాదు. దేవుని విధానం సహజమైనది, వాస్తవికమైనదై ఉంటుంది. ఎందుకంటే దేవుడు తన ప్రపంచాన్ని వాస్తవాల ప్రాతి పదికపై నెలకొల్పాడు. మానవ మార్గదర్శకత్వం పథకాన్ని కూడా ఆయన యదార్థాల ప్రాతిపదికపైనే నడిపిస్తాడు, చమత్కారాల ఆధారంగా నడిపించడు.

5. మేము మూసాకు మా సూచనలను ఇచ్చి పంపాము. 'నీ జాతి వారిని అంధ కారాల నుండి వెలికితీసి వెలుగు వైపు నకు తీసుకు రా. దేవుని (మహోప కారాల) దినాలను వారికి జ్ఞాపకం చెయ్యి' అని అతనిని ఆదేశించాము. నిశ్చయంగా వాటిలో సహనమూర్తులకు, కృతజ్ఞులకు గొప్ప సూచనలున్నాయి.

وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِآيَاتِنَا أَنْ
أَخْرِجْ قَوْمَكَ مِنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ
وَذَكِّرْهُمْ بِأَيَّامِ اللَّهِ ۚ إِنَّ فِي ذَٰلِكَ
لَآيَاتٍ لِكُلِّ صَبَّارٍ شَكُورٍ ⑤

---

"దైవ సూచనలు" అంటే దైవ వాక్కును సత్యమని నిరూపించే విశ్వంలోని నిదర్శనాలని భావం. "దేవుని దినాల"ంటే దేవుని తీర్పు వచ్చిన చారిత్రక దినాలన్న మాట! అప్పుడు దేవుని ప్రత్యేక సహాయంతో అసత్యంపై సత్యానికి విజయం చేకూరింది. వీటిలో ఒకటి విశ్వజనీన నిదర్శనమైతే, రెండవది చారిత్రక నిదర్శనం.

కాని విచిత్రమైన విషయమేమిటంటే ఈ రెండు వస్తువులే మన ప్రపంచంలో అరుదైపోయాయి. దైవసూచనలను తప్పుడు భాష్యాల ద్వారా తెరమరుగు చేయటం జరిగింది. దేవుని దినాల విషయంలోనూ అదే జరిగింది. చరిత్రకారులు 'మానవ దినాల'ను మాత్రం అత్యద్భుతంగా వర్ణిస్తూ వ్రాశారు. కాని, దేవుని దినాలు వారి చరిత్ర పుస్తకాల్లో చోటు సంపాదించలేకపోయాయి.

ఇలాంటి పరిస్థితిలో ఏ దైవదాసుడయినా అసత్యాంధకారం నుండి బయట పడే ఏకైక మార్గం సహనంతో, కృతజ్ఞతాభావంతో మెలగటమే.

మనిషి సత్యాన్ని పొందటం కోసం తన్ను తాను పోగొట్టుకోవలసి ఉంటుంది. ఓరిమి లేనంతవరకూ ఇది సాధ్యం కాదు. దేవుడు ఇచ్చే వాడైతే మనిషి పుచ్చుకునే వాడు. ఈ యదార్థాన్ని తెలుసుకున్నప్పుడు మనిషిలో తప్పనిసరిగా కృతజ్ఞతాభావం జనించాలి. వేరే మాటల్లో చెప్పాలంటే యదార్థం వరకు చేరుకోవటానికి మనిషికి ఓరిమి అవసరమైతే, ఆ యదార్థాన్ని తనలో బాగా జీర్ణించుకోవటానికి కృతజ్ఞతా భావం అవసరం.

6.మూసా తన జాతివారితో ఈ విధంగా చెప్పినప్పటి సందర్భం కూడా చిరస్మరణీ యమే. అతనిలా అన్నాడు : 'మీపైన గల దైవానుగ్రహాలను నెమరువేసుకోండి. ఆయన మిమ్మల్ని ఫిరౌన్ జనుల చెర

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ اذْكُرُوا نِعْمَةَ
اللَّهِ عَلَيْكُمْ إِذْ أَنْجَاكُمْ مِنْ آلِ فِرْعَوْنَ
يَسُومُونَكُمْ سُوءَ الْعَذَابِ وَيُذَبِّحُونَ

اَبۡنَآءَكُمۡ وَيَسۡتَحۡيُوۡنَ نِسَآءَكُمۡ ؕ وَفِيۡ
ذٰلِكُمۡ بَلَآءٌ مِّنۡ رَّبِّكُمۡ عَظِيۡمٌ ﴿٦﴾ وَاِذۡ
تَاَذَّنَ رَبُّكُمۡ لَئِنۡ شَكَرۡتُمۡ لَاَزِيۡدَنَّكُمۡ
وَلَئِنۡ كَفَرۡتُمۡ اِنَّ عَذَابِىۡ لَشَدِيۡدٌ ﴿٧﴾ وَ
قَالَ مُوۡسٰٓى اِنۡ تَكۡفُرُوۡۤا اَنۡتُمۡ وَمَنۡ فِى
الۡاَرۡضِ جَمِيۡعًا ۙ فَاِنَّ اللّٰهَ لَغَنِىٌّ
حَمِيۡدٌ ﴿٨﴾

నుండి విడిపించాడు. వారు మిమ్మల్ని తీవ్రంగా వేధించేవారు. మీ కొడుకులను చంపేసి, మీ స్త్రీలను మాత్రం బ్రతికి ఉండనిచ్చేవారు. ఇందులో మీ ప్రభువు తరఫున మీకు మహా గడ్డు పరీక్ష ఉండింది.' 7. అప్పుడు మీ ప్రభువు మిమ్మల్ని ఈ విధంగా సావధానపర చాడు: 'మీరు గనక కృతజ్ఞులుగా రాణిస్తే నేను మీకు మరింత అధికంగా అనుగ్ర హిస్తాను. కృతఘ్నుతను కనబరిచారో, నిశ్చయంగా నా శిక్ష చాలా కఠిన మయినదని తెలుసుకోండి.' 8. మూసా ఇలా అన్నాడు: 'ఒకవేళ మీరు తిరస్క రించినా, భూమండలంలో ఉన్నవారంతా తిరస్కారులుగా మారిపోయినా (దైవానికి వాటిల్లే నష్టం ఏమీ ఉండదు), దేవుడు నిరపేక్షాపరుడు, స్తవనీయుడు.'

---

ఈ సూక్తులలో హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ప్రసంగం ఉంది. బహుశా ఆయన ఈ ప్రసంగం తన మరణానికి కొన్నాళ్ళ క్రితం సినాయ్ ద్వీపంలో బనీ ఇస్రాయీల్‌ని ఉద్దేశించి చేసినది. ఈ ప్రసంగం బైబిల్‌లో వివరంగా ఉంది.

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) గారి ఈ ప్రసంగ సారాంశం యిది : మీరు గనక ఈ ప్రపంచంలో దేవుని వారలై జీవిస్తే, దేవుని విషయాలను అత్యధికంగా ప్రస్తుతిస్తే ప్రపంచంలోని వస్తువులన్నీ మీకు తోడ్పడతాయి. ప్రపంచ జాతులన్నింటిపై మీరు ప్రాబల్యం వహిస్తారు. దేవుడు మీ శత్రువులను లొంగదీస్తాడు. ఆఖరికి సముద్రం కూడా ఎప్పుడయినా మీ మార్గంలో అడ్డువస్తే దేవుడు దానిని ఆజ్ఞాపిస్తాడు. దైవాజ్ఞతో అది చీలిపోయి మీకు దారి ఇస్తుంది. అదే సమయంలో మీ శత్రువులు మునిగిపోతారు.

మీరు గనక దీనికి విరుద్ధంగా ప్రవర్తించారంటే దేవుని దృష్టిలో ధూత్కారు లవుతారు. అంటే మీరు దైవకారుణ్యానికి దూరమైపోతారు. మీ కష్టార్జితాన్ని ఇతరులు

తింటారు. మీ కార్యక్రమాలన్నీ చెడిపోతాయి. మీరు సైద్ధాంతికంగా, క్రియాత్మకంగా పరాధీనతకు లోనవుతారు.

దేవుని ఈ శాసనం (సంప్రదాయం, విధానం) సాధారణ భావంలో "యూదు లకు" పరిమితం కాదు. గ్రంథం కల వారందరికీ ఇది వర్తిస్తుంది. దైవగ్రంథాన్ని అవలంబించే ఏ జాతి వారైనాసరే, వారిపట్ల దేవుని విధానమిదే– వారు గతకాలపు గ్రంథ ప్రజలైనా లేదా వర్తమాన కాలపు గ్రంథం కలవారైనాసరే!

9. ఏమిటి, మీకు పూర్వం గడచిన వారి సమాచారం మీకు చేరలేదా? అంటే, నూహ్, ఆద్, సమూద్ జాతులవారి, వారి తరువాత వచ్చిన వారి సమా చారం? వాళ్ళ గురించి దైవానికి తప్ప ఎవరికీ తెలీదు. వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలను తీసు కుని వచ్చినపుడు, వారు తమ చేతులను తమ నోళ్ళపై పెట్టుకుని ఇలా అన్నారు: 'మీకు ఇచ్చి పంపబడిన దానిని మేము ఒప్పుకోము. మీరు దేని వైపునకు మమ్మల్ని పిలుస్తున్నారో దానికి సంబం ధించి మేము తీవ్రమయిన సందేహానికి లోనయ్యాము.'

أَلَمْ يَأْتِكُمْ نَبَؤُا الَّذِينَ مِنْ قَبْلِكُمْ
قَوْمِ نُوحٍ وَّعَادٍ وَّثَمُودَ ۛ وَالَّذِينَ مِنْ
بَعْدِهِمْ ۛ لَا يَعْلَمُهُمْ إِلَّا اللَّهُ ۚ
جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَرَدُّوٓا
أَيْدِيَهُمْ فِيٓ أَفْوَاهِهِمْ وَقَالُوٓا إِنَّا
كَفَرْنَا بِمَآ أُرْسِلْتُمْ بِهٖ وَإِنَّا لَفِي شَكٍّ
مِّمَّا تَدْعُونَنَآ إِلَيْهِ مُرِيبٍ ۝٩

---

దైవప్రవక్తలు ఏ ప్రాంతంలో, ఏ జాతిలో వచ్చినా వారందరిపట్ల ఒకే విధమైన వ్యవహారం జరిగింది– ప్రతి జాతి వారు తమ ప్రవక్తలను వ్యతిరేకించారు, బెదిరించారు, వారి కార్యక్రమాన్ని ఆపేందుకు యత్నించారు.

ఎందుచేత? ఎందుచేతనంటే అనుమాన భూతం వారిని వెంటాడేది. వారికి ఒక వైపున వారి పూర్వీకుల మతధర్మం ఉండేది. వారి నాయకులు ఆ మత ధర్మానికి సారథ్యం వహించేవారు. మరో వైపున ప్రవక్తలు తెచ్చిన మత ధర్మం ఉండేది. ప్రవక్తలు వారి కంటికి సామాన్య మానవులుగా కనిపించేవారు. ప్రవక్తల ప్రసంగాలలో హేతుబద్ధత ఉండేదిగాని చారిత్రక వైభవం ఉండేది కాదు. జన సందోహం వారి పూర్వీకుల మత ధర్మాన్ని అంటిపెట్టుకుని ఉండేది. ఏం చేయాలో

ప్రజలకు ఒక్కోసారి అర్థమయ్యేది కాదు. ప్రవక్తలు సమర్పించే సాక్ష్యాధారాలను కాదనే శక్తి సామాన్య జనుల వద్ద ఉండేది కాదు. అలా అని వారు తమ మతాధిపతులను కూడా ఎదిరించలేరు. అందుకే వారు సందిగ్ధానికి లోనయ్యేవారు. వారు క్రియాత్మ కంగా తమ తాత ముత్తాతల మతాన్ని అంటిపెట్టుకుని ఉన్నప్పటికీ తమ మనో మస్తిష్కాల్లో ఏర్పడిన 'సందేహం' నుండి బయటపడనూ లేకపోయేవారు.

10. సమాధానంగా వారి ప్రవక్తలు ఇలా అన్నారు : 'ఏమిటి, భూమ్యాకాశాలకు ఉనికిని ప్రసాదించిన దేవుని గురించే మీకు సందేహం కలిగిందా? మీ పాపా లను క్షమించి, ఒక నిర్ణీత కాలం వరకు మీకు వ్యవధి నిచ్చేందుకు ఆయన మిమ్మల్ని పిలుస్తున్నాడు.' దానికి వారిలా ప్రతిస్పందించారు: 'మీరూ మాలాంటి మానవులే. అంతకు మించి మరేమీ కాదు. మా తాతముత్తాతలు పూజిస్తూ వచ్చిన వాటి నుండి మీరు మమ్మల్ని ఆపాలనుకుంటున్నారా? అలాగైతే ఏద యినా స్పష్టమయిన ప్రమాణం తీసుకు రండి.'

قَالَتْ رُسُلُهُمْ أَفِي اللَّهِ شَكٌّ فَاطِرِ
السَّمٰوٰتِ وَالْأَرْضِ ۖ يَدْعُوكُمْ
لِيَغْفِرَ لَكُمْ مِنْ ذُنُوبِكُمْ وَيُؤَخِّرَكُمْ إِلَىٰ
أَجَلٍ مُسَمًّى ۚ قَالُوا إِنْ أَنْتُمْ إِلَّا بَشَرٌ
مِثْلُنَا ۖ تُرِيدُونَ أَنْ تَصُدُّونَا عَمَّا
كَانَ يَعْبُدُ آبَاؤُنَا فَأْتُونَا بِسُلْطٰنٍ
مُبِينٍ ۝١٠

---

ఈ సూక్తి ప్రాచీన జాతుల నేపథ్యంలో ఉంది. కాని ఖుర్ఆన్‌లోని ఒక విశిష్ఠత ఏమిటంటే అందులో దేవుని శాశ్వత ప్రబోధనలను చరిత్ర మూసలో పోసి సమర్పించటం జరిగింది. అందుకే ఖుర్ఆన్‌లో ప్రయోగించబడే పదజాలం సంబోధిత జాతులతోపాటు, ఆ తరువాతి కాలంలో వచ్చే మానవులకు కూడా వర్తించేలా ఉంటాయి.

ఈ సూక్తిలో "ఫాతిర్" అనే పదం దీనికొక ఉపమానం. 'ఫాతిర్' అనే అరబీ పదానికి 'చీల్చేవాడు' అని అసలు అర్థం. సాధారణ భావంలో ఫాతిర్ అనే పదం ఇక్కడ సృష్టికర్త అనే అర్థంలో తీసుకోబడింది. కాని దీన్ని పదబంధం ప్రకారం తర్జుమా చేస్తే, "ఏమిటి, ఆకాశాలనూ భూమిని చీల్చిన వానిపైనే మీకు సందేహం కలిగిందా?" అన్న అర్థం వస్తుంది.

ఈ తర్జుమా ప్రకారం ఈ ఆయత్ నేటి దైవతిరస్కారుల కొరకు దేవుని అస్థిత్వాన్ని నిరూపిస్తోంది. ఆధునిక పరిశోధనల ప్రకారం భూమ్యాకాశాల పదార్థం మొదట్లో ఒకే గోళాకారంలో ఉండేది. దానిని స్ప్రయిటమ్ అంటారు. మనకు తెలిసిన ప్రకృతి శాసనాల ప్రకారం దీని భాగాలన్నీ అత్యంత శక్తివంతంగా లోని వైపుకు పెనవేసుకుని ఉండేవి. ప్రస్తుతం మన ముందున్న ఈ సువిశాల విశ్వం ఈ స్ప్రయిటం చీలటం వల్లనే ఉనికిలోకి వచ్చింది. ఈ ఆయత్‌లోని 'ఫాతిర్' (చీల్చేవాడు) అనే పదం ఈ సంఘటన వైపుకే సంజ్ఞ చేస్తోంది. ఇది ఒక సృష్టికర్త ఉనికికి ప్రబల తార్కాణం. ఎందుకంటే, లోని వైపుకు ఆకర్షితమై ఉన్న స్ప్రయిటమ్‌లోని భాగాలను బయటి దిశ వైపు చలించేలా చేయటం దానంతట అదే జరగదు. దాని కొరకు బయటి శక్తి ప్రమేయం (జోక్యం) అవసరం. ఈ విధంగా జోక్యం చేసుకున్న శక్తి యొక్క మరో పేరే దేవుడు.

قَالَتْ لَهُمْ رُسُلُهُمْ إِنْ نَّحْنُ إِلَّا بَشَرٌ
مِّثْلُكُمْ وَلٰكِنَّ اللّٰهَ يَمُنُّ عَلٰى مَنْ يَّشَآءُ
مِنْ عِبَادِهٖ ۭ وَمَا كَانَ لَنَآ اَنْ نَّاْتِيَكُمْ
بِسُلْطٰنٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۭ وَعَلَى اللّٰهِ
فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ⑪ وَمَا لَنَآ اَلَّا
نَتَوَكَّلَ عَلَى اللّٰهِ وَقَدْ هَدٰىنَا سُبُلَنَا ۭ وَ
لَنَصْبِرَنَّ عَلٰى مَآ اٰذَيْتُمُوْنَا ۭ وَعَلَى اللّٰهِ
فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ⑫ ع

11. వారి ప్రవక్తలు వారికి ఇలా చెప్పారు: 'అవును. మేము కూడా మీలాంటి మనుషులమే. అయితే దేవుడు తన దాసులలో తాను కోరిన వారిని ప్రత్యేకంగా అనుగ్రహిస్తాడు. దైవాజ్ఞ కానంత వరకూ మేము మీ వద్దకు ఏ ప్రమాణాన్నీ తేలేము. విశ్వసించినవారు ఎట్టి పరిస్థితిలోనూ దైవాన్నే నమ్ముకోవాలి. 12. మనం దైవాన్ని ఎందుకు నమ్ముకోకూడదు? వాస్తవానికి ఆయనే మనకు మన దారులను చూపాడు. ఇక మీరు గనక మమ్మల్ని బాధిస్తే, మేము ఓర్పు వహిస్తాము. నమ్ముకునేవారు సదా దైవాన్నే నమ్ముకోవాలి.'

---

"మీరు కూడా మాలాంటి మానవ మాత్రులే" అంటూ ఆహూతులు తమ సమకాలీన ప్రవక్తలను త్రోసిపుచ్చారంటే దాని భావం మానవేతరులు ప్రవక్తలుగా రావాల్సింది అని కాదు. దాని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటంటే గతకాలపు ప్రవక్తలను గురించి వారు ఊహించుకున్న విధంగా వర్తమానంలోని ప్రవక్త కానవచ్చే వాడు కాదు.

అలా అనుకుంటే గతకాలపు ప్రవక్తలు కూడా వర్తమానకాలపు ప్రవక్త కంటే విలక్షణమైనవారు కారు. కాని భావితరాల వారు ఆ ప్రవక్తల చుట్టూ సుందరమైన వలయం అల్లారు. వారి గాథలను చమత్కారాలతో, అద్భుతాలతో రంగరించారు. ఆ కథలను చదివినవారు, విన్నవారు గత కాలపు ప్రవక్తల గురించి ఊహాలోకాల్లో విహరించేవారు. 'ప్రవక్తలంటే ఇలా ఉంటారు, ఇలా ఉండాలి' అన్న భావన వారి మదిలో గట్టిగా నాటుకుపోయేది. ఆ రకంగా చూసినప్పుడు వర్తమాన కాలపు ప్రవక్త వారి కంటికి అతి నిరాడంబరంగా కనిపించేవాడు. దాంతో వారు ఆయన్ని చిన్నచూపు చూసేవారు. ఆయన్ని అనుమానించేవారు. ఉపేక్షించేవారు.

మీరు చెప్పే ఈ మాటలపై మేము ఓర్పు వహించటం తప్ప చేసేదేమీ లేదని ప్రవక్తలు ఆ జనులకు చెప్పారు. మీరు ప్రవక్తను మానవేతర స్థాయిలో ఊహించుకుంటున్నారు. కాని దేవుడు మాకు మానవస్థాయిలోనే సూచనలిచ్చే శక్తిని ప్రసాదించాడు. ఇలాంటి పరిస్థితిలో మేము మీరు పెట్టే బాధలను సహించటం తప్ప, ఈ వ్యవహారాన్ని దైవాధీనం చేయటం తప్ప మేము చేసేదేముంది? అన్నారు.

13. తిరస్కరించినవారు తమ ప్రవక్తలతో ఇలా అన్నారు: 'మీరు మా జీవన స్రవంతిలోకి తిరిగివస్తే సరి. లేకుంటే మేము మా భూభాగం (రాజ్యం) నుండి వెళ్ళగొడ్తాము.' అప్పుడు ప్రవక్తల ప్రభువు వారికి 'వహీ' పంపాడు– 'మేము ఈ దుర్మార్గుల్ని అంతమొందిస్తాము.
14. వారి తదనంతరం మిమ్మల్ని ఈ ధరిత్రిపై వసింపజేస్తాము. నా ఎదుట నిలబడి సమాధానం ఇచ్చుకోవలసి ఉందని భయపడే వానికి, నా హెచ్చరికకు భయపడేవానికి లభించే బహుమానమిది.'

وَقَالَ الَّذِينَ كَفَرُوا لِرُسُلِهِمْ
لَنُخْرِجَنَّكُمْ مِّنْ أَرْضِنَا أَوْ لَتَعُودُنَّ فِي
مِلَّتِنَا ۖ فَأَوْحَىٰ إِلَيْهِمْ رَبُّهُمْ لَنُهْلِكَنَّ
الظَّالِمِينَ ﴿١٣﴾ وَلَنُسْكِنَنَّكُمُ الْأَرْضَ مِن
بَعْدِهِمْ ۚ ذَٰلِكَ لِمَنْ خَافَ مَقَامِي وَ
خَافَ وَعِيدِ ﴿١٤﴾

---

ప్రవక్తల సందేశం వల్ల ఆ జాతులవారు అవలంబించే మత ధర్మానికి విఘాతం కలిగేది. వారు తమలోని ఏఏ వ్యక్తులకు మతాధిపత్యం కట్టబెట్టారో వారంతా ప్రవక్తల విశ్లేషణలో అనర్హులుగా ఖరారయ్యారు. అందుకే వారు ప్రవక్తలపై కన్నెర్రజేశారు. వారు సాక్ష్యాధారాల ప్రాతిపదికపై ఎలాగూ ప్రవక్తలను ఓడించలేరు.

అయితే ఆనాటి వ్యవస్థలో వారికి అన్ని విధాలా అధికారం ఉండేది. అందుకే వారిలోని అహంకారం కట్టలు త్రెంచుకుంది. ప్రవక్తలను వారి ఇండ్ల నుండి, వారి భూభాగాల నుండి వెళ్ళగొట్టడమే ఈ సమస్యకు తగిన పరిష్కారమని వారు నిర్ణయించుకున్నారు. సాక్ష్యాధారాల ద్వారా ప్రవక్తలను ఎదుర్కొలేనివారు, అధికార బలంతో తమ భూభాగం నుండి తరిమివేయాలని తీర్మానించుకున్నారు.

మనిషి వద్ద ఉన్న భూమి అతని పాలిట పరీక్షగా ఉందేగాని హక్కుగా మాత్రం లేదు. మనిషి గనక ఆ భూమిని (రాజ్యాన్ని) దేవుడిచ్చిన అమానతుగా భావిస్తే, తనను పరీక్షించే నిమిత్తం ఆ భూభాగాన్ని తన పరం చేశాడని తలపోస్తే మనిషిలో సదా వినమ్రతా భావం జనిస్తుంది. తనకు ఈ భూభాగాన్ని ఇచ్చిన దేవుడు తన నుండి దాన్ని తిరిగి లాక్కోగలడని అతడు భయపడుతూ ఉంటాడు. పరధ్యానానికి లోనైన వారు దానిని తమ జన్మహక్కుగా భావిస్తారు. ఈ భావనే వారిని దుర్మార్గులుగా, గర్వాహంకారులుగా మార్చేస్తుంది.

ప్రవక్త సందేశం పరిపూర్ణ దశకు చేరుకున్నప్పుడు ఆహూతులైన జాతుల పరీక్షా గడువు ముగియబోతున్నట్లే. ఆ తరువాత వారు ప్రపంచాన్ని తమ కొరకు పూర్తిగా మారిపోయిన లోకంగా చూస్తారు. ఏ వస్తువులను వారు తమ స్వంత వస్తువుగా భావించి అహంకారపూరితమయిన వ్యూహాలు రచించేవారో, ఆ వస్తువులు అకస్మాత్తుగా వారిని వీడిపోతాయి. వారు నివసించే భూమి కూడా వారి నుండి లాక్కుని దానికి హక్కుదారులైన ఇతరులకు ఇవ్వటం జరుగుతుంది.

15. వారు తీర్పును కోరారు. అప్పుడు ప్రతి తలబిరుసు, హఠము చేసేవాడు పరాభవం పాలయ్యాడు. 16. అతనికి ముందు నరకం ఉంది. త్రాగేందుకు అతనికి చీము నెత్తురు వంటి పానీయం ఇవ్వబడుతుంది. 17. దానిని అతను అతి కష్టమ్మీద ఒక్కొక్క గుక్క గొంతులో దింపుతాడు. నలువైపుల నుండీ అతనిపై మృత్యువు క్రమ్ముకుని ఉంటుంది. కాని అతను చావడు. అతని ముందు మరింత కఠిన యాతన సిద్ధంగా ఉంటుంది.

وَاسْتَفْتَحُوْا وَخَابَ كُلُّ جَبَّارٍ
عَنِيْدٍ ۝ مِّنْ وَّرَآئِهٖ جَهَنَّمُ وَيُسْقٰى
مِنْ مَّآءٍ صَدِيْدٍ ۝ يَّتَجَرَّعُهٗ وَلَا
يَكَادُ يُسِيْغُهٗ وَيَاْتِيْهِ الْمَوْتُ مِنْ كُلِّ
مَكَانٍ وَّمَا هُوَ بِمَيِّتٍ ۚ وَمِنْ وَّرَآئِهٖ
عَذَابٌ غَلِيْظٌ ۝

ఒక మనిషిని దేవుని వైపు పిలిచినప్పుడు దానికి గర్విష్టిలా, శత్రువులా సమాధానమిచ్చేవాడు దేవుని దృష్టిలో మహాపరాధి. ఇలాంటి వారికి ప్రపంచంలో పరాభవం, పరలోకంలో వ్యధా భరితమయిన యాతన ఉంటుంది. అనుక్షణం అతను వినాశం అంచున నిలబడి ఉన్నట్లే ఉంటుంది.

మనిషి ఎప్పుడయినా, ఎవరికయినా వ్యతిరేకంగా దౌర్జన్యానికి దిగాడంటే ఎవరో ఒకరి అండ చూసుకునే అలా చేస్తాడు. ఈ వ్యతిరేకులు తాము “పెద్దల’ ధర్మంపై ఉన్నామని అనుకుంటారు. వారికి ప్రతిగా ప్రవక్తలు వారి కంటికి ‘చిన్నలు’గా కనిపిస్తారు. ప్రవక్తలపై, వారి సహచరులపై దౌర్జన్యానికి ఒడిగట్టడానికి వారిని పురికొల్పిన ముఖ్యాంశం ఇదే. తమ వెనుక “పెద్దలు” ఉన్నారనే ధైర్యంతోనే వారు ‘చిన్నల’ పై అన్ని రకాల వేధింపులకు పాల్పడతారు.

18. మరెవరయితే తమ ప్రభువును తిరస్కరించారో, వారి కర్మలను తుఫాను వచ్చిన నాడు పెనుగాలి ఎగురవేసిన బూడిదతో పోల్చవచ్చు. వారు తాము సంపాదించిన దానిలో నుండి దేనినీ పొందలేక పోయారు. బహుదూరపు అపమార్గం అంటే ఇదే. 19. ఏమిటీ, దేవుడు భూవ్యాకాశాలను ఎంతో సక్రమంగా, సజావుగా సృష్టించటాన్ని నీవు చూడటం లేదా? ఆయనే గనక తలచుకుంటే మిమ్మల్ని తొలగించి, మరో వినూత్న సృష్టిని తీసుకు రాగలడు. 20. ఈ విధంగా చేయటం దైవానికి ఏమాత్రం కష్టతరం కాదు.

مَثَلُ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ اَعْمَالُهُمْ
كَرَمَادِ ۨاشْتَدَّتْ بِهِ الرِّيْحُ فِيْ يَوْمٍ
عَاصِفٍ ؕ لَا يَقْدِرُوْنَ مِمَّا كَسَبُوْا عَلٰى
شَيْءٍ ؕ ذٰلِكَ هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ ﴿۱۸﴾ اَلَمْ
تَرَ اَنَّ اللّٰهَ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
بِالْحَقِّ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَاْتِ
بِخَلْقٍ جَدِيْدٍ ﴿۱۹﴾ وَّمَا ذٰلِكَ عَلَى اللّٰهِ
بِعَزِيْزٍ ﴿۲۰﴾

---

అంతిమ దైవప్రవక్త (సఅసం)ను తిరస్కరించిన అరబ్బులంతా దైవాన్ని నమ్మేవారే. మతావలంబీకులే. మరలాంటప్పుడు వారు ఆయన్ని ఎందుకు తిరస్క రించినట్లు? ఎందుకంటే ఆయన (సఅసం) వెంట సత్యం ఒంటరిగా ప్రస్ఫుట మయ్యింది. కాగా; తమ పూర్వీకులయిన మహనీయుల ద్వారా తమకు అందిన మత ధర్మాన్నే వారు సత్యంగా భావించేవారు. వారు తమ జాతి నాయకుల ధర్మాన్ని

(దీన్‌ను) మాత్రమే తెలుసుకున్నారు. కాని ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (సఅసం) ధర్మాన్ని గుర్తు పట్టడంలో వారు విఫలురయ్యారు.

జాతీయ ఆచార సంప్రదాయాలకు లోబడి మత ధర్మాన్ని అవలంబించే వారిలో కూడా ధార్మిక కార్యకలాపాలు ఉంటాయి. పైగా వీరు మతం పేరిట చేసే ఆర్భాటాలు, ఉత్సవాలు ఇతరుల కంటే ఎక్కువగానే ఉంటాయి. అయితే అదంతా పైకి కనబడే పటారమే. ధార్మిక వాస్తవికతతో వాటికి ఎలాంటి సంబంధం ఉండదు. దైవానికి కావలసింది నిజమయిన ధార్మికతేగాని అందరికీ కనబడే హంగామాలు కాదు.

ధర్మాన్ని శోధించి సాధించే వాడే దైవానికి కావలసింది. అతను అగోచర జగతిలో దైవాన్ని చూసేవాడై ఉండాలి. అతను సత్యాన్ని ఒంటరి రూపంలో తెలుసుకుని దానికి తోడ్పడిన వాడై ఉండాలి. అతని ఆత్మ దైవసాగరంలో జలకాలాడినదై ఉండాలి. అతడు దేవుని ప్రేమాతిశయంతో పరవశించిన వాడై ఉండాలి. దైవభీతితో అతని కళ్లు చెమ్మగిల్లి ఉండాలి.

మొదటి కోవకు చెందినవారి ధార్మికత స్థూలమైన ధార్మికత. ప్రళయదినపు గాలి దానిని ఎగరేసుకుపోతుంది. దీనికి ప్రతిగా రెండవ కోవకు చెందిన వారి ధర్మం నిజమైన ధర్మం. అది మానవత అణువణువునూ పెనవేసుకుని ఉంటుంది. ఇలాంటి దానివైపు గాలివాన వచ్చినా దాని స్థిరత్వాన్ని నిరూపించటానికే వస్తుంది గాని దానిని పెళ్ళగించటానికి కాదు.

وَبَرَزُوا لِلَّهِ جَمِيعًا فَقَالَ الضُّعَفَٰٓؤُا
لِلَّذِينَ اسْتَكْبَرُوٓا إِنَّا كُنَّا لَكُمْ تَبَعًا
فَهَلْ أَنتُم مُّغْنُونَ عَنَّا مِنْ عَذَابِ
اللَّهِ مِن شَيْءٍ ۚ قَالُوا لَوْ هَدَىٰنَا اللَّهُ
لَهَدَيْنَٰكُمْ ۖ سَوَآءٌ عَلَيْنَآ أَجَزِعْنَآ أَمْ
صَبَرْنَا مَا لَنَا مِن مَّحِيصٍ ﴿٢١﴾ ع ١٥

21. అందరూ దైవ సమక్షంలో హాజరు పరచబడతారు. బలహీను లయినవారు పెద్దరికాన్ని చాటుకునే వారినుద్దేశించి ఇలా అంటారు: 'మేము (ఇహలోకంలో) మీ అనుయాయులుగా ఉన్నాము కదా! మరైతే ఇప్పుడు మీరు దైవశిక్షలో ఏ కాస్తయినా మా నుండి తొలగించ గలరా?' సమాధానంగా ఆ బడా బాబులు అంటారు : 'దేవుడు మాకేదన్నా బయటపడే మార్గం చూపి ఉంటే, మేము కూడా మీకు మార్గం చూపేవారం. ఇప్పుడు మనం ఆందోళన చెందినా,

ఓపికపట్టినా – మనకు ఒక్కటే. మనకు
ఇప్పుడు విముక్తి పొందేమార్గమేదీ లేదు.'

---

మానవుడు నిజానికి అనుక్షణం 'దేవుని ఎదుటే' ఉంటాడు. కాని ప్రస్తుత ప్రపంచంలో అతను దేవుని ఎదుట ఉన్నట్లుగా భావించడు. పరలోకంలో ఈ అడ్డు తొలగిపోతుంది. అప్పుడు మనిషి తాను సంపూర్ణంగా దేవుని ఎదుటే ఉన్నానని, తన విషయం ఏదీ ఆయన నుండి దాగి లేదన్న సంగతిని తెలుసుకుంటాడు.

ప్రపంచంలో మనుషులు సత్యాన్ని ఉపేక్షించటానికి ముఖ్య కారణం వారు కల్పించుకున్న కాల్పనిక దేవుళ్ళే– వారు మృతులుగానీ, సజీవులుగాని! పిన్నలు ఏం చేసినా తమ పెద్దల అండదండలతోనే చేస్తారు. పరలోకంలో ఈ చిన్నలు కడు నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు, వారు తమ పెద్దలనుద్దేశించి, 'ప్రపంచంలో మేము మీ నాయకత్వాన్నే నమ్ముకున్నాము కదా! ఇప్పుడు ఇక్కడ కూడా మాకు నేతృత్వం వహించండి' అని ప్రాధేయపడతారు.

సమాధానంగా పెద్దలు తమ పిన్నలతో ఇలా అంటారు : "మా నేతృత్వంలోని బండారాన్ని బయటపెట్టడానికే ఈ రోజు వచ్చింది. మేమెలా సారథ్యం వహిస్తాము చెప్పండి. మా సారథ్యం ఒక మోసం తప్ప మరేమీ కాదు. ప్రాపంచిక జీవితంతోనే దాని పనైపోయింది. దారి తప్పినందుకు మీరూ శిక్షను అనుభవించండి. దారి తప్పించినందుకు మేము కూడా యాతనను అనుభవిస్తాము. మనం కోరినా కోరుకోక పోయినా మనకు ఈ శాస్తి తప్పదు."

22. వ్యవహారంపై తీర్పు జరిగిన పిమ్మట షైతాన్ ఇలా అంటాడు : 'దేవుడు మీకు చేసిన వాగ్దానం నిజమయినది. నేను మాత్రం మీకు చేసిన వాగ్దానానికి విరుద్ధంగా ప్రవర్తించాను. అసలు నాకు మీపైన ఎలాంటి అదుపు అజమాయిషీ లేకుండింది. కాకపోతే నేను మీకు పిలుపు ఇచ్చాను. మీరు నా మాటల్లో పడిపోయారు. కాబట్టి (ఇప్పుడు) నన్ను నిందించకండి. మిమ్మల్ని మీరే నిందించు కోండి. నేనూ మీకు సాయం చేయలేను.

وَقَالَ الشَّيْطٰنُ لَمَّا قُضِيَ الْاَمْرُ اِنَّ
اللّٰهَ وَعَدَكُمْ وَعْدَ الْحَقِّ وَوَعَدْتُّكُمْ
فَاَخْلَفْتُكُمْ ۗ وَمَا كَانَ لِيَ عَلَيْكُمْ مِّنْ
سُلْطٰنٍ اِلَّآ اَنْ دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ
لِيْ ۚ فَلَا تَلُوْمُوْنِيْ وَلُوْمُوْٓا اَنْفُسَكُمْ ۗ مَآ
اَنَا بِمُصْرِخِكُمْ وَمَآ اَنْتُمْ بِمُصْرِخِيَّ ۗ

إِنِّي كَفَرْتُ بِمَا أَشْرَكْتُمُونِ مِن قَبْلُ
إِنَّ الظَّالِمِينَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٢﴾

మీరూ నాకు సాయం చేయలేరు. మీరు ఇంతకు ముందు నన్ను దైవత్వంలో భాగస్థునిగా నిలబెట్టారన్న విషయంతో నాకెట్టి సంబంధం లేదు' – నిశ్చయంగా దుర్మార్గులకు వ్యధాభరితమయిన శిక్ష తప్పదు.

---

దేవుని ప్రపంచం సంఘటనల ప్రపంచమే గాని ఊహా ప్రపంచం కాదు. ఇక్కడ మనిషి షైతాన్ వాగ్దానాలను నమ్ముకుని ఏదన్నా చేస్తే వాస్తవ విరుద్ధమయిన పునాదులపై నిర్మాణాలు చేపట్టినట్లే.

మనిషి సత్యసందేశహరుణ్ణి ఉపేక్షించటం, ఇతరత్రా కార్యాలు చేసి సత్యధర్మ ధ్వజవాహకుణ్ణి అని చెప్పుకోవటం, పరలోకం కోసం కృషి ఏమీ చేయకుండానే తనకు మోక్షం సిద్ధించటం తథ్యమని ధీమాగా ఉండటం, దైవాజ్ఞల కనుగుణంగా జీవితం గడపకుండానే తన పేరు దేవుని ప్రియతముల జాబితాలో ఉంటుందని నమ్మటం–ఇదంతా షైతాన్ వాగ్దానాలపై నమ్మకం క్రిందకే వస్తుంది. దేవుని వాగ్దానం మాత్రమే సత్యమని, మిగతావన్నీ వట్టి బూటకమని మనిషి పరలోకంలో తెలుసుకుంటాడు.

దేవుని జగతిలో దైవేతరులపై ఆశలు పెట్టుకోవటం షిర్క్. దైవిక వాస్తవాలను విస్మరించినవారు (నిర్లక్ష్యం చేసినవారు), దైవేతరుల మీద ఆశతో తమ జీవిత సౌధాన్ని నిర్మించగోర్తారు. ఆ విధంగా వారు దైవానికి వేరితరులను భాగస్వాముల్ని కల్పిస్తున్నారు. వారు నమ్ముకునే ఈ దైవేతరులు తీర్పు దినాన వారిని ఏ విధంగానూ ఆదుకోలేరు.

وَأُدْخِلَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا
الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا بِإِذْنِ رَبِّهِمْ
تَحِيَّتُهُمْ فِيهَا سَلَامٌ ﴿٢٣﴾

23. విశ్వసించి, సదాచరణ చేసిన వారు మాత్రం, దిగువన కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేయబడతారు. వాటిలో వారు తమ ప్రభువు ఆదేశానుసారం ఎల్లకాలం ఉంటారు. అందులో వారు పరస్పరం 'సలామ్' చేసుకుంటూ సమావేశమవుతుంటారు.

---

పరస్పరం కలుసుకున్నప్పుడు 'అస్సలాము అలైకుమ్' السلام عليكم అని అనటం కేవలం సామాజిక ఆచారం మాత్రమే కాదు, అది ఆత్మీయతకు ఒక ప్రబల సంకేతం కూడా. ప్రపంచంలోని 'అస్సలాము అలైకుమ్' కూడా తన వాస్తవికత రీత్యా అదే. పరలోకంలోని అస్సలాము అలైకుమ్ కూడా మరింత అధికంగా అదే.

'స్వర్గం' అనే పరిశుద్ధమైన లోకంలో వసింపజేయబడే వారెవరు? అంటే వారు ప్రపంచంలో ఒండొకరి యెడల శ్రేయోభిలాషాభావం కలిగి ఉండేవారు. వారు పరస్పర నిందారోపణలను విస్మరించి ఒండొకరిని ప్రేమించుకునేవారు. తమ కోసం ఇష్టపడేదే పరుల కోసం కూడా ఇష్టపడేవారు. వారి ఆంతర్యాలలో ఒండొకరి కొరకు శాంతియుత భావాలు పొంగి పొర్లేవి. ఒకరి అభివృద్ధి ఇంకొకరికి కన్నుల పండువగా ఉండేది. ఇలాంటివారే స్వర్గంలోని ఉద్యానవనాలలో చల్లని గాలులను పీల్చడానికి అర్హులు. ప్రపంచంలో కూడా వారు పరస్పరం కలుసుకున్నప్పుడు 'మీకు శాంతి కలుగుగాక!' లాంటి పలుకుతో పలకరించేవారు. పరలోకంలోనయితే వారి ఈ శ్రేయోభిలాష మరింత అధికంగా ఉంటుంది.

24. దేవుడు 'కలిమయె తయ్యిబా' (సద్వచనం)ను దేంతో పోల్చాడో మీరు చూడలేదా? అదొక పవిత్ర వృక్షం (మేలు జాతి వృక్షం) వంటిది. దాని వేరు భూమి లోపల బాగా పాదుకుని ఉంది. దాని కొమ్మలు అంబరాన్ని చుంబిస్తున్నాయి. 25. అది ఎల్లవేళలా తన ప్రభువు ఆజ్ఞతో ఫలాలనిస్తుంది. జనులు ఉపదేశం గ్రహించగలందులకు దేవుడు ఈ విధంగా ఉపమానాలు ఇస్తుంటాడు. 26. కలిమయె ఖబీసా (దుష్ట వచనం) ఉపమానం దుష్టజాతి వృక్షం వంటిది. అది భూమి ఉపరితలం నుండే పెరికి వెయ్యబడుతుంది. దానికి స్థిరత్వం అంటూ ఉండదు.

أَلَمْ تَرَ كَيْفَ ضَرَبَ اللَّهُ مَثَلًا كَلِمَةً
طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ أَصْلُهَا ثَابِتٌ وَ
فَرْعُهَا فِي السَّمَاءِ ﴿٢٤﴾ تُؤْتِي أُكُلَهَا كُلَّ حِينٍ
بِإِذْنِ رَبِّهَا ۗ وَيَضْرِبُ اللَّهُ الْأَمْثَالَ
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٥﴾ وَمَثَلُ
كَلِمَةٍ خَبِيثَةٍ كَشَجَرَةٍ خَبِيثَةٍ اجْتُثَّتْ
مِنْ فَوْقِ الْأَرْضِ مَا لَهَا مِنْ قَرَارٍ ﴿٢٦﴾

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు ఎన్నెన్నో యదార్థాలను ఉపమానాల ద్వారా విశదీకరిస్తున్నాడు. మేలుజాతి వృక్షం ఒక విధంగా విశ్వాసి (మోమిన్) ఉపమానం.

వృక్షం యొక్క విచిత్రమయిన సుగుణం ఏమిటంటే, అది యావజ్జగతికి వడ్డించిన విస్తరిలా ఉపయోగపడుతుంది. ఒక చిన్న విత్తనం నుండి మొలకెత్తి శాఖోపశాఖలుగా విస్తరించి ఒక మహా వృక్షంగా నేలపై నిలబడుతుంది. వృక్షం నేల నుండి నీటిని, ఖనిజాలను, లవణాలను గ్రహించి పెరుగుతుంది. దాంతోపాటు అది గాలి, సూర్యుని ద్వారా కూడా తనకు కావలసిన ఆహారాన్ని పొందుతుంది. అంటే అది క్రింది నుండీ, పైనుండి కూడా ఆహారం గ్రహిస్తుందన్న మాట!

ఒక విశ్వాసి (మోమిన్) వ్యవహారం కూడా ఇంతే. సాధారణ వృక్షం ఒక భౌతిక వృక్షమైతే, విశ్వాసి చైతన్యంతో కూడిన వృక్షం. విశ్వాసి ఒక వైపు ప్రపంచంలోని సృష్టిరాశులను, అందలి వ్యవస్థను చూసి గుణపాఠం నేర్చుకుంటే, మరోవైపు 'పైనుండి' అతనికి దేవుని అనుగ్రహం అందుతూ ఉంటుంది. అతను సృష్టితాల నుండి కూడా తనకు కావలసిన అదనపు ఈమాన్ ఉపాధిని గ్రహిస్తుంటాడు, సృష్టికర్త సామీప్యంలోని మధురిమను కూడా ఆస్వాదిస్తూ ఉంటాడు.

వృక్షం సదా తన ఫలాలనిస్తూ ఉంటుంది. అలాగే విశ్వాసి కూడా ఎల్లవేళలా తనకు శోభాయమానమైన రీతిలో స్పందిస్తూ ఉంటాడు. కలిమిలోనూ–లేమిలోనూ, సంతోష సమయంలోనూ– దుఃఖ సమయంలోనూ, ప్రశంసలోనూ– విమర్శలోనూ, సర్వకాల సర్వావస్థల్లో అతని నోట సత్యం మరియు సముచితమైన మాటే వెలువడు తుంది.

మరో ఉపమానం నాసిరకం చెట్టు (ముళ్ల వృక్షం). దానిని చూసినప్పుడు ఈ జగతి నుండి దానికి లభించే ఆహారం వేరైన ఆహారమా!? అన్న సందేహం కలుగుతుంది.ఎందుకంటే ఆ చెట్టుకు ముళ్లు మాత్రమే ఉంటాయి. కాయలు కాసినా చేదుగా, వగరుగా ఉంటాయి. ఆ చెట్టు వద్దకు వెళితే దుర్వాసనే అతనికి స్వాగతం పలుకుతుంది. అలాంటి చెట్టును ఎవరూ ఇష్టపడరు. అది కలుపు మొక్కల్లా పెకలించి వేయబడుతుంది.

అవిశ్వాసి వ్యవహారమూ ఇంతే. భువిలో అతని ఉనికికి ఒక సార్థకత ఉండదు. అతని జీవితానికి ఒక లక్ష్యం ఉండదు. దేవుని ఔదార్యం ఎల్లవేళలా వర్షిస్తూ ఉంటుంది గాని, దాన్నుండి అతనికేమీ లభించదు. అతని నడవడికలో, వ్యవహారాలలో అది అభివ్యక్తమవదు.

27. దేవుడు విశ్వసించిన వారికి స్థిర మయిన వాక్కు ద్వారా ప్రాపంచిక

يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا بِالْقَوْلِ
الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي الْاٰخِرَةِ

జీవితంలోనూ, పరలోకంలోనూ నిల
కడను ఇస్తాడు. దేవుడు దుర్వర్తనులను
మాత్రం మార్గభ్రష్టుల్ని చేస్తాడు. దేవుడు
తాను తలచిన దానిని చేసి తీరుతాడు.

وَيُضِلُّ اللّٰهُ الظّٰلِمِينَ ۙ وَيَفْعَلُ اللّٰهُ
مَا يَشَاءُ ﴿٢٧﴾ ع

---

"దేవుడు కలిమయె తౌహీద్ ద్వారా విశ్వాసులకు ప్రపంచంలోనూ నిలకడను ప్రసాదిస్తాడు, పరలోకంలో కూడా" – ప్రపంచంలో స్థిరంగా ఉండటమంటే అర్థం తమ జీవితంలోని ప్రతి మలుపులోనూ మేలుపై, సదాచరణపై నిలకడ కలిగి ఉండటం. పరలోకంలో స్థిరంగా ఉండటమంటే సమాధిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తీర్ణులవటం అని భావం.

మానవుడు ప్రతి క్షణం పరీక్షా స్థితిలో ఉంటాడు. అతనికి ఎల్లవేళలా రకరకాల ఇష్టకరమయిన, అయిష్టకరమయిన పరిస్థితిలులు ఎదురవుతుంటాయి. తమ లోపల 'విశ్వాస వృక్షాన్ని' మొలకెత్తించిన వారే ఈ సందర్భాలలో సరైన వైఖరిపై ఉంటారు. దీనికి భిన్నంగా ఎవరి వ్యక్తిత్వం ముళ్ల వృక్షం మాదిరిగా ఉంటుందో, అతను ప్రతి సారీ చేదుగానే పరిణమిస్తాడు. ప్రతి వ్యవహారంలోనూ ముల్లుగా, వగరు ఫలంగా నిరూపించుకుంటాడు.

రెండు రకాల మనుషుల సమాధి దశలో – చివరిసారిగా– పరీక్షించబడి నప్పుడు మేలుజాతి వృక్షం మేలైనదిగానే నిరూపించుకుంటుంది. అది స్వర్గంలో ప్రవేశింపజేయబడుతుంది. నాసిరకం చెట్టు నరకంలో ఇంధనంగా ఉపయోగించేందుకే ప్రపంచం నుండి పెకలించబడిందని అనిపించుకుంటుంది.

28. దైవానుగ్రహానికి బదులుగా కృత
ఘ్నతకు ఒడిగట్టిన వారిని, తమ జాతి
వారిని వినాశకర కుహరం– నరకంలోకి
నెట్టివేసిన వారిని నీవు చూడలేదా? 29.
వారు నరకంలో ప్రవేశిస్తారు. అది ఎంత
దుర్భరమయిన నివాస స్థలం? 30.
వారు జనులను దైవమార్గం నుండి
తప్పించే ఉద్దేశంతో దైవానికి పోటీగా
భాగస్వాములను నిలబెట్టుకున్నారు.
వారికి చెప్పు: 'కొంతకాలం పాటు లబ్ది
పొందండి.చివరకు మీ నివాసం నరకమే.'

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ بَدَّلُوا نِعْمَتَ اللّٰهِ
كُفْرًا وَأَحَلُّوا قَوْمَهُمْ دَارَ الْبَوَارِ ﴿٢٨﴾
جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۖ وَبِئْسَ الْقَرَارُ ﴿٢٩﴾
وَجَعَلُوا لِلّٰهِ أَنْدَادًا لِيُضِلُّوا عَنْ
سَبِيلِهِ ۗ قُلْ تَمَتَّعُوا فَإِنَّ مَصِيرَكُمْ
إِلَى النَّارِ ﴿٣٠﴾

ఈ ఆయతుల్లోని తొలి భాగం ఖురైషు సర్దారులనుద్దేశించినది. అయితే సర్వసామాన్యంగా ఈ వాక్యాలు సత్య తిరస్కార ఉద్యమానికి తోడ్పడే నాయకులందరికీ వర్తిస్తాయి.

ఏ జాతిలోనయినా విశిష్ట దయానుగ్రహాలు, అవకాశాలు ఉన్నవారికే 'పెద్దరికం' లభిస్తుంది. ఈ దయానుగ్రహాల సరైన వినియోగం ఏమిటంటే వారి ముందు సత్యసందేశం వచ్చినప్పుడు, వారు తమ వద్ద ఒనరులన్నింటితో దానికి తోడ్పడాలి. ఎందుకంటే ఈ వస్తువులన్నీ దేవుడిచ్చినవే. కాబట్టి వాటిపై అందరికంటే ఎక్కువ హక్కు దైవానికే ఉంటుంది.

కాని ఎన్నో సందర్భాలలో వ్యవహారం దానికి విరుద్ధంగానే జరుగుతుంది. ఇలాంటివారు సత్యాన్ని స్వీకరించరు సరికదా, దానికి వ్యతిరేకంగా పెల్లుబికే ఉద్యమాలకు, ఆందోళనలకు సారథ్యం వహిస్తారు. ఎందుకంటే తమను కాదని వేరొకరి ద్వారా అందించబడే సత్యాన్ని స్వీకరించటం నామోషీ అని వారు తలపోస్తారు.

మనిషికి దేవుని అవసరం ఉంది. తన జీవితంలో అందరికన్నా పెద్ద స్థానం ఇవ్వగలిగే ఒక అస్థిత్వం మనిషికి కావాలి. కాబట్టి ఎప్పుడు ఏ వ్యక్తి జనుల దృష్టిని ఏకైక దైవం నుండి మరో వైపు మళ్ళించినా, తత్కారణంగా ప్రజల నుండి ఎవరో ఒక దైవేతరుని వైపు మళ్ళుతుంది. సాధారణంగా దైవేతరుణ్ణి ఆశ్రయించినప్పుడే మనిషి ఒక్కడైన దైవాన్ని విడిచిపెడతాడు. మరో విషయం ఏమిటంటే జనుల దృష్టిని దైవేతరుల వైపు మళ్లించిన వారు – తాత్కాలికంగా నయినాసరే– అద్వితీయ దేవునిలో ఉండే గొప్పతనాన్ని కాల్పనిక దేవుళ్ళకు ఆపాదించే యత్నం చేస్తారు. అందుకే ఏకేశ్వరోపాసనను విడిచిపెట్టిన మనిషి అవశ్యంగా మూఢ నమ్మకాలకు లోనవుతాడు. ఏకైక దేవుణ్ణి వదలినందుకు మనిషికి ప్రత్యామ్నాయంగా లభించిన వస్తువు మూఢ నమ్మకం.

قُلْ لِّعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْا يُقِيْمُوا الصَّلٰوةَ وَ يُنْفِقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّ عَلَانِيَةً مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا بَيْعٌ فِيْهِ وَلَا خِلٰلٌ ۝٣١

31. (ప్రవక్తా!) క్రయవిక్రయాలు జరగని, స్నేహబంధం సయితం ఉపయోగపడని ఆ దినం రాకముందే నమాజును స్థాపించమని, మేము వారికి ప్రసాదించిన జీవనోపాధిలో నుండి గోప్యంగానూ, బహిరంగంగానూ ఖర్చుపెట్టమని విశ్వసించిన నా దాసులకు చెప్పేయ్.

మనిషిపై ఏదయినా విపత్తు వచ్చి పడినప్పుడు, దాని నుండి తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తాడు. తనకు సహవాసులెవరయినా ఉంటే వారి శక్తిని, పలుకుబడిని కూడా ఉపయోగిస్తాడు. ఒకవేళ తన వద్ద డబ్బు ఉంటే, దాని కోసం విరివిగా ఖర్చు పెడతాడు. తనను కాపాడుకునేందుకు మనిషి సంభవమైన ప్రతి ప్రయత్నమూ చేస్తాడు.

నమాజ్ మరియు దైవమార్గంలో ఖర్చు (ఇన్ఫాఖ్) వాస్తవానికి పరలోకం విషయంలో మనిషిలోని ఇదే భావనకు ప్రాపంచిక అభివ్యక్తి. పరలోకంలోని భయోత్పాతాన్ని తలచుకుని దేవుని సహాయం పొందేందుకు పరుగిడటమే నమాజ్. అలాగే ప్రపంచంలో గోప్యంగానూ, బహిరంగంగానూ ఖర్చు పెట్టడం అంటే ఒక విధంగా తన సంపదను పరలోక పద్దులో ప్రదానం చేయటమే. తద్వారా పరలోకంలో గండం నుండి గట్టెక్కేందుకు ప్రయత్నించటమే.

ప్రపంచంలో దేవుని ఆశ్రయం పొందినవాడే పరలోకంలో ఆయన శరణు పొందుతాడు. ప్రపంచంలో దైవమార్గంలో విరివిగా ఖర్చు పెట్టినవాడే పరలోకంలో దేవుని పట్టు నుండి విముక్తి నొందుతాడు. ప్రపంచంలో ఈ విధంగా చేయనివారు పరలోకంలో ఆసరా కొరకు పరుగులు తీసినా ఆసరా లభించదు. అప్పుడు వారు పరలోకంలో మనసారా ఖర్చు చేయాలనుకుంటారు. కాని వారి దగ్గర ఏమీ ఉండదు. తమ వద్ద ధనం ఉంటే ఫిదియా (పరిహారం) గా ఇచ్చి బయట పడాలనుకుంటారు. కాని అది జరిగే పని కాదు.

32. అల్లాహ్ – ఆయనే ఆకాశాలనూ భూమినీ సృష్టించాడు. ఆకాశం నుండి వర్షపు నీటిని కురిపించి, తద్వారా మీకు జీవనోపాధిగా పండ్లు ఫలాలను ఉత్పన్నం చేశాడు. నౌకను మీ నియంత్రణలో ఉంచాడు – ఆయన ఆదేశంతో అది సముద్రంలో నడవాలని. ఇంకా నదీనదాలను కూడా ఆయన మీకు వశపరిచాడు. 33. ఆయన సూర్యచంద్రులను మీ నియంత్రణలో ఉంచాడు. అవి నిరంతరం – ఒక నియమానుసారం – పరిభ్రమిస్తున్నాయి. ఆయనే రేయిం

اَللّٰهُ الَّذِیْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
وَاَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَخْرَجَ بِهٖ مِنَ
الثَّمَرٰتِ رِزْقًا لَّكُمْ ۚ وَسَخَّرَ لَكُمُ الْفُلْكَ
لِتَجْرِیَ فِی الْبَحْرِ بِاَمْرِهٖ ۚ وَسَخَّرَ لَكُمُ
الْاَنْهٰرَ ﴿٣٢﴾ وَ سَخَّرَ لَكُمُ الشَّمْسَ
وَالْقَمَرَ دَآىِٕبَیْنِ ۚ وَسَخَّرَ لَكُمُ الَّیْلَ وَ
النَّهَارَ ﴿٣٣﴾ وَاٰتٰىكُمْ مِّنْ كُلِّ مَا

سَأَلْتُمُوهُ ۚ وَإِن تَعُدُّوا نِعْمَتَ اللَّهِ لَا
تُحْصُوهَا ۗ إِنَّ الْإِنسَانَ لَظَلُومٌ
كَفَّارٌ ﴿٣٤﴾

బవళ్ళను కూడా మీ స్వాధీనంలో ఉంచాడు. 34. ఇంకా మీరు అడిగిన ప్రతిదీ ఆయన మీకు ప్రసాదించాడు. ఒకవేళ మీరు దైవానుగ్రహాలను లెక్కించ గోరితే లెక్కించలేరు. నిశ్చయంగా మానవుడు మహా అన్యాయపరుడు, చేసిన మేలును మరిచేవాడు.

---

ప్రస్తుత ప్రపంచం ఎంతో అబ్బురపరిచే రీతిలో దేవుడున్నాడని సాక్ష్యమిస్తోంది. సువిశాలమైన అంతరిక్షంలో నక్షత్రాల, గ్రహాల పరిభ్రమణం, నీటి ద్వారా నేలపై జీవితం మరియు జీవనోపాధి సమకూర్చటం, నేలపైనా, నీటిలోనూ, అంతరిక్షంలోనూ మనిషి తన వాహనాలను పరుగెత్తించటం, పర్వతాలు నదీనదాలు, సముద్రాల ద్వారా భూమండలం మనిషికి నివాస యోగ్యంగా కావటం, సూర్యచంద్రుల ద్వారా రుతువుల, రేయింబవళ్ళ ఏర్పాటు– ఇదంతా దేవుని నేపథ్యానికి, ఆయన దయాను గ్రహాలకు ప్రతిబింబమే.

ఈ వస్తువులన్నీ ఎంత అద్భుతమైనవంటే మనిషిని కుదిపి వేయాలి. దైవదాస్య భావంతో అతను తాదాత్మ్యం చెందాలి. ఈ దృశ్యాలన్నీ తిలకించినప్పటికీ మానవునిలో కదలిక రాదెందుకు? సృష్టికర్తను తలచుకుని అతని శరీరంపై రోమాలు నిక్క బొడుచుకోవేమిటి? దీనికి కారణమేమిటంటే మానవుడు పుట్టినప్పటి నుండీ సువిశాల జగతిని వీక్షిస్తాడు. చూసి చూసి అది అతనికి ఓ మామూలు వస్తువులా కనిపిస్తుంది. అందులో అతనికి కొత్తదనం ఏమీ కానరాదు.

మరో విషయం ఏమిటంటే ఈ లోకంలో మనిషికి ఏ వస్తువు లభించినా పైకి అది కొన్ని కారణాల ద్వారా లభించినట్లు కనిపిస్తుంది. అందువల్ల మనిషి తన ప్రతిభ, తన తెలివితేటల వల్లనే ఆ వస్తువు లభించిందనుకుంటాడు. ఈ కారణంగానే వస్తువును ప్రసాదించిన దేవుని యెడల అతనిలో కృతజ్ఞతాభావం జనించదు.

ఈ అలసత్వం మూలంగానే మనిషి మహా అన్యాయపరుడుగా, చేసిన మేలును మరచిన వాడుగా అభివర్ణించబడ్డాడు.

وَإِذْ قَالَ إِبْرَاهِيمُ رَبِّ اجْعَلْ هَٰذَا
الْبَلَدَ آمِنًا وَاجْنُبْنِي وَبَنِيَّ أَن نَّعْبُدَ

35. ఇబ్రాహీమ్ ప్రార్థించినప్పటి ఆ సందర్భాన్ని కూడా జ్ఞాపకం చేసుకోండి – 'నా ప్రభూ! దీనిని (మక్కాను) శాంతి

నగరంగా చెయ్యి. నన్నూ, నా సంతానాన్ని విగ్రహారాధన నుండి కాపాడు.
36. నా ప్రభూ! ఈ విగ్రహాలు ఎందరినో అపమార్గం పట్టించాయి. కనుక నన్ను అనుసరించిన వాడే నా వాడు. మరెవరయినా నా మాట వినకపోతే, నిశ్చయంగా నీవు క్షమించేవాడవు, కనికరించేవాడవు.

الْأَصْنَامَ ﴿٣٥﴾ رَبِّ إِنَّهُنَّ أَضْلَلْنَ كَثِيرًا مِّنَ النَّاسِ ۖ فَمَن تَبِعَنِي فَإِنَّهُ مِنِّي ۖ وَمَنْ عَصَانِي فَإِنَّكَ غَفُورٌ رَّحِيمٌ ﴿٣٦﴾

---

దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) పుట్టే నాటికి వివిధ రాజ్యాలలో, వివిధ జాతులలో షిర్క్ (బహుదైవోపాసన) పెచ్చరిల్లింది. సూర్యచంద్రులు, ఇంకా ఇతర కనిపించే వస్తువులు మానవుని ఆరాధనాంశాలుగా మారాయి. ప్రాచీన కాలంలో మానవ జీవితంలోని దాదాపు అన్ని రంగాలలోనూ బహుదైవారాధన చెడు రక్తంలా జీర్ణించుకుపోయింది. షిర్క్ కబంధ హస్తాల నుండి విముక్తి చేసి మానవతను ఏకేశ్వరోపాసనా పరిధిలోకి తీసుకురావటం అసంభవమేమో అనిపించేది. అలాంటి గడ్డు దశలో దైవాజ్ఞపై హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ఇరాక్ నుండి బయలుదేరి అరేబియా ఎడారుల్లోకి వచ్చారు. అది సంస్కృతీ నాగరికతలకు బహుదూరాన ఉన్న నిర్జన ప్రదేశం. అలాంటి కటిక పర్వత క్షేత్రంలో ఆయన తన సతీమణి హాజిరాను, తన పుత్రరత్నమైన ఇస్మాయీల్‌ను వదలిపెట్టారు. బహుదైవోపాసనా వాతావరణానికి దూరంగా సమాజ వాతావరణంలో ఓ నవతరం అక్కడ తయారు కావాలన్నదే దీని ప్రధాన లక్ష్యం. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) వేడుకోలు వచనంలో అంతర్లీనమై ఉన్న వాస్తవం ఇదే.

ఇస్మాయీల్ సంతతిని కటిక ఎడారి ప్రాంతంలో, జనావాసాలకు బహుదూరాన వసింపజేయటంలో గల దైవ ప్రణాళికా ఉద్దేశం ఇదే. ఇక్కడ పుట్టి పెరిగిన నవతరం ఏకేశ్వరోపాసనా గాలిని పీల్చింది. ఒక విధంగా ఇది ఇబ్రాహీం హృదయ స్పందన. ఇబ్రాహీం పెంచిన పూవనంలోని సుమధుర పండ్లు ఫలాలవి! దీనికి విరుద్ధంగా ఎవరయినా ప్రవక్త మాట వినకుండా మళ్లీ షిర్క్ వాతనపడితే వారు ఆ తోటలోని తప్పాతాలు సరుకు అనిపించుకుంటారు.

37. 'మా ప్రభూ! నేను నా సంతానాన్ని ఓ బంజరు లోయలో, నీ పవిత్ర గృహం వద్ద వసింపజేశాను. ఓ మా ప్రభూ!

رَّبَّنَا إِنِّي أَسْكَنتُ مِن ذُرِّيَّتِي بِوَادٍ غَيْرِ ذِي زَرْعٍ عِندَ بَيْتِكَ الْمُحَرَّمِ

رَبَّنَا لِيُقِيمُوا الصَّلٰوةَ فَاجْعَلْ أَفْئِدَةً
مِّنَ النَّاسِ تَهْوِيٓ إِلَيْهِمْ وَارْزُقْهُم مِّنَ
الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَشْكُرُونَ ﴿٣٧﴾

వారు నమాజ్‌ను స్థాపించాలనే ఇలా చేశాను. కాబట్టి నీవు ప్రజల హృదయాలను వారి వైపు మొగ్గేలా చెయ్యి. వారికి జీవనోపాధిగా పండ్లు ఫలాలను ప్రసాదించు – తద్వారా వారు కృతజ్ఞులుగా మసలుకోవచ్చు.

---

ఇస్మాయిల్ సంతతి వసింపజేయబడిన ప్రాచీన మక్కా క్షేత్రం కటిక కొండ ప్రాంతం. ఒకవిధంగా ఆ నిర్జన ప్రదేశం 'దేవుని వాస్తవ జ్ఞానాని'కి ఉద్దేశించిన శిక్షణాలయంగా వర్ధిల్లింది. మరో వైపు మానవ నిర్మాణాల దృష్ట్యా ఎన్నదగిన ఒకే ఒక్క చిహ్నంగా 'కాబా గృహం' ఉంది. ఒకవైపు సహజ వాతావరణం మనిషిలో దైవస్మరణను పురికొల్పుతుంటే, మరో వైపు ఇబ్రాహీం, ఇస్మాయీల్(అలైహిముస్సలాం)లు నిర్మించిన రాతి గృహం– మస్జిద్– దైవస్మరణకు కేంద్రంగా భాసిల్లింది.

అంతేకాదు, నీరూ పచ్చికా లేని ఆ కటిక పర్వత ప్రాంతంలో ఇస్మాయిల్ సంతతికి అద్భుతమైన రీతిలో జమ్‌జమ్ జలం సమకూర్చబడింది. దాంతోపాటు వారి జీవనోపాధి కోసం మరో అపురూపమైన ఏర్పాటు కూడా చేయబడింది. వారిలో కృతజ్ఞతా భావం జనింపజేసేందుకు జరిగిన ప్రత్యేక ఏర్పాటు అది! అసాధారణమైన వరప్రసాదం వల్ల మనిషిలో అసాధారణమైన కృతజ్ఞతా భావం పుడుతుంది. ఇది కూడా హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ప్రార్థనాఫలమే. ఆ ప్రత్యేక ఏర్పాటు (జీవనోపాధి) మూలంగానే అరేబియా ఎడారి ప్రదేశానికి పండ్లు ఫలాలు చేరుకుంటున్నాయి.

رَبَّنَآ إِنَّكَ تَعْلَمُ مَا نُخْفِي وَمَا نُعْلِنُ ۗ
وَمَا يَخْفٰى عَلَى اللّٰهِ مِن شَيْءٍ فِي
الْأَرْضِ وَلَا فِي السَّمَآءِ ﴿٣٨﴾ اَلْحَمْدُ لِلّٰهِ
الَّذِي وَهَبَ لِي عَلَى الْكِبَرِ إِسْمٰعِيلَ وَ
إِسْحٰقَ ۚ إِنَّ رَبِّي لَسَمِيعُ الدُّعَآءِ ﴿٣٩﴾
رَبِّ اجْعَلْنِي مُقِيمَ الصَّلٰوةِ وَ مِن

38. 'ప్రభూ! మేము దాచేదీ, వ్యక్తపరిచేదీ– అంతా నీకు ఎరుకే. భూమిలో గానీ, ఆకాశంలోగానీ దేవుని నుండి ఏ వస్తువూ దాగిలేదు. 39. వార్ధక్యంలో నాకు ఇస్మాయిల్, ఇస్‌హాఖ్‌లను ప్రసాదించిన దైవానికి కృతజ్ఞతలు. నిశ్చయంగా నా ప్రభువు మొరను ఆలకించేవాడు. 40. ఓ నా ప్రభూ! నన్ను నమాజ్ స్థాపించేవానిగా చెయ్యి. నా సంతా

ذُرِّيَّتِي ۖ رَبَّنَا وَتَقَبَّلْ دُعَاءِ ﴿٤٠﴾ رَبَّنَا
اغْفِرْ لِي وَلِوَالِدَيَّ وَلِلْمُؤْمِنِينَ يَوْمَ
يَقُومُ الْحِسَابُ ﴿٤١﴾ ع ١٨

నానికి కూడా (ఈ సద్బుద్ధిని వొసగు). ప్రభూ! నా ప్రార్థనను ఆమోదించు. 41. నా ప్రభూ! నన్ను, నా తల్లిదండ్రులను, సమస్త విశ్వాసులను జమాబందీలు నెలకొనే రోజున క్షమించు'.

---

ఒక నికార్సయిన దైవదాసుడు తన ప్రభువును మొరపెట్టుకుంటున్నప్పుడు పెల్లుబికే ఆర్ద్రత హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ప్రార్థనలో తొణికిసలాడుతుంది. దైవాన్ని వేడుకుంటున్నప్పుడు ఏ అశక్తత, అణకువ ఉండాలో అవన్నీ ఆయన వేడుకోలు వచనాలలో ఉట్టిపడుతున్నాయి. ఒక వైపు తనకు ప్రాప్తించిన దైవాను గ్రహాలను అంగీకరిస్తూ, మరో వైపు సవినయంగా తన విన్నపాలను విన్నవించు కోవటం దుఆకు సార్థకతను, నిండు దనాన్ని ఇస్తుంది. ఇబ్రాహీం(అ) గారి ప్రార్థనా వచనాలలో ఆ సుగుణాలన్నీ ఉన్నాయి.

ఈ ప్రపంచంలో దైవదాసునిగా జీవించే సద్బుద్ధిని వొసగమని విజ్ఞప్తి చేయటం ఒక ఎత్తయితే, తన కోసమే గాకుండా తన కుటుంబీకుల కోసం, ఇంకా సమస్త విశ్వాసుల కోసం దీనాతిదీనంగా వేడుకోవటం మరో ఎత్తు. దుఆ చేస్తున్నప్పుడు మనిషి ముందు ఉండవలసిన అతి పెద్ద సమస్య ప్రాపంచిక సమస్య కాదు, శాశ్వతమైన పరలోక సమస్య అతని కళ్ల ముందు కదలాడుతూ ఉండాలి.

ఇన్ని 'మర్యాదల'ను పాటిస్తూ చేసే దుఆ ప్రవక్తల స్థాయి దుఆ అనిపించు కుంటుంది. ఇలాంటి నిష్కల్మషమైన హృదయాంతరాళాల్లోనుంచి వెలువడిన ప్రార్థన తప్పకుండా దైవసన్నిధిలో ఆమోద ముద్ర పొందుతుంది.

وَلَا تَحْسَبَنَّ اللَّهَ غَافِلًا عَمَّا يَعْمَلُ
الظَّالِمُونَ ۚ إِنَّمَا يُؤَخِّرُهُمْ لِيَوْمٍ
تَشْخَصُ فِيهِ الْأَبْصَارُ ﴿٤٢﴾ مُهْطِعِينَ
مُقْنِعِي رُءُوسِهِمْ لَا يَرْتَدُّ إِلَيْهِمْ
طَرْفُهُمْ ۖ وَأَفْئِدَتُهُمْ هَوَاءٌ ﴿٤٣﴾

42. (ప్రవక్తా!) ఈ దుర్మార్గుల చేష్టల పట్ల దేవుడు అలసత్వానికి లోనై ఉన్నాడని అనుకోకు. ఆయన వారికి ఆ రోజు వరకు వ్యవధిని ఇస్తున్నాడు. ఆనాటి పరిస్థితి ఇలా ఉంటుంది: కనుగుడ్లు తేలి పోతుంటాయి. 43. వారు తలలు పైకెత్తి లగెత్తుతూ ఉంటారు. వారి చూపులు వారి వైపు తిరిగి రావు. వారి గుండెలు అదిరి పడుతుంటాయి.

---

మనిషి ముందు సత్యం వచ్చినప్పుడు అతను దానికి వ్యతిరేకిగా నిలబడతాడు. తనకు మించిన మొనగాడే లేడన్నట్లుగా వాడు సత్యానికి వ్యతిరేకంగా – మూర్ఖుడుగా– విజృంభిస్తాడు.

అయితే ప్రస్తుత ప్రపంచంలో 'సందేశహరుని' స్థాయిలో ప్రత్యక్షమైన సత్యం పరలోకంలో 'దేవుని'స్థాయిలో ప్రస్ఫుటం అవుతుంది. ఆ రోజు ఇలాంటి సోకాల్డ్ మొనగాళ్ళ శౌర్యమంతా నీరుగారిపోతుంది. పరలోక దృశ్యం ఎంత భయానకంగా ఉంటుందంటే దానిని చూడటానికి వారు ఒకసారి కళ్ళెత్తి చూడగానే, వారి కనుగుడ్లు పైపైనే ఉండిపోతాయి. కనురెప్పలు వాల్చే అవకాశం కూడా లభించదు. తలెత్తుకుని వారు హష్ర్ మైదానం వైపు పరుగులు తీస్తుంటారు. భయోత్పాతంతో వారి గుండెలు అదిరిపడుతుంటాయి.

44. (ప్రవక్తా!) శిక్ష వచ్చిపడే దినం గురించి నీవు ప్రజలను భయపెట్టు. ఆ సమయంలో దుర్మార్గులు, 'ప్రభూ! మాకు మరి కాస్త గడువును ఇస్తే, మేము నీ పిలుపును అందుకుని, నీ ప్రవక్తలను అనుసరిస్తాము' అనంటారు. ఏమిటి, ఇంతకు ముందు ఒట్టువేసుకుని, మాకు పతనమనేదే లేదని చెప్పినది మీరు కాదా? 45. తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న వారి ప్రదేశాలలోనే మీరు నివసించి ఉన్నారు. మేము వారిపట్ల ఎలా వ్యవహరించామో కూడా మీకు తెలిసినదే. ఉదాహరణలతో సహా మీకు బోధపరచి ఉన్నాము.' 46. వారు తమ కుట్రలన్నీ పన్నారు. వారి కుట్రలన్నీ దేవుని ముందున్నాయి. నిజానికి వారి కుట్రలు ఎంత దృఢమైనవంటే వాటి తాకిడికి కొండలు సయితం చలించి పోగలవు.

وَ اَنْذِرِ النَّاسَ يَوْمَ يَاْتِيْهِمُ الْعَذَابُ
فَيَقُوْلُ الَّذِيْنَ ظَلَمُوْا رَبَّنَآ اَخِّرْنَآ اِلٰٓى
اَجَلٍ قَرِيْبٍ ۙ نُّجِبْ دَعْوَتَكَ وَ نَتَّبِعِ
الرُّسُلَ ؕ اَوَلَمْ تَكُوْنُوْٓا اَقْسَمْتُمْ مِّنْ
قَبْلُ مَا لَكُمْ مِّنْ زَوَالٍ ﴿۴۴﴾ وَّسَكَنْتُمْ فِیْ
مَسٰكِنِ الَّذِيْنَ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ وَتَبَيَّنَ
لَكُمْ كَيْفَ فَعَلْنَا بِهِمْ وَضَرَبْنَا لَكُمُ
الْاَمْثَالَ ﴿۴۵﴾ وَ قَدْ مَكَرُوْا مَكْرَهُمْ
وَعِنْدَ اللّٰهِ مَكْرُهُمْ ؕ وَاِنْ كَانَ
مَكْرُهُمْ لِتَزُوْلَ مِنْهُ الْجِبَالُ ﴿۴۶﴾

---

మనిషి అశక్తత ఎటువంటిదంటే ఒక రోజు ముందు వరకు కూడా అతను తన పర్యవసానం గురించి ఊహించలేడు. తనకు కొద్దిపాటి శక్తి లేక అధికారం లభిస్తే చాలు, తనంతటి వాడే ఈ లోకంలో లేడన్నట్లు ఎగిరెగిరిపడతాడు. అతను దేవుని పిలుపును త్రోసిపుచ్చుతాడు. ఏ వస్తువులను చూసుకుని తాను ఇంతగా అదిరిపడుతున్నాడో అవన్నీ దైవప్రసాదితాలే అన్న విషయం మరచిపోతాడు. అతని ముందు పలు ఆధారాలు, నిదర్శనాలు వస్తుంటాయి. కాని వాటిని గురించి ఆలోచించడు. గతకాలంలోని తలబిరుసుల పరిణామం అతని దృష్టికి వస్తుంటుంది. కాని అదంతా ఇతరుల కొరకే గాని తన కొరకు కాదనుకుంటాడు.

ప్రస్తుత ప్రపంచంలో అవకాశాలు లభ్యమై ఉన్నవారు సత్యాన్ని ఉపేక్షించి గర్వపడుతున్నారు. కాని మరణానంతరం తమ పర్యవసానాన్ని చూసుకున్నప్పుడు వారికి దిమ్మతిరిగిపోతుంది. సిగ్గుతో కుమిలిపోతారు. తమకు మరో అవకాశం లభిస్తే ఈ ప్రపంచానికి వచ్చి తద్భిన్నంగా ప్రవర్తిస్తామని కాంక్షిస్తారు. కాని అలా జరగదు.

సత్యాన్ని వ్యతిరేకించటమంటే దైవాన్ని వ్యతిరేకించటమే. ఏ సత్యానికి అండగా దేవుడున్నాడో దానిని వ్యతిరేకించేవారు ఎన్నడూ సఫలీకృతులు కాలేరు.

47. కనుక నీవు, దేవుడు తన ప్రవక్తలకు చేసిన వాగ్దానానికి విరుద్ధంగా చేస్తాడేమో నన్న అనుమానానికి లోనవకు. నిశ్చయంగా దేవుడు శక్తిమాన్యుడు, ప్రతీకారం తీర్చుకోగలవాడు. 48. ఏ రోజున ఈ భూమి మరో భూమితో మార్చివేయబడుతుందో, ఆకాశం సయితం మార్చి వేయబడుతుందో, అప్పుడందరూ తిరుగులేని ఏకేశ్వరుని ముందు హాజరవుతారు. 49. ఆ రోజు అపరాధులు సంకెళ్ళతో బంధింపబడి ఉండటం నీవు చూస్తావు. 50. వారి దుస్తులు తారు దుస్తులై ఉంటాయి. వారి ముఖాలపై అగ్ని అలుముకుని ఉంటుంది. 51. దేవుడు ప్రతి వ్యక్తికీ, అతను చేసుకున్న దాని ప్రతిఫలం ఇవ్వటానికే (ఈ వ్యవస్థ

فَلَا تَحْسَبَنَّ اللّٰهَ مُخْلِفَ وَعْدِهٖ
رُسُلَهٗ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ
ذُو انْتِقَامٍ ﴿٤٧﴾ يَوْمَ تُبَدَّلُ الْاَرْضُ
غَيْرَ الْاَرْضِ وَالسَّمٰوٰتُ وَبَرَزُوْا لِلّٰهِ
الْوَاحِدِ الْقَهَّارِ ﴿٤٨﴾ وَتَرَى الْمُجْرِمِيْنَ
يَوْمَئِذٍ مُّقَرَّنِيْنَ فِى الْاَصْفَادِ ﴿٤٩﴾
سَرَابِيْلُهُمْ مِّنْ قَطِرَانٍ وَّتَغْشٰى
وُجُوْهَهُمُ النَّارُ ﴿٥٠﴾ لِيَجْزِىَ اللّٰهُ كُلَّ
نَفْسٍ مَّا كَسَبَتْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ

ఏర్పరచబడుతుంది). నిశ్చయంగా దేవుడు చాలా శీఘ్రంగా లెక్క తీసుకుంటాడు. 52. ఇది ప్రజలకు ఒక ప్రకటన–వారిని సావధానపరచాలన్నదే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఆయన ఒక్కడే నిజ ఆరాధ్యదైవమని వారు తెలుసుకోవాలన్నదే దీని లక్ష్యం. విజ్ఞులైనవారు హితబోధను గ్రహించాలన్నదే దీని పరమార్థం.

الْحِسَابِ ﴿٥١﴾ هَٰذَا بَلَاغٌ لِّلنَّاسِ
وَلِيُنذَرُوا بِهِ وَلِيَعْلَمُوا أَنَّمَا هُوَ إِلَٰهٌ
وَاحِدٌ وَلِيَذَّكَّرَ أُولُو الْأَلْبَابِ ﴿٥٢﴾

---

దైవప్రవక్త దైవధర్మాన్ని సంపూర్ణంగా హెచ్చు తగ్గులు లేకుండా అందజేస్తాడు. అందుకే దైవసహాయం ప్రవక్తకు సంపూర్ణంగా అందుతుంది. ఆ తరువాత అనుయాయులు ప్రవక్త అడుగుజాడల్లో ఎంత ఖచ్చితంగా నడుచుకుంటారో అంతగానే వారు దైవసహాయానికి పాత్రులుగా నిలుస్తారు.

నేడు మానవుడు భూభాగానికి, జల సంపదకు తనను యజమానిగా భావించుకుంటున్నాడు. అతను గగన వీధుల్లో, అంతరిక్షంలో కూడా తన ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఈ లోకంలోని ఒనరులను తనకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకునే అధికారం తనకుందని తలపోస్తున్నాడు. మనిషిలో ఇంతటి ధీమా ఎందుకు ఉందంటే పరీక్షా గడువు ముగిసేవరకు దేవుడు భూమ్యాకాశాలను మానవునికి ఉపయుక్తంగా చేశాడు. అతని స్వాధీనంలో ఉంచాడు. పరీక్షా గడువు ముగియగానే పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతాయి. ఆ తరువాత భూమి కూడా మరో భూమి అయి ఉంటుంది. ఆకాశం కూడా మరో ఆకాశమై ఉంటుంది. మనిషి అకస్మాత్తుగా మరో ప్రపంచంలో ఉన్నట్లుగా భావిస్తాడు.

ఇంతకుముందు మానవుడు తనను తాను పాలనాధీశునిగా భావించేవాడు. ఇప్పుడక్కడ ప్రభుత్వాధికారమంతా దైవానిదే అయిపోయింది. ఒకప్పుడు ప్రతి వస్తువు తన చెప్పుచేతల్లో ఉండేది. కాని అక్కడ ఏ వస్తువూ అతనికి లోబడి ఉండదు. ప్రస్తుత ప్రపంచంలో పెద్దలుగా చెలామణీ అయినవారు అక్కడ కడు నిస్సహాయులుగా కానవస్తారు. ఏ దుస్తులయితే నేడు ఒంటికి శోభాయమానంగా ఉన్నాయో ఆనాడు అక్కడ అవి తారు చుట్టినట్లుగా ఉంటాయి. కాంతివంతమైన ముఖాలు ఆనాడు అగ్నిలో మాడుతుంటాయి. ఇదంతా ఎవరికోసం? ప్రస్తుత ప్రపంచంలో దైవ దాసులుగా ఉండటానికి సుముఖంగా లేనివారి కోసం!

యదార్థాన్ని యదార్థమని కేవలం చెబితే సరిపోదు. మనిషి మనస్ఫూర్తిగా దానిని అంగీకరించాలి. యదార్థం విషయంలో చిత్తశుద్ధి వున్న వ్యక్తి మాత్రమే మానసిక ఏకాగ్రతతో వింటాడు, యదార్థాన్ని ఆస్వాదిస్తాడు. ఇలాంటి వ్యక్తి మాత్రమే యదార్థాన్ని స్వాగతించటంలో కృతకృత్యుడవుతాడు.

## 15. అల్ హిజ్ర్
### (రాళ్ళ సీమ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○
الٓرٰ تِلۡكَ اٰیٰتُ الۡكِتٰبِ وَقُرۡاٰنٍ مُّبِیۡنٍ (1)
رُبَمَا یَوَدُّ الَّذِیۡنَ كَفَرُوۡا لَوۡ كَانُوۡا
مُسۡلِمِیۡنَ (2) ذَرۡهُمۡ یَاۡكُلُوۡا وَیَتَمَتَّعُوۡا وَ
یُلۡهِهِمُ الۡاَمَلُ فَسَوۡفَ یَعۡلَمُوۡنَ (3) وَمَاۤ
اَهۡلَكۡنَا مِنۡ قَرۡیَةٍ اِلَّا وَلَهَا كِتَابٌ
مَّعۡلُوۡمٌ (4) مَا تَسۡبِقُ مِنۡ اُمَّةٍ اَجَلَهَا وَ
مَا یَسۡتَاۡخِرُوۡنَ (5)

1. అలిఫ్ లామ్ రా. ఇది దైవ గ్రంథం,
సుబోధకమయిన ఖుర్ఆన్ సూక్తులు. ◆
2. తాము దైవవిధేయతకు తలఒగ్గి
ఉంటే బావుండేదే! అని తిరస్కారులు
కోరుకునే సమయం తప్పక వస్తుంది. 3.
(ప్రవక్తా!) నీవు వాళ్ళను తింటూ,
త్రాగుతూ, మజా చేస్తూ ఉండేలా, బూట
కపు ఆశలు వారిని పరధ్యానానికి లోను
చేసేలా వదలిపెట్టు. ఆనక వారికే తెలిసి
వస్తుంది. 4. మేము ఏ జనావాసాన్ని
తుదముట్టించినా దానికోసం ఒక నిర్ధా
రిత సమయం రాసిపెట్టబడి ఉండేది. 5.
ఏ సముదాయమయినా తన నిర్ధారిత
సమయానికి ముందుగానీ, వెనక్కిగానీ
నెట్టబడదు.

---

ప్రపంచంలో మనిషికి లభించి ఉన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం పరీక్షా వ్యవధి వరకే. ఇదొక సున్నితమైన పరిస్థితుల స్వరూపం. మనిషి గనక గంభీరంగా ఆలోచిస్తే రేపు ముగియనున్న గడువు ఈ రోజే ముగిసి పోతుందేమో! అనిపిస్తుంది. ఈ భావన అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసేస్తుంది. కాని మనిషి కేవలం "నేడు"లో జీవిస్తున్నాడు. "రేపటి" పై శ్రద్ధ చూపడు. అతని ముందు యదార్థం విప్పబడుతూ ఉంటుంది. కాని అతను భ్రమలలో ఉండిపోతాడు. అతను తన తరఫున కొన్ని ఆసరాలను

కల్పించుకుని, తీర్పు సమయాన అవి తనను ఆదుకుంటాయని అనుకుంటూ ఉంటాడు. కాని గడువు ముగియగానే అతని అలసత్వం, అతని భ్రమలు అన్నీ పటాపంచలవు తాయి. పరీక్షా ప్రపంచం నుండి వెలికి తీసి, ఫలితాల ప్రపంచంలో హాజరు పరచేందుకు దైవదూతలు అతని వద్దకు వచ్చేస్తారు.

ఆ సమయంలో సత్యం పట్ల అతని నిర్వాకమంతా ప్రత్యక్ష పరచబడుతుంది. అతను తన మనస్సాక్షిని అణచిపెట్టి మనోవాంఛలను ఎలా అనుసరించాడో, సత్యసందేశ ప్రదాతలో దేవుని నిదర్శనాలను చూసి కూడా ఎలా దాటవేశాడో అతనికి చూపబడుతుంది. అప్పుడతను తన నిర్వాకంపై సిగ్గుపడతాడు. బాధపడతాడు. నేను "తిరస్కారి"గా వ్యవహరించే బదులు "ముస్లిం"గా వ్యవహరించి ఉంటే బాగుండేదే! అని విచారిస్తాడు.

6. వారు (అవిశ్వాసులు) ఇలా అంటున్నారు : 'జ్ఞాపిక అవతరించిన వాడా! నిజంగానే నీవు పిచ్చివాడివి. 7. ఒకవేళ నీవు చెబుతున్నది నిజమే అయివుంటే మా వద్దకు దైవదూతలను ఎందుకు తీసుకురావు?' 8. వ్యవహారాన్ని తేల్చే పక్షంలోనే మేము దైవదూతలను దింపుతాము. అప్పుడు ప్రజలకు గడువు ఇవ్వబడదు.

وَقَالُوا يَا أَيُّهَا الَّذِي نُزِّلَ عَلَيْهِ الذِّكْرُ
إِنَّكَ لَمَجْنُونٌ ﴿٦﴾ لَّوْ مَا تَأْتِينَا بِالْمَلَائِكَةِ
إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿٧﴾ مَا نُنَزِّلُ
الْمَلَائِكَةَ إِلَّا بِالْحَقِّ وَمَا كَانُوا إِذًا
مُّنظَرِينَ ﴿٨﴾

---

ప్రవక్త సందేశాన్ని విన్నవారు ప్రవక్తను పిచ్చివాడని అనుమానించారు. ఎందుకని? ఎందుకంటే ప్రవక్త సందేశం ఇలా ఉంది : "నేను దైవ ప్రతినిధిని. నా మాటను విన్నవాడు సాఫల్యం పొందుతాడు. నా మాటను విననివాడు వైఫల్యాన్ని చవిచూస్తాడు."

కాని ఈ ఆహూతులు (సంబోధితులు) చూసేదంతా తద్భిన్నమైనది. వారి పరిస్థితి ఎలా ఉందంటే ఆనాటి సామాజిక వ్యవస్థలో వారు నాయకులుగా, సర్దారులుగా వెలుగొందుతున్నారు. అదే సమయంలో దైవప్రవక్త వారి కంటికి సీదాసాదా వ్యక్తిగా కనిపించాడు. అందుకే వారు దైవప్రవక్తను 'పిచ్చివాడు' అనటానికి సాహసించారు.

కాని అది దృష్టి కోణంలో ఉన్న తేడా మాత్రమే. వారు తమ వద్ద ఉన్న సాధన సంపత్తులను "కానుకలు"గా భావించారు. వాస్తవానికి అవన్నీ "పరీక్ష"గా

మాత్రమే ఉన్నాయి. ప్రస్తుత ప్రపంచంలో ఈ వస్తు సామగ్రి తాత్కాలికంగా మాత్రమే ఇవ్వబడుతుంది.

నీవు చెబుతున్నట్లుగా నీ వద్దకు దైవదూతలు వస్తున్నట్లయితే, ఆ దైవదూతలు మాకెందుకు కనిపించటం లేదు? అని కూడా వారు ప్రశ్నించేవారు. ఇది కూడా దృష్టి కోణంలో ఉన్న తేడా వల్ల చెప్పిన మాటే. ప్రవక్త వద్దకు వచ్చే దైవదూత దైవ వాణిని తెచ్చే దూత అయి ఉంటాడు. అతని వద్దకు మరి కొంతమంది దైవదూతలు కూడా వస్తారు గాని యదార్థాన్ని ప్రజల ముందు బట్టబయలు చేయటానికే వస్తారు. అదీ ఎప్పుడు? అంటే దైవసందేశం పూర్తిగా అందజేయబడిన తరువాత. వారు గనక వచ్చారంటే నిర్ణయం గైకొనే సమయమై ఉంటుంది. అది విశ్వాసం (ఈమాన్) వైపునకు పిలిచే సమయమై ఉండదు.

9. ఈ జ్ఞాపిక (ఖుర్ఆన్)ను మేమే అవతరింపజేశాము. మేమే దాని రక్షకులం.

إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ﴿٩﴾

---

ఖుర్ఆన్ను దేవుడే అవతరింపజేశాడు. దానిని రక్షించే బాధ్యత కూడా ఆయనదే– ఖుర్ఆన్ అవతరణా కాలంలో ఖురైషులను ఉద్దేశించి చెప్పిన విషయమిది. కాని విస్తృతభావంలో ఇది సమస్త మానవతకు ఒక సవాలు వంటిది. క్రీ.శ. 7వ శతాబ్ది మొదలుకుని ప్రళయం వరకూ మానవాళి ముందు ఒక తిరుగులేని ప్రమాణ నికషం ఉంచబడింది– ఖుర్ఆన్ నిజంగా దైవగ్రంథమా? కాదా? అనేది దానిపై పరికించి చూడవచ్చు.

ఈ సవాలు ఎప్పుడు చేయబడింది? అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో! ఖుర్ఆన్ అవతరిస్తున్నప్పుడు దానిని అవలంబించే అనుయాయులు అత్యంత బలహీనులుగా కానవస్తున్న సమయంలో!! ముద్రణాయుగం అప్పటికింకా మొదలు కాలేదు. ఖుర్ఆన్ ప్రస్తుత సైన్సుయుగం కంటే పూర్వమే వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో అది సజీవంగా, సురక్షితంగా ఉండాలంటే, అందలి అంశాలు శాశ్వతమైన పరీక్షలో నిగ్గుతేలవలసి ఉంటుంది.

ఈ సవాళ్ళన్నింటినీ ఎదుర్కొంటూ ఖుర్ఆన్ పూర్తిగా సురక్షితంగా ఉండ గలిగింది. నేటికీ అది పొల్లు పోకుండా స్వచ్ఛమయిన గ్రంథరాజంగా ఉంది. ఇది దైవగ్రంథం అనటానికి ప్రబల సాక్ష్యం. వెయ్యిన్నరేండ్ల క్రితం తయారైన ఏ గ్రంథం కూడా ఈ విధంగా ఖుర్ఆన్ మాదిరిగా నేడు సజీవంగా, సురక్షితంగా లేదు.

10. మేము నీకు పూర్వం గతించిన వర్గాలలో కూడా ప్రవక్తలను పంపి ఉన్నాము. 11. వారి వద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారతనిని పరిహసించకుండా వదలిపెట్టలేదు. 12. ఇదే విధంగా మేము ఈ (పరిహసించే ధోరణిని) అపరాధుల మనోక్షేత్రంలో జొప్పించాము. 13. ఇక వారు దీనిని విశ్వసించరు. వారి పూర్వీకుల నుండే ఇది ఆనవాయితీగా వస్తోంది. 14. ఒకవేళ మేము వారి కోసం ఆకాశ ద్వారమేదయినా తెరచినా, దానిని వారు అధిరోహించినా సరే (వారు విశ్వసించబోరు). 15. 'మాపై ఏదో కనికట్టు చేయబడింది. పైగా మాకు చేతబడి చేయబడింది' అని అంటారు.

وَلَقَدْ أَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِي شِيَعِ
الْأَوَّلِينَ (10) وَمَا يَأْتِيهِمْ مِنْ رَسُولٍ
إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِءُونَ (11) كَذَٰلِكَ
نَسْلُكُهُ فِي قُلُوبِ الْمُجْرِمِينَ (12) لَا
يُؤْمِنُونَ بِهِ وَقَدْ خَلَتْ سُنَّةُ
الْأَوَّلِينَ (13) وَلَوْ فَتَحْنَا عَلَيْهِمْ بَابًا مِنَ
السَّمَاءِ فَظَلُّوا فِيهِ يَعْرُجُونَ (14) لَقَالُوا
إِنَّمَا سُكِّرَتْ أَبْصَارُنَا بَلْ نَحْنُ قَوْمٌ
مَسْحُورُونَ (15) ع

---

ప్రతి యుగంలోనూ దైవప్రవక్తలను పరిహసించటం జరిగింది. దీనికి కారణం ప్రజలు కల్పించుకున్న కాల్పనిక దేవుళ్ళే. ప్రజలు ఊహించుకున్న విధంగా ప్రవక్తలు వారికి కనిపించే వారు కాదు.దాంతో వారు ప్రవక్తలను ఎగతాళి చేసేవారు.

ఏదయినా నూతన యదార్థాన్ని పొందటం కోసం మనిషి విశాల మనసుతో, స్వేచ్ఛగా ఆలోచించాలి. కేవలం సంఘటనల (నిజాల) ఆధారంగా అభిప్రాయం ఏర్పరచుకునేందుకు సిద్ధంగా ఉండాలి. సత్యాన్ని తిరస్కరించేవారు చాలా సందర్భాలలో తాము తమ మనసులలో ఏర్పరచుకున్న ప్రమాణానికి తగినట్లుగా సత్యం లేదన్న కారణంతో తిరస్కరిస్తుంటారు.

అనేక జాతుల వారిలోని ఈ స్వభావం వల్ల మహిమలను చూసిన తరువాత కూడా వారు విశ్వసించలేదు. వాటిని వారు మంత్ర జాలమనో, కనికట్టు అనో చెప్పి కొట్టివేశారు.

16. మేము గగన సీమలో బురుజులు నిర్మించాము. వీక్షించేవారి కొరకు వాటిని బాగా ముస్తాబు చేశాము.

وَلَقَدْ جَعَلْنَا فِي السَّمَاءِ بُرُوجًا وَزَيَّنَّاهَا
لِلنَّاظِرِينَ (16) وَحَفِظْنَاهَا مِنْ كُلِّ شَيْطَانٍ

17. శాపగ్రస్తుడయిన ప్రతి షైతాను బారి నుండి వాటిని సురక్షితంగా ఉంచాము. 18. ఒకవేళ చాటుమాటుగా ఏదయినా వినటానికి యత్నిస్తే ఒక జ్యోతిర్మయమయిన జ్వాల వాణ్ణి వెంటాడుతుంది.

رَّجِيْمٍ ﴿۱۷﴾ اِلَّا مَنِ اسْتَرَقَ السَّمْعَ
فَاَتْبَعَهٗ شِهَابٌ مُّبِيْنٌ ﴿۱۸﴾

---

జగతిలో అసంఖ్యాకమయిన నక్షత్రాలు విస్తరించి ఉన్నాయి. అయితే ఈ నక్షత్రాలు గుంపులుగా ఉన్నాయి. దాన్నే నక్షత్ర సముదాయం అంటారు. బురుజులంటే బహుశా ఇదేనేమో. زَيَّنّٰهَا لِلنّٰظِرِيْنَ **జయ్యనహా లిన్నాజిరీన్** (చూసే వారి కొరకు దానిని ముస్తాబు చేశాము) అంటే భావం రాత్రిపూట అందంగా కనిపించే ఆకాశ దృశ్యం అన్నమాట. రాత్రిపూట గగనతలంలో మబ్బులు, దుమ్ము ధూళి లేనప్పుడు ఆకాశం వైపు దృష్టిని సారిస్తే, దేదీప్యమానమైన నక్షత్ర సముదాయం మనిషిని తన్మయత్వానికి లోను చేస్తుంది. అతను దేవుని ఔన్నత్యాన్ని తలచుకుని అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతాడు.

దివి నుండి భువికి దైవదూత దిగి వస్తుండగా మాకు చూపించు అని ప్రవక్తను కోరుతున్న ప్రజలతో ఇలా అనబడింది: నక్షత్రాలతో ముస్తాబు చేయబడిన ఆకాశం అనుదినం మీకు దర్శనమిస్తూనే ఉంది. మీలోని స్తబ్ధతను పారద్రోలి, మీలో చైతన్యం నింపటానికి, మీ పాషాణ హృదయాలను కరిగించటానికి ఈ అద్భుత దృశ్యం మీకు చాలదా?

నేలపై మనుషులతోపాటు షైతానులు కూడా వసింపజేయబడ్డారు. ఇక్కడ షైతానులకు (పైశాచిక శక్తులకు) పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వబడింది. వారు ఎటైనా వెళ్ళవచ్చు. ఏ విధంగానయినా మనుషులను కవ్వించవచ్చు. అయితే భూమి మినహా దేవుని మిగతా ప్రపంచంలో– ఉర్ధ్వలోకాలలో– షైతానుల వీర విహారానికి అవకాశం లేదు. అక్కడ ప్రతి చోటా వారి కొరకు ప్రతిబంధకాలు ఉన్నాయి. ఒక నిర్ధారిత హద్దును దాటి వారు ముందుకు పోలేరు.

19. మేము భూమిని సువిశాలంగా పరిచాము. అందులో పర్వతాలను ప్రతిష్ఠించాము. ఇంకా అందులో అన్ని రకాల వృక్షరాశుల్ని సరైన నిష్పత్తిలో మొలకెత్తించాము. 20. ఇంకా

وَ الْاَرْضَ مَدَدْنٰهَا وَ اَلْقَيْنَا فِيْهَا
رَوَاسِيَ وَ اَنْۢبَتْنَا فِيْهَا مِنْ كُلِّ شَيْءٍ
مَّوْزُوْنٍ ﴿۱۹﴾ وَجَعَلْنَا لَكُمْ فِيْهَا مَعَايِشَ وَ

మేమందులో మీ కొరకు ఆర్థిక ఒనరు
లను పొందుపరిచాము. ఇంకా, మీరు
జీవనోపాధిని సమకూర్చని వాటికి
కూడా.

مَن لَّسْتُمْ لَهُ بِرٰزِقِينَ ⑳

---

భౌగోళిక అధ్యయనం ద్వారా తెలిసేదేమిటంటే, భూమి మొదట్లో ఒక గోళం మాదిరిగా ఉండేది. ఆ తరువాత అది విస్ఫోటనం చెందింది. తత్కారణంగా అందులో సముద్రపు అగాధాలు ఏర్పడి నీరు చేరింది. ఈ అగాధాలను సమతౌల్యంలో ఉంచేందుకే భూమిలో అనేకచోట్ల పర్వతాలు ఉబికి వచ్చాయి.

ఆ తరువాత భూమిపై వృక్షజాలం, జంతుజాలం ఉనికిలోకి వచ్చింది. వాటిలో ప్రతి ఒక్కదానికి పెరిగి పెద్దదయ్యే గుణం పుష్కలంగా ఉంది. కాని వాటి పెరుగుదల కూడా నిర్ధారిత పరిమాణంలోనే ఉంచబడింది. ప్రతి వస్తువూ ఒక హద్దుకు చేరుకున్న తరువాత దాని పెరుగుదల ఆగిపోతుంది.

ఉదాహరణకు మొక్కలలో, వృక్షాలలో తమ సంతతిని పెంచే గుణం ఎంత అధికంగా ఉందంటే వాటిని గనక అలాగే విస్తరించేలా వదలిపెడితే కొంతకాలానికి భూమిలో ఒక్క అంగుళం స్థలం కూడా ఖాళీగా మిగిలి ఉండదు. అయితే ఈ వృక్ష కోటిని నియంత్రించే ఒక నిర్వహణాధికారి ఉన్నాడు. ఆయన అనుక్షణం వాటిని కంట్రోల్ చేస్తున్నాడు. జంతువుల విషయం కూడా ఇలాంటిదే. కాని ప్రకృతి నియంత్రణ ఎంత అద్భుతమైనదంటే, జంతువులు ఒక నిర్ణీత శరీర పరిమాణానికి చేరిన మీదట, ఆ పెరుగుదల అక్కడితోనే ఆగిపోతుంది. ఈ పెరుగుదలనే గనక కంట్రోల్ చేయకపోతే భూమిపై మానవుడు నివసించటానికి స్థలం మిగిలి ఉండదు.

మానవుడు ఈ భూమిపై మనుగడ సాగించటానికి , అతని జీవనోపాధికి అసంఖ్యాకమయిన వస్తువులు అవసరం. ఈ వస్తువులన్నీ మన అవసరాల కనుగుణంగా భూమిపై సమకూర్చబడి ఉన్నాయి. ఇదంతా దేవుని తరఫుననే జరిగింది. మనం గనక ఆ ప్రాణికోటికి జీవనోపాధి సమకూర్చదలిస్తే అది మనవల్ల కాని పని.

21. రాశులకొద్దీ ఖజానాలుగా లేని ఏ
వస్తువూ మా వద్ద లేదు. మేము దానిని
ఒక నిర్ణీత పరిమాణంలోనే దింపు
తాము. 22. మేమే గాలులను ఫల
వంతంగా చేసి నడిపిస్తాము. తరువాత

وَإِن مِّن شَيْءٍ إِلَّا عِندَنَا خَزَائِنُهُ وَ
مَا نُنَزِّلُهُ إِلَّا بِقَدَرٍ مَّعْلُومٍ ㉑
وَأَرْسَلْنَا الرِّيَاحَ لَوَاقِحَ فَأَنزَلْنَا مِنَ

السَّمَآءِ مَآءً فَاَسْقَيْنٰكُمُوْهُ ۚ وَمَآ اَنْتُمْ لَهٗ بِخٰزِنِيْنَ ۝٢٢

మేము ఆకాశం నుండి వర్షం కురిపిస్తాము. మరి ఆ నీటితో మిమ్మల్ని తడుపుతాము. ఈ జలనిధిని పొందటం మీ వల్ల కాని పని.

---

నియంత్రణా సూత్రం విశ్వమండలంలో వస్తువులన్నింటిలోనూ అమలులో ఉంది. గాలి ఒక హద్దులోనే నడుస్తుంది. నిజానికి అప్పుడప్పుడూ అది దైవాజ్ఞతో పెనుగాలిగా కూడా మారుతుంది. సూర్యుడు ఒక నిర్ధారిత దూరంలో ఉన్నాడు. దానికన్నా ఎక్కువ దూరంలో ఉన్నట్లయితే ఈ భూమి అంతా మంచుగడ్డగా తయారవుతుంది. అలాగే సూర్యుడు నిర్ణీత దూరం కన్నా తక్కువదూరంలో ఉంటే ఈ భూమి అంతా అగ్నిగుండంగా మారిపోతుంది. భూమి గురుత్వాకర్షణ శక్తి కూడా అత్యంత సముచితమైన నిష్పత్తిలో ఉంది. అందులో హెచ్చుతగ్గులుంటే భూమిపై మానవ మనుగడ సంభవమే కాదు. ఇంకా ఏ ఏ వస్తువుల మధ్యన మనిషి జీవిస్తున్నాడో వాటన్నింటి విషయం కూడా ఇంతే. ప్రతి వస్తువూ ఒక నిర్ధారిత పరిమాణంలో ఉంది. అది పెరగటంగానీ, తరగటం గానీ జరగదు.

భూమిపై నివసించే మనుషుల, సమస్త ప్రాణుల మనుగడ నీటిపై ఆధారపడి ఉంది. భూమిలోపల ఉండే నీరు మొదలుకుని మేఘ మాలికలలో ఉన్న నీరు వరకు యావత్ప్రపంచానికి సరఫరా చేసే అత్యద్భుతమయిన ప్రక్రియ మానవుని వల్ల సాధ్యపడదు. అమోఘమయిన, బ్రహ్మాండమైన ఈ ఏర్పాటును దేవుడు నిరంతరం మానవ అవసరాలకనుగుణంగా చేస్తున్నాడు.

మానవుడు ఎంతో సున్నితమైన జీవి. అతను మనుగడ సాగించే వాతావరణంలో ఏ కాస్త తేడా వచ్చినా తట్టుకోలేడు. ఇలాంటి పరిస్థితిలో అసంఖ్యాకమయిన భాగాల ఈ విశ్వంలో, అసంఖ్యాకమయిన అవకాశాలు ఉన్నప్పటికి కూడా మానవ మనుగడకు, అతని అభిరుచికి ఎక్కడా ఎలాంటి ప్రతిబంధకం కలగకుండా వస్తువులన్నీ పరస్పరం సమన్వయం చెందుతూ ఉన్నాయి. విశ్వంలోని ఈ సమత్వం, సమతూకం కాకతాళీయం ఎంతమాత్రం కాదు. నిశ్చయంగా దీని వెనుక ఓ గొప్ప సృష్టికర్త, ఓ గొప్ప నిర్వాహకుడు ఉన్నాడు. ఇలాంటి పరిస్థితిలో కూడా దైవాన్ని విశ్వసించనివాడు, ఒకవేళ విశ్వసించినా ఆ దైవానికి సాటి కల్పించేవాడు తన ధోరణి అనుచితమైందని నిరూపించుకుంటున్నాడు. అంతేగాని దేవుని ఏకత్వపు విశ్వాసం అనుచితమైనది ఎంతమాత్రం కాదు.

وَإِنَّا لَنَحْنُ نُحْيِي وَنُمِيتُ وَنَحْنُ
الْوَارِثُونَ ﴿٢٣﴾ وَلَقَدْ عَلِمْنَا
الْمُسْتَقْدِمِينَ مِنكُمْ وَلَقَدْ عَلِمْنَا
الْمُسْتَأْخِرِينَ ﴿٢٤﴾ وَإِنَّ رَبَّكَ هُوَ
يَحْشُرُهُمْ ۚ إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ﴿٢٥﴾

23. నిశ్చయంగా మేమే బ్రతికిస్తాము, మేమే మరణమిస్తాము. మిగిలి ఉండేది కూడా మేమే. 24. మీకు పూర్వం గతించిన వారూ మాకు తెలుసు. మీ తరువాత రాబోయే వారు కూడా మాకు తెలుసు. 25. నిశ్చయంగా మీ ప్రభువు వారందరినీ సమీకరిస్తాడు. ఆయన వివేక సంపన్నుడు, జ్ఞానధనుడు.

---

ప్రపంచంలో మనిషిని వసింపజేయటం, ఆ తరువాత ఇక్కడి నుండి అతన్ని లేపుకోవటం రెండూ దేవుని తరఫుననే జరుగుతుంది. దీనిని మనిషి ఇష్టానికి వదలి వేస్తే అతనెన్నటికీ ఇక్కడికి రాలేడు. వస్తే తిరిగి వెళ్ళలేడు. దీనిని బట్టి నిరూపితమయ్యే మరో విషయం ఏమిటంటే మానవుని పుట్టుకకు ముందు కూడా భూమ్యాకాశాలు దేవునివే. ఆ తరువాత కూడా దేవునివై ఉంటాయి.

భూమిపై అసంఖ్యాకమయిన వస్తువులున్నాయి. కాని ప్రతి ఒక్కటీ తనదైన విలక్షణతను కలిగి ఉంది. ప్రతిదీ తన కోసం నిర్ధారించిన పాత్రనే పోషిస్తుంది. దీనినిబట్టి విదితమయ్యేదేమిటంటే భూమిని సృష్టించిన వానికి ఒక్కో వస్తువు గురించి క్షుణ్ణంగా తెలుసు. ఆఖరికి ఒక మనిషి బొటనవ్రేలిపై ఉన్న గుర్తు ఇతర మానవులకంటే విలక్షణంగా ఉంటుంది. ఒక వ్యక్తి బొటనవ్రేలిపై ఉన్న గుర్తు రెండవ వ్యక్తికి ఎన్నటికీ ఇవ్వబడదు.

అంతటి శక్తిమంతుడైన దేవునికి ప్రతి మనిషి నుండి వేర్వేరుగా లెక్క తీసుకుని, దానికి తగిన ప్రతిఫలం ఇవ్వటం ఏం కష్టం?

وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ مِن صَلْصَالٍ مِّنْ
حَمَإٍ مَّسْنُونٍ ﴿٢٦﴾ وَالْجَانَّ خَلَقْنَاهُ مِن
قَبْلُ مِن نَّارِ السَّمُومِ ﴿٢٧﴾

26. మేము మనిషిని నానబెట్టిన మట్టి యొక్క ఎండిన గారతో సృష్టించాము. 27. అంతకు ముందు జిన్నులను మేము అగ్నిజ్వాలతో సృజించాము.

---

మానవ ఉనికికి రెండు వస్తువులు ప్రధానమైనవి. ఒకటి : శరీరం, రెండు: ప్రాణం. శరీరమంతా భూమిలోని పదార్థాలతో నిర్మించబడింది. మట్టితో, నీటితో మనిషి చేయబడ్డాడని మానవ శరీర విశ్లేషణ ద్వారా తెలుస్తుంది. అంటే శారీరక నిర్మాణం దృష్ట్యా మానవుడు జీవంలేని, చైతన్యంలేని ఆకారానికి మరో పేరు. కాని

దేవుడు అందులో ప్రాణం పోయగానే ప్రపంచంలో ఏ జీవిలోనూ లేనంతటి తెలివిగల జీవిగా ఆ శరీరం రూపొందుతుంది.

ఈ లోకంలోని మరో సృష్టి జిన్ను. జిన్ను మానవునికి ప్రత్యర్థి వంటివాడు. జిన్నాతులు అగ్నిజ్వాల ద్వారా సృష్టించబడ్డారు. అంటే అవి కాల్చేగుణం ఉన్న జీవులు. ఏ విధంగానయితే మట్టితో కూడిన భూమండలం అగ్నితో కూడిన సూర్య మండలానికి దూరంగా ఉంటుందో అదే విధంగా మట్టితో చేయబడిన మనిషి తనను జిన్నాతుల నుండి కాపాడుకోవాలి. అన్యథా అవి అతన్ని నైతికంగా, ధార్మికంగా భస్మీపటలం చేసేస్తాయి.

28. నీ ప్రభువు తన దూతలతో ఇలా చెప్పినప్పటి విషయం (జ్ఞాపకం చేసుకోండి) : 'నేను మానవుణ్ణి నాన్చిన మట్టిని ఎండబెట్టి, దాని గారతో సృజించబోతున్నాను. 29. నేనతనికి సంపూర్ణ స్వరూపమిచ్చి, అందులో నా ఆత్మను ఊదినప్పుడు, మీరంతా అతని ముందు సాష్టాంగపడాలి.' 30. దైవదూతలందరూ సాష్టాంగపడ్డారు. 31. ఒక్క ఇబ్లీసు తప్ప! వాడు సాష్టాంగపడేవారి సరసన చేరటానికి నిరాకరించాడు. 32. 'ఓ ఇబ్లీస్! నీకేమయింది? నువ్వు సాష్టాంగపడేవారిలో ఎందుకు చేరలేదు?' అని దేవుడడిగితే, 33. ఇబ్లీసు ఇలా చెప్పాడు: 'నీవు కుళ్ళిన మట్టిని ఎండబెట్టి దాని గారతో చేసిన మనిషి ముందు సాష్టాంగ పడటం నాకు తగదు.'

وَإِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ إِنِّيْ خَالِقٌۢ
بَشَرًا مِّنْ صَلْصَالٍ مِّنْ حَمَاٍ
مَّسْنُوْنٍ ﴿٢٨﴾ فَإِذَا سَوَّيْتُهٗ وَنَفَخْتُ فِيْهِ
مِنْ رُّوْحِيْ فَقَعُوْا لَهٗ سٰجِدِيْنَ ﴿٢٩﴾
فَسَجَدَ الْمَلٰٓئِكَةُ كُلُّهُمْ أَجْمَعُوْنَ ﴿٣٠﴾
إِلَّآ إِبْلِيْسَ ۭ أَبٰٓى أَنْ يَّكُوْنَ مَعَ
السّٰجِدِيْنَ ﴿٣١﴾ قَالَ يٰٓإِبْلِيْسُ مَا لَكَ أَلَّا
تَكُوْنَ مَعَ السّٰجِدِيْنَ ﴿٣٢﴾ قَالَ لَمْ أَكُنْ
لِّأَسْجُدَ لِبَشَرٍ خَلَقْتَهٗ مِنْ صَلْصَالٍ
مِّنْ حَمَاٍ مَّسْنُوْنٍ ﴿٣٣﴾

మనిషికి సాష్టాంగ ప్రణామం చేయకపోవటానికి ఇబ్లీస్ చూపిన కారణం; మానవుడు తనకన్నా అధముడన్నదే. కాని వాస్తవానికి అది ఇబ్లీస్ ఆత్మన్యూనతే. అతని ఆంతర్యంలో ఉన్న అక్కసు వేరే. తాను ముందు నుండే విశ్వంలో ఉండగా తనకు లభించని గౌరవం మనిషికి దక్కటమా? ఇంతకు ముందు దైవదూతలు తనకెన్నడూ సజ్దా చేయలేదే! మానవుణ్ణి సృష్టించగానే దైవదూతలందరి చేత అతనికి

సాష్టాంగ ప్రణామం చేయించటమా!? ఈ ఓర్వలేనితనం వల్లనే వాడు మనిషికి సజ్దా చేయలేదు.

ఈ గర్వమే, ఈ ఓర్వలేనితనమే సమస్త సామూహిక చెడుగులకు మూలం. ప్రస్తుత ప్రపంచంలో మనిషికి ఇలాంటి అవకాశాలు మాటిమాటికీ వస్తుంటాయి. ఇలాంటి సందర్భాలలో అసూయాగ్నికి లోను కాని వ్యక్తి దైవదూతలను ఆదర్శంగా తీసుకుంటాడు. అసూయాగ్నిలో దహించుకుపోయేవాడు షైతాన్ అడుగులకు మడుగు లొత్తుతాడు.

34. దేవుడన్నాడు: 'అలాగైతే పో ఇక్కణ్ణుంచి. ఎందుకంటే నువ్వు ధూత్కరించబడ్డావు. 35. నిశ్చయంగా నీపై తీర్పుదినం వరకూ శాపం ఉంటుంది.' 36. ఇబ్లీస్ ఇలా విజ్ఞప్తి చేశాడు: 'నా ప్రభూ! అందరూ తిరిగి లేపబడే దినం వరకూ నాకు గడువు ఇవ్వు.' 37. దేవుడిలా అన్నాడు : 'నీకు గడువు ఇవ్వబడింది. 38. ఆ నిర్ధారిత సమయం ఆసన్నమయ్యే దినం వరకూ.'

قَالَ فَاخْرُجْ مِنْهَا فَإِنَّكَ رَجِيمٌ ﴿٣٤﴾ وَإِنَّ عَلَيْكَ اللَّعْنَةَ إِلَىٰ يَوْمِ الدِّينِ ﴿٣٥﴾ قَالَ رَبِّ فَأَنظِرْنِي إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿٣٦﴾ قَالَ فَإِنَّكَ مِنَ الْمُنظَرِينَ ﴿٣٧﴾ إِلَىٰ يَوْمِ الْوَقْتِ الْمَعْلُومِ ﴿٣٨﴾

---

మానవ సృష్టి తరువాత సంభవించిన సంఘటనలన్నీ షైతాన్‌ను మనిషి పాలిట బద్ధ విరోధిగా చేశాయి. అందుకే ప్రళయ దినం వరకూ షైతాన్ మనిషికి శత్రువుగానే ఉంటాడు. కాబట్టి విజ్ఞుడైన మనిషి చేయవలసిన అతి ముఖ్యమైన పనేమిటంటే, అతను ఎల్లప్పుడూ షైతాన్ మాయోపాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుత ప్రపంచంలో మనిషి జయాపజయాలు ఈ విషయంతోనే ముడిపడి ఉన్నాయి.

39. ఇబ్లీస్ ఇలా అన్నాడు : 'నీవు నన్ను మార్గభ్రష్టతకు లోనుచేసినట్లే నేను భువిలో మనుషుల కొరకు (అధర్మమైన వాటిని) అందమైనవిగా చిత్రీకరించి దారి తప్పిస్తాను - 40. వారిలో నీవు ప్రత్యేకించుకున్న నీ దాసులను తప్ప!'

قَالَ رَبِّ بِمَا أَغْوَيْتَنِي لَأُزَيِّنَنَّ لَهُمْ فِي الْأَرْضِ وَلَأُغْوِيَنَّهُمْ أَجْمَعِينَ ﴿٣٩﴾ إِلَّا عِبَادَكَ مِنْهُمُ الْمُخْلَصِينَ ﴿٤٠﴾

---

ఇబ్లీసు ముందు ఒక పరీక్షా స్థితి ఎదురయింది. అందులో అతను బొల్తా కొట్టాడు. అతను గనక తన ఓటమిని అంగీకరిస్తే సరిపోయేది. కాని వాడు దేవునిపైనే ఆరోపణలకు దిగాడు. నీ మూలంగానే నేను దారి తప్పాల్సి వచ్చిందని నిందించాడు.

ఏ సంఘటన ద్వారా తన బలహీనత బయటపడిందో, దానిని దేవునిపైకే నెట్టి వేయాలనుకున్నాడు. మనుషులు తమ తప్పులకు ఇతరుల్ని బాధ్యులుగా నిల బెట్టడమన్నది ఇదే (షైతానీ పోకడే).

ఇబ్లీసు తన తప్పును ఒప్పుకునే బదులు ఇతరులచేత కూడా అదే తప్పు చేయించాలని నిశ్చయించుకున్నాడు. వాడు ఖుద్దుగా ఏ మానసిక బలహీనతకు గురయ్యాడో, అదే మానసిక బలహీనతకు మానవులను కూడా లోను చేయాలని సంకల్పించుకున్నాడు.

నీవు ఎన్నుకున్న ప్రత్యేక దాసులను తప్ప అందరినీ అపమార్గం పట్టిస్తానని ఇబ్లీసు చెప్పటం గమనార్హం– దేవుని ఈ ప్రత్యేక దాసులు ఎవరు? రుజుమార్గాన ఉన్నవారు. దైవానికి ప్రతిగా తమ నిజస్థాయి ఏమిటో తెలుసుకుని దైవదాసులుగా జీవించటానికి అంగీకరించిన వారు.

41. దేవుడిలా సెలవిచ్చాడు : 'నా వరకూ చేర్చే రుజుమార్గం మాత్రం ఇదే. 42. నిశ్చయంగా నికార్సయిన నా దాసులపై నీ పెత్తనం నడవదు. నీ అడుగులకు మడుగులొత్తే మార్గవిహీనుల మీదే నీ పెత్తనం నడుస్తుంది. 43. వీరందరికీ నరక వాగ్దానం చేయబడుతోంది. 44. దానికి ఏడు ద్వారాలు ఉన్నాయి. ప్రతి ద్వారానికి వారిలోని వేర్వేరు విభాగాలు ప్రత్యేకించటం జరిగింది.'

قَالَ هٰذَا صِرَاطٌ عَلَيَّ مُسْتَقِيْمٌ ﴿٤١﴾ إِنَّ
عِبَادِيْ لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطٰنٌ إِلَّا
مَنِ اتَّبَعَكَ مِنَ الْغٰوِيْنَ ﴿٤٢﴾ وَإِنَّ
جَهَنَّمَ لَمَوْعِدُهُمْ أَجْمَعِيْنَ ﴿٤٣﴾ لَهَا
سَبْعَةُ أَبْوَابٍ لِكُلِّ بَابٍ مِّنْهُمْ جُزْءٌ
مَّقْسُوْمٌ ﴿٤٤﴾ ع

---

రుజుమార్గం (సిరాతె ముస్తఖీమ్) గురించి ముజాహిద్, హసన్, ఖతాదా ప్రభృతులు చేసిన నిర్వచనం ఇలావుంది: అల్లాహ్ వైపునకు మొదలై అల్లాహ్తోనే ముగిసే సత్యమార్గమే రుజుమార్గం. (طریق الحق مرجعها الی اللہ تعالی والیہ تنتهي، تفسیر ابن کثیر) మనిషి గనక షిర్క్ మార్గాన్ని అనుసరిస్తే అది దైవమార్గం వరకు చేర్చదు సరికదా అది వారి భాగస్వాముల వరకే చేరుస్తుంది. ఒకవేళ తలబిరుసుతనంతో కూడిన మార్గాన నడిస్తే దాని గమ్యస్థానం అతని స్వయానిదే అయి ఉంటుంది గాని దేవునిది అయి ఉండదు. ఒకవేళ మనిషి విచ్చలవిడిగా విహరిస్తే వివిధ కుడి ఎడమల అపమార్గాల్లో పోతాడు గాని దైవాన్ని చేరుకోడు.

అయితే మనిషి కేవలం దైవాన్నే తన శ్రద్ధాభక్తులకు కేంద్రంగా చేసుకుని, ఆయన్నే తన జీవిత సర్వస్వంగా భావించి, దైవమార్గంలో నడిచినట్లయితే, అతని

ప్రయాణం దేవుని వైపునకే సాగిపోతుంది. ఎట్టకేలకు అతను దైవాన్ని చేరుకుంటాడు. దేవుడు శక్తిమంతుడు. మానవుడు అశక్తుడు, నిస్సహాయుడు. అందుకే దైవానికి–దాసునికి మధ్య ఒకే సంబంధం ఉండాలి. అదే దాస్యబంధం. దేవుని యెడల దాస్యవైఖరిని అవలంబించటం ఒక్కటే మనిషికి తగినది. దేవునితో ఈ విధమయిన సంబంధం ఏర్పరచుకున్న మనిషిపై షైతాన్ పెత్తనం సాగదు. దేవునితో సంబంధం ఏర్పరచుకోని మనిషి షైతాన్‌కు అప్పగించబడతాడు. అతను షైతాన్ సలహాలపై నడుస్తాడు. కడకు అతను షైతాన్ చేరే చోటికే చేరుకుంటాడు.

షైతాన్ మరియు అతని అనుంగు అనుచరుల నివాస స్థానం నరకం. నరకంలో ఏడు తరగతులుంటాయి. (قال عكرمة سبعة ابواب سبعة اطباق، تفسیر ابن کثیر) నరక వాసులు తమ కర్మలనుబట్ట ఏడు పెద్దపెద్ద గుంపులుగా వర్గీకరించబడతారు. ఎవరు ఏ తరగతికి చెందినవారో దాని ప్రకారమే ఆ ఆ స్థలాలకు తరలించబడతారు.

إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿٤٥﴾
ادْخُلُوهَا بِسَلَامٍ آمِنِينَ ﴿٤٦﴾ وَنَزَعْنَا مَا
فِي صُدُورِهِم مِّنْ غِلٍّ إِخْوَانًا عَلَىٰ
سُرُرٍ مُّتَقَابِلِينَ ﴿٤٧﴾ لَا يَمَسُّهُمْ فِيهَا
نَصَبٌ وَمَا هُم مِّنْهَا بِمُخْرَجِينَ ﴿٤٨﴾ نَبِّئْ
عِبَادِي أَنِّي أَنَا الْغَفُورُ الرَّحِيمُ ﴿٤٩﴾ وَ
أَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ الْأَلِيمُ ﴿٥٠﴾

45. నిశ్చయంగా భయభక్తులు కల వారు ఉద్యానవనాల, నీటి చెలమల మధ్యన ఉంటారు. 46. ‘సురక్షితంగా, నిర్భయంగా వీటిలో ప్రవేశించండి’ (అని వారితో అనబడుతుంది). 47. వారి ఆంతర్యాలలో ఏ కాస్త కల్మషం ఉన్నా మేము దానిని తొలగిస్తాము. అందరూ అన్నదమ్ముల్లా ఉంటారు – ఎదురెదు రుగా పీఠాలపై ఆసీనులై! 48. వారికి అక్కడ ఏ బాధా ఉండదు. అక్కణ్ణుంచి వారిని తీసి వెయ్యటం కూడా జరగదు. 49. (ప్రవక్తా!) నా దాసులకు తెలియ పరచు: ‘నేను క్షమించేవాడను. కరుణించేవాడను. 50. నా శిక్ష కూడా వ్యధాభరితమయిన శిక్షే.

---

స్వర్గలోక జీవితం నిర్భయమైన, ప్రశాంతమైన జీవితం. ప్రపంచంలో దైవానికి భయపడుతూ ఉండేవారు స్వర్గానికి అర్హులుగా ఖరారు చేయబడతారు.

పరస్పరం మనుషులలో కల్మషానికి కారణాలు రెండు. ఒకటి: పెడసరి వైఖరి. రెండు: అపార్థాలు. పెడసరి ధోరణి కారణంగా కల్మషం, వైరం జనించటం అన్నిటికన్నా పెద్ద సామాజిక చెడుగు. విశ్వాసులు ఈ చెడుగును ప్రపంచంలోనే ప్రక్షాళనం చేసుకోవాలి. ప్రపంచంలో ఈ చెడుగును తొలగించుకోని వారికి పర లోకంలో నరక ప్రమాదం పొంచి ఉంటుంది.

రెండవ కల్మషం అపార్థం వల్ల జనిస్తుంది. అది ఒక్కోసారి తొలగిపోతుంది. ఒక్కోసారి ఉభయ వర్గాలవారు చిత్తశుద్ధిగల వారైనప్పటికీ మనసులలో అలాగే ఉండిపోతుంది. ఈ రకపు కల్మషం పరలోకంలో పూర్తిగా నిర్మూలించబడుతుంది. ఎందుకంటే పరలోకంలో ఏ వాస్తవం కూడా దాగి ఉండదు. యదార్థాలన్నింటిపై నుండి ముసుగు తొలగిపోయినప్పుడు, చిత్తశుద్ధిగల ఒక మనిషి తన సాటి సోదరుని పట్ల ఇంకా అనవసరంగా మనసులో కల్మషం ఉంచుకోవటం భావ్యంకాదు కదా!

స్వర్గలోక జీవితం ఎంత కోమలమైంది, మరెంత పరిశుద్ధమైనదంటే ప్రస్తుత ప్రపంచంలో దానిగురించి ఊహించనయినా లేము. అయితే ప్రస్తుత ప్రపంచంలోని సంతోషాలు, రుచులు రానున్న జీవితంలోని సుఖసంతోషాలకు, రుచులకు తొలి పరిచయం వంటివి. స్వర్గం యొక్క పరిచయమే ఇంత కమ్మగా, తియ్యగా ఉన్నప్పుడు స్వయంగా ఆ స్వర్గం ఇంకెంత కమ్మగా, తియ్యగా ఉంటుందో మనిషి ఊహించగలడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి తన కొరకు ఎన్ని సుఖసంతోషాల సామగ్రిని సమకూర్చుకున్నప్పటికీ అతన్ని రకరకాల దుఃఖాలు, అవాంఛనీయ విషయాలు వెంటాడుతూ ఉంటాయి. తత్కారణంగా అతని ప్రతి రుచి, రసాస్వాదన అర్థరహితంగా మారుతుంటుంది. కాని స్వర్గం అలా కాదు. అందలి ప్రతి రుచి అవాంఛనీయాల నుండి పవిత్రంగా ఉంటుంది. అక్కడ మనిషికి చీకూచింత ఉండదు. హదీసులో వచ్చింది – స్వర్గవాసులనుద్దేశించి ఇలా అనబడుతుంది: ఇక నుండి మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉంటారు, ఎన్నటికీ వ్యాధిగ్రస్తులు అవరు. ఇక నుండి మీరు సదా జీవించి ఉంటారు, ఎప్పటికీ మృతి చెందరు. ఇక నుండి మీరు సదా యువకులుగా ఉంటారు, ఎప్పటికీ వృద్ధులవరు. ఇక మీదట మీరు ఎప్పటికీ ఇక్కడే ఉంటారు. ఇక్కడి నుండి వెళ్ళటమంటూ ఉండదు.

(يُقَالُ يَا أَهْلَ الْجَنَّةِ ، إِنَّ لَكُمْ أَنْ تَصِحُّوا فَلَا تَمْرَضُوا أَبَدًا وَإِنَّ لَكُمْ أَنْ تَعِيشُوا فَلَا
تَمُوتُوا أَبَدًا، وَإِنَّ لَكُمْ أَنْ تَشِبُّوا فَلَا تَهْرَمُوا أَبَدًا، وإن لكم أن تُقِيمُوا فلا تظعنوا أبدًا)

51. వీరికి ఇబ్రాహీమ్ అతిథుల సంగతి కూడా తెలియపరచు. 52. వారు అతని దగ్గరకు వచ్చినపుడు, అతనికి సలామ్ చేశారు. 'మీ వల్ల మాకెందుకో భయమేస్తోంది' అని ఇబ్రాహీమ్ అన్నాడు. 53. 'భయపడకు. మేము నీకు జ్ఞానసంపన్నుడయిన ఒక బాలుని శుభవార్త ఇస్తున్నాము' అని వారన్నారు. 54. దానికి ఇబ్రాహీమ్, 'ఏమిటి, ఈ ముసలి

وَنَبِّئْهُمْ عَنْ ضَيْفِ إِبْرٰهِيْمَ ﴿٥١﴾ إِذْ
دَخَلُوْا عَلَيْهِ فَقَالُوْا سَلٰمًا قَالَ إِنَّا
مِنْكُمْ وَجِلُوْنَ ﴿٥٢﴾ قَالُوْا لَا تَوْجَلْ إِنَّا
نُبَشِّرُكَ بِغُلٰمٍ عَلِيْمٍ ﴿٥٣﴾ قَالَ
أَبَشَّرْتُمُوْنِيْ عَلٰٓى أَنْ مَّسَّنِيَ الْكِبَرُ فَبِمَ

تُبَشِّرُونَ ﴿٥٤﴾ قَالُوا بَشَّرْنَاكَ بِالْحَقِّ فَلَا
تَكُن مِّنَ الْقَانِطِينَ ﴿٥٥﴾ قَالَ وَمَن يَقْنَطُ
مِن رَّحْمَةِ رَبِّهِ إِلَّا الضَّالُّونَ ﴿٥٦﴾

తనంలో మీరు నాకు సంతానం కలుగుతుందన్న శుభవార్తను వినిపిస్తున్నారా? మీరిచ్చే శుభవార్త ఎటువంటిదో (ఆలోచించారా)?' 55. దానికి వారిలా అన్నారు : 'మేము నీకు సత్యబద్ధమైన శుభవార్తనే అందజేస్తున్నాము. కనుక నీవు నిరాశ చెందిన వారిలో చేరకు.' 56. ఇబ్రాహీమ్ ఇలా చెప్పాడు : 'తమ ప్రభువు కారుణ్యం పట్ల మార్గభ్రష్టులు తప్ప మరెవరూ నిరాశ చెందరు.'

---

దైవప్రవక్త ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) వద్దకు దైవదూతలు మానవాకారంలో వచ్చారు. మాటల మధ్యలో వారు 'మేము సత్యంతో పాటే వచ్చాము' అని చెప్పారు. వారు ఇబ్రాహీమ్ (అ) వద్దకు తెచ్చిన ఆ సత్యం ఏమిటి? అదొక అసాధారణమయిన కానుక. సాధారణంగా ఆ స్థితిలో దాని గురించి ఎవరూ ఊహించనయినా లేరు. దేవుడు మానవునికి ఏదయినా విశిష్ఠమయిన పురస్కారాన్ని ఇవ్వదలిచినప్పుడు, దానిని నెరవేర్చటానికి అతని వద్దకు దైవదూతలను పంపుతాడు.

ఇలాంటి దైవదూతలు ప్రవక్తల వద్దకూ వస్తారు. ప్రవక్తలు కాని వారివద్దకు కూడ వస్తారు. కాని వ్యత్యాసమేమిటంటే ప్రవక్త తన వద్దకు వచ్చిన దైవదూతలను చూడగలుగుతాడు. కాని సాధారణ మనుషులకు ఈ విధమయిన గ్రాహ్యశక్తి ఉండదు. కాకపోతే దైవదూతల ప్రత్యేక సాంగత్యం వారిలో విశిష్ఠమయిన భావాలు, భావనలను సృజిస్తుంది. ఈ భావాలే ఆ సమయంలో మనిషి దేవుడు పంపిన దూతల సహచర్యంలో ఉన్నాడనటానికి సంకేతంగా ఉంటాయి.

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٥٧﴾
قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمٍ
مُّجْرِمِينَ ﴿٥٨﴾ إِلَّا آلَ لُوطٍ إِنَّا
لَمُنَجُّوهُمْ أَجْمَعِينَ ﴿٥٩﴾ إِلَّا امْرَأَتَهُ

57. 'దేవుని తరఫున పంపబడిన దూతలారా! ఇంతకీ మీరు ఏ పని మీద వచ్చినట్టు?' అని అతను అడగగా, 58. వారిలా వివరించారు: 'మేమొక అపరాధ జనం వైపునకు పంపబడ్డాము. 59. అయితే లూత్ పరివార సభ్యులను మాత్రం మేము కాపాడతాము 60 –

ఒక్క అతని అర్ధాంగిని తప్ప. ఆవిడ అప
రాధ జనులకు అండగా నిలుస్తుందని
మేము అంచనా వేస్తున్నాము.

قَدَّرْنَآ ۙ اِنَّهَا لَمِنَ الْغٰبِرِيْنَ ﴿۶۰﴾ ع

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) పాలస్తీనాలో ఉండేవారు. దానికి సమీపంలోనే మృత సముద్రతీరాన ఆయన భ్రాతృజుడు హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) నివసించేవారు. లూత్ తన ప్రాంతంలోని ప్రజలకు దైవసందేశం అందజేశారు. కాని వారు తమ జీవితాలను తీర్చిదిద్దుకునేందుకు సిద్ధంగా లేరు. పైగా వారిలోని నీతిబాహ్యత మరింతగా పెరిగిపోయింది. చివరకు వారిని అంతమొందించాలని దేవుడు నిర్ణయించుకున్నాడు. ఆ నిర్ణయాన్ని అమలుపరచటానికి వచ్చారా ప్రత్యేక దూతలు.

బహుశా లూత్ (అలైహి) కుటుంబానికి చెందిన కొద్దిమంది తప్ప వేరెవరూ ఆయన్ని విశ్వసించలేదు.

ఆయన సందేశాన్ని బహుశా ఆయన కూతుళ్ళే విశ్వసించారు. పిల్లలకు తమ తండ్రి పట్ల గౌరవ భావం ఉంటుంది. రక్తసంబంధం ఉంటుంది. అదే తమ తండ్రి సందేశాన్ని స్వీకరించటంలో వారికి దోహదకారి అవుతుంది. ఆ అమ్మాయిలు హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) తోపాటు ఆ ఉపద్రవం నుండి విముక్తి పొందారు. కాని ఆయన భార్య మాత్రం మనస్ఫూర్తిగా ఆయన్ని విశ్వసించలేదు. అందుకే ఆమెను కూడా అపరాధులతోపాటే అంతమొందించటం జరిగింది. దైవశాసనంలో బంధుత్వం, ఆశ్రిత పక్షపాతం పనికిరావు.

61.తరువాత ఆ దైవదూతలు లూత్
కుటుంబీకుల వద్దకు వచ్చినపుడు, 62
'మీరు మాకు అపరిచిత వ్యక్తుల్లా కని
పిస్తున్నారే' అని వారు సందేహపడగా,
63. వారిలా అన్నారు : 'లేదు. వీరు దేని
గురించి అనుమానిస్తున్నారో దానినే
మేము మీ వద్దకు తీసుకువచ్చాము.
64. మేము మీ వద్దకు సత్యంతోనే
వచ్చాము. మేము చెప్పేది నిజం. 65.
కాబట్టి కాస్త రాత్రి ఉండగానే నీ ఇంటి
వారితో సహా వెళ్ళిపో. నీవు వారి వెనుక

فَلَمَّا جَآءَ اٰلَ لُوْطِ ِالْمُرْسَلُوْنَ ﴿۶۱﴾ ۙ قَالَ
اِنَّكُمْ قَوْمٌ مُّنْكَرُوْنَ ﴿۶۲﴾ قَالُوْا بَلْ
جِئْنٰكَ بِمَا كَانُوْا فِيْهِ يَمْتَرُوْنَ ﴿۶۳﴾ وَ
اَتَيْنٰكَ بِالْحَقِّ وَ اِنَّا لَصٰدِقُوْنَ ﴿۶۴﴾
فَاَسْرِ بِاَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّيْلِ وَاتَّبِعْ
اَدْبَارَهُمْ وَلَا يَلْتَفِتْ مِنْكُمْ اَحَدٌ وَّ

امْضُوْا حَيْثُ تُؤْمَرُوْنَ ﴿٦٥﴾ وَقَضَيْنَآ
اِلَيْهِ ذٰلِكَ الْاَمْرَ اَنَّ دَابِرَ هٰٓؤُلَآءِ
مَقْطُوْعٌ مُّصْبِحِيْنَ ﴿٦٦﴾

నడవాలి. మీలో ఎవ్వరూ వెనక్కి తిరిగి చూడకూడదు. మిమ్మల్ని ఆదేశించిన చోటికే వెళ్ళండి. 66. 'తెల్లవారేసరికల్లా వాళ్ళ వేరు తెగిపోతుంద'ని మేము లూత్‌కు సూచించాము.

---

దైవదూతలు హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) వద్దకు తెచ్చిన "సత్యం" వేరు. హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) వద్దకు తెచ్చిన "సత్యం" వేరు. మొదటి సత్యం దేవుని ప్రత్యేక కానుక రూపంలో ఉండగా, రెండవ సత్యం ప్రత్యేక శిక్ష రూపంలో ఉంది.

హజ్రత్ లూత్(అ) వద్దకు దైవదూతలు మానవాకారంలో వచ్చారు. పైగంబరును విశ్వసించకుండా, తలబిరుసులుగా ప్రవర్తిస్తున్న జాతిని శిక్షించటానికి వచ్చిన దైవదూతలు వారు. వారి సూచనానుసారం దైవప్రవక్త లూత్ (అ) తన తోటి విశ్వాసులను తీసుకుని రాత్రి చీకటి ఉండగానే ఆ బస్తీ నుండి వెడలిపోయారు. ఆ తరువాత తెలతెల వారుతుండగా తీవ్రమయిన భూకంపంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. సత్యతిరస్కారులంతా నిర్ధాక్షిణ్యంగా అంతమొందించబడ్డారు.

ఈ వినాశకర సంఘటన సంభవించిందెక్కడ? వారు తమ ప్రాంతం అనుకుని అహంకారంతో విర్రవీగిన చోటే. అక్కడి ప్రతి వస్తువూ వారికి సహాయకారిగా కాన వచ్చేది. కాని దైవాజ్ఞ అయినప్పుడు మనిషి విజయానికి దోహదపడే వస్తువులే అతని పతనాన్ని శాసిస్తాయి. ఏ మేడలు మిద్దెలలో కూర్చుని మనిషి వికటాట్టహాసం చేస్తూ ఉంటాడో ఆ మేడలే అతనికి సమాధిగా మారిపోతాయి.

وَجَآءَ اَهْلُ الْمَدِيْنَةِ يَسْتَبْشِرُوْنَ ﴿٦٧﴾
قَالَ اِنَّ هٰٓؤُلَآءِ ضَيْفِيْ فَلَا
تَفْضَحُوْنِ ﴿٦٨﴾ وَ اتَّقُوا اللّٰهَ وَلَا
تُخْزُوْنِ ﴿٦٩﴾ قَالُوْٓا اَوَلَمْ نَنْهَكَ عَنِ
الْعٰلَمِيْنَ ﴿٧٠﴾ قَالَ هٰٓؤُلَآءِ بَنٰتِيْٓ اِنْ
كُنْتُمْ فٰعِلِيْنَ ﴿٧١﴾

67. అంతలోనే ఆ పట్టణవాసులు సంబరపడుతూ వచ్చారు. 68. 'వీరు నా అతిథులు. కాబట్టి మీరు నా పరువు తీయకండి. 69. మీరు దైవానికి భయ పడండి. నన్ను అవమానపరచకండి' అని లూత్ ప్రాధేయపడ్డాడు. 70. దానికి వారు, 'ఏమిటి, లోకులందరి బరువు బాధ్యతల్ని నీ మీద వేసుకోవద్దని మేము నీకు చెప్పామా? లేదా?' అని మంద లించారు. 71. లూత్ ఇలా నచ్చ

జెప్పాడు: 'మీరేదన్నా చేయదలచుకుంటే,
ఇదిగో, నా కూతుళ్ళు ఉన్నారు.'

---

లూత్ జాతివారు నివసించే బస్తీ (సదూమ్)లో వచ్చిన దైవదూతలు ఎంతో అందమైన యువకుల రూపంలో వచ్చారు. నీతిబాహ్యతకు లోనైన ఆ జాతి ప్రజలను పరీక్షించేందుకు ఇవ్వబడిన చివరి ప్రశ్నాపత్రం అది! అయితే వారు తమలో ముదిరిపోయిన రోగం కారణంగా ఆ నవయువకుల వైపు ఎగబడ్డారు. వారు అలవాటు ప్రకారం ఆ యువకులతో స్వలింగ సంపర్కానికి పాల్పడాలనుకున్నారు. కాని తాము ఎవరిని చూసి అందమైన యువకులనుకున్నారో వారు నిజానికి తమను శిక్షించటానికి వచ్చిన దైవదూతలని వారికి తెలీదు.

"ఇదిగో, నా కూతుళ్ళు" అంటే భావం నా జాతికి చెందిన యువతులు అని. ఎంతగా నచ్చజెప్పినప్పటికీ ఆ దుర్మార్గులు అతిథుల వైపు ఎగబడటంతో హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) కలత చెందిన మనసుతో, "నా అతిథుల జోలికి పోయి నన్ను అవమానపరచకండి. మీకు అంతగా కావాలంటే, ఇదిగో నా జాతికి చెందిన కన్నె పిల్లలున్నారు. వారిని వివాహమాడి మీ కోరిక తీర్చుకోండి" అని ప్రాధేయపడ్డారు.

72. (ప్రవక్తా!) నీ ప్రాణం మీద ఒట్టు! ఆ సమయాన వారు తమ కైపులో తేలి పోతూ ఉన్నారు. 73. అందుకే పొద్దు పొడవగానే వారిని ఒక భయంకర మయిన గర్జన అమాంతం కబళించింది. 74. అంతే. మేము ఆ బస్తీని తల్ల క్రిందులు చేసివేశాము. వారిపై కంకర రాళ్ళ వాన కురిపించాము. 75. నిశ్చ యంగా ఇందులో విషయాన్ని పరి కించేవారికి పలు సూచనలున్నాయి. 76. ప్రజలు రాకపోకలు సాగించే రహ దారిలోనే ఆ పట్టణం ఉంది. 77. నిశ్చ యంగా ఈ వృత్తాంతంలో విశ్వసించే వారికి గుణపాఠ సూచన ఉంది.

لَعَمْرُكَ إِنَّهُمْ لَفِي سَكْرَتِهِمْ يَعْمَهُونَ ﴿٧٢﴾
فَأَخَذَتْهُمُ الصَّيْحَةُ مُشْرِقِينَ ﴿٧٣﴾
فَجَعَلْنَا عَالِيَهَا سَافِلَهَا وَأَمْطَرْنَا
عَلَيْهِمْ حِجَارَةً مِّن سِجِّيلٍ ﴿٧٤﴾ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّلْمُتَوَسِّمِينَ ﴿٧٥﴾ وَإِنَّهَا
لَبِسَبِيلٍ مُّقِيمٍ ﴿٧٦﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً
لِّلْمُؤْمِنِينَ ﴿٧٧﴾

---

కామంతో కళ్ళు మూసుకుపోయిన లూత్ జాతివారు మరీ బరితెగించి పోయారు. వారు ఎంతసేపటికీ ఆ వ్యవహారాన్ని లూత్(అ) దృష్టికోణంతోనే చూశారు. లూత్(అ) వారికన్నా బలహీనునిగా కనిపించేవారు. కాబట్టి తామేం చేసుకున్నా చెల్లుతుందని, తమను అడ్డుకునే వారెవరూ లేరని ఆ జాతి జనులు తలపోశారు.

వారు గనక వ్యవహారాన్ని అల్లాహ్ దృష్టికోణం నుంచి చూసి వుంటే పరిస్థితి మరో విధంగా ఉండేదేమో! ఎందుకంటే దైవానికి ప్రతిగా ఎవరికీ ఎలాంటి శక్తి లేదు. ఎట్టకేలకు తెల్లవారుతుండగా వారిపై ఆపద విరుచుకుపడింది. దైవాజ్ఞను పురస్కరించుకుని గాలులు లూత్ జాతి బస్తీల (సదూమ్, అమూరహ్) పై కంకర రాళ్ళ కురిపించాయి. కొద్దిసేపట్లోనే ఆ జాతి వారంతా సర్వనాశనమయ్యారు.

యోచన చేసే వారి కొరకు ఈ సంఘటనలో గొప్ప నీతి ఉంది. ఈ ప్రపంచంలో దైవంతో తలపడే మనిషికి పట్టే దుర్గతి ఇలాగే ఉంటుంది. ఈ యదార్థాన్ని గనక మనిషి తెలుసుకుంటే అతని తల పొగరు అంతా దిగిపోతుంది.

78. 'అయికా' వారు కూడా ఖచ్చితంగా దుర్మార్గులే. 79. అందుకే మేము వారిపై ప్రతీకారం తీర్చుకున్నాము. ఈ రెండు బస్తీలు కూడా ప్రధాన రహదారి మీదే ఉన్నాయి. 80. రాళ్లసీమ వారు (అస్హాబుల్ హిజ్ర్) కూడా ప్రవక్తలను అసత్య వాదులంటూ త్రోసిపుచ్చారు. 81. మేము వారికి మా సూచనలను ప్రసాదించాము. అయినప్పటికీ వాటిపట్ల వారు విముఖత ప్రదర్శించారు. 82.వారు పర్వతాలను తొలచి, వాటిలో నివాస గృహాలను నిర్మించుకునేవారు – సురక్షితంగా ఉండవచ్చని భావించి. 83. అయితే వారిని ప్రభాత సమయాన ఒక విస్ఫోటనం ముట్టడించింది. 84. అప్పుడు వారు సముపార్జించినదేదీ వారికి ఉపయోగపడలేదు.

وَإِنْ كَانَ أَصْحٰبُ الْأَيْكَةِ
لَظٰلِمِينَ ﴿٧٨﴾ فَانْتَقَمْنَا مِنْهُمْ ۘ وَ
إِنَّهُمَا لَبِإِمَامٍ مُّبِينٍ ﴿٧٩﴾ وَلَقَدْ كَذَّبَ
أَصْحٰبُ الْحِجْرِ الْمُرْسَلِينَ ﴿٨٠﴾
وَآتَيْنٰهُمْ آيٰتِنَا فَكَانُوا عَنْهَا
مُعْرِضِينَ ﴿٨١﴾ وَكَانُوا يَنْحِتُونَ مِنَ
الْجِبَالِ بُيُوتًا آمِنِينَ ﴿٨٢﴾ فَأَخَذَتْهُمُ
الصَّيْحَةُ مُصْبِحِينَ ﴿٨٣﴾ فَمَا أَغْنٰى عَنْهُمْ
مَّا كَانُوا يَكْسِبُونَ ﴿٨٤﴾

అయ్‌కా వారంటే దైవప్రవక్త హజ్రత్ షుఐబ్ (అలైహిస్సలాం) జాతి వారన్నమాట. ఈ జాతివారి అసలు పేరు బనీ మద్‌యాన్. వీరు ప్రస్తుత తబూక్ ప్రాంతానికి దగ్గరలో నివసించేవారు. అస్‌హాబుల్ హిజ్ర్ (రాతి ప్రదేశం వారు) అంటే సమూద్ జాతి ప్రజలు.వారివద్దకు హజ్రత్ సాలెహ్ (అలైహిస్సలాం) ప్రవక్తగా పంపబడ్డారు. ఈ ప్రాంతం ప్రస్తుత మదీనా నగరానికి ఉత్తర దిశలో ఉంది.

అయ్‌కా ప్రజల విశృంఖలత్వం వారిచేత షిర్క్ పనులు చేయించటమే గాక, వారిలో నేరప్రవృత్తిని పెంచి పోషించింది. ప్రవక్త షుఐబ్ (అ) ఉపదేశాల నుండి కూడా వారు గుణపాఠం గ్రహించకపోవటంతో దేవుడు భూమిని ఆజ్ఞాపించాడు. ఆ తరువాత ఏం జరిగింది? ఏ రాతి ప్రదేశం వారి వైభవోపేతమైన జీవితానికి కేంద్రస్థానంగా విలసిల్లేదో అదే ప్రదేశం వారిపట్ల మరు భూమిగా మారిపోయింది.

సమూద్ జాతి ప్రజలు పర్వతాలను చెక్కి భవన నిర్మాణాలు చేయటంలో సిద్ధహస్తులు. వారు తమ రక్షణ కోసం చేయవలసిన ప్రయత్నాలన్నింటినీ చేసుకున్నామని, ఏ ప్రకృతి వైపరీత్యం వల్ల కూడా తమకెలాంటి అపాయం లేదని వారనుకునేవారు. దేవుని పిలుపును వారు నిర్లక్ష్యం చేసినప్పుడు, బ్రహ్మాండమైన వారి భవనాలనే వారి సమాధులుగా చేయమని దేవుడాజ్ఞాపించాడు.

85. మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వాటిని సత్యబద్ధంగానే సృష్టించాము. నిశ్చయంగా ప్రళయం సంభవించనున్నది. కనుక (ఓ ప్రవక్తా!) నీవు వారిని ఉత్తమ రీతిలో మన్నిస్తూ ఉండు. 86. నిశ్చయంగా నీ ప్రభువు సర్వసృష్టికి కర్త, సర్వజ్ఞాని.

وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا
بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ ؕ وَاِنَّ السَّاعَةَ
لَاٰتِيَةٌ فَاصْفَحِ الصَّفْحَ الْجَمِيْلَ ﴿۸۵﴾ اِنَّ
رَبَّكَ هُوَ الْخَلّٰقُ الْعَلِيْمُ ﴿۸۶﴾

---

భూమ్యాకాశాల అధ్యయనం వల్ల అవగతమయ్యే దేమిటంటే ఈ వ్యవస్థ అంతా అత్యంత వివేకవంతంగా నిర్మించబడింది. ఇక్కడ ప్రతి వస్తువూ ఉండవలసిన విధంగానే ఉంది. ఈ విశ్వవ్యవస్థలో ఒక్క మానవుడే వాస్తవ విరుద్ధమైన వైఖరిని అవలంబిస్తున్నాడు. మానవునికీ– విశ్వానికీ మధ్యగల ఈ వ్యాఘాతం అంతంకావాలి.

దైవసందేశ ప్రధాన కార్యక్రమంలోని ఒక ప్రధాన అంశం చాదస్తానికి, మంకుతనానికి దూరంగా ఉండటం. అంటే ఆహూతుడు సంబంధం లేని విషయాలను ప్రస్తావించినా, లేదా వితండవాదనకు దిగినా అతనితో తర్జన భర్జనకు దిగే బదులు అతన్నుండి వేరైపోవాలి. ఈ పారదర్శకతను పాటించనంతవరకూ దైవసందేశ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతంగా నడపటం సాధ్యం కాదు.

وَ لَقَدْ اٰتَيْنٰكَ سَبْعًا مِّنَ الْمَثَانِيْ وَ
الْقُرْاٰنَ الْعَظِيْمَ ۝٨٧ لَا تَمُدَّنَّ عَيْنَيْكَ
اِلٰى مَا مَتَّعْنَا بِهٖٓ اَزْوَاجًا مِّنْهُمْ وَ لَا
تَحْزَنْ عَلَيْهِمْ وَاخْفِضْ جَنَاحَكَ
لِلْمُؤْمِنِيْنَ ۝٨٨ وَقُلْ اِنِّيْٓ اَنَا النَّذِيْرُ
الْمُبِيْنُ ۝٨٩ كَمَآ اَنْزَلْنَا عَلَى
الْمُقْتَسِمِيْنَ ۝٩٠ الَّذِيْنَ جَعَلُوا الْقُرْاٰنَ
عِضِيْنَ ۝٩١ فَوَرَبِّكَ لَنَسْـَٔلَنَّهُمْ
اَجْمَعِيْنَ ۝٩٢ عَمَّا كَانُوْا يَعْمَلُوْنَ ۝٩٣

87. మేము నీకు పదే పదే పునరావృత
మవుతూ ఉండే సప్త సూక్తులను
ప్రసాదించాము. ఇంకా మహోన్నత
మయిన ఖుర్ఆన్‌ను కూడా వొసగాము.
88. వీరిలో విభిన్న జనులకు మేము
ఇచ్చి ఉన్న ప్రాపంచిక సంపద వైపు నీవు
కన్నెత్తి కూడా చూడకు. వారి పరిస్థితిపై
ఆవేదన చెందకు. విశ్వసించిన వారి వైపు
నీ వాత్సల్య భరితమయిన బాహువులను
వంచు. 89. ఈ విధంగా అను : 'నేను
స్పష్టంగా సావధానపరిచేవాడను.' 90.
విభజనకారులపై కూడా మేము ఇదే
విధంగా అవతరింపజేశాము. 91.
వారు తమ ఖుర్ఆన్‌ను ముక్కలు
ముక్కలుగా చేసివేసినవారు. 92. కనుక
నీ ప్రభువు తోడు! మేము వారందరినీ
తప్పక ప్రశ్నిస్తాము – 93 వారు వెలగ
బెట్టిన దానిని గురించి!

---

"పునరావృతమవుతూ ఉండే సప్త సూక్తులు" అంటే సూరె ఫాతిహా. ఫాతిహా సూరా మొత్తం ఖుర్ఆన్‌కు భూమిక వంటిది. మిగతా ఖుర్ఆన్ దీనికి వివరణ అన్నమాట. ఈ ఖుర్ఆన్ నిశ్చయంగా భూమ్యాకాశాలలో అతి పెద్ద దైవానుగ్రహం. దానిని అనుసరించేవారికి అది పరలోక సాఫల్య హామీ ఇస్తుంది.

విశ్వసించని వారి పరిస్థితి గురించి అదే పనిగా ఆలోచించి సత్యసందేశ హరుడు నిరాశతో కృంగిపోకూడదు. దానికి బదులు విశ్వసించిన వారిని చూసి సంతృప్తి చెందాలి. వారిని ప్రోత్సహించాలి. వారి శిక్షణ గురించి శ్రద్ధ వహించాలి.

ఖుర్ఆన్‌ను ముక్క చెక్కలుగా చేయటమంటే భావం తౌరాతు గ్రంథాన్ని ముక్కచెక్కలుగా చేయటమన్నమాట! యూదులు తమ ఆకాశ గ్రంథాన్ని – క్రియాత్మ కంగా – రెండు భాగాలుగా విభజించుకున్నారు. తమ మనోవాంఛలకు వ్యతిరేకంగా కనిపించిన తౌరాతు ఆదేశాలను, ఉపదేశాలను వారు విడిచి పెట్టేసేవారు. తమ

మనోభిరామానికి అనుకూలంగా ఉన్నవాటిని మాత్రం గ్రహించేవారు. మొదటి రకం ఆయతులు వారివద్ద కేవలం 'పవిత్ర భాగం'లోపడి ఉండేవి. వాటిని గురించి వారు పట్టించుకోవటం గానీ, వాటిని ప్రచారం చేయటంగానీ చేసేవారు కాదు. అయితే రెండవ రకపు ఆయతులకు మాత్రం బాగా ప్రాచుర్యం ఇచ్చేవారు.

ఏదయినా వస్తువును పొందే విధములు రెండు. ఒకటి: ఆ వస్తువు భాగాలను పొందటం. రెండు: దానిని దాని పూర్తి స్థాయిలో పొందటం. వృక్షాన్ని మనిషి దాని పూర్తి స్థాయిలో తెలుసుకుంటే 'ఇది వృక్షం' అని అంటాడు. కాని దానిని పూర్తి స్థాయిలో తెలుసుకోకపోతే, ఇది కాండమని, అది కొమ్మ అనీ, అవి ఆకులనీ, ఇవి పువ్వులనీ అంటుంటాడు. కాని దానికోసం ఒకే ఒక్క పదం పలకలేకపోతాడు.

దైవగ్రంథ విషయం కూడా అంతే. దైవగ్రంథంలో ఎన్నెన్నో ఆదేశాలున్నాయి. దాంతోపాటే, దాని సంపూర్ణ మరియు కేంద్ర బిందువు కూడా ఒకటుంది. దైవగ్రంథంలో పూర్తిగా లీనమైపోయినవారు ఆ గ్రంథాన్ని దాని సంపూర్ణ స్థాయిలో పొందుతారు. దీనికి భిన్నంగా తమలో తామే లీనమై ఉన్న వారు దైవగ్రంథాన్ని చూసినప్పుడు, అది వారికి విభిన్న పాక్షిక, సాపేక్షిక ఆదేశాల సంకలనంగా కనిపిస్తుంది. వారు వాటిలో నుండి తమకు కావలసిన లేక తమ అభిరుచికి తగిన అంశాన్ని తీసేసుకుంటూ ఉంటారు. దానినే తమ సర్వస్వంగా పరిగణించరు.

చెట్టు వ్రేళ్లకు నీరుపోస్తే పూర్తి చెట్టుకు నీరు అందుతుంది. అదే విధంగా దైవగ్రంథం యొక్క సంపూర్ణ మరియు కేంద్ర స్థానాన్ని సజీవం చేస్తే దాని భాగాలన్నీ వాటంతట అవే సజీవమైపోతాయి. దానికి భిన్నంగా ఏదో ఒక భాగాన్ని తీసుకుని, దానికి మాత్రమే ప్రాచుర్యం ఇస్తే, దానివల్ల కొంత ఆర్భాటం, హంగామా కనిపించవచ్చునేమోగాని నిజంగా ధార్మిక పునరుద్ధరణ జరగదు.

94. కాబట్టి నీకు ఆదేశించబడిన దానిని నీవు వారికి విడమరచి చెప్పు. బహుదైవారాధకులను పట్టించుకోకు. 95. నీ తరఫున పరిహసించే వారి పని పట్టడానికి మేము చాలు. 96. అల్లాహ్‌తో పాటు ఇతరుల్ని కూడా దైవాలుగా చేర్చుకుంటున్నవారు అనతి కాలంలోనే

فَاصْدَعْ بِمَا تُؤْمَرُ وَ اَعْرِضْ عَنِ
الْمُشْرِكِيْنَ ﴿٩٤﴾ اِنَّا كَفَيْنٰكَ
الْمُسْتَهْزِءِيْنَ ﴿٩٥﴾ الَّذِيْنَ يَجْعَلُوْنَ مَعَ
اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿٩٦﴾ وَ
لَقَدْ نَعْلَمُ اَنَّكَ يَضِيْقُ صَدْرُكَ بِمَا

(యదార్థం) తెలుసుకుంటారు. 97.వారు చెప్పే మాటలకు నీ మనసు నొచ్చు కుంటుందన్న సంగతి మాకు తెలుసు. 98. కనుక నీ ప్రభువు స్తోత్రంతో సహా ఆయన పవిత్రతను కొనియాడు. ప్రణ మిల్లేవారిలో చేరిపో. 99. నిశ్చయ మైనది నీ వద్దకు వచ్చేవరకూ నీ ప్రభువును సేవిస్తూ ఉండు.

يَقُولُونَ ﴿٩٧﴾ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَكُنْ
مِّنَ السّٰجِدِينَ ﴿٩٨﴾ وَاعْبُدْ رَبَّكَ حَتّٰى
يَأْتِيَكَ الْيَقِينُ ﴿٩٩﴾

---

ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషికీ చెప్పేటందుకు, చేసేటందుకు స్వేచ్ఛ ఇవ్వబడింది. అందుకే సందేశహరుడు దేవుని తరఫున పిలిచే పనిని ప్రారంభించి నప్పుడు ఇతరుల తరఫున రకరకాల అర్థరహితమయిన మాటలు అనబడతాయి. జనులు సంబంధంలేని రకరకాల సమస్యలను సృష్టిస్తూ ఉంటారు. ఇలాంటి సందర్భాలలో సందేశహరుడు వాటన్నింటినీ పట్టించుకోకుండా తన పనిని తాను చేసుకుపోతుండాలి. ఒకవేళ అతను ప్రతి విషయంపై జనులతో వాదులాటకు దిగితే అతను చేయవలసిన పనిని చేయలేడు.

ఈ ప్రపంచంలో సత్యసందేశ ప్రదాత కొరకు ఒకే ఒక సకారాత్మక పద్ధతి ఉంది. అదేమిటంటే అతను గొడవపడే వారితో గొడవ పడకూడదు. తనకు అందిన సత్యాన్ని అతను చాలా స్పష్టంగా ప్రకటించాలి. ఎవరెవరితో గొడవపడి తాను గెలవలేడో వారి విషయాన్ని దైవానికే అప్పగించాలి. ప్రపంచంలో ప్రతికూల పరిస్థితులు తనకు మనశ్శాంతి లేకుండా చేసినప్పుడు పరలోకం వైపు దృష్టిని సారించాలి. జనుల వేధింపులు ఎక్కువైపోయినప్పుడు తన మనసును దైవనామ స్మరణలో నిమగ్నం చేయాలి.

నిజమైన సందేశప్రదాత లక్షణం ఏమిటంటే తనపై శోకం అలుముకున్నప్పుడు ఏకాగ్రతతో దేవుని వైపు మరలుతాడు. మనుషుల నుండి పొందలేని దానిని దేవుని నుండి పొందేందుకు కృషి చేస్తాడు. నమాజులో దేవుని ఎందుట నిలబడటం వల్ల అతని మనసు శాంతిస్తుంది. కళ్ల నుడి కన్నీరొలకటం వల్ల అతని గుండె బరువు తగ్గుతుంది. అతను దేవునితో ఏకాంతంలో ఊసులాడిన మీదట తాను పొందదలచు కున్నదంతా పొందిన అనుభూతి నొందుతాడు.

# 16. అన్ నహ్ల్
## (తేనెటీగ)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. దైవ నిర్ణయం వచ్చేసింది. కాబట్టి
దానికోసం ఆగమం చేయకండి. ఆయన
పరమ పవిత్రుడు. వారు కల్పించే భాగ
స్వామ్యాలకు (షిర్క్‌కు) అతీతుడు, ఉన్న
తుడు. 2. ఆయన తన దూతలను తన
ఆజ్ఞ యొక్క 'ఆత్మ'తో పాటే, తన దాసు
లలో తాను కోరిన వారిపై అవతరింప
జేస్తాడు(ఇలా సూచిస్తాడు) 'నేను తప్ప
వేరెవరూ దాస్యానికి అర్హులు కారు. కనుక
మీరు నాకు మాత్రమే భయపడండి' అని
జనులను సావధాన పరచండి.' 3.
ఆయన ఆకాశాలను, భూమిని సత్య
బద్ధంగా సృష్టించాడు. వారు కల్పించే
షిర్క్ (భాగస్వామ్యాల)కు ఆయన అతీ
తుడు, ఉన్నతుడు.

اَتٰۤى اَمْرُ اللّٰهِ فَلَا تَسْتَعْجِلُوْهُ ؕ سُبْحٰنَهٗ
وَ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝١ يُنَزِّلُ
الْمَلٰٓئِكَةَ بِالرُّوْحِ مِنْ اَمْرِهٖ عَلٰى مَنْ
يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اَنْ اَنْذِرُوْۤا اَنَّهٗ لَاۤ
اِلٰهَ اِلَّاۤ اَنَا فَاتَّقُوْنِ ۝٢ خَلَقَ
السَّمٰوٰتِ وَ الْاَرْضَ بِالْحَقِّ ؕ تَعٰلٰى
عَمَّا يُشْرِكُوْنَ ۝٣

---

ధర్మం (ఇస్లాం) వాస్తవికత ఏమిటంటే, మానవుడు దేవుని అస్థిత్వాన్ని, ఈ జగతిలో ఆయన కార్యనిర్వహణను అర్థం చేసుకోవటంతో పాటు ఆయన్ని ఏకైక దేవునిగా భావించాలి. అతను ఆయనకే భయపడాలి. ఆయన పైనే ఆశలు పెట్టు కోవాలి. ఒక్కడైన దేవుడు అతని మనోమస్తిష్కాలలో సమస్త భక్తి శ్రద్ధలకు కేంద్ర బిందువు కావాలి.

అల్లాహ్‌ను ఆరాధ్య దైవంగా చేసుకుని ఆరాధించటం అంటే యిదే. మానవాళిలో ఈ దైవభావనను జనింపజేసేందుకే ప్రవక్తలంతా ఈ లోకంలో వచ్చారు. ఈ రకమయిన దాస్యభావనను నిరూపించుకున్నవారు తీర్పుదినాన సాఫల్యం పొందుతారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన వారు తీర్పుదినాన పరాభవం పాలవుతారు. అయితే ప్రవక్త సందేశాన్ని ప్రత్యక్షంగా అందుకున్న జాతులు గనక

తిరస్కార వైఖరి అవలంబిస్తే ఈ పరాభవ సూచనలు ఇహలోకం నుండే మొదలవు తాయి.

విశ్వంలో పరిపూర్ణ ఏకత్వం ఉంది. పరిపూర్ణ లక్ష్య బద్ధత కూడా ఉంది. విశ్వంలో ఒక్క నిజదైవాన్ని తప్ప ఇతరులను భక్తిశ్రద్ధలకు కేంద్రంగా చేసుకోవటాన్ని విశ్వంలోని ఏకత్వం సమ్మతించదు. అలాగే ఈ విశ్వంలోని లక్ష్య బద్ధత వాంఛించేదేమి టంటే దీని అంతం (పర్యవసానం) అర్ధవంతంగా ఉండాలి, అర్ధరహితంగా ఉండరాదు. అంటే విశ్వవ్యవస్థ ఏకకాలంలో దేవుని ఏకత్వంతో పాటు పరలోక ఆధారాన్ని కూడా సమకూరుస్తోంది.

خَلَقَ الْاِنْسَانَ مِنْ نُّطْفَةٍ فَاِذَا هُوَ
خَصِيْمٌ مُّبِيْنٌ ﴿٤﴾ وَ الْاَنْعَامَ خَلَقَهَا ۚ
لَكُمْ فِيْهَا دِفْءٌ وَّ مَنَافِعُ وَمِنْهَا
تَاْكُلُوْنَ ﴿٥﴾ وَ لَكُمْ فِيْهَا جَمَالٌ حِيْنَ
تُرِيْحُوْنَ وَحِيْنَ تَسْرَحُوْنَ ﴿٦﴾ وَتَحْمِلُ
اَثْقَالَكُمْ اِلٰى بَلَدٍ لَّمْ تَكُوْنُوْا بٰلِغِيْهِ اِلَّا
بِشِقِّ الْاَنْفُسِ ۭ اِنَّ رَبَّكُمْ لَرَءُوْفٌ
رَّحِيْمٌ ﴿٧﴾ وَّالْخَيْلَ وَالْبِغَالَ وَالْحَمِيْرَ
لِتَرْكَبُوْهَا وَ زِيْنَةً ۭ وَ يَخْلُقُ مَا لَا
تَعْلَمُوْنَ ﴿٨﴾

4. ఆయన మనిషిని ఒక్కగానొక్క (వీర్యపు) బిందువుతో పుట్టించాడు. అయితే వాడు చూస్తుండగానే పచ్చి తగవుల మారిగా తయారయ్యాడు. 5. ఆయనే పశువులను కూడా సృష్టించాడు. వాటిలో మీకు దుస్తులూ ఉన్నాయి, ఆహారమూ ఉంది, ఇతరత్రా ప్రయోజ నాలు కూడా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని మీరు తింటారు కూడా. 6. సాయం సమయాన మీరు వాటిని మేపు కుని వస్తున్నప్పుడూనూ, ప్రొద్దున్నే మీరు వాటిని తోలుకు పోతున్నప్పుడునూ మీ కొరకు సౌందర్యం (కళ) ఉట్టిపడుతూ ఉంటుంది. 7. మీరెంతో ప్రయాసకు ఓర్చుకుంటేనేగాని చేరుకోలేని సుదూర ప్రాంతాలకు అవి మీ బరువులను మోసుకునిపోతుంటాయి. నిశ్చయంగా మీ ప్రభువు వాత్సల్యం కలవాడు, కరుణా సాగరుడు. 8. ఆయనే అశ్వాలను, కంచర గాడిదలను, గాడిదలను సృష్టిం చాడు – మీరు వాటిపై స్వారీ చేస్తారని. అవి మీకు శోభను కూడా ఇస్తాయి.

ఇంకా, మీకు తెలియని ఎన్నో వస్తువు
లను ఆయన సృజిస్తున్నాడు.

---

మానవ సృష్టి ఒక అల్పమైన రేతస్సుతో మొదలవుతుంది. కాని ఈ మనిషే పెరిగి పెద్దవాడైనప్పుడు దైవంతో పోటీపడాలనుకుంటాడు. వాడు దేవుని ప్రపంచంలో దైవరాహిత్య జీవితం గడపాలనుకుంటాడు. మానవుడు గనక తన ఆరంభాన్ని తలచుకుంటే ఎన్నటికీ ఈ ధరిత్రిపై తలబిరుసుతనం ప్రదర్శించడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి లభించి ఉన్న అనుగ్రహాలలో చతుష్పాదాలు (పశువులు) కూడా ఉన్నాయి. మానవుని వివిధ అవసరాలను తీర్చటంలో ఇవి ప్రకృతి ప్రసాదించచన సజీవ యంత్రాల్లా పనిచేస్తున్నాయి. ఈ చతుష్పాదాలు మేత మేస్తున్నాయి. గడ్డి తింటున్నాయి. మానవ ఆహారం కొరకు అవి ఈ గడ్డిని మాంసంగా, పాలుగా పరివర్తనం చేస్తున్నాయి. వాటి శరీరాలపై మొలిచే వెంట్రుకల్ని, ఉన్నిని మనిషి తన దుస్తులుగా చేసుకుంటాడు. అవి మనిషిని, అతని సరకులను ఒక చోటి నుండి మరో చోటికి చేరుస్తుంటాయి. ఈ పశువు సంపద మనిషి మూలధనంలో చేరి అతని స్థాయిని, వైభవాన్ని పెంచుతుంది.

"మీకు తెలియని ఎన్నో వస్తువులను దేవుడు సృజిస్తున్నాడు"– అంటే పశువుల ద్వారానే కాకుండా ఇతర సాధనాల ద్వారా కూడా లభ్యమయ్యే ప్రయోజనాలని భావం. ఈ ఇతరత్రా సాధనాల ఒక భాగం ప్రాచీన కాలంలో కూడా మనిషికి ఒన గూడింది. వాటి ఒక పెద్ద భాగాన్ని నేటి ఆధునిక యుగంలో కూడా మనిషి కను గొని లబ్ధి పొందుతున్నాడు. ఉదాహరణకు : పశువుల స్థానంలో యంత్రాలు.

ప్రపంచంలో మనిషి కొరకు ఉన్న అసంఖ్యాకమయిన వరప్రసాదాలు మనిషి స్వయంగా చేసుకున్నవి కావు; అవి దేవుని తరఫున అతని కొరకు సమకూర్చబడినవే. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే ఈ లోకాన్ని సృష్టించినవాడు కరుణామయుడు. కాబట్టి మానవుడు చేయాల్సిందేమిటంటే, అతను తన సృష్టికర్తకు కృతజ్ఞుడై ఉండాలి. ఆ మహోపకారి పట్ల తన బాధ్యతలేమిటో గుర్తించి, వాటిని నిర్వర్తించాలి.

9. దేవుని వరకు చేరేదే సన్మార్గం. కొన్ని మార్గాలు వంకరటింకరగా కూడా ఉంటాయి. దేవుడే గనక తలచుకుంటే మీ అందరికీ మార్గదర్శకత్వం వహించే వాడే.

وَعَلَى اللّٰهِ قَصْدُ السَّبِيْلِ وَ
مِنْهَا جَآئِرٌ ۭ وَلَوْ شَاۗءَ لَهَدٰىكُمْ
اَجْمَعِيْنَ ۝

---

ఒక చోటి నుండి మరో చోటికి ప్రయాణించటానికి ఒక నిర్ణీత రహదారి ఉంటుంది. అది నేరుగా గమ్యానికి చేర్చుతుంది. వాహనాలు తాము చేరుకోవలసిన గమ్యాన్ని బట్టి ఈ రహదారులపైనే నడుస్తాయి. అయితే ఈ ప్రధాన రహదారులతో పాటు చుట్టు ప్రక్కల్లో కొన్ని కాలిబాటలు, అడ్డరోడ్డులు కూడా ఉంటాయి. ఒకవేళ కొత్త వ్యక్తి ఎవరయినా ఈ అడ్డరోడ్డులనే రహదారి అనుకుని వాటిపై నడచిపోతే, అతను చేరవలసిన గమ్యానికి చేరుకోలేడు.

దైవాన్ని చేరుకునే మార్గం విషయం కూడా ఇంతే. మనిషిని దేవుని వరకూ చేర్చే రాచబాట ఏదో దేవుడు మనిషికి చాలా స్పష్టంగా సూచించాడు. అదే దేవుని ఏకత్వపు మార్గం, భయభక్తుల మార్గం. ఈ మార్గాన్ని అవలంబించినవాడు దేవుని కొరకు చేరుకుంటాడు. ఇతర దారులపై నడచినవాడు అటూఇటూ తచ్చాడుతూ ఉంటాడు. అతనెన్నటికీ తన ప్రభువు వరకు చేరుకోలేడు.

ప్రపంచంలోని ప్రతి వస్తువు దేవుడు నిర్ధారించిన మార్గంపైనే నడుస్తుంది. దేవుడు గనక తలిస్తే మనిషిని కూడా ఒక నిర్ణీత మార్గానికి కట్టుబడి ఉండేలా చేసేవాడే. కాని మనిషి సృష్టి ప్రణాళిక ఇతరత్రా వస్తువుల సృష్టి ప్రణాళిక కంటే భిన్నమైనది. ఇతరత్రా వస్తువులు విధిగా కట్టుబడి ఉండాల్సిందే. కాని మనిషికి ఒకింత స్వేచ్ఛ ఇవ్వబడింది. అతను తన ఇష్టపూర్వకంగా కట్టుబడి ఉండాలి. ఈ ఎంపిక స్వేచ్ఛ కారణంగానే కొందరు రుజుమార్గాన నడిస్తే, మరి కొందరు స్వయం కల్పిత కాలిబాటల్లో తచ్చాడుతూ ఉన్నారు.

هُوَ الَّذِيْٓ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً لَّكُمْ مِّنْهُ شَرَابٌ وَّ مِنْهُ شَجَرٌ فِيْهِ تُسِيْمُوْنَ ⑩ يُنْۢبِتُ لَكُمْ بِهِ الزَّرْعَ وَ الزَّيْتُوْنَ وَ النَّخِيْلَ وَ الْاَعْنَابَ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ⑪

10. ఆయనే మీ కొరకు నింగి నుండి నీటిని కురిపించాడు – దానిని మీరూ త్రాగుతారు. తద్వారా మొలకెత్తే పచ్చికను మీరు మీ పశువులకూ మేపుతారు. 11. దాంతోనే ఆయన మీ కొరకు పంటలను పండిస్తాడు. ఆలివ్, ఖర్జూరం, ద్రాక్ష, ఇంకా రకరకాల పండ్లను పండిస్తాడు. నిశ్చయంగా ఇందులో యోచన చేసే జనులకు సూచన ఉంది.

---

మేఘ మాలికలు పై నుండి వర్షం కురిపిస్తే, క్రింద నేల నుండి మొక్కలు మొలకెత్తి ఎన్నో సత్ఫలితాలనిస్తాయి. ఈ విధంగా "భూమ్యాకాశాలు" ఎంతో సమన్వయంతో ఈ ప్రక్రియను ముందుకు సాగించటాన్ని బట్టి అర్థమయ్యేదేమిటంటే ఆకాశానికి ప్రభువైన వాడే భూమికి కూడా ప్రభువు.

విశ్వంలోని వివిధ భాగాల నడుమ సంపూర్ణమయిన సామరస్యం ఏర్పడి ఉంది. ఈ సామరస్యం రుజువు చేసేదేమిటంటే సమస్త జగతిని సృష్టించినవాడు, దాని యజమాని ఒక్కడే. ఈ విశ్వమండలంలో ఒకరికన్నా ఎక్కువ మంది దేవుళ్ళకు స్థానం, అవకాశం లేదు. ఈ విధంగా సృష్టికర్త, యజమాని ఒక్కడే అయినప్పుడు ఆయనతో ఇతరత్రా వస్తువుకు కూడా ఆరాధ్య హోదా కల్పించటం అర్థరహితం, నిరాధారం.

12. ఆయనే రేయింబవళ్ళనూ, సూర్య చంద్రులను మీ సేవలో నియుక్తం చేశాడు. నక్షత్రాలు కూడా ఆయన ఆజ్ఞకు బద్ధమై ఉన్నాయి. నిశ్చయంగా ఇందులో వివేచన గల జనులకు పలు సూచనలున్నాయి. 13. ఇంకా నేలలో మీ కొరకు వివిధ రకాల (రంగు రంగుల) వస్తువులను వ్యాపింపజేశాడు. గుణ పాఠం నేర్చుకునే జనులకు ఇందులో సూచన ఉంది.

وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۙ وَالشَّمْسَ
وَالْقَمَرَ ۖ وَالنُّجُومُ مُسَخَّرٰتٌۢ بِاَمْرِهٖ ۗ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝
وَمَا ذَرَاَ لَكُمْ فِي الْاَرْضِ مُخْتَلِفًا
اَلْوَانُهٗ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ
يَّذَّكَّرُوْنَ ۝

---

సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు సువిశాలమైన అంతరిక్షంలో ఎంతో పకడ్బందీగా నిరంతరం పరిభ్రమిస్తున్నాయి. భూమిపై రకరకాల జీవరాశులు (జంతువులు, వృక్షాలు, జడ పదార్థాలు) లెక్కకు మించినవి ఉన్నాయి. మొదటి వాటిలో ఆజ్ఞను పాలించే గుణం ప్రస్ఫుటంగా ఉంటే, రెండవ వాటిలో వైవిధ్య కోణం స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ దృశ్యాలు ఎంత అద్భుతమైనవంటే వాటి వంక దృష్టిని సారించిన వ్యక్తి ప్రభావితం కాకుండా ఉండలేడు. ఈ వస్తువులలో అతనికి దేవుని ఔన్నత్యం, వాటి నిర్వహణ కానవస్తుంది. అతను బాహ్యంలో కనిపించే దృశ్యాలలో దాగివున్న అగోచర సత్యాలను కనుగొంటాడు. అతను సృష్టితాలను చూసి సృష్టికర్త జ్ఞానసాగరంలో మునిగిపోతాడు.

14. సముద్రాన్ని మీ సేవలో నిమగ్నం చేసినవాడు ఆయనే – మీరు అందులో నుండి (తీసిన) తాజా మాంసం

وَهُوَ الَّذِيْ سَخَّرَ الْبَحْرَ لِتَاْكُلُوْا مِنْهُ
لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْا مِنْهُ حِلْيَةً

తినటానికి! మీరు తొడిగే ఆభరణాలను అందులో నుండి వెలికి తీయటానికి!! ఇంకా మీరు ఓడలను చూస్తుంటారు. అవి దానిని చీల్చుకుంటూ ముందుకు సాగిపోతాయి – మీరు దైవానుగ్రహాన్ని అన్వేషించాలని, ఇంకా మీరు కృతజ్ఞులుగా మసలుకోవాలనీని.

تَلْبَسُوْنَهَا ۚ وَتَرَى الْفُلْكَ مَوَاخِرَ فِيْهِ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿١٤﴾

---

సముద్రంలో ఇనుప ముక్కను వేస్తే వెంటనే మునిగి నీటి అడుగు భాగానికి చేరుకుంటుంది. కాని అదే ఇనుమును ఓడ ఆకారంలో మలిస్తే అది ఎంతో బరువును మోస్తూనే సముద్రంలో తేలియాడుతుంది. ఒక రాజ్యం నుండి మరో రాజ్యానికి సామగ్రిని చేరుస్తుంది.

ఇది కేవలం దైవానుగ్రహం. ఆయన తన ప్రత్యేక శాసనంతో సముద్రం లాంటి గొప్ప సృష్టిని మానవుని కొరకు ఉపయుక్తంగా చేశాడు. అలాగే సముద్రంలో అద్భుతమైన రీతిలో చేపల రూపంలో తాజా మాంసం తయారు చేయబడుతుంది. అంతేగాక, అందులో మానవులకు అలంకరణగా, అందంగా ఉపయోగపడే ముత్యాలు కూడా సముద్రంలో తయారవుతాయి.

దేవుడు కోరుకుంటే మరో రకంగా కూడా ప్రపంచ ఏర్పాట్లు చేసి ఉండేవాడు. ఉదాహరణకు : భూమిపై సముద్రం లేకుండా కూడా చేసి ఉండేవాడు లేదా సముద్రంలో మనిషి నడవగలిగేలా కూడా చేసి ఉండేవాడు. కాని దేవుడు అలా చేయలేదు. ఎందుకంటే ఆయన మనిషిలో కృతజ్ఞతా భావం సృజించదలిచాడు. మనిషి సముద్రంలో నడిచే బదులు ఓడలపై కూర్చుని ప్రయాణం చేస్తే సులభంగా సముద్రాన్ని దాటగలడు. ఈ సౌలభ్యాన్ని పొందినప్పుడు అతనిలో కృతజ్ఞతా భావం ఉప్పొంగుతుంది. తాను అడుగులేసుకుంటూ నడవలేని సముద్రంలో దేవుడు ఓడల, పడవల ద్వారా దాటిపోయే ఏర్పాటు చేశాడు కదా! అని ఆలోచిస్తాడు. తాను గాలిలో విహరించలేడు. కాని దేవుడు విమానాల ద్వారా అత్యంత వేగంగా ఎగిరి పోయే సౌకర్యం కల్పించాడు కదా అని సంతోషంతో పొంగిపోతాడని దేవుడు ఆశించాడు.

మానవునిలో ఈ రకమయిన ఆలోచనను, జిజ్ఞాసను రేకెత్తించేందుకే దేవుడు తన వ్యవస్థలో వైవిధ్యాన్ని పొందుపరిచాడు. మానవుడు దైవాన్ని మహోపకారిగా, కరుణాసాగరునిగా తెలుసుకుని కృతజ్ఞతలు చెల్లించుకోవాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం.

15. భూమి మిమ్మల్ని తీసుకుని అటూ ఇటూ దొర్లిపోకుండా ఉండేందుకు ఆయన అందులో పర్వతాలను ప్రతిష్ఠించాడు. మీరు మార్గనిర్దేశన పొందే నిమిత్తం ఆయన భూమిలో కాలువలను, త్రోవలను ఏర్పరిచాడు. 16. ఇంకా ఎన్నో ఇతర చిహ్నాలు కూడా ఉన్నాయి. నక్షత్రాల ద్వారా కూడా ప్రజలు మార్గం కనుగొంటారు.

وَأَلْقَىٰ فِي الْأَرْضِ رَوَاسِيَ أَن تَمِيدَ بِكُمْ وَأَنْهَارًا وَسُبُلًا لَّعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٥﴾ وَعَلَامَاتٍ ۚ وَبِالنَّجْمِ هُمْ يَهْتَدُونَ ﴿١٦﴾

---

ఇక్కడ రెండు వస్తువుల ప్రస్తావన ఉంది. పర్వతాలను పాతిపెట్టి భూమిలో సమతూకం ఏర్పరచటం ఒకటైతే, జనులు మార్గం తెలుసుకునే సంకేతాలను భూమ్యాకాశాలలో నెలకొల్పటం రెండవది.

భౌగోళిక అధ్యయనంలో తెలిసేదేమంటే; భూమిలో లోతులు ఏర్పడి, వాటిలో నీరుచేరి సముద్రాలు ఏర్పడినప్పుడు భూమి కదలసాగింది. ఆ తరువాత నేలపై ఎత్తయిన పర్వతాలు ఉబికి వచ్చాయి. ఈ విధంగా రెండు వైపులా జరిగిన ప్రక్రియ కారణంగా సమతూకం నెలకొంది. ఒకవేళ భూమిపై ఈ సమతూకం లేనట్లయితే ఇక్కడ మానవ మనుగడ సాధ్యమయ్యేది కాదు.

అలాగే మానవుడు ఒక చోటి నుండి మరో చోటికి తరలిపోవటానికి, రాత్రి పూట కూడా ప్రయాణాలు చేయటానికి చిహ్నాల (సంకేతాల) అవసరం ఉంటుంది. దిశ తప్పకుండా ఉండటానికి, చేరదలచుకున్న గమ్యానికి సకాలంలో చేరటానికి ఈ సూచనల (సంకేతాల) సహాయం పొందవలసి ఉంటుంది. ప్రాచీన కాలపు మానవుడు సముద్రాల ద్వారా, నక్షత్రాల ద్వారా మార్గం తెలుసుకునేవాడు. ఇప్పుడు ఆధునిక (దిక్సూచి) పరికరాల ద్వారా మార్గం తెలుసుకోవటంతోపాటు ఇతరత్రా ప్రయోజనాలు కూడా పొందుతున్నాడు. నేలలోనూ, నీటిలోనూ, గగనతలంలోనూ అత్యంత వేగంగా పయనించే వాహనాలు ఈ రాడార్‌ల ద్వారానే నడుస్తున్నాయి. ఈ రకమయిన సంకేతాలే గనక లేనట్లయితే మానవ కార్యకలాపాలు మరీ కుదించుకుపోయేవి.

17. మరైతే సృష్టించేవాడు ఏమీ సృష్టించ లేనివానితో సమానుడవుతాడా? ఏమిటి, మీరు ఆలోచించరా? 18. మీరు గనక

أَفَمَن يَخْلُقُ كَمَن لَّا يَخْلُقُ ۗ أَفَلَا تَذَكَّرُونَ ﴿١٧﴾ وَإِن تَعُدُّوا نِعْمَةَ اللَّهِ

దేవుని వరప్రసాదాలను లెక్కించదలిస్తే, మీరు లెక్కించలేరు. నిశ్చయంగా దేవుడు అమితంగా క్షమించేవాడు, అపారంగా కరుణించేవాడు. 19. మీరు గుట్టుగా ఉంచేవీ, బయటపెట్టేవీ– అన్నీ దైవానికి తెలుసు.

لَا تُحْصُوْهَا ۗ اِنَّ اللّٰهَ لَغَفُوْرٌ
رَّحِيْمٌ ﴿١٨﴾ وَاللّٰهُ يَعْلَمُ مَا تُسِرُّوْنَ وَمَا
تُعْلِنُوْنَ ﴿١٩﴾

---

ప్రపంచంలో ఉన్న వస్తువులలో ఏ ఒక్క దానిలోనూ సృష్టించే శక్తి (శూన్యం నుండి అస్థిత్వాన్ని వెలికి తీసే శక్తి) లేదు. దీనిని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే ఈ విశ్వం తనంతట తానుగా సృష్టించబడలేదు. లేని వస్తువుకు ఉనికి ప్రసాదించే శక్తి కలవాడే దీనికి సృష్టికర్త కాగలడు. కనుక దేవుని ఏకత్వపు విశ్వాసం సహజమైనది.

బహుదైవారాధకులు దైవాన్ని కాదని ఏఏ భాగస్వాములను కల్పించుకున్నారో, లేదా తిరస్కారులు దైవాన్ని వదలి ఏఏ వస్తువులను దైవానికి ప్రత్యామ్నాయాలుగా చేసుకున్నారో వారిలో ఎవరిలోనూ స్వయంగా సృష్టించే సామర్థ్యం లేదు. ముష్రిక్కులు, తిరస్కారులు, నాస్తికులు కల్పించుకున్న దైవాలన్నీ కాల్పనికమైనవని అనటానికి ఇదొక్కటి చాలు.

దేవుడు తన దాసుల నుడి వాంఛించే వస్తువులలో ఎంతో ముఖ్యమైనది కృతజ్ఞతాభావం. ఆ మాట కొస్తే దేవుడు నిరపేక్షాపరుడన్నది సత్యం. మానవుడు దేవుని వరప్రసాదాలకుగాను ఎంతగా కృతజ్ఞతలు చెల్లించుకున్నా ఆ హక్కు నెరవేరదు. అయితే మనిషి తరఫున అభివ్యక్తమయ్యే కొద్దిపాటి కృతజ్ఞతను కూడా దేవుడు ఆమోదిస్తాడు . కాని ఈ కృతజ్ఞతాభావం నిజమైనదై ఉండాలి. మనస్ఫూర్తిగా వ్యక్తమవ్వాలి గాని మొక్కుబడిగా కాదు.

20. నిజదైవాన్ని కాదని జనులు మొర పెట్టుకునేవి ఏ వస్తువునూ సృష్టించలేవు. అవి స్వయంగా సృష్టించబడినవి. 21. అవి నిర్జీవమైనవి. వాటిలో ప్రాణం లేదు. వాటిని ఎప్పుడు తిరిగి లేపటం జరుగుతుందో ఖుద్దుగా వాటికే తెలీదు. 22. మీ దేవుడు ఒకే దేవుడు. కాని పరలోకాన్ని విశ్వసించని హృదయాలు దీనిని తిరస్కరిస్తున్నాయి. వారు గర్వాన్ని

وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَا
يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ﴿٢٠﴾
اَمْوَاتٌ غَيْرُ اَحْيَآءٍ ۚ وَمَا يَشْعُرُوْنَ ۙ
اَيَّانَ يُبْعَثُوْنَ ﴿٢١﴾ اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ
فَالَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ قُلُوْبُهُمْ
مُّنْكِرَةٌ وَّهُمْ مُّسْتَكْبِرُوْنَ ﴿٢٢﴾ لَا جَرَمَ

ప్రదర్శిస్తున్నారు. 23. వారు గోప్యంగా ఉంచేది, వెల్లడించేది – నిశ్చయంగా దేవునికి ఎరుకే. నిశ్చయంగా ఆయన గర్విష్ఠులను ప్రేమించడు.

أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۚ
إِنَّهُ لَا يُحِبُّ الْمُسْتَكْبِرِينَ ﴿٢٣﴾

---

చాలా వరకు షిర్క్ ఎలా జరుగుతుందంటే జనులు వెనుకటి మహనీయులను పవిత్రులుగా, సన్నిహితులుగా భావించి వారిని పూజించటం ప్రారంభిస్తారు. వాస్తవానికి ఈ పూజ అర్థం లేనిది. జనులు ఖననమై ఉన్న తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్ళి ఏవేవో మొక్కుకుంటారు. కాని ఆ పెద్దలు మృతులుగా బర్జఖ్ అవస్థలో పడి ఉన్నారు. తాము ఎప్పుడు లేపబడతారో కూడా వారికి తెలీదు. తమ పట్ల జరిగే వ్యవహారం ఏమిటో కూడా వారికి తెలీదు. అలాంటప్పుడు వారు ఇతరులకు ఎలా సహాయం చేయగలరు?

**“వారు గర్వం ప్రదర్శిస్తున్నారు”** అంటే దీని భావం వారు దేవునిపై గర్వం ప్రదర్శిస్తున్నారని కాదు. భూమ్యాకాశాల నిర్మాత ముందు గర్వం ప్రదర్శించే దుస్సాహసం ఎవరు చేయగలరు? అయితే వారు దైవసందేశహరుని ముందు గర్వం ప్రదర్శిస్తారు. దేవుని ఏకత్వపు (తౌహీద్) సందేశాన్ని అందజేయటానికి నడుం బిగించిన దైవదాసుడు ప్రాపంచికంగా సంబోధితుల (ఆహూతుల) దృష్టికి ఎల్లప్పుడూ చిన్నవాడుగానే కనిపిస్తాడు. ఎందుకంటే సంబోధితులు తమ కాలపు ఆచార సంప్రదాయాల వ్యవస్థలో గొప్ప స్థానాలు అలంకరించి ఉంటారు. కాని సత్యసందేశహరుడు “నూతన ధర్మానికి” ధ్వజవాహకుడై ఉన్నందున అతని వెనుక సాంస్కృతిక, చారిత్రక వైభవాలు ఉండవు. అందుకే అతను ఆహూతుల దృష్టికి ప్రాపంచికంగా తమకంటే అధముడుగా కనిపిస్తాడు. ఈ కారణంగా వారిలో అహంభావం బుసలు కొడుతుంది. సత్యసందేశహరుని మాటకు వారు విలువ ఇవ్వరు. అసలతన్ని పట్టించుకోరు.

అయితే అల్లాహ్‌కు జనుల లోగుట్టు గురించి బాగా తెలుసు. దాని ప్రకారమే ఆయన వారిపట్ల వ్యవహారం చేస్తాడు. వారి ప్రదర్శనా కార్యాలు దేనికీ పనికిరావు.

24. ‘మీ ప్రభువు అవతరింపజేసినది ఏమిటి?’ అని వారిని (సత్యతిరస్కారులను) అడిగితే, ‘పూర్వీకుల కట్టుకథలు’ అని వారంటారు. 25. ఈ విధంగా

وَإِذَا قِيلَ لَهُم مَّاذَا أَنزَلَ رَبُّكُمْ ۙ
قَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٢٤﴾ لِيَحْمِلُوا

పలికి వారు ప్రళయదినాన తమ బరువులను మోయటంతో పాటు, అజ్ఞానంతో తాము మార్గవిహీనుల్ని చేసిన వారి బరువులను కూడా మోయజూస్తున్నారు. గుర్తుంచుకోండి! వారు మోసే ఆ బరువు చాలా చెడ్డది.

أَوْزَارَهُمْ كَامِلَةً يَوْمَ الْقِيَامَةِ ۙ وَمِنْ
أَوْزَارِ الَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ
أَلَا سَاءَ مَا يَزِرُونَ ﴿٢٥﴾

---

మహాప్రవక్త ముహమ్మద్(సఅసం) మక్కాలో తాను దైవప్రవక్తనని ప్రకటించినప్పుడు క్రమక్రమంగా ఆ వార్త అరేబియాలోని ఇతర తెగల వరకూ చేరింది. మక్కా సర్దారులను కలిసినప్పుడు ఆ తెగలవారు అడిగేవారు– దైవప్రవక్తగా ప్రకటించుకున్న ఆ వ్యక్తి గురించి మీ అభిప్రాయం ఏమిటి? అని. సమాధానంగా మక్కా సర్దారులు చెప్పే మాటలు ఆయన (స) వ్యక్తిత్వం గురించి, ఆయన సందేశం గురించి ప్రజలను సందేహంలో పడవేసేవి (అత్తఫ్సీరుల్ మజ్హరీ).

విషయాన్ని వికృతమైన పదజాలంతో చెప్పటం ఒక పద్ధతి. ఉదాహరణకు: ఖుర్ఆన్‌లో వచ్చిన ప్రవక్తల ప్రస్తావనకు సంబంధించి "వెనుకటి ప్రవక్తల చరిత్ర" అని కూడా చెప్పవచ్చు. కాని వారు దీనికి "పూర్వీకుల కట్టుకథలు" అని నామకరణం చేశారు.

సత్య సందేశం నుండి జనులను ఈ విధంగా విముఖుల్ని చేయటం లేదా దానిని సందేహాస్పదంగా మార్చటం దేవుని దృష్టిలో నీచమయిన నేరం. ఇలాంటి వారికి ప్రళయ దినాన రెట్టింపు శిక్ష ఉంటుంది. ఎందుకంటే వారు స్వయంగా మార్గవిహీనులైనది గాకుండా ఇతరులను కూడా అపమార్గం పట్టించారు.

26. వారికి పూర్వం గతించిన వారు కూడా పలు కుట్రలు పన్నారు. అయితే దేవుడు వారి కుట్రల కట్టడాలను పునాదులతో సహా పెళ్ళగించాడు. వాటి కప్పులు పై నుంచి కూలి వారి నెత్తి మీదనే పడ్డాయి. వారు ఊహించ శక్యం కాని వైపు నుండి శిక్ష వారిపై వచ్చి పడింది. 27. మరి ప్రళయదినాన కూడా దేవుడు వారిని పరాభవానికి లోను చేస్తాడు. ఇలా అడుగుతాడు :

قَدْ مَكَرَ الَّذِينَ مِن قَبْلِهِمْ فَأَتَى اللَّهُ
بُنْيَانَهُم مِّنَ الْقَوَاعِدِ فَخَرَّ عَلَيْهِمُ
السَّقْفُ مِن فَوْقِهِمْ وَأَتَاهُمُ الْعَذَابُ
مِنْ حَيْثُ لَا يَشْعُرُونَ ﴿٢٦﴾ ثُمَّ يَوْمَ
الْقِيَامَةِ يُخْزِيهِمْ وَيَقُولُ أَيْنَ

شُرَكَآءِيَ الَّذِيْنَ كُنْتُمْ تُشَآقُّوْنَ
فِيْهِمْ ۚ قَالَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اِنَّ
الْخِزْيَ الْيَوْمَ وَالسُّوْٓءَ عَلَى
الْكٰفِرِيْنَ ﴿۲۷﴾

'మీరు నిలబెట్టుకున్న నా భాగస్వాములు ఎక్కడున్నారు? వారి కోసం మీరు దెబ్బ లాడేవారు కదా!' అప్పుడు జ్ఞానమొసగ బడిన వారిలా అంటారు: 'ఈ రోజు సత్య తిరస్కారులకు పరాభవం, యాతన తప్పదు.'

---

అసత్యాల ఆధారంగా పెద్దరికం చెలాయించే వారికి, ఎప్పుడు, ఎక్కడ సత్య సందేశ ఉద్యమం ప్రబలినా వారి పెద్దరికానికి ప్రమాదం పొంచి ఉన్నట్లు అనిపిస్తుంది. వారు తమ పీఠాలను కాపాడుకోవటానికి సత్యసందేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతారు. దుష్ప్రచారం చేసి ప్రజలలో ఆ నూతన సందేశం పట్ల అనుమాన బీజాలను నాటుతారు. ఆ విధంగా ప్రజలు దానికి దూరమయ్యేలా చేయజూస్తారు.

అయితే సత్యసందేశానికి వ్యతిరేకంగా ఇలాంటి వారి కుయుక్తులు ఎన్నటికీ సఫలీకృతం కావు. సత్య వ్యతిరేకులు ఏ పునాదులను నమ్ముకుంటారో అవి ఎంతో బలహీనమైనవి. వాటి పై కప్పులు వారి మీదనే కూలి పడతాయి. ఒక్కోసారి ప్రకృతి వైపరీత్యం రూపంలో వచ్చిన భూకంపం వారి పునాదులను కుదిపివేసి, వారి కట్టడాలను కూల్చివేస్తుంది. ఒక్కోసారి వారు నమ్ముకున్న ప్రజలే వారిని వదిలేసి సత్యం పక్షాన చేర్తారు. ఆ విధంగా వారు తమ సహాయకులను కోల్పోయి సత్యం ముందు బేషరతుగా లొంగిపోవటం వినా మార్గాంతరం లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిణామం ప్రళయానికి ముందు ఆఖరి స్వరూపంగా ముందుకు వస్తుంది. అప్పుడు సత్య తిరస్కారులు తమ శాశ్వతమయిన పరాభవాన్ని చూసు కుంటారు. కాని ఏమీ చేయలేరు.

الَّذِيْنَ تَتَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيْٓ
اَنْفُسِهِمْ ۖ فَاَلْقَوُا السَّلَمَ مَا كُنَّا نَعْمَلُ
مِنْ سُوْٓءٍ ۚ بَلٰٓى اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿۲۸﴾ فَادْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ
خٰلِدِيْنَ فِيْهَا ۖ فَلَبِئْسَ مَثْوَى
الْمُتَكَبِّرِيْنَ ﴿۲۹﴾

28. వారు (తిరస్కారులు) తమ ఆత్మలకు అన్యాయం చేసుకుని ఉన్న స్థితిలో దైవ దూతలు వారి ఆత్మలను వశపరచు కుంటున్నప్పుడు, వారు పూర్తిగా ఆత్మ సమర్పణ చేసుకుని, 'మేము ఏ తప్పూ చేయలేద'ని అంటారు. 'చేయకపోవట మేమిటి? మీరు చేసినదంతా దైవానికి ఎరుకే. 29. ఇక నరక ద్వారాలలో ప్రవే శించండి. సదా అందులోనే ఉండండి.' గర్విష్టులకు లభించిన నివాస స్థానం ఎంత చెడ్డది!

గర్వం అన్నిటికన్నా పెద్ద అపరాధం. దేవుడు మనిషి వల్ల జరిగిన ఏ తప్పునయినా (తలచుకుంటే) క్షమించగలడు గాని గర్వాహంకారాన్ని క్షమించడు.

గర్వం రెండు రూపాల్లో ప్రదర్శించబడుతుంది. ఒక గర్వాహంకారం జన సామాన్యం మధ్యన ప్రదర్శితమవుతుంది. ఒక వ్యక్తి బలం, డబ్బు, సాధన సంపత్తులలో తనను ఇతరులకన్నా అధికంగా భావించి, ఈ కారణంగా ఇతరులపై గర్వం ప్రదర్శిస్తాడు.

రెండవది : సత్యసందేశహరుని పట్ల ప్రదర్శించబడే గర్వం. ఇది మరింత చెడ్డది. దేవుని దాసుడొకడు దేవుని సత్యసందేశంతో నిలబడినప్పుడు, ధర్మం ప్రాతిపదికపై కల్లబొల్లి కబుర్లు చెప్పి పబ్బం గడుపుకునేవారు తమకు పొంచిఉన్న ప్రమాదాన్ని పసిగట్టి నలువైపుల నుండీ అతనిపై విరుచుకుపడతారు. తమ గర్వాహంకారంతో సత్యసందేశహరుణ్ణి అనరాని మాటలంటారు. అతన్ని నలుగురిలో నవ్వులపాల్జేసేందుకు విఫలయత్నాలు చేస్తారు.

ఏ మనిషి అయినా మరొకరిపై గర్వాహంకారం ఎందుకు ప్రదర్శిస్తాడంటే, ఎదుటివారు తనకేమీ హాని కలిగించలేరన్న ధీమా అతనిలో ఉంటుంది. కాని మృత్యుదూతలు రాగానే అతను నిస్సహాయుడై పోతాడు. ఈ వ్యవహారం మానవ వ్యవహారం కాదని, ఇది దైవానికి సంబంధించిన వ్యవహారమని అప్పుడు అతనికి తెలిసి వస్తుంది. ఒక మనిషి మరో మనిషికి ప్రతిగా బలవంతుడేమోగాని దేవుని ముందు అతనెంత? అతని జోరెంత? దైవదూతలు మనిషిని తమ అదుపులో తీసుకోవటానికి వచ్చినప్పుడు ప్రతి మనిషీ ఆయుధాలు పడవేసి బేషరతుగా లొంగిపోతాడు. కాని దేవుని సిసలయిన దాసుడు అప్పటి వరకూ వేచి ఉండడు. ఆ స్థితి రాకముందే అతను దైవసమక్షంలో ఆత్మసమర్పణ చేసుకుంటాడు.

30. భయభక్తులు కల వారినుద్దేశించి, 'మీ ప్రభువు ఏం అవతరింప జేశాడు?' అని అడిగినపుడు, 'మేలైన దానిని' అని వారన్నారు. ఎవరయితే మంచి చేశారో వారికి ఈ లోకంలో మంచి జరుగుతుంది. పరలోక నిలయం మరింత శ్రేష్ఠమైనది. భక్తిపరులకు లభించే ఈ నిలయం ఎంత చక్కనిది!
31. కలకాలం ఉండటానికి వారు ప్రవేశించే స్వర్గవనాల క్రింద కాలువలు

وَقِيلَ لِلَّذِينَ اتَّقَوْا مَاذَا أَنزَلَ
رَبُّكُمْ ۚ قَالُوا خَيْرًا ۗ لِّلَّذِينَ أَحْسَنُوا
فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ۚ وَلَدَارُ
الْآخِرَةِ خَيْرٌ ۚ وَلَنِعْمَ دَارُ الْمُتَّقِينَ ﴿٣٠﴾
جَنَّاتُ عَدْنٍ يَدْخُلُونَهَا تَجْرِي مِن

تَحْتِهَا الْاَنْهٰرُ لَهُمْ فِيْهَا مَا يَشَآءُوْنَ
كَذٰلِكَ يَجْزِي اللّٰهُ الْمُتَّقِيْنَ ﴿٣١﴾
الَّذِيْنَ تَتَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ طَيِّبِيْنَ
يَقُوْلُوْنَ سَلٰمٌ عَلَيْكُمُ ادْخُلُوا الْجَنَّةَ
بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٣٢﴾

ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారు కోరినదల్లా వారికి ప్రాప్తమవుతుంది. భక్తిపరులకు దేవుడిచ్చే ప్రతిఫలం ఇలాగే ఉంటుంది. 32. వారు పరిశుద్ధులుగా ఉన్న స్థితిలో దైవదూతలు వారి ఆత్మలను వశపరచుకుంటారు. దైవదూతలు ఇలా అంటారు : 'మీకు శాంతి కలుగుగాక! మీరు చేసుకున్న కర్మలకు బదులుగా స్వర్గంలో ప్రవేశించండి.'

---

అహంభావానికి లోనైన వారు దైవ విషయాలను విన్నప్పుడు వారి మెదడు వ్యతిరేక దిశలో ఆలోచిస్తుంది. తత్కారణంగా వారు ఆ విషయాల ద్వారా హితబోధ గ్రహించలేకపోతారు. కాని మనసులో దైవభీతి ఉన్న వ్యక్తి దైవ విషయాలను శ్రద్ధగా వింటాడు. అలాంటి వ్యక్తికి దైవవాక్కు జ్ఞానోదయం కలిగిస్తుంది. ఆ వాక్కులో అతనికి యదార్ధ సంకేతాలు సాక్షాత్కరిస్తాయి.

స్వర్గం యొక్క విశిష్ఠత ఏమిటంటే, అక్కడ మానవుడు కోరుకున్నదల్లా లభిస్తుంది. ఈ భాగ్యం ఎటువంటిదంటే ప్రపంచంలో ఇది మహా మహులకు, చక్రవర్తులకు కూడా లభించి ఉండదు. ప్రస్తుత ప్రపంచంలో మనిషి పరిమితుల కారణంగా, బాహ్య పరిస్థితుల దృష్ట్యా మనిషి కోరినదల్లా నెరవేరటం సంభవం కాదు. "స్వర్గంలో వారు కోరుకున్నదల్లా ప్రాప్తమవుతుంది." ఇది ఎంత చల్లనివార్త అంటే దానికోసం మనిషి ఎంతటి త్యాగం చేసినా తక్కువే.

هَلْ يَنْظُرُوْنَ اِلَّآ اَنْ تَاْتِيَهُمُ الْمَلٰٓئِكَةُ
اَوْ يَاْتِيَ اَمْرُ رَبِّكَ كَذٰلِكَ فَعَلَ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَ
لٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿٣٣﴾
فَاَصَابَهُمْ سَيِّاٰتُ مَا عَمِلُوْا وَحَاقَ بِهِمْ
مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٣٤﴾ ع

33. ఏమిటి, తమ వద్దకు దైవదూతలు వస్తారనో లేదా నీ ప్రభువు ఉత్తర్వు రావాలనో వారు ఎదురు చూస్తున్నారా? వీరి పూర్వీకులు కూడా ఇలాగే చేశారు. దేవుడు వారికెలాంటి అన్యాయం చేయ లేదు. వారు తమకు తామే అన్యాయం చేసుకునేవారు. 34. వారి దురాగతాలకు గాను వారికి తగిన శాస్తి జరిగింది. వారు ఎగతాళి చేస్తూ వచ్చినదే వారిని కబళించింది.

దైవవాక్కు మొదట్లో మనిషి ముందు ఆధారాలు, నిదర్శనాల ద్వారా విశదీకరించబడుతుంది. ఇది సందేశ పరిచయ దశ. అతను గనక నిదర్శనాల విషయాన్ని విశ్వసించకపోతే మరణం రూపంలోనో, ప్రళయం రూపంలోనో ఆ సత్యం మనిషి ముందు విప్పబడే సమయం వస్తుంది.

నిదర్శనాల ద్వారా విశదీకరించబడిన దైవవాక్కును నిర్లక్ష్యం చేసినవాడు, దేవుని ముందు, దైవదూతల ముందు నిలబడే రెండవ దశ కొరకు ఎదురు చూస్తున్నా డన్నమాట! అప్పుడు మనిషి అత్యంత అవమానకరమయిన స్థితిలో ఆ సత్యాన్ని అంగీకరిస్తాడు. ఒకప్పుడు అతనికి మర్యాదపూర్వకంగా అంగీకరించే అవకాశం కల్పించబడింది. కాని అతనా అవకాశాన్ని కాలదన్నాడు.

وَقَالَ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ اللَّهُ مَا
عَبَدْنَا مِن دُونِهِ مِن شَيْءٍ نَّحْنُ وَلَا
آبَاؤُنَا وَلَا حَرَّمْنَا مِن دُونِهِ مِن
شَيْءٍ ۚ كَذَٰلِكَ فَعَلَ الَّذِينَ مِن
قَبْلِهِمْ ۚ فَهَلْ عَلَى الرُّسُلِ إِلَّا الْبَلَاغُ
الْمُبِينُ ﴿٣٥﴾

35. షిర్కుకు ఒడిగట్టిన వారు ఇలా అంటారు : 'దేవుడే గనక కోరుకుని ఉంటే మేముగానీ, మా తాతముత్తాతలుగానీ ఆయన్ని తప్ప దేనినీ పూజించేవారం కాము. ఆయన (ఆజ్ఞ)ను కాదని మేము దేనినీ నిషిద్ధం (హరామ్)గా పరిగణించే వారం కాము. వీరి పూర్వీకుల నిర్వాకం కూడా ఇలాగే ఉండేది. ప్రవక్తల బాధ్య తల్లా విషయాన్ని సుస్పష్టంగా చేర వేయటం తప్ప మరొకటి కాదు.

---

అజాగ్రత్తకు లోనైన మనిషి సత్యం పట్ల తాను చూపిన విముఖతను సమర్థించుకోవటానికి సవాలక్ష సాకులు చెబుతాడు. వాటిలో ఒకటి : 'ప్రపంచంలో ప్రతిదీ దైవేచ్ఛతో జరుగుతున్నప్పుడు ప్రస్తుతం మేము చేసే ఆచరణ కూడా దైవేచ్ఛతోనేనని అనుకోండి.' ఆయన ఇచ్ఛ లేకుంటే మేమిలా చేసేవారమే కాదు. దైవానికి ఇష్టముండబట్టే మేమీ విధంగా ఆచరిస్తూ ఉన్నాం. లేకపోతే ఎందుకు ఆచరించేవారం? ఆయనకు ఇష్టంలేని పని గనక మేము చేస్తే వెంటనే ఆయన మమ్మల్ని ఆపాలి కదా!అన్నది.

సత్యాసత్యాల విషయంలో చిత్తశుద్ధి లేనప్పుడే మనిషి ఇలాంటి తలతిక్క మాటలంటాడు. అతనే గనక ఈ విషయంలో చిత్తశుద్ధిగల వాడైతే, పరీక్షించే ఉద్దేశంతోనే తనకీ 'విడుపు' ఇవ్వబడిందన్న విషయం అతనికి అర్థమై ఉండేది.

36. నిజానికి మేము ప్రతి సముదాయం లోనూ ఒక ప్రవక్తను పంపాము. 'దైవ దాస్యమే చేయండి. తాగూత్‌కు దూరంగా ఉండండి' (అని ప్రవక్త ద్వారా ప్రకటన చేయించాము). తరువాత వారిలో కొందరికి దేవుడు సన్మార్గం చూపగా, మరి కొందరు మార్గభ్రష్టులని తేలింది. కనుక భువిలో సంచరించి, సత్యాన్ని త్రోసిపుచ్చిన వారి పర్యవసానం ఏమయిందో గమనించండి! 37. (ప్రవక్తా!) ఒకవేళ వారికి మార్గదర్శకత్వం లభించాలని నీవు తీవ్రంగా కాంక్షించినా, దేవుడు మాత్రం తాను అపమార్గం పట్టించిన వానికి మార్గదర్శకత్వం వహించడు. వారికి తోడ్పడేవారు కూడా ఎవ్వరూ ఉండరు.

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولًا أَنِ
اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ ۖ
فَمِنْهُمْ مَنْ هَدَى اللَّهُ وَمِنْهُمْ مَنْ حَقَّتْ
عَلَيْهِ الضَّلَالَةُ ۚ فَسِيرُوا فِي الْأَرْضِ
فَانْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿٣٦﴾
إِنْ تَحْرِصْ عَلَىٰ هُدَاهُمْ فَإِنَّ اللَّهَ لَا
يَهْدِي مَنْ يُضِلُّ ۖ وَمَا لَهُمْ مِنْ
نَاصِرِينَ ﴿٣٧﴾

---

దాస్యం ఒక్కడైన దేవుని హక్కు అని చాటి చెప్పటమే దైవప్రవక్తలందరి సందేశం. షైతాన్ ఆ దాస్యం నుండి మనిషిని మళ్ళించటానికి ప్రయత్నిస్తాడు. అందుకే మనిషి షైతానీ ప్రేరణల నుండి తనను కాపాడుకోవాలి. లేకపోతే వాడు మనిషిని మిథ్యా దేవుళ్ళ దాస్య బంధనాలలో ఇరికిస్తాడు.

సన్మార్గం సుస్పష్టమే. అయితే దానిని అవలంబించటం లేదా అవలంబించక పోవటమనేది మనిషి చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది. సన్మార్గం గురించి చిత్తశుద్ధితో ఆలోచించిన వ్యక్తికి సత్యాన్ని పొందటంలో ఆలస్యం జరగదు. చిత్తశుద్ధిలేనివాడు చిన్నచిన్న విషయాలపై కూడా సందేహించి ముందుకు పోలేకపోతాడు. అలాంటి వ్యక్తి ఎన్నటికీ సత్యం పొందలేడు.

38. వీరు దేవుని మీద ఒట్టేసి చెబుతుంటారు – చాలా గట్టిగా ప్రమాణం చేసి, 'చనిపోయిన వానిని దేవుడు తిరిగి లేపడు' అని అంటుంటారు. ఎందుకు లేపడు? దేవుడు ఈ వాగ్దానాన్ని నెర

وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ ۙ لَا
يَبْعَثُ اللَّهُ مَنْ يَمُوتُ ۚ بَلَىٰ وَعْدًا عَلَيْهِ
حَقًّا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٨﴾

لِيُبَيِّنَ لَهُمُ الَّذِي يَخْتَلِفُونَ فِيهِ وَ
لِيَعْلَمَ الَّذِينَ كَفَرُوا أَنَّهُمْ كَانُوا
كَاذِبِينَ ﴿٣٩﴾ إِنَّمَا قَوْلُنَا لِشَيْءٍ إِذَا
أَرَدْنَاهُ أَنْ نَقُولَ لَهُ كُنْ فَيَكُونُ ﴿٤٠﴾ ع

వేర్పటం తన కొరకు అవశ్యం చేసుకున్నాడు. కాని చాలా మంది తెలుసుకోరు. 39 – వారు విభేదంలో పడి ఉన్న విషయాన్ని వారి ముందే విప్పటానికి, తాము అబద్ధీకులం అన్న సంగతి తిరస్కారులకు తెలిసిరావటానికి (ఈ పునరుత్థానం అనివార్యం). 40. మేము దేనినయినా చేయ సంకల్పించుకున్నప్పుడు, దానిని 'అయిపో' అనంటాము. అది అయిపోతుంది.

---

ప్రస్తుత ప్రపంచం తీరే వేరు. ఇక్కడ సత్యసత్యాలు రెండూ ఉంటాయి. చిత్తశుద్ధిలేని మనిషి ఇక్కడ సత్యాన్ని ఖండించటానికి కావలసిన మాటల్ని ఎలాగయినా వెతుక్కుంటాడు. తిరుగులేని విషయాన్ని కూడా సందేహాస్పదంగా మార్చటానికి ఏదో ఒక వంక పెడతాడు.

ఇది విశ్వస్వభావానికే విరుద్ధమైనది. భౌతిక శాస్త్రాలలో మనిషి నిర్దిష్టమైన ఫలితాల వరకు చేరే అవకాశం ఉంటుంది. అలాగే మానవ వ్యవహారాలలో కూడా ఖచ్చితమైన వాస్తవాలు తేటతెల్లమయ్యే రోజు రావాలి. ప్రళయ దినాన ఇది జరిగి తీరుతుంది. షాహ్ అబ్దుల్ ఖాదిర్ దహెల్వీ గారు ఇలా అభిప్రాయపడ్డారు : "ఈ ప్రపంచంలో ఎన్నో విషయాలపై సందేహానికి ఆస్కారం కలిగింది. ఒకడు అల్లాహ్‌ను విశ్వసిస్తే మరొకడు తిరస్కారిగా మిగిలిపోయాడు. కాబట్టి ఈ వివాదాలపై విచారణ జరిగే, సత్యాసత్యాలు వేరయ్యే, విధేయులు– అవిధేయులు తమ కర్మల ఫలితాన్ని అనుభవించే మరో ప్రపంచం నెలకొనటం అనివార్యం."

وَالَّذِينَ هَاجَرُوا فِي اللَّهِ مِنْ بَعْدِ مَا
ظُلِمُوا لَنُبَوِّئَنَّهُمْ فِي الدُّنْيَا حَسَنَةً ۖ وَ
لَأَجْرُ الْآخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا
يَعْلَمُونَ ﴿٤١﴾ الَّذِينَ صَبَرُوا وَعَلَىٰ
رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٤٢﴾

41. ఎవరయితే దౌర్జన్యాలను సహించిన తరువాత దైవమార్గంలో తమ స్వస్థలాలను విడిచిపోయారో (హిజ్రత్ చేశారో) మేము వారికి ప్రపంచంలోనే తప్పక మంచి నివాస స్థలాలను ఇస్తాము. పరలోకంలో వారికి ప్రాప్తించే ప్రతిఫలం మరింత గొప్పది. ఈ విషయాన్ని వారు తెలుసుకుంటే ఎంత బాగుండేది!

42. వారు (ఆ త్యాగ ధనులు) నిగ్రహం పాటించేవారు, అన్నింటికీ తమ ప్రభువు పైనే భారం మోపేవారు.

---

చాలా మంది ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు ఈ ఆయతు అబిసీనియాకు వలస వెళ్ళిన 80 మంది సహాబా నేపథ్యంలో అవతరించిందని అభిప్రాయపడ్డారు. మక్కాలోని ఖురైషుల వేధింపులకు, అత్యాచారాలకు తాళలేక వారు తమ స్వస్థలం విడిచిపెట్టారు. ఈ సంఘటన మదీనా హిజ్రత్ (వలస)కు పూర్వం జరిగింది.

సత్యం విషయంలో ఎల్లప్పుడూ రెండు వర్గాలుంటాయి. ఒక వర్గం వారు సత్యాన్ని అవలంబించినప్పటికీ, దానికోసం తమకు లభించిన వస్తువులను త్యాగం చేయటానికి సిద్ధమవరు. మరో వర్గం వారు సత్యాన్నే తమ సర్వస్వంగా నమ్ముతారు. దానికోసం ఎన్ని బాధలైనా భరించటానికి సిద్ధంగా ఉంటారు. వారు సత్యాన్నే అత్యంత ముఖ్యమైన విషయంగా పరిగణిస్తారు. వారు ఏ ఇతర వస్తువునయినా వదలుకోవటానికి సిద్ధమవుతారుగాని సత్యాన్ని మాత్రం వదులుకోరు.

అలాంటప్పుడు ఈ రెండు వర్గాలవారి పర్యవసానం ఒకే విధంగా ఉండదు కదా! తమ జీవితంలో సత్యానికి అగ్రస్థానం ఇచ్చినవారు దేవుని శాశ్వత వరాలకు పాత్రులుగా నిలుస్తారు. సత్యాన్ని ఉపేక్షించిన వారిని దేవుడు కూడా ఉపేక్షిస్తాడు. వారు దైవసన్నిధిలో ఏ విధమైన గౌరవానికీ నోచుకోరు.

43. (ప్రవక్తా!) మేము నీకు పూర్వం కూడా మనుషులనే ప్రవక్తలుగా చేసి పంపాము. వారి వద్దకు మేము సందేశాన్ని (వహీని) పంపేవారము. ఒకవేళ మీకు తెలీకపోతే జ్ఞాపిక (గ్రంథం) కలిగి ఉన్న వారిని అడిగి తెలుసుకోండి. 44. మేము వారిని (ఆ ప్రవక్తలను) స్పష్టమయిన నిదర్శనాలతో, గ్రంథాలతో సహా పంపాము. అలాగే మేము నీపైన కూడా జ్ఞాపిక (ఖుర్ఆన్)ను అవతరింపజేశాము –మేము మానవుల కోసం పంపిన దానిని నీవు వారికి విపులీకరించటానికి, తద్వారా వారు ఆలోచించటానికి.

وَمَا أَرْسَلْنَا مِن قَبْلِكَ إِلَّا رِجَالًا
نُّوحِي إِلَيْهِمْ فَاسْأَلُوا أَهْلَ الذِّكْرِ إِن
كُنتُمْ لَا تَعْلَمُونَ ﴿٤٣﴾ بِالْبَيِّنَاتِ وَالزُّبُرِ
وَأَنزَلْنَا إِلَيْكَ الذِّكْرَ لِتُبَيِّنَ لِلنَّاسِ
مَا نُزِّلَ إِلَيْهِمْ وَلَعَلَّهُمْ يَتَفَكَّرُونَ ﴿٤٤﴾

ఇంతకీ గ్రంథం కల వారిని అడిగి తెలుసుకోవలసిన విషయం ఏది సత్యం? ఏది అసత్యం? అనేది కాదు. వెనుకటికి వచ్చిన ప్రవక్తలు మానవ మాత్రులా? లేక మానవేతరులా? అనేదే. అంతిమ దైవప్రవక్త (సఅసం) మానవ మాత్రుడు కావటం మక్కా వారిని ఆశ్చర్యానికి, అనుమానానికి గురిచేసింది. ఈ విషయంలో మీకు అనుమానం ఉంటే గ్రంధవహులను (యూదులను) అడిగి తెలుసుకోండి, గతంలో వచ్చిన ప్రవక్తలు మానవులో లేక మానవేతరులో వారు మీకు చెబుతారన్నది ఈ సూక్తిలోని సారాంశం.

ప్రజలు మరచిపోయిన పాఠాలను 'జ్ఞాపకం' చేయటానికి దైవప్రవక్త వస్తాడు. ఈ జ్ఞాపకం ఆధారాల, నిదర్శనాల ద్వారా చేయబడుతుంది. ప్రవక్త స్వయంగా ఈ విషయంలో తనను నిజాయితీపరుడుగా నిరూపించుకోవలసిన అవసరం ఉంటుంది.

అయితే సత్యసందేశాన్ని ఎంత ఉన్నతస్థాయిలో, ఎంత పరిపూర్ణ రీతిలో పరిచయం చేసినప్పటికీ, దానిపట్ల శ్రద్ధ, ఆసక్తి ఉన్న వారే దాని ద్వారా లబ్ధి పొందగలుగుతారు. శ్రద్ధాసక్తులు లేనివారు ఎట్టి పరిస్థితిలోనూ సత్యసందేశం ద్వారా ప్రయోజనం పొందరు.

45. ఏమిటి, కుతంత్రాలు పన్నేవారు, దేవుడు తమను భూమిలో కూరుకు పోయేలా చేస్తాడేమోనని లేదా తాము ఊహించనయినాలేని చోటు నుండి తమపై శిక్ష వచ్చిపడుతుందేమోనని భయపడటం లేదా? 46. లేదా తాము తిరుగాడుతుండగా అకస్మాత్తుగా పట్టు కున్నా, వారు ఆయన్ని వివశుణ్ణి చేయ లేరు. 47.లేదా వారిని భయోత్పాతానికి లోనుచేసి పట్టుకున్నా వారేమీ చేసుకో లేరు. అయితే నీ ప్రభువు వాత్సల్యం కలవాడు, కనికరం కలవాడు.

أَفَأَمِنَ الَّذِينَ مَكَرُوا السَّيِّئَاتِ أَنْ يَخْسِفَ اللَّهُ بِهِمُ الْأَرْضَ أَوْ يَأْتِيَهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُونَ ﴿٤٥﴾ أَوْ يَأْخُذَهُمْ فِي تَقَلُّبِهِمْ فَمَا هُمْ بِمُعْجِزِينَ ﴿٤٦﴾ أَوْ يَأْخُذَهُمْ عَلَىٰ تَخَوُّفٍ فَإِنَّ رَبَّكُمْ لَرَءُوفٌ رَحِيمٌ ﴿٤٧﴾

---

ఈ సూక్తి మక్కాయుగంలోని చివరి కాలానికి సంబంధించినది. మక్కాలోని వ్యతిరేకులు మహాప్రవక్త (సఅసం)ను హత్య చేయటానికి కుట్రలు పన్నిన నేపథ్యంలో ఇది అవతరించింది. దైవప్రవక్త ఈ భూమిపై దేవుని ప్రతినిధి అయి ఉంటాడు. అలాంటి ప్రవక్తకు వ్యతిరేకంగా ఎవరయినా కుట్రలు పన్నారంటే దేవుని యెడల బొత్తిగా భయంలేని వారు మాత్రమే అలా చేస్తారు.

వాస్తవానికి మానవునిపై దేవుని పట్టు మహాగట్టిది. ఆయన తలచుకుంటే మనిషిని నేలలో అణగద్రొక్కగలడు. లేదా ఏ స్థావరాన్ని మానవుడు తన కొరకు సురక్షితం అనుకుంటున్నాడో అక్కడే అతనిపై శిక్ష విరుచుకుపడేలా చేయగలడు. లేదా దేవుడు ప్రజల కార్యకలాపాల మధ్యనే వారిని పట్టుకోగలడు. అప్పుడు వారు ఆయన పట్టునుండి తమను కాపాడుకోలేరు.

చెప్పవచ్చిందేమిటంటే, దేవుడు ఏ స్థితిలోనయినా మనిషిని పట్టుకోగలడు. ప్రజలు పట్టపగ్గాలు లేనట్లుగా స్వైరవిహారం చేసినా తమను పట్టుకోలేదు కదా! అని నిర్భయులు కారాదు సుమా! ఎందుకంటే అది దేవుని అశక్తత కానేకాదు, పరీక్షించే ఉద్దేశంతోనే ఆయన వారికి కొంత వ్యవధి ఇచ్చాడు.

48. ఏమిటి, దేవుడు ఏ వస్తువును సృష్టించినా వాటి నీడలు కుడి వైపునకు, ఎడమ వైపునకు వాలటాన్ని, అవి దైవానికి ప్రణమిల్లటాన్ని వారు గమనించటం లేదా? అవన్నీ ఆయన సన్నిధిలో తమ దీనావస్థను, అణకువను చాటుకుంటున్నాయి. 49. నిశ్చయంగా ఆకాశాలలో, భూమిలో సంచరించే జీవరాశులన్నీ నిజదైవానికే ప్రణమిల్లుతున్నాయి. దైవదూతలు కూడా (సాష్టాంగ పడుతున్నారు). వారు ఎంత మాత్రం గర్వాహంకారం ప్రదర్శించరు. 50. వారు తమపై నున్న ప్రభువు పట్ల భయభక్తులు కలిగి ఉంటారు. తమకు ఆజ్ఞాపించబడిన దానినే చేస్తారు.

أَوَلَمْ يَرَوْا إِلَىٰ مَا خَلَقَ اللَّهُ مِن شَيْءٍ
يَتَفَيَّأُ ظِلَالُهُ عَنِ الْيَمِينِ وَالشَّمَائِلِ
سُجَّدًا لِّلَّهِ وَهُمْ دَاخِرُونَ ﴿٤٨﴾ وَلِلَّهِ
يَسْجُدُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ
مِن دَابَّةٍ وَالْمَلَائِكَةُ وَهُمْ لَا
يَسْتَكْبِرُونَ ﴿٤٩﴾ يَخَافُونَ رَبَّهُم مِّن
فَوْقِهِمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ ﴿٥٠﴾ السجدة

---

మనిషి పరిస్థితి కడు విచిత్రం. తాను నివసించే పరిసరాలలో నలువైపులా విధేయతా పూర్వకమయిన పాఠం లభిస్తున్నప్పటికీ తాను మాత్రం అవిధేయుడుగా, తలబిరుసుగా ప్రవర్తిస్తాడు. ఉదాహరణకు : భౌతిక వస్తువుల, శరీరాల నీడలు.అవి ఎక్కడ నిలబడి ఉన్నా వాటి నీడ భూమిపై పడుతుంది. ఒక విధంగా అవి సాష్టాంగ ప్రణామం చేస్తున్నాయి. మానవుడు తన సృష్టికర్త ఎదుట ఎలా ప్రణమిల్లాలో నీడలు మనకు ఉపమానం రూపంలో చెబుతున్నాయి.

దైవదూతలు మనిషికి కానరాకపోయినప్పటికీ ఈ బ్రహ్మాండమైన విశ్వవ్యవస్థ అత్యంత పటిష్టవంతంగా నడుస్తుందంటే, దానిని నడపటంలో దేవునిచే నియమించ బడిన ఈ కార్యకర్తలు ఎంతటి శక్తిమంతులో తెలుస్తోంది. ఈ దైవదూతలు శక్తిమంతులై ఉండి కూడా దైవాజ్ఞలను కడు వినమ్రతతో పాలిస్తున్నారు. అన్యథా ఈ విశ్వవ్యవస్థ ఇంత పకడ్బందీగా, సమతూకంగా నడవజాలదు.

ఇలాంటి పరిస్థితిలో మానవుడు చేయాల్సిందేమిటి? అతడు బేషరతుగా దేవుని ముందు ఆత్మసమర్పణ చేసుకోవాలి. అతను సంపూర్ణంగా దైవవిధేయతను పాటించాలి.

51. దేవుడిలా సెలవిచ్చాడు : 'ఇద్దరు ఆరాధ్య దైవాలను చేసుకోకండి. ఆరాధ్య దైవం ఒక్కడే. కనుక మీరు నాకే భయ పడండి.' 52. భూమ్యాకాశాలలో ఉన్న దంతా ఆయనదే. సర్వదా ఆయన ఆజ్ఞా పాలనే జరుగుతుంది. మరయితే మీరు ఆ నిజదైవాన్ని కాదని వేరెవరికో భయ పడతారా?

وَقَالَ اللّٰهُ لَا تَتَّخِذُوْٓا اِلٰهَيْنِ اثْنَيْنِ ۚ
اِنَّمَا هُوَ اِلٰهٌ وَّاحِدٌ ۚ فَاِيَّايَ
فَارْهَبُوْنِ ﴿٥١﴾ وَلَهٗ مَا فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ وَلَهُ الدِّيْنُ وَاصِبًا ۗ اَفَغَيْرَ
اللّٰهِ تَتَّقُوْنَ ﴿٥٢﴾

---

ఒక్కడైన దైవాన్ని కాదని మరొకరిని ఆరాధ్యునిగా చేసుకోరాదని, ఈ విశ్వాన్ని సృష్టించిన దేవుడు మాత్రమే పూజనీయుడని, మనిషి ఆయనకు మాత్రమే భయపడాలని, ఆయన విధేయతకే కట్టుబడి ఉండాలనే విషయాన్ని దేవుడు తన ప్రవక్తల ద్వారా మనిషికి ఎరుక పరిచాడు.

మనిషికి ఈ 'వాస్తవ జ్ఞానం' కలిగినప్పుడు అవశ్యంగా అతనిలో భయభక్తులు జనించాలి. అతని జీవితంలో విప్లవాత్మకమైన మార్పు రావాలి.

భూమ్యాకాశాలలో దేవుని విధేయతే శాశ్వతమైన విధేయత. ఇక్కడి ప్రతి వస్తువూ దైవ శాసనాలకు, దైవ నియమాలకు కట్టుబడి ఉంది. ఇలాంటి జగతిలో వేరొకరిని పూజించటం, వేరొకరిని నమ్ముకోవటం నిరర్థకం. ఇలాంటి షిర్క్ని (భాగస్వామ్యాన్ని) ఈ విశ్వం నిర్ద్వంద్వంగా త్రోసిపుచ్చుతుంది.

53. మీ దగ్గర ఏ అనుగ్రహ భాగ్య మున్నా అది దేవుని తరఫు నుండి లభిం చినదే. మరి మీకు ఏ కష్టం కలిగినా మీరు ఆయనకే విన్నపాలు చేసు

وَمَا بِكُمْ مِّنْ نِّعْمَةٍ فَمِنَ اللّٰهِ ثُمَّ اِذَا
مَسَّكُمُ الضُّرُّ فَاِلَيْهِ تَجْئَرُوْنَ ﴿٥٣﴾ ثُمَّ اِذَا

كَشَفَ الضُّرَّ عَنكُمْ إِذَا فَرِيقٌ مِّنكُم
بِرَبِّهِمْ يُشْرِكُونَ ﴿٥٤﴾ لِيَكْفُرُوا بِمَا
آتَيْنَاهُمْ ۚ فَتَمَتَّعُوا ۖ فَسَوْفَ
تَعْلَمُونَ ﴿٥٥﴾ وَيَجْعَلُونَ لِمَا لَا يَعْلَمُونَ
نَصِيبًا مِّمَّا رَزَقْنَاهُمْ ۗ تَاللَّهِ لَتُسْأَلُنَّ
عَمَّا كُنتُمْ تَفْتَرُونَ ﴿٥٦﴾

కుంటారు. 54. తరువాత ఆయన ఆ కష్టాన్ని మీ నుండి తొలగించినపుడు, మీలోని ఒక వర్గం వారు తమ ప్రభువుకు సాటి కల్పించటం మొదలెడతారు. 55. ఆ విధంగా వారు మేము ప్రసాదించిన వరాల పట్ల కృతఘ్నులవుతారు. సరే, కొన్నాళ్ళపాటు మజాలు జుర్రుకోండి. అతిత్వరలో మీరే తెలుసుకుంటారు. 56. ఇంకా, వారు మేము ప్రసాదించిన వస్తువులలో నుండి ఒక భాగాన్ని తమకే మాత్రం తెలియని వారికి (బూటకపు దైవాలకు) కేటాయిస్తున్నారు. దైవసాక్షి! మీరు కల్పిస్తున్న అసత్యంపై మిమ్మల్ని తప్పకుండా ప్రశ్నించటం జరుగుతుంది.

---

యావత్తు చరిత్ర చాటి చెప్పేదేమిటంటే మనిషి ఆపదలో చిక్కుకుపోయినప్పుడు, తనకు ఏ దిక్కూ కానని పరిస్థితి ఏర్పడినప్పుడు దైవనామ స్మరణ చేస్తాడు, దీనాతి దీనంగా ఆయన్ని వేడుకుంటాడు. నాస్తికుడు, బహుదైవారాధకుడు, సత్య తిరస్కారి– అందరూ ఈ పని చేస్తారు. ఈ అనుభవం ద్వారా విదితమయ్యే దేమిటంటే దైవభావన మానవ నైజంలో అంతర్లీనమై ఉంది.

అయితే ఈ మనిషి అలసత్వం గురించి ఏమని చెప్పేది!? గండం నుండి గట్టెక్కగానే అతను తన కాల్పనిక దేవుళ్ళ స్మరణలో లీనమైపోతాడు. తనకు లభించిన అనుగ్రహ భాగ్యాలను నిజదైవానికి బదులు బూటకపు దేవుళ్ళ వైపు మరల్చుతాడు. అంతకు ముందు (ఆపద సమయంలో) మానవ నైజం గుర్తు చేసిన యదార్థాన్ని అతను మరచిపోతాడు.

కాల్పనిక (బూటకపు) దేవుళ్ళ ఆరాధనా విశ్వాసానికి ప్రజాబాహుళ్యంలో ప్రాచుర్యం ఇవ్వటానికి షైతాన్ రకరకాల దురాచారాలను ప్రజల్లో ప్రవేశపెట్టాడు– వాటిలో ఒకటి; తమ ఆదాయంలో నుండి కాల్పనిక దేవుళ్ళ వాటాను తీయటం. ఈ రకమయిన ఆచారాలు దేవుని ప్రపంచంలో ఒక అపనింద వంటివి. దైవేతరునికి కృతజ్ఞత తెలుపడం వంటిది.

57. వారు దేవుని కొరకు కూతుళ్ళను ఆపాదిస్తున్నారు. దీని నుండి ఆయన పరమ పవిత్రుడు. కాని వారు తమ కోసం మాత్రం తమ మనసు మెచ్చిన దానిని ప్రతిపాదించుకుంటున్నారు. 58. వారిలో ఎవరికయినా ఆడపిల్ల పుట్టిందన్న శుభవార్తను వినిపిస్తే, అతని ముఖం నల్లగా మారిపోతుంది. దానిని జీర్ణించుకోలేక లోలోపలే కుమిలి పోతుంటాడు. 59. తనకు ఇవ్వబడిన శుభవార్తను నామోషీగా భావించి, జనుల నుండి తప్పించుకు తిరుగుతుంటాడు. ఈ అవమానాన్ని భరిస్తూ ఆమెను ఉండనివ్వాలా లేక మట్టిలో పూడ్చిపెట్టాలా? అని సతమతమవుతుంటాడు. వారు గైకొంటున్న ఈ నిర్ణయం ఎంత నీచమయినది!? 60. పరలోకాన్ని నమ్మని వారికి ఇది బహు చెడ్డ ఉపమానం. దేవుని కొరకైతే అత్యున్నతమయిన ఉపమానాలున్నాయి. ఆయన మహాశక్తిమంతుడు, వివేకవంతుడు.

وَيَجْعَلُونَ لِلّٰهِ الْبَنٰتِ سُبْحٰنَهٗ ۙ وَلَهُمْ
مَّا يَشْتَهُوْنَ ﴿٥٧﴾ وَاِذَا بُشِّرَ اَحَدُهُمْ
بِالْاُنْثٰى ظَلَّ وَجْهُهٗ مُسْوَدًّا وَّهُوَ
كَظِيْمٌ ﴿٥٨﴾ يَتَوَارٰى مِنَ الْقَوْمِ مِنْ
سُوْٓءِ مَا بُشِّرَ بِهٖ ۭ اَيُمْسِكُهٗ عَلٰى هُوْنٍ
اَمْ يَدُسُّهٗ فِي التُّرَابِ ۭ اَلَا سَاۗءَ مَا
يَحْكُمُوْنَ ﴿٥٩﴾ لِلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِالْاٰخِرَةِ مَثَلُ السَّوْءِ ۚ وَلِلّٰهِ الْمَثَلُ
الْاَعْلٰى ۭ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٦٠﴾ ع

---

ఒక్కడైన దైవాన్ని కాదని మానవుడు కల్పించుకున్న ఆరాధ్య దైవాలలో దేవీదేవతలు కూడా ఉన్నారు. ఇక్కడ స్త్రీ దేవతల నమ్మకాన్ని నిరాధారమైందని నిరూపించటానికి ఒక సర్వసాధారణమయిన దృష్టాంతం ఇవ్వబడింది. పురుషునికన్నా స్త్రీ సహజంగానే బలహీనురాలు.అందుకే జనులు సాధారణంగా అబ్బాయి పుట్టాడంటే అమితంగా సంతోషిస్తారు. అమ్మాయి పుట్టిందని తెలిస్తే అంతగా సంతోషించరు. అలాంటప్పుడు దైవానికి ఆడపిల్లలను ఆపాదించటం న్యాయమా?

మానవుడు సంతానాన్ని ఎందుకు కోరుకుంటాడు? తన పిల్లల ద్వారా తన లోటును పూరించుకోవటానికే కదా! కాని దేవుడు ఈ రకమయిన బలహీనతలకు

అతీతుడు; ఉన్నతుడు. ఆయన ఔన్నత్యం తిరుగులేనిది. ఆయనలో లోటు అనేదే లేనప్పుడు, దానిని పూరించుకోవటానికి మగ సంతానమో, ఆడ సంతానమో చేసుకోవలసిన అవసరం ఆయనకు ఏముంటుంది? యదార్థమేమిటంటే; దేవుడు వెలితి కలవాడైతే ఆయన దేవుడే కాజాలడు. అన్ని రకాల లోపాలకు ఆయన అతీతుడు, పవిత్రుడు గనకనే ఆయన దేవుడయ్యాడు.

61.దేవుడే గనక జనుల అత్యాచారం పై తక్షణం నిలదీయటం మొదలెడితే ధరణిపై ఏ ప్రాణినీ వదలకపోవచ్చు. అయితే ఆయన ఒక నిర్ణీత సమయం వరకు జనులకు విడుపు ఇస్తుంటాడు. తరువాత వారి నిర్ణీత సమయం ఆసన్న మయినపుడు, వారు ఒక్క ఘడియకాలం కూడా అటూ ఇటూ కాలేరు.

وَلَوْ يُؤَاخِذُ اللّٰهُ النَّاسَ بِظُلْمِهِمْ مَّا
تَرَكَ عَلَيْهَا مِنْ دَآبَّةٍ وَّلٰكِنْ يُّؤَخِّرُهُمْ
إِلٰٓى أَجَلٍ مُّسَمًّى ۚ فَإِذَا جَآءَ أَجَلُهُمْ لَا
يَسْتَأْخِرُوْنَ سَاعَةً وَّلَا يَسْتَقْدِمُوْنَ ﴿٦١﴾

---

అన్యాయానికి ఒడిగట్టిన వానిని శిక్షించే ఒక పద్ధతి ఏమిటంటే; ఒక వ్యక్తి అన్యాయానికి ఒడిగట్టగానే అతనిని పట్టుకుని కఠినంగా దండించటం. కాని దైవవిధానం ఇది కాదు. దేవుడు గనక ఈ విధంగా చేసినట్లయితే భువిపై బ్రతికి బట్టకట్టే మనిషి ఉండకపోవచ్చు. దేవుడు ప్రతి వ్యక్తికి, ప్రతి జాతికి ఒక నిర్ణీత వ్యవధి ఇచ్చాడు. ఈ గడువు ముగిసే వరకు ఆయన మనిషికి అవకాశం ఇస్తూనే ఉంటాడు. ఈ లోగా అతను అంతరాత్మ ప్రబోధం ప్రకారం మారతాడేమోనని, హెచ్చరికలకు భయపడతాడేమోనని, తనను సంస్కరించుకుంటాడేమోనని ఆశించటం జరుగుతుంది. సంస్కరించుకోగానే ప్రజల వెనుకటి తప్పులు క్షమించబడతాయి. వారు కొత్త జీవితం మొదలెట్టిన వారవుతారు.

గడువు ముగియక ముందు నిలదీయరాదని దేవుడు ఎలా నిశ్చయించు కున్నాడో అలాగే గడువు ముగిసిన తరువాత వదలిపెట్టరాదని కూడా ఆయన నిశ్చయించుకున్నాడు. గడువు ముగిసిన మీదట ఎవరికీ మరింత అవకాశం యివ్వబడదు– వ్యక్తికి గానివ్వండి, జాతికి గానివ్వండి!

62. వారు తమ స్వయం కొరకు ఇష్ట పడని దానిని దేవుని కొరకు ప్రతి పాదిస్తారు. తమకు మంచి మాత్రమే జరుగుతుందని వారి నోళ్లు అబద్ధం చెబు

وَيَجْعَلُوْنَ لِلّٰهِ مَا يَكْرَهُوْنَ وَتَصِفُ
أَلْسِنَتُهُمُ الْكَذِبَ أَنَّ لَهُمُ الْحُسْنٰى ؕ لَا

జَرَمَ اَنَّ لَهُمُ النَّارَ وَاَنَّهُمْ مُّفْرَطُوْنَ ﴿٦٢﴾

తుంటాయి. వారికి నరకం తథ్యం అనటంలో సందేహానికి ఆస్కారమే లేదు. వారు అవశ్యంగా దానికి ఆహుతి అవుతారు.

---

మానవ మార్గవిహీనతకు అతి పెద్ద కారణం దేవుని దైవత్వాన్ని తక్కువగా అంచనా వేయటమే. దేవుణ్ణి అంచనా వేయటంలో మానవుల వల్ల జరిగిన ఈ పొరపాటే మూఢనమ్మకాలకు దారితీసింది. ఆఖరికి వారు తమ కోసం అల్పమైనదిగా భావించే వస్తువును కూడా (ఉదాహరణకు: ఆడ సంతానాన్ని కూడా) వారు దేవునికోసం ఖరారు చేస్తారు.

దైవాన్ని గురించి వారు చేసిన ఈ తక్కువ అంచనా వల్లనే వారు దైవాన్ని నమ్ముతున్నప్పటికీ కూడా దేవుని పట్ల బొత్తిగా భయం లేకుండా పోయింది. అత్యంత అల్పమైన వస్తువులను కూడా వారు దైవసామీప్యానికి చేర్చే సాధనంగా పరిగణించారు. ఒక సామాన్య మనిషిని కూడా సంతృప్త పరచలేని వస్తువును వారు దైవాన్ని సంతోషపెట్టే మహత్పూర్వకమైన వస్తువుగా నమ్మేశారు. ఈ రకమయిన చేష్ట వారి తప్పిదాన్ని మరింతగా పెంచుతుందే తప్ప సరిదిద్దదు. దేవుడు వారిని సుతరామూ క్షమించడు.

تَاللّٰهِ لَقَدْ اَرْسَلْنَآ اِلٰٓى اُمَمٍ مِّنْ قَبْلِكَ
فَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ فَهُوَ
وَلِيُّهُمُ الْيَوْمَ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٦٣﴾
وَمَآ اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ اِلَّا لِتُبَيِّنَ
لَهُمُ الَّذِى اخْتَلَفُوْا فِيْهِ ۙ وَهُدًى وَّ
رَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٦٤﴾

63. దేవుని తోడు! (ఓ ముహమ్మద్!) మేము నీకు పూర్వం కూడా అనేక జాతుల వైపు ప్రవక్తలను పంపి ఉన్నాము. మరైతే షైతాన్ వారి చేష్టలను వారికి అందమైనవిగా చిత్రీకరించాడు. అందుకే వాడే నేటికీ వారి సహవాసిగా ఉన్నాడు. వారికి వ్యధాభరితమయిన శిక్ష ఖాయం. 64. వారు విభేదించుకునే విషయాలలోని వాస్తవికతను నీవు వారికి విపులీకరించాలని మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము. అది విశ్వసించే జనులకు మార్గదర్శిని, కారుణ్య వాహిని.

---

దైవప్రవక్త సందేశం వ్యాపించినప్పుడు, దానిని వినేవారు అది తమ సాంప్రదాయిక మతంతో వ్యాఘాతం చెందుతుందని భయపడతారు. వారు సాంప్రదాయిక మతానికి దగ్గరగా ఉండటం వల్లనూ, దాంతో వారి ప్రయోజనాలెన్నో ముడిపడి ఉండటం వల్లనూ వారు దానిని అతుక్కుపోయి ఉండాలని భావిస్తారు. షైతాన్ కూడా వారి అభిప్రాయాన్ని సరైనదిగా చిత్రీకరిస్తాడు.

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను పంపి దేవుడు మానవతకు మహోపకారం చేశాడు. ప్రజలు తమ మత విభేదాల కీకారణ్యం నుండి బయటపడి దైవమార్గాన్ని తెలుసుకోవాలన్నదే దీని ప్రధానోద్దేశం. పరిస్థితుల ఈ స్వరూపం నేటికీ అలాగే ఉంది. ఒక వ్యక్తి దైవమార్గాన్వేషణలో ఉండి, అతను వివిధ మతాలను అధ్యయనం చేస్తే అతను అవశ్యంగా అయోమయంలో పడిపోతాడు. ఎందుకంటే నేడున్న మతాల ప్రబోధనల్లో పరస్పరం తీవ్రమైన విభేదం, వ్యాఘాతం ఉంది. అలాంటప్పుడు దేనిని సత్యంగా ఎంచాలో, దేనిని అసత్యంగా భావించాలో సత్యాన్వేష కునికి అర్ధమవదు.

ఇలాంటి పరిస్థితిలో అంతిమ దైవప్రవక్త (సఅసం) తీసుకు వచ్చిన ధర్మం (దీన్) దైవదాసుల పాలిట కారుణ్యం. ఎందుకంటే ఇతర మతధర్మాలకు ప్రతిగా ఆయన(స) అందజేసిన దీన్ సురక్షితమైనది, స్వచ్ఛమైనది. అది చారిత్రకంగా ప్రమాణ బద్ధమైనది. అందువల్ల ఆయన (స) మన మధ్య వదలి వెళ్ళిన ధర్మం నిజధర్మమని, దేవుడు తన దాసుల నుండి వాంఛించేది కూడా ఆ ధర్మావలంబనేనని గట్టిగా చెప్ప వచ్చు.

65. అల్లాహ్‌యే ఆకాశం నుండి నీటిని కురిపించాడు. తద్వారా భూమిని, అది మృతి చెందిన మీదట బ్రతికించాడు. నిశ్చయంగా ఇందులో వినగల వారికి సూచన ఉంది.

وَاللّٰهُ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَحْيَا بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ﴿٦٥﴾ ع ٨ ١٢

---

వర్షంలో, వృక్షకోటిలో గొప్పగుణపాఠం ఉంది. విభిన్న అంశాలు కలిసి పనిచేయటం వల్ల నీరు ఆవిరై పైకి వెళ్ళి మళ్లీ వర్షపు నీరు రూపంలో నేలపై కురుస్తుంది. ఈ వర్షమే ఆశ్చర్యకరమయిన రీతిలో భూమిని సస్యశ్యామలంగా మార్చివేస్తుంది.

ఈ సంఘటన ద్వారా లభించే ఒక పాఠం ఏమిటంటే ఈ విశ్వంలో నలువైపులా ఒకే దేవుని కార్యనిర్వహణ కొనసాగుతోంది. ఇక్కడ గనక అనేకమంది

దైవాల కార్యనిర్వహణ ఉంటే జగతిలోని వివిధ శక్తులు పరస్పరం సంఘీభావంతో పనిచేయలేవు. కనుక విశ్వంలోని ఈ 'ఏకాంకం' చాటి చెప్పేదేమిటంటే ఈ విశ్వానికి కర్త, యజమాని, పాలకుడు ఒక్కడేగాని అనేకులు కారు.

మనకు లభించే రెండవ పాఠం ఏమిటంటే దేవుని శక్తి బ్రహ్మాండమైనది, అద్వితీయమైనది. అది మృతభూమిలో కూడా ప్రాణం పోయగలదు. అది ఎండి పోయిన గడ్డిలో, బీటలు వారిన కటిక నేలలో కూడా పచ్చికను మొలకెత్తించ గలదు. సువాసనను గుబాళించే తోటలను ఉత్పన్నం చేయగలదు. రుచికరమయిన పండ్లను పండించగలదు.

మొదటి సంఘటన తౌహీద్ (దేవుని ఏకత్వము)ను నిరూపిస్తుంటే, రెండవ సంఘటన ఉపమానం రూపంలో చెబుతోంది– మానవ హృదయాల కొరకు కూడా దేవుని కారుణ్య వర్షం కురుస్తుంది! అదే దివ్యవాణి (వహీ). ఎవరయితే మోడువారిన తన జీవితాన్ని చిగురింపజేయాలనుకుంటాడో, అతను 'వహీ' అనే దైవకారుణ్యవర్షంలో తడిసి ముద్ద అవ్వాలి.

66. నిశ్చయంగా మీ కొరకు పశువు ల్లోనూ గుణపాఠం ఉంది. మేము వాటి కడుపులలోని పేడకు – రక్తానికి మధ్య నుండి మీకు స్వచ్ఛమయిన పాలు త్రాపిస్తున్నాము. త్రాగేవారికి అది ఎంతో కమ్మనిది. 67. ఖర్జూరాలు, ద్రాక్షపండ్లను కూడా! మీరు వాటి ద్వారా మత్తు పానీయాలు కూడా తయారు చేసుకుంటారు. స్వాదిష్టమయిన ఆహార పదార్థాలు కూడా! నిశ్చయంగా ఇందులో విజ్ఞులయిన వారికి సూచన ఉంది.

وَإِنَّ لَكُمْ فِي الْأَنْعَامِ لَعِبْرَةً ۖ نُسْقِيكُمْ
مِمَّا فِي بُطُونِهِ مِنْ بَيْنِ فَرْثٍ وَدَمٍ لَبَنًا
خَالِصًا سَائِغًا لِلشَّارِبِينَ ﴿٦٦﴾ وَمِنْ
ثَمَرَاتِ النَّخِيلِ وَالْأَعْنَابِ تَتَّخِذُونَ
مِنْهُ سَكَرًا وَرِزْقًا حَسَنًا ۗ إِنَّ فِي ذَٰلِكَ
لَآيَةً لِقَوْمٍ يَعْقِلُونَ ﴿٦٧﴾

---

పాలిచ్చే పశువులలో గల ప్రత్యేకత ఏమిటంటే, అవి మేసే మేతతో వాటి కడుపులలో ఒక వైపు రక్తం, పేడ తయారవుతుంది. రెండవ వైపు ఆ రెంటికి మధ్య నుండే 'పాలు' వంటి విలువైన పదార్థం వెలువడుతుంది. తెల్లగా, స్వచ్ఛంగా ఉండటమేగాక మనిషి కొరకు ఎంతో విలువైన ఆహారం కూడా. వృక్షాలు కూడా ఇంతే. వాటిలోపల మట్టి, నీరు వంటి వస్తువులు పోతాయి. తరువాత అవి రసభరితమైన పండ్లరూపంలో కొమ్మలపై వ్రేలాడుతూ కనిపిస్తాయి.

ప్రజలకు దైవాన్ని జ్ఞాపకం చేయటానికే ఈ సంఘటనలు. మనిషి వాటిలో దైవలీలను చూడగలగాలి. అప్రయత్నంగా అతని నోట ఈ వాక్యాలు వెలువడాలి. దేవా! నీవు పేడ మరియు రక్తం మధ్యనుండి స్వచ్ఛమయిన పాలను వెలికి తీసినట్లే నాకు ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులనుండి సానుకూల ఫలితాలను వెలువరించు. నీవు మట్టిని, నీరును పండుగా మార్చినట్లే విలువలేని నా జీవితాన్ని విలువైనదిగా మలచు!

"మీరు వాటి నుండి మత్తు పదార్థాలు కూడా తయారు చేస్తారు, స్వాదిష్టమయిన ఆహార పదార్థాలు కూడా చేస్తారు"–అంటే దేవుడు ఈ లోకంలో సృష్టించిన వస్తువులు సద్వినియోగం కూడా చేసుకోబడతాయి, దుర్వినియోగం కూడా చేయబడతాయి. ఖర్జూర పండ్లు, ద్రాక్ష పండ్లు సహజ పద్ధతిలో తింటే అవి మనిషికి ఆరోగ్యకరం అవుతాయి. శారీరక శక్తినిస్తాయి. మానసిక వికాసానికి కూడా దోహదపడతాయి. కాని మానవ ప్రక్రియ ద్వారా వాటిని మత్తుపానీయాలుగా మారిస్తే శారీరకంగా, మానసికంగా కూడా నష్టం కలుగుతుంది.

68. నీ ప్రభువు తేనెటీగకు ఈ విధంగా 'వహీ' పంపాడు : 'కొండలలో, ఇండ్లలో, చెట్లలో, తడికెలు కట్టబడి ఉన్న స్థలాలలో నీ తుట్టెలను నిర్మించుకో. 69. తరువాత అన్ని రకాల పండ్ల రసాన్ని పీల్చు. నీ ప్రభువు సుగమం చేసిన మార్గాలలో సాగిపో.' దాని కడుపులో నుండి పానకం ఒకటి వెలువడుతుంది. దాని రంగులు కూడా విభిన్నంగా ఉంటాయి. అందులో ప్రజల కొరకు వ్యాధినివారణ ఉంది. చింతన చేసే జనులకు ఇందులో సూచన ఉంది.

وَاَوْحٰى رَبُّكَ اِلَى النَّحْلِ اَنِ اتَّخِذِىْ
مِنَ الْجِبَالِ بُيُوْتًا وَّمِنَ الشَّجَرِ وَمِمَّا
يَعْرِشُوْنَ ۝٦٨ ثُمَّ كُلِىْ مِنْ كُلِّ الثَّمَرٰتِ
فَاسْلُكِىْ سُبُلَ رَبِّكِ ذُلُلًا ۚ يَخْرُجُ مِنْۢ
بُطُوْنِهَا شَرَابٌ مُّخْتَلِفٌ اَلْوَانُهٗ فِيْهِ
شِفَآءٌ لِّلنَّاسِ ۗ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝٦٩

---

తేనెటీగ కూడా దేవుని శక్తి సూచనలలో అద్భుతమైన శక్తి సూచన. అది నిరంతర సాధన చేస్తుంది. తనకు సూచించిన నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ అత్యంత ప్రామాణికమయిన తుట్టెను నిర్మించుకుంటుంది. తరువాత ఓ ప్రత్యేక ప్రణాళికననుసరించి పువ్వుల రసాన్ని పీల్చుకుని వస్తుంది. ఆ రసాన్ని (తేనియలను) ఒక కట్టుదిట్టమయిన వ్యవస్థ ననుసరించి తుట్టెలలో నిల్వ చేస్తుంది.

ఆ తరువాత ఆరోగ్యసూత్రాల ప్రకారం- తగు విధంగా 'తేనె' వంటి విలువైన పానకాన్ని తయారు చేస్తుంది. అది మానవుని కొరకు ఆహారంగానే గాకుండా వ్యాధి నివారణ(చికిత్స)గా కూడా ఉపయోగపడుతుంది. ఇదంతా ఎంత ఆశ్చర్యకరమైన విధంగా,మరెంత పకడ్బందీగా జరుగుతుందంటే, దీనిపై పెద్దపెద్ద పుస్తకాలు వ్రాయ బడినా, అవి ఆ వైనాన్ని పూర్తిగా విశదీకరించలేకపోయాయి.

తేనెను ఉత్పత్తి చేసే ఈ అద్భుతమైన ఫ్యాక్టరీ మానవుని ఇతర ఫ్యాక్టరీలకన్నా సంక్లిష్టమైనది, విజయవంతమైనది కూడా. మరి చూడబోతే ఈ ఫ్యాక్టరీ ఈగల ద్వారా నడుపబడుతోంది. పోనీ ఆ ఈగలకు ఎక్కడయినా ట్రైనింగ్ ఇవ్వబడిందా అంటే అదీ లేదు. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే, తన రహస్య మార్గదర్శ కత్వంలో తేనె టీగల చేత ఈ ప్రక్రియను ముందుకు సాగించే వాడొకడున్నాడు.

తేనెటీగ ఉపమానం ఇవ్వటంలో గల మరొక మర్మం ఏమిటంటే; తేనెటీగ ఏ విధంగానయితే కఠోర పరిశ్రమ ద్వారా పువ్వుల రసాన్ని పీల్చి మానవుల ఆహారంగా, చికిత్సగా ఉపయోగపడే తేనెను తయారు చేస్తోందో, అదే విధంగా దైవదాసులు కూడా ఈ జగతిలో పరిశోధనలు జరపాలి. వారు తమ ఆధ్యాత్మిక వికాసానికి, భౌతిక ప్రగతికి, నైతిక రుగ్మతల చికిత్సకు దోహదపడే కొంగ్రొత్త ఆవిష్కరణ చేయాలి.

70. దేవుడే మిమ్మల్ని సృష్టించాడు. తరువాత ఆయనే మీకు మరణ మొసగు తాడు. మీలో కొందరు అత్యంత నికృష్ట మయిన వయస్సుకు చేర్చబడతారు. తెలిసి కూడా ఏమీ తెలియని వారుగా ఉంటారు. నిశ్చయంగా దేవుడు జ్ఞాన సంపన్నుడు, సర్వం చేయగల సమర్థుడు.

وَاللّٰهُ خَلَقَكُمْ ثُمَّ يَتَوَفّٰىكُمْ ۚ وَمِنْكُمْ مَّنْ يُّرَدُّ اِلٰٓى اَرْذَلِ الْعُمُرِ لِكَيْ لَا يَعْلَمَ بَعْدَ عِلْمٍ شَيْـًٔا ۗ اِنَّ اللّٰهَ عَلِيْمٌ قَدِيْرٌ ۝ ع ۱۵

---

జీవితానికి సంబంధించిన పలుకోణాలు మనిషి ముందుకు వస్తుంటాయి- ఒక వ్యక్తికి అసలు ఉనికే ఉండేది కాదు. తరువాత అతను ఉనికిలోకి వచ్చాడు. మరణం అనేది తథ్యం. కాని అందరికీ ఒకేసారి మరణం రాదు. ఒకడు బాల్యంలో మరణిస్తే, మరొకడు యౌవ్వనంలో మరణిస్తాడు, ఇంకొకడు వృద్ధాప్యంలో చనిపోతాడు. మరి కొందరైతే అత్యంత నికృష్టమైన వార్ధక్యానికి చేర్చబడిన తరువాతే చావు వస్తుంది. ఆ స్థితిలో వారికి మానసిక స్పృహ ఉండదు. మానవుడు ఈ ప్రపంచంలో పైకి స్వేచ్ఛాజీవిగా కనిపిస్తాడు. కాని అనేక సందర్భాలలో అతనికి తన స్వయం పైనే అదుపు, అధికారం ఉండదు.

జ్ఞానం మరియు శక్తి– ఇవి రెండూ దేవునివి అనే విషయాన్ని మనిషికి సుబోధకం చేయటానికే ఇదంతా జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే ఈ రకమయిన ఘటనలలో మనిషి ప్రమేయం ఏమీ లేదు. అతను ఈ ఘటనలలో ఎలాంటి మార్పును తీసుకురాలేడు. బాల్యం నుండి మరణం వరకు మానవ జీవితం సాక్ష్యమిస్తోంది– ఈ విశ్వం కూడా దైవానిదే, సమస్త అధికారం కూడా దైవానిదే.

71. దేవుడు మీలో కొందరికి మరి కొందరిపై జీవనోపాధి విషయంలో ఆధిక్యతను ఇచ్చాడు. ఎవరికయితే ఈ ఆధిక్యత ఇవ్వబడిందో, వారు తమ ఉపాధిని తమ స్వాధీనంలో ఉన్న బానిసలకు, వాళ్లు కూడా తమతో సమానులయ్యేలా పంచి ఇవ్వరు కదా! మరలాంటప్పుడు వారు దైవానుగ్రహా లను అంగీకరించేందుకే వెనుకాడు తున్నారా?

وَاللّٰهُ فَضَّلَ بَعْضَكُمْ عَلٰى بَعْضٍ فِى
الرِّزْقِ ۚ فَمَا الَّذِيْنَ فُضِّلُوْا بِرَآدِّىْ
رِزْقِهِمْ عَلٰى مَا مَلَكَتْ اَيْمَانُهُمْ فَهُمْ فِيْهِ
سَوَآءٌ ۚ اَفَبِنِعْمَةِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٧١﴾

---

దేవుడు తన అధికారాలను ఇతరులకు పంచి ఇచ్చాడని భావించి, దైవానికి భాగస్వాముల్ని కల్పించే వారికి కనువిప్పు కలిగించేందుకు ఇక్కడ ఒక ఉపమానం ఇవ్వబడింది. అదేమిటంటే ఈ ప్రపంచంలో జీవనోపాధి పంపకం సమానంగా జరగలేదు. సాధారణంగా కనిపించేదేమిటంటే కొందరివద్ద సిరిసంపదలు పుష్కలంగా ఉంటే మరి కొందరి వద్ద మరీ తక్కువగా ఉండి, వారు ధనవంతుల వద్ద గత్యంతరం లేక నౌకర్లుగా, బానిసలుగా ఉండటానికి కూడా అంగీకరిస్తారు. ఇప్పుడా ధనవంతులు తమ వద్ద ఉన్న ధనాన్ని తమ నౌకర్లకు పంచి పెట్టి తామంతా సమానంగా ఉండటానికి ఇష్టపడుతున్నారా? లేదు కదా! మరలాంటప్పుడు దేవుడు తన అధికారాలను ఇతరులకు పంపిణీ చేశాడని భావించటం ఎంతవరకు సహేతుకం?

ఏ వ్యక్తీ తన గొప్పతనాన్ని తాను కాదనడు. అశక్తుడైన మానవుడే తనను అధముడుగా చెప్పుకోవటానికి ఇష్టపడనప్పుడు అన్నింటికీ అధిపతి అయిన దేవుడు దీనిని ఎలా ఇష్టపడతాడు, వాస్తవమేమిటంటే ఈ రకమయిన విశ్వాసాలన్నీ దేవుని స్థాయిని తగ్గిస్తున్నాయి. వారు దైవాన్ని దైవేతర స్థాయికి నెట్టి వేయాలనుకుంటున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఇది సంభవం కాదు.

72. దేవుడు మీ కొరకు స్వయంగా మీలో నుండే భార్యలను చేశాడు. మీ భార్యల ద్వారా మీకు కొడుకులను, మనవళ్ళను సృజించాడు. తినటానికి మీకు పరిశుద్ధమయిన ఆహారాన్ని ప్రసాదించాడు. మరలాంటప్పుడు వీరు మిథ్యనే నమ్ముకుంటున్నారా? దేవుని వరప్రసాదాలనే కాదంటున్నారా? 73. వారు నిజదైవాన్ని కాదని తమకు ఆకాశాల నుండిగానీ, భూమినుండి గానీ ఏ విధమయిన జీవనోపాధిని సమకూర్చలేని, ఎలాంటి అదుపు అజమాయిషీ లేని వాటిని పూజిస్తున్నారు. 74. కాబట్టి మీరు దేవుని కొరకు ఉపమానాలను ఇవ్వకండి. నిశ్చయంగా దైవానికి అంతా తెలుసు. మీకు తెలీదు.

وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ اَزْوَاجًا
وَّجَعَلَ لَكُمْ مِّنْ اَزْوَاجِكُمْ بَنِيْنَ
وَحَفَدَةً وَّرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ؕ
اَفَبِالْبَاطِلِ يُؤْمِنُوْنَ وَبِنِعْمَتِ اللّٰهِ هُمْ
يَكْفُرُوْنَ ۙ وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
مَا لَا يَمْلِكُ لَهُمْ رِزْقًا مِّنَ السَّمٰوٰتِ
وَالْاَرْضِ شَيْـًٔا وَّلَا يَسْتَطِيْعُوْنَ ۚ فَلَا
تَضْرِبُوْا لِلّٰهِ الْاَمْثَالَ ؕ اِنَّ اللّٰهَ يَعْلَمُ
وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ

---

మానవునికి ఇక్కడ ఎన్ని అవసరాలున్నాయి. ఈ అవసరాలన్నీ అత్యంత పరిపూర్ణ రూపంలో ఏర్పాటు చేయబడ్డాయి.

మనిషికి ఆకలి దప్పులుంటాయి. అందువల్ల ఇక్కడ అతని అన్న పానీయాలుగా అత్యుత్తమమైన వస్తువులు అధిక పరిమాణంలో ఉన్నాయి. మనిషికి వ్యక్తిగత సుఖం అవసరం. అందుకే అతని కోసం జంట సృష్టించబడింది. మనిషికి తన సంతాన మనుగడ గురించి చింత ఉంటుంది. అందుకే కొడుకుల, మనవళ్ళ రూపంలో అతని సమస్య కూడా పరిష్కరించబడింది.

ఇదంతా దేవుని తరపున జరిగిన మహత్తరమైన ఏర్పాటు. కాని ఈ ప్రపంచంలో మనిషి సదా చేసిన తప్పిదం ఏమిటంటే అతను దేవుని వరప్రసాదాలను దైవేతరుల ప్రసాదాలుగా చెప్పుకున్నాడు. ముష్రికులు వీటిని దైవంతోపాటు దేవీ దేవతల కటాక్షంగా తలపోస్తారు. నాస్తికులు దీనంతటినీ ప్రకృతి శాసనాల ఫలితంగా ఖరారు చేస్తారు. ప్రపంచంలో దేవుడు ఈ వరప్రసాదాలను సమకూర్చటంలోని ప్రధాన ఉద్దేశం మనిషిలో కృతజ్ఞతాభావం పెల్లుబకాలన్నదే. కాని మానవుడు ఏర్పరచుకున్న స్వంత అభిప్రాయాల కాల్పనిక భావాల కారణంగా అతనిలో మేలును మరిచిపోయే గుణమే జనించింది.

ఎన్నో విశ్వాసపరమైన అపమార్గాలు ఉపమానాల కారణంగా జనిస్తాయి. ఉదాహరణకు : మనిషికి కొడుకులు కూతుళ్ళు ఉంటారు గనక దేవునికి కూడా కుమారులు కుమార్తెలుంటారని ఊహించటం జరిగింది. ప్రపంచంలో ప్రముఖుల దగ్గర కొంతమంది సన్నిహితులు, సిఫారసుదారులు ఉంటారు. దీనిని ఉపమానంగా చేసుకుని దేవుని దర్బారులో కూడా కొందరు ఆంతరంగికులు, సిఫారసు చేసే వారు ఉంటారని అంచనా వేయబడింది.

ఈ రకమయిన దృష్టాంతాల ద్వారా షిర్క్‌కు, మార్గవిహీనతకు సంబంధించిన ఎన్నెన్నో ద్వారాలు తెరువబడ్డాయి. అయితే సృష్టికర్తను సృష్టితాలతో పోల్చి, కాకిలెక్కలు వేయటం పచ్చి అజ్ఞానం. సృష్టికర్త అన్ని విధాలా సృష్టితాల కంటే భిన్నమైనవాడు. సృష్టితాల ఉపమానమేదీ సృష్టికర్తకు వర్తించదు.

ضَرَبَ اللَّهُ مَثَلًا عَبْدًا مَمْلُوكًا لَا
يَقْدِرُ عَلَىٰ شَيْءٍ وَمَنْ رَزَقْنَاهُ مِنَّا
رِزْقًا حَسَنًا فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا
وَجَهْرًا ۖ هَلْ يَسْتَوُونَ ۚ الْحَمْدُ لِلَّهِ ۚ
بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٧٥﴾

75. దేవుడు ఇతరుల యాజమాన్యంలో ఉన్న ఒక కట్టుబానిస దృష్టాంతం ఇస్తు న్నాడు. అతనికి ఏ అధికారమూ లేదు. కాగా; మరో వ్యక్తికి మేము మా వద్ద నుండి మంచి జీవనోపాధిని ఇచ్చి ఉన్నాము. అతను అందులో నుండి గోప్యంగానూ, బహిరంగంగానూ ఖర్చు పెడుతున్నాడు. వారిరువురూ సమాను లేనా? సర్వస్తోత్రములు అల్లాహ్‌కే శోభాయమానం. అయితే వారిలో అత్యధి కులు తెలుసుకోరు.

---

బహుదైవోపాసనా ఉపమానాలలోని లోపభూయిష్టతను స్పష్టం చేయటానికి ఇక్కడ ఒక సీదాసాదా ఉదాహరణ యివ్వబడింది– ఒక వ్యక్తి వద్ద ఎన్నో సాధన సంపత్తులున్నాయి. వాటికతను యజమాని. అదే చోట మరో వ్యక్తి ఉన్నాడు. అతను దేనికీ యజమాని కాడు. వీరిరువురూ ఒండొకరికి భిన్నమైనవారు. కాబట్టి ఒకరి ఉపమానం మరొకరికి వర్తించదు. ఇక దేవునికి– దాసునికి మధ్య ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉంది. అలాంటప్పుడు మనిషి సంఘటనలను దైవానికి వర్తింపజేయటం ఎంతవరకు సహేతుకం?

وَضَرَبَ اللَّهُ مَثَلًا رَجُلَيْنِ أَحَدُهُمَا
أَبْكَمُ لَا يَقْدِرُ عَلَىٰ شَيْءٍ وَهُوَ كَلٌّ عَلَىٰ

76. దేవుడు ఇద్దరు వ్యక్తుల మరో ఉప మానం కూడా వివరిస్తున్నాడు: వారిద్దరిలో ఒకడు మూగవాడు. దేనికీ

పనికిరానివాడు. తన యజమానికి భారంగా తయారయ్యాడు. యజమాని అతనిని ఎక్కడికి పంపించినా, ఏ పనినీ చక్కబెట్టుకునిరాడు. రెండవ వ్యక్తి న్యాయం చెయ్యమని ఆదేశిస్తాడు. అతను రుజుమార్గాన కూడా ఉన్నాడు. చెప్పండి! అతను (మూగవాడు), ఇతనితో సమానుడవగలడా?

مَوْلٰىهُ ۙ اَيْنَمَا يُوَجِّهْهُّ لَا يَاْتِ بِخَيْرٍ ۭ
هَلْ يَسْتَوِيْ هُوَ ۙ وَمَنْ يَّاْمُرُ بِالْعَدْلِ ۙ وَ
هُوَ عَلٰي صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝

---

75వ ఆయతులో దైవానికి ప్రతిగా 'భాగస్వాముల'కు ఎలాంటి అధికారం లేదని చెప్పబడింది. ఇప్పుడు 76వ ఆయత్‌లో ప్రవక్తకు ప్రతిగా ఉన్న వ్యక్తుల అవాస్తవికత బట్టబయలు చేయబడింది. మనిషి ఏ ప్రబుద్ధులను చూసుకుని ప్రవక్త మార్గదర్శకత్వాన్ని ఉపేక్షిస్తున్నాడో వారు దేనికీ పనికి రాని వారని దేవుడు స్పష్టం చేశాడు.

దేవుడు తన ప్రత్యేక తోడ్పాటుతో ప్రవక్తకు సత్యమార్గం వైపు దర్శకత్వం వహిస్తాడు. ఆ మార్గం దేవుని వరకూ చేరుస్తుంది. ప్రవక్తలు మరియు ఆయన అనుచరులు స్వయంగా ఆ రాచబాటపై నడుస్తారు. ఇతరులను కూడా దాని వైపునకు దర్శకత్వం వహిస్తారు. అదే సమయంలో జనులను వక్రమార్గాల వైపు పిలిచేవారున్నారు. వారి ఉపమానం అంధులు, బధిరుల వంటిది. దేవుని పిలుపు వినేందుకు వారి వద్ద చెవులు లేవు. దేవుని గుణగణాల దర్పాన్ని వీక్షించేందుకు వారివద్ద కళ్ళు లేవు. విశ్వంలో విస్తరించి ఉన్న దైవ నిదర్శనాలను ఆస్వాదించే మనసు వారివద్ద లేదు.

వారు కళ్ళు, చెవులు, హృదయాల ద్వారా సృష్టితాల దర్పణంలో సృష్టికర్త తేజస్సును తిలకిస్తారని ఆశించబడింది. కాని మానవుడు వాటిని సద్వినియోగం చేసుకోవటంలో పొరబడ్డాడు. అతను సృష్టితాల మధ్యనే ఇరుక్కుపోయాడు.

77. భూమ్యాకాశాలలోని సమస్త నిగూఢ విషయాల జ్ఞానం దైవానికే ప్రత్యేకం. ప్రళయ వ్యవహారం కనురెప్ప వాల్చినంత సమయంలో లేదా అంతకన్నా వేగంగానే సంభవించవచ్చు. నిశ్చయంగా దేవుడు ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَمَآ
اَمْرُ السَّاعَةِ اِلَّا كَلَمْحِ الْبَصَرِ اَوْ هُوَ
اَقْرَبُ ۭ اِنَّ اللّٰهَ عَلٰي كُلِّ شَيْءٍ
قَدِيْرٌ ۝

మన కళ్ళ ముందున్న జగతి వెనుక ఓ అగోచర వ్యవస్థ ఉంది. దేవుని తరఫున స్థాపించబడిన అగోచర వ్యవస్థ అది. మనకున్న పరిమితుల కారణంగా మనం ఆ అగోచర వ్యవస్థను వీక్షించలేముగాని మనకు సంబంధించిన ప్రతిదీ ఆ అగోచర వ్యవస్థ ముందుంది. దేవుడు అగోచరంలో ఉండి అనుక్షణం తన జగతిలోని ప్రతి చిన్న పెద్ద వస్తువును చూస్తున్నాడు. ఆయనకు ప్రతి దానిని గురించి క్షుణ్ణంగా తెలుసు. మనిషి పరీక్షా సమయం ముగిసింది. దేవుడు నిర్ణయించినప్పుడు, ఆయన కేవలం ఒక సంజ్ఞ చేస్తాడు. ఆ తరువాత రెప్పపాటు సమయంలో ఈ విశ్వవ్యవస్థ అంతా ఒక్కసారిగా ధ్వంసమైపోతుంది. ప్రతి ఒక్కరికీ వారికి తగిన స్థానం ఇవ్వటానికి సరికొత్త పునాదులపై ఓ నూతన వ్యవస్థ నెలకొల్పబడుతుంది.

78. దేవుడు మిమ్మల్ని మీ మాతృగర్భాల నుండి వెలికి తీశాడు. మీకేమీ తెలియని పరిస్థితి అది. ఆయన మీకు చెవులు, కళ్ళు, హృదయాన్ని ఇచ్చాడు – మీరు కృతజ్ఞతాపూర్వకంగా మసలుకుంటారని.

وَاللّٰهُ اَخۡرَجَكُمۡ مِّنۡۢ بُطُوۡنِ اُمَّهٰتِكُمۡ لَا تَعۡلَمُوۡنَ شَيۡـًٔا ۙ وَّجَعَلَ لَكُمُ السَّمۡعَ وَالۡاَبۡصَارَ وَالۡاَفۡـِٕدَةَ ۙ لَعَلَّكُمۡ تَشۡكُرُوۡنَ ﴿۷۸﴾

---

మనిషి జన్మించినప్పుడు ఎంతో అశక్తుడుగా, ఏమీ తెలియని వాడుగా ఉంటాడు. కాని పెద్ద వాడవగానే అతను కళ్ళు, చెవులు, హృదయమనే గొప్ప శక్తులకు యజమాని అవుతాడు. దేవుడే గనక తలచుకుంటే ఆ శక్తులన్నీ అతనికి శైశవ దశలోనే ఇవ్వటం అసంభవం కాదు.

కాని అలా చేయలేదు. ఎందుకంటే మనిషిలో కృతజ్ఞతాభావం పెంపొందాలి! మొదట అతను తన బాల్య దశను చూసుకోవాలి. ఆ తరువాత తనలోని శక్తి సామర్థ్యాలు ఎలా ఉన్నత స్థితికి చేరాయో కూడా అతను చూడాలి. ఇది చూసినప్పుడు దేవుని తరఫున తనకు లభించిన అనుగ్రహ భాగ్యం ఎంత గొప్పదో అతనికి అర్థం కావాలి. దేవుని మహోపకారాన్ని తలచుకున్నప్పుడు అతని గుండెలనిండా కృతజ్ఞత పొంగాలి.

దేవుడిచ్చిన శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసినప్పుడే మనిషిలో ఈ ధన్యవాదాల భావాలు పెంపొందుతాయి. అతని కళ్ళు, చెవులు, హృదయం కేవలం బాహ్య జగతిలో చిక్కుకుని ఉండిపోరాదు. పైగా అవి ఎంతో ప్రకాశమానం కావాలి. వాటితో అతను అగోచరాల చిహ్నాలను కూడా– చూచాయగానయినా– చూడగలగాలి.

أَلَمْ يَرَوْا إِلَى الطَّيْرِ مُسَخَّرٰتٍ فِي جَوِّ
السَّمَآءِ ۗ مَا يُمْسِكُهُنَّ إِلَّا اللّٰهُ ۗ إِنَّ فِي
ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٧٩﴾ وَاللّٰهُ
جَعَلَ لَكُمْ مِّنْ بُيُوْتِكُمْ سَكَنًا وَّجَعَلَ لَكُمْ
مِّنْ جُلُوْدِ الْاَنْعَامِ بُيُوْتًا تَسْتَخِفُّوْنَهَا
يَوْمَ ظَعْنِكُمْ وَيَوْمَ اِقَامَتِكُمْ ۙ وَمِنْ
اَصْوَافِهَا وَاَوْبَارِهَا وَاَشْعَارِهَآ
اَثَاثًا وَّمَتَاعًا اِلٰى حِيْنٍ ﴿٨٠﴾

79. ఏమిటి, గగనసీమలో నియంత్రించ బడి ఉన్న పక్షులను వారు గమనించటం లేదా? దేవుడు మాత్రమే వాటిని ఆ స్థితిలో నిలిపి ఉంచాడు. నిశ్చయంగా ఇందులో విశ్వసించే జనులకు సూచన లున్నాయి. 80. దేవుడు మీ కొరకు మీ నివాస గృహాలను ప్రశాంత నిలయా లుగా చేశాడు. మీ కోసం జంతువుల చర్మాలను గుడారాలుగా చేశాడు. అవి మీకు ప్రయాణమైన నాడూ, బసచేసిన నాడు కూడా చాలా తేలిక (సౌకర్యం)గా ఉంటాయి. వాటి జూలుతోనూ, ఉన్ని తోనూ, వెంట్రుకలతోనూ గృహ వస్తు వులు, ప్రయోజనకరమయిన వస్తువులు కొంతకాలం పాటు పనికివచ్చేలా చేశాడు.

---

పక్షులు గాల్లో ఎగరటం కూడా దేవుని ఓ అద్భుతమయిన ప్రణాళికాబద్ధమైన వ్యవస్థకు కట్టుబడినదే. అవి ఆ విధంగా ఎగిరిపోవటానికి అనువుగా సృష్టించబడటం వల్లనే పక్షులకు అలా ఎగరటం సాధ్యమయింది. విమానం రూపంలో నిర్మించబడిన యంత్రానికి ప్రేరణ కూడా ఈ పక్షులే. సముద్రం ఓడల కొరకు ఎలా అనువైనదిగా ఉందో, గగన తలం పక్షులకు అలాగే ఉంది. భూమి గురుత్వాకర్షణ శక్తి మూలంగా గాలి నిరంతరం భూమిపైన ఉండటం కూడా దీనికి దోహదపడుతుంది. ఈ ఉన్నతమైన ఏర్పాటు గనక దేవుని తరఫున జరిగి ఉండకపోతే పక్షులు గాల్లో ఎగరటం, నిలిచి ఉండటం సాధ్యమయ్యేది కాదు. ఈ సంఘటనను మనిషి నిశిత దృష్టితో చూసినప్పుడు దేవుడు తన విశ్వంలో స్వయంగా పని చేస్తున్నట్లు అతనికి అనిపిస్తుంది. అతను సృష్టి ప్రక్రియలో సృష్టికర్తను కానగలుగుతాడు. అతను కర్మల మధ్య కర్త పనితనాన్ని ఆస్వాదిస్తాడు.

మనిషి విషయమూ ఇంతే. ఇల్లు మనిషి సుఖసౌఖ్యాలకు నిలయం. అయితే ఇల్లు ఎలా నిర్మితమవుతుంది? దేవుని ఎన్నో ఏర్పాట్ల మూలంగానే ఈ ధరిత్రిపై

ఒక ఇల్లును నిలబెట్టడం సాధ్యమవుతుంది. గృహ నిర్మాణానికి కావలసిన వస్తువులన్నీ ముందు నుంచే మన ఈ ప్రపంచంలో పొందుపరచబడి ఉన్నాయి. భూమిలో తగు నిష్పత్తిలో గురుత్వాకర్షణ శక్తి ఉండటం వల్లనే భూమిపై నివాస గృహాలు నిలిచి ఉన్నాయి. అలా గనక లేకుంటే గంటకు వెయ్యి మైళ్ళ వేగంతో తిరిగే ఈ భూమిపై ఇండ్లు నిలబడలేవు.

మనిషిలోని మనసులో తన ప్రభువు పట్ల కృతజ్ఞతా భావం జనించాలన్న ఉద్దేశంతోనే ఈ విధమయిన వస్తువులు, సౌకర్యాలు అతనికి సమకూర్చబడ్డాయి.

81. దేవుడు మీ కొరకు తాను సృష్టించిన వస్తువులతో నీడను కల్పించాడు. పర్వతాలలో మీరు ఆశ్రయం పొందే చోటు కల్పించాడు. మిమ్మల్ని వేడి నుండి కాపాడే దుస్తులను, పోరాట సమయంలో మిమ్మల్ని రక్షించే కవచాలను కూడా చేశాడు. ఈ విధంగా ఆయన – మీరు విధేయతా పూర్వకంగా మసలుకుంటారని – మీపై తన వరప్రసాదాలను పరిపూర్ణం గావిస్తున్నాడు.

وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّمَّا خَلَقَ ظِلٰلًا وَّجَعَلَ
لَكُمْ مِّنَ الْجِبَالِ اَكْنَانًا وَّجَعَلَ لَكُمْ
سَرَابِيْلَ تَقِيْكُمُ الْحَرَّ وَسَرَابِيْلَ تَقِيْكُمْ
بَاْسَكُمْ ؕ كَذٰلِكَ يُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكُمْ
لَعَلَّكُمْ تُسْلِمُوْنَ ﴿۸۱﴾

---

ఇండ్ల కప్పుల ద్వారా గానీ, ఇతర వస్తువల ద్వారాగాని పడే నీడకు చాలా ప్రాధాన్యత ఉంది. చెట్లూ, ఇండ్లులేని ఎడారి ప్రాంతంలో మండుటెండల్లో ప్రయాణం చేస్తునప్పుడు మనిషికి దీని ప్రాముఖ్యం తెలిసి వస్తుంది. సూర్యుని వేడి కూడా ఖచ్చితమైన లెక్క ప్రకారం ఉండటం కూడా మన పాలిట వరమే. ఒక మామూలు అడ్డు కూడా సూర్యుని వేడి నుండి మనకు రక్షణ (నీడ) నిస్తుంది. కాని సూర్యరశ్మి ప్రస్తుతం ఉన్న దాని కన్నా అధికంగా ఉంటే– ముమ్మాటికీ అది సంభవమే– మనకు నీడనిచ్చే ఇండ్ల కప్పులు, వృక్షాలు, ఇతరత్రా వస్తువులన్నీ కాలిపోయేవి. పర్వతాల్లాంటి కఠిన శిలల మధ్య అక్కడక్కడా తొర్రలు, గుహలు ఉండటం కూడా మనిషి పాలిట వరమే. అవసరాన్నిబట్టి ఆ సందుల్లో రక్షణ పొందుతూ ఉంటాడు. అలాగే పట్టు, కలప గుజ్జు, ఉన్ని, పత్తి తదితర వస్తువుల ద్వారా మనిషి దుస్తుల ఏర్పాటు జరిగింది. ఈ వస్తువులు మనిషి లాంటి జీవికి ఈ ప్రపంచంలో అవశ్యం.

లేకుంటే ఈ ధరిత్రిలో మానవ మనుగడ, మానవ నాగరికతకు ఆస్కారం ఉండదు.

ఈ 'ఎరుక' (వాస్తవజ్ఞానం) మనిషిలో–ఏకకాలంలో– రెండు విషయాలను సృజిస్తుంది. ఒకటి: దేవుని యెడల కృతజ్ఞతాభావం. ఎందుకంటే ఆయన మనిషికి ఇలాంటి అమూల్యమైన వరాలను ఇచ్చాడు. రెండు : భయాందోళనల భావన. ఎందుకంటే దేవుడే గనక తన వరాలను తిరిగి తీసేసుకుంటే ఆ లోటును భర్తీ చేసేందుకు మనిషి వద్ద ఏమీ ఉండదు. ఈ రెండు రకాల భావాలు మనిషి ఆంతర్యంలో జనించినప్పుడు అతను భయభక్తులతో దైవసన్నిధిలో పడిపోతాడు. దాని పేరే దాస్యం లేక ఆరాధన.

فَإِن تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ الْبَلَٰغُ
الْمُبِينُ ۝ يَعْرِفُونَ نِعْمَتَ اللَّهِ ثُمَّ
يُنكِرُونَهَا وَأَكْثَرُهُمُ الْكَٰفِرُونَ ۝

82. ఇక వారు గనక విముఖత చూపితే, నీ కర్తవ్యమల్లా విషయాన్ని స్పష్టంగా అందజేయటం వరకే. 83. వారు దైవానుగ్రహాన్ని గుర్తించిన మీదట కూడా దానిని తిరస్కరిస్తారు. వారిలో అనేకులు ఉపకారాలను మరిచేవారే.

---

ఒక వ్యక్తి ఈ విశ్వమండలంపై అధ్యయనం చేస్తున్నప్పుడు– అతను మామూలు మనిషి అయినా, శాస్త్రవేత్త అయినా– మధ్య మధ్యలో అతను ఎన్నో మధుర క్షణాలను ఎదుర్కొంటాడు. సృష్టితాలను గురించి చింతన చేస్తున్నప్పుడు అతని ఆలోచనలు సృష్టికర్త వైపు మరలుతాయి. అద్భుతమయిన ఈ వస్తువులు వాటంతట అవే ఉనికిలోకి రావటం గానీ, లేక మనుషులు చేసిన దేవుళ్ళు వాటిని పుట్టించటం గానీ జరగలేదని, వాటిని సృష్టించినవాడు ఖచ్చితంగా సర్వోన్నతుడైన దేవుడేనని గ్రహిస్తాడు.

అయితే దేవుని మీద ఏర్పడిన విశ్వాసం ఖచ్చితంగా మనిషి జీవితంలో పరివర్తనను కోరుతుంది.అది మనిషి నుండి విచ్చలవిడితనాన్ని లాక్కొంటుంది. అందుకే మనిషి ఉక్కిరిబిక్కిరి అయి తన ఆలోచనలను దేవుని నుండి మరల్చు కుంటాడు. అతను దైవాన్ని పొంది కూడా దైవాన్ని విడిచిపెట్టేస్తాడు.

وَيَوْمَ نَبْعَثُ مِن كُلِّ أُمَّةٍ شَهِيدًا ثُمَّ لَا
يُؤْذَنُ لِلَّذِينَ كَفَرُوا وَلَا هُمْ
يُسْتَعْتَبُونَ ۝ وَإِذَا رَءَا الَّذِينَ ظَلَمُوا

84. ఆ రోజున మేము ప్రతి సముదాయం నుండి ఒక సాక్షిని లేపుతాము. తరువాత అవిశ్వాసులకు సంజాయిషీ ఇచ్చుకునే అనుమతిగానీ, పశ్చాత్తాపపడే

అవకాశం గానీ ఇవ్వబడదు. 85.
దుర్వర్తనులు శిక్షను చూసుకున్నప్పుడు, ఆ
శిక్ష వారి కొరకు సడలించటంగానీ,
వారికి గడువు ఇవ్వటం గానీ జరగదు.

الْعَذَابَ فَلَا يُخَفَّفُ عَنْهُمْ وَلَا هُمْ
يُنْظَرُوْنَ ﴿٨٥﴾

---

ప్రవక్తగానీ, ప్రవక్త అనుచరులుగానీ సత్యసందేశ ప్రదాతలుగా జాతుల ముందుకు వచ్చినప్పుడు అదొక అతి సాధారణమైన విషయంగానే పరిగణించబడుతుంది. లోకం సాధారణంగా ఇలాంటి సంఘటనలకు ఏమాత్రం ప్రాముఖ్యం ఇవ్వదు. ఒక్క అంతిమ దైవప్రవక్త(స)ను మినహాయిస్తే మిగతా ఏ ప్రవక్త సందేశకార్యం కూడా చరిత్రలో ప్రాముఖ్యత గల విషయంగా నమోదు కాలేదు.

కాని ఈ కార్యాన్ని పరలోకంతో జోడించి చూసినప్పుడు అది అత్యంత ముఖ్యమైన, జటిలమైన అంశమైపోతుంది. ఎందుకంటే పరలోకంలోని మహోన్నత న్యాయస్థానంలో ఈ ప్రవక్తలు, దైవసందేశ ప్రదాతలే దేవుని తరఫున మానవాళి ఎదుట సాక్షులుగా ఉంటారు. వారి సాక్ష్యం పైనే మానవాళి శాశ్వత భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏ వ్యక్తుల గురించి వారు, 'వీళ్ళు, సత్యాన్ని అంగీకరించినవారు, తమను తాము దైవానికి సమర్పించుకున్నవారు' అని సాక్ష్యమిస్తారో వారు శాశ్వతంగా స్వర్గవాసులుగా ఖరారవుతారు. మరెవరి గురించి దేవుని సాక్షులు, 'వీళ్ళు సత్యాన్ని తిరస్కరించినవారు, దైవ విధేయతను ఎదిరించినవారు' అని సాక్ష్యమిస్తారో వారు శాశ్వతంగా నరకాగ్నికి ఆహుతి చేయబడతారు.'

ఏ జాతిలోనయినా దేవుని సత్యసందేశహరులు ప్రభవించినప్పుడు ఆ జాతివారు వారి సందేశాన్ని అంగీకరించకపోతే, వారు అపరాధులుగా నిరూపించుకున్నట్లే. ఆ తరువాత, 'మాకు ప్రళయం అంటే ఏమిటో, స్వర్గనరకాలంటే ఏమిటో తెలీదు, కాబట్టి మమ్మల్ని ఈనాటి శిక్ష నుండి మినహాయించండి' అని చెప్పే హక్కును వారు కోల్పోతారు.

86. బహుదైవారాధకులు, తాము నిల
బెట్టుకున్న భాగస్వాములను చూసి
నపుడు, 'మహాప్రభూ! మేము నిన్ను
వదిలేసి మొరపెట్టుకున్న భాగస్వాములు
వీరే' అనంటారు. అప్పుడు ఆ భాగ
స్వాములు వారి వాదనను తిప్పికొడుతూ,
'మీరు చెప్పేది అబద్ధం' అంటారు.

وَإِذَا رَاَ الَّذِيْنَ اَشْرَكُوْا شُرَكَآءَهُمْ
قَالُوْا رَبَّنَا هٰٓؤُلَآءِ شُرَكَآؤُنَا الَّذِيْنَ
كُنَّا نَدْعُوْا مِنْ دُوْنِكَ ۚ فَاَلْقَوْا اِلَيْهِمُ
الْقَوْلَ اِنَّكُمْ لَكٰذِبُوْنَ ﴿٨٦﴾ وَاَلْقَوْا

اِلَى اللّٰهِ يَوْمَىِٕذِ السَّلَمَ وَضَلَّ عَنْهُمْ مَّا
كَانُوْا يَفْتَرُوْنَ ﴿٨٧﴾ اَلَّذِيْنَ كَفَرُوْا وَ
صَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ زِدْنٰهُمْ عَذَابًا
فَوْقَ الْعَذَابِ بِمَا كَانُوْا يُفْسِدُوْنَ ﴿٨٨﴾

87. ఆ రోజు వారు దైవ సమక్షంలో లొంగిపోతారు. వారి అభూత కల్పనలన్నీ వారి నుండి మటుమాయమైపోతాయి. 88. ఎవరయితే తిరస్కారానికి పాల్పడ్డారో, జనులను దైవమార్గం నుండి అడ్డుకున్నారో, వారు రేకెత్తించిన కల్లోలానికి శాస్తిగా మేము వారికి యాతనపై యాతనను విధిస్తాము.

---

ఈ విశ్వమండలంలో ఒక్కడైన అల్లాహ్‌కు తప్ప ఎవరికీ ఎటువంటి అధికారం లేదన్న సంగతి ప్రళయదినాన చాలా స్పష్టంగా అర్థమైపోతుంది. ఆ సమయంలో దైవేతరులను పూజించినవారు తమ ఆరాధ్యదైవాలను చూసి తమ మనసులలో ఉన్న కోపాన్నంతా వెళ్ళగ్రక్కుతారు. ఆ విధంగా వారు ఆ బూటకపు దైవాలతో ఇక తమకెలాంటి సంబంధం లేదని చాటుకుంటారు. ఈ టక్కరి స్వాములను నమ్ముకుని తాము మోసపోయామని విలపిస్తారు. అప్పుడు 'మనుషులు చేసిన దేవుళ్ళు' వారి ఆరోపణలను తిప్పికొడతారు. 'ఇదంతా మీ మూర్ఖత్వం, మీ తలబిరుసుతనం. మీరు నిజ దైవానికి చూపవలసిన విధేయత నుండి తప్పించుకోవటానికి, మీకుగా మీరు బూటకపు దేవుళ్ళను చేసుకున్నారు. వారి పేరు మీద మీ మనోరథాన్ని ఈడేర్చే మతధర్మాన్ని ధర్మసమ్మతం చేసుకున్నార'ని సమాధానమిస్తారు.

సత్యసందేశాన్ని తృణీకరించినవాడు ఒక్కడైతే, దాని నుండి జనులను నిరోధించటానికి ప్రయత్నించినవాడు ఇంకొకడు. మొదటి వైఖరి మార్గవిహీనమైతే, రెండవ వైఖరి మార్గవిహీనతకు సారథ్యం వహించటం వంటిది. మార్గవిహీనులైన వారికి శిక్షపడితే, ప్రపంచంలో మార్గవిహీనతకు సారథ్యం వహించిన వారికి రెట్టింపు శిక్ష విధించబడుతుంది.

وَيَوْمَ نَبْعَثُ فِيْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا عَلَيْهِمْ
مِّنْ اَنْفُسِهِمْ وَجِئْنَا بِكَ شَهِيْدًا عَلٰى
هٰٓؤُلَآءِ ۚ وَنَزَّلْنَا عَلَيْكَ الْكِتٰبَ تِبْيَانًا
لِّكُلِّ شَيْءٍ وَّهُدًى وَّرَحْمَةً وَّبُشْرٰى
لِلْمُسْلِمِيْنَ ﴿٨٩﴾ ع ١٢ ١٨

89. ఏ రోజున మేము ప్రతి సముదాయంలోనూ – స్వయంగా వారిలో నుండే ఒక సాక్షిని నిలబెడతామో, అప్పుడు నిన్ను వారిపై సాక్షిగా తీసుకువస్తాము. మేము నీపై గ్రంథాన్ని అవతరింపజేశాము – ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా విశదీకరించటానికి. అది

ఆజ్ఞాపాలన చేసేవారికి మార్గదర్శిని,
కారుణ్య ప్రదాయిని, శుభ వార్తావాహిని.

---

ఏదేని ఒక జాతిని హెచ్చరించే, శుభవార్త వినిపించే పనిని స్వయంగా ఆ జాతికి చెందిన ఒక ప్రత్యేక వ్యక్తి చేతనే చేయించటం దేవుని విధానం. అందుకే ఏ జాతిలో ప్రవక్త వచ్చినా, అతను ఆ జాతికి చెందిన వ్యక్తి అయి ఉండేవాడు. అయితే ఇప్పుడు ముహమ్మద్ అనుచర సమాజానికి చెందినవారు ప్రళయదినం వరకూ అన్ని మానవ సముదాయాలలో సందేశ ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది.

వీరు ప్రపంచంలో మానవ జాతులకు సందేశం అందజేసేవారుగా ఉంటారు. పరలోకంలో మానవజాతులపై దేవుని తరఫున సాక్షులుగా ఉంటారు. వీరి సాక్ష్యం ఆధారంగానే ఆయా జాతులకు చెందిన వ్యక్తులకు బహుమానం వొసగాలనో లేక శిక్ష విధించాలనో నిర్ణయించటం జరుగుతుంది.

ఖుర్ఆన్‌లో ప్రతి విషయం క్షుణ్ణంగా వివరించబడింది – అయితే ఈ ప్రతి విషయం ప్రపంచంలోని శాస్త్రాలతో, కళలతో ముడిపడి ఉందని దీని అర్థం కాదు. అది పరలోకంలోని సాఫల్య వైఫల్యాలకు సంబంధించిన విషయం అన్నమాట! అంటే పరలోకంలో ఎవరినయినా సఫలీకృతుణ్ణి చేయటమో లేక విఫలుణ్ణి చేయటమో చేసే ప్రతి విషయం ఖుర్ఆన్‌లో సూత్రప్రాయంగా వివరించబడింది. ఇక దీని ద్వారా మార్గదర్శకత్వం పొందదలచిన వారికి అది మహా గొప్ప వరంగా ఉపయోగ పడుతుంది. మార్గదర్శకత్వం పొందదలచని వారు తమ వినాశానికి సంబంధించిన ఆరాధారాలను సమకూర్చుకుంటున్నారన్నమాట!

90. నిశ్చయంగా దేవుడు న్యాయం చెయ్యమని, మేలు చెయ్యమని, బంధువులకు (వారి హక్కును) ఇవ్వమని ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా – దేవుడు నీతి బాహ్యత నుండి, చెడుల నుండి, దౌర్జన్యం నుండి ఆపుతున్నాడు. దేవుడు మీకు హితబోధ చేస్తున్నాడు – మీరు ఉపదేశం గ్రహిస్తారని.

إِنَّ اللَّهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْإِحْسَانِ وَإِيتَاءِ ذِي الْقُرْبَىٰ وَيَنْهَىٰ عَنِ الْفَحْشَاءِ وَالْمُنكَرِ وَالْبَغْيِ ۚ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ٩٠

---

ప్రపంచంలో ఏ దైవదాసుడైనా ఎలా మసలుకోవాలి? దీనికి సంబంధించిన స్పష్టమైన వివరణ ఈ సూక్తిలో ఉంది. ఈ సూక్తికి గల అసాధారణమైన ప్రాముఖ్యత దృష్ట్యా మార్గదర్శక ఖలీఫా హజ్రత్ ఉమర్ బిన్ అజీజ్ దీనిని సాప్తాహిక శుక్రవారం (జుమా) ప్రసంగంలో చేర్చారు.

ఒక వ్యక్తి మొట్టమొదట జాగ్రత్తపడవలసింది 'న్యాయం' విషయంలో. దీని భావం ఏమిటంటే తన మీద ఉన్న మరో వ్యక్తి హక్కును చెల్లించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. హక్కుదారుడు బలహీనుడయినా, బలవంతుడయినా, అతను తనకు ఇష్టమైన వాడయినా, ఇష్టం లేని వాడయినా – హక్కును ఇచ్చేటప్పుడు కేవలం హక్కు గురించే ఆలోచించాలి గాని ఇతరత్రా విషయాలను ప్రాతిపదికగా చేసుకోరాదు.

రెండవది ఇహ్సాన్. ఇహ్సాన్ అంటే హక్కుల చెల్లింపులో అత్యుత్తమమైన విధానాన్ని అనుసరించటం; న్యాయంగా ఇవ్వవలసిన దానికన్నా మించి ఇవ్వటం, శాసన పరిధిని దాటి జనుల యెడల ఔదార్యంతో, ఉపకార భావంతో వ్యవహరించటం అని అసలు అర్థం. మనిషి తన విషయానికి వచ్చేసరికి తనకు లభించవలసిన హక్కుకన్నా తక్కువ దానిపై సంతృప్తి చెందాలి. ఇతరుల విషయంలో మాత్రం హక్కుకన్నా కొంత ఎక్కువే ఇవ్వటానికి ప్రయత్నించాలి.

మూడవది బంధువులకు, రక్త సంబంధీకులకు ఇవ్వటం. దీని భావం ఏమిటంటే మనిషి తన ఆలుబిడ్డలను చూసి తల్లడిల్లినట్లే తన సమీప బంధువులను చూసినప్పుడు కూడా అతనిలో అదే రకమైన భావన ఏర్పడాలి. స్థోమత కల ప్రతి మనిషీ తన వద్ద ఉన్న ధనాన్ని కేవలం తన కొరకు, తన ఆలుబిడ్డల కొరకు మాత్రమే ఖర్చు పెట్టకుండా తన బంధువులను, అవసరార్థులైన పరులను కూడా ఆ సొమ్ములో భాగస్థులుగా చేర్చుకోవాలి.

ఆ తరువాత ఈ ఆయత్‌లో మరో మూడు విషయాలు తాకీదు చేయబడ్డాయి–

వీటిలో మొదటిది 'ఫహషాఅ'. అంటే స్పష్టమైన, బాహాటమైన నీతిమాలిన చేష్టలు. అంటే అవి ముమ్మాటికీ చెడ్డవి అని మనిషి మనస్సాక్షి కూడా చెబుతుంది. సాధారణంగా జనులు వాటిని సిగ్గుమాలినవిగా భావిస్తారు.

రెండవది 'చెడు'. ఇది మంచికి వ్యతిరేక పదం. సమాజంలో మంచిపనులుగా భావించబడే వాటన్నింటినీ 'మారూఫ్' (మంచి)గా పేర్కొంటారు. దీనికి భిన్నంగా అనుచితమైన, అసమంజసమైన, నైతిక ప్రమాణాలకు విరుద్ధమైన వాటన్నింటినీ చెడుల (మున్కర్) జాబితాలో చేర్చుతారు. వాటిని గ్రహించటానికి సాధారణంగా మానవనైజం కూడా అసహ్యించుకుంటుంది, వ్యతిరేకిస్తుంది.

మూడవది 'బగ్యి'. అంటే హద్దు మీరిపోవటం. అంటే ఒక మనిషి సాటి మనిషిపై చేయిచేసుకోవటానికి, బాధించటానికి చేసే ప్రతి చేష్ట ఈ కోవకు చెందుతుంది. అంటే దౌర్జన్యం, అత్యాచారం మొదలగునవి. తన చేతి క్రింద ఉన్న మనిషి ద్వారా అధర్మంగా లబ్ది పొందజూడటం, అన్యాయం కొరకు అతనిని వాడుకోవటం కూడా ఈ కోవకు చెందుతుంది.

91. మీరు పరస్పరం ఒడంబడిక చేసు
కున్నప్పుడు దేవునితో చేసిన బాసను
నెరవేర్చండి. ప్రమాణాలను దృఢపరచిన
మీదట భంగపరచకండి. మీరు దైవాన్ని
మీపై బాధ్యునిగా (జామీనుగా) కూడా
చేసుకున్నారు. నిశ్చయంగా మీరు చేస్తున్న
దంతా దైవానికి ఎరుకే. 92. ఎంతో
శ్రమతో తాను వడికిన నూలును తానే
స్వయంగా ముక్కలు ముక్కలుగా త్రెంచి
వేసిన స్త్రీ మాదిరిగా అయిపోకండి.
మీలోని ఒక వర్గం వారు మరో వర్గం
వారిని మించిపోవాలని, మీ ప్రమాణా
లను పరస్పర కలహాలకు సాధనంగా
చేసుకుంటారు. అసలు విషయం ఏమి
టంటే దీని మూలముగా దేవుడు
మిమ్మల్ని పరీక్షిస్తున్నాడు. ప్రళయదినాన
ఆయన, మీరు విభేదించుకుంటున్న
విషయాల్లోని వాస్తవికతను బట్టబయలు
చేస్తాడు.

وَأَوْفُوا بِعَهْدِ اللَّهِ إِذَا عَاهَدتُّمْ وَلَا
تَنقُضُوا الْأَيْمَانَ بَعْدَ تَوْكِيدِهَا وَقَدْ
جَعَلْتُمُ اللَّهَ عَلَيْكُمْ كَفِيلًا ۚ إِنَّ اللَّهَ
يَعْلَمُ مَا تَفْعَلُونَ ﴿٩١﴾ وَلَا تَكُونُوا كَالَّتِي
نَقَضَتْ غَزْلَهَا مِن بَعْدِ قُوَّةٍ أَنكَاثًا
تَتَّخِذُونَ أَيْمَانَكُمْ دَخَلًا بَيْنَكُمْ أَن
تَكُونَ أُمَّةٌ هِيَ أَرْبَىٰ مِنْ أُمَّةٍ ۚ إِنَّمَا
يَبْلُوكُمُ اللَّهُ بِهِ ۚ وَلَيُبَيِّنَنَّ لَكُمْ يَوْمَ
الْقِيَامَةِ مَا كُنتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿٩٢﴾

---

నూలు వడకటం మామూలు శ్రమ కాదు; అది చిందువందుగా ఉన్న నూలును ఒక ప్రత్యేక ప్రక్రియ ద్వారా ఉపయోగంలోకి తీసుకురావటం. మనిషికి ఉపయోగపడే దుస్తులను, ఇతర వస్తువులను తయారు చేయటానికి ఈ కఠోర పరిశ్రమ దోహదపడుతుంది. అలాంటప్పుడు ఏ స్త్రీ అయినా, పురుషుడైనా పగలంతా శ్రమించి నూలు వడికి, రాత్రి పూట ఆ నూలును ముక్కలు ముక్కలుగా కోసివేస్తే ఏమవుతుంది? పడిన శ్రమ అంతా వృధా అవుతుంది.

ఇరు వర్గాల వారు ఒక ఒడంబడిక చేసుకుని, ఆ తరువాత తగు కారణమేదీ లేకుండా దానిని భగ్నపరచిన వారి ఉపమానం కూడా ఇటువంటిదే.

ప్రస్తుత ప్రపంచంలో ఒక మనిషి సాటి మనుషులతో కలిసి సహజీవనం సాగిస్తుంటాడు. ప్రతి మనిషీ తన పనిని సాటి ఎందరో మనుషులతో కలిసి చేయవలసి ఉంటుంది. అందుకే సాముదాయిక జీవితంలో పరస్పరం నమ్మకం వ్యక్తుల మధ్య చాలా అవసరం. ఈ సామూహిక జీవితాన్ని సుస్థిరంగా ఉంచటానికే మనిషీ–

మనిషి మధ్య పదేపదే ఒప్పందాలు జరుగుతుంటాయి. మాట ఇచ్చి పుచ్చుకోవటం జరుగుతూ ఉంటుంది. ఇందు నిమిత్తం ఒక్కోసారి ఒట్టేసుకుంటారు. ఒక్కోసారి ఒట్టేసుకోరు. అంత చేసిన మీదట కూడా జనులు తగు కారణమేదీ లేకుండానే ఒప్పందాలను త్రెంచివేస్తే సామూహిక జీవితంలో అరాచకం అవ్యవస్థ నెలకొంటుంది. తత్కారణంగా విచ్ఛిన్నం ప్రబలుతుంది, నిర్మాణం ఆగిపోతుంది.

దేవుని పేరుతో జరిగే ఒప్పందాలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి : దేవుని మీద ప్రమాణం చేసే వాక్యం పలికి మరీ  ఎవరికయినా మాట ఇవ్వటం. రెండు: ప్రమాణ పూర్వకమైన వాక్యం పలుక పోయినప్పటికీ దైవాన్ని సాక్షిగా భావించి ఒప్పంద వ్యవహారం చేసుకోవటం. ఈ విధమైన అన్ని ఒడంబడికలు చేసుకునేవారు తమ వ్యవహారాలలో దైవాన్ని సాక్షిగా లేక జామీనుగా పెట్టినట్లే. దేవుని పేరుతో చేసుకోబడిన ఇలాంటి ఒప్పందాలను భగ్నపరచటం చాలా చెడ్డ విషయం. ఎందుకంటే మనిషి ఎదుటివానికి తనపై నమ్మకం ఏర్పడేలా చేసుకోవటానికి దేవుని పేరును వాడుకున్నాడు. కాని తీరా తన స్వప్రయోజనాలు అడ్డుపడినప్పుడు మాత్రం అతను దేవుణ్ణి నిర్లక్ష్యం చేశాడు.

వ్యక్తులు లేదా జాతులకు మధ్య జరిగే ఒడంబడికలు రెండు విధాలుగా ఉంటాయి. ఒకటి : అవి నియమ నిబంధనలకు లోబడి ఉంటం. రెండు : అవి స్వలాభాలకు లోబడి ఉండటం. ప్రాచీన కాలంలోగాని, నేడుగాని పరిస్థితి ఎలా ఉందంటే ఏదన్నా లాభం ఉందనుకుంటే ఒప్పందం చేసుకుంటున్నారు. ఒప్పందాన్ని భగ్నపరచటంలో లాభం ఉందనుకుంటే దానిని సులువుగా భగ్నపరుస్తున్నారు. దీనికి ప్రతిగా ఇస్లాం ప్రబోధించేదేమిటంటే ఒడంబడికలు షరీఅత్‌కు, నైతిక నియమాలకు కట్టుబడి ఉండేలా చేసుకోవాలి.

وَلَوْ شَاءَ اللَّهُ لَجَعَلَكُمْ أُمَّةً وَاحِدَةً وَلَٰكِن يُضِلُّ مَن يَشَاءُ وَيَهْدِي مَن يَشَاءُ ۚ وَلَتُسْأَلُنَّ عَمَّا كُنتُمْ تَعْمَلُونَ ﴿٩٣﴾

93. దేవుడు తలచుకుంటే మీ అందరినీ ఒకే సముదాయంగా చేసి ఉండేవాడు. కాని ఆయన తాను కోరిన వారిని మార్గ విహీనుల్ని చేస్తాడు. తాను కోరిన వారికి మార్గదర్శకత్వం వహిస్తాడు. మీరు చేసిన దాని గురించి మీరు తప్పక ప్రశ్నించ బడతారు.

---

ప్రపంచంలో భిన్నత్వం ఉంది, విభేదం ఉంది. ఇక్కడ సత్యంతోపాటే అసత్యమూ ఉంది. కారణం; దేవుని ప్రణాళికే. ఆ ప్రణాళికే 'పరీక్ష'.

ఈ ప్రపంచంలో పరీక్షించబడటానికే మనిషి వసింపజేయబడ్డాడు. ఒక

విషయాన్ని స్వీకరించే లేక తిరస్కరించే స్వేచ్ఛ ఇవ్వనంతవరకూ ఈ లక్ష్యం నెరవేరదు. ఆఖరికి అతనికి సత్యాన్ని అసత్యంగా, అసత్యాన్ని సత్యంగా నిరూపించే స్వేచ్ఛాధికారం కూడా యివ్వబడాలి. ఈ పరమార్ధమే గనక లేకుంటే దేవుడు మనిషిని కూడా ప్రపంచంలోని మిగతా వస్తువుల మాదిరిగా తన ఆజ్ఞకు తల ఒగ్గేలా చేసుకునేవాడే.

ఈ పరిస్థితి ప్రళయం వరకూ ఉంటుంది. తన బుద్ధీ వివేకాలను సద్వినియోగ పరుచుకున్నవాడెవడో, తన స్వలాభాల కోసం సత్యాన్ని లక్ష్యపెట్టనివాడెవడో ప్రళయ దినాన తేలిపోతుంది.

وَلَا تَتَّخِذُوٓا اَيْمَانَكُمْ دَخَلًا بَيْنَكُمْ
فَتَزِلَّ قَدَمٌۢ بَعْدَ ثُبُوْتِهَا وَ تَذُوْقُوا
السُّوْٓءَ بِمَا صَدَدْتُّمْ عَنْ سَبِيْلِ اللّٰهِ ۚ
وَ لَكُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿٩٤﴾ وَلَا تَشْتَرُوْا
بِعَهْدِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ۭ اِنَّمَا عِنْدَ اللّٰهِ
هُوَ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿٩٥﴾

94. మీరు మీ ప్రమాణాలను పరస్పర మోసానికి ఉపయోగించుకోకండి. అన్యధా నిలదొక్కుకున్న అడుగులు కాస్తా జారిపోయే ప్రమాదం ఉంది. తరువాత మీరు దైవమార్గం నుండి జనులను ఆపినందుకు శిక్షనూ చవిచూడవచ్చు. మీ పాలిట ఇది పెద్ద శిక్ష అయి ఉంటుంది. 95. దైవానికి చేసిన వాగ్దానాన్ని కొద్దిపాటి మూల్యానికి అమ్ముకోకండి. మీరు గనక తెలుసుకోగలిగితే, దేవుని వద్ద ఉన్నదే మీ కొరకు మేలైనది.

---

ప్రమాణం చేసి మరీ ఒప్పందం చేసుకోవటం దృఢమైన ఒప్పందానికి ప్రబల తార్కాణం. ఈ రకంగా చూసినప్పుడు ఈ సూక్తి క్రింద ఒప్పందాలన్నీ వచ్చేస్తాయి.

ఒకవేళ ఏ ముస్లిం అయినా ఇతరులతో ఒప్పంద పూర్వకమయిన వ్యవహారం చేసి, తగు కారణమేదీ లేకుండానే స్వప్రయోజనం కోసం దానిని భంగపరిస్తే సమాజంలో ముస్లింల నైతిక పరపతి బాగా దెబ్బతింటుంది. తత్ఫలితంగా వారి ఈ చర్య జనులను దైవమార్గం నుండి ఆపే సాధనంగా పరిణమిస్తుంది. ఖుర్ఆన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు: ఒక ముస్లిం ఒడంబడిక చేసుకుని, దానిపట్ల అతను విశ్వాస ఘాతుకానికి పాల్పడటాన్ని ఇస్లాం తిరస్కారి చూశాడంటే, అతనికి ఇస్లాంపై గల నమ్మకం కాస్తా వమ్మయిపోతుంది. తత్కారణంగా అతను ఇస్లాంలోకి రావటం మానుకుంటాడు.

(لأن الكافر اذا رأى أن المؤمن قد عاهده ثم غدره به لم يبق له وثوق بالدين فانصد بسببه عن الدخول فى الإسلام)

సాధారణంగా ఎవరయినా ఒడంబడికను అకారణంగా ఎందుకు భంగపరుస్తా డంటే, దానిని భంగపరచటం వల్ల అతనికి ఫలానా ప్రాపంచిక లాభం చేకూరు తుందన్న నమ్మకం ఏర్పడుతుంది. కాని సిసలయిన విశ్వాసి (మోమిన్) దృష్టి సతతం పరలోకంపై ఉంటుంది. అతని ఆంతర్యం ఎప్పుడు ప్రాపంచిక లాభం కోసం వాగ్దాన భంగానికి ప్రేరేపించినా, దీనివల్ల పరలోకంలో నష్టం వాటిల్లుతుందని అతను సమాధానమిచ్చుకుంటాడు. ప్రాపంచిక లాభం కన్నా పరలోక లాభం ఖచ్చితంగా అధికం కదా!

96. మీ వద్ద ఉన్నదంతా అయి పోతుంది. దేవుని వద్ద ఉన్నదే మిగిలి ఉంటుంది. ఓరిమిగల వారికి మేము, వారి సదాచరణకు గాను తప్పక మంచి ప్రతిఫలం ఇస్తాము. 97. ఏ వ్యక్తి సత్కార్యం చేసినా– అతను పురుషు డయినా, స్త్రీ అయినా – అతను గనక విశ్వసించి ఉంటే, మేమతనికి జీవనాన్ని – పవిత్ర జీవనిని– ప్రసాదిస్తాము. వారు చేసుకున్న సత్కర్మలకు గాను మేము వారికి అత్యుత్తమ ప్రతిఫలం ఇస్తాము.

مَا عِنْدَكُمْ يَنْفَدُ وَمَا عِنْدَ اللّٰهِ بَاقٍ ۗ وَ
لَنَجْزِيَنَّ الَّذِيْنَ صَبَرُوْٓا اَجْرَهُمْ
بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٦﴾ مَنْ عَمِلَ
صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ
فَلَنُحْيِيَنَّهٗ حَيٰوةً طَيِّبَةً ۚ وَلَنَجْزِيَنَّهُمْ
اَجْرَهُمْ بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٧﴾

---

దైవసందేశహరునికి సహాయపడటమంటే సాంప్రదాయిక మత వ్యవస్థను విడిచిపెట్టి సాంప్రదాయేతర మతంతో తన సంబంధాన్ని ఏర్పరచుకోవటమే. ఈ రకమయిన చర్య ఏ మనిషికయినా చాలా కష్టమే. తనకు లభించే స్వప్రయోజనాన్ని త్యాగం చేయటానికి అంగీకరించినవాడే ఇంతటి సాహసానికి సిద్ధపడతాడు. అలా చేసినవాడు దేవుని వద్ద లభించే లాభం వైపునకు మొగ్గుచూపాడన్నమాట!

ఈ విధమయిన నిర్ణయం గైకొనేందుకు గొప్ప 'ఓరిమి' అవసరం. అంటే మనిషి రేపటి రోజున లభించే లాభం కోసం నేటి నష్టాన్ని భరించటమన్నమాట! కనిపించే వస్తువుకు ప్రతిగా కానరాని వస్తువుకు ప్రాధాన్యత ఇచ్చే సామర్థ్యమన్నమాట!! తక్షణం చేకూరే ప్రయోజనం కోసం ఎగబడకుండా త్యాగాల మూల్యంపై లభించే మహత్తర వస్తువు కోసం వజ్ర సంకల్పం చేసుకోవటమన్నమాట!!! ఇటువంటి స్థిర సంకల్పం కల దైవదాసులే దేవుని తరఫున లభించే మహదానుగ్రహాలకు హక్కు దారులు.

స్వచ్ఛమైన సత్యధర్మంకోసం సాంప్రదాయిక వ్యవస్థను పరిత్యజించే నష్టాన్ని కొని తెచ్చుకున్న వారిని చూసి జనులు 'పిచ్చోళ్ళు' అనుకుంటారు. వారు సర్వనాశనమై పోయారని కూడా వ్యాఖ్యానిస్తారు. అయితే ఇలాంటి త్యాగమూర్తులకు పరిపూర్ణ ప్రతిఫలం ఇస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. మరణానంతర జీవితంలో ఆయన వారికి అత్యంత శ్రేష్ఠమయిన జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఏ వస్తువులను వారు తాత్కాలికంగా కోల్పోయారో వాటిని ఆయన వారికి అత్యుత్తమ రూపంలో– శాశ్వత ప్రాతిపదికపై ఇస్తాడు.

దేవుని ఈ వాగ్దానం పురుషులకు మాదిరిగానే స్త్రీలకు కూడా ఉంది. ప్రతిఫలం విషయంలో దేవుని వద్ద స్త్రీ పురుష విచక్షణకు తావులేదు.

98. (ప్రవక్తా!) నీవు ఖుర్ఆన్ పారాయణానికి ఉపక్రమించినపుడు, శాపగ్రస్తుడయిన షైతాన్ బారి నుండి దేవుని శరణు వేడుకో. 99. విశ్వసించి, తమ ప్రభువుపైనే భారం మోపిన వారిపై వాడి జోరు (పెత్తనం) సాగదు. 100. వాడితో సావాసం చేసి, దైవానికి భాగస్వాముల్ని కల్పించే వారిపై మాత్రమే వాడి జోరు సాగుతుంది.

فَإِذَا قَرَأْتَ الْقُرْآنَ فَاسْتَعِذْ بِاللَّهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ ﴿٩٨﴾ إِنَّهُ لَيْسَ لَهُ سُلْطَانٌ عَلَى الَّذِينَ آمَنُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٩٩﴾ إِنَّمَا سُلْطَانُهُ عَلَى الَّذِينَ يَتَوَلَّوْنَهُ وَالَّذِينَ هُم بِهِ مُشْرِكُونَ ﴿١٠٠﴾

---

ఖుర్ఆన్‌ను పారాయణం చేసే స్వరూపాలు రెండు. ఒకటి : తన స్వీయ ఉపదేశం కొరకు పఠించటం. రెండు : సందేశ ప్రధానమైన లక్ష్యంతో ఇతరులకు చదివి వినిపించటం. ఖుర్ఆన్ వాక్యాలను పునరుక్తం చేసినా లేక దాని ప్రతి పదార్థాలను విశదీకరించినా– రెండు సందర్భాలలోనూ మనిషి షైతాన్ బారి నుండి దేవుని శరణు వేడుకోవాలి. **'త అవ్వుజ్'** అంటే కేవలం నిర్ధారిత పదజాలాన్ని పునరావృతం చేయటం మాత్రమే కాదు, మనిషి షైతాన్ దాడులను ఎదుర్కోవటానికి మనఃపూర్వకంగా సాయుధుడై ఉండటమన్నమాట!

షైతాన్ ఎల్లవేళలా మనిషి కొరకు మాటేసి ఉంటాడు. వాడు ఖుర్ఆన్ వాక్యాల నిజభావాన్ని పతిత మనసులో మార్చివేస్తాడు. మూలంలో లేని విషయాన్ని అతని వ్యాఖ్యానంలో వచ్చేలా ప్రేరేపిస్తాడు. అలాగే షైతాన్ సందేశప్రదాతకు– ఆహూతులకు మధ్య చిచ్చుపెట్టి, సందేశ కార్యం కుంటుపడేలా చేస్తాడు.

అయితే దేవుడు షైతాన్‌కు కేవలం కవ్వించే, రెచ్చగొట్టే స్వేచ్ఛ మాత్రమే ఇచ్చాడు. బలవంతంగా ఎవరినయినా అపమార్గం పట్టించే శక్తిని దేవుడు ఆ ధూర్తునికి ఇవ్వలేదు. దైవంతో మనస్ఫూర్తిగా సంబంధం ఏర్పరచుకున్న వారిపై అతని పెత్తనం సాగబోదు. అయితే అజాగ్రత్తలో పడి ఉన్న వారిని, తన మాటలపై శ్రద్ధచూపేవారిని షైతాన్ సులువుగా లొంగదీసుకుంటాడు. ఆ తరువాత తాను కోరిన దిశ వైపు వారిని తీసుకుపోతాడు.

وَإِذَا بَدَّلْنَا آيَةً مَكَانَ آيَةٍ ۙ وَاللَّهُ
أَعْلَمُ بِمَا يُنَزِّلُ قَالُوا إِنَّمَا أَنْتَ
مُفْتَرٍ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿١٠١﴾ قُلْ
نَزَّلَهُ رُوحُ الْقُدُسِ مِنْ رَبِّكَ بِالْحَقِّ
لِيُثَبِّتَ الَّذِينَ آمَنُوا وَهُدًى
وَبُشْرَىٰ لِلْمُسْلِمِينَ ﴿١٠٢﴾

101. మేము ఒక సూక్తి స్థానంలో మరో సూక్తిని మార్చినపుడు – తాను అవతరింపజేసిందేమిటో అల్లాహ్‌కు బాగా తెలుసు – 'నీవు స్వయంగా దీనిని (ఈ ఖుర్‌ఆన్‌ను) కల్పించి తెచ్చావు' అని వారంటున్నారు. అసలు విషయం ఏమిటంటే వారిలో చాలామంది తెలియని వారు. 102. వారికి చెప్పు: 'దీనిని "పరిశుద్ధాత్మ" మీ ప్రభువు తరఫు నుండి సత్యసమేతంగా అవతరింపజేసింది – తద్వారా అది విశ్వసించిన వారికి స్థిరత్వాన్ని ఇవ్వటానికి, ఇంకా అది విధేయులయిన వారికి మార్గదర్శకం, శుభవార్త కాగలగటానికి.'

---

ఖుర్‌ఆన్ ఒక సందేశ ప్రధానమైన గ్రంథం. దాని వివిధ భాగాలు 23 సంవత్సరాల వ్యవధిలో కొద్దికొద్దిగా– అంచెల వారీగా – అవతరించాయి. సందేశం, సంస్కరణా పరమార్థాల దృష్ట్యా కొన్ని ఆజ్ఞలు అవసరాల కనుగుణంగా కూడా వచ్చాయి. (ఉదాహరణకు :వ్యతిరేక శక్తులకు ప్రతిగా సహనం వహించమని మొదటి దశలో ఆజ్ఞాపించబడింది. ఆ తరువాత వారికి వ్యతిరేకంగా యుద్ధం చేయండి అని ఆదేశించటం జరిగింది.)

ఈ రకమయిన 'పరివర్తన'లను ఆధారంగా చేసుకుని కొంతమంది వ్యతిరేకులు, ఖుర్‌ఆన్ దైవగ్రంథం కాదంటారు. ఇది ముహమ్మద్ స్వంత రచన అనీ, దానిని ఆయన దేవుని గ్రంథంగా చెప్పుకున్నారని, నిజంగా అది దైవగ్రంథమే అయివుంటే అందులో ఇలాంటి మార్పులు ఉండేవి కావని విమర్శిస్తారు.

వ్యతిరేకులు ఖుర్ఆన్ విషయంలో చిత్తశుద్ధి కలవారై ఉంటే, మార్పుకు సంబంధించిన సంఘటనను వారు సరైన దిశలో నుండి చూసివుంటే, అంచెలవారీ ఆదేశాలలోని యుక్తి ఏమిటో వారికి కనిపించి ఉండేది. ఏ విషయంలో వారికి సత్యాన్ని ధ్రువపరిచే సామగ్రి దాగి ఉందో, దానిని వారు తమ కొరకు నిందార్హమైనదిగా చేసుకున్నారు.

ఖుర్ఆన్ సత్యసమేతంగా అవతరింపజేయబడింది. ఇక్కడ సత్యం అంటే దేవుని స్వచ్ఛమయిన ధర్మం(దీన్) అని భావం. ఎవరయితే సత్యం కొరకు తహతహలాడతారో, కలుషిత ధర్మాలతో సంతృప్తి చెందరో, అలాంటి వారికి ఖుర్ఆనీ ధర్మంలో వారి అన్వేషణకు తగిన సమాధానం ఉంది. వారి హృదయాలు నెమ్మదించే సామగ్రి ఉంది.

103. 'ఒకానొక మనిషి ఇతనికి నేర్పుతున్నాడ'ని వారు చెబుతున్న సంగతి మాకు తెలుసు. ఏ వ్యక్తిని వారు సూచిస్తున్నారో అతను అరబ్బేతరుడు (అజమీ), అరబీ భాష రానివాడు. కాగా; ఈ ఖుర్ఆన్ స్వచ్ఛమయిన అరబీలో ఉంది.
104. నిశ్చయంగా ఎవరయితే దైవ సూక్తులను విశ్వసించరో, వారికి దేవుడు ఎన్నటికీ సన్మార్గం చూపడు. వారికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది. 105.
దైవసూక్తులపై నమ్మకం లేని వారు మాత్రమే అబద్ధాలను కల్పిస్తారు. అలాంటివారే అసలు అబద్ధాలకోరులు.

وَلَقَدْ نَعْلَمُ أَنَّهُمْ يَقُولُونَ إِنَّمَا يُعَلِّمُهُ
بَشَرٌ ۗ لِسَانُ الَّذِي يُلْحِدُونَ إِلَيْهِ
أَعْجَمِيٌّ وَهَٰذَا لِسَانٌ عَرَبِيٌّ مُبِينٌ ﴿١٠٣﴾
إِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِآيَاتِ اللَّهِ لَا
يَهْدِيهِمُ اللَّهُ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٠٤﴾
إِنَّمَا يَفْتَرِي الْكَذِبَ الَّذِينَ لَا
يُؤْمِنُونَ بِآيَاتِ اللَّهِ ۖ وَأُولَٰئِكَ هُمُ
الْكَاذِبُونَ ﴿١٠٥﴾

---

మక్కాలో కొంతమంది బానిసలుండేవారు. తఫ్సీర్ గ్రంథాల్లో వారి పేర్లు జబ్ర్, యసార్, ఆయష్, యయీష్‌గా పేర్కొనబడ్డాయి. ఈ సందర్భంగా సల్మాన్ ఫార్సీ పేరు కూడా వస్తుంది, తరువాతి కాలంలో ఆయన ఇస్లాం స్వీకరించారు– ఈ బానిసలు యూదులో, క్రైస్తవులో అయి ఉండేవారు. అందువల్ల వారికి ప్రాచీన మత గ్రంథాల గురించి, యూద క్రైస్తవ మతాల గురించి పరిజ్ఞానం ఉండేది. వారు మక్కా వారవటం చేత ఏదో ఒక సందర్భంగా ముహమ్మద్ (సఅసం)కు తారసపడటం సహజమే కాబట్టి, ముహమ్మద్ (స)కు వారు దైవ విషయాలు

తెలియజేస్తున్నారని ఖురైషులకు అనుమానం కలిగింది."ఈ అజమీ జనులే ముహమ్మద్ (స)కు ఉప్పు అందిస్తున్నారు. ముహమ్మద్ (స) వాటిని దైవవాక్కుగా మన ముందు సమర్పిస్తున్నాడ"ని ఖురైషులు నిందించారు.

ఇంత చవుకబారు మాట వారెందుకు అన్నట్లు? ఎందుకంటే వారు తమ సమకాలీకుడైన ప్రవక్తకు విలువ ఇవ్వలేదు. ముహమ్మద్(స) తమలోని వ్యక్తి కావటం వల్ల వారాయన్ని దైవసందేశ హరునిగా అంగీకరించటానికి వెనుకాడారు.

ఈ సూక్తి ద్వారా అవగతమయ్యేదేమిటంటే ఏం చెబుతున్నాడు? అని ఆలోచించకుండా, ఎవరు చెబుతున్నారు? అని చూసే వారికి సత్యాన్ని స్వీకరించే సద్బుద్ధి ప్రాప్తించదు. వారు సత్యాన్ని ఒప్పుకునేబదులు, సత్యధ్వజ వాహకునికి వ్యతిరేకంగా అసత్యాలు కల్పించటంలో నిమగ్నులవుతారు. వారు పెద్దపెద్ద విషయాలను వదిలేసి, చిన్నచిన్న విషయాలను సాకుగా తీసుకుని సత్యసందేశ ప్రదాతపై బురద జల్లేందుకు యత్నిస్తారు. జీవితాంతం వారు ఇలాంటి చేష్టలే చేసి చచ్చిన మీదట దేవుని ఉచ్చులో బిగుసుకుంటారు.

106. విశ్వసించిన పిదప దైవాన్ని తిరస్కరించిన వ్యక్తి – బలాత్కారం వల్ల ఎవరయినా అవిశ్వాస వాక్కు పలికితే, ఆ క్షణంలో అతని మనస్సాక్షి విశ్వాసంపై స్థిరంగా ఉన్నట్లయితే (అతను క్షంతవ్యుడే) – కాని ఏ వ్యక్తి అయినా మన సారా తిరస్కారానికి ఒడిగడితే అలాంటి వారిపై దైవాగ్రహం విరుచుకుపడుతుంది. వారికి ఘోర యాతన తప్పదు. 107. ఇలా ఎందుకంటే వారు పరలోక జీవితంపై ప్రాపంచిక జీవితాన్నే ఇష్టపడ్డారు. దేవుడు తిరస్కార జనులకు సన్మార్గం చూపడు. 108. వారెలాంటి వారంటే, దేవుడు వారి హృదయాలపై, వారి చెవులపై, వారి కళ్ళపై ముద్ర వేసేశాడు. వారు పూర్తిగా పరధ్యానానికి లోనై ఉన్నారు. 109. ఖచ్చితంగా వారు

مَنْ كَفَرَ بِاللّٰهِ مِنْۢ بَعْدِ اِيْمَانِهٖۤ اِلَّا مَنْ
اُكْرِهَ وَقَلْبُهٗ مُطْمَئِنٌّۢ بِالْاِيْمَانِ وَلٰكِنْ
مَّنْ شَرَحَ بِالْكُفْرِ صَدْرًا فَعَلَيْهِمْ غَضَبٌ
مِّنَ اللّٰهِ ۚ وَلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿١٠٦﴾ ذٰلِكَ
بِاَنَّهُمُ اسْتَحَبُّوا الْحَيٰوةَ الدُّنْيَا عَلَى
الْاٰخِرَةِ ۙ وَاَنَّ اللّٰهَ لَا يَهْدِى الْقَوْمَ
الْكٰفِرِيْنَ ﴿١٠٧﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ طَبَعَ اللّٰهُ
عَلٰى قُلُوْبِهِمْ وَسَمْعِهِمْ وَاَبْصَارِهِمْ ۚ وَ
اُولٰٓئِكَ هُمُ الْغٰفِلُوْنَ ﴿١٠٨﴾ لَا جَرَمَ اَنَّهُمْ فِى
الْاٰخِرَةِ هُمُ الْخٰسِرُوْنَ ﴿١٠٩﴾

పరలోకంలో నష్టపోయిన వారిలో ఉంటారు.

---

దైవసన్నిధిలో నిజస్థితి మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది; బాహ్యస్థితి కాదు. అందుకే ఇస్లాంలో మనిషికి ఎన్నో రాయితీలు ఇవ్వబడ్డాయి. సౌలభ్యాలు కల్పించబడ్డాయి. ఒకవేళ ఏ వ్యక్తి అయినా హృదయపూర్వకంగా దేవుని విశ్వాస పాత్రుడై ఉండి, గత్యంతరం లేని స్థితిలో తన ప్రాణాన్ని కాపాడుకోవటానికి విశ్వాస విరుద్ధమయిన మాట నోటితో చెప్పినా, దైవసన్నిధిలో దానిపై నిలదీత ఉండదు. కాని షైతాన్ ఒత్తిడికి లొంగిపోయి లోపలి నుండి మారిపోయినవారు, పైకి విశ్వాసులుగా నటించేవారు మాత్రం క్షమార్హులు కారు.

మనిషి విశ్వాసానికి బదులు అవిశ్వాస వైఖరిని అవలంబించాడంటే దాని వెనుక ప్రధాన కారణం ప్రాపంచిక వ్యామోహం అయి ఉంటుంది. అతను తన ప్రాపంచిక స్వలాభం ప్రమాదంలో పడటం చూసి అవిశ్వాస వైఖరికి ఒడిగడతాడు. అతనే గనక పరలోకం విలువను గుర్తెరిగినవాడై ఉంటే ప్రాపంచిక స్వలాభం అతని కంటికి చాలా అల్పంగా కనిపించి ఉండేది.

ఎవరి దృష్టిలోనయినాసరే ప్రాపంచిక లాభాలు పరలోక ప్రయోజనాలకన్నా ముఖ్యమైనవిగా ఉన్నప్పుడు వారు వ్యవహారాలను పరలోక దృక్పథంతో ఆలోచించరు. వారు చూస్తారు, వింటారు గాని ప్రపంచం వైపు మొగ్గుచూపిన వారవటం చేత వస్తువుల పరలోక పార్శ్వం వారి దృష్టినుండి కనుమరుగైపోతుంది. ప్రాపంచిక పరమార్థాలతో కూడిన కోణం మాత్రమే వారికి కానవస్తుంది. ఎవరయితే ఈ అలసత్వం ఆఖరి అంచుల వరకూ చేరుకుంటారో వారికి వారి భాగంగా శాశ్వతమయిన నష్టం తప్ప మరొకటి ప్రాప్తించదు.

110. మరెవరయితే కఠిన పరీక్షకు లోనయిన తరువాత వలస పోయారో (హిజ్రత్ చేశారో), తరువాత నిరంతర పోరాటం సాగించారో, సహన స్థయిర్యాలను కనబరిచారో అలాంటి వారిని – ఈ విషయాలన్నింటి తర్వాత– నీ ప్రభువు క్షమించేవాడు, కరుణించేవాడు. 111. ఆ రోజు ప్రతి వ్యక్తీ తన తరఫునే వాదిస్తూ వస్తాడు. ప్రతి వ్యక్తికీ అతను చేసుకున్న

ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ هَاجَرُوا مِنْ بَعْدِ
مَا فُتِنُوا ثُمَّ جٰهَدُوا وَصَبَرُوٓا إِنَّ
رَبَّكَ مِنْ بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١١٠﴾
يَوْمَ تَأْتِي كُلُّ نَفْسٍ تُجَادِلُ عَنْ نَّفْسِهَا وَ
تُوَفّٰى كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ وَهُمْ لَا
يُظْلَمُونَ ﴿١١١﴾

దాని ప్రతిఫలం పూర్తిగా ఇవ్వబడు తుంది. వారికి ఎలాంటి అన్యాయం జరగదు.

---

అసత్యం ఆధిపత్యం వహించిన వ్యవస్థలో ఒక వ్యక్తి సత్యాన్ని స్వీకరిస్తే అతనిపై విరుచుకుపడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. మళ్లీ ఆ వ్యక్తిని సాంప్రదాయిక వ్యవస్థ వైపు తిరిగి రప్పించేందుకు ఒత్తిడి వస్తుంది. అలాంటి పరిస్థితిలో కూడా ఎవరయినా సత్యంపై స్థిరత్వం కనబరిస్తే, అతను నమ్ముకున్న సత్యం కోసం తన ఇల్లూ వాకిలినీ, ఆస్తిపాస్తులను కూడా వదులుకుంటే అతనే సిసలయిన ముహాజిర్, ముజాహిద్. అల్లాహ్ దృష్టిలో అతను గొప్ప పుణ్యఫలానికి అర్హుడు.

ప్రాపంచిక పరీక్షలలో మనిషిని సత్యంపై స్థిరంగా ఉంచగలిగేది పరలోక చింతనే. ప్రతి మనిషిపై శీఘ్రంగానే ఒక భయంకరమయిన దినం రానున్నది. ఆ రోజు ఎంత గడ్డు రోజై ఉంటుందంటే ఆనాడు మనిషి తన మిత్రులను, బంధువులను కూడా మరచిపోతాడు.అక్కడ ఎవరూ ఎవరి తరఫునా మాట్లాడలేడు. ఎవరి పక్షాన కూడా సిఫారసు చేసేందుకు నిలబడడు. మనిషికి గనక రానున్న ఆ దినం గురించిన చింత ఉంటే అతను ఏ నష్టాన్నయినా భరిస్తాడు గాని సత్యాన్ని పరిత్యజించడు.

112. దేవుడు ఒక పట్టణవాసుల దృష్టాంతం వివరిస్తున్నాడు. వారు సురక్షితంగా, నిశ్చింతగా జీవితం గడిపేవారు. వారికి వారి జీవనోపాధి నలువైపుల నుండీ పుష్కలంగా లభించేది. కాని ఆ పట్టణ ప్రజలు దేవుని వరప్రసాదాల పట్ల కృతఘ్నతకు పాల్పడ్డారు. అందుకే దేవుడు వారి స్వయంకృతాల కారణంగా వారికి ఆకలి, భయాందోళనల రుచి చూపించాడు.
113. వారివద్దకు ఒక ప్రవక్త – ఖుద్దుగా వారిలో నుండే–వచ్చాడు. కాని వారతన్ని అసత్యవాదిగా చిత్రీకరించారు. మరి వారు దుర్మార్గంలో చెలరేగి పోతున్నప్పుడు శిక్ష వారిని అకస్మాత్తుగా కబళించింది.

وَضَرَبَ اللَّهُ مَثَلًا قَرْيَةً كَانَتْ آمِنَةً
مُطْمَئِنَّةً يَأْتِيهَا رِزْقُهَا رَغَدًا مِنْ كُلِّ
مَكَانٍ فَكَفَرَتْ بِأَنْعُمِ اللَّهِ فَأَذَاقَهَا اللَّهُ
لِبَاسَ الْجُوعِ وَالْخَوْفِ بِمَا كَانُوا
يَصْنَعُونَ ﴿١١٢﴾ وَلَقَدْ جَاءَهُمْ رَسُولٌ
مِنْهُمْ فَكَذَّبُوهُ فَأَخَذَهُمُ الْعَذَابُ وَ
هُمْ ظَالِمُونَ ﴿١١٣﴾

మనుషులు నివసించే ఏ పల్లెసీమలో అయినా పాడిపంటలు పొంగి పొర్లు తున్నప్పుడు దేవుడు వారి మధ్యన ఏ వ్యక్తినయినా సత్యం వైపునకు పిలిచేందుకు నిలబెడితే, వారి ముందు రెండే అవకాశాలు (పరిస్థితులు) ఉంటాయి. వారు సత్యాన్ని స్వాగతించాలి. తత్ఫలితంగా వారు మరిన్ని దైవానుగ్రహాలకు, కానుకలకు నోచుకుంటారు. ఒకవేళ వారలా చేయకపోతే వారు రకరకాల పరీక్షలకు లోను చేయబడతారు. ఈ పరీక్షలు వారి పాలిట హెచ్చరికలుగా మాత్రమే ఎదురవుతాయి గాని, శిక్షలుగా కావు. ప్రజలను అప్రమత్తం చేయాలన్నదే వాటి ప్రధాన ఉద్దేశం.

ఈ హెచ్చరికల తరువాత కూడా వారు దారికి రాకపోతే – సందేశ ప్రధాన కార్యక్రమం పూర్తయిన తరువాత – ఆ జాతి తుదముట్టించబడుతుంది. పరలోక అవస్థలో చేరాక అది శాశ్వతమయిన యాతనను చవిచూడవలసి ఉంటుంది.

فَكُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ حَلَالًا طَيِّبًا
وَاشْكُرُوا نِعْمَتَ اللَّهِ إِن كُنتُمْ إِيَّاهُ
تَعْبُدُونَ ﴿١١٤﴾ إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ
وَالدَّمَ وَلَحْمَ الْخِنزِيرِ وَمَا أُهِلَّ
لِغَيْرِ اللَّهِ بِهِ ۖ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا
عَادٍ فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١١٥﴾

114. మీరు నిజంగా దైవాన్ని ఆరాధించే వారే అయితే, దేవుడు మీకు ప్రసాదించిన ధర్మసమ్మతమయిన, పరిశుద్ధమయిన ఆహార పదార్థాలను తినండి. దైవాను గ్రహాల పట్ల కృతజ్ఞులై ఉండండి. 115. ఆయన మీ కొరకు నిషేధించినవి ఏవ యినా ఉంటే అవి ఇవి : మృత జంతువు, రక్తం, పందిమాంసం, దైవేతర పేరు పలికి కోయబడిన జంతువు. మరెవరయినా గత్యంతరం లేని పరిస్థితిలో (ఆకలి బాధకు తాళలేక) – అయిష్టంగా, హద్దు మీరకుండా–కొద్దిగా తింటే నిశ్చయంగా దేవుడు క్షమించేవాడు, జాలిచూపేవాడు.

---

దైనందిన జీవితంలో మనిషి తినే ఆహార పదార్థాల ప్రస్తావన ఈ సూక్తిలో వచ్చింది. దేవుడు మనిషికి ఆహారంగా సృష్టించిన వస్తువులలో కొన్ని నిర్ధారితమైనవి తప్ప మిగిలినవన్నీ మనిషి కొరకు ధర్మసమ్మతం గావించబడ్డాయి. అయితే ప్రాచీన కాలపు ముష్రిక్కు (బహు దైవోపాసకుడు) దేవుడు హలాల్ (ధర్మసమ్మతం)గా చేసిన ఎన్నో ఆహార వస్తువులను తనంతట తానే హరామ్ (నిషిద్ధం)గా ఖరారు చేసుకున్నాడు. కాగా; నేటి ఆధునిక నాస్తికుడు – దీనికి భిన్నంగా– దేవుడు నిషేధించిన ఎన్నో ఆహార వస్తువులను తన కొరకు హలాల్ (ధర్మసమ్మతం) చేసేసుకున్నాడు.

ఇవి రెండూ అధర్మమే. ఇవి రెండూ నష్టకరమే. దేవుడు ఈ వరాల ద్వారా మనిషిలోని మనసులో ఏ మంచిని సృజించదలిచాడో దానిని ఈ రెండు అతివాదాలు సంహరిస్తాయి.

ఆహారం మనిషి అవసరాలలో అత్యంత ముఖ్యమైనది. అనుదినం మనిషికి దాని అవసరం ఉంటుంది. మనిషి ఆహారం తిన్నప్పుడు దానిని దైవ ప్రసాదితంగా భావించి మరీ తినాలని, దానికి గాను దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని దేవుడు కోరుతున్నాడు. కాని మానవుడు వ్యవహారమంతటినీ తల్లక్రిందులుగా చేసేశాడు.

ప్రాచీన బహుదైవోపాసనా యుగంలో మానవుడు ఈ ఆహార వస్తువులను దేవతల వైపు మళ్లించాడు. దేవుని బదులు దేవతల మూలంగానే అవి లభ్యమవుతున్నాయని భావించాడు. కాగా; ఆధునిక నాస్తిక యుగపు మానవుడు ఈ వ్యవహారమంతటినీ తన మనోవాంఛలకు లోబడి ఉండేలా చేసేశాడు. అతను దేవుడు నిషేధించిన ఆహార వస్తువులను కూడా తన కొరకు హలాల్ చేసేసుకున్నాడు. తత్ఫలితంగా దేవుడు సృష్టించిన వస్తువులు అతని కోసం కేవలం రుచుల, అభిరుచుల విస్తరిగా మారిపోయాయి.

గత్యంతరం లేని స్థితిలో ఎవరయినా దేవుని ఆహార శాసనాలను మారిస్తే సిగ్గుతో కుంచించుకుపోతూ మాత్రమే అలా చేయాలిగాని విశృంఖలత్వంతో కాదు.

116. మీ నోళ్ళు కల్పించిన అబద్ధాల ఆధారంగా, 'ఇదేమో హలాల్, ఇది మాత్రం హరామ్' అంటూ దేవునికి అసత్యాలను ఆపాదించకండి. దేవునికి అసత్యాలను అంటగట్టేవారు కృతార్థులు కాలేరు. 117. వారు కొద్దిపాటి లబ్దిని పొందవచ్చు. కాని వారికి బాధాకరమయిన శిక్ష తథ్యం.

وَلَا تَقُولُوا لِمَا تَصِفُ أَلْسِنَتُكُمُ الْكَذِبَ هَٰذَا حَلَالٌ وَهَٰذَا حَرَامٌ لِتَفْتَرُوا عَلَى اللَّهِ الْكَذِبَ ۚ إِنَّ الَّذِينَ يَفْتَرُونَ عَلَى اللَّهِ الْكَذِبَ لَا يُفْلِحُونَ ﴿١١٦﴾ مَتَاعٌ قَلِيلٌ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١١٧﴾

---

సాధారణంగా మనిషి తిను పదార్థాలలో కొన్నింటిని ధర్మసమ్మతంగా, మరి కొన్నింటిని అధర్మంగా ఖరారు చేసుకుంటాడు. మూఢ నమ్మకాల వల్లనో, మనోవాంఛల కారణంగానో ఇలా జరుగుతుంది. కాని ఇలా చేసేవారు చేయాల్సిందంతా చేసేసి దానిని మతం వైపు మరలిస్తారు.

ఈ రకమయిన హలాల్-హరామ్‌ల (ధర్మాధర్మాల) వల్ల సంభవించే అపార

నష్టం ఏమిటంటే, దీనివల్ల ప్రజలలో మూఢ నమ్మకాలు ప్రబలుతాయి. కోర్కెల దాస్యం చేసే స్వభావం జనిస్తుంది. వాస్తవానికి ఈ ప్రపంచంలో మనిషి ఒక్క దేవుని దాసుడిగా మాత్రమే ఉండాలి.

ఈ ప్రపంచంలో – పరీక్ష కారణంగా– మనిషికి స్వాతంత్ర్యం లభించింది. మూఢ నమ్మకాలను, కోర్కెలను తన ధర్మంగా చేసుకునే అవకాశం లభించటానికి ముఖ్య కారణం ఈ స్వాతంత్ర్యమే. కాని పరీక్షా వ్యవధి ముగిసినంతనే మనిషికి తెలిసివస్తుంది– తన కొరకు ఒకే ఒక సంభావిత మార్గం ఉండేదని. అంటే తాను దైవ దాస్యాన్నే తన జీవన విధానంగా చేసుకోవాల్సింది. ఇది మినహా తాను తొక్కిన కొత్త పుంతలన్నీ పరీక్షా స్వాతంత్ర్యపు దుర్వినియోగమే తప్ప మరొకటి కాదని అతనికి బోధపడుతుంది. పరీక్షలో తప్పినవారు అనుభవించే దానినే ఆనాడు అతను అనుభవించవలసి ఉంటుంది.

118. లోగడ మేము నీకు తెలిపి ఉన్న కొన్ని ఆహార వస్తువులను యూదుల కొరకు నిషేధించాము. మేము వారికె లాంటి అన్యాయం చేయలేదు. పైగా వారే తమ స్వయానికి అన్యాయం చేసు కున్నారు.

وَعَلَى الَّذِينَ هَادُوا حَرَّمْنَا مَا قَصَصْنَا عَلَيْكَ مِنْ قَبْلُ ۚ وَمَا ظَلَمْنٰهُمْ وَلٰكِنْ كَانُوٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿١١٨﴾

---

ఇస్లామీయ షరీఅత్‌లో హరామ్ గావించబడని కొన్ని ఆహార వస్తువులు యూదుల మత గ్రంథాలలో హరామ్‌గా ఉన్నాయి. (అన్ నిసా:160). దీని అర్థం దేవుడు రెండు రకాల ఆదేశాలిచ్చాడని ఎంత మాత్రం కాదు. ఖుర్ఆన్‌లో ఇక్కడ (అన్ నహ్ల్–115) హరామ్‌గా పేర్కొనబడిన వస్తువులే యూదుల కొరకు కూడా హరామ్‌గా పేర్కొనబడ్డాయి. కాని యూదులు తరువాతి కాలంలో తమ స్వంత అభిప్రాయాల మూలంగా కొన్ని ధర్మసమ్మతమయిన వస్తువులను కూడా తమ కోసం నిషేధించుకున్నారు. ప్రవక్తలు నచ్చజెప్పినప్పటికీ వారు తమ స్వీయకల్పిత ధర్మాన్ని వదులు కోవటానికి సిద్ధమవలేదు.

దానికితోడు వారు చేసిన మరో అన్యాయం ఏమిటంటే; మొదట వారు దేవుడు హలాల్ చేసిన వాటిని తమ కోసం నిషేధించుకుని అనవసరంగా కష్టాల్లో ఇరుకున్నారు. తరువాత వారు ఆ హరామ్‌పై స్థిరంగా ఉండలేకపోయినప్పుడు విశ్వాసపరంగా దానిని హరామ్‌గా భావిస్తూనే, ఆచరణాత్మకంగా దానిని తమ కోసం హలాల్ చేసేసుకున్నారు. ఈ విధంగా వారు రెండు నేరాలు చేశారు.

మనిషి తన స్వీయకల్పిత సిద్ధాంతాలననుసరించి ధర్మసమ్మతమయిన దానిని తన కొరకు అధర్మంగా ఖరారు చేసుకుని, దానికోసం త్యాగాలు చేస్తూపోతే, ఒక విధంగా తన ఆత్మపై జులుం చేసుకోవటమే అవుతుంది; అది దైవమార్గంలో త్యాగం ఎంత మాత్రం కాదు.

ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ عَمِلُوا السُّوءَ
بِجَهَالَةٍ ثُمَّ تَابُوا مِنْ بَعْدِ ذَٰلِكَ
وَأَصْلَحُوا إِنَّ رَبَّكَ مِنْ بَعْدِهَا
لَغَفُورٌ رَحِيمٌ ﴿١١٩﴾ ع ٢١

119. మరెవరయినా అజ్ఞానం కారణంగా చెడు చేసి, పిదప పశ్చాత్తాప పడి, స్వీయ సంస్కరణ చేసుకుంటే నీ ప్రభువు ఈ పశ్చాత్తాపం తరువాత వారిని క్షమించేవాడు, దయ చూపేవాడు.

---

చెడుకు దురభిమానం, తలబిరుసుతనం వంటి భావాలు కూడా తోడైనట్లయితే మనిషి ఆ చెడును వదలటానికి ససేమిరా అంటాడు. తని చెడును చెడుగా నిరూపించ టానికి ఎన్ని ఆధారాలు చూపినా ఒప్పుకోడు. కాని మరో రకమయిన చెడు కేవలం అజ్ఞానం, అవివేకం వల్ల జరుగుతుంది. మనిషి తెలియక ఏదన్నా తప్పు చేసేస్తాడు. ఇలాంటి మనిషిలో మంకుతనం ఉండదు. అతను చేసిన తప్పును ఆధారాల ద్వారా చూపితే వెంటనే పశ్చాత్తాపభావంతో మరలివస్తాడు. ఇక మీదట సరైన మార్గాన నడుస్తాడు.

మొదటి రకం జనుల కొరకు క్షమాభిక్ష ప్రసక్తే లేదు. కాని రెండవ రకం ప్రజల కొరకు శుభవార్త ఉంది. అల్లాహ్ వారిని తన కారుణ్య ఛాయలోకి తీసు కుంటాడు. ఎందుకంటే ఆయన తన దాసుల పాలిట దయాసాగరుడు.

إِنَّ إِبْرَاهِيمَ كَانَ أُمَّةً قَانِتًا لِلَّهِ حَنِيفًا
وَلَمْ يَكُ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٠﴾ شَاكِرًا
لِأَنْعُمِهِ اجْتَبَاهُ وَهَدَاهُ إِلَىٰ صِرَاطٍ
مُسْتَقِيمٍ ﴿١٢١﴾ وَآتَيْنَاهُ فِي الدُّنْيَا
حَسَنَةً وَإِنَّهُ فِي الْآخِرَةِ لَمِنَ
الصَّالِحِينَ ﴿١٢٢﴾ ثُمَّ أَوْحَيْنَا إِلَيْكَ أَنِ

120. నిశ్చయంగా ఇబ్రాహీమ్ ఒక ప్రత్యేక సముదాయం వంటివాడు. దేవుని యెడల విధేయత గలవాడు; ఆయనయందే మనసును లగ్నం చేసిన వాడు. అతను బహుదైవారాధకులలోని వాడు కాడు. 121. దైవానుగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుకునేవాడు; దేవుడ తనిని ప్రత్యేకంగా ఎన్నుకున్నాడు. రుజు మార్గం వైపు అతనికి దర్శకత్వం వహిం చాడు. 122. ప్రపంచంలో కూడా మేమ తనికి మేలు చేశాము. పరలోకంలో

కూడా అతను సజ్జనుల సరసన ఉంటాడు. 123. ఆ తరువాత మేము (ఓ ముహమ్మద్!) నీ వద్దకు దివ్యవాణి (వహీ)ని పంపుతూ, 'ఏకాగ్రచిత్తుడయిన ఇబ్రాహీమ్ విధానాన్ని అనుసరించు. అతను షిర్క్ చేసే వారిలో చేరలేదు' అని తాకీదు చేశాము.

اتَّبِعْ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۖ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٣﴾

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) ఖుర్ఆన్లో దేవుడు మెచ్చిన ఆదర్శ ప్రాయుడైన మానవుడుగా పరిచయం చేయబడ్డారు. ఆయన ఆదర్శప్రాయుడైన మనిషి ఎలా అయ్యారు? ఆయన అత్యంత నికృష్టమైన పరిస్థితులలో విశ్వాసం (ఈమాన్)పై మొక్కవోని సాహసంలా నిలబడిన మహా మనిషి. ఎవరూ తన వెంట రావటానికి సిద్ధంగా లేని సమయంలో ఆయన ఒంటరివాడుగానే దైవమార్గంలో రాజీలేని పోరాటం సాగించారు.

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) పూర్తిగా తనను తాను దైవానికి అంకితం చేసుకున్నారు. విశ్వమంతటా షిర్క్ ప్రబలి ఉన్న తరుణంలో ఆయన ఒక్కరే తౌహీద్ (ఏకేశ్వరోపాసన) కోసం, దైవధర్మ ఉన్నతికోసం ఏకాగ్రచిత్తంతో నడుం బిగించారు. ఆయన మనసు దేవుని యెడల కృతజ్ఞతాభావంతో నిండి ఉండేది. హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)లోని ఈ పరిపూర్ణ విశ్వాసం మూలంగానే దేవుడాయన కొరకు సన్మార్గ ద్వారాలను తెరిచాడు. ఆయన్ని ప్రవక్తగా ఎన్నుకున్నాడు.

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)కు ప్రపంచంలోని మేలుతోపాటు పరలోకంలోని శ్రేష్ఠమైనది కూడా ప్రసాదించబడింది. ప్రపంచంలో ఇబ్రాహీమ్ (అ)కు జనాదరణ గానీ, అధికార పీఠంగానీ లభించలేదన్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఆయనకు ప్రపంచంలోని మేలైనది దేవుని తరఫున ప్రసాదించబడిందని ఖుర్ఆన్ సాక్ష్యమిస్తోంది. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే ప్రపంచంలో ప్రజాదరణ, అధికారం, సిరిసంపదలు మేలైనవి కావు. దేవుని దృష్టిలో ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)లో పొందుపరచబడి ఉన్న ప్రత్యేకతలు మాత్రమే మేలైనవి.

124. శనివారం విషయంలో విభేదించు కున్న వారిపైనే అది రుద్దబడింది. నిశ్చయంగా నీ ప్రభువు, వారు విభేదించు కుంటున్న విషయమై ప్రళయదినాన వారి మధ్యన తీర్పు చేస్తాడు.

إِنَّمَا جُعِلَ السَّبْتُ عَلَى الَّذِينَ اخْتَلَفُوا فِيهِ ۚ وَإِنَّ رَبَّكَ لَيَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٢٤﴾

---

వారంలో ఒక రోజు షరీఅతులన్నింటిలోనూ సామూహిక ఆరాధనకు ఉద్దే శించిన దినంగా ఉండేది. యూదులు శనివారాన్ని (సబ్బత్–Sabbath) ఆ దినం కొరకు ప్రత్యేకించుకున్నారు. క్రైస్తవులు ఆదివారాన్ని ఎంచుకున్నారు. శుక్రవారాన్ని ప్రత్యేకించుకోమని ముస్లిములకు ఆదేశించబడింది.

యూదు పెద్దలు కాకిలెక్కలు వేసి తమంతట తాముగా శనివారం (సబ్బత్) కొరకు కొంగ్రొత్త నియమ నిబంధనలు ఏర్పరచుకుని, లేనిపోని ఆంక్షలు విధించు కున్నారు. ఆనక ఆ కట్టుబాట్లను పాటించటం అసంభవం అని తెలిసిపోయినప్పుడు, వారు తమ పెద్దల పట్ల గౌరవం కొద్దీ ఆ నిబంధనలను రద్దు పరచుకోలేకపోయారు. అయితే క్రియాత్మకంగా వారు ఆ ఆంక్షలను ఉల్లంఘించటం మొదలెట్టారు.

దైవధర్మంలో తదుపరి విద్వాంసులు, మత పెద్దలు తమవైన వివరణల ద్వారా సృష్టించుకున్న విభేదాలపై ప్రపంచంలో తీర్పు జరగదు. ప్రళయ దినాన దేవుడు తెలియపరుస్తాడు– అసలు సిసలు ఆకాశ ధర్మమేదో, ప్రజలు అదనంగా చేర్చుకున్న అంశాలేవో.

ادْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ ۖ وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ ۚ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَن ضَلَّ عَن سَبِيلِهِ ۖ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿١٢٥﴾

125. నీ ప్రభువు మార్గం వైపునకు వివేకంతో, చక్కని ఉపదేశంతో పిలువు. అత్యుత్తమ రీతిలో వారితో వాదించు. నిశ్చయంగా నీ ప్రభువుకు తన మార్గం నుండి తప్పిపోయినవాడెవడో తెలుసు. సన్మార్గంపై నడిచే వారెవరో కూడా ఆయనకు బాగా తెలుసు.

---

సందేశ ప్రధానమైన ప్రక్రియ చిత్తశుద్ధి, నిజాయితీ, శ్రేయోభిలాషతో కూడినది. దైవసమక్షంలో జవాబుదారీ భావనే మనిషిని దైవదాసులకు దైవధర్మాన్ని అంద జేసేందుకు నిలబెడుతుంది. తాను గనక దైవదాసులను ఈ మార్గాన పిలవకపోతే ప్రళయ దినాన నిలదీయబడతానేమోనన్న భయంతోనే ఆ పని చేస్తాడు. ఈ భావన వల్లనే మనిషి ఈ కార్యక్రమానికి నడుం బిగించినప్పుడు వివేకాన్ని, చక్కని ఉపదేశాన్ని పుణికిపుచ్చుకుంటాడు. వాదించవలసి వస్తే అత్యుత్తమైన రీతిలోనే వాదిస్తాడు.

వివేకం, యుక్తి (హిక్మత్) అంటే విషయాన్ని ప్రమాణబద్ధంగా, ఆధారాలతో సహా విశదీకరించటం. అదే సమయంలో సంబోధితుని సామర్థ్యాన్ని, మానసిక స్థితిని కూడా దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. వివేకం, యుక్తి లేని మాట మనిషిని సందేశప్రదాత స్థాయికి చేర్చదు.

'చక్కని ఉపదేశం' అంటే ఏమిటి? ఎదుటివాని పట్ల శ్రేయోభిలాష జనించినప్పుడే మనిషి మాట్లాడే మాటలో మృదుత్వం, మార్దవం ఉట్టిపడతాయి. అలాగే దేవుని ఔన్నత్య భావన సందేశ ప్రదాతలో తీవ్ర ప్రకంపన సృష్టిస్తుంది. అతనెప్పుడయినా దేవుని గురించి మాట్లాడితే అతని పలుకుల్లో దేవుని ఘనత్వపు మెరుపులు మెరుస్తాయి. అతను జనుల ముందు స్వర్గ నరకాల గురించి మాట్లాడుతుంటే, తాను స్వయంగా చూసి వచ్చి చెబుతున్నట్లే ఉంటుంది. అతని ఉపదేశం ప్రజల గుండెల్ని కరిగిస్తుంది. వారి కంట తడి పెట్టిస్తుంది.

సందేశ ప్రధానమైన వాక్కులోని రెండు ముఖ్య సుగుణాలివే.– వివేకం, చక్కని ఉపదేశం. అయితే లోకంలో అనవసరంగా వాదోపవాదాలకు దిగేవారు కూడా ఉంటారు. వారి ఉద్దేశం సందేహాలు సృష్టించటమే తప్ప బోధపరచటం కాదు. అలాంటి వారిపట్ల సందేశ ప్రదాత చేయాల్సిందల్లా ఒక్కటే– ఉత్తమ రీతిలో తర్జనభర్జన చేయటం. అతను తిక్క ప్రశ్నలకు కూడా తిన్నగానే సమాధానం ఇస్తాడు. అతను కరకు మాటలు విని కూడా మృదువుగానే స్పందిస్తాడు. అతను ఆరోపణలకు ప్రతిగా విశ్లేషణా విధానాన్ని అవలంబిస్తాడు. అతను రెచ్చగొడితే రెచ్చిపోడు. పైగా ఎంతో సంయమనంతో ఎదుటి వ్యక్తిని సమాధానపరుస్తాడు.

وَإِنْ عَاقَبْتُمْ فَعَاقِبُوا بِمِثْلِ مَا عُوقِبْتُم
بِهِ ۖ وَلَئِن صَبَرْتُمْ لَهُوَ خَيْرٌ
لِّلصَّابِرِينَ ﴿١٢٦﴾ وَاصْبِرْ وَمَا صَبْرُكَ إِلَّا
بِاللَّهِ ۚ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُ فِي
ضَيْقٍ مِّمَّا يَمْكُرُونَ ﴿١٢٧﴾ إِنَّ اللَّهَ مَعَ
الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ ﴿١٢٨﴾

126. ఒకవేళ మీరు ప్రతీకారం తీర్చుకోదలిస్తే మీకు జరిగిన అన్యాయానికి సమానంగా మాత్రమే తీర్చుకోవాలి. ఒకవేళ మీరు ఓర్పు వహిస్తే, ఓర్పు వహించేవారి పాలిట అది ఎంతో మేలైనది. 127. (ఓ ముహమ్మద్!) ఓర్పు వహించు. దేవుడిచ్చిన సద్బుద్ధి వల్లనే నీకు ఈ ఓరిమి అబ్బింది సుమా! వారి స్థితిపై ఆవేదన చెందకు. వారి కుతంత్రాలకుగాను మనస్తాపం చెందకు. 128. నిశ్చయంగా దేవుడు దైవభీతిపరులకు, సద్వర్తనులకు తోడుగా ఉన్నాడు.

వ్యతిరేకులకు ప్రతిగా అవలంబించవలసిన వ్యవహారశైలి గురించి యిక్కడ సందేశ ప్రదాతకు సూచన యివ్వబడింది. ఒకవేళ వ్యతిరేకుల తరఫున నీవు భరించ లేనంత బాధ పెట్టబడితే నీకు బాధ కలిగినంత మేరకు నీవు చర్య తీసుకోవచ్చు అని చెప్పబడింది. మానవ బలహీనత దృష్ట్యా మాత్రమే ఈ వినాయింపు యివ్వబడింది. అన్యథా సందేశ ప్రదాత అనేవాడు సంబోధితుని తరఫున ఎదురయ్యే ప్రతి బాధను సహించటమే ఉత్తమం. అతను సంబోధితుని పైకి ప్రతీకారం తీర్చుకునే బదులు ఇలాంటి వ్యవహారాలన్నింటినీ దేవునికి అప్పజెప్పి ఊరుకోవాలి.

సంబోధితుడు గనక సత్యాన్ని స్వీకరించకుండా ఇతనిపై తిరగబడితే, ఇతనికి అపకారం చేయటానికి ప్రయత్నిస్తే సత్యసందేశ ప్రదాత ఓర్పు వహించాలి. అంటే ఎలాంటి ప్రతీకార చర్యకు దిగకుండా, సకారాత్మకంగా సత్యసందేశాన్ని అందజేస్తూ ఉండాలి. తాను అల్లాహ్‌కు భయపడేవాడినని అతను నిరూపించుకోవాలి. సత్యసందేశ ప్రదాత గనక క్రియాత్మకంగా తన ఈ వైఖరిని నిరూపించుకుంటే అతని మిగతా వ్యవహారమంతా దేవుడే చూసుకుంటాడు. ఆ తర్వాత వ్యతిరేకులు పన్నే పన్నాగం కూడా సందేశ ప్రదాతకు ఎలాంటి కీడు కలిగించజాలదు.

ప్రపంచంలో రెండు రకాల మనుషులుంటారు. ఒక రకం మనుషుల దృష్టంతా సాటి మనుషులపైనే ఉంటుంది. వారికి మనుషుల చర్యలే కానవస్తాయి. మరో రకం మనుషుల దృష్టి దేవునిపై ఉంటుంది. వారు దైవశక్తులను తమ చర్మచక్షువులతో వీక్షిస్తూ ఉంటారు. మొదటి రకం మనుషులు తమను తాము నిగ్రహించుకోలేరు. కాని రెండవ రకం మనుషులు ఇతరుల ఫిర్యాదులను, వారివల్ల కలిగే బాధలను ఉత్తమ రీతితో సహిస్తారు. దేవుని తరఫున తమకు లభించనున్న దానికోసం వారు మనుషుల తరఫున ఎదురయ్యే వాటిని ఉపేక్షిస్తారు.

సత్యసందేశ ప్రదాత మాటల ద్వారా గాని, చేతల ద్వారా గానీ ఎన్నటికీ ఎదురు దాడికి దిగకూడదు. వ్యతిరేకుల కుట్రలు, ఆగడాలు పైకి ఎంతో ప్రమాద కరంగా కనిపిస్తాయి. తన సందేశ కార్యక్రమాన్ని తలక్రిందులు చేయటానికి సిద్ధంగా ఉన్నట్లే అనిపిస్తుంది. కాని సందేశ ప్రదాత మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ దేవునిపైనే భారం మోపాలి. దేవుడు ప్రతిదీ గమనిస్తూ ఉన్నాడన్న నమ్మకంతో ఉండాలి. దేవుడు ఖచ్చితంగా సత్యానికి తోడ్పాటు నందిస్తాడని, అసత్య వాదులను ఓడిస్తాడని దృఢ విశ్వాసం కలిగి ఉండాలి.

# 17. అల్ ఇస్రా
## (రాత్రి ప్రయాణం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
سُبْحٰنَ الَّذِيْٓ اَسْرٰى بِعَبْدِهٖ لَيْلًا مِّنَ
الْمَسْجِدِ الْحَرَامِ اِلَى الْمَسْجِدِ الْاَقْصَا
الَّذِيْ بٰرَكْنَا حَوْلَهٗ لِنُرِيَهٗ مِنْ اٰيٰتِنَا ؕ
اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ①

◆ 1. ఒక రాత్రి సమయాన తన దాసుణ్ణి మస్జిదె హరామ్ (పవిత్ర కాబా గృహం) నుండి దూరాన ఉన్న మస్జిద్ (మస్జిదె అక్సా) వరకు తీసుకు వెళ్ళిన వాడు పరమ పవిత్రుడు. దాని పరిస రాలను మేము శుభవంతం చేశాము – మేమతనికి మా సూచనలు కొన్నింటిని చూపటానికి! నిశ్చయంగా ఆయన వినే వాడు, చూసేవాడు.

---

హిజ్రత్‌కు ఒక ఏడాది క్రితం మక్కాలో పరిస్థితులు మరీ దారుణంగా తయారయ్యాయి. ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రలు జరుగు తున్నాయి. అలాంటి పరిస్థితిలో దేవుడు ఇస్లాం ప్రవక్త (స)కు ఒక గొప్ప నిదర్శనం చూపించాడు. ఈ నిదర్శనం ఇస్లాం ఉజ్వల భవిష్యత్తుకు, ఘనమయిన చరిత్రకు సంకేతంగా ఉంది.

అల్లాహ్ తన ప్రత్యేక ఏర్పాటుతో ఇస్లాం ప్రవక్త (సఅసం)ను మక్కా నుండి పాలస్తీనా (బైతుల్ మఖ్దిస్)కు తీసుకెళ్ళాడు. ఈ ప్రయాణం ఆయన గగన యాత్రలో మొదటి మజిలీ. అక్కడ బైతుల్ మఖ్దిస్‌లో వెనుకటి ప్రవక్తలంతా సమావేశమై ఉన్నారు. వారంతా కలిసి సామూహిక నమాజ్ చేశారు. అంతిమ దైవప్రవక్త (స) ముందు వరుసలో నిలబడి ప్రవక్తలందరికీ నేతృత్వం వహించారు. ఆయన (స) నమాజులో ప్రవక్తలకు సారథ్యం వహించటం ద్వారా సంకేతప్రాయంగా సూచించ బడిందేమిటంటే వెనుకటి దైవదౌత్యాలన్నీ రద్దు చేయబడ్డాయి. ఇక మీదట దేవుని మార్గదర్శకత్వం కొరకు మానవ జాతులన్నీ మహాప్రవక్త ముహమ్మద్ (స) తెచ్చిన ధర్మంపై ఆధారపడవలసి ఉంటుంది.

కీలకమైన ఈ సదస్సు కొరకు పాలస్తీనా ఎంతో సమంజసమయిన స్థలం. పాలస్తీనా వెనుకటికి ఎందరో ప్రవక్తల సందేశ కేంద్రంగా అలరారింది. అందుకే

దేవుడు కాల చరిత్రకు కీలక సంకేతం ఇవ్వటానికి ఈ ప్రత్యేక స్థలాన్నే ఎంపిక చేసు కున్నాడు.

وَآتَيْنَا مُوسَى الْكِتٰبَ وَجَعَلْنٰهُ هُدًى
لِّبَنِيٓ إِسْرَآءِيلَ أَلَّا تَتَّخِذُوا مِنْ
دُونِي وَكِيلًا ۝٢ ذُرِّيَّةَ مَنْ حَمَلْنَا مَعَ
نُوحٍ ۚ إِنَّهُ كَانَ عَبْدًا شَكُورًا ۝٣

2. మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. దానిని ఇస్రాయీల్ సంతతికి మార్గదర్శినిగా చేశాము. నన్ను తప్ప వేరెవరినీ కార్యసాధకునిగా చేసుకో రాదని (తాకీదు చేశాము). 3. మేము నూహ్‌తో పాటు ఓడలోకి ఎక్కించిన వారి సంతానమే మీరు. నిశ్చయంగా నూహ్ కృతజ్ఞతా శీలుడయిన దాసుడు.

---

బనూ ఇస్రాయీల్ (యూదుల)ను 'గ్రంథ వహుల' స్థానం నుండి తొలగించి ఆ స్థానంలో బనీ ఇస్రాయీల్‌కు గ్రంథ బాధ్యతలు అప్పగించబడ్డాయనే దానికి సంకేతమే ఇస్రా సంఘటన. ఈ సంఘటన దైవ విధానాన్ని అనుసరించి అమలులోకి వచ్చింది. దేవుడు ఈ లోకంలో సత్యప్రకటన కోసం ఏదేని ఒక వర్గాన్ని ఎన్నుకుంటాడు. ఈ ప్రపంచంలో ఏ జాతికయినా లభించే పురస్కారాలలోకెల్లా గొప్పది ఈ పురస్కారం.

అయితే ఈ ఎంపిక కేవలం జాతి లేక వర్గం ప్రాతిపదికపై జరగదు. సమర్థత, దక్షత ఆధారంగానే ఈ ఎంపిక జరుగుతుంది. సమర్థత లోపించగానే ఈ అర్హత (హోదా) కూడా లాక్కోబడుతుంది. ఆదమ్ సముదాయం, నూహు సముదాయం, మూసా సముదాయం, ప్రతి సముదాయం పట్ల జరిగింది ఇదే. ఎవరి విషయంలోనయినా దైవ విధానం ఇదే. ఇందులో ఎవరికీ ఎటువంటి మినహాయింపు లేదు.

ఈ హోదా కోసం కావలసిన అత్యంత కీలకమైన అర్హత; అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ కార్యసాధకునిగా (సంరక్షకునిగా) చేసుకోరాదు. కేవలం ఒక్కడైన అల్లాహ్‌నే నమ్ముకుని సమస్త వ్యవహారాలను ఆయనకు అప్పగించాలి.

మనిషి దైవాన్ని ఆయన ఔన్నత్యంతో సహా, ఆయన శక్తి యుక్తులన్నింటితో తెలుసుకున్నప్పుడే ఆయన్ని తన కార్యసాధకునిగా చేసుకుంటాడు. ఈ విధంగా దైవాన్ని పొందినవారే ఈ ప్రపంచంలో విశ్వాసంతో కూడిన జీవితం గడప గలుగుతారు. విశ్వాసిగా జీవించటానికి మనిషి సృష్టితాలన్నింటికంటే పైకి రావలసి ఉంటుంది. సృష్టికర్త, యజమాని అయిన వానిని పొందినవాడే ఇలా పైకి రాగలడు.

దైవానికి సంబంధించిన వాస్తవ జ్ఞానం పొందిన ధన్యులు మాత్రమే సత్యసందేశ పరిచయ కార్యక్రమాన్ని సజావుగా నిర్వర్తించగలుగుతారు. సత్యసందేశ ప్రదానం కోసం నిస్వార్థ సేవాపరాయణతతో పాటు ఏకాగ్రత చాలా అవసరం. సర్వవిధాలా దేవునిపై ఆధారపడినవారికే ఈ ఏకాగ్రత అబ్బుతుంది సుమా!

وَقَضَيْنَا إِلَىٰ بَنِي إِسْرَائِيلَ فِي الْكِتَابِ
لَتُفْسِدُنَّ فِي الْأَرْضِ مَرَّتَيْنِ وَلَتَعْلُنَّ
عُلُوًّا كَبِيرًا ﴿٤﴾ فَإِذَا جَاءَ وَعْدُ
أُولَاهُمَا بَعَثْنَا عَلَيْكُمْ عِبَادًا لَّنَا أُولِي
بَأْسٍ شَدِيدٍ فَجَاسُوا خِلَالَ الدِّيَارِ ۚ
وَكَانَ وَعْدًا مَّفْعُولًا ﴿٥﴾ ثُمَّ رَدَدْنَا لَكُمُ
الْكَرَّةَ عَلَيْهِمْ وَأَمْدَدْنَاكُم بِأَمْوَالٍ
وَبَنِينَ وَجَعَلْنَاكُمْ أَكْثَرَ نَفِيرًا ﴿٦﴾

4. 'మీరు (సిరియా) భూభాగంలో రెండు సార్లు విధ్వంసం సృష్టిస్తారని, అడ్డూ ఆపూ లేకుండా చెలరేగిపోతార'ని మేము ముందస్తుగానే ఇస్రాయీల్ సంతతివారికి గ్రంథంలో సావధానపర్చాము. 5. మరి వాటిలో తొలి వాగ్దాన సమయం ఆసన్న మైనపుడు, యుద్ధకాముకులయిన మా దాసులను మీపైకి వదిలాము. వారు మీ ఇండ్లలో జొరబడి (విధ్వంసకాండ సృష్టించి)నారు. ఆ వాగ్దానం ఆ విధంగా పూర్తయింది. 6. ఆ తరువాత మీ వంతును వారిపైకి మళ్ళించాము. సిరి సంపదలతో, సంతాన భాగ్యంతో మీకు సహాయపడ్డాము. మీ సంఖ్యాబలాన్ని అధికం చేశాము.

---

ఇక్కడ 'విధ్వంసం' అంటే ధార్మిక విచ్ఛిన్నత అని భావం. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) తదనంతరం ఇస్రాయీల్ సంతతిలో పొడసూపిన విచ్ఛిన్నత ఇది. ఇది రెండుసార్లు జరిగింది. మొదటి యుగపు విచ్ఛిన్నతా వివరాలు పాత నిబంధన లోని జుబూర్, యస్ఆహ్, ఇర్మియా గ్రంథాలలో ఉన్నాయి. రెండవ యుగపు విచ్ఛిన్నతా వివరాలు హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) నోట – కొత్త నిబంధనలోని మత్తయి, లూకా సువార్తలలో లభిస్తాయి.

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)కు "దేవుని కొన్ని నిదర్శనాలు చూపించటానికి" ఆయన్ని మక్కా నుండి బైతుల్ మఖ్దిస్‌కు గొనిపోవటం జరిగింది. ఆ నిదర్శనాలలో కొన్ని బైతుల్‌మఖ్దిస్ చరిత్రతో ముడిపడినవి కూడా ఉన్నాయి.

ఈ చరిత్ర యదార్థానికి దైవ శాసనాన్ని వ్యక్తపరచటం. ఆ శాసనమేమిటంటే ఆకాశ గ్రంథాన్ని మోస్తూవున్న జాతి గనక దైవగ్రంథం హక్కులను సజావుగా

నెరవేరుస్తూ ఉన్నట్లయితే (పరలోక సాఫల్యంతోపాటు) ప్రపంచంలో కూడా గౌరవోన్న తులను పొందుతుంది. ఒకవేళ అది గ్రంథం పట్ల గల తన బాధ్యతలను నెరవేర్చకపోతే, దానిని ప్రపంచంలోని పరాక్రమ శాలురైన జాతులకు అప్పగించటం జరుగుతుంది. ప్రపంచంలోనే చూపించబడే చిహ్నాలలో (నిదర్శనాలలో) ఇదొకటి. దేవుడు ఒక జాతిపట్ల ప్రసన్నుడై ఉన్నాడో లేక ఆగ్రహంతో ఉన్నాడో నన్నదానికి ఇది చిహ్నంగా ఉంటుంది.

మాజీ గ్రంథవహుల (యూదుల) విషయంలో దేవుని ఈ శాసనం పలుమార్లు నిజమయింది. తద్వారా రెండు ముఖ్య విషయాలు గుణపాఠ సూచనగా ప్రస్తావించ వచ్చు.

ఇస్రాయీల్ సంతతికి దేవుడు చేసిన మొదటి మహోపకారం ఏమిటంటే; ఆయన వారిని ఫిరౌన్ ఆగడాల నుండి విముక్తిని ప్రసాదించాడు. దైవప్రవక్త మూసా(అలైహిస్సలాం) తదనంతరం వారి కొరకు భౌగోళిక పరిస్థితుల్ని సానుకూలంగా మలచి, వారు పాలస్తీనాను ఆక్రమించుకుని రాజ్యాధికారం స్థాపించే అవకాశం కల్పించాడు. కాని తరువాతి కాలంలో యూదులలో చెడులు ప్రబలాయి. వారు బహుదైవోపాసకులయిన జాతులను ఏకేశ్వరోపాసన వైపు పిలిచే బదులు వీళ్ళే వారి ప్రభావానికి లోనైపోయారు. మరోవైపు వారు పరస్పరం విభేదించుకుని చిన్న చిన్న గుంపులుగా చీలిపోయారు.

దేవుని అవిధేయత కారణంగా ఇస్రాయీల్ సంతతి వారిపై విరుచుకుపడిన ఆపదలలో ముఖ్యమైనది బాబిలోనియా (ఇరాక్) చక్రవర్తి బనూ కద్ నజర్ దండయాత్ర. యూదుల బలహీనతలను ఆసరాగా చేసుకుని బనూకద్ నజర్ పాలస్తీనాపై తన ప్రాబల్యాన్ని స్థాపించుకున్నాడు. ఆ తరువాత అతను యూదు రాజవంశీయుల నుండే ఒక వ్యక్తిని తన 'ప్రతినిధి'గా నియమించి, అతని ద్వారా పాలస్తీనా రాజ్యాన్ని పాలించాలనుకున్నాడు. కాని యూదులు ఈ విధంగా 'పాలితులు'గా ఉండటం తమకు నామోషీ అనుకున్నారు. అందుకే వారు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. వారి కవులు, వక్తలు ఆవేశ పూరితమైన కవితలతో, ప్రసంగాలతో యూదులలో జాతీయతను నూరిపోశారు. యూదుల ప్రవక్త అయిన ఇర్మియా వారికి నచ్చజెప్పారు– మీరు ఈ దగా కోరు నాయకుల మాటలను నమ్మకండి, ప్రస్తుతం మీలో ఉన్న బలహీనతల దృష్ట్యా మీరు బాబిల్ చక్రవర్తిపై పోరాడి గెలవలేరు. కాబట్టి మీరు బాబిలోనియా చక్రవర్తి ఆధిపత్యాన్ని అంగీకరిస్తూ మిమ్మల్ని సంస్కరించుకుంటూ ఉండండి. నిరంతరం సాధన చేయండి. నిర్మాణాత్మక దిశలో కృషి చేయండి. భవిష్యత్తులో దేవుడు మీ కొరకు మరిన్ని మార్గాలు తెరవవచ్చు అని

ప్రవక్త ఉపదేశించాడు. కాని యూదులు ఇర్మియా ప్రవక్త ఉపదేశాన్ని శిరసావహించలేదు. భ్రమలలో ఉన్న నాయకుల మాటల్లో పడిపోయి బాబిలోనియా చక్రవర్తికి వ్యతిరేకంగా తిరుగు బాటు చేశారు. దాంతో బాబిలోనియా చక్రవర్తి ఆగ్రహోదగ్రుడయ్యాడు. అతను మళ్ళీ క్రీ.పూ.586లో పాలస్తీనాపై దండెత్తి యూదులను చిత్తుగా ఓడించాడు. యూదులను నష్టపరచటంతోనే ఆగకుండా, జెరూసలెంలో యూదుల ధార్మిక, చారిత్రక వైభవానికి చిహ్నంగా ఉన్న వారి ఆరాధనా గృహాన్ని కూడా నేలమట్టం చేసేశాడు.

إِنْ أَحْسَنْتُمْ أَحْسَنْتُمْ لِأَنْفُسِكُمْ ۖ وَ
إِنْ أَسَأْتُمْ فَلَهَا ۚ فَإِذَا جَاءَ وَعْدُ
الْآخِرَةِ لِيَسُوءُوا وُجُوهَكُمْ وَلِيَدْخُلُوا
الْمَسْجِدَ كَمَا دَخَلُوهُ أَوَّلَ مَرَّةٍ وَ
لِيُتَبِّرُوا مَا عَلَوْا تَتْبِيرًا ﴿٧﴾ عَسَىٰ
رَبُّكُمْ أَنْ يَرْحَمَكُمْ ۚ وَإِنْ عُدْتُمْ
عُدْنَا ۘ وَ جَعَلْنَا جَهَنَّمَ لِلْكَافِرِينَ
حَصِيرًا ﴿٨﴾

7. ఒకవేళ మీరేదన్నా మంచి చేసు కుంటే అది మీ స్వయానికే మంచిదవుతుంది. ఒకవేళ మీరేదన్నా చెడుచేస్తే అది కూడా మీకే చెందుతుంది. తరువాత రెండవ వాగ్దాన సమయం ఆసన్నమయినపుడు, మీ ముఖాలను వికృతం చేయటానికి, మొదటిసారి మస్జిద్ (బైతుల్ మక్దిస్)లో జొరబడినట్లే వారు మరోసారి జొరబడటానికి, తమకు చేజిక్కిన ప్రతి దానినీ ధ్వంసం చేయటానికి మేము మరింతమందిని మీ పైకి నియోగించాము. 8. అయినప్పటికీ (మీరు గనక రుజువర్తనులయినట్లయితే) మీ ప్రభువు మీపై కరుణించటం అసంభవం ఏమీ కాదు. కాని మీరు మళ్లీ అదే ధోరణిని అవలంబిస్తే, మా చర్య కూడా పునరావృతం అవుతుంది. మేము నరకాన్ని సత్య తిరస్కారుల కొరకు బందీఖానాగా చేశాము.

---

చేదు సంఘటనల ఫలితంగా ఇస్రాయిల్ సంతతి వారిలో పశ్చాత్తాప భావం జనించింది. అందువల్ల దేవుడు వారికి సహాయపడ్డాడు. ఈసారి దేవుడు ఈరాన్ చక్రవర్తి సైరస్ (ఖుస్రో)ను నిలబెట్టాడు. అతను క్రీ.పూ.539లో బాబిలోనియాపై దండయాత్ర చేసి, బాబిలోనియా చక్రవర్తిని ఓడించి ఆ ప్రాంతాన్ని

వశపరచుకున్నాడు. అతను యూదులకు చేసిన ఓ పెద్ద ఉపకారం ఏమిటంటే, వారిని బాబిలోనియా నుండి పాలస్తీనా ప్రాంతానికి వెళ్ళేందుకు అనుమతి ప్రదానం చేశాడు. అప్పుడు యూదులంతా పాలస్తీనాకు వచ్చి, కొంతకాలం గడిచాక తమ ఆరాధ నాలయాన్ని నిర్మించుకున్నారు.

అయితే యూదుల నవతరంలో మళ్ళీ పూర్వకాలంలో ఉన్న చెడుగులే చోటు చేసుకున్నాయి. ఈ లోగా వారు అనేక మెట్టపల్లాలను చవిచూశారు. కడకు వారిలో యహ్యా, మసీహ్ (ఏసుక్రీస్తు) ప్రవక్తలు ప్రభవించారు. యూదులలో ప్రబలి ఉన్న చెడులను, వారి పెడసరి వైఖరిని వారు ఎండగట్టారు. ధర్మం పేరుతో వారు చేస్తున్న ధర్మరాహిత్య పనులను ఎత్తిచూపించారు. కాని యూదులు తమ ప్రవక్తల విమర్శను స్వీకరించేబదులు వారిపై కన్నెర్ర చేశారు. కడకువారు హజ్రత్ యహ్యా (అలైహిస్సలాం) ను హతమార్చారు. హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు–అలైహిస్సలాం)ను శిలువపై ఎక్కించ టానికి సిద్ధమయ్యారు.

అందువల్ల దేవుడు మళ్ళీ వారిపై ఆగ్రహించాడు. క్రీ.శ.70లో రోమను చక్రవర్తి టైటస్ (Titus) జెరూసలేంపై దండెత్తి ఆ నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేశాడు.

యూదుల ఈ చారిత్రక ఘటనలను స్వయంగా యూదులు కూడా ధ్రువీ కరిస్తారు. కాని వారు ఈ చారిత్రక సంఘటనలను ప్రస్తావించినప్పుడు తమను అమాయకులుగానూ, ప్రత్యర్థులను దుర్మార్గులుగానూ వర్ణిస్తారు. కాని ఖుర్ఆన్ మాత్రం యూదులను అన్యాయపరులుగా పేర్కొంటుంది. దీనినిబట్టి విదితమయ్యే దేమిటంటే రాజకీయ పరిస్థితులు ఎల్లప్పుడూ నైతిక పరిస్థితులకు లోబడి ఉంటాయి. ఎంతటి దుర్మార్గుడైనా ఒకరిపై అకారణంగా దౌర్జన్యానికి దిగడు. జాతులలో ప్రబలిన ధార్మిక, నైతిక రుగ్మత, భావదారిద్ర్యం పరాధీనతకు అవకాశం కల్పిస్తుంది.

9. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ సవ్య మయిన మార్గం చూపుతుంది. సదాచరణ చేసే విశ్వాసులకు గొప్ప ప్రతిఫలం లభిస్తుందన్న శుభవార్తను ఇస్తుంది. 10. మరెవరయితే పరలోకాన్ని నమ్మరో వారి కోసం మేము బాధాకరమయిన యాతన ను సిద్ధం చేసి పెట్టాము.

إِنَّ هَٰذَا الْقُرْآنَ يَهْدِي لِلَّتِي هِيَ
أَقْوَمُ وَيُبَشِّرُ الْمُؤْمِنِينَ الَّذِينَ
يَعْمَلُونَ الصَّالِحَاتِ أَنَّ لَهُمْ أَجْرًا
كَبِيرًا ۝ وَأَنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ
بِالْآخِرَةِ أَعْتَدْنَا لَهُمْ عَذَابًا
أَلِيمًا ۝ ع

ఖుర్ఆన్ సమస్త మానవాళిని ఏకేశ్వరోపాసన వైపునకు పిలుస్తోంది. అంటే ఒక్కడైన దైవాన్ని విశ్వసించి, ఆయన్ని సేవించి, ఆయన విధేయతకు కట్టుబడి ఉండటం. ఇదెంతో సవ్యమయిన, సరైన విషయం. మానవ నైజం వాంఛించేది కూడా యిదే. నిశ్చయంగా దేవుని ఏకత్వం (తౌహీద్) అన్నిటికన్నా పెద్ద సత్యం.

సమస్త మానవుల ధార్మికతకు ప్రమాణనికషం దేవుని ఏకత్వమే. మనిషి ఎన్నుకున్న మార్గం సరైనదా? కాదా? అనేది దీని ఆధారంగానే నిర్ధారించబడుతుంది. మనిషి సాఫల్యవైఫల్యాలకు కూడా ఇదే గీటురాయి.

ప్రస్తుత ప్రపంచంలో ఈ ప్రమాణనికషం ముందుకు రాదు. దీని ఆధారంగా యిక్కడ మానవ వర్గాలను– క్రియాత్మకంగా– విభజించటం జరగదు. ఎందుకంటే ఇది పరీక్షా ప్రపంచం గనక. వ్యక్తిగత స్థాయిలో మరణం, సామూహిక స్థాయిలో ప్రళయం ఈ పరీక్షా వ్యవధికి చివరి హద్దు. ఆ హద్దుకు చేరుకున్న తర్వాత మానవులు రెండు వర్గాలుగా వేరుపరచబడతారు. తౌహీద్ మార్గాన్ని అవలంబించిన వారు స్వర్గంలో ఉంటారు. దానిని అవలంబించనివారు నరకంలో ఉంటారు.

وَ يَدْعُ الْاِنْسَانُ بِالشَّرِّ دُعَآءَهٗ
بِالْخَيْرِ ؕ وَكَانَ الْاِنْسَانُ عَجُوْلًا ﴿۱۱﴾ وَ
جَعَلْنَا الَّيْلَ وَ النَّهَارَ اٰيَتَيْنِ فَمَحَوْنَآ
اٰيَةَ الَّيْلِ وَ جَعَلْنَآ اٰيَةَ النَّهَارِ مُبْصِرَةً
لِّتَبْتَغُوْا فَضْلًا مِّنْ رَّبِّكُمْ وَ لِتَعْلَمُوْا
عَدَدَ السِّنِيْنَ وَالْحِسَابَ ؕ وَكُلَّ شَيْءٍ
فَصَّلْنٰهُ تَفْصِيْلًا ﴿۱۲﴾

11. మానవుడు మేలును అర్థించవలసిన రీతిలో కీడును అర్థిస్తాడు (విచిత్రం కదూ!). నిజంగానే మానవునికి మహా తొందర! 12. మేము రేయింబవళ్ళను రెండు సూచనలుగా చేశాము. మరి మేము రాత్రి సూచనను మటుమాయం చేశాము, పగటి సూచనను దేదీప్య మానంగా చేశాము – తద్వారా మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించ టానికి! సంవత్సరాలను లెక్కించటానికి!! కాలగణన చేయటానికి!!! మేము ప్రతి దానిని క్షుణ్ణంగా వివరించాము.

---

మొదట చీకటి, తర్వాత వెలుగు ఉండాలన్నది దైవవిధానమని రేయింబవళ్ళ వ్యవస్థ చెబుతోంది. దైవికమయిన చిత్ర పటంలో రెండూ అవసరమే. వెలుగువల్ల ప్రయోజనాలున్నట్లే చీకటి వల్ల కూడా ప్రయోజనాలున్నాయి. ప్రపంచంలో రేయి–పగలు వ్యత్యాసం లేకుంటే మనిషి తన వేళలను ఎలా విభజించుకుంటాడు? అతను తన పని గంటలను, విశ్రాంతి వేళలను ఎలా నిర్ధారించుకుంటాడు?

మనిషి 'చీకటి' అంటే కలవరం చెంది కేవలం 'వెలుగు'ను కోరుకోవటం భావ్యం కాదు. ఎందుకంటే దేవుని ప్రపంచంలో ఇలా జరగటం సంభవం కాదు. ఇలా కోరుకునేవాడు దేవుని ప్రపంచాన్ని వీడి మరో ప్రపంచాన్ని అన్వేషించుకోవలసి ఉంటుంది.

కాని విచిత్రమేమిటంటే మానవుని అసలు బలహీనత ఇదే. తనకు చీకటి దశ ఎదురు కానేకారాదని మనిషి కోరుకుంటాడు. వెంటనే వెలుగు ప్రాప్తించాలంటాడు. మానవుని ఈ బలహీనతనే తొందరపాటు స్వభావంగా అభివర్ణించటం జరిగింది.దైవప్రణాళికతో రాజీపడకపోవటమే 'తొందర'. దైవప్రణాళికతో రాజీ పడకపోవటం సకల వినాశాలకు మూలం.

మనిషి పరలోకం వైపు తన యాత్రను కొనసాగించటానికి ప్రపంచంలోని తక్షణ రుచులపై నిగ్రహం, నియంత్రణ పాటించాలని దేవుడు కోర్తున్నాడు. కాని మనిషి తన తొందరపాటు వల్ల ప్రపంచంలోని తక్షణ రుచులపై ఎగబడతాడు. అతను తన ప్రయాణాన్ని బహుదూరం వరకు కొనసాగించడు. మనిషి తొందరపాటు స్వభావం అతన్ని పరలోక అనుగ్రహాలకు దూరం చేయటంలో ప్రధాన కారణంగా నిలుస్తుంది.

ప్రపంచ వ్యవహారం కూడా ఇంతే. ప్రపంచంలో కూడా నిజమయిన సాఫల్యం సహనం ద్వారానే లభిస్తుందిగాని తొందరపాటు వల్ల కాదు.

యూదులకు వారి ప్రవక్త ఇర్మియా ఇలా హితబోధ చేశారు. "మీరు బాబిలోనియా చక్రవర్తి ఆధిపత్యాన్ని ప్రస్తుతానికి శిరసావహించండి. తొలి దశలో మీ ప్రయత్నాలను సందేశ పరిచయానికి, నిర్మాణాత్మక పనులకే పరిమితం చేయండి. ఆ తరువాత దేవుడు మీ కొరకు రాజ్యాధికార మార్గాలను తెరుస్తాడు." కాని యూదుల ఈ తొందరపాటు స్వభావం ఇందుకు అంగీకరించలేదు. 'చీకటి' దశను ఎదుర్కోకుండానే 'వెలుతురు' దశకు చేరుకోవాలని వారు ఆశించారు. అందుకే వారు వెంటనే బాబిలోనియా చక్రవర్తికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటం మొదలెట్టారు. దేవుని వ్యవస్థలో ఇలా జరగటం సంభవం కాదు. అందుకే చివరకు వారికి పరాభవమే మిగిలింది.

13. మేము ప్రతి మనిషి విధి విధానాన్ని అతని మెడలోనే వ్రేలాడ దీశాము. ఇంకా మేము ప్రళయదినాన అతనికి సంబంధించిన ఒక పుస్తకాన్ని బయటికి

وَكُلَّ إِنسَٰنٍ أَلْزَمْنَٰهُ طَٰٓئِرَهُۥ فِى عُنُقِهِۦ ۖ
وَنُخْرِجُ لَهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ كِتَٰبًا يَلْقَىٰهُ
مَنشُورًا ﴿١٣﴾ ٱقْرَأْ كِتَٰبَكَ كَفَىٰ

بِنَفْسِكَ الْيَوْمَ عَلَيْكَ حَسِيبًا ﴿١٤﴾ مَنِ
اهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِي لِنَفْسِهِ ۖ وَمَن
ضَلَّ فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَلَا تَزِرُ
وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ وَمَا كُنَّا
مُعَذِّبِينَ حَتَّىٰ نَبْعَثَ رَسُولًا ﴿١٥﴾

తీస్తాము. దానిని అతను తెరచిన పుస్తకంగా పొందుతాడు. 14. 'చదువుకో నీ పుస్తకాన్ని. ఈ రోజు నీ లెక్క తీసుకోవటానికి నువ్వే సరిపోతావు' (అని అతనితో అనబడుతుంది). 15. సన్మార్గాన్ని అవలంబించే వ్యక్తి తన స్వయం కొరకే అవలంబిస్తాడు. అపమార్గాన పోయేవాడు తన నష్టానికే అపమార్గాన పోతాడు. బరువును మోసేవాడెవడూ మరొకరి బరువును మోయడు. మేము ఏ ప్రవక్తనయినా పంపనంతవరకూ (ఎవరినీ) శిక్షించబోము.

---

ప్రాచీన కాలంలో మూఢ నమ్మకాలు గల ప్రజలు పక్షులు ఎగరటాన్ని లేదా నక్షత్రాల పరిభ్రమణాన్ని బట్టి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేవారు. నేడు ఇలాంటి విషయాలపై నమ్మకం లేని వారు సయితం తమ అదృష్టం విషయంలో ఏదో ఒక వస్తువుపై నమ్మకం పెంచుకుంటారు. తమ వ్యక్తిగత విషయాలను ప్రభావితం చేసే ఏదో ఒక బయటి శక్తి ఉందని వారు తలపోస్తారు.

మీ జాతకం పక్షులతో గాని, నక్షత్రాలతోగానీ, పాచికలతోగాని లేదని, బయటి శక్తి ఏదీ దానిని నియంత్రించటం లేదని, పైగా ప్రతి మనిషి జాతకమంతా అతని కర్మలపై ఆధారభూతమై ఉందని ఇక్కడ స్పష్టం చేయటం జరిగింది. ప్రతి మనిషీ ఏదైతే ఆలోచిస్తాడో, ఆచరణలో పెడతాడో అది అతని అస్థిత్వంతో సంబంధం కలిగి ఉంటుంది. ప్రళయ దినాన ప్రతి మనిషీ తాను చేసుకున్న దాన్నంతటినీ పొందుతాడు. అది డైరీలో వ్రాసుకున్నట్లే ఉంటుంది.

దేవుడు జాతుల మధ్యన తన ప్రవక్తలను నిలబెట్టాడు. గ్రంథాలను అవతరింపజేశాడు. రానున్న గడ్డు దినం గురించి ప్రజలకు ముందుగానే తెలియపరచేందుకు దేవుడు ఈ ఏర్పాటు చేశాడు. ఇక రానున్న ఆ శాశ్వత జీవితంలో తన పర్యవసానం ఎలా ఉండాలనుకుంటున్నాడో మనిషి స్వయంగా నిర్ణయించుకోవాలి – తాను సన్మార్గాన్ని అవలంబించి స్వర్గానికి చేరుకోవాలనుకుంటున్నాడో లేదా సన్మార్గాన్ని విడిచిపెట్టి నరకాగ్నికి ఆహుతి కావాలనుకుంటున్నాడో తేల్చుకోవాలి.

16. మేము ఏ జనావాసాన్నయినా సంహరించదలచినపుడు అక్కడి సంపన్నులకు (తౌలుత) ఆదేశాలు పంపుతాము. వాటిని వారు నిర్లక్ష్యం చేసినపుడు, వారిపై చర్య అనివార్యమని రూఢీ అవుతుంది. ఆ తరువాత మేము ఆ జనావాసాన్ని సర్వనాశనం చేసివేస్తాము. 17. నూహ్ తరువాత మేము ఎన్నో తరాలను అంతమొందించాము. తన దాసుల పాపాలను తెలుసుకోవటానికి, చూసుకోవటానికి నీ ప్రభువు (ఒక్కడే) చాలు.

وَإِذَآ أَرَدْنَآ أَن نُّهْلِكَ قَرْيَةً أَمَرْنَا
مُتْرَفِيهَا فَفَسَقُوا۟ فِيهَا فَحَقَّ عَلَيْهَا
ٱلْقَوْلُ فَدَمَّرْنَٰهَا تَدْمِيرًا ﴿١٦﴾ وَكَمْ
أَهْلَكْنَا مِنَ ٱلْقُرُونِ مِنۢ بَعْدِ نُوحٍ ۗ
وَكَفَىٰ بِرَبِّكَ بِذُنُوبِ عِبَادِهِۦ خَبِيرًۢا
بَصِيرًا ﴿١٧﴾

---

ఏదైనా ఒక జాతి సంస్కరణ జరిగినా లేదా ఆ జాతి చెడిపోయినా ఆ జాతికి చెందిన ధనవంతులు, మేధావుల పాత్ర ప్రధానంగా ఉంటుంది. విషయాన్ని లోతుగా ఆలోచించి అర్థం చేసుకునే శక్తి ఈ వర్గానికే ఉంటుంది. ఈ వర్గమే తన ఒనరుల ద్వారా ప్రజా బాహుళ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ వర్గమే జాతికి నాయకత్వం వహించే సత్తా కలిగి ఉంటుంది.

ఈ కారణంగానే సమాజంలోని ఈ ఉన్నత వర్గాన్ని సంస్కరిస్తే మొత్తం సమాజాన్ని సంస్కరించినట్లే. సమాజంలోని ఈ వర్గంలో గనక చెడులు ప్రబలితే యావత్తు సమాజంలో చెడులు ప్రబలినట్లే. దైవప్రవక్త హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) కాలం నుండి నేటి వరకు జాతుల గాథలను పరిశీలించినప్పుడు ఈ సర్వసామాన్య సూత్రం ముందుకు వస్తుంది.

జాతిని తమ వేట స్థలంగా చేసుకున్న 'పెద్దల'కు కూడా ఈ సర్వసాధారణ ఆదేశం వర్తిస్తుంది. వారు తమ జాతి ప్రజలకు తప్పుడు మార్గదర్శకత్వం వహించి వారిని నాశనం చేస్తుంటారు. వారు ప్రజలకు వాస్తవాలను తెలియపరచే బదులు వారి భావోద్రేకాలను రెచ్చగొడుతుంటారు.

ఏ జాతిపై అయినా ఈ రకమయిన నాయకులు ప్రాబల్యం వహించారంటే దైవసన్నిధిలో ఆ జాతి వారిపై పతన శాసనం విధించబడినట్లే. ఈ రకమయిన ప్రతి సంఘటన దేవుని ఆనతితోనే జరుగుతుంది. ఏ జాతి లేక ఏ వ్యక్తి ఆచరణ కూడా దేవుని నుండి దాగి లేదు.

مَنْ كَانَ يُرِيدُ الْعَاجِلَةَ عَجَّلْنَا لَهُ فِيهَا
مَا نَشَاءُ لِمَنْ نُرِيدُ ثُمَّ جَعَلْنَا لَهُ
جَهَنَّمَ يَصْلَاهَا مَذْمُومًا مَدْحُورًا ﴿١٨﴾
وَمَنْ أَرَادَ الْآخِرَةَ وَسَعَىٰ لَهَا سَعْيَهَا وَ
هُوَ مُؤْمِنٌ فَأُولَٰئِكَ كَانَ سَعْيُهُمْ
مَشْكُورًا ﴿١٩﴾

18. ఎవడయితే తొందరగా లభించే దానిని (ప్రపంచాన్ని) కాంక్షిస్తాడో అతనికి మేము అందులో నుండే ఇచ్చేస్తాము – మేము కోరిన వారికి కోరినంతగా ఇస్తాము. తరువాత మేము అతని కోసం నరకాన్ని నిర్ధారిస్తాము. అతను హీనుడై, దూషితుడై అందులో ప్రవేశిస్తాడు. 19. మరెవరయితే పరలోకాన్ని కోరుకున్నాడో, దాని కొరకు సాధన చేయవలసిన విధంగా చేశాడో, అతను గనక విశ్వాసి అయివుంటే – అలాంటి వారి సాధన ఆమోదించబడుతుంది.

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి రెండు మార్గాల మధ్యన ఉన్నాడు. ఒక దాని లాభం నగదుగా లభిస్తుంది. మరో దాని లాభం అరువుగా లభిస్తుంది. మొదటి దానిని అవలంబించినవాడు తొందరగా లభించే దానిని ఇష్టపడ్డాడు. రెండవ మార్గాన్ని అవలంబించినవాడు పరలోకాన్ని ఇష్టపడ్డాడు.

ఒకవైపు మనిషి ముందు స్వప్రయోజనాల విధానం ఉంది. దానిని అవలంబిస్తే వెంటనే ధనంతోపాటు కీర్తి ప్రతిష్ఠలు కూడా లభిస్తాయి. మరో వైపు తిరుగులేని సత్యం ఉంది. దాని లాభం మనిషికి మరణానంతర జీవితంలో లభిస్తుంది. ఎవరి పైనయినా మనకు ఫిర్యాదు ఉంటే అతనికి వ్యతిరేకంగా మనసులో ప్రతీకార భావాన్ని పెంపొందించుకోవటం, అతనికి వ్యతిరేకంగా మనం చేయగలిగిందంతా చేయటం ఒక పద్ధతి. దీనికి భిన్నంగా అతనిని క్షమించి వదలిపెట్టడం, అతనిని దీవించటం, ఆ వ్యవహారమంతటినీ దైవానికి అప్పగించటం రెండవ పద్ధతి.

ఇదే విధంగా వ్యవహారాలన్నింటిలోనూ మనిషి ముందు రెండు భిన్న మార్గాలు ఉంటాయి. ఒకటి మనోవాంఛల దాస్య మార్గం. రెండవది దైవదాస్య మార్గం. ఒకటి: కళ్ళ ముందున్న విషయాలకు ప్రాధాన్యత యివ్వటం, రెండు: అగోచర యదార్థాలకు ప్రాధాన్యత యివ్వటం. ఒకటి: స్వప్రయోజనాల వైఖరి. రెండవది: సూత్రబద్ధమైన వైఖరి. ఒకటి: అసహనంతో ఆవేశంతో చిందులు వేయటం. రెండవది: సహనం సంయమనంతో చేయవలసిన దానిని చేయటం.

మొదటి విధానంలో తాత్కాలిక ప్రయోజనం ఉంటే ఉండొచ్చు, కాని శాశ్వతమైన నష్టం ఉంటుంది. రెండవ విధానంలో తాత్కాలిక నష్టం ఉండవచ్చునేమో గాని శాశ్వతమైన గౌరవం, సాఫల్యం మాత్రం తప్పక ఉంటుంది.

20. మేము వారికీ, వీరికీ– ప్రతి ఒక్కరికీ నీ ప్రభువు ప్రసాదించిన దానిలో నుండి ఇస్తున్నాము. నీ ప్రభువు వరప్రసాదం ఏ ఒక్కరి నుండీ ఆపబడలేదు. 21. చూడండి! మేము వారిలోని ఒకరికి మరొకరిపై ఎలాంటి ఆధిక్యతను ఇచ్చామో! నిశ్చయంగా పరలోకం అంత స్తుల దృష్ట్యాగానీ, ఆధిక్యత రీత్యాగానీ ఇంతకన్నా గొప్పది.

كُلًّا نُّمِدُّ هٰٓؤُلَآءِ وَهٰٓؤُلَآءِ مِنْ عَطَآءِ
رَبِّكَ ۚ وَمَا كَانَ عَطَآءُ رَبِّكَ
مَحْظُوْرًا ﴿٢٠﴾ اُنْظُرْ كَيْفَ فَضَّلْنَا بَعْضَهُمْ
عَلٰى بَعْضٍ ۚ وَلَلْاٰخِرَةُ اَكْبَرُ دَرَجٰتٍ
وَّاَكْبَرُ تَفْضِيْلًا ﴿٢١﴾

---

ఇహలోక సాఫల్యమైనా, పరలోక సాఫల్యమైనా– రెండూ కూడా దేవుడు సమకూర్చిన అవకాశాలను, ఏర్పాట్లను ఉపయోగించుకోవటం వల్లనే సిద్ధిస్తుంది. ప్రాపంచిక విజయాన్ని సాధించే వ్యక్తి కూడా దేవుని ఏర్పాట్లతో లబ్ది పొందుతూనే సాధిస్తాడు. అలాగే పరలోక సాఫల్యాన్ని తన లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తి కోసం కూడా దేవుడు అన్ని సౌకర్యాలను కల్పించాడు. తద్వారా మనిషి తన పరలోక యాత్రను సులభతరం చేసుకోవచ్చు.

ప్రపంచంలో ఒక వ్యక్తి ముందుంటే ఒక వ్యక్తి వెనుకబడి ఉంటాడు. ఒకరి వద్ద అధికంగా ఉంటే ఒకరి వద్ద తక్కువగా ఉంటుంది. దేవుని ప్రపంచంలో అవకాశాలకు హద్దులేదనటానికి ఇది ప్రబల నిదర్శనం. ప్రపంచంలో ఎవరెంత సాధన చేస్తే అంతగానే దాని ప్రతిఫలం పొందుతారు. పరలోక విషయం కూడా అంతే. పరలోకం కోసం ఎవరు ఎంతగా సదా ఆచరణ చేస్తారో అక్కడ అంతే ఎక్కువ బహుమానం పొందుతారు. వ్యత్యాసమల్లా ఒక్కటే – పరలోకంలో లభించే వస్తువు శాశ్వతమైనది, ప్రపంచంలో లభించే వస్తువు తాత్కాలికమైనది.

22. నీవు అల్లాహ్‌తో పాటు వేరొకరిని ఆరాధ్య దైవంగా చేసుకోకు. అన్యథా నీవు దూషితుడవై, అశక్తుడవై ఉండి పోతావు. 23. నీ ప్రభువు నిర్ణయం చేసే

لَا تَجْعَلْ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَتَقْعُدَ
مَذْمُوْمًا مَّخْذُوْلًا ﴿٢٢﴾ وَقَضٰى رَبُّكَ
اَلَّا تَعْبُدُوْٓا اِلَّآ اِيَّاهُ وَبِالْوَالِدَيْنِ

శాదు : మీరు ఆయనను తప్ప వేరెవరినీ ఆరాధించకూడదు. తల్లిదండ్రుల యెడల ఉత్తమ రీతిలో వ్యవహరించండి. ఒక వేళ వారిలో ఏ ఒక్కరుగానీ, ఇద్దరుగానీ నీ ముందరే వృద్ధాప్యానికి చేరుకుంటే, వారిని విసుగ్గా 'ఛీ ఛీ' అనకు. కసురు కోకు. వారిని గౌరవాదరణలతో పలక రించు. 24. వారి ముందు వినమ్రతతో, మృదువుతో నీ బాహువులను అణచి పెట్టుకో. ఈ విధంగా వేడుకుంటూ ఉండు : 'ప్రభూ! వీరిరువురూ నన్ను పసితనంలో ప్రేమతో సాకినట్లు గానే వీరిపై దయజూపు.' 25. మీ ఆంత ర్యాలలో ఏముందో మీ ప్రభువుకు బాగా తెలుసు. మీరు గనక సద్వర్తను లుగా ఉంటే, ఆయన పశ్చాత్తాపం చెందేవారి యెడల క్షమాసాగరుడు.

إِحْسَانًا ۚ إِمَّا يَبْلُغَنَّ عِنْدَكَ الْكِبَرَ
أَحَدُهُمَا أَوْ كِلَاهُمَا فَلَا تَقُلْ لَهُمَا أُفٍّ وَ
لَا تَنْهَرْهُمَا وَقُلْ لَهُمَا قَوْلًا كَرِيمًا ﴿٢٣﴾
وَ اخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ
الرَّحْمَةِ وَ قُلْ رَبِّ ارْحَمْهُمَا كَمَا
رَبَّيَانِي صَغِيرًا ﴿٢٤﴾ رَبُّكُمْ أَعْلَمُ بِمَا فِي
نُفُوسِكُمْ ۚ إِنْ تَكُونُوا صَالِحِينَ فَإِنَّهُ
كَانَ لِلْأَوَّابِينَ غَفُورًا ﴿٢٥﴾

---

దేవుడు మనిషికి సర్వస్వం. ఆయన అతని యెడల సృష్టికర్తే కాదు, యజమాని, ఉపాధి ప్రదాత కూడా. అయితే దేవుడు అగోచరంలో ఉన్నాడు. ఆయన తన ఉనికిని నిరూపించుకునేందుకు మనిషి ఎదుట ప్రత్యక్షంగా రాడు. ఇలాంటి పరిస్థితిలో మనిషి దేవుని గొప్పతనాన్ని, ఆయనకు ప్రతిగా తన అశక్తతను అంగీకరించాడంటే అతను మనస్ఫూర్తిగానే అలా చేస్తాడు గాని బయటి ఒత్తిడి వల్ల మాత్రం కాదు.

ఈ రకంగా చూసినప్పుడు వృద్ధులైన తల్లిదండ్రుల వ్యవహారం కూడా ఒక విధంగా దేవుని వ్యవహారం లాంటిదే. ఎందుకంటే వృద్ధ తల్లిదండ్రులకు భౌతికంగా తమ పిల్లలపై ఎలాంటి శక్తి, ఒత్తిడి ఉండదు. పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రుల యెడల సద్భావంతో మెలిగారంటే, వారు హృదయ పూర్వకంగానే అలా చేస్తారుగాని ఒకరి ప్రోద్బలం వల్లనో, ఒత్తిడి వల్లనో కాదు.

ప్రస్తుత ప్రపంచంలో ఇదే అసలు మనిషి పరీక్ష. ఇక్కడ అతను న్యాయంగా, ధర్మంగా నడుచుకోవలసి ఉంది. ఈ విషయంలో అతనిపై బలాత్కారానికి ఆస్కారం లేదు. అతనేం చేసినా తన సంకల్పానుసారమే చేస్తాడు.

ఈ స్వేచ్ఛాధికారం మనిషి పాలిట ఒక కఠిన పరీక్ష. అయితే అల్లాహ్ తన ప్రత్యేక దయానుగ్రహంతో దీనిని మనిషి కొరకు సులభతరం చేశాడు. ఆయన మనిషిని చండశాసనుని మాదిరిగా చూడడు. మనిషి గనక మౌలికంగా దేవుని విశ్వాసపాత్రుడైన దాసుడై ఉంటే చాలు, అతని చిన్నచిన్న తప్పులను ఆయన ఉపేక్షిస్తాడు. మనిషి తప్పుచేసిన మీదట పశ్చాత్తాపభావంతో మరలివస్తే, అతన్ని క్షమిస్తాడు. అతను ఎంత పెద్ద పాపం చేసినాసరే క్షమాభిక్ష పెట్టి, కనికరిస్తాడు.

26. బంధువులకు వారి హక్కును ఇవ్వు. బీదవానికి, బాటసారికి కూడాను. దుబారా ఖర్చు చేయకు. 27. నిశ్చయంగా దుబారా ఖర్చు చేసేవారు షైతాన్ సోదరులు. ఇక షైతాన్ విషయానికి వస్తే, వాడు తన ప్రభువు ఉపకారాన్ని మరచినవాడు. 28. నీవు ఆశిస్తున్న దైవకారుణ్యం కొరకు నీవు గనక నిరీక్షిస్తూ ఉన్నట్లయితే, అట్టి పరిస్థితిలో నీవు వారిని (బీద సాదలను, అవసరార్థులను) దాటవేయ వలసి వస్తే, మృదువుగానే పోయి రమ్మని చెప్పు.

وَاٰتِ ذَا الْقُرْبٰى حَقَّهٗ وَالْمِسْكِيْنَ وَابْنَ
السَّبِيْلِ وَلَا تُبَذِّرْ تَبْذِيْرًا ﴿٢٦﴾ اِنَّ
الْمُبَذِّرِيْنَ كَانُوْٓا اِخْوَانَ الشَّيٰطِيْنِ ۭ وَ
كَانَ الشَّيْطٰنُ لِرَبِّهٖ كَفُوْرًا ﴿٢٧﴾ وَاِمَّا
تُعْرِضَنَّ عَنْهُمُ ابْتِغَاۗءَ رَحْمَةٍ مِّنْ رَّبِّكَ
تَرْجُوْهَا فَقُلْ لَّهُمْ قَوْلًا مَّيْسُوْرًا ﴿٢٨﴾

---

ప్రతి మనిషీ తాను సంపాదించిన దానిని తనకు ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టుకునే హక్కు కలిగి ఉన్నాడు. అయితే దుబారా ఖర్చు చేయరాదన్నది షరీఅత్ ఆదేశం. అతను తన సొమ్మును తన నిజ అవసరాల కోసం ఖర్చు పెట్టుకోవాలిగాని డాబుసరి కోసమో, కుహనా ప్రతిష్ఠల కోసమో కాదు. మరో విషయమేమిటంటే, ప్రతి మనిషీ తన సంపదలో అవసరార్థులకు గల హక్కును గుర్తించాలి.వారు ఇరుగుపొరుగు వారైనా సరే, బంధుమిత్రులయినా సరే.

ఒక్కోసారి మనిషి అవసరార్థులకు, నిరుపేదలకు ఇచ్చే స్థోమత కలిగి ఉండడు. అలాంటి సందర్భాలలో వారిని కసురుకోకూడదు. పైగా వారిని మృదువుగా పోయి రమ్మని చెప్పాలి. ఎందుకంటే వారు మీకు ఒక సత్కార్యం చేసుకునే అవకాశం ఇవ్వటానికి వచ్చారు. కాని మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకునే స్థితిలో లేరు.

తాను సంపాదించిన డబ్బును నిరర్ధకమయిన పనులలో ఖర్చు పెట్టకుండా ఉన్నవాడు మాత్రమే, దేవుడుమెచ్చిన పద్దులలో ఆ డబ్బును వెచ్చించగలుగుతాడు. యదార్థమేమంటే దుబారా ఖర్చు షైతాన్ ఆయుధం. వాడు ఆ ఆయుధం ద్వారా

ధనవంతుడయిన మనిషి ధనాన్ని కొల్లగొట్టి, అవసరానికి అతనివద్ద చిల్లి గవ్వ కూడా లేకుండా చేయాలని చూస్తాడు.

وَلَا تَجْعَلْ يَدَكَ مَغْلُولَةً إِلَىٰ عُنُقِكَ وَلَا تَبْسُطْهَا كُلَّ الْبَسْطِ فَتَقْعُدَ مَلُومًا مَّحْسُورًا ﴿٢٩﴾ إِنَّ رَبَّكَ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ وَيَقْدِرُ ۚ إِنَّهُ كَانَ بِعِبَادِهِ خَبِيرًا بَصِيرًا ﴿٣٠﴾

29. నీ చేతిని మెడకు కట్టి ఉంచుకోకు. అలా అని దానిని మరీ విచ్చలవిడిగా కూడా వదలిపెట్టకు. (ఇవి రెండూ అవాంఛనీయ ధోరణులే). దీనివల్ల నీవు నిందలపాలవుతావు. నిస్సహాయ స్థితికి లోనవుతావు. 30. నిశ్చయంగా నీ ప్రభువు తాను కోరిన వారికి ఇతోధికంగా ఉపాధిని ఇస్తాడు. తాను కోరిన వారికి కుదిస్తాడు. నిశ్చయంగా ఆయన తన దాసులను గురించి బాగా ఎరిగిన వాడు, అంతా గమనిస్తున్నవాడు.

---

ఇస్లాం ప్రతి విషయంలోనూ సమతూకాన్ని, మధ్యే మార్గాన్ని ఇష్టపడుతుంది. హెచ్చుతగ్గుల నుండి తనను కాపాడుకుంటూ అవలంబించే మధ్యేమార్గమే ఇస్లాం దృష్టిలో అత్యుత్తమమైనది. (خير الامور اوسطها) ఖర్చు పెట్టే విషయంలో కూడా ఇదే శిక్షణ యివ్వబడింది. మనిషి మరీ జనులు అసహ్యించుకునేలా పిసినిగొట్టుగా మారటం గానీ, అవసరానికి ఏమీ లేనివాడిలా దుబారా ఖర్చు చేయటం గానీ చేయరాదు. మధ్యేమార్గం అవలంబించినవాడు దివాలా తీయడని హదీసులో అనబడింది. (ما عال من اقتصد)

ధనం విషయంలో అతివాద మనస్తత్వం జనించటానికి ముఖ్య కారణం; మనిషి ఈ ధనాన్ని దైవప్రసాదితంగా భావించకపోవటమే. ఆయన కొన్ని పరమార్థాల దృష్ట్యా కొందరికి తక్కువగా ఇస్తాడు, కొందరికి ఎక్కువగా ఇస్తాడు అన్న యదార్థాన్ని గ్రహించకపోవటమే. హదీసె ఖుద్సీలో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "నా దాసులలో ఒకడున్నాడు. అతనికి పేదరికమే సముచితమైనది. నేను గనక అతనిని సంపన్నునిగా చేస్తే అతను ధార్మికంగా చెడిపోతాడు. ఇంకా–నా దాసులలో ఒకడున్నాడు. అతన్ని ధనవంతునిగా చేయటమే సమంజసం. ఒకవేళ నేనతన్ని పేదవాణ్ణిగా చేస్తే అతను ధార్మికంగా చెడిపోతాడు.

إِنَّ مِنْ عِبَادِي الْمُؤْمِنِينَ مَنْ لَا يُصْلِحُ إِيمَانَهُ إِلَّا الْغِنَى ، لَوْ أَفْقَرْتُهُ لَأَفْسَدَهُ ذَٰلِكَ ، وَإِنَّ مِنْ عِبَادِي الْمُؤْمِنِينَ مَنْ لَا يُصْلِحُ إِيمَانَهُ إِلَّا الْفَقْرُ ، لَوْ أَغْنَيْتُهُ لَأَفْسَدَهُ ذَٰلِكَ (بحر الفوائد للكلاباذي)

وَلَا تَقْتُلُوٓا أَوْلَادَكُمْ خَشْيَةَ إِمْلَاقٍ
نَحْنُ نَرْزُقُهُمْ وَإِيَّاكُمْ إِنَّ قَتْلَهُمْ
كَانَ خِطْأً كَبِيرًا ﴿٣١﴾ وَلَا تَقْرَبُوا الزِّنَىٰ
إِنَّهُ كَانَ فَاحِشَةً وَسَاءَ سَبِيلًا ﴿٣٢﴾

31. మీ సంతానాన్ని దారిద్ర్య భయంతో హతమార్చకండి. మేము వారికీ ఉపాధిని ఇస్తున్నాము, మీకూను. ముమ్మాటికీ వారి హత్య మహాపరాధం. 32. వ్యభిచారం దరిదాపులకు కూడా పోకండి. అదొక సిగ్గుమాలిన చేష్ట. బహుచెడ్డ మార్గం.

---

దేవుడే ప్రాణులన్నింటినీ పుట్టించినవాడు. ఆయనే వాటికి జీవనోపాధిని ప్రసాదించేవాడు. అలాంటప్పుడు ఉపాధి తగ్గుతుందనే నెపంతో ఒక మనిషి మరో మనిషిని హతమార్చటం మరీ దారుణం, అమానుషం. ఉపాధిని ప్రసాదించేవాడు దేవుడైనప్పుడు సాటి మనిషిని పొట్టన పెట్టుకునే హక్కు మనిషికి ఎవరిచ్చారు?

"మేము వారికీ ఉపాధిని ఇస్తున్నాము, మీకూ ఇస్తున్నాము" – ఈ వాక్యం ద్వారా మనిషి ఆలోచనను విచ్ఛిన్నం వైపు నుండి నిర్మాణం వైపు మరల్చటం జరిగింది. కాస్త ఆలోచించండి! ఈ లోకంలో ఉన్న మనిషి తన ఉపాధిని ఎలా పొందుతున్నాడు? దేవుడు సమకూర్చిన ఉత్పత్తి ఒనరుల ద్వారానే – కష్టపడి– తన జీవనోపాధిని ఆర్జిస్తున్నాడు. రానున్న నవతరాల కోసం కూడా ఇదే పద్ధతి సరైనది. కాబట్టి పుట్టబోయే వారిని దేవుని ఉత్పత్తి సాధనాలను సద్వినియోగం చేసుకునేలా తోడ్పడాలిగాని పుట్టకుండా ఆపటం, పుట్టిన వారిని మట్టుపెట్టడం మానవత్వం కాదు.

దేవుడు మానవ సముదాయాల మధ్య నుండి పూర్తిగా నిర్మూలించగోరే పనులలో వ్యభిచారం ఒకటి. అందుకే "వ్యభిచారం దరిదాపులకు కూడా పోకండి" అని సెలవిచ్చాడు. అంటే వ్యభిచారం ఎంత నీచమైన పని అంటే, దాని వైపునకు పురికొల్పే వాటికి సయితం దూరంగానే ఉండాలి. ఇక్కడ వ్యభిచారం గురించి సూత్రప్రాయమైన ఆదేశం మాత్రమే ఇవ్వబడింది. దీనికి సంబంధించిన క్షుణ్ణమైన ఆజ్ఞలు నూర్ సూరాలో ఉన్నాయి.

وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللَّهُ إِلَّا
بِالْحَقِّ وَمَنْ قُتِلَ مَظْلُومًا فَقَدْ جَعَلْنَا
لِوَلِيِّهِ سُلْطَانًا فَلَا يُسْرِفْ فِي الْقَتْلِ

33. దేవుడు పవిత్రం గావించిన (నిషేధించిన) ఏ ప్రాణినీ చంపకండి – ధర్మబద్ధంగా తప్ప! ఎవరయినా అన్యాయంగా హత్య చేయబడితే, మేము అతని వారసునికి (ప్రతీకారం తీర్చుకునే)

అధికారం ఇచ్చాము. అయితే అతను హత్య (ప్రతీకారం – ఖిసాస్ కోరే) విషయంలో హద్దు మీరకూడదు. నిశ్చయంగా అతనికి సహాయం అందజేయబడుతుంది.

إِنَّهُ كَانَ مَنْصُورًا ﴿٣٣﴾

---

న్యాయబద్ధంగా తప్ప – ఎవరినయినా చంపటం నిషిద్ధం, మహా పాతకం. ఎవరయినా తగు కారణం (షరీఅత్ పరమైన కారణం) లేకుండా చంపబడితే అతను అన్యాయంగా చంపబడినట్లే. అట్టి పరిస్థితిలో హతుని వారసులకు (లేక సంరక్షకులకు) హంతకునిపై ప్రతీకారం తీర్చుకునే అధికారం ఉంటుంది. వారు తలచుకుంటే ప్రతీకారం తీర్చుకోవచ్చు. లేదంటే రక్తశుల్కం తీసుకుని అతనిని వదలిపెట్టవచ్చు. లేదా వారు తలిస్తే క్షమించి వదలిపెట్టనూవచ్చు. ఇస్లామీయ శాసనం ప్రకారం హత్య విషయంలో అసలు దావేదారులు హతుని వారసులేగాని ప్రభుత్వం కాదు.

హత్య ఎంత అమానుషమైన అపరాధమంటే, దాని గురించి హదీసులో ఇలా అనబడింది: "అల్లాహ్ దృష్టిలో ఒక ముస్లిం అన్యాయంగా హత్యగావించబడటం యావత్ప్రపంచం నాశనమవటం కన్నా తీవ్రమైనదే." (لزوال الدنيا عند الله اهون من قتل مسلم) అయినప్పటికీ హంతకునిపై ప్రతీకారం తీర్చుకునే సమయంలో హద్దుమీరే అనుమతి హతుని వారసులకు లేదు. ఉదాహరణకు– హంతకుని శరీరావయవాలను కోసివేయటం (ముస్లా చేయటం), లేదా హంతకుని బదులు అతనికి సంబంధించిన మరో వ్యక్తిని చంపటం మొదలగునవి.

దీనినిబట్టి ఇస్లామీయ షరీయతులోని స్వభావం ఏమిటో అవగతమవుతుంది. ఒక వ్యక్తి ఎంతటి పీడితుడైనాసరే – అతను దుర్మార్గునిపై ప్రతీకారం తీర్చుకునేటప్పుడు తనకు జరిగిన అన్యాయానికి, దౌర్జన్యానికి సమానమైన ప్రతీకారం మాత్రమే తీర్చుకోగలడు. అంతకు మించి చర్య తీసుకునే అనుమతి అతనికి లేదు.

34. మీరు అనాథ సొమ్మును సమీపించకండి–ఉత్తమ రీతిలో తప్ప! వారు యుక్త వయస్సుకు చేరుకునే వరకు (వారి సొమ్మును కాపాడండి). వాగ్దానానికి కట్టుబడి ఉండండి. నిశ్చయంగా వాగ్దానం విషయంలో ప్రశ్నించటం

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ
أَحْسَنُ حَتَّىٰ يَبْلُغَ أَشُدَّهُ ۚ وَأَوْفُوا
بِالْعَهْدِ ۖ إِنَّ الْعَهْدَ كَانَ مَسْئُولًا ﴿٣٤﴾ وَ

وَأَوْفُوا الْكَيْلَ إِذَا كِلْتُمْ وَزِنُوا
بِالْقِسْطَاسِ الْمُسْتَقِيمِ ۚ ذَٰلِكَ خَيْرٌ
وَأَحْسَنُ تَأْوِيلًا ﴿٣٥﴾

జరుగుతుంది. 35. కొలిచి ఇస్తున్నప్పుడు పూర్తిగా కొలిచి ఇవ్వండి. తూచి ఇస్తున్నప్పుడు సరయిన త్రాసుతో తూయండి. ఇదే మేలైనది. పరిణామ స్వరూపం దృష్ట్యా కూడా ఎంతో మంచిది.

---

ప్రాజ్ఞతకు చేరని అనాథల సంరక్షకులు సాధారణంగా వారి బంధువులే అయి ఉంటారు. అయితే అనాథలు యుక్తవయస్సుకు చేరేవరకు లేదా బుద్ధిమంతులు అయ్యే వరకు మాత్రమే వారు తండ్రి లేని బిడ్డల ఆస్తిపాస్తులకు సంరక్షకులుగా ఉంటారు. ఆస్తిని వారు కేవలం అప్పగింత(అమానతు)గా మాత్రమే పర్యవేక్షిస్తుంటారు. అనాథల సొమ్మును సంరక్షకులు ముట్టుకోరాదు. అంటే ఆ సొమ్మును అభివృద్ధి పరచే ఉద్దేశ్యంతో తప్ప దానిని వ్యయపరచటం, పెట్టుబడిగా పెట్టడం వంటివి చేయరాదు. అనాథలు తమ ఆస్తిని లాభనష్టాలను అర్థం చేసుకునే వయస్సుకు చేరగానే, వారి ఆస్తి (సొమ్ము)ని వారికి పూర్తిగా అప్పగించాలి.

వాగ్దాన పాలన మనిషి సత్ప్రవర్తనకు ఆభరణం వంటిది. ఒక వాగ్దానం చేసి దానిని నెరవేర్చకపోతే అతను దాసుల దృష్టిలోనూ, దేవుని దృష్టిలోనూ విలువ లేనివాడు.

“దైవ సన్నిధిలో వాగ్దానం గురించి ప్రశ్నించటం జరుగుతుంది”– ఈ వాక్యాన్ని బట్టి విదితమయ్యేదేమిటంటే ఒక వ్యక్తి మరో వ్యక్తితో వాగ్దానం చేసినప్పుడు వ్యవహారం ఆ ఇద్దరి మధ్యనే ఉండదు, మూడవ వానిగా దేవుడు కూడా ఆ వ్యవహారంలో ఉంటాడు. కాబట్టి వాగ్దానాన్ని భంగపరచేవాడు దైవానికి భయపడాలి. ఎందుకంటే తాను ఏ వ్యక్తికి చేసిన వాగ్దానాన్ని భంగపరుస్తున్నాడో అతనిని బలహీనునిగా ఎంచరాదు. ఎందుకంటే అతని వెంట దేవుడున్నాడు. ఆయన పట్టునుండి రక్షించుకోవటం ఎవరితరం కాదు.

లోకంలో ప్రతి వర్తకం కొలతలు, తూనికల ఆధారంగా నడుస్తుంది. అందుకే కొలతలు తూనికలలో ఖచ్చితంగా వ్యవహరించమని ఆదేశించబడింది. ఎవరికి ఏ వస్తువును ఇచ్చినా పూర్తిగా కొలిచిగానీ, తూకం వేసిగానీ ఇవ్వాలి.

ఈ పద్ధతి ఏకకాలంలో రెండు విధాలా కీలకమైనది. ఒకటి : ఒక వైపున అది మానవ ఔన్నత్యానికి శోభాయమానం. కొలతలలో, తూనికలలో అన్యాయం నైతిక అధోగతికి నిదర్శనం. కొలతలు తూనికలలో పూర్తిగా (న్యాయంగా) ఇవ్వటం నైతిక ఉన్నతికి తార్కాణం. దీనివల్ల ఒనగూడే మరో గొప్ప ప్రయోజనం ఏమిటంటే

వర్తకంలో పరపతి పెరుగుతుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. ఎందుకంటే వర్తకం చాలా వరకు నమ్మకం మీద ఆధారపడి ఉంటుంది.

36. నీకు తెలియని విషయం వెంట పడకు. నిశ్చయంగా చెవులు, కళ్ళు, హృదయం–వీటన్నింటి గురించి మనిషిని ప్రశ్నించటం జరుగుతుంది. 37. నేలపై నిక్కుతూ నడవకు. నీవు నేలను చీల్చనూ లేవు, పర్వతాల ఎత్తుకు ఎదగనూ లేవు. 38. ఈ దుష్టచేష్టలన్నీ నీ ప్రభువు దృష్టిలో అసహ్యాకరమయినవే.

وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ ۚ اِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ اُولٰٓئِكَ كَانَ عَنْهُ مَسْـُٔوْلًا ﴿٣٦﴾ وَلَا تَمْشِ فِي الْاَرْضِ مَرَحًا ۚ اِنَّكَ لَنْ تَخْرِقَ الْاَرْضَ وَلَنْ تَبْلُغَ الْجِبَالَ طُوْلًا ﴿٣٧﴾ كُلُّ ذٰلِكَ كَانَ سَيِّئُهٗ عِنْدَ رَبِّكَ مَكْرُوْهًا ﴿٣٨﴾

---

ఖతాదా ఇలా అన్నారు : మీరు దేనినయినా చూడనప్పుడు "నేను చూశాను' అని అనకండి. మీరు విననప్పుడు "నేను విన్నాను" అని అనకండి. మీకు తెలియనప్పుడు "నేను తెలుసుకున్నాను" అని అనకండి. (لاتقل رأيت ولم تر وسمعتُ ولم تسمع وعلمتُ ولم تعلم)

దైవసన్నిధిలో ప్రతి విషయం గురించి ప్రశ్నించబడుతుందని ఆలోచించి భయపడే వ్యక్తి ఎన్నటికీ తెలియని విషయాల గురించి మాట్లాడడు. తెలియని విషయాలను గుడ్డిగా అనుసరించడు. కళ్లు, చెవులు, మనోమస్తిష్కాలు దేని కొరకు ఇవ్వబడ్డాయో ఆ పనుల కొరకే వాటిని ఉపయోగించాలి. నిజ నిర్ధారణ జరిగిన విషయాన్నే నోటితో పలకాలి లేదా ఆచరణలో పెట్టాలి. ఈ ఆజ్ఞ క్రింద మౌలిక అంశాలన్నీ వచ్చేశాయి. ఉదాహరణకు : అబద్ధపు సాక్ష్యమివ్వటం, అపనింద మోపటం, టూకీగా విన్న విషయాల ఆధారంగా ఎవరినయినా తూలనాడటం, కేవలం దురభిమానంతో అన్యాయాన్ని సమర్ధించటం, మనిషి తనకు తెలియని విషయాల వెంటపడటం– కళ్ళు, చెవులు, మనోమస్తిష్కాలు పైకి మనిషి అదుపాజ్ఞలలో ఉన్నట్లు కనిపిస్తున్నా– వాస్తవానికి అవి మనిషి వద్ద అమానతుగా మాత్రమే ఉన్నాయి. కాబట్టి మనిషి వాటిని దైవేచ్ఛకనుగుణంగా మాత్రమే వినియోగించాలి. అన్యథా వాటి గురించి చాలా గట్టిగా నిలదీయబడటం జరుగుతుంది.

మనిషి ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండటం అలవరచుకోవాలి. అతనెంతగా ఎదిగినా పర్వతాల ఎత్తుకు చేరలేడు. అలాగే అతను భూమిని చీల్చనూలేడు. మనిషి ఎంతయినా మనిషే. కాబట్టి అతను ప్రపంచంలో గర్వాహంకారం ప్రదర్శించకూడదు. అతను వినయ వినమ్రతలను అలవరచుకోవాలి.

ذٰلِكَ مِمَّآ اَوۡحٰۤى اِلَيۡكَ رَبُّكَ مِنَ
الۡحِكۡمَةِ ؕ وَلَا تَجۡعَلۡ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ
فَتُلۡقٰى فِىۡ جَهَنَّمَ مَلُوۡمًا مَّدۡحُوۡرًا ﴿۳۹﴾

39. ఇవన్నీ విజ్ఞతా వివేచనలతో కూడుకున్న విషయాలు. వీటిని నీ ప్రభువు దివ్యవాణి (వహీ) ద్వారా నీకు తెలియపరిచాడు. అల్లాహ్‌తో పాటు మరో ఆరాధ్య దైవాన్ని చేర్చుకోకు. అలా చేశావంటే నీవు దూషితుడవై, శుభాలకు దూరమై నరకాగ్నికి ఆహుతి చేయబడతావు.

---

పైన ఇవ్వబడిన సూక్తులలో వచ్చిన ఆదేశాలను 'హిక్మత్' (వివేకం, యుక్తి) గా పేర్కొనటం జరిగింది. అంటే ఇవి యదార్థమైన, వివేచనతో నిండిన విషయాలని భావం. ఇక్కడ పేర్కొనబడిన ఈ విషయాలన్నీ జీవితానికి సంబంధించిన తిరుగులేని యదార్థాలు. వీటి ప్రాతిపదికపై జీవితం తీర్చిదిద్దబడుతుంది. ఏ మానవ సమాజంలో ఈ మౌలికాంశాలు ఉండవో దానికి వినాశమే గతి– నేడు గాని, నేటి తరువాత జీవితంలోగాని.

పైన పేర్కొనబడిన అంశాలన్నీ తౌహీద్(దేవుని ఏకత్వం)తో మొదలయ్యాయి (22వ సూక్తి). తౌహీద్‌తోనే సమాప్తమయ్యాయి (39వ సూక్తి). సకల శుభాలకు మూల సరోవరం దేవుని ఏకత్వమేనన్న దానికి ఇది ముఖ్య సంకేతం. కాబట్టి మనిషి ఆ ఒక్క దైవాన్నే తన ఆరాధ్యదైవంగా చేసుకోవాలి. ఆయనకే భయపడాలి. ఆయన్నే ప్రేమించాలి. దైవంతో సంబంధం సజావుగా ఉంటే జీవితం చక్కదిద్దు కుంటుంది. దైవంతో సంబంధం సరిగ్గా లేకపోతే మానవ జీవితంలోని ఏ వస్తువు కూడా సజావుగా ఉండదు.

اَفَاَصۡفٰٮكُمۡ رَبُّكُمۡ بِالۡبَـنِيۡنَ وَاتَّخَذَ مِنَ
الۡمَلٰٓـئِكَةِ اِنَاثًا ؕ اِنَّكُمۡ لَتَقُوۡلُوۡنَ قَوۡلًا
عَظِيۡمًا ﴿۴۰﴾ وَلَقَدۡ صَرَّفۡنَا فِىۡ هٰذَا الۡقُرۡاٰنِ ع
لِيَذَّكَّرُوۡا ؕ وَمَا يَزِيۡدُهُمۡ اِلَّا
نُفُوۡرًا ﴿۴۱﴾ قُلْ لَّوۡ كَانَ مَعَهٗۤ اٰلِهَةٌ كَمَا
يَقُوۡلُوۡنَ اِذًا لَّابۡتَغَوۡا اِلٰى ذِى الۡعَرۡشِ

40. ఏమిటి, మీ ప్రభువు మీ కోసం కుమారుల్ని ఎంపిక చేసి, తన కోసమేమో దైవదూతలను కూతుళ్ళుగా చేసుకున్నాడా? నిశ్చయంగా మీరు పలికే ఈ మాట దారుణమైనది. 41. మేము ఈ ఖుర్ఆన్‌లో విషయాన్ని పలు విధాలుగా విశదీకరించాము – తద్వారా వారు గుణపాఠం గ్రహిస్తారని. కాని వారి పలాయనవాదం మరింత ఎక్కువే అవుతోంది. 42. వారితో అను : వారు చెబు

سَبِيْلًا ﴿٤٢﴾ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا
يَقُوْلُوْنَ عُلُوًّا كَبِيْرًا ﴿٤٣﴾ تُسَبِّحُ لَهُ
السَّمٰوٰتُ السَّبْعُ وَ الْاَرْضُ وَ مَنْ
فِيْهِنَّ ؕ وَ اِنْ مِّنْ شَيْءٍ اِلَّا يُسَبِّحُ
بِحَمْدِهٖ وَ لٰكِنْ لَّا تَفْقَهُوْنَ تَسْبِيْحَهُمْ ؕ
اِنَّهٗ كَانَ حَلِيْمًا غَفُوْرًا ﴿٤٤﴾

తున్నట్లుగా దేవునితో మరెందరో దేవుళ్లు కూడా ఉండి ఉంటే, వారు సింహాసనాధీశుని వద్దకు చేరే మార్గాన్ని ఈ పాటికి కనుగొనేవారే. 43. వారు పలికే ఈ మాటల నుండి దేవుడు పరమ పవిత్రుడు, మహోన్నతుడు. 44. సప్తాకాశాలు, భూమి, ఇంకా వాటిలో ఉన్న సమస్తం ఆయన పవిత్రతను కొనియాడుతున్నాయి. సృష్టితాలలో ఆయన స్తోత్రంతో పాటు, ఆయన పవిత్రతను శ్లాఘించని వస్తువంటూ ఏదీ లేదు. కాని మీరు వాటి కీర్తనను అర్థం చేసుకోలేరు. నిశ్చయంగా ఆయన నెమ్మదస్తుడు, క్షమాగుణం కలవాడు.

---

వాస్తవం తిరుగులేనిది, పరిపూర్ణమైనది. దానికి విరుద్ధమైన విషయాన్ని దానికి అతికించటానికి ప్రయత్నించినా అది అతకదు. దైవంతో భాగస్వాముల్ని కల్పించే విషయం కూడా ఇంతే.

బహు దైవారాధకులు తమ కాల్పనిక భాగస్వాములను దేవుని సంతానమని బొంకుతున్నారు. కాని వారి ఈ మాట స్వయంగా వారి వాదనను ఖండిస్తోంది. ఒకవేళ ఈ భాగస్వాములను ఆడవారుగా ఖరారు చేసి, దేవుని కుమార్తెలని అంటే ముష్రిక్కుల ఒప్పుకోలుననుసరించి ఆడవారు బలహీనులు. మరైతే దేవుడు బలహీనులను (కోమలాంగులను) తన సహవర్తులుగా చేసుకోవటాన్ని ఎలా ఇష్టపడతాడు? దేవుడు మనుషులకేమో వారికి ఇష్టమయిన మగ సంతానాన్ని ప్రసాదించి, తన కోసమేమో ఆడ సంతానాన్ని ఎన్నుకోవాలా!? ఎంత విడ్డూరమిది? ఎంత అడ్డగోలు పంపకమిది!?

దీనికి భిన్నంగా వారి భాగస్వాములను 'కుమారుని'గా తలపోసినా ఈ విషయం బుద్ధికందనిదే. ఎందుకంటే అధికారం అవిభాజ్యమైనది. ఏ అధికార వ్యవస్థలోనయినా ఒక పదవిపై బలమైన ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది ఉన్నప్పుడు సంఘర్షణ అనివార్యమవుతుంది. సంక్షోభం చోటుచేసుకుంటుంది. ఎందుకంటే వారిలో ప్రతి ఒక్కడూ అధికారం తనకే స్వంతం కావాలని కోరుకుంటాడు.

అలాగే విశ్వవ్యవస్థలో ఒకరికన్నా ఎక్కువ శక్తిమంతులు ఉంటే వారి మధ్య అధికారం కోసం పోరాటం మొదలవుతుంది. తత్కారణంగా విశ్వమంతటా అస్తవ్యస్తత, అరాచకం నెలకొంటుంది. కాని ఈ విశ్వమండలంలో ఎక్కడా అలాంటి అరాచకం, అవ్యవస్థ కనబడటం లేదు. దీనినిబట్టి తేటతెల్లమయ్యేదేమిటంటే ఈ జగతిలో దేవునితో పోటీపడే, దేవుని దైవత్వంలో భాగస్వామ్యం పొందగోరే శక్తులేవీ ఇక్కడ లేవు.

45. (ప్రవక్తా!) నీవు ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు మేము నీకూ – పరలోకాన్ని నమ్మని వారికీ మధ్య ఒక అగోచర తెరను అడ్డుగా ఏర్పరుస్తాము. 46. వారు అర్థం చేసుకోకుండా మేము వారి హృదయాలపై తెర వేసేస్తాము. వారి చెవులను మొద్దుబారజేస్తాము. నీవు ఖుర్ఆన్‌లో ఒక్కడైన నీ ప్రభువును ప్రస్తుతించినపుడు వారు ఓర్వలేనితనంతో వెన్ను చూపుతారు.

وَ اِذَا قَرَاْتَ الْقُرْاٰنَ جَعَلْنَا بَيْنَكَ وَ
بَيْنَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ
حِجَابًا مَّسْتُوْرًا ﴿۴۵﴾ وَّ جَعَلْنَا عَلٰى
قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَ فِيْۤ
اٰذَانِهِمْ وَقْرًا ؕ وَ اِذَا ذَكَرْتَ رَبَّكَ فِي
الْقُرْاٰنِ وَحْدَهٗ وَلَّوْا عَلٰۤى اَدْبَارِهِمْ
نُفُوْرًا ﴿۴۶﴾

---

ఇక్కడ 'అగోచర తెర'గా పేర్కొనబడిన అసలు వస్తువు మానసిక ముసుగు. అంటే మనిషి తన మనసులో సత్యం కాని దానిని సత్యంగా పరిగణిస్తూ ఉంటాడు. అలాంటి సమయంలో మనిషి ముందుకు స్వచ్ఛమైన సత్యం వచ్చేసినప్పుడు అది అతనికి మింగుడు పడదు. ఎందుకంటే సత్యాన్ని అంగీకరిస్తే అప్పటి వరకూ అతను పొందుతున్న ప్రాపంచిక ప్రయోజనాలు దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. అందుకే అతను ప్రవక్త సందేశంలోని ఆధారాలను ఖండించలేకపోయినప్పటికీ, తన మనసులో ముందు నుండే ఏర్పరచుకుని ఉన్న కొన్ని భావాల కారణంగా సత్యాన్ని శిరసా వహించడు.

స్వచ్ఛమయిన సత్యాన్ని విశ్వసించటమంటే ఇతర కాల్పనిక సత్యాలను (మిథ్యావాదాలను) ఖండించినట్లే. అందుకే సత్యసందేశాన్ని వినగానే వారి శిబిరాలలో కలవరం పుడుతుంది. అప్పటి వరకూ తాము ఏఏ వస్తువులకు, ఏఏ వ్యక్తులకు పవిత్రతను, గొప్పతనాన్ని ఆపాదించారో వాటికి (వారికి) కాలం చెల్లే సూచనలు కనిపిస్తాయి. అసలు విషయం ఏమిటంటే మనిషిలో పరలోక భీతి, జవాబుదారీ భావన లేనంతవరకు అతను ఈ విషయాన్ని సిన్సియర్‌గా ఆలోచించడు. సిన్సియారిటీ లేనంత వరకూ ఏ విషయం కూడా సరిగ్గా అర్థం కాదు.

نَحْنُ أَعْلَمُ بِمَا يَسْتَمِعُونَ بِهِ إِذْ
يَسْتَمِعُونَ إِلَيْكَ وَإِذْ هُمْ نَجْوَىٰ إِذْ
يَقُولُ الظَّالِمُونَ إِن تَتَّبِعُونَ إِلَّا
رَجُلًا مَّسْحُورًا ﴿٤٧﴾ انظُرْ كَيْفَ ضَرَبُوا
لَكَ الْأَمْثَالَ فَضَلُّوا فَلَا يَسْتَطِيعُونَ
سَبِيلًا ﴿٤٨﴾

47. వారు నీ వైపు చెవియొగ్గి వింటున్నప్పుడు, ఎందుకు వింటారో మాకు తెలుసు. వారు పరస్పరం మంతనాలు సాగించినపుడు ఎందుకు అలా చేస్తారో కూడా మాకు తెలుసు. మీరంతా చేతబడికి లోనైఉన్న మనిషిని అనుసరిస్తున్నారని ఈ దుర్మార్గులు చెబుతున్నారు. 48. చూశావా! వారు నీ గురించి ఎలాంటి దృష్టాంతాలు ఇస్తున్నారో! వారసలు మార్గభ్రష్టులైపోయారు. ఇక వారు దారికి రావటమనేది సాధ్యం కాదు.

---

అంతిమ దైవప్రవక్త (సఅసం) సందేశం ప్రమాణబద్ధమైనది. సహేతుకమైనది. తిరుగులేని ఆ ఆధారాలకు అరేబియాలోని సామాన్య ప్రజానీకం ప్రభావితం కాసాగింది. ఇది గమనించిన అరబ్బు సర్దారులు సహజంగానే భయాందోళన చెందారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఆ మత ధర్మాన్ని స్వీకరిస్తే తమ నాయకత్వానికి నూకలు చెల్లినట్లేనని భావించారు. ప్రజాబాహుళ్యాన్ని ఈ నూతన ధర్మం నుండి మళ్లించటానికి వారు ఒక ఉపాయం కనుగొన్నారు. వారిలా అన్నారు: మీరు ఆ వ్యక్తి మాటలు విని మంత్రముగ్ధులవుతున్నారు. కాని అది మాంత్రిక విద్య మాత్రమే. అది సాహితీ బలంగానీ, సత్యబలంగానీ కాదు.

ఏ ప్రజాసముదాయమైనా ఒక సందేశంలోని విశిష్టతను చూడాలిగాని అది తమ స్థాయిని ధ్రువపరుస్తోందా లేక ఖండిస్తోందా అని చూడరాదు. అసలు విషయాన్ని వదిలేసి పాక్షిక విషయాలను పట్టుకుని వ్రేలాడేవారు సత్యాన్ని పొందటంలో సఫలీకృతులు కాలేరు.

وَقَالُوا أَإِذَا كُنَّا عِظَامًا وَرُفَاتًا أَإِنَّا
لَمَبْعُوثُونَ خَلْقًا جَدِيدًا ﴿٤٩﴾ قُلْ كُونُوا
حِجَارَةً أَوْ حَدِيدًا ﴿٥٠﴾ أَوْ خَلْقًا مِّمَّا
يَكْبُرُ فِي صُدُورِكُمْ ۚ فَسَيَقُولُونَ مَن

49. వారిలా అంటారు : 'ఏమిటి, మేము ఎముకలుగా, రేణువులుగా మారిపోయిన మీదట కూడా మేము మళ్లీ వినూత్నంగా సృష్టించబడతామా?' 50. వారికి చెప్పు: 'మీరు రాళ్ళయిపోయినా, ఇనుమయిపోయినా 51. లేదా మీ ఊహాజగత్తులో ఉన్న అంతకన్నా గట్టి

వస్తువుగా మారినా (మీరు తిరిగి లేప బడటం మాత్రం తథ్యం).' 'మమ్మల్ని తిరిగి బ్రతికించే వాడెవడు?' అని కూడా వారడుగుతారు. 'మిమ్మల్ని తొలిసారి సృష్టించినవాడే' అని వారికి చెప్పు. అప్పుడు వారు తలలూపుతూ, 'ఇంతకీ అది ఎప్పుడు సంభవిస్తుందో?' అంటారు. వారికి సమాధానం ఇవ్వు : 'ఆ ఘడియ అతి సమీపంలో ఉన్నా ఆశ్చర్యం లేదు.
52. ఆ రోజు దేవుడు మిమ్మల్ని పిలవ గానే, మీరు ఆయన స్తోత్రం చేస్తూ వస్తారు. చాలా కొద్ది సమయం మాత్రమే (ప్రపంచంలో) ఉన్నట్లు మీరు తల పోస్తారు.'

يُعِيدُنَا ۖ قُلِ الَّذِي فَطَرَكُمْ أَوَّلَ
مَرَّةٍ ۚ فَسَيُنْغِضُونَ إِلَيْكَ رُءُوسَهُمْ وَ
يَقُولُونَ مَتَىٰ هُوَ ۖ قُلْ عَسَىٰ أَنْ يَكُونَ
قَرِيبًا ﴿٥١﴾ يَوْمَ يَدْعُوكُمْ فَتَسْتَجِيبُونَ
بِحَمْدِهِ وَ تَظُنُّونَ إِنْ لَبِثْتُمْ إِلَّا
قَلِيلًا ﴿٥٢﴾ ع

---

మానవుని తొలి ఉనికి అతని రెండవ ఉనికిని సంభవమైన విషయంగా నిరూపిస్తోంది. మానవుని తొలి పుట్టుకను నిజమయినదిగా నమ్మే వ్యక్తి, అతని మలిసారి పుట్టుకను ఖండించటానికి తగిన ఆధారాలేవీ అతని దగ్గర లేవు.

మనిషిని రాయిగా, ఇనుముగా (తదితర భౌతిక పదార్థాల సమాహారంగా) భావించే వారికైతే ఈ మలిసారి పుట్టుక ఆశ్చర్యం కలిగించరాదు. ఎందుకంటే శరీరంలోని కణాలు (Cells) విచ్ఛిన్నం అవటంతోనే మనకు తెలిసిన ఈ జగతిలో మనిషి అస్తిత్వం నిరంతరం అంతమవుతూ, నిర్మాణమవుతూ ఉంటుందని వారు నమ్ముతారు. ఈ విషయాన్ని ఈ ప్రపంచంలో నమ్ముతున్నప్పుడు మరణానంతర పునరుత్థానాన్ని కూడా నమ్మక తప్పదు.

అదే ప్రళయం. ఆనాడు అగోచర తెర చీలిపోతుంది. దేవుడు తన సమస్త శక్తులతో ముందుకు వస్తాడు. నేడు కేవలం నిజమైన విశ్వాసి చేసే దానినే ఆనాడు తిరస్కారి కూడా చేస్తాడు. ఆనాడు మనుషులంతా దేవుని అద్భుతాలను అంగీకరిస్తూ, ఆయన వైపునకు పరుగెడతారు.

53. (ప్రవక్తా!) నీవు నా దాసులతో చెప్పు; ఏం చెప్పినా మంచిమాటే చెప్పా లని. నిశ్చయంగా షైతాన్ వారి మధ్య

وَ قُلْ لِعِبَادِي يَقُولُوا الَّتِي هِيَ
أَحْسَنُ ۚ إِنَّ الشَّيْطَانَ يَنْزَغُ بَيْنَهُمْ ۚ

إِنَّ الشَّيْطَٰنَ كَانَ لِلْإِنسَٰنِ عَدُوًّا
مُّبِينًا ﴿٥٣﴾

కలతలు రేపుతాడు. నిశ్చయంగా షైతాన్ మనిషికి బద్ధ విరోధి.

---

ఈ సూక్తి సందేశ ప్రదాతకు – సంబోధితునికి (ఆహూతునికి)మధ్య గల సున్నితమైన సంబంధాన్ని సూచిస్తోంది. ఆహూతుని తరఫున ఎంత వరకు మాట వినిపించినా, అతనెంతగా రెచ్చగొట్టినా సందేశప్రదాత మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రెచ్చిపోకూడదు. పైగా అతను మంచి మాటనే పలకాలి. ఎందుకంటే సందేశప్రదాత ప్రతిచర్యకు దిగితే ఆహూతునిలో మరిన్ని నకారాత్మక ఆలోచనలు రేకెత్తుతాయి. తత్కారణంగా ఆహ్వానకునికి– ఆహూతునికి మధ్య సామరస్య భావం అంతరించి సంఘర్షణతో కూడిన వాతావరణం జనిస్తుంది. దాంతో జనులు సందేశప్రదాత చెప్పే మాటలను ప్రశాంత మనసుతో వినరు.

ఆహ్వానకునికి– ఆహూతునికి మధ్య నువ్వా నేనా అన్న ఉద్రేకపూరిత వాతావరణం ఏర్పడిందంటే షైతాన్ లక్ష్యం సిద్ధించినట్లే. దాంతో అతను సత్యసందేశం ప్రజలకు స్వీకార యోగ్యం కాకుండా చేస్తాడు. కాబట్టి సందేశ ప్రదాత ఎప్పుడయినా తన వ్యవహారశైలి ద్వారా ఆహూతునిలో వైషమ్యభావం జనింపజేస్తే, అతను ఒక విధంగా షైతాన్ పని చేశాడన్నమాట! అంటే తన శత్రువు చేసే పనిని తన స్వహస్తాలతో చేసుకున్నాడన్నమాట!!

رَّبُّكُمْ أَعْلَمُ بِكُمْ ۖ إِن يَشَأْ يَرْحَمْكُمْ أَوْ
إِن يَشَأْ يُعَذِّبْكُمْ ۚ وَمَا أَرْسَلْنَٰكَ
عَلَيْهِمْ وَكِيلًا ﴿٥٤﴾ وَرَبُّكَ أَعْلَمُ بِمَن فِي
السَّمَٰوَٰتِ وَالْأَرْضِ ۗ وَلَقَدْ فَضَّلْنَا
بَعْضَ النَّبِيِّـۧنَ عَلَىٰ بَعْضٍ ۖ وَءَاتَيْنَا دَاوُۥدَ
زَبُورًا ﴿٥٥﴾

54. మీ గురించి మీ ప్రభువుకు బాగా తెలుసు. ఆయన గనక తలచుకుంటే మిమ్మల్ని కరుణించనూవచ్చు లేదా ఆయన కోరితే మిమ్మల్ని శిక్షించనూ వచ్చు. మేము నిన్ను వారిపైన కావలి వానిగా చేసి పంపలేదు కదా! 55. నీ ప్రభువు భూమ్యాకాశాలలో ఉన్న వారి గురించి బాగా ఎరుగు. మేము ప్రవక్తలలో కొందరికి మరి కొందరిపై ఆధిక్యతను ఇచ్చాము. ఇంకా మేము దావూదుకు జబూరు (గ్రంథం) వొసగాము.

---

ఒక వ్యక్తి సత్యధర్మ సందేశం అందజేస్తూ పోతున్నప్పటికీ ఎదుటి వ్యక్తి దానిని విశ్వసించకపోవటంతో సందేశ ప్రదాత మనసులో విసుగు, చిరాకు

జనిస్తుంది. సత్యాన్ని తేటతెల్లం చేసిన మీదట కూడా ఈ వ్యక్తి దానిని అంగీకరించడే! అని బాధపడతాడు. ఒక్కోసారి వ్యవహారం మరింత ముందుకు పోతుంది. ఆ వ్యక్తి 'నరకవాసి' అని సందేశ ప్రదాత చెప్పేస్తాడు. ఈ రకమయిన మాట ఒక సందేశ ప్రదాతకు సుతరామూ సమ్మతం కాదు.

ఒకటి సత్యసందేశ ప్రదానం. ఇంకొకటి ఆ సందేశ స్పందనను బట్టి ప్రతి ఒక్కరికీ ప్రతిఫలం ఇవ్వటం. మొదటి పని సందేశ ప్రదాతది. రెండవ పని దేవునిది. సందేశ ప్రదాత ఎల్లప్పుడూ తన కార్యపరిధిలోనే ఉండాలి. అతను అసహనంతో దేవుని పరిధిలో ప్రవేశించకూడదు.

అలాగే ఒక్కోసారి ఆహ్వానకునికి – ఆహూతునికి మధ్య తమ తమ అధికారుల విశిష్ఠతకు సంబంధించిన వాదోపవాదాలు జరుగుతాయి. వారిద్దరిలో ప్రతి ఒక్కరూ తమ తమ నాయకులను వేరితరులకన్నా గొప్పవారుగా నిరూపించుకునేందుకు యత్నిస్తారు. ఆ విధంగా మాటా మాటా పెరుగుతుంది. చర్చనీయాంశం కాస్తా 'వ్యక్తిత్వాల' వైపు మళ్లుతుంది. నిద్రాణమై ఉన్న దురభిమానాల కాష్మోరా జాగృత మవుతుంది. అది సత్యస్వీకార మార్గంలో మరింత అవరోధంగా తయారవుతుంది. అందుకే ఈ నేపథ్యంలో ఏమనబడిందంటే; ఎవరికి ఏ స్థానం ఇవ్వాలో దేవుడు చూసుకుంటాడు. మీరు మాత్రం ఇలాంటి తర్జన భర్జనలకు దిగకుండా సందేశాన్ని చేరవేసే పనిలో నిమగ్నులు అవండి.

---

قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُم مِّن دُونِهِ
فَلَا يَمْلِكُونَ كَشْفَ الضُّرِّ عَنكُمْ وَلَا
تَحْوِيلًا ﴿٥٦﴾ أُولَٰئِكَ الَّذِينَ يَدْعُونَ
يَبْتَغُونَ إِلَىٰ رَبِّهِمُ الْوَسِيلَةَ أَيُّهُمْ
أَقْرَبُ وَيَرْجُونَ رَحْمَتَهُ وَيَخَافُونَ
عَذَابَهُ ۚ إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ
مَحْذُورًا ﴿٥٧﴾

56. వారికి చెప్పు : 'మీరు ఆ నిజదైవాన్ని కాదని ఎవరెవరిని ఆరాధ్య దైవాలుగా తలపోస్తున్నారో వారిని పిలిచి చూడండి! వారు మీ నుండి ఏదయినా గండాన్ని తొలగించటం గానీ, దానిని మార్చటం గానీ చేయలేరు. 57. వీరు ఎవరిని మొర పెట్టుకుంటున్నారో, వారు స్వయంగా తమ ప్రభువు సామీప్యాన్ని అన్వేషిస్తు న్నారు – వారిలో ఎవరు ఎక్కువ (ప్రభువుకు) సమీపంలో ఉన్నారా! అని చూస్తున్నారు. వారు తమ ప్రభువు కారు ణ్యాన్ని ఆశిస్తున్నారు. ఆయన శిక్షకు భయ పడుతున్నారు. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షకు భయపడవలసినదే.

మానవుడు అల్లాహ్‌ను కాదని ఎవరెవరిని (వేటిని) ఆరాధ్యదైవాలుగా చేసుకున్నాడో వారంతా (అవన్నీ) అల్లాహ్‌చే సృష్టించబడినవారే. ఉదాహరణకు : పూర్వీకులు, మహనీయులు, దైవదూతలు మొదలగువారు. కాస్త నిశిత దృష్టితో చూస్తే ఈ దైవత్వం అంతా ఏకపక్షంగా ఉంటుంది. ఆ మహనీయులు ఎన్నడూ తమను దైవంగా ప్రకటించుకోలేదు.సామాన్య ప్రజలే వారిని ఆరాధ్య దైవాలుగా కల్పించుకుని వారిని పూజించటంలో, వారి పవిత్రతను కొనియాడటంలో నిమగ్నులైపోయారు.

విషయాన్ని తరచి చూస్తే నిశిత దృష్టి కలవారెవరయినా సరే ఈ పనికి ఉపక్రమిస్తే వారికి ఒక విచిత్రమయిన దృశ్యం కనిపిస్తుంది– మానవుడు కొంత మందికి 'దేవుని'స్థానం ఇచ్చి వారిని సేవిస్తున్నాడు. వారిని మొక్కుకుంటున్నాడు. అదే సమయంలో ఆ మహనీయుల పరిస్థితి ఎలా ఉందంటే, వారు దైవభావనతో, దైవభీతితో వణుకుతున్నారు. ఆయన కారుణ్యాన్ని, సామీప్యాన్ని అన్వేషించటంలో తలమునకలై ఉన్నారు.

وَاِنْ مِّنْ قَرْيَةٍ اِلَّا نَحْنُ مُهْلِكُوْهَا
قَبْلَ يَوْمِ الْقِيٰمَةِ اَوْ مُعَذِّبُوْهَا عَذَابًا
شَدِيْدًا ؕ كَانَ ذٰلِكَ فِى الْكِتٰبِ
مَسْطُوْرًا ﴿۵۸﴾

58. ప్రళయదినానికి ముందే మేము అంతమొందించని లేదా కఠిన శిక్షకు గురిచెయ్యకుండా ఉండని జనావాసం ఏదీ ఉండదు. ఈ విషయం గ్రంథంలో నమోదై ఉంది.

---

వ్యక్తులకు నశ్వర శాసనం వర్తించినట్లే జాతులకు, జనావాసాలకు కూడా నశ్వర శాసనం వర్తిస్తుంది. ఏ జనావాసమైనా సరే– అదెంత పటిష్టంగా, కళాకాంతులీనుతున్నాసరే ఏదో ఒకనాడు అది అంతమవక తప్పదు– అది తన పాపాల కారణంగా, తల బిరుసుతనం మూలంగా అంతమొందించబడినా లేక అది మిగిలి ఉన్నా కడకు పరలోకం నెలకొనే సమయం ఆసన్నమైనప్పుడు భూమిలోని జనావాసాలన్నింటితోపాటే అది కూడా తుడిచి పెట్టబడుతుంది.

وَمَا مَنَعَنَاۤ اَنْ نُّرْسِلَ بِالْاٰيٰتِ اِلَّاۤ اَنْ
كَذَّبَ بِهَا الْاَوَّلُوْنَ ؕ وَاٰتَيْنَا ثَمُوْدَ
النَّاقَةَ مُبْصِرَةً فَظَلَمُوْا بِهَا ؕ وَمَا
نُرْسِلُ بِالْاٰيٰتِ اِلَّا تَخْوِيْفًا ﴿۵۹﴾

59. సూచనలు పంపకుండా మమ్మల్ని వారించిన విషయం ఒక్కటే అదేమిటంటే పూర్వీకులు వాటిని అసత్యమని త్రోసి పుచ్చారు. మేము సమూదు జాతి వారికి స్పష్టమయిన సూచనగా ఆడ ఒంటెను ఇచ్చాము. కాని వారు దానిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. మేము సూచనలను పంపేది హెచ్చరికగా మాత్రమే.

దైవప్రవక్తల పట్ల సంభవించే అసాధారణ సంఘటనలు రెండు విధాలుగా ఉంటాయి. ఒకటి : ప్రవక్త, ప్రవక్త సహచరులకు లభించే సాధారణ తోడ్పాటు. వీటిని దైవసహాయం అనవచ్చు. రెండు : బహుదైవారాధకుల డిమాండుపై ప్రస్ఫుటం అయ్యేవి. వాటిని ఇస్లామీయ పరిభాషలో మహిమలు (అద్భుతాలు) అంటారు. అంతిమ దైవ ప్రవక్త (స)కు, ఆయన ప్రియ సహచరులకు దైవసహాయం పలు సందర్భాలలో, పలు విధాలుగా అందింది. కాని బహు దైవారాధకులు కోరినట్లుగా మహిమలు ప్రస్ఫుటం చేయబడలేదు.

ఎందుకంటే ప్రతి వస్తువుకు సంబంధించిన కొన్ని బాధ్యతలు ఉంటాయి. అద్భుతాలు, మహిమలు కోరిన వారిపై అసాధారణమైన రీతిలో బాధ్యతలు కూడా మోపబడతాయి.దైవశాసనం ఏమిటంటే, మహిమలు కావాలని డిమాండు చేసినవారు, మహిమల్ని చూసిన పిదప కూడా విశ్వసించకపోతే వారిపై కఠిన శిక్షను పంపి సర్వనాశనం చేయటం జరుగుతుంది. కాని అంతిమ దైవప్రవక్త (సఅసం)పై దైవ దౌత్యం పరిసమాప్తం కానుండటంతో ఆయన సందేశం అందుకున్న జాతి సంహరించబడకూడదు.ఆ జాతి గనక తుదముట్టించబడితే, మరి అంతిమ దైవప్రవక్త (స) సందేశానికి ప్రపంచంలో ప్రాతినిధ్యం వహించేదెవరు?

అందుకే దేవుడు అంతిమ దైవప్రవక్త (సఅసం) సంబోధితులపై ప్రత్యేకంగా దయదలిచాడు. వారు డిమాండు చేసినప్పటికీ వారికి మహిమల్ని చూపలేదు. ఒకవేళ చూపి ఉంటే, వీరికి కూడా సమూద్ జాతికి పట్టిన గతే పట్టి ఉండేది.

وَ اِذْ قُلْنَا لَكَ اِنَّ رَبَّكَ اَحَاطَ
بِالنَّاسِ ۚ وَمَا جَعَلْنَا الرُّءْيَا الَّتِيْٓ
اَرَيْنٰكَ اِلَّا فِتْنَةً لِّلنَّاسِ وَالشَّجَرَةَ
الْمَلْعُوْنَةَ فِي الْقُرْاٰنِ ۚ وَنُخَوِّفُهُمْ ۙ فَمَا
يَزِيْدُهُمْ اِلَّا طُغْيَانًا كَبِيْرًا ۟

60. '(ప్రవక్తా!) నీ ప్రభువు జనులను చుట్టుముట్టి ఉన్నాడని మేము నీతో చెప్పినప్పటి విషయం (మననం చేసుకో), ఇంకా మేము నీకు చూపిన ఆ దృశ్యం, కేవలం ప్రజలను పరీక్షించటానికే. ఖుర్ఆన్‌లో శపించబడిన ఆ వృక్ష వ్యవహారం కూడా అంతే. మేము వారిని హెచ్చరిస్తూనే పోతున్నాము. కాని రాను రాను వారి తలబిరుసుతనం మరింత అధికమవుతోంది.

---

జనులు దైవసందేశహరుని ముందు తాము కోరిన మహిమలను చూపమని సవాలు విసురుతూ ఉంటారు. వాస్తవానికి వారు విశాల దృక్పథంతో సందేశహరునికి ప్రత్యేకంగా అందుతున్న సహాయాన్ని చూస్తే వారు కోరుతున్న మహిమ వారికి అప్పటికే సత్యం రూపంలో చూపించబడి ఉంటుంది.

అంతిమ దైవప్రవక్త (సఅసం) సంబోధితులు ఆయన్ని ప్రత్యక్షంగా కనిపించే మహిమల్ని చూపించమన్నారు. సమాధానంగా ఇలా అనబడింది : దేవుడు మిమ్మల్ని చుట్టుముట్టి ఉన్నాడు. والله من ورائهم محيط మీ కనువిప్పుకు ఈ మహిమ చాలదా? ఇస్లాం ఆరంభకాలంలో తెలుపబడిన ఈ భవిష్యవాణి అక్షర సత్యమయింది. అరబ్బు తెగలలో ఇస్లాం వ్యాప్తి చెందింది. బద్ర్ యుద్ధం తర్వాత, హుదైబియా ఒడంబడిక తరువాత ఈ వ్యాప్తి వేగం పుంజుకుంది. మక్కా విజయంతో అది పరిపూర్ణమయింది. ఇస్లాం వ్యతిరేకుల అజ్ఞానకాలపు అహంభావాలు పాదాక్రాంతమయ్యాయి.

అలాగే – దైవప్రవక్త (సఅసం) గగన యాత్ర చేసిన మరునాడు ఉదయం, ఈ రోజు రాత్రి నేను మస్జిదె హరామ్ (మక్కా) నుండి బైతుల్ మఖ్దిస్ (జెరూసలేం) వరకూ వెళ్ళాను అని అంటే జనులకు నమ్మశక్యం కాలేదు. అప్పుడు బైతుల్ మఖ్దిస్‌ను చూసిన వారిని పిలవటం జరిగింది. అప్పుడాయన (స) వారి ముందు బైతుల్ మఖ్దిస్ నిర్మాణం ఎలా ఉంటుందో పూసగుచ్చినట్లే వివరించారు.

కాని మక్కా వారు ఈ సంఘటనను పరిహాసంగా భావించారు. అసలు సమస్య మహిమ చూపించటానికి సంబంధించినది కాదు, అందజేయబడిన సందేశంపై ఎంత వరకు చిత్తశుద్ధితో ఆలోచించారన్నదే అసలు సమస్య. సత్యసందేశం విషయంలో జనులలో చిత్తశుద్ధిలేని పక్షంలో వారు ప్రతి విషయాన్ని ఆషా మాషీగానే తీసుకుంటారు.

నరకంలో తినటానికి జెముడు వృక్షం ఉంటుందని (సాఫ్ఫాత్–62) ఖుర్ఆన్‌లో హెచ్చరిక వచ్చినప్పుడు మక్కాలోని ఖురైషు నాయకులు వేళాకోళం చేశారు. మా కోసం ఖర్జూర పండ్లు, వెన్న తీసుకురండి అని అబూజహల్ పురమాయించాడు. తరువాత అతను ఆ రెండింటినీ కలిపి తింటూ మీరు కూడా ఇలాగే తినండి, జెముడు ఆహారం అంటే ఇదే అని ఆట పట్టించాడు. (قال ابو جهل هاتوا لنا تمراً وزبداً

وجعل یاکل من هذا بهذا ويقول تزقموا فلا نعلم الزقوم غير هذا، تفسیر ابن کثیر)

అలాగే ఖుర్ఆన్‌లో శపించబడిన వృక్షం (ఇస్రా–60) ప్రస్తావన వచ్చింది. అది నరకవాసుల ఆహారం అయి ఉంటుందని చెప్పబడింది. ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి అవతరించినప్పుడు ఖురైషు సర్దారులలో ఒకడు ఇలా అన్నాడు : అబూ కబ్షా అబ్బాయి మాతో ఎలాంటి వాగ్దానం చేస్తున్నాడో చూడండి! రాయిని సయితం కాల్చివేసే అగ్ని మమ్మల్ని చుట్టుముడుతుందట! అందులో ఒక వృక్షం కూడా మొలుస్తుందట! అగ్ని కాల్చేగుణం ఉన్న వస్తువు అని కూడా తెలియదా!? (ان ابن ابی کبشة يوعدكم بنار تحرق الحجارة ثم يزعم انها تنبت فيها شجرة وتعلمون ان النار تحرق الشجرة، التفسير المظهری)

61. 'ఆదమ్‌కు ప్రణమిల్లండి' అని మేము దైవదూతలతో అన్నప్పుడు వారంతా ప్రణమిల్లారు. కాని ఇబ్లీస్ మాత్రం నిరాకరించాడు. 'నీవు మట్టితో పుట్టించిన వాడికి నేను సాష్టాంగ ప్రణామం చేయాలా?' అన్నాడు. 62. వాడిలా చెప్పాడు: 'చూడు! ఏ వ్యక్తికయితే నీవు నాపై గౌరవమొసగావో, అతని వ్యవహారంలో నీవు నాకు ప్రళయదినం వరకూ గడువు ఇస్తే కొద్దిమందిని తప్ప ఇతని సంతానమంతటినీ నేను కబళిస్తాను.'

وَ اِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ
فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ قَالَ
ءَاَسْجُدُ لِمَنْ خَلَقْتَ طِيْنًا ﴿٦١﴾ قَالَ
اَرَءَيْتَكَ هٰذَا الَّذِيْ كَرَّمْتَ عَلَيَّ ۫ لَئِنْ
اَخَّرْتَنِ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَاَحْتَنِكَنَّ
ذُرِّيَّتَهٗۤ اِلَّا قَلِيْلًا ﴿٦٢﴾

---

నమ్మినడుచుకునే వారెలా ఉంటారో, ఎదురు తిరిగే వారెలా ఉంటారో దైవదూతల– ఇబ్లీసు సంఘటన చెప్పకనే చెబుతోంది. నమ్మేవారు సత్యాన్ని సత్యంగానే చూస్తారు. అందువల్ల దానిని అర్థం చేసుకోవటంలో వారికి అట్టే సమయం పట్టదు. ఆదమ్ పుట్టుక సందర్భంగా దైవదూతలు చేసింది ఇదే కదా!

మరో రకం జనులు సత్యాన్ని తమ స్వార్థంతో ముడిపెడతారు. షైతాన్ చేసింది ఇదే. వాడు ఈ వ్యవహారాన్ని తన పరువు ప్రతిష్ఠలకు సంబంధించినదిగా తీసుకున్నాడు. ఆదమ్‌కు సాష్టాంగ ప్రణామం చేయాలన్న ఆజ్ఞను శిరసావహించటం 'తలంపు'గా భావించాడు షైతాన్. ఇలా చేస్తే ఆదమ్ గొప్పతనాన్ని అంగీకరించి నట్లవుతుందని భావించి సజ్దా చేయటానికి నిరాకరించాడు.

షైతాన్ దైవానికి విసిరిన సవాలును చూస్తే నేడు సత్యాన్ని తృణీకరించే ప్రతి వ్యక్తీ షైతాన్ భావజాలాన్ని పుణికి పుచ్చుకున్నాడనిపిస్తుంది. ఎందుకంటే సత్యాన్ని ఒప్పుకుంటే తన పెద్దరికం ఎక్కడ ప్రమాదంలో పడుతుందోనని అతను అనుమానిస్తాడు.

63. దేవుడిలా సెలవిచ్చాడు : 'పో. వారిలో ఎవరు నిన్ను అనుసరించినా, నరకం మీ అందరికోసం సంపూర్ణ ప్రతిఫలంగా ఉంటుంది. 64. వారిలో ఎవరెవరిపై నీ జోరు సాగుతుందో, నీ పిలుపు

قَالَ اذْهَبْ فَمَنْ تَبِعَكَ مِنْهُمْ فَاِنَّ
جَهَنَّمَ جَزَآؤُكُمْ جَزَآءً مَّوْفُوْرًا ﴿٦٣﴾ وَ
اسْتَفْزِزْ مَنِ اسْتَطَعْتَ مِنْهُمْ بِصَوْتِكَ

وَاَجْلِبْ عَلَيْهِمْ بِخَيْلِكَ وَرَجِلِكَ وَ
شَارِكْهُمْ فِي الْاَمْوَالِ وَالْاَوْلَادِ
وَعِدْهُمْ ۚ وَمَا يَعِدُهُمُ الشَّيْطٰنُ اِلَّا
غُرُوْرًا ﴿٦٤﴾ اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ
عَلَيْهِمْ سُلْطٰنٌ ۚ وَكَفٰى بِرَبِّكَ
وَكِيْلًا ﴿٦٥﴾

తో వారి అడుగులు తడబడేలా చేసుకో. నీ అశ్వదళంతో, పదాతి దళంతో వారిపై దండయాత్ర చెయ్యి. వారి సిరిసంపదలలో, వారి సంతానంలో భాగస్వామివి అవ్వు. వారికి వాగ్దానాలు చేసుకో. షైతాన్ వాగ్దానాలు మోసం తప్ప మరేమీ కావు. 65. నికార్సయిన నా దాసులపై మాత్రం నీ పెత్తనం సాగదు. కార్యం చక్కబెట్టడానికి నీ ప్రభువు ఒక్కడే చాలు.'

---

"వారిలో ఎవరు నిన్ను అనుసరిస్తారో" అనే వాక్యాన్ని బట్టి బోధపడే దేమిటంటే ప్రస్తుత ప్రపంచంలో మనిషికి స్వాతంత్ర్యం ఉంది– అతను షైతాన్ మార్గంలో పోయినా, దైవమార్గంలో నడిచినా అతనిని అడ్డుకునే వారెవరూ ఉండరు. కాకపోతే ఈ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకోవటంలోనే మనిషి పరీక్ష దాగి ఉంది. ఈ పరీక్షలో అతను ఉత్తీర్ణుడై దేవుని బహూమానానికయినా అర్హుడవుతాడు లేదా షైతాన్ గమ్యానికయినా చేరుకుంటాడు.

పై సూక్తి (65)లో లైస లక అలైహిమ్ సుల్తాన్ ليس لك عليهم سلطان అనే వాక్యాన్ని బట్టి అవగతమయ్యేదేమిటంటే షైతాన్ మనిషికన్నా బలవంతుడు. పైగా అతను తన అశ్వదళంతో, పదాతి దళంతో కూడా మానవునిపై దండయాత్ర చేసినప్పుడు మనిషి అతని బారి నుండి తప్పించుకోవటమెలా? దీని మార్గం ఒక్కటే. అదేమిటంటే; అతను దైవాన్ని నిజభావంలో తన కార్యసాధకునిగా చేసుకోవాలి. ఇలా చేసిన వానిని దేవుడు తన రక్షణలోకి తీసుకుంటాడు. అప్పుడు షైతాన్ తన వద్ద ఎన్ని శక్తియుక్తులున్నప్పటికీ 'అశక్తుడై' పోతాడు.

رَبُّكُمُ الَّذِيْ يُزْجِيْ لَكُمُ الْفُلْكَ فِي
الْبَحْرِ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ ۚ اِنَّهٗ كَانَ
بِكُمْ رَحِيْمًا ﴿٦٦﴾ وَاِذَا مَسَّكُمُ الضُّرُّ فِي
الْبَحْرِ ضَلَّ مَنْ تَدْعُوْنَ اِلَّآ اِيَّاهُ ۚ

66. మీ కోసం సముద్రంలో ఓడల్ని నడిపేవాడే మీ ప్రభువు – మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించాలని. నిశ్చయంగా ఆయన మీ యెడల అపార కరుణామయుడు. 67. సముద్రంలో మీపై ఏదన్నా విపత్తు వచ్చిపడినపుడు, దేవుడు తప్ప మీరు మొరపెట్టుకునే వాటన్నింటినీ మీరు మరచిపోతారు. మరి

ఆయన మిమ్మల్ని సురక్షితంగా తీరానికి చేర్చగానే మీరు విముఖత చూపుతారు. ఎంతయినా మానవుడు మహా కృతఘ్నుడు.

فَلَمَّا نَجّٰىكُمْ اِلَى الْبَرِّ اَعْرَضْتُمْ ۭ وَكَانَ الْاِنْسَانُ كَفُوْرًا ۝

---

దేవుడు ఈ ప్రపంచాన్ని కొన్ని శాసనాలకు కట్టుబడి ఉండేలా చేశాడు. మనిషి సముద్రంలో ఓడలు నడపటమైనా, ఆకాశంలో విమానయానం సాగించటమయినా ఈ ప్రత్యేక శాసనాలకు కట్టుబడటం వల్లనే సంభవమయింది. మానవుడు తన ప్రభువు దయానుగ్రహాలను తెలుసుకుని, ఆయన యెడల కృతజ్ఞతాభావంతో మసలుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ విధంగా చేయటం జరిగింది. కాని మానవుని పరిస్థితి ఎలా ఉందంటే, అతను జరిగేదంతా చూస్తూ, జరగవలసిందే జరుగుతుందని అనుకుంటున్నాడు. అంటే ఈ సంఘటనల ద్వారా అతని ఆంతర్యంలో దైవభావన ఏమాత్రం జనించలేదనిపించుకున్నాడు.

దేవుని నిజ జ్ఞానం ఎంత తిరుగులేనిదంటే అది మానవుని అణువణువునూ పెనవేసుకుని ఉంది. మనిషిపై ఏదయినా ఆపద వచ్చిపడినప్పుడు, ఎటువైపు నుండి కూడా సహాయం అందని పరిస్థితి ఏర్పడినప్పుడు మనిషిలోని ఈ వాస్తవజ్ఞానం ఒక్కసారిగా పెల్లుబుకుతుంది. ఉదాహరణకు : నడి సముద్రంలో తుఫాను రావటం, నౌక ఆ తుఫానులో చిక్కుకు పోవటం. ఆ క్షణంలో మనిషిపై పడి ఉండే కృత్రిమ ముసుగులన్నీ తొలగిపోతాయి. అప్పుడతడు కాల్పనిక దైవాలన్నింటిని విడిచిపెట్టి నిజదైవాన్ని మొరపెట్టుకుంటాడు.

మనిషి జీవితంలో శాశ్వత పరివర్తనను తెచ్చేందుకే ఇలాంటి తాత్కాలిక సంఘటనలు! తాత్కాలిక ఒప్పుకోలును అతను శాశ్వత ఈమాన్ (విశ్వాసం)గా మలచుకుంటాడని ఆశించబడుతుంది. కాని మనిషి పరిస్థితి ఎటువంటిదంటే గాలివానలో సముద్రపు నడిబొడ్డులో జ్ఞప్తికి తెచ్చుకున్న యదార్థాన్ని ఒడ్డుకు చేరుకోగానే విస్మరిస్తాడు.

దేవుని దైవత్వాన్ని, ఏకత్వాన్ని విశ్వసించటమే తౌహీద్. దేవుని దైవత్వాన్ని, ఏకత్వాన్ని కాదనటమే షిర్క్. ఈ రకంగా స్వీకృతి (ఒప్పుకోలు) తౌహీద్‌లోని అసలు వాస్తవికత అయితే, తిరస్కృతి షిర్క్‌లోని అసలు వాస్తవికత. కాగా; దేవుడు మనిషి నుండి ఆశించేది స్వీకృతే (ఒప్పుకోలే). కాని ఈ మనిషి ఎంతటి అన్యాయపరుడంటే 'స్వీకృతి' అంత దేవుని హక్కును ఇవ్వటానికి కూడా సిద్ధంగా లేడు.

68. ఏమిటి, దేవుడు మిమ్మల్ని నేలవైపు తీసుకువచ్చిన మీదట భూమిలో కూర్చి వేయటం గురించి, మీపై రాళ్లు కురి

اَفَاَمِنْتُمْ اَنْ يَّخْسِفَ بِكُمْ جَانِبَ الْبَرِّ اَوْ يُرْسِلَ عَلَيْكُمْ حَاصِبًا ثُمَّ لَا تَجِدُوْا

لَكُمْ وَكِيلًا ۝٦٨ أَمْ أَمِنتُمْ أَن يُعِيدَكُمْ
فِيهِ تَارَةً أُخْرَىٰ فَيُرْسِلَ عَلَيْكُمْ
قَاصِفًا مِّنَ الرِّيحِ فَيُغْرِقَكُم بِمَا
كَفَرْتُمْ ۙ ثُمَّ لَا تَجِدُوا لَكُمْ عَلَيْنَا بِهِ
تَبِيعًا ۝٦٩

పించే పెనుగాలిని పంపటం గురించి మీరు నిర్భయంగా ఉన్నారా? అప్పుడు మీరు ఏ రక్షకుణ్ణీ పొందలేరు. 69. లేదా ఆయన మిమ్మల్ని మరోసారి సముద్రం లోనికి తీసుకువెళ్ళి, మీపై భయంకర మయిన తుఫాను గాలిని పంపి, మీ తిర స్కార వైఖరి మూలంగా మిమ్మల్ని ముంచివేయటంపై మీరు నిశ్చింతగా ఉన్నారా? అప్పుడు మీ తరఫున మమ్ము వెంటాడే వారెవరినీ మీరు కనుగొనలేరు.

---

మానవుడు తలబిరుసుగా మారినప్పటికీ దేవుడు అతనిని వెంటనే పట్టుకుని దండించడు. దానికి బదులు అతనిపై తాత్కాలిక విపత్తులను పంపి సావధాన పరుస్తాడు. కాని మానవుడు ఎలాంటి వాడంటే కష్టాల్లో చిక్కుకున్నప్పుడు అతనిలో దైవభీతి– తాత్కాలికంగా–జనిస్తుంది. కాని ఆపద తొలగిపోగానే అతనిలోని భయం, భక్తి కాస్తా దూరమైపోతుంది. యదార్థానికి అతను అంతకు ముందు దేవుని స్వాధీనంలో ఉన్నట్లే ఇప్పుడూ ఉన్నాడు.

సముద్ర ప్రయాణం నుండి సురక్షితంగా తీరానికి చేరుకున్నానని అతను సంబరపడితే చాలదు. ఎప్పుడయినా మళ్లీ సముద్ర ప్రయాణం చేయాల్సిన అగత్యం ఏర్పడవచ్చు. అప్పుడు కూడా గాలి వానలో చిక్కుకుపోవటం అసంభవం ఏమీ కాదు. అదలా వుంచితే నేలపై వచ్చే వైపరీత్యాలు కూడా సముద్రంలోని ఆపదల కన్నా తక్కువేమీ కావు. అక్కడ తుఫానులుంటే ఇక్కడ భూకంపాలున్నాయి. అక్కడ సుడిగుండాలుంటే ఇక్కడ వరద గండాలు ఉన్నాయి. అలాంటప్పుడు మనిషిని దేవుని పట్టునుండి కాపాడే సురక్షిత స్థావరం ఏది?

وَلَقَدْ كَرَّمْنَا بَنِي آدَمَ وَحَمَلْنَاهُمْ فِي الْبَرِّ وَ
الْبَحْرِ وَرَزَقْنَاهُم مِّنَ الطَّيِّبَاتِ وَفَضَّلْنَاهُمْ
عَلَىٰ كَثِيرٍ مِّمَّنْ خَلَقْنَا تَفْضِيلًا ۝٧٠

70. మేము ఆదం సంతతికి గౌరవం ఇచ్చాము. మేము నేలపైనా, నీటిలోనూ పయనించే వాహనాలను ప్రసాదించాము. ఇంకా వారికి పరిశుద్ధమయిన వస్తువులను జీవనోపాధిగా సమకూర్చాము. ఇంకా మేము వారికి మా సృష్టితాలెన్నింటిపైననో ప్రాధాన్యతను వొసగాము.

ప్రపంచంలోని సృష్టితాలన్నింటిపై మనిషికి శ్రేష్ఠత ప్రాప్తమై ఉంది. సూర్యచంద్ర నక్షత్రాదులు చైతన్యం లేని సృష్టితాలు. కాగా; మనిషి చైతన్యం కలవాడు. సంకల్పం కలవాడు. వృక్షాన్నే చూడండి! దానిని ఇతరులు తమ ఇష్టానుసారం వాడుకుంటారు. కాని మనిషి అలా కాదు. అతను ఇతర వస్తువులను తన చెప్పుచేతల్లో తీసుకుంటాడు. తనకు ఇష్టమొచ్చిన రీతిలో వాటిని ఉపయోగించుకుంటాడు. జంతువులు కేవలం తమ అవయవాలతో పని చేస్తాయి. కాని మనిషి మరింత మెరుగైన స్థాయిలో పరికరాలను, యంత్రాలను తయారుచేసి వాటి ద్వారా ఇతర వస్తువులను వాడుకలోకి తెస్తాడు. నీరు పల్లమెరుగు అన్నట్లు నదీ నదాలు లోతట్టు ప్రాంతాల వైపుకే పోతాయి. కాని మనిషి ఎదురీత సాగిస్తాడు. పర్వత శిఖరాలకు చేరుకుంటాడు.

మానవుని కోసం ఈ లోకంలో అత్యుత్తమ రీతిలో ఉపాధి అవకాశాలు సమకూర్చబడ్డాయి. మానవునికి ఆహారం సమకూర్చటానికి చెట్ల ఆకులు సౌర శక్తిని రసాయనిక శక్తిగా మారుస్తున్నాయి. మనిషికి పాలను, మాంసాన్ని ఇచ్చేందుకు పశువులు గడ్డి తింటున్నాయి. మానవునికి తేనె నిధులను సమకూర్చేందుకు తేనెటీగలు అహోరాత్రులు పరిశ్రమించి, వివిధ రకాల పండ్ల రసాన్ని పీల్చి మరీ తేనెను కూడబెడుతున్నాయి.

ఈ మహదానుగ్రహానికి గాను మనిషి దైవసన్నిధిలో కృతజ్ఞతాంజలి ఘటించాల్సింది. కాని ఈ లోకంలోని ప్రాణులలో ఒక్క మనిషి మాత్రమే అతి తక్కువగా కృతజ్ఞతలు తెలుపుకుంటాడు.

يَوْمَ نَدْعُوا كُلَّ أُنَاسٍ بِإِمَامِهِمْ ۚ فَمَنْ
أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ فَأُولَٰئِكَ يَقْرَءُونَ
كِتَابَهُمْ وَلَا يُظْلَمُونَ فَتِيلًا ﴿٧١﴾ وَمَنْ
كَانَ فِي هَٰذِهِ أَعْمَىٰ فَهُوَ فِي الْآخِرَةِ
أَعْمَىٰ وَأَضَلُّ سَبِيلًا ﴿٧٢﴾

71. ఆ రోజు మేము ప్రతి మానవ సముదాయాన్ని, దాని నాయకునితో సహా పిలుస్తాము. అప్పుడు కర్మల పత్రం కుడిచేతికి ఇవ్వబడినవారు, తమ కర్మల పత్రాన్ని చదువుకుంటారు. వారిపట్ల లేశమయినా అన్యాయం జరగదు. 72. ఈ లోకంలో గుడ్డివానిగా వ్యవహరించినవాడు, పరలోకంలో కూడా గుడ్డివాడుగానే ఉంటాడు. అతను మార్గానికి బహు దూరాన పడి ఉంటాడు.

---

ప్రపంచంలో ప్రతి మానవ వర్గం తన నాయకుల వెంట ఉంటుంది. అందుకే పరలోకంలో కూడా ప్రతి సముదాయాన్ని వారి వారి నాయకులతో పాటే

పిలవటం జరుగుతుంది. మంచి వారు తమ నాయకుల వెంట ఉంటే, దుర్వర్తనులు తమ నేతల వెంట ఉంటారు.

ఆ తర్వాత ప్రతి ఒక్కరికీ వారి కర్మల పత్రం ఇవ్వబడుతుంది. సజ్జనుల కర్మల పత్రం వారి కుడిచేతికి ఇవ్వబడుతుంది. దుర్జనుల కర్మలపత్రం వారి ఎడమ చేతికి ఇవ్వబడుతుంది. మొదటి వర్గం దేవునిచే ఆమోదించబడిన వర్గమైతే, రెండవ వర్గం ఆమోదించబడని వర్గమన్న దానికి ఇది సంకేతం.

పరలోకంలో మంచివారి – చెడ్డవారి విభజనకు ప్రాతిపదిక ఏమిటి? అంటే ప్రపంచంలో ఎవరు గుడ్డివారుగా వ్యవహరించారో, మరెవరు చూసి నడుచు కున్నారో దాని ఆధారంగానే ఈ విభజన జరుగుతుంది. ప్రపంచంలో దేవుడు ప్రత్యక్షంగా ఎవరితోనూ సంభాషించడు. కనుక ప్రాపంచిక జీవితంలో మనిషి భూమ్యాకాశాలలో సర్వవ్యాప్తమై ఉన్న దైవ నిదర్శనాలను చూసి, సత్యసందేశ ప్రదాతల ప్రబోధనలు విని దైవాన్ని తెలుసుకోవలసి ఉంటుంది. ఎవరు ఈ పరోక్ష ఉపదేశాల ద్వారా దేవుని వాస్తవజ్ఞానం ఆర్జిస్తారో అలాంటివారే దేవుని దృష్టిలో 'కళ్ళు'న్నవారు. మరెవరు పరోక్ష ఉపదేశాన్ని గ్రహించకుండా, దేవుడు ప్రత్యక్షంగా తమతో సంభాషించాలని మొండికేస్తారో అలాంటివారు దేవుని దృష్టిలో 'గుడ్డివారు'. వారు ప్రత్యక్షంగా దైవవాక్కును విన్నా ప్రయోజనం ఏమీ ఉండదు. వారు ఈనాడు సత్యానికి దూరంగా ఉన్నట్లే అప్పుడూ దూరంగానే ఉండేవారు.

وَإِنْ كَادُوا لَيَفْتِنُونَكَ عَنِ الَّذِيٓ
أَوْحَيْنَآ إِلَيْكَ لِتَفْتَرِيَ عَلَيْنَا غَيْرَهُ ۖ وَ
إِذًا لَّاتَّخَذُوكَ خَلِيلًا ﴿٧٣﴾ وَلَوْلَآ أَنْ
ثَبَّتْنٰكَ لَقَدْ كِدْتَّ تَرْكَنُ إِلَيْهِمْ شَيْـًٔا
قَلِيلًا ﴿٧٤﴾ إِذًا لَّأَذَقْنٰكَ ضِعْفَ الْحَيٰوةِ وَ
ضِعْفَ الْمَمَاتِ ثُمَّ لَا تَجِدُ لَكَ عَلَيْنَا
نَصِيرًا ﴿٧٥﴾

73. (ప్రవక్తా!) నిన్ను ఉపద్రవానికి లోనుచేసి, మేము నీ వద్దకు పంపిన దివ్య వాణి నుండి నిన్ను మరల్చటానికి, తద్వారా నీ అంతట నీవు మా వైపు మరే దయినా తప్పుడు మాటను కల్పించాలని వారు సర్వవిధాలా ప్రయత్నించారు. నీవు గనక అలాచేసి ఉంటే, వారు నిన్ను నీ మిత్రునిగా చేసుకునేవారే. 74. మేము గనక నీకు సహన స్థయిర్యాలను ప్రసా దించి ఉండకపోతే, నీవు వారి వైపు నకు ఎంతో కొంత మొగ్గిపోయేవాడివే. 75. అదే గనక జరిగివుంటే, మేము నీకు జీవన్మరణాల రెండింటి (రెట్టింపు) శిక్షను

విధించేవారము. ఆ తరువాత నీవు మాకు వ్యతిరేకంగా ఏ సహాయకుడినీ పొంద గలిగేవాడవు కావు.

---

మక్కాలో మహాప్రవక్త (సఅసం) సందేశంలోని ప్రధానాంశం ఏకేశ్వరోపాసన. మీరు చేసే విగ్రహారాధన మిథ్య అన్నదే. మక్కా వారు దేవుణ్ణి నమ్మేవారు. అయితే వారు దేవునితోపాటు ఇతర దైవాలను కూడా నమ్మేవారు.

ఇంతకీ ఆ దైవేతరులెవరు? వారి పెద్దలు, పూర్వీకులు. వారు వారిని పవిత్రులుగా పరిగణించేవారు. వారు రాతి విగ్రహాలను చేసి, వారి ముందు వంగేవారు. అంతిమ దైవప్రవక్త (సఅసం) ఇచ్చిన సందేశాన్ని అంగీకరిస్తే తమ పెద్దల పూజను పరిత్యజించాల్సి ఉంటుంది. అందుకే వారు ముహమ్మద్ (సఅసం) ముందు ఓ కొత్త ప్రతిపాదన చేశారు– నీ ఆరాధ్య దైవాన్ని మేము నమ్ముతాము. కాకపోతే మాదొక షరతు. అదేమంటే నీవు మా దేవుళ్ళ జోలికి రాకూడదు.

(مساومتهم له ان يعبدو الٰهه مقابل ان يترك التنديد بآلهتهم وما كان عليه آباؤهم، صفوة التفاسير)

ఆ కాలంలో ఎవరయినా వారి దేవుళ్ళను విమర్శిస్తే అతను మక్కా వారి ఆగ్రహానికి గురయినట్లే. దానికి భిన్నంగా ప్రజల ప్రేమాభిమానాలను చూరగొనే సులువైన పద్ధతి ఏమిటంటే తమ పూర్వీకుల పట్ల గల ఆరాధనా భావాన్ని సత్యమని ధ్రువపరచాలి. కాని ప్రవక్త స్వభావానికి ఇది సరిపడదు. సత్యాన్ని నిర్ద్వంద్వంగా, నిర్దిష్టంగా చెప్పటమే ప్రవక్త విధానం. తన సందేశం ఏ పూర్వీకునికి వ్యతిరేకంగా పరిణమిస్తుందన్నది అతనికి ముఖ్యం కాదు, దైవసందేశాన్ని హెచ్చుతగ్గులు లేఉకండా యధాతథంగా మానవాళికి అందజేయటమే ప్రధానం.

అందుకే సత్యసందేశ ప్రదాన కార్యక్రమంలో దాపరికం, ద్వంద్వ స్వభావం వాంఛనీయం కాదు. సత్యాన్ని ఉన్నదున్నట్లుగా ప్రకటించాలి. సత్యాన్ని ప్రకటించేవాడు ప్రవక్త అయినా, కాకపోయినా నిష్కర్షగా సత్యప్రకటన చేయాలి. ఈ ప్రకటన వల్ల ప్రపంచంలో ఏ ఒక్క స్నేహితుడూ, ఏ బంధువూ తన వెంట రాకపోయినా సరే వెరవకూడదు.

76. వీళ్లు ఈ భూభాగం నుండి నిన్ను వెళ్ళగొట్టే ఉద్దేశంతో నిన్ను నిలదొక్కుకోకుండా చేయదలిచారు. ఒకవేళ వారు తమ ప్రయత్నంలో కృతకృత్యులై ఉంటే, నీ తరువాత వారు కూడా బహుకొద్ది

وَإِنْ كَادُوا لَيَسْتَفِزُّونَكَ مِنَ الْأَرْضِ
لِيُخْرِجُوكَ مِنْهَا وَإِذًا لَا يَلْبَثُونَ
خِلَافَكَ إِلَّا قَلِيلًا ﴿٧٦﴾ سُنَّةَ مَنْ قَدْ

أَرْسَلْنَا قَبْلَكَ مِن رُّسُلِنَا وَلَا تَجِدُ لِسُنَّتِنَا تَحْوِيلًا ﴿٧٧﴾

కాలమే (ఈ గడ్డపై) నిలువగలిగేవాళ్ళు. 77. ఇదీ మా విధానం. మేము నీకు పూర్వం పంపిన ప్రవక్తలందరి విషయంలో ఇలాగే జరిగింది. నీవు మా విధానంలో ఎలాంటి పరివర్తననూ కానలేవు.

---

ఎప్పుడు ఏ మానవ సముదాయంలో ధర్మసందేశ కార్యక్రమం మొదలయినా పరిస్థితుల స్వరూపం ఇలా ఉంటుంది: ఒకవైపు కొంతమంది మతం పేర కీలక పదవులను, పీఠాలను అలంకరించి ఉంటారు. మరో వైపు సత్యసందేశహరుడు ఒంటరివాడుగా, నిస్సహాయుడుగా ఉంటాడు. ఈ వ్యత్యాసాన్ని చూసి సామాన్య జనులు అపోహకు లోనవుతారు. సత్యసందేశహరుణ్ణి వారు ఒక అనామకునిగా పరిగణిస్తారు. అతన్ని తమ బస్తీ నుండి వెళ్ళ గొట్టాలని కూడా వారు నిశ్చయించుకుంటారు.

అలాంటి వారు ఈ భూమి దేవుని భూమి అన్న సంగతిని మరచిపోతారు. ఇక్కడ ఎవరయినా ఒక దైవదాసునికి వ్యతిరేకంగా విచ్ఛిన్నకర పన్నాగం పన్నటం అంటే స్వయంగా తమను తాము దేవుని దృష్టిలో అపరాధులుగా నిలబెట్టుకోవటమే. దేవుని సందేశ ప్రదాతను జనావాసం నుండి వెళ్ళగొట్టడమంటే ఏదయినా ఒక పట్టణం నుంచి రాజ్యాధికారి 'దూత'ను వెళ్ళగొట్టడం వంటిదే. అలాంటి వ్యక్తిని ఎవరయినా తమ బస్తీ నుండి వెళ్ళగొట్టారంటే వారికి కూడా అక్కడ బ్రతికి బట్టకట్టే అర్హత లేదన్నమాట.

మనిషి తన పట్టణం నుండి ఫలానా వ్యక్తిని వెళ్ళగొట్టాననుకుంటాడు. వాస్తవానికి తాను స్వయంగా తనను అక్కడి నుండి బహిష్కరించుకుంటున్నాడు. మనిషి ఎదుటి వాని పరువు తీశానని భావించి గర్విస్తాడు. యదార్ధానికి తాను స్వయంగా దేవుని దృష్టిలో తన పరువు పోగొట్టుకున్నాడు. ఎందుకంటే గౌరవాన్ని ప్రసాదించే, పరాభవం పాల్జేసే అధికారం ఆ పరమ ప్రభువుకు మాత్రమే ఉంది.

أَقِمِ الصَّلَاةَ لِدُلُوكِ الشَّمْسِ إِلَىٰ غَسَقِ اللَّيْلِ وَقُرْآنَ الْفَجْرِ ۖ إِنَّ قُرْآنَ الْفَجْرِ كَانَ مَشْهُودًا ﴿٧٨﴾

78. నమాజును స్థాపించు – పొద్దువాలినప్పటి నుండి రాత్రి చీకటి క్రమ్ముకునే వరకు. ముఖ్యంగా ప్రాతఃకాల ఖుర్ఆన్ పారాయణం! నిశ్చయంగా ప్రాతఃకాల ఖుర్ఆన్ పారాయణం సాక్ష్యంగా ఉంటుంది.

---

అంటే మధ్యాహ్న సమయం నుండి రాత్రి చీకటి ఆవరించేవరకు నమాజులు చేస్తూ ఉండాలి. ఈ నమాజుల ద్వారా దేవుని ఔన్నత్యం కొనియాడబడుతుంది. దేవుని మహోపకారాలకు గాను కృతజ్ఞతలు చెల్లించుకునేందుకు దాసుడు నిరంతరం దైవారాధన చేస్తూనే ఉండాలి. అయితే హదీసు ద్వారా ఈ ఆదేశం యొక్క అసలు అర్థం ఏమిటో తెలిసింది. హదీసు ప్రకారం మనిషి సాధారణ సమయాలలో మనిషి దైవాన్ని స్మరిస్తూ ఉండాలి. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ప్రత్యేక వేళల్లో (జుహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా) దైవారాధన చేయాలి.

అలాగే ఈ సూక్తిలోని రెండవ భాగంలో 'ప్రాతః కాల ఖుర్ఆన్ పారాయణం" గురించి నొక్కి వక్కాణించబడింది. ఇది కూడా సాధారణ అర్థంలో తీసుకుంటే అను దినం ఉదయం వేళల్లో ఖుర్ఆన్ చదువుతూ ఉండాలని అర్థం వస్తుంది. కాని హదీసు వివరణ మన కొరకు సౌలభ్యం కల్పించింది. హదీసు ప్రకారం ఈ ఆజ్ఞ యొక్క ఖచ్చితమయిన అర్థం ఏమిటంటే, ప్రాతః కాలంలో కూడా నమాజ్ చేయాలి. ఈ (ఐదవ) నమాజులోని ముఖ్య కోణం ఖుర్ఆన్ సుదీర్ఘ పారాయణం.

79. రాత్రివేళ తహజ్జుద్‌ను ఆచరించు. ఇది నీ కొరకు అదనం. నీ ప్రభువు నిన్ను అత్యున్నతమయిన – ప్రశంసాత్మక – స్థానంపై నిలబెట్టే అవకాశం ఎంతైనా ఉంది.

وَ مِنَ الَّيْلِ فَتَهَجَّدْ بِهٖ نَافِلَةً لَّكَ ۖ عَسٰۤى اَنْ يَّبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُوْدًا ﴿۷۹﴾

---

మనిషి తన ఏకాంత వేళల్లో అల్లాహ్‌ను స్మరించటమే తహజ్జుద్ నమాజ్ విశిష్టత. 'తహజ్జుద్' అంటే రాత్రి మేల్కొనటం అని అసలు అర్థం. రాత్రివేళ ప్రశాంత మైనవేళ. రాత్రిపూట మనిషి కొంత సమయం నిద్రించి లేచినప్పుడు అతనికి ఒక అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతుంది. ఆ సమయం తన ప్రభువుతో సంబంధం ఏర్పరచుకోవటానికి ఎంతో సానుకూలమై ఉంటుంది. ఆ సమయంలో మనిషి గనక దేవుని వైపునకు మరలి, (నమాజు రూపంలో) చేతులు కట్టుకుని నిలబడి, ఖుర్ఆన్ పారాయణం చేస్తే, అతని దాస్యభావం పరాకాష్ఠకు చేరుకుంటుంది. ముఖ్యంగా అతని అంతరాళం భక్తీ పారవశ్యంతో ఓలలాడుతుంది. అతని గుండెల్లో పుట్టిన ఆర్ద్రత కళ్ళగుండా కన్నీరై ప్రవహిస్తుంది.

'మఖామె మహ్మూద్' అంటే ప్రశంసించబడిన స్థానం అని అసలు అర్థం. ఈ ప్రశంసాత్మక స్థానం యొక్క రెండు కోణాలున్నాయి. ఒకటి : ప్రాపంచికమైనది. రెండు : పారలౌకికమైనది. పారలౌకిక కోణం ఏది? దానినే వ్యాఖ్యాతలు 'షఫాఅతె

కుబ్రా'గా పేర్కొన్నాడు. అంటే అత్యంత కీలకమయిన సిఫారసు అన్నమాట. హదీసు ప్రకారం ప్రళయదినాన ప్రవక్తలంతా విశ్వాసులైన తమ అనుయాయుల కొరకు సిఫారసు చేస్తారు. అంటే ఈ సిఫారసు ఎవరికయినా లభించిందంటే అది వారి ఈమాన్ (విశ్వాసం)కు నిదర్శనం అన్నమాట. ఆ తరువాత దేవుడు స్వర్గంలో ప్రవేశం కల్పించదలచిన వారికి ప్రవేశం కల్పిస్తాడు. అంతిమ దైవప్రవక్త (స) వారి సిఫారసు అన్నింటికంటే పెద్దదై ఉంటుంది. ఎందుకంటే ఆయన (స) అనుచర సమాజ సభ్యుల సంఖ్య అన్నింటికంటే అధికమవటం చేత ఆయన (స) అతి పెద్ద సంఖ్యకు సిఫారసు చేస్తారు.

మహాప్రవక్త (స) వారి ప్రశంసనీయత యొక్క ప్రాపంచిక కోణం ఏమిటంటే ఆయన(స) వెనుక ప్రపంచంలో ఘనమైన చరిత్ర ఉంటుంది. ఆయన (స) ప్రపంచ జాతులన్నింటి దృష్టిలో ఎన్నదగిన వ్యక్తిగా, ప్రశంసనీయులుగా ఉంటారు. ఆయన (స) విషయంలో దేవుని ఈ పథకం అక్షరాలా నిజమయింది. ఈనాడు ప్రపంచంలోని జనులంతా ఆయన్ని మహా పురుషునిగా అంగీకరిస్తున్నారు. అంతిమ దైవప్రవక్త (స)గా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోయారు.

ప్రశంసాత్మకమైన ప్రవక్తృత్వం ప్రాపంచికంగా తిరుగులేని (Established) ప్రవక్తృత్వానికి మరో పేరు. అంటే ఆయన ప్రవక్తా పదవిని సత్యమని ధ్రువపరిచే సాక్ష్యాలు చరిత్రలో కోకొల్లలు. ఆయన (స) వ్యక్తిత్వానికి, ఆయన ప్రబోధనలకు సంబంధించి చరిత్రలో సందేహానికి తావేలేదు.

80. ఇలా ప్రార్థించు : 'ప్రభూ! నన్ను ఎక్కడికి చేర్చినా సత్యంతోనే చేర్చు. ఎక్కడి నుంచి తీసినా సత్యంతోనే తియ్యి. ఇంకా నాకు నీ వద్ద నుండి సహాయ కారిగా ఉండే శక్తిని ప్రసాదించు. 81. ఇలా అను : 'సత్యం వచ్చేసింది. అసత్యం సమసిపోయింది. అసత్యం ఎలాగూ సమసిపోవలసిందే.'

وَقُلْ رَّبِّ أَدْخِلْنِي مُدْخَلَ صِدْقٍ وَأَخْرِجْنِي مُخْرَجَ صِدْقٍ وَاجْعَل لِّي مِن لَّدُنكَ سُلْطَانًا نَّصِيرًا ﴿٨٠﴾ وَقُلْ جَاءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ۚ إِنَّ الْبَاطِلَ كَانَ زَهُوقًا ﴿٨١﴾

---

ఇస్లాం ప్రవక్త (సఅసం)ను అరేబియా సర్దారులు 'నిందార్హుడు' గా చేయ జూశారు. కాని అల్లాహ్ ఆయన్ని 'ప్రశంసనీయుని' (మహ్మూద్) స్థానానికి చేర్చాలని నిర్ణయించాడు. దాని కోసం దేవుడు ఆయన్ని మక్కా నుండి తీసి మదీనా నగరానికి చేర్చదలిచాడు. మదీనాలో ఆయనకు సానుకూలమైన వాతావరణాన్ని సృజించాలను కున్నాడు. మదీనాలో ఇస్లామీయ రాజ్యం స్థాపించాలని, ముస్లింల సంఖ్య వీలైనంత

అధికం కావాలని, చివరకు వారు మక్కాను జయించాలని, ఆ తరువాత అరేబియా భూభాగమంతా ముస్లింల అధీనంలోకి రావాలని, ఏకేశ్వరోపాసనా సిద్ధాంతం బలపడి బహుదైవోపాసన ఆధిపత్యం అంతరించాలని అల్లాహ్ అభిలషించాడు.

దేవుని ఈ పథకం నెరవేరేందుకు గాను దైవప్రవక్త (స)ను ప్రార్థిస్తూ ఉండమని పై సూక్తిలో ఉపదేశించటం జరిగింది.

وَ نُنَزِّلُ مِنَ الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ
وَّ رَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۙ وَ لَا يَزِيْدُ
الظّٰلِمِيْنَ اِلَّا خَسَارًا ﴿٨٢﴾

82. ఇంకా – మేము ఖుర్ఆన్‌లో నుండి అవతరింపజేసేది విశ్వాసుల కొరకు ఆరోగ్య ప్రదాయిని, కారుణ్యవాహిని. అయితే దుర్మార్గులకు దీనిద్వారా నష్టం కలగటం తప్ప మరెందులోనూ వృద్ధి జరగదు.

---

ఖుర్ఆన్ స్వచ్ఛమయిన సత్యప్రకటన. స్వచ్ఛమయిన సత్యం వచ్చినప్పుడు కలుషితమైన సత్యాన్ని అవలంబించేవారు సహజంగా తడుముకుంటారు. వాస్తవిక దృష్టి కలవారు మాత్రం సత్యం ముందుకు రాగానే దానినే ప్రమాణంగా తీసుకుంటారు. దానిని వారు తమ పరువు ప్రతిష్ఠల సమస్యగా తీసుకోరు. సత్యానికనుగుణంగా తమను తాము మలచుకుంటారు. ఈ విధంగా వారిలోని వాస్తవికతా దృష్టి, చిత్త శుద్ధి ఖుర్ఆన్ మూలముగా వారి పాలిట కారుణ్య ప్రదం అవుతుంది.

మరో వర్గం వారిలో అహంభావం దాగి ఉంటుంది. వారి ముందుకు స్వచ్ఛమయిన సత్యం వచ్చినప్పుడు తమలోని ప్రత్యేక భావనల కారణంగా వారి ఆలోచనలు వ్యతిరేక దిశలో సాగుతాయి. "నేను గనక సత్యాన్ని అవలంబిస్తే నేను సత్యవంతుణ్ణి అవుతాను" అన్న ఆలోచన వారికి రాదు. దానికి బదులు "నేను గనక సత్యాన్ని ఒప్పుకుంటే చిన్నవాణ్ణి అవుతానేమో!" అని ఆలోచిస్తారు. వారు పోయే వస్తువును కాపాడుకోవటం కోసం ఉండే వస్తువును కోల్పోతారు.

وَ اِذَاۤ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ اَعْرَضَ
وَ نَاٰ بِجَانِبِهٖ ۚ وَ اِذَا مَسَّهُ الشَّرُّ كَانَ
يَـُٔوْسًا ﴿٨٣﴾ قُلْ كُلٌّ يَّعْمَلُ عَلٰى شَاكِلَتِهٖ ؕ
فَرَبُّكُمْ اَعْلَمُ بِمَنْ هُوَ اَهْدٰى

83. మేము మానవుణ్ణి కటాక్షించినపుడు అతను మా నుండి ముఖం త్రిప్పు కుంటాడు. వెనుతిరిగిపోతాడు. మరి తనకేదయినా చెడు జరిగినపుడు మాత్రం నిస్పృహకు లోనవుతాడు. 84. ఇలా చెప్పు: 'ప్రతి ఒక్కడూ తన పద్ధతి ప్రకారం ఆచరిస్తూ పోతున్నాడు. మర

యితే ఎవడు ఎక్కువగా సరైన బాటలో ఉన్నాడనేది నీ ప్రభువుకే బాగా తెలుసు.'

سَبِيلًا ﴿٨٤﴾

మనిషి ధోరణి కడు విచిత్రం! అతనికి సిరిసంపదలు, సుఖశాంతులు ప్రాప్తించినప్పుడు మితిమీరిన ధీమా వ్యక్తం చేస్తాడు. ఏదన్నా విషయాన్ని చెప్పినప్పుడు దానిని అంగీకరించడు సరికదా రాయికన్నా, ఇనుముకన్నా ఎక్కువ కాఠిన్యాన్ని ప్రదర్శిస్తాడు. కాని తన సాధన సంపతులు కొల్లగొట్టబడి, దిక్కుతోచని పరిస్థితి దాపురించినప్పుడు ధైర్యం కోల్పోతాడు. నిరాశతో నీరు కారిపోతాడు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషికీ ఇది అనుభవైక విషయమే. కాని ఈ అనుభవాల ద్వారా గుణపాఠం గ్రహించే వారే అరుదు. ఈ ప్రపంచంలో తనకు కాస్తంత స్వేచ్ఛ లభించగానే తానింతగా అదిరిపడుతున్నాడే! ప్రళయం వచ్చినప్పుడు, తన దగ్గర ఉన్న స్వేచ్ఛాధికారమంతా లాక్కోబడినప్పుడు తన పరిస్థితి ఏమిటి? అని అతను ఆలోచించాలి. మనిషి ఎంతో బలహీనుడు. కాని అతను తనను తాను ఎంతో బలవంతునిగా ఊహించుకుంటున్నాడు!

ఇదే మనిషికి అసలు పరీక్ష. అతను తన అహంభావాలను తొక్కిపెట్టి వాస్తవ జగత్తులోకి రావాలి. అతడు వస్తువులను వాటి యధాస్థితిలో చూడాలి. వేరే మాటల్లో చెప్పాలంటే అతను వస్తువులను దివ్య దృష్టితో చూడటం నేర్చుకోవాలి– తమ ఊహా లోకాలలో విహరించేవారే దారి తప్పినవారు. మరెవరయితే తమ ఊహాలోకాల నుండి బయటపడి దైవికమయిన దృష్టికోణాన్ని పొందుతారో, వారే సన్మార్గ గాములు.

85. వారు నిన్ను 'ఆత్మ' గురించి ప్రశ్నిస్తు న్నారు. వారికి చెప్పు : 'ఆత్మ నా ప్రభువు ఆజ్ఞతోనే ఉంది. మీకు ఇవ్వబడిన జ్ఞానం బహు స్వల్పం.'

وَيَسْـَٔلُونَكَ عَنِ الرُّوحِ ۖ قُلِ الرُّوحُ مِنْ أَمْرِ رَبِّي وَمَا أُوتِيتُم مِّنَ الْعِلْمِ إِلَّا قَلِيلًا ﴿٨٥﴾

ఇక్కడ 'రూహ్' (ఆత్మ) అంటే దివ్యవాణి. అంతిమ దైవప్రవక్త (స)ను దీని గురించి ప్రశ్నించినవారు దివ్యవాణి (వహీ)ని నిరాకరించే జనులు కూడా కారు. కాని మహాప్రవక్త (స) వద్దకు దైవవాణి వస్తుందంటే అది నమ్మశక్యం కాలేదు.

ఎందుకంటే అప్పటికి ఇంకా ముహమ్మద్ (స) చరిత్ర ప్రసిద్ధి చెందినవారు కారు. జనులకు ఆయన ఒక సాధారణ మనిషిగానే కనిపించేవారు. దైవదూత ఆయన వద్దకు దైవవాణి (వహీ)ని తీసుకువస్తున్నాడంటే అది వారికి నమ్మశక్య మయ్యేది కాదు. అందుకే వారాయన్ని పరిహాసించటానికి ఈ విధంగా ప్రశ్నించారు.

అయితే ఈ ప్రశ్నకు సమాధానంగా ఖుర్ఆన్‌లో ఒక ముఖ్యమైన– సూత్రప్రాయ

మైన– విషయం చెప్పబడింది: అదేమిటంటే మనిషికి ఇవ్వబడిన జ్ఞానం 'చాలా పరిమితం'. అతను గొప్ప జ్ఞానసంపన్నుడు కాడు. కాబట్టి అతను తన గ్రాహ్యా పరిధిలోకి రాని విషయాల జోలికి పోరాదు.

ప్రాచీన కాలంలో మనిషి కేవలం కళ్ళతోనే వస్తువులను చూడగలిగేవాడు. కళ్ళు ఒక హద్దువరకే చూడగలవు. అందుచేత పూర్తి అధ్యయనం కొరకు కళ్లతో వీక్షించినంత మాత్రాన సరిపోదు. ఉదాహరణకు: ఒక వస్తువు దూరం నుండి ఒక విధంగా కనిపిస్తే, దగ్గరి నుండి మరో విధంగా కనిపిస్తుంది. ఒక్కోసారి దూరం నుండి ఒకటిగా కనిపించిన వస్తువు దగ్గరికెళ్ళి చూస్తే రెండు అని కూడా తెలుస్తుంది.

ఆధునిక యుగంలో సూక్ష్మ పరికరాల ద్వారా అధ్యయనం మొదలయింది. ఈ పరికరాల ద్వారా వస్తువులను వాటి ఆఖరి హద్దుల వరకూ చూడవచ్చని మనిషి అనుకున్నాడు. కాని 21వ శతాబ్దికి చేరే సరికి మనిషి ఏమని నిర్ధారించుకున్నాడంటే విశ్వంలోని వస్తువులు సూక్ష్మ పరికరాలకు సయితం అందనంత నిగూఢంగా, చిక్కులతో కూడుకుని ఉన్నాయి.

ఇట్టి పరిస్థితిలో మనిషి గ్రహించాల్సిందొక్కటే– అదేమిటంటే; మన శక్తి సామర్థ్యాలు చాలా పరిమితమైనవి. మనకు తెలియని లోకం అపరిమితమైనది. మరలాంటప్పుడు పరిమిత జ్ఞానంతో అపరిమితమైన, అనంతమైన విషయాలను కనుగొనటం ఎలా సంభవం? అందుకే మానవుడు తన పరిమితుల దృష్ట్యా పరోక్షంగా అందే జ్ఞానంపై సంతృప్తి చెందాలి. ప్రత్యక్ష జ్ఞానం కోసం పట్టుబట్టరాదు.

86. (ప్రవక్తా!) మేము గనక తలచుకుంటే దివ్యవాణి (వహీ) ద్వారా నీకు ప్రసాదించినదంతా తిరిగి వశపరచుకోగలం. తరువాత నీవు దానికోసం మాకు వ్యతిరేకంగా ఏ సహాయకుణ్ణీ పొందలేవు. 87. అయితే ఇదంతా కేవలం నీ ప్రభువు కృపవల్లనే లభించింది. నిశ్చయంగా నీపైన గల ఆయన అనుగ్రహం చాలా గొప్పది. 88. ఇలా చెప్పు: 'మానవులు, జిన్నులు ఏకమై ఇటువంటి ఖుర్‌ఆన్‌ను తీసుకురావటానికి ప్రయత్నించినా, ఇటువంటి దానిని తేలేరు. వారు పరస్పరం సహకరించుకున్నా ఇది వారి వల్ల కాదు.'

وَلَئِن شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِي أَوْحَيْنَا
إِلَيْكَ ثُمَّ لَا تَجِدُ لَكَ بِهِ عَلَيْنَا
وَكِيلًا ﴿٨٦﴾ إِلَّا رَحْمَةً مِّن رَّبِّكَ ۚ إِنَّ
فَضْلَهُ كَانَ عَلَيْكَ كَبِيرًا ﴿٨٧﴾ قُل لَّئِنِ
اجْتَمَعَتِ الْإِنسُ وَالْجِنُّ عَلَىٰ أَن يَأْتُوا
بِمِثْلِ هَٰذَا الْقُرْآنِ لَا يَأْتُونَ بِمِثْلِهِ وَلَوْ
كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِيرًا ﴿٨٨﴾

దివ్య ఖుర్ఆన్ దైవప్రవక్త (సఅసం)పై కొన్ని ప్రత్యేక సమయ సందర్భాలలోనే అవతరించేది. వేరితర సమయాలలో ఆయన (స) నోట వెలువడే మాటలు ఖుర్ఆన్ వాణికి భిన్నంగా ఉండేవి. సుదీర్ఘకాలం పాటు దివ్యవాణి (వహీ) అవతరించటం ఆగిపోతే ఆయన(స) ఎంతో వ్యాకులతకు లోనయ్యేవారు. అయితే ఆయన (స) ఖుద్దుగా అలాంటి వాక్కును రచించలేరు. ఆయన (స) మాటలకు ఖుర్ఆన్ వాక్కుకు మధ్య చాలా వ్యత్యాసం ఉండేదనటానికి ఇది కూడా తార్కాణమే.

దివ్యఖుర్ఆన్ ముహమ్మద్ (స) వాక్కు కాదు. అది అత్యంత ఉన్నతుడైన వాని తరఫున వెలువరించబడిన వాక్కు.

ఖుర్ఆన్ మానవ రచన అని చెప్పేవారికి ఇక్కడ సవాలు విసరబడింది. ఒకవేళ మీ అభిప్రాయమే నిజమైనదని మీరు భావిస్తున్నట్లయితే మీరు ఒంటరిగా గానీ, ఇతర మానవుల సహకారంతోగానీ ఇలాంటి వాక్కును రచించి తీసుకురండి అని చెప్పబడింది. కాని ఆనాడు ఎవరూ ఈ సవాలును స్వీకరించలేకపోయారు. ఆ తరువాతి కాలపు సాహితీ పరులుగానీ, విద్వాంసులుగానీ ఖుర్ఆన్ లాంటి వాక్కును మచ్చుకు తీసుకు రాలేకపోయారు. ఇందుకోసం చాలా మంది ప్రయత్నించినప్పటికీ సఫలీకృతులు కాలేకపోయారని పలు సంఘటనల ద్వారా రూఢీ అవుతోంది.

89. మేము ప్రజల కొరకు ఈ ఖుర్ఆను లో అన్ని రకాల విషయాలను పలు విధాలుగా వివరించాము. అయినప్పటికీ చాలామంది తిరస్కార వైఖరి పైనే ఉండిపోయారు. 90. వారిలా అన్నారు : 'నీవు నేల నుండి మా కొరకు ఒక చెలమను ప్రవహింపజేయనంత వరకూ మేము నిన్ను నమ్మబోము. 91. పోనీ, నీ దగ్గర ఖర్జూరం, ద్రాక్షతోట అయినా ఉండాలి. మరి నీవు ఆ తోట మధ్యలో అనేక పిల్లకాలువలను ప్రవహింపజేయాలి. 92. లేదా నీవు చెబుతూ వస్తున్నట్లుగా, ఆకాశాన్ని తుంచి మా మీద ముక్కలు పడవెయ్యి. లేదా దేవుణ్ణి, దైవదూతల్ని దించి మా ఎదుట నిల

وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ
مِن كُلِّ مَثَلٍ فَأَبَىٰ أَكْثَرُ النَّاسِ إِلَّا
كُفُورًا ﴿٨٩﴾ وَقَالُوا لَن نُّؤْمِنَ لَكَ حَتَّىٰ
تَفْجُرَ لَنَا مِنَ الْأَرْضِ يَنبُوعًا ﴿٩٠﴾ أَوْ
تَكُونَ لَكَ جَنَّةٌ مِّن نَّخِيلٍ وَعِنَبٍ
فَتُفَجِّرَ الْأَنْهَارَ خِلَالَهَا تَفْجِيرًا ﴿٩١﴾ أَوْ
تُسْقِطَ السَّمَاءَ كَمَا زَعَمْتَ عَلَيْنَا كِسَفًا
أَوْ تَأْتِيَ بِاللَّهِ وَالْمَلَائِكَةِ قَبِيلًا ﴿٩٢﴾ أَوْ
يَكُونَ لَكَ بَيْتٌ مِّن زُخْرُفٍ أَوْ تَرْقَىٰ فِي السَّمَاءِ

బెట్టు. 93. లేదా నీ వద్ద ఏదయినా స్వర్ణ గృహం ఉండాలి లేదా నీవు ఆకాశానికి ఎక్కిపోవాలి. అయినాసరే అక్కడి నుండి మేము చదవగలిగే ఒక గ్రంథ రాజాన్ని నీవు దించనంత వరకూ మేము నీ ఆరోహణను అంగీకరించము' (ప్రవక్తా!) వారికి చెప్పు: 'నా ప్రభువు పరిశుద్ధుడు. నేను ఒక మానవమాత్రుణ్ణి, ప్రవక్తను మాత్రమే.'

وَلَنْ نُّؤْمِنَ لِرُقِيِّكَ حَتّٰى
تُنَزِّلَ عَلَيْنَا كِتٰبًا نَّقْرَؤُهٗ ؕ قُلْ
سُبْحَانَ رَبِّيْ هَلْ كُنْتُ اِلَّا بَشَرًا
رَّسُوْلًا ﴿۹۳﴾ ع

---

దైవప్రవక్త (స) సత్యసందేశం అందజేసినప్పుడు సమకాలికులైన తిరస్కారులు చేసిన డిమాండ్లు ఇవి. అంటే మానవాతీత అద్భుతాలు, చమత్కారాలు చూపనంత వరకూ నీ మాటల్ని నమ్మేది లేదని వారు తెగేసి చెప్పారు. కాని ఈ రకమయిన డిమాండ్లు దేవుని సృష్టి ప్రణాళికకు విరుద్ధం. దేవుడు మానవుణ్ణి చైతన్యవంతుడైన జీవిగా పుట్టించాడు. సమస్త జగతిలో మానవుడికి ఇవ్వబడిన విలక్షణమైన కానుక ఇది. కనుక మానవుడు తనకు యివ్వబడిన చైతన్యంతో, విచక్షణా జ్ఞానంతో సత్యాన్ని పరికించాలి.

యదార్ధమేమంటే ప్రస్తుత ప్రపంచంలో మానవుని పరీక్ష 'ఆధారాల' ప్రాతి పదికపై జరుగుతుంది. ఇక్కడ ప్రతి మనిషీ ఆధారాల(నిదర్శనాల) భాషలో సత్యాన్ని పసిగట్టి మరీ దానిని అవలంబించాలి. ఆధారాల ప్రాతిపదికపై సత్యాన్ని తెలుసుకోని వారు సాఫల్యం పొందరు.

94. జనుల వద్దకు మార్గదర్శకత్వం వచ్చేసినపుడు, దానిని విశ్వసించకుండా వారికి అవరోధంగా నిలిచిన విషయం ఒక్కటే – అదేమిటంటే, 'ఏమిటి, దేవుడు ఒక మానవమాత్రుణ్ణి ప్రవక్తగా ప్రభవింపజేశాడా?'అని వారు అనటమే. 95. వారికి చెప్పు: 'ఒకవేళ దైవ దూతలు భూమ్మీద హాయిగా సంచరిస్తూ ఉండగలిగేటట్లయితే, మేము ఆకాశం నుండి దైవదూతలనే ప్రవక్తలుగా దింపే

وَمَا مَنَعَ النَّاسَ اَنْ يُّؤْمِنُوْٓا اِذْ جَآءَهُمُ
الْهُدٰٓى اِلَّآ اَنْ قَالُوْٓا اَبَعَثَ اللّٰهُ
بَشَرًا رَّسُوْلًا ﴿۹۴﴾ قُلْ لَّوْ كَانَ فِي
الْاَرْضِ مَلٰٓئِكَةٌ يَّمْشُوْنَ مُطْمَئِنِّيْنَ
لَنَزَّلْنَا عَلَيْهِمْ مِّنَ السَّمَآءِ مَلَكًا
رَّسُوْلًا ﴿۹۵﴾ قُلْ كَفٰى بِاللّٰهِ شَهِيْدًا بَيْنِيْ

వారము.' 96. ఇలా అను : 'మీకూ – నాకూ మధ్య సాక్ష్యంగా దేవుడే చాలు. నిశ్చయంగా ఆయన తన దాసుల స్థితిని బాగా ఎరిగినవాడు, అంతా గమనిస్తూ ఉన్నవాడు.

وَبَيْنَكُمْ ۚ إِنَّهُ كَانَ بِعِبَادِهِ خَبِيرًا
بَصِيرًا ﴿٩٦﴾

---

ఇలాంటి దివ్యవచనాలను అధ్యయనం చేస్తున్నప్పుడు, ఆనాడు మహాప్రవక్త (స)ను తిరస్కరించినవారి వైఖరిపై ఒక పాఠకునికి ఆశ్చర్యమేస్తుంది. ఈ ఆశ్చర్యానికి ప్రధాన కారణం నేటి ఒక మానవుడు తిరస్కారులను 'మహాప్రవక్త (స)'తో పోల్చి చూస్తాడు. కాని తొలి కాలపు తిరస్కారి ముందు ఒకే ఒక వ్యక్తి 'ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్' రూపంలో ఉన్నాడు. మహాప్రవక్త(స) గురించి నేడు చరిత్ర కెక్కిన చరిత్రంతా ఆనాడు 'భవిష్యత్తు' అనే తెరలో దాగి ఉంది.

ఆనాటి ప్రజల దృష్టికి ప్రవక్త (స) కేవలం ఒక 'మానవ మాత్రుడు' గానే కనిపించాడు. తదనంతర కాలంలో ఆయన (స)కు సంబంధించిన చారిత్రక సత్యాలన్నీ సంకలనం అయ్యాక ప్రజలకు తెలిసి వచ్చింది– ఈయన ఒక మహాప్రవక్త (స) అని! ప్రవక్తలందరి పట్ల కూడా జరిగింది ఇదే. సమకాలీన సంబోధితులు ప్రవక్తను త్రోసిపుచ్చేవారు, తరువాతి కాలపు జనులు అంగీకరించక తప్పలేదు.

ప్రస్తుత ప్రపంచంలో మానవుడు పరీక్షా స్థితిలో ఉన్నాడు. కాబట్టి అతనికి దైవదూతల ద్వారా సత్యాన్ని ఎరుక పరచటం సాధ్యం కాదు. దైవదూతల ద్వారా సత్యం తెలియజేయబడిందంటే, యదార్థం పూర్తిగా బట్టబయలు అయినట్లే. మరి యదార్థం ఈ విధంగా బయటపడితే మనిషి పరీక్షకు అర్థమేముంటుంది?

97. దేవుడు మార్గదర్శకత్వం వహించిన వాడే సన్మార్గం పొందుతాడు. ఆయన ఎవరిని అపమార్గాన వదలిపెడతాడో, నీవు వారి కొరకు దేవుడు తప్ప మరో సహాయకుడిని పొందలేవు. మేము అలాంటి వారిని ప్రళయదినాన బోర్లా పడవేసి గుడ్డివారుగా, మూగవారుగా, చెవిటివారుగా సమీకరిస్తాము. వారి నివాసం నరకం అవుతుంది. దాని మంట తగ్గినప్పుడల్లా మేము దానిని

وَمَنْ يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِ ۖ وَمَنْ
يُضْلِلْ فَلَنْ تَجِدَ لَهُمْ أَوْلِيَاءَ مِنْ
دُونِهِ ۖ وَنَحْشُرُهُمْ يَوْمَ الْقِيَامَةِ عَلَىٰ
وُجُوهِهِمْ عُمْيًا وَبُكْمًا وَصُمًّا ۖ مَأْوَاهُمْ
جَهَنَّمُ ۖ كُلَّمَا خَبَتْ زِدْنَاهُمْ سَعِيرًا ﴿٩٧﴾
ذَٰلِكَ جَزَاؤُهُمْ بِأَنَّهُمْ كَفَرُوا بِآيَاتِنَا وَ

قَالُوٓا ءَاِذَا كُنَّا عِظَامًا وَّرُفَاتًا ءَاِنَّا
لَمَبْعُوْثُوْنَ خَلْقًا جَدِيْدًا ﴿٩٨﴾

మరింత ఉధృతం చేస్తాము. 98. ఇదీ వారి ప్రతిఫలం. ఎందుకంటే వారు మా సూచనలను తిరస్కరించారు. 'మేము ఎముకలుగా, మట్టిగా అయిపోయిన మీదట కూడా మేము సరికొత్త సృష్టిగా లేపబడతామా?' అని అనేవారు.

---

ఇహలోకంలో మనిషి తన భౌతిక స్థాయి ప్రకారం జీవిస్తాడు. కాని పర లోకంలో అతను ఆధ్యాత్మిక స్థాయిలో కనిపిస్తాడు. ఈ కారణంగానే ఇహలోకంలో దారిలో పెడదారి తీసినవారు ప్రళయదినాన లేపబడినప్పుడు గుడ్డివారుగా, మూగవారుగా, చెవిటివారుగా లేపబడతారు. దేవుడిచ్చిన కళ్ళు, చెవులు, నోటిని సద్వినియోగం చేసుకోకపోవటం మూలంగానే వారు ప్రపంచంలో అపమార్గం పట్టారు. వారు దైవ నిదర్శనాలను చూడలేదు. దేవునికి సంబంధించిన ఆధారాలను గురించి వినలేదు. సత్యాన్ని సమర్ధిస్తూ వారు నోరు తెరవలేదు. వారు కళ్ళు , చెవులు, నోరు ఉండి కూడా సత్యం విషయంలో కళ్ళులేనివారుగా, బధిరులుగా, నోరు లేనివారుగా ఉండిపోయారు. మరణానంతరం వారు నిజ లోకంలోకి చేరుకున్న ప్పుడు తమను తాము నిజ స్వరూపంలోనే చూసుకుంటారు గాని కృత్రిమ రూపంలో కాదు.

اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ الَّذِىْ خَلَقَ
السَّمٰوٰتِ وَ الْاَرْضَ قَادِرٌ عَلٰٓى اَنْ
يَّخْلُقَ مِثْلَهُمْ وَ جَعَلَ لَهُمْ اَجَلًا لَّا
رَيْبَ فِيْهِ ؕ فَاَبَى الظّٰلِمُوْنَ اِلَّا
كُفُوْرًا ﴿٩٩﴾

99. ఏమిటి, భూమ్యాకాశాలను సృష్టించిన దేవుడు తమలాంటి వారిని కూడా పుట్టించే దక్షత తప్పకుండా కలిగి ఉంటాడన్న విషయం వారికి తట్టలేదా? ఆయన వారి కొరకు ఒక సమయం నిర్ధారించి పెట్టాడు. అందులో ఎంతమాత్రం సందేహం లేదు. అయితే దీనిని సయితం దుర్మార్గులు తిరస్కరించకుండా ఉండలేదు.

---

భూమ్యాకాశాలు మన కళ్ళ ముందు ఒక యదార్ధంగా ఉన్నాయి. వాటిని మనం తృణీకరించలేము. ఈ ఉనికి చాటి చెప్పేదేమిటంటే ఈ సృష్టి వెనుక ఒక సూత్రదారి ఉన్నాడు. ఆయన 'లేదు' నుండి 'ఉంది' ని వెలికి తీస్తున్నాడు. మరి ఈ తొలిసారి సృష్టి సంభవమైనప్పుడు మలిసారి సృష్టిమాత్రం ఎందుకు సంభవం కాదు?

వాస్తవానికి తొలి సృష్టిని అంగీకరించిన పిదప మలి సృష్టిని అంగీకరించటంలో వైజ్ఞానికమైన, బౌద్ధికమైన అవరోధం ఏదీ ఉండదు.

ఇన్ని స్పష్టమయిన సూచనలను పొందిన తరువాత కూడా మలి సృష్టిని విశ్వసించని వాడు మహా అన్యాయపరుడు. అతను మంకుతనపు నేలపై నిలబడి ఉన్నాడు, నిదర్శనాల భూమిపై కాదు.

100. వారికి చెప్పు : ఒకవేళ మీరు నా ప్రభువు కారుణ్య ఖజానాలకు అధిపతులై ఉంటే, అవి ఖర్చయిపోతాయేమోనన్న భయంతో తప్పకుండా మీ చేతిని ఆపి ఉంచేవారు. నిజంగానే మానవుడు మహా సంకుచిత స్వభావి.

قُلْ لَّوْ اَنْتُمْ تَمْلِكُوْنَ خَزَآىِٕنَ رَحْمَةِ
رَبِّيْۤ اِذًا لَّاَمْسَكْتُمْ خَشْيَةَ الْاِنْفَاقِ ؕ
ع وَكَانَ الْاِنْسَانُ قَتُوْرًا ﴿۱۰۰﴾

---

నిజంగానే మానవుడు స్వార్థప్రియుడు. అతను అన్ని రకాల క్రెడిట్‌ను తన కోసం లేక తన వారికోసం ప్రోగుచేసుకోవాలనుకుంటాడు. దైవానుగ్రహాల పంపిణీ వ్యవస్థ మనిషి స్వాధీనంలో గనక ఉంటే, ఆస్తి అంతస్తులు కలవారే ప్రవక్త పదవిని కూడా పొందజూసేవారు. ఆ పదవిని ఇతరులకు పోనిచ్చేవారు కారు.

కాని దేవుడు సమస్త వ్యవహారాలను యోగ్యత, సమర్థత ఆధారంగానే చూస్తాడు గాని వర్గ దురభిమానాల దృష్టితో చూడడు. ఆయన మనుషులందరిపై దృష్టిని సారిస్తాడు. మానవ జాతిలో అత్యుత్తముడనుకున్న వానినే ప్రవక్తగా ఎన్నుకుంటాడు. ప్రవక్త పదవి కోసం వ్యక్తిని ఎంపిక చేసే అధికారం మనుషులకు ఇచ్చి ఉంటే, నేడు సర్వత్రా మానవ సంస్థల్లో కానవచ్చే ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఈ విషయంలో కూడా కనిపించేది.

101. మేము మూసాకు స్పష్టమయిన తొమ్మిది సూచనలు ఇచ్చాము. దాని గురించి నువ్వే బనీ ఇస్రాయీల్‌ని అడుగు. అతను వారివద్దకు వచ్చినప్పుడు ఫిరౌన్ ఇలా అన్నాడు : 'మూసా! నిన్నెవరో చేతబడి చేసి ఉంటారని నా అనుమానం.' 102. మూసా సమాధానం ఇచ్చాడు: 'ఈ సూచనలను భూమ్యాకాశాల ప్రభువు మాత్రమే

وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى تِسْعَ اٰيٰتٍۭ بَيِّنٰتٍ
فَسْـَٔلْ بَنِيْۤ اِسْرَآءِيْلَ اِذْ جَآءَهُمْ
فَقَالَ لَهٗ فِرْعَوْنُ اِنِّيْ لَاَظُنُّكَ يٰمُوْسٰى
مَسْحُوْرًا ﴿۱۰۱﴾ قَالَ لَقَدْ عَلِمْتَ مَاۤ
اَنْزَلَ هٰۤؤُلَآءِ اِلَّا رَبُّ السَّمٰوٰتِ وَ

దింపాడన్న విషయం నీకు బాగా తెలుసు – కళ్లు తెరిపించటానికి! ఇక నీ విషయా నికి వస్తే ఓ ఫిరౌన్! నీకు వినాశం తప్ప దని నా అనుమానం.'103. తరువాత ఫిరౌన్ వారిని ఆ భూభాగంలోనే నిలువ నీడ లేకుండా చేయాలని అనుకున్నప్పుడు మేము వాడినీ, వాడి వెంట ఉన్న వారం దరినీ ముంచివేశాము. 104. మరి మేము ఇస్రాయీల్ వంశీయులతో ఇలా అన్నాము: 'మీరు ఈ గడ్డపై నివసిం చండి. తరువాత పరలోకపు వాగ్దాన సమయం ఆసన్నమైనపుడు, మేము మీ అందరినీ ఒకే చోట సమీకరిస్తాము!'

الْأَرْضِ بَصَائِرَ ۚ وَإِنِّي لَأَظُنُّكَ
يَا فِرْعَوْنُ مَثْبُورًا ﴿١٠٢﴾ فَأَرَادَ أَنْ
يَسْتَفِزَّهُمْ مِنَ الْأَرْضِ فَأَغْرَقْنَاهُ وَ
مَنْ مَعَهُ جَمِيعًا ﴿١٠٣﴾ وَقُلْنَا مِنْ بَعْدِهِ
لِبَنِي إِسْرَائِيلَ اسْكُنُوا الْأَرْضَ
فَإِذَا جَاءَ وَعْدُ الْآخِرَةِ جِئْنَا بِكُمْ
لَفِيفًا ﴿١٠٤﴾

---

ఫిరౌన్ సమక్షంలో చాలా స్పష్టమయిన సూచనలు సమర్పించబడినప్పుడు ఇదంతా 'జాలవిద్య' (చేతబడి) అని అతనన్నాడు. దీనిని బట్టి బోధపడేదేమిటంటే, ఒక సత్యసందేశ ప్రదాత తరఫున ఎంత బలవత్తరమైన ఆధారం చూపబడినా, ఎంత గట్టి నిదర్శనం సమర్పించబడినా– ఏదో ఒక వంక పెట్టి తప్పించుకునే అవ కాశం ఎదుటి వ్యక్తికి మిగిలి ఉంటుంది. అతను సాక్షాత్తూ దైవ నిదర్శనాన్నే మానవుని మాంత్రిక విద్య అనేయగలడు. అతను స్పష్టమయిన సూచనలను కూడా అనుచితమైన అంచనాలని చెప్పి దాటవేయగలడు.

సత్య వ్యతిరేకులు సహేతుకంగా సత్యాన్ని ఎదుర్కొవటంలో విఫలమైనప్పుడు తీవ్రమయిన చర్యలకు సిద్ధమవుతారు. కాని అదేదో మానవ వ్యవహారం కాదని, అది దైవ వ్యవహారమని వారు మరచిపోయారు. దేవునిపైనే పరాక్రమ చర్యలకు దిగి గెలిచే వాడెవడుంటాడు?

105. మేము ఖుర్ఆన్ను సత్యబద్ధంగా అవతరింపజేశాము. సత్యబద్ధంగానే అది అవతరించింది. మేము నిన్ను శుభవార్త వినిపించే వానిగా, సావధానపరిచే వానిగా మాత్రమే చేసి పంపాము. 106. మేము ఖుర్ఆన్ను కొద్దికొద్దిగా అవత

وَبِالْحَقِّ أَنْزَلْنَاهُ وَبِالْحَقِّ نَزَلَ ۗ وَمَا
أَرْسَلْنَاكَ إِلَّا مُبَشِّرًا وَنَذِيرًا ﴿١٠٥﴾ وَ

قُرْاٰنًا فَرَقْنٰهُ لِتَقْرَاَهٗ عَلَى النَّاسِ عَلٰى
مُكْثٍ وَّنَزَّلْنٰهُ تَنْزِيْلًا ۝١٠٦

రింపజేశాము – తద్వారా నీవు జనుల ముందు నింపాదిగా వినిపించాలని! ఇంకా మేము దానిని అంచెలవారీగా అవతరింపజేశాము.

---

ఖుర్ఆన్ నికార్సయిన సత్యాన్ని ప్రకటిస్తుంది. అయితే కల్తీలేని కఠోర సత్యం ఎల్లప్పుడూ మనుషులకు మింగుడు పడదు. అందుకే దేవుడు తన ప్రవక్తలను, ఎలాగయినాసరే జనులను లొంగదీసుకోండి అని చెప్పలేదు. సత్యాన్ని సంపూర్ణంగా అందజేయటం వరకే సందేశ ప్రదాత పని.

ఖుర్ఆన్‌లో ఆహూతునికి ఆఖరి హద్దు వరకూ వెసులుబాటు ఇవ్వబడింది. ఈ కారణంగానే ఖుర్ఆన్ అంచెల వారీగా అవతరింపజేయబడింది. జనులు దానిపై బాగా చింతన చేసి, అర్థం చేసుకోవాలన్న పరమార్థంతోనే అలా జరిగింది.

قُلْ اٰمِنُوْا بِهٖٓ اَوْ لَا تُؤْمِنُوْا ۭ اِنَّ
الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ مِنْ قَبْلِهٖٓ اِذَا
يُتْلٰى عَلَيْهِمْ يَخِرُّوْنَ لِلْاَذْقَانِ
سُجَّدًا ۝١٠٧ وَّيَقُوْلُوْنَ سُبْحٰنَ رَبِّنَآ اِنْ
كَانَ وَعْدُ رَبِّنَا لَمَفْعُوْلًا ۝١٠٨ وَيَخِرُّوْنَ
لِلْاَذْقَانِ يَبْكُوْنَ وَ يَزِيْدُهُمْ
خُشُوْعًا ۝١٠٩

107. వారికి చెప్పు: 'మీరు దీనిని విశ్వసించినా, విశ్వసించకపోయినా, దీనికి పూర్వం జ్ఞానం వొసగబడిన వారి ముందు ఇది పఠించబడినపుడు, వారు తమ ముఖాలను నేలకు ఆనించి సాష్టాంగపడతారు. 108. వారిలా అంటారు : 'మా ప్రభువు పరిశుద్ధుడు. నిశ్చయంగా మా ప్రభువు వాగ్దానం నెరవేరుతుంది.' 109. వారు ముఖాలను నేలకానించి, రోదిస్తూ పడిపోతారు. వారిలోని వినమ్రతను ఖుర్ఆన్ మరింత అధికం చేస్తుంది.

---

మానవుడు వినయ వినమ్రతలతో మెలగాలని దైవవాక్కు కోరుతోంది. అయితే ఈ ప్రపంచంలో దేవుడు తన వాక్కును వినిపించటానికి తాను స్వయంగా రాడు. ఆయన ఒక 'మానవుని' ద్వారానే తన హక్కును వెలువరిస్తాడు. కాని తమ మనసులో అహంభావాన్ని పెంచి పోషించినవారు ఆ 'మనిషి' మాటకు తల ఒగ్గటాన్ని తల వంపుగా తలపోస్తారు. అందుకే అతని సందేశాన్ని త్రోసిపుచ్చుతారు.

దీనికి భిన్నంగా– మనసులో ఎలాంటి అహంభావం లేనివారు, దైవవాక్కును, దైవవాక్కుగానే చూస్తారు. మనిషి నోట జాలువారే దైవవాక్కులో వారికి దివ్య

తేజస్సు కానవస్తుంది. తద్వారా వారు దేవునితో సంబంధం ఏర్పరచుకుంటారు. వారు దేవుని గొప్పతనం ముందు తమ అశక్తతను అభివ్యక్తం చేస్తారు. తమ అశక్తతకు ప్రతిగా దేవుని ఔన్నత్యాన్ని పొందుతారు. ఈ భావన వారి గుండెలను కరిగిస్తుంది. వారు విలపిస్తూ దైవసన్నిధిలో పడిపోతారు.

మొదటి రకం మనుషుల ఉపమానం ఖురైషు సర్దారులది. రెండవ రకం మనుషుల ఉపమానం తొలికాలంలో దైవప్రవక్త (స)ను విశ్వసించిన గ్రంథవహులది.

110. ఇలా చెప్పు: 'అల్లాహ్ అని పిలిచినా, రహ్మాన్ అని పిలిచినా ఏ పేరుతో పిలిచినా అత్యుత్తమమైన పేర్లన్నీ ఆయనవే. నీవు నీ నమాజ్‌ని మరీ బిగ్గరగానూ చేయకు, మరీ మెల్లగా కూడా చేయకు. ఈ రెంటికీ నడుమ మధ్యస్థ విధానాన్ని అవలంబించు. 111. ఇంకా ఇలా పలుకు : 'ప్రశంసలన్నీ ఆ దైవానికే శోభిస్తాయి. ఆయన ఎవరినీ సంతానంగా చేసుకోలేదు. రాజరికంలో ఆయనకు భాగస్వాములు ఎవరూ లేరు. ఒకరి సహాయంపై ఆధారపడటానికి ఆయన అశక్తుడేమీ కాడు. కనుక నీవు ఆయన గొప్పదనాన్ని ఘనంగా కీర్తించు.'

قُلِ ادْعُوا اللّٰهَ اَوِ ادْعُوا الرَّحْمٰنَ ۖ
اَيًّا مَّا تَدْعُوْا فَلَهُ الْاَسْمَآءُ الْحُسْنٰى ۚ
وَلَا تَجْهَرْ بِصَلَاتِكَ وَلَا تُخَافِتْ بِهَا
وَابْتَغِ بَيْنَ ذٰلِكَ سَبِيْلًا ﴿١١٠﴾ وَقُلِ
الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ لَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ
يَكُنْ لَّهٗ شَرِيْكٌ فِي الْمُلْكِ وَلَمْ يَكُنْ
لَّهٗ وَلِيٌّ مِّنَ الذُّلِّ وَكَبِّرْهُ تَكْبِيْرًا ﴿١١١﴾ ع

---

సత్యాన్ని లోతుగా అధ్యయనం చేయని వారు ఎల్లప్పుడూ బాహ్యార్థగ్రాహులుగా వ్యవహరిస్తారు. అంటే వారు పైకి కనిపించే విషయాలలోనే చిక్కుబడిపోతారు. అధిక ప్రశ్నలు వేస్తుంటారు. దేవుణ్ణి ఈ పేరుతో పిలవటం ఉత్తమమని ఒకరంటే, లేదు ఆ పేరుతో పిలవటమే శ్రేష్ఠమైనదని మరొకరంటారు. ఆరాధనలోని ఫలానా అంశం గట్టిగా పలకాలని కొందరంటే, నెమ్మదిగా పలకాలని మరి కొందరంటారు.

అరేబియాలో కూడా ఈ రకమయిన వాదోపవాదాలు జరిగేవి. అందుకే– మీరు దైవాన్ని ఏ ఉత్తమ నామంతో పిలిచినా అది ఆయన నామమే అని సెలవీయబడింది. అలాగే ఆరాధనకు సంబంధించి ఇలా అనబడింది: దైవారాధన చేసే సమయంలో ఎంత గట్టిగా పలుకుతున్నారు లేక నెమ్మదిగా పలుకుతున్నారనేది ముఖ్యం కాదు. మీరు దైవారాధన పరమార్థాన్ని ముందు తెలుసుకోండి. ఆరాధనా

సమయంలో మీలో అణకువ, భక్తి, భయము, వినమ్రత వంటి గుణాలు జనించేలా జాగ్రత్తపడండి. దాని అభివ్యక్తిలో మధ్యేమార్గం అవలంబించండి.

సిసలయిన దైవారాధన ఏమిటో తెలుసా? ఆ సమయంలో మనిషిలో దేవుని గొప్పతనపు భావన సంపూర్ణంగా జనించాలి. ఆయన్ని ఒకే ఒక్కడుగా, అద్వితీయు నిగా, సాటిలేని మేటిగా భావించాలి. ఆయన్ని సహాయం చేసేవాడుగానే నమ్మాలి గాని ఒకరి సహాయంపై ఆధారపడినవాడుగా తలపోయరాదు. ఈ వాస్తవ జ్ఞానం పదాల రూపంలో అధరాల మీదుగా జాలువారితే అదే 'తక్బీర్' అవుతుంది! అదే దేవుని స్తుతి గీతిక అనబడుతుంది!

## 18. అల్ కహ్ఫ్
### (గుహ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. స్తోత్రం దైవానికే శోభాయమానం. ఆయనే తన దాసునిపై గ్రంథాన్ని అవతరింపజేశాడు. అందులో ఎలాంటి వక్రతనూ ఉంచలేదు. 2. నిర్దిష్టమైనదిగా ఉంచాడు – దేవుని తరఫు నుండి కఠిన శిక్ష ఉందని హెచ్చరించాలని, సదా చరణ చేసే విశ్వాసులకు ఉత్తమ ప్రతిఫలం ఉందన్న శుభవార్తను వినిపించాలనీ! 3. అందులో వారు ఎల్లకాలం ఉంటారు. 4.దేవుడు ఎవరినో కొడుకుగా చేసుకున్నాడని పలికేవారిని హెచ్చరించాలని. 5. దాని గురించి వారికి గానీ, వారి తాతముత్తాతలకు గానీ అసలేమీ తెలియదు. వారి నోట వెలువడే ఈ మాట ఘోరమైనది. వారు చెప్పేది అబద్ధం తప్ప మరొకటి కాదు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْۤ اَنْزَلَ عَلٰى عَبْدِهِ
الْكِتٰبَ وَلَمْ يَجْعَلْ لَّهٗ عِوَجًا ۜ ﴿١﴾ قَيِّمًا
لِّيُنْذِرَ بَاْسًا شَدِيْدًا مِّنْ لَّدُنْهُ
وَيُبَشِّرَ الْمُؤْمِنِيْنَ الَّذِيْنَ يَعْمَلُوْنَ
الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا حَسَنًا ۙ ﴿٢﴾ مَّا
كِثِيْنَ فِيْهِ اَبَدًا ۙ ﴿٣﴾ وَّيُنْذِرَ الَّذِيْنَ
قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا ۗ ﴿٤﴾ مَا لَهُمْ بِهٖ
مِنْ عِلْمٍ وَّلَا لِاٰبَآئِهِمْ ؕ كَبُرَتْ كَلِمَةً
تَخْرُجُ مِنْ اَفْوَاهِهِمْ ؕ اِنْ يَّقُوْلُوْنَ اِلَّا
كَذِبًا ﴿٥﴾

---

వెనుకటి ఆకాశ గ్రంథాల సంస్కృత ప్రతియే ఖుర్ఆన్. వెనుకటి ఆకాశ గ్రంథాలలో ప్రజలు ప్రక్షిప్తాలకు పాల్పడి, దైవోపదేశాల ఉద్దేశాన్నే మార్చివేశారు.

అదీగాక అందలి ఉపదేశాలకు తమవైన భాష్యాలు జోడించి వైముఖ్య బీజాలు నాటారు. ఆ విధంగా ఆ గ్రంథాల దిశనే మార్చివేశారు. దివ్యఖుర్ఆన్ ఈ రెండు రకాల కల్తీల నుండి పరిశుద్ధంగా ఉంది. ఇందులో ఒకవైపు అసలు ధర్మం తన సహజ స్వరూపంలో ఉండగా, మరోవైపు అది నేరుగా దేవుని వైపు ఏకోన్ముఖమై ఉంది.

ఇంతకీ దేవుడు లోక వాసుల వద్దకు తన గ్రంథాన్ని ఎందుకు పంపినట్టు? అంటే దైవేచ్ఛను మానవులకు తెలియజేయటయే దీని ప్రధాన ఉద్దేశం. దేవుడు ఈ ప్రపంచంలో మనిషిని పరీక్షించే ఉద్దేశంతో వసింపజేశాడు. ఆ తరువాత ఆయన అందరి నుండి లెక్క తీసుకుంటాడు. ప్రతి ఒక్కరినీ వారి కర్మలను బట్టి నరకాగ్నికి ఆహుతి చేయటమో లేక స్వర్గవనాలలో ప్రవేశింపజేయటమో చేస్తాడు. ప్రతి మనిషీ మరణానికి ముందే ఈ విషయం తెలుసుకోవాలన్నదే దేవుని అభిలాష.

ప్రపంచంలో మానవుని అపమార్గానికి ముఖ్య కారణం; అతను నిజ దైవాన్ని కాదని వేరొకరిని ఆశ్రయించటమే. దీని యొక్క అత్యంత వికృత స్వరూపం ఎవరినయినా దేవుని కుమారునిగా చేసుకోవటం. అయితే ఈ రకమయిన ప్రతి నమ్మకం బూటకమే. ఎందుకంటే భూమ్యాకాశాలలో ఒక్క నిజదైవానికి తప్ప వేరెవరికీ ఎలాంటి అధికారం లేదు.

6. (ప్రవక్తా!) ఒకవేళ వారు ఈ విషయాన్ని విశ్వసించకపోతే, బహుశా నీవు వారి వెనకాల ఆవేదనతో నీ ప్రాణాలనే ధారబోసేలా ఉన్నావు. 7. ప్రజలలో ఎవరు సదాచరణ చేస్తారో పరీక్షించటానికి మేము భువిలో ఉన్న దానినంతటినీ భూమికి అలంకరణగా చేశాము. 8. కడకు మేము భూమిపై ఉన్న వాటినన్నింటినీ ఒక చదునైన మైదానంగా చేసేస్తాము.

فَلَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ عَلٰٓی اٰثَارِهِمْ اِنْ
لَّمْ یُؤْمِنُوْا بِهٰذَا الْحَدِیْثِ اَسَفًا ۝٦ اِنَّا
جَعَلْنَا مَا عَلَى الْاَرْضِ زِیْنَةً لَّهَا
لِنَبْلُوَهُمْ اَیُّهُمْ اَحْسَنُ عَمَلًا ۝٧ وَاِنَّا
لَجٰعِلُوْنَ مَا عَلَیْهَا صَعِیْدًا جُرُزًا ۝٨

"బహుశా నీ ప్రాణాలనే పోగొట్టుకునేలా ఉన్నావు" – సత్యసందేశ ప్రదాత తన సందేశ కార్యంలో చిత్తశుద్ధితో ఉన్నప్పుడు అతని మానసిక స్థితి ఎలా ఉంటుందో ఈ సూక్తి చెబుతోంది. ప్రజలు గనక సత్యసందేశాన్ని స్వీకరించకపోతే, ఆ దుఃఖావేదనతో సందేశ ప్రదాత కృంగిపోయి తన ప్రాణాలనే కోల్పోతాడేమో! అనేంత తారస్థాయికి చేరుకుంటుంది అతనిలోని శ్రేయోభిలాష !

ఒక సందేశం ఆధారాలు, నిదర్శనాల దృష్ట్యా తిరుగులేనిదిగా ఉంది, ఆ సందేశాన్ని అందజేసే వ్యక్తి పరోపకార భావంలో ఆఖరి హద్దుల వరకూ వెళ్ళిపోయాడు. ఆ సందేశాన్ని జనుల మధ్య ఎంతో ముఖ్యమైన చర్చనీయాంశంగా చేశాడు. అయినప్పటికీ జనులు దానిని అంగీకరించటం లేదంటే దానికి కారణం ఏమై ఉంటుంది? దీనికి ముఖ్యకారణం మోసపుచ్చే మనసే. ప్రస్తుత ప్రపంచం ఎంత ఆకర్షణీయమైనదంటే, మనిషి దాని అందాలను అధిగమించి పైకి రాలేకపోతాడు. అందుకే అతను ఆ సందేశం గొనిపోయే కానరాని లోకం వైపు దృష్టి సారించలేకపోతాడు.

అయితే ఈ ప్రాపంచిక మోసాలు తాత్కాలికమైనవి. అవి పరీక్షా గడువు ముగిసే వరకే. ఆ తరువాత ఈ భూమికి ఎలాంటి విలువా ఉండదు. అదొక ఎడారి ప్రదేశంలా అయిపోతుంది.

9. ఏమిటి, నీవు గుహవారిని, శిలా ఫలకం వారిని మా శక్తి సూచనలలో మహా వింత సూచనగా భావిస్తున్నావా? 10. ఆ నవయువకులు గుహలో తల దాచుకుని, 'మా ప్రభూ! మాకు నీ వద్ద నుండి కారుణ్యాన్ని ప్రసాదించు. మా వ్యవహారాన్ని చక్కబరచు' అని ప్రార్థించినపుడు, 11. మేము గుహలో ఏండ్ల తరబడి వారి కర్ణపుటాలపై జోకొట్టి నిద్రపుచ్చాము. 12. తరువాత మేము వారిని లేపాము – ఆ ఇరువర్గాలలో ఎవరు తాము గడిపిన గడువును సరిగ్గా లెక్కిస్తారో తెలుసుకుందామని.

أَمْ حَسِبْتَ أَنَّ أَصْحَابَ الْكَهْفِ
وَالرَّقِيمِ كَانُوا مِنْ آيَاتِنَا عَجَبًا ۝٩
إِذْ أَوَى الْفِتْيَةُ إِلَى الْكَهْفِ فَقَالُوا
رَبَّنَا آتِنَا مِنْ لَدُنْكَ رَحْمَةً وَهَيِّئْ لَنَا
مِنْ أَمْرِنَا رَشَدًا ۝١٠ فَضَرَبْنَا عَلَىٰ
آذَانِهِمْ فِي الْكَهْفِ سِنِينَ عَدَدًا ۝١١ ثُمَّ
بَعَثْنَاهُمْ لِنَعْلَمَ أَيُّ الْحِزْبَيْنِ أَحْصَىٰ
لِمَا لَبِثُوا أَمَدًا ۝١٢

---

సిసలయిన విశ్వాసుల జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనన్న దానికి గుహ వారి సంఘటన ఒక మచ్చుతునక. ఈ సంఘటన ద్వారా విదితమయ్యేదేమిటంటే విశ్వాసులు ఒక్కోసారి పరిస్థితుల తీవ్రత దృష్ట్యా 'గుహ'లో ఆశ్రయం పొందవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది. పైకి ఆ గుహ ఒక సమాధిలాంటిదే కావచ్చు. కాని అక్కడి నుండే ఓ జీవనధార పెల్లుబికింది. వ్యతిరేక శక్తులు వారి చరిత్రను అక్కడికక్కడే భూస్థాపితం చేయాలనుకున్నారు. కాని అక్కడి నుండే వారి చరిత్ర ఓ మేలిమలుపు తిరిగింది.

క్రైస్తవ చరిత్రలో నిద్రించిన ఆ ఏడుగురు (Seven Sleepers) ఈ గుహ వారే అయితే, ఈ గాథ ఎఫిసస్ (Ephesus) పట్టణానికి సంబంధించినది. అది ప్రాచీన కాలపు సుప్రసిద్ధ పట్టణం. అది టర్కీ పశ్చిమ తీర ప్రాంతంలో ఉండేది. దాని వైభవోపేతమయిన శిథిలాలు ఇప్పటికీ అక్కడ కానవస్తాయి. క్రీ.శ. 249–251 మధ్యకాలంలో ఆ ప్రాంతాన్ని రోమను రాజైన డేసియస్ (Desius) పరిపాలించేవాడు. అక్కడ విగ్రహారాధన జరిగేది. అక్కడి ప్రజలు చంద్రుణ్ణి దేవుడుగా నమ్మి, ఆరాధించేవారు. ఆ కాలంలో ఏసుక్రీస్తు ప్రథమ అనుయాయుల ద్వారా ఆ ప్రాంతంలో ఏకేశ్వరోపాసనా ధర్మం వ్యాపించసాగింది. అయితే విగ్రహారాధకుడైన రోమను రాజు ఏకేశ్వరోపాసనా ధర్మాన్ని సహించలేకపోయాడు. అతను క్రైస్తవ అనుయాయులను వేధించటం మొదలెట్టాడు. ఈ సంఘటనలో ప్రస్తావించబడిన ఎఫిసస్ నగర వాసులైన ఆ ఏడుగురు నవయువకులు ఉన్నత వంశానికి చెందినవారు. వారు క్రీ.శ. 250లో ఏకదైవారాధనా మతాన్ని స్వీకరించి, ఆ మతధర్మాన్ని ప్రచారం చేయసాగారు. ప్రభుత్వం వారిని నిర్బంధించటానికి ప్రయత్నించినపుడు, వారు ఆ పట్టణానికి సమీపంలో ఉన్న ఒక గుహలో ఆశ్రయం పొందారు.

'అస్హాబుర్రఖీమ్' (శిలాఫలకం వారు)అనేది వారికి గల మరో పేరు కావచ్చు. 'రఖీమ్' అంటే లిఖిత పూర్వకమైన ఫలకం అని అర్థం. ఉన్నత కుటుంబీకులైన ఈ ఏడుగురు నవయువకులు కనబడకుండా పోవటంతో రాజాజ్ఞపై వారి పేర్లు, స్థితిగతులు ఒక సీసపు పలకపై లిఖించి, రాజ బొక్కసంలో భద్రపరచటం జరిగిందని, ఈ కారణంగానే వారికి అస్హాబుర్రఖీమ్ (శిలాఫలకం వారు) అనే పేరు వచ్చిందని అనబడుతుంది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్, మూడవ భాగం: పేజి–73)

13. వారి అసలు గాథను మేము నీకు వినిపిస్తాము–కొందరు యువకులు వారు; తమ ప్రభువును విశ్వసించిన వారు. వారి మార్గదర్శకత్వాన్ని మేము వృద్ధిపరిచాము. 14. మేము వారి మనసులను కుదుటపరిచాము. వారు లేచి నిలబడినపుడు ఇలా ప్రకటించారు: 'భూమ్యాకాశాల ప్రభువే మా ప్రభువు. మేము ఆయన్ని తప్ప మరో ఆరాధ్య దైవాన్ని మొరపెట్టుకునేది లేదు. ఒకవేళ మేమలా చేస్తే ఎంతో అసమంజసమైన

نَحْنُ نَقُصُّ عَلَيْكَ نَبَاَهُمْ بِالْحَقِّ ۚ
اِنَّهُمْ فِتْيَةٌ اٰمَنُوْا بِرَبِّهِمْ وَ زِدْنٰهُمْ
هُدًى ﴿١٣﴾ وَّ رَبَطْنَا عَلٰى قُلُوْبِهِمْ اِذْ
قَامُوْا فَقَالُوْا رَبُّنَا رَبُّ السَّمٰوٰتِ وَ
الْاَرْضِ لَنْ نَّدْعُوَا۠ مِنْ دُوْنِهٖۤ اِلٰهًا
لَّقَدْ قُلْنَاۤ اِذًا شَطَطًا ﴿١٤﴾ هٰۤؤُلَآءِ قَوْمُنَا

اتَّخَذُوا مِن دُونِهِ آلِهَةً ۖ لَّوْلَا
يَأْتُونَ عَلَيْهِم بِسُلْطَانٍ بَيِّنٍ ۖ فَمَنْ
أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ﴿١٥﴾

మాటను పలికిన వారమవుతాము. 15. మన జాతి వారు ఆయనను కాదని వేరి తరులను ఆరాధ్య దైవాలుగా చేసు కున్నారు. అలాంటప్పుడు వారు స్పష్ట మయిన ప్రమాణాన్ని ఎందుకు తీసుకు రారు? అల్లాహ్‌పై అబద్ధాన్ని కల్పించే వానికంటే పరమ దుర్మార్గుడు ఎవ డుంటాడు?

---

"వారు స్పష్టమయిన ప్రమాణాన్ని ఎందుకు తీసుకురారు?" ఈ వాక్యాన్ని బట్టి అవగతమయ్యేదేమిటంటే, విశ్వసించిన మీదట ఆ నవ యువకులకు – జాతి ప్రముఖులకు మధ్య కొంతకాలంపాటు వాదోపవాదాలు జరిగాయి. ఆ వాదనల్లో షిర్క్‌ను అవలంబించే వారి తరఫున తగు ఆధారాలేమీ సమర్పించబడలేదు. అందువల్ల ఏకేశ్వరోపాసకులైన ఆ నవ యువకుల విశ్వాసం (ఈమాన్) ద్విగుణీకృతం అయింది. నిరాధారమైన ఒక విషయం కోసం ప్రమాణబద్ధమైన విషయాన్ని విడిచిపెట్టేది లేదని వారు గట్టిగా నిశ్చయించుకున్నారు.

తర్జన భర్జన తరువాత వారు గనక తమ పెద్దల పెద్దరికానికి పెద్ద పీట వేసి ఉంటే వారి 'విశ్వాసం' డోలాయమానంలో ఉండిపోయేది. కాని ఆ నవ యువకులు ఆధారాలు, నిదర్శనాల వైపునకే మొగ్గుచూపారు.

وَإِذِ اعْتَزَلْتُمُوهُمْ وَمَا يَعْبُدُونَ إِلَّا
اللَّهَ فَأْوُوا إِلَى الْكَهْفِ يَنشُرْ لَكُمْ رَبُّكُم
مِّن رَّحْمَتِهِ وَيُهَيِّئْ لَكُم مِّنْ أَمْرِكُم
مِّرْفَقًا ﴿١٦﴾

16. మీరు వారినుండీ, దైవాన్ని కాదని వారు పూజించే వాటి నుండీ ఎలాగూ తెగత్రెంపులు చేసుకున్నారు కాబట్టి, పదండి గుహలోఆశ్రయం పొందుదాం. మీ ప్రభువు మీపై తన కారుణ్యాన్ని విస్తరిల్లజేస్తాడు. మీ కార్యాచరణ కొరకు కావలసిన సౌకర్యాలను సమకూరు స్తాడు.'

---

దాసుడు సత్యం కొరకు సాటి మనుషులతో తెగత్రెంపులు చేసుకున్నప్పుడు అతనికి దైవంతో దృఢ సంబంధం ఏర్పడుతుంది. అతనికి తన ప్రభువు సామీప్యం లభిస్తుంది. వారిద్దరి మధ్య సంభాషణ మొదలవుతుంది. అతను తన ప్రభువుకు విన్నపాలు చేసుకుంటాడు. మొర పెట్టుకుంటాడు. ఆ మొరలకు సమాధానం కూడా పొందుతుంటాడు.

గుహ వారిలోని దృఢ విశ్వాసం, నిర్భయంగా వారు చేసిన ధర్మ ప్రచారం, సత్యం కోసం సర్వస్వాన్నీ త్యాగం చేయాలన్న వారి వజ్ర సంకల్పం – ఈ సుగుణాలే వారిని దైవానికి సన్నిహితం చేశాయి. ఈ కారణంగానే దేవుడు వారికి ఉన్నతస్థానం ప్రసాదించాడు. వారు పైకి ఏదో పోగొట్టుకుంటున్నట్లు కనిపించినప్పటికీ దానికన్నా విలువైన దానిని వారు పొందారు. ఈ 'ప్రాప్త' భావనే వారిని అసాధారణమైన త్యాగాలకు సమాయత్తం చేసింది. అందుకే వారు తమ ఇల్లూ వాకిలినీ, తమకు ప్రియాతి ప్రియమైన పట్టణాన్ని విడిచిపెట్టి గుహలో ఆశ్రయం పొందటానికి సిద్ధమయ్యారు. అయినప్పటికీ వారు తమ ప్రభువుపై ఆశ వదలుకోలేదు. తమ ప్రభువు తమకు సహాయం చేస్తాడని, తమ పరిస్థితులను చక్కబరుస్తాడని ఆశించారు.

ఇబ్నె జరీర్ గారు నకలు చేసిన అతా ఉవాచ ప్రకారం వారు మొత్తం ఏడు గురు అని, వారు గుహలో దైవారాధన చేసేవారని, విలపిస్తూ అల్లాహ్‌ను వేడుకునే వారని తెలుస్తోంది (తఫ్సీర్ ఇబ్నె కసీర్). ఎట్టకేలకు దేవుడు వారిని సుదీర్ఘమైన నిద్రకు లోను చేశాడు.

وَتَرَى الشَّمْسَ إِذَا طَلَعَت تَّزَاوَرُ عَن
كَهْفِهِمْ ذَاتَ الْيَمِينِ وَإِذَا غَرَبَت
تَّقْرِضُهُمْ ذَاتَ الشِّمَالِ وَهُمْ فِي فَجْوَةٍ
مِّنْهُ ۚ ذَٰلِكَ مِنْ آيَاتِ اللَّهِ ۗ مَن يَهْدِ
اللَّهُ فَهُوَ الْمُهْتَدِ ۖ وَمَن يُضْلِلْ فَلَن
تَجِدَ لَهُ وَلِيًّا مُّرْشِدًا ﴿١٧﴾

17. సూర్యుడు ఉదయించినపుడు వారి గుహకు కుడి ప్రక్క నుండి పైకెక్కుతున్నట్లు, అస్తమించేటప్పుడు వారి ఎడమ ప్రక్కనుండి తప్పించుకు పోతున్నట్లు నీవు చూస్తావు. వారు మాత్రం గుహలోని విశాల స్థలంలో (నిద్రిస్తూ) ఉన్నారు. ఇది దైవ సూచనలలోనిది. దేవుడు మార్గదర్శకత్వం వహించిన వారికి మాత్రమే సన్మార్గం లభిస్తుంది. ఆయన మార్గభ్రష్టతకు లోనుచేసిన వానికి దారి చూపే ఏ సహాయకుణ్ణీ నీవు పొందలేవు.

---

సందేశ ప్రచారం జరుగుతున్న కాలంలోనే ఈ నవ యువకులకు – వారి జాతి జనులకు మధ్య సంఘర్షణ మొదలై ఉంటుంది. అందువల్లనే బహుశా ఆ యువకులు – రానున్న ప్రమాదాన్ని పసిగట్టి ముందుగానే ఒక పర్వత గుహను తమ కోసం ఎంపిక చేసుకున్నారు. ఆ గుహ ఎంత విశాలమైనదంటే ఏడు మంది అందులో సులభంగా ఉండగలరు. బహుశా అది ఉత్తరం వైపు ఉంది. అందువల్లనే ఉదయంగానీ, సాయంత్రం గానీ సూర్య కిరణాలు గుహలోని వారిపై పడేవి కావు. అటు వైపు నుండి రాకపోకలు సాగించే వారికి కూడా ఆ గుహలో మనుషులున్నారన్న ఆలోచన వచ్చేది కాదు.

మనిషి సత్యం విషయంలో స్వలాభాలకు తల ఒగ్గకుండా, గడ్డు కాలంలో సయితం సహన స్థయిర్యాలతో, కృతజ్ఞతాభావంతో దేవుని వైపునకు మరలితే, దేవుడు అతనికి అనూహ్యంగా తోడ్పడతాడు. తద్వారా అతని విశ్వాసం (ఈమాన్) పదిలంగా ఉంటుంది. అతని సందేశ ప్రచార కార్యక్రమం కూడా నిర్విఘ్నంగా సాగుతుంటుంది. ఈ రకమయిన సహాయమే గుహ వారికి అందింది.

మరో విషయం ఏమిటంటే, దేవుడు వారిని తన కార్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకున్నాడు. వారు ఆధ్యాత్మికంగా తమ ఉన్నత స్థాయిని నిరూపించుకున్నారు. అందుకే దేవుడు ఆ యువకుల ద్వారా మరణానంతర జీవితానికి సంబంధించిన ఒక నిదర్శనాన్ని ఈ లోకానికి చూపాలనుకున్నాడు – గుహవారు సుదీర్ఘకాలం నిద్రించి మళ్లీ మేల్కొనటంలో దాగి ఉన్న మర్మం యిదే.

وَتَحْسَبُهُمْ أَيْقَاظًا وَهُمْ رُقُودٌ ۖ وَ
نُقَلِّبُهُمْ ذَاتَ الْيَمِينِ وَذَاتَ الشِّمَالِ ۖ
وَكَلْبُهُم بَاسِطٌ ذِرَاعَيْهِ بِالْوَصِيدِ ۚ
لَوِ اطَّلَعْتَ عَلَيْهِمْ لَوَلَّيْتَ مِنْهُمْ فِرَارًا
وَلَمُلِئْتَ مِنْهُمْ رُعْبًا ﴿١٨﴾

18. నీవు వారిని చూస్తే, వారు మేల్కొని ఉన్నారని భావిస్తావు. నిజానికి వారు నిద్రలోనే ఉన్నారు. మేము వారిని కుడి ప్రక్కకు, ఎడమ ప్రక్కకు తిరిగి పడుకునేలా చేశాము. వారి కుక్క గుహ ముఖద్వారం వద్ద ముందు కాళ్ళు చాపి కూర్చుని ఉండేది. ఒకవేళ నీవు వారిని తొంగి చూసినట్లయితే, వెనుతిరిగి పారి పోయేందుకు సిద్ధమయ్యేవాడివి. వారిపట్ల నీలో భయోత్పాతం ఏర్పడేది.

---

దేవుడు 'గుహ వారిని' నిద్ర పుచ్చటమేగాకుండా, వారి రక్షణ కోసం వివిధ రకాల ఏర్పాట్లు కూడా చేశాడు. ఉదాహరణకు : వారు నిద్రావస్థలో అటూ ఇటూ (ప్రక్కకు) తిరిగేవారు. ఎందుకంటే – హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) మాటల్లోనే చెప్పాలంటే– ఈ విధమయిన ఏర్పాటు జరిగి ఉండకపోతే భూమి వారి శరీరాలను తినివేసేది. ఆ గుహ ముఖద్వారం వద్ద ఒక కుక్క కాళ్ళు ముందుకు చాపి కూర్చుని ఉండేది. బహుశా ఆ గుహలో మనుషులు గానీ, జంతువులుగానీ జొరబడకుండా ఉండేందుకు జరిగిన అద్భుతమైన ఏర్పాటు అది ! దానికితోడు దేవుడు ఆ గుహ వద్ద అత్యంత గంభీరమయిన వాతావరణాన్ని సృష్టించాడు. లోపల ఏముందోనన్న ఉత్సుకతతో ఎవరయినా తొంగిచూడబోతే, భీతిల్లి అక్కడి నుండి పారిపోవలసిందే మరి !

وَكَذَٰلِكَ بَعَثْنَاهُمْ لِيَتَسَاءَلُوا بَيْنَهُمْ ۚ
قَالَ قَائِلٌ مِّنْهُمْ كَمْ لَبِثْتُمْ ۖ قَالُوا
لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ ۚ قَالُوا
رَبُّكُمْ أَعْلَمُ بِمَا لَبِثْتُمْ فَابْعَثُوا أَحَدَكُم
بِوَرِقِكُمْ هَٰذِهِ إِلَى الْمَدِينَةِ فَلْيَنظُرْ
أَيُّهَا أَزْكَىٰ طَعَامًا فَلْيَأْتِكُم بِرِزْقٍ مِّنْهُ
وَلْيَتَلَطَّفْ وَلَا يُشْعِرَنَّ بِكُمْ أَحَدًا ﴿١٩﴾
إِنَّهُمْ إِن يَظْهَرُوا عَلَيْكُمْ يَرْجُمُوكُمْ أَوْ
يُعِيدُوكُمْ فِي مِلَّتِهِمْ وَلَن تُفْلِحُوا إِذًا
أَبَدًا ﴿٢٠﴾

19. అదేవిధంగా వేము వారిని మేల్కొలిపాము – వారు పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకోవాలని. వారిలో అడిగేవాడొకడు, 'మీరు ఎంతసేపు ఇక్కడ ఉండి ఉంటారు?' అని అడిగాడు. 'మనం మహా అంటే ఒక రోజో లేదా ఒక రోజుకన్నా తక్కువ సమయమో విడిదిచేసి ఉంటాం' అని వారు చెప్పారు. తరువాత వాళ్లే ఇలా చెప్పుకున్నారు : 'మీరిక్కడ ఎంతసేపు ఉన్నారన్న విషయం దైవానికే బాగా తెలుసు. అది సరేగాని, మనలో ఎవరినయినా ఈ వెండి నాణెం ఇచ్చి పట్టణానికి పంపించండి. అతను వెళ్ళి, పరిశుభ్రమయిన (పరిశుద్ధ మయిన) భోజనం ఎక్కడ దొరుకుతుందో చూసి, అందులో నుండి మీ కోసం భోజనం కొనుక్కువస్తాడు. అతను చాక చక్యంగా వ్యవహరించాలి. మీరిక్కడ ఉన్న సంగతి ఎవరికీ తెలియనివ్వ కూడదు. 20. ఒకవేళ వాళ్ళకు మీ ఆచూకీ తెలిసిందంటే, మిమ్మల్ని రాళ్ళతో కొట్టి చంపేస్తారు లేదా మిమ్మల్ని తమ జీవన ప్రవాహంలో కలుపుకుంటారు. అదే గనక జరిగిందంటే మీరెన్నటికీ కృతా ర్థులు కాలేరు.

---

గుహ వారికి మెలకువ వచ్చాక – తాము అక్కడ ఎంత సేపు నిద్రపోయి ఉంటామన్న ఆలోచన కలిగింది. ఈ ఆలోచన రావటం సహజం. కాని దైవాదేశాన్ని అనుసరించి కాలం వారి కొరకు స్తంభించింది. అందుకే ఇతరుల పాలిట శతాబ్దాల తరబడి సాగిన కాలం గుహ వారి కోసం ఒక దినంలా తోచింది.

నిద్ర నుండి మేల్కొన్న తర్వాత వారికి ఆకలేసింది. వారి దగ్గర కొన్ని వెండి

నాణాలున్నాయి. వారు తమలోని ఒక వ్యక్తికి ఒక నాణం ఇచ్చి పట్టణానికి పంపారు. పట్టణంలో క్రైస్తవులు నివసించే వాడల్లో హలాల్ భోజనం లభిస్తుందని బహుశా వారు ఆశించి ఉంటారు. అందుకే హలాల్ భోజనం ఎక్కడ దొరుకుతుందో వెతకమని ఆ వ్యక్తిని పురమాయించారు. చాకచక్యంగా వ్యవహరించమని కూడా వారు తాకీదు చేశారు. ఎందుకంటే, నగరవాసులకు తమ ఆచూకీ తెలిస్తే వారు మళ్ళీ తమను విగ్రహారాధకులుగా మార్చేందుకు యత్నిస్తారు. ఒక వేళ తాము వారి మాట వినకపోతే తమను హింసిస్తారు. గతంలో తమకు ఎదురయిన చేదు అనుభవమే యిది.

وَكَذٰلِكَ اَعۡثَرۡنَا عَلَيۡهِمۡ لِيَعۡلَمُوۡۤا اَنَّ
وَعۡدَ اللّٰهِ حَقٌّ وَّاَنَّ السَّاعَةَ لَا رَيۡبَ
فِيۡهَا ۚ اِذۡ يَتَنَازَعُوۡنَ بَيۡنَهُمۡ اَمۡرَهُمۡ
فَقَالُوا ابۡنُوۡا عَلَيۡهِمۡ بُنۡيَانًا ؕ رَبُّهُمۡ اَعۡلَمُ
بِهِمۡ ؕ قَالَ الَّذِيۡنَ غَلَبُوۡا عَلٰۤى اَمۡرِهِمۡ
لَنَتَّخِذَنَّ عَلَيۡهِمۡ مَّسۡجِدًا ﴿۲۱﴾

21. ఈ విధంగా దైవ వాగ్దానం సత్యమని, ప్రళయ ఘడియ విషయంలో సందేహానికి తావేలేదని జనులు తెలుసుకోవాలని, మేము వారి గురించి ఆ ప్రజలకు తెలియపరిచాము. అప్పుడు జనులు వారి గురించి పరస్పరం ఘర్షణ పడ్డారు. 'వారి గుహపై ఓ కట్టడం నిర్మించండి' అని కొందరు సూచించారు. వారి గురించి వారి ప్రభువుకు బాగా తెలుసు. వారి వ్యవహారంలో పై చేయిగా ఉన్నవారు 'మేము వారి గుహపై ఒక ఆరాధనాలయం నిర్మిస్తాము' అన్నారు.

---

మానవుడు మహా అయితే నూరేళ్ళు లేక అంతకన్నా కొంచెం తక్కువో ఎక్కువో బ్రతికి చనిపోతాడు. అతను శాశ్వతంగా అంతమయ్యాడని అనిపిస్తుంది. కాని వాస్తవానికి అతను మరణించాక కూడా మిగిలి ఉంటాడు. అతనొక నవలోకంలో లేపబడతాడు. అక్కడ అతనికి శాశ్వతమైన సుఖమో లేక యాతనో ఉంటుంది.

ఇది మనిషికి సంబంధించిన అత్యంత జటిలమయిన వ్యవహారం. దీని గురించి జనుల మధ్య సర్వదా చర్చ జరుగుతుంటుంది. దీని ప్రాముఖ్యత దృష్ట్యానే దేవుడు బౌద్ధికమయిన నిదర్శనంతోపాటు క్రియాత్మకమయిన నిదర్శనం కూడా చూపించి 'మరణానంతర జీవితం' గురించి సందేహానికి ఆస్కారం లేకుండా చేశాడు. వివిధ కాలాల్లో ఇలాంటి నిదర్శనాలు వివిధ రూపాల్లో చూపించబడుతూ వచ్చాయి. క్రీ.శ. 5వ శతాబ్దిలో గుహ వారు 'మరణం' తరువాత మళ్ళీ గుహ నుండి వెలికి

రావటం కూడా అసాధారణమయిన సంఘటనల్లో ఒకటి. నేటి ఆధునిక యుగంలో మెటా సైన్స్ (Meta Science) పరిశోధనలు కూడా బహుశా ఈ కోవకు చెందినవే!

గుహ వారు రెండు వందల సంవత్సరాల (లేక అంతకన్నా ఎక్కువ కాలం) తరువాత గుహ నుండి బయటికి వచ్చినప్పుడు, వారి నగర పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వారు ఎఫిసస్ నగరాన్ని వదలి గుహలోకి వెళ్ళే నాటికి అక్కడ నలువైపులా విగ్రహారాధన జరిగేది. ఆ కాలంలో విగ్రహారాధకుడైన డేసియస్ ఆ ప్రాంతాన్ని ఏలేవాడు. ఈ లోగా క్రైస్తవ మత ప్రచారకుల కృషివల్ల రోము చక్రవర్తి కాన్‌స్టాంట్ (272-337) క్రైస్తవ మతం స్వీకరించాడు. ఆ తరువాత రోము సామ్రాజ్యమంతటా క్రైస్తవ మతం వేగంగా వ్యాపించింది. గుహ వారు మళ్ళీ తమ నగరంలో ప్రవేశించే నాటికి ఆ నగరంలో క్రైస్తవ మతం ప్రాబల్యం వహించి ఉంది.

ఈ ఏడుగురు నవ యువకులు గుహ నుండి బయటికి వచ్చినప్పుడు ప్రజలు ఆశ్చర్యపోయారు. వారు వీరేనా కాదా అని నిర్ధారించుకునేందుకు రాజ బొక్కసంలో భద్రపరచబడిన మూడు శతాబ్దాల క్రితం నాటి శిలాఫలకంపై ఉన్న పేర్లను, వారి సంక్షిప్త పరిచయాన్ని చదివారు. అది నిజమని నిర్ధారణ అయింది. విగ్రహారాధనా వాతావరణం నుండి తమ విశ్వాసాన్ని కాపాడుకోవటానికి నగరం నుండి ప్రస్థానం చేసిన ఆ నవ యువకుల పట్ల ప్రజల హృదయాల్లో గౌరవాదరణలు పెంపొందాయి. రోమను చక్రవర్తి (థియోడోసేస్) స్వయంగా ఆ యువకులను కలుసుకుని, వారి ఆశీర్వాదం పొందేందుకు వారి వద్దకు నడచివచ్చాడు. ఆ యువకులు చనిపోయి నప్పుడు, వారి స్మారకార్థం ఆ గుహపై ఒక ప్రార్థనాలయం నిర్మించబడింది.

22. 'వారు ముగ్గురు, నాల్గవది వారి కుక్క' అని కొందరంటారు. 'వారు అయిదుగురు, ఆరవది వారి కుక్క' అని మరి కొందరంటారు. వారివన్నీ నిరాధార ప్రేలాపనలే. 'వారు ఏడుగురు. ఎనిమిద వది వారి కుక్క' అని కొందరంటారు. వారికి చెప్పు: 'వారెంతమంది అన్నది నా ప్రభువుకు మాత్రమే బాగా తెలుసు. కొద్ది మందికి మాత్రమే వారి గురించి తెలుసు.' కనుక నీవు స్థూలంగా తప్ప ఆ

سَيَقُوْلُوْنَ ثَلٰثَةٌ رَّابِعُهُمْ كَلْبُهُمْ ۚ وَ
يَقُوْلُوْنَ خَمْسَةٌ سَادِسُهُمْ كَلْبُهُمْ رَجْمًا
بِالْغَيْبِ ۚ وَ يَقُوْلُوْنَ سَبْعَةٌ وَّ ثَامِنُهُمْ
كَلْبُهُمْ ۭ قُلْ رَّبِّيْٓ اَعْلَمُ بِعِدَّتِهِمْ مَّا
يَعْلَمُهُمْ اِلَّا قَلِيْلٌ ۣ فَلَا تُمَارِ فِيْهِمْ اِلَّا
مِرَآءً ظَاهِرًا ۠ وَّ لَا تَسْتَفْتِ فِيْهِمْ مِّنْهُمْ

విషయంలో (లోతుగా) వాదించకు. గుహ వారి గురించి అసలు వీళ్ళను విచారించకు.

أَحَدًا ﴿٢٢﴾ ع

---

గుహ వారి గురించి కొందరు అనవసరమైన వాదోపవాదాలకు దిగుతారు. వారు ముగ్గురు, నాల్గవది వారి కుక్క అని కొందరంటే, వారు ఐదుగురు ఆరవది వారి కుక్క అని మరి కొందరంటారు. లేదు, వారు ఏడుగురు, ఎనిమిదవది వారి కుక్క అని ఇంకొందరు చెబుతారు.

ఇవన్నీ ఊహాగానాలు, అనారోగ్య లక్షణాలు. ధార్మికత సజీవంగా ఉన్నప్పుడు చూడవలసింది అసలు విషయాన్నే గాని, అనుబంధ విషయాలను కాదు. కాని ఏదేని జాతి పతనావస్థకు లోనైనపుడు అసలు విషయం మరుగునపడిపోయి, ద్వితీయ శ్రేణి అంశాలు తెరమీదికి వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో సిసలయిన ధర్మావలంబీకులు అనవసర తర్జనభర్జనల్లో కాలయాపన చేయకుండా, క్లుప్తంగా సమాధానం ఇచ్చి ఊరుకోవాలి.

23. ఏ పని విషయంలోనయినా 'ఇది రేపు చేస్తాను' అని అనకు. 24. 'దైవచిత్త మయితే చేస్తాను' (అని అను). నీవు మరచిపోయినప్పుడల్లా నీ ప్రభువును స్మరించుకో. 'నా ప్రభువు నాకు మేలుకు సంబంధించి ఇంతకన్నా దగ్గరి మార్గం చూపుతాడని ఆశిస్తున్నాను' అని చెప్పు.

وَلَا تَقُولَنَّ لِشَاْىءٍ إِنِّي فَاعِلٌ ذَٰلِكَ غَدًا ﴿٢٣﴾ إِلَّا أَن يَشَاءَ اللَّهُ ۚ وَاذْكُر رَّبَّكَ إِذَا نَسِيتَ وَقُلْ عَسَىٰ أَن يَهْدِيَنِ رَبِّي لِأَقْرَبَ مِنْ هَٰذَا رَشَدًا ﴿٢٤﴾

---

ఖురైషులు నజర్ బిన్ హారిస్‌ను, ఉఖ్బా బిన్ ముఅయ్‌త్‌ను మదీనా పంపి, ముహమ్మద్ (సఅసం) గురించి అక్కడి యూదులను సంప్రదించమని కోరారు. వారిద్దరూ మదీనా నగరానికి వెళ్ళి, ప్రవక్తగా ప్రకటించుకున్న ముహమ్మద్ (స) గురించి మీరేమంటారు? అని అడిగారు. దానికి వారిలా అన్నారు: మీరతనికి మూడు విషయాల గురించి నిలదీసి అడగండి. అతను గనక ఈ మూడింటి గురించి సరిగ్గా సమాధానమిస్తే అతను ప్రవక్త అని నమ్మవచ్చు. లేకుంటే అతను చెప్పేది వట్టి మాటలని అనుకోండి. వాటిలో ఒక ప్రశ్న గుహ వారి గురించి, రెండవది జుల్ ఖర్‌నైన్ గురించి, మూడవది ఆత్మ గురించి.

ముద్రణా యుగానికి పూర్వం అస్‌హాబె కహ్ఫ్ (గుహ వారి) గురించి లోకానికేమీ తెలీదు. ఈ యదార్ధగాథ సిరియానీ లేఖనాలలో మాత్రమే నమోదై

ఉండేది. దాని గురించి ఎన్నదగ్గ కొందరు విద్వాంసులకు మాత్రమే తెలుసు. మహా ప్రవక్త (సఅసం)ను దీని గురించి ప్రశ్నించినపుడు, నేను దీని గురించి రేపు చెబుతాను అన్నారు. బహుశా రేపటి వరకు జిబ్రీల్ వస్తే అడిగి తెలుసుకోవచ్చని భావించి, అలా చెప్పారాయన (స). కాని జిబ్రీల్ 15 రోజుల వరకూ రాలేదు. 15 రోజుల తరువాత అల్ కహ్ఫ్ సూరా అవతరించింది.

వహీ (దివ్యవాణి) అవతరణలో ఆలస్యం అయ్యేసరికి మక్కాలోని ఇస్లాం వ్యతిరేకులకు విమర్శనాస్త్రాలు సంధించే అవకాశం దొరికింది. వారు ప్రవక్త (స) గురించి ప్రజల్లో రకరకాల సందేహాలను నూరిపోశారు. ఒక చిన్న విషయాన్ని సాకుగా తీసుకుని మీరు సత్యాన్ని సందేహాస్పదం చేయటానికి ప్రయత్నించటం గర్హనీయం అని అల్లాహ్ చెబుతున్నాడు. ఈ సత్యాన్ని ధ్రువపరిచే ఎన్నో ఆధారాలు, నిదర్శనాలు సమకూరనున్నాయని కూడా సెలవీయటం జరిగింది.

(ان الله سیؤتیه من الحجج علی صحة نبوته ما هو ادلّ من قصة اصحاب الکهف، التفسیر المظهری جلد ۶، صفحه ۲۷)

ఈ విషయం నేడొక తిరుగులేని సత్యంగా నిలిచింది. ఈనాడు ఇస్లాం ప్రవక్త (సఅసం) దైవదౌత్యానికి సంబంధించిన ఆధారాలు, నిదర్శనాలు కోకొల్లలు. ఆయన దైవదౌత్యాన్ని ఈనాడు ఎవరూ నిరాకరించేందుకు సాహసించరు.

وَلَبِثُوا فِي كَهْفِهِمْ ثَلٰثَ مِائَةٍ سِنِيْنَ وَ
ازْدَادُوْا تِسْعًا ﴿٢٥﴾ قُلِ اللّٰهُ اَعْلَمُ بِمَا
لَبِثُوْا ۚ لَهٗ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ
اَبْصِرْ بِهٖ وَاَسْمِعْ ۗ مَا لَهُمْ مِّنْ دُوْنِهٖ مِنْ
وَّلِيٍّ ۫ وَّلَا يُشْرِكُ فِيْ حُكْمِهٖۤ اَحَدًا ﴿٢٦﴾

25. వారు ఆ గుహలో మూడు వందల సంవత్సరాలు గడిపారు. (కొంతమంది లెక్క ప్రకారం) మరో తొమ్మిదేళ్ళు ఎక్కువయ్యాయి. 26. వారితో అను : వారు గడిపిన కాలం ఖచ్చితంగా ఎంత అన్నది దైవానికే తెలుసు. భూమ్యాకాశాలలో ఉన్న అగోచర విషయాలన్నీ ఆయన జ్ఞానపరిధిలో ఉన్నాయి. ఎంత చక్కని వాడు ఆ చూసేవాడు! ఆ వినేవాడు! దేవుడు తప్ప వారి సహాయకుడెవడూ లేడు. ఆయన తన విచక్షణాధికారంలో ఎవరినీ భాగస్వామిగా చేర్చుకోడు.

---

ఖతాదా, ముత్‌రిఫ్ బిన్ అబ్దుల్లాహ్ వ్యాఖ్యానం ప్రకారం 300 సంవత్సరాలు లేక 309 సంవత్సరాలు అనేది ప్రజలు వేసుకున్న లెక్కేగాని ఇది దైవప్రోక్తం కాదు. అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ పఠనం ద్వారా కూడా ఈ విషయానికే సమర్ధన లభిస్తోంది.

ఆ కాలపు గ్రంథవహులు ప్రమాణబద్ధంకాని గాథల ఆధారంగా గుహవారు సూర్యమానం ప్రకారం అక్కడ 300 ఏండ్లు విడిది చేశారని, చంద్రమానం ప్రకారమైతే 309 ఏండ్లు అవుతాయని లెక్క వేశారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్:మూడవ భాగం–పేజి 79)

ఖుర్ఆన్ యిక్కడ జనుల లెక్కను మాత్రమే ఉటంకించింది. దాంతో పాటు, వారితో ఇలా అను: **"వారు గడిపిన కాలం ఖచ్చితంగా ఎంత అన్నది దైవానికే తెలుసు."** قل الله اعلم بما لبثوا అని చెప్పి ప్రజల అంచనాలను నిరాధారంగా ఖరారు చేసింది.

ఆధునిక యుగపు పరిశోధకులు, సోలార్ క్యాలెండర్ ప్రకారం ఈ గడువు 196 సంవత్సరాలని కనుగొన్నారు. ఖుర్ఆన్ ముమ్మాటికీ దైవగ్రంథం అనటానికి ఈ పరిశోధన కూడా ఒక నిదర్శనమే. ఖుర్ఆన్ గనక మానవ విరచితం అయివుంటే ఖచ్చితంగా ఆనాటి జనుల లెక్కను (300 లేదా 309) పరిగణనలోకి తీసుకుని ఉండేది. తరువాతి కాలపు పరిశోధనతో అది వ్యాఘాతం చెందేది. కాని అలా జరగలేదు.

27. (ప్రవక్తా!) నీ ప్రభువు గ్రంథంలో నుండి నీపై 'వహీ'గా పంపబడే దానిని నీవు వారికి వినిపించు. దైవ వచనాలను మార్చటం ఎవరి తరం కాదు. ఆయన తప్ప మరే ఆశ్రయాన్నీ నీవు పొందలేవు.

28. ఉదయం, సాయంత్రం తమ ప్రభువును ప్రార్థిస్తూ, ఆయన ప్రసన్నతను అభిలషిస్తున్న వారి సహచర్యంతోనే నీ మనసును కుదుటపరచుకో. ప్రాపంచిక జీవితపు తళుకుబెళుకుల కోసం, నీ దృష్టిని వారి నుండి మరల్చుకోకు. ఎవడి హృదయాన్ని మేము మా స్మరణపట్ల పరధ్యానానికి లోనుచేశామో వాడి అడుగులకు మడుగులొత్తకు. వాడు తన మనోవాంఛల వెనుక పరుగెడుతున్నాడు. వాడి వ్యవహారం హద్దు మీరి పోయింది.

وَ اتْلُ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنْ كِتَابِ
رَبِّكَ ۚ لَا مُبَدِّلَ لِكَلِمٰتِهٖ ۚ وَلَنْ تَجِدَ
مِنْ دُوْنِهٖ مُلْتَحَدًا ﴿٢٧﴾ وَاصْبِرْ نَفْسَكَ
مَعَ الَّذِيْنَ يَدْعُوْنَ رَبَّهُمْ بِالْغَدٰوةِ وَ
الْعَشِيِّ يُرِيْدُوْنَ وَجْهَهٗ وَ لَا تَعْدُ
عَيْنٰكَ عَنْهُمْ ۚ تُرِيْدُ زِيْنَةَ الْحَيٰوةِ
الدُّنْيَا ۚ وَلَا تُطِعْ مَنْ اَغْفَلْنَا قَلْبَهٗ عَنْ
ذِكْرِنَا وَ اتَّبَعَ هَوٰىهُ وَكَانَ اَمْرُهٗ
فُرُطًا ﴿٢٨﴾

మక్కాలో ముహమ్మద్ (సఅసం) దైవదౌత్యాన్ని సత్యమని నమ్మి, స్వచ్ఛమయిన (ఇస్లాం) ధర్మాన్ని అవలంబించిన శుభాత్మల నేపథ్యంలో ఈ సూక్తులు అవతరించాయి. ఇది సాధారణ విషయం కాదు. స్వలాభాలతో ముడిపడి ఉన్న వ్యవస్థను వీడి సత్య ప్రధానమయిన వ్యవస్థ వైపునకు మరలే చర్య యిది ! వీరు నూతన (సత్య) ధర్మాన్ని స్వీకరించటంతోనే తరతరాలుగా వ్రేళ్లూనుకుని ఉన్న వ్యవస్థతో తెగత్రెంపులు చేసుకున్నట్టయింది. కాగా; మరో వర్గం వారు వ్యవస్థీకృతం అయి ఉన్న పాత మత ధర్మాన్నే అంటిపెట్టుకుని ఉన్నారు. మొదటి వర్గం వారివద్ద కేవలం దైవ సంబంధమైన విషయాలే ఉన్నాయి. వాటి ప్రాముఖ్యం పరలోకంలో తేటతెల్లమవుతుంది. రెండవ వర్గం వారు ప్రాపంచిక వస్తువులకు యజమానులై వర్ధిల్లుతున్నారు. వాటి విలువ ప్రాపంచిక అంగళ్ళలో ఉంటుంది. బాహ్యంలో కానవచ్చే ఈ ప్రాపంచిక వ్యత్యాసానికి సత్యసందేశహరుడు ప్రభావితం కారాదు. ప్రభావితం అయినట్లయితే అతని దృష్టిలో ఇస్లాం ధర్మానికి గల ప్రాముఖ్యత సన్నగిల్లుతుంది. సత్యసందేశహరుడు గనక అలాంటి అలసత్వానికి లోనయితే దైవ సహాయానికి నోచుకోకుండా పోయే ప్రమాదం ఉంది. అతను దేవుని జగతిలో ఏకాకి అయి పోతాడు. అతనికి నీడనిచ్చే వృక్షం ఉండదు. అతని దాహం తీర్చేవారుండరు. ఇబ్నె జరీర్ ఈ సూక్తికి వ్యాఖ్యానంగా ఇలా వ్రాశారు : అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు – ఓ ముహమ్మద్ (స) ! నీవుగనక జనులకు ఖుర్ఆన్‌ను వినిపించకపోతే, దైవానికి ప్రతిగా నీకు ఏ ఆశ్రయం లభించదు.

(یقول ان انت یا محمد لم تتل ما اوحی الیک من کتاب ربک فانه لا ملجأ لک من الله کما قال تعالی: یا ایها الرسول بلغ ما انزل الیک من ربک وان لم تعفل فما بلغت رسالته والله یعصمک من الناس)

29. ఇలా చెప్పు : 'ఇది మీ ప్రభువు నుండి (వచ్చిన) సత్యం. కనుక ఇష్టమున్న వారు దీనిని విశ్వసించవచ్చు. ఇష్టంలేని వారు నిరాకరించవచ్చు. మేము దుర్మార్గుల కోసం అగ్నిని సిద్ధం చేసి ఉంచాము. దాని కీలలు వారిని ముట్ట డిస్తాయి. వారు నీళ్ళ కోసం అభ్యర్థించి నపుడు, నూనె మడ్డిలా ఉండే నీటితో వారి కోరిక తీర్చబడుతుంది. అది వారి ముఖాలను మాడ్చివేస్తుంది. ఎంత చెడ్డ నీరు అది! ఎంత దుర్భరమయిన విశ్రాంతి స్థలమది!!

وَقُلِ الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنْ شَآءَ
فَلْيُؤْمِنْ وَّمَنْ شَآءَ فَلْيَكْفُرْ ۙ اِنَّآ
اَعْتَدْنَا لِلظّٰلِمِيْنَ نَارًا ۙ اَحَاطَ بِهِمْ
سُرَادِقُهَا ۗ وَاِنْ يَّسْتَغِيْثُوْا يُغَاثُوْا
بِمَآءٍ كَالْمُهْلِ يَشْوِى الْوُجُوْهَ ۗ بِئْسَ
الشَّرَابُ ۗ وَسَآءَتْ مُرْتَفَقًا ﴿٢٩﴾

దేవుని తరఫున వచ్చే సత్యం ఆఖరి హద్దు వరకూ తిరుగులేని నిజం అయి ఉంటుంది. కాబట్టి ప్రజల కోరికననుసరించి అందులో ఎలాంటి సవరణలకు, వినాయింపులకు తావుండదు. దైవికమయిన సత్యంలో సవరణ చేయటమంటే దాని ప్రామాణికతను మార్చివేయటమే.

తమ పెడసరిపోకడల కోసం దైవధర్మంలో మార్పులు చేయగోరేవారు అపమార్గానికి లోను అవుతున్నారని భావం. ఇది వారి తల బిరుసుతనాన్ని మరింత అధికం చేస్తుంది. ఇలాంటి వారు అత్యంత కఠినమయిన శిక్ష కొరకు వేచి ఉండాలి.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
إِنَّا لَا نُضِيعُ أَجْرَ مَنْ أَحْسَنَ عَمَلًا ﴿٣٠﴾
أُولَٰئِكَ لَهُمْ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِن
تَحْتِهِمُ الْأَنْهَارُ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ
مِن ذَهَبٍ وَيَلْبَسُونَ ثِيَابًا خُضْرًا مِّن
سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُّتَّكِئِينَ فِيهَا عَلَى
الْأَرَائِكِ ۚ نِعْمَ الثَّوَابُ ۚ وَحَسُنَتْ
مُرْتَفَقًا ﴿٣١﴾

30. నిశ్చయంగా ఎవరు విశ్వసించి, సదాచరణ చేశారో అలాంటి సదాచారుల ప్రతిఫలాన్ని మేము వృధా కానివ్వము, 31. అలాంటి వారికి కలకాలం ఉండే స్వర్గవనాలుంటాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారికి స్వర్ణ కంకణాలు తొడిగించబడతాయి. అక్కడ వారు లావణ్యమైన పట్టువస్త్రాలు, దళసరిగా ఉండే సుతిమెత్తని ఆకుపచ్చని పట్టువస్త్రాలు ధరించి ఉంటారు. ఎత్తయిన ఆసనాల మీద దిండ్లకు ఆనుకుని దర్జాగా ఆసీనులై ఉంటారు. ఎంత చక్కని ప్రతిఫలం! ఎంత చక్కని విశ్రాంతి స్థలమది!

---

అహంకారానికి, స్వార్థానికి దూరంగా ఉండేవారు దేవుని తరఫున ప్రస్ఫుటమైన సత్యాన్ని చాలా తొందరగా గ్రహిస్తారు. ఆ సత్యం తమలాంటి ఓ మానవ మాత్రుని నోట వెలువడినా సరే దానిని పసిగట్టడంలో ఏమాత్రం తటపటాయించరు.

వారు సత్యం ముందు బేషరతుగా లొంగిపోతారు. వారు సత్యాన్ని తమకు అనుకూలంగా మలచుకునే బదులు తమ జీవితాన్ని సత్యానికి అనుగుణంగా మలచుకుంటారు. ఈ విధంగా సత్యప్రేమికులుగా నిరూపించుకున్న వారే దేవునికి ప్రియతములైన దాసులు. వారు పరలోకంలో రాజరికపు పురస్కారాలతో సత్కరించబడతారు.

32. (ప్రవక్తా!) వారి ముందు ఒక ఉపమానం సమర్పించు. ఇద్దరు వ్యక్తులుండేవారు. వారిలో ఒకరికి మేము రెండు ద్రాక్ష తోటలు ప్రసాదించాము. వాటి చుట్టూ ఖర్జూర చెట్ల కంచెను సృష్టించాము. ఆ రెండింటి మధ్యన సేద్యపు భూమిని కూడా ఉంచాము. 33. రెండు తోటలూ బాగా పండాయి. అందులో ఏ లోటూ చేయలేదు. ఆ రెండు తోటల మధ్య మేము ఒక కాలువను కూడా ప్రవహింపజేశాము. 34. ఫలసాయం బాగా లభించినపుడు అతను తన సహవాసితో మాట్లాడుతూ, 'సిరి సంపదలలో నేను నిన్ను మించినవాడను. మంది మార్బలం (సంతానం) దృష్ట్యా కూడా నేనే బలవంతుడను' అన్నాడు. 35. అతను తన తోటలో ప్రవేశించాడు. తన ఆత్మపై అన్యాయానికి ఒడిగడుతూ ఇలా అన్నాడు: 'ఇది ఏ నాటికయినా నాశనమవుతుందని నేనను కోను. 36. ప్రళయ ఘడియ నెలకొంటుం దన్న ఆశంక కూడా నాకు లేదు. ఒకవేళ నేను నా ప్రభువు వైపునకు మరలించబడి నప్పటికీ, ఇంతకన్నా మంచి స్థానమే నాకు లభిస్తుంది.'

وَاضْرِبْ لَهُمْ مَّثَلًا رَّجُلَيْنِ جَعَلْنَا
لِأَحَدِهِمَا جَنَّتَيْنِ مِنْ أَعْنَابٍ
وَحَفَفْنٰهُمَا بِنَخْلٍ وَّجَعَلْنَا بَيْنَهُمَا
زَرْعًا ﴿٣٢﴾ كِلْتَا الْجَنَّتَيْنِ اٰتَتْ اُكُلَهَا
وَلَمْ تَظْلِمْ مِّنْهُ شَيْـًٔا ۙ وَّفَجَّرْنَا خِلٰلَهُمَا
نَهَرًا ﴿٣٣﴾ ۙ وَّكَانَ لَهٗ ثَمَرٌ ۚ فَقَالَ لِصَاحِبِهٖ
وَهُوَ يُحَاوِرُهٗٓ اَنَا اَكْثَرُ مِنْكَ مَالًا
وَّاَعَزُّ نَفَرًا ﴿٣٤﴾ وَدَخَلَ جَنَّتَهٗ وَهُوَ ظَالِمٌ
لِّنَفْسِهٖ ۚ قَالَ مَآ اَظُنُّ اَنْ تَبِيْدَ هٰذِهٖٓ
اَبَدًا ﴿٣٥﴾ ۙ وَّمَآ اَظُنُّ السَّاعَةَ قَآئِمَةً ۙ وَّ
لَئِنْ رُّدِدْتُّ اِلٰى رَبِّيْ لَاَجِدَنَّ خَيْرًا
مِّنْهَا مُنْقَلَبًا ﴿٣٦﴾

---

పచ్చగా నవనవలాడే ఒక తోట ప్రకృతి వైపరీత్యానికి గురై అకస్మాత్తుగా ధ్వంసమైపోతే ఎలా ఉంటుంది? ప్రపంచంలో ధన మదంతో, అధికార మదంతో విర్రవీగిన వాని ఉపమానం ఇది ! ప్రపంచంలో ఏ మనిషికి ఆస్తి అంతస్తులు లభించినా అవి దేవుని తరఫున లభించిన వర ప్రసాదాలని భావించాలి. కాని ఆత్మ ద్రోహి అయిన మనిషి అదంతా తన ప్రతిభకు లభించిన పట్టంగా తలపోస్తాడు.

అది తన శక్తి సామర్థ్యాలకు, బాహు బలానికి నిదర్శనమనుకుని మిడిసిపడతాడు. తత్కారణంగా అతనిలో గర్వం, తలబిరుసుతనం పెంపొందుతుంది. ఆస్తిపాస్తులలో, గౌరవాదరణలలో తనకన్నా తక్కువ స్థితిలో ఉన్న వారిని అల్పుల క్రింద జమ కడతాడు. తనవద్ద ఉన్న సిరిసంపదలు ఎన్నటికీ తరగనివి, కరగనివి అని తలపోస్తాడు. ఒకవేళ ఈ లోకం నశించి, మరో లోకం– నవ లోకం–నెలకొన్నా అక్కడ సయితం తాను ఓ వెలుగు వెలిగిపోగలనని కలలు గంటాడు.

పరీక్షా స్థితిలో ఉండి, పురస్కారాల ఊహాలోకాల్లో విహరించటం అంటే యిదే. వాస్తవానికి ఈ రెండింటి మధ్య ఎలాంటి పొంతన లేదు.

قَالَ لَهُ صَاحِبُهُ وَهُوَ يُحَاوِرُهُ أَكَفَرْتَ
بِالَّذِي خَلَقَكَ مِنْ تُرَابٍ ثُمَّ مِنْ
نُطْفَةٍ ثُمَّ سَوَّاكَ رَجُلًا ﴿٣٧﴾ لَٰكِنَّا هُوَ اللَّهُ
رَبِّي وَلَا أُشْرِكُ بِرَبِّي أَحَدًا ﴿٣٨﴾ وَلَوْ
لَا إِذْ دَخَلْتَ جَنَّتَكَ قُلْتَ مَا شَاءَ
اللَّهُ لَا قُوَّةَ إِلَّا بِاللَّهِ ۚ إِنْ تَرَنِ أَنَا
أَقَلَّ مِنْكَ مَالًا وَوَلَدًا ﴿٣٩﴾ فَعَسَىٰ رَبِّي
أَنْ يُؤْتِيَنِ خَيْرًا مِنْ جَنَّتِكَ وَيُرْسِلَ
عَلَيْهَا حُسْبَانًا مِنَ السَّمَاءِ فَتُصْبِحَ صَعِيدًا
زَلَقًا ﴿٤٠﴾ أَوْ يُصْبِحَ مَاؤُهَا غَوْرًا فَلَنْ
تَسْتَطِيعَ لَهُ طَلَبًا ﴿٤١﴾

37. అతని స్నేహితుడు అతనితో సంభాషిస్తూ ఇలా అన్నాడు: '(మిత్రమా!) నిన్ను మట్టితో చేసి, తరువాత నీటి బిందువుతో సృష్టించి, దరిమిలా నిన్ను ఓ సంపూర్ణ మానవునిగా మలచిన వానినే త్రోసిపుచ్చుతున్నావా? 38. కాని, నా ప్రభువైతే ఆ అల్లాహ్‌యే. నేను మటుకు నా ప్రభువుకు సహవర్తులుగా ఎవరినీ కల్పించబోను. 39. నీవు నీ తోటలోనికి ప్రవేశించినపుడు, "దేవుడు తలచినదే అవుతుంది. ఆయన (చిత్తం) లేకుండా ఎవరిలోనూ ఏ శక్తీ ఉండదు" అని ఎందుకు అనలేదు? సంపదలోనూ, సంతానంలోనూ నేను నీకన్నా అల్పుడినని నీవు భావిస్తున్నట్లయితే, 40. నా ప్రభువు నాకు, నీ తోటకన్నా మంచి తోటను ప్రసాదిస్తాడని ఆశిస్తున్నాను. నీ తోటపై ఆకాశం నుండి ఏదయినా ఆపదను పంపించవచ్చు. తత్కారణంగా అది చదునైన మైదానంగా మారిపోనూ వచ్చు. 41. లేదా అందులోని నీరు ఇంకిపోవచ్చు. దానిని నీవు ఏ విధంగానూ తిరిగి పొందలేకపోవచ్చు.'

దేవుడు ఎవరికయినా సిరిసంపదలను ప్రసాదిస్తే అతను దేవునికి కృతజ్ఞుడై జీవించాలి. కాని మనిషి మానసిక స్థితి సజావుగా లేకుంటే ఈ సంపద వల్ల అతని ఆలోచనలు పెడదారి పడతాయి. అతని మానసిక స్థితి గనక సజావుగా ఉంటే పేదరికంలో కూడా అతను తన ప్రభువును విస్మరించడు. తనకు లభించిన దానితో తృప్తి చెంది, దేవుడు తనకు మరింతగా అనుగ్రహిస్తాడన్న ఆశాభావం కలిగి ఉంటాడు.

మనిషి గనక ఈ లోకంలో కళ్లు తెరిచి జీవిస్తే తల బిరుసుగా మారే ఆస్కారమే ఉండదు. మానవుడు అత్యంత హీన దశ నుండి పెరిగి పెద్దవాడవుతాడు. అతనెన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటాడు. అస్వస్థతకు లోనవుతాడు. అతనికి వృద్ధాప్యం వస్తుంది. అతను ఏ నీటితో, ఎరువులతో తన 'తోట'ను పెంచుతాడో వాటిలో ఏ ఒక్కటీ అతని అదుపు అజమాయిషీలో లేదు.

మానవుడు ఈ లోకంలో వినయ వినమ్రతలతో ఉండేందుకే ఇదంతా. కాని అన్యాయపరుడైన మనిషి వీటిలో ఏ ఒక్క దాంతోనూ గుణపాఠం గ్రహించడు. తన దగ్గర ఉన్నదంతా ఊడ్చుకు పోయే దుస్థితి దాపురించేవరకూ స్పృహలోకి రాడు.

42. అతని పంటపై వైపరీత్యం రానే వచ్చింది. దానిపై అతను పెట్టిన పెట్టుబడి పట్ల చేతులు నులుముకుంటూ ఉండిపోయాడు. ఆ తోట దాని తడికెల మీద కుప్పకూలి పోయింది. అప్పుడు అతనిలా అన్నాడు : 'అయ్యో! నేను నా ప్రభువుకు భాగస్వాములను కల్పించ కుండా ఉంటే ఎంత బాగుండేది!' 43. దేవుడు తప్ప అతనిని ఆదుకునే జట్టు ఏదీ అతని వద్ద లేకపోయింది. అతను కూడా స్వయంగా దానిని ప్రతిఘటించ లేకపోయాడు. 44. ఇక్కడ అధికార మంతా సత్యవంతుడైన అల్లాహ్‌దే. ఆయన అత్యుత్తమ ప్రతిఫలం ఇచ్చేవాడు, అత్యుత్తమ పరిణామం కలవాడు.

وَأُحِيطَ بِثَمَرِهِ فَأَصْبَحَ يُقَلِّبُ كَفَّيْهِ عَلَىٰ
مَا أَنفَقَ فِيهَا وَهِيَ خَاوِيَةٌ عَلَىٰ
عُرُوشِهَا وَيَقُولُ يَا لَيْتَنِي لَمْ أُشْرِكْ
بِرَبِّي أَحَدًا ﴿٤٢﴾ وَلَمْ تَكُن لَّهُ فِئَةٌ
يَنصُرُونَهُ مِن دُونِ اللَّهِ وَمَا كَانَ
مُنتَصِرًا ﴿٤٣﴾ هُنَالِكَ الْوَلَايَةُ لِلَّهِ الْحَقِّ ۚ
هُوَ خَيْرٌ ثَوَابًا وَخَيْرٌ عُقْبًا ﴿٤٤﴾ ع

---

మనిషి ఒకానొక పనికై పెట్టుబడి పెడతాడు. తన శక్తి సామర్థ్యాలన్నింటినీ దాని కోసం ధారబోస్తాడు. తన పెట్టుబడి, తన ప్రతిభ ఫలవంతమై, విజయవంతంగా

తన వద్దకు తిరిగి వస్తుందని అతను భావిస్తాడు. కాని ఈ లోగా అనేక ఒడిదుడుకులు, వైపరీత్యాలు వస్తాయి. అవి అతని ఆశలను అతలాకుతలం చేసేస్తాయి. మనిషి తరుణోపాయమేదీ అతనిని ఆ వైపరీత్యం నుండి కాపాడజాలదు.

మనిషి గుణపాఠం నిమిత్తం దేవుడు ఈ ప్రపంచంలో పదేపదే ఇలాంటి సంఘటనలను పునరావృతం చేస్తుంటాడు.

وَ اضْرِبْ لَهُمْ مَّثَلَ الْحَيٰوةِ الدُّنْيَا
كَمَآءٍ اَنْزَلْنٰهُ مِنَ السَّمَآءِ فَاخْتَلَطَ بِهٖ
نَبَاتُ الْاَرْضِ فَاَصْبَحَ هَشِيْمًا
تَذْرُوْهُ الرِّيٰحُ ؕ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ
شَيْءٍ مُّقْتَدِرًا ﴿۴۵﴾ اَلْمَالُ وَ الْبَنُوْنَ
زِيْنَةُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَالْبٰقِيٰتُ
الصّٰلِحٰتُ خَيْرٌ عِنْدَ رَبِّكَ ثَوَابًا وَّخَيْرٌ
اَمَلًا ﴿۴۶﴾

45. వారికి ప్రాపంచిక జీవితపు ఉపమానాన్ని వినిపించు. అది మేము నింగి నుండి కురిపించిన వర్షపు నీరు లాంటిది. దాంతో భూమిపై దట్టంగా పచ్చిక మొలకెత్తింది. తరువాత అది పొట్టు పొట్టుగా మారిపోయింది. దానిని గాలులు ఎగరేసుకుపోతాయి. అల్లాహ్‌కు ప్రతి దానిపై తిరుగులేని అధికారముంది. 46. ఈ సిరిసంపదలు, సంతానం ప్రాపంచిక జీవితానికి అలంకారప్రాయమే. మిగిలి ఉండే సత్కార్యాలే నీ ప్రభువు సన్నిధిలో పుణ్యఫలం దృష్ట్యా మేలైనవి.

---

ప్రపంచం పరలోకానికి ఉపమానం. నేల నీటిని పీల్చి సస్య శ్యామలం అయినప్పుడు, నిత్యం అది అలాగే ఉంటుందనిపిస్తుంది. కాని కొన్నాళ్ళకు వాతావరణం మారుతుంది. పచ్చిక బయళ్ళన్నీ ఎండిపోతాయి.

ప్రాపంచిక అందాలన్నీ ఇంతే. ప్రస్తుత ప్రపంచంలోని అందాలు మనిషిని తమ వైపు ఆకర్షిస్తాయి. కాని ఈ అందాలన్నీ తాత్కాలికమైనవి. ప్రళయం వాటన్నింటినీ శీఘ్రంగానే అంతమొందిస్తుంది. అసలు ఒకప్పుడు వాటి ఉనికే ఉండేది కాదనిపిస్తుంది.

ప్రపంచంలోని తళుకు బెళుకు లేవీ మిగిలి ఉండవు గాని ఒక వస్తువు మాత్రం సదా మిగిలి ఉంటుంది. అదే మనిషి సదాచరణ. నేలలో చల్లిన విత్తనాల ద్వారా తోట ఉత్పన్నమైనట్లే దైవధ్యానం, దైవాజ్ఞాపాలన వల్ల కూడా ఒక తోట సృజించబడుతుంది. ఆ తోటకు ఎన్నటికీ తెగులు పట్టదు. దానిపై ప్రకృతి వైపరీత్యం

రాదు. అయితే ఈ తోట ప్రాపంచిక తోటకు భిన్నంగా పరలోకంలో ఉత్పన్నమవుతుంది. ఆ తోటను పెంచిన వానికే అది ప్రాప్తిస్తుంది.

47. ఏ రోజున మేము పర్వతాలను నడిపిస్తామో, అప్పుడు నీవు భూమిని చదునైన మైదానంగా చూస్తావు. మేము వారందరినీ సమీకరిస్తాము. తరువాత వారిలో ఏ ఒక్కరినీ మేము వదలిపెట్టము. 48. జనులంతా నీ ప్రభువు సమక్షంలో బారులు తీరి నిలబడి ఉంటారు. 'మేము మొదటిసారి మిమ్మల్ని పుట్టించినట్లుగానే, మీరు మా వద్దకు వచ్చేశారు. మీ కొరకు వాగ్దాన సమయమేదీ నిర్ధారించలేదని మీరు తలపోశారు' (అని సెలవీయబడుతుంది).

وَيَوْمَ نُسَيِّرُ الْجِبَالَ وَتَرَى الْأَرْضَ
بَارِزَةً ۙ وَحَشَرْنَاهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ
أَحَدًا ﴿٤٧﴾ وَعُرِضُوا عَلَىٰ رَبِّكَ صَفًّا
لَّقَدْ جِئْتُمُونَا كَمَا خَلَقْنَاكُمْ أَوَّلَ مَرَّةٍ ۚ
بَلْ زَعَمْتُمْ أَلَّن نَّجْعَلَ لَكُم مَّوْعِدًا ﴿٤٨﴾

---

ప్రస్తుత ప్రపంచంలో ఏ పరిస్థితులు కల్పించబడినా అవి పరీక్షించేందుకే. నిర్ధారిత పరీక్షా వ్యవధి ముగిసిన తరువాత ఆ పరిస్థితులు మిగిలి ఉండవు. ఆ తరువాత ఈ పుడమిపై ఉన్న జీవనదాయక ప్రత్యేకతలన్నీ నశిస్తాయి. అప్పుడు ఇది కటిక నేల మాదిరిగా ఉంటుంది. మనిషి మిడిసి పడే సామగ్రి. అందులో ఏదీ మిగిలి ఉండదు.

ప్రపంచం పరీక్ష నిమిత్తం ఉండటం చేతనే మనిషికి ఒకింత అధికారం ఉంది. కాని ప్రళయం ఆ అధికారాన్ని అంతమొందిస్తుంది. ఆనాడు జనులు కడు నిస్సహాయ స్థితిలో తమ ప్రభువు వద్దకు సమీకరించబడతారు. అందరూ తమ అధిపతి ఎదుట తీర్పు వినేందుకు బిక్కుబిక్కుమంటూ నిలబడి ఉంటారు. దేవుని వద్ద ప్రతి వ్యక్తి జీవన చిట్టా అంతా ఉంటుంది. దాని ప్రకారమే ఆయన ఎవరినయినా సత్కరించటమో, శిక్షించటమో చేస్తాడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి ఏక కాలంలో రెండు స్థితుల్లో ఉన్నాడు. ఒక రకంగా అతను అశక్తుడు. మరో రకంగా స్వేచ్ఛాజీవి. మనిషి తన అశక్తత వంక చూసుకున్నప్పుడు అతనిలో దేవుని వైపు మరలాలన్న జిజ్ఞాస జనిస్తుంది. కాని మనిషి కేవలం తన స్వేచ్ఛాధికారాన్నే గనక చూసుకుంటే అతను అజాగ్రత్తకు లోనవుతాడు. ఆ తర్వాత తల బిరుసుగా కూడా తయారవుతాడు.

49. దస్త్రం సమర్పించబడుతుంది. అపరాధులు అందులో ఉన్న దానిని చూసుకుని భీతిల్లటం నీవు గమనిస్తావు. వారిలా అంటారు: 'అయ్యో! మా దౌర్భాగ్యం. ఎటువంటి పుస్తకం ఇది! ఇది ఏ చిన్న విషయాన్ని గానీ, పెద్ద విషయాన్ని గానీ నమోదు చేయకుండా వదల్లేదే!' తాము చేసుకున్నదంతా తమ ఎదుటే ఉండటం వారు గమనిస్తారు. నీ ప్రభువు ఏ ఒక్కడికీ అన్యాయం చేసేవాడు కాదు.

وَوُضِعَ الْكِتٰبُ فَتَرَى الْمُجْرِمِيْنَ
مُشْفِقِيْنَ مِمَّا فِيْهِ وَيَقُوْلُوْنَ يٰوَيْلَتَنَا
مَالِ هٰذَا الْكِتٰبِ لَا يُغَادِرُ صَغِيْرَةً وَّ
لَا كَبِيْرَةً اِلَّآ اَحْصٰهَا ۚ وَوَجَدُوْا مَا
عَمِلُوْا حَاضِرًا ۗ وَلَا يَظْلِمُ رَبُّكَ
اَحَدًا ﴿٤٩﴾

---

ఇక్కడ మనిషి చేసేదంతా దేవుని నిర్వహణా వ్యవస్థలో రికార్డు అవుతోంది. మనిషి ఉద్దేశ్యాలు, అతని మాటలు, అతని చేతలు – అన్నీ విశ్వం తెరపై చిత్రీకరించబడుతున్నాయి. అయితే అదంతా నేడు మనకు కనిపించదు. ప్రళయదినాన అడ్డు తెర తొలగించబడినప్పుడు, తన యదార్థ స్థితిని చూసుకుని మనిషి అవాక్కవుతాడు. ఎందుకంటే ఆ కర్మల చిట్టాలో తనకు సంబంధించిన ఏ చిన్న విషయంగానీ, పెద్ద విషయంగానీ నమోదు కాకుండా ఉండదు.

ప్రళయదినాన మనిషి తన కర్మలకు ప్రతిఫలం పొందినప్పుడు తన యెడల తగిన వ్యవహారమే జరిగిందన్న సంగతిని తెలుసుకుంటాడు.

50. 'ఆదమ్‌కు ప్రణమిల్లండి' అని మేము దైవదూతలను పురమాయించినపుడు, వారంతా ప్రణమిల్లారు. కాని ఇబ్లీసు మాత్రం ప్రణమిల్లలేదు. వాడు జిన్నుల కోవకు చెందినవాడు. మొత్తానికి వాడు తన ప్రభువు ఆదేశాన్ని ఎదిరించాడు. మరైతే ఇప్పుడు మీరు వాణ్ణీ, వాడి సంతానాన్ని మీ స్నేహితులుగా చేసుకుంటారా? వాస్తవానికి వారంతా మీ బద్ధ శత్రువులే. ఈ దుర్మార్గులకు బహు చెడ్డ ప్రతిఫలం ఉంటుంది.

وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ
فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۗ كَانَ مِنَ
الْجِنِّ فَفَسَقَ عَنْ اَمْرِ رَبِّهٖ ۗ
اَفَتَتَّخِذُوْنَهٗ وَذُرِّيَّتَهٗٓ اَوْلِيَآءَ مِنْ
دُوْنِيْ وَهُمْ لَكُمْ عَدُوٌّ ۗ بِئْسَ لِلظّٰلِمِيْنَ
بَدَلًا ﴿٥٠﴾

ఉల్లేఖనాల ప్రకారం ఇబ్లీస్ మొదట్లో దైవదాస్య భావం కల జిన్ను అని తెలుస్తోంది. వాడు ఒక దాసునిగా, తపోనిష్ఠాపరాయణునిగా ఉండేవాడు. కాని ఆదమ్‌కు సాష్టాంగ ప్రణామం (సజ్దా) చేయమని దేవుడు ఆజ్ఞాపించేసరికి, వాడు కేవలం గర్వాహంకారం కారణంగా అందుకు సిద్ధమవలేదు. కాబట్టి ఇప్పుడు ఎవరు గర్వం వల్ల సత్యం ముందు తలవంచటానికి నిరాకరించినా వారంతా ఇబ్లీసు సంతానంగానే పరిగణించబడతారు – వారు పైకి దైవారాధన చేసే వారుగా కనిపించినాసరే.

దేవుని ముందు తలవంచటమంటే, దైవసన్నిధిలో తమ అశక్తతను, నిస్సహాయ స్థితిని అంగీకరించటమే. ఒకవేళ ఎవరయినా నిజభావంలో దైవసమక్షంలో వంగే వాడైతే, తనకు సత్యం ఎక్కడ తారసపడినా తక్షణం దాని ముందు తలవంచేస్తాడు. కాని ఎవరయినా పైకి సజ్దా చేసేవాడుగా ఉంటూ లోపలి నుండి అహంభావిగా ఉంటే మాత్రం అతని ప్రవర్తన భిన్నంగా ఉంటుంది. తన అహానికి ఎక్కడ గాయం కలుగుతుందనుకున్నా అతను సత్యం ముందు తలవంచటానికి ఒప్పుకోడు.

సత్యవాణి వినిపించినప్పటికీ ఇబ్లీసు ప్రేరణ వల్ల దానికి నిరాకరించినవారు తమను తాము ఇబ్లీసు మానస పుత్రులుగా నిరూపించుకుంటున్నారన్న మాట! దైవభీతి వల్ల సత్యం ముందు తలవంచవలసిన చోట వారు బూటకపు దేవుళ్ళకు భయపడి సత్యం ముందు వంగటానికి నిరాకరిస్తున్నారు ! ఇలాంటి వారే పరమ దుర్మార్గులు. తాము నిజ దైవాన్ని కాదని ఎవరెవరిని నమ్ముకున్నారో వారంతా దగా కోరు దేవుళ్ళన్న సంగతి శీఘ్రంగానే వారికి తెలిసివస్తుంది.

مَآ أَشْهَدتُّهُمْ خَلْقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَلَا خَلْقَ أَنفُسِهِمْ وَمَا كُنتُ مُتَّخِذَ ٱلْمُضِلِّينَ عَضُدًا ۝٥١

51. నేను భూమ్యాకాశాలను సృష్టిస్తున్న సమయంలో వారికి కబురంపలేదు. స్వయంగా వారిని సృష్టిస్తున్న వేళ కూడా పిలువలేదు. పెడదారి పట్టించే వారిని సహాయకులుగా చేసుకోవటం నా విధానం కాదు.

---

జనులు ప్రాపంచిక జీవితంలో ఏ పెద్దలను తమ ఇలవేల్పులుగా చేసుకున్నారో వారు కడు నిస్సహాయులు, బలహీనులు. విశ్వ సృష్టిలోగానీ, వారి స్వయం సృష్టిలోగానీ వారికెలాంటి పాత్ర లేదు. దానికితోడు వారు సత్యసందేశ పరిచయ కార్యక్రమానికి వ్యతిరేకంగా పెడదారి పట్టించే పాత్రను పోషించి, పచ్చి దగా కోరులుగా నిరూపించుకున్నారు.

52. ఆ రోజున ఆయన వారినుద్దేశించి, 'మీరు నా సహవర్తులుగా భావించిన వారిని పిలవండి' అని ఆజ్ఞాపించి నపుడు, వీరు వారిని పిలుస్తారు. కాని వారు వీరికి ఏ సమాధానమూ ఇవ్వరు. మేము వారిమధ్య (శత్రుత్వపు) అడ్డంకిని ఏర్పరుస్తాము. 53. అపరాధులు ఆ రోజు అగ్నిని చూసుకుని, తాము అందులో పడబోతున్నామని అర్థం చేసు కుంటారు. దాని నుండి తప్పించుకునే మార్గమేదీ వారికి కానరాదు.

وَيَوْمَ يَقُوْلُ نَادُوْا شُرَكَآءِيَ الَّذِيْنَ
زَعَمْتُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيْبُوْا لَهُمْ
وَجَعَلْنَا بَيْنَهُمْ مَّوْبِقًا ﴿٥٢﴾ وَرَاَ
الْمُجْرِمُوْنَ النَّارَ فَظَنُّوْٓا اَنَّهُمْ مُّوَاقِعُوْهَا
وَلَمْ يَجِدُوْا عَنْهَا مَصْرِفًا ﴿٥٣﴾ ع

---

ప్రపంచంలో ఏఏ ప్రముఖులను చూసుకుని మనిషి సత్యాన్ని త్రోసిపుచ్చు తున్నాడో ఆ ప్రముఖులెవరూ ప్రళయదినాన అతన్ని ఆదుకోరు. ఈనాడు వారు పరస్పరం సహాయకులుగా, సహవాసులుగా ఉన్నారు. కాని యదార్థం బట్టబయలైన నాడు వారు ఒండొకరిని అసహ్యించుకుంటారు. చూడబోతే వారి మధ్య ఏదో వినాశకర అగాధం ఏర్పడిందనిపిస్తుంది. ఇహలోకంలో వారు ఎంతో సురక్షిత స్థితిలో ఉన్నట్లుగా భావించేవారు. కాని ప్రళయదినాన వారు నరక ద్వారం వద్ద నిలబడి ఉంటారు. దాని నుండి తప్పించుకుపోయే మార్గం కూడా ఏదీ ఉండదు.

54. మేము ఈ ఖుర్ఆనులో జనుల మార్గదర్శకత్వం కొరకు అన్ని రకాల ఉపమానాలను వివరించాము. కాని మానవుడు అందరికన్నా ఎక్కువ తగవులమారి. 55. ప్రజల వద్దకు మార్గ దర్శకత్వం వచ్చేసిన తరువాత కూడా వారు విశ్వసించకుండా, తమ ప్రభువును క్షమాపణకై వేడుకోకుండా వారికి అవ రోధంగా మారిన విషయమేమిటి? తమ పూర్వీకుల పట్ల జరిగినదే తమకూ జరగాలని లేదా శిక్ష తమ ఎదుటే వచ్చి నిలవాలని వారు నిరీక్షించటం తప్ప!

وَلَقَدْ صَرَّفْنَا فِيْ هٰذَا الْقُرْاٰنِ لِلنَّاسِ
مِنْ كُلِّ مَثَلٍ ط وَكَانَ الْاِنْسَانُ اَكْثَرَ
شَيْءٍ جَدَلًا ﴿٥٤﴾ وَمَا مَنَعَ النَّاسَ اَنْ
يُّؤْمِنُوْٓا اِذْ جَآءَهُمُ الْهُدٰى وَ
يَسْتَغْفِرُوْا رَبَّهُمْ اِلَّآ اَنْ تَاْتِيَهُمْ سُنَّةُ
الْاَوَّلِيْنَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ قُبُلًا ﴿٥٥﴾

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి స్వాతంత్ర్యం ఉంది. ఈ కారణంగా సత్యాన్ని త్రోసిపుచ్చేందుకు అతనికి ఏదో ఒక సాకు దొరుకుతుంది. ఒక్కోసారి అతను స్పష్ట మయిన నిదర్శనాన్ని అర్థంలేని పిడి వాదన ద్వారా త్రోసిపుచ్చేందుకు యత్నిస్తాడు. ఒక్కోసారి విషయాన్ని దాటవేసే ఉద్దేశంతో మరేదయినా కొత్త ఆధారం చూపమని కోర్తాడు.

దైవప్రవక్త ద్వారా అది కూడా సమర్పించబడినప్పుడు, దానిని ఉపేక్షించటానికి ఇంకొక కొత్త ఎత్తుగడ వేస్తాడు. ఇంతకీ నీవు హెచ్చరిస్తున్న ఆ శిక్ష ఎలా ఉంటుందో కాస్త మాకు చూపించు అంటాడు.

وَمَا نُرْسِلُ الْمُرْسَلِينَ إِلَّا مُبَشِّرِينَ
وَمُنذِرِينَ ۚ وَيُجَادِلُ الَّذِينَ كَفَرُوا
بِالْبَاطِلِ لِيُدْحِضُوا بِهِ الْحَقَّ ۖ وَاتَّخَذُوا
آيَاتِي وَمَا أُنذِرُوا هُزُوًا ﴿٥٦﴾ وَمَنْ
أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ فَأَعْرَضَ
عَنْهَا وَنَسِيَ مَا قَدَّمَتْ يَدَاهُ ۚ إِنَّا جَعَلْنَا
عَلَىٰ قُلُوبِهِمْ أَكِنَّةً أَن يَفْقَهُوهُ وَفِي
آذَانِهِمْ وَقْرًا ۖ وَإِن تَدْعُهُمْ إِلَى
الْهُدَىٰ فَلَن يَهْتَدُوا إِذًا أَبَدًا ﴿٥٧﴾

56. ప్రవక్తలను మేము కేవలం శుభ వార్తలు వినిపించేవారుగా, భయపెట్టే వారుగా చేసి పంపుతాము. సత్య తిరస్కా రులు మాత్రం మిథ్యా విషయాలను ఆసరాగా చేసుకుని వితండ వాదన చేస్తారు–తద్వారా సత్యాన్ని లొంగదీసు కోవాలన్నది వారి అభిమతం అయి ఉంటుంది. వారు నా సూచనలను, వారికి చేయబడిన హెచ్చరికల్ని వేళా కోళంగా తీసుకున్నారు. 57. ఒక వ్యక్తికి, అతని ప్రభువు సూచనల ఆధారంగా హితబోధ చేసినప్పటికీ, విముఖత చూపి, తన చేతులారా చేసుకున్న కర్మను మరచిపోయిన వానికన్నా దుర్మార్గుడు ఎవడుంటాడు? మేము వారి హృద యాలపైన ముసుగులు వేసేశాము. ఇక వారు దానిని (ఖుర్ఆన్ను) అర్థం చేసుకో లేరు. వారి చెవులు మొద్దుబారి పోయాయి. నీవు వారిని సన్మార్గం వైపు పిలిచినప్పటికీ, వారు ఇక మార్గదర్శకత్వం పొందరు.

దైవ వాక్కు అన్నిటికన్నా సత్యమైనది. లోకంలో అత్యుత్తమమైన నిదర్శనాలన్నీ దానితో సమన్వయం చెందుతున్నాయి. కనుక దీనిని అంగీకరించదలచని వారు, దీనిని త్రోసిపుచ్చేందుకు తగిన ఆధారమేదీ పొందలేరు. వారివద్ద నిరాధారమయిన విషయాలు మాత్రమే ఉంటాయి. తద్వారా వారు సత్యవాక్కును ఓడించాలని చూస్తూ ఉంటారు. వారు అబద్ధపు ఆక్షేపణలతో తిరుగులేని నిదర్శనాలను ఎదుర్కొంటారు. వారు ఎంతో గంభీరమైన విషయాన్ని ఆషామాషీగా తీసుకుంటారు.

సందేశ ప్రదాతను ప్రజల దృష్టిలో అనుమానాస్పదంగా చేయటానికే వారలా చేస్తారు. ఈ విధంగా చేసి తాము దేవుని దృష్టిలో నమ్మదగ్గవారు కాదని నిరూపించు కుంటున్నారు.

సత్యాసత్యాల మధ్య గల వ్యత్యాసాన్ని పసిగట్టేందుకే మనిషికి ఆలోచించే, అర్థం చేసుకునే శక్తిసామర్థ్యాలు ఇవ్వబడ్డాయి. కాని అతను తన తెలివితేటలను తప్పుడు మార్గంలో వెచ్చిస్తే అతని ఆలోచనలు కూడా తప్పుడు దిశలోనే సాగి పోతుంటాయి. ఆ తరువాత విషయాన్ని సరైన దిశలో ఆలోచించటం అతనికి దుర్లభం అయిపోతుంది. అతను కళ్ళుండి కూడా కానలేనివాడైపోతాడు. అతను చెవులుండి కూడా వినలేని వాడైపోతాడు.

58. నీ ప్రభువు క్షమాశీలుడు, దయగల వాడు. ఆయన గనక, వారి సము పార్జనపై నిలదీయటం మొదలెడితే, తక్షణం వారిపై శిక్షను పంపి ఉండే వాడు. అయితే వారి కోసం ఓ సమయం నిర్ధారితమై ఉంది. దాన్నుండి తప్పిం చుకుపోయే చోటేదీ వారు కనుగొనలేరు. 59. ఇవీ ఆ జనావాసాలు! వారు దుర్మా ర్గానికి ఒడిగట్టినపుడు మేము వారిని అంతమొందించాము. మేము వారిని తుదముట్టించే సమయం కూడా నిర్ధా రించి పెట్టాము.

وَرَبُّكَ الْغَفُورُ ذُو الرَّحْمَةِ ۖ لَوْ يُؤَاخِذُهُم بِمَا كَسَبُوا لَعَجَّلَ لَهُمُ الْعَذَابَ ۚ بَل لَّهُم مَّوْعِدٌ لَّن يَجِدُوا مِن دُونِهِ مَوْئِلًا ﴿٥٨﴾ وَتِلْكَ الْقُرَىٰ أَهْلَكْنَاهُمْ لَمَّا ظَلَمُوا وَجَعَلْنَا لِمَهْلِكِهِم مَّوْعِدًا ﴿٥٩﴾

---

మనిషి సత్యానికి వ్యతిరేకంగా తిరగబడినంతనే అతన్ని శిక్షించటం జరగదు. దాంతో అతను మరింత ధీమాతో, తానేం చేసినా తనను నిలదీసే వారు లేరనుకుని మరింత తలబిరుసుగా మారిపోతాడు. నిజానికి అతన్ని పరీక్షిస్తున్నందువల్లనే తక్షణం

శిక్ష విధించలేదు. తనకున్న స్వేచ్ఛాధికారం తిరుగులేనిదని అతను భావిస్తే అది శుద్ధ అవివేకమే.

మనిషి గుణపాఠం గ్రహించదలిస్తే గతకాలంలోని సంఘటనల పర్యవసానం అతని ముందున్నది. భూమండలంపై అనేక జాతులు, అనేక సంస్కృతీ నాగరికతలు విలసిల్లాయి. అవి ఉత్థాన పతనాలను చవిచూశాయి. కాబట్టి వెనుకటి జాతులకు పట్టిన గతే తనకూ పట్టవచ్చున్న ఆలోచన మనిషికి కలగాలి.

وَإِذْ قَالَ مُوسَىٰ لِفَتَاهُ لَا أَبْرَحُ حَتَّىٰ
أَبْلُغَ مَجْمَعَ الْبَحْرَيْنِ أَوْ أَمْضِيَ حُقُبًا ﴿٦٠﴾
فَلَمَّا بَلَغَا مَجْمَعَ بَيْنِهِمَا نَسِيَا حُوتَهُمَا
فَاتَّخَذَ سَبِيلَهُ فِي الْبَحْرِ سَرَبًا ﴿٦١﴾ فَلَمَّا
جَاوَزَا قَالَ لِفَتَاهُ آتِنَا غَدَاءَنَا لَقَدْ
لَقِينَا مِنْ سَفَرِنَا هَٰذَا نَصَبًا ﴿٦٢﴾

60. మూసా తన శిష్యునితో ఈ విధంగా అన్నప్పటి సంగతి (కూడా చిరస్మరణీయమే): 'నేను రెండు సాగరాల సంగమానికి చేరుకోనంత వరకూ నడుస్తూనే ఉంటాను లేదా ఏండ్ల తరబడి ప్రయాణించవలసి వచ్చినా ప్రయాణం ఆపను.
61. అయితే వారు సాగర సంగమ స్థలానికి చేరుకునేసరికి తమ చేప సంగతి మరిచేపోయారు. ఆ చేప మాత్రం మెల్లగా సముద్రంలోకి దారి చేసుకుంది. 62. వారిరువురూ ముందుకు పోయిన తరువాత, మూసా తన శిష్యుని ఉద్దేశించి, 'మన భోజనం తీసుకు రా. ఈ ప్రయాణంలో మనం బాగా అలసిపోయాం' అన్నాడు.

---

దేవుడు దైవదూతల ద్వారా నిరంతరం ఈ విశ్వవ్యవస్థను నిర్వహిస్తున్నాడు. మనిషి ఈ నిర్వహణను ప్రత్యక్షంగా చూడలేడు గనక అందలి నిగూఢ విషయాలను కూడా అర్థం చేసుకోలేడు. అతడు తన పరిమిత పరిజ్ఞానం మూలంగా రకరకాల సందేహాలకు గురవుతుంటాడు.

దీని నివృత్తి కోసం దేవుడు పరోక్షంగా కొన్ని ఏర్పాట్లు చేశాడు; ఆయన తన ప్రత్యేక దాసుల ద్వారా కొన్ని ప్రాపంచిక పరమ రహస్యాలను చూపించాడు. ఇక్కడ పొందుపరచబడిన మహనీయ మూసా (అలైహిస్సలాం) సంఘటన కూడా

అటువంటిదే. దేవుని అగోచర వ్యవస్థలోని కొన్ని నిదర్శనాలను – అసాధారణమైన రీతిలో –ఆయనకు చూపించి మేల్కొల్పాలన్నదే ఇందులో దాగివున్న పరమ రహస్యం.

దైవప్రవక్త హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఈజిప్టు–సూడాన్ మధ్య ప్రాంతంలో తన యువ శిష్యుడైన యోషే బిన్ నూన్‌తో కలసి ఈ ప్రయాణం చేశారు. మీరు నడుస్తూ ఉండండి. రెండు సముద్రాలు కలిసే ప్రదేశంలో మీకొక దాసుడు (బహుశా మానవాకారంలో ఉన్న దైవదూత) తారసపడతాడు. మీరు అతని సహచర్యంలో గడపండి అని దేవుడు సూచనాప్రాయంగా తెలియజేశాడు.

63. శిష్యుడు ఇలా అన్నాడు : “చూశారా! ఎంత పనయిందో! మనం ఆ బండరాయి దగ్గర ఆగినపుడు, నేను చేప సంగతి మరచిపోయాను. ఈ సంగతి చెప్పకుండా షైతాన్ నన్ను మరపునకు గురిచేశాడు. చేప కడు విచిత్రంగా సముద్రంలోకి జారుకుంది.’ 64. మూసా ఇలా అన్నాడు : ‘అరెరె! మనం వెతుకుతున్న ప్రదేశం అదే కదా!’ ఇక వారిద్దరూ తమ అడుగుజాడల ఆధారంగా వెనక్కి తిరిగి వచ్చారు. 65. అక్కడ వారు మా దాసులలో ఒక దాసుణ్ణి కనుగొన్నారు. మేమతనికి మా కారుణ్యం నుండి ప్రత్యేకంగా అను గ్రహించి ఉన్నాము. మా వద్ద నుండి ఒక ప్రత్యేక విద్యను అతనికి నేర్పాము.

قَالَ أَرَأَيْتَ إِذْ أَوَيْنَا إِلَى الصَّخْرَةِ
فَإِنِّي نَسِيتُ الْحُوتَ وَمَا أَنسَانِيهُ إِلَّا
الشَّيْطَانُ أَنْ أَذْكُرَهُ ۚ وَاتَّخَذَ سَبِيلَهُ
فِي الْبَحْرِ ۖ عَجَبًا ﴿٦٣﴾ قَالَ ذَٰلِكَ مَا كُنَّا
نَبْغِ ۚ فَارْتَدَّا عَلَىٰ آثَارِهِمَا
قَصَصًا ﴿٦٤﴾ فَوَجَدَا عَبْدًا مِّنْ عِبَادِنَا
آتَيْنَاهُ رَحْمَةً مِّنْ عِندِنَا وَعَلَّمْنَاهُ مِن
لَّدُنَّا عِلْمًا ﴿٦٥﴾

---

మీరు ఆ స్థలానికి చేరుకున్నప్పుడు, మీరు అల్పాహారంగా తీసుకెళుతున్న చేప విచిత్రమైన రీతిలో నీటిలోనికి వెళ్ళిపోతుందన్న విషయం కూడా మూసా (అలైహిస్సలాం)కు సంకేతప్రాయంగా తెలుపబడింది. ఆ సంఘటన ఒకానొకచోట జరిగింది. చేప ఆయన శిష్యునివద్ద ఉంది. కాని శిష్యుడు ఈ విషయాన్ని మూసా (అలైహిస్సలాం)కు చెప్పటం మరచిపోయాడు. కొంతదూరం ముందుకు వెళ్ళాక ఈ సంగతి తెలుసుకున్న మూసా తక్షణం వెనక్కి తిరిగి వచ్చారు. తాను ఏ వ్యక్తి

(ఖిజర్)ని కలుసుకోవటానికి సుదీర్ఘ ప్రయాణం చేశారో ఆ వ్యక్తి ఆ సాగరసంగమం వద్ద కనిపించారు.

66. మూసా అతనితో, 'మీకు నేర్పబడిన విద్యను నేను మీ నుండి నేర్చుకునేందుకు కొంతకాలం పాటు మీ సహచర్యంలో ఉండనిస్తారా?' అన్నాడు. 67. 'మీరు నా వెంట ఉండి ఓర్పు వహించలేరు. 68. అయినా మీ జ్ఞాన పరిధిలో లేని దానిపై మీరెలా ఓర్పు వహించగలరు?' అని ఆయన సమాధానమిచ్చాడు. 69. దానికి మూసా, 'దైవచిత్తమయితే తమరు నన్ను సహనశీలునిగా పొందుతారు. ఏ విషయంలోనూ నేను మీ మాటను ఎదిరించను' అని విన్నవించుకున్నాడు. 70. 'మీరు నా వెంట రాదలిస్తే ఒక షరతు! నేను స్వయంగా వివరించనంత వరకూ ఏ విషయం గురించి కూడా నన్ను అడగకూడదు' అని ఆ సజ్జనుడు చెప్పాడు.

قَالَ لَهُ مُوسٰى هَلْ اَتَّبِعُكَ عَلٰٓى اَنْ
تُعَلِّمَنِ مِمَّا عُلِّمْتَ رُشْدًا ﴿٦٦﴾ قَالَ اِنَّكَ
لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٦٧﴾ وَكَيْفَ
تَصْبِرُ عَلٰى مَا لَمْ تُحِطْ بِهٖ خُبْرًا ﴿٦٨﴾ قَالَ
سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ صَابِرًا وَّ لَآ
اَعْصِيْ لَكَ اَمْرًا ﴿٦٩﴾ قَالَ فَاِنِ اتَّبَعْتَنِيْ
فَلَا تَسْـَٔلْنِيْ عَنْ شَيْءٍ حَتّٰٓى اُحْدِثَ لَكَ
مِنْهُ ذِكْرًا ﴿٧٠﴾

---

ఆ దైవదాసునికి (ఖిజర్‌కు) దేవుడు విశిష్ట జ్ఞానసంపదను ప్రసాదించాడు. తద్వారా ఆయన ప్రాపంచిక విషయాలలో కొన్ని అసాధారణమైన నిర్ణయాలు గైకొనేవారు. ఈ జ్ఞానం ద్వారా ఆయన పలు సందర్భాలలో ఆనవాయితీకి విరుద్ధంగా ఉండే పనులు చేసేవారు. అందుకే తన సహచర్యంలో ఉంటానని కోరిన మూసా (అలైహిస్సలాం) నుద్దేశించి ఆయన, 'మీరు నావెంట ఉండి ఓర్పు వహించలేర'ని చెప్పారు.

71. వారిరువురూ ముందుకు సాగిపోయారు. కడకు వారు ఒక పడవలో ఎక్కినపుడు, ఆ వ్యక్తి పడవలో రంధ్రం వేశాడు. మూసా ఇలా అన్నాడు : 'ఏమిటి, మీరు ఈ పడవలో ప్రయా

فَانْطَلَقَا حَتّٰٓى اِذَا رَكِبَا فِي السَّفِيْنَةِ
خَرَقَهَا ۭ قَالَ اَخَرَقْتَهَا لِتُغْرِقَ اَهْلَهَا

لَقَدْ جِئْتَ شَيْـًٔا اِمْرًا ﴿٧١﴾ قَالَ اَلَمْ
اَقُلْ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٧٢﴾
قَالَ لَا تُؤَاخِذْنِيْ بِمَا نَسِيْتُ وَ لَا
تُرْهِقْنِيْ مِنْ اَمْرِيْ عُسْرًا ﴿٧٣﴾ فَانْطَلَقَا
حَتّٰۤى اِذَا لَقِيَا غُلٰمًا فَقَتَلَهٗ ۙ قَالَ اَقَتَلْتَ
نَفْسًا زَكِيَّةً ۢ بِغَيْرِ نَفْسٍ ؕ لَقَدْ جِئْتَ
شَيْـًٔا نُّكْرًا ﴿٧٤﴾

ణించే వారందరినీ ముంచివేయు టానికేనా ఇందులో రంధ్రం వేశారు? ఏమయినా మీరు చేసిన ఈ పని దారుణ మైనది.' 72. 'మీరు నా వెంట ఉండి ఓపిక పట్టలేరని ముందే అన్నానా!' అని ఆ వ్యక్తి చెప్పాడు. 73. దానికి మూసా, 'నా మరుపుపై నన్ను నిలదీయ కండి. నా వ్యవహారంలో కఠినంగా వ్యవహరించకండి' అని ప్రాధేయ పడ్డాడు. 74. తరువాత వారుభయులూ కలిసి ముందుకు నడిచారు. చివరకు వారికి ఒక కుర్రవాడు ఎదురుపడ్డాడు. ఆ వ్యక్తి ఆ కుర్రవాణ్ణి చంపేశాడు. మూసా ఉండబట్టలేక, 'మీరు ఒక అమాయక ప్రాణాన్ని బలి గొన్నా రేమిటి? ఆ అబ్బాయి ఎవరినీ చంప లేదు కదా! ఏమయినా మీ ఈ నిర్వాకం అసంబద్ధమైనది' అన్నాడు.

మంచి పడవలో లోపం ఏర్పరచటం, కుర్రవాణ్ణి చంపటం మంచి పనులు కావు. అయితే ఇందులో నిగూఢ విషయం దాగి ఉందని రాబోయే ఒక సూక్తి ద్వారా విదితమవుతోంది. ముమ్మాటికీ ఈ పనులు చెడు పనులే. కాని వాస్తవికత రీత్యా అవి చేయవలసిన పనులు, లాభదాయకమైన పనులు.

సాధారణంగా దుష్ట సమస్య (Problem of Evil)గా పేర్కొనబడే సమస్యకు కూడా ఇందులో సమాధానం ఉంది. మానవ జగతిలోని ఎన్నో వస్తువులను చూసి ప్రాపంచిక వ్యవస్థలో చెడుగులున్నాయని భావించటం జరుగుతుంది. కాని వాటి వెనుక లోతైన అర్థం ఉంటుంది. ప్రస్తుత జీవితంలో ఆ పరమార్థంపై తెరపడి ఉంటుంది. కాని పరలోకంలో తెర తొలగిపోతుంది. అప్పుడు మనిషికి తెలుస్తుంది – జరగవలసిందే జరిగిందని !

قَالَ اَلَمْ اَقُلْ لَّكَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ
مَعِيَ صَبْرًا ﴿٧٥﴾ قَالَ اِنْ سَاَلْتُكَ عَنْ
شَيْءٍۭ بَعْدَهَا فَلَا تُصٰحِبْنِيْ ۚ قَدْ بَلَغْتَ
مِنْ لَّدُنِّيْ عُذْرًا ﴿٧٦﴾ فَانْطَلَقَا ٚ حَتّٰٓى
اِذَآ اَتَيَآ اَهْلَ قَرْيَةِ ِۨاسْتَطْعَمَآ اَهْلَهَا
فَاَبَوْا اَنْ يُّضَيِّفُوْهُمَا فَوَجَدَا فِيْهَا
جِدَارًا يُّرِيْدُ اَنْ يَّنْقَضَّ فَاَقَامَهٗ ؕ
قَالَ لَوْ شِئْتَ لَتَّخَذْتَ عَلَيْهِ اَجْرًا ﴿٧٧﴾
قَالَ هٰذَا فِرَاقُ بَيْنِيْ وَ بَيْنِكَ ۚ
سَاُنَبِّئُكَ بِتَاْوِيْلِ مَا لَمْ تَسْتَطِعْ عَّلَيْهِ
صَبْرًا ﴿٧٨﴾

◆ 75. ఆ దాసుడు ఇలా అన్నాడు: 'నా వెంట ఉండి సహనం వహించటం మీ వల్ల కాదని నేను మీతో ముందే చెప్ప లేదా!?' 76. మూసా ఇలా బ్రతిమా లాడు: 'ఇకమీదట గనక నేను మిమ్మల్ని ఏ విషయం గురించయినా ప్రశ్నిస్తే నన్ను మీ వెంట ఉంచకండి. నా సంజా యిషీలకు సంబంధించి ఇక మీరు ఆఖరి హద్దుకు చేరుకున్నట్లే.' 77. దరిమిలా వారిద్దరూ నడక సాగించారు. కడకు వారు ఒక ఊరికి చేరుకున్నప్పుడు, తమకు భోజనం సమకూర్చమని అక్కడి స్థానికులను కోరారు. కాని వారికి ఆతిథ్యం ఇవ్వటానికి అక్కడి వారు నిరాక రించారు. తరువాత అక్కడ వారికి కూలి పోవటానికి సిద్ధంగా ఉన్న ఒక గోడ కని పించింది. ఆ వ్యక్తి ఆ గోడకు మరమ్మత్తు చేసి నిలబెట్టాడు. 'తమరు తలచుకుంటే ఈ పనికిగాను ప్రతిఫలం తీసుకోవచ్చు కదా!' అని మూసా అతనికి సూచిం చాడు. 78. ఆ వ్యక్తి ఇలా అన్నాడు : 'ఇక మీకూ–నాకూ మధ్య వేర్పాటు జరిగిపోయింది. మీరు ఓపిక పట్ట లేకపోయిన ఆ (మూడు) విషయాల్లోని వాస్తవికతను నేను మీకు వివరిస్తాను.

---

హజ్రత్ మూసా(అ), హజ్రత్ ఖిజర్ లాంటి మహనీయులు ఒక ఊరికి వెళ్ళినప్పుడు, అక్కడి ప్రజలు తమను అతిథులు(బాటసారులు)గా భావించి, ఆతిథ్యమిస్తారని ఆశించారు. కాని ఆ ఊరివారు ఆతిథ్యమివ్వటానికి నిరాకరించారు. దీనినిబట్టి తెలిసేదేమిటంటే తాము సత్యసంధులు, దైవసన్నిధులు అయినంత మాత్రాన అవతలి వారికి కూడా తాము సత్యసంధులుగా కనిపించాలని ఏమీ లేదు. ఆ ఊరివారే గనక వీళ్ళ గొప్పదనాన్ని పసిగట్టి ఉంటే తప్పకుండా ఆతిథ్యమిచ్చి

సత్కరించేవారే. కాని వీళ్ళ నిరాడంబరతను చూసి, వీళ్ళ గొప్పతనాన్ని ఊహించలేక పోయారు. ఊరివారు వీళ్ళ వాలకాన్ని మాత్రమే చూశారు గాని వాళ్ళ అంతరంగాన్ని చూడలేదు.

ఊరివారు అమర్యాదగా ప్రవర్తించినప్పటికీ అసహనానికి లోనుకాకుండా, పడిపోవటానికి సిద్ధంగా ఉన్న గోడను హ॥జ్రత్ ఖిజర్ మరమ్మత్తు చేశారు. సజ్జనులైన దైవదాసులు ఎదుటి వారి ప్రవర్తనను బట్టి ఉపకారం చేయరు. ఎదుటివారు తమ యెడల ఎలా వ్యవహరించినా సరే, తాము మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ ఎదుటివారికి ఉపకారమే చేస్తారు.

79. పడవ విషయానికివస్తే, అది సముద్రంలో పని చేసుకునే కొంతమంది నిరుపేదలది. నేను ఆ పడవలో లోపం ఏర్పరచదలిచాను. ఎందుకంటే ఎదర ఒక రాజు ఉన్నాడు. అతను కనిపించిన ప్రతి పడవనూ బలవంతంగా లాక్కుంటాడు.

أَمَّا السَّفِينَةُ فَكَانَتْ لِمَسَاكِينَ يَعْمَلُونَ
فِي الْبَحْرِ فَأَرَدتُّ أَنْ أَعِيبَهَا وَكَانَ
وَرَاءَهُم مَّلِكٌ يَأْخُذُ كُلَّ سَفِينَةٍ
غَصْبًا ﴿٧٩﴾

---

హ॥జ్రత్ ఖిజర్ పడవను పనికిరానిదిగా చేయలేదు, అందులో తాత్కాలికంగా లోపం మాత్రమే ఏర్పరచారు. ఎందుకంటే ఆ పడవ వెళుతున్న దిశలో ఒక రాజు ఉన్నాడు. అతను కనిపించిన ప్రతి మంచి పడవను స్వాధీనం చేసుకుంటున్నాడు. బహుశా అతను యుద్ధ సన్నాహాల్లో ఉండి ఉంటాడు. ఈ పేదవాళ్ళ పడవను కూడా రాజు లాక్కుంటే వారి బ్రతుకు తెరువుకు మరో మార్గం ఉండదు. అందుకే ఆ పడవలో లోపం ఏర్పరిస్తే రాజభటులు దీనిని పనికిరాని పడవగా భావించి వదలివేస్తారు. ఇదీ ఈ చర్య వెనుక దాగివున్న పరమార్థం!

దీనిని బట్టి బోధపడేదేమిటంటే, ప్రపంచంలో ఎవరికి ఏ అవాంఛనీయ సంఘటన ఎదురయినా కలత చెందకూడదు. దురనుమానానికి లోనుకారాదు. దైవికంగా జరిగిన ఈ సంఘటనలో తప్పకుండా ఏదో మేలు దాగి ఉందని భావించి, రాజీపడిపోవాలి.

80. ఇక అబ్బాయి వ్యవహారమంటారా, అతని తల్లిదండ్రులు విశ్వాసులు. ఆ అబ్బాయి పెద్దవాడై, తన తలబిరుసుతనంతో, తిరస్కార ధోరణితో వారిని

وَأَمَّا الْغُلَامُ فَكَانَ أَبَوَاهُ مُؤْمِنَيْنِ
فَخَشِينَا أَن يُرْهِقَهُمَا طُغْيَانًا وَ

కُفْرًا ﴿٨٠﴾ فَأَرَدْنَا أَنْ يُبْدِلَهُمَا رَبُّهُمَا
خَيْرًا مِنْهُ زَكٰوةً وَأَقْرَبَ رُحْمًا ﴿٨١﴾

వేధిస్తాడని మాకు భయమేసింది. 81. అందుకే వారి ప్రభువు వారికి, అతని స్థానంలో అతనికన్నా పరిశుద్ధుడయిన, మృదు స్వభావుడైన సంతానాన్ని ప్రసాదించాలని మేము అభిలషించాము.

---

ఇక ఆ అబ్బాయి విషయానికి వస్తే మానవుని పరిజ్ఞానం చాలా పరిమితం. దేవుడు మాత్రమే సర్వజ్ఞాని. ఎందులో ఏ మేలుందో, ఏ కీడు ఉందో దైవానికే తెలుసు. కాబట్టి మనిషి నిత్యం సహనం, సంయమనంతో వ్యవహరించాలి. సర్వకాల సర్వావస్థల్లో కృతజ్ఞతాభావాన్ని అలవరచుకోవాలి. ఎల్లప్పుడూ దేవుని నుండి మేలునే ఆశించాలి. ఎందుకంటే ఒక మనిషి బాగోగుల గురించి స్వయంగా ఆ మనిషికి తెలిసిన దానికన్నా ఎక్కువగా దైవానికే తెలుసు.

وَأَمَّا الْجِدَارُ فَكَانَ لِغُلٰمَيْنِ يَتِيمَيْنِ
فِي الْمَدِينَةِ وَكَانَ تَحْتَهُ كَنْزٌ لَّهُمَا وَكَانَ
أَبُوهُمَا صَالِحًا ۚ فَأَرَادَ رَبُّكَ أَنْ يَبْلُغَا
أَشُدَّهُمَا وَيَسْتَخْرِجَا كَنْزَهُمَا ۖ رَحْمَةً
مِّنْ رَّبِّكَ ۚ وَمَا فَعَلْتُهُ عَنْ أَمْرِي ۚ
ذٰلِكَ تَأْوِيلُ مَا لَمْ تَسْطِعْ عَّلَيْهِ صَبْرًا ﴿٨٢﴾

82. ఇకపోతే ఆ గోడ సంగతి; అది ఆ బస్తీలోని ఇద్దరు అనాథ బాలురది. ఆ గోడ క్రింద, ఆ పిల్లల ఖజానా నిక్షిప్తమై ఉంది. ఆ అనాథల తండ్రేమో సజ్జనుడు. ఆ పసివాళ్ళిద్దరూ యుక్త వయస్సుకు చేరిన మీదట, తమ నిధిని తీసుకోవాలని మీ ప్రభువు కోరుకున్నాడు. ఇదంతా మీ ప్రభువు దయానుగ్రహంతోనే జరిగింది. నేను దీనిని నా స్వంత అభిప్రాయంతో చేయలేదు. ఇదీ మీరు సంయమనం పాటించలేకపోయిన విషయాలలోని వాస్తవికత!'

---

దేవుడు అనుక్షణం ప్రస్తుత ప్రపంచాన్ని పర్యవేక్షిస్తూ ఉన్నాడని ఈ ఉపమానాల ద్వారా అవగతం అవుతోంది. ఆయన పరీక్షించే ఉద్దేశంతో ఈ విశ్వవ్యవస్థను కారకాలకు లోబడి ఉండేలా చేసినప్పటికీ, ఆయన పదేపదే ఈ వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ఉంటాడు. దేవుడు ఒక్కోచోట నిర్మాణాత్మక పంథాను అవలంబిస్తే, ఒక్కో చోట విచ్ఛిన్నకర పంథాను అవలంబిస్తున్నట్లు మనకు అనిపిస్తుంది. కాని విశాల ప్రాతిపదికపై చూస్తే అదంతా ఆయన కారుణ్యానికి ప్రతీక అయి ఉంటుంది.

83. వారు నిన్ను జుల్‌ఖర్‌నైన్ గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు: 'నేను అతని గురించి కొంత సమాచారం మీకు తెలియజేస్తాను.' 84. మేమతనికి భువిలో రాజ్యాధికారం ప్రసాదించాము. అన్ని రకాల సాధనాసంపత్తిని అతనికి సమకూర్చాము.

وَيَسْـَٔلُونَكَ عَنْ ذِى الْقَرْنَيْنِ ۖ قُلْ
سَأَتْلُوا عَلَيْكُمْ مِّنْهُ ذِكْرًا ﴿٨٣﴾ إِنَّا مَكَّنَّا
لَهُ فِى الْأَرْضِ وَاٰتَيْنٰهُ مِنْ كُلِّ شَىْءٍ
سَبَبًا ﴿٨٤﴾

---

జుల్ ఖైర్‌నైన్ అంటే రెండు కొమ్ములు కలవాడు అని అసలు అర్థం. అంటే అతని జైత్రయాత్ర తూర్పు నుండి పడమర వరకు విస్తరించి ఉందన్న భావంలో ఈ పేరు పడింది. బహుశా ప్రాచీన ఈరాన్ చక్రవర్తి అయిన ఖుస్రో (Cyrus) యే ఈ జుల్‌ఖైర్‌నైన్ అని ప్రతీతి. ఇతను క్రీ.పూ. 5వ శతాబ్దికి చెందినవాడు. ప్రాచీన ప్రపంచంలో ఎక్కువభాగాన్ని ఈ రాజు జయించాడు. ఎట్టకేలకు అతను ఒక యుద్ధంలో వధించబడ్డాడు. న్యాయశీలుడైన చక్రవర్తిగా ఖ్యాతి గడించాడు.

85. అతను ఒక దారిగుండా సాగి పోయాడు. 86. కడకు అతను సూర్యుడు అస్తమించే స్థలానికి చేరుకున్నాడు. సూర్యుడు బురద నీటిలో మునిగే దృశ్యాన్ని అతను తిలకించాడు. అక్కడే అతనికి ఓ జాతివారు తారసపడ్డారు. మేమిలా సెలవిచ్చాము : 'జుల్‌ఖర్‌నైన్! వీరిని శిక్షించదలచినా లేక వీరి యెడల సద్వ్యవహారం చేయదలచినా అది నీ ఇష్టం.' 87.దానికి అతను ఇలా అన్నాడు: 'వీరిలో దుర్మార్గానికి ఒడిగట్టే వానిని మేము తప్పకుండా శిక్షిస్తాము. తరువాత అతను తన ప్రభువు వద్దకు మరల్చబడినపుడు, ఆయన అతనిని మరింత కఠినంగా శిక్షిస్తాడు. 88. మరెవరయితే విశ్వసించి, సదాచరణ చేస్తాడో అతని కొరకు మంచి ప్రతిఫలం

فَاَتْبَعَ سَبَبًا ﴿٨٥﴾ حَتّٰىٓ اِذَا بَلَغَ مَغْرِبَ
الشَّمْسِ وَجَدَهَا تَغْرُبُ فِىْ عَيْنٍ
حَمِئَةٍ وَّوَجَدَ عِنْدَهَا قَوْمًا ۗ قُلْنَا يٰذَا
الْقَرْنَيْنِ اِمَّآ اَنْ تُعَذِّبَ وَ اِمَّآ اَنْ
تَتَّخِذَ فِيْهِمْ حُسْنًا ﴿٨٦﴾ قَالَ اَمَّا مَنْ ظَلَمَ
فَسَوْفَ نُعَذِّبُهٗ ثُمَّ يُرَدُّ اِلٰى رَبِّهٖ
فَيُعَذِّبُهٗ عَذَابًا نُّكْرًا ﴿٨٧﴾ وَاَمَّا مَنْ اٰمَنَ وَ
عَمِلَ صَالِحًا فَلَهٗ جَزَآءَ ۨالْحُسْنٰى ۚ وَ
سَنَقُوْلُ لَهٗ مِنْ اَمْرِنَا يُسْرًا ﴿٨٨﴾

ఉంటుంది. మేము కూడా అతని పట్ల
సడలింపుల వైఖరినే అవలంబిస్తాము.'

---

జుల్‌ఖర్‌నైన్ బహుశా ఈరాన్ పశ్చిమ దిశలో జైత్రయాత్ర సాగిస్తూ ఏసియా మాంట్రిక్ వరకూ చేరుకున్నాడు. ఏజియన్ సముద్రం (Aegean Sea) అక్కడే ఉంది. అక్కడ ఎవరయినా సరే సముద్ర తీరాన నిలబడి చూస్తే సాయంసమయాన సూర్యగోళం సముద్రపు నీటిలో మునుగుతున్నట్టే కనిపిస్తుంది. జుల్ ఖర్‌నైన్ ఆ హద్దు వరకూ చేరుకున్నాడన్నమాట!

జుల్ ఖర్‌నైన్ ఆ సముద్రతీరం వరకూ ఒక యాత్రకునిగా వెళ్ళలేదు, ఒక విజేతగానే అక్కడివరకూ చేరుకున్నాడు. అక్కడ నివసించే జనులపై అతనికి పూర్తి అధికారం లభించింది. ఒక పరిపాలనాధీశునిగా వారి యెడల అతనెలా వ్యవహరించినా తిరుగు ఉండదు. అయితే జుల్ ఖర్‌నైన్ న్యాయశీలుడైన చక్రవర్తి. అతనెవరిపైనా దౌర్జన్యం చేయలేదు. కేవలం దుష్టులను, అరాచకవాదులను మాత్రమే శిక్షిస్తానని ప్రకటించాడు. శాంతిని కోరుకుంటూ, విధేయులుగా మసలుకునే వారి జోలికి రానని కూడా చాటింపు వేయించాడు.

ثُمَّ أَتْبَعَ سَبَبًا ﴿٨٩﴾ حَتَّىٰ إِذَا بَلَغَ مَطْلِعَ
الشَّمْسِ وَجَدَهَا تَطْلُعُ عَلَىٰ قَوْمٍ لَّمْ
نَجْعَل لَّهُم مِّن دُونِهَا سِتْرًا ﴿٩٠﴾
كَذَٰلِكَ وَقَدْ أَحَطْنَا بِمَا لَدَيْهِ خُبْرًا ﴿٩١﴾

89. తరువాత అతను మరో దిశలో సాగి పోయాడు. 90. చివరకు అతను సూర్యోదయం జరిగే ప్రదేశానికి చేరుకున్నప్పుడు, సూర్యుడు ఒక జాతిపై ఉదయించటం చూశాడు. వారికి సూర్యరశ్మి నుండి కాపాడుకునే ఎటువంటి ఏర్పాటునూ మేము చేయలేదు. 91. ఇదీ సంగతి! అయితే జుల్‌ఖర్‌నైన్ స్థితిగతులను మేము బాగా ఎరుగుదుము.

---

జుల్ ఖర్‌నైన్ రెండవ జైత్రయాత్ర ఈరాన్ నుండి తూర్పు ప్రాంతం వైపు సాగింది. అతను రాజ్యాలను జయించుకుంటూ నాగరికతకు ఆమడ దూరాన ఉండే ఒక గిరిజన ప్రదేశానికి చేరుకున్నాడు. ఆ జనులకు – సూర్యునికి మధ్య ఎలాంటి అడ్డూలేదు. అంటే వారు బహుశా నివాస గృహాలు కూడా లేకుండా జీవించే జనులు అయి ఉండవచ్చు.

92. తరువాత అతను మరో జైత్ర యాత్రకు సిద్ధమయ్యాడు. 93. కడకు అతను రెండు పర్వతాల మధ్య స్థలానికి చేరుకున్నప్పుడు, అక్కడ అతనికి ఓ (గిరిజన) జాతి కనిపించింది. ఏ మాటనూ అది అర్థం చేసుకోలేక పోతోంది. 94. వారిలా విన్నవించు కున్నారు : 'ఓ జుల్ఖర్నైన్! యాజూజ్ మాజూజ్‌లు మా రాజ్యంలో కల్లోలం సృష్టిస్తున్నారు. కాబట్టి మేము నీకు ఎంతో కొంత తహ్సీలు కట్టే మాటయితే నీవు వారికీ – మాకూ మధ్య ఒక అడ్డుగోడ నిర్మించగలవా?'

ثُمَّ أَتْبَعَ سَبَبًا ﴿٩٢﴾ حَتَّىٰ إِذَا بَلَغَ بَيْنَ
السَّدَّيْنِ وَجَدَ مِن دُونِهِمَا قَوْمًا لَّا
يَكَادُونَ يَفْقَهُونَ قَوْلًا ﴿٩٣﴾ قَالُوا
يَا ذَا الْقَرْنَيْنِ إِنَّ يَأْجُوجَ وَمَأْجُوجَ
مُفْسِدُونَ فِي الْأَرْضِ فَهَلْ نَجْعَلُ
لَكَ خَرْجًا عَلَىٰ أَن تَجْعَلَ بَيْنَنَا وَبَيْنَهُمْ
سَدًّا ﴿٩٤﴾

---

జుల్‌ఖర్నైన్ మూడవ జైత్రయాత్ర ఈరాన్ ఈశాన్య దిశలో సాగింది. కడకు అతను ఓ పర్వత ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడి ప్రజలు ఆటవికులు. మానవ జగతితో సంబంధాలు లేని కారణంగా వారు అతి కష్టమ్మీద మాటలను అర్థం చేసుకునేవారు.

బహుశా అది నల్ల సముద్రానికి, కేస్పియన్ సముద్రానికి మధ్యనున్న పర్వత ప్రాంతం. కొన్ని ఆటవిక తెగలు ఆ ప్రజలపై దాడి చేసి విధ్వంసం సృష్టిస్తూ ఉండేవి. వారి అభ్యర్థనపై జుల్‌ఖర్నైన్ రెండు పర్వతాల మధ్య పటిష్టమైన గోడను నిర్మించాడు.

95. సమాధానంగా జుల్ఖర్నైన్ ఇలా అన్నాడు : 'నా ప్రభువు నాకు ప్రసాదించినదే చాలా ఎక్కువ. మీరు శ్రమదానం ద్వారా నాకు సహాయపడండి చాలు. నేను మీకూ – వారికీ మధ్య ఒక గోడ నిర్మిస్తాను. 96. మీరు ఇనుప పలకలు తెచ్చి నాకివ్వండి.' చివరకు అతను రెండు కొండల మధ్య గల

قَالَ مَا مَكَّنِّي فِيهِ رَبِّي خَيْرٌ فَأَعِينُونِي
بِقُوَّةٍ أَجْعَلْ بَيْنَكُمْ وَبَيْنَهُمْ رَدْمًا ﴿٩٥﴾
آتُونِي زُبَرَ الْحَدِيدِ ۖ حَتَّىٰ إِذَا سَاوَىٰ
بَيْنَ الصَّدَفَيْنِ قَالَ انفُخُوا ۖ حَتَّىٰ إِذَا
جَعَلَهُ نَارًا قَالَ آتُونِي أُفْرِغْ عَلَيْهِ

قِطْرًا ﴿٩٦﴾ فَمَا اسْطَاعُوا أَنْ يَظْهَرُوهُ وَمَا
اسْتَطَاعُوا لَهُ نَقْبًا ﴿٩٧﴾ قَالَ هَٰذَا رَحْمَةٌ
مِنْ رَبِّي ۖ فَإِذَا جَاءَ وَعْدُ رَبِّي جَعَلَهُ
دَكَّاءَ ۖ وَكَانَ وَعْدُ رَبِّي حَقًّا ﴿٩٨﴾

సందును పూరించినపుడు, జనులనుద్దేశించి, నిప్పు మండించండని ఆజ్ఞాపించాడు. అగ్ని బాగా మండిన తరువాత, 'ఇక ఇప్పుడు కరిగిన రాగిని తీసుకురండి. దీని మీద పోస్తాను' అన్నాడు. 97. ఇక యాజూజ్ మాజూజ్‌లు ఆ గోడ ఎక్కనూలేరు. దానికి రంధ్రం వేయనూలేరు. 98. జుల్ ఖర్‌నైన్ ఇలా అన్నాడు : 'ఇది నా ప్రభువు కారుణ్యం. అయితే నా ప్రభువు వాగ్దాన సమయం ఆసన్నమయినపుడు, ఆయన దీనిని నేలమట్టం చేసేస్తాడు. నా ప్రభువు వాగ్దానం సత్యం.'

---

ప్రస్తుత (1982) సోవియట్ యూనియన్‌లో కాకాసస్ కొండలు (Cau-Casus Mountains) ఉన్నాయి. అవి కేస్పియన్ సముద్రం మొదలుకుని నల్లసముద్రం వరకూ విస్తరించి ఉన్నాయి. ఎత్తయిన ఈ పర్వతాలు ఆసియా–ఐరోపా ఖండాలకు మధ్య ప్రకృతి సిద్ధమైన గోడగా ఉన్నాయి. ఈ పర్వత సందుల్లో నుండే యాజూజ్ మాజూజ్‌ల తెగలు ఉత్తరాది నుండి ఈరాన్ సామ్రాజ్యం వైపు వచ్చి విధ్వంసం సృష్టించేవి. ఇప్పటికీ అక్కడ ఒక ప్రాచీన గోడ పురావస్తు చిహ్నాలు ఉన్నాయి. బహుశా ఈ గోడే జుల్‌ఖర్‌నైన్ నిర్మించిన గోడ అయి ఉండవచ్చు.

శత్రువు బారినుండి రక్షణ నిమిత్తం ఆనాడు 'ఇనుప గోడ'ను నిర్మించటం ఘనకార్యమే. సాధారణంగా ఇలాంటి ఘన కార్యాలు గర్వాహంకారాన్ని సృష్టిస్తాయి. కాని ఇంత గొప్ప గోడను నిర్మించిన మీదట కూడా జుల్‌ఖర్‌నైన్‌లో ఏ కోశానా గర్వం తొంగిచూడలేదు. పైగా ఎంతో వినమ్రతతో దానిని దైవకృపగా ప్రకటించుకున్నాడు. అవను మరి. దేవుని శక్తి ముందు మనిషి శక్తి దేనికీ పనికి రానిది.

وَتَرَكْنَا بَعْضَهُمْ يَوْمَئِذٍ يَمُوجُ فِي بَعْضٍ
وَنُفِخَ فِي الصُّورِ فَجَمَعْنَاهُمْ جَمْعًا ﴿٩٩﴾ وَ
عَرَضْنَا جَهَنَّمَ يَوْمَئِذٍ لِلْكَافِرِينَ

99. ఆనాడు మేము జనులను విడిచిపెడతాము. వారు అలల మాదిరిగా ఒకరింకొకరిలో చొచ్చుకుపోతారు. శంఖం ఊదబడుతుంది. అంతే, మేము వారందరినీ ఒకచోట ప్రోగుచేస్తాము.

100.ఆ రోజు మేము నరకాన్ని సత్య తిరస్కారుల ముందుకు తీసుకువస్తాము. 101. మా ఉపదేశం విషయంలో వారి కళ్లపై పొరలు క్రమ్ముకుని ఉండేవి. అప్పుడు వారు ఏమీ వినటానికి సిద్ధపడే వారు కారు.

عَرْضًا ۝ الَّذِينَ كَانَتْ أَعْيُنُهُمْ فِي غِطَاءٍ عَن ذِكْرِي وَكَانُوا لَا يَسْتَطِيعُونَ سَمْعًا ۝

---

ప్రళయ దినాన ఈ ప్రపంచం మరో ప్రపంచం అయిపోతుంది. ఆ సమయంలో సముద్రాలు, పర్వతాల హద్దులు బహుశా చెరిపివేయబడతాయి. ఎటు చూసినా జనులు అలల మాదిరిగా కనిపిస్తారు.

నేడు జనులకు బుద్ధి నేత్రంతో నరకం చూపబడుతోంది. అందుకే అది వారికి కనిపించటం లేదు. ప్రళయదినాన నరకం శారీరక నేత్రాలతో చూపించ బడుతుంది. ఆనాడు ప్రతి మనిషీ చూస్తాడు. అయితే ఈ చూపు ఎవరికీ ఏవిధంగానూ ఉపకరించదు. ఎందుకంటే ఉపదేశం విని తన కళ్లపై ఉన్న పరదాను తొలగించిన వాడే వాస్తవానికి పరదాను తొలగించినట్లు. ప్రళయ దినాన తొలగించే పరదా ప్రయోజనకరం కాబోదు – తలబిరుసులను వారి గమ్యస్థానం వరకూ చేర్చటానికే ఇదంతా.

102. ఏమిటి, తిరస్కారానికి ఒడిగట్టిన వారు, నన్ను కాదని, నా దాసులను తమ సంరక్షకులుగా చేసుకోవాలను కుంటున్నారా? మేము తిరస్కారుల ఆతిథ్యానికి నరకాన్ని సిద్ధం చేసి ఉంచాము.

أَفَحَسِبَ الَّذِينَ كَفَرُوا أَن يَتَّخِذُوا عِبَادِي مِن دُونِي أَوْلِيَاءَ ۚ إِنَّا أَعْتَدْنَا جَهَنَّمَ لِلْكَافِرِينَ نُزُلًا ۝

---

సత్యాన్ని అంగీకరించటమంటే దైవాన్ని విశ్వసించటమే. సత్యాన్ని కాదనటమంటే దైవాన్ని కాదనటమే. మనిషి ఎప్పుడు సత్యాన్ని త్రోసిపుచ్చినా ఎవరో ఒకరి అండ దండలను చూసుకుని అలా చేస్తాడు. ఇలాంటి అండదండలన్నీ బూటకమే. ఎందు కంటే ఈ లోకంలో ఒక్క నిజదైవానికి తప్ప ఎవరికీ ఎలాంటి అధికారం లేదు. తీర్పుదినాన వారిని రక్షించేవాడెవడూ ఉండడు. దేవుడు మాత్రమే రక్షకుడు. కాని వాళ్ళు తలబిరుసుతనం ప్రదర్శించి దైవసహాయాన్ని కోల్పోయారు.

103. (ప్రవక్తా!) వారితో అను : 'తమ ఆచరణల దృష్ట్యా అందరికన్నా ఎక్కువ

قُلْ هَلْ نُنَبِّئُكُم بِالْأَخْسَرِينَ

أَعْمَالًا ﴿١٠٣﴾ الَّذِينَ ضَلَّ سَعْيُهُمْ فِي
الْحَيَاةِ الدُّنْيَا وَهُمْ يَحْسَبُونَ أَنَّهُمْ
يُحْسِنُونَ صُنْعًا ﴿١٠٤﴾ أُولَٰئِكَ الَّذِينَ
كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ وَلِقَائِهِ فَحَبِطَتْ
أَعْمَالُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ
وَزْنًا ﴿١٠٥﴾ ذَٰلِكَ جَزَاؤُهُمْ جَهَنَّمُ بِمَا
كَفَرُوا وَاتَّخَذُوا آيَاتِي وَرُسُلِي
هُزُوًا ﴿١٠٦﴾

నష్టంలో ఉన్నవారెవరో నేను మీకు తెలుపనా? 104. ప్రాపంచిక జీవితంలో తమ కృషి అంతా వృధా అయినప్పటికీ, తాము చాలా మంచి పనులు చేస్తున్నా మని తలపోస్తున్నవారు. 105. ఇలాంటి వారే తమ ప్రభువు సూచనలను, ఆయన్ని కలుసుకోవటాన్ని త్రోసిపుచ్చినవారు. కనుక వారు చేసుకున్నదంతా వ్యర్థమై పోయింది. ప్రళయదినాన మేము వాటికి (వారి కర్మలకు) ఎలాంటి బరువును ఒసగము. 106. నరకమే వారి ప్రతి ఫలం. ఎందుకంటే వారు సత్యాన్ని తిరస్కరించారు. నా సూచనలను, నా సందేశహరులను వేళాకోళం చేశారు.

---

మనిషి ప్రపంచంలో పని చేస్తాడు. తన పనికి తగిన ప్రతిఫలం, గౌరవం లభించటం గమనించి తాను విజయం సాధిస్తున్నానని అనుకుంటాడు. కాని మరో వైపున తాను ఏం పోగొట్టుకుంటున్నాడో చూడడు.

ఇది అతని అవివేకం. దేవుని చిత్రపటంలో జీవిత సాఫల్యానికి అసలు సిసలు ప్రయాణం పరలోకమే. కాబట్టి ఇట్టి పరిస్థితిలో ప్రాపంచిక ప్రగతినే ప్రగతిగా భావించటం అవివేకం. ఒక రకంగా ఇది దేవుని మ్యాప్‌కు వ్యతిరేకంగా మనిషి తనదైన మ్యాప్‌ను వేసుకోవటమే. ఇది పరలోకాన్ని తొలగించి తమ జీవిత సమస్యను పరిష్కరించుకోవాలనుకోవటం వంటిది. ఇలాంటివారు ఎన్నటికీ సఫలీకృతులు కాలేరు.

దేవుడు తన సూచనలను ప్రస్ఫుటం చేస్తూనే ఉంటాడు. కాని పొద్దస్తమానం ప్రపంచం గురించే ఆలోచించేవారు ఈ సూచనలకు ప్రభావితులు అవరు. దేవుడు తన ప్రామాణిక ఆధారాలను స్పష్టం చేస్తూనే ఉంటాడు. కాని ప్రాపంచిక వ్యామోహం లో చిక్కుకు పోయిన వారు వాటి వైపు దృష్టి మరల్చరు. ఇలాంటివారు సన్మార్గపు అంచున నిలబడి ఉండి కూడా సన్మార్గాన్ని గ్రహించరు. వారు దేవుని ఉపదేశాలకు ఎలాంటి ప్రాముఖ్యం ఇవ్వలేదు. అలాంటప్పుడు వారు దైవానుగ్రహానికి ఎలా పాత్రులవుతారు?

107. నిశ్చయంగా ఎవరయితే విశ్వసించారో, సదాచరణ చేశారో, వారి ఆతిథ్యానికి 'ఫిర్‌దౌస్' వనాలు ఉంటాయి. 108. వారందులో కలకాలం ఉంటారు. వారక్కడి నుండి వెళ్ళటానికి సుతరామూ ఇష్ట పడరు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ كَانَتْ لَهُمْ جَنَّاتُ الْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾ خَالِدِينَ فِيهَا لَا يَبْغُونَ عَنْهَا حِوَلًا ﴿١٠٨﴾

---

ప్రస్తుత ప్రపంచంలో విశ్వాసులుగా, సదాచార సంపన్నులుగా రాణించాలంటే గొప్ప త్యాగాలు చేయక తప్పదు. కానరాని స్వర్గం కోసం కనిపించే స్వర్గాన్ని వదులుకోవటం అంటే యిదే. ఒత్తిడికి, బలవంతానికి ఆస్కారం లేని ప్రపంచంలో ఎవరయినా ఈ త్యాగం చేశాడంటే అతను సత్యాన్ని హృదయపూర్వకంగా అంగీకరించాడన్నమాట!

ఈ యదార్థాన్ని తెలుసుకుని, ఈ రకమయిన త్యాగానికి సిద్ధమయిన వారే పరలోకంలో శాశ్వతమైన స్వర్గసుఖాలకు అర్హులు.

109.(ప్రవక్తా!) వారికి చెప్పు: 'నా ప్రభువు నిదర్శనాలు వ్రాయటానికి సముద్రం సిరాగా మారినా, సముద్రం ఇంకిపోతుందేగాని నా ప్రభువు మాటలు మాత్రం తరగవు. ఒకవేళ అటువంటిదే, అంతే సిరాను మేము తెచ్చి సముద్రంలో కలిపినా అదీ సరిపోదు.'

قُل لَّوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمَاتِ رَبِّي لَنَفِدَ الْبَحْرُ قَبْلَ أَن تَنفَدَ كَلِمَاتُ رَبِّي وَلَوْ جِئْنَا بِمِثْلِهِ مَدَدًا ﴿١٠٩﴾

---

ఎవరయితే దైవసందేశాన్ని విశ్వసించరో వారు తిరుగులేని విషయాలను కూడా విశ్వసించరు. ఆ విషయాలు ఎంత ప్రమాణబద్ధమైనవంటే వాటిని గురించి లిఖించటానికి ప్రపంచంలో వృక్షాలన్నీ కలములుగా మారిపోయినా చాలవు. సముద్రాల్లోని సిరా అంతా అయిపోయినా ఆ జాబితా పూర్తి కాదు.

కాని మానవుడు ఎటువంటి అన్యాయపరుడు! ఎంతగా విశదీకరించినా అతను సత్యాన్ని తెలుసుకోడే!? ఎంత చెప్పినా తన జీవితాన్ని సత్యానికి అనుగుణంగా మలచుకోడే!?

110. వారికి చెప్పు : 'నేనూ మీలాంటి ఒక మానవమాత్రుణ్ణే. కాకపోతే నాకు

قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰ إِلَيَّ

దివ్యవాణి (వహీ) పంపబడుతుంది. మీ ఆరాధ్యదైవం ఒకే ఆరాధ్యదైవం. కనుక తన ప్రభువుతో సమావేశమవ్వాలని ఆశించేవాడు సదాచరణ చేయాలి. తన ప్రభువు దాస్యంలో వేరెవరినీ భాగ స్వామిగా చేర్చరాదు.'

أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ ۖ فَمَن كَانَ يَرْجُوا لِقَآءَ رَبِّهِۦ فَلْيَعْمَلْ عَمَلًا صَٰلِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِۦٓ أَحَدًا ﴿١١٠﴾

---

ప్రవక్త దేవుడుగానీ, దైవదూతగానీ కాడు. ఆయన కూడా అందరి లాంటి ఒక మానవ మాత్రుడే. కాకపోతే అతనికొక విశిష్టత ఉంది. అదేమంటే అతనివద్దకు దైవసందేశం వస్తుంది. అంటే ప్రవక్త బాహ్యపరంగా ఒక మానవ మాత్రుడే అయినా అంతర్గతంగా అతను దేవుని ప్రత్యేక ప్రతినిధి.

అందుకే సత్యాన్ని పొందేందుకు విచక్షణాజ్ఞానం అవసరం. యదార్థాన్ని దాని అగోచర రూపంలో చూడగలిగేవాడే సత్యాన్ని ఆస్వాదిస్తాడు. అతడు 'మానవ' స్థాయిలో 'ప్రవక్త'ను పసిగట్టగలగాలి.

## 19. మర్యమ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. కాఫ్ – హా – యా – ఐన్ – సాద్. 2. ఇది తన దాసుడగు జకరియ్యాపై నీ ప్రభువు దయచూపినప్పటి ప్రస్తావన. 3. అప్పుడతను తన ప్రభువును మెల్లని స్వరంతో మొరపెట్టుకున్నాడు :

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ

كٓهيعٓصٓ ﴿١﴾ ذِكْرُ رَحْمَتِ رَبِّكَ عَبْدَهُۥ زَكَرِيَّآ ﴿٢﴾ إِذْ نَادَىٰ رَبَّهُۥ نِدَآءً خَفِيًّا ﴿٣﴾

---

హజ్రత్ జకరియ్యా (అలైహిస్సలాం) హజ్రత్ మర్యమ్ (అలైహస్సలాం)కు బావగారవుతారు. మర్యమ్ తండ్రి పేరు ఇమ్రాన్. మర్యమ్ పసిపిల్లగా ఉండగానే ఆమె తల్లి మరణించింది. ఆమె 'హైకల్' నిర్వాహకురాలిగా ఉండేవారు. ఆమె తదనంతరం హజ్రత్ జకరియ్యా (అలైహిస్సలాం) హైకల్ ప్రధాన నిర్వహణాధికారిగా నియమితులయ్యారు. మర్యమ్ తల్లి మొక్కుకున్న దాని ప్రకారం మర్యమ్ హైకల్ సేవకై అంకితం చేయబడింది. జకరియ్యా ఆమెకు సమీప బంధువు కావటం

వల్లనూ, హైకల్ నిర్వహణాధికారి కూడా కావటం వల్లనూ మర్యమ్ శిక్షణా బాధ్యత కూడా ఆయనకే ఇవ్వబడింది.

జకరియ్యా 'చాలా గోప్యంగా' దైవాన్ని వేడుకున్నారు. ఆశ్చర్యకరమైన రీతిలో ఆ వేడుకోలు ఆమోదించబడింది. దీనిని బట్టి సిసలయిన దుఆ ఏదో విదితమవు తోంది. సమస్త అధికారాలు దైవాధీనమై ఉన్నాయని, ఆయన ప్రసాదిస్తేనే ఏదయినా మనిషికి ప్రాప్తిస్తుందని, లేకుంటే లేదని నమ్మి వేడుకోవటమే నిజమైన దుఆ. నిజమయిన దుఆ చేసేవారు పూర్తి ఏకాగ్రచిత్తంతో నిజదైవం వైపునకు మరలి ఉంటారు. అందుకే మనిషి లేనప్పుడు వేడుకోలు వచనాలు హృదయాంతరాళంలో నుండి పెల్లుబుకుతాయి.

قَالَ رَبِّ اِنِّیۡ وَہَنَ الۡعَظۡمُ مِنِّیۡ وَ
اشۡتَعَلَ الرَّاۡسُ شَیۡبًا وَّ لَمۡ اَکُنۡۢ
بِدُعَآئِکَ رَبِّ شَقِیًّا ﴿۴﴾ وَ اِنِّیۡ خِفۡتُ
الۡمَوَالِیَ مِنۡ وَّرَآءِیۡ وَ کَانَتِ امۡرَاَتِیۡ
عَاقِرًا فَہَبۡ لِیۡ مِنۡ لَّدُنۡکَ وَلِیًّا ﴿۵﴾ۙ
یَّرِثُنِیۡ وَ یَرِثُ مِنۡ اٰلِ یَعۡقُوۡبَ ٭ۖ وَ
اجۡعَلۡہُ رَبِّ رَضِیًّا ﴿۶﴾

4. జకరియ్యా ఇలా అభ్యర్థించుకున్నాడు: 'నా ప్రభూ! నా ఎముకలు సయితం ఉడిగిపోయాయి. వార్ధక్యం వల్ల నా తల పండిపోతోంది. ప్రభూ! నిన్ను ప్రార్థించి నేనెన్నడూ విఫలుణ్ణి కాలేదు. 5. నేను నా తదనంతరం నా బంధువుల (ఆగడాల) గురించి భయపడుతున్నాను. నా భార్యయేమో వంధ్యురాలు. కనుక (ఓ స్వామీ!) నాకు నీ వద్ద నుండి ఒక వారసుణ్ణి అనుగ్రహించు. 6. అతను నా స్థానాన్ని భర్తీ చేయగలగాలి. యాఖూబ్ సంతతికీ వారసుడు కాగలగాలి. నా ప్రభూ! అతన్ని నీ ప్రియతమునిగా చేసుకో.'

---

తన జీవితాన్నంతటినీ దైవకార్యానికి అంకితం చేసుకుని పండు ముసలిగా మారిన త్యాగమయుని నోట వెలువడిన ప్రార్థనా వాక్యాలివి. తన తదనంతరం తన కుటుంబీకుల్లో ఎవరూ ఈ కార్యాన్ని ముందుకు నడిపించే సమర్థులు ఆయనకు కనిపించలేదు. ఒకవైపు తన అశక్తత! మరోవైపు తాను చేపట్టిన కార్యక్రమ ప్రాముఖ్యత! ఆ రెండు భావనలు కూడా మిళితమై ప్రార్థనరూపంలో ఆయన అధరాల మీదుగా జాలువారాయి. సాధారణ భావంలో తన సందేశ ప్రధానమైన కార్యాన్ని ముందుకు తీసుకుపోయే దక్షత కల వ్యక్తి కావాలన్న ఆరాటం ఆయన వేడుకోలు వచనాల్లో ఉట్టిపడుతోంది.

يٰزَكَرِيَّآ اِنَّا نُبَشِّرُكَ بِغُلٰمِ اسۡمُهٗ
يَحۡيٰى ۙ لَمۡ نَجۡعَلۡ لَّهٗ مِنۡ قَبۡلُ سَمِيًّا ۝٧
قَالَ رَبِّ اَنّٰى يَكُوۡنُ لِىۡ غُلٰمٌ وَّكَانَتِ
امۡرَاَتِىۡ عَاقِرًا وَّقَدۡ بَلَغۡتُ مِنَ الۡكِبَرِ
عِتِيًّا ۝٨

7. (ఈ విధంగా సమాధానం ఇవ్వ బడింది) 'ఓ జకరియ్యా! మేము నీకు ఒక అబ్బాయి (పుడతాడని) శుభవార్తను ఇస్తున్నాము. అతని పేరు యహ్యా. లోగడ మేము ఈ పేరుగల వారెవరినీ చేయలేదు.' 8. అతనిలా విన్నవించు కున్నాడు : 'నాకు అబ్బాయి పుట్టడ మేమిటి? నా భార్యయేమో గొడ్రాలు, నేనేమో వృద్ధాప్యపు చివరి అంచులకు చేరుకున్నానాయె.'

---

ఈ ప్రార్థన 'కొడుకు' రూపంలో స్వీకృతి పొందింది. ఆ కొడుకు కూడా విలక్షణ వ్యక్తిత్వం కలవాడు అని తెలుపబడింది. ఒక వ్యక్తి పండు ముసలిగా ఉండగా, అతని ధర్మపత్ని జీవితాంతం గొడ్రాలుగా ఉండగా– ఆ వృద్ధ దంపతులకు ఈ శుభవార్త అందటం విచిత్రం! ఈ వార్ధక్యంలో సంతాన ప్రాప్తి అసాధారణ విషయం! అందుకే ఈ శుభవార్తపై జకరియ్యాకు ఆనందంతోపాటు ఆశ్చర్యమేసింది.

قَالَ كَذٰلِكَ ۚ قَالَ رَبُّكَ هُوَ عَلَىَّ هَيِّنٌ وَّ
قَدۡ خَلَقۡتُكَ مِنۡ قَبۡلُ وَلَمۡ تَكُ شَيۡــًٔا ۝٩
قَالَ رَبِّ اجۡعَلۡ لِّىۡۤ اٰيَةً ؕ قَالَ اٰيَتُكَ
اَلَّا تُكَلِّمَ النَّاسَ ثَلٰثَ لَيَالٍ سَوِيًّا ۝١٠
فَخَرَجَ عَلٰى قَوۡمِهٖ مِنَ الۡمِحۡرَابِ فَاَوۡحٰۤى
اِلَيۡهِمۡ اَنۡ سَبِّحُوۡا بُكۡرَةً وَّعَشِيًّا ۝١١

9. 'అలాగే జరుగుతుంది' అని సమా ధానం లభించింది. నీ ప్రభువు ఇలా సెలవిస్తున్నాడు : 'ఇది నాకెంతో సులభ మైన పని. నేనింతకు ముందు నిన్ను సృజించి ఉన్నాను. నిజానికి అప్పుడు నీకంటూ ఒక ఉనికే లేదు.' 10. జక రియ్యా ఇలా విన్నవించుకున్నాడు : 'నా ప్రభూ! నాకు ఏదయినా ఒక సూచనను నిర్ధారించు.' సెలవిచ్చాడు: 'నీకు సూచన ఏమిటంటే, నీవు ఆరోగ్యవంతుడిగా ఉండి కూడా మూడు రేయింబవళ్ళ వరకూ జనులతో మాట్లాడలేవు.' 11. తరువాత జకరియ్యా ప్రార్థనా గది నుండి వెడలి, జనుల సమక్షంలోకి వచ్చాడు. ఉదయం సాయంత్రం దేవుని పవిత్రతను కొనియాడండి అని సైగతోనే వారికి బోధించాడు.

ఆది మానవుడు తల్లి తండ్రి లేకుండా పుట్టడం దేవుడు చేసిన ఒక అద్భుతమైనట్లే, తల్లి తండ్రుల ద్వారా ఒక పిల్లవాడు పుట్టడం కూడా దేవుని అద్భుతమే– ఆ తల్లి దండ్రులు ముసలివారు గానివ్వండి, యుక్తవయస్సులో ఉన్నవారు గానివ్వండి! ఆయనే తొలిసారి పుట్టించినవాడు. ఆయనే ఇప్పుడూ సంతానాన్ని ప్రసాదిస్తాడు. ఇతరత్రా వస్తువులన్నీ కారకాలు మాత్రమే.

దైవకారుణ్యానికి చిహ్నంగా ఏదన్నా సూచన చెప్పమని జకరియ్యా అభ్యర్థించారు. ఆరోగ్యవంతంగా ఉండి కూడా మూడు రేయింబవళ్ళ వరకూ నీ నోట మాట రాదని తెలుపబడింది. అంటే ఆ సమయంలో భార్య గర్భవతి అయిందని భావించాలి! ఆ సమయం రాగానే ఆయన నోట మాట రాలేదు. హజ్రత్ జకరియ్యా తన ప్రార్థనా గది నుండి బయటికి వచ్చి, ఉదయం సాయంత్రం దైవాన్ని స్మరించమని, దైవారాధనలో నిమగ్నులై ఉండమని జనులకు సైగతోనే బోధించారు.

బహుశా హజ్రత్ జకరియ్యా అనుదినం జనులకు దైవోపదేశం చేస్తూ ఉండేవారు. అందువల్లనే ఆయన తన నోరు పెగలకపోయినప్పటికీ, సమావేశ స్థలానికి వచ్చి ప్రజలకు బోధించటం మానుకోలేదు. కేవలం సైగల ద్వారా ప్రజలకు చెప్పవలసిన విషయాన్ని చెప్పారు. దీనిని బట్టి సందేశహరుడు తన అనుయాయులను తీర్చిదిద్దే విషయంలో ఎంత ఆరాటంతో, పట్టుదలతో ఉంటాడో అర్థం చేసుకోవచ్చు.

12. 'ఓ యహ్యా! గ్రంథాన్ని గట్టిగా పట్టుకో.' మేమతనికి బాల్యంలోనే ధర్మావగాహనను అనుగ్రహించాము. 13. ఇంకా, మా తరఫున అతనికి మృదు మనస్సును, పరిశుద్ధతను ప్రసాదించాము. అతను మహా సాత్వికుడు. 14. తన తల్లిదండ్రుల సేవ చేసేవాడు. అతను పొగరుబోతుగానీ, ధిక్కార స్వభావిగానీ కాడు. 15. అతను పుట్టిన రోజూ, అతను మరణించే రోజూ, అతను తిరిగి బ్రతికించి లేపబడే రోజూ అతనికి శాంతి కలుగుగాక!

يٰيَحْيٰى خُذِ الْكِتٰبَ بِقُوَّةٍ ۗ وَاٰتَيْنٰهُ
الْحُكْمَ صَبِيًّا ﴿۱۲﴾ وَّحَنَانًا مِّنْ لَّدُنَّا وَ
زَكٰوةً ۗ وَكَانَ تَقِيًّا ﴿۱۳﴾ وَّبَرًّا ۢ بِوَالِدَيْهِ
وَلَمْ يَكُنْ جَبَّارًا عَصِيًّا ﴿۱۴﴾ وَسَلٰمٌ
عَلَيْهِ يَوْمَ وُلِدَ وَيَوْمَ يَمُوْتُ وَيَوْمَ
يُبْعَثُ حَيًّا ﴿۱۵﴾ ع

---

ఒక కథనం ప్రకారం హజ్రత్ యహ్యా చిన్నతనంలో సాటి బాలురు ఆడుకోవటానికి ఆయన్ని పిలిస్తే, ఆయన సున్నితంగా నిరాకరిస్తూ, 'మనం సృష్టించబడింది

ఇందు నిమిత్తం కాద'న్నారు. దీనినిబట్టి పసితనం నుండే ఆయనలో మానవ జీవిత లక్ష్యం గురించిన జిజ్ఞాస మెండుగా ఉండేదని అర్థమవుతోంది. అలాగే మొదటి నుండే ఆయనలో ఆధ్యాత్మికత, దయార్ద్రత, సాత్వికత, పరోపకార భావన పుష్కలంగా ఉండేవి. ఆయన తన తల్లిదండ్రుల హక్కులను నెరవేర్చటంలో సాటిలేని మేటిగా ఉండేవారు. ఆయనలో తలబిరుసుతనం, గర్వం వంటివి ఏ కోశానా ఉండేవికావు.

ఈ సుగుణాలే మనిషి ఎదుగుదలకి దోహదపడతాయి. ఇలాంటి గుణ నిధినే దేవుడు తన కార్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకుంటాడు. ఇహంలోనూ, పరంలోనూ అలాంటివానిపై దైవకారుణ్యం వర్షిస్తుంది.

16. (ప్రవక్తా!) గ్రంథంలోని మర్యమ్ వృత్తాంతాన్ని కూడా ప్రస్తావించు. అప్పుడామె తన వారి నుండి వేరై తూర్పు వైపున ఉన్న స్థలంలోకి వెళ్ళిపోయింది. 17. తరువాత ఆమె వారికి చాటుగా తెర కట్టుకుంది. అప్పుడు మేము ఆమె వద్దకు మా దూతను పంపాము. అతడు ఆమె సమక్షంలో సంపూర్ణ మానవాకారంలో ప్రత్యక్షమయ్యాడు. 18. మర్యమ్ ఇలా అంది : 'నువ్వు ఏమాత్రం దైవభీతిగలవాడవైనా, నేను నీ బారి నుండి కరుణామయుడయిన దేవుని శరణు వేడుతున్నాను.' 19. అతనిలా అన్నాడు: 'నేను నీ ప్రభువు తరఫున పంపబడిన వాడనమ్మా! నీకొక పరిశుద్ధుడయిన బాలుడిని ఇవ్వటానికి(పంపబడ్డాను)'. 20. మర్యమ్ ఇలా చెప్పింది : 'నాకు బాలుడు కలగటమేమిటి? నన్ను ఏ పురుషుడూ తాకనయినా లేదు కదా! నేను చెడు నడత గల స్త్రీనీ కానే!?' 21. దైవదూత చెప్పాడు: 'ఇలాగే జరుగుతుంది. ఇది తనకు చాలా తేలిక అని నీ ప్రభువు సెల

وَاذْكُرْ فِي الْكِتٰبِ مَرْيَمَ إِذِ
انْتَبَذَتْ مِنْ أَهْلِهَا مَكَانًا شَرْقِيًّا ﴿١٦﴾
فَاتَّخَذَتْ مِنْ دُوْنِهِمْ حِجَابًا
فَأَرْسَلْنَا إِلَيْهَا رُوْحَنَا فَتَمَثَّلَ لَهَا
بَشَرًا سَوِيًّا ﴿١٧﴾ قَالَتْ إِنِّيْ أَعُوْذُ
بِالرَّحْمٰنِ مِنْكَ إِنْ كُنْتَ تَقِيًّا ﴿١٨﴾ قَالَ
إِنَّمَا أَنَا رَسُوْلُ رَبِّكِ لِأَهَبَ لَكِ
غُلٰمًا زَكِيًّا ﴿١٩﴾ قَالَتْ أَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّ
لَمْ يَمْسَسْنِيْ بَشَرٌ وَّلَمْ أَكُ بَغِيًّا ﴿٢٠﴾
قَالَ كَذٰلِكِ قَالَ رَبُّكِ هُوَ عَلَيَّ هَيِّنٌ
وَلِنَجْعَلَهٗ اٰيَةً لِّلنَّاسِ وَرَحْمَةً مِّنَّا وَ
كَانَ أَمْرًا مَّقْضِيًّا ﴿٢١﴾

విస్తున్నాడు. మేమతనికి ప్రజల కొరకు సూచనగా, మా తరపున కారుణ్యంగా చేయదలిచాము. ఇదొక నిర్ధారిత విషయం.'

---

తల్లి చేసుకున్న మొక్కు ప్రకారం హజ్రత్ మర్యమ్ హైకల్ (బైతుల్ మఖ్దిస్) సేవకై అంకితం చేయబడింది. ప్రాచీన హైకల్ కట్టడంలోని తూర్పు భాగం స్త్రీల కొరకు ప్రత్యేకించబడి ఉండేది. ఆమె ఆ ప్రదేశంలోనే ఒక అడ్డుతెర కట్టుకుని ఏకాంత ప్రార్థనలో లీనమైపోయారు. ఆ తరువాత ఒక రోజు తన వద్దకు మానవాకారంలో ఆరోగ్యవంతుడైన ఒక వ్యక్తి ప్రత్యక్షమవటం ఆమె గమనించారు. సహజంగానే ఆమె కలవరానికి లోనయ్యారు. కాని ఆ వ్యక్తి తాను దైవ దూతనని, దైవాజ్ఞపైనే తాను వచ్చానని, అద్భుతమైన రీతిలో దైవాదేశానుసారం ఆమెకు ఓ బిడ్డను ప్రసాదించటానికి ఏతెంచానని అన్నాడు.

ఈ విధంగా హజ్రత్ మసీహ్ (అలైహిస్సలాం) – ఏసుక్రీస్తు– అద్భుతమయిన రీతిలో పుట్టడం దేవుని ఓ గొప్ప సూచన. ఒక దైవప్రవక్తగా ఆయన్ని నమ్మి నడుచుకోవటంలో యూదులు సందిగ్ధానికి లోను కాకూడదని, ఆయన ప్రబోధించిన దైవ విషయాలను వారు శిరసావహించాన్నలదే దీని పరమార్ధం. కాని ఇంతటి స్పష్టమయిన నిదర్శనం చూసిన తరువాత కూడా యూదులు ఏసుక్రీస్తు (అలైహిస్సలాం)ను తిరస్కరించారు.

فَحَمَلَتْهُ فَانْتَبَذَتْ بِهٖ مَكَانًا قَصِيًّا ﴿٢٢﴾
فَاَجَآءَهَا الْمَخَاضُ اِلٰى جِذْعِ النَّخْلَةِ
قَالَتْ يٰلَيْتَنِيْ مِتُّ قَبْلَ هٰذَا وَكُنْتُ
نَسْيًا مَّنْسِيًّا ﴿٢٣﴾

22. తరువాత మర్యమ్ గర్భవతి అయింది. దానిని మోసుకుంటూ ఓ దూర ప్రదేశానికి వెళ్ళిపోయింది. 23. తరువాత పురిటి నొప్పులు ఆమెను ఓ ఖర్జూర చెట్టు వద్దకు చేర్చాయి. 'నేను దీనికి పూర్వమే చచ్చిపోయి ఉంటే ఎంత బాగుండేది! నేనొక మరుపుకు గురయిన వస్తువునైతే ఎంత బాగుండేది!' అంటూ విలపించింది.

---

హజ్రత్ మర్యమ్ ఉన్నత, ధార్మిక వంశానికి చెందిన కన్య. అటువంటి ఒక అవివాహితురాలు అకస్మాత్తుగా గర్భవతి అవటమంటే దిగ్భ్రాంతి చెందవలసిన విషయమే. పైగా ఇది ఆమెకు ఓ కఠిన పరీక్ష! పుట్టెడు దుఃఖంతో ఆమె బైతుల్

మఖ్దిస్ నుండి బయలుదేరి, కొంత దూరాన ఉన్న బైత్ లహమ్ అనే స్థలానికి చేరు కుంది. పురిటి నొప్పులు మొదలైనప్పుడు ఆమె ఆ జనావాసాన్ని వదలి ఒక ఖర్జూర వృక్షాన్ని ఆశ్రయించింది. శీలవతి అయిన ఒక అవివాహిత మహిళకు ఇలాంటి పరిస్థితి ఎదురవటం అనూహ్యం. ఆ ఆవేదన వర్ణనాతీతం. అందుకే ఆమె నోట అలాంటి మాటలు వెలువడ్డాయి.

24. దైవదూత మర్యమ్‌ను ఆమె దిగువ వైపు నుండి పిలుస్తూ ఇలా అన్నాడు : 'దుఃఖించకు. నీ ప్రభువు నీకు దిగువన ఒక చెలమను సృజించాడు. 25. నీవు ఖర్జూరపు కాండాన్ని నీ వైపు ఊపు. నీపైన పండిన ఖర్జూర పండ్లు రాల్తాయి. 26. ఇక నీవు తిను. త్రాగు. నీ కన్ను లను చల్లబరచుకో. ఏ మనిషి అయినా నీకు కనబడితే, 'నేను కరుణామయునికై ఉపవాసవ్రతం పాటిస్తున్నాను. ఈ రోజు నేను ఎవరితోనూ మాట్లాడను' అని చెప్పు.

فَنَادٰىهَا مِنْ تَحْتِهَآ اَلَّا تَحْزَنِيْ قَدْ
جَعَلَ رَبُّكِ تَحْتَكِ سَرِيًّا ﴿٢٤﴾ وَهُزِّيْٓ
اِلَيْكِ بِجِذْعِ النَّخْلَةِ تُسٰقِطْ عَلَيْكِ
رُطَبًا جَنِيًّا ﴿٢٥﴾ فَكُلِيْ وَاشْرَبِيْ وَقَرِّيْ
عَيْنًا ۚ فَاِمَّا تَرَيِنَّ مِنَ الْبَشَرِ اَحَدًا ۙ
فَقُوْلِيْٓ اِنِّيْ نَذَرْتُ لِلرَّحْمٰنِ صَوْمًا
فَلَنْ اُكَلِّمَ الْيَوْمَ اِنْسِيًّا ﴿٢٦﴾

---

అటువంటి గడ్డు పరిస్థితిలో హజ్రత్ మర్యమ్‌ను ఓదార్చే మార్గం ఒకే ఒక్కటుంది– దైవదూత వచ్చి దేవుని తరఫున ఆమెకు ఊరట యివ్వటం! అదే జరిగింది. ఆందోళన చెందకు. ఇదంతా దైవ ప్రణాళికననుసరించే జరుగుతుంది. నీకు సమీపంలోనే స్వచ్ఛమయిన నీటి చెలమ వెలువరించబడింది. ఈ ఖర్జూర వృక్షం నీకు ప్రతిసారీ తాజా ఖర్జూరపండ్లను ఇస్తూ ఉంటుంది. కాబట్టి తింటూ త్రాగుతూ ఉండు. దుఃఖించకు అని దైవదూత సూచించాడు.

ఇక ఆ పిల్లవాని విషయానికి వస్తే; దేవుని మహిమతో పుట్టిన ఈ బాలుడే స్వయంగా నీ తరఫున సమాధానం ఇచ్చుకుంటాడు. నీవు బనీ ఇస్రాయీల్ ఆనవాయితీ ప్రకారం మౌన వ్రతం పాటించు. ఎవరయినా మనిషి నీకు తారసపడి, ప్రశ్నిస్తే ఈ బాలుని వైపు సైగ చెయ్యి. ఆ బాలుడే చెప్పాల్సిందంతా చెప్పి నిన్ను నీ బాధ్యత నుండి విముక్తం చేస్తాడు అని కూడా దైవదూత చెప్పాడు.

27. తరువాత ఆమె ఆ శిశువును ఎత్తుకుని తన జాతి జనుల వద్దకు వచ్చింది. వారిలా అన్నారు : 'ఓ మర్యమ్! నువ్వు ఓ పెద్ద తుఫానునే సృష్టించావు. 28. ఓ హారూన్ సోదరీ! నీ తండ్రి ఏ చెడుకూ పాల్పడలేదు. నీ తల్లి కూడా చెడు నడత గలది కాదే!'

فَاَتَتْ بِهٖ قَوْمَهَا تَحْمِلُهٗ ؕ قَالُوْا یٰمَرْیَمُ لَقَدْ جِئْتِ شَیْـًٔا فَرِیًّا ﴿۲۷﴾ یٰۤاُخْتَ هٰرُوْنَ مَا كَانَ اَبُوْكِ امْرَاَ سَوْءٍ وَّ مَا كَانَتْ اُمُّكِ بَغِیًّا ﴿۲۸﴾

---

దైవదూత ఓదార్పు మాటలు విన్న తర్వాత హజ్రత్ మర్యమ్‌లో ఆత్మవిశ్వాసం ఇనుమడించింది. ఆమె తన పిల్లవాణ్ణి ఎత్తుకుని, తన వంశీయుల వద్దకు వచ్చింది. ఆమెను ఆ స్థితిలో చూసిన యూదులంతా ఆమెను తీవ్రంగా నిందించారు. మర్యమ్ దైవదూత చెప్పినట్లుగానే చేశారు. అంటే, ఆమె ఏ సమాధానం ఇవ్వకుండా ఆ బాలుని వైపు సంజ్ఞ చేశారు. అంటే ఈ బాలుడు సామాన్యుడు కాడు. కావాలంటే మీరు ఇతన్ని ప్రశ్నించుకోండి. ఇతను మాతృ ఒడిలో ఉన్న పసివాడే అయినప్పటికీ మీ మాటల్ని అర్థం చేసుకుంటాడు. చాలా స్పష్టంగా మిమ్మల్ని సమాధానపరుస్తాడు.

29. తరువాత మర్యమ్ ఆ పసిపిల్లవాని వైపు సైగ చేసింది. 'ఒడిలో ఉన్న ఈ పసికందుతో మేమెలా మాట్లాడగలం?' అని వారన్నారు. 30.(పిల్లవాడు) పలికాడు : 'నేను దైవదాసుడను. ఆయన నాకు గ్రంథం వొసగాడు. నన్ను ప్రవక్తగా చేశాడు. 31. నేనెక్కడ ఉన్నాసరే నన్ను శుభవంతునిగా చేశాడు. నేను జీవించి ఉన్నంత కాలం నమాజ్ చేయమని, జకాత్ ఇస్తూ ఉండమని నాకు తాకీదు చేశాడు. 32. నన్ను నా తల్లి సేవకునిగా చేశాడు. నన్ను దౌర్జన్యపరునిగానూ, కర్కశునిగానూ చేయలేదు. 33. నేను పుట్టిన రోజున, నేను మరణించే రోజున, నేను బ్రతికించి లేపబడే రోజున నాకు శాంతి ఒనగూడుతుంది!'

فَاَشَارَتْ اِلَیْهِ ؕ قَالُوْا كَیْفَ نُكَلِّمُ مَنْ كَانَ فِی الْمَهْدِ صَبِیًّا ﴿۲۹﴾ قَالَ اِنِّیْ عَبْدُ اللّٰهِ ؕ اٰتٰىنِیَ الْكِتٰبَ وَ جَعَلَنِیْ نَبِیًّا ﴿۳۰﴾ وَّ جَعَلَنِیْ مُبٰرَكًا اَیْنَ مَا كُنْتُ ۪ وَ اَوْصٰنِیْ بِالصَّلٰوةِ وَ الزَّكٰوةِ مَا دُمْتُ حَیًّا ﴿۳۱﴾ وَّ بَرًّۢا بِوَالِدَتِیْ ؗ وَ لَمْ یَجْعَلْنِیْ جَبَّارًا شَقِیًّا ﴿۳۲﴾ وَ السَّلٰمُ عَلَیَّ یَوْمَ وُلِدْتُّ وَ یَوْمَ اَمُوْتُ وَ یَوْمَ اُبْعَثُ حَیًّا ﴿۳۳﴾

హ్రజత్ మర్యమ్ సైగ చేసినప్పటికీ ఆ పసివాడితో తామెలా సంభాషించాలో యూదులకు అర్థం అవలేదు. అప్పుడు బాల ఏసు స్వయంగా వారితో మాట్లాడారు. హ్రజత్ మర్యమ్ శీలాన్ని శంకించే వారికి ఈ ఒక్క అద్భుతం చాలు. పైగా బాల ఏసు మాటల ద్వారా ఆయన దైవప్రవక్త కానున్నారన్న భవిష్యవాణి కూడా చెప్పబడింది.

ذٰلِكَ عِيسَى ابْنُ مَرْيَمَ ۚ قَوْلَ الْحَقِّ
الَّذِي فِيهِ يَمْتَرُونَ ﴿٣٤﴾ مَا كَانَ لِلَّهِ
أَنْ يَتَّخِذَ مِنْ وَلَدٍ ۖ سُبْحَانَهُ ۚ إِذَا
قَضَىٰ أَمْرًا فَإِنَّمَا يَقُولُ لَهُ كُنْ
فَيَكُونُ ﴿٣٥﴾

34. ఇదిగో, ఇతనే మర్యమ్ కుమారుడగు ఈసా. ప్రజలు వివాదానికి (సందిగ్ధానికి) లోనై ఉన్న సత్యవాక్కు ఇదే. 35. ఎవరినయినా కొడుకుగా చేసుకోవటం అనేది అల్లాహ్‌కు ఎంతమాత్రం శోభించదు. ఆయన పరమ పవిత్రుడు. ఆయన ఏ పనినయినా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు 'అయిపో' అనంటాడు. అంతే, అది అయిపోతుంది.

---

హ్రజత్ మసీహ్ (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం) అసాధారణ పుట్టుక ప్రపంచంలో ఒక విలక్షణమయిన సంఘటన. ఈ సంఘటనకు తాత్పర్యంగా క్రైస్తవ విద్వాంసులు చిత్రవిచిత్రమయిన విశ్వాసాలను ఏర్పరచుకున్నారు. అయితే భావార్థాలకు, భాష్యాలకు కూడా ఒక హద్దూ పద్దూ ఉంటుంది. అసాధారణమయిన ఆయన పుట్టుకను తీసుకుని ఏసుక్రీస్తును దేవుని కుమారునిగా చేసుకోవటం హద్దు మీరటమే. ఎందుకంటే ఈ విశ్వాసం అద్వితీయుడైన దేవుని ఏకత్వానికి విరుద్ధాంశం. దేవుడు ఒక్కడే. ఆయనకు సంతానం లేనేలేదు.

మరో విషయం ఏమిటంటే విశ్వంలో ఎన్నెన్నో విలక్షణమయిన విషయాలను మనం అనుదినం చూస్తూ ఉంటాము. ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువూ ఒక విలక్షణమయిన సంఘటనే. ఇప్పుడు ఏదన్నా విలక్షణమయిన వస్తువు ముందుకు వస్తే మనిషి ఏం చేయాలి? అనేక విలక్షణమయిన వస్తువులను దేవుడు సృష్టించినట్లే దీనిని కూడా సృష్టించాడని అనాలి.

وَإِنَّ اللَّهَ رَبِّي وَرَبُّكُمْ فَاعْبُدُوهُ ۚ
هَٰذَا صِرَاطٌ مُسْتَقِيمٌ ﴿٣٦﴾ فَاخْتَلَفَ

36. నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే. మీకూ ప్రభువే. కనుక మీరు ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం. 37. తరువాత వారి కూట

ములు పరస్పరం విభేదించుకున్నాయి. కనుక తిరస్కరించిన వారికి ఒక మహా గడ్డుదినం ఎదురైనప్పుడు వినాశం తప్పదు. 38. వారు మా సమక్షంలో హాజరైన రోజు వారు బాగా వింటూ ఉంటారు. బాగా చూస్తూ ఉంటారు. కాని నేడు ఈ దుర్వర్తనులు స్పష్టమయిన మార్గభ్రష్టతకు లోనై ఉన్నారు.

الْأَحْزَابُ مِنْ بَيْنِهِمْ ۖ فَوَيْلٌ لِّلَّذِينَ
كَفَرُوا مِن مَّشْهَدِ يَوْمٍ عَظِيمٍ ﴿٣٧﴾
أَسْمِعْ بِهِمْ وَأَبْصِرْ ۙ يَوْمَ يَأْتُونَنَا ۖ لَٰكِنِ
الظَّالِمُونَ الْيَوْمَ فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٣٨﴾

---

ఏసుక్రీస్తు గానీ, ఇతర ప్రవక్తలుగానీ ఒకే మార్గం– రుజుమార్గం– వైపునకు ప్రజలను పిలిచారు. ప్రజలు ఒక్కడైన దైవాన్నే తమ ప్రభువుగా చేసుకోవాలని, ఆయన్నే ఆరాధించాలని ప్రబోధించారు. కాని జరిగిందేమిటి? ప్రజలు తమ స్వంత భాష్యాలతో, మతలబులతో రుజుమార్గం నుండి వంకరటింకర దారుల్లో వెళ్ళిపోయారు. ఒకడు ఒక అర్థం తీస్తే, మరొకడు మరో అర్థం తీసుకున్నాడు. ఈ విధంగా విభేదాలు పొడసూపాయి. ఒకే దైవధర్మం అనేక మత ధర్మాలుగా చీలి పోయింది.

ప్రపంచంలో సత్యం సుస్పష్టంగానే ఉంది. కాని ఇక్కడ మనిషికి (పరీక్ష మూలంగా) స్వేచ్ఛాధికారం ఉంది గనక అతను దీనిని అవలంబించనూ గలడు, నిరాకరించనూగలడు. ఈ తాత్కాలిక స్వేచ్ఛ వల్ల మనిషి పొరపాటు చేస్తాడు. విచ్చలవిడిగా ప్రవర్తిస్తాడు. ఆధారాలు, నిదర్శనాల ద్వారా రుజుమార్గమేదో అతనికి విడమరచి చెప్పటం జరుగుతుంది. కాని అతను ఒప్పుకోడు. కాని పరలోకంలో మనిషి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించబడినప్పుడు మనిషికి మేల్కొలుపు జరుగుతుంది. నేడు అతను చూడలేకపోయిన సత్యాన్ని ఆనాడు కళ్లారా చూస్తాడు. నేడు అతను వినని దానిని ఆనాడు తన చెవులారా వింటాడు. కాని లాభం?

39. (ప్రవక్తా!) సిగ్గుతో కుమిలిపోయే ఆ రోజును గురించి వీరికి భయపెట్టు. అప్పుడు వ్యవహారం తేల్చివేయబడు తుంది. ప్రస్తుతం వారు పరధ్యానంలో పడి ఉన్నారు. వారు విశ్వసించటానికి సిద్ధంగా లేరు. 40. నిశ్చయంగా మేమే

وَأَنذِرْهُمْ يَوْمَ الْحَسْرَةِ إِذْ قُضِيَ
الْأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ وَهُمْ لَا
يُؤْمِنُونَ ﴿٣٩﴾ إِنَّا نَحْنُ نَرِثُ الْأَرْضَ
وَمَنْ عَلَيْهَا وَإِلَيْنَا يُرْجَعُونَ ﴿٤٠﴾

భువికి, భువిపై నివసించే వారందరికీ వారసులవుతాము. జనులు మా వద్దకే మరల్చబడతారు.

---

ప్రపంచంలో మనిషి వైఫల్యాన్ని ఎదుర్కొన్నప్పటికీ మళ్లీ తన తప్పులను సరిదిద్దుకుని సఫలీకృతుడయ్యే అవకాశం అతనికి ఉంటుంది. అతనికి వెన్నుదన్నుగా నిలిచి, సంక్షోభం నుండి గట్టెక్కించే సహవాసులు, శ్రేయోభిలాషులు ఇక్కడుంటారు. కాని పరలోకంలోని వైఫల్యం అలాంటిది కాదు. అక్కడ అతన్ని ఆదుకునే ఆప్తులు, స్నేహితులు ఎవరూ ఉండరు. ప్రపంచంలో అన్నీ చక్కదిద్దుకోగలిగే అవకాశం ఉండి కూడా ఏమీ చేసుకోలేకపోయిన తన దురవస్థను తలచుకుని మనిషి సిగ్గుతో కుమిలిపోతాడు.

మనిషి చెడుగులన్నింటికీ మూలం అతను తనను తాను గొప్పవాడుగా ఊహించుకోవటమే. తనకు తానే యజమానినని అనుకుంటాడు. అది మధ్యలో ఉన్న విరామం మాత్రమే. మొదట్లో కూడా దేవుడే వస్తువులన్నింటికీ యజమాని. చివర్లో కూడా ఆయనే అన్నింటికీ యజమాని. దేవుడు తప్ప 'ఇది నాది' అని సవాలు చేసే యజమాని ఎవడూ మిగలడు.

41. ఇంకా ఈ గ్రంథంలో ఇబ్రాహీమ్‌ను గురించి ప్రస్తావించు. నిశ్చయంగా అతను సత్యవంతుడు, ప్రవక్త. 42. అతను తన తండ్రితో ఇలా అన్నప్పుడు (జరిగిందేమిటి?) : 'ఓ నాన్నా! మీరు వినలేని, కనలేని, మీకు ఏ విధంగానూ తోడ్పడలేని వాటిని ఎందుకు పూజిస్తున్నారు? 43. నాన్నా! మీ వద్ద లేని జ్ఞానం నా వద్దకు వచ్చింది. కనుక మీరు నా మాట వినండి. నేను మీకు సరైన మార్గం చూపుతాను. 44. నా తండ్రీ! షైతాన్‌ను పూజించకండి. నిశ్చయంగా షైతాన్ కరుణామయుడైన

وَاذْكُرْ فِي الْكِتٰبِ اِبْرٰهِيْمَ ۬ اِنَّهٗ كَانَ
صِدِّيْقًا نَّبِيًّا ﴿٤١﴾ اِذْ قَالَ لِاَبِيْهِ يٰۤاَبَتِ
لِمَ تَعْبُدُ مَا لَا يَسْمَعُ وَلَا يُبْصِرُ وَلَا يُغْنِيْ
عَنْكَ شَيْـًٔا ﴿٤٢﴾ يٰۤاَبَتِ اِنِّيْ قَدْ جَآءَنِيْ
مِنَ الْعِلْمِ مَا لَمْ يَاْتِكَ فَاتَّبِعْنِيْۤ
اَهْدِكَ صِرَاطًا سَوِيًّا ﴿٤٣﴾ يٰۤاَبَتِ لَا
تَعْبُدِ الشَّيْطٰنَ ؕ اِنَّ الشَّيْطٰنَ كَانَ
لِلرَّحْمٰنِ عَصِيًّا ﴿٤٤﴾ يٰۤاَبَتِ اِنِّيْۤ اَخَافُ

أَن يَمَسَّكَ عَذَابٌ مِّنَ الرَّحْمَٰنِ فَتَكُونَ
لِلشَّيْطَٰنِ وَلِيًّا ﴿٤٥﴾

దేవునికి అవిధేయుడు. 45. ఓ నాన్నా! కరుణామయుడైన దేవుని శిక్ష ఏదయినా మిమ్మల్ని కబళిస్తుందేమోనని, మీరు షైతాన్ సావాసిగా మారిపోతారేమోనని నాకు భయంగా ఉంది.'

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) ఇరాక్‌లో జన్మించారు. ఆయన తండ్రి ఆజర్ విగ్రహారాధకుడు. ఆయనకు దైవదౌత్యం లభించినప్పుడు; విగ్రహారాధనను విడిచిపెట్టి ఏక దైవారాధన చేయమని ఆయన తన తండ్రికి ఉపదేశించారు. అన్యధా దేవుని నిలదీతకు లోనుకావలసి వస్తుందని నచ్చజెప్పారు.

షైతాన్ దాస్యం అంటే అర్థం స్వయంగా షైతాన్‌ను పూజించటం అని కాదు, షైతాన్ చూపిన వస్తువును పూజించటం. మానవుడు ఎవరో ఒకరికి ఉన్నతస్థాయిని కల్పించి, అతని ముందు తన శ్రద్ధాభక్తుల నివాళి ఘటించే నైజం మనిషిలో పొందుపరచబడి ఉంది. ఈ నిజభావనకు ప్రధాన కేంద్రం దైవం మాత్రమే. కాని షైతాన్ ఏదో ఒక విధంగా మనిషి ఆలోచనలను పెడదారి పట్టిస్తాడు. మనిషిని ముష్రిక్కుగా మార్చి, అతను నిజ దైవానికి ఘటించవలసిన శ్రద్ధాభక్తులను దైవేతరులకు ఘటించేలా చేయాలన్నది షైతాన్ లక్ష్యం.

قَالَ أَرَاغِبٌ أَنتَ عَنْ آلِهَتِي
يَٰإِبْرَٰهِيمُ ۖ لَئِن لَّمْ تَنتَهِ لَأَرْجُمَنَّكَ ۖ وَ
اهْجُرْنِي مَلِيًّا ﴿٤٦﴾ قَالَ سَلَٰمٌ عَلَيْكَ ۖ
سَأَسْتَغْفِرُ لَكَ رَبِّي ۖ إِنَّهُ كَانَ بِي
حَفِيًّا ﴿٤٧﴾ وَأَعْتَزِلُكُمْ وَمَا تَدْعُونَ مِن
دُونِ اللَّهِ وَأَدْعُوا رَبِّي عَسَىٰ أَلَّا
أَكُونَ بِدُعَاءِ رَبِّي شَقِيًّا ﴿٤٨﴾

46. తండ్రి ఇలా అన్నాడు : 'ఏమిటి, నువ్వు నా దేవతల పట్లనే విముఖత చూపుతున్నావా ఇబ్రాహీమ్! నువ్వు గనక నీ ధోరణిని మానుకోకపోతే, నిన్ను రాళ్ళతో కొట్టి చంపేస్తాను. నువ్వు నన్ను శాశ్వతంగా విడిచిపో.'47. (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు : '(సరే నాన్నా!) మీకు సలామ్. నేను మీ మన్నింపుకై నా ప్రభువును వేడుకుంటాను. నిశ్చయంగా ఆయన నాపై జాలి కలవాడు. 48. నేను మిమ్మల్నీ, అల్లాహ్‌ను కాదని మీరు

మొరపెట్టుకునే వారిని కూడా విడిచి
పోతున్నాను.నేను మటుకు నా ప్రభువునే
వేడుకుంటాను. నా ప్రభువును వేడుకుని
నిష్ఫలుణ్ణి కాబోనని నేను ఆశిస్తున్నాను.'

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) విమర్శించిన విగ్రహాలు కేవలం రాతి బొమ్మలు కావు. ఆనాటి ఇరాక్ ప్రజల దృష్టిలో ఆ విగ్రహాలు చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుని ఉన్నాయి. వారి కంటికి ఇబ్రాహీం ఒక సాధారణ మనిషిగా కనిపించేవారు. అదే సమయంలో ఆ విగ్రహాలు మహిమాన్విత పర్వత శిఖరాలుగా కానవచ్చేవి. ఈ కారణంగానే తమ విగ్రహాలను విమర్శించిన కన్న కొడుకును ఆజర్ తీవ్రంగా మందలించాడు.

సందేశ ప్రక్రియ దైవికమయిన ప్రక్రియ. అందువల్లనే అది ప్రారంభమైనప్పుడు దైవిక భావాలు భావనలతో ప్రారంభమవుతుంది. ఆహూతుడు సందేశ ప్రదాత యెడల కరకుగా ప్రవర్తించినప్పటికీ సందేశ ప్రదాత మృదువుగానే స్పందిస్తాడు. అతనితో తగవు పెట్టుకోడు. అలాగే సందేశ ప్రదాత తన కార్యక్షేత్రంలో ఏకాకిగా, నిస్సహాయునిగా ఉన్నప్పుడు కూడా నిరాశా నిస్పృహలకు లోనవడు. ఎందుకంటే అతనికి దేవుని అండదండలు ఉంటాయి. ఎల్లప్పుడూ తనకు దేవుని తోడ్పాటు ఉండగలదన్న దృఢ నమ్మకం అతనికి ఉంటుంది.

49. ఆ విధంగా అతను ఆ జనుల నుండి వేరైపోయాడు. అల్లాహ్‌ను కాదని వారు పూజించే వాటన్నింటి నుండి కూడా అతను తెగత్రెంపులు చేసుకున్నాడు. అప్పుడు మేమతనికి ఇస్‌హాఖ్, యాఖూబులను ప్రసాదించాము. వారిలో ప్రతి ఒక్కరినీ మేము ప్రవక్తగా చేశాము. 50. వారికి మా కారుణ్య భాగాన్ని ఇచ్చాము. వారి పేరు ప్రతిష్ఠలను ఇనుమడింప జేశాము. వారిని ఉన్నతికి చేర్చాము.

فَلَمَّا اعْتَزَلَهُمْ وَمَا يَعْبُدُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ ۙ وَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ وَيَعْقُوْبَ ۭ وَكُلًّا
جَعَلْنَا نَبِيًّا ﴿٤٩﴾ وَوَهَبْنَا لَهُمْ مِّنْ رَّحْمَتِنَا وَ
جَعَلْنَا لَهُمْ لِسَانَ صِدْقٍ عَلِيًّا ﴿٥٠﴾ ع

సాధారణంగా మనిషి తన కుటుంబీకుల, తన వర్గీయుల మధ్య జీవించటానికి ఇష్టపడతాడు. అలాంటి మనిషిని తమ ఊరి నుండి, తమ వర్గం నుండి దూరంగా పొమ్మని హెచ్చరించటం అతన్ని అగమ్య గోచరమయిన ఎడారి ప్రదేశానికి తరిమికొట్టడం వంటిదే. అయితే కేవలం అల్లాహ్ కోసం ఇంటి నుండి వెళ్ళగొట్టబడిన దాసునికి అంతకన్నా మంచి నివాస గృహాన్ని ప్రసాదిస్తాడని అల్లాహ్ ఇబ్రాహీం (అలై) సంఘటన ద్వారా నిరూపించాడు. ఒక వ్యక్తిని అనామకునిగా చేయాలని లోకం అకారణంగా యత్నిస్తే అల్లాహ్ ఆ వ్యక్తి కీర్తి ప్రతిష్ఠలు లోకంలో మార్మోగిపోయేలా చేస్తాడు. ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) విషయంలో జరిగింది అదే.

وَاذْكُرْ فِي الْكِتٰبِ مُوْسٰىٓ ۟ اِنَّهٗ كَانَ
مُخْلَصًا وَّ كَانَ رَسُوْلًا نَّبِيًّا ﴿٥١﴾ وَ
نَادَيْنٰهُ مِنْ جَانِبِ الطُّوْرِ الْاَيْمَنِ وَ
قَرَّبْنٰهُ نَجِيًّا ﴿٥٢﴾ وَ وَهَبْنَا لَهٗ مِنْ
رَّحْمَتِنَآ اَخَاهُ هٰرُوْنَ نَبِيًّا ﴿٥٣﴾

51. ఇంకా ఈ గ్రంథంలో మూసా విషయాన్ని కూడా ప్రస్తావించు. నిశ్చయంగా అతను ప్రత్యేకంగా ఎన్నుకోబడినవాడు. దైవ సందేశహరుడు, దైవప్రవక్త. 52. మేమతనిని తూరు పర్వతం కుడి వైపు నుండి పిలిచాము. అతనితో రహస్య సంభాషణ జరిపే నిమిత్తం దగ్గరకు చేర్చుకున్నాము. 53. ఇంకా–మా కారుణ్యంతో మేమతని సోదరుడు హారూన్‌ను కూడా ప్రవక్తగా చేసి అతనికి తోడుగా ఇచ్చాము.

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) మద్‌యన్ నుండి ఈజిప్టుకు నడచి వెళుతున్నారు. ఈ ప్రయాణంలో ఆయన తూరు పర్వతం మీదుగా వెళ్ళారు. అక్కడే దేవుడాయన్ని ప్రవక్త పదవితో సత్కరించాడు. దేవుడు గతంలో అన్ని కాలాల్లోనూ ప్రవక్తల్ని ఎంపిక చేశాడు. వారి వద్దకు జిబ్రీల్ (దైవదూత) ద్వారా తన సందేశం పంపేవాడు. కాని దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) పట్ల దేవుడు ప్రత్యేకంగా వ్యవహరించాడు. ఆయనతో ప్రత్యక్షంగా సంభాషించాడు. మూసా సోదరుడైన హారూన్‌ను కూడా ప్రవక్తగా చేసి, మూసాకు సహాయకునిగా ఉండమని చెప్పాడు. ఆనాటి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యానే బహుశా దేవుడు ఈ ప్రత్యేక వ్యవహారం చేసి ఉంటాడు. ఎందుకంటే ఒకవైపు ఈజిప్టులో ఫిరౌన్ లాంటి నిరంకుశ చక్రవర్తి ఉండగా, మరోవైపు యూదు జాతి పతనావస్థలో ఉంది.

ఏదయినా ఒక జాతి అణచివేతకు గురైనప్పుడు దానిని ఉద్ధరించేందుకు దేవుడు తోడ్పాటు నందిస్తాడు. ముఖ్యంగా ఆ జాతి వారిలో ప్రవక్తను పంపినప్పుడు దైవసహాయం అవశ్యంగా అందుతుంది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై ఉద్దేశించిన ఈ కార్యం నిశ్శబ్దంగా జరిగిపోతుంటుంది.

وَاذْكُرْ فِي الْكِتٰبِ إِسْمٰعِيلَ ۚ إِنَّهُ كَانَ
صَادِقَ الْوَعْدِ وَكَانَ رَسُولًا نَّبِيًّا ﴿٥٤﴾ وَ
كَانَ يَأْمُرُ أَهْلَهُ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ ۖ وَ
كَانَ عِنْدَ رَبِّهِ مَرْضِيًّا ﴿٥٥﴾ وَاذْكُرْ فِي
الْكِتٰبِ إِدْرِيسَ ۚ إِنَّهُ كَانَ صِدِّيقًا
نَّبِيًّا ﴿٥٦﴾ وَرَفَعْنٰهُ مَكَانًا عَلِيًّا ﴿٥٧﴾

54. ఇంకా ఈ గ్రంథంలో ఇస్మాయీల్ విషయాన్ని కూడా ప్రస్తావించు. అతను వాగ్దానపాలనలో సత్యసంధుడు. దైవ సందేశహరుడు, దైవప్రవక్త. 55. అతడు తన వారికి నమాజ్, జకాత్‌ల గురించి ఆదేశించేవాడు. తన ప్రభువు దృష్టిలో ఎంతో ప్రియతముడుగా ఉండేవాడు. 56. ఇంకా – గ్రంథంలో ఇద్రీస్ గురించి కూడా ప్రస్తావించు. నిశ్చయంగా అతను సత్యవంతుడు, దైవ ప్రవక్త. 57. మేమతనిని అత్యున్నత స్థాయికి చేర్చాము.

---

హజ్రత్ ఇస్మాయీల్ హజ్రత్ ఇబ్రాహీమ్ కుమారుడు. హజ్రత్ ఇద్రీస్ బహుశా నూహ్ ప్రవక్తకు పూర్వం ప్రభవించారు. ఈ ప్రవక్తల రెండు సుగుణాలు ఇక్కడ విశేషంగా ప్రస్తావించబడ్డాయి. (1) వారి సత్యసంధత. (2) ప్రజలను నమాజ్, జకాత్‌ల గురించి నొక్కి చెప్పటం–అంటే నమాజ్ రూపంలో దైవారాధన చేసి, జకాత్ రూపేణా దాసుల హక్కులను చెల్లించమని ప్రబోధించటం అన్నమాట! ఈ సుగుణాలే వారిని దైవసన్నిధిలో ప్రియతములుగా చేశాయని, వారు ఉన్నత శ్రేణికి చెందినవారుగా పరిగణించబడ్డారని ఈ సూక్తుల ద్వారా విదితమవుతోంది.

దేవుడు తన ప్రవక్తలుగా ఎంపిక చేసుకునే వ్యక్తులలో ఈ సుగుణాలు అత్యుత్తమ స్థాయిలో ఉండేవి. అయితే దేవుడు సామాన్య విశ్వాసుల నుండి కూడా ఇలాంటి సుగుణాలనే వాంఛిస్తున్నాడు. వాటి ఆధారంగా ఆయన అంచెలంచెలుగా వారి అంతస్తుల్ని పెంచుతూ ఉంటాడు.

أُولٰٓئِكَ الَّذِينَ أَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ
النَّبِيّٖنَ مِنْ ذُرِّيَّةِ اٰدَمَ ۚ وَمِمَّنْ

58. వారంతా అల్లాహ్ అనుగ్రహ భాగ్యానికి నోచుకున్న ప్రవక్తలు. వారు ఆదమ్ సంతతిలోనివారు, నూహుతో పాటు

حَمَلْنَا مَعَ نُوحٍ وَّمِن ذُرِّيَّةِ إِبْرَاهِيمَ
وَإِسْرَائِيلَ وَمِمَّنْ هَدَيْنَا
وَاجْتَبَيْنَا ۚ إِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُ
الرَّحْمَٰنِ خَرُّوا سُجَّدًا وَبُكِيًّا ۩ ﴿٥٨﴾ السجدة

మేము ఓడలో ఎక్కించిన వారి సంతతికి చెందినవారు. ఇబ్రాహీమ్, ఇస్రాయీల్ (యాఖూబు) సంతతిలోని వారు. ఇంకా మేము సన్మార్గం చూపి, ఎంపిక చేసుకున్న వారు కూడా ఉన్నారు. వారి ముందు కరుణామయుడయిన దైవవాక్కులు వినిపించినపుడు, వారు సాష్టాంగపడి, విలపిస్తారు.

---

ఆదమ్ సంతతి నుండి, నూహ్ సంతతి నుండి, ఇబ్రాహీమ్ సంతతి నుండి ఎన్నుకున్న ప్రవక్తలను దేవుడు ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించాడు.

దేవుడు వారిపై ప్రత్యేకంగా కురిపించిన అనుగ్రహ భాగ్యాలకు, బహుమానాలకు ప్రధాన కారణం ఏమిటి? అంటే వారు దైవ ప్రస్తావన రాగానే దివ్యానుభూతికి లోనయ్యేవారు. దైవభీతితో వారి గుండెలు కంపించేవి. వారు విలపిస్తూ నేలపై పడిపోయేవారు.

"విలపిస్తూ కరుణామయుని సన్నిధిలో సాష్టాంగపడటం" అనేది దేవుని ఔన్నత్యం, ఘనత్వాల స్వీకృతికి పరాకాష్ఠ వంటిది. ఈ స్థాయి ఎవరికి ప్రాప్తించినా వారు విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదించారని అనవచ్చు. దైవప్రవక్తలకు ఈ స్థానం ప్రత్యేకంగా ప్రాప్తిస్తుంది.

فَخَلَفَ مِن بَعْدِهِمْ خَلْفٌ أَضَاعُوا
الصَّلَاةَ وَاتَّبَعُوا الشَّهَوَاتِ ۖ فَسَوْفَ
يَلْقَوْنَ غَيًّا ﴿٥٩﴾ إِلَّا مَن تَابَ وَآمَنَ وَ
عَمِلَ صَالِحًا فَأُولَٰئِكَ يَدْخُلُونَ الْجَنَّةَ
وَلَا يُظْلَمُونَ شَيْئًا ﴿٦٠﴾

59. ఆ తరువాత వీరి స్థానంలో అసమర్థులయిన వారు వచ్చి నమాజులను కోల్పోయారు. కోర్కెల వెనుకపడ్డారు. కనుక అనతి కాలంలోనే వారు తమ చెడుగును చూసుకుంటారు. 60. అయితే ఎవరు పశ్చాత్తాపపడి, విశ్వసించి, సత్కార్యాలు చేశారో – అలాంటివారే స్వర్గంలో ప్రవేశిస్తారు. వారి హక్కు ఏ కాస్త కూడా కాజేయబడదు.

---

ప్రవక్త సందేశం ద్వారా స్ఫూర్తి పొంది, సుశిక్షితులైన కార్యకర్తలలో ఉండే సుగుణాలేమిటంటే, వారు తమ మనోవాంఛలకు బానిసలవరు. వారు దైవాన్ని అత్యధికంగా స్మరిస్తూ ఉంటారు. ఈ స్మరణకు ప్రతిరూపమే నమాజ్.

ప్రవక్తలను అనుసరించే వారిలోని భావితరాలు గనక అలసత్వానికి లోనై, తమ కోర్కెలను అనుసరిస్తే వారు దైవసన్నిధిలో మార్గవిహీనులుగా పరిగణించ బడతారు. మేము ప్రవక్తల వంశీయులం అని చెప్పుకున్నంత మాత్రాన వారికి ఒరిగేదేమీ ఉండదు. అలాంటి వారు చేరవలసిన చోటికే చేర్తారు. వారిలో మళ్లీ తమ నిజధర్మం వైపునకు మరలి, నిజభావంలో విశ్వాసులుగా, సదాచార సంపన్నులుగా రాణించినవారే రక్షించబడతారు.

جَنّٰتِ عَدْنِ الَّتِيْ وَعَدَ الرَّحْمٰنُ عِبَادَهٗ
بِالْغَيْبِ ۭ اِنَّهٗ كَانَ وَعْدُهٗ مَاْتِيًّا ۝61 لَا
يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا اِلَّا سَلٰمًا ۭ وَلَهُمْ
رِزْقُهُمْ فِيْهَا بُكْرَةً وَّعَشِيًّا ۝62 تِلْكَ
الْجَنَّةُ الَّتِيْ نُوْرِثُ مِنْ عِبَادِنَا مَنْ
كَانَ تَقِيًّا ۝63

61. వారి కొరకు శాశ్వతంగా ఉండే స్వర్గ వనాలుంటాయి. వాటిని గురించి కరుణామయుడు తన దాసులతో గోప్యంగా వాగ్దానం చేసి ఉన్నాడు. ఆ వాగ్దానం ఖచ్చితంగా నెరవేరుతుంది. 62. అందులో వారు సలాం (శాంతి) పలుకు తప్ప వ్యర్థమయిన మాటలు ఏమీ వినరు. వారి జీవనోపాధి వారికి ఉదయం సాయంత్రం లభిస్తూ ఉంటుంది. 63. ఇదీ ఆ స్వర్గం. మా దాసులలో దైవభీతి కలవారిని మేము దానికి వారసులుగా చేస్తాము.

---

ప్రస్తుత ప్రపంచం పరీక్షా స్థలం కావటం వల్ల ప్రతి ఒక్కరికీ ఇక్కడ స్వేచ్ఛ లభించింది. ఇక్కడ మంచిని అవలంబించే వారికీ స్వేచ్ఛ ఉంది, చెడును అవలం బించేవారికి కూడా స్వేచ్ఛ ఉంది. తత్కారణంగా ఈ ప్రపంచంలో సత్యవంతుడైన వ్యక్తికి ఎన్నడూ సుఖసౌఖ్యాలు ప్రాప్తించవు. అతను వ్యక్తిగతంగా ఎంత సజావుగా ప్రవర్తించినా ఇతరుల అపసవ్యమైన చేష్టలు, అనుచితమైన మాటలు అతన్ని ప్రశాంతంగా ఉండనివ్వవు. ప్రజలు తమకు లభించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దుర్వినియోగం చేసి వాతావరణాన్ని కలుషితం చేస్తారు.

ఇలాంటి వారికి స్వర్గంలో నివసించే అర్హత లేదు. ఎందుకంటే అది సజ్జనుల చోటు, సమంజసమైన మాటలు పలికేవారు ఉండవలసిన స్థలం. ప్రపంచంలో ముళ్ల మాదిరిగా కాకుండా పువ్వుల మాదిరిగా నివసించిన వారే స్వర్గంలో ఉండదగినవారు.

ప్రపంచంలో వ్యర్థమైన, అపసవ్యమైన విషయాలకు దూరంగా ఉంటూ సహన శీలురుగా, శాంతిమూర్తులుగా జీవితం గడపటం చాలా కఠినం. దానికోసం

ప్రజలు తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై తమకు తాముగా ఆంక్షలు విధించుకోవలసి వస్తుంది. ఇది చాలా క్లిష్టమైనది. దైవానికి భయపడే వ్యక్తి మాత్రమే ఇంతటి త్యాగానికి సిద్ధమవుతాడు. దైవానికి భయపడేవారు మాత్రమే ప్రపంచంలో స్వర్గలోక వాసులుగా బ్రతుకుతారు. ఇలాంటి వారే పరలోకంలోని శాశ్వతమయిన స్వర్గవనాలలో ప్రవేశింపజేయబడతారు.

وَمَا نَتَنَزَّلُ إِلَّا بِأَمْرِ رَبِّكَ ۖ لَهُ مَا
بَيْنَ أَيْدِينَا وَمَا خَلْفَنَا وَمَا بَيْنَ
ذَٰلِكَ ۚ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ﴿٦٤﴾ رَّبُّ
السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا
فَاعْبُدْهُ وَاصْطَبِرْ لِعِبَادَتِهِ ۚ هَلْ تَعْلَمُ
لَهُ سَمِيًّا ﴿٦٥﴾

64. '(దైవదూతలం అయిన) మేము నీ ప్రభువు ఆదేశం లేకుండా దిగిరాము. మా ముందున్నదయినా, మా వెనుక ఉన్నదయినా, వాటి మధ్యనున్నదయినా – అంతా ఆయనదే.' నీ ప్రభువు మరచి పోయేవాడు కాడు సుమా! 65. ఆకాశాలకు, భూమికి, వాటి మధ్య నున్న సమస్తానికి ఆయనే ప్రభువు. కనుక నీవు ఆయన్నే ఆరాధించు. ఆయన దాస్యంపైనే స్థిరంగా ఉండు. నీకు తెలిసినంత వరకు ఆయన గుణవిశేషాలు గలవాడు మరెవడయినా ఉన్నాడా?

---

ఇస్లామీయ సందేశ కార్యం ప్రతికూల వాతావరణంలో జరుగుతున్నప్పుడు సందేశహరుడు తీవ్రమయిన వ్యతిరేకతను ఎదుర్కొంటూ ఉంటాడు. ఈ పరిస్థితిని మార్చటానికి ఏదైనా చేయాలని, ఏదయినా అద్భుతం జరిగితే బావుండునని సందేశ ప్రదాత అనుదినం కోరుకుంటూ ఉంటాడు. ఆ తరుణంలో దైవాజ్ఞ మాత్రం ఒక్కటే– సహనం వహించమని! దైవనిర్ణయం కొరకు నిరీక్షించమని!

అంతిమ దైవప్రవక్త (సఅసం)కు కూడా ఒకసారి ఇదే పరిస్థితి ఎదురయింది. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా ఆయన దైవమార్గదర్శకత్వం కోసం తహతహలాడసాగారు. కాని ఒక ఉల్లేఖనం ప్రకారం నలభై రోజుల వరకూ జిబ్రీల్ దూత రాలేదు. దైవ దూత జిబ్రీల్ ఏతెంచినప్పుడు, ఈ ఆలస్యానికి కారణమేమిటని ఆయన (స) అడిగారు. సమాధానంగా జిబ్రీల్ ఇలా అన్నారు : దైవదూతలమైన మేము దైవాజ్ఞకు బద్ధులమై ఉంటాము. దేవుని తరఫున ఏదయినా సూచన లభించినప్పుడు మాత్రమే మేము దానిని మోసుకుని వస్తాము. సూచన లభించనంతవరకూ రాలేము.

ఈ సంఘటన తర్వాత ఓర్పువహించమని ఉపదేశించబడింది. పరిస్థితుల స్వరూపాన్ని దేవుడు గమనిస్తూనే ఉన్నాడని, అయినప్పటికీ ఆయన తరఫున తదుపరి

మార్గదర్శక సూచన రాలేదంటే సంయమనంతో వ్యవహరించాలన్నదే దీని ఉద్దేశమని చెప్పబడింది. దైవేచ్ఛ మరేదయినా అయి ఉంటే ఆజ్ఞ తప్పకుండా వచ్చి ఉండేది. దేవునికన్నా ఎక్కువగా తెలిసిన వారు ఎవరూ లేరు. కాబట్టి దేవుని మార్గదర్శకత్వాన్ని మించిన మార్గదర్శకత్వం వేరొకటి ఉండదు.

"నిలిచి" ఉండే పరిస్థితుల్లో "చర్య" గైకొనే సూచనను అన్వేషించటం సరైనది కాదు. అలా చేయటం సమయానికి ముందే ఆజ్ఞను అవతరింపజేసేందుకు యత్నించటం వంటిదే. ఇది అవాంఛనీయం.

66. 'నేను మరణించిన పిదప మళ్లీ బ్రతికించి వెలికి తీయబడతానా?' అని మనిషి అంటున్నాడు. 67. ఏమిటి, అతను అసలు ఏమీ లేనప్పుడే, అతన్ని పుట్టించామన్న సంగతి మనిషికి గుర్తుకు రావటం లేదా? 68. కనుక నీ ప్రభువు తోడు! మేము వారినీ, షైతానులను కూడా సమీకరిస్తాము. తరువాత వారిని నరకం చుట్టూ, మోకాళ్ళ మీద పడి ఉన్న స్థితిలో హాజరుపరుస్తాము.

وَيَقُولُ الْإِنسَانُ أَإِذَا مَا مِتُّ لَسَوْفَ
أُخْرَجُ حَيًّا ﴿٦٦﴾ أَوَلَا يَذْكُرُ الْإِنسَانُ أَنَّا
خَلَقْنَاهُ مِن قَبْلُ وَلَمْ يَكُ شَيْئًا ﴿٦٧﴾
فَوَرَبِّكَ لَنَحْشُرَنَّهُمْ وَالشَّيَاطِينَ ثُمَّ
لَنُحْضِرَنَّهُمْ حَوْلَ جَهَنَّمَ جِثِيًّا ﴿٦٨﴾

---

ఖుర్ఆన్ అవతరణకు పూర్వం కూడా అరబ్బులు మరణానంతర జీవితాన్ని నమ్మేవారు గాని కేవలం లాంఛన ప్రాయంగా మాత్రమే నమ్మేవారు. అందుకే మరణానంతర జీవితానికి సంబంధించిన ప్రభావం వారి దైనందిన జీవితంలో కనిపించేది కాదు. వారి క్రియాత్మక జీవితం భిన్నంగా ఉండేది – పైపెచ్చు వారిలా అనేవారు : జీవితమంటే ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే. మరణించిన మీదట మమ్మల్ని తిరిగి లేపే వాడెవడు? మా నుండి లెక్క తీసుకునేవాడెవడు?

ఈ నిర్లక్ష్యానికి లేక నిరాకరణకు కారణం మనిషి చిత్తశుద్ధితో యోచించక పోవటమే. అతను గనక యోచన చేసినట్లయితే అతని తొలిసారి పుట్టుకే అతని మలిసారి పుట్టుకకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఇక్కడ "షైతానులు" అంటే నాయకులు అన్నమాట. ఈ నాయకులు మాయమాటలతో జనులను మోసగించేవారు. ఆ విధంగా షైతానులు చేసే పనిని నాయకులు చేసేవారన్నమాట! అందుకే జనులు వారిని ఉపేక్షించలేరు. కాని పర లోకంలో వారి సత్తా అంతరించిపోతుంది. అక్కడ వారి అనుయాయులతో పాటు ఈ పెత్తందార్లు కూడా పరాభవపు గోతుల్లో పడవేయబడతారు.

69. పిదప మేము ప్రతి వర్గంలో నుంచి, కరుణామయునికి వ్యతిరేకంగా అందరికన్నా అధికంగా తలబిరుసుతనం ప్రదర్శించిన వారిని వేరు చేస్తాము. 70. నరకానికి ఆహుతి అవటానికి ఎక్కువ పాత్రులెవరో మాకు బాగా తెలుసు. 71. మీలో దాని గుండా (నరకం మీదుగా) సాగిపోనివారు ఎవ్వరూ ఉండరు. దీనిని నెరవేర్చవలసిన బాధ్యతను నీ ప్రభువు అవశ్యంగా ఖరారు చేసుకున్నాడు. 72. తరువాత మేము భయభక్తులు కలవారిని కాపాడుకుంటాము. దుర్మార్గులను మాత్రం అందులోనే పడి ఉండేలా వదలివేస్తాము.

ثُمَّ لَنَنْزِعَنَّ مِنْ كُلِّ شِيعَةٍ أَيُّهُمْ أَشَدُّ
عَلَى الرَّحْمَٰنِ عِتِيًّا ﴿٦٩﴾ ثُمَّ لَنَحْنُ أَعْلَمُ
بِالَّذِينَ هُمْ أَوْلَىٰ بِهَا صِلِيًّا ﴿٧٠﴾ وَإِنْ
مِنْكُمْ إِلَّا وَارِدُهَا ۚ كَانَ عَلَىٰ رَبِّكَ
حَتْمًا مَقْضِيًّا ﴿٧١﴾ ثُمَّ نُنَجِّي الَّذِينَ اتَّقَوْا
وَنَذَرُ الظَّالِمِينَ فِيهَا جِثِيًّا ﴿٧٢﴾

---

సత్యాన్ని అంగీకరించక పోవటం నేరం. కాని సత్యాన్ని త్రోసిపుచ్చే ఉద్యమం నడపటం అంతకన్నా పెద్దనేరం. సత్యానికి వ్యతిరేకంగా నేతృత్వం వహించిన వారు దేవుని దృష్టిలో నీచమైన నేరస్తులవుతారు. పరలోకంలో వారికి సామాన్య జనులకు పడే శిక్షకన్నా రెండింతల శిక్ష పడుతుంది.

ఖుర్ఆన్ వాక్యాల ద్వారా, కొన్ని ఉల్లేఖనాల ద్వారా కూడా బోధపడేదేమిటంటే; అల్లాహ్ ప్రళయదినాన జనులందరినీ నరకం మీదుగా సాగిపోయేలా చేస్తాడు. అంటే నరకంలో నుండి కాదు! నరకంపై నుండి! ఒక లోతైన సముద్రంపై గల వంతెన గుండా సాగిపోవటం వంటిదే ఇది కూడా. అతను ఉవ్వెత్తున ఎగిసిపడే సముద్ర కెరటాలను చూస్తాడు గాని అందులో మునిగిపోడు. అలాగే ప్రళయదినాన మనుషులంతా నరకంపైన గల వారధి మీదుగా సాగిపోతారు. సజ్జనులు ముందుకు సాగిపోయి స్వర్గంలో ప్రవేశిస్తారు. దుష్టులు మాత్రం ముందుకు సాగలేరు. అలాంటి వారిని నరకం పసిగట్టి తన వైపు లాక్కుంటుంది.

73. వారికి స్పష్టమయిన మా సూక్తులు వినిపించినపుడు సత్య తిరస్కారులు విశ్వసించిన వారితో 'ఇంతకీ ఈ ఉభయ వర్గాలలో ఏ వర్గం మెరుగైన స్థితిలో ఉంది? ఎవరి సమావేశం బావుంది?'

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ قَالَ
الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا أَيُّ
الْفَرِيقَيْنِ خَيْرٌ مَقَامًا وَأَحْسَنُ

نَدِيًّا ۝ وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ
هُمْ أَحْسَنُ أَثَاثًا وَرِءْيًا ۝

అనంటారు. 74. వారికి పూర్వం మేము ఎన్నోజాతులను అంతమొందించాము. అవి వీళ్ళకన్నా ఎక్కువ సాధన సంపత్తి కలవి. వీళ్ళకన్నా ఎక్కువఆర్భాటం కలవి.

---

సత్యాసత్యాలతో నిమిత్తం లేకుండా, పరలోకానికి ప్రతిగా ప్రాపంచిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు, దైవాన్ని సంతోషపెట్టే బదులు సాటి జనులను సంతోష పెట్టేందుకు యత్నించేవారు (ప్రాపంచికంగా) ఎల్లప్పుడూ విజేతలుగా కానవస్తారు. వారి చుట్టూ అట్టహాసం కనిపిస్తూ ఉంటుంది. మరోవైపు ప్రతి విషయంలోనూ ఏది సత్యం? ఏది అసత్యం? అని ఆలోచించేవారుంటారు. వారు ఎల్లప్పుడూ ప్రపంచం కన్నా పారలౌకిక పరమార్థాలకే ప్రాధాన్యత ఇస్తారు. వారు జనుల సంతోషం బదులు దైవప్రీతి గురించి ఆలోచిస్తారు. ఇలాంటి వారి వెంట సాధారణంగా తళుకు బెళుకులు, ఆర్భాటాలు ఉండవు.

ఈ 'వ్యత్యాసాన్ని' చూసి చాలామంది పప్పులో కాలేస్తారు. ప్రాపంచికంగా మంచి స్థితిలో ఉన్నవారే దేవుని ప్రియతములని, ప్రాపంచికంగా మంచి స్థితిలో లేనివారు దేవుని దృష్టిలో ప్రియతములు కారని భావిస్తుంటారు. కాని వారి ఈ ప్రమాణం (కొలమానం) తప్పు. దీనికి గత చరిత్రే సాక్షి! ఎందరు గర్విష్టులు, ధన పూజారులు భూమిలో అణగద్రొక్క బడ్డారు!? ఎన్ని ఆకాశ హర్మ్యాలు నేలమట్టమైనాయి? నేడు వాటి శిథిలాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

قُلْ مَن كَانَ فِي الضَّلَالَةِ فَلْيَمْدُدْ لَهُ
الرَّحْمَٰنُ مَدًّا ۚ حَتَّىٰ إِذَا رَأَوْا مَا
يُوعَدُونَ إِمَّا الْعَذَابَ وَإِمَّا
السَّاعَةَ فَسَيَعْلَمُونَ مَنْ هُوَ شَرٌّ
مَّكَانًا وَأَضْعَفُ جُندًا ۝

75. వారికి చెప్పు : 'అపమార్గానికి లోనై ఉన్నవానికి కరుణామయుడు వదులు ఇస్తూ పోతాడు. చివరకు వారు తమకు వాగ్దానం చేయబడే దానిని – శిక్షనో లేదా ప్రళయ ఘడియనో – చూసుకున్నప్పుడు ఎవరి స్థితి కడుహీనమయినదో, ఎవరి ముఠా బలహీనమయినదో తెలిసి వస్తుంది.

---

తలబిరుసుకు లభించిన విడుపు పరీక్షించేందుకే గాని, అతను సత్యంపై ఉన్నాడని దాని అర్థం ఎంతమాత్రం కాదు. కాని తరచూ మనిషి ఈ విషయాన్ని అర్థం చేసుకోవటంలో పొరబడతాడు. గడువు ముగిసిన ప్రకటన అయ్యే వరకూ అతని కళ్లు తెరచుకోవు.

దేవుడు కొన్ని పరమార్థాల దృష్ట్యా ఈ ప్రపంచంలోనే దాని పర్యవసానం రుచి చూపిస్తాడు.కొందరికి మృత్యువు కబళించే వరకూ అవకాశం ఇస్తాడు. తరువాత

అతను జీవితంలో చూసుకోని దానిని చూవిచూడవలసిన దుస్థితి దాపురిస్తుంది.

76.(తద్భిన్నంగా) సన్మార్గానికి వచ్చిన వారి మార్గదర్శనంలో దేవుడు సమృద్ధిని ప్రసాదిస్తాడు. మిగిలి ఉండే సదాచరణలే నీ ప్రభువు సన్నిధిలో -ప్రతిఫలం దృష్ట్యా-మేలైనవి. పరిణామం రీత్యా కూడా అవే అత్యుత్తమమైనవి.

وَيَزِيدُ اللَّهُ الَّذِينَ اهْتَدَوْا هُدًى ۗ وَ
الْبَاقِيَاتُ الصَّالِحَاتُ خَيْرٌ عِنْدَ رَبِّكَ
ثَوَابًا وَخَيْرٌ مَرَدًّا ۝٧٦

---

మనిషి సన్మార్గగామిగా ఉన్నాడంటే అతని ఆలోచనలు సరైన దిశలో సాగుతున్నాయని అర్థం. ఇలాంటి వ్యక్తి ముందు ఎలాంటి సవాళ్ళు ఎదురయినా నిశిత దృష్టితో ఆలోచించి, సరైన అవగాహనకు వస్తాడు. ఆ విధంగా అతను సన్మార్గంలో మరింత స్థిరత్వాన్ని పొందుతూ ఉంటాడు. అతని మార్గదర్శకత్వం జడ పదార్థంలా ఉండదు. పైగా అదొక సజీవమయిన వృక్షంలా శాఖోపశాఖలుగా విస్తరిస్తూ ఉంటుంది.

ప్రాపంచికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేసేవారు నిరంతరం ప్రగతి శిఖరాలను అధిరోహించినట్లే పారలౌకిక ఉన్నతికై పాటుపడేవారు కూడా నిరంతరం తమ సాధనలో ముందుకు దూసుకుపోతూ ఉంటారు. ఈ ఎదుగుదల పరలోకంలో నిల్వ అవుతూ ఉంటుంది. అది ప్రపంచంలో కనిపించదు. అయితే ప్రళయం ఈ ఆచ్ఛాదనను చీల్చి వేసినప్పుడు సన్మార్గాములు పొందిన మార్గదర్శనం ఏ విధంగా వృద్ధి చెందిందో, అతనిపట్ల జరిగే వ్యవహారం ఎటువంటిదో ప్రతి మనిషీ చూసుకుంటాడు.

77. (ప్రవక్తా!) మా సూచనలను తిరస్కరించిన ఆ వ్యక్తిని నీవు చూశావా? పైగా వాడు, 'నాకు సిరిసంపదలు, సంతానం తప్పక ఇవ్వబడతాయి' అని మితిమీరిన ధీమాతో చెబుతున్నాడు. 78. ఏమిటి, వాడుగాని అగోచరాల్లోకి తొంగి చూశాడా? లేదా వాడు కరుణామయుడయిన దేవుని వద్ద నుండి ఏదయినా హామీ పొందాడా? 79. ఎంతమాత్రం కాదు. వాడు బొంకేదంతా మేము వ్రాసు

أَفَرَأَيْتَ الَّذِي كَفَرَ بِآيَاتِنَا وَقَالَ
لَأُوتَيَنَّ مَالًا وَوَلَدًا ۝٧٧ أَطَّلَعَ
الْغَيْبَ أَمِ اتَّخَذَ عِنْدَ الرَّحْمَٰنِ
عَهْدًا ۝٧٨ كَلَّا ۚ سَنَكْتُبُ مَا يَقُولُ وَ
نَمُدُّ لَهُ مِنَ الْعَذَابِ مَدًّا ۝٧٩ وَنَرِثُهُ
مَا يَقُولُ وَيَأْتِينَا فَرْدًا ۝٨٠

కుంటాము. వాడి శిక్షను మరింతగా పెంచుతాము. 80. వాడు ఏ ఏ వస్తువుల గురించి దావా చేస్తున్నాడో వాటికి మేము వారసులమవుతాము. వాడు మాత్రం ఒంటరిగానే మా సమక్షంలో హాజరవుతాడు.

---

మనిషికి ధనబలం, అధికారబలం ప్రాప్తమైనప్పుడు అతని ఆలోచనలు పెడదారి పడతాయి. అతనిలో మీతిమీరిన ధీమా జనిస్తుంది. తన స్థాయికి ఏమాత్రం శోభించని వైఖరిని అతను అవలంబిస్తాడు. అనరాని మాటలు అనటం మొదలెడ తాడు.

ఇలాంటిదే ఒక సంఘటన మక్కాలో సంభవించింది. ఆస్ బిన్ వాయల్ అనే ఒక ముష్రిక్కు మక్కాలో ఉండేవాడు. హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్‌కి చెందిన కొంత పైకం అతని వద్ద ఉంది. తన బకాయి తీర్చుమని ఆయన అడిగినప్పుడు, నీవు ముహమ్మద్ (సఅసం) దైవదౌత్యాన్ని త్రోసిపుచ్చితేనే నీ పైకం చెల్లిస్తానని ఆస్ బిన్ వాయల్ షరతు విధించాడు. దానికి ఖబ్బాబ్; 'నేను ఎట్టి పరిస్థితిలోనూ ముహమ్మద్ (స)ను తిరస్కరించను. చివరకు నీవు చచ్చి మళ్లీ బ్రతికినా సరే' అన్నారు. దానికి ఆస్ బిన్ వాయల్, నేను గనక మళ్లీ లేపబడటం అంటూ జరిగితే అక్కడ కూడా సిరిసంపదలతో, సంతాన భాగ్యంతో తులతూగుతూ ఉంటాను. అప్పుడు నీవు బకాయి వసూలు చేసుకుందువుగానిలే అన్నాడు.

ఇదంతా బూటకపు ధీమా. ఇలాంటి ధీమా ఎవరికీ ఏవిధంగానూ ఉప కరించదు.

81. వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను – తమకు అండగా నిలుస్తారని భావించి, ఆరాధ్యులుగా చేసుకున్నారు. 82. అసంభవం! వారంతా వీళ్ళ పూజా పునస్కారాలను త్రోసిపుచ్చుతారు. వీరికి వ్యతిరేకులు అయిపోతారు.

وَاتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اٰلِهَةً
لِّيَكُوْنُوْا لَهُمْ عِزًّا ۝ كَلَّا ۭ سَيَكْفُرُوْنَ
بِعِبَادَتِهِمْ وَيَكُوْنُوْنَ عَلَيْهِمْ ضِدًّا ۝

---

మనిషి ఈ ప్రపంచంలో తాను కోరినదల్లా చేయాలనుకుంటాడు. అయినాసరే తన దుష్కర్మల దుష్ఫలితం తనకు వద్దంటాడు. ఈ రకమయిన 'అభయం' అల్లాహ్ తరఫున ఎవరికీ లభించదు. అందుకే అతను దైవానికి ప్రియతములు అనుకున్న

వారిని ఆశ్రయిస్తాడు. దైవసన్నిధిలో వారు తన కొరకు సిఫారసు చేస్తారని తలపోస్తాడు.

కాని ఇవన్నీ నిరాధారమైన అంచనాలే. ఇవి ఏవిధంగానూ ఎవరికీ పనికిరావు. ఆఖరికి మనిషి తాను కల్పించుకున్న భాగస్వాములే అతనితో తమకెట్టి సంబంధం లేదని ప్రకటిస్తారు. మనిషికి వారి ద్వారా ఛీత్కారం తప్ప మరొకటి లభించదు.

83. మేము సత్యతిరస్కారులపై షైతానులను వదలిపెట్టడాన్ని నీవు గమనించ లేదా? అవి వారిని (అదేపనిగా) ఉసి గొల్పుతున్నాయి. 84. కనుక నీవు వారి విషయంలో తొందరపెట్టకు. మేము వారి గడువును లెక్కిస్తున్నాము. 85. ఆ రోజు మేము భయభక్తులు కలవారిని కరుణామయుని వైపునకు అతిథులుగా సమావేశపరుస్తాము. 86. అపరాధులను మాత్రం దప్పికగొన్న స్థితిలో నరకం వైపునకు తోలుకుపోతాము. 87. కరుణామయుని వద్ద అనుమతి పొందిన వానికి తప్ప వేరెవరికీ సిఫారసు చేసే అధికారం ఉండదు.

أَلَمْ تَرَ أَنَّا أَرْسَلْنَا الشَّيَاطِينَ عَلَى
الْكَافِرِينَ تَؤُزُّهُمْ أَزًّا ﴿٨٣﴾ فَلَا تَعْجَلْ
عَلَيْهِمْ ۖ إِنَّمَا نَعُدُّ لَهُمْ عَدًّا ﴿٨٤﴾ يَوْمَ
نَحْشُرُ الْمُتَّقِينَ إِلَى الرَّحْمَٰنِ وَفْدًا ﴿٨٥﴾
وَنَسُوقُ الْمُجْرِمِينَ إِلَىٰ جَهَنَّمَ وِرْدًا ﴿٨٦﴾ لَا
يَمْلِكُونَ الشَّفَاعَةَ إِلَّا مَنِ اتَّخَذَ عِندَ
الرَّحْمَٰنِ عَهْدًا ﴿٨٧﴾

---

మనిషి ముందు సత్యం స్పష్టంగా వచ్చేసిన తరువాత కూడా అతను దానిని ఉపేక్షించాడంటే, అతని ఈ వైఖరి తనలోనికి షైతాన్ జొరబడేందుకు తావు కల్పిస్తుంది. ఆ తరువాత మనిషి మనస్తత్వం వ్యతిరేక దిశలో ఉంటుంది. ప్రతి నిదర్శనం అతనికి విరుద్ధంగా కనిపిస్తుంది. దైవనిదర్శనాలు పదేపదే అతని దృష్టికి వస్తూ ఉంటాయి. కాని అతను తన స్వీయ కల్పిత భాష్యాలతో– తప్పుడు అర్థాలు తీసుకుని ఆనందిస్తూ ఉంటాడు.

బూటకపు సహారాలను తన సహారాగా చేసుకున్న వాడు ఎల్లప్పుడూ ఇలాంటి మూర్ఖత్వపు చేష్టలకే పాల్పడుతుంటాడు. కాని అల్లాహ్‌కు భయపడేవారు మాత్రం కేవలం అల్లాహ్‌నే ఆశ్రయిస్తారు. ఇలాంటివారే పరలోకంలో దేవుని గౌరవ అతిథులుగా ఉంటారు.

88. కరుణామయుడు (అయిన దేవుడు) ఎవరినో కుమారునిగా చేసుకున్నాడని

وَقَالُوا اتَّخَذَ الرَّحْمَٰنُ وَلَدًا ﴿٨٨﴾ لَقَدْ

جِئْتُمْ شَيْـًٔا اِدًّا ﴿٨٩﴾ تَكَادُ السَّمٰوٰتُ
يَتَفَطَّرْنَ مِنْهُ وَتَنْشَقُّ الْاَرْضُ وَتَخِرُّ
الْجِبَالُ هَدًّا ﴿٩٠﴾ اَنْ دَعَوْا لِلرَّحْمٰنِ
وَلَدًا ﴿٩١﴾ وَمَا يَنْۢبَغِيْ لِلرَّحْمٰنِ اَنْ
يَّتَّخِذَ وَلَدًا ﴿٩٢﴾

వారంటున్నారు. 89. మీరు కల్పించి తెచ్చిన ఈ మాట మహా ఘోరమయినది. 90. ఈ ఘోరానికి గాను త్వరలోనే మిన్ను విరిగి మీద పడవచ్చు. భూమి బ్రద్దలైపోవచ్చు. పర్వతాలు పగిలి క్రింద పడిపోవచ్చు. 91. కరుణామయునికి జనులు కొడుకును అంటగడుతున్న విషయం అటువంటిది మరి! 92. ఎవరి నయినా కొడుకుగా చేసుకోవటం అనేది కరుణామయుని స్థాయికి ఎంతమాత్రం శోభించదు.

---

దైవానికి సంతానం ఆపాదించటానికి కారణాలు రెండు. ఒకటి: దైవానికి సహాయకులు అవసరం అని భావించటం. రెండు : మనుషుల మాదిరిగానే దేవునికి కూడా సంతానం పట్ల మక్కువ ఉందని తలపోయటం; అందుకే ఆయన తన కొరకు సంతానం చేసుకున్నాడని నమ్మటం. ఇవి రెండూ నిరాధారమైనవే.

భూమ్యాకాశాల నిర్మాణం మన ముందు ఉన్నది. ఆ నిర్మాణం ఎంత గొప్పగా, పరిపూర్ణంగా ఉందంటే వాటి నిర్మాత మానవుల మాదిరిగా లోపాలున్న వాడు కాజాలడు. సృష్టితాలైన మానవులు సృష్టికర్త గురించి చేసే ఈ రకమయిన పరిచయం ఎంతమాత్రం సహేతుకం కాదు. ఆయనకు సంతానం ఉందన్న భావన ఆయన స్థాయికి ఏ మాత్రం అతకదు.

اِنْ كُلُّ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ
اِلَّاۤ اٰتِي الرَّحْمٰنِ عَبْدًا ﴿٩٣﴾ لَقَدْ
اَحْصٰىهُمْ وَعَدَّهُمْ عَدًّا ﴿٩٤﴾ وَكُلُّهُمْ اٰتِيْهِ
يَوْمَ الْقِيٰمَةِ فَرْدًا ﴿٩٥﴾ اِنَّ الَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَيَجْعَلُ لَهُمُ
الرَّحْمٰنُ وُدًّا ﴿٩٦﴾

93. భూమ్యాకాశాలలో ఉన్న వారెవరయినా కరుణామయుని సన్నిధిలో దాసులుగా హాజరుకానున్న వారే. 94. ఆయన వద్ద వారందరి జమాబందీలు ఉన్నాయి. ఆయన వారందరినీ బాగా లెక్కపెట్టి ఉంచాడు. 95. వారిలోని ప్రతి ఒక్కడూ ప్రళయదినాన ఆయన సమక్షంలో ఒంటరిగానే వస్తాడు. 96. అయితే ఎవరు విశ్వసించి, సదాచరణ చేశారో వారి యెడల కరుణామయుడు ప్రేమను జనింపజేస్తాడు.

కల్తీ లేని స్వచ్ఛమయిన సత్యాన్ని తీసుకుని ప్రజా బాహుళ్యంలో నిలబడిన వారు సాధారణంగా ప్రజల దృష్టిలో సహించరాని వారుగానే ఉంటారు. కల్తీ సత్యంపై నిలబడి ఉన్నవారు మేలిమి సత్య ధ్వజవాహకులను ఇష్టపడరు.

అయితే ఇదంతా ప్రపంచం వరకే. పరలోకంలో వ్యవహారం దీనికి భిన్నంగా ఉంటుంది. అక్కడి వాతావరణమంతా కల్తీలేని సత్యాన్ని అవలంబించిన వారికి అనుకూలంగా ఉంటుంది. ప్రాపంచిక కీర్తి ప్రతిష్ఠలను ఆశించకుండా సత్యధర్మాన్ని విశ్వసించి, సదాచరణ చేస్తూ ఉండేవారే పరలోకంలో గౌరవోన్నతులు పొందుతారు.

فَإِنَّمَا يَسَّرْنَٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ ٱلْمُتَّقِينَ وَتُنذِرَ بِهِۦ قَوْمًا لُّدًّا ﴿٩٧﴾ وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ هَلْ تُحِسُّ مِنْهُم مِّنْ أَحَدٍ أَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًۢا ﴿٩٨﴾

97. కనుక (ఓ ప్రవక్తా!) మేము ఈ ఖుర్ఆన్‌ను నీ భాషలో ఎందుకు సులభ తరం చేశామంటే; నీవు భయభక్తులు కలవారికి శుభవార్త వినిపించాలని! వితండవాదన చేసే జనులను హెచ్చ రించాలని! 98.వీరికి పూర్వం మేము ఎన్నో జాతులను తుదముట్టించాము. వారిలో ఎవరినయినా నీవు చూస్తు న్నావా? లేదా వారి సవ్వడి ఏదయినా వింటున్నావా?

---

దైవగ్రంథం మానవుని సులభ గ్రాహ్యమైన భాషలో ఉంది. పైగా ఆ గ్రంథంలో మార్గదర్శనం పొందే అన్ని విధాల సౌలభ్యాలు పొందుపరచబడి ఉన్నాయి. అయి నప్పటికీ మార్గదర్శనం పొందాలన్న తపన, సత్యాసత్యాలను పరికించాలన్న తహతహ అసత్యాన్ని వీడి సత్యం ప్రకారమే తన జీవితాన్ని మలచుకోవాలన్న కాంక్ష ఉన్న వారికి మాత్రమే ఈ గ్రంథరాజం మార్గదర్శకం అవుతుంది.

ఈ రకమయిన చిత్తశుద్ధి, ఆరాటం లేనివారు ఖుర్ఆన్ ఉపదేశాలను విని అర్థంలేని వాదనలు చేస్తారు. వారు ఈ గ్రంథం ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందరు.

సత్యధర్మానికి వ్యతిరేకంగా నడుం బిగించిన వారు తమ అంతిమ పర్యవసానం గురించి ఆలోచించరు. తామేం చేసినా తమకేమీ కాదన్న మొండితనం వారిది. సత్య వ్యతిరేకులకు పట్టిన దుర్గతిని చాటే సంఘటనలు వారి పరిసరాల్లోనే ఉంటాయి. కాని వారు వాటిద్వారా గుణపాఠం నేర్చుకోరు. ఇతరులకు పట్టిన దుర్గతి తమకు మాత్రం పట్టదని వారు కడదాకా అనుకుంటూ ఉంటారు.

కాని దైవశాసనంలో ఎలాంటి వినాయింపులుండవు. ఇతరుల విషయంలో జరిగిందే ప్రతి ఒక్కరి విషయంలో జరగనున్నది. మంచి వారి యెడల మంచి జరుగుతుంది. చెడ్డవారి పట్ల చెడే జరుగుతుంది. ఎవరు చేసిన కర్మ వారనుభవించక తప్పదు.

# 20. తాహా

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. తా – హా. 2. మేమీ ఖుర్ఆన్‌ని నీవు కష్టాల్లో పడిపోవాలని అవతరింప జెయ్యలేదు. 3. భయపడే వానికి ఉపదేశంగా మాత్రమే (దీనిని అవతరింప జేశాము). 4. భూమిని, ఎత్తయిన ఆకాశాలను సృష్టించిన వాని తరఫున ఇది అవతరింప జేయబడింది. 5. ఆ అపార కరుణామయుడు విశ్వ అధికార పీఠం (అర్ష్)పై ఆసీనుడై ఉన్నాడు. 6. ఆకాశాలలో ఉన్నది, భూమిలో ఉన్నది, ఆ రెండింటి మధ్యన ఉన్నది, భూమి అడుగున ఉన్నది – అంతా ఆయనదే.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○
طٰہٰ ﴿۱﴾ مَاۤ اَنۡزَلۡنَا عَلَیۡکَ الۡقُرۡاٰنَ
لِتَشۡقٰۤی ﴿۲﴾ اِلَّا تَذۡکِرَۃً لِّمَنۡ یَّخۡشٰی ﴿۳﴾
تَنۡزِیۡلًا مِّمَّنۡ خَلَقَ الۡاَرۡضَ وَ السَّمٰوٰتِ
الۡعُلٰی ﴿۴﴾ اَلرَّحۡمٰنُ عَلَی الۡعَرۡشِ
اسۡتَوٰی ﴿۵﴾ لَہٗ مَا فِی السَّمٰوٰتِ وَ مَا فِی
الۡاَرۡضِ وَ مَا بَیۡنَہُمَا وَ مَا تَحۡتَ الثَّرٰی ﴿۶﴾

---

ఖుర్ఆన్ ఒక జ్ఞాపిక. అయితే దాని వైపునకు పిలిచే వ్యక్తి అకుంఠిత దీక్ష కలిగి ఉన్నప్పుడే కర్తవ్యం నెరవేరుతుంది. ఆహూతుల శ్రేయాన్ని అభిలషించే విషయంలో సందేశ ప్రదాత ఎంతగా లీనమైపోవాలంటే, చూసేవారు అతనిపై జాలి పడాలి. ఈ వ్యక్తి సందేశ పరిచయ కార్యక్రమంలో పడిపోయి తన ప్రాణాలకే ముప్పుతెచ్చుకుంటాడా ఏమిటి!? అనేంత కఠోర పరిశ్రమ చేయాలి.

అయినప్పటికీ ప్రజలకు సన్మార్గం ప్రాప్తించటమనేది దేవుడిచ్చిన సద్బుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ఎంతటి ప్రామాణిక స్థాయిలో సత్య సందేశాన్ని అందజేసినా, ఎన్ని ఆధారాలను సమర్పించినా – సత్యం ప్రతి ఒక్కరికీ లభించదు. సత్యామృతాన్ని ఆస్వాదించాలన్న తహతహ ఉన్నవారికే అది ప్రాప్తిస్తుంది.

ఈ విశ్వమండలాన్ని సృష్టించిన కరుణామయుడే ఖుర్‌ఆన్‌ని అవతరింపజేశాడు. అందుకే ఖుర్‌ఆన్‌కి – మానవ నైజానికి మధ్యన వైరుధ్యం, వ్యాఘాతం ఉండదు. మానవ నైజంలో ముందు నుంచే పొందుపరచబడి ఉన్న యదార్థాన్నే ఖుర్‌ఆన్ జ్ఞాపకం చేస్తుంది.

وَإِن تَجْهَرْ بِالْقَوْلِ فَإِنَّهُ يَعْلَمُ السِّرَّ
وَأَخْفَى ﴿٧﴾ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ لَهُ
الْأَسْمَاءُ الْحُسْنَىٰ ﴿٨﴾

7. నీవు నీ మాటను బిగ్గరగా పలికినా సరే. ఆయనైతే మెల్లిగా చెప్పినా, అంత కన్నా గుట్టుగా చెప్పినా తెలుసుకుంటాడు. 8. ఆయన అల్లాహ్! ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేదు. అతి సుందరమైన పేర్లన్నీ ఆయనవే.

---

ప్రపంచంలో ఒకవైపు కాల్పనిక మత ధర్మాన్ని ఆశ్రయించిన వారుంటే, మరోవైపు స్వచ్ఛమైన మత ధర్మాన్ని విశ్వసించిన వారున్నారు. మొదటివర్గం వారు ఎటుచూసినా హెచ్చు సంఖ్యలో గుమిగూడి ఉంటారు. వారెన్నడూ ఒంటరివారుగా కనిపించరు. దీనికి భిన్నంగా సత్యసందేశహరుడు ఒంటరివాడుగా కానవస్తాడు. అతను విశ్వసించే దేవుడు కంటికి కానరాడు. పరిస్థితుల తుఫానులో అతను కలత చెందిన మనసుతో తన ప్రభువును మొరపెట్టుకుంటూ ఉంటాడు. ఒక్కోసారి అతను తన మనసులోనే దైవాన్ని స్మరిస్తాడు. చూడబోతే ఈ జన సందోహంలో అతను ఏకాకి అనిపిస్తాడు. అతనికి చేదోడు వాదోడుగా నిలిచేవారే కరువై ఉంటారు.

ఇది పైకి కనిపించే పరిస్థితి. కాని వాస్తవికత దృష్ట్యా సత్యసందేశహరుడు అందరికన్నా దృఢమైన సహారాను పొంది ఉంటాడు. అతను మొరపెట్టుకునే దేవుడు సూక్ష్మగ్రాహి. ఆయన అతని ఏకాంత సంభాషణను వినటమే కాదు, అతని ఆంతర్యంలోని రహస్యాన్ని సయితం ఎరిగినవాడు.

وَهَلْ أَتَاكَ حَدِيثُ مُوسَىٰ ﴿٩﴾ إِذْ رَأَىٰ
نَارًا فَقَالَ لِأَهْلِهِ امْكُثُوا إِنِّي آنَسْتُ
نَارًا لَّعَلِّي آتِيكُم مِّنْهَا بِقَبَسٍ أَوْ أَجِدُ
عَلَى النَّارِ هُدًى ﴿١٠﴾

9. మూసా సమాచారం గాని నీకు అందిందా? 10. అతను ఒక మంటను చూసినపుడు తన ఇంటివారితో ఇలా అన్నాడు : 'ఆగండి! నేనొక అగ్ని జ్వాలను చూశాను. బహుశా నేను మీ కోసం ఒక నిప్పు కణికను తీసుకురాగలనేమో! లేదా ఆ మంట దగ్గర నేను మార్గం కనుగొనగలనేమో!'

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఈజిప్టులో జన్మించారు. అక్కడ ఆయన చేతుల్లో ఒక ఖిబ్తీ వ్యక్తి హతమార్చబడ్డాడు. ఆ తర్వాత ఆయన ఈజిప్టు నుండి మద్‌యన్ వైపు వలస వెళ్ళి పోయారు. అక్కడే అనేక సంవత్సరాలు గడిపారు. మద్‌యన్‌లోనే ఆయన ఒక మహిళను వివాహమాడారు. సతీసమేతంగా ఈజిప్టుకు తిరిగి వస్తుండగా జరిగిన సంఘటన యిది – ఆ సమయంలో ఆయన వెంట కొన్ని మేకలు కూడా ఉన్నాయి.

ఈ ప్రయాణంలో హజ్రత్ మూసా సినాయ్ ద్వీపం మీదుగా సాగిపోతున్నారు. సినాయ్‌కి దక్షిణాన తూర్ పర్వతలోయ అది! రాత్రివేళ..... ఏ దిశలో వెళ్ళాలో అర్థం కాలేదు. తీవ్రమయిన చలి కాలం! అంతలో ఆయనకు కొంతదూరాన మంట కనిపించింది. మూసా ఆ మంట వైపు నడచివెళ్ళారు. తన ఇంటి వారికోసం నిప్పు కణికను తెచ్చి, చలి కాచుకుందామని ఆయన భావించారు. తాను నడచి వెళ్ళవలసిన దారి కూడా కనుగొనవచ్చునుకున్నారు.

11. తరువాత అతనక్కడికి చేరుకోగానే పిలుపు వినబడింది: 'ఓ మూసా! 12. నేనే నీ ప్రభువును. ఇక నీ పాదరక్షలు విడువు. ఎందుకంటే నీవిప్పుడు 'తువా' అనే పవిత్ర లోయలో ఉన్నావు. 13. నేను నిన్ను ఎన్నుకున్నాను. కనుక నీకు 'వహీ'గా అందజేయబడేదంతా విను. 14. నిశ్చయంగా నేనే అల్లాహ్‌ను. నేను తప్ప మరో దేవుడు లేడు. కనుక నీవు నన్నే ఆరాధించాలి. నా జ్ఞాపకార్థం నమాజ్‌ను స్థాపించు. 15. ప్రళయ ఘడియ తప్పక రానున్నది. నేను దానిని గోప్యంగా ఉంచదలిచాను – ప్రతి వ్యక్తికీ తాను చేసుకున్న దాని ప్రతిఫలం లభించాలని! 16. కనుక దీనిని నమ్మకుండా, కేవలం తన కోర్కెలను అనుసరించేవాడు నిన్ను ఈ విషయం పట్ల పరధ్యానానికి లోను చేయరాదు. అన్యథా నీవు వినాశానికి గురవుతావు.'

فَلَمَّآ أَتٰهَا نُوْدِيَ يٰمُوْسٰى ⑪ إِنِّيْٓ أَنَا
رَبُّكَ فَاخْلَعْ نَعْلَيْكَ ۚ إِنَّكَ بِالْوَادِ
الْمُقَدَّسِ طُوًى ⑫ وَأَنَا اخْتَرْتُكَ
فَاسْتَمِعْ لِمَا يُوْحٰى ⑬ إِنَّنِيْٓ أَنَا اللّٰهُ لَآ
إِلٰهَ إِلَّآ أَنَا فَاعْبُدْنِيْ ۙ وَأَقِمِ الصَّلٰوةَ
لِذِكْرِيْ ⑭ إِنَّ السَّاعَةَ اٰتِيَةٌ أَكَادُ
أُخْفِيْهَا لِتُجْزٰى كُلُّ نَفْسٍۢ بِمَا تَسْعٰى ⑮
فَلَا يَصُدَّنَّكَ عَنْهَا مَنْ لَّا يُؤْمِنُ بِهَا وَ
اتَّبَعَ هَوٰىهُ فَتَرْدٰى ⑯

హజ్రత్ మూసాకు కనిపించిన అగ్ని మామూలు అగ్ని కాదు. అది దేవుని తేజస్సు (జ్యోతి). తీరా ఆయన అక్కడకు వెళ్ళిన తరువాత తెలియపరచబడింది – తానెక్కడ ఉన్నారో! వినయ వినమ్రతలతో విషయాన్ని పూర్తిగా వినేందుకు చెప్పులు విడువమని ఆయనకు ఆజ్ఞాపించటం జరిగింది. ‘ ఈ సమయంలో నీవు దేవునితో సంభాషిస్తున్నావు. దేవుడు నిన్ను తన ప్రవక్తగా ఎన్నుకున్నాడ’ని చెప్పబడింది.

సాధారణంగా దైవప్రవక్తలందరికీ చేయబడిన ప్రబోధనే ఈ సందర్భంగా మూసాకు కూడా చేయబడింది– అంటే ఒకే దైవాన్ని విశ్వసించాలి. ఆయన్నే ఆరాధించాలి. ఎల్లప్పుడూ ఆయన్నే స్మరించాలి. జీవిత వాస్తవికత కూడా ఆయనకు ఉపదేశించబడింది – ఈ ప్రాపంచిక జీవితం పరీక్షించేందుకు ఉన్నది. ఒక నిర్ణీత గడువు వరకు దేవుడు యదార్థాలను అగోచరంగా ఉంచాడు. ప్రళయ దినాన ఈ తెర తొలగించబడుతుంది. ఆ తరువాత మానవ జీవితంలో రెండవ యుగం మొదలవుతుంది. అక్కడ ప్రతి మనిషీ ఈ జీవితంలో చేసుకున్న కర్మలను బట్టి ఫలితాన్ని పొందుతాడు అని ప్రబోధించబడింది.

ఈ ప్రపంచంలో మనిషి తన మనోవాంఛల బానిసై, పరలోకాన్ని విస్మరించి ప్రాపంచిక వ్యామోహంలో చిక్కుకున్నప్పుడు, తన ఈ వైఖరిని సత్యమని సమర్థించుకోవటానికి కొంగ్రొత్త సిద్ధాంతాలను కల్పించుకుంటాడు. అందమైన పదజాలంతో తన విధానాన్ని నొక్కి వక్కాణిస్తాడు. ఆ మాటల్లో పడిపోయి మరి కొంతమంది కూడా పరలోకాన్ని విస్మరిస్తారు. ఇలాంటి పరిస్థితిలో విశ్వాసి కడు అప్రమత్తంగా ఉండాలి. దైవరాహిత్యం, ధర్మరాహిత్య భావాల నుండి తనను తాను కాపాడుకుంటూ ఉండాలి. గంగా ప్రవాహం లాంటి ఉపన్యాసాలను విని పరలోక ప్రధానమైన జీవితాన్ని కోల్పోకూడదు.

17. ‘ఇంతకీ నీ చేతిలో ఉన్నదేమిటి ఓ మూసా?’ 18. ‘ఇది నా చేతికర్ర. దీనిని నేను ఊతంగా చేసుకుంటాను. దీంతో నా మేకల కొరకు ఆకులు రాల్చుతాను. దీనిని ఇతరత్రా పనుల కోసం కూడా ఉపయోగించుకుంటాను’ అని అతను సమాధానమిచ్చాడు. 19. ఈ విధంగా సెలవీయబడింది: ‘మూసా! దానిని క్రింద పడవెయ్యి.’ 20. అతను దానిని

وَمَا تِلْكَ بِيَمِينِكَ يٰمُوسٰى ﴿١٧﴾ قَالَ هِيَ
عَصَايَ أَتَوَكَّؤُا عَلَيْهَا وَأَهُشُّ بِهَا
عَلٰى غَنَمِي وَلِيَ فِيهَا مَاٰرِبُ أُخْرٰى ﴿١٨﴾
قَالَ أَلْقِهَا يٰمُوسٰى ﴿١٩﴾ فَأَلْقٰهَا فَإِذَا هِيَ
حَيَّةٌ تَسْعٰى ﴿٢٠﴾ قَالَ خُذْهَا وَلَا تَخَفْ

سَنُعِيدُهَا سِيرَتَهَا الْأُولَىٰ ﴿٢١﴾

పడవెయ్యగానే అకస్మాత్తుగా అదొక పరుగెత్తే పాము అయిపోయింది. 21. 'దానిని పట్టుకో. భయపడకు. మేము దానిని దాని పూర్వస్థితికి చేరుస్తాము' అని సెలవీయబడింది.

---

"నీ చేతిలో ఉన్నదేమిటి?" హ(జత్ మూసాలోని చైతన్యాన్ని మేల్కొల్పేందుకు వేయబడిన ప్రశ్న యిది! అంటే అది ముమ్మాటికీ లాఠీయే అన్న విషయం మూసాకు బాగా అవగతం కావాలి. ఆ తరువాత అది సర్పంగా మారిందంటే దేవుని శక్తితోనే అలా జరిగిందనే విషయం అతనికి తెలిసిరావాలి.

హ(జత్ మూసా చేతిలో ఉన్న కర్ర పాముగా మారిపోవటం ఒక అరుదైన సంఘటనే. మట్టి మరియు నీరు కలసి కర్రను ఉత్పత్తి చేయటం ఎటువంటిదో ఇదీ అటువంటిదే. ఇదంతా మనం భూమిపై చూస్తూనే ఉన్నాం– ఉదాహరణకు: గ్యాస్ నీరుగా మారటం, మట్టి వృక్షంగా పరివర్తనం చెందటం మొదలగునవి. అయితే సాధారణంగా ఇదొక సుదీర్ఘ ప్రక్రియ. ఇది క్రమక్రమంగా జరుగుతుంది. అందువల్ల మానవుడు ఈ పరిణామాన్ని అంతగా పట్టించుకోడు. కాని హ(జత్ మూసా (అలైహిస్సలాం) చేతి కర్ర ఒక్కసారిగా పాముగా మారేసరికి అదొక ఆశ్చర్యకరమైన విషయంగా కనిపించింది.

యదార్థానికి ఈ ప్రపంచంలో ఉన్నదంతా, ఇక్కడ జరిగేదంతా దేవుని అద్భుతమే– అది నేల నుండి కర్ర ఉత్పత్తి అవటమైనాసరే, కర్ర సర్పంగా మారటమైనా సరే. మానవుడు 'సాధారణ' అద్భుతాలను చూడగలగాలని అతనికి ప్రవక్తల ద్వారా 'అసాధారణ' ఉద్భుతాలు చూపబడుతుంటాయి.

وَاضْمُمْ يَدَكَ إِلَىٰ جَنَاحِكَ تَخْرُجْ
بَيْضَاءَ مِنْ غَيْرِ سُوءٍ آيَةً أُخْرَىٰ ﴿٢٢﴾
لِنُرِيَكَ مِنْ آيَاتِنَا الْكُبْرَى ﴿٢٣﴾ اذْهَبْ
إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿٢٤﴾ ع

22. ఇక నీ చెయ్యి నీ చంకలో ఒత్తి పట్టుకో. అది ఎలాంటి లోపం లేకుండా మెరుస్తూ బయటికి వస్తుంది. ఇది (నీకు ఇవ్వబడిన) రెండవ మహిమ. 23. మా గొప్ప సూచనలలో కొన్నింటిని నీకు చూపాలని (ఈ విధంగా చేశాము). 24. నీవు ఫిరౌన్ వద్దకు వెళ్ళు. అతను మరీ బరితెగించి పోయాడు.'

---

గత ప్రవక్తల గాథలు బైబిల్‌లోనూ ఉన్నాయి. ఖుర్‌ఆన్‌లోనూ ఉన్నాయి. కాని ఎన్నోచోట్ల ఖుర్‌ఆన్‌కి – బైబిల్‌కి మధ్య చాలా స్పష్టమయిన వ్యత్యాసం ఉంది. ఉదాహరణకు : బైబిల్‌లో ఇలావుంది : యెహోవా – నీ చెయ్యి నీ రొమ్మున ఉంచుకొనుమనగా, అతడు తన చెయ్యి రొమ్మున ఉంచుకుని, దాని వెలుపలికి తీసినప్పుడు ఆ చెయ్యి కుష్ఠము గలదై హిమము వలె తెల్లతెల్లగా ఆయెను. (నిర్గమ కాండము – 4:7)

బైబిల్ మూసా చేతి తెలుపును 'కుష్ఠము'గా పేర్కొంది. అదే సమయంలో ఖుర్‌ఆన్ తెల్లని చేతి మహిమను వివరిస్తూ "ఎలాంటి లోపం లేకుండా" అని చాలా స్పష్టంగా చెప్పింది. దీనిని బట్టి బోధపడేదేమంటే ఖుర్‌ఆన్ బైబిల్ నుండి సేకరించ బడినది కాదు. ఇది అగోచరాల జ్ఞాని అయిన అల్లాహ్ తరఫు నుండి ఉన్నది. ఇది ప్రక్షిప్తాలకు లోనైన బైబిల్ వాక్యాలను సరిదిద్దుతుంది.

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం)కు రెండు ప్రత్యేక మహిమలు ఇవ్వ బడ్డాయి. సర్పం మహిమ ఆయన కొరకు శక్తి సూచనగా ఉంది. 'తెల్లని చేయి' మహిమ ఆయన ఒక దేదీప్యమానమైన సత్యంపై ఉన్నారని సూచిస్తోంది.

ఫిరౌన్ హద్దుమీరిపోవటం కూడా గమనార్హ విషయమే. అధికారం లభించగానే ఫిరౌన్ తనను దేవుడుగా ఊహించుకున్నాడు. ఫిరౌన్ అంటే 'సూర్య సంతతి' అని అసలు అర్థం. ప్రాచీన ఈజిప్షియన్లు సూర్యుణ్ణి అతి పెద్ద దేవత (రబ్బె ఆలా) గా భావించేవారు. అందుకే ఫిరౌన్ తనను సూర్యదేవత భూ అవతారంగా భావించాడు. అతను తన విగ్రహాలను, చిత్రపటాలను తయారు చేయించి ఈజిప్టు పట్టణాలన్నింటికీ తరలించాడు. అక్కడ అతని విగ్రహాలకు పూజలు జరిగేవి.

రాజ్యాధికారం కూడా దేవుని వరమే. ఈ వరాన్ని పొందినప్పుడు మనిషిలో కృతజ్ఞతాభావం పెల్లుబకాలి. కాని తలబిరుసు అయిన మనిషిని రాజ్యాధికారం లభించగానే తనను తాను దేవుడుగా ఊహించుకుంటాడు.

25. మూసా ఇలా అభ్యర్థించాడు : 'నా ప్రభూ! నా ఆంతర్యాన్ని విప్పారజెయ్యి. 26. నా కార్యాన్ని నాకు సులభతరం చెయ్యి. 27. నా నాలుక ముడిని విప్పు – 28 – తద్వారా జనులు నేను చెప్పేది అర్థం చేసుకోవటానికి. 29. నా కుటుంబం నుంచి నా కొరకు ఒక

قَالَ رَبِّ اشْرَحْ لِي صَدْرِي ﴿٢٥﴾ وَ
يَسِّرْ لِي أَمْرِي ﴿٢٦﴾ وَاحْلُلْ عُقْدَةً مِّن
لِّسَانِي ﴿٢٧﴾ يَفْقَهُوا قَوْلِي ﴿٢٨﴾ وَاجْعَل لِّي
وَزِيرًا مِّنْ أَهْلِي ﴿٢٩﴾ هَارُونَ أَخِي ﴿٣٠﴾
اشْدُدْ بِهِ أَزْرِي ﴿٣١﴾ وَأَشْرِكْهُ فِي

أَمْرِي ﴿٣٢﴾ كَيْ نُسَبِّحَكَ كَثِيرًا ﴿٣٣﴾ وَ
نَذْكُرَكَ كَثِيرًا ﴿٣٤﴾ إِنَّكَ كُنتَ بِنَا
بَصِيرًا ﴿٣٥﴾ قَالَ قَدْ أُوتِيتَ سُؤْلَكَ
يَٰمُوسَىٰ ﴿٣٦﴾

సహాయకుణ్ణి నియమించు. 30. నా సోదరుడైన హారూన్‌ను (నియమించు). 31. అతన్ని నా వెన్నుదన్నుగా ఉంచు. 32. నా కార్యనిర్వహణలో అతన్ని భాగస్థునిగా చెయ్యి – 33 – తద్వారా మేమిద్దరం అత్యధికంగా నీ పవిత్రతను కొనియాడటానికి! 34. ఇతోధికంగా నిన్ను స్మరిస్తూ ఉండటానికి!! 35. నిశ్చయంగా నీవు మమ్మల్ని గమనిస్తూనే ఉంటావు.' 36. సెలవీయబడింది : 'నీవు అడిగినవన్నీ నీకు ఇవ్వబడ్డాయి మూసా!'

---

ప్రవక్త పదవి లభించిందని మూసా (అలైహిస్సలాం) గర్వించలేదు. పైగా ఆయన దానిని ఒక బాధ్యతాయుతమయిన కార్యంగా తలపోశారు. అందుకే ఆయనలో అణకువ, వినమ్రత పెంపొందింది. అందుకే ఆయన నోట ఈ రకమయిన వాక్యాలు వెలువడ్డాయి.

సత్యసందేశహరుని ఆంతర్యం విస్ఫారటమంటే సందర్భోచితంగా ప్రభావవంతమైన పలుకులు మనసులో కలగటం అని అర్థం. 'కార్యం సులభతరం కావటం' అంటే వ్యతిరేకుల తరఫున సందేశ ప్రదాన కార్యక్రమంలో అవరోధాలు కలగకుండా చూడు అని భావం. 'నాలుక ముడి విప్పటం' అంటే పెద్దపెద్ద సమావేశాలలో, ఇష్టా గోష్టులలో కూడా నిస్సంకోచంగా, నిర్భయంగా, నిర్ద్వంద్వంగా విషయాన్ని ప్రకటించే ధైర్యాన్ని ఇవ్వు అని అర్థం. దైవప్రవక్తగా కార్యభారాన్ని సజావుగా నిర్వర్తించేందుకు అల్లాహ్ మూసాకు అడిగినవన్నీ ప్రసాదించాడు. ఇంకా మూసా అభ్యర్థనమేరకు ఆయన సోదరుణ్ణి (హారూన్‌ను) కూడా ప్రవక్తగా నియమించి ఆయనకు బలం చేకూర్చాడు.

ఒక ప్రవక్తకు అందించబడిన ప్రత్యేక సహాయమిది. ప్రవక్తేతర సందేశ ప్రదాతకు కూడా ఇలాంటి సహాయం అందవచ్చు. అయితే ఆ సందేశ ప్రదాత వజ్ర సంకల్పంతో ఈ కార్యంలో నిమగ్నుడై మొక్కవోని సాహసాన్ని ప్రదర్శించవలసి ఉంటుంది.

'దైవ నామస్మరణ, దేవుని పవిత్రతను కొనియాడటం' – ఇవి ధార్మిక లక్ష్యాలు. అయితే జపమాల పట్టుకుని కొన్ని ప్రత్యేక వచనాలను వల్లెవేస్తూ ఉండటం అని యిక్కడ దీని అంతరార్థం కానేకాదు. అదొక అనిర్వచనీయమయిన అనుభూతి!

సత్యాన్ని పొందానన్న భక్తిపారవశ్యంతో మనిషి ఆ క్షణాల్లో దేవుని జ్ఞానసాగరంలో తేలియాడాలి. తాను ఆస్వాదించిన సత్యామృత్యాన్ని ఎల్లరికీ పంచి పెట్టాలన్న ఆరాటం అతనిలో జనించాలి.

وَلَقَدْ مَنَنَّا عَلَيْكَ مَرَّةً أُخْرَىٰ ﴿٣٧﴾ إِذْ
أَوْحَيْنَا إِلَىٰ أُمِّكَ مَا يُوحَىٰ ﴿٣٨﴾ أَنِ اقْذِ
فِيهِ فِي التَّابُوتِ فَاقْذِفِيهِ فِي الْيَمِّ
فَلْيُلْقِهِ الْيَمُّ بِالسَّاحِلِ يَأْخُذْهُ عَدُوٌّ
لِي وَعَدُوٌّ لَهُ ۚ وَأَلْقَيْتُ عَلَيْكَ مَحَبَّةً
مِنِّي ۚ وَلِتُصْنَعَ عَلَىٰ عَيْنِي ﴿٣٩﴾ إِذْ تَمْشِي
أُخْتُكَ فَتَقُولُ هَلْ أَدُلُّكُمْ عَلَىٰ مَنْ
يَكْفُلُهُ ۖ فَرَجَعْنَاكَ إِلَىٰ أُمِّكَ كَيْ تَقَرَّ
عَيْنُهَا وَلَا تَحْزَنَ ۚ وَقَتَلْتَ نَفْسًا
فَنَجَّيْنَاكَ مِنَ الْغَمِّ وَفَتَنَّاكَ فُتُونًا ۚ
فَلَبِثْتَ سِنِينَ فِي أَهْلِ مَدْيَنَ ثُمَّ
جِئْتَ عَلَىٰ قَدَرٍ يَا مُوسَىٰ ﴿٤٠﴾

37. 'మేము నీకు మరో ఉపకారం కూడా చేసి ఉన్నాము. 38. అప్పుడు మేము నీ మాతృశ్రీకి పంపవలసిన సంకేతాన్ని (వహీని) పంపాము. 39. అదేమిటంటే; ఈ పసివాణ్ణి ఓ పెట్టెలో పెట్టి, దానిని నదిలో వదలిపెట్టు. నది దానిని ఒడ్డుకు చేరుస్తుంది. దానిని ఒక వ్యక్తి తీసు కుంటాడు. అతను నాకూ శత్రువే, ఆ బాలునికీ శత్రువే (అని సూచించాము).' అప్పుడు నేను నా తరఫున నీపై ప్రత్యే కంగా ఒక ప్రేమను కురిపించాను – నీవు నా పర్యవేక్షణలో పెంచబడటానికి. 40. మరోవైపు నీ సహోదరి నడుచు కుంటూ వచ్చి, 'ఈ పిల్లవాణ్ణి చక్కగా సాకే ఒకామె ఉంది. ఆమె ఆచూకీ నేను మీకు తెలుపనా!' అంది. ఆ విధంగా మేము నిన్ను నీ తల్లివద్దకు చేర్చాము – తద్వారా ఆమె కళ్ళకు చలువ లభించా లని, ఆమె దుఃఖించకుండా ఉండా లనీని. నీవు ఒక వ్యక్తిని హతమార్చావు. తరువాత మేము ఆ దుఃఖావేదన నుండి కూడా నీకు విముక్తిని కలిగించాము. మేము నిన్ను బాగా పరీక్షించాము. ఆ తరువాత నీవు అనేక సంవత్సరాల పాటు మద్యన్‌వాసుల మధ్య గడిపావు. మరి నీవిప్పుడు నిర్ధారిత సమయానికి ఇలా వచ్చావు మూసా.

ఈజిప్టు అసలు పౌరులు 'ఖిబ్తీలు'. వారి రాజకీయ, మత ప్రతినిధి ఫిరౌన్. దైవప్రవక్త యూసుఫ్ (అలైహిస్సలాం) కాలంలో ఇస్రాయీల్ సంతతి వారు ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఈజిప్టులో స్థిరపడ్డారు. హజ్రత్ మూసా ఇస్రాయీల్ వంశీయుల ఇంట పుట్టారు. ఆ కాలంలో ఫిరౌన్ బనీ ఇస్రాయీల్ కుటుంబీకుల్లో పుట్టే మగ సంతతిని హతమార్చమన్న శాసనాన్ని అమలు పరుస్తున్నాడు. మూసా తల్లి తన పసిబిడ్డను ఈ హత్య నుండి కాపాడేందుకు దైవసందేశాన్ని పురస్కరించుకుని, అతనిని ఒక చిన్న తట్టలో పెట్టి నైలు నదిలో వదిలింది.

ఆ తట్ట నదిలో ప్రవహిస్తూ పోయి ఫిరౌన్ భవనాన్ని తాకింది. అక్కడ ఫిరౌన్, అతని భార్య ఆ తట్టలో ఉన్న బాలుణ్ణి చూసినప్పుడు వారికి అతనిపై జాలేసింది. వారు ఆ పసిపిల్లవాణ్ణి తమ అంతఃపురంలోనే ఉంచుకున్నారు. మూసా అక్క సూచనపై ఆ పిల్లవాని తల్లే ఆయనకు పాలు త్రాగించే ఏర్పాటు జరిగిపోయింది. ఇదంతా దైవికంగా జరిగిన ఏర్పాటు. ఏ ఫిరౌన్ మూసా పాలిట బద్ధ విరోధి కానున్నాడో అదే ఫిరౌన్ ఇంట మూసా పెంపకం ఏర్పాట్లు జరిగాయి! అదీ విచిత్రం, విశేషం!

హజ్రత్ మూసా పెరిగి పెద్దవారయ్యాక, ఒక ఖిబ్తీకి–ఒక ఇస్రాయీలీ వ్యక్తికి మధ్య గొడవ జరిగినప్పుడు మూసా ఖిబ్తీ వ్యక్తిని మందలించే ఉద్దేశంతో ఒక గుద్దు గుద్దారు. కాని ఆ ఖిబ్తీ అనూహ్యంగా మరణించాడు. అంతే. మూసాను నిర్బంధించమని ప్రభుత్వ ఉత్తర్వు వెలువడింది. అయితే ఈ సంగతి తెలుసుకున్న మూసా రహస్యంగా ఈజిప్టు రాజ్యం నుండి బయటపడి, మద్‌యన్ వైపు ప్రయాణమయ్యారు. అక్కడ ఎడారి ప్రాంతంలో మరింత అనుభవం గడించారు. ఖిబ్తీ మరణం తర్వాత హజ్రత్ మూసా దీనాతిదీనంగా అల్లాహ్‌ను వేడుకున్నారు. అందుకే అల్లాహ్ ఈ సంఘటన ద్వారా ఆయన్ని మరింత శిక్షణ ఇచ్చే నిమిత్తం ఏర్పాట్లు చేశాడు.

41. నేను నిన్ను నా కార్యం కోసం ఎంపిక చేసుకున్నాను. 42. నువ్వూ, నీ సోదరుడూ నా సూచనలను తీసుకుని వెళ్ళండి. నా స్మరణ విషయంలో మటుకు బద్ధకం తగదు. 43. మీరిద్దరూ పిరౌను వద్దకు వెళ్ళండి. అతను మరీ హద్దుమీరి పోయాడు. 44.అయితే అతనితో మృదువుగా మాట్లాడాలి. బహుశా అతను ఉపదేశాన్ని గ్రహించవచ్చు లేదా భయపడవచ్చు.'

وَاصْطَنَعْتُكَ لِنَفْسِي ﴿٤١﴾ اذْهَبْ أَنتَ وَ
أَخُوكَ بِآيَاتِي وَلَا تَنِيَا فِي ذِكْرِي ﴿٤٢﴾
اذْهَبَا إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿٤٣﴾ فَقُولَا
لَهُ قَوْلًا لَّيِّنًا لَّعَلَّهُ يَتَذَكَّرُ أَوْ يَخْشَىٰ ﴿٤٤﴾

హ॥జ్రత్ మూసా వివిధ దశలను అధిగమించి. శిక్షణలో రాటుదేలిన తరువాత దేవుడాయనను ప్రవక్త పదవికై ఎంపిక చేశాడు. ఆ సందర్భంగా రెండు ప్రత్యేక హితవులు చేశాడు – 1) దేవుని స్మరణలో ఏ లోటూ చేయకూడదు. 2) సందేశ ప్రదానంలో మృదువుగా వ్యవహరించాలి.

ఇక్కడ దైవస్మరణ అంటే భావం ఎల్లవేళలా మనిషి మనోమస్తిష్కాలపై దైవప్రభావం తొణికిసలాడుతూ ఉండాలి. అనుక్షణం దేవుడు తమకు తోడుగా ఉన్నాడన్న విశ్వాసం చెక్కుచెదరకుండా ఉండాలి. మనిషి దృష్టికి వచ్చే ప్రతి విషయంలో, జీవితంలో అతను ఎదుర్కొనే ప్రతి సంఘటనలో దేవుడు జ్ఞాపకం వస్తూ ఉండాలి. సామాన్య జనులు భౌతిక ఆహారంతో బ్రతుకుతారు. కాని సత్యసందేశ ప్రదాత దైవధ్యానం ద్వారా తన జీవికకు కావలసిన దానిని గ్రహిస్తూ ఉంటాడు. దైవనామస్మరణే ఒక విశ్వాసి మూలధనం, దైవసందేశ ప్రదాత కూడా అంతే.

రెండవ ముఖ్యాంశం సందేశ పరిచయ కార్యక్రమంలో మృదువుగా, పారదర్శకంగా వ్యవహరించటం. ఫిరౌన్ లాంటి తలబిరుసు చక్రవర్తి వద్దకు వెళుతున్న ప్రవక్తనుద్దేశించి దేవుడు మృదువుగా వ్యవహరించమని బోధించాడంటే ఈ కార్యక్రమంలో యుక్తికి, మృదు స్వభావానికి గల ప్రాముఖ్యం ఎటువంటిదో ఊహించవచ్చు. ఆహూతుని తరఫున ఎలాంటి ప్రతిక్రియ, పెడసరితనం వ్యక్తమయినా సందేశ ప్రదాత మృదువైఖరిలో మార్పు రాకూడదు.

45. వారిరువురూ ఇలా విన్నవించుకున్నారు : 'మా ప్రభూ! అతను మాపై వేధింపులకు సిద్ధమవుతాడేమో లేక మాపై అఘాయిత్యానికి పాల్పడతాడేమోనని భయంగా ఉంది.' 46. సెలవిచ్చాడు: 'మీరేమీ భయపడకండి. నేను మీకు తోడుగా ఉన్నాను. అంతా వింటూ ఉన్నాను. చూస్తూ ఉన్నాను. 47. కనుక మీరిరువురూ అతని దగ్గరకువెళ్ళి అనండి: 'మేమిద్దరం నీ ప్రభువు తరఫున పంపబడిన వారము. కనుక నీవు ఇస్రాయీల్ సంతతి వారిని మాతోపాటే వెళ్ళనివ్వు. వారిని వేధించకు. మేము నీ

قَالَا رَبَّنَآ إِنَّنَا نَخَافُ أَن يَفْرُطَ عَلَيْنَآ
أَوْ أَن يَطْغَىٰ ﴿٤٥﴾ قَالَ لَا تَخَافَآ إِنَّنِى
مَعَكُمَآ أَسْمَعُ وَأَرَىٰ ﴿٤٦﴾ فَأْتِيَاهُ فَقُولَآ
إِنَّا رَسُولَا رَبِّكَ فَأَرْسِلْ مَعَنَا بَنِىٓ
إِسْرَٰٓءِيلَ وَلَا تُعَذِّبْهُمْ ۖ قَدْ
جِئْنَٰكَ بِـَٔايَةٍ مِّن رَّبِّكَ ۖ وَٱلسَّلَٰمُ عَلَىٰ
مَنِ ٱتَّبَعَ ٱلْهُدَىٰٓ ﴿٤٧﴾ إِنَّا قَدْ أُوحِىَ

ప్రభువు వద్ద నుండి ఒక సూచనను కూడా తీసుకువచ్చాము. సన్మార్గాన్ని అనుసరించేవానికి శాంతి కలుగుతుంది. 48. దీనిని అసత్యంగా చిత్రీకరించి, వెనుతిరిగిపోయిన వానికి యాతన తప్పదని మాకు దివ్యవాణి ద్వారా తెలుపబడింది.'

إِلَيْنَآ أَنَّ الْعَذَابَ عَلَىٰ مَنْ كَذَّبَ وَ
تَوَلَّىٰ ﴿٤٨﴾

---

ఫిరౌన్ గర్వాహంకారంతో విర్రవీగుతున్న చక్రవర్తి. అధికార బలం చూసుకుని తనను తాను దేవుడుగా భావించుకున్నాడు. అందుకే మూసా (అలైహిస్సలాం) మనసు కీడు శంకించింది. అతను ఆగ్రహంతో ఊగిపోతాడేమోనని ఆయన ముందుగానే ఊహించారు. అయితే దైవప్రవక్త పూర్తిగా దేవుని రక్షణలో ఉంటాడు. అందుకే 'వెళ్ళండి! ఫిరౌన్ సమస్త హంగులు ఉండి కూడా మీకు ఎలాంటి హాని కలిగించలేదన్న దృఢ నమ్మకం కలిగి ఉండండి' అని ఆదేశించబడింది.

ఇస్రాయీల్ సంతతివారు ప్రాచీన ముస్లింలు. మౌలికంగా వారు ఏకేశ్వరోపాసకులే. కాని ఈజిప్టులోని బహుదైవోపాసకులైన జాతి జనుల మధ్యన ఉండి వారు తీవ్రంగా ప్రభావితులయ్యారు. అదీగాక ఈజిప్టు పరిపాలకులు ఇస్రాయీలీయుల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటూ ఏకదైవారాధన, పరలోక చింతన గురించి తీరిగ్గా ఆలోచించే అవకాశం కూడా వారికి లేకుండా చేశారు. అందుకే బనీ ఇస్రాయీల్‌ను ఆ బహుదైవోపాసనా వాతావరణం నుండి వెలికి తీసి, మరో భూభాగంలో– నిర్మలమైన వాతావరణంలో– వసింపజేయమని దేవుడు మూసాను ఆదేశించాడు. షిర్క్ మరియు అజ్ఞాన వాతావరణానికి బహు దూరంగా ఉంచి వారికి తర్ఫీదు ఇవ్వాలనేదే దీని ప్రధాన ఉద్దేశ్యం.

49. 'ఇంతకీ మీరిరువురి ప్రభువు ఎవడయ్యా మూసా?' అని ఫిరౌన్ అడగ్గా, 50. 'ప్రతి వస్తువుకూ దాని రూపు రేఖలను ప్రసాదించినవాడు, తరువాత దానికి మార్గం చూపినవాడే మా ప్రభువు' అని మూసా సమాధానమిచ్చాడు. 51. 'మరయితే పూర్వం గతించిన తరాల సంగతేమిటి?' అని

قَالَ فَمَنْ رَّبُّكُمَا يٰمُوسٰى ﴿٤٩﴾ قَالَ رَبُّنَا
الَّذِيٓ أَعْطٰى كُلَّ شَيْءٍ خَلْقَهٗ ثُمَّ
هَدٰى ﴿٥٠﴾ قَالَ فَمَا بَالُ الْقُرُوْنِ
الْأُوْلٰى ﴿٥١﴾ قَالَ عِلْمُهَا عِنْدَ رَبِّيْ فِيْ

ఫిరౌన్ మెలికపెట్టగా, 52. 'వారికి సంబంధించిన పరిజ్ఞానం నా ప్రభువు వద్ద ఒక గ్రంథంలో ఉంది. నా ప్రభువు పొరబడటంగానీ, మరచిపోవటంగానీ జరగదు' అని మూసా విశదపరిచాడు.

كِتٰبٍ ۚ لَا يَضِلُّ رَبِّيْ وَلَا يَنْسَى ﴿٥٢﴾

---

"ఇంతకీ నీ ప్రభువు ఎవరు?" అని ఫిరౌన్ మూసాను ప్రశ్నించటం వెనుక అతని ఉద్దేశం, అతనికి తెలీదని కాదు. మూసాను కించపరచాలన్న ఉద్దేశమే అందులో తొంగిచూస్తోంది.

ఈజిప్టులో దైవప్రవక్త హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) ఏకదైవారాధనా సందేశం అందజేశారు. మూసా దైవప్రవక్తగా వచ్చిన నాటికి అక్కడ లక్షలాది మంది ఇస్రాయీలీయులు ఉన్నారు. వారంతా ఏకేశ్వరోపాసకులే. ఈ విధంగా ఈజిప్టులో సర్వోన్నత ప్రభువు అనే వాడొకడున్నాడన్న భావన ప్రబలంగా ఉన్నప్పటికీ క్రియాత్మకంగా ఫిరౌన్ ఆజ్ఞకు తిరుగు ఉండేదికాదు. ఈజిప్షియన్ల నమ్మకం ప్రకారం ఫిరౌన్ వారి అతి పెద్ద దేవత అయిన సూర్యుని యొక్క భూమండల అవతారంగా వర్ధిల్లేవాడు. అతను ఈజిప్టుకు అవతార చక్రవర్తి (God-King)గా చెలామణీ అయ్యేవాడు. అతని విగ్రహాలు ఈజిప్టు నలుమూలలా ప్రతిష్ఠించబడి ఉండేవి. ప్రజలు అతని విగ్రహాలను పూజించేవారు. దీనికి ప్రతిగా మూసా ఇస్రాయీల్ సంతతికి చెందిన వ్యక్తి. అప్పటికి ఇస్రాయీల్ సంతతివారు రాజ్యంలో బానిసలుగా, దళిత జనులుగా ఉండేవారు. అందుకే మూసా అవలంబించే మత ధర్మానికి ఈజిప్టు పరిపాలకులు గానీ, ఖిబ్తీ పౌరులుగానీ ఏమాత్రం ప్రాముఖ్యం ఇచ్చేవారు కాదు.

ప్రపంచంలో అసంఖ్యాకమయిన వస్తువులున్నాయి. ప్రతి వస్తువు రూపురేఖలు విలక్షణంగా ఉన్నాయి. ప్రతి వస్తువు ప్రక్రియ విధానం వేరుగా ఉంది. ఈ నిర్మాణంలోనూ, దాని ఆచరణా పద్ధతిలోనూ పరివర్తన సంభవం కాదు. ఫిరౌన్ లాంటి తలబిరుసు చక్రవర్తికి కూడా దీని నుండి ఎలాంటి మినహాయింపు లేదు. దీనింతటిపై ఓ సర్వోన్నతుడైన సృష్టికర్త ఉన్నాడని ఈ సంఘటన రుజువు చేస్తోంది.

ఆ మాటే మూసా నోట విన్నప్పుడు ఫిరౌన్ వద్ద సమాధానం లేకపోయింది. అందుకే అతను విషయాన్ని పక్కదారి పట్టించాడు. ఆధారాల మైదానంలో తాను బలహీనంగా ఉన్నానన్న సంగతిని పసిగట్టగానే ఫిరౌన్ జాతీయ, వర్గ దురభిమానాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. అందుకే – నీవు చెప్పేదే నిజమైతే గతించిన మా పెద్దల గతేంకాను? అని ప్రశ్నించాడు. అప్పుడు మూసా (అలైహిస్సలాం) ఎంతో

నేర్పుతో, యుక్తితో వ్యవహరించారు. గతం గతః. గతించిన వారి సంగతి దైవాధీనం. ఇప్పుడు బ్రతికి ఉన్న వారి గురించి ఆలోచించు అని సమాధానమిచ్చారాయన.

الَّذِیْ جَعَلَ لَكُمُ الْاَرْضَ مَهْدًا وَّ
سَلَكَ لَكُمْ فِیْهَا سُبُلًا وَّ اَنْزَلَ مِنَ
السَّمَآءِ مَآءً ؕ فَاَخْرَجْنَا بِهٖۤ اَزْوَاجًا مِّنْ
نَّبَاتٍ شَتّٰى ﴿۵۳﴾ كُلُوْا وَ ارْعَوْا
اَنْعَامَكُمْ ؕ اِنَّ فِیْ ذٰلِكَ لَاٰیٰتٍ لِّاُولِی
النُّهٰى ﴿۵۴﴾ مِنْهَا خَلَقْنٰكُمْ وَ فِیْهَا
نُعِیْدُكُمْ وَ مِنْهَا نُخْرِجُكُمْ تَارَةً
اُخْرٰى ﴿۵۵﴾

53. ఆయనే మీ కొరకు నేలను పరుపుగా చేశాడు. అందులో మీ కొరకు దారులను ఏర్పరిచాడు. ఆకాశం నుండి నీరు కురిపించాడు. తరువాత మేము దాని ద్వారా రకరకాల వృక్షజాలను (పంటలను) ఉత్పన్నం చేశాము. 54. మీరూ తినండి, మీ పశువులను కూడా మేపండి. ఇందులో విజ్ఞులయిన వారికి పలు సూచనలున్నాయి. 55. ఇందులో నుండే మేము మిమ్మల్ని సృష్టించాము. ఇందు లోనికే మిమ్మల్ని చేరుస్తాము. ఇందులో నుండే మేము మిమ్మల్ని మళ్లీ వెలికి తీస్తాము.

---

భూమిని సృష్టించటం, వర్షాలు కురిపించటం, పచ్చికను మొలకెత్తించటం, తదితర ఏర్పాట్లన్నీ ప్రస్తుత ప్రపంచంలో జీవరాశుల మనుగడకు అవశ్యం. లేకుంటే ఇక్కడ మనుగడే సాధ్యం కాదు. ఇక్కడ ఈ ఏర్పాటు్ల అబ్బురపరిచే రీతిలో జరిగాయి.

ఈ ప్రపంచం వెనుక సృష్టికర్త, యజమాని అయిన దేవుడున్నాడన్న దానికి ఇదొక 'సజీవ తార్కాణం'. ప్రస్తుత ప్రపంచాన్ని ఉనికిలోనికి తీసుకురావటానికి కావలసిన ఈ శక్తి సామర్థ్యాలు 'సూర్యునికి' గానీ, 'చక్రవర్తి'కి గానీ లేవు. కాబట్టి ఈ ప్రపంచాన్ని సృష్టించిన సృష్టికర్త, నిర్వాహకుడు ఒకడున్నాడని నమ్మి నడుచుకోవటం వినా మార్గాంతరం లేదు.

అదలావుంచితే ఈ జగతి అల్లా టప్పాగా లేదు. దీని పుట్టుక వెనుక ఓ ఉద్దేశ్యం, ధ్యేయం ఉంది.

وَ لَقَدْ اَرَیْنٰهُ اٰیٰتِنَا كُلَّهَا فَكَذَّبَ
وَ اَبٰى ﴿۵۶﴾ قَالَ اَجِئْتَنَا لِتُخْرِجَنَا مِنْ

56. మేము ఫిరౌన్‌కు మా సూచనలన్నింటినీ చూపించాము. కాని అతను వాటిని అసత్యమంటూ కొట్టివేశాడు. నమ్మ నిరాకరించాడు. 57. అతనిలా

أَرْضِنَا بِسِحْرِكَ يٰمُوسٰى ﴿٥٧﴾ فَلَنَأْتِيَنَّكَ
بِسِحْرٍ مِّثْلِهٖ فَاجْعَلْ بَيْنَنَا وَبَيْنَكَ
مَوْعِدًا لَّا نُخْلِفُهٗ نَحْنُ وَلَآ أَنْتَ
مَكَانًا سُوًى ﴿٥٨﴾

అన్నాడు: 'నీవు నీ తాంత్రిక శక్తితో మా రాజ్యం నుండి మమ్మల్నే వెళ్ళగొట్టడానికి వచ్చావా మూసా!? 58. అలాగయితే నీకు పోటీగా మేము కూడా అటువంటి మాయాజాలాన్నే తీసుకువస్తాము. కనుక నువ్వు మాకూ – నీకూ మధ్య వాగ్దాన (పోటీ) సమయం నిర్ధారించు. మేము దానిని దాటవేయము. నీవు కూడా దాటవేయకూడదు. ఈ పోటీ బహిరంగ ప్రదేశంలో జరగాలి.'

---

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) చాలా కాలం ఫిరౌన్‌కు దైవసందేశం అందజేశారు. ఈ లోగా ఆయన బౌద్ధికమయిన నిదర్శనాలతోపాటు, క్రియాత్మకంగా కూడా మహిమలు ప్రదర్శించారు. కాని ఫిరౌన్ మూసాను విశ్వసించలేదు. మూసాను గనక విశ్వసిస్తే అతను తన అహంభావాలను అణచుకోవలసి వస్తుంది. ఫిరౌన్‌లోని గర్వాహంకారం ఇందుకు సుతరామూ అంగీకరించలేదు.

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం)గారి నిదర్శనాలను ఫిరౌన్ డొంక తిరుగుడు మాటలతో ఎదుర్కోవాలనుకున్నాడు. ఆయన ప్రదర్శించిన మహిమలను జాల విద్య అంటూ కొట్టివేశాడు. జాలవిద్యలో ప్రావీణ్యం సంపాదించిన ప్రతీ వ్యక్తీ అలాంటి కనికట్టు విన్యాసాలు ప్రదర్శించగలడని చెప్పాడు.కావాలంటే తాను కూడా తన రాజ్యంలోని మాంత్రికులను పిలిపించి, అంతకన్నా గొప్ప మంత్రజాలాన్ని ప్రదర్శించగలనని సవాలు విసిరాడు. ఎట్టకేలకు జాతీయ ఉత్సవ దినాన ఈ పోటీ జరగాలని నిర్ణయించబడింది.

قَالَ مَوْعِدُكُمْ يَوْمُ الزِّيْنَةِ وَأَنْ
يُّحْشَرَ النَّاسُ ضُحًى ﴿٥٩﴾ فَتَوَلّٰى فِرْعَوْنُ
فَجَمَعَ كَيْدَهٗ ثُمَّ أَتٰى ﴿٦٠﴾ قَالَ لَهُمْ
مُّوْسٰى وَيْلَكُمْ لَا تَفْتَرُوْا عَلَى اللّٰهِ

59. మూసా అన్నాడు : 'ఉత్సవ దినం మీ వాగ్దాన దినంగా నిర్ణయించబడింది. పొద్దెక్కేవరకూ జన సమీకరణ జరగాలి.' 60. ఫిరౌన్ అక్కడి నుండి మరలి, తన ఎత్తుగడలన్నీ సమకూర్చుకుని (పోటీకి) తిరిగి వచ్చాడు. 61. మూసా ఇలా అన్నాడు : 'మీ పాడుగాను. అల్లాహ్‌కు అసత్యాన్ని ఆపాదించకండి. ఆయన

కَذِبًا فَيُسْحِتَكُمْ بِعَذَابٍ ۚ وَقَدْ خَابَ مَنِ افْتَرَىٰ ﴿٦١﴾

ఏదయినా ఆపద ద్వారా మిమ్మల్ని సర్వ నాశనం చేసివేస్తాడు. అల్లాహ్‌పై అబద్ధాన్ని కల్పించిన వాడెవడయినాసరే, వాడు కృతార్థుడు కాలేడు.'

---

ఫిరౌన్ రాజ్యమంతటా తన రాజభటులను పంపించి జాలవిద్యలో నిష్ణాతులైన వారందరినీ ఉత్సవ దినాన సమీకరించాడు. బహిరంగ స్థలంలో ప్రజలు సమావేశమైన తర్వాత దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) ప్రసంగించారు. ఆ ప్రసంగం జనులకు కొత్తదేమీ కాదు. కాని ఒక ప్రవక్తగా ఆయన తన కర్తవ్యాన్ని నెరవేర్చారు. మూసా సందేశం ఏమిటో జనసామాన్యానికీ తెలుసు, మాంత్రికులకు కూడా తెలుసు. మూసా బహుదైవారాధనకు వ్యతిరేకంగా ఏకేశ్వరోపాసనా సందేశం ఇస్తున్నారని వారెరుగుదురు.

ఈ పూర్వరంగంలో దైవప్రవక్త మూసా (అ) చివరిసారి వారికి హితబోధ చేశారు. మూసా(అ) ఫిరౌన్‌ను, మాంత్రికులను ఉద్దేశించి ఇలా అన్నారు : మీరు ఈ వ్యవహారాన్ని తాంత్రిక వ్యవహారంగా తలపోయకండి. దైవనిదర్శనాన్ని తాంత్రిక విద్యగా పేర్కొనటం, మానవ మాంత్రికుల ద్వారా దానిని ఎదుర్కోవాలనుకోవటం చాలా తీవ్రమయిన విషయం. ఒక వాస్తవాన్ని వాస్తవ విరుద్ధమయిన దానితో ఎదుర్కోవాలనుకోవటం హాస్యాస్పదం. దైవాన్నే అబద్ధీకునిగా చిత్రీకరించే (దైవం మన్నించుగాక!) నీచమయిన ప్రయత్నమిది! ఈ రకమయిన ప్రయత్నాలు చేసేవారు దేవుని జగతిలో ఎన్నటికీ కృతకృత్యులు కాలేరు.

فَتَنَازَعُوا أَمْرَهُمْ بَيْنَهُمْ وَأَسَرُّوا النَّجْوَىٰ ﴿٦٢﴾ قَالُوا إِنْ هَٰذَانِ لَسَاحِرَانِ يُرِيدَانِ أَنْ يُخْرِجَاكُمْ مِنْ أَرْضِكُمْ بِسِحْرِهِمَا وَيَذْهَبَا بِطَرِيقَتِكُمُ الْمُثْلَىٰ ﴿٦٣﴾ فَأَجْمِعُوا كَيْدَكُمْ ثُمَّ ائْتُوا صَفًّا ۚ وَقَدْ أَفْلَحَ الْيَوْمَ مَنِ اسْتَعْلَىٰ ﴿٦٤﴾

62. తరువాత ఈ వ్యవహారంలో వారి మధ్య (మాంత్రికుల మధ్య) విభేదం వచ్చింది. వారు పరస్పరం రహస్య మంతనాలు జరిపారు. 63. చివరకు ఇలా చెప్పారు : 'వీరిద్దరూ ఖచ్చితంగా మాంత్రికులే. వారు తమ మంత్రబలంతో మిమ్మల్ని రాజ్యం నుండి వెళ్ళగొట్టాలను కుంటున్నారు. ఆదర్శప్రాయమయిన మీ విధానాన్ని నిర్మూలించగోరుతున్నారు. 64. అందుకే మీ ఎత్తుగడలన్నింటినీ కూడగట్టుకోండి. పిదప అందరూ కలసి

కట్టుగా రండి. ఈ రోజు ఆధిక్యత పొందినవాడిదే విజయం.'

---

మూసా (అలైహిస్సలాం) తొలిపలుకులు మాంత్రికులలో కలకలం సృష్టించాయి. ఇవి మాంత్రికుని మాటలు కాజాలవు. ఇవి ఒక ప్రవక్త మహితోక్తుల్లా ఉన్నాయి అని ఒక వర్గం వారన్నారు. లేదు, ఈ వ్యక్తి కూడా మాలాంటి ఒక మాంత్రికుడే అని మరోవర్గం వారన్నారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

జాల విద్యలో ప్రవీణులైనవారు తమ కోవకు చెందిన మాంత్రికులను బాగా ఎరుగుదురు. మూసా ప్రదర్శించేది జాల విద్య కానేకాదని, అది మహిమ అని అనుభవజ్ఞులైన మాంత్రికులు ముందే పసిగట్టారు. అందుకే వారు ఆరంభంలోనే ధైర్యం కోల్పోయారు. అయితే వారు ఫిరౌన్ ప్రోద్బలంపై పోటీకి సిద్ధమయ్యారు.

65. 'మూసా! నువ్వయినా వెయ్యి లేదా మేమయినా వేస్తాము' అని మాంత్రి కులు సవాలు విసరగా, 66. 'ముందు మీరే వెయ్యండి' అని మూసా చెప్పాడు. అంతే. అకస్మాత్తుగా వారి త్రాళ్ళు, వారి లాఠీలు వారి మంత్రబలం చేత పరు గెత్తుతున్నట్లు కనిపించాయి అతనికి. 67. మూసా తన మనసులోనే భయ పడిపోయాడు. 68. మేమిలా అన్నాము: 'నీవు భయపడకు. ఖచ్చితంగా నీదే పైచేయి అవుతుంది. 69. నీ కుడి చేతి లో ఉన్నదానిని పడవెయ్యి. వారి కాల్పనిక విద్యను అది ఇట్టే మ్రింగి వేస్తుంది. వారు కల్పించినదంతా మాంత్రి కుని మోసం మాత్రమే. మాంత్రికుడు ఎన్నటికీ సఫలీకృతుడు కాలేడు - అతనెలా (ఆర్భాటంగా) వచ్చినా సరే!' 70.మాంత్రికులు సాష్టాంగ పడి పోయారు. 'మేము హారూన్, మూసాల ప్రభువును విశ్వసించాము' అని ఎలుగెత్తి ప్రకటించారు.

قَالُوْا يٰمُوْسٰۤى اِمَّاۤ اَنْ تُلْقِيَ وَ اِمَّاۤ اَنْ
نَّكُوْنَ اَوَّلَ مَنْ اَلْقٰى ﴿۶۵﴾ قَالَ بَلْ
اَلْقُوْا ۚ فَاِذَا حِبَالُهُمْ وَ عِصِيُّهُمْ يُخَيَّلُ
اِلَيْهِ مِنْ سِحْرِهِمْ اَنَّهَا تَسْعٰى ﴿۶۶﴾
فَاَوْجَسَ فِيْ نَفْسِهٖ خِيْفَةً مُّوْسٰى ﴿۶۷﴾
قُلْنَا لَا تَخَفْ اِنَّكَ اَنْتَ الْاَعْلٰى ﴿۶۸﴾ وَ
اَلْقِ مَا فِيْ يَمِيْنِكَ تَلْقَفْ مَا صَنَعُوْا ؕ
اِنَّمَا صَنَعُوْا كَيْدُ سٰحِرٍ ؕ وَ لَا يُفْلِحُ
السّٰحِرُ حَيْثُ اَتٰى ﴿۶۹﴾ فَاُلْقِيَ السَّحَرَةُ
سُجَّدًا قَالُوْۤا اٰمَنَّا بِرَبِّ هٰرُوْنَ وَ
مُوْسٰى ﴿۷۰﴾

పోటీ ప్రారంభమయింది. మాంత్రికులు తమ కర్రలను, త్రాళ్లను నేలపై పడవేయగానే అవి పాములై అటూఇటూ ప్రాకసాగాయి. అయితే అదంతా కనికట్టు విన్యాసమే. అంటే ఆ కర్రలు, త్రాళ్ళు నిజంగా పాములు కాలేదు. కాకపోతే మాంత్రికులు తమ మంత్రబలంతో చూసేవారికి కనికట్టుచేసి, తాత్కాలికంగా అందరినీ దిగ్భ్రాంతికి లోను చేస్తారు.

అప్పుడు దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) దైవాదేశానుసారం తన చేతిలో ఉన్న లాఠీని నేలపై పడవేశారు. వెంటనే ఆ లాఠీ ఓ పెద్ద సర్పంగా మారి మైదానంలో పరుగులు తీసింది. మాంత్రికుల కనికట్టు చమత్కారాన్ని కాస్తా అది మ్రింగేసింది. అప్పటి వరకూ పాములుగా కనిపించిన మాంత్రికుల కర్రలు, త్రాళ్ళు ఆ సర్పం తాకగానే యధాస్థితిలోనికి వచ్చేశాయి.

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ప్రసంగం విని అప్పటికే ప్రభావితులై ఉన్న మాంత్రికులు, క్రియాత్మకంగా ఆయన చూపిన మహిమను కళ్ళారా చూసి సత్యాన్ని గ్రహించారు. మూసా దగ్గర ఉన్నది జాలవిద్య కాదని, అది ఖచ్చితంగా దేవుని మహిమ అని వారు తెలుసుకున్నారు. అందుకే వారు వెంటనే మూసా అందజేసిన ధర్మాన్ని స్వీకరించారు.

71. ఫిరౌన్ అన్నాడు : 'ఏమిటి, నేను మీకు ఆనతి ఇవ్వకముందే మీరతన్ని విశ్వసించారా? ఇప్పుడర్థమయింది. ఇతనే మీకు మంత్రవిద్యను నేర్పిన మీ నాయకుడు. ఇక చూసుకోండి. నేను మీ కాళ్ళుచేతుల్ని ఎదురెదురు ప్రక్కల నుంచి నరికిస్తాను. ఖర్జూరపు దుంగలపై మీకు శిలువ వేయిస్తాను. అప్పుడు గాని మీకు తెలిసిరాదు – మా ఇద్దరిలో ఎవరి శిక్ష ఎక్కువ కఠినమైనదో! దీర్ఘకాలికమైనదో!!'

قَالَ اٰمَنْتُمْ لَهٗ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّهٗ
لَكَبِيْرُكُمُ الَّذِيْ عَلَّمَكُمُ السِّحْرَ ۚ
فَلَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَ اَرْجُلَكُمْ مِّنْ
خِلَافٍ وَّ لَاُوصَلِّبَنَّكُمْ فِيْ جُذُوْعِ
النَّخْلِ ۫ وَ لَتَعْلَمُنَّ اَيُّنَآ اَشَدُّ عَذَابًا وَّ
اَبْقٰى ۝

---

ఈ పోటీ కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన పోటీ కాదు. ఇది వాస్తవానికి సత్యసత్యాల మధ్య జరిగిన పోటీ! షిర్క్‌కి– తౌహీద్‌కి మధ్య జరిగిన పోరాటం!! సత్యం షిర్క్‌కు తోడుగా ఉంటుందో, తౌహీద్‌కి తోడుగా ఉంటుందో తేటతెల్లం కావలసి ఉంది. ఎందుకంటే ఫిరౌన్ పెత్తనమంతటికీ ప్రాతిపదిక షిర్కే (బహుదైవారాధనే). అందుకే అతను షిర్క్‌కు ఎదురైన పరాజయాన్ని జీర్ణించుకోలేకపోయాడు.

ప్రాచీన ఈజిప్టు సంప్రదాయాన్ననుసరించి మాంత్రికులను కఠినాతి కఠినంగా శిక్షించమని ఆజ్ఞాపించాడు.

నిదర్శనాల మైదానంలో ఓటమిని చవిచూడగానే ఫిరౌన్ బలప్రయోగానికి పూనుకున్నాడు. అధికార బలంతో సత్యాన్ని అణచివేయాలనుకున్నాడు. అన్ని కాలాల్లోనూ అధికార మదాంధులు అవలంబించింది ఈ దమన నీతినే.

72. మాంత్రికులు ఇలా పలికారు : 'మా వద్దకు వచ్చిన నిదర్శనాలపై, మమ్మల్ని సృష్టించిన వానిపై నీకు ప్రాధాన్యత ఇవ్వటం అనేది జరగని పని. నీకు చేతనయింది చేసుకో. నువ్వేం చేసుకున్నా ఈ ప్రాపంచిక జీవితం వరకే చేసుకోగలవు. 73. మేము మటుకు మా ప్రభువును విశ్వసించాము – ఆయన మా తప్పులను క్షమించాలని, నీవు మా చేత బలవంతంగా చేయించిన తాంత్రిక విద్యలను కూడా క్షమించాలని. అల్లాహ్‌యే శ్రేష్ఠుడు. మిగిలి ఉండేవాడు (నిత్యుడు)'.

قَالُوا لَنْ نُّؤْثِرَكَ عَلٰى مَا جَآءَنَا مِنَ
الْبَيِّنٰتِ وَالَّذِيْ فَطَرَنَا فَاقْضِ مَآ
اَنْتَ قَاضٍ ۚ اِنَّمَا تَقْضِيْ هٰذِهِ
الْحَيٰوةَ الدُّنْيَا ﴿٧٢﴾ اِنَّآ اٰمَنَّا بِرَبِّنَا
لِيَغْفِرَ لَنَا خَطٰيٰنَا وَمَآ اَكْرَهْتَنَا عَلَيْهِ
مِنَ السِّحْرِ ۗ وَاللّٰهُ خَيْرٌ وَّاَبْقٰى ﴿٧٣﴾

మాంత్రికుల ముందు ఒక వైపు హజ్రత్ మూసా (అలైహి) ప్రదర్శించిన నిదర్శనముంటే, మరో వైపు ఫిరౌన్ లాంటి పరాక్రమ శాలి, చండశాసనుడు ఉన్నాడు. ఇది నిదర్శనానికీ– చండ శాసనునికి మధ్య సాగిన సంఘర్షణ! మాంత్రికులు మాత్రం నిదర్శనం వైపునకే మొగ్గారు. తామెన్నుకున్న మార్గంలో భరించరాని కష్టాలుంటాయని తెలిసి కూడా వారా నిర్ణయం గైకొన్నారు. అదీ విశేషం!

మాంత్రికుల విశ్వాసం (ఈమాన్) వంశపరమైన విశ్వాసమో లేక లాంఛన ప్రాయమైన విశ్వాసమో కాదు. పరిశీలించి, పరిశోధించి మరీ వారు విశ్వసించారు. మనిషి పరిశోధించి సాధించిన విశ్వాసం ఎంతో బలోపేతమై ఉంటుంది. దాని ముందు ప్రపంచంలోని ప్రతి వస్తువూ దిగదుడుపుగానే కనిపిస్తుంది. ఆఖరికి ప్రాపంచిక పరమార్థాలు, పదవులు కూడా దాని ముందు ఎందుకూ పనికిరావు.

74. అపరాధిగా తన ప్రభువు సమక్షంలో హాజరయ్యేవానికి నరకమే గతి. అందులో అతను చావడు, బ్రతకడు.

اِنَّهٗ مَنْ يَّاْتِ رَبَّهٗ مُجْرِمًا فَاِنَّ لَهٗ

75. మరెవరయితే తన ప్రభువు సన్నిధిలో విశ్వాసిగా హాజరవుతాడో, సదాచరణ కూడా చేసి ఉంటాడో – అలాంటి వారికి ఉన్నత స్థానాలు ఉంటాయి. 76. వారి కొరకు చిరకాలం ఉండే ఉద్యాన వనా లుంటాయి. వాటి క్రింద సెలయేరులు పారుతూ ఉంటాయి. వాటిలో వారు కల కాలం ఉంటారు. పరిశుద్ధతను అవలం బించే వ్యక్తికి లభించే ప్రతిఫలమిది.

جَهَنَّمَ ۗ لَا يَمُوتُ فِيهَا وَلَا يَحْيٰى ﴿٧٤﴾ وَ
مَنْ يَّأْتِهٖ مُؤْمِنًا قَدْ عَمِلَ الصّٰلِحٰتِ
فَاُولٰٓئِكَ لَهُمُ الدَّرَجٰتُ الْعُلٰى ﴿٧٥﴾ جَنّٰتُ
عَدْنٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ
فِيْهَا ۗ وَذٰلِكَ جَزٰٓؤُا مَنْ تَزَكّٰى ﴿٧٦﴾

---

మనిషి అపరాధిగా మారటమంటే ఏమిటి? దేవుని తరఫున నిదర్శనం వచ్చినప్పటికీ దాన్నుండి మనిషి హితబోధ గ్రహించకపోవటమే అపరాధం! తన సమక్షంలో ఆధారాల భాషలో సత్యాన్ని తేటతెల్లం చేసిన మీదట కూడా దానిని ఉపేక్షించటమే నేరం!

ఇలాంటి వారికి పరలోకంలో కఠిన శిక్ష ఉంటుంది. ప్రాపంచిక ఆపద– అదెంత తీవ్రమయినదయినా– పరిమితమైనది. మరణంతోనే అది అంతమవుతుంది. కాని పరలోకంలో అలా జరగదు. అక్కడ కష్టాల తుఫాను నలువైపుల నుండీ మనిషిని చుట్టుముట్టి ఉంటుంది. కాని మనిషి వాటి నుండి పారిపోలేడు. అతనికి మరణం కూడా రాదు.

తనను తాను పరిశుద్ధ పరచుకున్న వారికే స్వర్గం. పరిశుద్ధ పరచుకోవటమంటే ఏమిటి? అలసత్యాన్ని వీడి, అప్రమత్తంగా జీవించటం! సత్యపథంలో అవరోధంగా పరిణమించే వాటన్నింటి నుండీ తనను కాపాడుకుంటూ ఉండాలి. స్వలాభాలు, స్వార్థప్రయోజనాలు అడ్డువచ్చినప్పుడు వాటిని ఉపేక్షించి ముందుకు సాగాలి. మనోవాంఛలు పడగవిప్పినప్పుడు వాటిని అణచిపెట్టాలి. అన్యాయం, అహంభావాలు బుస కొట్టినప్పుడు వాటిని లోలోపలే పాతిపెట్టాలి.

ఇలాంటి వారే సిసలయిన విశ్వాసులు. ప్రపంచంలో వారి విశ్వాసం 'సదా చరణ' అనే పూవనంగా వికసిస్తుంది. పరలోకంలో అది శాశ్వతమైన స్వర్గవనాల రూపంలో తిరిగి లభిస్తుంది.

---

77. మేము మూసాకు దివ్యవాణి ద్వారా సంకేతం పంపాము. రాత్రికి రాత్రే నా దాసులను తీసుకుని బయలుదేరు. వారి

وَلَقَدْ اَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى ۙ اَنْ اَسْرِ
بِعِبَادِيْ فَاضْرِبْ لَهُمْ طَرِيْقًا فِي الْبَحْرِ

يَبَسًا لَّا تَخَافُ دَرَكًا وَلَا تَخْشَىٰ ﴿٧٧﴾
فَأَتْبَعَهُمْ فِرْعَوْنُ بِجُنُودِهِ فَغَشِيَهُم مِّنَ
الْيَمِّ مَا غَشِيَهُمْ ﴿٧٨﴾ وَأَضَلَّ فِرْعَوْنُ
قَوْمَهُ وَمَا هَدَىٰ ﴿٧٩﴾

కోసం సముద్రంలో పొడి దారి ఏర్పర చుకో. ఎవరయినా వెంబడిస్తారేమోనని భయపడకు. మరేవిధమయిన భయాం దోళన కూడా చెందనవసరం లేదు. 78. తరువాత ఫిరౌన్ తన సైనికులతో వారిని వెంబడించాడు. అయితే సముద్ర జలం వాళ్ళను క్రమ్ముకోవలసిన విధం గానే క్రమ్ముకుంది. 79. ఫిరౌన్ తన జాతిని పెడత్రోవ పట్టించాడు. సరయిన దారి చూపలేదు.

---

మాంత్రికులతో పోటీ జరిగిన తరువాత కూడా ఎన్నో ఏండ్లు ఈజిప్టులోనే ఉన్నారు మూసా (అలైహిస్సలాం). ఒకవైపు ఆయన ఫిరౌనీయులకు దైవసందేశం అందజేస్తూనే, మరోవైపు తనవెంట తన వంశీయులను వెళ్ళనివ్వమని, తాను ఈజిప్టు రాజ్యం నుండి బయటికి వెళ్ళి తన వంశం వారి (బనీ ఇస్రాయీల్) జీవితాలను దేవుని ఏకత్వపు ప్రాతిపదికపై తీర్చిదిద్దుకుంటానని ఫిరౌన్‌ను కోరారు. కాని ఫిరౌన్ దైవసందేశాన్నీ స్వీకరించలేదు, బనీ ఇస్రాయీల్‌ను ఆయనతో వెళ్ళనివ్వనూ లేదు.

ఎట్టకేలకు మూసా(అ) దైవసంకేతంపై నిశ్శబ్దంగా ఈజిప్టు నుండి వలస పోవాలని నిశ్చయించుకున్నారు. ఆ సమయంలో ఈజిప్టులో ఉన్న ముస్లిములంతా ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఒకానొక చోట సమావేశమయ్యారు. అక్కడి నుండి రాత్రికి రాత్రే బయలుదేరారు.

ఈ పయన బృందం ఎర్ర సముద్రానికి ఉత్తర జలసంధి వరకూ చేరుకుంది. మరోవైపు నుండి ఫిరౌన్ తన సైనిక దళంతో వారిని వెంబడిస్తూ వచ్చాడు. వెనుక చూస్తే ఫిరౌన్ సైన్యం, ముందుచూస్తే సముద్రం! మూసా సముద్ర జలంపై తన లాఠీని ఝుళిపించారు. దైవాజ్ఞపై సముద్రం రెండు పాయలుగా చీలిపోయింది. హజ్రత్ మూసా (అ) తన అనుయాయులతో సహా పొడిమార్గం గుండా సముద్రం అవతలి గట్టుకు చేరుకున్నారు. ఇది గమనించిన ఫిరౌన్ తాను కూడా తన సేనా వాహినితో ఆ మార్గం గుండా వెళ్ళసాగాడు. కాని వారు నడి సముద్రంలోకి రాగానే రెండు పాయలుగా చీలి ఉన్న నీరు కాస్తా కలిసిపోయింది. వారంతా ఎర్ర సముద్రంలో మునిగిపోయారు– చూడబోతే ఒకే సముద్రం! అది దేవుని విశ్వాస పాత్రుల పాలిట విమోచనా మార్గంగా పరిణమించింది. మరి అదే సముద్రం దైవ విరోధుల పాలిట మృత్యు అగాధంగా మారిపోయింది.

జనులు సర్వత్రా తమ నాయకుల భరోసాపై సత్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. అయితే ప్రపంచ నాయకుల సహారా ఎంతో బలహీనమైనదని ఫిరౌన్ ఉపమానం చెప్పకనే చెబుతోంది. దైవసూచనల ఆధారంగా తన మార్గ నిర్దేశన చేసుకునేవాడే నమ్మదగ్గ సహారా పొందాడు.

يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ قَدْ اَنْجَيْنٰكُمْ مِّنْ
عَدُوِّكُمْ وَوٰعَدْنٰكُمْ جَانِبَ الطُّوْرِ
الْاَيْمَنَ وَ نَزَّلْنَا عَلَيْكُمُ الْمَنَّ
وَالسَّلْوٰى ۝٨٠ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا
رَزَقْنٰكُمْ وَ لَا تَطْغَوْا فِيْهِ فَيَحِلَّ
عَلَيْكُمْ غَضَبِيْ ۚ وَمَنْ يَّحْلِلْ عَلَيْهِ غَضَبِيْ
فَقَدْ هَوٰى ۝٨١ وَ اِنِّيْ لَغَفَّارٌ لِّمَنْ تَابَ
وَاٰمَنَ وَعَمِلَ صَالِحًا ثُمَّ اهْتَدٰى ۝٨٢

80. ఓ ఇస్రాయీలు సంతతి వారలారా! మేము మిమ్మల్ని మీ శత్రువు బారి నుండి విముక్తిని ప్రసాదించాము. తూరు (పర్వతం) కుడి వైపున మీరు హాజరవటం గురించి సమయం నిర్ధారించాము. ఇంకా మేము మీపైన మన్న్ సల్వాలను దింపాము.
81. మేము ప్రసాదించిన పరిశుద్ధమయిన ఆహారాన్ని తినండి. ఈ విషయంలో తలబిరుసుతనం ప్రదర్శించకండి. అన్యథా మీపై నా ఆగ్రహం విరుచుకుపడుతుంది. నా ఆగ్రహం ఎవరిపైన పడినా అతను నాశనమైనట్లే.
82. అయితే పశ్చాత్తాపపడి, విశ్వసించి, సదాచరణ చేసి, సన్మార్గంపై స్థిరంగా ఉన్న వాని పాలిట మాత్రం నేను అమిత క్షమాశీలుడను.

---

80-82 సముద్ర అగాధాన్ని దాటిన తరువాత హజ్రత్ మూసా (అలైహిస్సలాం) తన సహచరులతో ముందుకు సాగిపోతున్నారు. చివరకు వారంతా సినాయ్ ప్రదేశానికి చేరుకున్నారు. ఆ తరువాత వారు తూర్ పర్వత ఒడిలోకి పిలిపించబడ్డారు. దేవుడు తాను మెచ్చిన జీవన సంవిధానాన్ని, ధర్మశాస్త్రాన్ని వారికి ప్రసాదించాడు. వారు నలభై ఏండ్ల వరకూ సినాయ్ ఎడారిలోనే గడిపారు. దేవుడు వారికి ప్రత్యేక అనుగ్రహంగా మన్న్-సల్వా అనే ఆహారాన్ని సమకూర్చాడు. వారి తరువాతి తరం వారు పాలస్తీనాలోని సస్యశ్యామల ప్రాంతానికి చేరుకునే వరకూ ఈ దైవానుగ్రహం లభిస్తూనే ఉండింది..

ఎట్టి పరిస్థితిలోనూ తన దాసులకు జీవనోపాధిని సమకూర్చే బాధ్యతను దేవుడు స్వీకరించాడు. కాబట్టి దాసులపై ఉన్న దేవుని హక్కు ఏమిటి? వారు సదా

ఆయనకు కృతజ్ఞులై ఉండాలి. తల బిరుసులుగా ప్రవర్తించకూడదు. కృతజ్ఞతా భావంతో మెలగినవారికి దేవుడు మరింతగా అనుగ్రహిస్తాడు. చేసిన మేలును మరచిన వారిని దేవుడు కఠినంగా శిక్షిస్తాడు.

83. 'నీవు నీ జాతి వారిని వదలి, ఇంత శీఘ్రంగా రావటానికి నిన్ను పురికొల్పిన విషయమేమిటి ఓ మూసా' (అని దేవుడు తూరు పర్వతంపై అడిగినప్పుడు) 84. మూసా ఇలా అన్నాడు : 'వాళ్ళూ నా వెనకే వస్తున్నారు. ఇక నా విషయానికి వస్తే, ఓ ప్రభూ! నీవు ప్రసన్నుడవు కావాలని నేను తొందరగా వచ్చేశాను.' 85. సెలవిచ్చాడు : 'మేము నీ జాతి వారిని, నీ వెనుక ఒక పరీక్షకు గురిచేశాము. వాళ్ళను సామిరీ భ్రష్టుపట్టించాడు.'

وَمَآ اَعۡجَلَكَ عَنۡ قَوۡمِكَ يٰمُوۡسٰى ﴿83﴾
قَالَ هُمۡ اُولَآءِ عَلٰٓى اَثَرِىۡ وَعَجِلۡتُ
اِلَيۡكَ رَبِّ لِتَرۡضٰى ﴿84﴾ قَالَ فَاِنَّا قَدۡ
فَتَنَّا قَوۡمَكَ مِنۡۢ بَعۡدِكَ وَاَضَلَّهُمُ
السَّامِرِىُّ ﴿85﴾

---

ఈజిప్టు నుండి ప్రస్థానం చేసిన మూసా (అలైహిస్సలాం) కొరకు దేవుడు ఒక తేదీని నిర్ధారించాడు. మొదట ఏ తూరు పర్వత లోయలో దైవప్రవక్తగా ఎంపిక చేయటం జరిగిందో అదే పవిత్ర లోయ వద్దకు ఫలానా తేదీన రావలసినదిగా సూచించబడింది. తౌరాతు గ్రంథాన్ని గ్రహించటానికి మూసా (అలై) తన జాతి వారితో కలిసి అక్కడకు చేరుకోవలసి ఉంది. అయితే మూసా (అలైహిస్సలాం) అల్లాహ్‌ను కలుసుకునే ఉత్సాహంలో వేగంగా నడిచి నిర్ధారిత తేదీకి ముందే వాగ్దాన స్థలానికి చేరుకున్నారు. తన జాతి వారిని వెనకే వదలి వచ్చారు. అదే ఆ జాతి వారి పాలిట విషమ పరీక్షగా పరిణమించింది. జాతి జనులలో కొందరు బహుదైవోపాసనా మనస్తత్వం గల వారున్నారు. అలాంటి వారికి సామిరీ సారథ్యం వహించాడు. మూసా పరోక్షంలో వారు జాతి జనులను అపమార్గం పట్టించి, ఆవుదూడ పూజకు గురిచేశారు. ఆ కాలంలో ఈజిప్టులో ఈ పూజ జరిగేది.

86. తరువాత మూసా ఆగ్రహోదగ్రుడై, దుఃఖ వదనుడై తన జాతి వారి వైపునకు మరలాడు. అతనిలా అన్నాడు : 'నా జాతి జనులారా! ఏమిటి, మీ ప్రభువు మీకు ఒక మంచి వాగ్దానం చేయలేదా?

فَرَجَعَ مُوۡسٰٓى اِلٰى قَوۡمِهٖ غَضۡبَانَ
اَسِفًا ۚ قَالَ يٰقَوۡمِ اَلَمۡ يَعِدۡكُمۡ رَبُّكُمۡ

ఏమిటి, మీపై మరీ అంత ఎక్కువ కాలం గడచిందా? లేదా మీరు మీపైన మీ ప్రభువు ఆగ్రహాన్నే కొనితెచ్చు కోవాలనుకున్నారా? అందుకే నాతో చేసిన వాగ్దానాన్ని భంగపరిచారా?'

وَعۡدًا حَسَنًا ۚ أَفَطَالَ عَلَيۡكُمُ ٱلۡعَهۡدُ أَمۡ
أَرَدتُّمۡ أَن يَحِلَّ عَلَيۡكُمۡ غَضَبٞ مِّن
رَّبِّكُمۡ فَأَخۡلَفۡتُم مَّوۡعِدِي ٨٦

---

నీ జాతి వారు నీవు లేనప్పుడు ఒక అపచారానికి లోనయ్యారని అల్లాహ్ తెలియజేయటంతో మూసా కలత చెందిన మనసుతో తిరిగి వచ్చారు. దేవుడు మీకు చేసిన ఉపకారాలను అప్పుడే మరచిపోయారా? మీ కొరకు ఆయన ఎన్నెన్ని నిదర్శనాలను ప్రస్ఫుటం చేశాడో మీకు తెలియదా? అంత తొందరగా మీరు పెడదారి ఎలా పట్టారు? అని ఆవేదనతో ప్రశ్నించారు.

ఇస్రాయీల్ సంతతి వారి కోసం దైవగ్రంథాన్ని తీసుకునేందుకే మూసా (అలైహిస్సలాం) తూరు పర్వతం పైకి వెళ్ళారు. కాని ఇస్రాయీలీయులలోని చాలా మంది కొందరి మాటలు విని దైవేతర దాస్యానికి లోనైపోయారు. దీనినిబట్టి ఇస్రాయీలీయులపై ఈజిప్టు బహుదైవోపాసనా ప్రభావం ఎంత గట్టిగా పడిందో అర్థం అవుతోంది. వారిని స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసకులుగా మలచటానికి ఈజిప్టు రాజ్యం నుండి బయటికి ఎందుకు తీసుకు వెళ్ళవలసి వచ్చిందో కూడా అవగతమవుతోంది.

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్‌కు ప్రతిగా ఏదయితే చేశారో అది దైవసందేశ ప్రదానంతో కూడిన పని. ఆయన బనీ ఇస్రాయీల్ కొరకు ఏదయితే చేశారో అది ధర్మ రక్షణా కృషి. రెండు పనులను కూడా ఆయన ఏకకాలంలో చేస్తూ పోయారు. దీనినిబట్టి ధర్మంలో ఈ రెండు విభాగాల ఆవశ్యకత ఎటువంటిదో అర్థమవుతుంది. ముస్లిం సముదాయంలో ఎన్నో లోపాలున్నాయి అని సాకులు చెప్పి సందేశ ప్రధానమయిన కార్యాన్ని నిలిపి ఉంచటం సమంజసం కాదు. అలాగే సందేశ ప్రధానమైన కార్యక్రమాల్లో లీనమై ఉన్నామని చెప్పి అంతర్గత సంస్కరణను ఆపటం కూడా భావ్యం కాదు.

87. వారిలా సంజాయిషీ ఇచ్చారు : 'మేము నీకు చేసిన వాగ్దానాన్ని మా అంతట మేముగా భంగపరచలేదు. జనుల ఆభరణాల (నగల) భారం మా చేత మోయించటం జరిగింది. మేము

قَالُواْ مَآ أَخۡلَفۡنَا مَوۡعِدَكَ بِمَلۡكِنَا وَ
لَٰكِنَّا حُمِّلۡنَآ أَوۡزَارٗا مِّن زِينَةِ ٱلۡقَوۡمِ

فَقَذَفْنٰهَا فَكَذٰلِكَ اَلْقَى السَّامِرِيُّ ﴿٨٧﴾
فَاَخْرَجَ لَهُمْ عِجْلًا جَسَدًا لَّهٗ خُوَارٌ
فَقَالُوْا هٰذَآ اِلٰـهُكُمْ وَاِلٰهُ مُوْسٰى ۬
فَنَسِيَ ﴿٨٨﴾ اَفَلَا يَرَوْنَ اَلَّا يَرْجِعُ
اِلَيْهِمْ قَوْلًا ۬ وَّلَا يَمْلِكُ لَهُمْ ضَرًّا وَّلَا
نَفْعًا ﴿٨٩﴾ ع

వాటిని తీసి పారవేశాము'. ఆ విధంగా సామిరీ వాటిని వాడుకున్నాడు. 88. తరువాత అతను వారికోసం ఆవుదూడ బొమ్మను చేసి తెచ్చాడు. అదొక విగ్రహం, అందులో నుండి ఎద్దులాంటి ధ్వని వచ్చేది. తరువాత వారంతా ఇలా అన్నారు : 'ఇదే మీ ఆరాధ్య దైవం. మూసా దైవం కూడా ఇదే. కాకపోతే మూసా దీనిని మరచిపోయాడు.' 89. ఏమిటి, అది ఏ మాటకూ సమాధానం ఇవ్వటంలేదని, వారికెలాంటి నష్టంగానీ, లాభంగానీ చేయజాలదన్న విషయాన్ని వారు గమనించటం లేదా?

---

బనీ ఇస్రాయీల్ మహిళలు ప్రాచీన సంప్రదాయం ప్రకారం బరువైన ఆభరణాలను ధరించేవారు. ఈ ప్రయాణ సందర్భంగా వారు ఒక చోట విడిది చేసినప్పుడు, తమ ఆభరణాలను ఒకచోట రాశిగా పోశారు. వారి మధ్య సామిరీ అనే వ్యక్తి ఉండేవాడు. ప్రాచీన ఈజిప్టు శిల్పాలు, విగ్రహాలు తయారు చేయటంలో అతను నిపుణుడు. అతను ఆ ఆభరణాలను కరిగించి, వాటితో ఆవుదూడను పోలిన ఒక విగ్రహం నిర్మించాడు. ఆ దూడ లోపల అంతా ఖాళీగా ఉండేది. అందులో గాలి జొరబడినప్పుడల్లా ఎద్దు త్రేంచిన శబ్దం వినవచ్చేది. సామిరీ బనీ ఇస్రాయీల్ లోని మూర్ఖ జనుల నుద్దేశించి, "చూశారా! ఇదీ మీ అసలు దైవం. దేవుణ్ణి ఇక్కడే పెట్టుకుని మూసా దేవుని అన్వేషణలో ఎక్కడో పర్వతం మీదికి వెళ్ళాడు" అన్నాడు.

'సామిరీ' పాత్రను పోషించేవారు అన్ని కాలాల్లోనూ ఉంటారు. వారు అమాయక జనుల భావోద్రేకాలతో ఆడుకుంటూ ఉంటారు.వారు ఏదో ఒక వస్తువుకు పవిత్రతనో, మహిమనో ఆపాదించి దానినే అతి పెద్ద సత్యంగా చిత్రీకరిస్తుంటారు. వారి మాయ మాటలకు మోసపోయి ప్రజాబాహుళ్యంలో చాలా మంది ఇలాంటి దగుల్బాజీల చుట్టూ చేరుతూ ఉంటారు.

وَلَقَدْ قَالَ لَهُمْ هٰرُوْنُ مِنْ قَبْلُ يٰقَوْمِ

90. నిజానికి హారూన్ వారితో ముందే చెప్పాడు : 'నా జాతి వారలారా! మీరు ఈ ఆవుదూడ మూలంగా భ్రమల

إِنَّمَا فُتِنتُم بِهِ ۖ وَإِنَّ رَبَّكُمُ الرَّحْمَٰنُ
فَاتَّبِعُونِي وَأَطِيعُوا أَمْرِي ﴿٩٠﴾ قَالُوا
لَن نَّبْرَحَ عَلَيْهِ عَاكِفِينَ حَتَّىٰ يَرْجِعَ
إِلَيْنَا مُوسَىٰ ﴿٩١﴾

వలయంలో చిక్కుకున్నారు. వాస్తవానికి మీ ప్రభువైతే కరుణామయుడైన దేవుడే. కనుక మీరు నన్ను అనుసరించండి. నేను చెప్పినట్లు వినండి.' 91. దానికి వారిలా అన్నారు : 'మూసా మా దగ్గరకు తిరిగి రానంత వరకూ మేము దీనినే పూజిస్తూ ఉంటాము.'

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) పరోక్షంలో జాతిని పర్యవేక్షించవలసిన బాధ్యత హజ్రత్ హారూన్ (అలైహిస్సలాం)పై ఉండింది. ఆయన తన జాతి వారిని ఎంతగానో నచ్చజెప్పారు. కాని వారు మూసా(అలైహి) మాటలకు విలువ ఇచ్చినంతగా హారూన్ మాటలకు ఇచ్చేవారు కాదు. అందుకే వారించినప్పటికీ వారు ఆయన మాటల్ని ఖాతరు చేయలేదు. హజ్రత్ హారూన్ మరీ మరీ చెప్పటంతో వారిలా సమాధానమిచ్చారు: ఒక పని మొదలైపోయింది. దీనిని కొనసాగనివ్వండి. మూసా తిరిగి వచ్చాక ఆయనగారే దీని గురించి నిర్ణయిస్తారు.

ఆ తరుణంలో హజ్రత్ హారూన్ కఠిన చర్యకు పూనుకుంటే వ్యవహారం అడ్డం తిరిగేది. ఎందుకంటే ఆయన మాటను వినేవారు అల్పసంఖ్యలో ఉన్నారు. కాబట్టి సంక్షోభం సృష్టించటం కన్నా తాత్కాలికంగా ఓపిక పట్టడమే నయం అని ఆయన నిర్ధారణకు వచ్చారు. కాకపోతే ప్రజల జీవితాలను తీర్చిదిద్దమని అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండేవారు.

قَالَ يَا هَارُونُ مَا مَنَعَكَ إِذْ رَأَيْتَهُمْ
ضَلُّوا ﴿٩٢﴾ أَلَّا تَتَّبِعَنِ ۖ أَفَعَصَيْتَ
أَمْرِي ﴿٩٣﴾ قَالَ يَا ابْنَ أُمَّ لَا تَأْخُذْ
بِلِحْيَتِي وَلَا بِرَأْسِي ۖ إِنِّي خَشِيتُ أَن
تَقُولَ فَرَّقْتَ بَيْنَ بَنِي إِسْرَائِيلَ وَ
لَمْ تَرْقُبْ قَوْلِي ﴿٩٤﴾

92. మూసా (తన సోదరునితో) ఇలా అన్నాడు : 'ఓ హారూన్! వారు పెడదారి పట్టిన సంగతిని నీవు గమనించినపుడు, 93. నా విధానాన్ని అనుసరించకుండా నిన్ను ఏ విషయం అడ్డుకుంది? ఏమిటి, నువ్వు కూడా నా ఆజ్ఞను ఎదిరించావా?' 94. హారూన్ ఇలా అన్నాడు : 'ఓ నా మాతా పుత్రుడా! నా గడ్డాన్ని పట్టుకోకు. నా తల జుత్తు పట్టి ఈడ్వకు. "బనీ ఇస్రాయీల్‌లో నీవు చీలిక తెచ్చావ్. నా మాటను లక్ష్యపెట్టలేద"ని నీవు నిలదీస్తావేమోనన్న భయంతోనే ఇలా ప్రవర్తించాను.'

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) తన అన్న గారిని గట్టిగా నిలదీశారు. దానికి ఆయన ఇచ్చిన సంజాయిషీ ఇది: నేను దిద్దుబాటుకు యత్నించలేదని, మూర్ఖులతో రాజీపడిపోయానని అనుకోకండి. వీళ్ళను ఈ ముష్రిక్కు పోకడ నుండి దూరంగా ఉంచటానికి నేను శాయశక్తులా కృషి చేశాను. కాని నేనేం చేసేది? వీళ్ళలో అధిక సంఖ్యాకులు సామిరీ వలలో చిక్కుకున్నారు. నేను గట్టిగా వారించేసరికి కత్తులు దూసుకోబోయారు. నేను గనక పట్టుబట్టినట్లయితే అంతర్యుద్ధం, ప్రాణ నష్టం సంభవించేలా కనిపించింది.

వ్యవహారం ఇంత వరకూ వచ్చినప్పుడు నా ముందు రెండే రెండు మార్గాలున్నాయి. ఒకటి: రక్తపాతం జరగనివ్వటం. రెండు : మీరు వచ్చేవరకూ వ్యవహారాన్ని వాయిదా వేయటం. నేను రెండవ మార్గమే మేలని భావించాను– పలు సందర్భాలలో పరస్పరం కొట్లాటలను నివారించటానికి మౌనం వహించటమే అనివార్యం అవుతుంది.

95. మూసా అడిగాడు : 'మరి నీ సంగతేమిటి ఓ సామిరి?' 96. అతనిలా సమాధానమిచ్చాడు– 'ఇతరులకు కనిపించనిది నాకు కానవచ్చింది. అందుచేత నేను సందేశహరుని పాద చిహ్నాల నుండి గుప్పెడు మన్ను తీసుకుని, దానిని అందులో పడవేశాను. నా అంతరాత్మ కూడా నన్ను అలాగే ప్రబోధించింది.' 97. మూసా అన్నాడు : 'పో ఇక్కణ్ణుంచి. ఇక జీవితాంతం నీకు శాస్తి ఏమిటంటే, ''నన్ను ముట్టుకోవద్దు'' అంటూ ఉంటావ్. నీ కొరకు మరో వాగ్దాన సమయం ఉంది. అది ఎట్టి పరిస్థితిలోనూ నీ నుండి తొలగిపోదు. ఇక నువ్వు ఏ దేవుణ్ణి అంటిపెట్టుకుని ఉన్నావో, దానికి పట్టే గతేమిటో చూడు. మేము దానిని కాల్చివేస్తాము. తరువాత దానిని సముద్రంలో పారేస్తాము.' 98. మీ ఆరాధ్య దైవమైతే అల్లాహ్‌యే.

قَالَ فَمَا خَطْبُكَ يٰسَامِرِيُّ ﴿٩٥﴾ قَالَ
بَصُرْتُ بِمَا لَمْ يَبْصُرُوْا بِهٖ فَقَبَضْتُ
قَبْضَةً مِّنْ اَثَرِ الرَّسُوْلِ فَنَبَذْتُهَا وَ
كَذٰلِكَ سَوَّلَتْ لِيْ نَفْسِيْ ﴿٩٦﴾ قَالَ
فَاذْهَبْ فَاِنَّ لَكَ فِي الْحَيٰوةِ اَنْ تَقُوْلَ لَا
مِسَاسَ وَاِنَّ لَكَ مَوْعِدًا لَّنْ تُخْلَفَهٗ
وَانْظُرْ اِلٰٓى اِلٰهِكَ الَّذِيْ ظَلْتَ عَلَيْهِ
عَاكِفًا لَنُحَرِّقَنَّهٗ ثُمَّ لَنَنْسِفَنَّهٗ فِي
الْيَمِّ نَسْفًا ﴿٩٧﴾ اِنَّمَآ اِلٰهُكُمُ اللّٰهُ الَّذِيْ
لَآ اِلٰهَ اِلَّا هُوَ وَسِعَ كُلَّ شَيْءٍ عِلْمًا ﴿٩٨﴾

ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయన జ్ఞానం అన్నింటినీ పరివేష్ఠించి ఉంది.

---

ఈ వెకిలి చేష్టకు సూత్రధారి సామిరీ అని తెలిసినప్పుడు హజ్రత్ మూసా (అలైహిస్సలాం) అతన్ని నిలదీసి అడిగారు. సామిరీ సూటిగా సమాధానమివ్వకుండా తన అతి తెలివిని ప్రదర్శించాడు.

దైవప్రవక్తనే ఏమార్చటానికి చేసిన ప్రయత్నంవల్ల సామిరీ అపరాధం మరింత తీవ్రంగా పరిగణించబడింది. బైబిల్ కథనం ప్రకారం దేవుడు అతనిని కుష్ఠ వ్యాధికి లోనుచేశాడు. అతన్ని చూసి జనులు అసహ్యించుకోసాగారు. అబద్ధం చెప్పి జాతి జనుల దృష్టిలో ప్రేమాభిమానాలు పొందాలని సామిరీ ప్రయత్నించాడు. కాని అతనికి ఎలాంటి శిక్ష విధించబడిందంటే ప్రజలు అతన్ని ఛీ కొట్టారు. పర లోకంలో విధించబడే శిక్ష ఇంతకన్నా తీవ్రంగా ఉంటుంది.

ఇస్రాయీల్ వంశీయుల మనసులలో బహుదైవోపాసనకు గల ఔన్నత్యాన్ని తుదముట్టించటానికి హజ్రత్ మూసా (అలైహిస్సలాం) వారందరి సమక్షంలోనే ఆ ఆవుదూడ విగ్రహాన్ని కాల్చి, ఆ భస్మాన్ని సముద్రంలో పారేశారు.

99. (ప్రవక్తా!) ఈ విధంగా మేము నీకు పూర్వం గతించిన వారి స్థితిగతులను వినిపిస్తున్నాము. ఇంకా మేము నీకు మా వద్ద నుండి ఒక ఉపదేశాన్ని (జ్ఞాపికను) ప్రసాదించాము. 100. దీనిపట్ల విము ఖత చూపిన వాడు ప్రళయదినాన భరించలేని భారాన్ని మోస్తాడు. 101. వారందులో సదా పడి ఉంటారు. ఆ బరువు ప్రళయదినాన వారి పాలిట కడు దుర్భరంగా ఉంటుంది. 102. ఆ రోజు శంఖం ఊదబడుతుంది. అపరాధులను మేము ఆనాడు సమీకరించినపుడు, భయంతో వారి కళ్లు నీలిరంగులో ఉంటాయి. 103. వారు పరస్పరం మెల్లగా

كَذٰلِكَ نَقُصُّ عَلَيْكَ مِنْ اَنْۢبَآءِ مَا قَدْ
سَبَقَ ۚ وَ قَدْ اٰتَيْنٰكَ مِنْ لَّدُنَّا
ذِكْرًا ﴿٩٩﴾ مَنْ اَعْرَضَ عَنْهُ فَاِنَّهٗ
يَحْمِلُ يَوْمَ الْقِيٰمَةِ وِزْرًا ﴿١٠٠﴾ خٰلِدِيْنَ
فِيْهِ ؕ وَ سَآءَ لَهُمْ يَوْمَ الْقِيٰمَةِ
حِمْلًا ﴿١٠١﴾ يَّوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ وَ
نَحْشُرُ الْمُجْرِمِيْنَ يَوْمَئِذٍ زُرْقًا ﴿١٠٢﴾
يَّتَخَافَتُوْنَ بَيْنَهُمْ اِنْ لَّبِثْتُمْ اِلَّا

చెప్పుకుంటూ ఉంటారు; కేవలం పది రోజులు (ప్రపంచంలో) గడిపి ఉంటామని. 104. వారు చెప్పుకునేదేమిటో మాకు బాగా తెలుసు. వారిలో అందరి కన్నా ఎక్కువ తెలిసినవాడు, 'మీరు కేవలం ఒక్క రోజే గడిపారు' అనంటాడు.

عَشْرًا ﴿١٠٣﴾ نَحْنُ أَعْلَمُ بِمَا يَقُولُونَ إِذْ
يَقُولُ أَمْثَلُهُمْ طَرِيقَةً إِن لَّبِثْتُمْ إِلَّا
يَوْمًا ﴿١٠٤﴾

---

ప్రవక్తలను తిరస్కరించిన వారికి పట్టిన ప్రాపంచిక దుర్గతి యిది. పరలోకంలో వారికి విధించబడే శిక్ష సంపూర్ణంగా ఉంటుంది. ఈ వాస్తవాన్నే ఖుర్ఆన్ జ్ఞాపకం చేస్తూ ఉంటుంది.

ప్రపంచంలో మానవుడు సత్యాన్ని తృణీకరించినప్పుడు దానిని ఒక చిన్న విషయంగా పరిగణిస్తాడు. కాని అదే పరలోకంలో అతనికి గుదిబండగా తయారవుతుంది. పరీక్షా గడువు ముగిసిందని దేవుని బిగులు (శంఖం) ద్వారా ప్రకటించబడినప్పుడు మానవులంతా మరో ప్రపంచంలో ఉన్నామన్న విషయాన్ని గుర్తిస్తారు. ఏ ప్రపంచాన్ని ఇప్పటివరకూ తమ ప్రపంచమని భావించారో అది నిజానికి దేవుని ప్రపంచమన్న యదార్థం వారికి తెలిసివస్తుంది.

ఈ ప్రపంచంలో ఉన్న మనిషి పరలోకాన్ని సుదూర విషయంగా తలపోస్తాడు. కాని ప్రళయం వచ్చినప్పుడు అతని కళ్ళు మాత్రమే తెరచుకుంటాయి. తాను ఈ లోకంలో లెక్కించదగిన కొన్ని దినాలు మాత్రమే గడిపి ఉంటానని అతను అనుకుంటాడు. సుదీర్ఘమయిన జీవితమైతే పరలోకంలోనిదే.

105. వారు నిన్ను పర్వతాల గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పు: 'నా ప్రభువు వాటిని ధూళిగా చేసి ఎగురవేస్తాడు. 106. తరువాత భూమిని చదునైన మైదానంగా చేసేస్తాడు. 107. అందులో మీరు ఎలాంటి వంకరను, మెరకను చూడరు. 108. ఆ రోజు అందరూ పిలిచేవానిని అనుసరిస్తారు. ఆ అనుసరణలో ఏమాత్రం పెడసరితనం ఉండదు. కరుణామయుని సమక్షంలో అందరి కంఠస్వరాలు అణగారి

وَيَسْـَٔلُونَكَ عَنِ الْجِبَالِ فَقُلْ يَنسِفُهَا
رَبِّي نَسْفًا ﴿١٠٥﴾ فَيَذَرُهَا قَاعًا
صَفْصَفًا ﴿١٠٦﴾ لَّا تَرَىٰ فِيهَا عِوَجًا وَلَا
أَمْتًا ﴿١٠٧﴾ يَوْمَئِذٍ يَتَّبِعُونَ الدَّاعِيَ لَا
عِوَجَ لَهُ ۖ وَخَشَعَتِ الْأَصْوَاتُ
لِلرَّحْمَٰنِ فَلَا تَسْمَعُ إِلَّا هَمْسًا ﴿١٠٨﴾

ఉంటాయి. మెల్లని సవ్వడి తప్ప ఏదీ
నీవు వినలేవు.

---

ప్రళయ దినాన ఈ భూమి ఓ సువిశాలమైన, చదునైన పరుపు మాదిరిగా చేయబడుతుంది. అప్పుడు పర్వతాల ఎత్తులుగాని, సముద్రాల అగాధాలు గానీ ఉండవు. మానవులంతా ఆనాడు మళ్లీ పుట్టించబడి (లేపబడి) ఒకచోట సమావేశ పరచబడతారు. ఇహలోకంలో దైవసందేశహరుని ద్వారా దేవుని ప్రకటన గావించ బడినప్పుడు ప్రజలు దానిని పట్టించుకోరు. అయితే ప్రళయదినాన దేవుడు నేరుగా మానవులను పిలుస్తాడు. ఆ పిలుపు వినగానే మానవులు ఏమాత్రం విముఖత చూపకుండా పరుగులు తీస్తూ హాజరవుతారు. ఎవరినోటా మాట పెగలదు. భయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటారు. వారు నడచి వచ్చే సవ్వడి తప్ప మరో శబ్దం వినబడదు.

109. ఆ రోజు సిఫారసు ఎలాంటి లాభం చేకూర్చదు – కరుణామయుడు అయిన దేవుడు ఎవరికయినా ఆనతిని ఇచ్చి, అతని సంజాయిషీని ఇష్టపడితే తప్ప! 110. ఆయన అందరి పూర్వోత్తర స్థితిగతులను గురించి తెలిసినవాడు. వారి పరిజ్ఞానం ఆయన జ్ఞానవిశేషాలను గురించి, ఊహించ జాలదు. 111. అప్పుడు అందరి ముఖాలు ఆ నిత్య సజీవుని, లోక మూలాధారి అయినవాని సమక్షంలో వినయంతో క్రిందికి వాలి ఉంటాయి. అన్యాయ భారాన్ని మోసుకువచ్చిన వాడు విఫలుడవుతాడు. 112. మరెవ రయితే సదాచరణ చేశాడో, అతను విశ్వాసి కూడా అయినట్లయితే, అతనికి అన్యాయం జరుగుతుందని గానీ, లోటు జరుగుతుందేమోనన్న భయంగానీ అక్కర లేదు.

يَوْمَئِذٍ لَّا تَنفَعُ الشَّفَاعَةُ إِلَّا مَنْ أَذِنَ
لَهُ الرَّحْمَٰنُ وَرَضِيَ لَهُ قَوْلًا ﴿١٠٩﴾ يَعْلَمُ مَا
بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا يُحِيطُونَ
بِهِ عِلْمًا ﴿١١٠﴾ وَعَنَتِ الْوُجُوهُ لِلْحَيِّ
الْقَيُّومِ ۖ وَقَدْ خَابَ مَنْ حَمَلَ
ظُلْمًا ﴿١١١﴾ وَمَن يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ وَ
هُوَ مُؤْمِنٌ فَلَا يَخَافُ ظُلْمًا وَلَا
هَضْمًا ﴿١١٢﴾

---

'సిఫారసు' అనేది ఎల్లరికీ, ఎల్లకాలం వర్తిస్తుందనే నమ్మకం అసత్యం. దేవుడు సర్వజ్ఞాని. ఎల్లరి గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు. ఆయన ఒత్తిడులకు

లొంగిపోయేంత బలహీనుడు కాడు. కాకపోతే ఆయన కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, కొందరి విషయంలో సిఫారసును అంగీకరిస్తాడు. కొంతమంది మహానుభావుల సిఫారసుకు గౌరవం ప్రసాదిస్తాడు.

ప్రళయ దినాన ఎవరు ఎలాంటి కర్మలు వెంటబెట్టుకు వచ్చారన్నదే ముఖ్యం. ఇహలోకంలో అన్యాయం, అసత్యం పునాదులపై జీవిత సౌధాన్ని నిలబెట్టినవాడు పరలోకంలో ఘోరంగా విఫలమవుతాడు. అగోచర స్థితిలో తమ నిజప్రభువును కనుగొని, ఆయన అభీష్టానికనుగుణంగా జీవితాన్ని మలచుకున్నవారే అక్కడ సాఫల్యభాగ్యం పొందుతారు.

113. (ప్రవక్తా!) ఇదేవిధంగా మేము ఖుర్‌ఆన్‌ను అరబీలో అవతరింప జేశాము. ఇందులో మేము పలు రకాల హెచ్చరికలు చేశాము – తద్వారా జనులు భయభక్తుల వైఖరిని అవలం బిస్తారని లేదా వారి అంతరంగాలలో ఆలోచనాత్మకమయిన విషయం నాటా లని! 114. కనుక అల్లాహ్‌యే మహోన్న తుడు; సిసలయిన సామ్రాట్టు. నీకు పంపబడిన వహీ (దివ్యవాణి) పూర్తిగా అందనంత వరకూ నీవు మాత్రం ఖుర్‌ఆన్‌ను గ్రహించటంలో తొందర పడకు. 'ప్రభూ! నాకు మరింత జ్ఞానాన్ని వొసగు' అని ప్రార్థించు.

وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ قُرْاٰنًا عَرَبِيًّا وَّصَرَّفْنَا
فِيْهِ مِنَ الْوَعِيْدِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ اَوْ
يُحْدِثُ لَهُمْ ذِكْرًا ﴿١١٣﴾ فَتَعٰلَى اللّٰهُ
الْمَلِكُ الْحَقُّ ۚ وَلَا تَعْجَلْ بِالْقُرْاٰنِ مِنْ
قَبْلِ اَنْ يُّقْضٰٓى اِلَيْكَ وَحْيُهٗ ۫ وَقُلْ
رَّبِّ زِدْنِيْ عِلْمًا ﴿١١٤﴾

---

దేవుడు తన గ్రంథంలో అన్ని రకాల ఆధారాలను, నిదర్శనాలను పొందు పరిచాడు. దానిని మానవ భాషలో అవతరింపజేశాడు. ఆ భాషను కలకాలం సజీవ భాషగా వర్ధిల్లేలా చేశాడు. ఈ విధంగా దైవ మార్గదర్శకత్వాన్ని అన్ని కాలాల వారు చదవగలిగే, అర్థం చేసుకోగలిగే మహత్తర ఏర్పాటు జరిగింది.

సత్యసందేశ ప్రదాత సత్య సందేశాన్ని తీసుకుని కార్యరంగంలో ప్రవేశించి నప్పుడు పరిణామం రీత్యా అతని దృష్టిలో రెండు విషయాలు మెదలుతూ ఉండాలి. మొదటిది : సందేశాన్ని ఆలకించిన వారిలో అదొక విప్లవాత్మకమయిన భావనను సృజించగలగాలి. అతనిలో దైవభీతి జనించాలి. రెండవది : కనీసం విన్నవారి మదిలో ఆ సందేశం ఒక ప్రశ్నగా చోటు సంపాదించాలి.

మహాప్రవక్త (సఅసం) మక్కాలో దైవసందేశం వినిపిస్తున్నప్పుడు అనుదినం కొత్తకొత్త ప్రశ్నలు ఎదురయ్యేవి. కొత్తకొత్త సమస్యలు సృష్టించబడేవి. అందువల్ల ఖుర్ఆన్ త్వరత్వరగా అవతరించాలన్న కోరిక మహాప్రవక్త (స)లో సహజంగానే జనించింది. అయితే ఖుర్ఆన్ ఏ విధంగా – అంచెల వారీగా – అవతరిస్తున్నదో అది దేవుని నిర్ధారిత ప్రణాళిక ననుసరించే అవతరిస్తోందని సెలవీయబడింది. (ఓ ప్రవక్తా!) అది ఇలాగే అవతరిస్తూ ఉంటుంది. నిర్ధారిత సమయానికే దాని అవతరణ పూర్తవుతుంది. కాబట్టి నీవు భవిష్యత్కాలంలో అవతరించవలసిన భాగాలు వర్తమానంలోనే అవతరించాలని కాంక్షించకు. అయితే ఖుర్ఆన్ అవగాహనాశక్తిని పెంపొందించమని ప్రార్థిస్తూ ఉండు.

దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే సందేశ ప్రదాత ఎన్నటికీ తొందర పడరాదు. సందేశ పరిచయం చేయవలసిన పరిస్థితుల్లో ధర్మయుద్ధం (జిహాద్) గురించి మాట్లాడటం, సంస్కరణ పట్ల శ్రద్ధ చూపవలసిన తరుణంలో సామూహిక చర్యలకై ఆదేశించటం, ఓపిక పట్టవలసిన సందర్భాలలో యుద్ధం గురించిన సూక్తులను వినిపించటం– ఇవన్నీ 'తొందరపడటం'గానే పరిగణించబడతాయి. ఇలాంటి విషయాల్లో సత్యసందేశ ప్రదాత ఎంతో నిగ్రహంతో, మరెంతో విజ్ఞతతో వ్యవహరించవలసిన ఆవశ్యకత ఉంది.

115. ఇంతకు మునుపు మేము ఆదమ్‌కు ఒక ఆదేశం ఇచ్చి ఉన్నాము. కాని అతను మరచిపోయాడు. అతనిలో మాకు సంకల్పనిరతి కనిపించలేదు. 116. 'ఆదమ్‌కు సాష్టాంగపడండి' అని మేము దైవదూతలతో అన్నప్పుడు, వారంతా సాష్టాంగప్రణామం చేశారు. – ఒక్క ఇబ్లీసు తప్ప! వాడు మాత్రం ఎదిరించాడు. 117. మరి మేము ఇలా అన్నాము : 'ఓ ఆదమ్! ఖచ్చితంగా వీడు నీకూ, నీ భార్యకూ బద్ధవిరోధి. వాడు మిమ్మల్ని స్వర్గం నుండి తీసివేయిస్తాడేమో జాగ్రత్త! అదే గనక జరిగితే నీవు కష్టాల పాలవుతావు.

وَلَقَدْ عَهِدْنَآ إِلَىٰٓ ءَادَمَ مِن قَبْلُ فَنَسِيَ
وَلَمْ نَجِدْ لَهُۥ عَزْمًا ﴿١١٥﴾ وَإِذْ قُلْنَا
لِلْمَلَٰٓئِكَةِ ٱسْجُدُوا۟ لِءَادَمَ فَسَجَدُوٓا۟
إِلَّآ إِبْلِيسَ أَبَىٰ ﴿١١٦﴾ فَقُلْنَا يَٰٓـَٔادَمُ
إِنَّ هَٰذَا عَدُوٌّ لَّكَ وَلِزَوْجِكَ فَلَا
يُخْرِجَنَّكُمَا مِنَ ٱلْجَنَّةِ فَتَشْقَىٰٓ ﴿١١٧﴾

దైవాజ్ఞపై స్థిరంగా ఉండటానికి వజ్ర సంకల్పం అవసరం. మనిషి గనక తనకు సంబంధం లేని విషయాలకు ప్రభావితుడైతే అతను దైవ మార్గం నుండి తొలగిపోవటం ఖాయం. దైవమార్గంపై నిలకడ కొరకు కేవలం దైవాజ్ఞను తెలుసు కుంటే సరిపోదు. దైవాజ్ఞకు విరుద్ధంగా ఉన్న విషయాలను ఎదిరించటం కూడా అవసరమే. ఆ విషయాల ప్రభావం తనపై పడకుండా జాగ్రత్త వహించటం కూడా అవసరమే.

ఆదమ్‌కు సాష్టాంగపడమని దేవుడు ఆజ్ఞాపించగానే దైవదూతలంతా సాష్టాంగ ప్రణామం చేశారు. కాని షైతాన్ దైవాజ్ఞను శిరసావహించలేదు. ఎందుకీ వ్యత్యాసం? ఎందుకంటే దైవదూతలు ఈ వ్యవహారాన్ని దైవవ్యవహారంగా భావించారు. దీనికి భిన్నంగా షైతాన్ ఆ వ్యవహారాన్ని మానవ వ్యవహారంగా తీసుకున్నాడు. ఏదైనా వ్యవహారాన్ని దైవ వ్యవహారంగా భావించినప్పుడు మనిషి ముందు ఒకే మార్గం ఉంటుంది. విధేయత చూపటం! కాని మనిషి గనక దానిని మానవ వ్యవహారంగా పరిగణించినట్లయితే, అతను తన ఎదుట ఉన్న మనిషినే చూస్తాడు. ఆ మనిషి తనకన్నా బలవంతుడై ఉంటే అతని ముందు లొంగిపోతాడు. ఒకవేళ అతను తనకన్నా బలహీనుడై ఉంటే అతని ముందు తలవంచడానికి నిరాకరిస్తాడు. అతని ముందు తల వంచటం 'తలవంపు' కాదు అని సత్యం ఘోషిస్తున్నాసరే వినడు.

---

118. ఇక్కడ మాత్రం నీకు (ఏ లోటూ ఉండదు). నీకు ఆకలి బాధా ఉండదు, నీవు నగ్నంగానూ ఉండవు. 119. ఇక్కడ నీకు దాహం వేయదు. నీకు ఎండ కూడా తగలదు.' 120. కాని షైతాన్ వారిని కవ్వించాడు. 'ఓ ఆదమ్! నేను నీకు అమరజీవితాన్ని, ఎన్నటికీ బలహీనపడని రాజరికాన్ని ఇచ్చే వృక్షమేదో చూపనా!?' అన్నాడు. 121. అంతే. వారిద్దరూ ఆ చెట్టు పండును తినేశారు. తత్ఫలితంగా వారిరువురి మర్మస్థానాలు ఒండొకరి ముందు బహిర్గతం అయిపోయాయి. ఇరువురూ స్వర్గంలోని ఆకులతో తమను కప్పుకో

إِنَّ لَكَ أَلَّا تَجُوعَ فِيهَا وَلَا تَعْرَىٰ ﴿١١٨﴾
وَأَنَّكَ لَا تَظْمَؤُا فِيهَا وَلَا تَضْحَىٰ ﴿١١٩﴾
فَوَسْوَسَ إِلَيْهِ الشَّيْطٰنُ قَالَ يٰٓاٰدَمُ
هَلْ أَدُلُّكَ عَلٰى شَجَرَةِ الْخُلْدِ وَمُلْكٍ لَّا
يَبْلٰى ﴿١٢٠﴾ فَأَكَلَا مِنْهَا فَبَدَتْ لَهُمَا
سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ
وَّرَقِ الْجَنَّةِ ۚ وَعَصٰٓى اٰدَمُ رَبَّهٗ

سాగారు. (ఆ విధంగా) ఆదమ్ తన ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించి, అప మార్గం పట్టాడు. 122. ఆ తరువాత అతని ప్రభువు అతన్ని కటాక్షించాడు. అతని పశ్చాత్తాపాన్ని ఆమోదించి, మార్గ నిర్దేశన చేశాడు.

فَغَوٰى ﴿١٢١﴾ ثُمَّ اجْتَبٰهُ رَبُّهٗ فَتَابَ عَلَيْهِ
وَهَدٰى ﴿١٢٢﴾

---

ఆదమ్‌కు, ఆయన భార్యకు స్వర్గంలో నివాసం కల్పించబడింది. అక్కడ వారికి అన్ని రకాల అవసరాలు పుష్కలంగా సమకూర్చబడ్డాయి. ఆహారం, నీరు, దుస్తులు, నివాస గృహం వంటివన్నీ ఏ లోటూ లేకుండా ఇవ్వబడ్డాయి. ప్రస్తుత ప్రపంచంలో ఈ సౌలభ్యాలు మనిషికి చెమటోడ్చిన మీదట గాని లభ్యం కావు. అయితే స్వర్గంలో ఈ సౌకర్యాలు ఆదమ్ దంపతులకు కష్టపడకుండానే లభించాయి.

ఒక్కగా నొక్క చెట్టు ఫలం మాత్రమే వారికి నిషేధించబడింది. ఆ చెట్టు ఆధారంగానే షైతాన్ వారిని కవ్వించాడు. ఆ చెట్టు పండును తింటే శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని రెచ్చగొట్టాడు. ఆదమ్ షైతాన్ మాయ మాటల్లో పడిపోయి, ఆ చెట్టు పండు తిన్నారు. తక్షణం తాము నగ్నం అయినట్లు తెలుసుకున్నారు. ఆజ్ఞోల్లంఘనా ఫలితమిది! కష్టపడకుండానే తమకు జీవనోపాధి లభించేది. కాని ఇప్పుడు తమస్థాయి దిగజారింది. ఆ తరువాత ఆదం దంపతులు పశ్చాత్తాపం చెందారు. వారి పశ్చాత్తాపం ఆమోదించబడింది. కాని రెక్కాడితేగాని డొక్కాడని లోకానికి వారు తరలించబడ్డారు. ఆ విధంగా ఈ భూమండలంపై మానవ జాతి పరంపర మొదలయింది.

123. తరువాత ఇలా సెలవిచ్చాడు: "మీరిద్దరూ ఇక్కణ్ణుంచి దిగిపోండి. మీరు పరస్పరం (మానవుడు–షైతాన్) శత్రువులుగా ఉంటారు. ఇక మీదట నా తరఫు నుండి మీ వద్దకు మార్గదర్శకత్వం వస్తే, నా మార్గదర్శకత్వాన్ని అనుసరించేవాడు దారి తప్పడు, కష్టాల్లో పడడు. 124. మరెవడయితే నా హితబోధపట్ల విముఖత చూపుతాడో, అతని బ్రతుకు దుర్భరం అవుతుంది. ప్రళయదినాన మేమతన్ని

قَالَ اهْبِطَا مِنْهَا جَمِيْعًا بَعْضُكُمْ
لِبَعْضٍ عَدُوٌّ ۚ فَاِمَّا يَاْتِيَنَّكُمْ مِّنِّيْ
هُدًى ۙ فَمَنِ اتَّبَعَ هُدَايَ فَلَا يَضِلُّ وَ
لَا يَشْقٰى ﴿١٢٣﴾ وَمَنْ اَعْرَضَ عَنْ ذِكْرِيْ
فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَّنَحْشُرُهٗ يَوْمَ
الْقِيٰمَةِ اَعْمٰى ﴿١٢٤﴾ قَالَ رَبِّ لِمَ

గుడ్డివానిగా లేపుతాము. 125. అతను 'నా ప్రభూ! నీవు నన్ను గుడ్డివానిగా లేపావేమిటి? నాకు చూపు ఉండేది కదా!' అంటాడు. 126. సెలవీయబడు తుంది: 'ఇలాగే నీ వద్దకు మా సూచనలు వచ్చినపుడు నీవు వాటిని పట్టించుకో లేదు. అలాగే ఈనాడు నిన్ను పట్టించు కోవటం జరగదు. 127. హద్దుమీరి పోయేవారికి, తమ ప్రభువు సూచనలను నమ్మనివారికి మేము ఇలాంటి ప్రతి ఫలమే ఇస్తాము. పరలోక శిక్ష ఇంత కన్నా కఠినమయినది, మిగిలి ఉండేది'.

حَشَرْتَنِيْٓ اَعْمٰى وَقَدْ كُنْتُ بَصِيْرًا ﴿١٢٥﴾
قَالَ كَذٰلِكَ اَتَتْكَ اٰيٰتُنَا فَنَسِيْتَهَا ۚ
وَكَذٰلِكَ الْيَوْمَ تُنْسٰى ﴿١٢٦﴾ وَكَذٰلِكَ
نَجْزِيْ مَنْ اَسْرَفَ وَلَمْ يُؤْمِنْ بِاٰيٰتِ
رَبِّهٖ ۭ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَدُّ
وَاَبْقٰى ﴿١٢٧﴾

---

దేవుడు ఆదమ్‌తోపాటు, ఇబ్లీసును కూడా భువిపై వసింపజేశాడు. ప్రళయ దినం వరకూ మీ మధ్య పోటీ, వైరభావం ఉంటుందని ముందుగానే సావధాన పర్చటం జరిగింది. మానవ జాతిని అపమార్గం పట్టించటానికి షైతాన్ శాయశక్తులా కృషి చేస్తాడు. దీనికి ప్రతిగా మానవుడు చేయాల్సిందేమిటి? తన బద్ధ విరోధి పట్ల మానవుడు సదా అప్రమత్తంగా ఉండాలి. అతని దుష్ప్రేరణల నుండి దేవుని శరణు వేడుకుంటూ ఉండాలి.

ఇంకా మానవ మార్గదర్శకత్వం కొరకు దేవుడు తన ప్రవక్తలను పంపిస్తూ వచ్చాడు. అందరికీ తెలిసిన భాషలో వారు జీవిత సత్యాలను ప్రజలకు విశదీకరిస్తూ వచ్చారు. ఇక మనిషి సాఫల్య వైఫల్యాలు ప్రవక్తల సూచనలను పాటించటం లేక పాటించకపోవటంపైనే ఆధారపడి ఉన్నాయి. పాటించిన మనిషికి మళ్లీ అనుగ్రహాలతో నిండిన స్వర్గం ప్రసాదించబడుతుంది. పాటించని వ్యక్తి బ్రతుకు దుర్భరం అవుతుంది. నరకప్రాయం అవుతుంది. దాన్నుండి అతనెన్నటికీ బయటపడలేడు.

సన్మార్గం పట్ల వైముఖ్యం కనరబరచిన వారు పరలోకంలో అంధులుగా లేపబడతారు. ఎందుకంటే దేవుడు ప్రసాదించిన కళ్లతో వారు దైవనిదర్శనాలను తెలుసుకోలేక పోయారు. కళ్లుండి కూడా కళ్లు కనబడనివారుగా నిరూపించుకున్నారు. ఇలాంటి గుడ్డివారికి కళ్లు ఇచ్చి లాభమేమిటి? అని దేవుడంటాడు.

128. ఏమిటి, జనులకు దీనిద్వారా కూడా విషయం అర్థం కాలేదా? వీరికి పూర్వం మేము ఎన్నో తరాలను అంత

اَفَلَمْ يَهْدِ لَهُمْ كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ

మొందించాము. వీళ్లు ప్రస్తుతం ఆ బస్తీలలో సంచరిస్తూ ఉన్నారు. నిశ్చయంగా ఇందులో విజ్ఞత గల వారికి ఎన్నో సూచనలున్నాయి. 129. నీ ప్రభువు తరఫున ముందుగానే ఒక విషయం ఖరారై ఉండకపోతే, ఒక నిర్ణీత గడువు ఇవ్వబడకుండా ఉంటే ఈ పాటికి వీళ్ళ వ్యవహారం తేల్చివేయబడేది. 130. కనుక (ఓ ప్రవక్తా!) వారు చెప్పేమాటలపై ఓర్పు వహించు. నీ ప్రభువును స్తుతించటంతోపాటు, ఆయన పవిత్రతను కూడా కీర్తించు – సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికి ముందు. రాత్రివేళల్లో, పగటి అంచులలో కూడా ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు, తద్వారా నీకు తృప్తి లభించ వచ్చు.

الْقُرُوْنِ يَمْشُوْنَ فِيْ مَسٰكِنِهِمْ ۗ اِنَّ فِيْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِي النُّهٰى ۝١٢٨ وَلَوْلَا
كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَكَانَ لِزَامًا وَّ
اَجَلٌ مُّسَمًّى ۝١٢٩ فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ
وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ
الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا ۚ وَمِنْ اٰنَآئِ
الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ لَعَلَّكَ
تَرْضٰى ۝١٣٠

---

ఏదయినా ఒక జాతి ప్రగతి శిఖరాలను చుంబించిన తరువాత కూడా అది పతనావస్థకు చేరుకోవటమో లేక అంతమొందించబడటమో జరిగిందంటే, దానికి ప్రధాన కారణం ఒక్కటే – అదే హద్దుమీరి పోవటం! నాశనమైన ప్రతి జాతి తన భావితరాల వారికి గుణపాఠ సూచనగా ఉంటుంది. కాని ఇలాంటి ఘటనల ద్వారా గుణపాఠం గ్రహించేవారు కొద్దిమందే ఉంటారు.

మక్కాలో గడ్డు పరిస్థితులు నెలకొని ఉన్నప్పుడు దేవుని పవిత్రతను కొనియాడుతూ, నమాజును స్థాపించమని ఉపదేశించబడటం గమనార్హం. దీనినిబట్టి అవగతమయ్యే దేమిటంటే వ్యతిరేకతా వాతావరణంలో నమాజ్, దైవనామస్మరణ ఒక విశ్వాసి (మోమిన్)కి 'డాలు'గా ఉపకరిస్తాయి. వీటి ద్వారా మార్గాలు సుగమం అవుతాయి. విజయ ద్వారాలు తెరచుకుంటాయి.

131. వారిలో కొన్ని వర్గాల వారికి మేము ఇచ్చి ఉన్న ప్రాపంచిక జీవిత వైభవాల వైపు కన్నెత్తి కూడా చూడకు.

وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖٓ

أَزْوَاجًا مِّنْهُمْ زَهْرَةَ الْحَيَوٰةِ الدُّنْيَا ۙ
لِنَفْتِنَهُمْ فِيهِ ۚ وَرِزْقُ رَبِّكَ خَيْرٌ
وَّأَبْقَىٰ ﴿١٣١﴾ وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَوٰةِ وَ
اصْطَبِرْ عَلَيْهَا ۖ لَا نَسْأَلُكَ رِزْقًا ۖ نَحْنُ
نَرْزُقُكَ ۗ وَالْعَاقِبَةُ لِلتَّقْوَىٰ ﴿١٣٢﴾

వారిని పరీక్షించటానికే మేము అవన్నీ వారికి ఇచ్చాము. నిజానికి నీ ప్రభువు యొక్క జీవనోపాధి మాత్రమే శ్రేష్ఠ మయినది, మిగిలి ఉండేది. 132. నీ ఇంటివారలకు నమాజ్ గురించి ఆజ్ఞా పించు. నీవు సయితం దానికి కట్టుబడి ఉండు. మేము నీ నుండి ఎలాంటి ఉపాధినీ అడగటం లేదు. ఉపాధి నయితే మేమే నీకు ఇస్తున్నాము. సత్పరి ణామం భక్తిగల వారిదే.

---

ఈ సూక్తులు ప్రవక్త (సఅసం)ను ఉద్దేశించి అవతరించినవే అయినప్పటికీ సమస్త విశ్వాసులకు ఇవి వర్తిస్తాయి. ప్రపంచంలో ఒక వ్యక్తి విశ్వాసిగా జీవిస్తాడు. సత్యసందేశ ప్రదాతగా రాణిస్తాడు. తత్ఫలితంగా అతని జీవితం కష్టభుయిష్టమై పోతుంది. మరో వైపు ఈ రకమయిన బరువు బాధ్యతలు లేనివారు ఏ చీకూ చింతా లేకుండా హాయిగా పొద్దుపుచ్చుతుంటారు. పరిస్థితుల ఈ స్వరూపాన్ని చూపించి షైతాన్ ధర్మావలంబీకుల ఆంతర్యాలలో దుష్ప్రేరణలు కలిగిస్తాడు. విశ్వాసులను, ధర్మబోధకులను డోలాయమాన స్థితికి లోను చేస్తుంటాడు.

కాని లోతుగా ఆలోచిస్తే ఈ బాహ్య వ్యత్యాసం ముందు మరో వ్యత్యాసం కూడా కనిపిస్తుంది. అదే అసలు పరిగణించదగిన వ్యత్యాసం. అదేమంటే ప్రాపంచిక వ్యామోహం కలవారికి ఏ సుఖవిలాసాలు ప్రాప్తించినా అవి పరీక్ష నిమిత్తమే. అవి క్షణ భంగురమైనవి. ఆ తరువాత శాశ్వతమయిన జీవితంలో వారి కొరకు ఏమీ ఉండదు. మరోవైపు విశ్వాసికి, ధర్మబోధకునికి దైవంతో గల ప్రత్యేక సంబంధం మూలంగా ప్రాప్తించిన వస్తువు ప్రాపంచిక వస్తువులన్నింటికంటే విలువైనది – అదే దైవస్మరణ! అదే పరలోక చింతన! దైవారాధన! భయభక్తుల జీవితం! దైవ దాసులను పరలోకంలోని నిలదీత (పట్టు)నుండి రక్షించటానికి చింతించటం! ఇది కూడా జీవనోపాధే. ఈ ఉపాధి అత్యున్నతమైనది. ఎందుకంటే అది పరలోకంలో లెక్కలేనన్ని వరాల రూపంలో మనిషికి తిరిగి ఇవ్వబడుతుంది. అది ఎన్నటికీ తరగనిది!

وَقَالُوا لَوْلَا يَأْتِينَا بِآيَةٍ مِّن رَّبِّهِ ۚ

133. 'ఈయనగారు తన ప్రభువు వద్ద నుండి ఏదయినా సూచనను ఎందుకు

తీసుకురాడు?' అని (అవిశ్వాస) జను
లంటున్నారు. ఏమిటి, పూర్వ గ్రంథా
లలో ఉన్న నిదర్శనం వారికి చేరలేదా?
134. ఒకవేళ మేము వారిని, దానికి
పూర్వమే ఏదయినా విపత్తు ద్వారా
అంతమొందించినట్లయితే, 'మా ప్రభూ!
నీవు మా వద్దకు ఒక ప్రవక్తను ఎందుకు
పంపలేదు? మేము అవమానానికి,
పరాభవానికి లోనుకాక మునుపే నీ
సూచనలను అనుసరించే వారం కదా!'
అని అనేవారు. 135. వారితో అను :
'అందరూ నిరీక్షిస్తున్నారు. మీరు కూడా
నిరీక్షించండి. సన్మార్గాన ఉన్నదెవరో,
మరెవరు గమ్యానికి చేరుకున్నారో
ముమ్ముందు మీరే తెలుసుకుంటారు.'

أَوَلَمْ تَأْتِهِمْ بَيِّنَةُ مَا فِي الصُّحُفِ
الْأُولَىٰ ﴿١٣٣﴾ وَلَوْ أَنَّا أَهْلَكْنَاهُمْ بِعَذَابٍ
مِنْ قَبْلِهِ لَقَالُوا رَبَّنَا لَوْلَا أَرْسَلْتَ
إِلَيْنَا رَسُولًا فَنَتَّبِعَ آيَاتِكَ مِنْ قَبْلِ أَنْ
نَذِلَّ وَنَخْزَىٰ ﴿١٣٤﴾ قُلْ كُلٌّ مُتَرَبِّصٌ
فَتَرَبَّصُوا ۖ فَسَتَعْلَمُونَ مَنْ أَصْحَابُ
الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدَىٰ ﴿١٣٥﴾

---

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రభవనానికి పూర్వం దేవుడు గత ప్రవక్తల ద్వారా ఆయన (సఅసం) రాకడ గురించి భవిష్య ప్రకటనలు చేయించాడు. వెనుకటి ఆకాశ గ్రంథాలు ప్రక్షిపాలకు లోనైనప్పటికీ వాటిలో నేటికీ ఆ భవిష్యవాణి ఉంది. అంతిమ దైవప్రవక్త (సఅసం) తిరుగులేని సత్యం అనటానికి ఇది ప్రబల నిదర్శనం. అయితే నిదర్శనాల బలాన్ని అర్థం చేసుకునేందుకు చిత్తశుద్ధి అవసరం. దీని లోపమే ఎల్లప్పుడూ కానవస్తూ ఉంటుంది.

## 21. అల్ అంబియా
**(దైవప్రవక్తలు)**

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

◆ 1. ప్రజలకు వారి లెక్కల సమయం
దగ్గరపడింది. వారేమో పరధ్యానంలో
పడి విముఖత చూపుతున్నారు. 2.
వారివద్దకు వారి ప్రభువు తరఫు నుండి

اقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِي
غَفْلَةٍ مُعْرِضُونَ ﴿١﴾ مَا يَأْتِيهِمْ مِنْ

ذِكْرٍ مِّن رَّبِّهِم مُّحْدَثٍ إِلَّا اسْتَمَعُوهُ
وَهُمْ يَلْعَبُونَ ۝ لَاهِيَةً قُلُوبُهُمْ
وَأَسَرُّوا النَّجْوَى الَّذِينَ ظَلَمُوا
هَلْ هَٰذَا إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ أَفَتَأْتُونَ
السِّحْرَ وَأَنتُمْ تُبْصِرُونَ ۝ قَٰلَ رَبِّي
يَعْلَمُ الْقَوْلَ فِي السَّمَاءِ وَالْأَرْضِ وَ
هُوَ السَّمِيعُ الْعَلِيمُ ۝

ఏ సరికొత్త హితబోధ వచ్చినా, దాన్ని వారు ఆషామాషీగానే ఆలకిస్తారు. 3. వారి హృదయాలు ఏమరుపాటులో పడి ఉన్నాయి. దుర్మార్గులు పరస్పరం సమాలోచన జరుపుతూ, 'అవునూ, ఇతనూ మీలాంటి ఒక మానవమాత్రుడు కాడా? మరలాంటప్పుడు మీరు కళ్ళారా చూస్తూనే అతని మాయాజాలంలో ఎందుకు ఇరుక్కుపోతున్నారు?' అని అంటున్నారు. 4. ప్రవక్త చెప్పాడు : 'భూమ్యాకాశాలలో పలకబడిన ప్రతి మాటా నా ప్రభువుకు తెలుసు. ఆయన అంతా ఆలకించేవాడు, అన్నీ ఎరిగిన వాడు.'

---

ప్రపంచంలో ఉన్న ప్రతి మనిషీ జీవితం కన్నా మరణానికి చేరువలో ఉన్నాడు. ఈ రకంగా ప్రతి మనిషీ తన లెక్కల దినానికి అంచున నిలబడి ఉన్నాడు. కాని మనిషి పరిస్థితి ఎటువంటిదంటే తన 'జ్ఞాపిక' కొరకు వచ్చిన దానిపట్ల ఆసక్తి చూపడు. ఆ జ్ఞాపిక ప్రవక్త ద్వారా చేయబడినా, వేరితర సంస్కర్తల ద్వారా చేయబడినా ఖాతరు చేయడు. సత్యసందేశకుడి మాటను చాలా తేలిగ్గా తీసుకుని, "ఇది ఒక మానవమాత్రుని" మాటే కదా! అని పెదవి విరుస్తాడు.

అంతిమ దైవప్రవక్త (సఅసం) మక్కాలో ఖుర్ఆన్ మూలముగా సందేశ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు, ఖుర్ఆన్‌లోని దైవవాక్కుకు ప్రజలు అమితంగా ప్రభావితులయ్యారు. ఈ పరిణామాన్ని అక్కడి సర్దారులు జీర్ణించుకోలేకపోయారు. ఎందుకంటే దీనివల్ల వారి పెత్తనానికి నూకలు చెల్లే సూచనలు కనిపించాయి. అందుకే వారు ప్రజల దృష్టిని ఈ వాక్కు నుండి మళ్ళించటానికి పన్నాగాలు పన్నారు. ఈ వాక్కు సత్యవాక్కు కానేకాదని, మంత్ర శక్తితోనే అది అలా ప్రభావితం చేస్తోందని ప్రచారం చేశారు.

విచిత్రం ఏమిటంటే ఈ రకమయిన దుష్ప్రచారం చేసేవారు దేవుని పేరుతోనే చేస్తారు. దేవుడు తమ మాటలను వింటున్నాడని, తమ చేష్టలను గమనిస్తున్నాడన్న సంగతిని మరచిపోతుంటారు. దేవుడు అగోచర విషయాలను తెలిసిన వాడన్న ధ్యాస వారికి ఉంటే మరీ ఇంత అడ్డగోలుగా వ్యవహరించేవారు కాదు.

بَلْ قَالُوٓا أَضْغَاثُ أَحْلَامٍۭ بَلِ افْتَرٰىهُ
بَلْ هُوَ شَاعِرٌ ۚ فَلْيَأْتِنَا بِاٰيَةٍ كَمَآ
أُرْسِلَ الْاَوَّلُوْنَ ﴿٥﴾ مَآ اٰمَنَتْ قَبْلَهُمْ
مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا ۚ اَفَهُمْ
يُؤْمِنُوْنَ ﴿٦﴾

5. పైగా వారిలా అంటారు : 'ఇవన్నీ చెదరిన కలలు. పైగా వీటిని ఇతగాడు కల్పించుకున్నాడు. ఇంకా చెప్పాలంటే ఇతనొక కవిపుంగవుడు. (ఇతను నిజంగా దైవప్రవక్త అయినట్లయితే) మొదటి ప్రవక్తలు సూచనలతో సహా పంపబడినట్లే ఇతను కూడా మా వద్దకు ఏదయినా సూచనను తీసుకురావాలి.' 6. వీరికి పూర్వం మేము ఏ బస్తీ జనులను తుద ముట్టించినా, వారు విశ్వసించనే లేదు. ఇప్పుడు వీళ్ళు మాత్రం విశ్వసిస్తారా?

---

సత్యసందేశ ప్రదాత నిత్యం ఆధారాలు, నిదర్శనాల ద్వారానే సత్యాన్ని అందజేస్తాడు. అతనిని ఆధారాల ద్వారా ఎదుర్కోలేమని గ్రహించిన వ్యతిరేకులు ప్రజాబాహుళ్యంలో అతనిపట్ల అనుమానబీజాలు నాటడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. ఉదాహరణకు : దానిని కవిత్వంగా చిత్రీకరిస్తారు. అదొక తాంత్రిక విద్య అంటారు. ఇవి మతి చలించిన వ్యక్తి పలికే మాటలని కూడా అంటారు. మహా ప్రవక్త (సఅసం) మక్కావాసులకు మహిమలు, చమత్కారాలు చూపించలేదు. అందువల్ల వారు ఆయన (స) దైవదౌత్యాన్ని సందేహాస్పదంగా చేయటానికి మరో అస్త్రం కూడా సంధించారు. అదేమంటే, ఇతగాడు నిజంగానే దైవసందేశహరుడై ఉంటే వెనుకటి ప్రవక్తల మాదిరిగా ఏదయినా 'అద్భుతాన్ని' ఎందుకు తీసుకు రాలేదు?

కాని చరిత్ర చాటి చెప్పేదేమిటంటే ఆధారాల రుజువుల ద్వారా సమర్పించిన విషయాన్ని నమ్మనివారు మహిమలను, అద్భుతాలను చూసిన తరువాత కూడా నమ్మరు. అందుకే ప్రజలను హితోపదేశం ద్వారానే దారికి తీసుకు రావటానికి యత్నించాలి. ఇదే సిసలయిన శ్రేయోభిలాష. ఎందుకంటే 'మహిమలు' చూపిన తరువాత కూడా విశ్వసించని జనులు దైవశిక్ష ద్వారా తుదముట్టించబడతాడు.

وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ
اِلَيْهِمْ فَسْـَٔلُوْٓا اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ لَا

7. నీకు పూర్వం కూడా మేము మానవులనే ప్రవక్తలుగా చేసి పంపాము. మేము వారి వద్దకు 'వహీ' (దివ్యవాణి) పంపేవారము. మీకు తెలీకపోతే గ్రంథ

تَعْلَمُوْنَ ۝٧ وَ مَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا
يَاْكُلُوْنَ الطَّعَامَ وَ مَا كَانُوْا
خٰلِدِيْنَ ۝٨ ثُمَّ صَدَقْنٰهُمُ الْوَعْدَ
فَاَنْجَيْنٰهُمْ وَ مَنْ نَّشَآءُ وَاَهْلَكْنَا
الْمُسْرِفِيْنَ ۝٩

వహులను అడిగి తెలుసుకోండి. 8. మేము ఆ ప్రవక్తలకు అన్నం తినకపోయినా తట్టుకోగలిగే శరీరాలను ఇవ్వలేదు. వారు (ఈ లోకంలో) శాశ్వతంగా ఉండేవారు కూడా కాదు. 9. తరువాత మేము వారికి చేసిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాము. వారినీ, వారితోపాటు మేము కోరిన వారందరినీ కాపాడుకున్నాము. బరితెగించిన వారిని మాత్రం తుదముట్టించాము.

---

ఈయనగారు కూడా మా లాంటి ఒక సాధారణ మానవుడే కదా అంటూ ప్రవక్త(స)ను తిరస్కరించినవారిని ఈ సూక్తులలో అడగటం జరిగింది. ఈ ఆక్షేపణలో మీరు నిజంగా చిత్తశుద్ధి గలవారయితే ఈ విషయాన్ని అర్థం చేసుకోవటం మీకేమాత్రం కష్టతరం కాజాలదు. గతించిన ఎందరో దైవప్రవక్తల చరిత్ర మీకు తెలుసు. ఆ ప్రవక్తలను నమ్మి నడుచుకునేవారు కూడా లోకంలో ఉన్నారు. కావాలంటే వారిని అడిగి చూడండి. వారు మానవులో మానవేతరులో మీకు చెబుతారు.

గతించిన ప్రవక్తలు మానవ మాత్రులైనప్పుడు అంతిమ దైవప్రవక్త 'ఒక మానవ మాత్రుడు' అన్న సాకుతో మీరెలా ఆయన్ని త్రోసిపుచ్చగలరు?

لَقَدْ اَنْزَلْنَآ اِلَيْكُمْ كِتٰبًا فِيْهِ ذِكْرُكُمْ
ع اَفَلَا تَعْقِلُوْنَ ۝١٠ وَكَمْ قَصَمْنَا مِنْ قَرْيَةٍ
كَانَتْ ظَالِمَةً وَّ اَنْشَاْنَا بَعْدَهَا قَوْمًا
اٰخَرِيْنَ ۝١١ فَلَمَّآ اَحَسُّوْا بَاْسَنَآ اِذَا
هُمْ مِّنْهَا يَرْكُضُوْنَ ۝١٢ لَا تَرْكُضُوْا
وَارْجِعُوْٓا اِلٰى مَآ اُتْرِفْتُمْ فِيْهِ وَ
مَسٰكِنِكُمْ لَعَلَّكُمْ تُسْـَٔلُوْنَ ۝١٣ قَالُوْا

10. మేము మీ వైపునకు ఒక గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో మీ ప్రస్తావనే ఉంది. అయినప్పటికీ మీరు అర్థం చేసుకోరా? 11. దురాగతాలకు ఒడిగట్టిన ఎన్నో జనావాసాలను మేము నలిపివేశాము. వారి తరువాత వేరొక జాతిని ప్రభవింపజేశాము. 12. వారు మా ఆపద రావటాన్ని పసిగట్టగానే అక్కడి నుండి పలాయనం చిత్తగించేందుకు యత్నించారు. 13. 'పారిపోకండి. మీ విలాస సామగ్రి వైపునకే, మీ ఇండ్ల వైపునకే మరలండి – మిమ్మల్ని

నిలదీసి అడగవలసి ఉంది.’ 14. అప్పుడు వారిలా అన్నారు: ‘అయ్యో! మా దౌర్భాగ్యం! నిశ్చయంగా మేమే దుర్మార్గులము’. 15. వారలా అరుస్తూనే ఉన్నారు. కడకు మేము వారిని కోత కోసిన చేను మాదిరిగా, ఆరిపోయిన అగ్ని మాదిరిగా చేసేశాము.

يٰوَيْلَنَآ اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ﴿١٤﴾ فَمَا زَالَتْ تِّلْكَ دَعْوٰىهُمْ حَتّٰى جَعَلْنٰهُمْ حَصِيْدًا خٰمِدِيْنَ ﴿١٥﴾

---

దైవగ్రంథం సాధారణ భావంలో కేవలం ఒక గ్రంథం కాదు, అదొక జ్ఞాపిక. ప్రస్తుత ప్రపంచంలో మానవుని రాక కాకతాళీయం కాదని, అదంతా దైవప్రణాళిక ననుసరించి జరిగిందని అది సావధానపరుస్తోంది. ఇంతకీ ఆ ప్రణాళిక ఏమిటంటే; మనిషిని పరీక్షించే నిమిత్తం అతనికి తాత్కాలికంగా స్వేచ్ఛ ఇవ్వబడింది. ఆ తరువాత మనిషి ఆచరణను బట్టి అతనికి ప్రతిఫలం వొసగబడుతుంది. దుర్మార్గ జాతులను తుదముట్టించటం ద్వారా ఈ యదార్థం అప్పుడప్పుడూ సాక్షికంగా వ్యక్త పరచబడుతూ ఉంటుంది. ప్రళయదినాన మాత్రం అది పూర్తిగా ప్రస్ఫుటం అవుతుంది.

దేవుడు నిలదీసిన నాడు మానవుని సాధన సంపత్తులన్నీ అతని పాలిట ఒక గండంగా కనిపిస్తాయి. ఒకప్పుడు మనిషి వాటిని చూసుకునే సత్యాన్ని నిరాకరించేవాడు. భౌతిక సామగ్రి తనను విడిచిపోయిన మీదటే మనిషి కళ్లు తెరుస్తాడు. కాని అప్పుడు కళ్లు తెరచుకుని లాభం ఏమిటి? అప్పటికే సమయం మించిపోయి ఉంటుంది.

16. మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వాటిని ఏదో క్రీడగా సృష్టించ లేదు. 17. ఒకవేళ మేమేదన్నా క్రీడనే చేయాలనుకుంటే, అదొక్కటే మా ఉద్దేశమై ఉంటే మా వద్దనున్న దాంతోనే చేసుకునేవారం. 18. పైగా మేము సత్యాన్ని అసత్యంపై విసిరికొడతాము. అది దాని మాడు బద్దలగొడుతుంది. చూస్తూ ఉండగానే అసత్యం నిష్క్రమిస్తుంది. ఇకపోతే మీరు కల్పిస్తున్న విషయాలకుగాను మీకు మూడటం ఖాయం.

وَمَا خَلَقْنَا السَّمَآءَ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ ﴿١٦﴾ لَوْ اَرَدْنَآ اَنْ نَّتَّخِذَ لَهْوًا لَّاتَّخَذْنٰهُ مِنْ لَّدُنَّآ ۖ اِنْ كُنَّا فٰعِلِيْنَ ﴿١٧﴾ بَلْ نَقْذِفُ بِالْحَقِّ عَلَى الْبَاطِلِ فَيَدْمَغُهٗ فَاِذَا هُوَ زَاهِقٌ ۗ وَلَكُمُ الْوَيْلُ مِمَّا تَصِفُوْنَ ﴿١٨﴾

దైవసందేశాన్ని తేలిగ్గా తీసుకునే వారి ధోరణి ఇలాగే ఉంటుంది. వారు ఈ ప్రపంచాన్ని ఒక రకమయిన దేవుని ఆట వస్తువుగానే ఎంచుతారు. దాన్నొక వినోద వస్తువుగానే భావిస్తారు. అయితే ప్రస్తుత ప్రపంచం ఎంతో అర్ధవంతంగా, మరెంతో యుక్తిగా తన సృష్టికర్త గురించి పరిచయం చేస్తోంది. అలాంటి సృష్టికర్త ఈ ప్రపంచాన్ని ఏదో కాలక్షేపం కోసం సృష్టించటం అసంభవం అని అవగతం అవుతోంది.

ఈ ప్రపంచంలో మానవులు లాంటి జీవులున్నారు. సత్యాసత్యాలను పరికించే విచక్షణా జ్ఞానం మనిషికి ఉంది. సత్యాసత్యాల మధ్య ఇక్కడ తరచూ సంఘర్షణ జరుగుతూ ఉంటుంది. ఈ సంఘటన చాటి చెప్పేదేమిటంటే సత్యమేదో, అసత్యమేదో తేటతెల్లమయ్యే సమయం అంతిమంగా ఏదో ఒకనాడు రానున్నది.

సత్యాన్ని సమర్థించిన వారే ఆనాడు విజేతలుగా నిలుస్తారు. అసత్యాన్ని సమర్థించిన వారు పరాభవం పాలవుతారు. మీరే చెప్పండి! ఏ ప్రపంచంలో 'ఒక రాయి' ఒకానొక వ్యక్తి 'తల'ను పగులగొడుతుందో, అట్టి ప్రపంచంలో అసత్యాన్ని అసత్యంగా రుజువు చేసే 'సత్యం' ఉండదా!?

وَلَهُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ ۗ وَ
مَنْ عِنْدَهُ لَا يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِهِ
وَلَا يَسْتَحْسِرُونَ ﴿١٩﴾ يُسَبِّحُونَ الَّيْلَ وَ
النَّهَارَ لَا يَفْتُرُونَ ﴿٢٠﴾

19. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయనవే. ఆయన వద్ద నున్నవారు (దైవ దూతలు) ఆయన దాస్యం పట్ల తల బిరుసుతనమూ ప్రదర్శించరు. బద్ధకమూ వహించరు. 20. వారు అహోరాత్రులు ఆయన్ని స్మరిస్తారు. వారు అలుపెరుగని వారు.

---

భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నీ సృష్టించబడినవే. ప్రతి వస్తువూ పైనుండి తనకు అందిన ఆదేశాలను శిరసావహిస్తూ, తనకు సూచించబడిన పనిని చేస్తుంది. ఈ ప్రపంచంలో ఒక్క మానవుడే ఆదేశాన్ని శిరసావహించకుండా తల బిరుసుతనం చూపుతాడు. అంటే దైవాన్ని నమ్మకుండా తలబిరుసుతనం చూపే వారంతా తమపై ఒక స్వామి, అధిపతి ఉన్నాడన్న యదార్థాన్ని అంగీకరించటం లేదన్నమాట! తాము స్వతంత్రులమని, ఇక్కడ తాము కోరినదల్లా చేస్తామని చాటి చెబుతున్నారన్నమాట!

దైవాన్ని విశ్వసించే వారిలో కూడా తలబిరుసుతనం ప్రదర్శించేవారు కొంద రుంటారు. వారు తమ తలబిరుసుతనానికి ఇచ్చే సంజాయిషీ మరో విధంగా ఉంటుంది. వారు దైవాన్ని గాకుండా వేరొకరిని సిఫారసు దారులుగా ఆశ్రయిస్తారు.

తాము గనక ఫలానా సత్పురుషుణ్ణి అభిమానించి, ఆయనపట్ల శ్రద్ధాభక్తులు కలిగి ఉంటే చాలని, మిగతా వ్యవహారమంతా ఆ సత్పురుషుడే చూసుకుంటాడని వారు నమ్ముతారు. మరి కొంతమంది దైవదూతలను సిఫారసు కోసం ప్రత్యేకించుకుంటారు.

ఇలాంటి సిద్ధాంతాలు, నమ్మకాలన్నీ హాస్యాస్పదం, మిథ్య మాత్రమే. మనుషులు ఏఏ మహనీయులను, దైవదూతలను ఆశ్రయించి, వారిని సిఫారసు చేసేవారుగా పరిగణిస్తున్నారో వారు సయితం భయకంపితులై దేవుని సన్నిధిలో వంగుతున్నారన్న యదార్థం విస్తృత ప్రాతిపదికపై ఆలోచిస్తే అర్థమవుతుంది.

أَمِ اتَّخَذُوٓا۟ ءَالِهَةً مِّنَ ٱلْأَرْضِ هُمْ
يُنشِرُونَ ﴿٢١﴾ لَوْ كَانَ فِيهِمَآ ءَالِهَةٌ إِلَّا
ٱللَّهُ لَفَسَدَتَا ۚ فَسُبْحَٰنَ ٱللَّهِ رَبِّ
ٱلْعَرْشِ عَمَّا يَصِفُونَ ﴿٢٢﴾ لَا يُسْـَٔلُ عَمَّا
يَفْعَلُ وَهُمْ يُسْـَٔلُونَ ﴿٢٣﴾

21. ఏమిటి, వారు భువిలో నుండి ఎవరినయితే ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారో, వారుగాని ఎవరినయినా బ్రతికిస్తారా? 22. ఒకవేళ ఈ రెండింటిలో (భూమ్యాకాశాలలో) అల్లాహ్ తప్ప వేరితర దేవుళ్ళు ఉండి ఉంటే సర్వత్రా అల్లకల్లోలం జరిగి ఉండేది. కనుక సింహాసనాధిపతి అయిన అల్లాహ్ వారు కల్పించే మాటలకు అతీతుడు, పరిశుద్ధుడు. 23. ఆయన ఏం చేసినా ప్రశ్నించబడడు. కాని వారు మాత్రం ప్రశ్నించబడతారు.

---

ఈ భూమి మిగతా విశ్వం నుండి వేరుగా లేదు. అది సువిశాల విశ్వంతో నిరంతరం సమన్వయం చెందుతూ ఉంది. మిగతా ప్రపంచం కూడా భూమండలంతో సమరసం చెందుతూ, సహకరించినప్పుడే ఈ పుడమిపై మనుగడ సాధ్యమవుతుంది. భూమ్యాకాశాల మధ్యగల ఈ అపురూపమయిన సమన్వయం చాటి చెప్పేదేమిటంటే వీటిని ఒకే నిర్వాహకుడు, పోషకుడు నడిపిస్తున్నాడు. ఈ విశ్వవ్యవస్థ గనక ఒక్కడి బదులు ఇద్దరు లేక అంతకన్నా ఎక్కువమంది అధిపతుల చేతుల్లో ఉంటే అవశ్యంగా వారిమధ్య అధికారం కోసం సంఘర్షణ ఏర్పడి ఉండేది, తత్కారణంగా ఈ భూమండలంలో జీవనవ్యవస్థ అతలాకుతలం అయ్యేది. ఇక్కడ మనుగడ అనేదే సంభవమయ్యేది కాదు.

ఆ సృష్టికర్త ఔన్నత్యం, కార్యదక్షత ఎంత గొప్పదో ఈ జగతిని చూస్తేనే తెలిసిపోతుంది. నిశ్చయంగా ఆయన ఏ లోపం లేనివాడు, పరమ పవిత్రుడని కూడా తెలుస్తోంది.

24. ఏమిటి, వారు నిజదైవాన్ని వదలి వేరితర దేవుళ్ళను చేసుకున్నారా? (ప్రవక్తా!) వీరిని అడుగు: 'దానికి సంబంధించిన ఆధారం తీసుకురండి. నా వెంటనున్న వారి విషయమూ ఇదే. నా పూర్వీకుల విషయం కూడా ఇదే. కాని వారిలో అనేకులు సత్యాన్ని ఎరుగరు. అందుకే వారు విముఖులయ్యారు.
25. మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, 'నేను తప్ప మరో ఆరాధ్యదైవం లేడు. కనుక మీరంతా నన్నే ఆరాధించండి' అనే సందేశాన్ని (వహీ) ఇచ్చి పంపాము.

أَمِ اتَّخَذُوا مِن دُونِهِ آلِهَةً ۖ قُلْ
هَاتُوا بُرْهَانَكُمْ ۖ هَٰذَا ذِكْرُ مَن مَّعِيَ
وَذِكْرُ مَن قَبْلِي ۗ بَلْ أَكْثَرُهُمْ لَا
يَعْلَمُونَ الْحَقَّ ۖ فَهُم مُّعْرِضُونَ ﴿٢٤﴾ وَ
مَا أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ إِلَّا
نُوحِي إِلَيْهِ أَنَّهُ لَا إِلَٰهَ إِلَّا أَنَا
فَاعْبُدُونِ ﴿٢٥﴾

---

ఒక్కడైన దేవుణ్ణి వదలి ఇతరత్రా దేవుళ్ళను కల్పించుకోవటం అనేది ఏదో ప్రామాణిక ఆధారంగా జరగదు. కేవలం అజ్ఞానం వల్లనే ఇలా జరుగుతుంది. ఎవరయితే దైవానికి భాగస్వాముల్ని కల్పిస్తారో వారి ఈ భాగస్వామ్య (షిర్క్) విశ్వాసానికి అనుకూలంగా ఎలాంటి ఆధారం, నిదర్శనం ఉండదు. మానవ పరిజ్ఞానంలోగానీ, దివ్యవాణిలో గానీ ఆ మేరకు ఎలాంటి ప్రామాణిక ఆధారం కనిపించదు. వారు ఏకేశ్వరోపాసనకు సంబంధించిన ఆధారాలను విన్నప్పుడు కూడా విముఖత చూపుతారంటే, అందుకు కారణం దురభిమానమే. వారు తమ దురభిమానం కారణంగా తమ మిథ్యా విశ్వాసంలో ముదిరిపోయారు. తమ వద్ద ఏ ప్రమాణం లేకపోయినప్పటికీ, వారు దానిని వదలిపెట్టడానికి అంగీకరించరు.

26. 'కరుణామయుడు సంతానాన్ని చేసుకున్నాడు' అని వారంటున్నారు. దీనికి ఆయన (అతీతుడు), పరిశుద్ధుడు, పైగా వారంతా (దైవదూతలంతా) గౌరవనీయులయిన దైవదాసులు. 27. వారు ఆయన సమక్షంలో ముందంజవేసి మాట్లాడరు. ఆయన ఆదేశానుసారమే

وَقَالُوا اتَّخَذَ الرَّحْمَٰنُ وَلَدًا ۗ سُبْحَانَهُ ۚ
بَلْ عِبَادٌ مُّكْرَمُونَ ﴿٢٦﴾ لَا يَسْبِقُونَهُ
بِالْقَوْلِ وَهُم بِأَمْرِهِ يَعْمَلُونَ ﴿٢٧﴾

వారు మసలుకుంటారు. 28. వారికి ముందు ఏమున్నదో, వారికి వెనుక ఏమున్నదో కూడా ఆయనకు ఎరుకే. దేవుడు ఎవరి విషయంలోనయినా సిఫారసు వినడానికి సమ్మతిస్తేనే తప్ప, వారు ఎవరి కోసమూ సిఫారసు చేయరు. వారు ఆయన భయం వల్ల భయ కంపితులై ఉంటారు. 29. వారిలో (దైవ దూతలలో) ఎవరయినాసరే, 'ఆయన గాక నేనూ దైవాన్నే' అని అంటే, అలాంటి వానిని మేము నరక యాతనకు గురి చేస్తాము. మేము దుర్మార్గులను ఇలాగే శిక్షిస్తాము.

يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا
يَشْفَعُونَ إِلَّا لِمَنِ ارْتَضَىٰ وَهُم مِّنْ
خَشْيَتِهِ مُشْفِقُونَ ﴿٢٨﴾ وَمَن يَقُلْ
مِنْهُمْ إِنِّي إِلَٰهٌ مِّن دُونِهِ فَذَٰلِكَ
نَجْزِيهِ جَهَنَّمَ ۚ كَذَٰلِكَ نَجْزِي
الظَّالِمِينَ ﴿٢٩﴾

---

ఒక వస్తువును సత్యంగా, మరో వస్తువును మిథ్యగా భావించిన నాటి నుండే మనిషి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై ఒకింత నియంత్రణ (ఆంక్ష) మొదలవుతుంది. అందుకే మనిషి ఎల్లప్పుడూ సత్యాసత్యాలకు మధ్య ఎలాంటి తేడా రాకుండా, తన ప్రయాణం సాఫీగా–నల్లేరుపై నడకలా– సాగిపోవాలని చూస్తాడు. తానేం చేసినా ఇలా ఎందుకు చేశారు? ఇలా ఎందుకు చేయలేదు? అని అడిగేవారు ఉండకూడదని కోరుకుంటాడు. ధర్మరాహిత్యభావాలు కలవారు తిరస్కరించి ఈ రకమయిన ఊరట పొందాలనుకుంటే, ధర్మావలంబీకులేమో బహుదైవోపాసనా నమ్మకాన్ని ఆశ్రయించి ఈ అభయం పొందారు.

దైవదూతలు కంటికి కానరాని సృష్టితాలు. దైవదూతల ఉనికి ఉందన్న సంగతి ప్రవక్తల ద్వారా మానవులకు తెలియజేయబడింది. తద్వారా మానవులు దేవుని శక్తిసామర్థ్యాలను అంచనావేస్తారని ఆశించబడింది. కాని వారు చేసిందేమిటి? దైవానికి సంతానం అంటగట్టారు. దైవదూతలను దేవుడు తన కుమార్తెలుగా చేసుకున్నాడనే నమ్మకం ఏర్పరచుకుని దైవదూతల పేర కొన్ని పూజాపురస్కారాలను సృష్టించారు. అదేమంటే పరలోకంలో ఆ దైవదూతలు తమ తండ్రివద్ద మా కోసం సిఫారసు చేస్తారని చెప్పారు.

ఈ రకమయిన నమ్మకాలన్నీ దేవుని దైవత్వానికి విరుద్ధమే. ఈ లోపాలన్నింటికీ అతీతుడైన వాడే దేవుడు కాగలడు. లోపం, వెలితి కలవాడు దేవుడు కాలేడు.

30. ఏమిటి, భూమ్యాకాశాలు రెండూ మూసుకుపోయి ఉండగా మేము వాటిని తెరచిన వైనాన్ని సత్య తిరస్కారులు గమనించరా? మేము నీటి ద్వారా ప్రతి జీవ పదార్థాన్ని చేశాము. అయినప్పటికీ వారు నమ్మరా?

أَوَلَمْ يَرَ الَّذِينَ كَفَرُوا أَنَّ السَّمٰوٰتِ
وَالْأَرْضَ كَانَتَا رَتْقًا فَفَتَقْنٰهُمَا ۖ وَ
جَعَلْنَا مِنَ الْمَاءِ كُلَّ شَيْءٍ حَيٍّ ۖ أَفَلَا
يُؤْمِنُونَ ﴿٣٠﴾

---

'రత్ఖ్' అంటే ఏదయినా ఒక వస్తువు ముఖద్వారం మూసుకుని ఉండటం అని, (منضم الاجزاء) **'రత్ఖ్'** అంటే తెరచుకోవటం అని అర్థం. బహుశా ఆదిలో భూమ్యాకాశాలు కలిసిపోయి ఉన్న వైనాన్ని గురించి ఇక్కడ చెప్పటం జరిగింది. ప్రస్తుతం అది బిగ్ బ్యాంగ్ సిద్ధాంతంగా పిలువబడుతుంది. ఆధునిక శాస్త్రీయ పరిశోధననుసరించి మొదట్లో భూమ్యాకాశాల పదార్థమంతా ఒక పెద్ద గోళాకారం (స్ప్రుయిటమ్)లో ఉండేది. ప్రస్తుతం కనుగొన్న ప్రకృతి శాసనానన్నుసరించి,దాని భాగాలన్నీ దానిలోపలి కేంద్రం వైపు ఆకర్షించబడేవి. ఆ విధంగా అవి పరస్పరం చాలా గట్టిగా పెనవేసుకుని ఉండేవి. తరువాత ఆ గోళంలో ఓ తీవ్రమైన విస్ఫోటనం సంభవించింది. దాంతో అందలి భాగాలన్నీ అకస్మాత్తుగా బయటి వైపునకు విస్తరించసాగాయి. తత్ఫలితంగా నేడు మన ముందున్న ఈ సువిశాల జగతి ఏర్పడింది.

ఆదిలో గోళం (స్ప్రుయిటమ్) లోపల సంభవించిన ఈ అసాధారణ సంఘటన బయటి ప్రమేయం లేనిదే సాధ్యం కాదు. ఈ చారిత్రక సంఘటన చాటి చెప్పేదేమిటంటే ఈ విశ్వం వెనుక ఒక అమోఘమయిన శక్తి ఉన్నది. అది తన స్వంత శక్తియుక్తులతో ఈ జగతిని శాసిస్తూ ఉన్నది.

మన ఈ ప్రపంచంలో జీవమున్న ప్రతిదీ నీటితో చేయబడింది. నీటితోనే వాటి మనుగడ సాధ్యం. నీరు లేకపోతే వాటికి మనుగడే లేదు. ఈ నీరు మన ఈ భూమండలంలో తప్ప మరెక్కడా లేదు. సువిశాలమైన ఈ విశ్వమండలంలో ఒక్క భూమిపైనే నీరు ఉండటం గమనార్హం. ఇన్ని స్పష్టమయిన నిదర్శనాలను చూసిన మీదట కూడా ఈ మానవుడు దైవాన్ని పొందలేకపోవటం విచిత్రం కదూ!

---

31. మేము భూమిలో పర్వతాలను ప్రతిష్ఠించాము – వారిని తీసుకుని అది ఒరిగిపోకుండా ఉండాలని. ఇంకా మేమందులో విశాలమైన రహదారులను ఏర్పరచాము – జనులు తమ మార్గం

وَ جَعَلْنَا فِي الْأَرْضِ رَوَاسِيَ أَنْ
تَمِيدَ بِهِمْ ۖ وَ جَعَلْنَا فِيهَا فِجَاجًا
سُبُلًا لَعَلَّهُمْ يَهْتَدُونَ ﴿٣١﴾ وَ جَعَلْنَا

السَّمَآءَ سَقْفًا مَّحْفُوظًا ۖ وَهُمْ عَنْ
اٰيٰتِهَا مُعْرِضُوْنَ ﴿٣٢﴾ وَهُوَ الَّذِىْ خَلَقَ
الَّيْلَ وَالنَّهَارَ وَالشَّمْسَ وَالْقَمَرَ ۖ
كُلٌّ فِىْ فَلَكٍ يَّسْبَحُوْنَ ﴿٣٣﴾

కనుగొనాలని. 32. ఇంకా మేము ఆకాశాన్ని ఒక సురక్షితమయిన కప్పుగా చేశాము. కాగా; వీరేమో దాని సూచనల పట్ల ధ్యాస కనబరచటం లేదు. 33. ఇంకా – ఆయనే రేయింబవళ్ళను, సూర్య చంద్రులను నిర్మించాడు. అవన్నీ ఒక్కో కక్ష్యలో తేలియాడుతూ ఉన్నాయి.

---

ఇక్కడ భూమిలోని కొన్ని ప్రస్ఫుటమయిన విశేషాలను ప్రస్తావించటం జరిగింది. వాటికిగాను మనిషి దైవాన్ని స్మరించి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. వాటిలో పర్వతాలు ఒకటి. అవి నేల నాలుగు చెరగులా అక్కడక్కడా పైకి ఉబికి వచ్చినట్లుగా కనిపిస్తాయి. ఈ పర్వతాలే గనక లేకుంటే భూమి స్థిరంగా ఉండదు. ఆధునిక సైన్సులో దీనిని భూమి సమతౌల్యం (Isostasy) గా వ్యవహరిస్తున్నారు. అలాగే భూమి మనిషికి ఉపయుక్తంగా ఉండటంలో కూడా నిదర్శనాలున్నాయి. ఈ భూమిపై మానవుడు కొన్నిచోట్ల మార్గాలు ఏర్పరచుకుంటాడు. కొన్ని చోట్ల చదునైన మైదానాలు చేసు కుంటాడు. కొన్ని ప్రదేశాలు జల ప్రవాహాలుగా ఉపయోగపడితే, మరికొన్ని గుహలుగా ఉపయోగపడుతున్నాయి.

ఆకాశం మనకు 'కప్పు'గా ఉండటం కూడా ఒక అద్భుతమయిన సూచనే. ఇంకా అది మనల్ని సూర్యుని ప్రమాదకరమయిన కిరణాలనుండి కాపాడుతోంది. మెరిసే నక్షత్రాలు వర్షం మనపై నిరంతరాయంగా కురవకుండా ఆపుతున్నాయి. సూర్యచంద్రులు పరస్పరం ఢీ కొనకుండా తమ తమ కక్ష్యల్లో పరిభ్రమించటం, తత్కారణంగా భూమండలంపై రేయింబవళ్ళు రావటంలో కూడా విజ్ఞులకు పలు నిదర్శనాలున్నాయి.

ఈ విధంగా మన ఈ ప్రపంచంలో లెక్కలేనన్ని నిదర్శనాలున్నాయి. మనిషి గనక నిశిత దృష్టితో వాటిని పరిశీలిస్తే దేవుని శక్తి సామర్థ్యాలను, వరప్రసాదాలను తలచుకుని తాదాత్మ్యం చెందకమానడు. కాని మనిషి వాటిని ఉపేక్షిస్తున్నాడు. అతను స్పష్టమయిన నిదర్శనాలను చూసినప్పటికీ గుడ్డివానిలా వ్యవహరిస్తున్నాడు.

وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّنْ قَبْلِكَ الْخُلْدَ ۖ
اَفَا۟ئِنْ مِّتَّ فَهُمُ الْخٰلِدُوْنَ ﴿٣٤﴾ كُلُّ

34. (ప్రవక్తా!) నీకు పూర్వం కూడా మేము ఏ మానవ మాత్రునికీ శాశ్వత జీవితం ప్రసాదించలేదు. మరైతే నీవు మరణిస్తే, వారు మాత్రం శాశ్వతంగా

ఉంటారా? 35. ప్రతి ప్రాణీ మృత్యువు రుచి చూడవలసిందే. మేము మిమ్మల్ని మంచీ చెడుల స్థితిగతులకు లోనుచేసి పరీక్షిస్తూ ఉంటాము. కడకు మీరంతా మా వైపునకే మరలించబడతారు.

نَفْسٍ ذَآئِقَةُ الْمَوْتِ ۗ وَنَبْلُوكُم بِالشَّرِّ
وَالْخَيْرِ فِتْنَةً ۖ وَإِلَيْنَا تُرْجَعُونَ ﴿٣٥﴾

---

మక్కాలో మహాప్రవక్త (సఅసం) సందేశాన్ని వ్యతిరేకించిన వారు ప్రాపంచిక సాధన సంపత్తుల రీత్యా ప్రవక్త కన్నా మంచి స్థితిలో ఉన్నవారే. ఆనాటి సామాజిక వ్యవస్థలో వారికి గౌరవోన్నతులు ఉండేవి. దీనిని ఆధారంగా చేసుకుని తామంతా సత్యంపై ఉన్నామని, ముహమ్మద్(స) సత్యంపై లేదని వారనుకునేవారు. కాని ప్రాపంచిక సిరిసంపదలకు ప్రాతిపదిక సత్యాసత్యాలు ఎంత మాత్రం కావు. అవి మనిషిని పరీక్షించేందుకు మాత్రమే ప్రసాదించబడతాయి. అంటే ఒక విధంగా ఆస్తీ అంతస్తులు దేవుని తరఫున పరీక్ష! ప్రాపంచిక సిరిని పొంది ఎవడయినా తనను తాను గొప్పవాడినని అనుకుంటే అతను ఆ సిరిసంపదలకు తగిన వాణ్ణి కానని నిరూపించుకున్నట్లే. తత్ఫలితంగా మరణానంతర జీవితంలో అతను శాశ్వతంగా ఆ భాగ్యానికి దూరాన విసరివేయబడతాడు.

మక్కా వారు మహాప్రవక్త (స)ను విఫలుణ్ణి చేయటానికి సర్వవిధాలా కుట్రలు పన్నారు. చివరకు ఏదో ఒక విధంగా ఆయన్ని అంతమొందించాలనే వరకూ వెళ్ళారు. ఆ విధంగా ఆయన(స) చేపట్టిన దైవసందేశ కార్యం శాశ్వతంగా సమసి పోతుందని వారు పథకం వేశారు. ప్రవక్తకు వ్యతిరేకంగా కుట్రలు పన్నేవారు ఒక విషయాన్ని మరచిపోయారు. తాము ఎవరినయితే సమాధిలోకి చేర్చాలని విధ్వంస రచన చేస్తున్నారో ఆ సమాధిలోకి వారు కూడా ఏదో ఒక నాడు చేరక తప్పదు. మరి మరణానంతరం తమ యజమాని ముందు హాజరు పరచబడినప్పుడు ఏం చేసుకుంటారు?

36. సత్య తిరస్కారులు నిన్ను చూసినప్పుడు, వారంతా నిన్ను నవ్వులాటగా తీసుకుంటారు. 'మీ ఆరాధ్య దైవాలను గురించి ప్రస్తావించేది ఈయనగారేనా?' అంటారు. మరి చూడబోతే కరుణామయుని సంస్మరణను తిరస్కరిస్తున్నది స్వయంగా వారే.

وَإِذَا رَآكَ الَّذِينَ كَفَرُوا إِن
يَتَّخِذُونَكَ إِلَّا هُزُوًا أَهَٰذَا الَّذِي
يَذْكُرُ آلِهَتَكُمْ ۖ وَهُم بِذِكْرِ الرَّحْمَٰنِ
هُمْ كَافِرُونَ ﴿٣٦﴾

---

కురైషుల ఆరాధ్య దైవాలు ఎవరో కాదు, పూర్వీకులైన ఆ జాతి సర్దారులే. ఈ విధంగా ఒక వైపున ఖురైషుల మనసులలో తమ పూర్వీకుల పట్ల ఔన్నత్యభావన గూడు కట్టుకుని ఉండగా, మరో వైపున ప్రవక్త(స) వారి కంటికి సాధారణ మనిషిలా కనిపించారు. అందుకే వారిలా వ్యంగ్యంగా వ్యాఖ్యానించేవారు: 'ఏమిటి, మన పూర్వీకులైన దేవతలను విమర్శించేది ఈయన గారేనా! మన పెద్దల ధర్మాన్ని నిర్మూలించి మరో ధర్మాన్ని స్థాపించగోరుతున్నది ఈయనేనా!'

దైవప్రవక్త (సఅసం) ప్రజలను కేవలం ఒకే దేవుని వైపునకు పిలిచేవారు. అయితే మక్కా అవిశ్వాసులకు ఆ నిజ దైవం పట్ల ఏమాత్రం శ్రద్ధాభక్తులు లేవు. వారు పొద్దస్తమానం తమ ఇలవేల్పులను అంటిపెట్టుకుని ఉండేవారు. వారు తమ పెద్దలకే ఆరాధ్య దేవుని స్థాయి కల్పించారు. ఆయన(స) సందేశం వల్ల తమ పెద్దల పెద్దరికానికి ముప్పు ఉందని పసిగట్టారు. అందుకే వారంతా ఆయన (స)కు బద్ధ విరోధులుగా మారారు. ఆయన(స) వారి కాల్పనిక దేవుళ్ళను ఖండించి వారి నిజదైవాన్ని పరిచయం చేశారే తప్ప తనను దేవునిగా ప్రకటించుకోలేదు. ఈ విషయాన్ని మక్కావారు పసిగట్టలేకపోయారు.

37. మానవుడు తొందరపాటు జీవిగా సృష్టించబడ్డాడు. నేను శీఘ్రంగానే మీకు నా సూచనలను చూపెడతాను. కనుక నన్ను తొందర పెట్టవద్దు. 38. మీరు చెప్పేదే నిజమయితే ఈ వాగ్దానం ఎప్పుడు నెరవేరుతుంది?' అని ఈ జనులు అడుగుతున్నారు. 39. అయ్యో, ఈ సత్య తిరస్కారులకు ఆ సమయం గురించి తెలిసి ఉంటే ఎంత బాగుండేది! అప్పుడు వారు అగ్నిని తమ ముందు నుండిగానీ, తమ వెనుక నుండిగానీ ఆపలేరు. వారికి సహాయం కూడా అందదు. 40. పైగా అది అమాంతం వారిపై వచ్చిపడుతుంది. అది వారిని తేరుకోకుండా చేస్తుంది. తరువాత వారు దానిని ప్రతిఘటించనూలేరు. వారికి

خُلِقَ الْإِنْسَانُ مِنْ عَجَلٍ ۚ سَأُورِيكُمْ
آيَاتِي فَلَا تَسْتَعْجِلُونِ ۝٣٧ وَيَقُولُونَ
مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِنْ كُنْتُمْ صَادِقِينَ ۝٣٨
لَوْ يَعْلَمُ الَّذِينَ كَفَرُوا حِينَ لَا
يَكُفُّونَ عَنْ وُجُوهِهِمُ النَّارَ وَلَا عَنْ
ظُهُورِهِمْ وَلَا هُمْ يُنْصَرُونَ ۝٣٩ بَلْ
تَأْتِيهِمْ بَغْتَةً فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيعُونَ
رَدَّهَا وَلَا هُمْ يُنْظَرُونَ ۝٤٠ وَلَقَدِ
اسْتُهْزِئَ بِرُسُلٍ مِنْ قَبْلِكَ فَحَاقَ

بِالَّذِينَ سَخِرُوا مِنْهُمْ مَا كَانُوا بِهِ
يَسْتَهْزِءُونَ ﴿٤١﴾ ع

వ్యవధి కూడా ఇవ్వబడదు. 41. నీకు పూర్వం కూడా దైవప్రవక్తలను పరిహసించటం జరిగింది. అయితే వారిలో ఎవరయితే పరిహసించారో, వారు తాము పరిహసించిన దాని ఉచ్చులోనే పడిపోయారు.

---

మక్కా వారు పరలోకాన్ని నిరాకరించేవారు కాదు. కాని 'ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్' పరలోకం గురించి పరిచయం చేసిన వైనమే వారికి రుచించలేదు. తామొక గొప్ప ధర్మాన్ని నమ్మేవారమని, అందువల్ల తమ సాఫల్యం తథ్యమని వారు తలపోసేవారు. అంతిమ దైవప్రవక్త (సఅసం) వాళ్ళ ఈ గట్టి నమ్మకాన్ని ఖండించేసరికి వారు ఆగ్రహోదగ్రులయ్యారు. ఒకవేళ నువ్వు నీ వాదనలో సత్యవంతుడవే అయితే నీవు మమ్మల్ని పదేపదే హెచ్చరిస్తున్న ఆ శిక్షను తీసుకురా అని అనటంలోని ఉద్దేశం యిదే.

వారు పరీక్షా ప్రపంచంలో ఉన్నందువల్లనే అలా మాట్లాడుతున్నారు. పరీక్షా వ్యవధి ముగిసిన మరు క్షణం నుండే శిక్ష వారిని చుట్టుకుంటుంది. వారికి అప్పుడు తెలిసివస్తుంది – దైవప్రవక్త (స) యెడల తాము చిత్తశుద్ధితో వ్యవహరించకపోవటం ఎంత ఘోరమయిన తప్పిదమో!

قُلْ مَنْ يَكْلَؤُكُمْ بِالَّيْلِ وَالنَّهَارِ مِنَ
الرَّحْمٰنِ ۗ بَلْ هُمْ عَنْ ذِكْرِ رَبِّهِمْ
مُّعْرِضُوْنَ ﴿٤٢﴾ اَمْ لَهُمْ اٰلِهَةٌ تَمْنَعُهُمْ
مِّنْ دُوْنِنَا ۚ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَ اَنْفُسِهِمْ
وَلَا هُمْ مِّنَّا يُصْحَبُوْنَ ﴿٤٣﴾

42. వారిని అడుగు: '(చెప్పండి!) కరుణామయుని పట్టు నుండి పగలూ రేయి మిమ్మల్ని రక్షించగల వాడెవడు? అసలు విషయం ఏమిటంటే, వారు తమ ప్రభువు సంస్మరణ నుండి విముఖులవుతున్నారు. 43. ఏమిటి, మాకు వ్యతిరేకంగా వీరికి అండగా నిలబడే దైవాలు ఏమయినా ఉన్నాయా? అవి ఖుద్దుగా తమను కాపాడుకునే శక్తిని కలిగిలేవు. మాకు ప్రతిగా వారికి సాయం చేసేవాడు కూడా ఎవడూ లేడు.

---

దేవుని పట్టు (నిలదీత) సుదూర విషయమేమీ కాదు. మానవుడు ఏ రేయింబవళ్ళలో తనను తాను సురక్షితునిగా ఊహించుకుంటున్నాడో అందులోనే అది

దాగి ఉంది. సూర్యునికి – భూమండలానికి మధ్య ఉన్న అంతరం తగ్గితే చాలు భూమండలం అంతా అగ్ని గోళంగా మారిపోయి, మనందరినీ కాల్చివేస్తుంది. అలాగే సూర్యునికి– భూమికి మధ్య ఉన్న దూరం పెరిగితే చాలు, ఇక్కడి వస్తువులన్నీ అతి శీతలంతో మంచు ముద్దలా మారిపోయి మానవ మనుగడకు అవకాశం లేకుండా పోతుంది.

భూమ్యాకాశాలను అత్యంత సమపాళ్ళల్లో, సమశీతోష్ణ స్థితిలో ఉంచి మానవ మనుగడకు మహత్తర ఏర్పాటు చేసినవాడే మానవుని విశ్వాసానికి, శ్రద్ధాభక్తులకు అర్హుడు. అంతేగాని చిల్లర దేవుళ్ళు, బూటకపు దేవుళ్ళు వారికేమీ ఇవ్వలేవు.

بَلْ مَتَّعْنَا هٰٓؤُلَآءِ وَاٰبَآءَهُمْ حَتّٰى طَالَ
عَلَيْهِمُ الْعُمُرُ ۗ اَفَلَا يَرَوْنَ اَنَّا نَاْتِى
الْاَرْضَ نَنْقُصُهَا مِنْ اَطْرَافِهَا ۗ اَفَهُمُ
الْغٰلِبُوْنَ ﴿٤٤﴾

44. అసలు విషయం ఏమిటంటే మేము వారికి, వారి తాతముత్తాతలకు ప్రాపంచిక సంపత్తిని పుష్కలంగా ఇచ్చాము. కడకు ఆ స్థితిలోనే వారి సుదీర్ఘ కాలం గడచిపోయింది. ఏమిటి, మేము భూమిని దాని దిశలన్నింటి నుండి కుదించుకుంటూ రావటాన్ని వారు గమనించటం లేదా? ఇంత జరిగినా వీళ్ళే ప్రాబల్యం వహిస్తారటనా?

---

మక్కా వారు ఆ కాలంలో అరేబియా ద్వీపానికి నాయకులుగా పరిగణించబడేవారు. ఈ నాయకత్వం వారి పాలిట దైవవరంగా ఉండేది. అయితే ఈ సారథమే వారిలో గర్వాహంకారాన్ని పెంచింది. వారు ఒదిగి ఉండవలసింది పోయి విర్రవీగారు. మహాప్రవక్త ముహమ్మద్(స) ద్వారా సత్య ప్రకటన వెలువడినప్పుడు వారిలోని ఈ గర్వాహంకారం ఒక్కసారిగా బుసలు కొట్టింది.

ఇదీ 'మక్కా'లో ఇస్లాం పరిస్థితి! కాని మక్కా బయటి ప్రాంతాల వారిలో ఇలాంటి అహంభావాలు లేవు. అందుకే ఆ ప్రాంతాల వారికి ఇస్లాంలోని సత్యం ఆకట్టుకుంది. వారు ఆ సత్యామృతాన్ని చాలా వేగంగా ఆస్వాదించసాగారు. ఆ విధంగా మక్కా పట్టణ వాసులు ఏ ఇస్లాం ధర్మాన్ని త్రోసిపుచ్చారో అది మక్కా వెలుపలి ప్రాంతాలలో దినదిన ప్రవర్ధమానం అవసాగింది. మదీనా వారైతే ఈ విషయంలో అందరికన్నా ముందంజ వేశారు. ఆ విధంగా మక్కా సర్దారుల అధికార ప్రాబల్యం నానాటికీ కుంచించుకుపోసాగింది. ఒకప్పుడు అరేబియా భూభాగమంతా వారు మకుటం లేని మారాజులుగా వర్ధిల్లేవారు. ఇప్పుడేమో మక్కా పరిసరాలకే

పరిమితం అవుతున్నారు. రానున్న కాలంలో ఆ కొద్ది ప్రాంతం కూడా వారి చెప్పుచేతల్లో ఉండకపోవచ్చు. ఇదొక హెచ్చరిక! కాని గర్వం, అహంకారం ఉన్న వారు అంత తొందరగా గుణపాఠం నేర్చుకుంటారా!?

قُلْ إِنَّمَا أُنذِرُكُم بِالْوَحْيِ ۚ وَلَا يَسْمَعُ
الصُّمُّ الدُّعَاءَ إِذَا مَا يُنذَرُونَ ﴿٤٥﴾ وَ
لَئِن مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ
لَيَقُولُنَّ يَا وَيْلَنَا إِنَّا كُنَّا ظَالِمِينَ ﴿٤٦﴾

45. వారితో చెప్పు : 'నేనైతే వహీ (దివ్య వాణి) ఆధారంగా మిమ్మల్ని సావధాన పరచే వాడను మాత్రమే.' బధిరులను ఎంతగా సావధానపరచినా వారు ఆ పిలుపును వినరు. 46. ఒకవేళ నీ ప్రభువు శిక్ష వారికి ఏమాత్రం సోకినా, వెంటనే పెడబొబ్బలు పెడుతూ, 'అయ్యో మా పాడుగాను. నిజంగా మేమే దుర్వర్తనులం' అంటారు.

---

"వహీ (దివ్యవాణి) ద్వారా హెచ్చరించటం" అంటే జనులను ప్రమాణబద్ధంగా సావధాన పరచటమే. సత్యసందేశ ప్రదాత ఎల్లప్పుడూ ఆధారాల, నిదర్శనాల భాషలోనే తన సందేశాన్ని సమర్పిస్తాడు. ప్రజలు కూడా ఆధారాల భాషలోనే సత్యాన్ని పసిగట్టవలసి ఉంటుంది. ఆధారాల ముందు గుడ్డివారుగా, చెవిటివారుగా వ్యవహరించినవారి కళ్లు దేవుని సమక్షంలో తెరచుకుంటాయి. ఆ రోజు ప్రతి తలబిరుసు, గర్విష్ఠి తన అపరాధాన్ని అంగీకరిస్తాడు. కాని ఆ సమయంలో అంగీకరించటం ఎవరికీ ఏమాత్రం ఉపకరించదు.

وَنَضَعُ الْمَوَازِينَ الْقِسْطَ لِيَوْمِ الْقِيَامَةِ
فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْئًا ۖ وَإِن كَانَ
مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ أَتَيْنَا بِهَا ۗ وَ
كَفَىٰ بِنَا حَاسِبِينَ ﴿٤٧﴾

47. ప్రళయదినాన మేము న్యాయంగా తూచే త్రాసును పెడతాము. ఏ ప్రాణికీ ఆవగింజంత అన్యాయం కూడా జరగదు. ఒకవేళ ఎవరి ఆచరణ అయినా ఆవగింజకు సమానంగా ఉన్నా దానిని మేము సమర్పిస్తాము. లెక్క తీసుకోవటానికి మేమే చాలు.

---

'త్రాసు' (తరాజు) ప్రస్తుత ప్రపంచంలో ఏదేని వస్తువు బరువు తెలుసుకునేందుకు ఉపయోగించబడుతుంది. అందుకే అల్లాహ్ పరలోక వ్యవహారాన్ని అందరికీ అర్థమయ్యే భాషలో విడమరచి చెప్పటానికి త్రాసు అనే పదాన్ని ప్రయోగించాడు. ప్రపంచంలోని త్రాసు భౌతిక వస్తువుల బరువు తెలుపుతుంది. కాని

పరలోకంలోని దేవుని త్రాసు (ధర్మ కాంటా) అర్థవంతమయిన యదార్థాలను తూచి వాటి అసలు బరువు ఎంతో చెబుతుంది.

ప్రపంచంలో ఏ వస్తువునయినా మనిషి పొందాలంటే దాని మూల్యాన్ని చెల్లించవలసి ఉంటుంది. తక్కువ మూల్యం చెల్లించినవాడు తక్కువే పొందుతాడు. ఎక్కువ మూల్యం చెల్లించినవాడు ఎక్కువ పొందుతాడు. పరలోకంలో కూడా ఇదే వ్యవహారం ఎదురవుతుంది. అక్కడి అత్యున్నత వస్తువులు కూడా మనిషి ఇచ్చే మూల్యాన్ని బట్టే ఉంటాయి. మూల్యం చెల్లించనంతవరకూ ప్రాపంచిక వస్తువులు ఒకరికి దొరకనట్లే, పరలోకంలోని వస్తువులు కూడా వాటి మూల్యం చెల్లించనంత వరకు లభించవు. ఆ మూల్యాన్ని సూచించే దివ్యగ్రంథమే ఖుర్ఆన్.

48. మేము మూసా హారూనులకు గీటు రాయిని, జ్యోతిని, జ్ఞాపిక (హితబోధ)ను ప్రసాదించి ఉన్నాము – భక్తిపరుల (శ్రేయం) కొరకు. 49. వారు చూడ కుండానే తమ ప్రభువుకు భయపడతారు. ప్రళయ ఘడియను తలచుకుని భీతిల్లు తారు. 50. ఇదొక శుభప్రదమైన జ్ఞాపిక. దీనిని మేము అవతరింపజేశాము. మరైతే దీనిని మీరు నిరాకరిస్తున్నారా?

وَلَقَدْ آتَيْنَا مُوسَىٰ وَهَارُونَ الْفُرْقَانَ وَ
ضِيَاءً وَذِكْرًا لِّلْمُتَّقِينَ ﴿٤٨﴾ الَّذِينَ
يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ وَهُم مِّنَ
السَّاعَةِ مُشْفِقُونَ ﴿٤٩﴾ وَهَٰذَا ذِكْرٌ
مُّبَارَكٌ أَنزَلْنَاهُ ۚ أَفَأَنتُمْ لَهُ مُنكِرُونَ ﴿٥٠﴾ ع

---

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం)కు ప్రసాదించబడిన గీటురాయి, జ్యోతి, జ్ఞాపికే దేవుని తరఫున ప్రవక్తలందరికీ ప్రసాదించబడింది. ఫుర్ఖాన్ (గీటురాయి) అంటే మనిషి సత్యానికి– అసత్యానికి మధ్య గల వ్యత్యాసాన్ని పరికించే సైద్ధాంతిక ప్రమాణం. 'జ్యోతి' అంటే దైవమార్గదర్శకత్వం. అది మనిషిని కటిక చీకట్ల నుండి వెలికి తీసి రుజుమార్గపు కాంతి రేఖల్లోకి తెస్తుంది. 'జ్ఞాపిక' అంటే దైవోపదేశం. అంటే వస్తువులలో దాగివున్న గుణపాఠ సూచనలను విపులీకరించటం! తద్వారా ఆ వస్తువులు మానవులకు వాస్తవిక జ్ఞాన గనులుగా మారేలా చేయటం!

ఈ విధంగా దేవుడు మానవుని మార్గదర్శకత్వం కొరకు మహత్తర ఏర్పాటు చేశాడు. అయితే మానవుడు తన పరిణామం గురించి చింతన చేసినప్పుడే ఈ మార్గదర్శకత్వం అతనికి లాభదాయకమవుతుంది.

51. అంతకు ముందు మేము ఇబ్రాహీ ముకు అతని పథ నిర్దేశం చేశాము. అతని గురించి మాకు బాగా తెలుసు.

وَلَقَدْ آتَيْنَا إِبْرَاهِيمَ رُشْدَهُ مِن قَبْلُ

52. అతను తన తండ్రితో, తన జాతి వారితో, 'ఇంతకీ మీరు కొలుస్తూ కూర్చున్న ఈ విగ్రహాల వాస్తవికత ఏమిటి?' అని అడిగినప్పుడు, 53. 'మా తండ్రీ, తాతలు వీటిని పూజిస్తూ ఉండటం మేము గమనించాము' అని వారన్నారు. 54. 'నిశ్చయంగా మీ తండ్రీ తాతలు స్పష్టమయిన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నార'ని ఇబ్రాహీమ్ చెప్పగా,

وَكُنَّا بِهٖ عٰلِمِيْنَ ۝٥١ إِذْ قَالَ لِأَبِيْهِ
وَقَوْمِهٖ مَا هٰذِهِ التَّمَاثِيْلُ الَّتِيْٓ أَنْتُمْ
لَهَا عٰكِفُوْنَ ۝٥٢ قَالُوْا وَجَدْنَآ اٰبَآءَنَا
لَهَا عٰبِدِيْنَ ۝٥٣ قَالَ لَقَدْ كُنْتُمْ أَنْتُمْ وَ
اٰبَآؤُكُمْ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝٥٤

---

'దక్షతను బట్టే దయానుగ్రహం' అనే సూత్రమే దేవుని వద్ద వర్తిస్తుంది. దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) వివిధ పరీక్షల్లో నికార్సుగా నెగ్గుకు వచ్చి తనలోని సామర్థ్యాన్ని నిరూపించుకోవటం దేవుడు గమనించాడు. తదను గుణంగా ఆయనకు మార్గదర్శకత్వాన్ని ప్రసాదించాడు. వాస్తవిక జ్ఞానాన్ని అనుగ్రహిం చాడు. దేవుని ఈ వ్యవహారం ప్రతి దాసునికీ వర్తిస్తుంది.

హజ్రత్ ఇబ్రాహీం(అలైహిస్సలాం) ప్రాచీన ఇరాక్ రాజ్యంలోని 'ఉర్' పట్టణంలో జన్మించారు. ఆనాడు ప్రజాజీవితం అణువణువునూ బహుదైవారాధన (షిర్క్) పెనవేసుకుని ఉండేది. బహు దైవారాధనా వాతావరణంలో పుట్టి పెరిగినప్పటికీ ఆయన ఆ షిర్క్‌కు ప్రభావితం కాలేదు. దేవుడిచ్చిన బుద్ధీజ్ఞానాలతో ఆయన తన పరిసరాలను పరికించారు. ఆయన నివసించే చోట గౌరవోన్నతులు షిర్క్‌తో ముడిపడి ఉండేవి. కాని ఆయన మాత్రం వస్తువుల్లోని తౌహీద్ (దేవుని ఏకత్వపు) సత్యతను గ్రహించారు. తన స్వప్రయోజనాలన్నింటినీ ప్రక్కన పెట్టి తన జాతి జనుల వైఖరిని ఎండగట్టారు. నిర్భయంగా, నిస్సంకోచంగా తన జాతి వారి ముందు సత్యాన్ని ప్రక టించారు. ఈ దక్షత ఉన్న వారెవరయినాసరే దేవుని దయానుగ్రహాలకు తప్పకుండా నోచుకుంటారు.

55. 'నీవు మా వద్దకు ఏదయినా సత్యం తెచ్చావా? లేక వేళాకోళంగా మాట్లాడు తున్నావా?' అని వారు అడిగారు. 56. ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు: 'భూమ్యా కాశాలకు ప్రభువైన వాడే మీ ప్రభువు. వాటిని సృష్టించినది కూడా ఆయనే. ఈ

قَالُوْٓا أَجِئْتَنَا بِالْحَقِّ أَمْ أَنْتَ مِنَ
اللّٰعِبِيْنَ ۝٥٥ قَالَ بَلْ رَّبُّكُمْ رَبُّ
السَّمٰوٰتِ وَالْأَرْضِ الَّذِيْ فَطَرَهُنَّ ۖ
وَأَنَا عَلٰى ذٰلِكُمْ مِّنَ الشّٰهِدِيْنَ ۝٥٦ وَ

تَاللّٰهِ لَاَكِيْدَنَّ اَصْنَامَكُمْ بَعْدَ اَنْ
تُوَلُّوْا مُدْبِرِيْنَ ﴿٥٧﴾ فَجَعَلَهُمْ جُذٰذًا
اِلَّا كَبِيْرًا لَّهُمْ لَعَلَّهُمْ اِلَيْهِ
يَرْجِعُوْنَ ﴿٥٨﴾

మేరకు సాక్ష్యమిచ్చే వారిలో నేనూ ఒకణ్ణి.
57. దైవసాక్షి! మీరు తిరిగి వెళ్ళాక, మీ
విగ్రహాల సంగతి చూసుకుంటాను.' 58.
అంతే, వాటిని అతను తునాతునకలు
చేసేశాడు. వాటిలో ఒక పెద్ద విగ్రహం
జోలికి మాత్రం పోలేదు – వారంతా
దాని వైపు మరలాలని!

---

మానవత్వం అణువణువునూ బహుదైవారాధన పెనవేసుకుపోయిన చీకటి రోజులవి. అందుకే వారు మొదట్లో ఇబ్రాహీం (అలైహిస్సలాం) విమర్శను అసలు పట్టించుకోలేదు. తరువాత వారు ఆయన్ని ఉద్దేశించి, ఇంతకీ నీవు బాగా ఆలోచించే మాట్లాడుతున్నావా? లేక అల్లాటప్పాగా నోటి కొచ్చినట్లు వాగుతున్నావా? అని ప్రశ్నించారు.

సమాధానంగా ఇబ్రాహీం (అలైహిస్సలాం) ఇలా అన్నారు : "మీరు ఇంత ముఖ్యమయిన విషయాన్ని సులభంగా తీసుకోవటం కూడా మీ అవివేకమే. చూడబోతే భూమ్యాకాశాలు సయితం ఈ సత్యానికి అనుకూలంగా సాక్ష్యమిస్తున్నాయి." మరునాడు ఇబ్రాహీం (అలైహిస్సలాం) సాహసోపేతమైన పనికి పూనుకుని ఆ విగ్రహాలను విరగ్గొట్టారు. ఈ విధంగా ఆయన ఆ విగ్రహాలు మిథ్య మాత్రమేనని క్రియాత్మకంగా నిరూపించారు.

قَالُوْا مَنْ فَعَلَ هٰذَا بِاٰلِهَتِنَآ اِنَّهٗ لَمِنَ
الظّٰلِمِيْنَ ﴿٥٩﴾ قَالُوْا سَمِعْنَا فَتًى
يَّذْكُرُهُمْ يُقَالُ لَهٗٓ اِبْرٰهِيْمُ ﴿٦٠﴾ قَالُوْا
فَاْتُوْا بِهٖ عَلٰٓى اَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ
يَشْهَدُوْنَ ﴿٦١﴾ قَالُوْٓا ءَاَنْتَ فَعَلْتَ
هٰذَا بِاٰلِهَتِنَا يٰٓاِبْرٰهِيْمُ ﴿٦٢﴾ قَالَ بَلْ
فَعَلَهٗ ۖ كَبِيْرُهُمْ هٰذَا فَسْـَٔلُوْهُمْ اِنْ

59. (వారంతా వచ్చి ఇలా) అన్నారు :
'మా దేవుళ్ళ పట్ల అపచారానికి
పాల్పడినదెవరు? వాడెవడో పరమ
దుర్మార్గుడే అయి ఉంటాడు.' 60. కొంత
మంది ఇలా చెప్పారు: 'ఇబ్రాహీమ్ అన
బడే ఒక నవయువకుడు వీటిని గురించి
ప్రస్తావించటం మేము విన్నాము.' 61.
వారన్నారు: 'అతన్ని జనులందరి
సమక్షంలో హాజరుపరచండి – వాళ్ళూ
చూస్తారు.' 62. 'ఓ ఇబ్రాహీమ్! మా
దేవుళ్ళ పట్ల ఈ విధంగా ప్రవర్తించినది
నువ్వేనా!?' అని వారు అడిగినప్పుడు,

63. 'ఆహా! వీళ్ళ ఈ పెద్దాయనే ఇలా చేశాడు. అవి చెప్పగలిగితే, వాటినే అడిగి చూడండి' అన్నాడు ఇబ్రాహీమ్.

كَانُوْا يَنْطِقُوْنَ ۝٦٣

---

మరునాడు జనులు విగ్రహాలయానికి వెళ్ళినప్పుడు, అక్కడి విగ్రహాలు ధ్వంసమై ఉండటం చూసి ఖంగుతున్నారు. ఇదంతా ఆ నవ యువకుని పనేనని వారికి అర్థమైపోయింది. ఎందుకంటే అతనే తమ విగ్రహాలకు వ్యతిరేకంగా మాట్లాడాడు.

ఇబ్రాహీం (అలైహిస్సలాం) విగ్రహాలన్నింటినీ తునాతునకలు చేసి ఒక పెద్ద విగ్రహాన్ని మాత్రం ఉద్దేశ్యపూర్వకంగా వదలిపెట్టాడు. తనను పిలిచి అడిగినప్పుడు, "అదిగో, సురక్షితంగా ఉన్న ఆ పెద్దాయన్నే అడగండి. జరిగిందేమిటో ఆయనే మీకు చెబుతాడ"ని సమాధానమిచ్చారు.

హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ప్రత్యక్షంగా వారికేమీ చెప్పలేదు. అయితే పరోక్షంగా ఆయన ఇచ్చిన సమాధానం వారందరినీ ఆలోచనలో పడవేసింది.

64. తరువాత వారు లోలోపలే ఆలోచించుకున్నారు. దాని మీదట పరస్పరం ఇలా చెప్పుకున్నారు : 'నిజానికి మీరే దుర్మార్గులు'. 65. దరిమిలా తమ తలలు వంచుకున్నారు. 'ఇబ్రాహీమ్! ఇవి మాట్లాడలేవన్న విషయం నీకు తెలుసు కదా!' అన్నారు. 66. ఇబ్రాహీమ్ ఇలా చెప్పాడు : 'ఏమిటి, మీరు నిజదైవాన్ని వదలి మీకు లాభంగానీ, నష్టంగానీ కలిగించలేని వాటిని పూజిస్తారా? 67. ఛీత్కారం మీపైనా, అల్లాహ్‌ను కాదని మీరు పూజించే వాటిపైనా. మీరు ఆ మాత్రం గ్రహించరా?'

فَرَجَعُوْٓا اِلٰٓى اَنْفُسِهِمْ فَقَالُوْٓا اِنَّكُمْ
اَنْتُمُ الظّٰلِمُوْنَ ۝٦٤ ثُمَّ نُكِسُوْا عَلٰى
رُءُوْسِهِمْ ۚ لَقَدْ عَلِمْتَ مَا هٰٓؤُلَاۗءِ
يَنْطِقُوْنَ ۝٦٥ قَالَ اَفَتَعْبُدُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكُمْ شَيْـًٔا وَّلَا
يَضُرُّكُمْ ۝٦٦ اُفٍّ لَّكُمْ وَلِمَا تَعْبُدُوْنَ
مِنْ دُوْنِ اللّٰهِ ۭ اَفَلَا تَعْقِلُوْنَ ۝٦٧

---

ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) ఇచ్చిన సమాధానం విని వారు తక్షణం ఆయనపై మండిపడేవారే. కాని అలా జరగలేదు. ఎందుకంటే వారు విగ్రహారాధకులు అయినప్పటికీ వారిలోని అంతరాత్మ ఇంకా మేల్కొనే ఉంది. అందుకే వాళ్ళు ఆయన మాటల్లోని సత్యబలాన్ని గురించి ఆలోచించారు. లోలోపలే సిగ్గుతో కుంచించుకు

పోయారు. తప్పంతా తమదే అని వారికి తెలిసివచ్చింది. కాకపోతే జాతీయ దురభిమానానికి లొంగిపోయిన జనులు సత్యప్రకటన చేయటానికి అంత సులభంగా ముందుకు రారు. వారి విషయంలో కూడా అదే జరిగింది.

68. వారంతా ఇలా అన్నారు : 'ఇతన్ని అగ్నికి ఆహుతి చేయండి. మీరేదన్నా చేయాలనే అనుకుంటే మీ దేవుళ్ళకు సహాయకులుగా నిలబడండి.' 69. మేమిలా సెలవిచ్చాము–'ఓ అగ్నీ! ఇబ్రాహీమ్ యెడల చల్లగా, సురక్షితంగా మారిపో'. 70 వారు అతనికి అపకారం తలపెట్టారు. అయితే మేము వాళ్ళ ప్రయత్నాన్ని వమ్ము చేశాము.

قَالُوْا حَرِّقُوْهُ وَانْصُرُوْٓا اٰلِهَتَكُمْ اِنْ
كُنْتُمْ فٰعِلِيْنَ ۝ قُلْنَا يٰنَارُ كُوْنِيْ بَرْدًا
وَّسَلٰمًا عَلٰٓى اِبْرٰهِيْمَ ۝ وَاَرَادُوْا بِهٖ
كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَخْسَرِيْنَ ۝

---

అధికార మదాంధులైన వారు నిదర్శనాల మైదానంలో ఓటమిని చవిచూసినప్పుడు దానిని అంత సులభంగా జీర్ణించుకోలేరు. వారిలో ప్రతీకార భావం జాగృతమవుతుంది. దౌర్జన్యానికి దిగివస్తారు. హజ్రత్ ఇబ్రాహీం (అలై) యెడల కూడా అదే జరిగింది. హేతుబద్ధంగా ఇబ్రాహీంను ఎదుర్కోవటం సాధ్యం కాదని అర్థమవగానే వారు వేధింపులు మొదలెట్టారు. చివరకు వారు తమ అధికారబలం ఆసరాతో ఆయన్ని అగ్నిగుండానికి ఆహుతి చేయాలని నిశ్చయించుకున్నారు.

అయితే దైవప్రవక్త ఈ లోకంలో దైవ ప్రతినిధి అయి ఉంటాడు. అతని వ్యవహారం దైవ వ్యవహారం అయి ఉంటుంది. అందుకే దేవుడు తన ప్రవక్తలకు అనూహ్యంగా, అసాధారణంగా తోడ్పడతాడు. అందుకే దైవాజ్ఞపై ఆయన పాలిట అగ్ని సయితం చల్లారిపోయింది. ఈ రకమయిన సహాయం ప్రవక్తేతరులకు కూడా సంభవమే. కాకపోతే ఒక షరతు! వారు దైవప్రణాళికతో సంపూర్తిగా సమన్వయం చెందాలి. దైవధర్మ ఉన్నతికై కదలని కొండలా, చెరగని ముద్రలా నిలబడగలగాలి. మరో విధంగా చెప్పాలంటే వారు దైవప్రవక్తల మాదిరిగా మొక్కవోని సాహసాన్ని ప్రదర్శించాలి.

71. మేము అతన్నీ, లూత్‌నూ కాపాడి, లోకవాసుల పాలిట శుభప్రదం గావించిన భూభాగం వైపు వారిరువురినీ పంపాము. 72. మేమతనికి ఇస్‌హాఖ్‌ను

وَنَجَّيْنٰهُ وَلُوْطًا اِلَى الْاَرْضِ الَّتِيْ
بٰرَكْنَا فِيْهَا لِلْعٰلَمِيْنَ ۝ وَوَهَبْنَا لَهٗ

إِسْحٰقَ ۚ وَ يَعْقُوْبَ نَافِلَةً ۚ وَ كُلًّا
جَعَلْنَا صٰلِحِيْنَ ۝ وَ جَعَلْنٰهُمْ اَئِمَّةً
يَّهْدُوْنَ بِاَمْرِنَا وَاَوْحَيْنَآ اِلَيْهِمْ
فِعْلَ الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَاِيْتَآءَ
الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ۝

ప్రసాదించాము. అదనంగా యాఖూబ్ ను కూడా అనుగ్రహించాము. వారం దరినీ మేము సజ్జనులుగా చేశాము.
73. మేము వారిని పేష్వాలు (నాయ కులు)గా చేశాము. మా ఆదేశాను సారం వారు (జనులకు) మార్గదర్శకత్వం వహించేవారు. మేము వారికి సత్కా ర్యాలు చేయమని, నమాజును స్థాపించ మని, జకాత్ చెల్లించమని ఆదేశం పంపాము. వారంతా మా ఆరాధనకు కట్టుబడినవారు.

---

హజ్రత్ ఇబ్రాహీమ్(అలైహిస్సలాం) పుట్టింది ఇరాక్‌లో. కాని ఆయన జాతి జనులు, అక్కడి రాజు నమ్రూద్ ఆయనకు బద్ధవిరోధులుగా మారినప్పుడు ఆయన సత్యం కోసం తన స్వదేశాన్ని విడిచి, దైవాదేశానుసారం సిరియా, పాలస్తీనాలలోని సస్యశ్యామలమయిన ప్రదేశానికి వెళ్ళారు. ఆయన దేశ ప్రజలు ఆయనతో సహకరించ లేదు. అయితే దేవుడాయనకు వృద్ధాప్యంలో పుత్ర సంతానం ప్రసాదించాడు. రుజుమార్గంపై నడిచే మనవళ్ళను, మునిమనవళ్ళను వొసగాడు. కడకు ఆయన సంతతిలో శతాబ్దాల తరబడి దైవదౌత్య పరంపర కొనసాగింది. ఆ విధంగా ఆయన ప్రవక్తల పితామహుడుగా వినుతి కెక్కారు.

وَلُوْطًا اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّنَجَّيْنٰهُ مِنَ
الْقَرْيَةِ الَّتِيْ كَانَتْ تَّعْمَلُ الْخَبٰٓئِثَ ۚ
اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فٰسِقِيْنَ ۝
وَاَدْخَلْنٰهُ فِيْ رَحْمَتِنَا ۚ اِنَّهٗ مِنَ
الصّٰلِحِيْنَ ۝

74. లూత్‌కు మేము యుక్తిని, జ్ఞానాన్ని ప్రసాదించాము. పాడుపనులు చేసే బస్తీవాసుల నుండి అతనికి విమోచనం కల్పించాము. నిశ్చయంగా వారు పరమ నీచులు, అవిధేయజనులు.
75. మేమ తనిని మా కారుణ్యంలో చేర్చు కున్నాము. నిశ్చయంగా అతను సజ్జనుల కోవకు చెందినవాడు.

---

ఇక్కడ **హిక్మత్** అంటే యుక్తి, వాస్తవజ్ఞానం అని అర్థం. **ఇల్మ్** అంటే దివ్యవాణి అన్నమాట! దైవప్రవక్త హజ్రత్ లూత్ (అలైహిస్సలాం)కు ఇవి రెండూ ప్రాప్తించాయి. ఆ మాటకొస్తే పైగంబరులందరికీ ఈ రెండు వస్తువులు అనుగ్రహించబడేవి.

దైవదౌత్య పరిసమాప్తం తరువాత 'వహీ' (దివ్యవాణి)కి ప్రత్యామ్నాయం ఖుర్ఆన్. అయితే హిక్మత్ (యుక్తి, వాస్తవ జ్ఞానం) నుండి ప్రవక్తేతరులకు కూడా ఎంతో కొంత – వారి యోగ్యతను బట్టి – ప్రాప్తమవుతూ ఉంటుంది.

అల్లాహ్ తాను మెచ్చిన దాసులకు ప్రత్యేకంగా తోడ్పడతాడు. వారిని ప్రత్యేకంగా కనిపెట్టుకుని ఉంటాడు. వారి కార్యాలను చక్కదిద్దుతాడు. వారిని చెడు సహచర్యం నుండి రక్షిస్తాడు. చెడు వాతావరణం నుండి శుభప్రదమయిన వాతావరణం వైపు తీసుకుపోతాడు. జీవితంలోని ప్రతి మలుపులోనూ వారికి సహాయపడుతూ ఉంటాడు. వారికి యుక్తిని, వివేకాన్ని ప్రసాదిస్తాడు. ఆ తరువాత వారి జీవితమంతా దైవకారుణ్య జల్లుతో తడుస్తూ ఉంటుంది.

وَنُوحًا إِذْ نَادَىٰ مِن قَبْلُ فَاسْتَجَبْنَا لَهُ فَنَجَّيْنَاهُ وَأَهْلَهُ مِنَ الْكَرْبِ الْعَظِيمِ ۝ وَنَصَرْنَاهُ مِنَ الْقَوْمِ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۚ إِنَّهُمْ كَانُوا قَوْمَ سَوْءٍ فَأَغْرَقْنَاهُمْ أَجْمَعِينَ ۝

76. అంతకుముందు నూహ్ మమ్మల్ని మొరపెట్టుకున్నప్పుడు, మేమతని ప్రార్థనను ఆమోదించాము. మేము అతనినీ, అతని పరివార జనులను ఘోర కలి నుండి కాపాడాము. 77. మా సూచనలను అసత్యాలుగా చిత్రీకరించిన జనులకు ప్రతిగా మేమతనికి సహాయ పడ్డాము. నిశ్చయంగా వారు మహా దుష్ట జనులు. అందుకే మేము వారందరినీ ముంచివేశాము.

---

దైవప్రవక్త హజ్రత్ నూహ్(అలైహిస్సలాం) ఎంతో సుదీర్ఘకాలం పాటు తన జాతి జనులకు దైవసందేశం అందజేశారు. కాని బహుకొద్ది మంది తప్ప మిగిలిన వారంతా దిద్దుబాటుకు అంగీకరించలేదు. కడకు హజ్రత్ నూహ్ (అ) తన జాతి వారిని శపించారు. ఆ తరువాత ఎంత భయంకరమయిన జలప్రళయం వచ్చిందంటే పర్వత శిఖరాలు కూడా జనులను కాపాడలేకపోయాయి.

ఈ సంఘటన ఒక ప్రవక్త స్థాయిలో సంభవించినదే కావచ్చు. కాని సామాన్య జనులకు కూడా ఇందులో గుణపాఠం ఉంది. రాజ్యంలో విచ్ఛిన్నాన్ని సృష్టించే వారు పూర్తిగా స్వతంత్రులు కారని, సత్యం కొరకు నడుం బిగించేవాడు ఒంటరివాడు కాదని ఈ సంఘటన నిరూపిస్తోంది. సత్యంతో ఒక వ్యక్తి సంబంధం ఎంత దృఢంగా ఉంటే, అంతే అతను బలవంతుడవుతాడు. ఎందుకంటే అతనికి దేవుని అండదండలు ఉంటాయి. దేవుని అండదండలు ఉన్న వ్యక్తిని ఎవరూ ఓడించలేరు సుమా!

78. దావూదు, సులైమానులు ఒక చేను
వ్యాజ్యంపై తీర్పు ఇస్తూ ఉన్నప్పుడు
(వారికి మేము తోడ్పడ్డాము), ఆ చేనులో
కొందరి మేకలు రాత్రివేళ పడ్డాయి.
అప్పుడు వారి తీర్పును మేము చూస్తూ
ఉన్నాము. 79. మేము సులైమానుకు
విషయావగాహనను ఇచ్చాము. ఆ
మాటకొస్తే మేము వారిరువురికి కూడా
యుక్తినీ, జ్ఞానాన్ని ప్రసాదించాము.
ఇంకా మేము పర్వతాలు, పక్షులు కూడా
దావూదు స్వాధీనంలో ఉండేలా
చేశాము. అవి అతనితో కలిసి (దేవుని)
పవిత్రతను కొనియాడేవి. ఇదంతా మేమే
చేశాము. 80. ఇంకా మేమతనికి – మీ
కొరకు యుద్ధ కవచం నిర్మించే విద్యను
నేర్పాము – తద్వారా కదన రంగంలో
మిమ్మల్ని సురక్షితంగా ఉంచటానికి.
మరయితే మీరు కృతజ్ఞులయ్యారా?

وَدَاوٗدَ وَسُلَيْمٰنَ اِذْ يَحْكُمٰنِ فِي الْحَرْثِ
اِذْ نَفَشَتْ فِيْهِ غَنَمُ الْقَوْمِ ۚ وَكُنَّا
لِحُكْمِهِمْ شٰهِدِيْنَ ﴿٧٨﴾ فَفَهَّمْنٰهَا
سُلَيْمٰنَ ۚ وَكُلًّا اٰتَيْنَا حُكْمًا وَّعِلْمًا ۫
وَّسَخَّرْنَا مَعَ دَاوٗدَ الْجِبَالَ يُسَبِّحْنَ
وَالطَّيْرَ ؕ وَكُنَّا فٰعِلِيْنَ ﴿٧٩﴾ وَعَلَّمْنٰهُ
صَنْعَةَ لَبُوْسٍ لَّكُمْ لِتُحْصِنَكُمْ مِّنْۢ
بَاْسِكُمْ ۚ فَهَلْ اَنْتُمْ شٰكِرُوْنَ ﴿٨٠﴾

---

ఈ సూక్తులలో ఇద్దరు ఇస్రాయీలీ ప్రవక్తల ప్రస్తావన వచ్చింది. ఒకరు హజ్రత్ దావూద్, మరొకరు ఆయన కుమారుడైన హజ్రత్ సులైమాన్. వారికి దేవుడు మానవ వ్యవహారాలపై మంచి అవగాహనా శక్తిని ప్రసాదించాడు. హజ్రత్ దావూద్ దేవుని పవిత్రతను కొనియాడటంలో సాటిలేని మేటి. చివరకు పక్షులు, పర్వతాలు కూడా ఆయనతో కలిసి దైవస్తోత్రం చేసేవి. లోహాన్ని కరిగించి, దానిని మానవులకు ప్రయోజనకరంగా ఎలా మలచాలో దేవుడాయనకు నేర్పాడు.

దైవస్తోత్రం ఎలా చేయాలో, ఆయన్ని ఏ విధంగా ధ్యానించాలో మానవాళికి నేర్పినది దైవప్రవక్తలేనన్నది నిజం. అయితే మానవతకు కావలసిన ఇతరత్రా విద్యలు కూడా ప్రవక్తల ద్వారా అబ్బాయని ఈ సూక్తుల ద్వారా మనకు విదితమవుతోంది. ఉదాహరణకు : సామాజిక న్యాయ సూత్రం, ఖనిజ సంపదను ఉపయోగంలోకి తీసుకురావటం కూడా ప్రవక్తల ద్వారా మానవులకు తెలిసింది.

81. ఇంకా మేము సులైమాన్‌కు వేగంగా వీచే గాలులను లోబరిచాము. అవి అతని ఆదేశానుసారం మేము శుభాలు పొందుపరచిన భూభాగం వైపు పయనించేవి. ప్రతిదీ మాకు తెలుసు. 82. షైతానులలో కూడా కొందరిని మేము అతని అదుపాజ్ఞలలో ఉంచాము. అవి అతని కోసం నీట మునిగేవి. అది గాకుండా వేరితర పనులు కూడా చేసి పెట్టేవి. వాటిని మేము నియంత్రిస్తూ ఉండేవారము.

وَلِسُلَيْمٰنَ الرِّيْحَ عَاصِفَةً تَجْرِيْ
بِاَمْرِهٖۤ اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ؕ
وَكُنَّا بِكُلِّ شَيْءٍ عٰلِمِيْنَ ﴿۸۱﴾ وَمِنَ
الشَّيٰطِيْنِ مَنْ يَّغُوْصُوْنَ لَهٗ وَيَعْمَلُوْنَ
عَمَلًا دُوْنَ ذٰلِكَ ۚ وَكُنَّا لَهُمْ
حٰفِظِيْنَ ﴿۸۲﴾

---

ఇక్కడ గాలులను నియంత్రించటం అంటే భావం నౌకాయానం కావచ్చు. ప్రాచీన కాలంలో నౌకాయానం అభివృద్ధి చెందిన తరువాతే సముద్ర ప్రయాణంలో విప్లవాత్మకమయిన మార్పు వచ్చింది. వీచే పవనాల దిశను బట్టి ఈ ప్రయాణం ఉంటుంది. బహుశా ఈ నౌకాయానానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం కూడా దైవప్రవక్తల ద్వారానే మానవాళికి లభించి ఉంటుంది.

అదీగాక జిన్నులలోని ఒక వర్గాన్ని కూడా దేవుడు హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) అదుపాజ్ఞలలో ఉంచాడు. సాధారణ మనుషులు చేయజాలని పెద్దపెద్ద సంక్షేమ కార్యాలను జిన్నాతులు తమ ప్రవక్త కొరకు చేసి పెట్టేవి. నేటి ఆధునిక యంత్రయుగంలో మానవాళికి ప్రయోజనకరమయిన ఎన్నో పనులను యంత్రాలు చేసి పెడుతున్నాయి. (ఇప్పుడయితే రోబోల ద్వారా కూడా పనులు చేయించుకుంటున్నారు). యంత్రం కనుగొనక పూర్వం దేవుడు ఇలాంటి బృహత్తర కాల కోసం జిన్నులనే ప్రాణులను ప్రవక్తల నియంత్రణలో ఉంచేవాడని ఈ సూక్తుల ద్వారా మనకు అర్థం అవుతుంది.

83. అయ్యూబు తన ప్రభువును మొరపెట్టుకున్నప్పుడు (కూడా మేము అతనికి తోడ్పడ్డాము) – అతనిలా వేడుకున్నాడు : 'నాకు వ్యాధి సోకింది. నీవు కరుణించేవారందరిలోకీ అధికంగా కరుణించేవాడివి.' 84. మేము అతని ప్రార్థనను

وَاَيُّوْبَ اِذْ نَادٰى رَبَّهٗۤ اَنِّيْ مَسَّنِيَ
الضُّرُّ وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿۸۳﴾
فَاسْتَجَبْنَا لَهٗ فَكَشَفْنَا مَا بِهٖ مِنْ ضُرٍّ

وَاٰتَيْنٰهُ اَهْلَهٗ وَمِثْلَهُمْ مَّعَهُمْ رَحْمَةً مِّنْ عِنْدِنَا وَذِكْرٰى لِلْعٰبِدِيْنَ ۝٨٤

ఆమోదించాము. అతని బాధను (జబ్బును) దూరం చేశాము. మేమతనికి అతని పరివారమంతటినీ(తిరిగి) ప్రసాదించాము. దాంతోపాటు మరి అంత అధికంగా కూడా అనుగ్రహించాము. ఆరాధనా తత్పరత గలవారికి మా తరఫున కారుణ్యంగా, హితోపదేశంగా!

---

ప్రజానీకానికి ఆదర్శప్రాయం కావటానికి దేవుడు తన ప్రవక్తల ద్వారా అన్ని రకాల అత్యున్నతమైన ఉదాహరణలను నెలకొల్పుతాడు. వాటిలో ఒకటి హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) ఉదాహరణ. హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) బహుశా క్రీ..పూ. 9వ శతాబ్దికి చెందిన ఇస్రాయీలీ ప్రవక్త. బైబిల్ కథనం ప్రకారం ఆయన మొదట్లో ధనవంతులుగా ఉండేవారు. పంట పొలాలు, పశుసంపద, భవనాలు, సంతానాదులు పుష్కలంగా ఉండేవి. ప్రాచ్యులలో ఆయన్ని మించిన సంపన్నుడు ఎవడూ లేడని జనులు చెప్పుకునేవారు. అయినప్పటికీ హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) కృతజ్ఞునిగా, వినయశీలునిగా ఉండేవారు. సిరిసంపదలు కలిగి ఉండి కూడా అణకువతో జీవించదలిచేవారు అయ్యూబు (అలైహి) లాంటి దాసుణ్ణి చూసి నేర్చుకోవాలని అందరూ భావించేవారు.

కాని షైతాన్ ఈ విషయాన్ని తలక్రిందులు చేసి చూపెట్టాడు. అయ్యూబులో ఉన్న అణకువకీ, దైవదాస్యభావానికి మూలకారణం ఆయన ఆస్తీ అంతస్తులేనని, అవి గనక లేకుంటే ఆయన గారు కూడా దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవటం మానేస్తారని షైతాన్ ప్రజల మనుసుల్లో నూరిపోశాడు.

ఆ తరువాత దేవుడు అయ్యూబ్ (అలైహి) ద్వారా మరో రకమయిన ఉదాహరణ కూడా నెలకొల్పాడు. హజ్రత్ అయ్యూబ్(అ) గారి పశువులు చచ్చిపోయాయి. పంట పొలాలు నాశనమైపోయాయి. పిల్లలు చనిపోయారు. ఆయన ఆరోగ్యసంపద సయితం క్షీణించింది. బంధుమిత్రులు దూరమైపోయారు. ఒక్కగానొక్క భార్య మాత్రమే ఆయనకు తోడుగా ఉండసాగింది. అయినప్పటికీ హజ్రత్ అయ్యూబ్ (అ) దైవనిర్ణయంపై రాజీపడి, అత్యుత్తమ రీతిలో ఓర్పు వహించారు. బైబిల్ మాటల్లోనే చెప్పాలంటే–

"అయ్యూబ్ నేలపై పడి సాష్టాంగ ప్రణామం చేసినప్పుడు ఇలా అన్నాడు : నేను నా తల్లి కడుపు నుండి నగ్నంగానే వెలువడ్డాను. నగ్నంగానే తిరిగి వెళతాను.

దేవుడే ప్రసాదించాడు. దేవుడే తిరిగి లాక్కుకున్నాడు. దైవనామం శుభప్రదం– ఈ వ్యవహారాలన్నింటిలో అయ్యూబ్ తప్పుచేయటం గానీ, దేవునిపై అనుచితంగా నింద మోపటం గానీ చేయలేదు.” (యోబు – 1:22)

కష్టకాలంలో హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) చూపిన అత్యుత్తమ సహనానికి గాను పరలోకంలో ఆయన కొరకు ఉత్తమ ప్రతిఫలం వ్రాసి పెట్టబడింది. ప్రపంచంలో కూడా ఆయన స్థితి చక్కదిద్దబడింది. దేవుడు ఆయన వద్ద ఉన్న సంపదకు రెట్టింపు సంపదను తిరిగి ప్రసాదించాడు. (యోబు–12:42) హదీసులో ఉపమాన భాషలో ఇలా సెలవీయబడింది : దేవుడు అయ్యూబుగారి మంచి రోజులను మళ్లించినప్పుడు, ఆయనపై బంగారు మిడతల వర్షం కురిపించాడు.

(امطر علیہ جراداً من ذھب، تفسیر ابن کثیر، الجزء الثالث، صفحہ 189)

وَإِسْمٰعِيلَ وَإِدْرِيسَ وَذَا الْكِفْلِ ۖ
كُلٌّ مِّنَ الصّٰبِرِينَ ﴿٨٥﴾ وَأَدْخَلْنٰهُمْ فِي
رَحْمَتِنَا ۖ إِنَّهُم مِّنَ الصّٰلِحِينَ ﴿٨٦﴾

85. ఇస్మాయీల్, ఇద్రీస్, జుల్కిఫ్ల్ (లను కూడా జ్ఞాపకం చేసుకోండి). వీరంతా సహనమూర్తులే. 86. మేము వీరందరినీ మా కారుణ్యంలో చేర్చుకున్నాము. నిశ్చయంగా వారంతా సదాచార సంపన్నులు.

---

ఇస్మాయీల్ (అలైహిస్సలాం) ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) గారి కుమారులు. కొంతమంది వ్యాఖ్యాతలు హజ్రత్ ఇద్రీస్ (అ) గురించి చెబుతూ, బైబిల్‌లో హనూక్ (Enoch)గా ప్రస్తావనకు వచ్చిన వారే ఈ ఇద్రీస్ అన్నారు.

ఈ ప్రవక్తలలోని ప్రధాన సుగుణం ఓర్పు, సహనం. ఓర్పు సమస్త దైవదాస్య భావాలకు పునాది వంటిది. అంటే తనను తాను ప్రతిచర్య భావాల నుండి నిగ్రహించు కోవటమే అసలు ఓర్పు. ప్రతిచర్య భావాల నుండి తనను కాపాడుకోలేనివాడు ఈ పరీక్షా ప్రపంచంలో దేవుడు మెచ్చిన విధంగా జీవించలేడు. వాస్తవానికి దేవుని సకల కారుణ్యాల మూల సరోవరం ఓర్పు–ఈ లోకంలోనూ, రానున్న లోకంలోనూ!

وَذَا النُّونِ إِذ ذَّهَبَ مُغٰضِبًا فَظَنَّ أَن
لَّن نَّقْدِرَ عَلَيْهِ فَنَادٰى فِي الظُّلُمٰتِ أَن
لَّا إِلٰهَ إِلَّا أَنتَ سُبْحٰنَكَ ۖ إِنِّي كُنتُ

87. చేపవానికి కూడా (యూనుస్‌కు కూడా తోడ్పడ్డాము). ఆ సమయంలో అతను తన జాతి వారిపై కినుక వహించి, వెళ్ళిపోయాడు. మేము పట్టుకోబోమని అతను తలపోశాడు.

مِنَ الظّٰلِمِيْنَ ۝٨٧ فَاسْتَجَبْنَا لَهٗ ۙ
وَنَجَّيْنٰهُ مِنَ الْغَمِّ ۭ وَكَذٰلِكَ نُــْۨجِي
الْمُؤْمِنِيْنَ ۝٨٨

తరువాత అతను గాఢాంధ కారంలో నుండి ఇలా వేడుకున్నాడు : 'నీవు తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేదు. నీవు పరమ పవిత్రుడవు. ముమ్మాటికీ నేనే దోషిని.' 88. మరి మేమతని ప్రార్థనను స్వీకరించాము. ఆవేదన నుండి అతనికి విముక్తిని ప్రసాదించాము. విశ్వాసులను మేము ఇలాగే ఆదుకుంటూ ఉంటాము.

---

హజ్రత్ యూనుస్ (అలైహిస్సలాం) ఇరాక్ రాజ్యంలోని ప్రాచీన పట్టణం 'నైన్వా' వైపు ప్రవక్తగా పంపబడ్డారు. ఆ కాలంలో నైన్వా జనాభా లక్షకు పైనే ఉండేది. ఆయన ఒక నిర్ణీత కాలం వరకూ అక్కడి ప్రజలను దేవుని ఏకత్వం వైపు, పరలోకం వైపు పిలిచారు. కాని వారు ఎంతకీ ఆయన మాట వినలేదు. ప్రవక్తల విషయంలో దైవసంప్రదాయం ఏమిటంటే సందేశ ప్రక్రియ పూర్తయిన తరువాత కూడా ఏదయినా జాతివారు ప్రవక్తను తిరస్కరిస్తే, ఆ జనావాసాన్ని విడిచిపొమ్మని ప్రవక్తకు సూచన అందుతుంది. ప్రవక్త వెళ్ళిపోయాక ఆ జాతి వారిపై దైవాగ్రహం విరుచుకుపడుతుంది. ఆ సమయం వచ్చేసిందని హజ్రత్ యూనుస్ (అలైహిస్సలాం) భావించారు. దేవుని తరపు నుండి హిజ్రత్ ఆదేశం అందక ముందే ఆయన ఆ బస్తీని వదలి వెళ్ళిపోయారు.

బస్తీ విడిచి ఆయన సముద్ర తీరానికి వచ్చారు. ప్రయాణానికి సిద్ధంగా ఉన్న పడవలో కూర్చున్నారు. దారిలో పడవ మునగసాగింది. ఎవరో బానిస తన యజమాని నుండి పరారవుతున్నారని ప్రయాణీకులు భావించారు. ప్రాచీన సంప్ర దాయం ప్రకారం ఆ బానిస ఎవరో తెలుసుకుని అతన్ని సముద్రంలో పడవెయ్యాలి. చీటీలు వేస్తే హజ్రత్ యూనుస్ (అలైహిస్సలాం) పేరు వచ్చింది. అందుకే ఆయన తనను తానుగా సముద్రంలో దూకారు. సరిగ్గా అదే సమయంలో ఆయన్ని ఒక పెద్ద చేప మ్రింగేసింది. దైవాజ్ఞ అయ్యే వరకు ఆ చేప ఆయన్ని తన కడుపులోనే ఉంచింది. దైవాజ్ఞ అయిన మీదట ఆయన్ని సముద్ర తీరాన పడవేసింది. స్వస్థత చేకూరిన మీదట ఆయన మళ్లీ తన జాతి వారి వద్దకు వెళ్ళారు.

ఒక ప్రవక్త తన సందేశ కార్యం పూర్తికాక ముందే రంగం నుండి నిష్క్రమించి నందుకు ఇంతటి తీవ్రమయిన పరిస్థితి ఎదురవుతే, సందేశ కార్యాన్ని పూర్తిగా విస్మరించిన ప్రవక్త అనుయాయుల మాటేమిటి? ఆలోచించండి!

وَزَكَرِيَّآ إِذْ نَادَىٰ رَبَّهُۥ رَبِّ لَا
تَذَرْنِى فَرْدًا وَأَنتَ خَيْرُ
ٱلْوَٰرِثِينَ ﴿٨٩﴾ فَٱسْتَجَبْنَا لَهُۥ وَوَهَبْنَا
لَهُۥ يَحْيَىٰ وَأَصْلَحْنَا لَهُۥ زَوْجَهُۥٓ ۚ إِنَّهُمْ
كَانُوا۟ يُسَٰرِعُونَ فِى ٱلْخَيْرَٰتِ
وَيَدْعُونَنَا رَغَبًا وَرَهَبًا ۖ وَكَانُوا۟ لَنَا
خَٰشِعِينَ ﴿٩٠﴾

89. జకరియ్యాకు కూడా (తోడ్పడ్డాము). 'నా ప్రభూ! నన్ను ఒంటరివానిగా వదలకు. నీవే అసలు అత్యుత్తమ వారసుడవు' అని అతను తన ప్రభువును వేడుకున్నప్పుడు, 90. మేము అతని వేడుకోలును అంగీకరించి, అతనికి యహ్యాను ప్రసాదించాము. అతని కొరకు అతని భార్యను బాగుచేశాము. వారు సత్కార్యాలలో దూసుకుపోయేవారు. ఆశతోనూ, భీతితోనూ మమ్మల్ని ప్రార్థించేవారు. మా సమక్షంలో తమ అణకువను అభి వ్యక్తం చేసేవారు.

దైవప్రవక్తలు ప్రత్యేకంగా కటాక్షించబడినవారు. వారిలోని అతి పెద్ద సుగుణం ఏమిటంటే, వారేం చేసినా తమ స్వప్రయోజనం కొరకు కాకుండా లోక కళ్యాణం కొరకు చేస్తారు. వారి కృషి పరలోక చింతనతో కూడుకుని ఉంటుంది. దైవప్రీతే వారి అసలు సిసలు లక్ష్యమై ఉంటుంది. వారు కేవలం ఆయనకే భయపడతారు. ఆయన్నే మొరపెట్టుకుంటారు. ఎట్టి పరిస్థితిలోనూ అణకువను, వినమ్రతను కలిగి ఉంటారు.

ఈ సుగుణాలు జకరియ్యా, తదితర ప్రవక్తల్లో మెండుగా ఉండేవి. అందుకే దేవుడు వారిని తన ప్రత్యేక దయానుగ్రహాలతో సత్కరించాడు. సాధారణ విశ్వాసులు సయితం ఈ సుగుణాలను ఎంతగా పుణికిపుచ్చుకుంటారో అంతే దైవసహాయానికి, కటాక్షానికి నోచుకుంటారు.

وَٱلَّتِىٓ أَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيهَا
مِن رُّوحِنَا وَجَعَلْنَٰهَا وَٱبْنَهَآ ءَايَةً
لِّلْعَٰلَمِينَ ﴿٩١﴾

91. తన శీలాన్ని కాపాడుకున్న ఆ మాననీ మణి(కి కూడా మేము ఆదరువుగా నిలిచాము), మేము ఆమెలోకి మా ఆత్మను ఊదాము. ఇంకా ఆమెను, ఆమె పుత్రరత్నాన్ని ప్రపంచవాసుల కొరకు ఒక సూచనగా చేశాము.

హజ్రత్ మర్యమ్‌లోని విశిష్ఠ గుణం ఏమిటంటే, ఆమె ఇంద్రియ నిగ్రహంలో అందెవేసిన చేయిగా ఉండేవారు. తత్ఫలితంగా ఆమె ప్రత్యక్షంగా దేవుని మహిమతో ఒక ప్రవక్తకు మాతృశ్రీ గా చేయబడ్డారు.

ప్రతి స్త్రీ పురుషుడు తన శీలసంపదను పరిరక్షించుకుంటూ ఉండాలని దేవుడు అభిలషిస్తున్నాడు. ఈ పరీక్షలో ఎవరు ఎంత నికార్సుగా నెగ్గుకు వస్తారో అంతగానే వారు దేవుని ప్రత్యేక వరప్రసాదాలకు అర్హత సంపాదిస్తారు.

92. యదార్థానికి మీ ఈ సముదాయం ఒకే సముదాయం. నేనే మీ ప్రభువును. కనుక మీరు నన్నే ఆరాధించండి. 93. వారు తమ ధర్మాన్ని తమలోనే ముక్కలు ముక్కలుగా చేసుకున్నారు. అందరూ మా వద్దకు రావలసినవారే. 94. కనుక సదాచరణ చేసిన వ్యక్తి, అతను గనక విశ్వాసి (మోమిన్) అయివుంటే, అతని కృషికి విలువ ఇవ్వకపోవటం అంటూ ఉండదు. మేము దానిని వ్రాసిపెడుతున్నాము.

إِنَّ هَٰذِهِۦٓ أُمَّتُكُمْ أُمَّةً وَٰحِدَةً وَأَنَا۠
رَبُّكُمْ فَٱعْبُدُونِ ٩٢ وَتَقَطَّعُوٓا۟
أَمْرَهُم بَيْنَهُمْ ۖ كُلٌّ إِلَيْنَا رَٰجِعُونَ ٩٣
فَمَن يَعْمَلْ مِنَ ٱلصَّٰلِحَٰتِ وَهُوَ مُؤْمِنٌ
فَلَا كُفْرَانَ لِسَعْيِهِۦ وَإِنَّا لَهُۥ
كَٰتِبُونَ ٩٤

---

దేవుడు ప్రవక్తలందరికీ ఒకే ధర్మం ఇచ్చి పంపాడు. ఒకే దైవాన్ని తమ దైవంగా చేసుకోమని, ఆయన్నే ఆరాధించమని వారికి సూచించటం జరిగింది. జనులు గనక ఒకే ధర్మంపై స్థిరంగా ఉన్నట్లయితే వారంతా ఒకే సముదాయంగా ఉండేవారు. కాని ప్రజలు తమ తరఫున సరికొత్త వాదనలకు తెరలేపి, ఒకే ధర్మం యొక్క అనేక ఎడిషన్లు తయారు చేసుకున్నారు. ఒకరు ఒక దానిని ఆశ్రయిస్తే, మరొకరు మరో దానిని ఆసరాగా చేసుకున్నారు. ఈ విధంగా ఒకే జీవన ధర్మం అనేక ధర్మాలుగా ముక్కచెక్కలైపోయింది.

దైవసన్నిధిలో పనికి వచ్చేది విశ్వాసం (ఈమాన్) మరియు సదాచరణే (అమలె సాలెహ్). అంటే దైవానికి సంబంధించిన నిజ జ్ఞానం ఉండాలి. నిష్కల్మషమైన మనసుతో దైవానికి విధేయత చూపాలి, ఆయన ఆజ్ఞలను శిరసావహించాలి. ఇవి మినహా మిగిలిన వాటికి దైవసన్నిధిలో ఎలాంటి విలువ ఉండదు.

95. ఏ బస్తీవారినయినా మేము తుద ముట్టించాలని నిర్థారించామంటే, ఇక వారు రుజువర్తనులవ్వటమనేది అసంభవం. 96. చివరకు యాజూజ్ మాజూజ్‌లు విడుదల చేయబడినపుడు,

وَحَرَٰمٌ عَلَىٰ قَرْيَةٍ أَهْلَكْنَٰهَآ أَنَّهُمْ لَا
يَرْجِعُونَ ٩٥ حَتَّىٰٓ إِذَا فُتِحَتْ
يَأْجُوجُ وَمَأْجُوجُ وَهُم مِّن كُلِّ حَدَبٍ

يَنْسِلُوْنَ ﴿٩٦﴾ وَاقْتَرَبَ الْوَعْدُ الْحَقُّ
فَإِذَا هِيَ شَاخِصَةٌ أَبْصَارُ الَّذِيْنَ
كَفَرُوْا ۖ يٰوَيْلَنَا قَدْ كُنَّا فِيْ غَفْلَةٍ مِّنْ
هٰذَا بَلْ كُنَّا ظٰلِمِيْنَ ﴿٩٧﴾

వారు ప్రతి ఎత్తయిన ప్రదేశం నుండి బయల్పడతారు. 97. సత్య వాగ్దానం సమీపించినపుడు, అకస్మాత్తుగా తిరస్కారుల కనుగుడ్లు తేలిపోతూ ఉంటాయి. (వారిలా అంటారు): 'అయ్యో! మా దౌర్భాగ్యం. మేము దీని గురించి పరధ్యానంలో పడి ఉన్నాం. పైగా మేమే దుర్వర్తనులము.'

---

ఏ జనావాసమయినా దుర్మార్గంలో బాగా ముదిరిపోయి, విశ్వాసాన్ని స్వీక రించే సామర్థ్యం వారిలో పూర్తిగా సన్నగిల్లినప్పుడే ఈమాన్ (విశ్వాసం) వారి కొరకు హరామ్ గావించబడుతుంది. సత్యం స్పష్టమయిన నిదర్శనాలతో ముందుకు వచ్చినప్పుడు మనిషి తనలోని నైజాన్ని బట్టి దానిని అవశ్యంగా తెలుసుకుంటాడు. తెలుసుకున్న తరువాత ఆ సత్యాన్ని అంగీకరించినవారు తమ నైజాన్ని ఖాతరు చేసిన వారవుతారు. ఇతరత్రా వస్తువులకు ప్రాధాన్యత ఇచ్చిన కారణంగా సత్యాన్ని అంగీకరించనివారు తమ నైజంపై ముసుగు వేస్తున్నరన్నమాట! మానవ నైజం వాంఛించే దానిని అణచి పెట్టినప్పుడే మనిషి నిర్భయంగా సత్యాన్ని త్రోసిపుచ్చుతాడు.

إِنَّكُمْ وَمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
حَصَبُ جَهَنَّمَ ۖ أَنْتُمْ لَهَا وٰرِدُوْنَ ﴿٩٨﴾
لَوْ كَانَ هٰؤُلَاءِ اٰلِهَةً مَّا وَرَدُوْهَا ۖ
وَكُلٌّ فِيْهَا خٰلِدُوْنَ ﴿٩٩﴾ لَهُمْ فِيْهَا زَفِيْرٌ
وَّهُمْ فِيْهَا لَا يَسْمَعُوْنَ ﴿١٠٠﴾ إِنَّ الَّذِيْنَ
سَبَقَتْ لَهُمْ مِّنَّا الْحُسْنٰىٓ ۙ أُولٰٓئِكَ عَنْهَا
مُبْعَدُوْنَ ﴿١٠١﴾ لَا يَسْمَعُوْنَ
حَسِيْسَهَا ۚ وَهُمْ فِيْ مَا اشْتَهَتْ

98. నిశ్చయంగా మీరూ, దైవాన్ని కాదని మీరు పూజించేవారు – అందరూ నరకానికి ఇంధనమే. మీరంతా అందులోకి పోవలసిన వారే. 99. వారు నిజంగానే దైవాలై ఉంటే వారు దానికి ఆహుతి అయ్యేవారే కాదు. ఇక వారందరూ అందులో శాశ్వతంగా పడి ఉండాల్సిందే. 100. వారందులో అరుస్తూ ఉంటారు. అందులో వారికి ఏమీ వినిపించదు. 101. ఇక ఎవరికయితే మేలు జరగాలని మా తరఫున ముందుగానే నిర్ణయమై పోయిందో, వారు దీనికి దూరంగా ఉంచబడతారు. 102. వారు దీని (నరకం) చిరు సవ్వడి కూడా వినరు.

أَنفُسُهُمْ خَٰلِدُونَ ﴿١٠٢﴾ لَا يَحْزُنُهُمُ
الْفَزَعُ الْأَكْبَرُ وَتَتَلَقَّىٰهُمُ الْمَلَٰٓئِكَةُ
هَٰذَا يَوْمُكُمُ الَّذِي كُنتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾

వారు తమ మనసు మెచ్చిన వస్తువుల మధ్య కలకాలం ఉంటారు. 103. కలవరం సృష్టించే ఘడియ కూడా వారిని ఆవేదనకు లోను చేయదు. దైవదూతలు వారిని స్వాగతిస్తూ, 'ఇదే మీకు వాగ్దానం చేయబడిన ఆ రోజు' అంటారు.

---

ప్రాచీన అరేబియాలో అబ్దుల్లాహ్ బిన్ జర్‌బారీ అనే ఒక సుప్రసిద్ధ కవి ఉండేవాడు. ఈ ఆయత్ అవతరించినప్పుడు అతను జనులను రెచ్చగొట్టాడు. అతనిలా అన్నాడు : మీరు వెళ్ళి ముహమ్మద్ (స)ని అడగండి. దేవుడు తప్ప మిగిలిన ఆరాధ్య దైవాలంతా, తమను పూజించే వారితో సహా అందరూ నరకాగ్నికి ఆహుతి అవుతారని అంటున్నారు కదా! మరైతే మేము దైవదూతలను పూజిస్తున్నాము. యూదులేమో ఉజైర్ ప్రవక్తను పూజిస్తున్నారు. క్రైస్తవులు ఏసుక్రీస్తు ప్రవక్తను పూజిస్తున్నారు. ఈ పాయింటును తెలుసుకుని మక్కాలోని ముష్రిక్కులంతా అమితంగా సంతోషించారు. వారు ముహమ్మద్(స) వద్దకు వెళ్ళి ఆ విషయమే అడిగారు. దానికి ఆయన (సఅసం) ఇలా బదులిచ్చారు: పూజలందుకునేవాడు ఎవడయినా సరే, నిజ దైవాన్ని కాకుండా తాను పూజించబడుతూ ఉండాలని కోరుకుంటున్నట్లయితే అతను కూడా తన పూజారులతోనే ఉంటాడు. (کل من احب ان یعبد من دون الله فھو من عبده)

ఈ సమాధానం విని అబ్దుల్లాహ్ బిన్ జర్‌బారీ మారు మాట్లాడలేదు. పైగా అతను ఇస్లాం స్వీకరించాడు (తఫ్సీర్ ఇబ్నె కసీర్, మూడవ భాగం–పేజీ నెం. 199)

రాళ్ళు రప్పలు లేదా తాము దేవునిగా వర్ధిల్లాలన్న కోరిక కలిగి ఉన్నవారిని ఉద్దేశించి ఈ ఆయతు అవతరించిందని విదితమవుతోంది. పూజించేవారు, పూజలందుకునేవారు కూడా కట్ట కట్టి నరకాగ్నికి ఆహుతి చేయబడతారనటంలోని ప్రధాన ఉద్దేశం అందరికీ గుణపాఠం కావాలన్నదే.

ప్రళయదినం ఎంతో భయంకరమైనది. అయితే ప్రళయదినం రాకముందే ఆ దినానికి భయపడుతూ, సదాచరణ చేసేవారు మాత్రం ఆ దినాన భయాందోళనల నుండి సురక్షితంగా ఉంటారు. వారు సుఖవిలాసాలతో కూడుకున్న స్వర్గంలో హాయిగా ఉంటారు.

104. ఆ రోజు మేము పత్రాల గొట్టంలో పుటలు చుట్టినట్లుగా ఆకాశాన్ని చుట్టిపెడ తాము. తొలుత మేము సృష్టిని మొదలు పెట్టినట్లే దానిని పునరావృతం చేస్తాము. ఈ వాగ్దానాన్ని నెరవేర్చవలసిన బాధ్యత మాపైన ఉంది. దానిని మేము ఎట్టి పరిస్థితిలోనూ చేసితీర్తాము. 105. జబూర్‌లో మేము హితబోధ అనంతరం వ్రాసి పెట్టాము–సజ్జనులయిన మా దాసులే భూమికి వారసులవుతారని. 106. దైవదాస్య భావం తొణికిసలాడే జనులకు ఇందులో గొప్ప సమాచారం ఉంది.

يَوْمَ نَطْوِي السَّمَآءَ كَطَيِّ السِّجِلِّ
لِلْكُتُبِ ۚ كَمَا بَدَأْنَآ أَوَّلَ خَلْقٍ
نُّعِيدُهُۥ ۚ وَعْدًا عَلَيْنَا ۚ إِنَّا كُنَّا
فَٰعِلِينَ ﴿١٠٤﴾ وَلَقَدْ كَتَبْنَا فِي الزَّبُورِ مِنۢ
بَعْدِ الذِّكْرِ أَنَّ الْأَرْضَ يَرِثُهَا
عِبَادِيَ الصَّٰلِحُونَ ﴿١٠٥﴾ إِنَّ فِي هَٰذَا
لَبَلَٰغًا لِّقَوْمٍ عَٰبِدِينَ ﴿١٠٦﴾

---

పరీక్షాలయంగా చేసేందుకే ఈ జగతిని విస్తృతపరచటం జరిగింది. దీనిని పరిణామ స్థలంగా మార్చదలచినప్పుడు దేవుడు ఈ జగతిని చుట్టివేస్తాడు. బహుశా ఇదే పదార్థంతో మరో ప్రపంచం చేస్తాడు. ఒక ప్రపంచం ఉనికిలోనికి వచ్చిందంటే, అది మరో ప్రపంచం ఉనికిలోకి రావటానికి ప్రబల నిదర్శనంగా ఉన్నట్లే.

ప్రస్తుత ప్రపంచంలో చాలాచోట్ల దుర్మార్గులే అత్యున్నత పదవులను అలంకరిస్తారు. కాని ఇదంతా పరీక్షా వ్యవధి వరకే. అయితే పరీక్షా వ్యవధి ముగిసి, దేవుని శాశ్వత ప్రపంచం నెలకొన్నప్పుడు ఇహలోకంలో సర్వకాల సర్వావస్థల్లో సత్యవంతులైన దైవదాసులుగా నిరూపించుకున్న వారే దైవానుగ్రహాలకు నోచుకుంటారు. ఈ విషయం జబూర్ గ్రంథంలో కూడా క్షుణ్ణంగా వివరించబడింది. మచ్చుకు అందలి కొన్ని వాక్యాలు ఇవి :

"చెడు చేసే వారిని చూసి వ్యసన పడకుము. దుష్కార్యములు చేయు వారిని చూసి మత్సరపడకుము. వారు గడ్డివలెనే త్వరగా ఎండిపోవుదురు....."

(కీర్తనలు – 37: 1–2)

107. (ప్రవక్తా!) మేము నిన్ను లోక వాసుల కోసం కారుణ్యంగా చేసి పంపాము. 108. వారితో ఇలా అను :

وَمَآ أَرْسَلْنَٰكَ إِلَّا رَحْمَةً
لِّلْعَٰلَمِينَ ﴿١٠٧﴾ قُلْ إِنَّمَا يُوحَىٰٓ إِلَيَّ أَنَّمَآ

‘నా వద్దకు వచ్చే సందేశం (వహీ) ఏమి
టంటే; మీ ఆరాధ్యదైవం ఒకే దైవం.
ఇకనయినా మీరు విధేయులవుతారా?’
109. ఒకవేళ వారు విముఖత చూపితే
ఇలా చెప్పేయ్: ‘నేనయితే మిమ్మల్ని
చాలా స్పష్టంగా సావధానపరిచాను.
ఇక మీతో వాగ్దానం చేయబడుతున్న
విషయం సమీపంలోనే ఉందో లేక
దూరాన ఉందో నేనెరుగను. 110. నిశ్చ
యంగా ఆయన బహిర్గతమయిన
మాటనూ ఎరుగు, మీరు గోప్యంగా
ఉంచే మాటనూ ఎరుగు. 111. బహుశా
అది మీ పాలిట పరీక్ష కావచ్చు, లబ్ది
పొందేందుకు ఇవ్వబడిన వ్యవధీ
కావచ్చు–నాకైతే తెలియదు.’ 112.
(ఆఖరికి ప్రవక్త) ఇలా విన్నవించు
కున్నాడు: ‘ఓ నా ప్రభూ! సత్య (ధర్మ)
బద్ధంగా తీర్పు చెయ్యి. మా ప్రభువు
కరుణామయుడు. మీరు కల్పించే మాట
లకు ప్రతిగా మేము ఆయన సహా
యాన్నే అర్థిస్తున్నాము.’

إِلٰهُكُمْ إِلٰهٌ وَّاحِدٌ ۚ فَهَلْ أَنْتُمْ
مُّسْلِمُوْنَ ﴿١٠٨﴾ فَإِنْ تَوَلَّوْا فَقُلْ اٰذَنْتُكُمْ
عَلٰى سَوَآءٍ ۚ وَإِنْ أَدْرِيْٓ أَقَرِيْبٌ أَمْ
بَعِيْدٌ مَّا تُوْعَدُوْنَ ﴿١٠٩﴾ إِنَّهٗ يَعْلَمُ
الْجَهْرَ مِنَ الْقَوْلِ وَيَعْلَمُ مَا
تَكْتُمُوْنَ ﴿١١٠﴾ وَإِنْ أَدْرِيْ لَعَلَّهٗ فِتْنَةٌ
لَّكُمْ وَمَتَاعٌ إِلٰى حِيْنٍ ﴿١١١﴾ قُلْ رَّبِّ
احْكُمْ بِالْحَقِّ ۗ وَرَبُّنَا الرَّحْمٰنُ
الْمُسْتَعَانُ عَلٰى مَا تَصِفُوْنَ ﴿١١٢﴾

---

దేవుని తరఫున నియుక్తులయిన ప్రవక్తలంతా ఒకే ధ్యేయంతో వచ్చారు. వారి ద్వారా మానవులంతా వాస్తవ జ్ఞానం పొంది, తద్వారా శాశ్వతమయిన స్వర్గంలో ప్రవేశార్హత పొందాలని విశ్వప్రభువు ఆశించాడు. కాని మానవుడు ప్రతిసారీ ప్రవక్తలను త్రోసిపుచ్చాడు.

ఈ విధంగా దైవప్రవక్తలంతా మానవత పాలిట నిలువెల్లా కారుణ్యమే. అయితే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) వారి విశిష్ఠత ఏమిటంటే, ఆయన్ని (స) అల్లాహ్ తన దాసుల కొరకు ఓ ప్రత్యేక కానుకగా చేశాడు. అల్లాహ్ ఆయన (స) ద్వారా మార్గదర్శకత్వపు ద్వారాన్ని శాశ్వత ప్రాతిపదికపై తెరచాడు. లోగడ ఆ ద్వారం మూసుకుంటూ, తెరచుకుంటూ ఉండేది. అంతిమ దైవప్రవక్త

(స) వెంట ఒక బలోపేతమయిన సమూహం ఉండాలని, అది క్రమశిక్షణలో రాటుదేలాలని, ఆ సమూహం ఇహలోకంలో ఓ నైతిక విప్లవం తెచ్చి చరిత్ర గతిని మార్చాలని దేవుడు నిశ్చయించుకున్నాడు. దైవకారుణ్యపు ఈ ప్రణాళిక ఆయన (సఅసం) ద్వారా, ఆయన ప్రియ సహచరుల ద్వారా సంపూర్ణంగా అమలుపరచ బడింది.

## 22. అల్ హజ్జ్
## (హజ్ యాత్ర)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఓ మానవులారా! మీ ప్రభువుకు భయపడండి. నిశ్చయంగా ప్రళయ ప్రకంపనం మహా భయంకరమైనది. 2. ఆ రోజు మీరు చూస్తారు – పాలిచ్చే ప్రతి తల్లీ పాలు త్రాగే తన పసిబిడ్డను మరచి పోతుంది. గర్భవతి తన గర్భాన్ని పడ వేస్తుంది. ప్రజలు నీకు మైకంలో ఉన్నట్లు కనిపిస్తారు. నిజానికి వారు మైకంలో ఉండరు. కాని దైవ శిక్షే అంత తీవ్రంగా ఉంటుంది. 3. జనులలోని ఒకడు విషయ పరిజ్ఞానం లేకున్నప్పటికీ దేవుని విష యంలో వాదులాడతాడు. వాడు తల బిరుసు అయిన ప్రతి షైతానును అనుస రిస్తాడు. 4. వాడి గురించి ఏమని వ్రాసి పెట్టబడిందంటే; వాణ్ణి ఎవడు సావాసిగా చేసుకున్నా, వాడతనిని మార్గవిహీనుణ్ణి చేసేస్తాడు. అతనికి నరక యాతన వైపు దారి చూపుతాడు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوۡا رَبَّكُمۡ ۚ اِنَّ زَلۡزَلَةَ
السَّاعَةِ شَىۡءٌ عَظِيۡمٌ ﴿۱﴾ يَوۡمَ تَرَوۡنَهَا
تَذۡهَلُ كُلُّ مُرۡضِعَةٍ عَمَّاۤ اَرۡضَعَتۡ وَ
تَضَعُ كُلُّ ذَاتِ حَمۡلٍ حَمۡلَهَا وَتَرَى
النَّاسَ سُكٰرٰى وَمَا هُمۡ بِسُكٰرٰى وَلٰـكِنَّ
عَذَابَ اللّٰهِ شَدِيۡدٌ ﴿۲﴾ وَمِنَ النَّاسِ
مَنۡ يُّجَادِلُ فِى اللّٰهِ بِغَيۡرِ عِلۡمٍ وَّيَتَّبِعُ
كُلَّ شَيۡطٰنٍ مَّرِيۡدٍ ۙ ﴿۳﴾ كُتِبَ عَلَيۡهِ اَنَّهٗ
مَنۡ تَوَلَّاهُ فَاَنَّهٗ يُضِلُّهٗ وَيَهۡدِيۡهِ اِلٰى
عَذَابِ السَّعِيۡرِ ﴿۴﴾

---

"పాలిచ్చే తల్లి పాలు త్రాగే పసిబిడ్డను మరచిపోతుంది. గర్భవతి తన గర్భాన్ని పడవేస్తుంది" ప్రళయదినపు భయంకర స్థితిని వివరించటానికి ఇవ్వబడిన

ఒక ఉదాహరణ యిది. అంటే ఆనాటి పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉంటుందంటే తల్లి ఒడిలో బిడ్డ పాలుత్రాగుతున్నప్పటికీ, ఆ తల్లి తన బిడ్డను మరచిపోతుంది. ఒక వేళ ఏ స్త్రీ అయినా గర్భవతిగా ఉంటే, ఆనాటి గుండె దడతో ఆమెకు గర్భస్రావం జరిగిపోతుంది.

మన ఈ ప్రపంచంలో తరచూ వచ్చే భూకంపాలు ప్రళయ సంఘటనకు తేలికపాటి నమూనాలు. ఈనాడు ప్రళయ దినాన్ని లక్ష్యపెట్టని మానవుడు, అది సంభవించిన నాడు అన్నింటినీ మరచిపోతాడు. ఆఖరికి తనకు ప్రియాతి ప్రియ మయిన వస్తువు కూడా అతనికి జ్ఞప్తికి రాదు.

ప్రవక్త ఏది చెప్పినా 'జ్ఞానం' ఆధారంగానే చెబుతాడు. అతని మాట సహేతు కంగా ఉంటుంది. కాని తమ పరిధికి అవతల ఉన్న విషయంలోని సత్యాన్ని అంగీ కరించటానికి సిద్ధంగా లేనివారు ప్రవక్త మాటల్లో కూడా వంకలు వెతుకుతారు. అసత్య ఆరోపణలు చేస్తారు. ఈ రకమయిన వైఖరి దైవానికి ప్రతిగా తిరుగుబాటే. అలా చేసి వారు తమలో దైవభీతి బొత్తిగా లేదని నిరూపించుకుంటున్నారు. భయము భీతి లేనివాడు సత్యానికి నోచుకోడు. అతను అలవోకగా షైతాన్ వలలో చిక్కు కుంటాడు. అలాంటి వ్యక్తిని మేల్కొల్పేది ప్రళయ గర్జన మాత్రమే. అయితే ప్రళయ దినం నాటి భూకంపం అలాంటి మనిషిని నరక ద్వారం వైపునకే గొనిపోతుంది గాని అది సన్మార్గం చూపటానికి రాదు.

5. మానవులారా! తిరిగి బ్రతికించబడే విషయంలో మీకు ఏదన్నా సంశయం ఉంటే, (ఒక విషయం తెలుసుకోండి!) మేము మిమ్మల్ని మట్టితో పుట్టించాము. తరువాత వీర్య బిందువుతో, ఆ తరువాత ఘనీభవించిన రక్తంతో, అటుపిమ్మట మాంసపు ముద్దతో – రూపుదిద్దు కున్నదీ, రూపరహితమైనదీను – మీకు స్పష్టంగా తెలియపరుద్దామని. మరి మేము కోరిన దానిని, ఒక నిర్ధారిత గడువు వరకు మాతృగర్భాలలో ఆపి ఉంచుతున్నాము. దరిమిలా మేము మిమ్మల్ని శిశువు రూపంలో బయటికి

يَا أَيُّهَا النَّاسُ إِن كُنتُمْ فِي رَيْبٍ مِّنَ
الْبَعْثِ فَإِنَّا خَلَقْنَاكُم مِّن تُرَابٍ ثُمَّ مِن
نُّطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ ثُمَّ مِن مُّضْغَةٍ
مُّخَلَّقَةٍ وَغَيْرِ مُخَلَّقَةٍ لِّنُبَيِّنَ لَكُمْ
وَنُقِرُّ فِي الْأَرْحَامِ مَا نَشَاءُ إِلَىٰ أَجَلٍ
مُّسَمًّى ثُمَّ نُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوا
أَشُدَّكُمْ وَمِنكُم مَّن يُتَوَفَّىٰ وَمِنكُم
مَّن يُرَدُّ إِلَىٰ أَرْذَلِ الْعُمُرِ لِكَيْلَا يَعْلَمَ

مِنْۢ بَعْدِ عِلْمٍ شَيْـًٔا ۭ وَتَرَى الْاَرْضَ
هَامِدَةً فَاِذَآ اَنْزَلْنَا عَلَيْهَا الْمَاۗءَ
اهْتَزَّتْ وَرَبَتْ وَاَنْۢبَتَتْ مِنْ كُلِّ
زَوْجٍۢ بَهِيْجٍ ۝ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ
الْحَقُّ وَاَنَّهٗ يُحْيِ الْمَوْتٰى وَاَنَّهٗ عَلٰي كُلِّ
شَيْءٍ قَدِيْرٌ ۝ وَّاَنَّ السَّاعَةَ اٰتِيَةٌ لَّا
رَيْبَ فِيْهَا ۙ وَاَنَّ اللّٰهَ يَبْعَثُ مَنْ فِي
الْقُبُوْرِ ۝

తెస్తున్నాము – మరి మీరు పూర్తి యౌవనానికి చేరుకోవాలని. మీలోని ఒకరు (వృద్ధాప్యానికి) ముందే మరణిస్తారు. మరొకరు మరీ వృద్ధాప్యానికి చేర్చబడతారు – తెలిసిన మీదట కూడా ఏమీ తెలియని వారవుతారు. భూమి ఎండిపోయి ఉండటం నీవు చూస్తావు. తరువాత మేము దానిపై నీరు కురిపించగానే అది పులకిస్తుంది. ఉబికి వస్తుంది. రకరకాల ఆహ్లాదకరమయిన మొక్కలను మొలకెత్తిస్తుంది. 6. ఇలా ఎందుకు జరుగుతుందంటే దేవుడే సత్యం గనక! ఆయన ప్రాణం లేని వాటిలో ప్రాణం పోస్తాడు గనక!! ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు. 7. ఇంకా ఏమిటంటే, ప్రళయం వస్తుంది. అందులో సందేహానికి తావేలేదు. దేవుడు గోరీలలో ఉన్నవారిని లేపుతాడు.

---

పరలోక జీవితానికి సంబంధించి మనిషికి అనుమానం కలగటానికి ప్రధాన కారణం; చనిపోయిన మనిషి మళ్లీ బ్రతికి నిలబడటం అతని బుద్ధికి అందని విషయంగా ఉండటమే. నిర్జీవంగా ఉన్న జగతి మళ్లీ ఎలా ప్రాణం పోసుకుంటుందో అతనికి అంతుబట్టదు.

ఈ సందేహానికి సమాధానం స్వయంగా మన ఈ ప్రపంచ స్వరూపంలోనే ఉంది. ప్రస్తుత ప్రపంచ వాస్తవికత ఏమిటి? ఒక స్థితి నుండి మరో స్థితికి రూపాంతరం చెందటమేగా! మనం ఏ వస్తువును సజీవమైందని అంటున్నామో అది వాస్తవానికి సజీవం కాదు, అదొక పరివర్తనం మాత్రమే. మానవ శరీర విశ్లేషణ ద్వారా ద్యోతకమయ్యే దేమిటంటే, ఇనుము, కార్బన్, కాల్షియం, లవణాలు, నీరు, వాయువులు ఇత్యాది సమాహారమే మానవ శరీరం. మానవ ఉనికికి దోహదపడే ఈ మిశ్రమాలన్నీ నిర్జీవమైనవే. అయితే జీవంలేని ఈ పదార్థాలే పరివర్తనం చెంది సజీవ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. నడిచే ఒక మనిషి మనకు కనిపిస్తాడు. నిర్జీవ స్థితి

నుండి సజీవ స్థితికి పరివర్తనం చెందిన మానవుడు, మరోసారి చచ్చి బ్రతికితే అందులో ఆశ్చర్య పడాల్సినదేముంది?

అలాగే భూమిలోని పచ్చదనాన్ని చూడండి! మట్టి తదితర వస్తువుల నుండి ఆహారం సేకరించి అది పచ్చదనాన్ని సంతరించుకుంటుంది. పచ్చదనానికి ముందు ఆ నేల కటిక నేల మాదిరిగానే ఉండేది. పరివర్తనానికి సంబంధించిన ఈ సంఘటన అనుదినం మన కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. మరి ఈ సంఘటనే పునరావృతం కావటంలో వింతేముంది?

యదార్థానికి మొదటిసారి ఉనికిలోకి వచ్చిన ఈ ప్రపంచమే మరో ప్రపంచ ప్రభవనానికి ప్రబల తార్కాణంగా ఉంది. ఒక ప్రపంచం గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్న మీదట, మరో ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం బౌద్ధికంగానూ, హేతుబద్ధంగానూ కష్టమేమీ కాదు.

8. జ్ఞానంతో, మార్గదర్శకత్వంతో, జ్యోతిర్మయమైన గ్రంథంతో నిమిత్తం లేకుండానే దేవుని విషయంలో వితండ వాదనకు దిగేవాడు కూడా ప్రజా బాహుళ్యంలో ఉన్నాడు. 9. గర్వంతో ప్రక్కకు తిరుగుతూ ... దైవమార్గం నుండి (జనులను) తప్పించాలనుకుంటాడు. వాడికి ప్రపంచంలోనూ పరాభవం తప్పదు. పరలోకం లోనయితే మేమతనికి దహించే అగ్ని యాతనను రుచి చూపిస్తాము. 10. ఇది నీ చేతులు చేసి పంపుకున్న దాని ఫలితం. దేవుడు మాత్రం తన దాసులకు అన్యాయం చేసేవాడు కాదు.

وَمِنَ النَّاسِ مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ بِغَيْرِ
عِلْمٍ وَّلَا هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ۙ﴿۸﴾
ثَانِيَ عِطْفِهٖ لِيُضِلَّ عَنْ سَبِيْلِ اللّٰهِ ۭ
لَهٗ فِي الدُّنْيَا خِزْيٌ وَّنُذِيْقُهٗ يَوْمَ
الْقِيٰمَةِ عَذَابَ الْحَرِيْقِ ﴿۹﴾ ذٰلِكَ بِمَا
قَدَّمَتْ يَدٰكَ وَاَنَّ اللّٰهَ لَيْسَ
بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ﴿۱۰﴾ ع ۸

---

అరబ్బులు షిర్క్ (బహు దైవారాధన) నే సత్యంగా భావించి, దానిని అవలంబించేవారు. అంతిమ దైవప్రవక్త (స) ఇచ్చిన ఏకేశ్వరోపాసనా సందేశంతో బహు దైవారాధకుల విశ్వాసాలు ఆటుపోటుకు గురయ్యాయి. షిర్క్‌గడ్డపై అప్రతిహతంగా సాగుతున్న తమ అధికారానికి ప్రమాదం పొంచి ఉందని వారు భయపడ్డారు. ఒక సాధారణ మనిషి షిర్క్‌ను విడనాడితే, అతను తన తాతముత్తాతల ఆచారాన్ని విడిచిపెట్టినట్లవుతుంది. కాని ఒక నాయకుడు షిర్క్‌ను విడిచి పెట్టడమంటే ఆ

సమాజంలో తనకున్న పదవిని, పెత్తనాన్ని వదలుకోవటమే. అందుకే అన్ని కాలాల్లోనూ మేలిమి సత్యధర్మాన్ని వ్యతిరేకించేవారిలో ఆయా సమాజాల నాయకులే కీలక పాత్ర పోషించారు.

సత్యానికి, సత్యసందేశ ప్రదాతకు విరుద్ధంగా పసలేని వాదనచేసే పెద్దల ప్రధాన లక్ష్యం ఒక్కటే– ఎలాగయినాసరే ప్రజా బాహుళ్యంలో సత్యధర్మాన్ని సందేహాస్పదం చేసెయ్యాలి. వారు తమ పూర్వీకుల ఆచార సంప్రదాయాలనే పట్టుకుని వ్రేలాడేలా చేయాలి!

అలా చేస్తేనే వారి పెత్తనానికి నాలుగు కాలాలపాటు ఢోకా ఉండదు. తమ దుకాణం మూడు పువ్వులు ఆరు కాయల్లాగా వర్ధిల్లుతూ ఉంటుంది. ఇలాంటి నీచమయిన ప్రవృత్తి గలవారే దైవసన్నిధిలో మహాపరాధులు. తీర్పుదినాన వారికి పరాభవం, వ్యధాభరితమయిన శిక్ష తప్ప మరొకటి లభించదు.

وَمِنَ النَّاسِ مَن يَعْبُدُ اللَّهَ عَلَىٰ
حَرْفٍ ۖ فَإِنْ أَصَابَهُ خَيْرٌ اطْمَأَنَّ بِهِ ۖ
وَإِنْ أَصَابَتْهُ فِتْنَةٌ انقَلَبَ عَلَىٰ
وَجْهِهِ خَسِرَ الدُّنْيَا وَالْآخِرَةَ ۚ ذَٰلِكَ
هُوَ الْخُسْرَانُ الْمُبِينُ ﴿١١﴾

11. జనులలో ఇంకొకడి పరిస్థితి ఎటువంటిదంటే, అతను ఒడ్డున ఉండి దైవారాధన చేస్తుంటాడు. తనకు లాభం కలిగితే ఆరాధన విషయంలో స్థిరంగా ఉంటాడు. ఏదయినా పరీక్ష ఎదురయితే మాత్రం వెనక్కి మరలిపోతాడు. అతను ప్రపంచాన్నీ కోల్పోయాడు, పరలోకాన్ని కూడా. ఇదే స్పష్టమయిన నష్టమంటే.

---

ఒక వ్యక్తి ధర్మాన్ని (దీన్‌ను) పరిపూర్ణ సత్యంగా నమ్మినడుచుకుంటున్నాడు. సత్యధర్మం అతని మనోమస్తిష్కాలను పూర్తిగా అల్లుకుపోయి ఉంటుంది. అతను ఎలాంటి తడబాటుకు, అప్షన్లకు ఆస్కారమివ్వకుండా ఏకాగ్రతతో ధర్మానికి అంకితం అవుతాడు. అతని దృష్టిలో ఇతరత్రా వస్తువులు ద్వితీయశ్రేణి అంశాలవుతాయి. దేవుని దృష్టిలో నిజమయిన విశ్వాసి అంటే ఇతనే.

ఇతరులు కేవలం స్థూలదృష్టితో ధర్మాన్ని అవలంభిస్తారు. ఇలాంటి వారి శ్రద్ధాసక్తులన్నీ వారి స్వప్రయోజనాలతోనే ముడిపడి ఉంటాయి. కాకపోతే వారు సత్యధర్మంతో నామకా సంబంధం పెట్టుకుని ఉంటారు. ఆ సంబంధమయినా వారి స్వలాభాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉన్నంత కాలమే ఉంటుంది. ఏకకాలంలో స్వలాభాలను ఆర్జిస్తూ ధర్మావలంబీకులుగా కూడా చెలామణీ కాలేమని

తెలిసిన మరుక్షణమే వారు ధర్మాన్ని విడిచిపెట్టేసి తమ స్వలాభాల ధ్వజం చేబూను తారు.

ఇలాంటివారే కపటులు, ద్వంద్వ స్వభావులు. కపటి అయినవాడు అటు పరలోకంలోనూ సాఫల్యం పొందలేడు, ఇటు ప్రపంచంలోనూ విజేత కాలేడు. ప్రపంచంలోనయినా లేక పరలోకంలోనయినా మనిషి విజయం సాధించాలంటే ఒక షరతుకు కట్టుబడాలి. అదే ఏకాగ్రత. కపటి ఈ ఏకాగ్రతకు నోచుకోడు. అతను తన రెండు నాల్కల ధోరణి కారణంగా పూర్తిగా పరలోకం వైపునకుగానీ, పూర్తిగా ఇహలోకం వైపునకు గానీ మొగ్గలేడు. రెండింటిలో ఏ ఒక్క దాని మూల్యం కూడా అతను చెల్లించలేడు. కాబట్టి రెంటికీ చెడిన రేవడిలా తయారవుతుంది అతని పరిస్థితి.

12. అతను దైవాన్ని కాదని తనకు లాభంగానీ, నష్టంగానీ కలిగించలేని వాటిని మొరపెట్టుకుంటున్నాడు. మార్గ భ్రష్టత్వానికి పరాకాష్ఠ అంటే ఇదే. 13. అతను ఎటువంటి దానిని మొరపెట్టు కుంటున్నాడంటే దాని నష్టం, దాని లాభంకన్నా ముందే వాటిల్లుతుంది. అతని ఈ సంరక్షకుడు ఎంత చెడ్డవాడు! అతని సావాసి ఎంత చెడ్డవాడు!! 14. నిశ్చయంగా దేవుడు విశ్వసించి, సదా చరణ చేసిన వారిని క్రింద సెలయేరులు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేస్తాడు. నిశ్చయంగా దేవుడు కోరిన దానిని చేసి తీర్తాడు.

يَدْعُوا مِنْ دُونِ اللّٰهِ مَا لَا يَضُرُّهٗ وَمَا
لَا يَنْفَعُهٗ ۚ ذٰلِكَ هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ ﴿١٢﴾
يَدْعُوا لَمَنْ ضَرُّهٗۤ اَقْرَبُ مِنْ نَّفْعِهٖ ۚ
لَبِئْسَ الْمَوْلٰى وَلَبِئْسَ الْعَشِيْرُ ﴿١٣﴾ اِنَّ
اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ ۚ اِنَّ اللّٰهَ يَفْعَلُ مَا يُرِيْدُ ﴿١٤﴾

---

దైవేతరులపై భరోసా కారణంగానే మనిషి నిజ దైవాన్ని వదలి పెడతాడు. ఈ దైవేతరుడు ఒక్కోసారి విగ్రహం అయి ఉంటే, ఒక్కోసారి వేరితర వస్తువు అయి ఉంటుంది.

కాని ఈ ప్రపంచంలో ఒక్కడైన దైవానికి తప్ప వేరితరులకు ఎలాంటి శక్తి లేదు. అందువల్ల మనిషి ఎప్పుడు నిజదైవాన్ని కాదని వేరితరులను ఆశ్రయించినా శక్తిహీనులయిన వారిని ఆశ్రయించినట్లే. ఇంతకన్నా అలసత్వంతో కూడుకున్న విషయం మరొకటి ఉండదు.

మరో విషయం ఏమిటంటే; మనిషి దైవంతో సంబంధం పెట్టుకున్నాడంటే అది అతని అవసరం. యదార్థం కోరేది కూడా అదేను. అది మనిషి బాధ్యత కూడా. అందుకే మనిషి శక్తిమంతుడైన అసలు దైవాన్ని విడిచి అశక్తులైన దేవుళ్ళను ఆశ్రయించినప్పుడు శీఘ్రంగానే దాని నష్టం అతనికి వాటిల్లుతుంది. ఇక లాభ మంటారా, అది ఎన్నటికీ ప్రాప్తం కాదు.

దైవేతరులను ఆశ్రయించినవారు వారిని తమకన్నా గొప్పవారిగా ఊహించుకుంటారు. లేకుంటే వారిని ఎందుకు ఆశ్రయిస్తారు? కాని వాస్తవానికి అలా ఉండదు. వారూ వీరూ ఒకటే అయి ఉంటారు. కొన్ని సందర్భాలలో పూజించే వారికన్నా పూజలందుకునేవారు మరింత బలహీనులై ఉంటారు.

ఇలాంటి బహుదైవోపాసనా వాతావరణంలో ఎవరయితే యదార్థాన్ని అన్వేషిస్తారో, చిల్లరదేవుళ్ళను వదలి నిజ దైవాన్ని కనుగొంటారో, పరలోకం కొరకు ఎవరు దేవుడు మెచ్చిన జీవన విధానాన్ని అవలంబిస్తారో వారే ధన్యులు, శుభాత్ములు. దేవుడు ఈ ధన్యజీవులను స్వర్గలోకంలో వసింపజేస్తాడు. అక్కడ వారు శాశ్వత సుఖాలను అనుభవిస్తూ ఉంటారు.

مَنْ كَانَ يَظُنُّ أَنْ لَنْ يَنْصُرَهُ اللّٰهُ فِي
الدُّنْيَا وَالْاٰخِرَةِ فَلْيَمْدُدْ بِسَبَبٍ إِلَى
السَّمَآءِ ثُمَّ لْيَقْطَعْ فَلْيَنْظُرْ هَلْ يُذْهِبَنَّ
كَيْدُهٗ مَا يَغِيظُ ۝ وَكَذٰلِكَ أَنْزَلْنٰهُ
اٰيٰتٍۭ بَيِّنٰتٍ ۙ وَّأَنَّ اللّٰهَ يَهْدِي مَنْ
يُّرِيدُ ۝

15. ఏ వ్యక్తి అయితే దేవుడు తనకు ప్రపంచంలోగానీ, పరలోకంలో గానీ సహాయపడడని తలపోస్తాడో, అతను ఒక త్రాడు సహాయంతో ఆకాశానికి ఎక్కాలి. ఆ తరువాత దానిని కోసివేయాలి. ఈ ఉపాయం ద్వారానయినా అతని ఆగ్రహం చల్లారుతుందేమో చూసుకోవాలి. 16. ఈ విధంగా మేము ఖుర్ఆన్‌ను చాలా స్పష్టమయిన సూచనలతో అవతరింపజేశాము. నిశ్చయంగా దేవుడు తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు.

---

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) జనులను సత్యం వైపు పిలిచినప్పుడు అసత్య పునాదులపై మేడలు నిర్మించుకున్నవారంతా ఆయనకు బద్ధ విరోధులై పోయారు. వ్యతిరేకత నానాటికీ పెరిగిపోయింది. చివరకు అసత్యవాదులు సత్యప్రేమికులను తుదముట్టించటానికి సన్నద్ధులయ్యారా! అనిపించేది. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కొంతమంది ముస్లింల ఆంతర్యంలో ఒక సందేహం జనించింది– మేము నిజంగా

సత్యంపై ఉంటే మాకు దైవసహాయం ఎందుకు అందటం లేదు? సత్యాసత్యాల సంఘర్షణ జరుగుతున్నా దేవుడు ఎందుకిలా మౌనం వహించాడు??

ఈ సందేహానికి సమాధానంగా ఈ సూక్తి అవతరించింది. నిశ్చయంగా దేవుడు సత్యానికి అండగా ఉంటాడు. అయితే ఏ వ్యవహారంలోనయినా తక్షణం జోక్యం చేసుకోవటం దైవసంప్రదాయం కాదు. ఒక వర్గం అన్యాయం అక్రమాలలో హద్దు మీరిపోగా, మరో వర్గం న్యాయంపై నిలకడగా ఉంటూ ఓర్పు వహిస్తుందని స్పష్టంగా నిర్ధారణ అయ్యేవరకూ దేవుడు దుర్మార్గులకు అవకాశం ఇస్తాడు. వ్యవహారం హద్దు మీరిందనుకున్నప్పుడు దేవుడు దుష్టుల మెడలు వంచటానికి అవశ్యంగా జోక్యం చేసుకుంటాడు.

ఇది దైవ సంప్రదాయం. కాబట్టి మనిషి దైవసంప్రదాయం పట్ల సంతృప్తి చెందాలి. ఎందుకంటే సమస్యల పరిష్కారానికి భూమ్యాకాశాలలో ఇది మినహా మరో మార్గాంతరం లేదు. ఇది మినహా ఇతరత్రా మార్గాలన్నీ ప్రాణాంతకమైనవే.

17. నిశ్చయంగా ఎవరయితే విశ్వసించారో, మరెవరయితే యూదత్వాన్ని అవలంబించారో, సాబియీలుగా, క్రైస్తవులుగా, మజూసీలుగా ఉన్నారో, ఇంకా ఎవరయితే బహుదైవారాధనను అనుసరించారో – వారందరి మధ్య దేవుడు ప్రళయదినాన తీర్పు చేస్తాడు. నిశ్చయంగా దేవుడు ప్రతి దానికీ సాక్షిగా ఉన్నాడు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَادُوا وَ
الصَّابِئِينَ وَ النَّصَارَىٰ وَ الْمَجُوسَ
وَالَّذِينَ أَشْرَكُوا ۖ إِنَّ اللَّهَ يَفْصِلُ
بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ
شَيْءٍ شَهِيدٌ ﴿١٧﴾

---

ఈ సూక్తిలో ఆరు మత వర్గాల ప్రస్తావన ఉంది. ముస్లింలు, యూదులు, సాబియీలు, క్రైస్తవులు, మజూసీలు, మక్కాలోని బహుదైవారాధకులు. యూదులు దైవప్రవక్త హజ్రత్ మూసా (అలైహిస్సలాం)ను నమ్మి నడుచుకునేవారు. సాబియీలు హజ్రత్ యహ్యా (అలైహిస్సలాం)ను విశ్వసించేవారు. క్రైస్తవులు హజ్రత్ మసీహ్ (ఈసా అలైహిస్సలాం)ను, మజూసీలు జరదస్త్‌ను, ముష్రిక్కులు హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)ను విశ్వసించేవారు.

ఈ మత వర్గాలవారంతా మొదట్లో ఏక దైవారాధకులే. తరువాతి కాలంలో వారు తమ ధర్మంలో విచ్ఛిన్నానికి పాల్పడ్డారు. ఇప్పటికీ వారు ఆ విచ్ఛిన్నమైన ధర్మం (దీన్) పైనే ఉన్నారు. ముస్లింలకు కూడా అలాంటి దుస్థితి దాపురించవచ్చు.

ముస్లింల గ్రంథం (ఖుర్ఆన్) సురక్షితంగా ఉందన్నది యదార్థం. అయినప్పటికీ ఈ పరీక్షా ప్రపంచంలో వారు తమకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దుర్వినియోగం చేసుకుని ఖుర్ఆన్ సున్నతులకు తమ సొంత భాష్యాలు చెప్పి కొత్త పుంతలు తొక్కే ప్రమాదం లేకపోలేదు. వారు తమ స్వీయ కల్పిత విధానాలను అనుసరిస్తూ దానినే దైవధర్మంగా తలపోసే ప్రమాదం కూడా లేకపోలేదు.

దేవుని సిసలయిన ధర్మం ఒక్కటే. అయితే ప్రజల స్వంత భాష్యాల వల్ల నైతేనేమీ, మితిమీరిన ఉదారవాదం వల్ల నైతేనేమీ అందులో భిన్నత్వం పొడసూపుతుంది. ప్రజలు దేవుని నిజ ధర్మంపై స్థిరంగా ఉన్నప్పుడు వారి మధ్య సంఘీభావం పెంపొందుతుంది. వారు పలికే మాట ఒకేమాట, వారు నడిచే బాట ఒకే బాట అయి ఉంటుంది. కాని ప్రజలు తమ స్వకల్పిత ధర్మంపై నడవటం మొదలెట్టగానే వారి మధ్య మతపరమయిన విభేదాలు జనిస్తాయి. ఈ విభేదాలకు అడ్డూ ఆపూ ఉండదు. అవి పెరుగుతూనే ఉంటాయిగాని అంతరించవు. అయితే అల్లాహ్‌కు ప్రతి వ్యక్తి గురించి క్షుణ్ణంగా తెలుసు. సత్యంపై ఉన్నదెవరో,లేని దెవరో ఆయన ప్రళయదినాన తీర్పు ఇస్తాడు.

18. ఏమిటీ, ఆకాశాలలో, భూమిలో ఉన్నవన్నీ దైవ సమక్షంలో సాష్టాంగపడటాన్ని నీవు చూడటం లేదా? ఇంకా సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, పర్వతాలు, వృక్షాలు, పశువులు, మరెంతో మంది మనుషులు కూడా (సాష్టాంగ పడటం జరుగుతోంది). మరెందరిపైనో శిక్ష రూఢీ అయింది. దేవుడే అవమానించిన వానికి గౌరవమిచ్చేవాడెవడూ ఉండడు. నిశ్చయంగా దేవుడు కోరిన దల్లా చేస్తాడు.

أَلَمْ تَرَ أَنَّ اللّٰهَ يَسْجُدُ لَهُ مَنْ فِي
السَّمٰوٰتِ وَمَنْ فِي الْأَرْضِ وَالشَّمْسُ
وَالْقَمَرُ وَالنُّجُومُ وَالْجِبَالُ وَالشَّجَرُ
وَالدَّوَابُّ وَكَثِيرٌ مِّنَ النَّاسِ ۖ وَ
كَثِيرٌ حَقَّ عَلَيْهِ الْعَذَابُ ۗ وَمَنْ يُّهِنِ
اللّٰهُ فَمَا لَهُ مِنْ مُّكْرِمٍ ۚ إِنَّ اللّٰهَ
يَفْعَلُ مَا يَشَاءُ ﴿١٨﴾

---

మానవుని కోసం ఒక దైవశాసనమున్నట్లే, మిగతా ప్రపంచానికి కూడా ఒక దైవశాసనమనేది ఉంది. మిగతా ప్రపంచమంతా దైవ శాసనాన్ని విధిగా శిరసావహిస్తోంది. ఏమాత్రం విభేదించటం లేదు. అది ఎంతో క్రమశిక్షణతో, ఏకీభావంతో దైవశాసనాన్ని అనుసరిస్తోంది. విభేదిస్తున్నది ఒక్క మానవుడే. వాడు స్వకల్పిత భాష్యాలను జోడించి కొత్త పుంతలు తొక్కుతున్నాడు.

దైవధర్మంలో విభేదాలు సృష్టించేవారే దేవుని దృష్టిలో అతి పెద్ద నేరస్తులు. వారు విభేదాలకు తావు లేని జగతిలో విభేదాలు సృష్టించి బ్రతకాలనుకుంటున్నారు. నలువైపులా విశాల ప్రాతిపదికపై 'ఒకే ధర్మం' పాఠం ఇవ్వబడుతున్న జగతిలో వారు 'అనేక ధర్మాలను' కల్పించుకుని తన్నుకోవాలనుకుంటున్నారు.

దేవుని జగతి దైవేచ్ఛకు క్రియాత్మక ప్రకటన! ఇలాంటి పరిస్థితిలో దేవునిచే స్థాపితమైన ఉన్న క్రియాత్మక దృష్టాంతానికి వ్యతిరేకంగా నడుచుకునే వారు నేడే తమను తాము శిక్షార్హులుగా నిరూపించుకుంటున్నారన్నమాట !

19. ఇవీ ఆ ఇరువర్గాలు (విశ్వాసులు – అవిశ్వాసులు). అవి తమ ప్రభువు వ్యవహారాన్ని తీసుకుని ఘర్షణకు దిగాయి. కనుక సత్యాన్ని తిరస్కరించిన వారి కొరకు అగ్ని వస్త్రాలు కుట్టించబడతాయి. వారి తలల మీద నుంచి మరిగే నీరు కుమ్మరించబడుతుంది. 20. దాంతో వారి కడుపులలో ఉన్నవి సయితం కరిగిపోతాయి;చర్మాలు కూడా. 21. అక్కడ వారి కొరకు ఇనుప సుత్తులు ఉంటాయి. 22. వారెప్పుడు దుఃఖావేదనతో అక్కడి నుండి బయటపడదలిచినా, మళ్లీ అందులోనికే నెట్టివేయబడతారు. 'కాలే యాతనను రుచి చూస్తూ ఉండండి'(అని వారితో అనబడుతుంది).

هَٰذَانِ خَصْمَانِ اخْتَصَمُوا فِي رَبِّهِمْ
فَالَّذِينَ كَفَرُوا قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ
مِّن نَّارٍ يُصَبُّ مِن فَوْقِ رُءُوسِهِمُ
الْحَمِيمُ ﴿١٩﴾ يُصْهَرُ بِهِ مَا فِي بُطُونِهِمْ
وَالْجُلُودُ ﴿٢٠﴾ وَلَهُم مَّقَامِعُ مِنْ
حَدِيدٍ ﴿٢١﴾ كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا
مِنْهَا مِنْ غَمٍّ أُعِيدُوا فِيهَا وَذُوقُوا
عَذَابَ الْحَرِيقِ ﴿٢٢﴾

---

స్థూలంగా మానవ వర్గాలు రెండే ఉంటాయి. ఒకటి : సత్యావలంబీకులు. రెండు: సత్యాన్ని వ్యతిరేకించేవారు. ఈ ప్రపంచంలో సత్యవాదులతో ఘర్షణ పడేవారు, తాము చెప్పేదే, తాము చేసేదే సరైనదని తమకు తాముగా భావిస్తారు. వాస్తవానికి అది వారి భ్రమ. అందువల్ల అర్థరహితమైన విషయాన్ని కూడా వారు ప్రమాణ బద్ధమైనదిగానే పరిగణిస్తారు. వారు సత్యాన్ని అంగీకరించదలచరు. అందుకే దానికి వ్యతిరేకంగా అభాండాలు మోపుతారు. కయ్యానికి కాలు దువ్వుతారు. ఇలాంటి వారు పరలోకంలో తమ తిరస్కృతికి శాస్తిగా ఎన్నటికీ బయట పడలేని యాతనకు లోనవుతారు.

إِنَّ اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِىْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ يُحَلَّوْنَ فِيْهَا مِنْ اَسَاوِرَ
مِنْ ذَهَبٍ وَّ لُؤْلُؤًا ۖ وَ لِبَاسُهُمْ فِيْهَا
حَرِيْرٌ ﴿٢٣﴾ وَ هُدُوْٓا اِلَى الطَّيِّبِ مِنَ
الْقَوْلِ ۖ وَهُدُوْٓا اِلٰى صِرَاطِ الْحَمِيْدِ ﴿٢٤﴾

23. నిశ్చయంగా ఎవరు విశ్వసించి, సత్కార్యాలు చేశారో దేవుడు వారికి, దిగువ కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశం కల్పిస్తాడు. అక్కడ వారు స్వర్ణ కంకణాలు, ముత్యాలతో సత్కరించబడతారు. వారు ధరించే వస్త్రాలు పట్టు వస్త్రాలై ఉంటాయి. 24. ఇంకా వారికి పవిత్రమైన మాటలు పలికే సూచన లివ్వబడ్డాయి. స్తవనీయుడయిన దేవుని మార్గం వైపునకు వారికి దర్శకత్వం లభించి ఉంటుంది.

---

ఎల్లెడలా దగా, మోసం, వంచనల వల పన్నబడిన లోకంలో, సత్యాన్ని తిరస్కరించిన వారే పెత్తనం చెలాయిస్తున్న సమాజంలో విశ్వాస మార్గంలోని సత్యాన్ని తెలుసుకోవటం చాలా కష్టం. విశ్వాస మార్గంపై క్రియాత్మకంగా నెగ్గుకు రావటం అంతకన్నా కష్టం.

వారెలాంటి వారంటే వ్యర్థ ప్రేలాపనల మధ్య సత్యవాక్కును పసిగట్టి, దానిని స్వీకరించారు. వారు వంకర టింకర దారుల్లో నుండి దైవమార్గాన్ని కానగలిగారు. ప్రాపంచిక జీవితంలో ఇలాంటి యోగ్యతను నిరూపించుకున్నవారు మానవ నవనీతం అనటంలో అతిశయోక్తి లేదు. స్వర్గంలోని శాశ్వత సుఖాలకు ఇలాంటి వారే అర్హులు.

إِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَ يَصُدُّوْنَ عَنْ
سَبِيْلِ اللّٰهِ وَ الْمَسْجِدِ الْحَرَامِ الَّذِىْ
جَعَلْنٰهُ لِلنَّاسِ سَوَآءَ ۨ الْعَاكِفُ فِيْهِ
وَالْبَادِ ۚ وَمَنْ يُّرِدْ فِيْهِ بِاِلْحَادٍۢ بِظُلْمٍ
نُّذِقْهُ مِنْ عَذَابٍ اَلِيْمٍ ﴿٢٥﴾ ع

25. నిశ్చయంగా ఎవరయితే తిరస్కార వైఖరికి ఒడిగట్టి, దైవమార్గం నుండి, మానవులందరి కోసం మేము నిర్మించిన మస్జిదె హరామ్ (పవిత్ర కాబా గృహం) – అందులో స్థానిక పౌరులు, బయటి నుండి వచ్చేవారు సమానులే – నుండి కూడా అడ్డుకుంటున్నారో, ఇంకా ఎవరయితే అందులో అధర్మంగా దౌర్జన్యంతో కూడిన విధానాన్ని అవలంబిస్తున్నారో, వారికి మేము బాధాకరమయిన శిక్షను చవిచూపిస్తాము.

సత్యాన్ని తిరస్కరించే వారి ఒక ఉపమానం మక్కా వారిది. మక్కా వారు మహాప్రవక్త (స)గారి శాంతియుతమయిన ప్రచారాన్ని కూడా సహించలేకపోయారు. వారు ఆయన (స)పై ఆంక్షలు విధించారు. ఆయన్ని, ఆయన(స)ను విశ్వసించిన వారిని ఏకపక్షంగా వేధించారు, బాధించారు. ఆఖరికి ఆయనను, ఆయన సహచరులను మస్జిదె హరామ్ లోనికి కూడా రాకుండా అడ్డుకున్నారు.

మక్కావారు సత్యాన్ని తిరస్కరించినది గాక, తలబిరుసు తనంతో విర్రవీగారు. ఈ విధంగా అన్యాయానికి పాల్పడినవారు దైవసన్నిధిలో కఠిన శిక్షకు పాత్రులనటంలో సందేహం లేదు.

26. మేము ఇబ్రాహీమ్‌కు కాబా గృహ స్థలాన్ని చూపినపుడు (చేసిన తాకీదు ఇది): 'నాకు సహవర్తులుగా ఎవరినీ ఎంచరాదు. నా గృహాన్ని ప్రదక్షిణ చేసే వారి కొరకు, నిలబడే వారి కొరకు, వంగే వారి కొరకు, ప్రణమిల్లే వారి కొరకు పవిత్రం(పరిశుద్ధం)గా ఉంచాలి.

وَإِذْ بَوَّأْنَا لِإِبْرَاهِيمَ مَكَانَ الْبَيْتِ أَن
لَّا تُشْرِكْ بِي شَيْئًا وَطَهِّرْ بَيْتِيَ
لِلطَّائِفِينَ وَالْقَائِمِينَ وَالرُّكَّعِ
السُّجُودِ ﴿٢٦﴾

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) గారి కాలం నాలుగు వేల సంవత్సరాల క్రితం కాలం. ఆ కాలంలో ప్రపంచమంతటా బహుదైవారాధన వర్ధిల్లేది. అలాంటి వాతావరణంలో పుట్టిన ప్రతి శిశువూ తన పరిసర ప్రపంచంలో షిర్క్ పాఠాలు నేర్చుకోవటం సహజం.

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ఇరాక్‌లో పుట్టారు. అయితే ఇరాక్, సిరియా, పాలస్తీనా లాంటి జనులు నివసించే ప్రాంతాలను వదలి మక్కా లాంటి నిర్జన ప్రదేశంలో తన సంతతిని వసింపజేయాలని దేవుడాయన్ని ఆదేశించాడు. నిర్జన ప్రదేశంలో ప్రవక్త సంతతిని వసింపజేయమనటంలోని ప్రధాన ఉద్దేశం షిర్క్ వాతావరణానికి బహుదూరంగా – సహజ వాతావరణంలో– ఒక నవతరాన్ని తయారు చేయాలన్నదే. దేవుని ఈ గొప్ప ప్రణాళికననుసరించి హజ్రత్ ఇబ్రాహీం(అ), ఆనాడు కటిక కొండప్రాంతమైన మక్కాలో తన సంతానాన్ని వసింపజేశారు. అక్కడే ఆయన ఒక మస్జిద్‌ని (కాబా గృహం) కూడా నిర్మించారు. తన సంతానం కోసం, సమస్త మానవాళికోసం ఆ ఆరాధనా గృహం కేంద్రస్థానం కావాలని ఆయన ఆశించారు.

27. ఇంకా – హజ్జ్ యాత్రకై ప్రజల మధ్య ప్రకటన చెయ్యి. వారు పాద యాత్ర ద్వారానూ, బక్కచిక్కిన ఒంటెలపై స్వారీ అయి, దూర తీరాల నుండి నీ వద్దకు వస్తారు. 28 – తద్వారా వారు తమకు ప్రయోజనం కలిగించే స్థలాలకు చేరటానికి! నిర్ధారితమై ఉన్న కొన్ని దినాలలో దేవుడు ప్రసాదించిన జంతువులపై ఆయన నామం స్మరించ టానికి!! తరువాత వాటిని మీరూ తినండి. కష్టాల్లో ఉన్న వారికీ తినిపిం చండి. 29. అనంతరం వారు తమ మురికిని దూరం చేసుకోవాలి. తమ మొక్కుబడులు నెరవేర్చుకోవాలి. ఇంకా ఆ ప్రాచీన గృహం (బైతుల్లాహ్) ప్రదక్షిణ చేసుకోవాలి.

وَ اَذِّنْ فِي النَّاسِ بِالْحَجِّ يَاْتُوْكَ
رِجَالًا وَّعَلٰى كُلِّ ضَامِرٍ يَّاْتِيْنَ مِنْ كُلِّ
فَجٍّ عَمِيْقٍ ۝٢٧ لِّيَشْهَدُوْا مَنَافِعَ لَهُمْ وَ
يَذْكُرُوا اسْمَ اللّٰهِ فِيْٓ اَيَّامٍ مَّعْلُوْمٰتٍ
عَلٰى مَا رَزَقَهُمْ مِّنْ بَهِيْمَةِ الْاَنْعَامِ ۚ
فَكُلُوْا مِنْهَا وَ اَطْعِمُوا الْبَآئِسَ
الْفَقِيْرَ ۝٢٨ ثُمَّ لْيَقْضُوْا تَفَثَهُمْ وَلْيُوْفُوْا
نُذُوْرَهُمْ وَ لْيَطَّوَّفُوْا بِالْبَيْتِ
الْعَتِيْقِ ۝٢٩

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) అంతరంగాన్ని దేవుడు ఎరుగు. ఆయన మొరను దేవుడు ఆలకించాడు. కాబా గృహాన్ని సమస్త మానవాళికి ఆరాధనా కేంద్రంగా సమ్మతించి ఆమోదించాడు. హాజీలు ప్రపంచం నలుమూలల నుండి అక్కడికి చేరుకుని హజ్జ్ క్రియలను నెరవేరుస్తారు. దీని గురించి ఖుర్ఆన్ క్లుప్తంగా వివరించింది. అయితే హదీసులలో హజ్జ్ క్రియల గురించి చాలా క్షుణ్ణంగా వచ్చింది.

"వారు తమకు ప్రయోజనం చేకూర్చే స్థలాలకు చేరాలని"– ఈ వాక్యంలోని భావార్థం ఏమిటంటే; వారు ధర్మం యొక్క ఏ ప్రయోజనాలను సైద్ధాంతికంగా నమ్ముతున్నారో వాటిని క్రియాత్మకంగా అనుభవించాలని ఈ ఏర్పాటు చేయబడింది. హజ్జ్ కొరకు మనిషి చేరుకునే ఆ స్థలాలు సాధారణ స్థలాలు కాదు, వాటి వెనుక ఘనమయిన చరిత్ర ఉంది. అక్కడి ఒక్కొక్క అంగుళం మహనీయుల త్యాగమయ జీవితాన్ని జ్ఞాపకం చేస్తుంది. అందువల్ల ఒక విశ్వాసి అక్కడికి వెళ్ళటం, చారిత్రక సంఘటనలను నెమరువేసుకోవటం వల్ల అతని హృదయం ద్రవిస్తుంది. అక్కడ యావత్ప్రపంచం నుండి ముస్లింలు హజరవుతారు. ఆ విధంగా అక్కడ ఇస్లాంలోని

విశ్వజనీన సౌభ్రాతృత్వానికి సంబంధించిన ఓ అపురూప దృశ్యం కళ్లముందు కదలాడుతుంది. 'హజ్జ్' అనే ఈ వార్షిక సమ్మేళనం ముస్లింలలో విశ్వజనీన స్థాయిలో సామూహిక భావనను సృజిస్తుంది. ఈ ప్రయాణం వల్ల మనిషికి అనేక ధార్మిక, ప్రాపంచిక అనుభవాలు లభిస్తాయి. జీవన నిర్మాణంలో అవి అతనికి సహాయకారి అవుతాయి.

ذٰلِكَ ۖ وَمَنْ يُّعَظِّمْ حُرُمٰتِ اللّٰهِ فَهُوَ خَيْرٌ
لَّهٗ عِنْدَ رَبِّهٖ ؕ وَاُحِلَّتْ لَكُمُ الْاَنْعَامُ
اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ فَاجْتَنِبُوا الرِّجْسَ
مِنَ الْاَوْثَانِ وَاجْتَنِبُوْا قَوْلَ
الزُّوْرِ ۙ﴿۳۰﴾

30. ఇది పూర్తియింది. ఎవడయినా దేవుని నిషేధాజ్ఞలను గౌరవిస్తే అది, అతని పాలిట అతని ప్రభువు సన్నిధిలో ఎంతో శుభంగా పరిణమిస్తుంది. మీకు చదివి వినిపించబడిన పశువులు తప్ప మిగిలినవన్నీ మీకు ధర్మసమ్మతం (హలాల్) చేయబడ్డాయి. కాబట్టి మీరు విగ్రహాల మాలిన్యానికి దూరంగా ఉండండి. వాస్తవ విరుద్ధమయిన మాట లకు కూడా దూరంగా ఉండండి.

---

ఏది ధర్మం? ఏది అధర్మం? ఏది పవిత్రం? ఏది అపవిత్రం? ఏ ఆరాధనా పద్ధతులు సమంజసం? మరేవి అసమంజసం? – ఈ విషయాలన్నింటినీ దేవుడు తన ప్రవక్తల ద్వారా చాలా స్పష్టంగా విశదీకరించాడు. వీటిలో ఏ రకమయిన మార్పు ధర్మసమ్మతం కాదు. ఎవరయినా తమ తరఫున అందులో ఏదన్నా మార్పు చేసుకుంటే అది దైవసన్నిధిలో అసత్యం అవుతుంది. కాబట్టి మానవుడు ఈ విషయాల్లో దైవప్రవక్త ప్రబోధనలను ఖచ్చితంగా పాటించాలి. ఎట్టి పరిస్థితిలోనూ అందులో హెచ్చుతగ్గులు చేయరాదు.

ఈ విషయాలలోని పరమార్థం దైవానికే ఎరుక. ఇలాంటి విషయాలలో మనిషి తన తరఫున ఏదన్నా మాట అంటే, తనకు తెలియని దానిని గురించి తెలిసి నట్లుగా బొంకుతున్నాడన్నమాట! ఇది ముమ్మాటికీ అబద్ధమే. ఇంతకన్నా పెద్ద అబద్ధం మరొకటి ఉండదు.

حُنَفَآءَ لِلّٰهِ غَيْرَ مُشْرِكِيْنَ بِهٖ ؕ وَمَنْ
يُّشْرِكْ بِاللّٰهِ فَكَاَنَّمَا خَرَّ مِنَ السَّمَآءِ

31. ఏకాగ్రతతో దేవుని వైపునకే మర లండి. ఆయనకు భాగస్వాములుగా ఎవరినీ (దేనినీ) కల్పించకండి. దైవానికి సాటి కల్పించేవాడు ఒక విధంగా

فَتَخْطَفُهُ الطَّيْرُ أَوْ تَهْوِي بِهِ الرِّيحُ فِي
مَكَانٍ سَحِيقٍ ﴿٣١﴾

ఆకాశం నుండి క్రిందపడిపోయిన వానితో సమానం. ఇప్పుడతన్ని గ్రద్దలైనా తన్నుకుపోతాయి లేదా గాలులైనా అతన్ని ఎగరేసుకుపోయి దూరస్థలంలో పడ వేస్తాయి.

---

ఈ నిఖిల జగతిలో కేంద్ర శక్తి ఒకే ఒక్కటి ఉంది. అదే అద్వితీయుడైన దైవం. కాబట్టి దైవంతో సంబంధం ఏర్పరచుకున్న వ్యక్తి తన కొరకు సిసలయిన ఆశ్రయం పొందాడు. అతడు గట్టి నేలపై స్థిరంగా నిలబడ్డాడు. దీనికి భిన్నంగా దైవంతో సంబంధం ఏర్పరచుకోని వాడు లేదా దైవాన్ని కేవలం నోటితో ఒప్పుకుని క్రియాత్మకంగా వేరొకరిని సంరక్షకునిగా చేసుకున్నవాడు ఆ కేంద్ర బిందువు నుండి తెగిపోయాడు. అతనికిప్పుడు ఏ ఆధారం ఉండదు. అలాంటి వ్యక్తి ఉపమానమే పై సూక్తిలో వివరించబడింది.

ذَٰلِكَ وَمَن يُعَظِّمْ شَعَائِرَ اللَّهِ فَإِنَّهَا
مِن تَقْوَى الْقُلُوبِ ﴿٣٢﴾ لَكُمْ فِيهَا مَنَافِعُ
إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ثُمَّ مَحِلُّهَا إِلَى الْبَيْتِ
الْعَتِيقِ ﴿٣٣﴾ ع

32. ఈ విషయం పూర్తయింది. ఇక ఎవడయినా దైవ చిహ్నాలను గౌరవిస్తున్నా డంటే, ఖచ్చితంగా అది హృదయాలలో ఉన్న భయభక్తులకు దర్పణమే. 33. మీరు వాటి ద్వారా ఒక నియమిత కాలం వరకు లబ్ది పొందాలి. తరువాత వాటిని ఖుర్బానీ నిమిత్తం ప్రాచీన గృహం వైపు నకు తోలుకుపోవాలి.

---

'షఆర్' అనేది బహువచనం. దీని ఏకవచనం 'షయీరా'. అంటే చిహ్నం, అంటే సంకేతం (Symbol) అని అర్థం. ఇస్లాం ఆరాధనల కోణాలు రెండు. ఒకటి : బాహ్య కోణం, రెండవది అంతర్గత కోణం. అంతర్గత కోణమే ఆరాధనల అసలు ఊపిరి. బాహ్యా కోణం అంతర్గత కోణానికి చిహ్నం మాత్రమే. దేవుడు నిర్ధారించిన ఈ 'చిహ్నాల' హక్కు కేవలం బాహ్యపరమయిన కొన్ని లాంఛనాల ద్వారా నెరవేరదు. దాని కోసం మనిషిలోని మనసులో భయము, భక్తి అవసరం.

మొక్కుబడుల పశువులు (హదీ) కూడా దైవచిహ్నాలలోనివే. అవి ఒక వాస్తవానికి సంకేతప్రాయంగా మాత్రమే ఉన్నాయి గాని అవే స్వయంగా వాస్తవం కావు. ఈ ఖుర్బానీ పశువులకు రంగువేయటం, వాటిని ముస్తాబుచేయటం, వాటిపై స్వారీ చేయకపోవటం, వాటి ద్వారా లబ్ది పొందకపోవటం– ఇత్యాది పనుల ద్వారా

దేవుడు సంతోషించడు. ఏది చేసినా దేవుని ప్రసన్నత కోసమే చేయాలన్న సదుద్దేశాన్ని దేవుడు ఇష్టపడతాడు. దేవుడు మీ అంతరంగాన్ని చూస్తాడు. బాహ్య స్థితికి ఆయన దృష్టిలో అంతగా ప్రాముఖ్యం లేదు.

34. మేము ప్రతి సముదాయానికి ఖుర్బానీ ఇవ్వటాన్ని నిర్ధారించి ఉన్నాము – తద్వారా వారు దైవ ప్రసాదితమయిన పశువులపై దైవనామం స్మరించాలని! మరి మీ ఆరాధ్య దేవుడు ఒకే దేవుడు. కనుక మీరు ఆయనకే అంకితమవండి. (ప్రవక్తా!) వినయ వినమ్రతలు గల వారికి శుభవార్తను వినిపించు. 35. వారి పరిస్థితి ఎటువంటిదంటే; దైవప్రస్తావన రాగానే వారి హృదయాలు భయంతో కంపిస్తాయి. తమపై ఏ ఆపద వచ్చినా వారు సహనం వహిస్తారు. నమాజు వ్యవస్థకు కట్టుబడి ఉంటారు. మేము వారికి ప్రసాదించిన ఉపాధిలో నుండి ఖర్చు చేస్తూ ఉంటారు.

وَلِكُلِّ أُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا لِّيَذْكُرُوا
اسْمَ اللّٰهِ عَلٰى مَا رَزَقَهُمْ مِّنْ بَهِيْمَةِ
الْاَنْعَامِ ؕ فَاِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ فَلَهٗ
اَسْلِمُوْا ؕ وَ بَشِّرِ الْمُخْبِتِيْنَ ﴿٣٤﴾
الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ
وَالصّٰبِرِيْنَ عَلٰى مَاۤ اَصَابَهُمْ وَالْمُقِيْمِى
الصَّلٰوةِ ۙ وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ﴿٣٥﴾

---

మానవుడు ఈ ప్రపంచంలో ఏ ఉత్పత్తులను పొందినా– అవి వ్యవసాయోత్పత్తులయినా, పశు ఉత్పత్తి అయినా, పారిశ్రామికోత్పత్తులయినా – అతని దృష్టిలో రెండు రకాల ఆలోచనలను జనింపజేసే అవకాశం ఉంది. ఒకటి : ఇదంతా నా సంపద. లేదా ఇదంతా మా ఇలవేల్పుల శుభం వల్ల ప్రాప్తించినది. ఈ రకమయిన ఆలోచనలు పూర్తిగా బహుదైవోపాసనకు సంబంధించినవి.

రెండు : తనకు ప్రాప్తమయినదంతా దైవప్రసాదితమని భావించటం. ఉష్ర్, జకాత్, ఖుర్బానీ వంటివన్నీ ఈ సద్భావనకు బాహ్య ఫలితాలు. మనిషి తన సంపాదనలోని ఒకానొక భాగాన్ని దైవ మార్గంలో అర్పించుకుంటాడు. ఆ విధంగా అతను తన వద్దనున్నదంతా దైవప్రసాదితమని క్రియాత్మకంగా అంగీకరిస్తాడన్నమాట!

మనిషికి గనక నిజభావంలో దైవజ్ఞానం ప్రాప్తిస్తే, అతని మనోజగతిలో అనూహ్యమయిన పరివర్తన రావటం సహజం. దానినే ఇక్కడ **'ఇఖ్బాత్'** (అశక్తత,

అణకువ, వినమ్రత) అనటం జరిగింది. అలాంటి వ్యక్తి పూర్తిగా దేవుని వైపునకు మరలుతాడు. దైవభీతితో అతని హృదయం కంపిస్తుంది. అతను తన దగ్గర ఉన్న ప్రతి వస్తువును దైవానుగ్రహంగా భావిస్తాడు.

36. ఇంకా ఖుర్బానీ ఒంటెలను మేము మీ కోసం దైవ చిహ్నాలుగా చేశాము. వాటిలో మీకు మేలున్నది. కనుక వాటిని నిలబెట్టి, వాటిపై దైవనామం స్మరించండి. అవి ప్రక్కకు ఒరిగిన మీదట వాటిని మీరూ తినండి. నోరు విప్పి అడగని అవసరార్థులకూ, అడిగేవారికి కూడా తినిపించండి. ఈ విధంగా మేము ఈ జంతువులను మీకు స్వాధీనపర్చాము – మీరు కృతజ్ఞులవుతారని! 37. దేవునికి వాటి మాంసం గానీ, వాటి రక్తంగానీ చేరదు. మీ భక్తి మాత్రమే దైవానికి చేరుతుంది. ఈ విధంగా దేవుడు వాటిని మీ అధీనంలో ఉంచాడు – తద్వారా మీరు దేవుని మార్గదర్శకత్వానికి గాను ఆయన ఘనతను కీర్తించాలని!(ప్రవక్తా!) సంకల్ప శుద్ధితో సత్కార్యం చేసే వారికి శుభ వార్తను వినిపించు.

وَالْبُدْنَ جَعَلْنٰهَا لَكُمْ مِّنْ شَعَآئِرِ اللّٰهِ
لَكُمْ فِيْهَا خَيْرٌ ۖ فَاذْكُرُوا اسْمَ اللّٰهِ عَلَيْهَا
صَوَآفَّ ۚ فَاِذَا وَجَبَتْ جُنُوْبُهَا فَكُلُوْا
مِنْهَا وَ اَطْعِمُوا الْقَانِعَ وَ الْمُعْتَرَّ ۚ
كَذٰلِكَ سَخَّرْنٰهَا لَكُمْ لَعَلَّكُمْ
تَشْكُرُوْنَ (٣٦) لَنْ يَّنَالَ اللّٰهَ لُحُوْمُهَا وَلَا
دِمَآؤُهَا وَلٰكِنْ يَّنَالُهُ التَّقْوٰى مِنْكُمْ ۚ
كَذٰلِكَ سَخَّرَهَا لَكُمْ لِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا
هَدٰىكُمْ ۗ وَبَشِّرِ الْمُحْسِنِيْنَ (٣٧)

---

ప్రపంచంలో పశువులు, ఒంటెలు వంటివి లేకుండా కేవలం పులులు, సింహాలు, తోడేళ్ళు వంటి క్రూర జంతువులే ఉంటే వాటి ద్వారా లబ్ది పొందటం మనిషికి సాధ్యమయ్యేది కాదు. ఖుర్బానీ నిమిత్తం వాటిని లొంగదీసుకోవటం అసలే సంభవమయ్యేది కాదు. దేవుని మహదానుగ్రహం ఏమిటంటే, ఆయన కేవలం క్రూర మృగాలను మాత్రమే సృష్టించలేదు, మానవుల కొరకు ఉపయోగపడే పశువులను కూడా సృష్టించాడు. మానవుడు వాటిని ఆహారం కొరకు, ఖుర్బానీ కొరకు జిబహ్ చేయగోరినప్పుడు వాటిలోని అంకిత భావం పరాకాష్ఠకు చేరుకుంటుంది.

ఖుర్బానీ పద్ధతి విధించబడింది ఎందుకు? ఖుర్బానీ పశువుల రక్తమాంసాలు అల్లాహ్‌కు చేరతాయనా? కానేకాదు. అల్లాహ్ ఇలాంటి వాటికి అతీతుడు. అక్కరలేని

వాడు. ఖుర్బానీ (త్యాగం) అనేది ఒక సింబాలిక్ క్రియ. అవసరమైనప్పుడు మనిషి తనను దైవానికి సమర్పించుకోవటానికి సిద్ధంగా ఉండాలనే భావనకు ఇది సంకేతం మాత్రమే.

38. నిశ్చయంగా దేవుడు విశ్వసించిన వారికి అండగా నిలుస్తాడు. నిశ్చయంగా దేవుడు నమ్మక ద్రోహులను, మేలును మరచిన వారిని ఇష్టపడడు. 39. కయ్యానికి కాలుదువ్విన వారితో యుద్ధం చేయటానికి అనుమతి ప్రదానం చేయబడింది. ఎందుకంటే వారిపై జులుం జరిగింది. నిశ్చయంగా దేవుడు వారికి సహాయం చేయగల సమర్థుడు. 40. వారు తమ ఇండ్ల నుండి అకారణంగా వెళ్లగొట్టబడ్డారు – కేవలం 'అల్లాహ్ మా ప్రభువు' అని అన్నంతమాత్రానికే! దేవుడే గనక ప్రజలలో కొందరిని మరికొందరి ద్వారా తొలగిస్తూ ఉండకపోతే ఆశ్రమాలు, చర్చీలు, ప్రార్థనాలయాలు, అల్లాహ్ నామం అత్యధికంగా స్మరించబడే మస్జిదులు నేలమట్టం చేయబడేవే. తనకు సహాయపడేవారికి అల్లాహ్ తప్పక సహాయపడతాడు. నిశ్చయంగా అల్లాహ్ బలశాలి, తిరుగులేని ఆధిక్యం కలవాడు.

إِنَّ اللَّهَ يُدَافِعُ عَنِ الَّذِينَ آمَنُوا ۗ إِنَّ
اللَّهَ لَا يُحِبُّ كُلَّ خَوَّانٍ كَفُورٍ ﴿٣٨﴾ أُذِنَ
لِلَّذِينَ يُقَاتَلُونَ بِأَنَّهُمْ ظُلِمُوا ۚ وَإِنَّ
اللَّهَ عَلَىٰ نَصْرِهِمْ لَقَدِيرٌ ﴿٣٩﴾ الَّذِينَ
أُخْرِجُوا مِن دِيَارِهِم بِغَيْرِ حَقٍّ إِلَّا
أَن يَقُولُوا رَبُّنَا اللَّهُ ۗ وَلَوْلَا دَفْعُ اللَّهِ
النَّاسَ بَعْضَهُم بِبَعْضٍ لَّهُدِّمَتْ
صَوَامِعُ وَبِيَعٌ وَصَلَوَاتٌ وَمَسَاجِدُ يُذْكَرُ
فِيهَا اسْمُ اللَّهِ كَثِيرًا ۗ وَلَيَنصُرَنَّ اللَّهُ
مَن يَنصُرُهُ ۗ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ﴿٤٠﴾

---

ఎవరయినా దైవదాసుడు గానీ, లేక ఒక మానవ వర్గం గానీ తమను తాము దైవమార్గం కొరకు అంకితం చేసుకున్నప్పుడు, వారు ప్రపంచంలో ఒంటరివారు కారు. ఆత్మద్రోహులు, తలబిరుసులు వారిపై దౌర్జన్యం చేసినప్పుడు, దుర్మార్గులను దండించ టానికి దేవుడు వారికి అండగా నిలుస్తాడు. దేవుడు మొదట్లో తనను నమ్మిన వారిని పరీక్షిస్తాడు. ఆ పరీక్షలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్న వారికి దేవుడు తప్పకుండా సహాయపడతాడు. తద్వారా వారు అన్ని రకాల అవరోధాలను అధిగమించి సత్యానికి కట్టుబడి ఉంటారు.

విశ్వాసుల అసలు కార్యం సందేశం. వారు సందేశ ప్రదానం కొరకు నడుం బిగిస్తారు. ఆ పని మీదే ఉంటారు. అవసరం వస్తే వారు యుద్ధం కూడా చేస్తారు. అయితే వారి యుద్ధం సదా ఆత్మరక్షణ కొరకే గాని, పరాక్రమం కొరకు కాదు.

ఏదయినా ఒక వర్గం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే ఆ వర్గంలో అహంకారం, నిరంకుశ నియంతృత్వ ధోరణులు పొడసూపుతాయి. అందుకే దేవుడు ఈ లోకంలో 'తొలగింపు' శాసనాన్ని విధించాడు. ఆయన పదేపదే ఒకవర్గం ద్వారా మరో వర్గాన్ని అధికారం నుండి తొలగిస్తూ ఉంటాడు. ఆ విధంగా చరిత్రలో రాజకీయ సమత్వం నెలకొని ఉంటుంది. దేవుడే గనక ఈ శాసనాన్ని అమలు పరచకపోతే జనుల దౌష్ట్యం మితిమీరిపోతుంది. ఆరాధనాలయాలు, పుణ్యక్షేత్రాలు కూడా అధికార మదాంధుల నుండి సురక్షితంగా ఉండలేవు.

ఈ ఆత్మరక్షణకు ఒక మార్గం ఏమిటంటే, ఏదేని ఒక వర్గం అధికారాన్ని పూర్తిగా కొల్లగొట్టడం.దానికొక గొప్ప ఉదాహరణ: ఒకప్పుడు రవి అస్తమించని బ్రిటిష్ మహా సామ్రాజ్యం 20వ శతాబ్దిలో అంతరించటం. వివిధ రాజ్యాలలోని స్వాతంత్ర్యోద్యమాల ద్వారా దానిని అంతమొందించటం జరిగింది.

41. వారెలాంటి వారంటే, మేము గనక వారికి భువిలో సుస్థిరతను ప్రసాదిస్తే వారు నమాజును స్థాపిస్తారు. జకాత్‌ను చెల్లిస్తారు. మంచిని చెయ్యమని ఆదేశిస్తారు. చెడు నుండి వారిస్తారు. సమస్త వ్యవహారాల పరిణామం దైవాధీనమై ఉంది.

الَّذِينَ إِنْ مَّكَّنّٰهُمْ فِي الْأَرْضِ
أَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَأَمَرُوْا
بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ ۗ وَلِلّٰهِ
عَاقِبَةُ الْأُمُوْرِ ﴿٤١﴾

---

మనిషి దైవ సహాయానికి నోచుకోవాలంటే, అతను అధికారం లభించిన తరువాత కూడా ఒదిగి ఉండాలి. విర్రవీగకూడదు. అధికారం లభించక ముందు తమ మంచితనాన్ని, అణకువను నిరూపించుకున్న వారు సాధారణంగా అధికారం లభించిన తరువాత కూడా మంచివారుగానే రాణిస్తారు.

వారు అధికారం లభించినప్పుడు దైవసన్నిధిలో వంగుతారు. వారు దాసుల హక్కులు చెల్లిస్తారు. జీవన వ్యవహారాలలో దైవానికి ఇష్టమయిన విధానాన్నే అవలంబిస్తారు. దైవానికి ఆగ్రహం కలిగించే పనులకు దూరంగా ఉంటారు.

42. ఒకవేళ వారు నిన్ను అసత్యవాది వంటూ త్రోసిపుచ్చినట్లయితే వారికి పూర్వం నూహ్,ఆద్, సమూద్ జాతుల

وَإِنْ يُّكَذِّبُوْكَ فَقَدْ كَذَّبَتْ قَبْلَهُمْ
قَوْمُ نُوْحٍ وَّعَادٌ وَّثَمُوْدُ ﴿٤٢﴾ وَقَوْمُ

إِبْرَاهِيمَ وَقَوْمُ لُوطٍ ﴿٤٣﴾ وَأَصْحَابُ
مَدْيَنَ ۖ وَكُذِّبَ مُوسَىٰ فَأَمْلَيْتُ
لِلْكَافِرِينَ ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ كَانَ
نَكِيرِ ﴿٤٤﴾

వారు కూడా త్రోసిపుచ్చినవారే. 43.
ఇబ్రాహీమ్ జాతివారు, లూత్ జాతివారు
44. మద్యన్ వాసులు కూడా ధిక్క
రించారు. మూసా కూడా అసత్యవాదిగా
చిత్రీకరించబడ్డాడు. మరి నేను తిరస్కా
రులకు కొంత విడుపు ఇచ్చాను.
తరువాత నేను వారిని పట్టుకున్నాను.
మరి నా పట్టు ఎంత కఠినంగా ఉంది!?

---

ఇబ్రాహీంను, మూసాను తిరస్కరించిన వారంటే ఆ ప్రవక్తల సమకాలికులన్న మాట.

ప్రవక్తలందరికీ దాదాపు ఇదే పరిస్థితి ఎదురయింది. ఆయా కాలాల జనులు తమ ప్రవక్తలను ధిక్కరించారు. తరువాతి తరాల వారు మాత్రం ఆ ప్రవక్తలను గౌరవించారు. దీనికి ప్రధానకారణం; దైవప్రవక్త తన కాలంలో ఒక సందేశ ప్రదాతగా ప్రజల ముందుకు వస్తాడు. అతని వెంట మంది మార్బలం ఉండదు. కాని తరువాతి కాలంలో ఆ ప్రవక్తకు సంబంధించిన ఘనమయిన చరిత్ర ఉంటుంది. అందువల్ల భావితరాలవారు గతించిన ప్రవక్తకు పెద్దపీట వేస్తారు. ఆయన గొప్పతనం గురించిన ఉల్లేఖనాలకు ప్రాచుర్యం ఇస్తారు. అన్ని కాలాల్లోనూ ప్రవక్తలపట్ల జరిగిందిదే. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(సఅసం) కూడా ఇబ్రాహీం, మూసాలు ఇచ్చిన సందేశమే ఇచ్చారు. కాని తమను తాము ఇబ్రాహీమ్, మూసాల అనుయాయులమని చెప్పుకునేవారే ముహమ్మద్ (సఅసం) దైవదౌత్యాన్ని నిరాకరించారు.

దీనినిబట్టి విదితమయ్యే దేమిటంటే 'సందేశం' అందజేసే ప్రవక్తను తెలుసుకున్నవారే వాస్తవానికి ప్రవక్తను నమ్మేవారు. కేవలం 'వైభవం' చూసి ప్రవక్తను నమ్మేవారు సిసలయిన విశ్వాసులు కారు.

فَكَأَيِّن مِّن قَرْيَةٍ أَهْلَكْنَاهَا وَهِيَ ظَالِمَةٌ
فَهِيَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا وَبِئْرٍ مُّعَطَّلَةٍ
وَقَصْرٍ مَّشِيدٍ ﴿٤٥﴾ أَفَلَمْ يَسِيرُوا فِي
الْأَرْضِ فَتَكُونَ لَهُمْ قُلُوبٌ يَعْقِلُونَ

45. ఈ విధంగా మేము ఎన్నో జన
పదాలను అంతమొందించాము. ఎందు
కంటే అవి దుర్మార్గానికి ఒడిగట్టాయి.
ఇప్పుడు ఆ బస్తీలు తమ కప్పులపై తల్ల
క్రిందులుగా పడి ఉన్నాయి. ఎన్నో
బావులు పాడుబడి ఉన్నాయి. మరెన్నో
మేడలు నిర్మానుష్యంగా ఉన్నాయి. 46.

بِهَا أَوْ آذَانٌ يَسْمَعُونَ بِهَا ۖ فَإِنَّهَا لَا
تَعْمَى الْأَبْصَارُ وَلَٰكِن تَعْمَى الْقُلُوبُ
الَّتِي فِي الصُّدُورِ ﴿٤٦﴾

ఏమిటి, వారు భువిలో సంచరించ లేదా? (ఒకవేళ సంచరించి, పరిశీలించి ఉంటే) వారి హృదయాలు వాటిని గ్రహించగలిగేవి. లేదా వారి చెవులు తద్వారా విన గలిగేవి. ఎందుకంటే కళ్ళు గుడ్డివై ఉండవు. అయితే రొమ్ములలో ఉన్న హృదయాలు గుడ్డివై ఉంటాయి.

---

గుణపాఠం నేర్చుకునే దృష్టితో వస్తువులను చూసేవారే దేవుని దృష్టిలో కళ్ళున్న వారు. సంఘటనలను కళ్ళారా చూసినప్పటికీ గుణపాఠం నేర్చుకోనివారు దైవసన్నిధిలో గుడ్డివారే. వారి దృష్టి పశువుల దృష్టి వంటిదేగాని మానవుల దృష్టివంటిది కాదు.

దేవుడు ఈ పుడమిపై గుణపాఠం గరిపే అసంఖ్యాకమయిన ఏర్పాట్లను చేశాడు. వాటిలో ఒకటి వెనుకటి జాతులు ఈ లోకంలో వదలి వెళ్ళిన పురావస్తు చిహ్నాలు, శిథిలాలు. ఆ జాతులు ఒకప్పుడు వైభవానికి, ఔన్నత్యానికి ప్రతీకగా ఉండేవి. కాని ఈనాడు ముక్కచెక్కలయిన వాటి అవశేషాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

ఈ సంఘటనలు ప్రతి మనిషికీ అతని పర్యవసానాన్ని జ్ఞాపకం చేస్తూ ఉన్నాయి. కాని మనో నేత్రాన్ని పోగొట్టుకున్న వారి బాహ్య నేత్రాలకు వస్తువులోని 'గుణం' కానరాదు.

وَيَسْتَعْجِلُونَكَ بِالْعَذَابِ وَلَن يُخْلِفَ
اللَّهُ وَعْدَهُ ۚ وَإِنَّ يَوْمًا عِندَ رَبِّكَ
كَأَلْفِ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ﴿٤٧﴾ وَكَأَيِّن
مِّن قَرْيَةٍ أَمْلَيْتُ لَهَا وَهِيَ ظَالِمَةٌ ثُمَّ
أَخَذْتُهَا وَإِلَيَّ الْمَصِيرُ ﴿٤٨﴾ ع ١٢

47. వారు నిన్ను శిక్ష కోసం తొందరపెడు తున్నారు. దేవుడు ఎట్టి పరిస్థితిలోనూ తన వాగ్దానానికి విరుద్ధంగా చేయడు. అయితే నీ ప్రభువు దృష్టిలో ఒక రోజంటే మీ లెక్క ప్రకారం వెయ్యేండ్లకు సమానం.
48. ఎన్నో జనావాసాలకు నేను వదులు ఇచ్చాను. అవి దౌర్జన్యం చేసేవి. తరువాత నేను వాటిని పట్టుకున్నాను. మరలిరావల సింది మాత్రం నా వద్దకే.

---

ఈ ప్రపంచంలో వ్యక్తి అయినా, జాతి అయినా ధిక్కారవైఖరిని అవలంబిస్తే దేవుడు తప్పనిసరిగా పట్టుకుంటాడు. అయితే పట్టుకోవటంలో దేవుడు తొందరపడడు. ఒక్క రోజుకే మనిషి సహనం కట్టలు త్రెంచుకోవచ్చు. కాని దేవుడు వెయ్యేండ్ల

గడచినా అసహనానికి లోనవడు. వ్యక్తుల, జాతుల అవిధేయతను చూస్తూ కూడా దేవుడు సుదీర్ఘకాలం వరకూ అవకాశం ఇస్తాడు. ఇప్పుడు కాకపోయినా కొంతకాలం తరువాతయినా వారు తమను సరిదిద్దుకుని, దారికి వస్తారన్న ఉద్దేశంతో అవకాశం ఇస్తాడు. ఇక వారు మరలిరారని నిర్ధారణ అయిన తరువాతే వారిని పట్టుకుంటాడు.

వెనుకటి జాతుల పట్ల దేవుడు ఇలాగే వ్యవహరించాడు. భావితరాల పట్ల ఆయన వ్యవహారం ఇలాగే ఉంటుంది.

49. వారికి చెప్పు: 'ప్రజలారా! నేను స్పష్టంగా భయపెట్టేవాడను మాత్రమే.' 50. కాబట్టి విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి క్షమాపణ ఉంది, గౌరవ ప్రదమైన జీవనోపాధి ఉంది. 51. మరెవరయితే మా సూచనలను పరాభవం పాల్జేసేందుకు పరుగులు తీస్తున్నారో, అలాంటివారే నరకవాసులు.

قُلْ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّمَآ أَنَا۠ لَكُمْ نَذِيرٌ
مُّبِينٌ ﴿٤٩﴾ فَٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟
ٱلصَّٰلِحَٰتِ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ
كَرِيمٌ ﴿٥٠﴾ وَٱلَّذِينَ سَعَوْا۟ فِىٓ ءَايَٰتِنَا
مُعَٰجِزِينَ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَحِيمِ ﴿٥١﴾

---

మానవుని అసలు సమస్య ఏమిటంటే; అతను ఏదో ఒక నాడు మరో ప్రపంచంలోకి వెళ్ళనున్నాడు. ఆ ప్రపంచం విశ్వాసుల, సజ్జనుల పాలిట శాశ్వత సుఖాలకు నిలయమై ఉంటుంది. అది సత్య తిరస్కారుల, దుర్వర్తనుల పాలిట శాశ్వత యాతనగా ఉంటుంది.

రానున్న ఆ దినం గురించి ప్రజలను సావధానపరచటమే ఇస్లామీయ సందేశం ప్రధాన లక్ష్యం. సావధానపరచటమే ఒక సందేశ ప్రదాత ముఖ్య కర్తవ్యమని దీనిని బట్టి విదితమవుతోంది. ఆ తరువాతి వ్యవహారమంతా దైవాధీనం. ఆయనే ఫలితాన్ని నిర్ణయిస్తాడు.

52. (ఓ ముహమ్మద్!) మేము నీకు పూర్వం ఏ సందేశహరుణ్ణి, ఏ ప్రవక్తను పంపినా, అతను ఏదన్నా పఠించినప్పుడల్లా షైతాన్ అతని పఠనంలో ఏదో ఒకటి కలుషితం చేసేవాడు. తరువాత దేవుడు షైతాన్ కాలుష్యాన్ని చెరిపివేసేవాడు. ఆ తరువాత దేవుడు తన సూక్తులను దృఢపరిచేవాడు. దేవుడు జ్ఞాన

وَمَآ أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ وَ
لَا نَبِىٍّ إِلَّآ إِذَا تَمَنَّىٰٓ أَلْقَى ٱلشَّيْطَٰنُ فِىٓ
أُمْنِيَّتِهِۦ فَيَنسَخُ ٱللَّهُ مَا يُلْقِى
ٱلشَّيْطَٰنُ ثُمَّ يُحْكِمُ ٱللَّهُ ءَايَٰتِهِۦ ۗ وَٱللَّهُ

عَلِيْمٌ حَكِيْمٌ ۝ لِّيَجْعَلَ مَا يُلْقِى
الشَّيْطٰنُ فِتْنَةً لِّلَّذِيْنَ فِىْ قُلُوْبِهِمْ
مَّرَضٌ وَّ الْقَاسِيَةِ قُلُوْبُهُمْ ؕ وَ اِنَّ
الظّٰلِمِيْنَ لَفِىْ شِقَاقٍ بَعِيْدٍ ۝ وَّ
لِيَعْلَمَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اَنَّهُ الْحَقُّ
مِنْ رَّبِّكَ فَيُؤْمِنُوْا بِهٖ فَتُخْبِتَ لَهٗ
قُلُوْبُهُمْ ؕ وَ اِنَّ اللّٰهَ لَهَادِ الَّذِيْنَ
اٰمَنُوْۤا اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝

ధనుడు, వివేక సంపన్నుడు. 53. ఎవరి హృదయాలలో రోగం ఉందో, మరెవరి హృదయాలు కఠినంగా ఉన్నాయో వారిని షైతాన్ కలుషితం చేసిన దాని ద్వారా పరీక్షించటానికి ఇలా జరిగింది. దుర్మార్గులైన వారు వ్యతిరేకతలో బహు దూరం వెళ్ళిపోయారు. 54. జ్ఞానం వొసగబడినవారు, ఇది నీ ప్రభువు తరఫు నుండి ఉందన్న విషయాన్ని తెలుసుకుని, దానిని విశ్వసించాలని! వారి హృద యాలు ఆయన సమక్షంలో మెత్తబడా లని!! దేవుడు విశ్వసించే వారికి తప్ప కుండా రుజుమార్గం చూపుతాడు.

---

సత్యసందేశ ప్రదాత – అతను ప్రవక్త అయినా, సాధారణ మనిషి అయినా – దైవ వాక్కును ప్రకటించినప్పుడు ఆ సమాజంలోని అయ్యవార్లలో ఒక్కసారిగా కదలిక వస్తుంది. వారు ఆ సందేశానికి వ్యతిరేకంగా ఆక్షేపణలు లేవనెత్తి ప్రజా బాహుళ్యంలో దానిని అనుమానాస్పదం చేయజూస్తారు.

ఆ ఆక్షేపణల్లో పస ఉండదు. అలాంటి ఆక్షేపణలు ఎదురయినప్పుడు సందేశ ప్రదాత తన వాదనను మరింత గట్టిగా వినిపించి, దానిని సత్యంగా నిరూపించు కునేందుకు అవకాశం లభిస్తుంది. తద్వారా చిత్తశుద్ధికల అనుయాయుల విశ్వాసం ద్విగుణీకృతం అవుతుంది. దైవంతో వారి సంబంధం మరింత బలపడుతుంది. కాని చిత్తశుద్ధి లేనివారు ఇలాంటి ఆక్షేపణలు విని డోలాయమానంలో పడిపోతారు. నానార్థాలు తీస్తూ సత్యానికి దూరమైపోతారు.

"దేవుడు విశ్వసించే వారికి తప్పకుండా రుజుమార్గం చూపుతాడు"– అంటే 'విశ్వాసం' విషయంలో చిత్తశుద్ధి కలవారు ఎన్నటికీ దుష్ప్రచార జాలంలో చిక్కుకోరు. వారు మాయ మాటల్లో పడిపోరు. వారి విశ్వాసం వారి వివేచనను పెంపొందిస్తుంది. ఏ విషయాన్నయినా సరే వారు లోతుల్లోకి వెళ్ళి చూస్తారు. కేవలం బాహ్యార్థాన్ని గ్రహించి పెడర్థాలు తీయరు.

وَلَا يَزَالُ الَّذِيْنَ كَفَرُوْا فِىْ مِرْيَةٍ مِّنْهُ

55. తిరస్కరించేవారు ఎల్లకాలం దాని విషయంలో సంశయంలోనే పడి

حَتّٰى تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً اَوْ يَاْتِيَهُمْ
عَذَابُ يَوْمٍ عَقِيْمٍ ﴿55﴾ اَلْمُلْكُ يَوْمَئِذٍ
لِّلّٰهِ ؕ يَحْكُمُ بَيْنَهُمْ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ فِيْ جَنّٰتِ النَّعِيْمِ ﴿56﴾ وَ
الَّذِيْنَ كَفَرُوْا وَ كَذَّبُوْا بِاٰيٰتِنَا
فَاُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ﴿57﴾ ع

ఉంటారు. కడకు వారిపై అకస్మాత్తుగా ప్రళయఘడియ వచ్చిపడుతుంది. లేదా ఒక దుర్దినపు శిక్ష వచ్చిపడుతుంది. 56. ఆ రోజు సర్వ సత్తాధికారం దేవునిదే అయి ఉంటుంది. ఆయన వారి మధ్య తీర్పు చేస్తాడు. కనుక విశ్వసించి, సత్కా ర్యాలు చేసినవారు అనుగ్రహ భాగ్యాలతో నిండిన స్వర్గ వనాలలో ఉంటారు. 57. మరెవరయితే తిరస్కారానికి పాల్పడి, మా సూక్తుల (సూచనల)ను అసత్యా లుగా చిత్రీకరించారో వారికి అవమాన భరితమైన శిక్ష ఉంటుంది.

---

ప్రవక్త సందేశంలో ప్రామాణిక వైభవం ఉట్టి పడుతూ ఉంటుంది. అయితే కేవలం బాహ్య పటాటోపాలను ఎరిగినవారు ప్రవక్తలోని అర్ధవంతమయిన ఔన్నత్యాన్ని వీక్షించలేరు. అందుకే వారతన్ని తిరస్కరిస్తారు. అలాంటి వారు నిత్యం సందేహాల స్వాములుగానే ఉండిపోతారు. ఎందుకంటే వారు ఎంత సేపటికీ సత్యాన్ని పైపై మెరుగులలోనే చూడదలుస్తారు. కాగా; అల్లాహ్ సత్యాన్ని దాని స్వాభావిక రూపంలోనే ముందుకు తీసుకువస్తాడు. ఎందుకంటే జనులు తమ విచక్షణా జ్ఞానంతో యదార్థాన్ని పరికించి, పరిశీలించి దానిని అవలంబించాలన్నది ఆయన అభిమతం.

"దైవ సూక్తులను అసత్యాలుగా చిత్రీకరించటం" అంటే అర్థం మనిషి ఆధా రాలు నిదర్శనాల ద్వారా సత్యమని రూఢీ అయిన దానిని ఉపేక్షించటం అన్నమాట! అంటే సత్యం తన ఎదుట ప్రస్ఫుటం అయిన తరువాత కూడా దానిని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయటం!

وَ الَّذِيْنَ هَاجَرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ
قُتِلُوْۤا اَوْ مَاتُوْا لَيَرْزُقَنَّهُمُ اللّٰهُ رِزْقًا
حَسَنًا ؕ وَ اِنَّ اللّٰهَ لَهُوَ خَيْرُ
الرّٰزِقِيْنَ ﴿58﴾ لَيُدْخِلَنَّهُمْ مُّدْخَلًا

58. మరెవరు దైవమార్గంలో తమ స్వస్థలాలను వదలిపెట్టారో, తరువాత చంపబడ్డారో లేదా చనిపోయారో – వారికి అల్లాహ్ అవశ్యంగా అత్యుత్త మమయిన ఉపాధిని ప్రసాదిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్యే శ్రేష్ఠమైన ఉపాధి ప్రదాత. 59. వారు ఇష్టపడే

చోటికి ఆయన వారిని చేరుస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞాని, సహనశీలుడు.

يَرْضَوْنَهٗ ۭ وَاِنَّ اللّٰهَ لَعَلِيْمٌ حَلِيْمٌ ﴿٥٩﴾

---

విశ్వాసం(ఈమాన్) విషయంలో చిత్తశుద్ధికల వ్యక్తి ఏ త్యాగానికైనా సిద్ధపడతాడు గాని విశ్వాసాన్ని త్యాగం చేయటానికి సుతరామూ అంగీకరించడు. దీని కోసం అతను స్వస్థలాన్ని విడిచిపెట్టడానికయినా వెనుకాడడు. ఈ మార్గంలో ప్రాణాలను సయితం తెగిస్తాడు. కాని విశ్వాసాన్ని కడదాకా అంటిపెట్టుకుని ఉంటాడు.

ఎవరయితే ప్రాపంచిక జీవితంలో ఈ విషయాన్ని నిరూపించుకుంటారో, వారు విశ్వాసాన్ని అన్నిటికన్నా విలువైన వస్తువుగా భావించారన్నమాట! తత్ఫలితంగా అల్లాహ్ వారి ఈ త్యాగానికి విలువ ఇస్తాడు. పరలోకంలో వారికి అన్నిటికన్నా విలువైన వస్తువును బహూకరిస్తాడు. వారక్కడ శాశ్వతంగా సుఖసంతోషాలతో కూడిన జీవితం గడుపుతారు.

60. ఇది అయిపోయింది. తనను బాధించిన దానికి తగినట్లుగా ప్రతీకారం తీర్చుకున్న వ్యక్తిపై మళ్లీ అత్యాచారం జరిగితే దేవుడు అతనికి తప్పక తోడ్పడతాడు. నిశ్చయంగా దేవుడు మన్నించి వదలిపెట్టేవాడు, క్షమాభిక్ష పెట్టేవాడు.

ذٰلِكَ ۚ وَمَنْ عَاقَبَ بِمِثْلِ مَا عُوْقِبَ بِهٖ ثُمَّ بُغِيَ عَلَيْهِ لَيَنْصُرَنَّهُ اللّٰهُ ۭ اِنَّ اللّٰهَ لَعَفُوٌّ غَفُوْرٌ ﴿٦٠﴾

---

క్షమ, జాలి, కరుణ విషయంలో దైవ విధానాన్ని అవలంబించవలసిందిగా విశ్వాసులకు ఉపదేశించబడింది. దేవుడు క్షమాసాగరుడు, అపార కరుణామయుడు. ఆయన ప్రజల తప్పులను నిరంతరం మన్నిస్తూ ఉంటాడు. క్షమాభిక్ష పెడుతూ ఉంటాడు. అందుకే మహాప్రవక్త ప్రియ సహచరులు సాధారణంగా ఈ సుగుణాలనే పుణికి పుచ్చుకున్నారు. తమకు అన్యాయం జరిగినా శాయశక్తులా సహించేవారు. తమను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరిగినా మన్నించి వదలిపెట్టేసేవారు.

కాకపోతే ఒక్కోసారి తక్షణం ప్రతిచర్యకు దిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. తమకు నష్టం చేకూర్చిన వారికి వారు కూడా నష్టం చేకూర్చారు. శత్రువులు ఈ సంఘటనను ఎత్తి చూపుతూ ముస్లింలకు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేశారు. వారు తమ దౌర్జన్యపూరితమయిన ఉదంతాలన్నింటినీ మరచిపోయి, ముస్లింల తరఫున జరిగిన ఒకటీ ఆరా ప్రతీకార చర్యలపై కాకిగోల చేశారు.

ఇలా చేయటం నీచబుద్ధికి నిదర్శనం. ఈ రకమయిన నైచ్యానికి ఒడిగట్టిన వారు దేవుని పౌరుషానికి సవాలు విసిరినట్లే. వారు తమ దౌర్జన్యానికి గాను కఠినాతి కఠినమయిన శిక్షను అనుభవిస్తారు. అంతేగాని తమ దుష్ప్రచారంతో సత్య ప్రేమికులకు ఎలాంటి హాని కలిగించలేరు.

61. ఇలా ఎందుకంటే దేవుడు రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేస్తాడు. పగటిని రాత్రిలోనికి ప్రవేశింపజేస్తాడు. నిశ్చయంగా దేవుడు సర్వం వినేవాడు, సర్వం చూస్తున్నవాడు. 62. ఇలా ఎందుకంటే దేవుడే సత్యం గనక, దైవాన్ని వదలి వారు మొరపెట్టుకునేవన్నీ అసత్యం గనక. నిశ్చయంగా దేవుడే సర్వోన్నతుడు, అందరికన్నా గొప్పవాడు.

ذٰلِكَ بِاَنَّ اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَ
يُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌۢ
بَصِيْرٌ ﴿٦١﴾ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ
وَاَنَّ مَا يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ هُوَ الْبَاطِلُ
وَاَنَّ اللّٰهَ هُوَ الْعَلِيُّ الْكَبِيْرُ ﴿٦٢﴾

---

ప్రపంచ వ్యవస్థ మౌన భాషలో మనిషికి గొప్ప పాఠం నేర్పుతోంది. ఇక్కడ పదేపదే జరిగేదేమిటంటే రాత్రి చీకటి వచ్చి పగటిని కప్పివేస్తూ ఉంటుంది. అనుదినం పగలు వచ్చి రాత్రి చీకటి తెరలను చీల్చి చెండాడుతూ ఉంటుంది. ఈ రేయింబవళ్ళ మార్పిడిలో కూడా గొప్ప గుణపాఠం ఉంది. నేడు ఏదయినా ఒక మానవ వర్గం అధికారంలో ఉంటే, దాని ఈ అధికారం ఎన్నటికీ అంతరించదని అనుకోరాదు. అలాగే ఏదయినా ఒక వర్గం పీడనకు గురవుతూ ఉంటే దాని ఈ దుస్థితి ఎల్లప్పుడూ ఇలాగే ఉంటుందని భావించరాదు.

ఆకాశ లోకంలో వెలుగుపై చీకటిని కప్పి, చీకటికి వెలుగును ప్రసాదించే దేవుడు మానవ జగతిలో కూడా ఇలాంటి సంఘటనలను ప్రస్ఫుటం చేయగలడు. ఈ లోకంలో దేవుని ప్రణాళికను అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు.

63. దేవుడు ఆకాశం నుండి నీటిని కురిపించటాన్ని మీరు చూడటం లేదా? తరువాత భూమి సస్యశ్యామలం అయింది. నిశ్చయంగా దేవుడు సునిశిత దృష్టి కలవాడు. అన్నీ ఎరిగినవాడు. 64. భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనదే. నిశ్చయంగా దేవుడు నిరపేక్షాపరుడు, స్తుతించదగినవాడు.

اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ۡ
فَتُصْبِحُ الْاَرْضُ مُخْضَرَّةً ۭ اِنَّ اللّٰهَ
لَطِيْفٌ خَبِيْرٌ ﴿٦٣﴾ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَ
مَا فِي الْاَرْضِ ۭ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْغَنِيُّ
الْحَمِيْدُ ﴿٦٤﴾ ع ١٥

మానవ జగతిలో ఒక మనిషి సత్యం ఆధారంగా తన జీవితాన్ని నిలబెట్టుకున్న ప్పుడు రకరకాల కష్టాలు ఎదురవుతాయి. షైతాన్ జనులను ఉసిగొల్పుతాడు. వారు ఆ వ్యక్తిని వేధించి సాధించటానికి సమాయత్తమవుతారు. పరిస్థితుల ఈ స్వరూపం చాలా గడ్డుగా ఉంటుంది. దీనిని చూసి సత్యప్రేమికులు నిరాశకు లోనవుతుంటారు.

కాని మరోవైపు విశ్వవ్యవస్థ వర్తమానంతో చెబుతూ ఉంటుంది – ఇక్కడ నిరాశకు తావులేదని! ఏటేటా గ్రీష్మ తాపానికి భూమి బీటలు వారటాన్ని దేవుడు మనకు చూపిస్తూ ఉంటాడు. నేలంతా వాడిపోయి, అందులో జీవం ఏమాత్రం లేదనిపిస్తుంది. కాని ఆ తర్వాత వర్షం పడగానే నేల ప్రాణం పోసుకుని సస్యశ్యామ లంగా మారుతుంది.

ఇది దైవశక్తికి ఒక ప్రబల తార్కాణం. ప్రతి ఏడాది ఈ దృశ్యం భౌతిక స్థాయిలో చూపించబడుతూ ఉంటుంది. మరి అలాంటి దైవానికి మానవ స్థాయిలో అద్భుతం చేసి చూపించటంలో కష్టమేముంటుంది?

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ سَخَّرَ لَكُم مَّا فِي
الْأَرْضِ وَالْفُلْكَ تَجْرِي فِي الْبَحْرِ
بِأَمْرِهِ ۗ وَيُمْسِكُ السَّمَاءَ أَن تَقَعَ
عَلَى الْأَرْضِ إِلَّا بِإِذْنِهِ ۗ إِنَّ اللَّهَ
بِالنَّاسِ لَرَءُوفٌ رَّحِيمٌ ﴿٦٥﴾ وَهُوَ
الَّذِي أَحْيَاكُمْ ثُمَّ يُمِيتُكُمْ ثُمَّ
يُحْيِيكُمْ ۗ إِنَّ الْإِنسَانَ لَكَفُورٌ ﴿٦٦﴾

65. భూమిలో ఉన్న వస్తువులన్నింటినీ దేవుడు ఏ విధంగా మీకు ఉపయుక్తంగా చేశాడో మీరు గమనించటం లేదా? ఓడను కూడా! అదీ ఆయన ఆదేశాను సారమే సముద్రంలో నడుస్తుంది. ఇంకా ఆయనే నింగిని నేలపై పడిపోకుండా నిలిపి ఉంచాడు – అయితే ఆయన ఆజ్ఞ అయినప్పుడు అది నిలవదు. నిశ్చ యంగా దేవుడు ప్రజల యెడల మృదు స్వభావి, కరుణాకరుడు. 66. మీకు జీవన దానం ఇచ్చిన వాడాయనే. తరు వాత ఆయనే మీకు మరణమొసగు తాడు. ఆయనే మిమ్మల్ని తిరిగి బ్రతి కిస్తాడు. నిశ్చయంగా మానవుడు మేలును మరిచేవాడు.

---

భూమిలోని వస్తువులన్నీ నిరంతరం ఒక ప్రత్యేక సమతూకంతో వర్ధిల్లు తున్నాయి. వాటి మధ్యగల ఈ సమతూకం గనక దెబ్బతింటే అవి మనకు ఉపయుక్తం

కాకపోగా హానికరంగా పరిణమిస్తాయి. నీటిలో ఒక లోహపు ముక్కను వేస్తే అది వెంటనే మునిగిపోతుంది. కాని లోహాన్ని లేక కొయ్యను ఓడగా నిర్మిస్తే అది నీట మునగదు. ఇక్కడ దేవుడు తన ప్రత్యేక శాసనానికి (నియమానికి) నీరు కట్టుబడి ఉండేలా చేశాడు. ఆకాశంలో ఎన్నో మండలాలు (గ్రహాలు) ఉన్నాయి. అవి విరిగి పడాల్సింది. కాని దేవుని ప్రత్యేక నిబంధన ప్రకారం అవి తమ తమ కక్ష్యల్లో నిలిచి ఉన్నాయి.

మానవుడు స్వయంగా తనను తాను నిర్మించుకోలేదు. అతన్ని దేవుడు చేశాడు. ఆ తరువాత అతన్ని అనుగ్రహభరితమైన భూమండలంలో ఉంచాడు. కాని ఈ మానవుడే స్వేచ్ఛను పొంది తనకు మహోపకారం చేసిన వానినే మరచిపోతున్నాడు.

67. మేము ప్రతి సముదాయానికీ ఒక రీతిని నిర్ధారించాము. వారు దానిని అవలంబించేవారు. కాబట్టి వారు ఈ వ్యవహారంలో నీతో తగాదా పడ కూడదు. నీవు మాత్రం నీ ప్రభువు వైపు పిలుస్తూ ఉండు. నిశ్చయంగా నీవు సరైన మార్గాన ఉన్నావు. 68. ఒకవేళ వారు నీతో గొడవపడితే వారికి చెప్పేయ్: 'మీరు చేసేదంతా దైవానికి తెలుసు. 69. దేవుడు ప్రళయదినాన మీరు విభేదించు కునే విషయంపై మీ మధ్య తీర్పు ఇస్తాడు.' 70. ఏమిటి, భూమ్యాకాశాల లోని ప్రతి వస్తువు గురించి దైవానికి తెలుసు అన్న సంగతి నీకు తెలియదా? సమస్తం ఒక గ్రంథంలో ఉంది. నిశ్చయంగా ఇది దైవానికి చాలా తేలిక.

لِكُلِّ أُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا هُمْ نَاسِكُوْهُ
فَلَا يُنَازِعُنَّكَ فِي الْأَمْرِ وَادْعُ إِلٰى
رَبِّكَ ۖ إِنَّكَ لَعَلٰى هُدًى مُّسْتَقِيْمٍ ﴿٦٧﴾
وَإِنْ جٰدَلُوْكَ فَقُلِ اللّٰهُ أَعْلَمُ بِمَا
تَعْمَلُوْنَ ﴿٦٨﴾ اَللّٰهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ
الْقِيٰمَةِ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿٦٩﴾
أَلَمْ تَعْلَمْ أَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِي السَّمَآءِ وَ
الْأَرْضِ ۗ إِنَّ ذٰلِكَ فِيْ كِتٰبٍ ۗ إِنَّ
ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿٧٠﴾

---

ఆరాధనలో రెండు కోణాలున్నాయి. ఒకటి : దాని లోపలి వాస్తవికత. రెండు: దాని బాహ్య స్థితి. లోపలి వాస్తవికతే ఆరాధనలోని ప్రధానాంశం. బాహ్య స్థితి ఒక అదనపు భాగమే. అయితే ఏదయినా ఒక మానవ వర్గం ఒక సుదీర్ఘకాలం వరకు ఆ పద్ధతికి అలవాటు పడినప్పుడు ఈ రెండింటి మధ్యగల వ్యత్యాసాన్ని మరచిపోతుంది. అది ఆరాధన యొక్క బాహ్య రీతినే ముఖ్యాంశంగా తలపోస్తుంది.

జడత్వం అంటే ఇదే. అందుకే దేవుని సంప్రదాయం (విధానం) ఏమిటంటే; ఆయన తదుపరి ప్రవక్తను పంపినప్పుడు, అతనికి ఇవ్వబడిన ధర్మశాస్త్రం (బాహ్య పద్ధతి)లో స్వల్పమయిన మార్పులు చేస్తాడు. ప్రజలలో ఆవరించిన స్తబ్ధతను తొల గించటమే దీని ప్రధాన ఉద్దేశ్యమై ఉంటుంది. అయితే బాహ్య పద్ధతులనే సర్వస్వంగా భావించిన వారు ప్రవక్తకు విధేయత చూపేందుకు నిరాకరిస్తారు. దీనికి భిన్నంగా ఆరాధనలోని పరమార్థాన్ని గురించి తెలిసినవారు ప్రవక్త చెప్పినట్లుగా వింటారు; ఆచరిస్తారు. ఈ మార్పు వారి ఆరాధనలో కొత్త ఊపిరి పోస్తుంది. అది వారిని జడత్వం నుండి వెలికితీసి సజీవమయిన విశ్వాస స్థితికి చేరుస్తుంది.

ఈ పరమార్థంతోనే ఒక ప్రవక్త రీతికి– మరో ప్రవక్త రీతికి మధ్య తేలికపాటి వ్యత్యాసం ఉంచబడింది. ఎప్పుడు ఏ ప్రవక్త ఓ నూతన రీతిని తెచ్చినా స్తబ్ధత ఆవరించి ఉన్నవారు అతనికి వ్యతిరేకంగా తీవ్ర ఆక్షేపణలు చేయసాగారు. అయితే ఇలాంటి విషయాలను సాగదీయరాదని, మౌలిక ప్రబోధనలపై దృష్టిని కేంద్రీ కరించాలని ప్రవక్తలకు ఆదేశించబడింది.

71. వారు నిజదైవాన్ని కాదని, ఆయన ఏ ప్రమాణాన్నీ అవతరింపజేయని వాటిని పూజిస్తున్నారు. పోనీ, వాటి గురించి వారివద్ద ఏదన్నా జ్ఞానాధారం ఉందా అంటే అదీ లేదాయె. దుర్మార్గు లకు సహాయపడేవాడెవడూ ఉండడు.
72. వారికి స్పష్టమయిన మా సూక్తులను చదివి వినిపించినపుడు, సత్య తిరస్కారుల ముఖాలపై నీకు అసహన సూచనలు కనిపిస్తాయి. మా సూక్తులను వినిపించే వారిపై వారు విరుచుకుపడటానికి సిద్ధంగా ఉన్నారా! అనిపిస్తుంది. (ప్రవక్తా!) వారికి చెప్పు: 'దీనికన్నా ఘోర మయిన విషయమేమిటో నేను మీకు తెలు పనా? అదే అగ్ని. తిరస్కారులకు దేవుడు దాని గురించి వాగ్దానం చేసి ఉన్నాడు. అదెంతో చెడ్డ గమ్యస్థానం.

وَيَعْبُدُونَ مِنْ دُونِ اللّٰهِ مَا لَمْ يُنَزِّلْ
بِهٖ سُلْطٰنًا وَّمَا لَيْسَ لَهُمْ بِهٖ عِلْمٌ ۗ وَمَا
لِلظّٰلِمِيْنَ مِنْ نَّصِيْرٍ ۝ وَاِذَا تُتْلٰى
عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ تَعْرِفُ فِيْ وُجُوْهِ
الَّذِيْنَ كَفَرُوا الْمُنْكَرَ ۗ يَكَادُوْنَ
يَسْطُوْنَ بِالَّذِيْنَ يَتْلُوْنَ عَلَيْهِمْ
اٰيٰتِنَا ۗ قُلْ اَفَاُنَبِّئُكُمْ بِشَرٍّ مِّنْ ذٰلِكُمْ ۗ
اَلنَّارُ ۗ وَعَدَهَا اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا ۗ
وَبِئْسَ الْمَصِيْرُ ۝ ع

అల్లాహ్‌తోపాటు ఇతరత్రా దేవుళ్ళను కూడా ఆశ్రయించిన వారికి స్వచ్ఛమయిన ఏకేశ్వరోపాసనా సిద్ధాంతం (తౌహీద్) సహించదు. తమ ఆరాధ్య దైవాలపై, తమకు ప్రియతములైన ఇలవేల్పులపై చేయబడే విమర్శను విన్నప్పుడు వారు తిరగబడతారు. సత్యసందేశ ప్రదాతలనే అంతమొందించాలనుకుంటారు.

మీ ఈ వైఖరి మూర్ఖత్వంతో కూడుకున్నదని వారికి చెప్పబడింది. నేడు మీరు నోటితో చేసిన విమర్శనే సహించలేకపోతున్నారు. కాని రేపటి రోజున నరకాగ్నికి ఆహుతి చేయబడినప్పుడు మీ పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారయినా ఊహించారా?

يَا أَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوا
لَهُ ۚ إِنَّ الَّذِينَ تَدْعُونَ مِن دُونِ
اللَّهِ لَن يَخْلُقُوا ذُبَابًا وَلَوِ اجْتَمَعُوا
لَهُ ۖ وَإِن يَسْلُبْهُمُ الذُّبَابُ شَيْئًا لَّا
يَسْتَنقِذُوهُ مِنْهُ ۚ ضَعُفَ الطَّالِبُ وَ
الْمَطْلُوبُ ﴿٧٣﴾ مَا قَدَرُوا اللَّهَ حَقَّ
قَدْرِهِ ۗ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ﴿٧٤﴾

73. ప్రజలారా! ఒక ఉపమానం ఇవ్వబడుతోంది. శ్రద్ధగా వినండి. మీరు దైవాన్ని కాదని ఎవరిని మొరపెట్టుకుంటున్నారో వారంతా ఏకమై ఒక ఈగనయినా సృష్టించలేరు. ఒకవేళ ఈగ వారి నుండి దేనినయినా లాక్కుపోతే, వారు ఆ వస్తువును దాని నుండి విడిపించుకోనూలేరు. సహాయం అర్థించే వారూ బలహీనులే, సహాయం అర్థించబడేవారు కూడా బలహీనులే. 74. వారు దేవుని విలువను గుర్తించవలసిన విధంగా గుర్తించలేదు. నిశ్చయంగా దేవుడు మహాబలుడు, ఆధిపత్యం కలవాడు.

---

అల్లాహ్ తప్ప వేరితరులకు పవిత్రతను ఆపాదించటం మూర్ఖత్వం. ఎందుకంటే శక్తి కలవాడే పవిత్రతకు అర్హుడు. కాని ఈ ప్రపంచంలో ఏ మానవునికి గాని, మానవేతరునికిగానీ ఎలాంటి శక్తి లేదు. ఈగ అత్యంత అల్పమైన వస్తువు. కాని భూమ్యాకాశాలలోని వస్తువులన్నీ కలసి కూడా ఒక్క ఈగను ఉనికిలోకి తేలేవు. మరలాంటప్పుడు ఒక దైవేతరుణ్ణి పవిత్రునిగా భావించటం ఎంతవరకు సమంజసం?

ఈ రకమయిన విశ్వాసాలన్నీ వాస్తవానికి దేవుని దైవత్వాన్ని తక్కువగా అంచనా (Underestimation) వేయటమే. ప్రజలు దైవాన్ని విశ్వసిస్తారుగాని ఆయన ఔన్నత్యాన్ని, ఘనత్వాన్ని ఎరుగరు. వారు గనక దైవాన్ని విశ్వసించవలసిన విధంగా విశ్వసిస్తే ఈ ఇతరత్రా నమ్మకాలన్నీ వారికి హాస్యాస్పదం అనిపిస్తాయి. వారు స్వయంగా అలాంటి మిథ్యా విశ్వాసాలను మానుకుంటారు.

75. దేవుడు దైవదూతలలో నుండి,
మానవులలో నుండి కూడా తన సందేశ
వాహకులను ఎన్నుకుంటాడు. నిశ్చ
యంగా దేవుడు అంతా వినేవాడు, అంతా
గమనించేవాడూను. 76. వారికి ముందు
ఏమున్నదో, వారి వెనుక ఏముందో
ఆయనకు తెలుసు. సమస్త వ్యవహారాలు
దేవుని వైపునకే మరల్చ బడతాయి.

اَللّٰهُ يَصْطَفِيْ مِنَ الْمَلٰٓئِكَةِ رُسُلًا وَّمِنَ
النَّاسِ ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ٧٥
يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ ۭ
وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ٧٦

---

అల్లాహ్ ఏ పథకం ప్రకారం మనిషిని చేసి, ఈ భూమండలంలో వసింప జేశాడో దానిననుసరించి మానవుల మార్గదర్శకత్వం కొరకు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. స్వర్గానికి గొనిపోయే మార్గమేదో, నరకాగ్నికి ఆహుతి చేసే మార్గమేదో మానవులకు తెలియపరచటం అవసరం. అందుకే దేవుడు ఈ ఏర్పాటు చేశాడు. ఆయన మానవులలో నుండి కొందరిని తన ప్రవక్తలుగా ఎన్నుకున్నాడు. వారి వద్దకు దైవదూత ద్వారా సందేశం పంపాడు.

ఈ మార్గదర్శకత్వం ద్వారా మనిషికి అతని జీవిత లక్ష్యం బోధించబడింది. మరో వైపున అల్లాహ్ కూడా జనుల కర్మలను పర్యవేక్షిస్తూ ఉన్నాడు. పరీక్ష గడువు ముగిసిన పిమ్మట మానవులంతా దేవుని వైపునకు మరల్చబడతారు. వారు తమతమ కర్మలను బట్టి తగిన ఫలితాన్ని అనుభవిస్తారు.

77. ఓ విశ్వాసులారా! రుకూ సజ్దాలు
చేయండి. మీ ప్రభువును ఆరాధించండి.
మేలుతో కూడిన పనులు చేస్తూ ఉండండి
– తద్వారా మీరు సాఫల్యం పొందే అవ
కాశం ఉంది. 78. దైవమార్గంలో సాధన
చేయవలసిన విధంగా సాధన చేయండి.
ఆయనే మిమ్మల్ని (తన కార్యం కొరకు)
ఎన్నుకున్నాడు. ధర్మావలంబన విష
యంలో ఆయన మిమ్మల్ని ఏ విధం
గానూ ఇబ్బందుల పాల్జేయలేదు. మీ
పితామహుడైన ఇబ్రాహీం ధర్మం (పై నిల
బడండి), ఆయనే మీకు 'ముస్లింలు

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ارْكَعُوْا وَاسْجُدُوْا
وَاعْبُدُوْا رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ
لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ٧٧ وَجَاهِدُوْا فِي اللّٰهِ
حَقَّ جِهَادِهٖ ۭ هُوَ اجْتَبٰىكُمْ وَمَا جَعَلَ
عَلَيْكُمْ فِي الدِّيْنِ مِنْ حَرَجٍ ۭ مِلَّةَ
اَبِيْكُمْ اِبْرٰهِيْمَ ۭ هُوَ سَمّٰىكُمُ
الْمُسْلِمِيْنَ ڏ مِنْ قَبْلُ وَفِيْ هٰذَا لِيَكُوْنَ

(విధేయులు)' అని నామకరణం చేశాడు. ఇంతకు ముందూ, ఈ ఖుర్ఆన్‌లో కూడా (మీ పేరు ఇదే) – తద్వారా ప్రవక్త మీపై సాక్షిగా ఉండాలని! మీరేమో మానవాళికి సాక్షులుగా ఉండాలని! అందుకే నమాజును స్థాపించండి. జకాత్‌ను ఇస్తూ ఉండండి. అల్లాహ్‌ను దృఢంగా ఆశ్రయించండి. ఆయనే మీ యజమాని. ఎంత మంచి యజమాని! ఎంత మంచి సహాయకుడు!!

الرَّسُوْلُ شَهِيْدًا عَلَيْكُمْ وَ تَكُوْنُوْا شُهَدَآءَ عَلَى النَّاسِ ۖ فَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاعْتَصِمُوْا بِاللّٰهِ ؕ هُوَ مَوْلٰىكُمْ ۚ فَنِعْمَ الْمَوْلٰى وَ نِعْمَ النَّصِيْرُ ۝ ع

---

ఈ సూక్తి ముఖ్యంగా ప్రవక్త ప్రియ సహచరులను ఉద్దేశించినది. సాధారణ భావంలో మాత్రం ముస్లిం లందరికీ వర్తిస్తుంది. ఈ మానవ వర్గాన్ని దేవుడు ఒక ప్రత్యేక కార్యం కొరకు ఎన్నుకున్నాడు. అదేమంటే వారు ప్రళయ దినం వరకూ మానవ జాతులన్నింటికీ దేవుని నిజ ధర్మాన్ని పరిచయం చేయాలి. దైవప్రవక్త (స) తన కాలంలో మానవాళికి ఇదే సందేశం ఇచ్చారు. ఆ ప్రవక్త అనుయాయులు కూడా తమతమ కాలాల జనులకు ఈ సందేశమే ఇస్తూ ఉండాలి.

ఈ కార్యం ఎంతో సున్నితమైనది, సంక్లిష్టమైనది కూడాను. దీనికొరకు నిరంతర సాధన అవసరం. నిజభావంలో దైవసన్నిధిలో తలవంచేవారే ఈ కార్యాన్ని నిర్వర్తించ గలరు. ఇతరుల యెడల శ్రేయోభిలాషులుగా ఉండేవారే, ఇతరుల మోక్షం కొరకు తమ సమయాన్ని తమ ధనాన్ని త్యాగం చేసేవారే ఈ మార్గంలో నెగ్గుకు రాగలరు. వారు నిజ భావంలో "ముస్లిం"గా రాణించాలి.

ఈ సత్య సాక్ష్య కార్యక్రమానికి సంబంధించి దేవుడు ఒక ప్రత్యేక వ్యవహారం చేశాడు. అదేమంటే ఈ మార్గంలోని బయటి అవరోధాలన్నింటినీ శాశ్వతంగా తొలగించాడు. వెనుకటి ప్రవక్తలకు, వెనుకటి సమాజాలకు ఎదురయిన అవరోధాలు, అడ్డంకులను నిర్మూలించటానికి దేవుడు అంతిమ దైవప్రవక్త(స) ద్వారా అద్భుతమయిన విప్లవం తెచ్చాడు. ధర్మపథంలో సౌలభ్యాలను కల్పించాడు. ధర్మాన్ని పరిపూర్ణం గావించాడు. దైవగ్రంథం సురక్షితంగా ఉండే ఏర్పాటు చేశాడు. ఇక ముస్లింలు తమ అవివేకం వల్ల తమకు తాముగా ఏవయినా ఇబ్బందులు, అడ్డంకులు సృష్టించు కుంటే అది వేరే విషయం.

# 23. అల్ మోమినూన్
## (విశ్వాసులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قَدۡ اَفۡلَحَ الۡمُؤۡمِنُوۡنَ ۙ ﴿١﴾ الَّذِيۡنَ هُمۡ
فِىۡ صَلَاتِهِمۡ خٰشِعُوۡنَ ۙ ﴿٢﴾ وَالَّذِيۡنَ هُمۡ
عَنِ اللَّغۡوِ مُعۡرِضُوۡنَ ۙ ﴿٣﴾ وَالَّذِيۡنَ هُمۡ
لِلزَّكٰوةِ فٰعِلُوۡنَ ۙ ﴿٤﴾ وَالَّذِيۡنَ هُمۡ
لِفُرُوۡجِهِمۡ حٰفِظُوۡنَ ۙ ﴿٥﴾ اِلَّا عَلٰٓى
اَزۡوَاجِهِمۡ اَوۡ مَا مَلَـكَتۡ اَيۡمَانُهُمۡ فَاِنَّهُمۡ
غَيۡرُ مَلُوۡمِيۡنَ ۚ ﴿٦﴾ فَمَنِ ابۡتَغٰى وَرَآءَ
ذٰلِكَ فَاُولٰٓـئِكَ هُمُ الۡعٰدُوۡنَ ۚ ﴿٧﴾ وَ
الَّذِيۡنَ هُمۡ لِاَمٰنٰتِهِمۡ وَعَهۡدِهِمۡ
رٰعُوۡنَ ۙ ﴿٨﴾ وَالَّذِيۡنَ هُمۡ عَلٰى صَلَوٰتِهِمۡ
يُحَافِظُوۡنَ ۘ ﴿٩﴾
اُولٰٓـئِكَ هُمُ الۡوٰرِثُوۡنَ ۙ ﴿١٠﴾ الَّذِيۡنَ يَرِثُوۡنَ
الۡفِرۡدَوۡسَ ؕ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿١١﴾

◆ 1. నిస్సందేహంగా విశ్వసించినవారు సఫలీకృతులయ్యారు. 2. వారు తమ నమాజులలో అణకువ కలిగి ఉంటారు. 3. ఇంకా, వారు వ్యర్థ విషయాల పట్ల అనాసక్తత చూపుతారు. 4. ఇంకా, వారు జకాత్ చెల్లిస్తూ ఉంటారు. 5. ఇంకా, వారు తమ మర్మస్థానాలను కాపాడుకునే వారై ఉంటారు. 6. కాని తమ అర్థాంగుల నుండి, (షరీయతు ప్రకారం) తమ యాజమాన్యంలోకి వచ్చిన వనితల నుండి కాపాడుకోకపోయినప్పటికీ వారు నిందార్హులు కారు. 7. అయితే ఎవరయినా ఇంతకు మించి కూడా ఆశిస్తే – అలాంటివారే అవధులు మీరిన వారవుతారు. 8. ఇంకా, వారు తమ అప్పగింతల, వాగ్దానాల విషయంలో కడు అప్రమత్తంగా వ్యవహరిస్తారు. 9. ఇంకా, వారు తమ నమాజులను కాపాడుకుంటారు. 10. ఇలాంటి వారే వారసులు కానున్నారు. 11. వారు ఫిర్‌దౌస్ (అనే స్వర్గవనాల) వారసత్వం పొందుతారు. వారందులో సదా ఉంటారు.

---

దేవుని ఈ ప్రపంచంలో విశ్వాసం (ఈమాన్)కల వ్యక్తి మాత్రమే సాఫల్యం పొందుతాడు. అతను కేవలం దేవుని వాడై ఉండాలి. అతని జీవితం అంతర్బాహ్యాల్లో కూడా విశ్వాసంలో రంగరించబడి ఉండాలి.

ఎవరయినా ఒక వ్యక్తికి విశ్వాస భాగ్యం ప్రాప్తిస్తే అది ఒక సాధారణ విషయం కాదు. అది అతని జీవితంలో విప్లవానికి సంకేతం. తత్ఫలితంగా అతను దైవారాధకుడుగా, దైవసన్నిధిలో వినమ్రతతో తల వంచేవాడుగా మారుతాడు. అతను అన్ని విషయాలను చాలా సీరియస్‌గా తీసుకుంటాడు. వ్యర్థ విషయాలలో తన విలువైన కాలాన్ని వృధా గావించడు. అతను తన సంపాదనలోని ఒక నిర్ణీత భాగాన్ని దేవుని పద్దుకు కేటాయిస్తాడు. అవసరార్థులకు సాయం చేస్తాడు. అతను తన లైంగిక వాంఛలను నియంత్రించుకుంటాడు. లైంగిక కోర్కెలను దేవుడు నిర్ధారించిన ధర్మబద్ధమైన హద్దులలో ఉండి తీర్చుకుంటాడు. అతను ఈ ప్రపంచంలో ఒక బాధ్యతాయుతుడైన పౌరునిలా జీవిస్తాడు. ఇతరులకు చెందవలసిన అప్పగింతలలో ద్రోహం చేయడు. ఆడిన మాట తప్పడు.

ఈ విశిష్ఠ గుణాలు ఉన్న దాసులే దైవానికి కావలసిన వారు. దేవుడు మెచ్చినవారు. ఇలాంటివారి కోసమే దేవుడు 'జన్నతుల్ ఫిర్‌దౌస్' అనే ప్రామాణికమయిన లోకాన్ని నిర్మించాడు. మరణానంతరం వారు ఆ స్వర్గవనాలలో ప్రవేశింపజేయబడతారు. ఎల్లకాలం హాయిగా స్వర్గ సుఖాలను ఆస్వాదిస్తూ ఉంటారు.

12. మేము మానవుణ్ణి మట్టి సారంతో సృష్టించాము. 13. తరువాత మేమతన్ని నీటి (వీర్య) బిందువు రూపంలో ఒక సురక్షిత స్థానంలో ఉంచాము. 14. తరువాత మేమా నీటి బిందువును (ఒంటిని అంటిపెట్టుకుని ఉండే) జిగట పదార్థంగా చేశాము. తరువాత దానిని మాంసపు ముద్దగా చేశాము. తరువాత ఆ మాంసపు ముద్దలో ఎముకలను సృజించాము. దరిమిలా ఆ ఎముకలపై మాంసం ఎక్కించాము. ఆపైన మేము దానిని సరికొత్త సృష్టిగా ఆవిష్కరించాము. కనుక అల్లాహ్ ఎంతో శుభప్రదమైనవాడు. అత్యుత్తమ సృష్టికర్త. 15.ఆ తరువాత మీరు తప్పక మరణించవలసి ఉంది. 16. పిమ్మట మీరు ప్రళయదినాన అవశ్యంగా లేపబడతారు.

وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ مِن سُلَالَةٍ مِّن
طِينٍ ﴿١٢﴾ ثُمَّ جَعَلْنَاهُ نُطْفَةً فِي قَرَارٍ
مَّكِينٍ ﴿١٣﴾ ثُمَّ خَلَقْنَا النُّطْفَةَ عَلَقَةً
فَخَلَقْنَا الْعَلَقَةَ مُضْغَةً فَخَلَقْنَا
الْمُضْغَةَ عِظَامًا فَكَسَوْنَا الْعِظَامَ لَحْمًا ثُمَّ
أَنشَأْنَاهُ خَلْقًا آخَرَ ۚ فَتَبَارَكَ اللَّهُ
أَحْسَنُ الْخَالِقِينَ ﴿١٤﴾ ثُمَّ إِنَّكُم بَعْدَ
ذَٰلِكَ لَمَيِّتُونَ ﴿١٥﴾ ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ
تُبْعَثُونَ ﴿١٦﴾

తల్లి కడుపులో శిశువు పెంచబడుతుంది. ప్రాచీన కాలంలో గర్భం దాల్చి నప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు పూర్తి గడువు ఎంత అనేది మనిషికి తెలియదు. 20వ శతాబ్దిలో ఆధునిక సైన్సు పరికరాల ద్వారానే మాతృ గర్భంలో పెరిగే శిశువు దశలను వీక్షించటం సాధ్యమయింది.

అయితే దివ్యఖుర్ఆన్ 14వందల ఏండ్ల క్రితమే మాతృ గర్భంలోని శిశువు పెరిగే దశలను పూసగుచ్చినట్లుగా వివరించింది. అవన్నీ ఆశ్చర్యకరమయిన రీతిలో అచ్చుగుద్దినట్లుగా ఆధునిక సైన్సు చెప్పే విధంగా ఉన్నాయి. దివ్యఖుర్ఆన్ దైవగ్రంథం అనటానికి ఇదొక ప్రబల తార్కాణం.

సృష్టి ప్రక్రియకు సంబంధించిన ఈ సంఘటన అనుదినం మాతృ గర్భంలో జరుగుతూనే ఉంది. ఈ ప్రపంచాన్ని సృష్టించిన సృష్టికర్త అత్యంత పరిపూర్ణుడని ఇది చాటి చెబుతూ ఉంది. అనుదినం మన కళ్లముందు జరిగే ఈ సృష్టి సంఘటన మనకు బోధపరిచేదేమిటంటే మలిసారి సృష్టి కూడా జరగనున్నది. అదంతా దైవప్రవక్తలు మనకు తెలిపినట్లుగానే జరుగుతుంది.

17.మేము మీపైన ఏడు గగన మార్గాలు (సప్తాకాశాలు) నిర్మించాము. మేము సృష్టితాల విషయంలో ప్రమత్తతకు లోనవలేదు. 18. మేము ఆకాశం నుండి ఒక లెక్క ప్రకారం వర్షపు నీటిని కురిపించాము. తరువాత మేము దానిని భూమిలో నిలిపి ఉంచాము. దానిని వెనక్కి తీసుకునే సామర్థ్యం కూడా మాకుంది. 19. తరువాత దానితో మేము మీ కోసం ఖర్జూర తోటలను, ద్రాక్షతోటలను పండించాము. మీ కొరకు వాటిలో పండ్లు పుష్కలంగా ఉన్నాయి. వాటిని మీరు తింటున్నారు. 20. సినాయ్ పర్వత శ్రేణి నుండి వెలికివచ్చే వృక్షాన్ని కూడా మేమే సృష్టించాము. అది నూనెను తీసుకుని మొలకెత్తుతుంది. తినేవారికి కూరగా కూడా ఉపయోగపడుతుంది.

وَلَقَدْ خَلَقْنَا فَوْقَكُمْ سَبْعَ طَرَآئِقَ ۖ وَ
مَا كُنَّا عَنِ الْخَلْقِ غٰفِلِيْنَ ﴿١٧﴾ وَاَنْزَلْنَا
مِنَ السَّمَآءِ مَآءًۢ بِقَدَرٍ فَاَسْكَنّٰهُ فِي
الْاَرْضِ ۖ وَ اِنَّا عَلٰى ذَهَابٍۭ بِهٖ
لَقٰدِرُوْنَ ﴿١٨﴾ فَاَنْشَاْنَا لَكُمْ بِهٖ جَنّٰتٍ
مِّنْ نَّخِيْلٍ وَّاَعْنَابٍ ۘ لَكُمْ فِيْهَا فَوَاكِهُ
كَثِيْرَةٌ وَّ مِنْهَا تَاْكُلُوْنَ ﴿١٩﴾ وَشَجَرَةً
تَخْرُجُ مِنْ طُوْرِ سَيْنَآءَ تَنْۢبُتُ
بِالدُّهْنِ وَ صِبْغٍ لِّلْاٰكِلِيْنَ ﴿٢٠﴾ وَ اِنَّ
لَكُمْ فِي الْاَنْعَامِ لَعِبْرَةً ۭ نُسْقِيْكُمْ مِّمَّا

21. మీ కొరకు పశువులలోనూ గుణ
పాఠం ఉంది. మేము మీకు వాటి కడుపు
లలో ఉన్న పదార్థం నుండి త్రాపు
తున్నాము. మీ కొరకు వాటిలో మరెన్నో
ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మీరు
వాటిని తింటారు కూడాను. 22. మీరు
వాటిపై స్వారీ చేస్తారు. ఓడలపై కూర్చుని
ప్రయాణం చేస్తారు.

فِيْ بُطُوْنِهَا وَلَكُمْ فِيْهَا مَنَافِعُ كَثِيْرَةٌ وَّ
مِنْهَا تَأْكُلُوْنَ ۝٢١ وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ
تُحْمَلُوْنَ ۝٢٢

---

మానవుడు ఒక అల్పమైన ఉనికి. అతనితో పోల్చుకుంటే ఈ విశ్వమండలం చాలా గొప్పది. అయితే విశ్వమండలం అబ్బుర పరచే రీతిలో మనిషి మనుగడతో సమన్వయం చెందుతూ ఉంది.

ఇక్కడ సువిశాలమైన గగన తలంలో నక్షత్రాలు, గ్రహాలు ఎంతో వేగంగా పరిభ్రమిస్తున్నాయి. అసంఖ్యాకమయిన ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ అవి మానవుని కొరకు ఎలాంటి ప్రతికూలతను సృష్టించటం లేదు. వర్షం గనక అత్యధికంగా కురిస్తే జనావాసాలు ధ్వంసమవుతాయి. కాని అది కూడా ఒక హద్దులోనే ఉంటుంది. భూమిలో ఉన్న జల ఒనరులన్నీ భూమిలోపల ఇంకిపోవచ్చు లేదా ఆవిరిగా మారి గాల్లో ఎగిరిపోవచ్చు. కాని అలా జరగటం లేదు.

అదీగాక భూమండలాన్ని చూస్తే; అది కేవలం మానవ మనుగడ కోసమే ఆ విధంగా చేయబడిందని అర్ధమవుతుంది. ఇక్కడ మానవుని ఆహార అవసరాలు మొదలుకుని పారిశ్రామిక అవసరాల వరకు వస్తువులు పుష్కలంగా ఉన్నాయి. భూమిపై నివసించే ఎన్నో జంతువులు పైకి క్రూరంగా కనిపిస్తాయి. కాని దేవుడు వాటిని పలువిధాలుగా మనిషి కొరకు ఉపయుక్తంగా చేశాడు. ఆ పశువుల కడుపు అబ్బురపరిచే విధంగా ఒక కర్మాగారం వంటిది. అది గ్రాసాన్ని, ఆహారాన్ని గ్రహించి వాటిని పాలు,మాంసం వంటి విలువైన, పోషక పదార్థాలుగా మారుస్తుంది. మరెన్నో పశువులు పశువులై ఉండి కూడా అవి తమంతట తాముగా మానవ సేవకై అంకితమైపోయాయి. మానవుడు వాటిపై స్వారీ చేస్తాడు, తన సామగ్రిని ఒకచోటి నుండి మరోచోటికి తరలిస్తాడు. ఈ పశువుల ద్వారా ఇతరత్రా లాభాలు కూడా ఉన్నాయి.

మానవుడు కరుణామయుడైన తన దైవాన్ని తెలుసుకోవాలని, ఆయనకు కృతజ్ఞుడై ఉండాలని ఈ సంఘటనలు కోరుతున్నాయి.

23. మేము నూహ్‌ను అతని జాతి వైపు నకు పంపాము. అతనిలా అన్నాడు: 'నా జాతి జనులారా! మీరు దైవారాధన చేయండి. ఆయన తప్ప మీకు మరో దేవుడు లేడు. ఏమిటి, మీరు భయ పడరా?' 24. అతని జాతిలో తిరస్కా రానికి ఒడిగట్టిన సర్దారులు ఇలా అన్నారు : 'ఈయనా మీలాంటి ఒక మనిషే కదా! ఈయన మీపై పెత్తందారుగా చెలామణీ కావాలనుకుంటున్నాడు. దేవుడే గనక తలచుకుంటే దైవదూతలను పంపి ఉండే వాడు. మేమిలాంటి విషయాన్ని మా పూర్వీకుల ద్వారా ఎన్నడూ వినలేదు. 25. ఇతనొక పిచ్చిపట్టిన వ్యక్తి. కాబట్టి కొన్నాళ్ళపాటు ఇతని విషయంలో నిరీక్షించండి.'

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَقَالَ
يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ
غَيْرُهُ ۖ أَفَلَا تَتَّقُونَ ﴿٢٣﴾ فَقَالَ الْمَلَأُ
الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ مَا هَٰذَا إِلَّا
بَشَرٌ مِّثْلُكُمْ يُرِيدُ أَن يَتَفَضَّلَ
عَلَيْكُمْ وَلَوْ شَاءَ اللَّهُ لَأَنزَلَ
مَلَائِكَةً مَّا سَمِعْنَا بِهَٰذَا فِي آبَائِنَا
الْأَوَّلِينَ ﴿٢٤﴾ إِنْ هُوَ إِلَّا رَجُلٌ بِهِ
جِنَّةٌ فَتَرَبَّصُوا بِهِ حَتَّىٰ حِينٍ ﴿٢٥﴾

---

దైవప్రవక్త హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) జాతి ప్రజలు 'అవిశ్వాసులు' కారు. పైగా వారు హజ్రత్ ఆదమ్(అలైహిస్సలాం) అనుయాయులు. వారు దైవాన్ని, దైవదౌత్యాన్ని నమ్మేవారు. అయినప్పటికీ వారెందుకు నూహ్‌ను నమ్మ నిరాకరించారు? కారణమేమిటి? అంటే హజ్రత్ నూహ్ కూడా వారి కంటికి తమ లాంటి ఒక మామూలు మనిషిగా కనిపించారు.

ప్రవక్త కూడా మానవ మాత్రుడే అయి ఉంటాడు. ఆయన కూడా అందరిలాగే తల్లి–తండ్రి ద్వారా జన్మిస్తాడు. అందువల్ల అతను తన కాలపు ప్రజలకు సామాన్య మానవుడు లాగే కానవస్తాడు. ఆ తరువాతి తరాల వారికి మాత్రమే అతను గొప్ప వైభవంతో కూడిన వాడుగా అనిపిస్తాడు. అందుకే సమకాలీన ప్రజలు తమ ప్రవక్తను తెలుసుకోలేకపోతారు. వారు ప్రవక్తను ఒక పిచ్చివాని క్రింద జమకట్టి, అతని మాటలను ఉపేక్షిస్తారు.

26. నూహ్ ఇలా నివేదించుకున్నాడు : 'నా ప్రభూ! నీవు నాకు తోడ్పడు. వీళ్లు నన్ను అసత్యవాది' అని ధిక్కరించారు.

قَالَ رَبِّ انصُرْنِي بِمَا كَذَّبُونِ ﴿٢٦﴾
فَأَوْحَيْنَا إِلَيْهِ أَنِ اصْنَعِ الْفُلْكَ بِأَعْيُنِنَا

27. అందువల్ల మేమతనికి వహీ పంపాము – 'నీవు నా పర్యవేక్షణలో మా నిర్దేశానుసారం ఓడ నిర్మించుకో. మరి మా ఆజ్ఞ వచ్చేసినపుడు, భూమిలో నుండి నీరు పెల్లుబికినప్పుడు, అన్ని రకాల జంతువుల్లో నుంచి ఒక్కో జత చొప్పున తీసుకుని (ఓడలో) పయనం సాగించు. నీ ఇంటి వారలను కూడా ఎక్కించుకో. అయితే వారిలో ఎవరి గురించి ముందుగానే నిర్ణయమై పోయిందో వారిని వదిలేయ్. అన్యాయానికి ఒడిగట్టిన వారిని గురించి మాత్రం నాతో మాట్లాడకు. ఖచ్చితంగా వారు మునిగిపోయేవారే!

وَ وَحْيِنَا فَاِذَا جَآءَ اَمْرُنَا وَفَارَ
التَّنُّوْرُ ۙ فَاسْلُكْ فِيْهَا مِنْ كُلٍّ زَوْجَيْنِ
اثْنَيْنِ وَاَهْلَكَ اِلَّا مَنْ سَبَقَ عَلَيْهِ
الْقَوْلُ مِنْهُمْ ۚ وَلَا تُخَاطِبْنِىْ فِى
الَّذِيْنَ ظَلَمُوْا ۚ اِنَّهُمْ مُّغْرَقُوْنَ ﴿٢٧﴾

---

హజ్రత్ నూహ్ సుదీర్ఘకాలం వరకు తన జాతి జనులకు దైవోపదేశం చేశారు. కాని వారు ఆయన మాటలను పెడచెవిన పెట్టారు. ఆఖరికి దైవప్రవక్త నూహ్ తన ప్రభువును ఇలా ప్రార్థించారు : 'ప్రభూ! నా సందేశానికి వీరు ఏమాత్రం ప్రభావితులు కాలేదు. ఎంతగా నచ్చజెప్పినా సత్యం వీరికి అర్థమవటం లేదు. ఇక నీవే వారిపై సత్యాన్ని ప్రస్ఫుటం చెయ్యి.' అందువల్ల దైవాజ్ఞతో భయంకరమయిన తుఫాను వచ్చింది. నూహ్‌ను విశ్వసించిన కొద్దిమంది విశ్వాసులు తప్ప మిగిలిన వారంతా అంతమొందించబడ్డారు.

సత్య విషయాన్ని అంగీకరించకపోవటమే అతి పెద్ద అన్యాయం (జుల్మ్). ఈ అన్యాయానికి ఒడిగట్టిన వారిని ఏదో ఒక సమయంలో దేవుడు పట్టుకుంటాడు. ఆ పట్టు చాలా గట్టిదై ఉంటుంది. దాని నుండి వారిని రక్షించేవాడెవడూ ఉండడు.

28. నువ్వూ, నీ వెంట ఉన్నవారంతా ఓడలో ఎక్కిన మీదట ఇలా ప్రార్థించు: 'దుర్మార్గ జనుల బారి నుండి మమ్మల్ని రక్షించిన దైవానికే కృతజ్ఞతలు.' 29. ఇంకా ఇలా వేడుకో: 'నా ప్రభూ! శుభప్రదమైన రీతిలో నన్ను దించు. నీవే

فَاِذَا اسْتَوَيْتَ اَنْتَ وَمَنْ مَّعَكَ عَلَى
الْفُلْكِ فَقُلِ الْحَمْدُ لِلّٰهِ الَّذِىْ نَجّٰنَا
مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٢٨﴾ وَقُلْ رَّبِّ
اَنْزِلْنِىْ مُنْزَلًا مُّبٰرَكًا وَّاَنْتَ خَيْرُ

అత్యుత్తమంగా దించేవాడవు.’ 30. నిశ్చయంగా ఇందులో సూచనలు న్నాయి. నిశ్చయంగా మేము దాసులను పరీక్షిస్తూ ఉంటాము.

الْمُنْزِلِينَ ﴿٢٩﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ وَإِنْ
كُنَّا لَمُبْتَلِينَ ﴿٣٠﴾

---

బహుదైవారాధన మనుషుల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఆ వాతావరణంలో గుప్పెడు మంది విశ్వాసులు మాత్రమే నూహ్‌గారి ఓడలోకి ఎక్కారు. ఆ విధంగా వారు దైవాజ్ఞను శిరసావహించగా, దేవుడు వారిని ఘోర కలి నుండి రక్షించే బాధ్యత తీసుకున్నాడు.

విశ్వాసి తనకు ప్రాప్తించిన ప్రతి సాఫల్యాన్ని దేవుని తరఫునుండి లభించిన సాఫల్యంగా భావిస్తాడు. అందుకే అతను ప్రతి విజయానికి దైవానికే కృతజ్ఞతాంజలి ఘటిస్తాడు. ఇక నూహ్ కాలంలో వచ్చిన జలప్రళయం నుండి ఎవరయినా రక్షించబడ్డారంటే అది కేవలం దైవ సహాయమే. ఆ సందర్భంగా ఒక విశ్వాసి నోట వెలువడే కృతజ్ఞతా పూర్వక వాక్యాలు ఎలా ఉంటాయో పై ఆయతుల ద్వారా విదితమవుతోంది. అతడు వర్తమానంలో దేవుని తోడ్పాటును అంగీకరిస్తూ భవిష్యత్తులో మరింత సహాయం కొరకు అభ్యర్థించుకుంటాడు. ఎందుకంటే వర్తమానమయినా, భవిష్యత్తు అయినా దైవాధీనమై ఉంటుందని అతనికి తెలుసు.

31. వారి తదనంతరం మేము మరో తరాన్ని ప్రభవింపజేశాము. 32. తరువాత వారి వద్దకు స్వయంగా వారిలో నుండే ఒక ప్రవక్తను పంపాము. (అతని సందేశం కూడా ఇదే), ‘మీరు మీ నిజ దైవాన్నే సేవించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు. ఏమి, మీరు భయపడరా?’ 33. (సమాధానంగా) తిరస్కారులు, పరలోకంలో సమావేశమవటాన్ని త్రోసిపుచ్చినవారు, ప్రాపంచిక జీవితంలో మేము సుఖ విలాసాలను ప్రసాదించినటువంటి అతని జాతి నాయకులు ఇలా అన్నారు: ‘ఇతనూ మీలాంటి ఓ సామాన్య మానవుడే. మీరు తినేదే ఇతనూ తింటున్నాడు. మీరు త్రాగేదే

ثُمَّ أَنْشَأْنَا مِنْ بَعْدِهِمْ قَرْنًا
آخَرِينَ ﴿٣١﴾ فَأَرْسَلْنَا فِيهِمْ رَسُولًا
مِنْهُمْ أَنِ اعْبُدُوا اللَّهَ مَا لَكُمْ مِنْ إِلَٰهٍ
غَيْرُهُ ۖ أَفَلَا تَتَّقُونَ ﴿٣٢﴾ ع
وَقَالَ الْمَلَأُ مِنْ قَوْمِهِ الَّذِينَ كَفَرُوا
وَكَذَّبُوا بِلِقَاءِ الْآخِرَةِ وَأَتْرَفْنَاهُمْ فِي
الْحَيَاةِ الدُّنْيَا مَا هَٰذَا إِلَّا بَشَرٌ
مِثْلُكُمْ يَأْكُلُ مِمَّا تَأْكُلُونَ مِنْهُ وَ

يَشْرَبُ مِمَّا تَشْرَبُوْنَ ﴿٣٣﴾ وَلَئِنْ اَطَعْتُمْ
بَشَرًا مِّثْلَكُمْ اِنَّكُمْ اِذًا لَّخٰسِرُوْنَ ﴿٣٤﴾

ఇతనూ త్రాగుతున్నాడు. 34. మీలాంటి ఒక మనిషి చెప్పినట్లుగా మీరు గనక మసలుకున్నారంటే, మీరు నష్టపోవటం ఖాయం.'

---

నూహ్ నావ ద్వారా రక్షించబడిన విశ్వాసుల సంతానం పెరిగింది. కొన్ని శతాబ్దాల తరువాత వారు కూడా అపమార్గానికి లోనయ్యారు. బహుశా అది ఆద్ జాతి అయి ఉండవచ్చు. వారు నిజ దైవాన్ని విస్మరించి దైవేతరుల పూజలో నిమగ్నులయ్యారు. అందువల్ల వారి సంస్కరణ నిమిత్తం మరో ప్రవక్త పంపబడ్డారు. ఆ ప్రవక్త వారికి సత్యాన్ని విశదీకరించాడు.

కాని మళ్లీ చరిత్ర పునరావృతం అయింది. ఆ జాతి సర్దారులు ప్రవక్తకు విరోధులైపోయారు. ఆ సర్దారులు ఎవరో కాదు, ప్రజల మనో రథానికనుగుణంగా నడుచుకుంటూ అధికార పగ్గాలు పట్టుకొన్నవారే. దానికితోడు సిరిసంపదలు కూడా వారికి పుష్కలంగా లభించినాయి. మానవ బలహీనత ఏమిటంటే తనకు గనక ధనం, అధికారం లభిస్తే చాలు, తాను సత్యమార్గంపై ఉండటం వల్లనే తనకు యివన్నీ పుష్కలంగా ప్రాప్తించాయని అనుకుంటాడు.

అదే సమయంలో దైవప్రవక్త వద్ద అధికారంగానీ, జనసందోహం గానీ లేదు. అతనివద్ద డబ్బు కూడా లేదు. అందుకే వారు దైవప్రవక్తను అల్పుని క్రింద జమ కట్టారు.

اَيَعِدُكُمْ اَنَّكُمْ اِذَا مِتُّمْ وَكُنْتُمْ تُرَابًا وَّ
عِظَامًا اَنَّكُمْ مُّخْرَجُوْنَ ﴿٣٥﴾ هَيْهَاتَ
هَيْهَاتَ لِمَا تُوْعَدُوْنَ ﴿٣٦﴾ اِنْ هِيَ اِلَّا
حَيَاتُنَا الدُّنْيَا نَمُوْتُ وَنَحْيَا وَمَا نَحْنُ
بِمَبْعُوْثِيْنَ ﴿٣٧﴾ اِنْ هُوَ اِلَّا رَجُلُ
افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا وَّ مَا نَحْنُ لَهٗ
بِمُؤْمِنِيْنَ ﴿٣٨﴾

35. ఏమిటి, మీరు మరణించి, మట్టిగా, ఎముకలుగా మారిపోయిన మీదట కూడా, మళ్లీ మీరు వెలికి తీయబడతారని ఈ వ్యక్తి అంటున్నాడా? 36. అసంభవం. మీకు చేయబడే ఈ వాగ్దానం నెరవేరటమనేది అసంభవం. 37. జీవితమంటే ప్రస్తుతమున్న ఈ ప్రాపంచిక జీవితమే. మనం ఇక్కడే చస్తాము, ఇక్కడే బ్రతుకుతాము. మనం మళ్లీ తిరిగిలేపబడటం అనేది ఉండదు. 38. ఇక ఈ వ్యక్తి విషయానికివస్తే, ఇతను దైవానికి అసత్యాన్ని ఆపాదిస్తున్నాడు. మేము ఇతన్ని నమ్మబోము.'

---

ఒక్కోసారి మనిషి పూర్తిగా ప్రాపంచిక వ్యామోహంలో కూరుకుపోతాడు. అతడు పరలోకాన్ని బొత్తిగా విస్మరిస్తాడు. పరలోక విస్మరణ ఒక్కోసారి అతన్ని తలబిరుసుగా మార్చివేస్తుంది. అసలు పరలోకం అనేదే లేదు, కాబట్టి ఈ రోజు లభించే వాటిని తనివి తీరా జుర్రుకోండి, రేపటి అనూహ్యమైన లాభం కోసం ఈనాటి నిశ్చయమైన లాభాన్ని వదలకండి అని అనేస్తాడు.

"ఆ వ్యక్తి దైవానికి అసత్యాన్ని ఆపాదిస్తున్నాడు". ఈ వచనానికి కూడా రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి: ఆ వాక్యాన్ని తన నోటితో పలకటం, రెండు: సత్యసందేశ ప్రదాతను బొత్తిగా నిర్లక్ష్యం చేయటం. అతను చెప్పే మాటలను ఒక ఉన్మాదుని మాటల్లా పరిగణించటం.

قَالَ رَبِّ انْصُرْنِيْ بِمَا كَذَّبُوْنِ ﴿٣٩﴾ قَالَ عَمَّا قَلِيْلٍ لَّيُصْبِحُنَّ نٰدِمِيْنَ ﴿٤٠﴾ فَاَخَذَتْهُمُ الصَّيْحَةُ بِالْحَقِّ فَجَعَلْنٰهُمْ غُثَآءً ۚ فَبُعْدًا لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٤١﴾

39. ప్రవక్త ఇలా వేడుకున్నాడు: 'నా ప్రభూ! వీళ్ళ ధిక్కార వైఖరికి ప్రతిగా నాకు సహాయపడు.' 40. సెలవీయ బడింది : 'తమ వైఖరిపై వీళ్ళు బాధపడే సమయం శీఘ్రంగానే వస్తుంది.' 41. ఎట్టకేలకు సత్యబద్ధంగానే వారిని ఒక భయంకరమయిన కేక కబళించింది. తరువాత మేము వాళ్ళను చెత్తాచెదారంగా చేసేశాము. దుర్మార్గ జనులు దూరమవు గాక!

---

దైవప్రవక్త ఏ విషయాన్ని ప్రకటించటానికి ఏతెంచుతాడో అదేదో సాధారణ విషయం కాదు, అది ఈ విశ్వంలోనే అత్యంత కఠోరమైన వాస్తవం. అయితే దైవప్రవక్త ఈ వాస్తవాన్ని కేవలం ప్రమాణం (నిదర్శనం) రూపంలోనే సమర్పిస్తాడు. ప్రమాణం రూపంలోనే దానిని తెలుసుకుని, తమను తాము దానికి అంకితం చేసుకునేవారే సిసలయిన విశ్వాసులు.

ఏ మానవ వర్గమైనా 'యదార్థాన్ని' ప్రమాణం (నిదర్శనం) రూపంలో తెలుసుకునే దక్షత తన వద్ద లేదని తుదిసారిగా నిరూపించుకుంటే, అప్పుడు దేవుడు ఆ యదార్థాన్ని 'గద్దింపు' (కేక, విస్ఫోటనం) రూపంలో ప్రస్ఫుటం చేస్తాడు. ఆ విస్ఫోటనాన్ని ఎదుర్కొనే శక్తి, సాహసం ఎవరిలోనూ ఉండవు. అయితే 'యదార్థం' విస్ఫోటనం రూపంలో బహిర్గతమైనప్పుడు, అది విశ్వసించే సమయం అయి ఉండదు. అది ఫలితాన్ని అనుభవించే సమయమై ఉంటుంది. 'యదార్థం' భయంకరమైన

గర్జన రూపంలో వ్యక్తమైనప్పుడు, దానిని ప్రపంచంలో తిరస్కరిస్తూ ఉండేవాడు పరలోకంలో శాశ్వతంగా తన మూర్ఖత్వంపై విలపిస్తూ ఉండాల్సిందే. ఎందుకంటే ప్రపంచంలో యదార్ధం అతని కర్ణపుటాలకు తాకినప్పుడు, ఆ శబ్దంలోనికి జొరబడ కుండా అతను చెవులు మూసుకునేవాడు.

42. మరి వారి అనంతరం మేము ఎన్నో తరాలను పుట్టించాము. 43. ఏ సముదాయం కూడా తన వాగ్దాన సమయానికి ముందుకు పోవటంగానీ, దానికి వెనుక ఉండటం గానీ జరగలేదు. 44. తరువాత మేము నిరాఘాటంగా మా ప్రవక్తలను పంపాము. ఎప్పుడు, ఏ సముదాయం వద్దకు దాని ప్రవక్త వచ్చినా, వారు అతనిని అబద్ధీకుడంటూ త్రోసిపుచ్చారు. అందుకే మేము ఒకరి తరువాత ఒకరిని తుదముట్టించి, వారిని 'జరిగిన కథలు'గా చేసివేశాము. కనుక నమ్మినడుచుకోని జనులు దూరమవు గాక!

ثُمَّ أَنشَأْنَا مِنۢ بَعْدِهِمْ قُرُونًا
ءَاخَرِينَ ﴿٤٢﴾ مَا تَسْبِقُ مِنْ أُمَّةٍ أَجَلَهَا
وَمَا يَسْتَـْٔخِرُونَ ﴿٤٣﴾ ثُمَّ أَرْسَلْنَا
رُسُلَنَا تَتْرَا ۖ كُلَّمَا جَآءَ أُمَّةً
رَّسُولُهَا كَذَّبُوهُ ۚ فَأَتْبَعْنَا بَعْضَهُم
بَعْضًا وَجَعَلْنَٰهُمْ أَحَادِيثَ ۚ فَبُعْدًا
لِّقَوْمٍ لَّا يُؤْمِنُونَ ﴿٤٤﴾

---

ఒక ప్రవక్త తన జాతిని సంస్కరించి పరమ పదించిన తరువాత ఒక కాలం గడిచిన మీదట అతని అనుయాయులలో చెడుగు చోటు చేసుకునేది. అందుకే మరో ప్రవక్త రావలసి వచ్చేది. ఈ విధంగా మనుజ జాతి సంస్కరణ కోసం ఎంతో మంది ప్రవక్తలు ప్రభవించారు. ఆదమ్ అనుచర సముదాయంలో హజ్రత్ నూహ్ వచ్చారు. ఆ తరువాత నూహ్ అనుచర సమాజం (ఆద్)లో హజ్రత్ హూద్ వచ్చారు. హూద్ అనుచర వర్గం (సమూద్)లో హజ్రత్ సాలెహ్ వచ్చారు. కాని మాటిమాటికీ జరిగిందొక్కటే– మాజీలోని ప్రవక్తలను ఆదరించేవారే వర్తమానంలోని ప్రవక్తలను ధిక్కరించేవారు.

దీనికి కారణమేమిటంటే మాజీకి చెందిన ప్రవక్త వెంట ప్రసిద్ధ గాథలుండేవి. ఉల్లేఖనాలుండేవి. ఘనమైన చరిత్ర ఉండేది. వారు తమ జాతి పితలుగా కీర్తి గడించి ఉండేవారు. అందుచేత వారు కళ్ళు మూసుకుని మాజీ ప్రవక్తలను నమ్మేవారు. అలా నమ్మినడుచుకోవటం గర్వకారణంగా భావించేవారు.

కాని సమకాలీన ప్రవక్త పరిస్థితి దానికి భిన్నంగా ఉండేది. ఆ ప్రవక్త వెంట గత చరిత్ర, గత వైభవం ఏమీ ఉండదు. అతన్ని నమ్మటం అంటే కేవలం ఒక యదార్థాన్ని అంగీకరించటం మాత్రమే. హిమాలయ పర్వతాలంతటి ఔన్నత్యంతో సంబంధం ఏర్పరచుకున్న ఘనత తమకు దక్కదు. ఈ కారణంగానే గత కాలపు ప్రవక్తను నమ్మటానికి ఎగబడే జనమే వర్తమాన కాలపు ప్రవక్తను నమ్మి నడుచుకోవటానికి ముందుకు వచ్చేది కాదు.

"నమ్మి నడుచుకోని జనులు దూరమవుగాక! "–దీనిని కాస్త మార్చి చెబితే ఈ భావం వస్తుంది: దేవుని తరఫున రాయబారిగా వచ్చిన వ్యక్తిని రాయబారిగా గుర్తించనివారు దైవ కారుణ్యానికి దూరమవుగాక! వారు దైవప్రవక్తను ఆదరించేది ఎప్పుడు? ఓ సుదీర్ఘ చారిత్రక ప్రక్రియ తర్వాత ఆ ప్రవక్త ఆ జాతి ప్రజల హీరోగా వెలుగొందుతున్నప్పుడా!?

ثُمَّ أَرْسَلْنَا مُوسَىٰ وَأَخَاهُ هَارُونَ
بِآيَاتِنَا وَسُلْطَانٍ مُّبِينٍ ﴿٤٥﴾ إِلَىٰ فِرْعَوْنَ
وَمَلَئِهِ فَاسْتَكْبَرُوا وَكَانُوا قَوْمًا
عَالِينَ ﴿٤٦﴾ فَقَالُوا أَنُؤْمِنُ لِبَشَرَيْنِ
مِثْلِنَا وَقَوْمُهُمَا لَنَا عَابِدُونَ ﴿٤٧﴾
فَكَذَّبُوهُمَا فَكَانُوا مِنَ الْمُهْلَكِينَ ﴿٤٨﴾ وَ
لَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ لَعَلَّهُمْ
يَهْتَدُونَ ﴿٤٩﴾

45. తరువాత మేము మూసాను, అతని సోదరుడైన హారూనును పంపాము – మా సూచనలతో, స్పష్టమయిన ప్రమాణంతో సహా! 46. ఫిరౌన్, అతని ఆస్థాన ప్రముఖుల వద్దకు (పంపాము). కాని వారు అహంకారం ప్రదర్శించారు. అసలే వారు గర్విష్ఠులు. 47. వారిలా అన్నారు : 'ఏమిటి, మా లాంటి ఇద్దరు మానవ మాత్రులను మేము నమ్మి నడుచుకోవాలా? వాస్తవానికి వీళ్ళ జాతివారు మా వద్ద కట్టుబానిసలుగా ఉన్నారు.' 48. ఆ విధంగా వారు వారిరువురినీ అబద్ధీకులుగా చిత్రీకరించి, తరువాత అంతమొందించబడ్డారు. 49. మేము మూసాకు గ్రంథం ప్రసాదించాము – తద్వారా వారు మార్గదర్శకత్వం పొందాలని!

---

హజ్రత్ మూసా, హజ్రత్ హారూనులు (అలైహిముస్సలాం) బనీ ఇస్రాయీల్‌కి చెందినవారు. ఇస్రాయీల్ సంతతివారు ఆ కాలంలో ఈజిప్టులో ఉండేవారు. అక్కడి

పరిపాలకుల దృష్టిలో వారు కార్మికులు, నౌకర్ల వంటివాడు. బనీ ఇస్రాయీల్ వారి ఈ అధమ స్థితే ఫిరౌన్‌కు, అతని జాతి వారికి సత్య స్వీకారంలో అవరోధం అయింది. ఇస్రాయీల్ వంశానికి చెందిన ఒక ప్రవక్తను దైవ రాయబారిగా నమ్మటానికి వారికి అహం అడ్డొచ్చింది. హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఎంతో బలమైన ఆధారాలు, రుజువులు సమర్పించినప్పటికీ పాలితుల వర్గానికి చెందిన వ్యక్తి అందజేసే సత్యాన్ని ధ్రువీకరించటానికి వారికి మనసొప్పలేదు.

ఫలితం సుస్పష్టమే. అల్లాహ్ తన ప్రవక్తకు సహాయం చేశాడు. ఫిరౌన్ తన శక్తులు, ఒనరులన్నింటితో సహా మునిగిపోయాడు.మరో వైపు ప్రవక్తకు సహాయకులుగా నిలిచిన పీడిత జనులపై దేవుడు దయదలిచాడు. మూసా ప్రవక్త ద్వారా వారికి మార్గదర్శకత్వం వహించాడు. ఆ విధంగా ఇహపరాలలో వారి సాఫల్యానికి మార్గం సుగమం చేయబడింది.

50. మేము మర్యమ్ కుమారుణ్ణి, అతని తల్లిని ఒక సూచనగా చేశాము. ఇంకా మేము వారిద్దరికీ ఓ ఎత్తయిన ప్రదేశంలో నివాసం కల్పించాము. అదెంతో ప్రశాంత స్థలం. అక్కడ నీటి ఊట ఒకటి ఉండేది.

وَ جَعَلْنَا ابْنَ مَرْيَمَ وَ اُمَّهٗۤ اٰيَةً
وَّاٰوَيْنٰهُمَاۤ اِلٰى رَبْوَةٍ ذَاتِ قَرَارٍ وَّ
مَعِيْنٍ ۝۵۰

---

హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు– అలైహిస్సలాం) తండ్రి లేకుండా పుట్టడం ఓ విలక్షణమైన సంఘటన. ఇలా ఎందుకు జరిగింది? అంటే అదొక 'సూచనగా' జరిగింది. ప్రాచీన కాలంలో యూదులకు దైవదౌత్య బాధ్యతను మోసే వర్గంగా వైశిష్ట్యం ఉండేది. కాని వారు నిరంతరం తలబిరుసుతనం చూపి ఆ అర్హతను కోల్పోయారు. ఆ అమానతును వారి నుండి లాక్కుని బనీ ఇస్రాయీల్‌కు అప్పజెప్పే తరుణం ఆసన్నమయింది. అందుకే యూదులకు ఆఖరి అవకాశంగా వారి వర్గానికి చెందిన ఆఖరి ప్రవక్తను–అద్భుత రీతిలో – ప్రభవింపజేయటం జరిగింది. దానికితోడు ఆ ప్రవక్తకు అసాధారణమయిన మహిమలు కూడా ప్రసాదించబడ్డాయి. అయినప్పటికీ యూదులు హజ్రత్ మసీహ్‌ను తిరస్కరించటంతో, వారు దైవదౌత్య పరంపరకు యోగ్యులుకారని తేలిపోయింది.

హజ్రత్ మసీహ్ తల్లి గారైన హజ్రత్ మర్యమ్‌కు అది ఎంతో గడ్డుదశ. ఆ స్థితిలో ఆమె జనులకు దూరంగా ఏకాంత ప్రదేశంలో తల దాచుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. అక్కడ ఆమెకు జీవనావసరాలు కూడా లభ్యమవ్వాలి. సుఖ శాంతులు కూడా లభించాలి. ఆమెను ఓ కఠిన పరీక్షకు లోను చేసిన దేవుడు, ఆమెకు ప్రశాంతమైన స్థలాన్ని కూడా సమకూర్చాడు.

51. ఓ ప్రవక్తలారా! పరిశుద్ధమయిన వస్తువులను తినండి. సదాచరణ చేయండి. మీరు ఆచరించేదంతా మాకు తెలుసు. 52. మీ ఈ ధర్మం ఒకే ధర్మం. నేను మీ ప్రభువును. కనుక మీరు నాకు భయపడండి.

يَاَيُّهَا الرُّسُلُ كُلُوْا مِنَ الطَّيِّبٰتِ وَ
اعْمَلُوْا صَالِحًا ؕ اِنِّیْ بِمَا تَعْمَلُوْنَ
عَلِيْمٌ ﴿٥١﴾ وَ اِنَّ هٰذِهٖۤ اُمَّتُكُمْ اُمَّةً
وَّاحِدَةً وَّ اَنَا رَبُّكُمْ فَاتَّقُوْنِ ﴿٥٢﴾

---

దైవధర్మం ఒక్కటే. ఈ ధర్మమే ప్రవక్తలందరికీ తెలియపరచబడింది. అదేమంటే; మనిషి ఒక్కడైన దైవాన్నే మహోన్నతునిగా పొందాలి. ఆయనకే భయపడాలి. తనను అనుక్షణం పర్యవేక్షించే అద్వితీయ దేవుడున్నాడనే విషయం మనిషి మనోమస్తిష్కాలను పెనవేసుకుపోవాలి. మరణానంతరం ఆయన తన నుండి లెక్క తీసుకోనున్నాడనే భావనతో జీవించాలి.

ఈ వాస్తవిక జ్ఞానమే అసలు ధర్మం (దీన్). ఈ భావనతో జీవితం గడిపే వ్యక్తి ప్రపంచ వస్తువుల్లోని పరిశుభ్రమైన, పవిత్రమైన వాటినే తీసుకుంటాడు. అతను తన వ్యవహారాలలో సదా మంచిని, మేలైన పద్ధతినే అవలంబిస్తాడు. దైవానికి సంబంధించిన నిజ జ్ఞానం ఫలితంగా దైవభీతి జనిస్తుంది, దైవభీతి మూలంగా పవిత్ర జీవితం లభిస్తుంది.

53. తరువాత జనులు పరస్పరం (విభేదించుకుని) తమ ధర్మాన్ని ముక్కచెక్కలు చేసుకున్నారు. తరువాత ప్రతి వర్గం వారు తమ వద్ద ఉన్నదానిపైన్నే సంతుష్టులయ్యారు. 54. కాబట్టి వారిని వారి భ్రమలోనే కొంతకాలం పాటు పడి ఉండనివ్వు. 55. ఇంతకీ వారేమనుకుంటున్నారు? మేము వారికి విరివిగా సిరి సంపదలను, సంతానాన్ని ఇస్తుండటం చూసి 56. మేము వారికి లబ్ది చేకూరుస్తామని వారు భావిస్తున్నారా? అసలు వారు విషయాన్ని అర్థం చేసుకునే రకం కాదు.

فَتَقَطَّعُوْۤا اَمْرَهُمْ بَيْنَهُمْ زُبُرًا ؕ كُلُّ
حِزْبٍۭ بِمَا لَدَيْهِمْ فَرِحُوْنَ ﴿٥٣﴾
فَذَرْهُمْ فِیْ غَمْرَتِهِمْ حَتّٰى حِيْنٍ ﴿٥٤﴾
اَيَحْسَبُوْنَ اَنَّمَا نُمِدُّهُمْ بِهٖ مِنْ مَّالٍ
وَّبَنِيْنَ ﴿٥٥﴾ نُسَارِعُ لَهُمْ فِی الْخَيْرٰتِ ؕ
بَلْ لَّا يَشْعُرُوْنَ ﴿٥٦﴾

---

దైవధర్మం తన అసలుసిసలు ఊపిరితో సజీవంగా ఉన్నప్పుడు ఈ జనులలో భయభక్తులను జనింపజేస్తుంది. కాని ఆ ఊపిరి లేకుండా పోయినప్పుడు, అది కేవలం 'గర్వకారణం'గా మాత్రమే ఉంటుంది. ఆ సమయంలోనే ధర్మావలంబీకులు

విభేదించుకుని చెల్లాచెదరైపోతారు. వారిలోని ప్రతి వర్గం వారు తమకు గర్వకారణం అనదగ్గ ఏదో ఒక వస్తువును ఆశ్రయించి, అదే సర్వస్వం అనుకుంటారు. దాంతోనే సంబరపడతారు. గర్వకారణమైన ధర్మాలు సదా అనేకం ఉంటాయి. కాని భయభక్తులు కల ధర్మం మాత్రం సదా ఒక్కటే ఉంటుంది. భయము భక్తి లేని భావాలు భిన్నాభి ప్రాయాల సంఖ్యను పెంచుతూ పోతాయి. భీతిభావన మాత్రం పలు అభిప్రాయాలను అకామడేట్ చేసే పని చేస్తుంది.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి పరీక్షా స్థితిలో ఉన్నాడు. దేవుని జ్ఞాన పరిధిలో ఎవరయినా ఒక వ్యక్తికి లేక ఒక వర్గానికి యివ్వబడిన వ్యవధినిబట్టి ఆ వ్యవధి ముగిసే వరకూ జీవన సామగ్రి తప్పక సమకూర్చబడుతుంది. పరధ్యానంలో పడి ఉన్నవారు ఇది చూసి తాము చేస్తున్నదంతా సరైనదేనని అనుకుంటారు. ఒకవేళ తాము అవలంబించే మార్గం తప్పయినదై ఉంటే తమ సిరిసంపదలు తమ నుండి లాక్కోబడతాయి కదా! అని భావిస్తారు. కాని దైవ సంప్రదాయం ప్రకారం పరీక్షా వ్యవధి ముగిసే వరకూ సాధన సంపత్తులు లాక్కోబడవు.

57. నిశ్చయంగా ఎవరయితే తమ ప్రభువు పట్ల గల భయంతో భీతిల్లుతూ ఉంటారో, 58 మరెవరయితే తమ ప్రభువు సూచనలను నమ్ముతారో' 59. మరెవరయితే తమ ప్రభువుకు సహ వర్తులుగా ఎవరినీ చేర్చకుండా ఉంటారో, 60 ఇంకా (దైవమార్గంలో) ఇవ్వగలిగినది ఇస్తూ కూడా, తాము తమ ప్రభువు వద్దకు మరలి పోవలసి ఉందనే ఆలోచనతో ఎవరి హృదయాలు వణుకుతూ ఉంటాయో 61 – ఇలాంటివారే సత్కార్యాల మార్గంలో ముందుకు దూసుకుపోయేవారు. వారు వాటిని నిర్వర్తించటంలో అందరికన్నా ముందు ఉంటారు. 62. మేము ఎవరిపైన కూడా అతని శక్తికి మించిన బరువును వేయము. మా వద్ద సత్యం పలికే గ్రంథ మొకటి ఉంది. వారికెలాంటి అన్యాయం జరుగదు.

إِنَّ الَّذِينَ هُمْ مِنْ خَشْيَةِ رَبِّهِمْ
مُشْفِقُونَ ﴿٥٧﴾ وَالَّذِينَ هُمْ بِآيَاتِ رَبِّهِمْ
يُؤْمِنُونَ ﴿٥٨﴾ وَالَّذِينَ هُمْ بِرَبِّهِمْ لَا
يُشْرِكُونَ ﴿٥٩﴾ وَالَّذِينَ يُؤْتُونَ مَا
آتَوْا وَقُلُوبُهُمْ وَجِلَةٌ أَنَّهُمْ إِلَىٰ رَبِّهِمْ
رَاجِعُونَ ﴿٦٠﴾ أُولَٰئِكَ يُسَارِعُونَ فِي
الْخَيْرَاتِ وَهُمْ لَهَا سَابِقُونَ ﴿٦١﴾ وَلَا
نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا وَلَدَيْنَا كِتَابٌ
يَنْطِقُ بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٦٢﴾

దేవుని పట్ల భయంతో జీవితం గడిపే వ్యక్తి సాధారణ మనుషుల కన్నా భిన్నంగానే ఉంటాడు. భయభక్తులు అతన్ని అనుక్షణం అప్రమత్తం చేస్తూ ఉంటాయి. అతను ఏది చెప్పినా ఆచితూచి చెబుతాడు. అతని ముందు ఏ వ్యవహారం వచ్చినా దైవనిదర్శనాల వెలుగులో దానిని తరచి చూస్తాడు. అది సరైనదని తెలియగానే గౌరవభావంతో దాని ముందు తలవంచుతాడు. దేవుడు తప్ప ఈ లోకంలో ప్రతిదీ అతని కంటికి తేలిక వస్తువుగానే కనిపిస్తుంది. అతను అంతా చేసి కూడా తానేమీ చేయలేదని తలపోస్తూ ఉంటాడు.

ఈ ప్రపంచంలో మనిషి సాధన (కృషి)కి సంబంధించిన రెండు మార్గాలు తెరచుకుని ఉన్నాయి. 1) ప్రపంచ మార్గం (2) పరలోక మార్గం. పైన ప్రస్తావించిన సద్గుణాలున్నవారు పరలోక మార్గంలోనే పరుగులు తీస్తారు. అయితే ప్రస్తుత ప్రపంచంలో పరలోక మార్గాన పరుగెత్తటం అంత సులభమేమీ కాదు. మనిషి వల్ల ఎన్నో లోటుపాట్లు జరుగుతుంటాయి. కాని అల్లాహ్ ప్రతి మనిషిపై అతని శక్తినిబట్టే భారం వేస్తాడు. శక్తికి మించిన భారం మోపడు. ఈ సూత్రం ప్రకారమే ప్రళయదినాన ప్రతి వ్యక్తికీ న్యాయం లభిస్తుంది. అతడు తన యోగ్యతను బట్టే బహుమానం పొందుతాడు.

63. పైగా వారి హృదయాలే దానిపట్ల అజాగ్రత్తకు లోనై ఉన్నాయి. ఇవిగాక వారు చేసే మరికొన్ని దుశ్చేష్టలు కూడా ఉన్నాయి. 64. చివరకు మేము వారి లోని శ్రీమంతులను శిక్షించటానికి పట్టు కున్నప్పుడు, వారు ఆర్తనాదాలు చేస్తారు. 65. 'ఈ రోజు ఫిర్యాదు చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు మా తరఫున మీకెలాంటి సహాయం లభించదు. 66. మీకు నా వచనాలు వినిపించబడినపుడు, మీరు వీపు త్రిప్పుకుని పారిపోయేవారు. 67.వాటిపట్ల గర్వం ప్రదర్శిస్తూ! కథ చెప్పేవానిని విడిచిపోయినట్లుగా!!'

بَلْ قُلُوبُهُمْ فِي غَمْرَةٍ مِّنْ هَٰذَا وَلَهُمْ
أَعْمَالٌ مِّن دُونِ ذَٰلِكَ هُمْ لَهَا
عَامِلُونَ ﴿٦٣﴾ حَتَّىٰ إِذَا أَخَذْنَا
مُتْرَفِيهِم بِالْعَذَابِ إِذَا هُمْ
يَجْأَرُونَ ﴿٦٤﴾ لَا تَجْأَرُوا الْيَوْمَ إِنَّكُم
مِّنَّا لَا تُنصَرُونَ ﴿٦٥﴾ قَدْ كَانَتْ آيَاتِي
تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ
تَنكِصُونَ ﴿٦٦﴾ مُسْتَكْبِرِينَ بِهِ سَامِرًا
تَهْجُرُونَ ﴿٦٧﴾

---

ప్రాపంచిక వ్యామోహంలో మునిగిపోయిన వారికి దైవ విషయాలు, పరలోక విశేషాలు సహించవు. వారికి ఆసక్తికరమయిన విషయాలు వేరే ఉంటాయి. వ్యర్థమైన

కథలు చెప్పేవానిని విడిచి వెళ్ళినట్లుగా వారు సత్యసందేశ ప్రదాత చేసే బోధనలను, ఉపన్యాసాలను విడిచి వెళ్ళిపోతారు.

కాని దేవుడు (పట్టుకుని) నిలదీసే గడియ ఆసన్నమైనప్పుడు వారు తమ అలసత్వాన్ని వీడి కడు వినమ్రతతో విన్నపాలు చేసుకుంటారు. ఆ క్షణంలో వారు దైవసన్నిధిలో మోకరిల్లుతారు. కాని ఆ సమయంలో మోకరిల్లటం వ్యర్థం. దైవ నిదర్శనాన్ని చూసినప్పుడు మోకరిల్లటమే నిజమైనది, లాభదాయకమైనది. దేవుడు స్వయంగా తన శక్తులతో సాక్షాత్కరించినప్పుడు మోకరిల్లి లాభమేమిటి?

أَفَلَمْ يَدَّبَّرُوا الْقَوْلَ أَمْ جَاءَهُم مَّا
لَمْ يَأْتِ آبَاءَهُمُ الْأَوَّلِينَ ۝٦٨ أَمْ لَمْ
يَعْرِفُوا رَسُولَهُمْ فَهُمْ لَهُ مُنكِرُونَ ۝٦٩
أَمْ يَقُولُونَ بِهِ جِنَّةٌ ۚ بَلْ جَاءَهُم
بِالْحَقِّ وَأَكْثَرُهُمْ لِلْحَقِّ كَارِهُونَ ۝٧٠
وَلَوِ اتَّبَعَ الْحَقُّ أَهْوَاءَهُمْ لَفَسَدَتِ
السَّمَاوَاتُ وَالْأَرْضُ وَمَن فِيهِنَّ ۚ
بَلْ أَتَيْنَاهُم بِذِكْرِهِمْ فَهُمْ عَن ذِكْرِهِم
مُّعْرِضُونَ ۝٧١

68. మరయితే వారు ఈ వాక్కుపై యోచన చేయలేదా? లేక తమ పూర్వీకుల వద్దకు రాని విషయం వారివద్దకు వచ్చినందుకు తటపటాయిస్తున్నారా? 69. లేక తమ ప్రవక్తను గుర్తుపట్టక పోవటం చేత వారతన్ని తృణీకరిస్తున్నారా? 70. లేక అతనికి ఉన్మాదం ఆవహించిందని అంటున్నారా? వాస్తవానికి అతను వారి వద్దకు సత్యం తీసుకుని వచ్చాడు. కాని వారిలో అనేకులకు సత్యమంటేనే గిట్టదు. 71. సత్యమే గనక వారి మనోరథాన్ని ఈడేర్చేవిధంగా ఉంటే భూమ్యాకాశాలు, వాటి మధ్యనున్నవన్నీ విచ్ఛిన్నమైపోయేవి. మేమైతే వారి వద్దకు వారి జ్ఞాపిక (ఉపదేశము)ను పంపాము. కాని వారు మాత్రం తమ జ్ఞాపిక పట్ల విముఖులవుతున్నారు.

---

వాస్తవాలకు అనుగుణంగా ఉండేదే సత్యం. కాని మనోవాంఛా ప్రియుడు సత్యం తన కోర్కెల కనుగుణంగా ఉండాలని కోరుకుంటాడు. అందుకే ఈ రకమయిన మనుషులు సత్యసందేశ ప్రదాత మాటలను విన్నప్పుడు అసహనాన్ని వ్యక్త పరుస్తారు. వారు ఎంతకీ సత్యానికి లోబడి ఉండటానికి ఇష్టపడరు. సత్యం తమకు లోబడి ఉండే మాటైతే ఒప్పుకుంటారు. ఈ మనోభావాల కారణంగానే వారు సత్యానికి

బహుదూరంగా ఉంటారు. వారు సత్యసందేశహరుని స్థాయిని తెలుసుకోరు. తమను తాము సత్యావలంబీకులుగా చాటుకునేందుకు ఏకంగా సత్యసందేశ హరుణ్ణీ తూర్పారబడతారు.

విశ్వమండలంలో సర్వత్రా సంపూర్ణ సమరసం తొణికిసలాడుతోంది. దీనికి భిన్నంగా మానవ సమాజంలోనే అశాంతి,అలజడులు ఉన్నాయి.దీనికి కారణమేమి టంటే విశ్వవ్యవస్థ సత్యం ప్రాతిపదికపై నడుస్తోంది. అంటే అందులో జరగవలసిందే జరుగుతోంది. జరగరానిది జరగటం లేదు.ఇలాంటి పరిస్థితిలో విశ్వవ్యవస్థ కూడా మానవ మనోరథానికి అనుగుణంగా నడవటం మొదలెడితే మానవ సమాజంలో ఏర్పడిన అరాచకమే అక్కడా ఏర్పడుతుంది.

విమర్శ, హితవు ఎదుటి మనిషికి అంత సులభంగా జీర్ణమవదు. దైవదాసులలో బహుకొద్దిమంది మాత్రమే విమర్శను స్వాగతిస్తారు. అత్యధిక మంది దానిని ఉపేక్షించి ముందుకు సాగిపోతుంటారు.

أَمْ تَسْأَلُهُمْ خَرْجًا فَخَرَاجُ رَبِّكَ خَيْرٌ
وَهُوَ خَيْرُ الرَّازِقِينَ ﴿٧٢﴾ وَإِنَّكَ
لَتَدْعُوهُمْ إِلَىٰ صِرَاطٍ مُسْتَقِيمٍ ﴿٧٣﴾ وَ
إِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ عَنِ
الصِّرَاطِ لَنَاكِبُونَ ﴿٧٤﴾

72. (ప్రవక్తా!) నువ్వేమైనా వారి నుండి పారితోషికం అడుగుతున్నావా? నీ ప్రభువు ఇచ్చే పారితోషికమే నీ కొరకు ఎంతో మేలైనది. ఆయన అత్యుత్తమ ఉపాధి ప్రదాత. 73. నిశ్చయంగా నీవు వారిని రుజుమార్గం వైపునకు పిలుస్తు న్నావు. 74. అయితే పరలోకంపై విశ్వాసం లేనివారు మార్గం నుండి వైదొలగిపోయారు.

---

దైవప్రవక్త తాను సంబోధిస్తున్న వ్యక్తులనుండి ఎలాంటి ప్రాపంచిక స్వప్రయోజనాలను ఆశించడు. ప్రవక్తకు– ప్రజలకు మధ్యగల సంబంధం ఆహ్వాన కునికి–ఆహూతులకు మధ్య ఉండే సంబంధం లాంటిదే. సత్య సందేశ ప్రదాత ఒకవైపు జనులను పరలోక సాఫల్యం వైపునకు పిలుస్తూనే మరోవైపు వారినుండి ప్రాపంచిక స్వలాభాలను ఆశిస్తే జనుల దృష్టిలో అతని పిలుపు హాస్యాస్పదం అయిపోతుంది.అందుకే దైవప్రవక్త ఆహూతుల నుండి ఎలాంటి భౌతిక ప్రయోజ నాలను ఆశించడు– తత్కారణంగా అతనెంత నష్టాన్ని భరించవలసి వచ్చినా సరే!

సత్యసందేశ ప్రదాత అసలు వేతనం అతని వద్ద ఉన్న సత్యమే. దేవుని వాస్తవ జ్ఞానం అతని మూలధనం. సందేశ ప్రధానమైన జీవితం గడపటం వల్ల

అతనికి కలిగే దైవిక అనుభవాలే అతని ఆత్మకు బలాన్ని ఇస్తూ ఉంటాయి. ఉన్నతాశయం కొరకు నిమగ్నమవటం వల్ల కలిగే మధురానుభూతి అతని మనసుకు శాంతిని, నెమ్మదిని చేకూరుస్తూ ఉంటాయి.

పరలోక చింతన కల వ్యక్తి మాత్రమే సత్యసందేశాన్ని స్వీకరిస్తాడు. పరలోక భావన మనిషిని ఆలోచింపజేస్తుంది. యదార్థాన్ని అంగీకరించేలా చేస్తుంది. ఈ చిత్తశుద్ధి లేని మనిషి ఎన్నటికీ యదార్థాన్ని అంగీకరించడు.


وَلَوْ رَحِمْنَاهُمْ وَكَشَفْنَا مَا بِهِم مِّن
ضُرٍّ لَّلَجُّوا فِي طُغْيَانِهِمْ يَعْمَهُونَ ۝٧٥
وَلَقَدْ أَخَذْنَاهُم بِالْعَذَابِ فَمَا
اسْتَكَانُوا لِرَبِّهِمْ وَمَا يَتَضَرَّعُونَ ۝٧٦
حَتَّىٰ إِذَا فَتَحْنَا عَلَيْهِم بَابًا ذَا عَذَابٍ
شَدِيدٍ إِذَا هُمْ فِيهِ مُبْلِسُونَ ۝٧٧

75. ఒకవేళ మేము వారిపై జాలి చూపినా, వారికి కలిగే బాధలను దూరం చేసినాసరే వారు మార్గవిహీనులై తమ తలబిరుసుతనంలో మునిగి ఉంటారు. 76. మేము వారిని శిక్షిం చేందుకు పట్టుకున్నాము. అయినా వారు తమ ప్రభువు ముందు లొంగటం గానీ, తమ అశక్తతను అభివ్యక్తం చేయటంగానీ జరగలేదు. 77. చివరికి మేము వారిపై కఠిన శిక్షా ద్వారాన్ని తెరచివేసినపుడు దిగ్భ్రాంతికి లోనవు తారు.

---

మహాప్రవక్త (సఅసం) సందేశాన్ని మక్కాలోని ఖురైషులు త్రోసిపుచ్చినప్పుడు దేవుడు కొన్ని సంవత్సరాలపాటు మక్కా వారిని కరువు కాటకాలకు లోనుచేశాడు. ఆ కరువు ఎంత తీవ్రతరం అయిందంటే కొంతమంది గత్యంతరం లేక మృత జంతువులను తినవలసి వచ్చింది. ఇది దైవ సంప్రదాయం. ఏదయినా ఒక వర్గం తలబిరుసుతనానికి ఒడిగట్టి, సత్యోపదేశాన్ని త్రోసిపుచ్చినప్పుడు హెచ్చరికగా దేవుడు ఆ జాతిపై శిక్షను అవతరింపజేస్తాడు. ఆ విధంగానయినా వారి హృదయాలు ద్రవిస్తాయని, వారు సత్యం వైపునకు మరలుతారని ఆశించబడుతుంది.

కాని చరిత్ర చాటి చెప్పేదేమిటంటే మనిషి సుభిక్షం నుండి గాని, దుర్భిక్షం నుండి గానీ గుణపాఠం నేర్చుకోడు. మనిషి అల్లాహ్ వైపునకు మరలాలన్నదే దీని ఉద్దేశమై ఉంటుంది. కాని మనిషి ఏం చేస్తాడు? కలిమి ప్రాప్తించినప్పుడు అదంతా తన ప్రతిభవల్లనే అంటాడు. లేమి దాపురిస్తే మాత్రం కాలం ఖర్మం కలసిరాలే దంటాడు. ఆ విధంగా అతను రెండు రకాల పరిస్థితుల నుండి కూడా గుణపాఠం గ్రహించడు.

మనిషి ఇలాగే పరధ్యానంలో పడి ఉంటాడు. కడకు దేవుని అంతిమ నిర్ణయం రానేవస్తుంది. అతనికి అప్పుడు అర్ధమవుతుంది – తాను ఇహలోకంలో దేనిని పట్టించుకోలేదో అదే అత్యంత ముఖ్య విషయమని!

78. ఆయనే మీకు చెవులు, కళ్ళు, హృదయాలను ఇచ్చినవాడు. అయినా మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది బహు తక్కువ. 79. ఆయనే మిమ్మల్ని అవనిలో వ్యాపింపజేశాడు. ఎట్టకేలకు మీరు ఆయన వద్దకే సమీకరించబడతారు. 80. జీవన్మరణాల ప్రదాత కూడా ఆయనే. రేయింబవళ్ళలో వచ్చే మార్పు కూడా ఆయన అధీనంలోనే ఉంది. మరయితే మీరు అర్ధం చేసుకోరా?

وَ هُوَ الَّذِيْٓ اَنْشَاَ لَكُمُ السَّمْعَ وَ
الْاَبْصَارَ وَ الْاَفْـِٕدَةَ ؕ قَلِيْلًا مَّا
تَشْكُرُوْنَ ۝ وَهُوَ الَّذِيْ ذَرَاَكُمْ فِي
الْاَرْضِ وَ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝ وَهُوَ
الَّذِيْ يُحْيٖ وَ يُمِيْتُ وَ لَهُ اخْتِلَافُ
الَّيْلِ وَالنَّهَارِ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ۝

---

మానవుడు ఈ జగతిలో విలక్షణమైన సృష్టి. అతనికి వినే, కనే, ఆలోచించే గొప్ప శక్తి సామర్థ్యాలు ఇవ్వబడ్డాయి. ఈ ప్రత్యేక శక్తులు ప్రత్యేక లక్ష్యం కొరకే ప్రసాదించబడ్డాయి. అదేమిటంటే మానవుడు తన తెలివితేటలను జీవిత వాస్తవికతను తెలుసుకునేందుకు ఉపయోగించాలి. అతను తన చెవులతో ఇక్కడ వినిపించబడే సత్యవాణిని వినాలి. అతను తన కళ్లతో ప్రపంచం నలుమూలలా విస్తరించివున్న నిదర్శనాలను వీక్షించాలి. అతను తన ఆలోచించే శక్తులను సద్వినియోగం చేసుకుని ఆ విషయాల లోతుల్లోకి వెళ్ళాలి. కళ్లు చెవులు హృదయాలకుగాను కృతజ్ఞత లర్పించటం అంటే యిదే. ప్రస్తుత ప్రపంచంలో ఈ కృతజ్ఞతా భావం తెలుపుకోనివారు దేవుని బహుమానాలకు అర్హులు కారని శాశ్వతంగా నిరూపించుకుంటున్నారన్నమాట!

ప్రపంచంలో అభివ్యక్తమయ్యే దేవుని గుణాలలో ఒకటేమంటే, ఆయన సజీవుణ్ణి మృతునిగానూ, మృతుణ్ణి సజీవునిగానూ చేస్తున్నాడు. ఆయన రాత్రిని పగలుగా చేసినట్లే ప్రజలపై ఉన్న అలసత్వపు ఆచ్ఛాదనను తొలగిస్తాడు. ఆ తరువాత వస్తువుల వాస్తవికత ఏమిటో జనులకు తెలిసివస్తుంది.

81. అంతచేసీ వీరు తమ పూర్వీకులు చెప్పిన మాటే చెప్పారు. 82. ఇలా అన్నారు : 'ఏమిటి, మేము చచ్చి, మట్టై, ఎముకలైనాక కూడా మళ్లీ లేపబడ

بَلْ قَالُوْا مِثْلَ مَا قَالَ الْاَوَّلُوْنَ ۝
قَالُوْٓا ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّ عِظَامًا ءَ

إِنَّا لَمَبْعُوثُونَ ۝٨٢ لَقَدْ وُعِدْنَا نَحْنُ
وَآبَاؤُنَا هَٰذَا مِن قَبْلُ إِنْ هَٰذَا إِلَّا
أَسَاطِيرُ الْأَوَّلِينَ ۝٨٣

తావూ? 83. ఇలాంటి వాగ్దానమే మాకూ, మా తాతముత్తాతలకు కూడా చేయబడింది. ఇవి పాతకాలపు కట్టు కథలు తప్ప మరేమీ కావు.'

---

మనిషికి బుద్ధి ఇవ్వబడింది. విషయాల లోతుల్లోకి వెళ్ళి, అందలి యదార్థాలను పరికించి అర్థం చేసుకునే సామర్థ్యం బుద్ధిలో ఉంది. కాని నిజభావంలో మానవుడు బుద్ధిని సద్వినియోగం చేసుకోవటమనేది చాలా తక్కువ. అతను బాహ్య స్వరూపాన్ని బట్టి ఒక అభిప్రాయానికి వస్తుంటాడు. గత కాలంలోని వారూ అలాగే చేశారు, వర్తమానంలోని వారు కూడా అదే చేస్తున్నారు.

మరణానంతరం తిరిగి లేపబడటాన్ని సూటిగా నిరాకరించేవారు తక్కువ మందే ఉంటారు. చాలా మంది ఈ నమ్మకాన్ని క్రియాత్మకంగా నిరూపించుకోరు. ఒకవైపు వారు లాంఛనప్రాయంగా మరణానంతర జీవితంపై నమ్మకాన్ని చాటు కుంటూనే మరోవైపు నమ్మకం లేని వారి మాదిరిగా జీవిస్తూ ఉంటారు.

قُل لِّمَنِ الْأَرْضُ وَمَن فِيهَا إِن كُنتُمْ
تَعْلَمُونَ ۝٨٤ سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا
تَذَكَّرُونَ ۝٨٥ قُلْ مَن رَّبُّ السَّمَاوَاتِ
السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيمِ ۝٨٦
سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَتَّقُونَ ۝٨٧
قُلْ مَن بِيَدِهِ مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَهُوَ
يُجِيرُ وَلَا يُجَارُ عَلَيْهِ إِن كُنتُمْ
تَعْلَمُونَ ۝٨٨ سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ فَأَنَّىٰ
تُسْحَرُونَ ۝٨٩

84. (ప్రవక్తా!) వారిని అడుగు : 'ఈ భూమి, అందులో ఉన్న సమస్తం ఎవరిదో మీకు తెలిస్తే (చెప్పండి)? 85. 'అల్లాహ్‌దే' అని వారంటారు. 'మరయితే మీరు ఆలోచించరా?' అని అడుగు. 86. వారిని ఇలా అడుగు: 'సప్తాకాశాలకు యజమాని ఎవరు? మహోన్నతమైన అధికార పీఠానికి (అర్ష్‌కు) అధిపతి ఎవరు?' 87. 'అల్లాహ్‌యే' అని వారంటారు. 'మరలాంటప్పుడు మీరు భయభక్తులతో ఎందుకు వ్యవహరించరు?' అని వారిని నిలదీసి అడుగు. 88. ఇలా అడుగు : 'ప్రతి వస్తువుకు సంబంధించిన అధికారం హస్తగతమై ఉన్న వాడెవడు? శరణు ఇచ్చేవాడెవడు? ఎవరికి వ్యతిరేకంగా ఎలాంటి శరణు లభించదో ఆయన ఎవరు? మీకు తెలిస్తే చెప్పండి?'

89. 'ఇవన్నీ అల్లాహ్‌కే స్వంతం' అని వారంటారు. వారితో చెప్పు : 'మరలాం టప్పుడు మీరు ఎటువైపు నుండి వశీకరించబడుతున్నారు?'

---

ఈ సూక్తులలో సైద్ధాంతిక వైరుధ్యం గురించి చెప్పబడింది. అన్ని కాలాల ప్రజలు ఈ రకమయిన వైరుధ్యానికి లోనవుతుంటారు. ఇలాంటి వారిలో ముష్రిక్కులూ ఉంటారు, ఇతరులు కూడా ఉంటారు. దైవాన్ని నమ్మేవారు, నాస్తికులు కూడా ఈ విధమయిన వ్యాఘాతానికి లోనవుతుంటారు.

భూమ్యాకాశాల నిర్మాత ఒక్కడైన అల్లాహ్‌యే అని చాలామంది అంగీకరిస్తారు. ఆయనే ఈ వ్యవస్థను నడుపుతున్నాడని, సర్వాధికారాలు ఆయన హస్తగతమై ఉన్నాయని నమ్ముతారు. అయితే ఇలా నమ్మినప్పుడు ఆ ప్రభావం వారి జీవితాలపై తప్పనిసరిగా పడాలి. కాని ఆ ప్రభావం కనిపించదు.

ఈ విశ్వాసం వారి విచారధారను మార్చాలి. దైవభావన వారిని కదిలించాలి. వారిలో దైవభీతి పెల్లుబకాలి. వారి ముందు సత్యం వచ్చినప్పుడల్లా వారు నిస్సంకోచంగా దాని ముందు ఆత్మసమర్పణ చేసుకోవాలి. కాని అలా జరగటం లేదు. వారు విశ్వాసపరంగానయితే దైవాన్ని అంగీకరిస్తున్నారు. కాని వారి నమ్మకం – వారి వాస్తవ జీవితం వేర్వేరుగా ఉంటున్నాయి..

దైవభావన ఉన్న మనిషి వశీకరణకు లోనవడు. మోసగించబడడు. కాని ఇతరత్రా వస్తువులు అతని దృష్టిని అమితంగా ఆకర్షిస్తాయి. కడు విచిత్రం మనిషి వ్యవహారం!

90. నిజానికి మేము వారివద్దకు సత్యాన్ని తీసుకువచ్చాము. కాని వారే అసలు అబద్ధాలకోరులు. 91. అల్లాహ్ ఎవరినీ కుమారునిగా చేసుకోలేదు. ఆయనతో పాటు మరో ఆరాధ్య దైవం కూడా లేదు. ఒకవేళ అలాంటిదేదయినా ఉండి ఉంటే ప్రతి దేవుడూ తాను సృష్టించిన వాటిని తీసుకుని వేరైపోయేవాడు. ఆధిపత్యం కోసం ఒకడింకొకడిపై దండెత్తివచ్చేవాడు. వారు కల్పించే వాటికి అల్లాహ్ అతీ

بَلْ اَتَيْنٰهُمْ بِالْحَقِّ وَ اِنَّهُمْ
لَكٰذِبُوْنَ ﴿۹۰﴾ مَا اتَّخَذَ اللّٰهُ مِنْ وَّلَدٍ وَّ
مَا كَانَ مَعَهٗ مِنْ اِلٰهٍ اِذًا لَّذَهَبَ كُلُّ
اِلٰهٍۭ بِمَا خَلَقَ وَ لَعَلَا بَعْضُهُمْ عَلٰى
بَعْضٍ ؕ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يَصِفُوْنَ ﴿۹۱﴾

عٰلِمِ الْغَيْبِ وَ الشَّهَادَةِ فَتَعٰلٰى عَمَّا
يُشْرِكُوْنَ ﴿٩٢﴾ ع

తుడు, పరిశుద్ధుడు. 92. ఆయన నిగూఢమై ఉన్న దానిని, బహిర్గతమై ఉన్న దానినీ ఎరిగినవాడు. వారు కల్పించే సాటి (షిర్క్)కి ఆయన అతీతుడు, చాలా ఉన్నతుడు.

---

అధికారం యొక్క గుణం ఏమిటంటే, అది విభజనను సహించదు. మనుషులలో ఒకరికన్నా ఎక్కువ మందికి అధికారం కట్టబెట్టినప్పుడు వారు ఒండొకరిని చిత్తుచేసే ప్రయత్నంలో ఉంటారు. కడకు బహుదైవారాధకులు పూజించే దేవతల మధ్య కూడా ఈ పోటీ ఉండేదని, వారు సయితం అధికారం కోసం యుద్ధాలు చేశారని వారి మైథాలజీలో కనిపిస్తుంది.

కాని విశ్వవ్యవస్థనే చూడండి. అందులో ఒక భాగానికీ– మరో భాగానికి మధ్య ఎక్కడా ఎలాంటి ఘర్షణ కానరాదు. దీనినిబట్టి బోధపడేదేమంటే ఇక్కడి భాగాలన్నీ ఒకే దైవానికి చెందినవి. అలాగాకుండా ఒక్కో భాగానికి ఒక్కో దేవుడు ఉండి ఉంటే, ప్రతి దేవుడూ తన భాగాన్ని తీసుకుని వేరే కుంపటి పెట్టుకునేవాడు. తత్ఫలితంగా విశ్వమండలంలో సమన్వయం, సామరస్యం మిగిలి ఉండేది కాదు. వివిధ దేవుళ్ళ పెనుగులాట మధ్య విశ్వవ్యవస్థ అంతా ఛిన్నాభిన్నమయ్యేది.

ఇలాంటి పరిస్థితిలో దేవుని ఏకత్వపు సిద్ధాంతమే ఆసాంతం సరైనది, సత్యమైనది. షిర్క్ సిద్ధాంతం ఆసాంతం అసత్యం.

قُلْ رَّبِّ اِمَّا تُرِيَنِّيْ مَا يُوْعَدُوْنَ ﴿٩٣﴾
رَبِّ فَلَا تَجْعَلْنِيْ فِي الْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿٩٤﴾ وَ اِنَّا عَلٰۤى اَنْ نُّرِيَكَ مَا
نَعِدُهُمْ لَقٰدِرُوْنَ ﴿٩٥﴾

93. (ప్రవక్తా!) ఇలా అర్థించు: 'నా ప్రభూ! వీరికి (సత్యతిరస్కారులకు) చేయబడుతున్న వాగ్దానాన్ని నీవు నాకు గనక చూపితే, 94. ఓ ప్రభూ! నన్ను దుర్మార్గ జనులలో మాత్రం చేర్చకు.' 95. దేని గురించి మేము వారికి వాగ్దానం చేస్తున్నామో, దానిని మేము నీకు చూపగల సమర్థులం.

---

దైవప్రవక్త చేసిన ఈ ప్రార్థన ప్రవక్త అంతరంగానికి అద్దం పడుతుంది. విశ్వాసి సర్వకాల సర్వావస్థల్లో దైవానికే భయపడుతూ ఉంటాడని ప్రవక్త ప్రార్థన (దుఆ) ద్వారా అర్థమవుతోంది. దైవశిక్ష ఇతరులపైకి విరుచుకుపడుతున్నాసరే విశ్వాసి

హృదయం వణుకుతుంది. అతను కడు వినమ్రతతో దైవాన్ని మొరపెట్టుకుంటాడు. ఎందుకంటే మనిషి కేవలం దైవకృపతోనే రక్షించబడతాడని అతనికి తెలుసు.

ప్రవక్తను తిరస్కరించిన వారికి వ్యతిరేకంగా దేవుని తీర్పు ఒక్కోసారి ప్రవక్త జీవించి ఉండగా వస్తుంది; ఒక్కోసారి ప్రవక్త తదనంతరం వస్తుంది. ఆయతులోని చివరి వాక్యాన్నిబట్టి మహాప్రవక్త (సఅసం)ను తిరస్కరించిన వారికి ప్రతిగా దేవుని తీర్పు ఆయన (స) జీవిత కాలంలోనే వచ్చిందని తెలుస్తోంది. ఆయన (స) బద్ధ విరోధులు ఆయన జీవించి ఉండగానే తుదముట్టించబడ్డారు.

96. నీవు చెడును అత్యుత్తమమైన రీతిలో దూరం చెయ్యి. వారు కల్పించేదంతా మాకు బాగా తెలుసు. 97. ఇలా అను: 'ఓ నా ప్రభూ! పైశాచిక శక్తుల దుష్ప్రే రణల నుండి నేను నీ శరణు వేడు తున్నాను. 98. నా ప్రభూ! అవి నా దరి చేరటం నుండి కూడా నీ శరణు కోరు తున్నాను.'

ادْفَعْ بِالَّتِي هِيَ أَحْسَنُ السَّيِّئَةَ ۚ
نَحْنُ أَعْلَمُ بِمَا يَصِفُونَ ﴿٩٦﴾ وَقُل رَّبِّ
أَعُوذُ بِكَ مِنْ هَمَزَاتِ الشَّيَاطِينِ ﴿٩٧﴾ وَ
أَعُوذُ بِكَ رَبِّ أَن يَحْضُرُونِ ﴿٩٨﴾

---

దైవసందేశహరుడు జనులను సత్యం వైపునకు పిలిచినప్పుడు వారతనికి విరోధులుగా మారటం పరిపాటి. వారతనికి వ్యతిరేకంగా దుష్ప్రచారం కూడా చేస్తారు. వేధిస్తారు. ఆ సమయంలో సందేశహరుని మనసులో ప్రతీకార భావం జనించవచ్చు. నీ పట్ల దురుసుగా వ్యవహరించిన వారికి దీటుగా నువ్వు కూడా సమాధానం ఇవ్వు అన్న ప్రేరణ ఆంతర్యంలో జనిస్తుంది.

అయితే ఇలాంటి భావాలన్నీ పైశాచిక ప్రేరణలే. కీలక సమయంలో షైతాన్ మనిషిని కవ్విస్తాడు. రెచ్చగొట్టి దారి మళ్ళిస్తాడు. ఇలాంటి సందర్భంలో సందేశ ప్రదాతలు, విశ్వాసులు షైతాన్ బారి నుండి దేవుని శరణు వేడుకోవాలి. షైతాన్ ఎత్తులకు చిత్తయిపోయి వ్యతిరేకులపై ప్రతీకార చర్యకు పూనుకోరాదు.

99. కడకు వారిలో ఎవరికయినా మరణం ఆసన్నమైనపుడు, అతనిలా అంటాడు: 'ఓ ప్రభూ! నన్ను వాపసు పంపించు. 100 – నేను వదలి వచ్చిన వాటిద్వారా ఏమయినా సత్కార్యాలు చేసుకోవటానికి.' అసంభవం. అది

حَتَّىٰ إِذَا جَاءَ أَحَدَهُمُ الْمَوْتُ قَالَ
رَبِّ ارْجِعُونِ ﴿٩٩﴾ لَعَلِّي أَعْمَلُ صَالِحًا
فِيمَا تَرَكْتُ ۚ كَلَّا ۚ إِنَّهَا كَلِمَةٌ هُوَ

قَآئِلُهَا ۖ وَمِنْ وَّرَآئِهِمْ بَرْزَخٌ اِلٰى
يَوْمِ يُبْعَثُوْنَ ﴿١٠٠﴾ فَاِذَا نُفِخَ فِى الصُّوْرِ
فَلَآ اَنْسَابَ بَيْنَهُمْ يَوْمَئِذٍ وَّ لَا
يَتَسَآءَلُوْنَ ﴿١٠١﴾ فَمَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ
فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿١٠٢﴾ وَمَنْ خَفَّتْ
مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا
اَنْفُسَهُمْ فِىْ جَهَنَّمَ خٰلِدُوْنَ ﴿١٠٣﴾ تَلْفَحُ
وُجُوْهَهُمُ النَّارُ وَهُمْ فِيْهَا كٰلِحُوْنَ ﴿١٠٤﴾

అతను పలికే ఒక(వట్టి) మాట మాత్రమే. వారు తిరిగి లేపబడే రోజు వరకూ వారి ముందర ఒక అడ్డు తెర ఉంటుంది.
101. ఎప్పుడయితే శంఖం ఊదబడు తుందో, ఆ రోజు వారి మధ్య ఎలాంటి బంధుత్వం ఉండదు. ఒండొకరి (మంచీ చెబ్బరలను) విచారించటం కూడా జరగదు.
102. ఎవరి త్రాసు పళ్ళెం బరువుగా ఉంటుందో – అలాంటి వారే సాఫల్యం పొందుతారు.
103. మరెవరి త్రాసు పళ్ళెం తేలికగా ఉంటుందో – అలాంటివారే తమ స్వయానికి నష్టం చేసుకున్న వారవుతారు. వారు నరకంలో శాశ్వతంగా ఉంటారు.
104. వారి ముఖాలను అగ్ని మాడ్చివేస్తూ ఉంటుంది. వారందులో అందవికారు లవుతుంటారు.

---

మృత్యువు కబళించగానే మనిషి ప్రస్తుత ప్రపంచం నుండి వేరైపోతాడు. మరణానంతరం అతనికి– ఈ ప్రపంచానికి మధ్య ఒక అడ్డు ఏర్పడుతుంది. ఇక అతను ఎన్నటికీ ఇక్కడికి తిరిగి రాలేడు. మనిషి మరణానంతరం మరో ప్రపంచంలో ప్రవేశించగానే అతని కళ్లు తెరచుకుంటాయి. తాను ఏ పరలోకాన్ని ఇంతకాలంగా నిర్లక్ష్యం చేస్తూ వచ్చాడో అదే వాస్తవానికి జీవితానికి సంబంధించిన అతి పెద్ద సమస్య అని అతను గ్రహిస్తాడు. ప్రపంచంలోని వస్తువులన్నీ పరలోక సముపార్జనకు ఉద్దేశించినవేనని అతనికి బోధపడుతుంది. అందుకే మరోసారి తనకు ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తే బాగుండునని ఆశిస్తాడు. కాని అది అసంభవం. ఎందుకంటే దైవశాసనం ప్రకారం ఎవరికయినా ఒక్క అవకాశం మాత్రమే ఇవ్వబడుతుంది. మళ్లీ మళ్లీ ఈ అవకాశం లభించదు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి తన ఆస్తులపై, బంధుమిత్రులపై భరోసా చేస్తాడు. కాని ప్రళయ దినాన అతను ఒంటరివాడుగా ఉంటాడు. అక్కడ మనిషి చేసుకున్న కర్మలే అతనికి పనికి వస్తాయి. అవి మినహా మరే వస్తువూ, ఏ విధంగానూ ఉపయోగపడదు.

أَلَمْ تَكُنْ آيٰتِي تُتْلٰى عَلَيْكُمْ فَكُنْتُمْ بِهَا
تُكَذِّبُوْنَ ﴿١٠٥﴾ قَالُوْا رَبَّنَا غَلَبَتْ
عَلَيْنَا شِقْوَتُنَا وَكُنَّا قَوْمًا ضَآلِّيْنَ ﴿١٠٦﴾
رَبَّنَآ أَخْرِجْنَا مِنْهَا فَإِنْ عُدْنَا فَإِنَّا
ظٰلِمُوْنَ ﴿١٠٧﴾ قَالَ اخْسَئُوْا فِيْهَا وَلَا
تُكَلِّمُوْنِ ﴿١٠٨﴾

105. 'ఏమిటి, నా వచనాలు మీకు చదివి వినిపించబడలేదా? అయినప్పటికీ మీరు వాటిని అసత్యమంటూ త్రోసిపుచ్చేవారు.' 106. వారంటారు: 'మహాప్రభూ! మా దౌర్భాగ్యం మమ్మల్ని ఆవహించింది. మేము భ్రష్టుపట్టిన జనంగా ఉండిపోయాం. 107. మా ప్రభూ! మమ్మల్ని దీన్నుండి బయటికి తియ్యి. ఒకవేళ మేము మళ్లీ అలాగే చేస్తే, ముమ్మాటికీ మేము దుర్మార్గులమే అవుతాము.' 108. దేవుడంటాడు: 'దూరమవండి. ఇందులోనే పడి ఉండండి. నాతో మాట్లాడవద్దు.'

---

పరలోకంలోని దృశ్యాలను కళ్లారా తిలకించిన మీదట మళ్లీ వారు ఈ ప్రపంచానికి తిరిగి రాదలిస్తే ఆ అవకాశం ఇవ్వబడదు. ఎందుకంటే ప్రాపంచిక జీవితం పరీక్షించే ఉద్దేశంతోనే ఒకసారి ప్రసాదించబడింది. మనిషి పరలోకాన్ని కళ్ళారా చూడకుండానే తలవంచుతాడా? లేదా? అన్నదే అసలు పరీక్ష. పరలోకాన్ని చూసుకున్న తరువాత ఇక ఆ పరీక్షకు అర్థమేముంటుంది?

చూసి అంగీకరించటం పరీక్ష కాదు, ఆలోచించి అంగీకరించటమే మనిషికి అసలు సిసలు పరీక్ష. ప్రశ్నాపత్రం లీక్ అయిన తరువాత విద్యార్థి పరీక్ష రాస్తే అది పరీక్షే కాదు.

إِنَّهٗ كَانَ فَرِيْقٌ مِّنْ عِبَادِيْ يَقُوْلُوْنَ
رَبَّنَآ اٰمَنَّا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنْتَ
خَيْرُ الرّٰحِمِيْنَ ﴿١٠٩﴾ فَاتَّخَذْتُمُوْهُمْ
سِخْرِيًّا حَتّٰى أَنْسَوْكُمْ ذِكْرِيْ وَكُنْتُمْ
مِّنْهُمْ تَضْحَكُوْنَ ﴿١١٠﴾ إِنِّيْ جَزَيْتُهُمُ الْيَوْمَ

109. నా దాసులలో ఒక వర్గం వారు ఇలా వేడుకునేవారు: 'మా ప్రభూ! మేము విశ్వసించాము. కనుక నీవు మమ్మల్ని క్షమించు. మాపై దయజూపు. నీవు దయజూపే వారిలోకెల్లా అత్యుత్తముడవు.' 110. కాని మీరు మాత్రం వారిని నవ్వులాటగా తీసుకున్నారు. అస్తమానం మీరు వారి వెంటపడి మమ్మల్నే మరచిపొయ్యారు. అయినా మీరు వేళాకోళం

లోనే పడి ఉన్నారు. 111. ఈ రోజు నేను వారికి, వారి సంయమనానికి గాను తగిన ప్రతిఫలం ఇచ్చాను. నిశ్చయంగా వారే విజేతలు.

بِمَا صَبَرُوٓا۟ أَنَّهُمْ هُمُ ٱلْفَآئِزُونَ ﴿١١١﴾

---

ప్రాపంచిక జీవితంలో – పరలోక యదార్థాలు కళ్ళముందుకు రాకముందే – కొంతమంది దైవదాసులు దైవాన్ని తెలుసుకోవలసిన విధంగా తెలుసుకున్నారు. వారి ముందు సత్యం ఆధారాలు, నిదర్శనాల రూపంలో మాత్రమే వచ్చింది. అయినప్పటికీ వారు దానిని దృఢంగా విశ్వసించారు. సత్యాన్నే వారు తమ సాఫల్యానికి ఏకైక ప్రమాణనికషంగా పరిగణించారు. వ్యతిరేకుల మధ్య ఒంటరివారై జీవించారు. జనులచే పరిహసించబడ్డారు. అయినప్పటికీ సత్యంతో తెగత్రెంపులు చేసుకోలేదు.

భావనాపరమయిన ఈ నిలకడే అసలు ఓర్పు. ఈ ఓర్పుకు మూల్యంగానే మనిషికి పరలోక బహుమానం లభిస్తుంది. పరీక్షా ప్రపంచంలో మొక్కవోని సహన స్థయిర్యాలను చూపినవారే వాస్తవానికి సాఫల్యం పొందుతారు.

112. ఈ విధంగా సెలవీయబడుతుంది: 'సరేగాని, మీరు భువిపై ఎన్నేండ్లు ఉండి ఉంటారు?' 113. వారంటారు : 'మేము ఒక రోజో లేక ఒక రోజుకన్నా తక్కువ సమయమో ఉండి ఉంటాం. కావాలంటే లెక్కపెట్టేవారిని అడగండి.' 114. సెలవీయబడుతుంది: 'మీరు తక్కువ సమయమే ఉన్నారు. ఈ విషయాన్ని మీరు (ముందే) తెలుసుకుంటే ఎంత బాగుండేది!'

قَٰلَ كَمْ لَبِثْتُمْ فِى ٱلْأَرْضِ عَدَدَ
سِنِينَ ﴿١١٢﴾ قَالُوا۟ لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ
يَوْمٍ فَسْـَٔلِ ٱلْعَآدِّينَ ﴿١١٣﴾ قَٰلَ إِن
لَّبِثْتُمْ إِلَّا قَلِيلًا لَّوْ أَنَّكُمْ كُنتُمْ
تَعْلَمُونَ ﴿١١٤﴾

---

శాశ్వతమయిన సుఖమే అసలు సుఖం. శాశ్వతరం కాని సుఖం సుదీర్ఘకాలం లభించినా అది క్షణ భంగురమే అనిపిస్తుంది.

కాని ప్రాపంచిక జీవితంలో మనిషి ఈ వాస్తవాన్ని విస్మరిస్తాడు. అయితే పరలోకంలో ఈ విషయం అతనిముందు తేటతెల్లమవుతుంది. ఆ క్షణంలో అతను తెలుసుకుంటాడు. కాని అప్పుడు తెలుసుకుని లాభమేమీ ఉండదు.

ప్రపంచంలో సత్యం మనిషి దృష్టికి వస్తుంది. కాని మనిషి తన సుఖ విలాసాలను త్యాగం చేయటానికి సిద్ధమవడు. అందుకే అతను సత్యాన్ని స్వీకరించడు.

అతను లభించబోయే లాభం కోసం ప్రాప్తమై ఉన్న లాభాన్ని వదులుకోవటానికి సిద్ధపడడు. ఇక్కడి గౌరవం, ఇక్కడి సౌఖ్యం, ఇక్కడి స్వలాభాలు అతనికెంతో విలువైనవిగా తోస్తాయి. ఈ విధమయిన జీవితం వందేళ్ళు జీవించినప్పటికీ అతనికి ఒక దినంలాగే తోస్తుంది. ఇంతే ఈ ప్రాపంచిక జీవితం.

أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ
إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ فَتَعَٰلَى ٱللَّهُ ٱلْمَلِكُ
ٱلْحَقُّ ۖ لَآ إِلَٰهَ إِلَّا هُوَ رَبُّ ٱلْعَرْشِ
ٱلْكَرِيمِ ﴿١١٦﴾ وَمَن يَدْعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا
ءَاخَرَ لَا بُرْهَٰنَ لَهُۥ بِهِۦ فَإِنَّمَا حِسَابُهُۥ
عِندَ رَبِّهِۦٓ ۚ إِنَّهُۥ لَا يُفْلِحُ ٱلْكَٰفِرُونَ ﴿١١٧﴾
وَقُل رَّبِّ ٱغْفِرْ وَٱرْحَمْ وَأَنتَ خَيْرُ
ٱلرَّٰحِمِينَ ﴿١١٨﴾

115. ఏమిటి, మేము మిమ్మల్ని లక్ష్య రహితంగా (ఆషామాషీగా) పుట్టించామని, మా వైపునకు మరలిరావటమనేది జరగదని మీరు భావించారా? 116. మహోన్నతుడు అల్లాహ్. నిజసార్వభౌముడు. ఆయన తప్ప మరో దేవుడు లేనే లేడు. గౌరవ పీఠానికి అధిపతి ఆయన. 117. ఎవడయినా, తన వద్ద ఏ ఆధారమూ లేకపోయినాసరే అల్లాహ్‌తో పాటు వేరొక దైవాన్ని మొరపెట్టుకుంటే, అతని లెక్క అతని ప్రభువు వద్ద ఉంది. నిశ్చయంగా సత్యతిరస్కారులు కృతార్థులు కాలేరు. 118. (ప్రవక్తా!) ఈ విధంగా పలుకు : 'ఓ నా ప్రభూ! నన్ను క్షమించు. నన్ను కరుణించు. నీవు అత్యుత్తమంగా కరుణించే వాడవు.'

---

మానవులలో రెండు రకాల వారుంటారు. కొందరు నియమబద్ధంగా జీవించే వారైతే, మరికొందరు నియమ రహితంగా జీవిస్తారు. కొందరు కానరాని సత్యం కొరకు తమను తాము అర్పించుకుంటే, మరికొందరు కానవచ్చే వస్తువులలోనే నిమగ్నులవుతారు. కొందరు సత్యపిలుపును స్వీకరిస్తే, మరికొందరు దానిని త్రోసిపుచ్చుతారు. దానిని పరిహసిస్తారు. కొందరు అన్యాయం అక్రమాలకు ఆమడ దూరాన ఉంటారు. ఎందుకంటే దేవుడు వారిని అన్యాయం నుండి వారించాడు. అదే సమయంలో మరికొందరు అవకాశం దొరకగానే ఇతరులపై దౌర్జన్యానికి దిగుతారు. అన్యాయంగా ఇతరుల హక్కులను కబళిస్తారు. ఎందుకంటే వారి మనసు వారిని ఆ పనుల వైపునకే పురికొల్పింది.

ఇలాంటి ప్రపంచానికి ఒక పర్యవసానం అంటూ లేకపోతే, అది ఇలాగే అడ్డగోలుగా నడుస్తూ ఉంటే, అదే విధంగా అది అంతమైపోతే అది అర్థం పర్థం లేని ఆర్భాటం తప్ప మరేమీ కాజాలదు. అయితే ఈ విశ్వవ్యవస్థ ఇలాంటి అర్థరహిత మయిన సిద్ధాంతాన్ని అంగీకరించదు. ఈ విశ్వవ్యవస్థను సృష్టించిన సృష్టికర్త దృష్టిలో ఎలాంటి ఉద్దేశం లేదంటే అది జీర్ణమయ్యే విషయం కాదు.

ఆ సృష్టికర్త పరిపూర్ణుడు. ఆయన ఇద్దరు విభిన్నమైన మనుషులను ఒకే వరుసలో నిలబెట్టి బహుమానం ఇస్తాడా? ఇది అసంభవం. విశ్వసార్వభౌముడు సత్యాన్ని కొట్టిపారేసిన వారిని దూరాన విసరివేస్తాడు. సత్యాన్ని ప్రేమించిన వారిని ఆదరిస్తాడు, సత్కరిస్తాడు. ఇదే న్యాయం.

## 24. అన్ నూర్
## (కాంతి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. మేము అవతరింపజేసిన ఒక సూరా ఇది. దీనిని మేమే విధించాము. ఇందులో మేము సుస్పష్టమయిన ఆయతులను (ఆదేశాలను) అవతరింప జేశాము – మీరు వాటిని జ్ఞాపకముంచు కుంటారని! 2. వ్యభిచారిణి అయిన స్త్రీ, వ్యభిచారి అయిన పురుషుడు – ఇద్దరిలో ప్రతి ఒక్కరికీ నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి. మీరు దేవుని యందు, అంతిమ దినమునందు విశ్వాసం గల వారే అయితే దైవధర్మం విషయంలో (దైవా జ్ఞను అమలుపరిచే విషయంలో) కనికరం పనికిరాదు. వారిరువురినీ శిక్షించే సమయంలో ముస్లింలలోని ఒక వర్గం అక్కడ ఉండాలి. 3. వ్యభిచారి అయిన పురుషుడు వ్యభిచారిణి అయిన

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
سُوْرَةٌ اَنْزَلْنٰهَا وَ فَرَضْنٰهَا وَ اَنْزَلْنَا
فِيْهَاۤ اٰيٰتٍۭ بَيِّنٰتٍ لَّعَلَّكُمْ تَذَكَّرُوْنَ ①
اَلزَّانِيَةُ وَالزَّانِيْ فَاجْلِدُوْا كُلَّ وَاحِدٍ
مِّنْهُمَا مِائَةَ جَلْدَةٍ ۪ وَّ لَا تَاْخُذْكُمْ
بِهِمَا رَاْفَةٌ فِيْ دِيْنِ اللّٰهِ اِنْ كُنْتُمْ
تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَ الْيَوْمِ الْاٰخِرِ ۚ
وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَآئِفَةٌ مِّنَ
الْمُؤْمِنِيْنَ ② اَلزَّانِيْ لَا يَنْكِحُ اِلَّا
زَانِيَةً اَوْ مُشْرِكَةً ۫ وَّالزَّانِيَةُ لَا يَنْكِحُهَآ

స్త్రీని లేదా ముష్రిక్కు వనితను తప్ప మరొకరిని వివాహమాడలేదు. అదేవిధంగా వ్యభిచారం చేసే స్త్రీ వ్యభిచారి అయిన మగవాడిని లేదా ముష్రిక్కు మగవాడిని మాత్రమే మనువాడగలదు. ఇది విశ్వాసుల కొరకు నిషేధించబడింది.

إِلَّا زَانٍ أَوْ مُشْرِكٌ ۚ وَحُرِّمَ ذَٰلِكَ عَلَى الْمُؤْمِنِينَ ۝٣

---

నూర్ సూరా బనీ ముస్తలఖ్ యుద్ధానంతరం–హిజ్రీ 6వయేట– అవతరించింది. ఈ యుద్ధ సందర్భంగా ఒక చిన్న సంఘటన జరిగింది. మదీనాలోని కపటులు గోరంత విషయాన్ని కొండంతగాచేసి దైవప్రవక్త ధర్మపత్ని హజ్రత్ ఆయిషా (ర.అన్హా)ను అపఖ్యాతి పాల్జేయాలని ప్రయత్నించారు. ఈ సూరాలో ఒకవైపు హజ్రత్ ఆయిషా (ర.అన్హా) నిర్దోషి అనీ, శీలవతి అని ప్రకటించటంతోపాటు, మరోవైపు సమాజంలో ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు విధించవలసిన ఆదేశాలేమిటో కూడా తెలుపబడ్డాయి.

ఇస్లామీయ శాసనంలో వ్యభిచారం చాలా పెద్ద నేరం. అయితే ఇస్లామీయ శాసనం మనుషుల్లో రెండు రకాల వ్యత్యాసాలను పాటిస్తుంది. ఒకటి : ధర్మసమ్మతంగా లైంగిక సంబంధాలు ఏర్పరచుకునే అవకాశాలున్నప్పటికీ అక్రమ సంబంధం పెట్టుకునేవారు. రెండు : ధర్మసమ్మతంగా లైంగిక సంబంధాలు ఏర్పరచుకునే అవకాశాలు లభించనివారు.

“వ్యభిచారం చేసిన పురుషునికీ, వ్యభిచారం చేసిన స్త్రీకి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి”– ఇది అవివాహితులైన వారికి విధించబడే శిక్ష. అదే వివాహితులై ఉండి ఈ నేరానికి పాల్పడితే రాళ్ళు రువ్వి మరణ శిక్ష విధించాలి. రాళ్ళు రువ్వే శిక్ష గురించి అల్–మాయిదా సూరా (43)లో సూచనాప్రాయంగా వచ్చింది. హదీసులలో క్షుణ్ణంగా వివరించబడింది.

ప్రజల సమక్షంలో శిక్షించమనటంలోని ఉద్దేశమేమిటంటే, అది ప్రజలకు గుణపాఠం కాగలగాలి. వర్తమానంలోని అపరాధికి పట్టిన దుర్గతిని చూసి భవిష్యత్తులోని అపరాధులు భయపడాలి. వారు నేరానికి ఒడిగట్టకుండా ఉండాలి.

వ్యభిచారి, వ్యభిచారిణి – ఇద్దరూ శిక్షను అనుభవించిన తరువాత పశ్చాత్తాపపడి, తమ ప్రవర్తనను సరిదిద్దుకుంటే వారు సాధారణ ముస్లిములుగా సమాజంలో మనగలుగుతారు. కాని వారు గనక పశ్చాత్తాపపడకుండా, తమను సంస్కరించుకోకుండా ఉంటే ముస్లింలతో సంబంధ బాంధవ్యాలకు యోగ్యులు కారు.

4. ఎవరయినా శీలవతులైన మహిళ లపై అపనిందను మోపి,(దానికి సంబం ధించిన) నలుగురు సాక్షుల్ని తేలేకపోతే, వారికి ఎనభై కొరడా దెబ్బలు కొట్టండి. వారి సాక్ష్యాన్ని ఎన్నటికీ స్వీకరించ కండి. ఇలాంటివారే అవిధేయులు. 5. అయితే దీని తరువాత ఎవరయినా పశ్చాత్తాపపడి, తమ ప్రవర్తనను సరి దిద్దుకుంటే నిశ్చయంగా దేవుడు క్షమించే వాడు, కరుణించేవాడు.

وَالَّذِيْنَ يَرْمُوْنَ الْمُحْصَنٰتِ ثُمَّ لَمْ
يَاْتُوْا بِاَرْبَعَةِ شُهَدَآءَ فَاجْلِدُوْهُمْ
ثَمٰنِيْنَ جَلْدَةً وَّلَا تَقْبَلُوْا لَهُمْ شَهَادَةً
اَبَدًا ۚ وَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ④ اِلَّا
الَّذِيْنَ تَابُوْا مِنْۢ بَعْدِ ذٰلِكَ وَ
اَصْلَحُوْا ۚ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ⑤

---

వ్యభిచారం తీవ్రమయిన నేరంగా ఖరారు చేయబడినప్పటికీ, వ్యభిచారం చేయని ఒక వ్యక్తిపై వ్యభిచారపు నిందను మోపటం కూడా తీవ్రమయిన నేరమే. అందుకే ఎవరయినా ఒకానొక వ్యక్తిపై వ్యభిచారపు నిందను మోపి షరీఅతు సూచించినట్లుగా సాక్ష్యాధారాలు సమర్పించకపోతే అలాంటి వారికి ఎనభై కొరడా దెబ్బలు కొట్టమని ఆదేశించబడింది. పైగా అలాంటి వ్యక్తి సాక్ష్యాన్ని ఇక మీదట ఎన్నటికీ స్వీకరించరాదని కూడా ఆజ్ఞాపించబడింది. హనఫీ దృక్పథం ప్రకారమైతే అలాంటి వ్యక్తి పశ్చాత్తాపపడిన మీదట కూడా వ్యవహారాలలో అతని సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోవటం జరగదు.

ఒక వ్యక్తిపై అబద్ధపు ఆరోపణను మోపటమంటే నైతికంగా అతనిని వధించటంతో సమానం. ఇలాంటి నేరానికి గాను ఇస్లాంలో కఠిన శిక్ష నిర్ధారించ బడింది. ఒకవేళ ఎవరయినా ప్రాపంచిక శిక్ష నుండి తప్పించుకున్నా పరలోకంలో మాత్రం శిక్ష నుండి తప్పించుకోలేడు – పశ్చాత్తాపపడి, క్షమాభిక్షకై దైవాన్ని వేడుకుంటే తప్ప!

6. ఎవరయినా తమ భార్యలపై అప నిందను మోపి, దానికి సంబంధించి అతని దగ్గర స్వయంగా తాను తప్ప మరెవరూ సాక్షులుగా లేనపుడు, ఆ వ్యక్తి సాక్ష్యమివ్వవలసిన పద్ధతి ఏమిటంటే; అతను నాలుగుసార్లు దేవుని మీద ప్రమాణం చేసి, తాను నిజం చెబు

وَالَّذِيْنَ يَرْمُوْنَ اَزْوَاجَهُمْ وَلَمْ يَكُنْ
لَّهُمْ شُهَدَآءُ اِلَّآ اَنْفُسُهُمْ فَشَهَادَةُ
اَحَدِهِمْ اَرْبَعُ شَهٰدٰتٍۢ بِاللّٰهِ ۙ اِنَّهٗ
لَمِنَ الصّٰدِقِيْنَ ⑥ وَالْخَامِسَةُ اَنَّ لَعْنَتَ

اللّٰهِ عَلَيْهِ اِنْ كَانَ مِنَ الْكٰذِبِيْنَ ۝٧ وَ
يَدْرَؤُا عَنْهَا الْعَذَابَ اَنْ تَشْهَدَ اَرْبَعَ
شَهٰدٰتٍۭ بِاللّٰهِ ۙ اِنَّهٗ لَمِنَ الْكٰذِبِيْنَ ۝٨
وَالْخَامِسَةَ اَنَّ غَضَبَ اللّٰهِ عَلَيْهَآ اِنْ
كَانَ مِنَ الصّٰدِقِيْنَ ۝٩ وَلَوْلَا فَضْلُ اللّٰهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهٗ وَاَنَّ اللّٰهَ تَوَّابٌ حَكِيْمٌ ۝١٠ ع

తున్నానని అనాలి. 7. అయిదవసారి – తాను చెప్పేది అబద్ధమైనట్లయితే తనపై దేవుని శాపం పడుగాక! అనాలి. 8. ఇక ఆ స్త్రీ నుంచి శిక్ష తొలగిపోయే మార్గం ఏమిటంటే; ఆమె నాలుగుసార్లు దేవుని మీద ప్రమాణం చేసి, అతను అబద్ధం చెబుతున్నాడని అనాలి. 9. అయిదవసారి, అతను గనక తన ఆరోపణలో సత్యవంతుడైనట్లయితే, తనపై దేవుని ఆగ్రహం విరుచుకుపడుగాక! అనాలి. 10. మీపైనే గనక దైవానుగ్రహం, ఆయన దయ లేకున్నట్లయితే (మీరు ఇరుక్కుపోయేవారే). దేవుడు మాత్రం పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, వివేక సంపన్నుడు.

---

ఇక్కడొక ముఖ్యమైన విషయం గమనార్హం. ఒక వ్యక్తి తన భార్య అక్రమ సంబంధం పెట్టుకోవటం కళ్ళారా చూశాడు. కాని తాను తప్ప మరో వ్యక్తి ఎవరూ ఆ సంఘటనకు సాక్షులుగా లేరు. అలాంటప్పుడెలా? అంటే అట్టి పరిస్థితిలో 'ప్రమాణం' ఆధారంగా తీర్పు ఇవ్వబడుతుంది. షరీఅత్ పరిభాషలో దీనిని 'లియాన్' అంటారు. అంటే శాపప్రమాణం అన్నమాట.

పై సూక్తులలో సూచించిన దాని ప్రకారం భర్త శాపప్రమాణం చేసినప్పుడు భార్య మౌనం వహిస్తే భర్త ఆరోపణను పరిగణనలోకి తీసుకుని భార్యకు శిక్ష విధించటం జరుగుతుంది. ఒకవేళ భార్య కూడా అదే పద్ధతిలో ఒట్టేసి నిరాకరిస్తే ఆమెకు శిక్ష విధించబడదు. కాని ఈ శాపప్రమాణం (లియాన్) తర్వాత ఆలుమగల మధ్య వేర్పాటు జరిగిపోతుంది.

సామాజిక వ్యవహారాలు చాలా సంక్లిష్టంగా ఉంటాయి. ఈ వ్యవహారాలపై మానవుడు శిక్షాస్మృతిని రూపొందిస్తున్నప్పుడు ఒక వైపు మొగ్గిపోయి, మరో పార్శ్వాన్ని విస్మరించే అవకాశం ఉంటుంది. అయితే దైవశాసనంలో మాత్రం అన్ని కోణాలూ పూర్తిగా పరిగణనలోకి తీసుకోబడతాయి. ఆ విధంగా చూసినప్పుడు దైవశాసనం మానవత పాలిట కారుణ్యప్రదాయిని.

11. నిశ్చయంగా ఈ అపనిందను మోపి నది కూడా మీలోని ఒక ముఠాయే. మీరు దీనిని మీ పాలిట కీడుగా తల పోయకండి. పైగా ఇది మీ పాలిట శ్రేయస్కరమైనది. వారిలో ప్రతి ఒక్కరికీ, వారు సముపార్జించిన పాప ఫలం లభి స్తుంది. వారిలో పెద్ద వాటా పొందిన వాడికి ఘోరమైన శిక్ష పడుతుంది.

إِنَّ الَّذِينَ جَاءُو بِالْإِفْكِ عُصْبَةٌ
مِّنكُمْ ۚ لَا تَحْسَبُوهُ شَرًّا لَّكُم ۖ بَلْ هُوَ
خَيْرٌ لَّكُمْ ۚ لِكُلِّ امْرِئٍ مِّنْهُم مَّا
اكْتَسَبَ مِنَ الْإِثْمِ ۚ وَالَّذِي تَوَلَّىٰ
كِبْرَهُ مِنْهُمْ لَهُ عَذَابٌ عَظِيمٌ ﴿١١﴾

---

సందేశ ప్రదాత గనక నిజంగా సత్యంపై ఉంటే, అతనికి వ్యతిరేకంగా చేయ బడే దుష్ప్రచారమంతా అతనికి అనుకూలంగానే పరిణమిస్తుంది. ఎందుకంటే అబద్ధాల బండారం ఏదో ఒకనాడు బట్టబయలవుతుంది. ఈ బండారం బయటపడినప్పుడు సందేశ ప్రదాత సత్యంపై ఉన్నాడని మరింత స్పష్టంగా జనులకు తెలిసివస్తుంది. అప్పటి వరకూ అతని గురించి డోలాయమానంలో ఉన్న వారికి దృఢనమ్మకం ఏర్పడుతుంది. సత్యసందేశ ప్రదాతను వ్యతిరేకించే వారివద్ద ఉన్నవన్నీ నిరాధార మయిన ఆరోపణలు తప్ప ఏమీకావని వారు తెలుసుకుంటారు.

హజ్రత్ ఆయిషా(ర.అ.) గారిపై మోపబడిన అపనిందలో కీలక పాత్ర పోషించినవాడు కపటాగ్రేసరుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై. అతనికి చాలా తీవ్రమయిన పరలోక శిక్ష ఉంటుందని ఖుర్ఆన్‌లో ప్రకటించబడింది. కాని ప్రపంచంలో వాడికి ఏ శిక్షా విధించబడలేదు. కడకు అతను సహజ మరణమే పొందాడు. 'ఇఫ్క్' సంఘటన తర్వాత ఇతనిని హతమార్చుమని హజ్రత్ ఉమర్ (రజి) దైవప్రవక్త(స)కు సలహా ఇచ్చారు. కాని ఆయన (సఅసం) ఇలా అన్నారు: "ఉమర్! ముహమ్మద్ తన సహచరులనే సంహరిస్తున్నాడని జనులు చెప్పుకుంటున్నప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించు." (فكيف يا عمر اذا تحدث الناس ان محمدا يقتل اصحابه)

దీనిని బట్టి బోధపడేదేమిటంటే, ఒక్కోసారి కరడు గట్టిన అపరాధులను సయితం శిక్షించకుండా, వారి వ్యవహారాన్ని పరలోకం కొరకు వాయిదా వేయటంలో పరమార్థం దాగి ఉంటుంది.

12. మీరు దీని గురించి విన్నప్పుడు ముస్లిములైన పురుషులు, ముస్లిములైన స్త్రీలు ఒండొకరి గురించి సదభి

لَّوْلَا إِذْ سَمِعْتُمُوهُ ظَنَّ الْمُؤْمِنُونَ وَ
الْمُؤْمِنَاتُ بِأَنفُسِهِمْ خَيْرًا وَقَالُوا

هٰذَآ اِفْكٌ مُّبِيْنٌ ۝١٢ لَوْلَا جَآءُوْ عَلَيْهِ
بِاَرْبَعَةِ شُهَدَآءَ ۚ فَاِذْ لَمْ يَاْتُوْا
بِالشُّهَدَآءِ فَاُولٰٓئِكَ عِنْدَ اللّٰهِ هُمُ
الْكٰذِبُوْنَ ۝١٣

ప్రాయంతో, 'ఇది పచ్చి అభాండమే' అని ఎందుకు అనలేదు? 13.ఆ వ్యవహారంపై వారు నలుగురు సాక్షుల్ని ఎందుకు తేలేదు? వారు సాక్షుల్ని తేలేక పోయినపుడు – వారే దైవ సమక్షంలో అబద్ధాలకోరులయ్యారు.

---

ఒక ముస్లింపై మరో ముస్లింకుగల హక్కు ఏమిటంటే అతని విషయంలో ఎల్లప్పుడూ సదభిప్రాయం కలిగి ఉండాలి. ఇతరుల గురించి దురనుమానం కలిగి ఉండటం ఆంతర్యంలోని దుర్బుద్ధికి నిదర్శనం. ఇతరుల గురించి సదభిప్రాయం కలిగి ఉండటం నిష్కల్మషమైన మనసుకు ప్రబల తార్కాణం.

దీనికి సంబంధించిన సరైన విధానమేమిటంటే, ఎవరయినా ఒకరు ఒక వ్యక్తి గురించి దుర్వార్త వినిపిస్తే, వెంటనే దానికి సంబంధించిన ఆధారం లేక సాక్ష్యం చూపెట్టమనాలి. ఎవరయినా ఈ రకమయిన మాటల్ని విన్నప్పుడు, కేవలం విని వాటిని ప్రచారం చేయకూడదు. ఫలానా వ్యక్తి గురించి నీవు చెప్పేదే నిజమయితే, షరీఅత్ ప్రకారం సాక్ష్యాధారాలు తీసుకురా అని అతనితో చెప్పాలి. అతను గనక సాక్ష్యాలు సమర్పిస్తే అతని మాట ఎన్నదగినదవుతుంది. ఒకవేళ అతను సాక్ష్యాలను తేలేకపోతే స్వయంగా అతనే అబద్ధీకుడు, మహాపరాధి అవుతాడు. ఎందుకంటే ఒకరికి వ్యతిరేకంగా నిరాధారంగా అభాండాలు మోపటం ఎవరికీ ధర్మం కాదు.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ فِى
الدُّنْيَا وَالْاٰخِرَةِ لَمَسَّكُمْ فِىْ مَآ اَفَضْتُمْ
فِيْهِ عَذَابٌ عَظِيْمٌ ۝١٤ اِذْ تَلَقَّوْنَهٗ
بِاَلْسِنَتِكُمْ وَتَقُوْلُوْنَ بِاَفْوَاهِكُمْ مَّا
لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ وَّتَحْسَبُوْنَهٗ هَيِّنًا ۖ وَّ
هُوَ عِنْدَ اللّٰهِ عَظِيْمٌ ۝١٥ وَلَوْلَآ اِذْ
سَمِعْتُمُوْهُ قُلْتُمْ مَّا يَكُوْنُ لَنَآ اَنْ نَّتَكَلَّمَ

14. ఇహపరాలలో మీపైన దైవానుగ్రహం, ఆయన దయ లేకుండినట్లయితే, ఏ మాయమాటల్లో మీరు పడిపోయారో దానికిగాను మీపై పెద్ద ఆపదే విరుచుకుపడేది. 15. అప్పుడు మీరు దానిని మీ నోటిమాటగా వ్యాపింపజేశారు. మీకు ఏమాత్రం తెలియని దానిని మీ నోటితో చిలువలు పలువలుగా చెప్పుకున్నారు. మీరు దానిని చాలా చిన్న విషయం అనుకున్నారు. కాని దేవుని దృష్టిలో అది చాలా పెద్ద విషయం. 16. మీరు దానిని గురించి

بِهٰذَا ۖ سُبْحٰنَكَ هٰذَا بُهْتَانٌ
عَظِيْمٌ ﴿١٦﴾ يَعِظُكُمُ اللّٰهُ اَنْ تَعُوْدُوْا
لِمِثْلِهٖٓ اَبَدًا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿١٧﴾ وَ
يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ؕ وَ اللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ﴿١٨﴾

విన్నప్పుడు, 'ఇలాంటి మాట నోటితో చెప్పటం మనకు ఎంతమాత్రం శోభించదు. (దేవా!) నీవు పరమ పవిత్రుడవు. ఇదైతే పెద్ద అభాండమే' అని ఎందుకు అనలేదు? 17. మీరు విశ్వాసులే అయితే ఇక మీదట ఎన్నడూ ఇలా చేయరాదని దేవుడు మీకు బోధపరుస్తున్నాడు. 18. దేవుడు మీకు తన ఆదేశాలను విశదపరుస్తున్నాడు. దేవుడు మహాజ్ఞాని, వివేకవంతుడు.

---

అంతిమ దైవప్రవక్త (సఅసం) ఒక సత్యసందేశ ప్రదాత. సత్యసందేశ ప్రదాత పరిస్థితి ఎంతో సున్నితమైనది. నడవడికకు సంబంధించిన ఒక్కగానొక్క తప్పు అతని మంచి తనన్నాంతా పాడుచేస్తుంది. ఇలాంటి పరిస్థితిలో ఒక నిరాధారమైన మాటను విని ముస్లిం మహిళపై అభాండం మోపటం, ఆ విషయాన్ని నలువైపులా వ్యాపింపజేయటం ఎంతో బాధ్యతారహితమయిన విషయం. అల్లాహ్‌యే గనక తన ప్రత్యేక సహాయంతో – సకాలంలో దానిని ఖండించి ఉండకపోతే తీరని నష్టం కలిగి ఉండేదే. తత్ఫలితంగా యావత్తు ఇస్లామీయ సమాజం దురనుమానాలకు లోనై ఉండేది. ముస్లింలు రెండు వర్గాలుగా చీలిపోయి పరస్పరం కత్తులు దూసుకునే వారే. మంచిని పెంచడానికి, చెడును నిర్మూలించటానికి, దేవుని ఏకత్వపు సిద్ధాంతాన్ని సర్వవ్యాప్తం చేయటానికి విశ్వప్రభువు తరఫున నియుక్తమయిన ముస్లిం సమాజం అంతర్యుద్ధానికి గురై అంతరించిపోయేది.

اِنَّ الَّذِيْنَ يُحِبُّوْنَ اَنْ تَشِيْعَ
الْفَاحِشَةُ فِي الَّذِيْنَ اٰمَنُوْا لَهُمْ عَذَابٌ
اَلِيْمٌ ۙ فِي الدُّنْيَا وَ الْاٰخِرَةِ ؕ وَ اللّٰهُ
يَعْلَمُ وَ اَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿١٩﴾ وَ لَوْ لَا
فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَ رَحْمَتُهٗ وَ اَنَّ اللّٰهَ
رَءُوْفٌ رَّحِيْمٌ ﴿٢٠﴾ ع

19. ఎవరయితే ముస్లిములలో నీతిబాహ్యత సర్వసామాన్యం కావాలని కోరుకుంటున్నారో, వారికి ఇహపరాలలో వ్యధాభరితమయిన శిక్ష ఉంటుంది. దైవానికి అంతా తెలుసు, మీకు తెలియదు. 20. మీపైన దైవానుగ్రహం, ఆయన కృప లేకుండినట్లయితే (ఘోరమైన నష్టమే జరిగిపోయేది). అయితే దేవుడు మృదువుగా వ్యవహరించేవాడు, కనికరం కలవాడూను.

ఈ సూక్తిలోని 'నీతి బాహ్యత' ను వ్యాపింపజేయటమంటే అర్థం 11వ సూక్తిలోని 'ఇఫ్క్ సంఘటన' అన్నమాట! అంటే ఒకరికి వ్యతిరేకంగా నిరాధారంగా నిందారోపణ చేయటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం అని భావం.

మాట చెప్పే విధములు రెండు. ఒకటి: ఆధారంతో కూడుకున్న మాట చెప్పటం. దానిని షరీఅత్ పరంగా నిరూపించగలగటం. రెండు : ఎలాంటి ఆధారం లేకుండానే, మనో కల్పితమైన విషయాన్ని ప్రజలలో ప్రచారం చేయటం. మొదటిది ధర్మసమ్మతం. రెండవది అధర్మం.

సాధారణంగా జరిగేదేమిటంటే తనకు వ్యతిరేకి అయిన వ్యక్తికి సంబంధించి ఏదయినా ఆరోపణ వస్తే మనిషి దాని నిజానిజాలను నిర్ధారించుకోకుండానే నమ్మేస్తాడు. దానిని నలుగురిలో చెప్పుకుంటూ తిరుగుతాడు. ఇది బాధ్యతా రహిత మయిన చేష్ట మాత్రమే కాదు, నేరపూరితమయిన పోకడ కూడా. అది ఇహ లోకంలోనూ, పరలోకంలోనూ శిక్షార్హమే.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّبِعُوا خُطُوَاتِ
الشَّيْطَانِ ۚ وَمَن يَتَّبِعْ خُطُوَاتِ الشَّيْطَانِ
فَإِنَّهُ يَأْمُرُ بِالْفَحْشَاءِ وَالْمُنكَرِ ۚ وَلَوْ
لَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ مَا زَكَىٰ
مِنكُم مِّنْ أَحَدٍ أَبَدًا وَلَٰكِنَّ اللَّهَ يُزَكِّي
مَن يَشَاءُ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢١﴾

21. ఓ విశ్వాసులారా! మీరు షైతాన్ పాద చిహ్నాలలో నడవకండి. ఎవడు షైతాన్ పాద చిహ్నాలను అనుసరిస్తాడో, అతనిని షైతాన్ నీతిబాహ్యత వైపునకు, చెడు పని వైపునకే పురికొల్పుతాడు. మీపైనే గనక దైవానుగ్రహం, ఆయన కృప లేకున్నట్లయితే, మీలో ఏ ఒక్కడూ పవిత్రుడుగా మిగిలి ఉండేవాడు కాడు. అయితే దేవుడు తాను కోరినవారిని పరిశుద్ధపరుస్తాడు. దేవుడు సర్వం వినే వాడు, సర్వం తెలిసినవాడు.

---

షైతాన్ అడుగుజాడలలో నడవటమంటే షైతానీ ప్రేరణలను అనుసరించట మని భావం. ఒకరికి విరుద్ధంగా నిరాధారంగా అనుమానాలు రేకెత్తితే అది పైశాచిక ప్రేరణ అని భావించాలి. తన వ్యతిరేకికి విరుద్ధంగా మనిషిలో నకారాత్మక (Negative) భావాలు జనిస్తే అక్కడ షైతాన్ జొరబడినట్లే. ఇలాంటి భావాలు, ఆలోచనలు ఎవరిలోనయినా రేకెత్తాయంటే అతను వాటిని లోలోపలే తొక్కివేయాలి. వాటిని వెళ్ళగ్రక్కటంగానీ, ప్రచారం చేయటం గానీ చేయకూడదు.

ఇతరులకు వ్యతిరేకంగా తుఫాను బీభత్సం సృష్టించటం అణకువకు, సంస్కారానికి విరుద్ధమైన చేష్ట. సాధారణంగా మనిషి తన స్వవిషయంలో అవసరానికి

మించి ఎక్కువ అంచనాలు వేసుకుంటాడు. ఇవి రెండూ విశ్వాసం (ఈమాన్)తో పొంతన కుదరనివి. మనిషిలో గనక విశ్వాసపరమయిన అణకువ జనిస్తే అతను ఆత్మావలోకనంలో మునిగిపోతాడు. ఇతరులను తూర్పారబట్టే తీరికే అతనికి దొరకదు.

22. మీలోని సంపన్నులు, ఆస్తీ అంతస్తులు కలవారు తమ బంధువులకు, నిరుపేదలకు, దైవమార్గంలో వలస పోయిన వారికి 'ఇవ్వబోము (ఆర్థిక సాయం చేయము)' అని ఒట్టేసుకోరాదు. పైగా వారిని క్షమించాలి. వారిపట్ల సదలింపుల వైఖరిని అవలంబించాలి. ఏమిటి, దేవుడు మిమ్మల్ని క్షమించటాన్ని మీరు ఇష్టపడరా? దేవుడు మాత్రం క్షమాశీలి, దయాశీలి.

وَلَا يَأْتَلِ أُولُوا الْفَضْلِ مِنْكُمْ وَالسَّعَةِ
أَنْ يُؤْتُوا أُولِي الْقُرْبَىٰ وَالْمَسَاكِينَ وَ
الْمُهَاجِرِينَ فِي سَبِيلِ اللَّهِ ۖ وَلْيَعْفُوا
وَلْيَصْفَحُوا ۗ أَلَا تُحِبُّونَ أَنْ يَغْفِرَ
اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿٢٢﴾

---

హజ్రత్ ఆయిషా (ర.అ.)కు వ్యతిరేకంగా వదంతులను వ్యాపింపజేసిన వారిలో ఒకరు మిస్తాహ్ బిన్ ఉసాస. ఈయన ఒక నిరుపేద ముహాజిర్. హజ్రత్ అబూబకర్ (రజి) గారికి దూరపు బంధువు కూడా. హజ్రత్ అబూబకర్ (రజి) గారు మిస్తాహ్‌కు ఆర్థిక సాయంగా కొంత సొమ్ము ఇస్తూ ఉండేవారు. హజ్రత్ ఆయిషా (రఅ) అబూ బకర్ పుత్రిక. ఇఫ్క్ సంఘటన వల్ల హజ్రత్ అబూబకర్ మనస్తాపానికి గురయ్యారు. ఆయనకు మిస్తాహ్‌పై సహజంగానే కోపం వచ్చింది. అందుకే ఇక మీదట మిస్తాహ్‌కు ఆర్థిక సహాయం చేయనని ఒట్టేసుకున్నారు.

ఇస్లాంలో అగత్యపరులకు, నిరుపేదలకు సహాయం వారి పేదరికం కారణంగానే చేయబడుతుంది గాని ఇతరత్రా ప్రాతిపదికలపై కాదు కదా! అందుకే ఖుర్‌ఆన్‌లో ఈ ఆజ్ఞ అవతరించింది – మీలోని స్థితిమంతులు వ్యక్తిగత కారణాల దృష్ట్యా, రాగద్వేషాల దృష్ట్యా పేదలకు ఆర్థికసాయం చేయటం మానుకోరాదని గట్టిగా తాకీదు చేయబడింది. దేవుడు మిమ్మల్ని క్షమించాలని మీరు కాంక్షిస్తున్నప్పుడు, మీరు కూడా మీపట్ల అతిగా ప్రవర్తించిన వారి పట్ల మన్నింపుల వైఖరిని అవలంబించాలి. ఖుర్‌ఆన్‌లో ఈ ఆదేశం అవతరించినప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇలా అన్నారు : بَلَىٰ وَاللَّهِ إِنِّي لَأُحِبُّ أَنْ يَغْفِرَ اللَّهُ لِي

(అవును. దైవసాక్షి! మేము నీ క్షమాభిక్షను కోరుకుంటున్నాము ప్రభూ!) ఆ రోజు నుండే మళ్లీ మిస్తాహ్‌కు ఆర్థిక సహాయం చేయటం మొదలెట్టారు.

విశ్వాసి దృష్టిలో దైవాజ్ఞ అత్యంత ప్రాధాన్యత కలది. దైవాజ్ఞ రాగానే అతను ఆత్మ సమర్పణ చేసేసుకుంటాడు. ఆ ఆజ్ఞ తన కోర్కెలకు విరుద్ధంగా ఉన్నా సరే!

إِنَّ الَّذِينَ يَرْمُونَ الْمُحْصَنَاتِ
الْغَافِلَاتِ الْمُؤْمِنَاتِ لُعِنُوا فِي الدُّنْيَا
وَالْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٢٣﴾
يَوْمَ تَشْهَدُ عَلَيْهِمْ أَلْسِنَتُهُمْ وَأَيْدِيهِمْ
وَأَرْجُلُهُمْ بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾
يَوْمَئِذٍ يُوَفِّيهِمُ اللَّهُ دِينَهُمُ الْحَقَّ
وَيَعْلَمُونَ أَنَّ اللَّهَ هُوَ الْحَقُّ
الْمُبِينُ ﴿٢٥﴾

23. నిశ్చయంగా ఎవరయితే శీల వతులు, అభంశుభం తెలియని అతివలు, విశ్వసించిన వనితలపై అభాండం మోపు తారో వారు ప్రపంచంలోనూ, పరలోకం లోనూ శపించబడ్డారు. వారికి మహా ఘోరమైన యాతన కలదు. 24. ఆ రోజు వారి నోళ్ళు వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. వారి చేతులు, వారి కాళ్ళు సయితం వారు చేసిన పనులను గురించి చెబుతాయి. 25. ఆ రోజు దేవుడు వారికి తగిన ప్రతిఫలం ఇస్తాడు –దేవుడే సత్యమని, గుట్టును విప్పేవాడని వారు తెలుసుకుంటారు.

---

మనిషి ఇతరులను నోటి కొచ్చినట్లు దూషిస్తాడు. అయితే అతని నోట వెలు వడిన మాటలు ఇతరుల వరకు చేరకముందే దేవుని వరకు చేరుకుంటాయనే విషయాన్ని అతను మరచిపోతాడు. మనిషి తన కాళ్ళూ చేతుల్ని ఇతరులపై దౌర్జన్యానికి ఉపయోగిస్తుంటాడు. కాని ప్రళయదినాన తన కాళ్ళూ చేతులే తనకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయనే విషయాన్ని విస్మరిస్తుంటాడు.

ఈ నిర్లక్ష్యమే సకల రుగ్మతలకు మూలం. తానుండే ప్రపంచంలో అనుక్షణం దేవుడు తనను గమనిస్తూ ఉన్నాడని, తాను చేసే ప్రతి చేష్ట, తాను చెప్పే ప్రతి మాట దేవుని వ్యవస్థలో నమోదవుతూ ఉందని అతను గనక తెలుసుకున్నట్లయితే అతని జీవితం పూర్తిగా మారిపోతుంది. అప్పుడు అతను ఏం చెప్పినా ఆచితూచి చెబుతాడు. అతను తన కాళ్ళూ చేతులను చాలా జాగ్రత్తగా ఉపయోగిస్తాడు.

الْخَبِيثَاتُ لِلْخَبِيثِينَ وَالْخَبِيثُونَ
لِلْخَبِيثَاتِ وَالطَّيِّبَاتُ لِلطَّيِّبِينَ وَ

26. చెడిపోయిన ఆడవారు చెడిపోయిన మగవారికి తగినవారు. చెడిపోయిన మగవారు చెడిపోయిన ఆడ వారికి

الطَّيِّبُونَ لِلطَّيِّبَاتِ ۚ أُولَٰئِكَ مُبَرَّءُونَ
مِمَّا يَقُولُونَ ۖ لَهُمْ مَغْفِرَةٌ وَرِزْقٌ
كَرِيمٌ ﴿٢٦﴾

తగినవారు. పవిత్ర స్త్రీలు పవిత్ర పురుషులకు తగినవారు, పవిత్ర పురుషులు పవిత్ర స్త్రీలకు తగినవారు. వారు (కపటులు) పలికే మాటలతో వీరికె లాంటి సంబంధం లేదు.వీరికి మన్నింపు ఉంది. గౌరవప్రదమైన ఉపాధి ఉంది.

---

ఒకరింకొకరిని నిందించినంత మాత్రాన ఆ కళంకం అంటదు. వాస్తవానికి మనిషి ఎలా ఉంటాడో అలాంటి మాటలే అతనికి తగులుతాయి. చెడ్డవారు మంచి వారి గురించి చెడ్డమాటలంటే ఆ మాటలు స్వయంగా వారి నెత్తిమీదే పడతాయి. మంచివారికి ఆ నీలాపనిందలతో ఎలాంటి సంబంధం ఉండదు.

స్వతహాగా మంచివారు, మంచిని అభిలషించేవారు ప్రపంచంలో కూడా అసత్యారోపణల నుండి విముక్తులవుతారు. పరలోకంలోనయితే వారి మోక్షం తథ్యం. దైవానుగ్రహం వల్ల పరలోకంలో వారి అంతస్తులు పెరుగుతాయి. వారికి మంచి బహుమానాలు లభిస్తాయి. ఎందుకంటే వారు ప్రపంచంలో తమకు వ్యతిరేకంగా అన్యాయంగా కల్పించబడిన విషయాలు ఓపికతో భరించారు. జీవితాంతం సత్యానికి, న్యాయానికి కట్టుబడి ఉన్నారు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتًا
غَيْرَ بُيُوتِكُمْ حَتَّىٰ تَسْتَأْنِسُوا وَتُسَلِّمُوا
عَلَىٰ أَهْلِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَكُمْ لَعَلَّكُمْ
تَذَكَّرُونَ ﴿٢٧﴾ فَإِنْ لَمْ تَجِدُوا فِيهَا
أَحَدًا فَلَا تَدْخُلُوهَا حَتَّىٰ يُؤْذَنَ لَكُمْ ۖ
وَإِنْ قِيلَ لَكُمُ ارْجِعُوا فَارْجِعُوا ۖ هُوَ
أَزْكَىٰ لَكُمْ ۚ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿٢٨﴾
لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَنْ تَدْخُلُوا بُيُوتًا

27. విశ్వసించిన వారలారా! మీరు మీ ఇండ్లలోకి తప్ప ఇతరుల ఇండ్లలోకి – వారి అనుమతి పొందనంతవరకూ, ఆ ఇంటివారికి 'సలామ్' చేయనంతవరకూ –ప్రవేశించకండి. ఇదే మీ కొరకు మేలైనది. దీనిని మీరు గుర్తుంచుకుంటారని ఆశించబడుతోంది. 28. ఒకవేళ మీకక్కడ ఎవరూ కనిపించకపోతే మీకు అనుమతి లభించనంత వరకూ అందులోనికి (ఆ ఇంటిలోనికి) వెళ్ళవద్దు. తిరిగి వెళ్ళమని ఒకవేళ మీతో అనబడితే (సంస్కారవంతుల మాదిరిగా) తిరిగి వెళ్ళిపోండి. అదే మీ కొరకు శ్రేయోదాయకమైనది. మీరు చేసేదంతా

దైవానికి తెలుసు. 29. ఎవరూ నివసిం చని ఇండ్లలో –మీకు చెందిన ఉపయోగ కరమయిన వస్తువు ఏదయినా అక్కడ ఉన్నప్పుడు – ప్రవేశించటంలో తప్పు లేదు. మీరు వ్యక్తపరచేది, దాచేది అంతా దేవునికి తెలుసు.

غَيْرَ مَسْكُونَةٍ فِيهَا مَتَاعٌ لَّكُمْ ۚ وَاللَّهُ
يَعْلَمُ مَا تُبْدُونَ وَمَا تَكْتُمُونَ ﴿٢٩﴾

---

సామూహిక జీవితంలో తరచూ ఒకరింకొకరికి తారసపడుతుంటారు. ఒకరింకొకరితో సమావేశమవుతుంటారు. వ్యవహారాలు చేస్తుంటారు. అలాంటప్పుడు ఒక పద్ధతేమిటంటే, మనిషి చెప్పాపెట్టకుండా వెళ్ళటం, లేదా అకస్మాత్తుగా ఒకరి ఇండ్లలోనికి జొరబడటం. ఈ పద్ధతి ఇరువురికీ ఇబ్బందికరం, బాధాకరం. అందుకే ముందుగా అనుమతి పొందటం సమావేశ మర్యాదలలో ఒకటి.

ఒకవేళ వీలుంటే ఇంటి నుండి బయలుదేరక ముందే తెలియజేసి వస్తే చాలా మంచిది. అలా చేయటం వల్ల అవతలి వ్యక్తి తన టైం టేబుల్‌ను నిర్ధారించు కుంటాడు. అలాగే ఆ వ్యక్తి ఇంటికి వెళ్ళినప్పుడు అకస్మాత్తుగా లోనికి వెళ్ళకుండా, బయటినుండే 'రావచ్చా' అంటూ అనుమతి కోరాలి. అనుమతి కోరేటప్పుడు కూడా ఎంతో సంస్కారవంతంగా, మర్యాదపూర్వకంగా కోరాలి.

ఇస్లాం సామూహిక జీవితపు వ్యవహారాలన్నింటినీ సభ్యతా సంస్కారాల ప్రాతిపదికపై నెలకొల్పగోరుతుంది. సమావేశ సందర్భంగానయితే ఈ సంస్కారం మరింతగా ఉట్టిపడాలి. మీరెవరినయినా కలుసుకోవటానికి వెళ్ళినప్పుడు, ఆ ఇంటి యజమాని ఏదయినా కారణం వల్ల మిమ్మల్ని కలుసుకోలేకపోతే, మీరు అన్యధా భావించకుండా తిరిగి రావాలి.అయితే సాధారణ సమావేశ స్థలాలకు ఇది వర్తించదు.

30. (ప్రవక్తా!) విశ్వసించిన పురుషు లతో, వారు తమ దృష్టిని కాస్త క్రిందికి ఉంచమని, తమ మర్మస్థానాలను రక్షించు కోమని చెప్పు. ఇదే వారికొరకు పరిశుద్ధ మైనది. నిశ్చయంగా వారు చేసేదంతా దైవానికి తెలుసు.

قُل لِّلْمُؤْمِنِينَ يَغُضُّوا مِنْ أَبْصَارِهِمْ
وَيَحْفَظُوا فُرُوجَهُمْ ۚ ذَٰلِكَ أَزْكَىٰ لَهُمْ ۗ
إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا يَصْنَعُونَ ﴿٣٠﴾

---

స్త్రీ పురుషులు ఇంట్లోనూ, సమాజంలోనూ ఎలా ఉండాలి? అనే దానికి సంబంధించి ఇక్కడ రెండు మార్గదర్శక సూత్రాలు ఇవ్వబడ్డాయి. ఒకటి : 'సతర్' పై ఆచ్ఛాదన ఉండాలి. రెండు: దృష్టిని కాపాడుకోవాలి.

పురుషుడు నాభి మొదలుకుని మోకాళ్ళవరకు తన శరీర భాగాన్ని ఎల్లప్పుడూ వస్త్రంతో కప్పి ఉంచాలి. ఇది పురుషుని 'సతర్'. ఈ సతర్ భాగాన్ని అతను తన భార్య ముందు తప్ప వేరొకరి ముందు విప్పటం ధర్మసమ్మతం కాదు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే తప్ప. అంటే వైద్యపరీక్షలు, శస్త్ర చికిత్స మొదలగునవి.

మరో ముఖ్య విషయమేమిటంటే, పురుషులు స్త్రీలకు ఎదురుపడినప్పుడు పురుషులు తమ దృష్టిని క్రిందికి ఉంచాలి. పురుషులు సాటి పురుషులను పలకరించి నట్లుగా, చూసినట్లుగా పరాయి స్త్రీలను చూడటం, పలకరించటం తగదు. ఒకవేళ యాదృచ్ఛికంగా పురుషుని దృష్టి పరాయి స్త్రీపై పడితే, వెంటనే దృష్టిని మరల్చుకోవాలి. రెండవసారి మాత్రం చూడకూడదు.

దృష్టిని క్రిందికి ఉంచమని, మర్మస్థానాలను కాపాడుకోమని పురుషులకు ఇవ్వబడిన ఆదేశమే స్త్రీలకు కూడా ఇవ్వబడింది. రానున్న ఆయత్ (31)ద్వారా ఇది స్పష్టమవుతుంది.

31. (ప్రవక్తా!) విశ్వసించిన వనితలతో కూడా – వారు తమ చూపులను కాస్త క్రిందికి ఉంచాలని, తమ మర్మ స్థానాలను కాపాడుకోవాలని, బహిర్గతమై ఉండేది తప్ప, తమ అలంకరణను బహిర్గతం చెయ్యరాదని, తమ వోణీని తమ వక్షస్థలంపై కప్పి ఉంచాలని, తమ అందచందాలను తమ భర్తలు లేదా తమ తండ్రులు లేదా తమ భర్తల తండ్రులు లేదా తమ కుమారులు లేదా తమ భర్తల కుమారులు లేదా తమ సోదరులు లేదా తమ సోదరుల కుమారులు లేదా తమ అక్కాచెల్లెళ్ళ కొడుకులు లేదా తమతోటి స్త్రీలు లేదా తమ యాజమాన్యంలో ఉన్న బానిస స్త్రీ పురుషులు లేదా ఇతరత్రా ఉద్దేశాలు లేకుండా తమకు లోబడి ఉంటున్న పురుషులు లేదా స్త్రీల గుప్తజ్ఞానం గురించి ఇంకా

وَقُل لِّلْمُؤْمِنَاتِ يَغْضُضْنَ مِنْ
أَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوجَهُنَّ وَلَا
يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا مَا ظَهَرَ مِنْهَا
وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلَىٰ جُيُوبِهِنَّ وَ
لَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا لِبُعُولَتِهِنَّ أَوْ
آبَائِهِنَّ أَوْ آبَاءِ بُعُولَتِهِنَّ أَوْ أَبْنَائِهِنَّ
أَوْ أَبْنَاءِ بُعُولَتِهِنَّ أَوْ إِخْوَانِهِنَّ أَوْ بَنِي
إِخْوَانِهِنَّ أَوْ بَنِي أَخَوَاتِهِنَّ أَوْ
نِسَائِهِنَّ أَوْ مَا مَلَكَتْ أَيْمَانُهُنَّ أَوِ
التَّابِعِينَ غَيْرِ أُولِي الْإِرْبَةِ مِنَ
الرِّجَالِ أَوِ الطِّفْلِ الَّذِينَ لَمْ يَظْهَرُوا

عَلَىٰ عَوْرَاتِ النِّسَاءِ ۖ وَلَا يَضْرِبْنَ
بِأَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِينَ مِن
زِينَتِهِنَّ ۚ وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَ
الْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٣١﴾

ఏమీ తెలియని బాలురు – వీరు తప్ప వేరితరుల ముందు బహిర్గతం చేయ రాదని చెప్పు. గోప్యంగా ఉన్న తమ సింగారం గురించి ఇతరులకు తెలిసి పోయే విధంగా వారు తమ కాళ్ళను నేలపై కొడుతూ నడవరాదని కూడా చెప్పు. ఓ విశ్వాసులారా! మీరంతా కలసి దేవుని వైపునకు పశ్చాత్తాపభావంతో మరలండి – తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.

---

మహిళలకు సంబంధించి ఇస్లాం ఇచ్చిన ఆదేశాలు రెండు కోణాలతో ముడిపడి ఉంటాయి. ఒకటి: సతర్‌కు సంబంధించినది. రెండవది : హిజాబ్‌కు సంబంధించి నది. 'సతర్' అనేది శరీరాచ్ఛదన. అంటే స్త్రీ ఇంట్లో ఉన్నా ఇంటి బయటకు వెళ్ళినా ఆమె తన శరీరంలోని ఏ భాగాలను, ఎట్టి పరిస్థితిలో బహిర్గతం చేయటం సమ్మతమో, ఎట్టి పరిస్థితిలో బహిర్గతం చేయటం సమ్మతం కాదో చెప్పటం జరిగింది.

ఇక హిజాబ్ (పరదా)కు సంబంధించిన ఆజ్ఞ. అంటే స్త్రీకి షరీఅత్ ఎలాంటి పరిస్థితుల్లో ఇంటి బయటకు, ప్రయాణానికి వెళ్ళేందుకు అనుమతిస్తుందో చెప్పబడింది. ఈ సూక్తులలో మౌలికంగా 'సతర్' (ఆచ్ఛాదన) గురించి వివరించబడింది. హిజాబ్‌కు సంబంధించిన ముఖ్యాంశం మున్ముందు అహ్‌జాబ్ సూరాలో రానున్నది.

"ఓ విశ్వాసులారా! మీరంతా దేవుని వైపునకు పశ్చాత్తాప భావంతో మరలండి". ఈ వాక్యంలోని పదజాలాన్నిబట్టి షరీఅత్ ఆదేశాలను పాటించటమనేది అంతర్యాల్లోని స్వీకృతిపై ఆధారపడి ఉంటుంది. ప్రవక్త ప్రియసహచరులు ఈ విష యంలో ఆదర్శప్రాయులు. హజ్రత్ ఆయిషా (రఅ) ఇలా అంటున్నారు : దైవసాక్షిగా! దైవ గ్రంథాన్ని సత్యమని ధ్రువపరచటంలోగానీ, దాని ఆదేశాలను విశ్వసించే విషయంలోగానీ నేను అన్సార్ మహిళలను మించిన వారిని చూడలేదు. నూర్ సూరాలోని ఆయత్ (وليضربن بخمرهن على جيوبهن) అవతరించినప్పుడు వారి పురుషులు తమ ఇండ్ల వైపు వెళ్ళి తమ భార్యలకు, కుమార్తెలకు, అక్కా చెల్లెళ్ళకు దేవుడు అవతరింపజేసిన ఈ ఆజ్ఞను వినిపించారు. అంతే, అన్సార్ మహిళల్లో ప్రతి స్త్రీ తక్షణం లేచి నిలబడింది. ఒకామె తన నడుముకు చుట్టుకుని ఉన్న వస్త్రాన్ని, మరొకామె తన దుప్పటిని ఓణీగా చేసుకుని కప్పుకోసాగింది. మరునాడు ఉదయం

వారంతా మహాప్రవక్త (స) వెనుక ఫజ్ర్ నమాజ్ చేసినప్పుడు చూస్తే, తలలపై వారు కప్పుకున్న వోణీల కారణంగా వారి తలలపై కాకులు వాలి ఉన్నాయా! అనిపించింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్–మూడవ భాగం, పేజీ –284)

32. మీలో అవివాహితులుగా ఉన్న వారి వివాహం జరిపించండి. ఇంకా మీ బానిస పురుషులలో, బానిస స్త్రీలలో వివాహానికి యోగ్యులైన వారి వివాహం కూడా జరిపించండి. ఒకవేళ వారు పేదవారై ఉంటే, దేవుడు తన అను గ్రహంతో వారిని ధనవంతుల్ని చేస్తాడు. దేవుడు విశాల సంపన్నుడు, సర్వం తెలిసినవాడు. 33. నికాహ్ చేసుకునే స్థోమతలేనివారు, దేవుడు తన అను గ్రహంతో వారికి కలిమిని ప్రసాదించే వరకూ ఇంద్రియ నిగ్రహాన్ని అలవరచు కోవాలి. మీ బానిసలలో ఎవరయినా (మీకు నిర్ణీత ధనం ఇచ్చి లేదా మీ సేవలు చేసి) మీతో విడుదలకు సంబం ధించిన లిఖిత పూర్వక ఒప్పందం (ముకాతబత్) చేసుకోదలిస్తే – వారిలో మీకు ఆ దక్షత కనిపించినట్లయితే – వారికి వ్రాతపత్రం వ్రాసి ఇవ్వండి. దేవుడు మీకు ప్రసాదించిన ధనంలో నుండి వారికీ కొంత ఇవ్వండి. మీ బానిస స్త్రీలు సౌశీల్యవతులుగా ఉండ దలచినపుడు, వారిని పడుపువృత్తికై బలవంత పెట్టకండి. కేవలం మీ ప్రాపంచిక స్వలాభాల కోసం వాళ్ళపై ఒత్తిడి తీసుకురావటం ధర్మం కాదు. ఒకవేళ ఎవరయినా వారిని (ఈ

وَاَنۡكِحُوا الۡاَيَامٰى مِنۡكُمۡ وَالصّٰلِحِيۡنَ
مِنۡ عِبَادِكُمۡ وَاِمَآٮِٕكُمۡ ؕ اِنۡ يَّكُوۡنُوۡا
فُقَرَآءَ يُغۡنِهِمُ اللّٰهُ مِنۡ فَضۡلِهٖ ؕ وَاللّٰهُ
وَاسِعٌ عَلِيۡمٌ ﴿۳۲﴾ وَلۡيَسۡتَعۡفِفِ الَّذِيۡنَ لَا
يَجِدُوۡنَ نِكَاحًا حَتّٰى يُغۡنِيَهُمُ اللّٰهُ مِنۡ
فَضۡلِهٖ ؕ وَالَّذِيۡنَ يَبۡتَغُوۡنَ الۡكِتٰبَ مِمَّا
مَلَكَتۡ اَيۡمَانُكُمۡ فَكَاتِبُوۡهُمۡ اِنۡ عَلِمۡتُمۡ
فِيۡهِمۡ خَيۡرًا ۖ وَّاٰتُوۡهُمۡ مِّنۡ مَّالِ اللّٰهِ
الَّذِىۡۤ اٰتٰٮكُمۡ ؕ وَلَا تُكۡرِهُوۡا فَتَيٰتِكُمۡ عَلَى
الۡبِغَآءِ اِنۡ اَرَدۡنَ تَحَصُّنًا لِّتَبۡتَغُوۡا
عَرَضَ الۡحَيٰوةِ الدُّنۡيَا ؕ وَمَنۡ يُّكۡرِهْهُّنَّ
فَاِنَّ اللّٰهَ مِنۡۢ بَعۡدِ اِكۡرَاهِهِنَّ غَفُوۡرٌ
رَّحِيۡمٌ ﴿۳۳﴾ وَلَقَدۡ اَنۡزَلۡنَاۤ اِلَيۡكُمۡ اٰيٰتٍ
مُّبَيِّنٰتٍ وَّمَثَلًا مِّنَ الَّذِيۡنَ خَلَوۡا مِنۡ
قَبۡلِكُمۡ وَمَوۡعِظَةً لِّلۡمُتَّقِيۡنَ ﴿۳۴﴾ ع ۱۰

తార్పుడు చేష్టకై) బలవంతం చేస్తే, ఈ బలాత్కారం తరువాత దేవుడు (ఆ అభాగినులను) క్షమించేవాడు, కనికరించేవాడు.
34. నిశ్చయంగా మేము మీ వైపునకు స్పష్టమయిన సూచనలను అవతరింపజేశాము. మీకు పూర్వం గడచిన వారి ఉపమానాలను కూడా ఇచ్చాము. భయభక్తులు గల వారికి హితబోధ కూడా చేశాము.

---

స్త్రీ పురుషుల కొరకు ఇస్లాం వైవాహిక జీవితాన్ని ఇష్టపడుతుంది. ఏదో ఒక కారణం చెప్పి అవివాహితులుగా ఉండటం ఇస్లాంలో వాంఛనీయం కాదు. కొంతమంది తమ వ్యక్తిగత కారణాల వల్ల అవివాహితులుగా ఉండిపోతే, ఆ సమస్యను పరిష్కరించే బాధ్యతను యావత్తు సమాజం స్వీకరించాలని ఇస్లాం కోరుతుంది. షరీఅత్ బద్ధంగా ఆ సమస్య పరిష్కారం కానంతవరకూ సంతృప్తి చెందరాదని అది నొక్కి వక్కాణిస్తుంది.

'కితాబ్' లేక 'ముకాతబత్' అంటే ఇక్కడ భావం వ్రాత పూర్వక ఒప్పందం. ఒక బానిసగాని, బానిస స్త్రీ గాని తన యజమానితో, నేను ఇంత కాలంలో ఇంత మొత్తం చెల్లించి బానిసత్వం నుండి స్వేచ్ఛ పొందగోరుతున్నాను అని చెప్పినట్లయితే యజమాని హృదయపూర్వకంగా దానిని ఆమోదించాలి.

ఇస్లాం వచ్చిన కాలంలో అరేబియాలోనూ, యావత్ప్రపంచంలోనూ బానిసత్వ వ్యవస్థ ఉండేది. ఇస్లాం ఈ బానిసత్వ వ్యవస్థను ఎంతో పకడ్బందీగా అంచెలవారీగా నిర్మూలించటం మొదలెట్టింది. వాటిలో ఒకటి 'ముకాతబత్'! అయితే ఇస్లాం ఫక్కు రఖబ (బానిసత్వం నుండి మెడలను విడిపించే) ప్రక్రియను తనదైన శైలిలో క్రమబద్ధంగా అమలు పరిచింది. వివిధ పద్ధతుల ద్వారా బానిసలకు స్వాతంత్ర్యం ప్రసాదించేందుకు వ్యక్తులను ప్రోత్సహించింది. ఆ విధంగా మార్గదర్శక ఖలీఫాల చివరికాలం వచ్చేసరికి అరేబియాలో ఈ బానిసత్వ వ్యవస్థ దాదాపు అంతరించింది.

ప్రాచీన కాలంలో కొంతమంది యజమానులు తమ బానిసరాండ్రను వేశ్యావృత్తికై బలవంతం చేసేవారు. మదీనాకు చెందిన కపటాగ్రేసరుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై వద్ద అనేకమంది బానిస స్త్రీలుండేవారు. వాడు ఆ అభాగినుల చేత వ్యభిచారం

చేయించి, తద్వారా వచ్చిన సొమ్మును పుచ్చుకునేవాడు. వారిలో ఒకామె ఇస్లాం స్వీకరించి పడుపు వృత్తికి దూరంగా ఉండగోరితే అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఆమెపై ఒత్తిడి తీసుకువచ్చేవాడు. ఎట్టకేలకు మహాప్రవక్త (సఅసం) ఆజ్ఞపై ఆ బానిస స్త్రీ అబ్దుల్లాహ్ బిన్ ఉబై కబంధ హస్తాల నుండి విడిపించబడింది.

اَللّٰهُ نُوۡرُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ مَثَلُ
نُوۡرِهٖ كَمِشۡكٰوةٍ فِيۡهَا مِصۡبَاحٌ ؕ
اَلۡمِصۡبَاحُ فِىۡ زُجَاجَةٍ ؕ اَلزُّجَاجَةُ كَاَنَّهَا
كَوۡكَبٌ دُرِّىٌّ يُّوۡقَدُ مِنۡ شَجَرَةٍ
مُّبٰرَكَةٍ زَيۡتُوۡنَةٍ لَّا شَرۡقِيَّةٍ وَّ لَا
غَرۡبِيَّةٍ ۙ يَّكَادُ زَيۡتُهَا يُضِىۡٓءُ وَلَوۡ لَمۡ
تَمۡسَسۡهُ نَارٌ ؕ نُوۡرٌ عَلٰى نُوۡرٍ ؕ يَهۡدِى
اللّٰهُ لِنُوۡرِهٖ مَنۡ يَّشَآءُ ؕ وَيَضۡرِبُ اللّٰهُ
الۡاَمۡثَالَ لِلنَّاسِ ؕ وَاللّٰهُ بِكُلِّ شَىۡءٍ
عَلِيۡمٌ ۙ ﴿۳۵﴾

35. అల్లాహ్ ఆకాశాలకు, భూమికి కాంతి. ఆయన కాంతిని గూటిలో ఉన్న దీపంతో పోల్చవచ్చు. ఆ దీపం ఒక గాజు చిమ్నీలో ఉంది. ఆ గాజు ఉజ్వల మయిన నక్షత్రం మాదిరిగా ఉంది. అదొక శుభవంతమైన జైతూన్ వృక్షపు నూనెతో వెలిగించబడుతోంది. అది తూర్పుకుగానీ, పడమరకు గానీ చెంది నది కాదు. దాని నూనె అగ్గి లేకుండానే – దానంతట అదే – ప్రజ్వలమవుతుంది. కాంతిపై కాంతి! అల్లాహ్ తాను కోరిన వారికి తన కాంతి వైపునకు మార్గదర్శ కత్వం వహిస్తాడు. అల్లాహ్ జనుల కొరకు ఉదాహరణలను ఇస్తున్నాడు. అల్లాహ్‌కు ప్రతిదీ క్షుణ్ణంగా తెలుసు.

---

ఇదొక మిశ్రమ ఉపమానం. ఈ సూక్తిలో 'కాంతి' అంటే అల్లాహ్ మార్గదర్శ కత్వం అని భావం. గూడు అంటే మానవ హృదయం, దీపం అంటే విశ్వాస సామర్థ్యం అన్నమాట! గాజు చిమ్నీ, నూనె ఆ సామర్థ్యానికి అదనపు ప్రతీకలు. 'గాజు చిమ్నీలో ఉంది' అని అనటంలోని మర్మం ఏమిటంటే ఈ సామర్థ్యం మానవ హృదయంలో సురక్షితంగా ఉంది. వెలుపలి ప్రభావం దానిపై పడదు. స్వచ్ఛమయిన ఆ నూనె దేనికి తార్కాణమంటే; సత్యం తన ముందుకు ఎప్పుడొస్తుందా, దానిని తాను ఎప్పుడు గ్రహించాలా అని అది ఆరాటపడుతోంది.

ఈ జగతిలో వెలుగుకు మూలం ఒక్కడైన అల్లాహ్‌యే అన్నది యదార్థం. ఆయన ద్వారానే ఎల్లరికీ జ్యోతి, మార్గదర్శకత్వం లభిస్తున్నాయి. అదీగాక దేవుడు మనిషిని ఏ తీరులో సృష్టించాడంటే, అతనిలో సత్యం కొరకు తహతహలాడే గుణం ఉంటుంది. ఈ తహతహ లేక ఆరాటం అత్యంత శక్తివంతమైనది. ఒకవేళ దానిని

గనక వృధా చేయకుండా ఉంటే అనుక్షణం అది సమాధానం పొందటానికి ఆత్రుతతో ఎదురు చూస్తూ ఉంటుంది. మానవ నైజంలో ఉన్న ఈ స్వీకార శక్తి ఎంత అధికమంటే, అదొక చమురు వంటిది. అగ్ని దానికి సమీపంలో ఉన్నా చాలు, వెంటనే అది ప్రజ్వలమవుతుంది.

విశ్వాసి అయినవాడు తన సహజ సామర్థ్యాన్ని వృధా చేసుకోలేడు. అందుకే సత్యసందేశం అందగానే అతనిలో దాగివున్న సత్యాగ్నికణం రాజుకుంది. సహజ కాంతికి మార్గదర్శక కాంతి కూడా తోడై అతని ఉనికిని జ్యోతిర్మయం చేసింది.

36. ఏ గృహాల ఔన్నత్యాన్ని పెంచాలని,
వేటిలో తన నామ స్మరణ జరగాలని
అల్లాహ్ ఆదేశించాడో వాటిలో (వారు)
ఉదయం, సాయంత్రం అల్లాహ్‌ను
ధ్యానిస్తూ ఉంటారు. 37. వారిని వారి
వర్తకంగానీ, క్రయవిక్రయాలుగానీ
దైవనామస్మరణ నుండి ఏమార్చలేవు.
నమాజును స్థాపించటం నుండి,
జకాత్‌ను చెల్లించటం నుండి కూడా అవి
విస్మరణకు గురిచెయ్యలేవు. ఏ రోజున
హృదయాలు, కనుగుడ్లు తలక్రిందులై
పోతాయో దానికి వారు భయపడుతూ
ఉంటారు. 38. వారి మంచి పనులకు
గాను దేవుడు వారికి మంచి ప్రతిఫలం
ఇవ్వటానికి! తన అనుగ్రహంతో వారికి
మరింతగా వొసగటానికి!! దేవుడు తాను
కోరిన వారికి లెక్కలేనంత ఉపాధిని
ఇస్తాడు.

فِيْ بُيُوْتٍ اَذِنَ اللّٰهُ اَنْ تُرْفَعَ وَ يُذْكَرَ
فِيْهَا اسْمُهٗ ۙ يُسَبِّحُ لَهٗ فِيْهَا بِالْغُدُوِّ
وَالْاٰصَالِ ﴿۳۶﴾ رِجَالٌ ۙ لَّا تُلْهِيْهِمْ
تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَنْ ذِكْرِ اللّٰهِ وَاِقَامِ
الصَّلٰوةِ وَاِيْتَآءِ الزَّكٰوةِ ۙ يَخَافُوْنَ
يَوْمًا تَتَقَلَّبُ فِيْهِ الْقُلُوْبُ وَ
الْاَبْصَارُ ﴿۳۷﴾ لِيَجْزِيَهُمُ اللّٰهُ اَحْسَنَ
مَا عَمِلُوْا وَيَزِيْدَهُمْ مِّنْ فَضْلِهٖ ؕ وَ
اللّٰهُ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿۳۸﴾

---

మానవ శరీరంలో హృదయానికి ఎలాంటి స్థానముందో మనుషులు నివసించే బస్తీలో 'మస్జిద్'కు అలాంటి స్థానమే ఉంది. మానవ హృదయం 'విశ్వాసం'తో జ్యోతిర్మయం అవుతుంది. మస్జిదులు దైవారాధనతో వెలుగొందుతాయి. మస్జిదులు దైవ గృహాలు. దైవనామ స్మరణ నిమిత్తమే అవి నిర్మించబడ్డాయి. అక్కడికి వచ్చే వారంతా దైవాన్ని ధ్యానించే సదుద్దేశంతోనే వస్తారు. తత్ఫలితంగా అక్కడ స్వచ్ఛమయిన ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది.

ఏ మనిషికి తన అంతరాత్మ ప్రబోధానుసారం నిజదైవాన్ని విశ్వసించాలన్న సద్బుద్ధి లభిస్తుందో, అతను గనక మస్జిద్ వ్యవస్థతో ముడిపడి ఉన్న సదాచరణల్లో నిమగ్నుడైనట్లయితే, అతని ఆంతర్యంలో దైవభీతి కూడా జనించినట్లయితే ప్రపంచంలో అతనికి మహదానుగ్రహం లభించినట్లే. ఇలాంటి వారే త్యాగభావంతో దైవదాస్యానికి అంకితమైనవారు. ఇలాంటివారే దైవేతరులతో తెగత్రెంపులు చేసుకుని నిజదైవాన్ని ఆశ్రయించినవారు.

ఇలాంటి వ్యక్తే దైవసన్నిధిలో బహుమానానికి అర్హుడు. అల్లాహ్ అతనికి లెక్కలేనంత ఉపాధిని ఇస్తాడు.

39. మరెవరయితే తిరస్కరించారో వారి కర్మలు చదునైన ప్రదేశంలో నిగనిగలాడే ఎండమావి లాంటివి. దప్పిక గొన్న వాడు చూసి దానిని నీరుగా భావిస్తాడు. తీరా దానిని సమీపించినపుడు అక్కడ ఏమీ ఉండదు. అతనక్కడ దైవాన్ని కను గొంటాడు. ఆయన అక్కడికక్కడే అతని లెక్కను తేల్చివేస్తాడు. లెక్క తేల్చటంలో దేవుడు వడిగలవాడు. 40. లేదా (వారి కర్మల ఉపమానం) లోతైన సముద్రం లోని చీకట్ల వంటిది. కెరటంపై కెరటం ఎగిసిపడుతోంది! పైనుండి కారు మబ్బులు క్రమ్ముకుని ఉన్నాయి. ఉపరి తలంలో అనేక చీకట్లు అలుము కున్నాయి. ఒకవేళ ఎవరయినా తన చేతిని బయటికి తీస్తే, దాన్ని కూడా అతను చూడలేని పరిస్థితి! దేవుడు ఎవరికి వెలుగును ఇవ్వడో అతనికి వెలుగన్నదే ఉండదు.

وَالَّذِيْنَ كَفَرُوْٓا اَعْمَالُهُمْ كَسَرَابٍۭ
بِقِيْعَةٍ يَّحْسَبُهُ الظَّمْاٰنُ مَآءً ۭ حَتّٰٓى اِذَا
جَآءَهٗ لَمْ يَجِدْهُ شَيْـــًٔا وَّوَجَدَ اللّٰهَ
عِنْدَهٗ فَوَفّٰىهُ حِسَابَهٗ ۭ وَاللّٰهُ سَرِيْعُ
الْحِسَابِ ۙ۝۳۹ اَوْ كَظُلُمٰتٍ فِيْ بَحْرٍ لُّجِّيٍّ
يَّغْشٰـىهُ مَوْجٌ مِّنْ فَوْقِهٖ مَوْجٌ مِّنْ فَوْقِهٖ
سَحَابٌ ۭ ظُلُمٰتٌۢ بَعْضُهَا فَوْقَ بَعْضٍ ۭ
اِذَآ اَخْرَجَ يَدَهٗ لَمْ يَكَدْ يَرٰىهَا ۭ وَمَنْ
لَّمْ يَجْعَلِ اللّٰهُ لَهٗ نُوْرًا فَمَا لَهٗ مِنْ نُّوْرٍ ۝۴۰

---

మనుషుల్లోని ఒక రకం వారు ఎలాంటివారో 35వ వచనంలో విశ్లేషించ బడింది. వారు తమలోని సహజ సామర్థ్యాన్ని సజీవంగా ఉంచుకున్నవారు. తత్ఫలి తంగా వారు విశ్వాసభాగ్యంతో సత్కృతులయ్యారు. ఇక 39, 40 సూక్తులలో

మనుషుల్లోని మరో రెండు రకాల వారు ప్రస్తావించబడ్డారు. వీరెలాంటి వారంటే, వీరి వద్ద ఉన్న చమురు సత్యసందేశ అగ్నితో ప్రజ్వలమవదు.

వీరిలోని ఒక వర్గం వారు తమ స్వయంకల్పిత ధర్మంపై ఉంటారు. వారు వట్టి ఆశల, ఆకాంక్షల కట్టడం నిర్మించుకుని అందులోనే సంతోషపడుతుంటారు. మృత్యువు దాపురించవరకూ వారు ఉత్తుత్తి ఆకాంక్షలపై జీవిస్తుంటారు. కడకు మృత్యువు వారి కోర్కెల కట్టడాన్ని కూల్చివేస్తుంది. అప్పుడు వారికి తెలిసివస్తుంది– తాము ఇంతకాలంగా దేనిని సురక్షిత స్థావరంగా భావించామో అది వినాశకర గొయ్యి తప్ప మరొకటి కాదని.

ఇక రెండవ వర్గంవారు; వీరు బాహాటంగా తిరస్కారానికి, తిరుగుబాటుకు తెగించినవారు. వీరు దైవమార్గ దర్శకత్వాన్ని వదలి తమంతట తాముగా మార్గ దర్శకత్వాన్ని సృష్టించుకోజూస్తారు. కాని వారు ఈ ప్రయత్నంలో ఘోరంగా విఫలమవు తారు. ఎందుకంటే ఈ లోకంలో సన్మార్గం ప్రసాదించేవాడు నిజదైవం మాత్రమే. నిజ దైవాన్ని వదలిన మనిషి శాశ్వతంగా అంధకారంలో తచ్చాడుతూ ఉండటం తప్ప మరొకటి సాధించలేడు.

41. ఏమిటి, భూమ్యాకాశాలలో ఉన్న సమస్త వస్తువులు, రెక్కలు చాచి విహరిస్తున్న పక్షులు కూడా దేవుని పవిత్రతను కొనియాడుతుండటాన్ని నీవు చూడటం లేదా? వాటిలో ప్రతి దానికీ తన నమాజ్ గురించీ, తన కీర్తన గురించి తెలుసు. అవి చేసేదంతా దైవానికి ఎరుకే. 42. భూమ్యాకాశాల రాజరికం దైవానిదే. సమస్తం ఆయన వద్దకే మరలిపోవలసి ఉంది.

أَلَمْ تَرَ أَنَّ اللّٰهَ يُسَبِّحُ لَهٗ مَنْ فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَالطَّيْرُ صٰٓفّٰتٍ ۭ
كُلٌّ قَدْ عَلِمَ صَلَاتَهٗ وَتَسْبِيْحَهٗ ۭ وَ
اللّٰهُ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ﴿۴۱﴾ وَلِلّٰهِ مُلْكُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَ اِلَى اللّٰهِ
الْمَصِيْرُ ﴿۴۲﴾

---

మానవుని నుండి దేవుడు కోరేదేమిటంటే, అతను తన వాస్తవికత రీత్యా ఉండవలసిన విధంగా ఉండాలి. ఇదే సత్యధర్మం. ఈ రకంగా యావత్తు విశ్వం సత్యధర్మంపైనే ఉంది. ఎందుకంటే ఈ జగతిలోని ప్రతి వస్తువు తాను చేయాల్సిన పనినే చేస్తోంది. మానవుడు తప్ప ఈ జగతిలోని మరేదీ వాస్తవికతకు విరుద్ధంగా చేయటం లేదు.

ఇలాంటి అసంఖ్యాకమయిన ఉపమానాలలో ఒకటి పక్షి. పక్షి గగనతలంలో తన కాళ్ళూ రెక్కలను చాపి ఎగురుతున్నప్పుడు, అది ఈ వాస్తవికతకు ఒక మచ్చు

తునకగా కానవస్తుంది. అది ఒక విధంగా ప్రపంచంలోని ఒక వాస్తవికతతో పూర్తిగా సమన్వయం చెందుతూ ఆకాశంలో విహరిస్తోందని అనిపిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే అది తన వ్యక్తిగత ఉనికిని వాస్తవాల విస్తృత సాగరంలో విలీనం చేసేసింది.

ప్రతి దానికీ ఒకానొక దైవస్తోత్ర విధానం నిర్దేశించబడింది. దాని నుండి వాంఛించబడేది కూడా అదే. అలాగే మనిషికి కూడా ఒక దైవకీర్తనా విధానం నిర్దేశించబడింది.అతన్నుండి కోరబడేది కూడా అదే. మానవుడు గనక ఈ విషయంలో అలసత్వం వహించినా లేదా తిరుగుబాటు చేసినా అతను దైవాన్ని కలుసుకున్న నాడు, దానికి భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుంది.

43. ఏమిటి, దేవుడు మేఘ మాలికలను నడిపించటాన్ని మీరు గమనించటం లేదా? మరి ఆయనే వాటిని పరస్పరం అనుసంధానం చేస్తున్నాడు. తరువాత వాటిని ఒకదానిపై ఒకటిగా పేర్చుతున్నాడు. తరువాత వాటి మధ్యలో నుండి వర్షం కురవటం నీవు చూస్తావు. మరి ఆయనే ఆకాశం నుండి, పర్వతాల (లాంటి మేఘాల) నుండి వడగళ్ల వాన కురిపిస్తాడు. వాటిని తాను కోరినవారిపై పడవేస్తాడు. తాను కోరిన వారి నుండి వాటిని తొలగిస్తాడు. ఆయన యొక్క మెరుపు తీగ చూపులను ఎగరేసుకుపోయినట్టే ఉంటుంది. 44. దేవుడు రేయింబవళ్ళను మారుస్తూ ఉంటాడు. నిశ్చయంగా ఇందులో కళ్లున్నవారికి గుణపాఠ సూచన ఉంది.

أَلَمْ تَرَ أَنَّ اللّٰهَ يُزْجِيْ سَحَابًا ثُمَّ يُؤَلِّفُ بَيْنَهٗ ثُمَّ يَجْعَلُهٗ رُكَامًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ ۚ وَيُنَزِّلُ مِنَ السَّمَآءِ مِنْ جِبَالٍ فِيْهَا مِنْ بَرَدٍ فَيُصِيْبُ بِهٖ مَنْ يَّشَآءُ وَيَصْرِفُهٗ عَنْ مَّنْ يَّشَآءُ ۗ يَكَادُ سَنَا بَرْقِهٖ يَذْهَبُ بِالْأَبْصَارِ ﴿٤٣﴾ يُقَلِّبُ اللّٰهُ الَّيْلَ وَالنَّهَارَ ۗ إِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّأُولِي الْأَبْصَارِ ﴿٤٤﴾

---

ఇక్కడ ప్రపంచంలోని కొన్ని సంఘటనలను ఉదాహరణగా ప్రస్తావించటం జరిగింది. దూరదృష్టి, విజ్ఞత కలవారికి ఇందులో గుణపాఠం ఉంది. మనిషి ఒక సంఘటనను యదార్థంతో జోడించినప్పుడు (Link ఏర్పరచినప్పుడు), ఒక వస్తువులోని అర్థవంతమైన కోణాన్ని వీక్షించగలిగినప్పుడు అతనికి మేల్కొలుపు జరుగుతుంది. అదే గుణపాఠం.

వర్షాన్నే చూడండి! భూమి మొదలుకుని సూర్యుని వరకు భారీ ఎత్తున సమన్వయంతో కూడిన ప్రక్రియ జరిగినప్పుడు ఆకాశం నుండి వర్షపు చినుకులు కురుస్తాయి. మరి ఈ మేఘమాలికలు ఒక్కోసారి జీవన దాయకమయిన వర్షాన్ని కురిపించగా, ఒక్కోసారి వినాశకరమయిన వడగళ్ళ వాన కురిపిస్తాయి. పిడుగుల గర్జన, రేయింబవళ్ళ మార్పిడి విషయం కూడా ఇంతే. పైకి మనకు సంఘటనగా కనిపించే వీటిలో ఎన్నో పరమార్థాలు దాగి ఉన్నాయి. ఎవరయితే ఈ సంఘటనలను చూసి వాటి బాహ్యస్వరూపాన్ని వాటిలోని పరమార్థాలతో లింకు కలుపుతారో– అలాంటి వారే దేవుని దృష్టిలో కళ్లున్నవారు.

45. దేవుడు ప్రతి జీవమున్న దానిని నీటితో సృష్టించాడు. మరి వాటిలో కొన్ని తమ పొట్ట ఆధారంగా ప్రాకుతుండగా, మరి కొన్ని రెండు కాళ్ళపై సంచరిస్తున్నాయి. ఇంకా కొన్ని నాలుగు కాళ్ళపై నడుస్తున్నాయి. దేవుడు తాను కోరిన దానిని సృష్టిస్తాడు. నిశ్చయంగా దేవుడు ప్రతిదీ చేయగల సమర్థుడు. 46. నిశ్చయంగా మేము స్పష్టంగా విశదీకరించే వచనాలను (ఆయతులను) అవతరింపజేశాము. దేవుడు తాను కోరిన వారికి రుజుమార్గం వైపు దర్శకత్వం వహిస్తాడు.

وَاللّٰهُ خَلَقَ كُلَّ دَآبَّةٍ مِّنْ مَّآءٍ ۚ فَمِنْهُمْ
مَّنْ يَّمْشِيْ عَلٰى بَطْنِهٖ ۚ وَمِنْهُمْ مَّنْ
يَّمْشِيْ عَلٰى رِجْلَيْنِ ۚ وَمِنْهُمْ مَّنْ
يَّمْشِيْ عَلٰٓى اَرْبَعٍ ۗ يَخْلُقُ اللّٰهُ مَا
يَشَآءُ ۗ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ
قَدِيْرٌ ﴿٤٥﴾ لَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ ۗ
وَاللّٰهُ يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿٤٦﴾

---

ప్రపంచంలోని వస్తువులలో బహుళత్వం ఉంది. దీని ఆధారంగానే బహుదైవారాధకుడైన మనిషి వస్తువుల సృష్టికర్తలు అనేక మంది ఉంటారని అంచనా వేశాడు. అయితే ఆ వస్తువులను వాటి స్వభావంలోని సమత్వంతో అనుసంధానం చేసి చూసినప్పుడు వ్యవహారం పూర్తిగా మారిపోతుంది.

జంతువులలో లక్షలాది రకాలున్నాయి. అయితే వాటన్నింటి సారం ఒక్కటేనని లోతుగా అధ్యయనం చేస్తే తెలుస్తుంది. జంతువులన్నింటి జీవన వ్యవస్థలో సారూప్యం ఉంది. వాటిని గనక అధ్యయనం చేస్తే సృష్టికర్త చేసిన అద్భుతాలు ఎటువంటివో అర్థమవుతుంది.

ప్రస్తుత ప్రపంచం మోసపూరితం. మోసాల మధ్యలో ఉంటూనే ఇక్కడ యదార్థాన్ని పొందవలసి ఉంటుంది. ఈ ప్రపంచంలో మోసగించే విషయాల

నుండి పైకి వచ్చి ఆలోచించాల్సి ఉంటుంది. అలా చేస్తేనే మనిషి సత్యాన్ని వీక్షించ గలడు. ఇందు నిమిత్తమే అల్లాహ్ మనిషికి బుద్ధీ వివేకాలను ప్రసాదించాడు. దేవుడిచ్చిన ఈ టార్చ్‌ను సద్వినియోగం చేసుకున్న వ్యక్తే రుజుమార్గం పొందగలడు. దీనిని ఉపయోగించుకోని వాడు ఈ ప్రపంచంలో దారి తప్పటం తప్ప మరొకటి సాధించలేడు.

47. 'మేము దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించాము. ఇంకా మేము విధేయత చూపాము' అని వారు (కపటులు) అంటున్నారు. అయితే ఆనక వారిలోని ఒక వర్గం వారు వెనుతిరిగిపోతారు. అలాంటివారు విశ్వసించరు. 48. దైవ ప్రవక్త వారిమధ్య తీర్పు ఇచ్చే నిమిత్తం వారిని దేవుడు మరియు దైవప్రవక్త వైపునకు పిలిచినపుడు, వారిలోని ఒక వర్గం వారు విముఖులైపోతారు. 49. ఒకవేళ వారికి హక్కు లభిస్తుందనుకుంటే, వారతని వైపు కడు వినయంతో వస్తారు. 50. ఏమిటి, వారి హృదయాలలో రోగం ఉందా? లేక వారు సంశయంలో పడి కొట్టుమిట్టాడుతున్నారా? లేక దేవుడు, దైవప్రవక్త తమకు అన్యాయం చేస్తారని భయపడుతున్నారా? యదార్థానికి వారే అన్యాయపరులు.

وَ يَقُوْلُوْنَ اٰمَنَّا بِاللّٰهِ وَ بِالرَّسُوْلِ وَ
اَطَعْنَا ثُمَّ يَتَوَلّٰى فَرِيْقٌ مِّنْهُمْ مِّنْۢ بَعْدِ
ذٰلِكَ ؕ وَمَاۤ اُولٰٓئِكَ بِالْمُؤْمِنِيْنَ ﴿۴۷﴾ وَ
اِذَا دُعُوْۤا اِلَى اللّٰهِ وَ رَسُوْلِهٖ لِيَحْكُمَ
بَيْنَهُمْ اِذَا فَرِيْقٌ مِّنْهُمْ مُّعْرِضُوْنَ ﴿۴۸﴾ وَ
اِنْ يَّكُنْ لَّهُمُ الْحَقُّ يَاْتُوْۤا اِلَيْهِ
مُذْعِنِيْنَ ﴿۴۹﴾ اَفِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ اَمِ
ارْتَابُوْۤا اَمْ يَخَافُوْنَ اَنْ يَّحِيْفَ اللّٰهُ
عَلَيْهِمْ وَرَسُوْلُهٗ ؕ بَلْ اُولٰٓئِكَ هُمُ
الظّٰلِمُوْنَ ﴿۵۰﴾ ع

---

ప్రాచీన మదీనాలో ఒక వర్గం వారు ఇస్లాం పైకి స్వీకరించారుగాని ఇస్లాం విషయంలో వారిలో చిత్తశుద్ధి లేదు. ఈ వర్గం వారినే కపటులు అనటం జరిగింది. వారు నోటితోనయితే దైవానికి, దైవప్రవక్తకు విధేయులమని చెప్పుకుంటారు.. కాని అనుభవపూర్వకంగా తమ విధేయతను నిరూపించుకోవలసిన సమయం వచ్చినప్పుడు మెల్లగా జారుకుంటారు.

ఆ కాలంలో మదీనాలో ఇంకా ఇస్లామీయ న్యాయస్థానం నెలకొనలేదు. అక్కడ ఒకవైపు యూదు నాయకులున్నారు. తరతరాలుగా వారు ప్రజల మధ్య

ఏర్పడిన వివాదాలపై తీర్పు ఇచ్చేవారు.మరోవైపు మక్కా నుండి హిజ్రత్ చేసి వచ్చిన దైవప్రవక్త (సఅసం) ఉన్నారు.ముస్లిములు తమ మధ్య వివాదాలు తలెత్తినప్పుడు దైవప్రవక్త (స) వద్దకు రావాలి. కాని కపటులేం చేసేవారంటే, ఏదైనా వివాదంలో తీర్పు తమ పక్షాన వెలువడుతుందన్న గట్టి నమ్మకం ఉంటేనే దైవప్రవక్త (స) వద్దకు వచ్చేవారు. వ్యవహారం తర్భిన్నంగా ఉందనుకుంటే యూదు సర్దారుల వద్దకు వెళ్ళి తీర్పు చేయించుకునేవారు.

ఇది పైకి అతి తెలివిగా కనిపించినప్పటికీ ఆత్మద్రోహం క్రిందికి వస్తుంది. ఈ విధంగా కేసులు గెలిచినవారు పరలోకానికి వెళ్ళినప్పుడు అక్కడి న్యాయస్థానంలో ఓటమిని చవిచూస్తారు.

51. నిశ్చయంగా విశ్వసించినవారి మాట ఎలా ఉంటుందంటే; దైవప్రవక్త వారి వివాదాలపై న్యాయనిర్ణయం గైకొనే నిమిత్తం, వారిని దైవం మరియు దైవ ప్రవక్త వైపునకు రండి అని పిలిచినపుడు, వారు 'వేము విన్నాము, శిరసావహించాము' అని అంటారు. అలాంటివారే సాఫల్యం పొందేవారలు. 52. ఎవడు దేవునికి, దైవప్రవక్తకు విధేయత చూపుతాడో, దైవానికి భయపడుతూ, ఆయన ఆగ్రహం నుండి తప్పించుకుంటాడో – ఇలాంటివారే విజేతలు.

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوٓا
إِلَى اللّٰهِ وَرَسُولِهِۦ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن
يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا ۚ وَأُولٰٓئِكَ هُمُ
الْمُفْلِحُونَ ﴿٥١﴾ وَمَن يُطِعِ اللّٰهَ وَرَسُولَهُۥ
وَيَخْشَ اللّٰهَ وَيَتَّقْهِ فَأُولٰٓئِكَ هُمُ
الْفَآئِزُونَ ﴿٥٢﴾

---

సాధారణ మనిషి తన స్వలాభానికి లోబడి వ్యవహరిస్తాడు. కాని సిసలయిన విశ్వాసి దైవానికి దైవ ప్రవక్తకు విధేయుడై ఉంటాడు. దైవం మరియు దైవప్రవక్త తీర్పు ముందుకువచ్చినప్పుడు అతను ఎట్టి పరిస్థితిలోనూ ఆ తీర్పుకే తల ఒగ్గుతాడు – ఆ తీర్పు తన కోర్కెలకు అనుకూలంగా ఉన్నాసరే, వ్యతిరేకంగా ఉన్నాసరే. ఆ తీర్పు తన స్వలాభాలకు అనుగుణంగా ఉందా లేక ప్రతికూలంగా ఉందా అని ఆలోచించడు.

పరలోక సాఫల్యం ఎవరికి? ఎవరి విశ్వాసం (ఈమాన్) దైవం మరియు దైవప్రవక్త ముందు ఆత్మసమర్పణ చేసుకునేలా చేస్తుందో, ఎవరు దేవుణ్ణి తలచుకుని భయంతో వణుకుతారో, ఎవరు దేవుని అప్రసన్నత నుండి తమను తాము కాపాడుకుంటూ ఉంటారో– అలాంటివారే పరలోక విజేతలు.

53. నీవు గనక వారికి ఆజ్ఞాపిస్తే (ఇండ్ల నుండి) బయలుదేరటానికి సిద్ధంగా ఉన్నామని వారు దేవునిపై ప్రమాణం చేస్తారు. చాలా గట్టి ప్రమాణమే చేస్తారు. వారికి చెప్పు : 'ప్రమాణాలు చేయకండి. నియమానుసారం విధేయత చూపటం ముఖ్యం. మీరు చేసేదంతా దేవునికి తెలుసు.' 54. వారితో అను: దైవానికి విధేయత చూపండి. దైవప్రవక్త పట్ల విధేయతాభావంతో మసలుకోండి. ఒకవేళ మీరు మరలిపోతే ప్రవక్తపై వేయబడిన కార్యభారం వరకే అతను బాధ్యుడు. మీపై ఉన్న కార్యభారానికి మీరు బాధ్యులు. మీరు అతనికి విధేయులై ఉన్నప్పుడే మీకు సన్మార్గం ప్రాప్తిస్తుంది. సందేశాన్ని స్పష్టంగా చేరవేయటం వరకే దైవప్రవక్త బాధ్యత.

وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ
اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ؕ قُلْ لَّا تُقْسِمُوْا ۚ
طَاعَةٌ مَّعْرُوْفَةٌ ؕ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا
تَعْمَلُوْنَ ﴿۵۳﴾ قُلْ اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا
الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْهِ مَا
حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ؕ وَاِنْ
تُطِيْعُوْهُ تَهْتَدُوْا ؕ وَمَا عَلَى الرَّسُوْلِ
اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿۵۴﴾

---

అంతరాళం అగాధాల్లోకి దైవభావన దిగిన వాని దృష్టి క్రిందికే ఉంటుంది. అతను మిత భాషిగా, మృదు భాషిగానే ఉంటాడు. అతనిలోని బాధ్యతా భావన అతన్ని పెద్దపెద్ద త్యాగాలకు సమాయత్తం చేస్తుంది. కాని చూసేవారికి అతను మూగ మనిషి లాగే కనిపిస్తాడు. వట్టి మాటలు చెప్పటంగానీ, గంగా ప్రవాహం లాంటి ఉపన్యాసాలివ్వటంగానీ చేయడు.

దీనికి భిన్నంగా దైవంతో అంతంత మాత్రమే సంబంధం కలిగి ఉన్నవాని మాటలు కోటలు దాటుతుంటాయి. క్రియాత్మకంగా తనలో ఉన్న వెలితిని పూరించు కోవటానికి అతను శుష్క ప్రియాలు వల్లెవేస్తూ ఉంటాడు.

అందమైన మాటలతో ఎదుటి వారిని మంత్ర ముగ్ధుల్ని చేయాలనుకునేవారు ఇదంతా మానవుల వ్యవహారమనుకుంటున్నారు. కాని ఈ వ్యవహారం దైవసమక్షంలో ఎదురుకానున్నదని నమ్మినప్పుడు అతని వ్యవహార శైలి పూర్తిగా మారిపోతుంది.

55. మీలో విశ్వసించి, సత్క్రియలాచరించిన వారికి దేవుడు వాగ్దానం

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا

చేశాడు – వారి పూర్వీకులకు భువిలో అధికారం ఇచ్చినట్లే వారికి కూడా అధి కారం ఇస్తానని, తాను వారి కోసం వారి జీవన ధర్మాన్ని స్థిరపరుస్తానని, వారు ఎదుర్కొంటున్న భయాందోళనలను, తరువాత శాంతిభద్రతలుగా పరివర్తనం చేస్తానని (వాగ్దానం చేశాడు). వారు కేవలం నన్నే ఆరాధిస్తారు. దేనినీ నాకు సాటి కల్పించరు. దీని మీదట కూడా ఎవరయినా తిరస్కార వైఖరికి ఒడిగడితే –అలాంటి వారే అవిధేయులు.

الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْأَرْضِ كَمَا
اسْتَخْلَفَ الَّذِينَ مِن قَبْلِهِمْ وَلَيُمَكِّنَنَّ
لَهُمْ دِينَهُمُ الَّذِي ارْتَضَىٰ لَهُمْ وَلَيُبَدِّلَنَّهُم
مِّن بَعْدِ خَوْفِهِمْ أَمْنًا ۚ يَعْبُدُونَنِي لَا
يُشْرِكُونَ بِي شَيْئًا ۚ وَمَن كَفَرَ بَعْدَ ذَٰلِكَ
فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿٥٥﴾

---

ఇక్కడ దేవుడు వాగ్దానం చేసిన అధికారం, ఆధిపత్యం తొలుత దైవ ప్రవక్తకు, ప్రవక్త సహచరులకు వర్తిస్తుంది. అయితే స్వాభావికంగా అది ముస్లిం సముదాయం అంతటికీ వర్తిస్తుంది. దీనినిబట్టి విదితమయ్యేదేమిటంటే అధికారం మాత్రమే విశ్వాసుల ఆచరణా లక్ష్యం కాదు. అదొక దేవుని బహుమానం. విశ్వాసం మరియు ఆచరణ ఫలితంగా విశ్వాసుల సమూహానికి అది దేవుని తరఫున ప్రసాదించబడుతుంది.

ఈ అధికారం ఇవ్వటంలోని ప్రధాన ఉద్దేశం విశ్వాసులకు భువిలో స్థిరత్వాన్ని ప్రసాదించటమే. వారు సత్య వ్యతిరేకుల దౌష్ట్యాల నుండి నిశ్చింతగా, సురక్షితంగా ఉండాలి. వారు స్వేచ్ఛగా, నిర్భయంగా దైవారాధన చేసుకోగలగాలి. వారు కేవలం ఒక్కడైన దేవుని దాసులుగా జీవితం గడపాలి. వారు దేవుని యెడల కృతజ్ఞతాభావంతో మెలగాలి. భయభక్తుల వైఖరిని విడనాడకూడదు.

అరబీలో 'ఖలీఫా' అనే పదానికి వారసుడు, తదనంతరం వచ్చేవాడు అని అర్థం. ఒక జాతి తరువాత మరోజాతికి దాని స్థానంలో అధికారం వొసగటం, స్థిరత్వం ప్రసాదించటం అనే భావం కూడా దీనికి వర్తిస్తుంది. అధికారం అనేది వాస్తవానికి దేవుని పరీక్షా పత్రం. దేవుడు ఒకరి తరువాత ఒకరికి పుడమిపై అధి కారం ఇస్తూ ఉంటాడు. ఇచ్చి పరీక్షిస్తూ ఉంటాడు. విశ్వాసుల కొరకు ఈ అధికారం 'పరీక్ష'తోపాటు 'కానుక' కూడా.

56. నమాజ్‌ను స్థాపించండి. జకాత్ చెల్లించండి. దైవప్రవక్తకు విధేయత కనబరచండి – మీరు కరుణించబడే

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَ
أَطِيعُوا الرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٥٦﴾

అవకాశం ఉంది. 57. తిరస్కార వైఖరిని అవలంబించిన వారు రాజ్యంలో (భువిలో) చెలరేగి, మమ్మల్ని లొంగదీసు కుంటారని తలపోయకు. నరకాగ్నే వారి నివాస స్థలం. అది అత్యంత దుర్భరమైన గమ్యస్థానం.

لَا تَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْا مُعْجِزِيْنَ
فِي الْاَرْضِ ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ۗ وَ
لَبِئْسَ الْمَصِيْرُ ﴿٥٧﴾

---

ప్రపంచంలో అధికారం, పరలోకంలో స్వర్గం ప్రసాదించబడటమే దైవ కారుణ్యం. దేవుని ఈ కారుణ్యానికి పాత్రులవగోరేవారు తమలో మూడు సుగుణాలను పెంపొందించుకోవాలి.

1) నమాజును స్థాపించాలి. అంటే బాహ్యంలో వారు రోజుకు అయిదు పూటల నమాజు చేయాలి. అంటే వారు అణకువ, అశక్తత, వినయ వినమ్రతలను పెంపొందించుకోవాలి. గర్వం, అహంకారాన్ని విడనాడాలి.

2) అలాగే వారు జకాత్ ఇవ్వాలి. అంటే తమ సంపదలో నుండి షరీఅతు ప్రకారం ఏటేటా ఒక నిర్ణీత భాగాన్ని తీసి, దానిని బైతుల్‌మాల్‌కి అప్పగించాలి. జకాత్ ప్రధాన ఉద్దేశ్యమేమిటంటే ప్రజలు స్వార్ధబుద్ధిని విడనాడాలి. వారు ఇతరుల శ్రేయోభిలాషులై జీవించాలి. వారి శ్రేయోభిలాష ఏ స్థాయికి చేరాలంటే తమ సొమ్ముల్లో ఇతరులకు హక్కు ఉందని వారు భావించగలగాలి.

దైవప్రవక్త కాలంలో దైవప్రవక్తకు విధేయత చూపటమనేది వ్యక్తిగత స్థాయిలో దైవప్రవక్త విధేయతగా ఉండేది. కాని తదనంతర కాలంలో అది దైవప్రవక్త విధానానికి విధేయత అవుతుంది. దీని భావమేమిటంటే ప్రజలు తమ జీవితంలో దైవప్రవక్తనే ఆదర్శంగా తీసుకోవాలి. జీవితపు అన్ని విభాగాలలోనూ, అన్ని వ్యవహారా లలోనూ వారు కేవలం ప్రవక్తనే తమ మార్గదర్శకునిగా పరిగణించాలి. ప్రవక్త ప్రవచనం ముందుకు వచ్చిన తరువాత ప్రజలు తమ సొంత అభిప్రాయాన్ని ఉప సంహరించుకోవాలి. ప్రవక్త ముందుండాలి. అనుయాయులు ప్రవక్త వెనుక ఉండాలి.

58. విశ్వసించిన వారలారా! మీ బానిస స్త్రీపురుషులు, ప్రాజ్ఞతకు చేరని మీ పిల్లలు మూడు వేళల్లో మీ అనుమతిని తీసుకుని మరీ (లోనికి) రావాలి – (1) ఉదయం (ఫజ్ర్) నమాజ్‌కు ముందు, (2) మధ్యాహ్నం మీరు మీ

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِيَسْتَاْذِنْكُمُ
الَّذِيْنَ مَلَكَتْ اَيْمَانُكُمْ وَالَّذِيْنَ لَمْ
يَبْلُغُوا الْحُلُمَ مِنْكُمْ ثَلٰثَ مَرّٰتٍ ۗ مِنْ
قَبْلِ صَلٰوةِ الْفَجْرِ وَحِيْنَ تَضَعُوْنَ

ثِيَابَكُمْ مِنَ الظَّهِيرَةِ وَمِنْ بَعْدِ صَلٰوةِ
الْعِشَاءِ ۚ ثَلٰثُ عَوْرٰتٍ لَكُمْ ۚ لَيْسَ
عَلَيْكُمْ وَلَا عَلَيْهِمْ جُنَاحٌ بَعْدَهُنَّ ۚ
طَوّٰفُونَ عَلَيْكُمْ بَعْضُكُمْ عَلٰى بَعْضٍ ۚ
كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ۚ وَاللّٰهُ
عَلِيمٌ حَكِيمٌ ﴿٥٨﴾ وَإِذَا بَلَغَ الْأَطْفَالُ
مِنْكُمُ الْحُلُمَ فَلْيَسْتَاْذِنُوا كَمَا
اسْتَاْذَنَ الَّذِينَ مِنْ قَبْلِهِمْ ۚ كَذٰلِكَ
يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ ۚ وَاللّٰهُ عَلِيمٌ
حَكِيمٌ ﴿٥٩﴾ وَالْقَوَاعِدُ مِنَ النِّسَآءِ الّٰتِي
لَا يَرْجُونَ نِكَاحًا فَلَيْسَ عَلَيْهِنَّ
جُنَاحٌ اَنْ يَّضَعْنَ ثِيَابَهُنَّ غَيْرَ
مُتَبَرِّجٰتٍ بِزِينَةٍ ۚ وَاَنْ يَّسْتَعْفِفْنَ
خَيْرٌ لَّهُنَّ ۚ وَاللّٰهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٦٠﴾

బట్టలు విడిచి ఉన్నప్పుడు (విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు), (3) ఇషా (రాత్రి) నమాజు తరువాత. ఈ మూడు వేళలు మీ ఏకాంత (పరదాలో ఉండవలసిన) వేళలు. ఈ మూడు వేళలు మినహా వారిపైన గానీ, మీపైన గానీ ఎలాంటి ఆంక్షలు లేవు. మీలో ఒకరు ఇంకొకరి దగ్గరకు పదే పదే వస్తూపోతూ ఉండ వలసినవారే. ఈ విధంగా దేవుడు మీ కొరకు తన ఆదేశాలను విశదీకరిస్తు న్నాడు. దేవుడు సమస్తం తెలిసినవాడు, యుక్తిపరుడు. 59. మరి మీ పిల్లలు ప్రాజ్ఞతకు చేరిన మీదట వారు కూడా, తమ పూర్వీకులు అనుమతి పొందినట్లే అనుమతి పొంది రావాలి. ఇదేవిధంగా దేవుడు తన ఆజ్ఞలను మీకు విపులీ కరిస్తున్నాడు. దేవుడు జ్ఞానసంపన్నుడు, వివేకధనుడు. 60. పెళ్ళి మీద ఆశ వదులుకున్న వృద్ధ స్త్రీలు తమ ఒంటిపైని దుప్పట్లను (బురఖాలను) తీసేసినా ఫరవాలేదు. కాకపోతే తమ అందాలంకరణను ప్రదర్శించే ఉద్దేశం వారిలో ఉండకూడదు. ఒకవేళ వారు కూడా జాగ్రత్తపడితే అది వారికే మేలు. దేవుడు అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

---

పై సూక్తులలో సామాజిక ఆదేశాలు, మర్యాదలు వివరించబడ్డాయి. లోగడ స్త్రీలనుద్దేశించి వారు తమ ఇండ్లలో ఏ విధంగా ఉండాలో నిర్దేశించబడిన అంశాల తతిమ్మా భాగం బహుశా ఇది. (ఉదాహరణకు : 31వ ఆయత్). ఇక్కడ ఈ సూక్తి (60)లో సాధారణ ఆజ్ఞ వచ్చింది. వివాహ వయస్సు దాటిపోయిన మహిళలు

మాత్రం దీనినుండి మినహాయించబడ్డారు. వారు వోణీ (బురఖా) కప్పుకోకపోయినా ఆక్షేపణ లేదని అనబడింది. ఈ మాట ముందే చెప్పబడవచ్చు కదా! రెండింటి మధ్య ఇంత అంతరం ఎందుకు? అన్న సందేహం కలగవచ్చు. అసలు విషయం ఏమిటంటే తొలివిడత ఆదేశాలు అవతరించిన తరువాత కొన్ని సంశయాలు, ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి నివృత్తిగా ఈ చివరి వాక్యాలు అవతరించాయి. దీనినిబట్టి కూడా ఖుర్ఆన్ అవతరణ అంచెలవారీగా జరిగిందని, ఒక్కసారిగా అవతరించలేదని సుబోధకం అవుతోంది. దేవుడు ఒకేసారి ఆజ్ఞలన్నింటినీ అవతరింపజేయటమనేది అసంభవం కాదు. కాని దేవుడు పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా మాత్రమే అంచెలంచెలుగా తన ఆదేశాలను అవతరింపజేశాడు.

61. గుడ్డివానిపైగానీ, కుంటివానిపైగానీ, రోగగ్రస్తునిపై గానీ, ఖుద్దుగా మీపైనగానీ – మీరు మీ ఇండ్లలో నుంచి అయినా, లేదా మీ తండ్రీతాతల ఇండ్ల నుంచి అయినా లేదా మీ తల్లుల ఇండ్ల నుంచి అయినా లేదా మీ అన్నదమ్ముల ఇండ్ల నుంచి అయినా లేదా మీ అక్కాచెల్లెళ్ళ ఇళ్ళ నుంచి అయినా లేదా మీ పిన తండ్రుల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ మేనత్తల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ మేనమామల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ పినతల్లుల ఇళ్ళ నుంచి అయినా లేదా తాళపు చెవులు మీ అధీనంలో ఉన్న ఇళ్ళ నుంచి అయినా లేదా మీ స్నేహితుల ఇళ్ళనుంచి అయినా – ఏమయినా (ఆహార పదార్థాలు) తీసుకుని తింటే అందులో ఎలాంటి ఆక్షేపణా లేదు. మీరంతా కలసి తిన్నా, వేర్వేరుగా తిన్నా అందులో అభ్యంతరకరం ఏమీ లేదు. అయితే మీరు ఇండ్లలో ప్రవేశించే

لَيْسَ عَلَى الْأَعْمٰى حَرَجٌ وَّلَا عَلَى
الْأَعْرَجِ حَرَجٌ وَّلَا عَلَى الْمَرِيْضِ حَرَجٌ وَّلَا
عَلٰٓى أَنْفُسِكُمْ أَنْ تَأْكُلُوْا مِنْۢ بُيُوْتِكُمْ أَوْ
بُيُوْتِ اٰبَآئِكُمْ أَوْ بُيُوْتِ أُمَّهٰتِكُمْ أَوْ
بُيُوْتِ إِخْوَانِكُمْ أَوْ بُيُوْتِ أَخَوٰتِكُمْ أَوْ
بُيُوْتِ أَعْمَامِكُمْ أَوْ بُيُوْتِ عَمّٰتِكُمْ أَوْ
بُيُوْتِ أَخْوَالِكُمْ أَوْ بُيُوْتِ خٰلٰتِكُمْ أَوْ مَا
مَلَكْتُمْ مَّفَاتِحَهٗٓ أَوْ صَدِيْقِكُمْ ۗ لَيْسَ
عَلَيْكُمْ جُنَاحٌ أَنْ تَأْكُلُوْا جَمِيْعًا أَوْ
أَشْتَاتًا ۗ فَإِذَا دَخَلْتُمْ بُيُوْتًا فَسَلِّمُوْا عَلٰٓى
أَنْفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِنْدِ اللّٰهِ مُبٰرَكَةً
طَيِّبَةً ۗ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ

لَعَلَّكُمْ تَعْقِلُونَ ۝٦١

టప్పుడు మాత్రం మీ వారికి సలాం చేయండి. ఇది దేవుని తరఫున నిర్ధారించ బడిన శుభకరమయిన, పవిత్రమయిన ప్రార్థన. ఈ విధంగా దేవుడు మీకు తన ఆజ్ఞలను విడమరచి చెబుతున్నాడు – మీరు అర్థం చేసుకుంటారని.

---

ఇస్లాంకు పూర్వం అరబ్బు సమాజం విశృంఖల సమాజం. అక్కడ ఏ విధమయిన ఆంక్షలు, అడ్డూ ఆపూ ఉండేవి కావు. ఆ తర్వాత ఇస్లాం ఇండ్లలో జొర బడే విషయంలో పరదా ఆజ్ఞల్ని విధించింది. అప్పుడు కొంత మందిలో కొన్ని సందే హాలు జనించాయి. తమ సామాజిక జీవితం మరీ పరిమితం అయిపోతుందని వారు భావించారు.

ఈ నేపథ్యంలోనే ఈ వివరాలు వచ్చాయి. ఈ ఆంక్షలు మీ సామాజిక జీవి తాన్ని కట్టుదిట్టం చేయడానికే వచ్చాయిగానీ, ధర్మసమ్మతమయిన మీ స్వేచ్ఛను హరించడానికి కాదని సెలవీయబడింది. ఉదాహరణకు : అంధులు, కుంటివారు, వ్యాధిగ్రస్తులు గనక తమ సంబంధీకుల నుండి దూరం చేయబడితే వారి బ్రతుకు దుర్భరమవుతుంది. అయితే ఇది ఇస్లాం ఉద్దేశం ఎంతమాత్రం కాదు. అందుకే గత ఆదేశాలలో అవసరమయిన రాయితీని ప్రకటిస్తూ దీని అసలు పరమార్థం ఏమిటో సూచించటం జరిగింది.

ఒండొకరి పట్ల నిజమయిన శ్రేయోభిలాషను సృజించటమే ఇస్లాం ముఖ్యోద్దేశ మని ఇక్కడ చెప్పబడింది. అందుకే ఒకరు మరొకరి ఇంటిలోనికి వెళ్ళినప్పుడు సలాం చేయాలి. “మీపై శాంతి కురియుగాక! మీపై దైవకారుణ్యం, శుభం వర్షించు గాక!” అని పలకాలి. ఈ భావన గనక ప్రజల ఆంతర్యాలలో సజీవంగా ఉండేమాటైతే అనేక సామాజిక చెడుగులు వాటంతట అవే అంతరిస్తాయి.

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ
وَرَسُولِهِ وَإِذَا كَانُوا مَعَهُ عَلَىٰ أَمْرٍ
جَامِعٍ لَّمْ يَذْهَبُوا حَتَّىٰ يَسْتَأْذِنُوهُ

62. దేవునిపై, ఆయన ప్రవక్తపై దృఢ విశ్వాసం కలిగి ఉన్నవారే సిసలయిన విశ్వాసులు. వారు ఏదయినా సామూ హిక కార్యం సందర్భంగా దైవప్రవక్త వెంట ఉన్నప్పుడు, ఆయన అనుమతి

إِنَّ الَّذِينَ يَسْتَأْذِنُونَكَ أُولَٰئِكَ
الَّذِينَ يُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ ۚ
فَإِذَا اسْتَأْذَنُوكَ لِبَعْضِ شَأْنِهِمْ
فَأْذَن لِّمَن شِئْتَ مِنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمُ
اللَّهَ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٦٢﴾

పొందనంతవరకూ వారెక్కడికీ వెళ్ళ కూడదు. (ప్రవక్తా!) నీ నుండి అనుమతి పొందేవారే నిజానికి దైవాన్ని, దైవ ప్రవక్తను విశ్వసించేవారలు. కాబట్టి వారు ఎప్పుడయినా ఏదన్నా తమ పనిపై నీ నుండి సెలవు కోరితే, వారిలో నీవు కోరిన వారికి సెలవు ఇస్తూ ఉండు. ఇంకా వారి క్షమాపణకై దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉండు. నిశ్చయంగా దేవుడు క్షమాశీలుడు, దయాసాగరుడు.

---

ఎక్కడయినా కొంతమంది తమను తాము ఇస్లాంతో సంబంధం ఏర్పరచు కున్నప్పుడు పలు కారణాల దృష్ట్యా వారిని పదేపదే ఒకచోట సమావేశపరచవలసిన ఆవశ్యకత ఏర్పడుతూ ఉంటుంది. ఉదాహరణకు : ముస్లింల ఉమ్మడి సమస్యలపై సలహా సంప్రతింపులు జరపటం, సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజల సహాయ సహకారాలు పొందటం. ఇత్యాదివి...

ఇలాంటి సందర్భాలలో తమ వ్యక్తిగత వ్యవహారాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు కొద్దిసేపటి తరువాత మెల్లగా అక్కడి నుండి వెళ్ళి పోవాలనుకుంటారు. ఈ స్వభావం ఇస్లామీయ స్వభావం కాదు. మరి కొంతమంది తప్పనిసరి కారణాలవల్ల వెళ్ళవలసిన ఆవశ్యకత ఉంటుంది. అలాంటి వారు తమపై భాధ్యతాయుతునిగా ఉన్నవారిని అడిగి (అనుమతి తీసుకుని) వెళ్ళాలి. ఒకవేళ వారి నాయకుడు వారికి అనుమతి ఇవ్వకపోతే, ఇబ్బంది కలిగినాసరే సహించి చివరివరకూ ఉండాలి.

అదే సమయంలో నాయకుడు కూడా ఔదార్యంతో వ్యవహరించాలి. అనుమతి కోరిన వ్యక్తి పరిస్థితి ఎటువంటిదో, అతని అవసరం ఎటువంటిదో చూసి, సాధ్యమైనంతవరకు అతని కోరికను మన్నించాలి. ఆ వ్యక్తికి సహాయపడమని దైవాన్ని ప్రార్థించాలి.

لَّا تَجْعَلُوا دُعَاءَ الرَّسُولِ بَيْنَكُمْ
كَدُعَاءِ بَعْضِكُم بَعْضًا ۚ قَدْ يَعْلَمُ اللَّهُ
الَّذِينَ يَتَسَلَّلُونَ مِنكُمْ لِوَاذًا ۚ

63. (విశ్వాసులారా!) మీరు ప్రవక్త పిలుపును, మీరు ఒండొకరిని పిలుచు కునే సాధారణ పిలుపుగా భావించ కండి. మీలో ఒకరి చాటున మరొకరు నక్కుతూ (సమావేశం నుండి) మెల్లగా

జారుకునే వారి గురించి దైవానికి తెలుసు. కాబట్టి ప్రవక్త ఆజ్ఞకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నవారు తాము ఏదన్నా ఉపద్రవంలో చిక్కుకుంటామేమోనని లేదా వ్యధాభరితమయిన శిక్ష ఏదన్నా తమను చుట్టుకుంటుందేమోనని భయపడాలి. 64. గుర్తుంచుకోండి! నిశ్చయంగా భూమ్యాకాశాలలో ఉన్నదంతా దేవునిదే. మీరేస్థితిలో ఉన్నదీ ఆయనకు బాగా తెలుసు. అందరూ ఆయన వద్దకు రప్పించబడిన రోజు, వారు చేసుకున్నదంతా ఆయన వారికి తెలియపరుస్తాడు. దేవుడు ప్రతిదీ క్షుణ్ణంగా తెలిసినవాడు.

فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ
أَنْ تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ
أَلِيمٌ ﴿٦٣﴾ أَلَا إِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَ
الْأَرْضِ ۖ قَدْ يَعْلَمُ مَا أَنْتُمْ عَلَيْهِ
وَيَوْمَ يُرْجَعُونَ إِلَيْهِ فَيُنَبِّئُهُمْ بِمَا
عَمِلُوا ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٦٤﴾ ع

---

ఇక్కడ దైవప్రవక్త విధేయత గురించి నొక్కి వక్కాణించబడింది. దైవప్రవక్త జీవించి ఉన్నంతకాలం ఈ ఆజ్ఞ దైవప్రవక్తకు ప్రత్యేకంగా ఉంది. కాని దైవప్రవక్త తదనంతరం ముస్లింల సామూహిక వ్యవహారాలకు బాధ్యుడుగా ఉన్న వ్యక్తికి ఈ విధేయత చూపవలసి ఉంటుంది.

సామూహిక వ్యవహారాలలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చటానికి వెనుకాడే వారు, తాము సామూహిక పనులలో సమయం వృథా చేయకుండా తమ వ్యక్తిగత వ్యవహారాన్ని బలోపేతం చేసుకుంటున్నామని అనుకుంటారు. కాని సామూహికతకు దూరమైన వారి జీవితాల్లో శత్రువులు జొరబడేందుకు యత్నిస్తారు. అలాగే ఏదయినా వినాశం వస్తే అది పరిణామం రీత్యా సర్వసామాన్యమయిన వినాశం అయి ఉంటుంది. దాని నష్టాన్ని అందరూ చవిచూడవలసి ఉంటుంది. తన ఇల్లు చక్కదిద్దుకోవటం ద్వారా తాను సురక్షితంగా ఉన్నానని భావించిన వ్యక్తి సయితం దాని వాతన పడతాడు.

మనిషి ఈ విధమయిన బలహీనతను, బద్ధకాన్ని చూపినప్పుడు తాను సాటి మనుషుల పట్ల ఇలా చేశానని అనుకుంటాడు. కాని వాస్తవానికి అతను దేవుని యెడల ఇలా ప్రవర్తించాడు. ఈ భావన గనక అతనిలో సదా జాగృతమై ఉంటే, మనిషి ఎన్నటికీ నియమోల్లంఘనకు సాహసించడు.

# 25. అల్ ఫుర్ఖాన్
## (గీటురాయి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝

1.లోకవాసులందరినీ సావధానపరిచే వానిగా ఉండేటందుకు తన దాసునిపై గీటురాయి (ఖుర్ఆన్)ని అవతరింప జేసిన దేవుడు ఎంతో శుభకరుడు. 2. భూమ్యాకాశాల సార్వభౌమత్వం ఆయనదే. ఆయన ఎవరినీ కుమారునిగా చేసుకోలేదు. ఆయన సార్వభౌమత్వంలో ఆయనకు భాగస్వామి కూడా ఎవడూ లేడు. ఆయన ప్రతి వస్తువునూ సృష్టించటంతో పాటు, దాని విధి విధానాన్ని నిర్ధారించాడు. 3. అయినప్పటికీ జనులు నిజదైవాన్ని వదలి, దేనినీ సృష్టించలేని వారిని, స్వయంగా సృష్టించబడిన వారిని తమ ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారు. వారు తమ స్వయానికి కూడా ఏదయినా లాభంగానీ, నష్టంగానీ చేకూర్చుకునే అధికారం కలిగిలేరు. ఒకరి జీవన్మరణాలను శాసించే అధికారం గానీ, మరణానంతరం తిరిగి బ్రతికించే అధికారం గానీ వారికి లేదు.

تَبٰرَكَ الَّذِىۡ نَزَّلَ الۡفُرۡقَانَ عَلٰى عَبۡدِهٖ
لِيَكُوۡنَ لِلۡعٰلَمِيۡنَ نَذِيۡرَا ۙ ۝ الَّذِىۡ لَهٗ
مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ وَلَمۡ
يَتَّخِذۡ وَلَدًا وَّلَمۡ يَكُنۡ لَّهٗ شَرِيۡكٌ فِى
الۡمُلۡكِ وَخَلَقَ كُلَّ شَىۡءٍ فَقَدَّرَهٗ
تَقۡدِيۡرًا ۝ وَاتَّخَذُوۡا مِنۡ دُوۡنِهٖۤ
اٰلِهَةً لَّا يَخۡلُقُوۡنَ شَيۡـًٔـا وَّهُمۡ يُخۡلَقُوۡنَ
وَلَا يَمۡلِكُوۡنَ لِاَنۡفُسِهِمۡ ضَرًّا وَّلَا نَفۡعًا
وَّلَا يَمۡلِكُوۡنَ مَوۡتًا وَّلَا حَيٰوةً وَّلَا
نُشُوۡرًا ۝

---

అరబీలో 'ఫుర్ఖాన్' అని ఉంది. ఫుర్ఖాన్ అంటే వేరుపరిచేది. వ్యత్యాసాన్ని స్పష్టంగా ఎత్తి చూపేది అని అర్థం. అంటే ఇక్కడ దీని భావం సత్యాసత్యాల, ధర్మాధర్మాల మధ్య విచక్షణా రేఖను ఏర్పరచే గీటురాయి (Criterion). అదే ఖుర్ఆన్. దేవుడు అన్నీ తెలిసినవాడు, తిరుగులేని అధికారి కూడా. అందుకే దేవుని తరఫున గీటురాయి అయిన గ్రంథం రావటంలో రెండు ప్రధానాంశాలు ఇమిడి ఉన్నాయి.

ఒకటి : ఇది నిశ్చయంగా సరైనది, ప్రమాణబద్ధమైనది. దీని ప్రామాణికతపై సంశయానికి ఆస్కారమే లేదు. రెండు : దీనిని విశ్వసించేవారి పరిణామం– దీనిని విశ్వసించనివారి పర్యవసానం ఒకే విధంగా ఉండదు.

అద్వితీయుడైన దేవుడే సకల అధికారాలకు యజమాని. ఆయన నిర్ణయాన్ని మార్చగలవాడెవడూ లేడు. ఆయనకు – ఆయన తీర్పుకు మధ్య అడ్డు పడేవాడు కూడా ఎవడూ లేడు. ఎవరయితే ఈ ఖుర్ఆన్‌ను తన మార్గదర్శక గ్రంథంగా చేసుకుంటాడో అతను సాఫల్యం పొందుతాడు. మరెవరయితే దీనిని ఉపేక్షిస్తాడో, అతను వైఫల్యం, పరాభవం నుండి తనను కాపాడుకోలేడు.

4. 'ఇది అతను కల్పించుకున్న అబద్ధం తప్ప మరొకటి కాదు. ఈ వ్యవహారంలో మరి కొంతమంది కూడా ఇతనికి తోడ్పడ్డారు' అని తిరస్కారులు చెబుతున్నారు. ఆ విధంగా వీళ్లు అన్యాయానికి, అబద్ధానికి ఒడిగట్టారు. 5. వారు ఇంకా ఇలా అంటారు : 'ఇవి పూర్వీకుల కట్టుకథలు. వీటిని ఇతను సంకలనం చేయించుకున్నాడు. అవి అతనికి ఉదయం సాయంత్రం వినిపించబడుతున్నాయి.' 6. (ప్రవక్తా!) వారికి చెప్పు: 'భూమ్యాకాశాల రహస్యాలను ఎరిగినవాడే దీనిని అవతరింపజేశాడు. నిశ్చయంగా ఆయన క్షమాసాగరుడు, దయాకరుడు.'

وَقَالَ الَّذِينَ كَفَرُوا إِنْ هَٰذَا إِلَّا
إِفْكٌ افْتَرَاهُ وَأَعَانَهُ عَلَيْهِ قَوْمٌ
آخَرُونَ ۖ فَقَدْ جَاءُوا ظُلْمًا وَزُورًا ۝
وَقَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ اكْتَتَبَهَا
فَهِيَ تُمْلَىٰ عَلَيْهِ بُكْرَةً وَأَصِيلًا ۝ قُلْ
أَنزَلَهُ الَّذِي يَعْلَمُ السِّرَّ فِي السَّمَاوَاتِ
وَالْأَرْضِ ۚ إِنَّهُ كَانَ غَفُورًا
رَّحِيمًا ۝

---

అవిశ్వాసులు ఖుర్ఆన్‌ను అసత్య గ్రంథమని అనేవారు. కాని యదార్థానికి వారు ప్రవక్తను దృష్టిలో పెట్టుకుని అలా అనేవారు. ప్రవక్త వారి కంటికి సామాన్య మనిషిలా కనిపించేవాడు. ఒక సాధారణ మనిషి అసాధారణమయిన ఇటువంటి గ్రంథాన్ని ఎలా అందజేయగలడు? అన్నదే వారి సందేహం.

ఖుర్ఆన్ అన్ని రకాల అంశాలను చర్చిస్తుంది. భౌతిక శాస్త్రం, వైద్యశాస్త్రం, సాంఘిక శాస్త్రం, చరిత్ర, మనస్తత్వశాస్త్రం ఇత్యాది అంశాలు మనకు ఖుర్ఆన్‌లో కనిపిస్తాయి. అది చర్చించిన విషయాలలో ఫలానా విషయం తప్పు అని ఇంతవరకు

ఎవరూ ఎత్తిచూపలేకపోయారు. దీనినిబట్టి రూఢీ అయ్యేదేమిటంటే ఖుర్‌ఆన్ విశ్వం లోని రహస్యాలన్నింటినీ ఎరిగిన అద్వితీయ దేవుని హక్కు. ఇది నిజం కాని పక్షంలో ఇతర మానవ రచనల మాదిరిగానే ఇందులో కూడా తప్పులుండేవి. ఇది ఖచ్చితంగా దైవగ్రంథం అనటానికి అతి పెద్ద తార్కాణం.

ఖుర్‌ఆన్ గురించి నిరాధారంగా విమర్శలు చేసేవారు దుస్సాహసానికి పాల్పడు తున్నారని అనవచ్చు. ఇలాంటివారు ఖచ్చితంగా దేవుని తరఫున నిలదీయబడతారు. అయితే వారు గనక పశ్చాత్తాప భావంతో మరలివస్తే అలాంటివారిపై పగ తీర్చు కోవటం దైవవిధానం కాదు. దేవుడు మనిషి వర్తమానాన్ని చూస్తాడుగాని మాజీని చూడడు.

وَقَالُوْا مَالِ هٰذَا الرَّسُوْلِ يَاْكُلُ
الطَّعَامَ وَيَمْشِيْ فِي الْاَسْوَاقِ ؕ لَوْلَآ
اُنْزِلَ اِلَيْهِ مَلَكٌ فَيَكُوْنَ مَعَهٗ
نَذِيْرًا ۙ﴿۷﴾ اَوْ يُلْقٰۤى اِلَيْهِ كَنْزٌ اَوْ تَكُوْنُ
لَهٗ جَنَّةٌ يَّاْكُلُ مِنْهَا ؕ وَقَالَ الظّٰلِمُوْنَ
اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا ﴿۸﴾
اُنْظُرْ كَيْفَ ضَرَبُوْا لَكَ الْاَمْثَالَ فَضَلُّوْا
فَلَا يَسْتَطِيْعُوْنَ سَبِيْلًا ﴿۹﴾ ع

7. ఇంకా వారిలా అంటారు : 'ఏం ప్రవక్తండీ ఇతను? ఇతనూ (అందరి వలెనే) తింటున్నాడు, బజార్లలో తిరు గాడుతున్నాడు. అతని వెంట ఉంటూ భయపెట్టే నిమిత్తం అతని వద్దకు ఓ దైవదూత అయినా ఎందుకు పంపబడ లేదు? 8. లేదా అతని కోసం ఓ నిధి ఎందుకు దింపబడలేదు? లేదా అతని కోసం ఓ తోటయినా ఉంటే దాన్నుండి అతను తింటూ ఉండేవాడు కదా!' దుర్మా ర్గులు ఈ విధంగా కూడా ప్రేలారు : 'మీరొక మంత్రగ్రస్తుడైన మనిషిని అనుసరిస్తున్నారు.' 9. చూశావా! వారు నీ గురించి ఎటువంటి ఉపమానాలిస్తు న్నారో! అసలు వారు దారి తప్పారు. ఇక వారు దారికి రారు.

---

సత్యసందేశం ఇవ్వటానికి నడుం బిగించిన ప్రతి వ్యక్తి పట్ల జరిగిందిదే. అతని కాలపు ప్రజలు అతనిని అల్పుని క్రింద జమకట్టారు. తరువాతి తరాల వారేమో అతనిని ఆరాధించటం మొదలెట్టారు. దీనికి ప్రధాన కారణం; ఆ వ్యక్తి సమకాలీన ప్రజల ముందు నిజరూపంలో కానవస్తాడు– ఒక సీదాసాదా మనిషిలా ఉంటాడు. అందుకే వారతన్ని సంస్కర్తగా, మహనీయునిగా అంగీకరించటానికి

సిద్ధమవరు. కాని భవిష్యత్కాలంలో అతనిచుట్టూ ఓ సుందరమైన వలయం అల్లుకుని ఉంటుంది. అతనికి సంబంధించిన ఓ ఘనమయిన చరిత్ర ఉంటుంది. అందుకే భావితరాలవారతన్ని గొప్పగా ఊహించుకుంటారు. అతనిపట్ల నమ్మకంలో అతిశయిల్లుతారు. అతనికి పవిత్రతను, ఘనతను వర్తింపజేయటంలో అవధులు మీరిపోతారు.

ఈ విధంగా తరువాతి కాలాల ప్రజల మనోమస్తిష్కాలలో గత కాలపు ప్రవక్తల గురించి అసాధారణమైన ఔన్నత్య భావన ఏర్పడుతుంది. ఏ ఘనుడు కూడా ప్రవక్త కంటే ఘనుడు కాలేడు. ప్రవక్త జీవిత కాలంలో అతని బాహ్యస్థితిని చూసిన పెద్దల 'అహం' బుసలు కొడుతుంది. అందుకే వారు ప్రవక్తకు వ్యతిరేకంగా అహంకారపూరితమయిన మాటలంటారు. సమాజంలోని కొంతమంది జనులు ప్రవక్త సందేశానికి ప్రభావితులై అతనిచుట్టూ చేరటాన్ని కూడా వారు జీర్ణించుకోలేరు. ఆ అనుయాయుల్లో కూడా సందేహాలు జనింపజేసే ఉద్దేశంతో ప్రవక్తను పిచ్చివాడంటారు. లేదా అన్ని మంత్రగ్రస్తుడంటారు. ఆధారాల మైదానంలో వారెలాగూ ప్రవక్తను గెలవలేరు. అందుకే తప్పులెన్నే మార్గాన్ని ఎంచుకుంటారు. వాస్తవానికి ఎవరయినా ఆధారాలు, నిదర్శనాల ద్వారా ఖండించటమే సరైనది. నీలాపనిందలు మోపి అప్రతిష్టపాల్జేయటం ఎంతమాత్రం సరైనది కాదు.

10. ఆయన ఎంతో శుభకరుడు! ఆయన గనక తలచుకుంటే నీకు ఇంతకన్నా మేలైన వాటినే ఇవ్వగలడు. దిగువన కాలువలు ప్రవహించే ఉద్యానవనాలు ఇవ్వగలడు. ఎన్నో మేడలు, మిద్దెలు కల్పించగలడు. 11. అసలు విషయం ఏమిటంటే వారు ప్రళయ ఘడియను అసత్యంగా కొట్టివేశారు. ప్రళయాన్ని త్రోసిపుచ్చిన వారి కోసం మేము నరకాన్ని సిద్ధపరచి ఉంచాము. 12. అది వారిని దూరం నుంచి చూడగానే ఆగ్రహంతో ఊగిపోవటం, గర్జించటం వారు వింటారు. 13. వారు బంధించబడి, నరకంలోని ఒక ఇరుకైన స్థలంలో విసరి వేయబడినపుడు చావు కోసం అరుస్తారు.

تَبٰرَكَ الَّذِيْٓ اِنْ شَآءَ جَعَلَ لَكَ خَيْرًا
مِّنْ ذٰلِكَ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ ۙ وَيَجْعَلْ لَّكَ قُصُوْرًا ۝١٠ بَلْ
كَذَّبُوْا بِالسَّاعَةِ ۟ وَاَعْتَدْنَا لِمَنْ
كَذَّبَ بِالسَّاعَةِ سَعِيْرًا ۝١١ اِذَا رَاَتْهُمْ
مِّنْ مَّكَانٍۭ بَعِيْدٍ سَمِعُوْا لَهَا تَغَيُّظًا وَّ
زَفِيْرًا ۝١٢ وَاِذَآ اُلْقُوْا مِنْهَا مَكَانًا
ضَيِّقًا مُّقَرَّنِيْنَ دَعَوْا هُنَالِكَ

14. 'ఈ రోజు ఒక్క చావు కోసం అరవకండి. అనేక చావుల కోసం అరవండి' (అనివారితో అనబడుతుంది). 15. వారిని అడుగు : 'ఇది బాగుందా? లేక భక్తిపరులకు వాగ్దానం చేయబడిన శాశ్వతమైన స్వర్గమా? అది వారి ప్రతిఫలం. వారి గమ్యస్థానం.'16. అందులో వారు కోరినదల్లా వారికి లభిస్తుంది. వారందులో సదా ఉంటారు. ఇది నీ ప్రభువుపైన ఉన్న ఒక బాధ్యత. దానిని ఆయన తప్పక నెరవేరుస్తాడు.

ثُبُوْرًا ⑬ لَا تَدْعُوا الْيَوْمَ ثُبُوْرًا وَّاحِدًا وَّادْعُوْا ثُبُوْرًا كَثِيْرًا ⑭ قُلْ اَذٰلِكَ خَيْرٌ اَمْ جَنَّةُ الْخُلْدِ الَّتِيْ وُعِدَ الْمُتَّقُوْنَ ۭ كَانَتْ لَهُمْ جَزَاۗءً وَّمَصِيْرًا ⑮ لَهُمْ فِيْهَا مَا يَشَاۗءُوْنَ خٰلِدِيْنَ ۭ كَانَ عَلٰي رَبِّكَ وَعْدًا مَّسْـُٔوْلًا ⑯

సత్య వ్యతిరేకులు తరచూ సత్యసందేశహరుణ్ణి వ్యక్తిగతంగానే టార్గెట్ చేసుకుంటూ ఉంటారు. ఆ సందేశ ప్రదాత ఎన్నదగిన వ్యక్తి కాడని చెప్పటానికి రకరకాల మాటలు కల్పిస్తుంటారు. ఆ సందేశహరుడే గనక తమ స్థాయికి తగినవాడై ఉంటే తాము తప్పకుండా అతను చెప్పినట్లుగా వినేవారమని అంటారు. కాని ఇది సరైనది కాదు. అసలు విషయం ఏమిటంటే వారికి తీర్పుదినపు భయం బొత్తిగా లేదు. అందుకే వారు బాధ్యతా రహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.

సత్యాసత్యాల వ్యవహారమంతా పరలోకంలో జవాబుదారీ భావన పైనే ఆధారభూతమై ఉంది. పరలోకంలో తాము నిలదీయబడతామన్న భీతి భావన లేనివారు సత్యాసత్యాల విషయంలో త్రికరణ శుద్ధిగా వ్యవహరించరు. ఒక విషయమై మనిషిలో చిత్తశుద్ధే లేనప్పుడు, ఇక దాని ప్రాముఖ్యాన్ని ఎలా గుర్తిస్తాడు? ఆ విషయానికి సంబంధించి ఎన్ని ఆధారాలు సమర్పించినా అతని ఆలోచనా ధోరణిలో మార్పు రాదు. ప్రళయదినపు గర్జన ఒక్కటే. అలాంటి వారి నోటికి తాళం వేయగలదు.

17. ఏ రోజున ఆయన వారిని సమావేశపరుస్తాడో, దైవాన్ని కాదని వారు పూజించే వాటిని కూడా ప్రోగుచేస్తాడో అప్పుడిలా అడుగుతాడు : 'మీరుగాని నా దాసులను అపమార్గం పట్టించారా?

وَيَوْمَ يَحْشُرُهُمْ وَمَا يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ فَيَقُوْلُ ءَاَنْتُمْ اَضْلَلْتُمْ عِبَادِيْ هٰٓؤُلَاۗءِ اَمْ هُمْ ضَلُّوا

السَّبِيْلَ ۝١٧ قَالُوْا سُبْحٰنَكَ مَا كَانَ
يَنْۢبَغِيْ لَنَآ اَنْ نَّتَّخِذَ مِنْ دُوْنِكَ مِنْ
اَوْلِيَآءَ وَلٰكِنْ مَّتَّعْتَهُمْ وَاٰبَآءَهُمْ حَتّٰى
نَسُوا الذِّكْرَ ۚ وَكَانُوْا قَوْمًاۢ بُوْرًا ۝١٨
فَقَدْ كَذَّبُوْكُمْ بِمَا تَقُوْلُوْنَ ۙ فَمَا
تَسْتَطِيْعُوْنَ صَرْفًا وَّلَا نَصْرًا ۚ وَمَنْ
يَّظْلِمْ مِّنْكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيْرًا ۝١٩

లేక వారంతట వారే అపమార్గం పట్టారా?' 18. వారిలా సమాధాన మిస్తారు: 'నీవు పరమ పవిత్రుడవు. నిన్ను కాదని ఇతరులను మా రక్షకులుగా చేసుకోవటం మాకెంతమాత్రం శోభిం చదు. కాని నీవు వీరికి, వీరి తాత ముత్తాతలకు ప్రాపంచిక సంపత్తిని పుష్క లంగా ప్రసాదించావు. చివరకు వారు హితబోధనే మరచిపోయి, నాశనమయ్యే జనంలో చేరిపోయారు.' 19. (దేవుని తరఫున సెలవీయబడుతుంది) : మీ మాటలన్నింటినీ వారు అబద్ధంగా చిత్రీ కరించారు. కనుక మీరిప్పుడు శిక్షను దాటవేయలేరు. మీకింక ఏ సహాయమూ అందదు. మీలో అన్యాయానికి ఒడిగట్టిన ప్రతి ఒక్కడికీ మేము పెద్ద శిక్షనే రుచి చూపిస్తాము.'

---

'జిక్ర్' (హితబోధ) గురించి వివరిస్తూ ప్రఖ్యాత ఖుర్ఆన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ ఇలా అభిప్రాయపడ్డారు.

ای نسوا ما انزلته الیهم علیٰ اَلسنة رُسلک من الدعوة الی عبادتک وحدک لا شریک لک

(నీవు నీ ప్రవక్తల ద్వారా ఏ సాటిలేని ఏకేశ్వరుణ్ణి ఆరాధించమని సందేశం అవతరింపజేశావో దానిని వారు మరచిపోయారు).

యదార్థమేమంటే ప్రవక్తలు సందేశం అందజేసిన జాతులవారు అందరికీ తెలిసిన పరిభాషలో కాఫిర్లుగా, ముష్రిక్కులుగా లేరు. నిజానికి వారంతా వెనుకటి ప్రవక్తల అనుచర సమాజాలకు చెందిన వారే. వారి ప్రవక్తలు వారికి దేవుని మార్గ దర్శకత్వాన్ని అందజేశారు. కాని ఒక సుదీర్ఘకాలం గడిచాక వారు ప్రపంచంలో మునిగిపోయారు. వారు తమ తాతముత్తాతల గురించి, ప్రవక్తల గురించి ఒక

కొత్త నమ్మకాన్ని ఏర్పరచుకున్నారు. అదేమంటే ఈ మహనీయులు తీర్పుదినాన తమ కొరకు దేవునికి సిఫార్సు చేస్తారు. ఇక తామేం చేసుకున్నా ఫరవాలేదు, తమ పెద్దల సిఫారసుతో గట్టెక్కవచ్చు! కాని ప్రళయ దినం వచ్చినప్పుడు ఈ రకమయిన విశ్వాసాలన్నీ అధర్మం అని రూఢీ అవుతాయి. అల్లాహ్ పట్టు నుండి కాపాడేవాడు స్వయంగా అల్లాహ్ తప్ప మరొకడు కాడన్న సంగతి వారికి తెలిసివస్తుంది.

---

20. (ప్రవక్తా!) మేము నీకు పూర్వం పంపిన ప్రవక్తలంతా అన్నం తినేవారు. బజారులలో సంచరించేవారు. మేము మిమ్మల్ని ఒకరింకొకరి కొరకు పరీక్షగా చేశాము. మీరు ఓర్పు వహిస్తారా? మీ ప్రభువు అంతా గమనిస్తున్నాడు.

وَمَآ أَرْسَلْنَا قَبْلَكَ مِنَ الْمُرْسَلِيْنَ
إِلَّآ إِنَّهُمْ لَيَأْكُلُوْنَ الطَّعَامَ وَيَمْشُوْنَ
فِي الْأَسْوَاقِ ۗ وَجَعَلْنَا بَعْضَكُمْ
لِبَعْضٍ فِتْنَةً ۗ أَتَصْبِرُوْنَ ۚ وَكَانَ
رَبُّكَ بَصِيْرًا ۝ ع

ఖుర్ఆన్ సందేశాన్ని తొలుత అందుకున్న ప్రజలు నూహ్, ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, మూసా తదితర ప్రవక్తలను విశ్వసించేవారు. అయినప్పటికీ వారు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను విశ్వసించటానికి సంసిద్ధులు కాలేదు. దీనికొక ముఖ్య కారణం గతకాలపు ప్రవక్తల చుట్టూ చేరి ఉన్న ఘనమయిన చరిత్రే! తత్కారణంగా తరువాతివారు తమ పూర్వకాలపు ప్రవక్తల గురించి చాలా గొప్పగా ఊహించుకునేవారు. కాని తమ ముందు నిలబడి ఉన్న తమ సమకాలీన ప్రవక్తలో వారికి ఆ అద్భుతాలు, చమత్కారాలు కనిపించలేదు. గతకాలపు ప్రవక్తలతో వర్తమానపు ప్రవక్తను వారు పోల్చి చూసుకుంటారు. వర్తమాన కాలపు ప్రవక్తపై వారికి నమ్మకం కుదరదు. ఒకవైపు వారు దైవదౌత్యాన్ని సూత్రప్రాయంగా అంగీ కరిస్తూనే మరోవైపు ప్రవక్తను త్రోసిపుచ్చుతారు.

అవిశ్వాసుల కొరకు దైవప్రవక్త, ప్రవక్త అనుయాయులు పరీక్షవంటివారు. దైవప్రవక్త మరియు ఆయన అనుయాయుల కొరకు అవిశ్వాసులు పరీక్ష వంటివారు. అవిశ్వాసులకు పరీక్ష ఏమిటంటే వారు సాదాసీదా దుస్తుల్లా కనిపించే ప్రవక్తలోని గొప్పతనాన్ని పసిగట్టడం! విశ్వాసులకు పరీక్ష ఏమిటంటే, వారు అవిశ్వాసుల వ్యర్థ ప్రేలాపనలపై ఓర్పు వహించటం! వారు ఎట్టి పరిస్థితిలోనూ సహన మూర్తులుగా, కృతజ్ఞతాభావం కలవారుగా మసలుకోవాలి.

◆ 21. మాతో సమావేశం కావలసి ఉందని ఆశించని వారిలా అన్నారు : ‘మాపైన దైవదూతలు ఎందుకు అవతరించలేదు? లేదా మేమైనా మా ప్రభువును ఎందుకు చూడలేకపోతున్నాము?’ వారు తమలో తామే చాలా గొప్పవారుగా ఊహించుకున్నారు. గర్వాహంకారంలో వారు మితిమీరి పోయారు. 22. ఏ రోజు వారు దైవ దూతలను ప్రత్యక్షంగా చూసుకుంటారో, ఆ రోజు అపరాధులకు ఎలాంటి శుభ వార్తా ఉండదు. ‘శరణు శరణు’ అని వారంటారు. 23. మరి మేము వారు చేసుకున్న ప్రతి కర్మ వైపునకు వెళ్ళి దానిని ఎగిరే దుమ్ము ధూళి మాదిరిగా చేసేస్తాము. 24. స్వర్గవాసులు ఆ రోజు అత్యుత్తమ నివాసంలో ఉంటారు. వారి విశ్రాంతి నిలయం బహు చక్కగా ఉంటుంది.

وَقَالَ الَّذِينَ لَا يَرْجُونَ لِقَاءَنَا لَوْلَا
أُنزِلَ عَلَيْنَا الْمَلَائِكَةُ أَوْ نَرَىٰ رَبَّنَا ۗ
لَقَدِ اسْتَكْبَرُوا فِي أَنفُسِهِمْ وَعَتَوْ عُتُوًّا
كَبِيرًا ﴿٢١﴾ يَوْمَ يَرَوْنَ الْمَلَائِكَةَ لَا
بُشْرَىٰ يَوْمَئِذٍ لِّلْمُجْرِمِينَ وَيَقُولُونَ
حِجْرًا مَّحْجُورًا ﴿٢٢﴾ وَقَدِمْنَا إِلَىٰ مَا
عَمِلُوا مِنْ عَمَلٍ فَجَعَلْنَاهُ هَبَاءً
مَّنثُورًا ﴿٢٣﴾ أَصْحَابُ الْجَنَّةِ يَوْمَئِذٍ خَيْرٌ
مُّسْتَقَرًّا وَأَحْسَنُ مَقِيلًا ﴿٢٤﴾

సందేశహరుని సందేశాన్ని విశ్వసించేందుకు దైవదూతలు దిగిరావాలని, దేవుడే ప్రత్యక్షం కావాలని డిమాండు చేసేవారు వాస్తవబద్ధమైన మాట అనటం లేదు. వారు కేవలం తమ ఆకతాయితనాన్ని వ్యక్తపరుస్తున్నారు. దైవం మరియు దైవదూతలు దిగిరావటంలోని అర్థమేమిటో వారికి తెలియదు. ఆ పరిస్థితే గనక ఎదురయితే అది అంతిమ ఘడియ అయి ఉంటుంది. ఆ క్షణం నుండి ఈ లోకంలో వారి మనుగడ సాధ్యం కాదు.

సాధారణంగా చాలామంది ఒక అపోహకు గురై ఉంటారు– ప్రళయదినాన దేవుడు, ‘ఏం తీసుకువచ్చావ్?’ అని అడుగుతాడు. అప్పుడు నేను నా కర్మను సమర్పించుకుంటాను. నాకు ఫలానా ఫలానా సజ్జనులతో సంబంధం ఉందని చెప్పుకుంటాను అని అంటుంటారు. కాని ప్రళయం రాగానే ఈ రకమయిన భ్రమలన్నీ పటాపంచలైపోతాయి. అగ్నిలో కాల్చబడిన ఇనుముపై నీటిచుక్క వేస్తే తక్షణం ఎలా ఇంకిపోతుందో అలాగే వారు పెంచుకున్న ఉత్తుత్తి ఆశలన్నీ గాలికి ఎగిరిపోతాయి. మనిషి చేసుకున్న సత్కర్మలు మాత్రమే ఆనాడు పనికివస్తాయి.

25. ఏ రోజున ఆకాశం మేఘాలతో సహా చీలిపోతుందో, దైవదూతలు వరుసగా దింపబడతారో, 26. ఆ రోజు నిజసార్వ భౌమత్వం కరుణామయుడైన అల్లాహ్‌దే అయి ఉంటుంది. అది సత్యతిరస్కారుల పాలిట మహా గడ్డు దినమై ఉంటుంది. 27. ఆ రోజు దుర్మార్గుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు: 'అయ్యో! నేను దైవ ప్రవక్త వెంట ఉండి, ఆయన మార్గాన్ని అవలంబించి ఉంటే ఎంత బాగుండేది! 28. అయ్యో నా దౌర్భాగ్యం! నేను ఫలానా వ్యక్తిని స్నేహితునిగా చేసుకోకుండా ఉంటే ఎంత బాగుండేది! 29.నా దగ్గరకు ఉపదేశం (ఖుర్‌ఆన్) వచ్చిన మీదట కూడా వాడు నన్ను దాన్నుండి పెడత్రోవ పట్టించాడు. ఎంతయినా షైతాన్ మానవుని పాలిట దగుల్బాజీయే.'30. అప్పుడు దైవప్రవక్త ఇలా అంటాడు: 'నా ప్రభూ! నా జాతి వారు ఈ ఖుర్‌ఆన్‌ను బొత్తిగా ఉపేక్షించారు.' 31. ఈ విధంగా మేము అపరాధులలో నుండి కొందరిని ప్రతి దైవప్రవక్తకు విరోధులుగా చేశాము. మార్గదర్శకత్వం వహించటానికి, సహాయపడటానికి నీ ప్రభువు (ఒక్కడే) చాలు.

وَيَوْمَ تَشَقَّقُ السَّمَآءُ بِالْغَمَامِ وَنُزِّلَ
الْمَلٰٓئِكَةُ تَنْزِيْلًا ﴿٢٥﴾ اَلْمُلْكُ يَوْمَئِذِ
الْحَقُّ لِلرَّحْمٰنِ ۭ وَكَانَ يَوْمًا عَلَى
الْكٰفِرِيْنَ عَسِيْرًا ﴿٢٦﴾ وَيَوْمَ يَعَضُّ
الظَّالِمُ عَلٰى يَدَيْهِ يَقُوْلُ يٰلَيْتَنِي
اتَّخَذْتُ مَعَ الرَّسُوْلِ سَبِيْلًا ﴿٢٧﴾
يٰوَيْلَتٰى لَيْتَنِيْ لَمْ اَتَّخِذْ فُلَانًا
خَلِيْلًا ﴿٢٨﴾ لَقَدْ اَضَلَّنِيْ عَنِ الذِّكْرِ بَعْدَ
اِذْ جَآءَنِيْ ۭ وَكَانَ الشَّيْطٰنُ لِلْاِنْسَانِ
خَذُوْلًا ﴿٢٩﴾ وَقَالَ الرَّسُوْلُ يٰرَبِّ اِنَّ
قَوْمِي اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ
مَهْجُوْرًا ﴿٣٠﴾ وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِيٍّ
عَدُوًّا مِّنَ الْمُجْرِمِيْنَ ۭ وَكَفٰى بِرَبِّكَ
هَادِيًا وَّنَصِيْرًا ﴿٣١﴾

---

సత్యసందేశం ఎప్పుడు ఎక్కడ ప్రభవించినా సత్యం పేరుపై అసత్య వ్యాపారం చేసేవారంతా కాళనాగులై బుసలు కొడతారు. వారు రకరకాల సంశయాలను, అనుమానాలను సృష్టించి సందేశ ప్రదాతను సందేహాస్పదమయిన వ్యక్తిగా రూఢీ చేయజూస్తారు.

ఎవరయితే అసత్యవాదులైన నాయకులను నమ్మి సత్యసందేశహరునికి తోడ్పడరో వారికి ప్రళయదినాన వాస్తవం తెలిసి వస్తుంది. తమ లీడర్లు చూపిన నిదర్శనాలు అసలు నిదర్శనాలే కావని, అవి వట్టి కల్లబొల్లి కబుర్లని అవగతమవుతుంది. తాము ఈ దగాకోరు లీడర్ల మాటల్లో ఎందుకు పడిపోయామా, తాము సత్యసందేశ ప్రదాతకు ఎందుకు తోడ్పడలేదని తలచుకుని సిగ్గుతో కుమిలిపోతారు.

32. 'ఈయన గారిపై ఖుర్ఆన్ పూర్తిగా –ఒకేసారి–ఎందుకు అవతరింపజేయ బడలేదు?' అని సత్యతిరస్కారులు అంటారు. నీ మనసును కుదుటపరచ టానికే మేము ఈ విధంగా చేశాము. ఇంకా మేము దీనిని కొద్దికొద్దిగా అవత
రింపజేశాము. 33. (ప్రవక్తా!) వారు నీ దగ్గరకు ఎంత విచిత్రమయిన ప్రశ్న తీసుకువచ్చినా, మేము దానికి దీటైన సమాధానాన్ని, అత్యుత్తమమయిన వివ
రణను నీకు తెలియపరుస్తాము. 34. ఎవ
రయితే తమ ముఖాల మీద (బోర్లాగా) నరకం వైపు తీసుకుపోబడతారో, వారి నివాసం అత్యంత చెడ్డ నివాసమై ఉంటుంది. వారు దారి తప్పి బహు దూరం వెళ్ళిపోయారు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ
الْقُرْآنُ جُمْلَةً وَاحِدَةً ۚ كَذَٰلِكَ
لِنُثَبِّتَ بِهِ فُؤَادَكَ وَرَتَّلْنَاهُ تَرْتِيلًا ﴿٣٢﴾
وَلَا يَأْتُونَكَ بِمَثَلٍ إِلَّا جِئْنَاكَ بِالْحَقِّ وَ
أَحْسَنَ تَفْسِيرًا ﴿٣٣﴾ الَّذِينَ
يُحْشَرُونَ عَلَىٰ وُجُوهِهِمْ إِلَىٰ جَهَنَّمَ
أُولَٰئِكَ شَرٌّ مَكَانًا وَأَضَلُّ سَبِيلًا ﴿٣٤﴾

---

ఖుర్ఆన్ అవతరించినప్పుడు ఒకేసారి పూర్తి గ్రంథరూపంలో కాకుండా – అంచెలవారీగా 23 ఏండ్ల కాలంలో అవతరింపజేయబడింది. ఇలా కొద్దికొద్దిగా అవతరించటాన్ని కూడా అవిశ్వాసులు సాకుగా తీసుకుని, ఇది మానవ గ్రంథమే గాని దైవగ్రంథం కాదని అన్నారు. దేవుడే ఈ గ్రంథాన్ని అవతరింపజేసి ఉంటే ఒకేసారి అవతరింపజేసి ఉండేవాడని చెప్పారు.

సమాధానంగా ఇలా సెలవీయబడింది : ఖుర్ఆన్ కేవలం ఒక రచన కాదు. అదొక సందేశం. సందేశ పరమార్థాలలో ఒక పరమార్థం ఏమిటంటే దానిని అంచెలవారీగా – కొద్దికొద్దిగానే ప్రజల ముందుకు తీసుకురావాలి.

సంపూర్ణ సత్యంగా ఉన్న సందేశానికి వ్యతిరేకంగా ఎన్ని అభ్యంతరాలు లేవనెత్తబడినా చివరకు అవన్నీ బూటకమనే రుజువవుతాయి. అదే సమయంలో ఆ అభ్యంతరాలను సహేతుకంగా తిప్పికొట్టినట్లయితే ఆ సందేశం యొక్క సత్య నిబద్ధత మరింతగా ప్రస్ఫుటం అవుతుంది. అది ఎట్టి పరిస్థితిలోనూ సందే హాస్పదంగా ఉండదు.

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَجَعَلْنَا
مَعَهٗۤ اَخَاهُ هٰرُوْنَ وَزِيْرًا ﴿٣٥﴾ فَقُلْنَا
اذْهَبَاۤ اِلَى الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا
بِاٰيٰتِنَا ؕ فَدَمَّرْنٰهُمْ تَدْمِيْرًا ﴿٣٦﴾ وَقَوْمَ
نُوْحٍ لَّمَّا كَذَّبُوا الرُّسُلَ اَغْرَقْنٰهُمْ وَ
جَعَلْنٰهُمْ لِلنَّاسِ اٰيَةً ؕ وَ اَعْتَدْنَا
لِلظّٰلِمِيْنَ عَذَابًا اَلِيْمًا ﴿٣٧﴾ وَّ عَادًا
وَّثَمُوْدَا۠ وَاَصْحٰبَ الرَّسِّ وَ قُرُوْنًۢا
بَيْنَ ذٰلِكَ كَثِيْرًا ﴿٣٨﴾ وَكُلًّا ضَرَبْنَا لَهُ
الْاَمْثَالَ ۫ وَكُلًّا تَبَّرْنَا تَتْبِيْرًا ﴿٣٩﴾ وَ
لَقَدْ اَتَوْا عَلَى الْقَرْيَةِ الَّتِيْۤ اُمْطِرَتْ
مَطَرَ السَّوْءِ ؕ اَفَلَمْ يَكُوْنُوْا يَرَوْنَهَا ۚ
بَلْ كَانُوْا لَا يَرْجُوْنَ نُشُوْرًا ﴿٤٠﴾

35. మేము మూసాకు గ్రంథం ప్రసాదించాము. అతని సోదరుడయిన హారూన్‌ను అతనికి సహాయకునిగా చేశాము. 36. తరువాత వారిద్దరినీ ఈ విధంగా ఆదేశించాము : 'మీరు మా సూచనలను అసత్యాలుగా చిత్రీకరించిన జనుల వద్దకు వెళ్ళండి.' తరువాత మేము వాళ్ళను పూర్తిగా తుదముట్టించాము. 37. నూహ్ జాతి వారు కూడా మా ప్రవక్తలను అబద్ధీకులు అంటూ త్రోసిపుచ్చినపుడు మేము వాళ్ళను ముంచి వేశాము. జనుల కొరకు వారిని ఒక సూచనగా చేశాము. దుర్మార్గుల కొరకు మేము వ్యధాభరితమయిన శిక్షను సిద్ధం చేసి ఉంచాము. 38. ఆద్, సమూద్ వారినీ, బావి వారినీ, వారి మధ్యన ఉన్న ఎన్నో సముదాయాలను (కూడా ఇలాగే అంతమొందించాము). 39. మేము వారిలో ప్రతి ఒక్కరినీ ఉదాహరణలతో సహా నచ్చజెప్పాము. తరువాత వారిలో ప్రతి ఒక్కరినీ సమూలంగా తుడిచి పెట్టేశాము. 40. భీకరంగా రాళ్ళ వాన కురిపించబడిన బస్తీ మీదుగా వారు రాకపోకలు సాగించారు. మరయితే వారు దాని దుర్గతిని చూడ లేదా? అసలు విషయం ఏమిటంటే పునరుత్థానంపై వారికెలాంటి ఆశలు లేవు.

---

ఖుర్ఆన్ పదేపదే ఏ ప్రవక్తల విశేషాలను ప్రస్తావిస్తూ ఉందో వాటికి మానవులచే క్రోడీకరించబడిన చరిత్రలో చోటు దొరకలేదు. దీనినిబట్టి అర్థమయ్యేదేమిటంటే ఆ ప్రవక్తలను సమకాలికులుగా ఉన్న బుద్ధిజీవులు వారికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు. వారు రాజుల, సేనాధిపతుల వీరోచిత గాథలను, వారితో ముడిపడి ఉన్న పరిస్థితులను అద్భుతంగా చిత్రీకరించారు. ఎందుకంటే వాటిలో రాజరికం ఉంది. రాజనీతిజ్ఞత ఉంది. కాని వారు పైగంబరుల పట్ల ఉపేక్ష కనబరిచారు. ఎందుకంటే వారికి సంబంధించిన విషయాలలో రాజరికం లేదు. రసవత్తరమైన సన్నివేశాలు లేవు.

విచిత్రమేమిటంటే నేటికీ అదే పరిస్థితి ఉంది. నేటికీ రాజకీయరంగంలో ఆరంగేట్రం చేసినవారు పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రముఖంగా చోటు సంపాదిస్తారు. రాజకీయేతర రంగాలలో కృషి చేసేవారిని బహుతక్కువగా పట్టించుకోవటం జరుగుతుంది.

మానవుడు తన చుట్టుప్రక్కల జరిగే సంఘటనలనుండి, మాజీ దృష్టాంతాల నుండి గుణపాఠం నేర్చుకోవాలి. కాని మానవునిలో ఈ సుగుణమే లోపించింది. వర్తమాన కాలంలోనూ, మాజీలోనూ పరిస్థితి ఇంచుమించు ఇలాగే ఉంది.

41. వారు నిన్ను చూసినప్పుడల్లా ఆట పట్టించాలనుకుంటారు. 'దేవుడు తన సందేశహరునిగా చేసినది ఈయన గారినేనా!? 42. మేమే గనక స్థిరంగా ఉండకపోతే ఈ పాటికి ఇతను మమ్మల్ని మా దేవుళ్ళ నుండి దూరం చేసి ఉండే వాడే' అంటారు. శిక్షను కళ్ళారా చూసు కున్నప్పుడు, అందరికన్నా మార్గవిహీను లెవరో అనతికాలంలోనే వారికి తెలిసి పోతుంది.

وَ اِذَا رَاَوْكَ اِنْ يَّتَّخِذُوْنَكَ اِلَّا
هُزُوًا ؕ اَهٰذَا الَّذِيْ بَعَثَ اللّٰهُ
رَسُوْلًا ﴿۴۱﴾ اِنْ كَادَ لَيُضِلُّنَا عَنْ اٰلِهَتِنَا
لَوْ لَاۤ اَنْ صَبَرْنَا عَلَيْهَا ؕ وَ سَوْفَ
يَعْلَمُوْنَ حِيْنَ يَرَوْنَ الْعَذَابَ مَنْ
اَضَلُّ سَبِيْلًا ﴿۴۲﴾

---

"మేమే గనక స్థిరంగా ఉండకపోతే, ఇతను మమ్మల్ని మా ధర్మం (దీన్) నుండి తొలగించేవాడే" – దీనిని బట్టి విదితమయ్యే దేమిటంటే వారు తమ ధర్మంపై నిదర్శనాల ఆధారంగా లేరు. జాత్యాభిమానం, దురభిమానం ప్రాతిపదికపైనే ధర్మాన్ని అంటిపెట్టుకుని ఉన్నారు. ఆధారాల మైదానంలో వారు నిరాయుధులే. కేవలం దురభిమానం వల్ల తమ పెద్దల మత ధర్మంపై నిలబడి ఉన్నారు. మానవ వర్గాల్లో అనేకులు ఏదో ఒక దురభిమానంపైనే ఉంటారు. తమ వద్ద ప్రమాణబద్ధత ఉందని పైకి వారు నోటితో చెబుతారుగానీ వాస్తవానికి పరిస్థితి దానికి భిన్నంగా ఉంటుంది.

ఏదైనా సందేశాన్ని ఎదుర్కొనే విధానాలు రెండు. ఒకటి : దానిని ఆధారాలు, రుజువులతో రద్దు పరచటం. రెండు: దానిని పరిహసించటం. మొదటి పద్ధతి ధర్మ సమ్మతం. రెండవది అధర్మం. ఎవరయితే ఒక సందేశాన్ని వేళాకోళం చేస్తున్నారో, వారు ఆధారాల (నిదర్శనాల) మైదానంలో తమ ఓటమిని అంగీకరించారన్నమాట! అందుకే వారు నవ్వులాటలతో తమ ఓటమిని కప్పిపుచ్చుకుంటున్నారు.

43. (ప్రవక్తా!) తన మనోవాంఛలనే తన ఆరాధ్య దైవంగా చేసుకున్న వ్యక్తిని నీవు చూశావా? నీవు అతని బాధ్యత తీసుకో గలవా? 44. పోనీ వారిలో అనేకులు వింటారని, అర్థం చేసుకుంటారని నీవు అనుకుంటున్నావా? వారు పశువుల్లాంటి వారు. పైగా వాటికన్నా ఎక్కువగా దారి తప్పినవారు.

أَرَءَيْتَ مَنِ اتَّخَذَ إِلَٰهَهُ هَوَاهُ ۚ
أَفَأَنتَ تَكُونُ عَلَيْهِ وَكِيلًا ﴿٤٣﴾ أَمْ
تَحْسَبُ أَنَّ أَكْثَرَهُمْ يَسْمَعُونَ أَوْ
يَعْقِلُونَ ۚ إِنْ هُمْ إِلَّا كَالْأَنْعَامِ ۖ بَلْ
هُمْ أَضَلُّ سَبِيلًا ﴿٤٤﴾ ع

---

ఒక హదీసులో ఇలా ఉంది: మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా ప్రవచించారు – ఆకాశం నీడ క్రింద అల్లాహ్ తప్ప పూజించబడే ఆరాధ్యులలో అన్నిటి కన్నా అల్లాహ్ దృష్టిలో నికృష్టమైనవి కోర్కెల అనుసరణ.

(ما تحت ظل السماء من اله يعبد من دون الله تعالیٰ اعظم عند الله عز وجل من هوی يتبع، طبرانی عن ابی امامه)

మనిషి పూజించే వాటిలో అతిపెద్ద విగ్రహం అతని మనోవాంఛ అనేది వాస్తవం. అదే అసలైన విగ్రహం. మిగిలిన విగ్రహాలన్నీ కోర్కెల దాస్యానికి సంబంధించిన ధర్మాన్ని ధర్మసమ్మతంగా రూఢీ చేయటానికి కల్పించుకున్నవి మాత్రమే.

కోర్కెలను తన మార్గదర్శకంగా చేసుకున్న మనిషి పశువుల స్థాయికి దిగజారి పోతాడు. పశువులు ఏ పనినయినా ఆలోచించి చేయవు. ఇప్పుడు మనిషి కూడా తనలోని ఆలోచించే, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని ఉపయోగించుకోకుండా కేవలం మనోవాంఛల ప్రకారం నడుచుకుంటే మనిషికి గొడ్డుకి తేడా ఏముంటుంది మరి?

45. ఏమిటి, నీవు నీ ప్రభువు వైపు దృష్టిని సారించలేదా, ఆయన ఏ విధంగా నీడను విస్తరిల్లజేశాడో!? ఆయనే గనక తలచుకుంటే దానిని నిలిపి ఉంచేసేవాడు. మరి మేము సూర్యుణ్ణి దాని ప్రామాణిక మార్గదర్శిగా నిర్ధారించాము. 46. తరువాత మేము దానిని క్రమక్రమంగా మా వైపునకు లాక్కున్నాము. 47. ఆయనే మీ కొరకు రాత్రిని తెరగా, నిద్రను విశ్రాంతిగా,

أَلَمْ تَرَ إِلَىٰ رَبِّكَ كَيْفَ مَدَّ الظِّلَّ وَلَوْ
شَاءَ لَجَعَلَهُ سَاكِنًا ثُمَّ جَعَلْنَا الشَّمْسَ
عَلَيْهِ دَلِيلًا ﴿٤٥﴾ ثُمَّ قَبَضْنَاهُ إِلَيْنَا قَبْضًا
يَسِيرًا ﴿٤٦﴾ وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ اللَّيْلَ
لِبَاسًا وَالنَّوْمَ سُبَاتًا وَجَعَلَ النَّهَارَ
نُشُورًا ﴿٤٧﴾ وَهُوَ الَّذِي أَرْسَلَ الرِّيَاحَ

بُشْرًۢا بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ۚ وَاَنْزَلْنَا مِنَ
السَّمَآءِ مَآءً طَهُوْرًا ﴿٤٨﴾ لِّنُحْيِۦَ بِهٖ بَلْدَةً
مَّيْتًا وَّ نُسْقِيَهٗ مِمَّا خَلَقْنَآ اَنْعَامًا وَّ
اَنَاسِيَّ كَثِيْرًا ﴿٤٩﴾

పగటిని బ్రతికి లేచే సమయంగా చేశాడు. 48. తన కారుణ్యానికి (వర్షానికి) ముందు చల్లని గాలులను శుభ వార్తగా పంపేవాడు ఆయనే. మరి మేము ఆకాశం నుండి స్వచ్ఛమయిన నీటిని కురిపిస్తాము. 49–తద్వారా మృత భూమిలో ప్రాణం పోయాలని! మా సృష్టితాలలోని ఎన్నోజంతువులకు, మరెందరో మనుషులకు నీరు త్రాపాలని!!

---

భూమి తన కక్ష్యలో ప్రతి 24 గంటలకు ఒకసారి తిరుగుతుంది. దీని మూలంగా రేయింబవళ్ళు వస్తుంటాయి. ఇది దైవలీలలలో అత్యంత అద్భుత మయినది. భూమి గనక తన కక్ష్యలో పరిభ్రమించకపోతే భూమండలంలోని సగభాగంపై తీవ్రమయిన ఎండ ఉండేది. మిగిలిన సగభాగంపై నిరంతరం రాత్రి చీకటి ఆవరించి ఉండేది. అలా గనక ఉంటే ఈ భూమిపై మానవ మనుగడ దుర్లభమైపోయేది.

భూమిలోని ఈ వ్యవస్థలో ఎన్నో అర్థవంతమైన హితవులు ఉన్నాయి. ఏవిధంగానయితే రాత్రిచీకటి తరువాత అనివార్యంగా పగటి వెలుతురు వస్తుందో, అదే విధంగా అసత్యం తరువాత సత్యం రావటం కూడా ఈ పుడమిపై అవశ్యం. రాత్రి నిద్రించి మళ్లీ ఉదయాన లేవటం మరణానంతరం మళ్లీ పరలోక ప్రపంచంలో లేచే ఉపమానమే.

అలాగే కురిసే వర్షంలో కూడా గొప్ప గుణపాఠం అంతర్లీనమై ఉంది. ఏ విధంగానయితే వర్షం వల్ల మృతభూమి జీవం పోసుకుని పచ్చగా కళకళలాడుతుందో అలాగే చేవ ఉన్న మనోక్షేత్రాన్ని దైవమార్గదర్శకత్వం విశ్వాసం మరియు భయభక్తుల నందనవనంగా మార్చేస్తుంది.

وَلَقَدْ صَرَّفْنٰهُ بَيْنَهُمْ لِيَذَّكَّرُوْا ۖ فَاَبٰۤى
اَكْثَرُ النَّاسِ اِلَّا كُفُوْرًا ﴿٥٠﴾ وَلَوْ شِئْنَا
لَبَعَثْنَا فِيْ كُلِّ قَرْيَةٍ نَّذِيْرًا ﴿٥١﴾ فَلَا

50. మేము దీనిని (ఈ ఖుర్ఆన్ను) వారి మధ్య పలు విధాలుగా విశదపరిచాము – వారు ఆలోచించాలని! అయినాసరే జనులలో అత్యధికులు కృతఘ్నులుగానే ఉండిపోతారు. 51. ఒకవేళ మేము తలచుకుంటే ప్రతి జనావాసంలోనూ

تُطِعِ الْكٰفِرِيْنَ وَجَاهِدْهُمْ بِهٖ جِهَادًا
كَبِيْرًا ﴿٥٢﴾

సావధానపరిచే వానిని పంపి ఉండే వారము. 52. కనుక నీవు తిరస్కారుల మాట వినకు. దీని (ఖుర్ఆన్) మూల ముగా నీవు వారిని శాయశక్తులా ఎదిరించు.

---

దివ్యఖుర్ఆన్‌లో దేవుని ఏకత్వానికి, పరలోకానికి సంబంధించిన అంశాలు పలు విధాలుగా విశదీకరించబడ్డాయి. మనిషి గనక చిత్తశుద్ధి గలవాడైతే ఆ అంశాలు అతనిలో తహతహను సృజించి ఉండాల్సింది. కాని పరధ్యానంలో పడివున్న మనిషి ఆధారాలు, నిదర్శనాల ద్వారా ప్రభావితుడు కాడు.

“దీని మూలముగా నీవు వారిని తీవ్రంగా ప్రతిఘటించు” అంటే భావం ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేయటం అన్నమాట! వేరే మాటల్లో చెప్పాలంటే శాంతి యుతంగా సైద్ధాంతిక పోరాటం సాగించటమే ఖుర్ఆనీ జిహాద్. ఇదే అతిపెద్ద జిహాద్! అవిశ్వాసులు విశ్వాసులను సందేశ కార్యక్రమం నుండి దృష్టి మళ్ళించేందుకు యత్నించినప్పటికీ, విశ్వాసులు మాత్రం అనవరతం ఖుర్ఆన్ సందేశ కార్యక్రమాన్ని అంటి పెట్టుకుని ఉండాలి. వ్యతిరేకులు సృష్టించే గందరగోళం వల్ల ఎప్పుడయినా తాము తమ నిజధ్యేయం నుండి వైదొలగుతున్నట్లు అనిపిస్తే వెంటనే తేరుకుని, తరుణోపాయాలను ఆలోచించి మళ్లీ తమ సందేశ ప్రధానమైన క్షేత్రం వైపు మరలి రావాలి.

وَهُوَ الَّذِيْ مَرَجَ الْبَحْرَيْنِ هٰذَا عَذْبٌ
فُرَاتٌ وَّهٰذَا مِلْحٌ اُجَاجٌ ۚ وَجَعَلَ
بَيْنَهُمَا بَرْزَخًا وَّحِجْرًا مَّحْجُوْرًا ﴿٥٣﴾ وَ
هُوَ الَّذِيْ خَلَقَ مِنَ الْمَآءِ بَشَرًا
فَجَعَلَهٗ نَسَبًا وَّصِهْرًا ۗ وَكَانَ رَبُّكَ
قَدِيْرًا ﴿٥٤﴾

53. రెండు జలప్రవాహాలను కలిపిన వాడు ఆయనే. ఇదేమో తియ్యనిది, దాహం తీర్చేది. అదేమో ఉప్పగా, చేదుగా ఉండేది. ఆయన వాటిమధ్య ఒక తెరను ఉంచాడు – పటిష్టమైన అడ్డు గోడలా! అది వాటిని వేరుగా ఉంచు తుంది. 54. ఇంకా ఆయనే మానవుణ్ణి నీటితో సృష్టించాడు. దరిమిలా అతన్ని ఒక వంశీయునిగా చేశాడు. అత్తవారితో అతనికి బంధుత్వం ఏర్పరిచాడు. నీ ప్రభువు గొప్ప శక్తి సామర్థ్యం కలవాడు.

---

రెండు సాగరాలు ఏదయినా సంగమంలో కలసినప్పుడు లేదా ఏదయినా పెద్ద నదీ ప్రవాహం సముద్రంలో కలిసినప్పుడు అవి పరస్పరం కలిసినప్పటికీ రెండు జల ప్రవాహాలు వేర్వేరుగా కనిపిస్తాయి. రెండింటి మధ్య ఒక అడ్డు చాలా

దూరం వరకు కనిపిస్తుంది. గంగా-యమునా నదులు కలసుకునే అలహాబాద్‌లో మీ ఈ వ్యాఖ్యాత సైతం ఈ దృశ్యాన్ని తిలకించటం జరిగింది. ఈ సంఘటన ప్రకృతి శాసనానికి లోబడి సంభవిస్తుంది. ఈ ప్రపంచంలో ఇది ఉపరితలపు ఒత్తిడి లేక ఉద్రిక్తత (Surface Tension)గా పిలువబడుతుంది. అలాగే సముద్రం పోటెత్తినప్పుడు సముద్రంలోని ఉప్పునీరు తీర ప్రాంతంలోని తియ్యని జల ప్రవాహం లోకి చొచ్చుకుని వస్తుంది. అయితే ఉపరితలపు ఒత్తిడి రెండు ప్రవాహాలను వేర్వేరుగా ఉంచుతుంది. సముద్రం పోటు తగినప్పుడు పైన ఉన్న ఉప్పునీరు మళ్లీ వెనక్కి వెళ్ళిపోయి, తియ్యని నీరు యథాస్థానంలో ఉంటుంది. ఈ సర్ఫేస్ టెన్షన్ మూలంగానే సముద్రపు ఉప్పు నీటి మధ్యలో తియ్యని జల వనరులు ఉండటం సాధ్యమయింది. అవి సముద్రంలో ప్రయాణం చేసే వారికి ఉపయోగపడుతున్నాయి.

మానవ శరీరానికి మూలం నీరు. నీటి ద్వారానే మానవుడులాంటి ఆశ్చర్య కరమయిన జీవి తయారయ్యాడు. ఆ తరువాత అతని వంశ పరమయిన, సంబంధాలు బలపడ్డాయి. అత్తవారి సంబంధం ఏర్పడింది. ఆ విధంగా మానవజాతి పరంపర ముందుకు సాగింది- ఈ విధంగా ధరిత్రిపై సంభవించే ఎన్నో సంఘటనలపై యోచన చేసినట్లయితే, వాటిలో దేవుని శక్తి సూచనలు నిబిడీకృతమై ఉన్న సంగతి కానవస్తుంది.

55. వారు అల్లాహ్‌ను వదలి తమకు లాభాన్నిగానీ, నష్టాన్నిగానీ కలిగించలేని వాటిని పూజిస్తున్నారు. ఇక తిరస్కారి అయితే తన ప్రభువుకు వ్యతిరేకంగా (షైతాన్‌కు) తోడ్పడేవాడే. 56. (ప్రవక్తా!) మేము మాత్రం నిన్ను కేవలం శుభవార్త వినిపించేవానిగా, భయపెట్టేవానిగా చేసి పంపాము. 57.వారికి చెప్పేయ్: 'నేను ఈ పనికిగాను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. అయితే కోరిన వ్యక్తి తన ప్రభువు మార్గాన్ని అవలంబించవచ్చు.

وَيَعْبُدُونَ مِنْ دُونِ اللّٰهِ مَا لَا يَنْفَعُهُمْ
وَلَا يَضُرُّهُمْ ۗ وَكَانَ الْكَافِرُ عَلٰى رَبِّهٖ
ظَهِيْرًا ﴿٥٥﴾ وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا مُبَشِّرًا
وَّنَذِيْرًا ﴿٥٦﴾ قُلْ مَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ
اَجْرٍ اِلَّا مَنْ شَآءَ اَنْ يَّتَّخِذَ اِلٰى رَبِّهٖ
سَبِيْلًا ﴿٥٧﴾

---

దేవుడు మనిషిని వసింపజేసిన ప్రపంచం ఎటువంటిదంటే అక్కడి ప్రతి వస్తువు, దేవుని ఏకత్వానికి సాక్షీభూతంగా ఉంది. కాని మానవుడు దాని నుండి వెలుగును గ్రహించడు. అతను మార్గవిహీనతలో ఎంత ముందుకు వెళ్ళి పోతాడంటే,

ఏకేశ్వరోపాసనకు బదులు బహుదైవోపాసనా పునాదులపై తన జీవన వ్యవస్థను నిర్మించుకుంటాడు. ఏ దైవదాసుడయినా ఏకేశ్వరోపాసన వైపునకు పిలవటానికి నిలబడినప్పుడు, అతను ఏకేశ్వరోపాసనా సందేశానికి బద్ధ విరోధి అయిపోతాడు.

అయినప్పటికీ సత్యసందేశ ప్రదాత రెచ్చిపోవటానికి గానీ, దురుసుగా ప్రవర్తించటానికిగానీ అనుమతి ఇవ్వబడలేదు. అతను ఉపదేశం చేయటం వరకే పరిమితం అవ్వాలి. తన పిలుపుకు స్పందన లభించకపోయినంత మాత్రాన రెచ్చి పోవటం అతని విధానం కాదు. కాకపోతే అదనంగా ఒక పని చేయవచ్చు. అదే దుఆ. అతను దైవాన్ని కడుదీనంగా ప్రార్థించాలి.

58. మరణమన్నదే లేని నిత్య సజీవుడు అయిన అల్లాహ్‌పైనే భారం మోపు. స్తోత్రంతో సహా ఆయన పవిత్రతను కొనియాడు. తన దాసుల పాపాలను తెలుసుకుంటూ ఉండటానికి ఆయన ఒక్కడే చాలు. 59. ఆయనే ఆకాశా లనూ, భూమినీ, వాటి మధ్య ఉన్న వాటన్నింటినీ ఆరు దినాలలో సృష్టిం చాడు. తరువాత ఆయన పాలనా పీఠం (అర్ష్)పై స్థిరపడ్డాడు. అపార కరుణా మయుడు. ఆయన ఘనత్వం గురించి తెలిసిన వ్యక్తిని అడుగు. 60. కరుణా మయునికి ప్రణమిల్లమని వారితో చెప్పి నపుడు, ఇంతకీ కరుణామయుడంటే ఏమిటి? నీవు మాతో అన్న వారికల్లా మేము సాష్టాంగపడాలా?' అని వారం టారు. ఆ విధంగా వారు మరింతగా బెదిరిపోతారు.

وَتَوَكَّلْ عَلَى الْحَيِّ الَّذِي لَا يَمُوتُ
وَسَبِّحْ بِحَمْدِهِ ۚ وَكَفَىٰ بِهِ بِذُنُوبِ
عِبَادِهِ خَبِيرًا ﴿٥٨﴾ الَّذِي خَلَقَ
السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا فِي
سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوَىٰ عَلَى الْعَرْشِ ۚ
الرَّحْمَٰنُ فَاسْأَلْ بِهِ خَبِيرًا ﴿٥٩﴾ وَإِذَا
قِيلَ لَهُمُ اسْجُدُوا لِلرَّحْمَٰنِ قَالُوا وَمَا
الرَّحْمَٰنُ أَنَسْجُدُ لِمَا تَأْمُرُنَا وَزَادَهُمْ
نُفُورًا ۩ ﴿٦٠﴾

---

"కరుణామయుని ఘనతను గురించి ఎరిగిన వానిని అడుగు"– ఇందులో అడగబడే విషయం ముఖ్యంగాని, అడగబడే వ్యక్తి ముఖ్యం కాదు. దీనిభావం ఏమి టంటే కరుణామయుడైన దేవుని అద్భుతాలను గురించి తెలిసిన వానిని అడిగితే, ఆ కరుణామయుని అస్తిత్వం ఎంత ఉన్నతమైనదో మీకు వివరిస్తాడు. నేటి ఆధునిక

ప్రపంచంలో విశ్వవ్యవస్థపై శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధన సాక్షికంగా ఈ సూక్తికి ప్రతిబింబం. శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా అబ్బురపరిచే విశ్వ రహస్యాలు వెలికి వచ్చాయి. వాటిని తెలుసుకున్నప్పుడు మనిషి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అతని మనసు అప్రయత్నంగా సృష్టికర్త ఔన్నత్యం ముందు అర్పితమైపోతుంది.

'ఆరు దినాలు' అంటే ఇవి దేవుని ఆరు దినాలు. మానవ పరిభాషలో వాటిని ఆరు యుగాలనవచ్చు. ఆరు యుగాలలో ఈ సృష్టి ప్రక్రియ జరిగిందంటే, విశ్వసృష్టి అత్యంత పటిష్టంగా, ప్రణాళికాబద్ధంగా జరిగిందని అర్ధమవుతుంది.

61. ఆకాశాలలో బురుజులను నిర్మించి, అందులో మండే దీపాన్ని (సూర్యుణ్ణి), దేదీప్యమానమయిన చంద్రుణ్ణి చేసిన వాడు ఎంతో శుభకరుడు. 62. మరి ఆయనే రేయింబవళ్ళను ఒకదాని వెంబడి ఒకటి వచ్చేలా చేశాడు. గుణపాఠం గ్రహించేవాని కోసం, కృతజ్ఞుడుగా మెలిగే వాని కోసం ఇది (నిదర్శనంగా) ఉంది.

تَبٰرَكَ الَّذِيْ جَعَلَ فِي السَّمَآءِ بُرُوْجًا وَّ
جَعَلَ فِيْهَا سِرٰجًا وَّ قَمَرًا مُّنِيْرًا ﴿٦١﴾ وَهُوَ
الَّذِيْ جَعَلَ الَّيْلَ وَالنَّهَارَ خِلْفَةً لِّمَنْ
اَرَادَ اَنْ يَّذَّكَّرَ اَوْ اَرَادَ شُكُوْرًا ﴿٦٢﴾

---

'బురుజు' అంటే అసలు కోట అని అర్థం. ఆకాశంలోని బురుజులంటే అర్థం ఏమై ఉంటుంది!? ఇంతవరకు దీని గురించి వ్యాఖ్యాతల మధ్య ఏకాభిప్రాయం ఏర్పడలేదు. బహుశా నేడు సౌరవ్యవస్థగా పిలువబడేదే ఈ బురుజులు కావచ్చు! జగతిలో ఇవి కోట్ల సంఖ్యలో ఉన్నాయి. వాటిలో ఒకటి మనకు దగ్గరగా ఉన్నది. దానిలోపల మన భూమి, సూర్యుడు, చంద్రుడు ఉన్నాయి.

సౌర వ్యవస్థలోని అసంఖ్యాకమయిన నిదర్శనాలలో ఒక నిదర్శనం భూమి సూర్యుని చుట్టూ నిరంతరం తిరగటం. దాని ఒక పరిభ్రమణం కక్ష్యపై ఉంటుంది. ఈ పరిభ్రమణం ఏడాదిలో పూర్తవుతుంది. దీనికారణంగానే రుతువులు ఏర్పడతాయి. దీని రెండవ పరిభ్రమణం దాని అక్షరేఖపై ఉంటుంది. ఇది 24 గంటల్లో పూర్తవుతుంది. దీనిమూలంగా రేయింబవళ్ళు వస్తుంటాయి.

సువిశాలమైన ఈ విశ్వంలో భూనభాంతరాలు అత్యంత పకడ్బందీగా ఒండొక దానితో సమన్వయం చెందుతూ పరిభ్రమించటం అమోఘం! ఈ సంఘటనలపై యోచన చేసిన మనిషి దేవుని యెడల కృతజ్ఞతా భావంలో మునిగిపోతాడు.

63. కరుణామయుని దాసులు నేలపై వినమ్రులై నడుస్తారు. మూర్ఖులు తమతో వాదనకు దిగినప్పుడు, 'మీకు శాంతి

وَ عِبَادُ الرَّحْمٰنِ الَّذِيْنَ يَمْشُوْنَ عَلَى
الْاَرْضِ هَوْنًا وَّ اِذَا خَاطَبَهُمُ الْجٰهِلُوْنَ

قَالُوْا سَلٰمًا ﴿۶۳﴾ وَالَّذِيْنَ يَبِيْتُوْنَ
لِرَبِّهِمْ سُجَّدًا وَّ قِيَامًا ﴿۶۴﴾ وَالَّذِيْنَ
يَقُوْلُوْنَ رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ
جَهَنَّمَ ۖ اِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ﴿۶۵﴾
اِنَّهَا سَآءَتْ مُسْتَقَرًّا وَّ مُقَامًا ﴿۶۶﴾
وَالَّذِيْنَ اِذَآ اَنْفَقُوْا لَمْ يُسْرِفُوْا وَلَمْ
يَقْتُرُوْا وَكَانَ بَيْنَ ذٰلِكَ قَوَامًا ﴿۶۷﴾

కలుగుగాక!' అంటూ ముందుకు సాగి పోతారు. 64. వారు తమ ప్రభువు సన్నిధిలో ప్రణమిల్లుతూ, నిలబడుతూ రాత్రులు గడుపుతుంటారు. 65. వారిలా వేడుకుంటూ ఉంటారు: 'మా ప్రభూ! నరక యాతనను మా నుండి దూరంగా ఉంచు. నిశ్చయంగా దాని యాతన సర్వ నాశనానికి తార్కాణం. 66. నిశ్చయంగా అది మా చెడ్డ స్థావరం, అతి చెడ్డ స్థలం.' 67. వారు ఖర్చు పెడుతున్నప్పుడు దుబారా ఖర్చు చేయటంగానీ, పిసినారులుగా వ్యవహరించటం గానీ చేయరు. వారి ఖర్చు ఆ రెంటికీ మధ్య సమ తౌల్యంలో ఉంటుంది.

---

'నడక' పూర్తి వ్యక్తిత్వానికి ప్రతిబింబం లాంటిది. మనసులో దైవవిశ్వాసం, దైవభీతి ఉన్న వారిలో నిలువెల్లా వినయం, వినమ్రత ఉట్టిపడుతూ ఉంటుంది. దైవభీతి కలగగానే తాము గొప్పవారం అన్న భావన కాస్తా అణగారిపోతుంది. దాంతో వారి మాటల్లో, చేతల్లో, వారి ప్రవర్తనలో, వారి జీవనశైలిలో దైవదాస్యభావం తొణికిసలాడుతుంది.

దైవదాసుల వ్యవహారం ఇక్కడికే పరిమితమై ఉంటే వారితో ఎవరికీ ఎలాంటి గొడవ ఉండదు. కాని దైవానికి సంబంధించి వారికి కలిగిన వాస్తవ జ్ఞానం వారిని ఉన్నచోట ఉండనివ్వదు. తాము ఆస్వాదిస్తున్న సత్యామృతాన్ని ఇతరులకు కూడా పంచిపెట్టాలన్న ఆరాటం వారితో మొదలవుతుంది. ఇక అక్కడి నుండి ఇతరులతో సంఘర్షణ మొదలవుతుంది. వారి సత్య ప్రకటన అసత్యవాదులకు సహించరానిదవుతుంది. వారు సత్యప్రియులను వేధించటం మొదలెడతారు. అయినప్పటికీ వారు ప్రతిచర్యకు దిగరు. వారు వారి సన్మార్గం కోసం ప్రార్థిస్తూ దారినుండి వేరైపోతారు.

దేవుని వాస్తవిక జ్ఞానం వారిని పరధ్యానంలో పడి ఉండనివ్వదు. వారు ఎల్లప్పుడూ ధ్యాన ముద్రలో ఉంటారు. వారు పగటి వేళల్లో దైవాన్ని భయంతోనూ, ఆశతోనూ మొరపెట్టుకుంటూ ఉంటారు. రాత్రివేళల్లో సయితం ఏకాంతంలో తమ ప్రభువును స్మరిస్తూ ఉంటారు.

ఇలాగే దైవభావన వారిని కడు అప్రమత్తుల్ని చేస్తుంది. వారు బాధ్యతా యుతంగా సంపాదిస్తారు. బాధ్యతాయుతంగానే ఖర్చుచేస్తారు. దైవసన్నిధిలో జవాబు ఇచ్చుకోవలసి ఉందనే భావన ఆదాయ వ్యయాల విషయంలో వారిని జాగరూకుల్ని చేస్తుంది. అందుకే వారు మధ్యేమార్గం అవలంబిస్తారు. 'మనిషి తన ఆర్థిక వ్యవహారాలలో మధ్యేమార్గం అవలంబించటం కూడా వివేకం క్రిందికి వస్తుంద'ని హదీసులో అనబడింది.

68. వారు అల్లాహ్‌తో పాటు మరో దేవుణ్ణి మొరపెట్టుకోరు. అల్లాహ్ నిషేధించిన (పవిత్రం గావించిన) ఏ ప్రాణినీ వారు – ధర్మబద్ధంగా తప్ప – చంపరు. వారు అక్రమ సంబంధాలు పెట్టుకోరు. ఇలాంటి పనులకు పాల్పడినవాడు శిక్షార్హుడవుతాడు. 69. ప్రళయ దినాన అతని శిక్ష పెరుగుతూ పోతుంది. వాడక్కడ ఎల్లకాలం అవమానితుడై ఉంటాడు. 70. అయితే (ఈ పాపాల తర్వాత) ఎవడు విశ్వసించి, సదాచరణ చేస్తాడో –అలాంటి వారి చెడులను దేవుడు సత్కార్యాలుగా పరివర్తనం చేస్తాడు. దేవుడు క్షమాగుణం కలవాడు, కరుణాసాగరుడు. 71. ఇంకా – ఏ వ్యక్తి పశ్చాత్తాపపడి, సదాచరణ చేయటం మొదలెట్టాడో అతను వాస్తవానికి దేవుని వైపునకు మరలాడు.

وَالَّذِيْنَ لَا يَدْعُوْنَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ وَ
لَا يَقْتُلُوْنَ النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ اِلَّا
بِالْحَقِّ وَلَا يَزْنُوْنَ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ
يَلْقَ اَثَامًا ﴿۶۸﴾ يُّضٰعَفْ لَهُ الْعَذَابُ
يَوْمَ الْقِيٰمَةِ وَيَخْلُدْ فِيْهٖ مُهَانًا ﴿۶۹﴾ اِلَّا
مَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ عَمَلًا صَالِحًا
فَاُولٰٓئِكَ يُبَدِّلُ اللّٰهُ سَيِّاٰتِهِمْ حَسَنٰتٍ ؕ
وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ﴿۷۰﴾ وَمَنْ
تَابَ وَعَمِلَ صَالِحًا فَاِنَّهٗ يَتُوْبُ اِلَى
اللّٰهِ مَتَابًا ﴿۷۱﴾

---

ఈ సూక్తిలో మూడు పాపాలు ప్రస్తావించబడ్డాయి. 1) షిర్క్, 2) అన్యాయంగా ఎవరినయినా హత్య చేయటం, 3) వ్యభిచారం. ఈ మూడు పాపాలు (దైవం మరియు దాసుల విషయంలో) చాలా ఘోరమైనవి. అల్లాహ్‌పై దృఢ విశ్వాసం ఉందనటానికి చిహ్నం ఏమిటంటే ఇది ఉన్నవాడు ఈ మూడు పాపాలకు దూరంగా ఉంటాడు. ఈ పాపాలకు లోనై ఉన్నవారు పశ్చాత్తాపం ద్వారా దుష్పరిణామం నుండి తమను కాపాడుకోవచ్చు. ఎవరయితే పశ్చాత్తాపపడకుండానే చనిపోతారో వారు దైవసన్నిధిలో కఠిన శిక్షకు గురవుతారు.

మనిషి దైవభీతితో వ్యవహరించటమే దైవసన్నిధిలో అసలు సత్కార్యం. దైవభీతి బొత్తిగా లేకుండా మనిషి ఇష్టానుసారం వ్యవహరించటమే దుష్కార్యం. దుష్కార్యం విషయంలో మనిషి దైవానికి భయపడ్డాడంటే అతను సత్పరిణామానికి నోచుకున్నట్లే.

ఒక వ్యక్తి వల్ల ఒక తప్పు జరిగిపోయి, ఆ తర్వాత అతనికి దేవుడు జ్ఞాపకం వస్తే, దేవుడు తనను నిలదీస్తాడన్న భావనతో అతను వ్యాకులతకు లోనవుతే, పశ్చాత్తాపభావంతో అతను దేవుని వైపునకు మరలి వస్తే, దేవుడు తన కృపతో ఆ దుష్కార్యాన్ని సత్కార్యంగా మార్చివేస్తాడు. ఎందుకంటే ఆ పాపం అతనిని దేవుని వైపు మరలటానికి కారణంగా నిలిచింది.

وَالَّذِينَ لَا يَشْهَدُونَ الزُّورَ وَإِذَا
مَرُّوا بِاللَّغْوِ مَرُّوا كِرَامًا ۝ وَالَّذِينَ
إِذَا ذُكِّرُوا بِآيَاتِ رَبِّهِمْ لَمْ يَخِرُّوا
عَلَيْهَا صُمًّا وَعُمْيَانًا ۝ وَالَّذِينَ
يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا
وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا
لِلْمُتَّقِينَ إِمَامًا ۝

72. ఇంకా వారు (కరుణామయుని నిజమైన దాసులు) అసత్యానికి సాక్షులుగా ఉండరు. ఎప్పుడయినా, ఏదయినా పనికిమాలిన విషయం మీదుగా సాగిపోవలసివస్తే హుందాగా సాగిపోతారు. 73. వారికి వారి ప్రభువు ఆదేశాల (ఆయతుల) ఆధారంగా బోధపరచినపుడు, వారు వాటి పట్ల చెవిటివారుగా, గుడ్డివారుగా వ్యవహరించరు. 74. వారిలా ప్రార్థిస్తారు: 'మా ప్రభూ! మా ఆలుబిడ్డల ద్వారా మా కళ్లకు చలువను ప్రసాదించు. మమ్మ భక్తిపరుల నాయకునిగా చెయ్యి.'

---

ప్రస్తుత ప్రపంచంలో చెలామణీలో ఉన్న అపసవ్యమైన పనులన్నింటినీ షైతాన్ పైకి అందమైనవిగా కనిపించేలా చేశాడు. ప్రతి మిథ్యావాది తన సిద్ధాంతాన్ని చాలా ఆకర్షణీయమైన పదజాలంతో సమర్పిస్తాడు. ఈ బాహ్య అందాన్ని చూసే జనులు వాటివైపు ఆకర్షితులవుతుంటారు. వాటి ఈ బాహ్య ముసుగును గనక తొలగిస్తే ప్రతి వస్తువూ అసహ్యంగా కానవస్తుంది. అప్పుడెవరూ దాని దరికి కూడా వెళ్ళరు.

ఆ రకంగా చూసినప్పుడు మనిషిలోనై ఉన్న ప్రతి చెడుగూ ఒక రకమైన అసత్యమే. ప్రస్తుత ప్రపంచంలో మనిషి యొక్క అతి ముఖ్యమైన పరీక్ష అసత్యాన్ని పసిగట్టడమే. అతను పైపై రంగులను, పైపై ముసుగులను తొలగించి వస్తువులను వాటి అసలు రంగులో చూడాలి. వాటి నిజస్వరూపాన్ని వీక్షించాలి.

ఎవరికయినా ఒక హితోపదేశం చేసినప్పుడు, ఆ ఉపదేశం అతని వ్యక్తిత్వానికి వ్యతిరేకం అనిపించేసరికి అతను ఒక్కసారిగా తిరగబడతాడు. అలాంటి వ్యక్తి దేవుని దృష్టిలో గుడ్డివాడు, చెవిటివాడు. ఎందుకంటే అతను తన కళ్లను వాస్తవాన్ని వీక్షించేందుకు ఉపయోగించలేదు. అతను చెవులను సత్యాన్ని వినేందుకు ఉపయోగించుకోలేదు. సత్యాన్ని అతను స్వాగతించలేదు సరికదా, దాని ముందు గుడ్డివాడుగా, చెవిటివాడుగా వ్యవహరించాడు. కళ్ళున్నవాడు, వినగలిగేవాడు అపసవ్యమైన వాటి పట్ల విముఖత చూపుతాడు.సత్యోపదేశం అందితే మాత్రం వెంటనే దానిని స్వీకరిస్తాడు.

కుటుంబ యజమాని, ఆ కుటుంబానికి 'ఇమామ్' వంటివాడు. అతని కుటుంబీకులు గనక భక్తిపరులు, సాత్వికులు అయి ఉంటే అతను భక్తిపరుల ఇమామ్(నాయకుడు) అవుతాడు. ఒకవేళ అతని కుటుంబీకులు దైవాన్ని మరచినవారైతే, అతను కూడా మరుపుకు లోనైనవారి ఇమామ్‌గా పరిగణించబడతాడు.

أُولَٰئِكَ يُجْزَوْنَ الْغُرْفَةَ بِمَا صَبَرُوا وَ
يُلَقَّوْنَ فِيهَا تَحِيَّةً وَسَلَامًا ﴿٧٥﴾ خَالِدِينَ
فِيهَا ۚ حَسُنَتْ مُسْتَقَرًّا وَمُقَامًا ﴿٧٦﴾ قُلْ
مَا يَعْبَأُ بِكُمْ رَبِّي لَوْلَا دُعَاؤُكُمْ ۖ فَقَدْ
كَذَّبْتُمْ فَسَوْفَ يَكُونُ لِزَامًا ﴿٧٧﴾ ع

75. ఇలాంటివారికి (స్వర్గంలో) ఉత్కృష్ట మయిన నివాస స్థలాలు లభిస్తాయి. ఎందుకంటే వారు సహనం వహించారు. అక్కడ వారికి సలామ్,దుఆలతో స్వాగతం లభిస్తుంది. 76. వారందులో శాశ్వతంగా ఉంటారు. విడిదిచేసే ఆ స్థలం ఎంత చక్కనిది! నివాసముండే ఆ స్థలం ఎంత రమణీయమైనది!! 77. వారితో అను: 'మీరు గనక నా ప్రభువును ప్రార్థించకపోతే (పోనివ్వండి), ఆయన మిమ్మల్ని లక్ష్య పెట్టడు. ఎందుకంటే మీరెలాగూ సత్యాన్ని త్రోసిపుచ్చారు. కాబట్టి ఆయన శిక్ష శీఘ్రంగానే మిమ్మల్ని చుట్టుకుంటుంది.

---

ప్రపంచంలో సత్యం కోసం తమను తాము అణగార్చుకున్నవారు స్వర్గంలో ఎత్తయిన బాల్కనీలపై చోటు సంపాదిస్తారు. వారు ప్రపంచంలో అణకువతో మెలగినందున పరలోకంలో అల్లాహ్ వారికి ఉన్నతిని ప్రసాదిస్తాడు. ఈ విషయాన్నే హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) ఇలా చెప్పారు: "మానసికంగా పేదవారుగా ఉన్న వారికి శుభం. ఆకాశ సామ్రాజ్యంలో ప్రవేశించేది వారే."

ఒక వ్యక్తిని స్వర్గానికి చేర్చే సుగుణాలు అబ్బాలంటే ఆ వ్యక్తి అత్యుత్తమ రీతిలో ఓర్పు వహించాలి. స్వర్గం అత్యున్నతమైన ప్రదేశం. అక్కడ మనిషి కోరుకునే

ప్రతిదీ సంపూర్ణంగా నెరవేరుతుంది. అయితే ఆ స్వర్గం అందరికీ లభించదు. ఈ ప్రపంచంలో తన మనోవాంఛలపై పూర్తిగా నియంత్రణ విధించుకున్న సహనమూర్తికే స్వర్గం లభిస్తుంది. స్వర్గం సహనానికి మూల్యం. ప్రాపంచిక జీవితంలో సహనం కోరే మూల్యం చెల్లించటానికి సిద్ధపడని వాడు నరకానికి ఆహుతి అవుతాడు.

## 26. అష్ షుఅరా
### (కవులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. తా – సీన్ – మీమ్. 2. ఇవి సుస్పష్ట మయిన గ్రంథ వచనాలు. 3. (ప్రవక్తా!) వారు విశ్వసించటం లేదన్న బాధతో నీవు నీ ప్రాణాలకే ముప్పు కొనితెచ్చుకునేలా ఉన్నావు. 4. మేము గనక తలచుకుంటే ఆకాశం నుండి వారిపై సూచనను అవత రింపజేసి, దాని ముందు వారి మెడలు వంగిపోయేలా చేయగలం. 5. కరుణా మయుని వద్ద నుండి ఏ వినూత్న ఉప దేశం వచ్చినా, దానిపట్ల వారు విముఖత చూపకుండా ఉండటమనేది జరగలేదు. 6. దానిని వారు అసత్యమంటూ కొట్టి వేశారు. కాబట్టి వారు ఎగతాళి చేస్తూ ఉండిన దానిలోని వాస్తవమేమిటో వారికి అతి త్వరలోనే తెలిసిపోతుంది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

طٰسٓمّٓ ﴿۱﴾ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ﴿۲﴾ لَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ اَلَّا يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿۳﴾ اِنْ نَّشَاْ نُنَزِّلْ عَلَيْهِمْ مِّنَ السَّمَآءِ اٰيَةً فَظَلَّتْ اَعْنَاقُهُمْ لَهَا خٰضِعِيْنَ ﴿۴﴾ وَمَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنَ الرَّحْمٰنِ مُحْدَثٍ اِلَّا كَانُوْا عَنْهُ مُعْرِضِيْنَ ﴿۵﴾ فَقَدْ كَذَّبُوْا فَسَيَاْتِيْهِمْ اَنْۢبٰٓؤُا مَا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿۶﴾

---

సత్యసందేశం ఎప్పుడు ప్రస్ఫుటమైనా స్పష్టమయిన వాక్కు రూపంలో ప్రస్ఫుట మవుతుంది. ఏదయినా సందేశం దైవసందేశం అవటానికి గల చిహ్నాలలో ఒకటి దాని వాక్కు సుస్పష్టంగా ఉండటం. ఒక వ్యక్తి ఆ సందేశాన్ని నిరాకరించగలడేమో గానీ, అది నాకు అర్థం కాలేదని మాత్రం ఎవడూ అనలేడు.

“బహుశా నీవు నీ ప్రాణాలకే ముప్పు కొనితెచ్చుకుంటావేమో”. ఇది ఒక సందేశహరునిలో గల శ్రేయోభిలాషకు పరాకాష్ఠ! సత్యసందేశ ప్రదాత ఎల్లప్పుడూ ఆహూతుల బాగోగులను కోరుకునేవాడై ఉంటాడు. ఎదుటి వారి శ్రేయాన్ని

అభిలషించేవాడే సత్యసందేశాన్ని అందించగలడు. అన్నపానీయాలు ముట్టని బిడ్డకోసం ఒక తల్లి తల్లడిల్లిపోయినట్లే సత్యసందేశాన్ని అంగీకరించని ఆహూతుని కోసం సందేశహరుడు కృంగిపోతాడు. ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి ఖుర్ఆన్ సందేశ ప్రదాతలోని శ్రేయాభిలాష గుణాన్ని శ్లాఘిస్తున్నదే తప్ప తూలనాడటం లేదు.

సత్యసందేశం దైవసందేశమై ఉంటుంది. దేవుడు శక్తిశాలి. ఆయనకు ప్రతిగా తిరస్కారానికి, తిరుగుబాటుకు ఎవరికీ ఆస్కారమే లేదు. అయితే దేవుడు తన ప్రణాళిక ప్రకారం మనిషికి స్వేచ్ఛ వొసగాడు. మాయలకు, మోసాలకు ఆలవాలమైన ఈ ప్రపంచంలో సత్యాన్ని తెలుసుకుని, ఇష్టపూర్వకంగా దాని ముందు తలవంచే దాసులను దేవుడు స్వర్గలోకం కోసం ఎంపిక చేయనున్నాడు. మనిషిపై ఎలాంటి నిర్బంధం లేకుండా ఉన్నప్పుడే ఈ ఎంపికకు సార్ధకత చేకూరుతుంది.

أَوَلَمْ يَرَوْا إِلَى الْأَرْضِ كَمْ أَنبَتْنَا فِيهَا
مِن كُلِّ زَوْجٍ كَرِيمٍ ﴿٧﴾ إِنَّ فِي ذَٰلِكَ
لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُم
مُّؤْمِنِينَ ﴿٨﴾ وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ
الرَّحِيمُ ﴿٩﴾

7. ఏమిటి, వారు భూమిని చూడలేదా? మేమందులో ఏ విధంగా రకరకాల ఉత్కృష్టమయిన వస్తువులను సృష్టించి ఉన్నామో? 8. నిశ్చయంగా అందులో సూచన ఉంది. అయినాసరే వారిలో అనేకులు నమ్మరు. 9. నిశ్చయంగా నీ ప్రభువు – ఆయనే, తిరుగులేనివాడు, దయాకరుడు.

---

నేల లోపలి నుండి ఒక సజీవమయిన ఒంటె వెలికి రావటం ఎంతగా ఆశ్చర్యకరమో, నేల లోపలి నుండి మొక్కలు మొలకెత్తటం కూడా అంతే ఆశ్చర్యకరం. కాని జనులు ఒంటె సంఘటనకు అచ్చెరువొందుతారు. వాస్తవానికి ఈ భూమండలంపై అనునిత్యం అసాధారణమయిన సంఘటనలు సంభవిస్తూనే ఉంటాయి. కాని జనులు వాటి ద్వారా గుణపాఠం గ్రహించరు.

అల్లాహ్ మానవుని నుండి వాంఛించేదేమిటంటే, అతను సాధారణ వస్తువులలో దాగివున్న అసాధారణమైన కోణాలను వీక్షించాలి. అతను కారకాలకు లోబడి సంభవించే సంఘటనలో దేవుని ప్రత్యక్ష కార్యదక్షతను దర్శించాలి. ఈ ఉత్తమ దార్శనికతను నిరూపించుకున్న వారే దైవాన్ని నిజంగా విశ్వసించిన వారలు. దేవుని శాశ్వత కరుణానుగ్రహాలలో ప్రవేశించేది వీరే.

وَإِذْ نَادَىٰ رَبُّكَ مُوسَىٰ أَنِ ائْتِ
الْقَوْمَ الظَّالِمِينَ ﴿١٠﴾ قَوْمَ فِرْعَوْنَ

10. నీ ప్రభువు మూసాను పిలిచి, 'నీవు దుర్మార్గజనుల వద్దకు వెళ్ళు. 11. ఫిరౌన్ జనుల వద్దకు. ఏమిటి, వారు భయ

أَلَا يَتَّقُونَ ﴿١١﴾ قَالَ رَبِّ إِنِّيٓ أَخَافُ
أَن يُكَذِّبُونِ ﴿١٢﴾ وَيَضِيقُ صَدۡرِي وَ
لَا يَنطَلِقُ لِسَانِي فَأَرۡسِلۡ إِلَىٰ
هَٰرُونَ ﴿١٣﴾ وَلَهُمۡ عَلَيَّ ذَنۢبٞ فَأَخَافُ أَن
يَقۡتُلُونِ ﴿١٤﴾

పడరా?'అని చెప్పినప్పుడు, 12. మూసా
ఇలా అన్నాడు: 'నా ప్రభూ! వారు నన్ను
అసత్యవాదిగా ఖరారు చేస్తారేమోనని
నాకు భయంగా ఉంది. 13. నా
ఆంతర్యం కుంచించుకుపోతుంది. నా
నోరు సరిగ్గా పెగలదు. కనుక నీవు
హారూన్‌కు సందేశం పంపించు. 14.
వారి తరఫున నాపై ఒక నేరారోపణ
కూడా ఉంది. వారు నన్ను చంపేస్తారే
మోనని నేను భయపడుతున్నాను.'

---

దైవప్రవక్త హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్ చక్రవర్తికి ఏకేశ్వరోపాసనా సందేశం ఇవ్వవలసి ఉంది. అతను నాగరికతా సామ్రాజ్యానికి అధిపతి. మరోవైపు హజ్రత్ మూసా (అలైహిస్సలాం) బనీ ఇస్రాయీల్‌కు చెందిన సాధారణ వ్యక్తి. ఏలిన వారి దృష్టిలో ఆయన స్థాయి ఒక కార్మికుడు, ఒక బానిస వ్యక్తి లాంటిది. అదీగాక ఫిరౌన్ జాతికి చెందిన ఒక వ్యక్తి హజ్రత్ మూసా ద్వారా అసంకల్పికంగా వధించబడ్డాడు. దానికితోడు మూసా ధారాళంగా మాట్లాడగలిగేవారు కాదు. అయినప్పటికీ అల్లాహ్ హజ్రత్ మూసా(అలైహిస్సలాం)ను తన సందేశహరునిగా ఎన్నుకున్నాడు.

యదార్థమేమంటే దేవుడు బాహ్యం కన్నా ఆంతర్యాన్ని అధికంగా చూస్తాడు. ఒకవేళ ఎవరిలోనయినా అంతర్గత సామర్థ్యం మెండుగా ఉంటే, దాని ఆధారంగా అలాంటి వారిని తన ధర్మం కొరకు ఎంపిక చేసుకుంటాడు. మనిషి తనలో దాగివున్న దక్షత ఖుద్దుగా నిరూపించుకోవాలని ఉంటుంది. ఆ తరువాత బాహ్యాపరంగా కొంత వెలితి ఉన్నప్పటికీ దేవుని తరఫున అది పూరించబడుతుంది.

قَالَ كَلَّاۖ فَٱذۡهَبَا بِـَٔايَٰتِنَآۖ إِنَّا مَعَكُم
مُّسۡتَمِعُونَ ﴿١٥﴾ فَأۡتِيَا فِرۡعَوۡنَ فَقُولَآ إِنَّا
رَسُولُ رَبِّ ٱلۡعَٰلَمِينَ ﴿١٦﴾ أَنۡ أَرۡسِلۡ
مَعَنَا بَنِيٓ إِسۡرَٰٓءِيلَ ﴿١٧﴾ قَالَ أَلَمۡ
نُرَبِّكَ فِينَا وَلِيدٗا وَلَبِثۡتَ فِينَا مِنۡ

15. సెలవీయబడింది : 'అలా జరగ
నేరదు. కనుక మీరిరువురూ నా సూచన
లతో సహా వెళ్ళండి. మేము మీ వెంట
ఉండి, అంతా వింటూ ఉంటాము. 16.
కాబట్టి మీరుభయులూ ఫిరౌన్ వద్దకు
వెళ్ళి, 'మేము లోకేశ్వరుని తరఫున
పంపబడిన సందేశహరులము. 17.
కాబట్టి నీవు ఇస్రాయీల్ సంతతి వారిని

عُمُرِكَ سِنِيْنَ ﴿١٨﴾ وَفَعَلْتَ فَعْلَتَكَ الَّتِيْ فَعَلْتَ وَاَنْتَ مِنَ الْكٰفِرِيْنَ ﴿١٩﴾

మా వెంట పోనివ్వు' (అని చెప్పండి).
18. ఫిరౌన్ ఇలా అన్నాడు: 'ఏమిటి, బాల్యంలో మేము నిన్ను మా వద్దనే పెంచుకోలేదా? నీ వయసులోని అనేక సంవత్సరాలు నీవు మా దగ్గరే గడిపావు.
19. ఆ తర్వాత చేసిందేదో చేసి వెళ్ళావు. ఆ విధంగా నీవు మేలును మరచిన వారిలో ఒకడివయ్యావు.'

---

దేవుడు తన కార్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకున్న వ్యక్తి సర్వవిధాలా దేవుని రక్షణలో ఉంటాడు. దానికితోడు అతనికి ప్రత్యేకంగా కొన్ని సూచనలు ఇవ్వ బడతాయి. అతని వ్యవహారమంతా దైవ వ్యవహారమని ఆ సూచనలు చెప్పకనే చెబుతుంటాయి. కాని మానవుడు అన్యాయపరుడు. కళ్ళముందు కదలాడే నిజాలను కూడా అతను తొందరగా అంగీకరించడు.

ఇస్రాయీల్ సంతతి విషయంలో మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్ ముందు కోరిన కోర్కెల ఆంతర్యం ఏమిటి? దీనికి సంబంధించి ఖుర్ఆన్‌లో వివరాలు రాలేదు. తౌరాతు గ్రంథం ప్రకారం ఆ కోర్కెల ఆంతర్యం ఇది :

(మూసా ఫిరౌన్‌తో ఇలా అన్నాడు): మేము అరణ్యమునకు మూడు దినముల ప్రయాణమంత దూరము పోయి మా దేవుడైన యెహోవాకు బలిని సమర్పించెదము. సెలవిమ్మని అతనితో అనెను. (నిర్గమ కాండము - 3:18). తరువాత మోషే అహారోనులు వచ్చి, ఫరోను చూసి - ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా - అరణ్యములో నాకు ఉత్సవము చేయుటకు నా జనమును పోనిమ్మని ఆజ్ఞాపించు చున్నాడనిరి. (నిర్గమ కాండము-5:1). అప్పుడు ఫిరౌన్ మూసాను, హారూనును పిలిపించి, మీరు వెళ్ళి ఈ దేశములో మీ దేవునికి బలి అర్పించుడని వారితో చెప్పగా, మోషే- అట్లు చేయతగదు, మా దేవుడైన యెహోవాకు మేము అర్పించవలసిన బలి ఐగుప్తీయులకు హేయమైన బలిని వారి కన్నుల యెదుట అర్పించిన యెడల, వారు మమ్ము రాళ్లతో కొట్టి చంపుదురు గదా! మేము అరణ్యములోనికి మూడు మూడు దినముల ప్రయాణమంత దూరము పోయి మా దేవుడైన యెహోవా మాకు సెలవిచ్చినట్లు ఆయనకు బలి అర్పించెదమనెను. (నిర్గమకాండము- 8:25-27)

బైబిల్‌లోని ఈ స్టేట్‌మెంట్‌ని బట్టి పైకి అవగతమయ్యేదేమిటంటే, దైవప్రవక్త మూసా (అ)గారి ఈ ప్రయాణం ప్రస్థానం (హిజ్రత్) కాదు, ఇది శిక్షణ నిమిత్తం జరిగిన ప్రయాణమే. ఎందుకంటే ఆనాడు ఈజిప్టులో ఆవు పవిత్ర జంతువుగా

భావించబడేది. శతాబ్దాల తరబడి ఈజిప్షియన్ల సహవాసంలో ఉన్న ఇస్రాయీలీ యులు వారి ఆచారాలకు ప్రభావితులయ్యారు. అందుకే బనీ ఇస్రాయీల్‌ను కొన్నాళ్ళ పాటు ఈజిప్టు వాతావరణానికి దూరంగా ఉంచి, సహజ వాతావరణంలో వారికి శిక్షణ ఇవ్వాలని మూసా (అలైహి) కోరుకున్నారు.

قَالَ فَعَلْتُهَا إِذًا وَأَنَا مِنَ الضَّالِّينَ ﴿٢٠﴾
فَفَرَرْتُ مِنكُمْ لَمَّا خِفْتُكُمْ فَوَهَبَ لِي
رَبِّي حُكْمًا وَجَعَلَنِي مِنَ الْمُرْسَلِينَ ﴿٢١﴾
وَتِلْكَ نِعْمَةٌ تَمُنُّهَا عَلَيَّ أَنْ عَبَّدتَّ بَنِي
إِسْرَائِيلَ ﴿٢٢﴾

20. మూసా ఇలా సమాధానమిచ్చాడు: 'అప్పుడు నా వల్ల జరిగిన పొరపాటు అది. 21. తరువాత నేను మీకు భయపడి మీ నుండి పారిపోయాను. ఆ తరువాత నా ప్రభువు నాకు వివేకాన్ని (యుక్తిని) ప్రసాదించి, నన్ను తన సందేశహరునిగా చేసుకున్నాడు. 22. ఇక నీవు నాకు చేసిన ఉపకారం అంటావా, ఆ మాట కొస్తే నీవు ఇస్రాయీల్ సంతతి వారిని కట్టు బానిసలుగా చేసుకున్నావు.'

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్ చక్రవర్తిని ఏక దైవారాధన వైపు పిలిచారు. అతనికి చేత కర్ర, మెరిసే హస్తం మహిమలు చూపారు. అయితే ఫిరౌన్ మూసా ప్రాముఖ్యాన్ని నీరుగార్చే ఉద్దేశంతో ఆయనగారి గత జీవితంలోని రెండు సంఘటనలను గుర్తు చేశారు. వాటిలో ఒకటి: బాల్యంలో మూసా ఫిరౌన్ ఇంట పెంచబడటం. రెండు: ఒక ఖిబ్తీ ఆయన ద్వారా వధించబడటం.

సమాధానంగా మూసా ఇలా అన్నారు: నీ ఇంట్లో నా పోషణ జరగటానికి ప్రధాన కారణం నీ దౌర్జన్యమే. నీవు ఇస్రాయీలీయుల పిల్లల్ని హతమారుస్తూ ఉండటం వల్ల నా తల్లి నన్ను ఒక తట్టలో పెట్టి నదిలో వదలి పెట్టింది. ఆ తర్వాత నీవు స్వయంగా నన్ను నది నుండి బయటికి తీసి నీ ఇంట్లో ఉంచావు. ఇక ఖిబ్తీ హత్య అంటావా, నేను ఉద్దేశ్యపూర్వకంగా అతనిని చంపలేదు. నేను నా ఇస్రాయీలీ సోదరునికి మద్దతుగా ఖిబ్తీ దౌర్జన్యాన్ని ప్రతిఘటించాను. కాని యాదృచ్ఛికంగా ఆ వ్యక్తి చనిపోయాడు.

ఖిబ్తీ హత్యానంతరం మూసా ఈజిప్టును వదలి మద్‌యన్ ప్రాంతానికి వలసపోయారు. అక్కడ ఆయన అనేక సంవత్సరాలు గడిపారు. నగరంలోని కృత్రిమ వాతావరణం నుండి బయటకు వచ్చి పల్లెసీమలోని సహజ వాతావరణంలో కొన్నేండ్లు శిక్షణ పొందాలన్నదే దైవాభిమతం కాబోలు! అందుకే మద్‌యన్ నుండి ఆయన మళ్ళీ ఈజిప్టు తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో అల్లాహ్ ఆయనకు దైవదౌత్యం ప్రసాదించాడు.

23. 'ఇంతకీ రబ్బుల్ ఆలమీన్ అంటే ఏమిటి?' అని ప్రశ్నించాడు ఫిరౌన్. 24. మూసా సమాధానమిచ్చాడు : 'భూమ్యా కాశాల ప్రభువు. వాటి మధ్యనున్న సమస్తానికీ అధిపతి. మీరు నమ్మగల వారైతే (ఇదే సత్యం).' 25. ఫిరౌన్ తన చుట్టూ ఉన్న వారి నుద్దేశ్యించి, 'మీరు వింటున్నారా?' అన్నాడు. 26. 'ఆయన మీకూ ప్రభువే. మీ పూర్వీకులైన మీ తాతముత్తాతలకు కూడా ప్రభువే' అని మూసా చెప్పాడు. 27. 'మీ వద్దకు పంప బడిన మీ ఈ ప్రవక్త ఖచ్చితంగా పిచ్చి వాడే.' 28. మూసా అన్నాడు: 'మీరు గనక వివేచన గలవారయితే ప్రాక్పశ్చి మాలకు, వాటిమధ్య నున్న సమస్తానికీ ప్రభువు ఆయనే.' 29. ఫిరౌన్ అన్నాడు: 'చూడు! నువ్వు నన్ను కాదని వేరెవరి నయినా ఆరాధ్య దైవంగా చేసుకున్నా వంటే, నిన్ను చెరసాలలో పడవేస్తాను.' 30. మూసా చెప్పాడు: 'ఏమిటి, నేను ఏదన్నా స్పష్టమైన ప్రమాణాన్ని సమ ర్పించినప్పటికీనా?' 31. 'నువ్వు చెప్పేదే నిజమైతే అదేమిటో సమర్పించు' అన్నాడు ఫిరౌన్. 32. మూసా తన చేతి కర్రను పడవెయ్యగానే అదొక స్పష్ట మయిన సర్పంగా మారిపోయింది. 33. ఇంకా అతను తన చేతిని (చంక నుండి) లాగగానే అకస్మాత్తుగా వీక్షకులకు అది ప్రకాశిస్తున్నట్లు కనిపించింది. 34. అప్పుడు ఫిరౌన్ తన చుట్టుప్రక్కల ఉన్న

قَالَ فِرْعَوْنُ وَمَا رَبُّ الْعٰلَمِيْنَ ۝٢٣
قَالَ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا
بَيْنَهُمَا ۭ اِنْ كُنْتُمْ مُّوْقِنِيْنَ ۝٢٤ قَالَ
لِمَنْ حَوْلَهٗٓ اَلَا تَسْتَمِعُوْنَ ۝٢٥ قَالَ
رَبُّكُمْ وَرَبُّ اٰبَاۗىِٕكُمُ الْاَوَّلِيْنَ ۝٢٦
قَالَ اِنَّ رَسُوْلَكُمُ الَّذِيْٓ اُرْسِلَ
اِلَيْكُمْ لَمَجْنُوْنٌ ۝٢٧ قَالَ رَبُّ الْمَشْرِقِ
وَالْمَغْرِبِ وَمَا بَيْنَهُمَا ۭ اِنْ كُنْتُمْ
تَعْقِلُوْنَ ۝٢٨ قَالَ لَىِٕنِ اتَّخَذْتَ اِلٰهًا
غَيْرِيْ لَاَجْعَلَنَّكَ مِنَ
الْمَسْجُوْنِيْنَ ۝٢٩ قَالَ اَوَلَوْ جِئْتُكَ
بِشَيْءٍ مُّبِيْنٍ ۝٣٠ قَالَ فَاْتِ بِهٖٓ اِنْ كُنْتَ
مِنَ الصّٰدِقِيْنَ ۝٣١ فَاَلْقٰى عَصَاهُ فَاِذَا هِيَ
ثُعْبَانٌ مُّبِيْنٌ ۝٣٢ وَّنَزَعَ يَدَهٗ فَاِذَا هِيَ
بَيْضَاۗءُ لِلنّٰظِرِيْنَ ۝٣٣ قَالَ لِلْمَلَاِ حَوْلَهٗٓ ع
اِنَّ هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ۝٣٤ يُّرِيْدُ اَنْ
يُّخْرِجَكُمْ مِّنْ اَرْضِكُمْ بِسِحْرِهٖ ڰ فَمَاذَا
تَاْمُرُوْنَ ۝٣٥

ప్రముఖులనుద్దేశించి, 'ఖచ్చితంగా ఈ వ్యక్తి ఆరితేరిన మాంత్రికుడు.' 35. ఇతను తన మాంత్రిక బలంతో మిమ్మల్ని మీ రాజ్యం నుండి వెళ్ళగొట్టాలను కుంటున్నాడు. ఇప్పుడేం చేయ మంటారు?' అన్నాడు.

---

"ఇంతకీ రబ్బుల్ ఆలమీన్ (సకల లోకాల ప్రభువు) అంటే ఏమిటి?" అని ఫిరౌన్ ప్రశ్నించాడు. ఈ విధంగా ఫిరౌన్ అడగటంలోని ఉద్దేశం 'ప్రశ్నించటం' కాదు, ఇరకాటంలో పెట్టి, పరిహసించాలన్నదే అతని ఉద్దేశం. కాని మూసా (అలైహిస్సలాం)తడబాటుకు, ఉద్రేకానికి లోనవకుండా హేతుబద్ధంగా సమాధాన మిచ్చారు. అప్పుడు ఫిరౌన్ మళ్లీ వేళాకోళంగా తన ఆస్థాన ప్రముఖులను ఉద్దేశించి, "వింటున్నారా! ఇతనేమంటున్నాడో!? అన్నాడు. మూసా(అ) ఈసారి కూడా రెచ్చిపోకుండా సహేతుకంగానే తన సంభాషణను కొనసాగించారు. ఇక రెచ్చిపోవటం ఫిరౌన్ వంతయింది. అతను మూసాను పిచ్చివానిగా ఖరారు చేశాడు. కాని మూసా(అ) మాత్రం తొణకకుండా తన చర్చను ముందుకు సాగించారు. ఫిరౌన్ మరింతగా రెచ్చిపోయి మూసాను చెరసాల పాల్జేస్తానని బెదిరించాడు. మూసా(అ) ఆఖరి నిదర్శనంగా 'మహిమ'ను ప్రదర్శించారు. ఫిరౌన్‌కు నోరు పెగల్లేదు. కాని అతను అంత సులభంగా ఓటమిని అంగీకరించే రకం కాదు. అతను మూసా(అ) ప్రాబాల్యాన్ని తగ్గించటానికి మరో అస్త్రం సంధించాడు– ఇదేదో దైవికమయిన మహిమ కాదని, ఇది కేవలం మంత్రజాలమని నమ్మబలికాడు.

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) సందేశం ఆసాంతం శాంతియుతమైన సందేశం– రాజకీయాలతోగాని, ప్రభుత్వాధికారంతోగాని దానికెలాంటి సంబంధం లేదు. కాని ఫిరౌన్ దానికి రాజకీయ రంగు పులిమాడు. తమను తమ రాజ్యం నుండి వెళ్ళగొట్టడానికి మూసా వ్యూహం పన్నుతున్నాడని తన జాతి ప్రజలను రెచ్చగొట్టాడు. వాస్తవానికి మూసా ఏ అధికారాన్నీ కోరలేదు. పైగా ఆయన తన జాతివారైన బనీ ఇస్రాయీల్‌ను తీసుకుని ఈజిప్టు నుండి బయటికి వెళ్ళదలుస్తున్నానని చెప్పారు.

36. ఆస్థాన ప్రముఖులు ఇలా సూచిం చారు: 'ఇతనికీ, ఇతని సహోదరునికి కొంత వ్యవధి ఇవ్వండి. పట్టణాలన్నిం టికీ వార్తాహరులను పంపించండి. 37. వారు నిష్ణాతులైన మాంత్రికులను మీ

قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ وَابْعَثْ فِي
الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿٣٦﴾ يَاْتُوْكَ بِكُلِّ
سَحَّارٍ عَلِيْمٍ ﴿٣٧﴾ فَجُمِعَ السَّحَرَةُ

لِمِيقَاتِ يَوْمٍ مَّعْلُومٍ ۝٣٨ وَّقِيلَ
لِلنَّاسِ هَلْ أَنتُم مُّجْتَمِعُونَ ۝٣٩ لَعَلَّنَا
نَتَّبِعُ السَّحَرَةَ إِن كَانُوا هُمُ
الْغَالِبِينَ ۝٤٠ فَلَمَّا جَاءَ السَّحَرَةُ قَالُوا
لِفِرْعَوْنَ أَئِنَّ لَنَا لَأَجْرًا إِن كُنَّا نَحْنُ
الْغَالِبِينَ ۝٤١ قَالَ نَعَمْ وَإِنَّكُمْ إِذًا
لَّمِنَ الْمُقَرَّبِينَ ۝٤٢

వద్దకు తీసుకువస్తారు.' 38. అంతే. మాంత్రికులంతా ఒకానొక దినాన, ఓ నిర్ణీత సమయాన సమీకరించబడ్డారు. 39. జనసామాన్యాన్ని ఉద్దేశ్యించి, 'మీరంతా సమావేశమైనట్టేనా?' అని అనబడింది. 40. 'మాంత్రికులది పైచేయి అయినట్లయితే మనమంతా వాళ్ళనే అనుసరించవలసి ఉంటుంది' (అని కూడా ప్రకటించబడింది). 41. మాంత్రి కులంతా రాగానే ఫిరౌన్‌తో అన్నారు: 'మేము గెలిస్తే మాకేదన్నా పారితోషికం ఉంటుందా?' 42. 'అవును. అట్టి పరిస్థితిలో మీరు మా సన్నిహితుల్లో ఉంటారు' అని హామీ ఇచ్చాడు ఫిరౌన్.

---

మూసా వ్యవహారమంతా జాలవిద్య వ్యవహారం అనుకున్నారు ఫిరౌనీయులు. అందుకే జాలవిద్యతోనే ఆయన్ని ఎదుర్కోవాలని వ్యూహ రచన చేశారు. మూసా చేతికర్రను సర్పంగా మారిస్తే తమ మాంత్రికులు అంత పని చేయలేరా!? అనుకున్నారు. అంతకు మించి వారు ఊహించలేకపోయారు. వారు మూసా వ్యవహారాన్ని మానవ వ్యవహారంగా భావించారు. అందుకే మానవ మాంత్రికులచే దానికి విరుగుడు చేయదలిచారు. అది దైవిక వ్యవహారమని వారు పసిగట్టలేకపోయారు.

హజ్రత్ మూసాకి– మాంత్రికులకి మధ్య పోటీ ఈజిప్టు జాతీయ దినోత్సవం నాడు జరగాలని నిశ్చయించబడింది. దానికోసం చాలా పెద్ద మైదానం ఒకటి నిర్ధారించబడింది. భారీ జన సమూహాన్ని సమీకరించి మాంత్రికులను ప్రోత్సహించటమే దీని అసలు ఉద్దేశ్యం.

قَالَ لَهُم مُّوسَىٰ أَلْقُوا مَا أَنتُم
مُّلْقُونَ ۝٤٣ فَأَلْقَوْا حِبَالَهُمْ وَعِصِيَّهُمْ وَ
قَالُوا بِعِزَّةِ فِرْعَوْنَ إِنَّا لَنَحْنُ

43. 'మీరు పడవెయ్యదలచుకున్న వాటిని పడవేయండి' అన్నాడు మూసా ఆ మాంత్రికులతో. 44. వారు తమ త్రాళ్ళను, కర్రలను క్రిందపడవేసి, 'ఫిరౌన్ గౌరవ మర్యాదల సాక్షిగా! విజయం మనదే' అన్నారు. 45. తరువాత మూసా

తన చేతి కర్రను పడవేయగానే అది వారి బూటకపు విన్యాసాలన్నింటినీ మింగే సింది. 46. దాంతో ఆ మాంత్రికులంతా సాష్టాంగప్రణామం చేశారు. 47. ఇలా అన్నారు: 'సకల లోకాల ప్రభువును మేము విశ్వసిస్తున్నాము. 48. – మూసా హారూనుల ప్రభువును.'

الْغٰلِبُوْنَ ﴿٤٤﴾ فَاَلْقٰى مُوْسٰى عَصَاهُ فَاِذَا هِيَ
تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ﴿٤٥﴾ فَاُلْقِيَ السَّحَرَةُ
سٰجِدِيْنَ ﴿٤٦﴾ قَالُوْٓا اٰمَنَّا بِرَبِّ
الْعٰلَمِيْنَ ﴿٤٧﴾ رَبِّ مُوْسٰى وَهٰرُوْنَ ﴿٤٨﴾

---

మాంత్రికులు తమ త్రాళ్ళను, లాఠీలను నేలపై విసరగానే చూసేవారికి అవి ప్రాకుతున్న పాముల్లా కనిపించాయి. కాని అది నిజానికి సూక్ష్మమైన మార్పేమీకాదు. అది కేవలం కనికట్టే. దీనికి భిన్నంగా మూసా చేతికర్ర సర్పంగా మారటం దేవుని తరఫున ప్రసాదించబడిన మహిమ. అందుకే మూసా చేతికర్ర మైదానంలో సర్పంగా మారి మైదానంలో ప్రాకేసరికి మాంత్రికుల కనికట్టు విన్యాసం కాస్తా స్తంభించింది. మాంత్రికుల త్రాళ్ళు, కర్రలు యధాస్థితిలో కనిపించసాగాయి.

మాంత్రికులు మొదట్లో హజ్రత్ మూసా (అలైహిస్సలాం)ను తమ లాంటి ఒక మామూలు మాంత్రికుడే అనుకున్నారు. కాని అనుభవం వారి కళ్ళు తెరిపించింది. వారికి కనికట్టు విద్య గురించి బాగా తెలుసు. అందుకే వారికి అర్ధమైపోయింది– ఇది జాలవిద్య కాదని, ఇది దైవిక విద్య అని! అయితే సత్యాన్ని త్రోసిపుచ్చి, ఫిరౌన్ మాదిరిగా కుంటిసాకులు చెప్పే అవకాశం వారికి అప్పటికీ మిగిలి ఉంది. కాని మనసున్న మనిషి అలా చేయలేడు. సత్యం ముందుకు రాగానే బేషరతుగా దాని ముందు ఆత్మసమర్పణ చేసేసుకుంటాడు. మాంత్రికులు కూడా తమ అంతరాత్మ ప్రబోధానికి ప్రభావితులయ్యారు. అందుకే వారు వెంటనే మూసా (అలైహిస్సలాం) గారి సత్యాన్ని ఒప్పుకున్నారు.

49.ఫిరౌన్ అన్నాడు: 'ఏమిటి, నా ఆనతి పొందకముందే మీరతన్ని నమ్మేశారా? నిశ్చయంగా వాడే మీ అందరికీ మంత్ర తంత్రాలను నేర్పిన మీ గురువు. సరే. మీకిప్పుడే తెలిసివస్తుంది, నేను మీకు ఒక వైపు నుండి చేతుల్ని, మరో వైపు నుండి కాళ్ళనూ నరికిస్తాను. తరువాత మీ అందరినీ శిలువపైకి ఎక్కిస్తాను.'

قَالَ اٰمَنْتُمْ لَهٗ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّهٗ
لَكَبِيْرُكُمُ الَّذِيْ عَلَّمَكُمُ السِّحْرَ ۚ
فَلَسَوْفَ تَعْلَمُوْنَ ۚ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ
وَاَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ وَّلَاُصَلِّبَنَّكُمْ
اَجْمَعِيْنَ ﴿٤٩﴾ قَالُوْا لَا ضَيْرَ ۚ اِنَّآ اِلٰى

50. దానికి వారిలా అన్నారు : 'మరేమీ ఫరవాలేదు. మేము మా ప్రభువు వద్దకు చేరుకుంటాము. 51. మా ప్రభువు మా తప్పులను క్షమిస్తాడని ఆశిస్తున్నాము. ఎందుకంటే మేము విశ్వసించిన వారిలో తొలివారము.'

رَبِّنَا مُنقَلِبُونَ ﴿٥٠﴾ إِنَّا نَطْمَعُ أَن
يَغْفِرَ لَنَا رَبُّنَا خَطَايَانَا أَن كُنَّا أَوَّلَ
الْمُؤْمِنِينَ ﴿٥١﴾

---

మాంత్రికులు హజ్రత్ మూసా (అలైహిస్సలాం)ను విశ్వసించటం ఒక విధంగా ఫిరౌన్‌కు ఘోర పరాభవమే. అందుకే అతను ఆ అవమానం నుండి బయట పడటానికి దానిని ఒక కుట్రగా ఖరారు చేశాడు. మీరంతా మూసాతో లోపాయికారిగా కుమ్మక్కయ్యారని ఆరోపించాడు. మీరు ఉద్దేశ్యపూర్వకంగానే మూసా చేతిలో ఓడిపోయారని నిందించాడు. దీనిని తిరుగుబాటుగా ఖరారుచేసి కఠిన శిక్ష వినిపించాడు. అయినాసరే మాంత్రికులు ధైర్యం కోల్పోలేదు. అంతకు ముందు ఫిరౌన్ ఔన్నత్యంపై ఒట్టేసుకున్న మాంత్రికులే, ఫిరౌన్ నుండి పారితోషికాలు పొందాలని ఆశించినవారే ఇప్పుడు నిర్భయంగా, నువ్వేం చేసుకుంటావో చేసుకో. మేము మాత్రం మూసా ధర్మం నుండి వైదొలగేది లేదు అని సూటిగా సమాధానమిచ్చారు. మొక్కవోని ఈ సాహసానికి, వజ్ర సంకల్పానికి ప్రధాన కారణం విశ్వాసమే(ఈమాన్). మనిషి దేనినయినా త్యాగం చేయటానికి సిద్ధపడతాడంటే అలా చేస్తాడు. ఈమాన్‌కు ముందు మాంత్రికుల దృష్టిలో అతిపెద్ద వస్తువు ఫిరౌన్ మరియు అతను ఇచ్చే పారితోషికమే. కాని విశ్వసించిన మీదట (ఈమాన్ అనంతరం) వారి దృష్టిలో దైవం మరియు స్వర్గం అతి పెద్ద వస్తువులయ్యాయి. అందుకే విశ్వాసానికి ముందు వారు ఏ త్యాగానికయితే సుముఖంగా లేరో దానిని ఈమాన్ అనంతరం హృదయపూర్వకంగా త్యాగం చేయ టానికి సిద్ధపడ్డారు.

52. మేము మూసాకు వహీ (దివ్యవాణి) ద్వారా తెలియపరిచాము: 'నీవు రాత్రికి రాత్రే నా దాసులను తీసుకుని వెళ్ళిపో. నిశ్చయంగా మీరు వెంబడించబడతారు.' 53. ఫిరౌన్ పట్టణాలకు తన వార్తాహరులను పంపాడు. 54. 'వీళ్ళు చూస్తే కొద్ది మంది మాత్రమే. 55. అయినప్పటికీ వీళ్ళు మమ్మల్ని ఆగ్రహోదగ్రుల్ని చేశారు.

وَأَوْحَيْنَا إِلَىٰ مُوسَىٰ أَنْ أَسْرِ بِعِبَادِي
إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٥٢﴾ فَأَرْسَلَ فِرْعَوْنُ فِي
الْمَدَائِنِ حَاشِرِينَ ﴿٥٣﴾ إِنَّ هَٰؤُلَاءِ
لَشِرْذِمَةٌ قَلِيلُونَ ﴿٥٤﴾ وَإِنَّهُمْ لَنَا

لَغَآئِظُوْنَ ﴿٥٥﴾ وَ اِنَّا لَجَمِيْعٌ
حٰذِرُوْنَ ﴿٥٦﴾ فَاَخْرَجْنٰهُمْ مِّنْ جَنّٰتٍ وَّ
عُيُوْنٍ ﴿٥٧﴾ وَّ كُنُوْزٍ وَّ مَقَامٍ كَرِيْمٍ ﴿٥٨﴾
كَذٰلِكَ ؕ وَ اَوْرَثْنٰهَا بَنِيْۤ اِسْرَآءِيْلَ ﴿٥٩﴾

56. మా దళం పెద్దది. కడు అప్రమత్తంగా ఉండేది. 57. మేము వాళ్ళను తోటల నుండి, చెలమల నుండి వెళ్ళ గొట్టాము. 58. కోశాగారాల నుండి, ఉన్నత స్థానాల నుండి ఉద్వాసన పలికాము.' 59. ఇలా జరిగింది. మేము ఇస్రాయీల్ సంతతి వారిని వాటన్నింటికీ వారసులుగా చేశాము.

---

ఏండ్ల తరబడి సందేశ ప్రధానమైన కృషి చేసినప్పటికీ ఫిరౌన్ మూసాను విశ్వసించలేదు. ఎట్టకేలకు ఇస్రాయీల్ సంతతి వారిని తీసుకుని ఈజిప్టు నుండి వెళ్ళిపోమని అల్లాహ్ మూసాను ఆజ్ఞాపించాడు. ఇస్రాయీల్ సంతతి వారంతా సామూహికంగా ఈజిప్టును విడిచిపెట్టారని ఫిరౌన్‌కు తెలియగానే ఫిరౌన్ తన సైనికులతో, ప్రభుత్వాధికారులతో సహా వారిని వెంబడించాడు. పైకి ఈ సైనిక చర్య బనీ ఇస్రాయీల్‌కు వ్యతిరేకంగా జరిగిన చర్యగా కానవస్తుంది. కాని క్రియాత్మకంగా అది స్వయంగా ఫిరౌన్‌కే వ్యతిరేకంగా పరిణమించింది. ఆ విధంగా ఫిరౌన్, అతని అనుంగు అనుచరులు వైభవోపేతమైన తమ మేడలను, బస్తీలను వదలిపెట్టి ముంపుకు గురవవలసిన చోటికే చేరుకున్నారు.

దేవుడు ఒక వైపున ఫిర్ఔన్‌ను, అతని సహచరులను వారి అత్యాచారాల కారణంగా వారికి ఈజిప్టులో లభించివున్న తన వరాలకు దూరం చేశాడు. మరోవైపున ఇస్రాయీల్ సంతతికి చెందిన సజ్జనులను ఒక సుదీర్ఘకాలం తరువాత పాలస్తీనా ప్రాంతానికి చేర్చాడు. అక్కడ వారిపై వరాల వర్షాన్ని పుష్కలంగా కురిపించాడు.

فَاَتْبَعُوْهُمْ مُّشْرِقِيْنَ ﴿٦٠﴾ فَلَمَّا تَرَآءَ
الْجَمْعٰنِ قَالَ اَصْحٰبُ مُوْسٰۤى اِنَّا
لَمُدْرَكُوْنَ ﴿٦١﴾ قَالَ كَلَّا ۚ اِنَّ مَعِيَ رَبِّيْ
سَيَهْدِيْنِ ﴿٦٢﴾ فَاَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰۤى اَنِ
اضْرِبْ بِّعَصَاكَ الْبَحْرَ ؕ فَانْفَلَقَ فَكَانَ

60. వారు సూర్యోదయ సమయాన వారిని వెంబడించారు. 61. తరువాత ఆ రెండు సమూహాలు ఎదురెదురైనపుడు మూసా సహచరులు, 'ఇక మనం పట్టుబడినట్లే' అన్నారు. 62. మూసా ఇలా అన్నాడు: 'అసంభవం. నిశ్చయంగా నా ప్రభువు నాకు తోడుగా ఉన్నాడు. ఆయన నాకు మార్గదర్శనం చేస్తాడు.' 63. మరి మేము మూసాకు,

كُلُّ فِرْقٍ كَالطَّوْدِ الْعَظِيمِ ﴿٦٣﴾ وَأَزْلَفْنَا
ثَمَّ الْآخَرِينَ ﴿٦٤﴾ وَأَنجَيْنَا مُوسَىٰ
وَمَن مَّعَهُ أَجْمَعِينَ ﴿٦٥﴾ ثُمَّ أَغْرَقْنَا
الْآخَرِينَ ﴿٦٦﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا
كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿٦٧﴾ وَإِنَّ
رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿٦٨﴾

‘నీ చేతి కర్రతో సముద్రంలో కొట్టు’ అని వహీ పంపాము. దాంతో అది రెండుగా చీలిపోయింది. ప్రతి భాగం ఓ మహా పర్వతంలా అయిపోయింది. 64. మరి మేము రెండవ దళాన్ని కూడా సమీపానికి చేర్చాము. 65. మేము మూసాను, అతని వెంట ఉన్న వారందరినీ కాపాడాము. 66. మిగతా వాళ్ళను (ఫిరౌన్‌ను, అతని జనులను) ముంచి వేశాము. 67. నిశ్చయంగా ఇందులో సూచన ఉంది. కాని వారిలో చాలామంది నమ్మటం లేదు. 68. నిశ్చయంగా నీ ప్రభువు తిరుగులేని వాడు, దయాసాగరుడు.

---

ఫిరౌన్ ఇస్రాయీలీయులను వెంబడిస్తూ సముద్ర తీరానికి చేరుకున్నాడు. మూసా అనుయాయుల ముందు సముద్రం ఉంటే, వెనుక ఫిరౌనీయులున్నారు. ఆ సంక్లిష్ట స్థితిని చూసి ఇస్రాయీల్ సంతతి వారు కలవరం చెందారు. బైబిల్ కథనం ప్రకారం వారు మూసాను ఉద్దేశించి, “ఈజిప్టులో సమాధులు చాలవని భావించి నీవు మమ్మల్ని చావటానికి ఈ తీరానికి తీసుకువచ్చావా?”అన్నారు.

అయితే దైవసహాయం అందగలదని పూర్తి నమ్మకం మూసా (అ)కు ఉంది. అందుకే దైవాజ్ఞానుసారం ఆయన తన చేతికర్రను సముద్రంలోని నీటిపై కొట్టారు. సముద్ర జలం రెండుగా చీలిపోయి, రెండువైపులా ఎత్తయినగోడల మాదిరిగా నీరు నిలిచిపోయింది. ఆ విధంగా సముద్రంలో పొడిమార్గం ఏర్పడింది. ఇస్రాయీల్ సంతతివారు ఆ మార్గం గుండా సముద్రం దాటి అవతలి వైపు చేరుకున్నారు.

ఈ దృశ్యాన్ని చూసి ఫిరౌన్ తాను కూడా ఆ మార్గం గుండా సముద్రం దాటగలననుకున్నాడు. అది దారి కాదని, అది దైవాజ్ఞ అని ఆ తలబిరుసు తెలుసుకోలేకపోయాడు. అందుకే వాడు తన సైనికులతో సహా ఆ సముద్ర మార్గాన్ని అనుసరించాడు. వారంతా నడి సముద్రంలోకి చేరుకోగానే దైవాజ్ఞపై ఇరువైపులా గోడల్లా నిలిచి ఉన్న ఆ నీరు పరస్పరం కలిసిపోయింది. అంతే, ఫిరౌన్ తన సేనావాహినితో సహా సముద్రంలో మునిగిపోయాడు. ఒకే సంఘటన! ఒకే చిత్ర పటం! అది ఒక వర్గం పాలిట విమోచనగా పరిణమిస్తే మరో వర్గం పాలిట వినాశంగా పరిణమించింది.

وَاتْلُ عَلَيْهِمْ نَبَأَ إِبْرَاهِيمَ ﴿٦٩﴾ إِذْ قَالَ
لِأَبِيهِ وَقَوْمِهِ مَا تَعْبُدُونَ ﴿٧٠﴾ قَالُوا
نَعْبُدُ أَصْنَامًا فَنَظَلُّ لَهَا عَاكِفِينَ ﴿٧١﴾
قَالَ هَلْ يَسْمَعُونَكُمْ إِذْ تَدْعُونَ ﴿٧٢﴾
أَوْ يَنْفَعُونَكُمْ أَوْ يَضُرُّونَ ﴿٧٣﴾ قَالُوا بَلْ
وَجَدْنَا آبَاءَنَا كَذَٰلِكَ يَفْعَلُونَ ﴿٧٤﴾

69. వారికి ఇబ్రాహీమ్ సమాచారాన్ని కూడా వినిపించు. 70. అతను తన తండ్రిని, తన జాతి వారినుద్దేశించి, 'మీరు పూజించేది వేటిని?' అని అడిగినప్పుడు, 71. 'మేము విగ్రహాలను పూజిస్తున్నాము. మేము వాటి సేవలకే కట్టుబడి ఉన్నామ'ని వారు చెప్పారు. 72. ఇబ్రాహీమ్ ఇలా అడిగాడు: 'ఏమిటి, మీరు వాటిని పిలిచినప్పుడు అవి మీ పిలుపును ఆలకిస్తాయా? 73. పోనీ అవి మీకు లాభంగానీ, నష్టంగానీ కలిగిస్తాయా?' 74.వారిలా అన్నారు: 'అదేమోగాని, మేము మా తండ్రీ తాతలను ఈవిధంగా చేయటం చూశాము.'

---

ఒక వైపున ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) జాతివారు తమ తాత ముత్తాతలు చేసిన పనిని చూసి దానిని అనుసరించసాగారు. మరోవైపు ఇబ్రాహీమ్(అలైహిస్సలాం) దేవుడిచ్చిన బుద్ధీ జ్ఞానాలతో ఆలోచించారు. ఆయన తన పరిసరాలలోని ఆచార సంప్రదాయాలకు అతీతంగా సత్యాన్ని కనుగొనేందుకు కృషి చేశారు. మనిషిలోని ఈ సుగుణమే అతన్ని దేవుని వాస్తవ జ్ఞానం వరకు చేరుస్తుంది. ఈ సుగుణంలో పరిపక్వత సంపాదించిన శుభాత్మలను దేవుడు తన ధర్మం కొరకు ప్రత్యేకంగా ఎంపిక చేసుకుంటాడు. వారిని సందేశహరులుగా ఎన్నుకుంటాడు.

"మేము మా విగ్రహాల సేవలకే కట్టుబడి ఉంటాము" – ఈ వాక్యాన్ని బట్టి వారు ఇబ్రాహీమ్ ప్రశ్నలకు సహేతుకంగా సమాధానం ఇవ్వలేకపోయారు. అయినప్పటికీ వారు సత్యాన్ని అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. హేతుపరంగా వారు పరాజయం పొందినప్పటికీ దురభిమానం కారణంగా తమ పెద్దల ధర్మాన్ని అంటిపెట్టుకుని ఉండిపోయారు.

قَالَ أَفَرَأَيْتُمْ مَا كُنْتُمْ تَعْبُدُونَ ﴿٧٥﴾
أَنْتُمْ وَآبَاؤُكُمُ الْأَقْدَمُونَ ﴿٧٦﴾ فَإِنَّهُمْ

75. ఇబ్రాహీమ్ ఇలా అడిగాడు : 'మీరు పూజిస్తున్న వాటిని కనీసం చూశారా? 76. మీరయినా, మీ తాతముత్తాతలయినా? 77. ఒక్క సకల లోకాల

ప్రభువు తప్ప ఇవన్నీ నా శత్రువులే. 78.
ఆయనే నన్ను సృష్టించినవాడు, మరి
ఆయనే నాకు మార్గం చూపుతున్నాడు.
79. ఆయనే నాకు తినిపిస్తున్నాడు,
త్రాగిస్తున్నాడు. 80. నాకు జబ్బుచేసి
నపుడు ఆయనే నాకు ఆరోగ్యాన్ని ప్రసా
దిస్తున్నాడు. 81. ఆయనే నన్ను చంపు
తాడు, తిరిగి నన్ను బ్రతికిస్తాడు. 82.
ప్రతిఫలం లభించే దినాన ఆయన నా
తప్పులను క్షమిస్తాడని నేను ఆశిస్తు
న్నాను.

عَدُوٌّ لِّيْ إِلَّا رَبَّ الْعٰلَمِيْنَ ﴿٧٧﴾ الَّذِيْ
خَلَقَنِيْ فَهُوَ يَهْدِيْنِ ﴿٧٨﴾ وَالَّذِيْ هُوَ
يُطْعِمُنِيْ وَيَسْقِيْنِ ﴿٧٩﴾ وَإِذَا مَرِضْتُ
فَهُوَ يَشْفِيْنِ ﴿٨٠﴾ وَالَّذِيْ يُمِيْتُنِيْ ثُمَّ
يُحْيِيْنِ ﴿٨١﴾ وَالَّذِيْ أَطْمَعُ أَنْ يَّغْفِرَ لِيْ
خَطِيْٓئَتِيْ يَوْمَ الدِّيْنِ ﴿٨٢﴾

---

మానవుడు ఒక స్థిరమైన అస్తిత్వంగా ఈ లోకంలోకి వస్తాడు. అతనిలో మంచీ చెడులను పరికించే బుద్ధీ జ్ఞానాలున్నాయి. ఒక విషయాన్ని సూచనా ప్రాయంగా తెలిపితే చాలు, మనిషి దాని లోతుల్లోకి వెళ్ళిపోతాడు. ఇక్కడ మనిషికి అత్యున్నత స్థాయిలో జీవనోపాధిని సమకూర్చే వస్తువులున్నాయి. ఇక్కడ మనిషి వ్యాధిగ్రస్తుడైనప్పుడు తనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే చికిత్సా సాధనాలు న్నాయని మనిషి గ్రహిస్తాడు. తనకు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలున్నప్పటికీ తాను మృత్యువు ముందు కడు నిస్సహాయుడినన్న విషయాన్ని తెలుసుకుంటాడు.

ఈ సంఘటనలన్నీ ఒక్కడైన దైవంతోనే ముడిపడి ఉన్నాయి. మరలాంటప్పుడు ఆ ఒక్క దైవాన్ని వదలి ఇతరులను పూజించటం ఎలా సమ్మతం? అదీగాక ఈ వ్యవహారంలో మనిషి కడు గంభీరంగా ఉండాలి. చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఎందుకంటే ఇవన్నీ చేస్తున్న దేవుడు మనిషి నుండి ఒకానొక రోజు తప్పక లెక్క తీసుకుంటాడని ఈ సంఘటనలు సంకేత ప్రాయంగా తెలియజేస్తున్నాయి. మరణంతోనే ఆ ప్రక్రియ మొదలవుతుంది.

83. 'నా ప్రభూ! నాకు యుక్తిని ప్రసా
దించు. ఇంకా నన్ను సజ్జనులలో చేర్చు.
84. భావి తరాల వారిలో నన్ను సచ్చీలు
నిగా మిగిల్చి ఉంచు. 85. ఇంకా నన్ను
అనుగ్రహాలతో నిండిన స్వర్గవనానికి
వారసులయ్యేవారిలో చేర్చు. 86. ఇంకా

رَبِّ هَبْ لِيْ حُكْمًا وَّأَلْحِقْنِيْ
بِالصّٰلِحِيْنَ ﴿٨٣﴾ وَاجْعَلْ لِّيْ لِسَانَ
صِدْقٍ فِي الْاٰخِرِيْنَ ﴿٨٤﴾ وَاجْعَلْنِيْ مِنْ
وَّرَثَةِ جَنَّةِ النَّعِيْمِ ﴿٨٥﴾ وَاغْفِرْ لِأَبِيْ

اِنَّهٗ كَانَ مِنَ الضَّآلِّيْنَ ﴿٨٦﴾ وَلَا تُخْزِنِيْ
يَوْمَ يُبْعَثُوْنَ ﴿٨٧﴾ يَوْمَ لَا يَنْفَعُ مَالٌ وَّ
لَا بَنُوْنَ ﴿٨٨﴾ اِلَّا مَنْ اَتَى اللّٰهَ بِقَلْبٍ
سَلِيْمٍ ﴿٨٩﴾

నా తండ్రిని క్షమించు. నిశ్చయంగా అతను మార్గభ్రష్టులలో చేరాడు. 87. ప్రజలు తిరిగి లేపబడే రోజున నన్ను అవమానపరచకు. 88. ఆ రోజు సిరి సంపదలు గానీ, సంతానంగానీ దేనికీ పనికిరావు. 89.మంచి మనసుతో దైవ సన్నిధికి వచ్చినవాడు మాత్రమే (మోక్షం పొందుతాడు'.

---

ఈ సూక్తిలో ప్రస్తావించబడిన 'హుక్మ్' అంటే భావం సదవగాహన. అంటే వస్తువులను ఉన్నదున్నట్టుగా– యధారూపంలో చూడటం. దైవదౌత్యం తరువాత ఏ దాసునికయినా దైవం తరఫు నుండి లభించే వరాలలో ఇది అతి పెద్దది. అందుకే హదీసులో ఇలా అనబడింది: (من یرد اللہ بہ خیراً یفقھہ فی الدین) (అల్లాహ్ ఏ వ్యక్తికి మేలు చేయగోర్తాడో అతనికి ధర్మావగాహనను ప్రసాదిస్తాడు).

హజ్రత్ ఇబ్రాహీమ్(అలైహిస్సలాం) తన దుఆ సందర్భంగా పలికిన పలుకులన్నీ ఆమోదించబడ్డాయి, కాని తన తండ్రి(ఆజర్) మన్నింపుకొరకు చేసిన ప్రార్థన మాత్రం స్వీకృతి పొందలేదు. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే దుఆ (ప్రార్థన) అనేది పూర్తిగా దైవానికి–దాసునికి మధ్య ఉన్న వ్యవహారం. ఒక దుఆ మరొకరి మన్నింపుకు దోహదపడదు.

దైవసన్నిధిలో 'ఖల్బె సలీమ్'కు గల విలువ ఎనలేనిది. ఖల్బె సలీమ్ అంటే నిష్కల్మషమైన హృదయం, పవిత్రమైన మనసు అని అర్థం. అంటే షిర్క్, కాపట్యం, అసూయ, ఓర్వలేనితనం వంటి చెడుభావాలు లేని స్వచ్ఛమయిన మనసు. మరో విధంగా చెప్పాలంటే పుట్టినప్పుడు దేవుడు మనిషికి ఎటువంటి నిర్మలమైన హృదయాన్ని ఇచ్చాడో అటువంటి హృదయంతోనే దేవుని వద్దకు మరలి రావటం.

وَاُزْلِفَتِ الْجَنَّةُ لِلْمُتَّقِيْنَ ﴿٩٠﴾ وَبُرِّزَتِ
الْجَحِيْمُ لِلْغٰوِيْنَ ﴿٩١﴾ وَقِيْلَ لَهُمْ اَيْنَمَا
كُنْتُمْ تَعْبُدُوْنَ ﴿٩٢﴾ مِنْ دُوْنِ اللّٰهِ ؕ

90. స్వర్గం దైవభీతిపరుల సమీపానికి తీసుకురాబడుతుంది. 91. నరకం మార్గభ్రష్టుల కొరకు ప్రస్ఫుటం చేయ బడుతుంది. 92. వారితో ఇలా అనబడు తుంది: 'మీరు కొలిచే ఆ దైవాలు ఎక్కడ?

هَلْ يَنْصُرُونَكُمْ أَوْ يَنْتَصِرُونَ ﴿٩٣﴾
فَكُبْكِبُوا فِيهَا هُمْ وَالْغَاوُونَ ﴿٩٤﴾ وَجُنُودُ
إِبْلِيسَ أَجْمَعُونَ ﴿٩٥﴾ قَالُوا وَهُمْ فِيهَا
يَخْتَصِمُونَ ﴿٩٦﴾ تَاللَّهِ إِنْ كُنَّا لَفِي ضَلَالٍ
مُبِينٍ ﴿٩٧﴾ إِذْ نُسَوِّيكُمْ بِرَبِّ الْعَالَمِينَ ﴿٩٨﴾
وَمَا أَضَلَّنَا إِلَّا الْمُجْرِمُونَ ﴿٩٩﴾ فَمَا لَنَا مِنْ
شَافِعِينَ ﴿١٠٠﴾ وَلَا صَدِيقٍ حَمِيمٍ ﴿١٠١﴾ فَلَوْ أَنَّ
لَنَا كَرَّةً فَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ﴿١٠٢﴾ إِنَّ
فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ أَكْثَرُهُمْ
مُؤْمِنِينَ ﴿١٠٣﴾ وَإِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيزُ
الرَّحِيمُ ﴿١٠٤﴾

93. అల్లాహ్‌ను కాదని (మీరు పూజిం
చిన దైవాలు). ఏమి, అవి మీకేమయినా
సాయం చేస్తాయా? పోనీ కనీసం తమకు
తామైనా సాయం చేసుకోగలుగుతాయా?
94. తరువాత వారునూ, మార్గవిహీను
లునూ తల క్రిందులుగా చేసి అందులో
(నరకంలో) పడవేయబడతారు. 95.
ఇబ్లీసు సైనికులునూ, వారంతా కూడా.
96. వారందులో పరస్పరం పోట్లాడు
కుంటూ ఇలా చెప్పుకుంటారు: 97
దేవునితోడు! మేము స్పష్టమయిన అప
మార్గంలో పడి ఉండేవారము-98.
మిమ్మల్ని మేము సకల లోకాల ప్రభు
వుకు సమానంగా ఎంచినపుడు! 99.
ఇదిగో, మమ్మల్ని పెడదారి పట్టించింది
ఈ అపరాధులే. 100. మా కొరకు ఇక
సిఫారసు చేసేవాడు గానీ 101. మా ఆప్త
మిత్రుడు గానీ ఎవడూ లేడు. 102.
అయ్యో! మాకు మరోసారి తిరిగివెళ్ళే
అవకాశం దొరికితే ఎంత బాగుండేది!
మేము తప్పకుండా విశ్వసిస్తాము.' 103.
నిశ్చయంగా ఇందులో సూచన ఉంది.
కాని వారిలో చాలామంది విశ్వసించే
వారు కారు. 104. నిశ్చయంగా నీ
ప్రభువు మహా శక్తిశాలి, దయాశీలి.

---

స్వర్గం మరియు నరకం మనిషికి బహు దూరాన లేదు. మధ్యలో కేవలం ఒక అడ్డుతెర మాత్రమే ఉంది. ప్రళయం ఈ అడ్డు తెరను తొలగించినప్పుడు ప్రతి మనిషీ తాను తన స్వర్గం లేక తన నరకం ప్రక్కన నిలబడి ఉండటం కళ్లారా చూసుకుంటాడు. పరధ్యానంలో పడివున్న మనిషి దానిని సుదూరంగా ఉన్నట్టు భావించేవాడు. కాని అది సుదూరాన లేనేలేదు.

ఇక్కడ “అపరాధులు” అంటే భావం అబద్ధాల కోరులైన నాయకులు. వీళ్ళంతా తమ కాలపు సొసైటీలో పెత్తందార్లుగా చెలామణి అయ్యేవారు. సత్యాన్ని స్వీకరిస్తే తమ పెద్దరికం ఎక్కడ ప్రమాదంలో పడుతుందోనన్న అనుమానంతోనే వారు సత్యాన్ని స్వీకరించలేదు. వారి గర్వం వారిని సత్యమార్గంలోకి రాకుండా అడ్డు తగిలింది. తత్కారణంగా వారి అనుంగు అనుచరులు కూడా సత్యసందేశాన్ని ఖాతరు చేయలేదు.

“నాయకులను సకల లోకాల ప్రభువుకు సమానంగా ఎంచటం” అంటే లోకేశ్వరుడైన అల్లాహ్‌కు ఇచ్చే గౌరవ స్థాయిని లీడర్లకు ఇవ్వటం అన్నమాట! సుప్రసిద్ధ ఖుర్‌ఆన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ దీనికి తాత్పర్యంగా ఇలా అభిప్రాయపడ్డారు.

**اي نجعل امركم مطاعاً كما يطاع امر رب العالمين** (అంటే మేము రబ్బుల్ ఆలమీన్ ఆజ్ఞలను శిరసావహించినట్లుగానే మీ ఆజ్ఞలను శిరసావహించాము, మీకు విధేయత చూపాము). ప్రాపంచిక జీవితంలో తమ లీడర్ల మాటలను దైవాజ్ఞల మాదిరిగా గౌరవించినవారే పరలోకంలో తమ లీడర్లను ‘అపరాధులు’ అని నిందిస్తారు. కాని అలా తూలనాడినంత మాత్రాన వారికి ఒరిగేదేమీ ఉండదు. ఎందుకంటే సత్యప్రేమికులను, అపరాధులను పసిగట్టే స్థలం ప్రపంచమేగాని పరలోకం కాదు.

105. నూహ్ జాతి వారు కూడా ప్రవక్తలను అసత్యవాదులుగా చిత్రీకరించారు. 106. వారి సోదరుడైన నూహ్ వారితో ఇలా అన్నాడు: ‘మీరు భయపడరా? 107. నేను మీ యెడల నమ్మదగ్గ ప్రవక్తను. 108. కనుక మీరు దైవానికి భయపడండి. నా మాట వినండి. 109. దీనికిగాను మీ నుండి నేను ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత సకల లోకాల ప్రభువుది. 110. కాబట్టి మీరు దైవానికి భయపడండి.నాకు విధేయత చూపండి.’ 111. వారిలా అన్నారు : ‘ఏమిటి, నీ వెనుక ఉన్నవారంతా దళిత జనులే అయినప్పటికీ మేము నిన్ను విశ్వసించాల్సిందేనా?’ 112. దానికి

كَذَّبَتْ قَوْمُ نُوْحِ ۨالْمُرْسَلِيْنَ ۝ اِذْ
قَالَ لَهُمْ اَخُوْهُمْ نُوْحٌ اَلَا تَتَّقُوْنَ ۝
اِنِّيْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ۝ فَاتَّقُوا اللّٰهَ
وَاَطِيْعُوْنِ ۝ وَمَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ
اَجْرٍ ۚ اِنْ اَجْرِيَ اِلَّا عَلٰى رَبِّ
الْعٰلَمِيْنَ ۝ فَاتَّقُوا اللّٰهَ وَ
اَطِيْعُوْنِ ۝ قَالُوْٓا اَنُؤْمِنُ لَكَ وَ
اتَّبَعَكَ الْاَرْذَلُوْنَ ۝ قَالَ وَمَا

సమాధానంగా నూహ్ ఇలా చెప్పాడు: 'వారేం చేసేవారో నాకేం తెలుసు. 113. వారి లెక్కల బాధ్యత నా ప్రభువుపై ఉంది – మీరు గనక అర్థం చేసుకోగలిగితే. 114. నేను మటుకు విశ్వసించిన వారిని నా నుండి దూరం చేసుకోలేను. 115. నా వరకు నేను స్పష్టంగా సావధానపరచే వాడను మాత్రమే.'

عِلْمِي بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١١٢﴾ إِنْ
حِسَابُهُمْ إِلَّا عَلَىٰ رَبِّي لَوْ تَشْعُرُونَ ﴿١١٣﴾
وَمَا أَنَا بِطَارِدِ الْمُؤْمِنِينَ ﴿١١٤﴾ إِنْ
أَنَا إِلَّا نَذِيرٌ مُّبِينٌ ﴿١١٥﴾

---

నూహ్ (అలైహిస్సలాం) జాతివారు ఆయన్ని తిరస్కరించారు. వాస్తవానికి ఆయన సందేశం ప్రమాణబద్ధంగా ఉంది. దాంతోపాటు నిష్కళంకమైన ఆయన వ్యక్తిత్వం కూడా ఆయన సత్యతకు ధ్రువీకరణగా ఉంది. ఆయన సత్యసంధుడని, నిజాయితీపరుడని ఆయన జాతి ప్రజలు దృఢంగా నమ్మేవారు. ఆయన ఇచ్చే సందేశం వెనుక ఆయన స్వార్థ ప్రయోజనం ఏమీ లేదన్న సంగతి కూడా వారికి తెలుసు. హజ్రత్ నూహ్ సందేశాన్ని సత్యమని నమ్మటానికి ఈ ఆధారాలు చాలు. ఎందుకంటే సాటి ప్రాణుల యెడల శ్రేయోభిలాషిగా, గంభీర వదనుడుగా ఉన్న వ్యక్తి దేవుని విషయంలో బాధ్యతా రహితంగా మాట్లాడడు.

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) జాతివారు ఆయన సందేశాన్ని నిరాకరించారు. వాస్తవానికి వారి నిరాకరణ వెనుక బలమైన ఆధారాలేమీ లేవు, కుంటిసాకులు తప్ప! ఒకరి సందేశాన్ని తిరస్కరించటానికి అతని వెనుక ఉన్న వారంతా బడుగు జనులేనని సాకు చెప్పటం సరైనది కాదు. ఇది ఆత్మ వంచనతో కూడుకున్నది.

116. అప్పుడు వారిలా అన్నారు : 'ఓ నూహ్! నీవు నీ ఈ పనిని మానుకుంటే సరి. లేకుంటే నీపై రాళ్ల రువ్వటం ఖాయం.' 117. నూహ్ ఇలా నివేదించుకున్నాడు: 'నా ప్రభూ! నా జాతివారు నన్ను త్రోసిపుచ్చారు. 118. ఇక నీవు నాకూ – వారికీ మధ్య తీర్పు చెయ్యి. నాకూ, నా వెంట ఉన్న విశ్వాసులకూ విముక్తిని ప్రసాదించు.' 119. అప్పుడు మేము అతనినీ, నిండు నౌకలో ఉన్న

قَالُوا لَئِن لَّمْ تَنتَهِ يَا نُوحُ لَتَكُونَنَّ مِنَ
الْمَرْجُومِينَ ﴿١١٦﴾ قَالَ رَبِّ إِنَّ قَوْمِي
كَذَّبُونِ ﴿١١٧﴾ فَافْتَحْ بَيْنِي وَبَيْنَهُمْ فَتْحًا
وَنَجِّنِي وَمَن مَّعِيَ مِنَ الْمُؤْمِنِينَ ﴿١١٨﴾
فَأَنجَيْنَاهُ وَمَن مَّعَهُ فِي الْفُلْكِ

అతని సహచరులనూ రక్షించాము. 120. ఆ తరువాత మిగిలిన వారందరినీ మేము ముంచివేశాము. 121. నిశ్చయంగా ఇందులో గుణపాఠ సూచన ఉంది. కాని వారిలో అనేకులు నమ్మే వారు కారు. 122. నిశ్చయంగా నీ ప్రభువు–ఆయన మహాశక్తిశాలి, దయాశీలి.

الْمَشْحُوْنِ ﴿١١٩﴾ ثُمَّ اَغْرَقْنَا بَعْدُ
الْبٰقِيْنَ ﴿١٢٠﴾ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً ؕ وَمَا
كَانَ اَكْثَرُهُمْ مُّؤْمِنِيْنَ ﴿١٢١﴾ وَاِنَّ
رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ﴿١٢٢﴾ ع

---

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) శతాబ్దాల తరబడి తన జాతి వారిని సత్యం వైపు పిలుస్తూ ఉన్నారు. కాని వారు ఆయన ఉపదేశాన్ని ఖాతరు చేయలేదు. ఆఖరికి వారంతా కలిసి నూహ్‌పై రాళ్ళు రువ్వి చంపాలని తీర్మానించుకున్నారు. నూహ్ జాతి వారు ఈ విధంగా బరి తెగించినప్పుడు, ఇక వారిని తుదముట్టించటమే సమస్యకు పరిష్కారమని దేవుడు నిర్ణయించాడు. దేవుని ఈ నిర్ణయమే హజ్రత్ నూహ్ (అ) ప్రార్థన రూపంలో వ్యక్తమయింది.

దైవాజ్ఞానుసారం హజ్రత్ నూహ్ (అ) ఓ పెద్ద ఓడను నిర్మించుకున్నారు. అందులోకి నూహ్(అ)ను నమ్మినడుచుకునే సహచరులు, అన్ని రకాల జంతువులు ఒక్కో జత చొప్పున ఎక్కించుకోబడ్డారు. ఆ తరువాత దేవుడు తీవ్రమయిన పెనుతుఫాను పంపించాడు. నీరు భూమి నుండి పెల్లుబకటమే గాక, ఆకాశం నుండి కుండపోతగా కురిసింది. ఓడలో ఉన్నవారు మినహా మిగిలిన జీవరాశులన్నీ అంతమయ్యాయి. ఈ ప్రపంచంలో సత్యబలం ఉన్న వర్గమే విముక్తి నొందుతుంది, మిగిలినవన్నీ వినాశం పాలవుతాయన్న దానికి ఇదొక చారిత్రక దృష్టాంతం!

123. ఆద్ జాతి వారు కూడా దైవప్రవక్తలను అసత్యవాదులంటూ త్రోసిపుచ్చారు. 124. అప్పుడు వారి సోదరుడైన హూద్ వారితో ఇలా అన్నాడు : 'ఏమిటి, మీరు భయపడరా? 125. నేను మీ యెడల ఒక విశ్వసనీయుడనైన ప్రవక్తను. 126. కనుక మీరు దైవానికి భయపడండి. నా మాట వినండి. 127. దీనికి గాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడ

كَذَّبَتْ عَادُ ۨالْمُرْسَلِيْنَ ﴿١٢٣﴾ اِذْ قَالَ
لَهُمْ اَخُوْهُمْ هُوْدٌ اَلَا تَتَّقُوْنَ ﴿١٢٤﴾ اِنِّيْ
لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ﴿١٢٥﴾ فَاتَّقُوا اللّٰهَ
وَاَطِيْعُوْنِ ﴿١٢٦﴾ وَمَاۤ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ
اَجْرٍ ۚ اِنْ اَجْرِيَ اِلَّا عَلٰى رَبِّ

గటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత లోకేశ్వరునిది. 128. ఏమిటి, మీరు ప్రతి ఎత్తయిన స్థలంలో నిరర్థ కంగా ఒక స్మారకకట్టడం నిర్మిస్తున్నారా? 129.మీరు శాశ్వతంగా ఇక్కడే ఉండి పోయినట్లుగా పెద్ద పెద్ద భవంతులు నిర్మిస్తారా? 130. మీరు ఎవరిపై చెయ్యి వేసినా దౌర్జన్యపరుల మాదిరిగా చెయ్యి వేస్తారేమిటి? 131. ఇక నుంచయినా మీరు దేవునికి భయపడండి. నన్ను అనుసరించండి. 132. మీకు తెలిసిన మంచి వస్తువులన్నింటినీ మీకు వొసగి, మీకు సహాయపడిన వాని యెడల భయ భక్తులు కలిగి ఉండండి. 133. ఆయన మీకు తోడ్పడ్డాడు – పశువుల ద్వారా, పుత్ర సంతానం ద్వారా! 134. తోటల ద్వారా, చెలమల ద్వారా! 135. మీపైన విరుచుకుపడే ఒక మహా గడ్డుదినపు శిక్ష గురించి నేను భయపడుతున్నాను.’

الْعَالَمِينَ ﴿١٢٧﴾ أَتَبْنُونَ بِكُلِّ رِيعٍ آيَةً
تَعْبَثُونَ ﴿١٢٨﴾ وَتَتَّخِذُونَ مَصَانِعَ لَعَلَّكُمْ
تَخْلُدُونَ ﴿١٢٩﴾ وَإِذَا بَطَشْتُم بَطَشْتُمْ
جَبَّارِينَ ﴿١٣٠﴾ فَاتَّقُوا اللَّهَ
وَأَطِيعُونِ ﴿١٣١﴾ وَاتَّقُوا الَّذِي أَمَدَّكُم
بِمَا تَعْلَمُونَ ﴿١٣٢﴾ أَمَدَّكُم بِأَنْعَامٍ وَ
بَنِينَ ﴿١٣٣﴾ وَجَنَّاتٍ وَعُيُونٍ ﴿١٣٤﴾ إِنِّي
أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٣٥﴾

---

నూహ్ జాతి తదనంతరం లోకంలో ఉచ్ఛస్థితి లభించిన జాతి ఆద్ జాతి (ఆరాఫ్–69). ఈ జాతికి దేవుడు సంపూర్ణ ఆరోగ్య సంపదను, సుఖసౌఖ్యాలను, అధికారాన్ని ప్రసాదించాడు. ఈ వరాలకుగాను వారు గనక కృతజ్ఞతా పూర్వకంగా మెలగినట్లయితే, వారిలో వినయ వినమ్రతలు జనించేవి. కాని వారు ఆ వరాలపై గర్వాహంకారం ప్రదర్శించారు. జీవన ప్రమాణాలను పెంచటమే జీవన ధ్యేయంగా పెట్టుకుని కళ్లు చెదిరే నిర్మాణాలు చేపట్టారు. తమ వైభవానికి ఆ కట్టడాలే తార్కాణ మనుకున్నారు.

ఇలాంటి భావాలు గలవారు ఇతరుల గొప్పతనాన్ని సుతరామూ అంగీ కరించరు. పైగా ఇతరులపై మీసం మెలేస్తారు. వారిపై అకారణంగా కాలు దువ్వుతారు. వారిని నిర్దాక్షిణ్యంగా నలిపివేయాలనుకుంటారు. ప్రపంచంలో సంస్కరణను స్వాగతించరు. పరలోక చింతన వారిలో బొత్తిగా ఉండదు. పరలోకంలో దేవుని

పట్టు నుండి సురక్షితంగా ఉంటానని ఎవడయితే ధీమాగా ఉంటాడో అతని కబంధ హస్తాల నుండి ఇతరులు సురక్షితంగా ఉండలేదు.

నడమంత్రపు సిరి వచ్చి పడినవారి కళ్లు నెత్తికెక్కుతాయి. వారిలో మితిమీరిన ధీమా ఉంటుంది. ఈ ధీమాయే సత్యస్వీకారంలో వారికి అవరోధంగా నిలుస్తుంది. వారు శ్రేయోభిలాషి మాటల్ని లక్ష్యపెట్టరు. ఆ శ్రేయోభిలాషి నమ్మదగ్గ నేస్తమయినాసరే–ఆఖరికి అతను దైవసందేశహరుడైనాసరే అతన్ని లెక్కచేయరు. దైవాగ్రహం విరుచుకు పడి, దిమ్మ తిరిగేలా చేసినప్పుడే వారి పొగరు అణగుతుంది.

136. సమాధానంగా వారిలా అన్నారు: 'నీవు మాకు బోధపరచినా, బోధపరచక పోయినా ఒక్కటే. 137. ఇదంతా పూర్వీకుల పోకడ మాత్రమే. 138. మాపై శిక్ష రాదు గాక రాదు. 139. ఆ విధంగా వారతనిని అసత్యవాదిగా ముద్ర వేశారు. తరువాత మేము వారిని అంతమొందించాము. నిశ్చయంగా ఇందులో సూచన ఉంది. అయినా వారిలో అనేకులు నమ్మి నడుచుకునేవారు కారు. 140. నిశ్చయంగా నీ ప్రభువు – ఆయన బలాఢ్యుడు, దయగలవాడు.

قَالُوْا سَوَآءٌ عَلَيْنَآ اَوَعَظْتَ اَمْ لَمْ تَكُنْ
مِّنَ الْوٰعِظِيْنَ ۝١٣٦ اِنْ هٰذَآ اِلَّا خُلُقُ
الْاَوَّلِيْنَ ۝١٣٧ وَمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ۝١٣٨
فَكَذَّبُوْهُ فَاَهْلَكْنٰهُمْ اِنَّ فِيْ ذٰلِكَ
لَاٰيَةً وَمَا كَانَ اَكْثَرُهُمْ
مُّؤْمِنِيْنَ ۝١٣٩ وَاِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ
الرَّحِيْمُ ۝١٤٠

---

ఆద్ జాతిలోని తలపొగరు వారిని ప్రవక్త మాటల్ని అంగీకరించకుండా చేసింది. చివరకు వారు అతని సందేశాన్ని పరిహసించటం మొదలెట్టారు. వారు ప్రపంచంలో తమ సిరిసంపదల్ని చూసుకుని మురిసిపోయారు. తాము దైవానికి ప్రీతిపాత్రులం అవటంవల్లనే ఈ కలిమి ప్రాప్తించిందని భావించారు. ప్రపంచంలో మనిషికి ప్రాప్తించే కలిమి అతన్ని పరీక్షించటానికే గాని, అతని యోగ్యతకు దర్పణం కాదని వారు గ్రహించలేకపోయారు.

వారు సత్యం ముందు లొంగే రకం కాదని తేలిపోయాక దేవుడు పెనుగాలుల ద్వారా, భయంకర వర్షం ద్వారా వారిని తుదముట్టించాడు. ఆ గాలులు నిరంతరం వారం రోజుల వరకూ – అహోరాత్రులు– వీచాయి. తమ సాంస్కృతిక వైభవంతో సహా ఆద్ జాతి నేలమట్టం అయిపోయింది. ప్రస్తుతం అమ్మాన్– యమన్‌ల మధ్య విస్తరించి ఉన్న ఎడారి ప్రదేశమే ఆద్‌జాతి నివసించిన ప్రాంతం. ప్రాచీన కాలంలో

ఆ ప్రదేశం సస్యశ్యామలంగా, సిరులు పొంగే జీవ గడ్డగా అలరారేది. కాని ఇప్పుడక్కడ వారి అవశేషాలు కూడా మిగిలి లేవు.

141. సమూదు వారు కూడా ప్రవక్తలను అసత్యవాదులంటూ తిరస్కరించారు. 142. అప్పుడు వారి సోదరుడైన సాలెహ్ వారితో ఇలా అన్నాడు : 'మీరు (దైవానికి) భయపడరా!? 143. నేను మీ కొరకు ఒక నమ్మదగ్గ ప్రవక్తను. 144. కనుక మీరు దేవునికి భయపడండి. నేను చెప్పినట్లు మసలుకోండి. 145. ఈ కార్యానికిగాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత సర్వలోకాల ప్రభువుది. 146. ఏమిటి, మీకు ప్రాప్తమై ఉన్న ఈ వస్తువుల మధ్య నిశ్చింతగా మిమ్మల్ని వదలిపెట్టడం జరుగుతుందని అనుకుంటున్నారా? 147. ఈ తోటలలో, చెలమలలో!? 148. ఈ పంటచేలలో, రసభరితమయిన పండ్ల గెలలు ఉన్న ఖర్జూర చెట్ల మధ్య!? 149. మీరు పర్వతాలను తొలిచి, మిడిసిపడుతూ భవనాలు నిర్మిస్తున్నారు. 150. ఇకనయినా మీరు దేవునికి భయపడండి. నా మాట వినండి. 151. హద్దుమీరిపోయేవారి మాట వినకండి. 152. వారు భువిలో అరాచకం సృష్టిస్తున్నారు. దిద్దుబాటుకు ఎంతమాత్రం ప్రయత్నించటం లేదు.'

كَذَّبَتْ ثَمُودُ الْمُرْسَلِينَ ﴿١٤١﴾ إِذْ قَالَ
لَهُمْ أَخُوهُمْ صَالِحٌ أَلَا تَتَّقُونَ ﴿١٤٢﴾ إِنِّي
لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٤٣﴾ فَاتَّقُوا اللَّهَ
وَأَطِيعُونِ ﴿١٤٤﴾ وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ
أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ
الْعَالَمِينَ ﴿١٤٥﴾ أَتُتْرَكُونَ فِي مَا هَاهُنَا
آمِنِينَ ﴿١٤٦﴾ فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿١٤٧﴾ وَ
زُرُوعٍ وَنَخْلٍ طَلْعُهَا هَضِيمٌ ﴿١٤٨﴾
وَتَنْحِتُونَ مِنَ الْجِبَالِ بُيُوتًا
فَارِهِينَ ﴿١٤٩﴾ فَاتَّقُوا اللَّهَ
وَأَطِيعُونِ ﴿١٥٠﴾ وَلَا تُطِيعُوا أَمْرَ
الْمُسْرِفِينَ ﴿١٥١﴾ الَّذِينَ يُفْسِدُونَ فِي
الْأَرْضِ وَلَا يُصْلِحُونَ ﴿١٥٢﴾

---

ఆద్ జాతి తరువాత ప్రపంచంలో ఉత్థానానికి చేరిన జాతి సమూద్ జాతి (ఆరాఫ్–74). ఈ జాతి వారి బస్తీలు ఖైబర్‌కి–తబూక్‌కి మధ్య ప్రాంతంలో విస్తరించి ఉండేవి. ఈ ప్రాంతాన్ని అల్ హిజ్ర్‌గా కూడా వ్యవహరిస్తారు. సమూద్ జాతివారు

కూడా సిరిసంపదలతో తులతూగారు. ఆధిపత్యం సంపాదించారు. కాని ఈ జాతి వారు కూడా పదార్థ పూజారులుగా వ్యవహరించారు. పర్వతాలను తొలచి పెద్దపెద్ద కట్టడాలను నిర్మించే వాస్తుకళ బహుశా సమూద్ జాతితోనే మొదలయింది. ఆ వాస్తుకళ మరింత ప్రగతి సాధించి భారతదేశంలో అజంతా, ఎల్లోరా గుహల రూపంలో దర్శనమిస్తోంది.

ప్రపంచంలో సాధన సంపత్తులు లభించిన ప్రతి జాతి, ప్రతి వర్గం అది తన స్వంత తెలివితేటల ఫలితమని అనుకుంటుంది. కాబట్టి తాను దానిని ఎలా వినియోగించినా తన ఇష్టం అనుకుంటుంది. ఇది దాని అలసత్వానికి నిదర్శనం. యదార్థమేమంటే ప్రాపంచిక సిరిసంపదలు పరీక్ష గడువు ముగిసేవరకే. ఆ తరువాత అవి మనిషి నుండి లాక్కోబడతాయి. చివరకు అతని వద్ద ఏమీ మిగులదు.

'హద్దు మీరిపోయేవాడు' ఎవడు? కలిమి ప్రాప్తించినప్పుడు కృతజ్ఞతాంజలి ఘటించే బదులు గర్వాహంకారిగా ప్రవర్తించేవాడు! అలాంటివాడు అధికారం లభించగానే ఒదిగి ఉండేబదులు ఎగిరెగిరి పడతాడు! పదవి ఇస్తే సేవ చేసే బదులు, దానిని తన పలుకుబడి పెంచుకునేందుకు ఉపయోగిస్తాడు! దొరికిన అవకాశాలను దుర్వినియోగం చేసుకుంటే సమాజంలో విచ్ఛిన్నం ప్రబలుతుంది. సమూద్ జాతి నాయకులు ఈ రకమయిన అధికార దుర్వినియోగానికే పాల్పడ్డారు. యధారాజా తథా ప్రజా అన్నట్లు వారి అనుయాయులు వారి పాదచిహ్నాలలో నడుచుకోసాగారు. మరి నాయకులే మార్గం తప్పితే ప్రజల గతేం కాను? ఆ విషయాన్నే దైవప్రవక్త వారికి ఎత్తిచూపారు.

153. దానికి వారిలా అన్నారు: 'నీకెవరో చేతబడి చేసినట్టున్నారు. 154. నీవు కూడా మాలాంటి ఒక సాధారణ మనిషివే. ఒకవేళ నీవు చెప్పేదే నిజమైతే నీవు ఏదయినా సూచనను తీసుకురా.' 155. సాలెహ్ ఇలా అన్నాడు: 'ఇదిగో ఆడ ఒంటె! ఇది నీరు త్రాగే వంతు ఒకటి, ఒక నిర్ధారిత దినం వంతు మీది. 156. దురుద్దేశంతో దీని జోలికి పోకండి. అన్యధా ఒక మహా (గడ్డు) దినపు శిక్ష మిమ్మల్ని చుట్టుకుంటుంది.'

قَالُوْٓا اِنَّمَآ اَنْتَ مِنَ الْمُسَحَّرِيْنَ ۝
مَآ اَنْتَ اِلَّا بَشَرٌ مِّثْلُنَا ۚ فَاْتِ بِاٰيَةٍ
اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝ قَالَ هٰذِهٖ
نَاقَةٌ لَّهَا شِرْبٌ وَّ لَكُمْ شِرْبُ يَوْمٍ
مَّعْلُوْمٍ ۝ وَ لَا تَمَسُّوْهَا بِسُوْٓءٍ
فَيَاْخُذَكُمْ عَذَابُ يَوْمٍ عَظِيْمٍ ۝

فَعَقَرُوْهَا فَاَصْبَحُوْا نٰدِمِيْنَ ﴿١٥٧﴾
فَاَخَذَهُمُ الْعَذَابُ ؕ اِنَّ فِيْ ذٰلِكَ
لَاٰيَةً ؕ وَ مَا كَانَ اَكْثَرُهُمْ
مُّؤْمِنِيْنَ ﴿١٥٨﴾ وَ اِنَّ رَبَّكَ لَهُوَ الْعَزِيْزُ
الرَّحِيْمُ ﴿١٥٩﴾

157. అంత చెప్పినా వారు ఆ ఒంటెను చంపేశారు. తరువాత బాధపడ్డారు.
158. అందువల్ల శిక్ష వారిని కబళించింది. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉంది. అయితే వారిలో అధికులు అంగీకరించేవారు కారు.
159. నిశ్చయంగా నీ ప్రభువు – ఆయన మహాశక్తిశాలి, దయాశీలి.

---

ప్రవక్త ఏ జాతిలో ప్రభవించినా అది మత రాహిత్య జాతి అయి ఉండదు. అది అన్ని విధాలా మత భావన గల జాతి అయి ఉంటుంది. అయితే ఆ మతం వారి పెద్దల, పూర్వీకుల మత ధర్మం అయి ఉంటుంది. ప్రవక్త మాత్రం దైవధర్మాన్ని సమర్పిస్తాడు. తమ తాతముత్తాతల విధానాన్ని పవిత్రంగా పరిగణించేవారు ఎట్టి పరిస్థితిలోనూ మరో విధానానికి ప్రాముఖ్యం ఇవ్వరు– చివరకు ప్రవక్తనోట దాని ప్రాముఖ్యం గురించి విన్నా సరే! వారు తాతముత్తాతల మతం పట్ల విముఖత చూపటాన్ని అపచారంగా తలపోస్తారు. ఈ విషయంలో వారు ఎంత సెన్సెటివ్‌గా ఉంటారంటే, ఏకంగా దైవప్రవక్తనే వారు పిచ్చివానిగా జమకడతారు. దైవప్రవక్త సాలెహ్ (అలైహిస్సలాం) విషయంలో జరిగింది కూడా అదే. ఈ సంఘర్షణ సుదీర్ఘకాలం వరకూ సాగింది. ఆఖరికి వారు, ఏదన్నా సూచనను చూపమని సాలెహ్‌ను కోరారు. దైవాజ్ఞతో ఒక సూచన ప్రస్ఫుటమయ్యింది. అది ఏకకాలంలో దైవసూచనతోపాటు, సమూద్ జాతి పాలిట దైవ న్యాయస్థానంగా కూడా ఉండింది. అదొక ఆడ ఒంటె. అసాధారణమయిన రీతిలో అది ఒక రాయి నుండి వెలికి వచ్చింది. చూడండి! ఇది దేవుని తరఫున ఉనికిలోకి వచ్చిన ఆడ ఒంటె. ఇది మీ పంట పొలాలలో, తోటలలో స్వేచ్ఛగా తిరుగుతుంది. నీరు త్రాగేందుకు రేవు ఒక రోజు కేవలం దానికే కేటాయింం చాలి అని వారికి చెప్పబడింది.

సమూద్ జాతి వారు కొన్నాళ్ళ వరకూ ఆ ఒంటెను భరించారు. ఆ తరువాత పొగరుబోతు అయిన ఒక వ్యక్తి ఆ ఒంటెను కిరాతకంగా చంపేశాడు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత సమూద్ జాతి తీవ్రమయిన భూకంపం ద్వారా తుదముట్టించబడింది.

ఒంటెను చంపింది ఒక్కగానొక్క వ్యక్తే. కాని ఆ జాతి వారంతటిపై ఆ నేరం మోపబడింది. ఎందుకంటే ఆ వ్యక్తి ఆ కిరాతకానికి ఒడిగట్టకుండా ఆ జాతివారు అడ్డుకోలేదు. పోనీ, ఆ తరువాతయినా ఆ వ్యక్తిని నేరస్తునిగా ఖరారు చేశారా అంటే

అదీలేదు. పైగా వారంతా ఆ దుర్మార్గుడి చర్యను సమర్థించారు. దైవప్రవక్త హజ్రత్ సాలెహ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. ఒంటెను చంపిన దుర్మార్గుడు తన స్వహస్తాలతో ఆ నేరానికి పాల్పడితే, మిగిలిన వారంతా హృదయపూర్వకంగా ఆ చర్యకు మద్దతు పలికారు. ఆ విధంగా వారంతా ఆ నేరంలో భాగస్థులయ్యారు. అందువల్ల దేవుని దృష్టిలో వారంతా అపరాధులుగా పరిగణించబడ్డారు.

160. లూత్ జాతివారు కూడా ప్రవక్తలను అసత్యవాదులుగా చిత్రీకరించి, త్రోసిపుచ్చారు. 161. అప్పుడు వారి సహోదరుడు లూత్ వారితో ఇలా అన్నాడు: 'మీరు భయపడరా? 162. నేను మీ యెడల నమ్మకస్తుణ్ణి అయిన ప్రవక్తను. 163. కనుక మీరు దైవానికి భయపడండి. నాకు విధేయత చూపండి. 164. ఈ కార్యభారానికి గాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అపేక్షించటం లేదు. నాకు ప్రతిఫలం వొసగే బాధ్యత సకల లోకాల ప్రభువుది. 165. మీరు ప్రపంచవాసులలోని పురుషుల వద్దకు పోతారేమిటి? 166. మీ ప్రభువు మీ కోసం పుట్టించిన భార్యలను విడిచిపెడతారేమిటి? అసలు మీరు బరితెగించిన జనంలా ఉన్నారు.'

كَذَّبَتْ قَوْمُ لُوطٍ الْمُرْسَلِينَ ﴿١٦٠﴾ إِذْ
قَالَ لَهُمْ أَخُوهُمْ لُوطٌ أَلَا تَتَّقُونَ ﴿١٦١﴾
إِنِّي لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٦٢﴾ فَاتَّقُوا اللَّهَ
وَأَطِيعُونِ ﴿١٦٣﴾ وَمَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ
أَجْرٍ إِنْ أَجْرِيَ إِلَّا عَلَىٰ رَبِّ
الْعَالَمِينَ ﴿١٦٤﴾ أَتَأْتُونَ الذُّكْرَانَ مِنَ
الْعَالَمِينَ ﴿١٦٥﴾ وَتَذَرُونَ مَا خَلَقَ لَكُمْ
رَبُّكُمْ مِنْ أَزْوَاجِكُمْ بَلْ أَنْتُمْ قَوْمٌ
عَادُونَ ﴿١٦٦﴾

---

హజ్రత్ లూత్ జాతికి చెందినవారు కామవాంఛలో హద్దుమీరిపోయారు. వారికి వారి భార్యలు చాలవన్నట్లు నవ యువకులతో స్వలింగ సంపర్కానికి పాల్పడేవారు. దైవప్రవక్త లూత్ (అలైహిస్సలాం) వారిలో దైవభక్తినీ, దైవభీతిని రగుల్గొల్పుతూ బోధపరిచారు. ప్రపంచంలో ఎక్కడాలేని ఈ అసహజ చేష్టను మానుకోమని నచ్చజెప్పారు.

హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) వారి మధ్య ఒక సత్యప్రవక్తగా, నిష్కళంకమైన వ్యక్తిగా ప్రభవించారు. ఆయన ఎంతో యుక్తితో వారికి దైవోపదేశం చేశారు. వారిలో ప్రబలి ఉన్న నీతిబాహ్యతను దూరం చేయటానికి ఎంతో చాకచక్యంగా

వ్యవహరించారు. అయినప్పటికీ లూత్ జాతి జనులు ఆయన ప్రబోధనను పెడచెవిన పెట్టారు. ఎందుకంటే ఆయన చెప్పే నీతులు వారి వైఖరికి వ్యతిరేకం అనిపించాయి. ఏ కాస్త దైవభీతి ఉన్నా వారు ఆయన మాటల్లోని ఔచిత్యాన్ని గురించి ఆలోచించే వారేమో! కాని వారు సిగ్గుమాలిన చేష్టలో బాగా ముదిరిపోయారు.

167. వారన్నారు : 'ఓ లూత్! నీవు గనక మానుకోకపోతే తప్పకుండా ఇక్కణ్ణుంచి వెళ్ళగొట్టబడతావు.' 168. లూత్ ఇలా అన్నాడు. 'నేను మీ చేష్టను ఏవగించు కుంటున్నాను. 169. నా ప్రభూ! నీవు నాకూ, నా పరివార సభ్యులకూ ఈ పాడుపని నుండి విముక్తిని ప్రసాదించు.' 170. అందుకే మేము అతనిని, అతని పరివారం జనులందరినీ కాపాడాము. 171. కాని ఒక్క ముసలావిడ మాత్రం ఉండవలసిన వాళ్ళలోనే ఉండి పోయింది. 172. తరువాత మేము అక్క డున్న వారందరినీ అంతమొందించాము. 173. ఆ తరువాత మేము వారిపై ఒక వాన కురిపించాము. ముందుగా హెచ్చరిక చేయబడిన వారిపై కురిపించబడిన ఆ వాన మహా చెడ్డది. 174. నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉంది. కాని వారిలో అనేకులు ఓ పట్టాన నమ్మే రకం కాదు. 175. నిశ్చయంగా నీ ప్రభువు – తిరుగులేని వాడు, జాలి స్వభావుడూను.

قَالُوا لَئِن لَّمْ تَنتَهِ يَا لُوطُ لَتَكُونَنَّ مِنَ
الْمُخْرَجِينَ ﴿١٦٧﴾ قَالَ إِنِّي لِعَمَلِكُم مِّنَ
الْقَالِينَ ﴿١٦٨﴾ رَبِّ نَجِّنِي وَأَهْلِي مِمَّا
يَعْمَلُونَ ﴿١٦٩﴾ فَنَجَّيْنَاهُ وَأَهْلَهُ
أَجْمَعِينَ ﴿١٧٠﴾ إِلَّا عَجُوزًا فِي
الْغَابِرِينَ ﴿١٧١﴾ ثُمَّ دَمَّرْنَا الْآخَرِينَ ﴿١٧٢﴾
وَأَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا ۖ فَسَاءَ مَطَرُ
الْمُنذَرِينَ ﴿١٧٣﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَ
مَا كَانَ أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٧٤﴾ وَإِنَّ
رَبَّكَ لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٧٥﴾

---

మృత సముద్రానికి (Dead Sea) దక్షిణాన ఉన్న ప్రాంతం, తూర్పు ప్రాంతం నేడు నిర్మానుష్యంగా కనిపిస్తుంది. అయితే క్రీ.పూ. 2300–1900మధ్య కాలంలో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండేది. లూత్ జాతివారు ఆ ప్రాంతంలోనే నివసించే వారు. హజ్రత్ లూత్ నిరంతరం బోధపరచినప్పటికీ వారు తమ దిద్దుబాటుకు

అంగీకరించకుండా వినాశానికి సిద్ధమయ్యారు. అందుకే వారు తీవ్రమయిన భూకంపం, రాళ్ల వాన ద్వారా అంతమొందించబడ్డారు. సర్వనాశనమయిన ఆ ప్రదేశంలోని ఒకభాగం మృతసముద్రం క్రింద సమాధి అయి ఉంది. మరో భాగం శిథిలావస్థలో ఉంది. నేటికి నాలుగువేల ఏండ్ల క్రితం జరిగిన సంఘటన ఇది.

దైవప్రవక్త లూత్ భార్య సయితం తన జాతి ప్రజల ఆచార దురాచారాల నుండి విముక్తం కాలేకపోయింది. ఆవిడ ప్రవక్త సతీమణి అయి ఉండి కూడా తన జాతీయ విధానానికి వత్తాసు పలికింది. పరిణామం విదితమే. దైవశిక్ష అవతరించినప్పుడు ఆమె సయితం ఇతర అవిశ్వాసులతో సహా తుదముట్టించబడింది.

176. అయ్‌క వారు (వనవాసులు) కూడా తమ ప్రవక్తలను అసత్యవాదులంటూ త్రోసిపుచ్చారు. 177. అప్పుడు షుఐబ్ వారితో ఇలా అన్నాడు : 'మీరు భయపడరేమిటి? 178. నేను మీ యెడల విశ్వసనీయుడనైన ప్రవక్తను. 179. కనుక మీరు దైవానికి భయపడండి. నేను చెప్పినట్లు మసలుకోండి. 180. ఇందుకుగాను నేను మీనుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగను. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత సర్వలోక ప్రభువుది. 181. మీరు కొలచి ఇస్తున్నప్పుడు పూర్తిగా కొలిచి ఇవ్వండి, నష్టం కలిగించకండి (తగ్గించి ఇవ్వకండి). 182. సరైన త్రాసుతో తూయండి. 183. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భువిలో కల్లోలాన్ని రేకెత్తించకండి. 184. మిమ్మల్నీ, మీ పూర్వీకుల్ని సృష్టించిన వానికి భయపడండి.'

كَذَّبَ اَصْحٰبُ لْئَيْكَةِ الْمُرْسَلِيْنَ ۝
اِذْ قَالَ لَهُمْ شُعَيْبٌ اَلَا تَتَّقُوْنَ ۝
اِنِّیْ لَكُمْ رَسُوْلٌ اَمِيْنٌ ۝ فَاتَّقُوا اللّٰهَ
وَاَطِيْعُوْنِ ۝ وَمَاۤ اَسْـَٔلُكُمْ عَلَيْهِ مِنْ
اَجْرٍ ۚ اِنْ اَجْرِيَ اِلَّا عَلٰى رَبِّ
الْعٰلَمِيْنَ ۝ اَوْفُوا الْكَيْلَ وَلَا تَكُوْنُوْا
مِنَ الْمُخْسِرِيْنَ ۝ وَزِنُوْا بِالْقِسْطَاسِ
الْمُسْتَقِيْمِ ۝ وَلَا تَبْخَسُوا النَّاسَ
اَشْيَآءَهُمْ وَلَا تَعْثَوْا فِى الْاَرْضِ
مُفْسِدِيْنَ ۝ وَاتَّقُوا الَّذِىْ خَلَقَكُمْ
وَالْجِبِلَّةَ الْاَوَّلِيْنَ ۝

---

'అయ్‌క' అంటే అడవి అని అసలు అర్థం. ఇది నేటి తబూక్‌కు పురాతన నామం. షుఐబ్ జాతివారు హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) సంతతికి చెందినవారే. వారు నివసించిన ప్రాంతం ముఖ్యపట్టణం తబూక్. అందుకే ఖుర్ఆన్‌లో వారు 'అయ్‌క వారు' (అస్‌హాబుల్ అయ్‌క)గా పిలువబడ్డారు.

సకల సామాజిక, నైతిక రుగ్మతలకు మూలం తరాజు (త్రాసు)లో తేడా చూపటమే. మనిషి 'తూకం' విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించాలి. ఎవరి హక్కును వారికి హెచ్చుతగ్గులు లేకుండా ఇవ్వాలి. పుచ్చుకునే సమయంలో కూడా న్యాయసమ్మతంగానే వ్యవహరించాలి. ఇదే సమతూకం అంటే. దేవుని దృష్టిలో ఇదే సమ్మతమైనది. ఈ సమతూకంలో వ్యత్యాసం (అన్యాయం) జరిగిన సమాజంలో చెడుగు చోటు చేసుకుంటుంది. అన్యాయం, అరాచకం ప్రబలుతుంది. దైవభీతి ఉన్నవారు మాత్రమే ఈ సమతూకానికి కట్టుబడి ఉంటారు. మనసులో దైవభీతి లేకుండా పోయినప్పుడు మనిషి సమత్వం, సమతూకాలకు కట్టుబడి ఉంటాడన్న గ్యారంటీ లేదు.

దేవుని తరఫున వచ్చిన ప్రవక్తలంతా తమతమ జాతుల వారినుద్దేశించి. (اِنی نجعل امرکم مطاعاً کما یُطاع امر رب العلمین) (నేను మీ యెడల నమ్మదగిన ప్రవక్తను) అని చెప్పేవారు. దీనిని బట్టి తెలిసేదేమిటంటే సందేశప్రదాత ఎల్లప్పుడూ నమ్మదగ్గ నేస్తంగా ఉండాలి. ఈ నమ్మకంలోని ఒక పార్శ్వం ఏమిటంటే అతను ఆహూతులైన ప్రజల నుండి ఎలాంటి భౌతిక ప్రయోజనాలను ఆశించరాదు. ప్రాపంచిక లాభాల కోసం వారితో గొడవపడకూడదు. అలా గనక చేస్తే సందేశ ప్రదాత వ్యక్తిత్వం సందేహాస్పదం అయిపోతుంది. ఎట్టి పరిస్థితిలోనూ అతను నమ్మదగ్గ నిజాయితీ పరుడుగానే ఉండాలి. ఇందు నిమిత్తం సందేశ ప్రదాత (ధర్మబోధకుడు) తన హక్కును ఏకపక్షంగా ఉపసంహరించుకోవలసి వచ్చినాసరే.

185. సమాధానంగా వారిలా అన్నారు: 'అసలు నిన్నెవరో చేతబడి చేశారు. 186. నీవు మాలాంటి ఒక మానవ మాత్రుడవు మాత్రమే. నీవు అబద్ధీకుడవు అని మా అనుమానం. 187. ఒకవేళ నీవు సత్యసంధుడవే అయితే ఆకాశం నుండి మాపైన ఏదన్నా తునకను పడవెయ్యి.' 188. షుఐబ్ చెప్పాడు: 'మీరు చేసే దంతా నా ప్రభువుకు తెలుసు.' 189. ఆ విధంగా వారతనిని అసత్యవాది అంటూ ధిక్కరించారు. తరువాత వారిని మేఘావృత దినపు శిక్ష కబళించింది.

قَالُوْٓا اِنَّمَآ اَنْتَ مِنَ الْمُسَحَّرِيْنَ ۝ وَ
مَآ اَنْتَ اِلَّا بَشَرٌ مِّثْلُنَا وَ اِنْ نَّظُنُّكَ
لَمِنَ الْكٰذِبِيْنَ ۝ فَاَسْقِطْ عَلَيْنَا كِسَفًا
مِّنَ السَّمَآءِ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝
قَالَ رَبِّيْٓ اَعْلَمُ بِمَا تَعْمَلُوْنَ ۝
فَكَذَّبُوْهُ فَاَخَذَهُمْ عَذَابُ يَوْمِ
الظُّلَّةِ ۭ اِنَّهٗ كَانَ عَذَابَ يَوْمٍ

190. నిశ్చయంగా అదొక మహా (గడ్డు) దినపు శిక్ష! నిశ్చయంగా ఇందులో సూచన ఉంది. అయితే వారిలో అధికులు విశ్వసించేవారు కారు. 191. నిశ్చయంగా నీ ప్రభువు మహాశక్తిశాలి, దయాశీలి.

عَظِيمٍ ﴿١٨٩﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً ۖ وَمَا كَانَ
أَكْثَرُهُم مُّؤْمِنِينَ ﴿١٩٠﴾ وَإِنَّ رَبَّكَ
لَهُوَ الْعَزِيزُ الرَّحِيمُ ﴿١٩١﴾

---

షుఐబ్ జాతి జనులకు తమ పూర్వీకుల విధానంపై మితిమీరిన ధీమా ఉండేది. అందుకే వారికి ప్రవక్త చెప్పే మాటలు అపసవ్యంగా కనిపించాయి. నీకెవరో చేతబడి చేశారని వారు ప్రవక్తతో అనటాన్నిబట్టి అపమార్గంలో వారు ఎంతగా ముదిరిపోయారో ఊహించవచ్చు.

'మాపై ఆకాశం నుండి శిక్షను తీసుకురా'– ఈ మాటలనుబట్టి వారు షుఐబ్‌కు ఏమాత్రం విలువ ఇచ్చేవారు కారని అర్థమవుతోంది. షుఐబ్ కోరినంత మాత్రాన ఆకాశం నుండి ఆపద రాదని వారు భావించేవారు.

చివరకు షుఐబ్ జాతివారి తల బిరుసుతనం బెడిసికొట్టింది. వారిపై నీడనిచ్చే పందిరి మాదిరిగా ఒక మేఘం ఆవరించింది. దైవాజ్ఞతో ఆ మేఘంలో నుండి వారిపై నిప్పులు కురిశాయి. దాంతో ఆ జాతివారంతా అంతమయ్యారు.

192. (ప్రవక్తా!) నిశ్చయంగా ఇది లోకేశ్వరుని తరఫు నుండి అవతరింపజెయ్యబడింది. 193. దీనిని విశ్వసనీయుడైన దైవదూత తీసుకుని అవతరించాడు. 194. నీ మనోఫలకంపై! నీవు హెచ్చరించేవాడవు కావాలని! 195. స్పష్టమయిన అరబీ భాషలో! 196. దీని ప్రస్తావన పూర్వీకుల గ్రంథాలలోనూ ఉంది. 197.ఇస్రాయీల్ వంశీయులకు చెందిన పండితులకు సయితం దీని గురించి తెలిసి ఉండటం వారికొక సూచనగా సరిపోదా?

وَإِنَّهُ لَتَنزِيلُ رَبِّ الْعَالَمِينَ ﴿١٩٢﴾ نَزَلَ
بِهِ الرُّوحُ الْأَمِينُ ﴿١٩٣﴾ عَلَىٰ قَلْبِكَ
لِتَكُونَ مِنَ الْمُنذِرِينَ ﴿١٩٤﴾ بِلِسَانٍ
عَرَبِيٍّ مُّبِينٍ ﴿١٩٥﴾ وَإِنَّهُ لَفِي زُبُرِ
الْأَوَّلِينَ ﴿١٩٦﴾ أَوَلَمْ يَكُن لَّهُمْ آيَةً أَن
يَعْلَمَهُ عُلَمَاءُ بَنِي إِسْرَائِيلَ ﴿١٩٧﴾

---

ఖుర్‌ఆన్ పైకి మానవభాషలో ఉన్నప్పటికీ, అది సాహితీ విలువల దృష్ట్యా అసాధారణమైనది. అది తన భాషాస్వరూపం రీత్యా అత్యున్నతమైన దైవవాక్కు అని

రూఢీ అవుతోంది. ఖుర్‌ఆన్ సత్యబద్ధతకు మరో నిరూపణ ఏమిటంటే, ఈ గ్రంథం అవతరించక పూర్వం వచ్చిన ప్రవక్తలు దీని గురించి భవిష్యవాణి చెప్పారు. ఈ భవిష్యవాణి నేటికీ తౌరాతు, జబూరు, ఇంజీలు గ్రంథాలలో ఉంది. ఈ భవిష్యవాణి ఆధారంగా ఆ కాలపు యూదు క్రైస్తవ విద్వాంసులెందరో (ఉదాహరణకు : అబ్దుల్లాహ్ బిన్ సలామ్) దీనిని విశ్వసించారు. ఆ పరంపర ఇప్పటి వరకూ కొనసాగుతూనే ఉంది.

దైవవాక్కు ఈ విధంగా ప్రత్యేక ఏర్పాట్లతో అవతరించిందంటే, దాని వెనుక ఓ మహదాశయం తప్పక ఉంటుంది. రానున్న ఆ మహాదినం గురించి మానవాళిని హెచ్చరించాలన్నది వెనుకటి ఆకాశ గ్రంథాల ముఖ్యాశయం అయి ఉండేది. ఖుర్‌ఆన్ ముఖ్యాశయం కూడా యిదే.

198. ఒకవేళ మేము దీనిని (ఈ ఖుర్‌ఆన్‌ను) ఏ అరబ్బేతరునిపైననో అవతరింపజేసి ఉంటే, 199. అతను వారికి చదివి వినిపించినా వారు దానిని నమ్మేవారు కారు. 200. ఈ విధంగా మేము విశ్వసించకపోవటాన్ని అప రాధుల హృదయాలలో నాటుకునేలా చేశాము. 201. కఠిన శిక్షను చూడనంత వరకూ వీరు విశ్వసించరు. 202. అది వారిపై అకస్మాత్తుగా వచ్చిపడుతుంది. దాని గురించి వారికి తెలిసి ఉండదు. 203. 'మాకు ఏమన్నా గడువు లభి స్తుందా?' అని వారంటారు.

وَلَوْ نَزَّلْنٰهُ عَلٰى بَعْضِ الْاَعْجَمِيْنَ ﴿۱۹۸﴾ فَقَرَاَهٗ
عَلَيْهِمْ مَّا كَانُوْا بِهٖ مُؤْمِنِيْنَ ﴿۱۹۹﴾ كَذٰلِكَ
سَلَكْنٰهُ فِيْ قُلُوْبِ الْمُجْرِمِيْنَ ﴿۲۰۰﴾ لَا
يُؤْمِنُوْنَ بِهٖ حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ﴿۲۰۱﴾
فَيَاْتِيَهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿۲۰۲﴾
فَيَقُوْلُوْا هَلْ نَحْنُ مُنْظَرُوْنَ ﴿۲۰۳﴾

---

దివ్యఖుర్‌ఆన్ అరబీ భాషలో వచ్చింది. ఈ గ్రంథాన్ని మానవాళికి పరిచయం చేసిన ప్రవక్త మాతృభాష కూడా అరబీ భాషే. అందువల్లనే కాబోలు తిరస్కారులకు విమర్శించేందుకు తావు లభించింది. ఇది స్వయంగా ఆయనగారి వాక్కే అని వారు విమర్శించారు. ఈయనగారు ఒక అరబ్బు కావటం వల్ల అరబీ భాషలో ఖుర్‌ఆన్‌ని రచించుకున్నాడని కూడా అన్నారు.

అయితే ఈ ఆక్షేపణ సరైనది కాదని ఆక్షేపించే తీరే చెబుతుంది. ఏదేని విషయంలో సంకల్పశుద్ధి లేనివారు ఏదో ఒక వంక పెడతారు. ఉదాహరణకు :

ఒక అరబ్బేతరునిపై ఈ ఖుర్‌ఆన్ అవతరించకుంటే, “ఎవరో అరబ్బు వ్యక్తి వెనుక ఉండి ఇతనికి నేర్పుతున్నాడ”ని అని ఉండేవారు.

అసత్యపు పునాదులపై తమ జీవన సౌధాన్ని నిర్మించినవారు గనక సత్యాన్ని స్వీకరిస్తే వారు తమ ఉనికిని తామే గొడ్డలితో నరుక్కున్నట్టువుతుంది. అందుకే సత్యాన్ని ఏకవాక్యంతో కొట్టిపారేయటం వారికి హాబీ అయిపోతుంది.

204. ఏమిటి, వారు మా శిక్ష కోసం తొందరపెడుతున్నారా? 205. చూశావా! ఒకవేళ మేము వారికి (గత) కొన్నేండ్లుగా లబ్ది పొందే అవకాశం కల్పిస్తున్నప్పటికీ, 206. వారికి వాగ్దానం చేయబడినది వారిపై వచ్చిపడినప్పుడు, 207. వారు పొందిన లబ్ది వారికేం పనికి వస్తుంది? 208. భయబోధ చేసేవారు లేకుండా (ప్రవక్తలను పంపకుండా) మేము ఏ పట్టణాన్ని కూడా తుదముట్టించలేదు. 209. వారి జ్ఞాపకార్థం! మేము అన్యాయం చేసేవారం కాము. 210. దీనిని (ఖుర్‌ఆన్‌ను) షైతానులు తీసుకుని అవతరించలేదు. 211. అది వారికి తగదు కూడా. వారాపనిని చేయనూ లేరు. 212. దానిని వినకుండా వారు నిలువరించబడ్డారు.

أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ۝٢٠٤ أَفَرَأَيْتَ
إِن مَّتَّعْنَاهُمْ سِنِينَ ۝٢٠٥ ثُمَّ جَاءَهُم مَّا
كَانُوا يُوعَدُونَ ۝٢٠٦ مَا أَغْنَىٰ عَنْهُم مَّا
كَانُوا يُمَتَّعُونَ ۝٢٠٧ وَمَا أَهْلَكْنَا مِن
قَرْيَةٍ إِلَّا لَهَا مُنذِرُونَ ۝٢٠٨ ذِكْرَىٰ
وَمَا كُنَّا ظَالِمِينَ ۝٢٠٩ وَمَا تَنَزَّلَتْ بِهِ
الشَّيَاطِينُ ۝٢١٠ وَمَا يَنبَغِي لَهُمْ وَمَا
يَسْتَطِيعُونَ ۝٢١١ إِنَّهُمْ عَنِ السَّمْعِ
لَمَعْزُولُونَ ۝٢١٢

---

ప్రవక్త స్థాయిలో దైవసందేశం ప్రస్ఫుటమైనప్పుడు తన సంపూర్ణ స్వరూపంలోనే ప్రస్ఫుటమవుతుంది. ఈ కారణంగానే దైవప్రవక్తను తిరస్కరించిన జాతిపై దైవశిక్ష రావటం అనివార్యమైపోతుంది. కాని ఆ శిక్ష క్రియాత్మకంగా రానంతవరకూ మనిషి తనను తాను సురక్షితంగా ఊహించుకుంటాడు. అతను సత్య సందేశాన్ని కొట్టి పారేయడానికి రకరకాల మాటలు కల్పిస్తాడు. ఒక్కోసారి ప్రవక్త వ్యక్తిత్వాన్ని కించ పరిస్తే, ఒక్కోసారి ప్రవక్త తెచ్చిన వాక్కును కల్పిత వాక్కు అని ఆరోపిస్తాడు. మీరంటు న్నట్లుగా దేవుడు మీకు అండగా ఉన్నట్లయితే మమ్మల్ని ఎందుకు శిక్షించటం లేదు? అని ప్రశ్నిస్తాడు.

సత్యాన్ని ప్రజలకు అందజేయటం వరకే ప్రవక్త బాధ్యత. ఆ తరువాత సంగతి అంతా దైవానిదే. ఆయన తాను కోరిన దానిని కోరిన సమయంలో బహిర్గతం చేస్తాడు.

فَلَا تَدۡعُ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَتَكُوۡنَ مِنَ
الۡمُعَذَّبِيۡنَ ۝٢١٣ وَ اَنۡذِرۡ عَشِيۡرَتَكَ
الۡاَقۡرَبِيۡنَ ۝٢١٤ وَاخۡفِضۡ جَنَاحَكَ لِمَنِ
اتَّبَعَكَ مِنَ الۡمُؤۡمِنِيۡنَ ۝٢١٥ فَاِنۡ
عَصَوۡكَ فَقُلۡ اِنِّىۡ بَرِىۡٓءٌ مِّمَّا
تَعۡمَلُوۡنَ ۝٢١٦ وَ تَوَكَّلۡ عَلَى الۡعَزِيۡزِ
الرَّحِيۡمِ ۝٢١٧ الَّذِىۡ يَرٰٮكَ حِيۡنَ
تَقُوۡمُ ۝٢١٨ وَتَقَلُّبَكَ فِى السّٰجِدِيۡنَ ۝٢١٩
اِنَّهٗ هُوَ السَّمِيۡعُ الۡعَلِيۡمُ ۝٢٢٠

213. కనుక (ఓ ప్రవక్తా!) నీవు అల్లాహ్‌తో పాటు మరో ఆరాధ్య దైవాన్ని మొరపెట్టుకోకు. నీవు గనక అలా చేశావంటే శిక్షార్హుడవు అవుతావు. 214. నీ సమీప బంధువులను భయపెట్టు. 215. విశ్వసించి, నీవు చెప్పినట్లుగా మసలుకుంటున్నవారి కోసం వాత్సల్య భరిత మయిన నీ బాహువులను వంచిపెట్టు. 216. ఒకవేళ వారు నీ మాటను ఎదిరిస్తే, 'మీరు చేసేవాటికి నేను బాధ్యుడను కాను' అని వారికి చెప్పేయ్. 217. మహా శక్తిశాలి, దయాశీలి అయిన దైవాన్నే నమ్ముకో. 218. నీవు లేచినప్పుడు ఆయన నిన్ను గమనిస్తూ ఉంటాడు. 219. సాష్టాంగపడే వారిలో కూడా నీ కదలికలను కనిపెట్టుకుని ఉంటాడు. 220. నిశ్చయంగా ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.

---

అల్లాహ్‌ను తప్ప వేరొకరిని ఆరాధ్య దైవంగా చేసుకోవటం అల్లాహ్ దృష్టిలో చాలా పెద్ద నేరం.ఈ చేష్టకు పాల్పడిన మీదట ఏ వ్యక్తీ ఆయన శిక్ష నుండి తప్పించుకోలేడు. తాను నికార్సయిన ఏకేశ్వరోపాసినని ఉపన్యాసాలిచ్చే రచనలు చేసేవాడు కూడా దైవశిక్ష నుండి తనను కాపాడుకోలేడు. ధర్మబోధకుడు కేవలం జనులను ఏకేశ్వరోపాసన వైపు పిలిస్తే సరిపోదు, తాను సయితం షిర్క్ (బహుదైవోపాసన)కు దూరంగా మసలుకోవాలి.

సత్యాన్ని సమర్థించటానికి మనిషి తన బడాయిని అణచుకోవలసి ఉంటుంది. అందుకే పెద్ద మనుషులనబడే వారిలో బహుకొద్దిమంది మాత్రమే సత్యానికి సహాయకులుగా నిలబడతారు. సాధారణంగా సమాజంలో బడుగు జనులుగా భావించబడే

వారే ఎక్కువగా సత్యసమర్ధకులుగా నిలుస్తుంటారు. ఈ పరిస్థితి ఒక సందేశ హరునికి కఠిన పరీక్షగా తయారవుతుంది. ఇతరుల మాదిరిగా సత్యసందేశహరుడు తన వెంటవచ్చే వారిని అంటరానివారుగా పరిగణించలేడు. నిజానికి అతని వెంట రానివారు మాత్రమే అంటరానివారు.

సందేశ ప్రదాతకు దైవంతో విడదీయరాని సంబంధం ఉంటుంది. అతను రాత్రి ఏకాంత సమయంలో పడక నుండి వేరై దీనాతిదీనంగా విలపిస్తూ తన ప్రభువును మొరపెట్టుకుంటూ ఉంటాడు.

هَلْ أُنَبِّئُكُمْ عَلٰى مَنْ تَنَزَّلُ الشَّيٰطِيْنُ ﴿٢٢١﴾
تَنَزَّلُ عَلٰى كُلِّ اَفَّاكٍ اَثِيْمٍ ﴿٢٢٢﴾ يُّلْقُوْنَ
السَّمْعَ وَاَكْثَرُهُمْ كٰذِبُوْنَ ﴿٢٢٣﴾ وَ
الشُّعَرَآءُ يَتَّبِعُهُمُ الْغَاوٗنَ ﴿٢٢٤﴾ اَلَمْ تَرَ
اَنَّهُمْ فِيْ كُلِّ وَادٍ يَّهِيْمُوْنَ ﴿٢٢٥﴾ وَاَنَّهُمْ
يَقُوْلُوْنَ مَا لَا يَفْعَلُوْنَ ﴿٢٢٦﴾ اِلَّا الَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَذَكَرُوا اللّٰهَ
كَثِيْرًا وَّانْتَصَرُوْا مِنْۢ بَعْدِ مَا ظُلِمُوْا ؕ وَ
سَيَعْلَمُ الَّذِيْنَ ظَلَمُوْۤا اَيَّ مُنْقَلَبٍ
يَّنْقَلِبُوْنَ ﴿٢٢٧﴾ ع ١٥

221. దెయ్యాలు ఎవడిపైన దిగుతాయో నేను మీకు తెలుపనా? 222. అబద్ధాల కోరు, పాపాత్ముడైన ప్రతి ఒక్కడిని అవి ఆవహిస్తాయి. 223. వినీ వినని మాట లను నూరిపోస్తాయి. వారిలో అత్యధి కులు అబద్ధీకులే. 224. ఇక కవుల విషయానికి వస్తే, మార్గవిహీనులే వారి వెనుక నడుస్తారు. 225. ఏమిటి, నీవు చూడటం లేదా, వారు ప్రతి లోయలో ఎలా తచ్చాడు తున్నారో, 226. చేయని దాన్ని గురించి ఎలా (గొప్పలు) చెప్పు కుంటున్నారో!? 227. అయితే ఎవరు విశ్వసించి, సదాచరణ చేశారో, దైవాన్ని అత్యధికంగా స్మరించారో, తమకు జరి గిన అన్యాయం మేరకే ప్రతీకారం తీర్చు కున్నారో, వారు తప్ప, అన్యాయానికి ఒడిగట్టేవారికి తాము ఏ చోటికి చేర్చ బడతారో త్వరలోనే తెలిసిపోతుంది.

---

దైవప్రవక్త వాక్కు అసాధారణం, అనితరసాధ్యం అనిపించేది. ఆ వాక్కులోని అద్వితీయశైలిని ప్రవక్త వ్యతిరేకులు సయితం త్రోసిపుచ్చలేకపోయేవారు. అందుకే వాళ్ళు తమ అనుయాయులను సంతృప్త పరచేందుకు ప్రవక్తను తాంత్రికుడనో, జ్యోతిష్కుడనో నిందించేవారు. అలాగే వారు ఖుర్‌ఆన్‌ను కవిపుంగవుని వాక్యమని చెప్పేవారు. వాస్తవానికి ప్రవక్త జీవితానికి–కవుల, తాంత్రికుల, జ్యోతిష్కుల జీవితానికి పొంతనే లేదు. ఇంగిత జ్ఞానమున్న మనిషి ఎవడూ దైవప్రవక్తను కవులతో పోల్చలేడు.

కవులు ఊహా లోకాల్లో విహరిస్తుంటారు. వారు పలికే కవనం ఎంత అందంగా, వినసొంపుగా ఉన్నప్పటికీ యదార్థంతో వాటికి సంబంధమే ఉండదు. వారు ఒకసారి ఒక మాటంటే, మరోసారి మరో మాటంటారు. దీనికి భిన్నంగా దైవప్రవక్త, ప్రవక్త సహచరులు దేవుని పునాదిపై నిలబడి ఉంటారు. వారి జీవితాలకు– వారు పలికే మాటలకు మధ్య ఎక్కడా వైరుధ్యం, వ్యాఘాతం ఉండదు. పైగా వారు చెప్పేదే చేస్తారు. చేసేదే చెబుతారు. దేవుని వాస్తవిక జ్ఞానం వారిని నఖశిఖ పర్యంతం చింతాగ్రస్తుల్ని చేస్తుంది. వారు సతతం దైవాన్ని స్మరిస్తూ ఉంటారు. ప్రతి విషయం లోనూ వారు ఆచితూచి అడుగువేస్తారు. అకారణంగా ఎవరి జోలికీ పోరు. తమపై దౌర్జన్యం జరిగినప్పుడు మాత్రమే ఎవరిపైనయినా ప్రతీకారం చేస్తారు. నిజమే. భవిష్యత్తు గురించి ఆలోచించేవాడు వర్తమానంలో చాలా జాగ్రత్తగానే వ్యవహరిస్తాడు మరి. భవిష్యత్తు గురించి చింతాగ్రస్తుడు కానివాడు వర్తమానంలో బాధ్యతా యుతుడుగా మసలుకోడు.

## 27. అన్ నమ్ల్
## (చీమలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. తా – సీన్. ఇవి ఖుర్ఆన్ వచనాలు, స్పష్టమయిన గ్రంథానికి చెందినవి. 2. ఇది విశ్వసించిన వారికి మార్గదర్శకంగా, శుభవార్తగా ఉన్నది. 3.వారు నమాజును స్థాపిస్తారు, జకాత్‌నిస్తారు, పరలోకాన్ని నమ్ముతారు. 4. నిశ్చయంగా ఎవరయితే పరలోకాన్ని నమ్మరో, వారి కర్మలను మేము వారికి అందమైనవిగా చేశాము. అందువల్ల వారు దారి తప్పుతున్నారు. 5.ఇలాంటి వారికి ఘోర శిక్ష ఉంటుంది. వారు పరలోకంలో తీవ్రంగా నష్ట పోతారు. 6. (ప్రవక్తా!) నిశ్చయంగా ఖుర్ఆన్ నీకు మహా వివేకి, మహా జ్ఞాని అయిన వాని తరఫున అందజేయబడు తోంది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

طٰسٓ تِلْكَ اٰيٰتُ الْقُرْاٰنِ وَ كِتَابٍ
مُّبِيْنٍ ۙ۝ هُدًى وَّبُشْرٰى
لِلْمُؤْمِنِيْنَ ۙ۝ الَّذِيْنَ يُقِيْمُوْنَ
الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَ هُمْ
بِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ۝ اِنَّ الَّذِيْنَ
لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ زَيَّنَّا لَهُمْ
اَعْمَالَهُمْ فَهُمْ يَعْمَهُوْنَ ۝ اُولٰٓئِكَ
الَّذِيْنَ لَهُمْ سُوْٓءُ الْعَذَابِ وَ هُمْ فِي
الْاٰخِرَةِ هُمُ الْاَخْسَرُوْنَ ۝ وَ اِنَّكَ
لَتُلَقَّى الْقُرْاٰنَ مِنْ لَّدُنْ حَكِيْمٍ عَلِيْمٍ ۝

సత్యం మనిషి ముందుకు వచ్చినప్పుడు అతను ఎలాంటి సందేహానికి, ముందుగా ఏర్పరచుకున్న భావాలకు లోనవకుండా అంగీకరిస్తే అతను వెంటనే సరైన దిశలో ముందుకు సాగిపోతాడు. అతని జీవితం సర్వ విధాలా సజావుగా ఉంటుంది. దీనికి భిన్నంగా తనను సత్యానికి అనుగుణంగా మలచుకోవటానికి సిద్ధంగా లేని వ్యక్తి, సత్యాన్నే తనకు అనుకూలంగా మలచుకునేందుకు యత్నిస్తాడు. కర్మలను అందమైనవిగా చేసి చూపటమంటే యిదే.

ఇలాంటి వ్యక్తి తన వైఖరి సరైనదని సమర్థించుకోవటానికి స్వీయ కల్పిత ఆధారాల వెనుక పడతాడు. ఆ ఆధారాలు క్రమక్రమంగా అతని మనో మస్తిష్కాలను అల్లుకుపోయి, అవే సరైనవని భావిస్తాడు. అతని దుష్కర్మ అతని కాల్పనిక సిద్ధాంతాల వెలుగులో సరైనదిగా కనిపిస్తుంది.

ఈ విధంగా సత్యసందేశం విషయంలో చిత్తశుద్ధి లోపించిన వారు తాము చేసేదే కరెక్టు అనే భావ జాలానికి లోనవుతారు. ఇలాంటి వారు తమ ప్రత్యేక మనోభావాల దృష్ట్యా స్వీయ సంస్కరణ గురించి బొత్తిగా ఆలోచించరు. వారు తమ తప్పును ఒప్పుగా భావించినందుకు భారీ మూల్యమే చెల్లించుకుంటారు. వారు వెళ్ళేదారి నరక దారి అవుతుంది.

إِذْ قَالَ مُوسَىٰ لِأَهْلِهِ إِنِّي آنَسْتُ
نَارًا سَآتِيكُم مِّنْهَا بِخَبَرٍ أَوْ آتِيكُم
بِشِهَابٍ قَبَسٍ لَّعَلَّكُمْ تَصْطَلُونَ ﴿٧﴾ فَلَمَّا
جَاءَهَا نُودِيَ أَن بُورِكَ مَن فِي النَّارِ
وَمَنْ حَوْلَهَا وَسُبْحَانَ اللَّهِ رَبِّ
الْعَالَمِينَ ﴿٨﴾

7. మూసా తన ఇంటివారితో ఇలా అన్నాడు : ‘నేను అగ్నిని చూశాను. నేనక్కడి నుండి ఏదన్నా సమాచారం తీసుకువస్తాను. లేదా మీరు చలి కాచుకోవటానికి నిప్పు కణికనయినా తెస్తాను. 8. తీరా అతనక్కడికి వెళ్ళగానే పిలుపు వినవచ్చింది : ‘ఈ అగ్నిలోనూ, దీని పరిసరాలలోనూ ఉన్నవాడు శుభ వంతుడు. ఇంకా సకల లోకాల ప్రభువైన అల్లాహ్ పరమ పవిత్రుడు.’

---

ఖిబ్తీ మరణంతో హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఈజిప్టు నుండి మద్‌యన్ వెళ్ళిపోయారు. హజ్రత్ మూసా (అ) అక్కడ 8 సంవత్సరాలు గడిపి, తన సతీమణితో కలిసి ఈజిప్టుకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ ప్రయాణంలో ఆయన ఎర్ర సముద్రానికి రెండు పాయల మధ్యన ఉన్న పర్వతం అంచుకు చేరారు. ఆ పర్వతానికి గల పురాతన పేరు తూర్. ప్రస్తుతం ఇది జబ్లె మూసా (Gebel Musa) గా పిలువబడుతోంది.

బహుశా అది శీతాకాలం. హ(జత్ మూసా (అలైహిస్సలాం)కు అల్లంత దూరాన పర్వతంపై ఒక అగ్ని జ్వాల లాంటిది కనిపించింది. ఆయన ఆ నిప్పు వైపునకు వెళ్ళారు. కాని దగ్గరకు వెళ్ళాక తెలిసింది. అది దేవుని తేజస్సు మాత్రమేగాని అగ్ని కాదని!

తూర్ పర్వతంపై హ(జత్ మూసా (అ) జ్యోతిని చూసిన చోట ఇప్పటికీ ఒక ప్రాచీన వృక్షం ఉంది. హ(జత్ మూసా (అ)కు దేవుని వాణి వినిపించింది ఆ వృక్షం నుండేనని అనబడుతుంది. తరువాతి కాలంలో క్రైస్తవులు అక్కడ ఒక చర్చిని, ఆశ్రమాన్ని నిర్మించారు. నేటికీ అది యాత్రా స్థలంగా ఉన్నది.

يٰمُوْسٰىٓ اِنَّهٗٓ اَنَا اللّٰهُ الْعَزِيْزُ
الْحَكِيْمُ ۙ﴿۹﴾ وَاَلْقِ عَصَاكَ ؕ فَلَمَّا رَاٰهَا
تَهْتَزُّ كَاَنَّهَا جَآنٌّ وَّلّٰى مُدْبِرًا وَّ لَمْ
يُعَقِّبْ ؕ يٰمُوْسٰى لَا تَخَفْ ۟ اِنِّىْ لَا
يَخَافُ لَدَىَّ الْمُرْسَلُوْنَ ۖ﴿۱۰﴾ اِلَّا مَنْ
ظَلَمَ ثُمَّ بَدَّلَ حُسْنًۢا بَعْدَ سُوْٓءٍ فَاِنِّىْ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۱﴾ وَ اَدْخِلْ يَدَكَ فِىْ
جَيْبِكَ تَخْرُجْ بَيْضَآءَ مِنْ غَيْرِ سُوْٓءٍ ۟
فِىْ تِسْعِ اٰيٰتٍ اِلٰى فِرْعَوْنَ وَ قَوْمِهٖ ؕ
اِنَّهُمْ كَانُوْا قَوْمًا فٰسِقِيْنَ ﴿۱۲﴾ فَلَمَّا
جَآءَتْهُمْ اٰيٰتُنَا مُبْصِرَةً قَالُوْا هٰذَا سِحْرٌ
مُّبِيْنٌ ۚ﴿۱۳﴾ وَجَحَدُوْا بِهَا وَ اسْتَيْقَنَتْهَآ
اَنْفُسُهُمْ ظُلْمًا وَّعُلُوًّا ؕ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ﴿۱۴﴾ ع

9. 'ఓ మూసా! నేనే అల్లాహ్‌ను. శక్తిశాలిని, వివేచనాశీలిని. 10. నీవు నీ చేతి కర్రను పడవెయ్యి.' అతను దానిని (పడవేసినపుడు) సర్పంలా కదలటం చూసి వెనుతిరిగాడు, తిరిగి చూడనయినా లేదు. 'ఓ మూసా! భయపడకు. మా సమక్షంలో ప్రవక్తలు భయపడరు. 11. అన్యాయానికి ఒడిగట్టినవాడే భయపడతాడు. అయితే దురాగతానికి పాల్పడిన మీదట అతను గనక దానిని సత్కార్యంగా మలచుకుంటే, నేను క్షమించేవాడను, కరుణించేవాడను. 12. నీవు నీ చేతిని నీ చంకలో నొక్కి పెట్టు. అది ఏ లోపమూ లేకుండా తెల్లగా ప్రకాశిస్తూ బయటికి వస్తుంది. ఈ రెండింటితో కలిపి తొమ్మిది సూచనలు; వీటిని తీసుకుని ఫిరౌన్ వద్దకు, అతని జాతివారి వద్దకు వెళ్ళు. నిశ్చయంగా వారు అవిధేయ జనులు.' 13. అయితే వారి వద్దకు మా స్పష్టమయిన సూచనలు చేరినప్పుడు వారు, 'ఇది పచ్చి మాయాజాలమే' అన్నారు. 14. యదార్థానికి వారి ఆంతర్యాలు వాటిని (సత్య

మని)అంగీకరించినప్పటికీ అన్యాయం, అహంకారం కారణంగా వారు త్రోసి పుచ్చారు. మరి ఆ కల్లోల జనకుల పరిణామం ఏమైందో చూసుకో.

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) తూరు పర్వతంపైకి వెళ్ళింది నిప్పుకోసం. కాని తీరా అక్కడికి వెళ్ళాక, ఆయన దైవదౌత్యం కొరకు పిలువబడ్డారని తెలిసింది. అల్లాహ్ తన దాసుల్లో ఎవరికయినా, ఏదయినా ప్రత్యేక కానుకను ఇవ్వదలిస్తే ఇలాగే అకస్మాత్తుగా, అనూహ్యంగా ఇస్తాడు – దానిని అతడు దైవప్రసాదితంగా భావించాలని, అతనిలో అత్యధికంగా కృతజ్ఞతాభావం జనించాలనీని.

హజ్రత్ మూసా జాతి (బనీ ఇస్రాయీల్) ఆ కాలపు పరిస్థితుల ప్రకారం ముస్లిం జాతి అయినప్పటికీ అది పూర్తిగా చేవ కోల్పోయిన జాతిగా ఉండేది. మరో వైపు ఆయన ఫిరౌన్ వంటి నిరంకుశ పరిపాలకుని ఎదుట ఏకేశ్వరోపాసనా సందేశం సమర్పించవలసి ఉంది. అందుకే అల్లాహ్ ఆరంభ దశలోనే ఆయనకు చేతికర్ర 'మహిమ'ను ప్రసాదించాడు. ఈ చేతికర్ర మూసా కొరకు ఒక శాశ్వతమయిన దైవిక శక్తిగా ఉండేది. దాని మూలంగా ఫిరౌన్ సమక్షంలో 9 మహిమలు ప్రస్ఫుటమయ్యాయి. ఇవిగాక బనీ ఇస్రాయీల్ కొరకు ప్రస్ఫుటమయిన మహిమలు వేరే ఉన్నాయి.

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) సత్యవంతుడైన ప్రవక్త అనటానికి ఆయన ప్రదర్శించిన మహిమలు నిలువెత్తు నిదర్శనాలు. అయినప్పటికీ ఫిరౌన్, అతని సహచరులు ఆయన్ని దైవప్రవక్తగా నమ్మలేదు. ఎందుకంటే వారు దౌర్జన్యపరులుగా వ్యవహరించేవారు. వారు తమ విచ్చలవిడితనంపై ఆంక్షలు విధించుకోవటానికి సిద్ధపడలేదు. మూసా చెప్పినట్లుగా నడుచుకుంటే తమ పెద్దరికం అంతరిస్తుందని ఫిరౌనీయులు అనుమానించారు. తన పెద్దరికాన్ని పణంగా పెట్టి సత్యాన్ని శిరసావహించే వాడెవడు?

15. మేము దావూదు సులైమానులకు జ్ఞానమొసగాము. వారిద్దరూ ఇలా అన్నారు : 'విశ్వాసులైన తన దాసులెందరిపైనో మాకు ఆధిక్యతను ప్రసాదించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు.' 16. సులైమాన్ దావూదుకు వారసుడ

وَلَقَدْ اٰتَيْنَا دَاوٗدَ وَسُلَيْمٰنَ عِلْمًا ۚ وَقَالَا
الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ فَضَّلَنَا عَلٰى كَثِيْرٍ مِّنْ
عِبَادِهِ الْمُؤْمِنِيْنَ ۝ وَوَرِثَ سُلَيْمٰنُ
دَاوٗدَ وَقَالَ يٰٓاَيُّهَا النَّاسُ عُلِّمْنَا

యయ్యాడు. అతనిలా అన్నాడు : 'ప్రజలారా! మాకు పక్షుల భాష నేర్పబడింది. మాకు ప్రతిదీ వొసగబడింది. నిశ్చయంగా ఇది స్పష్టమయిన అనుగ్రహమే.'

مَنْطِقَ الطَّيْرِ وَأُوتِينَا مِنْ كُلِّ شَيْءٍ ۖ
إِنَّ هَٰذَا لَهُوَ الْفَضْلُ الْمُبِينُ ﴿١٦﴾

---

హజ్రత్ దావూద్ (అలైహిస్సలాం) ఇస్రాయీల్ సంతతికి చెందిన ప్రవక్త, పాదుషా కూడా. ఆయన కుమారుడైన హజ్రత్ సులైమాన్(అ) కూడా ఏక కాలంలో దైవప్రవక్తతోపాటు రాజ్యాధికారి. ఆయన సామ్రాజ్యం పాలస్తీనా మొదలుకుని తూర్పు జోర్డాన్, సిరియాల వరకు విస్తరించి ఉండేది. అల్లాహ్ ఆయనకు వివిధ రకాల పారిశ్రామిక నైపుణ్యాన్ని ప్రసాదించాడు. దాంతోపాటు విచిత్రమయిన రీతిలో ఆయనకు కొన్ని ప్రత్యేక శక్తులు, సౌలభ్యాలు వొసగబడ్డాయి. ఉదాహరణకు :– ఆయన పక్షుల భాషను అర్థం చేసుకునేవారు. ఆయన పక్షులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వాటి ద్వారా దూరప్రదేశాల రహస్య సమాచారం సేకరించేవారు. అదీగాక హజ్రత్ సులైమాన్‌కు తన సమకాలికులపై తిరుగులేని ఆధిక్యత వొసగబడింది. అయితే ఈ ఆధిపత్యాన్ని చూసుకుని ఆయన అహంకారంతో విర్రవీగలేదు సరికదా, ఎంతగా ఎదిగితే అంతగానే ఒదిగి ఉండాలనే సూత్రాన్ని పుణికి పుచ్చుకున్నారు. తనకు ఏ విశిష్ఠత ప్రాప్తించినా అదంతా దైవకృప మాత్రమేనని ఆయన భావించేవారు.

హజ్రత్ సులైమాన్ క్రీ.పూ. 965 నుండి క్రీ.పూ. 926 వరకు పరిపాలించారు. ఆ విధంగా ఆయన పరిపాలనా కాలం దాదాపు 40 సంవత్సరాలు.

17. సులైమాన్ కోసం అతని సైన్యం సమీకరించబడింది – జిన్నులు, మనుషులు, పక్షులు (త్రివిధ దళాలు). తరువాత వాటి పటాలాలు తీర్చిదిద్దబడ్డాయి.
18. చివరకు వారు ఒక చీమల లోయకు చేరుకున్నప్పుడు, ఒక చీమ ఇలా సావధానపరచింది : 'ఓ చీమల్లారా! మీరంతా మీమీ పుట్టలలోనికి దూరిపోండి. బహుశా సులైమాన్, అతని సేనలు మిమ్మల్ని నలిపివేయవచ్చు. ఆ విషయం వారికి తెలియకనూపోవచ్చు.'
19. దాని మాటకు సులైమాన్ (తొలుత) మందహాసం చేసి, (ఆ తరువాత) నవ్వే

وَحُشِرَ لِسُلَيْمَانَ جُنُودُهُ مِنَ الْجِنِّ
وَالْإِنْسِ وَالطَّيْرِ فَهُمْ يُوزَعُونَ ﴿١٧﴾
حَتَّىٰ إِذَا أَتَوْا عَلَىٰ وَادِ النَّمْلِ قَالَتْ
نَمْلَةٌ يَا أَيُّهَا النَّمْلُ ادْخُلُوا مَسَاكِنَكُمْ
لَا يَحْطِمَنَّكُمْ سُلَيْمَانُ وَجُنُودُهُ وَهُمْ لَا
يَشْعُرُونَ ﴿١٨﴾ فَتَبَسَّمَ ضَاحِكًا مِنْ قَوْلِهَا
وَقَالَ رَبِّ أَوْزِعْنِي أَنْ أَشْكُرَ

శాడు. ఇలా అన్నాడు : 'నా ప్రభూ! నీవు నాపైన, నా మాతాపితలపైన కురి పించిన అనుగ్రహ భాగ్యాలకు గాను నీకు కృతజ్ఞతలు తెలుపుకునే సద్బుద్ధిని నాకు ప్రసాదించు. నీకు ఇష్టమయిన సత్క్రియ లాచరించటంలో నాకు తోడ్పాటు నందించు. నీ దయతో నన్ను సజ్జను లయిన నీ దాసులలో చేర్చుకో.'

نِعْمَتَكَ الَّتِيْٓ اَنْعَمْتَ عَلَيَّ وَعَلٰي وَالِدَيَّ
وَاَنْ اَعْمَلَ صَالِحًا تَرْضٰىهُ وَاَدْخِلْنِيْ
بِرَحْمَتِكَ فِيْ عِبَادِكَ الصّٰلِحِيْنَ ⑲

---

హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) సైన్యంలో కేవలం మానవులే కాదు, జిన్నాతులు, పక్షులు కూడా ఆయన సైనిక దళంలో ఉండేవి. ఆ విధంగా ఆయన సైన్యం త్రివిధ దళాలుగా ఉండేది. ఒకసారి ఆయన సైనికదళం ఒకానొక లోయగుండా సాగిపోయింది. ఆ లోయలో చీమలు అత్యధికంగా ఉండేవి. చీమలు అసాధారణ మయిన రీతిలో సులైమాన్ సేనల వైభవాన్ని అంగీకరించటం గమనార్హం. ఆ సందర్భంగా చీమలు పరస్పరం మాట్లాడుకున్న మాటల్ని హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) అర్థం చేసుకున్నారు.

మనిషిని గర్విష్టిగా చేయటానికి ఇలాంటి ఒక్క సంఘటన చాలు. అయితే హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) ఈ సంఘటన నుండి గుణపాఠం నేర్చుకున్నారు. ఆపాదమస్తకం ఆయనలో అణకువతోపాటు కృతజ్ఞతాభావం తొణికిసలాడింది. తనకు ప్రసాదితమై ఉన్న దాన్నంతా ఆ క్షణంలో ఆయన దైవకటాక్షంగా తలపోశారు – ఇదే పుణ్య పురుషుల పద్ధతి!

20. సులైమాన్ తన పక్షుల సమూహాన్ని తనిఖీ చేసినపుడు, 'నాకు హుద్ హుద్ పక్షి (వడ్రంగి పిట్ట) కనిపించటం లేదేమిటి? 21. అదెక్కడయినా అదృశ్య మైందా? నేను దానిని కఠినంగా శిక్షిస్తాను. లేదా దానిని కోసివేస్తాను లేదా అది నా సమక్షంలో తగు సంజా యిషీనయినా ఇచ్చుకోవాలి' అన్నాడు. 22.ఎక్కువ సమయం గడవకుండానే అది వచ్చి ఇలా విన్నవించుకుంది : 'మీకు తెలియని విషయం ఒకటి నేను

وَتَفَقَّدَ الطَّيْرَ فَقَالَ مَالِيَ لَآ اَرَى
الْهُدْهُدَ ۖ اَمْ كَانَ مِنَ الْغَآئِبِيْنَ ⑳
لَاُعَذِّبَنَّهٗ عَذَابًا شَدِيْدًا اَوْ
لَاَاذْبَحَنَّهٗٓ اَوْ لَيَاْتِيَنِّيْ بِسُلْطٰنٍ
مُّبِيْنٍ ㉑ فَمَكَثَ غَيْرَ بَعِيْدٍ فَقَالَ
اَحَطْتُّ بِمَا لَمْ تُحِطْ بِهٖ وَجِئْتُكَ مِنْ

سَبَإٍ بِنَبَإٍ يَقِينٍ ﴿٢٢﴾ إِنِّي وَجَدتُّ
امْرَأَةً تَمْلِكُهُمْ وَأُوتِيَتْ مِن كُلِّ شَيْءٍ
وَلَهَا عَرْشٌ عَظِيمٌ ﴿٢٣﴾ وَجَدتُّهَا وَ
قَوْمَهَا يَسْجُدُونَ لِلشَّمْسِ مِن دُونِ
اللَّهِ وَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ أَعْمَالَهُمْ
فَصَدَّهُمْ عَنِ السَّبِيلِ فَهُمْ لَا
يَهْتَدُونَ ﴿٢٤﴾ أَلَّا يَسْجُدُوا لِلَّهِ الَّذِي
يُخْرِجُ الْخَبْءَ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ
وَيَعْلَمُ مَا تُخْفُونَ وَمَا تُعْلِنُونَ ﴿٢٥﴾ اللَّهُ
لَا إِلَٰهَ إِلَّا هُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿٢٦﴾ السجدة

తెలుసుకుని వచ్చాను. నేను సబా (జాతి) నుండి ఒక విశ్వసనీయమయిన సమాచారం మోసుకువచ్చాను. 23. వారిని (సబా జాతి వారిని) ఒక స్త్రీ పరిపాలిస్తున్నట్లు నేను కనుగొన్నాను. ఆమెకు ప్రతిదీ వొసగబడి ఉంది. ఆమె సింహాసనం చాలా పెద్దది. 24. కాని (ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే) ఆమె, ఆమె జాతివారు అల్లాహ్‌ను కాదని సూర్యునికి ప్రణమిల్లటం నేను గమనించాను. షైతాన్ వారి కర్మలను వారికి అందమైనవిగా చేశాడు. తరువాత వాళ్ళను సన్మార్గం పొందకుండా అడ్డుకున్నాడు. అందువల్ల వారు సన్మార్గం పొందటం లేదు. 25. ఆ కారణంగానే వారు అల్లాహ్‌కు సాష్టాంగ ప్రణామం చెయ్యటం లేదు. ఆయనే భూమ్యాకాశాలలో నిక్షిప్తమై ఉన్న వాటిని వెలికి తీసేవాడు, మీరు దాచేవీ, వ్యక్తపరిచేవి అన్నీ తెలిసినవాడు. 26. అల్లాహ్ – ఆయన తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. మహోన్నతమయిన పాలనాపీఠానికి అధిపతి.'

---

ప్రాచీన కాలంలో సిరిసంపదలతో తులతూగిన జాతి సబా (Sabaeans) ఈ జాతి వారు క్రీ.పూ. 1100 నుండి క్రీ.పూ. 115 వరకు ఉన్నట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. మారిబ్ (యమన్) దాని ముఖ్యపట్టణం. ఆ ప్రదేశంలో ఇప్పటికీ ఆ జాతికి చెందిన పురావస్తు చిహ్నాలు కనిపిస్తాయి. హజ్రత్ సులైమాన్ కాలంలో ఆ ప్రాంతాన్ని ఒక స్త్రీ (బిల్ఖీస్) పరిపాలించేది. ఆ జాతివారు సూర్యుణ్ణి పూజించేవారు. దేదీప్యమానంగా ఉన్న సూర్యుడు మాత్రమే మీ ఆరాధ్య దైవం కాగలడని షైతాన్ వారికి ప్రేరేపించాడు.

హుద్ హుద్ పక్షి ద్వారా హజ్రత్ సులైమాన్ (అ)కు సబా జాతికి చెందిన పూర్తి సమాచారం అందింది. బహుశా ఈ హుద్‌హుద్ పక్షి ఆయన సైనిక విభాగంలో తర్ఫీదు పొందిన పక్షి అయి ఉంటుంది!

27. సులైమాన్ అన్నాడు : 'సరే. నీవు చెబుతున్నది నిజమో, అబద్ధమో మేము చూస్తాము. 28. నా ఈ ఉత్తరాన్ని తీసుకుపోయి, వాళ్ళ వైపు పడవెయ్యి. తరువాత వారి నుండి దూరం జరుగు. మరి వారేవిధంగా స్పందిస్తారో గమనించు.' 29. సబా రాణి ఇలా అంది : 'ఓ ఆస్థాన ప్రముఖులారా! నా వైపు ఓ గౌరవప్రదమయిన ఉత్తరం వేయబడింది. 30. అది సులైమాను తరఫు నుండి వచ్చింది. అదిలా ఉంది : అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. 31. నీవు నాకు ప్రతిగా తలబిరుసుతనం చూపరాదు. విధేయతా భావంతో నా దగ్గరకు వచ్చేయాలి.' 32. రాణి ఇలా అన్నది : 'నా ఆస్థాన ప్రముఖులారా! నా వ్యవహారంలో మీరు నాకు సలహా ఇవ్వండి. మీరు లేకుండా నేను ఏ నిర్ణయం కూడా గైకొనను కదా!' 33. వారిలా చెప్పారు : '(అమ్మా!) మనం బలాఢ్యులం. గట్టి పోరాటపటిమ కలవారం. ఇక నిర్ణయాధికారం మీదేనమ్మా. మీరేమని ఆజ్ఞాపిస్తారో చూసుకోండి!' 34. రాణి ఇలా అంది : 'రాజులు ఏ పట్టణంలో జొరబడినా అక్కడ విధ్వంసం సృష్టిస్తారు. అక్కడి మర్యాదస్తులను పరాభవం పాల్జేస్తారు. వీళ్ళూ అదే చేయ

قَالَ سَنَنْظُرُ اَصَدَقْتَ اَمْ كُنْتَ مِنَ
الْكٰذِبِيْنَ ﴿٢٧﴾ اِذْهَبْ بِّكِتٰبِيْ هٰذَا
فَاَلْقِهْ اِلَيْهِمْ ثُمَّ تَوَلَّ عَنْهُمْ فَانْظُرْ مَاذَا
يَرْجِعُوْنَ ﴿٢٨﴾ قَالَتْ يٰۤاَيُّهَا الْمَلَؤُا اِنِّيْۤ
اُلْقِيَ اِلَيَّ كِتٰبٌ كَرِيْمٌ ﴿٢٩﴾ اِنَّهٗ مِنْ
سُلَيْمٰنَ وَ اِنَّهٗ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ
الرَّحِيْمِ ﴿٣٠﴾ اَلَّا تَعْلُوْا عَلَيَّ وَاْتُوْنِيْ
مُسْلِمِيْنَ ﴿٣١﴾ قَالَتْ يٰۤاَيُّهَا الْمَلَؤُا ع
اَفْتُوْنِيْ فِيْۤ اَمْرِيْ مَا كُنْتُ قَاطِعَةً
اَمْرًا حَتّٰى تَشْهَدُوْنِ ﴿٣٢﴾ قَالُوْا نَحْنُ
اُولُوْا قُوَّةٍ وَّ اُولُوْا بَاْسٍ شَدِيْدٍ وَّ
الْاَمْرُ اِلَيْكِ فَانْظُرِيْ مَاذَا
تَاْمُرِيْنَ ﴿٣٣﴾ قَالَتْ اِنَّ الْمُلُوْكَ اِذَا
دَخَلُوْا قَرْيَةً اَفْسَدُوْهَا وَ جَعَلُوْۤا
اَعِزَّةَ اَهْلِهَاۤ اَذِلَّةً وَ كَذٰلِكَ
يَفْعَلُوْنَ ﴿٣٤﴾ وَ اِنِّيْ مُرْسِلَةٌ اِلَيْهِمْ

వచ్చు. 35. నేను వారి వైపు ఒక కాను
కను పంపిస్తాను. తరువాత దూతలు ఏం
సమాధానం తీసుకువస్తారో వేచి
చూస్తాను.'

بِهَدِيَّةٍ فَنٰظِرَةٌۢ بِمَ يَرْجِعُ
الْمُرْسَلُوْنَ ﴿٣٥﴾

---

హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం)కి లభించిన శక్తియుక్తులుగానీ, సామ్రాజ్యవైభవంగానీ నిశ్చయంగా దైవకానుక. అలాగే ఆయన సబా పాలకుల పట్ల జరిపిన వ్యవహారం కూడా దైవిక వ్యవహారమే. 37వ సూక్తికి తాత్పర్యంగా షాహ్ అబ్దుల్ ఖాదిర్ దహెల్వీ ఇలా అభిప్రాయపడ్డారు: "మరే ప్రవక్తా ఈ రకమయిన మాటలు అనలేదు. సులైమాన్‌కు సర్వోన్నతుడగు ప్రభువు ప్రసాదించిన శక్తే ఆయనచే ఇలా పలికించింది."

సబా రాణి (బిల్ఖీస్) ఈ వ్యవహారాన్ని వాస్తవిక దృష్టితోనే చూసింది. మేము గనక సులైమాన్ సేనలను ప్రతిఘటిస్తే, బహుశా మేము ఓటమిని చవిచూడవచ్చు. విజేతలు పరాజిత జాతిపట్ల వ్యవహరించినట్లే సులైమాన్ సేనలు కూడా మా పట్ల వ్యవహరించచ్చు. దీనికి బదులు మేము వారి శక్తిని అంగీకరిస్తే, రాజ్యాన్ని, రాజ్య ప్రజలను సర్వనాశనం కాకుండా ఆపవచ్చు– మొత్తానికి సబా రాణి ఎంతో వివేచనను ప్రదర్శించింది. ఎదుటివారి ధోరణిని అంచనా వేయటానికి ఆమె కానుకలను పంపించింది. సులైమాన్ తమ నుండి ధనాన్ని ఆశిస్తున్నాడో లేక సైద్ధాంతిక ప్రాబల్యాన్ని కోరుకుంటున్నాడో పరీక్షించటం ఆమె ఉద్దేశం.

36. (రాణిగారి) రాయబారి సులైమాన్
వద్దకు వచ్చినపుడు అతనిలా అన్నాడు:
'ఏమిటి, మీరు డబ్బూ దస్కంతో మాకు
సహాయం చేయాలను కుంటున్నారా?
దేవుడు నాకు ప్రసాదించినది, మీకు
ప్రసాదించిన దానికన్నా మేలైనది.
కాబట్టి మీ కానుకతో మీరే సంతోష
పడండి. 37. నువ్వు వాళ్ళ దగ్గరకే తిరిగి
వెళ్ళు.వాళ్ళు ప్రతిఘటించలేని సైన్యాలను
మేము తీసుకుని వస్తాము. మేము వారిని
పరాభవానికి గురిచేసి అక్కడి నుండి
వెళ్ళగొడ్తాము. కడకు వారు అణగారి
పోతారు.'

فَلَمَّا جَآءَ سُلَيْمٰنَ قَالَ اَتُمِدُّوْنَنِ
بِمَالٍ ۫ فَمَآ اٰتٰىنِۦَ اللّٰهُ خَيْرٌ مِّمَّآ اٰتٰىكُمْ ۚ
بَلْ اَنْتُمْ بِهَدِيَّتِكُمْ تَفْرَحُوْنَ ﴿٣٦﴾
اِرْجِعْ اِلَيْهِمْ فَلَنَاْتِيَنَّهُمْ بِجُنُوْدٍ لَّا
قِبَلَ لَهُمْ بِهَا وَلَنُخْرِجَنَّهُمْ مِّنْهَآ اَذِلَّةً وَّ
هُمْ صٰغِرُوْنَ ﴿٣٧﴾

హ|జత్ సులైమాన్‌కు లభించిన దైవదౌత్యం, దేవుని వాస్తవిక జ్ఞానం అమూల్యమైనది. దానిముందు ఇతరత్రా సిరిసంపదలు, కానుకలకు ఆయన దృష్టిలో ఎలాంటి విలువలేదు. అందుకే సబా రాణి వద్ద నుండి ఆయనకు వెండీ బంగారాలు, వజ్ర వైఢూర్యాల కానుకలు పంపబడినప్పుడు వాటి వైపు ఆయన కన్నెత్తి కూడా చూడలేదు.

ఆ విధంగా హ|జత్ సులైమాన్ (అ) తన ఆచరణ ద్వారా, తన వ్యవహారం సైద్ధాంతికమైనదేగాని, స్వలాభాలది కాదని సబా రాణి గారి దూతలకు సూచనా ప్రాయంగా తెలియపరచారు. సుప్రసిద్ధ ఖుర్‌ఆన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ దీనికి వివరణగా ఇలా వ్రాశారు: اي اَتصانعونی بمال لِاَترككم علی شرككم وملككم (ఏమిటి, మీరు ధనం ఇచ్చి నన్ను ప్రభావితుణ్ణి చేయదలిచారా? ధనం మూలంగా నేను మిమ్మల్ని – షిర్క్‌కు అనుమతించి, మీ రాజ్యాధికారం మీ వద్ద ఉండనిస్తానని అనుకుంటున్నారా?)

38. సులైమాన్ ఇలా అన్నాడు : 'సభాసదులారా! వారు విధేయులై మా వద్దకు రాకముందే ఆమె సింహాసనాన్ని ఇక్కడకు తీసుకువచ్చే వారెవరు?' 39. జిన్నుల లోని ఓ బలిష్టుడు, 'తమరు తమ స్థానం నుండి లేవక ముందే నేను దానిని మీ సమక్షంలో తెచ్చిపెడతాను. ఆపాటి శక్తి నాకుంది. నిజాయితీ తత్పరత గలవాణ్ణి కూడాను' అన్నాడు. 40. అంతలో గ్రంథజ్ఞానం గల ఒక వ్యక్తి ఇలా అన్నాడు : 'మీరు కళ్లు మూసి తెరిచే లోగా నేను దానిని మీ ముందు తెచ్చి పెట్టగలను!' అంతే. ఆ సింహాసనం తన కళ్ళెదుట ఉండటం చూసి సులైమాన్ ఇలా పలికాడు : 'ఇది నా ప్రభువు అనుగ్రహం. నేను కృతజ్ఞునిగా మసలు కుంటానో లేక కృతఘ్నుడ్ని అవుతానో పరీక్షించేందుకే ఇలా జరుగుతోంది. ఎవడు కృతజ్ఞతాపూర్వకంగా వ్యవహరిస్తాడో అతను తన (మేలు) కోసమే

قَالَ يٰٓاَيُّهَا الْمَلَؤُا اَيُّكُمْ يَاْتِيْنِيْ
بِعَرْشِهَا قَبْلَ اَنْ يَّاْتُوْنِيْ مُسْلِمِيْنَ ﴿۳۸﴾
قَالَ عِفْرِيْتٌ مِّنَ الْجِنِّ اَنَا اٰتِيْكَ بِهٖ
قَبْلَ اَنْ تَقُوْمَ مِنْ مَّقَامِكَ ۚ وَاِنِّيْ
عَلَيْهِ لَقَوِيٌّ اَمِيْنٌ ﴿۳۹﴾ قَالَ الَّذِيْ
عِنْدَهٗ عِلْمٌ مِّنَ الْكِتٰبِ اَنَا اٰتِيْكَ بِهٖ
قَبْلَ اَنْ يَّرْتَدَّ اِلَيْكَ طَرْفُكَ ۗ فَلَمَّا
رَاٰهُ مُسْتَقِرًّا عِنْدَهٗ قَالَ هٰذَا مِنْ
فَضْلِ رَبِّيْ ۖ لِيَبْلُوَنِيْٓ ءَاَشْكُرُ اَمْ
اَكْفُرُ ۗ وَمَنْ شَكَرَ فَاِنَّمَا يَشْكُرُ لِنَفْسِهٖ ۚ
وَمَنْ كَفَرَ فَاِنَّ رَبِّيْ غَنِيٌّ كَرِيْمٌ ﴿۴۰﴾

కృతజ్ఞుడుగా ఉంటాడు. మరెవరయినా కృతఘ్నునిగా వ్యవహరిస్తే నా ప్రభువు నిరపేక్షాపరుడు. గొప్ప ఉదాత్తుడు.'

---

హ్రజత్ సులైమాన్ (అ) వద్ద అసాధారణమైన బలం ఉంది. అయితే ఆయన బలప్రయోగం చేసే బదులు బలప్రదర్శన ద్వారా సబా జాతిని ఓడించాలనే వ్యూహం రచించారు. అందుకే ఆయన తన ప్రత్యేక కార్యకర్త ద్వారా సబా రాణి సింహాసనాన్ని మారిబ్ (Marib) దర్బారు నుండి జెరూసలేం (పాలస్తీనా) తెప్పించారు. సులైమాన్ నేరుగా సంప్రతింపులు జరపటానికి సబా రాణి పాలస్తీనాకు బయలు దేరిన మీదట బహుశా ఈ సింహాసనం తెప్పించబడింది.

మారిబ్ నుండి జెరూసలేం సుమారు 1500 మైళ్ళ దూరాన ఉంది. అయితే సులైమాన్ నోట ఆజ్ఞ వెలువడటమే ఆలస్యం, వజ్ర వైఢూర్యాలు, మణిమాణిక్యాలు పొదగబడిన సబారాణి పీఠం ఆయన సమక్షంలో ఉంచబడింది. ఇంత గొప్ప శక్తి ఉండి కూడా హ్రజత్ సులైమాన్‌లో గర్వం మచ్చుకయినా కనబడలేదు. పైగా ఆయన దానిని దైవకృపగా భావించి, దైవసన్నిధిలో కృతజ్ఞతాంజలి ఘటించారు.

41. సులైమాన్ ఆదేశించాడు : 'ఆమె సింహాసనం రూపురేఖలను మార్చి వేయండి. ఆమె గుర్తుపడుతుందో లేక గుర్తుపట్టని వారిలో చేరుతుందో చూద్దాం.' 42. ఆమె రాగానే, 'మీ సింహాసనం ఇలాగే ఉంటుందా?' అని అనబడింది. దానికామె, 'ఇదీ అచ్చం అలాగే ఉంది. మాకు ఇంతకుముందే తెలిసి వచ్చింది. మేము విధేయులం (ముస్లిములం) అయ్యాము' అని చెప్పింది. 43. నిజదైవాన్ని వదలి ఆమె వేటినయితే పూజించేదో అవి ఆమెను (సన్మార్గం నుండి) ఆపి ఉంచేవి. అందుకే ఆమె అవిశ్వాస జనులలో చేరి ఉండేది. 44. 'ప్రాసాదం లోనికి ప్రవేశించండి' అని ఆమెతో అనబడింది. ఆమె దానిని చూడగానే, అది నీటి కొలను అనుకుంది.

قَالَ نَكِّرُوْا لَهَا عَرْشَهَا نَنْظُرْ
اَتَهْتَدِيْٓ اَمْ تَكُوْنُ مِنَ الَّذِيْنَ لَا
يَهْتَدُوْنَ ﴿٤١﴾ فَلَمَّا جَآءَتْ قِيْلَ اَهٰكَذَا
عَرْشُكِ ؕ قَالَتْ كَاَنَّهٗ هُوَ ۚ وَ اُوْتِيْنَا
الْعِلْمَ مِنْ قَبْلِهَا وَ كُنَّا مُسْلِمِيْنَ ﴿٤٢﴾ وَ
صَدَّهَا مَا كَانَتْ تَّعْبُدُ مِنْ دُوْنِ اللّٰهِ ؕ
اِنَّهَا كَانَتْ مِنْ قَوْمٍ كٰفِرِيْنَ ﴿٤٣﴾ قِيْلَ
لَهَا ادْخُلِي الصَّرْحَ ۚ فَلَمَّا رَاَتْهُ
حَسِبَتْهُ لُجَّةً وَّ كَشَفَتْ عَنْ سَاقَيْهَا ؕ

قَالَ إِنَّهُ صَرْحٌ مُّمَرَّدٌ مِّن قَوَارِيرَ ۗ قَالَتْ رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي وَأَسْلَمْتُ مَعَ سُلَيْمَانَ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٤٤﴾

అందుకే ఆమె తన వస్త్రాన్ని పిక్కల వరకూ విప్పింది. 'ఇది అద్దాల మేడ మాత్రమే' అన్నాడు సులైమాన్. ఆమె ఇలా అంది:'నా ప్రభూ! నేను నా ఆత్మకు అన్యాయం చేసుకుంటిని. ఇప్పుడు నేను సులైమాన్‌తో పాటు సకల లోకాల ప్రభువుకు విధేయురాలినయ్యాను.'

---

సబారాణి తన రాజ్యం నుండి బయలుదేరి జెరూసలేం చేరుకుంది. ఆమె సులైమాన్ దర్బారులోనికి ప్రవేశించినప్పుడు ఆమె ఎదుట, ఏమీ తెలియనట్లుగా ఒక సింహాసనం హాజరుపరచబడింది. 'ఇది మీ సింహాసనమేనా?' అని ప్రశ్నించినప్పుడు, ఆమె ఆశ్చర్యచకితురాలైంది. వెయ్యిన్నర మైళ్ళదూరాన ఉన్న మారిబ్ దర్బారులో సురక్షితంగా ఉన్న తన అధికార పీఠం మహత్పూర్వకమయిన రీతిలో బైతుల్ మఖ్దిస్‌కి చేరటం అబ్బురపరచే విషయమే కదా!

సులైమాన్ దర్బారుకు చేరుకున్న సబా రాణి వివిధ దశలను అధిగమించి చివరికి ఒక అద్దాల మేడకు చేరుకుంది. ఆ మేడలో పరచబడిన రాళ్ళు మామూలు రాళ్ళు కావు. అవి స్వచ్ఛమయిన స్ఫటికంతో తయారు చేయబడిన పలకలు. వాటి క్రింద నీరు ప్రవహిస్తూ ఉంది. ఆమె లోనికి ప్రవేశించబోయినప్పుడు, దానిని ఒక సరస్సుగా భావించింది. సాధారణంగా నీటి కొలనులో దిగేవారు ఏ విధంగా తమ ఇజారును కాస్త పైకెత్తుతారో అలాగే ఆమె చేసింది.

మానవుడు పైపై మెరుగులను చూసి ఎలా మోసపోతాడో ఈ సంఘటన ద్వారా ఆమెకు సంకేతప్రాయంగా తెలుపబడింది. మనిషి బాహ్యంలో దేదీప్యమానంగా కనిపించే సూర్యచంద్రులను చూసి వాటిని పూజించటం మొదలెడతాడు. కాని అవి దైవం కాదు, ఈ గోచరాల వెనుక ఉన్నవాడే ఆరాధ్య దైవం.

సబా రాణి ఇప్పటి వరకూ జాతీయ ఆచార సంప్రదాయాల ననుసరించి సూర్యపూజ చేసేది. కాని సులైమాన్ వద్దకు చేరాక ఆమె చూసింది, విన్నది వేరు. ఆమె మనోమస్తిష్కాలలో దైవేతరుల పట్ల గూడుకట్టుకున్న ఔన్నత్య భావన ఒక్కసారిగా పటాపంచలైపోయింది. ఆమె బహు దైవారాధనా మతాన్ని వదలిపెట్టి ఏక దైవారాధనా ధర్మాన్ని అవలంబించసాగింది.

45. మేము సమూద్ వైపు, వారి సహోదరుడైన సాలెహ్‌ను పంపాము –'అల్లాహ్‌నే ఆరాధించండి' అనే పిలుపు ఇవ్వటానికి. అయితే వారు రెండు ముఠాలుగా చీలిపోయి, పరస్పరం పెనుగులాడుకోసాగారు. 46. అతనిలా అన్నాడు: 'నా జాతివారలారా! మీరు మేలుకు ముందు కీడు కొరకు ఎందు కింత తొందరపెడుతున్నారు. మీరు క్షమా పణకై దైవాన్ని ఎందుకు ప్రార్థించరు? ప్రార్థిస్తే మీరు కరుణించబడవచ్చుకదా!' 47. వారిలా సమాధానమిచ్చారు: 'మేము నిన్నూ, నీ వెంట ఉన్నవారినీ దరిద్రపుగొట్టులుగా భావిస్తున్నాము.' సాలెహ్ చెప్పాడు: 'మీ దరిద్రం దైవా ధీనమై ఉంది. అసలు విషయం ఏమి టంటే, మీరు పరీక్షించబడుతున్నారు.'

وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَالِحًا
أَنِ اعْبُدُوا اللَّهَ فَإِذَا هُمْ فَرِيقَانِ
يَخْتَصِمُونَ ﴿٤٥﴾ قَالَ يَا قَوْمِ لِمَ تَسْتَعْجِلُونَ
بِالسَّيِّئَةِ قَبْلَ الْحَسَنَةِ ۖ لَوْلَا تَسْتَغْفِرُونَ
اللَّهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٦﴾ قَالُوا اطَّيَّرْنَا
بِكَ وَبِمَن مَّعَكَ ۚ قَالَ طَائِرُكُمْ عِندَ
اللَّهِ ۖ بَلْ أَنتُمْ قَوْمٌ تُفْتَنُونَ ﴿٤٧﴾

---

హజ్రత్ సాలెహ్ (అలైహిస్సలాం) స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసనా సందేశం ఇవ్వటం మొదలెట్టగానే ఆయన జాతివారు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఆ జాతిలో బడాబాబులుగా చెలామణీ అయ్యేవారంతా బడాయికి పోయి ప్రవక్త పిలుపును ఖాతరు చేయలేదు. అయితే సామాన్య జనులలో కొద్దిమంది మాత్రం ఆయన పిలుపుకు సకారాత్మకంగా స్పందించారు.

ఈ రెండు వర్గాల వారిలో విభేదం తీవ్రరూపం దాల్చింది. బడాబాబులు చిన్న వారి నుద్దేశించి, మేము మీ మాట వినాల్సిన అవసరం లేదనేవారు. ఒకవేళ మా తిరస్కారవైఖరికి శాస్తిగా దైవాగ్రహాన్ని తేదలిస్తే తీసుకురండి అని దబాయించేవారు. వారిపై ఎప్పుడయినా ఏదయినా ఆపద విరుచుకుపడితే, ఇదంతా సాలెహ్ మూలంగా అతని సహచరుల మూలంగా చుట్టుకున్న దరిద్రం అని నిష్ఠూరంగా అనేవారు. హజ్రత్ సాలెహ్‌ను, ఆయన సందేశాన్ని పరిహసించటానికి చెప్పే మాటలివి!

వారికి మంచి రోజులు వచ్చినా, చెడ్డ రోజులు వచ్చినా అదంతా దైవం తరఫుననే. కాని వారు తమకు మంచి రోజులు వచ్చినప్పుడు బీరాలు పోయేవారు. చెడ్డరోజులు వచ్చినప్పుడు అసత్య ఆరోపణలకు దిగేవారు.

వారి మధ్య సత్యసందేశహరుడు ప్రభవించటం వారి పాలిట దేవుని తరఫున ఒక పరీక్ష. వారు సత్యాన్ని పసిగట్టి దానిని సమర్థిస్తారా? లేక అంధులుగా, బధిరులుగా వ్యవహరిస్తారా? అని పరీక్షించటం జరిగింది. కాని వారిలో అత్యధికులు పాక్షిక సాపేక్షిక విషయాలలో పడి అసలు విషయాన్ని గ్రహించలేకపోయారు.

48. ఆ పట్టణంలో నవ ముష్కర మూక ఒకటుండేది. భువిలో కల్లోలం సృష్టించటమే వారి పని. సంస్కరణ అంటేనే వారికి గిట్టదు. 49. వాళ్లు ఈ విధంగా కూడబలుక్కున్నారు : 'మేము అతనినీ, అతని సహచరులను గుట్టుచప్పుడు కాకుండా కడతేరుస్తాం అని ఒట్టేసుకోండి. తరువాత అతని సంరక్షకులతో, అతని ఇంటివారు చంపబడినపుడు మేమక్కడ లేమని చెప్పేద్దాం. మేము చెప్పేది నిజం అని అందాం.' 50. ఈ విధంగా అక్కడ వారొక ఎత్తుగడవేస్తే, మేము కూడా ఒక ఎత్తుగడ వేశాము. దాని వాసన కూడా వారికి సోకలేదు. 51. ఇక చూడండి వారి ఎత్తుగడ ఎలా బెడిసికొట్టిందో! మేము వాళ్ళనూ, వారి జాతినంతటినీ తుడిచి పెట్టేశాము. 52. అవిగో వారి నివాస గృహాలు! వారి దురాగతాల కారణంగా అవి నిర్మానుష్యంగా పడి ఉన్నాయి. నిశ్చయంగా ఇందులో తెలుసుకోగల జనులకు గుణపాఠం ఉంది. 53. ఇకపోతే, మేము విశ్వసించి, భయభక్తులతో వ్యవహరించే వారిని కాపాడాము.

وَ كَانَ فِي الْمَدِيْنَةِ تِسْعَةُ رَهْطٍ
يُّفْسِدُوْنَ فِي الْاَرْضِ وَ لَا
يُصْلِحُوْنَ ﴿٤٨﴾ قَالُوْا تَقَاسَمُوْا بِاللّٰهِ
لَنُبَيِّتَنَّهٗ وَ اَهْلَهٗ ثُمَّ لَنَقُوْلَنَّ لِوَلِيِّهٖ مَا
شَهِدْنَا مَهْلِكَ اَهْلِهٖ وَ اِنَّا
لَصٰدِقُوْنَ ﴿٤٩﴾ وَ مَكَرُوْا مَكْرًا وَّ مَكَرْنَا
مَكْرًا وَّ هُمْ لَا يَشْعُرُوْنَ ﴿٥٠﴾ فَانْظُرْ كَيْفَ
كَانَ عَاقِبَةُ مَكْرِهِمْ ۙ اَنَّا دَمَّرْنٰهُمْ وَ
قَوْمَهُمْ اَجْمَعِيْنَ ﴿٥١﴾ فَتِلْكَ بُيُوْتُهُمْ
خَاوِيَةًۢ بِمَا ظَلَمُوْا ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿٥٢﴾ وَ اَنْجَيْنَا الَّذِيْنَ
اٰمَنُوْا وَ كَانُوْا يَتَّقُوْنَ ﴿٥٣﴾

ఆ జాతిలో తొమ్మిది మంది సర్దారులుండేవారు. వారు తమ పెద్దరికాన్ని నిలుపుకోవటానికి సత్యాన్ని చిన్నదిగా చూపించేవారు. ఈ రకమయిన ప్రయత్నం భువిలో ఎక్కడ జరిగినా అది అతి పెద్ద అరాచకమే.

ఈ సర్దారులు చివరి ఘట్టంలో ఏకంగా దైవప్రవక్తనే హత మార్చాలని కుట్ర పన్నారు. అయితే వారి కుటిల పన్నాగం అమలు కాకముందే దేవుడు వారిని పట్టుకున్నాడు. వారి దౌరతనం దేవుని వ్యూహరచన ముందు దేనికీ పనికిరాలేదు. వారి ప్రాచీన బస్తీలు ప్రస్తుతం కూలిపోయిన శిథిలాలుగా మిగిలి ఉన్నాయి.

ఈ విధమయిన చారిత్రక సంఘటనలలో గొప్ప గుణపాఠం అంతర్లీనమై ఉంది. అయితే దైవసంప్రదాయం వెలుగులో ఆలోచించేవాడే దీని నుండి పాఠం నేర్చుకుంటాడు. దీనికి భిన్నంగా ఈ సంఘటనలను కేవలం ప్రకృతి వైపరీత్యంగా తలపోసేవారు ఎన్నటికీ గుణపాఠం గ్రహించరు.

54. లూత్ తన జాతివారితో ఇలా అన్నప్పుడు (ఏం జరిగిందో చూడండి): 'మీరు చూస్తూనే నీతిబాహ్యమైన పనికి పాల్పడతారా? 55. అవ్వ! మీరు స్త్రీలను వదిలేసి, పురుషులతో మీ కామతాపం చల్లార్చుకుంటారా!? మీరు మరీ మూర్ఖులుగా ప్రవర్తిస్తున్నారు. 56. అప్పుడు అతని జాతివారి నుండి ఈ సమాధానం తప్ప మరొకటి రాలేదు : 'లూత్ ఇంటి వారిని మీ బస్తీ నుండి వెళ్ళగొట్టండి. వీళ్ళు మహా పవిత్రులుగా తయారవుతున్నారు.' 57. తరువాత మేము అతనిని, అతని వెంట ఉన్నవారిని రక్షించాము – ఒక్క అతని అర్ధాంగిని తప్ప! ఆమె వెనక ఉండేవారి సరసన చేరుతుందని మేము ముందే నిర్ధారించాము.

وَلُوْطًا اِذْ قَالَ لِقَوْمِهٖۤ اَتَاْتُوْنَ
الْفَاحِشَةَ وَ اَنْتُمْ تُبْصِرُوْنَ ﴿۵۴﴾ اَىِٕنَّكُمْ
لَتَاْتُوْنَ الرِّجَالَ شَهْوَةً مِّنْ دُوْنِ
النِّسَآءِ ؕ بَلْ اَنْتُمْ قَوْمٌ تَجْهَلُوْنَ ﴿۵۵﴾
فَمَا كَانَ جَوَابَ قَوْمِهٖۤ اِلَّاۤ اَنْ قَالُوْۤا
اَخْرِجُوْۤا اٰلَ لُوْطٍ مِّنْ قَرْيَتِكُمْ ۚ اِنَّهُمْ
اُنَاسٌ يَّتَطَهَّرُوْنَ ﴿۵۶﴾ فَاَنْجَيْنٰهُ وَ اَهْلَهٗۤ
اِلَّا امْرَاَتَهٗ ۫ قَدَّرْنٰهَا مِنَ
الْغٰبِرِيْنَ ﴿۵۷﴾ وَ اَمْطَرْنَا عَلَيْهِمْ مَّطَرًا ۚ
فَسَآءَ مَطَرُ الْمُنْذَرِيْنَ ﴿۵۸﴾ قُلِ الْحَمْدُ ع

لِلّٰهِ وَ سَلٰمٌ عَلٰى عِبَادِهِ الَّذِيْنَ
اصْطَفٰى ۗ آٰللّٰهُ خَيْرٌ اَمَّا يُشْرِكُوْنَ ۝٥٩

58. మేము వారిపై ప్రచండమైన వాన కురిపించాము. హెచ్చరిక చేయబడిన ఆ మూకపై కురిపించబడిన వాన ఎంత ఘోరంగా పరిణమించిందో చూశారుగా!

59. ఇలా అను : స్తోత్రం అల్లాహ్‌కే శోభాయమానం. ఆయన ప్రత్యేకంగా ఎన్నుకున్న దాసులపై శాంతి కలుగు గాక! చెప్పండి, అల్లాహ్ మేలా? లేక వారు సహవర్తులుగా ఎంచినవారా?

లూత్ జాతి వారు రసా స్వాదనలో బరి తెగించిపోయి, నూనూగు మీసాల కుర్రాళ్ళ వెనుకపడ్డారు. దైవప్రవక్త హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) తన జాతి వారి అంతరాత్మను మేల్కొల్పుతూ “దైవదాసులారా! మీకు చూడటానికి కళ్ళు ఇవ్వబడ్డాయి. మంచీ చెడులను పసిగట్టే విచక్షణా జ్ఞానం ప్రసాదించబడింది. మరలాంటప్పుడు మీరు బాహాటంగా నీతిమాలిన పనికి పాల్పడతారేమిటి?’

ఆ జాతి వారివద్ద సమంజసమయిన సమాధానం లేకపోయింది. వారు దైవప్రవక్త మాటల్ని సహేతుకంగా ఎదుర్కొనలేక ప్రవక్తకు వ్యతిరేకంగా చర్యకు సిద్ధమయ్యారు. అయితే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు దేవుని తీర్పు రావటం తథ్యం. అందుకే దేవుడు నిప్పుల వర్షం కురిపించి ఆ జాతి వారిని అంతమొందించాడు. ఈ దైవనిర్ణయం నుండి స్వయంగా ముష్రిక్కు అయిన ప్రవక్త లూత్ భార్య కూడా తప్పించుకోలేకపోయింది. దేవుని సమక్షంలో బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం లాంటివి పనికిరావు. మనిషి వ్యక్తిగత కర్మలనుబట్టే దైవనిర్ణయం ఉంటుంది.

చరిత్రలోని ఈ సంఘటనలపై యోచన చేసిన వ్యక్తి, సర్వకాల సర్వావస్థల్లో మానవ మార్గదర్శకత్వం కొరకు మహత్తర ఏర్పాటు చేసిన దైవాన్ని కృతజ్ఞతా పూర్వకంగా మొరపెట్టుకోకుండా మానడు. అంతేకాదు, దైవప్రణాళికను అర్థం చేసుకుని, దానిని నెరవేర్చటానికి తమ జీవితాలను అంకితం చేసిన త్యాగమూర్తుల పట్ల కూడా అతని ఆంతర్యం కృతజ్ఞతాభావంతో నిండిపోతుంది.

أَمَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ وَ
أَنْزَلَ لَكُمْ مِّنَ السَّمَآءِ مَآءً ۚ فَأَنْۢبَتْنَا بِهٖ
حَدَآئِقَ ذَاتَ بَهْجَةٍ ۚ مَا كَانَ لَكُمْ أَنْ
تُنْۢبِتُوْا شَجَرَهَا ۗ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ ۗ بَلْ
هُمْ قَوْمٌ يَّعْدِلُوْنَ ﴿٦٠﴾ أَمَّنْ جَعَلَ
الْأَرْضَ قَرَارًا وَّجَعَلَ خِلٰلَهَآ أَنْهٰرًا وَّ
جَعَلَ لَهَا رَوَاسِيَ وَ جَعَلَ بَيْنَ
الْبَحْرَيْنِ حَاجِزًا ۗ ءَاِلٰهٌ مَّعَ اللّٰهِ ۗ بَلْ
أَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٦١﴾

◆ 60. భూమ్యాకాశాలను సృష్టించినదెవరు? మీకోసం ఆకాశం నుండి నీటిని కురిపించినదెవరు? తరువాత మేము దాని ద్వారా అందము చిందే తోటల్ని ఉత్పన్నం చేశాము. ఆ తోటల్ని ఉత్పన్నం చేయటమన్నది మీ వల్ల అయ్యే పని కాదు. ఏమిటి, అల్లాహ్‌తో పాటు మరో దేవుడు కూడా ఉన్నాడా? అసలు విషయం ఏమిటంటే వారు మధ్యేమార్గం పట్ల విముఖత చూపే జనులు.
61. చెప్పండి, భూమిని నివాస యోగ్యంగా చేసినదెవరు? అందులో నదీనదాలను ఎవరు ప్రవహింపజేశారు? దాని స్థిరత్వం కోసం ఆయనే పర్వతాలను ప్రతిష్ఠించాడు. (రెండు) సముద్రాల మధ్య అడ్డు తెరను వేశాడు. మరైతే, అల్లాహ్‌తో పాటు మరో దేవుడు కూడా ఉన్నాడా? కాని వారిలోని అనేకులు తెలియనివారే.

---

ఈ జగతి మన ఊహలకు అందనంత ఉన్నతమయింది. దీని ఔన్నత్యం ముందు అపమార్గానికి లోనైన వారు చేసే వర్ణనలు, చెప్పే మాటలు దేనికీ సరిపోవు. వారు ప్రాచీన బహుదైవారాధకులు కానివ్వండి, ఆధునిక నాస్తికులు కానివ్వండి.

అసంఖ్యాకమయిన వస్తువులను సృష్టించి వాటిని సువిశాలమయిన అంతరిక్షంలో క్రియాశీలంగా చేయటం, భూమిని అత్యుత్తమయిన హంగులతో నివాస యోగ్యంగా చేయటం, నీరు వృక్షాల వంటి అరుదైన వస్తువులను పుష్కలంగా ఉనికిలోనికి తీసుకురావటం, నీటిలోని ఉపరితలపు ఒత్తిడి (Surface Tension) ద్వారా ఉప్పు నీటిని తియ్యని నీరు నుండి వేరు చేయటం– ఇలాంటివే మరెన్నో పనులు దైవేతరులు చేయగలవా? ఏదయినా అంధ ప్రకృతి శాసనం వీటన్నింటినీ ఉనికిలోనికి తేగలదా?

యదార్ధమేమిటంటే; ఒక్కడయిన అల్లాహ్ తప్ప వేరితర ప్రాతిపదికలపై ఈ జగతిని నిర్వచించటం అసంబద్ధం. అసలది నిర్వచనమే కాదు, అదొక విముఖత, అది వట్టి బూటకం!

أَمَّنْ يُجِيبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوءَ وَيَجْعَلُكُمْ خُلَفَاءَ الْأَرْضِ ۗ أَإِلَٰهٌ مَعَ اللَّهِ ۚ قَلِيلًا مَا تَذَكَّرُونَ ﴿٦٢﴾ أَمَّنْ يَهْدِيكُمْ فِي ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ وَمَنْ يُرْسِلُ الرِّيَاحَ بُشْرًا بَيْنَ يَدَيْ رَحْمَتِهِ ۗ أَإِلَٰهٌ مَعَ اللَّهِ ۚ تَعَالَى اللَّهُ عَمَّا يُشْرِكُونَ ﴿٦٣﴾ أَمَّنْ يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ وَمَنْ يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالْأَرْضِ ۗ أَإِلَٰهٌ مَعَ اللَّهِ ۚ قُلْ هَاتُوا بُرْهَانَكُمْ إِنْ كُنْتُمْ صَادِقِينَ ﴿٦٤﴾

62. దీనుడు మొరపెట్టుకుంటున్నప్పుడు, అతని మొరను ఆలకించి, అతని బాధను దూరం చేసేవాడెవడు? మిమ్మల్ని భువికి వారసుల్ని చేసినదెవరు? ఏమిటి, అల్లాహ్‌తో పాటు మరో దేవుడు కూడా ఉన్నాడా? మీరైతే ఉపదేశం గ్రహించేది బహుస్వల్పం. 63. నేలపైనా, సముద్రాలలోని చీకట్లలోనూ మీకు దారి చూపేది ఎవరు? తన కారుణ్యజల్లుకు ముందు పవనాలను శుభసూచకంగా పంపేది ఎవరు? ఏమిటి, అల్లాహ్‌తో పాటు మరో దేవుడు కూడా ఉన్నాడా? వారు కల్పించే భాగస్వాములకు (షిర్క్‌కు) అల్లాహ్ అతీతుడు, ఎంతో ఉన్నతుడు. 64. సృష్టిని ఆరంభించినదెవరు? దానిని మళ్ళీ పునరావృతం చేయగలవాడెవడు? భూమ్యాకాశాల నుండి మీకు జీవనోపాధిని సమకూర్చేది ఎవరు? ఏమిటి, అల్లాహ్‌తో పాటు మరో దేవుడు కూడా ఉన్నాడా? వారికి చెప్పు : 'మీరు సత్యసంధులే అయితే, దాని ప్రమాణం తీసుకురండి.'

---

ఒక అవసరార్థుని అవసరం తీరాలంటే జగతిలోని కారకాలన్నింటి మధ్యన సమన్వయం అవసరం. తిరుగులేని అల్లాహ్ తప్ప విస్తృత ప్రాతిపదికపై ఈ కారకాలను సమన్వయపరచే వాడెవడు?

అలాగే ఒక జాతి వైదొలగటం, దాని స్థానంలో మరో జాతి రావటం, సముద్ర నౌకల ద్వారా, ఆధునిక యుగంలో విమానాల ద్వారా లబ్ధి పొందుతూ చీకట్లలో, వెలుగులో సుదీర్ఘ ప్రయాణం చేయటం, సముద్రం నుండి ఆవిరి పైకి వెళ్ళి వర్షం రూపంలో కురవటం, వస్తువులను శూన్యం నుండి ఉనికిలోనికి తీసుకు రావటం, మళ్లీ వాటిని పునరావృతం చేయటం, విస్తృత ప్రాతిపదికపై మనిషి కొరకు అన్ని రకాల ఉపాధిని సమకూర్చటం– ఇవన్నీ దైవస్థాయి పనులు. మహోన్నతుడైన దేవుడే ఈ పనులన్నీ నిర్వహించగలడు.

పుడమిపై సంభవించే సంఘటనలన్నింటి పరిస్థితి యిదే. ఇక్కడ ఒక్కగానొక్క సంఘటనను ఉనికిలోనికి తేవటానికి అసంఖ్యాకమయిన కారకాలు అవసరమవు తాయి. సర్వ సృష్టికి కర్త, పాలకుడైన వాడు మాత్రమే దీనిని ప్రస్ఫుటం చేయగలడు. మరలాంటప్పుడు మనిషి ఆ ఒక్క దైవాన్ని కాదని వేరొకరిని తన దాస్య భావానికి కేంద్ర బిందువుగా చేసుకోవటం ఎంత అవివేకం!?

قُلْ لَّا يَعْلَمُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ
الْغَيْبَ اِلَّا اللّٰهُ ۭ وَمَا يَشْعُرُوْنَ اَيَّانَ
يُبْعَثُوْنَ ۝65 بَلِ ادّٰرَكَ عِلْمُهُمْ فِي
الْاٰخِرَةِ ۣ بَلْ هُمْ فِيْ شَكٍّ مِّنْهَا ۫ بَلْ
هُمْ مِّنْهَا عَمُوْنَ ۝66 وَقَالَ الَّذِيْنَ
كَفَرُوْٓا ءَاِذَا كُنَّا تُرٰبًا وَّاٰبَاۗؤُنَآ اَىِٕنَّا
لَمُخْرَجُوْنَ ۝67 لَقَدْ وُعِدْنَا هٰذَا نَحْنُ
وَاٰبَاۗؤُنَا مِنْ قَبْلُ ۙ اِنْ هٰذَآ اِلَّآ
اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝68 قُلْ سِيْرُوْا فِي
الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُجْرِمِيْنَ ۝69

65. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'భూమ్యాకాశాలలో అగోచర విషయాల జ్ఞానం కలవాడు అల్లాహ్ తప్ప వేరెవడూ లేడు. వారెప్పుడు లేపబడతారన్నదీ వారికి తెలియదు.' 66. పైగా పరలోకం విషయంలో వారి పరిజ్ఞానంపై స్తబ్ధత ఆవరించింది. అసలు ఈ వ్యవహారంలో వారు సంశయానికి లోనయ్యారు. లేదు ... వారు అంధులై పోయారు. 67. తిరస్కారానికి ఒడిగట్టిన వారిలా అన్నారు : 'ఏమిటి, మేమూ, మా తండ్రీ తాతలు మట్టయి పోయాక కూడా మేము భూమిలో నుండి వెలికి తీయబడ తామా? 68. ఈ వాగ్దానం మాకూ చేయ బడింది. అంతకు మునుపు మా పూర్వీకులకు కూడా చేయబడింది. ఇవన్నీ ప్రాచీన కాలపు కట్టుకథలు తప్ప మరేమీ కావు.' 69. వారికి చెప్పు: 'భూమిలో సంచరించి, అపరాధులకు పట్టిన గతేమిటో చూడండి.'

---

ప్రవక్తలు ప్రభవించిన ఏ జాతివారు కూడా పరలోకాన్ని పూర్తిగా తిరస్కరించ లేదు. కాకపోతే వారు దైవప్రవక్త ప్రబోధించిన పరలోక భావనా రీతిని మాత్రమే తిరస్కరించేవారు. పరలోక వ్యవహారం తమ కోసం కాదని, అది అన్యుల కోసమని జనులు తలపోసేవారు. అయితే ప్రవక్తలు వచ్చి, ఆ వ్యవహారం అన్యులకు వర్తించినట్లే మీక్కూడా వర్తిస్తుందని ప్రబోధించేవారు. తమ పెద్దలను ఆశ్రయిస్తే చాలు, పర లోకంలో వారే తమను గండం నుండి గట్టెక్కిస్తారని జనులు నమ్మేవారు. అయితే

దైవకారుణ్యమే మనిషికి పనికి వస్తుందని, పెద్దల సిఫార్సు ఏదీ అక్కడ ప్రయోజనం చేకూర్చదని ప్రవక్తలు ఉద్బోధించేవారు.

ఈ కారణంగానే వారు పరలోకంలో ఒక రకమయిన మానసిక ప్రతిష్ఠంభనకు లోనై ఉండేవారు. ఒక్కోసారి కొంతమంది తలబిరుసులు పరలోకం గురించి ఎంతో అసంబద్ధంగా, అసభ్యంగా కూడా మాట్లాడేవారు. కాని సామాన్య జనులు మాత్రం పరలోక భావనను నిరాకరించేవారు. కాకపోతే ప్రవక్త ప్రబోధించిన తీరులో పరలోకాన్ని విశ్వసిస్తే వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించుకుపోయేలా అనిపించేది. అందుకే వారి మనసు దానిని అంగీకరించేందుకు ఒప్పుకునేది కాదు. ఈ కారణంగానే వాళ్ళు పరలోకానికి సంబంధించిన ఆధారాలపై గంభీరంగా ఆలోచించేవారు కాదు. ఆ విషయంలో వారు చెవిటివారుగా, గుడ్డివారుగా వ్యవహరించేవారు.

వాస్తవానికి జాతుల గురించి తీర్పు చేయడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు అద్వితీయుడైన దైవానికి మాత్రమే ఉన్నాయి. ఆయన పాక్షికంగా ఈ ప్రపంచంలో కూడా తన తీర్పును విధించగలడు. పరలోకంలోనైతే సంపూర్ణంగా జాతులన్నింటిపై తన తీర్పును విధించగలడు.

70. వారి స్థితిపై ఆవేదన చెందకు. వారు పన్నే పన్నాగాలకు నీ మనసు నొచ్చుకో రాదు సుమా! 71. 'మీరు చెప్పేదే నిజ మయితే ఆ వాగ్దానం ఎప్పుడు నెరవేరు తుంది?' అని వారు (వ్యంగ్యంగా) అంటారు. 72. వారితో అను: 'దేని గురించి మీరు తొందరపెడుతున్నారో బహుశా అందులో ఎంతో కొంత ఈ పాటికి మిమ్మల్ని సమీపించి ఉండవచ్చు.' 73. నిశ్చయంగా నీ ప్రభువు ప్రజా బాహుళ్యం పట్ల గొప్ప అనుగ్రహశాలి. కాని వారిలో అత్యధికులు కృతజ్ఞతలు తెలుపుకోరు. 74. నిశ్చయంగా వారి అంతర్యాలు దాచి ఉంచేవీ, బహిర్గతం చేసేవీ – అన్నీ నీ ప్రభువుకు తెలుసు. 75. భూమ్యాకాశాలలో దాగివున్న ఏ వస్తువు కూడా స్పష్టమయిన గ్రంథంలో నమోదవకుండా లేదు.

وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُنْ فِيْ ضَيْقٍ
مِّمَّا يَمْكُرُوْنَ ۝ وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا
الْوَعْدُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝ قُلْ عَسٰى
اَنْ يَّكُوْنَ رَدِفَ لَكُمْ بَعْضُ الَّذِيْ
تَسْتَعْجِلُوْنَ ۝ وَاِنَّ رَبَّكَ لَذُوْ
فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَشْكُرُوْنَ ۝ وَاِنَّ رَبَّكَ لَيَعْلَمُ مَا تُكِنُّ
صُدُوْرُهُمْ وَمَا يُعْلِنُوْنَ ۝ وَمَا مِنْ
غَآئِبَةٍ فِي السَّمَآءِ وَالْاَرْضِ اِلَّا فِيْ
كِتٰبٍ مُّبِيْنٍ ۝

"ఆవేదన చెందుకు", చిన్న బుచ్చుకోకు, వారు పన్నే పన్నాగాలకు కృంగిపోకు – ఈ మార్గంలో దుఃఖం, ఆవేదన కలిగినంత మాత్రాన నిరాశ చెందకూడదు. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా, ఎట్టకేలకు విజయం సత్యానిదే, సత్యబలం ఉన్న వర్గానిదే అవుతుంది.

సత్యసందేశహరుని వ్యతిరేకులు అతనిని వ్యతిరేకిస్తున్నప్పుడు తాము కేవలం ఒక వ్యక్తిని వ్యతిరేకిస్తున్నామని అనుకుంటారు. కాని వారు వ్యతిరేకించేది ఒక వ్యక్తిని కాదు, దైవాన్ని అన్న విషయాన్ని వారు అర్థం చేసుకోరు. పరీక్షా గడువు ముగిసే వరకే ఈ పరిస్థితి. పరీక్షా గడువు ముగియగానే దేవుని శక్తులు ప్రస్ఫుటం అయి వ్యతిరేకులను నామరూపాల్లేకుండా తుద ముట్టిస్తాయి. మనిషి తనకు ఇవ్వబడిన పరీక్షా గడువును విశృంఖలత్వపు గడువుగా భావిస్తే అంతకన్నా మూర్ఖత్వం మరొకటి ఉండదు.

76. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ ఇస్రాయీల్ వంశీయులు విభేదించుకునే ఎన్నో విషయాలలోని వాస్తవికతను తేటతెల్లం చేస్తున్నది. 77. విశ్వాసుల పాలిట ఇది మార్గదర్శిని, కారుణ్య వాహిని. 78. నిశ్చయంగా నీ ప్రభువు తన ఆజ్ఞానుసారం వారి మధ్యన తీర్పు చేస్తాడు. ఆయన మహాశక్తిశాలి, మహాజ్ఞాని. 79. కాబట్టి నీవు అల్లాహ్‌నే నమ్ముకో. నిస్సందేహంగా నీవు స్పష్టమయిన ధర్మంపై ఉన్నావు. 80. నీవు మృతులకు వినిపించలేవు. వెనుతిరిగి పోయే బధిరులకు కూడా నీవు నీ పిలుపును వినిపించలేవు. 81. అలాగే నీవు అంధులకు కూడా మార్గభ్రష్టత నుండి కాపాడి, సన్మార్గం చూపలేవు. మా వచనాలను నమ్మి, విధేయత చూపే వారికి మాత్రమే నీవు వినిపించగలవు.

إِنَّ هَٰذَا الْقُرْآنَ يَقُصُّ عَلَىٰ بَنِي
إِسْرَائِيلَ أَكْثَرَ الَّذِي هُمْ فِيهِ
يَخْتَلِفُونَ ﴿٧٦﴾ وَإِنَّهُ لَهُدًى وَرَحْمَةٌ
لِلْمُؤْمِنِينَ ﴿٧٧﴾ إِنَّ رَبَّكَ يَقْضِي بَيْنَهُمْ
بِحُكْمِهِ ۚ وَهُوَ الْعَزِيزُ الْعَلِيمُ ﴿٧٨﴾
فَتَوَكَّلْ عَلَى اللَّهِ ۖ إِنَّكَ عَلَى الْحَقِّ
الْمُبِينِ ﴿٧٩﴾ إِنَّكَ لَا تُسْمِعُ الْمَوْتَىٰ وَلَا
تُسْمِعُ الصُّمَّ الدُّعَاءَ إِذَا وَلَّوْا
مُدْبِرِينَ ﴿٨٠﴾ وَمَا أَنْتَ بِهَادِي الْعُمْيِ
عَنْ ضَلَالَتِهِمْ ۖ إِنْ تُسْمِعُ إِلَّا مَنْ
يُؤْمِنُ بِآيَاتِنَا فَهُمْ مُسْلِمُونَ ﴿٨١﴾

---

మనిషికి కళ్లు, చెవులు, మేధస్సు వంటి శక్తులున్నాయి. ఈ శక్తులను గనక అతను సరైన రీతిలో సద్వినియోగం చేసుకుంటే ఖచ్చితంగా అవి యదార్థాలను

తెలుసుకునే సాధనాలుగా ఉపయోగపడతాయి. కాని ఒకవేళ ఎవరయినా కృత్రిమ భావనలకు లొంగిపోతే అతనిలోని అవగాహనా శక్తి స్తంభించిపోతుంది. అతని దృష్టికి యదార్థం స్పష్టంగా ముందుకు వస్తుంది. కాని అతను గుడ్డివాడుగా ప్రవర్తిస్తాడు. వాస్తవమేమంటే ఈ ప్రపంచంలో మార్గాన్ని చూడదలచిన వానికి మార్గం చూపించటం సాధ్యమే. మార్గం తెలుసుకోవాలన్న ఆసక్తే లేనివానికి ఏ మార్గదర్శకుని దర్శకత్వం కూడా ఉపకరించదు.

మనిషి సత్యకాముకుడు కావాలంటే అతనిలో 'స్వీకృత గుణం' అవశ్యంగా ఉండాలి. విషయం ప్రామాణిక ఆధారాలతో ముందుకు వచ్చినప్పుడు దానిని వెంటనే అంగీకరించే వానికే, తన జీవితాన్ని తదనుగుణంగా మలచుకునేవానికే ఈ లోకంలో సన్మార్గం లభిస్తుంది.

దైవసందేశం ముందు లొంగని వారు చివరకు దైవనిర్ణయం ముందు లొంగిపోక తప్పదు. కాని ఆ సమయంలోని లొంగుబాటు ఎవరికీ ఏవిధంగానూ లాభం చేకూర్చదు.

82. (వారికి వ్యతిరేకంగా) విషయం వారిపై వచ్చిపడినపుడు, మేము వారికోసం భూమి నుండి ఒక 'దాబ్బహ్' (మానవేతర జీవి)ని వెలికితీస్తాము. అది వారితో మాట్లాడుతుంది. ఎందుకంటే జనులు మా వచనాలను (సూచనలను) నమ్మేవారు కారు. 83. ఆ రోజు మేము ప్రతి మానవ సముదాయం నుండి మా ఆయతులను అసత్యాలుగా చిత్రీకరించిన ఒక్కొక్క సమూహాన్ని సమీకరిస్తాము. తరువాత వారు వివిధ శ్రేణులుగా విభజించబడతారు. 84. కడకు వారంతా ప్రోగైన తరువాత, 'మీకు నా ఆయతులను గురించి పూర్తిగా తెలియక పోయినప్పటికీ, వాటిని మీరు అసత్యంగా ముద్ర వేశారు. అవునా? లేదంటే మీరు మరేం చేసేవారో చెప్పండి?' అని దేవుడు అడుగుతాడు.

وَإِذَا وَقَعَ الْقَوْلُ عَلَيْهِمْ أَخْرَجْنَا لَهُمْ
دَابَّةً مِّنَ الْأَرْضِ تُكَلِّمُهُمْ أَنَّ
النَّاسَ كَانُوا بِآيَاتِنَا لَا يُوقِنُونَ ﴿٨٢﴾ وَ
يَوْمَ نَحْشُرُ مِن كُلِّ أُمَّةٍ فَوْجًا مِّمَّن
يُكَذِّبُ بِآيَاتِنَا فَهُمْ يُوزَعُونَ ﴿٨٣﴾ حَتَّىٰ
إِذَا جَاءُوا قَالَ أَكَذَّبْتُم بِآيَاتِي وَلَمْ
تُحِيطُوا بِهَا عِلْمًا أَمَّاذَا كُنتُمْ
تَعْمَلُونَ ﴿٨٤﴾ وَوَقَعَ الْقَوْلُ عَلَيْهِم بِمَا
ظَلَمُوا فَهُمْ لَا يَنطِقُونَ ﴿٨٥﴾ أَلَمْ يَرَوْا
أَنَّا جَعَلْنَا اللَّيْلَ لِيَسْكُنُوا فِيهِ وَالنَّهَارَ

مُبْصِرًا ۗ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ
يُؤْمِنُونَ ﴿٨٦﴾

85. ఆ విధంగా వారిపై మాట పూర్తవు
తుంది. ఎందుకంటే వారు దుర్మార్గానికి
ఒడిగట్టేవారు. అందువల్ల వారు నోరు
మెదపలేరు. 86. ఏమిటి, ప్రజలు
విశ్రాంతి తీసుకునే నిమిత్తం మేము
రాత్రిని చేయటాన్ని వారు చూడలేదా?
ఇంకా పగటిని చూడగలిగేదిగా
చేశాము. నిశ్చయంగా ఇందులో
విశ్వసించే జనులకు సూచనలున్నాయి.

---

ప్రపంచ చరిత్రకు ముగింపు ఇవ్వాలని అల్లాహ్ నిర్ణయించుకున్నప్పుడు చివరి సంకేతాలుగా కొన్ని అసాధారణ సంఘటనలు సంభవిస్తాయి. వాటిలో దాబ్బహ్ (అనే జంతువు) ప్రస్ఫుటమవటం ఒకటి. మానవ సందేశకుల నోట వెలువడిన విషయాన్ని అంగీకరించని జనులకు మానవేతర సృష్టి ద్వారా ప్రకటన చేయించటం జరుగుతుంది. అయితే ఈ పరీక్ష ఆఖరి ఘట్టంలోనే జరుగుతుంది' ప్రారంభంలో జరగదు.

ప్రళయ దినాన జనులంతా హాజరైనప్పుడు వారు రెండు సమూహాలుగా వర్గీకరించబడతారు. అంగీకరించినవారు ఒక వైపున, అంగీకరించనివారు మరో వైపున వేరు పరచబడతారు. ఆ తర్వాత అవిశ్వాసులనుద్దేశించి; మీరు సత్యాన్ని నిరాకరించటం వెనుక ఉన్న ఆధారమేదీ? అని ప్రశ్నించబడుతుంది. ఆ సమయంలో వారు నోరు మెదపరు. దీనినిబట్టి వారు కేవలం మంకుతనం, దురభిమానం కారణంగానే సత్యాన్ని తృణీకరించారని రూఢీ అవుతుంది. సత్యసందేశ ప్రదాత నోటితో చెప్పే మాటలతోపాటు రేయింబవళ్ళు కూడా తమ మూగభాషలో సత్యాన్ని చాటి చెబుతుండేవి. రాత్రి నిద్ర ఒక విధంగా మృత్యువును పోలినది. ఉదయాన మెలకువ రావటం మలిసారి జీవితానికి సంకేతం లాంటిది. సత్యాన్ని చాటి చెప్పే ఇన్ని అసాధారణ ఏర్పాట్లు ఉండి కూడా వారు సత్యాన్ని తెలుసుకోలేకపోయారు.

وَيَوْمَ يُنْفَخُ فِي الصُّورِ فَفَزِعَ مَنْ فِي
السَّمَاوَاتِ وَمَنْ فِي الْأَرْضِ إِلَّا مَنْ
شَاءَ اللَّهُ ۚ وَكُلٌّ أَتَوْهُ دَاخِرِينَ ﴿٨٧﴾

87.శంఖం ఊదబడిన రోజున భూమ్యా
కాశాలలో ఉన్నవన్నీ కలవరం
చెందుతాయి – అయితే దేవుడు కోరిన
వారికి మాత్రం ఈ కలవరం ఉండదు.
అందరూ ఆయన ముందు నిస్సహాయులై
హాజరవుతారు. 88. నీవు పర్వతాలను

وَتَرَى الْجِبَالَ تَحْسَبُهَا جَامِدَةً وَّهِيَ
تَمُرُّ مَرَّ السَّحَابِ ۚ صُنْعَ اللّٰهِ الَّذِيْٓ
اَتْقَنَ كُلَّ شَيْءٍ ۚ اِنَّهٗ خَبِيْرٌۢ بِمَا
تَفْعَلُوْنَ ﴿٨٨﴾ مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ
خَيْرٌ مِّنْهَا ۚ وَهُمْ مِّنْ فَزَعٍ يَّوْمَئِذٍ
اٰمِنُوْنَ ﴿٨٩﴾ وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَكُبَّتْ
وُجُوْهُهُمْ فِي النَّارِ ۚ هَلْ تُجْزَوْنَ اِلَّا
مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٩٠﴾

చూసి అవి స్థిరంగా నిలబడి ఉన్నాయని అనుకుంటున్నావు. కాని అవి కూడా మేఘమాలికల్లా తేలియాడుతూ ఉంటాయి. ఇది దేవుని పనితనం. ఆయన ప్రతి వస్తువునూ దృఢతరంగా చేశాడు. నిశ్చయంగా మీరు చేస్తున్న దంతా ఆయనకు తెలుసు. 89. ఎవర యితే మంచిని తీసుకువస్తాడో అతనికి అంతకంటే మేలైనదే ప్రాప్తమవుతుంది. ఆ రోజు వారు కలవరం నుండి సురక్షి తంగా ఉంటారు. 90. మరే వ్యక్తి అయితే చెడును తెస్తాడో – అలాంటివారు తలక్రిందులుగా నరకంలో పడవేయ బడతారు. మీరు చేసుకున్నదే ప్రతి ఫలంగా మీకు లభిస్తోంది (అని వారితో అనబడుతుంది).

---

ప్రస్తుత ప్రపంచంలో మానవుని తిరస్కార వైఖరికి అసలు కారణం అతని నిర్భయమే. భయము భీతి లేని కారణంగానే మనిషి సత్యాన్ని నిర్లక్ష్యం చేసి, తలబిరుసుగా తయారవుతాడు. అయితే పరీక్షా వ్యవధి ముగిసి, దానికి సూచనగా శంఖం ఊదబడినప్పుడు తమ నిర్భయానికి కారణం అజ్ఞానమేనని జనులకు తెలిసివస్తుంది. ఆ రోజు వారి కుహనా ప్రతిష్ఠలన్నీ పేకమేడల్లా కూలిపోతాయి. ఆ ఘడియ ఎంత కఠినమైనదంటే, మనుషుల సంగతి అలా ఉంచితే పర్వతాలు సయితం తుత్తునియలైపోతాయి. ఆనాడు అశక్తత అంతా ఒక వైపున ఉంటే సమస్త శక్తి మరోవైపున ఉంటుంది.

జనులు ప్రపంచంలో ఏ ఏ వస్తువులను అత్యంత ప్రాధాన్యతగలవిగా భావించేవారో అవన్నీ ఆ రోజు ప్రాధాన్యతను కోల్పోతాయి. ఆ రోజు కేవలం సదాచరణ మాత్రమే 'బరువు'గా ఉంటుంది. (ప్రపంచంలో) పోగొట్టుకున్నవారంతా ఆ రోజు పొందుతారు. పొందివున్న వారంతా ఆ రోజు పోగొట్టుకుంటారు.

اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ رَبَّ هٰذِهِ

91. (ప్రవక్తా! వారితో అను) 'ఈ (మక్కా) నగర ప్రభువునే ఆరాధించాలని నాకు ఆజ్ఞాపించబడింది. ఆయన దీనిని

الْبَلْدَةِ الَّذِي حَرَّمَهَا وَلَهُ كُلُّ شَيْءٍ ۖ وَ
أُمِرْتُ أَنْ أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٩١﴾
وَأَنْ أَتْلُوَ الْقُرْآنَ ۖ فَمَنِ اهْتَدَىٰ
فَإِنَّمَا يَهْتَدِي لِنَفْسِهِ ۖ وَمَن ضَلَّ
فَقُلْ إِنَّمَا أَنَا مِنَ الْمُنذِرِينَ ﴿٩٢﴾
وَقُلِ الْحَمْدُ لِلَّهِ سَيُرِيكُمْ آيَاتِهِ
فَتَعْرِفُونَهَا ۚ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا
تَعْمَلُونَ ﴿٩٣﴾

పవిత్ర క్షేత్రంగా చేశాడు. ప్రతిదీ ఆయనదే. నేను విధేయత చూపేవానిగా ఉండాలని ఆదేశించబడ్డాను. 92. ఇంకా ఖుర్ఆన్ పారాయణం చేస్తూ ఉండాలని కూడా (ఆజ్ఞాపించబడ్డాను). ఎవడు సన్మార్గాన్ని అవలంబించినా అతను తన స్వయం కొరకే అవలంబిస్తాడు. మరెవడయినా మార్గవిహీనుడైనట్లయితే, 'హెచ్చరించటం వరకే నా బాధ్యత' అని వారికి చెప్పేయ్. 93. ఇంకా ఇలా చెప్పు : 'సర్వస్తోత్రాలు అల్లాహ్ కొరకే. ఆయన తన సూచనలను మీకు చూపినపుడు, మీరు వాటిని గుర్తుపడతారు. మీరు చేసే పనుల పట్ల మీ ప్రభువు పరధ్యానంలో లేడు.'

---

ఈ సూక్తిలోని ప్రధాన ఉద్దేశం మనిషికి సిసలయిన వాస్తవం గురించి ఎరుకపరచటం. అతని ఒక్క వైఖరి మాత్రమే సరైనది కాగలదు –అదేమంటే అతను ఒక్కడైన దైవాన్ని సేవించాలి.

'చాటి చెప్పటమే' సందేశ ప్రదాత ప్రధాన కర్తవ్యం. అంటే సత్యాన్ని చాటటం అన్నమాట! సందేశహరుని చాటింపులోని వాస్తవికతను మనిషి పసిగట్టాలి. సాదాసీదాగా ఉన్న సందేశహరుని సందేశంలో దైవశక్తిని వీక్షించాలి. ఈ సామర్థ్యాన్ని నిరూపించుకున్నవారే దేవుని శాశ్వత వరాలకు, బహుమానాలకు అర్హులు.

"దేవుడు తన సూచనలను చూపుతాడు" – ఈ భవిష్యవాణిలోని ఒక కోణం మక్కాలోని ఖురైషులకు సంబంధించినది. బద్ర్ యుద్ధం, మక్కా విజయం రూపంలో వారికి ఆ సూచనలు చూపించబడ్డాయి. ఈ వాక్యంలోని రెండవ కోణం ఖుర్ఆన్ శాశ్వతత్వంతో ముడిపడి ఉంది. మరో విధంగా చెప్పాలంటే నేటి ఆధునిక యుగంలో ప్రస్ఫుటమవుతున్న సైన్సు నిదర్శనాలు కూడా ఈ అసాధారణ భవిష్యవాణికి ప్రబల తార్కాణాలే.

# 28. అల్ ఖసస్
## (వృత్తాంతం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
طٰسٓمّٓ ﴿۱﴾ تِلۡكَ اٰيٰتُ الۡكِتٰبِ الۡمُبِيۡنِ ﴿۲﴾
نَتۡلُوۡا عَلَيۡكَ مِنۡ نَّبَاِ مُوۡسٰى وَفِرۡعَوۡنَ
بِالۡحَقِّ لِقَوۡمٍ يُّؤۡمِنُوۡنَ ﴿۳﴾ اِنَّ فِرۡعَوۡنَ
عَلَا فِى الۡاَرۡضِ وَجَعَلَ اَهۡلَهَا شِيَعًا
يَّسۡتَضۡعِفُ طَآئِفَةً مِّنۡهُمۡ يُذَبِّحُ
اَبۡنَآءَهُمۡ وَيَسۡتَحۡىٖ نِسَآءَهُمۡ ؕ اِنَّهٗ
كَانَ مِنَ الۡمُفۡسِدِيۡنَ ﴿۴﴾ وَنُرِيۡدُ اَنۡ
نَّمُنَّ عَلَى الَّذِيۡنَ اسۡتُضۡعِفُوۡا فِى
الۡاَرۡضِ وَنَجۡعَلَهُمۡ اَئِمَّةً وَّنَجۡعَلَهُمُ
الۡوٰرِثِيۡنَ ﴿۵﴾ وَنُمَكِّنَ لَهُمۡ فِى الۡاَرۡضِ
وَنُرِىَ فِرۡعَوۡنَ وَهَامٰنَ وَجُنُوۡدَهُمَا
مِنۡهُمۡ مَّا كَانُوۡا يَحۡذَرُوۡنَ ﴿۶﴾

1. తా – సీన్ – మీమ్. 2. ఇవి సుస్పష్టమయిన గ్రంథ వచనాలు. 3. విశ్వసించిన జనుల కోసం మేము నీకు మూసా, ఫిరౌనుల సమాచారాన్ని యధాతథంగా వినిపిస్తున్నాము. 4. నిశ్చయంగా ఫిరౌన్ భువిలో (ఈజిప్టు రాజ్యంలో) అహంభావిగా తయారయ్యాడు. అతను తన పౌరులను వివిధ వర్గాలుగా వర్గీకరించాడు. వారిలో ఒక వర్గాన్ని మరీ బలహీనవర్గంగా మార్చేశాడు. అతను వారి మగపిల్లల్ని చంపేసి, వారి స్త్రీలను మాత్రం బ్రతకనిచ్చేవాడు. నిశ్చయంగా అతను కల్లోల జనకుడుగా ఉండేవాడు. 5. భువిలో అణచివేతకు గురైన వారిని కటాక్షించాలని, వారిని పేష్వాలుగా, వారసులుగా చేయాలని మేము కోరుకున్నాం. 6. భువిలో వారికి అధికారం ప్రసాదించాలని, ఫిరౌను, హామాన్ మరియు వారి సైనికులు దేని గురించి భయపడేవారో అదే వారికి చూపాలని నిర్ణయించుకున్నాము.

---

ఈ సూక్తులలో ఫిరౌన్ చక్రవర్తి 'కల్లోల జనకుడు'గా అభివర్ణించబడ్డాడు. ఇంతకీ అతని కల్లోలం (అరాచకం) ఏమిటంటే అతను ఈజిప్టు రాజ్యంలోని రెండు జాతుల మధ్య జాతివివక్ష పాటించేవాడు. తన వారైన ఖిబ్తీలను సర్వవిధాలా ప్రోత్సహించి, బనీ ఇస్రాయీల్‌ను అణచివేసేవాడు. వారి మగ పిల్లలను చంపేసి, క్రమక్రమంగా ఇస్రాయీల్ సంతతిని అంతమొందించే విధ్వంస రచన చేశాడు.

ఫిరౌన్ రచించిన ఈ పథకం ప్రకృతి వ్యవస్థలో జోక్యం చేసుకోవటం వంటిదే. దైవశాసనం ప్రకారం ప్రకృతి వ్యవస్థతో సమరసం చెందటం 'సంస్కరణ'కు ప్రతి రూపమైతే, ప్రకృతి వ్యవస్థలో జోక్యం చేసుకోవటం అరాచకానికి, కల్లోలానికి నిదర్శనం.

గౌరవమైనా, అగౌరవమైనా దేవుని తరఫున జరిగే నిర్ణయమే. ఫిరౌన్ ఏదయితే తలచాడో దేవుడు దానికి విరుద్ధమైన దానిని తలచాడు. ఫిరౌన్ ఇస్రాయీల్ సంతతిని అణచివేయాలని కోరుకుంటే, దేవుడేమో ఇస్రాయీల్‌కు గౌరవాన్ని, అధికారాన్ని ప్రసాదించాలని, ఫిరౌన్‌ను అతని సైనికులతో సహా ముంపుకు గురిచేయాలని కోరుకున్నాడు. దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) తన సందేశ ప్రధానమైన కర్తవ్యాన్ని నెరవేర్చిన మీదటే ఫిరౌన్ దైవాగ్రహానికి పాత్రుడయ్యాడు. దేవుడు అతనిని సముద్రంలో ముంచి శాశ్వతంగా తుదముట్టించాడు. బనీ ఇస్రాయీల్‌ను ఈజిప్టు నుండి పాలస్తీనాకు చేర్చి వారికి రాజ్యాధికారాన్ని ప్రసాదించాడు.

7. మేము మూసా తల్లికి (వహీ ద్వారా) సూచించాము – 'ఆ పసివాడికి పాలు త్రాగించు. మరి నీకు అతని విషయంలో ఎప్పుడు భయం కలిగినా, అతనిని నదిలో విడిచిపెట్టు. భయపడకు, దుః ఖించకు. మేమతన్ని నీ వద్దకే చేరు స్తాము. అతనిని మా ప్రవక్తలలో ఒకడుగా చేసుకుంటాము.' 8. తరువాత ఫిరౌన్ ఇంటివారే ఆ పసివాణ్ణి ఎత్తు కున్నారు– అతను వారి పాలిట శత్రువు, దుఃఖకారకుడు కావటానికి! నిశ్చయంగా ఫిరౌన్, హామాన్, వారి సైనికులు – అందరూ దోషులే. 9. ఫిరౌన్ భార్య ఇలా అన్నది:'(ఏమండీ!) ఈ బాబు నాకూ, మీకూ కంటి చలువగా ఉన్నాడు కదండీ! ఇతన్ని చంపవద్దండీ. ఇతను మనకు ప్రయోజకుడు కావచ్చుండీ లేదా మనం ఇతన్ని దత్తపుత్రునిగా చేసుకో వచ్చు, ఆశ్చర్యమేముందీ!?' కాని (వారేం చేస్తున్నారో) తెలుసుకోలేకపోయారు.

وَاَوْحَيْنَآ اِلٰٓى اُمِّ مُوْسٰٓى اَنْ
اَرْضِعِيْهِ ۚ فَاِذَا خِفْتِ عَلَيْهِ فَاَلْقِيْهِ
فِى الْيَمِّ وَلَا تَخَافِىْ وَلَا تَحْزَنِىْ ۚ اِنَّا
رَآدُّوْهُ اِلَيْكِ وَ جَاعِلُوْهُ مِنَ
الْمُرْسَلِيْنَ ۝٧ فَالْتَقَطَهٗٓ اٰلُ فِرْعَوْنَ
لِيَكُوْنَ لَهُمْ عَدُوًّا وَّحَزَنًا ۗ اِنَّ فِرْعَوْنَ
وَهَامٰنَ وَجُنُوْدَهُمَا كَانُوْا خٰطِـِٕيْنَ ۝٨
وَقَالَتِ امْرَاَتُ فِرْعَوْنَ قُرَّتُ عَيْنٍ
لِّىْ وَلَكَ ۗ لَا تَقْتُلُوْهُ ۖ عَسٰٓى اَنْ
يَّنْفَعَنَآ اَوْ نَتَّخِذَهٗ وَلَدًا وَّهُمْ لَا
يَشْعُرُوْنَ ۝٩

హ(జత్ మూసా (అలైహిస్సలాం) పుట్టిన రోజుల్లో ఇస్రాయీల్ సంతతికి చెందిన మగ పిల్లలు హతమార్చబడేవారు. అందుకే మూసా తల్లి భయాందోళన చెందింది. ఆ సమయంలో బహుశా స్వప్నంలో ఆమెకు ఒక చిన్న పడవలాంటి తట్ట (పెట్టె)లో పిల్లవాణ్ణి పెట్టి నైలునదిలో విడిచిపెట్టమని ఉపాయం సూచించ బడింది. మూడు మాసాల తర్వాత ఆమె అలాగే చేసింది. ఆ చిన్న పెట్టె నదిలో ప్రవహిస్తూ ఫిరౌన్ రాజభవనాన్ని తాకింది. ఫిరౌన్ భార్య (ఆసియా) పుణ్య స్త్రీ. బాల మూసా ముఖారవిందాన్ని చూసి ఆమెకు జాలి కలిగింది. ఆమెలో మమతాను రాగాలు పొంగిపొర్లాయి. ఆమె ప్రోద్బలంపైనే హ(జత్ మూసా (అలై) ఫిరౌన్ అంతఃపురంలో పోషించబడ్డారు.

'ఈ పిల్లవాడు మా కంటికి చలువ' అని ఫిరౌన్ భార్య అంటే, 'అది నీ కొరకేమో, నా కొరకు కాదు' (لَكِ لَا لِي) అని ఫిరౌన్ సమాధాన మిచ్చినట్లు కథనం. చివరకు ఫిరౌన్ చెప్పినట్లే జరిగింది.

10. మరోవైపు మూసా తల్లి మనసు తల్లడిల్లిపోతోంది. ఆమె విశ్వాసురాలిగా ఉండేందుకు మేమే గనక ఆమె మనసును కుదుటపరచి ఉండకపోతే, ఆమె ఆ వ్యవహారాన్ని బట్టబయలు చేసేదే! 11. ఆమె ఆ పిల్లవాని అక్కతో ఇలా చెప్పింది : 'నువ్వు ఇతని వెనకాలే వెళ్ళు.' అందు వల్ల ఆమె దూరం నుండే – అపరిచితు రాలి మాదిరిగా – గమనిస్తూ వెళ్ళింది. ఆ సంగతి వాళ్ళకు తెలీదు. 12. మేము ముందు నుంచే మూసా కొరకు ఆయాల పాలు నిషేధించి ఉన్నాము. ఆమె వాళ్ళతో ఇలా అంది : 'ఈ పిల్లవాణ్ణి అల్లారుముద్దుగా పెంచే, ఇతని బాగోగు లను అభిలషించే ఇంటివారి ఆచూకీ నేను మీకు తెలుపనా?' 13. ఆ విధంగా మేము మూసాను అతని తల్లి వైపునకు మరల్చాము – తద్వారా ఆమె కళ్ళకు చలువ ప్రాప్తించాలని! ఆమె దుఃఖితు

وَاَصْبَحَ فُؤَادُ اُمِّ مُوْسٰى فٰرِغًا ۭ اِنْ
كَادَتْ لَتُبْدِيْ بِهٖ لَوْلَآ اَنْ رَّبَطْنَا عَلٰى
قَلْبِهَا لِتَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝ وَ
قَالَتْ لِاُخْتِهٖ قُصِّيْهِ ۡ فَبَصُرَتْ بِهٖ عَنْ
جُنُبٍ وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۝ وَحَرَّمْنَا
عَلَيْهِ الْمَرَاضِعَ مِنْ قَبْلُ فَقَالَتْ هَلْ
اَدُلُّكُمْ عَلٰٓي اَهْلِ بَيْتٍ يَّكْفُلُوْنَهٗ لَكُمْ وَ
هُمْ لَهٗ نٰصِحُوْنَ ۝ فَرَدَدْنٰهُ اِلٰٓى اُمِّهٖ
كَيْ تَقَرَّ عَيْنُهَا وَلَا تَحْزَنَ وَلِتَعْلَمَ اَنَّ
وَعْدَ اللّٰهِ حَقٌّ وَّلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ۝ وَلَمَّا بَلَغَ اَشُدَّهٗ

وَاسْتَوٰىٓ اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا ۚ وَ
كَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ⑭

రాలై ఉండకూడదని!! ఇంకా దేవుని వాగ్దానం సత్యమని ఆమె తెలుసుకోవాలని (మేమిలా చేశాము). కాని చాలా మంది (ఈ పరమార్థాన్ని) తెలుసుకోరు.
14. మూసా తన యుక్త వయస్సుకు చేరుకుని, పరిపక్వత పొందినపుడు మేమతనికి యుక్తినీ, జ్ఞానాన్ని ప్రసాదించాము. సదాచార సంపన్నులకు మేము ఇలాగే మంచి ప్రతిఫలం ఇస్తూ ఉంటాము.

---

హ(జత్ మూసా (అలైహిస్సలాం)ను కాపాడే బాధ్యతను దేవుడు స్వయంగా స్వీకరించాడు. పైకి ఈ సంఘటనను చూస్తే అనేక విషయాలు ఒకదాని తరువాత ఒకటి మూసాకు అనుకూలంగా జరిగినట్లు కానవస్తుంది. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే, దేవుడు తన అభీష్టాన్ని అమలు పరచటానికి వివిధ కారణాలను సృష్టిస్తాడు. వివిధ పరిణామాలను ప్రస్ఫుటం చేస్తుంటాడు. వాటిలో కొన్ని సహజంగా జరిగితే, మరికొన్ని అద్భుతమైన రీతిలో సంభవిస్తుంటాయి.

బాల మూసా కడు నిస్సహాయ స్థితిలో నదీ ప్రవాహంలో విడిచి పెట్టబడ్డారు. కాని ఆయన సురక్షితంగా ఒడ్డుకు చేర్చబడ్డారు. ఆ కాలపు చక్రవర్తి ఆయన్ని చంపే పథకం రచించాడు. అయితే అల్లాహ్ ఆ చక్రవర్తి ఇంట్లోనే ఆయన్ని సాకే ఏర్పాట్లు చేశాడు. ఆయన ఒక సామాన్య కుటుంబంలో జన్మించారు. కాని అల్లాహ్ ఆయన్ని రాజ భవనంతో అనుబంధం ఏర్పరచి, అత్యుత్తమ స్థాయిలో ఆనాటి చదువులు చదువుకునే ఏర్పాట్లు చేశాడు. దేవుని శక్తి అనంతమనటానికి నిలువెత్తు నిదర్శనమిది. దైవప్రణాళిక అమలు జరగకుండా అడ్డుకునే శక్తి ఏదీ ఈ లోకంలో లేదు.

وَدَخَلَ الْمَدِيْنَةَ عَلٰى حِيْنِ غَفْلَةٍ
مِّنْ اَهْلِهَا فَوَجَدَ فِيْهَا رَجُلَيْنِ
يَقْتَتِلٰنِ ۖ هٰذَا مِنْ شِيْعَتِهٖ وَهٰذَا
مِنْ عَدُوِّهٖ ۚ فَاسْتَغَاثَهُ الَّذِيْ مِنْ

15. నగరవాసులు ఆదమరచి (నిద్రిస్తూ) ఉన్న సమయంలో అతను నగరంలోనికి వచ్చాడు. అక్కడ ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడటం అతనికి కనిపించింది. వారిలో ఒకతను తన జాతికి చెందినవాడైతే, రెండవతను శత్రువర్గానికి చెందినవాడు. తన శత్రువర్గానికి చెందిన వ్యక్తికి వ్యతిరేకంగా ఆ వ్యక్తి సహాయం అర్థించాడు.

అంతే. మూసా అతన్ని ఒక్క గుద్దు గుద్దాడు. దాంతో అతని కథ ముగిసింది. అప్పుడు మూసా ఇలా అన్నాడు : 'ఇది షైతాన్ ప్రేరిత చేష్టే. ముమ్మాటికీ వాడు బద్ధ విరోధి. స్పష్టంగా మార్గభ్రష్టతకు లోను చేసేవాడు.' 16. అతనిలా ప్రార్థించాడు: 'నా ప్రభూ! నేను నా ఆత్మకు అన్యాయం చేసుకున్నాను. కనుక నన్ను క్షమించు.' అందువల్ల దేవుడతనిని క్షమించాడు. నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కరుణించేవాడు. 17. అప్పుడు మూసా ఇలా అన్నాడు : 'నా ప్రభూ! నీవు నన్ను కటాక్షించినట్లే, ఇక నుండి నేను ఏ అపరాధికీ సహాయపడను.'

شِيۡعَتِهٖ عَلَى الَّذِىۡ مِنۡ عَدُوِّهٖ ۙ فَوَكَزَهٗ
مُوۡسٰى فَقَضٰى عَلَيۡهِ ۖ قَالَ هٰذَا مِنۡ
عَمَلِ الشَّيۡطٰنِؕ اِنَّهٗ عَدُوٌّ مُّضِلٌّ
مُّبِيۡنٌ ﴿۱۵﴾ قَالَ رَبِّ اِنِّىۡ ظَلَمۡتُ نَفۡسِىۡ
فَاغۡفِرۡ لِىۡ فَغَفَرَ لَهٗؕ اِنَّهٗ هُوَ الۡغَفُوۡرُ
الرَّحِيۡمُ ﴿۱۶﴾ قَالَ رَبِّ بِمَاۤ اَنۡعَمۡتَ عَلَىَّ
فَلَنۡ اَكُوۡنَ ظَهِيۡرًا لِّلۡمُجۡرِمِيۡنَ ﴿۱۷﴾

---

దైవదౌత్యం లభించక పూర్వం జరిగిన సంఘటన ఇది. హ|జత్ మూసా ఈజిప్టులోని రాజధాని నగరంలో ఉండేవారు. ఒకనాడు ఒక ఖిబ్తీ జాతీయుడు, ఒక ఇస్రాయీల్ వంశస్థుడు పరస్పరం గొడవపడటం ఆయన గమనించారు. ఇస్రాయీల్ వంశస్థుడు హ|జత్ మూసాను తన వర్గం వాడని భావించి, ఖిబ్తీ దౌర్జన్యానికి వ్యతిరేకంగా తనకు సహాయపడమని కోరాడు. హ|జత్ మూసా వారిద్దరి మధ్య రాజీకి కృషి చేశారు. కాని ఖిబ్తీ ఆయనపై తిరగబడ్డాడు. ఆయన అతన్ని ప్రతిఘటిస్తూ ఒక గుద్దు గుద్దేసరికి ఆ వ్యక్తి ప్రాణం విడిచాడు.

ఆ కాలంలో ఖిబ్తీలు ఇస్రాయీల్ వంశీయులను అదే పనిగా వేధించేవారు. అట్టి పరిస్థితిలో హ|జత్ మూసా గనక ఆ సంఘటనను జాతీయ దృక్పథంతో చూసివుంటే ఆయనలోని వీరుడు గర్వంతో విజయహాసం చేసి ఉండేవాడు. కాని ఆయన ఖిబ్తీ మరణంపై తీవ్ర విచారం వ్యక్తపరిచారు. తక్షణం ఆయన దేవుని వైపు పశ్చాత్తాపభావంతో మరలి, క్షమాభిక్షకై ప్రార్థించారు.

"ఒక మీదట నేను ఏ అపరాధికీ సహాయం చేయను" – అంటే ఇక నుండి నేను నిజానిజాలు తెలుసుకోకుండా ఎవరికీ తోడ్పడను అని భావం. ఒక వ్యక్తి బాధిత వర్గానికి చెందినవాడైనంత మాత్రాన, అవతలి వ్యక్తి దుర్మార్గుడై ఉంటాడన్న నిర్ణయానికి రాకూడదు. ఒకరి నుండి ఫిర్యాదు అందినప్పుడు ఆ సంఘటనకు

సంబంధించిన నిజనిజాలను విచారించాలి. వర్గదురభిమానానికి అతీతంగా విషయాన్ని తరచి చూడాలి. నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిజంగా బాధితుడైన వాడికే న్యాయసహాయం అందించాలి.

18. తెల్లవారాక అతను భయపడుతూనే సమాచారం గ్రహిస్తూ నగరంలోనికి వెళ్ళాడు. చూస్తే, నిన్న సహాయం కోసం తనను పిలిచిన వ్యక్తే మళ్లీ ఈ రోజు సహాయం కోసం కేకవేశాడు. మూసా అతనిని ఉద్దేశించి, 'ఖచ్చితంగా నువ్వు పెడదారి పట్టావు' అన్నాడు. 19. ఆ తరువాత అతను తామిద్దరికీ శత్రువు అయిన వ్యక్తిని పట్టుకోబోతుండగా, అతనిలా అన్నాడు: 'మూసా! నిన్న నువ్వు ఒక వ్యక్తిని చంపేసినట్లే నన్ను కూడా చంపేయ దలిచావా? చూస్తుంటే నువ్వు రాజ్యంలో దౌర్జన్యపరుని మాదిరిగా ఉన్నావు. సంస్కర్తగా ఉండాలన్న అభిలాష నీలో ఏ కోశానా కనిపించటం లేదు.' 20. అంతలో ఒక వ్యక్తి నగరం చివరి నుంచి పరుగెత్తుకుంటూ వచ్చి, 'ఓ మూసా! ఆస్థాన ప్రముఖులు నిన్ను వధించటానికి సంప్రతింపులు జరుపుతున్నారు. కాబట్టి నువ్వు వెంటనే ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. నేను నీ శ్రేయోభిలాషిగా చెబుతున్నాను.' 21. దాంతో మూసా భయపడుతూనే, జాగ్రత్తగా అక్కడి నుండి బయటపడ్డాడు. నా ప్రభూ! నన్ను దుర్మార్గ జనుల నుండి రక్షించు' అని ప్రార్థించాడు.

فَاَصْبَحَ فِي الْمَدِيْنَةِ خَآئِفًا يَّتَرَقَّبُ
فَاِذَا الَّذِي اسْتَنْصَرَهٗ بِالْاَمْسِ
يَسْتَصْرِخُهٗ ؕ قَالَ لَهٗ مُوْسٰٓى اِنَّكَ
لَغَوِيٌّ مُّبِيْنٌ ﴿۱۸﴾ فَلَمَّآ اَنْ اَرَادَ اَنْ
يَّبْطِشَ بِالَّذِيْ هُوَ عَدُوٌّ لَّهُمَا ۙ قَالَ
يٰمُوْسٰٓى اَتُرِيْدُ اَنْ تَقْتُلَنِيْ كَمَا قَتَلْتَ
نَفْسًا بِالْاَمْسِ ۖ اِنْ تُرِيْدُ اِلَّآ اَنْ
تَكُوْنَ جَبَّارًا فِي الْاَرْضِ وَمَا تُرِيْدُ
اَنْ تَكُوْنَ مِنَ الْمُصْلِحِيْنَ ﴿۱۹﴾ وَجَآءَ
رَجُلٌ مِّنْ اَقْصَا الْمَدِيْنَةِ يَسْعٰى ۫
قَالَ يٰمُوْسٰٓى اِنَّ الْمَلَاَ يَاْتَمِرُوْنَ بِكَ
لِيَقْتُلُوْكَ فَاخْرُجْ اِنِّيْ لَكَ مِنَ
النّٰصِحِيْنَ ﴿۲۰﴾ فَخَرَجَ مِنْهَا خَآئِفًا
يَّتَرَقَّبُ ۫ قَالَ رَبِّ نَجِّنِيْ مِنَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿۲۱﴾ ع

---

మరునాడు ఆ ఇస్రాయీల్ వంశీయుడే మరో ఖిబ్తీతో ఘర్షణ పడ్డాడు. అతనొక తగవుల మారి అనటానికి ఇది తార్కాణం. అందుకే తన జాతి వాడైనప్పటికీ

మూసా అతనిని నేరస్థునిగా పరిగణించారు. మూసా తనకు సహాయం చేసే బదులు తననే అపరాధిగా ఖరారు చేసేసరికి ఆ ఇస్రాయీలీ వ్యక్తిలోని నీచబుద్ధి ఒక్కసారిగా బయటపడింది. నిన్న నువ్వు బాధ్యతా రహితంగా ఒక వ్యక్తిని హత్యచేసినట్లే, ఈ రోజు నన్ను హతమారుస్తావా అంటూ ఎవరికీ తెలియని రహస్యాన్ని బయటపెట్టేశాడు.

నిన్నటి రోజు జరిగిన హత్యకు కారకుడు ఎవడో ఇస్రాయీలీ వ్యక్తి నోట కొంతమంది విన్నారు. ఆ వార్త దావానలంలా వ్యాపించింది. దాంతో మూసాకు మరణదండన విధించాలని పరిపాలకులు చర్చించుకోసాగారు. ఒక శ్రేయోభిలాషి ఈ సంగతి తెలుసుకుని, రహస్యంగా ఆ సమాచారాన్ని మూసాకు చేరవేశాడు. ఇలాంటి పరిస్థితిలో రాజ్యం విడిచి వెళ్లటం మంచిదని కూడా ఆ వ్యక్తి సూచించాడు. అందుకే ఆయన ఈజిప్టు రాజ్యాన్ని విడిచి మద్యన్ ప్రాంతం వైపు నడక సాగించారు. మద్యన్ ఈజిప్టు రాజ్య పరిధికి వెలుపల ఉండేది.

22. అతను మద్యన్ వైపు అభిముఖమైనపుడు, 'నా ప్రభువు నన్ను సరైన మార్గంలోనే తీసుకుపోతాడని ఆశిస్తున్నాను' అన్నాడు. 23. అతను మద్యన్ జలనిధి వద్దకు చేరుకున్నప్పుడు అక్కడ ఓ జన సమూహం (తమ పశువుల మందకు) నీరు త్రాగించటం చూశాడు. వారికి ఎడంగా ఇద్దరు స్త్రీలు తమ మేకలను ఆపుకుని నిలబడి ఉండటం కనిపించింది. 'ఇంతకీ మీ సమస్య ఏమిటి?' అని అడిగాడు మూసా ఆ స్త్రీలను. 'ఈ పశువుల కాపరులు తమ పశువులను తోలుకుపోయే వరకూ మేము మా మేకలకు నీరు త్రాగించ లేము. మా నాన్న చాలా వృద్ధుడు' అని ఆ వనితలు వివరించారు. 24. అప్పుడు మూసా వారి మేకలకు నీరు త్రాగించి, నీడను ఆశ్రయించి ఇలా వేడుకున్నాడు : 'నా ప్రభూ! నీవు నాపై ఏ మేలును

وَلَمَّا تَوَجَّهَ تِلْقَاءَ مَدْيَنَ قَالَ عَسَىٰ
رَبِّي أَن يَهْدِيَنِي سَوَاءَ السَّبِيلِ ﴿٢٢﴾
وَلَمَّا وَرَدَ مَاءَ مَدْيَنَ وَجَدَ عَلَيْهِ
أُمَّةً مِّنَ النَّاسِ يَسْقُونَ وَوَجَدَ مِن
دُونِهِمُ امْرَأَتَيْنِ تَذُودَانِ ۖ قَالَ مَا
خَطْبُكُمَا ۖ قَالَتَا لَا نَسْقِي حَتَّىٰ يُصْدِرَ
الرِّعَاءُ ۖ وَأَبُونَا شَيْخٌ كَبِيرٌ ﴿٢٣﴾ فَسَقَىٰ
لَهُمَا ثُمَّ تَوَلَّىٰ إِلَى الظِّلِّ فَقَالَ رَبِّ إِنِّي لِمَا
أَنزَلْتَ إِلَيَّ مِنْ خَيْرٍ فَقِيرٌ ﴿٢٤﴾

అవతరింపజేసినా, నాకు దాని అవసరం ఉంది.’

---

హ(జ్రత్ మూసాగారి ఈ ప్రయాణం తెలియని గమ్యం వైపునకు సాగి పోతుందనటానికి ఇదొక నిదర్శనం. అలాంటి పరిస్థితిలో ఒక విశ్వాసి మనోభావన ఎలా ఉంటుందో హ(జ్రత్ మూసా పలుకులు చెప్పకనే చెబుతున్నాయి. ఆయన తన ప్రార్థనా వచనాల నీడలోనే అడుగులు ముందుకు వేశారు. దాదాపు పది రోజుల ప్రయాణం తర్వాత మద్యన్ చేరుకున్నారు. బహుశా ఆ సమయంలో ఆయన బాగా ఆకలితో ఉన్నారు.

హ(జ్రత్ మూసా బలహీనులకు సాయం చేయాలనే సూత్రాన్ననుసరించి మద్యన్ అమ్మాయిలిద్దరికీ సాయం చేశారు. ఈ సంఘటనే ఆయనను ఆ అమ్మాయి తండ్రి వద్దకు చేరుకునేలా చేసింది. ఆ పెద్ద మనిషి మద్యాన్ బిన్ ఇబ్రాహీమ్ సంతతికి చెందినవారు. మూసా గారేమో ఇస్హాఖ్ బిన్ ఇబ్రాహీమ్ సంతతికి చెందినవారు. ఆ రకంగా వారిరువురి మధ్య వంశసామీప్యం కూడా ఉంది.

ఆ సమయంలో మూసా నోట వెలువడిన వేడుకోలు వచనమిది: (رب انی لما انزلت الی من خیر فقیر) (ప్రభూ! నీవు నా కొరకు ఏ మేలును పంపినా, నాకు దాని అవసరం ఉంది). అలాంటి పరిస్థితిలో ఒక విశ్వాసి మానసిక స్థితి ఎలా ఉంటుందో ఈ దుఆ వల్ల తెలుస్తోంది. అతను వ్యవహారాన్నంతా దైవం పైనే మోపుతాడు. దాసునికి ఏది లభించినా దేవుని తరఫుననే లభిస్తుందన్న దృఢ నమ్మకం అతనికి ఉంటుంది.

25. తరువాత ఆ ఇద్దరు అమ్మాయిలలో ఒకామె సిగ్గుపడుతూ వచ్చి ఇలా అన్నది : ‘నీవు మా (మేకల)కు నీరు త్రాపినందుకు ప్రతిఫలం ఇవ్వటానికి మా నాన్నగారు నిన్ను పిలుస్తున్నారు.’ అతను ఆ పెద్ద మనిషి వద్దకు వచ్చి తన వృత్తాంతమంతా వినిపించినపుడు, ‘భయపడకు. నీవు దుర్మార్గ జనుల నుండి విముక్తి పొందావు’ అని ఓదార్చాడు. 26. వారిరువురిలో ఒక అమ్మాయి ఇలా అంది : ‘నాన్నా! ఇతన్ని ఉద్యోగిగా నియమించుకోండి. మీరు ఎవరిని జీతంపై

فَجَآءَتْهُ اِحْدٰىهُمَا تَمْشِيْ عَلَى
اسْتِحْيَآءٍ ۡ قَالَتْ اِنَّ اَبِيْ يَدْعُوْكَ
لِيَجْزِيَكَ اَجْرَ مَا سَقَيْتَ لَنَا ؕ فَلَمَّا
جَآءَهٗ وَقَصَّ عَلَيْهِ الْقَصَصَ ۙ قَالَ لَا
تَخَفْ ٙ نَجَوْتَ مِنَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿۲۵﴾ قَالَتْ اِحْدٰىهُمَا يٰۤاَبَتِ
اسْتَاْجِرْهُ ۡ اِنَّ خَيْرَ مَنِ اسْتَاْجَرْتَ

الْقَوِيُّ الْأَمِينُ ﴿٢٦﴾ قَالَ إِنِّي أُرِيدُ
أَنْ أُنكِحَكَ إِحْدَى ابْنَتَيَّ هَاتَيْنِ عَلَىٰ
أَن تَأْجُرَنِي ثَمَانِيَ حِجَجٍ ۖ فَإِنْ
أَتْمَمْتَ عَشْرًا فَمِنْ عِندِكَ ۖ وَمَا
أُرِيدُ أَنْ أَشُقَّ عَلَيْكَ ۚ سَتَجِدُنِي
إِن شَاءَ اللَّهُ مِنَ الصَّالِحِينَ ﴿٢٧﴾ قَالَ
ذَٰلِكَ بَيْنِي وَبَيْنَكَ ۖ أَيَّمَا الْأَجَلَيْنِ
قَضَيْتُ فَلَا عُدْوَانَ عَلَيَّ ۖ وَاللَّهُ عَلَىٰ مَا
نَقُولُ وَكِيلٌ ﴿٢٨﴾

పెట్టుకున్నా అతను బలవంతుడుగా, విశ్వసనీయుడుగా ఉంటే మంచిది.' 27.
ఆ పెద్దాయన ఇలా అన్నాడు : 'నా ఇద్దరు కూతుళ్ళలో ఒకామెను నీకిచ్చి వివాహం చేయగోర్తున్నాను. అయితే ఒక షరతు. నీవు నా దగ్గర ఎనిమిదేళ్ళు ఉద్యోగిగా ఉండాలి. ఒకవేళ నీవు పదేండ్లు పూర్తి చేయగలిగితే అది నీ తరఫున (మేలు అవుతుంది). నిన్ను కష్టపెట్టాలన్న ఉద్దేశం నాకు లేదు. దైవచిత్తమయితే నీవు నన్ను సజ్జనునిగా పొందగలవు.' 28.
మూసా ఇలా అన్నాడు : 'మీకూ-నాకూ మధ్య ఈ ఒప్పందం కుదిరినట్లే. ఈ రెండు గడువులలో ఏ ఒక్క దానిని నేను పూర్తిచేసినా, నాపై ఎలాంటి బలవంతం ఉండ కూడదు. మనం చెప్పుకున్న మాటలకు దేవుడే సాక్షి.'

---

ఆ ఇద్దరు అమ్మాయిలు ఆనాడు ఆనవాయితీకి విరుద్ధంగా తొందరగా ఇంటికి చేరుకున్నారు. ఆ విషయం గురించే తండ్రి అడిగినప్పుడు జరిగినదంతా వారు తమ తండ్రికి వివరించారు. అంటే ఒక యువకుడు వచ్చి తమ మేకలకు నీరు త్రాగించటంలో సహాయపడటం వల్ల ఈ రోజు తాము తొందరగా ఇంటికి రాగలిగామని తెలిపారు. అలాగయితే ఆ ప్రయాణీకుణ్ణి ఇంటికి పిలవండి, మనతో కలసి భోజనం చేస్తాడని తండ్రి సూచించాడు. తండ్రి సూచననుసారం ఒక అమ్మాయి మళ్లీ ఆ బావి వద్దకు వెళ్ళి హజ్రత్ మూసాను పిలుచుకువచ్చింది.

హజ్రత్ మూసా కష్టజీవితోపాటు, నిజాయితీపరుడని చాలా తొందరగానే తెలిసిపోయింది. అందుకే మద్‌యన్‌కు చెందిన ఆ పెద్దాయన తన కూతురి సలహాతో ఏకీభవిస్తూ హజ్రత్ మూసాను ఉద్యోగిగా నియమించుకున్నారు. వాస్తవానికి నిజాయితీ, కఠోర పరిశ్రమ (Honesty & Hard Working)- ఈ రెండు సుగుణాలు మనిషి మంచితనానికి ఆభరణం వంటివి. ఒక మనిషి ఎంపిక కొరకు పరిగణనలోకి తీసుకోదగ్గ అతి ముఖ్యమైన గుణాలివి.

ఆ తరువాత ఆ పెద్దాయన తన కుమార్తెను హ(జత్ మూసాకు ఇచ్చి పెండ్లి జరిపారు. అయితే ఆ సమయంలో ఆయన ఇంటిని, ఆయన ఆస్తిపాస్తులను కనిపెట్టుకుని ఉండే ఒక పురుషుని అవసరం ఉండటం వల్ల, ఎనిమిది లేక పదేండ్ల పాటు ఆ బాధ్యతను నిర్వహించవలసినదిగా మూసాను కోరారు. ఆ తర్వాత కోరిన చోటికి వెళ్ళవచ్చని చెప్పారు.

29. తరువాత మూసా గడువును
పూర్తిచేసి, తన ఇంటివారితో పయన
మవుతుండగా, అతను తూరు (పర్వతం)
వైపున అగ్నిని చూశాడు. అతను తన
ఇంటివారితో ఇలా అన్నాడు : 'మీరిక్కడే
ఉండండి. నేను అగ్నిని చూశాను.
బహుశా నేనక్కడి నుండి ఏదన్నా
సమాచారం రాబట్టవచ్చు లేదా మీరు
చలి కాచుకోవటానికి నిప్పు కణిక
నయినా తేవచ్చు.' 30. మరి అతనక్కడికి
చేరుకోగానే, లోయ కుడి అంచు నుండి,
శుభవంతమైన (ప్రదేశంలోని ఒక వృక్షం
నుండి పిలువబడింది : 'ఓ మూసా! నేనే
సర్వలోకాల (ప్రభువైన అల్లాహ్‌ను. 31.
నీ చేతి క(రను పడవెయ్యి.' అదొక సర్పం
మాదిరిగా (ప్రాకటం చూసి, అతను
వెన్నుచూపి పారిపోసాగాడు. తిరిగి
చూడనయినా లేదు. 'ఓ మూసా,
ముందుకు రా! భయపడకు. నీవు
సురక్షితంగా ఉన్నావు. 32. నీ చేతిని
చంకలో పెట్టుకో. అది ఏ దోషం
లేకుండానే (ప్రకాశిస్తూ బయటికి
వస్తుంది. ఇంకా భయం (లేకుండా
ఉండటం) కోసం నీ భుజాన్ని నీ వైపు
అదుముకో. ఫిరౌన్ వద్దకు, అతని
ఆస్థాన (ప్రముఖుల వద్దకు వెళ్ళటానికి

فَلَمَّا قَضٰى مُوسَى الْاَجَلَ وَسَارَ
بِاَهْلِهٖٓ اٰنَسَ مِنْ جَانِبِ الطُّوْرِ نَارًا ۚ
قَالَ لِاَهْلِهِ امْكُثُوْٓا اِنِّيْٓ اٰنَسْتُ نَارًا
لَّعَلِّيْٓ اٰتِيْكُمْ مِّنْهَا بِخَبَرٍ اَوْ جَذْوَةٍ مِّنَ
النَّارِ لَعَلَّكُمْ تَصْطَلُوْنَ ﴿٢٩﴾ فَلَمَّآ اَتٰىهَا
نُوْدِيَ مِنْ شَاطِئِ الْوَادِ الْاَيْمَنِ فِي
الْبُقْعَةِ الْمُبٰرَكَةِ مِنَ الشَّجَرَةِ اَنْ
يّٰمُوْسٰٓى اِنِّيْٓ اَنَا اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿٣٠﴾
وَاَنْ اَلْقِ عَصَاكَ ۖ فَلَمَّا رَاٰهَا تَهْتَزُّ
كَاَنَّهَا جَآنٌّ وَّلّٰى مُدْبِرًا وَّلَمْ يُعَقِّبْ ۖ
يٰمُوْسٰٓى اَقْبِلْ وَلَا تَخَفْ ۗ اِنَّكَ مِنَ
الْاٰمِنِيْنَ ﴿٣١﴾ اُسْلُكْ يَدَكَ فِيْ جَيْبِكَ
تَخْرُجْ بَيْضَآءَ مِنْ غَيْرِ سُوْٓءٍ ۫ وَّاضْمُمْ
اِلَيْكَ جَنَاحَكَ مِنَ الرَّهْبِ فَذٰنِكَ
بُرْهَانٰنِ مِنْ رَّبِّكَ اِلٰى فِرْعَوْنَ وَ

مَلَا۟ئِهٖ ؕ اِنَّهُمۡ كَانُوۡا قَوۡمًا فٰسِقِيۡنَ ﴿۳۲﴾

నీ ప్రభువు తరఫున నీకు ఇవ్వబడిన రెండు ప్రమాణ నికషాలివి. నిశ్చయంగా వారు దుర్మార్గ జనులుగా ఉన్నారు'.

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) బహుశా పది సంవత్సరాలు మద్యన్‌లో ఉన్నారు. ఈలోగా మాజీ ఫిరౌన్ చనిపోయాడు. ఫిరౌన్ రాజ వంశానికి చెందిన మరో వ్యక్తి ఈజిప్టు సింహాసనాన్ని అధీష్టించాడు. మూసా తన భార్యతో (తౌరాతు ప్రకారం ఇద్దరు పిల్లలతో) సహా మళ్ళీ ఈజిప్టు వైపు ప్రయాణమయ్యారు. మార్గంలో ఆయనకు తూర్ పర్వత అనుభవం మరుపురానిదిగా మిగిలింది.

సినాయ్ పర్వతంపై ఒక మానవ మాత్రునితో నేరుగా సంభాషించిన దేవుడు తలచుకుంటే సమస్త మానవాళితో ప్రత్యక్షంగా సంబోధించి తన అభీష్టాన్ని తెలియ పరచగలడు. కాని ఇది దైవ విధానం కాదు. ఒకవేళ అలా చేస్తే మనిషికి పెట్టబడిన పరీక్షకు అర్థమే ఉండదు. అందుకే దేవుడు తన ప్రత్యక్ష వాక్కును ప్రత్యేకంగా ఎన్ను కున్న దాసునిపై మాత్రమే అవతరింపజేసి, అతని ద్వారా పరోక్షంగా తన సందేశాన్ని మానవతకు అందజేస్తాడు.

قَالَ رَبِّ اِنِّىۡ قَتَلۡتُ مِنۡهُمۡ نَفۡسًا
فَاَخَافُ اَنۡ يَّقۡتُلُوۡنِ ﴿۳۳﴾ وَاَخِىۡ هٰرُوۡنُ
هُوَ اَفۡصَحُ مِنِّىۡ لِسَانًا فَاَرۡسِلۡهُ مَعِىَ
رِدۡاً يُّصَدِّقُنِىۡۤ ۖ اِنِّىۡۤ اَخَافُ اَنۡ
يُّكَذِّبُوۡنِ ﴿۳۴﴾ قَالَ سَنَشُدُّ عَضُدَكَ
بِاَخِيۡكَ وَنَجۡعَلُ لَـكُمَا سُلۡطٰنًا فَلَا
يَصِلُوۡنَ اِلَيۡكُمَا ۛۚ بِاٰيٰتِنَا ۛۚ اَنۡتُمَا وَمَنِ
اتَّبَعَكُمَا الۡغٰلِبُوۡنَ ﴿۳۵﴾

33. మూసా ఇలా విన్నవించుకున్నాడు: 'ఓ నా ప్రభూ! నేను వారిలో ఒక వ్యక్తిని చంపి ఉన్నాను. అందుకే వారు నన్ను చంపేస్తారేమోనని భయపడుతున్నాను. 34. నా సోదరుడైన హారూన్ నాకన్నా మంచి వాక్పటిమ కలవాడు. కాబట్టి నన్ను ధ్రువీకరించే నిమిత్తం నీవు అతనిని నా సహాయకునిగా చేసి పంపు. వారు నన్ను అసత్యవాదిగా చిత్రీకరి స్తారేమోనన్న భయం ఉంది.' 35. సెల విచ్చాడు : 'మేము నీ సోదరుని ద్వారా నీ బాహువులను బలపరుస్తాము. మేము మీరిద్దరికీ ఆధిక్యతను ప్రసాదిస్తాము. వారు మీ జోలికి రారు. మా సూచనల ఆధారంగా మీరిరువురూ, మీ అనుయా యులు మాత్రమే ప్రాబల్యం వహిస్తారు.'

దేవుడు ఎవరినయినా తన కార్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకున్నప్పుడు ఆ కార్యక్రమాన్ని సజావుగా నిర్వర్తించటానికి అవసరమయిన ఏర్పాట్లను కూడా తప్పకుండా చేస్తాడు. అందుకే హజ్రత్ మూసా (అలైహిస్సలాం)కు ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అవసరమయిన వస్తువులు ప్రసాదించబడ్డాయి. ఆయన దైవదౌత్యాన్ని ధ్రువపరిచే ప్రత్యేక మహిమలు ఇవ్వబడ్డాయి. సత్యప్రకటనలో ఆయనకు చేదోడు వాదోడుగా ఉండే సహాయకుడు వొసగబడ్డారు. ఫిరౌనీయులు ఆయనపై చేయి చేసుకోకుండా ఉండే విధంగా ఆయన వ్యక్తిత్వాన్ని గంభీరమైన వ్యక్తిత్వంగా మలచటం జరిగింది. హజ్రత్ మూసాకు, ఆయన సహచరులకు (బనీ ఇస్రాయీల్‌కు) మాత్రమే అంతిమ విజయం చేకూరుతుందని దేవుని తరఫున నిర్ణయం జరిగిపోయింది.

36. తరువాత మూసా మా సూచనలను తీసుకుని వారి దగ్గరకు వెళ్ళినపుడు, 'ఇదొక కాల్పనిక మాయాజాలంలా ఉంది. ఇలాంటి విషయమేదీ మేము పూర్వీకులైన మా తాతముత్తాతల ద్వారా వినలేదు' అని వారన్నారు. 37. మూసా ఇలా అన్నాడు : 'తన తరఫు నుండి మార్గదర్శకత్వాన్ని తీసుకుని వచ్చిన వాని గురించి, పరలోక నిలయం పొందేవాని గురించి నా ప్రభువుకు బాగా తెలుసు. నిశ్చయంగా దుర్మార్గులు సాఫల్యం పొందలేరు.' 38. ఫిరౌన్ అన్నాడు : 'ఓ ఆస్థాన ప్రముఖులారా! మీకు నేను తప్ప మరో దేవుడు ఉన్నాడన్న సంగతి నాకు తెలియదు. ఓ హామాన్! నా కోసం మట్టిని కాల్చు. తరువాత నా కోసం ఓ ఆకాశహర్మ్యం నిర్మించు – తద్వారా నేను మూసా దేవుణ్ణి తొంగిచూడ గలనేమో! నేనైతే ఇతన్ని ఒక అసత్య వాదిగా తలపోస్తున్నాను.'

فَلَمَّا جَآءَهُمْ مُّوْسٰى بِاٰيٰتِنَا بَيِّنٰتٍ
قَالُوْا مَا هٰذَآ اِلَّا سِحْرٌ مُّفْتَرًى وَّمَا
سَمِعْنَا بِهٰذَا فِيْٓ اٰبَآئِنَا الْاَوَّلِيْنَ ۝٣٦ وَ
قَالَ مُوْسٰى رَبِّيْٓ اَعْلَمُ بِمَنْ جَآءَ
بِالْهُدٰى مِنْ عِنْدِهٖ وَمَنْ تَكُوْنُ لَهٗ
عَاقِبَةُ الدَّارِ ۭ اِنَّهٗ لَا يُفْلِحُ
الظّٰلِمُوْنَ ۝٣٧ وَ قَالَ فِرْعَوْنُ يٰٓاَيُّهَا
الْمَلَاُ مَا عَلِمْتُ لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرِيْ ۚ
فَاَوْقِدْ لِيْ يٰهَامٰنُ عَلَى الطِّيْنِ فَاجْعَلْ
لِّيْ صَرْحًا لَّعَلِّيْٓ اَطَّلِعُ اِلٰٓى اِلٰهِ مُوْسٰى ۙ
وَاِنِّيْ لَاَظُنُّهٗ مِنَ الْكٰذِبِيْنَ ۝٣٨

---

ఒక వ్యక్తి తనను తాను గొప్పవానిగా ఊహించుకుంటున్నప్పుడు అతని సమక్షంలో ఒక సామాన్య వ్యక్తి వచ్చి, అతనిని సూటిగా విమర్శిస్తే అతను

రెచ్చిపోతాడు. విమర్శించేవానిని ఎగతాళి చేస్తాడు. అతన్ని కించపరచటానికి రకరకాల మాటలు కల్పిస్తాడు. ఆనాడు మూసా పట్ల ఫిరౌన్ చేసింది కూడా అదే.

"నేను తప్ప మరో దేవుడున్నాడని నేననుకోను" – ఇది చిత్తశుద్ధితో కూడిన మాట కాదు. ఎదుటి వ్యక్తిని పరిహసించటానికి, రెచ్చగొట్టడానికి చెప్పినమాట! అలాగే ఫిరౌన్ తన మంత్రివర్యుని ఉద్దేశించి, 'ఇటుకలను కాల్చి ఒక పటిష్టమయిన ఎత్తయిన కట్టడాన్ని నిర్మించు. నేను ఆ కట్టడాన్ని ఎక్కి ఆకాశంలో మూసా దేవుణ్ణి చూస్తాను' అని చెప్పటం కూడా వెటకారంగా చెప్పినమాటే. నిజంగా కట్టడాన్ని నిర్మించమన్న ఆదేశం కాదది, మూసా (అలైహిస్సలాం)ను ఆట పట్టించటానికి సంధించిన వ్యంగ్యాస్త్రమది!

39. అతనూ, అతని సిపాయిలు రాజ్యంలో అకారణంగా గర్వాహంకారం ప్రదర్శించారు. వారు మా వైపునకు మరలి రావటం జరగదని భావించే వారు. 40. అందువల్ల మేము అతనినీ, అతని సేనలను పట్టుకున్నాము. తరువాత వాళ్ళను సముద్రంలో విసరివేశాము. చూశావా! దుర్మార్గులకు ఏ గతి పట్టిందో! 41. మేము వాళ్ళను నరకాగ్ని వైపునకు పిలిచే నాయకులుగా చేశాము. ప్రళయదినాన వారికెలాంటి సహాయం అందదు. 42. మేము ఈ ప్రపంచంలో కూడా వారి వెనుక అభిశాపం తగిలించాము. ప్రళయదినాన వారు దుర్భర స్థితిలో ఉంటారు. 43. పూర్వ తరాలను తుదముట్టించిన మీదట మేము మూసాకు గ్రంథం ప్రసాదించాము – మానవులకు వెలుగుగా, మార్గదర్శినిగా, కారుణ్య ప్రదాయినిగా. తద్వారా వారు హితబోధ గ్రహిస్తారని!

وَاسْتَكْبَرَ هُوَ وَجُنُودُهُ فِي الْأَرْضِ
بِغَيْرِ الْحَقِّ وَظَنُّوا أَنَّهُمْ إِلَيْنَا لَا
يُرْجَعُونَ ﴿٣٩﴾ فَأَخَذْنَاهُ وَجُنُودَهُ
فَنَبَذْنَاهُمْ فِي الْيَمِّ ۖ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الظَّالِمِينَ ﴿٤٠﴾ وَجَعَلْنَاهُمْ أَئِمَّةً
يَدْعُونَ إِلَى النَّارِ ۖ وَيَوْمَ الْقِيَامَةِ لَا
يُنْصَرُونَ ﴿٤١﴾ وَأَتْبَعْنَاهُمْ فِي هَٰذِهِ
الدُّنْيَا لَعْنَةً ۖ وَيَوْمَ الْقِيَامَةِ هُمْ مِنَ
الْمَقْبُوحِينَ ﴿٤٢﴾ وَلَقَدْ آتَيْنَا مُوسَى ع
الْكِتَابَ مِنْ بَعْدِ مَا أَهْلَكْنَا الْقُرُونَ
الْأُولَىٰ بَصَائِرَ لِلنَّاسِ وَهُدًى وَ
رَحْمَةً لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٤٣﴾

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఉద్యమం మనుషులలో ఆధ్యాత్మిక విప్లవం సృష్టించే ఉద్యమం. మనిషి దైవానికి భయపడాలని, దైవదాసునిగా మాత్రమే ఈ

ప్రపంచంలో జీవించాలని ఆయన ప్రబోధించారు. రాజ్యంలోని సామాన్య మానవుడు మొదలుకుని రాజ్యాధికారి వరకు అందరికీ ఆయన ఇచ్చిన సందేశమిదే.

సాధారణంగా అధికారం ప్రాప్తమవగానే మనిషిలో అహంకారభావం చోటు చేసుకుంటుంది. ఈ విషయంలో ఫిరౌన్ అందరినీ మించినవాడు. నీవు గర్విష్టిగా ప్రవర్తిస్తే దేవుడు నిన్ను పట్టుకుంటాడని ఫిరౌన్‌ను హెచ్చరించారు మూసా. కాని ఫిరౌన్ ఆయన హితవులను ఖాతరు చేయలేదు. దాని పర్యవసానం అందరికీ తెలిసిందే.

ఫిరౌన్ ప్రాచీన బహుదైవారాధనా సంస్కృతికి సారథ్యం వహించేవాడు. బహుదైవోపాసనా వ్యవస్థలో అతనికి సర్వోన్నత స్థానం ప్రాప్తమయింది. కాని బహుదైవోపాసనా సంస్కృతి ఒక్క ఈజిప్టు నుండే కాదు, సమస్త జగతి నుండి సమసిపోయింది. ఇప్పుడు ప్రపంచంలో అత్యధికంగా ముస్లిములో, క్రైస్తవులో, యూదులో ఉన్నారు. వీరంతా ఫిరౌన్‌ను శాపగ్రస్తునిగా భావిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచంలో ఫిరౌన్ ఔన్నత్యాన్ని, వైభవాన్ని నమ్మేవారెవరూ లేరు.

44. (ఓ ప్రవక్తా!) మేము మూసాకు ఆదేశాలు ఇచ్చినపుడు నీవు తూరు పర్వతం పశ్చిమ దిశలోనూ లేవు. నీవు దాని సాక్షులలో కూడా లేవు. 45. అయితే మేము ఎన్నో తరాలను ప్రభవింపజేశాము. వారిపై కూడా ఓ సుదీర్ఘకాలం గడచిపోయింది. మద్యన్ వారికి మా వచనాలను చదివి వినిపించటానికి నీవు వారి మధ్యన కూడా నివసించలేదు కదా! కాని మేము మాత్రం మా ప్రవక్తలను పంపేవారమే. 46. మేము మూసాను పిలిచినపుడు నీవు తూరు (పర్వతం) అంచున కూడా లేవు. అయితే ఇది నీ ప్రభువు తరఫున వొసగబడిన కానుక – తద్వారా నీవు, నీకు పూర్వం హెచ్చరిక చేసేవాడెవడూ రాని జాతి వారిని హెచ్చరించటానికి! తద్వారా వారు హితబోధను గ్రహిస్తారని!

وَمَا كُنْتَ بِجَانِبِ الْغَرْبِيِّ إِذْ قَضَيْنَا
إِلَىٰ مُوسَى الْأَمْرَ وَمَا كُنْتَ مِنَ
الشَّاهِدِينَ ۝ وَلَٰكِنَّا أَنْشَأْنَا قُرُونًا
فَتَطَاوَلَ عَلَيْهِمُ الْعُمُرُ ۚ وَمَا كُنْتَ
ثَاوِيًا فِي أَهْلِ مَدْيَنَ تَتْلُو عَلَيْهِمْ
آيَاتِنَا وَلَٰكِنَّا كُنَّا مُرْسِلِينَ ۝ وَمَا
كُنْتَ بِجَانِبِ الطُّورِ إِذْ نَادَيْنَا وَلَٰكِنْ
رَحْمَةً مِنْ رَبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَا
أَتَاهُمْ مِنْ نَذِيرٍ مِنْ قَبْلِكَ لَعَلَّهُمْ
يَتَذَكَّرُونَ ۝

అంతిమ దైవప్రవక్త (సఅసం) ఖుర్‌ఆన్‌లో హ్రజత్ మూసా (అ)కు సంబం ధించిన విషయాలను పూసగుచ్చినట్లుగా వివరిస్తుంటే ఆయన (స) ఆ సందర్భంగా అక్కడి దృశ్యాలను నిలబడి వీక్షించారా! అనిపిస్తుంది. కాని యదార్థానికి ఆయన (సఅసం) మూసాకు రెండు వేల సంవత్సరాల తర్వాత మక్కాలో జన్మించారు. ఖుర్‌ఆన్ వాణి దైవవాణి అనటానికి ఇది సుస్పష్టమయిన నిదర్శనం. ఎందుకంటే ఏ మానవ మాత్రుడూ ఈ విధమయిన వాక్కును సమర్పించలేడు.

మహాప్రవక్త ముహమ్మద్(సఅసం) కాలంలో ఈనాటి మాదిరిగా పుస్తకాలు లేవు. ఆనాడు మూసా (అ)కు సంబంధించిన సంఘటనలు అరబ్బేతర భాషల్లో ఉండేవి. అవీ యూదుల ప్రార్థనాలయాల్లోనే ఉండేవి. మరో విధంగా చెప్పాలంటే అవి అంతిమ దైవప్రవక్త (స)కు అందుబాటులో లేవు. అదీగాక ఖుర్‌ఆన్ ప్రకటనలకు -యూదు గ్రంథాలలోని విషయాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉండేది. ఖుర్‌ఆన్ చెప్పేది సహజత్వానికి దగ్గరగా ఉంది. ఉదాహరణకు :ఖుర్‌ఆన్ ప్రకారం మూసా చేతుల్లో ఖిబ్తీ హత్య అసంకల్పికంగా జరిగిపోయింది. కాగా; బైబిల్‌లో ఆ సంఘటన గురించి ఇలా ఉంది:

అతడు అటూ ఇటూ తిరిగి చూసి యెవడునూ లేకపోగా ఆ ఐగుప్తీయుని చంపి ఇసుకలో వాని కప్పి పెట్టెను. (నిర్గమ కాండము - 2:12)

హ్రజత్ మూసా (అలైహిస్సలాం) లాంటి మహనీయుని గురించి ఖుర్‌ఆన్ వివరించిన తీరు ఆయన వ్యక్తిత్వానికి అతికినట్లుగా ఉందా? లేక బైబిల్ వివరణ అతికినట్లుగా ఉందా?

47. వారిపై వారి స్వయంకృతాల కారణంగా ఏదయినా విపత్తు విరుచుకు పడినపుడు, 'మా ప్రభూ! నీవు మా వైపు ఒక ప్రవక్తను ఎందుకు పంపలేదు? పంపి ఉంటే, మేము నీ సూచనలను అనుసరించి ఉండేవారం కదా! మేము విశ్వసించి ఉండేవారం కదా!' అనే పరిస్థితి రాకుండా ఉండేటట్లయితే (మేము ప్రవక్తను పంపేవారం కాము).
48. తరువాత వారి వద్దకు మా తరఫు నుండి సత్యం వచ్చేసినపుడు వారిలా

وَلَوْلَآ اَنْ تُصِيْبَهُمْ مُّصِيْبَةٌۢ بِمَا
قَدَّمَتْ اَيْدِيْهِمْ فَيَقُوْلُوْا رَبَّنَا لَوْلَآ
اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ وَ
نَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝ فَلَمَّا
جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْا لَوْلَآ
اُوْتِيَ مِثْلَ مَآ اُوْتِيَ مُوْسٰى ؕ اَوَلَمْ

يَكْفُرُوْا بِمَآ اُوْتِيَ مُوْسٰى مِنْ قَبْلُ ۚ
قَالُوْا سِحْرٰنِ تَظٰهَرَا ۗ وَقَالُوْٓا اِنَّا بِكُلٍّ
كٰفِرُوْنَ ﴿٤٨﴾

అన్నారు: 'మూసాకు లభించినటు వంటిదే ఇతనికి ఎందుకు లభించలేదు?' ఏమిటి, పూర్వం మూసాకు ఇవ్వబడిన దానిని అప్పటివారు తిరస్కరించలేదా? వారిలా అన్నారు:'ఉభయులూ (మూసా, ముహమ్మద్) మాంత్రికులే. వారు ఒండొకరి సమర్థకులుగా ఉన్నారు.' ఇంకా ఇలా అన్నారు: 'మేము ఇరువు రినీ తిరస్కరిస్తున్నాము.'

---

హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ప్రాచీన ఈజిప్షియన్ల ముందు దైవ సందేశాన్ని సమర్పించినప్పుడు, దేవుడిచ్చిన కొన్ని మహిమలను కూడా ప్రదర్శించారు. కాని వారు దానిని అంగీకరించలేదు సరికదా దానిని జాలవిద్యగా ఖరారు చేశారు. ఇక అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రాచీన అరేబియాలో నిదర్శనాల ప్రాతిపదికపై సత్యసందేశాన్ని చాటి చెప్పినప్పుడు కథ అడ్డం తిరిగింది. ఒకవేళ ఈయనగారు నిజంగా ప్రవక్తే అయితే మూసా మాదిరి మహిమలను ఈయన ఎందుకు తేలేదు? అని అరబ్బు తిరస్కారులన్నారు.

ఇవన్నీ చిత్తశుద్ధి లోపించిన– కల్లబొల్లి కబుర్లు. ప్రస్తుత ప్రపంచంలో మనిషి సత్యాన్ని శిరసావహించటానికి కావలసింది చిత్తశుద్ధే. సత్యాసత్యాల వ్యవహారంలో గంభీరంగా లేని వ్యక్తి సత్యం ముందు లొంగడు. అతను ప్రతిసారీ ఏదో ఒక సాకు చెప్పి సత్యాన్ని దాట వేస్తూ ఉంటాడు.

قُلْ فَاْتُوْا بِكِتٰبٍ مِّنْ عِنْدِ اللّٰهِ هُوَ
اَهْدٰى مِنْهُمَآ اَتَّبِعْهُ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿٤٩﴾ فَاِنْ لَّمْ يَسْتَجِيْبُوْا لَكَ
فَاعْلَمْ اَنَّمَا يَتَّبِعُوْنَ اَهْوَآءَهُمْ ۗ
وَمَنْ اَضَلُّ مِمَّنِ اتَّبَعَ هَوٰىهُ بِغَيْرِ
هُدًى مِّنَ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ لَا يَهْدِى

49. వారికి చెప్పు : 'ఒకవేళ మీరు చెబు తున్నది నిజమే అయితే మార్గదర్శకత్వం విషయంలో అల్లాహ్ వద్ద నుండి ఈ రెండింటికన్నా ఉత్తమ మయిన గ్రంథాన్ని తీసుకుని రండి; నేను దానిని అనుస రిస్తాను.' 50. ఒకవేళ వారు నీ సవాలును స్వీకరించకపోతే, వారు కేవలం తమ కోర్కెలను అనుస రించేవారని తెలుసుకో. దేవుని మార్గ దర్శకత్వాన్ని కాదని తన మనోవాంఛల వెనుక నడిచే వాడికంటే ఎక్కువ మార్గ

ع الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝٥٠ وَلَقَدْ وَصَّلْنَا لَهُمُ
الْقَوْلَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۝٥١

విహీనుడు ఎవడుంటాడు? ఎట్టి పరిస్థితి లోనూ దేవుడు దుర్మార్గ జనులకు సన్మార్గం చూపడు. 51. మేము వారికి మా వాక్కును నిరంతరం అందజేశాము – వారు హితబోధను గ్రహించాలని.

---

సత్యసందేశాన్ని స్వీకరించటం లేక స్వీకరించకపోవటానికి అసలు ప్రమాణం ఏమిటంటే ఆ సందేశాన్ని స్వయంగా దాని అసలు విషయం ఆధారంగా పరికించాలి. అది స్వతహాగా సత్యబద్ధమని రూఢీ అయినప్పుడు దానిని ఒప్పుకోవాలి. ఆ తర్వాత దాని స్వీకృతికి సంబంధించి మరో వస్తువు అవసరం లేదు.

సత్యానికి సత్యమే సమాధానం. ఒకవేళ మనిషి సత్యాన్ని నిరాకరిస్తే, దానికి సమాధానంగా అంతకన్నా ఉత్తమమైన సత్యాన్ని సమర్పించకపోతే, అతను తన మనోవాంఛల దాస్యం మూలంగా సత్యాన్ని తిరస్కరిస్తున్నాడన్న మాట! ఎవరయితే సత్యాన్ని సముచితమైన ఆధారాల ద్వారా ఖండించలేరో, మరెవరయితే మనో వాంఛలకు, దురభిమానానికి ప్రభావితులై సత్యాన్ని అంగీకరించారో– అలాంటివారే మార్గవిహీనతలో అధమాతి అధములు. అలాంటివారు దైవసన్నిధిలో దుర్మార్గుల వరుసలో నిలబడతారు.

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ مِنْ قَبْلِهٖ هُمْ بِهٖ
يُؤْمِنُوْنَ ۝٥٢ وَاِذَا يُتْلٰى عَلَيْهِمْ قَالُوْٓا
اٰمَنَّا بِهٖٓ اِنَّهُ الْحَقُّ مِنْ رَّبِّنَآ اِنَّا كُنَّا
مِنْ قَبْلِهٖ مُسْلِمِيْنَ ۝٥٣ اُولٰٓئِكَ يُؤْتَوْنَ
اَجْرَهُمْ مَّرَّتَيْنِ بِمَا صَبَرُوْا
وَيَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ وَمِمَّا
رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ۝٥٤ وَاِذَا سَمِعُوا
اللَّغْوَ اَعْرَضُوْا عَنْهُ وَقَالُوْا لَنَآ
اَعْمَالُنَا وَلَكُمْ اَعْمَالُكُمْ سَلٰمٌ عَلَيْكُمْ

52. మేము పూర్వం గ్రంథం వొసగబడిన వారు దీనిని (ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు. 53. వారికి అది (ఖుర్ఆన్) వినిపించ బడినపుడు వారిలా అంటారు: 'మేము దీనిని విశ్వసించాము. నిశ్చయంగా ఇది మా ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం. మేమైతే ముందునుంచే దీనిని విశ్వసిస్తు న్నాము. 54.వారు వహించిన సహనా నికిగాను వారికి రెండింతల ప్రతిఫలం ఇవ్వబడుతుంది.వారు చెడును మంచి ద్వారా నిర్మూలిస్తారు. మేము వారికి ప్రసాదించిన ఉపాధిలో నుండి ఖర్చు పెడతారు. 55. వారెప్పుడయినా, ఏద యినా వ్యర్థ విషయం విన్నప్పుడు వారు దానిపట్ల అనాసక్తత కనబరుస్తూ ఇలా అంటారు : 'మా కర్మలు మాకు. మీ

لَا نَبْتَغِي الْجٰهِلِيْنَ ﴿۵۵﴾ اِنَّكَ لَا تَهْدِيْ
مَنْ اَحْبَبْتَ وَ لٰكِنَّ اللّٰهَ يَهْدِيْ مَنْ
يَّشَآءُ ۚ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ﴿۵۶﴾

కర్మలు మీకు. మీకో సలాం. మేము అజ్ఞానులతో వాదించదలచుకోలేదు.'
56. (ప్రవక్తా!) నీవు కోరిన వారికల్లా సన్మార్గం చూపలేవు. దేవుడు, తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు. మార్గదర్శకత్వం పొందగలవారెవరో ఆయనకే బాగా తెలుసు.

---

ఒప్పుకునే విధములు రెండు. ఒకటి : సత్యమైనందువల్ల ఒప్పుకోవటం. రెండు : తమ వర్గానికి చెందినది కాబట్టి ఒప్పుకోవటం. వీరిరువురిలో మొదటి కోవకు చెందిన మనుషులకు మాత్రమే సన్మార్గం పొందే సద్బుద్ధి లభిస్తుంది. ఇలాంటివారే తొలికాలంలో దివ్యఖుర్ఆన్ను, దైవప్రవక్తను విశ్వసించారు.

యూదులు, క్రైస్తవులలో కూడా కొంతమంది ఖుర్ఆన్ వాణిని వినగానే బేషరతుగా దానిని విశ్వసించారు. వారంతా మాజీ ప్రవక్తల నిజ ప్రబోధనలను నమ్మి నడుచుకునేవారు. అందువల్ల వారికి అంతిమ దైవప్రవక్తను గుర్తు పట్టడంలో ఏమాత్రం ఆలస్యం అవలేదు. వారు గత కాలపు ప్రవక్తలను తెలుసుకున్నట్లే అంతిమ ప్రవక్తను కూడా తెలుసుకున్నారు. అయితే వారు తమ విశ్వాసాన్ని కాపాడుకునేందుకు గొప్ప సహన స్థయిర్యాలు చూపవలసి వచ్చింది.

సత్యపథంలో మనిషికి అడుగడుగునా అవరోధంగా నిలిచే భావాలు భావనల నుండి వారు తమ మనోమస్తిష్కాలను కాపాడుకున్నారు. ఈ దుష్ప్రభావాల నుండి సురక్షితంగా ఉండేందుకు మనిషి గొప్ప మానసిక త్యాగం చేయవలసి ఉంటుంది. అందుకే దానిని సహన స్థయిర్యాలతో పోల్చటం జరిగింది. అలాంటి వారికి రెండింతల పుణ్యఫలం వొసగబడుతుంది. ఒకటి : వారు తమ మాజీ విశ్వాసాన్ని వర్గపరమయిన విశ్వాసంగా మారకుండా జాగ్రత్తపడినందుకు! రెండు: వారి ముందు అంతిమ దైవప్రవక్త (స) వచ్చినప్పుడు, వారు ఆయనను గుర్తు పట్టినందుకు!

సత్యాన్ని పసిగట్టే సామర్థ్యం ఉన్న వారిలోనే ఉన్నత నైతిక గుణాలు పెంపొందుతాయి. జనులు వారి యెడల అపకార భావంతో వ్యవహరించినప్పటికీ వారు జనులతో ఉపకార భావంతోనే వ్యవహరిస్తారు. వారు దైవ సహాయాన్ని ఆశించి ఇతరులకు సాయం చేస్తారు. వారు జనులతో ఘర్షణ పడేబదులు పారదర్శకంగా ప్రవర్తిస్తారు.

وَ قَالُوْٓا اِنْ نَّتَّبِعِ الْهُدٰى مَعَكَ

57. వారిలా అంటారు : 'మేమే గనక నీ వెంట ఉండి సన్మార్గాన్ని అవలంబిస్తే,

మేము మా భూభాగం నుండి తరిమివేయ
బడతాం. ఏమిటి, మేము వారికి శాంతి
భద్రతలు గల పవిత్రస్థలం (మక్కా)లో
చోటు కల్పించలేదా? అక్కడ వారికి అన్ని
రకాల పండ్లు జీవనోపాధిగా మా తరపు
నుండి సమకూర్చబడుతున్నాయి. కాని
వారిలో అనేకులు తెలియనివారే.

نُتَخَطَّفْ مِنْ اَرْضِنَا ؕ اَوَلَمْ نُمَكِّنْ
لَّهُمْ حَرَمًا اٰمِنًا يُّجْبٰٓى اِلَيْهِ ثَمَرٰتُ كُلِّ
شَىْءٍ رِّزْقًا مِّنْ لَّدُنَّا وَلٰكِنَّ اَكْثَرَهُمْ
لَا يَعْلَمُوْنَ ﴿۵۷﴾

---

మనిషికి ఏ వ్యవస్థతో అనుబంధం ఉంటుందో, తనకు లభించేదంతా ఆ వ్యవస్థ మూలంగానేనని భావిస్తాడు. మనిషికి వర్తమానంలోని లాభాల గురించి మాత్రమే తెలుసు. భవిష్యత్తులోని లాభాల గురించి అతనికేమీ తెలీదు.

ప్రాచీన మక్కా బహుదైవారాధకుల పరిస్థితి కూడా ఇంతే. వారు కాబాలో అరబ్బు తెగలన్నింటి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆ విధంగా వారికి సమస్త అరేబియా నాయకత్వం లభించింది. ఆ విగ్రహాల పేరుతో వచ్చే నజరానాలు కూడా ఆర్థికంగా వారికి లాభం చేకూర్చేవి.

కాని అది వారి సంకుచిత బుద్ధికి తార్కాణమే. దైవప్రవక్త వారికి ప్రపంచ నాయకత్వం ప్రసాదించే జీవనవ్యవస్థ వైపునకు పిలిచాడు. కాని వారేమో ప్రాంతీయ స్థాయిలో కొన్ని తెగలపై పెత్తనం చెలాయించేందుకు దోహదపడే మతాచారాన్ని అంటిపెట్టుకుని ఉన్నారు.

58. తమ ఆర్థిక ఒనరులపై మిడిసిపడిన
ఎన్నో బస్తీలను మేము అంతమొందిం
చాము. అవిగో, అవే వారి నివాసాలు.
వారి తదనంతరం వాటిలో నివసించిన
వారు బహుకొద్దిమంది మాత్రమే. మేమే
వాటికి వారసులమయ్యాము. 59. తన
వచనాలను చదివి వినిపించే ప్రవక్తను
ముఖ్య పట్టణంలో పంపనంత వరకూ,
నీ ప్రభువు అక్కడి జనావాసాలను
(అకారణంగా) నాశనం చేయడు.
మేము జనావాసాలను, అక్కడి ప్రజలు
దుర్మార్గులైపోతేనే తప్ప నాశనం చేసే
వారం కాము.

وَكَمْ اَهْلَكْنَا مِنْ قَرْيَةٍۢ بَطِرَتْ
مَعِيْشَتَهَا ۚ فَتِلْكَ مَسٰكِنُهُمْ لَمْ تُسْكَنْ مِّنْۢ
بَعْدِهِمْ اِلَّا قَلِيْلًا ؕ وَكُنَّا نَحْنُ
الْوٰرِثِيْنَ ﴿۵۸﴾ وَمَا كَانَ رَبُّكَ مُهْلِكَ
الْقُرٰى حَتّٰى يَبْعَثَ فِىْٓ اُمِّهَا رَسُوْلًا
يَّتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِنَا ۚ وَمَا كُنَّا مُهْلِكِى
الْقُرٰٓى اِلَّا وَاَهْلُهَا ظٰلِمُوْنَ ﴿۵۹﴾

ప్రపంచంలో ఎవరికయినా భౌతిక ప్రగతి ప్రాప్తించగానే గర్వాహంకారానికి లోనవుతుంటారు. వాస్తవానికి ఏ వ్యక్తి ప్రగతీ, మరే జాతి ఉత్థానం శాశ్వతం కాదని చరిత్ర చాటి చెబుతూ ఉంది. ఎప్పుడు ఏ జాతి సత్యాన్ని త్రోసిపుచ్చినా – ఇతోధిక ప్రగతి సాధించి కూడా అంతమొందించబడింది.

ఇస్లాంకు పూర్వం అరేబియా గడ్డపై ఎన్నో జాతులు, మరెన్నో సంస్కృతులు ప్రభవించాయి. ఉదాహరణకు : ఆద్, సమూద్, సబా, మద్‌యన్, లూత్ జాతి మొదలగునవి. చివరకు అవి ముగిసిన కథలుగా ఉండిపోయాయి. ఆ జాతుల శిథిలాలు వాటి గత వైభవానికి చిహ్నాలుగా మాత్రమే మిగిలిపోయాయి. అయినప్పటికీ గర్వానికి లోనైన అరేబియా వాసులు ఇస్లాం ప్రవక్త (స)ను తిరస్కరించి, గతం నుండి గుణపాఠం నేర్చుకోలేదని నిరూపించుకున్నారు.

60. మీకు ఏది ఇవ్వబడినా అది ప్రాపంచిక జీవితపు సామగ్రి, దాని తళుకుబెళుకు మాత్రమే. దేవుని వద్ద ఉన్నది మాత్రమే మేలైనది, మిగిలి ఉండేది. మరైతే మీరు అర్థం చేసుకోరా?
61. ఏమిటి, మేము చేసిన వాగ్దానాన్ని పొందిన వ్యక్తి, మేము ప్రసాదించిన ప్రాపంచిక భోగ భాగ్యాలను పొందిన మీదట ప్రళయదినాన (అపరాధిగా) హాజరుపరచబడే వ్యక్తితో సమానుడు కాగలడా?

وَمَآ أُوتِيتُم مِّن شَيْءٍ فَمَتَاعُ الْحَيَوٰةِ
الدُّنْيَا وَزِينَتُهَا ۚ وَمَا عِندَ اللَّهِ خَيْرٌ
وَأَبْقَىٰٓ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٠﴾ أَفَمَن
وَعَدْنَٰهُ وَعْدًا حَسَنًا فَهُوَ لَاقِيهِ كَمَن
مَّتَّعْنَٰهُ مَتَٰعَ الْحَيَوٰةِ الدُّنْيَا ثُمَّ هُوَ يَوْمَ
الْقِيَٰمَةِ مِنَ الْمُحْضَرِينَ ﴿٦١﴾

---

ప్రపంచంలో మనిషి దగ్గర ఎన్ని సాధన సంపత్తులున్నా, ఎన్ని ఆస్తిపాస్తులున్నా మృత్యువు కబళించగానే వాటితో సంబంధం తెగిపోతుంది. మరణానంతరం మనిషి వెంట వచ్చేవి అతని సత్కర్మలే. ప్రాపంచిక వైభవం గానీ, అతని సాధన సంపత్తులుగానీ అతనికి తోడుగా ఉండవు.

అలాంటప్పుడు మనిషి విజ్ఞతకు తార్కాణమేమిటంటే; అతను మున్నాళ్ళ ముచ్చటకు బదులు శాశ్వతమయిన విజయానికి ప్రాధాన్యత యివ్వాలి. అతను ప్రాపంచిక నిర్మాణం కన్నా పారలౌకిక నిర్మాణానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి.

62. ఆ రోజు దేవుడు వారిని పిలిచి అడుగుతాడు : 'మీరు నా భాగస్వాములుగా చెప్పుకున్న వారెక్కడున్నారు?'

وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ
شُرَكَآءِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٦٢﴾

قَالَ الَّذِينَ حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ رَبَّنَا
هَٰؤُلَاءِ الَّذِينَ أَغْوَيْنَا ۚ أَغْوَيْنَاهُمْ كَمَا
غَوَيْنَا ۖ تَبَرَّأْنَا إِلَيْكَ ۖ مَا كَانُوا إِيَّانَا
يَعْبُدُونَ ﴿٦٣﴾

63. ఎవరెవరికి ఈ ప్రశ్న వర్తిస్తుందో వారంతా ఇలా సమాధానమిస్తారు : 'మా ప్రభూ! మేము పెడదారి పట్టించి నది వీళ్ళనే. మేము స్వయంగా దారి తప్పి నట్లుగానే వీళ్ళను కూడా మేము దారి తప్పించాము. ఇక వారితో మాకెలాంటి సంబంధం లేదని చెబుతున్నాము. వీళ్లు మమ్మల్ని ఆరాధించేవారు కారు.'

---

ఇక్కడ "భాగస్వాములు" అంటే మార్గం తప్పిన లీడర్లు అన్నమాట. అంటే సామాన్య జనులు దేవుని మాట విన్నట్లే వారి మాట విన్నారు. ఈ పెద్దలు చెప్పిందే శాసనంగా నమ్మిన సామాన్య జనులు ప్రళయదినాన తమ దుస్థితిపై నివ్వెరపోతారు. తాము ఏ పెద్దల ప్రాపకంపై గర్వపడే వారేమో వారే తమను నరకాగ్నికి చేర్చారని తెలుసుకుంటారు. ఆ క్షణంలో వారు ఆ పెద్దలను అసహ్యించుకుంటూ మా వినాశానికి మీరే బాధ్యులంటారు. దానికి వారు, 'మీ వినాశానికి స్వయంగా మీరే బాధ్యులు. ఎవరు చేసిన కర్మను వారనుభవించక తప్పదు. మీరు మీ కోర్కెల వెనుక పడ్డారు. మేము కూడా మా కోర్కెలను అనుసరించాము. ఇప్పుడు మనందరికీ పట్టిన గతి ఒక్కటే. కాబట్టి ఇప్పుడు ఒండొకరిని నిందించుకుని ప్రయోజనం లేద'ని సమాధానమిస్తారు.

وَقِيلَ ادْعُوا شُرَكَاءَكُمْ فَدَعَوْهُمْ فَلَمْ
يَسْتَجِيبُوا لَهُمْ وَرَأَوُا الْعَذَابَ ۚ لَوْ
أَنَّهُمْ كَانُوا يَهْتَدُونَ ﴿٦٤﴾ وَيَوْمَ
يُنَادِيهِمْ فَيَقُولُ مَاذَا أَجَبْتُمُ
الْمُرْسَلِينَ ﴿٦٥﴾ فَعَمِيَتْ عَلَيْهِمُ الْأَنْبَاءُ
يَوْمَئِذٍ فَهُمْ لَا يَتَسَاءَلُونَ ﴿٦٦﴾ فَأَمَّا مَنْ
تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَعَسَىٰ أَنْ
يَكُونَ مِنَ الْمُفْلِحِينَ ﴿٦٧﴾

64. వారితో అనబడుతుంది : 'సరే, మీ భాగస్వాములను పిలుచుకోండి.' అప్పుడు వారు వాళ్ళను పిలుస్తారు. కాని వాళ్ళు వారికి సమాధానం ఇవ్వరు. వారు శిక్షను చూసుకుంటారు.వారు సన్మార్గం అవలంబించి ఉంటే ఎంత బాగుండేది!
65. ఆ రోజు దేవుడు వారిని పిలిచి, 'ఇంతకీ మీరు సందేశహరులకు ఏమని సమాధానమిచ్చారు?'అని అడిగినప్పుడు,
66. ఆ రోజు వారి సంజాయిషీలన్నీ కనబడకుండాపోతాయి. అందుచేత వారు ఒండొకరిని కూడా ఏమీ ప్రశ్నించుకో లేరు. 67.అయితే ఎవడు పశ్చాత్తాపపడి,

విశ్వసించి, సదాచరణ చేశాడో అతడు సాఫల్యం పొందే వారిలో ఉంటాడని ఆశించవచ్చు.

---

ప్రపంచంలో మనిషి సత్యాన్ని తృణీకరిస్తాడంటే ఊరకే అలా చేయడు – ఎవరో ఒకరి అండను చూసుకుని అలా చేస్తాడు. ఎవరి భరోసాపై మీరు సత్యాన్ని తిరస్కరించారో వారిని పిలుచుకోండి అని వారితో అన్నప్పుడు, ఒకప్పుడు వారికి అభయమిచ్చిన వారంతా మటుమాయమైపోతారు. ఎందుకంటే అది దేవుడు ప్రత్యక్షమయ్యే దినం. దైవానికి ప్రతిగా వేరొకరికి సహాయపడే శక్తి, ధైర్యం ఎవరికి ఉంటాయి?

ప్రపంచంలో మనిషి ఎట్టి పరిస్థితిలోనూ ఊరుకోడు. ప్రతి నిదర్శనాన్ని త్రోసిపుచ్చేందుకు యత్నిస్తాడు. కాని ఈ సకల యత్నాలు ప్రళయదినాన బూటకమని నిర్ధారణ అవుతాయి. ఎంత చిన్న వస్తువు కొరకు ఎంత గొప్ప వస్తువును పోగొట్టుకున్నాడో మనిషికి ఆనాడు తెలిసి వస్తుంది.

68. నీ ప్రభువు తాను కోరిన దానిని సృష్టిస్తాడు. తాను ఇష్టపడిన వారిని ఎన్నుకుంటాడు. ఎంపిక అధికారం వారి చేతుల్లో లేదు. అల్లాహ్ పరమపవిత్రుడు, వారు కల్పించే భాగస్వామ్యానికి అతీతుడు, మహోన్నతుడు. 69. వారి అంతర్యాలు దాచిపెట్టేదీ, వెల్లడించేదీ నీ ప్రభువుకు తెలుసు. 70. ఆయనే అల్లాహ్ – ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేడు. ప్రపంచంలోనూ, పరలోకంలోనూ ఆయనే స్తుతింపదగినవాడు. నిర్ణయాధికారం ఆయనదే. ఆయన వైపునకే మీరు మరల్చబడతారు.

وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَاءُ وَيَخْتَارُ ۗ مَا
كَانَ لَهُمُ الْخِيَرَةُ ۚ سُبْحَانَ اللَّهِ وَتَعَالَىٰ
عَمَّا يُشْرِكُونَ ﴿٦٨﴾ وَرَبُّكَ يَعْلَمُ مَا تُكِنُّ
صُدُورُهُمْ وَمَا يُعْلِنُونَ ﴿٦٩﴾ وَهُوَ اللَّهُ
لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ لَهُ الْحَمْدُ فِي الْأُولَىٰ وَ
الْآخِرَةِ ۖ وَلَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٧٠﴾

---

అల్లాహ్‌యే మానవులందరినీ సృష్టించేవాడు. మరి ఆయనే మానవులలో నుండి ఎవరినయినా తన ప్రత్యేక కార్యం కొరకు ఎన్నుకుంటాడు. ఈ ఎంపిక అతని స్వీయ దక్షత ఆధారంగా జరగదు; దేవుడు తన నిర్ణయానుసారమే ఈ ఎంపిక చేస్తాడు. కనుక ఇలాంటి వ్యక్తులను ‘పవిత్రులు’గా నమ్మి, వారిని దేవుని

స్థానంలో ప్రతిష్ఠించటం అసంబంధ్ధం. దేవుని జగతిలో ఈ రకమయిన పనికి ఏ మాత్రం ఆస్కారం లేదు.

మనిషి సత్యాన్ని తృణీకరించటానికి నోటితో కొన్ని మాటలు చెప్పేస్తాడు. కాని అతని మనసులో మరొకటి ఉంటుంది. అతను తన స్వార్ధ ప్రయోజనాల దృష్ట్యా సత్యాన్ని కాదంటాడు. పైకి మాత్రం సహేతుకంగానే నిరాకరిస్తున్నట్లు బుకాయిస్తాడు. కాని పరలోకంలో ఈ బండారం బయటపడుతుంది. అతను తన మనసులో ఒకటి పెట్టుకుని పైకి మరొకటి చెప్పాడన్న యదార్ధం తేటతెల్లమైపోతుంది.

71. వారిని అడుగు : 'చూడండి! ఒకవేళ అల్లాహ్ ప్రళయదినం వరకూ మీపైన నిత్యం రాత్రిని విధిస్తే, అల్లాహ్ తప్ప మీ కొరకు వెలుతురును తేగల దేవుడు ఎవడు? మరైతే మీరు వినరేమిటి?' 72. ఇలా అడుగు : 'చెప్పండి! ఒకవేళ అల్లాహ్ ప్రళయదినం వరకూ మీపైన పగటినే విధించినట్లయితే, అల్లాహ్ తప్ప మీ కోసం, మీరు విశ్రాంతిని పొందటానికి – రాత్రిని తీసుకువచ్చే దేవుడెవరు? ఏమిటి, మీరు గమనించరా?' 73. ఆయనే తన కృపతో మీ కోసం రేయింబవళ్లను నిర్మించాడు – తద్వారా మీరు అందులో విశ్రాంతి నొందాలని! మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించాలని! ఇంకా మీరు కృతజ్ఞులు కావాలని!

قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ
الَّيْلَ سَرْمَدًا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ
اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِضِيَآءٍ ؕ اَفَلَا
تَسْمَعُوْنَ ۝ قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ
اللّٰهُ عَلَيْكُمُ النَّهَارَ سَرْمَدًا اِلٰى يَوْمِ
الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِلَيْلٍ
تَسْكُنُوْنَ فِيْهِ ؕ اَفَلَا تُبْصِرُوْنَ ۝ وَمِنْ
رَّحْمَتِهٖ جَعَلَ لَكُمُ الَّيْلَ وَ النَّهَارَ
لِتَسْكُنُوْا فِيْهِ وَ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَ
لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝

---

మనిషి నివసించే భూమండలం చిత్రవిచిత్రమైనది. దాని విచిత్రాలలో ఒకటేమిటంటే, అది నిరంతరం సూర్యుని చుట్టూ తిరుగుతుంటుంది. ప్రతి ఇరవై నాలుగు గంటలలో దాని ఒక ప్రదక్షిణ పూర్తవుతుంది. అందువల్లనే దానిపై పదేపదే రేయింబవళ్ళు వస్తూ ఉంటాయి. భూమి గనక ఇలా పరిభ్రమించక పోయినట్లయితే భూమండలంలోని ఒక భాగంపై నిరంతరం రేయి అలుముకుని ఉంటుంది; మరో భాగంపై పగలు ఆవరించి ఉంటుంది. తత్ఫలితంగా సౌఖ్య స్థానంగా ఉండవలసిన భూమండలం మనిషి పాలిట దుర్భరంగా పరిణమిస్తుంది.

భూమి ఈ విధంగా – అత్యంత పకడ్బందీగా – నిరంతరం పరిభ్రమిస్తూ

ఉండటం జగతిలో బ్రహ్మాండమైన విషయం. జగతిలోని జిన్నాతులు, మానవులందరూ కలిసినా ఈ పని చేయలేరు. ఈ పని శక్తిమంతుడైన అల్లాహ్‌కే శోభాయమానం. అలాంటప్పుడు ఒక్కడైన ఆ శక్తిశాలిని కాదని మానవుడు తన భక్తిశ్రద్ధలకు వేరితరులను కేంద్ర బిందువుగా చేసుకోవటం ఎంత పెద్ద అపమార్గం!?

74. ఆ రోజు దేవుడు వారిని పిలిచి, 'మీరు ఎవరెవరిని నా భాగస్వాములుగా భావించేవారో వారెక్కడ?' అని అడుగు
తాడు. 75. మరి మేము ప్రతి సము
దాయంలో నుండి ఒక్కో సాక్షిని తీసుకు వస్తాము. తరువాత జనులనుద్దేశ్యించి, 'మీ ప్రమాణాన్ని తీసుకుని రండి' అంటాము. అప్పుడు వారికి తెలిసి వస్తుంది, సత్యం అల్లాహ్ వైపున మాత్రమే ఉందని. వారు కల్పించు కున్నవన్నీ వారి నుండి మటుమాయ మవుతాయి.

وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ
شُرَكَائِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ۝ وَ
نَزَعْنَا مِن كُلِّ أُمَّةٍ شَهِيدًا فَقُلْنَا هَاتُوا
بُرْهَانَكُمْ فَعَلِمُوا أَنَّ الْحَقَّ لِلَّهِ وَضَلَّ
عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ۝

---

ప్రవక్తతోపాటు ప్రవక్తను సంకల్పశుద్ధితో అనుసరించే ధర్మబోధకులు తీర్పుదినాన దేవుని తరఫున సాక్షులుగా నిలబెట్టబడతారు. వారు ఏ ఏ జాతులకు సందేశాన్ని అందజేశారో వారి గురించి సాక్ష్యమిస్తారు – తమ పిలుపుపై వారి ప్రతిస్పందన ఎలా ఉండిందో చెబుతారు. ఆనాడు దైవేతరులను నమ్ముకున్న వారి ఆశలన్నీ వమ్మయిపోతాయి. ఆనాడు వారు తమ సంజాయిషీ ఇచ్చుకోవాలను కుంటారు. కాని వారికి తగు సంజాయిషీ తోచదు.

76. నిశ్చయంగా ఖారూన్ మూసా జాతికి చెందినవాడే. కాని వాడు తన వారిపైనే దౌర్జన్యం చేయసాగాడు. మేము వాడికి అపారమయిన నిధి నిక్షేపాలను వొసగాము. వాటి బీగాలను ఎత్తటానికి బలిష్టులైన పురుషులే అలసిపోయేవారు. అతని జాతివారు అతనిని ఉద్దేశించి ఇలా అన్నారు : 'మిడిసిపడకు. మిడిసిపడే వారిని దేవుడు

إِنَّ قَارُونَ كَانَ مِن قَوْمِ مُوسَىٰ فَبَغَىٰ
عَلَيْهِمْ ۖ وَآتَيْنَاهُ مِنَ الْكُنُوزِ مَا إِنَّ
مَفَاتِحَهُ لَتَنُوءُ بِالْعُصْبَةِ أُولِي الْقُوَّةِ
إِذْ قَالَ لَهُ قَوْمُهُ لَا تَفْرَحْ إِنَّ اللَّهَ لَا
يُحِبُّ الْفَرِحِينَ ۝ وَابْتَغِ فِيمَا آتَاكَ

اللَّهُ الدَّارَ الْآخِرَةَ وَلَا تَنسَ نَصِيبَكَ
مِنَ الدُّنْيَا وَأَحْسِن كَمَا أَحْسَنَ اللَّهُ
إِلَيْكَ وَلَا تَبْغِ الْفَسَادَ فِي الْأَرْضِ
إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٧٧﴾

ఎన్నటికీ ప్రేమించడు. 77. దేవుడు నీకు ప్రసాదించిన దానితో పరలోక నెలవును ఆశించు. నీ ప్రాపంచిక వాటాను కూడా విస్మరించకు. దేవుడు నీకు మేలు చేసినట్లే నీవు కూడా ప్రజలకు మేలు చెయ్యి. భువిలో అరాచకాన్ని, అవ్యవస్థను ఆశించకు. అరాచకం సృష్టించేవారిని దేవుడు సుతరామూ ఇష్టపడడు.’

---

ఖారూన్ పేరు యూదు గ్రంథాలలో కోరాహ్ (Korah) గా చెప్పబడింది. అతను ఇస్రాయీల్ సంతతికి చెందిన వ్యక్తి. కాని అతను తన జాతి వారితో తెగత్రెంపులు చేసుకుని ఫిరౌన్‌కు విశ్వాసపాత్రుడుగా మసలుకోసాగాడు. అందుకే అతను ఫిరౌన్‌కు సన్నిహితుడు కాగలిగాడు. అతను తన తెలివితేటలను ప్రపంచ సముపార్జనపై వెచ్చించి ఈజిప్టులోనే అందరికన్నా ఎక్కువ సంపన్నుడయ్యాడు. సిరిసంపదలు ప్రాప్తించినందుకు అతనిలో దేవుని యెడల కృతజ్ఞతాభావం పెంపొందాల్సింది. కాని ఈ కలిమి అతనిలో గర్వాన్ని పెంచింది. ధనం ద్వారా అతను పుణ్యాన్ని ఆర్జించాల్సిందిపోయి పాపాన్ని మూట కట్టుకోసాగాడు.

భువిలో అరాచకం సృష్టించటం అంటే ఏమిటి? ఈ సూక్తి (77) ప్రకారం భువిలో అరాచకం సృష్టించటం అంటే; మనిషి తనకు ప్రాప్తించిన సిరి తన కోసమే వెచ్చించుకోవటం! ప్రాప్తించినదంతా తన ప్రతిభ వల్లనేనని మిడిసి పడటం! సముద్రంలో బయటి నీరు వచ్చిచేరినప్పుడు అది ఆ నీటిని ఆవిరి రూపంలో పైకి పంపి, మళ్లీ ఆ నీరు భూమిపై కురిసేలా చేస్తుంది. దేవుని భూమిపై జరిగే సంస్కరణ ఇది. మనిషి నుండి కూడా అదే విధమయిన ప్రవర్తన ఆశించబడుతోంది. దేవుడు గనక అతనికి పుష్కలంగా సిరిసంపదలను ప్రసాదిస్తే, అతను దానిని నిల్వ చేసి ఉంచే బదులు ఆర్థికంగా బలహీనులుగా ఉన్న వారి వైపునకు మరల్చాలి. అంటే కేంద్రీకృతమై ఉన్న సంపదను ‘ఆర్థిక వికేంద్రీకరణ’కు తోడ్పడటం సంస్కరణ. సంపదను పోగుచేసి పెట్టడం అరాచకానికి, విచ్ఛిన్నానికి ఆనవాలు!

قَالَ إِنَّمَا أُوتِيتُهُ عَلَىٰ عِلْمٍ عِندِي
أَوَلَمْ يَعْلَمْ أَنَّ اللَّهَ قَدْ أَهْلَكَ مِن قَبْلِهِ
مِنَ الْقُرُونِ مَنْ هُوَ أَشَدُّ مِنْهُ قُوَّةً وَ

78. ఖారూన్ ఇలా అన్నాడు: ‘ఈ సంపద అంతా నా వద్ద ఉన్న జ్ఞానం (ప్రతిభ) ఆధారంగా ప్రాప్తమయింది.’ ఏమిటి, దేవుడు అతనికి పూర్వం ఎన్నో తరాల వారిని, అతనికంటే ఎక్కువ

أَكْثَرُ جَمْعًا ۚ وَلَا يُسْأَلُ عَن ذُنُوبِهِمُ
الْمُجْرِمُونَ ﴿٧٨﴾

బలవంతులను, మందీమార్బలం కల వారిని నాశనం చేశాడన్న విషయాన్ని అతను గ్రహించలేదా? అపరాధులను వారి పాపాల గురించి ప్రశ్నించటం జరగదు.

---

మచ్చుకు ధనపూజారి అయిన ఖారూన్ సంఘటన ఇక్కడ ప్రస్తావించబడింది. కాని ధన మదాంధులయిన వారి వ్యవహారశైలి సర్వదా ఇలాగే ఉంటుంది. తనకు ప్రాప్తించిన ఐశ్వర్యమంతా తన ప్రజ్ఞాపాటవాల వల్లనే ప్రాప్తించిందని ధనదాహం గల మనిషి అంటుంటాడు. అయితే నీకు లభించిన ఈ ధనమే గతంలో ఎంతోమంది ధనమదాంధుల వినాశానికి కారణమయిందని అతని జ్ఞానం అతనికి బోధించదు.

فَخَرَجَ عَلَىٰ قَوْمِهِ فِي زِينَتِهِ ۖ قَالَ
الَّذِينَ يُرِيدُونَ الْحَيَاةَ الدُّنْيَا يَا لَيْتَ
لَنَا مِثْلَ مَا أُوتِيَ قَارُونُ إِنَّهُ لَذُو
حَظٍّ عَظِيمٍ ﴿٧٩﴾ وَقَالَ الَّذِينَ أُوتُوا
الْعِلْمَ وَيْلَكُمْ ثَوَابُ اللَّهِ خَيْرٌ لِّمَنْ آمَنَ
وَعَمِلَ صَالِحًا ۚ وَلَا يُلَقَّاهَا إِلَّا
الصَّابِرُونَ ﴿٨٠﴾

79. వాడు (ఒకసారి) తన జాతి వారి మధ్యన సమస్త హంగులతో – ఊరేగింపుగా వచ్చాడు. అది చూసి ప్రాపంచిక జీవితంపై మోజుపడే వారిలా అన్నారు : 'ఖారూన్‌కు ప్రసాదించబడినదే మాకూ లభించి ఉంటే ఎంత బాగుండేది! నిజంగానే అతడు గొప్ప భాగ్యవంతుడు.' 80. జ్ఞాన సంపద వొసగబడిన వారిలా అన్నారు: 'మీ పాడుగాను! విశ్వసించి, సదాచరణచేసే వానికి దైవప్రసాదిత పుణ్యఫలమే ఎంతో మేలైనది. ఈ భాగ్యం సహనమూర్తులకు తప్ప వేరెవరికీ ప్రాప్తించదు.'

---

సిరిసంపదలు కలిగి ఉన్న వ్యక్తి చుట్టూ సహజంగానే ప్రాపంచిక హంగులు, అట్టహాసాలు కూడా ప్రోగవుతాయి. ఈ తళుకు బెళుకులను చూసి సహజంగానే ఎంతోమంది అవివేకులు ఆ ధనవంతుని స్థితిపై ఈర్ష్యచెందుతారు. కాని వాస్తవజ్ఞానం కలవారు అలా ఈర్ష్య చెందరు. ఎందుకంటే తళుకు బెళుకులు మూన్నాళ్ళ ముచ్చటే అని వారికి తెలుసు.

నిజ జ్ఞానమే ఈ లోకంలో అన్నింటికన్నా విలువైనది. అయితే వాస్తవిక జ్ఞానం అబ్బాలంటే నిగ్రహం అవసరం. అంటే బయటి ఒత్తిళ్ళకు లొంగకుండా తన మనసును అదుపులో ఉంచుకోవాలి. పైపై మెరుగులకు ప్రభావితం అవకుండా

ఆలోచించాలి. తాత్కాలిక తళుకు బెళుకుల వైపు చూడకుండా విషయావగాహనకు రావాలి. ఇది సహనానికి కఠిన పరీక్షే. అయితే ఈ కఠిన పరీక్షలో నికార్సుగా నెగ్గుకు వచ్చిన మీదటే మనిషికి జ్ఞానం, వివేచన, విజ్ఞత అబ్బుతాయి.

81. తరువాత మేము అతనినీ, అతని నివాస గృహాన్నీ భూమిలో కూర్చి వేశాము. అప్పుడు దైవానికి వ్యతిరేకంగా అతనిని ఆదుకునే సమూహం ఏదీ ముందుకొచ్చి నిలబడలేదు. అతను స్వయంగా కూడా ప్రతిఘటించలేక పోయాడు. 82. నిన్నటి వరకూ అతని లాంటి సంపన్నుడు కావాలని కాంక్షించే వారు (నేడు) ఇలా చెప్పుకున్నారు : 'విచారకరం. నిశ్చయంగా దేవుడు తన దాసులలో తాను కోరిన వారి జీవనో పాధిని వికసింపజేస్తాడు. తాను కోరిన వారి ఉపాధిని కుదిస్తాడు. ఒకవేళ దైవానుగ్రహమే గనక మాపైలేకుంటే మమ్మల్ని కూడా నేలలో అణగద్రొక్కి ఉండేవాడే. శోచనీయం! సత్య తిరస్కారులు సాఫల్యం పొందరు.

فَخَسَفْنَا بِهٖ وَبِدَارِهِ الْاَرْضَ فَمَا
كَانَ لَهٗ مِنْ فِئَةٍ يَّنْصُرُوْنَهٗ مِنْ دُوْنِ
اللّٰهِ وَمَا كَانَ مِنَ الْمُنْتَصِرِيْنَ ﴿٨١﴾ وَ
اَصْبَحَ الَّذِيْنَ تَمَنَّوْا مَكَانَهٗ بِالْاَمْسِ
يَقُوْلُوْنَ وَيْكَاَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ
لِمَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ وَيَقْدِرُ لَوْ
لَآ اَنْ مَّنَّ اللّٰهُ عَلَيْنَا لَخَسَفَ بِنَا
وَيْكَاَنَّهٗ لَا يُفْلِحُ الْكٰفِرُوْنَ ﴿٨٢﴾

బైబిల్ ప్రకారం హజ్రత్ మూసా (అలైహిస్సలాం) ఖారూన్ దుష్కర్మల కారణంగా అతనిని శపించారు. దాంతో ఖారూన్ తన అనుంగు అనుచరుల, ఖజానాల సమేతంగా నేలలో కూర్చివేయబడ్డాడు. ఇది అల్లాహ్ తరఫున గుణపాఠ సూచనగా చూపించబడిన ఒక సంఘటన. దైవదాస్యాన్ని కాదని ధనపూజారిగా మారిన వారికి పట్టే దుర్గతి ఎలా ఉంటుందో ఈ దృష్టాంతం ద్వారా సూచించబడింది.

ప్రాపంచిక జీవనోపాధి వాస్తవానికి పరీక్షా సామగ్రి. ఇది ప్రతి మనిషికి దైవనిర్ణయానుసారం ఎక్కువగానో, తక్కువగానో లభిస్తుంది. అలాంటప్పుడు మనిషి చేయాల్సిందేమిటి? ఉపాధి పరిమితంగా లభిస్తే ఓర్పు వహించాలి. ఒకవేళ ఉపాధి ఎక్కువగా లభిస్తే కృతజ్ఞత తెలుపాలి. మనిషి మోక్షానికి, సాఫల్యానికి ఏకైక మార్గమిదే.

83. మేము ఈ పరలోక నెలవును భువిలో బడాయిని ప్రదర్శించకుండా, కల్లోలం సృష్టించకుండా ఉండేవారి

تِلْكَ الدَّارُ الْاٰخِرَةُ نَجْعَلُهَا لِلَّذِيْنَ
لَا يُرِيْدُوْنَ عُلُوًّا فِى الْاَرْضِ وَلَا

కోసమే సిద్ధం చేశాము. అంతిమ పరి
ణామం భయభక్తులు కలవారిదే సుమా!
84. మంచిని తీసుకుని వచ్చిన వానికి
దానికన్నా మేలైనదే లభిస్తుంది. మరెవ
రయితే చెడును తీసుకువస్తాడో, వారు
చేసుకున్న చెడుకు తగ్గ ప్రతిఫలమే (శిక్ష)
వారికి లభిస్తుంది.

فَسَادًا ۚ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِينَ ﴿٨٣﴾ مَنْ
جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ خَيْرٌ مِّنْهَا ۖ وَمَنْ
جَاءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزَى الَّذِينَ
عَمِلُوا السَّيِّئَاتِ إِلَّا مَا كَانُوا
يَعْمَلُونَ ﴿٨٤﴾

---

మనసులో గర్వం, అహంభావం లేకుండా, దేవుని గొప్పతనం ముందు తలవంచి తమను తాము చిన్నవారుగా భావించేవారు మాత్రమే స్వర్గంలో నిరసించ టానికి అర్హులు.

దైవ ప్రణాళికతో సమన్వయం చెందకుండా, దేవుని ధరిత్రిలో దైవాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించటమే విచ్ఛిన్నం. ఆంతర్యంలోని అహంభావాన్ని, బడాయిని దూరంచేసిన వారు విచ్ఛిన్నానికి దూరంగా ఉండగలుగుతారు. ఈ ఉన్నత గుణాలు ఎవరిలో జనిస్తాయో, వారే దేవుని స్వర్గవనాలలో వసింపజేయబడతారు.

85. (ఓ ముహమ్మద్!) నిశ్చయంగా నీపై
ఖుర్ఆన్‌ను విధించినవాడు, నిన్ను
అత్యుత్తమ స్థానానికి చేరుస్తాడు. వారితో
అను : 'మార్గదర్శకత్వాన్ని తీసుకు వచ్చిన
వారెవరో నా ప్రభువుకు బాగా తెలుసు.
స్పష్టమయిన మార్గభ్రష్టత్వానికి లోనై
ఉన్నదెవరో కూడా ఆయనకు తెలుసు.'
86. నీపై గ్రంథం అవతరింప జేయ
బడుతుందని నీవు కూడా ఆశించలేదు.
అయితే కేవలం నీ ప్రభువు కృపవల్లనే
ఇలా జరిగింది. కనుక నీవు సత్యతిరస్కా
రులకు సహాయపడకు. 87. దైవ వచ
నాలు నీ వద్దకు పంపబడిన తరువాత,
వారు (సత్య తిరస్కారులు) నిన్ను వాటి
నుండి నిరోధించకూడదు సుమా! నీవు
మాత్రం నీ ప్రభువు వైపునకు పిలుస్తూ
ఉండు. బహుదైవారాధకులలో చేరకు.

إِنَّ الَّذِي فَرَضَ عَلَيْكَ الْقُرْآنَ
لَرَادُّكَ إِلَىٰ مَعَادٍ ۚ قُل رَّبِّي أَعْلَمُ مَن
جَاءَ بِالْهُدَىٰ وَمَنْ هُوَ فِي ضَلَالٍ
مُّبِينٍ ﴿٨٥﴾ وَمَا كُنتَ تَرْجُو أَن يُلْقَىٰ
إِلَيْكَ الْكِتَابُ إِلَّا رَحْمَةً مِّن رَّبِّكَ فَلَا
تَكُونَنَّ ظَهِيرًا لِّلْكَافِرِينَ ﴿٨٦﴾ وَلَا
يَصُدُّنَّكَ عَنْ آيَاتِ اللَّهِ بَعْدَ إِذْ أُنزِلَتْ
إِلَيْكَ وَادْعُ إِلَىٰ رَبِّكَ وَلَا تَكُونَنَّ مِنَ
الْمُشْرِكِينَ ﴿٨٧﴾ وَلَا تَدْعُ مَعَ اللَّهِ إِلَٰهًا
آخَرَ ۘ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ كُلُّ شَيْءٍ هَالِكٌ

88. అల్లాహ్‌తో పాటు వేరితర దైవాన్ని మొర పెట్టుకోకు. ఆయన తప్ప మరో దేవుడు లేనేలేడు. ప్రతిదీ అంతమయ్యేదే – ఒక్క ఆయన అస్థిత్వం తప్ప! నిర్ణయాధికారం ఆయనదే. మీరంతా ఆయన వైపునకే మరలిపోవలసి ఉంది.

إِلَّا وَجْهَهُ ۚ لَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٨﴾

---

ప్రవక్త వ్యవహారం సర్వవిధాలా దైవ వ్యవహారమై ఉంటుంది. ప్రవక్తకు పదవీ కాంక్ష ఉండదు. అది దేవుని తరఫున ప్రసాదించబడిన వరమై ఉంటుంది. ప్రవక్త నిలువెల్లా సత్యమై ఉంటాడు. స్వచ్ఛమయిన సత్య ధర్మాన్ని చాటి చెప్పటమే ప్రవక్త కర్తవ్యమై ఉంటుంది. ప్రజలకు అది ఎంతగా సహించరానిదయినా సరే ప్రవక్త తన పనిని మానుకోడు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించేందుకు యత్నించినా ప్రవక్త మాత్రం తన యాత్రను ముందుకు సాగించి గమ్యం చేరుకుంటాడు.

ప్రవక్త తదనంతరం ప్రవక్త అనుసరణలో నడుంబిగించిన ధర్మబోధకుని వ్యవహారం కూడా ఇలాగే ఉంటుంది; ఉండాలి కూడా. అతను ప్రవక్త అనుసరణలో ఎంతగా సాధన చేస్తాడో అంతగానే దైవసహాయానికి నోచుకుంటాడు. దేవుడు తన ప్రవక్తలకు వాగ్దానం చేసినట్లుగానే అతనికి కూడా తోడ్పాటునందిస్తాడు.

# 29. అల్ అన్‌కబూత్
## (సాలెపురుగు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. అలిఫ్ – లామ్ – మీమ్. 2. ఏమిటి, 'మేము విశ్వసించాము' అని పలికినంతమాత్రానికే తాము వదలివేయబడతామని, తమను పరీక్షించటం జరగదని ప్రజలు భావిస్తున్నారా? 3. నిజానికి మేము వారి పూర్వీకులను కూడా పరీక్షించాము. వారిలో సచ్ఛీలురు ఎవరో దేవుడు తెలుసుకుంటాడు. అబద్ధీ కులను కూడా ఆయన తెలుసుకుంటాడు.

الٓمّٓ ﴿١﴾ اَحَسِبَ النَّاسُ اَنْ يُّتْرَكُوْٓا اَنْ يَّقُوْلُوْٓا اٰمَنَّا وَهُمْ لَا يُفْتَنُوْنَ ﴿٢﴾ وَلَقَدْ فَتَنَّا الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِيْنَ صَدَقُوْا وَلَيَعْلَمَنَّ الْكٰذِبِيْنَ ﴿٣﴾

---

మనిషి నిష్కల్మషమయిన విశ్వాసం, విధేయత కలవాడో కాడో సాధారణ పరిస్థితుల్లోని ఆచరణ ద్వారా తెలిసిరాదు. అసాధారణమయిన పరిస్థితుల్లో అతని ఆచరణను బట్టే ఆ విషయం అర్ధమవుతుంది. అసాధారణమైన పరిస్థితులలో ఈమాన్, ఇస్లాంపై స్థిరంగా ఉండేవారే నిజభావంలో విశ్వాసులు, విధేయులు.

'పరీక్ష'లో నెగ్గుకు రావటమంటే ఏమిటి? అవసరం ఏర్పడినప్పుడు వారు తమ విశ్వాసం, జీవన ధర్మం విషయంలో త్యాగానికి సిద్ధమవటం. అంటే సామాన్య జనులు విముఖులుగా ఉన్నప్పుడు కూడా మనిషి సత్యానికి సాక్షిగా నిలబడాలి. జనులు శంకకు లోనైనప్పుడు కూడా అతను దృఢ నమ్మకం కలిగి ఉండాలి. తన లోని అహాన్ని అణచుకుని విశ్వాసిగా మారాలన్నప్పుడు నిస్సంకోచంగా విశ్వాసిగా నిరూపించుకోవాలి. పొదుపరిగా ఉండాలనిపించినప్పుడు కూడా దైవమార్గంలో ఖర్చు చేయాలి. పలాయనవాదమే మంచిదని పించినప్పుడు కూడా సత్యంపై నిలకడ చూపాలి. ఎవరూ పట్టించుకోనప్పుడు నాకెందుకులే అని అనిపించినప్పుడు కూడా చిత్తశుద్ధితో పట్టించుకోవాలి. తిరుగుబాటు చేయటానికి అవకాశం ఉన్నాసరే విధేయతకు, ఆత్మ సమర్పణకు సిద్ధమవ్వాలి. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లోనే లోపలి మనిషి బయటపడతాడు. ఆ సంక్లిష్ట పరిస్థితిలో కృత్రిమమైన మాటలు చెప్పి తనను నిజాయితీపరునిగా నిరూపించుకునే అవకాశం ఎవరికీ ఉండదు.

4. ఏమిటి, దుష్కార్యాలకు పాల్పడేవారు మా పట్టునుండి తప్పించుకోగలమని అనుకుంటున్నారా? వారి ఈ నిర్ణయం చాలా చెడ్డది. 5. అల్లాహ్‌ను కలుసు కోవాలని ఆశించే వ్యక్తి ఎవరయినా సరే – అల్లాహ్ వాగ్దానం అవశ్యంగా రానున్నది. ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. 6. సాధన చేసే వ్యక్తి ఎవరయినా సరే తన స్వయం కొరకే సాధన చేస్తాడు. నిశ్చయంగా దేవుడు లోకవాసుల అక్కర లేనివాడు. 7. ఎవరయితే విశ్వసించి, మంచిపనులు చేస్తారో మేము వారి చెడుగులను వారి నుండి దూరం చేస్తాము. వారు చేసిన మంచి పనులకుగాను వారికి మంచి ప్రతిఫలం ఇస్తాము.

أَمْ حَسِبَ الَّذِينَ يَعْمَلُونَ السَّيِّاٰتِ
أَنْ يَّسْبِقُوْنَا ۚ سَآءَ مَا يَحْكُمُوْنَ ﴿٤﴾
مَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ اللّٰهِ فَإِنَّ أَجَلَ
اللّٰهِ لَاٰتٍ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٥﴾ وَ
مَنْ جَاهَدَ فَإِنَّمَا يُجَاهِدُ لِنَفْسِهٖ ۚ إِنَّ
اللّٰهَ لَغَنِيٌّ عَنِ الْعٰلَمِيْنَ ﴿٦﴾ وَالَّذِيْنَ
اٰمَنُوْا وَ عَمِلُوا الصّٰلِحٰتِ لَنُكَفِّرَنَّ
عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَ لَنَجْزِيَنَّهُمْ أَحْسَنَ
الَّذِيْ كَانُوْا يَعْمَلُوْنَ ﴿٧﴾

విశ్వాసి (మోమిన్) కావటమంటే చాలా వరకు కాలానికి ఎదురీత సాగించటం వంటిదే. ఇది పెద్దలను పూజించే సమాజంలో దైవాన్ని పూజించటం వంటిది! 'కోర్కెకు' పెద్దపీట వేసే చోట 'నియమానికి' పెద్దపీట వేయటం వంటిది! ప్రాపంచిక స్వప్రయోజనం కోసం జీవించే వ్యవస్థలో పరలోకం కొరకు జీవించే వజ్ర సంకల్పం చేసుకోవటం వంటిది!

ఈ విధమయిన జీవన విధానం కోసం కఠోర సాధన, పరిశ్రమ అవసరం. దేవునిపై దృఢ నమ్మకం కలవారు మాత్రమే ఈ కఠోర సాధనపై నిలబడతారు. దేవుని తరఫున లభించే బహుమానాన్ని ఆశించేవారే ఈ నియమబద్ధమైన జీవితానికి అలవడతారు.

وَوَصَّيْنَا الْإِنسَانَ بِوَالِدَيْهِ حُسْنًا ۖ وَ
إِن جَاهَدَاكَ لِتُشْرِكَ بِي مَا لَيْسَ لَكَ
بِهِ عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۚ إِلَيَّ مَرْجِعُكُمْ
فَأُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٨﴾ وَ
الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
لَنُدْخِلَنَّهُمْ فِي الصَّالِحِينَ ﴿٩﴾

8. తన తల్లిదండ్రుల యెడల ఉత్తమంగా మెలగమని మేము మానవునికి తాకీదు చేశాము. కాని నీకు తెలియని వాటిని నాకు భాగస్వామ్యంగా కల్పించమని వారు నీపై ఒత్తిడి తీసుకువస్తే మటుకు నీవు వారికి విధేయత చూపనవసరం లేదు. మీరంతా నా వద్దకు మరలి రావలసినవారే. మీరు చేసినదంతా అప్పుడు నేను మీకు తెలియపరుస్తాను.
9. ఇక ఎవరయితే విశ్వసించి, సత్క్రియలాచరించారో – వారిని మేము సద్వర్తనులలో చేర్చుకుంటాము.

---

ప్రాణి కోటిలో ఒక మనిషిపై అత్యధికంగా హక్కు ఎవరికి ఉంది? అని అంటే నిశ్చయంగా అతని తల్లిదండ్రులకే. అయితే తల్లిదండ్రుల హక్కుకు కూడా ఒక హద్దు ఉంది. హదీసు ప్రకారం ఆ హద్దు యిది : "సృష్టికర్తను ఎదిరించమని ఎవరు చెప్పినాసరే వారికి విధేయత చూపకూడదు." (لا طاعة لمخلوق في معصية الخالق)

తల్లిదండ్రుల హక్కులు దేవుని హక్కులతో వ్యాఘాతం చెందకుండా ఉండేంతవరకే ఆదరించదగినవి. తల్లిదండ్రుల ఆజ్ఞ గనక దైవాజ్ఞకు విరుద్ధంగా పరిణమిస్తే, వారి ఆజ్ఞను శిరసావహించవలసిన అవసరం లేదు. ఇస్లాంలో తల్లిదండ్రుల హక్కులను నెరవేర్చటమంటే భావం తల్లిదండ్రుల సేవ మాత్రమేగాని తల్లిదండ్రుల పూజ కాదు.

10. జనులలోని ఒకడు 'మేము అల్లాహ్‌ను విశ్వసించాము' అని ప్రకటిస్తాడు. తరువాత దైవమార్గంలో అతను బాధించబడినపుడు, ప్రజల తరఫున జరిగిన వేధింపులను 'దేవుడు విధించిన శిక్ష'గా ఊహించుకుంటాడు. ఒకవేళ నీ ప్రభువు తరఫు నుండి ఏదన్నా సహాయం వస్తే 'మేము మీతోనే ఉన్నాం కదండీ!' అనంటారు. లోకవాసుల ఆంతర్యాలలో ఏముందో దైవానికి తెలియదా ఏమిటి? 11. సిసలయిన విశ్వాసులెవరో దేవుడు తప్పక తెలుసుకుంటాడు. కపట విశ్వాసులెవరో కూడా ఆయన అవశ్యంగా తెలుసుకుంటాడు.

وَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ اٰمَنَّا بِاللّٰهِ
فَاِذَآ اُوْذِيَ فِي اللّٰهِ جَعَلَ فِتْنَةَ النَّاسِ
كَعَذَابِ اللّٰهِ ۭ وَلَىِٕنْ جَاۗءَ نَصْرٌ مِّنْ
رَّبِّكَ لَيَقُوْلُنَّ اِنَّا كُنَّا مَعَكُمْ ۭ اَوَ
لَيْسَ اللّٰهُ بِاَعْلَمَ بِمَا فِيْ صُدُوْرِ
الْعٰلَمِيْنَ ۝10 وَلَيَعْلَمَنَّ اللّٰهُ الَّذِيْنَ
اٰمَنُوْا وَلَيَعْلَمَنَّ الْمُنٰفِقِيْنَ ۝11

---

ఒక వ్యక్తి తనను తాను విశ్వాసి (మోమిన్) గా ప్రకటించుకుంటాడు. కాని అతని పరిస్థితి ఎటువంటిదంటే విశ్వాస మార్గంలో తనకు లాభం చేకూరినంత కాలం తన విశ్వాసాన్ని చాటుతూ ఉంటాడు. అయితే ఈ మార్గంలో నష్టం వాటిల్లుతుందనగానే వెనుతిరిగి పోతాడు. ఖుర్ఆన్ పరిభాషలో ఇలాంటివాడు కపటి, వంచకుడు (మునాఫిక్) అనబడతాడు. వారెలాంటి వారంటే పైకి విశ్వాసులుగా ఉండేవారు. కాని తమ విశ్వాసమూల్యం చెల్లించాల్సి వచ్చేసరికి తోకముడిచారు. ఏ కీలక మలుపులో వారు తమ విశ్వసనీయతను నిరూపించుకోవాలో సరిగ్గా అదే స్థానంలో జారిపోయారు.

12. సత్యతిరస్కారులు విశ్వసించిన వారితో, 'మీరు మా మార్గాన నడవండి. మీ పాపభారమంతా మేమే మోస్తాము' అనంటారు. వారు వీరి పాపాలలో ఏ కాస్త కూడా మోయరు. ముమ్మాటికీ వారు అబద్ధాలకోరులు. 13. వారు తమ బరువులను విధిగా మోస్తారు. తమ బరువులతో పాటు మరికొన్ని బరువులు కూడా వారిపై పడతాయి. వారు కల్పించే

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوا
اتَّبِعُوْا سَبِيْلَنَا وَلْنَحْمِلْ خَطٰيٰكُمْ ۭ وَمَا
هُمْ بِحٰمِلِيْنَ مِنْ خَطٰيٰهُمْ مِّنْ شَيْءٍ ۭ
اِنَّهُمْ لَكٰذِبُوْنَ ۝12 وَلَيَحْمِلُنَّ
اَثْقَالَهُمْ وَاَثْقَالًا مَّعَ اَثْقَالِهِمْ ۡ وَ
لَيُسْـَٔـلُنَّ يَوْمَ الْقِيٰمَةِ عَمَّا كَانُوْا

అసత్యాలను గురించి ప్రళయదినాన వారు ప్రశ్నించబడతారు.

يَفْتَرُوْنَ ۝١٣

---

'అసత్యాన్ని కల్పించటం' (ఇఫ్తెరా) అంటే మనిషి తన తరఫునుండి ఒక విషయాన్ని కల్పించి, దానిని దేవుని వైపునకు మరల్చటం. అన్ని రకాల దురాచారాలు, కొత్తపుంతలు, వక్ర భాష్యాలు ఈ పరిధిలోకి వస్తాయి. ఈ కల్పన యొక్క ఒక స్వరూపం ఏమిటంటే తిరస్కారులలోని పెద్దలు తమ అనుయాయులనుద్దేశించి ఇలా అంటాడు: "మీరు మా అడుగుజాడలలో నడవండి. ఒకవేళ దైవసన్నిధిలో ప్రశ్నించడబడితే సమాధానం చెప్పుకునే బాధ్యత మాది." దేవుడు ఎవరికీ ఈ విధమైన హక్కు ఇవ్వలేదు. కాబట్టి ఇలాంటి మాటలనడం కూడా అసత్యాలను కల్పించటం క్రిందికే వస్తుంది.

మనిషి ఎన్నో మాటల్ని చెప్పటానికైతే చెప్పేస్తాడు. ఒకవేళ అతను గనక తన పర్యవసానాన్ని చూసుకుంటే ఎన్నటికీ అలా అనడు. వారు ప్రళయదినం నాటి భయానక స్థితిని కళ్లారా చూసుకున్నప్పుడు దిమ్మ తిరిగినంత పనవుతుంది. ఈ రోజు ఈ ప్రపంచంలో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న వీరు ఆ రోజు భయంతో బిక్కు బిక్కుమంటూ ఉంటారు.

14. మేము నూహ్‌ను అతని జాతి వారి వైపునకు పంపాము. అతను వారిమధ్య ఏబది తక్కువ వెయ్యేండ్లు ఉన్నాడు. తరువాత వారిని పెను తుఫాను ముట్ట డించింది. ఎందుకంటే వారు దుర్మార్గులై ఉండేవారు. 15. ఆ తరువాత మేము నూహ్‌ను, ఓడలోని వారిని రక్షించాము. మేము ఈ సంఘటనను ప్రపంచ వాసుల కోసం ఒక సూచనగా చేశాము.

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِ فَلَبِثَ فِيهِمْ أَلْفَ سَنَةٍ إِلَّا خَمْسِينَ عَامًا فَأَخَذَهُمُ الطُّوفَانُ وَهُمْ ظَالِمُونَ ۝١٤ فَأَنْجَيْنَاهُ وَأَصْحَابَ السَّفِينَةِ وَجَعَلْنَاهَا آيَةً لِّلْعَالَمِينَ ۝١٥

---

దైవప్రవక్త హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం)కు దేవుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాడు. ఆయన తన జాతిజనుల మధ్యన 950 ఏండ్లు ఉన్నారు. దైవప్రవక్తగా ఎన్నుకోబడక ముందు కూడా ఆయన ఒక సజ్జనునిగా, ఆదమ్ షరీఅత్‌ను అనుసరించే వ్యక్తిగా ఉండేవారు. దైవప్రవక్తగా ఎంపిక అయ్యాక ఆయన దైవసందేశ హరునిగా నిరంతరం తన జాతి వారిని సావధానపరుస్తూ ఉండేవారు. కాని శతాబ్దాల తరబడి కృషి చేసినా ఆయన జాతి వారికి జ్ఞానోదయం అవలేదు. ఎట్టకేలకు

దిద్దుబాటుకు అంగీకరించిన కొద్దిమంది మినహా మిగిలిన వారంతా జలప్రళయంలో ముంచివేయబడారు.

టర్కీ–రష్యా సరిహద్దుల్లో తూర్పు అనాతోలియా పర్వత శ్రేణుల్లో ఒక ఎత్తయిన శిఖరం ఉంది. దానిని అరారాత్ (Ararat) అంటారు. దాని ఎత్తు ఐదువేల మీటర్లకన్నా ఎక్కువే. ఆ పర్వత శిఖరంపై నుండి ఎగిరే విమాన ప్రయాణీకుల కథనం ప్రకారం మంచగడ్డ పేరుకుని ఉన్న అరారాత్‌పై ఒక ఓడను పోలిన వస్తువు కనిపిస్తూ ఉంటుంది. ఆ ఓడను సమీపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బహుశా అదే నూహ్ ఓడ అయి ఉంటుందని కొంతమంది విద్వాంసులు ఊహిస్తున్నారు.

ఒకవేళ ఇదే నిజమైతే అల్లాహ్ ప్రజల గుణపాఠం నిమిత్తం నూహ్ ఓడను మిగిల్చి ఉంచాడని భావించవలసి ఉంటుంది. దేవుని తుఫాను నుండి ప్రజలు రక్షించబడాలంటే ప్రవక్త నావను ఆశ్రయించవలసి ఉంటుందనడానికి ఇది సంకేతం!

16. ఇబ్రాహీమును కూడా (పంపాము). అతను తన జాతివారితో ఇలా అన్నాడు : 'అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనకే భయపడండి. మీరు గనక తెలుసుకో గలిగితే ఇదే మీ కొరకు ఎంతో మేలైనది. 17. మీరు నిజ దైవమైన అల్లాహ్‌ను వదలి విగ్రహాలను పూజిస్తున్నారు. అబద్ధాలను కల్పించుకుంటున్నారు. అల్లాహ్‌ను కాదని మీరు వేటినయితే ఆరాధిస్తున్నారో, మీకు జీవనోపాధిని కల్పించే అధికారం వాటికి లేదు. కనుక మీరు అల్లాహ్ వద్దనే మీ ఉపాధిని అన్వేషించండి. ఆయన్నే సేవించండి. ఆయనకే కృతజ్ఞులై ఉండండి. ఆయన వద్దకే మీరు మరల్చబడతారు. 18. ఒకవేళ మీరు త్రోసిపుచ్చినట్లయితే, మీకు పూర్వం గతించిన జాతులు కూడా త్రోసిపుచ్చే ఉన్నాయి. సందేశాన్ని స్పష్టంగా అందజేయటం తప్ప మరో బాధ్యత ప్రవక్తపై లేదు.'

وَإِبْرٰهِيْمَ إِذْ قَالَ لِقَوْمِهِ اعْبُدُوا
اللّٰهَ وَاتَّقُوْهُ ۖ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِنْ كُنْتُمْ
تَعْلَمُوْنَ ۝١٦ إِنَّمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ أَوْثَانًا وَّ تَخْلُقُوْنَ إِفْكًا ۖ إِنَّ
الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَا
يَمْلِكُوْنَ لَكُمْ رِزْقًا فَابْتَغُوْا عِنْدَ اللّٰهِ
الرِّزْقَ وَ اعْبُدُوْهُ وَ اشْكُرُوْا لَهٗ ۖ
إِلَيْهِ تُرْجَعُوْنَ ۝١٧ وَإِنْ تُكَذِّبُوْا فَقَدْ
كَذَّبَ أُمَمٌ مِّنْ قَبْلِكُمْ ۖ وَمَا عَلَى
الرَّسُوْلِ إِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ۝١٨

అద్వితీయ దేవుణ్ణి తప్ప మనిషి తన శ్రద్ధాభక్తులకు ఎవరిని కేంద్ర బిందువుగా చేసుకున్నా అతను బూటకపు దేవుడే. ఎందుకంటే అతను దైవేతరునిలో దైవిక గుణాలను కల్పిస్తాడు. ఆ తరువాతే అతను దైవేతరుని దాస్యానికి సిద్ధమవుతాడు.

పురాతన బహుదైవారాధనా యుగంలో మానవుడు ఈ రకమయిన గుణాలను విగ్రహాలలో కల్పించేవాడు. నేటి ఆధునిక యుగపు మనిషి చేసేది కూడా అదే. కాకపోతే ఈనాటి మనిషి కల్పించుకున్న విగ్రహాల పేర్లు ప్రాచీన విగ్రహాలకు భిన్నంగా ఉన్నాయి, అంతే. ప్రాచీన కాలపు మానవుడు వ్యవసాయోత్పత్తులను కాల్పనిక దేవతల కటాక్షంగా భావిస్తే, నేటి ఆధునిక యుగపు మనిషి, 'ఈ హరిత విప్లవమంతా అగ్రికల్చరల్ సైన్సు మహిమ' అంటున్నాడు.

19. దేవుడు సృష్టిని ఏ విధంగా మొద
లెడుతున్నాడో వారు గమనించటం లేదా?
తరువాత ఆయనే దానిని పునరా వృతం
చేస్తాడు. నిశ్చయంగా ఇది దైవానికి
చాలా తేలిక. 20. వారికి చెప్పు : 'మీరు
భువిలో సంచరించి, దేవుడు ఏ విధంగా
సృష్టిని మొదలెట్టాడో చూడండి. తరువాత
ఆయనే దానికి పునరుజ్జీవనాన్ని ప్రసా
దిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ
చేయగల సమర్థుడు. 21. ఆయన తాను
కోరిన వారిని దండిస్తాడు. తాను కోరిన
వారిపై దయజూపుతాడు. ఆయన
వైపునకే మీరంతా మరల్చబడతారు. 22.
మీరు భూమిలో గానీ, ఆకాశంలోగానీ
(దేవుణ్ణి) అశక్తుణ్ణి చేయలేరు. మీకు
అల్లాహ్ తప్ప మరో కార్యసాధకుడు గానీ,
సహాయకుడు గానీ లేడు.' 23. ఎవ
రయితే దైవ సూచనలను, ఆయనతో
కాబోయే సమావేశాన్ని ఖండించారో –
అలాంటివారే నా కారుణ్యానికి దూర
మయ్యారు. వారికి బాధాకరమైన యాతన
ఉంటుంది.

أَوَلَمْ يَرَوْا كَيْفَ يُبْدِئُ اللَّهُ الْخَلْقَ
ثُمَّ يُعِيدُهُ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى اللَّهِ
يَسِيرٌ ﴿١٩﴾ قُلْ سِيرُوا فِي الْأَرْضِ
فَانْظُرُوا كَيْفَ بَدَأَ الْخَلْقَ ۚ ثُمَّ اللَّهُ
يُنْشِئُ النَّشْأَةَ الْآخِرَةَ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ
كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٢٠﴾ يُعَذِّبُ مَنْ يَشَاءُ
وَيَرْحَمُ مَنْ يَشَاءُ ۖ وَإِلَيْهِ
تُقْلَبُونَ ﴿٢١﴾ وَمَا أَنْتُمْ بِمُعْجِزِينَ فِي
الْأَرْضِ وَلَا فِي السَّمَاءِ ۖ وَمَا لَكُمْ مِنْ
دُونِ اللَّهِ مِنْ وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٢٢﴾ ع
وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِ اللَّهِ وَلِقَائِهِ
أُولَٰئِكَ يَئِسُوا مِنْ رَحْمَتِي وَأُولَٰئِكَ
لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٣﴾

ఆదిలో మానవుడు లేడు. తరువాత అతను ఉనికిలోకి వస్తాడు. ఒకసారి సాధ్యమైన సృష్టి మరోసారి ఎందుకు సాధ్యం కాదు? షాహ్ అబ్దుల్ ఖాదిర్ దహెల్వీ ఈ సందర్భంగా ఎంతో అమోఘమైన ఒక నోట్ వ్రాశారు: “ఆరంభాన్నయితే చూస్తూనే ఉన్నారు. పునరావృతాన్ని కూడా దాని ద్వారానే అర్థం చేసుకోండి.”

ప్రతి మనిషీ తన అస్తిత్వంలో తొలి సృష్టికి ఒక మచ్చుతునక. ఒకవేళ మనిషికి మరిన్ని దృష్టాంతాలు కావాలంటే అతను దేవుని సువిశాల జగతిని నిశిత దృష్టితో చూడాలి. యావత్ర్పపంచం ఈ సంఘటనకు సజీవ ప్రతిబింబమని అతనికి తెలిసి వస్తుంది. మానవుడు మలిసారి సృష్టిని అర్థం చేసుకునేటందుకే దేవుడు జగతిలో ఈ దృష్టాంతాలను నెలకొల్పాడు.

24. మరి అతని జాతివారి సమాధానం ఇది తప్ప మరొకటి కాలేదు. వారిలా అన్నారు : ‘ఇతన్ని చంపేయండి లేదా ఇతన్ని కాల్చివేయండి.’ అప్పుడు అల్లాహ్ అతన్ని అగ్ని నుండి రక్షించాడు. నిశ్చయంగా ఇందులో విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదించిన జనులకు సూచనలున్నాయి. 25. ఇబ్రాహీమ్ వారితో ఇలా అన్నాడు: ‘మీరు అల్లాహ్‌ను కాదని ఏ విగ్రహాలనైతే చేసుకున్నారో, అది మీ పరస్పర ప్రాపంచిక సంబంధాల కారణంగానే చేసుకున్నారు. కాని ప్రళయదినాన మీరు ఒకరింకొకరిని ఖండిస్తారు. ఒండొకరిని శపించుకుంటారు. అగ్ని మీ నివాసమవుతుంది. అక్కడ మీకు సహాయపడే వాడెవడూ ఉండడు.’ 26. తరువాత లూత్ ఒక్కడే అతన్ని నమ్మాడు. అతనిలా అన్నాడు : ‘నేను నా ప్రభువు వైపునకు ప్రస్థానం (హిజ్రత్) చేస్తాను. నిశ్చయంగా ఆయన శక్తిమంతుడు, వివేకవంతుడు.’ 27. మేమతనికి (ఇబ్రాహీముకు) ఇస్హాఖ్, యాఖూబులను

فَمَا كَانَ جَوَابَ قَوْمِهِ إِلَّا أَنْ قَالُوا
اقْتُلُوهُ أَوْ حَرِّقُوهُ فَأَنْجَاهُ اللَّهُ مِنَ
النَّارِ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ
يُؤْمِنُونَ ﴿٢٤﴾ وَقَالَ إِنَّمَا اتَّخَذْتُمْ مِنْ
دُونِ اللَّهِ أَوْثَانًا مَوَدَّةَ بَيْنِكُمْ فِي
الْحَيَاةِ الدُّنْيَا ۖ ثُمَّ يَوْمَ الْقِيَامَةِ يَكْفُرُ
بَعْضُكُمْ بِبَعْضٍ وَيَلْعَنُ بَعْضُكُمْ
بَعْضًا وَمَأْوَاكُمُ النَّارُ وَمَا لَكُمْ مِنْ
نَاصِرِينَ ﴿٢٥﴾ فَآمَنَ لَهُ لُوطٌ ۘ وَقَالَ إِنِّي
مُهَاجِرٌ إِلَىٰ رَبِّي ۖ إِنَّهُ هُوَ الْعَزِيزُ
الْحَكِيمُ ﴿٢٦﴾ وَوَهَبْنَا لَهُ إِسْحَاقَ
وَيَعْقُوبَ وَجَعَلْنَا فِي ذُرِّيَّتِهِ النُّبُوَّةَ وَ

ٱلْكِتَٰبَ وَءَاتَيْنَٰهُ أَجْرَهُۥ فِى ٱلدُّنْيَا ۖ وَإِنَّهُۥ
فِى ٱلْءَاخِرَةِ لَمِنَ ٱلصَّٰلِحِينَ ﴿٢٧﴾

ప్రసాదించాము. అతని సంతతిలో ప్రవక్త పదవిని, గ్రంథాన్ని ఉంచాము. మేమతనికి ప్రపంచంలోనూ మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. పర లోకంలోనయితే అతను సజ్జనుల సరసన ఉంటాడు.

---

ఒక సమాజంలో ఒక వస్తువు (విషయం) జాతీయ ఆచార సంప్రదాయంగా రూపొందిందంటే అది ప్రతి వ్యక్తికి అవసరమైన వస్తువు అయిపోతుంది. దాని ఆధారంగానే ప్రజల మధ్య పరస్పర సంబంధాలు ఏర్పడతాయి. దాంతోనే ప్రతి ఒక్కరి స్వలాభాలు పెనవేసుకుని ఉంటాయి. దాని ఆధారంగానే ప్రజల మధ్య మనిషి విలువ నిర్ధారించబడుతుంది. ప్రాచీన కాలంలో షిర్క్ ఇలాగే జాతీయ సంప్రదాయంగా వ్రేళ్ళూనుకుని ఉండేది.

ఆ విషయమే దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ఇరాక్ ప్రజలకు చెప్పారు. ఆయన ఇలా అన్నారు: మీరు ఏ విగ్రహారాధన చేస్తున్నారో అదొక జాతీయ సంప్రదాయమేగాని సత్యం కాదు. మీ ఈ జీవితం వ్యవధి ముగియగానే దీని ప్రాముఖ్యమంతా అంతమైపోతుంది. కాని ఆయన అన్న కుమారుడైన లూత్ తప్ప ఎవరూ ఆయన ప్రబోధనను నమ్మలేదు. ఆ జాతివారు ఆయనకు బద్ధవిరోధు లయ్యారు. కడకు ఆయనను అగ్నికి ఆహుతి చేశారు. కాని అల్లాహ్ ఆయన్ని రక్షించాడు. ఆయనకు పరలోకపు అత్యుత్తమ బహుమానం ఇవ్వబడింది. అంతేకాదు, దేవుడాయనకు సజ్జాన సంతానం ప్రసాదించాడు. ఆ సంతానాన్ని ప్రవక్తలుగా ఎన్నుకున్నాడు. ఆ ప్రవక్తల పరంపర నాలుగు వేల సంవత్సరాల దాకా సాగింది. ఆయన కుమారుడు ఇస్హాఖ్ ప్రవక్త. ఇస్హాఖ్ కుమారుడు యాఖూబ్ ప్రవక్త. ఆ తరువాత హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం) వరకు ఈ పరంపర నడిచింది. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) గారి మరో కుమారుడు మద్యాన్ సంతతి నుండి హజ్రత్ షుఐబ్(అ) జన్మించారు. అలాగే ఇబ్రాహీం(అ) గారి కుమారుడు ఇస్మాయీల్ (అ) కూడా దైవప్రవక్తే. ఆయన సంతతి నుండే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) జన్మించారు. ప్రళయదినం వరకూ ఈయనే (సఅసం) సమస్త మానవాళికి ప్రవక్త.

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) గారి చరిత్రలో మిథ్యావాదులకూ గుణ పాఠం ఉంది. సత్యం పునాదులపై నిలబడి ఉన్న వారికి కూడా గుణపాఠం ఉంది.

وَلُوطًا إِذْ قَالَ لِقَوْمِهِ إِنَّكُمْ لَتَأْتُونَ
الْفَاحِشَةَ مَا سَبَقَكُم بِهَا مِنْ أَحَدٍ مِّنَ
الْعَالَمِينَ ﴿٢٨﴾ أَئِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ
وَتَقْطَعُونَ السَّبِيلَ وَتَأْتُونَ فِي
نَادِيكُمُ الْمُنكَرَ فَمَا كَانَ جَوَابَ
قَوْمِهِ إِلَّا أَن قَالُوا ائْتِنَا بِعَذَابِ اللَّهِ
إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿٢٩﴾ قَالَ رَبِّ
انصُرْنِي عَلَى الْقَوْمِ الْمُفْسِدِينَ ﴿٣٠﴾ ع 15

28. లూత్‌ను కూడా (మేము ప్రవక్తగా పంపాము). అప్పుడతను తన జాతి వారితో ఇలా అన్నాడు : 'మీకు పూర్వం ప్రపంచవాసులెవరూ చేయని సిగ్గుమాలిన పనిని మీరు చేస్తున్నారేమిటి? 29. ఏమిటి, మీరు (లైంగిక దమనం కోసం) పురుషుల వద్దకు పోతారా? దారిని మూసేస్తారా? మీరు మీ సమావేశాల్లోనే అసభ్యకరమైన పనులు చేస్తారా?' దీనికి సమాధానంగా అతని జాతివారిలా అన్నారు: 'నీవు సత్యవంతుడవే అయితే మాపైకి దైవశిక్షను తీసుకురా.' 30. లూత్ ఇలా ప్రార్థించాడు : 'నా ప్రభూ! ఈ విచ్ఛిన్నకారులకు ప్రతిగా నాకు సహాయపడు.'

---

దైవప్రవక్త హజ్రత్ లూత్ బాబిలోనియా (ప్రాచీన ఇరాక్) ప్రదేశాన్ని విడిచి జోర్డాన్ ప్రాంతానికి వలస వచ్చారు. అల్లాహ్ ఆయన్ని ప్రవక్తగా ఎన్నుకున్నాడు. ఆయన్ని లూత్ జాతి సంస్కరణ నిమిత్తం నియమించాడు. ఈ జాతివారు మృత సముద్రం (Dead Sea) సమీపంలోని 'సదూమ్' ప్రాంతంలో నివసించేవారు. ఆ జాతి స్వలింగ సంపర్క జాడ్యానికిలోనై ఉండేది. దాంతోపాటు మరెన్నో సామాజిక, నైతిక రుగ్మతలు కూడా వారిలో తిష్ఠవేసినాయి. దైవప్రవక్త ఎంతగా నచ్చజెప్పినా ఆ జాతివారు సంస్కరణకు అంగీకరించలేదు.

"దైవశిక్షను తీసుకురా" అన్న వారి బెదిరింపు హజ్రత్ లూత్‌ను ఉద్దేశించి చెప్పినదేగాని అల్లాహ్‌ను ఉద్దేశించి చెప్పినది కాదు. ఎందుకంటే వారు దైవప్రవక్త లూత్‌ను చిన్నచూపు చూశారు. తాము ఆయన ప్రబోధనను త్రోసిపుచ్చినంత మాత్రాన అతను దైవ శిక్షను తీసుకురాగలడా!? అన్న చులకనతో మాట్లాడారు. వారు దేనిని నవ్వులాటగా తీసుకున్నారో అదే వారి కథను కంచికి చేర్చింది.

وَلَمَّا جَاءَتْ رُسُلُنَا إِبْرَاهِيمَ
بِالْبُشْرَىٰ قَالُوا إِنَّا مُهْلِكُو أَهْلِ

31. మేము పంపిన దూతలు ఇబ్రాహీమ్ వద్దకు శుభవార్తను తీసుకుని వెళ్ళినపుడు, 'మేము ఆ పట్టణవాసుల్ని నాశనం చేయబోతున్నాము. ఎందుకంటే అక్కడి

వారు పరమ దుర్మార్గులుగా తయా
రయ్యారు' అని చెప్పారు. 32. 'కాని
అక్కడ లూత్ ఉన్నాడు కదా!' అని
ఇబ్రాహీమ్ సందేహపడగా, వారిలా
అన్నారు : 'అక్కడ ఉన్నదెవరో మాకు
బాగా తెలుసు. మేము అతనిని, అతని
ఇంటివారలను కాపాడుకుంటాము. కాని
అతని భార్యమాత్రం వెనుక ఉండిపోయే
వారితో చేరుతుంది.' 33. తరువాత
మేము పంపిన దూతలు లూత్ వద్దకు
చేరుకున్నప్పుడు, వారిపట్ల అతను
తీవ్రంగా ఆందోళన చెందాడు. అంత
ర్మథనం చెందాడు. దానికి వారు, నీవు
భయపడవలసిన, దుఃఖించవలసిన
అవసరం లేదు. మేము నిన్నూ, నీ పరి
వారాన్నీ రక్షిస్తాము. కాని నీ భార్య
మాత్రం వెనుక ఉండేవారి పంచన చేరు
తుంది. 34. మేము ఈ బస్తీవాసులపై
వారి పాపిష్టి పనులకు శాస్తిగా ఆకాశం
నుండి శిక్షను అవతరింపజేయబోతు
న్నాము' అని సముదాయించారు. 35.
అయితే మేము ఆ బస్తీలోని కొన్ని స్పష్ట
మయిన నిదర్శనాలను వివేచన గల
జనులకు గుణపాఠ సూచనగా వదలి
పెట్టాము.

هٰذِهِ الْقَرْيَةِ ۚ اِنَّ اَهْلَهَا كَانُوْا
ظٰلِمِيْنَ ۝٣١ قَالَ اِنَّ فِيْهَا لُوْطًا ؕ
قَالُوْا نَحْنُ اَعْلَمُ بِمَنْ فِيْهَا ٝ
لَنُنَجِّيَنَّهٗ وَاَهْلَهٗۤ اِلَّا امْرَاَتَهٗ ۗ كَانَتْ
مِنَ الْغٰبِرِيْنَ ۝٣٢ وَلَمَّاۤ اَنْ جَآءَتْ
رُسُلُنَا لُوْطًا سِیْٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ
ذَرْعًا وَّ قَالُوْا لَا تَخَفْ وَلَا تَحْزَنْ ٝ
اِنَّا مُنَجُّوْكَ وَاَهْلَكَ اِلَّا امْرَاَتَكَ
كَانَتْ مِنَ الْغٰبِرِيْنَ ۝٣٣ اِنَّا مُنْزِلُوْنَ
عَلٰۤى اَهْلِ هٰذِهِ الْقَرْيَةِ رِجْزًا مِّنَ
السَّمَآءِ بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ۝٣٤ وَلَقَدْ
تَّرَكْنَا مِنْهَاۤ اٰيَةًۢ بَيِّنَةً لِّقَوْمٍ
يَّعْقِلُوْنَ ۝٣٥

---

లూత్ జాతివారి ప్రాంతం (సదూమ్, అమూరా) తీవ్రమయిన భూకంపం ద్వారా నాశనం చేయబడింది. నాలుగువేల సంవత్సరాల క్రితం ఆ జాతివారు సస్యశ్యామలమైన ఆ భూభాగంలో చల్లగా బ్రతికేవారు. ఇప్పుడక్కడ మృత సముద్రపు మురుగు నీరు మాత్రమే ఉంది.

ఖుర్ఆన్ ప్రకారం వినాశకరమయిన ఈ శిక్ష దైవదూతల ద్వారా అమలు పరచబడింది. కాని భౌగోళిక శాస్త్రవేత్తలు, పురావస్తు నిపుణులు ఏమంటారంటే;

ఈ ప్రదేశంలో భూమి లోపలి చలనం వల్ల కొండలు ఉబికి వచ్చాయి. దాంతోపాటే భూమిలోని ఒక భాగంలో గట్టు (Escarpment) లాంటిది ఏర్పడింది. తరువాత ఆ గట్టు దక్షిణం వైపు సముద్రపు నీరు నిండిపోయింది. ఆ విధంగా ఆ భూభాగం జలమయం అయింది. ప్రస్తుతం దీనిని మృత సముద్రపు తక్కువ లోతుగల దక్షిణ తీరంగా వ్యవహరిస్తున్నారు. ఖుర్ఆన్ ప్రకారం ఇది దైవనిదర్శనం. ఖుర్ఆనేతర పరిశీలనలో కేవలం ఒక ప్రకృతిపరమైన సంఘటన మాత్రమే.

సర్వనాశనానికి గురైన ఈ బస్తీ అవశేషాలు ఇప్పటికీ సముద్రపు నీటి మట్టంలో ఉన్నాయని నిపుణులు అంటున్నారు. నిశ్చయంగా ఈ సంఘటనలో గొప్ప గుణపాఠ సూచన ఉంది. అయితే విషయాన్ని లోతుగా తరచి చూసేవారికి మాత్రమే ఇలాంటి సంఘటనలు కనువిప్పు కలిగిస్తాయి.

وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا فَقَالَ
يَٰقَوْمِ اعْبُدُوا اللَّهَ وَارْجُوا الْيَوْمَ
الْآخِرَ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ
مُفْسِدِينَ ﴿٣٦﴾ فَكَذَّبُوهُ فَأَخَذَتْهُمُ
الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جَاثِمِينَ ﴿٣٧﴾

36. మద్యన్ వైపునకు వారి సహోదరుడైన షుఐబ్‌ను (పంపాము). అతనిలా అన్నాడు : 'ఓ నా జాతివారలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. అంతిమ దినాన్నీ ఆశించండి. భువిలో కల్లోలాన్ని వ్యాపింపజేయకండి.' 37. కాని వారతన్ని అసత్యవాది అంటూ త్రోసిపుచ్చారు. అంతే. వారిని భూకంపం కబళించింది. దాంతో వారు తమ నివాస గృహాలలో తలక్రిందులుగా పడిపోయారు.

---

హజ్రత్ షుఐబ్ (అలైహిస్సలాం) ప్రభవించిన జాతి వారి ప్రధాన వృత్తి వర్తకం.వారు ధనాన్ని ప్రోగుచేసే దురాశతో వర్తకంలో మోసం చేయటం మొదలెట్టారు. అదే భువిలో వారి తరఫున జరిగిన అరాచకం. ధర్మసమ్మతంగా సంపాదించటం సంస్కరణకు తార్కాణం. దగా, మోసం, లూటీ సంక్షోభానికి, కల్లోలానికి మూలం.

దైవప్రవక్త షుఐబ్ (అ) తన జాతివారినుద్దేశించి ఇలా బోధించారు: "మీరు ప్రాపంచిక మోజులో పడి పరలోకాన్ని విస్మరించకండి. పరలోకంలో మీ సాఫల్యానికి వారధిగా ఉపయోగపడే విధానాన్ని ప్రపంచంలో అవలంబించండి." కాని ప్రవక్త శాయశక్తులా తనవంతు కృషి చేసినప్పటికీ ఆ జాతివారు అంగీకరించలేరు. ఎట్టకేలకు వారు దైవశాసనాన్ని అనుసరించి అంతమొందించబడ్డారు. వారు ప్రపంచంలో ఏ నివాస గృహాలను జీవన సౌధాలుగా భావించారో అవే వారి పాలిట మృత్యు కుహరాలుగా మారిపోయాయి.

38. ఆద్, సమూద్ వారి వ్యవహారం కూడా ఇంతే. వారి నివాస గృహాలు వారి పరిస్థితికి సాక్షీభూతంగా ఉన్నాయి. వారి కర్మలను షైతాన్ వారికి అందమైనవిగా చిత్రీకరించాడు. వారు మహాజాగరూకులే అయినప్పటికీ వాడు (షైతాన్) వాళ్ళను సన్మార్గాన పోకుండా అడ్డుకున్నాడు.

وَعَادًا وَّثَمُوْدَا۟ وَقَدْ تَّبَيَّنَ لَكُمْ مِّنْ
مَّسٰكِنِهِمْ ۗ وَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ
اَعْمَالَهُمْ فَصَدَّهُمْ عَنِ السَّبِيْلِ وَكَانُوْا
مُسْتَبْصِرِيْنَ ﴿٣٨﴾

---

ఆద్, సమూద్ జాతులను కూడా దైవాగ్రహం కబళించింది. వారు తమ ప్రాపంచిక వ్యవహారాల్లోనయితే తెలివిగా వ్యవహరించేవారు గాని పారలౌకిక విషయంలో మాత్రం తెలివిని బొత్తిగా వినియోగించేవారు కారు. వారు పర్వతాలను తొలిచి అందమైన ఇండ్లను నిర్మించుకునే నైపుణ్యాన్ని సంపాదించారు. కాని వారు దైవప్రవక్త మార్గదర్శకత్వంలో జీవితాన్ని నిర్మించుకునే రహస్యాన్ని తెలుసుకోలేకపోయారు. ఎందుకంటే వారికి వారి పనులే అందమైనవిగా కనిపించాయి. ప్రాపంచిక నిర్మాణాలే అసలు నిర్మాణాలని షైతాన్ వారిని ప్రేరేపించాడు. ప్రాపంచికంగా స్థిరపడితే ఏ సమస్యా ఉండబోదని నమ్మబలికాడు. కాని షైతానీ మాయ వారికి ఎంతమాత్రం పనికిరాలేదు.

దక్షిణ అరేబియాలో ప్రస్తుతం యమన్, హజర్‌మోత్, అహ్‌ఖాఫ్‌గా పిలువబడే ప్రాంతాల్లోనే అలనాడు ఆద్‌జాతివారు నివసించేవారు. అలాగే హిజాజ్ క్షేత్రానికి ఉత్తరభాగంలో రాబిగ్ నుండి అఖబా వరకు, మదీనా, ఖైబర్ నుండి తైమా మరియు తబూక్ వరకు గల అరేబియా ప్రాంతంలో సమూద్ జాతివారు నివసించేవారు.

39. ఖారూన్, ఫిరౌన్, హామాన్‌లకు కూడా (అదే గతి పట్టింది). వారి వద్దకు మూసా చాలా స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని వచ్చాడు. కాని వారు రాజ్యంలో గర్విష్టులుగా ప్రవర్తించారు. వారు ఎంతగా విర్రవీగినా మా నుండి పారిపోలేరు. 40. మేము వారిలో ప్రతి ఒక్కరినీ వారి పాపాల మూలంగా పట్టుకున్నాము. తరువాత వారిలో కొందరిపై రాళ్లు కురిపించే గాలిని పంపాము. వారిలో మరి కొందరిని భయంకరమైన

وَقَارُوْنَ وَفِرْعَوْنَ وَهَامٰنَ ۗ وَلَقَدْ
جَآءَهُمْ مُّوْسٰى بِالْبَيِّنٰتِ فَاسْتَكْبَرُوْا
فِى الْاَرْضِ وَمَا كَانُوْا سٰبِقِيْنَ ﴿٣٩﴾
فَكُلًّا اَخَذْنَا بِذَنْۢبِهٖ ۚ فَمِنْهُمْ مَّنْ
اَرْسَلْنَا عَلَيْهِ حَاصِبًا ۚ وَمِنْهُمْ مَّنْ
اَخَذَتْهُ الصَّيْحَةُ ۚ وَمِنْهُمْ مَّنْ خَسَفْنَا

بِهِ الْأَرْضَ ۚ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا ۚ وَ
مَا كَانَ اللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوا
أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٠﴾

గర్జన కబళించింది. వారిలో ఇంకా కొందరిని మేము భూమిలో కూర్చి వేశాము. వారిలో కొందరిని మేము ముంచివేశాము. దేవుడు వారికి ఎలాంటి అన్యాయం చేసేవాడు కాడు. కాని వారు తమకు తామే అన్యాయం చేసుకునేవారు.

---

దైవప్రవక్తలు ధర్మబోధన చేసిన జాతులు తమ ప్రవక్తను తిరస్కరించినప్పుడు భూమ్యాకాశాల విపత్తు ద్వారా అంతమొందించబడ్డారు. లూత్ జాతిపై రాళ్ళు కురిపించే శిక్ష వచ్చింది. ఫిరౌన్ హారూన్‌లపై ముంపుకు గురిచేసే శిక్ష వచ్చింది.

ఈ శిక్షలన్నింటికీ కారణం ఒక్కటే. అదే జనుల గర్వాహంకారం! తల బిరుసుతనం! సత్యాన్ని స్వీకరిస్తే తమ పెద్దరికానికి భంగం కలుగుతుందని వాళ్ళు పెడసరిగా ప్రవర్తించారు. అదే వారిని బెడిసి కొట్టింది.

مَثَلُ الَّذِينَ اتَّخَذُوا مِن دُونِ اللَّهِ
أَوْلِيَاءَ كَمَثَلِ الْعَنكَبُوتِ ۖ اتَّخَذَتْ
بَيْتًا ۖ وَإِنَّ أَوْهَنَ الْبُيُوتِ لَبَيْتُ
الْعَنكَبُوتِ ۘ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٤١﴾ إِنَّ
اللَّهَ يَعْلَمُ مَا يَدْعُونَ مِن دُونِهِ مِن
شَيْءٍ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٤٢﴾ وَتِلْكَ
الْأَمْثَالُ نَضْرِبُهَا لِلنَّاسِ ۖ وَمَا يَعْقِلُهَا
إِلَّا الْعَالِمُونَ ﴿٤٣﴾ خَلَقَ اللَّهُ السَّمَاوَاتِ
وَالْأَرْضَ بِالْحَقِّ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً
لِّلْمُؤْمِنِينَ ﴿٤٤﴾

41. అల్లాహ్‌ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్న వారి దృష్టాంతం సాలెపురుగు వంటిది. అది ఒక గూడు (ఇల్లు) కట్టుకుంది. నిశ్చయంగా గూళ్ళన్నింటికంటే బలహీనమయిన గూడు సాలెపురుగు గూడే – ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోగలిగితే ఎంత బాగుండేది! 42. వారు అల్లాహ్‌ను కాదని మొరపెట్టుకునే వాటన్నింటిని గురించి ఆయనకు తెలుసు. ఆయన గొప్ప శక్తిమంతుడు, వివేకసంపన్నుడు. 43. ఇవీ కొన్ని ఉపమానాలు. వీటిని మేము ప్రజల కొరకు వివరిస్తూ ఉన్నాము. జ్ఞానసంపన్నులు మాత్రమే వీటిని గ్రహించగలుగుతారు. 44. అల్లాహ్ భూమ్యాకాశాలను సత్యబద్ధంగా సృష్టించాడు. నిశ్చయంగా ఇందులో విశ్వసించిన వారికి సూచన ఉంది.

'సాలె పురుగు' కట్టుకున్న గూడును చూసి ఏ వ్యక్తి అయినా యదార్థం గ్రహించినట్లయితే అదే అతని పాలిట వాస్తవిక జ్ఞానం. దైవసన్నిధిలో నిజజ్ఞానం కలవారెవరో దీనిని బట్టి అవగతం అవుతోంది. గ్రంథాలను చదివి, వాటిపై తర్జన భర్జన చేసేవారు జ్ఞానులు కారు, దేవుని జగతిలో సర్వవ్యాప్తమై ఉన్న దైవ నిదర్శనాలను చూసి, వాటి ద్వారా హితబోధను గ్రహించేవారే అసలు జ్ఞానులు. ప్రపంచంలో చిన్నచిన్న సంఘటనలే మేధో మధనం చేసి పెద్దపెద్ద పాఠాలుగా పరివర్తనం కావాలి– ఈ జ్ఞానమే పరాకాష్ఠకు చేరుకుంటే అది ఈమాన్ (విశ్వాసం) అవుతుంది.

اُتْلُ مَاۤ اُوْحِیَ اِلَیْكَ مِنَ الْكِتٰبِ وَ
اَقِمِ الصَّلٰوةَ ؕ اِنَّ الصَّلٰوةَ تَنْهٰی عَنِ
الْفَحْشَآءِ وَ الْمُنْكَرِ ؕ وَ لَذِكْرُ اللّٰهِ
اَكْبَرُ ؕ وَ اللّٰهُ یَعْلَمُ مَا تَصْنَعُوْنَ ﴿۴۵﴾

◆ 45. (ప్రవక్తా!) నీకు వహీ (దివ్య వాణి) ద్వారా పంపబడిన గ్రంథాన్ని పారాయణం చేస్తూ ఉండు. నమాజును స్థాపించు. నిశ్చయంగా నమాజ్ నీతి బాహ్యత నుండి, చెడు పనుల నుండి ఆపుతుంది. అల్లాహ్ (నామ) స్మరణ చాలా గొప్ప విషయం. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు.

---

**"నమాజ్ చెడుల నుండి ఆపుతుంది"** అంటే భావం నమాజ్ వల్ల మనిషిలో జనించే భక్తి అతనిని చెడులకు దూరంగా ఉంచుతుంది. మనిషి గనక చిత్తశుద్ధితో దైవసన్నిధిలో వంగేవాడు, ప్రణమిల్లేవాడు అయినట్లయితే అతనిలో అణకువ, బాధ్యతాభావం పెంపొందుతుంది. ఈ బాధ్యతాభావమే అతనిని చేయవలసిన పనులకై సమాయత్తం చేస్తుంది. చేయరాని పనుల నుండి ఆపుతుంది.

'జిక్ర్' అంటే దైవస్మరణ. మనిషికి దేవుని వాస్తవిక జ్ఞానం ప్రాప్తించినప్పుడు, అతను విధిగా దేవుని వైపునకు మరలుతాడు. తత్ఫలితంగా అతనిపై దైవభావన, దైవభీతి ఆవరిస్తుంది. అతని ఆంతర్యంలో దైవస్మరణ అనే ఊట పెల్లుబుకుతుంది. ఈ ఆధ్యాత్మిక పరిణతి కలిగినప్పుడు దేవుని కొరకు అతని నోట జాలువారే అత్యుత్తమ వాక్కులే స్మరణ లేక ధ్యానం అనబడతాయి. ఈ స్మరణ నిశ్చయంగా అత్యుత్తమ ఆరాధన.

ఇక్కడ గ్రంథ పారాయణం అంటే దేవుని తరఫున లభించిన దివ్యవాణిని ప్రజలకు చేరవేయటం అని భావం. అంటే ప్రజలకు ఖుర్ఆన్ వినిపించటం, దైవాభీష్టం ఏమిటో ప్రజలకు తెలియపరచటం. ఈ కార్యక్రమం ఎంతో ఓర్పుతో నేర్పుతో కూడుకున్నది. ఈ కార్యక్రమంలో సందేశప్రదాత తన వ్యతిరేకుల

శ్రేయోభిలాషిగా నిలబడాల్సి ఉంటుంది. ఇందులో ఎదుటివారి విపరీత ధోరణిని ఏకపక్షంగా ఉపేక్షించవలసి ఉంటుంది. ఈ రంగంలో ఆహూతుల యెడల ఆతిథేయునిగా మసలుకోవలసి ఉంటుంది. ఆహూతులు తనను ప్రత్యర్థిగా చూసినా సరే తాను మాత్రం వారిని ప్రత్యర్థులుగా చూడకూడదు.

ఏ విధంగా నమాజ్ ఒక విశ్వాసిని చెడుల నుండి ఆపుతుందో అదే విధంగా అది ఒక సందేశప్రదాతను అనుచిత వైఖరి నుండి ఆపుతుంది. ఆంతర్యంలో నిత్యం దైవస్మరణ చోటు చేసుకుని ఉండే వ్యక్తి మాత్రమే, నిలువెల్లా దైవసమక్షంలో ఆత్మసమర్పణ చేసుకునేవాడు మాత్రమే దైవసందేశ ప్రదాత, ధర్మదాయి కాగలడు.

46. గ్రంథం కల ప్రజలతో ఉత్తమ రీతిలో తప్ప వాదించకండి. అయితే వారిలోని అన్యాయపరులతో వాదించటంలో తప్పులేదు. ఇలా అనండి : 'మా వైపు అవతరింపజేయబడిన దానిని, మీ వైపు పంపబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మీ ఆరాధ్య దైవం, మా ఆరాధ్య దైవం ఒక్కడే. మేము ఆయన విధేయతకే కట్టుబడినవారము.'

وَلَا تُجَادِلُوْٓا اَهْلَ الْكِتٰبِ اِلَّا بِالَّتِيْ
هِيَ اَحْسَنُ ۖ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ
وَقُوْلُوْٓا اٰمَنَّا بِالَّذِيْٓ اُنْزِلَ اِلَيْنَا وَ
اُنْزِلَ اِلَيْكُمْ وَاِلٰهُنَا وَاِلٰهُكُمْ وَاحِدٌ وَّ
نَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿٤٦﴾

---

ధర్మదాయి అవలంబించవలసిన సరైన విధానం ఏమిటంటే కార్యక్షేత్రంలో తాను తన కర్తవ్యాన్ని సజావుగా చేసుకుపోవాలి. జనులలో ఎవరయినా పిడివాదానికి దిగితే, వారికి 'సలామ్'చేసి నిష్క్రమించాలి. విషయాన్ని చిత్తశుద్ధితే ఆలోచిస్తారనుకున్న వారికి సత్యాన్ని క్షుణ్ణంగా వివరించాలి. అంతేకాదు, సందేశ పరిచయ పలుకులు వివేకంతో నిండి ఉండాలి. అంటే ఆహూతుల మనోభావాలను, ఆలోచనా సరళిని దృష్టిలో ఉంచుకుని, తదనుగుణంగా మాట్లాడాలి. ధర్మబోధకుని మాటలను విని ఎదుటివారు, వాటిని తమ గుండె చప్పుడుగా భావించగలగాలి. సందేశ ప్రధానమైన వాక్కులో శ్రేయోభిలాష ఉట్టిపడుతూ ఉండాలి. ఆ పలుకులు కరకుగా, వక్తృత్వపు పోటీని తలపించేవిగా ఉండకూడదు.

47. ఇదేవిధంగా మేము నీ వైపునకు గ్రంథాన్ని అవతరింపజేశాము. కనుక (పూర్వం) మేము గ్రంథం వొసగబడిన వారు దీనిని విశ్వసిస్తారు. వారిలో

وَكَذٰلِكَ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ ۭ
فَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يُؤْمِنُوْنَ بِهٖ ۚ
وَمِنْ هٰٓؤُلَاۗءِ مَنْ يُّؤْمِنُ بِهٖ ۭ وَمَا

(బహుదైవారాధకులలో) నుండి కూడా కొంతమంది విశ్వసిస్తారు. సత్య తిరస్కారులు మాత్రమే మా సూక్తులను ఖండిస్తారు. 48. ఇంతకు ముందు నీవు ఏ గ్రంథాన్నీ చదివినవాడవు కావు. నీ చేత్తో నీవు ఏ గ్రంథాన్నీ వ్రాయటం కూడా జరగలేదు. అదే గనక అయివుంటే మిథ్యావాదులు సందేహానికి లోనయ్యేవారు. 49. యదార్థానికి ఇవి స్పష్టమయిన సూక్తులు. జ్ఞానమొసగబడిన వారి ఆంతర్యాలలో ఇవి పదిలంగా ఉన్నాయి. అన్యాయపరులు మాత్రమే మా సూక్తులను ఖండిస్తారు.

يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا الْكٰفِرُوْنَ ۝ وَمَا
كُنْتَ تَتْلُوْا مِنْ قَبْلِهٖ مِنْ كِتٰبٍ وَّلَا
تَخُطُّهٗ بِيَمِيْنِكَ اِذًا لَّارْتَابَ
الْمُبْطِلُوْنَ ۝ بَلْ هُوَ اٰيٰتٌۢ بَيِّنٰتٌ فِيْ
صُدُوْرِ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ ؕ وَمَا
يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا الظّٰلِمُوْنَ ۝

---

జనులలో రెండు రకాల వారుంటారు. మొదటి రకం వ్యక్తులకు మొదటి నుండీ సత్యజ్ఞానం గురించి అవగాహన ఉంటుంది. రెండవ వర్గం వారికి సత్యజ్ఞానమైతే ఉండదుగాని, వారిలో కూడా ప్రకృతి పరంగా సత్యాగ్ని కణం అణగారి ఉంటుంది. మొదటి వర్గం వారు గ్రంథవహులనుకుంటే, రెండవ వర్గంవారు ప్రకృతి సిద్ధంగా సత్యం పొంది ఉన్నవారు.

కాబట్టి ప్రజలు సత్యం విషయంలో గంభీరంగా ఉంటే వారు తక్షణం సత్యాన్ని పసిగడతారు. ఒక వర్గం దీనిని ఆకాశ గ్రంథం స్థాయిలో తెలుసుకుంటే, రెండవ వర్గం సహజ స్థాయిలో తెలుసుకుంటుంది. ప్రతి ఒక్కరికీ సత్యవాక్కు తమ మనసులోని మాటగా కనిపిస్తుంది. అయితే చాలా వరకు జనులు రకరకాల మానసిక చిక్కుల్లో చిక్కుబడి ఉంటారు. ఆ కారణంగానే వారిలో తిరస్కార ధోరణి ప్రబలుతుంది. సత్యాన్ని సమర్థించే ఎన్ని బలమైన ఆధారాలున్నాసరే వారి స్వభావంలో పరివర్తన రాదు.

50. 'ఇతనిపై ఇతని ప్రభువు తరఫున సూచనలు (మహిమలు) ఎందుకు అవతరించవు?' అని వారు అంటారు. వారికి చెప్పు : 'సూచనలు దేవుని వద్ద ఉన్నాయి. నేను మిమ్మల్ని స్పష్టంగా సావధానపరిచేవాణ్ణి మాత్రమే.' 51. మేము నీపై గ్రంథాన్ని అవతరింప

وَقَالُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيٰتٌ مِّنْ
رَّبِّهٖ ؕ قُلْ اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ ؕ وَ
اِنَّمَآ اَنَا نَذِيْرٌ مُّبِيْنٌ ۝ اَوَلَمْ يَكْفِهِمْ
اَنَّآ اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ يُتْلٰى

జేశాము. అది వారికి చదివి వినిపించ బడుతోంది. ఇది వారికి చాలదా ఏమి? నిశ్చయంగా ఇందులో నమ్మి నడుచుకునే జనులకు కారుణ్యం,ఉపదేశం ఉన్నాయి. 52. ఇలా చెప్పు : 'నాకూ– మీకూ మధ్య సాక్షిగా దేవుడే చాలు. భూమ్యాకాశా లలో ఉన్న సమస్తం ఆయనకు తెలుసు. ఎవరయితే అసత్యాన్ని నమ్మి, నిజ దైవాన్ని తృణీకరించారో – అలాంటి వారే నష్టపోయిన వారు.

عَلَيْهِمْ ۗ إِنَّ فِي ذٰلِكَ لَرَحْمَةً وَّذِكْرٰى
لِقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٥١﴾ قُلْ كَفٰى بِاللّٰهِ
بَيْنِيْ وَبَيْنَكُمْ شَهِيْدًا ۚ يَعْلَمُ مَا فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَالَّذِيْنَ
اٰمَنُوْا بِالْبَاطِلِ وَكَفَرُوْا بِاللّٰهِ ۙ
اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿٥٢﴾

---

మూసాకు ఇవ్వబడినటువంటి సూచనలు (మహిమలు) అంతిమ దైవప్రవక్త (స)కు ఎందుకు ఇవ్వబడలేదు? అని ప్రశ్నించేవారికి సమాధానం ఇవ్వబడింది : సూచనలు (మహిమలు) అల్లాహ్ వద్ద ఉన్నాయి. అవి ప్రవక్తకు సంబంధించినవి కావు. ప్రవక్త సందేశం నిజానికి ఆధారాలతో (సహేతుకంగా) ఉంటుంది. ప్రవక్త ఇచ్చే సందేశం ప్రమాణబద్ధంగా ఉంటుంది. అయితే దేవుడు మాత్రం అనేక పర మార్థాల రీత్యా ఒక్కో ప్రవక్తకు మహిమలు ఇస్తే, ఒక్కో ప్రవక్తకు మహిమలు ఇవ్వడు.

విశ్వాసం సచేతనమైనది. ప్రమాణబద్ధమైన విషయానికి ప్రభావితమైనప్పుడు ఒక దాసుని ఆంతర్యంలో పెల్లుబికే అనిర్వచనీయమైన అనుభూతే విశ్వాసం. విషయాన్ని ప్రామాణిక ఆధారాల వెలుగులో పరికించి, దానిని నమ్మి నడుచుకునేవాడే సత్యావలంబీకుడు. దీనికి భిన్నంగా అర్థంలేని వాదనలు చేసేవాడు మిథ్యావాది.

53. వారు నిన్ను శిక్ష కోసం తొందర పెడుతున్నారు. దానికొక సమయు మంటూ నిర్ధారించబడి ఉండకపోతే, వారిపై శిక్ష వచ్చిపడేదే. నిశ్చయంగా అది వారిపై అకస్మాత్తుగా – తెలియని స్థితిలో – వచ్చిపడుతుంది. 54. శిక్ష కోసం వారు నిన్ను తొందరపెడు తున్నారు. నరకం తిరస్కారులను ముట్ట డించి ఉన్నది. 55. ఆ రోజు శిక్ష వారిపై

وَيَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ۗ وَلَوْلَا
اَجَلٌ مُّسَمًّى لَّجَآءَهُمُ الْعَذَابُ ۗ
وَلَيَاْتِيَنَّهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿٥٣﴾
يَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ۗ وَاِنَّ جَهَنَّمَ
لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ ﴿٥٤﴾ يَوْمَ يَغْشٰىهُمُ
الْعَذَابُ مِنْ فَوْقِهِمْ وَمِنْ تَحْتِ

أَرْجُلِهِمْ وَيَقُولُ ذُوقُوا مَا كُنتُمْ
تَعْمَلُونَ ﴿٥٥﴾

నుండి, వారి కాళ్ళ క్రింది నుండి వారిని ఆక్రమించుకుని, 'మీరు చేసుకున్న దాని రుచి చూడండి' అని అంటుంది.

---

మనిషి కర్మలే అతని స్వర్గం. మనిషి కర్మలే అతని నరకం. తిరస్కార వైఖరిని అవలంబించే వ్యక్తి తన జీవిత పర్యవసానాన్ని నిశిత దృష్టితో చూడదలిస్తే– తన దుష్కర్మలు తన పాలిట యాతనగా మారి తనను ముట్టడించి ఉన్నాయన్ని విషయాన్ని వీక్షిస్తాడు. కాకపోతే మృత్యువు కబళించే వరకే అతనికి విడుపు ఉంటుంది. మృత్యువుదాపురించగానే అతను స్వహస్తాలతో నిర్మించుకున్న లోకంలో పడవేయ బడతాడు.

మనిషి చూపే తలబిరుసుతనానికి మూలకారణం వాస్తవాన్ని ఎరుగక పోవటమే. ఆ ఎరుక గనక జరిగితే తక్షణం అతను మరో మనిషిగా మారిపోతాడు.

يٰعِبَادِيَ الَّذِينَ آمَنُوا إِنَّ أَرْضِي
وَاسِعَةٌ فَإِيَّايَ فَاعْبُدُونِ ﴿٥٦﴾ كُلُّ
نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ثُمَّ إِلَيْنَا
تُرْجَعُونَ ﴿٥٧﴾ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ لَنُبَوِّئَنَّهُم مِّنَ الْجَنَّةِ غُرَفًا
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ
فِيهَا ۚ نِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿٥٨﴾ الَّذِينَ
صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٥٩﴾
وَكَأَيِّن مِّن دَابَّةٍ لَّا تَحْمِلُ رِزْقَهَا
اللَّهُ يَرْزُقُهَا وَإِيَّاكُمْ ۚ وَهُوَ السَّمِيعُ
الْعَلِيمُ ﴿٦٠﴾

56. విశ్వసించిన నా దాసులారా! నిశ్చయంగా నా భూమి ఎంతో విశాలమైనది. కాబట్టి మీరు నన్నే ఆరాధించండి. 57. ప్రతి ప్రాణీ మృత్యువు రుచి చూడవలసిందే. కడకు మీరు మా వైపునకే మరల్చబడతారు. 58. ఎవరు విశ్వసించి, సత్క్రియలాచరించారో, వారికి మేము స్వర్గంలోని ఎత్తయిన మేడలలో చోటు కల్పిస్తాము. వాటి క్రింద సెలయేరులు పారుతూ ఉంటాయి. వారందులో కల కాలం ఉంటారు. సదాచరణ చేసిన వారికి లభించిన ప్రతిఫలం ఎంత చక్కనిది! 59. వారు సంయమనం పాటించిన వారు. తమ ప్రభువుపైన్నే భారం మోపినవారు. 60. (నేలపై ఉన్న) ఎన్నో ప్రాణులు తమ జీవనోపాధిని మోసుకుంటూ తిరుగవు. అల్లాహ్‌యే వాటికి ఉపాధిని ఇస్తాడు, మీకు కూడా. ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు.

హిజ్రత్ ఒక విధంగా విధానంలో మార్పు వంటిది. ఈ మార్పు ఒక్కోసారి కార్యాచరణ స్థలం మార్పిడి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు: మక్కాను విడిచి మదీనా వెళ్ళటం. అది ఒక్కోసారి కార్యాచరణరంగం మార్పిడికి సంబంధించినదై ఉంటుంది. ఉదాహరణకు: హుదైబియా ఒప్పందం ద్వారా యుద్ధరంగాన్ని వీడి సందేశ ప్రదాన రంగానికి ప్రాధాన్యత నివ్వటం.

ఈ సూక్తులలో మక్కాకు చెందిన విశ్వాసులనుద్దేశించి ఏమనబడిందంటే; మక్కా వారు గనక మిమ్మల్ని వేధిస్తూ ఉంటే, మీరు మక్కా నగరాన్ని వీడి మరో ప్రాంతానికి వలసవెళ్ళండి. అక్కడ మీరు దైవారాధన చేసుకోండి. దీనినిబట్టి సహనం, అల్లాహ్‌పై భారం మోపటం అంటే భావం దైవారాధనపై స్థిరంగా ఉండటమేగాని శత్రువుతో ఘర్షణ పడటానికి వేచి ఉండటం కాదని విదితమవుతోంది. ఒకవేళ ఎట్టి పరిస్థితిలోనూ శత్రువుతో తలపడటమే లక్ష్యమై ఉంటే, మీరు శత్రువులతో పోరాడుతూనే ఉండండి, కదన రంగం నుండి కదలకండి అని చెప్పబడేది.

61.'భూమ్యాకాశాలను సృష్టించిన దెవరు? సూర్యచంద్రులను నియంత్రణలో ఉంచినదెవరు?' అని నీవు గనక వారిని అడిగితే **'అల్లాహ్‌యే'** అని వారంటారు. మరి వారు ఎటు నుండి మరల్చబడుతున్నారు? 62. అల్లాహ్‌యే తన దాసులలో తాను కోరిన వారి ఉపాధిని విస్తృత పరుస్తాడు, తాను కోరిన వారి (ఉపాధి)ని కుదిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదాని గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు. 63. 'నింగి నుండి వర్షపు నీటిని కురిపించి, నేల మృతి చెందిన మీదట దానికి ప్రాణం పోసినదెవరు?' అని నీవు గనక వారిని అడిగితే, **'అల్లాహ్‌యే'** అని వారంటారు. వారితో అను : 'సర్వస్తోత్రాలు అల్లాహ్ కొరకే.' అయితే వారిలో అనేకులు అర్థం చేసుకోరు.

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَ
الْأَرْضَ وَ سَخَّرَ الشَّمْسَ وَ الْقَمَرَ
لَيَقُولُنَّ اللَّهُ ۚ فَأَنَّىٰ يُؤْفَكُونَ ﴿٦١﴾ اللَّهُ
يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَآءُ مِنْ عِبَادِهٖ
وَ يَقْدِرُ لَهٗ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ
عَلِيمٌ ﴿٦٢﴾ وَلَئِن سَأَلْتَهُم مَّن نَّزَّلَ مِنَ
السَّمَآءِ مَآءً فَأَحْيَا بِهِ الْأَرْضَ مِنْ بَعْدِ
مَوْتِهَا لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلِ الْحَمْدُ لِلَّهِ ۚ
بَلْ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿٦٣﴾ ع

భూమ్యాకాశాలను సృష్టించిన సంఘటన ఎంత అద్భుతమయిన సంఘటన అంటే సర్వశక్తుడయిన దేవుడు మాత్రమే ఆ పని చేయగలడు. సూర్యచంద్రుల పరిభ్రమణం, వర్షం కురవటం, నేల నుండి మొక్కలు మొలకెత్తటం అన్నిటికన్నా పెద్ద సంఘటనలు. ఏ దైవేతరుడు కూడా ఈ పనులు చేయలేడు.

షిర్క్‌కు పాల్పడేవారికి సయితం తమ కాల్పనిక దేవుళ్ళు (భాగస్వాములు) ఈ గొప్ప పనులు చేయగలరన్న నమ్మకం ఉండదు. అయినప్పటికీ చాలామంది దైవేతరులను ఆరాధిస్తుంటారు. వారు తమ జీవనోపాధిని పెంచుతారని ఆశిస్తుంటారు. యదార్థానికి సర్వాధికారాలు నిజదైవం హస్తగతమై ఉన్నాయి. అలాంటప్పుడు జీవనోపాధి పంపిణీ విషయంలో ఎవరి ప్రమేయం ఉంటుంది?

وَمَا هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا لَهْوٌ وَّ
لَعِبٌ ۭ وَاِنَّ الدَّارَ الْاٰخِرَةَ لَهِيَ
الْحَيَوَانُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿٦٤﴾ فَاِذَا
رَكِبُوْا فِي الْفُلْكِ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ
لَهُ الدِّيْنَ ۚ فَلَمَّا نَجّٰىهُمْ اِلَى الْبَرِّ اِذَا هُمْ
يُشْرِكُوْنَ ﴿٦٥﴾ لِيَكْفُرُوْا بِمَآ اٰتَيْنٰهُمْ ۚ وَ
لِيَتَمَتَّعُوْا ۫ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿٦٦﴾

64. ఈ ప్రాపంచిక జీవితం ఓ కాల క్షేపం, ఓ ఆట వస్తువు తప్ప మరేమీ కాదు. వాస్తవానికి పరలోక నిలయమే సిసలైన జీవన స్థలం. ఈ విషయాన్ని వారు తెలుసుకోగలిగితే ఎంత బాగుం డేది! 65. వారు ఓడలో ప్రయాణమై నపుడు, ధర్మాన్ని కేవలం ఆయనకే ప్రత్యేకించుకుని, అల్లాహ్‌ను మొరపెట్టు కుంటారు. తరువాత ఆయన వారిని రక్షించి తీరానికి చేర్చగానే, వారు షిర్క్ చేయటం (దైవానికి భాగస్వామ్యం కల్పించటం) మొదలెడతారు. 66 – మా వరప్రసాదాల పట్ల కృతఘ్నుతా వైఖరికి ఒడిగట్టి, క్షణభంగురమయిన సుఖ సౌఖ్యాలను జుర్రుకుందామని! కనుక వారికి అతి త్వరలోనే తెలిసివస్తుంది.

---

మానవుని మార్గవిహీనతకు ప్రధాన కారణం ఏమిటంటే; అతను ప్రాపంచిక ఆకర్షణలలో, సమస్యలలో మునిగిపోయి స్వేచ్ఛగా ఆలోచించలేకపోతాడు. యదార్థాన్ని గ్రహించటానికి మనిషి తననుతాను జంఝాటాల నుండి బయటపడి ప్రశాంతంగా యోచించవలసి ఉంటుంది. చాలామంది ఈ పని చేయరు. అందుకే యదార్థాన్ని పొందలేకపోతారు.

ప్రపంచంలో మనిషికి ఎదురయ్యే ఎన్నో అనుభవాలు అతని నిస్సహాయ

స్థితిని గుర్తు చేస్తుంటాయి. ఆ క్షణంలో అతని కృత్రిమ (కాల్పనిక) భావాలన్నీ మటుమాయమైపోయి, సహజ మనిషి మేల్కొంటూ ఉంటాడు. కాని పరిస్థితులు సాధారణ స్థితికి రాగానే మళ్లీ మామూలే. మనిషి మునుపటి వలెనే పరధ్యానానికి లోనవుతాడు. తలబిరుసుగా ప్రవర్తిస్తాడు. ఈ చేదు అనుభవాలలో ఒకటి ప్రయాణ సందర్భంగా ఎదురయ్యే ప్రకృతి వైపరీత్యం. ఈ ఆయతులో ఆ విషయమే చెప్పబడింది.

మనిషికి ఇవ్వబడిన ఈ స్వేచ్ఛ కొన్నాళ్ళేనన్న సంగతిని అతను తెలుసుకోవాలి. మరణించగానే అతని ముందు మరో ప్రపంచం ఉంటుంది. అక్కడి సమస్యలు, వ్యవహారాలు కూడా భిన్నంగా ఉంటాయి.

67. ఏమిటి, మేము ప్రశాంతమైన (సురక్షితమైన) పవిత్ర ఆరాధనాలయం నిర్మించటాన్ని వారు చూడటం లేదా? తమ పరిసరాలలో ఉన్న జనులు ఏ విధంగా తన్నుకుపోబడుతున్నారో వారు గమనించటం లేదా? అయినప్పటికీ వారు మిథ్యను నమ్ముకుని, దైవానుగ్రహాల పట్ల కృతఘ్నుతా వైఖరినే అవలంబిస్తారా? 68. అల్లాహ్‌కు అసత్యాన్ని ఆపాదించే వానికన్నా లేదా తన వద్దకు సత్యం వచ్చినపుడు దానిని అసత్యమంటూ ఖండించే వానికన్నా పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? ఇలాంటి సత్య తిరస్కారుల నివాస స్థలం నరకం కాదా? 69. ఎవరయితే మా కొరకు బాధలు భరిస్తారో, వారికి మేము 'మార్గాలు' చూపుతూపోతాము. నిశ్చయంగా అల్లాహ్ సజ్జనులకు తోడుగా ఉంటాడు.

اَوَلَمْ يَرَوْا اَنَّا جَعَلْنَا حَرَمًا اٰمِنًا
وَّيُتَخَطَّفُ النَّاسُ مِنْ حَوْلِهِمْ ؕ
اَفَبِالْبَاطِلِ يُؤْمِنُوْنَ وَ بِنِعْمَةِ اللّٰهِ
يَكْفُرُوْنَ ۝٦٧ وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى
عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِالْحَقِّ لَمَّا
جَآءَهٗ ؕ اَلَيْسَ فِيْ جَهَنَّمَ مَثْوًى
لِّلْكٰفِرِيْنَ ۝٦٨ وَ الَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا
لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ؕ وَ اِنَّ اللّٰهَ لَمَعَ
الْمُحْسِنِيْنَ ۝٦٩ ع

---

మక్కాలోని పుణ్య క్షేత్రం దేవుని మహదానుగ్రహం. అల్లాహ్ జనుల ఆంతర్యాలలో కాబా గృహం పట్ల ఒక రకమయిన భయాన్ని కలిగించాడు. అక్కడికి చేరుకోగానే దుర్మార్గులు, దౌర్జన్యపరులు, కర్కశులు కూడా మెత్తబడిపోతారు. పవిత్ర మక్కా దేవుని శక్తి సూచనలలో ఒకటి. అలాంటప్పుడు ప్రజలేం చేయాల్సింది? వారి

హృదయాలు దైవసమక్షంలో సమర్పితం కావలసింది. కాని మిథ్యావాదులు దైవేత రులలో దేవుని గుణాలను కల్పించి ప్రజల దాస్యభావాన్ని అడ్డదారిలో తమ వైపునకు మరల్చుకున్నారు.వారు చేసిన మరో జులుం ఏమిటంటే; కాల్పనిక దైవాలను విడనాడి, ఒక్కడైన దైవాన్ని సేవించమని దైవప్రవక్త (స) వారికి ప్రబోధించినప్పుడు, వారాయనకు బద్ధ విరోధులైపోయారు.

అసత్యవాదుల మధ్య మనిషి సత్యాన్ని అవలంబించటం కత్తిమీద సాము వంటిది. ఇలా చేయటం వల్ల ప్రాప్తించిన వస్తువు కూడా లాక్కోబడుతుంది. మనిషి సుఖసౌఖ్యాలు కొల్లగొట్టబడతాయి. అయితే ఈ కోల్పోవటంలోనే ఓ గొప్ప ప్రాప్తం దాగి ఉంది. అదే నిజజ్ఞానం, మనోనేత్రం! ఇలాంటి వారి కొరకు మనుషుల ద్వారాలు మూసుకున్నా వారి కొరకు దైవద్వారాలు తెరచుకుంటాయి. వారు ప్రపంచం నుండి పోగొట్టుకుని దేవుని నుండి పొందుతారు. వారు భౌతిక సుఖాలకు దూరమైతే, దైవిక భావనలకు దగ్గరవుతారు. గోచరమైన వస్తువులు వారికి కనుమరుగైపోతే, అగోచరమైన, అర్ధవంతమైన వస్తువులు వారి కళ్ల ముందు కదలాడతాయి.

## 30. అర్ రూమ్
## (రోమనులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అలిఫ్ – లామ్ – మీమ్. 2. రోమనులు ఓడిపోయారు. 3 – తమ సమీప భూభాగంలో. వారు ఈ ఓటమి తరువాత అనతి కాలంలోనే విజయం సాధిస్తారు. 4. కొన్నేండ్లలోపే. దానికంటే ముందయినా, తరువాత అయినా – అంతా దైవాధీనమై ఉంది. ఆ రోజు విశ్వాసులు సంతోషిస్తారు. 5. అల్లాహ్ సహాయంతో! ఆయన తాను కోరిన వారికి సహాయం చేస్తాడు. ఆయన మహాశక్తిశాలి, దయాశీలి. 6. అల్లాహ్ వాగ్దానమిది. అల్లాహ్ తన వాగ్దానానికి విరుద్ధంగా చేయడు. కాని చాలామందికి

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

الٓمّٓ ۚ﴿١﴾ غُلِبَتِ الرُّوۡمُ ۙ﴿٢﴾ فِىۡۤ اَدۡنَى
الۡاَرۡضِ وَ هُمۡ مِّنۡۢ بَعۡدِ غَلَبِهِمۡ
سَيَغۡلِبُوۡنَ ۙ﴿٣﴾ فِىۡ بِضۡعِ سِنِيۡنَ ؕ لِلّٰهِ
الۡاَمۡرُ مِنۡ قَبۡلُ وَمِنۡۢ بَعۡدُ ؕ وَيَوۡمَئِذٍ
يَّفۡرَحُ الۡمُؤۡمِنُوۡنَ ۙ﴿٤﴾ بِنَصۡرِ اللّٰهِ ؕ يَنۡصُرُ
مَنۡ يَّشَآءُ ؕ وَهُوَ الۡعَزِيۡزُ الرَّحِيۡمُ ۙ﴿٥﴾
وَعۡدَ اللّٰهِ ؕ لَا يُخۡلِفُ اللّٰهُ وَعۡدَهٗ وَ
لٰـكِنَّ اَكۡثَرَ النَّاسِ لَا يَعۡلَمُوۡنَ ﴿٦﴾

يَعْلَمُونَ ظَاهِرًا مِّنَ الْحَيٰوةِ الدُّنْيَا ۖ وَهُمْ عَنِ الْاٰخِرَةِ هُمْ غٰفِلُوْنَ ۝

తెలియదు. 7. వారికి ప్రాపంచిక జీవితపు పై మెరుగులు మాత్రమే తెలుసు. వారు పరలోకం విషయంలో ప్రమత్తతకు లోనై ఉన్నారు.

---

అరేబియాలో ఇస్లాం ప్రభవించినప్పుడు ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాలు ఉండేవి. ఒకటి క్రైస్తవ రోమను సామ్రాజ్యం. రెండవది మజూసీ ఈరాన్ సామ్రాజ్యం. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఎల్లప్పుడూ ఆధిపత్య పోరు సాగుతుండేది. అంతిమ దైవప్రవక్త (స) జన్మించిన తరువాత క్రీ.శ. 603లో జరిగిన సంఘటన .... రోమనులలోని కొన్ని బలహీనతల ద్వారా లబ్ధి పొందుతూ ఈరాన్ రోము సామ్రాజ్యంపై దండయాత్ర చేసింది. రోమనులు ఆ యుద్ధంలో ఓటమి పాలయ్యారు. క్రీ.శ.612 వరకు జెరూసలేంతో సహా రోము సామ్రాజ్యంలోని తూర్పు ప్రాంతపు ఎక్కువ భాగం ఈరానీయుల స్వాధీనంలో ఉండేది.

మహనీయ ముహమ్మద్ (సఅసం)కు క్రీ.శ.610లో ప్రవక్త పదవి లభించింది. ఆయన (స) మక్కాలో ఏక దైవారాధనా సందేశకార్యం ప్రారంభించారు. మక్కాలో ఏకేశ్వరోపాసనకు – బహుదైవోపాసనకు మధ్య తీవ్ర సంఘర్షణ జరుగుతున్న రోజులవి. మక్కాలోని ముష్రిక్కులు సరిహద్దు రాజ్యంలోని సంఘటనను ఉదాహరిస్తూ, మా ముష్రిక్కు సోదరులు (మజూసీలైన ఈరానీయులు) మీ గ్రంథ వహులైన సోదరులను (క్రైస్తవులను) ఓడించారు. అలాగే మేము కూడా మిమ్మల్ని నామరూపాల్లేకుండా చేస్తామని చెప్పారు.

ఆనాటి స్థితిగతులకు పూర్తి భిన్నంగా – వచ్చే పదేండ్లలోపే రోమనులు ఈరానీయులను ఓడిస్తారని ఖుర్ఆన్‌లో భవిష్యవాణి వచ్చింది. రోము చరిత్రకారుల ప్రకారం ఓటమి చవిచూసిన రోము చక్రవర్తి (హెరిక్లస్)లో అనూహ్యమైన మార్పు వచ్చింది. క్రీ.శ.623 నాటికల్లా అతను ఈరాన్‌పై దండెత్తి 624లో నిర్ణయాత్మకమయిన విజయం సాధించాడు. 627 నాటికి అతను ఈరాన్ ఆక్రమించి ఉన్న తన రాజ్య భూభాగాలన్నింటినీ తిరిగి కైవసం చేసుకున్నాడు.ఆ విధంగా ఖుర్ఆన్ భవిష్యవాణి అక్షరసత్యమయింది. దీనినిబట్టి విదితమయ్యేదేమిటంటే ఖుర్ఆన్ మానవ రచన కాదు, అది దైవప్రోక్తం.

ఈ సంఘటన చాటి చెప్పే మరో ముఖ్యాంశం ఏమిటంటే జయాపజయాలు దైవాధీనం. అధికారం లభించటమైనా, చేజారిపోవటమైనా ఆయన నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఒక జాతి ఉత్థానంగానీ, మరొక జాతి పతనంగానీ పైకి ఒక సాధారణ సంఘటనగా కనిపిస్తుంది. కాని ఆ బాహ్యంలోనే ఒక అంతరంగం ఉంది. ప్రతి సంఘటన వెనుక దైవదూతలు నిర్ణయాత్మకమయిన పాత్రను పోషిస్తు

న్నారు. వారు మనిషి కంటికి కానరాకపోయినప్పటికీ తమ పని తాము చేసుకు పోతున్నారు – ఇలాగే ప్రస్తుత ప్రపంచంలోని బాహ్యానికి కూడా ఒక అంతరం ఉంది. అదే పరలోకం.

أَوَلَمْ يَتَفَكَّرُوا فِي أَنفُسِهِم ۗ مَا خَلَقَ
اللَّهُ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا
إِلَّا بِالْحَقِّ وَأَجَلٍ مُّسَمًّى ۗ وَإِنَّ
كَثِيرًا مِّنَ النَّاسِ بِلِقَاءِ رَبِّهِمْ
لَكَافِرُونَ ۝٨ أَوَلَمْ يَسِيرُوا فِي
الْأَرْضِ فَيَنظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَانُوا أَشَدَّ
مِنْهُمْ قُوَّةً وَأَثَارُوا الْأَرْضَ وَ
عَمَرُوهَا أَكْثَرَ مِمَّا عَمَرُوهَا وَجَاءَتْهُمْ
رُسُلُهُم بِالْبَيِّنَاتِ ۖ فَمَا كَانَ اللَّهُ
لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوا أَنفُسَهُمْ
يَظْلِمُونَ ۝٩ ثُمَّ كَانَ عَاقِبَةَ الَّذِينَ
أَسَاءُوا السُّوأَىٰ أَن كَذَّبُوا بِآيَاتِ
اللَّهِ وَكَانُوا بِهَا يَسْتَهْزِئُونَ ۝١٠ ع

8. ఏమిటి, వారు కనీసం ఆత్మావలోకన
మయినా చేసుకోలేదా? దేవుడు భూమ్యా
కాశాలను, వాటి మధ్యనున్న దాన్నంత
టినీ సత్యబద్ధంగా సృష్టించాడు. అదీ ఓ
నిర్ణీత వ్యవధి కోసమే! జనులలో చాలా
మంది తమ ప్రభువుతో అవవలసి ఉన్న
సమావేశాన్ని తిరస్కరిస్తారు. 9. ఏమిటి,
వారు భూమిలో సంచరించి, తమ పూర్వీ
కులకు పట్టిన గతేమిటో చూడలేదా?
చూడబోతే వాళ్ళు వీరికన్నా ఎక్కువ
బలవంతులే. వారు భూమిని దున్ని, వీరి
కన్నా బాగా సేద్యం చేశారు (నిర్మాణాలు
చేశారు). వారి వద్దకు వారి ప్రవక్తలు
స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని
వచ్చారు.దేవుడు వారికెలాంటి అన్యాయం
చేయలేదు. కాని వారు స్వయంగా తమ
ఆత్మలకు అన్యాయం చేసుకున్నారు. 10.
తరువాత దురాగతాలకు పాల్పడిన
వారికి దుర్గతే పట్టింది.ఎందుకంటే వారు
దైవసూచనలను అసత్యాలంటూ త్రోసి
పుచ్చారు. వాటిని పరిహసించేవారు.

---

దైవాన్ని స్మరించే వారికే, చింతన చేసే వారికే దేవుడు లభిస్తాడు. అంటే మనిషి ధ్యాన ముద్ర ద్వారానే దైవాన్ని పొందుతాడు. దేవుడు ప్రస్తుత ప్రపంచంలో తన నిదర్శనాలను సర్వవ్యాప్తం చేసి ఉన్నాడు. మనిషి ఉనికిలోనూ, బయటి ప్రపంచంలోనూ, ప్రవక్తల ప్రబోధనలలోనూ ఇవి ఉన్నాయి. ఈ దైవ నిదర్శనాలపై చింతన చేసేవారే దైవాన్ని పొందుతారు.

నిదర్శనం (ఆధారం) ఈ లోకంలో దేవుని ప్రతినిధి వంటిది. ఒక వ్యక్తి సమక్షంలో సిసలయిన నిదర్శనం వచ్చినప్పుడు, అతను గనక దానిని ఉపేక్షిస్తే,

నిర్లక్ష్యం చేస్తే ఒక విధంగా– అతను దైవాన్ని నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారి కొరకు దైవ సన్నిధిలో శాశ్వతమయిన పరాభవం తథ్యం.

اَللّٰهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ ثُمَّ
اِلَيْهِ تُرْجَعُوْنَ ۝١١ وَ يَوْمَ تَقُوْمُ
السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُوْنَ ۝١٢ وَ لَمْ
يَكُنْ لَّهُمْ مِّنْ شُرَكَآئِهِمْ شُفَعٰٓؤُا وَ
كَانُوْا بِشُرَكَآئِهِمْ كٰفِرِيْنَ ۝١٣ وَ يَوْمَ
تَقُوْمُ السَّاعَةُ يَوْمَئِذٍ يَّتَفَرَّقُوْنَ ۝١٤
فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
فَهُمْ فِيْ رَوْضَةٍ يُّحْبَرُوْنَ ۝١٥ وَ اَمَّا
الَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَا وَ
لِقَآئِ الْاٰخِرَةِ فَاُولٰٓئِكَ فِي الْعَذَابِ
مُحْضَرُوْنَ ۝١٦ فَسُبْحٰنَ اللّٰهِ حِيْنَ
تُمْسُوْنَ وَ حِيْنَ تُصْبِحُوْنَ ۝١٧ وَ لَهُ
الْحَمْدُ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ وَعَشِيًّا
وَّحِيْنَ تُظْهِرُوْنَ ۝١٨

11. సృష్టిని ఆరంభించినవాడు అల్లాహ్‌యే. మరి ఆయనే దానిని మలిసారి సృష్టిస్తాడు. మరి మీరంతా ఆయన వైపునకే మరల్చబడతారు. 12. ప్రళయం సంభవించిన నాడు అపరాధులు అచ్చెరువొందుతారు. 13. వారి భాగస్వాములలో ఏ ఒక్కరూ వారి కొరకు సిఫారసు చేయరు. వారు సయితం తమ భాగస్వాములను ఖండిస్తారు. 14. ఏ రోజున ప్రళయం నెలకొంటుందో ఆనాడు వారు వివిధ బృందాలుగా విడిపోతారు. 15. కనుక విశ్వసించి, సత్క్రియ లాచరించినవారు ఉద్యానవనంలో ఓలలాడుతూ ఉంటారు. 16. మరెవరయితే తిరస్కార వైఖరిని అవలంబించారో, మా సూచనలను, పరలోక సమావేశాన్ని అసత్యమంటూ కొట్టివేశారో – అలాంటి వారంతా యాతనలో చిక్కుబడి ఉంటారు. 17. కనుక మీరు సంధ్యా సమయానికి చేరుకున్నప్పుడు, తెల్లవార్చినపుడు పవిత్రుడయిన అల్లాహ్‌ను స్మరించండి. 18. భూమ్యాకాశాలలో స్తోత్రం ఆయనకే చెందుతుంది – సాయం సమయమైననూ, మిట్టమధ్యాహ్నామైననూ.

---

సంపూర్ణమైన ఒక లోకం ఉండటం తొలిసారి సృష్టికి తిరుగులేని సాక్ష్యం. తొలి సృష్టి ఉన్నప్పుడు మలి సృష్టి ఎందుకు సంభవం కాదు? ఎవరయితే ప్రస్తుత ప్రపంచాన్ని నమ్ముతూ, పరలోకాన్ని నమ్మటం లేదో అతను స్వయంగా అంగీకరించిన విషయం వాంఛించే అనివార్య పరిణామాన్ని తిరస్కరిస్తున్నాడన్నమాట.

'అపరాధులు' అంటే సత్యతిరస్కార ఉద్యమానికి నాయకత్వం వహించినవారు. ప్రళయ దినం నాటి విస్ఫోటనం ప్రపంచ వ్యవస్థను అతలాకుతలం చేసినప్పుడు ఈ అపరాధులు కళ్లారా చూసుకుంటారు – ఏ ఏ ఆసరాలను చూసుకుని వారు వ్యర్థ ప్రేలాపనలు చేసేవారో అవన్నీ నిరాధారమైనవని!

ప్రళయదినాన మానవులు రెండు వర్గాలుగా వర్గీకరించబడతారు. ఒకటి : దైవస్తోత్రం చేసి, దేవుని పవిత్రతను కొనియాడేవారు. రెండు : దైవస్తోత్రం చేయనివారు. దైవస్తోత్రం చేసేవారి మాటే వేరు. వారి అణువణువూ దైవ నామస్మరణతో పులకిస్తూ ఉంటుంది. వారి జ్ఞాపకాలలో దైవప్రస్తావన ఉంటుంది. వారి మస్తిష్కంలో దేవుడు మెదిలినప్పుడల్లా ఆయన పవిత్ర వచనాలు వారి అధరాల మీదుగా జాలువారుతూ ఉంటాయి. ఈ దైవస్తోత్రానికి నిర్ధారిత నామమే ఐదుపూటల నమాజు. తెల్లవారగానే అల్లాహ్ నామాన్ని స్మరించటమంటే అర్థం ఫజ్ర్ నమాజ్ చేయటం. సంధ్యా సమయపు స్మరణలో మగ్రిబ్, ఇషా నమాజులు చేరి ఉన్నాయి. మధ్యాహ్నం పొద్దువాలినప్పుడు చేసే స్మరణ జుహ్ర్ నమాజ్,సాయం సమయాన చేసే ప్రార్థన అస్ర్ నమాజ్ అన్నమాట!

19. ఆయన ప్రాణమున్న దానిని ప్రాణం లేని దాని నుండి వెలికి తీస్తాడు. ప్రాణం లేనిదానిని ప్రాణమున్న దాని నుండి వెలికి తీస్తాడు. ఆయనే భూమిని మృతిచెందిన మీదట బ్రతికిస్తాడు. అలాగే మీరు కూడా వెలికి తీయబడ తారు. 20. ఆయన సూచనలలో ఒకటేమిటంటే; ఆయన మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. ఆ తరువాత మీరు మను షులై సర్వత్రా వ్యాపించారు. 21. ఆయన సూచనలలోనే ఒకటేమిటంటే; ఆయన స్వయంగా మీ జాతి నుండే మీ కోసం మీ జంటలను (భార్యలను) సృష్టించాడు – వారి ద్వారా మీరు సుఖపడాలని. ఇంకా ఆయన మీ మధ్య ప్రేమాను రాగాలను, దయార్ద్రతను పొందుపరి చాడు. నిశ్చయంగా ఇందులో ఆలోచించే జనులకు పలు సూచనలున్నాయి.

يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ
الْمَيِّتَ مِنَ الْحَيِّ وَيُحْيِ الْأَرْضَ بَعْدَ
مَوْتِهَا ۚ وَكَذَٰلِكَ تُخْرَجُونَ ﴿١٩﴾ وَمِنْ
آيَاتِهِ أَنْ خَلَقَكُمْ مِنْ تُرَابٍ ثُمَّ إِذَا
أَنْتُمْ بَشَرٌ تَنْتَشِرُونَ ﴿٢٠﴾ وَمِنْ آيَاتِهِ أَنْ
خَلَقَ لَكُمْ مِنْ أَنْفُسِكُمْ أَزْوَاجًا
لِتَسْكُنُوا إِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَوَدَّةً وَ
رَحْمَةً ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ
يَتَفَكَّرُونَ ﴿٢١﴾

ఈ ప్రపంచంలోని విచిత్రాలలో ఒకటి ఒక వస్తువు మరో వస్తువుగా రూపాంతరం చెందటం. ఇక్కడ నిర్జీవమయిన మట్టి నడిచే మాట్లాడే మనిషిగా మారుతుంది. ఇక్కడ పెరుగుదలకు ఆస్కారం లేని ఒక పదార్థం పెరిగే వస్తువుగా రూపాంతరం చెందుతుంది– అదీ ఎంతో అర్థవంతంగా! ఉదాహరణకు : 'మట్టి' మనిషిగా మారినప్పుడు కేవలం మగవానిగా కాకుండా సగం మగవారుగా, సగం ఆడవారుగా మారుతుంది. ఈ నిష్పత్తిలో గల సమతౌల్యం వల్లనే వేలాది సంవత్స రాలుగా మానవ జాతి సంస్కృతీ నాగరికతలు వర్ధిల్లుతున్నాయి. శక్తిమంతుడైన ఒక సూత్రధారి లేకుండా ఇంత పకడ్బందీతో కూడిన పరిణామం సంభవమేనా?

యదార్థమేమంటే మానవుడు గనక దైవసృష్టిపై యోచన చేసినట్లయితే, ప్రతి వస్తువులో అతనికి దేవుని గుణగణాల దర్పం కనిపిస్తుంది.

22. భూమ్యాకాశాల సృష్టి, మీ భాషల్లో, రంగుల్లో ఉన్న వైవిధ్యం కూడా ఆయన (శక్తి) సూచనలలోనివే. నిశ్చయంగా వీటిలో జ్ఞాన ధనులకు అనేక సూచన లున్నాయి. 23. మీరు రాత్రి వేళల్లో నిద్రించటం, పగటి వేళల్లో దైవాను గ్రహాన్ని అన్వేషించటం కూడా ఆయన సూచనలలో అంతర్భాగమే. ఇందులో వినగలిగే జనులకు అనేక సూచన లున్నాయి. 24. ఇంకా ఆయన సూచన లలో ఒకటేమిటంటే; ఆయన మీకు మెరుపును చూపిస్తాడు –ఒకింత భయపెడుతూ, ఒకింత ఆశపెడుతూ! ఇంకా – ఆయన ఆకాశం నుండి వర్షం కురిపించి, తద్వారా భూమిని అది మృతి చెందిన మీదట బ్రతికిస్తాడు, నిశ్చ యంగా ఇందులో వివేచనను ఉప యోగించే జనులకు పలు సూచన లున్నాయి.

وَمِنْ آيَاتِهِ خَلْقُ السَّمَاوَاتِ وَالْأَرْضِ
وَاخْتِلَافُ أَلْسِنَتِكُمْ وَأَلْوَانِكُمْ ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّلْعَالِمِينَ ﴿٢٢﴾ وَمِنْ آيَاتِهِ
مَنَامُكُم بِاللَّيْلِ وَالنَّهَارِ وَابْتِغَاؤُكُم
مِّن فَضْلِهِ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ
يَسْمَعُونَ ﴿٢٣﴾ وَمِنْ آيَاتِهِ يُرِيكُمُ الْبَرْقَ
خَوْفًا وَطَمَعًا وَيُنَزِّلُ مِنَ السَّمَاءِ مَاءً
فَيُحْيِي بِهِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَعْقِلُونَ ﴿٢٤﴾

---

ఈ జగతి అస్తిత్వం కూడా దైవ నిదర్శనమే – అది శూన్యం నుండి ఉనికిలోనికి రావటం దేవుని సృజనాత్మక శక్తికి తార్కాణం. ఈ సృష్టిలోని అసంఖ్యాకమయిన

రకాలు కూడా దేవుని శక్తికి సంకేతంగా ఉన్నాయి. వస్తువులన్నింటిలోనూ అత్యుత్త మమైన విధంగా అర్థం, పరమార్థం ఉండటం దేవుని కారుణ్య గుణానికి దర్పణం, 'మెరుపు' లాంటి శక్తివంతమైన, ప్రమాదకరమైన వస్తువులు దేవుని ప్రతీకార స్వభావాన్ని పరిచయం చేస్తున్నాయి. భూమి ఎండిపోయిన మీదట మళ్లీ పచ్చగా మారటం మలిసారి సృష్టి సంభవమేనని చాటుతోంది.

ఇవన్నీ దేవుని శక్తి సూచనలు. అయితే జగతిలోని నిశ్శబ్ద శబ్దాలపై చెవియొగ్గిన వారికే ఈ నిదర్శనాలు ఉపకరిస్తాయి. తమ బుద్ధిజ్ఞానాలను సరైన దిశగా నిర్దేశం చేసేవారికే వీటివల్ల ప్రయోజనం చేకూరుతుంది.

25. ఆయన శక్తి సూచనలలో ఒకటేమిటంటే; ఆయన ఆదేశంపైనే భూమ్యాకాశాలు నెలకొని ఉన్నాయి. మరి ఆయన మిమ్మల్ని ఒక్కగానొక్క పిలుపు పిలువగానే మీరంతా భూమిలో నుండి వెలికివస్తారు. 26. భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనదే. అన్నీ ఆయనకే ఆజ్ఞాబద్ధమై ఉన్నాయి. 27. ఆయనే తొలిసారి సృష్టిస్తాడు. మలిసారి సృష్టించేది కూడా ఆయనే. ఇది ఆయనకు మరింత సులభం. భూమ్యాకాశాలలో ఆయన గుణగణాల దర్పమే మహోన్నతం. ఆయన మహా శక్తిమంతుడు, వివేక సంపన్నుడు.

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ تَقُوْمَ السَّمَآءُ وَ
الْاَرْضُ بِاَمْرِهٖ ۭ ثُمَّ اِذَا دَعَاكُمْ
دَعْوَةً ڰ مِّنَ الْاَرْضِ ڰ اِذَآ اَنْتُمْ
تَخْرُجُوْنَ ﴿٢٥﴾ وَلَهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ۭ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿٢٦﴾ وَهُوَ
الَّذِيْ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَهُوَ
اَهْوَنُ عَلَيْهِ ۭ وَلَهُ الْمَثَلُ الْاَعْلٰى فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ﴿٢٧﴾ ع

---

సువిశాలమైన అంతరిక్షంలో భూమి, సూర్యుడు, నక్షత్రాలు, గ్రహాలు నెలకొని ఉన్న తీరు అమోఘం, ఆశ్చర్యకరం. ఒక నిర్వాహకుని శక్తి లేనిదే ఈ వ్యవస్థ ఒక్క క్షణమైనా నడవదని అవి నెలకొన్న తీరు చాటి చెబుతోంది. అసాధారణమయిన ఈ సహాయం ఒక్క క్షణమైనా నిలిచిపోతే ఈ వ్యవస్థ అంతా తలక్రిందులైపోతుంది. ఈ ప్రపంచంలో ఒక మామూలు విమానం కూడా పైలట్ నియంత్రణ నుండి అదుపు తప్పినప్పుడు కూలిపోతుంది. మరలాంటప్పుడు ఇంత పెద్ద విశ్వకర్మాగారం ఒక నియంత్రించే వాని నియంత్రణ లేకుండా ఎలా నడవగలదు?

అటువంటి గొప్ప సృష్టికర్త, నిర్వాహకుడు మరణించిన పిదప మనిషిని తిరిగి బ్రతికించగలడు? తొలిసారి సృష్టి మలిసారి సృష్టికి ధ్రువీకరణగా ఉంది.

విశ్వ మండలంలో దేవుని శక్తి, ఆయన యుక్తి ఇంతటి ఉన్నతస్థాయిలో అభివ్యక్త మయిన తరువాత కూడా ఏ ఘనకార్యాన్నయినా దేవుని వైపు మరల్చకుండా ఎలా ఉండగలం?

ضَرَبَ لَكُمْ مَثَلًا مِنْ أَنْفُسِكُمْ ۖ هَلْ
لَكُمْ مِنْ مَا مَلَكَتْ أَيْمَانُكُمْ مِنْ شُرَكَاءَ
فِي مَا رَزَقْنَاكُمْ فَأَنْتُمْ فِيهِ سَوَاءٌ
تَخَافُونَهُمْ كَخِيفَتِكُمْ أَنْفُسَكُمْ ۚ
كَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ لِقَوْمٍ
يَعْقِلُونَ ﴿٢٨﴾ بَلِ اتَّبَعَ الَّذِينَ ظَلَمُوا
أَهْوَاءَهُمْ بِغَيْرِ عِلْمٍ ۖ فَمَنْ يَهْدِي مَنْ
أَضَلَّ اللَّهُ ۖ وَمَا لَهُمْ مِنْ نَاصِرِينَ ﴿٢٩﴾

28. ఆయన మీ కోసం స్వయంగా
మీలో నుండే ఉదాహరణ ఇస్తున్నాడు.
మేము మీకు ప్రసాదించిన సంపదలో
మీ బానిసలెవరయినా మీకు సమాన
భాగస్వాములుగా ఉన్నారా? మీరు మీ
వారికి భయపడినట్లుగా, వారికి భయ
పడుతున్నారా? ఈ విధంగా మేము
బుద్ధికి పదును పెట్టే జనులకు మా
ఆదేశాలను విశదీకరిస్తున్నాము. 29.
అసలు విషయం ఏమిటంటే, తమ
స్వయానికి అన్యాయం చేసుకునేవారు
నిరాధారంగా తమ కోర్కెలను అనుస
రిస్తున్నారు. దేవుడే అపమార్గాన వదలి
వేసిన వాడికి సన్మార్గం ఎవరు చూప
గలరు? వారికి సహాయపడే వాడెవడూ
ఉండదు.

---

ఉమ్మడి ధనం లేక ఉమ్మడి ఆస్తి ఉన్నప్పుడు అందులో భాగస్వాములందరికీ హక్కు ఉంటుంది. అప్పుడు ప్రతి భాగస్వామీ తన సాటి భాగస్వామి హక్కును పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. కాని దైవవ్యవహారం తద్భిన్నం. దేవుడు ఒక్కడే సమస్త జగతికి యజమాని. దేవుని విషయంలో సరైన ఉదాహరణ యజమాని –బానిసది. దేవునికి– సృష్టితాలకి మధ్య విస్తృత ప్రాతిపదికపై ఉండే సంబంధం ఒక యజమానికి–ఒక బానిసకు మధ్య ఉండే సంబంధం వంటిదే. ఏ వ్యక్తీ తన బానిస లేక సేవకునికి తనతో సమాన స్థాయి కల్పించడు. అదే విధంగా ఈ జగతిలో దైవంతో సమానస్థాయి కలవాడెవడూ ఉండడు. దేవుడు యజమాని అయితే జగతిలోని జీవరాశులన్నీ ఆయన ఆజ్ఞలకు కట్టుబడి ఉండే బానిసలే.

సృష్టితాలు తమ తమ పరిధిలో సృష్టివ్యవస్థకు కట్టుబడి ఉండటం చాటి చెప్పేదేమిటంటే దేవునికి–సృష్టితాలకు మధ్య ఉండే సంబంధం యజమానికి–సేవకునికి మధ్య ఉండే సంబంధం వంటిది. ఇది తప్ప మరేవిధమయిన సంబంధం

నెలకొల్పబడినా అది కేవలం మానవ కల్పితమయినదే. దాని వెనుక ఎలాంటి ఆధారం, నిదర్శనం లేదు.

30. కనుక నీవు ఏకాగ్రచిత్తంతో దైవ ధర్మం వైపు అభిముఖుడవై ఉండు. దేవుడు మానవులను ఏ స్వభావంపై పుట్టించాడో దానిపైనే స్థిరంగా ఉండాలి. ఆయన సృష్టిని మార్చకూడదు. ఇదే స్థిరమైన ధర్మం. కాని చాలామంది తెలుసుకోరు. 31. ఆయన వైపునకే మరలి, ఆయనకే భయపడండి. నమాజును స్థాపించండి. బహుదైవో పాసకులలో చేరకండి. 32. వారు తమ ధర్మాన్ని ముక్క చెక్కలు చేసేశారు. విభిన్న వర్గాలుగా చీలిపోయారు. వారిలో ప్రతి వర్గం వారు తమ వద్ద ఉన్న దానితోనే పరవశించి పోతున్నారు.

فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ حَنِيفًا ۚ فِطْرَتَ
اللَّهِ الَّتِي فَطَرَ النَّاسَ عَلَيْهَا ۚ لَا تَبْدِيلَ
لِخَلْقِ اللَّهِ ۚ ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ وَ
لَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٠﴾
مُنِيبِينَ إِلَيْهِ وَاتَّقُوهُ وَ أَقِيمُوا
الصَّلَاةَ وَلَا تَكُونُوا مِنَ الْمُشْرِكِينَ ﴿٣١﴾
مِنَ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا
شِيَعًا ۖ كُلُّ حِزْبٍ بِمَا لَدَيْهِمْ
فَرِحُونَ ﴿٣٢﴾

---

నిజధర్మం ఒక్కటే. అది ప్రతి ప్రవక్తపై సంపూర్ణ స్వరూపంలో అవతరించింది. అదే ఒక్కడైన అల్లాహ్ వైపునకు మరలటం! ఒక్కడైన దైవానికి భయపడటం! ఒక్కడైన దైవాన్ని సేవించటం! ఒక్కడైన అల్లాహ్ సమక్షంలో బేషరతుగా ఆత్మ సమర్పణ చేసుకోవటం! ఇదే ప్రకృతి ధర్మం. ఈ ధర్మం శాశ్వత ప్రాతిపదికపై ప్రతి మనిషి మనోమయ భావాలతో అంతర్లీనమై ఉంది. ప్రవక్తలంతా ఈ ఒక్క ధర్మాన్నే ప్రబో ధించారు. కాని ఆ ప్రవక్తల తరువాతి తరాల వారు ఆ ఒక్క ధర్మాన్ని అనేక ధర్మాలుగా చేసుకున్నారు.

అనేక ధర్మాలకు మూలకారణం ప్రజలు కల్పించుకునే అర్థం లేని విషయాలే. మూల విశ్వాసాలలో కొంగ్రొత్త పోకడలకు పోవటం, ఆరాధనలలో స్వీయకల్పిత అంశాలు జొప్పించటం, దేశ కాల పరిస్థితులకు ప్రభావితమై కొత్త భాష్యాలు జోడించటం–ఇవన్నీ కొత్త పుంతలుగానే పరిగణించబడతాయి. ఈ పోకడలే తరువాతి కాలంలో ఏకైక ధర్మాన్ని బహు ధర్మాలుగా మార్చివేస్తాయి. ఈ అదనపు విధానాలు ఉనికిలోకి వచ్చినప్పుడు జనులు అసలు ధర్మాన్ని విశ్వసించేబదులు అదనపు అంశాల వెనుకపడతారు. తత్కారణంగా ఒకటి కాదు, రెండు కాదు, ఎన్నెన్నో ముఠాలు ఏర్పడతాయి. ఒక ముఠా ఒక అంశానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తే, మరో ముఠా

మరో అంశాన్ని ఆశ్రయించి దాంతో సంబరపడుతుంది. ఆ విధంగా చివరకు ఒకే ధర్మాన్ని నమ్మేవారు క్రియాత్మకంగా అనేక మత వర్గాలుగా చీలిపోతారు.

33. ప్రజలకు ఏదయినా కష్టం వచ్చి నపుడు, వారు తమ ప్రభువు వైపునకు పూర్తి శ్రద్ధతో మరలి ఆయన్ని ప్రార్థి స్తారు. తరువాత ఆయన తన తరఫు నుండి వారికి కారుణ్య రుచిని చూపి నపుడు, వారిలోని ఒక వర్గం వారు తమ ప్రభువుకు సహవర్తుల్ని కల్పించటం మొద లెడతారు. 34. మేము వారికి ప్రసా దించిన దానికి కృతఘ్నుతగా! సరే, కొన్నాళ్ళపాటు లబ్ది పొందండి. త్వరలోనే మీరు తెలుసుకుంటారు. 35. మేము వారిపై ఏదన్నా ప్రమాణాన్ని దింపామా? దైవానికి సాటి కల్పించమని అదిగాని సమర్థిస్తోందా?

وَإِذَا مَسَّ النَّاسَ ضُرٌّ دَعَوْا رَبَّهُمْ
مُّنِيبِينَ إِلَيْهِ ثُمَّ إِذَا أَذَاقَهُمْ مِّنْهُ
رَحْمَةً إِذَا فَرِيقٌ مِّنْهُمْ بِرَبِّهِمْ
يُشْرِكُونَ ﴿٣٣﴾ لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ
فَتَمَتَّعُوا فَسَوْفَ تَعْلَمُونَ ﴿٣٤﴾ أَمْ
أَنْزَلْنَا عَلَيْهِمْ سُلْطَانًا فَهُوَ يَتَكَلَّمُ بِمَا
كَانُوا بِهِ يُشْرِكُونَ ﴿٣٥﴾

---

సాధారణ పరిస్థితులలో మనిషి తనను తాను అధికారం ఉన్నవాడుగా ఊహించుకుంటాడు. అందుకే అతను సాధారణ పరిస్థితులలో కృత్రిమంగా– తల బిరుసుగా ప్రవర్తిస్తుంటాడు. కాని పరిస్థితులు గడ్డుగా ఉన్నప్పుడు అతనికి అతని అశక్తత ఎటువంటిదో తెలిసివస్తుంది. ఆ క్షణాల్లో అతని మస్తిష్కంపై పేరుకున్న దుమ్ముకాస్తా తొలుగుతుంది. ఆ సమయంలో అతను సిసలయిన మనిషి (Man cut to size) అవుతాడు. ఆ క్షణంలో అతను తన అశక్తతను అంగీకరిస్తూ దైవాన్ని మొరపెట్టు కుంటాడు.

ఈ విధంగా మనిషికి అతని స్వానుభవం ద్వారా నిజస్వరూపం చూపించ బడుతుంది. కాని మనిషి ఎటువంటి మూర్ఖుడంటే ఈ నిస్సహాయ స్థితి తొలగిపోగానే అతను మునుపటిలాగే నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తాడు.

36. మేము మనుషులకు కారుణ్యం రుచిని చూపించినపుడు వారు ఆనం దంతో ఉబ్బి తబ్బిబ్బవుతారు. ఒకవేళ వారి స్వయంకృతాల కారణంగా వారికే దన్నా బాధ కలిగితే మాత్రం నిరాశకు

وَإِذَا أَذَقْنَا النَّاسَ رَحْمَةً فَرِحُوا
بِهَا ۖ وَإِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ بِمَا قَدَّمَتْ
أَيْدِيهِمْ إِذَا هُمْ يَقْنَطُونَ ﴿٣٦﴾ أَوَلَمْ

లోనవుతారు. 37. ఏమిటి, దేవుడు తాను కోరినవారికి పుష్కలంగా జీవనోపాధిని ఇచ్చి, తాను కోరిన వారికి తగ్గించటాన్ని వారు చూడటం లేదా? నిశ్చయంగా ఇందులో విశ్వసించే జనులకు సూచన లున్నాయి. 38. కనుక నీ సమీప బంధువుకు అతని హక్కును ఇవ్వు. నిరుపేదకు, బాటసారికి కూడా (ఇవ్వాలి). దైవ ప్రసన్నత పొందగోరే వారికి ఇది ఎంతో ఉపయుక్తమైనది – అలాంటివారే సాఫల్యం పొందుతారు. 39. ప్రజల సంపదలో చేరి పెరుగు తుందన్న ఉద్దేశ్యంతో మీరిచ్చే వడ్డీ, దేవుని దృష్టిలో ఎంతమాత్రం పెరగదు. అయితే దైవప్రసన్నతను పొందటానికి మీరు జకాత్ ఇచ్చినట్లయితే – అలాంటివారే దైవసన్నిధిలో తమ సంపదను పెంచు కున్న వారవుతారు.

يَرَوْا اَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ
يَّشَآءُ وَيَقْدِرُ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٣٧﴾ فَاٰتِ ذَا الْقُرْبٰى
حَقَّهٗ وَالْمِسْكِيْنَ وَابْنَ السَّبِيْلِ ۭ ذٰلِكَ
خَيْرٌ لِّلَّذِيْنَ يُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ ۡ
وَاُولٰۗىِٕكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿٣٨﴾ وَمَآ اٰتَيْتُمْ
مِّنْ رِّبًا لِّيَرْبُوَا۟ فِيْٓ اَمْوَالِ النَّاسِ فَلَا
يَرْبُوْا عِنْدَ اللّٰهِ ۚ وَمَآ اٰتَيْتُمْ مِّنْ
زَكٰوةٍ تُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ فَاُولٰۗىِٕكَ هُمُ
الْمُضْعِفُوْنَ ﴿٣٩﴾

---

కష్టమొచ్చినా, సుఖం ప్రాప్తించినా – ఇవి రెండూ దేవుని తరఫు నుండేనని విశ్వాసి (మోమిన్) భావిస్తాడు. అందుకే అతను రెండు స్థితులలోనూ దేవుని వైపునకే మరలుతాడు. అతను కలిమిలో కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. లేమిలో ఓర్పు వహిస్తాడు. దీనికి భిన్నంగా అవిశ్వాసి ఎంతసేపటికీ తన్నుతానే నమ్ముకుంటాడు. అందువల్ల అతను మంచి రోజులలో గర్విష్టిగా వ్యవహరిస్తాడు. గడ్డు రోజులలో– తన శరీరంలోని జవసత్వాలు ఉడిగిపోయినప్పుడు–నిరాశా నిస్పృహలకు లోనవు తాడు. ఎందుకంటే ఇక తనకు పోయేకాలం దగ్గరపడిందని అనిపిస్తుంది. ఈ రెండు మనస్తత్వాల్లో మొదటిది వాస్తవంతో కూడుకున్నది. రెండవది వాస్తవానికి విరుద్ధమయినది.

సిసలయిన విశ్వాసి తన సొమ్మును దైవప్రసన్నతను చూరగొనేందుకు ఖర్చు చేస్తాడు. అందుకే అతను తన సంపదలో అవసరార్థుల వాటాను కూడా నిర్ధారిస్తాడు. వాడు తన బంధువులు కానివ్వండి, ఇతరులు కానివ్వండి! అతను తన సంపదను పరలోక ప్రయోజనాన్ని ఆర్జించేందుకు వెచ్చిస్తాడు. వడ్డీ వ్యాపారుల మాదిరిగా కేవలం లాభాలపై దృష్టిని కేంద్రీకరించడు.

40. అల్లాహ్‌యే మిమ్మల్ని సృష్టించాడు. మరి ఆయనే మీకు జీవనోపాధిని ఇచ్చాడు. తరువాత ఆయనే మీకు మరణ మొసగుతాడు. ఆపైన ఆయనే మిమ్మల్ని బ్రతికిస్తాడు. మరయితే మీరు సాటి కల్పించే వారిలో ఎవరయినా వీటిలో ఏ ఒక్క పనయినా చేయగలరా? వారు కల్పించే భాగస్వామ్యాల (షిర్కు) నుండి ఆయన పవిత్రుడు, మహోన్నతుడు. 41. జనులు తమ చేజేతులా చేసుకున్న దాని ఫలితంగా నేలపైనా, నీటిలోనూ విచ్ఛిన్నం ప్రబలిపోయింది – తద్వారా దేవుడు వారి కొన్ని చేష్టల రుచి వారికి చూపించటానికి! బహుశా వారు (ఆ విధంగానయినా) తమ ధోరణిని మానుకుంటారని. 42. వారికి చెప్పు: 'భువిలో తిరిగి, పూర్వం గతించిన వారికి పట్టిన గతేమిటో కాస్త చూడండి. వారిలో అనేకులు బహుదైవోపాసకులే.'

اَللّٰهُ الَّذِيْ خَلَقَكُمْ ثُمَّ رَزَقَكُمْ ثُمَّ
يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ۭ هَلْ مِنْ
شُرَكَاۗىِٕكُمْ مَّنْ يَّفْعَلُ مِنْ ذٰلِكُمْ مِّنْ
شَيْءٍ ۭ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝40
ظَهَرَ الْفَسَادُ فِي الْبَرِّ وَالْبَحْرِ بِمَا
كَسَبَتْ اَيْدِي النَّاسِ لِيُذِيْقَهُمْ بَعْضَ
الَّذِيْ عَمِلُوْا لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۝41 قُلْ
سِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ
عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلُ ۭ كَانَ
اَكْثَرُهُمْ مُّشْرِكِيْنَ ۝42

---

ఒక మనిషి పుట్టడం, ఉదయం సాయంత్రం అతనికి జీవనోపాధి లభించటం, అతను మృత్యువాతన పడటం–ఈ సంఘటనలన్నీ ఎంత గొప్పవంటే, అవి సంభవించటానికి విశ్వశక్తి అవసరం. సృష్టికర్తకు తప్ప ఏ కాల్పనిక భాగస్వామికీ ఇంతటి శక్తి లేదు. యదార్థం ఏమిటంటే దేవుని ఏకత్వం (తౌహీద్) తిరుగులేనిది. షిర్క్ మాత్రం తనను తానే ఖండిస్తోంది.

మానవుడు గనక ఒక్కడైన దైవాన్ని ఆరాధిస్తే అందరి కేంద్ర బిందువు ఒక్కటవుతుంది. ఇలా చేయటం వల్ల మానవుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది. తద్భిన్నంగా ఇతరత్రా వాటిని ఆరాధ్య దైవాలుగా చేసుకుంటే అసంఖ్యాకమయిన వస్తువులు భక్తిశ్రద్ధలకు కేంద్రం అవుతాయి. తత్కారణంగా వ్యక్తుల, జాతుల మధ్య వైషమ్యం,విభేదం జనిస్తుంది. భూభాగంలోనూ, సముద్రంలోనూ అరాచకం ఏర్పడుతుంది.

మానవుని మార్గవిహీనత యొక్క శాశ్వత పరిణామం మరణానంతరం ముందుకు రానున్నది. అయితే మానవుని మార్గవిహీనత యొక్క తాత్కాలిక పరిణామం కూడా ఈ ప్రపంచంలో చూపించి ప్రజలకు గుణపాఠ సూచనగా చేయటం జరుగుతుంటుంది.

43. కనుక (ఓ ప్రవక్తా!) అల్లాహ్ తరఫు నుండి ఆ రోజు రాకముందే నీవు నీ ముఖాన్ని సరైన, స్థిరమైన ధర్మం వైపునకు మరల్చుకో. అది తొలగిపోయే అవకాశం ఎంతమాత్రం లేదు. ఆ రోజు జనులు చెల్లాచెదురైపోతారు. 44. ఎవడు తిరస్కరిస్తాడో, అతని తిరస్కారం అతని మీదే పడుతుంది. మరెవరయినా సదాచరణ చేస్తే – వారు తమ స్వయం కోసమే చేసుకుంటారు. 45. విశ్వసించి, సత్క్రియలాచరించిన వారికి దేవుడు తన అనుగ్రహంతో మంచి ప్రతిఫలం ఇవ్వటానికి! నిశ్చయంగా ఆయన సత్యతిరస్కారులను ఇష్టపడడు.

فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ الْقَيِّمِ مِنْ قَبْلِ
أَنْ يَأْتِيَ يَوْمٌ لَا مَرَدَّ لَهُ مِنَ اللَّهِ
يَوْمَئِذٍ يَصَّدَّعُونَ ﴿٤٣﴾ مَنْ كَفَرَ فَعَلَيْهِ
كُفْرُهُ وَمَنْ عَمِلَ صَالِحًا فَلِأَنْفُسِهِمْ
يَمْهَدُونَ ﴿٤٤﴾ لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَ
عَمِلُوا الصَّالِحَاتِ مِنْ فَضْلِهِ إِنَّهُ لَا
يُحِبُّ الْكَافِرِينَ ﴿٤٥﴾

---

ప్రస్తుత ప్రపంచంలో మంచివారు, చెడ్డవారు కలసి ఉన్నారు. కాని పరలోకంలో ఈ రెండు రకాల మనుషులు వేరపరచబడతారు. ఈ లోకంలో దేవుని వారలుగా మసలుకున్నవారికే ఆనాడు దేవుని బహుమానం లభిస్తుంది. దైవేతరులతో సంబంధం పెట్టుకుని, తమ శ్రద్ధాభక్తులను వారిపైనే కేంద్రీకరించినవారు దైవకారుణ్యానికి దూరం చేయబడతారు.

46. ఇంకా ఆయన సూచనలలో ఒకటేమిటంటే; ఆయన శుభవార్తను అందించే నిమిత్తం చల్లని గాలులను పంపిస్తాడు – మీకు తన కారుణ్యం రుచి చూపించాలని! ఇంకా ఆయన ఆజ్ఞతో నౌకలు నడవాలని!! ఇంకా మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించాలని!!! ఇంకా మీరు ఆయనకు కృతజ్ఞులుగా ఉండాలని!!!!

وَمِنْ آيَاتِهِ أَنْ يُرْسِلَ الرِّيَاحَ مُبَشِّرَاتٍ
وَلِيُذِيقَكُمْ مِنْ رَحْمَتِهِ وَلِتَجْرِيَ
الْفُلْكُ بِأَمْرِهِ وَلِتَبْتَغُوا مِنْ فَضْلِهِ وَ
لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿٤٦﴾ وَلَقَدْ أَرْسَلْنَا
مِنْ قَبْلِكَ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ

فَجَآءُوهُم بِٱلْبَيِّنَٰتِ فَٱنتَقَمْنَا مِنَ
ٱلَّذِينَ أَجْرَمُوا۟ ۖ وَكَانَ حَقًّا عَلَيْنَا
نَصْرُ ٱلْمُؤْمِنِينَ ﴿٤٧﴾

47. నిజానికి మేము నీకు పూర్వం కూడా ప్రవక్తలను వారి జాతుల వైపు పంపించాము. వారు తమ వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని వచ్చారు. అప్పుడు అపరాధానికి ఒడి గట్టిన వారిపై మేము ప్రతీకారం తీర్చు కున్నాము. ఎందుకంటే విశ్వసించిన వారికి సహాయపడవలసిన బాధ్యత మాపై ఉండింది.

---

వర్షానికి ముందు చల్లని గాలులు రావటం దైవకారుణ్యానికి సంకేతం! ఈ ప్రపంచాన్ని సృష్టించిన దేవుడు కరుణానుగ్రహాలు కలవాడని ఆ గాలులు చాటి చెబుతాయి. సముద్రంలో నౌకాయానం కొనసాగడానికి గాలి ఎంతో అవసరం. అయితే గాలులు ఒక హద్దు లోపల ఉంటేనే ఈ నౌకాయానం సాధ్యమవుతుంది. విమాన యానం కూడా అంతే.

మానవుడు దైవానికి కృతజ్ఞుడుగా ఉండాలనే ఈ ఏర్పాట్లన్నీ అత్యుత్తమ రీతిలో చేయబడ్డాయి. ఈ వాస్తవాలను ప్రజలు తెలుసుకునేలా చేసేందుకే దైవప్రవక్తలు వచ్చారు. కాని మానవులలో కొందరు వారి మాట వింటే, కొందరు వినలేదు. అప్పుడు దేవుడు విన్నవారికి సహాయపడ్డాడు, వినని వారిని అంతమొందించాడు. ఇదే వ్యవహారం ఈ రెండు రకాల మనుషులతో పరలోకంలో మరింత విస్తృత ప్రాతిపదికపై జరుగుతుంది.

ٱللَّهُ ٱلَّذِى يُرْسِلُ ٱلرِّيَٰحَ فَتُثِيرُ
سَحَابًا فَيَبْسُطُهُۥ فِى ٱلسَّمَآءِ كَيْفَ يَشَآءُ
وَيَجْعَلُهُۥ كِسَفًا فَتَرَى ٱلْوَدْقَ يَخْرُجُ
مِنْ خِلَٰلِهِۦ ۖ فَإِذَآ أَصَابَ بِهِۦ مَن يَشَآءُ
مِنْ عِبَادِهِۦٓ إِذَا هُمْ يَسْتَبْشِرُونَ ﴿٤٨﴾ وَ
إِن كَانُوا۟ مِن قَبْلِ أَن يُنَزَّلَ عَلَيْهِم

48. అల్లాహ్‌యే గాలులను పంపిస్తాడు. అవి మేఘాలను పైకి లేపుతాయి. తరువాత అల్లాహ్ వాటిని తాను కోరిన విధంగా ఆకాశంలో విస్తరింపజేస్తాడు. వాటిని ఒకదానిపై ఒకటిగా పేర్చుతాడు. దరిమిలా ఆ మేఘాల నుండి వర్షం కురవటం నీవు చూస్తావు. మరి తన దాసులలో తాను తలచిన వారికి ఆ వర్షపు నీటిని అందిస్తాడు. దానికి వారు ఆనందంతో పరవశించిపోతారు. 49. ఆ వర్షం కురవక ముందు – ఆనందానికి

مِنْ قَبْلِهِ لَمُبْلِسِينَ ﴿٤٩﴾ فَانْظُرْ إِلَىٰ آثَارِ
رَحْمَتِ اللَّهِ كَيْفَ يُحْيِي الْأَرْضَ بَعْدَ
مَوْتِهَا ۚ إِنَّ ذَٰلِكَ لَمُحْيِي الْمَوْتَىٰ ۖ وَهُوَ
عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٥٠﴾ وَلَئِنْ أَرْسَلْنَا
رِيحًا فَرَأَوْهُ مُصْفَرًّا لَظَلُّوا مِنْ بَعْدِهِ
يَكْفُرُونَ ﴿٥١﴾ فَإِنَّكَ لَا تُسْمِعُ الْمَوْتَىٰ وَلَا
تُسْمِعُ الصُّمَّ الدُّعَاءَ إِذَا وَلَّوْا
مُدْبِرِينَ ﴿٥٢﴾ وَمَا أَنْتَ بِهَادِ الْعُمْيِ
عَنْ ضَلَالَتِهِمْ ۖ إِنْ تُسْمِعُ إِلَّا مَنْ
يُؤْمِنُ بِآيَاتِنَا فَهُمْ مُسْلِمُونَ ﴿٥٣﴾ ع

ముందు – వారు నిరాశా నిస్పృహలకు
లోనై ఉండేవారు. 50. మరి నీవు దైవ
కారుణ్య సూచనలపై దృష్టిని సారించు
– ఆయన ఏ విధంగా మృతిచెందిన
మీదట నేలను బ్రతికిస్తాడో! నిశ్చయంగా
ఆయనే మృతులను బ్రతికించనున్నాడు.
ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు.
51. ఒకవేళ మేము (తెగులు సోకే)
గాలిని పంపితే, తమ పంట చేలు (తమ
కళ్ల ముందరే) పసుపు పచ్చగా వాడి
పోవటం చూస్తే, తరువాత వారు తిరస్కా
రానికి ఒడిగడతారు. 52. కనుక నీవు
మృతులకు వినిపించలేవు. వీపు త్రిప్పు
కుని పోతున్న చెవిటి వారికి కూడా నీవు
నీ మాటను వినిపించలేవు. 53. నీవు
గ్రుడ్డివారిని కూడా, వారి పెడత్రోవ
నుండి సన్మార్గానికి తేలేవు. మా వచనా
లను విశ్వసించే వానికి మాత్రమే నీవు
వినిపించగలవు. వారు మాత్రమే విధే
యత చూపుతారు.

---

మనిషి సత్యమార్గాన్ని అవలంబిస్తే చాలా వరకు అతను కఠిన పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతిమ దైవప్రవక్త (స)కు, ఆయన ప్రియసహచరుల విషయంలో ఇదే జరిగింది. అయితే ఇలాంటి పరిస్థితులలో నిరాశా నిస్పృహలు చెందకూడదు. పంట పొలాలకు నీరు అవసరం ఉన్నప్పుడు తన విశ్వయంత్రాంగాన్ని కదిలించి, వర్షం ద్వారా నీరు అందించే కారుణ్య ప్రభువు తన మార్గాన నడిచే వారికి కూడా తప్పకుండా సహాయం చేస్తాడు. అయితే ఈ సహాయం దేవుని లెక్క ప్రకారం అందుతుంది. అందుకే ఈ సహాయం అందటంలో ఆలస్యం అవుతే నిరాశ చెందవలసిన పనిలేదు.

దేవుని వాక్కు ఎంతో స్పష్టమైనది, సహేతుకమైనది. కాని వస్తువులను లోతుగా పరిశీలించే వారే, ఆ వాక్కు పట్ల శ్రద్ధ కనబరిచేవారే దైవవాక్కును విశ్వసిస్తారు.

54. అల్లాహ్‌యే మిమ్మల్ని అత్యంత బలహీన స్థితి నుండి పుట్టించాడు. మరి బలహీనత తరువాత బలిమిని వొసగాడు. ఈ బలం తరువాత మళ్లీ బలహీనతను, వృద్ధాప్యాన్ని విధించాడు. ఆయన తాను కోరిన దానిని సృష్టిస్తాడు. ఆయన మహా జ్ఞాని. సర్వాధికారి. 55. ప్రళయం నెలకొన్న దినాన, అపరాధులు ప్రమాణం చేసి, తాము ఒక గడియ కాలం కన్నా ఎక్కువసేపు (ప్రపంచంలో) ఉండలేదని అంటారు. ఇలా ఉంటుంది వారు మరల్చబడే వైనం. 56. అయితే జ్ఞానధనం, విశ్వాసభాగ్యం ఇవ్వబడిన వారిలా అంటారు : 'దైవగ్రంథంలో (ఉన్నదాని ప్రకారం) మీరు పునరుత్థాన దినం వరకూ ఉన్నారు. ఇదే ఆ పునరుత్థానదినం. కాని మీరు తెలుసుకునే వారు కారు.' 57. కనుక ఆ రోజు వారి సంజాయిషీ ఏ విధంగానూ ఉపకరించదు. క్షమాపణ కోరుకోండి అని వారితో అనటమూ జరగదు.

اَللّٰهُ الَّذِىْ خَلَقَكُمْ مِّنْ ضَعْفٍ ثُمَّ
جَعَلَ مِنْۢ بَعْدِ ضَعْفٍ قُوَّةً ثُمَّ جَعَلَ
مِنْۢ بَعْدِ قُوَّةٍ ضَعْفًا وَّشَيْبَةً ؕ يَخْلُقُ
مَا يَشَآءُ ۚ وَهُوَ الْعَلِيْمُ الْقَدِيْرُ ﴿٥٤﴾ وَ
يَوْمَ تَقُوْمُ السَّاعَةُ يُقْسِمُ
الْمُجْرِمُوْنَ ۙ مَا لَبِثُوْا غَيْرَ سَاعَةٍ ؕ
كَذٰلِكَ كَانُوْا يُؤْفَكُوْنَ ﴿٥٥﴾ وَقَالَ
الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ وَالْاِيْمَانَ لَقَدْ
لَبِثْتُمْ فِىْ كِتٰبِ اللّٰهِ اِلٰى يَوْمِ الْبَعْثِ ۫
فَهٰذَا يَوْمُ الْبَعْثِ وَلٰكِنَّكُمْ كُنْتُمْ لَا
تَعْلَمُوْنَ ﴿٥٦﴾ فَيَوْمَئِذٍ لَّا يَنْفَعُ الَّذِيْنَ
ظَلَمُوْا مَعْذِرَتُهُمْ وَ لَا هُمْ
يُسْتَعْتَبُوْنَ ﴿٥٧﴾

---

మానవుడు పుట్టినప్పుడు బలహీనుడుగా ఉంటాడు. తరువాత బలం పుంజుకుంటాడు. యౌవ్వనంలో బలవంతుడుగా ఉంటాడు. కొన్నేండ్ల తరువాత మళ్లీ వృద్ధాప్యపు బలహీనత ఆవరిస్తుంది. దీని భావం ఏమిటంటే మానవుని బలం అతని స్వంతం కాదు. ఇవ్వటం వల్లనే అది అతనికి లభిస్తుంది. ఇచ్చేవాడు తాను కోరినప్పుడు ఇస్తాడు, కోరినప్పుడు తిరిగి తీసేసుకుంటాడు. అది అతని అధికారంపై, అభీష్టంపై ఆధారపడి ఉంది.

ప్రాపంచిక జీవితంలో మనిషి పరలోకం గురించి చింతన చేయడు. ఎందుకంటే ప్రళయం అతనికి సుదూర విషయంగా కనిపిస్తుంది. కాని ఆ ప్రళయం వచ్చేసినప్పుడు తాను ప్రపంచంలో ఒక గడియకాలం కన్నా ఎక్కువ ఉండలేదని మనిషికి అనిపిస్తుంది.

58. మేము ఈ ఖుర్ఆన్‌లో జనుల కోసం అన్నిరకాల ఉదాహరణలను వివరించాము.ఒకవేళ నీవు వారివద్దకు ఏదయినా సూచనను తీసుకువస్తే 'మీరంతా మిథ్యావాదులే' అని సత్య తిరస్కారులంటారు. 59. ఈ విధంగా దేవుడు అజ్ఞానుల హృదయాలపై ముద్ర వేసేస్తాడు. 60. కనుక నీవు ఓర్పు వహించు. నిశ్చయంగా దైవవాగ్దానం సత్యం.నమ్మకం లేనివారు నిన్ను అసహానానికి లోను చేయరాదు సుమా!

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ
مِن كُلِّ مَثَلٍ ۚ وَلَئِن جِئْتَهُم بِآيَةٍ
لَّيَقُولَنَّ الَّذِينَ كَفَرُوا إِنْ أَنتُمْ إِلَّا
مُبْطِلُونَ ﴿٥٨﴾ كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ
قُلُوبِ الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٥٩﴾ فَاصْبِرْ
إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ ۖ وَلَا يَسْتَخِفَّنَّكَ
ع الَّذِينَ لَا يُوقِنُونَ ﴿٦٠﴾

---

నీవు నిజంగా దైవప్రవక్తవే అయితే ఆనవాయితీకి విరుద్ధంగా ఏదయినా మహిమను (చమత్కారాన్ని) చూపించు అని మక్కాలోని సత్యతిరస్కారులు ముహమ్మద్ (సఅసం)తో అనేవారు. కాని వారి కోరిక తీర్చబడలేదు. ఎందుకంటే చమత్కారాల వల్ల వారికి కలిగే ప్రయోజనం ఏమీలేదు. ప్రజల ఆచరణా విధానంలో మార్పు తీసుకు రావాలన్నది ఇస్లాం ప్రధానాశయం. ఆలోచనా విధానంలో మార్పువస్తే ఆచరణలో మార్పు వస్తుంది. ఆనవాయితీకి విరుద్ధమయిన చమత్కారాలు చూపించి అబ్బురపరచటం వల్ల ఒరిగేదేమీ ఉండదు.

అందుకే విషయాన్ని ఆధారాలతో సహా వివరించటానికి ఖుర్ఆన్ ప్రాముఖ్యత నిచ్చింది. అది ఆధారాలు, నిదర్శనాల ద్వారా మనిషి మనోమస్తిష్కాలను మార్చ దలుస్తుంది. అది మనిషికి సంఘటనలను సరైన దృష్టి కోణం నుండి చూసి, వ్యవహారంపై సరైన అభిప్రాయానికి రావటం నేర్పుతుంది. మనిషిలోనే గనక సరైన ఆలోచన జాగృతమవకపోతే అతను చమత్కారాలను, అద్భుతాలను చూచి మళ్లీ ఏదయినా అనుచితమయిన మాట చెప్పేస్తాడు.

మనిషిలో సరైన ఒక అభిప్రాయానికి వచ్చే దక్షత లేకుంటే, అతను వస్తువులను, వాటిని చూడవలసిన దిశ నుండి చూడలేడు. ఈ కారణంగా అతను వస్తువుల ద్వారా సరైన మార్గదర్శకత్వం కూడా పొందలేడు.

ఏ దైవదాసుడు, ఎప్పుడు స్వచ్ఛమయిన సత్యసందేశాన్ని తీసుకుని రంగప్రవేశం చేసినా జనుల నుండి అతనికి తీవ్రమయిన వ్యతిరేకతే ఎదురవుతుంది. సందేశప్రదాత పూర్తిగా పరలోక ప్రధానమైన విషయం మాట్లాడితే, జనుల ఆలోచనలు మాత్రం ప్రాపంచిక సమస్యల చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. ఈ కారణంగానే జనులు

సందేశప్రదాతను కించపరుస్తారు. అతన్ని సర్వవిధాలా పరాభవం పాల్జేయాలని చూస్తారు. కడకు ఆ సమాజంలో సందేశప్రదాత మాటకు బొత్తిగా విలువలేకుండా పోతుంది.

పరిస్థితుల ఈ స్వరూపం ఆహూతునితోపాటు సందేశప్రదాతను కూడా పరీక్షకు గురిచేస్తుంది. అలాంటి పరిస్థితిలో సందేశప్రదాత విశ్వాసం కోల్పోకూడదు.

## 31. లుఖ్మాన్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అలిఫ్ – లామ్ – మీమ్. 2. ఇవి విజ్ఞతా భరితమయిన గ్రంథ వచనాలు. 3. సదాచార సంపన్నుల కొరకు మార్గ దర్శకం, కారుణ్యం. 4. వారు (ఆ సదాచార సంపన్నులు) నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. పర లోకంపై నమ్మకం కలిగి ఉంటారు. 5. ఇలాంటివారే తమ ప్రభువు తరఫు నుండి సన్మార్గం పొందేవారు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
الٓمّٓ ۚ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ
الْحَكِيْمِ ۙ هُدًى وَّ رَحْمَةً
لِّلْمُحْسِنِيْنَ ۙ الَّذِيْنَ يُقِيْمُوْنَ
الصَّلٰوةَ وَ يُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ
بِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ۗ اُولٰٓئِكَ عَلٰى
هُدًى مِّنْ رَّبِّهِمْ وَ اُولٰٓئِكَ هُمُ
الْمُفْلِحُوْنَ ○

'ఇహ్సాన్' అంటే ఏదైనా పనిని అత్యుత్తమమైన రీతిలో చేయటం అని అసలు అర్థం. 'ముహ్సిన్' అంటే సత్కార్యాన్ని సజావుగా నెరవేర్చేవాడన్నమాట! ఈ రకంగా నిజాన్ని అంగీకరించేవాడు, స్పందించవలసిన విధంగా స్పందించేవాడు, స్పందించ కూడని విధంగా స్పందించకుండా ఉండేవాడు కూడా ముహ్సిన్ (ఉపకారి, సదాచార సంపన్నుడు) అవుతాడు.

వాస్తవాలకనుగుణంగా తమను తాము మలచుకోవటానికి సిద్ధమయ్యేవారు సత్యం తమ ముందుకురాగానే ఎలాంటి సంశయాలకు, మానసిక సందిగ్ధానికి లోనుకాకుండా సత్యాన్ని అంగీకరిస్తారు. వెంటనే వారు ఆ సత్యం వాంఛించే వాటిని నెరవేర్చటానికి నడుం బిగిస్తారు. – వారు నమాజ్ చేస్తారు. అది దేవుని హక్కు నెరవేర్చేందుకు ఒక చిహ్నం. వారు జకాత్ చెల్లిస్తారు. అంటే ఆర్థిక పరిధిలో దాసుల హక్కులు ఇస్తారు. వారు ప్రాపంచిక వ్యామోహాన్ని వీడి పరలోక చింతనను

అలవర్చుకుంటారు. ఎందుకంటే జయాపజయాలు ఎట్టకేలకు నిర్ణయించబడేది పరలోకంలోనేనని వారికి తెలుసు.

6. జ్ఞానంతో నిమిత్తం లేకుండానే, జనులను దైవమార్గం నుండి తప్పించటానికి, దానిని అవహేళన చేయటానికి మనసును చలింపజేసే విషయాలను కొనుగోలు చేసేవాడు కూడా ప్రజా బాహుళ్యంలో ఉన్నాడు. ఇలాంటి వారికి పరాభవానికి లోనుచేసే శిక్ష ఉంటుంది. 7. వాడికి మా సూక్తులను వినిపించినపుడు, వాడు గర్వంతో తాను విననట్లే, తన చెవులలో చెవుడు ఉన్నట్లే ముఖం త్రిప్పుకుంటాడు. కనుక వాడికి బాధాకరమయిన శిక్ష ఉందన్న శుభవార్తను వినిపించు. 8. నిశ్చయంగా విశ్వసించి, సదాచరణ చేసిన వారికి అనుగ్రహాలతో నిండిన స్వర్గవనాలుంటాయి. 9. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇది దేవుని గట్టి వాగ్దానం. ఆయన శక్తిమంతుడు, వివేకవంతుడు.

وَمِنَ النَّاسِ مَنْ يَّشْتَرِيْ لَهْوَ الْحَدِيْثِ
لِيُضِلَّ عَنْ سَبِيْلِ اللّٰهِ بِغَيْرِ عِلْمٍ ۖ
وَّيَتَّخِذَهَا هُزُوًا ۭ اُولٰۗىِٕكَ لَهُمْ عَذَابٌ
مُّهِيْنٌ ۝٦ وَاِذَا تُتْلٰى عَلَيْهِ اٰيٰتُنَا وَلّٰى
مُسْتَكْبِرًا كَاَنْ لَّمْ يَسْمَعْهَا كَاَنَّ فِيْٓ
اُذُنَيْهِ وَقْرًا ۚ فَبَشِّرْهُ بِعَذَابٍ
اَلِيْمٍ ۝٧ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ لَهُمْ جَنّٰتُ النَّعِيْمِ ۝٨
خٰلِدِيْنَ فِيْهَا ۭ وَعْدَ اللّٰهِ حَقًّا ۭ وَهُوَ
الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٩

---

విషయాలు రెండు రకాలు. ఒకటి : హితబోధతో కూడుకున్నవి. రెండు : ఆహ్లాదపరిచేవి. హితబోధతో కూడిన విషయాలు బాధ్యతాభావాన్ని జనింపజేస్తాయి. అవి మనిషిని ఫలానా పనులు చేయమని, ఫలానా పనులు చేయరాదని సూచిస్తాయి. అందుకే అన్ని కాలాల్లోనూ బహుకొద్దిమంది మాత్రమే హితోపదేశాల పట్ల శ్రద్ధాసక్తులు కనబరుస్తారు. సాధారణంగా మనిషి స్వభావం మనోరంజకమయిన విషయాలను ఇష్టపడుతుంది. అతను హితబోధ చేసే 'పుస్తకం' బదులు మనసును రంజింపజేసే విషయాలను కొనుగోలు చేస్తుంటాడు.

ఈ వినోదాన్ని తన వరకే పరిమితం చేసుకోకుండా ఇతరులకు కూడా దీనిని పంచి పెట్టేవాడు, ఇతరులను కూడా చెడగొట్టేవాడు అందరికన్నా పెద్ద అపరాధి. ఎందుకంటే అతను ఈ మానసిక విశృంఖలత్వానికి సారథ్యం వహించాడు.

అతను జనుల ఆలోచనలను నిరర్థకమయిన విషయాల వైపు మళ్ళించి, వారిని పనికిరాని వారుగా తయారు చేశాడు.

అన్నింటికన్నా చెడు భావన అహంకార భావన. గర్వాహంకారానికి లోనైనవాడు తన ముందు సత్యం వచ్చినప్పుడు, తనను తాను గొప్పవానిగా ఊహించుకుని దానిని త్రోసిపుచ్చుతాడు. దానిని చిన్నచూపు చూస్తూ ముందుకు సాగిపోతాడు. విశ్వాసుల వ్యవహారం దీనికి భిన్నంగా ఉంటుంది. హితబోధను గ్రహించే వారి స్వభావం వారిని సత్యాన్ని అంగీకరించేలా చేస్తుంది. వారు తమ జీవితాన్నంతా సత్యం కొరకు అంకితం చేస్తారు.

خَلَقَ السَّمٰوٰتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا وَ
اَلْقٰى فِي الْاَرْضِ رَوَاسِيَ اَنْ
تَمِيْدَ بِكُمْ وَبَثَّ فِيْهَا مِنْ كُلِّ دَآبَّةٍ ۗ وَ
اَنْزَلْنَا مِنَ السَّمَآءِ مَآءً فَاَنْۢبَتْنَا فِيْهَا مِنْ
كُلِّ زَوْجٍ كَرِيْمٍ ﴿١٠﴾ هٰذَا خَلْقُ اللّٰهِ
فَاَرُوْنِيْ مَاذَا خَلَقَ الَّذِيْنَ مِنْ
دُوْنِهٖ ۗ بَلِ الظّٰلِمُوْنَ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿١١﴾ ع

10. అల్లాహ్ ఆకాశాలను స్తంభాలు లేకుండానే నిర్మించాడు. మీరు స్వయంగా దీనిని గమనిస్తున్నారు. భూమి మిమ్మల్ని తీసుకుని ఒరిగి పోకుండా ఉండటానికి ఆయనే అందులో పర్వతాలను ప్రతిష్ఠించాడు. ఇంకా అందులో అన్ని రకాల జీవజాలాన్ని వ్యాపింపజేశాడు. ఇంకా మేము ఆకాశం నుండి నీటిని కురిపించాము. తరువాత భూమిలో అన్ని రకాల మేలైన వస్తువులను ఉత్పన్నం చేశాము.
11. ఇదీ దేవుని సృష్టి! మరైతే ఆయన తప్ప మిగిలిన వారు సృష్టించిందేమిటో కాస్త నాకు చూపించండి! అసలు విషయం ఏమిటంటే దుర్మార్గులు స్పష్టమయిన అపమార్గానికి లోనై ఉన్నారు.

---

విశ్వం అనంతమైనది. అందులో అసంఖ్యాకమయిన ఎన్నో వస్తువులు నిరంతరం పరిభ్రమిస్తున్నాయి. ఈ వస్తువులు శూన్యంలో ఈ విధంగా తిరుగాడుతూనే తమ తమ స్థానాలలో స్థిరంగా ఉండటం అమోఘం. ఇకపోతే మన ఈ భూమండలం ఈ విశ్వంలోనే విశిష్ఠమయిన భాగం. ఇందులో మానవ మనుగడకు లెక్కలేనన్ని ఏర్పాట్లు జరిగాయి. ఆ ఏర్పాట్లలో కొన్ని యివి : పర్వతాల ప్రతిష్ఠాపన ద్వారా భూమిపై నిలకడ, సమతూకం ఏర్పరచబడింది. అలాగే నీరు, వృక్షాలు, జీవితం వంటి విచిత్రమయిన వస్తువులు భూమిలో పుష్కలంగా పొందుపరచటం జరిగింది.

మహోన్నతుడగు దేవుడు తప్ప వేరెవరూ ఈ బ్రహ్మాండమయిన వ్యవస్థను నెలకొల్పలేరు. మరలాంటప్పుడు మనిషి నిజ దైవాన్ని కాదని ఇతరత్రా వస్తువులను తన ఆరాధనా కేంద్రంగా చేసుకోవటం ఎలా సమ్మతం?

12. నిశ్చయంగా మేము లుఖ్మాన్‌కు వివేకాన్ని ప్రసాదించాము. అతనికిలా బోధించాము : 'దైవానికి కృతజ్ఞుడవై ఉండు. కృతజ్ఞుడై ఉండే ప్రతి ఒక్కడూ తన స్వయం కొరకే కృతజ్ఞుడై ఉంటాడు. మరెవడయినా చేసిన మేలును మరిస్తే, నిశ్చయంగా దేవుడు అక్కరలేనివాడు, స్తవనీయుడు.' 13. లుఖ్మాన్ తన కుమారునికి హితబోధ చేసినపుడు ఇలా అన్నాడు : 'నా ముద్దుల కుమారుడా! అల్లాహ్‌కు సహవర్తుల్ని కల్పించకు. నిశ్చయంగా అల్లాహ్‌కు సహవర్తుల్ని నిలబెట్టడం (షిర్క్ చేయటం) ఘోర మయిన అన్యాయం.'

وَلَقَدْ اٰتَيْنَا لُقْمٰنَ الْحِكْمَةَ اَنِ اشْكُرْ
لِلّٰهِ ۭ وَمَنْ يَّشْكُرْ فَاِنَّمَا يَشْكُرُ لِنَفْسِهٖ ۚ وَ
مَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ حَمِيْدٌ ⑫ وَاِذْ
قَالَ لُقْمٰنُ لِابْنِهٖ وَهُوَ يَعِظُهٗ يٰبُنَيَّ لَا
تُشْرِكْ بِاللّٰهِ ۭ اِنَّ الشِّرْكَ لَظُلْمٌ
عَظِيْمٌ ⑬

---

మహా వివేకి లుఖ్మాన్ గురించిన చారిత్రక ఆధారాలు ఇంత వరకు లభ్యం కాలేదు. అయితే ఆయన మహాజ్ఞాని, సాత్వికుడు, ధర్మపరాయణుడు అని ఆయన మాటల ద్వారా విదితమవుతోంది.

హకీమ్ లుఖ్మాన్ దేవుని కృతజ్ఞతాపూర్వక దాసుడని ఖుర్‌ఆన్ చెబుతోంది. ఆయన తన కుమారుణ్ణి షిర్క్ (బహుదైవారాధన)కు దూరంగా ఉండమని తాకీదు చేశారు. ఈ రెండు విషయాలు ఒక్కటే. దైవాన్ని తన మహోపకారిగా భావించినప్పుడు మనిషిలో దేవుని ఏకత్వపు భావన జనిస్తుంది. అల్లాహ్ తప్ప వేరొకరిని తన మహోపకారిగా భావించటమే షిర్క్. ఇచ్చేవాడు కేవలం అల్లాహ్‌యే అయినప్పుడు కృతజ్ఞతా భావం కూడా ఆయన ఒక్కనిపట్లే ఉండాలి.

14. మేము మానవునికి అతని తల్లి దండ్రుల విషయమై తాకీదు చేశాము. అతని తల్లి అతనిని కష్టమ్మీద కష్టాన్ని భరిస్తూ తన గర్భంలో మోసింది. తరువాత అతని పాలు విడిపించటానికి

وَوَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ ۚ حَمَلَتْهُ
اُمُّهٗ وَهْنًا عَلٰي وَهْنٍ وَّفِصٰلُهٗ فِيْ عَامَيْنِ
اَنِ اشْكُرْ لِيْ وَلِوَالِدَيْكَ ۭ اِلَيَّ الْمَصِيْرُ ⑭

وَاِنْ جَاهَدٰكَ عَلٰٓى اَنْ تُشْرِكَ بِيْ مَا
لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ فَلَا تُطِعْهُمَا وَ
صَاحِبْهُمَا فِي الدُّنْيَا مَعْرُوْفًا وَّاتَّبِعْ
سَبِيْلَ مَنْ اَنَابَ اِلَيَّ ثُمَّ اِلَيَّ
مَرْجِعُكُمْ فَاُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿١٥﴾

రెండేళ్ళు పట్టింది. (అందుకే ఇలా అన్నాము: ఓ మానవుడా!) నీవు నాకూ, నీ తల్లిదండ్రులకు కృతజ్ఞుడవై ఉండు. కడకు మరలి రావలసింది నా వైపునకే. 15. ఒకవేళ వారు, నీ వెరుగని వారిని ఎవరినయినా నాకు సాటి కల్పించమని నీపై ఒత్తిడి తెస్తే మటుకు, నీవు వారి మాట విననవసరం లేదు. ప్రపంచంలో మాత్రం వారిపట్ల సద్భావంతో మెల గాలి. (ధార్మికంగా మాత్రం) నా వైపు నకు రుజువర్తనుడైన వ్యక్తినే అనుసరిం చాలి. చివరకు మీరంతా నా వద్దకే రావలసి ఉంది. మీరేమేమి చేస్తూ ఉండే వారో అప్పుడు నేను మీకు తెలుపుతాను.

---

దేవుని తరువాత మానవునిపై ఉన్న అతిపెద్ద హక్కు తల్లిదండ్రుల హక్కు. అయితే ఒకవేళ తల్లిదండ్రుల ఆజ్ఞ దైవాజ్ఞతో వ్యాఘాతం చెందితే మాత్రం అప్పుడు దైవాజ్ఞనే శిరసావహించాలి. తల్లిదండ్రుల ఆజ్ఞను పక్కన పెట్టాలి. కాని అప్పటికే తల్లిదండ్రుల సేవలో ఏ లోటూ రానీయకూడదు.

రెండు విభిన్న కోర్కెలలో సమతూకం పాటించటం ఇస్లాంలోని యుక్తికి, వివేచనకు అత్యుత్తమ రూపం. ఈ అత్యుత్తమ వివేకంలోనే గొప్ప విజయ రహస్యాలు దాగి ఉన్నాయి.

يٰبُنَيَّ اِنَّهَآ اِنْ تَكُ مِثْقَالَ حَبَّةٍ مِّنْ
خَرْدَلٍ فَتَكُنْ فِيْ صَخْرَةٍ اَوْ فِي
السَّمٰوٰتِ اَوْ فِي الْاَرْضِ يَاْتِ بِهَا
اللّٰهُ اِنَّ اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ﴿١٦﴾ يٰبُنَيَّ
اَقِمِ الصَّلٰوةَ وَاْمُرْ بِالْمَعْرُوْفِ وَانْهَ
عَنِ الْمُنْكَرِ وَاصْبِرْ عَلٰى مَآ اَصَابَكَ

16. (లుఖ్మాన్ ఇంకా ఇలా ఉపదేశిం చాడు) 'నా చిట్టి తండ్రీ! ఏ కర్మ అయినా సరే, అది ఆవగింజంత ఉన్నా – అది ఏ రాయి క్రిందనో పడి ఉన్నా, ఆకాశా లలో ఉన్నా, లేక భూమిలో ఉన్నా – దేవుడు దానిని తీసుకువస్తాడు. నిశ్చ యంగా దేవుడు సూక్ష్మదృష్టి కలవాడు, సర్వం తెలిసి ఉన్నవాడు. 17. నా కన్న తండ్రీ! నమాజును స్థాపించు. మంచి పనులు చెయ్యమని బోధిస్తూ ఉండు.

చెడుల నుండి వారించు. నీకు ఏ కష్టం
కలిగినా ఓర్చుకో. నిశ్చయంగా ఇవి
సాహసోపేతమయిన పనులు. 18.
ప్రజల నుండి నిర్లక్ష్యంగా ముఖం
త్రిప్పుకోకు. భువిలో నిక్కుతూ నడవకు.
నిశ్చయంగా దేవుడు అదిరిపాటు పడే
వానిని, గర్వాహంకారం ప్రదర్శించే
వాడినీ ఇష్టపడడు. 19. నీ నడకలో
హుందాతనం పాటించు. నీ కంఠస్వరం
మృదుమధురంగా ఉండేలా జాగ్రత్తపడు.
స్వరాలన్నింటిలోకీ అత్యంత చెడ్డది గాడిద
స్వరం.'

إِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ الْأُمُوْرِ ﴿١٧﴾ وَلَا
تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِي
الْأَرْضِ مَرَحًا ۖ إِنَّ اللّٰهَ لَا يُحِبُّ
كُلَّ مُخْتَالٍ فَخُوْرٍ ﴿١٨﴾ وَاقْصِدْ فِيْ
مَشْيِكَ وَاغْضُضْ مِنْ صَوْتِكَ ۚ إِنَّ
أَنْكَرَ الْأَصْوَاتِ لَصَوْتُ الْحَمِيْرِ ﴿١٩﴾

---

ఆధునిక యుగంలో సైన్సు ప్రగతి వల్ల రుజువయిందేమిటంటే అడ్డు లేక అంతరం అదనపు పదాలు మాత్రమే. ఎక్స్‌రే కిరణాలు శరీరంలోని లోపలి భాగాలను సయితం చూసుకుంటాయి. దూరదర్శిని, సూక్ష్మదర్శిని ద్వారా మనం సాధారణంగా కళ్లతో చూడలేని వాటిని కూడా చూసుకోగలుగుతాము. పరిమితమైన ఒనరులతో ఏ ఏ వస్తువులను మనం పరిమిత స్థాయిలో చూస్తున్నామో అవే దేవుని వద్ద అపరిమితమయిన స్థాయిలో ఉంటాయి.

ధర్మావలంబన విషయంలో ఖచ్చితంగా వ్యవహరించటం, ధర్మం వైపునకు ప్రజలను పిలవటం–ఇవి రెండూ ఎంతో ఓపికతో కూడిన పనులే. ఇందు నిమిత్తం ఆచరణకు ముందు ఎంతగానో ఆలోచించవలసి ఉంటుంది. మనోవాంఛలను అనుసరించేబదులు మనోవాంఛలకు వ్యతిరేకంగా నడుచుకోవలసి ఉంటుంది. తమ బడాయిని కాపాడుకునేబదులు తమ బడాయిని కోల్పోవలసి ఉంటుంది. ఇతరుల తరఫు నుండి ఎదురయ్యే కష్టాలను ఏకపక్షంగా సహించవలసి ఉంటుంది.

ఇవన్నీ సాహసోపేతమయిన పనులు. సాహసోపేతమయిన నడవడికి మరో పేరే ఇస్లామీయ నడవడి.

20. ఏమిటి, భూమ్యాకాశాలలో ఉన్న
వాటన్నింటినీ దేవుడు మీ సేవలో
నిమగ్నం చేయటాన్ని మీరు గమనించ
లేదా? ఆయనే తన వ్యక్త, అవ్యక్త వరా
లన్నింటినీ మీపై పూర్తి చేశాడు.

أَلَمْ تَرَوْا أَنَّ اللّٰهَ سَخَّرَ لَكُمْ مَّا فِي
السَّمٰوٰتِ وَمَا فِي الْأَرْضِ وَأَسْبَغَ
عَلَيْكُمْ نِعَمَهُ ظَاهِرَةً وَّبَاطِنَةً ۗ وَمِنَ

జ్ఞానంతో, మార్గదర్శకత్వంతో నిమిత్తం లేకుండానే, స్పష్టమయిన గ్రంథాధారం లేకుండానే దేవుని విషయంలో తర్జన భర్జనకు దిగేవారు కూడా జనబాహుళ్యంలో ఉన్నారు. 21. 'అల్లాహ్ అవతరింపజేసిన దానిని మీరు అనుసరించండి' అని వారితో అన్నప్పుడు, 'లేదు, మా తాతముత్తాతలు పాటిస్తూ ఉండగా మేము చూసిన దానినే మేము అనుసరిస్తాము' అని వారంటారు. ఏమిటి, షైతాన్ వారిని నరకాగ్ని యాతన వైపు పిలిచినప్పటికీనా?

النَّاسِ مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ بِغَيْرِ عِلْمٍ وَّلَا
هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ۝٢٠ وَإِذَا قِيْلَ
لَهُمُ اتَّبِعُوْا مَآ أَنْزَلَ اللّٰهُ قَالُوْا بَلْ
نَتَّبِعُ مَا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا ۭ أَوَلَوْ
كَانَ الشَّيْطٰنُ يَدْعُوْهُمْ إِلٰى عَذَابِ
السَّعِيْرِ ۝٢١

---

ఈ ప్రపంచం మానవుని కొరకు సర్వవిధాలా సానుకూలంగా రూపొందించబడింది. మానవునికి అవసరమయిన వస్తువులన్నీ ఇక్కడ విరివిగా ఉన్నాయి. అయినప్పటికీ మానవుడు సృష్టికర్తకు కృతజ్ఞుడుగా మెలగటం లేదు. అతను అర్థంలేని వాదనలకు దిగి ప్రజల దృష్టిని దేవుని వైపునుండి మళ్ళించదలుస్తున్నాడు.

మానవుని మార్గవిహీనతకు ప్రధాన కారణం ఏమిటంటే; అతను తన బుద్ధీ వివేకాలను సద్వినియోగపర్చడు. అతను విలక్షణంగా ఆలోచించడు. మనిషి గనక ఆచార సంప్రదాయాల నుండి కాస్త పైకి వచ్చి దైవప్రసాదితమయిన బుద్ధీజ్ఞానాలతో సరైన దిశలో ఆలోచిస్తే అతనికి మార్గదర్శకత్వం తప్పక లభిస్తుంది.

22. ఎవడయితే అల్లాహ్ వైపునకు అభిముఖుడై, సదాచరణ కూడా చేస్తాడో అతను గట్టి త్రాటిని పట్టుకున్నాడు. సమస్త వ్యవహారాల అంతిమ ఫలితం అల్లాహ్ అధీనంలోనే ఉంది. 23. (ప్రవక్తా!) ఎవడయితే తిరస్కారానికి పాల్పడ్డాడో, అతని తిరస్కార వైఖరికి నీవు దుఃఖించవలదు. వారంతా మా వైపునకు రావలసిన వారే. వారి నిర్వాకాన్నంతా మేము వారికి ఎరుక పరుస్తాము. నిశ్చయంగా అల్లాహ్ ఆంతర్యాల్లోని గుట్టును

وَمَنْ يُّسْلِمْ وَجْهَهٗٓ إِلَى اللّٰهِ وَهُوَ
مُحْسِنٌ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ
الْوُثْقٰى ۭ وَإِلَى اللّٰهِ عَاقِبَةُ الْأُمُوْرِ ۝٢٢
وَمَنْ كَفَرَ فَلَا يَحْزُنْكَ كُفْرُهٗ ۭ إِلَيْنَا
مَرْجِعُهُمْ فَنُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ۭ إِنَّ اللّٰهَ
عَلِيْمٌ بِذَاتِ الصُّدُوْرِ ۝٢٣ نُمَتِّعُهُمْ

సయితం ఎరిగినవాడు. 24. మేము వారికి కొంతకాలం పాటు లబ్ధి పొంద నిస్తాం. తరువాత వారిని కఠిన శిక్ష వైపు లాక్కుపోతాము.

قَلِيلًا ثُمَّ نَضْطَرُّهُمْ إِلَىٰ عَذَابٍ غَلِيظٍ ﴿٢٤﴾

---

ప్రతి మనిషికీ ఒక దిశ ఉంటుంది. అతను ఆలోచనాపరంగా, క్రియాత్మకంగా పూర్తిగా దాని వైపునకు అభిముఖుడవుతాడు. దేవుని వైపు ఏకాగ్రతతో అభిముఖుడైన వాడే విశ్వాసి (మోమిన్). విశ్వాసంతో కూడిన జీవితం మరో విధంగా చెప్పాలంటే దైవప్రధానమైన (God-Oriented) జీవితం. విశ్వాస రహితమయిన జీవితం దైవరాహిత్య జీవితం.

దేవుని వైపునకు అభిముఖుడైనవాడు సరైన దిశ వైపునకు అభిముఖుడయ్యాడు. నిశ్చయంగా అతను సరైన గమ్యం చేరుకుంటాడు. దీనికి భిన్నంగా దైవాన్ని మరచి, వేరొకరి వైపునకు మరలినవాడు గమ్యం చేరుకోడు. అతనికి ఈనాటి తాత్కాలిక జీవితంలో కొన్ని లాభాలు చేకూరవచ్చు. కాని పరలోకంలోని శాశ్వత జీవితంలో అతనికి యాతన తప్ప మరొకటి ఉండదు.

25. 'భూమ్యాకాశాలను ఎవరు సృష్టించారు?' అని మీరు గనక వారిని అడిగితే **'అల్లాహ్'** అని వారు అవశ్యంగా అంటారు. 'సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందుతాయి' అని వారితో అను. అయితే వారిలో అనేకులు తెలియనివారు. 26. ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్తం అల్లాహ్‌దే. నిశ్చయంగా అల్లాహ్ నిరపేక్షాపరుడు, స్తుతిస్తోత్రాలకు అర్హుడు. 27. భూమిలో ఉన్న వృక్షాలన్నీ కలములుగా మారినా, సముద్రాలు మరో సప్త సముద్రాలతో కలిసి సిరాగా మారినా – అప్పటికీ అల్లాహ్ విషయాలు తరగవు. నిశ్చయంగా అల్లాహ్ శక్తిమంతుడు, వివేకవంతుడు.

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ
وَالْأَرْضَ لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلِ الْحَمْدُ
لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٢٥﴾ لِلَّهِ مَا
فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ إِنَّ اللَّهَ هُوَ
الْغَنِيُّ الْحَمِيدُ ﴿٢٦﴾ وَلَوْ أَنَّ مَا فِي
الْأَرْضِ مِن شَجَرَةٍ أَقْلَامٌ وَالْبَحْرُ
يَمُدُّهُ مِن بَعْدِهِ سَبْعَةُ أَبْحُرٍ مَّا
نَفِدَتْ كَلِمَاتُ اللَّهِ ۗ إِنَّ اللَّهَ عَزِيزٌ
حَكِيمٌ ﴿٢٧﴾

---

విశ్వమండలం ఎంత విస్తృతమైనది, మరెంత బ్రహ్మాండమైనదంటే దేవుడు తప్ప వేరొకరు దీనిని సృష్టించి ఉంటారని ఇంగిత జ్ఞానమున్న ఏ వ్యక్తీ చెప్పలేదు.

కాని ఈ యదార్థాన్ని అంగీకరించిన మీదట కూడా మనిషి పరిస్థితి ఎలా ఉందంటే, అతను దేవుని బదులు ఇతరత్రా వస్తువులకు ఉన్నతస్థానం ఇస్తున్నాడు. ఈ అనుచిత వైఖరికి మరో పేరే షిర్క్.

దేవుని ఔన్నత్యం మాటలకందనిది. ఆకాశంలో ఉన్న నక్షత్రాలెన్నో నేటికీ మనిషికి తెలీదు. భూమిలో వృక్షాలు, జంతువులకు చెందిన ఎన్ని రకాలున్నాయో కూడా తెలియదు. సముద్రంలో ఎన్ని అద్భుతాలు దాగి ఉన్నాయి? వృక్షం యొక్క ఒక ఆకు స్వభావమేమిటి? ఒక ఇసుక రేణువు యొక్క మూలం ఏది? – ఇవేవీ మనిషికి పూర్తిగా తెలియదు. చెప్పవచ్చిందేమిటంటే లోకంలోని ఏ చిన్న, పెద్ద వస్తువుకు సంబంధించిన పూర్తి సమాచారం కూడా మనిషి రాబట్టలేకపోయాడు. వృక్షాలు కలముగా, సముద్రాలు సిరాగా మారినా దేవుని అసంఖ్యాకమయిన అద్భుతాలను లిఖించటానికి చాలవని ఇది రుజువు చేస్తోంది.

28. మీ అందరినీ పుట్టించటం, (మరణానంతరం) తిరిగి బ్రతికించటం ఒక మనిషిని సృష్టించటం వంటిదే. నిశ్చయంగా దేవుడు వినేవాడు, చూసేవాడు. 29. ఏమిటి, దేవుడు రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేయటాన్ని, పగటిని రాత్రిలోనికి ప్రవేశింపజేయటాన్ని నీవు చూడటం లేదా? ఇంకా ఆయన సూర్యచంద్రుల్ని కార్య నిబద్ధుల్ని చేశాడు. ప్రతి ఒక్కటీ నిర్ధారిత సమయం వరకు సాగిపోతూ ఉంది. ఇంకా ఏమిటంటే; మీరు చేసేదంతా దేవుని దృష్టిలో ఉంది. 30. ఇలా ఎందుకంటే; అల్లాహ్‌యే సత్యం గనక! ఆయన్ని కాదని వారు మొరపెట్టుకునేవన్నీ అసత్యం గనక! నిశ్చయంగా అల్లాహ్ మహోన్నతుడు, గొప్పవాడు.

مَا خَلْقُكُمْ وَلَا بَعْثُكُمْ إِلَّا كَنَفْسٍ
وَاحِدَةٍ ۗ إِنَّ اللَّهَ سَمِيعٌ بَصِيرٌ ﴿٢٨﴾
أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ
وَيُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ وَسَخَّرَ
الشَّمْسَ وَالْقَمَرَ ۖ كُلٌّ يَجْرِي إِلَىٰ أَجَلٍ
مُسَمًّى وَأَنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿٢٩﴾
ذَٰلِكَ بِأَنَّ اللَّهَ هُوَ الْحَقُّ وَأَنَّ مَا
يَدْعُونَ مِنْ دُونِهِ الْبَاطِلُ وَأَنَّ اللَّهَ
هُوَ الْعَلِيُّ الْكَبِيرُ ﴿٣٠﴾

---

ఒక జీవితం ఉనికిలోనికి రావటం సంభవమేనని మనిషి అస్తిత్వం నిరూపిస్తోంది. ఒక జీవితం ఉనికి లోనికి రావటం సాధ్యమైనప్పుడు ఇలాంటివే మరి కొన్ని జీవితాలు ఉనికిలోనికి రావటం కూడా సాధ్యమే. అలాగే ఒక మనిషి ఒక ధ్వనిని

వినగలడు. ఒక దృశ్యాన్ని చూడగలడు. అతనొక శబ్దాన్ని వినగలిగినప్పుడు, ఒక దృశ్యాన్ని చూడగలిగినప్పుడు ఎన్నో శబ్దాలను వినటం,ఎన్నో దృశ్యాలను తిలకించటం ఎందుకు సాధ్యపడదు?

రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేయటం, పగటిని రాత్రిలోనికి ప్రవేశింప జేయటం ఆధునిక పరిభాషలో భూమి పరిభ్రమణానికి నామాంతరం. భూమి తన కక్ష్యలో ఎంతో పకడ్బందీగా పరిభ్రమించటం, ఇలాంటివే మరెన్నో సంఘటనలు చాటి చెప్పేదేమిటంటే ఈ సృష్టికి కర్త, యజమాని అయిన దేవుడు మన అంచనాలకు అందనంత గొప్పవాడు. అలాంటప్పుడు ఆరాధనలకు, అర్చనలకు అర్హుడెవడవుతాడు? వాస్తవమేమిటంటే ఒక్కడైన ఆ నిజ దైవాన్ని కాదని వేరెవరికి ఉన్నతస్థానం ఇచ్చినా అది వట్టి బూటకమే. ఎందుకంటే ఆ ఒక్క దైవానికి తప్ప వేరెవరికీ ఎలాంటి ఔన్నత్యం లేదు.

أَلَمْ تَرَ أَنَّ الْفُلْكَ تَجْرِي فِي الْبَحْرِ
بِنِعْمَتِ اللَّهِ لِيُرِيَكُم مِّنْ آيَاتِهِ ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُورٍ ﴿٣١﴾ وَ
إِذَا غَشِيَهُم مَّوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللَّهَ
مُخْلِصِينَ لَهُ الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ إِلَى
الْبَرِّ فَمِنْهُم مُّقْتَصِدٌ ۚ وَمَا يَجْحَدُ
بِآيَاتِنَا إِلَّا كُلُّ خَتَّارٍ كَفُورٍ ﴿٣٢﴾

31. దైవానుగ్రహం వల్ల ఓడలు సముద్రంలో నడవటాన్ని నీవు చూడటం లేదా? ఆయన తన సూచనలను చూపించటానికే (ఇదంతా). నిశ్చయంగా ఇందులో సంయమనం పాటించే, కృతజ్ఞతలు తెలుపుకునే ప్రతి ఒక్కరికీ సూచనలున్నాయి. 32. సముద్ర కెరటాలు వారి తలలపై కారుమబ్బుల మాదిరిగా క్రమ్ముకున్నప్పుడు, వారు తమ ధర్మాన్ని కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని ఆయన్ని మొరపెట్టుకుంటారు. తరువాత ఆయన వారిని రక్షించి ఒడ్డుకు చేర్చిన మీదట, వారిలో కొందరు (మాత్రమే) సరిగ్గా ఉంటారు. వాగ్దాన భంగానికి పాల్పడేవారు, మేలును మరిచేవారు మాత్రమే మా సూచనలను తిరస్కరిస్తారు.

---

సముద్రంలో ఏదయినా బరువైన వస్తువును పడవేస్తే అది వెంటనే నీటిలో మునిగిపోతుంది. అయితే అల్లాహ్ నీళ్ళను ఒక ప్రత్యేక నియమానికి కట్టుబడి ఉండేలా చేశాడు. దాని ననుసరించి ఓడలు, పడవలు సముద్రంలోని నీటిలో

మునగవు. అవి మనుషులను, వారి సామగ్రిని ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి చేరుస్తుంటాయి. నిశ్చయంగా ఇది ఒక గొప్ప సూచన. అయితే ఈ సూచన ద్వారా సహన సమూర్తులు, కృతజ్ఞులు మాత్రమే గుణపాఠం గ్రహిస్తారు.

సముద్ర ప్రయాణం చేస్తున్నప్పుడు తుఫానులో చిక్కుకుంటే తన నిస్సహాయస్థితి ఎటువంటిదో మనిషికి తెలిసివస్తుంది. ఆ క్షణంలో అతను అందరి బడాయిని మరచిపోయి కేవలం ఒక్కడైన అల్లాహ్‌ను మొరపెట్టుకోసాగుతాడు. పడవలోని ప్రయాణీకులకు ఎదురయ్యే ఈ చేదు అనుభవం ప్రజలందరికీ కనువిప్పులాంటిది. కాని ప్రపంచంలో జరిగే సంఘటనల నుండి గుణపాఠం గ్రహించే వారు బహు తక్కువ. సత్యంపై, సమతూకంపై ఉండేవారు కూడా తక్కువే. చాలామంది పరిస్థితి ఎటువంటిదంటే కష్టాల్లో చిక్కుకున్నప్పుడు దైవాన్ని జ్ఞాపకం చేస్తారు. కష్టాలనుండి బయటపడగానే మేలును మరచిపోతారు.

33. ప్రజలారా! మీ ప్రభువుకు భయపడండి. ఏ తండ్రీ తన కొడుకు తరఫున బదులు (పరిహారం) ఇచ్చుకోలేని, ఏ కుమారుడు కూడా తన తండ్రికి ఏ విధంగానూ ఉపయుక్తంకాని ఆ దినానికి భయపడండి. నిశ్చయంగా అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కాబట్టి ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసపుచ్చరాదు. ఆ మోసగాడు (షైతాన్) కూడా మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసగించరాదు సుమా! 34. ప్రళయం ఎప్పుడు వస్తుందనే విషయం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఆయనే వర్షం కురిపిస్తున్నాడు. గర్భాశయాలలో ఏముందో ఆయనకే తెలుసు. తాను రేపు ఏం సంపాదిస్తుందో ఏ ప్రాణీ ఎరుగదు. తాను ఏ గడ్డపై మరణించేదీ ఎవరికీ తెలియదు. నిశ్చయంగా అల్లాహ్‌యే సర్వజ్ఞాని, అన్నీ ఎరిగినవాడు.

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمْ وَٱخْشَوْاْ
يَوْمًا لَّا يَجْزِى وَالِدٌ عَن وَلَدِهِۦ وَلَا
مَوْلُودٌ هُوَ جَازٍ عَن وَالِدِهِۦ شَيْـًٔا ۚ إِنَّ
وَعْدَ ٱللَّهِ حَقٌّ ۖ فَلَا تَغُرَّنَّكُمُ ٱلْحَيَوٰةُ
ٱلدُّنْيَا ۖ وَلَا يَغُرَّنَّكُم بِٱللَّهِ
ٱلْغَرُورُ ﴿٣٣﴾ إِنَّ ٱللَّهَ عِندَهُۥ عِلْمُ
ٱلسَّاعَةِ وَيُنَزِّلُ ٱلْغَيْثَ وَيَعْلَمُ مَا
فِى ٱلْأَرْحَامِ ۖ وَمَا تَدْرِى نَفْسٌ مَّاذَا
تَكْسِبُ غَدًا ۖ وَمَا تَدْرِى نَفْسٌ بِأَىِّ
أَرْضٍ تَمُوتُ ۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌ خَبِيرٌۢ ﴿٣٤﴾ ع ١٢

ఈ ప్రపంచంలో పరీక్షించే ఉద్దేశంతో జనులకు స్వేచ్ఛ ఇవ్వటం జరిగింది. ఈ పరీక్షా స్వాతంత్ర్యాన్నే మనిషి నిజమయిన స్వాతంత్ర్యం అనుకుంటున్నాడు. ఇదే అతి పెద్ద మోసం. మానవ సమాజాలలో జనించే చెడుగులన్నింటికీ ఈ మోసమే ప్రధాన కారణం. ఇక్కడ మనిషి ఏం చెప్పినా, ఏం చేసినా అతనిని నిలదీసి అడిగేవాడు ఎవడూ లేడనిపిస్తోంది. ఎట్టకేలకు ఎలాంటి విషమ పరిస్థితి రానున్నదంటే అప్పుడు తండ్రీ కొడుకులు కూడా ఒకరింకొకరికి ఏ విధంగానూ పనికిరారు.

"ప్రళయం ఎప్పుడు రానున్నది?" అని వ్యంగ్యంగా ప్రశ్నించటం కూడా ఆజ్ఞోల్లంఘనే. మానవుడు తన సమీప ప్రపంచంలో కూడా 'రేపు' ఏ జరుగుతుందో చెప్పలేడు. ఉదాహరణకు : వర్షం, మాతృగర్భంలోని శిశువు, ఆర్థిక భవితవ్యం, మరణం – వీటి గురించి ఎవరూ ఖచ్చితంగా భవిష్యవాణి చెప్పలేరు. తన జ్ఞానం చాలా పరిమితం అని తెలిసి కూడా మానవుడు ఈ సంఘటనలు సత్యమని నమ్ముతున్నాడు. అలాగే ప్రళయం రావటం గురించి అతనికి ఇవ్వబడిన సంక్షిప్త సమాచారాన్ని అతను నమ్మి నడుచుకోవాలి.

## 32. అస్ సజ్‌దహ్
## (సాష్టాంగ ప్రణామం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ۝

الٓمٓ ۝ تَنزِيلُ ٱلۡكِتَٰبِ لَا رَيۡبَ فِيهِ
مِن رَّبِّ ٱلۡعَٰلَمِينَ ۝ أَمۡ يَقُولُونَ
ٱفۡتَرَىٰهُۚ بَلۡ هُوَ ٱلۡحَقُّ مِن رَّبِّكَ
لِتُنذِرَ قَوۡمٗا مَّآ أَتَىٰهُم مِّن نَّذِيرٖ مِّن
قَبۡلِكَ لَعَلَّهُمۡ يَهۡتَدُونَ ۝

1. అలిఫ్ – లామ్ – మీమ్. 2. సకల లోకాల ప్రభువు తరఫున అవతరింపజేయబడిన గ్రంథమిది. ఇందులో సందేహానికి ఆస్కారమే లేదు. 3. ఏమిటి, ఈ వ్యక్తి స్వయంగా దీనిని కల్పించుకున్నాడని వారంటున్నారా? వాస్తవానికి ఇది నీ ప్రభువు తరఫు నుండి (వచ్చిన) సత్యం – తద్వారా నీవు, నీకు పూర్వం హెచ్చరించేవాడెవడూ రాని జాతి వారిని సావధాన పరచాలని! తద్వారా వారు సన్మార్గం పొందాలని!

---

**"ఇది దైవగ్రంథం"**–ఇది పైకి కొన్ని అక్షరాలతో కూడిన ఒక చిన్న వాక్యం. అయితే ఈ వాక్యం ఎంత క్లిష్టతరమైనదంటే. చరిత్రాత్మకమయిన ఈ వాక్యం పలకటం

ప్రవక్తలకే చెల్లింది. ఎందుకంటే ఆ వాక్యం వారిపైనే అవతరించింది గనక వారు దానిని పలికేందుకు ధైర్యం చేశారు. ఒకవేళ వేరెవరయినా, ఎప్పుడయినా ఈ వాక్యం పలికేందుకు ధైర్యం చేస్తే వారు పరిహాసమైనా చేశారు లేదా వారు పిచ్చివారైనా అయి ఉంటారు.

ఖుర్ఆన్ తనకు తానే రుజువు. దాని శైలి అద్భుతం. దాని మాట శతాబ్దాల తరబడి ఎన్నడూ తప్పుగా తేలలేదు. దాని ఒక్కొక్క పలుకు వ్యతిరేకుల మెడలు వంచింది. ఇలాంటివి మరిన్ని ఉదంతాలు ఖుర్ఆన్ దైవప్రోక్తమనటానికి ప్రబల తార్కాణాలు. అది దైవగ్రంథం అయినప్పుడు దాని హెచ్చరికలపై జాగ్రత్తపడటం ప్రతి వ్యక్తి బాధ్యత.

4. అల్లాహ్ – ఆయనే భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వాటిని కేవలం ఆరు దినాలలో సృష్టించాడు. తరువాత ఆయన తన పాలనా పీఠం (అర్ష్)పై స్థిరపడ్డాడు. ఆయన తప్ప మీకు ఏ సహాయకుడు గానీ, మరే సిఫారసు చేసేవాడు గానీ లేదు. మరయితే మీరు బోధను గ్రహించరా? 5. ఆయన నింగి నుండి నేల వరకు సమస్త వ్యవహారాలను నిర్వహిస్తున్నాడు. తరువాత అవన్నీ ఒకానొక రోజున ఆయన వద్దకు మరల్చబడతాయి. దాని (ఆ రోజు) పరిమాణం మీ లెక్క ప్రకారం వెయ్యేండ్లకు సమానం. 6. ఆయనే గోచర అగోచర విషయాలన్నింటినీ ఎరిగినవాడు – గొప్ప శక్తిమంతుడు, అపార కరుణామయుడు. 7. ఆయన ఏది చేసినా అత్యుత్తమంగానే చేశాడు. ఆయన మానవ సృష్టి ప్రక్రియను మట్టితో మొదలెట్టాడు. 8. ఆ తరువాత అతని సంతతిని అత్యంత అల్పమైన నీటిసారం (రేతస్సు)తో సాగించాడు. 9. పిదప అతని అవయవాలను

اَللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى
عَلَى الْعَرْشِ ۭ مَا لَكُمْ مِّنْ دُوْنِهٖ مِنْ
وَّلِيٍّ وَّلَا شَفِيْعٍ ۭ اَفَلَا تَتَذَكَّرُوْنَ ۝
يُدَبِّرُ الْاَمْرَ مِنَ السَّمَاۗءِ اِلَى الْاَرْضِ
ثُمَّ يَعْرُجُ اِلَيْهِ فِيْ يَوْمٍ كَانَ مِقْدَارُهٗٓ
اَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّوْنَ ۝ ذٰلِكَ عٰلِمُ
الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيْزُ الرَّحِيْمُ ۝
الَّذِيْٓ اَحْسَنَ كُلَّ شَيْءٍ خَلَقَهٗ وَبَدَاَ
خَلْقَ الْاِنْسَانِ مِنْ طِيْنٍ ۝ ثُمَّ جَعَلَ
نَسْلَهٗ مِنْ سُلٰلَةٍ مِّنْ مَّاۗءٍ مَّهِيْنٍ ۝ ثُمَّ
سَوّٰىهُ وَنَفَخَ فِيْهِ مِنْ رُّوْحِهٖ وَجَعَلَ

لَكُمُ السَّمْعَ وَالْأَبْصَارَ وَالْأَفْئِدَةَ ۚ
قَلِيلًا مَّا تَشْكُرُونَ ﴿٩﴾

తీర్చిదిద్దాడు. అందులో తన ప్రాణం పోశాడు. మీ కొరకు చెవులను, కళ్ళను, హృదయాన్నీ చేశాడు. అయినా మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది తక్కువే.

---

ఆరు దినాలలో (ఆరు యుగాలలో) సృష్టించటం అంటే భావం అంచెలవారీగా సృష్టించటం అన్నమాట. ఈ జగతి క్రమబద్ధంగా సృష్టించబడటం, యుక్తితో కూడిన దీని వ్యవస్థ చాటి చెప్పేదేమిటంటే ఈ సృష్టి వెనుక ఖచ్చితంగా ఒక లక్ష్యం ఉంది. సృష్టికర్త తన సృష్టితాల నుండి ఏదో కోరుతున్నాడు. అదలావుంచితే విశ్వమండలంలో అసంఖ్యాకమయిన పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. ఈ జగతిని సృష్టించిన వాడు పకడ్బందీగా దీనిని నడుపుతున్నాడనటానికి ఇది ప్రబల నిదర్శనం. మానవుడు అత్యంత ఆశ్చర్యకరమయిన జీవి. కాని అతని శరీరాన్ని గనక విశ్లేషిస్తే అతను కేవలం మట్టి ఆకారమని తెలుస్తుంది. మరి ఈ ప్రాథమిక సృష్టి అంతటితో ఆగిపోదు, జననాలు, సంతానోత్పత్తి ద్వారా దాని పరంపర శాశ్వతంగా ముందుకు సాగుతుంది.

ఈ సంఘటనలపై గంభీరంగా ఆలోచించిన వ్యక్తి మదిలో ఒక్కడైన దేవుని యెడల ఔన్నత్యభావన నాటుకుపోతుంది. ఇతరత్రా వాటిపట్ల గల నమ్మకాలన్నీ పటాపంచలైపోతాయి. అతని మనసు దేవుని యెడల కృతజ్ఞతాభావంతో నిండి పోతుంది. కాని ఈ విషయాలపై లోతుగా ఆలోచించేవారు బహు అరుదు. ఈ కారణంగానే దైవస్తోత్రం చేసేవారు, కృతజ్ఞులుగా వ్యవహరించేవారు తక్కువగా ఉంటారు.

وَقَالُوا أَإِذَا ضَلَلْنَا فِي الْأَرْضِ أَإِنَّا
لَفِي خَلْقٍ جَدِيدٍ ۚ بَلْ هُم بِلِقَاءِ
رَبِّهِمْ كَافِرُونَ ﴿١٠﴾ قُلْ يَتَوَفَّاكُم مَّلَكُ
الْمَوْتِ الَّذِي وُكِّلَ بِكُمْ ثُمَّ إِلَىٰ رَبِّكُمْ
تُرْجَعُونَ ﴿١١﴾ ع
وَلَوْ تَرَىٰ إِذِ الْمُجْرِمُونَ نَاكِسُو
رُءُوسِهِمْ عِندَ رَبِّهِمْ رَبَّنَا أَبْصَرْنَا

10. 'ఏమిటి, మేము మట్టిలో కలిసి, మటుమాయమైపోయిన తరువాత కూడా మేము సరికొత్తగా సృష్టించబడతామా?' అని వారన్నారు. అసలు విషయ మేమి టంటే, వారు తమ ప్రభువుతో జరగ బోయే సమావేశాన్ని తిరస్కరిస్తున్నారు.
11. వారికి చెప్పు: 'మీపై నియు మించబడిన మృత్యుదూత మీ ప్రాణాలను స్వాధీనం చేసుకుంటాడు. తరువాత మీరు మీ ప్రభువు వైపునకు మరల్చబడతారు.
12. ఈ అపరాధులు తమ ప్రభువు సమక్షంలో తలలు వంచుకుని ఉండటం

وَ سَمِعۡنَا فَارۡجِعۡنَا نَعۡمَلۡ صَالِحًا اِنَّا
مُوۡقِنُوۡنَ ﴿۱۲﴾ وَ لَوۡ شِئۡنَا لَاٰتَيۡنَا كُلَّ نَفۡسٍ
هُدٰٮهَا وَ لٰـكِنۡ حَقَّ الۡقَوۡلُ مِنِّىۡ
لَاَمۡلَئَنَّ جَهَنَّمَ مِنَ الۡجِنَّةِ وَ النَّاسِ
اَجۡمَعِيۡنَ ﴿۱۳﴾ فَذُوۡقُوۡا بِمَا نَسِيۡتُمۡ لِقَآءَ
يَوۡمِكُمۡ هٰذَا ۚ اِنَّا نَسِيۡنٰكُمۡ وَ ذُوۡقُوۡا
عَذَابَ الۡخُلۡدِ بِمَا كُنۡتُمۡ تَعۡمَلُوۡنَ ﴿۱۴﴾

నీవు చూస్తే ఎంత బాగుండేది! (వారీ విధంగా విన్నవించుకుంటారు), 'మా ప్రభూ! మేము చూశాము. మేము విన్నాము. సదాచరణ చేసుకునేందుకు మమ్మల్ని తిరిగి పంపించు. మాకిప్పుడు పూర్తి నమ్మకం కలిగింది.' 13. మేమే గనక తలచుకుంటే, ప్రతి వ్యక్తికీ అతని సన్మార్గాన్ని వొసగేవారమే. అయితే 'నేను నరకాన్ని జిన్నులతోనూ, మానవుల తోనూ నింపుతాను' అన్న నా మాట ముందుగానే ఖరారైపోయింది. 14. కాబట్టి ఇప్పుడు మీరు ఈనాటి ఈ సమాదేశాన్ని విస్మరించిన దాని రుచిని చూడండి. మేము కూడా మిమ్మల్ని విస్మ రిస్తున్నాము. మీరు చేసుకున్న దానికి శాస్తిగా శాశ్వతమైన శిక్షను చవి చూడండి.

---

మానవుని మలిసారి సృష్టిని అర్థం చేసుకునేందుకు అతని తొలిసారి సృష్టి సహాయకారిగా ఉంది. అయితే దైవసమక్షంలో జవాబు ఇచ్చుకోవలసి ఉందనే నమ్మకం లేని మనిషి మలిసారి సృష్టిని నవ్వులాటగా భావిస్తాడు. అతను ఈ విష యాన్ని చాలా తేలిగ్గా తీసుకుని, నానా మాటలనేస్తాడు.

మనిషి పరీక్షా స్వాతంత్ర్యం ముగిసే వరకే ఈ మొండి ధైర్యం. మనిషికి ఇవ్వబడిన ఈ గడువు ముగిసి, అతను మరణించి మహోన్నతుడగు దేవుని ఎదుట లెక్కలకోసం హాజరుపరచబడినప్పుడు అతని కుంటిసాకులన్నీ మటుమాయపోతాయి. అప్పుడు తలబిరుసులంతా 'మేము అంగీకరిస్తున్నామ'ని అంటారు. మేము సత్క్రియ లాచరించటానికి, మమ్మల్ని మళ్లీ భువి మీదకు పంపండి అని అభ్యర్థిస్తారు. కాని వారి ఈ ఒప్పుకోలు వారికే విధంగానూ పనికిరాదు.

చూడకుండానే అంగీకరించి, సదాచరణ చేసేవారికే దేవుని దృష్టిలో విలువ ఉంటుంది. చూసిన తరువాత అంగీకరించిన దానికి విలువ ఉండదు.

إِنَّمَا يُؤْمِنُ بِآيَاتِنَا الَّذِينَ إِذَا
ذُكِّرُوا بِهَا خَرُّوا سُجَّدًا وَسَبَّحُوا بِحَمْدِ
رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُونَ ﴿١٥﴾ تَتَجَافَىٰ
جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُونَ
رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ
يُنفِقُونَ ﴿١٦﴾ فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ
لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا
يَعْمَلُونَ ﴿١٧﴾

15. మా వచనాల ద్వారా బోధపరచినపుడు, సజ్దాలో పడిపోయేవారే వాస్తవానికి మా వచనాల పట్ల విశ్వాసం కలవారు. వారు తమ ప్రభువును స్తుతించటంతో పాటు, ఆయన పవిత్రతను శ్లాఘిస్తారు. వారిలో గర్వం ఏ కోశానా ఉండదు. 16. వారి వీపులు వారి పడకల నుండి వేరై ఉంటాయి. వారు తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ ప్రార్థిస్తూ ఉంటారు. మేము వారికి ప్రసాదించిన దానిలో నుండి ఖర్చుచేస్తూ ఉంటారు. 17. వారు చేసుకున్న కర్మలకు ప్రతిఫలంగా, వారి కళ్లకు చలువనిచ్చే ఎటువంటి సామగ్రిని మేము దాచి పెట్టామో ఎవరికీ తెలీదు.

---

సన్మార్గ భాగ్యం లభించాలంటే మనిషిలో స్వీకృతగుణం ఉండాలి. సత్యం తమ ముందుకు వచ్చినప్పుడు వెంటనే దానిని ఒప్పుకునే వారికే సన్మార్గం లభిస్తుంది. ఆ సత్యం ఒక సామాన్య మనిషి ద్వారా తమ ముందుకు వచ్చినా, దానిని నమ్మటం తమ స్థాయిని తగ్గించుకోవటంగా కనిపించినాసరే. దానిని నమ్మినదుచుకోవటం వల్ల తమ జీవిత ప్రణాళిక తలక్రిందులవుతున్నాసరే. ఇంతటి ధైర్యం, తెగింపు ఉన్నవారే సత్యాన్ని పొందుతారు. తమ పెద్దరికానికి ఎలాంటి ముప్పు రాకుండా ఉండే విధంగా సత్యం పొందాలనుకునేవారు ఎన్నటికీ సత్యాన్ని పొందలేరు.

సత్యం కోసం తన పెద్దరికాన్ని సయితం పణంగా పెట్టిన మనిషి అన్నిటికన్నా గొప్ప వస్తువును పొందుతాడు. అదే దేవుని గొప్పతనం! అతని జీవితమంతా దేవుడు నిండిపోతాడు. అతను దైవస్మరణతోనే నిద్రిస్తాడు. దైవనామస్మరణతోనే మేల్కొంటాడు. అతని భక్తి, భయము, ఆశ వంటి భావాలన్నీ దైవంతోనే ముడిపడి ఉంటాయి. అతను తన మూలధనాన్నంతా దైవానికి అప్పగిస్తాడు. ఇలాంటి వారి కన్నులకు స్వర్గంలోని శాశ్వత వనాలలో చలువ ప్రాప్తిస్తుంది.

أَفَمَن كَانَ مُؤْمِنًا كَمَن كَانَ فَاسِقًا ۚ
لَا يَسْتَوُونَ ﴿١٨﴾ أَمَّا الَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ جَنَّاتُ
الْمَأْوَىٰ نُزُلًا بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٩﴾ وَ
أَمَّا الَّذِينَ فَسَقُوا فَمَأْوَاهُمُ النَّارُ ۖ
كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا مِنْهَا
أُعِيدُوا فِيهَا وَقِيلَ لَهُمْ ذُوقُوا
عَذَابَ النَّارِ الَّذِي كُنتُم بِهِ
تُكَذِّبُونَ ﴿٢٠﴾ وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ
الْأَدْنَىٰ دُونَ الْعَذَابِ الْأَكْبَرِ لَعَلَّهُمْ
يَرْجِعُونَ ﴿٢١﴾ وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ
بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا ۚ إِنَّا مِنَ
الْمُجْرِمِينَ مُنتَقِمُونَ ﴿٢٢﴾

18. మరైతే విశ్వసించిన వ్యక్తి అవిధే
యుడితో సమానుడవుతాడా? వారి
రువురూ సుతరామూ సమానులు కాజా
లరు. 19. ఎవరయితే విశ్వసించారో,
సత్క్రియలాచరించారో, వారు విడిది
చేసేందుకు స్వర్గవనాలుంటాయి–వారు
చేసుకున్న సత్కర్మలకుగాను ఆతిథ్యంగా.
20. మరెవరయితే అవిధేయతకు
ఒడిగట్టారో వారి నివాస స్థలం నరకం
అవుతుంది. వారు దాని నుండి బయట
పడటానికి ప్రయత్నించినప్పుడల్లా, మళ్లీ
అందులోనికే త్రోయబడతారు. 'మీరు
త్రోసిపుచ్చుతూ వచ్చిన నరకాగ్ని
యాతనను రుచి చూడండి' అని వారితో
అనబడుతుంది. 21. మేము వారికి ఆ
పెద్ద శిక్షకు ముందు (కొన్ని) చిన్న శిక్షలు
కూడా చవిచూపిస్తాము –తద్వారా
నయినా వారు దారికి రావాలని!
22. తన ప్రభువు వచనాల ఆధారంగా
బోధపరచినప్పటికీనీ, వాటిపట్ల
వైముఖ్య ధోరణిని కనబరిచేవాడికంటే
పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు?
మేము అలాంటి అపరాధులపై తప్పక
ప్రతీకారం తీర్చుకుంటాము.

---

దైవికమయిన సత్యాన్ని ఒప్పుకున్నవాడే విశ్వాసి (మోమిన్). తన వ్యక్తిగత ప్రతిష్ఠను కాపాడుకునేందుకు తన ముందుకు వచ్చిన సత్యాన్ని త్రోసిపుచ్చేవాడే అవిధేయుడు (ఫాసిఖ్). వీరిరువురూ పరస్పర విరుద్ధ నడవడిక కలవారు. విభిన్న క్యారెక్టర్ కల ఇరువురు వ్యక్తులు ఒకే ఫలితం ఎలా పొందుతారు?

ఈ ప్రపంచంలో సత్యాన్ని అంగీకరించినవాడు సత్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్టు నిరూపించుకుంటాడు. ఇలాంటివాడే పరలోకంలో పెద్ద స్థానానికి నోచుకుంటాడు. దీనికి భిన్నంగా సత్యాన్ని విస్మరించి, తనను పెద్దవానిగా భావించిన వాడు పరలోకమనే వాస్తవిక జగత్తులో అల్పుడవుతాడు.

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَلَا تَكُن فِي
مِرْيَةٍ مِّن لِّقَائِهِ ۖ وَجَعَلْنَاهُ هُدًى
لِّبَنِي إِسْرَائِيلَ ﴿٢٣﴾ وَجَعَلْنَا مِنْهُمْ
أَئِمَّةً يَهْدُونَ بِأَمْرِنَا لَمَّا صَبَرُوا ۖ
وَكَانُوا بِآيَاتِنَا يُوقِنُونَ ﴿٢٤﴾ إِنَّ رَبَّكَ
هُوَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا
كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٢٥﴾ أَوَلَمْ
يَهْدِ لَهُمْ كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّنَ
الْقُرُونِ يَمْشُونَ فِي مَسَاكِنِهِمْ ۚ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ ۚ أَفَلَا يَسْمَعُونَ ﴿٢٦﴾

23. మేము మూసాకు గ్రంథం వొసగి
ఉన్నాము. కనుక నీవు అతనిని కలుసు
కునే విషయమై ఏమాత్రం సందే
హించకు. మేము దానిని (తౌరాతును)
ఇస్రాయీల్ సంతతి వారి కోసం మార్గ
దర్శకంగా చేశాము. 24. ఇంకా వారు
నిగ్రహం చూపినంత కాలం మేము
వారిలో కొందరిని పేష్వాలుగా చేశాము.
వారు మా ఆదేశానుసారం ప్రజలకు
మార్గదర్శకత్వం వహించేవారు. వారు
మా వచనాల పట్ల దృఢ నమ్మకం కలిగి
ఉండేవారు. 25. నిశ్చయంగా నీ ప్రభువు
ప్రళయదినాన వారి మధ్య వారు పర
స్పరం విభేదించుకునే విషయాలపై తీర్పు
చేస్తాడు. 26. ఏమిటి, మేము వారికి
పూర్వం ఎన్నో తరాలను తుద ముట్టించిన
మైనం కూడా వారికి మార్గదర్శకం కాలేక
పోయిందా? చూడబోతే వారు వాళ్ళ
జనావాసాల మీదుగా రాకపోకలు సాగి
స్తూనే ఉన్నారు. నిశ్చయంగా ఇందులో
సూచనలున్నాయి. ఏమిటి, వారు
వినటం లేదా?

---

ఏ మానవ వర్గానికయినా దైవగ్రంథం వొసగబడిందంటే దానికి ప్రపంచ నాయకత్వపు పగ్గాలు ఇవ్వబడినట్లే. అయితే ప్రపంచ నాయకత్వం ఏ వర్గానికయినా ఊరకే లభించదు. దాని కోసం సహన స్థయిర్యాలు కలిగి ఉండాలి.

తమకన్నా ఉన్నతునిగా కనిపించిన వ్యక్తినే జనులు నాయకునిగా అంగీకరిస్తారు. జనులు స్వలాభం కోసం జీవిస్తున్నప్పుడు అతను నీతి నియమం కోసం జీవించేవాడై ఉండాలి. జనులు వర్గ దురభిమానంతో తమ వర్గం వారిని సమర్థిస్తే అతనేమో న్యాయాన్ని సమర్థించేవాడై ఉండాలి. ప్రజలు ఆవేశంతో ప్రతీకారానికి దిగినప్పుడు అతను సంయమనం చూపేవాడై ఉండాలి. ప్రజలు స్వార్థం కోసం ఎగబడుతున్నప్పుడు అతను నిస్వార్థబుద్ధితో త్యాగం చూపాలి. జనులు తమ

వ్యక్తిగత ప్రయోజనాల కోసం బలి అవటానికి సిద్ధమైనప్పుడు అతను సత్యం కోసం త్యాగం చేయాలి. ఈ విధమయిన సహనస్థయిర్యాలను, మొక్కవోని సాహసాన్ని చూపేవారే జాతులకు నాయకత్వం వహించగల్గుతారు.

ధర్మంలో కొత్తకొత్త భాష్యాలు జోడించి, కొత్త పుంతలు తొక్కి విభేదాలు వైషమ్యాలు సృష్టించేవారు చేజేతులా తమను ప్రమాదంలో పడవేసుకుంటున్నారు. చివరకు దేవుడు వారి మాటను త్రోసిపుచ్చుతాడు. ఆ తరువాత శాశ్వతమయిన పరాభవం తప్ప మరేమీ వారికి మిగులదు. మనిషి ఎన్నో సందర్భాలలో గుణపాఠం గ్రహించడు. ఇతరులకు జరిగిన శాస్తే తనకూ జరగనంతవరకూ కళ్లు తెరవడు.

27. ఏమిటి, మేము బంజరు భూమి వైపు (వర్షపు) నీటిని తీసుకుపోవటాన్ని వీరు గమనించటం లేదా? మరి మేము దాని ద్వారా పంటలు పండిస్తున్నాము. వాటిని వారి పశువులూ తింటున్నాయి, స్వయంగా వారు కూడా (తింటున్నారు). మరైతే వారు చూడటం లేదా? 28. 'మీరు సత్యవంతులే అయితే, ఆ తీర్పు ఎప్పుడో చెప్పండి?' అని వారంటున్నారు. 29. వారికి చెప్పు: 'తీర్పు దినాన విశ్వసించటం అవిశ్వాసులకు ఎంతమాత్రం ఉపకరించదు. వారికి వ్యవధి కూడా ఇవ్వబడదు.' 30. కనుక (ఓ ప్రవక్తా!) వారిని ఉపేక్షించు. నిరీక్షిస్తూ ఉండు. వారు కూడా నిరీక్షిస్తున్నారు.

أَوَلَمْ يَرَوْا أَنَّا نَسُوقُ الْمَاءَ إِلَى
الْأَرْضِ الْجُرُزِ فَنُخْرِجُ بِهِ زَرْعًا
تَأْكُلُ مِنْهُ أَنْعَامُهُمْ وَأَنْفُسُهُمْ ۖ أَفَلَا
يُبْصِرُونَ ﴿٢٧﴾ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا
الْفَتْحُ إِنْ كُنْتُمْ صَادِقِينَ ﴿٢٨﴾ قُلْ يَوْمَ
الْفَتْحِ لَا يَنْفَعُ الَّذِينَ كَفَرُوا
إِيمَانُهُمْ وَلَا هُمْ يُنْظَرُونَ ﴿٢٩﴾ فَأَعْرِضْ
عَنْهُمْ وَانْتَظِرْ إِنَّهُمْ مُنْتَظِرُونَ ﴿٣٠﴾

---

ప్రాచీన మక్కాలో బహు దైవారాధకులు సర్వవిధాలా ఆధిక్యంలో ఉండేవారు. అదే సమయంలో ఇస్లాం అన్ని విధాలా బలహీనంగా ఉండేది. అందుకే బహు దైవారాధకులు ఇస్లాంను, ముస్లింలను పరిహసించేవారు. అల్లాహ్ ఒక ఉపమానం ద్వారా దీనికి సమాధానమిచ్చాడు: 'ఏమిటి, మీరు బంజరుగా పడివున్న భూభాగాన్ని చూడటం లేదా? అది ఏనాటికయినా సస్యశ్యామలంగా కనిపించటం అసంభవం అనిపిస్తుంది. కాని ఆ తర్వాత దేవుడు మేఘాలద్వారా ఆ ప్రదేశంపై వర్షం కురిపిస్తాడు. బీటలు వారి ఉన్న ఆ నేల కొన్నాళ్ళకే పచ్చగా నవనవలాడుతున్నట్లు కనిపిస్తుంది.

ఇలాగే ఈనాడు బలహీనంగా కనిపిస్తున్న ఇస్లాంను దేవుడు దినదిన ప్రవర్ధమానం చేసి తిరుగులేని సైద్ధాంతిక శక్తిగా మలచగలడు. దేవుడు ఏదైనాసరే చేయగల సమర్థుడు.

# 33. అల్ అహ్‌జాబ్
## (సైనిక కూటములు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

يٰۤاَيُّهَا النَّبِىُّ اتَّقِ اللّٰهَ وَلَا تُطِعِ الۡكٰفِرِيۡنَ وَ
الۡمُنٰفِقِيۡنَ‌ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيۡمًا
حَكِيۡمًا ۙ○ وَّاتَّبِعۡ مَا يُوۡحٰٓى اِلَيۡكَ مِنۡ
رَّبِّكَ‌ؕ اِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعۡمَلُوۡنَ
خَبِيۡرًا ۙ○ وَّتَوَكَّلۡ عَلَى اللّٰهِ‌ؕ وَكَفٰى
بِاللّٰهِ وَكِيۡلًا ○

1. ఓ ప్రవక్తా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండు. సత్యతిరస్కారుల, వంచకుల మాట వినకు. నిశ్చయంగా అల్లాహ్ జ్ఞానధనుడు, వివేక సంపన్నుడు. 2. నీ ప్రభువు తరఫు నుండి నీకు 'వహీ'గా పంపబడే దానిని అనుసరిస్తూ ఉండు. నిశ్చయంగా మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది. 3. అల్లాహ్‌నే నమ్ముకో. కార్యసాధకునిగా అల్లాహ్ ఒక్కడే చాలు.

---

ఇస్లాం ప్రవక్త (సఅసం) స్వచ్ఛమయిన సత్యాన్ని అందజేసిన సందేశహరులు. ఈ లోకంలో స్వచ్ఛమయిన సత్యాన్ని అందజేసే వ్యక్తి ఎంతో కఠినమయిన, బాధాకరమయిన పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది. అతను తన సమాజంలో ఒంటరివాడై పోతాడు. ప్రాపంచిక స్వలాభాలతో కూడిన ఎవరి జీవన విధానం కూడా దైవప్రవక్త అందజేసే పారలౌకిక జీవన విధానంతో పొసగదు. ఒకరి స్వార్థం సందేశ ప్రదాత యొక్క సత్యపిపాసతో వ్యాఘాతం చెందుతుంది. ఒకడు ధర్మాన్ని తన జాతీయ తత్వపు అనుబంధ అంశంగా పరిగణిస్తూ ఉంటాడు. కాగా; ధర్మాన్ని దైవదాస్య పునాదులపై నెలకొల్పుకోవాలని సత్యసందేశ ప్రదాత ప్రబోధిస్తూ ఉంటాడు.

ఇలాంటి పరిస్థితుల్లో సందేశప్రదాత గనక పరిస్థితుల ప్రభావానికి లొంగిపోతే లేక వారి డిమాండ్లను ఒప్పుకుంటే చాలామంది హర్షధ్వానాలతో అతన్ని అనుసరిస్తారు. కాని అతను గనక స్వచ్ఛమయిన సత్యంపై స్థిరంగా ఉంటే ఒక్క అల్లాహ్ తప్ప వేరెవరూ అతనికి అండగా నిలవరు. అయితే సందేశప్రదాత ఎట్టి పరిస్థితిలోనూ మొదటి మార్గాన్ని అవలంబించరాదు. అతను అల్లాహ్‌పై భారం మోపి సదా స్వచ్ఛ

మయిన సత్యంపైనే నిలబడి ఉండాలి. దేవుడు వివేకవంతుడు, జ్ఞానధనుడు అని ఆయన తప్పకుండా తన దాసునికి సహాయం చేస్తాడని అని నమ్ముతూ ఉండాలి.

مَا جَعَلَ اللّٰهُ لِرَجُلٍ مِّنْ قَلْبَيْنِ فِيْ
جَوْفِهٖ ۚ وَ مَا جَعَلَ اَزْوَاجَكُمُ الّٰٓـِٔيْ
تُظٰهِرُوْنَ مِنْهُنَّ اُمَّهٰتِكُمْ ۚ وَمَا جَعَلَ
اَدْعِيَآءَكُمْ اَبْنَآءَكُمْ ؕ ذٰلِكُمْ قَوْلُكُمْ
بِاَفْوَاهِكُمْ ؕ وَاللّٰهُ يَقُوْلُ الْحَقَّ وَهُوَ
يَهْدِى السَّبِيْلَ ۝۴ اُدْعُوْهُمْ
لِاٰبَآئِهِمْ هُوَ اَقْسَطُ عِنْدَ اللّٰهِ ۚ فَاِنْ
لَّمْ تَعْلَمُوْٓا اٰبَآءَهُمْ فَاِخْوَانُكُمْ فِى
الدِّيْنِ وَمَوَالِيْكُمْ ؕ وَلَيْسَ عَلَيْكُمْ
جُنَاحٌ فِيْمَآ اَخْطَاْتُمْ بِهٖ ۙ وَلٰكِنْ مَّا
تَعَمَّدَتْ قُلُوْبُكُمْ ؕ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ۝۵

4. దేవుడు ఏ మనిషి రొమ్ములోనూ రెండు హృదయాలను ఉంచలేదు. అలాగే మీరు మీ భార్యలలో ఎవరి నయినా 'నీవు నా తల్లిలాంటిదానవు' అని చెప్పినంత మాత్రాన ఆమెను మీ తల్లిగా చేయలేదు. మీ దత్తపుత్రులను కూడా ఆయన మీ కుమారునిగా చేయలేదు. ఇవన్నీ మీరు మీ నోటితో పలికే మాటలే. అల్లాహ్ సత్యం పలుకుతాడు. ఆయన సన్మార్గం చూపిస్తాడు. 5. దత్త పుత్రులను వారి తండ్రుల సంబంధం తోనే పిలవండి. అదే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ న్యాయసమ్మతమైనది. ఒకవేళ మీకు వారి తండ్రులెవరో తెలీకపోతే అప్పుడు వారు మీ ధార్మిక సోదరులు, సహవాసులు అవుతారు. ఏ విషయం లోనయినా మీ వల్ల మరుపు (పొర పాటు) జరిగిపోతే, దానికి మీరు నిందా ర్హులు కారు. కాని మీరు మనస్ఫూర్తిగా చేస్తే గనక (దానిపై నిలదీత తప్పదు). అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు.

---

మనిషి రొమ్ములో రెండు హృదయాలు ఉండవనే విషయం ద్వారా రూఢీ అయ్యేదేమిటంటే సైద్ధాంతిక వైరుధ్యం దేవుని సృష్టి ప్రణాళికకు వ్యతిరేకం. మనిషికి ఒక హృదయం ఇవ్వబడినప్పుడు అతని ఆలోచన కూడా ఒకే దిశలో సాగాలి. ఒకే హృదయంలో ఏక కాలంలో నిష్కల్మషత్వంతోపాటు కపటత్వం, దైవదాస్యంతోపాటు అవకాశవాదం, న్యాయంతోపాటు అన్యాయం కూడా ఉండటం జరగదు. అహం కారంతోపాటు అణకువ కూడా ఉండదు. మనిషిలో రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఉంటుంది. ఏదో ఒకటి మాత్రమే ఉండాలి కూడా.

ఇదొక సూత్రప్రాయమైన విషయం. అజ్ఞానకాలం నాటి ఆచార దురాచారాలు

కూడా దీనికి క్రిందికే వస్తాయి. అజ్ఞాన అరేబియాలోని ఒక ఆచారం ప్రకారం భర్త తన భార్యతో اَنتِ علي كظهرِ أمّي (నీవు నా కొరకు నా తల్లి వీపు లాంటిదానవు) అని చెబితేచాలు, ఆమె అతని కొరకు శాశ్వతంగా నిషిద్ధం (హరామ్) అయిపోతుంది. దీనినే 'జిహార్' అంటారు. దత్తపుత్రుని విషయంలో కూడా వారు తీవ్రంగా వ్యవహరించే వారు. అంటే పెంపుడు కొడుకును కన్న కొడుకుగా పరిగణించేవారు. కన్న పిల్లలకు ఏ స్థాయి ఏ హక్కు ఇవ్వబడేదో దత్తపుత్రునికి కూడా అదేస్థాయి, అదే హక్కు ఇవ్వబడేది. దివ్యఖుర్ఆన్ ఈ రివాజును పూర్తిగా నిర్మూలించింది. అంటే భార్యను, 'నీవు నా తల్లి లాంటిదానవు' అని చెప్పినంత మాత్రాన ఆమె కన్నతల్లి కాజాలదు. అలాగే పెంపుడు కొడుకు కన్న కొడుకు వంటివాడు కాడు.

మనిషి తెలియక ఏదన్నా తప్పుచేస్తే అది దైవసన్నిధిలో క్షమార్హమే. కాని ఏదయినా విషయంలోని నిజానిజాలు, ఉచితానుచితాలు సుస్పష్టం అయ్యాక కూడా మనిషి తన తప్పుడు వైఖరిని సరిదిద్దుకోకపోతే అతను క్షంతవ్యుడు కాడు.

6. దైవప్రవక్తకు విశ్వాసులపై గల హక్కు స్వయంగా వారి ప్రాణాలకన్నా ఎక్కువ. ప్రవక్త సతీమణులు వారికి తల్లులు. ఇక దైవ గ్రంథానుసారం రక్త సంబంధీకులు (బంధువులు) సాధారణ విశ్వాసులకన్నా, ముహాజిర్లకన్నా పరస్పరం ఎక్కువ హక్కుదారులు. ఒకవేళ మీరు మీ స్నేహితుల యెడల సద్వ్యవహారం ఏదన్నా చేయదలిస్తే అది వేరే విషయం. ఇది గ్రంథంలో లిఖితమై ఉంది.

اَلنَّبِيُّ اَوْلٰى بِالْمُؤْمِنِيْنَ مِنْ اَنْفُسِهِمْ
وَاَزْوَاجُهٗۤ اُمَّهٰتُهُمْ ؕ وَاُولُوا الْاَرْحَامِ
بَعْضُهُمْ اَوْلٰى بِبَعْضٍ فِيْ كِتٰبِ اللّٰهِ مِنَ
الْمُؤْمِنِيْنَ وَالْمُهٰجِرِيْنَ اِلَّاۤ اَنْ
تَفْعَلُوْۤا اِلٰۤى اَوْلِيٰٓئِكُمْ مَّعْرُوْفًا ؕ كَانَ
ذٰلِكَ فِي الْكِتٰبِ مَسْطُوْرًا ﴿۶﴾

---

దైవప్రవక్త తన జీవితకాలంలో వ్యక్తిగతంగానూ,మరణానంతరం సూత్ర ప్రాయంగానూ విశ్వాసులపై అందరికన్నా ఎక్కువ హక్కు కలవాడు. ఎందుకంటే దైవప్రవక్త ప్రపంచంలో దేవుని ప్రత్యేక ప్రతినిధి అయి ఉంటాడు. దైవప్రవక్త ప్రబోధనల ఔన్నత్యాన్ని సుస్థిరంగా ఉంచటానికి ప్రజల దృష్టిలో ప్రవక్త అస్తిత్వం కూడా పవిత్ర అస్తిత్వంగా ఉండాలి. కడకు అతని సతీమణులు కూడా ప్రజల కొరకు తల్లుల మాదిరిగా ఆదరణీయులుగా ఖరారవ్వాలి. ప్రవక్త మరియు ఆయన సతీమణుల తర్వాత ముస్లిం సముదాయంలోని మిగిలిన జనుల సంబంధాలకు మూలం రక్త సంబంధాలు ధార్మిక అవసరాల దృష్ట్యా – తాత్కాలికంగా– బంధుత్వం లేని వారికి హక్కులలో భాగం కల్పించబడుతుంది. ఉదాహరణకు: హిజ్రత్ అనంతరం

మదీనాలో ముహాజిర్లకు – అన్సార్లకు మధ్య ఏర్పరచబడిన సోదర బంధం. అయితే శాశ్వత సామాజిక ఏర్పాట్ల దృష్ట్యా సిసలైన రక్త సంబంధీకులే ప్రథమ హక్కుదారులు. వారి హక్కు తిరుగులేనిది.

7.మేము ప్రవక్తల నుండి వారి వాగ్దానం తీసుకున్నప్పుడు – నీ నుండి, నూహ్ నుండి, ఇబ్రాహీమ్, మూసాల నుండి, ఇంకా మర్యమ్ కుమారుడగు ఈసా నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు – మేము వారి నుండి గట్టి వాగ్దానమే తీసుకున్నాము. 8.అల్లాహ్ సచ్ఛీలురను వారి సచ్ఛీలత గురించి ప్రశ్నించాలని. సత్య తిరస్కారుల కోసం ఆయన బాధా కరమయిన శిక్షను సిద్ధం చేసి ఉంచాడు.

وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّنَ مِيثَاقَهُمْ وَ
مِنْكَ وَمِنْ نُّوحٍ وَّ إِبْرٰهِيمَ وَمُوسٰى وَ
عِيسَى ابْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا مِنْهُمْ
مِّيثَاقًا غَلِيظًا ﴿٧﴾ لِّيَسْـَٔلَ الصّٰدِقِينَ عَنْ
صِدْقِهِمْ ۚ وَ أَعَدَّ لِلْكٰفِرِينَ عَذَابًا
أَلِيمًا ﴿٨﴾ ع

---

అల్లాహ్ మనిషిని పరీక్షించేందుకు పుట్టించాడు. అంటే ఈ ప్రపంచంలో అన్ని రకాల సాధన సంపత్తులను ఇచ్చి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉంచి, ప్రతి ఒక్కరి ఆచరణనుబట్టి వారికి బహుమానం వొసగటమో లేదా శిక్షించటమో చేయటం.

జీవితంలోని ఈ పరీక్ష వాంఛించే దేమిటంటే మనిషికి సిసలయిన పరిస్థితుల స్వరూపం గురించి తెలియపరచాలి. ఈ ఉద్దేశంతోనే అల్లాహ్ ప్రవక్తల పరంపరను ఏర్పరచాడు. ప్రవక్త ద్వారా సందేశం అందజేయడమన్నది లౌడ్‌స్పీకర్ ద్వారా ప్రకటన చేయటం వంటిది కాదు.అది ఎంతో సహనంతో కూడుకున్న పని. అందుకే సందేశాన్ని చేరవేసే ఈ సున్నిత కార్యాన్ని ఎంతో బాధ్యతాయుతంగా మరెంతో సంస్కారవంతంగా నెరవేర్చాలని ప్రవక్తల నుండి వాగ్దానం తీసుకోవటం జరిగింది. ఈ కార్యంలో ఎలాంటి లోటు కనబరచరాదని కూడా వారికి తాకీదు చేయబడింది.

9. విశ్వాసులారా! మీపై గల దైవాను గ్రహాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి. (శత్రు) సేనలు మీపై దండెత్తి వచ్చినప్పుడు, మేము వాటిపై ఓపెనుగాలిని పంపాము. మీకు కానరాని సైనిక దళాన్ని కూడా పంపాము. మీరు చేసేదంతా అల్లాహ్ చూసేవాడే.

يٰٓأَيُّهَا الَّذِينَ اٰمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللّٰهِ
عَلَيْكُمْ إِذْ جَآءَتْكُمْ جُنُودٌ فَأَرْسَلْنَا
عَلَيْهِمْ رِيحًا وَّجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَ
كَانَ اللّٰهُ بِمَا تَعْمَلُونَ بَصِيرًا ﴿٩﴾ إِذْ

10. వారు మీపైకి మీ ఎగువ వైపు
నుండి, దిగువ వైపు నుండీ దండెత్తి
వచ్చినప్పుడు (భయంతో) మీ కళ్లు
తిరిగిపోయాయి. మీ గుండెలు గొంతుల
దాకా వచ్చేశాయి. అల్లాహ్ గురించి ఆ
క్షణంలో మీరు రకరకాలుగా అనుమా
నించసాగారు. 11. ఆ సమయంలో
విశ్వాసులు పరీక్షించబడ్డారు. తీవ్రంగా
కుదిపివేయబడ్డారు.

جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ
مِنكُمْ وَإِذْ زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ
الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ بِاللَّهِ
الظُّنُونَا ﴿١٠﴾ هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَ
زُلْزِلُوا زِلْزَالًا شَدِيدًا ﴿١١﴾

---

అహ్జాబ్ యుద్ధ (హిజ్రీ-5) నేపథ్యంలో అవతరించిన సూక్తులివి. ఒకవైపు నుండి అరబ్బు తెగలు, మరో వైపునుండి యూదులు కలసి మదీనాపై దండెత్తిన సందర్భమది. దండెత్తి వచ్చిన వారి సంఖ్య 12 వేలు. ఈ భారీసేనా వాహినిని నిలువరించే శక్తి ముస్లింలకు లేదు. అయితే అల్లాహ్ తన ప్రత్యేక తంత్రం ద్వారా శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించాడు. నెల రోజుల మదీనా ముట్టడి తరువాత వారు స్వయంగా తోకముడిచారు.

ముస్లిం సముదాయంలోని మేలిమి సరకును-కల్తీ సరకు నుండి వేరుపరచటానికి ఇలాంటి పరీక్షా ఘడియలు ఎదురవుతాయి. మరో వైపు శత్రువులకు బుద్ధి చెప్పటం కూడా దీని ముఖ్యోద్దేశం అయి ఉంటుంది. అంటే దేవుడు స్వయంగా తన ధర్మాన్ని రక్షించుకుంటాడని, ఆయన ఎట్టి పరిస్థితిలోనూ తన ధర్మాన్ని పరాభవం పాలు కానివ్వడని శత్రువు తెలుసుకోవాలి.

12. అప్పుడు కపటులు, హృదయాలలో
రోగం ఉన్నవారు ఇలా అన్నారు: 'దేవుడు,
దైవప్రవక్త మనతో చేసిన వాగ్దానం
మోసం తప్ప మరేమీ కాదు.' 13. వారి
లోని ఒక వర్గం వారైతే, 'ఓ యస్రిబ్
(మదీనా) వాసులారా! ఇది మీరు ఆగ
వలసిన చోటు కాదు. తిరోన్ముఖులవ్వండి'
అని అనసాగారు. ఇంకొక వర్గం వారు
దైవప్రవక్త నుండి సెలవు కోరుతూ, 'మా
ఇండ్లు సురక్షితంగా లేవు' అన్నారు.
నిజానికి అవి సురక్షితంగానే ఉన్నాయి.
కాకపోతే వారు పలాయనం చిత్తగించా

وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي
قُلُوبِهِم مَّرَضٌ مَّا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ
إِلَّا غُرُورًا ﴿١٢﴾ وَإِذْ قَالَت طَّائِفَةٌ
مِّنْهُمْ يَا أَهْلَ يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ
فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِّنْهُمُ
النَّبِيَّ يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ ۛ
وَمَا هِيَ بِعَوْرَةٍ ۛ إِن يُرِيدُونَ إِلَّا

లనుకున్నారు. 14. ఒకవేళ (మదీనా) నగరం నలువైపుల నుండీ ఎవరయినా చొచ్చుకు వచ్చి, అరాచకం సృష్టించమని వారికి పిలుపు ఇచ్చి ఉంటే, వారు ఏమాత్రం తాత్సారం చేయకుండా ఒప్పేసుకునేవారు. 15. తాము వెన్ను చూపబోమని లోగడ వారు దైవానికి మాటిచ్చి ఉన్నారు. అల్లాహ్‌తో చేసిన బాస గురించి వారు అవశ్యంగా ప్రశ్నించబడతారు. 16. వారికి చెప్పు: 'మీరు చావు నుండి లేదా చంపబడటం నుండి భయపడి పారిపోతే, ఈ పారిపోవటం మీకు ఎంతమాత్రం ఉపయోగపడదు. అట్టి పరిస్థితిలో మీకు కేవలం కొన్నాళ్ళ పాటు లాభంపొందే అవకాశమే దొరుకుతుంది.' 17.చెప్పండి: 'ఒకవేళ అల్లాహ్ మీకేదన్నా నష్టం కలుగజేస్తే లేదా ఆయన మీపై దయదలిస్తే ఆయన పట్టు నుండి మిమ్మల్ని రక్షించగల వారెవరు?' వారు అల్లాహ్‌కు వ్యతిరేకంగా ఏ రక్షకుణ్ణీ, మరే మద్దతుదారుణ్ణీ పొందలేరు.

فِرَارًا ﴿١٣﴾ وَلَوْ دُخِلَتْ عَلَيْهِمْ مِّنْ
أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَآتَوْهَا وَمَا
تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾ وَلَقَدْ كَانُوا
عَاهَدُوا اللَّهَ مِن قَبْلُ لَا يُوَلُّونَ
الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾
قُل لَّن يَنفَعَكُمُ الْفِرَارُ إِن فَرَرْتُم
مِّنَ الْمَوْتِ أَوِ الْقَتْلِ وَإِذًا لَّا تُمَتَّعُونَ
إِلَّا قَلِيلًا ﴿١٦﴾ قُلْ مَن ذَا الَّذِي يَعْصِمُكُم
مِّنَ اللَّهِ إِنْ أَرَادَ بِكُمْ سُوءًا أَوْ
أَرَادَ بِكُمْ رَحْمَةً ۚ وَلَا يَجِدُونَ لَهُم
مِّن دُونِ اللَّهِ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿١٧﴾

---

అహ్జాబ్ యుద్ధంలో పొంచి ఉన్న ప్రమాదాలను చూసి కపటులు కలవరం చెందారు. యుద్ధరంగం నుండి పారిపోయేందుకు కుంటిసాకులు వెతికారు. కాని నిజమయిన విశ్వాసులు మాత్రం అల్లాహ్‌పై భారం మోపి కదనరంగంలో మొక్కవోని సాహసం కనబరిచారు. వెనుకా ముందూ తమకు అండగా దేవుడున్నాడని వారికి తెలుసు. ఇస్లాం విరోధులకు భయపడి పారిపోవటమంటే తమను తాము ప్రమాదంలో పడవేసుకోవటమేనని కూడా వారికి తెలుసు. శత్రువుకు దీటుగా నిలబడితే దైవసహాయం అందుతుందని, ఒకవేళ తాము ఇస్లాం శిబిరాన్ని విడిచి పారిపోతే ప్రపంచంలోనూ వినాశం తప్పదని, పరలోకంలోనయితే దేవుని పట్టునుండి తమను ఎవరూ కాపాడలేరని కూడా వారు తెలుసుకున్నారు.

18. మీలో (యుద్ధం నుండి) ఇతరులను ఆపుతున్నదెవరో, తమ సోదరులనుద్దే

قَدْ يَعْلَمُ اللَّهُ الْمُعَوِّقِينَ مِنكُمْ

శించి, 'మా పంచన చేరండి' అని చెబు
తున్నదెవరో అల్లాహ్‌కు తెలుసు. వారు
ఎప్పుడోగాని కదన రంగానికి కదలి
రారు. 19. వారు మీ యెడల లోభత్వం
ప్రదర్శిస్తారు. అయితే భయాందోళనల
పరిస్థితి ఆసన్నమైనపుడు, మరణ ఘడి
యలు దాపురించిన వ్యక్తి కనుగ్రుడ్లు
త్రిప్పినట్లుగా వారు నీ వైపు చూడటం
నీవు గమనిస్తావు. తరువాత ఆపత్కాలం
తొలగిపోయినపుడు ధనాశకొద్దీ తమ
పదునయిన నాలుకలతో వాక్చాతుర్యాన్ని
ప్రదర్శిస్తూ నీ వద్దకు వస్తారు. అసలు
వారు విశ్వసించనే లేదు. అందుకే
అల్లాహ్ వారి కర్మలను వృథా గావిం
చాడు. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా
తేలిక. 20. సైనిక కూటములు ఇంకా
వెళ్ళలేదని వారనుకుంటున్నారు. ఒకవేళ
ఆ సైనిక దళాలు మళ్ళీ దండెత్తి వస్తే,
తాము పల్లెటూళ్ళల్లో, అక్కడి బైతుల
మధ్యన ఉండి, అక్కడి నుండే మీ
సమాచారం తెలుసుకోవటానికి ఇష్టపడ
తారు. ఒకవేళ వారు మీతో ఉన్నప్పటికీ
యుద్ధంలో అరుదుగానే పాల్గొంటారు.

وَالْقَآئِلِيْنَ لِاِخْوَانِهِمْ هَلُمَّ اِلَيْنَا ۚ
وَلَا يَاْتُوْنَ الْبَاْسَ اِلَّا قَلِيْلًا ﴿١٨﴾
اَشِحَّةً عَلَيْكُمْ ۚ فَاِذَا جَآءَ الْخَوْفُ
رَاَيْتَهُمْ يَنْظُرُوْنَ اِلَيْكَ تَدُوْرُ اَعْيُنُهُمْ
كَالَّذِيْ يُغْشٰى عَلَيْهِ مِنَ الْمَوْتِ ۚ فَاِذَا
ذَهَبَ الْخَوْفُ سَلَقُوْكُمْ بِاَلْسِنَةٍ
حِدَادٍ اَشِحَّةً عَلَى الْخَيْرِ ۗ اُولٰٓئِكَ لَمْ
يُؤْمِنُوْا فَاَحْبَطَ اللّٰهُ اَعْمَالَهُمْ ۗ وَ
كَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿١٩﴾
يَحْسَبُوْنَ الْاَحْزَابَ لَمْ يَذْهَبُوْا ۚ وَ
اِنْ يَّاْتِ الْاَحْزَابُ يَوَدُّوْا لَوْ اَنَّهُمْ
بَادُوْنَ فِي الْاَعْرَابِ يَسْاَلُوْنَ عَنْ
اَنْۢبَآئِكُمْ ۗ وَلَوْ كَانُوْا فِيْكُمْ مَّا قٰتَلُوْٓا اِلَّا
قَلِيْلًا ﴿٢٠﴾ ع ١٨

---

ఒక వ్యక్తి త్యాగం చేయవలసిన క్షణంలో వెనుకంజవేసినట్లయితే అతనిలో ఒకింత సిగ్గు జనిస్తుంది. అతను కళ్లల్లో కళ్లు కలిపి మాట్లాడలేడు.

మరో వ్యక్తి పరిస్థితి ఎలాంటిదంటే అతనెలాగూ త్యాగం చేయడు. ఇతరులను కూడా త్యాగభావం నుండి ఆపుతాడు. తాను చెడు చేసినదిగాక ఇతరులను కూడా మంచి నుండి ఆపటం అంటే యిదే. చెడు క్షంతవ్యం కాగలదేమోగాని, మంచి నుండి ఇతరులను ఆపటం మాత్రం క్షమార్హం కాదు.

ఈ విధమయిన కుల్లుమోతు తనం ఉన్నవారు పైకి ఒక మంచి పనిచేసినా దానికెలాంటి విలువ ఉండదు. ఎందుకంటే సదాచరణకు ప్రాణం సంకల్పశుద్ధి. కాని వారిలో లోపించింది అదే.

ప్రాపంచిక వ్యామోహంలో దారుణంగా చిక్కుకుపోయిన వారే దైవధర్మం కొరకు త్యాగం చేయరు. మనిషి తన ప్రపంచాన్ని కాపాడుకోవటానికి తన ధర్మాన్ని వదులుకుంటాడు. అందుకే ఇలాంటి వారు గోడ మీద పిల్లిలాగా అటూఇటూ చూస్తూ ఉంటారు. ధర్మంలో ఎక్కడయినా ప్రాపంచిక ప్రయోజనం కూడా కలసి ఉందనుకుంటే తమ వాక్చాతుర్యానికి పదును పెడతారు. ఆ విధంగా ధర్మంతో తమ అనుబంధాన్ని చాటుకుని వీలయినంత అధికంగా లబ్ధి పొందజూస్తారు. కాని ధర్మం కోసం త్యాగం చేయవలసి ఉన్నచోట వారెలాంటి ఆసక్తి చూపరు.

21. మీ కొరకు దైవప్రవక్తలో అత్యుత్తమ
ఆదర్శం ఉంది – అల్లాహ్‌ను, అంతిమ
దినాన్ని ఆశిస్తూ, అల్లాహ్‌ను అత్యధి
కంగా స్మరించే ప్రతి ఒక్కని కొరకు.
22. విశ్వసించినవారు సైనిక కూటము
లను చూసినపుడు ఇలా అన్నారు:
‘అల్లాహ్, ఆయన ప్రవక్త మనతో
వాగ్దానం చేసినది ఇదే. అల్లాహ్,
ఆయన ప్రవక్త చెప్పింది నిజం.’ అది
వారి విశ్వాసాన్ని, విధేయతా భావాన్ని
మరింత అధికం చేసింది. 23.
అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని నిజం చేసి
చూపిన వారు కూడా విశ్వాసులలో
ఉన్నారు. వారిలో కొందరు తమ
కర్తవ్యాన్ని నెరవేర్చగా, మరికొందరు (ఆ
సువర్ణావ కాశం) కొరకు ఎదురుచూస్తు
న్నారు. వారు (తమ పట్టుదలలో)
ఏమాత్రం మార్పు రానివ్వలేదు. 24
–అల్లాహ్ సచ్ఛీలురకు వారి సచ్ఛీలతా
పురస్కారం ఇవ్వటానికి, ఇంకా తాను
కోరితే కపటు లను దండించటానికి లేదా
వారి పశ్చా త్తాపాన్ని ఆమోదించటానికి!
నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు,
దయాకరుడు.

لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ
حَسَنَةٌ لِّمَنْ كَانَ يَرْجُوا اللّٰهَ وَالْيَوْمَ
الْاٰخِرَ وَذَكَرَ اللّٰهَ كَثِيْرًا ﴿٢١﴾ وَلَمَّا رَاَ
الْمُؤْمِنُوْنَ الْاَحْزَابَ ۙ قَالُوْا هٰذَا مَا
وَعَدَنَا اللّٰهُ وَرَسُوْلُهٗ وَصَدَقَ اللّٰهُ وَ
رَسُوْلُهٗ ۫ وَمَا زَادَهُمْ اِلَّاۤ اِيْمَانًا
وَّتَسْلِيْمًا ﴿٢٢﴾ مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ
صَدَقُوْا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ ۚ فَمِنْهُمْ
مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ ۖ وَ
مَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿٢٣﴾ لِّيَجْزِيَ اللّٰهُ
الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ
الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ اَوْ يَتُوْبَ عَلَيْهِمْ ؕ
اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٢٤﴾

---

దైవప్రవక్త మరియు ప్రవక్త ప్రియ సహచరుల జీవితాలు ప్రళయ దినం వరకూ విశ్వాసుల కొరకు ఆదర్శప్రాయం. పరలోకాన్ని ఆశించటం అంటే ఏమిటి?

అల్లాహ్‌ను స్మరించటం అంటే అసలు అర్ధం ఏమిటి? కష్టకాలంలో నిలకడ చూపటం అని దేనినంటారు? దైవవాగ్దానాలపై భరోసా ఎలా చేయాలి? విశ్వాసంలో పెంపుదల అంటే ఏమిటి? అదెలా సిద్ధిస్తుంది? దైవంతో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చటం ఎలా? ఇత్యాది విషయాలలో దైవప్రవక్త (స) జీవితం నుండి విశ్వాసులు నేర్చుకోవలసింది ఎంతో ఉంది.

ఈ విషయాలలో దైవప్రవక్త, ఆయన ప్రియసహచరులు నెలకొల్పిన ఆదర్శం సాటిలేనిది. కఠినాతి కఠిన ఘడియలలో కూడా వారు ఎలాంటి బలహీనత చూపలేదు. వారు ప్రతి వ్యవహారంలోనూ ఇస్లామీయ భావనను ప్రస్ఫుటం చేశారు. ప్రతి విషయంలోనూ ఇస్లామీయ నడవడిని నిరూపించుకున్నారు. పరీక్షా గడియ రాక ముందు కూడా వారు సత్యంపై నిలబడ్డారు. పరీక్షా గడియ వచ్చిన తరువాత కూడా సత్యంపైనే నిలబడ్డారు.

దైవసమక్షంలో పరీక్షించకుండా ఎవరి తీర్పు కూడా చేయబడదన్న దానికి కూడా దైవప్రవక్త (స), ప్రవక్త సహచరుల జీవితాలు ఆదర్శప్రాయమే. సిసలయిన విశ్వాసులెవరో, కల్తీ సరుకు ఏదో తెలుసుకోవటానికి దేవుడు గడ్డు పరిస్థితులను సృష్టిస్తూ ఉంటాడు. దైవశాసనంలో ఎవరికీ మినహాయింపు లేదు–గతంలో గానీ, భవిష్యత్తోగాని.

25. దేవుడు సత్యతిరస్కారులను వారి ఆగ్రహ స్థితిలోనే తిరోన్ముఖుల్ని చేశాడు. వారి మనోరథం ఏదీ ఈడేర లేదు. విశ్వాసుల తరఫున పోరాడటానికి అల్లాహ్‌యే సరిపోయాడు. అల్లాహ్ మహాబలుడు, సర్వాధిక్యుడు. 26. దండయాత్ర చేసిన వారితో కుమ్మక్కు అయిన గ్రంథవహులను కూడా అల్లాహ్ వారి కోటల నుండి క్రిందికి దించేశాడు. వారి గుండెల్లో గుబులు పుట్టించాడు. (తత్ఫలితంగానే) మీరు వారిలోని ఒక వర్గం వారిని వధించసాగారు, ఒక వర్గం వారిని బందీలుగా పట్టుకోసాగారు.

وَرَدَّ اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ
يَنَالُوْا خَيْرًا ۚ وَكَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ
الْقِتَالَ ۚ وَكَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿٢٥﴾
وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ
الْكِتٰبِ مِنْ صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ
قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا تَقْتُلُوْنَ
وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿٢٦﴾ وَاَوْرَثَكُمْ
اَرْضَهُمْ وَدِيَارَهُمْ وَاَمْوَالَهُمْ
وَاَرْضًا لَّمْ تَطَـُٔوْهَا ۚ وَكَانَ اللّٰهُ عَلٰى

27. ఆయన వారి భూములకు, వారి నివాస గృహాలకు, వారి సిరిసంపదలకు మిమ్మల్ని వారసులుగా చేశాడు. మీరు కాలుమోపని భూభాగాన్ని కూడా (ఆయన మీకు స్వాధీనపరిచాడు). అల్లాహ్ ఏదయినా సరే చేయగల దక్షత కలవాడు.

ع كُلِّ شَيْءٍ قَدِيْرًا ۝٢٧

---

కందక (అహ్జాబ్) యుద్ధంలో పరిస్థితులు చాలా క్లిష్టంగా మారాయి. కాని ముఖాముఖి యుద్ధం మాత్రం జరగలేదు. అల్లాహ్ విశ్వాసులను పరీక్షించాడు. కడకు తుఫానును, దైవదూతలను పంపి శత్రు సేనలలో తీవ్రమయిన భయోత్పాతం సృష్టించాడు.దాంతో శత్రువులు స్వయంగా కదనరంగం వీడి పలాయనం చిత్తగించారు.

మదీనాలోని యూదులు (బనూ ఖురైజా) అంతకుముందు ముస్లింలతో నిర్యుద్ధ సంధి చేసుకుని ఉన్నారు. కాని అహ్జాబ్ యుద్ధ సందర్భంగా యూదులు సంధిని అతిక్రమించి మోసం చేశారు. వారు ముష్రిక్కులతో కుమ్మక్కయ్యారు. సైనిక కూటములు మదీనా విడిచి వెళ్ళిన తరువాత దైవాజ్ఞననుసరించి మహాప్రవక్త (సఅసం) బనూ ఖురైజా బస్తీలపై దండయాత్ర చేశారు. ఇస్లామీయ సైన్యం వారి కోటల్ని దిగ్బంధం చేసింది. 25 రోజుల వరకూ ఈ ముట్టడి కొనసాగింది. చివరకు వారి అభ్యర్థనపై సాద్ బిన్ ముఆజ్ తీర్పరిగా నియమితులయ్యారు.ముఆజ్ వారి గ్రంథమైన తౌరాతు ప్రకారం అపరాధులకు శిక్ష విధించారు. బనూ ఖురైజాలోని యువకులందరికీ మరణదండన విధించబడింది. స్త్రీలు, పిల్లలు ఖైదీలుగా పట్టుకోబడ్డారు. వారి ఆస్తులు, సొమ్ములు వశపరచుకోబడ్డాయి. (ద్వితీయోపదేశకాండము-20:13-14 ఆధారంగా)

28. ఓ ప్రవక్తా! నీ సతీమణులకు చెప్పు: 'మీరు గనక ప్రాపంచిక జీవితాన్ని, దాని కళాకాంతులను కోరుకునే వారైతే రండి, నేను మీకు కొంత సామగ్రిని ఇచ్చి ఉత్తమ రీతిలో సెలవు

يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ
كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا
فَتَعَالَيْنَ اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ

سَرَاحًا جَمِيلًا ﴿٢٨﴾ وَإِنْ كُنْتُنَّ تُرِدْنَ
اللَّهَ وَرَسُولَهُ وَالدَّارَ الْآخِرَةَ فَإِنَّ
اللَّهَ أَعَدَّ لِلْمُحْسِنَاتِ مِنْكُنَّ أَجْرًا
عَظِيمًا ﴿٢٩﴾ يَا نِسَاءَ النَّبِيِّ مَنْ يَأْتِ
مِنْكُنَّ بِفَاحِشَةٍ مُبَيِّنَةٍ يُضَاعَفْ لَهَا
الْعَذَابُ ضِعْفَيْنِ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى
اللَّهِ يَسِيرًا ﴿٣٠﴾

ఇస్తాను. 29. ఒకవేళ మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, పరలోక నెలవును కోరుకుంటున్నట్లయితే, నిశ్చయంగా అల్లాహ్ మీలోని సౌశీల్యవతుల కోసం గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు.' 30.ప్రవక్త సతీమణులారా! మీలో ఎవరయినా సరే స్పష్టంగా నీతిమాలిన పనికి పాల్పడితే, ఆమెకు రెండింతల దండన విధించబడుతుంది. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా తేలిక.

---

హిజ్రత్ (మక్కా నుండి మదీనాకు చేసిన వలస) ముస్లింలను ఆర్థికంగా కోలుకోకుండా చేసింది. దానికి తోడు హిజ్రత్ అనంతరం ఇస్లాం శత్రువులు ముస్లింలను నిరంతర యుద్ధాలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. తత్ఫలితంగా ముస్లింల ఆర్థిక పరిస్థితులు బాగా దెబ్బతిన్నాయి.

దీని ప్రభావం అందరికన్నా ఎక్కువగా దైవప్రవక్త (సఅసం)పై పడింది. నిత్యావసర వస్తువులు కూడా ఆయన ఇంటివారికి సమకూరేవి కావు. కడకు ఆయన (స) సతీమణులు ఒకింత ఆవేదనతో ఇంటి ఖర్చులు కాస్త పెంచమని అడగటం మొదలెట్టారు.

వారు అడిగింది నిత్యావసరాలకు సరిపడా డబ్బే. కాని అల్లాహ్ దీనిని సయితం ప్రాపంచిక తళుకు బెళుకులతో పోల్చాడు. నిజానికి ఇది అభివ్యక్తిలో తీవ్రత మాత్రమే. అలాగే 'నీతి బాహ్యత' అనే పదం కూడా అభివ్యక్తిలో తీవ్రత దృష్ట్యానే వచ్చింది. ఇస్లాం ప్రవక్త(సఅసం) చరిత్రలో అత్యంత కీలకమయిన కార్యాల కొరకు నియుక్తులయ్యారు. షిర్క్‌ను అంతమొందించి తౌహీద్ (ఏకేశ్వరోపాసన)ను స్థాపించటం ఆయన ప్రధానకార్యం. ఇలాంటి పరిస్థితిలో ఏ ఇతర వస్తువుకు కూడా ఆయన ప్రాధాన్యత యివ్వటం సాధ్యం కాదు.అందుకే ప్రవక్త సతీమణుల నుద్దేశ్యించి; సహనంతో, ఉన్నదాంతో సరిపెట్టుకుంటూ దైవప్రవక్తతో ఉండండి. లేదంటే ఉత్తమరీతిలో విడిపోండి అని సెలవీయబడింది. కుటుంబ సమస్యలను సృష్టించి ప్రవక్త మానసిక ఏకాగ్రతను దెబ్బ తీయడం ఏ విధంగానూ సహించరాని విషయమని తాకీదు చేయబడింది.

◆ 31. మరి మీలో ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయురాలై ఉండి, సత్క్రియలాచరిస్తుందో ఆమెకు మేము రెండింతల పుణ్యఫలాన్ని ఇస్తాము. ఇంకా మేమామె కోసం గౌరవప్రదమైన ఉపాధిని సిద్ధం చేసి ఉంచాము. 32. ప్రవక్త సతీమణులారా! మీరు సామాన్య మహిళల వంటివారు కారు. మీరు గనక దైవభీతి గలవారే అయితే, సుతి మెత్తని శైలిలో మాట్లాడకండి. తత్కారణంగా మనసులో రోగం ఉన్నవాడు పేరాశకు లోను కావచ్చు. అందుకే మాట్లాడితే నిర్దిష్టంగా – నిష్కర్షగా– మాట్లాడండి.

وَمَنْ يَّقْنُتْ مِنْكُنَّ لِلّٰهِ وَرَسُوْلِهٖ وَ
تَعْمَلْ صَالِحًا نُّؤْتِهَآ اَجْرَهَا مَرَّتَيْنِ
وَ اَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيْمًا ﴿٣١﴾
يٰنِسَآءَ النَّبِيِّ لَسْتُنَّ كَاَحَدٍ مِّنَ النِّسَآءِ
اِنِ اتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ بِالْقَوْلِ
فَيَطْمَعَ الَّذِيْ فِيْ قَلْبِهٖ مَرَضٌ وَّ قُلْنَ
قَوْلًا مَّعْرُوْفًا ﴿٣٢﴾

ప్రవక్త సతీమణులకు సమాజంలో ఒక విధంగా నాయకత్వ స్థానం ఉండేది. ఇలాంటి వారు సత్యం కొరకు సామాన్యుల కన్నా ఎక్కువ త్యాగమే చేయవలసి ఉంటుంది. అందుకే అల్లాహ్ అలాంటి వారికి రెట్టింపు బహుమానం ఇస్తానని వాగ్దానం చేశాడు. వారు ఆచరణ నిమిత్తం వేరితరులకన్నా సంకల్పబలం కలిగి ఉంటారు. అందుకే వారు తమ సదాచరణకు మూల్యం కూడా వేరితరులకన్నా ఎక్కువ పొందుతారు.

ప్రవక్త సతీమణుల ఈ వైశిష్ట్యం వల్లనే సామాన్యులు వారిని పదేపదే సంప్రతిస్తూ ఉంటారు. ప్రజలు ధార్మిక విషయాలలో మార్గదర్శకత్వం నిమిత్తం, సందేహాల నివృత్తి కోసం వారివద్దకు వస్తూ ఉండేవారు. అందుకే ఇతరులతో మాట్లాడేటప్పుడు సూటిగా, నిర్ద్వంద్వంగా మాట్లాడండి అని ఆజ్ఞాపించటం జరిగింది.

33. మీరు మీ ఇంటిపట్టునే ఆగి ఉండండి. పూర్వం అజ్ఞాన కాలంలో మాదిరిగా అలంకరణను చూపుతూ తిరగకండి. నమాజును స్థాపించండి. జకాత్ ఇస్తూ ఉండండి. దైవానికి,

وَقَرْنَ فِيْ بُيُوْتِكُنَّ وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ
الْجَاهِلِيَّةِ الْاُوْلٰى وَ اَقِمْنَ الصَّلٰوةَ وَ
اٰتِيْنَ الزَّكٰوةَ وَاَطِعْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ

إِنَّمَا يُرِيدُ اللَّهُ لِيُذْهِبَ عَنكُمُ
الرِّجْسَ أَهْلَ الْبَيْتِ وَيُطَهِّرَكُمْ
تَطْهِيرًا ﴿٣٣﴾ وَاذْكُرْنَ مَا يُتْلَىٰ فِي
بُيُوتِكُنَّ مِنْ آيَاتِ اللَّهِ وَالْحِكْمَةِ ۚ إِنَّ
اللَّهَ كَانَ لَطِيفًا خَبِيرًا ﴿٣٤﴾ ع

దైవప్రవక్తకు విధేయత చూపండి. ప్రవక్త ఇంటివారలైన మీ నుండి కాలుష్యాన్ని దూరం చేయాలని, మిమ్మల్ని సర్వ విధాలా పరిశుద్ధ పరచాలని దేవుడు అభిలషిస్తున్నాడు. 34. మీ ఇండ్లల్లో జరిగే దైవవచనాల పారాయణాన్ని, వివేకవంతమైన బోధనలను జ్ఞాపక ముంచుకోండి. నిశ్చయంగా అల్లాహ్ సూక్ష్మదృష్టికలవాడు, అన్నీ తెలిసినవాడు.

ఇక్కడ ప్రవక్త సతీమణులను సంబోధిస్తూ ముస్లిం మహిళలకు సర్వసామాన్య మైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. వారు తమ ఇండ్లలో ఎలా ఉండాలో సూచించబడింది. వారు సూత్రప్రాయంగా తమ ఇంటి పరిధిలో ఉండాలి. ప్రాపంచిక వ్యామోహం గల స్త్రీల మాదిరిగా అందాలకరణలను ప్రదర్శించటం వారి లక్ష్యమై ఉండరాదు. వారు దైవారాధన చేసేవారై ఉండాలి. వారు తమ సంపదను దైవమార్గంలో ఖర్చు చేస్తూ ఉండాలి. జీవన వ్యవహారాలలో ఎప్పుడు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశం లభించినా వెంటనే దానిని అవలంబించాలి. వారు ధర్మావగాహనను పెంపొందించుకునేందుకు యత్నించాలి.

ఈ రకమయిన జీవన సరళి మాత్రమే మనిషిలో సౌశీల్యాన్ని, పారిశుద్ధ్యాన్ని పెంపొందిస్తుంది. పరిశుద్ధ జీవితం గడిపేవానినే అల్లాహ్ ఇష్టపడతాడు.

إِنَّ الْمُسْلِمِينَ وَالْمُسْلِمَاتِ وَالْمُؤْمِنِينَ
وَالْمُؤْمِنَاتِ وَالْقَانِتِينَ وَالْقَانِتَاتِ
وَالصَّادِقِينَ وَالصَّادِقَاتِ وَالصَّابِرِينَ
وَالصَّابِرَاتِ وَالْخَاشِعِينَ وَالْخَاشِعَاتِ
وَالْمُتَصَدِّقِينَ وَالْمُتَصَدِّقَاتِ
وَالصَّائِمِينَ وَالصَّائِمَاتِ وَالْحَافِظِينَ
فُرُوجَهُمْ وَالْحَافِظَاتِ وَالذَّاكِرِينَ اللَّهَ

35. నిశ్చయంగా విధేయులైన పురుషులు – విధేయతా భావం గల స్త్రీలు, విశ్వాసులైన పురుషులు – విశ్వసించిన స్త్రీలు, ఆజ్ఞాపాలన చేసే పురుషులు – ఆజ్ఞలను శిరసావహించే వనితలు, సచ్ఛీలురైన పురుషులు – సత్యశీలత గల మహిళలు, సహనమూర్తులైన పురుషులు – సహనవతులైన స్త్రీలు, అణకువ గల పురుషులు – అణకువ గల అతివలు, దానధర్మాలు చేసే పురుషులు – దాతృ గుణం గల వనితలు, ఉపవాసాలుండే పురుషులు – ఉపవాసాలుండే మగు

كَثِيرًا وَالذَّاكِرَاتِ أَعَدَّ اللَّهُ لَهُم
مَّغْفِرَةً وَأَجْرًا عَظِيمًا ﴿٣٥﴾

వలు, తమ మర్మస్థానాలను కాపాడుకునే పురుషులు – కాపాడుకునే మహిళా మణులు, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషులు – స్మరించే స్త్రీలు – వీరి కొరకు అల్లాహ్ క్షమాపణను, గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు.

దేవుడు ఒక పురుషునిలోనయినా, ఒక స్త్రీలోనయినా ఈ క్రింది సుగుణాలను చూడదలుస్తున్నాడు: ఇస్లాం, విశ్వాసం (ఈమాన్), విధేయతాభావం, సచ్ఛీలత, సహనం,అణకువ,దాతృస్వభావం, ఉపవాసాలు పాటించటం, సౌశీల్యం, దైవ ధ్యానం.

ఈ పది గుణాలలో ఇస్లామీయ విశ్వాసం, ఇస్లామీయ నడవడి ఇమిడి ఉన్నాయి. దైవసన్నిధిలో క్షమాభిక్షను, బహుమానాన్ని పొందదలచిన ప్రతి వ్యక్తీ ఈ సుగుణాలను అలవరచుకోవాలి. అంటే అతను దైవాదేశాల ముందు తల ఒగ్గాలి. అతను అల్లాహ్‌పై దృఢ నమ్మకం కలిగి ఉండాలి. అతను పూర్తి ఏకాగ్రతతో దైవానికి అంకితం అవ్వాలి. అతని జీవితంలో మాటలకు – చేతులకు మధ్య వైరుధ్యం ఉండకూడదు. దైవ మార్గంలో అతను నిలకడ కలిగి ఉండాలి. దేవుని ఔన్నత్యభావన అతనిలో అణకువ, అశక్తతను జనింపజేయాలి. అతను ఇతరుల అవసరాలను తీర్చటం తన బాధ్యతగా భావించాలి. అతను ఉపవాసాలు పాటించి, తద్వారా ఆత్మనిగ్రహం పెంపొందించుకుంటూ ఉండాలి. అతను కామాంధుడుగా ప్రవర్తించకుండా ఇంద్రియ నిగ్రహాన్ని అలవరుచుకోవాలి. శీలవంతుడుగా జీవించాలి. అతని రేయింబవళ్ళు దైవనామస్మరణలో గడచిపోవాలి.

ఈ సుగుణాలు పురుషులలోనే కాదు, స్త్రీలలోనూ అవశ్యంగా ఉండాలి. ఏ స్త్రీ అయినా, ఏ పురుషుడయినా ఈ పది సుగుణాలతో గుణవంతులై ఉన్నప్పుడే వారు దైవసన్నిధిలో స్వీకారయోగ్యులవుతారు.

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى
اللَّهُ وَرَسُولُهُ أَمْرًا أَن يَكُونَ لَهُمُ
الْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ وَمَن يَعْصِ
اللَّهَ وَرَسُولَهُ فَقَدْ ضَلَّ ضَلَالًا مُّبِينًا ﴿٣٦﴾

36. ఏదేని వ్యవహారంలో దైవం మరియు దైవప్రవక్త ఒక నిర్ణయం గైకొన్నప్పుడు విశ్వాసి అయిన పురుషునికి గానీ, విశ్వసించిన స్త్రీకి గానీ ఆ వ్యవహారంలో స్వీయ నిర్ణయం తీసుకునే అధికారం మిగిలి ఉండదు. ఒకవేళ ఎవరయినా దైవాన్ని, ఆయన ప్రవక్తను ఎదిరిస్తే, అతను స్పష్టమయిన మార్గభ్రష్టత్వంలో పడిపోయినట్లే.

మానవుడు స్వతంత్రునిగా పుట్టించబడ్డాడు. అతను తన ఈ స్వయం ప్రతిపత్తిని దైవానికి అర్పించుకోవాలి. ఈ సమర్పణా భావమే ఈ లోకంలో మానవుని సిసలయిన పరీక్ష. ఈ సున్నితమయిన పరీక్షలో నెగ్గుకు వచ్చినవాడే సన్మార్గగామి.

దీనికొక ఉదాహరణ తొలికాలంలో హజ్రత్ జైద్ – హజ్రత్ జైనబ్ (ర.అ.) నికాహ్ సంఘటన. జైద్ స్వేచ్ఛ పొందిన ఒక బానిస. దీనికి భిన్నంగా హజ్రత్ జైనబ్ ఖురైష్ ఉన్నత వంశస్థురాలు. ఆమె ఉమైమా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ కూతురు. దైవప్రవక్త (స) జైనబ్ వివాహాన్ని జైద్‌తో జరిపించగోరినప్పుడు జైనబ్ కుటుంబీకులు మానసికంగా సుముఖంగా లేరు. జైనబ్ స్వయంగా ఇలా అన్నారు: انا خير منه نسباً (నేను వంశపరంగా జైద్ కన్నా శ్రేష్ఠురాలిని). కాని వారికి ఖుర్ఆన్‌లోని ఈ ఆయత్‌ను వినిపించినప్పుడు వెంటనే అంగీకరించారు. హిజ్రీ 4వ యేట ఈ వివాహం జరిగింది. ఇదే ఇస్లాం నైజం. ఈ నైజమే ప్రతి ముస్లిం స్త్రీ పురుషునిలో ఉండాలి.

37. (ప్రవక్తా! ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకో) దేవుడు అనుగ్రహించిన, నీవు సయితం అనుగ్రహించిన వ్యక్తితో, 'నీ భార్యను ఆపి ఉంచుకో. దైవానికి భయ పడు' అని నీవు నచ్చజెబుతూ ఉండే వాడివి. దేవుడు బయట పెట్టదలచిన విషయాన్ని నీవు నీ మనసులో దాచి పెట్టావు. నీవు జనులకు భయపడుతూ ఉండేవాడివి. వాస్తవానికి నీ భయభక్తు లకు అల్లాహ్‌యే ఎక్కువ హక్కుదారుడు. మరి జైద్ ఆమెతో తన లాంఛనాల న్నింటినీ పూర్తిచేసిన పిమ్మట (విడాకు లిచ్చిన మీదట), మేము నీతో ఆమె నికాహ్ జరిపించాము – దత్తపుత్రులు తమ భార్యలకు ఇష్టపూర్వకంగా విడాకు లిచ్చిన తరువాత, (విడాకులు పొందిన) వారి భార్యలను వివాహమాడటంలో విశ్వాసులు ఎలాంటి సంకోచానికి లోను కారాదని మేమిలా చేశాము. అల్లాహ్ ఆజ్ఞ అమల్లోకి రావలసినదే.

وَإِذْ تَقُولُ لِلَّذِىٓ أَنْعَمَ ٱللَّهُ عَلَيْهِ
وَأَنْعَمْتَ عَلَيْهِ أَمْسِكْ عَلَيْكَ
زَوْجَكَ وَٱتَّقِ ٱللَّهَ وَتُخْفِى فِى نَفْسِكَ
مَا ٱللَّهُ مُبْدِيهِ وَتَخْشَى ٱلنَّاسَ وَٱللَّهُ
أَحَقُّ أَن تَخْشَىٰهُ فَلَمَّا قَضَىٰ زَيْدٌ
مِّنْهَا وَطَرًا زَوَّجْنَٰكَهَا لِكَىْ لَا يَكُونَ
عَلَى ٱلْمُؤْمِنِينَ حَرَجٌ فِىٓ أَزْوَٰجِ
أَدْعِيَآئِهِمْ إِذَا قَضَوْا۟ مِنْهُنَّ وَطَرًا وَ
كَانَ أَمْرُ ٱللَّهِ مَفْعُولًا ﴿٣٧﴾

హజ్రత్ జైద్‌తో హజ్రత్ జైనబ్ వివాహం హి.శ. 4వ సంవత్సరం జరిగింది. కాని ఈ వివాహ బంధం అట్టే కాలం నిలువలేదు. మరుసటి సంవత్సరమే విడాకులు జరిగిపోయాయి. ఆమెకు విడాకులు ఇవ్వదలచినట్లు జైద్ దైవప్రవక్త (స)తో చెప్పారు. ఆయన(స) కారణమడిగారు. ఆమె కులీనురాలన్న భావనతో నాపై పెత్తనం చెలాయిస్తోంది. (تتعظم على لشرفها) అని జైద్ తెలిపారు. అయితే ఆయనకు ప్రవక్త (స) తొందరపడవద్దని నచ్చజెప్పారు. కాని జైద్ పదేపదే తన నిర్ణయాన్ని వ్యక్తం చేయటంతో విడాకులకు దైవప్రవక్త(స) అనుమతి ఇచ్చారు.

వివాహం విషయంలో సామాజిక 'వ్యత్యాసం' (అంతస్తు) అడ్డుగా నిలవరాదన్న విషయం జైద్ – జైనబ్‌ల వివాహం ద్వారా చాటి చెప్పటం జరిగింది. కాని వారిద్దరి మధ్య విడాకులు జరిగిపోయాక దేవుడు ముస్లిం సమాజంలోని మరో దురాచారాన్ని కూడా దూరం చేయదలిచాడు.

ప్రాచీన కాలంలో దత్తపుత్రుణ్ణి కన్న కొడుకుగా భావించేవారు. కన్న కొడుకుకు లభించే హక్కులన్నీ దత్తపుత్రునికి ఇవ్వబడేవి. ఈ ఆచారాన్ని భగ్నం చేసేందుకు ఇది మంచి తరుణమని దేవుడు తలంచాడు. జైద్ జైనబ్‌కు విడాకులిచ్చిన మీదట దేవుడు ఆమె వివాహాన్ని దైవప్రవక్త (స)తో జరిపించాడు. కాగా; జైద్ దైవప్రవక్త (స) కు దత్తపుత్రుడు. ప్రజలు జైద్‌ను జైద్ బిన్ ముహమ్మద్ (ముహమ్మద్ కుమారుడైన జైద్) అని పిలువసాగారు. అలాంటి పరిస్థితుల్లో దత్తపుత్రుడు విడాకులిచ్చిన మహిళను ప్రవక్త వివాహమాడటం ఆనాటి ఆచారంపై ఓ దండయాత్ర లాంటిది. అదొక విస్ఫోటనం లాంటిదే! ఎందుకంటే దత్తపుత్రుడు మనువాడి విడాకులిచ్చిన మహిళను అతని తండ్రి వివాహం చేసుకోవటం హరామ్ (నిషిద్ధం) అని వారు భావించేవారు.

ఒకవేళ ఆ దంపతులు (జైద్–జైనబ్) గనక విడాకుల ద్వారా ఏర్పడిన పక్షంలో, ఆనాటి సామాజిక దురాచారాన్ని నిర్మూలించేందుకు ఆమె వివాహం నీతో జరిపిస్తామని దేవుడు తన ప్రవక్త (సఅసం)కు ముందుగానే సూచించాడు. ఎందుకంటే ఈ రకమయిన వివాహం చేసుకోవటమంటే ప్రాచీన సమాజంలో తీవ్రమయిన అపఖ్యాతిని మూట కట్టుకోవటమే. అందుకే దైవప్రవక్త (సఅసం) హజ్రత్ జైద్ (రజి)కు నచ్చజెప్పేవారు. వ్యవహారాన్ని విడాకుల వరకూ రానివ్వకూడదని బోధించేవారు. అయితే దేవుని జ్ఞానపరిధిలో ఉన్న విషయాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ఎట్టకేలకు హజ్రత్ జైద్ జైనబ్‌కు విడాకులిచ్చేశారు. హి.శ.5వ యేట జైనబ్ (ర.అ.) వివాహం దైవప్రవక్త (సఅసం)తో జరిపించబడింది.

38. దేవుడు తన ప్రవక్త కొరకు నిర్ధా రించిన దానిని ఆయన అవలంబించ టంలో ఆక్షేపణీయం ఏమీ లేదు. లోగడ గతించిన ప్రవక్తల విషయంలో కూడా దేవుని సంప్రదాయమిదే. దైవాజ్ఞ తిరుగులేనిదై ఉంటుంది. 39. వారంతా

مَا كَانَ عَلَى النَّبِيِّ مِنْ حَرَجٍ فِيمَا
فَرَضَ اللّٰهُ لَهٗ ؕ سُنَّةَ اللّٰهِ فِي الَّذِيْنَ
خَلَوْا مِنْ قَبْلُ ؕ وَكَانَ اَمْرُ اللّٰهِ قَدَرًا

مَّقْدُوْرَا ﴿٣٨﴾ الَّذِيْنَ يُبَلِّغُوْنَ
رِسٰلٰتِ اللّٰهِ وَيَخْشَوْنَهٗ وَلَا يَخْشَوْنَ
اَحَدًا اِلَّا اللّٰهَ ؕ وَ كَفٰى بِاللّٰهِ
حَسِيْبًا ﴿٣٩﴾ مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ
رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَ خَاتَمَ
النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَىْءٍ عَلِيْمًا ﴿٤٠﴾

(ప్రవక్తలంతా) దైవ సందేశాలను చేర వేసేవారు. ఆయనకు మాత్రమే భయపడే వారు. అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ భయపడేవారు కారు. లెక్క తీసుకోవటానికి అల్లాహ్ చాలు. 40. ముహమ్మద్ మీ పురుషులలో ఎవరికీ తండ్రి కాదు. అయితే అతను దైవసందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే చివరివాడు. అల్లాహ్‌కు అన్ని వస్తువుల గురించి తెలుసు.

---

అనుకున్నట్లుగానే ఈ వివాహం తరువాత దైవప్రవక్త (స)కు వ్యతిరేకంగా తీవ్ర ప్రాపగాండా మొదలయింది. ప్రవక్త తన కోడలిని మనువాడాడని వ్యతిరేకులు కాకిగోల చేశారు. దానికి సమాధానంగా ఈ ఆయతు అవతరించింది. అందులో ఏమనబడిందంటే; ముహమ్మద్‌కు ఆడపిల్లలు మాత్రమే ఉన్నారు. ఆయన (స) మీ పురుషులలో ఏ ఒక్కరికీ తండ్రి కారు. జైద్ బిన్ హారిసా(రజి) కేవలం పెంపుడు కొడుకు మాత్రమే. పెంపుడు కొడుకు కన్న కొడుకు ఎలా అవుతాడు?

ఆయన (సఅసం) దైవప్రవక్త. అయినప్పటికీ ఆయన జీవితంలో ఇన్ని మెట్టపల్లాలు, ఇన్ని సంచలనాత్మక సంఘటనలు ఎందుకు జరిగాయి అన్నది ప్రశ్న. దీనికి సమాధానం ఏమిటంటే దైవప్రవక్త పై దైవవాణి అవతరిస్తుందన్నది నిజమే అయినప్పటికీ, ప్రవక్త ప్రజాబాహుళ్యం మధ్యన ఒక సామాన్య మనిషిలా జీవితం గడపాల్సి ఉంటుంది. ఈ ప్రపంచంలో ప్రజాసామాన్యానికి ఎదురయ్యే సంఘటనలన్నీ దైవప్రవక్తకు ఎదురవుతాయి. ఈ విధంగా గనక జరగకపోతే ప్రవక్త జీవితం జన బాహుళ్యానికి ఆదర్శప్రాయం కాజాలదు. ఈ కారణంగానే దైవప్రవక్త ప్రజల మధ్య నివసిస్తూ వాస్తవ స్థితిగతుల పరిధిలోనే ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తాడు. మార్గదర్శకత్వం కొరకు కృత్రిమ పరిస్థితులు తగవు.

**'ఖాతమున్నబియ్యీన్'** అంటే ఆయన ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే ముద్ర వంటివారు. 'ఖాతమ్' అనే పదం స్టాంపు (Stamp) కొరకు రాదు, అది సీలు (Seal) కొరకు ప్రయోగించబడుతుంది. అంటే చివరి పని. కవరును సీలు చేయటమంటే భావం చివరిగా దానిని మూసివేయటం అని భావం. ఆ తరువాత అందులో ఉన్నది బయటికి రావటం గానీ, బయటిది లోనికి పోవటంగానీ జరగదు. అందుకే అరబీలో జాతిలోని చివరి వ్యక్తిని 'జాతి ముద్ర'గా పేర్కొంటారు. (خاتم القوم آخرهم)

ఈ సంఘటన నేపథ్యంలో ఆయన(స) 'ఖాతమున్నబియ్యీన్' గా ప్రకటించబడటంలోని భావమేమిటంటే, ఆయన తదనంతరం ఏ ప్రవక్తా రాబోడు. అందుచేత దైవిక విషయాలన్నీ ఆయన ద్వారా లోకానికి తెలియపరచబడాలి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱذْكُرُوا۟ ٱللَّهَ
ذِكْرًا كَثِيرًا ﴿٤١﴾ وَسَبِّحُوهُ بُكْرَةً وَ
أَصِيلًا ﴿٤٢﴾ هُوَ ٱلَّذِى يُصَلِّى عَلَيْكُمْ وَ
مَلَٰٓئِكَتُهُۥ لِيُخْرِجَكُم مِّنَ ٱلظُّلُمَٰتِ إِلَى
ٱلنُّورِ ۚ وَكَانَ بِٱلْمُؤْمِنِينَ
رَحِيمًا ﴿٤٣﴾ تَحِيَّتُهُمْ يَوْمَ يَلْقَوْنَهُۥ
سَلَٰمٌ ۚ وَأَعَدَّ لَهُمْ أَجْرًا كَرِيمًا ﴿٤٤﴾

41. విశ్వసించిన వారలారా! అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించండి. 42. ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడండి. 43. ఆయనే మీపై కారుణ్యాన్ని పంపుతూ ఉంటాడు. ఆయన దూతలు కూడా (మీపై కారుణ్యం కురవాలని దైవాన్ని ప్రార్థిస్తూ ఉంటారు) – తద్వారా మిమ్మల్ని అంధకారాల నుండి వెలికితీసి కాంతిరేఖల వైపునకు తీసుకురావాలని. ఆయన విశ్వాసుల పాలిట అపార కరుణామయుడు. 44. వారు ఆయన్ని కలుసుకున్న దినాన 'సలామ్'తో వారికి స్వాగతం లభిస్తుంది. ఆయన వారి కోసం గౌరవప్రదమయిన ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు.

---

దురాచారాలతో కలుషితమైన జీవన ధర్మం ఆధిపత్యం వహిస్తున్నప్పుడు స్వచ్ఛమయిన జీవన విధానాన్ని అవలంబించటం చాలా కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కోసారి విశ్వాసుల హృదయాలు భగ్నమవుతుంటాయి. నిరాశా నిస్పృహలు ఆవరిస్తూ ఉంటాయి. ఈ స్థితి నుండి తప్పించుకునే మార్గం ఒక్కటే. అవాంఛనీయ సంఘటనల వెనుక దాగి ఉన్న వాంఛనీయమైన వస్తువుపై దృష్టిని కేంద్రీకరించటం!

జనులు భౌతికతపై ఆధారపడి జీవిస్తుంటారు. విశ్వాసి (మోమిన్) సిద్ధాంతాల (Ideas) ప్రాతిపదికపై జీవించాలి. సిద్ధాంతాల ప్రాతిపదికపై జీవించటమంటే ఏమిటి? దైవధ్యానమే ప్రధానంగా జీవించటం! అతనికి సరైన జీవిత లక్ష్యం రూపంలో ప్రాప్తించిన సిద్ధాంతాన్ని అన్నిటికన్నా గొప్ప వస్తువుగా భావించాలి. ప్రపంచానికి ఏదన్నా ఇస్తేనే పరలోకంలో ఏదన్నా ప్రాప్తమవుతుంది. ఈ విషయంపై అతను సంతుష్టుడవ్వాలి.

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ إِنَّآ أَرْسَلْنَٰكَ شَٰهِدًا وَ
مُبَشِّرًا وَنَذِيرًا ﴿٤٥﴾ وَدَاعِيًا إِلَى ٱللَّهِ
بِإِذْنِهِۦ وَسِرَاجًا مُّنِيرًا ﴿٤٦﴾ وَبَشِّرِ

45. ఓ ప్రవక్తా! మేము నిన్ను సాక్ష్యమిచ్చేవానిగా, శుభవార్త వినిపించే వానిగా, భయబోధ చేసేవానిగా పంపాము 46. ఇంకా నిన్ను దేవుని ఆజ్ఞతో ఆయన వైపునకు పిలిచేవానిగా,

వెలిగే దీపంగా (చేశాము). 47. విశ్వసిం
చిన వారికి అల్లాహ్ తరఫున గొప్ప
అనుగ్రహం ఉందన్న శుభవార్తను విని
పించు. 48. నీవు సత్యతిరస్కారుల,
కపటుల మాట వినకు. వారి వేధింపు
లను ఉపేక్షించు. అల్లాహ్‌నే నమ్ముకో.
నమ్ముకోవటానికి అల్లాహ్‌యే చాలు.

الْمُؤْمِنِيْنَ بِاَنَّ لَهُمْ مِّنَ اللّٰهِ فَضْلًا
كَبِيْرًا ﴿٤٧﴾ وَلَا تُطِعِ الْكٰفِرِيْنَ
وَالْمُنٰفِقِيْنَ وَدَعْ اَذٰىهُمْ وَتَوَكَّلْ عَلَى
اللّٰهِ ۭ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿٤٨﴾

---

సాక్షి, శుభార్తాహరుడు, హెచ్చరించేవాడు, సందేశ ప్రదాత – ఇవన్నీ ఒకే వాస్తవం యొక్క విభిన్న పార్శ్వాలు. ప్రజలకు జీవిత సత్యం గురించి సావధాన పరచటం ప్రవక్త ప్రధాన కర్తవ్యం. అతను జనులకు స్వర్గం – నరకం గురించి వివరిస్తాడు. ఇదొక సందేశ ప్రధానమైన ప్రక్రియ. ఈ సందేశ ప్రక్రియ ఆధారంగానే దైవప్రవక్త పరలోక న్యాయస్థానంలో తాను సత్యం అందజేసిన జాతివారి గురించి సాక్ష్యమిస్తాడు.

ప్రవక్త నడిపే ఉద్యమం ఉమ్మత్‌కు సంబంధించినది. ఈ మార్గంలో జనుల తరఫున కష్టాలు ఎదురవుతాయి. ఎవరూ వెంట వచ్చేవారుండరు. కొందరు తాత్కాలి కంగా సమర్థించినా మార్గమధ్యంలో కుంటిసాకులు చెప్పి వేరైపోయేవారుంటారు. ఇలాంటి పరిస్థితిలో కేవలం దైవంపై భరోసా మాత్రమే ప్రవక్తను (లేదా అతని అనుయాయి అయిన సందేశ ప్రదాతను) ఈ దైవకార్యంపై స్థిరంగా ఉంచుతుంది. జనుల తరఫున పెట్టబడే బాధలను భరించటం, వాటిని ఉపేక్షించటం, సర్వకాల సర్వావస్థల్లో దేవునియందే మనసును లగ్నం చేయటం – ఇదే ఇస్లామీయ సందేశ కృషి చేసేవారి అసలు మూలధనం.

49. ఓ విశ్వాసులారా! విశ్వసించిన
వనితలను మీరు వివాహమాడినపుడు,
వారిని ముట్టుకోకముందే వారికి
విడాకులిచ్చేసినట్లయితే, అట్టి పరిస్థితిలో
మీరు లెక్కించే గడువు (ఇద్దత్) కాలం
పూర్తిచేయమని వారిని కోరే హక్కు మీకు
లేదు. అయితే వారికి ఎంతో కొంత
పారితోషికంగా ఇచ్చి, ఉత్తమ రీతిలో
సెలవు ఇవ్వండి.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا نَكَحْتُمُ
الْمُؤْمِنٰتِ ثُمَّ طَلَّقْتُمُوْهُنَّ مِنْ قَبْلِ اَنْ
تَمَسُّوْهُنَّ فَمَا لَكُمْ عَلَيْهِنَّ مِنْ عِدَّةٍ
تَعْتَدُّوْنَهَا ۚ فَمَتِّعُوْهُنَّ وَسَرِّحُوْهُنَّ
سَرَاحًا جَمِيْلًا ﴿٤٩﴾

---

ఒక వ్యక్తి ఒక మహిళను వివాహమాడి, ఆమెతో సమాగమం జరపక ముందే ఆమెకు విడాకులు ఇవ్వవలసిన అగత్యం ఏర్పడితే అట్టి పరిస్థితిలో – సాధారణంగా వివాహబంధంలో ఉండే గడువు (ఇద్దత్) ఆమెకు వర్తించదు. అయితే ఇస్లామీయ నైతికత వాంఛించేదేమిటంటే, వారిద్దరు వివాహమనే బంధం ద్వారా గౌరవప్రదంగా వధూవరులైనట్లే గౌరవప్రదమైన రీతిలో విడిపోవాలి. ఒకవేళ ఆమె మహర్ సొమ్ము నిర్ధారించబడి ఉంటే ఆ సొమ్ములో సగభాగం ఇవ్వాలి. లేదా తన తాహతుకు తగ్గట్టుగా ఇచ్చి అత్యుత్తమ రీతిలో సెలవు ఇవ్వాలి. అట్టి మహిళ గనక కోరుకుంటే వెంటనే మరో వివాహం చేసుకోగలదు. ఇద్దత్ పాటించమని కోరే హక్కు ఎవరికీ లేదు.

50. ఓ ప్రవక్తా! నీవు మహర్ సొమ్మును చెల్లించిన నీ సతీమణులను మేము నీ కొరకు ధర్మసమ్మతం చేశాము. ఇంకా అల్లాహ్ యుద్ధప్రాప్తిగా నీ యాజమాన్యంలో ఇచ్చిన స్త్రీలు, ఇంకా తమ స్వస్థలాలను వదలి నీతో పాటు వచ్చిన (హిజ్రత్ చేసిన) నీ పినతండ్రుల కుమార్తెలు, నీ మేనత్తల కూతుళ్ళు, నీ మేనమామల కుమార్తెలు, నీ పినతల్లుల పుత్రికలు కూడా నీకు హలాల్ (ధర్మ సమ్మతం) చేశాము. తనను తాను దైవ ప్రవక్తకు (హిబాగా) సమర్పించుకునే విశ్వాసురాలైన స్త్రీని కూడా హలాల్ చేశాము. అయితే దైవప్రవక్త ఆమెను తన వివాహబంధంలో తీసుకోదలిస్తేనే ఈ నిబంధన వర్తిస్తుంది. ఇది ప్రవక్తవైన నీ కొక్కనికే ప్రత్యేకం. విశ్వాసులకు ఇది వర్తించదు. వారికి (సామాన్య ముస్లింలకు) వారి భార్యల, వారి బానిస స్త్రీల విషయంలో విధించిన ఆదేశాలేమిటో మాకు బాగా తెలుసు –నీకెలాంటి ఇబ్బందీ కలుగకుండా ఉండేటందుకే

يٰۤاَيُّهَا النَّبِيُّ اِنَّاۤ اَحْلَلْنَا لَكَ
اَزْوَاجَكَ الّٰتِيْۤ اٰتَيْتَ اُجُوْرَهُنَّ وَمَا
مَلَكَتْ يَمِيْنُكَ مِمَّاۤ اَفَآءَ اللّٰهُ عَلَيْكَ وَ
بَنٰتِ عَمِّكَ وَبَنٰتِ عَمّٰتِكَ وَبَنٰتِ خَالِكَ
وَبَنٰتِ خٰلٰتِكَ الّٰتِيْ هَاجَرْنَ مَعَكَ ۫
وَامْرَاَةً مُّؤْمِنَةً اِنْ وَّهَبَتْ نَفْسَهَا
لِلنَّبِيِّ اِنْ اَرَادَ النَّبِيُّ اَنْ
يَّسْتَنْكِحَهَا ۗ خَالِصَةً لَّكَ مِنْ دُوْنِ
الْمُؤْمِنِيْنَ ؕ قَدْ عَلِمْنَا مَا فَرَضْنَا
عَلَيْهِمْ فِيْۤ اَزْوَاجِهِمْ وَمَا مَلَكَتْ
اَيْمَانُهُمْ لِكَيْلَا يَكُوْنَ عَلَيْكَ حَرَجٌ ؕ
وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝

(నీకు ప్రత్యేకంగా వెసులుబాటు ఇవ్వ బడింది). అల్లాహ్ అమితంగా క్షమించే వాడు, అపారంగా కరుణించేవాడు.

---

సాధారణ ముస్లిం పురుషులు నలుగురు భార్యలను మాత్రమే కలిగి ఉండ గలరు. కాని దైవప్రవక్త (సఅసం)కు ఈ ఆంక్ష వర్తించదు. ఆయన (స) దేవుని ప్రత్యేక ఆనతితో నలుగురు కన్నా ఎక్కువమంది మహిళలను నికాహ్ చేసుకోగలరు. దైవప్రవక్త (సఅసం)కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి ఉండరాదన్నదే దీని ప్రధానోద్దేశం.

'ఇబ్బంది' అంటే సందేశ ప్రధానమైన కార్యానికి సంబంధించిన ఇబ్బంది. దైవప్రవక్త (సఅసం) వివిధ సందేశ, సంస్కరణాత్మక పరమార్థాల దృష్ట్యా అనేక తెగలకు చెందిన అనేకమంది వనితలను వివాహమాడవలసిన ఆవశ్యకత ఉండేది. ఈ ధార్మిక పరమార్థం రీత్యానే ఆయన (స)పై 'నలుగురు' అనే ఆంక్ష విధించబడలేదు. ఉదాహరణకు: ఆయన(స) హ్రజత్ ఆయిషా (ర.అ.)ను నికాహ్ చేసుకోవటంలో ముఖ్య ఉద్దేశం ఆమె పిన్న వయస్కురాలు. తెలివితేటలు, బుద్ధికుశలత గల వనిత. అందువల్ల హ్రజత్ ఆయిషా (ర.అ.) మహాప్రవక్త అర్ధాంగిగా ఉండి ఆయన వద్ద పొందిన శిక్షణను, జ్ఞానసంపదను సుదీర్ఘకాలం వరకూ ముస్లిం సమాజానికి పంచి పెట్టగలిగారు. మహాప్రవక్త (సఅసం) పరమ పదించిన తరువాత ఆమె 50 ఏండ్లపాటు జీవించి ఉండి –ఒక సజీవ రికార్డింగ్ కేసెట్‌లా మహాప్రవక్త మహితోక్తులను అనుయాయులకు వినిపించారు. అలాగే హ్రజత్ ఉమ్మె సలమా, హ్రజత్ ఉమ్మె హబీబా (ర.అ.)లను మహాప్రవక్త (స) వివాహమాడటం వల్ల ఖాలిద్ బిన్ వలీద్, అబూసుఫ్యాన్ వంటి మహా యోధులతో శత్రుత్వం శాశ్వతంగా సమసి పోయింది.

51. వారిలో నీవు కోరిన వారిని దూరంగా ఉంచవచ్చు, నీవు కోరిన వారిని నీ దగ్గర ఉంచవచ్చు. నీవు దూరంగా ఉంచిన వారిలో ఎవరి నయినా నీ దగ్గరకు పిలుచుకున్నా నీవు నిందార్హుడవు కావు – తద్వారా వారి కళ్లకు చలువ లభిస్తుందని, వారు ఆవేదన చెందకుండా ఉంటారని, నీవు వారికి ఏమి ఇచ్చినా దాంతో వారు

تُرْجِیْ مَنْ تَشَآءُ مِنْهُنَّ وَتُـْٔوِیْۤ اِلَیْكَ
مَنْ تَشَآءُ ؕ وَ مَنِ ابْتَغَیْتَ مِمَّنْ
عَزَلْتَ فَلَا جُنَاحَ عَلَیْكَ ؕ ذٰلِكَ اَدْنٰۤی
اَنْ تَقَرَّ اَعْیُنُهُنَّ وَ لَا یَحْزَنَّ
وَیَرْضَیْنَ بِمَاۤ اٰتَیْتَهُنَّ كُلُّهُنَّ ؕ وَ اللّٰهُ

సంతోషపడతారని ఆశించబడుతుంది. మీ హృదయాలలో ఏముందో అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ జ్ఞాన సంపన్నుడు, సహనశీలుడు. 52. వీరు తప్ప, ఇతర స్త్రీలు నీకు ధర్మసమ్మతం కారు. వీరి స్థానంలో వేరితర స్త్రీలను దాంపత్యంలో తీసుకోవటం కూడా నీకు సమ్మతం కాదు – వారి అందం నీకు ఎంతగా నచ్చినా సరే. అయితే నీ యాజమాన్యంలో ఉన్న బానిస స్త్రీల విషయంలో మటుకు ఈ ఆంక్ష వర్తించదు. అల్లాహ్ ప్రతి దానినీ పర్యవేక్షిస్తూ ఉన్నాడు.

يَعْلَمُ مَا فِي قُلُوبِكُمْ ۚ وَكَانَ اللَّهُ عَلِيمًا
حَلِيمًا ﴿٥١﴾ لَا يَحِلُّ لَكَ النِّسَاءُ مِنْ بَعْدُ وَ
لَا أَنْ تَبَدَّلَ بِهِنَّ مِنْ أَزْوَاجٍ وَلَوْ
أَعْجَبَكَ حُسْنُهُنَّ إِلَّا مَا مَلَكَتْ
يَمِينُكَ ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ
رَقِيبًا ﴿٥٢﴾ ع

---

మహిళామణులు ఎక్కడ ఉన్నా అక్కడ ఫిర్యాదులకు ఆస్కారం ఎక్కువే. దైవప్రవక్త (సఅసం) దాంపత్య జీవితంలో ఎంతోమంది భార్యలుండేవారు. అందువల్ల దాంపత్య హక్కుల పంపిణీలో సమానత్వం పాటించటం సంభవం కాదేమోనన్న భయం ఉండేది. అందువల్ల దైవప్రవక్త(స)కు మానసిక ఏకాగ్రత కరువై, ఆయన సందేశకార్యం కుంటుపడే ప్రమాదం పొంచి ఉండింది. అందుకే ప్రవక్త వ్యవహారం ప్రత్యేక వ్యవహారమని, ఆయన సాధారణ ముస్లింల మాదిరిగా దాంపత్య హక్కులు చెల్లించే విషయంలో సమానతలకు బద్ధులుకారని ప్రకటించబడింది.

53. విశ్వాసులారా! భోజనార్థం మీకు ఆనతి లభిస్తే తప్ప మీరు ప్రవక్త ఇండ్ల లోనికి వెళ్ళకండి – అదైనా భోజనం తయారయ్యే వరకూ నిరీక్షించే విధంగా కాదు. మిమ్మల్ని ఆహ్వానించినపుడే వెళ్ళండి. భోజనాలవగానే లేచి వెళ్ళి పోండి.మాటల్లోపడి అక్కడే బైఠాయించ కండి. దీనివల్ల ప్రవక్తకు ఇబ్బంది కలుగు తుంది. మొగమాటం వల్ల అతను మీకేమీ చెప్పడు. కాని అల్లాహ్ సత్యం చెప్పటానికి మొగమాటపడడు. మీరు ప్రవక్త సతీమణులను ఏదయినా వస్తువు

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتَ
النَّبِيِّ إِلَّا أَنْ يُؤْذَنَ لَكُمْ إِلَىٰ طَعَامٍ
غَيْرَ نَاظِرِينَ إِنَاهُ وَلَٰكِنْ إِذَا دُعِيتُمْ
فَادْخُلُوا فَإِذَا طَعِمْتُمْ فَانْتَشِرُوا وَلَا
مُسْتَأْنِسِينَ لِحَدِيثٍ ۚ إِنَّ ذَٰلِكُمْ كَانَ
يُؤْذِي النَّبِيَّ فَيَسْتَحْيِي مِنْكُمْ ۖ وَاللَّهُ لَا
يَسْتَحْيِي مِنَ الْحَقِّ ۚ وَإِذَا سَأَلْتُمُوهُنَّ

مَتَاعًا فَسْـَٔلُوهُنَّ مِن وَرَآءِ حِجَابٍ ۚ
ذَٰلِكُمْ أَطْهَرُ لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّ ۚ وَمَا
كَانَ لَكُمْ أَن تُؤْذُوا رَسُولَ اللَّهِ وَلَآ
أَن تَنكِحُوٓا أَزْوَٰجَهُۥ مِنۢ بَعْدِهِۦٓ أَبَدًا ۚ
إِنَّ ذَٰلِكُمْ كَانَ عِندَ اللَّهِ عَظِيمًا ﴿٥٣﴾ إِن
تُبْدُوا شَيْـًٔا أَوْ تُخْفُوهُ فَإِنَّ اللَّهَ كَانَ
بِكُلِّ شَيْءٍ عَلِيمًا ﴿٥٤﴾

అడగవలసి వచ్చినపుడు తెర వెనుక నుంచి అడగండి. ఈ పద్ధతి మీ హృదయాల, వారి హృదయాల పవిత్రత కోసం ఎంతో మేలైనది. దైవప్రవక్తను నొప్పించటం మీకు ధర్మసమ్మతం కాదు. అతని తదనంతరం అతని సతీమణులను వివాహమాడటం కూడా మీకు ధర్మసమ్మతం కాదు. ఇది దైవసన్నిధిలో చాలా తీవ్రమైన విషయం. 54. మీరు ఏ విషయాన్నయినా వెల్లడించినా లేదా దానిని గోప్యంగా ఉంచినా నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతిదీ తెలుస్తుంది.

---

ముస్లింలు తమ ఇంటి వ్యవహారాలలో ఎలా మసలుకోవాలో తెలియజేయటం ఈ సూక్తుల ప్రధాన ఉద్దేశం– వారు ఇతరుల ఇండ్లలోనికి వెళ్లదలచినప్పుడు అనుమతి తీసుకుని మరీ వెళ్ళాలి. ఎవరయినా భోజనానికిగానీ, మరేదయినా పనిపైగాని పిలిస్తే అవసరం ఉన్నంతవరకే అక్కడ ఉండాలి. తరువాత సంస్కారవంతుల్లా తిరిగి రావాలి. అనవసరమైన మాటల్లోపడి ఆతిథ్యమిచ్చిన వారికి ఇబ్బంది కలిగించరాదు.పరాయి స్త్రీలతో ఏదన్నా పనుంటే తెరచాటున ఉండి దానిని నెరవేర్చాలి.

సామాజిక జీవితంలో మనిషి కేవలం తన కోర్కెలను లేదా అవసరాలను మాత్రమే చూడకూడదు, తన వైఖరి ద్వారా ఇతరులకు కష్టం కలగకుండా జాగ్రత్తపడటం చాలా అవసరం. తన అనవసరమైన మాటలతో ఇతరుల సమయాన్ని వృధా చేయకుండా చూడటం కూడా అవసరమే.

لَّا جُنَاحَ عَلَيْهِنَّ فِيٓ ءَابَآئِهِنَّ وَلَآ
أَبْنَآئِهِنَّ وَلَآ إِخْوَٰنِهِنَّ وَلَآ أَبْنَآءِ
إِخْوَٰنِهِنَّ وَلَآ أَبْنَآءِ أَخَوَٰتِهِنَّ وَلَا
نِسَآئِهِنَّ وَلَا مَا مَلَكَتْ أَيْمَٰنُهُنَّ ۗ
وَاتَّقِينَ اللَّهَ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ كُلِّ

55. ప్రవక్త సతీమణులు తమ తండ్రుల ముందుకు వస్తే తప్పులేదు. అలాగే వారు తమ కుమారుల, తమ సోదరుల, తమ సోదరుల కుమారుల, తమ సోదరీమణుల కుమారుల ముందుకు వచ్చినా దోషం లేదు. అలాగే వారు తమతో కలసిమెలసి ఉండే స్త్రీల లేదా బానిస స్త్రీల ఎదుట వచ్చినా నిందార్హులు కారు. మీరు అల్లాహ్‌కు భయపడుతూ

ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి దానినీ కనిపెట్టుకుని ఉన్నాడు.

شَيْءٍ شَهِيدًا ﴿٥٥﴾

---

ఇంతకు ముందు వచ్చిన ఆయత్‌లో ప్రవక్త సతీమణుల ముందుకు (పరదా లేకుండా) రాకూడదని పురుషులకు తాకీదు చేయబడింది. అయితే మహ్రమ్ బంధువులు, కలసిమెలసి ఉండే స్త్రీలకు ఈ ఆంక్ష నుండి మినహాయింపు ఉందని ఈ సూక్తిలో చెప్పబడింది. ఇక్కడ ఏఏ బంధుత్వాల ప్రస్తావన వచ్చిందో వాటి ఆదేశ పరిధిలో ఉన్న ఇతర బంధుత్వాలు కూడా వచ్చేస్తాయి. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు నూర్ సూరా (31వ ఆయతు)లో ఉన్నాయి.

ఈ ఆదేశాలన్నింటి సారాంశం ఒక్కటే – స్త్రీలలోనయినా, పురుషులోనయినా దైవభీతిని జనింపజేయటం! అల్లాహ్ అనుక్షణం తమను కనిపెట్టుకుని ఉన్నాడని భావించి వారు జీవితం గడపాలి.

56. అల్లాహ్ మరియు దైవదూతలు ప్రవక్తపై కారుణ్యాన్ని పంపుతున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా ప్రవక్తపై దురూద్, సలాములు పంపండి. 57. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను బాధించే వారిపై అల్లాహ్ ప్రపంచంలోనూ, పరలోకంలోనూ శపిస్తాడు. వారికోసం అవమానకరమయిన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. 58. ఎవరయితే విశ్వాసులయిన పురుషులను, విశ్వాసులయిన స్త్రీలను అకారణంగా వేధిస్తారో వారు అపనిందను, స్పష్టమయిన పాపభారాన్ని మోసిన వారవుతారు.

إِنَّ اللَّهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى
النَّبِيِّ ۚ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا
عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا ﴿٥٦﴾ إِنَّ الَّذِينَ
يُؤْذُونَ اللَّهَ وَرَسُولَهُ لَعَنَهُمُ اللَّهُ فِي
الدُّنْيَا وَالْآخِرَةِ وَأَعَدَّ لَهُمْ عَذَابًا
مُهِينًا ﴿٥٧﴾ وَالَّذِينَ يُؤْذُونَ
الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا
اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا
مُبِينًا ﴿٥٨﴾

---

అంతిమ దైవప్రవక్త (సఅసం) ప్రపంచంలో సత్యధర్మ ఉన్నతికై పంపబడ్డారు. ఈ పవిత్ర కార్యానికి నడుంబిగించిన దైవదాసునికి దేవుని తోడ్పాటు, దైవదూతల తోడ్పాటు తప్పక ఉంటుంది. అతనికి ఆదరువుగా నిలబడటమంటే దైవానికి, దైవదూతలకు ఆదరువుగా నిలబడటమే. అతని పట్ల విముఖత చూపటమంటే దైవం మరియు దైవదూతల యెడల వైముఖ్య ధోరణి కనబరచటమే.

దైవప్రవక్త (స)ను వేధించేవారు కేవలం ఒక వ్యక్తిని వేధిస్తున్నామని అనుకుంటున్నారు. కాని వారు బాధించేది దేవుని సందేశహరుణ్ణి అన్న సంగతిని మరువరాదు. ఎవరయితే దేవుని ప్రత్యేక రాయబారిని వేధిస్తారో వారు విశ్వేశ్వరుని దృష్టిలో సదా శాపగ్రస్తులే.

59. ఓ ప్రవక్తా! నీ భార్యలకు, నీ కుమార్తెలకు, విశ్వాసులకు చెప్పు; వారు తమపై నుంచి దుప్పట్లను క్రిందికి వ్రేలాడే విధంగా కప్పుకోమని. తద్వారా వారు చాలా తొందరగా (మర్యాదస్తులుగా) గుర్తించబడతారు. వేధింపులకు గురికాకుండా ఉంటారు. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు. 60. కపటులు, హృదయాలలో రోగం ఉన్నవారు, మదీనాలో తప్పుడు వార్తలను వ్యాపింపజేసేవారు – వీరంతా తమ (విఛ్ఛిన్నకర) ధోరణిని మానుకోకపోతే, మేము నిన్ను వారిపై చర్యతీసుకునే వానిగా నియమిస్తాము. ఆ తరువాత వారు మదీనాలో నీతో బహుకొద్ది కాలం మాత్రమే సహజీవనం సాగించగలుగుతారు. 61. శాపగ్రస్తులై, ఎక్కడ తారసపడితే అక్కడే పట్టుకోబడతారు. ఘోరంగా చంపబడతారు. 62. ఇది దేవుని సంప్రదాయం. వీరికి పూర్వం గతించిన వారి విషయంలో కూడా ఇలాగే జరిగింది. దేవుని సంప్రదాయంలో నీవు ఎలాంటి మార్పునూ కనుగొనలేవు.

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ قُل لِّأَزْوَٰجِكَ وَبَنَاتِكَ
وَنِسَآءِ ٱلْمُؤْمِنِينَ يُدْنِينَ عَلَيْهِنَّ
مِن جَلَٰبِيبِهِنَّ ذَٰلِكَ أَدْنَىٰٓ أَن يُعْرَفْنَ
فَلَا يُؤْذَيْنَ وَكَانَ ٱللَّهُ غَفُورًا
رَّحِيمًا ﴿٥٩﴾ لَّئِن لَّمْ يَنتَهِ ٱلْمُنَٰفِقُونَ وَ
ٱلَّذِينَ فِى قُلُوبِهِم مَّرَضٌ وَٱلْمُرْجِفُونَ
فِى ٱلْمَدِينَةِ لَنُغْرِيَنَّكَ بِهِمْ ثُمَّ لَا
يُجَاوِرُونَكَ فِيهَآ إِلَّا قَلِيلًا ﴿٦٠﴾ مَّلْعُونِينَ
أَيْنَمَا ثُقِفُوٓا۟ أُخِذُوا۟ وَقُتِّلُوا۟
تَقْتِيلًا ﴿٦١﴾ سُنَّةَ ٱللَّهِ فِى ٱلَّذِينَ خَلَوْا۟
مِن قَبْلُ وَلَن تَجِدَ لِسُنَّةِ ٱللَّهِ
تَبْدِيلًا ﴿٦٢﴾

---

ముస్లిం మహిళ ఏదయినా అవసరమైన పనిపై తన ఇంటి నుండి బయటికి వెళ్ళినప్పుడు ఎలా వెళ్ళాలి? ఆమె ధరించే దుస్తులు, ఆమె తీరుతెన్నులు ఆమె ఒక మర్యాదస్తురాలని నిశ్శబ్దంగా ప్రకటన చేసేలా ఉండాలి. ఆమె అవసరమైన పనిపై గడపదాటి బయటికి వచ్చిందేగాని గాలికి తిరగటానికి కాదని సుబోధకం అవ్వాలి.

నిరాడంబరమైన దుస్తులు, వ్రీడాభావం ఉట్టిపడే నడక, బురఖా లేదా దుప్పటితో శరీరాన్ని కప్పి ఉంచటం దీనికొక చిహ్నం. శరీర అందాలను ప్రదర్శిస్తూ తిరగట మంటే విశృంఖలత్వానికి ఆహ్వానం పలకటమే. శరీర అందాలను ప్రదర్శించకుండా సంస్కారవంతంగా బయలుదేరిన స్త్రీ తన క్రియాత్మక భాషలో సందేశం ఇస్తుంది – నేను నా పనిపై వెళుతున్నాను. ఇతరత్రా విషయాలతో నాకెట్టి సంబంధం లేదు అని. **“హృదయాలలో రోగం ఉన్నవారు”** అంటే ఇక్కడ బహుశా యూదులు. ఎందుకంటే ఆ రోజుల్లో వాళ్ళే ముస్లింలను, ముస్లిం మహిళలను వేధిస్తూ ఉండేవారు.

يَسْأَلُكَ النَّاسُ عَنِ السَّاعَةِ ۖ قُلْ إِنَّمَا
عِلْمُهَا عِندَ اللَّهِ ۚ وَمَا يُدْرِيكَ لَعَلَّ
السَّاعَةَ تَكُونُ قَرِيبًا ﴿٦٣﴾ إِنَّ اللَّهَ
لَعَنَ الْكَافِرِينَ وَأَعَدَّ لَهُمْ سَعِيرًا ﴿٦٤﴾
خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ لَّا يَجِدُونَ وَلِيًّا
وَلَا نَصِيرًا ﴿٦٥﴾ يَوْمَ تُقَلَّبُ وُجُوهُهُمْ
فِي النَّارِ يَقُولُونَ يَا لَيْتَنَا أَطَعْنَا اللَّهَ
وَأَطَعْنَا الرَّسُولَا ﴿٦٦﴾ وَقَالُوا رَبَّنَا إِنَّا
أَطَعْنَا سَادَتَنَا وَكُبَرَاءَنَا فَأَضَلُّونَا
السَّبِيلَا ﴿٦٧﴾ رَبَّنَا آتِهِمْ ضِعْفَيْنِ مِنَ
الْعَذَابِ وَالْعَنْهُمْ لَعْنًا كَبِيرًا ﴿٦٨﴾

63. ప్రజలు నిన్ను ప్రళయం గురించి అడుగుతున్నారు. వారికి చెప్పు : ‘దీని జ్ఞానం అల్లాహ్ వద్ద మాత్రమే ఉంది. నీకేం తెలుసు!? బహుశా ఆ ఘడియ దగ్గరపడిందేమో!’ 64. నిశ్చయంగా అల్లాహ్ సత్యతిరస్కారులను కారుణ్యానికి దూరంగా విసిరేశాడు. వారి కొరకు భగ భగమండే అగ్నిని సిద్ధం చేసి ఉంచాడు. 65. వారందులో సదా పడి ఉంటారు. వారు తమ కొరకు ఏ రక్షకుణ్ణిగానీ, సహాయకుణ్ణి గానీ పొందలేరు. 66. ముఖాలు నిప్పులపై అటూ ఇటూ పొర్లింపబడిననాడు వారిలా అంటారు : ‘అయ్యో! మేము అల్లాహ్‌కు విధేయత చూపి ఉంటే, ప్రవక్తకు విధేయులం అయి ఉంటే ఎంత బాగుండేది!’ 67. ఇంకా ఈ విధంగా అంటారు: ‘మహా ప్రభూ! మేము మా సర్దారులు, పెద్దలు చెప్పినట్లు నడుచుకున్నాము. వారేమో మమ్మల్ని దారి తప్పించారు. 68. మా ప్రభూ! వారికి రెండింతల శిక్ష విధించు. భారీ ఎత్తున వారిని శపించు.’

---

ప్రళయ తేదీ గురించి వారు ప్రశ్నించారంటే, అసలు వారు ప్రళయాన్ని బొత్తిగా నమ్మనివారని అర్థం కాదు. ప్రళయ దినాన్ని పరిహసించటం కూడా

వారి ఉద్దేశం కాదు, ప్రళయ దినం గురించి సావధానపరిచే వానిని పరిహసించటమే వారి ఉద్దేశం. వారు ప్రళయ దినాన్ని ఆసాంతం తిరస్కరించలేదు. ప్రళయదినం గురించి దైవప్రవక్త మరియు ప్రవక్త సహచరులు తెలియపరచిన సమాచారాన్ని మాత్రమే తిరస్కరించేవారు.

వారు చేసిన అతిపెద్ద తప్పిదం ఏమిటంటే, వారు తమ జాతి ప్రముఖులను గొప్పవారుగా భావించి, ప్రవక్తను చిన్నచూపు చూశారు. అందుకే వారికి తమ జాతి నాయకుల మాట అతి ముఖ్యంగా కనిపించింది. ప్రవక్త ప్రబోధన వారికి ముఖ్యమైనదిగా కనిపించలేదు. అందుకే ప్రళయదినాన యదార్థం బట్టబయలైనప్పుడు వారు తమ ఘోర తప్పిదంపై సిగ్గుతో కుమిలిపోతారు. సిసలయిన పెద్దరికానికి– బూటకపు పెద్దరికానికి మధ్య వ్యత్యాసం కనుగొనలేకపోయామే అని విచారిస్తారు.

69. ఓ విశ్వాసులారా! మీరు మూసాను
వేధించినవారి మాదిరిగా అవకండి.
అప్పుడు అల్లాహ్ వారు అన్నమాట
నుండి అతన్ని నిష్కళంకునిగా నిరూ
పించాడు. అతను అల్లాహ్ సన్నిధిలో
ఎంతో ఆదరణీయుడు. 70. విశ్వసించిన
వారలారా! మీరు అల్లాహ్‌కు భయ
పడండి. సూటిగా, సజావుగా మాట్లా
డండి. 71. ఆయన మీ ఆచరణలను
చక్కదిద్దుతాడు. మీ పాపాలను క్షమి
స్తాడు. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు
విధేయుడుగా మసలుకున్న వ్యక్తి గొప్ప
సాఫల్యాన్ని పొందాడు.

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا
كَالَّذِيْنَ اٰذَوْا مُوْسٰى فَبَرَّاَهُ اللّٰهُ مِمَّا
قَالُوْا ؕ وَكَانَ عِنْدَ اللّٰهِ وَجِيْهًا ﴿۶۹﴾
يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَقُوْلُوْا
قَوْلًا سَدِيْدًا ﴿۷۰﴾ يُّصْلِحْ لَكُمْ اَعْمَالَكُمْ
وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ؕ وَمَنْ يُّطِعِ اللّٰهَ وَ
رَسُوْلَهٗ فَقَدْ فَازَ فَوْزًا عَظِيْمًا ﴿۷۱﴾

---

**“యూదుల మాదిరిగా ప్రవక్తను వేధించకండి”** అంటే ఏమిటి? ఒక సంఘటన ద్వారా ఈ విషయం తేటతెల్లమవుతుంది. మహాప్రవక్త (సఅసం) మదీనాలో ఉన్నప్పుడు, ఆయన వద్దకు కొంత సంపద వచ్చింది. ఆయన ఆ సంపదను ప్రజల మధ్య పంపిణీ చేశారు. ఆ తర్వాత అన్సార్లలోని ఒక వ్యక్తి మరో వ్యక్తినుద్దేశ్యించి, “దైవసాక్షి! ముహమ్మద్ ఈ పంపిణీ ద్వారా దైవప్రసన్నతను, పరలోక నెలవును కోరలేదు.” (والله ما اراد محمد بقسمته وجه الله ولا الدار الآخرة) అన్నాడు. ఈ సంగతి మహాప్రవక్తకు తెలిసినప్పుడు ఆయన (సఅసం) ఇలా అభిప్రాయపడ్డారు: “మూసా

(అలైహిస్సలాం)పై దేవుని కారుణ్యం వర్షించుగాక! ఆయన ఇంతకంటే ఎక్కువే బాధించబడ్డారు. కాని ఆయన ఓర్పు వహించారు.” (సహీబుఖారీ)

(رحمة الله علی موسیٰ لقد اوذی باکثر من ہذا فصبر، تفسیر ابن کثیر)

మాట రెండు రకాలు. ఒకటి : నిర్దిష్టమయిన, నిర్ద్వంద్వమైన మాట. సూటిగా చెప్పేమాట. రెండు : రెండు నాల్కల ధోరణి కలమాట. అస్పష్టమైన మాట. వాస్తవానికి అనుగుణంగా ఉండేదే సూటిమాట. దీనికి భిన్నంగా వాస్తవాలకు ప్రాముఖ్యం ఇవ్వకుండా కేవలం అనుమానాల ఆధారంగా, స్వంత అభిప్రాయాల ఆధారంగా చెప్పేమాట డొంక తిరుగుడుగా ఉంటుంది. అందులో స్పష్టత, విజ్ఞత లోపిస్తుంది. మొదటిది విశ్వాసంతో కూడినదైతే, రెండవది కాపట్యంతో కూడుకున్నది.

72. మేము అమానతు (అప్పగింత, నమ్మకం, బాధ్యత)ను భూమ్యాకాశాల ముందు, పర్వతాల ముందు పెట్టగా, దానిని మోయటానికి అవి నిరాకరించాయి. దానికి అవి భయపడి పోయాయి. కాని మానవుడు మాత్రం దానిని (ఆ బరువును) ఎత్తుకున్నాడు. నిశ్చయంగా వాడు మహా మొండిఘటం, మహా మూర్ఖుడు. 73. అల్లాహ్ కపటులైన పురుషులను, కపటులైన స్త్రీలను, బహు దైవారాధకులయిన పురుషులను, బహుదైవారాధన చేసే స్త్రీలను దండించటానికి, విశ్వాసులైన పురుషులను, విశ్వసించిన స్త్రీలను క్షమించి, వారిపై దయదలచటానికి (ఇదంతా జరిగింది). అల్లాహ్ క్షమించేవాడు, కరుణించే వాడూను.

إِنَّا عَرَضْنَا الْأَمَانَةَ عَلَى السَّمٰوٰتِ
وَالْأَرْضِ وَالْجِبَالِ فَأَبَيْنَ أَنْ
يَحْمِلْنَهَا وَأَشْفَقْنَ مِنْهَا وَحَمَلَهَا
الْإِنْسَانُ ۖ إِنَّهُ كَانَ ظَلُومًا جَهُولًا ﴿٧٢﴾
لِيُعَذِّبَ اللّٰهُ الْمُنٰفِقِينَ وَالْمُنٰفِقٰتِ
وَالْمُشْرِكِينَ وَالْمُشْرِكٰتِ وَيَتُوبَ
اللّٰهُ عَلَى الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنٰتِ ۗ
وَكَانَ اللّٰهُ غَفُورًا رَحِيمًا ﴿٧٣﴾

---

ఇక్కడ ‘అమానతు’ అంటే ఎంపిక స్వేచ్ఛ అని భావం. ఎంపిక స్వేచ్ఛను అమానతు అని ఎందుకనటం జరిగిందంటే, అల్లాహ్ దీనిని తాత్కాలికంగా మనిషికి – పరీక్షించే నిమిత్తం ఇచ్చాడు. మనిషి స్వచ్ఛందంగా, ఐచ్ఛికంగా దేవునికి విధేయుడై ఉంటాడా? లేదా? అని పరీక్షించటమే దీని ప్రధానోద్దేశం. మరో విధంగా చెప్పాలంటే ‘అమానతు’ అంటే భావం మనిషి తనంతట తానుగా దేవుని ఆంక్షలను తనపై విధించుకోవటం! దేవుడు సూర్యచంద్రులపై, నక్షత్రాలపై, గ్రహాలపై విధించినటువంటి నియంత్రణను మనిషి తనకుతానుగా తనపై విధించుకోవటం!

ఈ జగతిలో అల్లాహ్ ఒక్కడే పాలకుడు, సర్వాధికారి. మిగిలిన వస్తువులన్నీ పాలితులు, ఆయన ఆజ్ఞలకు లోబడి వ్యవహరించేవే. అయితే అల్లాహ్ ఈ జగతిలో ఓ వినూత్న సృష్టిని చేయాలనుకున్నాడు. ఆ జీవి తనకు స్వేచ్ఛ ఉండి కూడా మన స్ఫూర్తిగా దైవాజ్ఞలను శిరసావహించేదిగా ఉండాలని కాంక్షించాడు. స్వచ్ఛందంగా చేసే ఈ విధేయత ఎంతో సున్నితమైనది. కఠిన పరీక్ష లాంటిది. భూమ్యాకాశాలు, పర్వతాలు కూడా దానిని భరించలేకపోయాయి. మొత్తానికి మానవుడు ప్రమాద మున్నప్పటికీ ఆ బాధ్యతను తన నెత్తిమీద వేసుకున్నాడు. ఇప్పుడు మానవుడు దేవుని జగతిలో ఈ 'అమానతు'కు బాధ్యుడు. దేవుడు ఇతరత్రా సృష్టితాల నుండి ఆశించేదే మానవుడు కూడా చేసి చూపాలి. అంటే మనిషి తనకు తానుగా దైవాజ్ఞలను తనపై మోపుకోవాలి. మానవుడు పరీక్షా స్థితిలో ఉన్నాడు. ఈ ప్రపంచం అతని పాలిట సువిశాలమైన పరీక్షా హాలు.

ఈ అమానతు బాధ్యత ఎంతో సున్నితమైనది. ఎందుకంటే దీని మూలంగానే శిక్షా బహుమానాల సమస్య ఉత్పన్నమవుతుంది. ఇతర ప్రాణులు గత్యంతరంలేక దైవాజ్ఞల్ని పాలిస్తున్నాయి. అందుకే వాటికి శిక్షగాని, బహుమానంగానీ ఉండదు. కాని మానవుడు స్వేచ్ఛాజీవి. అందుకే అతను శిక్ష లేక బహుమానానికి పాత్రుడు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్(రజి) కథనం ప్రకారం అల్లాహ్ అమానతును ఆదమ్ ముందు పెట్టాడు. అప్పుడు ఆదమ్ అమానతు అంటే ఏమిటి? అని అడిగారు. సమాధానంగా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "నీవు గనక మంచి చేస్తే నీకు దాని బహుమానం లభిస్తుంది. ఒకవేళ నీవు చెడు చేస్తే నీకు దాని శిక్ష విధించబడుతుంది."

(إن أحسنت جزيت، وإن أسأت عوقبت) (తఫ్సీర్ తబరీ)

## 34. సబా
## (షేబా జాతి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. ప్రశంసలు, పొగడ్తలు అల్లాహ్ కొరకే. ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్తం ఆయనదే. పరలోకంలోనూ స్తోత్రం ఆయనకే చెందుతుంది. ఆయన వివేకవంతుడు, ప్రతిదీ తెలిసినవాడు.

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَ
مَا فِي الْاَرْضِ وَ لَهُ الْحَمْدُ فِي
الْاٰخِرَةِ ۭ وَ هُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ①

2. భూమిలోనికి వెళ్ళేదీ, దాని నుండి వెలికి వచ్చేదీ, ఆకాశం నుండి దిగేదీ, అందు లోనికి ఎక్కివెళ్ళేదీ – సమస్తం ఆయనకు తెలుసు. ఆయన అపార కృపా శీలుడు, క్షమాశీలుడు.

يَعْلَمُ مَا يَلِجُ فِي الْأَرْضِ وَمَا يَخْرُجُ
مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَاءِ وَمَا يَعْرُجُ
فِيهَا ۚ وَهُوَ الرَّحِيمُ الْغَفُورُ ﴿٢﴾

---

సువిశాలమైన ఈ జగతి తన సృష్టికర్తను 'పరిచయం' చేసుకుంటుంది. బ్రహ్మాండమైన, ఆశ్చర్యజనకమయిన దాని విస్తృతి సృష్టికర్త ఔన్నత్యాన్ని అనుక్షణం చాటి చెబుతోంది. దాని హద్దు ఆఖరి వరకూ సజావుగా, సంపూర్ణంగా ఉండటం దాని సృష్టికర్త పరిపూర్ణతకు ప్రతిబింబం. దాని భాగాలన్నీ ఎంతో సమన్వయంతో పని చేయటాన్ని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే, దీనిని నడిపేవాడు ఎంతో విజ్ఞుడు, జ్ఞానసంపన్నుడు. ఈ జగతి మానవుని కొరకు నూటికి నూరుశాతం సానుకూలంగా ఉండటాన్ని బట్టి సృష్టికర్త తన సృష్టితాల పట్ల అపార కరుణామయుడు, పరమ ఉదాత్తుడని విదితమవుతోంది.

జగతిపై యోచన చేసిన వ్యక్తి ఆ సృష్టికర్త ఘనతను, పరిపూర్ణతను తలచుకుని తాదాత్మ్యం చెందుతాడు. ఆది నుండి అంతం వరకు ఔన్నత్యాలన్నీ ఒక్క దైవానికే శోభిస్తాయని గ్రహిస్తాడు.

3. 'మాపై ప్రళయం రాదు' అని సత్య తిరస్కారులు అంటారు. వారికి చెప్పు : 'ఎందుకు రాదు? అగోచరాల జ్ఞాని అయిన నా ప్రభువు తోడుగా! అది వచ్చి తీరుతుంది. అణువంత వస్తువు కూడా ఆయన నుండి దాగి లేదు – అది ఆకాశాలలో ఉన్నాసరే, భూమిలో ఉన్నాసరే. దానికన్నా చిన్నదయినా, దానికన్నా పెద్దదయినా – అది ఒక స్పష్టమయిన గ్రంథంలో నమోదై ఉంది. 4. విశ్వసించి, మంచిపనులు చేసే వారికి బహూమానం ఇవ్వటానికి (ఈ ఏర్పాటు జరిగింది). ఇలాంటి వారికోసమే క్షమాపణ, గౌరవ ఉపాధి ఉన్నాయి. 5. మరెవరయితే మా సూచనలను లొంగ

وَقَالَ الَّذِينَ كَفَرُوا لَا تَأْتِينَا
السَّاعَةُ ۖ قُلْ بَلَىٰ وَرَبِّي لَتَأْتِيَنَّكُمْ
عَالِمِ الْغَيْبِ ۖ لَا يَعْزُبُ عَنْهُ مِثْقَالُ
ذَرَّةٍ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ وَلَا
أَصْغَرُ مِنْ ذَٰلِكَ وَلَا أَكْبَرُ إِلَّا فِي
كِتَابٍ مُبِينٍ ﴿٣﴾ لِيَجْزِيَ الَّذِينَ
آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۚ أُولَٰئِكَ لَهُمْ
مَغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ﴿٤﴾ وَالَّذِينَ
سَعَوْا فِي آيَاتِنَا مُعَاجِزِينَ أُولَٰئِكَ لَهُمْ

عَذَابٌ مِّن رِّجْزٍ أَلِيمٌ ﴿٥﴾ وَيَرَى
الَّذِينَ أُوتُوا الْعِلْمَ الَّذِي أُنزِلَ
إِلَيْكَ مِن رَّبِّكَ هُوَ الْحَقَّ ۙ وَيَهْدِي
إِلَىٰ صِرَاطِ الْعَزِيزِ الْحَمِيدِ ﴿٦﴾

దీసుకోవాలని ప్రయత్నించారో, వారికి అత్యంత నికృష్టమయిన, బాధాకర మయిన శిక్ష ఉంటుంది. 6. జ్ఞానం వొసగబడినవారు, నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరింప జేయబడినది సత్యమని, అది శక్తిమంతుడు, స్తవ నీయుడు అయిన దైవమార్గం వైపు దర్శ కత్వం వహిస్తుందని గ్రహిస్తారు.

---

ఖుర్ఆన్ సంబోధితులు ప్రళయ దినాన్ని నిరాకరించలేదు. ప్రళయ దినం తమ పాలిట శిక్షగా, పరాభవంగా ఉంటుందనే విషయాన్ని మాత్రమే వారు నిరాకరించేవారు. ఈ ప్రపంచంలో వారు తమను తాము సురక్షిత స్థితిలో ఉన్నట్లు ఊహించుకునేవారు. అందుకే మరో ప్రపంచంలో ప్రవేశించినప్పుడు తాము క్షేమంగా ఎందుకు ఉండము? అనేవారు.

అయితే ఈ ఊహ అంతా ఒక మిథ్య. ఈ ప్రపంచాన్ని అధ్యయనం చేస్తే అవగతమయ్యేదేమిటంటే, దీని నిర్మాణం నైతిక సూత్రాలపై జరిగింది. ఈ జగతి నిర్మాణం నైతిక సూత్రాలపై జరిగినప్పుడు, దాని అంతిమ తీర్పు కూడా నైతికత ఆధారంగానే ఉండాలి.

జీవితానికి, జగతికి సంబంధించిన ఈ వాస్తవం అంతా ఆకాశ గ్రంథాలలో ఉంది. ఖుర్ఆన్ ఈ వాస్తవాన్ని ఉన్నదున్నట్టుగా చాటి చెప్పాలనుకుంటుంది. అలాంటప్పుడు ఎవరయితే దీనికి వ్యతిరేకంగా నిలబడతారో వారు దుస్సాహసానికి ఒడిగడుతున్నారన్నమాట! దైవసన్నిధిలో ఇలాంటివారు కఠిన శిక్షకు పాత్రులవుతారు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا هَلْ نَدُلُّكُمْ عَلَىٰ
رَجُلٍ يُنَبِّئُكُمْ إِذَا مُزِّقْتُمْ كُلَّ مُمَزَّقٍ ۙ
إِنَّكُمْ لَفِي خَلْقٍ جَدِيدٍ ﴿٧﴾ أَفْتَرَىٰ عَلَى
اللَّهِ كَذِبًا أَم بِهِ جِنَّةٌ ۗ بَلِ الَّذِينَ لَا
يُؤْمِنُونَ بِالْآخِرَةِ فِي الْعَذَابِ

7. తిరస్కార వైఖరికి ఒడిగట్టిన వారు ఇలా అంటారు : 'మీరు (మరణించి) తుత్తునియలు అయిపోయిన మీదట, మళ్లీ సరికొత్తగా సృష్టించబడతారని తెలుపుతున్న వ్యక్తిని మీకు చూప మంటారా? 8. ఏమిటి, అతను దేవునికి అసత్యాన్ని ఆపాదిస్తున్నాడా? లేక అతనికేమన్నా పిచ్చిపట్టిందా?' అసలు విషయమేమిటంటే, పరలోకంపై నమ్మకం లేనివారు మాత్రమే శిక్షకు, బహుదూరపు

మార్గవిహీనతకు లోనై ఉన్నారు. 9. ఏమిటి, వారు తమ ముందూ, తమ వెనుకా ఉన్న భూమ్యాకాశాల వైపు దృష్టిని సారించటం లేదా? మేము గనక తలచుకుంటే వారిని భూమిలో అణగద్రొక్కేవారం. లేదా ఆకాశం నుండి వారిపై తునకలు పడవేసేవారం. నిశ్చయంగా ఇందులో మరలివచ్చే ప్రతి దాసునికీ సూచన ఉంది.

وَالضَّلٰلِ الْبَعِيْدِ ⑧ اَفَلَمْ يَرَوْا اِلٰى مَا
بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ مِّنَ السَّمَآءِ وَ
الْاَرْضِ ؕ اِنْ نَّشَاْ نَخْسِفْ بِهِمُ
الْاَرْضَ اَوْ نُسْقِطْ عَلَيْهِمْ كِسَفًا مِّنَ
السَّمَآءِ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّكُلِّ عَبْدٍ
مُّنِيْبٍ ⑨

---

మక్కా వారు దైవప్రవక్తను, ప్రవక్త సహచరులను అల్పులుగా భావించేవారు. అందుకే వారు చెప్పే ప్రతి మాటను మక్కా అవిశ్వాసులు ఎగతాళి చేసేవారు. దీనంతటికీ ప్రధాన కారణం పరలోకం గురించి వారికి సరైన నమ్మకం లేకపోవటమే. పరలోకంలో దేవుడు తమను నిలదీస్తాడన్న భయం వారి హృదయాలలో ఉండేది కాదు. అందుకే వారు పరలోక విషయాలను గురించి గంభీరంగా ఆలోచించేవారు కారు.

ఈ ప్రపంచంలో మనిషికి అతిపెద్ద శిక్ష ఏమిటంటే అతను ఆరోగ్యవంతమైన విచారధారకు దూరమవటం! ఇలాంటి వ్యక్తి ఏ వస్తువునూ నిజరూపంలో చూడలేడు. సుస్పష్టమయిన యదార్థాల ద్వారా కూడా అతనికి జ్ఞానోదయం అవదు. ఉదాహరణకు: ఆకాశం నుండి నిరంతరం రాళ్లు భూమివైపు వచ్చిపడుతుంటాయి. ఈ రాళ్ళే గనక జనులు నివసించే బస్తీలపై పడితే మానవ సంతతి అంతమైపోతుంది. అలాగే భూమి లోపలి ఎక్కువభాగం వేడితో కరిగిన లావా అయి అకస్మాత్తుగా భూమి బ్రద్దలైతే భూమిపై ఉన్న వస్తువులన్నీ కాలి భస్మం అయిపోతాయి. అయితే దేవుడు తన ప్రత్యేక ఏర్పాట్లతో అలా జరగనివ్వడు. భూమ్యాకాశాలలో ఇలాంటి పెక్కు నిదర్శనాలున్నాయి. అవి మనిషి నిస్సహాయ స్థితిని సూచిస్తున్నాయి. కాని ఏం చేసేది? మానవుడు ఆరోగ్యవంతమైన భావాలు భావనలకు దూరమైనప్పుడు, ఏ నిదర్శనం కూడా అతనికి మార్గదర్శకం కాజాలదు.

10. మేము దావూదుకు మా తరఫు నుండి మహదానుగ్రహం ప్రసాదించాము. 'ఓ పర్వతాల్లారా! మీరు కూడా అతనితో చేరి మా స్తోత్రం చేయండి.' పక్షులకు కూడా ఇలాగే ఆదేశించాము.

وَلَقَدْ اٰتَيْنَا دَاوٗدَ مِنَّا فَضْلًا ؕ يٰجِبَالُ
اَوِّبِيْ مَعَهٗ وَالطَّيْرَ ۚ وَاَلَنَّا لَهُ
الْحَدِيْدَ ⑩ اَنِ اعْمَلْ سٰبِغٰتٍ وَّقَدِّرْ

فِي السَّرْدِ وَاعْمَلُوا صَالِحًا ۖ إِنِّي بِمَا
تَعْمَلُونَ بَصِيرٌ ⑪

ఇంకా మేము ఇనుమును అతని కోసం మెత్తబరిచాము. 11. 'పొడవాటి కవచాలను నిర్మించు. వాటి కొక్కెము లను ఖచ్చితంగా జోడించు. సదాచరణ చేస్తూ ఉండు. నీవు చేసేదంతా నేను చూస్తూ ఉన్నాను' (అని మేము అతనికి తాకీదు చేశాము).

---

ఒక విశ్వాసి దైవనామస్మరణతో తాదాత్మ్యం చెంది దేవుని పవిత్రతను కొనియాడినప్పుడు లోకమంతా అతనితో సమరసం చెందుతుంది. భూమ్యాకాశాలలోని వస్తువులన్నీ దేవుని పవిత్రతను కొనియాడటానికి అతనితో వంతపాడుతాయి. అయితే ఇదంతా నిశ్శబ్ద బాషలోనే జరుగుతుంది. కాని దైవప్రవక్త హ్జ్రత్ దావూద్ (అలైహిస్సలాం) విషయం వేరు. ఆయన గారు దైవకీర్తన చేస్తున్నప్పుడు పర్వతాలు, పక్షులు కూడా ఆయనతో చేరి ప్రత్యక్షంగా దైవకీర్తన చేసేవి.

అలాగే అల్లాహ్ హ్జ్రత్ దావూద్ (అలైహిస్సలాం) కు ఒక ప్రత్యేక విద్యను నేర్పాడు. ఆయన ఇనుమును కరిగించి, వాటితో నాణ్యమైన యుద్ధ కవచాలను నిర్మించేవారు. వాటిని మనిషి చొక్కా మాదిరిగా ధరించగలడు. ఆ కాలంలో ప్రపంచంలో ఈ విద్య లేదు. అల్లాహ్ ప్రత్యక్షంగా దైవదూతల ద్వారా ఆయనకు ఈ నైపుణ్యాన్ని ప్రసాదించాడు.

విశ్వాసి శాస్త్రీయంగా, పారిశ్రామికంగా ప్రగతి శిఖరాలను అధిరోహించ గలడు. అయితే అతను ఈ ప్రగతిని సంస్కరణ కోసం, నిర్మాణం కోసమే వినియో గించాలి. తానేం చేసినా, దానికి సంబంధించి దైవ సన్నిధిలో జవాబు చెప్పుకోవలసి ఉందనే భావనతోనే చేయాలి.

وَلِسُلَيْمٰنَ الرِّيْحَ غُدُوُّهَا شَهْرٌ وَّ
رَوَاحُهَا شَهْرٌ ۚ وَاَسَلْنَا لَهٗ عَيْنَ
الْقِطْرِ ۖ وَمِنَ الْجِنِّ مَنْ يَّعْمَلُ بَيْنَ
يَدَيْهِ بِاِذْنِ رَبِّهٖ ۖ وَمَنْ يَّزِغْ مِنْهُمْ
عَنْ اَمْرِنَا نُذِقْهُ مِنْ عَذَابِ

12. ఇంకా – సులైమాను కోసం మేము గాలిని నియంత్రణలో ఉంచాము. అతని ఉదయ మజిలీ నెల రోజుల ప్రయాణా నికి సమానంగా ఉండేది. అతని సాయం త్రపు మజిలీ ఒక నెల రోజుల ప్రయాణా నికి సమానంగా ఉండేది. ఇంకా మేమ తని కోసం రాగి ఊటను ప్రవహింప జేశాము. అతని ప్రభువు ఆజ్ఞానుసారం అతని సమక్షంలో పనిచేసే పొగరుబోతు

السَّعِيرِ ﴿١٢﴾ يَعْمَلُونَ لَهُ مَا يَشَاءُ مِن
مَّحَارِيبَ وَتَمَاثِيلَ وَجِفَانٍ
كَالْجَوَابِ وَقُدُورٍ رَّاسِيَاتٍ ۚ
اعْمَلُوا آلَ دَاوُودَ شُكْرًا ۚ وَقَلِيلٌ مِّنْ
عِبَادِيَ الشَّكُورُ ﴿١٣﴾

జిన్నాతులు అతని వద్ద ఉండేవారు. వారిలో ఏ ఒక్కడు మా ఆజ్ఞను ఉల్లంఘించినా మేము వాడికి మండే అగ్ని యాతనను చవిచూపిస్తాము. 13. వారు అతనికి, అతను కోరినదల్లా చేసిపెట్టే వారు. బ్రహ్మాండమైన భవనాలు, ప్రతిమలు, కోనేరుల్లాంటి విశాలమైన పళ్ళాలు, ఒకేచోట స్థిరపరచబడిన పెద్ద పెద్ద దేగిశాలు నిర్మించేవారు. 'ఓ దావూదు ఇంటివారలారా! కృతజ్ఞతా పూర్వకంగా ఆచరించండి. 'నా దాసులలో కృత జ్ఞులై ఉండేవారు తక్కువే' అని మేము ఉపదేశించాము.

---

దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) సముద్రయానానికి, సముద్ర వాణిజ్యానికి ఎంతో ప్రాముఖ్యం ఇచ్చి ప్రగతి సాధించారు. ఆయన అత్యున్నత ప్రమాణాలతో కూడిన నౌకలను తయారు చేయించారు. దైవకృప వల్ల ఆయన నౌకలకు ఎల్లప్పుడూ గాలులు సానుకూలంగా వీచేవి. అలాగే రాగిని కరిగించి వస్తు సామగ్రిని తయారుచేసే పరిశ్రమ కూడా ఆయన కాలంలో బాగా అభివృద్ధి చెందింది. ఈ అసాధారణమయిన శక్తులతో హజ్రత్ సులైమాన్ వివిధ రకాల నిర్మాణాలు చేపట్టారు. సంస్కరణా పథకాలు ప్రవేశపెట్టారు.

మానవుడు ఆపాద మస్తకం దేవుని మహోపకారానికి ప్రతిరూపం. అందుకే అతనిలో అన్నిటికన్నా అధికంగా దేవుని యెడల కృతజ్ఞతాభావం జనించాలి. కాని మనిషిలో అన్నిటికన్నా తక్కువగా కనిపించేది ఈ కృతజ్ఞతే. ఎందుకంటే ఈ పరీక్షా ప్రపంచంలో మనిషికి ఏది లభించినా కారకాల ముసుగులోనే లభిస్తుంది. అందుకే మానవుడు దానిని కారకాల ఫలితం అనుకుంటాడు. కాని ఇదే అసలు మనిషికి పరీక్ష. మనిషి నుండి వాంఛించబడేదేమిటంటే, అతను కారకాల ద్వారా లభించే వస్తువును దేవుని నుండి లభించే వస్తువుగా చూడాలి. పైకి తన కష్టార్జితంగా, తన తెలివితేటల ఫలంగా కానవచ్చే వస్తువును ప్రత్యక్షంగా దేవుని తరఫున లభించిన కానుకగా భావించాలి.

فَلَمَّا قَضَيْنَا عَلَيْهِ الْمَوْتَ مَا دَلَّهُمْ عَلَىٰ
مَوْتِهِ إِلَّا دَابَّةُ الْأَرْضِ تَأْكُلُ

14. మరి మేము అతనిపై మరణ శాసనాన్ని విధించినపుడు, అతని చేతి కర్రను తింటూ ఉన్న చెదపురుగు తప్ప

مِنسَأَتَهُۥ ۖ فَلَمَّا خَرَّ تَبَيَّنَتِ ٱلْجِنُّ أَن
لَّوْ كَانُوا۟ يَعْلَمُونَ ٱلْغَيْبَ مَا لَبِثُوا۟ فِى
ٱلْعَذَابِ ٱلْمُهِينِ ﴿١٤﴾

వేరెవరూ అతని చావు కబురును తెలియపరచలేదు. అతను (సులైమాన్) నేల మీద పడిపోయినపుడు, తమకే గనక అగోచర విషయజ్ఞానం ఉండి ఉంటే ఇంతటి అవమానకరమయిన పరిస్థితి ఎదురయ్యేది కాదు అని జిన్నులకు తెలిసి వచ్చింది.

---

దైవప్రవక్త హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం)కు మరణ సమయం ఆసన్నమైనప్పుడు ఆయన తన చేతికర్రను ఊతగా చేసుకుని నిలబడి ఉన్నారు. ఆ సమయంలో ఆయన జిన్నులు చేసే నిర్మాణాలను పర్యవేక్షిస్తూ ఉన్నారు. మరణదూత ఆయన ఆత్మను స్వాధీనపరచుకున్నాడు. అయితే ఆత్మలేని ఆయన శరీరం ఊతకర్ర ఆధారంగా అలాగే నిలబడి ఉంది. సులైమాన్ అలాగే ఒకచోట నిలబడి తమ పనులను తనిఖీ చేస్తున్నారని జిన్నులు భావించారు. ఆ తర్వాత ఆ కర్రకు చెదపట్టింది. కొంత వ్యవధి తరువాత చెద పురుగులవల్ల ఆ కర్ర విరిగిపోయి, ఆయన పార్థీవ శరీరం ఒక్కసారిగా నేలపై కొరిగింది. అప్పటికి గాని ఆయన మరణించిన సంగతి జిన్నులకు తెలియలేదు.

జిన్నులకు అగోచర విషయాల జ్ఞానం ఉందనే మిథ్యా విశ్వాసాన్ని ఖండించేందుకే ఈ సంఘటన ఈ సూరాలో ప్రస్తావించబడింది.

لَقَدْ كَانَ لِسَبَإٍ فِى مَسْكَنِهِمْ ءَايَةٌ ۖ جَنَّتَانِ
عَن يَمِينٍ وَشِمَالٍ ۖ كُلُوا۟ مِن رِّزْقِ
رَبِّكُمْ وَٱشْكُرُوا۟ لَهُۥ ۚ بَلْدَةٌ طَيِّبَةٌ وَ
رَبٌّ غَفُورٌ ﴿١٥﴾ فَأَعْرَضُوا۟ فَأَرْسَلْنَا
عَلَيْهِمْ سَيْلَ ٱلْعَرِمِ وَبَدَّلْنَٰهُم
بِجَنَّتَيْهِمْ جَنَّتَيْنِ ذَوَاتَىْ أُكُلٍ خَمْطٍ وَ
أَثْلٍ وَشَىْءٍ مِّن سِدْرٍ قَلِيلٍ ﴿١٦﴾ ذَٰلِكَ
جَزَيْنَٰهُم بِمَا كَفَرُوا۟ ۖ وَهَلْ نُجَٰزِىٓ إِلَّا

15. సబా వారికి వారి స్వస్థలంలోనే ఒక సూచన ఉండేది. వారి కుడివైపునా, ఎడమ వైపునా రెండు తోటలు! ‘మీ ప్రభువు ప్రసాదించిన జీవనోపాధి నుండి తినండి, ఆయనకు కృతజ్ఞులై ఉండండి’ (అని వారితో అన్నాము). పట్టణమేమో పచ్చతోరణం లాంటిది! ప్రభువేమో క్షమా సాగరుడు! 16. కాని వారు (సత్యం పట్ల) విముఖులవటం వల్ల మేము వారిపై (ఆనకట్టను త్రెంచే) ఉధృతమయిన వరదను పంపాము. వారి రెండు తోటలను మరో రెండు తోటలతో మార్చి వేశాము. వాటిలో వగరు ఫలాలు, ఝావుక చెట్లు, రేగి వృక్షాలు ఉండేవి.

ٱلْكَفُورَ ⑰

17. మేలును మరిచే వారి ధోరణికి గానుమేమిచ్చిన ప్రతిఫలమిది! కృతఘ్ను లకు మేమిచ్చే ప్రతిఫలం ఇలాగే ఉంటుంది మరి!

---

ప్రాచీన కాలంలో సబా (షేబా)జాతి ఎంతో అభివృద్ధి చెందిన జాతి. దాని జనావాసాలు ప్రస్తుత యమన్ దేశంలో ఉన్నాయి. ఆ జాతి వారి రాజధాని నగరం మారిబ్. క్రీస్తు పూర్వం సబా జాతి ప్రగతి శిఖరాలను చుంబించేది. దాదాపు వెయ్యేండ్లపాటు సబా జాతివారు ఉత్థాన స్థితిలో ఉన్నారు. వారు ఒకవైపు భూసముద్రాల ద్వారా వాణిజ్యాన్ని విస్తరింపజేయటంతోపాటు మరోవైపున ఆనకట్టలు నిర్మించారు. మారిబ్ నగరం సమీపంలో ఓ బహుళార్థక సాధక ప్రాజెక్టు ఉండేది. దాని ఎత్తు 14 మీటర్లు, పొడవు 600 మీటర్లు. ఈ ఆనకట్ట ద్వారా పర్వతశ్రేణుల గుండా వచ్చే నీటిని నిల్వచేసి, కాలువల ద్వారా సేద్యపు నీటిని సరఫరా చేసేవారు. తత్ఫలితంగా ఆ ప్రదేశంలో ఎటుచూసినా పొలాలు, తోటలు పచ్చగా కళకళలాడుతూ ఉండేవి.

ఈ అభివృద్ధి దైవికమయిన ఏర్పాట్లతో సాధ్యమయింది. కనుక సబాజాతి ప్రజలు దైవానికి కృతజ్ఞులై ఉండవలసింది. కాని వారు పరధ్యానంతో, పొగరుబోతులై స్వైరవిహారం చేశారు. తమకు పూర్వం అభివృద్ధి చెందిన జాతుల మాదిరిగానే వారూ అహంకారం ప్రదర్శించారు. ఆ తరువాత మారిబ్ ఆనకట్ట (Marib Dam) బీటలు వారసాగింది. ఇదొక ముందస్తు హెచ్చరిక అన్నమాట! అయినా వారు అలసత్వాన్ని వీడలేదు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ప్రకారం క్రీ.శ. 7వ శతాబ్దిలో భూకంపం వచ్చి ఈ ఆనకట్టను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేసింది. తత్ఫలితంగా తీవ్రమయిన వరద వచ్చి ఆ ప్రాంతమంతా ధ్వంసమయింది. వరద ఉధృతికి భూసారమంతా కొట్టుకుపోయి, పంటలు పండలేదు. కేవలం కలుపు మొక్కలు మాత్రమే కనిపించేవి.

18. మేము వారికీ – మేము శుభవంతం చేసిన బస్తీలకు నడుమ మరికొన్ని జనావాసాలను కూడా వసింపజేశాము. అవి దారిలో కానవచ్చేవి. వాటి మధ్యన ప్రయాణ మజిలీలను కూడా మేము తగువిధంగా నిర్ధారించాము. 'మీరు వాటి మధ్య రేయింబవళ్ళు నిశ్చింతగా ప్రయాణించండి' (అని వారికి సూచిం

وَجَعَلْنَا بَيْنَهُمْ وَبَيْنَ ٱلْقُرَى ٱلَّتِى بَٰرَكْنَا
فِيهَا قُرًى ظَٰهِرَةً وَقَدَّرْنَا فِيهَا
ٱلسَّيْرَ ۖ سِيرُوا۟ فِيهَا لَيَالِىَ وَأَيَّامًا
ءَامِنِينَ ⑱ فَقَالُوا۟ رَبَّنَا بَٰعِدْ بَيْنَ
أَسْفَارِنَا وَظَلَمُوٓا۟ أَنفُسَهُمْ فَجَعَلْنَٰهُمْ

چامు). 19. తరువాత వారు, 'మా ప్రభూ! మా ప్రయాణ మజిలీల మధ్య దూరాలను పెంచు' అని వేడుకుని తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నారు. అందువల్ల మేము వారిని ప్రాచీన కథగా మార్చివేశాము. వారిని పూర్తిగా చెల్లాచెదురు చేసివేశాము. నిశ్చయంగా ఇందులో సహనభావం, కృతజ్ఞతా భావం కల ప్రతి ఒక్కరికీ పలు సూచనలున్నాయి.

أَحَادِيثَ وَمَزَّقْنَاهُمْ كُلَّ مُمَزَّقٍ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُورٍ ⑲

---

'శుభవంతమయిన బస్తీలు' అంటే సిరియాలోని సస్యశ్యామల ప్రదేశం. ఈ సస్యశ్యామల ప్రాంతంలో యమన్ నుండి సిరియా వరకు జనులు రాకపోకలు సాగించేవారు. సుదీర్ఘ ప్రయాణం చేయటం వారికి హాబీగా, ఆహ్లాదకరంగా ఉండేది. శుభప్రదమయిన ఈ వాతావరణానికిగాను వారిలో దేవుని యెడల కృతజ్ఞతాభావం జనించాల్సింది.

కాని సబా జాతివారు కృతజ్ఞులుగా మసలుకోలేదు. వారు తమ కృతఘ్నుతా ధోరణి మూలంగా దేవుని వరప్రసాదాలకు దూరం చేయబడ్డారు. అందువల్ల వారు సమూలంగా నిర్మూలించబడి, జరిగిన కథగా చేసి వేయబడ్డారు. ఈ ప్రకృతి వైపరీత్యం (విధ్వంసం) తరువాత సబా రాజ్యంలోని వివిధ తెగల వారు తమ స్వదేశాన్ని వీడి దూరప్రాంతాలకు వలసపోయారు.

ఇవి చరిత్రకెక్కిన చారిత్రక ఘటనలు. కలిమి ప్రాప్తించినప్పుడు మిడిసి పడకుండా ఉండాలని గుణపాఠం నేర్చుకున్న వాడు మాత్రమే గుణవంతుడు. తనకు ఏది ప్రాప్తించినా అది దైవప్రసాదితం అని భావించి కృతజ్ఞతలు తెలుపుకున్నవాడు మాత్రమే ధన్యుడు.

20. ఇబ్లీసు వారిపై గల తన అనుమానాన్ని నిజం చేసి చూపాడు. నిజ విశ్వాసుల ఒక వర్గం తప్ప మిగిలిన వారంతా వాణ్ణి అనుసరించారు. 21. వాస్తవానికి ఇబ్లీసుకు వారిపై ఎలాంటి అధికారం లేకుండింది. అయితే పరలోకంపై గట్టి విశ్వాసం గలవారెవరో,

وَلَقَدْ صَدَّقَ عَلَيْهِمْ إِبْلِيسُ ظَنَّهُ فَاتَّبَعُوهُ إِلَّا فَرِيقًا مِّنَ الْمُؤْمِنِينَ ⑳ وَمَا كَانَ لَهُ عَلَيْهِم مِّن سُلْطَانٍ إِلَّا لِنَعْلَمَ مَن يُؤْمِنُ بِالْآخِرَةِ مِمَّنْ هُوَ

సందిగ్ధంలో పడి ఉన్న వారెవరో పరి
కించి, వేరుపరచటానికే (మేమిలా
చేశాము). నీ ప్రభువు ప్రతి వస్తువునూ
కనిపెట్టుకుని ఉన్నాడు.

مِنْهَا فِىْ شَكٍّ ؕ وَرَبُّكَ عَلٰى كُلِّ شَیْءٍ
حَفِیْظٌ ﴿۲۱﴾ ع

---

ఇబ్లీసు, అతని అనుంగు అనుచరులు నిత్యం మనిషికి వ్యతిరేకంగా పన్నాగాలు పన్నుతూ ఉంటారు. అలాంటి సమయంలో మనిషి పైశాచిక శక్తుల ఎత్తుగడలకు చిత్తవకూడదు. పైగా నిగ్రహంతో అతను వారి కుయుక్తులను తిప్పికొట్టాలి. కాని సబా జాతివారు కూడా ఇతరుల మాదిరిగా విజ్ఞతతో వ్యవహరించలేదు. వారు షైతాన్ ప్రేరణలకు దాసోహం అంటూ విచ్ఛిన్నకర మార్గంపై నడిచారు. ఈ పరీక్షలో నెగ్గిన వారు వారిలో చాలా కొద్దిమంది మాత్రమే.

షైతాన్‌కు గానీ, వాడి మానస పుత్రులకు గానీ దేవుడు ఏ విషయంలోనూ క్రియాత్మక అధికారం ఇవ్వలేదు. వాడికి దుష్ప్రేరణలు కలిగించే స్వేచ్ఛ మాత్రమే ఇవ్వబడింది. అదైనా ఎందుకంటే మనిషిని పరీక్షించాలి కాబట్టి. షైతాన్ ప్రేరణలకు ప్రభావితం కాకుండా, సత్యంపై స్థిరంగా నిలబడినవాడే ఈ పరీక్షలో ఉత్తీర్ణుడవుతాడు.

22. వారికి చెప్పు : అల్లాహ్‌ను కాదని మీరు ఆరాధ్య దైవాలుగా భావిస్తున్న వారిని పిలిచి చూడండి! ఆకాశాలలో గాని, భూమిలో గానీ వారికి రవంత అధికారం లేదు. ఆ రెండింటిలో వారికె లాంటి భాగస్వామ్యం కూడా లేదు. వారిలో ఎవడూ ఆయనకు సహాయ కుడుగా కూడా లేడు. 23. ఆయన సమ్ముఖంలో – ఆయన అనుమతించిన వాని కొరకు తప్ప – వేరెవరికీ ఎవరి సిఫారసూ ఉపయోగపడదు. చివరకు వారి హృదయాలలోని ఆందోళన తొల గిన తరువాత, 'మీ ప్రభువు ఏమ న్నాడు?' అని అడుగుతారు. 'సత్యం చెప్పాడు' అని వారంటారు. ఆయన సర్వోన్నతుడు, అందరికన్నా గొప్పవాడు.

قُلِ ادْعُوا الَّذِیْنَ زَعَمْتُمْ مِّنْ دُوْنِ
اللّٰهِ ۚ لَا یَمْلِكُوْنَ مِثْقَالَ ذَرَّةٍ فِی
السَّمٰوٰتِ وَ لَا فِی الْاَرْضِ وَ مَا لَهُمْ
فِیْهِمَا مِنْ شِرْكٍ وَّ مَا لَهٗ مِنْهُمْ مِّنْ
ظَهِیْرٍ ﴿۲۲﴾ وَ لَا تَنْفَعُ الشَّفَاعَةُ عِنْدَهٗۤ
اِلَّا لِمَنْ اَذِنَ لَهٗ ؕ حَتّٰۤى اِذَا فُزِّعَ عَنْ
قُلُوْبِهِمْ قَالُوْا مَاذَا ۙ قَالَ رَبُّكُمْ ؕ
قَالُوا الْحَقَّ ۚ وَ هُوَ الْعَلِیُّ الْكَبِیْرُ ﴿۲۳﴾

---

అన్ని కాలాల్లోనూ ప్రజలు పరలోకాన్ని విశ్వసించేవారు. కాని అన్ని కాలాల్లోనూ షైతాన్ ప్రజాబాహుళ్యం మధ్య స్వీయకల్పిత విశ్వాసాలను ప్రవేశపెట్టి, వారిలో పరలోకభీతి లేకుండా చేసేవాడు. వాటిలో ఒకటి సిఫారకు సంబంధించిన నమ్మకం. కొంతమంది పెద్దలు దేవుని దృష్టిలో అత్యంత ప్రీతిపాత్రులని, తమను అనుసరించినవారు ఎలాంటి వారైనా సరే దైవసన్నిధిలో సిఫారసు చేసి, క్షమాభిక్ష పెట్టిస్తారని వారు నమ్మేవారు.

అయితే ఈ రకమయిన ప్రతి నమ్మకం దేవుని ఘనత్వాన్ని తక్కువగా అంచనా వేయటం వంటిదే. ఏ మహనీయులైతే దేవుని ఔన్నత్యం ముందు తలవంచి, అనుక్షణం ఆ భయంతో ఆయన శరణువేడుకుంటూ ఉన్నారో, వారు తమ కొరకు సిఫారసుచేస్తారని అనుయాయులు భావించటం విడ్డూరం కాకపోతే ఏమిటి?

24. 'మీకు భూమ్యాకాశాల నుండి జీవనోపాధిని సమకూర్చేదెవరు?' అని వారిని అడుగు. **'అల్లాహ్‌యే'** అని వారికి చెప్పు. మేముగానీ, మీరుగానీ – ఎవరో ఒకరు మాత్రమే సన్మార్గాన ఉన్నాము. లేదా స్పష్టమయిన మార్గభ్రష్టతలో పడి ఉన్నాము. 25. ఇలా అను : 'మేము చేసిన తప్పులకు మిమ్మల్ని నిలదీసి అడగటంగానీ, మీరు చేసే వాటిని గురించి మమ్మల్ని ప్రశ్నించటం గానీ జరగదు.' 26. ఇలా చెప్పు : 'మన ప్రభువు మనందరినీ సమావేశపరుస్తాడు. తరువాత మన మధ్య న్యాయబద్ధంగా తీర్పునిస్తాడు. ఆయనే తీర్పరి. అన్నీ తెలిసినవాడు.' 27. ఇలా అడుగు: 'మీరు ఆయనకు సాటిగా నిలబెట్టిన ఆ భాగస్వాములను కాస్త నాకు చూపించండి. ఎవరూ లేరు. వాస్తవానికి ఆయనే అల్లాహ్! శక్తిమంతుడు, వివేకవంతుడు.'

قُلْ مَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ
قُلِ اللّٰهُ ۙ وَاِنَّاۤ اَوْ اِيَّاكُمْ لَعَلٰى هُدًى اَوْ فِىْ
ضَلٰلٍ مُّبِيْنٍ ﴿۲۴﴾ قُلْ لَّا تُسْـَٔلُوْنَ عَمَّاۤ
اَجْرَمْنَا وَلَا نُسْـَٔلُ عَمَّا تَعْمَلُوْنَ ﴿۲۵﴾ قُلْ
يَجْمَعُ بَيْنَنَا رَبُّنَا ثُمَّ يَفْتَحُ بَيْنَنَا بِالْحَقِّ ؕ
وَهُوَ الْفَتَّاحُ الْعَلِيْمُ ﴿۲۶﴾ قُلْ اَرُوْنِىَ
الَّذِيْنَ اَلْحَقْتُمْ بِهٖ شُرَكَآءَ كَلَّا ؕ بَلْ هُوَ
اللّٰهُ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿۲۷﴾

---

విశ్వమండలం మన అంచనాలకు అందనంత బ్రహ్మాండమైనది. దాంతో పాటే అందులో పరిపూర్ణమయిన యుక్తి, పరమార్థం గోచరిస్తుంది. ఇటువంటి

బ్రహ్మాండమయిన విశ్వం శక్తిమంతుడైన దేవుని ఘనకార్యం తప్ప మరొకటి కాదు. ఆయన తప్ప వేరితరులు ఈ విశ్వానికి కర్త, యజమాని కాగలరని ఆలోచనా పరుడైన ఏ వ్యక్తీ ఊహించలేడు. మరలాంటప్పుడు ఆ అద్వితీయ దేవుడు తప్ప మరెవరు ఈ విశ్వంలో గొప్ప తనానికి అర్హులవుతారు?

యదార్థమేమిటంటే విశ్వంపై జరిగే అధ్యయనం బహుదైవోపాసనా సిద్ధాంతాలన్నింటినీ మిథ్య (అసత్యం)గా ఖరారు చేస్తోంది. ఒక్కడైన ఆ నిజదైవం తప్ప ఇతరత్రా వాటికి పెద్దరికం కట్టబెట్టే కాల్పనిక సిద్ధాంతాలన్నీ ఈ విశ్వంలో పనికిమాలినవిగా రూఢీ అయ్యాయి. ఇట్టి పరిస్థితిలో దేవుని ఏకత్వంపై నిలబడి ఉన్న సిద్ధాంతం మాత్రమే సరైనది కాగలదు.

28. (ఓ ప్రవక్తా!) మేము నిన్ను సమస్త మానవులకు శుభవార్తనిచ్చే వానిగా, హెచ్చరిక చేసేవానిగా పంపాము. కాని చాలామందికి తెలియదు. 29. 'నీవు చెప్పేది నిజమే అయితే ఆ వాగ్దానం ఎప్పుడు నెరవేరుతుంది?' అని వారంటు న్నారు. 30. వారికి చెప్పు: 'మీకోసం ఓ ప్రత్యేక దినపు వాగ్దానం ఉంది. దాని నుండి ఒక గడియ వెనక్కి జరగటం గానీ, ముందుకు పోవటంగానీ జరగదు.'

وَمَآ أَرْسَلْنَٰكَ إِلَّا كَآفَّةً لِّلنَّاسِ
بَشِيرًا وَنَذِيرًا وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا
يَعْلَمُونَ ﴿٢٨﴾ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا
ٱلْوَعْدُ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٢٩﴾ قُل لَّكُم
مِّيعَادُ يَوْمٍ لَّا تَسْتَـْٔخِرُونَ عَنْهُ
سَاعَةً وَلَا تَسْتَقْدِمُونَ ﴿٣٠﴾

---

ప్రతి ప్రవక్తా ప్రత్యక్షంగా కేవలం తన జాతి ప్రజలకే దైవసందేశం అందజేశారు. క్రియాత్మకంగా కూడా ఇదే సంభవం. అలాగే ఇస్లాం ప్రవక్త (సఅసం) కూడా ప్రత్యక్షంగా తన జాతివారి కొరకే హెచ్చరించేవానిగా, శుభవార్త వినిపించేవానిగా పంపబడ్డారు (అల్ అన్ఆమ్:92). అయితే ఆయనతో దైవదౌత్యం పరిసమాప్తం అవటం వల్ల, ఇక మీదట మానవ జాతులన్నింటికీ ఆయనే హెచ్చరిక చేసే, శుభవార్త వినిపించే ప్రవక్తగా ఉంటారు. ఆయన (స) తన కాలంలో తాను నేరుగా సంబోధించిన ప్రజలను ఎలా హెచ్చరించారో, శుభవార్త వినిపించారో అదే విధంగా తరువాతి కాలంలో ఆయన అనుచర సమాజ సభ్యులు పరోక్షంగా మానవాళిని హెచ్చరించే, శుభవార్త వినిపించే పని చేయాలి. ఈ కార్యక్రమమంతా ఆయన(స)గారు ఉమ్మత్‌పై మోపిన బాధ్యతగానే పరిగణించబడుతుంది. ఆయన (స) జీవితకాలంలో చేయబడిన సందేశ ప్రధానమైన కృషి ప్రత్యక్షంగా ఆయన ప్రవక్త పదవీ పరిధిలోకి వస్తుంది. ఆయన (స) తదనంతరం చేయబడే సందేశ

ప్రధానమైన ప్రయత్నం పరోక్షంగా జరిగే కృషిగా పరిగణించబడుతుంది.

ప్రవక్త బాధ్యతల్లా సత్యసందేశాన్ని చేరవేయటమే. ఆ తరువాత జాతుల క్రియాత్మక పరిణామాన్ని నిర్ణయించే బాధ్యత అల్లాహ్‌ది. ఈ ప్రపంచంలోనయినా, ఆ తరువాత రానున్న పరలోకంలోనయినా!

31. తిరస్కారులు అంటారు : 'మేము ఈ ఖుర్‌ఆన్‌ను గానీ, దానికి పూర్వం ఉన్న వాటిని గానీ ముమ్మాటికీ ఒప్పుకోము.' ఈ దుర్మార్గులు తమ ప్రభువు సమక్షంలో హాజరుపరచబడి, పరస్పరం నిందించు కుంటున్నప్పుడు నీవు చూస్తే ఎంత బాగుంటుంది! బలహీన వర్గంగా పరిగ ణించబడినవారు పెద్దలుగా చెలామణీ అయిన వారి నుద్దేశించి, 'మీరు గనక లేకుంటే మేము తప్పక విశ్వసించేవారం' అంటారు. 32. బడాబాబులు బలహీను లతో ఇలా అంటారు : 'మీ దగ్గరకు మార్గ దర్శకత్వం వచ్చినపుడు, మీరు దానిని అవలంబించకుండా మేమేమన్నా నిరోధిం చామా? స్వయంగా మీరే నేరస్తులు.' 33. అప్పుడు బలహీనులు బడాబాబులతో అంటారు : 'లేదు. రేయింబవళ్ళు మీరు పన్నిన పన్నాగాలే మాకు చేటుగా పరిణ మించాయి. అల్లాహ్‌ను త్రోసిపుచ్చాలని, ఆయనకు సాటి కల్పించాలని మీరు మమ్మల్ని పురమాయించేవారు కదా!' శిక్షను చూసుకున్నప్పుడు వారు తమలోని పశ్చాత్తాపాన్ని బయటపడకుండా దాస్తారు. మేము తిరస్కారుల మెడలలో ఇనుప పట్టాలు వేస్తాము. వారు తాము చేసుకున్న దాని ప్రతిఫలాన్నే అనుభ విస్తారు.

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لَنْ نُّؤْمِنَ بِهٰذَا
الْقُرْاٰنِ وَلَا بِالَّذِيْ بَيْنَ يَدَيْهِ ؕ وَلَوْ
تَرٰۤى اِذِ الظّٰلِمُوْنَ مَوْقُوْفُوْنَ عِنْدَ
رَبِّهِمْ ۖۚ يَرْجِعُ بَعْضُهُمْ اِلٰى بَعْضِ
اِلْقَوْلَ ۚ يَقُوْلُ الَّذِيْنَ اسْتُضْعِفُوْا
لِلَّذِيْنَ اسْتَكْبَرُوْا لَوْلَاۤ اَنْتُمْ لَكُنَّا
مُؤْمِنِيْنَ ﴿٣١﴾ قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْا
لِلَّذِيْنَ اسْتُضْعِفُوْۤا اَنَحْنُ صَدَدْنٰكُمْ
عَنِ الْهُدٰى بَعْدَ اِذْ جَآءَكُمْ بَلْ كُنْتُمْ
مُّجْرِمِيْنَ ﴿٣٢﴾ وَقَالَ الَّذِيْنَ
اسْتُضْعِفُوْا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْا بَلْ مَكْرُ
الَّيْلِ وَالنَّهَارِ اِذْ تَاْمُرُوْنَنَاۤ اَنْ نَّكْفُرَ
بِاللّٰهِ وَنَجْعَلَ لَهٗۤ اَنْدَادًا ؕ وَاَسَرُّوا
النَّدَامَةَ لَمَّا رَاَوُا الْعَذَابَ ؕ وَجَعَلْنَا
الْاَغْلٰلَ فِيْۤ اَعْنَاقِ الَّذِيْنَ كَفَرُوْا ؕ
هَلْ يُجْزَوْنَ اِلَّا مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٣٣﴾

యదార్థాన్ని త్రోసిపుచ్చటం అన్నిటికన్నా పెద్ద నేరం. ఈ నేర పరిణామం ప్రపంచంలో ముందుకు రాదు. అందుకే ఈ లోకంలో మనిషి నిర్భయుడై యదార్థాన్ని తృణీకరిస్తాడు. కాని పరలోకంలో సత్యతిరస్కార దుష్పరిణామం జనులపై విరుచుకు పడినప్పుడు ప్రజల పరిస్థితి విచిత్రంగా ఉంటుంది.

ప్రపంచంలో తమ పెద్దల ప్రాపకంపై గర్వపడిన సామాన్య జనులు అక్కడ (పరలోకంలో) తమ పెద్దలను మార్గవిహీనతకు బాధ్యులుగా నిలబెట్టి, వారికి శాపనార్థాలు పెడతారు. సమాధానంగా వారి పెద్దలు ఇలా అంటారు : మీరు ఈ పరాభవ స్థితి నుండి తప్పించుకునేందుకు మమ్మల్ని దోషులుగా నిలబెట్టకండి. మిమ్మల్ని చెడగొట్టినది మేము కాదు. మీ మనోవాంఛలే మిమ్మల్ని అపమార్గం పట్టించాయి. మా మాట మీ మనో రథానికి అనుగుణంగా ఉండబట్టే మీరు మమ్మల్ని అనుసరించారు. మీలో పరివర్తన రాకుండానే ధర్మావలంబీకులమన్న ఘనతను సాధించదలిచారు మీరు. మీకు కావలసింది మేము సమకూర్చాము.

34. మేము ఏ బస్తీలోనికి హెచ్చరించే వానిని పంపినా, అక్కడి శ్రీమంతులు, 'నీకిచ్చి పంపబడిన దానిని మేము తిరస్కరిస్తున్నాము' అనే చెప్పారు. 35. వారింకా ఇలా అన్నారు: 'మేము సిరి సంపదలలోనూ, సంతాన భాగ్యంలోనూ అధికులం. కాబట్టి శిక్ష మాకు వర్తిం చదు.' 36. వారికి చెప్పు : 'నా ప్రభువు తాను కోరిన వారికి విస్తృతంగా ఉపాధిని ఇస్తాడు. తాను కోరిన వారికి తగ్గించి ఇస్తాడు. కాని చాలామంది దీనిని గ్రహించరు.' 37. మీ సిరిసంపదలు గానీ, మీ సంతానం గానీ–అంతస్తు దృష్ట్యా–మిమ్మల్ని మా సమీపానికి చేర్చ టంలో ఏ విధంగానూ పనికిరావు. అయితే విశ్వసించి, సదాచరణ చేస్తే అలాంటి వారికి వారి ఆచరణకు రెండిం తల ప్రతిఫలం ఉంటుంది. వారు ఎత్త యిన మంటపాలపైహాయిగా ఉంటారు.

وَمَآ اَرْسَلْنَا فِىْ قَرْيَةٍ مِّنْ نَّذِيْرٍ اِلَّا
قَالَ مُتْرَفُوْهَآ ۙ اِنَّا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ
كٰفِرُوْنَ ۝٣٤ وَقَالُوْا نَحْنُ اَكْثَرُ اَمْوَالًا
وَّاَوْلَادًا ۙ وَّمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ۝٣٥ قُلْ
اِنَّ رَبِّىْ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ
وَيَقْدِرُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُوْنَ ۝٣٦ وَمَآ اَمْوَالُكُمْ وَلَآ
اَوْلَادُكُمْ بِالَّتِىْ تُقَرِّبُكُمْ عِنْدَنَا زُلْفٰٓى
اِلَّا مَنْ اٰمَنَ وَعَمِلَ صَالِحًا ۫ فَاُولٰٓئِكَ
لَهُمْ جَزَآءُ الضِّعْفِ بِمَا عَمِلُوْا وَهُمْ فِى
الْغُرُفٰتِ اٰمِنُوْنَ ۝٣٧ وَالَّذِيْنَ يَسْعَوْنَ

38. మరెవరయితే మా సూచనలను లొంగదీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారో – అలాంటివారు శిక్ష కోసం ప్రవేశపెట్ట బడతారు. 39. ఇలా అను: 'నా ప్రభువు తన దాసులలో తాను కోరిన వారి జీవనోపాధిని విస్తృతపరుస్తాడు. తాను కోరిన వారికి కుదిస్తాడు. (ఆయన మార్గంలో) మీరు ఏది ఖర్చుచేసినా, దాని ప్రతిఫలం ఆయన మీకు ఇస్తాడు. ఆయన అత్యుత్తమ ఉపాధి ప్రదాత.'

فِيْٓ اٰيٰتِنَا مُعٰجِزِيْنَ اُولٰٓىِٕكَ فِي الْعَذَابِ
مُحْضَرُوْنَ ۝٣٨ قُلْ اِنَّ رَبِّيْ يَبْسُطُ
الرِّزْقَ لِمَنْ يَّشَاۤءُ مِنْ عِبَادِهٖ
وَيَقْدِرُ لَهٗ ۗ وَمَآ اَنْفَقْتُمْ مِّنْ شَيْءٍ
فَهُوَ يُخْلِفُهٗ ۚ وَهُوَ خَيْرُ الرّٰزِقِيْنَ ۝٣٩

---

ఈ లోకంలో సాధారణంగా డబ్బు, అధికారం రాగానే జనులకు పెద్దరికం వచ్చేస్తుంది. ఈ స్థాయి వారిలో మితిమీరిన అహంకారాన్ని పెంచుతుంది. అలాంటి వారిలో పరలోక భీతిని జనింపజేసేందుకు ప్రయత్నిస్తే లెక్కచేయరు. ప్రపంచంలో గౌరవస్థానం ప్రసాదించిన దేవుడు పరలోకంలో పరాభవానికి గురిచేస్తాడంటే వారు నమ్మరు.

ఈ మితిమీరిన ధీమాయే అన్ని కాలాల్లోనూ సత్యసందేశమార్గంలో అతిపెద్ద అవరోధంగా నిలిచింది. కాలపు ప్రముఖులు ఒకానొక విషయాన్ని కించపరచినప్పుడు సామాన్యజనులు కూడా దానిని అల్పమైన వస్తువుగానే తలపోస్తారు. ఆ విధంగా సామాన్యులు, ప్రముఖులు – ఉభయవర్గాల వారూ సత్యస్వీకారానికి దూరమైపోతారు.

ప్రాపంచిక సాధన సంపత్తులు, సిరిసంపదలు పరీక్ష మాత్రమే. ప్రాపంచిక సిరిసంపదలు పుష్కలంగా ప్రాప్తించినంత మాత్రాన ఒక వ్యక్తి దైవసామీప్యం పొంది నట్లుగానీ, సిరిసంపదలు కొద్దిగా ఉన్నంతమాత్రాన ఒక వ్యక్తి దైవానికి దూరంగా ఉన్నట్లుగానీ చిహ్నం ఎంతమాత్రం కాదు. తనకు ప్రాప్తమై ఉన్న దాంతో సంతృప్తి చెంది, దేవుడు విధించిన హద్దులకు కట్టుబడి ఉంటూ దైవధ్యానం చేస్తూ బ్రతికిన వ్యక్తి మాత్రమే దైవసన్నిధిలో ప్రియతముడుగా పరిగణించబడతాడు. ఇలాంటి వారే పరలోకంలో దేవుని శాశ్వతమయిన బహుమానాలకు అర్హులు.

40.ఆయన అందరినీ సమావేశ పరచిన నాడు, దైవదూతలతో, 'ఏమిటి, వీళ్ళు మిమ్మల్ని ఆరాధించేవారా?' అని అడుగు తాడు. 41. అప్పుడు వారిలా సమాధాన మిస్తారు : 'నీవు పరమపవిత్రుడవు. మా

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيْعًا ثُمَّ يَقُوْلُ
لِلْمَلٰٓىِٕكَةِ اَهٰٓؤُلَاۤءِ اِيَّاكُمْ كَانُوْا
يَعْبُدُوْنَ ۝٤٠ قَالُوْا سُبْحٰنَكَ اَنْتَ

సంబంధం నీతోనేగాని, వాళ్ళతో కాదు. పైగా వీళ్ళు జిన్నులను పూజించేవారు. వీరిలో చాలామంది వాళ్ళనే (జిన్నులనే) నమ్ముకున్నారు.' 42. (అప్పుడు వారితో అనబడుతుంది) ఈ రోజు మీలో ఎవరూ ఎవరికీ ఎలాంటి లాభంగానీ, నష్టంగానీ కలిగించలేరు. 'మీరు అబద్ధమంటూ త్రోసిపుచ్చిన నరకాగ్ని యాతనను ఇక రుచి చూడండి' అని మేము దుర్మార్గులతో అంటాము.

وَلِيُّنَا مِنْ دُوْنِهِمْ ۚ بَلْ كَانُوْا يَعْبُدُوْنَ الْجِنَّ ۚ اَكْثَرُهُمْ بِهِمْ مُّؤْمِنُوْنَ ﴿٤١﴾ فَالْيَوْمَ لَا يَمْلِكُ بَعْضُكُمْ لِبَعْضٍ نَّفْعًا وَّلَا ضَرًّا ؕ وَ نَقُوْلُ لِلَّذِيْنَ ظَلَمُوْا ذُوْقُوْا عَذَابَ النَّارِ الَّتِيْ كُنْتُمْ بِهَا تُكَذِّبُوْنَ ﴿٤٢﴾

---

దైవదూతలు మనుషుల కంటికి కానరారు. దైవదూతలనే వారున్నారని మనుషులకు తెలియపరిచింది ప్రవక్తలే. వారు దేవుని ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని అర్థం చేసుకుని ఏకాగ్రచిత్తంతో ఆయన్ని ఆరాధిస్తారన్న సమాచారం వారికి ప్రవక్త ద్వారా అందజేయబడింది. అయితే షైతాన్ ఇక్కడే అడ్డుపడ్డాడు. ప్రత్యక్షంగా దైవ సామీప్యం పొందటం చాలా కష్టమని, కాబట్టి దైవదూతలను సేవించి, వారి ద్వారా దైవసామీప్యం పొందమని ప్రజలకు నూరిపోశాడు. దేవీదేవతల విశ్వాసం కూడా దైవదూతల విశ్వాసం యొక్క ఒక వికృత స్వరూపమే. వర్షం కురిపించే పనిపై నియమితుడై ఉన్న దైవదూతను జనులు వర్షపు దేవతగా భావించారు. గాలులపై నియుక్తుడై ఉన్న దైవదూతను వాయు దేవతగా తలపోశారు.

దైవదూతలు పరలోకంలో ఇలాంటి పూజారులతో తమకెట్టి సంబంధం లేదని ప్రకటిస్తారు. ఆ విధంగా పరలోకంలో వారికి అటు దైవసహాయంగానీ, ఇటు దైవదూతల తోడ్పాటు గానీ లభించదు. వారు శాశ్వతంగా నిస్సహాయులై పోతారు.

43. వారికి స్పష్టమయిన మా వచనాలను వినిపించబడినప్పుడు, వారు 'ఈ వ్యక్తి మిమ్మల్ని మీ పూర్వీకుల ఆరాధ్య దేవతల నుండి ఆపాలనుకుంటున్నాడు' అనంటారు. పైగా వారు 'ఇదొక కాల్పనిక అబద్ధం' అన్నారు. తిరస్కారుల ముందు సత్యం వచ్చేసినపుడు 'ఇదొక స్పష్టమయిన మంత్రజాలం మాత్రమే'

وَ اِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالُوْا مَا هٰذَاۤ اِلَّا رَجُلٌ يُّرِيْدُ اَنْ يَّصُدَّكُمْ عَمَّا كَانَ يَعْبُدُ اٰبَآؤُكُمْ ۚ وَ قَالُوْا مَا هٰذَاۤ اِلَّاۤ اِفْكٌ مُّفْتَرًى ؕ وَ قَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلْحَقِّ لَمَّا جَآءَهُمْ ۙ اِنْ

అన్నారు. 44. మేము వారికి (మక్కా
వాసులకు),వారు చదవటానికి గ్రంథాలు
ఇవ్వలేదు. మేము నీకు పూర్వం వారి
వద్దకు భయబోధ చేసే వానిని కూడా
పంపలేదు. 45. వారి పూర్వీకులు కూడా
త్రోసిపుచ్చినవారే. మేము వారికి ప్రసా
దించి ఉన్న దానిలో పదో వంతుకు
కూడా వీళ్ళు చేరుకోలేదు. వారు నా
ప్రవక్తలను అసత్యవాదులంటూ త్రోసి
పుచ్చారు. వారిపై నా శిక్ష ఎలా పడిందో
చూశావుగా!

هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ۝ وَمَآ اٰتَيْنٰهُمْ
مِّنْ كُتُبٍ يَّدْرُسُوْنَهَا وَمَآ اَرْسَلْنَآ
اِلَيْهِمْ قَبْلَكَ مِنْ نَّذِيْرٍ ۝ وَكَذَّبَ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۙ وَمَا بَلَغُوْا
مِعْشَارَ مَآ اٰتَيْنٰهُمْ فَكَذَّبُوْا رُسُلِيْ ۣ
فَكَيْفَ كَانَ نَكِيْرِ ۝

---

ఖుర్‌ఆన్ తన సంబోధితుల ముందు స్పష్టమయిన ఆధారాలు, నిదర్శనాలను సమర్పించసాగింది. సంబోధితులు సహేతుకంగా వాటిని ఖండించలేకపోయేవారు. అయినాసరే వారు జనసామాన్యాన్ని మాత్రం ఖుర్‌ఆన్ సందేశం నుండి నిరోధించటంలో కృతకృత్యులైపోయారు. ఇందలి రహస్యం ఒక్కటే – ఈ సందేశం తమ పూర్వీకుల పద్ధతికి విరుద్ధమైనదని చెప్పి ఖుర్‌ఆన్‌పై అనుమానాలు రేకెత్తించారు. ఖుర్‌ఆన్ శైలి అద్భుతమైనది, అనుపమమైనది. కాబట్టి దానిని త్రోసిపుచ్చటం సాధ్యం కాదు. అందుకే వారు దానిని జాలవిద్యగా చిత్రీకరించారు. దివ్యవాణితో దానికెలాంటి సంబంధం లేదని వక్కాణించారు. అది కేవలం కలం శక్తి మాత్రమేగాని వాస్తవశక్తి కాదని కూడా అన్నారు. తరతరాల చరిత్ర ఎరిగిన చేదు అనుభవం ఇది ! జనుల దృష్టిలో నిదర్శనాల కన్నా దురభిమానమే శక్తిమంతమైనదిగా రూఢీ అయింది!

ఖుర్‌ఆన్ సంబోధితుల దగ్గర ఖుర్‌ఆన్‌ను త్రోసిపుచ్చటానికి బౌద్ధికమయిన ఆధారాలైనా ఉంటాయి లేదా ఇతర ఆకాశ గ్రంథాలైనా ఉంటాయి– వాటి ఆధారంగానే వారు ఖుర్‌ఆన్‌లోని అంశాలను ఖండించటానికి! ఖుర్‌ఆన్‌ను తిరస్కరించినవారి వద్ద ఈ రెండింటిలో ఏ ఒక్కటీ లేకపోయింది. దానికితోడు ప్రాపంచిక ప్రగతి విషయంలో కూడా వారు ఇతర జాతుల కన్నా చాలా వెనుకబడి ఉండేవారు. అలాంటివారు సత్యసందేశాన్ని త్రోసిపుచ్చారంటే ఏమనుకోవాలి? వారు కేవలం మంకుతనం వల్లనే అలా చేశారు గాని సముచితమైన కారణాలవల్ల కాదు.

46. వారితో అను : ‘నేను మీకు ఒక
ఉపదేశం చేయగోర్తాను. అదేమిటంటే,
మీరు దేవుని కొరకు ఇద్దరిద్దరు, ఒక్కొక్కరు

قُلْ اِنَّمَآ اَعِظُكُمْ بِوَاحِدَةٍ ۚ اَنْ
تَقُوْمُوْا لِلّٰهِ مَثْنٰى وَفُرَادٰى ثُمَّ

تَتَفَكَّرُوْا ۫ مَا بِصَاحِبِكُمْ مِّنْ جِنَّةٍ ۭ
اِنْ هُوَ اِلَّا نَذِيْرٌ لَّكُمْ بَيْنَ يَدَيْ
عَذَابٍ شَدِيْدٍ ﴿٤٦﴾ قُلْ مَا سَاَلْتُكُمْ مِّنْ
اَجْرٍ فَهُوَ لَكُمْ ۭ اِنْ اَجْرِيَ اِلَّا عَلَى
اللّٰهِ ۚ وَهُوَ عَلٰي كُلِّ شَيْءٍ شَهِيْدٌ ﴿٤٧﴾

చొప్పున నిలబడండి. ఆ తరువాత ఆలోచించండి. మీ ఈ సహచరునికి పిచ్చీగిచ్చీ ఏమీ లేదు. అతనైతే మిమ్మల్ని ఒక కఠిన శిక్ష వచ్చిపడక ముందే సావధానపరుస్తున్నాడు.' 47. ఇలా చెప్పు: 'ఒకవేళ నేను మీ నుండి ప్రతి ఫలం ఏమన్నా అడిగి ఉంటే, దానిని మీరే ఉంచుకోండి. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌పై ఉంది. ఆయన ప్రతి విషయానికీ సాక్షిగా ఉన్నాడు.'

---

ప్రవక్త సమకాలికులు ప్రవక్త సందేశాన్ని తిరస్కరించారు. ఈ తిరస్కారవైఖరి వెనుక మంకుతనం, దురభిమానం తప్ప మరొకటి లేదు. వారు గనక దురభిమానం, మంకుతనం లేకుండా ఆలోచించి ఉంటే – వారు ఒంటరిగా గానీ లేదా కొంతమంది కలిసిగానీ నిష్పక్షపాతంగా యోచన చేసి ఉంటే, తమ ప్రవక్త పిచ్చివాడుకాదన్న విషయం వారికి బోధపడి ఉండేది. ఆయన ఒక సత్యసంధుడని, దయార్ద్ర హృదయుడని, ఆడిన మాట తప్పనివాడని వారి అంతరాత్మ ప్రబోధించి ఉండేది. ఆయన మాటల్లోని వివేకవంతమైన శైలి దాని ప్రామాణికతకు సాక్షీభూతంగా కనిపించేది. ఆయన ఎవరి నుండీ ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా పని చేయటం ఆయన దైవప్రసన్నత కొరకు కృషి చేస్తున్నారే తప్ప వాణిజ్య నిమిత్తం కాదనటానికి ప్రబల తార్కాణం. వారు గనక చిత్తశుద్ధితో ఆలోచిస్తే ఆయన(స) పొంచి ఉన్న ఏ ప్రమాదం గురించి హెచ్చరించటానికి నడుం బిగించారో అది ఆయన కళ్ల గుండా ప్రవహిస్తోందన్న సంగతిని గ్రహించి ఉండేవారు. కాని సత్యసందేశం విషయంలో వారిలో చిత్తశుద్ధి లోపించింది. అందుకే స్పష్టమైన సత్యాలు వారి కంటికి కనిపించలేదు.

قُلْ اِنَّ رَبِّيْ يَقْذِفُ بِالْحَقِّ ۚ عَلَّامُ
الْغُيُوْبِ ﴿٤٨﴾ قُلْ جَاۗءَ الْحَقُّ وَمَا يُبْدِئُ
الْبَاطِلُ وَمَا يُعِيْدُ ﴿٤٩﴾ قُلْ اِنْ ضَلَلْتُ
فَاِنَّمَآ اَضِلُّ عَلٰي نَفْسِيْ ۚ وَاِنِ

48. ఇలా అను : 'నా ప్రభువు సత్యాన్ని (అసత్యంపై) సంధిస్తాడు. ఆయన గోప్యంగా ఉన్న వాటిని ఎరిగినవాడు.' 49. ఈ విధంగా (కూడా) అను : 'సత్యం వచ్చేసింది. అసత్యం ఆరంభించిందీ ఏమీ లేదు, అది పునరావృతం చేసేది కూడా ఏమీ ఉండదు.' 50. ఇలా చెప్పు: 'ఒకవేళ నేను మార్గవిహీనుణ్ణి

اهْتَدَيْتُ فَبِمَا يُوحِي إِلَيَّ رَبِّي ۚ إِنَّهُ سَمِيعٌ قَرِيبٌ ﴿٥٠﴾

అయి ఉంటే నా మార్గవిహీనతా పాపం నా మీదే పడుతుంది. ఒకవేళ నేను సన్మార్గాన ఉంటే, ఇది నా ప్రభువు నాకు వహీ (దివ్యవాణి) ద్వారా పంపినదే. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు. అతి సమీపంలో ఉన్నవాడు.'

---

ప్రపంచం సత్యబద్ధంగా సృష్టించబడింది. ఇక్కడి జోరంతా సత్యం తరపుననే. ఇక్కడి నిదర్శనాలన్నీ సత్యాన్ని సమర్ధిస్తున్నాయి. వాస్తవికత రీత్యా ఇక్కడ అసత్యానికి ఎలాంటి శక్తి, ఆధారం లేదు. ఇలాంటి పరిస్థితిలో ఇక్కడ సదా సత్యానిదే పైచేయిగా ఉండాలి. అసత్యం ఆసాంతం తేలికగానే ఉండిపోవాలి. కాని క్రియాత్మకంగా అలా జరగటం లేదు. ఈ ప్రపంచంలో సత్యం అసత్యాన్ని నిర్మూలించగలిగేటంత శక్తిమంతంగా లేదు.

దీనికి కారణమేమంటే ఈ ప్రపంచం పరీక్షా స్థలం. ఇక్కడ పరీక్షా శాసనం నడుస్తోంది. అందుకే ఇక్కడ అసత్యానికి కూడా వర్ధిల్లే అవకాశం లభిస్తుంది. అయితే పరిస్థితుల ఈ స్వరూపం తాత్కాలికమైనది, ఇది పరీక్షా గడువు ముగిసేవరకే. ప్రళయం రాగానే ఈ స్థితి అంతమైపోతుంది. ఆ సమయంలో సైద్ధాంతిక, క్రియాత్మక శక్తి అంతా సత్యంవైపునే ఉంటుంది. అసత్యానికి పూచిక పుల్లంత విలువ కూడా ఉండదు.

ఈ సంఘటన తన సంపూర్ణ స్వరూపంలో ప్రళయదినాన వ్యక్తమవుతుంది. అయితే అల్లాహ్ తాను కోరినప్పుడు ప్రపంచంలో కూడా–అప్పుడప్పుడూ ప్రజల గుణపాఠం నిమిత్తం పాక్షికంగా దానిని ప్రస్ఫుటం చేస్తూ ఉంటాడు. తొలికాలంలో ఇస్లాం ఆధిపత్యం వహించటం కూడా అలాంటి ఒక పాక్షిక సంఘటనే. అందుకే మక్కా విజయం వరించి, షిర్క్‌పై తౌహీద్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించినప్పుడు దైవప్రవక్త(సఅసం) అధరాల మీదుగా ఈ సూక్తి జాలువారింది. جَاءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ۚ إِنَّ الْبَاطِلَ كَانَ زَهُوقًا ﴿٨١﴾ (17:81) (సత్యం వచ్చేసింది. అసత్యం సమసిపోయింది. అసత్యం ఎలాగూ సమసిపోవలసిందే.)

وَلَوْ تَرَىٰ إِذْ فَزِعُوا فَلَا فَوْتَ وَأُخِذُوا مِن مَّكَانٍ قَرِيبٍ ﴿٥١﴾ وَقَالُوا آمَنَّا بِهِ وَأَنَّىٰ لَهُمُ التَّنَاوُشُ مِن مَّكَانٍ

51. వారు కళవళపడి ఉండగా నీవు చూడగలిగితే ఎంత బాగుంటుంది! వారు తప్పించుకుని పారిపోలేరు. అతి సమీపం నుండే పట్టుకోబడతారు. 52. అప్పుడు వారు, 'మేము దీనిని (ఖుర్

ఆన్‌ను) విశ్వసించాము' అనంటారు. కాని అంతదూరం నుండి వారు ఆశించిన దానిని ఎలా పొందగలుగుతారు?
53. అంతకు ముందైతే వారు దానిని త్రోసిపుచ్చారు. చూడకుండానే, అల్లంత దూరాన ఉండి ప్రేలాపనలు చేసేవారు.
54. వారికీ – వారి ఆకాంక్షలకు మధ్య అడ్డుతెర వేయబడుతుంది –గతంలో వారిలాంటి వారి పట్ల చేయబడినట్లుగానే! వారు కూడా తీవ్రమయిన సందిగ్ధానికి లోనై ఉండేవారు.

بَعِيْدٍ ۝٥٢ وَّقَدْ كَفَرُوْا بِهٖ مِنْ قَبْلُ ۚ
وَيَقْذِفُوْنَ بِالْغَيْبِ مِنْ مَّكَانٍۢ
بَعِيْدٍ ۝٥٣ وَحِيْلَ بَيْنَهُمْ وَبَيْنَ مَا
يَشْتَهُوْنَ كَمَا فُعِلَ بِاَشْيَاعِهِمْ مِّنْ
قَبْلُ ۗ اِنَّهُمْ كَانُوْا فِيْ شَكٍّ مُّرِيْبٍ ۝٥٤

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి సత్యాన్ని త్రోసిపుచ్చుతాడు. కాని వెంటనే దాని పర్యవసానం ముందుకు రాదు. అందువల్ల సత్యతిరస్కారులు మరింత మొండిగా వ్యవహరిస్తారు. వారు సత్యసందేశాన్ని గంభీరంగా తీసుకోదగిన అంశంగా పరిగణించరు. వారు సత్యం గురించి లేకీగా మాట్లాడతారు. నిర్లక్ష్యంగా సత్యాన్ని త్రోసిపుచ్చుతారు.

కాని ప్రపంచంలో ప్రస్తుత వ్యవస్థ అంతమవగానే వ్యవహారమంతా మారిపోతుంది. అప్పుడుగాని మనిషికి తెలిసిరాదు. తాను ప్రపంచంలో దేనిని తీసి పారేసేవాడో అదే అసలు ప్రాధాన్యత యివ్వదగినదని! తాను ప్రపంచంలో బొత్తిగా పట్టించుకోని సత్యాన్ని హృదయపూర్వకంగా ఒప్పుకుంటాడు. కాని ఏం లాభం? సమయం మించిపోయింది.

'తీవ్రమయిన సందిగ్ధం' అంటే తిరస్కారవైఖరికి లోనుచేసే సందిగ్ధం. ఇది అవిశ్వాసుల మానసిక స్థితికి ప్రతిబింబం. ప్రపంచంలో సత్యం వారి ముందుకు వచ్చినప్పుడు, తిరుగులేని ఆధారాలతో వచ్చింది. దానిని కాదనే ఆధారం వారివద్ద లేకుండింది. కాని ఆ సత్యం వారి మనోభావాలకు, స్వప్రయోజనాలకు వ్యతిరేకంగా కనిపించటం వల్ల వారు దానిని స్వీకరించలేదు. ఈ ద్వంద్వ వైఖరి వారిని ఒక రకమయిన డోలాయమాన స్థితికి లోనుచేసింది. ఆ స్థితిలోనే మృత్యుదూత వచ్చి వారి కళ్లపై ఉన్న ముసుగును తొలగించాడు. ఆ ముసుగు వారు తొలగించుకోవాల్సింది. కాని వారు దానిని తొలగించుకోలేదు.

# 35. ఫాతిర్
## (సృష్టికర్త)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
اَلْحَمْدُ لِلّٰهِ فَاطِرِ السَّمٰوٰتِ وَ الْاَرْضِ
جَاعِلِ الْمَلٰٓئِكَةِ رُسُلًا اُولِيْٓ اَجْنِحَةٍ مَّثْنٰى
وَ ثُلٰثَ وَ رُبٰعَ ؕ يَزِيْدُ فِى الْخَلْقِ مَا
يَشَآءُ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ①
مَا يَفْتَحِ اللّٰهُ لِلنَّاسِ مِنْ رَّحْمَةٍ فَلَا
مُمْسِكَ لَهَا ۚ وَمَا يُمْسِكْ ۙ فَلَا مُرْسِلَ لَهٗ
مِنْۢ بَعْدِهٖ ؕ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ②

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. సర్వస్తోత్రాలు అల్లాహ్‌కే శోభిస్తాయి. (ఆయన) ఆకాశాలకు, భూమికి ఉనికిని ప్రసాదించినవాడు; దైవదూతలను సందేశవాహకులుగా చేసుకునేవాడు. వారికి రెండేసి, మూడేసి, నాలుగేసి రెక్కలుంటాయి. సృష్టిలో ఆయన తాను కోరిన దానిని పెంచుతాడు, నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. 2. దేవుడు ప్రజల కొరకు తెరిచే కారుణ్యాన్ని నిలిపివేసేవాడెవడూ లేడు. ఆయన దానిని నిలిపివేస్తే, దానిని తెరిచేవాడు కూడా ఎవడూ లేడు. ఆయన శక్తిమంతుడు, వివేకవంతుడు.

---

దైవదూతలను అల్లాహ్ తన సందేశాన్ని చేరవేయటానికి, తన ఆజ్ఞలను ప్రవేశపెట్టడానికి సృష్టించాడు. అయితే దైవదూతలు స్వయంగా అధికారం కలిగి ఉన్నారని షైతాన్ ప్రజలకు నూరిపోశాడు. వారు ప్రపంచంలో శుభానికి, పరలోకంలో మోక్షానికి తోడ్పడతారని ప్రేరేపించాడు. అందువల్ల కొన్ని జాతులు లాత్, మనాత్ వంటి కాల్పనిక పేర్లతో వారి రూపచిత్రాలను తయారుచేసి, వారిని ఆరాధించ సాగారు. కొన్ని జాతులైతే వారిని దేవీదేవతలుగా ఖరారు చేసి పూజించటం మొదలెట్టారు. ప్రస్తుత ప్రపంచంలో ప్రకృతి శాసనం (Law of Nature) పట్ల భక్తిప్రపత్తులు కూడా అపమార్గంలో ఓ కొత్త ఎడిషన్ వంటిదే . కాని వాస్తవానికి దైవదూతలయినా, ప్రకృతి శాసనమయినా – అన్నీ ఏకేశ్వరుడైన దైవశాసనానికి బద్ధమైనవే. అందరూ (అన్నీ) ఒక్కడైన దేవుని కార్యాచరణను అమలు పరుస్తున్నారు – వారు రెండు రెక్కలు కలవారైనా, 600 రెక్కలు కలవారైనా, అంతకన్నా ఎక్కువ రెక్కలు కలవారైనా!

يٰٓاَيُّهَا النَّاسُ اذْكُرُوْا نِعْمَتَ اللّٰهِ

3. ప్రజలారా! మీపై గల దైవానుగ్రహాన్ని కాస్త జ్ఞాపకం చేసుకోండి. అల్లాహ్ తప్ప ఆకాశం నుండి, భూమి నుండి మీకు

عَلَيْكُمْ ۚ هَلْ مِنْ خَالِقٍ غَيْرُ اللَّهِ
يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالْأَرْضِ ۚ لَا
إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ ۝ وَإِنْ
يُكَذِّبُوكَ فَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِنْ
قَبْلِكَ ۚ وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ۝

జీవనోపాధిని ఇచ్చే సృష్టికర్త ఎవడయినా ఉన్నాడా? ఆయన తప్ప వేరొక ఆరాధ్య దైవం లేనేలేడు. మరి మీరు ఎటు నుండి మోసగించబడుతున్నారు? 4. (ప్రవక్తా!) ఒకవేళ వీరు నిన్ను అసత్యవాది అంటూ త్రోసిపుచ్చినట్లయితే, నీకు పూర్వం కూడా ఎందరో ప్రవక్తలు ఈ విధంగా త్రోసిపుచ్చబడినవారే. సమస్త వ్యవహారాలు కడకు అల్లాహ్ వైపునకే మరల్చబడతాయి.

---

మానవుడు తన జీవిక కొరకు అసంఖ్యామయిన వస్తువులపై ఆధారపడి ఉన్నాడు. ఉదాహరణకు : గాలి, నీరు, వెలుతురు, ఆహారం, ఖనిజాలు మొదలగునవి. వాటిలో ప్రతి ఒక్క వస్తువును ఉనికిలోకి తేవటానికి విశ్వజనీన శక్తులు సంఘటితంగా పనిచేయవలసి ఉంటుంది. ఒక్క ఆ దైవం తప్ప ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమం నడిపేవాడెవడు?బహుదైవారాధకులు, నాస్తికులు సయితం ఈ విషయాన్ని కాదనలేరు. మరి ఈ వస్తువులన్నింటి సృష్టికర్త, నిర్వాహకుడు ఒక్క దైవం అయినప్పుడు ఇతరులను ఆరాధ్య దైవంగా చేసుకోవటం ఎంత వరకు సబబు?

చరిత్రలో అత్యంత విచిత్రమయిన విషయం ఏమిటంటే నిజదైవాన్ని కాదని ఇతరులకు గౌరవస్థానం కల్పించిన జనులు, ఆ ఇతరులను వదలిపెట్టి నిజ దైవాన్ని ఆశ్రయించటానికి సంసిద్ధులవరు–ప్రవక్త స్థాయిలో వారికి విషయం బోధపరచినాసరే! దీనికి ప్రధాన కారణం ప్రజలు ఎల్లప్పుడూ గుర్తింపుపొందినవారినే నమ్ముతారు. కాగా; ప్రవక్తను నమ్మటం అంటే ఒక కొత్త వ్యక్తిని నమ్మటమే. ఈ రకమయిన 'విశ్వాసం' కొరకు మనిషి స్వయంగా తన మనోమయ భావాలను మేల్కొల్పవలసి ఉంటుంది. అతను తన స్వంత వివేచనతో మనోనేత్రంతో సత్యాన్ని కనుగొనవలసి ఉంటుంది. నిశ్చయంగా ఇది ఒక మనిషి కొరకు కష్టతరమైన కార్యమే.

يَا أَيُّهَا النَّاسُ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ فَلَا
تَغُرَّنَّكُمُ الْحَيَاةُ الدُّنْيَا ۖ وَلَا يَغُرَّنَّكُمْ
بِاللَّهِ الْغَرُورُ ۝ إِنَّ الشَّيْطَانَ لَكُمْ عَدُوٌّ

5. ప్రజలారా! నిశ్చయంగా దేవుని వాగ్దానం సత్యం. కాబట్టి ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసపుచ్చరాదు. ఆ మహా మోసగాడు (షైతాన్) కూడా అల్లాహ్ విషయంలో మిమ్మల్ని మోస

فَاتَّخِذُوهُ عَدُوًّا ۚ إِنَّمَا يَدْعُو حِزْبَهُ
لِيَكُونُوا مِنْ أَصْحَابِ السَّعِيرِ ⑥
الَّذِينَ كَفَرُوا لَهُمْ عَذَابٌ شَدِيدٌ ۖ
وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ
ع مَغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ⑦

గించకూడదు సుమా! 6. నిశ్చయంగా షైతాన్ మీ శత్రువు. కనుక మీరు కూడా వాణ్ణి శత్రువుగానే పరిగణించండి. వాడు తన అనుయాయులను పిలుస్తున్నది, వాళ్ళను నరకాగ్నివాసులుగా చేయ టానికే. 7. తిరస్కార వైఖరిని అవలం బించినవారికి కఠిన శిక్ష ఉంటుంది. విశ్వసించి, సత్క్రియ లాచరించిన వారికి క్షమాపణతో పాటు గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

---

దేవుడు తన ప్రవక్తల ద్వారా జీవన సరళికి సంబంధించిన ఏ సమాచారమైతే అందజేశాడో, అది పైకి ఒక ఊహాజనిత విషయంగా కనిపిస్తుంది. ఎందుకంటే మనిషి తక్షణం దాని పరిణామానికి లోనవడు. దీనికి భిన్నంగా ప్రపంచ వస్తువులు వాస్తవంగా కనిపిస్తాయి. ఎందుకంటే మనిషి ఈనాడే వాటికి లోనవుతాడు. మరణం, భూకంపం, ప్రమాదం వంటిది మనిషిని కుదిపివేస్తాయి.ఇది ఒక విధంగా ప్రళయానికి ముందు ప్రళయ సూచన వంటివి. కాని సరిగ్గా అప్పుడే షైతాన్ రంగప్రవేశం చేసి, ఇదంతా కారకాలకు లోబడి జరిగినదేనని, ఇందులో దైవ ప్రమేయం ఏమీ లేదని ప్రజలకు నూరిపోస్తాడు. కాని ఈ రకమయిన అభిప్రాయం కేవలం షైతాన్ మాయ మాత్రమే. సత్యాసత్యాలను స్పష్టంగా వేరుపరచే రోజు రావటం అనివార్యం. అప్పుడు మంచి వారికి వారు చేసిన మంచికిగాను బహుమానం లభించాలి. చెడ్డవారికి వారు చేసుకున్న చెడులకుగాను శిక్ష విధించబడాలి.

أَفَمَنْ زُيِّنَ لَهُ سُوءُ عَمَلِهِ فَرَآهُ
حَسَنًا ۖ فَإِنَّ اللَّهَ يُضِلُّ مَنْ يَشَاءُ
وَيَهْدِي مَنْ يَشَاءُ ۖ فَلَا تَذْهَبْ
نَفْسُكَ عَلَيْهِمْ حَسَرَاتٍ ۚ إِنَّ اللَّهَ
عَلِيمٌ بِمَا يَصْنَعُونَ ⑧

8. ఏమిటి, ఎవరయినా ఒక వ్యక్తికి అతని దుష్కర్మలు అందమైనవిగా చూపించబడినపుడు, అతను కూడా వాటిని సత్కర్మలుగా భావించినట్లయితే (అలాంటి వ్యక్తి సన్మార్గాన ఉన్న వానితో సమానుడవుతాడా?). అల్లాహ్ తాను కోరినవారిని అపమార్గాన వదలివేస్తాడు. తాను కోరిన వారికి మార్గదర్శకత్వం వహిస్తాడు. కనుక నీవు వారి గురించి తీవ్రంగా చింతించి, నీ ప్రాణాలకు హాని

కలిగించుకోకు. నిశ్చయంగా వారు చేసే దాని గురించి అల్లాహ్‌కు తెలుసు.

---

అల్లాహ్ ప్రతి మనిషికీ ఆలోచించే, సత్యాసత్యాల మధ్య విచక్షణను పాటించే శక్తి సామర్థ్యాలను ప్రసాదించాడు. తనలోని ఈ సహజ ప్రతిభను సద్వినియోగం చేసుకున్న మనిషి సన్మార్గం పొందుతాడు. ఈ సహజ శక్తిని వినియోగపరచుకోనివాడు సన్మార్గం పొందలేడు.

మనిషి ముందు సత్యం సాక్షాత్కరించినప్పుడు తక్షణం అతని మస్తిష్కంలో ప్రకంపనం పుడుతుంది. ఆ సమయంలో అతని ముందు రెండు మార్గాలుంటాయి. ఒకవేళ అతను గనక సత్యాన్ని అంగీకరిస్తే అతని ఆలోచనలు సరైన దిశలో ముందుకు సాగుతాయి. అతను సత్యాన్వేషణకై బయలుదేరిన బాటసారి అవుతాడు. తద్భిన్నంగా ఏదయినా స్వలాభానికి లేదా మానసిక చిక్కుల దృష్ట్యా అతను సత్య స్వీకారానికి వెనకడుగువేస్తే, అతను తన 'తిరస్కృతి'ని సమర్థించుకోవటానికి మాటలు కల్పించటం మొదలెడతాడు. అతను తన దుష్కర్మలనే సత్కర్మలుగా నిరూపించదలుస్తాడు. ఇదొక మానసిక రుగ్మత. ఈ రకమయిన మనోవ్యాధికి లోనైనవారు ఎన్నటికీ సత్యాన్ని అంగీకరించరు. కడకు ఆ స్థితిలోనే వారు మరణించి దైవాన్ని చేరుకుంటాడు.

9. గాలులను పంపేవాడు అల్లాహ్‌యే. తరువాత అవి మేఘాలను లేపుతాయి. దరిమిలా మేము వాటిని ఓ మృత ప్రదేశం వైపు తీసుకుపోతాము. తద్వారా మేము ఆ భూమికి, అది మృతి చెందిన పిదప జీవం పోస్తాము. ఇదేవిధంగా (మృతులను) తిరిగి బ్రతికించటం జరుగుతుంది. 10. గౌరవాన్ని పొంద గోరే వాడెవడయినాసరే గౌరవమంతా అల్లాహ్‌కే చెందుతుందని తెలుసుకోవాలి. పవిత్ర వచనం ఆయన వైపు ఎగబ్రాకు తుంది. సదాచరణ దానిని మరింత ఉన్నతికి చేరుస్తుంది. ఎవరయితే కుతంత్రాలతో పొద్దుపుచ్చుతున్నారో వారికి కఠిన శిక్ష ఉంటుంది. వారి కుతంత్రాలు నామరూపాల్లేకుండా పోతాయి.

وَاللّٰهُ الَّذِيْٓ اَرْسَلَ الرِّيٰحَ فَتُثِيْرُ
سَحَابًا فَسُقْنٰهُ اِلٰى بَلَدٍ مَّيِّتٍ فَاَحْيَيْنَا
بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ۭ كَذٰلِكَ
النُّشُوْرُ ۝٩ مَنْ كَانَ يُرِيْدُ الْعِزَّةَ فَلِلّٰهِ
الْعِزَّةُ جَمِيْعًا ۭ اِلَيْهِ يَصْعَدُ الْكَلِمُ
الطَّيِّبُ وَالْعَمَلُ الصَّالِحُ يَرْفَعُهٗ ۭ
وَالَّذِيْنَ يَمْكُرُوْنَ السَّيِّاٰتِ لَهُمْ
عَذَابٌ شَدِيْدٌ ۭ وَمَكْرُ اُولٰۗىِٕكَ هُوَ
يَبُوْرُ ۝١٠

ఈ ప్రపంచం పరలోకానికి ఉపమానం వంటిది. వర్షాన్నే తీసుకోండి, వర్షం సమస్త జగతి ఏకమై సాగించిన ప్రక్రియ ఫలితం. వర్షం కురవటం కోసం సూర్యుడు, గాలి, సముద్రం, ఆకర్షణ తదితర కారకాలన్నీ ఏకమై–సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తాయి. ఈ విధంగా ఎండిపోయి మృత భూమిగా మారిన ప్రదేశానికి ప్రాణం పోస్తాయి.

వర్షం యొక్క ఈ ప్రక్రియ చాటిచెప్పేదేమిటంటే విశ్వ సామ్రాట్టు సమస్త జగతిపై సంపూర్ణ అధికారం కలిగి ఉన్నాడు. ఆయన ఒక సంఘటనను తన ప్రణాళికననుసరించి ఉనికిలోనికి తెస్తున్నాడు. అది చెరిగిపోయిన తరువాత దానిని మళ్లీ ప్రస్ఫుటం చేస్తున్నాడు.

మృతభూమిని మళ్లీ పచ్చగా మార్చటం, మరణించిన మనిషిని మళ్లీ బ్రతికించటం–ఈ రెండూ ఒకే స్థాయికి చెందినవి.మొదటి సంఘటన సాధ్యమైనప్పుడు, అటువంటిదే రెండవ సంఘటన మాత్రం ఎందుకు సాధ్యమవదు?

ఈ ప్రపంచం పరీక్షా స్థలం. అందువల్ల ఇక్కడ అర్హత లేని వ్యక్తికి కూడా తాత్కాలికంగా గౌరవం, అధికారం లభిస్తుంది. కాని పరలోకంలో మాత్రం అర్హత గలవారికే గౌరవం ప్రాప్తిస్తుంది. ఆ అర్హతకు ప్రమాణం కలిమయె తయ్యిబా (సద్వచనం) మరియు అమలె సాలెహ్ (సదాచరణ). ఎవరు ఈ ప్రాతిపదికపై తమ జీవితాన్ని నిర్మించుకుంటారో, వారే దైవసహాయానికి అర్హులవుతారు. దేవుడు ఎవరికి సహాయకునిగా నిలిచినా, అలాంటి వారిని ఓడించేవారెవరూ ఉండరు.

11. అల్లాహ్ మిమ్మల్ని మట్టితో పుట్టించాడు. తరువాత నీటి (వీర్య) బిందువుతో, ఆ తరువాత మిమ్మల్ని జంటలుగా చేశాడు. ఆయన జ్ఞానపరిధిలో లేకుండా ఏ స్త్రీ గర్భం దాల్చటం గానీ, ప్రసవించటంగానీ జరగదు. దీర్ఘాయుషు పొందినవాని ఆయుషు పెరగటమయినా, మరొకరి ఆయుషు తగ్గటమయినా–అదంతా ఒక గ్రంథంలో నమోదై ఉంది. ఇలా చేయటం అల్లాహ్ కు చాలా సులువు.

وَاللّٰهُ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ
ثُمَّ جَعَلَكُمْ اَزْوَاجًا ۗ وَمَا تَحْمِلُ مِنْ
اُنْثٰى وَلَا تَضَعُ اِلَّا بِعِلْمِهٖ ۗ وَمَا يُعَمَّرُ
مِنْ مُّعَمَّرٍ وَّلَا يُنْقَصُ مِنْ عُمُرِهٖٓ اِلَّا فِيْ
كِتٰبٍ ۗ اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ⑪

---

ఆది మానవుడు మట్టితో చేయబడ్డాడు. ఆ తరువాత దేవుడు మనిషిని ఒక వీర్యంగా బీజం ఆకారంలో పెట్టాడు. ఆ తరువాత మానవులను స్త్రీ పురుషులుగా

విభజించాడు. వారిని జంటలుగా చేసి మానవ సంతతిని ముందుకు నడిపాడు. దేవుని అనంతమయిన శక్తికి ఇది ప్రబల తార్కాణం.

ఆ తరువాత ఒక శిశువు మాతృగర్భంలో రూపుదిద్దుకోవటం మొదలైనపుడు గర్భంలో పెంపుదలకు అనువైనవన్నీ ఆ శిశువుకు లభిస్తాయి. ఈ సంఘటన నిరూపించేదేమిటంటే శిశువును సృష్టించేవాడు, దానికి కావలసిన వాటిని కూడా మొదటినుండే ఎరిగి ఉన్నాడు. లేకుంటే ముందు నుండే ఇన్ని ఏర్పాట్లను సంపూర్ణంగా ఎలా చేస్తాడు?

వయస్సు కూడా ఇంతే. ఏ వ్యక్తీ తన ఇష్టప్రకారం తన జీవిత కాలాన్ని నిర్ధారించుకోలేడు. మనిషి ఆయుషు వ్యవహారమంతా ఒకానొక శక్తి అధీనంలో ఉంది. ఆయన తాను కోరిన వారికి తక్కువ ఆయుషును ఇస్తాడు. తాను కోరినవారికి దీర్ఘాయుషు ప్రసాదిస్తాడు. ఈ సమస్త వ్యవహారంలో ఒక్కడైన దైవానికి తప్ప వేరెవరికీ ఎలాంటి ప్రమేయం లేదు. మరలాంటప్పుడు మనిషి ఆ ఒక్క దైవాన్ని కాదని ఇతరులకు భయపడటం, ఇతరుల నుండి ఆశించటం ఎంతవరకు సమంజసం?

12. రెండు జలధులూ సమానం కావు. ఇదేమో తియ్యనిది, దాహం తీర్చేది, త్రాగేందుకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అదేమో ఉప్పగా, చేదుగా ఉంది. అయితే మీరు ఆ రెండింటి నుండీ తాజా మాంసాన్ని తింటున్నారు. మీరు ధరించే ఆభరణాలను వెలికితీస్తున్నారు. ఇంకా నీవు (జలాశయాన్ని) చీల్చుకుని పోయే ఓడలను చూస్తున్నావు – తద్వారా మీరు ఆయన అనుగ్రహాన్ని (ఉపాధిని) అన్వేషించాలని! ఇంకా మీరు కృతజ్ఞులు కావాలని!! 13. ఆయన రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేస్తున్నాడు. ఇంకా ఆయన పగటిని రాత్రిలోనికి ప్రవేశింపజేస్తున్నాడు. ఇంకా ఆయన సూర్య చంద్రులను కార్యనిబద్ధుల్ని చేశాడు – ప్రతిదీ ఒక నిర్ధారిత వేళ ననుసరించి నడుస్తోంది. ఈ అల్లాహ్‌యే మీ

وَمَا يَسْتَوِي الْبَحْرَانِ هَٰذَا عَذْبٌ
فُرَاتٌ سَائِغٌ شَرَابُهُ وَهَٰذَا مِلْحٌ
أُجَاجٌ وَمِن كُلٍّ تَأْكُلُونَ لَحْمًا طَرِيًّا
وَتَسْتَخْرِجُونَ حِلْيَةً تَلْبَسُونَهَا وَ
تَرَى الْفُلْكَ فِيهِ مَوَاخِرَ لِتَبْتَغُوا مِن
فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٢﴾ يُولِجُ
اللَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي
اللَّيْلِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ
يَجْرِي لِأَجَلٍ مُّسَمًّى ذَٰلِكُمُ اللَّهُ
رَبُّكُمْ لَهُ الْمُلْكُ وَالَّذِينَ تَدْعُونَ

مِنْ دُوْنِهٖ مَا يَمْلِكُوْنَ مِنْ قِطْمِيْرٍ ﴿۱۳﴾
اِنْ تَدْعُوْهُمْ لَا يَسْمَعُوْا دُعَآءَكُمْ ۚ وَ
لَوْ سَمِعُوْا مَا اسْتَجَابُوْا لَكُمْ ۗ وَيَوْمَ
الْقِيٰمَةِ يَكْفُرُوْنَ بِشِرْكِكُمْ ۗ وَلَا
يُنَبِّئُكَ مِثْلُ خَبِيْرٍ ﴿۱۴﴾

ప్రభువు. ఆయనే రాజ్యాధికారి. ఆయన్ని కాదని మీరు మొరపెట్టుకునేవారు ఖర్జూరపు టెంకపై ఉండే పొరకు కూడా యజమానులు కారు. 14. ఒకవేళ మీరు వారిని మొరపెట్టుకున్నా వారు మీ మొరను ఆలకించలేరు. ఒకవేళ ఆలకించినా వారు మీ ఫిర్యాదుకు స్పందించలేరు. పైగా వారు ప్రళయ దినాన మీరు కల్పించిన భాగస్వామ్యాన్ని (షిర్క్‌ను) త్రోసిపుచ్చుతారు. అన్నీ తెలిసిన వాని మాదిరిగా ఎవరూ నీకు తెలియ పరచలేరు.

---

భూమిలో బ్రహ్మాండమైన జలనిధి ఉంది. అది సముద్రంలో ఉప్పునీరు రూపంలో ఉంటే, నదీనదాలలో, బావులు చెరువులలో తియ్యని నీరుగా ఉంది. ఈ నీరు మనిషి కొరకు అసంఖ్యాకమయిన ప్రయోజనాలనిస్తుంది. అది త్రాగునీరుగా, సేద్యపు నీరుగా ఉపయోగపడుతుంది. దీనిద్వారా జలచరాలు లభ్యమవుతాయి. అవి మనిషికి ఆహారంగా ఉపయోగపడతాయి. భూమండలంలో నాల్గింట మూడొంతుల భాగం సముద్ర జలమే. ఈ సముద్రం నౌకల ద్వారా జీవన సామగ్రిని ఒకచోటి నుండి మరో చోటికి తరలించటానికి ఉపయోగపడుతుంది. సముద్రాల నుండి ముత్యాలు, పగడాలు ఇంకా ఇతర విలువైన వస్తువులు లభ్యమవుతాయి.

సువిశాలమైన అంతరిక్షంలో దేవుడు సూర్యచంద్రులను కార్యనిబద్ధుల్ని చేసి ఉంచాడు. ఆయన భూమిని సూర్యునిచుట్టూ తన కక్ష్యలో పకడ్బందీగా పరిభ్రమించేలా చేసి రేయింబవళ్ళ వ్యవస్థను ఏర్పరచాడు. ఈ విధంగా అసంఖ్యాకమయిన ఏర్పాట్లు కేవలం దేవునిచే ఏర్పరచబడినవే. మరలాంటప్పుడు మనిషి తెలుపుకునే కృతజ్ఞతలకు అర్హుడు దేవుడు కాక మరెవరవుతారు? అనంతమయిన శక్తులుగల దేవుడు మనిషి అవసరాలు తీరుస్తాడా? లేక ఏ అధికారమూలేని కాల్పనిక దైవాలు తీరుస్తాయా?

يٰۤاَيُّهَا النَّاسُ اَنْتُمُ الْفُقَرَآءُ اِلَى اللّٰهِ ۚ
وَاللّٰهُ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿۱۵﴾ اِنْ يَّشَاْ
يُذْهِبْكُمْ وَيَاْتِ بِخَلْقٍ جَدِيْدٍ ﴿۱۶﴾ وَمَا

15. ప్రజలారా! మీ అందరికీ అల్లాహ్ అవసరం ఉంది. అల్లాహ్ మాత్రం ఎవరి అవసరమూ లేనివాడు. స్తుతించదగినవాడు. 16. ఆయన గనక తలచుకుంటే మిమ్మల్ని తొలగించి, మరో నూతన

ذَٰلِكَ عَلَى اللَّهِ بِعَزِيزٍ ۝ وَلَا تَزِرُ
وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۚ وَإِن تَدْعُ
مُثْقَلَةٌ إِلَىٰ حِمْلِهَا لَا يُحْمَلْ مِنْهُ شَيْءٌ
وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ ۗ إِنَّمَا تُنذِرُ الَّذِينَ
يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ وَأَقَامُوا
الصَّلَاةَ ۚ وَمَن تَزَكَّىٰ فَإِنَّمَا يَتَزَكَّىٰ
لِنَفْسِهِ ۚ وَإِلَى اللَّهِ الْمَصِيرُ ۝

సృష్టిని తేగలడు. 17. ఇది అల్లాహ్‌కు ఏమంత కష్టమైన పనికాదు. 18. బరువును మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. ఒకవేళ (ఎక్కువ) బరువును మోసేవాడు, తన బరువును మోయటానికి ఎవరినయినా పిలిచినా, అతను ఏ కాస్త కూడా దానిని ఎత్తుకోడు – అతడు సమీపబంధువు అయినాసరే! చూడకపోయినప్పటికీ తమ ప్రభువుకు భయపడేవారిని, నమాజును స్థాపించే వారిని మాత్రమే నీవు భయపెట్టగలవు. పరిశుద్ధతను అవలంబించినవాడు తన స్వయం కొరకే పరిశుద్ధతను అవలంబిస్తాడు. మరలిపోవలసింది మాత్రం అల్లాహ్ వైపునకే.

---

ఈ ప్రపంచంలో మానవుడు చాలా వరకు అభద్రం (Vulnerable)గా ఉన్నాడు. మానవ వ్యవహారమంతా చాలా వరకు ప్రకృతి యొక్క ప్రత్యేక సమతౌల్యంపై ఆధారపడి ఉంది. ఈ సమతూకం గనక మిగిలి ఉండకపోతే ఒక్క క్షణంలోనే మానవ జీవితం అంతమైపోతుంది.

సూర్యుడు గనక ప్రస్తుత అంతరాన్ని తగ్గించి భూమికి దగ్గరవుతే భూమండలంపై నివసించే వారంతా మాడిమసైపోతారు. భూమి లోపలి ఒక పెద్ద భాగం చాలా వేడి పదార్థం రూపంలో ఉంది. ఈ వేడి పదార్థం చలనం గనక ఎగువ వైపు జరిగితే భూమిపై తీవ్రమయిన భూకంపం వచ్చి జనావాసాలన్నీ ధ్వంసమైపోతాయి. గగనతలం నుండి ఎల్లప్పుడూ మిరుమిట్లు గొలిపే రాళ్ళు (Meteors) పడుతూ ఉంటాయి. ఈ నియమిత వ్యవస్థ గనక సంతులనం కోల్పోతే ఆ రాళ్ల వర్షం విపరీతమై భూమండలంపై నివసించే జీవరాశులన్నీ అంతమైపోతాయి. ఈ విధమయిన అసంఖ్యాకమయిన వినాశకర విపత్తులు మానవ సముదాయాన్ని చుట్టుముట్టి ఉన్నాయి. యదార్థమేమిటంటే మానవుడు తన సృష్టికర్తపై, పాలకునిపై ఆధారపడిన జీవి. మానవునికి దేవుని అవసరం ఉంది. దేవునికి మానవుని అవసరం లేదు.

ప్రళయ దినాన ప్రతి మనిషీ తన పాపాల బరువును తానే మోయవలసి ఉంటుంది. అతని బరువును ఇతరులు మోయటంగానీ, ఇతరుల బరువును అతను మోయటంగానీ జరగదు.

వాస్తవం సుస్పష్టం. కాని వాస్తవాన్ని అర్ధం చేసుకోదలచిన వాడే అర్ధం చేసుకుంటాడు. ఈ విషయంలో చిత్తశుద్ధిలేనివాడు, వాస్తవమంటే ఏమిటో, అవాస్తవమంటే ఏమిటో గ్రహించనివాడు విషయాన్ని ఎలా అర్ధం చేసుకుంటాడు?

19. గుడ్డివాడు–కళ్ళున్నవాడు సమానులు కారు. 20. చీకటి – వెలుగు (సమానం కాజాలవు). 21. నీడా – ఎండా ఒకటి కావు. 22. సజీవమైనది – నిర్జీవమైనది సమానం కాలేవు. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరిన వారికి వినిపిస్తాడు. సమాధులలో ఉన్న వారికి నీవు విని పించేవాడవు కాలేవు. 23. నీవు సావధానపరిచేవాడవు మాత్రమే. 24. మేము నిన్ను సత్యంతోపాటు శుభవార్త వినిపించే వానిగా, భయబోధ చేసేవానిగా పంపాము. భయబోధ చేసేవాడు రాని సమాజం అంటూ ఏదీ లేదు. 25. ఒక వేళ వీరు నిన్ను అసత్యవాదివంటూ తిరస్కరిస్తే, వీరికి పూర్వం గతించినవారు కూడా ఈ విధంగా తిరస్కరించి ఉన్నారు. వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమయిన మా నిదర్శనాలను, సహీఫాలను, జ్యోతిర్మయమయిన గ్రంథాన్ని తీసుకుని వచ్చారు. 26. ఆ తరువాతే నేను తిరస్కారులను పట్టుకున్నాను. మరి నా శిక్ష ఎంత తీవ్రంగా పరిణమించిందో చూశావుగా!

وَمَا يَسْتَوِي الْأَعْمَىٰ وَالْبَصِيرُ ﴿١٩﴾ وَلَا
الظُّلُمَاتُ وَلَا النُّورُ ﴿٢٠﴾ وَلَا الظِّلُّ وَلَا
الْحَرُورُ ﴿٢١﴾ وَمَا يَسْتَوِي الْأَحْيَاءُ وَلَا
الْأَمْوَاتُ ۚ إِنَّ اللَّهَ يُسْمِعُ مَن
يَشَاءُ ۖ وَمَا أَنتَ بِمُسْمِعٍ مَّن فِي
الْقُبُورِ ﴿٢٢﴾ إِنْ أَنتَ إِلَّا نَذِيرٌ ﴿٢٣﴾ إِنَّا
أَرْسَلْنَاكَ بِالْحَقِّ بَشِيرًا وَنَذِيرًا ۚ
وَإِن مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ ﴿٢٤﴾
وَإِن يُكَذِّبُوكَ فَقَدْ كَذَّبَ الَّذِينَ
مِن قَبْلِهِمْ جَاءَتْهُمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ
وَبِالزُّبُرِ وَبِالْكِتَابِ الْمُنِيرِ ﴿٢٥﴾ ثُمَّ
أَخَذْتُ الَّذِينَ كَفَرُوا فَكَيْفَ كَانَ
نَكِيرِ ﴿٢٦﴾

వెలుగు నుండి ఆశించిన దానిని చీకటి నుండి ఆశించలేమనేది వాస్తవం. అలాగే నీడ ద్వారా లభించేది ఎండ ద్వారా లభించదు. మనిషి వ్యవహారం కూడా ఇంతే. మనుషులలో కొందరు కళ్ళున్నవారుంటే కొందరు గుడ్డివారుంటారు. కళ్ళున్నవాడు వెంటనే తన దారిని తెలుసుకుంటాడు. కాని అంధుడు దారిలో తచ్చాడుతాడు.

ఇదే విధంగా అంతఃఎరుక దృష్ట్యా కూడా రెండు రకాల జనులుంటారు.

ఒకడు సజీవి. రెండవవాడు నిర్జీవి. విషయాన్ని లోతుగా తరచి చూసేవాడు సజీవి. అతడు మాటల మాయలో పడకుండా దానిలోని మర్మాన్ని నిశిత దృష్టితో చూస్తాడు. అతను స్థూలదృష్టిలో ఒక నిర్ణయానికి వచ్చేబదులు విషయంలోని వాస్తవికతను తెలుసుకునేందుకు యత్నిస్తాడు. అతని దృష్టి సదా అసలు యదార్థంపై ఉంటుంది. పాక్షిక సాపేక్షిక విషయాలలో పడిపోయి మౌలిక అంశాన్ని విస్మరించటం అతని విధానమై ఉండదు – ఇలాంటివారే సజీవులు, చైతన్యవంతులు, చేవ ఉన్నవారు. ఇలాంటివారికే ఈ ప్రపంచంలో సత్యాన్ని స్వీకరించే సద్బుద్ధి లభిస్తుంది. దీనికి విరుద్ధమైన గుణాలు కలవారు నిర్జీవులు. చైతన్యం లేనివారు. ఈ పరీక్షా ప్రపంచంలో వారికెన్నడూ సత్యాన్ని స్వీకరించే సద్బుద్ధి లభించదు. వారు సత్యసందేశానికి ప్రతిగా గుడ్డివారై ఉంటారు. చివరకు వారు ఆ స్థితిలోనే మరణించి తమ అంధత్వానికి ఫలితం అనుభవించటానికి దేవుని వద్దకు చేరుకుంటారు.

27. అల్లాహ్ ఆకాశం నుండి (వర్షపు) నీటిని కురిపించటాన్ని నీవు గమనించటం లేదా? మరి మేము దాని ద్వారా రంగు రంగుల పండ్లను పండించాము. పర్వతాలలో సయితం తెలుపు, ఎరుపు – వివిధ భాగాలున్నాయి. కొన్ని మరీ నల్లగా ఉన్నాయి. 28. అలాగే మనుషులలోనూ, నేలపై ప్రాకే జంతువులలోనూ, పశువులలోనూ విభిన్న రంగులు కనిపిస్తాయి. నిశ్చయంగా దైవ దాసులలో జ్ఞానసంపన్నులు మాత్రమే దైవానికి భయపడతారు. నిశ్చయంగా దేవుడు శక్తిమంతుడు, క్షమాసాగరుడు.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ أَنزَلَ مِنَ السَّمَاءِ
مَاءً ۚ فَأَخْرَجْنَا بِهِ ثَمَرَاتٍ مُّخْتَلِفًا
أَلْوَانُهَا ۚ وَمِنَ الْجِبَالِ جُدَدٌ بِيضٌ وَ
حُمْرٌ مُّخْتَلِفٌ أَلْوَانُهَا وَغَرَابِيبُ
سُودٌ ﴿٢٧﴾ وَمِنَ النَّاسِ وَالدَّوَابِّ وَ
الْأَنْعَامِ مُخْتَلِفٌ أَلْوَانُهُ كَذَٰلِكَ ۗ
إِنَّمَا يَخْشَى اللَّهَ مِنْ عِبَادِهِ الْعُلَمَاءُ ۗ
إِنَّ اللَّهَ عَزِيزٌ غَفُورٌ ﴿٢٨﴾

---

మేఘాల నుండి కురిసే నీరు ఒక్కటే. కాని ఆ నీరు ద్వారా మొలకెత్తే వస్తువులు అనేకం. మేలుజాతి వృక్షాలతోపాటు, నాసిరకం చెట్లు కూడా మొలుస్తాయి. అలాగే పర్వతాల పదార్థం ఒక్కటే అయినప్పటికీ వాటి రంగులు వేర్వేరుగా ఉంటాయి. కొన్ని పర్వతాలు ఎర్రని రంగులో ఉంటే కొన్ని మరీ నల్లగా ఉంటాయి. అలాగే మనుషులు తినే ఆహారం కూడా ఒక్కటే. కాని వారిలో కొందరు ప్రయోజకులై ఉంటారు. మరి కొందరు పనికి రానివారుగా ఉంటారు.

దీనిని బట్టి బోధపడిందేమంటే 'ప్రయోజనం' అనేది సర్వసామాన్యమే అయి

నప్పటికీ అది దానిని గ్రహించేవారి గ్రాహ్యశక్తిని బట్టి ఉంటుంది. మనిషి వ్యవహారం కూడా ఇంతే. 'సత్యసందేశం' రూపంలో సర్వవ్యాప్తం చేయబడే దైవకారుణ్యం స్వతహాగా ఒక్కటే అయినప్పటికీ మనుషులు తమలోని నైజాన్నిబట్టి విభిన్న రూపాల్లో, విభిన్న స్థాయిల్లో దాని ప్రభావాన్ని గ్రహిస్తారు. ఒక వ్యక్తి సత్యసందేశం ద్వారా ఆధ్యాత్మిక ఆహారం గ్రహిస్తాడు. అతడు వెంటనే దానిని స్వీకరించి, దానితో తన సంబంధాన్ని పెంపొందించుకుంటాడు. మరో వ్యక్తి మనోభావాలు సత్యస్వీకారం విషయంలో అడ్డంకిగా నిలుస్తాయి. అతను సత్యసందేశమంటేనే బెదిరిపోతాడు. చివరకు దానికి బద్ధ విరోధిగా మార్తాడు.

సత్యసందేశం ఏ వ్యక్తి హృదయ స్పందనగా రూఢీ అవుతుందో అతనే జ్ఞాని. అతని లోపల సహజసిద్ధమయిన దైవిక కాంతి సజీవంగా ఉండింది. అందుకే సత్యం ప్రస్ఫుటం కాగానే అతను దానిని పసిగట్టాడు. దీనికి భిన్నంగా సహజమయిన తమ కాంతిపై పరదా కప్పేసినవారే అజ్ఞానులు. సత్యం వారి ముందు ప్రస్ఫుటం అయినప్పుడు దానిని గుర్తు పట్టడంలో వారు విఫలురయ్యారు.

29. నిశ్చయంగా ఎవరయితే దైవ
గ్రంథాన్ని పారాయణం చేస్తున్నారో,
నమాజును స్థాపిస్తున్నారో, మేము
ప్రసాదించిన ఉపాధిలో నుండి గోప్యం
గానూ, బహిరంగంగానూ ఖర్చుచేస్తు
న్నారో వారు ఎన్నటికీ నష్టం కలగని
వర్తకాన్ని ఆశిస్తున్నారు. 30. అల్లాహ్
వారికి వారి పూర్తి ప్రతిఫలం నొసగ
టానికి! ఆయన తన కృపతో వారికి
మరింతగా ప్రసాదించటానికి!! నిశ్చ
యంగా ఆయన క్షమించేవాడు, విలువ
నిచ్చేవాడు. 31. మేము నీ వైపు వహీ
(దివ్యవాణి) ద్వారా పంపిన ఈ గ్రంథం
సత్యమైనది. దానికి పూర్వం నుండి ఉన్న
గ్రంథాలను ధ్రువపరిచేది. నిశ్చయంగా
అల్లాహ్ తన దాసుల గురించి పూర్తి
సమాచారం తెలిసినవాడు, అంతా
చూస్తున్నవాడు.

إِنَّ الَّذِينَ يَتْلُونَ كِتَابَ اللَّهِ وَأَقَامُوا
الصَّلَاةَ وَأَنفَقُوا مِمَّا رَزَقْنَاهُمْ سِرًّا
وَعَلَانِيَةً يَرْجُونَ تِجَارَةً لَّن
تَبُورَ ﴿٢٩﴾ لِيُوَفِّيَهُمْ أُجُورَهُمْ
وَيَزِيدَهُم مِّن فَضْلِهِ ۚ إِنَّهُ غَفُورٌ
شَكُورٌ ﴿٣٠﴾ وَالَّذِي أَوْحَيْنَا إِلَيْكَ مِنَ
الْكِتَابِ هُوَ الْحَقُّ مُصَدِّقًا لِّمَا بَيْنَ
يَدَيْهِ ۗ إِنَّ اللَّهَ بِعِبَادِهِ لَخَبِيرٌ
بَصِيرٌ ﴿٣١﴾

వాస్తవిక జ్ఞానం కలవాడే అసలు జ్ఞాని. వాస్తవిక జ్ఞానం కలవాడు దైవగ్రంథాన్ని తన సైద్ధాంతిక మార్గదర్శినిగా చేసుకుంటాడు. అతను దైవదాస్యం చేసే నిష్ఠాపరునిగా మారిపోతాడు. అతను సాటి మానవుల యెడల ఉదార స్వభావంతో మెలగుతాడు. తన కష్టార్జితంలో నుండి వారికీ కొంత భాగం కేటా యిస్తాడు. తనను తాను దైవకార్యం కొరకు అంకితం చేసుకుని, దానిపై సంతృప్తి చెందే గుణం అతనిలో బలపడుతుంది. తాను చేసే సదాచరణకు అతను పరలోకంలో బహుమానాన్ని ఆశిస్తాడు.

ఖుర్ఆన్‌లోని సత్యతకు ఒక ప్రబల తార్కాణం ఏమిటంటే, అది వెనుకటి ఆకాశ గ్రంథాలలో ఇవ్వబడిన భవిష్యవాణికి అనుగుణంగా ఉంది. చిత్తశుద్ధితో చింతనచేసే వ్యక్తి విశ్వసించటానికి ఈ ఒక్క విషయమే చాలు.

32. తరువాత మేము మా దాసులలో
నుండి మేము ఎన్నుకున్న వారిని
గ్రంథానికి వారసుల్ని చేశాము. అయితే
వారిలో కొందరు తమ ఆత్మలకు
అన్యాయం చేసుకునేవారయితే, మరి
కొందరు మధ్యేమార్గం అవలంబించే
వారు. వారిలో ఇంకొందరు దేవుడిచ్చిన
సద్బుద్ధితో సత్కార్యాలలో ముందంజ
వేసే వారున్నారు. ఇదే వాస్తవానికి
మహదానుగ్రహం. 33. కలకాలం
ఉండే స్వర్గవనాలలో వారు ప్రవేశిస్తారు.
అక్కడ వారు స్వర్ణ కంకణాలతో, ముత్యా
లతో సత్కరించబడతారు. అక్కడ వారు
ధరించే వస్త్రాలు పట్టువస్త్రాలై
ఉంటాయి. 34. వారిలా అంటారు :
‘మా నుండి దుఃఖాన్ని దూరం చేసిన
దైవానికి కృతజ్ఞతలు. నిశ్చయంగా మా
ప్రభువు క్షమించే వాడు, సత్కారగుణం
కలవాడు. 35. తన అనుగ్రహంతో
ఆయన మమ్మల్ని కల కాలం కళకళ
లాడుతూ ఉండే నివాస గృహంలో

ثُمَّ اَوْرَثْنَا الْكِتٰبَ الَّذِيْنَ اصْطَفَيْنَا
مِنْ عِبَادِنَا ۚ فَمِنْهُمْ ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ وَ
مِنْهُمْ مُّقْتَصِدٌ ۚ وَ مِنْهُمْ سَابِقٌۢ
بِالْخَيْرٰتِ بِاِذْنِ اللّٰهِ ؕ ذٰلِكَ هُوَ
الْفَضْلُ الْكَبِيْرُ ۝٣٢ جَنّٰتُ عَدْنٍ
يَّدْخُلُوْنَهَا يُحَلَّوْنَ فِيْهَا مِنْ اَسَاوِرَ
مِنْ ذَهَبٍ وَّلُؤْلُؤًا ۚ وَ لِبَاسُهُمْ فِيْهَا
حَرِيْرٌ ۝٣٣ وَ قَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْٓ
اَذْهَبَ عَنَّا الْحَزَنَ ؕ اِنَّ رَبَّنَا لَغَفُوْرٌ
شَكُوْرُ ۝٣٤ الَّذِيْٓ اَحَلَّنَا دَارَ الْمُقَامَةِ
مِنْ فَضْلِهٖ ۚ لَا يَمَسُّنَا فِيْهَا نَصَبٌ وَّ لَا
يَمَسُّنَا فِيْهَا لُغُوْبٌ ۝٣٥

దింపాడు. ఇందులో మాకె లాంటి ఇబ్బందిగానీ, అలసటగానీ ఉండదు.'

---

హ(జత్ యాఖూబ్ (అలైహిస్సలాం) హ(జత్ ఇ(బాహీం (అలైహిస్సలాం)గారి మనవడు. హ(జత్ యాఖూబ్(అ) మొదలుకుని హ(జత్ మసీహ్(ఏసు(క్రీస్తు – అలైహిస్సలాం) వరకు బనీ ఇ(స్రాయీల్‌లోనే (ప్రవక్తల పరంపర కొనసాగింది. ఈ విధంగా 2 వేల సంవత్సరాలపాటు యూదులలో ఈ (ప్రవక్తా పదవి ఉంది. కాని ఆ తరువాతి కాలంలో యూదులు దైవ(గ్రంథ బాధ్యత వహించే దక్షతను కోల్పోయారు. అందుకే మరో చైతన్యవంతమైన జాతి (బనూ ఇస్మాయీల్)కి దైవ(గ్రంథం మోసే బాధ్యత ఇవ్వబడింది. ఇస్లాం (ప్రవక్త (సఅసం) బనూ ఇస్మాయీల్‌లో జన్మించటం కూడా ఈ దైవనిర్ణయంలో భాగమే. ఈ సూక్తిలో 'ఎన్నుకోబడిన దాసులు' అంటే భావం ఇస్మాయీల్ సంతతికి చెందినవారే.

అంతిమ దైవ(ప్రవక్త (సఅసం) ఇస్మాయీల్ సంతతి వారికి ఖుర్ఆన్ పరిచయం చేసినప్పుడు మూడు రకాల జనులు బయటపడ్డారు. ఒకరు: దీనిపై వ్యతిరేకత తెలిపినవారు. రెండు: తటస్థ వైఖరి అవలంబించినవారు. మూడు : సత్యస్వీకారంలో ముందంజ వేసినవారు. ఈ మూడవవర్గంవారే అంతిమ దైవ(ప్రవక్త (సఅసం)కు ఆదరువుగా నిలిచి ఇస్లాం చరి(త్రను నిర్మించారు.

ఖుర్ఆన్‌ను అవలంబించడానికి వారు అన్ని రకాల సుఖసౌఖ్యాలకు దూరం కావలసి వచ్చింది. వారి జీవితం కష్టాలకడలిలో ఎదురీతగా మారింది. ఈ త్యాగానికి (ప్రతిగా దేవుడు వారికి పరలోకంలో మంచి బహుమానం ఇస్తాడు. దుఃఖం ఆవేదన ఎన్నటికీ దరిచేరని స్వర్గవనాలలో వారికి స్థానం కల్పిస్తాడు.

36. ఇకపోతే, తిరస్కార వైఖరికి ఒడిగట్టినవారు; వారి కోసం నరకాగ్ని ఉంటుంది. వారిపై మరణ శాసనం అమలవటం గానీ, నరకాగ్ని యాతనను వారి నుండి ఏ కాస్తయినా సడలించటం గానీ జరగదు. మేము (ప్రతి సత్యతిరస్కారినీ ఇలాగే దండిస్తాము. 37. వారు, 'మా (ప్రభూ! మమ్మల్ని బయటికి తియ్యి. మేమింతకు మునుపు చేసే పనులకు భిన్నంగా మంచిపనులు చేస్తాము' అంటూ ఆ(క్రందన చేస్తారు. (సమాధా

وَالَّذِينَ كَفَرُوا لَهُمْ نَارُ جَهَنَّمَ ۖ لَا
يُقْضَىٰ عَلَيْهِمْ فَيَمُوتُوا وَلَا يُخَفَّفُ عَنْهُم
مِّنْ عَذَابِهَا ۚ كَذَٰلِكَ نَجْزِي كُلَّ
كَفُورٍ ﴿٣٦﴾ وَهُمْ يَصْطَرِخُونَ فِيهَا رَبَّنَا
أَخْرِجْنَا نَعْمَلْ صَالِحًا غَيْرَ الَّذِي كُنَّا
نَعْمَلُ ۚ أَوَلَمْ نُعَمِّرْكُم مَّا يَتَذَكَّرُ

నంగా ఇలా అనబడుతుంది), 'ఏమిటి, అర్థం చేసుకునే వాడికి అర్థం చేసుకునేందుకు మేము మీకు కావలసినంత వయసును ఇవ్వలేదా? మీ వద్దకు భయ బోధ చేసేవాడు కూడా వచ్చాడు కదా! కనుక (శిక్షను) రుచిచూడండి. దుర్మార్గులకు సహాయపడే వాడెవడూ ఉండడు.'

فِيهِ مَنْ تَذَكَّرَ وَجَاءَكُمُ النَّذِيرُ ۖ
فَذُوقُوا فَمَا لِلظَّالِمِينَ مِنْ نَصِيرٍ ﴿٣٧﴾

---

ప్రపంచంలో సత్యాన్ని తిరస్కరించేవారు పరలోకంలో సత్యాన్ని పూర్తిగా అంగీకరిస్తారు. కాని ఈ అంగీకారం వారికే విధంగానూ ఉపకరించదు. ఎందుకంటే పరలోకంలో ఒప్పుకోలు గత్యంతరం లేక చేసిన ఒప్పుకోలు. అల్లాహ్‌కు కావలసింది స్వచ్ఛందమయిన ఒప్పుకోలేగాని గత్యంతరం లేని ఒప్పుకోలు కాదు.

38. నిశ్చయంగా అల్లాహ్ ఆకాశాలలో, భూమిలో ఉన్న రహస్యాలను ఎరిగినవాడు. ఆయన ఆంతర్యాల్లోని గుట్టును సయితం ఎరిగినవాడు. 39. ఆయనే మిమ్మల్ని భూమిలో వసింపజేశాడు. కాబట్టి ఎవడు నిరాకరిస్తాడో, అతని నిరాకరణ అతని మీదే పడుతుంది. తిరస్కారుల కొరకు వారి తిరస్కృతి, వారి ప్రభువు సమక్షంలో అప్రసన్నతకే కారణ భూతం అవుతుంది. ఇంకా తిరస్కారుల కొరకు వారి తిరస్కార వైఖరి వారి నష్టాన్ని మాత్రమే పెంచుతుంది.

إِنَّ اللَّهَ عَالِمُ غَيْبِ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ
إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٣٨﴾ هُوَ
الَّذِي جَعَلَكُمْ خَلَائِفَ فِي الْأَرْضِ ۚ فَمَنْ
كَفَرَ فَعَلَيْهِ كُفْرُهُ ۖ وَلَا يَزِيدُ الْكَافِرِينَ
كُفْرُهُمْ عِنْدَ رَبِّهِمْ إِلَّا مَقْتًا ۖ وَلَا
يَزِيدُ الْكَافِرِينَ كُفْرُهُمْ إِلَّا خَسَارًا ﴿٣٩﴾

---

ఈ ఆయతులో ఖలీఫా అంటే భావం వెనుకటి జాతులకు వారసులవటం అన్నమాట. దైవసంప్రదాయం ఏమిటంటే; ఆయన ఒక జాతికి భువిలో నివసించి, ఆచరణ చేసే అవకాశం కల్పిస్తాడు. ఆ జాతివారు తాము అసమర్థులమని నిరూపించుకున్నప్పుడు, వారిని తొలగించి వారి స్థానంలో తర్వాత అవకాశం కల్పిస్తాడు. ఈ విధంగా భువిలో ఒక జాతి తర్వాత మరోజాతి ఆ స్థానాన్ని ఆక్రమిస్తూ ఉంటుంది. కడకు ప్రళయదినం వస్తుంది.

ప్రస్తుత ఆధునిక యుగంలో కనుగొనబడిన ప్రకృతి శాసనాలు తెలిపేదేమిటంటే, యిక్కడ చీకటిలో కూడా ఒక వస్తువు ఫోటో తీయవచ్చు. పైకి వినిపించని

శబ్దాన్ని యంత్రం సాయంతో వినగలిగేదిగా చేయవచ్చు. సృష్టిలోని ఈ విధమయిన అవకాశాలు సృష్టికర్త శక్తికి నిలువెత్తు నిదర్శనం. దీనిద్వారా విదితమయ్యేదేమిటంటే, ఈ విశ్వసృష్టికర్త అగోచర విషయాల జ్ఞాని. ఆంతర్యంలో దాగి ఉన్న రహస్యాలను సయితం ఆయన ఎరిగినవాడు. కనుక మనిషి వ్యవహారం సర్వజ్ఞాని, సూక్ష్మద్రష్ట అయిన అల్లాహ్‌తో ముడిపడి ఉంది. అతను చేసే ఏ నేరం కూడా ఆయన నుండి దాగి ఉండదు. ఆయన తీర్పును మార్చగల శక్తి కూడా ఎవరికీ లేదు.

40. వారికి చెప్పు : 'అల్లాహ్‌ను వదలి మీరు మొరపెట్టుకునే మీ భాగస్వాములను కాస్త చూడండి! వారు భువిలో సృష్టించినదేమిటో నాకు చూపిస్తారా! పోనీ, ఆకాశాలలోనయినా వారికేదన్నా భాగస్వామ్యం ఉందా? లేదా మేము వారికి ఏదన్నా గ్రంథం ఇచ్చి ఉన్నామా? దాన్నిగాని వారు ప్రమాణంగా సమర్పిస్తున్నారా?' పైగా ఈ దుర్మార్గులు ఒండొకరికి కేవలం మోసపూరితమయిన వాగ్దానాలు చేసుకుంటున్నారు. 41. నిశ్చయంగా అల్లాహ్‌యే భూమ్యాకాశాలను చలించకుండా నిలిపి ఉంచాడు. ఒకవేళ అవి గనక తమ స్థానాల నుండి తొలగిపోతే, ఆయన తప్ప వాటిని నిలిపి ఉంచేవాడు ఎవడూ లేడు. నిశ్చయంగా ఆయన సహనశీలుడు, క్షమాశీలుడు.

قُلْ أَرَأَيْتُمْ شُرَكَاءَكُمُ الَّذِينَ
تَدْعُونَ مِن دُونِ اللَّهِ أَرُونِي مَاذَا
خَلَقُوا مِنَ الْأَرْضِ أَمْ لَهُمْ شِرْكٌ فِي
السَّمَاوَاتِ أَمْ آتَيْنَاهُمْ كِتَابًا فَهُمْ عَلَىٰ
بَيِّنَتٍ مِّنْهُ ۚ بَلْ إِن يَعِدُ الظَّالِمُونَ
بَعْضُهُم بَعْضًا إِلَّا غُرُورًا ﴿٤٠﴾ إِنَّ اللَّهَ
يُمْسِكُ السَّمَاوَاتِ وَالْأَرْضَ أَن
تَزُولَا ۚ وَلَئِن زَالَتَا إِنْ أَمْسَكَهُمَا مِنْ
أَحَدٍ مِّن بَعْدِهِ ۚ إِنَّهُ كَانَ حَلِيمًا
غَفُورًا ﴿٤١﴾

---

విశ్వసృష్టిగాని, సువిశాలమైన అంతరిక్షంలో తేలియాడుతున్న అసంఖ్యాకమయిన వస్తువుల ఉర్ధ్వ వ్యవస్థగాని ఊహలకందనంత అద్భుతమైనది, బ్రహ్మాండమైనది. ఈ ఘనకార్యాన్ని అల్లాహ్ తప్ప మరో కాల్పనిక దేవుడు చేశాడని చెప్పే ధైర్యం ఏ బహుదైవోపాసకునికీ లేదు.

యదార్థమేమంటే దైవేతరులను పూజించే వ్యవహారమంతా దగా, మోసంపై నెలకొని ఉంది. ప్రళయం రాక ముందు వరకూ ఈ మోసం నడుస్తుంది. ప్రళయం రాగానే ఈ మోసం అంతరించిపోతుంది. దగా గానీ, దగా కోరు దేవుళ్ళుగానీ మిగిలి ఉండరు.

42. తమ వద్దకే గనక హెచ్చరిక చేసే వాడు వస్తే, తాము వేరితర సము దాయాలకన్నా ఉత్తమ రీతిలో సన్మా ర్గాన్ని అవలంబిస్తామని వీళ్ళు దేవునిపై గట్టి ప్రమాణాలు చేసి మరీ చెబు తుండేవారు. కాని ఆ హెచ్చరిక చేసే వాడు వారి వద్దకు వచ్చినపుడు, వారి విసుగు మరింత అధికమయింది. 43. లోకంలో తమంతటివారు లేరన్న అహం భావంతో, కుతంత్రాలతో వారు చెలరేగి పోయారు. వాస్తవానికి కుతంత్రాల పాపం కుతంత్రాలకు పాల్పడే వారి పైనే పడుతుంది. మరయితే వారు తమ పూర్వీకుల విషయంలో జరిగినదే తమకూ జరగాలని ఎదురు చూస్తు న్నారా? నీవు దైవ సంప్రదాయంలో ఎలాంటి మార్పునూ కనుగొనలేవు. దైవ సంప్రదాయం (యథాస్థితి నుండి) తొలగటం కూడా నీవు కానలేవు. 44. ఏమిటి, వారు భువిలో సంచరించి, తమకు పూర్వం గతించిన వారి పర్యవ సానం ఏమయిందో చూడలేదా? వాస్త వానికి బలపరాక్రమాల దృష్ట్యా వారు వీళ్ళను మించినవారే. ఆకాశాలలో గానీ, భూమిలోగానీ ఉన్నదేదీ అల్లాహ్ ను ఓడించజాలదు. నిశ్చయంగా ఆయన జ్ఞానధనుడు, సర్వశక్తుడు.

وَ اَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ
جَآءَهُمْ نَذِيْرٌ لَّيَكُوْنُنَّ اَهْدٰى مِنْ
اِحْدَى الْاُمَمِ ۚ فَلَمَّا جَآءَهُمْ نَذِيْرٌ
مَّا زَادَهُمْ اِلَّا نُفُوْرَا ۙ﴿۴۲﴾ اسْتِكْبَارًا فِى
الْاَرْضِ وَ مَكْرَ السَّيِّئِ ؕ وَ لَا يَحِيْقُ
الْمَكْرُ السَّيِّئُ اِلَّا بِاَهْلِهٖ ؕ فَهَلْ
يَنْظُرُوْنَ اِلَّا سُنَّتَ الْاَوَّلِيْنَ ۚ فَلَنْ
تَجِدَ لِسُنَّتِ اللّٰهِ تَبْدِيْلًا ۚ وَلَنْ تَجِدَ
لِسُنَّتِ اللّٰهِ تَحْوِيْلًا ﴿۴۳﴾ اَوَلَمْ يَسِيْرُوْا
فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ وَكَانُوْۤا اَشَدَّ مِنْهُمْ
قُوَّةً ؕ وَ مَا كَانَ اللّٰهُ لِيُعْجِزَهٗ مِنْ
شَىْءٍ فِى السَّمٰوٰتِ وَلَا فِى الْاَرْضِ ؕ
اِنَّهٗ كَانَ عَلِيْمًا قَدِيْرًا ﴿۴۴﴾

---

యూదులు, ఇతర జాతుల వారు తమ ప్రవక్తలను ఎదిరించారనే విషయం విన్నప్పుడు అరబ్బులు ఆశ్చర్యచకితులై, అవ్వ నిజంగా వారలా చేశారా!? మా వద్దకే గనక ప్రవక్త వస్తే మేము పూర్తిగా ఆయన చెప్పినట్లు వింటాము. ఆయనకు విధేయత చూపుతామని అనేవారు. కాని తీరా వారి మధ్య ఒక ప్రవక్త (సఅసం) రాగానే వారాయనకు వ్యతిరేకులైపోయారు.

ఇలాంటి విచిత్రభావాలు ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక రూపంలో వ్యక్త మవుతుంటాయి. ఈ లోకంలో ప్రతి మనిషీ తనను తాను సత్యవాదిగా, సత్యకాము కునిగా చెప్పుకుంటాడు. సమంజసమైన విషయం ఎప్పుడు తన ముందుకు వచ్చినా తాను దానిని శిరసావహిస్తానని అంటాడు. కాని సత్యం స్పష్టమయిన ఆధారాలతో తన ముందుకు వచ్చినప్పుడు మాత్రం దానిని ఉపేక్షిస్తాడు. చివరకు ఆసత్య విషయానికి వ్యతిరేకంగా కూడా మారిపోతాడు.

ఎందుకంటే సత్యతిరస్కారమనేది ఏదేని ఒక ప్రత్యేక జాతికి చెందిన ప్రత్యేకత కాదు. అది మానవ మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం. సత్యాన్ని శిరసావ హించటమంటే పలు సందర్భాలలో మనిషి తన బడాయిని అణగదొక్కుకోవటం వంటిదే. అయితే మనిషి తన బడాయిని వదలుకోవటానికి సిద్ధపడడు. అందుకే అతను సత్యాన్ని స్వీకరించటానికి కూడా సన్నద్ధుడవడు. సత్యాన్ని తిరస్కరించటం తన ఇష్టమని అతననుకుంటాడు. కాని సత్యతిరస్కార పర్యవసానం మాత్రం అతని అదుపాజ్ఞల్లో లేదు.

وَلَوْ يُؤَاخِذُ اللَّهُ النَّاسَ بِمَا كَسَبُوا مَا
تَرَكَ عَلَىٰ ظَهْرِهَا مِن دَابَّةٍ وَلَٰكِن
يُؤَخِّرُهُمْ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ۖ فَإِذَا جَاءَ
أَجَلُهُمْ فَإِنَّ اللَّهَ كَانَ بِعِبَادِهِ بَصِيرًا ﴿٤٥﴾ ع

45. అల్లాహ్‌యే గనక జనుల చేష్టలపై (అప్పటికప్పుడే) నిలదీయటం మొదలెడితే, భూమీమ్మద ఉన్న ఏ ప్రాణినీ ఆయన వదలిపెట్టి ఉండేవాడు కాదు. అయితే ఆయన వారికి ఒక నిర్ణీత గడువు వరకు విడుపు ఇచ్చాడు. వారి గడువు ముగియగానే, అల్లాహ్ స్వయంగా తన దాసుల సంగతి చూసుకుంటాడు.

---

మనిషికి ప్రపంచంలో ఆచరణా స్వాతంత్ర్యం ఇవ్వబడింది. కాని అతను ఈ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేశాడు. అతను చేసిన తప్పులకు లెక్క లేకుండా పోయింది. ఆ తప్పులపై గనక అతన్ని వెంటనే నిలదీసినట్లయితే ఏ ఒక్కడూ బ్రతికి బట్టకట్టకపోవచ్చు. మరో మాటలో చెప్పాలంటే మానవజాతే అంతరించిపోవచ్చు! అయితే మానవుడికి ఈ స్వాతంత్ర్యం పరీక్షించే నిమిత్తం ఇవ్వబడింది. ఈ పరీక్షకు ఒక వ్యవధి నిర్ధారించబడింది. ఒక వ్యక్తి వ్యవధి మరణం వరకు ఉంటుంది. యావత్తు మానవజాతి వ్యవధి ప్రళయం వరకు ఉంటుంది. ఈ కారణంగానే పుడమిపై మనుజ జాతి మనుగడ ఉంది. చెప్పవచ్చిందేమిటంటే దేవుడు నిర్ణీత గడువుకు ముందు ఎవరినీ పట్టుకోడు. నిర్ధారిత గడువు ముగియగానే ఆయన మనిషిని పట్టుకుంటాడనేది మాత్రం చేదు వాస్తవం. ఏ వ్యక్తీ ఆయన పట్టునుండి తప్పించుకోలేదు.

# 36. యాసీన్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. యా – సీన్. 2. వివేకవంతమైన ఖుర్‌ఆన్ సాక్షిగా! 3. నిశ్చయంగా నీవు మేము పంపిన ప్రవక్తలలోని వాడవు. 4. రుజుమార్గాన ఉన్నావు. 5. ఇది శక్తి మంతుడు, కృపాశీలుడయిన దేవుని తరఫున అవతరింప జేయబడింది – 6 ఎవరి పూర్వీకులకు భయబోధ చేయ బడలేదో ఆ జనులకు నీవు భయబోధ చేయాలని. వారు అలసత్వానికి లోనై ఉన్నారు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
يٰسٓ ۚ وَالْقُرْاٰنِ الْحَكِيْمِ ۙ اِنَّكَ
لَمِنَ الْمُرْسَلِيْنَ ۙ عَلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ؕ تَنْزِيْلَ الْعَزِيْزِ
الرَّحِيْمِ ۙ لِتُنْذِرَ قَوْمًا مَّآ اُنْذِرَ
اٰبَآؤُهُمْ فَهُمْ غٰفِلُوْنَ ○

---

ముహమ్మద్ (సఅసం) దైవసందేశహరుడనటానికి ఖుర్‌ఆన్ స్వయంగా సాక్షిగా ఉన్నది. ఈ గ్రంథం దేవుని తరఫున తనపై అవతరించిందని ఆయన(స) చెప్పారు. ఖుర్‌ఆన్ వివేకంతమైన గ్రంథమనటంలోని భావమేమిటంటే అది రుజుమార్గం వైపునకు ఆహ్వానిస్తోంది. అందలి ఏ విషయం కూడా బుద్ధితో, మానవ నైజంతో వ్యాఘాతం చెందటం లేదు. ఖుర్‌ఆన్ అవతరించి వెయ్యిన్నరేండ్లు కావస్తున్నాయి. కాని ఇంతవరకు బుద్ధి వివేచనలకు, మానవ నైజానికి వ్యతిరేకమయిన అంశమేదీ అందులో కనిపించలేదు. దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ విశిష్ఠ గుణమే అది దైవగ్రంథమనటానికి ప్రబల తార్కాణం.

“తద్వారా నీవు వారికి భయబోధ చేయాలని.” ఎవరువారు? వారు ఇస్మాయీల్ సంతతివారు.ప్రతి ప్రవక్తా ప్రప్రథమంగా తన జాతిజనుల కొరకు వస్తాడు. అలాగే అంతిమ దైవప్రవక్త (స) సంబోధించిన ప్రథములు కూడా ఆయన జాతికి చెందినవారే. కాని ఆయన (స)తో దైవదౌత్యం పరిసమాప్తం అవటం వల్ల ప్రళయదినం వరకూ మరే ప్రవక్తా రాడు. వ్యత్యాసమల్లా ఒక్కటే – బనూ ఇస్మాయీల్‌ను ఆయన నేరుగా, సంబోధించి సందేశం అందజేశారు. ఆయన తదనంతరం వివిధ జాతులకు దైవ సందేశం అందజేయవలసిన బాధ్యత – ఆయన వారసులుగా – ముస్లిం సముదాయ మంతటిపై ఉంది.

7. వారిలో అనేకులకు (శిక్ష తథ్యమనే)
విషయం రూఢీ అయిపోయింది. కనుక
వారిక విశ్వసించరు. 8. మేము వారి
మెడలలో ఇనుప పట్టాలు వేశాము. అవి
వారి గడ్డాల వరకూ బిగుసుకున్నాయి.
అందుకే వారి తలలు క్రిందికి వంగవు.
9. మేము వారి ముందు ఒక అడ్డునూ,
వారి వెనుక ఒక అడ్డునూ పెట్టాము. ఆ
విధంగా మేము వారిని కప్పివేశాము.
అందుకే వారికి ఏమీ కానరాదు. 10.
నీవు వారిని సావధానపరచినా, సావ
ధానపరచకపోయినా ఒక్కటే – వారు
విశ్వసించబోరు. 11. హితబోధను
అనుసరిస్తూ, చూడకపోయినప్పటికీ
కరుణామయుడయిన దేవునికి భయపడే
వ్యక్తిని మాత్రమే నీవు సావధానపరచ
గలవు. అలాంటి వ్యక్తికి క్షమాభిక్షతో
పాటు గౌరవ ఉపాధి లభిస్తుందనే శుభ
వార్తను వినిపించు.

لَقَدْ حَقَّ الْقَوْلُ عَلَىٰ أَكْثَرِهِمْ فَهُمْ لَا
يُؤْمِنُونَ ۝٧ إِنَّا جَعَلْنَا فِي أَعْنَاقِهِمْ
أَغْلَالًا فَهِيَ إِلَى الْأَذْقَانِ فَهُمْ
مُقْمَحُونَ ۝٨ وَجَعَلْنَا مِنْ بَيْنِ
أَيْدِيهِمْ سَدًّا وَمِنْ خَلْفِهِمْ سَدًّا
فَأَغْشَيْنَاهُمْ فَهُمْ لَا يُبْصِرُونَ ۝٩
وَسَوَاءٌ عَلَيْهِمْ أَأَنْذَرْتَهُمْ أَمْ لَمْ
تُنْذِرْهُمْ لَا يُؤْمِنُونَ ۝١٠ إِنَّمَا تُنْذِرُ
مَنِ اتَّبَعَ الذِّكْرَ وَخَشِيَ الرَّحْمَٰنَ
بِالْغَيْبِ ۖ فَبَشِّرْهُ بِمَغْفِرَةٍ وَأَجْرٍ
كَرِيمٍ ۝١١

---

మనిషి మెడలో పట్టా ఉంటే అతని తల క్రిందికి వంగదు. క్రింది వస్తువును అతను చూడలేడు. తమ బడాయిని చూసుకుని, బయటి వాస్తవాలను కానలేకపోయిన గర్విష్టుల రూపచిత్రమిది. ఇలాంటి వారికి సత్యాన్ని ఒప్పుకునే సద్బుద్ధి ఎన్నటికీ లభించదు.

మనిషి సన్మార్గం పొందాలంటే అతనిలో స్వీకారగుణం ఉండి తీరాలి. తాను ఏదో ఒకనాడు దైవసమక్షంలో హాజరై జవాబు చెప్పుకోవలసి ఉందన్న చింతన అతనిలో ఉండాలి. అతను సంపూర్ణ సత్యం మినహా మరో వస్తువుపై రాజీపడకూడదు. ఇలాంటివారే సత్యం ప్రస్ఫుటమైనప్పుడు దాని వైపునకు ఆత్రుతతో పరుగులు తీస్తారు. తత్ఫలితంగా అల్లాహ్ తరపున అన్నిటికన్నా పెద్ద బహుమానం పొందుతారు.

12. నిశ్చయంగా మేము మృతులను
బ్రతికిస్తాము. వారు తమ ముందుకు
పంపుకున్న దానిని, తమ వెనుక వదలిన

إِنَّا نَحْنُ نُحْيِي الْمَوْتَىٰ وَنَكْتُبُ مَا قَدَّمُوا
وَآثَارَهُمْ ۚ وَكُلَّ شَيْءٍ أَحْصَيْنَاهُ فِي

إِمَامٍ مُّبِيْنٍ ﴿١٢﴾ ع

దానిని మేము వ్రాసుకుంటున్నాము. మేము ప్రతి విషయాన్ని ఒక స్పష్టమయిన గ్రంథంలో నమోదు చేసుకున్నాము.

---

ఆధునిక పరిశోధనలు తెలిపేదేమిటంటే మనిషి నోట వెలువడే శబ్దం తరంగాల రూపంలో పైన సురక్షితంగా ఉంటుంది. అలాగే మనిషి చేసే ఆచరణా ఛాయాచిత్రం కూడా ఉష్ణతరంగాల రూపంలో శాశ్వతంగా ప్రపంచంలో ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే మనిషి చేసేదంతా ప్రపంచంలో వీడియో రికార్డింగ్ అవుతోంది. ఈ అనుభవం వల్ల తేలిందేమిటంటే ఈ ప్రపంచంలో మనిషికి తెలియకుండానే అతను చెప్పేది, చేసేదంతా పూర్తిగా భద్రపరచబడుతోంది.

وَاضْرِبْ لَهُمْ مَّثَلًا أَصْحٰبَ الْقَرْيَةِ ۘ
إِذْ جَآءَهَا الْمُرْسَلُوْنَ ﴿١٣﴾ إِذْ أَرْسَلْنَآ
إِلَيْهِمُ اثْنَيْنِ فَكَذَّبُوْهُمَا فَعَزَّزْنَا
بِثَالِثٍ فَقَالُوْٓا إِنَّآ إِلَيْكُمْ
مُّرْسَلُوْنَ ﴿١٤﴾ قَالُوْا مَآ أَنْتُمْ إِلَّا بَشَرٌ
مِّثْلُنَا ۙ وَمَآ أَنْزَلَ الرَّحْمٰنُ مِنْ شَيْءٍ ۙ
إِنْ أَنْتُمْ إِلَّا تَكْذِبُوْنَ ﴿١٥﴾ قَالُوْا رَبُّنَا
يَعْلَمُ إِنَّآ إِلَيْكُمْ لَمُرْسَلُوْنَ ﴿١٦﴾ وَمَا
عَلَيْنَآ إِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿١٧﴾ قَالُوْٓا إِنَّا
تَطَيَّرْنَا بِكُمْ ۚ لَئِنْ لَّمْ تَنْتَهُوْا
لَنَرْجُمَنَّكُمْ وَلَيَمَسَّنَّكُمْ مِّنَّا عَذَابٌ

13. ఉదాహరణకు నీవు వారికి, ప్రవక్త వచ్చినప్పటి ఒక పట్టణవాసుల వృత్తాంతాన్ని వినిపించు. 14. మేము వారి వద్దకు ఇద్దరు ప్రవక్తలను పంపగా, వారిద్దరిని కూడా వారు అసత్యవాదులుగా ముద్రవేసి త్రోసిపుచ్చారు. అప్పుడు మేము మూడవవాని ద్వారా వారికి తోడ్పడ్డాము. వారిలా అన్నారు : 'మేము మీ వద్దకు సందేశహరులుగా పంపబడ్డాము.' 15. దానికి ఆ పట్టణ ప్రజలు, 'మీరూ మాలాంటి మానవ మాత్రులే. కరుణామయుడు అవతరింపజేసినది ఏమీ లేదు. మీరు చెప్పేదంతా అబద్ధమే' అన్నారు. 16. వారు (ప్రవక్తలు) చెప్పారు : 'మేము మీ వద్దకు పంపబడినది వాస్తవమన్న సంగతి మా ప్రభువుకు తెలుసు. 17. సందేశాన్ని యధాతథంగా అందజేయటం వరకే మా బాధ్యత.' 18. దానికి ఆ జనులు ఇలా స్పందించారు : 'మేము మిమ్మల్ని దరిద్రులుగా భావిస్తున్నాము. మీరు

గనక (ఈ ప్రచారాన్ని) మానుకోకపోతే, మేము మీపై రాళ్ళు రువ్వి చంపేస్తాము. మా తరఫున మీకు కఠినాతికఠిన మయిన బాధ కలుగుతుంది (జాగ్రత్త!).'
19. (ప్రవక్తలు)ఇలా అన్నారు: 'మీ దరిద్రమేదో అది మిమ్మల్నే చుట్టుకుని ఉంది. ఏమిటి, మీకు బోధపరచిన దానికే మీరింత విపరీతంగా వ్యవహ రిస్తారా? అసలు విషయం ఏమిటంటే, మీరు హద్దుమీరిన జనంలా ఉన్నారు.'

أَلِيمٌ ⑱ قَالُوا طَائِرُكُم مَّعَكُمْ ۚ أَئِن ذُكِّرْتُم ۚ بَلْ أَنتُمْ قَوْمٌ مُّسْرِفُونَ ⑲

---

'బస్తీ' అంటే బహుశా అది ఈజిప్టు బస్తీ అయి ఉండవచ్చు. ఇక్కడ ఏక కాలంలో ఇద్దరు ప్రవక్తలు(మూసా, హారూన్) ప్రజలను హెచ్చరించేందుకు పంప బడ్డారు. కాని ఆ ప్రజలు తమ ప్రవక్తల సందేశాన్ని త్రోసిపుచ్చారు. అప్పుడు ఆ జాతిలో మూడవ వ్యక్తి నిలబడి ఆ ప్రవక్తలిద్దరినీ సత్యసంధులుగా ధ్రువీకరించాడు. వారిని సమర్ధించాడు. ఆ మూడవ వ్యక్తి బహుశా ఖుర్ఆన్‌లోని సూరె మోమిన్‌లో ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చిన 'విశ్వాసి' అయి ఉండవచ్చు.

అన్ని కాలాల్లోనూ ఎదురైన చేదైన సంఘటన ఇది. మనిషికి అతని స్వభావానికి విరుద్ధమయిన హితబోధ చేయబడినప్పుడు అతను తక్షణం ఆగ్రహం చెందుతాడు. తత్కారణంగా అతను ప్రశాంత చిత్తంతో ఆ విషయంలోని ఉచితానుచితాలను గురించి ఆలోచించలేకపోతాడు. అతను దానిని సత్యమనే ప్రమాణనికషంపై పరికించకుండా మంకుతనంతో, ద్వేషంతో దానికి వ్యతిరేకంగా అభిప్రాయం వెలి బుచ్చుతాడు. ఏదేని విషయాన్ని ఆధారబద్ధంగా పరికించటం సమంజసం. నిరా ధారంగా వ్యతిరేకించటం హద్దు మీరిపోవటం క్రిందికి వస్తుంది.

20. (అంతలోనే) పట్టణం చివరి నుండి ఒక వ్యక్తి పరుగెత్తుకుంటూ వచ్చి ఇలా అన్నాడు: 'నా జాతి ప్రజలారా! మీరు ప్రవక్తల మాట వినండి. 21. మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగని వారిని అనుసరించండి. వారు సన్మార్గంపై ఉన్నారు.'

وَجَاءَ مِنْ أَقْصَا الْمَدِينَةِ رَجُلٌ يَسْعَىٰ قَالَ يَاقَوْمِ اتَّبِعُوا الْمُرْسَلِينَ ⑳ اتَّبِعُوا مَن لَّا يَسْأَلُكُمْ أَجْرًا وَهُم مُّهْتَدُونَ ㉑

---

ఆ ప్రవక్త లిరువురూ ఆ సమయంలో నిస్సహాయులుగా ఉన్నారు. కాని మూడవ వ్యక్తి తనంతటతానుగా ఆ ఇద్దరికీ సహాయకునిగా నిలిచాడు. సత్యాసత్యాల సంఘర్షణ మొదలైనప్పుడు మనిషి సత్యాన్ని సమర్థించాలి. ఒక బలవంతునికి ప్రతిగా బలహీనుని పక్షాన నిలబడవలసి వచ్చినాసరే.

ఆ మూడవ వ్యక్తి తన జాతి వారినుద్దేశించి ఇలా అన్నాడు: ఈ ప్రవక్తలు మీ నుండి ఎలాంటి ప్రతిఫలం అడగటం లేదు కదా! పైగా వారు రుజుమార్గాన ఉన్నారు – దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే మనిషి సన్మార్గ గాముడనటానికి కేవలం నిస్వార్థపరుడై ఉంటే సరిపోదు. దాంతోపాటు మనిషి చెప్పే మాట సత్యమనే గీటురాయిపై పరికించబడుతుంది. అతని మాట సత్యబద్ధం అని నిరూపణ అయి నప్పుడే అది సరైనదిగా పరిగణించబడుతుంది.

وَمَا لِيَ لَآ أَعْبُدُ الَّذِي فَطَرَنِي وَ
إِلَيْهِ تُرْجَعُونَ ﴿٢٢﴾ ءَأَتَّخِذُ مِن دُونِهِۦٓ
ءَالِهَةً إِن يُرِدْنِ الرَّحْمَٰنُ بِضُرٍّ لَّا تُغْنِ
عَنِّي شَفَٰعَتُهُمْ شَيْـًٔا وَلَا يُنقِذُونِ ﴿٢٣﴾
إِنِّيٓ إِذًا لَّفِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿٢٤﴾ إِنِّيٓ
ءَامَنتُ بِرَبِّكُمْ فَٱسْمَعُونِ ﴿٢٥﴾ قِيلَ
ٱدْخُلِ ٱلْجَنَّةَ ۖ قَالَ يَٰلَيْتَ قَوْمِي
يَعْلَمُونَ ﴿٢٦﴾ بِمَا غَفَرَ لِي رَبِّي وَجَعَلَنِي
مِنَ ٱلْمُكْرَمِينَ ﴿٢٧﴾

◆ 22. 'ఇక నా స్వవిషయానికి వస్తే, నాకంటూ ఒక ఉనికిని ప్రసాదించిన వానిని నేను ఎందుకు ఆరాధించ కూడదు? మీరంతా మరల్చబడేది కూడా ఆయన వైపునకే. 23. అలాంటి నిజ దైవాన్ని కాదని నేను ఇతరులను ఆరా ధ్యులుగా చేసుకోవాలా? ఒకవేళ కరుణా మయుడు (అయిన దేవుడు) నాకే దయినా బాధ కలిగించదలిస్తే, వీళ్ళ సిఫారసు నాకేవిధంగానూ పనికి రాదు. వారు నన్ను విడిపించనూ లేరు. 24. నిశ్చయంగా నేనప్పుడు స్పష్టమయిన మార్గభ్రష్టతకు లోనవుతాను. 25. నేను మీ ప్రభువును విశ్వసించాను. కాబట్టి మీరు కూడా నా మాట వినండి.' 26. సెలవీయబడింది : 'నీవు స్వర్గంలో ప్రవే శించు.' దానికతను, 'ఈ విషయం నా జాతి వారికి తెలిస్తే ఎంత బాగుండేది! 27. నా ప్రభువు నన్ను క్షమించాడని, నన్ను ఆదరణీయుల సరసన చేర్చాడని (వారికి తెలిస్తే ఎంత బాగుండేది)!' అన్నాడు.

సత్యప్రియుడయిన ఆ మగధీరుడు తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రవక్తల సందేశాన్ని సమర్ధించాడు. అతని ఆచరణ ఎంత విలువైనదంటే, ఆ తరువాత అతను స్వర్గంలో ప్రవేశింపజేయబడ్డాడు. స్వర్గంలో ప్రవేశించిన తరువాత అతను అన్యాయపరులైన తన జాతి వారిని దూషించలేదు. 'బహుశా వారు నా పరిణామం గురించి తెలిసి ఉంటే సత్యాన్ని వ్యతిరేకించేవారు కాదేమో!' అంటాడు. ఇదీ ఆ నిజ విశ్వాసి వైఖరి! విశ్వాసి ఎట్టి పరిస్థితిలోనూ జనుల శ్రేయోభిలాషి అయి ఉంటాడు – జనులు అతని పట్ల అన్యాయంగా ప్రవర్తించినాసరే!

28. అతని తదనంతరం అతని జాతి వారిపై మేము ఆకాశం నుండి సేనా వాహినిని దింపలేదు. దింపాల్సిన అవసరమే మాకు లేదు. 29. ఒకే ఒక్క ప్రేలుడు! ఆ దెబ్బకే వారంతా ఆరిపోయారు. 30. దాసుల పరిస్థితి కడు శోచనీయం! తమ వద్దకు ఏ ప్రవక్త వచ్చినా ఎగతాళి చేయటం వారికి ఆనవాయితీ అయిపోయింది. 31. ఏమిటి, వారికి పూర్వం మేము ఎన్నో తరాల వారిని అంతమొందించటాన్ని వారు చూడలేదా? ఇక వారెన్నటికీ వారి వద్దకు తిరిగి రారు. 32. కాని ఎట్టకేలకు వారంతా సమీకరించబడి (లెక్కల నిమిత్తం) మా సమక్షంలో హాజరుపరచబడతారు.

وَمَآ اَنْزَلْنَا عَلٰى قَوْمِهٖ مِنْۢ بَعْدِهٖ مِنْ
جُنْدٍ مِّنَ السَّمَآءِ وَمَا كُنَّا مُنْزِلِيْنَ ﴿۲۸﴾
اِنْ كَانَتْ اِلَّا صَيْحَةً وَّاحِدَةً فَاِذَا هُمْ
خٰمِدُوْنَ ﴿۲۹﴾ يٰحَسْرَةً عَلَى الْعِبَادِ ۚ مَا
يَاْتِيْهِمْ مِّنْ رَّسُوْلٍ اِلَّا كَانُوْا بِهٖ
يَسْتَهْزِءُوْنَ ﴿۳۰﴾ اَلَمْ يَرَوْا كَمْ اَهْلَكْنَا
قَبْلَهُمْ مِّنَ الْقُرُوْنِ اَنَّهُمْ اِلَيْهِمْ لَا
يَرْجِعُوْنَ ﴿۳۱﴾ وَاِنْ كُلٌّ لَّمَّا جَمِيْعٌ لَّدَيْنَا
مُحْضَرُوْنَ ﴿۳۲﴾

---

అల్లాహ్ ఏదేని జాతిని అంతమొందించాలని నిర్ణయించుకున్నప్పుడు భూమిలోని కారకాలను ఆ జాతికి ప్రతికూలంగా చేస్తాడంతే. ఆకాశంలోని శక్తులన్నింటినీ వారికి వ్యతిరేకంగా ఉపయోగించాల్సిన అవసరం ఆయనకు లేదు.

జనులు ప్రవక్తలను ఎందుకు పరిహసించినట్టు? తమ కంటికి అల్పులుగా, చిన్నవారుగా కనిపించేవారినే ఎవరయినా పరిహసిస్తారు. ప్రవక్తల పట్ల జరిగింది కూడా యిదే. ప్రవక్తల నోట వెలువడేది సత్యమే అయినప్పటికీ ఒక సామాన్య మనిషి నోట ఆ సత్యం వెలువడటం వారికి గిట్టలేదు. అందుకే ప్రవక్తల సందేశాన్ని శిరసావహించటానికి వారికి మనసొప్పలేదు.

وَآيَةٌ لَهُمُ الْأَرْضُ الْمَيْتَةُ أَحْيَيْنَاهَا
وَأَخْرَجْنَا مِنْهَا حَبًّا فَمِنْهُ يَأْكُلُونَ ﴿٣٣﴾
وَجَعَلْنَا فِيهَا جَنَّاتٍ مِنْ نَخِيلٍ وَأَعْنَابٍ
وَفَجَّرْنَا فِيهَا مِنَ الْعُيُونِ ﴿٣٤﴾ لِيَأْكُلُوا
مِنْ ثَمَرِهِ وَمَا عَمِلَتْهُ أَيْدِيهِمْ أَفَلَا
يَشْكُرُونَ ﴿٣٥﴾ سُبْحَانَ الَّذِي خَلَقَ
الْأَزْوَاجَ كُلَّهَا مِمَّا تُنْبِتُ الْأَرْضُ
وَمِنْ أَنْفُسِهِمْ وَمِمَّا لَا يَعْلَمُونَ ﴿٣٦﴾

33. మృతభూమి కూడా వారికొక
సూచనగా ఉంది. దానిని మేము బ్రతి
కించాము. దాని నుండి మేము ఆహార
ధాన్యాల్ని వెలికితీశాము. దాన్నుండి
వారరూ తింటున్నారు. 34. ఇంకా
మేమందులో ఖర్జూర, ద్రాక్ష తోటల్ని
(ఉత్పన్నం)చేశాము. ఇంకా మేమందులో
ఊటలను ప్రవహింపజేశాము 35 -
వారు దాని పండ్లు తినాలని! అదైతే వారు
తమ స్వహస్తాలతో చేసినది కాదు. మర
లాంటప్పుడు వారు కృతజ్ఞత చూపరా?
36. నేల నుండి ఉత్పన్నమయ్యే వస్తువు
లన్నింటిలోనూ, స్వయంగా వారిలోనూ,
ఇంకా వారెరుగని ఎన్నో వాటిలోనూ
(ఆడ-మగ) జంటలను సృష్టించిన ఆ
దేవుడు పరమ పవిత్రుడు.

---

భూమి ఉపరితలంపై సారవంతమైన మట్టి పేరుకుపోవటం, దానికి గాలి, నీరు తోడవటం, విత్తనం లోపల పుట్టి పెరిగే సామర్థ్యం- ఈ విధంగా అసంఖ్యాక మయిన మనకు తెలిసిన, తెలియని కారకాలు ఏకమై ఆహార ధాన్యాల రూపంలో పండ్లు ఫలాల రూపంలో మనిషి ముందుకు వస్తున్నాయి. ఈ వ్యవస్థ అంతా మానవుని కొరకు ఏర్పరచబడింది. దీనిని ఉనికిలోనికి తీసుకురావటమైనా, నెలకొల్పటమైనా దైవకారుణ్యం వల్లనే సాధ్యమవుతుంది. మానవుడు గనక దీనిపై ఆలోచిస్తే అతని ఆంతర్యం కృతజ్ఞతాభావంతో నిండిపోతుంది.

మరి ఇదే వ్యవస్థలో ఓ బ్రహ్మాండమయిన నిదర్శనం కూడా ఉంది. అధ్యయనం వల్ల అవగతమయ్యేదేమిటంటే జగతిలోని వస్తువులన్నింటిలో 'జంట సూత్రం' పనిచేస్తోంది. మరి ఇక్కడి వస్తువులన్నీ తమ జంటతో కలిసి తమ పరిపూర్ణతకు పని చేస్తున్నప్పుడు ప్రస్తుత ప్రపంచానికి కూడా ఒక జంట కావాల్సిందే. దాని ద్వారానే అది పరిపూర్ణతను సంతరించుకుంటుంది. ఈ విధంగా పరలోకం ఇహలోకానికి జంటగా ఉంది.

وَآيَةٌ لَهُمُ اللَّيْلُ نَسْلَخُ مِنْهُ النَّهَارَ

37. రాత్రి కూడా వారికి ఒక సూచనే.
మేము దాన్నుండి పగటిని లాక్కోగానే
అది గాఢాంధకారంలో మునిగి

فَإِذَا هُم مُّظْلِمُونَ ﴿٣٧﴾ وَالشَّمْسُ تَجْرِي
لِمُسْتَقَرٍّ لَّهَا ۚ ذَٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ
الْعَلِيمِ ﴿٣٨﴾ وَالْقَمَرَ قَدَّرْنَاهُ مَنَازِلَ
حَتَّىٰ عَادَ كَالْعُرْجُونِ الْقَدِيمِ ﴿٣٩﴾ لَا
الشَّمْسُ يَنبَغِي لَهَا أَن تُدْرِكَ الْقَمَرَ
وَلَا اللَّيْلُ سَابِقُ النَّهَارِ ۚ وَكُلٌّ فِي
فَلَكٍ يَسْبَحُونَ ﴿٤٠﴾

పోతుంది. 38. ఇక సూర్యుని విషయానికి వస్తే; అది తన కొరకు నిర్ధారించబడిన కక్ష్యలో సాగిపోతూ ఉంటుంది. ఇదంతా శక్తి మంతుడు, జ్ఞానసంపన్నుడు విధించిన నిబంధనావళి. 39. ఇంకా చంద్రుని కొరకు మేము మజిలీలను నిర్ధారించాము. కడకు అది తన గమనంలో (తరుగుతూ తరుగుతూ) ఖర్జూరపు పాత రెమ్మలా తయారవుతుంది. 40. చంద్రుణ్ణి అందుకోవటం సూర్యుని తరం కాదు. పగటిని దాటిపోవటం రాత్రికీ సాధ్యమయ్యే పని కాదు. ప్రతిదీ తమ తమ పరిధిలో (కక్ష్యలో) తేలియాడుతున్నాయి.

---

భూమి, సూర్యుడు, చంద్రుడు – అన్నింటికీ ఒక కక్ష్య నిర్ధారితమై ఉంది. అన్నీ తమ తమ కక్ష్యలో ఎంతో పకడ్బందీగా పని చేస్తున్నాయి. ఈ పరిభ్రమణం వల్ల అనేక చిత్ర విచిత్రాలు ఉనికిలోనికి వస్తున్నాయి. ఉదాహరణకు : భూమిపై రేయింబవళ్ళు రావటం, చంద్రుని పెరిగే తరిగే దశలు మొదలగునవి. ఈ వ్యవస్థ కోట్ల సంవత్సరాల నుండి నెలకొని ఉంది. అయినప్పటికీ ఇందులో ఎలాంటి అపసవ్యతగానీ, ఘర్షణగానీ కనిపించదు.

ఈ వైనం దేవుని అనంత శక్తికి ఒక మచ్చుతునక. మనిషి గనక దీని ద్వారా గుణపాఠం నేర్చుకుంటే ఒకే దేవుని ఔన్నత్యం అతని మనోమస్తిష్కాలను అల్లుకుపోతుంది. ఇతరత్రా ఔన్నత్యాలు వాటంతటవే పటాపంచలైపోయాయి.

وَآيَةٌ لَّهُمْ أَنَّا حَمَلْنَا ذُرِّيَّتَهُمْ فِي الْفُلْكِ
الْمَشْحُونِ ﴿٤١﴾ وَخَلَقْنَا لَهُم مِّن مِّثْلِهِ مَا
يَرْكَبُونَ ﴿٤٢﴾ وَإِن نَّشَأْ نُغْرِقْهُمْ فَلَا
صَرِيخَ لَهُمْ وَلَا هُمْ يُنقَذُونَ ﴿٤٣﴾ إِلَّا

41. మేము వారి సంతతిని నిండు నౌకలో ఎక్కించటం కూడా వారికొక సూచనగా ఉన్నది. 42. ఇంకా మేము వారి కొరకు, అటువంటివే మరెన్నింటినో వారు ప్రయాణించేందుకు (స్వారీ అయ్యేందుకు) సృష్టించాము. 43. మేము గనక తలచుకుంటే వాటిని ముంచి వేయగలం. అప్పుడు వారి గోడును విని

رَحْمَةً مِّنَّا وَمَتَاعًا إِلَىٰ حِينٍ ﴿٤٤﴾

పించుకునేవారు గానీ, వారిని రక్షించే వారు గానీ ఎవరూ ఉండరు. 44. కాని మేము వారిపై దయదలచి, ఒక నిర్ణీత సమయం వరకూ వారికి లబ్ధిని చేకూరుస్తున్నాము.

---

మనం నివసించే ఈ ప్రపంచంలో భూభాగంతోపాటు సముద్ర భాగం కూడా ఉంది. దేవుడు ఈ ప్రపంచంలో మానవ మనుగడకు అవసరమయిన అవకాశాలను పుష్కలంగా పొందుపరచాడు. మనిషి ప్రయాణం కొరకు మూడింటిలో ఏ ఒక్క మార్గాన్నయినా ఎంచుకోగలడు–నేలపై ప్రయాణం, సముద్రంలో ప్రయాణం, గాలిలో ప్రయాణం!

ఈ ప్రయాణమంతా దేవుని ఏర్పాట్లకు లోబడి జరుగుతుంది. ఇది నిశ్చయంగా మనిషి పాలిట మహదానుగ్రహం. మనిషి గనక ఈ ఒక్క అనుగ్రహభాగ్యంపై యోచన చేస్తేచాలు, దైవసన్నిధిలో అతని తల వినమ్రతతో వంగిపోతుంది. అతనెప్పుడూ తలబిరుసుగా ప్రవర్తించడు.

وَإِذَا قِيلَ لَهُمُ اتَّقُوا مَا بَيْنَ أَيْدِيكُمْ وَ
مَا خَلْفَكُمْ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٥﴾ وَمَا
تَأْتِيهِم مِّنْ آيَةٍ مِّنْ آيَاتِ رَبِّهِمْ إِلَّا
كَانُوا عَنْهَا مُعْرِضِينَ ﴿٤٦﴾ وَإِذَا قِيلَ لَهُمْ
أَنفِقُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ قَالَ
الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا أَنُطْعِمُ
مَن لَّوْ يَشَاءُ اللَّهُ أَطْعَمَهُ إِنْ أَنتُمْ
إِلَّا فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٤٧﴾

45. 'మీరు ముమ్ముందు ఎదుర్కోబోయే దానికి, వెనుక వదలిపెట్టిన దానికి భయపడండి – తద్వారా మీరు కరుణించబడే అవకాశం ఉంది' అని వారితో అన్నప్పుడు (వారు దానిని లక్ష్యపెట్టరు). 46. వారి ప్రభువు సూచనలలో నుండి ఏ సూచన వారివద్దకు వచ్చినా, వారు దాని పట్ల విముఖత చూపకుండా ఉండలేదు. 47. 'దేవుడు మీకు ప్రసాదించిన ఉపాధిలో నుండి ఖర్చుచేయండి' అని వారితో అన్నప్పుడు, సత్య తిరస్కారులు విశ్వాసులతో 'ఏమిటి, మేము వారికి తినిపించాలా? దేవుడు తలిస్తే ఆయన స్వయంగా వారికి తినిపించగలడు కదా! మీరు మాత్రం స్పష్టంగా అపమార్గాన ఉన్నారు' అంటారు.

మనిషి వెనుక అతని కర్మలున్నాయి. అతని ముందు లెక్కల దినం ఉంది. కర్మ ప్రపంచం నుండి ఫలితాల ప్రపంచం వైపు సాగిపోవటమే జీవితం. ఇదెంతో సున్నితమయిన, సంక్లిష్టమయిన పరిస్థితి స్వరూపం. మనిషిలో గనక ఈ ఆలోచన జనిస్తే అతని ఒల్లు గగుర్పొడుస్తుంది. కాని మనిషి యోచన చేయడు. జగతిలోని నిదర్శనం అతనికి కనువిప్పు కలిగించదు. అతను వక్ర భాష్యాల ద్వారా, తప్పుడు ఉపాయాల ద్వారా తన ఆచరణలను సత్యమైనవిగా నిరూపించుకునేందుకు యత్నిస్తూ ఉంటాడు. ఈ యత్నంలోనే మృత్యువు అతన్ని కబళిస్తుంది.

وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿٤٨﴾ مَا يَنْظُرُوْنَ اِلَّا صَيْحَةً
وَّاحِدَةً تَاْخُذُهُمْ وَهُمْ يَخِصِّمُوْنَ ﴿٤٩﴾
فَلَا يَسْتَطِيْعُوْنَ تَوْصِيَةً وَّلَآ اِلٰٓى اَهْلِهِمْ
يَرْجِعُوْنَ ﴿٥٠﴾ وَنُفِخَ فِي الصُّوْرِ فَاِذَا هُمْ
مِّنَ الْاَجْدَاثِ اِلٰى رَبِّهِمْ
يَنْسِلُوْنَ ﴿٥١﴾ قَالُوْا يٰوَيْلَنَا مَنْۢ بَعَثَنَا
مِنْ مَّرْقَدِنَا ٚ هٰذَا مَا وَعَدَ الرَّحْمٰنُ وَ
صَدَقَ الْمُرْسَلُوْنَ ﴿٥٢﴾ اِنْ كَانَتْ اِلَّا
صَيْحَةً وَّاحِدَةً فَاِذَا هُمْ جَمِيْعٌ لَّدَيْنَا
مُحْضَرُوْنَ ﴿٥٣﴾

48. 'మీరు చెబుతున్నదే నిజమైతే ఆ (ప్రళయ) వాగ్దానం ఎప్పుడు నెరవేరు తుంది?' అని వారు అడుగుతున్నారు. 49. వారు ఎదురుచూస్తున్నది ఒక్కగా నొక్క ప్రేలుడు కొరకే. వారు వివాదంలో పడి ఉండగానే అది వారిని అమాంతం కబళిస్తుంది. 50. అప్పుడు వారు వీలునామా చేయటంగానీ, తమ వారి వైపునకు మరలటం గానీ చేయలేరు. 51. శంఖం ఊదబడగానే వారంతా సమాధుల నుండి లేచి తమ ప్రభువు వైపునకు శీఘ్రంగా వస్తారు. 52. 'అయ్యో, మా దౌర్భాగ్యం! మా సమాధి నుండి మమ్మల్ని ఎవరు లేపారు?' అని వారంటారు – ఆ కరుణామయుడు వాగ్దానం చేసినదే ఇది. ప్రవక్తలు చెప్పింది నిజం. 53. అది ఒకే ఒక్క గర్జన మాత్రమే. తరువాత వారంతా కలసి మా ఎదుట హాజరవుతారు.

---

పరలోకంపై నమ్మకం లేనివారు దానిని బహుదూరపు విషయంగా తలపోస్తూ ఉంటారు. ఇలాంటి తిరస్కారులలో కొందరు పరలోకాన్ని నవ్వులాటగా కూడా తీసుకుంటారు. వారు తమ నవ్వులాటలో ఉండగానే ప్రళయం వారిని చుట్టు ముట్టేస్తుంది. దానికి వ్యతిరేకంగా వారేమీ చేయలేరు.

హదీసు ప్రకారం ఇస్రాఫీల్ అనే దైవదూత శంఖం తన నోటిలో పెట్టుకుని

ఎప్పుడు దైవాజ్ఞ అవుతుందా, ఎప్పుడు తాను శంఖం ఊదాలా? అని అర్ష్ వైపు చూస్తూ ఉంటారు. పరీక్షా సమయం ముగిసినప్పుడు గంట మ్రోగటం వంటిదే ఈ శంఖం ఊదబడటం! ఆ తర్వాత వెంటనే ఈ ప్రపంచ వ్యవస్థ మారిపోతుంది; ఫలితాల దశ మొదలవుతుంది. నేడు మనం కర్మదశలో ఉన్నాం.

فَالْيَوْمَ لَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا وَّلَا
تُجْزَوْنَ اِلَّا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٥٤﴾ اِنَّ
اَصْحٰبَ الْجَنَّةِ الْيَوْمَ فِيْ شُغُلٍ
فٰكِهُوْنَ ﴿٥٥﴾ هُمْ وَاَزْوَاجُهُمْ فِيْ ظِلٰلٍ
عَلَى الْاَرَآئِكِ مُتَّكِـُٔوْنَ ﴿٥٦﴾ لَهُمْ فِيْهَا
فَاكِهَةٌ وَّلَهُمْ مَّا يَدَّعُوْنَ ﴿٥٧﴾ سَلٰمٌ
قَوْلًا مِّنْ رَّبٍّ رَّحِيْمٍ ﴿٥٨﴾

54. కాబట్టి ఈ రోజు ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగదు. మీరు చేసుకున్న దాని ప్రతిఫలం తప్ప వేరొకటి మీకు దొరకదు. 55. నిశ్చయంగా స్వర్గ వాసులు ఈనాడు తమ తమ వ్యాపకాల్లో నిమగ్నులై సంతోషిస్తూ ఉంటారు. 56. వారూ, వారి భార్యలు నీడలలో పీఠాలపై దిండ్లకు ఆనుకుని – దర్జాగా – ఆసీనులై ఉంటారు. 57. వారి కోసం అక్కడ (రకరకాల) పండ్లు ఉంటాయి. వారు అడిగినదల్లా వారి ముందు సమర్పించ బడుతుంది. 58. కరుణామయుడయిన ప్రభువు తరఫున వారికి 'సలామ్' తెలుప బడుతుంది.

---

ఈ ప్రపంచంలో మనిషి కర్మల ఫలితం ముందుకు రాదు. పరలోకంలో ప్రతి మనిషీ తాను చేసుకున్న కర్మల ఫలితాన్ని పొందుతాడు. ప్రపంచంలో కేవలం తాత్కాలిక స్వలాభాల కోసం తలమునకలై ఉన్నవాడు పరలోకంలోని శాశ్వత జగతిలో వట్టి చేతులతో లేపబడతాడు. దీనికి భిన్నంగా మహదాశయం కోసం జీవించినవారు అక్కడ అద్భుతమయిన ఫలితం పొంది ఆనందడోలికల్లో తేలియాడుతారు. దీనికితోడు దేవుని ప్రత్యేక అనుగ్రహాలు అదనంగా ఉంటాయి.

وَامْتَازُوا الْيَوْمَ اَيُّهَا الْمُجْرِمُوْنَ ﴿٥٩﴾
اَلَمْ اَعْهَدْ اِلَيْكُمْ يٰبَنِيْٓ اٰدَمَ اَنْ لَّا
تَعْبُدُوا الشَّيْطٰنَ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ
مُّبِيْنٌ ﴿٦٠﴾ وَّاَنِ اعْبُدُوْنِيْ هٰذَا

59. 'అపరాధులారా! ఈ రోజు మీరు (సజ్జనుల నుండి) వేరైపోండి' 60. 'ఓ ఆదం సంతతి వారలారా! మీరు షైతాన్‌ను పూజించరాదని, నిశ్చయంగా వాడు మీ బద్ధ విరోధి అని నేను మీకు తాకీదు చేయలేదా? 61. మీరు నన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం (అని

అనలేదా?) 62. వాడు మీలోని ఒక పెద్ద వర్గాన్ని పెడదారి పట్టించాడు. అయినా మీరు అర్థం చేసుకోరా? 63. మీకు వాగ్దానం చేయబడుతూ ఉండిన నరకం ఇదే. 64. మీ అవిశ్వాస వైఖరికి బదులుగా ఈ రోజు ఇందులో ప్రవేశిం చండి.' 65. ఈ రోజు మేము వారి నోళ్లకు సీలు వేస్తాము. వారి చేతులు మాతో మాట్లాడతాయి.వారు సముపార్జిం చిన దాని గురించి వారి కాళ్ళు సాక్ష్య మిస్తాయి.

صِرَاطٌ مُّسْتَقِيمٌ ﴿٦١﴾ وَلَقَدْ أَضَلَّ مِنكُمْ
جِبِلًّا كَثِيرًا ۖ أَفَلَمْ تَكُونُوا
تَعْقِلُونَ ﴿٦٢﴾ هَٰذِهِ جَهَنَّمُ الَّتِي كُنتُمْ
تُوعَدُونَ ﴿٦٣﴾ اصْلَوْهَا الْيَوْمَ بِمَا كُنتُمْ
تَكْفُرُونَ ﴿٦٤﴾ الْيَوْمَ نَخْتِمُ عَلَىٰ أَفْوَاهِهِمْ
وَتُكَلِّمُنَا أَيْدِيهِمْ وَتَشْهَدُ أَرْجُلُهُم بِمَا
كَانُوا يَكْسِبُونَ ﴿٦٥﴾

---

ఈ జీవితంలో మంచివారు – చెడ్డవారు ఒకే ప్రపంచంలో నివసిస్తూ ఉంటారు. కాని రానున్న జీవితంలో వారి ప్రపంచం వేర్వేరుగా ఉంటుంది. షైతాన్ దాస్యం చేసినవారు షైతాన్ వెంట ఉంటారు. కరుణామయుని దాసులు కరుణామయుని వెంట ఉంటారు.

ఏ మనిషీ షైతాన్ పేరు మీద షైతాన్ దాస్యం చేయడు. కాని అతను పరోక్షంగా దైవేతరుణ్ణి పూజిస్తాడు. వాస్తవానికి షైతాన్ దాస్యం అంటే యిదే. ఎందుకంటే అతను షైతాన్ ప్రేరణపైనే అలా చేస్తాడు.

ఉదాహరణకు : దైవదూతల దాస్యం, జాతికి చెందిన పెద్దల దాస్యం ఎలా మొదలైందంటే, షైతాన్ వారి గురించి తప్పుడు నమ్మకాలను ప్రజల మస్తిష్కాలలో నూరిపోశాడు. ప్రజలు షైతాన్ మాయోపాయాలకు మోసపోయి వారిని పూజించసాగారు.

ఆధునిక పరిశోధనల్లో మనిషి చర్మం కూడా ఒక విధమయిన రికార్డే అని, మనిషి నోట వెలువడినవన్నీ రికార్డు అవుతాయని తేలింది. పరలోకంలో మనిషి కాళ్లు, చేతులు, శరీరావయవాలు ఏ విధంగా తమ గోడును వినిపించుకుంటాయో తెలుసుకోదలచిన వారికి ఇదొక నిదర్శనం.

66. మేము గనక కోరుకుంటే వారి కళ్లను చెరిపివేసేవారం. అప్పుడు వారు దారివైపు పరుగెత్తి దేవులాడేవారు. కాని వారికి అది ఎక్కడ కనిపిస్తుంది? 67. మేమే గనక తలచుకుంటే వారున్న చోటే వారి

وَلَوْ نَشَاءُ لَطَمَسْنَا عَلَىٰ أَعْيُنِهِمْ
فَاسْتَبَقُوا الصِّرَاطَ فَأَنَّىٰ يُبْصِرُونَ ﴿٦٦﴾ وَ
لَوْ نَشَاءُ لَمَسَخْنَاهُمْ عَلَىٰ مَكَانَتِهِمْ فَمَا

ٱسْتَطَٰعُوا۟ مُضِيًّا وَلَا يَرْجِعُونَ ۝٦٧
وَمَن نُّعَمِّرْهُ نُنَكِّسْهُ فِى ٱلْخَلْقِ ۖ أَفَلَا
يَعْقِلُونَ ۝٦٨

రూపురేఖలను మార్చివేసే వారం. దాంతో వారు ముందుకు గానీ, వెనక్కి గానీ పోలేక సతమతం అయ్యేవారు. 68. మేము ఎవరి వయస్సును పెంచుతామో, అతనిని అతని శైశవం లోనికి –వెనక్కి మళ్ళిస్తాము. అయినప్పటికీ వారు (విషయాన్ని గ్రహించరా?)

---

మనిషికి కళ్లు, కాళ్లు చేతులు తదితర శక్తులు ప్రాప్తమై ఉన్నాయి. వాటిని పొంది అతను పొగరుబోతుగా తయారవుతున్నాడు. వాస్తవానికి అతను గనక ఆలోచించినట్లయితే ఇదే అతని హితబోధకు సరిపోతుంది. ఈ శక్తులు అతని స్వంతం కావు. సృష్టికర్త ప్రసాదిస్తేనే అవి అతనికి లభించాయి. ఇచ్చేవాడు వేరొకడైనప్పుడు ఆయన ఇచ్చినట్లుగానే వాటిని తిరిగి తీసుకోగలడు కూడా.

మనిషి తీవ్రమయిన వృద్ధాప్యానికి చేరుకున్నప్పుడు అతనిలోని శక్తులన్నీ లాక్కోబడతాయి. అతను పుట్టినప్పుడు ఎలా బలహీనుడుగా ఉన్నాడో వృద్ధాప్యంలో కూడా అశక్తుడుగా, ప్రతి దానికీ ఇతరులపై ఆధారపడినవాడుగా తయారవుతాడు. కాని మనిషి మహా మూర్ఖుడు. ఇదంతా తెలిసి కూడా అతను గుణపాఠం గ్రహించడు.

وَمَا عَلَّمْنَٰهُ ٱلشِّعْرَ وَمَا يَنۢبَغِى لَهُۥٓ ۚ إِنْ هُوَ
إِلَّا ذِكْرٌ وَقُرْءَانٌ مُّبِينٌ ۝٦٩ لِّيُنذِرَ مَن
كَانَ حَيًّا وَيَحِقَّ ٱلْقَوْلُ عَلَى
ٱلْكَٰفِرِينَ ۝٧٠

69. మేమతనికి కవిత్వం నేర్పలేదు. అది అతనికి శోభించదు కూడా. ఇదైతే ఒక జ్ఞాపిక (హితోపదేశం); స్పష్టమయిన ఖుర్ఆన్ మాత్రమే. 70. బ్రతికి ఉన్న ప్రతి వ్యక్తికి అతను సావధానపరచాలని! సత్యతిరస్కారులకు వ్యతిరేకంగా సాక్ష్యం రూఢీ కావాలని!

---

ఖుర్ఆన్‌లోని అద్భుతమయిన శైలి వినేవారిని తనవైపు ఆకర్షిస్తుంది. అందుకే సత్యవ్యతిరేకులు ప్రజల మనసులపై పడే ప్రభావాన్ని తగ్గించటానికి, అదొక కవిత్వమని, దైవవాక్కు కానేకాదని చెప్పటం మొదలెట్టారు.

కాని ఇది పూర్తిగా నిరాధారమైన మాట. ఖుర్ఆన్‌లోని ప్రతివాక్యం గంభీరమైనది. అందులోని అగోచర వాస్తవాల వివరణా తీరు అనుపమం. ఆద్యంతం దాని భావప్రకటనా తీరు అనితర సాధ్యమైనది. దేవుని దైవత్వానికి సంబంధించిన ఖుర్ఆన్ ఉపమానాలు సాటిలేనివి. ఇవన్నీ చాటి చెప్పేదేమిటంటే ఖుర్ఆన్ కవిపుంగవుని వాక్యం కాదు. అది మహోన్నతుడైన దైవవచనం.

కాని యదార్థాన్ని సదా సజీవులే ఒప్పుకుంటారు. అదే విధంగా ఖుర్ఆన్‌లోని సత్యత కూడా సజీవులైన మనుషులకే కనిపిస్తుంది. మృతుడు దానిని కానలేడు.

أَوَلَمْ يَرَوْا أَنَّا خَلَقْنَا لَهُم مِّمَّا عَمِلَتْ
أَيْدِينَا أَنْعَامًا فَهُمْ لَهَا مَالِكُونَ ۝٧١ وَ
ذَلَّلْنَاهَا لَهُمْ فَمِنْهَا رَكُوبُهُمْ وَمِنْهَا
يَأْكُلُونَ ۝٧٢ وَلَهُمْ فِيهَا مَنَافِعُ
وَمَشَارِبُ ۚ أَفَلَا يَشْكُرُونَ ۝٧٣ وَ
اتَّخَذُوا مِن دُونِ اللَّهِ آلِهَةً لَّعَلَّهُمْ
يُنصَرُونَ ۝٧٤ لَا يَسْتَطِيعُونَ نَصْرَهُمْ
وَهُمْ لَهُمْ جُندٌ مُّحْضَرُونَ ۝٧٥ فَلَا
يَحْزُنكَ قَوْلُهُمْ ۘ إِنَّا نَعْلَمُ مَا يُسِرُّونَ
وَمَا يُعْلِنُونَ ۝٧٦

71. ఏమిటి, మేము మా స్వహస్తాలతో చేసిన వాటిలో, వారి కొరకు పశువులు సృష్టించబడి ఉండటాన్ని వారు చూడటం లేదా? వాటికి వారు యజమానులు కూడాను. 72. మేము వాటిని వారి స్వాధీనంలో ఉంచాము. వాటిలో కొన్ని, వారికి వాహనాలుగా పనికివస్తున్నాయి. మరి కొన్నింటిని (మాంసాన్ని) వారు తింటున్నారు. 73.వాటిలో వారికి లాభాలూ ఉన్నాయి, త్రాగే పదార్థం (పాలు) కూడాను. మరయితే వారు కృతజ్ఞతలు తెలుపుకోరా? 74. వారు అల్లాహ్‌ను కాదని ఇతర దైవాలను చేసుకున్నారు - బహుశా తమకు సహాయం చేయబడుతుందేమోనన్న ఆశతో. 75. కాని వారికి సహాయపడే సామర్థ్యం వా(రి)టికి లేదు. వారు వారి యెడల (శత్రు) సైనికుల్లా హాజరుపరచ బడతారు. 76. కనుక (ఓ ప్రవక్తా!) వారి మాటలు నిన్ను దుఃఖానికి లోను చేయ రాదు. వారు దాచేదీ, వ్యక్తపరిచేది- అంతా మాకు తెలుసు.

---

పశువులు ఒక విధంగా సజీవ తార్కాణమే. ఈ భౌతిక జగతిని నిర్మించినవాడు దానిని మానవాళికి ఉపయుక్తంగా నిర్మించాడు. భౌతిక ప్రపంచంలోని ఈ సామర్థ్యం పైననే మానవ సంస్కృతీ సౌదామిని నిలబడి ఉంది. గుర్రాలు, ఎడ్లు వంటి పశువులు కూడా తోడేళ్ళు, పులుల మాదిరిగా క్రూర మృగాలుగా ఉంటే లేదా ఇనుము పెట్రోలు కూడా భూమిలోపలి లావా మాదిరిగా మనిషి అదుపులో లేకుండా పోతే మానవ సంస్కృతీ నాగరికతలు అభివృద్ధి చెందటం అసంభవమయ్యేది.

తనకు ఇన్ని మహోపకారాలు చేసిన సృష్టికర్త ఎదుట మనిషి శిరస్సు కృతజ్ఞతా

భావంతో వంగిపోవాలి. ఇదే దైవారాధన. కాని అతనేమో దైవేతరులను తన ఆరాధ్య దైవంగా చేసుకుంటున్నాడు. తనకు హితబోధ చేసినా పట్టించుకోడు. నిశ్చయంగా ఇది అన్నిటికన్నా పెద్ద తలబిరుసుతనం. దాని దుష్పరిణామం నుండి అతను తప్పించుకోవటం అసంభవం.

77. ఏమిటి, మేము మనిషిని ఒక (వీర్య) బిందువుతో పుట్టించటాన్ని అతను గమనించటం లేదా? తరువాత అతను పేచీకి పెదబాబుగా తయారయ్యాడు. 78. అతను మాకే పోలికలు ఆపాదిస్తున్నాడు. అతను తన పుట్టుకనే మరచిపోయాడు. 'ఎముకలు కృశించిపోయిన మీదట వాటిని బ్రతికించేదెవరు?' అని అతనంటున్నాడు. 79. 'వాటిని తొలిసారి పుట్టించిన వాడే మళ్లీ బ్రతికిస్తాడు. సర్వవిధాల సృష్టి పరిజ్ఞానం ఆయనకుంది' అని వారికి చెప్పు. 80. ఆయనే మీ కోసం పచ్చని చెట్టు నుండి అగ్నిని సృష్టించాడు. దాంతో మీరు నిప్పును (మంటను) మండిస్తున్నారు. 81. ఏమిటి, భూమ్యాకాశాలను సృష్టించిన వాడు, వీరిలాంటి వారిని (తిరిగి) సృష్టించలేడా? తప్పక సృష్టిస్తాడు. ఆయనే సిసలయిన సృష్టికర్త, మహాజ్ఞాని. 82. ఆయన వ్యవహార మెటువంటిదంటే, ఆయన దేని గురించి అయినా సంకల్పించుకుని 'అయిపో' అనంటాడు. అది అయిపోతుంది. 83. కనుక ఎవరి చేతిలో సర్వసత్తాధికారం ఉందో ఆయన పరమ పవిత్రుడు. మీరంతా ఆయన వైపునకే మరల్చబడతారు.

أَوَلَمْ يَرَ الْإِنْسَانُ أَنَّا خَلَقْنٰهُ مِنْ نُّطْفَةٍ
فَإِذَا هُوَ خَصِيْمٌ مُّبِيْنٌ (٧٧) وَضَرَبَ لَنَا
مَثَلًا وَّنَسِيَ خَلْقَهٗ ۚ قَالَ مَنْ يُّحْيِ
الْعِظَامَ وَهِيَ رَمِيْمٌ (٧٨) قُلْ يُحْيِيْهَا
الَّذِيْٓ أَنْشَاَهَآ أَوَّلَ مَرَّةٍ ۚ وَهُوَ بِكُلِّ
خَلْقٍ عَلِيْمٌ (٧٩) الَّذِيْ جَعَلَ لَكُمْ مِّنَ
الشَّجَرِ الْأَخْضَرِ نَارًا فَإِذَآ أَنْتُمْ مِّنْهُ
تُوْقِدُوْنَ (٨٠) أَوَلَيْسَ الَّذِيْ خَلَقَ
السَّمٰوٰتِ وَالْأَرْضَ بِقٰدِرٍ عَلٰٓى أَنْ
يَّخْلُقَ مِثْلَهُمْ ۚ بَلٰى ۚ وَهُوَ الْخَلّٰقُ
الْعَلِيْمُ (٨١) إِنَّمَآ أَمْرُهٗٓ إِذَآ أَرَادَ شَيْـًٔا
أَنْ يَّقُوْلَ لَهٗ كُنْ فَيَكُوْنُ (٨٢) فَسُبْحٰنَ
الَّذِيْ بِيَدِهٖ مَلَكُوْتُ كُلِّ شَيْءٍ وَّإِلَيْهِ
تُرْجَعُوْنَ (٨٣)

మానవుడు తన సృష్టికి తానే కర్త కాడు. నిశ్చయంగా అతను ఒకానొక సృష్టికర్తచే సృష్టించబడ్డాడు. ఈ సంఘటన వాంఛించేదేమిటంటే మనిషిలో అణకువ, వినమ్రత ఉండాలి. కాని అతను వాస్తవాన్ని విస్మరించి తగవుల మారిగా వాదిస్తున్నాడు.

మానవుని మొదటి సృష్టి, విశ్వ సృష్టి మలిసారి సృష్టికి ఆధారంగా ఉంది. కాని మానవుడు ఈ యదార్థాన్ని మరచిపోయి, మరణించిన మానవుడు తిరిగి బ్రతికించబడటం ఎలా సాధ్యం? అంటూ మొండిగా వాదిస్తున్నాడు. మానవుడు మరణించి మళ్లీ సజీవ స్థితిలో లేపబడే సంఘటన నిశ్చయంగా ప్రళయదినాన సంభవిస్తుంది. కాని ఇతర విషయాలలో ఈ అవకాశం ఈనాడే కనిపిస్తుంది. ఉదాహరణకు: వృక్షాన్ని చూడండి. వృక్షంపైకి పచ్చగా కనిపిస్తుంది. కాని దానిని నరికి కట్టెల రూపంలో కాల్చినప్పుడు అది మరో విభిన్న రూపాన్ని సంతరించుకుంటుంది. దానినే అగ్ని అంటారు.

ఒక వస్తువు మారి మరో విభిన్న వస్తువుగా తయారవటం తిరుగులేని విషయం. మిగతా వస్తువుల్లో దేవుడు ఈ రోజే దానిని సంభవంగా చేస్తున్నాడు. మానవుల విషయంలో మటుకు ఆయన ప్రళయదినాన దీనిని సాధ్యం చేస్తాడు. అయితే ఈ చేయటమనేది అంగీకరింపజేయటానికి కాదు, చేసుకున్న దుష్కర్మలకు శాస్తిగానే చేయబడుతుంది.

## 37. అస్ సాఫ్ఫాత్
(వరుసలు, శ్రేణులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. వరుసతీరి నిలబడేవారి (దైవదూతల) సాక్షిగా! 2. తీవ్రంగా మందలించే వారి సాక్షిగా! 3. ఉపదేశాన్ని వినిపించేవారి సాక్షిగా! 4. నిశ్చయంగా మీ ఆరాధ్య దైవం ఒక్కడే. 5. భూమ్యాకాశాల ప్రభువు, వాటి మధ్యనున్న సమస్తానికి, తూర్పులన్నింటికీ అధిపతి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
وَالصّٰٓفّٰتِ صَفًّا ① فَالزّٰجِرٰتِ زَجْرًا ②
فَالتّٰلِيٰتِ ذِكْرًا ③ اِنَّ اِلٰهَكُمْ
لَوَاحِدٌ ④ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ
وَمَا بَيْنَهُمَا وَرَبُّ الْمَشَارِقِ ⑤

---

ప్రవక్త ద్వారా మానవాళికి అందజేయబడిన అగోచర వాస్తవాలలో ఒకటి దైవదూతల ఉనికి. ఇక్కడ దైవదూతల మూడు ముఖ్య విధులు తెలియపరచబడ్డాయి.

ఒకటి : వారు దైవానికి పూర్తిగా విధేయులై ఉంటారు. ఏ మాత్రం అవిధేయతకు ఆస్కారం ఇవ్వకుండా దైవాజ్ఞల్ని పాలించటానికి వరుసలు తీరి నిలబడి ఉంటారు. రెండు : దైవదూతలలో ఒక వర్గం వారు మానవులను శిక్షించటానికి నియుక్తులై ఉంటారు. అది ప్రకృతి వైపరీత్యాల రూపంలోగాని, ప్రమాదాల రూపంలోగాని, మరే ఇతర రూపంలో గాని. మూడు : వారు దైవదాసులకు దైవోపదేశం అందజేస్తారు. సామాన్య మనుషులపై 'ఇల్‌హామ్' (ప్రేరేపణ)రూపంలో, ప్రవక్తలపై 'వహీ' (దివ్య వాణి) రూపంలో.

దేవుడే ఈ దైవదూతల యజమాని, అధిపతి. వారిని సాధారణ మనిషి చూడలేడు. దేవుడే భూమ్యాకాశాలకు కూడా యజమాని. కాని ప్రతి మనిషీ వాటిని చూడగలుగుతున్నాడు. ఇలాంటి పరిస్థితిలో దైవాన్ని తప్ప వేరెవరిని ఆరాధ్య దైవంగా చేసుకున్నా అతనికి ఆరాధ్య దైవమయ్యే హక్కు లేదు.

6. మేము క్రింది ఆకాశాన్ని నక్షత్రాల (అందాల)తో ముస్తాబు చేశాము. 7. పొగరుబోతు అయిన ప్రతి షైతాను బారి నుండి దీనిని సురక్షితంగా ఉంచాము.

إِنَّا زَيَّنَّا السَّمَاءَ الدُّنْيَا بِزِينَةٍ
الْكَوَاكِبِ ﴿٦﴾ وَحِفْظًا مِنْ كُلِّ شَيْطَانٍ
مَارِدٍ ﴿٧﴾

---

క్రింది ఆకాశం అంటే బహుశా మానవునికి దగ్గరలో కనిపించే విశాలమైన గగన తలం కావచ్చు. దీనిని మనిషి ఎలాంటి పరికరం లేకుండానే చూడగలడు.

మానవుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు గల జీవి అయినట్లే జిన్నాతులు కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుగల సృష్టి. వారు అంతరిక్షంలో విహరిస్తారు. ఊర్ధ్వలోకాలకు వెళ్ళి అక్కడి నుండి భవిష్యత్తుకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టేందుకు యత్నిస్తారు. అయితే దేవుడు వారిని పైకి రాకుండా తరిమికొట్టే ఏర్పాటు చేశాడు.

8. వారు ఊర్ధ్వలోకాలలో ఉన్న దైవ దూతల మాటలు వినలేరు. వారు అన్ని వైపుల నుండీ రువ్వబడతారు. 9 తరిమి వేయటానికి. వారికి స్థిరమయిన శిక్ష కలదు. 10. ఒకవేళ ఏ షైతానయినా ఏదన్నా మాటను మోసుకుపోతుంటే మండే అగ్నిజ్వాల వాణ్ణి వెంటాడు తుంది.

لَا يَسَّمَّعُونَ إِلَى الْمَلَإِ الْأَعْلَىٰ
وَيُقْذَفُونَ مِنْ كُلِّ جَانِبٍ ﴿٨﴾ دُحُورًا
وَلَهُمْ عَذَابٌ وَاصِبٌ ﴿٩﴾ إِلَّا مَنْ خَطِفَ
الْخَطْفَةَ فَأَتْبَعَهُ شِهَابٌ ثَاقِبٌ ﴿١٠﴾

11. వారిని అడుగు : 'వారిని సృష్టిం
చటం కష్టసాధ్యమా? లేక మేము
సృష్టించిన ఇతర వస్తువులనా? మేము
వారిని అతుక్కుపోయే జిగట మన్నుతో
సృష్టించాము. 12. అది కాదు, నీవు
(వారి తిరస్కార పోకడపై) ఆశ్చర్య
పోతుంటే, వారేమో వేళాకోళం చేస్తు
న్నారు. 13. వారిని బోధపరచినపుడు,
వారు అర్థం చేసుకోరు. 14. వారేదైనా
సూచనను చూసినపుడు దానిని నవ్వు
లాటగా తీసుకుంటారు. 15. వారిలా
అంటారు: 'ఇది పచ్చి మాయాజాలం
మాత్రమే. 16. ఏమిటి, మేము మర
ణించి మట్టిగా, ఎముకలుగా మారాక
కూడా మేము మళ్లీ లేపబడతామా?
17.పూర్వీకులైన మా తాత ముత్తాతలు
కూడానా?' 18. వారితో అను: 'అవును.
మీరు పరాభవానికి కూడా లోనవుతారు.'

فَاسْتَفْتِهِمْ أَهُمْ أَشَدُّ خَلْقًا أَم مَّنْ خَلَقْنَا ۚ
إِنَّا خَلَقْنَاهُم مِّن طِينٍ لَّازِبٍ ﴿١١﴾ بَلْ
عَجِبْتَ وَيَسْخَرُونَ ﴿١٢﴾ وَإِذَا ذُكِّرُوا لَا
يَذْكُرُونَ ﴿١٣﴾ وَإِذَا رَأَوْا آيَةً
يَسْتَسْخِرُونَ ﴿١٤﴾ وَقَالُوا إِنْ هَٰذَا إِلَّا
سِحْرٌ مُّبِينٌ ﴿١٥﴾ أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا
وَعِظَامًا أَإِنَّا لَمَبْعُوثُونَ ﴿١٦﴾ أَوَ
آبَاؤُنَا الْأَوَّلُونَ ﴿١٧﴾ قُلْ نَعَمْ وَأَنتُمْ
دَاخِرُونَ ﴿١٨﴾

---

భూమ్యాకాశాల రూపంలో మన కంటికి కనిపించే జగతి బ్రహ్మాండమైనది, అనూహ్యమైనదీను. ఇంత గొప్ప వ్యవస్థను సృష్టించిన వానికి చనిపోయిన మానవులను తిరిగి బ్రతికించటం ఏ మాత్రం కష్టంకాదు. పైగా అది ఆయనకు చాలా చిన్న పని. ఏ సృష్టికర్త విశ్వరూపం మన ముందుందో ఆ సృష్టికర్తచే ఒక చిన్న సృష్టి అసంభవమెట్లా అవుతుంది?

మానవ శరీరాన్ని విశ్లేషించినప్పుడు తెలిసేదేమిటంటే అదంతా ఒక మట్టి భాగాల రాశి లాంటిది. భూమిలో ఉండే పదార్థాల (నీరు, కాల్షియమ్, ఇనుము, సోడియం మొదలగునవి) సమ్మిశ్రమంతోనే మనిషి రూపొందించబడ్డాడు. ఈ పదార్థాలు మన ఈ ప్రపంచంలో విరివిగా లభిస్తాయి. మరి ఈ భాగాల ప్రక్రియ ద్వారా సృష్టికర్త మనిషిని చేసినప్పుడు, అవే భాగాలతో అతన్ని మళ్లీ ఎందుకు నిలబెట్టలేడు?

19. అదొక గద్దింపు మాత్రమే. మరి
వారు (బిక్కవోయి) దిక్కులు చూడసాగు
తారు. 20. వారిలా అంటారు: 'అయ్యో!

فَإِنَّمَا هِيَ زَجْرَةٌ وَاحِدَةٌ فَإِذَا هُمْ
يَنظُرُونَ ﴿١٩﴾ وَقَالُوا يَا وَيْلَنَا هَٰذَا يَوْمُ

الدِّيْنِ ﴿٢٠﴾ هٰذَا يَوْمُ الْفَصْلِ الَّذِيْ
كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ﴿٢١﴾ اُحْشُرُوا الَّذِيْنَ
ظَلَمُوْا وَ اَزْوَاجَهُمْ وَ مَا كَانُوْا
يَعْبُدُوْنَ ﴿٢٢﴾ مِنْ دُوْنِ اللّٰهِ فَاهْدُوْهُمْ
اِلٰى صِرَاطِ الْجَحِيْمِ ﴿٢٣﴾ وَقِفُوْهُمْ
اِنَّهُمْ مَّسْـُٔوْلُوْنَ ﴿٢٤﴾ مَا لَكُمْ لَا
تَنَاصَرُوْنَ ﴿٢٥﴾ بَلْ هُمُ الْيَوْمَ مُسْتَسْلِمُوْنَ ﴿٢٦﴾

మా దౌర్భాగ్యం! ఇదే కదా ప్రతిఫల దినం!' 21. (వారితో అనబడుతుంది) 'ఇదే ఆ తీర్పుదినం. దీనిని మీరు అసత్యమంటూ కొట్టివేసేవారు.' 22. (ఆదేశించబడుతుంది) 'దుర్మార్గులందరినీ ప్రోగుచేయండి. వారితో జత కట్టినవారినీ, అల్లాహ్‌ను వదలి వారు ఆరాధించేవారిని కూడా (సమీకరించండి). 23. తరువాత వారందరినీ నరకాగ్ని దారి చూపించండి. 24. వాళ్ళను ఆపండి. వాళ్ళను ప్రశ్నించవలసి ఉంది. 25. 'ఏమయింది మీకు? మీరు పరస్పరం సహాయం చేసుకోరేమిటి?' 26. ఆ రోజు మాత్రం వారు ఆత్మ సమర్పణ చేసుకుని (బుద్ధిమంతుల్లా నిలబడి) ఉంటారు.

---

రానున్న జీవితంలో జరిగేదేమిటో ప్రస్తుత ప్రపంచంలో ఒక సమాచారంగా మాత్రమే తెలుపబడుతున్నది. కాని మనిషి ఈ సమాచారానికి ప్రాధాన్యత ఇవ్వడు. అయితే పరలోకంలో రానున్న జీవిత వ్యవహారం ఒక కఠోర వాస్తవంగా ప్రజలపై విరుచుకుపడుతుంది. ఆ సమయంలో మనిషి తలపొగరు కాస్తా దిగిపోతుంది. అతను బేషరతుగా దైవసమక్షంలో ఆత్మ సమర్పణ చేసేసుకుంటాడు. అది వర్ణనాతీతమయిన భయానక దృశ్యం. ఆ సమయంలో హష్ర్ మైదానంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఈ సూక్తులు చూచాయగా తెలుపుతున్నాయి.

وَ اَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ
يَّتَسَآءَلُوْنَ ﴿٢٧﴾ قَالُوْٓا اِنَّكُمْ كُنْتُمْ
تَاْتُوْنَنَا عَنِ الْيَمِيْنِ ﴿٢٨﴾ قَالُوْا بَلْ لَّمْ
تَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٢٩﴾ وَمَا كَانَ لَنَا
عَلَيْكُمْ مِّنْ سُلْطٰنٍ ۚ بَلْ كُنْتُمْ قَوْمًا

27. వారు ఒండొకరివైపు తిరిగి ప్రశ్నించుకుంటారు. 28 'మీరు మా వద్దకు కుడి వైపు నుంచి వచ్చేవారు కదా! (మరి ఇప్పుడేమంటారు?)' అని అడుగుతారు. 29. సమాధానంగా వారిలా అంటారు : 'అసలు మీరే విశ్వాసం పట్ల సుముఖంగా లేరు. 30. మీపై మా అధికారం ఏమీ నడిచేది కాదు. ఎందు

طٰغِيْنَ ﴿٣٠﴾ فَحَقَّ عَلَيْنَا قَوْلُ رَبِّنَآ ۖ إِنَّا
لَذَآئِقُوْنَ ﴿٣١﴾ فَأَغْوَيْنٰكُمْ إِنَّا
كُنَّا غٰوِيْنَ ﴿٣٢﴾ فَإِنَّهُمْ يَوْمَئِذٍ فِى
الْعَذَابِ مُشْتَرِكُوْنَ ﴿٣٣﴾

కంటే మీరు తలబిరుసులుగా వ్యవహ
రించేవారు. 31. కాబట్టి ఇప్పుడు మన
ప్రభువు వాక్కు మనందరిపై పూర్త
య్యింది. మనమందరం (శిక్షను) చవి
చూడవలసిందే. 32. మేము మిమ్మల్ని
దారి తప్పించాము. మేము స్వయంగా
దారి తప్పి ఉండేవారము.’ 33. ఆ
విధంగా వారంతా ఆ రోజు శిక్షలో భాగ
స్వాములవుతారు.

---

ఇది నాయకులకు – జన సామాన్యానికి మధ్య జరిగే సంవాదన. ప్రళయ దినాన ప్రజలు తమ వినాశానికి కారకులు తమ నాయకులేనని నిందిస్తారు. మీరు మమ్మల్ని రకరకాలుగా పెడదారి పట్టించారని ఆరోపిస్తారు. సమాధానంగా నాయకులు, ‘మీ ఆరోపణ అసత్యం. ఎవడూ ఎవడినీ దారి తప్పించడు. మీరు స్వయంగా తలబిరుసులు. మేము చెప్పే మాటలు మీ స్వభావానికి అనుగుణంగా ఉన్నాయనిపించి, మీరే వాటిని అనుసరించారు. మీరు మీ మనోవాంఛల్ని అనుస రించారే తప్ప మమ్మల్ని అనుసరించలేదు. కాబట్టి అపరాధంలో మనమందరం సమాన భాగస్థులమే’ అంటారు.

యదార్థమేమంటే ప్రళయదినాన నాయకులు, వారి అనుయాయులు – ఇరువురూ ఒకే దుష్పరిణామానికి లోనవుతారు. నాయకుని ఘనత అతని శిక్షను తగ్గించటంగానీ, సామాన్యుల సంజాయిషీ వారిని శిక్ష నుండి కాపాడటం గానీ జరగదు.

إِنَّا كَذٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِيْنَ ﴿٣٤﴾
إِنَّهُمْ كَانُوْٓا إِذَا قِيْلَ لَهُمْ لَآ إِلٰهَ إِلَّا
اللّٰهُ ۙ يَسْتَكْبِرُوْنَ ﴿٣٥﴾ وَيَقُوْلُوْنَ أَئِنَّا
لَتَارِكُوْٓا اٰلِهَتِنَا لِشَاعِرٍ مَّجْنُوْنٍ ﴿٣٦﴾
بَلْ جَآءَ بِالْحَقِّ وَصَدَّقَ
الْمُرْسَلِيْنَ ﴿٣٧﴾ إِنَّكُمْ لَذَآئِقُوا

34. మేము నేరస్తుల పట్ల ఇలాగే వ్యవ
హరిస్తాము. 35. వారెలాంటి వారంటే;
అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదని
వారితో అన్నప్పుడు, వారు గర్విష్టుల్లా
ప్రవర్తించేవారు. 36. ‘ఏమిటి, మతి
భ్రమించిన ఒక కవి చెప్పినంతమాత్రాన
మేము మా ఆరాధ్య దైవాలను వదులు
కోవాలా?’ అని అనేవారు. 37. యదా
ర్థానికి అతను సత్యాన్ని తీసుకువచ్చాడు.
(తనకు పూర్వం వచ్చిన) దైవప్రవక్తలంద

రినీ ధ్రువపరుస్తున్నాడు. 38. నిశ్చ
యంగా మీరు వ్యధాభరితమయిన శిక్షను
చవిచూడవలసి ఉంటుంది. 39. మీరు
చేసుకున్న దాని ప్రతిఫలమే మీకు ఇవ్వ
బడుతోంది.

الْعَذَابِ الْأَلِيمِ ﴿٣٨﴾ وَمَا تُجْزَوْنَ إِلَّا
مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٩﴾

---

"అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవంలేడని వారితో అన్నప్పుడు, వారు గర్విష్టుల్లా ప్రవర్తించేవారు " – అంటే వారు దైవానికి ప్రతిగా గర్వం ప్రదర్శించారని దీని భావం కాదు. ఈ సందేశాన్ని అందజేసిన సందేశహరుని పట్ల వారు గర్విష్టుల్లా ప్రవర్తించారు.

ఎందుకంటే సందేశహరుని సందేశాన్ని (దేవుని ఏకత్వపు సందేశం) గనక స్వీకరిస్తే, అది అప్పటి వరకూ వారు అవలంబించే బహుదైవోపాసనా పనులకు విరుద్ధం అవుతుంది. తమ పెద్దలపేరిట వారు జరుపుతున్న పూజా పురస్కారాలు అసత్యం అని అంగీకరించినట్లవుతుంది. ఇప్పుడు ఒకవైపు ప్రవక్త ఉంటే, మరో వైపున వారు కల్పించుకున్న పెద్దలుంటారు. ప్రవక్త వారి కంటికి వారు కల్పించుకున్న పెద్దలకన్నా చిన్నవాడుగా కనిపిస్తాడు. అందువల్ల వారు ప్రవక్తను అసత్యవాదిగా చిత్రీకరించి, అతన్ని నిర్లక్ష్యం చేస్తారు. వారు తమ పెద్దల ప్రాపకంలో ఉండి తమ వెనుక మహామహులు ఉన్నారని తలపోస్తారు. ఆధారాలు, నిదర్శనాలు మాత్రం ప్రవక్త పక్షాన ఉంటాయి. కాని వారు మాత్రం తమ పెద్దల వైభవాన్ని చూసుకుని తమకు తిరుగులేదనుకుంటారు.

40. అయితే దేవుడు ఎన్నుకున్న దాసులు
మాత్రం (శిక్ష నుండి సురక్షితంగా
ఉంటారు). 41. వారి కోసం వారికి
తెలిసిన ఉపాధి ఉంటుంది. 42. పండ్లు
ఫలాలు! అవి కూడా ఎంతో గౌరవ
ప్రదంగా సమర్పించబడతాయి. 43.
భోగభాగ్యాలతో నిండిన స్వర్గవనాలలో!
44. వారు సుతిమెత్తని ఆసనాలపై –
దర్జాగా ఎదురెదురుగా కూర్చుని
ఉంటారు. 45. ప్రవహించే మధువులో
నుండి నింపబడిన మధుపాత్ర వారి
మధ్య త్రిప్పబడుతూ ఉంటుంది. 46.
అది అత్యంత స్వచ్ఛంగా, సేవించే వారికి

إِلَّا عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ﴿٤٠﴾ أُولَٰئِكَ
لَهُمْ رِزْقٌ مَّعْلُومٌ ﴿٤١﴾ فَوَاكِهُ ۖ وَهُم
مُّكْرَمُونَ ﴿٤٢﴾ فِي جَنَّاتِ النَّعِيمِ ﴿٤٣﴾ عَلَىٰ
سُرُرٍ مُّتَقَابِلِينَ ﴿٤٤﴾ يُطَافُ عَلَيْهِم
بِكَأْسٍ مِّن مَّعِينٍ ﴿٤٥﴾ بَيْضَاءَ لَذَّةٍ
لِّلشَّارِبِينَ ﴿٤٦﴾ لَا فِيهَا غَوْلٌ وَلَا هُمْ
عَنْهَا يُنزَفُونَ ﴿٤٧﴾ وَعِندَهُمْ قَاصِرَاتُ

కమ్మగా ఉంటుంది. 47. దానివల్ల హాని కలగటంగానీ, బుద్ధి తికమక పడటం గానీ జరగదు. 48. వారి దగ్గర (బిడియంతో) చూపులు క్రిందికి వాలి ఉండే, పెద్ద పెద్ద కన్నులు గల కోమలాంగులు ఉంటారు–49 భద్రపరచబడిన గ్రుడ్ల మాదిరిగా!

الطَّرْفِ عِينٌ ۝٤٨ۙ كَأَنَّهُنَّ بَيْضٌ
مَّكْنُونٌ ۝٤٩

---

ప్రస్తుత ప్రపంచం కష్టాలు కడగండ్లతో కూడిన ప్రపంచం. ఇక్కడ ప్రజలకు ఆచరణా స్వాతంత్ర్యం ఇచ్చి, వారి ఎంపిక చేయటం జరుగుతుంది. ఎవరయితే తమ వాక్కర్మలచేత స్వర్గంలోని కోమలమయిన వాతావరణంలో నివాసయోగ్యులమని నిరూపించుకుంటారో అలాంటి వారిని దేవుడు స్వర్గంలో వసింపజేసేందుకు ఎన్నుకుంటాడు. అక్కడ వారికి అన్ని రకాల వరప్రసాదాలు సమకూర్చబడతాయి. సుఖ విలాసాలకు నిలయమైన స్వర్గంలో శాశ్వతంగా ఉండేందుకు అందులో ప్రవేశించండి అని వారితో అనబడుతుంది.

50. వారు ఒండొకరి వైపు తిరిగి కుశల ప్రశ్నలు వేసుకుంటారు. 51. వారిలో ఒకడు ఇలా అంటాడు: '(ఇహలోకంలో) నాకు తెలిసిన ఒక వ్యక్తి ఉండేవాడు. 52. 'నువ్వు కూడా ప్రళయాన్ని నిజమని ధ్రువీకరిస్తున్నావా? 53. మనం మరణించి, మట్టిగా, ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా మనకు ప్రతిఫలం లభిస్తుందా?' అని అతను అనేవాడు. 54. 'ఏమిటి, మీరతన్ని చూడదలుస్తున్నారా?' అంటాడు. 55. అతను తొంగిచూస్తే, అతను నరకం మధ్యలో కనిపిస్తాడు. 56. అతను (స్వర్గవాసి) ఇలా అంటాడు: 'అల్లాహ్ తోడు! నువ్వు నన్ను కూడా సర్వ నాశనం చేసి ఉండేవాడివే. 57. నా ప్రభువు అనుగ్రహమే గనక లేకపోయినట్లయితే,

فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ
يَتَسَاءَلُونَ ۝٥٠ قَالَ قَائِلٌ مِّنْهُمْ إِنِّي
كَانَ لِي قَرِينٌ ۝٥١ۙ يَقُولُ أَإِنَّكَ لَمِنَ
الْمُصَدِّقِينَ ۝٥٢ أَإِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا
وَعِظَامًا أَإِنَّا لَمَدِينُونَ ۝٥٣ قَالَ هَلْ
أَنتُم مُّطَّلِعُونَ ۝٥٤ فَاطَّلَعَ فَرَآهُ فِي
سَوَاءِ الْجَحِيمِ ۝٥٥ قَالَ تَاللَّهِ إِن
كِدتَّ لَتُرْدِينِ ۝٥٦ۙ وَلَوْلَا نِعْمَةُ رَبِّي
لَكُنتُ مِنَ الْمُحْضَرِينَ ۝٥٧ أَفَمَا نَحْنُ
بِمَيِّتِينَ ۝٥٨ۙ إِلَّا مَوْتَتَنَا الْأُولَىٰ وَمَا

نَحْنُ بِمُعَذَّبِيْنَ ﴿٥٩﴾ اِنَّ هٰذَا لَهُوَ
الْفَوْزُ الْعَظِيْمُ ﴿٦٠﴾ لِمِثْلِ هٰذَا فَلْيَعْمَلِ
الْعٰمِلُوْنَ ﴿٦١﴾

నేను కూడా శిక్షార్హులుగా హాజరుపరచ బడిన వారిలో ఒకడుగా ఉండేవాణ్ణి.' 58.(ఆ స్వర్గవాసి ఇంకా ఇలా అంటాడు) 'మనకిక చావు లేదా!? 59. ఆ మొదటి చావే తప్పు! మనకిక శిక్ష కూడా లేదు కదూ! 60. నిశ్చయంగా ఇదే గొప్ప విజయం!' 61. ఇటువంటి విజయం కోసమే ఆచరించేవారు ఆచరించాలి.

---

స్వర్గం ఎంతో కోమలమైన ప్రదేశం. అక్కడ ప్రజలు జరుపుకునే సమావేశాలు, ఇష్టాగోష్టులు కూడా ఎంతో హుందాగా, మరెంతో సంస్కారవంతంగా ఉంటాయి. అక్కడి దృశ్యాలు కూడా రమణీయంగా ఉంటాయి. స్వర్గవాసుల ఛలోక్తులు కూడా భావసౌరభాన్ని వెదజల్లుతూ ఉంటాయి. అక్కడ ఎలాంటి అవాంఛనీయ విషయం ఉండదు. వారి సుఖసంతోషాలకు ఎలాంటి అవరోధం ఉండదు.

పరలోకాన్ని విశ్వసించటమంటే కేవలం నోటితో నమ్మానని అనటం కాదు. పరలోకంపై విశ్వాస ప్రభావం జీవితంలోని అన్ని విభాగాలలో తొణికిసలాడాలి. మనిషి తన సర్వస్వాన్ని పరలోకం కొరకు అర్పించేందుకు సిద్ధంగా ఉండాలి. ఇలాంటి త్యాగధనులను ప్రపంచంలో చూసి పిచ్చోళ్ళు అనుకున్నవారు, పరలోకంలో వారికి లభించిన సాఫల్య భాగ్యాన్ని చూసి అవాక్కవుతారు. అదే సమయంలో పరలోక ప్రధానమైన జీవితం గడిపిన సజ్జనులు అక్కడ తమకు లభించిన విజయాన్ని చూసి ఆశ్చర్యం చెందుతారు. తాము చేసిన ఇంత చిన్న సత్కర్మకు ఇంతపెద్ద సత్ఫలితం ఎలా లభించిందా! అని నివ్వెరపోతారు. ఇటువంటి స్వర్గలోక సౌభాగ్యాన్ని ఆశించనివాడు ఎటువంటి దౌర్భాగ్యుడు!?

اَذٰلِكَ خَيْرٌ نُّزُلًا اَمْ شَجَرَةُ الزَّقُّوْمِ ﴿٦٢﴾
اِنَّا جَعَلْنٰهَا فِتْنَةً لِّلظّٰلِمِيْنَ ﴿٦٣﴾ اِنَّهَا
شَجَرَةٌ تَخْرُجُ فِيْٓ اَصْلِ الْجَحِيْمِ ﴿٦٤﴾
طَلْعُهَا كَاَنَّهٗ رُءُوْسُ الشَّيٰطِيْنِ ﴿٦٥﴾
فَاِنَّهُمْ لَاٰكِلُوْنَ مِنْهَا فَمَالِـُٔوْنَ مِنْهَا

62. ఈ ఆతిథ్యం బాగుందా? లేక జెముడు వృక్షమా? 63. మేము దానిని దుర్మార్గుల కొరకు పరీక్షగా చేశాము. 64. అది నరకం అట్టడుగు భాగంలో మొలిచే వృక్షం. 65. దాని పండ్ల గుత్తులు షైతాన్ తలల మాదిరిగా ఉంటాయి. 66. వారు దాన్నుండే తింటారు. వాటితోనే తమ కడుపులు నింపుకుంటారు. 67. దానికి తోడు

الْبُطُونَ ۝٦٦ ثُمَّ إِنَّ لَهُمْ عَلَيْهَا لَشَوْبًا مِّنْ
حَمِيمٍ ۝٦٧ ثُمَّ إِنَّ مَرْجِعَهُمْ لَإِلَى
الْجَحِيمِ ۝٦٨ إِنَّهُمْ أَلْفَوْا آبَاءَهُمْ
ضَالِّينَ ۝٦٩ فَهُمْ عَلَىٰ آثَارِهِمْ
يُهْرَعُونَ ۝٧٠ وَلَقَدْ ضَلَّ قَبْلَهُمْ أَكْثَرُ
الْأَوَّلِينَ ۝٧١ وَلَقَدْ أَرْسَلْنَا فِيهِم
مُّنذِرِينَ ۝٧٢ فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُنذَرِينَ ۝٧٣ إِلَّا عِبَادَ اللَّهِ
الْمُخْلَصِينَ ۝٧٤

వారికి మరిగే నీరు త్రాగటానికి ఇవ్వబడుతుంది. 68. తరువాత వారంతా మండే నరకాగ్ని వైపునకే మరల్చ బడతారు. 69. వారు తమ తాతముత్తాతలను మార్గభ్రష్టత్వంలో పడి ఉండటం చూశారు. 70. తరువాత వారు కూడా తమ పూర్వీకుల అడుగుజాడలలోనే పరుగులు తీశారు. 71. వారికి పూర్వం కూడా ఎందరో అపమార్గం పట్టారు. 72. మేము వారిలో కూడా భయబోధ చేసే వారిని పంపి ఉన్నాము. 73. మరయితే భయబోధ చేయబడిన వారి పర్యవసానం ఏమయిందో చూడు! 74. అయితే అల్లాహ్ ఎన్నుకున్న దాసులు మాత్రమే ఈ దుష్పరిణామం నుండి సురక్షితంగా ఉండగలిగారు.

---

నరకంలో జఖ్ఖూమ్ వృక్షం ఉంటుందని, నరకవాసులు తీవ్రమయిన ఆకలి బాధకు గురైనప్పుడు ఆ వృక్షాన్ని తింటారని ఖుర్ఆన్‌లో తెలుపబడింది.
(అల్ వాఖియహ్ –52)

ఈ వార్త వినిపించబడినప్పుడు ప్రాచీన అరబ్బులు దానిని ఎగతాళి చేశారు. అగ్నికి కాల్చేగుణం ఉన్నప్పుడు నరకాగ్ని మధ్య చెట్లు ఎలా ఉంటాయి? అని ఒక సర్దారు అంటే, ముహమ్మద్ మమ్మల్ని జఖ్ఖూమ్ వృక్షం గురించి భయపెడుతున్నారు. చూడబోతే బర్బర్ భాషలో ఖర్జూరం మరియు వెన్నను జఖ్ఖూమ్ అంటారు అని మరో నాయకుడు ఎద్దేవా చేశాడు. అబూజహల్ అయితే కొంత మందిని వెంటబెట్టుకుని తన ఇంటికెళ్ళాడు. ఇంట్లోని సేవకురాలినుద్దేశ్యించి, ఖర్జూరపండ్లు, వెన్న తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు. సేవకురాలు వాటిని సమర్పించినప్పుడు, 'ఇదిగో దీనిని ఆరగించండి. ఇదే ముహమ్మద్ హెచ్చరించే ఆ జఖ్ఖూమ్' అన్నాడు.

(تزقموا هذا ما يوعدكم به محمد، التفسير المظهرى)

ఈ రకమయిన ఖుర్ఆన్ ప్రకటనలను ఆసరాగా చేసుకుని వ్యతిరేకులు చెలరేగిపోయేవారు. ప్రజల దృష్టిలో ఖుర్ఆన్ సందేశాన్ని అనుమానాస్పదం చేయడానికి ఎత్తులు వేసేవారు. అల్లాహ్‌యే గనక తలచుకుంటే ఈ రకమయిన పదజాలం

ప్రయోగించకుండా, ఇస్లాం విరోధుల దుష్ప్రచారానికి తావు కల్పించకుండా ఉండేవాడే. కాని అల్లాహ్ అలా చేయలేదు. ఎందుకంటే, ఇక్కడ మనిషి పరీక్షా హాలులో ఉన్నాడు. పరీక్ష హాలులో ప్రశ్నలకు సమాధానం ఇచ్చే స్వేచ్ఛ లభించటం అవసరం కదా!

అల్లాహ్‌చే ఎంపిక చేయబడిన దాసులు ఆచార దురాచారాల ఊబిలో నుండి బయటికి వచ్చి సత్యాన్ని పరికిస్తారు. వారు పైపై మెరుగులను చూడకుండా లోతుల్లోకి వెళ్ళి విషయాన్ని తరచి చూస్తారు. వారు మానవ మాత్రుడైన దేవుని రాయబారి (ప్రవక్త)ని పసిగట్టి అతనికి సహాయకులుగా నిలుస్తారు.

75. మమ్మల్ని నూహ్ పిలిచాడు. దానికి మేము ఎంత అమోఘంగా స్పందించామో! 76. మేము అతనిని, అతని జనులను ఘోర కలి నుండి కాపాడాము. 77. మేము అతని సంతతిని మాత్రమే మిగిల్చి ఉంచాము. 78. భావితరాల వారిలో అతని విధానాన్ని అవలంబించే ఒక వర్గాన్ని ఉంచాము. 79. సమస్త లోకవాసులలో నూహ్‌పై శాంతి కలుగుగాక! 80. సదాచార సంపన్నులకు మేము ఇలాగే మంచి ప్రతిఫలం ఇస్తాము. 81. నిశ్చయంగా అతను విశ్వసించిన మా దాసులలో ఒకడు. 82. తరువాత మేము మిగిలిన వారందరినీ ముంచివేశాము.

وَلَقَدْ نَادٰىنَا نُوْحٌ فَلَنِعْمَ الْمُجِيْبُوْنَ ﴿٧٥﴾
وَ نَجَّيْنٰهُ وَ اَهْلَهٗ مِنَ الْكَرْبِ
الْعَظِيْمِ ﴿٧٦﴾ وَ جَعَلْنَا ذُرِّيَّتَهٗ هُمُ
الْبٰقِيْنَ ﴿٧٧﴾ وَتَرَكْنَا عَلَيْهِ فِي
الْاٰخِرِيْنَ ﴿٧٨﴾ سَلٰمٌ عَلٰى نُوْحٍ فِي
الْعٰلَمِيْنَ ﴿٧٩﴾ اِنَّا كَذٰلِكَ نَجْزِي
الْمُحْسِنِيْنَ ﴿٨٠﴾ اِنَّهٗ مِنْ عِبَادِنَا
الْمُؤْمِنِيْنَ ﴿٨١﴾ ثُمَّ اَغْرَقْنَا
الْاٰخَرِيْنَ ﴿٨٢﴾

---

హ్రజత్ నూహ్ (అలైహిస్సలాం) జాతివారు ఆయనకు బద్ధ శత్రువులై పోయారు. ఆయన తన జాతివారికి ప్రతిగా దైవసహాయం కొరకు మొరపెట్టుకున్నప్పుడు, అల్లాహ్ ఆయన మొరను ఆలకించి, అత్యద్భుతమైన రీతిలో సహాయం చేశాడు. దీనిద్వారా తేటతెల్లమయ్యేదేమిటంటే ఒక దైవదాసుడు సహాయం కొరకు అల్లాహ్‌ను వేడుకున్నప్పుడు, ఆయన నుండి అద్భుతమైన ప్రతిస్పందనను పొందుతాడు. అయితే ఈ వ్యవహారాన్ని అర్థం చేసుకోవటానికి ఇందులో ఒక విషయాన్ని చేర్చాలి. అదేమంటే దైవప్రవక్త హ్రజత్ నూహ్(అ) 950 సంవత్సరాలు తన జాతిని సంస్కరించేందుకు కృషి చేశారు. ఆయన ఎంతో ఓపికతో, మరెంతో నేర్పుతో తన జాతి ప్రజల శ్రేయాన్ని అభిలషిస్తూ దైవసందేశం అందజేశారు. ఇంత సుదీర్ఘకాలం కృషిచేసిన

మీదట తన జాతివారి గురించి దైవానికి ఆవేదనతో ఫిర్యాదు చేసుకున్నారు. ఆయన మొరను దేవుడు ఆలకించాడు.

హ|జ్రత్ నూహ్ (అలైహిస్సలాం) వ్యతిరేకులు భయంకరమయిన తుఫాను ద్వారా తుదముట్టించబడ్డారు. హ|జ్రత్ నూహ్(అ)గారి నావలో రక్షించబడిన కొద్దిమంది విశ్వాసులతోనే మానవజాతి మనుగడ ముందుకుసాగింది.

وَ اِنَّ مِنْ شِيْعَتِهٖ لَاِبْرٰهِيْمَ ﴿٨٣﴾ اِذْ
جَآءَ رَبَّهٗ بِقَلْبٍ سَلِيْمٍ ﴿٨٤﴾ اِذْ قَالَ
لِاَبِيْهِ وَقَوْمِهٖ مَاذَا تَعْبُدُوْنَ ﴿٨٥﴾
اَئِفْكًا اٰلِهَةً دُوْنَ اللّٰهِ تُرِيْدُوْنَ ﴿٨٦﴾ فَمَا
ظَنُّكُمْ بِرَبِّ الْعٰلَمِيْنَ ﴿٨٧﴾

83. అతని పంథాలో ముందుకు సాగిన వారిలో ఇబ్రాహీమ్ కూడా ఒకడు. 84. అతను తన ప్రభువు సన్నిధికి నిష్కల్మష మయిన మనసుతో ఏతెంచినపుడు, 85. అతను తన తండ్రితో, తన జాతి వారితో ఇలా అన్నాడు: 'మీరు దేనిని పూజిస్తు న్నారు? 86. ఏమిటి, మీరు అల్లాహ్‌ను కాదని మనో కల్పిత దైవాలను కోరు కుంటున్నారా? 87. ఇంతకీ లోకేశ్వరుని గురించి మీ అభిప్రాయం ఏమిటి?'

---

హ|జ్రత్ నూహ్(అ) నిలబడిన జీవన ధర్మంపైనే హ|జ్రత్ ఇబ్రాహీం(అ) కూడా నిలబడ్డారు. ఆ మాటకొస్తే దైవప్రవక్తలందరి సందేశం ఒక్కటే. వారు అవలంబించిన జీవన విధానం కూడా ఒక్కటే. మనిషి నిష్కల్మషమయిన హృదయంతో తన ప్రభువు వద్దకు చేరాలని వారు పిలుపు యిచ్చారు.

నిష్కల్మషమయిన హృదయం అంటే అన్ని రకాల ఉపద్రవాల నుండి, ఆటు పోటుల కాపట్యం నుండి సురక్షితంగా ఉండే మనసు. అల్లాహ్ మనిషి నుండి వాంఛిందేది ఇలాంటి నిర్మలమైన మనసునే. దానికోసం అతను ప్రాపంచిక సంక్షోభాల నుండి, ఉపద్రవాల నుండి తనను కాపాడుకుంటూ ఉండాలి. అన్ని రకాల మానసిక, పైశాచిక కాలుష్యాల నుండి సురక్షితంగా ఉంటూ దైవాన్ని చేరుకోవాలి. దేవుడు తన స్వర్గంలో వసింపజేసేది ఇలాంటి శుభాత్మలనే.

షిర్క్‌కు పాల్పడటమంటే మనిషి దైవాన్ని చిన్నచూపు చూడటమే. మనిషి నిజదైవాన్ని మహోన్నతుడుగా పొందకపోవటం చేతనే అతను ఇతరత్రా పెద్దరికాలకు ప్రభావితుడై నిజదైవానికి భాగస్వాముల్ని కల్పిస్తాడు.

فَنَظَرَ نَظْرَةً فِي النُّجُوْمِ ﴿٨٨﴾ فَقَالَ اِنِّيْ
سَقِيْمٌ ﴿٨٩﴾ فَتَوَلَّوْا عَنْهُ مُدْبِرِيْنَ ﴿٩٠﴾

88. తరువాత ఇబ్రాహీమ్ నక్షత్రాలపై దృష్టిని సారించాడు. 89. తరువాత 'నాకు జబ్బు చేసింది' అన్నాడు. 90.

فَرَاغَ إِلَىٰٓ ءَالِهَتِهِمْ فَقَالَ أَلَا
تَأْكُلُونَ ﴿٩١﴾ مَا لَكُمْ لَا تَنطِقُونَ ﴿٩٢﴾
فَرَاغَ عَلَيْهِمْ ضَرْبًۢا بِٱلْيَمِينِ ﴿٩٣﴾
فَأَقْبَلُوٓا۟ إِلَيْهِ يَزِفُّونَ ﴿٩٤﴾ قَالَ
أَتَعْبُدُونَ مَا تَنْحِتُونَ ﴿٩٥﴾ وَٱللَّهُ
خَلَقَكُمْ وَمَا تَعْمَلُونَ ﴿٩٦﴾ قَالُوا۟ ٱبْنُوا۟ لَهُۥ
بُنْيَٰنًا فَأَلْقُوهُ فِى ٱلْجَحِيمِ ﴿٩٧﴾ فَأَرَادُوا۟
بِهِۦ كَيْدًا فَجَعَلْنَٰهُمُ ٱلْأَسْفَلِينَ ﴿٩٨﴾ وَ
قَالَ إِنِّى ذَاهِبٌ إِلَىٰ رَبِّى سَيَهْدِينِ ﴿٩٩﴾
رَبِّ هَبْ لِى مِنَ ٱلصَّٰلِحِينَ ﴿١٠٠﴾
فَبَشَّرْنَٰهُ بِغُلَٰمٍ حَلِيمٍ ﴿١٠١﴾

అప్పుడు అతనివారు అతనిని విడిచి
వెళ్ళిపోయారు. 91. అప్పుడతను వారి
విగ్రహాల మధ్యలో వెళ్ళి అడిగాడు:
'మీరు (అన్నం) తినరా?' 92. అసలు
మీకేమయింది? మీరు మాట్లాడరే!?'
93. తరువాత వాటిని గట్టిగా కొట్టాడు.
94. వారు (విగ్రహారాధకులు) అతని
దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చారు. 95.
వారిని ఇబ్రాహీమ్ అడిగాడు: 'ఏమిటి,
మీరు మీ స్వహస్తాలతో చెక్కిన వాటిని
పూజిస్తారా?' 96. వాస్తవానికి మిమ్మల్నీ,
మీరు నిర్మించిన వాటిని పుట్టించినవాడు
అల్లాహ్‌యే కదా!' 97.వారిలా అన్నారు:
'ఇతని కోసం ఓ చితిని తయారు
చేయండి. దరిమిలా ఇతనిని మండే
అగ్నికి ఆహుతి చేయండి.' 98. అదీ
సంగతి ! వారు అతనికి వ్యతిరేకంగా ఓ
ఎత్తుగడ వేయాలనుకున్నారు. అయితే
మేము వారందరినీ చిత్తు చేశాము. 99.
ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు: 'నేను నా
ప్రభువు వైపునకే పోతున్నాను. ఆయనే
నాకు మార్గదర్శకత్వం వహిస్తాడు. 100.
నా ప్రభూ! నాకు గుణనిధి అయిన
కుమారుణ్ణి ప్రసాదించు.' 101.అందు
వల్ల మేమతనికి, సహనశీలుడైన
అబ్బాయి కలుగుతాడని శుభవార్త విని
పించాము.

---

హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) జాతి వారు బహుశా ఏదో ఉత్సవంలో పాల్గొనేందుకు నగరం విడిచి బయటికి వెళ్ళారు. ఆయన కుటుంబీకులు ఆయన్ని కూడా తమతో పదమన్నారు. కాని ఆయన దాటవేశారు. అందరూ వెళ్ళిపోయాక రాత్రివేళ ఆయన విగ్రహాలయంలోనికి ప్రవేశించి, అక్కడున్న విగ్రహాలను విరగ్గొట్టారు. అప్పటికే

ఆయన తన జాతి వారికి ఏకదైవారాధనా సందేశం అందజేసి ఉన్నారు. తన సందేశాన్ని ప్రజలు తిరస్కరించిన మీదటే ఆయన ఈ నిర్ణయానికి వచ్చారు.

ఆయన గైకొన్న ఈ తీవ్రచర్యకు ప్రతిగా ఆయన జాతివారు కూడా కఠిన చర్య గైకొన్నారు. వారాయన్ని అగ్నికి ఆహుతి చేశారు. అయితే అల్లాహ్ ఆయన్ని అగ్ని నుండి కాపాడాడు. తరువాత ఆయన తన దేశం (ఇరాక్) విడిచి వెళ్ళారు. ఆ సమయంలో ఆయన 'దేవా! నాకు సజ్జనుడైన పిల్లవాణ్ణి ప్రసాదించు. నేనతనికి మంచి శిక్షణ యిచ్చి విశ్వాసిగా, విధేయునిగా మలుస్తాను. అతను నా తదనంతరం ఏకేశ్వరోపాసనను ముందుకు సాగిస్తాడ'ని ప్రార్థించారు.

102. ఆ అబ్బాయి అతనికి చేదోడు వాదోడుగా ఉండే ప్రాయానికి చేరుకున్నప్పుడు, అతను (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు: 'ఓ ముద్దులకన్నా! నిన్ను జిబహ్ చేస్తున్నట్లు (దైవమార్గంలో అర్పిస్తున్నట్లు) కలగన్నానురా. మరి నీ ఉద్దేశమేమిటో ఆలోచించుకో.' దానికి ఆ అబ్బాయి, 'నాన్నా! మీకు ఆదేశించబడిన దానిని మీరు నిస్సంకోచంగా అమలు పరచండి. ఇన్షా అల్లాహ్ మీరు నన్ను సహనశీలిగా కనుగొంటారు' అన్నాడు.
103. వారిరువురూ దైవాజ్ఞను శిరసా వహించినపుడు, ఇబ్రాహీమ్ తన పుత్ర రత్నాన్ని నుదుటిపై (బోర్లా) పడుకోబెట్టాడు. 104. అప్పుడు మేమతన్ని పిలిచాము – 'ఓ ఇబ్రాహీమ్! 105. నీవు నీ కలను నిజం చేసి చూపావు.' నిశ్చయంగా మేము సదమరవర్తనులకు ఇలాగే అత్యుత్తమ ప్రతిఫలం ఇస్తుంటాము. 106. నిశ్చయంగా ఇదొక స్పష్టమయిన (కఠిన) పరీక్ష! 107. మేము ఓ మహాబలికి బదులుగా ఆ బాలుణ్ణి విడిపించుకున్నాము. 108. భావి తరాల

فَلَمَّا بَلَغَ مَعَهُ السَّعْيَ قَالَ يٰبُنَيَّ اِنِّيْٓ
اَرٰى فِي الْمَنَامِ اَنِّيْٓ اَذْبَحُكَ فَانْظُرْ مَا
ذَا تَرٰى ؕ قَالَ يٰٓاَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ ۫
سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ مِنَ
الصّٰبِرِيْنَ ﴿١٠٢﴾ فَلَمَّآ اَسْلَمَا وَ تَلَّهٗ
لِلْجَبِيْنِ ﴿١٠٣﴾ وَنَادَيْنٰهُ اَنْ يّٰٓاِبْرٰهِيْمُ ﴿١٠٤﴾
قَدْ صَدَّقْتَ الرُّءْيَا ۚ اِنَّا كَذٰلِكَ
نَجْزِي الْمُحْسِنِيْنَ ﴿١٠٥﴾ اِنَّ هٰذَا لَهُوَ
الْبَلٰٓؤُا الْمُبِيْنُ ﴿١٠٦﴾ وَ فَدَيْنٰهُ بِذِبْحٍ
عَظِيْمٍ ﴿١٠٧﴾ وَتَرَكْنَا عَلَيْهِ فِي
الْاٰخِرِيْنَ ﴿١٠٨﴾ سَلٰمٌ عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿١٠٩﴾
كَذٰلِكَ نَجْزِي الْمُحْسِنِيْنَ ﴿١١٠﴾ اِنَّهٗ مِنْ
عِبَادِنَا الْمُؤْمِنِيْنَ ﴿١١١﴾ وَبَشَّرْنٰهُ

بِإِسْحٰقَ نَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ﴿١١٢﴾ وَبٰرَكْنَا
عَلَيْهِ وَعَلٰٓى إِسْحٰقَ ۚ وَمِنْ ذُرِّيَّتِهِمَا
مُحْسِنٌ وَّظَالِمٌ لِّنَفْسِهٖ مُبِيْنٌ ﴿١١٣﴾

వారిలో మేము అతని విధానాన్ని అనుస
రించే ఒక వర్గాన్ని వదిలాము. 109.
ఇబ్రాహీమ్‌కు శాంతి కలుగుగాక!
110. త్యాగశీలురకు మేము ఇలాగే
మంచి ప్రతిఫలం ఇస్తూ ఉంటాము.
111. నిశ్చయంగా అతను విశ్వాసు
లైన మా దాసులలో ఒకడు.
112. మేమతనికి ఇస్‌హాఖ్ కలుగుతాడని
శుభవార్తను వినిపించాము. అతనొక
ప్రవక్త – సజ్జనుల కోవకు చెందినవాడు.
113. మేము అతనికి, ఇస్‌హాఖ్‌కు శుభా
లను వొసగాము. వారిరువురి సంతతిలో
సజ్జనులూ ఉన్నారు. తమ ఆత్మలకు
తీరని అన్యాయం చేసుకున్న వారు
కూడా ఉన్నారు.

---

హజ్రత్ ఇబ్రాహీమ్(అ) కాలంలో షిర్క్ (బహుదైవోపాసన) మానవత్వం అణువణువునూ పెనవేసుకుని ఉండేది. ఆ కాలంలో జన్మించిన ఏ పిల్లవాడు కూడా ఆ బహుదైవోపాసనా వాతావరణం నుండి తనను తాను కాపాడుకోవటం దుర్లభం. అందుకే హజ్రత్ ఇబ్రాహీం (అ) సుదీర్ఘకాలంపాటు తన జాతివారికి ఏకదైవారాధనా సందేశం అందజేసినప్పటికీ ప్రజలలో పరివర్తన రాలేదు. ఆయన ఇరాక్ దేశాన్ని విడిచి – వలస పోతున్నప్పుడు ఇద్దరంటే ఇద్దరే విశ్వాసులు. ఒకరు ఆయన అన్న కుమారులు లూత్ (అ). రెండవవారు ఆయన అర్ధాంగి సారా.

ప్రజల నరనరాల్లో షిర్క్ జీర్ణించుకుపోవటంచేత వారు ఏకదైవారాధన పిలుపుకు స్పందించలేదు. అందుకే ఈ షిర్క్ వాతావరణానికి బహుదూరంగా – ఓ నవతరాన్ని నిర్మించాలన్నది దైవప్రణాళిక. దానికొరకు హిజాజ్ క్షేత్రం ఎంపికయింది. అది నిర్జల ప్రదేశమవటంచేత అక్కడ ఎవరూ నివసించేవారు కారు. అలాంటి కటిక కొండ ప్రాంతంలోనే ఒకానొక వ్యక్తిని వసింపజేసి, అతని సంతానోత్పత్తి ద్వారా సహజ వాతావరణంలో ఓ కొత్త తరాన్ని ప్రభవింపజేయాలని దేవుడు కోరుకున్నాడు. ఆ ఎడారి ప్రదేశంలో ఎవరయినా తన ఆలుబిడ్డలను వదలటమంటే సజీవంగా వారికి బలి ఇవ్వటం వంటిదే. హజ్రత్ ఇబ్రాహీం (అ) నుండి దేవుడు ఈ బలిదానాన్ని కోరాడు. ఆయన దైవాజ్ఞను సంతోషంగా శిరసావహిస్తూ, తన కుమారుణ్ని దేవునికి అర్పించటానికి సిద్ధమయ్యారు.

హ(జత్ ఇబ్రాహీమ్ (అ)గారి రెండవ కుమారుడు హ(జత్ ఇస్హాఖ్. ఈయన సంతతిలో ప్రవక్తల పరంపర నిరాఘాటంగా కొనసాగింది. చివరకు బనూ ఇస్మాయీల్ సంతతిలో అంతిమ దైవప్రవక్త (స) జన్మించారు. అప్పటివరకూ ఓ ప్రత్యేక వాతావరణంలో పుట్టి పెరిగిన సురక్షిత మానవ సంతతిలోని 'మానవ నవనీతం' ద్వారా ఆయన (స) ఓ వినూత్న విప్లవాన్ని సృష్టించి సైద్ధాంతికంగా షిర్క్ ఆధిపత్యాన్ని అంతమొందించారు.

وَلَقَدْ مَنَنَّا عَلَىٰ مُوسَىٰ وَهَارُونَ ﴿١١٤﴾ وَ
نَجَّيْنَاهُمَا وَقَوْمَهُمَا مِنَ الْكَرْبِ
الْعَظِيمِ ﴿١١٥﴾ وَنَصَرْنَاهُمْ فَكَانُوا هُمُ
الْغَالِبِينَ ﴿١١٦﴾ وَآتَيْنَاهُمَا الْكِتَابَ
الْمُسْتَبِينَ ﴿١١٧﴾ وَهَدَيْنَاهُمَا الصِّرَاطَ
الْمُسْتَقِيمَ ﴿١١٨﴾ وَتَرَكْنَا عَلَيْهِمَا فِي
الْآخِرِينَ ﴿١١٩﴾ سَلَامٌ عَلَىٰ مُوسَىٰ وَ
هَارُونَ ﴿١٢٠﴾ إِنَّا كَذَٰلِكَ نَجْزِي
الْمُحْسِنِينَ ﴿١٢١﴾ إِنَّهُمَا مِنْ عِبَادِنَا
الْمُؤْمِنِينَ ﴿١٢٢﴾

114. వాస్తవానికి మేము మూసా, హారూనులను కటాక్షించాము. 115. వారినీ, వారి జాతివారినీ ఘోర విపత్తు నుండి విముక్తిని ప్రసాదించాము. 116. మేము వారికి అండగా నిలవగా, వారే ప్రాబల్యం పొందే వారయ్యారు. 117. మేము వారిరువురికీ సవివరమయిన గ్రంథం వొసగాము. 118. ఇంకా మేము వారిద్దరికీ రుజుమార్గం వైపు దర్శ కత్వం వహించాము. 119. భావితరాల వారిలో వారి పద్ధతిని అవలంబించే ఒక వర్గాన్ని మేము వదిలాము. 120. మూసా, హారూనులపై శాంతి కలుగు గాక! 121. మేము సత్క్రియలాచరించే మహనీయులకు ఇలాగే మంచి ప్రతి ఫలం ఇస్తూ ఉంటాము. 122. నిశ్చ యంగా వారిరువురూ విశ్వసించిన మా దాసులలోని వారు.

---

అల్లాహ్ హ(జత్ మూసా (అ)కు, ఆయన జాతి వారికి సహాయపడ్డాడు. వారిని ఫిరౌనీయుల అమానుషం నుండి విముక్తి నొసగాడు. ఇదంతా ఎలా జరిగిందన్నది ప్రశ్న. ఇది 'అల్లాహ్ వైపునకు పిలుపు' వల్లనే సాధ్యమయింది. హ(జత్ మూసా (అ) ఫిరౌన్‌ను సత్యం వైపు ఆహ్వానించారు. సుదీర్ఘ ప్రక్రియ అనంతరం ఆయన తన వంతు కర్తవ్యాన్ని హెచ్చు తగ్గులు లేకుండా నిర్వర్తించారు. ఆ తరువాత ఫిరౌన్‌ను అపరాధిగా ఖరారు చేసి, అతన్ని అంతమొందించే నిర్ణయం గైకొనబడింది. హ(జత్ మూసాకు, ఆయన అనుయాయులకు విజయం వరించింది.

ఈ నేపథ్యంలో 'రుజుమార్గం వైపు దర్శకత్వం' అనే పదం రావటం గమనార్హం. ఇస్రాయీల్ సంతతివారి దృష్టిలో ఫిరౌనీయుల బెడద ఒక జాతీయ సమస్యగా కనిపించేది. కాని ఆ సమస్యకు సర్వోత్తమ పరిష్కారం 'సందేశ ప్రధానమైన కృషి'లో ఉంది, సుదీర్ఘకాలంపాటు ఫిరౌన్‌కు, అతను అనుయాయులకు దైవప్రవక్త మూసా (అ) దైవసందేశం అందజేసి, దైవసహాయానికి పాత్రులయ్యారు.

123. ఇల్యాస్ కూడా ప్రవక్తలలోని వాడే. 124. అతను తన జాతి వారితో ఇలా అన్నాడు: 'మీరు (దైవానికి) భయపడరా? 125. మీరు 'బాల్' (విగ్రహము)ను మొరపెట్టుకుంటూ, అత్యుత్తమ సృష్టికర్తను వదిలేస్తున్నారేమిటి? 126. మీ ప్రభువూ, మీ పూర్వీకుల ప్రభువు అయిన అల్లాహ్‌ను విడిచిపెడతారేమిటి?' 127. కాని వారు అతన్ని అసత్యవాదిగా ముద్రవేసి, అతన్ని త్రోసిపుచ్చారు. అందుకే (అపరాధులుగా) హాజరుపరచబడే వారిలో వారూ ఉన్నారు. 128. అయితే దేవుడు ఎన్నుకున్న ప్రత్యేక దాసులు మాత్రం (ఈ నిలదీత నుండి) మినహాయించబడతారు. 129. భావితరాల వారిలో అతని విధానాన్ని అనుసరించే ఒక వర్గాన్ని మేము వదిలాము. 130. ఇల్యాస్‌కు శాంతి కలుగుగాక! 131. సద్వర్తనులకు మేము ఇలాగే మంచి ప్రతిఫలం ఇస్తూ ఉంటాము. 132. నిశ్చయంగా అతను విశ్వసించిన మా దాసులలోనివాడు.

وَاِنَّ اِلْيَاسَ لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿١٢٣﴾ اِذْ
قَالَ لِقَوْمِهٖٓ اَلَا تَتَّقُوْنَ ﴿١٢٤﴾ اَتَدْعُوْنَ
بَعْلًا وَّتَذَرُوْنَ اَحْسَنَ الْخَالِقِيْنَ ﴿١٢٥﴾
اللّٰهَ رَبَّكُمْ وَرَبَّ اٰبَآئِكُمُ الْاَوَّلِيْنَ ﴿١٢٦﴾
فَكَذَّبُوْهُ فَاِنَّهُمْ لَمُحْضَرُوْنَ ﴿١٢٧﴾ اِلَّا
عِبَادَ اللّٰهِ الْمُخْلَصِيْنَ ﴿١٢٨﴾ وَتَرَكْنَا عَلَيْهِ
فِى الْاٰخِرِيْنَ ﴿١٢٩﴾ سَلٰمٌ عَلٰٓى اِلْ
يَاسِيْنَ ﴿١٣٠﴾ اِنَّا كَذٰلِكَ نَجْزِى
الْمُحْسِنِيْنَ ﴿١٣١﴾ اِنَّهٗ مِنْ عِبَادِنَا
الْمُؤْمِنِيْنَ ﴿١٣٢﴾

---

దైవప్రవక్త హజ్రత్ ఇల్యాస్ (అలైహిస్సలాం) బహుశా హజ్రత్ హారూన్(అ) సంతతి వారై ఉంటారు. ఈయన క్రీ.పూ. 9వ శతాబ్దికి చెందినవారు. ఆ కాలంలో ఇస్రాయీల్ (పాలస్తీనా)ను యూదు చక్రవర్తి అఖీఅబ్ (Ahab) పరిపాలించేవాడు. లెబనాన్‌లో ఫోనీఖీ జాతివారి (Phoenicians) ప్రభుత్వం ఉండేది. వారంతా బహు

దైవారాధకులు. వారు 'బాల్' అనే విగ్రహాన్ని పూజించేవారు. యూదు చక్రవర్తి అఖీఅబ్ ముష్రిక్కు రాజకుమార్తెను వివాహమాడాడు. ఆ ముష్రిక్కు రాకుమార్తె ప్రభావం వల్ల యూదులు కూడా బాల్ విగ్రహాన్ని పూజించసాగారు. ఆ సమయంలో హజ్రత్ ఇల్యాస్(అ) యూదులను సావధానపరిచారు. వారిని ఏకేశ్వరోపాసన వైపు ఆహ్వానించారు. వారి పూర్వీకుల ధర్మం కూడా ఏకదైవారాధనా ధర్మమే. హజ్రత్ ఇల్యాస్(అ) గురించిన వివరాలు బైబిల్‌లో ఉన్నాయి.

కొద్దిమంది యూదులు మాత్రమే దైవప్రవక్త ఇల్యాస్ (అ)తో సహకరించారు. అత్యధికులు ఆయన సందేశాన్ని త్రోసిపుచ్చారు. కడకు వారు దైవప్రవక్తనే కడతేర్చాలని కుట్ర పన్నారు. తత్కారణంగా అల్లాహ్ వారిపై ఆపదలు పంపాడు. ఎట్టకేలకు హజ్రత్ ఇల్యాస్ (ఏలియా)కు యూదులలో ఉన్నతస్థానం లభించింది. యూదు చరిత్రలో ప్రస్తుతం ఆయన గొప్ప ప్రవక్తగా పేర్కొనబడతారు.

133. నిశ్చయంగా లూత్ కూడా ప్రవక్తలలోనివాడే. 134. మేము అతనినీ, అతని పరివార జనులనూ కాపాడాము. 135. కాని వెనుక ఉండిపోయిన ఆ వృద్ధురాలిని మాత్రం కాపాడలేదు. 136. తరువాత మేము ఇతరులందరినీ అంతమొందించాము. 137. మీరు ప్రొద్దునపూట కూడా ఆ జనావాసాల మీదుగా సాగిపోతున్నారు. 138. రాత్రి పూట కూడా. అయినా మీరు అర్థం చేసుకోరేమిటి?

وَإِنَّ لُوطًا لَّمِنَ الْمُرْسَلِينَ ﴿١٣٣﴾ إِذْ
نَجَّيْنَاهُ وَأَهْلَهُ أَجْمَعِينَ ﴿١٣٤﴾ إِلَّا
عَجُوزًا فِي الْغَابِرِينَ ﴿١٣٥﴾ ثُمَّ دَمَّرْنَا
الْآخَرِينَ ﴿١٣٦﴾ وَإِنَّكُمْ لَتَمُرُّونَ عَلَيْهِم
مُّصْبِحِينَ ﴿١٣٧﴾ وَبِاللَّيْلِ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿١٣٨﴾

---

హజ్రత్ లూత్(అ), హజ్రత్ ఇబ్రాహీం(అ) అన్న కుమారులు. ఆయన మృత సముద్ర తీరంలోని సదూమ్ ప్రాంతంలో ప్రజల మార్గదర్శకత్వం కొరకు ప్రవక్తగా పంపబడ్డారు. అక్కడి ప్రజలు బహుదైవారాధన చేసేవారు. కాని ఎంత కృషి చేసినా ఆ జనులు ప్రవక్త పిలుపును శిరసావహించలేదు. ఎట్టకేలకు వారిపై దేవుని తరఫున విపత్తు విరుచుకుపడింది. హజ్రత్ లూత్, ఆయన అడుగుజాడలలో నడచిన కొద్దిమంది అనుయాయులు తప్ప మిగిలిన వారంతా తుదముట్టించబడ్డారు.

లూత్ జాతి బస్తీల అవశేషాలు ఇప్పటికీ మృత సముద్రతీరంలో కనిపిస్తాయి. ఖురైషులు వర్తకం నిమిత్తం సిరియా,పాలస్తీనాలకు వెళుతున్నప్పుడు ధ్వంసమయిన ఆ బస్తీలను చూసేవారు. కాని మనిషి పరిస్థితి ఎటువంటిదంటే తనకు ఎదురైన

ప్రమాదాన్నే గుర్తుంచుకుంటాడు. ఇతరుల పర్యవసానం నుండి అతను గుణపాఠం నేర్చుకోడు.

وَإِنَّ يُونُسَ لَمِنَ الْمُرْسَلِينَ ﴿١٣٩﴾ إِذْ
أَبَقَ إِلَى الْفُلْكِ الْمَشْحُونِ ﴿١٤٠﴾ فَسَاهَمَ
فَكَانَ مِنَ الْمُدْحَضِينَ ﴿١٤١﴾ فَالْتَقَمَهُ
الْحُوتُ وَهُوَ مُلِيمٌ ﴿١٤٢﴾ فَلَوْلَا أَنَّهُ كَانَ
مِنَ الْمُسَبِّحِينَ ﴿١٤٣﴾ لَلَبِثَ فِي بَطْنِهِ إِلَى
يَوْمِ يُبْعَثُونَ ﴿١٤٤﴾ فَنَبَذْنَاهُ بِالْعَرَاءِ وَ
هُوَ سَقِيمٌ ﴿١٤٥﴾ وَأَنْبَتْنَا عَلَيْهِ شَجَرَةً مِنْ
يَقْطِينٍ ﴿١٤٦﴾ وَأَرْسَلْنَاهُ إِلَى مِائَةِ أَلْفٍ
أَوْ يَزِيدُونَ ﴿١٤٧﴾ فَآمَنُوا فَمَتَّعْنَاهُمْ إِلَى
حِينٍ ﴿١٤٨﴾

139. నిశ్చయంగా యూనుస్ కూడా మా ప్రవక్తలలోనివాడే. 140. అతను (తన జాతివారిపై కినుక వహించి) ప్రయాణీకులతో కిక్కిరిసిపోయిన నావ వైపునకు పరుగెత్తినపుడు, 141. వారు చీటీలు వేసి అదృష్టాన్ని పరీక్షించుకోగా, అతనే పరాజితునిగా తేలాడు. 142. తరువాత ఒక చేప అతనిని మ్రింగింది. ఆ సమయంలో అతను తనను తానే నిందించుకోసాగాడు. 143.అతనే గనక దేవుని పవిత్రతను కొనియాడకపోతే, 144. జనులు తిరిగి లేపబడే దినం వరకూ చేప కడుపులోనే ఉండిపోయే వాడు. 145. తరువాత మేమతనిని, నీరసించిన స్థితిలో (సముద్రం) ఒడ్డున పడవేశాము. 146. అతనిపై (నీడను కల్పించేలా) ఒక తీగను మొలిపించాము. 147. మేమతనిని ఒక లక్ష లేదా అంతకన్నా ఎక్కువ జనాభాగల ప్రజలవైపు (ప్రవక్తగా) పంపాము. 148. తరువాత వారు విశ్వసించారు. అందువల్ల మేము వారికి ఒక నిర్ణీత కాలం వరకు లబ్ది పొందే అవకాశం ఇచ్చాము.

---

దైవప్రవక్త హజ్రత్ యూనుస్ (అలైహిస్సలాం) క్రీ.పూ. 8వ శతాబ్దానికి చెందినవారు. ఆయన ఇరాక్‌లోని ప్రాచీన నగరం నైన్వా (Nineveh)కు ప్రవక్తగా పంపబడ్డారు. ఒక నిర్ణీత కాలం జాతి సంస్కరణ కొరకు కృషి చేసిన మీదట, ఆ జాతివారు స్వీయసంస్కరణకు సిద్ధంగా లేరని అర్థం చేసుకున్నారు. అందువల్ల ఆయన ఆ నగరం విడిచిపెట్టారు. మరో ప్రదేశానికి వెళ్ళేందుకు ఆయన బహుశా

దజ్‌లా సముద్ర తీరాన ఒక పడవపై ప్రయాణమయ్యారు. అప్పటికే ఆ పడవ ప్రయాణీకులతో కిటకిటలాడుతోంది. మధ్యలో పడవ ముంపుకు గురయ్యే ప్రమాదం కనిపించింది.పడవపై బరువు తగ్గించాలంటే కొంతమంది ప్రయాణీకులు సముద్రంలో దూకాలి. అందుకే ప్రయాణీకుల పేర్ల చీటీలు వేశారు. చీటీలో హజ్రత్ యూనుస్ పేరు వచ్చింది. పడవ నడిపేవారు ఆయన్ని సముద్రంలో త్రోశారు. ఆ క్షణంలో దైవాజ్ఞపై ఒక పెద్ద చేప యూనుస్(అ)ను మ్రింగింది. దైవాజ్ఞతోనే ఆయన్ని సముద్ర తీరాన విడిచిపెట్టింది. ఇంతకీ అసలేం జరిగిందంటే హజ్రత్ యూనుస్ (అ) నిర్ణీత సమయానికి ముందే తన జాతివారిని విడిచిపెట్టారు. అందుకే మళ్లీ ఆయన్ని ఆయన జాతి వారి వైపునకు వెళ్ళమని దైవాజ్ఞ అయింది. ఆయన మళ్ళీ తన నగరానికి వచ్చి దైవసందేశం అందజేసే కార్యంలో నిమగ్నులయ్యారు. ఆ నగరంలోని వారంతా సుమారు ఒక లక్షా ఇరవై అయిదు వేలమంది విశ్వాసులయ్యారు.

ఈ సంఘటన ద్వారా అవగతమయ్యేదేమిటంటే ఒక సందేశ ప్రదాత ఎంతో ఓపికతో, నిగ్రహంతో పనిచేయాలి. జనుల ధోరణి తీవ్రంగా నిరాశ పరిచేలా ఉన్నప్పుడు కూడా అతను నిగ్రహం కోల్పోరాదు.

فَاسْتَفْتِهِمْ أَلِرَبِّكَ الْبَنَاتُ وَلَهُمُ
الْبَنُونَ ﴿١٤٩﴾ أَمْ خَلَقْنَا الْمَلَائِكَةَ إِنَاثًا وَ
هُمْ شَاهِدُونَ ﴿١٥٠﴾ أَلَا إِنَّهُم مِّنْ
إِفْكِهِمْ لَيَقُولُونَ ﴿١٥١﴾ وَلَدَ اللَّهُ وَ
إِنَّهُمْ لَكَاذِبُونَ ﴿١٥٢﴾ أَصْطَفَى الْبَنَاتِ
عَلَى الْبَنِينَ ﴿١٥٣﴾ مَا لَكُمْ كَيْفَ
تَحْكُمُونَ ﴿١٥٤﴾ أَفَلَا تَذَكَّرُونَ ﴿١٥٥﴾ أَمْ
لَكُمْ سُلْطَانٌ مُّبِينٌ ﴿١٥٦﴾ فَأْتُوا بِكِتَابِكُمْ
إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٥٧﴾

149. వారిని అడుగు; నీ ప్రభువుకైతే కూతుళ్ళూను, వారి కోసమేమో కుమా
రులా? 150.ఏమిటి, మేము దైవదూత లను స్త్రీలుగా పుట్టించామా? దానికి వారుగాని ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారా?
151. వినండి! వారు కేవలం తమ మనోకల్పన ఆధారంగా ఇలా మాట్లాడు తున్నారు. 152 'అల్లాహ్‌కు సంతానం ఉంది' అని. నిశ్చయంగా వారిది అబద్ధ ప్రేలాపన. 153. ఏమిటి, ఆయన కొడుకులకు బదులుగా కూతుళ్ళను
ఇష్టపడ్డాడా? 154. అసలేమైపోయింది మీకు? మీరు ఎందుకిలా తీర్మానించు
కుంటున్నారు? 155. మీరు ఆ మాత్రం మీ విజ్ఞతను ఉపయోగించరా? 156. మీ
దగ్గర స్పష్టమయిన ప్రమాణం ఏదన్నా ఉందా? 157. మీరు చెప్పేదే నిజ
మయితే, మీ గ్రంథాన్ని తీసుకురండి!?

షైతాన్ దుష్ప్రేరణల వల్ల గానీ, మనుషుల వక్రభాష్యాల వల్లగానీ చాలా వరకు అగోచర విషయాల గురించి ఎన్నో భయంకరమైన అపవాదాలు పుట్టుకొస్తాయి. వాటిలో ఒకటి : కొంతమంది దైవానికి సంతానం ఉందని నమ్మటం. ఇది అత్యంత హేయమయిన, నిరాధారమయిన విశ్వాసం. ఒకవేళ దేవుడు తనకు సంతానం అవసరమే అనుకుంటే మగ సంతానమే చేసుకుని ఉండేవాడు కదా! బహుదైవా రాధకులు సయితం ఇష్టపడని ఆడ సంతానాన్ని తన సంతానంగా చేసుకోవలసిన ఖర్మ దైవానికేం పట్టింది?

وَجَعَلُوا بَيْنَهُ وَبَيْنَ الْجِنَّةِ نَسَبًا ۚ وَ
لَقَدْ عَلِمَتِ الْجِنَّةُ إِنَّهُمْ لَمُحْضَرُونَ ﴿١٥٨﴾
سُبْحَانَ اللَّهِ عَمَّا يَصِفُونَ ﴿١٥٩﴾ إِلَّا
عِبَادَ اللَّهِ الْمُخْلَصِينَ ﴿١٦٠﴾ فَإِنَّكُمْ وَمَا
تَعْبُدُونَ ﴿١٦١﴾ مَا أَنْتُمْ عَلَيْهِ
بِفَاتِنِينَ ﴿١٦٢﴾ إِلَّا مَنْ هُوَ صَالِ
الْجَحِيمِ ﴿١٦٣﴾ وَمَا مِنَّا إِلَّا لَهُ مَقَامٌ
مَعْلُومٌ ﴿١٦٤﴾ وَإِنَّا لَنَحْنُ الصَّافُّونَ ﴿١٦٥﴾
وَإِنَّا لَنَحْنُ الْمُسَبِّحُونَ ﴿١٦٦﴾

158. చివరకు వారు అల్లాహ్‌కు – జిన్నులకు మధ్య కూడా బంధుత్వ సంబంధాన్ని ఆపాదించారు. వారు పట్టి తేబడతారన్న విషయం స్వయంగా జిన్ను లకూ తెలుసు. 159. వారు కల్పించే విషయాలకు అల్లాహ్ అతీతుడు, పరి శుద్ధుడు. 160. అల్లాహ్ ఎంపిక చేసు కున్న దాసులు మాత్రమే ఇలాంటి అభూత కల్పనలకు దూరంగా ఉంటారు. 161. మీరుగానీ, మీరు పూజించే (మిథ్యా) దైవాలుగానీ, 162. నిజ దైవం నుండి ఎవరినీ మళ్ళించలేరు – 163. నరక కాగ్నికి ఆహుతి కానున్నవానిని తప్ప! 164. ‘(దైవదూతలము అయిన) మాలో ప్రతి ఒక్కరికీ ఒక నిర్ణీత స్థానం ఉంది. 165. మేము దైవసేవలో వరుసతీరి నిలబడి ఉంటాము. 166. మేము ఆయన పవిత్రతను కొనియాడటంలో నిమగ్నులమై ఉంటాము.’

---

మార్గవిహీనతకు లోనైన జాతులు చివరకు జిన్నాతులను కూడా వదలి పెట్టలేదు. జిన్నాతులు దైవానికి ప్రత్యర్థులనే నమ్మకాన్ని కల్పించారు. జిన్నాతుల చేతుల్లో దుష్ట శక్తులున్నాయని, దైవదూతల చేతుల్లో మంచి శక్తులున్నాయని, ఈ ఉభయవర్గాలు తాము కోరిన వారికి మంచి చేస్తాయని, తాము కోరిన వారిని ఆపదలకు లోను చేస్తాయని వారి అభిప్రాయం.

మానవుడు తన అభూత కల్పనల ఆధారంగా లోకంలో దైవదూతలను పూజిస్తాడు. కాని దైవదూతల పరిస్థితిని చూస్తే వారు ఎంతో వినమ్రతతో దైవసేవలో వరుసలు తీరి నిలబడి ఉన్నారు. వారు కేవలం ఒక్కడైన అల్లాహ్ గొప్పతనాన్ని చాటి చెబుతున్నారు.

167. వారు (అవిశ్వాసులు) ఇలా చెప్పే వారు: 168. 'మా వద్దనే గనక పూర్వీకుల ఉపదేశం ఉండి ఉంటే, 169. మేము కూడా దేవుడు ఎన్నుకున్న దాసుల సరసన ఉండేవారం.' 170. కాని వారు దానిని (ఖుర్ఆన్‌ను) తిరస్కరించారు. సరే! త్వరలోనే వారు తెలుసుకుంటారు. 171. మేము పంపిన మా ప్రత్యేక దాసులకు, ప్రవక్తలకు మేమిచ్చిన మాట ప్రకారం నిర్ణయం ముందే జరిగి పోయింది. 172. నిశ్చయంగా వారే ప్రాబల్యం వహిస్తారు. 173. మా సేనలే విజయం సాధిస్తాయి. 174. కనుక (ఓ ప్రవక్తా!) కొన్నాళ్ళపాటు వారిని ఉపేక్షించు. 175. వాళ్ళను చూస్తూ ఉండు. త్వరలోనే వాళ్ళు కూడా (తమ దుష్పరిణామాన్ని) చూసుకుంటారు.

وَإِنْ كَانُوا لَيَقُولُونَ ﴿١٦٧﴾ لَوْ أَنَّ عِنْدَنَا
ذِكْرًا مِنَ الْأَوَّلِينَ ﴿١٦٨﴾ لَكُنَّا عِبَادَ اللَّهِ
الْمُخْلَصِينَ ﴿١٦٩﴾ فَكَفَرُوا بِهِ فَسَوْفَ
يَعْلَمُونَ ﴿١٧٠﴾ وَلَقَدْ سَبَقَتْ كَلِمَتُنَا
لِعِبَادِنَا الْمُرْسَلِينَ ﴿١٧١﴾ إِنَّهُمْ لَهُمُ
الْمَنْصُورُونَ ﴿١٧٢﴾ وَإِنَّ جُنْدَنَا لَهُمُ
الْغَالِبُونَ ﴿١٧٣﴾ فَتَوَلَّ عَنْهُمْ حَتَّىٰ
حِينٍ ﴿١٧٤﴾ وَأَبْصِرْهُمْ فَسَوْفَ
يُبْصِرُونَ ﴿١٧٥﴾

---

ప్రాచీన కాలంలో యూదులు, ఇతర జాతుల వారు దైవప్రవక్తల సందేశాన్ని తిరస్కరించారని విని అరబ్బులు ఆశ్చర్యం చెందటంతోపాటు, అసహ్యించుకునేవారు. ప్రవక్తలను తిరస్కరించిన వారిని దౌర్భాగ్యులుగా అభివర్ణించేవారు. ఒకవేళ మా వద్దకే గనక దైవప్రవక్త వస్తే మేమతనిని ఆదరిస్తాం, అతనికి అండగా నిలబడతాం అని గొప్పలు చెప్పుకునేవారు. కాని అల్లాహ్ వారి మధ్యలోనే ఒక ప్రవక్తను పంపినప్పుడు వారాయనను తిరస్కరించారు. ఈ తిరస్కారవైఖరిలో తమకూ – పూర్వీకులకు వ్యత్యాసం ఏమీ లేదని నిరూపించుకున్నారు.

సత్యసందేశహరులను జనులు తేలిగ్గా తీసుకుంటారు. వారిని బొత్తిగా విస్మరిస్తారు. సత్యసందేశహరులు ఈ లోకంలో దేవుని సైనికులన్న సంగతిని వారు

మరచిపోతారు. సత్యసందేశహరుల వాక్కు ఎట్టి పరిస్థితిలోనూ సర్వోన్నతంగా ఉంటుంది. వ్యతిరేకులు వారిని ఎంతగా వ్యతిరేకించినాసరే!

176. ఏమిటి, వారు మా శిక్ష కోసం తొందరపెడుతున్నారా? 177. అది వారి ఆవరణలోకి వచ్చి వాలినప్పుడు, దాని గురించి ముందస్తు హెచ్చరిక చేయబడినవారి ప్రాతఃకాలం కడు దుర్భరంగా ఉంటుంది. 178. కనుక (ఓ ప్రవక్తా!) కొంతకాలం పాటు వాళ్ళ నుండి నీ దృష్టిని మరల్చుకో. 179. కాకపోతే వాళ్ళను (ఓ కంట) కనిపెట్టుకుని ఉండు. త్వరలోనేవాళ్ళు స్వయంగా (తమ దుర్గతిని) చూసుకుంటారు. 180. పవిత్రుడు నీ ప్రభువు! గౌరవానికి అధిపతి! వారు కల్పించే కాల్పనిక విషయాలకు అతీతుడు, పరిశుద్ధుడు! 181. దైవ సందేశహరులపై శాంతి వర్షించుగాక! 182. సకల లోకాల ప్రభువగు అల్లాహ్‌కే ప్రశంసలు, పొగడ్తలు శోభిస్తాయి.

أَفَبِعَذَابِنَا يَسْتَعْجِلُونَ ۝١٧٦ فَإِذَا نَزَلَ
بِسَاحَتِهِمْ فَسَاءَ صَبَاحُ الْمُنْذَرِينَ ۝١٧٧
وَتَوَلَّ عَنْهُمْ حَتَّىٰ حِينٍ ۝١٧٨ وَأَبْصِرْ
فَسَوْفَ يُبْصِرُونَ ۝١٧٩ سُبْحَانَ رَبِّكَ
رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ ۝١٨٠ وَسَلَامٌ
عَلَى الْمُرْسَلِينَ ۝١٨١ وَالْحَمْدُ لِلَّهِ رَبِّ
الْعَالَمِينَ ۝١٨٢

---

మీరు గనక నా మాటను వినకపోతే మీపై దైవాగ్రహం విరుచుకుపడుతుందని ప్రవక్తలు జనులను హెచ్చరించేవారు. కాని జనులు దీనిని అవాస్తవం అనుకునేవారు. పైగా ప్రవక్తలను వేళాకోళం చేసేవారు. దీనికి కారణం దైవప్రవక్త వారి కంటికి ఒక సామాన్య మనిషిగా కనిపించటమే.

అయితే ఆ జాతుల వారు ప్రవక్తను ఆట పట్టించిన మరుక్షణమే దైవశిక్ష రాలేదు. ఏ జాతిపైన అయినాసరే శిక్ష అంత తొందరగా రాదు. దేవుడు ఆఖరి గడియ వరకు వారికి అవకాశం ఇస్తాడు. మరో వైపు దైవప్రవక్త కూడా తన సందేశ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసి ఉంటుంది. అందుకే ఓర్పుతో పని చేయమని, అజ్ఞానులను పట్టించుకోరాదని ప్రవక్తలను ఓదార్చటం జరుగుతుంది.

# 38. సాద్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

صٓ وَ الۡقُرۡاٰنِ ذِى الذِّكۡرِؕ ۝۱ بَلِ الَّذِيۡنَ كَفَرُوۡا فِىۡ عِزَّةٍ وَّشِقَاقٍ ۝۲ كَمۡ اَهۡلَكۡنَا مِنۡ قَبۡلِهِمۡ مِّنۡ قَرۡنٍ فَنَادَوۡا وَّلَاتَ حِيۡنَ مَنَاصٍ ۝۳

1. సాద్ – ఉపదేశంతో నిండి ఉన్న ఖుర్‌ఆన్ సాక్షిగా! 2. తిరస్కార వైఖరికి ఒడిగట్టినవారు అహంభావంతో హఠం చేస్తున్నారు. 3. వీరికి పూర్వం మేము ఎన్నో తరాలను అంతమొందించి ఉన్నాము. (అంతిమ ఘడియల్లో) వారు హాహాకారాలు చేయసాగారు. కాని అది రక్షించబడే సమయం కాదయ్యె!

---

మూలంలో 'జిక్ర్' (ఉపదేశం) అనే పదం వచ్చింది. జిక్ర్ అంటే అసలు జ్ఞాపిక అని అర్థం. ఒక సంఘటనగా ముందు నుండీ ఉన్నదానినే సాధారణంగా జ్ఞాపకం చేయటం జరుగుతుంది. కనుక ఖుర్‌ఆన్‌ను జ్ఞాపికతో కూడుకున్న గ్రంథం అనటంలోని ఔచిత్యం ఏమిటంటే, మానవ నైజంలో ముందు నుండే పెనవేసుకుని ఉన్న వాస్తవాలను ఖుర్‌ఆన్ జ్ఞాపకం చేస్తుంది. ఖుర్‌ఆన్‌లోని ఏ విషయం కూడా ఇంతవరకు సత్య విరుద్ధమని, ప్రకృతి విరుద్ధమని రూఢీ కాలేదు. ఇదొక్కటి చాలు – ఖుర్‌ఆన్ నిలువెల్లా సత్యబద్ధమైన గ్రంథమనటానికి. అయినప్పటికీ మానవులలో అనేకులు ఖుర్‌ఆన్‌ను అంగీకరించకపోతే, వారి తిరస్కృతికి మూలకారణం అది వారి మానసిక సమస్యే. వారు తిరస్కరించటమనేది ఏదేని నిదర్శనం వల్ల కాదు, దానిని అంగీకరిస్తే తమ పెత్తనానికి నూకలు చెల్లుతాయేమోనన్న అనుమానంతోనే వారలా చేస్తారు.

పూర్వం అన్ని కాలాల్లోని వివిధ ప్రవక్తల ద్వారా అందజేయబడిన దేవుని ఏకత్వపు సందేశపరంపరలో భాగమే ఖుర్‌ఆన్. వెనుకటి కాలాల్లో ఈ సందేశాన్ని ధిక్కరించిన వారు అంతమొందించబడ్డారు. వర్తమానంలోని తిరస్కారులు మాజీలోని తిరస్కారుల పర్యవసానాన్ని చూసి గుణపాఠం నేర్చుకోవాలి.

وَعَجِبُوۡۤا اَنۡ جَآءَهُمۡ مُّنۡذِرٌ مِّنۡهُمۡ وَقَالَ الۡكٰفِرُوۡنَ هٰذَا سٰحِرٌ كَذَّابٌ ۝۴

4. తమ వద్దకు తమలో నుండే సావధాన పరిచేవాడొకడు రావటం పట్ల వారు ఆశ్చర్యచకితులయ్యారు. అందుకే సత్య

తిరస్కారులు అన్నారు: 'ఇతనొక మాయలమారి. అబద్ధాగ్రేసరుడు. 5. ఏమిటి, ఇతను ఇంతమంది దేవుళ్ళ స్థానంలో ఒకే దేవుణ్ణి చేసుకున్నాడా? ఇది మరీ విచిత్రంగా ఉందే!' 6. వారి సర్దారులు చివాలున లేచి, 'పదండి, మీరు మీ దైవాల (ఆరాధన) పై స్థిరంగా ఉండండి. ఇతను చెప్పేదానిలో ఏదో కిటుకు ఉంది. 7. ఇలాంటి విషయాన్ని మేము వెనుకటి మత ధర్మంలో ఎప్పుడూ వినలేదు. ఇదొక కట్టుకథ తప్ప మరొకటి కాదు. 8. ఏమిటి, మనంద రిలో ఇతనొక్కడిపైనే దైవోపదేశం అవత రించిందా?' అన్నారు. మొత్తానికి వారు నా ఉపదేశం గురించి సంశయంలో పడిపోయారు. అసలు విషయం ఏమి టంటే, వారింతవరకు నా శిక్ష ఎలా ఉంటుందో చవిచూడలేదు.

أَجَعَلَ الْآلِهَةَ إِلَٰهًا وَاحِدًا ۖ إِنَّ
هَٰذَا لَشَيْءٌ عُجَابٌ ﴿٥﴾ وَانطَلَقَ الْمَلَأُ
مِنْهُمْ أَنِ امْشُوا وَاصْبِرُوا عَلَىٰ
آلِهَتِكُمْ ۖ إِنَّ هَٰذَا لَشَيْءٌ يُرَادُ ﴿٦﴾ مَا
سَمِعْنَا بِهَٰذَا فِي الْمِلَّةِ الْآخِرَةِ ۖ إِنْ
هَٰذَا إِلَّا اخْتِلَاقٌ ﴿٧﴾ أَأُنزِلَ عَلَيْهِ
الذِّكْرُ مِن بَيْنِنَا ۚ بَلْ هُمْ فِي شَكٍّ مِّن
ذِكْرِي ۖ بَل لَّمَّا يَذُوقُوا عَذَابِ ﴿٨﴾

---

ఇస్లాం ప్రవక్త (సఅసం) పేరు నేడు చరిత్రలో విశ్వవిఖ్యాతం. ఎందుకంటే తరువాతి కాలపు ఘనమయిన చరిత్ర ఆయనను ఓ యుగ పురుషునిగా నిలబెట్టింది. కాని 1400 ఏళ్ల క్రితం ఆయన మక్కాలో తనను దైవప్రవక్తగా ప్రకటించుకున్నప్పుడు, జనుల కంటికి ఆయన (స) ఒక సాదాసీదా మనిషిలా కనిపించారు. దేవుడు ఆ సామాన్య మనిషిని తన సందేశం కొరకు ప్రవక్తగా ఎన్నుకున్నాడంటే, వారికి నమ్మశక్యం కాలేదు. ఘనమయిన చరిత్ర రూపొందిన మీదట గుడ్డివాడు కూడా ప్రవక్తను తెలుసుకుంటాడు. కాని చరిత్ర కెక్కకముందు ప్రవక్తను ప్రవక్తగా పసిగట్టాలంటే మనిషిలో సహృదయత, సత్యపిపాస ఉండాలి. ఈ దక్షతే అన్ని కాలాల్లోనూ ప్రజల్లో లోపించింది.

దివ్యఖుర్‌ఆన్‌లోని అసాధారణమైన వాక్పటిమ, అనుపమ శైలి ఖుర్‌ఆన్ వ్యతిరేకులను సయితం ముగ్ధుల్ని చేసేది. కాని ఆ ఖుర్‌ఆన్ అవతరించిన ప్రవక్తలోని నిరాడంబరత వారిని అనుమానంలో పడవేసేది. అందుకే వారు ఆ వాక్కును త్రోసిపుచ్చటానికి రకరకాల మాటలనేవారు. ఒక్కోసారి దానిని జాలవిద్యగా చిత్రీ

కరించేవారు. ఒక్కోసారి దాని వెనుక ప్రాపంచిక ఉద్దేశ్యాలు దాగి ఉన్నాయని ఆరోపించేవారు. మన పూర్వీకులు చెప్పింది నిజం కాకపోవటమూను, ఈ సామాన్య మనిషి చెప్పింది నిజం అవటమా? అని ప్రశ్నించేవారు.

"మీ ఆరాధ్య దైవాలపై స్థిరంగా ఉండండి" – అనే వాక్యాన్ని బట్టి అర్థమయ్యే దేమిటంటే ప్రమాణబద్ధమైన ఆధారాల విషయంలో వారు ఓడిపోయారు. అందుకే వారు దురభిమానంతో కూడిన నినాదంపై తమ జాతివారిని కూడగట్టాలనుకున్నారు.

9. ఏమిటి, వారివద్ద శక్తిశాలి, అనుగ్రహ శాలి అయిన నీ ప్రభువు కారుణ్య నిధులుగాని ఉన్నాయా? 10. పోనీ, భూమ్యాకాశాలపై, వాటి మధ్యన ఉన్న వస్తువులన్నింటిపై గల రాజ్యాధిపత్యం వారికి సంక్రమించిందా? అలాగైతే వారు నిచ్చెన వేసి పైకెక్కమను. 11. ఇక్కడ ఓటమిపొందే సైనిక కూటములలో ఈ సైనిక దళం కూడా ఒకటై ఉంటుంది. 12. వీరికి పూర్వం నూహ్ జాతివారు, ఆద్ వారు, మేకులుగల ఫిరౌన్ వారు కూడా సత్యాన్ని త్రోసిపుచ్చారు. 13. సమూద్‌వారు, లూత్ జాతివారు, వన వాసులు కూడా త్రోసిపుచ్చినవారే – వారంతా పెద్ద పెద్ద కూటములుగా వర్థిల్లినవారే. 14. వారంతా ప్రవక్తలను అసత్యవాదులుగా ముద్రవేసి, తిరస్క రించినవారే. అందువల్ల వారిపై నా శిక్ష విరుచుకుపడింది. 15. వీరంతా ఒకే ఒక్క ప్రేలుడు కోసం ఎదురుచూస్తు న్నారు. దరిమిలా వారికి ఎలాంటి విడుపు ఇవ్వటం జరగదు. 16. వారిలా అంటున్నారు: 'మా ప్రభూ! మా భాగ మేదో మాకు లెక్కల దినానికి ముందే ఇచ్చేయ్.'

أَمْ عِندَهُمْ خَزَآئِنُ رَحْمَةِ رَبِّكَ
الْعَزِيزِ الْوَهَّابِ ﴿٩﴾ أَمْ لَهُم مُّلْكُ
السَّمٰوٰتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا
فَلْيَرْتَقُوا فِي الْأَسْبَابِ ﴿١٠﴾ جُندٌ مَّا
هُنَالِكَ مَهْزُومٌ مِّنَ الْأَحْزَابِ ﴿١١﴾
كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَّعَادٌ وَّ
فِرْعَوْنُ ذُو الْأَوْتَادِ ﴿١٢﴾ وَثَمُودُ وَقَوْمُ
لُوطٍ وَّأَصْحٰبُ لْئَيْكَةِ أُولٰٓئِكَ
الْأَحْزَابُ ﴿١٣﴾ إِن كُلٌّ إِلَّا كَذَّبَ
ع الرُّسُلَ فَحَقَّ عِقَابِ ﴿١٤﴾
وَمَا يَنظُرُ هٰٓؤُلَآءِ إِلَّا صَيْحَةً وَّاحِدَةً
مَّا لَهَا مِن فَوَاقٍ ﴿١٥﴾ وَقَالُوا رَبَّنَا
عَجِّل لَّنَا قِطَّنَا قَبْلَ يَوْمِ الْحِسَابِ ﴿١٦﴾

దేవుని మార్గదర్శక కారుణ్యం ప్రతి ఒక్కరికీ లభించదు. ముఖ్యంగా ప్రాపంచిక వైభవం ప్రాప్తమైనవారికి సన్మార్గ భాగ్యం కూడా లభించటం అరుదుగానే ఉంటుంది. ప్రాపంచిక వైభవమే గనక దైవసన్నిధిలో జనులను గొప్పవారిగా నిలబెట్టే మాటైతే, వారు తాము కోరిన వ్యక్తికి దైవకారుణ్యం అందజేసి, తాము కోరినవారిని దానికి దూరం చేసే వారేమో! అయితే దేవుడు తన కారుణ్యాన్ని తన కొలమానం ప్రకారమే పంచి పెడతాడు గాని పదార్థపూజారుల కొలమానం ప్రకారం కాదు.

నీవు ఏ దైవశిక్ష గురించి మమ్మల్ని బెదిరిస్తున్నావో దానిని మాపైకి తీసుకురా అని ప్రవక్తను తిరస్కరించిన వారు చెప్పేవారు. దైవశిక్ష తమపై రాదనే మొండి ధైర్యంతోనే వారలా మాట్లాడేవారు. ఏ విగ్రహాలను చూసుకుని మిమ్మల్ని మీరు సురక్షితంగా భావిస్తున్నారో, ఆ విగ్రహాలను చూసుకునే వెనుకటి జాతులవారు కూడా ప్రవక్తలను ధిక్కరించారు, కాని వారంతా చివరకు అంతమొందించబడ్డారు, అలాంటప్పుడు మిమ్మల్ని మీరెలా కాపాడుకుంటారని చెప్పటం జరిగింది.

17. (ప్రవక్తా!) వారి మాటలపై సంయమనం పాటించు. మా దాసుడయిన దావూదును జ్ఞాపకం చేసుకో. అతను బలశాలి. మా వైపునకు మరలేవాడు కూడా. 18. మేము పర్వతాలను అతని అదుపాజ్ఞలలో ఉంచాము. అవి అతనితో పాటే ఉదయం సాయంత్రం మా పవిత్రతను కొనియాడేవి. 19. పక్షులు కూడా గుమికూడేవి – అవన్నీ దేవుని వైపునకు మరలేవి. 20. మేము అతని సామ్రాజ్యాన్ని బలోపేతం చేశాము. అతనికి వివేకాన్ని అనుగ్రహించాము. వ్యాజ్యాలపై తీర్పు ఇచ్చే దక్షతను వొసగాము.

اِصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَاذْكُرْ عَبْدَنَا
دَاوٗدَ ذَا الْاَيْدِ ۚ اِنَّهٗۤ اَوَّابٌ ﴿۱۷﴾ اِنَّا
سَخَّرْنَا الْجِبَالَ مَعَهٗ يُسَبِّحْنَ بِالْعَشِيِّ وَ
الْاِشْرَاقِ ﴿۱۸﴾ وَالطَّيْرَ مَحْشُوْرَةً ؕ كُلٌّ
لَّهٗۤ اَوَّابٌ ﴿۱۹﴾ وَشَدَدْنَا مُلْكَهٗ وَاٰتَيْنٰهُ
الْحِكْمَةَ وَفَصْلَ الْخِطَابِ ﴿۲۰﴾

---

ధర్మం (దీన్)లో సహనానికి ఉన్న ప్రాధాన్యత అసాధారణమైనది. అయితే సాటి మానవుల తరఫున పెట్టబడే బాధలను సహించేదెవరు? దైవప్రసన్నతను ఆశించేవాడు, దైవస్తోత్రంలో నిమగ్నుడై ఉన్నవాడు మాత్రమే సాటి జనుల తరఫున ఎదురయ్యే కష్టాలను, అవాంఛనీయ విషయాలను ఉత్తమ రీతిలో సహిస్తాడు.

ఈ విషయంలో దైవప్రవక్త హజ్రత్ దావూద్ (అలైహిస్సలాం) సాటిలేని మేటి. దేవుడాయనకు అసాధారణమయిన శక్తిని, అధికారాన్ని ప్రసాదించాడు. కాని ఆయన పరిస్థితి ఎటువంటిదంటే, సర్వకాల సర్వావస్థల్లో ఆయన – ప్రతి వ్యవహారంలోనూ అల్లాహ్ వైపునకు మరలేవారు. ఆయన జగతిలో ప్రతిధ్వనించే దైవస్తోత్రంలో మునిగిపోయేవారు. ఆయన పర్వత ఒడిలో కూర్చుని దైవకీర్తనలో లీనమైపోయే తీరును చూసి పరిసరాలు అచ్చెరువొందేవి. పక్షులు ఆయనతో కలిసి దైవస్తోత్రం చేసేవి. వృక్షాలు, పర్వతాలు కూడా ఆయనతో కలిసి వంతపాడేవి.

అల్లాహ్ హజ్రత్ దావూద్‌కు సుస్థిర ప్రభుత్వం ప్రసాదించాడు. ఈ సుస్థిరత వెనుక దాగి ఉన్న అసలు రహస్యం యుక్తి. అంటే ప్రజా వ్యవహారాలలో, వ్యాజ్యాలలో ఆయన నిత్యం ఎంతో విజ్ఞతతో, దూరదృష్టితో వ్యవహరించేవారు. న్యాయబద్ధంగా కేసులను విచారించేవారు. ఈ సుగుణాలే ఒక వ్యక్తిని ధర్మ పరిపాలకునిగా నిలబెడతాయి.

21. గొడవపడిన వ్యక్తుల సమాచారం గాని నీకు అందిందా? అప్పుడు వారి రువురూ గోడ దూకి సరాసరి అతని ప్రార్థనా గదిలోనికి జొరబడ్డారు. 22. వారు దావూదును సమీపించినపుడు, అతను కించిత్ భయాందోళనకు గుర య్యాడు. వారిలా విన్నవించుకున్నారు: 'తమరు భయపడకండి. మేమిద్దరం ఒక వ్యవహారంలో కక్షి దారులం. మాలో ఒకరు మరొకరిపై దౌర్జన్యం చేశారు. కాబట్టి తమరు మా మధ్యన న్యాయ సమ్మతంగా తీర్పు చేయండి. అన్యాయం చేయకండి. మాకు సరయిన మార్గం చూపండి.'

وَهَلْ أَتٰىكَ نَبَؤُا الْخَصْمِ ۘ إِذْ تَسَوَّرُوا
الْمِحْرَابَ ﴿٢١﴾ إِذْ دَخَلُوا عَلٰى دَاوٗدَ
فَفَزِعَ مِنْهُمْ قَالُوْا لَا تَخَفْ ۚ خَصْمٰنِ
بَغٰى بَعْضُنَا عَلٰى بَعْضٍ فَاحْكُمْ بَيْنَنَا
بِالْحَقِّ وَلَا تُشْطِطْ وَاهْدِنَآ إِلٰى سَوَآءِ
الصِّرَاطِ ﴿٢٢﴾

---

దైవప్రవక్త హజ్రత్ దావూద్ మూడు రోజుల వంతును నిర్ధారించుకున్నారని కథనం. ఒక రోజు రాజ్యవ్యవహారాలు, వ్యాజ్యాలు పర్యవేక్షించటానికి, రెండవ రోజు తన కుటుంబ సభ్యులతో గడపటానికి, మూడవ రోజు అందరి నుండి వేరై పోయి దైవారాధనలో గడపటానికి. ఒక రోజాయన రాజభవనంలోని ఓ ప్రత్యేక గదిలో దైవారాధనలో లీనమై ఉన్నప్పుడు ఇద్దరు వ్యక్తులు అకస్మాత్తుగా గోడ దూకి

ఆ గదిలో ప్రవేశించారు. అది అనూహ్యమైన పరిణామం. అందుకే ఆయన కించిత్ ఆశ్చర్యానికి, భయాందోళనకి కూడా లోనయ్యారు. ఆ ఇద్దరు వ్యక్తులు ఆయనకు అభయమిచ్చారు. తాము ఒక కేసు గురించి హాజరయ్యామని, న్యాయసమ్మతంగా తమ కేసును విచారించమని అభ్యర్థించారు.

إِنَّ هَٰذَآ أَخِى لَهُۥ تِسْعٌ وَتِسْعُونَ
نَعْجَةً وَلِىَ نَعْجَةٌ وَٰحِدَةٌ فَقَالَ
أَكْفِلْنِيهَا وَعَزَّنِى فِى ٱلْخِطَابِ ﴿٢٣﴾ قَالَ
لَقَدْ ظَلَمَكَ بِسُؤَالِ نَعْجَتِكَ إِلَىٰ
نِعَاجِهِۦ ۖ وَإِنَّ كَثِيرًا مِّنَ ٱلْخُلَطَآءِ
لَيَبْغِى بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ إِلَّا ٱلَّذِينَ
ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ وَقَلِيلٌ مَّا
هُمْ ۗ وَظَنَّ دَاوُۥدُ أَنَّمَا فَتَنَّٰهُ فَٱسْتَغْفَرَ
رَبَّهُۥ وَخَرَّ رَاكِعًا وَأَنَابَ ۩ ﴿٢٤﴾ فَغَفَرْنَا
لَهُۥ ذَٰلِكَ ۖ وَإِنَّ لَهُۥ عِندَنَا لَزُلْفَىٰ
وَحُسْنَ مَـَٔابٍ ﴿٢٥﴾

23. 'ఇతను నా సహోదరుడు. ఇతని దగ్గర తొంభై తొమ్మిది ఆడ గొర్రె లుండగా, నా దగ్గర ఒకే ఒక్క ఆడగొర్రె ఉంది. ఈ ఒక్క దానిని కూడా తనకు స్వాధీనపరచమని ఇతనంటున్నాడు. వాక్పటిమ ద్వారా నన్ను లొంగదీసు కున్నాడు.' 24. దావూదు ఇలా అన్నాడు : 'ఇతను నీ ఆడగొర్రెను తన ఆడ గొర్రెల మందలో కలుపుకుంటానని కోరి నీపై అన్యాయానికి ఒడిగట్టాడు. చాలామంది భాగస్వాములు ఇలాగే ఒండొకరిపై జులుం చేస్తూ ఉంటారు. అయితే విశ్వసించి, సత్క్రియలాచరించేవారు మాత్రం ఇలా చేయరు. కాని అలాంటి వారు అరుదుగానే ఉంటారు ...' అంతే! మేము తనను పరీక్షిస్తున్నామన్న ఆలోచన తట్టింది దావూదుకు. వెంటనే అతను క్షమాపణకై తన ప్రభువును అర్థించాడు. సాష్టాంగపడి, ఆయన వైపునకు రుజు వర్తనుడయ్యాడు. 25. తరువాత మేము అతని (పొరపాటు)ని మన్నించాము. నిశ్చయంగా అతను మావద్ద సామీప్యం, మంచి మరలింపు స్థానం పొందినవాడు.

---

వచ్చిన ఆ ఇద్దరు వ్యక్తులు సమర్పించిన వ్యాజ్యం నిజమైన వ్యాజ్యం కాదు. స్వయంగా హజ్రత్ దావూద్ (అ) వల్ల జరిగిన ఒకానొక పొరపాటును ఉపమానపు భాషలో ఎత్తిచూపి, దిద్దుబాటు చేయటానికి వచ్చిన దైవదూతలు వారు. అందుకే ఆ కేసుపై తీర్పు ఇస్తున్నప్పుడు ఆయనకు తన వ్యక్తిగత వ్యవహారం జ్ఞప్తికి వచ్చింది.

దేవుడు తనను పరీక్షిస్తున్నాడని గ్రహించారాయన. వెంటనే దేవుని వైపునకు పశ్చాత్తాపభావంతో మరలి, దైవసన్నిధిలో సాష్టాంగ ప్రణామం చేశారు.

హజ్రత్ దావూద్ (అ)కు ఆ సమయంలో తిరుగులేని రాజ్యాధికారం ఉంది. అయితే ఆయన తన వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులను శిక్షించటం గానీ, వారిని మందలించటంగానీ చేయలేదు. సిసలయిన దైవదాసుల పద్ధతి ఇలాగే ఉంటుంది. ఏ వ్యవహారంలోనూ వారు హఠం చేయరు. తమ పంతమే నెగ్గించుకోవాలన్న మొండితనం ఉండదు. తమలోని దోషాన్ని ఎవరయినా ఎత్తి చూపిస్తే, సహృదయంతో దానిని సంస్కరించుకుంటారు. తమ వద్ద అధికార బలం ఉంది కదా అని వారు సామాన్యులపై అన్యాయంగా కొరడా ఝుళిపించరు. మొరటైన పద్ధతిలో తమ గోడును వినిపించుకున్న వారిని ఈసడించుకోరు.

26. ఓ దావూద్! మేము నిన్ను భువిలో ఖలీఫా (పరిపాలకుని)గా చేశాము. కనుక ప్రజల మధ్యన సత్య (న్యాయ) బద్ధంగా తీర్పుచెయ్యి. కోర్కెల వెనక పరుగెత్తకు. అవి నిన్ను దైవమార్గం నుండి తప్పిస్తాయి. దైవమార్గం నుండి తప్పి పోయినవారికి కఠిన శిక్ష ఉంటుంది. ఎందుకంటే వారు లెక్కల దినాన్ని విస్మరించారు.

يٰدَاوٗدُ اِنَّا جَعَلْنٰكَ خَلِيْفَةً فِي
الْاَرْضِ فَاحْكُمْ بَيْنَ النَّاسِ بِالْحَقِّ وَ
لَا تَتَّبِعِ الْهَوٰى فَيُضِلَّكَ عَنْ سَبِيْلِ
اللّٰهِ ؕ اِنَّ الَّذِيْنَ يَضِلُّوْنَ عَنْ سَبِيْلِ
اللّٰهِ لَهُمْ عَذَابٌ شَدِيْدٌۢ بِمَا نَسُوْا يَوْمَ
الْحِسَابِ ﴿۲۶﴾ ع

---

ఒక పరిపాలకుడు సదా రెండు విషయాలకు నడుమ ఉంటాడు. అతను వ్యవహారాలపై తీర్పు తన మనోవాంఛల కనుగుణంగానయినా ఇస్తాడు లేదా సత్య (న్యాయ)బద్ధంగానయినా తీర్పు ఇస్తాడు. మనోవాంఛల కనుగుణంగా తీర్పులిచ్చిన పరిపాలకుడు మార్గం తప్పుతాడు. దైవ సన్నిధిలో అతను గట్టిగా నిలదీయబడతాడు. దీనికి భిన్నంగా సత్యానికి, న్యాయానికి కట్టుబడి తీర్పులిచ్చిన రాజ్యాధికారి రుజు మార్గాన ఉంటాడు. దైవసన్నిధిలో అలాంటి పరిపాలకుడు లెక్కలేనన్ని బహుమానా లకు అర్హుడుగా నిలబడతాడు.

ఈ నిర్దేశిక నియమావళి ఒక పరిపాలకునికి వర్తించినట్లే ఒక సామాన్య మానవునికి కూడా వర్తిస్తుంది. ప్రతి వ్యక్తీ తన కార్యాచరణ పరిధిలో ఉంటూ ఈ ఆయతులో సూచించబడిన విధంగానే చేయాలి.

وَمَا خَلَقْنَا السَّمَآءَ وَالْاَرْضَ وَمَا
بَيْنَهُمَا بَاطِلًا ۚ ذٰلِكَ ظَنُّ الَّذِيْنَ
كَفَرُوْا ۚ فَوَيْلٌ لِّلَّذِيْنَ كَفَرُوْا مِنَ
النَّارِ ﴿٢٧﴾ اَمْ نَجْعَلُ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ كَالْمُفْسِدِيْنَ فِى
الْاَرْضِ ۫ اَمْ نَجْعَلُ الْمُتَّقِيْنَ
كَالْفُجَّارِ ﴿٢٨﴾ كِتٰبٌ اَنْزَلْنٰهُ اِلَيْكَ
مُبٰرَكٌ لِّيَدَّبَّرُوْٓا اٰيٰتِهٖ وَلِيَتَذَكَّرَ اُولُوا
الْاَلْبَابِ ﴿٢٩﴾

27. మేము ఆకాశాన్ని, భూమిని, వాటి మధ్యనున్న వాటిని నిరర్థకంగా సృష్టించ లేదు. ఇది సత్యతిరస్కారుల ఊహ మాత్రమే. కనుక సత్యతిరస్కారులకు అగ్ని ద్వారా వినాశం ఖాయం. 28. ఏమిటి, మేము విశ్వసించి సదాచరణ చేసే వారిని, భువిలో విధ్వంసం సృష్టించే వారిలా చేసేస్తామా? లేక దైవభీతి పరాయణులను అక్రమార్కుల మాదిరిగా చేసేస్తామా? 29. (ప్రవక్తా!) మేము నీ వైపు అవతరింపజేసిన శుభప్రదమైన గ్రంథమిది – ప్రజలు దీని వచనాలపై యోచన చేయాలని! బుద్ధి జీవులు దీనిద్వారా హితబోధ గ్రహించాలని!!

---

ప్రపంచంలోని వస్తువులపై యోచన చేసినప్పుడు బోధపడే దేమిటంటే ఈ విశ్వవ్యవస్థ అంతా అత్యంత వివేకవంతమైన పునాదులపై నెలకొని ఉంది. అదొక అస్తవ్యస్తమయిన వ్యవస్థగా ఉన్నా ఎవరూ ఏమీ చేయలేరు. కాని అది ఎంతో సమంజసమైన రీతిలోనే స్థిరపరచబడటం చూస్తే ఈ జగతిని సృష్టించినవాడు దీనిని లక్ష్యబద్ధంగా చేశాడని విదితమవుతోంది. మరలాంటప్పుడు ఆరంభంలో లక్ష్యబద్ధంగా ఉన్న ప్రపంచం అంతంలో లక్ష్య రహితం ఎలా అవుతుంది?

ఇదే విధంగా – ఈ ప్రపంచంలో ప్రతి మనిషీ స్వేచ్ఛాపరుడు, స్వయంప్రతిపత్తి కలవాడు. అయితే జనులలో ఒకడు వాస్తవాన్ని ఒప్పుకుంటాడు. తన వద్ద ఉన్న స్వేచ్ఛాధికారాన్ని ఉపయోగించి తనను తాను సత్యానికి, న్యాయానికి నిబద్ధుడ్ని చేసుకుంటాడు. దీనికి భిన్నంగా మరో వ్యక్తి వాస్తవాన్ని ఒప్పుకోడు. అతను అడ్డూ ఆపూలేకుండా ఇష్టానుసారం మాట్లాడతాడు. ఇష్టానుసారం చేస్తాడు. అలాంటప్పుడు వారిద్దరి పర్యవసానం ఒకే విధంగా ఉంటుందంటే బుద్ధి అంగీకరించదు.

ప్రపంచంలోని ఈ పరిస్థితుల స్వరూపాన్ని దృష్టియందుంచుకున్నప్పుడు జీవితానికి సంబంధించి ఖుర్‌ఆన్ చెప్పేదే యదార్థానికి అనుగుణంగా కనిపిస్తుంది. జీవితానికి సంబంధించి ప్రజలు చెప్పేది యదార్థానికి అనుగుణంగా ఉండదు.

وَوَهَبْنَا لِدَاوٗدَ سُلَيْمٰنَ ؕ نِعْمَ الْعَبْدُ ؕ
اِنَّهٗۤ اَوَّابٌ ﴿۳۰﴾ اِذْ عُرِضَ عَلَيْهِ
بِالْعَشِيِّ الصّٰفِنٰتُ الْجِيَادُ ﴿۳۱﴾ فَقَالَ اِنِّيْۤ
اَحْبَبْتُ حُبَّ الْخَيْرِ عَنْ ذِكْرِ رَبِّيْ ۚ
حَتّٰى تَوَارَتْ بِالْحِجَابِ ﴿۳۲﴾ رُدُّوْهَا
عَلَيَّ ؕ فَطَفِقَ مَسْحًۢا بِالسُّوْقِ وَ
الْاَعْنَاقِ ﴿۳۳﴾

30. మేము దావూదుకు సులైమానును
ప్రసాదించాము. అతనొక ఉత్తముడైన
దాసుడు. తన ప్రభువు వైపునకు
అత్యధికంగా మరలేవాడు. 31. ఒక
నాడు సాయంత్రంపూట అతని ముందు
వేగంగా పరుగెత్తే మేలుజాతి అశ్వాలు
ప్రదర్శించబడినపుడు 32 అతనిలా
అన్నాడు : 'నేను ఈ సంపదపై గల
మక్కువ కారణంగా నా ప్రభువు
ధ్యానాన్ని విస్మరించాను.' ఈలోగా
సూర్యుడు తెరచాటుకు వెళ్ళిపోయాడు.
33. 'వాటిని మళ్లీ నా వద్దకు తీసుకు
రండి' (అని ఆదేశించాడు సులైమాన్).
తరువాత వాటి పిక్కలను, మెడలను
(ఆప్యాయంగా) నిమిరాడు.

---

దావూదు కుమారుడైన హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) ఒక మహా సామ్రాజ్యానికి అధిపతి. ఒక రోజు ఆయన సైన్యాధికారులు, శిక్షణ పొందిన గుర్రాలు ఆయన ముందు సమర్పించబడ్డాయి. ఆ తరువాత ఆ గుర్రాల పరుగుపోటీ జరిగింది. కడకు ఆ గుర్రాలు పరుగులు తీస్తూ చాలా దూరం వెళ్ళి వచ్చాయి.

ఈ రకమయిన దృశ్యం మనోరంజకంగా ఉంటుంది. వాటిని చూసిన సాధారణ మనిషి గర్వానికి లోనయ్యే అవకాశం ఉంటుంది. కాని సులైమాన్ (అలైహిస్సలాం) మాత్రం గర్వానికి లోనవలేదు. ఈ దృశ్యాన్ని చూసి ఆయన దైవనామాన్ని స్మరించారు. నేనీ గుర్రాలను నా వైభవం కోసం గాక, దేవుని కొరకే పెంచుతున్నానన్నారాయన. గుర్రం రూపంలో ఆయనకు దేవుని గొప్ప కార్యనైపుణ్యం కానవచ్చింది. అందుకే ఆయన దేవుని ఔన్నత్యాన్ని అంగీకరిస్తూ గుర్రాల మెడలను, పిక్కలను ఆప్యాయంగా నిమరసాగారు – విశ్వాసి ప్రతి వస్తువులోనూ దేవుని వైభవాన్ని వీక్షిస్తాడు. అవిశ్వాసి మాత్రం ప్రతి దానిలోనూ తన గొప్పతనాన్ని చూస్తాడు.

وَلَقَدْ فَتَنَّا سُلَيْمٰنَ وَاَلْقَيْنَا عَلٰى كُرْسِيِّهٖ
جَسَدًا ثُمَّ اَنَابَ ﴿۳۴﴾ قَالَ رَبِّ

34. మేము సులైమానును పరీక్షించాము.
మేము అతని సింహాసనంపై ఒక (మృత)
దేహాన్ని పడవేశాము. తరువాత అతను
(అందలి పరమార్థాన్ని గ్రహించి) మా

వైపు మరలాడు. 35. ఈ విధంగా
ప్రార్థించాడు: 'నా ప్రభూ! నన్ను
క్షమించు, నా తరువాత వేరెవరికీ
శోభాయమానం కాజాలని గొప్ప
సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు.
నిశ్చయంగా నీవు గొప్ప ప్రదాతవు.'
36. అందువల్ల మేము గాలులను అతని
అదుపాజ్ఞలలో ఉంచాము. అవి అతని
ఆజ్ఞానుసారం – అతను కోరిన చోటికి
– సుతిమెత్తగా వీచేవి. 37. జిన్నులను
కూడా మేము అతని నియంత్రణలో
ఉంచాము. అన్ని రకాల భవన నిర్మా
తలు వారు. (సముద్రంలో మునకలు
వేసి ముత్యాలు తదితర ఆభరణాలను
తెచ్చే) గజ ఈతగాళ్ళు వారు. 38.
సంకెళ్ళతో బంధించబడిన (పొగరు
బోతు) జిన్నాతులు కూడా ఉండేవి. 39.
(అతనితో ఇలా అన్నాము) 'ఇది మా
వరప్రసాదం. దీనిని నీవు ఇతరులకు
ఇచ్చినా లేక నీవద్దనే ఉంచుకున్నా (అది
నీ ఇష్టం), నీ నుండి లెక్క తీసుకోబడదు.'
40. నిశ్చయంగా అతనికి మా వద్ద
సామీప్యం ఉంది. సత్పరిణామం కూడా.

اغْفِرْ لِي وَهَبْ لِي مُلْكًا لَّا يَنۢبَغِي لِأَحَدٍ
مِّنۢ بَعْدِيٓ ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ﴿٣٥﴾
فَسَخَّرْنَا لَهُ الرِّيحَ تَجْرِي بِأَمْرِهِ
رُخَآءً حَيْثُ أَصَابَ ﴿٣٦﴾ وَالشَّيٰطِينَ
كُلَّ بَنَّآءٍ وَّغَوَّاصٍ ﴿٣٧﴾ وَّاٰخَرِينَ
مُقَرَّنِينَ فِي الْأَصْفَادِ ﴿٣٨﴾ هٰذَا
عَطَآؤُنَا فَامْنُنْ أَوْ أَمْسِكْ بِغَيْرِ
حِسَابٍ ﴿٣٩﴾ وَإِنَّ لَهُ عِنۡدَنَا لَزُلْفٰى وَ
حُسْنَ مَاٰبٍ ﴿٤٠﴾ ع

---

ప్రతి మనిషి వల్ల తప్పు జరుగుతుంది. అయితే సజ్జనులైన దేవుని దాసుల పాలిట వారి తప్పు గొప్ప మేలుగా పరిణమిస్తుంది. ఎందుకంటే తప్పు జరిగినప్పుడు వారు ఎంతో అణకువతో తమ ప్రభువు వైపునకు మరలుతారు. ఆ తరువాత గొప్ప బహుమానానికి అర్హత సంపాదిస్తారు.

హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) ద్వారా కూడా ధర్మశాస్త్ర అన్వయింపుకు సంబంధించిన పొరపాటు ఏదో జరిగింది. తన పొరపాటు తెలిసిరాగానే ఆయన పశ్చాత్తాపభావంతో తన ప్రభువు వైపునకు మరలారు. కడు దీనంగా ప్రార్థించారు. అల్లాహ్ ఆయన తప్పిదాన్ని మన్నించి, గొప్ప సామ్రాజ్యాధికారాన్ని ప్రసాదించాడు. మరే మనిషికీ ఇవ్వని అధికారాలను ఆయనకు ఇచ్చాడు.

41. మా దాసుడయిన అయ్యూబును తలచుకో. 'షైతాన్ నన్ను క్షోభకు, బాధకు లోను చేశాడు' అని అతను తన ప్రభువుకు నివేదించుకున్నప్పుడు, 42 'నీ కాలిని నేలమీద కొట్టు. ఇదిగో చల్లని నీరు. స్నానం చేయటానికి, త్రాగ టానికీను' (అని మేము సూచించాము).
43. మేమతనికి అతని పరివారమంతటినీ ప్రసాదించాము. వారితో పాటు మరి అంతమందిని కూడా మా ప్రత్యేక కృపతో అనుగ్రహించాము – విజ్ఞులకు గుణ పాఠ సూచనగా! 44. (ఇంకా మేమతనికి ఈ విధంగా సూచించాము) : 'నీ చేత్తో ఒక గడ్డి పరకల కట్టను తీసుకుని కొట్టు. ప్రమాణభంగానికి పాల్పడకు.' నిశ్చ యంగా మేమతనిని ఓపికలో అందెవేసిన చేయిగా కనుగొన్నాము. అతను అమోఘ మైన దాసుడు! తన ప్రభువు వైపునకు అత్యధికంగా మరలేవాడు!!

وَاذْكُرْ عَبْدَنَآ أَيُّوبَ ۘ إِذْ نَادَىٰ
رَبَّهُۥٓ أَنِّى مَسَّنِىَ ٱلشَّيْطَٰنُ بِنُصْبٍ وَ
عَذَابٍ ﴿٤١﴾ ٱرْكُضْ بِرِجْلِكَ ۖ هَٰذَا
مُغْتَسَلٌۢ بَارِدٌ وَشَرَابٌ ﴿٤٢﴾ وَوَهَبْنَا
لَهُۥٓ أَهْلَهُۥ وَمِثْلَهُم مَّعَهُمْ رَحْمَةً مِّنَّا
وَذِكْرَىٰ لِأُو۟لِى ٱلْأَلْبَٰبِ ﴿٤٣﴾ وَخُذْ
بِيَدِكَ ضِغْثًا فَٱضْرِب بِّهِۦ وَلَا تَحْنَثْ ۗ
إِنَّا وَجَدْنَٰهُ صَابِرًا ۚ نِّعْمَ ٱلْعَبْدُ ۖ
إِنَّهُۥٓ أَوَّابٌ ﴿٤٤﴾

---

హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) ఇస్రాయీల్ సంతతికి చెందిన ప్రవక్తలలో ఒకరు. బహుశా క్రీ.పూ. 9వ శతాబ్దికి చెందిన ప్రవక్త. ఆయనకు దేవుడు పుష్కలంగా సిరిసంపదలను, సంతానాన్ని ప్రసాదించాడు.అయితే ఆయన ప్రాపంచిక వ్యామోహంలో చిక్కుకుపోకుండా దైవారాధన పట్ల అమితంగా శ్రద్ధ వహించేవారు. జనులను దైవమార్గం వైపునకు పిలిచేవారు.

ఆయన గారి సిరిసంపదలను చూసి జనులు అపార్థం చేసుకున్నారు. ఇంత ధనం ఉన్నప్పుడు ఎవరయినా ధార్మికుడుగా రాణించటంలో గొప్పేముంది? మాకే గనక అంత ధనం ఉంటే మేము కూడా ధర్మావలంబనలో ఆయనతో పోటీపడేవారం అని కొంతమంది చెప్పుకున్నారు. ఇలాంటి వారికి గుణపాఠం నేర్పేందుకు దేవుడు ప్రవక్త అయ్యూబుపై కటిక దారిద్ర్యాన్ని, దీనావస్థను విధించాడు. అయినాసరే ఆయన దైవదాస్యం చేయటంలో ఏ లోటూ రానివ్వలేదు. "దేవుడే సిరిసంపదలను ప్రసాదించాడు. దేవుడే తిరిగి తీసుకున్నాడు. దైవనామం శుభదాయకం" అని ఆయన అనేవారు.

దుష్టజనులు అప్పటికీ శాంతించలేదు. సంపద పోగొట్టుకోవటం ఒక్కటే పరీక్ష కాదని, మనిషి శారీరకంగా రోగిష్టిగా మారి ఆ స్థితిలో సహనభావం కలిగి ఉండటమే సిసలయిన పరీక్ష అని వారన్నారు. దేవుడు వారికి ఆ దృష్టాంతాన్ని కూడా చూపించాడు. హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం)కు తీవ్రమయిన చర్మవ్యాధి సోకింది. ఆయన శరీరమంతా పుండ్లు పడ్డాయి. అయినప్పటికీ ఆయన అత్యుత్తమమైన రీతిలో ఓర్పు వహించారు. దేవుని పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉన్నారు. ఈ పరీక్షలో కూడా హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) ఉత్తీర్ణులయ్యారని ప్రజలు గ్రహించిన మీదట అల్లాహ్ ఆయన కొరకు ఒక నీటి ఊటను ప్రవహింపజేశాడు. ఆ నీటితో స్నానం చేయగానే ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరింది. ఆస్తిపాస్తులు, ఆలుబిడ్డలు కూడా మునుపటికంటే అధికంగా ప్రసాదించబడ్డాయి.

హజ్రత్ అయ్యూబ్ (అలైహిస్సలాం) ఏదో విషయంలో భార్యపై మండిపడ్డారు. తనకు స్వస్థత చేకూరిన పిదప తన ఇల్లాలికి నూరు కొరడా దెబ్బలు కొడతానని ఆయన ఒట్టేసుకున్నారు. ఆ ప్రమాణం భంగం కాకుండా ఉండేందుకు దేవుడాయనకు ఒక ఉపాయం సూచించాడు – ఒక చీపురు కట్ట తీసుకో. ఆ చీపురు కట్టలో నూరు గడ్డిపరకలు ఉండేలా చూడు. ఆ కట్టతో ఒకసారి నీ భార్యను నెమ్మదిగా కొట్టు. నీవు చేసిన ప్రమాణం పూర్తవుతుంది. దీనినిబట్టి ప్రత్యేక పరిస్థితుల్లో ఇలా పార దర్శకంగా వ్యవహరించటం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. అయితే అది షరీఅత్ పరమైన ఆదేశాన్ని అధర్మంగా చేసేదై ఉండరాదు.

దేవుడు ఏ దాసుడినయినా పరీక్షించినప్పుడు, ఆ దాసుడు ఏ మాత్రం తటపటాయించకుండా దైవానికి అర్పించుకున్నట్లయితే అలాంటి దాసుణ్ణి మరింతగా అనుగ్రహిస్తాడు.

45. ఇంకా మా దాసులయిన ఇబ్రాహీమ్, ఇస్హాఖ్ యాఖూబులను మననం చేసుకో. వారంతా సిద్ధహస్తులు, దార్శనికత కలవారు. 46. మేము వారిని ఒక ప్రత్యేక విషయం కొరకు ప్రత్యేకించుకున్నాము – అదే పరలోక స్మరణ. 47. వారంతా మా వద్ద ఎన్నుకోబడినవారు, అత్యుత్తమ శ్రేణికి చెందినవారు. 48. ఇస్మాయీల్, అల్ యస్అ, జుల్‌కిఫ్లలను కూడా జ్ఞప్తికి తెచ్చుకో. వీరంతా ఉన్నత శ్రేణికి చెందినవారే.

وَاذْكُرْ عِبٰدَنَآ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ
وَيَعْقُوْبَ اُولِي الْاَيْدِيْ وَ
الْاَبْصَارِ ﴿٤٥﴾ اِنَّآ اَخْلَصْنٰهُمْ بِخَالِصَةٍ
ذِكْرَى الدَّارِ ﴿٤٦﴾ وَاِنَّهُمْ عِنْدَنَا
لَمِنَ الْمُصْطَفَيْنَ الْاَخْيَارِ ﴿٤٧﴾ وَاذْكُرْ
اِسْمٰعِيْلَ وَالْيَسَعَ وَذَا الْكِفْلِ ۗ وَكُلٌّ
مِّنَ الْاَخْيَارِ ﴿٤٨﴾

ఇక్కడ కొంతమంది ప్రవక్తల పేర్లు ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది. వారంతా చేతులు, కళ్లూ కలవారు. అంటే వారు బాహుబలం కలవారు, నిశిత దృష్టి కలవారన్నమాట! ఒకవైపున శారీరక బలం కలిగి ఉండటంతోపాటు, మరో వైపు వారు ప్రతి విషయాన్ని తరచి చూసేవారు. ఆయా వస్తువుల వాస్తవికతకు సంబంధించి ఓ ఖచ్చితమయిన అభిప్రాయం ఏర్పరచుకునేవారు. అందుకే దేవుడు వారిని సందేశకార్యం కొరకు ఎన్నుకున్నాడు.

దేవుడు తన దాసులలో నుండి కొందరిని ఎందు నిమిత్తం ప్రత్యేకంగా ఎన్నుకుంటాడు? పరలోకంలో సుఖశాంతుల నిలయం గురించి జ్ఞాపకం చేయటానికి! మనిషి సిసలయిన గమ్యస్థానం పరలోకమని, దానికోసమే ఈ లోకంలో మానవుడు సాధన చేయాలని, ఇదే మనిషి ముందున్న అతిపెద్ద సమస్య అని ప్రవక్తలు బోధిస్తారు. మానవాళి సాఫల్యం కొరకు వారు శాయశక్తులా కృషి చేస్తారు.

49. ఇదొక ఉపదేశం! నిశ్చయంగా దైవభీతిపరుల కొరకు మంచి నివాస స్థానం ఉంటుంది. 50. శాశ్వతమయిన స్వర్గవనాలుంటాయి. వాటి ద్వారాలు తెరచుకుని ఉంటాయి. 51.వాటిలో వారు దర్జాగా దిండ్లకు ఆనుకుని కూర్చుని ఉంటారు. ఎన్నో పండ్లను, పానీయాలను కోరి తెప్పించుకుంటూ ఉంటారు. 52. వారివద్ద బిడియపడే వాలుకనులు గల సమవయస్కులైన సుందరాంగులు ఉంటారు. 53. లెక్కల దినం రావటం గురించి మీతో చేయబడే వాగ్దానమిది. 54. నిశ్చయంగా ఇది మేమిచ్చే ఉపాధి. ఇది ఎన్నటికీ తరగనిది.

هٰذَا ذِكْرٌ ۚ وَاِنَّ لِلْمُتَّقِيْنَ لَحُسْنَ
مَاٰبٍ ﴿٤٩﴾ جَنّٰتِ عَدْنٍ مُّفَتَّحَةً لَّهُمُ
الْاَبْوَابُ ﴿٥٠﴾ مُتَّكِـِٕيْنَ فِيْهَا يَدْعُوْنَ
فِيْهَا بِفَاكِهَةٍ كَثِيْرَةٍ وَّشَرَابٍ ﴿٥١﴾
وَعِنْدَهُمْ قٰصِرٰتُ الطَّرْفِ اَتْرَابٌ ﴿٥٢﴾
هٰذَا مَا تُوْعَدُوْنَ لِيَوْمِ الْحِسَابِ ﴿٥٣﴾ اِنَّ
هٰذَا لَرِزْقُنَا مَا لَهٗ مِنْ نَّفَادٍ ﴿٥٤﴾

---

దైవోపదేశం కొరకు తమ హృదయ కవాటాలను తెరచిన వారి కొరకే స్వర్గ ద్వారాలు తెరువబడతాయి. దేవుడు ప్రత్యక్షంగా తేజరిల్లక ముందే దైవానికి భయపడిన వారికే స్వర్గవనాలుంటాయి. వారు పరలోకంలోని శాశ్వతమైన అనుగ్రహభాగ్యాలలో భాగస్వాములు.

స్వర్గంలో ప్రాప్తించే ఏ వరప్రసాదాలు ఖుర్ఆన్‌లో ప్రస్తావనకు వచ్చాయో అవన్నీ ప్రపంచంలో కూడా మనిషికి లభిస్తాయి. కాని రెండింటిలోనూ చాలా పెద్ద

వ్యత్యాసం ఉంటుంది. ప్రాపంచిక వరప్రసాదాలు తాత్కాలికమైనవి, పరిమితమైనవి. పారలౌకిక వరప్రసాదాలు శాశ్వతమైనవి, అనంతమైనవి. మరో విశేషమేమిటంటే ప్రపంచంలో మనిషికి ఉండే భయం, చీకూ, చింత స్వర్గంలో ఉండవు.

55. ఇదీ (సజ్జనుల) సంగతి. ఇక తలబిరుసుల విషయానికి వస్తే, వారికి బహుచెడ్డ నివాసముంటుంది. 56. అంటే, నరకం. దానికి వారు ఆహుతి అవుతారు. ఎంత చెడ్డ స్థలం అది! 57. ఇది మరిగే నీరు, చీము నెత్తురు. వారు దాని రుచి చూడవలసి ఉంటుంది. 58. ఇలాంటివే మరెన్నో (శిక్షలు) ఉంటాయి. 59. అదిగో, మరో గుంపు మీ వద్దకు దూసుకుని వస్తోంది! వారికెలాంటి స్వాగత సన్నాహాలు లేవు. (ఎందుకంటే) వారు నరకానికి ఆహుతి కావలసిన వారు. 60.వారు వీళ్ళతో ఇలా అంటారు: 'అసలు స్వాగతానికి నోచుకోనిది మీరే. అసలు మాకు ఈ దుస్థితిని తెచ్చి పెట్టింది కూడా మీరేగా!' ఎంత దుర్భర మైన చోటు అది!! 61. వారిలా అంటారు : 'మా ప్రభూ! మాకు ఈ స్థితిని తెచ్చి పెట్టిన వానికి నరకంలో రెట్టింపు శిక్ష విధించు.' 62. వారింకా ఇలా అంటారు :'అరె! మనం దుష్టులుగా జమకట్టిన వారు మనకిక్కడ కనిపించటం లేదే!? 63. ఏమిటి, మనం వాళ్ళను నవ్వు లాటగా తీసుకున్నామా? లేక మన దృష్టి వారి నుండి తొలగిపోతోందా?' 64. నరకవాసుల మధ్య ఘర్షణ తప్పక జరుగుతుందనేది మాత్రం నిజం.

هٰذَا ۚ وَإِنَّ لِلطّٰغِينَ لَشَرَّ مَاٰبٍ ۝٥٥
جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۚ فَبِئْسَ الْمِهَادُ ۝٥٦
هٰذَا ۙ فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ۝٥٧ وَ
اٰخَرُ مِنْ شَكْلِهٖٓ أَزْوَاجٌ ۝٥٨ هٰذَا فَوْجٌ
مُّقْتَحِمٌ مَّعَكُمْ ۚ لَا مَرْحَبًا بِهِمْ ۗ إِنَّهُمْ
صَالُوا النَّارِ ۝٥٩ قَالُوا بَلْ أَنْتُمْ ۗ لَا
مَرْحَبًا بِكُمْ ۗ أَنْتُمْ قَدَّمْتُمُوهُ لَنَا ۚ
فَبِئْسَ الْقَرَارُ ۝٦٠ قَالُوا رَبَّنَا مَنْ
قَدَّمَ لَنَا هٰذَا فَزِدْهُ عَذَابًا ضِعْفًا فِي
النَّارِ ۝٦١ وَقَالُوا مَا لَنَا لَا نَرٰى رِجَالًا
كُنَّا نَعُدُّهُمْ مِّنَ الْأَشْرَارِ ۝٦٢
أَتَّخَذْنٰهُمْ سِخْرِيًّا أَمْ زَاغَتْ عَنْهُمُ
الْأَبْصَارُ ۝٦٣ إِنَّ ذٰلِكَ لَحَقٌّ تَخَاصُمُ
أَهْلِ النَّارِ ۝٦٤ ع

నరకం అంతులేని యాతనా స్థలం. ప్రపంచంలో తలబిరుసులుగా వ్యవహరించినవారు, సత్యాన్ని త్రోసిపుచ్చినవారు నరకంలో సమీకరించబడినప్పుడు ఒకవైపు నుండి నాయకులు – మరో వైపు నుండి వారి అనుయాయులు పరస్పరం నిందించుకుంటారు. ప్రపంచంలో తమ లీడర్ల అండ చూసుకుని గర్వంతో విర్రవీగినవారు అక్కడ తమ పర్యవసానం చూసుకుని అసహనంతో వారిని శపిస్తారు. ఆ దృశ్యమే ఈ సూక్తులలో క్లుప్తంగా చిత్రీకరించబడింది.

సత్యాన్ని త్రోసిపుచ్చినవారు పరలోకంలో తమ దుష్పరిణామాన్ని చూసుకున్నప్పుడు ప్రపంచంలో సత్యాన్ని సమర్థించి తమ చేత ఎగతాళి చేయబడిన వారిని స్మరించుకుంటారు.

ఒకప్పుడు ఈ తిరస్కారులు తమను సత్యావలంబీకులుగా భావించుకుని సత్య ప్రేమికులనే అసత్యవాదులుగా చిత్రీకరించేవారు. కాని పరలోకంలో వ్యవమారం తిరగబడుతుంది. ప్రపంచంలో తాము కించపరచిన వారే పరలోకంలో సాఫల్యం పొందటం చూసి నివ్వెరపోతారు.

65. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'నేను కేవలం భయబోధ చేసేవాడను మాత్రమే. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ఆయన ఒకే ఒక్కడు. ఆయన ఎదురులేని వాడు. 66. ఆయన భూమ్యాకాశాలకు, వాటి మధ్యనున్న వాటన్నింటికీ ప్రభువు. ఆయన శక్తిశాలి, క్షమాశీలి.' 67. ఇలా అను : 'అదొక మహావార్త! 68. దానిపట్ల మీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. 69. ఊర్ధ్వలోకాల సదస్సులో (మానవ సృష్టి గురించి) అక్కడి వారి మధ్య వివాదం తలెత్తినప్పుడు ఏం జరిగిందో నాకేమీ తెలియదు. 70. నేను స్పష్టంగా సావధాన పరచేవాడను గనకనే నా వద్దకు దివ్య వాణి (వహీ) వస్తుంది.'

قُلْ إِنَّمَا أَنَا مُنذِرٌ ۖ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا
اللَّهُ الْوَاحِدُ الْقَهَّارُ ﴿٦٥﴾ رَبُّ
السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا
الْعَزِيزُ الْغَفَّارُ ﴿٦٦﴾ قُلْ هُوَ نَبَأٌ
عَظِيمٌ ﴿٦٧﴾ أَنتُمْ عَنْهُ مُعْرِضُونَ ﴿٦٨﴾ مَا
كَانَ لِيَ مِنْ عِلْمٍ بِالْمَلَإِ الْأَعْلَىٰ إِذْ
يَخْتَصِمُونَ ﴿٦٩﴾ إِن يُوحَىٰ إِلَيَّ إِلَّا أَنَّمَا
أَنَا نَذِيرٌ مُّبِينٌ ﴿٧٠﴾

---

ఆదం సృష్టించబడినప్పుడు ఇబ్లీస్ చేసిన వాదన ఈ సూక్తులలో ప్రస్తావనకు వచ్చింది.

షైతాన్ మొదటి రోజు నుండే మనిషి పాలిట బద్ధ విరోధిగా తయారయ్యాడని ఖుర్ఆన్ చెబుతోంది. వాడు మోసపూరితమయిన మాటలతో ఆదం సంతతిని కవ్విస్తాడు. అందుకే మనిషి షైతాన్ విషయంలో కడు అప్రమత్తంగా ఉండాలి. అతని మాయోపాయాల నుండి తప్పించుకుంటూ ఉండాలి. ఆదం పుట్టించబడినప్పుడు షైతాన్ చేసిన వాదన గురంచి అంతిమ దైవప్రవక్త (సఅసం)కు వహీ (దివ్యవాణి) ద్వారా తెలియపరచబడింది. ఎందుకంటే ఈ గొడవ జరిగినప్పుడు ఊర్ధ్వలోకాలలో అంతిమ దైవప్రవక్త (సఅసం) లేరు.

షైతాన్ క్షణం క్షణం మనిషిని వెంటాడుతూ ఉంటాడన్న విషయాన్ని మనిషి గుర్తుంచుకోవాలి. వాడు మనిషి ఆలోచనల్లో, భావాలు భావనలలో పాదరసంలా ప్రవహిస్తూ అతనిని పెడదారి పట్టించజూస్తాడు. కాబట్టి మనిషి అతని ప్రమాదం నుండి సతతం తనను కాపాడుకుంటూ ఉండాలి. ఒక రకంగా మనిషిని ఈ తీవ్రమయిన ప్రమాదం గురించి సావధానపరచటానికి కూడా ప్రవక్తలు ఏతెంచారు.

71. నీ ప్రభువు దైవదూతలతో ఈ విధంగా చెప్పినప్పుడు (ఏం జరిగిందో జ్ఞాపకం చేసుకో); 'నేను మట్టితో ఒక మనిషిని సృష్టించబోతున్నాను. 72. నేనతనిని తీర్చిదిద్ది, అతనిలో నా ఆత్మను ఊదినపుడు, మీరంతా అతనికి సాష్టాంగ పడాలి.' 73. అప్పుడు దైవ దూతలంతా (ఆదమ్‌కు) సాష్టాంగ పడ్డారు. 74. కాని ఇబ్లీసు మాత్రం (సాష్టాంగ పడలేదు). వాడు గర్విష్టి అయి, తిరస్కారులలో చేరిపోయాడు. 75. 'ఓ ఇబ్లీస్! నేను నా రెండు చేతు లతో సృష్టించిన వాని ముందు సాష్టాంగ పడకుండా నిన్ను ఆపినది ఏది? నీకే మన్నా పొగరా? లేక నువ్వేమన్నా అగ్రశ్రేణికి చెందినవాడివా?' అని (అల్లాహ్) అడిగితే, 76. ఇబ్లీసు ఇలా చెప్పాడు: 'నేను ఆదమ్ కంటే ఉత్తము డను. నీవు నన్ను అగ్నితో సృష్టిం

اِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ اِنِّیْ خَالِقٌۢ
بَشَرًا مِّنْ طِیْنٍ ﴿۷۱﴾ فَاِذَا سَوَّیْتُهٗ وَ
نَفَخْتُ فِیْهِ مِنْ رُّوْحِیْ فَقَعُوْا لَهٗ
سٰجِدِیْنَ ﴿۷۲﴾ فَسَجَدَ الْمَلٰٓئِكَةُ كُلُّهُمْ
اَجْمَعُوْنَ ﴿۷۳﴾ اِلَّآ اِبْلِیْسَ ؕ اِسْتَكْبَرَ وَ
كَانَ مِنَ الْكٰفِرِیْنَ ﴿۷۴﴾ قَالَ یٰۤاِبْلِیْسُ
مَا مَنَعَكَ اَنْ تَسْجُدَ لِمَا خَلَقْتُ
بِیَدَیَّ ؕ اَسْتَكْبَرْتَ اَمْ كُنْتَ مِنَ
الْعَالِیْنَ ﴿۷۵﴾ قَالَ اَنَا خَیْرٌ مِّنْهُ ؕ
خَلَقْتَنِیْ مِنْ نَّارٍ وَّ خَلَقْتَهٗ مِنْ
طِیْنٍ ﴿۷۶﴾ قَالَ فَاخْرُجْ مِنْهَا فَاِنَّكَ

చావు. అతన్నేమో మట్టితో పుట్టించావు.'
77. సెలవిచ్చాడు: 'పో ఇక్కణ్ణుంచి.
ఎందుకంటే నీవు ధూత్కరించబడ్డావు.
78. తీర్పుదినం వరకూ నీపై నా శాపం
ఉంటుంది.'

رَجِيْمٌ ۝٧٧ وَّ اِنَّ عَلَيْكَ لَعْنَتِيْۤ اِلٰى
يَوْمِ الدِّيْنِ ۝٧٨

---

అల్లాహ్ మనిషిని అత్యుత్తమయిన ప్రాణిగా చేశాడు. దానికి సంకేతప్రాయంగా అతనికి సాష్టాంగప్రణామం చెయ్యమని జిన్నులను, దైవదూతలను ఆజ్ఞాపించాడు. ఇబ్లీసు ఆదమ్‌కు సజ్దా చేసేందుకు నిరాకరించిన కారణంగా అతను శాశ్వతంగా ధూత్కరించబడ్డాడు.

ఆదమ్ ముందు సజ్దా చేయడానికి నిరాకరించి ఇబ్లీసు శాశ్వత ప్రాతిపదికపై ఆదమ్‌కు ప్రత్యర్థిగా మారిపోయాడు. ఆ విధంగా మనుజ జాతి చరిత్ర ఆరంభం నుండే ఓ కొత్త దిశలో నడవసాగింది. మనిషి జీవనయాత్ర అనుకున్నంత సులభం కాదని, ఈ మార్గంలో ఎన్నో ఆటుపోటులుంటాయని ఆదిలోనే అర్థమైపోయింది. మనిషి నిరంతరం షైతాన్ కవ్వింపుల నుండి తనను కాపాడుకుంటూ, సన్మార్గ దిశలో సాగిపోవాలని, ఆ మార్గమే శ్రేయస్కరమయిన మార్గమని, అదే సిసలయిన గమ్యానికి చేర్చుతుందని మనిషికి సూచనా ప్రాయంగా బోధించబడింది.

మనిషికి – స్వర్గానికి మధ్య షైతాన్ మాయోపాయాలు అడ్డుగా నిలిచి ఉన్నాయి. షైతాన్ మోసాల నుండి తనను కాపాడుకున్నవాడే స్వర్గంలోని శాశ్వత వనాలలో ప్రవేశం పొందుతాడు. మరెవరయితే షైతాన్ కుట్రలను భగ్నం చేయటంలో సఫలీకృతులు కారో వారు స్వర్గభాగ్యానికి నోచుకోరు.

79. 'నా ప్రభూ! ప్రజలు తిరిగి లేపబడే
దినం వరకూ నాకు వ్యవధి ఇవ్వు' అని
ఇబ్లీస్ నివేదించుకున్నాడు. 80. 'నీకు
వ్యవధి ఇవ్వబడింది. 81 అది సమయం
నిర్థారించబడి ఉన్న రోజు వరకే' అని
సెలవీయబడింది. 82. ఇబ్లీస్ అన్నాడు
: 'అలాగయితే నీ గౌరవం మీద ఒట్టు!
నేను వీళ్ళందరినీ దారి తప్పిస్తాను – 83
నీవు ఎన్నుకున్న నీ ప్రత్యేక దాసులను
మినహాయించి!' 84 (అల్లాహ్) సెల

قَالَ رَبِّ فَاَنْظِرْنِيْۤ اِلٰى يَوْمِ
يُبْعَثُوْنَ ۝٧٩ قَالَ فَاِنَّكَ مِنَ
الْمُنْظَرِيْنَ ۝٨٠ اِلٰى يَوْمِ الْوَقْتِ
الْمَعْلُوْمِ ۝٨١ قَالَ فَبِعِزَّتِكَ لَاُغْوِيَنَّهُمْ
اَجْمَعِيْنَ ۝٨٢ اِلَّا عِبَادَكَ مِنْهُمُ
الْمُخْلَصِيْنَ ۝٨٣ قَالَ فَالْحَقُّ وَالْحَقَّ

విచ్చాడు : 'సరే. సత్యం మాత్రం ఇదే. నేను సత్యమే పలుకుతున్నాను. 85. నేను నరకాన్ని నీతోనూ, వారిలో నిన్ను అనుసరించిన వారితోనూ నింపుతాను.'

أَقُولُ ۝٨٤ لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنكَ وَمِمَّن
تَبِعَكَ مِنْهُمْ أَجْمَعِينَ ۝٨٥

---

ఈ పరీక్షా ప్రపంచంలో షైతాన్‌కు మనిషిని అపమార్గం పట్టించే పూర్తి అవకాశం యివ్వబడింది. అయితే వాస్తవం తెరమరుగున ఉన్నంత కాలమే షైతాన్ మనిషిని పెడదారి పట్టించగలడు. ప్రళయదినం అగోచర ముసుగును చీల్చగానే అంతా బయటపడుతుంది. అప్పుడు కవ్వించే వాడు గాని, కవ్వించబడేవారుగానీ మిగిలి ఉండరు.

'ముఖ్లస్' అంటే ఎలాంటి కల్తీలేనిది అని అర్థం. 'అబ్దె ముఖ్లస్' అంటే అన్నిరకాల మానసిక రుగ్మతల నుండి దూరంగా, నిర్మలంగా ఉన్నవాడు అని భావం. షైతాన్‌కు ఎలాంటి క్రియాత్మక శక్తిలేదు. కాకపోతే అతను దుష్కర్మలను అందమైనవిగా చూపించి మనిషిని అపమార్గానికి లోనుచేస్తాడు. అసత్యాన్ని సత్యంగా చిత్రీకరించటమంటే, నిరాధారమయిన విషయాన్ని అందమైన పదజాలంతో ప్రమాణబద్ధంగా చూపించటమంటే, సరైన మాటలో వంకపెట్టి జనులను అనుమానానికి లోనుచేయటమంటే యిదే. అయితే తమ ఆంతర్యాలలో కల్మషం ఉన్నవారు మాత్రమే షైతాన్ మాటల్లో పడిపోతారు. కాని తమ మనోభావాలను సహజ స్థితిలో ఉంచినవారు, తమ బుద్ధిని సద్వినియోగం చేసుకునేవారు షైతాన్ మాయను వెంటనే తెలుసుకుంటారు. వాడి పద్మవ్యూహంలో వారు ఎన్నటికీ చిక్కుకోరు.

86. వారికి చెప్పు : 'నేను ఈ కార్య నిర్వహణకుగాను మీ నుండి ఎలాంటి ప్రతిఫలం అడగటం లేదు. నేను మిమ్మల్ని మభ్యపెట్టేవాణ్ణి కూడా కాను.' 87. ఇదైతే లోకవాసులందరికీ ఒక ఉపదేశం మాత్రమే. 88. అనతి కాలం లోనే మీరు ఈ సమాచారంలోని నిజాన్ని తెలుసుకుంటారు.'

قُلْ مَا أَسْأَلُكُمْ عَلَيْهِ مِنْ أَجْرٍ وَمَا أَنَا
مِنَ الْمُتَكَلِّفِينَ ۝٨٦ إِنْ هُوَ إِلَّا ذِكْرٌ
لِّلْعَالَمِينَ ۝٨٧ وَلَتَعْلَمُنَّ نَبَأَهُ بَعْدَ حِينٍ ۝٨٨ ع

---

సందేశ ప్రదాతలో తప్పనిసరిగా ఉండవలసిన ఒక లక్షణమేమంటే అతను ఆహూతుని (సంబోధితుని) నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించరాదు. తనకు – ఆహూతునికి మధ్య ఎలాంటి సంఘర్షణాపూరితమయిన వాతావారణాన్ని అతను

సృష్టించకూడదు. ఖుర్ఆన్ సందేశం పరలోక ప్రధానమయిన సందేశం. ఆహూతుని నుండి ప్రతిఫలం అపేక్షించినవాడు, ప్రాపంచిక స్వలాభాలతో కూడిన ఉద్రిక్తతను సృష్టించినవాడు ఎన్నటికీ నిజమయిన శ్రేయోభిలాషిగా రాణించలేడు.

సత్యసందేశ ప్రదాత తన తరఫున ఏ విషయాన్నీ కల్పించి చెప్పడు. అతనేం చెప్పినా దేవుని తరఫు నుండి తనకు లభించినదే ప్రజలకు చెబుతాడు. మస్రూఖ్ తాబయి ఇలా అంటున్నారు: మేము ఒకసారి అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజి) దగ్గరకు వెళ్ళాము. ఆయన ఇలా అన్నారు – ప్రజలారా! ఎవరయినా తనకు తెలిసినదానినే చెప్పాలి. ఎవరికయినా విషయం తెలియనప్పుడు 'అల్లాహ్‌యే ఎరుగు' అని అనాలి. తనకు తెలియని దాని విషయంలో 'నిజము దేవుడెరుగు' అని అనటం విజ్ఞత. ఎందుకంటే మహోన్నతుడైన అల్లాహ్ తన ప్రవక్త (సఅసం)నుద్దేశించి, 'నేను మీనుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. నేను మిమ్మల్ని మధ్యపెట్టేవాణ్ణి కూడా కాను' అని చెప్పమన్నాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్–4వ భాగం, పేజి 44)

ఇలాగే సందేశ ప్రదాత (ధర్మబోధకుడు)లో ఉండవలసిన మరొక సుగుణం ఏమిటంటే; అతను సందేశాన్ని హితబోధ రూపంలోనే సమర్పించాలి. అతని మాటల్లో శ్రేయోభిలాష ఉట్టిపడుతుండాలి. అంతేగాని ఎదుటివారిని కొట్టొచ్చినట్లుగా ఉండకూడదు.

## 39. అజ్ జుమర్
## (తండోపతండాలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ
الْحَكِيْمِ ۝ اِنَّآ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ
بِالْحَقِّ فَاعْبُدِ اللّٰهَ مُخْلِصًا لَّهُ
الدِّيْنَ ۝ اَلَا لِلّٰهِ الدِّيْنُ الْخَالِصُ ۗ وَ
الَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۘ
مَا نَعْبُدُهُمْ اِلَّا لِيُقَرِّبُوْنَآ اِلَى اللّٰهِ

1. ఈ గ్రంథం శక్తిశాలి, వివేచనాశీలి అయిన దేవుని తరఫున అవతరింప జేయబడింది. 2. నిశ్చయంగా మేమీ గ్రంథాన్ని నీ వైపు సత్యంతో అవతరింప జేశాము. కనుక నీవు నీ ధర్మాన్ని కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని, ఆయనను మాత్రమే ఆరాధించు. 3. విను! నిష్కల్మషమయిన ధర్మం (ఆరాధన, విధేయత) మాత్రమే అల్లాహ్‌కు చెందుతుంది. ఆయనతో పాటు ఇతరు

زُلْفَىٰ ۗ إِنَّ اللَّهَ يَحْكُمُ بَيْنَهُمْ فِي مَا هُمْ
فِيهِ يَخْتَلِفُونَ ۗ إِنَّ اللَّهَ لَا يَهْدِي
مَنْ هُوَ كَاذِبٌ كَفَّارٌ ③

లను కూడా తమ రక్షకులుగా చేసుకున్న వారు ఇలా అంటారు: 'వారు మమ్మల్ని దైవసామీప్యానికి చేర్చుతారన్న ఉద్దేశం తోనే వారిని ఆరాధిస్తున్నాము.' నిశ్చయంగా అల్లాహ్ వారు విభేదించుకునే దానిపై వారి మధ్యన తీర్పు ఇస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ అబద్ధాల కోరులకు, సత్యాన్ని నిరాకరించే వారికి సన్మార్గం చూపడు.

---

దివ్యఖుర్ఆన్ సత్యాన్ని ప్రబోధించే దైవవాక్కు. దాని వివేకవంతమయిన శైలి, అసాధారణమయిన దాని అంశాలు రూఢీ చేసేదేమిటంటే ఆసాంతం అది దేవుని తరపునుండి వచ్చింది. ఏ మానవ మాత్రుడూ ఇలాంటి అసామాన్యమయిన వాక్కును సమర్పించలేడు.

ధర్మాన్ని (దీన్) కేవలం అల్లాహ్ కొరకే ప్రత్యేకించుకోవాలనటంలోని భావం ఏమిటంటే అల్లాహ్ కోసమే ఆరాధన చేయాలి. అంటే ఒక్కడైన అల్లాహ్‌నే సేవించాలి. తమ ఆరాధనను వేరొకరి కొరకు చేయకూడదు.
(ای فاعبد اللہ وحدہ مخلصاً لہ فی عبادتک، صفوۃ التفاسیر، المجلد الثالث، صفحہ 69)

ప్రతి మనిషిలో ఆరాధనాభావం ఉంది. అంటే ఎవరయినా ఒకరిని గొప్ప వానిగా భావించి, తన భక్తిశ్రద్ధలను అతనికి అంకితం చేయగోర్తాడు మనిషి. ఎవరి పట్ల తనలో ఈ భావన జనించినా మనిషి అతనిని అందరికన్నా ఎక్కువ పవిత్రునిగా తలపోస్తాడు. అతని సమక్షంలో ఆపాద మస్తకం తనను సమ ర్పించుకుంటాడు. అందరికన్నా ఎక్కువగా అతనికి భయపడతాడు. అందరికన్నా అధికంగా అతనినే ప్రేమిస్తాడు. అతని స్మరణ వల్ల అతని ఆత్మకు తృప్తి లభిస్తుంది. అతనే ఆ వ్యక్తి జీవితానికి అతిపెద్ద ఆసరా అవుతాడు.

దీని పేరే ఆరాధన (ఇబాదత్). ఈ ఆరాధన ఒక్కడైన నిజదైవానికి చెందాలి. అది ఆయన హక్కు. కాని మనిషి ఇక్కడే తప్పు చేస్తాడు. అతను ఒక వైపున దైవాన్ని విశ్వసిస్తూనే ఆరాధనలో దైవేతరులను భాగస్వాముల్ని చేస్తాడు. అతను దైవేతరుని కోసం ఆరాధనా కర్మలు చేస్తాడు. ఇదే మనిషి అపమార్గం. యదార్థమేమంటే దైవత్వం అవిభాజ్యమైనట్లే ఆరాధన కూడా అవిభాజ్యమైనది.

لَوْ أَرَادَ اللَّهُ أَن يَتَّخِذَ وَلَدًا
لَّاصْطَفَىٰ مِمَّا يَخْلُقُ مَا يَشَاءُ ۙ

4. ఒకవేళ అల్లాహ్ (ఎవరినయినా) కొడుకుగా చేసుకోవాలనే అనుకుంటే తన సృష్టితాలలో తాను కోరిన వారిని ఎన్నుకుని ఉండేవాడు. కాని ఆయన

పరమ పవిత్రుడు. ఆయనే అల్లాహ్. ఒకే ఒక్కడు. సర్వాధిపత్యం కలవాడు. 5. ఆయన భూమ్యాకాశాలను సత్యబద్ధంగా సృష్టించాడు. ఆయన రాత్రిని పగటిపై చుట్టివేస్తున్నాడు. పగటిని రాత్రిపై చుట్టివేస్తున్నాడు. ఆయన సూర్యచంద్రులను నియమబద్ధం చేశాడు – ప్రతిదీ నిర్ధారిత వేళ ప్రకారం సాగిపోతూ ఉంది. వినండి! ఆయన అపార శక్తిమంతుడు, క్షమాభిక్ష పెట్టేవాడు.

سُبْحٰنَهٗ ۭ هُوَ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝
خَلَقَ السَّمٰوٰتِ وَ الْاَرْضَ بِالْحَقِّ ۚ
يُكَوِّرُ الَّيْلَ عَلَى النَّهَارِ وَ يُكَوِّرُ
النَّهَارَ عَلَى الَّيْلِ وَ سَخَّرَ الشَّمْسَ
وَالْقَمَرَ ۭ كُلٌّ يَّجْرِيْ لِاَجَلٍ مُّسَمًّى ۭ
اَلَا هُوَ الْعَزِيْزُ الْغَفَّارُ ۝

---

దేవుని వైపునకు మరలాలి, దైవాన్ని ఆరాధించాలి అనే భావన మనిషి అణువణువునూ – సహజంగానే పెనవేసుకుని ఉంటుంది. కాని షైతాన్ మాత్రం మనిషిలోని ఈ సహజభావనను ఎలా పక్కదారి పట్టించాలా అని చూస్తుంటాడు. దానికోసం అతనేం చేస్తాడటే; చూడు! దేవుని దర్బారు ఎంతో ఉన్నతమైనది. నేరుగా అందరూ అక్కడికి చేరుకోలేరు. పెద్దల, మహనీయుల వాస్తాతోనే అక్కడి వరకూ వెళ్ళడం సాధ్యం. కాబట్టి మధ్యవర్తులను ఆశ్రయించటం అనివార్యం అని నూరిపోస్తాడు. అలాగే మనుషులకు సంతానం ఉన్నట్లే దైవానికి కూడా సంతానం ఉంటుందని, దైవాన్ని ప్రసన్నుడ్ని చేయాలంటే నీవు దేవుని సంతానాన్ని ప్రసన్నుల్ని చేయాల్సి ఉంటుందని కూడా ప్రేరేపిస్తాడు.

ఈ రకమయిన భావాలు భావనలన్నీ దేవుని స్థాయిని దిగజార్చేటటువంటివే. ఇంత గొప్ప సౌరవ్యవస్థను నడిపే దేవుడు, ఇంత బ్రహ్మాండమయిన విశ్వవ్యవస్థను నియంత్రించే సామ్రాట్టు వారు కల్పించే అభూత కల్పనలకు అతీతుడు, పరమ పవిత్రుడు.

6. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. మరి దానితోనే ఆయన దాని జతను కూడా చేశాడు. ఇంకా ఆయనే మీ కొరకు పశువులలో ఎనిమిది రకాల ఆడ – మగలను అవతరింపజేశాడు. ఆయనే మీ మాతృగర్భాలలో మూడేసి చీకటి పొరలలో ఒకదాని తరువాత ఒకటిగా – దశల వారీగా –

خَلَقَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ ثُمَّ جَعَلَ
مِنْهَا زَوْجَهَا وَ اَنْزَلَ لَكُمْ مِّنَ
الْاَنْعَامِ ثَمٰنِيَةَ اَزْوَاجٍ ۭ يَخْلُقُكُمْ فِيْ
بُطُوْنِ اُمَّهٰتِكُمْ خَلْقًا مِّنْۢ بَعْدِ خَلْقٍ فِيْ
ظُلُمٰتٍ ثَلٰثٍ ۭ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ لَهُ

الْمُلْكُ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ
تُصْرَفُونَ ⑥

రూపకల్పన చేస్తూ పోతున్నాడు. ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. సార్వభౌమత్వం ఆయనదే. ఆయన తప్ప మరో దైవం లేదు. మరలాంటప్పుడు మీరు ఎక్కడి నుండి (దారి) మళ్ళించబడుతున్నారు?

---

ఆదిలో ఒక మనిషి ఉనికిలోనికి తేబడ్డాడు. తరువాత అతనికి తగినట్లుగానే అతని జంట కూడా సృష్టించబడింది. ఈ విధంగా ఈ ఆది దంపతుల ద్వారా మనుజ జాతి ముందుకు సాగింది. ఆ తరువాత మానవ అవసరాల నిమిత్తం బాహ్య జగతిలో దేవుడు అసంఖ్యాకమయిన వస్తువులను సృష్టించాడు. మేకలు, గొఱ్ఱెలు, ఒంటెలు, ఆవులు (పెంటి పోతు కలిపి మొత్తం ఎనిమిది రకాలు) నాగరికత పరిఢవిల్లుతున్న ఆరంభకాలంలో కొన్నివేల సంవత్సరాల వరకూ మనిషి ఆర్థిక వ్యవస్థకు మూలసాధనాలుగా ఉండేవి. ఆ తరువాత నాగరికత రెండవ దశకు చేరుకున్నప్పుడు ఇతరత్రా వస్తువులను మానవుడు ఉపయోగించటం మొదలెట్టాడు. ఆ వస్తువులను ఆది నుండే దేవుడు మానవ ప్రయోజనాలకనుగుణంగా చేసి ఉన్నాడు. ఉదాహరణకు: పెంపుడు జంతువులు స్వాభావికంగానే మనిషికి లోబడి ఉంటాయి. అలాగే ఖనిజ, వాయు నిక్షేపాలు కూడా మనిషి నియంత్రణలోనే ఉంటాయి. అన్యథా మానవుడు వాటిని తన ఉపయోగంలోకి తీసుకురాలేడు. ప్రస్తావిత 8 రకాల ఉపమానం సంకేతప్రాయంగా మాత్రమే ఇవ్వబడింది.

మనిషి పుట్టుకకు సంబంధించి ప్రస్తావించబడిన 'మూడు చీకటి పొరలు' ఇవి : 1) గర్భగోడ, 2) మాతృగర్భం, 3) గర్భస్థ శిశువుపై చుట్టుకుని ఉండే పొర.

> The mother's abdominal wall, the wall of the uterus, and the amniochorionic membrance.

ఈ లోపలి వ్యవస్థ ఎంత సంక్లిష్టమైనది, మరెంత అద్భుతమయినదంటే విశ్వ సృష్టికర్త తప్ప వేరొకరు దీనిని ఉనికిలోకి తేలేరు. మరలాంటప్పుడు ఆ దేవునిస్థానంలో మరొకడు ఆరాధ్యుడుగా వెలుగొందే అర్హత ఎవరికుంటుంది?

إِن تَكْفُرُوا فَإِنَّ اللَّهَ غَنِيٌّ عَنكُمْ ۖ وَلَا
يَرْضَىٰ لِعِبَادِهِ الْكُفْرَ ۖ وَإِن تَشْكُرُوا
يَرْضَهُ لَكُمْ ۗ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ

7. ఒకవేళ మీరు కృతఘ్నుతా వైఖరిని అవలంబించినట్లయితే అల్లాహ్‌కు మీ అవసరం లేదు (అని తెలుసుకోండి). తన దాసుల కృతఘ్నుతా ధోరణిని ఆయన సుతరామూ ఇష్టపడడు. మీరు గనక కృతజ్ఞులుగా మెలగినట్లయితే, దీనిని

ఆయన మీ కోసం ఇష్టపడతాడు. బరువును మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. తరువాత మీరంతా మరలిపోవలసింది మీ ప్రభువు వైపునకే. అప్పుడు మీరు చేస్తూ ఉన్నదంతా ఆయన మీకు తెలియపరుస్తాడు. నిశ్చయంగా ఆయన ఆంతర్యాలలో ఉన్న రహస్యాలను సయితం ఎరిగినవాడు.

أُخْرَىٰ ۗ ثُمَّ إِلَىٰ رَبِّكُم مَّرْجِعُكُمْ
فَيُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ۚ إِنَّهُ
عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٧﴾

---

దైవాన్ని విశ్వసించాలని, ఆయనకు కృతజ్ఞుడుగా మసలు కోవాలని మానవ నైజం స్వయంగా వాంఛిస్తుంది. ఎందుకంటే ఇది వాస్తవాన్ని ఒప్పుకోవటం వంటిది. వాస్తవాన్ని ఒప్పుకోవటం బుద్ధి కోరే అన్నిటికన్నా పెద్ద విషయం.

పరలోకం సంపూర్ణ న్యాయానికి ప్రతిరూపం. ఇహలోకంలో సంపూర్ణ న్యాయం జరగటం అసంభవం. మానవునికి ఉన్నదున్నట్లుగా న్యాయం జరగాలి. అతను దేనికి అర్హుడో అదే అతనికి లభించాలి. కాని ప్రస్తుత ప్రపంచంలో అలా జరగదు. ప్రపంచంలోని ఈ వెలితిని పూరించటానికి పరలోకం నెలకొనటం అవసరం.

8. మనిషిపై ఏదయినా విపత్తు వచ్చి పడినప్పుడు, అతను తన ప్రభువు వైపు మరలి, కడుదీనంగా విజ్ఞప్తి చేసుకుంటాడు. తరువాత ఆయన తన వద్ద నుండి అతనికి అనుగ్రహ భాగ్యాన్ని ప్రసాదిస్తే, ఒకప్పుడు అతను దేని కోసం విన్నపాలు చేసుకున్నాడో వాటిని మరచిపోతాడు. పైగా అతను అల్లాహ్‌కు సహవర్తులను కల్పించి (షిర్క్ చేసి), తద్వారా ఇతరులను కూడా అపమార్గం పట్టించాలని చూస్తాడు. వారికి చెప్పు : 'నీవు నీ తిరస్కారవైఖరి ద్వారా కొన్నాళ్ళపాటు లబ్ది పొందు. ఖచ్చితంగా నువ్వు నరకాగ్ని వాసులలో చేర్తావు.' 9. ఒక వ్యక్తి రాత్రి గడియలలో సాష్టాంగ ప్రణామాలు చేస్తూ, దైవారాధనలో నిల

وَإِذَا مَسَّ الْإِنسَانَ ضُرٌّ دَعَا رَبَّهُ
مُنِيبًا إِلَيْهِ ثُمَّ إِذَا خَوَّلَهُ نِعْمَةً مِّنْهُ
نَسِيَ مَا كَانَ يَدْعُو إِلَيْهِ مِن قَبْلُ
وَجَعَلَ لِلَّهِ أَندَادًا لِّيُضِلَّ عَن
سَبِيلِهِ ۚ قُلْ تَمَتَّعْ بِكُفْرِكَ قَلِيلًا ۖ
إِنَّكَ مِنْ أَصْحَابِ النَّارِ ﴿٨﴾ أَمَّنْ هُوَ
قَانِتٌ آنَاءَ اللَّيْلِ سَاجِدًا وَقَائِمًا
يَحْذَرُ الْآخِرَةَ وَيَرْجُو رَحْمَةَ
رَبِّهِ ۗ قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ

يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ ۗ إِنَّمَا يَتَذَكَّرُ أُولُو الْأَلْبَابِ ۝٩

బడుతున్నాడు. పరలోకానికి భయ పడు తున్నాడు, తన ప్రభువు కారుణ్యాన్ని ఆశిస్తున్నాడు (మరో వ్యక్తి ఇవేమీ చేయటం లేదు). చెప్పండి! తెలిసినవారు –తెలియనివారు సమానులు కాగలరా? బుద్ధిమంతులు మాత్రమే ఉపదేశాన్ని గ్రహిస్తారు.

---

ప్రతి మనిషికీ అతని నిస్సహాయ స్థితిని తెలియపరిచే క్షణాలు ఎదురవుతాయి. అతను ఏఏ వస్తువులను నమ్ముకుని ఉన్నాడో అవి కూడా గడ్డు సమయంలో అతనికి ఆసరాగా నిలబడవు. ఆ క్షణంలో మనిషి అన్నింటినీ మరచి ఆ అద్వితీయ దైవాన్ని కలత చెందిన మనసుతో కడుదీనంగా మొరపెట్టుకుంటాడు. ఈ విధంగా కష్టకాలంలో ప్రతి మనిషీ ఆ ఒక్క దైవం తప్ప మరో ఆరాధ్యుడు లేడని తెలుసు కుంటాడు. కాని ఆపద తొలగిపోగానే అతని వ్యవహారం మళ్లీ మొదటికొస్తుంది.

మానవుని తలబిరుసుతనానికి మరో తార్కాణమేమిటంటే అతను తన సాఫల్యాన్ని నిజదైవం తప్ప ఇతరత్రా వాటితో ముడిపెడతాడు. కొంతమంది దీనిని కారకాల మహిమగా పేర్కొంటారు. కొంతమంది దీనిని కాల్పనిక దైవాల కరిష్మా అంటారు. మనిషి తప్పు చేసి తన వరకు తాను నిశ్శబ్దంగా ఉంటే ఆ తప్పు అతని వరకే పరిమితం అవుతుంది. కాని అతను తన తప్పును సరైనదిగా నిరూపించు కునేందుకు దానికి వక్రభాష్యాలు జోడిస్తే అతను స్వయంగా దారి తప్పినదిగాక ఇతరులను కూడా దారి తప్పించిన వాడవుతాడు.

ఒక వ్యక్తి ప్రపంచాన్ని ప్రోగు చేసుకోవటంలో తలమునకలై ఉన్నాడు. మరో వ్యక్తి దైవధ్యానం కొరకు తహతహలాడుతున్నాడు. ఈ రెండవ వ్యక్తే దేవుడు మెచ్చినవాడు. ఇతని వ్యక్తిత్వం పరిస్థితుల ప్రభావం వల్ల జనించింది కాదు. ఇతను లోపలి నుండి పరివర్తన చెందినవాడు. అతను పూర్తిగా దైవాన్నే నమ్ముకున్నవాడు. దైవం నుండే ఏదయినా ఆశిస్తాడు. దైవానికే భయపడతాడు. దైవసామీప్యం కొరకు అతను చెందే ఆరాటం రాత్రిపూట కూడా అతన్ని ఆదమరచి నిద్రపోనివ్వదు. రాత్రి గడియలలో కూడా అతను ఏకాంతంలో దైవంతో ఊసులాడుతాడు.

జ్ఞాని అయిన వ్యక్తిని దైవనామస్మరణ కదిలిస్తుంది. అతనిలో ప్రకంపనను పుట్టిస్తుంది. అజ్ఞాని కేవలం భౌతికంగా మాత్రమే స్పందిస్తాడు. ప్రాపంచికంగా విపత్తు వచ్చినప్పుడే మేల్కొంటాడు. ఆ తర్వాత నిద్రలోకి జారుకుంటాడు.

10. ఇలా చెప్పు : విశ్వసించిన నా దాసు
లారా! మీ ప్రభువుకు భయపడండి. ఈ
లోకంలో మంచి చేసినవారికి మంచి
ప్రతిఫలం ఉంటుంది. అల్లాహ్ భూమి
విస్తృతమైనది. నిశ్చయంగా నిగ్రహం
పాటించేవారికి, లెక్క లేనంత ప్రతిఫలం
వొసగబడుతుంది.

قُلْ يٰعِبَادِ الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوْا رَبَّكُمْ ؕ
لِلَّذِيْنَ اَحْسَنُوْا فِيْ هٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ؕ
وَ اَرْضُ اللّٰهِ وَاسِعَةٌ ؕ اِنَّمَا يُوَفَّى
الصّٰبِرُوْنَ اَجْرَهُمْ بِغَيْرِ حِسَابٍ ﴿۱۰﴾

---

మనిషికి లోతైన వాస్తవ జ్ఞానం ప్రాప్తించిన కొలదీ అతనిలో దైవభీతి పెంపొందుతూ ఉంటుంది. దేవుని ఔన్నత్యభావన అతనిలో ఆత్మసమర్పణను అధికం చేస్తుంది. అతని ఆచరణాత్మక జీవితం దైవాజ్ఞలపాలనలో గడుస్తుంది. ఈ విషయంలో అతను ఎంత సిన్సియర్‌గా మారిపోతాడంటే, అతను దేనినయినాసరే వదులుకుంటాడుగాని అల్లాహ్‌ను మాత్రం వదులుకోడు.

విశ్వాసం (ఈమాన్) ప్రాతిపదికపై జీవితాన్ని నిర్మించుకోవటం అంటే ఆషా మాషీ వ్యవహారం కాదు. అది కఠిన పరీక్ష. ఈమాన్‌లోని మధురిమను తనివితీరా ఆస్వాదించిన వారే, దానికోసం అత్యుత్తమమైన సహనం పాటించగలిగినవారు మాత్రమే ఈ పరీక్షలో నెగ్గుకురాగలరు. క్రియాత్మకంగా సహనంతో కూడిన జీవితానికి మరో పేరే విశ్వాసంతో కూడిన జీవితం. 'సహనం' అనే మూల్యాన్ని చెల్లించి 'విశ్వాసి'గా జీవించదలచిన వారే దేవుని అత్యుత్తమ కానుకలకు అర్హులు.

11. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'ధర్మాన్ని
అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని, ఆయనను
మాత్రమే ఆరాధించాలని నేను ఆజ్ఞా
పించబడ్డాను. 12. అందరికన్నా
ముందు నేను ముస్లింను (విధేయుణ్ణి)
కావాలని కూడా ఆజ్ఞాపించబడ్డాను.'
13. ఇలా అను: 'ఒకవేళ నేను గనక నా
ప్రభువుకు అవిధేయత చూపితే, మహా
గడ్డుదినాన విధించబడే శిక్ష గురించి
నేను భయపడుతున్నాను.' 14. ఈ
విధంగా చెప్పు: 'నేను అల్లాహ్‌ను
మాత్రమే ఆరాధిస్తున్నాను – నా శ్రద్ధా
భక్తులను ఆయనకే ప్రత్యేకించుకుని! 15.

قُلْ اِنِّيْۤ اُمِرْتُ اَنْ اَعْبُدَ اللّٰهَ مُخْلِصًا
لَّهُ الدِّيْنَ ﴿۱۱﴾ وَ اُمِرْتُ لِاَنْ اَكُوْنَ
اَوَّلَ الْمُسْلِمِيْنَ ﴿۱۲﴾ قُلْ اِنِّيْۤ اَخَافُ اِنْ
عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ﴿۱۳﴾
قُلِ اللّٰهَ اَعْبُدُ مُخْلِصًا لَّهٗ دِيْنِيْ ۙ﴿۱۴﴾
فَاعْبُدُوْا مَا شِئْتُمْ مِّنْ دُوْنِهٖ ؕ قُلْ اِنَّ
الْخٰسِرِيْنَ الَّذِيْنَ خَسِرُوْۤا اَنْفُسَهُمْ وَ
اَهْلِيْهِمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ اَلَا ذٰلِكَ هُوَ

الْخُسْرَانُ الْمُبِينُ ﴿١٥﴾ لَهُم مِّن فَوْقِهِمْ
ظُلَلٌ مِّنَ النَّارِ وَمِن تَحْتِهِمْ ظُلَلٌ ۚ
ذَٰلِكَ يُخَوِّفُ اللَّهُ بِهِ عِبَادَهُ ۚ يَا عِبَادِ
فَاتَّقُونِ ﴿١٦﴾

ఇక మీరు, ఆయనను కాదని ఎవరిని పూజిస్తారో పూజించుకోండి.' ఇలా అను: 'తాము స్వయంగా నష్టపోవటంతో పాటు, తమ ఇంటివారిని కూడా ప్రళయ దినాన నష్టానికి గురిచేసినవారే అసలు నష్టపోయినవారు. వినండి! ఘోరంగా నష్టపోవటమంటే ఇదే. 16. వారి కోసం వారిపై నుండి అగ్నిఛాయలు ఉంటాయి, వారి క్రింది నుండి కూడా! ఇలాంటి వస్తువు ద్వారా అల్లాహ్ తన దాసులను భయపెడుతున్నాడు. 'ఓ నా దాసులారా! మీరు నాకు భయపడండి.'

---

ప్రజలు ఒక్కడయిన దైవాన్ని కొలవాలి. ఆయన తప్ప ఇతరత్రా వాటిని ప్రజలు పరిత్యజించాలి. ఇదే ప్రవక్తల సందేశసారం. ఈ సందేశాన్ని ప్రవక్త స్వయంగా తన వ్యక్తిగత జీవితంలో పాటించి, ఆదర్శంగా నిలుస్తాడు. మనిషి లాభనష్టాలకు సంబంధించిన అసలు తీర్పు పరలోకంలో జరుగుతుందని ప్రవక్త గట్టిగా నమ్ముతాడు. అందుకే అతను తన జీవితాన్ని పరలోక ప్రధాన జీవితంగా మలచుకుంటాడు. ఇతరులను కూడా అలాంటి జీవితం గడపమని పిలుపు ఇస్తాడు.

ప్రవక్త యొక్క ఈ పని తీరు ఒక సందేశప్రదాత పని తీరును తలపిస్తుంది. సత్యాన్ని తన వ్యక్తిగత జీవితంలో స్థాపించినవాడే సత్యసందేశప్రదాత అవుతాడు. అతనిచ్చే సత్యసందేశం అతనిలోని తపనకు నిజస్థితికి ప్రతిబింబం కావాలి. కేవలం లౌడ్ స్పీకర్ మాదిరిగా ప్రకటించినంత మాత్రాన అది ద్యోతకమవదు.

وَالَّذِينَ اجْتَنَبُوا الطَّاغُوتَ أَن
يَعْبُدُوهَا وَأَنَابُوا إِلَى اللَّهِ لَهُمُ
الْبُشْرَىٰ ۚ فَبَشِّرْ عِبَادِ ﴿١٧﴾ الَّذِينَ
يَسْتَمِعُونَ الْقَوْلَ فَيَتَّبِعُونَ
أَحْسَنَهُ ۚ أُولَٰئِكَ الَّذِينَ هَدَاهُمُ اللَّهُ ۖ
وَأُولَٰئِكَ هُمْ أُولُو الْأَلْبَابِ ﴿١٨﴾

17. మరెవరయితే షైతాన్ దాస్యానికి దూరంగా ఉంటూ, అల్లాహ్ వైపునకు మరలివచ్చారో, అలాంటి వారికే శుభ వార్త! కనుక (ఓ ప్రవక్తా!) అలాంటి నా దాసులకు శుభవార్త వినిపించు. 18. వారు మాటను శ్రద్ధగా వింటారు. అందులో ఉన్న మంచిని అవలంబిస్తారు. దేవుడు సన్మార్గం చూపినది ఇలాంటి వారికే - ఇలాంటి వారే విజ్ఞులు.

ఈ ప్రపంచం ఉపద్రవంతో కూడుకున్నది. ఇక్కడ వాస్తవాలు పూర్తిగా , స్పష్టంగా ప్రస్ఫుటం అవవు. అందుకే ఇక్కడ ప్రతి విషయానికి తప్పుడు అర్థాలు ఆపాదించబడతాయి. ఈ అవకాశాన్నే షైతాన్ వాడుకుని జనులను సన్మార్గం నుండి తప్పిస్తూ ఉంటాడు.

ఎప్పుడు ఒక సత్యం ముందుకు వచ్చినా షైతాన్ దానికి పెడర్థాలు తొడిగించి ప్రజల మస్తిష్కాన్ని ప్రక్కదారి పట్టించేందుకు యత్నిస్తాడు. అతను మాటలోని మంచి కోణాన్ని తొలగించి, మాటలోని చెడు కోణాన్ని ప్రజల దృష్టికి తెస్తాడు. మనిషి పరీక్షించబడేది అసలు ఇక్కడే. మనిషి ఉచితానుచితాల మధ్యగల వ్యత్యాసాన్ని కనుగొనాలి. అతను షైతానీ మోసాన్ని చీల్చి చెండాడి యదార్థాన్ని వీక్షించాలి. ఎవరయితే ఈ మనో నేత్రాన్ని ఉపయోగించుకోవటంలో విఫలమవుతారో వారు మాటలోని చెడు కోణంలోనే చిక్కుకుపోతారు. అలాంటి వారు దైవసన్నిధిలో షైతాన్ అనుయాయులుగా లేపబడతారు.

أَفَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ ۖ
أَفَأَنتَ تُنقِذُ مَن فِي النَّارِ ﴿١٩﴾ لَٰكِنِ
الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ غُرَفٌ مِّن
فَوْقِهَا غُرَفٌ مَّبْنِيَّةٌ تَجْرِي مِن تَحْتِهَا
الْأَنْهَارُ ۖ وَعْدَ اللَّهِ ۖ لَا يُخْلِفُ اللَّهُ
الْمِيعَادَ ﴿٢٠﴾

19. ఎవరిపై శిక్షా వాక్కు ఖరారై పోయిందో, నరకాగ్నిలో ఉన్న ఆ వ్యక్తిని నీవు కాపాడగలవా? 20. అయితే తమ ప్రభువుకు భయపడేవారి కొరకు అంతస్తుల మేడలున్నాయి. వాటిపైన మరిన్ని అంతస్తులు నిర్మించబడి ఉన్నాయి. వాటి దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. అల్లాహ్ వాగ్దానమిది. అల్లాహ్ తన వాగ్దానానికి విరుద్ధంగా చేసేవాడు కాడు.

---

ప్రతి మనిషీ తన కర్మలకు – ఫలితానికి మధ్య చిక్కుకుని ఉన్నాడు. స్వర్గానికి వెళ్ళేవారు స్వర్గవాతావరణాన్ని ఆఘ్రాణిస్తున్నారు. నరకాగ్నికి ఆహుతి కానున్నవారు నరక వాతావరణాన్ని ఆఘ్రాణిస్తున్నారు. వాస్తవాలను పరికించే నిశిత దృష్టి ఉన్నవారు స్వర్గవాసి కాబోయే వ్యక్తిని ఈ ప్రపంచంలోనే స్వర్గవాసిగా పసిగట్టగలరు. నరకవాసి కానున్న వ్యక్తిని కూడా ఈ లోకంలోనే నరకంలో చిక్కుకున్న వానిగా చూడగలరు.

కోర్కెల ప్రపంచం యొక్క చివరి ప్రామాణిక స్వరూపం స్వర్గం. మనిషి దానిని అందుకోవాలని ప్రపంచంలో ఆరాటపడతాడు. కాని దానిని పొందలేడు. ఆ స్వర్గానికి మూల్యం తఖ్వా (దైవభీతి, దైవభక్తి). ఎవరయితే ఈ ప్రపంచంలో దైవభీతి కలవారుగా నిరూపించుకుంటారో వారే స్వర్గంలో నిర్భయమైన జీవితం గడుపుతారు.

21. ఏమిటి, అల్లాహ్ ఆకాశం నుండి వర్షాన్ని కురిపించి, దానిని భూగర్భం లోని ఊటలలో ఎలా ప్రవహింపజేస్తు న్నాడో నీవు చూడటం లేదా? తరువాత ఆయన దీనిద్వారా విభిన్న రంగుల పంటలు వెలికి తీస్తున్నాడు. తరువాత అవి ఎండిపోయినపుడు పసుపు పచ్చగా మారటం నీవు గమనిస్తావు. ఆఖరికి ఆయన దానిని పొట్టుగా మార్చేస్తాడు. నిశ్చయంగా ఇందులో బుద్ధిమంతులకు హితోపదేశం ఉంది. 22. ఏ వ్యక్తి హృద యాన్నయినా అల్లాహ్ ఇస్లాం కొరకు విప్పారజేస్తే, ఆ వ్యక్తి అల్లాహ్ తరఫున ఒక జ్యోతిని పొందినట్లే. ఇకపోతే; ఎవరి హృదయాలు దైవోపదేశం విష యంలో కఠినమైపోయాయో అలాంటి వారికి వినాశం తథ్యం. అలాంటివారు స్పష్టమయిన మార్గభ్రష్టతకు లోనై ఉన్నారు.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً
فَسَلَكَهُ يَنَابِيعَ فِي الْأَرْضِ ثُمَّ يُخْرِجُ
بِهِ زَرْعًا مُخْتَلِفًا أَلْوَانُهُ ثُمَّ يَهِيجُ
فَتَرَاهُ مُصْفَرًّا ثُمَّ يَجْعَلُهُ حُطَامًا ۚ إِنَّ
فِي ذَٰلِكَ لَذِكْرَىٰ لِأُولِي الْأَلْبَابِ ﴿٢١﴾ ع
أَفَمَنْ شَرَحَ اللَّهُ صَدْرَهُ لِلْإِسْلَامِ فَهُوَ
عَلَىٰ نُورٍ مِنْ رَبِّهِ ۚ فَوَيْلٌ لِلْقَاسِيَةِ
قُلُوبُهُمْ مِنْ ذِكْرِ اللَّهِ ۚ أُولَٰئِكَ فِي
ضَلَالٍ مُبِينٍ ﴿٢٢﴾

---

భూమిపై ఆశ్చర్యకరమయిన రీతిలో వర్షపు చినుకులు పడటం, భూమి ఆ నీటిని పీల్చి పచ్చగా కళకళలాడటం, పంటలు పండటం – ఈ భౌతిక సంఘటనలలో అసంఖ్యాకమయిన గుణపాఠాలున్నాయి. అయితే విషయాల లోతుల్లోకి వెళ్ళే సామర్థ్యం కలవారే వీటి ద్వారా గుణపాఠం నేర్చుకుంటారు.

ఒకవైపున అల్లాహ్ ఈ బాహ్య ప్రపంచాన్ని నిర్మించిన తీరు ఎలా ఉందంటే, అందలి ప్రతి వస్తువు నిజ ప్రభువు గుణగణాలకు దర్పణం. మరోవైపు ఆయన మనిషిలో ఆ గుణగణాలను అధ్యయనం చేసి, అర్థం చేసుకునే తెలివితేటలను, గ్రాహ్యశక్తిని కూడా పొందుపరచాడు. ఇప్పుడు చేయాల్సిందేమిటంటే, ఈ సహజ శక్తులను సజీవంగా ఉంచుకున్నవారు, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ప్రపంచంలోని వస్తువులపై యోచన చేయాలి. తద్వారా వారి ఆంతర్యం వాస్తవజ్ఞానం కొరకు విచ్చుకుంటుంది. మరెవరయితే తమ సహజ శక్తులను సజీవంగా ఉంచుకోరో, వారు ఉపదేశాల మధ్యన ఉంటూ కూడా హితోపదేశానికి దూరమైపోతారు. వారు చూసి కూడా ఏమీ చూడలేకపోతారు. వారు విని కూడా ఏమీ వినలేకపోతారు.

اَللّٰهُ نَزَّلَ اَحْسَنَ الْحَدِيْثِ كِتٰبًا
مُّتَشَابِهًا مَّثَانِيَ ۖ تَقْشَعِرُّ مِنْهُ جُلُوْدُ
الَّذِيْنَ يَخْشَوْنَ رَبَّهُمْ ۚ ثُمَّ تَلِيْنُ
جُلُوْدُهُمْ وَقُلُوْبُهُمْ اِلٰى ذِكْرِ اللّٰهِ ۗ
ذٰلِكَ هُدَى اللّٰهِ يَهْدِيْ بِهٖ مَنْ
يَّشَآءُ ۗ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ
هَادٍ ﴿٢٣﴾

23. అల్లాహ్ అత్యుత్తమమయిన విషయాన్ని అవతరింపజేశాడు. అది పరస్పరం పోలిక కలిగి ఉండే, పదే పదే పునరావృతం అవుతూ ఉండే వచనాలతో కూడుకున్న గ్రంథంగా ఉంది. దానివల్ల తమ ప్రభువుకు భయపడే వారి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆ తరువాత వారి శరీరాలు, వారి హృదయాలు మెత్తబడి అల్లాహ్ స్మరణ వైపు మొగ్గుతాయి. ఇదీ అల్లాహ్ మార్గదర్శకత్వం! దీనిద్వారా ఆయన తాను కోరిన వారిని సన్మార్గానికి తెస్తాడు. అల్లాహ్ అపమార్గం పట్టించిన వానికి సన్మార్గం చూపేవాడెవడూ లేడు.

---

అల్లాహ్ ఖుర్ఆన్ రూపంలో మనిషికి ఓ అత్యుత్తమమైన గ్రంథాన్ని ప్రసాదించాడు. దాని గుణాలు ప్రధానంగా రెండు. ఒకటి: అందలి విషయాలు పరస్పరం పోలి ఉంటాయి. అంటే వాటిలో ఎలాంటి వైరుధ్యం ఉండదు. ఖుర్ఆన్‌లోని ఈ సుగుణం చాటి చెప్పేదేమిటంటే ఈ గ్రంథంలోని విషయం వాస్తవబద్ధమైనది. ఇందలి విషయాలలోనే గనక వాస్తవికత లేనట్లయితే వాటి మధ్య వ్యాఘాతం ఏర్పడేది. అసమానత (Inconsistency) జనించేది.

ఖుర్ఆన్‌లోని రెండవ ప్రధాన గుణం ఏమిటంటే, అది పునరావృతమయ్యే గ్రంథం. అందలి విషయాలు పదేపదే పలు విధాలుగా పునరావృతం అవుతుంటాయి. ఉపదేశం గల గ్రంథం యొక్క ముఖ్య లక్షణమిది. ఉపదేశం చేసేవాడు తాను చేప్పే విషయం వినేవాని మస్తిష్కంలో గట్టిగా నాటుకోవాలని కోరుకుంటాడు. ఈ ఉద్దేశంతో అతను విషయాన్ని పలు విధాలుగా వివరిస్తూ ఉంటాడు. ఇదే విధానం ఖుర్ఆన్‌లో అత్యుత్తమ రీతిలో పాటించబడింది.

మనిషిలోని విశిష్ఠ గుణం ఏమిటంటే అతను ఏదయినా భయంకరమయిన సమాచారం విన్నప్పుడు అతని శరీరంపై రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అతని అస్థిత్వంలో ఒక విధమయిన అశక్తత జనిస్తుంది. ఖుర్ఆన్‌ను అధ్యయనం చేసినప్పుడు చిత్తశుద్ధిగల మనిషి పరిస్థితి కూడా సరిగ్గా ఇలాగే ఉంటుంది. జీవితంలో కఠోర వాస్తవాలు ఖుర్ఆన్‌లో మనోజ్ఞమయిన శైలిలో విశదీకరించబడ్డాయి. అందుకే

మానవుడులాంటి జీవి ఈ గ్రంథాన్ని అర్ధం చేసుకుంటూ అధ్యయనం చేసినట్లయితే అతని శరీరంపై అనిర్వచనీయమయిన భావన ఆవరిస్తుంది.

24. ఏ వ్యక్తి ప్రళయదినాన ఘోర మయిన శిక్ష పడకుండా తన ముఖాన్ని అడ్డుగా పెట్టుకుంటాడో (అతని పరి స్థితిని మీరు ఊహించారా?) 'మీరు సంపాదించుకున్న దాని రుచి చూడండి' అని అప్పుడు దుర్మార్గులతో అనబడు తుంది. 25. వీరి పూర్వీకులు కూడా సత్యాన్ని త్రోసిపుచ్చినవారే. అందువల్ల వారిపై శిక్ష వారు ఊహించనయినా లేని చోటు నుండి విరుచుకుపడింది. 26. ఆ విధంగా దేవుడు ప్రాపంచిక జీవితంలోనే అవమానం రుచి చూపిం చాడు. పరలోక శిక్ష ఇంతకన్నా పెద్దది. ఈ విషయాన్ని వారు తెలుసుకుంటే ఎంత బాగుండేది!

أَفَمَن يَتَّقِي بِوَجْهِهِ سُوٓءَ الْعَذَابِ
يَوْمَ الْقِيَٰمَةِ ۚ وَقِيلَ لِلظَّٰلِمِينَ ذُوقُوا۟
مَا كُنتُمْ تَكْسِبُونَ ﴿٢٤﴾ كَذَّبَ الَّذِينَ
مِن قَبْلِهِمْ فَأَتَىٰهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ
لَا يَشْعُرُونَ ﴿٢٥﴾ فَأَذَاقَهُمُ اللَّهُ الْخِزْىَ فِى
الْحَيَوٰةِ الدُّنْيَا ۖ وَلَعَذَابُ الْءَاخِرَةِ
أَكْبَرُ ۚ لَوْ كَانُوا۟ يَعْلَمُونَ ﴿٢٦﴾

---

మనిషి తన ముఖారవిందాన్ని దెబ్బ నుండి కాపాడుకునేందుకు శత విధాలా కృషి చేస్తాడు. కాని ప్రళయ దినాన అతను ఈ ప్రయత్నంలో సఫలీకృతుడు కాలేడు. ప్రతిఘటన అసంభవం అయిన ఆ శిక్ష ముందు మనిషి నిస్సహాయుడై కొయ్యబారి చూస్తూ ఉండిపోతాడు.

అల్లాహ్ దృష్టిలో అన్నిటికన్నా పెద్దనేరం మనిషి ముందు సత్యం వచ్చినప్పటికీ అతడు దానిని అంగీకరించకపోవటం. ఇలాంటివారు ఎట్టి పరిస్థితిలోనూ అల్లాహ్ పట్టునుండి తమను కాపాడుకోలేరు.

27. మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజల బోధనార్థం అన్ని రకాల ఉపమానాలు ఇచ్చాము. 28. ఇది అరబీలో ఉన్న ఖుర్ఆన్. ఇది ఎలాంటి వక్రతా లేనిది – బహుశా వారు భయభక్తులతో మసలుకుంటారని (మేమిలా చేశాము). 29. అల్లాహ్ ఒక బానిస వ్యక్తి ఉదా

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِى هَٰذَا الْقُرْءَانِ
مِن كُلِّ مَثَلٍ لَّعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٧﴾
قُرْءَانًا عَرَبِيًّا غَيْرَ ذِى عِوَجٍ لَّعَلَّهُمْ
يَتَّقُونَ ﴿٢٨﴾ ضَرَبَ اللَّهُ مَثَلًا رَّجُلًا

فِيهِ شُرَكَاءُ مُتَشَاكِسُونَ وَرَجُلًا سَلَمًا
لِّرَجُلٍ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ الْحَمْدُ
لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٢٩﴾ إِنَّكَ
مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ﴿٣٠﴾ ثُمَّ إِنَّكُمْ
يَوْمَ الْقِيَامَةِ عِندَ رَبِّكُمْ تَخْتَصِمُونَ ﴿٣١﴾ ع

హరణ ఇస్తున్నాడు. అతను విరుద్ధ భావాలకు నిలయమైన అనేకమంది భాగస్వాముల యాజమాన్యంలో నలిగి పోతున్నాడు. కాగా; రెండవ వ్యక్తి పూర్తిగా ఒకే యజమానికి బానిసగా ఉన్నాడు, చెప్పండి! వారిద్దరి పరిస్థితి ఒకటేనా? ప్రశంసలన్నీ అల్లాహ్‌కే. కాని చాలామంది తెలుసుకోరు. 30. నిశ్చయంగా నీవూ మరణిస్తావు. వారూ మరణించవలసినవారే. 31. తరువాత మీరంతా ప్రళయదినాన మీ ప్రభువు సమక్షంలో మీ వివాదాన్ని సమర్పిస్తారు.

---

ఖుర్ఆన్ బోధించే విషయాలు మనిషికి తెలిసిన భాషలో, అతని జ్ఞాన పరిధిలోనే ఉంటాయి. విషయం అతనికి అర్థమవ్వాలి గనక.

షిర్క్ (బహుదైవారాధన)కు ప్రతిగా తౌహీద్ (ఏక దైవారాధన) సూత్రం సముచితమని, మానవ నైజంతో సమన్వయం చెందేదని ఇక్కడ ఉపమానం ద్వారా తెలుపబడింది. ఇక్కడ ఒక వైపున బాహ్య ప్రపంచంలో చాటి చెప్పబడేదేమిటంటే; ఇక్కడ ఒకే ఒక్క సంకల్పం వెనుక నుండి పనిచేస్తోంది. ఈ జగతి వెనుక అనేక సంకల్పాలు, అనేక వ్యూహరచనలు పనిచేస్తున్నట్లయితే విశ్వవ్యవస్థలో ఇంతగొప్ప సమన్వయం, సమరసం ఉండేది కాదు. మరో వైపు మానవ స్వభావం, అతని ఆకృతి కూడా ఎటువంటిదంటే అది విశ్వాస పాత్రత విషయంలో ఏకత్వాన్నే ఇష్ట పడుతుంది. ఒక మనిషి ఏకకాలంలో అనేక మంది యజమానులకు విశ్వాస పాత్రుడుగా నెగ్గుకు రావటం చాలా కష్టం కదా.

అనేక ఆధారాల, నిదర్శనాల ద్వారా రూఢీ అయ్యేదేమిటంటే ఒక్కడయిన దైవమే మానవుని సృష్టికర్త, ఆరాధ్యుడు. ప్రస్తుత ప్రపంచంలో ఈ యదార్థం తమ లాంటి ఒక మానవ మాత్రుని ద్వారా ప్రకటించబడుతుంది. కాగా; ప్రళయదినాన సృష్టికర్త స్వయంగా ఈ యదార్థాన్ని ప్రకటిస్తాడు. ఆ సమయంలో ఈ విషయాన్ని త్రోసిపుచ్చే సాహసం ఎవరూ చేయరు.

فَمَنْ أَظْلَمُ مِمَّن كَذَبَ عَلَى اللَّهِ وَ
كَذَّبَ بِالصِّدْقِ إِذْ جَاءَهُ ۚ أَلَيْسَ فِي

◆ 32. అల్లాహ్‌పై అబద్ధాలు ఆపాదించే వాడికంటే, సత్యం తన వద్దకు వచ్చినపుడు దానిని అసత్యమంటూ త్రోసిపుచ్చినవాడికంటే పరమ దుర్మార్గుడు

جَهَنَّمَ مَثْوًى لِّلْكٰفِرِيْنَ ﴿٣٢﴾ وَالَّذِيْ
جَآءَ بِالصِّدْقِ وَصَدَّقَ بِهٖٓ اُولٰٓئِكَ هُمُ
الْمُتَّقُوْنَ ﴿٣٣﴾ لَهُمْ مَّا يَشَآءُوْنَ عِنْدَ
رَبِّهِمْ ؕ ذٰلِكَ جَزٰٓؤُا الْمُحْسِنِيْنَ ﴿٣٤﴾
لِيُكَفِّرَ اللّٰهُ عَنْهُمْ اَسْوَاَ الَّذِيْ عَمِلُوْا
وَيَجْزِيَهُمْ اَجْرَهُمْ بِاَحْسَنِ الَّذِيْ
كَانُوْا يَعْمَلُوْنَ ﴿٣٥﴾

ఎవడుంటాడు? ఇలాంటి తిరస్కారుల నివాస స్థలం ఉండేది నరకంలో కాదా? 33. ఎవరయితే సత్యాన్ని తీసుకు వచ్చాడో, మరెవరయితే దానిని సత్యమని ధ్రువీకరించాడో – అలాంటివారే భయ భక్తులు కలవారు. 34. వారి కొరకు వారి ప్రభువు వద్ద వారు కోరినదల్లా ఉంది. ఇది సదాచార సంపన్నులకు లభించే ప్రతిఫలం. 35. తద్వారా అల్లాహ్ వారి నుండి వారి దుష్కర్మలను దూరం చేయాలని, వారి సత్కర్మలకు బదులుగా వారికి వారి పుణ్యఫలం ఇవ్వాలని(ఈ విధంగా చేశాడు).

---

యదార్థానికి అనుగుణంగా లేని ప్రతి సిద్ధాంతం అల్లాహ్‌కు అబద్ధం ఆపాదించటం వంటిదే. అన్ని కాలాల్లోనూ ప్రజలు ఈ రకమయిన అబద్ధం కల్పిస్తుంటారు. ఇలాంటి అబద్ధాన్ని అబద్ధంగా నిరూపించటానికే దైవ సందేశ ప్రదాత ప్రభవిస్తాడు. ఆ తరువాత కూడా జనులు అబద్ధాన్నే పట్టుకు వ్రేలాడితే వారు హతం చేసిన వారవుతారు. వారు నరకాగ్నికి ఆహుతి చేయబడతారు. ఎవరయితే దేవుని వైపునకు మరలి వచ్చి సత్యాన్ని సమర్థిస్తారో అలాంటివారే అల్లాహ్‌కు భయపడే వారనిపించుకుంటారు. అల్లాహ్ అలాంటివారి చెడులను చెరిపివేస్తాడు. వారి సత్కర్మల ఆధారంగా వారిని సత్కరిస్తాడు.

اَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهٗ ؕ وَ
يُخَوِّفُوْنَكَ بِالَّذِيْنَ مِنْ دُوْنِهٖ ؕ وَمَنْ
يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ هَادٍ ﴿٣٦﴾ وَمَنْ
يَّهْدِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ مُّضِلٍّ ؕ اَلَيْسَ
اللّٰهُ بِعَزِيْزٍ ذِي انْتِقَامٍ ﴿٣٧﴾

36. ఏమిటి, అల్లాహ్ తన దాసునికి చాలడా? కాని వారేమో ఆయనను కాదని ఇతరుల గురించి నిన్ను భయపెడుతున్నారు. అల్లాహ్ అపమార్గం పట్టించిన వానికి దారి చూపేవాడెవడూ ఉండడు. 37. అల్లాహ్ సన్మార్గం చూపిన వానిని అపమార్గం పట్టించేవాడెవడూ ఉండడు. ఏమిటి, అల్లాహ్ శక్తిమంతుడు, ప్రతీకారం చేసేవాడు కాడా?

---

దైవప్రవక్త (సఅసం) ఏక దైవారాధన వైపు పిలుపు ఇచ్చారు. ఆయన కేవలం 'దేవుడు ఒక్కడే' అని చెప్పటంతోనే సరిపెట్టుకోలేదు. దైవేతరుల దాస్యాన్ని ఆయన నిర్ద్వంద్వంగా ఖండించారు. ఆయన సందేశంలో ఈ రెండవ పార్శ్వమే జనులకు సహించలేదు.

ఎందుకు? ఎందుకంటే ఆ దైవేతరులు ఎవరో కాదు, వారి జాతికి చెందిన పెద్దలు, పూర్వీకులు. శతాబ్దాల తరబడి వారు ఆ పెద్దల గురించి మహిమాన్విత గాధలు విని ఉన్నారు. వారి నరనరాన ఆ పెద్దల యెడల ఔన్నత్య భావన పెనవేసుకుని ఉంది. అంతిమ దైవప్రవక్త (సఅసం) ఈ దైవేతరుల పవిత్ర భావనను ఖండించేసరికి అరబ్బులు ఆశ్చర్యపడ్డారు. తమ పూర్వీకులపై వచ్చే విమర్శను జీర్ణించుకోలేక పోయారు. 'నీవు మా ఆరాధ్యదైవాలను తూలనాడటం మానుకో. లేకుంటే నీవు సర్వనాశనమవుతావు' అని ప్రవక్త (స)తో చెప్పారు. (قالوالتکفن عن شتم الهتنا او ليصيبنک منهم خبل او جنون)

అయితే ఇలాంటి మాటలను లక్ష్య పెట్టరాదని సందేశహరునికి ఆజ్ఞ అవుతుంది.అతను అల్లాహ్‌పై భారం మోపి, షిర్క్‌ను ఖండిస్తూ తన పని చేసుకుపోవాలి. ఇలా చేయనంతవరకు సత్యం స్పష్టం కాదు.

38. భూమ్యాకాశాలను సృష్టించిన దెవరు? అని నీవు గనక వారిని అడిగితే **'అల్లాహ్'** అని వారు సమాధానమిస్తారు. వారిని అడుగు : 'చూడండి! అల్లాహ్‌ను కాదని మీరు వేటిని మొరపెట్టుకుంటు న్నారో అవి, ఒకవేళ అల్లాహ్ నాకేదన్నా బాధ కలిగించదలిస్తే, ఆయన కలిగించిన బాధను అవి తొలిగించగలవా? పోనీ, అల్లాహ్ నన్ను కరుణించదలిస్తే, అవి ఆయన కారుణ్యాన్ని అడ్డుకోగలవా?' ఇలా చెప్పు: 'నాకు అల్లాహ్ చాలు. నమ్మేవారు ఆయన్నే నమ్ముకుంటారు.' 39. ఇలా చెప్పు : 'నా జాతి వారలారా! మీ స్థానంలో మీరు ఆచరిస్తూ ఉండండి. నేనూ ఆచరిస్తూ ఉన్నాను. శీఘ్రంగానే మీకు తెలిసివస్తుంది- 40. పరాభవం

وَلَئِنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ لَيَقُوْلُنَّ اللّٰهُ ؕ قُلْ
اَفَرَءَيْتُمْ مَّا تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
اِنْ اَرَادَنِيَ اللّٰهُ بِضُرٍّ هَلْ هُنَّ كٰشِفٰتُ
ضُرِّهٖٓ اَوْ اَرَادَنِيْ بِرَحْمَةٍ هَلْ هُنَّ
مُمْسِكٰتُ رَحْمَتِهٖ ؕ قُلْ حَسْبِيَ اللّٰهُ ؕ
عَلَيْهِ يَتَوَكَّلُ الْمُتَوَكِّلُوْنَ ﴿٣٨﴾ قُلْ
يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ
عَامِلٌ ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ﴿٣٩﴾ مَنْ يَّاْتِيْهِ

عَذَابٌ يُّخْزِيْهِ وَ يَحِلُّ عَلَيْهِ عَذَابٌ
مُّقِيْمٌ ۝ اِنَّآ اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ
لِلنَّاسِ بِالْحَقِّ ۚ فَمَنِ اهْتَدٰى
فَلِنَفْسِهٖ ۚ وَ مَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ
عَلَيْهَا ۚ وَمَآ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ۝

పాల్జేసే శిక్ష ఎవరిపై రానున్నదో! శాశ్వతంగా ఉండే శిక్ష ఎవరిని చుట్టు ముడుతుందో!! 41. మేము మానవుల మార్గదర్శకత్వం నిమిత్తం ఈ గ్రంథాన్ని నీపై సత్యంతో పాటు అవతరింపజేశాము. కనుక సన్మార్గాన్ని పొందినవాడు తన స్వయం కొరకే పొందుతాడు. మరెవడయినా మార్గవిహీనుడైతే ఆ మార్గవిహీనతా నష్టమంతా అతని మీదే పడుతుంది. నీవు వారి నష్టానికి బాధ్యుడవు కావు కదా!

---

మానవుడు ప్రతి యుగంలోనూ దైవేతరులను ఆరాధిస్తాడు. అయితే తమ ఇష్టదేవతలలో ఎవరయినా భూమ్యాకాశాలను సృష్టించారని చెప్పే ధైర్యం వారిలో ఎవరికీ లేదు. ఒకరికి సుఖసౌఖ్యాలనిచ్చే లేదా కష్టపెట్టే కారకాలు వారి చేతుల్లో ఉన్నాయా అంటే అదీ లేదు. అయినాసరే వారు తమ ఈ కాల్పనిక దైవాలను వదలిపెట్టడానికి సిద్ధపడకపోవటం విచిత్రం!

సందేశ ప్రదాత సమర్పించిన నిదర్శనాలకు ప్రభావితులు కాని జనులు చెప్పేదొక్కటే – నీకు చేతనయింది చేసుకో అని. అంతిమ నిర్ణయం జరిగే రోజు వచ్చినప్పుడు సత్యంపై ఉన్నదెవరో, అసత్యాన్ని ఆశ్రయించిందెవరో తేలిపోతుంది.

اَللّٰهُ يَتَوَفَّى الْاَنْفُسَ حِيْنَ مَوْتِهَا
وَالَّتِيْ لَمْ تَمُتْ فِيْ مَنَامِهَا ۚ فَيُمْسِكُ
الَّتِيْ قَضٰى عَلَيْهَا الْمَوْتَ وَ يُرْسِلُ
الْاُخْرٰٓى اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ۭ اِنَّ فِيْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝

42. అల్లాహ్‌యే (మానవ) ఆత్మలను వారి మరణ సమయంలో స్వాధీనం చేసుకుంటాడు. మరణించని వారి ఆత్మలను కూడా వారు నిద్రిస్తున్న సమయంలో వశపరచుకుంటాడు. తరువాత మరణ నిర్ణయం జరిగిపోయిన వారి ఆత్మలను ఆపుకుంటున్నాడు. మిగిలిన వారందరి ఆత్మలను ఒక నిర్ధారిత సమయం కొరకు విడిచిపెడుతున్నాడు. నిశ్చయంగా ఇందులో ఆలోచించే జనుల కొరకు సూచనలున్నాయి.

---

నిద్రించే సమయంలో మనిషి తన అదుపులో తానుండడు. ఆ స్థితిలో ఏం జరుగుతుందో కూడా అతనికి తెలియదు. ఆ విధంగా చూసినప్పుడు నిద్ర ఒక విధంగా మరణం లాంటిది. నిద్ర నుండి మెలకువ వచ్చినప్పుడు మళ్ళీ మనిషి స్పృహలోకి వస్తాడు. ఇది ఒక విధంగా మరణానంతర జీవితం లాంటిది.

మనిషి ఏ విధంగా మరణిస్తాడో, ఏ విధంగా తిరిగి లేపబడతాడో ప్రకృతి శాసనానుసారం – ప్రాథమిక స్థాయిలో అనుదినం మనిషికి చూపించబడుతోంది. మనిషి గనక చిత్తశుద్ధితో ఆలోచిస్తే అతను ఈ ప్రాపంచిక సంఘటన ద్వారానే పరలోక పాఠం నేర్చుకోగలడు.

43. ఏమిటి, వారు అల్లాహ్‌ను వదలి ఇతరులను సిఫారసు చేసేవారుగా పరిగణిస్తున్నారా? వారిని అడుగు: 'వారికి ఏ అధికారం లేకపోయినా, వారేమీ అర్థం చేసుకోకపోయినా (వారు మీకు సిఫారసు చేస్తారా?)'44. వారికి చెప్పు : 'సిఫారసు అంతా అల్లాహ్ అధీనంలో ఉంది. భూమ్యాకాశాల సార్వభౌమత్వం ఆయనదే. తరువాత మీరంతా ఆయన వైపునకే మరల్చబడతారు. 45. ఒక్కడైన అల్లాహ్‌ను గురించి ప్రస్తావించినపుడు పరలోకాన్ని నమ్మని వారి గుండెలు అవిసిపోతాయి. ఆయన తప్ప ఇతరుల గురించి ప్రస్తావించినపుడు మాత్రం వారు సంబరపడతారు. 46. ఇలా అను: 'ఓ అల్లాహ్! భూమ్యాకాశాలను సృష్టించినవాడా! గోచర అగోచర విషయాలను గురించి తెలిసినవాడా! నీ దాసులు విభేదించుకుంటున్న దానిపై వారి మధ్యన నీవు మాత్రమే తీర్పు ఇవ్వగలవు.' 47. ఒకవేళ దుర్మార్గుల దగ్గర భువిలో ఉన్న సాధన సంపత్తులన్నీ ఉన్నా, వాటితోపాటే మరి అంత ఉన్నా, ప్రళయదినపు కఠిన

أَمِ اتَّخَذُوا مِن دُونِ اللَّهِ شُفَعَاءَ ۚ
قُلْ أَوَلَوْ كَانُوا لَا يَمْلِكُونَ شَيْئًا وَلَا
يَعْقِلُونَ ﴿٤٣﴾ قُل لِّلَّهِ الشَّفَاعَةُ جَمِيعًا ۖ
لَّهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ ثُمَّ
إِلَيْهِ تُرْجَعُونَ ﴿٤٤﴾ وَإِذَا ذُكِرَ اللَّهُ
وَحْدَهُ اشْمَأَزَّتْ قُلُوبُ الَّذِينَ لَا
يُؤْمِنُونَ بِالْآخِرَةِ ۖ وَإِذَا ذُكِرَ
الَّذِينَ مِن دُونِهِ إِذَا هُمْ
يَسْتَبْشِرُونَ ﴿٤٥﴾ قُلِ اللَّهُمَّ فَاطِرَ
السَّمَاوَاتِ وَالْأَرْضِ عَالِمَ الْغَيْبِ وَ
الشَّهَادَةِ أَنتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ فِي
مَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٤٦﴾ وَلَوْ أَنَّ
لِلَّذِينَ ظَلَمُوا مَا فِي الْأَرْضِ جَمِيعًا وَ

مِثْلَهُ مَعَهُ لَافْتَدَوْا بِهِ مِنْ سُوْٓءِ
الْعَذَابِ يَوْمَ الْقِيٰمَةِ ؕ وَبَدَا لَهُمْ مِّنَ
اللّٰهِ مَا لَمْ يَكُوْنُوْا يَحْتَسِبُوْنَ ﴿٤٧﴾
وَبَدَا لَهُمْ سَيِّاٰتُ مَا كَسَبُوْا وَحَاقَ
بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٤٨﴾

శిక్ష నుండి తప్పించుకోవటానికి వారు అదంతా పరిహారంగా ఇవ్వటానికి సిద్ధ మవుతారు. ఎందుకంటే వారు ఊహించి కూడా ఉండని వ్యవహారం అల్లాహ్ తరఫున వారికి ఎదురవుతుంది. 48. వారు సముపార్జించిన దుష్కర్మలన్నీ వారి ముందుకు వచ్చేస్తాయి. వారు పరి హసిస్తూ ఉండినదే వారిని చుట్టుముడు తుంది.

---

అరబ్బులు తమ పూర్వీకులను ఆరాధించేవారు. వారు దైవసన్నిధిలో తమ కొరకు సిఫారసు చేస్తారని నమ్మేవారు. ఆ పూర్వీకుల జ్ఞాపకార్థం వారి విగ్రహాలను తయారు చేసి, తమ ఇలవేల్పులుగా కొలిచేవారు. తమ వైఖరి ఎలా ఉన్నాసరే దైవసమక్షంలో వారు తమను ఆదుకుంటారని గట్టిగా నమ్మేవారు.

దైవేతరుల గురించి ఈ రకమయిన నమ్మకం ఏర్పరచుకునే జనులు రానురాను తమ విశ్వాసాలను, భక్తిశ్రద్ధలను వారి కొరకే ప్రత్యేకించుకుంటారు. ఆ పెద్దల మహిమలను గురించి ప్రస్తుతించినప్పుడు వారి ముఖాలు సంతోషంతో విచ్చు కుంటాయి. కాని దేవుని గొప్పతనాన్ని ప్రస్తుతిస్తే మాత్రం వారి ముఖాలు వాడి పోతాయి. వారి హృదయాలు కుంచించుకుపోతాయి.

ఇలాంటివారి ముందు తౌహీద్ (దేవుని ఏకత్వం) గురించి ఎన్ని ఆరాధాలు, నిదర్శనాలు సమర్పించినా వారు ఒప్పుకోరు. ప్రళయం సంభవించి దేవుని తేజస్సు ప్రస్ఫుటమైనప్పుడు మాత్రమే వారికి కనువిప్పు కలుగుతుంది. ఈ రోజు మనిషి మాట మాత్రంగా ఒప్పుకునేందుకు కూడా సిద్ధమవడు. కాని ఒకానొక రోజు రానున్నది. ఆనాడు మనిషి తన వద్ద ఉన్నదంతా పరిహారంగా ఇచ్చుకోవటానికి సిద్ధపడతాడు. కాని ఆనాడు మనిషి చేసుకున్న కర్మలు తప్ప అతనికి ఉపకరించేదేదీ ఉండదు.

فَاِذَا مَسَّ الْاِنْسَانَ ضُرٌّ دَعَانَا ۫ ثُمَّ اِذَا
خَوَّلْنٰهُ نِعْمَةً مِّنَّا ۙ قَالَ اِنَّمَآ اُوْتِيْتُهٗ
عَلٰى عِلْمٍ ؕ بَلْ هِىَ فِتْنَةٌ وَّلٰكِنَّ اَكْثَرَهُمْ

49. మనిషికి ఏదన్నా కష్టం వచ్చి నప్పుడు అతను మమ్మల్ని (కడు దీనంగా) మొరపెట్టుకుంటాడు. తరు వాత మేమతనిని మా తరఫున అను గ్రహించినపుడు, 'ఇదంతా నా ప్రతిభ మూలంగానే నాకివ్వబడింది' అని

బీరాలు పోతాడు. ఎంత మాత్రం కాదు. వాస్తవానికి అదొక పరీక్ష. కాని వారిలో అనేకులు ఈ విషయాన్ని తెలుసుకోరు. 50. వీరి పూర్వీకులు కూడా ఇదే మాట న్నారు. అందువల్ల వారు సము పార్జించినదేదీ వారికి పనికి రాలేదు. 51. వారు మూటకట్టుకున్న పాపఫలాలే వారిపై వచ్చిపడ్డాయి. ఇక వీరిలోని దుర్మార్గుల ముందు కూడా వీరి సంపా దనా దుష్ఫలితాలు త్వరలోనే వచ్చి నిలు స్తాయి. వీరు మమ్మల్ని ఎప్పటికీ లొంగ దీసుకోలేరు. 52. అల్లాహ్ తాను కోరిన వారి ఉపాధిని వికసింపజేస్తాడని, దానిని తగ్గించేవాడు కూడా ఆయనేనని వారికి తెలీదా? నిశ్చయంగా ఇందులో విశ్వ సించే జనులకు పలు సూచనలున్నాయి.

لَا يَعْلَمُوْنَ ﴿٤٩﴾ قَدْ قَالَهَا الَّذِيْنَ مِنْ
قَبْلِهِمْ فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا
يَكْسِبُوْنَ ﴿٥٠﴾ فَاَصَابَهُمْ سَيِّاٰتُ مَا
كَسَبُوْا ۗ وَالَّذِيْنَ ظَلَمُوْا مِنْ هٰٓؤُلَآءِ
سَيُصِيْبُهُمْ سَيِّاٰتُ مَا كَسَبُوْا ۙ وَمَا هُمْ
بِمُعْجِزِيْنَ ﴿٥١﴾ اَوَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ ۗ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٥٢﴾ ع

---

ప్రపంచంలో మనిషికి కలిమి ప్రాప్తించినప్పుడు, అది తన ప్రతిభ ఫలితమేనని మిడిసిపడతాడు. వాస్తవానికి ఈ ప్రపంచంలో ప్రాప్తించే ప్రతిదీ పరీక్షా సామగ్రి మాత్రమేగాని యోగ్యతా పురస్కారం కాదు. ఈ యదార్థాన్ని తెలుసుకోవటమే అతిపెద్ద జ్ఞానం. ప్రాపంచిక వస్తువులను గనక మనిషి తన ప్రతిభ ఫలం అనుకుంటే, తద్వారా అతనిలో గర్వం జనిస్తుంది. దీనికి భిన్నంగా ఆ వస్తువులను పరీక్షా సామగ్రిగా భావిస్తే అతనిలో వినయస్వభావం జనిస్తుంది. కృతజ్ఞతా భావం పెంపొందుతుంది.

ప్రాపంచిక జీవనోపాధి పుష్కలంగా ప్రాప్తించటమైనా, పరిమితంగా లభించటమైనా మనిషి స్వాధీనంలో లేదు. ఎవరికి ఎక్కువ ఇవ్వాలో, ఎవరికి తక్కువగా ఇవ్వాలో నిర్ణయించే ఒకానొక శక్తి ఉంది. ఈ సంఘటన తెలిపేదేమిటంటే ఉపాధి నిర్ణయం మనిషి తెలివితేటలపై ఆధారపడి లేదు. దాని ప్రాతిపదిక వేరే ఉంది. అదేమిటంటే ప్రస్తుత ప్రపంచం పరీక్షా స్థలం. ఇది బహుమానం పొందే స్థలం కాదు. కాబట్టి యిక్కడ ఎవరికి ఏది ప్రాప్తించినా అది పరీక్షా హాలులోని ప్రశ్నాపత్రం వంటిదే. పరీక్ష పెట్టినవాడు ఒకరికి ఒక ప్రశ్నాపత్రం ఇస్తే మరొకరికి మరో ప్రశ్నావళిని ఇస్తాడు. ఒకరిని ఒక రకమయిన స్థితిలో పరీక్షిస్తే, ఇంకొకరిని ఇంకొక రకంగా పరీక్షిస్తాడు.

53. (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : 'మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! దైవకారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా దేవుడు పాపాలన్నింటినీ క్షమిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కరుణించేవాడూను. 54. (కాకపోతే ఒక షరతు!) మీరు మీ ప్రభువు వైపునకు చిత్తశుద్ధితో మరలాలి. ఆయనకు విధేయత చూపాలి. మీపై ఆపద వచ్చి పడక ముందే, మీకు ఎలాంటి సహాయం అందని పరిస్థితి ఏర్పడక ముందే (మీరు ఈ పని చేయాలి).

قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى
اَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ رَّحْمَةِ اللّٰهِ ؕ
اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا ؕ اِنَّهٗ
هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿۵۳﴾ وَاَنِيْبُوْٓا اِلٰى
رَبِّكُمْ وَاَسْلِمُوْا لَهٗ مِنْ قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ
الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُوْنَ ﴿۵۴﴾

---

మనసున్న మనిషికి వాస్తవ జ్ఞానం లభించినప్పుడు గతంలో తన వల్ల జరిగిన పాపాల గురించి కుమిలిపోతుంటాడు. ఒక్కోసారి నిరాశకు కూడా లోనవు తుంటాడు. అలాగే దైవదాస్యం చేస్తూ జీవితం గడిపే వ్యక్తి వల్ల కూడా పదేపదే పొరపాట్లు జరుగుతుంటాయి. ఆ పొరపాట్లను తలచుకున్నప్పుడల్లా మనసు చివుక్కుమంటుంది.

అలాంటి వారి కొరకు అల్లాహ్ తన గ్రంథంలో భరోసా ఇచ్చాడు. వారి వ్యవహారం క్షమాశీలి, దయాశీలి అయిన దేవునితో ముడివడి ఉందని ప్రకటించాడు. ఆయన మనిషి మాజీని చూడడు, వర్తమానాన్ని చూస్తాడు. ఆయన మనిసి బాహ్యాన్ని చూడడు, ఆంతర్యాన్ని చూస్తాడు. ఆయన మనిషి పట్ల ఔదార్యంతో వ్యవహరిస్తాడు. ఈ కారణంగానే మనిషి పశ్చాత్తాపభావంతో మరలినప్పుడు, ఆయన అతని గతాన్ని మన్నించి సరికొత్తగా అతన్ని తన కారుణ్యఛాయలోకి తీసుకుంటాడు. అతనివల్ల ఎంత ఘోరమయిన తప్పిదం జరిగి ఉన్నాసరే!

55. మీకు తెలియకుండానే, మీపై అకస్మాత్తుగా ఆపద విరుచుకుపడక ముందే, మీ ప్రభువు తరఫు నుండి మీపై అవతరింపజేయబడిన గ్రంథంలోని అత్యుత్తమ విషయాన్ని అనుసరించండి. 56. అప్పుడు ఏ వ్యక్తికి కూడా,'అయ్యో!

وَاتَّبِعُوْٓا اَحْسَنَ مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ
رَّبِّكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ الْعَذَابُ
بَغْتَةً وَّاَنْتُمْ لَا تَشْعُرُوْنَ ﴿۵۵﴾ اَنْ

تَقُوْلَ نَفْسٌ يّٰحَسْرَتٰى عَلٰى مَا فَرَّطْتُّ
فِىْ جَنْۢبِ اللّٰهِ وَ اِنْ كُنْتُ لَمِنَ
السّٰخِرِيْنَ ﴿۵۶﴾ اَوْ تَقُوْلَ لَوْ اَنَّ اللّٰهَ
هَدٰىنِىْ لَكُنْتُ مِنَ الْمُتَّقِيْنَ ﴿۵۷﴾ اَوْ
تَقُوْلَ حِيْنَ تَرَى الْعَذَابَ لَوْ اَنَّ لِىْ
كَرَّةً فَاَكُوْنَ مِنَ الْمُحْسِنِيْنَ ﴿۵۸﴾ بَلٰى
قَدْ جَآءَتْكَ اٰيٰتِىْ فَكَذَّبْتَ بِهَا
وَاسْتَكْبَرْتَ وَكُنْتَ مِنَ الْكٰفِرِيْنَ ﴿۵۹﴾ وَ
يَوْمَ الْقِيٰمَةِ تَرَى الَّذِيْنَ كَذَبُوْا عَلَى
اللّٰهِ وُجُوْهُهُمْ مُّسْوَدَّةٌ ؕ اَلَيْسَ فِىْ
جَهَنَّمَ مَثْوًى لِّلْمُتَكَبِّرِيْنَ ﴿۶۰﴾ وَ يُنَجِّى
اللّٰهُ الَّذِيْنَ اتَّقَوْا بِمَفَازَتِهِمْ ۘ لَا
يَمَسُّهُمُ السُّوْٓءُ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿۶۱﴾

నా స్థితి శోచనీయం. అల్లాహ్ విషయంలో నా వల్ల ఎంత అలసత్వం జరిగిపోయింది! నేను పరిహసించే వారిలో ఒకరిగా ఉండిపోయానే!' అని బాధపడే పరిస్థితి రాకూడదు. 57. లేదా 'ఒకవేళ అల్లాహ్ నాకు సన్మార్గం చూపి ఉంటే నేను కూడా భయభక్తులు కలిగి ఉండే వాడినే' అని ఎవరయినా అనవచ్చు. 58. లేదా శిక్షను చూసుకున్న పిదప వేరొకరు, 'అయ్యో! నా దురదృష్టం! ఒకవేళ నేనేగనక మళ్లీ ప్రపంచానికి వెళ్ళగలిగితే నేను తప్పకుండా సజ్జనులలో చేరిపోతాను కదా!' అంటారు. 59. (ఈ విధంగా సెలవీయబడుతుంది) 'అదేమిటి? నిశ్చయంగా నా ఆదేశాలు నీ వద్దకు వచ్చాయి. కాని నువ్వే వాటిని అసత్యాలంటూ త్రోసిపుచ్చావు. గర్వం ప్రదర్శించి తిరస్కారులలో చేరిపోయావు.' 60. అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించిన వారి ముఖాలు ప్రళయ దినాన నల్లగా మారిపోవటం నీవు చూస్తావు. ఏమిటి, గర్విష్టుల నివాస స్థలం నరకం కాదా!? 61. మరెవరయితే భయభక్తులతో మెలిగారో, వారికి అల్లాహ్ సాఫల్య భాగ్యంతో సహా కాపాడుతాడు. వారికెలాంటి కష్టంగానీ, దుఃఖంగానీ కలగదు.

---

దైవవాక్కులో శ్రేష్ఠమయినది –శ్రేష్ఠం కానిది అనే విభజన ఉండదు. ఖుర్ఆన్ విషయం కూడా ఇంతే. కొన్ని ఆయతులు ఉత్తమమైనవి. మరికొన్ని ఆయతులు అధమమైనవి అనే వ్యత్యాసం ఉండదు.

అసలు విషయం ఏమిటంటే ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మనిషికి ఆచరణా

స్వేచ్ఛ ఇవ్వబడింది. ఒక విషయాన్ని సరైన కోణంలో చూసే లేదా తప్పుడు కోణంలో చూసే అవకాశం మనిషికి ఉంటుంది. అతను విషయంలోని అసలు అంశంపై అయినా దృష్టిని కేంద్రీరించగలడు లేదా దానికి తప్పుడు అర్థాలయినా ఆపాదించ గలడు. దైవవాక్కును పరిహసించటం అంటే ఇదే. మనిషి ఒకానొక సూక్తిని శోధించి దానినుండి తప్పుడు భావాలు తీస్తాడు. ఆ తరువాత తన స్వీయకల్పిత భావాల ఆధారంగా దాంతో పరిహాసమాడతాడు.

ఈ ప్రపంచంలో మనిషి తన చుట్టూ గిరి గీసుకున్నాడు. కేవలం గర్వాహం కారం చేత అతను సత్యాన్ని తృణీకరిస్తాడు. సూత్రబద్ధంగానే తాను దానిని తృణీకరిస్తు న్నట్లు కబుర్లు చెబుతాడు. అయితే ప్రళయదినాన మనిషి లోపల దాగివున్న నిజ స్వరూపం బయటపడుతుంది. అతను ఏ సత్యాన్ని 'సమంజసం కాద'ని అన్నాడో అదంతా అతని కల్పన అని మనిషి ముఖచిత్రం చెప్పేస్తుంది ఆ సమయంలో మనిషి తీవ్రంగా విచారిస్తాడు. కాని అప్పుడు విచారపడి ప్రయోజనం ఏమీ ఉండదు.

62. ప్రతి దానికీ సృష్టికర్త అల్లాహ్‌యే. ప్రతి దానినీ పర్యవేక్షించేవాడు కూడా ఆయనే. 63. భూమ్యాకాశాల బీగాలు ఆయన అధీనంలోనే ఉన్నాయి. ఆఖరికి అల్లాహ్ సూచనలను (వచనాలను) తిరస్కరించినవారే నష్టపోయేవారు. 64. ఇలా చెప్పు : 'అజ్ఞానులారా! దైవేతరుణ్ణి పూజించమని మీరు నాకు చెబుతారా?' 65. వాస్తవానికి నీ వైపునకు, నీ పూర్వీకుల వైపునకు కూడా ఈ విధంగా వహీ (దివ్యవాణి) పంపబడినది : 'నీవు గనక బహుదైవారాధన (షిర్క్)కు పాల్పడితే నీవు చేసుకున్న కర్మ అంతా వృధా అయిపోతుంది. నీవు నష్టపోయిన వారిలో ఒకడివవుతావు. 66. అందుకే నీవు కేవలం అల్లాహ్‌నే ఆరాధించు. కృతజ్ఞులలో చేరిపో.'

اَللّٰهُ خَالِقُ كُلِّ شَيْءٍ ۙ وَّهُوَ عَلٰى كُلِّ
شَيْءٍ وَّكِيْلٌ ﴿۶۲﴾ لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ ؕ وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ
اللّٰهِ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿۶۳﴾ قُلْ
اَفَغَيْرَ اللّٰهِ تَاْمُرُوْٓنِّيْٓ اَعْبُدُ اَيُّهَا
الْجٰهِلُوْنَ ﴿۶۴﴾ وَلَقَدْ اُوْحِيَ اِلَيْكَ وَاِلَى
الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۚ لَئِنْ اَشْرَكْتَ
لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُوْنَنَّ مِنَ
الْخٰسِرِيْنَ ﴿۶۵﴾ بَلِ اللّٰهَ فَاعْبُدْ وَكُنْ مِّنَ
الشّٰكِرِيْنَ ﴿۶۶﴾

---

జగతి ఉనికి దాని సృష్టికర్త ఉనికికి ప్రబల తార్కాణం. అలాగే ఈ జగతి ఎంత అర్థవంతంగా, మరెంత పకడ్బందీగా నడుస్తున్నదో అది కూడా అనుక్షణం

చాటిచెబుతోంది. దీని పర్యవేక్షకుడు నిరంతరం దీనిని పర్యవేక్షిస్తూ ఉన్నాడని మనిషి గనక చిత్తశుద్ధితో ఆలోచిస్తే అతను జగతిలో దాని సృష్టికర్త నిదర్శనాన్ని పొందుతాడు. అలాగే దాని నిర్వాహకుని చిహ్నం కూడా అతనికి లభిస్తుంది.

ఇలాంటి పరిస్థితిలో ఒక్కడైన ఆ నిజదైవాన్ని కాదని ఇతరత్రా వాటిని పూజించేవారు నిష్ఫలమయిన కర్మలు చేస్తున్నారు. ఎందుకంటే సృష్టికర్త, పాలకుడు, కార్యసాధకుడు ఒక్కడే అయినప్పుడు ఆయనను ఆరాధించటమే ప్రయోజనకరం కాగలదు. ఆయన తప్ప వేరొకరిని ఆరాధించటం అంటే లేని దానిని పూజించటమే.

وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖ
وَالْاَرْضُ جَمِيْعًا قَبْضَتُهٗ يَوْمَ الْقِيٰمَةِ وَ
السَّمٰوٰتُ مَطْوِيّٰتٌۢ بِيَمِيْنِهٖ ؕ سُبْحٰنَهٗ
وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿۶۷﴾ وَنُفِخَ فِي
الصُّوْرِ فَصَعِقَ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ
فِي الْاَرْضِ اِلَّا مَنْ شَآءَ اللّٰهُ ؕ ثُمَّ
نُفِخَ فِيْهِ اُخْرٰى فَاِذَا هُمْ قِيَامٌ
يَّنْظُرُوْنَ ﴿۶۸﴾ وَاَشْرَقَتِ الْاَرْضُ بِنُوْرِ
رَبِّهَا وَوُضِعَ الْكِتٰبُ وَجِايْٓءَ
بِالنَّبِيّٖنَ وَالشُّهَدَآءِ وَقُضِيَ بَيْنَهُمْ
بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿۶۹﴾ وَوُفِّيَتْ
كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ وَهُوَ اَعْلَمُ بِمَا
يَفْعَلُوْنَ ﴿۷۰﴾ ع

67. జనులు అల్లాహ్ ఘనత్వాన్ని అంచనా వేయవలసిన విధంగా అంచనా వేయలేదు. ప్రళయదినాన భూమి అంతా ఆయన గుప్పెట్లో ఉంటుంది. ఆకాశాలన్నీ ఆయన కుడి చేతిలో చుట్టబడి ఉంటాయి. వీరు పాల్పడే భాగస్వామ్యానికి (షిర్క్‌కు) ఆయన అతీతుడు, ఉన్నతుడు. 68. శంఖం ఊదబడగానే భూమ్యాకాశాలలో ఉన్నవారంతా (ఉన్నవన్నీ) స్పృహతప్పి పడిపోతారు– అల్లాహ్ కోరినవారు తప్ప! తరువాత మళ్లీ శంఖం పూరించగానే అంతా ఒక్కసారిగా లేచి చూడసాగుతారు. 69. భూమి తన ప్రభువు తేజస్సుతో ఉజ్వలమవుతుంది. గ్రంథం తెరువబడుతుంది. ప్రవక్తలు, సాక్షులు హాజరుపరచబడతారు. ప్రజల మధ్య ధర్మబద్ధంగా తీర్పు చేయబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరగదు. 70. ప్రతి వ్యక్తికీ అతను చేసుకున్న కర్మల పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారు చేసేదేమిటో ఆయనకు తెలుసు.

---

సాధారణంగా మార్గవిహీనత, మార్గభ్రష్టతలకు మూలకారణం దేవుని స్థాయిని తక్కువగా అంచనా వేయటమే, మనిషికి దేవుని ఘనత్వం గురించి తెలియకపోవటం చేతనే అతను ఇతరత్రా మార్గాల్లో తచ్చాడుతుంటాడు. అతను తన పెద్దలతో అనుబంధం

ఏర్పరచుకుంటే అది తన యుక్తికి సోపానం కాగలదని అనుకుంటాడు. ఎందుకంటే సర్వసృష్టికర్త కన్నా గొప్పవాడెవడూ లేడని, ఆయన సమ్ముఖంలో నోరు తెరిచే ధైర్యం ఎవరికీ లేదని అతనికి తెలియదు. ప్రళయదినం జనుల కళ్లపై ఉన్న ముసుగును తొలగిస్తేనేగాని ఈ వాస్తవం జనులకు తెలిసిరాదు. దేవుడు మహోన్న తుడని, భూమి ఆయన గుప్పెట్లో ఒక చిన్న నాణెం మాదిరిగా, ఆకాశం ఒక కాగితం మాదిరిగా చుట్టబడి ఉందన్న సంగతిని వారు గ్రహిస్తారు.

పరీక్షా సమయం ముగిసినప్పుడు పరీక్షా హాలులో అలారం మోగినట్లే ఈ ప్రపంచ గడువు ముగియగానే శంఖం ఊదబడుతుంది. ఆ తరువాత వ్యవస్థ అంతా మారిపోతుంది. ఓ నవలోకం ఏర్పడుతుంది. మన ఈ ప్రపంచం సూర్యుని వెలుతురుతో దేదీప్యమానం అవుతుంది. అది కేవలం భౌతిక వస్తువులను మాత్రమే మనకు చూపించగలుగుతుంది. కాగా; పరలోక జగతి ప్రత్యక్షంగా దేవుని జ్యోతితో జ్యోతిర్మయం అవుతుంది. అందువల్ల పారమార్థిక యదార్థాలను కూడా అక్కడ కళ్లారా వీక్షించవచ్చు. ఆ సమయంలో మానవులంతా దేవుని న్యాయస్థానంలో హాజరుపరచబడతారు. ప్రపంచంలో ప్రజలు ప్రవక్తలను, వారి వారసులుగా ప్రభ వించిన సందేశ ప్రదాతలను ఉపేక్షించారు. అయితే పరలోకంలో ప్రజల భవితవ్యం తేలేది సత్యాన్ని సమర్థించటం లేక సమర్థించకపోవటంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితిని చూసి జనులు నివ్వెరపోతారు.

71. తిరస్కార వైఖరికి ఒడిగట్టినవారు తండోపతండాలుగా (వర్గీకరించబడి) నరకం వైపు తోలబడతారు. చివరికి వారు అక్కడకు చేరుకోగానే, దాని ద్వారాలు తెరువబడతాయి. దాని పర్య వేక్షకులు వారితో ఇలా అంటారు: 'ఏమిటి, మీ ప్రభువు వచనాలను చదివి వినిపించే ప్రవక్తలు స్వయంగా మీలో నుండే రాలేదా? ఈనాటి ఈ సమావేశం గురించి వారు మీకు భయబోధ చేయ లేదా?' సమాధానంగా వారిలా అంటారు: 'అవును, వచ్చారు.' కాని

وَسِيقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ جَهَنَّمَ
زُمَرًا ۖ حَتَّىٰ إِذَا جَاءُوهَا فُتِحَتْ
أَبْوَابُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا أَلَمْ يَأْتِكُمْ
رُسُلٌ مِّنكُمْ يَتْلُونَ عَلَيْكُمْ آيَاتِ
رَبِّكُمْ وَيُنذِرُونَكُمْ لِقَاءَ يَوْمِكُمْ
هَٰذَا ۚ قَالُوا بَلَىٰ وَلَٰكِنْ حَقَّتْ كَلِمَةُ
الْعَذَابِ عَلَى الْكَافِرِينَ ﴿٧١﴾ قِيلَ

ادخلوا ابواب جهنم خلدين فيها ۚ
فبئس مثوى المتكبرين ۝

(అప్పటికే) అవిశ్వాసులపై శిక్షా ఉత్తర్వు ఖరారైపోయింది. 72. వారితో ఇలా అనబడుతుంది: 'నరక ద్వారాలలో ప్రవేశించండి – అందులోనే శాశ్వతంగా ఉందురుగాని.' బడాయి చాటుకున్న వారి నివాస స్థలం ఎంత చెడ్డది!

---

సత్యాన్ని దాటవేసే, త్రోసిపుచ్చే రకాలు వేర్వేరుగా ఉంటాయి. వాటినిబట్టే నరకవాసుల తరగతులు కూడా విభజించబడతాయి. పరలోకంలో వారి తరగతులనుబట్టి వారు వివిధ వర్గాలుగా వర్గీకరించబడతారు. ఆ తరువాత ప్రతి తరగతి వారు నరకంలో తమకు కేటాయించబడిన చోటికే తోలబడతారు. ఆ సమయంలో నరకాన్ని పర్యవేక్షించే దూతల సంభాషణను బట్టి ఆ దృశ్యాన్ని ఊహించవచ్చు.

ప్రస్తుత ప్రపంచంలో సత్యాన్ని అంగీకరించని వారి తిరస్కృతికి ప్రధాన కారణం వారి అహంకారమే. ఇంతకీ వారి అహంకారం సత్యానికి ప్రతిగా కాదు, సత్యాన్ని అందజేసిన వానికి వ్యతిరేకంగానే. సత్యాన్ని సమర్పించేవాడు పైకి తనకంటే చిన్నవాడుగా కనిపిస్తాడు. అందుకే మనిషి సత్యాన్ని కూడా చిన్నదిగానే భావించి, చిన్నచూపు చూస్తాడు.

وسيق الذين اتقوا ربهم الى الجنة
زمرا ۖ حتى اذا جاءوها وفتحت
ابوابها وقال لهم خزنتها سلم
عليكم طبتم فادخلوها خلدين ۝ و
قالوا الحمد لله الذي صدقنا وعده
واورثنا الارض نتبوا من الجنة
حيث نشاء ۚ فنعم اجر العملين ۝
وترى الملئكة حافين من حول

73. మరెవరయితే తమ ప్రభువుకు భయపడుతూ ఉండేవారో, వారు వివిధ బృందాలుగా స్వర్గానికి కొనిపోబడతారు. వారు అక్కడకు చేరుకోగానే, దాని ద్వారాలు తెరువబడతాయి. దాని పర్యవేక్షకులు వారినుద్దేశించి, 'మీకు శాంతి కలుగుగాక! మీరిక్కడ హాయిగా ఉండండి. శాశ్వతంగా ఉండేటందుకు ఇందులో ప్రవేశించండి' అంటారు. 74. స్వర్గంలో చేరేవారు ఇలా అంటారు: 'మాకు చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపిన, మమ్మల్ని ఈ (స్వర్గ) సీమకు

الْعَرْشِ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ ۚ وَ
قُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَقِيْلَ الْحَمْدُ لِلّٰهِ
رَبِّ الْعٰلَمِيْنَ ﴿٧٥﴾

వారసులుగా చేసిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు! ఇక మేమీ స్వర్గంలో కోరినచోట ఉంటాము.' సత్కర్మలు చేసేవారికి లభించే ప్రతిఫలం ఎంత చక్కనిది! 75. నీవు దైవదూతలను చూస్తావు – వారు దైవసింహాసనం చుట్టూ చేరి తమ ప్రభువును స్తుతించటంతో పాటు, ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు. జనుల మధ్య ధర్మబద్ధంగా తీర్పు చేయబడుతుంది. 'లోకేశ్వరుడైన అల్లాహ్‌కే సర్వస్తోత్రాలు' అని అనబడుతుంది.

---

స్వర్గానికి వెళ్ళే వారిలో అణకువ, దైవభీతి (తఖ్వా) ఉట్టి పడుతూ ఉంటుంది. మనిషి గొప్పవాడైన దేవుని సమక్షంలో తనను చాలా చిన్నవానిగా ఊహించుకున్నప్పుడు అతనిలో అవశ్యంగా దైవభీతి జనిస్తుంది. దేవుని విషయంలో అతను చాలా జాగ్రత్తగా మసలుకుంటాడు. ఒకవైపు తనలోని అణకువ, మరోవైపు దేవుని ఔన్నత్యభావన అతన్ని నిలువెల్లా వణికిస్తుంది పరలోకంలో తన ప్రభువు తన పట్ల ఎలా వ్యవహరిస్తాడోనన్న చింత అతనిని నిత్యం వెన్నంటి ఉంటుంది. ప్రాపంచిక జీవితంలో ఈ రకమయిన భీతితో జీవించినవారు పరలోకంలో నిర్భయమయిన జీవితానికి వారసులవుతారు.

ప్రపంచంలో రాజుగారి అతిథులకు జరిగే రాచమర్యాదల మాదిరిగా స్వర్గవాసులకు మర్యాదలు జరుగుతాయి. గొప్ప స్వాగత సత్కారాలతో వారిని వారి నివాస స్థలాలకు తోడ్కొని పోవటం జరుగుతుంది. స్వర్గంపై వారి దృష్టి పడగానే అప్రయత్నంగా వారి అధరాలు దేవుని స్తుతిగీతికను ఆలపిస్తాయి. స్వర్గంలో వారికి అత్యున్నతమయిన నివాస స్థలాలతోపాటు విస్తృత ప్రాతిపదికపై సైర్లు చేసే అవకాశాలు కల్పించబడతాయి. వారు జరుపుకునే సమావేశాలు, ఇష్టాగోష్ఠులపై ఎలాంటి ఆంక్షలు ఉండవు.

అల్లాహ్ మాత్రమే స్తుతిస్తోత్రాలకు అర్హుడు. పరలోకంలో ఎటుచూసినా అందరూ దైవస్తోత్రం చేస్తూ, ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు. ఏ నోట విన్నా ఆయన పలుకే. ఏ నోట విన్నా ఆయన గీతాలాపనే.

# 40. అల్ మూమిన్
## (విశ్వాసి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. హా – మీమ్. 2. ఈ గ్రంథం శక్తి సంపన్నుడు, జ్ఞానధనుడు అయిన అల్లాహ్ తరఫున అవతరింపజేయ బడింది. 3. ఆయన పాపాలను క్షమించే వాడు, పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు. కఠినంగా శిక్షించేవాడు, అపార అను గ్రహశాలి. ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయన వైపునకే మరలి పోవలసి ఉంది.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

حٰمٓ ﴿1﴾ تَنۡزِيۡلُ الۡكِتٰبِ مِنَ اللّٰهِ الۡعَزِيۡزِ
الۡعَلِيۡمِ ﴿2﴾ غَافِرِ الذَّنۡۢبِ وَقَابِلِ التَّوۡبِ
شَدِيۡدِ الۡعِقَابِ ۙ ذِى الطَّوۡلِ ؕ لَاۤ اِلٰهَ
اِلَّا هُوَ ؕ اِلَيۡهِ الۡمَصِيۡرُ ﴿3﴾

---

"శక్తిమంతుడు, జ్ఞానధనుడు" అనే పదాలు ఇక్కడ ఖుర్ఆన్ పక్షాన నిదర్శనం (ప్రమాణబద్ధం) గా ప్రయోగించబడ్డాయి. ఖుర్ఆన్ అవతరించే కాలంలో అదొక భవిష్యవాణి! ఇప్పుడది తిరుగులేని సత్యం!

సైన్సు యుగానికి పూర్వం ఖుర్ఆన్ ఎంతో నికృష్టమయిన పరిస్థితుల్లో అవతరించింది. అయితే అది చేసిన సవాలు ప్రకారమే తన వ్యతిరేకులపై ఆధిపత్యం వహించింది. అరబ్బు ముష్రిక్కులు, యూదులు, రోమను ఈరాన్ మహా సామ్రాజ్యాలు – అందరూ దానికి శత్రువులుగా ఉన్నారు. కాని అచిర కాలంలోనే అది అందరిపై తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. మానవ చరిత్రలో ఇలాంటి ఉదాహరణ ఎక్కడా కనిపించదు. ఖుర్ఆన్ శక్తిమంతుడైన అల్లాహ్ తరఫున పంపబడిన గ్రంథరాజమనటానికి ఇదొక మచ్చుతునక.

దివ్యఖుర్ఆన్‌లోని మరో విశిష్ఠత ఏమిటంటే, అది పూర్తిగా సత్యబద్ధమైన గ్రంథం. వెయ్యిన్నరేండ్ల తరువాత కూడా అందలి ఏ విషయం కూడా సత్య విరుద్ధంగా తేలలేదు. దానిని అవతరింపజేసినవాడు మహాజ్ఞాని అనటానికి ఇది ప్రబల తార్కాణం. భూమ్యాకాశాలలోని ఏ విషయం కూడా దాని నుండి దాగి లేదు. ఆయన ఏకకాలంలో గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తును గురించి సమానంగా తెలిసినవాడు.

ఆ దేవుడే మానవుని నిజ ఆరాధ్య దైవం. ఆయన అపార శక్తి, అనంత జ్ఞానం మానవులందరినీ ఒక రోజు సమీకరించి, వారి నుండి లెక్క తీసుకోవాలని,

అందరి విషయంలో న్యాయబద్ధంగా తీర్పు చేయాలని, దేవుని వైపునకు పశ్చాత్తాప భావంతో మరలిన వారిని క్షమించాలని, తలబిరుసుతనం ప్రదర్శించినవారిని వారి దురాగతాలకు గాను శిక్షించాలని వాంఛిస్తోంది.

مَا يُجَادِلُ فِيٓ اٰيٰتِ اللّٰهِ اِلَّا الَّذِيْنَ
كَفَرُوْا فَلَا يَغْرُرْكَ تَقَلُّبُهُمْ فِي
الْبِلَادِ ۝ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّ
الْاَحْزَابُ مِنْۢ بَعْدِهِمْ ۪ وَهَمَّتْ كُلُّ
اُمَّةٍۢ بِرَسُوْلِهِمْ لِيَاْخُذُوْهُ وَجٰدَلُوْا
بِالْبَاطِلِ لِيُدْحِضُوْا بِهِ الْحَقَّ
فَاَخَذْتُهُمْ ۫ فَكَيْفَ كَانَ عِقَابِ ۝ وَ
كَذٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِيْنَ
كَفَرُوْٓا اَنَّهُمْ اَصْحٰبُ النَّارِ ۝

4. అల్లాహ్ సూచనల విషయంలో సత్య తిరస్కారులు తప్ప వేరెవరూ వాదులాడరు. కాబట్టి అలాంటి వారు రాజ్యాలలో కలియ తిరగటం నిన్ను మోసపుచ్చరాదు సుమా! 5. వీరికి పూర్వం నూహ్ జాతివారు కూడా త్రోసిపుచ్చారు. తదుపరి సమూహాల వారు కూడా ధిక్కార వైఖరిని అవలంబించారు. ప్రతి సముదాయంవారు కూడా తమ ప్రవక్తను పట్టుకోవాలనుకున్నారు. సత్యాన్ని దెబ్బ తీసేందుకు లేనిపోని వాదనలకు తెర లేపారు. అందువల్ల నేను వాళ్ళను పట్టుకున్నాను. మరి నా శిక్ష ఎంత తీవ్రంగా ఉందో (చూడు)! 6. ఈ విధంగా 'వారు నరకవాసులు' అన్న నీ ప్రభువు వాక్కు సత్య తిరస్కారుల విషయంలో నిజమయింది.

---

"అల్లాహ్ సూచనలు" అంటే సత్యసందేశానికి నిరూపణగా సమర్పించబడిన నిదర్శనాలని భావం. దేవుని విషయంలో చిత్తశుద్ధి లోపించిన వారు ఈ సూచనలపై అర్థంలేని వాదనలు చేసి ప్రజలను సందిగ్ధానికి లోను చేస్తారు. ఇది సత్యసందేశం కాదేమోనన్న అనుమానాలు రేకెత్తిస్తారు.

ఈ రకమయిన పిడివాదన మహాపరాధం. అయితే ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం అయినందున ఇలాంటి వారికి ఓ నిర్ణీత వ్యవధి ఇవ్వబడుతుంది. ఆ తరువాత వారికి నూహ్, ఆద్, సమూద్ తదితర జాతులకు పట్టిన గతే పడుతుంది. బడాయి చాటుకున్న వారి బడాయి కత్తిరించబడింది. తమను తాము చిన్నవారుగా తలపోసినవారు మాత్రం దైవసన్నిధిలో పెద్ద వారుగా పరిగణించబడ్డారు.

اَلَّذِيْنَ يَحْمِلُوْنَ الْعَرْشَ وَمَنْ حَوْلَهٗ
يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ وَيُؤْمِنُوْنَ بِهٖ وَ

7. దైవసింహాసనాన్ని మోసేవారు, దాని చుట్టూ ఉన్నవారు (దైవదూతలు) తమ ప్రభువు పవిత్రతను శ్లాఘిస్తున్నారు.

ఆయన్ని కీర్తిస్తున్నారు. వారు ఆయన్ని విశ్వసిస్తున్నారు. ఇంకా వారు విశ్వసించిన దాసుల క్షమాపణకై ప్రార్థిస్తున్నారు – 'మా ప్రభూ! నీ కారుణ్యం, నీ జ్ఞానం ప్రతి వస్తువును ఆవరించి ఉంది. కనుక నీవు పశ్చాత్తాపంతో నీ వైపు మరలే, నీ మార్గాన్ని అవలంబించే వారిని క్షమించు. నీవు వారిని నరక యాతన నుండి కాపాడు. 8. ఓ మా ప్రభూ! నీవు వారికి వాగ్దానం చేసినట్లుగా, వారికి శాశ్వతమైన స్వర్గవనాలలో ప్రవేశం కల్పించు. వారి పూర్వీకులలోని, వారి భార్యలలోని, వారి సంతతిలోని సజ్జనులకు కూడా (స్వర్గంలో చోటు కల్పించు). నిశ్చయంగా నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు. 9. వారిని చెడుల నుండి రక్షించు. ఆ రోజు నీవు ఎవరిని చెడు (ఫలితాల) నుండి కాపాడుతావో, వారే వాస్తవానికి నీ కారుణ్యానికి నోచుకున్నవారు. ఇదే అసలు గొప్ప విజయం.

يَسْتَغْفِرُوْنَ لِلَّذِيْنَ اٰمَنُوْا ۚ رَبَّنَا
وَسِعْتَ كُلَّ شَيْءٍ رَّحْمَةً وَّعِلْمًا فَاغْفِرْ
لِلَّذِيْنَ تَابُوْا وَاتَّبَعُوْا سَبِيْلَكَ وَقِهِمْ
عَذَابَ الْجَحِيْمِ ۝٧ رَبَّنَا وَاَدْخِلْهُمْ
جَنّٰتِ عَدْنِ ِ الَّتِيْ وَعَدْتَّهُمْ وَمَنْ صَلَحَ
مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ ۭ
اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٨ وَقِهِمُ
السَّيِّاٰتِ ۭ وَمَنْ تَقِ السَّيِّاٰتِ يَوْمَىِٕذٍ
فَقَدْ رَحِمْتَهٗ ۭ وَذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ۝٩

---

స్వచ్ఛమయిన సత్యధర్మసందేశం ఇవ్వడానికి నడుంబిగించిన దైవదాసులు సదా వేధించబడతారు. సమాజంలో వారికి అడుగడుగునా అవమానాలు ఎదురవుతాయి. కాని గోచర విషయాలను పూజించేవారు సత్యావలంబీకులను వేధిస్తున్న తరుణంలోనే భూమ్యాకాశాలు వారి సత్యాన్ని ధ్రువపరుస్తూ ఉంటాయి. విశ్వవ్యవస్థలో కార్యకర్తలుగా ఉన్న దైవదూతలు వారి సత్పరిణామం కొరకు నిరీక్షిస్తుంటారు. నేడు ప్రపంచంలో అనామకులుగా భావించబడే ఈ శుభాత్మలు పరలోకంలో గౌరవప్రదమయిన స్థానాలపై ఉంటారు. దైవసామీప్యం పొందిన దైవదూతలు సయితం వారి కొరకు దుఆ చేస్తుంటారు.

10. (ఆ రోజు) తిరస్కారులను పిలిచి ఇలా అనబడుతుంది : 'మీపై మీకే ఎంత అసహ్యంగా ఉందో, అంతకంటే ఎక్కువ

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا يُنَادَوْنَ لَمَقْتُ اللّٰهِ
اَكْبَرُ مِنْ مَّقْتِكُمْ اَنْفُسَكُمْ اِذْ تُدْعَوْنَ

إِلَى الْإِيمَانِ فَتَكْفُرُونَ ﴿١٠﴾ قَالُوا رَبَّنَا
أَمَتَّنَا اثْنَتَيْنِ وَأَحْيَيْتَنَا اثْنَتَيْنِ
فَاعْتَرَفْنَا بِذُنُوبِنَا فَهَلْ إِلَىٰ خُرُوجٍ
مِّن سَبِيلٍ ﴿١١﴾ ذَٰلِكُم بِأَنَّهُ إِذَا دُعِيَ
اللَّهُ وَحْدَهُ كَفَرْتُمْ ۖ وَإِن يُشْرَكْ بِهِ
تُؤْمِنُوا ۚ فَالْحُكْمُ لِلَّهِ الْعَلِيِّ الْكَبِيرِ ﴿١٢﴾

అసహ్యమే అల్లాహ్‌కు మీపై కలిగేది. ఎందుకంటే అప్పుడు మిమ్మల్ని విశ్వాసం వైపు పిలుస్తుంటే మీరేమో దానిని తిరస్క రించేవారు.'
11.సమాధానంగా వారిలా అంటారు: 'మా ప్రభూ! నీవు మాకు రెండుసార్లు చావు ఇచ్చావు. రెండుసార్లు జీవితమిచ్చావు. మేము మా పాపాలను అంగీకరిస్తున్నాము. ఇప్పుడు మేము బయటపడే మార్గం ఏదన్నా ఉందా?'
12. (వారితో ఇలా అనబడుతుంది), 'మీ ఈ దుస్థితికి కారణమేమిటంటే ఒక్కడయిన అల్లాహ్ వైపు మిమ్మల్ని పిలిచినప్పుడు, మీరు త్రోసిపుచ్చేవారు. ఆయనతో భాగస్వాముల్ని చేర్చినప్పుడు మాత్రం (మహదానందంతో) విశ్వసించే వారు.' కనుక ఇప్పుడు నిర్ణయాధి కారం మహోన్నతుడు, గొప్పవాడు అయిన అల్లాహ్ అధీనంలో ఉంది.

---

ప్రస్తుత ప్రపంచంలో అల్లాహ్ తన కారుణ్యాన్ని 'మార్గదర్శకత్వం' రూపంలో పంపాడు. కాని ప్రజలు దానిని స్వీకరించలేదు. తత్ఫలితంగా అలాంటి వారు పరలోకంలో దైవకారుణ్యానికి దూరం చేయబడతారు. ప్రపంచంలో వారు దైవ కారుణ్యాన్ని ఉపేక్షించారు. పరలోకంలో దైవకారుణ్యం వారిని ఉపేక్షిస్తుంది.

అప్పుడు తిరస్కరించిన వారిలా అంటారు: దేవా! నీవు మమ్మల్ని మట్టితో సృష్టించావు. అప్పుడు ఒకవిధంగా మేము మృతులుగా ఉండేవారం. నీవు మాలో ప్రాణం పోశావు. ఆ తరువాత నీవు కోరినంత కాలం జీవితం గడిపాము. పిదప మాకు మరణం వచ్చింది. మళ్ళీ ఇప్పుడు పరలోకంలో ప్రభవింపజేయబడ్డాము. ఈ విధంగా నీవు మాకు రెండుసార్లు మరణాన్ని, రెండుసార్లు జీవనాన్ని ఇచ్చావు. ఇప్పుడు నీవు మాకు మూడవసారి కూడా అవకాశం ప్రసాదించి, మళ్ళీ మమ్మల్ని ఇహలోకానికి పంపిస్తే మేమక్కడ నీవు మెచ్చిన విధంగా జీవిస్తూ సత్కార్యాలు చేసి నీ సన్నిధికి వస్తాము.

కాని వారి ఈ అభ్యర్థన ఆమోదించబడదు. ఎందుకంటే వారికి ఒకసారి అవకాశం ఇచ్చినప్పుడు తమను అసమర్థులుగా నిరూపించుకున్నారు. వారు

అగోచరంగా ఉన్నదానిని పసిగట్టడంలో విఫలురయ్యారు. వారు కంటికి కనిపించే దేవుళ్ళను మాత్రమే గ్రహించారు. వారు కంటికి కానరాని దైవాన్ని తెలుసుకోవటంలో సఫలీకృతులు కాలేదు. ఇలాంటి దృశ్య పూజారులకు దైవసన్నిధిలో ఎలాంటి విలువ ఉండదు.

13. ఆయనే మీకు తన సూచనలను
చూపిస్తున్నాడు. ఆకాశం నుండి మీ
కోసం జీవనోపాధిని దించుతున్నాడు.
అల్లాహ్ వైపు మరలేవాడు మాత్రమే
హితబోధను గ్రహించగలడు. 14. కనుక
ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని,
ఆయననే మొరపెట్టుకోండి – సత్య
తిరస్కారులకు అది సహించరానిదయినా
సరే! 15. ఆయన ఉన్నత శ్రేణులు కల
వాడు! పాలనా పీఠానికి (అర్ష్‌కు)
అధిపతి. ఆయన తన దాసులలో తాను
కోరిన వారిపై వహీ (దివ్యవాణి)ని
అవతరింపజేస్తాడు – తద్వారా అతను
సమావేశం కానున్న దినం గురించి సావ
ధానపరచాలని! 16. ఏ రోజున వారు
(గోరీల నుండి) బయల్పడతారో, అప్పుడు
వారి లోగుట్టు ఏదీ అల్లాహ్ నుండి దాగి
ఉండదు. ఈ రోజు సార్వభౌమత్వం
ఎవరిది? ఒక్కడైన, ఎదురులేనివాడైన
అల్లాహ్‌దే. 17. ఈ రోజు ప్రతి వ్యక్తికీ,
అతను సముపార్జించిన దాని ప్రతిఫలం
ముడుతుంది. ఈ రోజు అన్యాయం జరు
గదు. నిశ్చయంగా అల్లాహ్ శీఘ్రంగా
లెక్క తేల్చేవాడు.

هُوَ الَّذِي يُرِيكُمْ آيَاتِهِ وَيُنَزِّلُ لَكُم مِّنَ
السَّمَاءِ رِزْقًا ۚ وَمَا يَتَذَكَّرُ إِلَّا مَن
يُنِيبُ ﴿١٣﴾ فَادْعُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ
الدِّينَ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ ﴿١٤﴾ رَفِيعُ
الدَّرَجَاتِ ذُو الْعَرْشِ يُلْقِي الرُّوحَ مِنْ
أَمْرِهِ عَلَىٰ مَن يَشَاءُ مِنْ عِبَادِهِ
لِيُنذِرَ يَوْمَ التَّلَاقِ ﴿١٥﴾ يَوْمَ هُم
بَارِزُونَ ۖ لَا يَخْفَىٰ عَلَى اللَّهِ مِنْهُمْ
شَيْءٌ ۚ لِّمَنِ الْمُلْكُ الْيَوْمَ ۖ لِلَّهِ
الْوَاحِدِ الْقَهَّارِ ﴿١٦﴾ الْيَوْمَ تُجْزَىٰ كُلُّ
نَفْسٍ بِمَا كَسَبَتْ ۚ لَا ظُلْمَ الْيَوْمَ ۚ
إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٧﴾

---

విశ్వంలోని అసంఖ్యాకమయిన నిదర్శనాలు ఉపమానపు భాషలో యదార్థాన్ని చాటి చెబుతున్నాయి. వాటిలో ఒకటి వర్షం కురిపించే వ్యవస్థ. ఈ భౌతిక సంఘటన వహీ (దివ్యవాణి) పారమార్థిక వ్యవహారాన్ని ఉదాహరణప్రాయంగా తెలియ పరుస్తోంది. వర్షం ఏ విధంగానయితే సారవంతమైన నేలకు ప్రయోజనదాయక

మవుతుందో, బంజరు నేలకు ప్రయోజనకరం కాజాలదో వహీ (దివ్యవాణి) వ్యవహారం కూడా అంతే. అది దేవుని తరఫున పరమార్థంతో కూడిన వర్షం లాంటిది. ఎవరి హృదయ కవాటాలు తెరచుకుని ఉన్నాయో వారిలో ఈ కారుణ్య వర్షిని ప్రవేశించి, వారి అస్తిత్వాన్ని సస్యశ్యామలం చేస్తుంది. దీనికి భిన్నంగా ఎవరి ఆంతర్యాలు దైవేతరుల బడాయితనంతో నిండి ఉన్నాయో అవి ఒక విధంగా అవి చవుడు నేల వంటివి. వారు 'వహీ' యొక్క లాభాలకు నోచుకోవు.

అల్లాహ్‌కు తన దాసుల గురించి పూర్తిగా తెలుసు. ఆయన తన దాసులలో యోగ్యుడని భావించినవారిని తన సందేశం కొరకు ఎంపిక చేసుకుంటాడు. రానున్న ఆ మహాదినం గురించి జనులను సావధానపరచటం ఆ సందేశంలో ప్రధానాంశం అయి ఉంటుంది. ఆనాడు అందరూ విశ్వసార్వభౌముని ఎదుట నిలబడి ఉంటారు. ఆయన నుండి ఏ విషయం కూడా దాగి ఉండదు. ఆయన అంతిమ నిర్ణయాన్ని మార్చగల శక్తి కూడా ఎవరికీ లేదు.

18. (ప్రవక్తా!) చాలా తొందరగా రానున్న ఆ గడ్డు దినం గురించి వారిని హెచ్చరించు. అప్పుడు గుండెలు గొంతు దాకా వచ్చి ఉంటాయి. వారు దుఃఖంలో మునిగి ఉంటారు. (ఆ రోజు) దుర్మార్గులను ఆదుకునే మిత్రుడుగానీ, మాట చెల్లునట్టి సిఫారసుదారుడుగానీ ఉండడు. 19. ఆయన చూపుల చౌర్యాన్ని, ఆంతర్యాలలో దాగి ఉన్న భేదోపాయాలను సయితం ఎరిగినవాడు. 20. అల్లాహ్ సత్యబద్ధంగా (మరియు న్యాయసమ్మతంగా) తీర్పు చేస్తాడు. అల్లాహ్‌ను కాదని వారు ఎవరెవరిని పిలుస్తున్నారో, వారు ఏ విషయంలోనూ నిర్ణయం గైకొనలేరు. నిశ్చయంగా అల్లాహ్ వినేవాడు, చూసేవాడు.

وَاَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ
لَدَى الْحَنَاجِرِ كٰظِمِيْنَ ۚ مَا لِلظّٰلِمِيْنَ
مِنْ حَمِيْمٍ وَّلَا شَفِيْعٍ يُّطَاعُ ﴿١٨﴾ يَعْلَمُ
خَآئِنَةَ الْاَعْيُنِ وَمَا تُخْفِي
الصُّدُوْرُ ﴿١٩﴾ وَاللّٰهُ يَقْضِيْ بِالْحَقِّ ۗ وَ
الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا يَقْضُوْنَ
بِشَيْءٍ ۗ اِنَّ اللّٰهَ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿٢٠﴾ ع

---

ఈ ప్రపంచంలో మనిషికి అన్ని రకాల అవకాశాలున్నాయి. అతను కోరిన దానిని చేయగలడు. ఈ స్వేచ్ఛాధికారాన్ని చూసుకుని మనిషి భ్రమపడతాడు. తన ఈ తాత్కాలిక స్థాయిని శాశ్వత స్థాయిగా తలపోస్తాడు. వాస్తవానికి మనిషికి లభించిన ఈ అవకాశాలు పరీక్ష నిమిత్తమే తప్ప అతని యోగ్యత మూలంగా

కాదు. పరీక్షా గడువు ముగియగానే అతనికి లభించిన ఈ అవకాశాలన్నీ లాక్కోబడతాయి. తన దగ్గర అశక్తత, నిస్సహాయత తప్ప మరేమీ లేదని ఆనాడు మనిషి తెలుసుకుంటాడు.

విచ్చలవిడిగా జీవించాలని మనిషి కాంక్షిస్తాడు. ఈ స్వభావం కారణంగానే మనిషి దైవేతరుణ్ణి దైవత్వంలో భాగస్వామిగా చేర్చుతాడు. వారి పేరు మీద తన విశృంఖలత్వానికి లైసెన్సు పొందాలనుకుంటాడు. కాని ప్రళయదినాన యదార్థం బట్టబయలైనప్పుడు అతనికి బోధపడుతుంది – ఈ ప్రపంచంలో ఒక్క నిజ దైవానికి తప్ప ఎవరికీ ఎటువంటి నిర్ణయాధికారం లేదని.

أَوَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ فَيَنظُرُوا
كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِينَ كَانُوا مِن
قَبْلِهِمْ ۚ كَانُوا هُمْ أَشَدَّ مِنْهُمْ قُوَّةً وَ
آثَارًا فِي الْأَرْضِ فَأَخَذَهُمُ اللَّهُ
بِذُنُوبِهِمْ ۚ وَمَا كَانَ لَهُم مِّنَ اللَّهِ مِن
وَاقٍ ﴿٢١﴾ ذَٰلِكَ بِأَنَّهُمْ كَانَت تَّأْتِيهِمْ
رُسُلُهُم بِالْبَيِّنَاتِ فَكَفَرُوا فَأَخَذَهُمُ
اللَّهُ ۚ إِنَّهُ قَوِيٌّ شَدِيدُ الْعِقَابِ ﴿٢٢﴾

21. ఏమిటి, వారు భువిలో సంచరించి, తమ పూర్వీకులకు పట్టిన గతేమిటో చూడలేదా? శక్తి సామర్థ్యాలలో వారు వీరికన్నా గట్టివారు. భూమిలో వదలి వెళ్ళిన స్మారక చిహ్నాల దృష్ట్యా కూడా వారు వీరికన్నా మెరుగైనవారే. తరువాత అల్లాహ్ వారిని వారి దురాగతాల కారణంగా పట్టుకున్నాడు. అప్పుడు అల్లాహ్ పట్టునుండి వారిని కాపాడేవాడు ఎవడూ లేకపొయ్యాడు. 22. ఇలా ఎందుకు జరిగిందంటే, వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమయిన నిదర్శనాలను తీసుకు వచ్చారు. కాని వారు నిరాకరించారు. అందుకే అల్లాహ్ వారిని పట్టుకున్నాడు. నిశ్చయంగా ఆయన మహాబలుడు, కఠినంగా శిక్షించేవాడు.

---

ఒక జాతి ప్రగతిశిఖరాల అంబరాలను చుంబించి మళ్లీ పాతాళానికి పడిపోయిన దృష్టాంతాలు మానవ జాతి చరిత్రలో ఎన్నో ఉన్నాయి. భూమిపై బ్రహ్మాండమయిన సంస్కృతీ నాగరికతలను నెలకొల్పిన జాతులు నేడు భూస్థాపితమై – శిథిలాల రూపంలో ఉన్నాయి. ఒకప్పుడు ప్రపంచ పటంలో తిరుగులేని శక్తిగా వెలుగొందిన జాతులను నేడు గుర్తు చేసుకునే వారు కూడా లేరు.

ఇలాంటి దృష్టాంతాలు చరిత్రలో కోకొల్లలు. కాని జనులు ఈ సంఘటనల నుండి గుణపాఠం నేర్చుకునేబదులు వాటిని కేవలం జరిగిన కథలుగా, రాజకీయ విప్లవాలుగా మాత్రమే పరిగణిస్తున్నారు. కాని వాస్తవానికి అవన్నీ సత్యాన్ని త్రోసి

పుచ్చిన కారణంగా ఆయా జాతులపై అవతరించిన దేవుని తీర్పులే. అర్థం చేసుకునే మనసు, దూరదృష్టి ఉంటే వాటిలో ప్రతి సంఘటనా దైవదూతల ద్వారా చేయించ బడిందని అర్థమవుతుంది.

وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَا وَسُلْطٰنٍ
مُّبِيْنٍ ﴿٢٣﴾ اِلٰى فِرْعَوْنَ وَهَامٰنَ وَ
قَارُوْنَ فَقَالُوْا سٰحِرٌ كَذَّابٌ ﴿٢٤﴾ فَلَمَّا
جَآءَهُمْ بِالْحَقِّ مِنْ عِنْدِنَا قَالُوا
اقْتُلُوْٓا اَبْنَآءَ الَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ وَ
اسْتَحْيُوْا نِسَآءَهُمْ ۭ وَمَا كَيْدُ
الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿٢٥﴾

23. మేము మూసాను మా నిదర్శనా
లతో సహా, స్పష్టమయిన ప్రమాణంతో
సహా 24 ఫిరౌన్, హామాన్, ఖారూన్‌ల
వద్దకు పంపాము. కాని వారేమో,
'ఇతను మాంత్రికుడు! అసత్యవాది!' అని
ఎద్దేవా చేశారు. 25. మరి అతను మా
తరఫు నుండి సత్యాన్ని తీసుకుని వారి
వద్దకు చేరుకున్నప్పుడు వారిలా
అన్నారు: 'అతనితో చేరి విశ్వసించిన
వారి కుమారులను వధించి, వారి స్త్రీ
లను మాత్రం బ్రతకనివ్వండి.' అయితే
సత్య తిరస్కారుల ఎత్తుగడలన్నీ నిర్వీర్యమై
పోయాయి.

---

ప్రవక్తలకు సాధారణ నిదర్శనాలతోపాటు మరిన్ని అద్భుతమయిన విషయాలు కూడా ప్రసాదించబడతాయి. అవి వారి దైవదౌత్యానికి సాక్షీభూతంగా నిలుస్తాయి. కాని సత్యాన్ని అంగీకరించటం అనేది సామాన్య విషయం కాదు. మనిషి తన బడాయిని అణగార్చుకోగలిగినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ కారణంగానే ఫిరౌన్‌గాని, అతని ఆస్థాన ప్రముఖులుగానీ హజ్రత్ మూసా(అలైహిస్సలాం) దైవదౌత్యాన్ని అంగీకరించలేదు. మూసా గొప్ప మహిమలను ప్రదర్శించినప్పటికీ వారు సత్యం ముందు తలవంచలేదు.

పై పెచ్చు వాళ్లు ప్రవక్త మూసా (అలైహిస్సలాం) దైవదౌత్యాన్ని అవాస్తవంగా, మంత్రజాలంగా చిత్రీకరించి ప్రజలను పెడత్రోవ పట్టించజూశారు. అంతేకాదు, ఇస్రాయీల్ వంశీయుల జనసంఖ్యను నియంత్రించటానికి–మగ పిల్లలను హతమార్చే తమ మాజీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు పరచటం మొదలెట్టారు. అలా చేస్తే మూసాకు స్వయంగా తన వంశీయులలోనే పరపతి లేకుండా పోతుందన్నది వారి ఎత్తుగడ. అయితే వారు పన్నే ఈ పన్నాగం మూసాకు వ్యతిరేకంగా కాదని, అది దైవానికి వ్యతిరేకంగా పన్నే కుతంత్రమని వారు తెలుసుకోలేకపోయారు. దైవానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నేవారెవరూ తమ లక్ష్యంలో సఫలీకృతులు కాలేరు.

وَقَالَ فِرْعَوْنُ ذَرُونِيٓ أَقْتُلْ مُوسَىٰ
وَلْيَدْعُ رَبَّهُۥٓ ۖ إِنِّيٓ أَخَافُ أَن يُبَدِّلَ
دِينَكُمْ أَوْ أَن يُظْهِرَ فِي الْأَرْضِ
الْفَسَادَ ﴿٢٦﴾ وَقَالَ مُوسَىٰٓ إِنِّي عُذْتُ
بِرَبِّي وَرَبِّكُم مِّن كُلِّ مُتَكَبِّرٍ لَّا يُؤْمِنُ
بِيَوْمِ الْحِسَابِ ﴿٢٧﴾ ع

26. ఫిరౌన్ ఇలా అన్నాడు : 'నన్నొదలండి. నేను మూసాను హతమారుస్తాను. అతను తన ప్రభువును పిలుచుకోమనండి! అతను మీ మతధర్మాన్ని ఎక్కడ మార్చివేస్తాడో, లేక రాజ్యంలో ఎక్కడ అస్థిరతను సృష్టిస్తాడోనని నేను భయపడుతున్నాను.' 27. మూసా ఈ విధంగా అన్నాడు: 'లెక్కల దినాన్ని విశ్వసించని ప్రతి దురహంకారి బారినుండి రక్షణకై నేను నాకూ, మీకూ ప్రభువైన వాని శరణు వేడుతున్నాను.'

---

"అతను మీ ధర్మాన్ని ఎక్కడ మార్చివేస్తాడో......!" అంటే మతం మార్పిడి చేయిస్తాడేమో! మీ తాతముత్తాతల జీవన విధానానికి మిమ్మల్ని దూరం చేస్తాడేమో! ఈజిప్టు గడ్డపై మరో కొత్త మతం ప్రబలుతుందేమో! అన్నది ఫిరౌన్ మాటల్లోని ఆంతర్యం. భారతదేశంలో హిందూ మతతత్వవాదుల ఆందోళన కూడా ఇదే. మత ప్రచారం చేసుకునే చట్టపరమైన హక్కును రద్దుచేయాలని, లేకుంటే అన్యులు తమ మత ప్రచారం ద్వారా దేశీయ మత ధర్మాన్ని మార్చివేస్తారని వారు గగ్గోలు చెందుతున్నారు.

'రాజ్యంలో అస్థిరత' అంటే అశాంతి, అలజడులన్నమాట! మూసా కార్యకలాపాలను ఇలాగే కొనసాగనిస్తే, రానురాను అతనికి అండగా నిలిచే వారి సంఖ్య పెరిగిపోతుంది. వారి సహాయసహకారాలతో అతను రాజ్యంలో సంక్షోభం సృష్టించవచ్చు. అందుకే అతని జాతివారిని (ఇస్రాయీలీయులను) మొగ్గలోనే తుంచేయాలి.

సత్యస్వీకారం విషయంలో మనిషికి ప్రధాన అవరోధంగా నిలిచేది అతనిలోని అహంభావమే. అతను తన పదవిని పదిలంగా ఉంచుకునేందుకు సత్యాన్ని దిగజార్చాలనుకుంటాడు. అయితే అల్లాహ్ సత్యానికి అండగా ఉన్నాడు. ఆరంభంలో సత్యతిరస్కారులు ఆర్భాటం చేస్తారేమోగాని అంతిమ విజయం మాత్రం సత్యానిదే అవుతుంది.

وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ مِّنْ آلِ فِرْعَوْنَ
يَكْتُمُ إِيمَانَهُۥٓ أَتَقْتُلُونَ رَجُلًا أَن
يَقُولَ رَبِّيَ اللَّهُ وَقَدْ جَآءَكُم بِالْبَيِّنَٰتِ

28. అప్పటి వరకు తన విశ్వాసాన్ని గోప్యంగా ఉంచిన ఫిరౌన్ వంశీయుడయిన ఒక విశ్వాసి ఇలా అన్నాడు: 'ఏమిటి, ఒక వ్యక్తి "అల్లాహ్‌యే నా ప్రభువు" అన చెప్పినంతమాత్రానికే మీరతన్ని చంపేస్తారా? చూడబోతే

مِنْ رَّبِّكُمْ ۖ وَإِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ
كَذِبُهٗ ۖ وَإِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ
الَّذِيْ يَعِدُكُمْ ۖ إِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ
هُوَ مُسْرِفٌ كَذَّابٌ ﴿٢٨﴾ يٰقَوْمِ لَكُمُ
الْمُلْكُ الْيَوْمَ ظٰهِرِيْنَ فِي الْأَرْضِ ۫
فَمَنْ يَّنْصُرُنَا مِنْ بَأْسِ اللّٰهِ إِنْ
جَآءَنَا ۖ قَالَ فِرْعَوْنُ مَآ أُرِيْكُمْ إِلَّا
مَآ أَرٰى وَمَآ أَهْدِيْكُمْ إِلَّا سَبِيْلَ
الرَّشَادِ ﴿٢٩﴾

అతను మీ ప్రభువు తరఫు నుండి స్పష్ట మయిన నిదర్శనాలను కూడా తీసుకు వచ్చాడు. ఒకవేళ అతను అబద్ధీకుడై ఉంటే అతని అబద్ధం (ఆ పాపఫలం) అతని మీదే పడుతుంది. ఒకవేళ అతను చెప్పేది నిజమైతే, అతను మీకు చేసే వాగ్దానం (హెచ్చరిక)లో కొంత భాగం మీకు తప్పక చుట్టుముట్టుతుంది. నిశ్చయంగా అల్లాహ్ హద్దుమీరి పోయేవాడికి, అబద్ధాలకోరుకి సన్మార్గం చూపడు. 29. నా జాతి వారలారా! ఈ రోజు రాజ్యాధికారం మీది. రాజ్యంలో మీకు తిరుగులేని ఆధిక్యత ఉంది. సరేగాని అల్లాహ్ తరఫున విపత్తు వచ్చి పడినపుడు, మనల్ని ఆదుకునే వాడెవడో చెప్పండి.' ఫిరౌన్ ఇలా చెప్పాడు: 'నాకు సమంజసంగా తోచిన అభిప్రాయమే మీ ముందుంచాను. సరైన మార్గం వైపునకే నేను మీకు దర్శకత్వం వహిస్తున్నాను.'

---

ఇక్కడ ప్రస్తావించబడిన ఆ విశ్వాస పురుషుడు ఎవరో కాదు, ఫిరౌన్ రాజ వంశీయుడే. బహుశా అతను ఆస్థాన ప్రముఖులలో ఒకడై ఉండవచ్చు. అతను దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) ఏకేశ్వరోపాసనా సందేశానికి ప్రభావితు డయ్యాడు. అయితే అతను తన విశ్వాసాన్ని (ఈమాన్‌ను) గోప్యంగా ఉంచాడు. కాని ఫిరౌన్ మూసాను హతమార్చేందుకు పూనుకున్నప్పుడు ఆ విశ్వాసి ఓర్చు కోలేకపోయాడు. అతను బహిరంగంగానే మూసా (అలైహిస్సలాం)ను సమర్ధించాడు. ఎంతో నేర్పుతో, మరెంతో నిగ్రహంతో అతను ఫిరౌన్ సమక్షంలో ప్రసంగించి హజ్రత్ మూసా (అ) పై చర్య గైకొనటాన్ని ప్రతిఘటించాడు.

ఈ సంఘటనలో గొప్ప నీతి ఉంది. దైవసందేశ పరిచయ కార్యక్రమం ఎంత శక్తివంతమైనదంటే, అది శత్రువు శిబిరాల్లో సయితం ప్రకంపనను పుట్టిస్తుంది. ఆ శత్రువు ఫిరౌన్ లాంటి కరడు గట్టిన దైవ విరోధి, దుర్మార్గుడు అయినాసరే!

وَقَالَ الَّذِيْٓ اٰمَنَ يٰقَوْمِ إِنِّيْٓ أَخَافُ

30. విశ్వసించిన ఆ వ్యక్తి ఇలా అన్నాడు: 'నా జాతి ప్రజలారా! పూర్వీకులైన జన సమూహాలపై వచ్చిన (గడ్డు) దినం

عَلَيْكُمْ مِّثْلَ يَوْمِ الْاَحْزَابِ ﴿٣٠﴾ مِثْلَ
دَاْبِ قَوْمِ نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ وَالَّذِيْنَ
مِنْۢ بَعْدِهِمْ ؕ وَمَا اللّٰهُ يُرِيْدُ ظُلْمًا
لِّلْعِبَادِ ﴿٣١﴾ وَيٰقَوْمِ اِنِّىْۤ اَخَافُ عَلَيْكُمْ
يَوْمَ التَّنَادِ ﴿٣٢﴾ يَوْمَ تُوَلُّوْنَ
مُدْبِرِيْنَ ۚ مَا لَكُمْ مِّنَ اللّٰهِ مِنْ عَاصِمٍ ۚ
وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ هَادٍ ﴿٣٣﴾

లాంటిదే మీపై వచ్చిపడుతుందేమోనని నాకు భయంగా ఉంది. 31. అంటే – నూహ్ జాతి వారికి, ఆద్ సమూదు వారికి, ఆ తరువాత వారికి ఎదురైనదే (మీకూ ఎదురవుతుందేమో!). తన దాసులకు అన్యాయం చేయాలన్న ఉద్దేశం అల్లాహ్‌కు ఎంతమాత్రం లేదు. 32. మీపై, కేకలు పెట్టి కలకలం రేపే దినం రావచ్చేమోనని కూడా నేను భయపడుతున్నాను. 33. ఆ రోజు మీరు వెన్ను చూపి పారిపోతారు. మిమ్మల్ని దేవుని నుండి కాపాడే వాడెవడూ ఉండడు. దేవుడు అపమార్గం పట్టించిన వానికి సన్మార్గం చూపేవాడెవడూ ఉండడు.

---

ఫిరౌన్ మూసా (అలైహిస్సలాం)కు ప్రాపంచిక శిక్ష గురించి భయపెడితే, దానికి జవాబుగా ఆ విశ్వాసి ఫిరౌన్‌ను పరలోక శిక్ష గురించి భయపెట్టాడు. సత్య సందేశ ప్రదాత విధానం సదా ఇదే అయి ఉంటుంది. జనులు ప్రపంచం గురించి ఆలోచిస్తారు. సత్యసందేశ ప్రదాత పరలోక చింతన కలిగి ఉంటాడు. జనులు ప్రపంచ భాషలో మాట్లాడతారు. సత్యసందేశ ప్రదాత పారలౌకిక భాషలో సంభాషిస్తాడు. జనులు ప్రాపంచిక సమస్యలను అన్నిటికన్నా ముఖ్యమైన విషయాలుగా భావిస్తారు. సత్యసందేశ ప్రదాత దృష్టిలో అన్నిటికన్నా ముఖ్యమైన అంశం పరలోక అంశమై ఉంటుంది.

وَلَقَدْ جَآءَكُمْ يُوْسُفُ مِنْ قَبْلُ
بِالْبَيِّنٰتِ فَمَا زِلْتُمْ فِىْ شَكٍّ مِّمَّا
جَآءَكُمْ بِهٖ ؕ حَتّٰۤى اِذَا هَلَكَ قُلْتُمْ لَنْ
يَّبْعَثَ اللّٰهُ مِنْۢ بَعْدِهٖ رَسُوْلًا ؕ كَذٰلِكَ
يُضِلُّ اللّٰهُ مَنْ هُوَ مُسْرِفٌ مُّرْتَابُ ﴿٣٤﴾

34. ఇంతకు మునుపు యూసుఫ్ కూడా మీ వద్దకు చాలా స్పష్టమయిన ప్రమాణాలను తీసుకువచ్చాడు. ఆయన తెచ్చిన సందేశాలపై కూడా మీరు సంశయంలోనే పడ్డారు. చివరకు ఆయన మరణించినపుడు, "ఇక ఈయన తదనంతరం దేవుడు ఏ ప్రవక్తనూ పంపబోడు" అని మీరన్నారు. ఈ విధంగా అల్లాహ్ హద్దులను అతిక్రమించేవారిని, అనుమానాల

అయ్యలను మార్గభ్రష్టుల్ని చేసేస్తాడు.’
35. తమ వద్ద ప్రమాణబద్ధమైన ఏ ఆధారమూ లేకపోయినప్పటికీ దైవ సూచనల విషయంలో వాదులాడే వారి ధోరణి అల్లాహ్ మరియు విశ్వాసుల దృష్టిలో తీవ్రంగా గర్హించదగినది. ఈ విధంగా అల్లాహ్ దురహంకారి, బలాత్కారి అయిన ప్రతి వ్యక్తి హృదయంపై సీలు వేసేస్తాడు.

الَّذِينَ يُجَادِلُونَ فِيٓ ءَايَٰتِ ٱللَّهِ بِغَيْرِ سُلْطَٰنٍ أَتَىٰهُمْ ۖ كَبُرَ مَقْتًا عِندَ ٱللَّهِ وَعِندَ ٱلَّذِينَ ءَامَنُوا ۚ كَذَٰلِكَ يَطْبَعُ ٱللَّهُ عَلَىٰ كُلِّ قَلْبِ مُتَكَبِّرٍ جَبَّارٍ ﴿٣٥﴾

---

దైవప్రవక్త హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలం) జీవిత కాలంలో ఈజిప్షియన్ల లోని అత్యధికమంది ఆయన దైవదౌత్యాన్ని అంగీకరించలేదు. అయితే ఆయన మరణానంతరం రాజకీయ వ్యవస్థలో పొడసూపిన చెడుగును, అవినీతిని చవిచూసిన తరువాతే ఈజిప్టు ప్రజలకు యూసుఫ్ (అలైహిస్సలాం) గొప్పతనం తెలిసివచ్చింది. యూసుఫ్ (అ) ఉనికి తమ రాజ్యానికి వరప్రసాదం వంటిదనీ, అలాంటి ప్రవక్త ఇప్పుడెక్కడ? అని వారే చెప్పుకున్నారు. హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) దైవప్రవక్తే అయినప్పటికీ ఆయన కూడా ఒక మానవ మాత్రులే. ఈ కారణంగానే ఈజిప్టు ప్రజలు ఆయన గురించి విభిన్నంగా ఆలోచించారు – “యూసుఫ్ దైవప్రవక్త కాబట్టే ఈ అద్భుతాలను చేశారని ఎందుకనుకోవాలి? ఆయన ఒక మేధావి. బహుముఖ ప్రజ్ఞాశాలి. అందువల్లనే ఆయన కాలంలో దేశంలో ఎన్నో అద్భుతాలు జరిగాయి.” ఈ రకమయిన విభిన్న ఆలోచనలతో ఈజిప్షియన్లు అనుమానాలకు లోనయ్యారు.

సత్యం ఎంత స్పష్టంగా ముందుకు వచ్చినప్పటికీ ఈ పరీక్షా ప్రపంచంలో మనిషి ఏదో ఒక సందేహాన్ని లేవనెత్తి దానిని త్రోసిపుచ్చే అవకాశం ఉంటుంది. ఈ సందేహాలే రానురాను పెరిగి ప్రజల మనోమస్తిష్కాలను అల్లుకుపోతాయి. తత్కారణంగా వారు సత్యం గురించి తిన్నగా ఆలోచించరు. వారు నిత్యం నకారాత్మక ధోరణి కలిగి ఉంటారు. కడకు ఆ స్థితిలోనే చస్తారు.

36. ఫిరౌన్ ఇలా అన్నాడు : “హామాన్! నా కోసం ఓ ఎత్తయిన కట్టడాన్ని నిర్మించు. తద్వారా నేను ఆ మార్గాల వరకు చేరుకుంటానేమో! 37 . ఆకాశ మార్గాల వరకు! బహుశా మూసా దేవుణ్ణి తొంగిచూడగలనేమో! నేనైతే

وَقَالَ فِرْعَوْنُ يَٰهَٰمَٰنُ ٱبْنِ لِي صَرْحًا لَّعَلِّيٓ أَبْلُغُ ٱلْأَسْبَٰبَ ﴿٣٦﴾ أَسْبَٰبَ ٱلسَّمَٰوَٰتِ فَأَطَّلِعَ إِلَىٰٓ إِلَٰهِ مُوسَىٰ وَإِنِّي

ఇతన్ని ఒక అసత్యవాదిగా భావిస్తున్నాను' – ఈ విధంగా ఫిరౌన్ కొరకు అతని దుష్కర్మ అందమైనదిగా చేయబడింది. అతను సరైన మార్గం నుండి ఆపివేయ బడ్డాడు. ఫిరౌన్ పన్నిన పన్నాగం సర్వ నాశనమైపోయింది.

لَأَظُنُّهُ كَاذِبًا ۚ وَكَذَٰلِكَ زُيِّنَ لِفِرْعَوْنَ
سُوءُ عَمَلِهِ وَصُدَّ عَنِ السَّبِيلِ ۚ وَمَا
كَيْدُ فِرْعَوْنَ إِلَّا فِي تَبَابٍ ﴿٣٧﴾

---

ఫిరౌన్ తన మంత్రి అయిన హామాన్‌తో చెప్పిన ఈ మాట సీరియస్‌గా చెప్పినది కాదు. అది ఆవేశంతో తాత్కాలిక ఎత్తుగడగా చెప్పిన మాట మాత్రమే. విశ్వాసి అయిన ఆ మగధీరుని గంభీర ప్రసంగానికి ఆస్థాన ప్రముఖులు ప్రభావితుల వటం గమనించిన ఫిరౌన్ ఆవేశంతో ఊగిపోయాడు. అందుకే ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించడానికి ఫిరౌన్ ఎత్తుగడ వేశాడు.

"దుష్కర్మ అందమైనదిగా చేయబడటం" –అంటే అర్థం మనిషి కొన్ని అందమైన మాటలు చెప్పి సత్యవాక్కును త్రోసిపుచ్చటం. మనిషి మార్గవిహీనతకు మూల కారణమిదే. వాస్తవ నిదర్శనాలకు ప్రతిగా అభూతకల్పనకు ప్రాధాన్యత ఇవ్వటం, విచ్చలవిడితనాన్ని తప్పుడు వివరణల ముసుగులో మరుగుపరచటం లాంటివన్నీ ఈ కోవలోకి వస్తాయి. ఏ సత్యమైతే పటిష్టమయిన పునాదులపై నిలబడి ఉందో దానిని బూటకపు విమర్శలతో ఓడించటం సాధ్యం కాదన్న విషయాన్ని వారు మరచిపోతుంటారు.

38. విశ్వాసి అయిన ఆ వ్యక్తి ఇలా అన్నాడు : 'నా జాతివారలారా! మీరు నన్ను అనుసరించండి. నేను మీకు సరైన బాట చూపిస్తున్నాను. 39. నా జాతి ప్రజలారా! ఈ ప్రాపంచిక జీవితం కొన్నాళ్ళదే. శాశ్వతంగా నిలిచే స్థలమైతే పరలోకమే. 40. ఎవరయినా చెడు చేస్తే దానికి తగిన దుష్ఫలితమే ఉంటుంది. మరెవరయినా మంచిచేస్తే – అతను పురుషుడయినా, స్త్రీ అయినా – విశ్వ సించిన వారై ఉంటే, ఇలాంటి వారే స్వర్గంలో ప్రవేశిస్తారు. వారక్కడ లెక్కలేనంత ఉపాధిని పొందుతారు. 41.

وَقَالَ الَّذِي آمَنَ يَا قَوْمِ اتَّبِعُونِ
أَهْدِكُمْ سَبِيلَ الرَّشَادِ ﴿٣٨﴾ يَا قَوْمِ إِنَّمَا
هَٰذِهِ الْحَيَاةُ الدُّنْيَا مَتَاعٌ وَإِنَّ
الْآخِرَةَ هِيَ دَارُ الْقَرَارِ ﴿٣٩﴾ مَنْ عَمِلَ
سَيِّئَةً فَلَا يُجْزَىٰ إِلَّا مِثْلَهَا ۖ وَمَنْ
عَمِلَ صَالِحًا مِنْ ذَكَرٍ أَوْ أُنْثَىٰ وَهُوَ
مُؤْمِنٌ فَأُولَٰئِكَ يَدْخُلُونَ الْجَنَّةَ

يُرْزَقُوْنَ فِيْهَا بِغَيْرِ حِسَابٍ ﴿٤٠﴾ وَيٰقَوْمِ
مَا لِيْٓ اَدْعُوْكُمْ اِلَى النَّجٰوةِ وَتَدْعُوْنَنِيْٓ
اِلَى النَّارِ ﴿٤١﴾ تَدْعُوْنَنِيْ لِاَكْفُرَ بِاللّٰهِ وَ
اُشْرِكَ بِهٖ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ وَّاَنَا
اَدْعُوْكُمْ اِلَى الْعَزِيْزِ الْغَفَّارِ ﴿٤٢﴾ لَا
جَرَمَ اَنَّمَا تَدْعُوْنَنِيْٓ اِلَيْهِ لَيْسَ لَهٗ
دَعْوَةٌ فِي الدُّنْيَا وَلَا فِي الْاٰخِرَةِ وَاَنَّ
مَرَدَّنَآ اِلَى اللّٰهِ وَاَنَّ الْمُسْرِفِيْنَ هُمْ
اَصْحٰبُ النَّارِ ﴿٤٣﴾ فَسَتَذْكُرُوْنَ مَآ
اَقُوْلُ لَكُمْ ۭ وَاُفَوِّضُ اَمْرِيْٓ اِلَى
اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ بَصِيْرٌۢ بِالْعِبَادِ ﴿٤٤﴾

నా జాతి జనులారా! నేను మిమ్మల్ని మోక్షం వైపు పిలుస్తుంటే మీరు నన్ను అగ్ని వైపు పిలుస్తారేమిటి? 42. నేను అల్లాహ్‌ను తిరస్కరించాలని, నేనెరుగని వాటిని ఆయనకు సహవర్తులుగా నిలబెట్టాలని మీరు నన్ను పిలుస్తున్నారు. అదే సమయంలో నేను మిమ్మల్ని శక్తిశాలి, క్షమాశీలి వైపు ఆహ్వానిస్తు న్నాను. 43. మీరు నన్ను దేనివైపు పిలుస్తున్నారో దాని స్పందన ఏదీ ఇహ లోకంలోగానీ, పరలోకంలో గానీ ఎంత మాత్రం లేదు. ఇది నిశ్చయం. మన మంతా మరలి పోవలసింది అల్లాహ్ వైపునకే. హద్దుమీరిపోయేవారే నరకాగ్ని వాసులవుతారు. 44. నా పలుకులను మీరు ముందు నెమరువేసుకుంటారు. నేను మాత్రం నా వ్యవహారాన్ని దైవా ధీనం చేస్తున్నాను. నిశ్చయంగా దేవుడు తన దాసులను గమనిస్తూనే ఉన్నాడు.’

---

ఫిరౌన్ దర్బారుకు చెందిన ఆ విశ్వాసి చేసిన ప్రసంగం ఎంతో స్పష్టంగా, మరెంతో అర్థవంతంగా ఉంది. ఒక సత్యసందేశ ప్రదాత ఉపన్యాసం, సంభాషణా తీరు ఎలా ఉండాలో అది చెప్పకనే చెబుతోంది. సత్యసందేశంలో కీలక అంశం ఏమిటో కూడా అది చెబుతోంది. “నేను మిమ్మల్ని శక్తిశాలి, క్షమాశీలి అయిన దేవుని వైపునకు ఆహ్వానిస్తున్నాను. మీరు నన్ను దేని వైపు పిలుస్తున్నారో దాని ప్రయోజనం ఏదీ ఇహలోకంలో గానీ, పరలోకంలోగానీ ఎంతమాత్రం లేదు”. ఈ వాక్యం ఆ విశ్వాసి ప్రసంగానికి మకుటం వంటిది. దీనినిబట్టి ఫిరౌన్ దర్బారులో చర్చనీయాంశంగా ఉన్నదేమిటో విదితమే. అందరి సృష్టికర్త అయిన నిజదైవాన్ని మొరపెట్టుకోవాలా? లేక మనుషులు చేసిన దేవుణ్ణి మొరపెట్టుకోవాలా? అన్నదే ఆ ప్రధానాంశం. విశ్వాసి అయిన మగధీరుడు ఇలా అన్నాడు : దేవుడు సజీవుడు, తిరుగులేని సత్యం. ఆయన్ని మొరపెట్టుకోవటం నిజ ఆరాధ్య దైవాన్ని మొరపెట్టు కోవటమే. కాని మీ విగ్రహాలు, ప్రతిమలు మీ మూఢనమ్మకాలకు ప్రతీకలే. అవి ప్రపంచంలో మీకేదన్నా లాభం చేకూర్చటం గానీ, పరలోకంలో ఉపయోగపడటం

గానీ చేయలేవు. అసలు వాటికంటూ ఒక ఉనికే లేనప్పుడు అవి మీకెలా లాభం చేకూరుస్తాయి? (తఫ్సీర్ ఇబ్నె కసీర్ – 4వ భాగం, పేజి 80)

فَوَقٰىهُ اللّٰهُ سَيِّاٰتِ مَا مَكَرُوْا وَحَاقَ
بِاٰلِ فِرْعَوْنَ سُوْٓءُ الْعَذَابِ ﴿۴۵﴾ اَلنَّارُ
يُعْرَضُوْنَ عَلَيْهَا غُدُوًّا وَّعَشِيًّا ۚ وَيَوْمَ
تَقُوْمُ السَّاعَةُ ۗ اَدْخِلُوْٓا اٰلَ فِرْعَوْنَ
اَشَدَّ الْعَذَابِ ﴿۴۶﴾

45.తరువాత అల్లాహ్ అతనిని వారి కుతంత్రాల కీడు నుండి రక్షించాడు. కాగా; ఫిరౌనీయులను ఘోర విపత్తు చుట్టుముట్టింది. 46. అగ్ని ముందు వారు ఉదయం, సాయంత్రం హాజరు పరచబడుతుంటారు. ప్రళయం నెలకొన్న నాడు 'ఫిరౌనీయులను కఠిన శిక్షకు ఆహుతి చేయండి' (అని ఆదేశించబడు తుంది).

---

ఫిరౌన్ దర్బారులోని ఆ విశ్వాసి దైవప్రవక్త కాడు. అయినప్పటికీ ఫిరౌన్ దుర్మార్గపు పన్నాగాల నుండి అల్లాహ్ అతనిని రక్షించాడు. దీనినిబట్టి విదితమయ్యేదేమి టంటే ప్రవక్తలకే కాదు, సామాన్యులకు కూడా సత్యం ప్రాతిపదికపై దైవసహాయం అందుతుంది.

మానవుల పారలౌకిక పరిణామం ఎలా ఉంటుందనేది తీర్పుదినానే నిర్ణయించబడుతుంది. అయితే మనిషి మరణించి తదుపరి లోకంలో ప్రవేశించగానే ప్రపంచంలో తాను చేసిన కర్మల పర్యవసానం ఎలా ఉండబోతుందో అతనికి సంకేతప్రాయంగా తెలిసిపోతుంది. ఈ విధంగా మానసికంగా మనిషికి మరణించిన వెంటనే తన గమ్యస్థానం ఏదో తెలిసిపోతుంది. శారీరకంగా మాత్రం ప్రళయదినానే – దేవుని న్యాయస్థానంలో గమ్యం నిర్ధారించబడుతుంది.

وَاِذْ يَتَحَآجُّوْنَ فِي النَّارِ فَيَقُوْلُ
الضُّعَفٰٓؤُا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا
لَكُمْ تَبَعًا فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ عَنَّا نَصِيْبًا
مِّنَ النَّارِ ﴿۴۷﴾ قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا
اِنَّا كُلٌّ فِيْهَآ ۙ اِنَّ اللّٰهَ قَدْ حَكَمَ بَيْنَ
الْعِبَادِ ﴿۴۸﴾ وَقَالَ الَّذِيْنَ فِي النَّارِ

47. వారు నరకంలో పరస్పరం వాదు లాటకు దిగినపుడు బలహీన వర్గాల వారు అగ్రజులను ఉద్దేశించి, 'మేము మీకు లోబడి మసలుకునేవారం కదా! మరి ఇప్పుడు అగ్నిలో ఏ కాస్తయినా మా నుండి తొలగించగలరా?' అని అడుగు తారు. 48. సమాధానంగా అగ్రజు లంటారు : 'మనమంతా ఈ అగ్ని (యాతన)లోనే ఉన్నాము కదా! అల్లాహ్ తన దాసుల మధ్య, న్యాయ

لِخَزَنَةِ جَهَنَّمَ ادْعُوا رَبَّكُمْ يُخَفِّفْ
عَنَّا يَوْمًا مِّنَ الْعَذَابِ ﴿٤٩﴾ قَالُوا أَوَلَمْ
تَكُ تَأْتِيكُمْ رُسُلُكُم بِالْبَيِّنَاتِ ۖ قَالُوا
بَلَىٰ ۚ قَالُوا فَادْعُوا ۗ وَمَا دُعَاءُ
الْكَافِرِينَ إِلَّا فِي ضَلَالٍ ﴿٥٠﴾

నిర్ణయం చేసేశాడు (ఇక మనం చేయ గలిగిందేమీ లేదు).' 49. అప్పుడు నర కాగ్నిలో కాలుతున్నవారు, నరక పాలకు లను ఉద్దేశించి, 'మా యాతనను కనీసం ఒక్క రోజైనా తగ్గించమని కాస్త మీ ప్రభువుకు విజ్ఞప్తి చేయండి బాబూ!' అని ప్రాధేయపడతారు. 50. దానికి వారు, 'ఏమిటి, మీ దగ్గరకు దైవప్రవక్తలు స్పష్ట మయిన నిదర్శనాలతో సహా రాలేదా?' అని అడుగుతారు. 'ఎందుకు రాలేదు? (వచ్చారు)' అని వారు సమాధాన మిస్తారు. 'అలాగైతే మీరే విజ్ఞప్తి చేసు కోండి' అని నరక పాలకులు చెబుతారు. మొత్తానికి తిరస్కారుల మొరలు పనికి రాకుండా పోతాయి.

---

ఈ సూక్తులలో నరకంలోని ఒక రసవత్తర ఘట్టం చిత్రీకరించబడింది. ప్రపంచంలో పెత్తందార్లుగా చెలామణీ అయినవారంతా అక్కడ తమ పెద్దరికాన్ని మరచిపోతారు. అక్కడ తమ నాయకుల నేతృత్వంపై గర్వపడే సామాన్య జనులు తమ పెద్దలపై విసుగును ప్రదర్శిస్తారు. ప్రపంచంలో సత్యం ముందు తలవంచటానికి నిరాకరించిన వారంతా అక్కడ నిస్సహాయులై సత్యం ముందు తలవంచుతారు. కాని పరలోకంలో తలవంచటం వల్ల ఒరిగేదేమీ ఉండదు.

إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَالَّذِينَ آمَنُوا فِي
الْحَيَاةِ الدُّنْيَا وَيَوْمَ يَقُومُ
الْأَشْهَادُ ﴿٥١﴾ يَوْمَ لَا يَنفَعُ الظَّالِمِينَ
مَعْذِرَتُهُمْ ۖ وَلَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوءُ
الدَّارِ ﴿٥٢﴾ وَلَقَدْ آتَيْنَا مُوسَى الْهُدَىٰ وَ

51. నిశ్చయంగా మేము మా ప్రవక్త లకు, విశ్వాసులకు ప్రాపంచిక జీవితం లోనూ సహాయపడతాము. సాక్షులు నిలబడే రోజున కూడా (సహాయపడ తాము). 52. ఆ రోజు దుర్మార్గులకు వారి సంజాయిషీ ఏమాత్రం ఉపకరిం చదు. వారిపై శాపం ఉంటుంది. వారి కోసం దుర్భరమయిన నివాస స్థానం ఉంటుంది. 53. నిజానికి మేము మూసాకు మార్గదర్శనం చేశాము.

ఇస్రాయీల్ సంతతి వారిని గ్రంథానికి వారసులుగా చేశాము. 54. విజ్ఞులకు మార్గదర్శినిగా, ఉపదేశంగా! 55. కనుక (ఓ ప్రవక్తా!) నీవు నిగ్రహం పాటించు. నిశ్చయంగా దైవవాగ్దానం సత్యం. నీ తప్పుల మన్నింపుకై ప్రార్థించు. సాయం సమయంలోనూ, ప్రభాత సమయం లోనూ నీ ప్రభువు పవిత్రతను కొనియా డుతూ, కీర్తిస్తూ ఉండు.

اَوْرَثْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ الْكِتٰبَ ۙ﴿٥٣﴾
هُدًى وَّذِكْرٰى لِاُولِي الْاَلْبَابِ ﴿٥٤﴾
فَاصْبِرْ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّاسْتَغْفِرْ
لِذَنْۢبِكَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ بِالْعَشِيِّ
وَالْاِبْكَارِ ﴿٥٥﴾

---

ప్రవక్తలకు, ప్రవక్త అనుయాయులకు దైవసహాయం అందుతుందన్న వాగ్దానం నిశ్చయం.అయితే అత్యుత్తమ రీతిలో ఓర్పు వహించిన మీదటే ఈ సహాయం అందుతుంది. సత్యంపై ఉన్నవారు పూర్తిగా సత్యప్రియులుగా తేలటానికి, దుర్మార్గులు దుర్మార్గులుగా నిర్ధారణ కావటానికి ఇలా జరుగుతుంది.

సత్యావలంబీకుల ఈ సహనం వారిని ప్రపంచంలో దైవ సహాయానికి అర్హు లుగా నిలబెడుతుంది. ఈ సహనం మూలంగానే వారు ప్రళయదినాన దుర్మార్గ లకు ప్రతిగా దేవుని సాక్షులుగా నిలబడతారు.

దేవుని తరఫున అవతరించే గ్రంథం ప్రజల మార్గదర్శకత్వం మరియు హితోపదేశం నిమిత్తం అవతరిస్తుంది. అయితే ఈ హితోపదేశం విజ్ఞులకు మాత్రమే ఉపకరిస్తుంది. అంటే ప్రాపంచిక స్వలాభాలలో చిక్కుకోకుండా, మానసిక చిక్కులకు కూడా లోనుకాకుండా స్వతంత్రంగా ఆలోచించే వారన్న మాట. దేవుని మార్గదర్శకత్వం పట్ల బుద్ధీ వివేకాలను ఉపయోగించటమంటే యిదే. ఎవరయితే దేవుని మార్గ దర్శకత్వం పట్ల అవివేకంతో వ్యవహరిస్తారో వారే దుర్మార్గులు, అన్యాయపరులు. దేవుని మార్గదర్శకత్వం పట్ల వివేచనతో వ్యవహరించే వారే సాఫల్యం పొందేవారు.

56. ఎవరయితే అల్లాహ్ సూచనల విష యంలో – తమ దగ్గరకు ఎలాంటి ప్రమాణం రాకపోయినప్పటికీ – వాదు లాడుతున్నారో వారి ఆంతర్యాలలో కేవలం బడాయి తిష్ఠవేసింది. కాని ఆ స్థాయికి వారు ఎప్పటికీ చేరుకోలేరు కూడా. కనుక నీవు అల్లాహ్ శరణు

اِنَّ الَّذِيْنَ يُجَادِلُوْنَ فِيْٓ اٰيٰتِ اللّٰهِ
بِغَيْرِ سُلْطٰنٍ اَتٰىهُمْ ۙ اِنْ فِيْ صُدُوْرِهِمْ
اِلَّا كِبْرٌ مَّا هُمْ بِبَالِغِيْهِ ۚ فَاسْتَعِذْ
بِاللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿٥٦﴾

వేడుకో! నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నింటినీ చూస్తున్నవాడు.

---

సత్యం ఎంతో స్పష్టమయినది. దానిని అర్థం చేసుకోవటం ఎవరికీ కష్టం కాదు. అయితే సత్యం ఎప్పుడు ప్రస్ఫుటమైనా అది 'మానవ మాత్రుని' ద్వారానే ప్రస్ఫుటం అవుతుంది. అందువల్ల సత్యాన్ని ఒప్పుకోవటమంటే ఆ సత్యాన్ని మోసుకు వచ్చిన మానవ మాత్రుని సచ్ఛీలతను ఒప్పుకోవటం లాంటిదే. ఈ కారణంగానే చాలామంది సత్యాన్ని ఒప్పుకోరు. ఎదుటి మనిషిలోని సచ్ఛీలతను అంగీకరించటానికి వారిలోని అహం అడ్డుపడుతుంది.

సత్యాన్ని ఒప్పుకుంటే ఆ సత్యాన్ని తీసుకు వచ్చిన వ్యక్తి ముందు తమ 'పెద్దరికం' పోతుందని వారు భయపడతారు. ఈ అహంభావం కారణంగానే వారు దానికి వ్యతిరేకులుగా మారిపోతారు. అయితే ఇలాంటి వారు ఎన్నటికీ సాఫల్యం పొందరని దేవుడు నిర్ధారించాడు.

57. నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టి మానవ సృష్టికన్నా పెద్ద (కఠినమైన) పని. కాని చాలామంది దీనిని తెలుసు కోరు. 58. గుడ్డివాడు – కళ్ళున్నవాడు సమానులు కాలేరు. అలాగే విశ్వసించి మంచిపనులు చేసే వారూను, దుర్వర్తను లూను (సమానులు కాలేరు). కాని మీరు ఆలోచించేది చాలా తక్కువ. 59. నిశ్చయంగా ప్రళయం రావటం తథ్యం. ఇందులో సందేహానికి తావే లేదు. కాని చాలామంది నమ్మరు.

لَخَلْقُ السَّمٰوٰتِ وَالْاَرْضِ اَكْبَرُ مِنْ
خَلْقِ النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُوْنَ ﴿۵۷﴾ وَمَا يَسْتَوِي الْاَعْمٰى وَ
الْبَصِيْرُ ۙ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ وَلَا الْمُسِيْٓءُ ۭ قَلِيْلًا مَّا
تَتَذَكَّرُوْنَ ﴿۵۸﴾ اِنَّ السَّاعَةَ لَاٰتِيَةٌ لَّا
رَيْبَ فِيْهَا وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يُؤْمِنُوْنَ ﴿۵۹﴾

---

బ్రహ్మాండమైన విశ్వం తన సృష్టికర్త ఔన్నత్యాన్ని పరిచయం చేస్తోంది. ఈ ఔన్నత్యం ఎటువంటిదంటే దాని ముందు మనిషిని మళ్ళీ సృష్టించటమనేది చాలా చిన్న పని. ఈ విధంగా విశ్వం యొక్క ప్రస్తుత సృజన మానవుని మలిసారి సృష్టికి ధ్రువీకరణగా ఉంది.

ఆ తర్వాత మానవ సమాజాన్ని చూస్తే పరలోకం ఏర్పడటం నైతిక అవసరం అనిపిస్తుంది. సమాజంలో వాస్తవాన్ని చూసి తమ నిశిత దృష్టిని నిరూపించుకునే వారూ ఉన్నారు. వాస్తవం పట్ల గుడ్డిగా వ్యవహరించేవారు కూడా ఉన్నారు.

సమాజంలో ఎట్టి పరిస్థితిలోనూ న్యాయానికి, నీతికి కట్టుబడేవారూ ఉన్నారు. న్యాయం నుండి తొలగిపోయి, అన్యాయంగా వ్యవహారం చేసేవారు కూడా ఉన్నారు. ఈ రెండు రకాల మనుషుల పరిణామం ఒకే విధంగా ఉంటుందంటే మానవ నైజం ఒప్పుకోదు. వారి పరిణామం విభిన్నంగా ఉండి తీరాల్సిందే.

ఈ విషయాలపై ఆలోచిస్తే అవగతమయ్యేదేమిటంటే పరలోకం ఏర్పడటం బౌద్ధికంగా సాధ్యమే. అది నైతిక అనివార్యం కూడాను.

---

60. మీ ప్రభువు ఇలా సెలవిచ్చాడు : 'మీరు నన్నే పిలవండి. నేను మీ విజ్ఞప్తిని ఆమోదిస్తాను. నా ఆరాధన పట్ల అహంకారం ప్రదర్శించేవారు, అతి త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశిస్తారు. 61. అల్లాహ్‌యే మీ కొరకు రాత్రిని చేశాడు –మీరందులో విశ్రాంతి పొందాలని. పగటిని ప్రకాశమానంగా చేశాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రజల యెడల అనుగ్రహశాలి. కాని ప్రజలలో చాలా మంది కృతజ్ఞత తెలుపుకోరు. 62. ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. ప్రతి దానినీ సృష్టించేవాడు. ఆయన తప్ప మరో దేవుడు లేడు. మరి మీరు ఎటు నుండి మళ్ళించబడుతున్నారు? 63. ఇదే విధంగా దైవసూచనలను నిరాకరించేవారు కూడా (నిజ ప్రభువు నుండి) మళ్ళించబడేవారు.

وَقَالَ رَبُّكُمُ ادْعُونِيٓ اَسْتَجِبْ لَكُمْ
اِنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِيْ
سَيَدْخُلُوْنَ جَهَنَّمَ دٰخِرِيْنَ ﴿٦٠﴾ اَللّٰهُ
الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا فِيْهِ وَ
النَّهَارَ مُبْصِرًا ؕ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ
عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَشْكُرُوْنَ ﴿٦١﴾ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ خَالِقُ
كُلِّ شَيْءٍ ۘ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۫ فَاَنّٰى
تُؤْفَكُوْنَ ﴿٦٢﴾ كَذٰلِكَ يُؤْفَكُ الَّذِيْنَ
كَانُوْا بِاٰيٰتِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٦٣﴾

---

భూమండలంపై రేయింబవళ్ళ వ్యవస్థ నెలకొనటం, ఇలాంటివే మరెన్నో జీవనదాయకమయిన సంఘటనలను చూడండి. ఏ మనిషిగానీ, విశ్వంలోని మరేయితర జీవరాశులుగానీ వీటిని ఉనికిలోకి తేలేవన్నది నగ్న సత్యం. ఇటువంటి గొప్ప సృష్టికర్త మాత్రమే ఆరాధనలకు తగిన వాడని విశ్వవ్యవస్థ చాటి చెబుతోంది. కాబట్టి మనిషి ఆ మహోన్నతుని ముందే సాష్టాంగపడాలి. ఆయన్నే నమ్ముకోవాలి. ఆయన నుండే ఆశించాలి.

కాని మనిషి ఆ మహోన్నత సృష్టికర్తను సేవించడు. ఆయన యెడల సంబంధం

కలిగి ఉండదు. ఎందుకంటే అతను సృష్టికర్త కాని మరో వాని ఉచ్చులో బిగుసుకు పోయాడు. కొంత మంది సజీవులు లేక మృతులైన విగ్రహాల పూజలో చిక్కుకుని ఉన్నారు. ఇదే షిర్క్. మరి కొంతమంది ఖుద్దుగా తమలో తామే ఇరుక్కుపోయారు. దీని మరో పేరే అహంకారం. ఈ భ్రమల వలయాన్ని ఛేదించే నిదర్శనాలను దేవుడు పదేపదే బహిర్గతం చేస్తున్నాడు. కాని మనిషి ఏదో ఒక కుంటిసాకు చెప్పి దాట వేస్తుంటాడు.

ఈ రకమయిన ప్రతి వైఖరి సృష్టికర్త విలువను గుర్తించక పోవటం వంటిదే. సృష్టికర్తకు విలువ ఇవ్వని వారి గమ్యస్థానం నరకం తప్ప మరొకటి కాజాలదు.

64. అల్లాహ్‌యే మీ కొరకు భూమిని స్థిరపడే స్థలంగా చేశాడు. ఆకాశాన్ని పందిరిగా నిర్మించాడు. మీ రూపకల్పన చేశాడు. మీకు అత్యుత్తమమైన ఆకృతిని ప్రసాదించాడు. ఆయన మీకు స్వాదిష్ట మయిన (పరిశుద్ధమయిన) పదార్థాలను ఉపాధిగా ప్రసాదించాడు. ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. లోకేశ్వరుడైన అల్లాహ్ శుభకరుడు. 65. ఆయన సజీవుడు, నిత్యుడు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనే లేడు. కనుక మీరు మీ ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకించుకుంటూ ఆయనను వేడుకొనండి. సర్వస్తోత్ర ములు సర్వలోక ప్రభువైన అల్లాహ్‌కే చెందుతాయి.

اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ قَرَارًا
وَالسَّمَاءَ بِنَاءً وَصَوَّرَكُمْ فَأَحْسَنَ
صُوَرَكُمْ وَرَزَقَكُم مِّنَ الطَّيِّبَاتِ ۚ
ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ ۖ فَتَبَارَكَ اللَّهُ رَبُّ
الْعَالَمِينَ ﴿٦٤﴾ هُوَ الْحَيُّ لَا إِلَٰهَ إِلَّا هُوَ
فَادْعُوهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ ۗ
الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٦٥﴾

---

భువిపై అసంఖ్యాకమయిన ఉత్పత్తి కారకాలు సమకూర్చబడ్డాయి. ఆ తరువాతే 'మానవుడు' లాంటి ప్రాణి మనుగడకు అవకాశం కల్పించబడింది. అలాగే భూమిపైన, ఆకాశంలో ఉన్న వస్తువులలో కూడా అద్భుతమయిన సమన్వయం ఏర్పరచబడింది. వాటి మధ్య ఏకాస్త సమన్వయ లోపం ఏర్పడినా, ఏ కాస్త వ్యాఘాతం సంభవించినా మానవ జీవనవ్యవస్థ అంతా అతలాకుతలమైపోతుంది. ఇక మానవుని ఆకృతిని చూడండి! శారీరకంగా, మానసికంగా అత్యుత్తమమైన ఆకారం మనిషికి ఇవ్వబడింది. ఈ విధంగా మానవుడు ప్రపంచంలోనే సర్వశ్రేష్ఠమైన సృష్టిగా రూపొందాడు. మానవుని కొరకు ఇన్ని ఉపకారాలు చేసిన ఆ సృష్టికర్త గాక మరెవరు అతని ఆరాధనలకు, స్తోత్రానికి అర్హులు కాగలరు?

ధర్మాన్ని కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని ఆయన్ని మొరపెట్టుకోవటమంటే ఏమిటి? ధార్మిక సంబంధం కేవలం అల్లాహ్‌తోనే ఉండాలి. ఆయన ఆరాధనలో వేరొకరికి భాగస్వామ్యం కల్పించకూడదు. ఆయన మేళ్లను మరువకూడదు.

66.(ప్రవక్తా!) వారికి చెప్పు : 'అల్లాహ్‌ను కాదని మీరు మొరపెట్టుకునే వాటిని ఆరాధించటం నుండి నేను వారించ బడ్డాను. దీనికి సంబంధించి నా వద్దకు నా ప్రభువు తరఫు నుండి నిదర్శనాలు వచ్చి ఉన్నాయి. సకల లోకాల ప్రభువుకే ఆత్మ సమర్పణ చేసుకోవాలని నాకు ఆజ్ఞ అయింది. 67.ఆయనే మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. తరువాత వీర్య బిందువుతో, ఆ తరువాత నెత్తుటి గడ్డతో, ఆ తరువాత శిశువు రూపంలో మిమ్మల్ని బయటికి తీస్తున్నాడు. ఆ తరువాత ఆయన మీకు ఎదుగుదలను ఇస్తున్నాడు –మీరు దృఢ మయిన యౌవనానికి చేరాలని, పిమ్మట వృద్ధాప్యానికి చేరుకోవాలనీని! మీలోని ఒకడు దానికి ముందే మరణిస్తాడు – నిర్ధారించబడిన సమయానికి చేరుకు నేందుకు! మీరు అర్థం చేసుకుంటారని (ఇదంతా మీకు విశదీకరించబడు తోంది). 68. ఆయనే జీవన్మరణాల ప్రదాత. ఆయన ఏ విషయంలోనయినా ఒక నిర్ధారణకు వచ్చినప్పుడు, దానిను ద్దేశించి 'అయిపో' అంటాడు. అంతే! అది అయిపోతుంది.

قُلْ إِنِّي نُهِيتُ أَنْ أَعْبُدَ الَّذِينَ
تَدْعُونَ مِنْ دُونِ اللَّهِ لَمَّا جَاءَنِيَ
الْبَيِّنَاتُ مِنْ رَبِّي وَأُمِرْتُ أَنْ أُسْلِمَ
لِرَبِّ الْعَالَمِينَ ﴿٦٦﴾ هُوَ الَّذِي خَلَقَكُمْ
مِنْ تُرَابٍ ثُمَّ مِنْ نُطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ
ثُمَّ يُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوا
أَشُدَّكُمْ ثُمَّ لِتَكُونُوا شُيُوخًا وَمِنْكُمْ
مَنْ يُتَوَفَّىٰ مِنْ قَبْلُ وَلِتَبْلُغُوا أَجَلًا
مُسَمًّى وَلَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿٦٧﴾ هُوَ الَّذِي
يُحْيِي وَيُمِيتُ فَإِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا
يَقُولُ لَهُ كُنْ فَيَكُونُ ﴿٦٨﴾ ع

---

ఈ ఆయతులలో మనిషి పుట్టుకకు, నైజానికి సంబంధించిన కొన్ని ఘట్టాల ప్రస్తావన వచ్చింది. ఆ తర్వాత 'వీటిపై యోచన చేయండి' అని ఉపదేశించబడింది. అంటే ఈ ఘటనలలో గుణపాఠం ఉందన్నమాట! కాబట్టి మనిషి వాటిపై చింతనచేసి, వాటి వెనుక దాగివున్న పరమార్థాల నుండి పాఠం నేర్చుకోవాలి.

నిర్జీవమయిన ఒక పదార్థం సజీవంగా మారటం, మనిషి ఒక పద్ధతి ప్రకారం క్రమ వికాసమొందటం,యౌవనానికి చేరుకున్న మీదట మనిషి క్రమక్రమంగా వృద్ధాప్య దశకు చేరుకోవటం, సజీవంగా ఉన్న మనిషి మృత్యు ఒడిలోకి జారుకోవటం –ఈ ఘటనలన్నీ సృష్టికర్త యొక్క వివిధ గుణాలకు దర్పణం వంటివి. దీనినిబట్టి అర్థమయ్యేదేమిటంటే ఈ జగతిని ఉనికిలోనికి తెచ్చిన దేవుడు శక్తిమంతుడు, వివేక సంపన్నుడు. ఆయన సర్వాధికారం కలవాడు. సర్వం చేయగల సమర్థుడు.

మనిషి గనక ఈ సంఘటనల నుండి పాఠం నేర్చుకున్నట్లయితే ఆ ఒక్క దేవుడే ఆరాధనలకు అర్హుడని అతని మనస్సాక్షి ఎలుగెత్తి చాటుతుంది.

69. దైవసూచనల విషయంలో వితండ వాదన చేసేవారిని నీవు చూడలేదా? వారెక్కడి నుండి దారి మళ్ళించబడు తున్నట్టు? 70. ఎవరయితే గ్రంథాన్ని, మేము మా ప్రవక్తలకు ఇచ్చి పంపిన దానిని కూడా అసత్యంగా ముద్రవేసి త్రోసిపుచ్చారో, వారు అనతి కాలంలోనే (తమ పరిణామాన్ని) తెలుసుకుంటారు. 71. అప్పుడు వారి మెడలలో పట్టాలు, సంకెళ్ళు ఉంటాయి. వారు ఈడ్వబడ తారు – 72. మరిగే నీళ్ళలోనికి. తరు వాత వారు నరకాగ్నిలోనికి త్రోయబడ తారు. 73. మరి వారితో ఇలా అనబడు తుంది : 'మీరు చేర్చిన ఆ భాగస్వాములు ఎక్కడున్నారు? 74. అల్లాహ్‌ను కాదని!' వారిలా అంటారు: 'వారు మా నుండి మటుమాయం అయిపోయారు. మేమసలు లోగడ ఎవరినీ (దేనినీ) మొరపెట్టుకోనేలేదు.' ఈ విధంగా అల్లాహ్ సత్యతిరస్కారులను మార్గభ్రష్టుల్ని చేస్తాడు. 75. మీరు భువిలో అకార ణంగా ఉబ్బితబ్బిబ్బవుతూ, అహం కారంతో విర్రవీగినందుకు తగిన శాస్తి

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يُجَادِلُونَ فِي آيَاتِ
اللَّهِ أَنَّىٰ يُصْرَفُونَ ﴿٦٩﴾ الَّذِينَ كَذَّبُوا
بِالْكِتَابِ وَبِمَا أَرْسَلْنَا بِهِ رُسُلَنَا ۖ
فَسَوْفَ يَعْلَمُونَ ﴿٧٠﴾ إِذِ الْأَغْلَالُ فِي
أَعْنَاقِهِمْ وَالسَّلَاسِلُ يُسْحَبُونَ ﴿٧١﴾ فِي
الْحَمِيمِ ثُمَّ فِي النَّارِ يُسْجَرُونَ ﴿٧٢﴾ ثُمَّ
قِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تُشْرِكُونَ ﴿٧٣﴾
مِن دُونِ اللَّهِ ۖ قَالُوا ضَلُّوا عَنَّا بَل لَّمْ
نَكُن نَّدْعُو مِن قَبْلُ شَيْئًا ۚ كَذَٰلِكَ
يُضِلُّ اللَّهُ الْكَافِرِينَ ﴿٧٤﴾ ذَٰلِكُم بِمَا كُنتُمْ
تَفْرَحُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا
كُنتُمْ تَمْرَحُونَ ﴿٧٥﴾ ادْخُلُوا أَبْوَابَ

ఇది. 76. నరక ద్వారాలలో ప్రవేశించండి. శాశ్వతంగా అందులోనే ఉందురు గాని. గర్విష్టుల ఈ నివాస స్థలం ఎంత చెడ్డది?!

جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ۚ فَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِيْنَ ﴿٧٦﴾

---

అసత్యంపై సంబరపడినవారు, గర్వంతో విర్రవీగిన వారెవరు? వారు సమాజంలో బడాబాబులు, పెత్తందార్లు! వారికి కొంత ప్రాపంచిక సామగ్రి, పెద్దరికం ప్రాప్తించేసరికి అహంకారానికి లోనయ్యారు.వారి భౌతిక ప్రగతి, ప్రాపంచిక సాఫల్యం వారిలో గర్వం పెంచింది. మేమే ఈ లోకంలో పెట్టి పుట్టిన వారమన్న భావన వారిలో జనించింది. కాని వాస్తవానికి వారు సమస్తాన్నీ పోగొట్టుకున్నవారు.

కాలపు ఈ అయ్యవార్లు అన్నిటికన్నా ముందు సత్యాన్ని తిరస్కరిస్తారు. వారి అడుగుజాడలలో సామాన్యులు కూడా నడుచుకుంటారు. ఈ సూక్తులలో రానున్న ప్రపంచంలోని ఒక దృశ్యం చిత్రీకరించబడింది. ఈ అహంకార వైఖరి ప్రదర్శించిన వారు అక్కడ శిక్ష అనుభవించేందుకు నరకంలో వేయబడతారు. వారి బూటకపు బడాయి వారిని పరాభవానికి లోనుచేసింది. వారు ఆ దుర్భర స్థానం నుండి బయటపడలేరు.

77.కనుక (ఓ ప్రవక్తా!) ఓర్పు వహించు. నిశ్చయంగా అల్లాహ్ వాగ్దానం సత్యం. మేము వారికి చేసిన (శిక్షా) వాగ్దానాలలో కొంతభాగం నీకు చూపించినా లేదా నీకు మరణమొసగినా – వారు మరలి రావలసినది మాత్రం మా వద్దకే కదా!

فَاصْبِرْ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ ۚ فَاِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِيْ نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا يُرْجَعُوْنَ ﴿٧٧﴾

---

అల్లాహ్ సత్యసందేశహరులకు సహాయం చేస్తాడు. సత్య వ్యతిరేకులను మట్టి కరిపిస్తాడు. ఇది అల్లాహ్ వాగ్దానం. అయితే సహనం వహించిన వారికే దైవసహాయం అందుతుంది. తొలుత సత్యసందేశహరుడు ఏకపక్షంగా ప్రత్యర్థుల వేధింపులను సహించవలసి ఉంటుంది. కడకు దైవసంప్రదాయం ప్రకారం ఆయన వాగ్దానం నెరవేరుతుంది.

సత్యవ్యతిరేకులకు అసలు శిక్ష పరలోకంలో విధించబడుతుంది. అయితే ప్రస్తుత ప్రపంచంలో కూడా వారికి ఈ శిక్ష ముందస్తుగా రుచి చూపించబడుతుంది. కాని ఇలా నిత్యం జరగాలని ఏమీ లేదు.

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ
مِنْهُم مَّن قَصَصْنَا عَلَيْكَ وَمِنْهُم مَّن
لَّمْ نَقْصُصْ عَلَيْكَ ۗ وَمَا كَانَ
لِرَسُولٍ أَن يَأْتِيَ بِآيَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۚ
فَإِذَا جَاءَ أَمْرُ اللَّهِ قُضِيَ بِالْحَقِّ وَخَسِرَ
هُنَالِكَ الْمُبْطِلُونَ ۝٧٨ ع

78. నిజానికి మేము నీకు పూర్వం ఎంతోమంది ప్రవక్తలను పంపి ఉన్నాము. వారిలో కొందరి స్థితిగతులను మేము నీకు వినిపించాము. మరికొందరి స్థితిగతులను నీకు వినిపించలేదు. అల్లాహ్ ఆనతి లేకుండా మహిమలను తీసుకువచ్చే అధికారం ఏ ప్రవక్తకూ లేకుండింది. పిమ్మట అల్లాహ్ ఆజ్ఞ వచ్చేసినపుడు న్యాయబద్ధంగా తీర్పు జరిగిపోయింది. అప్పుడు అసత్యవాదులు నష్టంలో ఉండిపోయారు.

---

దివ్య ఖుర్ఆన్‌లో ప్రవక్తల గాథలు చరిత్ర రూపంలో గాకుండా హితబోధగా మాత్రమే ప్రస్తావించబడ్డాయి. కాబట్టి ప్రవక్తల స్థితిగతులు చాలా సంక్షిప్తంగా – గుణపాఠం గరిపే కోణాలు మాత్రమే విశదీకరించబడ్డాయి.

దైవసందేశాన్ని యుక్తితో, యధాతథంగా జనులకు అందజేయటమే దైవప్రవక్త అసలు పని. ఇక మహిమలంటారా! ఆ వ్యవహారమంతా దైవాధీనం. దేవుడు అవసరమనుకున్నప్పుడు కొన్ని పరమార్థాల దృష్ట్యా మహిమలను చూపిస్తాడు. కొన్నిసార్లు చూపించడు.

మహిమలు చాలా వరకు తలబిరుసుతనం ప్రదర్శించిన జాతులకే చూపించబడ్డాయి. వాటిని తిరస్కరించిన మీదట దేవుడు వారిని అంతమొందించాడన్నది కూడా గమనార్హమే. కాని అంతిమ దైవప్రవక్త (సఅసం) జాతి పరిస్థితి వేరు. ఆ జాతికి చెందిన వారిలో అత్యధికులు ఆఖరి ఘట్టంలో విశ్వాసులుగా మారాలని దేవుడు నిశ్చయించుకున్నాడు. అందుకే వారికి మహిమలు చూపించబడలేదు. వారికే గనక గతకాలపు జనులకు చూపించినట్లుగా మహిమలు చూపించి ఉంటే, ఆ మహిమలను గనక వారు త్రోసిపుచ్చిన కారణంగా దైవాగ్రహం వారిపై విరుచుకుపడేది. కాని దేవుని తలంపు మరో విధంగా ఉంది. ఆయన తలచినట్లుగానే అరబ్బులలోని అత్యధికమంది తండోపతండాలుగా వచ్చి ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.

اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ الْأَنْعَامَ لِتَرْكَبُوا
مِنْهَا وَمِنْهَا تَأْكُلُونَ ۝٧٩ وَلَكُمْ فِيهَا

79. అల్లాహ్‌యే మీ కొరకు పశువులను సృష్టించాడు. వాటిలో కొన్నింటిపై మీరు స్వారీ చేస్తారు. మరి కొన్నింటిని మీరు తింటారు కూడా. 80. వాటిలో మీకు

مَنَافِعُ وَ لِتَبْلُغُوْا عَلَيْهَا حَاجَةً فِيْ
صُدُوْرِكُمْ وَعَلَيْهَا وَ عَلَى الْفُلْكِ
تُحْمَلُوْنَ ﴿٨٠﴾ وَيُرِيْكُمْ اٰيٰتِهٖ ۖ فَاَيَّ اٰيٰتِ
اللّٰهِ تُنْكِرُوْنَ ﴿٨١﴾

ఇతరత్రా ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వాటి ద్వారా మీరు మీ మనసులలో ఉన్న అక్కరలను సాధించ టానికి (కూడా మేము వీటిని మీ అధీనంలో ఉంచాము). వీటి మీద, ఓడల మీద మీరు ప్రయాణం కూడా చేస్తారు. 81. ఈ విధంగా ఆయన మీకు తన సూచన లను చూపిస్తున్నాడు. మరైతే మీరు అల్లాహ్ సూచనలలో వేటిని నిరాకరించ గలరు?

---

మనిషి జీవిక కోసం, అతని సంస్కృతి నాగరికతల వికాసం కోసం ఎన్నో వస్తువులు అవసరం. ఉదాహరణకు: ఆహారం, వాహనం, వివిధ పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు. ఈ వస్తువులన్నీ ప్రస్తుత ప్రపంచంలో పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచంలోని వస్తువులన్నీ మనిషి అదుపాజ్ఞలలో ఉండే విధంగా దేవుడు ఏర్పాటు చేశాడు. వాటిని అతను తన అవసరాలకనుగుణంగా వినియోగించుకోగలడు.

ఈ వస్తువులన్నీ ఒక విధంగా దైవచిహ్నాలే. అవి అగోచర వాస్తవాలను భౌతిక పరిభాషలో ప్రకటిస్తున్నాయి. ఈ ప్రకటన పరోక్ష ప్రకటనే అయినప్పటికీ మానవుడు పరోక్షంగా చెప్పబడే ఈ విషయాన్ని గ్రహించటంలోనే అతని శ్రేయం ఇమిడి ఉంది. ఎందుకంటే దేవుడు ప్రత్యక్షంగా చెప్పే పరిస్థితి వచ్చిందంటే మనిషికి ఇవ్వబడిన ఆచరణా వ్యవధి ముగిసిందన్నమాటే.

اَفَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا
كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ
كَانُوْٓا اَكْثَرَ مِنْهُمْ وَ اَشَدَّ قُوَّةً
وَّاٰثَارًا فِي الْاَرْضِ فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا
كَانُوْا يَكْسِبُوْنَ ﴿٨٢﴾ فَلَمَّا جَآءَتْهُمْ
رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَرِحُوْا بِمَا عِنْدَهُمْ

82. ఏమిటి, వారు భూమిలో సంచ రించి, తమకు పూర్వం గడచిన వారికి పట్టిన గతేమిటో గమనించటం లేదా? వారు వీరికన్నా అధిక సంఖ్యలో ఉండే వారు. బలపరాక్రమాల దృష్ట్యా కూడా వీరికన్నా గట్టివారే. భువిలో ఎన్నో పురా వస్తు చిహ్నాలను కూడా వదలివెళ్ళారు. అయితే వారు సంపాదించినది వారికి ఏమీ పనికి రాలేకపోయింది. 83. వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని వచ్చినపుడు,

مِّنَ الْعِلْمِ وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ
يَسْتَهْزِءُوْنَ ۝٨٣ فَلَمَّا رَاَوْا بَاْسَنَا
قَالُوْۤا اٰمَنَّا بِاللّٰهِ وَحْدَهٗ وَكَفَرْنَا بِمَا
كُنَّا بِهٖ مُشْرِكِيْنَ ۝٨٤ فَلَمْ يَكُ يَنْفَعُهُمْ
اِيْمَانُهُمْ لَمَّا رَاَوْا بَاْسَنَا ؕ سُنَّتَ اللّٰهِ
الَّتِيْ قَدْ خَلَتْ فِيْ عِبَادِهٖ ۚ وَخَسِرَ
هُنَالِكَ الْكٰفِرُوْنَ ۝٨٥ ع

వారు తమ వద్ద ఉన్న జ్ఞానసంపదను చూసుకుని మురిసిపోయారు. కడకు వారు దేనిని పరిహసించారో అదే వారిపై విరుచుకుపడింది. 84. తీరా వారు మా శిక్షను చూసుకున్నప్పుడు, 'మేము ఒక్కడయిన అల్లాహ్‌ను విశ్వసించాము. ఆయనకు సహవర్తులుగా ఎంచిన వాటన్నింటినీ తిరస్కరిస్తున్నాము' అన్నారు. 85. కాని మా శిక్షను ప్రత్యక్షంగా చూశాక, వారు ప్రకటించిన విశ్వాసం వారికేవిధంగానూ పనికి రాలేదు. ఇదే అల్లాహ్ సంప్రదాయం. ఇది (యుగయుగాలుగా) ఆయన దాసుల మధ్య కొనసాగుతూ ఉంది. అప్పుడేమో సత్యతిరస్కారులు (టోకుగా) నష్టపోయారు.

---

'జ్ఞానం' రెండు రకాలు. ఒక రకపు జ్ఞానం ద్వారా ప్రాపంచిక ప్రగతీ వికాసాలు జరుగుతాయి. రెండవది పరలోక సాఫల్యానికి ఉద్దేశించిన జ్ఞానం. ప్రాపంచిక విద్యాజ్ఞానాలు ఉన్నవారు ప్రాపంచికంగా అభివృద్ధి చెందుతారు. దీనికి భిన్నంగా పరలోక జ్ఞానం ఉన్నవారి జ్ఞాన ఫలితాలు వెంటనే ముందుకు రావు.

ఈ వ్యత్యాసాన్ని చూసి ప్రాపంచిక విద్యలో ముందంజవేసినవారు అహంకారులుగా ప్రవర్తిస్తారు. అందుకే ఇలాంటి జాతుల వద్దకు దైవప్రవక్తలు వచ్చినప్పుడు వారు తమను గొప్పవారుగా ఊహించుకుని, ప్రవక్తలను అధముల క్రింద జమ కట్టారు. వారిని ఎగతాళి చేశారు. కాని అల్లాహ్ అలాంటి వారిని నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాడు. వారు సాధించిన ప్రగతీ వికాసాలేవీ దైవశిక్ష ముందు పనికిరాలేదు. వారి చారిత్రక చిహ్నాలు పాడుబడిన కట్టడాల రూపంలోనో, భూస్థాపితం అయిన శిలల రూపంలో ఉన్నాయి. ఈ విధంగా అల్లాహ్ మానవులందరి కొరకు ఒక చారిత్రక దృష్టాంతాన్ని నెలకొల్పాడు. శాశ్వత సాఫల్య రహస్యం పరలోక జ్ఞానంలోనే ఉంది గాని ప్రాపంచిక జ్ఞానంలో కాదు.

ఆ జాతులు మొదట్లో తమ ప్రవక్తలను తిరస్కరించాయి. ప్రవక్తల వద్ద ప్రబల నిదర్శనాలుండేవి కాని ఆ జాతుల వారు ప్రబల నిదర్శనాల ముందు తలవంచటానికి అంగీకరించలేదు. ఎట్టకేలకు దేవుడు 'శిక్ష' భాషలో వారికి యదార్థం

రుచి చూపించాడు. అప్పుడు వారు దైవసన్నిధిలో తలవంచి తప్పు ఒప్పుకోసాగారు. కాని ఈ ఒప్పుకోలు వారికి దేనికీ పనికిరాలేదు. ఎందుకంటే వారు ఆ ఒప్పుకునేదేదో అంతకుముందే నిదర్శనాల ఆధారంగా ఒప్పుకోవాల్సింది.

# 41. హామీమ్ అస్సజ్దహ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. హా – మీమ్. 2. ఇది అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడైన వాని తరఫున అవతరింపజేయబడిన వాక్కు. 3. ఇదొక గ్రంథం. దీని వచనాలు స్పష్టంగా విడమరచి చెప్పబడ్డాయి – అరబీ ఖుర్ఆన్‌గా! విషయ పరిజ్ఞానం గల జనుల కోసం!! 4. ఇది శుభవార్తను ఇచ్చేదిగా, హెచ్చరిక చేసేదిగా ఉంది. అయినప్పటికీ వారిలోని చాలామంది దీనికి విముఖులయ్యారు. అందుకే వారు దీనిని వినటం లేదు. 5. వారు ఈ విధంగా అన్నారు : 'ఏ విషయాల వైపు నీవు మమ్మల్ని పిలుస్తున్నావో వాటిపట్ల మా హృదయాలపై తెరలున్నాయి. మా చెవులు మొద్దుబారి ఉన్నాయి. నీకూ – మాకూ మధ్య ఒక అడ్డుతెర ఉంది. కాబట్టి నీ పనేదో నువ్వు చేసుకో. మేము మా పని చేసుకుంటాము.'

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝

حٰمٓ ۚ ﴿۱﴾ تَنۡزِيۡلٌ مِّنَ الرَّحۡمٰنِ
الرَّحِيۡمِ ۚ ﴿۲﴾ كِتٰبٌ فُصِّلَتۡ اٰيٰتُهٗ قُرۡاٰنًا
عَرَبِيًّا لِّقَوۡمٍ يَّعۡلَمُوۡنَ ۙ ﴿۳﴾ بَشِيۡرًا
وَّنَذِيۡرًا ۚ فَاَعۡرَضَ اَكۡثَرُهُمۡ فَهُمۡ لَا
يَسۡمَعُوۡنَ ﴿۴﴾ وَقَالُوۡا قُلُوۡبُنَا فِىۡۤ اَكِنَّةٍ
مِّمَّا تَدۡعُوۡنَاۤ اِلَيۡهِ وَفِىۡۤ اٰذَانِنَا وَقۡرٌ وَّمِنۡۢ
بَيۡنِنَا وَبَيۡنِكَ حِجَابٌ فَاعۡمَلۡ اِنَّنَا
عٰمِلُوۡنَ ﴿۵﴾

ప్రవక్త పిలుపు స్వచ్ఛమయిన ధర్మసందేశ పిలుపు అయి ఉంటుంది. దీనికి ప్రతిగా జనుల పరిస్థితి చూస్తే వారు చాలా వరకు తమ పెద్దల, పూర్వీకుల మత ధర్మంపై ఉంటారు. వారిపై వారి జాతీయ ఆచార సంప్రదాయాల ప్రాబల్యం ఉంటుంది. కాలపు కాల్పనిక సిద్ధాంతాలు వారి మస్తిష్కాలపై ముసురుకుని ఉంటాయి. అందువల్ల ప్రవక్త పరిచయం చేసిన నిష్కల్మషమయిన ధర్మం (దీన్) వారి

విచారధారతో పొసగదు. అది వారికి కొత్తగా, ఒకింత వింతగా కనిపిస్తుంది. ఈ వ్యత్యాసం ప్రవక్తకి – ప్రజలకు మధ్య ఒక అడ్డుగోడగా తయారవుతుంది. ప్రజలు ప్రవక్త సందేశాన్ని దాని సిసలయిన రూపంలో కానలేకపోతారు. అందుచేత వారు దానిని స్వీకరించటానికి సిద్ధంగా ఉండరు.

ప్రవక్త సందేశం ఎంతో ప్రమాణబద్ధంగా, హేతుబద్ధంగా ఉంటుంది. అది ఆసాంతం దేవుని తరఫు నుండి వచ్చిన సందేశం అని దాని తీరుతెన్నుల ద్వారా ఇట్టే తెలిసిపోతుంది. కాని వారికి అడ్డుగా ఉన్న గోడ ఎంత గట్టిదంటే మనిషి దానిని కూల్చి వెలుపలికి వచ్చి ప్రవక్త సందేశాన్ని ఆస్వాదించలేకపోతాడు. దేవుడు మానవుని కొరకు తన కారుణ్య ద్వారాలు తెరుస్తాడు. కాని మనిషి దాని లోపలికి రాడు.

قُلْ إِنَّمَآ أَنَا۠ بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰٓ إِلَىَّ
أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ فَٱسْتَقِيمُوٓا۟
إِلَيْهِ وَٱسْتَغْفِرُوهُ ۗ وَوَيْلٌ
لِّلْمُشْرِكِينَ ﴿٦﴾ ٱلَّذِينَ لَا يُؤْتُونَ
ٱلزَّكَوٰةَ وَهُم بِٱلْءَاخِرَةِ هُمْ كَٰفِرُونَ ﴿٧﴾
إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ
لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ﴿٨﴾

6. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'నేనూ మీలాంటి మానవమాత్రుణ్ణే. మీ అందరి ఆరాధ్య దైవం ఒకే దైవమని నా వద్దకు సందేశం వస్తుంది. కనుక మీరంతా ఆయన వైపునకే తిరిగి నిలబడాలని, క్షమాపణ కొరకు ఆయన్నే వేడుకోవాలని నాకు వహీ ద్వారా తెలుపబడింది.' ముష్రిక్కులకు వినాశం తథ్యం. 7. వారు జకాత్ ఇవ్వరు. వారు పరలోకాన్ని తిరస్కరిస్తారు. 8. నిశ్చయంగా విశ్వసించి, మంచి పనులు చేసిన వారికి ఎన్నటికీ ఎడతెగని ప్రతిఫలం ఉంటుంది.

---

సత్యసందేశం ఎక్కడ ప్రభవించినా, ఎప్పుడు ప్రభవించినా 'మానవ మాత్రుని' స్థాయిలోనే ప్రభవిస్తుంది. మనిషి ఇక్కడ మీమాంసకు గురవుతాడు. ఒక మానవ మాత్రుడు దైవభాషలో ఎలా మాట్లాడుతాడు? అన్నదే ప్రజల మీమాంస. అందుకే వారు ఆ సందేశాన్ని త్రోసిపుచ్చుతారు. కాని దైవసంప్రదాయం ఏమిటంటే అతను మానవ మాత్రుని నోటే తన వాక్కును వెలువరిస్తాడు. ఎవరయితే దైవసందేశహరుని మానవ పరిధిని దాటి అతను చెప్పేది దైవవాక్కు అని తెలుసుకోడో అతను ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో సన్మార్గానికి దూరమైపోతాడు.

పరలోకంపై విశ్వాసం ఉందని అంటే సరిపోదు, దాంతోపాటే మనిషికి దేవుని ఏకత్వంపై దృఢ విశ్వాసం ఉండాలి. అతను దైవమార్గంలో త్యాగం చేసేవాడై ఉండాలి. అల్లాహ్‌ను నిజభావంలో పొందిన వాని మనసు ఇతరత్రా ఔన్నత్యాలలో లగ్నమవదు. అలాగే అల్లాహ్‌ను నిజభావంలో పొందిన వ్యక్తి తన ధనాన్ని దైవం నుండి ఆపి ఉంచుకోడు.

9. వారిని అడుగు: 'ఏమిటి, కేవలం రెండు రోజులలో భూమిని సృష్టించిన వానినే మీరు కాదంటున్నారా? ఇతరులను ఆయనకు సహవర్తు లుగా ఎంచుతున్నారా? ఆయన సకల లోకా లకు ప్రభువు.' 10.ఆయన భూమి లోపల దానిపై నుండి పర్వతాలను ప్రతిష్ఠించాడు. అందులో లాభదాయకమయిన వస్తువులను పొందుపరిచాడు. అందులో ఆహార వస్తువులను కూడా నాలుగు రోజులలో నిక్షిప్తం చేశాడు. ప్రశ్నించేవారికి ఇది సరిపోతుంది. 11. తరువాత ఆయన ఆకాశం వైపు దృష్టిని సారించాడు. అది పొగ మాదిరిగా ఉండేది. ఆయన దానినీ, భూమినీ ఉద్దేశించి, 'మీకు ఇష్టమున్నాసరే, ఇష్టం లేకున్నాసరే (ఉనికిలోకి) వచ్చేయండి' అని ఆదేశించాడు. 'చిత్తం! మేమిద్దరం ఇష్టపూర్వకంగా వచ్చేశాం' అని అవి పలికాయి. 12. తరువాత ఆయన రెండు రోజులలో దానిని సప్తాకాశాలుగా స్థాపించాడు. ప్రతి ఆకాశంలోనూ తన ఆజ్ఞను పంపాడు. ఇంకా మేము క్రింది ఆకాశాన్ని అద్భుతమైన దీపాలతో అలంకరించాము. దానిని (సర్వవిధాలా) సురక్షితం గావించాము. ఇదంతా శక్తిమంతుని, వివేకవంతుని ప్రణాళికా రచన.

قُلْ أَئِنَّكُمْ لَتَكْفُرُونَ بِالَّذِي خَلَقَ
الْأَرْضَ فِي يَوْمَيْنِ وَتَجْعَلُونَ لَهُ
أَنْدَادًا ذَٰلِكَ رَبُّ الْعَالَمِينَ ٩ وَ
جَعَلَ فِيهَا رَوَاسِيَ مِنْ فَوْقِهَا وَبَارَكَ
فِيهَا وَقَدَّرَ فِيهَا أَقْوَاتَهَا فِي أَرْبَعَةِ
أَيَّامٍ سَوَاءً لِلسَّائِلِينَ ١٠ ثُمَّ
اسْتَوَىٰ إِلَى السَّمَاءِ وَهِيَ دُخَانٌ فَقَالَ
لَهَا وَلِلْأَرْضِ ائْتِيَا طَوْعًا أَوْ كَرْهًا
قَالَتَا أَتَيْنَا طَائِعِينَ ١١ فَقَضَاهُنَّ
سَبْعَ سَمَاوَاتٍ فِي يَوْمَيْنِ وَأَوْحَىٰ فِي
كُلِّ سَمَاءٍ أَمْرَهَا وَزَيَّنَّا السَّمَاءَ
الدُّنْيَا بِمَصَابِيحَ وَحِفْظًا ذَٰلِكَ
تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ١٢

ఈ విశ్వవ్యవస్థను అధ్యయనం చేస్తే అది అనేక యుగాలలో, అంచె లంచెలుగా సృష్టించబడిందని తెలుస్తోంది. మరో విధంగా ఈ అంచెలంచెల సృష్టి ప్రణాళికాబద్ధమైన సృష్టి. మరి ఈ విశ్వం ప్రణాళికాబద్ధంగా సృష్టించబడినప్పుడు ప్రణాళికా రచయిత అనేవాడు కూడా ఒకడుండాలి కదా!

అలాగే ఈ భూమిపై ఎన్నో చోట్ల పర్వతాలు ప్రతిష్ఠించబడి ఉన్నాయి. అవి భూమిని సమతౌల్య స్థితిలో ఉంచాయి. ఈ ప్రపంచంలో కోటానుకోట్ల జీవరాశు లున్నాయి. ప్రతి ఒక్క జీవికి వేర్వేరు ఆహారం అవసరం. అయితే వాటికి కావలసిన ఉపాధి ఈ ధరిత్రిపై పుష్కలంగా లభిస్తోంది. అధ్యయనం ద్వారా తెలిసే మరో విషయం ఏమిటంటే, వస్తువులన్నీ మొదట్లో చెల్లాచెదురైన అణువుల రూపంలో ఉండేవి. తరువాత అవి ఏకమై విభిన్న వస్తువుల రూపు ధరించాయి. సువిశాల విశ్వంలోని వస్తువులన్నీ ఒకే ప్రకృతి శాసనానికి కట్టుబడి అత్యంత పకడ్బందీగా ఆజ్ఞాపాలన చేస్తున్నాయని కూడా అధ్యయనం ద్వారా రూఢీ అవుతోంది.

సర్వసృష్టికర్త అయిన దేవుడు మహాజ్ఞాని అనీ, మహా శక్తిశాలి అనీ అన్నింటినీ కనిపెట్టుకుని ఉన్నాడని కూడా ఈ దృశ్యాలు రూఢీ చేస్తున్నాయి. మరలాంటప్పుడు మానవుని ఆరాధ్య దైవం ఆయన గాక మరెవడవుతాడు?

13. ఒకవేళ వారు అప్పటికీ విముఖంగా ఉంటే వారితో ఇలా అను: 'ఆద్ సమూద్ వారిపై అకస్మాత్తుగా విరుచుకు పడిన విపత్తులాంటి దానిని గురించి నేను మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను. 14.వారి వద్దకు దైవప్రవక్తలు వారి ముందు నుండి, వారి వెనుక నుండీ వచ్చి, 'అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ ఆరా ధించకండి' అని ఉపదేశించినపుడు వారిలా అన్నారు: 'మా ప్రభువే గనక తలచుకుంటే ఇందు నిమిత్తం దైవదూత లనే పంపి ఉండేవాడు. కాబట్టి మీకిచ్చి పంపబడిన దానిని మేము తిరస్కరిస్తు న్నాము.'

فَإِنْ أَعْرَضُوا فَقُلْ أَنذَرْتُكُمْ صَاعِقَةً
مِّثْلَ صَاعِقَةِ عَادٍ وَثَمُودَ ﴿١٣﴾ إِذْ
جَاءَتْهُمُ الرُّسُلُ مِن بَيْنِ أَيْدِيهِمْ وَ
مِنْ خَلْفِهِمْ أَلَّا تَعْبُدُوا إِلَّا اللَّهَ
قَالُوا لَوْ شَاءَ رَبُّنَا لَأَنزَلَ مَلَائِكَةً فَإِنَّا
بِمَا أُرْسِلْتُم بِهِ كَافِرُونَ ﴿١٤﴾

---

సత్యసందేశాన్ని తిరస్కరించటం దేవుని దృష్టిలో అతిపెద్ద అపరాధం. ఈ తిరస్కార వైఖరి గనక దైవసందేశహరుని సందేశానికి వ్యతిరేకంగా ఉంటే దాని శిక్ష ప్రస్తుత ప్రపంచం నుండే మొదలవుతుంది. ఆద్, సమూద్ తదితర జాతుల

పట్ల జరిగింది కూడా యిదే. ఒకవేళ సామాన్య సందేశ ప్రదాతలైతే వారి పట్ల తిరస్కార వైఖరి పర్యవసానం పరలోకంలో అనివార్యమవుతుంది.

మనిషి దైవారాధకుడుగా జీవించాలన్నదే సత్యసందేశంలోని ప్రధానాంశం. మనిషి ఎట్టి పరిస్థితిలోనూ దైవేతరుణ్ణి వదలి ఒక్కడైన అల్లాహ్‌ను సేవించాలి. ఆయనకే భయపడాలి. ఆయనతోనే ప్రేమానుబంధం ఏర్పరచుకోవాలి. కాని అన్ని కాలాల్లోనూ జరిగిందేమిటంటే ప్రజలు దైవప్రవక్తను తక్కువగా అంచనావేశారు. అతను దైవసందేశానికి తగిన వ్యక్తి కాదని భావించి, అతని మాటను తేలిగ్గా కొట్టివేశారు.

15. ఇక ఆద్ వారి పరిస్థితి ఎలాంటి దంటే; వారు భువిలో అన్యాయంగా అహంకారం చూపారు. 'బలపరాక్రమాలలో మమ్మల్ని మించిన మగధీరుడు ఎవడు?' అని సవాలు విసిరారు. ఏమిటి, వారిని సృష్టించిన దేవుడు వారికన్నా ఎంతో బలశాలి అన్న దానిని వారు గమనించటం లేదా? ఆ విధంగా వారు మా సూచనలను (ఆఖరి వరకూ) తిరస్కరిస్తూనే ఉన్నారు. 16. అందుచేత మేము కొన్ని దుర్దినాలలో వారిపై ఓ ప్రచండమయిన పెనుగాలిని పంపాము – తద్వారా వారికి ప్రాపంచిక జీవితంలోనే అవమానకరమయిన శిక్షను రుచి చూపించాలని. పరలోక శిక్ష ఇంతకన్నా అవమానకరమయినది సుమా! వారికి (అక్కడ) ఎలాంటి సహాయం అందదు. 17. ఇక సమూద్ విషయానికి వస్తే, మేము వారికి సన్మార్గం చూపాము. అయితే వారు సన్మార్గానికి బదులు అంధత్వాన్నే ఇష్టపడ్డారు. అందుచేత వారి దౌష్ట్యాల కారణంగా అవమానకరమయిన పిడుగు శిక్ష వారిని అమాంతం కబళించింది. 18. మరైతే మేము విశ్వ

فَأَمَّا عَادٌ فَاسْتَكْبَرُوا فِي الْأَرْضِ بِغَيْرِ
الْحَقِّ وَقَالُوا مَنْ أَشَدُّ مِنَّا قُوَّةً ۖ
أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ الَّذِي خَلَقَهُمْ هُوَ
أَشَدُّ مِنْهُمْ قُوَّةً ۖ وَكَانُوا بِآيَاتِنَا
يَجْحَدُونَ ﴿١٥﴾ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا
صَرْصَرًا فِي أَيَّامٍ نَحِسَاتٍ لِنُذِيقَهُمْ
عَذَابَ الْخِزْيِ فِي الْحَيَاةِ الدُّنْيَا ۖ
وَلَعَذَابُ الْآخِرَةِ أَخْزَىٰ ۖ وَهُمْ لَا
يُنْصَرُونَ ﴿١٦﴾ وَأَمَّا ثَمُودُ فَهَدَيْنَاهُمْ
فَاسْتَحَبُّوا الْعَمَىٰ عَلَى الْهُدَىٰ فَأَخَذَتْهُمْ
صَاعِقَةُ الْعَذَابِ الْهُونِ بِمَا كَانُوا
يَكْسِبُونَ ﴿١٧﴾ وَنَجَّيْنَا الَّذِينَ آمَنُوا وَ
كَانُوا يَتَّقُونَ ﴿١٨﴾ ع

సించి, భక్తిపరులుగా మసలుకునే వారిని
(ఆ ఘోర విపత్తు నుండి) కాపాడాము.

---

మనిషి నివసించే ప్రపంచం ఎటువంటిదంటే అక్కడి భూమ్యాకాశాలు అతని బడాయిని ఖండిస్తున్నాయి. మరణం అనుదినం మనిషిని అశక్తుడుగా, అధముడుగా రూఢీ చేస్తూ ఉంది. అయినప్పటికీ మానవుడు బడాయిని చాటుకుంటుంటాడు. తాను శక్తిమంతుణ్ణి అని తలపోస్తూ ఉంటాడు.

దేవుడు మాటిమాటికీ వాస్తవాన్ని ప్రకటిస్తున్నాడు. ఆయన పదేపదే మనిషి బడాయిని మిథ్యగా ఖరారు చేస్తున్నాడు. కాని అంతిమ ఘడియవచ్చే వరకూ ఎవడూ హితవు గ్రహించడు. ఆద్ సమూద్ తదితర జాతుల శిథిలాలే దీనికి ప్రబల సాక్ష్యం. వారు తమ కొరకు ఏ దినాలను శుభప్రదం అనుకున్నారో ఆ దినాలే దైవాజ్ఞతో వారి పాలిట దరిద్రంగా మారాయి.

19. దైవ విరోధులు నరకం వైపు సమీకరించబడిననాడు, వివిధ జట్లుగా విభజించబడతారు. 20. కడకు వారు దానిని సమీపించినపుడు వారి చెవులు, వారి కళ్ళు, వారి చర్మాలు వారి కర్మలను గురించి వారికి వ్యతిరేకంగా – సాక్ష్యమిస్తాయి. 21. 'మీరు మాకే వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చారేమిటి?' అని వారు తమ చర్మాలను అడిగితే, అవి ఇలా చెబుతాయి: 'ప్రతి దానికీ మాట్లాడే శక్తిని ప్రసాదించిన దేవుడే మాకూ మాట్లాడటం నేర్పాడు. ఆయనే మిమ్మల్ని తొలిసారి సృష్టించాడు. ఆయన వద్దకే మీరు రప్పించబడ్డారు. 22. మీరు గుట్టుగా (చెడులకు) పాల్పడుతున్నప్పుడు మీ చెవులు, మీ కళ్ళు, మీ చర్మాలు మీకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయన్న ధ్యాసే మీకు లేకపోయింది. పైపెచ్చు మీరు చేసే ఎన్నో పనులు దైవానికి తెలియవని మీరు అనుకునేవారు. 23. మీ ప్రభువు గురించి మీరు చేసిన ఈ తలంపే

وَيَوْمَ يُحْشَرُ اَعْدَآءُ اللّٰهِ اِلَى النَّارِ
فَهُمْ يُوْزَعُوْنَ ﴿١٩﴾ حَتّٰٓى اِذَا مَا
جَآءُوْهَا شَهِدَ عَلَيْهِمْ سَمْعُهُمْ
وَاَبْصَارُهُمْ وَ جُلُوْدُهُمْ بِمَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿٢٠﴾ وَقَالُوْا لِجُلُوْدِهِمْ لِمَ
شَهِدْتُّمْ عَلَيْنَا ؕ قَالُوْٓا اَنْطَقَنَا اللّٰهُ
الَّذِيْٓ اَنْطَقَ كُلَّ شَيْءٍ وَّ هُوَ خَلَقَكُمْ
اَوَّلَ مَرَّةٍ وَّاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢١﴾ وَ مَا
كُنْتُمْ تَسْتَتِرُوْنَ اَنْ يَّشْهَدَ عَلَيْكُمْ
سَمْعُكُمْ وَ لَآ اَبْصَارُكُمْ وَ لَا جُلُوْدُكُمْ
وَلٰكِنْ ظَنَنْتُمْ اَنَّ اللّٰهَ لَا يَعْلَمُ كَثِيْرًا
مِّمَّا تَعْمَلُوْنَ ﴿٢٢﴾ وَ ذٰلِكُمْ ظَنُّكُمُ الَّذِيْ

ظَنَنْتُمْ بِرَبِّكُمْ اَرْدٰىكُمْ فَاَصْبَحْتُمْ مِّنَ
الْخٰسِرِيْنَ ۝٢٣ فَاِنْ يَّصْبِرُوْا فَالنَّارُ
مَثْوًى لَّهُمْ ۚ وَاِنْ يَّسْتَعْتِبُوْا فَمَا هُمْ
مِّنَ الْمُعْتَبِيْنَ ۝٢٤

మిమ్మల్ని సర్వనాశనం చేసింది. ఆ విధంగా మీరు నష్టపోయిన వారయ్యారు.' 24. ఇక వారు సహనం వహించినా (ప్రయోజనం లేదు) నరకమే వారి నివాసం. ఒకవేళ వారు క్షమాభిక్ష కోసం నివేదించుకున్నా వారికి క్షమాభిక్ష లభించదు.

---

ప్రళయ దినాన మనిషి చర్మం, అతని శరీరావయవాలు అతను చేసిన కర్మల గురించి సాక్ష్యమిస్తాయని ఖుర్ఆన్ అంటోంది. ఆధునిక యుగంలో చర్మ భాషణం (Skin Speech) అనే సిద్ధాంతం దీనిని క్రియాత్మకంగా నిరూపించింది కూడా. మనిషి చెప్పే ప్రతి మాట అతని శరీర చర్మంపై రికార్డు అవుతుందని, ఒక యంత్రం (టేప్ రికార్డర్) ద్వారా రికార్డు చేసిన మాటల్ని విన్నట్లే దీనిని కూడా వినవచ్చని పరిశోధనల్లో తేలింది.

దేవుడు, పైకి కనిపించడు కాబట్టి దేవుడు కూడా తనను చూడడని మనిషి అనుకుంటాడు. ఈ భ్రమే మనిషిని తలబిరుసుగా మారుస్తుంది. దేవుడు అనుక్షణం తనను గమనిస్తున్నాడని మనిషి గనక భావిస్తే అతని ప్రవర్తనలో అనూహ్యమైన మార్పు వస్తుంది.

పరలోకంలో దేవుడు తన ఎదుట సాక్షాత్కరించినప్పుడు మనిషి దైవవిధేయతను ప్రకటిస్తాడు. కాని అటువంటి విధేయత వల్ల ప్రయోజనం శూన్యం. ఎందుకంటే విధేయత అనేది చూడని స్థితిలో జరగాలి, చూసే స్థితిలో కాదు.

وَقَيَّضْنَا لَهُمْ قُرَنَآءَ فَزَيَّنُوْا لَهُمْ مَّا
بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ وَحَقَّ عَلَيْهِمُ
الْقَوْلُ فِيْۤ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِمْ
مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ۚ اِنَّهُمْ كَانُوْا
خٰسِرِيْنَ ۝٢٥

25. మేము వారికి తోడుగా కొంత మంది దుష్ట సావాసులను నియమించాము. వారేమో వారికి ముందూ, వారికి వెనుకా ఉన్న ప్రతి దానిని అందమైనదిగా చిత్రీకరించారు. వీరికి పూర్వం గడచిన జిన్నుల,మానవ సమూహాల విషయంలో ఖరారయిన దైవవాక్కే వీరి వ్యవహారంలో కూడా ఖరారయింది. ఖచ్చితంగా వారు నష్టపోవలసిన వారే.

---

ప్రస్తుత ప్రపంచంలో ఒకవైపున మనిషిని సత్యం వైపునకు పిలిచే దైవసందేశహరులుంటే, మరోవైపున అందమయిన ప్రసంగాలతో మనుషుల్ని ఆకట్టుకుని,

ఆనక వారిని దోచుకునే నాయకమన్యులున్నారు. దైవోపదేశం పట్ల ఆసక్తి కనబరచని మనుషులు ఇలాంటి లీడర్ల మాటల్లో పడిపోయి పెడదారి పడుతూ ఉంటారు.

దోపిడీ దారులైన ఈ నాయకులు ప్రజలకు వారి గతాన్ని గుర్తు చేస్తారు. వారి భవిష్యత్తు గురించి ఉజ్వలమయిన రూపచిత్రాన్ని చిత్రీకరిస్తారు. అరచేతిలో స్వర్గం చూపిస్తారు. ఇలాంటి లీడర్ల మాయ మాటల్లో పడి, వారి అడుగులకు మడుగులొత్తిన ప్రజల పరిణామం నిత్యం దారుణంగానే ఉంటుంది.

26. తిరస్కార వైఖరికి ఒడిగట్టిన వారిలా అన్నారు: 'ఈ ఖుర్‌ఆన్‌ను అస్సలు విన కండి. అందులో అంతరాయం కలిగిం చండి – అలా చేశారంటే మీరు విజయం సాధిస్తారు.' 27. కనుక తిరస్కారులకు మేము కఠిన శిక్షను చవిచూపిస్తాము. వారు చేసుకున్న దానికి తగిన దుష్ఫలితం వారికి తప్పక ఇస్తాము. 28. దైవ విరో ధులకు తగిన ప్రతిఫలం ఈ నరకాగ్నే. వారి కోసం శాశ్వత నివాసం అందులోనే ఉంటుంది. వారు మా సూచనలను త్రోసి పుచ్చుతూ వచ్చిన దానికి తగిన ప్రతి ఫలం అది!

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لَا تَسْمَعُوْا لِهٰذَا
الْقُرْاٰنِ وَالْغَوْا فِيْهِ لَعَلَّكُمْ تَغْلِبُوْنَ ۝٢٦
فَلَنُذِيْقَنَّ الَّذِيْنَ كَفَرُوْا عَذَابًا
شَدِيْدًا ۙ وَّلَنَجْزِيَنَّهُمْ اَسْوَاَ الَّذِيْ
كَانُوْا يَعْمَلُوْنَ ۝٢٧ ذٰلِكَ جَزَآءُ
اَعْدَآءِ اللّٰهِ النَّارُ ۚ لَهُمْ فِيْهَا دَارُ
الْخُلْدِ ۗ جَزَآءًۢ بِمَا كَانُوْا بِاٰيٰتِنَا
يَجْحَدُوْنَ ۝٢٨

---

వల్ ఘవ్ ఫీహి والعوفيه (అంతరాయం) అనే పదాన్ని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) అయ్యిబూహ్ عَيِّبوه అన్న భావంలో తీసుకున్నారు (తఫ్సీర్ ఇబ్నె కసీర్). అంటే ఖుర్‌ఆన్‌లోనూ, ఖుర్‌ఆన్‌ను అందజేసే వానిలోనూ తప్పులెంచి, ప్రజలను ఖుర్‌ఆన్ నుండి దూరం చేయండి.

ఏదేని విషయం లేదా ఎవరయినా వ్యక్తి గురించి అభిప్రాయ ప్రకటన చేసే పద్ధతులు రెండుంటాయి. ఒకటి: సద్విమర్శ. రెండు:దుర్విమర్శ. వాస్తవాల ఆధారంగా విషయాన్ని విశ్లేషించటం సద్విమర్శ. వాస్తవాలను అవలోకనం చేయ కుండా, ఆధారాలు నిదర్శనాలు కూడా లేకుండా కేవలం వాదన చేయటం, ఆరోపిం చటం దుర్విమర్శ. అంటే కేవలం తప్పులెన్నే ఉద్దేశంతో ఎదుటివారిపై దుమ్మెత్తి పోయటం అన్నమాట!

విమర్శ శ్లాఘనీయం, సమ్మతం. కాని దుర్విమర్శ, లోపాలు ఎంచటం సమ్మతం కాదు. పైగా అది తిరస్కార వైఖరి (కుఫ్ర్) కి తార్కాణం. తప్పులెన్నే ఈ

ధోరణి దైవనిదర్శనాలను కూడా నిరాకరించేందుకు దారి తీస్తుంది. ఎందుకంటే ప్రతి సత్యనిదర్శనం దైవనిదర్శనమే. ఎవరయితే ప్రమాణ బద్ధమయిన విషయాన్ని అంగీకరించి ఆదరించరో, నిరాధారమయిన ఆరోపణాస్త్రాల ద్వారా దానిని నిలువ రించాలని చూస్తారో వారు దైవనిదర్శనాలను తిరస్కరించారన్నమాట! ఇలాంటివారు పరలోకంలో కఠిన శిక్షకు గురవుతారు.

29. తిరస్కార వైఖరికి ఒడిగట్టిన వారిలా అంటారు : 'మా ప్రభూ! జిన్నులలో, మనుషులలో ఎవరెవరు మమ్మల్ని అప మార్గం పట్టించారో కాస్త మాకు చూపించు. మేము వాళ్ళను పడవేసి మా కాళ్ళక్రింద తొక్కుతాము – అలాగయినా వారు పరాభవంతో అట్టడుగు స్థానా నికి దిగజారుతారు.' 30. ఎవరయితే 'అల్లాహ్‌యే మా ప్రభువు' అని పలికి, తరువాత దానిపై స్థిరంగా ఉంటారో అలాంటి వారిపై దైవదూతలు అవత రించి ఇలా అంటారు: 'మీరు భయపడ కండి. ఆవేదన చెందకండి. మీకు వాగ్దానం చేయబడిన స్వర్గలోక శుభ వార్తను అందుకుని సంతోషించండి. 31. ప్రాపంచిక జీవితంలో కూడా మేము మీకు అండగా ఉన్నాము, పరలోకంలో కూడా (ఉంటాము). అక్కడ మీకు మీ మనసు కోరినదల్లా ప్రాప్తిస్తుంది. మీరు అడిగినదల్లా అక్కడ మీ కోసం సిద్ధంగా ఉంటుంది – 32. క్షమాశీలి, దయాశీలి అయిన వాని తరఫున ఆతిథ్యంగా!'

وَ قَالَ الَّذِيْنَ كَفَرُوْا رَبَّنَآ اَرِنَا
الَّذَيْنِ اَضَلّٰنَا مِنَ الْجِنِّ وَالْاِنْسِ
نَجْعَلْهُمَا تَحْتَ اَقْدَامِنَا لِيَكُوْنَا مِنَ
الْاَسْفَلِيْنَ ۝٢٩ اِنَّ الَّذِيْنَ قَالُوْا رَبُّنَا
اللّٰهُ ثُمَّ اسْتَقَامُوْا تَتَنَزَّلُ عَلَيْهِمُ
الْمَلٰٓئِكَةُ اَلَّا تَخَافُوْا وَ لَا تَحْزَنُوْا وَ
اَبْشِرُوْا بِالْجَنَّةِ الَّتِيْ كُنْتُمْ
تُوْعَدُوْنَ ۝٣٠ نَحْنُ اَوْلِيٰٓؤُكُمْ فِي
الْحَيٰوةِ الدُّنْيَا وَفِي الْاٰخِرَةِ ۚ وَلَكُمْ فِيْهَا
مَا تَشْتَهِيْٓ اَنْفُسُكُمْ وَ لَكُمْ فِيْهَا مَا
تَدَّعُوْنَ ۝٣١ نُزُلًا مِّنْ غَفُوْرٍ رَّحِيْمٍ ۝٣٢ ع ١٨

---

ప్రజలలో రెండు రకాల మనుషులుంటారు. పైశాచిక శక్తులను, నాయకులను తమ మార్గదర్శకులుగా చేసుకునే వారు ఒక రకం. వీరు ప్రపంచంలో పరస్పరం స్నేహితులుగా ఉంటారు. కాని పరలోకంలో మాత్రం పరిస్థితి తద్భిన్నంగా ఉంటుంది. తమ మార్గదర్శక నాయకులు తమను నరకాగ్నికి ఆహుతి చేయటం చూసి వారి అనుయాయులు తీవ్రంగా అసహ్యించుకుంటారు. వారిని ఈసడించుకుని, అవమాన

పరచి కసి తీర్చుకోవాలని, ఆ విధంగానయినా ఆత్మతృప్తి నొందాలని అనుకుంటారు.

ఇకపోతే మరో రకం మనుషులు; వారు దైవదూతలను తమ స్నేహితులుగా చేసుకుంటారు. ఇలాంటి వారు ఇహ లోకం మొదలుకుని పరలోకం వరకు – అడుగడుగునా దైవదూతలను చేదోడు వాదోడుగా పొందుతారు. దైవదూతలు వారి హృదయాలపై దైవిక భావనలను అవతరింపజేస్తూ ఉంటారు. వారు కష్ట కాలంలో వారిని ఓదారుస్తుంటారు. నెమ్మదిని ప్రసాదిస్తూ ఉంటారు. వారు కోమలమయిన అనుభవాల ద్వారా వారికి దేవుని శుభవార్తలను అందజేస్తూ ఉంటారు. ప్రపంచంలో వారికి ఈ విధంగా తోడ్పాటునందించిన దైవదూతలే పరలోకంలో వారికి స్వాగతం పలికి స్వర్గంలో ప్రవేశింపజేస్తారు.

33. అల్లాహ్ వైపు (సర్వ జనులను) పిలుస్తూ, సత్క్రియలాచరిస్తూ, 'నేను దైవ విధేయులలో ఒకడను' అని పలికేవాని మాటకన్నా మంచి మాట మరెవరిది కాగలదు? 34. మంచి – చెడు ఎన్నటికీ సమానం కాజాలవు. నీవు (చెడుకు) సమాధానం దానికన్నా మేలైన విధంగా ఇవ్వు. ఆ తర్వాత నువ్వే చూస్తావు! నీకు బద్ధ విరోధిగా ఉన్న వ్యక్తి నీ ఆత్మీయ మిత్రుడైపోతాడు. 35. అయితే ఈ భాగ్యం సహనమూర్తులకు మాత్రమే లభిస్తుంది. ఈ అనుగ్రహం గొప్ప అదృష్ట వంతులకు మాత్రమే వరిస్తుంది. 36. ఒకవేళ షైతాన్ నీ మనసులో ఏదన్నా శంకను నూరిపోస్తే, నీవు అల్లాహ్ శరణువేడుకో. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

وَمَنْ اَحْسَنُ قَوْلًا مِّمَّنْ دَعَآ اِلَى اللّٰهِ وَ
عَمِلَ صَالِحًا وَّقَالَ اِنَّنِیْ مِنَ
الْمُسْلِمِیْنَ ۝ وَلَا تَسْتَوِی الْحَسَنَةُ وَلَا
السَّیِّئَةُ ؕ اِدْفَعْ بِالَّتِیْ هِیَ اَحْسَنُ
فَاِذَا الَّذِیْ بَیْنَكَ وَ بَیْنَهٗ عَدَاوَةٌ
كَاَنَّهٗ وَلِیٌّ حَمِیْمٌ ۝ وَ مَا یُلَقّٰىهَاۤ اِلَّا
الَّذِیْنَ صَبَرُوْا ۚ وَمَا یُلَقّٰىهَاۤ اِلَّا
ذُوْ حَظٍّ عَظِیْمٍ ۝ وَاِمَّا یَنْزَغَنَّكَ مِنَ
الشَّیْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ؕ اِنَّهٗ هُوَ
السَّمِیْعُ الْعَلِیْمُ ۝

---

జనులను అల్లాహ్ వైపునకు పిలవాలన్నదే ఖుర్ఆన్ సందేశం. మనిషికి దైవంతో అనుబంధం ఏర్పరచటం, మనిషి దైవధ్యానంలో జీవించేలా చేయటం, మనిషి ఒక్కడైన దైవాన్నే తన కేంద్ర బిందువుగా చేసుకునేలా తీర్చిదిద్దటం – ఇదే ఖుర్ఆన్ ప్రధాన లక్ష్యం. నిశ్చయంగా ఈ పిలుపుకన్నా మంచి పిలుపు మరొకటి కాజాలదు.

అయితే సత్యసందేశం వైపునకు పిలిచే వ్యక్తి తాను ఎదుటి వారి నుండి ఏ

మంచిని ఆశిస్తున్నాడో దానిని తాను స్వయంగా స్థాపించగలిగినప్పుడే అతని పిలుపుకి సార్థకత చేకూరుతుంది. క్రియాశూన్యమయిన ప్రబోధన ప్రభావవంతం కాజాలదు, అలాంటి వ్యక్తి సిసలయిన 'దాయి' కాజాలడు.

సందేశ ప్రదాత (దాయి) యొక్క అతి పెద్ద ఆయుధం అతని సత్ప్రవర్తన. అతను సంబోధితుల యెడల శ్రేయోభిలాషిగా మెలగాలి. ఇతరులు తన యెడల చెడుగా ప్రవర్తించినాసరే తాను మాత్రం ఏకపక్షంగా –ఉత్తమ రీతిలో వ్యవహరించాలి. రెచ్చగొట్టే వారిపట్ల తాను సంయమనం పాటించాలి. ఇతరుల వేధింపులను ఉత్తమ రీతిలో సహించాలి. తన మటుకుతాను సర్వదా సద్భావంతో మెలగటమనేది తిరుగు లేని ఆయుధం. అందులో ఎదుటివారిని లొంగదీసుకునే 'శక్తి'ఉంది. సిసలయిన సందేశ ప్రదాత దేవుడు చేసిన ఈ నైజాన్ని గుర్తెరిగి, కడదాకా దానికి కట్టుబడి ఉంటాడు – దానికోసం తన భావాలు భావావేశాలను దిగమ్రింగవలసి వచ్చినాసరే! తనలో జనించే ఆగ్రహాన్ని అణగదొక్కుకోవలసి వచ్చినాసరే!!

ఫలానా మాటకు దీటైన జవాబు యివ్వాలి, ఫలానా వ్యక్తి చేసే దౌర్జన్యానికి గట్టిగా బుద్ధి చెప్పాలి. అలా చెబితేనేగాని అతనికి బుద్ధి రాదు అనేది నకారాత్మక భావన. ఇలాంటి నకారాత్మక భావాలు ఒక సందేశ ప్రదాతలో వచ్చాయనుకోండి – ఇది ఖచ్చితంగా షైతానీ ప్రేరణే. విశ్వాసి, సందేశప్రదాత అయిన వ్యక్తి ఇలాంటి పైశాచిక ప్రేరణ నుండి దేవుని శరణు వేడుకోవాలి.

37. రేయింబవళ్ళు, సూర్యచంద్రులు కూడా ఆయన సూచనల లోనివే. కనుక మీరు సూర్యునికి, చంద్రునికి సాష్టాంగ పడకండి. వాటన్నింటినీ సృష్టించిన అల్లాహ్‌కు మాత్రమే సాష్టాంగపడండి. మీరు నిజంగా ఆయన్ని ఆరాధించేవారైతే (మీరు ఈ ఆజ్ఞను శిరసావహించాలి). 38. ఒకవేళ వారు అహంకారంతో విర్ర వీగితే, నీ ప్రభువు సమీపంలో ఉన్నవారు అహోరాత్రులు ఆయన పవిత్రతను కొని యాడుతున్నారు (అన్న సంగతి మరు వకు). ఇలా చేస్తూ వారు ఎప్పటికీ అలసి పోరు.

وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ
وَالْقَمَرُ ۚ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا
لِلْقَمَرِ وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ
اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ﴿۳۷﴾ فَاِنِ
اسْتَكْبَرُوْا فَالَّذِيْنَ عِنْدَ رَبِّكَ
يُسَبِّحُوْنَ لَهٗ بِالَّيْلِ وَالنَّهَارِ وَهُمْ لَا
يَسْـَٔمُوْنَ ۩ ﴿۳۸﴾ السجدة

మానవుని అతి పెద్ద మార్గవిహీనత అతను కనిపించేవాటిని పూజించటం. ప్రాచీన కాలపు మనిషికి సూర్యచంద్రులు, నక్షత్రాలు అన్నిటికన్నా ఆకర్షణీయంగా

కనిపించేవి. అందుకే అతను ఆ గోచర వస్తువులను దేవుడుగా తలపోసి, వాటిని ఆరాధించటం మొదలెట్టాడు. ప్రస్తుత కాలంలో భౌతికాభివృద్ధి మనిషిని బాగా ఆకట్టుకుంది. అందుకే ఒకప్పుడు సూర్యచంద్ర నక్షత్రాదులకు యిచ్చిన స్థానాన్నే నేడు మనిషి భౌతిక ప్రగతికి ఇచ్చాడు. పదార్ధ పూజారిగా మారిపోయాడు. మరి చూడబోతే సూర్యచంద్రులుగానీ, నక్షత్రాలుగానీ సృష్టికర్తలు కావు, అవి సృష్టితాలే. కాబట్టి మనిషి సృష్టిని కాదు, సృష్టికర్తను పూజించాలి.

గర్వాహంకారం ప్రదర్శించేవాడు సాధారణంగా సత్యసందేశంపై గర్వం ప్రదర్శించాడు, అతను సదా సందేశప్రదాతపైనే గర్వం ప్రదర్శిస్తాడు. కాలపు అయ్యవార్లకు ప్రతి సందేశప్రదాత (ధర్మబోధకుడు) తమకన్నా చిన్నవాడుగానే కని పిస్తాడు. అందుకే వారతన్ని చిన్నచూపు చూస్తారు. అతను అందజేసే సందేశాన్ని కూడా చిన్నచూపు చూస్తారు.

وَمِنْ آيَاتِهِ أَنَّكَ تَرَى الْأَرْضَ
خَاشِعَةً فَإِذَا أَنزَلْنَا عَلَيْهَا الْمَاءَ
اهْتَزَّتْ وَرَبَتْ ۚ إِنَّ الَّذِي أَحْيَاهَا
لَمُحْيِي الْمَوْتَىٰ ۚ إِنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ
قَدِيرٌ ﴿٣٩﴾ إِنَّ الَّذِينَ يُلْحِدُونَ فِي
آيَاتِنَا لَا يَخْفَوْنَ عَلَيْنَا ۗ أَفَمَن يُلْقَىٰ
فِي النَّارِ خَيْرٌ أَمْ مَّن يَأْتِي آمِنًا يَوْمَ
الْقِيَامَةِ ۚ اعْمَلُوا مَا شِئْتُمْ ۙ إِنَّهُ بِمَا
تَعْمَلُونَ بَصِيرٌ ﴿٤٠﴾

39. ఆయన (శక్తి) సూచనలలో ఒకటేమిటంటే; నేల అణగారిన స్థితిలో ఉండటం నీవు చూస్తావు. తరువాత మేము దానిపై వర్షపు నీటిని కురిపించగానే అది పులకిస్తుంది, ఉబికి వస్తుంది. నిశ్చయంగా ఈ నేలను బ్రతికించినవాడే మృతులను కూడా బ్రతికిస్తాడు. నిశ్చయంగా ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు. 40. ఎవరయితే మా వచనాలకు పెడర్థాలు తొడిగిస్తారో, వారు మా నుండి దాగిలేరు. చెప్పండి! నరకాగ్నికి ఆహుతి చేయబడేవాడు మేలా? లేక ప్రళయ దినాన సురక్షితంగా హాజరయ్యేవాడు మేలా? మీరు కోరుకున్నదల్లా చేసుకోండి. మీరు చేసేదంతా ఆయన చూస్తూనే ఉన్నాడు.

---

నెర్రకొట్టిన నేలపై వర్షపు చినుకులు పడటం, దాంతో ఆ నేల పులకించటం, దాని నుండి పచ్చిక మొలకెత్తటం మనం పదేపదే చూస్తూ ఉంటాం. ఇది ఎంతో అర్థవంతమైన వాస్తవానికి ఒక భౌతిక దృష్టాంతం. దీనిద్వారా మనిషికి తెలియజేయబడేదేమిటంటే; దేవుడు ఇక్కడి మృతభూమిని పచ్చగా, సస్యశ్యామలంగా మార్చటానికి

విస్తృతమయిన ఏర్పాట్లు చేశాడు. వర్షం పడగానే నేల ఆ నీటిని స్వాగతిస్తుంది. దానిని పీల్చుకుంటుంది. అప్పుడుగాని అది పైరు పచ్చగా మారదు. ఇదే విధంగా మానవుడు కూడా దేవుని మార్గదర్శకత్వాన్ని తనలో అంతర్లీనం చేసుకోగలిగితే, అతని అస్తిత్వం కూడా పచ్చగా నవనవలాడుతుంది.

దేవుని మార్గదర్శకత్వం నుండి మనిషి లబ్ది పొందకపోవటానికి ప్రధాన కారణం, మనిషి దైవ విషయాలలో వైముఖ్యధోరణిని ప్రదర్శించటమే. దైవమార్గ దర్శకత్వం ముందుకు వచ్చినప్పుడు అతను దానిని సకారాత్మక భావంలో తీసుకోడు. పైపెచ్చు అందులో ఏదో వంకపెట్టి విముఖత చూపుతాడు. ఆ విధంగా దైవమార్గదర్శ కత్వం అతని ఆలోచనల్లో అంతర్భాగం అవదు. అది అతని ఆత్మకు ఊపిరిపోయదు.

దేవుని మార్గదర్శకత్వాన్ని స్వీకరించే వారికి స్వర్గం బహుమానంగా ఉంది. దేవుని మార్గదర్శకత్వాన్ని త్రోసిపుచ్చే వారికి నరకయాతన ఉంది.

إِنَّ الَّذِينَ كَفَرُوا بِالذِّكْرِ لَمَّا
جَاءَهُمْ ۖ وَإِنَّهُ لَكِتَابٌ عَزِيزٌ ﴿٤١﴾ لَا
يَأْتِيهِ الْبَاطِلُ مِنْ بَيْنِ يَدَيْهِ وَلَا مِنْ
خَلْفِهِ ۖ تَنْزِيلٌ مِنْ حَكِيمٍ حَمِيدٍ ﴿٤٢﴾ مَا
يُقَالُ لَكَ إِلَّا مَا قَدْ قِيلَ لِلرُّسُلِ مِنْ
قَبْلِكَ ۚ إِنَّ رَبَّكَ لَذُو مَغْفِرَةٍ
وَذُو عِقَابٍ أَلِيمٍ ﴿٤٣﴾

41. ఎవరయితే తమ వద్దకు ఉపదేశం (ఖుర్ఆన్) వచ్చినపుడు దానిని తిరస్కరిస్తారో (వారు ఖచ్చితంగా నష్టపోతారు). నిశ్చయంగా ఇది చాలా శక్తిమంతమైన గ్రంథం. 42. ఇందులోనికి అధర్మం దాని ముందు నుండిగానీ, దాని వెనుక నుండి గానీ జొరబడజాలదు. ఇది వివేకవంతుని, ప్రశంసనీయుని తరఫున అవతరింపజేయబడినది. 43. నీకు పూర్వం గడచిన ప్రవక్తలతో చెప్పబడిన విషయాలే నీకూ చెప్పబడుతున్నాయి. నిశ్చయంగా నీ ప్రభువు క్షమ కలవాడు. కఠినాతి కఠినంగా శిక్షించేవాడు కూడా.

---

దివ్య ఖుర్ఆన్ ఒక అద్భుతమయిన గ్రంథం. ఇదొక అద్భుతం అనటానికి ప్రబల తార్కాణం ఏమిటంటే అసత్యం అందులోనికి కుడి వైపునుండి గానీ, ఎడమ వైపునుండి గానీ జొరబడదు. అంటే కాల్పనిక విషయాలు అందులో జోక్యం చేసుకునే అవకాశమే లేదు.

ఇదొక అసాధారణమయిన భవిష్యవాణి. కారకాల ఈ జగతిలో ఈ భవిష్య వాణి నెరవేరటానికి ఖుర్ఆన్ను అవలంబించే ఒక బలవత్తరమయిన జాతి సదా ఉండాలి. గత కాలపు ప్రవక్తల ప్రబోధనలతో దాని ఆలోచనలు సమరసం చెందాలి.

ఎవడూ, ఎన్నడూ ఖుర్ఆన్ సవాళ్ళకు దీటైన జవాబు చెబుతానని అనకూడదు. శాస్త్రాలు కళల అభివృద్ధి ఆధారంగా ఇందలి విషయాలను తప్పుడు విషయాలుగా నిరూపించే దుస్సాహసం చేయకూడదు. ఖుర్ఆన్ భాష (అరబీ) ఎల్లప్పుడూ ఒక సజీవ భాషగా వర్ధిల్లుతూ ఉండాలి.

ఖుర్ఆన్ అవతరించిన 14 శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర చాటి చెప్పేదేమిటంటే పైన ప్రస్తావించిన అంశాలన్నీ ఆశ్చర్యకరమైన రీతిలో ఖుర్ఆన్‌కు తోడయ్యాయి. ఇన్ని విషయాల సమాహారం ఒక్క ఖుర్ఆన్‌కు తప్ప మరే యితర గ్రంథంతోనూ సమకూరలేదని వెయ్యిన్నరేండ్ల చరిత్ర చెబుతోంది. ఇదొక్కటి చాలు, ఖుర్ఆన్ దైవగ్రంథం అనటానికి.

44. ఒకవేళ మేమే గనక దీనిని అరబ్బేతర ఖుర్ఆన్‌గా చేసి ఉంటే, 'దీని వాక్యాలు క్షుణ్ణంగా ఎందుకు విశదీకరించబడలేదు? గ్రంథమేమో అరబ్బేతరమైనదీను, జనులేమో అరబ్బులా!?' అని వారు అనేవారు. వారికి చెప్పు : 'ఇది విశ్వసించిన వారి పాలిట మార్గదర్శిని, వ్యాధి నివారిణి. కాని విశ్వసించని వారి చెవులలో బరువు (చెవుడు) ఉంది. వారి పాలిట ఇది అంధత్వం. వీరు బహు దూరస్థలం నుండి పిలువబడుతున్నట్టున్నారు.

وَلَوْ جَعَلْنٰهُ قُرْاٰنًا اَعْجَمِيًّا لَّقَالُوْا لَوْلَا
فُصِّلَتْ اٰيٰتُهٗ ؕ ءَاَعْجَمِيٌّ وَّعَرَبِيٌّ ؕ
قُلْ هُوَ لِلَّذِيْنَ اٰمَنُوْا هُدًى وَّشِفَآءٌ ؕ
وَالَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ فِيْٓ اٰذَانِهِمْ وَقْرٌ وَّ
هُوَ عَلَيْهِمْ عَمًى ؕ اُولٰٓئِكَ يُنَادَوْنَ مِنْ
مَّكَانٍۭ بَعِيْدٍ ﴿۴۴﴾

---

దివ్యఖుర్ఆన్ అరబీ భాషలో అవతరించినప్పుడు, అరె! ఇది ముహమ్మద్ (సఅసం) మాతృభాషలోనే కదా అవతరించింది! అరబీ భాషలో గ్రంథ రచన చేసి సమర్పించటం కూడా ఒక విశేషమేనా!? ఈయనగారు నిజంగా దైవప్రవక్తే అయి వుంటే, దైవసహాయంతో వేరొక భాషలో సంభాషించగలిగేవాడు అని వ్యతిరేకులు విమర్శించారు.

చిత్తశుద్ధి లోపించిన వారు చెప్పే మాటలు ఎల్లప్పుడూ ఇలాగే ఉంటాయి. దైవవాణి ఏ భాషలో వచ్చినా వారిలాంటి కాకిగోల చేస్తూనే ఉంటారు. ఉదాహరణకు – దైవప్రవక్త గనక ఏ గ్రీకు భాషలోనో, పారసీక భాషలోనో ప్రజలతో సంభాషించి ఉంటే అప్పటికీ విమర్శకులు మౌనం వహించేవారు కారు. అప్పుడు వారు, ఎటువంటి ప్రవక్త ఇతను? ఒకవైపు ఇతను జనుల మార్గదర్శకత్వం కోసం వచ్చానని అంటూనే మరో వైపు పరభాషలో సందేశం అందజేస్తున్నాడు. జనానికి విషయం ఎలా అర్థమవుతుందనుకున్నాడు!? అని విమర్శించేవారు.

వాస్తవమేమంటే సత్యం విషయంలో చిత్తశుద్ధి కలిగి ఉన్నవారే సత్యాన్ని స్వీకరించగలుగుతారు. సత్యం విషయంలో చిత్తశుద్ధి లేని వారు చాలా స్పష్టంగా ఉన్న విషయాన్ని కూడా అర్థం చేసుకోలేరు. వారి ఉపమానం బహుదూరం నుండి పిలువబడుతున్న వారిలాంటిది. పిలుపు అయితే వినవస్తుందిగాని విషయం మాత్రం వారికి అర్థమవదు.

45. మేము మూసాకు గ్రంథం ప్రసాదించగా, అందులోనూ విభేదం సృష్టించటం జరిగింది. నీ ప్రభువు తరఫు నుండి ముందే ఒక విషయం నిర్ధారించ బడకుండా ఉన్నట్లయితే, వీళ్ళ మధ్య ఎప్పుడో తీర్పు జరిగిపోయి ఉండేది. వీళ్ళేమో దాని గురించి తీవ్రంగా వ్యాకులపరిచే సందేహంలో పడి ఉన్నారు. 46. ఎవరయినా సత్కార్యం చేస్తే అతను తన స్వయం కోసమే చేసు కుంటాడు. మరెవరయినా చెడు చేస్తే దాని దుష్ఫలితం అతని మీదే పడుతుంది. నీ ప్రభువు తన దాసులకు అన్యాయం చేసేవాడు మాత్రం కాదు.

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَاخْتُلِفَ
فِيهِ ۗ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ
لَقُضِيَ بَيْنَهُمْ ۚ وَإِنَّهُمْ لَفِي شَكٍّ مِّنْهُ
مُرِيبٍ ﴿٤٥﴾ مَّنْ عَمِلَ صَالِحًا فَلِنَفْسِهِ
وَمَنْ أَسَاءَ فَعَلَيْهَا ۗ وَمَا رَبُّكَ
بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿٤٦﴾

---

వెనుకటి ప్రవక్తల ద్వారా దైవికమయిన సత్యం ప్రస్ఫుటమయినప్పుడు కొంతమంది దానిని స్వీకరిస్తే, మరి కొంతమంది త్రోసిపుచ్చారు. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రభవించినప్పుడు కూడా ఇలాగే జరిగింది.

దైవిక సత్యం పట్ల మానవుడు ఇలా విభిన్నంగా ఎందుకు వ్యవహరిస్తున్నాడు? దీనికి కారణమేమిటంటే ఇది పరీక్షా స్థితి. ఈ పరీక్షా స్థితిలో సత్యం ప్రస్ఫుటమైనప్పుడు దాంతోపాటు ఒక పరదా (ముసుగు) కూడా ఉంటుంది. జనులు ఆ ముసుగులో చిక్కుకుపోతారు. ఆ ముసుగును చీల్చవలసి వచ్చినప్పుడు వీరు సందిగ్ధంలో పడి పోతారు.

కాని ఈ సందిగ్ధం ప్రళయదినాన ఎవరికీ సంజాయిషీగా పనికి రాదు. ఎందుకంటే మానవుడు సత్యం విషయంలో గంభీరంగా ఉండలేదు. మానవుడు తన స్వవిషయంలో చాలా వరకు సీరియస్‌గా ఉంటాడు. అతడు ఉక్కు తెరలను సయితం చీల్చి తన మతలబుకు చేరుకుంటాడు. అతను పరలోకం విషయంలో కూడా అలాగే సీరియస్‌గా ఉన్నట్లయితే సందేహాల ముసుగులన్నింటినీ ఛేదించి యదార్థాన్ని చూసుకుంటాడు.

◆ 47. ప్రళయుజ్ఞానం మాత్రం అల్లాహ్‌కు సంబంధించినదే. ఆయనకు తెలియకుండా ఏ ఫలమూ తన పుష్ప కోశం నుండి బయటికి రాదు, ఏ స్త్రీ కూడా గర్భవతి కావటంగానీ, ప్రసవించటంగానీ జరగదు. 'మీరు కల్పించిన నా సహవర్తులు ఎక్కడ?' అని అల్లాహ్ ఎలుగెత్తి పిలిచిన రోజు, '(మహాప్రభూ!) మాలో ఎవడూ దీనికి సంబంధించిన సాక్ష్యమిచ్చేవాడు లేడు' అని మేము నీకు విజ్ఞప్తి చేసుకుంటున్నాము' అని వారు సమాధానమిస్తారు. 48. అంతకు ముందు వారు మొరపెట్టుకునేవారంతా వారి నుండి అదృశ్యమైపోతారు. తాము తప్పించుకునే దారి ఏదీ లేదని వారు అర్థం చేసుకుంటారు.

إِلَيْهِ يُرَدُّ عِلْمُ السَّاعَةِ ۚ وَمَا تَخْرُجُ
مِن ثَمَرَاتٍ مِّنْ أَكْمَامِهَا وَمَا تَحْمِلُ
مِنْ أُنثَىٰ وَلَا تَضَعُ إِلَّا بِعِلْمِهِ ۚ وَيَوْمَ
يُنَادِيهِمْ أَيْنَ شُرَكَائِي قَالُوا
آذَنَّاكَ مَا مِنَّا مِن شَهِيدٍ ﴿٤٧﴾ وَضَلَّ
عَنْهُم مَّا كَانُوا يَدْعُونَ مِن قَبْلُ ۖ وَظَنُّوا
مَا لَهُم مِّن مَّحِيصٍ ﴿٤٨﴾

---

చెట్టుకు కాయకాయటం, మాతృగర్భం నుండి ఒక ప్రాణి బయటికి రావటం సాధారణ విషయం కాదు. ప్రస్తుత ప్రపంచం నుండి పరలోకం రావటం ఎలాంటిదో ఇదీ అలాంటిదే.

ఫలం అంటే ఏమిటి? అది ఫల రహితమైన దాని నుండి ఫలదీకరణ చెందటమే. మానవుడంటే ఏమిటి? అసలేమీ లేనిది మానవ రూపం చెందటమే. పరలోకం కూడా ఇంతే. మొదటి కోవకు చెందిన పరివర్తన అనుదినం మన ముందుకు వస్తూ ఉంటుంది. మరలాంటప్పుడు అటువంటిదే మరో సంఘటన (ఇహలోకం పరలోకంగా రూపాంతరం చెందటం) అనూహ్యం ఎలా అవుతుంది?

పరలోక దినం వాస్తవాలు బట్టబయలయ్యే అంతిమ దినం అయి ఉంటుంది. ఆ రోజు ఏతెంచినప్పుడు ప్రస్తుత ప్రపంచంలో ప్రజలు నిర్మించుకున్న అసత్య పునాదులన్నీ కూలిపోతాయి.

49. మానవుడు మేలు కొరకు అర్థిస్తూ ఎన్నటికీ అలసిపోడు. కాని అతనికేదయినా కీడు కలిగితే మాత్రం ఆశ వదులుకుంటాడు, భగ్న హృదయుడై

لَا يَسْأَمُ الْإِنسَانُ مِن دُعَاءِ الْخَيْرِ وَ
إِن مَّسَّهُ الشَّرُّ فَيَئُوسٌ قَنُوطٌ ﴿٤٩﴾ وَلَئِنْ

పోతాడు. 50. ఒకవేళ అతనికి కలిగే
బాధ తరువాత మేమతనికి మా కారుణ్యం
రుచి చూపిస్తే 'అది నాకు చెందవలసిన
హక్కే. ప్రళయం వస్తుందని నేనైతే అను
కోను. ఒకవేళ నేను నా ప్రభువు వైపు
మరల్చబడినా, ఆయన సన్నిధిలో కూడా
నాకు మంచి స్థానవమే ఉంటుంది'
అనంటాడు. కనుక మేము ఈ తిరస్కారు
లకు వారు చేసుకున్న కర్మలను తప్పక
తెలియపరుస్తాము. వారికి కఠోరమైన
యాతనను రుచి చూపిస్తాము.

اَذَقْنٰهُ رَحْمَةً مِّنَّا مِنْۢ بَعْدِ ضَرَّآءَ
مَسَّتْهُ لَيَقُوْلَنَّ هٰذَا لِيْ ۙ وَمَآ اَظُنُّ
السَّاعَةَ قَآئِمَةً ۙ وَّلَئِنْ رُّجِعْتُ اِلٰى
رَبِّيْٓ اِنَّ لِيْ عِنْدَهٗ لَلْحُسْنٰى ۚ فَلَنُنَبِّئَنَّ
الَّذِيْنَ كَفَرُوْا بِمَا عَمِلُوْا ۡ وَلَنُذِيْقَنَّهُمْ
مِّنْ عَذَابٍ غَلِيْظٍ ﴿٥٠﴾

---

గడ్డుకాలం మనిషి తనను తాను తెలుసుకునే కాలమై ఉంటుంది. గడ్డుకాలంలో మనిషి తన స్వయాన్ని మరచి దైవాన్ని స్మరించుకుంటాడు. తాను ఒక దాసుడినని, దేవుడు తన ఆరాధ్యుడని ఆ క్షణాల్లో అతనికి తెలిసి వస్తుంది.

కాని దేవుడు అతని కష్టాన్ని తొలగించి, కలిమిని, సుఖసౌఖ్యాలను ప్రసాదించినప్పుడు అతను తన గత కాలాన్ని మరచిపోతాడు. తనకు ప్రాప్తించిన కలిమిని ఉత్పత్తి కారకాలతో, తన తెలివితేటలతో ముడిపెడతాడు. ఈ జీవితమే అసలు జీవితమని, మరణానంతర జీవితం అనేది లేదని అనుకుంటాడు. తీర్పుదినం, దేవుని సమక్షంలో నిలదీయబడటం అనేది అంతా వట్టిదే అంటాడు. ఈ ప్రపంచంలో తాను సిరిసంపదలతో తులతూగుతున్నానంటే పరలోకంలో కూడా ఇంతకన్నా మంచి స్థితిలోనే ఉంటానని తలపోస్తాడు.

51. మేము మానవుణ్ణి కటాక్షించినపుడు
అతను వైముఖ్య ధోరణిని ప్రదర్శిస్తాడు,
ఓ ప్రక్కకు – వంకర – తిరిగిపోతాడు.
తనకు బాధ కలిగినపుడు మాత్రం సుదీర్ఘ
మయిన ప్రార్థన (దుఆ)లో లీనమై
పోతాడు. 52. (ప్రవక్తా!) వారికి చెప్పు:
'మీరే చెప్పండి! ఒకవేళ ఈ ఖుర్‌ఆన్
అల్లాహ్ తరఫు నుండి వచ్చి ఉంటే, మరి
మీరు దానిని తిరస్కరిస్తే, వ్యతిరేకతలో
బహుదూరం వెళ్ళిపోయిన వానికంటే
ఎక్కువ మార్గభ్రష్టుడెవడుంటాడు?'

وَاِذَآ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ اَعْرَضَ
وَنَاٰ بِجَانِبِهٖ ۚ وَاِذَا مَسَّهُ الشَّرُّ فَذُوْ
دُعَآءٍ عَرِيْضٍ ﴿٥١﴾ قُلْ اَرَءَيْتُمْ اِنْ
كَانَ مِنْ عِنْدِ اللّٰهِ ثُمَّ كَفَرْتُمْ بِهٖ مَنْ
اَضَلُّ مِمَّنْ هُوَ فِيْ شِقَاقٍۢ بَعِيْدٍ ﴿٥٢﴾

మనిషికి వరప్రసాదాలు ఎందుకు ఇవ్వబడతాయి? వాటిని దైవకానుకలుగా భావించి, కృతజ్ఞుడై ఉంటాడనేగా! కాని మనిషి పరిస్థితి ఎలాంటిదంటే అతను దేవుని వరాలను పొంది తలబిరుసుగా మారిపోతాడు. అకస్మాత్తుగా కష్టాలొచ్చిపడితే మాత్రం దైవాన్ని మొరపెట్టుకోవటం మొదలెడతాడు. అయితే గత్యంతరం లేని పరిస్థితిలో మనిషి పెట్టుకునే మొరలకు దైవసన్నిధిలో విలువ ఉండదు. మనిషి కలిమిలోనూ లేమిలోనూ, సుఖంలోనూ కష్టంలోనూ దైవసన్నిధిలో వంగాలి. దైవానికి కావలసింది అదే.

చేసిన మేలును మరిచే స్వభావమే మనిషిని సత్యతిరస్కారిగా తయారు చేస్తుంది. సత్యం ఎవరినీ బలవంతం చేయదు. మనిషి స్వచ్ఛందంగా – ఇష్టపూర్వకంగా – ఆత్మసమర్పణ చేసుకోవాలనే సత్యం కోరుకుంటుంది. ఈ రకమయిన స్వచ్ఛంద లొంగుబాటు స్వభావం లేనివారు సత్యాన్ని అహంకారంతో తృణీకరిస్తారు.

53. అనతి కాలంలోనే మేము వారికి మా సూచనలను చూపిస్తాము – జగతి లోనూ, స్వయంగా వారిలోనూ! కడకు ఇదే (ఈ ఖుర్ఆన్ గ్రంథమే) సత్యమన్న విషయం వారికి సుబోధకం అవుతుంది. నీ ప్రభువు ప్రతి దానికి సాక్షిగా ఉన్నా డనే విషయం సరిపోదా? 54. వినండి! వీళ్ళు తమ ప్రభువుతో సమావేశమవ టంపై మీమాంసకు లోనై ఉన్నారు. వినండి! ఆయన ప్రతి వస్తువునూ పరి వేష్టించి ఉన్నాడు.

سَنُرِيهِمْ آيَاتِنَا فِي الْآفَاقِ وَفِي أَنفُسِهِمْ
حَتَّىٰ يَتَبَيَّنَ لَهُمْ أَنَّهُ الْحَقُّ ۗ أَوَلَمْ
يَكْفِ بِرَبِّكَ أَنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ
شَهِيدٌ ﴿٥٣﴾ أَلَا إِنَّهُمْ فِي مِرْيَةٍ مِّن
لِّقَاءِ رَبِّهِمْ ۗ أَلَا إِنَّهُ بِكُلِّ شَيْءٍ مُّحِيطٌ ﴿٥٤﴾

---

లోకంలో ఎంతమంది ప్రభవించినా వారి కథ వర్తమానపు కథే. భవిష్యత్కథ ఎవరిదీ ఉండదు. ఎందుకంటే ఎవరి భవిష్యత్తు కూడా వారి వర్తమానానికి ధ్రువీ కరణగా ఉండదు. అలాంటి ప్రపంచంలో వెయ్యిన్నరేండ్ల క్రితం ఒక ప్రకటన గావించబడింది. ఖుర్ఆన్ తరువాత వ్యక్తమయ్యే వాస్తవాలు ఖుర్ఆన్‌ను ఒకదాని తరువాత ఒకటి ధ్రువీకరిస్తూ పోతాయని! రానున్న అన్ని కాలాల్లోనూ ఖుర్ఆన్ తన సత్యతను కాపాడుకోవటమేగాక దానిని మరింత స్పష్టంగా, ప్రామాణికంగా నిరూపించుకుంటుందని!! ఖుర్ఆన్ ఎల్లప్పుడూ నిత్యనూతన గ్రంథంగా విరాజిల్లు తుందని!!! అదీ విచిత్రం, విశేషం.

ఈ విషయం నూటికి నూరు శాతం నిజమని రూఢీ అయింది. శాస్త్రీయ పరిశోధనలు, చారిత్రక సంఘటనలు, వివిధ కాలాల విప్లవాలు అన్నీ ఖుర్ఆన్

సత్యవాణికి ప్రతిబింబంగా, సాక్షీభూతంగా నిలిచాయి. ఖుర్ఆన్ తన అనుపమమైన ప్రత్యేకతల రీత్యా అది ఖచ్చితంగా దైవగ్రంథమేనని ఒక మానవ రచనలో ఇలాంటి శాశ్వత ప్రత్యేకతలు ఉండవని ముస్లిమేతర పరిశోధకులు సయితం సాక్ష్యమిస్తున్నారు.

యదార్థం ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ ఖుర్ఆన్ సత్యతను అంగీకరించని వారు విచ్చలవిడితనంలో ముదిరిపోయారన్నమాట. ఎందుకంటే విచ్చలవిడితనంలో అడ్డూ ఆపూ లేకుండా ముందుకు దూసుకుపోయేవారే అనుచితంగా వ్యవహరిస్తారు. స్పష్టమయిన సాక్ష్యాలు ముందుకు వచ్చిన మీదట కూడా సత్యాన్ని తృణీకరిస్తారు.

## 42. అష్ షూరా
### (పరస్పర సంప్రతింపులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. హా – మీమ్. 2. ఐన్ – సీన్ – ఖాఫ్. 3.(ఓ ప్రవక్తా!) ఇదే విధంగా శక్తి మంతుడు, వివేకవంతుడు అయిన అల్లాహ్ నీ వైపునకూ, నీకు పూర్వం గడచిన వారి (ప్రవక్తల) వైపునకూ దివ్య వాణిని పంపుతూ వచ్చాడు. 4. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయన మహోన్నతుడు, ఘనత వహించినవాడు. 5. త్వరగానే ఆకాశాలు పై నుండి బ్రద్దలై పడిపోయేలాగున్నాయి. దైవదూతలంతా తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయన స్తోత్ర గానం చేస్తూ ఉన్నారు. వారు నేలనున్న వారి క్షమాపణకై ప్రార్థిస్తున్నారు. వినండి! నిశ్చయంగా అల్లాహ్‌యే క్షమించేవాడు, కరుణించేవాడు. 6. మరెవరయితే ఆయనను కాదని, ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నారో, వారిని అల్లాహ్ కనిపెట్టుకునే ఉన్నాడు. నీవు వారి (చేష్టల) కి బాధ్యుడవు కావు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

حٰمٓ ۝١ عٓسٓقٓ ۝٢ كَذٰلِكَ يُوْحِيْٓ اِلَيْكَ
وَاِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۙ اللّٰهُ الْعَزِيْزُ
الْحَكِيْمُ ۝٣ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۭ وَهُوَ الْعَلِيُّ الْعَظِيْمُ ۝٤
تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْ فَوْقِهِنَّ وَ
الْمَلٰۗىِٕكَةُ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ
وَيَسْتَغْفِرُوْنَ لِمَنْ فِي الْاَرْضِ ۭ اَلَآ
اِنَّ اللّٰهَ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۝٥ وَ
الَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَاۗءَ
اللّٰهُ حَفِيْظٌ عَلَيْهِمْ ڮ وَمَآ اَنْتَ عَلَيْهِمْ
بِوَكِيْلٍ ۝٦

మనిషికి గనక అపరిమితమయిన దృష్టి ఉంటే – ఈ జగతిలో ఒక్కడైన దేవుడున్నాడని, ఆయనే భూమ్యాకాశాలకు యజమాని అనీ, ఆయన ప్రతాపానికి జగతి అంతా గజగజా వణికి పోతుందని, దైవదూతలు ప్రత్యక్షంగా దైవాన్ని తిలకిస్తున్నారని, వారు అనుక్షణం దైవభీతితో ఆజ్ఞాపాలన చేస్తూ, ఆయన స్తోత్రం చేస్తున్నారన్న సంగతిని చూడగలిగేవాడు. దేవుడు తన ఇచ్ఛతో మానవుల్లోని కొందరిని తన కార్యం కొరకు ప్రత్యేకంగా ఎన్నుకుంటున్నాడని, పరోక్షంగా వారికి తన వాక్కును అందజేస్తున్నాడని కూడా గమనించగలిగేవాడు.

మానవుడు ఈ యదార్థాలను ప్రత్యక్షంగా చూడలేకపోయినప్పటికీ తన బుద్ధీ వివేచనల ద్వారా పరోక్షంగా ఈ విషయాలను గ్రహించగలుగుతాడు. ఇదే మనిషి పాలిట సిసలయిన పరీక్ష. చర్మ చక్షువులతో వీక్షించలేని వాటిని అతను అంతఃచక్షువుతో వీక్షించాలి. అతను ప్రవక్తల మాటల్లో దివ్యవాణిని వినగలగాలి. దాని ముందు బేషరతుగా లొంగిపోవాలి. అతను నేరుగా చూడకపోయినప్పటికీ అంతా కళ్ళారా చూస్తున్నట్లుగానే అంగీకరించాలి.

ప్రళయదినాన ఎవరూ, నేను యదార్థాన్ని ప్రత్యక్షంగా తిలకించలేదన్న సాకు చెప్పలేరు. ఎందుకంటే ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో యదార్థం ప్రతక్ష్యంగా చూపించబడదు. అసలు సందేశం గనక ఏ వ్యక్తికయినా పూర్తిగా చేరిందంటే ఆ వ్యక్తి దైవసన్నిధిలో నిలదీయబడటం తథ్యం. యదార్థం ఆధారాల, నిదర్శనాల భాషలో ప్రస్ఫుటమైతే చాలు, (దానిని నిరాకరించిన వ్యక్తి) అపరాధిగా ఖరారు చేయబడి శిక్షించబడతాడు.

وَكَذٰلِكَ اَوْحَيْنَآ اِلَيْكَ قُرْاٰنًا عَرَبِيًّا
لِّتُنْذِرَ اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا وَتُنْذِرَ
يَوْمَ الْجَمْعِ لَا رَيْبَ فِيْهِ ۭ فَرِيْقٌ فِي
الْجَنَّةِ وَفَرِيْقٌ فِي السَّعِيْرِ ۝

7. నీవు మక్కా వారికి, దాని పరిసరాలలో నివసించేవారికి భయబోధ చేయటానికి, అందరూ సమావేశమయ్యే ఆ రోజు గురించి సావధానపరచటానికి మేము నీ వైపునకు అరబీ ఖుర్ఆన్‌ను పంపాము. ఆ రోజు రావటంలో సందేహానికి ఆస్కారమే లేదు. (అప్పుడు) ఒక వర్గం స్వర్గంలో ఉంటే, మరో వర్గం నరకాగ్నిలో ఉంటుంది.

---

ప్రవక్త సందేశంలోని ప్రధాన లక్ష్యం యదార్థాన్ని హెచ్చుతగ్గులు లేకుండా అందజేసి, ఎట్టకేలకు ప్రజలు – ఒకానొక దినాన – దేవుని సమక్షంలో హాజరు పరచబడనున్నారని, ఆ తర్వాత ప్రజల కర్మలననుసరించి శాశ్వత నివాస స్థలంగా స్వర్గమో లేక నరకమో కేటాయించబడుతుందని తెలియపరచటం.

ఈ యదార్థాన్ని గురించి సావధాన పరచటానికి అంతిమ దైవప్రవక్త (సఅసం) వచ్చారు. ఆయన (స) ప్రభవనా కాలాన్ని రెండు విభాగాలుగా విభజించవచ్చు. ఒకటి : ప్రత్యక్షం. రెండు:పరోక్షం. ఆయన (స) మక్కా జనులకు, మక్కా పరిసరాల ప్రజలకు ప్రత్యక్షంగా దైవదౌత్యాన్ని నెరపారు. తన జీవిత కాలంలోనే ఆయన ఈ కర్తవ్యాన్ని పూర్తి చేశారు. ఆయన ప్రభవనం పరోక్షంగా యావత్తు ముస్లిం సముదాయానికి వర్తిస్తుంది. ఆయన (స)గారి ఈ రెండవ దైవదౌత్య కర్తవ్యం ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రళయదినం వరకూ అది కొనసాగుతూ ఉంటుంది.

అంతిమ దైవప్రవక్త (స) వారు అరబీ భాషలో అరబ్బులకు తన సందేశం వినిపించారు. ఆయన (స) తదనంతరం ఆయన అనుచర సమాజం వారు కూడా ఈ కర్తవ్యాన్ని – ఇదే సూత్రం ఆధారంగా నెరవేర్చవలసి ఉంది. ఏ జాతి వారికయినా వారి మాతృభాషలో దైవసందేశం అందజేయనంత వరకూ సందేశ ప్రధానమైన లక్ష్యం నెరవేరదు.

8. అల్లాహ్‌యే గనక కోరుకుంటే వారందరినీ ఒకే సముదాయంగా చేసి ఉండేవాడు. అయితే ఆయన తలచుకున్న వారిని తన కారుణ్యంలో చేర్చుకుంటాడు. దుర్మార్గులకు ఆశ్రయం ఇచ్చేవాడు, సహాయపడేవాడు ఎవడూ ఉండడు. 9. ఏమిటి, వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను తమ రక్షకులుగా చేసుకున్నారా? యదార్థానికి అల్లాహ్‌యే రక్షకుడు. ఆయనే మృతులను బ్రతికించేవాడు, ఆయన ప్రతిదీ చేయగల సమర్థుడు. 10. మీరు ఏ ఏ విషయాలలో విభేదించుకున్నా, వాటికి సంబంధించిన తీర్పు దైవాధీనమై ఉంది. 'ఆ అల్లాహ్‌యే నా ప్రభువు. నేను ఆయనపైనే భారం మోపాను. ఆయన వైపునకే నేను మరలుతున్నాను' (అని వారికి చెప్పు).

وَلَوْ شَآءَ اللّٰهُ لَجَعَلَهُمْ اُمَّةً وَّاحِدَةً وَّ
لٰكِنْ يُّدْخِلُ مَنْ يَّشَآءُ فِيْ رَحْمَتِهٖ ؕ وَ
الظّٰلِمُوْنَ مَا لَهُمْ مِّنْ وَّلِيٍّ وَّ لَا
نَصِيْرٍ ۝٨ اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖۤ
اَوْلِيَآءَ ۚ فَاللّٰهُ هُوَ الْوَلِيُّ وَ هُوَ يُحْيِ
الْمَوْتٰى ۫ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٩ وَ ع
مَا اخْتَلَفْتُمْ فِيْهِ مِنْ شَيْءٍ فَحُكْمُهٗۤ
اِلَى اللّٰهِ ؕ ذٰلِكُمُ اللّٰهُ رَبِّيْ عَلَيْهِ
تَوَكَّلْتُ ۖ وَاِلَيْهِ اُنِيْبُ ۝١٠

---

అల్లాహ్ ఎవరికోసం కూడా తెరువని ఒక అసాధారణమయిన కారుణ్య ద్వారం మానవుని కొరకు తెరిచాడు. అదే తన ఇష్టపూర్వకంగా సన్మార్గాన్ని అవలంబించటం! తద్వారా అల్లాహ్ ప్రసాదించే గొప్ప బహుమానానికి అర్హత సంపాదిం

చటం! దేవుడిచ్చిన ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం వల్లనే జనులు విభిన్న బాటలు పట్టారు. ఈ భిన్నత్వం వాంఛనీయం కాదుగాని యోగ్యత గల మానవుడు ఎవడో ఎంపిక చేసుకునేందుకు ఇలా చేయక తప్పలేదు.

దేవుడు మనిషికి స్వేచ్ఛను ప్రసాదించి అలాగే గాలికి వదలివేయలేదు. అతని మార్గ దర్శకత్వం కొరకు గొప్ప ఏర్పాట్లు కూడా చేశాడు. మనిషి గనక తన చుట్టుప్రక్కల ఉన్న వాతావరణంపై దృష్టిని సారించి, యోచన చేసినట్లయితే, దేవుడు తన సన్మార్గం కొరకు అద్భుతమయిన సామగ్రిని విస్తృతప్రాతిపదికపై పొందుపరచా డన్న వాస్తవాన్ని గ్రహిస్తాడు. అతను పెడదారి పట్టేందుకు అవకాశమే ఉండదు. ఇంత చేసినప్పటికీ అపమార్గాన్ని అనుసరించేవారు అన్యాయపరులు, తమ ఆత్మలకు అన్యాయం చేసుకునేవారే. వారు దైవసన్నిధిలో క్షమార్హులు కారు.

సత్యావలంబీకులకు – మిథ్యా వాదులకు మధ్య ఈ ప్రపంచంలో ఏర్పడే విభేదాలు, వివాదాలపై అంతిమ తీర్పు యిక్కడ జరగదు. ఈ ప్రపంచం ఎటువంటి దంటే ప్రతి మనిషీ యిక్కడి పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకునేందుకు యత్నిస్తాడు. అబద్ధాన్ని కూడా నిజంగా చిత్రీకరించే అవకాశాలు ఈ లోకంలో మెండుగా ఉంటాయి. అయితే ఈ పరిస్థితి ప్రస్తుత జీవితం వరకే. ఇక్కడ ఒక మనిషికి పోటీగా మనిషి మాత్రమే ఉన్నాడు. రానున్న జీవితంలో మనిషి దేవుని ఎదుట నిలబడవలసి ఉంటుంది. అక్కడ మాయమాటలతో మోసపుచ్చటం ఎవరి తరం కాదు.

11. భూమ్యాకాశాలకు ఉనికిని ప్రసాదించినవాడు ఆయనే. ఆయన మీ కొరకు–స్వయంగా మీలో నుండే–మీ జంటలను సృష్టించాడు. పశువుల జంటలను కూడా చేశాడు. తద్వారా ఆయన మీ సంతతికి మనుగడను ఇచ్చాడు. ఆయనను పోలిన వస్తువేదీ లేదు. ఆయన వినేవాడు, చూసేవాడు.
12. భూమ్యాకాశాల బీగాలన్నీ ఆయన అధీనంలో ఉన్నాయి. ఆయన తాను కోరిన వారికి పుష్కలంగా జీవనోపాధిని ఇస్తాడు. తాను కోరిన వారికి తగ్గించి ఇస్తాడు. నిశ్చయంగా ఆయన ప్రతిదీ తెలిసినవాడు.

فَاطِرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ جَعَلَ لَكُمْ
مِّنْ اَنْفُسِكُمْ اَزْوَاجًا وَّمِنَ الْاَنْعَامِ
اَزْوَاجًا ۚ يَذْرَؤُكُمْ فِيْهِ ؕ لَيْسَ
كَمِثْلِهٖ شَيْءٌ ۚ وَهُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ⑪
لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ
يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ ؕ
اِنَّهٗ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ⑫

భూమ్యాకాశాల రూపంలో మన ముందున్న ఈ జగతి అద్భుతం. మన ఊహలకు సయితం అందని ఈ బ్రహ్మాండమైన విశ్వాన్ని ప్రజలు పూజించే చిల్లర దేవుళ్లు సృష్టించటం అనేది అసంభవం. అలాగే మనుషులలో, జంతువులలో నెలకొని ఉన్న వ్యవస్థ, వాటి మనుగడకు సంబంధించిన ఏర్పాట్లు కూడా మన అంచనాలకు అందవు. ఈ అత్యద్భుతమయిన వ్యవస్థను నిజదైవం తప్ప వేరొకరు చేయలేరు. అసలు దాని గురించి ఊహించటం కూడా తగదు. అద్వితీయుడయిన దైవానికే ఈ పనులన్నీ శోభాయమానం.

సృష్టిరాశులను చూసినప్పుడు మన దృష్టికి వచ్చే అద్భుతాలే ఆ సృష్టికర్త గుణగణాలకు, గొప్పతనానికి సాక్షీభూతంగా నిలుస్తాయి. ఆయన సర్వం వినేవాడు, సర్వం గమనిస్తున్నవాడు. ఆయన సర్వాధికారి.ఎవరికి ఏది లభించినా ఆయన ఇస్తేనే లభిస్తుంది. ఎవరి నుండి ఏది లాక్కోబడినా ఆయన ద్వారానే లాక్కోబడుతుంది. ఆయనకు ఆయనే సాటి. ఆయన లాంటివాడెవడూ లేడు.

13. ఏ ధర్మాన్ని స్థాపించమని ఆయన నూహ్‌కు ఆజ్ఞాపించాడో అదే ధర్మాన్ని మీ కోసం కూడా నిర్ధారించాడు. దానినే (ఓ ప్రవక్తా!) మేము నీకు వహీ (దివ్య వాణి) రూపంలో పంపాము. దీని గురించే మేము ఇబ్రాహీమ్, మూసా, ఈసాలకు కూడా ఆజ్ఞాపించాము – మీరు ధర్మాన్ని స్థాపించండి, అందులో విభేదించుకోకండి అని. (ప్రవక్తా!) ఏ విషయం వైపు నీవు పిలుస్తున్నావో అది బహుదైవారాధకులకు భరించశక్యం కానిదిగా ఉంటుంది. అల్లాహ్ తాను కోరిన వానిని తన లక్ష్యం కోసం ఎంపిక చేసుకుంటాడు. తన వైపు మరలేవానికి ఆయన తన మార్గం చూపుతాడు.

شَرَعَ لَكُمْ مِّنَ الدِّيْنِ مَا وَصّٰى بِهٖ نُوْحًا
وَّالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ وَمَا وَصَّيْنَا بِهٖٓ
اِبْرٰهِيْمَ وَمُوْسٰى وَعِيْسٰٓى اَنْ اَقِيْمُوا
الدِّيْنَ وَلَا تَتَفَرَّقُوْا فِيْهِ ؕ كَبُرَ عَلَى
الْمُشْرِكِيْنَ مَا تَدْعُوْهُمْ اِلَيْهِ ؕ اَللّٰهُ
يَجْتَبِيْٓ اِلَيْهِ مَنْ يَّشَآءُ وَيَهْدِيْٓ اِلَيْهِ
مَنْ يُّنِيْبُ ﴿۱۳﴾

---

ప్రవక్తలంతా ఒకే ధర్మం తీసుకుని వచ్చారు. అదే ఏకేశ్వరోపాసనా ధర్మం. అయితే ఆ ప్రవక్తలను విశ్వసించేవారు తర్వాతి కాలంలో వేర్వేరు తెగలుగా చీలి పోయారు. దీనికి ప్రధాన కారణం భక్తి శ్రద్ధల 'కేంద్రం'లో మార్పు పొడసూపటమే. ప్రవక్తలు చూపిన ధర్మంలో నిజదైవం ఒక్కడే కేంద్ర బిందువుగా ఉండేవాడు. ఒకే దైవాన్ని సేవించమని వారు ప్రజలకు బోధించారు. కాని ఆ తర్వాత వారి అనుయా

యులు తమ శ్రద్ధాభక్తుల కేంద్ర స్థానాన్ని మార్చుకున్నారు. వారు నిజ ఆరాధ్య దైవాన్ని వదలి దైవేతరులను పూజించసాగారు.

ప్రాచీన అరబ్బులు మొదట్లో హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) అనుయాయులే. కాని తరువాతి కాలంలో వారి ఆంతర్యాలలో పుణ్య పురుషుల పట్ల గల గౌరవభావం అతిశయిల్లి రాగాన పడింది. అదే భక్తిగా, పవిత్రతా భావంగా మారింది. వారు తమ పూర్వీకులైన పుణ్యపురుషులనే తమ భక్తిశ్రద్ధలకు కేంద్ర బిందువుగా చేసుకున్నారు. కడకు వారి విగ్రహాలనే చేసి, వాటిని పూజించటం మొదలెట్టారు. యూదులు హజ్రత్ మూసా (అలైహిస్సలాం) అనుయాయులు. వారు తమ వంశాన్ని ఉన్నత వంశంగా తలపోశారు. అందుకే వారు పొద్దస్తమానం వంశపరమయిన భావనతోనే ఆలోచించారు. కడకు దైవధర్మం స్థానే వంశపరమయిన ధర్మం వారికి ప్రధానం అయిపోయింది. అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తమ వంశంలో ప్రభవించలేదన్న సాకుతోనే వారాయన్ని విశ్వసించేందుకు నిరాకరించారు. క్రైస్తవులూ అంతే. వారు దైవప్రవక్త హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు –అలైహిస్సలాం) అనుయాయులు. వారు ఏసుక్రీస్తును దైవప్రవక్తగా నమ్మే బదులు ఏకంగా ఆయన్ని దైవ కుమారునిగా కల్పించుకున్నారు. ఆ తర్వాత వారు క్రోడీకరించుకున్న మత ధర్మంలో దేవకుమారుడు కీలకస్థానం ఆక్రమించాడు.

కాగా; దేవుడు తన దాసుల నుండి వాంఛించేదేమిటి? వారు ఏకేశ్వరోపాసనా ధర్మాన్ని అవలంబించాలని, ఒక్కడైన దైవమే వారి భక్తిశ్రద్ధలకు కేంద్ర బిందువు కావాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఇదే ధర్మసంస్థాపన. ఈ కేంద్ర బిందువులో మార్పే షిర్క్ (బహుదైవోపాసన). ప్రజలలో షిర్క్ పొడసూపినప్పుడల్లా విభేదాలు కూడా వస్తాయి. ఎందుకంటే దేవుని ఏకత్వం ఉన్నంతవరకూ శ్రద్ధాభక్తుల కేంద్రం కూడా ఒక్కటే అయి ఉంటుంది. షిర్క్ చోటుచేసుకున్న చోట శ్రద్ధాభక్తుల కేంద్రంపై విభేదాలు పొడసూపుతాయి. ఎందుకంటే ఏకేశ్వరోపాసన ఉన్నచోట శ్రద్ధాభక్తుల కేంద్రం ఒక్కటిగా ఉన్నప్పుడు, బహుదైవోపాసన ఉన్నచోట అనేక శ్రద్ధాభక్తుల కేంద్రాలు వెలుస్తాయి. ఇది అనివార్యమే.

ఇస్లాం ప్రవక్త (సఅసం) వారి ధర్మం (దీన్) తన మూలాల దృష్ట్యా సురక్షితమైన ధర్మమే. కాని ఆయన (స) ఉమ్మత్ మాత్రం సురక్షితం కాదు. ఆయన (స) అనుచర సమాజంలోని సభ్యులు కొత్త విషయాలను ఆశ్రయించే, కొత్తకొత్త కేంద్ర బిందువులను చేసుకునే ద్వారం తెరచుకుని ఉంది. వారు నిజధర్మానికి తమవైన కొత్త భాష్యాలు చెప్పి, కొత్తపుంతలు తొక్కే అవకాశం కూడా లేకపోలేదు.

وَمَا تَفَرَّقُوْٓا اِلَّا مِنْۢ بَعْدِ مَا جَآءَهُمُ

14. విభేదించుకున్నవారు ‘జ్ఞానం’ వచ్చిన మీదటే విభేదించుకున్నారు – అదీ ఎందుకంటే తమ మధ్యన గల

الْعِلْمُ بَغْيًا بَيْنَهُمْ ۚ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ
مِن رَّبِّكَ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى لَّقُضِيَ
بَيْنَهُمْ ۚ وَإِنَّ الَّذِينَ أُورِثُوا الْكِتَابَ
مِن بَعْدِهِمْ لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ﴿١٤﴾

పంతాలు పట్టింపుల మూలంగానే! ఒకవేళ నీ ప్రభువు తరఫున ఒక నియమిత కాలపు వాగ్దానం ముందుగానే ఖరారై ఉండక పోతే, వారి మధ్యన వ్యవహారం ఎప్పుడో తేల్చివేయబడేది. వారి తదనంతరం గ్రంథం వొసగబడినవారు కూడా దాని గురించి సంశయంలో పడిపోయారు. అది వారిని కోలుకోకుండా చేసింది.

---

'జ్ఞానం' వచ్చిన పిదప కూడా విభేదించుకుని చీలిపోవటంలోని మతలబు ఏమిటంటే సత్యధర్మం, సత్యధర్మసందేశం మహోన్నతమయినదే అయినప్పటికీ మనిషి దాని నుండి వేరుపడి ఉంటాడు. లేదా దానికి బద్ధ వ్యతిరేకిగా ధ్వజమెత్తుతాడు. అంతిమ దైవప్రవక్త (సఅసం) ద్వారా దేవుడు సత్యధర్మాన్ని తేటతెల్లం చేశాడు. అలాంటప్పుడు జనులు చేయాల్సిందేమిటి? వారంతా ఒకే త్రాటిపైకి వచ్చి ఆయన్ని (సఅసం) సమర్ధించాల్సింది. కాని అలా జరగలేదు. వారు వెనుకటి ప్రవక్తల అనుయాయులుగా చెప్పుకుని, తమను తాము సిసలయిన ధర్మావలంబీకులుగా భావించుకున్నారు. వాస్తవానికి సత్యధర్మ ధ్వని ప్రతిధ్వనించినప్పుడు, వారు తమ కాల్పనిక భావాలకు స్వస్తి పలికి సత్యధర్మంతో సంబంధం ఏర్పరచుకోవటం అవశ్యం. ఇలా చేయనివారు దేవుని దృష్టిలో అపరాధులు.

సత్యధర్మ నినాదం మిన్నంటినప్పుడు కొంతమంది కేవలం 'మంకుతనం' మూలంగా దానిని త్రోసిపుచ్చుతారు. మరి కొంతమంది అనుమానం వల్ల దానికి దూరంగా ఉంటారు. ఇక్కడ మంకుతనం అంటే అసూయ, గర్వం అన్న అర్ధంలో తీసుకోవాలి. సమాజంలో 'దొరలు'గా చెలామణీ అయ్యేవారు సాధారణంగా ఇలా చేస్తారు. ఎందుకంటే వారు ఒక మెట్టు క్రిందికి దిగిరావటం తలవంపుగా భావిస్తారు. అందుకే వారు సత్యసందేశ ఖ్యాతిని దిగజార్చేందుకు యత్నిస్తారు.

సంశయాలు, సందేహాలు నిత్యం మానవతను వెంటాడుతూనే ఉంటాయి. సత్యసందేశ ప్రదాత చెప్పేమాటలు వారికి సహేతుకంగానే తోస్తాయి. అయితే మొదటి నుండీ వారి మనోమస్తిష్కాలకు అల్లుకుపోయిన పూర్వీకుల (పెద్దల) అనుబంధాన్ని వీడటానికి వారు సిద్ధమవరు. రెంటికీ మధ్య ఊగిసలాడుతారు. ఈ డోలాయమాన పరిస్థితి వారిని తుది నిర్ణయం వరకూ చేరనివ్వదు. మొదటి వర్గం గర్వాహంకారం కారణంగా సత్యాన్ని విస్మరించగా, రెండవ వర్గం సందేహాల మూలంగా సత్యాన్ని అవలంబించలేకపోతుంది.

15. కనుక (ఓ ప్రవక్తా!) నీవు వారిని దీని వైపునకే పిలుస్తూ ఉండు. నీకు ఆజ్ఞా పించబడిన విధంగా దానిపైనే స్థిరంగా ఉండు. వారి ఆకాంక్షలను అనుస రించకు. ఇలా అను: 'అల్లాహ్ అవత రింపజేసిన గ్రంథాన్నే నేను విశ్వసిం చాను. మీ మధ్యన న్యాయం చేయవల సిందిగా నాకు ఆదేశించబడింది. అల్లాహ్‌యే మా ప్రభువూ, మీ ప్రభువు కూడా. మా ఆచరణలు మాకు. మీ ఆచరణలు మీకు. మీకూ – మాకూ మధ్య గొడవకు ఆస్కారమే లేదు. అల్లాహ్ మనందరినీ సమావేశపరుస్తాడు. ఆయన వద్దకే పోవలసి ఉంది.' 16. ఎవరయితే అంగీకరించిన మీదట అల్లాహ్ విష యంలో వాదులాటకు తెర లేపారో, వారి వాదులాట వారి ప్రభువు దృష్టిలో అర్థం లేనిది. వారు ఆగ్రహానికి పాత్రులు. వారికి కఠిన శిక్ష తథ్యం.

فَلِذٰلِكَ فَادْعُ ۚ وَاسْتَقِمْ كَمَآ
أُمِرْتَ ۚ وَلَا تَتَّبِعْ أَهْوَآءَهُمْ ۚ وَقُلْ
اٰمَنْتُ بِمَآ أَنْزَلَ اللّٰهُ مِنْ كِتٰبٍ ۚ
وَأُمِرْتُ لِأَعْدِلَ بَيْنَكُمْ ۖ اللّٰهُ رَبُّنَا
وَرَبُّكُمْ ۖ لَنَآ أَعْمَالُنَا وَلَكُمْ
أَعْمَالُكُمْ ۖ لَا حُجَّةَ بَيْنَنَا وَبَيْنَكُمُ ۖ
اللّٰهُ يَجْمَعُ بَيْنَنَا ۚ وَإِلَيْهِ الْمَصِيرُ ﴿١٥﴾ وَ
الَّذِينَ يُحَآجُّونَ فِي اللّٰهِ مِنْ بَعْدِ مَا
اسْتُجِيبَ لَهُ حُجَّتُهُمْ دَاحِضَةٌ عِنْدَ
رَبِّهِمْ وَعَلَيْهِمْ غَضَبٌ وَلَهُمْ عَذَابٌ
شَدِيدٌ ﴿١٦﴾

ఇక్కడ 'గ్రంథం' అంటే ప్రవక్తల ద్వారా అందజేయబడిన మూలధర్మం అన్న మాట. 'ఆకాంక్షలు' అంటే స్వీయకల్పనలు, మనుషులు తమ తరఫున ధర్మంలో చేర్చుకునే అదనపు అంశాలు. సిసలయిన ధర్మం (దీన్)పై స్థిరంగా ఉండమని దైవప్రవక్తకు ఆదేశించబడింది. ఆఖరికి సందేశ పరమార్థాల కోసమని కూడా ప్రజల మనోకల్పనలతో రాజీపడకూడదని, నీ పని నీవు న్యాయసమ్మతంగా నిర్వర్తించటమేనని ఆజ్ఞాపించటం జరిగింది. మత విభేదాలలో సత్యమేదో, అసత్యమేదో విడమరచి చెప్పాలని, ఏది దేవుని తరఫున ఉన్నదో ఏది మానవుల తరఫున సత్యధర్మంలో కల్పించబడిందో విశ్లేషించి చెప్పాలని కూడా సూచించబడింది.

"మీకూ–మాకూ మధ్య గొడవకు ఆస్కారమే లేదు" అంటే భావం మీరు మాతో గొడవపెట్టుకోవాలనుకున్నాసరే మేము మాత్రం మీతో గొడవకు దిగము. మీరు నకారాత్మక ధోరణిని అవలంబించినాసరే మేము మాత్రం సర్వదా సకారా త్మకంగానే స్పందిస్తాము. సత్యసందేశ ప్రదాత బాధ్యతల్లా సత్యసందేశాన్ని యదా తథంగా అందజేయటం వరకే. మిగతా విషయాలన్నీ అతను దైవాధీనం చేస్తాడు.

సత్యాన్ని స్వీకరించిన వారిని వేధించటం, అర్ధంలేని వాదనలలో వారిని ఇరికించటం దారుణమైన చేష్ట. ఈ చేష్టకు ఒడిగట్టేవారు తమను తాము ప్రమాదంలో పడవేసుకున్నట్లే. అలాంటివారిపై పరలోకంలో దైవాగ్రహం విరుచుకుపడవచ్చు. వారు కఠిన శిక్షకు గురికావచ్చు.

ٱللَّهُ ٱلَّذِىٓ أَنزَلَ ٱلْكِتَٰبَ بِٱلْحَقِّ
وَٱلْمِيزَانَ ۗ وَمَا يُدْرِيكَ لَعَلَّ
ٱلسَّاعَةَ قَرِيبٌ ﴿١٧﴾ يَسْتَعْجِلُ بِهَا
ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ بِهَا ۖ وَٱلَّذِينَ
ءَامَنُوا۟ مُشْفِقُونَ مِنْهَا وَيَعْلَمُونَ
أَنَّهَا ٱلْحَقُّ ۗ أَلَآ إِنَّ ٱلَّذِينَ يُمَارُونَ
فِى ٱلسَّاعَةِ لَفِى ضَلَٰلٍۭ بَعِيدٍ ﴿١٨﴾

17. అల్లాహ్‌యే గ్రంథాన్ని సత్యబద్ధంగా అవతరింపజేశాడు. ఇంకా న్యాయస్థాపన కొరకు ధర్మకాటాను కూడా (దించాడు). నీకేం తెలుసు? బహుశా ఆ ఘడియ సమీపంలోనే ఉందేమో! 18. దానిని నమ్మనివారే దానిగురించి ఆదుర్దా చెందుతున్నారు. నమ్మినడుచుకునేవారు మాత్రం దానికి భయపడుతూ ఉంటారు. అది సంభవించటం సత్యం అని వారికి తెలుసు మరి! గుర్తుంచుకోండి! ప్రళయ గడియ గురించి జగడం చేసేవారు మార్గ విహీనతలో చాలా దూరం వెళ్ళిపోయారు.

---

భౌతిక వస్తువులను తూయటానికి త్రాసు ఉన్నట్లే పారమార్థిక విషయాలను తూయటానికి దేవుడు తన గ్రంథాన్ని అవతరింపజేశాడు. దైవగ్రంథం సత్యాసత్యాలను ఒండొక దానినుండి వేరుపరిచే గీటురాయి. ప్రతి రెండవ వస్తువును దైవగ్రంథంపై పరికించటం జరుగుతుంది. అంతేగాని దైవగ్రంథం ఇతర వస్తువులపై పరికించబడదు.

అంతిమ దైవప్రవక్త (సఅసం) కాలంలో జనుల వ్యతిరేకతకు ప్రధాన కారణం ఏమిటంటే, వారు దైవగ్రంథాన్ని తమ తాతముత్తాతల ప్రవచనాలపై, తమ జాతీయ ఆచార సంప్రదాయాలపై పరికించి చూశారు. అదే వారు చేసిన తప్పు. వారు దానికి బదులు తమ ఆచార సంప్రదాయాలను, పూర్వీకుల ప్రవచనాలను దైవగ్రంథమనే గీటురాయిపై పరికించి, పరిశీలించాల్సింది. దైవగ్రంథమనే ప్రమాణనికషంపై నిగ్గుతేలిన దానిని తీసుకుని, మిగిలిన వాటన్నింటినీ పరిత్యజించాల్సింది.

పరికించే ఈ పనిని ప్రస్తుత ప్రపంచంలో మనిషి స్వయంగా చేయవలసి ఉంటుంది. పరలోకంలో ఈ పని దేవుని తరఫు నుండి నిర్వర్తించబడుతుంది. ప్రళయదినాన తూకం వేయబడక ముందే తనను తాను తూచుకునేవాడే బుద్ధిమంతుడు. ఎందుకంటే ప్రళయదినాన వేయబడే తూకం అంతిమ తీర్పు నిమిత్తమేగాని కర్మల కోసం గడువు ఇవ్వటానికి కాదు.

19. అల్లాహ్ తన దాసుల యెడల మృదుత్వం (జాలి) కలవాడు. ఆయన కోరిన వారికి ఉపాధిని ఇస్తాడు. ఆయన బలశాలి, తిరుగులేనివాడు. 20. ఎవర యితే పరలోక పంటను కోరుకుంటాడో, అతని పంటలో మేము సమృద్ధిని ప్రసాదిస్తాము. మరెవరయితే ఇహలోక పంటను కోరుకుంటాడో, మేమతనికి అందులోనుండి ఎంతో కొంత ఇస్తాము. పరలోకంలో మాత్రం అతనికి ఏ వాటా ఉండదు.

اَللّٰهُ لَطِيْفٌۢ بِعِبَادِهٖ يَرْزُقُ مَنْ يَّشَآءُ ۚ
ع وَهُوَ الْقَوِيُّ الْعَزِيْزُ ﴿١٩﴾ مَنْ كَانَ يُرِيْدُ
حَرْثَ الْاٰخِرَةِ نَزِدْ لَهٗ فِيْ حَرْثِهٖ ۚ وَمَنْ
كَانَ يُرِيْدُ حَرْثَ الدُّنْيَا نُؤْتِهٖ مِنْهَا وَمَا
لَهٗ فِي الْاٰخِرَةِ مِنْ نَّصِيْبٍ ﴿٢٠﴾

---

ప్రాపంచిక జీవితం పరీక్షించేందుకే. ఇక్కడ ప్రతి మనిషికీ పరీక్షా గడువు మేరకే అవసరమయిన కారకాలు సమకూర్చబడతాయి. ఇక పరలోకాన్ని ఇష్టపడే వ్యక్తి ఈ ప్రపంచంలోని కారకాలను పరలోక నిర్మాణం కొరకు సద్వినియోగం చేసుకుంటాడు. తత్ఫలితంగా పరలోకంలో ఎన్నో రెట్లు అధికంగా తన బహుమానం పొందుతాడు.

దీనికి భిన్నంగా ప్రాపంచిక వ్యామోహం గల వ్యక్తి ఈ ప్రాపంచిక ప్రయోజనాల రీత్యానే ఆచరిస్తాడు. ఇలాంటి వ్యక్తి నిశ్చయంగా ఈ ప్రపంచంలో తన ప్రతిఫలం పొందుతాడు. కాని పరలోకంలో మాత్రం అతడు బహుమానానికి దూరమైపోతాడు. పరలోకం కొరకు అతను ఏమీ చేయనప్పుడు అతనికి పరలోక పారితోషికం ఎలా లభిస్తుంది?

21. ఏమిటి, అల్లాహ్ ఆనతి లేకుండానే తమ కొరకు ఏదయినా ధర్మాన్ని నిర్ధారించగల భాగస్వాములను వారు కలిగి ఉన్నారా? ఒకవేళ తీర్పు విషయం ముందే నిర్ధారించబడకుండా ఉంటే, వీళ్ల వ్యవహారం (ఈ పాటికి) తేల్చివేయబడేది. నిశ్చయంగా దుర్మార్గులకు వ్యథాభరితమయిన శిక్ష ఉంటుంది. 22. ఈ దుర్మార్గులు తాము సంపాదించుకున్న దానిపై భయపడటం నీవు చూస్తావు. అది వారిపై అవశ్యంగా పడుతుంది.

اَمْ لَهُمْ شُرَكٰٓؤُا شَرَعُوْا لَهُمْ مِّنَ الدِّيْنِ
مَا لَمْ يَاْذَنْۢ بِهِ اللّٰهُ ۗ وَلَوْلَا كَلِمَةُ
الْفَصْلِ لَقُضِيَ بَيْنَهُمْ ۗ وَاِنَّ الظّٰلِمِيْنَ
لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٢١﴾ تَرَى الظّٰلِمِيْنَ
مُشْفِقِيْنَ مِمَّا كَسَبُوْا وَهُوَ وَاقِعٌۢ بِهِمْ ۗ
وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فِيْ

رَوْضٰتِ الْجَنّٰتِ ۚ لَهُمْ مَّا يَشَآءُوْنَ
عِنْدَ رَبِّهِمْ ۗ ذٰلِكَ هُوَ الْفَضْلُ الْكَبِيْرُ ﴿٢٢﴾
ذٰلِكَ الَّذِىْ يُبَشِّرُ اللّٰهُ عِبَادَهُ الَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۗ قُلْ لَّآ
اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا اِلَّا الْمَوَدَّةَ فِى
الْقُرْبٰى ۗ وَمَنْ يَّقْتَرِفْ حَسَنَةً نَّزِدْ لَهٗ
فِيْهَا حُسْنًا ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ شَكُوْرٌ ﴿٢٣﴾

ఇకపోతే; విశ్వసించి మంచి పనులు చేసినవారు స్వర్గంలోని ఉద్యానవనాలలో ఉంటారు. వారు కోరినదల్లా వారికి వారి ప్రభువు వద్ద లభిస్తుంది. ఇదే మహదానుగ్రహం. 23. విశ్వసించి, సదాచరణ చేసిన తన దాసులకు అల్లాహ్ ఇచ్చే శుభవార్త ఇది. వారికి చెప్పు : 'దీనికిగాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు. కాని బంధుత్వ ప్రేమను మాత్రం కాంక్షిస్తు న్నాను.' ఎవడయినా, ఏదన్నా మంచి చేస్తే, మేమతని మంచిలో మరింత వృద్ధిని ఇస్తాము. నిశ్చయంగా అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, సేవలకు విలువ ఇచ్చేవాడూను.

---

ఒక విషయం దైవగ్రంథం ద్వారా సత్యమని రూఢీ కానప్పటికీ మనిషి దానిని సత్యమనుకుని ప్రాకులాడు తున్నాడంటే, అతను దైవేతరులను దైవానికి సాటి కల్పిస్తున్నాడని భావం. అతను దైవానికి బదులు మానవ మాత్రునికి ధర్మాన్ని క్రోడీకరించే హక్కును ఇస్తున్నాడన్నమాట!

ఇది చాలా తీవ్రమయిన విషయం. యదార్థానికి 'ధార్మిక'మయిన ఏదేని విషయాన్ని నిర్ధారించే హక్కు దైవానికి మాత్రమే ఉంది. నిజ దైవానికి తప్ప వేరొకరికి ఈ హక్కును కల్పించటం స్పష్టమయిన షిర్క్. షిర్క్ మహాపరాధం. దైవసన్నిధిలో అది ఎట్టి పరిస్థితిలోనూ క్షమార్హం కాదు.

"నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగటం లేదు.కాని బంధుత్వ ప్రేమను మాత్రం కాంక్షిస్తున్నాను" – దైవప్రవక్త (స) తెగవారైన ఖురైషులు ఆయనకు బద్ధ విరోధులుగా మారి, ఆయన సందేశ కార్యక్రమంలో అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నప్పుడు ఆయన నోట వెలువడిన పలుకులివి. దీని భావమేమంటే, మీరు నా సందేశాన్ని స్వీకరించకపోతే పోనివ్వండి (బలవంతం ఏమీ లేదు). కాని బంధుత్వ హక్కును గౌరవిస్తూ వేధింపులను మానుకోండి. మరో విధంగా చెప్పాలంటే; మీకు నాతో ధార్మికమయిన విభేదం ఉంటే, ఆ విభేదానికి సంబంధించినంత వరకు నైతికంగా దిగజారకండి. సభ్యతా సంస్కారాలకు తిలోదకాలివ్వకండి.ఈ విధంగా పరోక్షంగా ఏమనబడిందంటే ఆయన సందేశాన్ని వ్యతిరేకించే వారు కేవలం వ్యతిరేకులే కాదు, నైతికంగా కూడా నేరస్తులే.

24. ఏమిటి, ఇతను (మా ప్రవక్త) అల్లాహ్‌పై అసత్యాలు కల్పించాడని వారంటున్నారా? అల్లాహ్‌యే గనక తలచి ఉంటే నీ హృదయంపై సీలు వేసి ఉండేవాడు. అల్లాహ్ అసత్యాన్ని చెరిపి వేస్తాడు. తన వచనాల ద్వారా సత్యాన్ని సత్యంగా రూఢీ చేస్తాడు. నిశ్చయంగా ఆయన గుండెల్లోని గుట్టును సయితం ఎరిగినవాడు. 25. ఆయనే తన దాసుల పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, వారి పాపాలను మన్నించేవాడు. మీరు చేసే దంతా ఆయనకు తెలుసు. 26. ఆయన విశ్వసించి, మంచి పనులు చేసేవారి ప్రార్థనలను ఆమోదిస్తాడు. తన అనుగ్రహం నుండి వారికి మరింతగా ఇస్తాడు. ఇక తిరస్కారులంటారా, వారికి కఠిన శిక్ష ఖాయం.

أَمْ يَقُولُونَ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ۖ
فَإِن يَشَإِ اللَّهُ يَخْتِمْ عَلَىٰ قَلْبِكَ ۗ وَيَمْحُ
اللَّهُ الْبَاطِلَ وَيُحِقُّ الْحَقَّ بِكَلِمَاتِهِ ۚ إِنَّهُ
عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٢٤﴾ وَهُوَ الَّذِي
يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهِ وَيَعْفُو عَنِ
السَّيِّئَاتِ وَيَعْلَمُ مَا تَفْعَلُونَ ﴿٢٥﴾ وَ
يَسْتَجِيبُ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ وَيَزِيدُهُم مِّن فَضْلِهِ ۚ
وَالْكَافِرُونَ لَهُمْ عَذَابٌ شَدِيدٌ ﴿٢٦﴾

---

ఈ ప్రపంచం కొరకు దైవశాసనమేమిటంటే, ఇక్కడ సత్యం సత్యం రూపంలో, అసత్యం అసత్యం రూపంలో ప్రస్ఫుటం అవుతుంది. ఇక్కడ ఒక దురాత్మ ఉంటే దాని ద్వారా సత్యవాక్కు వ్యక్తమవదు. అందువల్లనే ఈ లోకంలో ప్రవక్తకాని వ్యక్తి ప్రవక్త భాషలో మాట్లాడటం సంభవం కాదు. ప్రవక్త కాని ఒక వ్యక్తి తనను ప్రవక్తగా ప్రకటించుకుని ప్రబోధనలు చేసినంతమాత్రాన అతనిలో ప్రవక్త సుగుణాలు ప్రస్ఫుటం కావు. అతనొక బూటకపు ప్రవక్తగానే కనిపిస్తాడు. దగా కోరు వ్యక్తిగానే కానవస్తాడు.

"అల్లాహ్‌యే గనక కోరుకుని ఉంటే నీ హృదయానికి సీలు వేసి ఉండేవాడు" – వేరే మాటల్లో చెప్పాలంటే దీని అంతరార్థం ఇది: నీవు గనక అల్లాహ్‌పై అబద్ధాన్ని ఆపాదించినట్లయితే అప్పుడు దైవేచ్ఛననుసరించి నీ హృదయానికి సీలు వేయబడుతుంది. అట్టి పరిస్థితిలో దైవ నియమం ప్రకారం నీ నోటి నుండి ఈ పవిత్ర వాక్కు వెలువడదు. వాస్తవమేమంటే ప్రవక్త అధరాల మీదుగా జాలువారే మాటల ముత్యాలే ఆయన దైవప్రవక్త అనడానికి ప్రబలమైన ఆధారం. ఆయనే గనక ప్రవక్త కాకుంటే ఆయన నోట ఇలాంటి గొప్ప వాక్యం వెలువడేది కాదు.

సత్యాన్ని వ్యతిరేకించే వారెవరయినాసరే తమ అంతరాత్మ ప్రబోధనల ప్రకారం

అలా చెయ్యరు. కేవలం శత్రుత్వం, మంకుతనం వల్లనే వారు వ్యతిరేకత చూపుతారు. అలాంటి వారు స్వయంగా తమ మనస్సాక్షి అనే న్యాయస్థానం ముందు అపరాధులుగా నిలబడుతున్నారు. వారిపై దేవుని తరఫున చేరవలసింది చేరింది. మనిషి పశ్చాత్తాప పడి, క్షమాభిక్షకై దీనంగా వేడుకుంటేనే తప్ప అతని మోక్షానికి మార్గాంతరం లేదు.

27. ఒకవేళ అల్లాహ్ తన దాసుల కొరకు ఉపాధి ద్వారాలను పూర్తిగా తెరచి వేస్తే వారు భువిలో స్వైరవిహారం చేస్తారు. కాని ఆయన ఓ లెక్క ప్రకారం – తాను కోరినంతగానే – ఉపాధిని అవతరింప జేస్తూ ఉంటాడు. నిశ్చయంగా ఆయన తన దాసుల గురించి బాగా తెలిసిన వాడు, గమనిస్తూ ఉన్నవాడు. 28. ఆయనే జనులు నిరాశకు లోనైన పిదప వర్షం కురిపిస్తున్నాడు. తన కారుణ్యాన్ని విస్తారం చేస్తున్నాడు. ఆయనే కార్యసాధకుడు, ప్రశంసలకు అర్హుడు. 29. భూమ్యాకాశాల సృష్టి, వాటి మధ్యన వ్యాపించి ఉన్న జీవరాశుల సృష్టి కూడా ఆయన సూచనలలోనివే. మరి తాను కోరినప్పుడు వాటన్నింటినీ సమీకరించే శక్తి కూడా ఆయనకు ఉంది.

وَلَوْ بَسَطَ اللّٰهُ الرِّزْقَ لِعِبَادِهٖ لَبَغَوْا فِي
الْاَرْضِ وَ لٰكِنْ يُّنَزِّلُ بِقَدَرٍ مَّا
يَشَآءُ ۭ اِنَّهٗ بِعِبَادِهٖ خَبِيْرٌۢ بَصِيْرٌ ﴿٢٧﴾ وَ
هُوَ الَّذِيْ يُنَزِّلُ الْغَيْثَ مِنْۢ بَعْدِ مَا
قَنَطُوْا وَيَنْشُرُ رَحْمَتَهٗ ۭ وَ هُوَ الْوَلِيُّ
الْحَمِيْدُ ﴿٢٨﴾ وَمِنْ اٰيٰتِهٖ خَلْقُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَمَا بَثَّ فِيْهِمَا مِنْ دَآبَّةٍ ۭ
وَهُوَ عَلٰي جَمْعِهِمْ اِذَا يَشَآءُ قَدِيْرٌ ﴿٢٩﴾ ع

భువిపై మానవ మనుగడ అంతా నీటిపై ఆధారపడి ఉంది. అయితే ఈ నీరు ఎక్కడ ఎంతగా సరఫరా అవ్వాలి అనేది దేవుని అధికార పరిధిలో ఉంది. ఆ కారుణ్య ప్రభువే గనక నీటిని సరఫరా చేయకపోతే మానవుడు తనంతట తానుగా జల సంపదను పొందలేడు. అలాగే జీవనోపాధి కూడా దేవుని తరఫునుండి పంపకం జరుగుతుంది. ఈ పంపిణీకి సంబంధించి దేవుడు మానవునిలోని సహనశీలాన్ని చూస్తాడు. దానినిబట్టే ఉపాధిని ప్రసాదిస్తాడు. జనులకు గనక వారి గ్రాహ్యశక్తికి మించి ప్రసాదిస్తే దానిని వారు జీర్ణించుకోలేక చిందులేస్తారు. భువిలో చెలరేగిపోతారు. కల్లోలాలు సృష్టిస్తారు.

ఒక రైతు పొలంలో విత్తనం చల్లిన మీదట దానిని (పంట రూపంలో) ప్రోగు చేసుకోవటం మనం దైనందిన జీవితంలో గమనిస్తూ ఉన్నాము. సరిగ్గా ఇలాగే దేవుడు కూడా చెల్లాచెదురయివున్న తన ప్రాణులను ఒక చోట సమీకరించి,

తన న్యాయస్థానంలో నిలదీస్తాడు. అక్కడ వారి కర్మలను బట్టి వారి భవితవ్యం నిర్ణయించబడుతుంది. ఏ సృష్టికర్త జీవరాశులను సృష్టించి సర్వవ్యాప్తం చేశాడో ఆయనే వాటన్నింటినీ ఒక చోట ప్రోగుచేసి లెక్క తీసుకోగలడు. ఇది ఆయనకు ఏమాత్రం అసంభవం కాదు.

30. మీపై ఏ ఆపద వచ్చిపడినా, అది మీ చేజేతులా చేసుకున్న దాని ఫలితం అయి ఉంటుంది. ఆయనైతే ఎన్నో తప్పులను మన్నించి వదలిపెడుతుంటాడు.
31. మీరు భువిలో అల్లాహ్ అదుపాజ్ఞల నుండి పారిపోలేరు. అల్లాహ్ తప్ప మీకు మరో కార్యసాధకుడుగానీ, సహాయకుడుగానీ లేడు.

وَمَآ اَصَابَكُمْ مِّنْ مُّصِيْبَةٍ فَبِمَا كَسَبَتْ
اَيْدِيْكُمْ وَيَعْفُوْا عَنْ كَثِيْرٍ ﴿٣٠﴾ وَمَآ
اَنْتُمْ بِمُعْجِزِيْنَ فِي الْاَرْضِ ۚ وَمَا
لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا
نَصِيْرٍ ﴿٣١﴾

ప్రస్తుత ప్రపంచాన్ని కారకాల నియమాన్ననుసరించి నిర్మించటం జరిగింది. ఇక్కడ మనిషిపై ఏ ఆపద వచ్చినా అది అతను చేజేతులా చేసుకున్న దాని ఫలితం అయి ఉంటుంది. ఒక్కోసారి మనిషి తన స్వయంకృతం యొక్క ఫలితాన్ని ఇక్కడ చవిచూడకనూ పోవచ్చు.

మనిషికి గుణపాఠం నేర్పేందుకే ఈ సంఘటనలు! ఇక్కడ చేసుకున్న వారికి చేసుకున్నంత ప్రాప్తం అవుతున్నప్పుడు పరలోకంలో కూడా ఇలాగే మనిషి కర్మలను బట్టి బహుమానం ఇవ్వటమో, శిక్షించటమో జరుగుతుందన్న విషయాన్ని అతను గ్రహించగలందులకే ఇలా జరుగుతుంది. అలాగే ఒక వ్యక్తి ఈ లోకంలో ఒక తప్పు చేసి దాని దుష్పరిణామం నుండి బయటపడ్డాడంటే దేవుని కరుణ వల్లనే అతను బతికిపోయాడని, మనిషి గనక పశ్చాత్తాప భావంతో ఆయన వైపునకు మరలినట్లయితే ఆయన ప్రత్యేక కృపతో అతను క్షమించబడటం సాధ్యమేనన్న యదార్థాన్ని మనిషి తెలుసుకోవాలి. మనిషి విశ్వాసం (ఈమాన్) దృఢంగా ఉన్నంత వరకూ అతనిలో ఈ భావన ఉంటుంది. అతను ప్రపంచంలో జరిగే సంఘటనల్లో పరలోక రూపచిత్రాన్ని వీక్షిస్తూ ఉంటాడు.

32. సముద్రంలో నడిచే పర్వతాల్లాంటి ఓడలు కూడా ఆయన సూచనలలోనివే.
33. ఆయన గనక తలచుకుంటే గాలిని స్తంభింపజేయ గలడు. తరువాత అవి సముద్ర మట్టంపై అలాగే నిలిచిపోగలవు. నిశ్చయంగా ఇందులో ఓర్పు

وَمِنْ اٰيٰتِهِ الْجَوَارِ فِي الْبَحْرِ
كَالْاَعْلَامِ ﴿٣٢﴾ اِنْ يَّشَاْ يُسْكِنِ الرِّيْحَ
فَيَظْلَلْنَ رَوَاكِدَ عَلٰى ظَهْرِهٖ ۚ اِنَّ فِيْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ﴿٣٣﴾ اَوْ

వహించే, కృతజ్ఞతలు తెలుపుకునే ప్రతి వ్యక్తికీ సూచనలున్నాయి. 34. లేదా వారి స్వయంకృతాల కారణంగా వారిని (ఓడల సమేతంగా) తుదముట్టించవచ్చు, మరెంతో మందిని మన్నించనూవచ్చు. 35. మా సూచనల విషయంలో వాదు లాడే వారు తాము పారిపోయే చోటేదీ లేదని తెలుసుకోవాలి.

يُوْبِقْهُنَّ بِمَا كَسَبُوْا وَ يَعْفُ عَنْ
كَثِيْرٍ ﴿٣٤﴾ وَّ يَعْلَمَ الَّذِيْنَ يُجَادِلُوْنَ فِيْٓ
اٰيٰتِنَا ۭ مَا لَهُمْ مِّنْ مَّحِيْصٍ ﴿٣٥﴾

మనిషి సముద్రంలో ఓడలు నడుపుతాడు. ఆకాశంలో విమానాలలో విహరిస్తాడు. దేవుడు ప్రకృతి నియమాన్ని మనకు సానుకూలంగా చేయబట్టే ఇదంతా సాధ్యమవుతోంది. ప్రకృతి శాసనాలు మనతో సమరసం చెందకపోతే సముద్రంలో మన ఓడలు నడవకపోవచ్చు. ఆకాశంలో విమానాలు ఎగరకపోవచ్చు.

జీవితంలోని ప్రతి సంఘటనలో గుణపాఠం ఉంది. అయితే సంఘటనల ద్వారా గుణపాఠం నేర్చుకునేందుకు మనిషిలో సహనభావం, కృతజ్ఞతాభావం ఉండాలి. జీవితంలో కష్టాలతోపాటు సుఖాలూ ఉన్నాయి. కష్టకాలంలో మనిషి బాహ్య పరిస్థితుల నుండి పైకి రావాలి. అప్పుడే విషయాన్ని మరో కోణం నుంచి చూడగలగ వచ్చు. ఓర్పు సంయమనం లేకుండా ఇది సాధ్యపడదు. అలాగే సుఖం ప్రాప్తించి నప్పుడు, పైకి తన కృషి వల్ల ప్రాప్తించినట్లుగా కనిపించే దానిని దైవకానుకగా తల పోయాలి. మనసులో కృతజ్ఞతాభావం ఉన్న వ్యక్తి మాత్రమే ఈ విషయంలో నికార్సుగా నెగ్గుకువస్తాడు.

సూచనల విషయంలో జగడం చేయటం అంటే ఏదేని ఒక సంఘటనలో దైవికమయిన ఉపదేశాన్ని ఎత్తిచూపినప్పుడు మనిషి దానిని అంగీకరించకుండా, దానికి కొత్త అర్థాలు ఆపాదించటం! ఇలాంటి వారే దేవుని దృష్టిలో పొగరుబోతులు. ఒకడి పొగరు ఈ ప్రపంచం వరకే నడుస్తుంది. పరలోకంలో ఎంతమాత్రం నడవదు.

36. మీకు ఇవ్వబడినదంతా ప్రాపంచిక జీవితపు తాత్కాలిక భృతి మాత్రమే. అల్లాహ్ వద్ద ఉన్నదే మేలైనది, మిగిలి ఉండేది. విశ్వసించి, కేవలం తమ ప్రభువును నమ్ముకున్న వారికి మాత్రమే అది లభిస్తుంది.

فَمَآ اُوْتِيْتُمْ مِّنْ شَيْءٍ فَمَتَاعُ الْحَيٰوةِ
الدُّنْيَا ۚ وَمَا عِنْدَ اللّٰهِ خَيْرٌ وَّ اَبْقٰى
لِلَّذِيْنَ اٰمَنُوْا وَ عَلٰى رَبِّهِمْ
يَتَوَكَّلُوْنَ ﴿٣٦﴾

అల్లాహ్‌పై భారం వేసి, ఆయన్ని నమ్ముకునేవాడే పరలోకాన్ని కాంక్షిస్తాడు. మనిషి పరలోకం వైపునకు ముందడుగు వేసినప్పుడల్లా ప్రాపంచిక ప్రయోజనాలు

ప్రమాదంలో పడినట్లు అతనికి కనిపిస్తాయి. ప్రపంచ ఉద్దేశ్యాలు చేజారిపోతున్నట్లని పిస్తాయి. ఇలాంటి పరిస్థితిలో దైవంపై గల చెక్కు చెదరని నమ్మకమే మనిషిని పరలోక మార్గంలో స్థిరంగా ఉంచగలుగుతుంది. దేవుని కొరకు తాను ఈ లోకంలో ఎంతగా పోగొట్టుకుంటాడో అంతకన్నా ఎన్నో రెట్లు అధికంగా పరలోకంలో దేవుని నుండి పొందగలనన్న విశ్వాసం అతనిలో నిలకడను పెంపొందిస్తుంది.

ఇహలోకంలో ప్రతి వరం తాత్కాలికమైనది. పరలోకంలోని వరాలు శాశ్వతమైనవి. అవి ఎన్నటికీ అంతమవవు. శాశ్వత వరాల ముందు తాత్కాలిక వరాలు దేనికీ పనికి రావు.

37. (వారెలాంటి వారంటే) వారు పెద్ద పెద్ద పాపాలనుండి, నీతి బాహ్యత నుండి తమను కాపాడుకుంటారు. కోపం వచ్చినపుడు (కూడా జనులను) క్షమిస్తారు. 38. వారు తమ ప్రభువు పిలుపును అంగీకరించారు. నమాజును స్థాపించారు. వారు తమ పనులను పరస్పర సలహాసంప్రతింపులతో చేసుకుంటారు. మేము వారికి ప్రసాదించిన దానిలో నుండి వారు (మా మార్గంలో) ఖర్చుపెడతారు. 39. తమపై దౌర్జన్యం జరిగినపుడు (మాత్రమే) వారు ప్రతీకారం తీర్చుకుంటారు. 40. చెడుకు బదులు (ప్రతీకారం) అటువంటి చెడే. మరెవరయినా ప్రత్యర్థిని మన్నించి, దిద్దుబాటుకు యత్నిస్తే అతనికి ప్రతిఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌ది. నిశ్చయంగా ఆయన అన్యాయం చేసేవారిని ఇష్టపడడు. 41. ఒకవేళ ఎవరయినా తనకు అన్యాయం జరిగిన మీదట (న్యాయబద్ధంగా) ప్రతీకారం తీర్చుకుంటే - అలాంటివారు నిందార్హులు కారు. 42. జనులపై దౌర్జన్యం చేసేవారు, భువిలో

وَ الَّذِيْنَ يَجْتَنِبُوْنَ كَبٰٓئِرَ الْاِثْمِ
وَالْفَوَاحِشَ وَ اِذَا مَا غَضِبُوْا هُمْ
يَغْفِرُوْنَ ﴿۳۷﴾ وَالَّذِيْنَ اسْتَجَابُوْا
لِرَبِّهِمْ وَ اَقَامُوا الصَّلٰوةَ وَاَمْرُهُمْ
شُوْرٰى بَيْنَهُمْ وَ مِمَّا رَزَقْنٰهُمْ
يُنْفِقُوْنَ ﴿۳۸﴾ وَالَّذِيْنَ اِذَآ اَصَابَهُمُ
الْبَغْيُ هُمْ يَنْتَصِرُوْنَ ﴿۳۹﴾ وَجَزٰٓؤُا سَيِّئَةٍ
سَيِّئَةٌ مِّثْلُهَا ۚ فَمَنْ عَفَا وَاَصْلَحَ فَاَجْرُهٗ
عَلَى اللّٰهِ ؕ اِنَّهٗ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿۴۰﴾
وَلَمَنِ انْتَصَرَ بَعْدَ ظُلْمِهٖ فَاُولٰٓئِكَ مَا
عَلَيْهِمْ مِّنْ سَبِيْلٍ ﴿۴۱﴾ اِنَّمَا السَّبِيْلُ
عَلَى الَّذِيْنَ يَظْلِمُوْنَ النَّاسَ وَيَبْغُوْنَ
فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ؕ اُولٰٓئِكَ لَهُمْ

عَذَابٌ اَلِيۡمٌ ﴿۴۲﴾ وَلَمَنۡ صَبَرَ وَغَفَرَ اِنَّ
ذٰلِكَ لَمِنۡ عَزۡمِ الۡاُمُوۡرِ ﴿۴۳﴾ ع

అన్యాయంగా తిరగబడేవారు మాత్రమే
నిందార్హులు. ఇలాంటివారికే బాధాకర
మయిన శిక్ష ఉంటుంది. 43. మరెవ
రయినా ఓర్పు వహించి, మన్నింపుల
వైఖరిని అవలంబిస్తే నిశ్చయంగా అది
సాహసోపేతమైన పనుల్లోకి వస్తుంది.

---

విశ్వాసం ఎవరి ఆంతర్యంలోనయినా నిజభావంలో నాటుకుంటే అది అతనిలో విప్లవం సృష్టిస్తుంది. అతనిలో ఓ నూతన వ్యక్తిత్వం పెల్లుబుకుతుంది.

ఇలాంటి వ్యక్తిలో వాస్తవాన్ని ఒప్పుకునే స్వభావం జనిస్తుంది. అతను దైవాన్ని దైవంగా, తనను దైవదాసునిగా ఒప్పుకుని ఆయన ముందు ప్రణమిల్లుతాడు. దేవుని పిలుపు ప్రతిధ్వనించినప్పుడు అతను హాజరు పలకకుండా ఉండటం అనేది జరగనే జరగదు. విశ్వాస చైతన్యం అతనిని తప్పొప్పుల, ఉచితానుచితాల విషయంలో చాలా సెన్సెటివ్‌గా చేసేస్తుంది.అతను చేయాల్సిందే చేస్తాడు. చేయరానిదే చేయకుండా ఉంటాడు.

తన నిజస్థాయి ఏమిటో తెలుసుకోవటం వల్ల అతనిలో వినయ వినమ్రతలు జనిస్తాయి. ఆగ్రహం, దౌర్జన్య స్వభావం, పొగరుబోతుతనం –ఇత్యాది నకారాత్మక గుణాలు అతని నుండి దూరమవుతాయి.ఈ అణకువ మూలంగానే అతను సామూహిక వ్యవహారాలలో ఇతరుల సలహాలు తీసుకుని, వాటి ద్వారా లబ్ధి పొందుతాడు. అతను తన మనోవాంఛల, స్వంత అభిప్రాయాల ద్వారా ప్రేరేపితుడై చర్యకు ఉపక్రమించాడు. ఇతరులతో అతని సంబంధ బాంధవ్యాలు 'శ్రేయోభిలాష' ఆధారంగా ఉంటాయి, ఎక్స్‌ప్లాయిటేషన్ కోసం కాదు.

ఇలాంటి వ్యక్తి ఇతరులకు వ్యతిరేకంగా తీవ్రమయిన చర్యలకు దిగడు. ఇతరులకు వ్యతిరేకంగా అతనెప్పుడు చర్యకు దిగినా ప్రతిఘటన, ఆత్మరక్షణ కొరకే దిగుతాడు. అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని నిలువరించటానికి ఏ మేరకు చర్యగైకొనాలో ఆ మేరకే గైకొంటాడు. అతను ఉద్రేకపూరిత పరిస్థితులలో సయితం జనులను క్షమించ టానికి సిద్ధంగా ఉంటాడు. ఎదుటివారు తన పట్ల అవలంబించిన దురుసు వైఖరిని మరచిపోవటానికి ప్రయత్నిస్తాడు.

విశ్వాసి అయిన దాసుడు ఈ పనులన్నీ విశ్వాస (ఈమాన్) భావనకు కట్టుబడి చేస్తాడు. అల్లాహ్ ఇలాంటి వారి సదాచరణలకు విలువ ఇస్తాడు. వారిని సాహసవంతులుగా, వజ్ర సంకల్పులుగా పరిగణిస్తాడు.వారికి తన శాశ్వత స్వర్గవనాలలో ప్రవేశం కల్పిస్తాడు.

44. అల్లాహ్ ఏ వ్యక్తినయినా అప మార్గం పట్టిస్తే, ఇక దాని తరువాత అతన్ని రక్షించేవాడెవడూ ఉండడు. ఈ దుర్మార్గులు శిక్షను ప్రత్యక్షంగా చూనుకున్నప్పుడు, తిరిగి వెళ్ళే అవకాశం ఏమన్నా ఉందా? అని అనటం నీవు చూస్తావు. 45. వారు నరకం ముందు తీసుకు రాబడినపుడు, వారు అవమానభారంతో కృంగిపోతూ, దొంగచూపులు చూసత్తూ ఉండటం కూడా నీవు గమనిస్తావు. ఆ సమ యంలో విశ్వసించినవారు ఇలా అంటారు: 'ప్రళయదినాన తమ స్వయాన్ని, తమ సంబంధీకులను నష్టానికి గురిచేసినవారే అసలు నష్ట పోయినవారు.' వినండి! దుర్మార్గులు శాశ్వతమైన శిక్షను అనుభవిస్తారు. 46. అల్లాహ్‌కు ప్రతిగా వారిని ఆదుకునే సహాయకులెవరూ ఉండరు. అల్లాహ్ అపమార్గాన వదలివేసిన వానికి మరే మార్గమూ ఉండదు.

وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ وَّلِيٍّ مِّنْۢ
بَعْدِهٖ ؕ وَتَرَى الظّٰلِمِيْنَ لَمَّا رَاَوُا
الْعَذَابَ يَقُوْلُوْنَ هَلْ اِلٰى مَرَدٍّ مِّنْ
سَبِيْلٍ ۚ﴿۴۴﴾ وَتَرٰىهُمْ يُعْرَضُوْنَ عَلَيْهَا
خٰشِعِيْنَ مِنَ الذُّلِّ يَنْظُرُوْنَ مِنْ
طَرْفٍ خَفِيٍّ ؕ وَقَالَ الَّذِيْنَ اٰمَنُوْۤا اِنَّ
الْخٰسِرِيْنَ الَّذِيْنَ خَسِرُوْۤا اَنْفُسَهُمْ وَ
اَهْلِيْهِمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ اَلَاۤ اِنَّ
الظّٰلِمِيْنَ فِيْ عَذَابٍ مُّقِيْمٍ ﴿۴۵﴾ وَمَا
كَانَ لَهُمْ مِّنْ اَوْلِيَآءَ يَنْصُرُوْنَهُمْ مِّنْ
دُوْنِ اللّٰهِ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ
مِنْ سَبِيْلٍ ؕ﴿۴۶﴾

ఈ ప్రపంచంలో ప్రామాణిక నిదర్శనాల ద్వారా సన్మార్గం చూపబడుతుంది. ఇదే ఈ ప్రపంచం కొరకు దైవశాసనం. దీని భావం ఏమిటంటే, ఈ లోకంలో ఆధారాల భాషలో విషయాన్ని అర్థం చేసుకోగల దక్షత ఉన్నవాడే సన్మార్గం పొందుతాడు. ప్రమాణబద్ధమైన ఆధారం ద్వారా ఏదయినా విషయం సత్యమని రూఢీ అవుతే చాలు, దాని ముందు అతను తల వంచుతాడు. సహేతుకమయిన విషయాన్ని అంగీకరించనివారు ఈ లోకంలో ఎన్నటికీ సన్మార్గం పొందలేరు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రమాణబద్ధమైన ఆధారం ముందు తలవంచని వ్యక్తికి ప్రళయదినాన దైవశక్తి ముందు మెడలు వంచబడే ప్రమాదం పొంచి ఉంటుంది. అయితే ప్రళయదినాన వంగటం ప్రయోజనదాయకం కాజాలదు. ఎందుకంటే అది మనిషి తలవంపు కోసమే గాని, బహుమానం కోసం కాదు.

47.తొలగించ తరంకాని ఆ రోజు దేవుని తరఫున రాకముందే మీ ప్రభువు పిలుపును శిరసావహించండి. ఆ రోజున

اِسْتَجِيْبُوْا لِرَبِّكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ
يَوْمٌ لَّا مَرَدَّ لَهٗ مِنَ اللّٰهِ ؕ مَا لَكُمْ مِّنْ

مَّلْجَإٍ يَوْمَئِذٍ وَمَا لَكُم مِّن نَّكِيرٍ ﴿٤٧﴾
فَإِنْ أَعْرَضُوا فَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ
حَفِيظًا ۖ إِنْ عَلَيْكَ إِلَّا الْبَلَاغُ ۗ وَإِنَّا
إِذَا أَذَقْنَا الْإِنسَانَ مِنَّا رَحْمَةً فَرِحَ
بِهَا ۖ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌ بِمَا قَدَّمَتْ
أَيْدِيهِمْ فَإِنَّ الْإِنسَانَ كَفُورٌ ﴿٤٨﴾

మీకు ఏ ఆసరా లభించదు. మీరు దేనినీ నిరాకరించలేరు. 48. (ప్రవక్తా!) ఒకవేళ వారు విముఖత చూపితే, మేము నిన్ను వారిపై కాపలాదారుగా చేసి పంపలేదు కదా! (సందేశాన్ని) అందజేయటం వరకే నీ బాధ్యత. మేము మానవుణ్ణి మా కారుణ్యంతో సత్కరించినపుడు, దానిపై అతను సంతోషంతో పొంగిపోతాడు. ఒకవేళ వారి దురాగతాల కారణంగా వారిపై ఏదన్నా ఆపద వచ్చిపడితే, మానవుడు కృతఘ్నుడుగా తయారవు తాడు.

---

మనిషి ముందు పరిస్థితుల స్వరూపం ఎలా ఉన్నాసరే దానికి అతను సరైన రీతిలో స్పందించాలి. ఇదే ఈ లోకంలో మనిషి పాలిట సిసలయిన పరీక్ష. కాని మనిషి అలా చేయడు. తనకేదయినా విజయం వరించినప్పుడు గర్వం ప్రదర్శిస్తాడు. కష్టాలెదురైనప్పుడు నకారాత్మకంగా స్పందిస్తాడు. నిష్ఠూరంగా మాట్లాడతాడు.

ఇలాంటివారు సత్యసందేశానికి ప్రతిగా తగిన విధంగా స్పందించరు. వారి అవాస్తవిక ధోరణి ఇక్కడ కూడా ప్రతిస్పందిస్తుంది. సత్యసందేశం పట్ల సరైన స్పందన ఏమిటంటే; మనిషి వెంటనే దాని యందలి వాస్తవికతను ఒప్పుకోవాలి. కాని మనిషి దానిని తన ప్రతిష్ఠాత్మక సమస్యగా తీసుకుంటాడు. సత్యసందేశాన్ని శిరసావహించిన పక్షంలో తాను ఆ సందేశప్రదాత ఎదుట చిన్నవాణ్ణి అయి పోతానేమో అనుకుంటాడు. ఈ నకారాత్మక ఆలోచనే అతనికి సత్యపథంలో అవ రోధంగా తయారవుతుంది. అతను దాని సత్యతను నమ్మినప్పటికీ తాను ముందుగా ఏర్పరచుకున్న భావాల కారణంగా దానిపట్ల ఉపేక్ష కనబరుస్తాడు.

لِّلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ
يَخْلُقُ مَا يَشَاءُ ۚ يَهَبُ لِمَن يَشَاءُ
إِنَاثًا وَيَهَبُ لِمَن يَشَاءُ الذُّكُورَ ﴿٤٩﴾
أَوْ يُزَوِّجُهُمْ ذُكْرَانًا وَإِنَاثًا ۖ وَيَجْعَلُ

49. భూమ్యాకాశాల సార్వభౌమత్వం అల్లాహ్‌కే చెందుతుంది. ఆయన తాను కోరిన దానిని సృష్టిస్తాడు. తాను కోరిన వారికి ఆడపిల్లల్ని ఇస్తాడు. తాను కోరిన వారికి మగపిల్లల్ని ప్రసాదిస్తాడు. 50. లేదా వారికి మగపిల్లలను, ఆడపిల్లలను కలిపి ఇస్తాడు. తాను కోరిన వారిని సంతానహీనులుగా ఉంచేస్తాడు. నిశ్చ

مَن يَشَاءُ عَقِيمًا ۚ إِنَّهُ عَلِيمٌ قَدِيرٌ ﴿٥٠﴾

యంగా ఆయన సర్వం తెలిసినవాడు. సర్వశక్తుడు.

---

ఈ విశ్వంలో అన్ని రకాల సార్వభౌమత్వం ఒక్కడైన దైవానికే చెల్లు. ఆయన మినహా వేరెవరికీ ఎలాంటి అధికారం లేదు. భూమ్యాకాశాల వ్యవస్థను నడపటమైనా, మనిషికి సంతానం ప్రసాదించటమైనా ఆయన అధికారానికి లోబడి జరగవలసిందే. మనిషి దేనిని పొందినా దైవప్రసాదితం వల్లనే పొందుతాడు. ఆయన కోరినప్పుడు దానిని తిరిగి తీసేసుకోనూగలడు.

దేవుని విషయంలో ఈ 'నమ్మకం' దృఢంగా ఉన్నప్పుడే మనిషిలో సవ్యమయిన భావన జనిస్తుంది. అదే 'దాస్య భావన' అనబడుతుంది. దేవుని విషయంలో మనిషిలో ఈ భావన బలంగా నాటుకున్నప్పుడే అతను తన క్రియాత్మక జీవితంలో దైవాజ్ఞలను శిరసావహిస్తాడు. షరీయతుకు కట్టుబడి ఉంటాడు.

وَمَا كَانَ لِبَشَرٍ أَن يُكَلِّمَهُ اللَّهُ إِلَّا
وَحْيًا أَوْ مِن وَرَاءِ حِجَابٍ أَوْ يُرْسِلَ
رَسُولًا فَيُوحِيَ بِإِذْنِهِ مَا يَشَاءُ ۚ إِنَّهُ
عَلِيٌّ حَكِيمٌ ﴿٥١﴾ وَكَذَٰلِكَ أَوْحَيْنَا إِلَيْكَ
رُوحًا مِّنْ أَمْرِنَا ۚ مَا كُنتَ تَدْرِي مَا
الْكِتَابُ وَلَا الْإِيمَانُ وَلَٰكِن جَعَلْنَاهُ
نُورًا نَّهْدِي بِهِ مَن نَّشَاءُ مِنْ عِبَادِنَا ۚ
وَإِنَّكَ لَتَهْدِي إِلَىٰ صِرَاطٍ
مُّسْتَقِيمٍ ﴿٥٢﴾ صِرَاطِ اللَّهِ الَّذِي لَهُ مَا
فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۗ أَلَا إِلَى
اللَّهِ تَصِيرُ الْأُمُورُ ﴿٥٣﴾ ع

51.ఏ మానవమాత్రుడూ అల్లాహ్‌తో ప్రత్యక్షంగా సంభాషించలేడు. అయితే వహీ (దివ్యవాణి) ద్వారా గానీ, తెర వెనుక నుంచిగానీ లేదా ఆయన పంపిన దైవదూత ద్వారా గానీ ఇది సంభవమే. అదైనా దేవుని అనుజ్ఞతో ఆయన కోరిన సందేశాన్ని (వహీని) మాత్రమే అంద జేయగలడు. నిశ్చయంగా ఆయన మహోన్నతుడు, వివేకసంపన్నుడు. 52. ఇదేవిధంగా(ఓ ప్రవక్తా!) మేము నీ వద్దకు వహీ (దివ్యవాణి) ద్వారా మా ఆజ్ఞతో ఆధ్యాత్మిక శక్తిని పంపాము. (అంతకుముందు) గ్రంథమంటే ఏమిటో, విశ్వాసం అంటే ఏమిటో నీకు తెలి యదు. అయితే మేము దీనిని (ఖుర్ ఆన్‌ను) ఒక జ్యోతిగా చేశాము. దీని ద్వారా మేము మా దాసులలో మేము కోరుకున్నవారికి సన్మార్గ భాగ్యం ప్రసా దిస్తున్నాము. (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా నీవు రుజుమార్గం వైపు దర్శకత్వం

వహిస్తున్నావు. 53 ఆ దైవమార్గం వైపు నకు! భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం ఆయనకే చెందుతుంది. వినండి! సమస్త వ్యవహారాలు అల్లాహ్ వైపునకే తిరిగి వస్తాయి.

---

ప్రస్తుత ప్రపంచంలో ఏ మనిషీ దేవునితో నేరుగా మాట్లాడలేదు. మానవ అశక్తత ఈ రకమయిన సంభాషణలో అవరోధంగా ఉంది. ప్రవక్తలపై అవతరించే దైవసందేశం పరోక్షంగా అవతరిస్తుంది. పరోక్ష సంబోధనా విధానాలు అనేకం ఉన్నాయి. వాటి ఉపమానాలు పలువురు ప్రవక్తల జీవితాల్లో ద్యోతకమవుతాయి.

ఒక విద్వాంసుడు ఒక పుస్తక రచన చేసినా, ఒక తాత్వికుడు తన తత్వాన్ని పరిచయం చేసినా ఆ కృషి వెనుక మాజీలో అతనిని ప్రేరేపించిన అంశాలు ఉంటాయి. అయితే దైవప్రవక్త వ్యవహారం తద్భిన్నం. ప్రవక్తకు దైవదౌత్యం లభించిన తరువాత ఉండే జీవితం దైవదౌత్యానికి పూర్వం ఉండే జీవితం కన్నా భిన్నంగా ఉంటుంది. ప్రవక్త కాని వాని వర్తమానం అతని గతకాలంతో ముడిపడి ఉంటుంది. అయితే దైవదౌత్యం లభించిన మీదట ప్రవక్త నోట జాలువారే మాట అతని మాజీ జీవితకాలంలోని సంభాషణకు భిన్నంగా, విశిష్ఠంగా ఉంటుంది. ఒక ప్రవక్తగా ఆయన మాట్లాడే తీరును దైవదౌత్యానికి పూర్వం ఉన్న జీవితకాలంతో, సంభాషణలతో పోల్చలేము. ప్రవక్త చెప్పే మాటలు దైవ వాక్కులని, అవి ఒక సాధారణ మనిషి పలుకుల వంటివి కావని చెప్పటానికి ఇది ప్రబల నిదర్శనం.

ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు ప్రాప్తమయిన విశిష్ఠత ఏమి టంటే; ఆయన ద్వారా ప్రసాదించబడిన ఖుర్ఆన్, ఆయన అధరాల మీదుగా జాలువారిన ఆయన ప్రవచనాలు(హదీసులు) రెండూను నేటికీ అసలుసిసలు స్థితిలో ఉన్నాయి. అరబీ భాష ఎరిగిన ఏ వ్యక్తి అయినా ఆ రెండింటినీ పోల్చిచూసినప్పుడు వాటి మధ్య ఉన్న స్పష్టమయిన వ్యత్యాసాన్ని కనుగొంటాడు. హదీసు భాష ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ నోట వెలువడిన భాష. కాగా; ఖుర్ఆన్ భాష దేవుని భాష.

# 43. అజ్ జుఖ్‌రుఫ్
## (బంగారు ఆభరణాలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. హా-మీమ్. 2.స్పష్టంగా ఉన్న గ్రంథం సాక్షిగా! 3.మేము దీనిని అరబీ ఖుర్ఆన్ గా చేశాము - మీరు క్షుణ్ణంగా అర్థం

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

حٰمٓ ۝١ وَ الْكِتٰبِ الْمُبِيْنِ ۝٢ اِنَّا
جَعَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ

చేసుకుంటారని. 4. నిశ్చయంగా ఇది మా వద్ద ఉన్న మూల గ్రంథంలో భద్ర పరచబడి ఉంది - ఉన్నతమైనది, యుక్తితో నిండినది.

تَعْقِلُونَ ۝٣ وَإِنَّهُ فِيٓ أُمِّ الْكِتٰبِ
لَدَيْنَا لَعَلِيٌّ حَكِيمٌ ۝٤

---

మూలగ్రంథం లేక మాతృగ్రంథం అంటే అల్లాహ్ వద్ద ఉన్న 'లౌహె మహ్ఫూజ్'. లౌహె మహ్ఫూజ్‌లో అల్లాహ్ మానవాళికి అవసరమయిన నిజధర్మాన్ని భద్రపరచాడు. ఈ మూలధర్మమే వివిధ కాలాల్లో, వివిధ ప్రవక్తలపై అవతరించేది. అది అంతిమ దైవప్రవక్తపై అరబీ భాషలో అవతరించింది. ఖుర్‌ఆన్ గ్రంథం కల ప్రజలు ఇప్పుడు చేయాల్సిందేమిటంటే, దానిని ప్రపంచంలో అన్ని భాషలలోనూ అనువదించి అన్ని జాతులవారికీ అందజేయాలి. అరబ్బులు ఈ గ్రంథాన్ని అర్థం చేసుకున్నట్లే మిగతా భాషా వర్గాల వారు కూడా అర్థం చేసుకునేలా ప్రయత్నించాలి.

ఖుర్‌ఆన్ నిశ్చయంగా దైవగ్రంథం అనటానికి దాని ఔన్నత్యం, దాని వివేక వంతమే ప్రబల తార్కాణం. దివ్యఖుర్‌ఆన్ భాష గానీ, అందలి విషయాలు గానీ దైవిక స్థాయితో సరితూగుతున్నాయి. ఇది కూడా ఖుర్‌ఆన్ దైవగ్రంథం అని ధ్రువ పరుస్తోంది. ఒకవేళ ఖుర్‌ఆన్ మానవ ప్రోక్తం అయివుంటే అందులో ఇటువంటి ఔన్నత్యం, ఠీవి ఉట్టిపడేది కాదు.

5. ఏమిటి, మీరు హద్దుమీరిపోయే జనం గనక మేము ఈ ఉపదేశాన్ని మీ నుండి మళ్లించాలా? 6. మేము పూర్వకాలపు ప్రజలలో కూడా ఎంతోమంది ప్రవక్త లను పంపి ఉన్నాము. 7. వారి వద్దకు వచ్చిన ఏ ప్రవక్తను కూడా వారు పరిహ సించకుండా ఉండలేదు. 8. మేము వీరి కన్నా మహా ఘటికులనే అంత మొందిం చాము. పూర్వీకుల దృష్టాంతాలెన్నో గడచిపోయాయి.

أَفَنَضْرِبُ عَنكُمُ الذِّكْرَ صَفْحًا أَن
كُنتُمْ قَوْمًا مُّسْرِفِينَ ۝٥ وَكَمْ أَرْسَلْنَا
مِن نَّبِيٍّ فِي الْأَوَّلِينَ ۝٦ وَمَا يَأْتِيهِم
مِّن نَّبِيٍّ إِلَّا كَانُوا بِهِۦ يَسْتَهْزِءُونَ ۝٧
فَأَهْلَكْنَآ أَشَدَّ مِنْهُم بَطْشًا وَمَضَىٰ مَثَلُ
الْأَوَّلِينَ ۝٨

---

వెనుకటి ప్రవక్తలను ఎంతో ఆదరాభిమానంతో స్మరించే జనులు ప్రపంచంలో అసంఖ్యాకంగా ఉన్నారు. ఇలాంటి గొప్ప ప్రవక్తలను (అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ -సఅసం-తో సహా) వారి సమకాలికులు పరిహసించారన్న విషయం ఆశ్చర్యం కలిగిస్తుంది.

దీనికి కారణం ఆనాటి ప్రజలు క్రూరులనో ఈనాటి జనులు సంస్కార వంతులనో కాదు. ఇది కాలపు వ్యత్యాసం మాత్రమే. ఒక సుదీర్ఘ కాలం గడిచిన

పిమ్మట నేడు ప్రతి ప్రవక్తకు వెనుక ఓ చారిత్రక వైభవం లభించింది. అందువల్ల నేడు కళ్ళున్న ప్రతి వ్యక్తీ దైవప్రవక్తను తెలుసుకుంటాడు. కాని దైవప్రవక్త తన కాలపు ప్రజల దృష్టిలో మాత్రం ఒక సాధారణ మనిషి లాగే కనిపించేవాడు. ఆ కాలంలో ప్రవక్త స్థాయిని తెలుసుకోవటానికి వాస్తవిక దృష్టి అవసరమై ఉండేది. ఈ వాస్తవిక దృష్టే ప్రపంచంలో బహు తక్కువగా ఉంది.

ఆహూతులు ఎంత దురుసు వైఖరి అవలంబించినప్పటికీ సత్యసందేశ ప్రదాత మాత్రం–ఏకపక్షంగా–సహనం, సంయమనం పాటించవలసి ఉంటుంది. దైవ నిర్ణయం జరిగేవరకు అతను నిగ్రహం కోల్పోరాదు.

9. ‘భూమ్యాకాశాలను సృష్టించిన దెవరు?’అని నీవు గనక వారిని అడిగితే, ‘మహా శక్తిమంతుడు, మహా జ్ఞాని అయినవాడే సృష్టించాడు’ అని వారం టారు. 10. ఆయన మీ కొరకు భూమిని పరుపుగా చేశాడు. మీరు మార్గం పొంద గలందులకు అందులో మీ కొరకు త్రోవలను ఏర్పరచాడు. 11.ఆయనే ఓ లెక్క ప్రకారం ఆకాశం నుండి వర్షపు నీరును కురిపించాడు. మరి మేమే దాని ద్వారా మృతభూమిని బ్రతికిం చాము. మీరు కూడా ఇలాగే (సమా ధుల నుండి) వెలికి తీయబడతారు. 12. ఆయనే వస్తువులన్నింటినీ జంటలుగా సృష్టించాడు. ఇంకా మీ కొరకు ఓడలను, పశువులను చేశాడు. వాటిపై మీరు ప్రయాణం చేస్తుంటారు. 13.మీరు వాటి వీపులపై కుదురుగా కూర్చోవాలని! మీరు వాటిపై కూర్చున్న మీదట మీ ప్రభువు అనుగ్రహాన్ని స్మరించుకుంటూ ఇలా ప్రార్థించండి : వీటన్నింటినీ మా అదుపులో ఉంచిన దేవుడు పరమ పవిత్రుడు. అన్యథా వీటిని లోబరుచు కోవటం మా వల్ల అయ్యే పనికాదు.

وَلَئِنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَ
الْاَرْضَ لَيَقُوْلُنَّ خَلَقَهُنَّ الْعَزِيْزُ
الْعَلِيْمُ ۙ﴿۹﴾ الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ
مَهْدًا وَّ جَعَلَ لَكُمْ فِيْهَا سُبُلًا لَّعَلَّكُمْ
تَهْتَدُوْنَ ۚ﴿۱۰﴾ وَالَّذِيْ نَزَّلَ مِنَ السَّمَآءِ
مَآءًۢ بِقَدَرٍ ۚ فَاَنْشَرْنَا بِهٖ بَلْدَةً مَّيْتًا ۚ
كَذٰلِكَ تُخْرَجُوْنَ ﴿۱۱﴾ وَالَّذِيْ خَلَقَ
الْاَزْوَاجَ كُلَّهَا وَجَعَلَ لَكُمْ مِّنَ الْفُلْكِ
وَالْاَنْعَامِ مَا تَرْكَبُوْنَ ۙ﴿۱۲﴾ لِتَسْتَوٗا عَلٰى
ظُهُوْرِهٖ ثُمَّ تَذْكُرُوْا نِعْمَةَ رَبِّكُمْ اِذَا
اسْتَوَيْتُمْ عَلَيْهِ وَتَقُوْلُوْا سُبْحٰنَ
الَّذِيْ سَخَّرَ لَنَا هٰذَا وَمَا كُنَّا لَهٗ
مُقْرِنِيْنَ ۙ﴿۱۳﴾ وَاِنَّآ اِلٰى رَبِّنَا
لَمُنْقَلِبُوْنَ ﴿۱۴﴾

14. నిశ్చయంగా (ఎట్టకేలకు) మేము మా ప్రభువు వైపునకు మరలిపోవలసిన వారమే.'

---

ఈ విశ్వాన్ని సృష్టించినవాడు, దాని యజమాని ఒక్క దేవుడే అనీ, ఆయనే తమకు జీవన సామగ్రిని ప్రసాదిస్తున్నాడన్న విషయాన్ని అన్ని కాలాల్లోని అత్యధిక మంది జనులు నమ్మేవారు. ఈ జగతిని ఉనికిలోకి తీసుకురావటం, ధరిత్రిపై జీవన సామగ్రిని సమకూర్చటం ఆషామాషీ విషయం కాదు. ఇదొక బ్రహ్మాండమైన విషయం. ఒక్కడైన దైవం వైపు తప్ప మరొకరి వైపు ఏ వ్యక్తీ ఈ గొప్ప కార్యాన్ని మరల్చలేడు.

ఈ 'ఒప్పుకోలు' కోరేదేమిటంటే మనిషి అత్యధికంగా ఆ నిజదైవం వైపునకు మరలాలి. అతని జీవితం దైవప్రధానమైన జీవితంగా వర్ధిల్లాలి. కాని మనిషి ఇతరత్రా వస్తువులను తన లక్ష్యంగా పెట్టుకుంటాడు. అతను దైవేతరులను తన శ్రద్ధాభక్తులకు కేంద్ర బిందువుగా చేసుకుంటాడు.

అల్లాహ్ తన ప్రవక్తల ద్వారా యదార్థాన్ని తేటతెల్లం చేశాడు. దాంతోపాటు ఆయన ఈ ప్రపంచాన్ని నిర్మించిన తీరు ఎన్నో వాస్తవాలకు క్రియాత్మక దృష్టాంతంగా తయారయింది. ఉదాహరణకు : మనిషి మరణానంతరం తిరిగి బ్రతకటం అనేది ఒకటి. ఈ యదార్థం వృక్షజాలం ద్వారా పదేపదే చూపించబడుతోంది. నేల ఎండిపోయి, నెర్రలు కొట్టడం మనిషి ఏటేటా గమనిస్తుంటాడు. ఆ తర్వాత వర్షం కురుస్తుంది. నేల ఆ నీటిని పీల్చుకుని పచ్చగా కళకళలాడుతుంది. మనిషి కూడా మరణానంతరం తిరిగి ప్రాణం పోసుకుంటాడనేదానికి ఇది సంకేతం.

ఈ ప్రపంచంలోని మరో విశిష్ఠత ఏమిటంటే, అది ఆశ్చర్యకరమయిన రీతిలో మానవ మనుగడకు సానుకూలంగా ఉంది. ఇక్కడ పొందుపరచబడి ఉన్న వస్తువులను మనిషి తాను కోరిన రీతిలో తన లక్ష్యం కొరకు ఉపయోగించుకుంటాడు. అలాంటప్పుడు మనిషిలో కృతజ్ఞతా భావం జనించాలి. దైవప్రసాదితమయిన అనేక వస్తువుల ద్వారా లబ్ధి పొందినప్పుడు అతని శిరస్సు దైవసన్నిధిలో వంగిపోవాలి. అతని అధరాల మీదుగా వేడుకోలు వచనాలు జాలువారుతూ ఉండాలి.

15. వారు దైవదాసులలోనే కొందరిని 'దైవాంశం'గా చేసుకున్నారు. నిశ్చయంగా మానవుడు మేలును మరువటంలో మేటి.

16. ఏమిటి, దేవుడు తన సృష్టితాలలో తన కొరకు కూతుళ్ళను ఇష్టపడి, మిమ్మల్నేమో కొడుకులతో సత్కరించాడా?

وَجَعَلُوا لَهُ مِنْ عِبَادِهِ جُزْءًا ۚ إِنَّ
الْإِنسَانَ لَكَفُورٌ مُّبِينٌ ﴿١٥﴾ أَمِ اتَّخَذَ
مِمَّا يَخْلُقُ بَنَاتٍ وَأَصْفَاكُم بِالْبَنِينَ ﴿١٦﴾
وَإِذَا بُشِّرَ أَحَدُهُم بِمَا ضَرَبَ

17. వారు కరుణామయుడయిన దేవునికి అంటగట్టేదే (ఆడపిల్లే) వారిలో ఎవడికయినా కలిగిందనే శుభవార్త అందజేయబడినపుడు, వాడి ముఖం నల్లగా మారిపోతుంది. వాడు పుట్టెడు దుఃఖంలో మునిగిపోతాడు. 18. ఏమిటి, నగానట్రా మధ్య పోషించబడి, వాదోపవాదాలలో తన మనోభావాన్ని స్పష్టంగా అభివ్యక్తం చేయజాలని (ఆడపిల్లలను వారు దైవానికి ఆపాదిస్తున్నారా? ఈ పంపకం మరీ దారుణం కదూ!) 19. కరుణామయుని దాసులైన దైవదూతలనేమో వారు ఆడవారుగా ఖరారు చేసుకున్నారు. ఏమిటి, వారి పుట్టుక సమయంలో వారక్కడ ఉన్నారటనా? వారి ఈ సాక్ష్యం వ్రాసుకోబడుతోంది. దీని గురించి వారు అవశ్యంగా ప్రశ్నించబడతారు.

لِلرَّحْمٰنِ مَثَلًا ظَلَّ وَجْهُهٗ مُسْوَدًّا وَّهُوَ
كَظِيْمٌ ﴿١٧﴾ اَوَمَنْ يُّنَشَّؤُا فِي الْحِلْيَةِ وَهُوَ
فِي الْخِصَامِ غَيْرُ مُبِيْنٍ ﴿١٨﴾ وَجَعَلُوا
الْمَلٰٓئِكَةَ الَّذِيْنَ هُمْ عِبٰدُ الرَّحْمٰنِ
اِنَاثًا ۭ اَشَهِدُوْا خَلْقَهُمْ ۭ سَتُكْتَبُ
شَهَادَتُهُمْ وَيُسْئَلُوْنَ ﴿١٩﴾

---

నిజదైవంతోపాటు దైవేతరునికి భాగస్వామ్యం కల్పించే చర్యలో ఒకటేమంటే, మనిషి ఎవరినయినా దైవంగా నమ్మినడుచుకుంటాడు. ఉదాహరణకు : దైవదూతలను దేవుని కుమార్తెలుగా భావించటం, దైవప్రవక్త ఈసా (ఏసుక్రీస్తు)ను దేవ కుమారునిగా విశ్వసించటం లేదా జగతిలో ఉన్న వస్తువులన్నింటినీ దైవాంగాలుగా ఖరారు చేయటం, ఈ రకమయిన విశ్వాసాలన్నీ నిరాధారమైనవి. వీటిని సమర్థించే వాస్తవిక ఆధారం ఏదీ లేదు.

ఇక్కడ మహిళామణిలోని కోమల స్వభావాన్ని రెండు సమగ్రమైన పదాల్లో వివరించటం జరిగింది. ఒకటి:ఆమె స్వతఃసిద్ధంగా విలువైన ఆభరణాలు, అలంకరణలను ఇష్టపడుతుంది. రెండు : వాదోపవాదాల సందర్భంగా ఆమె తన మనోభావాన్ని సూటిగా అభివ్యక్తం చేయజాలదు. స్త్రీలలోని ఈ బలహీనత ఒక యదార్థం. ఈ కారణంగానే ఇస్లాం స్త్రీ పురుషుల కార్య పరిధిని విభజిస్తూ పురుషుడు బయటి పనులు నిర్వర్తించాలని, స్త్రీ గృహ సంబంధమైన వ్యవహారాలను చక్కదిద్దుకోవాలని సూచించింది.

20. 'కరుణామయుడు (దేవుడు) కోరి ఉంటే మేము వాటిని పూజించి ఉండే

وَقَالُوْا لَوْ شَاۗءَ الرَّحْمٰنُ مَا عَبَدْنٰهُمْ ۭ

مَا لَهُمْ بِذٰلِكَ مِنْ عِلْمٍ ۚ اِنْ هُمْ اِلَّا
يَخْرُصُوْنَ ۝٢٠ اَمْ اٰتَيْنٰهُمْ كِتٰبًا مِّنْ
قَبْلِهٖ فَهُمْ بِهٖ مُسْتَمْسِكُوْنَ ۝٢١ بَلْ قَالُوْٓا
اِنَّا وَجَدْنَآ اٰبَآءَنَا عَلٰٓى اُمَّةٍ وَّاِنَّا عَلٰٓى
اٰثٰرِهِمْ مُّهْتَدُوْنَ ۝٢٢ وَكَذٰلِكَ مَآ
اَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِيْ قَرْيَةٍ مِّنْ نَّذِيْرٍ
اِلَّا قَالَ مُتْرَفُوْهَآ ۙ اِنَّا وَجَدْنَآ
اٰبَآءَنَا عَلٰٓى اُمَّةٍ وَّاِنَّا عَلٰٓى اٰثٰرِهِمْ
مُّقْتَدُوْنَ ۝٢٣ قٰلَ اَوَلَوْ جِئْتُكُمْ
بِاَهْدٰى مِمَّا وَجَدْتُّمْ عَلَيْهِ اٰبَآءَكُمْ ۗ
قَالُوْٓا اِنَّا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ كٰفِرُوْنَ ۝٢٤
فَانْتَقَمْنَا مِنْهُمْ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُكَذِّبِيْنَ ۝٢٥ ع

వారం కాము కదా!' అని వారంటారు.
దీని గురించి వారికసలు ఏమీ తెలీదు.
వారు కేవలం ఊహాగానాలు చేస్తున్నారు.
21. మేము వారికి లోగడ ఏదయినా
గ్రంథం ఇచ్చి ఉన్నామా? దానిని వారు
గట్టిగా ఆశ్రయించి ఉన్నారా? 22.
వాళ్ళు చెప్పేది మాత్రం ఒక్కటే : 'మా
తాతముత్తాతలు ఒక పద్ధతిపై ఉండగా
మేము చూశాము. మేము కూడా వారి
వెనుకే నడుస్తున్నాము.' 23. ఇదేవిధంగా
మేము నీకు పూర్వం ఏ జనావాసంలో
భయబోధ చేసేవాణ్ణి పంపినా అక్కడి
శ్రీమంతులు ఇలా అనేవారు : 'మేము
మా తాతలు తండ్రులను ఒక పద్ధతిని
అవలంబిస్తూ ఉండగా చూశాము.
మేము కూడా వారి అడుగుజాడలలోనే
నడుచుకుంటున్నాము.' 24. 'ఒకవేళ మీ
తాతలు తండ్రులు అవలంబిస్తూ ఉండగా
మీరు చూచిన విధానం కన్నా సరైన
మార్గాన్ని నేను తీసుకు వచ్చినప్పటికీనా?'
అని భయబోధ చేసేవాడు అడిగినప్పుడు,
'నీకు ఇచ్చి పంపబడిన దానిని మేము
త్రోసిపుచ్చుతున్నాం' అని వారన్నారు. 25.
అందుకే మేము వారిపై ప్రతీకారం తీర్చు
కున్నాము. చూడండి! సత్యాన్ని త్రోసి
పుచ్చిన వారికి పట్టిన గతి ఎలాంటిదో!!

---

ప్రస్తుత ప్రపంచంలో మానవుడు ఏ పని చేయాలనుకున్నా దాని అవకాశాలు అతనికి లభిస్తాయి. అందువల్ల తాము చేసే ప్రతి పనీ సరైనదేనని చాలామంది అపార్థానికి గురవుతారు. తామే గనక తప్పు చేస్తున్నట్లయితే తమ పద్ధతిని విజయ వంతంగా ముందుకు నడిపించలేకపోయేవారమని అనుకుంటారు. సాధారణంగా శ్రీమంతులు ఇలాంటి ఆలోచన కలిగి ఉంటారు.

కాని ఇది వట్టి భ్రమ. ప్రస్తుత ప్రపంచంలో అన్ని విధానాలు వర్ధిల్లుతున్నాయి. ఎందుకంటే ఇక్కడ పరీక్షా స్వాతంత్ర్యం ఉంది. పరలోకంలో అడుగు పెట్టగానే పరీక్షా గడువు ముగుస్తుంది. అందువల్ల అక్కడ ఎవరికీ ఎలాంటి అవకాశం మిగిలి ఉండదు.

ప్రతి కాలంలోనూ ప్రవక్తలు చూపిన ధర్మం అన్నిటికన్నా ఎక్కువగా తాతల తండ్రుల ధర్మాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. 'తాతలు తండ్రులు' అన్ని జాతుల దృష్టిలో 'పెద్దవారు'గా పరిగణించబడ్డారు. దానికి భిన్నంగా తమ కాలపు ప్రవక్త వారి కంటికి చిన్నవాడుగా కనిపించాడు. అందువల్ల 'పెద్దల' ధర్మాన్ని విడిచిపెట్టి చిన్నవాని ధర్మం అవలంబించటం వారికి ఎంతో కష్టంగా తోస్తుంది. కాని చూడబోతే ఈ 'చిన్నల'ను త్రోసిపుచ్చిన కారణంగానే పూర్వీకులపై దైవాగ్రహం విరుచుకుపడింది.

وَإِذْ قَالَ إِبْرَاهِيمُ لِأَبِيهِ وَقَوْمِهِ
إِنَّنِي بَرَاءٌ مِّمَّا تَعْبُدُونَ ﴿٢٦﴾ إِلَّا
الَّذِي فَطَرَنِي فَإِنَّهُ سَيَهْدِينِ ﴿٢٧﴾
وَجَعَلَهَا كَلِمَةً بَاقِيَةً فِي عَقِبِهِ لَعَلَّهُمْ
يَرْجِعُونَ ﴿٢٨﴾ بَلْ مَتَّعْتُ هَٰؤُلَاءِ
وَآبَاءَهُمْ حَتَّىٰ جَاءَهُمُ الْحَقُّ وَرَسُولٌ
مُّبِينٌ ﴿٢٩﴾ وَلَمَّا جَاءَهُمُ الْحَقُّ قَالُوا
هَٰذَا سِحْرٌ وَإِنَّا بِهِ كَافِرُونَ ﴿٣٠﴾

26. ఇబ్రాహీమ్ తన తండ్రితో, తన జాతివారితో ఈ విధంగా చెప్పినప్పటి విషయం (చిరస్మరణీయం). 'మీరు పూజించే వాటితో నాకెట్టి సంబంధం లేదు. 27. నన్ను సృష్టించిన వానిని మాత్రమే నేను ఆరాధిస్తాను. ఆయనే నాకు మార్గదర్శకత్వం వహిస్తాడు.' 28. ఇబ్రాహీమ్ ఇదే మాటను తన తదనంతరం తన సంతానంలో మిగిల్చి ఉంచాడు – వారు దాని వైపునకే మరలాలని. 29. పైగా నేను వారికీ, వారి తాత ముత్తాతలకు ప్రాపంచిక సాధన సంపత్తులను ఇస్తూనే వచ్చాను. కడకు వారి వద్దకు సత్యం వచ్చేసింది. అన్నింటినీ విడమరచి చెప్పే ప్రవక్త కూడా వచ్చేశాడు. 30. తీరా సత్యం వచ్చేశాక వారు, 'ఇదొక మంత్రజాలం. మేము దీనిని త్రోసిపుచ్చుతున్నాం' అని తేల్చి చెప్పేశారు.

---

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) తన సందేశ కార్యక్రమంలోని చివరి ఘట్టంలో చెప్పిన మాటలివి. ఈ మాట కేవలం కొన్ని పదాల సమాహారం కాదు. ఇది చరిత్రాత్మకమయిన వాక్కు. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) యుక్త

వయస్సుకు చేరుకున్నప్పుడు మానవుని ఆరాధ్య దైవం ఒక్కడే అన్న జ్ఞానోదయం అయింది. ఆ నిజదైవం తప్ప మిగిలిన ఆరాధ్య దైవాలన్నీ నిరాధారమని, అసత్యమని ఆయనకు తెలిసింది. ఆయన ఈ 'విశ్వాసం' పైనే తన జీవితాన్ని నిర్మించుకున్నారు. తన కుటుంబంలో, తన జాతిజనులలో ఈ సిద్ధాంతాన్నే ప్రచారం చేశారు. ఆయన ఏ స్వలాభాన్నీ లెక్క చేయకుండా సుదీర్ఘకాలం వరకు ఈ సిద్ధాంతంపైనే స్థిరంగా ఉన్నారు. ఆ విధంగా ఆయన నికార్సయిన ఏకేశ్వరోపాసకునిగా చిరపరిచితులయ్యారు. ఏకేశ్వరోపాసనా సిద్ధాంతం వైపు ప్రజలను ఓ సుదీర్ఘకాలం వరకు పిలిచిన మీదటే ఆయన ఆ పలుకులను పలికి దేశం విడిచిపెట్టారు. అందుకే ఆయన పలుకులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

హజ్రత్ ఇబ్రాహీం(అ) గారి ఈ దృఢమయిన సంప్రదాయాన్ని భావితరాల వారు ముందుకు సాగించాల్సింది. కాని తరువాతి తరాల వారు ప్రాపంచిక వ్యామోహానికి లోనై తమ కర్తవ్యాన్ని విస్మరించారు. ఈ విషయంలో వారెంతగా అజాగ్రత్తకు, అశ్రద్ధకు లోనయ్యారంటే వారు మరచిపోయిన పాఠాన్ని వారికి జ్ఞాపకం చేయటానికి 'ఒక దాసుడు' ప్రభవించినప్పుడు వారతన్ని తిరస్కరించారు.

31. వారిలా అన్నారు : 'ఈ ఖుర్ఆన్ ఈ రెండు పట్టణాల (మక్కా, తాయిఫ్)లోని ఎవరో ఒక 'ప్రముఖ వ్యక్తి' పై ఎందుకు అవతరించలేదు?' 32. ఏమిటి, వారు నీ ప్రభువు కారుణ్యాన్ని పంచిపెట్టేవారా? ప్రాపంచిక జీవితంలో వారి జీవనోపాధిని పంచిపెట్టినది మేమేనాయె. వారిలో ఒకరింకొకరి (వస్తు) సేవలు పొందేవిధంగా మేము ఒకరికి మరొకరిపై ప్రాధాన్యతను కల్పించాము. వారు కూడబెట్టేదానికన్నా నీ ప్రభువు కారుణ్యం ఎంతో మేలైనది. 33. జనులంతా ఒకే పంథాలో పోతారనే మాటే గనక లేకుంటే, కరుణామయుని యెడల తిరస్కార వైఖరికి పాల్పడేవారి ఇండ్ల కప్పులను, వాటిపైకి ఎక్కివెళ్లే మెట్లను కూడా మేము వెండితో చేసి ఉండేవారం. 34. వారి ఇండ్ల తలుపులను, వారు దిండ్లకు

وَقَالُوا لَوْلَا نُزِّلَ هَٰذَا الْقُرْآنُ عَلَىٰ
رَجُلٍ مِّنَ الْقَرْيَتَيْنِ عَظِيمٍ ﴿٣١﴾ أَهُمْ
يَقْسِمُونَ رَحْمَتَ رَبِّكَ ۚ نَحْنُ قَسَمْنَا
بَيْنَهُم مَّعِيشَتَهُمْ فِي الْحَيَاةِ الدُّنْيَا
وَرَفَعْنَا بَعْضَهُمْ فَوْقَ بَعْضٍ دَرَجَاتٍ
لِّيَتَّخِذَ بَعْضُهُم بَعْضًا سُخْرِيًّا ۗ وَ
رَحْمَتُ رَبِّكَ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿٣٢﴾ وَ
لَوْلَا أَن يَكُونَ النَّاسُ أُمَّةً وَاحِدَةً
لَّجَعَلْنَا لِمَن يَكْفُرُ بِالرَّحْمَٰنِ لِبُيُوتِهِمْ
سُقُفًا مِّن فِضَّةٍ وَمَعَارِجَ عَلَيْهَا

يَظْهَرُونَ ۝٣٣ وَلِبُيُوتِهِمْ أَبْوَابًا وَسُرُرًا
عَلَيْهَا يَتَّكِئُونَ ۝٣٤ وَزُخْرُفًا ۚ وَإِنْ كُلُّ
ذَٰلِكَ لَمَّا مَتَاعُ الْحَيَاةِ الدُّنْيَا ۚ
وَالْآخِرَةُ عِنْدَ رَبِّكَ لِلْمُتَّقِينَ ۝٣٥

అనుకుని కూర్చునే పీఠాలను కూడా మేము వెండితోనే చేసి ఉండేవారం. 35. బంగారు ఆభరణాలను కూడా! ఈ వస్తువులన్నీ ప్రాపంచిక జీవితపు (స్వల్ప) సామగ్రి మాత్రమే. పరలోకం మాత్రం నీ ప్రభువు వద్ద భక్తిపరులకే ప్రత్యేకమై ఉంది.

---

ఇస్లాం ప్రవక్త (సఅసం) మక్కాలో ప్రభవించినప్పుడు ఆయన జనుల దృష్టికి ఓ మామూలు మనిషిలాగా కనిపించారు. దేవుడు మా మార్గదర్శకత్వం కొరకు తన ప్రతినిధిని పంపాలనుకుంటే అరేబియా ముఖ్య పట్టణాల (మక్కా, తాయఫ్) నుండి ఓ గొప్ప వ్యక్తిని ఈ పనికై ఎందుకు ఎంపిక చేసుకోలేదు? అని అక్కడి జనులన్నారు. కాని అది వారి దృష్టి లోపం. మానవుడు కేవలం వర్తమానాన్ని చూడగలుగుతాడు. కాగా; ఇస్లాం ప్రవక్త (స) గొప్పతనాన్ని అర్థం చేసుకోవటానికి భవిష్యత్తును చూడగలిగే దృష్టి అవసరమై ఉండింది. జనులకు ఆ దూరదృష్టి లేకపోవటంచేత, వారు ఇస్లాం ప్రవక్త (సఅసం) ఔన్నత్యాన్ని అర్థం చేసుకోవటంలో విఫలురయ్యారు.

ఇస్లాం ప్రపక్త (సఅసం)ను వారు తక్కువగా అంచనా వేయడానికి కారణం ఏమిటంటే ఆయన వద్ద ప్రాపంచిక ఒనరులు, ఆర్భాటాలు కనిపించలేదు. అయితే ఈ ప్రాపంచిక వస్తువులకు దేవుని దృష్టిలో ఎలాంటి విలువలేదు. ప్రజలు ప్రాపంచిక భోగ విలాసాలలో చిక్కుబడకుండా ఉండాలన్నదే దైవాభిమతం. అందుకే ఆయన ఈ విధంగా చేశాడు.

وَمَنْ يَعْشُ عَنْ ذِكْرِ الرَّحْمَٰنِ نُقَيِّضْ لَهُ
شَيْطَانًا فَهُوَ لَهُ قَرِينٌ ۝٣٦ وَإِنَّهُمْ
لَيَصُدُّونَهُمْ عَنِ السَّبِيلِ وَيَحْسَبُونَ
أَنَّهُمْ مُهْتَدُونَ ۝٣٧ حَتَّىٰ إِذَا جَاءَنَا
قَالَ يَا لَيْتَ بَيْنِي وَبَيْنَكَ بُعْدَ
الْمَشْرِقَيْنِ فَبِئْسَ الْقَرِينُ ۝٣٨ وَلَنْ

36. కరుణామయుని స్మరణ పట్ల వైముఖ్యం ప్రదర్శించే వ్యక్తిపై మేము ఒక షైతాన్‌ను నియమిస్తాము. వాడే ఇక అతని సావాసిగా ఉంటాడు. 37. వారు (షైతానులు) వారిని సన్మార్గం నుండి అడ్డుకుంటూ ఉంటారు. వారేమో తాము సన్మార్గంపైనే ఉన్నామని భ్రమపడుతూ ఉంటారు. 38. చివరకు అతను మా వద్దకు వచ్చినపుడు (తన షైతాన్ సావాసితో ఇలా) అంటాడు: 'అయ్యో! నీకూ–మాకూ మధ్య తూర్పు పడమరల అంతరం ఉంటే ఎంత బాగుండేది! నీవు

يَنفَعَكُمُ الْيَوْمَ إِذ ظَّلَمْتُمْ أَنَّكُمْ فِي
الْعَذَابِ مُشْتَرِكُونَ ﴿٣٩﴾

ఎంత చెడ్డ సావాసివయ్యా!' 39. మీరె లాగూ దుర్మార్గులని తేలిపోయింది. కాబట్టి ఈ రోజు మీరంతా యాతనలో భాగస్థులై ఉండటం మీకేవిధంగానూ ఉపకరించదు.

---

హితబోధ పట్ల విముఖత చూపటమంటే మనిషి యదార్థాన్ని అంగీకరించక పోవటం అని భావం. దైవిక యదార్థం అతని ముందు స్పష్టమయిన ఆధారాలతో వచ్చినప్పటికీ అతను తన సొంత లాభాల కోసం యదార్థాన్ని ఉపేక్షిస్తాడు.

ఇలాంటి వ్యక్తి తన స్ట్రాటజీని సరైనదిగా నిరూపించుకోవటానికి యదార్థానికి వ్యతిరేకంగా అబద్ధాలు చెబుతాడు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే అతన్ని ఆక్రమించు కోవటానికి షైతాన్‌కు సువర్ణావకాశం లభిస్తుంది. షైతాన్ అతని బుద్ధిని పెడదారి పట్టిస్తాడు. అతన్ని కాల్పనిక విషయాలలో నిమగ్నుణ్ణి చేసి, సత్యంపై ఉన్నట్లు భ్రమింపజేస్తాడు. మనిషికి మృత్యువు దాపురించి, దేవుని ఎదుట లెక్కల కొరకు నిలబడినప్పుడే అతనికి ఆ మాయలమారి మోసం గురించి తెలిసి వస్తుంది.

లోకంలో సాధారణంగా జరిగేదేమిటంటే, మనిషి అబద్ధాల విషయంలో తనను సమర్థించేవారినే తన స్నేహితునిగా చేసుకుంటాడు. కాని పరలోకంలో అతను అలాంటి స్నేహితులందరినీ ధూత్కరిస్తాడు. వారి ముఖం కూడా చూడరాదని, వారి మాట కూడా వినబడనంత దూరాన ఉండాలని కోరుకుంటాడు.

أَفَأَنتَ تُسْمِعُ الصُّمَّ أَوْ تَهْدِي الْعُمْيَ وَ
مَن كَانَ فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٤٠﴾ فَإِمَّا
نَذْهَبَنَّ بِكَ فَإِنَّا مِنْهُم مُّنتَقِمُونَ ﴿٤١﴾
أَوْ نُرِيَنَّكَ الَّذِي وَعَدْنَاهُمْ فَإِنَّا عَلَيْهِم
مُّقْتَدِرُونَ ﴿٤٢﴾ فَاسْتَمْسِكْ بِالَّذِي
أُوحِيَ إِلَيْكَ ۖ إِنَّكَ عَلَىٰ صِرَاطٍ
مُّسْتَقِيمٍ ﴿٤٣﴾ وَ إِنَّهُ لَذِكْرٌ لَّكَ
وَلِقَوْمِكَ ۖ وَسَوْفَ تُسْأَلُونَ ﴿٤٤﴾ وَسْئَلْ

40. మరయితే (ప్రవక్తా!) నీవు చెవిటి వారికి వినిపించగలవా? అంధులకు గానీ, కరడుగట్టిన మార్గవిహీనులకు గానీ మార్గం చూపగలవా? 41. ఒకవేళ మేము నిన్ను ఇక్కడి నుండి లేపుకున్నా (మరణమొసగినా), మేము వీళ్ళపై ప్రతీకారం తీర్చుకోకుండా ఉండము. 42. లేదా మేము వీరికి చేసిన వాగ్దా నాన్ని నీకు (నీ జీవిత కాలంలోనే) చూపి స్తాము. వారిపై మాకు పూర్తి అధికారం ఉంది. 43. కనుక నీవు దివ్యవాణి ద్వారా నీకు పంపబడేదానిని గట్టిగా పట్టుకో. నిశ్చయంగా నీవు రుజు మార్గంపై ఉన్నావు. 44. నిశ్చయంగా

ఇది నీకూ, నీ జాతివారికీ ఒక ఉపదేశం (జ్ఞాపిక) గా ఉంది. ముమ్ముందు మీరు ప్రశ్నించబడతారు. 45. మేము నీకు పూర్వం పంపిన ప్రవక్తలను అడిగిచూడు – మేము కరుణామయుడు తప్ప పూజా పురస్కారాల నిమిత్తం వేరితర దేవుళ్ళను చేశామేమో!?

مَنْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رُّسُلِنَآ
اَجَعَلْنَا مِنْ دُوْنِ الرَّحْمٰنِ اٰلِهَةً
يُّعْبَدُوْنَ ۝٤٥ ع

---

కళ్లున్న వ్యక్తి కళ్ళు మూసుకుంటే అతనికేమీ కనిపించదు. చెవులున్న వ్యక్తి చెవులు మూసుకుంటే అతనికేమీ వినబడదు. తన బుద్ధి వివేకాలను వినియోగించని వ్యక్తి కూడా అంతే. అతను తన బుద్ధిని స్తంభింపజేసి, తన మనోవాంఛలను అనుసరిస్తే అలాంటి వ్యక్తికి బోధపరచటం నిష్ప్రయోజనమే. ఎందుకంటే విషయాన్ని అర్థం చేసుకోవటమనేది బుద్ధి ద్వారానే జరుగుతుంది. కాని అతను తన బుద్ధిపై తన కోర్కెల ముసుగు వేసి ఉంచాడు – మొత్తానికి ఆహూతుని వైఖరి ఎలా వున్నాసరే ఆహ్వానించినవాడు మాత్రం తన పనిని తాను చేసుకుపోతుండాలి. తన బాధ్యత పూర్తయ్యేదాకా అతను ఎలాంటి అలసత్వాన్ని దరి చేరనివ్వకూడదు.

సత్యసందేశ ప్రదాత ఒక మానవ మాత్రుడే కావచ్చు. కాని సత్య వ్యవహారం మాత్రం దేవుని వ్యవహారం. మనిషి సత్యాన్ని తృణీకరించి తాను సత్యం బారి నుండి తప్పించుకున్నానని అనుకుంటాడు. నిజానికి అదే సమయంలో అతను దేవుని ప్రతి ద్వందిగా మారిపోతాడు. ఈ పరమ రహస్యాన్ని గనక మనిషి తెలుసుకున్నట్లయితే సందేశ ప్రదాత మాటను ధిక్కరిస్తున్నప్పుడు అతనిలో వణుకు పుడుతుంది. ఎందుకంటే సత్యసందేశ ప్రదాతను తృణీకరించటమంటే స్వయంగా సత్యాన్ని తృణీకరించటమేనని, సత్యాన్ని తృణీకరించటమంటే దైవాన్ని తృణీకరించటమేనని అతనికి తెలుసు.

46. మేము మూసాను, మా సూచనలతో సహా ఫిరౌన్ వద్దకు, అతని పెద్దల వద్దకు పంపించాము. అతను వారితో, 'నేను లోకేశ్వరుని సందేశహరుడను' అన్నాడు. 47. అతను మా సూచనలను తీసుకుని వారి దగ్గరకు వచ్చినపుడు, వారంతా వాటిని నవ్వులాటగా తీసుకున్నారు. 48. మేము వారికి ఏ సూచనను చూపించినా, అది మునుపటి సూచనకన్నా గొప్పదై ఉండేది. మేము

وَ لَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَآ اِلٰى
فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَقَالَ اِنِّيْ رَسُوْلُ
رَبِّ الْعٰلَمِيْنَ ۝٤٦ فَلَمَّا جَآءَهُمْ بِاٰيٰتِنَآ
اِذَا هُمْ مِّنْهَا يَضْحَكُوْنَ ۝٤٧ وَمَا نُرِيْهِمْ
مِّنْ اٰيَةٍ اِلَّا هِيَ اَكْبَرُ مِنْ اُخْتِهَا ۡ وَ
اَخَذْنٰهُمْ بِالْعَذَابِ لَعَلَّهُمْ

వారిని శిక్షలో భాగంగా పట్టుకున్నాము
– అలాగయినా మరలి వస్తారేమోనని!
49. వారిలా అనేవారు : 'ఓ మాంత్రి
కుడా! నీ ప్రభువు నీతో చేసిన వాగ్దా
నాన్ని పురస్కరించుకుని కాస్త మా కోసం
ఆయన్ని ప్రార్థించు. (ఈ గండం నుండి
గట్టెక్కితే) మేము తప్పకుండా సన్మార్గానికి
వస్తాము.' 50. మరి మేము వారిపై
నుండి ఆ విపత్తును తొలగించినపుడు,
వారు వాగ్దానభంగానికి పాల్పడేవారు.

يَرْجِعُوْنَ ﴿٤٨﴾ وَقَالُوْا يٰٓاَيُّهَ السّٰحِرُ ادْعُ
لَنَا رَبَّكَ بِمَا عَهِدَ عِنْدَكَ ۚ اِنَّنَا
لَمُهْتَدُوْنَ ﴿٤٩﴾ فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ
الْعَذَابَ اِذَا هُمْ يَنْكُثُوْنَ ﴿٥٠﴾

---

దైవప్రవక్త మూసా (అలైహిస్సలాం) ఫిరౌన్ చక్రవర్తి ఎదుట ఏకేశ్వరోపాసనా సందేశాన్ని వినిపించారు. దేవుని తరఫు నుండి లభించిన చేతికర్ర, ప్రకాశమానమైన హస్తం మహిమలను కూడా ప్రదర్శించారు. ఆ మహిమలను చూసి ఫిరౌన్, అతని ఆస్థాన ప్రముఖులు నవ్వారు. గేలి చేశారు. కారణమేమిటి? వారు మూసాను ఒక సందేశహరునిగా కాకుండా కేవలం ఒక వ్యక్తిగా మాత్రమే చూశారు. వారి కంటికి మూసా తమకన్నా అల్పస్థాయి గల మనిషిగా కనిపించాడు. ఆయన చూపిన మహిమలను వారు జాలవిద్యగా తలపోశారు. ఇలాంటి జాలవిద్యను తమ రాజ్యంలోని ఇతర మాంత్రికులు కూడా చూపగలరు కదా! ఇందులో వింతేముంది!? అనుకున్నారు.

సత్యసందేశం విషయంలో సదా జరిగింది ఇదే. జనులు సందేశ ప్రదాత 'వ్యక్తిగత స్థాయి'ని చూసి అతని సందేశాన్ని తిరస్కరిస్తారు. ప్రవక్త చూపిన నిదర్శనాలను అతి సామాన్యమయిన సంఘటనలుగా ఊహించుకుని, తేలిగ్గా కొట్టి పారేస్తారు.

ఫిరౌన్, అతని సహచరులు మూసా(అ) సందేశాన్ని త్రోసిపుచ్చినప్పుడు హెచ్చరికగా అల్లాహ్ వారిపై చాలా కఠినమయిన విపత్తులను పంపాడు. అలాగయినా వారు దారికి వస్తారని ఆశించటం జరిగింది. ఈ కఠిన శిక్షల ప్రస్తావన అల్ ఆరాఫ్ సూరా (133–135)లో ఉంది. ఈ విపత్తులన్నీ హజ్రత్ మూసా(అ) ప్రార్థనా ఫలితంగానే వచ్చాయి. హజ్రత్ మూసా(అ) ప్రార్థనా ఫలితంగానే తొలగి పోయాయి. వారిలో పరివర్తన వస్తుందన్న ఆశతోనే ఈ పరిణామాలు సంభవించాయి. యదార్థమేమంటే 'ఆధారా'న్ని లక్ష్యపెట్టని వారు హెచ్చరికలను కూడా లక్ష్యపెట్టరు.ఎన్నటికీ తొలగిపోని పరలోక విపత్తు వారిని చుట్టుముట్టే వరకూ వారికి కనువిప్పు కలగదు.

51. ఫిరౌన్ తన జాతి జనుల మధ్య
ప్రకటించాడు : నా జాతివార లారా!

وَنَادٰى فِرْعَوْنُ فِيْ قَوْمِهٖ قَالَ يٰقَوْمِ

أَلَيْسَ لِي مُلْكُ مِصْرَ وَهَٰذِهِ الْأَنْهَارُ
تَجْرِي مِن تَحْتِي ۚ أَفَلَا تُبْصِرُونَ ﴿٥١﴾
أَمْ أَنَا خَيْرٌ مِّنْ هَٰذَا الَّذِي هُوَ مَهِينٌ ۙ
وَلَا يَكَادُ يُبِينُ ﴿٥٢﴾ فَلَوْلَا أُلْقِيَ عَلَيْهِ
أَسْوِرَةٌ مِّن ذَهَبٍ أَوْ جَاءَ مَعَهُ
الْمَلَائِكَةُ مُقْتَرِنِينَ ﴿٥٣﴾ فَاسْتَخَفَّ قَوْمَهُ
فَأَطَاعُوهُ ۚ إِنَّهُمْ كَانُوا قَوْمًا
فَاسِقِينَ ﴿٥٤﴾ فَلَمَّا آسَفُونَا انتَقَمْنَا
مِنْهُمْ فَأَغْرَقْنَاهُمْ أَجْمَعِينَ ﴿٥٥﴾ فَجَعَلْنَاهُمْ
سَلَفًا وَمَثَلًا لِّلْآخِرِينَ ﴿٥٦﴾ ع

ఈజిప్ట్ రాజ్యాధికారం నాది కాదా? నా దిగువన ప్రవహించే ఈ కాలువలను మీరు చూడటం లేదా? 52. పైగా అధ ముడైన అతని కంటే నేను ఘనుడను. సరిగ్గా మాట్లాడటం కూడా రాదతనికి. 53. మరయితే అతనిపై స్వర్ణ కంకణాలు ఎందుకు అవతరించలేదు? పోనీ, అతని వెంట వరుసతీరిన దైవదూతలు ఎందుకు రాలేదు?' 54. ఆ విధంగా అతను తన జాతి ప్రజల మతి పోగొట్టాడు. దరిమిలా వారంతా అతను చెప్పినట్టు విన్నారు. మొత్తానికి వారంతా అవిధేయ జనులే. 55. తరువాత వారు మాకు కోపం తెప్పించగా, మేము వారిపై ప్రతీకారం తీర్చుకున్నాము. మేము వారందరినీ ముంచివేశాము. 56. ఆ విధంగా మేము వారిని మాజీ వృత్తాం తంగా, భావితరాల వారికి (గుణపాఠ) ఉదాహరణగా చేశాము.

---

సత్యతిరస్కారులు సదా సత్యసందేశహరుని సాధారణ పరిస్థితిని చూసి సత్యాన్ని త్రోసిపుచ్చారు. ఈజిప్టులో ఫిరౌన్ ఒక చక్రవర్తిగా ఉన్నాడు. నైలునది నుండి పుట్టిన కాలువలు అతను శాసించిన దిశలో ప్రవహించేవి.వైభవోపేతమయిన సాధనసంపత్తు లన్నీ అతని అధీనంలో ఉండేవి. వాటికి ప్రతిగా దైవప్రవక్త మూసా (అ) అతని కంటికి ఒక సామాన్య మనిషిగా మాత్రమే కానవచ్చాడు. ఈ వ్యత్యాసాన్నే చూపి ఫిరౌన్ తన జాతివారిని రెచ్చగొట్టాడు. అందువల్ల మూసా మాటను తిరస్కరించే విషయంలో అతని జాతి వారు అతనికి అండగా నిలబడ్డారు.

ఇలాంటి బాహ్య విషయాల ఆధారంగానే ఫిరౌన్ జాతీయులు ఫిరౌన్‌కు ఆదరువుగా నిలిచారు. కాని వాస్తవికత రీత్యా చూస్తే అది ఆ జాతి జనుల వివేక రాహిత్యానికి, బుద్ధి మాంద్యానికి నిదర్శనం. ఎందుకంటే ఫిరౌన్ మాటను ఎదిరిస్తే తమ ప్రాపంచిక ప్రయోజనాలు దెబ్బతింటాయని మాత్రమే వారు భయపడ్డారు. తమ స్వప్రయోజనాలను పట్టించుకోకుండా సత్యానికి అండగా నిలిచేవారు బహుకొద్దిమంది మాత్రమే ఉంటారు. అందుకే సత్యతిరస్కారం కారణంగా ఫిరౌన్‌పై దైవశిక్ష అవతరించినప్పుడు, ఫిరౌన్ జాతివారు కూడా ఆ శిక్షకు ఆహుతి అయ్యారు.

57. ఇక మర్యమ్ కుమారుని ఉపమానం ఇవ్వబడినపుడు నీ జాతి ప్రజలు దానిపై కేకలు వేశారు. 58. 'ఇంతకీ మా ఆరాధ్య దైవాలు నయమా? లేక అతనా?' అని (గుచ్చి గుచ్చి)అడిగారు. నీతో తగవు పెట్టు కోవటానికే వారీ ఉపమానం ఇస్తున్నారు. వారసలే తగవులమారులు. 59. అతను (మర్యమ్ కుమారుడగు ఈసా) ఒక దాసుడు మాత్రమే. మేమతనిని కటాక్షిం చాము. ఇస్రాయీల్ సంతతి వారికి అతనిని ఒక ఉపమానంగా చేశాము. 60. మేము గనక తలచుకుంటే మీలో నుండే దైవదూతలను చేసి ఉండేవారము. వారు భువిలో మీకు వారసులయ్యేవారు. 61. నిశ్చయంగా అతను (ఈసా) ప్రళయ సూచన. కనుక మీరు అందులో సందేహించకండి. మీరు నన్ను అనుస రించండి. ఇదే రుజుమార్గం. 62. షైతాన్ మిమ్మల్ని దీని నుండి అడ్డుకోరాదు. నిశ్చయంగా వాడు మీ బహిరంగ శత్రువు.

وَ لَمَّا ضُرِبَ ابْنُ مَرْيَمَ مَثَلًا اِذَا
قَوْمُكَ مِنْهُ يَصِدُّوْنَ ﴿٥٧﴾ وَ قَالُوْٓا
ءَاٰلِهَتُنَا خَيْرٌ اَمْ هُوَ ؕ مَا ضَرَبُوْهُ لَكَ
اِلَّا جَدَلًا ؕ بَلْ هُمْ قَوْمٌ خَصِمُوْنَ ﴿٥٨﴾
اِنْ هُوَ اِلَّا عَبْدٌ اَنْعَمْنَا عَلَيْهِ وَجَعَلْنٰهُ
مَثَلًا لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ ﴿٥٩﴾ وَلَوْ نَشَآءُ
لَجَعَلْنَا مِنْكُمْ مَّلٰٓئِكَةً فِي الْاَرْضِ
يَخْلُفُوْنَ ﴿٦٠﴾ وَاِنَّهٗ لَعِلْمٌ لِّلسَّاعَةِ فَلَا
تَمْتَرُنَّ بِهَا وَاتَّبِعُوْنِ ؕ هٰذَا صِرَاطٌ
مُّسْتَقِيْمٌ ﴿٦١﴾ وَلَا يَصُدَّنَّكُمُ الشَّيْطٰنُ ۚ
اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ﴿٦٢﴾

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి ప్రతి మాటకు పెడర్థాలు తీయగలడు. ఉదా హరణకు : మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఒకసారి ఇలా చెప్పారు: **ليس أحد يعبد من دون الله فيه خير** (అల్లాహ్‌ను కాదని ఇతరులను పూజించే వారిలో ఎలాంటి మంచి లేదు). ఈ మాట విని 'క్రైస్తవులు ఏసుక్రీస్తు (ఈసా మసీహ్) ను పూజిస్తారు కదా! మరయితే ఏసుక్రీస్తులో కూడా మంచి అన్నది లేదా?' అని వ్యతిరేకులు ప్రశ్నించారు. ఇదొక కుంటి సాకు మాత్రమే. మహాప్రవక్త (సఅసం) చెప్పింది పూజించేవానిని గురించి మాత్రమేగాని పూజించబడేవానిని గురించి కాదు. మనిషి గనక విషయాన్ని సరైన కోణం నుండి తీసుకోకపోతే ప్రతి విషయం అతనికి వంకరగానే కనిపిస్తుంది. ప్రతి విషయంలో తప్పుడు అర్థాలు తీయడానికి ఆస్కారం ఉంటుంది.

హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) వ్యక్తిత్వం ఒక రకంగా దైవదూతలను పోలినది.

అందుకే చాలా మంది ఆయన్ని ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. అయితే ఆయన గారి అపూర్వ సృష్టి దేవుని శక్తికి నిదర్శనమేగాని ఏసుక్రీస్తు వ్యక్తిగత శక్తికి తార్కాణం కాదు. వాస్తవానికి ఈ రకమయిన సృష్టి అల్లాహ్ కొరకు ఏమాత్రం కష్టతరం కాదు. ఆయన గనక తలిస్తే భువిపై ఉన్న జీవులన్నింటినీ దైవదూతల మాదిరిగా కూడా చేసెయ్యగలడు.

హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం)కి అద్భుతమయిన మహిమలు ప్రసాదించబడ్డాయి. ఆయన మృతులను సయితం బ్రతికించేవారు. మట్టి బొమ్మలో ఊది ప్రాణం పోసేవారు. ఇదంతా నిజానికి దైవశక్తికి నిదర్శనం. జీవన్మరణాల అవకాశాన్ని నిరూపించడానికి–అసాధారణమైన రీతిలో ఇవి ప్రస్ఫుటం చేయబడి నాయి. కాని జనులు దీనిద్వారా గుణపాఠమైతే గ్రహించలేదు గాని ఏసుక్రీస్తును మానవాతీతునిగా ఎంచి, ఆయన్ని పూజించసాగారు. అలాగే దైవసూచనలు అన్ని కాలాల్లోనూ వివిధ రూపాలలో వ్యక్తమవుతుంటాయి. వాటిని గనక 'సూచనలు' గా పరిగణిస్తే మనిషికి గొప్ప గుణపాఠం లభిస్తుంది. ఒకవేళ సూచన బదులు మరేదయినా ఆలోచించుకుంటే మార్గవిహీనతకు దారి తెరచుకుంటుంది.

మనిషి దేవుని సూచనల నుండి గుణపాఠం నేర్చుకోకుండా అడ్డుకోవాలని షైతాన్ యత్నిస్తూ ఉంటాడు. షైతాన్ మనిషిని లొంగదీసుకుంటాడా? లేక మనిషి షైతాన్‌పై ప్రాబల్యం వహిస్తాడా? అనేది చూడబడేది యిక్కడే.

وَلَمَّا جَاءَ عِيسَىٰ بِالْبَيِّنَاتِ قَالَ قَدْ
جِئْتُكُم بِالْحِكْمَةِ وَلِأُبَيِّنَ لَكُم بَعْضَ
الَّذِي تَخْتَلِفُونَ فِيهِ ۖ فَاتَّقُوا اللَّهَ وَ
أَطِيعُونِ ﴿٦٣﴾ إِنَّ اللَّهَ هُوَ رَبِّي وَرَبُّكُمْ
فَاعْبُدُوهُ ۚ هَٰذَا صِرَاطٌ مُّسْتَقِيمٌ ﴿٦٤﴾
فَاخْتَلَفَ الْأَحْزَابُ مِن بَيْنِهِمْ ۖ فَوَيْلٌ
لِّلَّذِينَ ظَلَمُوا مِنْ عَذَابِ يَوْمٍ
أَلِيمٍ ﴿٦٥﴾

63. ఈసా స్పష్టమయిన నిదర్శనాల సమేతంగా వచ్చినపుడు, ఇలా అన్నాడు : 'మీరు విభేదించుకుంటున్న కొన్ని విషయాలలోని వాస్తవికతను మీకు విడమరచి చెప్పటానికి నేను మీ వద్దకు వివేకాన్ని తెచ్చాను. కాబట్టి మీరు అల్లాహ్‌కు భయపడండి. నాకు విధేయత చూపండి. 64. నిశ్చయంగా అల్లాహ్‌యే నా ప్రభువూ మీ ప్రభువు కూడా. కనుక మీరు ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం.' 65. తరువాత వివిధ కూటములు పరస్పరం విభేదించు కున్నాయి. కనుక దుర్మార్గానికి ఒడిగట్టిన వారికి వినాశం తప్పదు – వ్యథాభరిత మయిన ఒక దినపు శిక్ష ఖాయం.

వారి ఈ స్వీయ కల్పనల కారణంగానే దీన్ (ధర్మం)లో విభేదాలు పొడ సూపాయి. ఒకరు ఒక విభేదాంశంపై పట్టుపట్టగా, మరొకరు మరో విభేదాంశంపై మొండికేశారు. ఆ విధంగా వారి వద్ద ఒకే ధర్మం అనేక ధర్మాలుగా మారిపోయింది. దైవప్రవక్త ఈసా (ఏసుక్రీస్తు) వచ్చింది ఈ విభేదాలను రూపుమాపటానికే. దీన్ (ధర్మం)లో అసలు ప్రాముఖ్యత అంతర్గతానికే గాని బాహ్యపరమయిన విషయాలకు కాదని ఆయన నొక్కి వక్కాణించారు. మనిషికి మోక్షం (సాఫల్యం) ప్రాప్తించేది దేవుడు పంపిన ధర్మాన్ని అవలంబించటం వల్లనేగాని జనుల అభూత కల్పనలను అనుసరించటం వల్ల కాదని మర్యమ్ కుమారుడగు ఏసుక్రీస్తు వక్కాణించారు.

ఆయన (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం) ఇంకా ఇలా ఉపదేశించారు. మీరు అల్లాహ్‌కు భయపడండి. కేవలం ఒక్కడైన ఆ నిజదైవాన్ని మాత్రమే ఆరాధించండి. జీవన వ్యవహారాలలో దైవప్రవక్త ఆదర్శాన్ని అనుసరించండి. మీరు అనవసరమైన వాదోపవాదాలు, తర్జన భర్జనలు చేసుకుని ఏఏ సమస్యలను సృష్టించుకున్నారో అవన్నీ మీరు కల్పించుకున్న అదనపు అంశాలే. ఈ అదనపు అంశాలను వదలిపెట్టి అసలు ధర్మంపై నిలబడండి. హజ్రత్ మసీహ్‌గారి ఈ ప్రబోధనలు నేటికీ సువార్తలలో ఉన్నాయి.

---

66. వారు ప్రళయ ఘడియ కొరకు ఎదురు చూస్తున్నారా? తమకు తెలియకుండానే అకస్మాత్తుగా అది వచ్చిపడాలని వారు కోరుకుంటున్నారా? 67. ఆ రోజు స్నేహితులంతా పరస్పరం విరోధులైపోతారు. అయితే దైవభీతిపరులు మాత్రం అలా ప్రవర్తించరు. 68. (విశ్వాసులతో ఈ విధంగా అనబడుతుంది) : 'నా దాసులారా! ఈ రోజు మీకెలాంటి భయంగానీ, దుఃఖంగానీ ఉండదు. 69. మా సూచనలను విశ్వసించి, మాకు విధేయులుగా మసలుకున్న వారలారా! 70. మీరూ, మీ భార్యలు స్వర్గంలో ప్రవేశించండి – మీరు సత్కరించబడతారు.' 71. వారి సమక్షంలో బంగారు పళ్ళాలు, గ్లాసులు సమర్పించబడతాయి. అక్కడ మనసు మెచ్చే, కళ్ళకు నచ్చే వస్తువు

هَلْ يَنظُرُونَ إِلَّا السَّاعَةَ أَن تَأْتِيَهُم
بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿٦٦﴾ الْأَخِلَّاءُ
يَوْمَئِذٍ بَعْضُهُمْ لِبَعْضٍ عَدُوٌّ إِلَّا
الْمُتَّقِينَ ﴿٦٧﴾ يَا عِبَادِ لَا خَوْفٌ عَلَيْكُمُ
الْيَوْمَ وَلَا أَنتُمْ تَحْزَنُونَ ﴿٦٨﴾ الَّذِينَ
آمَنُوا بِآيَاتِنَا وَكَانُوا مُسْلِمِينَ ﴿٦٩﴾
ادْخُلُوا الْجَنَّةَ أَنتُمْ وَأَزْوَاجُكُمْ
تُحْبَرُونَ ﴿٧٠﴾ يُطَافُ عَلَيْهِم بِصِحَافٍ
مِّن ذَهَبٍ وَأَكْوَابٍ ۖ وَفِيهَا مَا
تَشْتَهِيهِ الْأَنفُسُ وَتَلَذُّ الْأَعْيُنُ ۖ وَ

లుంటాయి. అక్కడ మీరు సదా ఉంటారు. 72. ఇదీ ఆ స్వర్గం! మీరు చేసుకున్న (సత్) కర్మల కారణంగా మీరు దానికి వారసులుగా చేయ బడ్డారు. 73.అందులో మీ కోసం పండ్లు ఫలాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో నుండి మీరు తింటారు.

اَنۡتُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿۷۱﴾ وَتِلۡكَ الۡجَنَّةُ
الَّتِىۡۤ اُوۡرِثۡتُمُوۡهَا بِمَا كُنۡتُمۡ تَعۡمَلُوۡنَ ﴿۷۲﴾
لَكُمۡ فِيۡهَا فَاكِهَةٌ كَثِيۡرَةٌ مِّنۡهَا
تَاۡكُلُوۡنَ ﴿۷۳﴾

---

మానవుడు సర్వ స్వతంత్రుడు కాడు. ఎట్టి పరిస్థితిలోనూ అతను యదార్థం ముందు తల వంచక తప్పదు. అతను గనక సందేశప్రదాత సమర్పించిన ఆధారం ముందు వంగకపోతే దైవశక్తి ముందు వంగాల్సిన పరిస్థితి వస్తుంది. అయితే దైవశక్తి ప్రస్ఫుటమయ్యేది తీర్పు కోసమే. అందుచేత ఆ సమయంలో వంగటం ఎవరికీ ఏ విధంగానూ ఉపకరించదు.

ప్రపంచంలో మనిషి సత్యానికి వ్యతిరేక వైఖరి అవలంబించినప్పుడు ఎంతో మంది స్నేహితులు అతనికి అండగా నిలబడతారు. స్నేహితుల అండ చూసుకుని మనిషి మరింతగా రెచ్చి పోతాడు. అయితే ఈ స్నేహితులెవరూ ప్రళయదినాన అతని వెంట రాడు. దైవభీతి ప్రాతిపదికపై ఏర్పడిన స్నేహబంధం మాత్రమే ఆనాడు మిగిలి ఉంటుంది.

ప్రపంచంలో సత్యంతో కూడిన జీవితం ప్రమాదాలతో ముట్టడించబడి ఉంది. అయితే దీని ప్రతిఫలం పరలోకంలో అత్యుత్తమంగా ఉంటుంది. అక్కడ సత్యావలంబీకుడు అన్ని రకాల భయభ్రాంతుల నుండి చీకూచింతల నుండి సురక్షితంగా ఉంటాడు. దేవుని ఈ వాగ్దానాన్ని నమ్మి దానిపై నిలకడ చూపినవారే ఈ ప్రపంచంలో సిసలయిన సత్యావలంబీకులు. ప్రపంచంలో వారు ఏఏ సుఖసౌఖ్యాలను కోల్పోయారో వాటిని దేవుడు మరింత అధికంగా ప్రసాదిస్తాడు.

74. నిశ్చయంగా అపరాధులు శాశ్వత మయిన నరక యాతనలో మ్రగ్గుతూ ఉంటారు. 75.అది వారి నుండి ఏ మాత్రం సడలించబడదు. వారందులో నిరాశా నిస్పృహలతో పడి ఉంటారు. 76. మేము వారికెలాంటి అన్యాయం చేయలేదు. పైగా వారు తమకు తామే అన్యాయం చేసుకున్నారు. 77. వారిలా అరుస్తారు: 'ఓ మాలిక్ (నరక పాల

اِنَّ الۡمُجۡرِمِيۡنَ فِىۡ عَذَابِ جَهَنَّمَ
خٰلِدُوۡنَ ﴿۷۴﴾ لَا يُفَتَّرُ عَنۡهُمۡ وَهُمۡ فِيۡهِ
مُبۡلِسُوۡنَ ﴿۷۵﴾ وَمَا ظَلَمۡنٰهُمۡ وَلٰكِنۡ كَانُوۡا
هُمُ الظّٰلِمِيۡنَ ﴿۷۶﴾ وَنَادَوۡا يٰمٰلِكُ
لِيَقۡضِ عَلَيۡنَا رَبُّكَ ؕ قَالَ اِنَّكُمۡ

కుడా!) నీ ప్రభువు మమ్మల్ని ఒకేసారి కడతేరిస్తే పోతుంది కదా!' దానికతను, 'మీరు ఎల్లకాలం ఇలాగే పడి ఉండాలి' అంటాడు. 78. 'మేము మీ వద్దకు సత్యాన్ని తీసుకువచ్చాము. కాని మీలో చాలామందికి సత్యమంటేనే గిట్టేది కాదు.' 79. ఏమిటి, వీళ్ళు (నీకు వ్యతిరేకంగా) ఏదన్నా తీర్మానం చేసుకున్నారా? అలాగైతే మేమూ ఒక తీర్మానం చేసుకుంటాము. 80. ఏమిటి, మేము వాళ్ళ రహస్య విషయాలను, వారి సంప్రతింపులను వినటం లేదని వారనుకుంటున్నారా? పైగా మేము పంపిన దూతలు వాళ్ళ దగ్గరే అంతా వ్రాసుకుంటున్నారు.

مَّٰكِثُونَ ﴿٧٧﴾ لَقَدْ جِئْنَٰكُم بِٱلْحَقِّ وَلَٰكِنَّ
أَكْثَرَكُمْ لِلْحَقِّ كَٰرِهُونَ ﴿٧٨﴾ أَمْ أَبْرَمُوٓا۟
أَمْرًا فَإِنَّا مُبْرِمُونَ ﴿٧٩﴾ أَمْ يَحْسَبُونَ
أَنَّا لَا نَسْمَعُ سِرَّهُمْ وَنَجْوَىٰهُم ۚ بَلَىٰ وَ
رُسُلُنَا لَدَيْهِمْ يَكْتُبُونَ ﴿٨٠﴾

---

ఆశావహ దృక్పథం మనిషి బాధను తగ్గిస్తుంది. మనిషి ఏదైనా బాధకు లోనైనప్పుడు, ఏదో ఒకనాడు ఆ బాధ తొలగిపోతుందన్న ఆశ అతనిలో ఉంటే దానిని సహించే శక్తి మనిషిలో తప్పక జనిస్తుంది. కాని నరకయాతన మాటే వేరు. నరకాగ్ని యాతన నుండి బయటపడతానన్న ఆశ ఏదీ మనిషిలో ఉండదు. సహాయం కొరకు నరకవాసులు దైవదూతలను మొరపెట్టుకోవటం వారి నిస్సహాయ స్థితికి నిదర్శనం. వాస్తవానికి మొరపెట్టుకునే వానికీ తెలుసు – దైవనిర్ణయమే అంతిమ నిర్ణయమనీ, దానిని తొలగించేవాడెవడూ ఉండదని.

ఏ వ్యక్తి అయినా నరకానికి ఆహుతి అయ్యాడంటే అది అతని స్వయం కృతాపరాధమే. దేవుడు మనిషికి అత్యున్నతస్థాయి విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించాడు. అతనికి సత్యమార్గాన్ని నిర్దేశించాడు. అయితే మనిషి ఉద్దేశ్యపూర్వకంగానే ఆ మార్గాన్ని ఎంచుకోలేదు. అతను ఎంతగా బరి తెగించాడంటే ఏకంగా సత్యసందేశ ప్రదాతనే అంతమొందించాలనుకున్నాడు. అలాంటప్పుడు అతనిని శాశ్వతమైన నరకయాతనకు గురి చేయటం మినహా మరే శిక్ష ఉంటుంది?

81. (ప్రవక్తా!) వారికి చెప్పు : "ఒకవేళ కరుణామయునికి కుమారుడే గనక ఉంటే, అందరికన్నా ముందు నేనే అతనిని ఆరాధించేవాణ్ణి. 82. భూమ్యా

قُلْ إِن كَانَ لِلرَّحْمَٰنِ وَلَدٌ فَأَنَا۠ أَوَّلُ
ٱلْعَٰبِدِينَ ﴿٨١﴾ سُبْحَٰنَ رَبِّ ٱلسَّمَٰوَٰتِ وَ

الْأَرْضِ رَبِّ الْعَرْشِ عَمَّا
يَصِفُونَ ﴿٨٢﴾ فَذَرْهُمْ يَخُوضُوا وَيَلْعَبُوا
حَتَّىٰ يُلَاقُوا يَوْمَهُمُ الَّذِي يُوعَدُونَ ﴿٨٣﴾

కాశాలకు ప్రభువు, అర్ష్ (సింహాసనము) నకు అధిపతి అయిన అల్లాహ్ వీళ్లు కల్పించే మాటలకు అతీతుడు, పరమ పవిత్రుడు. 83. కనుక నీవు వాళ్ళను వారి వాగుడులోనే, ఆటల్లోనే పడి ఉండేలా విడిచిపెట్టు. చివరికి వారికి వాగ్దానం చేయబడే ఆ రోజు ఎలాగూ ఎదురవుతుంది.

---

"ఒకవేళ దైవానికి కుమారుడే గనక ఉంటే అందరికంటే ముందు నేనే అతనిని ఆరాధించేవాణ్ణి" – ఈ మాట ద్వారా అవగతమయ్యేదేమిటంటే ప్రవక్త ఏ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాడో దానిని అతను తిరుగులేని యదార్థంగా భావిస్తున్నాడు. అతను తన జాతి జనులను అనుకరించటం లేదు. దురభిమానం అనే పునాదిపై నిలబడలేదు. అతను 'ఆధారం' అనే ప్రాతిపదికపై నిలబడి ఉన్నాడు. అతను ప్రకటించే 'విశ్వాసాన్ని' యదార్థాలన్నీ ధ్రువపరుస్తున్నాయి. దీనినిబట్టి విదితమయ్యే దేమిటంటే సందేశహరుని వ్యవహారం యదార్థంతో కూడుకున్నదేగాని అంధానుసరణ కాదు.

భూమ్యాకాశాల రూపంలో నలుదిశలా విస్తరించి ఉన్న దేవుని సృష్టి కర్మాగారం చాటి చెప్పేదేమిటంటే, ఆ దేవుడు ఒకే దేవుడు. ఆ ఒక్క దైవం మినహా మరింత మంది దేవుళ్ళు ఉన్నారనే విషయాన్ని సువిశాలమైన ఈ విశ్వవ్యవస్థ త్రోసిపుచ్చుతోంది.

وَهُوَ الَّذِي فِي السَّمَاءِ إِلَٰهٌ وَفِي الْأَرْضِ
إِلَٰهٌ ۚ وَهُوَ الْحَكِيمُ الْعَلِيمُ ﴿٨٤﴾
وَتَبَارَكَ الَّذِي لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَ
الْأَرْضِ وَمَا بَيْنَهُمَا ۖ وَعِنْدَهُ عِلْمُ
السَّاعَةِ ۖ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٨٥﴾

84. ఆయనే ఆకాశాలలో ఆరాధ్య దైవం. భూమిలో కూడా ఆయనే ఆరాధ్యుడు. ఆయన గొప్ప వివేకవంతుడు, జ్ఞానధనుడు. 85. ఆకాశాలకూ, భూమికి, వాటిమధ్య ఉన్న సమస్తానికీ సామ్రాజ్యాధిపతి అయిన ఆయన ఎంతో శుభకరుడు. ప్రళయ జ్ఞానం ఆయన వద్దనే ఉంది. ఆయన వైపునకే మీరంతా మరల్చ బడతారు.

---

భూమ్యాకాశాలు ఎంతో సమన్వయంతో, సంఘీభావంతో నిరంతరం పని చేస్తున్నాయి. వాటి మధ్య సంపూర్ణ 'అవగాహన' యుక్తి కనబడుతోంది. ఇక్కడ ఒకే దేవుడున్నాడనీ, ఆ ఒక్క దైవమే ఈ గగన భువనాల వ్యవస్థను నడుపుతున్నాడని ఈ సంఘటన చాటి చెబుతోంది.

ఈ విశ్వం ఏకకాలంలో దేవుని శక్తి సామర్థ్యాలతోపాటు ఆయన కారుణ్యాన్ని కూడా పరిచయం చేస్తోంది. ఈ పరిచయం వాంఛించేదేమిటంటే మనిషి అందరికన్నా ఎక్కువగా దైవానికే భయపడాలి. అతను అందరికన్నా అధికంగా ఆయనపైనే ఆశలు పెట్టుకోవాలి. ఈ విధమయిన భావనతో ఈ లోకంలో జీవించినవారు దైవ సన్నిధికి చేరుకున్నప్పుడు దేవుడు వారిని అనంతమయిన కరుణానుగ్రహాలతో సత్కరిస్తాడు.

86. వారు అల్లాహ్ తప్ప ఎవరెవరిని పిలుస్తున్నారో వారికి సిఫారసు చేసే అధికారం ఏదీ లేదు. అయితే సత్య సాక్ష్య మిచ్చే వారికి, దాని గురించి తెలిసిన వారికి మాత్రం (ఆ మేరకు అనుమతి ఉంటుంది). 87. 'మిమ్మల్ని ఎవరు సృష్టించారు?' అని నీవు గనక వారిని అడిగితే, **'అల్లాహ్'** అని వారు చెబుతారు. మరలాంటప్పుడు వారెక్కడ దారి మళ్ళించబడుతున్నారు? 88. 'నా ప్రభూ! వీళ్ళు మాత్రం విశ్వసించే జనులు కారు' అని ప్రవక్త చెప్పిన పలుకు కూడా అల్లాహ్‌కు తెలుసు. 89. కనుక (ఓ ప్రవక్తా!) వారిపట్ల మన్నింపుల వైఖరిని అవలంబించు. 'మీకు సలాం' అను. త్వరలోనే వారికి తెలిసివస్తుంది.

وَلَا يَمْلِكُ الَّذِينَ يَدْعُونَ مِن دُونِهِ
الشَّفَاعَةَ إِلَّا مَن شَهِدَ بِالْحَقِّ وَهُمْ
يَعْلَمُونَ ﴿٨٦﴾ وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَهُمْ
لَيَقُولُنَّ اللَّهُ فَأَنَّىٰ يُؤْفَكُونَ ﴿٨٧﴾ وَقِيلِهِ
يَا رَبِّ إِنَّ هَٰؤُلَاءِ قَوْمٌ لَّا يُؤْمِنُونَ ﴿٨٨﴾
فَاصْفَحْ عَنْهُمْ وَقُلْ سَلَامٌ فَسَوْفَ
يَعْلَمُونَ ﴿٨٩﴾

---

ప్రళయదినాన ప్రవక్త, సత్యసందేశ ప్రదాతలు చేసే సిఫారసు వాస్తవానికి సిఫారసు కాదు, అది సాక్ష్యం. అంటే మనిషికి వ్యక్తిగతంగా తెలిసిన దాని గురించి సాక్ష్యం పలకటం! పరలోకంలో మానవుల కేసులు సమర్పించబడినప్పుడు దైవానికి అన్నీ తెలిసి ఉన్నప్పటికీ మరోసారి ధ్రువీకరణ నిమిత్తం వివిధ జాతుల సమకాలికులను నిలబెడతాడు. వారు ఆయా జాతుల వారికి సత్యసందేశం అందజేసిన వారై ఉంటారు. వారు తమకు ఎదురైనదంతా ప్రభువు సమక్షంలో విన్నవించుకుంటారు. ఈ ప్రపంచ న్యాయస్థానంలో ఒక సాక్షి తాను కళ్ళారా చూసిన విషయాన్ని చెప్పినట్లే ఉంటుంది ఆ దృశ్యం. సాక్ష్యమిచ్చేవాడు సాక్ష్యం మాత్రమే ఇస్తాడు తప్ప ఏ అపరాధి కొరకూ సిఫారసు చేసే అధికారం కరిగి ఉండడు.

సత్యసందేశ కార్యం ఆసాంతం హితబోధతో, శ్రేయోభిలాషతో కూడుకున్నది.

ఈ జనులు ఇక తన మాట వినరని స్పష్టమైపోయినప్పుడు కూడా సందేశ ప్రదాత ఆ జనుల కోసం దైవాన్ని ప్రార్థిస్తాడు. జనుల వేధింపులపై సహనం వహిస్తూ జనుల శ్రేయోభిలాషిగా ఉంటాడు.

## 44. అద్ దుఖాన్
(పొగ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. హా – మీమ్. 2. స్పష్టమయిన ఈ గ్రంథం సాక్షిగా! 3. మేము దీనిని శుభవంతమైన ఒక రాత్రియందు అవతరింపజేశాము. నిశ్చయంగా మేము సావధానపరిచేవారము. 4. ఈ రాత్రియందు వివేకవంతమయిన ప్రతి వ్యవహారానికి సంబంధించి నిర్ణయం గైకొనబడుతుంది– 5. మా ఆజ్ఞానుసారం. నిశ్చయంగా (సందేశాలను) పంపేవారం మేమే, 6. నీ ప్రభువు కారుణ్యం నుండి! ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. 7. మీరు గనక నమ్మగలవారయితే ఆయనే భూమ్యాకాశాలకు, వాటి మధ్యనున్న సమస్తానికీ ప్రభువు. 8. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేడు. ఆయనే ప్రాణం పోస్తున్నాడు, ఆయనే ప్రాణం తీస్తున్నాడు. మీకూ ఆయనే ప్రభువు, పూర్వీకులయిన మీ తాతముత్తాతలకు కూడా ఆయనే ప్రభువు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

حٰمٓ ۚ ① وَ الْكِتٰبِ الْمُبِيْنِ ② اِنَّآ ع
اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةٍ مُّبٰرَكَةٍ اِنَّا كُنَّا
مُنْذِرِيْنَ ③ فِيْهَا يُفْرَقُ كُلُّ اَمْرٍ
حَكِيْمٍ ④ اَمْرًا مِّنْ عِنْدِنَا ؕ اِنَّا كُنَّا
مُرْسِلِيْنَ ⑤ رَحْمَةً مِّنْ رَّبِّكَ ؕ اِنَّهٗ
هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ⑥ رَبِّ السَّمٰوٰتِ
وَ الْاَرْضِ وَ مَا بَيْنَهُمَا ۘ اِنْ كُنْتُمْ
مُّوْقِنِيْنَ ⑦ لَآ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ
وَ يُمِيْتُ ؕ رَبُّكُمْ وَ رَبُّ اٰبَآئِكُمُ
الْاَوَّلِيْنَ ⑧

---

ఖుర్ఆన్ స్పష్టమయిన గ్రంథం అనటానికి ఒక ప్రబల నిదర్శనం అది దైవగ్రంథం కావటమే. అది దైవగ్రంథం అయినప్పుడు దాని వార్తలు, భవిష్యవాణులు కూడా తిరుగులేనివిగానే ఉంటాయి. అందులో సందేహానికి ఆస్కారమే ఉండదు.

దివ్య ఖుర్ఆన్ అవతరణ ఒకానొక విశిష్టమయిన రాత్రి ఆరంభమయింది.

ఆ రాత్రి దేవుని కీలక నిర్ణయాల కొరకు ప్రత్యేకించబడింది. ఖుర్ఆన్ అవతరణ ఏదో సాధారణ విషయం కాదు. ఇదొక వినూత్న చరిత్రకు సంకేతం! అందుకే అది అవతరించిన రేయిని రాత్రిగా పేర్కొనటం జరిగింది. ఖుర్ఆన్ ప్రప్రథమ ధ్యేయం సత్యప్రకటన. అది షిర్క్ (బహు దైవోపాసన)ను అసత్యంగా ఖరారు చేసి, తౌహీద్‌ను (దేవుని ఏకత్వాన్ని) సత్యంగా ప్రకటించటానికి అవతరింపజేయబడింది. ఈ పునాది పైనే అది జాతుల మధ్య విచక్షణా రేఖగా ఉంది. ఈ విచక్షణ క్రియాత్మకంగానే జరిగింది. చరిత్రలో మొట్టమొదటిసారిగా షిర్క్ యుగం అంతరించి, తౌహీద్ యుగం ప్రారంభమయింది.

9. పైగా వారు సంశయాలలో పడి ఆడు కుంటున్నారు. 10. కనుక ఆ రోజు కొరకు నిరీక్షించు! అప్పుడు ఆకాశం ఒక స్పష్టమయిన పొగను ప్రస్ఫుటం చేస్తుంది. 11. అది జనులపై క్రమ్ము కుంటుంది. అదొక వ్యధాభరితమయిన శిక్ష. 12.(అప్పుడు వారిలా వేడు కుంటారు) 'మా ప్రభూ! ఈ ఆపదను మాపై నుండి తొలగించు. మేము విశ్వ సిస్తున్నాము.' 13. ఉపదేశం వారికి అప్పుడు ఏం ఉపకరిస్తుంది? స్పష్టంగా విపులీకరించే ప్రవక్త వారి వద్దకు (ఏనాడో) వచ్చాడు. 14. కాని వారేమో అతనికి వెన్ను చూపారు. 'ఇతనొక నేర్పించి పంపబడిన పిచ్చివాడు' అని ఎద్దేవా చేశారు. 15. మేము కొంతకాలం పాటు శిక్షను తొలగిస్తే, మీరు మళ్లీ యథాస్థితికి వస్తారు. 16. ఏ రోజున మేము మిమ్మల్ని గట్టిగా పట్టుకుంటామో, అప్పుడు పూర్తిగా ప్రతీకారం తీర్చు కుంటాము.

بَلْ هُمْ فِيْ شَكٍّ يَّلْعَبُوْنَ ۝٩ فَارْتَقِبْ
يَوْمَ تَاْتِي السَّمَآءُ بِدُخَانٍ مُّبِيْنٍ ۝١٠
يَّغْشَى النَّاسَ ۭ هٰذَا عَذَابٌ اَلِيْمٌ ۝١١
رَبَّنَا اكْشِفْ عَنَّا الْعَذَابَ اِنَّا
مُؤْمِنُوْنَ ۝١٢ اَنّٰى لَهُمُ الذِّكْرٰى وَقَدْ
جَآءَهُمْ رَسُوْلٌ مُّبِيْنٌ ۝١٣ ثُمَّ تَوَلَّوْا
عَنْهُ وَقَالُوْا مُعَلَّمٌ مَّجْنُوْنٌ ۝١٤ اِنَّا
كَاشِفُوا الْعَذَابِ قَلِيْلًا اِنَّكُمْ عَآىِٕدُوْنَ ۝١٥
يَوْمَ نَبْطِشُ الْبَطْشَةَ الْكُبْرٰى ۚ اِنَّا
مُنْتَقِمُوْنَ ۝١٦

---

వారు సంశయానికి, సందేహానికి లోనయింది దేవుని అస్థిత్వంపై కాదు, దేవుని ఏకత్వంపైనే. వారు సంప్రదాయబద్ధంగా దైవాన్ని అంగీకరించేవారు. కాని క్రియాత్మకంగా మాత్రం తమ పెద్దలు చూపిన మార్గంపై నడుచుకునేవారు.

దివ్యఖుర్ఆన్ ఆ పెద్దలను మిథ్యగా నిరూపించింది. కాని వారందుకు అంగీకరించలేదు. ఒకవైపు వారి దగ్గర ఎలాంటి ఆధారం లేదు. మరోవైపు వారు తమ పెద్దల పట్ల గల ఔన్నత్యాన్ని తమ మస్తిష్కం నుండి తొలగించటానికి కూడా సిద్ధంగా లేరు. ఈ ద్వైపాక్షిక డిమాండ్లు వారిని సందిగ్ధానికి లోను చేశాయి.

ఉపదేశం ద్వారా సత్యాన్ని నమ్మని వారు శిక్ష ద్వారా దానిని ఒప్పుకునే ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారు. అప్పుడు గాని వారు ఒప్పుకోరు. కాని ఆ సమయంలో ఒప్పుకోవటం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదు.

17. వీరికి పూర్వం మేము ఫిరౌన్ జాతి వారిని పరీక్షించాము. వారి వద్దకు ఒక గౌరవనీయుడయిన ప్రవక్త వచ్చాడు. 18. అతనిలా అన్నాడు: 'అల్లాహ్ దాసులను నాకు అప్పగించండి. నేను మీ వద్దకు పంపబడిన విశ్వసనీయుణ్ణి అయిన ప్రవక్తను. 19. మరో విషయం ఏమిటంటే; మీరు అల్లాహ్‌కు ప్రతిగా తలబిరుసుతనం చూపకండి. నేను మీ ముందు ఒక స్పష్టమయిన ప్రమాణాన్ని సమర్పిస్తున్నాను. 20. మీరు నన్ను రాళ్ళు రువ్వి చంపే పన్నాగం నుండి నేను నాకూ, మీకూ ప్రభువు అయిన అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను. 21. ఒకవేళ మీరు నన్ను నమ్మకపోతే, నా నుండి వేరైపొండి.'

وَلَقَدْ فَتَنَّا قَبْلَهُمْ قَوْمَ فِرْعَوْنَ
وَجَآءَهُمْ رَسُوْلٌ كَرِيْمٌ ﴿١٧﴾ اَنْ اَدُّوْٓا
اِلَيَّ عِبَادَ اللّٰهِ ۭ اِنِّىْ لَكُمْ رَسُوْلٌ
اَمِيْنٌ ﴿١٨﴾ وَّاَنْ لَّا تَعْلُوْا عَلَى اللّٰهِ ۚ اِنِّىْٓ
اٰتِيْكُمْ بِسُلْطٰنٍ مُّبِيْنٍ ﴿١٩﴾ وَاِنِّىْ عُذْتُ
بِرَبِّىْ وَرَبِّكُمْ اَنْ تَرْجُمُوْنِ ﴿٢٠﴾ وَاِنْ
لَّمْ تُؤْمِنُوْا لِىْ فَاعْتَزِلُوْنِ ﴿٢١﴾

---

సత్యసందేశం పెల్లుబకటం అంటే ఒక విధంగా దైవశక్తి ఆధారం, నిదర్శనం రూపంలో ప్రస్ఫుటం అవటమే. ఈ విధంగా దేవుడు అగోచరంగా ఉండి మానవ స్థాయిలో తన ప్రకటన గావిస్తాడు. ఈ కారణంగా సత్యసందేశం దాని సంబోధితుల పాలిట ఒక పరీక్షగా మారుతుంది. యదార్థాన్ని గుర్తించే శుభాత్మలు దానిని గుర్తించి దాని ముందు ఆత్మ సమర్పణ చేసుకుంటాయి. కేవలం బాహ్యాన్ని చూసేవారు దానికి ప్రాముఖ్యం ఇవ్వకపోగా, దానిని ఉపేక్షిస్తారు.

అయితే సత్యసందేశాన్ని ధిక్కరించిన మీదట మనిషి, దాని పర్యవసానం నుండి తప్పించుకోలేడు. ప్రవక్త కాలంలో ఈ దుష్పరిణామం ఒక విధంగా ఇహ లోకంలోనే బహిర్గతం అవటం మొదలవుతుంది. ఉదాహరణకు: ఈజిప్టులో ఫిరౌనీ

యుల దుష్పరిణామం. ప్రవక్త తదనంతరం ఇలాంటి ధిక్కారుల దుష్పరిణామం మరణానంతరం ముందుకు వస్తుంది. మరో విషయమేమిటంటే దేవుని ప్రత్యేక అండ దైవప్రవక్తకు ఉంటుంది. అతనికి హాని కలిగించటం ఎవరి తరం కాదు.

22. మరి మూసా తన ప్రభువుకు 'వీళ్ళు అపరాధ జనులు' అని నివేదించు కున్నాడు. 23. (అప్పుడు ఈ విధంగా సెలవీయబడింది) 'నీవు నా దాసులను తీసుకుని రాత్రికి రాత్రే వెళ్ళిపో. మీరు వెంబడించబడతారు. 24. సముద్రం చీలి ఉన్న స్థితిలోనే వదలిపోండి. వాళ్ళ సైన్యమంతా మునిగిపోనున్నది.' 25. వారు ఎన్నో తోటలను, చెలమలను, 26. పంట పొలాలను, బ్రహ్మాండమయిన నివాస గృహాలను, 27. వారు అనుభ విస్తూ ఉండిన ఎన్నెన్నో విలాస వస్తువు లను - అన్నింటినీ వదలిపోయారు. 28.ఇలా ముగిసింది వారి కథ. మేము మరో జాతి వారిని వాటికి వారసులుగా చేశాము. 29. వారి స్థితిపై భూమ్యా కాశాలు ఘోషించి విలపించనూ లేదు, వారికి వ్యవధి ఇవ్వబడనూ లేదు.

فَدَعَا رَبَّهُۥٓ أَنَّ هَٰٓؤُلَآءِ قَوْمٌ مُّجْرِمُونَ ﴿٢٢﴾
فَأَسْرِ بِعِبَادِى لَيْلًا إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٢٣﴾
وَٱتْرُكِ ٱلْبَحْرَ رَهْوًا ۖ إِنَّهُمْ جُندٌ
مُّغْرَقُونَ ﴿٢٤﴾ كَمْ تَرَكُوا۟ مِن جَنَّٰتٍ وَ
عُيُونٍ ﴿٢٥﴾ وَزُرُوعٍ وَمَقَامٍ كَرِيمٍ ﴿٢٦﴾
وَنَعْمَةٍ كَانُوا۟ فِيهَا فَٰكِهِينَ ﴿٢٧﴾ كَذَٰلِكَ ۖ
وَأَوْرَثْنَٰهَا قَوْمًا ءَاخَرِينَ ﴿٢٨﴾ فَمَا بَكَتْ
عَلَيْهِمُ ٱلسَّمَآءُ وَٱلْأَرْضُ وَمَا كَانُوا۟
مُنظَرِينَ ﴿٢٩﴾

---

మూసా (అలైహిస్సలాం) సుదీర్ఘకాలం ఫిరౌనీయులపై సందేశ ప్రచార కార్యక్రమం నిర్వహించిన తరువాత ఆయన కర్తవ్యం పూర్తయింది. ఇప్పుడు ఫిరౌనీయులు అపరాధ జనులని తేలిపోయింది. అప్పుడు మూసా తన జాతి వారిని (బనీ ఇస్రాయీల్) వెంట బెట్టుకుని ఈజిప్టు నుండి వెళ్ళిపోవాలని ఆదేశించబడింది. హజ్రత్ మూసా ఈ ఆజ్ఞను శిరసావహిస్తూ రాజ్యం విడిచిపెట్టారు. కడకు ఆయన సముద్ర తీరానికి చేరుకున్నారు. వారికోసం సముద్రం రెండుగా చీలిపోయి, బాట ఏర్పరచింది.

అదే సమయంలో ఫిరౌన్ తన సేనా వాహినితో సహా మూసాను, బనీ ఇస్రాయీల్‌ను వెంబడిస్తూ వచ్చాడు. మూసా తన అనుయాయులతో సముద్ర మార్గం నుండి దాటిపోవటం కళ్లారా చూశాడు ఫిరౌన్. తాను కూడా అలాగే దాటిపోగల ననుకున్నాడు. అయితే ఆ సముద్రమార్గం కేవలం మార్గం కాదు, అది దైవాజ్ఞ.

మూసా మరియు ఆయన అనుయాయుల విముక్తికై విధించబడిన దైవాజ్ఞ అది! ఫిరౌనీయుల అంతానికి ఉద్దేశించిన దైవశాసనమది!! అందుకే ఫిరౌన్ తన సైనికులను తీసుకుని సముద్ర మార్గం గుండా సాగిపోతున్నప్పుడు రెండు వైపులా ఆనకట్టగా వేరై ఉన్న ఆ సముద్ర జలం పరస్పరం కలిసిపోయింది. ఫిరౌన్ తన సైనికులతో సహా ముంపుకు గురయ్యాడు.

ప్రపంచంలో వరాలు లభించిన వ్యక్తి, అవి తన తెలివి తేటల వల్లనే లభించాయని భావిస్తాడు. వాస్తవానికి అవి అతని సొంతం కావు. దేవుడు తాను కోరినప్పుడు వాటిని ప్రసాదిస్తాడు. తాను కోరినప్పుడు వాటిని తిరిగి లాక్కుని వేరొకరికి అనుగ్రహిస్తాడు.

وَ لَقَدْ نَجَّيْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ مِنَ
الْعَذَابِ الْمُهِيْنِ ﴿۳۰﴾ مِنْ فِرْعَوْنَ
اِنَّهٗ كَانَ عَالِيًا مِّنَ الْمُسْرِفِيْنَ ﴿۳۱﴾ وَلَقَدِ
اخْتَرْنٰهُمْ عَلٰى عِلْمٍ عَلَى الْعٰلَمِيْنَ ﴿۳۲﴾
وَاٰتَيْنٰهُمْ مِّنَ الْاٰيٰتِ مَا فِيْهِ بَلٰٓؤٌا
مُّبِيْنٌ ﴿۳۳﴾

30. మరోవైపు మేము ఇస్రాయీల్ సంతతి వారిని అవమానకరమయిన యాతన (పీడన) నుండి విముక్తి నొసగాము. 31. అంటే ఫిరౌన్ (చెర) నుండి! నిశ్చయంగా అతను మహా తలబిరుసు, హద్దుమీరి పోయినవాడుగా ఉండేవాడు. 32. మేము తెలిసీ వారికి లోకవాసులపై ప్రాధాన్యతను నొసగాము. 33. ఇంకా మేము వారికి స్పష్టమయిన బహుమానం (పరీక్ష) గల సూచనలను ప్రసాదించాము.

---

ప్రపంచంలో ఒక జాతి పతనమై మరో జాతి ఉత్థానానికి చేరుకోవటం కాకతాళీయంగా జరగదు. ఒక దుర్మార్గ జాతి తన దౌర్జన్యపూరిత చర్యల ద్వారా మరో జాతిపై ప్రాబల్యం వహించిందని కూడా దీని భావం కాదు. అసలు ఇదంతా దైవనిర్ణయం ప్రకారం జరుగుతుంది. ఆయన తన నిర్ణయానుసారం ఒకరికి ఓటమిని, మరొకరికి గెలుపును నిర్ధారిస్తాడు. ఆయన ఏ నిర్ణయం గైకొన్నా తన యుక్తి, జ్ఞానాన్ని అనుసరించి గైకొంటాడే గాని అల్లాటప్పాగా గైకొనడు.

దేవుని జ్ఞానం ప్రకారం నిర్ణయం జరిగిందంటే భావం యోగ్యత ఆధారంగా జరిగిందన్నమాట! దేవుడు తన జ్ఞానాన్ననుసరించి జాతులను చూస్తాడు. తరువాత ఆయన అర్హతను బట్టే ఆయా జాతులకు ప్రాబల్యం నొసగాలని నిర్ణయిస్తాడు. అనర్హులను, అసమర్థులను అధికార హోదానుండి, ఉన్నత స్థానాల నుండి తొలగిస్తాడు.

వివిధ జాతుల జీవితాలలో ప్రస్ఫుటమయ్యే ఈ నిదర్శనాలు చాటి చెప్పేదేమిటంటే, వాటి పట్ల ఏం జరిగినా అది దైవనిర్ణయానుసారమే జరిగింది. మనిషిలోని మనస్సాక్షి గనక సజీవంగా ఉంటే ఈ నిదర్శనాల ద్వారా తప్పక గుణపాఠం నేర్చుకుంటాడు.

34. (సత్యాన్ని తిరస్కరించిన) వారు ఇలా అంటున్నారు : 35 'ఈ మరణం తప్ప మాకు మరొకటి లేదు. మేము మళ్లీ లేపబడటమన్నది కల్ల. 36. ఒకవేళ మీరు చెప్పేదే నిజమయితే మా తాత ముత్తాతలను తిరిగి తీసుకురండి!' 37. ఏమిటి, వీళ్ళు గొప్పవారా? లేక తుబ్బా జాతి వారూను, వారికంటే పూర్వం వారా? మేము వాళ్ళను అంతమొందించాము. నిశ్చయంగా వారు అపరాధులు.

إِنَّ هَٰؤُلَاءِ لَيَقُولُونَ ﴿٣٤﴾ إِنْ هِيَ إِلَّا
مَوْتَتُنَا الْأُولَىٰ وَمَا نَحْنُ
بِمُنشَرِينَ ﴿٣٥﴾ فَأْتُوا بِآبَائِنَا إِن كُنتُمْ
صَادِقِينَ ﴿٣٦﴾ أَهُمْ خَيْرٌ أَمْ قَوْمُ تُبَّعٍ وَ
الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ أَهْلَكْنَاهُمْ ۖ إِنَّهُمْ
كَانُوا مُجْرِمِينَ ﴿٣٧﴾

---

ప్రతి కాలంలోనూ మనిషి మార్గభ్రష్టతకు ప్రధాన కారణం అతను మరణానంతర జీవితం పట్ల నమ్మకం కోల్పోవటమే. కొందరి విశ్వాస రాహిత్యం వారి మాటల ద్వారా వ్యక్తమవుతుంది. మరి కొంత మంది మాటల ద్వారా అది వ్యక్తమవదు. కాని వారి ఆంతర్యంలో మరణానంతర జీవితంపై నమ్మకం ఉండదు. దైవసమక్షంలో తాము నిలబడి తమ కర్మల లెక్క ఇచ్చుకోవలసి ఉందనే విషయాన్ని వారు నమ్మరు.

ఈ అపార్థానికి ముఖ్య కారణం ప్రపంచంలో అతని పటిష్టమయిన స్థితే. ఇంత మంచి స్థితిలో ఉన్న నేను ఏ నాటికయినా నిస్సహాయుణ్ణి ఎలా అవుతానని మనిషి అనుకుంటాడు. వాస్తవానికి గత కాలపు జాతుల స్థితిగతులు ఈ భ్రమను ఖండిస్తున్నాయి.

'తుబ్బా' అనేది ప్రాచీన యమన్ రాజ్యంలోని హుమైర్ రాజవంశీయుల బిరుదు. క్రీ.పూ. 3వ శతాబ్దిలో ఈ జాతివారు ఉచ్చస్థితిలో ఉన్నారు. ప్రాచీన అరేబియాలో ఈ జాతివారిని గురించి అరబ్బులు గొప్పగా చెప్పుకునేవారు. ఖుర్ఆన్ ప్రారంభ సంబోధితుల (కురైషుల) కొరకు తుబ్బా జాతి ఉత్థానపతనాల గాథ ఓ సుప్రసిద్ధ విషయం. ఈ లోకంలో జాతుల గుణగణాలను, యోగ్యతను, నిర్మాణాత్మక పంథాను బట్టి దేవుడు వారికి ఉచ్చ స్థితిని ప్రసాదిస్తాడని, ప్రజలందరికీ 'తుబ్బా జాతి' ఉపమానం వర్తిస్తుందని అరబ్బులు తెలుసుకునేందుకు ఈ ప్రస్తావన చేయబడింది.

38. మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వాటిని ఏదో వినోదం కోసం సృష్టించలేదు. 39. మేము వాటిని సత్య (లక్ష్య) బద్ధంగానే సృష్టించాము. కాని

وَمَا خَلَقْنَا السَّمَاوَاتِ وَالْأَرْضَ وَمَا
بَيْنَهُمَا لَاعِبِينَ ﴿٣٨﴾ مَا خَلَقْنَاهُمَا إِلَّا

వారిలో చాలామంది తెలియనివారు. 40. నిశ్చయంగా తీర్పుదినం – వారం దరికీ నిర్ధారించబడిన ఒక వాగ్దాన సమయం. 41. ఆనాడు ఏ బంధువూ మరో బంధువుకు ఏ విధంగానూ ఉపయోగపడడు. వారికెలాంటి తోడ్పాటు కూడా అందదు. 42. కాని అల్లాహ్ ఎవరిపైనయినా దయతలిస్తే అది వేరే విషయం. నిశ్చయంగా ఆయన శక్తిమంతుడు, దయాకరుడు.

بِالْحَقِّ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٣٩﴾
اِنَّ يَوْمَ الْفَصْلِ مِيْقَاتُهُمْ
اَجْمَعِيْنَ ﴿٤٠﴾ يَوْمَ لَا يُغْنِيْ مَوْلًى عَنْ
مَّوْلًى شَيْـًٔا وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿٤١﴾ اِلَّا
مَنْ رَّحِمَ اللّٰهُ ؕ اِنَّهٗ هُوَ الْعَزِيْزُ
الرَّحِيْمُ ﴿٤٢﴾

---

భూమ్యాకాశాల వ్యవస్థపై ఆలోచిస్తే దాని సృష్టి అత్యంత అర్ధవంతమైన రీతిలో జరిగిందని, ఈ విశ్వవ్యవస్థ అంతా ఒక లక్ష్యానికి బద్ధమై పని చేస్తోందని అర్ధమవుతుంది. ఒకవేళ ఇలా గనక లేకుంటే ఈ లోకంలో మానవుడు గొప్ప సంస్కృతీ నాగరికతలను నిర్మించటం అసాధ్యం.

పరలోక విశ్వాసం ఈ విశ్వజనీన పరమార్ధం యొక్క విస్తృత రూపమే. ఇంతటి అర్ధవంతమైన తీరులో నిర్మించబడిన ఈ జగతి అర్ధరహితంగా అంతమవట మనేది అసంభవం. ఈ జగతి ఒక అర్ధవంతమయిన, లక్ష్యబద్ధమయిన రీతిలో అంతం కానున్నదని ఇది చాటి చెబుతోంది. దానికి మరో పేరే పరలోకం.

ప్రపంచం యొక్క ప్రస్తుత దశ పరీక్షా దశ. అందువల్ల నేడు ప్రపంచంలోని పరమార్ధం (లాభం)లో ప్రతి వ్యక్తీ తన భాగం పొందుతున్నాడు. కాని పరలోకం నెలకొన్నప్పుడు ప్రపంచ పరమార్ధంలో యోగ్యత కలవారికి మాత్రమే వాటా లభిస్తుంది.

43. నిశ్చయంగా జెముడు (జఖ్ఖూమ్) వృక్షం 44. పాపాత్ముల ఆహారంగా ఉంటుంది. 45. అది నూనె గసి మాది రిగా ఉంటుంది. కడుపులోకి పోయి మరుగుతుంది. 46. సలసల మరిగే నీరులా! 47. 'వాణ్ణి పట్టుకోండి! వాణ్ణి ఈడ్చుకుంటూపోయి నరకం నడిబొడ్డు వరకూ చేర్చండి. 48. తరువాత వాడి నెత్తిమీద మరిగే నీళ్ళను – శిక్షగా – కుమ్మరించండి. 49. దీని రుచి చూడు!

اِنَّ شَجَرَتَ الزَّقُّوْمِ ﴿٤٣﴾ طَعَامُ
الْاَثِيْمِ ﴿٤٤﴾ كَالْمُهْلِ ۚ يَغْلِيْ فِي
الْبُطُوْنِ ﴿٤٥﴾ كَغَلْيِ الْحَمِيْمِ ﴿٤٦﴾ خُذُوْهُ
فَاعْتِلُوْهُ اِلٰى سَوَآءِ الْجَحِيْمِ ﴿٤٧﴾ ثُمَّ
صُبُّوْا فَوْقَ رَاْسِهٖ مِنْ عَذَابِ
الْحَمِيْمِ ﴿٤٨﴾ ذُقْ ۚ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ

మహా గొప్పవానిగా, గౌరవనీయునిగా చెలామణీ అయ్యేవాడివి కదా! 50. దేని గురించి మీరు మీమాంసలో పడి ఉండే వారో అదే ఇది' (అని వారితో అనబడు తుంది).

الْكَرِيْمُ ﴿٤٩﴾ إِنَّ هٰذَا مَا كُنْتُمْ بِهٖ
تَمْتَرُوْنَ ﴿٥٠﴾

---

ఇక్కడ గానీ, ఇతర సూరాలలోగానీ ఖుర్ఆన్ చిత్రీకరించిన నరక దృశ్యాన్ని గురించి యోచన చేస్తే మనసున్న ప్రతి మనిషీ నిలువెల్లా కంపించిపోతాడు. భవిష్యత్తు గురించి సీరియస్‌గా చింతన చేసే వ్యక్తిని ఈ వాక్యాలు కుదిపి వేస్తాయి. అతను నరక వాసుల మార్గాన్ని వదలి స్వర్గవాసుల మార్గం వైపు పరుగులు తీస్తాడు.

అయితే వాస్తవాల గురించి గంభీరంగా ఆలోచించనివారు, కేవలం తమ కోర్కెల గురించి మాత్రమే ఆలోచిస్తూ ఉండేవారు, బయటి ప్రపంచం గురించి బొత్తిగా పట్టించుకోనివారు ఈ వార్తను ఖాతరు చేయరు. వారు రాళ్లవంటివారు. రాయిపై నీరు కుమ్మరిస్తే దాని లోపలి భాగం తడవకుండానే ఆ నీరు ప్రవహించి పోతుంది. వీళ్లూ అంతే.

51. నిశ్చయంగా దైవభీతిపరులు సురక్షితమయిన – ప్రశాంతమయిన – చోట ఉంటారు. 52. ఉద్యాన వనాల, ఊటల మధ్యన ... 53. వారు సన్నని పట్టువస్త్రాలతో పాటు, జరీ వస్త్రాలు కూడా ధరించి ఎదురెదురుగా కూర్చుని ఉంటారు. 54. ఇదీ వారి వైభవం! పెద్ద పెద్ద కన్నులు గల సుందరాంగులతో మేము వారి వివాహం జరిపిస్తాము. 55. వారందులో దర్జాగా అన్ని రకాల పండ్లు ఫలాలను కోరి తెప్పించుకుంటూ ఉంటారు. 56. మొదటిసారి వచ్చిన ఆ మరణమే తప్ప, ఇక వారు మృత్యువు రుచి చూడటమనేది ఉండదు. అల్లాహ్ వారిని నరకయాతననుండి కాపాడాడు. 57. ఇది కేవలం నీ ప్రభువు అనుగ్రహం. ఇదే అసలు గొప్ప సాఫల్యం!

إِنَّ الْمُتَّقِيْنَ فِيْ مَقَامٍ أَمِيْنٍ ﴿٥١﴾ فِيْ
جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿٥٢﴾ يَّلْبَسُوْنَ مِنْ
سُنْدُسٍ وَّإِسْتَبْرَقٍ مُّتَقٰبِلِيْنَ ﴿٥٣﴾
كَذٰلِكَ وَزَوَّجْنٰهُمْ بِحُوْرٍ عِيْنٍ ﴿٥٤﴾
يَدْعُوْنَ فِيْهَا بِكُلِّ فَاكِهَةٍ اٰمِنِيْنَ ﴿٥٥﴾ لَا
يَذُوْقُوْنَ فِيْهَا الْمَوْتَ إِلَّا الْمَوْتَةَ
الْأُوْلٰى وَوَقٰهُمْ عَذَابَ الْجَحِيْمِ ﴿٥٦﴾
فَضْلًا مِّنْ رَّبِّكَ ذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿٥٧﴾

---

మానవుడు మెచ్చే ఊహా జగతికి ప్రతిరూపం ఈ వాక్యాలు. ప్రతి వ్యక్తీ ఇలాంటి అందమయిన, అనుగ్రహభరితమయిన లోకాన్ని గురించి కలలు కంటాడు. కాని ప్రస్తుత ప్రపంచంలో అది అతనికి ప్రాప్తమవదు. ఈ కలల ప్రపంచం కోరుకున్న దానికన్నా మరింత అందంగా, స్వర్గం రూపంలో సజ్జనునికి లభిస్తుంది (పరలోకంలో).

అన్ని రకాల భయాందోళనల నుండి, చింతల నుండి సురక్షితమైన ఆ నవ లోకం ప్రపంచంలో అల్లాహ్‌కు భయపడే వారికి లభిస్తుంది. ప్రపంచంలో దైవ ప్రసన్నతకోసం తాత్కాలిక సుఖసౌఖ్యాలను త్యాగం చేసిన త్యాగధనులకు ఈ శాశ్వత సుఖసౌఖ్యాలు ప్రాప్తిస్తాయి. పరలోకంలో గొప్ప సాఫల్యం పొందేందుకు తమ ప్రాపంచిక విజయాన్ని పణంగా పెట్టిన వారే అందులో ప్రవేశింపజేయబడతారు.

58. మేము ఈ ఖుర్‌ఆన్‌ను నీ భాషలో సులభతరం గావించాము – జనులు ఉపదేశం గ్రహించాలని! 59. కనుక నీవూ నిరీక్షించు. వాళ్ళూ నిరీక్షిస్తున్నారు.

فَاِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿٥٨﴾ فَارْتَقِبْ اِنَّهُمْ مُّرْتَقِبُوْنَ ﴿٥٩﴾

---

నిశ్చయంగా ఖుర్‌ఆన్ ఒక మహా గొప్ప గ్రంథం. అదొక సులభ గ్రాహ్యమయిన గ్రంథం కూడా. అయితే అది సులభం అనేది ఉపదేశం దృష్ట్యానే. అంటే ఈ గ్రంథం ద్వారా సత్యాన్ని కనుగొనాలనుకున్న వానికి అదెంతో సులువైనది. కాని సత్యాన్వేషణ విషయంలో చిత్తశుద్ధి లేనివాని కొరకు ఖుర్‌ఆన్ సులభతరం కాదు.

ప్రస్తుత ప్రపంచంలో పరిణామం కొరకు 'నిరీక్షించే'వాడు ఉత్తముడు కాదు. అంటే ఒక యదార్థం తన ముందుకు వచ్చేసినప్పుడు అతను దానిని అంగీకరించాలి. తాత్సారం చేయకూడదు. మీన మేషాలు లెక్కించుకుంటూ, గోళ్లు గిల్లుకుంటూ ఉండిపోరాదు. ఒక విషయం ప్రమాణబద్ధమైనదిగా నిరూపితమైన తరువాత కూడా దానిని ఒప్పుకోకుండా, ఆ విషయం 'నగ్న సత్యం' మాదిరిగా తన ముందుకు వచ్చే వరకు నిరీక్షించేవాడు ప్రమాదంలో పడినట్లే. ఎందుకంటే నగ్న రూపంలో ముందుకు వచ్చే యదార్థం స్వీకృతగుణం కలవారిని సత్కరిస్తుంది. తిరస్కృత స్వభావం కలవారి పాలిట అది చీకటి గుహ అవుతుంది.

## 45. అల్ జాసియహ్
(మోకాళ్ళమీద పడి ఉండటం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. హా – మీమ్. 2. ఇది శక్తిమంతుడు, వివేకవంతుడైన అల్లాహ్ తరఫు నుండి

حٰمٓ ﴿١﴾ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ

అవతరింపజేయబడిన గ్రంథం. 3. నిశ్చయంగా ఆకాశాలలో, భూమిలో విశ్వసించిన వారికి ఎన్నో సూచనలు న్నాయి. 4. మీ పుట్టుకలోనూ, ఆయన భూమిలో సర్వవ్యాప్తం చేసిన జంతువుల లోనూ నమ్మకం గల జనులకు అనేక సూచనలున్నాయి. 5. రేయింబవళ్ళ రాక పోకలలోనూ, అల్లాహ్ ఆకాశం నుండి ఉపాధిని (వర్షపు నీటిని) కురిపించి, భూమి నిర్జీవంగా మారిన తరువాత దానికి జీవం పోయటంలోనూ, గాలుల మార్పులోనూ విజ్ఞులైన జనులకు పలు సూచనలున్నాయి. 6. ఇవి అల్లాహ్ సూక్తులు. వీటిని మేము నీకు యధా తథంగా (సత్యబద్ధంగా) వినిపిస్తు న్నాము. ఇక అల్లాహ్ మరియు ఆయన వచనాల (ను త్రోసిపుచ్చిన) తరువాత వారు విశ్వసించదగిన విషయం ఏం ఉంటుందని!?

الْعَزِيزِ الْحَكِيمِ ﴿٢﴾ إِنَّ فِي السَّمٰوٰتِ وَ
الْأَرْضِ لَآيٰتٍ لِّلْمُؤْمِنِينَ ﴿٣﴾ وَ فِي
خَلْقِكُمْ وَ مَا يَبُثُّ مِنْ دَآبَّةٍ اٰيٰتٌ
لِّقَوْمٍ يُّوْقِنُوْنَ ﴿٤﴾ وَاخْتِلَافِ الَّيْلِ وَ
النَّهَارِ وَ مَآ اَنْزَلَ اللّٰهُ مِنَ السَّمَآءِ
مِنْ رِّزْقٍ فَاَحْيَا بِهِ الْاَرْضَ بَعْدَ
مَوْتِهَا وَتَصْرِيْفِ الرِّيٰحِ اٰيٰتٌ لِّقَوْمٍ
يَّعْقِلُوْنَ ﴿٥﴾ تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا
عَلَيْكَ بِالْحَقِّ ۚ فَبِاَيِّ حَدِيْثٍ بَعْدَ
اللّٰهِ وَاٰيٰتِهٖ يُؤْمِنُوْنَ ﴿٦﴾

---

ఖుర్ఆన్ శక్తిమంతుని, వివేకవంతుని తరఫునుండి అవతరింపజేయబడిందని అనటం గమనార్హం – అంటే అది సత్యబద్ధమైనది, ప్రమాణబద్ధమైనదని తిరుగులేని విధంగా చెప్పబడిందన్నమాట. శక్తిమంతుడైన దేవుని తరఫునుండి పంపబడిందంటే దాని భావం ఈ గ్రంథాన్ని వేరెవరూ లొంగదీసుకోలేరు. సర్వకాల సర్వావస్థల్లో ఈ గ్రంథం తన వ్యతిరేకులపై ప్రాబల్యం వహిస్తుంది.

ఈ మాట మక్కా కాలంలో అనబడింది. ఆ సమయంలో పరిస్థితులు ఖుర్ ఆన్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. కాని తరువాతి కాలపు చరిత్ర ఆశ్చర్యకరమైన రీతిలో ఈ మాట సత్యమని ధ్రువీకరించింది. ఖుర్ఆన్ సందేశానికి చరిత్రలో అన్నిటికన్నా ఘన విజయం లభించింది.

వివేకవంతుడైన దేవుని తరఫున ఈ గ్రంథం అవతరింపజేయబడటంలోని భావమేమిటంటే; ఇందులోని విషయాలన్నీ యుక్తితో, విజ్ఞతతో నిండి ఉన్నాయి. ఈ విషయం కూడా గత వెయ్యిన్నరేండ్లుగా నిరంతరం అక్షరసత్యమని రుజువవుతూ ఉంది. ఖుర్ఆన్ సైన్సు యుగానికి పూర్వం అవతరించింది. అయితే సైన్సుయుగంలో కూడా ఖుర్ఆన్‌లోని ఏ విషయమూ బుద్ధికి వ్యతిరేకంగా రుజువు కాలేదు.

అదీగాక మనిషి చుట్టుప్రక్కల విస్తరించి ఉన్న జగతి, అందులోని వస్తువులు కూడా ఖుర్ఆన్ సందేశాన్ని సత్యమని ధ్రువపరుస్తున్నాయి. అయితే ఈ ధ్రువీకరణ విశ్వసించే ఆలోచన ఉన్న వారి పాలిట మాత్రమే ధ్రువీకరణ కాగలదు. నిదర్శనాల, సూచనల భాషలో వ్యక్తమయ్యే విషయాన్ని అర్థం చేసుకోగల బుద్ధి కుశలత ఉన్న వారికి మాత్రమే అది ఉపయోగపడుతుంది.

وَيْلٌ لِّكُلِّ أَفَّاكٍ أَثِيمٍ ۝٧ يَسْمَعُ آيَاتِ
اللَّهِ تُتْلَىٰ عَلَيْهِ ثُمَّ يُصِرُّ مُسْتَكْبِرًا كَأَن
لَّمْ يَسْمَعْهَا ۖ فَبَشِّرْهُ بِعَذَابٍ أَلِيمٍ ۝٨
وَإِذَا عَلِمَ مِنْ آيَاتِنَا شَيْئًا اتَّخَذَهَا
هُزُوًا ۚ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مُّهِينٌ ۝٩
مِّن وَرَائِهِمْ جَهَنَّمُ ۖ وَلَا يُغْنِي عَنْهُم
مَّا كَسَبُوا شَيْئًا وَلَا مَا اتَّخَذُوا مِن
دُونِ اللَّهِ أَوْلِيَاءَ ۖ وَلَهُمْ عَذَابٌ
عَظِيمٌ ۝١٠ هَٰذَا هُدًى ۖ وَالَّذِينَ
كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ لَهُمْ عَذَابٌ مِّن
رِّجْزٍ أَلِيمٌ ۝١١

7. అపవాది, పాపాత్ముడు అయిన ప్రతి ఒక్కడికీ వినాశం తప్పదు. 8. వాడి పరిస్థితి ఎటువంటిదంటే, వాడి ముందు దైవ వాక్యాలను చదివి వినిపించినపుడు వింటాడుగాని, విననట్లే అహంకారంతో నిక్కుతూ ఉంటాడు. కనుక నీవు వాడికి బాధాకరమయిన శిక్ష పడుతుందన్న శుభవార్తను వినిపించు. 9. మా సూక్తులలోని ఏదన్నా విషయం అతనికి తెలిసినపుడు, దానిని వేళాకోళం చేస్తాడు. ఇలాంటి వారికి అవమానకరమయిన శిక్ష ఉంటుంది. 10. వారికి ముందు నరకం ఉంది. వారు సంపాదించుకున్నదేదీ వారికి ఉపయోగపడదు. అల్లాహ్‌ను కాదని వారు కార్యసాధకులుగా చేసుకున్న వారు కూడా వారికి పనికిరారు. వారికి మహా కఠినమయిన శిక్ష ఉంటుంది. 11. ఇదీ మార్గదర్శకత్వం. తమ ప్రభువు వచనాలను తిరస్కరించిన వారికి గుండె పగిలిపోయే బాధాకరమయిన శిక్ష ఉంటుంది.

---

సత్యాన్ని స్వీకరించటమంటే పలు సందర్భాలలో మనిషి తన పెద్దరికాన్ని కోల్పోవటం వంటిదే. అయితే మనిషి తన పెద్దరికాన్ని వదులు కోవటానికి సుముఖంగా ఉండడు. అందుకే అతను సత్యాన్ని స్వీకరించడు. సత్యం ముందు వంగకపోవటమంటే దేవుని ముందు వంగక పోవటమే. ఇలాంటి వారికి దైవ సన్నిధిలో కఠిన యాతన సిద్ధంగా ఉంటుంది.

మనిషి గర్వం వల్ల సత్యం పట్ల విముఖత ప్రదర్శించినప్పటికీ అతను తన

ఈ వైఖరిని సమర్ధించే సైద్ధాంతిక కారణాలను సమర్పిస్తాడు. అయితే ఈ కారణాలు కేవలం అసత్యంతో కూడుకుని ఉంటాయి. ఇలాంటి వ్యక్తి ఏ విషయానికైనా తప్పుడు అర్థం ఆపాదించి దాన్నొక సాకుగా చేస్తాడు. సత్యాన్ని, సత్యసందేశ ప్రదాతను పరిహసించటమే అతని ఉద్దేశ్యమై ఉంటుంది. ఇలాంటి వారు కఠిన శిక్షకు పాత్రులు. ఎందుకంటే వారు ఒక దుష్కర్మ, దురాచరణపై మొండికేస్తున్నారు. వారి ఈ దురుసు వైఖరికి కారణం వారి ప్రాపంచిక స్థితే. అయితే ఎవరి ప్రాపంచిక అంతస్తు కూడా పరలోకంలో వారికే విధంగానూ ఉపయోగపడదు.

12. అల్లాహ్‌యే మీ కొరకు సముద్రాన్ని ఉపయుక్తంగా చేశాడు ఆయన ఆజ్ఞాను సారం అందులో ఓడలు పయనించాలని! మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించాలని! ఇంకా, మీరు కృతజ్ఞులుగా వ్యవహరించాలని! 13. ఇంకా ఆయన భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నింటినీ – తన తరఫున – మీ సేవలో నిమగ్నులై ఉండేలా చేశాడు. నిశ్చయంగా ఇందులో ఆలోచించే జనులకు పలు సూచనలున్నాయి.

اللَّهُ الَّذِي سَخَّرَ لَكُمُ الْبَحْرَ لِتَجْرِيَ الْفُلْكُ فِيهِ بِأَمْرِهِ وَلِتَبْتَغُوا مِنْ فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ⑫ وَسَخَّرَ لَكُمْ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ جَمِيعًا مِنْهُ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ⑬

---

నీరు ముంపుకు గురి చేసే వస్తువులా పైకి కనిపిస్తుంది. అయితే అల్లాహ్ దానిని కొన్ని నియమాలకు కట్టుబడి ఉండేలా నియంత్రించాడు. సముద్రాలలో పెద్దపెద్ద ఓడలు నడుస్తాయి. ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి సామగ్రిని సురక్షితంగా చేరుస్తుంటాయి. సమస్త జగతి వ్యవహారమంతా ఇంతే. ఈ విశ్వమంతా మనిషికి ఉపయోగకరంగా ఉండేలా మలచబడింది. మానవుడు తాను కోరిన విధంగా – తన ప్రయోజనం కొరకు దానిని ఉపయోగించుకోగలడు. ప్రస్తుత ప్రపంచం యొక్క ఈ విశిష్టత కారణంగానే ఇక్కడ మానవుడు గొప్ప సంస్కృతీ నాగరికతలను నిర్మించుకోగలిగాడు.

ప్రస్తుతం మనకు కానవస్తున్న విశ్వరూపమే దాని అంతిమ రూపం కాదు. అది మరెన్నో విధానాల ద్వారా రూపుదిద్దుకోగలదు. అయితే వివిధ అవకాశాలలో మనకు ఉపయుక్తమైన అవకాశమే నిజమవుతుంది. యోచన చేసేవారు గనక యోచన చేసినట్లయితే ఇందులో తమ కొరకు గొప్ప గుణపాఠం పొందగలరు.

14. (ఓ ప్రవక్తా!) అల్లాహ్ ఒక వర్గం వారికి, వారు సముపార్జించిన దాని

قُلْ لِلَّذِينَ آمَنُوا يَغْفِرُوا لِلَّذِينَ لَا

يَرْجُوْنَ اَيَّامَ اللّٰهِ لِيَجْزِيَ قَوْمًا بِمَا
كَانُوْا يَكْسِبُوْنَ ﴿١٤﴾ مَنْ عَمِلَ صَالِحًا
فَلِنَفْسِهٖ ۚ وَمَنْ اَسَآءَ فَعَلَيْهَا ۫ ثُمَّ اِلٰى
رَبِّكُمْ تُرْجَعُوْنَ ﴿١٥﴾

ప్రతిఫలం ఎలాగూ ఇస్తాడు గనక,
అల్లాహ్ తరఫున (గడ్డు) దినాలు రావ
టంపై నమ్మకం లేని వారిని క్షమించి
వదలిపెట్టమని విశ్వసించిన వారికి
చెప్పు. 15. ఏ వ్యక్తి అయినా సదా
చరణ చేసుకుంటే, దాని లాభం
స్వయంగా అతనికే కలుగుతుంది. మరే
వ్యక్తి అయినా చెడు చేస్తే దాని పాప
భారం అతని మీదే పడుతుంది. దరి
మిలా మీరంతా మీ ప్రభువు వైపునకే
మరల్చబడతారు.

---

తమపై దేవుని తీర్పు విధించబడుతుందన్న విషయంపై నమ్మకం లేనివారు అన్యాయాలు అక్రమాలలో ముదిరిపోతారు. వారు సత్యసందేశ ప్రదాతను సర్వవిధాలా వేధిస్తారు. ఆ సమయంలో సందేశ ప్రదాత మనసులో ప్రతీకార భావం జనించే అవకాశం ఉంటుంది. కాని సందేశ ప్రదాత ఆఖరి క్షణం వరకూ ఆహూతుని వైఖరిని మన్నిస్తూ ఉండాలి. అతను తన దృష్టినంతా విషయాన్ని చేరవేయటంపైనే కేంద్రీకరించాలి. ప్రజల వేధింపులపై నిలదీసే వ్యవహారాన్ని దైవదత్తం చేయాలి.

ఒక సందేశ ప్రదాత పురస్కారానికి నోచుకోవటమనేది, అతను ఎంత మందిని సత్యం వైపునకు మరల్చగలిగాడన్న దానిపై ఆధారపడి ఉండదు. అతను స్వయంగా సత్యంపై ఎంత గట్టిగా నిలబడ్డాడనేదే ముఖ్యం. ఒక సత్యసందేశ ప్రదాతగా అతను తన కర్తవ్యాన్ని ఎంత సజావుగా నెరవేర్చాడు? ప్రతికూల పరిస్థితులకు ఎలా ఎదురీత సాగించాడు? వ్యతిరేకుల కారుకూతలను ఎలా ఓరిమితో విన్నాడు? అనేది చూడబడుతుంది.

وَلَقَدْ اٰتَيْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ الْكِتٰبَ وَ
الْحُكْمَ وَالنُّبُوَّةَ وَ رَزَقْنٰهُمْ مِّنَ
الطَّيِّبٰتِ وَفَضَّلْنٰهُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿١٦﴾ وَ
اٰتَيْنٰهُمْ بَيِّنٰتٍ مِّنَ الْاَمْرِ ۚ فَمَا اخْتَلَفُوْٓا

16. మేము ఇస్రాయీల్ సంతతివారికి
గ్రంథాన్నీ, యుక్తినీ, ప్రవక్తా పదవిని
ప్రసాదించాము. ఇంకా – వారికి మేము
పరిశుద్ధమైన జీవనోపాధిని ఇచ్చాము.
లోకవాసులపై వారికి ప్రాధాన్యతను
వొసగాము. 17. ధర్మావలంబనకు
సంబంధించిన స్పష్టమయిన నిదర్శనా
లను కూడా వారికి అనుగ్రహించాము.

కాని తీరా జ్ఞానం వచ్చేసిన మీదటే వారు పరస్పర అసూయ, ఓర్వలేనితనం కారణంగా విభేదించుకున్నారు. నిశ్చయంగా నీ ప్రభువు ప్రళయదినాన వారు పరస్పరం విభేదించుకునే విషయాల గురించి – వారి మధ్యన తీర్పు ఇస్తాడు. 18. తరువాత మేము నిన్ను ధర్మం యొక్క ఒక స్పష్టమయిన విధానంపై స్థిరపరచాము. కనుక నీవు దీనినే అనుసరించు. అజ్ఞానుల ఆకాంక్షలను అనుసరించకు. 19. వారు అల్లాహ్‌కు ప్రతిగా నీకు ఏ విధంగానూ పనికి రారు. నిశ్చయంగా దుర్మార్గులు ఒండొకరికి చేదోడు వాదోడుగా ఉంటారు. భక్తిపరులకు అండగా ఉండే వాడు అల్లాహ్ మాత్రమే. 20. ఇవి ప్రజల యెడల దూరదృష్టితో కూడుకున్న విషయాలు. దృఢనమ్మకం గల జనులకు మార్గదర్శకత్వంతో, కారుణ్యంతో కూడుకున్నవి.

إِلَّا مِنْ بَعْدِ مَا جَاءَهُمُ الْعِلْمُ بَغْيًا
بَيْنَهُمْ ۚ إِنَّ رَبَّكَ يَقْضِي بَيْنَهُمْ يَوْمَ
الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٧﴾
ثُمَّ جَعَلْنَاكَ عَلَىٰ شَرِيعَةٍ مِنَ الْأَمْرِ
فَاتَّبِعْهَا وَلَا تَتَّبِعْ أَهْوَاءَ الَّذِينَ لَا
يَعْلَمُونَ ﴿١٨﴾ إِنَّهُمْ لَنْ يُغْنُوا عَنْكَ مِنَ
اللَّهِ شَيْئًا ۚ وَإِنَّ الظَّالِمِينَ بَعْضُهُمْ
أَوْلِيَاءُ بَعْضٍ ۖ وَاللَّهُ وَلِيُّ
الْمُتَّقِينَ ﴿١٩﴾ هَٰذَا بَصَائِرُ لِلنَّاسِ وَ
هُدًى وَرَحْمَةٌ لِقَوْمٍ يُوقِنُونَ ﴿٢٠﴾

---

"బనీ ఇస్రాయీల్‌కు మేము లోకవాసులపై ప్రాధాన్యతను వొసగాము" – ముహమ్మద్ అనుచర సమాజాన్ని ఉద్దేశించి "మీరొక శ్రేష్ఠ సమాజం" అని అనబడటం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. ఏదేని ఒక మానవ వర్గానికి గ్రంథాన్ని ప్రసాదించి, దానిని మానవాళికి చేరవేసే బాధ్యత వొసగబడిందంటే నిశ్చయంగా ఇది ఆ వర్గానికి ఇవ్వబడిన గొప్ప గౌరవమే.

సూత్రప్రాయంగా ముస్లిం సముదాయానికి లభించిన అంతర్జాతీయస్థాయి ఎటువంటిదో బనీ ఇస్రాయీల్‌కు లభించిన స్థాయి కూడా అటువంటిదే. కాని ఇస్రాయీల్ సంతతివారు తమ గ్రంథంలో మార్పులు చేర్పులకు పాల్పడి తమకు వొసగబడిన ఉన్నతస్థానాన్ని శాశ్వతంగా కోల్పోయారు.

ధర్మం (దీన్) లోని అసలు ప్రబోధనలలో నిత్యం 'ఏకత్వం' ఉంటుంది. అయితే పండితుల 'అదనపు' భాష్యాలు ధర్మంలో విభేదాలకు, బహుళత్వానికి దారి తెరుస్తాయి. ప్రతి పండితుడూ తన అభిరుచికి అనుగుణంగా వేర్వేరు అదనపు అంశాలను చేరుస్తూపోతాడు. ఆ తరువాత ప్రతి పండితుడు, అతని అనుంగు

అనుచరులు ఆ అదనపు అంశాలనే ప్రధానాంశాలుగా భావిస్తారు. వాటిని ప్రామాణికమైనవిగా నిరూపించుకోవటానికి ప్రయత్నిస్తారు. ఆ విధంగా ధార్మిక వర్గ తెగలు పుట్టుకొస్తాయి. ఒకే ధర్మం అనేక ధర్మాలుగా విభజితమైపోతుంది.

ఇస్రాయీల్ సంతతివారు దైవధర్మాన్ని ప్రక్షిప్తాల ధర్మంగా చేసివేయగానే అల్లాహ్ ముహమ్మద్(సఅసం) ద్వారా ఖుర్ఆన్‌ను అవతరింపజేశాడు. ఆయన తరువాత మరే ప్రవక్తా రాడు గనక అల్లాహ్ ఖుర్ఆన్‌ను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు గైకొన్నాడు. దైవధర్మంలో మానవుల తరఫున మార్పులు చేర్పులు జరగకుండా ఉండేటందుకే ఈ కట్టుదిట్టమయిన చర్యలు!

أَمْ حَسِبَ الَّذِينَ اجْتَرَحُوا السَّيِّئَاتِ
أَنْ نَجْعَلَهُمْ كَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ سَوَاءً مَحْيَاهُمْ وَ
مَمَاتُهُمْ ۚ سَاءَ مَا يَحْكُمُونَ ﴿٢١﴾ وَ
خَلَقَ اللَّهُ السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ
وَلِتُجْزَىٰ كُلُّ نَفْسٍ بِمَا كَسَبَتْ وَهُمْ لَا
يُظْلَمُونَ ﴿٢٢﴾

21. ఏమిటి, పాపాలకు ఒడిగట్టిన వారు తమనూ – విశ్వసించి మంచి పనులు చేసిన వారిని ఒకే విధంగా పరిగణిస్తామనీ, వారందరి జీవన్మరణాలు సమానంగా ఉంటాయని తలపోస్తున్నారా? వారు గైకొన్న ఈ నిర్ణయం చాలా చెడ్డది. 22. అల్లాహ్ భూమ్యాకాశాలను వివేకంతో సృష్టించాడు– ప్రతి వ్యక్తికీ అతను చేసుకున్న దాని ప్రతిఫలం సంపూర్ణంగా ఇవ్వాలని. వారికెలాంటి అన్యాయం జరగదు.

---

మనిషి మంచిగా మెలగినా చెడుగా వ్యవహరించినా ఒకటేనని, ఇరువురూ మరణించి మట్టైపోవలసిన వారేనని ఊహించేవాడు తప్పుడు అభిప్రాయానికి లోనయ్యాడు. ఈ విధంగా ఆలోచించటం మానవ నైజానికి, న్యాయానికి, ప్రకృతికి విరుద్ధం. యదార్థమేమంటే మనిషిలోని మనసుగానీ, సువిశాలమైన అతని బయటి ప్రపంచంగానీ దానిని అసత్యంగా నిరూపిస్తున్నాయి. ఎందుకంటే ఈ జీవితం నిరర్థకంగా లేదు. దాని పర్యవసానం ముందుకు రాకపోవటం అనేది మానవ నైజం వాంఛించే దానికి విరుద్ధం.

أَفَرَأَيْتَ مَنِ اتَّخَذَ إِلَٰهَهُ هَوَاهُ وَ
أَضَلَّهُ اللَّهُ عَلَىٰ عِلْمٍ وَخَتَمَ عَلَىٰ سَمْعِهِ وَ
قَلْبِهِ وَجَعَلَ عَلَىٰ بَصَرِهِ غِشَاوَةً ۚ فَمَنْ

23. తన మనోభిరామాన్ని తన ఆరాధ్య దైవంగా చేసుకున్న వానిని నీవు చూశావా? అతని దగ్గర జ్ఞాన సంపద ఉన్నప్పటికీ అల్లాహ్ అతనిని అపమార్గానికి లోను చేశాడు. అతని చెవులపై, అతని హృదయంపై సీలు వేసే

వాడు. అతని నేత్రాలపై పరదా వేసే శాడు. అల్లాహ్ అపమార్గం పట్టించిన తర్వాత ఇక అలాంటి వ్యక్తికి మార్గ దర్శకత్వం వహించగల వాడెవడు? ఏమిటి, మీరు హితబోధను గ్రహించరా?

يَهْدِيهِ مِنْ بَعْدِ اللَّهِ ۚ أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٣﴾

---

కోర్కెను తన ఆరాధ్య దైవంగా చేసుకోవటమంటే అర్థం కోర్కెకు తన జీవితంలో ఎనలేని ప్రాముఖ్యం ఇవ్వటమన్నమాట! ఎవడయితే తన మనోవాంఛకు లోబడి ఆలోచిస్తాడో, తన మనోవాంఛకు లోబడి ఆచరిస్తాడో అతను మనోవాంఛనే తన ఆరాధ్య దైవంగా చేసుకున్నాడు!

మనిషి బుద్ధికి తప్పొప్పులను, ఉచితానుచితాలను తెలుసుకునే సామర్థ్యం ఉంది. కాని ఎవరయితే తన బుద్ధిని తన కోర్కెకు లోబడి ఉండేలా చేస్తాడో అతను సత్యాన్ని గుర్తించలేడు. సత్యంతో కూడుకున్న ప్రతి మాటను అతను తప్పుడు భాష్యాలతో త్రిప్పి కొడతాడు. మనిషి యొక్క ఈ వైఖరి ఎట్టకేలకు బౌద్ధిక శక్తులను నిర్వీర్యం చేస్తుంది. అతని చెవులు మాటలు వింటాయి. కాని వాటి అర్థాలను గ్రహించలేవు. అతని కళ్లు వాస్తవాన్ని చూస్తాయి. కాని అవి గుణపాఠం గ్రహించలేవు. అతని హృదయం సయితం ఒక విషయాన్ని అర్థం చేసుకోగలుగుతుంది. కాని అది అంతరంగంలో అలజడిని రేపదు.

బౌద్ధిక శక్తులను దేవుడు సన్మార్గానికి ప్రవేశ ద్వారంగా చేశాడు. కాని ఎవరయినా ఒక వ్యక్తి తన మనోవాంఛల దాసుడుగా మారి ఆ ద్వారాలనే మూసివేస్తే మరి అతనిలో సన్మార్గం ప్రవేశించే దారేది?

24. వారిలా అంటారు: 'మా ఈ ప్రాపంచిక జీవితం తప్ప మరో జీవితం లేదు. మేము మరణిస్తున్నాము. జీవిస్తు న్నాము. ఈ కాల చక్రమే మమ్మల్ని చంపుతోంది' – అసలు విషయమేమి టంటే, దీని గురించి వారికి బొత్తిగా తెలీదు. వారు కేవలం అనుమానాల అయ్యలుగా మాట్లాడుతున్నారు. 25. వారికి మా స్పష్టమయిన వచనాలను

وَقَالُوا مَا هِيَ إِلَّا حَيَاتُنَا الدُّنْيَا نَمُوتُ
وَنَحْيَا وَمَا يُهْلِكُنَا إِلَّا الدَّهْرُ ۚ وَمَا
لَهُمْ بِذَٰلِكَ مِنْ عِلْمٍ ۖ إِنْ هُمْ إِلَّا
يَظُنُّونَ ﴿٢٤﴾ وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا
بَيِّنَاتٍ مَا كَانَ حُجَّتَهُمْ إِلَّا أَنْ قَالُوا
ائْتُوا بِآبَائِنَا إِنْ كُنْتُمْ صَادِقِينَ ﴿٢٥﴾

قُلِ اللّٰهُ يُحْيِيْكُمْ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ
يَجْمَعُكُمْ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ
فِيْهِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝٢٦ ع

వినిపించినపుడు, 'ఒకవేళ మీరు చెప్పేదే నిజమైతే మా తాతముత్తాతలను బ్రతికించి తీసుకురండి' అని హఠం చేయటం తప్ప వారి వద్ద మరో ఆధారమేదీ ఉండదు. 26. వారికి చెప్పు : 'అల్లాహ్‌యే, మిమ్మల్ని బ్రతికిస్తున్నాడు, తరువాత ఆయనే మిమ్మల్ని చంపుతున్నాడు, తరువాత ఆయనే ప్రళయ దినాన మిమ్మల్ని సమావేశ పరుస్తాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కాని చాలా మంది తెలుసుకోరు.'

---

"ఈ కాలచక్రమే మమ్మల్ని అంతమొందిస్తోంది" – ఇది సామాన్య జనుల మాట కాదు. ఈ రకమయిన మాటలు ప్రముఖులు, మేధావులు చెబుతుంటారు. ఈ మేధావులు తమ బుద్ధికుశలత కారణంగా సమాజానికి ప్రతినిధులుగా వర్ధిల్లుతూ ఉంటారు. అయితే వారి ఈ మాటలు ఊహాస్త్రాలు తప్ప మరేమీ కావు. వారేదో నిజజ్ఞానం కారణంగా ఇలా చేయరు. దీనికి ప్రతిగా ప్రవక్త చెప్పేమాటకు బలమైన ప్రాతిపదిక ఉంటుంది.

మనం అనునిత్యం చూస్తుంటాం – ఒక వ్యక్తికి అసలు ఉనికే ఉండదు. అంతలోనే అతను పుట్టి ఉనికిని చాటుకుంటాడు. ఆ తరువాత అతను మరణిస్తాడు. అంటే ఇక్కడ ప్రతి వ్యక్తికీ జీవితం తరువాత మరణం సంభవిస్తుంది. అలాగే మరణం తర్వాత మళ్లీ జీవితం కూడా లభించనున్నది.

దీనిని బట్టి మరణానంతరం మరో జీవితం ఉందని రూఢీ అవుతోంది. అలాంటప్పుడు రేపు మళ్లీ పుట్టబోతున్న వారిని నేడే పుట్టించమని కోరటం అసంబద్ధం. ఎందుకంటే ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. ప్రస్తుత ప్రపంచంలో రానున్న ప్రపంచ పరిస్థితులను చూపిస్తే పరీక్షకు అర్థమే ఉండదు.

وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ
وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ يَوْمَئِذٍ يَّخْسَرُ
الْمُبْطِلُوْنَ ۝٢٧ وَتَرٰى كُلَّ اُمَّةٍ

27. భూమ్యాకాశాల సార్వభౌమత్వం అల్లాహ్‌కే చెందుతుంది. ఏ రోజున ప్రళయం నెలకొంటుందో ఆనాడు అసత్య వాదులు నష్టంలో ఉంటారు. 28. ప్రతి

جَاثِيَةً ۚ كُلُّ أُمَّةٍ تُدْعَىٰ إِلَىٰ كِتَابِهَا ۚ
الْيَوْمَ تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٨﴾
هَٰذَا كِتَابُنَا يَنطِقُ عَلَيْكُم بِالْحَقِّ ۚ إِنَّا
كُنَّا نَسْتَنسِخُ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٩﴾

సముదాయం మోకాళ్ళపై పడి ఉండటం నీవు చూస్తావు. ప్రతి వర్గం తన కర్మల పత్రం వైపు పిలువబడుతుంది. 'ఈ రోజు మీకు మీరు చేసుకున్నదాని ప్రతిఫలమే ఇవ్వబడుతుంది. 29. ఇదిగో! ఇదే మీ రిజిస్టరు. మీ గురించి ఇది ఉన్నదున్న ట్టుగా సాక్ష్యమిస్తోంది. మీరు చేసేదంతా మేము నమోదు చేయించేవాళ్ళం' (అని వారికి చెప్పబడుతుంది).

---

ఈ ప్రపంచంలో దేవుని ప్రాతిపదికపై నిలబడి ఉన్నవారు సత్యప్రాతిపదికపై ఉన్నట్లే. ఇతరత్రా ప్రాతిపదికలపై ఉన్నవారు అసత్యంపై ఉన్నారని అర్థం. అలాంటి వారికి పరలోకంలో ఏ భూమికా ఉండదు. ఎందుకంటే వారు ఏ వస్తువును ప్రాతిపదికగా భావించారో అసలది ప్రాతిపదికే కాదు. అది వట్టి మోసం. యదార్థం ముందుకు రాగానే అది నిష్క్రమిస్తుంది.

కర్మలను వ్రాయించటమంటే అర్థం కలముతో వ్రాయించటం అని కాదు, అది వాస్తవానికి కర్మలను రికార్డు చేయటం. మనిషి సంకల్పం, అతని మాట, అతని ఆచరణ అంతా ఎంతో ఖచ్చితంగా దేవుని తరఫున రికార్డు చేయబడుతోంది. పరలోకంలో మనిషి పట్ల చేయబడే వ్యవహారం ఈ రికార్డుననుసరించే ఉంటుంది. ఈ రికార్డు తిరుగులేనిది. దానిని ఎవరూ కాదనలేరు.

فَأَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
فَيُدْخِلُهُمْ رَبُّهُمْ فِي رَحْمَتِهِ ۚ ذَٰلِكَ هُوَ
الْفَوْزُ الْمُبِينُ ﴿٣٠﴾ وَأَمَّا الَّذِينَ
كَفَرُوا أَفَلَمْ تَكُنْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ
فَاسْتَكْبَرْتُمْ وَكُنتُمْ قَوْمًا مُّجْرِمِينَ ﴿٣١﴾

30. కనుక విశ్వసించి, సత్క్రియలాచ రించిన వారిని, వారి ప్రభువు తన కారుణ్యంలో చేర్చుకుంటాడు. ఇదే స్పష్ట మయిన సాఫల్యం. 31. మరెవరయితే తిరస్కరించారో (వారితో ఇలా అనబడు తుంది) ; 'ఏమిటి, మా వచనాలు మీకు చదివి వినిపించబడలేదా? కాని మీరు అహంకారం ప్రదర్శించారు. మీరు

---

وَإِذَا قِيلَ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ
وَالسَّاعَةُ لَا رَيْبَ فِيهَا قُلْتُم مَّا
نَدْرِي مَا السَّاعَةُ إِن نَّظُنُّ إِلَّا ظَنًّا
وَمَا نَحْنُ بِمُسْتَيْقِنِينَ ﴿٣٢﴾

అపరాధ జనులు. 32. 'ప్రళయ వాగ్దానం సత్యం. ఆ ఘడియ సంభవించటంలో సందేహమే లేదు' అని మీతో అనబడినపుడు, 'ప్రళయం అంటే ఏమిటో మాకు తెలియదు. కాకపోతే దానికి సంబంధించి మాకు ఊహా మాత్రంగా అనుమాన ముందంతే. అంతకుమించి మాకు ఎలాంటి నమ్మకం లేద'ని మీరు చెప్పేవారు.

---

'అహంకారం' అంటే యిక్కడ భావం దైవానికి ప్రతిగా అహంకారం కాదు, దైవసందేశహరునికి ప్రతిగా అహంకారం. దేవుని మాటను అంగీకరించటం ప్రస్తుత ప్రపంచంలో – క్రియాత్మకంగా దైవసందేశహరుని మాటను అంగీకరించటం వంటిది. కాగా; అహంకారం కలవారు దైవసందేశహరుణ్ణి తమకన్నా అధమునిగా భావిస్తారు. అతని మాటను వినటం, దానిని అంగీకరించటం నామోషీ అనుకుంటారు. అందుకే సందేశహరుని మాటను తేలిగ్గా తీసుకుంటారు. దీనికి భిన్నంగా అహంభావం లేని వారు వెంటనే ఆ మాటను శిరసావహిస్తారు. మొదటి వర్గం వారిపై దైవాగ్రహం విరుచుకుపడితే, రెండవ వర్గం వారిపై దైవకారుణ్యం వర్షిస్తుంది.

ఒక మనిషి సత్యాన్ని తిరస్కరించినప్పుడు, తన తిరస్కారాన్ని సమ్మతమని నిరూపించుకోవటానికి రకరకాల మాటలు కల్పిస్తాడు. అతను ఒక్కోసారి సందేశ ప్రదాతను నమ్మశక్యంకాని వ్యక్తిగా చిత్రీకరిస్తాడు. ఒక్కోసారి సందేశ ప్రదాత అందించే సందేశంలో సందేహాలను లేవనెత్తుతాడు. అయితే ఇవన్నీ నేరప్రవృత్తిగల వ్యక్తి పుర్రెలో పుట్టిన మాటలని, సత్యకాముకుల మదిలో ఇలాంటి ఆలోచనలు రావని ప్రళయ దినాన తేటతెల్లమవుతుంది.

---

وَبَدَا لَهُمْ سَيِّئَاتُ مَا عَمِلُوا وَحَاقَ
بِهِم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٣٣﴾ وَقِيلَ
الْيَوْمَ نَنسَاكُمْ كَمَا نَسِيتُمْ لِقَاءَ
يَوْمِكُمْ هَٰذَا وَمَأْوَاكُمُ النَّارُ وَمَا لَكُم

33. వారి కర్మల చెడుగులన్నీ వారిపై ప్రస్ఫుటం అవుతాయి. వారు ఎగతాళి చేసినదే వారిని చుట్టుముడుతుంది. 34. వారితో ఇలా అనబడుతుంది : 'మీరు ఈనాటి ఈ సమావేశాన్ని విస్మరించినట్లే మేము మిమ్మల్ని విస్మరిస్తాము. ఇక మీ నివాసం నరకమే. ఇక్కడ

مِّن نَّٰصِرِينَ ۝٣٤ ذَٰلِكُم بِأَنَّكُمُ ٱتَّخَذْتُمْ
ءَايَٰتِ ٱللَّهِ هُزُوًا وَغَرَّتْكُمُ ٱلْحَيَوٰةُ
ٱلدُّنْيَا ۚ فَٱلْيَوْمَ لَا يُخْرَجُونَ مِنْهَا وَلَا
هُمْ يُسْتَعْتَبُونَ ۝٣٥

మీకు సహాయపడే వాడెవడూ లేదు.' 35. ఇలా ఎందుకంటే, మీరు దైవ వచనాలను ఎగతాళి చేశారు. ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసపుచ్చింది. కాబట్టి ఈ రోజు వారు దాన్నుండి బయటికి తీయ బడరు. వారి సంజాయిషీ కూడా ఆమో దించబడదు.

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి చెడుకు పాల్పడినప్పుడు ఆ చెడు పరిణామ స్వరూపం వెంటనే ముందుకు రాదు. దాంతో అతని ధైర్యం పెరుగుతుంది. అతని చెడు చేష్టల్ని ఎవరయినా ఎత్తిచూపినప్పుడు వాటి గురించి సీరియస్‌గా ఆలోచించడు. కాని పరలోకంలో అతని చెడుల పర్యవసానం అతని కళ్లముందరే కదలాడుతుంది. అతను తన దుష్కర్మలలో పూర్తిగా చిక్కుకుపోయి ఉంటాడు. ప్రపంచంలో ఏ సత్యాన్ని అతను ఎగతాళి చేసేవాడో, దానిని సత్యమని అంగీకరిస్తాడు.

కాని పరలోకంలో సత్యాన్ని అంగీకరించి ప్రయోజనం ఏమిటి?

فَلِلَّهِ ٱلْحَمْدُ رَبِّ ٱلسَّمَٰوَٰتِ وَرَبِّ
ٱلْأَرْضِ رَبِّ ٱلْعَٰلَمِينَ ۝٣٦ وَلَهُ
ٱلْكِبْرِيَآءُ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ وَ
هُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ۝٣٧ ع

36. కాబట్టి గగనాల ప్రభువు, భువన ప్రభువు, సమస్త లోకాల ప్రభువు అయిన అల్లాహ్‌కే స్తోత్రం శోభాయమానం. 37. గగన భువనాలలో పెద్దరికం ఆయనకే చెందుతుంది. ఆయనే శక్తిమంతుడు, వివేకవంతుడు.

---

ఈ విశ్వం చెప్పలేనంత బ్రహ్మాండమైనది. దీని సృష్టికర్త, అధిపతి కూడా ఎంత మహోన్నతుడంటే, ఆ ఔన్నత్యం వర్ణించతరం కాదు. ఆ మహోన్నతుడు ఏకేశ్వరుడు తప్ప మరొకడు కాదు. గంభీరంగా యోచన చేసే ఏ వ్యక్తి కూడా ఆ ఒక్క దైవాన్ని తప్ప వేరొకరిని ఈ విశ్వానికి ప్రభువుగా ఎంచలేడు. మరి ఈ విశ్వానికి సృష్టికర్త, పాలకుడు, యజమాని ఒక్కడే అయినప్పుడు స్తుతిస్తోత్రాలకు అర్హుడు కూడా ఆయనే కావాలి. మానవుడు తన భక్తీ శ్రద్ధలను ఆయన వైపునకే కేంద్రీకరించాలి. ఆయన్నే తన సర్వస్వంగా నమ్మాలి.

విశ్వం యొక్క ఔన్నత్యానికి, యుక్తికి అనుగుణంగా తన వైఖరిని మలచుకున్న మనిషి వైఖరే సరైనది. విశ్వం ఔన్నత్యంతో, యుక్తితో సమరసం చెందని మనిషి వైఖరి సరైనది కాదు, అదొక మిథ్య. అలాంటి వైఖరి మనిషిని విజయతీరాలకు చేర్చదు.

# 46. అల్ అహ్ఖాఫ్

(ఇసుక దిబ్బలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
حٰمٓ ﴿١﴾ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ
الْعَزِيْزِ الْحَكِيْمِ ﴿٢﴾ مَا خَلَقْنَا السَّمٰوٰتِ
وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ وَ
اَجَلٍ مُّسَمًّى ؕ وَالَّذِيْنَ كَفَرُوْا عَمَّآ
اُنْذِرُوْا مُعْرِضُوْنَ ﴿٣﴾

◆ 1. హా – మీమ్. 2. ఈ గ్రంథం శక్తిశాలి, వివేచనాశీలి (అయిన అల్లాహ్) తరఫున అవతరింపజేయబడినది. 3. మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వస్తువులన్నింటినీ సత్య(లక్ష్య)బద్ధంగా ఒక నిర్ణీత గడువు కొరకు – సృష్టించాము. తిరస్కార వైఖరిని అవలంబించేవారు మాత్రం తమకు భయబోధ చేయుబడే దానిపట్ల విముఖులవుతున్నారు.

---

ఈ విశ్వాన్ని లోతుగా అధ్యయనం చేస్తే అవగతమయ్యే దేమిటంటే; అది సర్వత్రా వివేకం, పరమార్థంతో నిండి ఉంది. ఆదిలో ఎంతో అర్ధవంతంగా, లక్ష్యబద్ధంగా ఉన్న ఈ గొప్ప కర్మాగారం అంతంలో అర్థరహితమెలా అవుతుంది?

సత్యం దృఢమైనది. తిరుగులేనిది. అది విశ్వంలో అన్నిటికన్నా గొప్పశక్తి. అయినప్పటికీ సత్యాన్ని జనుల ముందు సమర్పించినప్పుడు చాలామంది దానిని తిరస్కరిస్తారు ఎందుకని? ఎందుకంటే ప్రస్తుత ప్రపంచంలో జనులకు సత్యం గురించి కేవలం సమాచారం మాత్రమే ఇవ్వబడుతోంది. కాని పరలోకంలో సత్యం నిజమైన సంఘటనగా ప్రజలపై విధించబడుతుంది. సత్యానికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వనివారే ఆ సమయంలో దాని ముందు మోకరిల్లుతారు.

قُلْ اَرَءَيْتُمْ مَّا تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
اَرُوْنِيْ مَاذَا خَلَقُوْا مِنَ الْاَرْضِ اَمْ
لَهُمْ شِرْكٌ فِي السَّمٰوٰتِ ؕ اِيْتُوْنِيْ
بِكِتٰبٍ مِّنْ قَبْلِ هٰذَآ اَوْ اَثٰرَةٍ مِّنْ عِلْمٍ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٤﴾ وَمَنْ اَضَلُّ

4. (ప్రవక్తా!) వారిని అడుగు: 'అల్లాహ్‌ను కాదని మీరు మొరపెట్టుకునే వాటిని గురించి ఎన్నడయినా ఆలోచించారా? వారు భువిలో చేసిందేమిటో నాకు చూపండి? పోనీ గగన సీమల్లో వారికేదన్నా భాగస్వామ్యం ఉన్నదా? మీరు చెప్పేదే నిజమయితే, దీనికి పూర్వం ఉన్న ఏదన్నా గ్రంథంగానీ, చెలామణిలో ఉన్న

مِمَّنْ يَّدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَنْ لَّا
يَسْتَجِيْبُ لَهٗۤ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ وَهُمْ
عَنْ دُعَآىِٕهِمْ غٰفِلُوْنَ ۝
وَاِذَا حُشِرَ النَّاسُ كَانُوْا لَهُمْ اَعْدَآءً
وَّكَانُوْا بِعِبَادَتِهِمْ كٰفِرِيْنَ ۝

ఏదన్నా జ్ఞాన విశేషంగానీ నా వద్దకు తీసుకురండి.' 5. అల్లాహ్‌ను వదలి ప్రళయదినం వరకూ తన పిలుపుకు సమాధానం ఇవ్వలేని వారిని ప్రార్థించే వాని కంటే ఎక్కువ మార్గభ్రష్టుడెవ డుంటాడు? తమను మొరపెట్టుకున్న సంగతి కూడా (కనీసం) వారికి తెలిసి ఉండదు. 6. జనులు సమావేశపరచబడి నపుడు, వారు వారికి శత్రువులై పోతారు. తమను ఆరాధించిన విషయాన్ని వారు నిర్ద్వంద్వంగా త్రోసిపుచ్చుతారు.

---

ప్రఖ్యాత ఖుర్‌ఆన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ ఇక్కడ 'గ్రంథా'న్ని నకలు చేయబడిన ఆధారంగా, "**اثارة من علم**" 'జ్ఞాన విశేషం'గా తీసుకున్నారు. (أي لا دليل لكم لا نقليا ولا عقليا على ذلك)

జ్ఞానానికి రెండే రెండు ముఖ్య కోణాలు. ఒకటి : దివ్యావిష్కృత జ్ఞానం (Revealed Knowledge). అంటే ప్రవక్తల ద్వారా మానవాళికి అందజేయబడే జ్ఞానం అన్నమాట. రెండవది : వ్యవస్థీకృత జ్ఞానం (Established Knowledge). అంటే మానవ పరిశోధనల, అనుభవాల ద్వారా నిరూపితమయిన జ్ఞానం అన్నమాట. ఈ రెండు రకాల జ్ఞానాలలో ఏ ఒక్క జ్ఞానం కూడా విశ్వంలో ఒక్క దైవం తప్ప వేరొకరు దైవత్వానికి అర్హులని చెప్పలేదు. రెండు జ్ఞానాలలో ఏ ఒక్కటి కూడా షిర్క్ (బహుదైవోపాసన, భాగస్వామ్యం) పక్షాన సాక్ష్యం ఇవ్వనప్పుడు, మనిషి కొరకు ఈ బహుదైవోపాసనా విశ్వాసం ఎలా సమంజసమవుతుంది? ఏ వ్యక్తి అయినా నిజ దైవాన్ని వదలి వేరొక వస్తువును ఆశ్రయిస్తే అది అంతిమ దినాన అతనికి సహాయపడదు సరికదా, అతనితో తెగత్రెంపులు చేసుకుంటుంది.

وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ الَّذِيْنَ
كَفَرُوْا لِلْحَقِّ لَمَّا جَآءَهُمْ ۙ هٰذَا سِحْرٌ
مُّبِيْنٌ ۝ اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۗ قُلْ

7. సుస్పష్టమయిన మా వాక్యాలను వారికి చదివి వినిపించినప్పుడు, ఈ సత్య తిరస్కారులు తమ వద్దకు వచ్చిన సత్యం గురించి మాట్లాడుతూ, 'ఇదొక పచ్చి మంత్రజాలమే' అంటారు. 8. అతనే (ముహమ్మదే) స్వయంగా తన తరఫున దీనిని కల్పించుకున్నాడని వారంటు న్నారా? వారితో అను: 'ఒకవేళ నేను

إِنِ افْتَرَيْتُهُ فَلَا تَمْلِكُونَ لِي مِنَ اللَّهِ
شَيْئًا ۖ هُوَ أَعْلَمُ بِمَا تُفِيضُونَ فِيهِ ۖ
كَفَىٰ بِهِ شَهِيدًا بَيْنِي وَبَيْنَكُمْ ۖ وَهُوَ
الْغَفُورُ الرَّحِيمُ ﴿٨﴾

దీనిని నా తరపున కల్పించుకుని ఉంటే, మీరు నన్ను అల్లాహ్ పట్టు నుండి ఏ విధంగానూ కాపాడలేరు. మీరు కల్పించుకునే మాటల గురించి అల్లాహ్కు బాగా తెలుసు. నాకూ – మీకూ మధ్య సాక్షిగా ఆయన ఒక్కడే చాలు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడు.'

---

ప్రాచీన అరేబియాలో ఖుర్ఆన్ సందేశం అందజేయబడినవారు, ఇది తమ పెద్దల (పూర్వీకుల) ధర్మానికి వ్యతిరేకంగా ఉందని చెప్పి దానిని త్రోసి పుచ్చేవారు. ప్రజల మనోమస్తిష్కాలపై వారి పెద్దల ఔన్నత్య భావన ముసురుకుని ఉండటం చేత, వారు పెద్దలు చెప్పిన దానిని శిరసావహించి ఖుర్ఆన్ సందేశం నుండి పలాయనం చిత్తగించేవారు. అయితే ఖుర్ఆన్లోని ఓ ముఖ్యకోణం సాహితీకోణం. ఖుర్ఆన్లోని సాహితీ విలువలను ప్రతి అరబ్బు మనస్ఫూర్తిగా అంగీకరించేవాడు. ఈ రెండవ కోణం నుండి ఖుర్ఆన్ ఔన్నత్యాన్ని తగ్గించేందుకు వారు మరో ఎత్తుగడ వేశారు. దానినే 'మంత్రజాలం' అన్నారు.

కొంతమంది చెప్పే మాటల్లో, ఉపన్యాసాల్లో అసాధారణమైన సాహిత్యం ఉట్టిపడుతుంటుందనేది వాస్తవం. కాని మనిషి పలికే మాటల్లోని సాహిత్యానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఖుర్ఆన్లోని సాహితీ సంపద మానవ అవధులకు మించినది. మానవమేధ దానిని అందుకోజాలదు.

అవతలి పక్షం వ్యక్తి మంకుతనంతో పిడివాదానికి దిగినప్పుడు గుణవంతుడైన వ్యక్తి తన సమయాన్ని వృధా చేయడు. మనిద్దరి వ్యవహారం దైవాధీనం అని చెప్పి ఊరుకుంటాడు. ఇది భయంతో చెప్పిన మాట కాదు, పైగా ఇదొక సమయోచిత చర్య. మనిషి హఠం చేసే వ్యక్తి ముందు మౌనం వహించాడంటే, అతను ఆ తగవుల మారి నుండి తనను కాపాడుకుని తనను తన మనస్సాక్షి ముందు నిలబెట్టుకున్నాడన్న మాట! తద్వారా అతని ఆంతర్యం ప్రకాశమానమవుతుంది.

قُلْ مَا كُنتُ بِدْعًا مِّنَ الرُّسُلِ وَمَا
أَدْرِي مَا يُفْعَلُ بِي وَلَا بِكُمْ ۖ إِنْ أَتَّبِعُ
إِلَّا مَا يُوحَىٰ إِلَيَّ وَمَا أَنَا إِلَّا نَذِيرٌ
مُّبِينٌ ﴿٩﴾ قُلْ أَرَأَيْتُمْ إِن كَانَ مِنْ

9. వారికి చెప్పు : 'నేనే మీ విలక్షణమైన ప్రవక్తను కాను. (రేపు) నా పట్ల ఏం జరుగుతుందో, మీ పట్ల ఏం జరుగుతుందో నాకు తెలియదు. నా వద్దకు పంపబడిన సందేశాన్ని మాత్రమే నేను అనుసరిస్తాను. నేను స్పష్టంగా భయబోధ చేసేవాడను మాత్రమే.' 10. ఇలా చెప్పు

عِنْدِ اللّٰهِ وَكَفَرْتُمْ بِهٖ وَشَهِدَ شَاهِدٌ
مِّنْۢ بَنِيْٓ اِسْرَاۗءِيْلَ عَلٰي مِثْلِهٖ فَاٰمَنَ
وَاسْتَكْبَرْتُمْ ۭ اِنَّ اللّٰهَ لَا يَهْدِي
ع الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝

: 'మీరెప్పుడయినా ఆలోచించారా? ఒకవేళ ఈ ఖుర్ఆన్ అల్లాహ్ తరఫు నుండి ఉంటే, మీరు దీనిని తిరస్కరించి నట్లయితే, ఇస్రాయీల్ వంశీయులలోని ఒక సాక్షి ఇలాంటి ఒక గ్రంథంపై సాక్ష్యం కూడా ఇచ్చి, అతను విశ్వసించి ఉండగా మీరు గర్వాహంకారం ప్రదర్శిస్తే (మీ పరిణామం ఎలా ఉంటుందో ఊహిం చారా?) నిశ్చయంగా అల్లాహ్ దుర్మా ర్గులకు మార్గదర్శకత్వం వహించడు.

---

మక్కా బహుదైవారాధకుల దృష్టిలో యూదులు ధర్మజ్ఞానులుగా ఉండేవారు. యూదులను వారు ప్రవక్తల వంశీయులుగా భావించేవారు. వర్తక ప్రయాణాల సందర్భంగా మక్కా బహుదైవారాధకులకు – యూదులకు మధ్య సమావేశాలు జరుగుతుండేవి.

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) మక్కాలో ఒక వివాదాస్పద వ్యక్తిగా పరిగణించబడుతున్నప్పుడు, కొందరు మక్కా ముష్రిక్కులు యూదులను ఆయన (స) గురించి అడిగారు. అప్పుడు యూదులు; మా గ్రంథాల భవిష్యవాణి ప్రకారం ఈ ప్రాంతంలో ఒక ప్రవక్త రానున్నాడని, బహుశా ఆ ప్రవక్త ఈయనగారే అయి ఉండవచ్చని చెప్పారు. ఈ మాట చెప్పిన యూదు వ్యక్తి పరోక్షంగా ఆయన (స)గారి దైవదౌత్యాన్ని అంగీకరించాడు.

దైవప్రవక్త దైవగ్రంథాన్ని తీసుకువస్తారన్న సంగతి చరిత్ర ద్వారా రుజువవు తుంది. బనూ ఇస్మాయీల్ (ఇస్మాయీల్ సంతతి)లో ఒక ప్రవక్త ఉదయించనున్నారని పూర్వకాలపు గ్రంథాలలో ఉంది. ఆ ప్రవక్తే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం). ఆ ప్రవక్త లక్షణాల గురించి ఆకాశ గ్రంథాలలో వివరించినదంతా అచ్చుగుద్దినట్లుగా ముహమ్మద్ ప్రవక్త (స)లో ఉండేది. అయినప్పటికీ అంతిమ దైవప్రవక్త (స)ను ప్రజలు నిరాకరించారంటే దానికి సమంజసమైన కారణమేదీ లేదు. తమ కంటికి ఒక సామాన్య మనిషిగా కనిపిస్తున్న వ్యక్తిని ప్రవక్తగా ఒప్పుకోవటానికి వారి అహం అడ్డుపడింది. ఆ అహంభావం చేతనే వారు తిరస్కారానికి ఒడిగట్టారు.

సత్యం ముందుకు వచ్చినప్పుడు అహంభావంతో నకారాత్మకంగా స్పందించే వారెవరయినాసరే, వారి ఆలోచనలు నిత్యం పెడదారిలోనే సాగుతుంటాయి. సరైన దిశలో ఆలోచించి మార్గదర్శకత్వం పొందే యోగం వారికి ఉండదు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا لَوْ
كَانَ خَيْرًا مَّا سَبَقُونَا إِلَيْهِ ۚ وَإِذْ لَمْ
يَهْتَدُوا بِهِ فَسَيَقُولُونَ هَٰذَا إِفْكٌ
قَدِيمٌ ⑪

11. సత్య తిరస్కారులు విశ్వాసుల గురించి ఇలా అంటున్నారు: 'ఒకవేళ అందులో (ఇస్లాంలో) మంచి అనేదే ఉంటే, దాన్ని అవలంబించే విషయంలో వాళ్ళు మాకన్నా ముందుకుపోయే వారు కాదు.' వారెలాగూ దీనిద్వారా మార్గ దర్శకత్వం పొందలేదు కాబట్టి 'ఇదొక పురాతన అబద్ధం' అంటూ తేలిగ్గా కొట్టివేస్తారు.

---

తొలి దశలో మహాప్రవక్త (సఅసం) సందేశాన్ని స్వీకరించి, సహచరులుగా మారిన వారిలో బలహీన వర్గాలవారు, పేదవర్గాల వారే అత్యధికులు. ఉదాహరణకు: హజ్రత్ బిలాల్, అమ్మార్, సుహైబ్, ఖబ్బాబ్ తదితరులు బడుగు వర్గాలవారే. అరేబియాలోని కులీనులు కూడా ఆయన(స) సందేశాన్ని స్వాగతించారు. ఉదాహరణకు : అబూబకర్, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, అలీ బిన్ అబీ తాలిబ్ ప్రభృతులు. కాని ఆయన వ్యతిరేకులు కేవలం బలహీన వర్గాలవారినే ప్రస్తావిస్తున్నారు. కారణ మేమిటంటే మనిషి మంకుతనం పెరిగిపోయినప్పుడు అతని కంటికి బలహీనతలే కనిపిస్తాయి గాని మంచితనం కనిపించదు.

మరో ముఖ్య విషయం ఏమిటంటే వెనుకటి ప్రవక్తలు అందజేసిన సందేశాన్నే అంతిమ దైవప్రవక్త (సఅసం) అందజేశారు. ఆయన (స) ఒక శాశ్వత సత్యాన్ని తీసుకువచ్చారు. దీనిని వ్యతిరేకించేవారు "ఇది అనాదిగా వస్తున్న సత్యమే"అని కూడా అనగలిగేవారు. కాని వారలా అనకుండా "ఇదొక పాతకాలపు అబద్ధం" అని చెప్పారు. అన్యాయంతో కూడిన ఈ వైఖరి అనాదిగా వస్తున్నదే – గత కాలపు ప్రజలలోనూ ఈ ధోరణి ఉండేది. ఈ కలి కాలపు ప్రజలలోనూ ఉంది.

وَمِن قَبْلِهِ كِتَابُ مُوسَىٰ إِمَامًا
وَرَحْمَةً ۚ وَهَٰذَا كِتَابٌ مُّصَدِّقٌ
لِّسَانًا عَرَبِيًّا لِّيُنذِرَ الَّذِينَ ظَلَمُوا
وَبُشْرَىٰ لِلْمُحْسِنِينَ ⑫ إِنَّ الَّذِينَ

12. ఇంతకు మునుపు మూసా గ్రంథం మార్గదర్శినిగా, కారుణ్య వాహినిగా ఉండేది. కాగా; అరబీ భాషలో ఉన్న ఈ గ్రంథం (ఖుర్ఆన్) దానిని ధ్రువపరుస్తోంది–తద్వారా దుర్మార్గులను హెచ్చరించటానికి, సదాచార సంపన్నులకు శుభవార్త వినిపించటానికి! 13. నిశ్చయంగా ఎవరయితే 'అల్లాహ్‌యే మా

ప్రభువు' అని పలికి, తరువాత దానిపై
నిలకడగా ఉన్నారో, వారికెలాంటి
భయంగానీ, దుఃఖంగానీ ఉండదు. 14.
వారే స్వర్గవాసులు. వారందులో శాశ్వ
తంగా ఉంటారు. ఇది వారు చేసుకున్న
సదాచారాలకు తగిన ప్రతిఫలం.

قَالُوْا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسْتَقَامُوْا فَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَ لَا هُمْ يَحْزَنُوْنَ ۝ اُولٰٓئِكَ
اَصْحٰبُ الْجَنَّةِ خٰلِدِيْنَ فِيْهَا ۚ جَزَآءًۢ
بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ۝

ఖుర్ఆన్ సత్యబద్ధమైన గ్రంథం అనటానికి ఒక తార్కాణం ఏమిటంటే వెనుకటి ఆకాశ గ్రంథాలు దీనికి సంబంధించి భవిష్యవాణి చెప్పాయి. ఈ భవిష్య వచనాలు నేటికీ తౌరాత్, ఇంజీల్ గ్రంథాలలో ఉన్నాయి. ఈ విధంగా ఖుర్ఆన్ తన వెనుకటి ఆకాశ గ్రంథాలకు ధ్రువీకరణగా ఉంది. అది ఆ గ్రంథాల భవిష్యవాణిని నిజమని నిరూపించింది. ఖుర్ఆన్ దైవగ్రంథం అనటానికి ఇదొక మచ్చుతునక.

"قالوا ربنا الله ثم استقاموا" గురించి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఏమంటారంటే; ధార్మిక విధులను నిర్వర్తించటంపై స్థిరంగా ఉండాలి.

(ثم استقاموا علي اداء فرائضه، تفسیر ابن کثیر) విశ్వాసం (ఈమాన్) అనేది ఒక పవిత్ర ఒడంబడిక. మనిషి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయి. ఒక వైఖరి విశ్వాసానికి (ఈమాన్‌కు) అనుగుణంగా ఉంటే, మరొకవైఖరి విశ్వాసానికి వ్యతిరేకంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితిలో తన విశ్వాసానికి అనుగుణంగా వ్యవహరించిన వ్యక్తి దైవంతో చేసిన వాగ్దానంపై స్థిరంగా ఉన్నాడన్నమాట. ఈ ఒప్పందానికి కట్టుబడని వ్యక్తి సహన స్థయిర్యాలను కనబరచటంలో విఫలుడయ్యాడు.

సహన స్థయిర్యాలు కనబరచనివారు అన్యాయపరులు, ఆత్మద్రోహులు. వారి విశ్వాస ప్రకటన వారికెలాంటి ప్రయోజనం కలిగించదు. సహన స్థయిర్యాలకు ప్రతిరూపంగా నిలిచిన వారే స్వర్గంలోని శాశ్వత ఉద్యానవనాలలో వసింపజేయ బడటానికి అర్హులు.

15. తన తల్లిదండ్రుల యెడల ఉత్త
మంగా ప్రవర్తించమని మేము మానవు
నికి తాకీదు చేశాము. అతని తల్లి
అతనిని బాధను భరిస్తూనే తన కడుపులో
మోసింది. బాధను భరిస్తూనే అతనిని
ప్రసవించింది. అతనిని గర్భస్థ శిశువుగా
మోయటానికిగాని, అతని పాలు విడి
పించటానికి గాని ముప్ఫయి మాసాలు
పట్టింది. కడకు అతను పూర్తి పరిపక్వ

وَوَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ اِحْسٰنًا ؕ
حَمَلَتْهُ اُمُّهٗ كُرْهًا وَّوَضَعَتْهُ كُرْهًا ؕ
وَحَمْلُهٗ وَفِصٰلُهٗ ثَلٰثُوْنَ شَهْرًا ؕ حَتّٰٓى
اِذَا بَلَغَ اَشُدَّهٗ وَ بَلَغَ اَرْبَعِيْنَ
سَنَةً ۙ قَالَ رَبِّ اَوْزِعْنِيْٓ اَنْ اَشْكُرَ

نِعْمَتَكَ الَّتِيْٓ اَنْعَمْتَ عَلَيَّ وَعَلٰي وَالِدَيَّ
وَاَنْ اَعْمَلَ صَالِحًا تَرْضٰىهُ وَاَصْلِحْ لِيْ
فِيْ ذُرِّيَّتِيْ ۚ اِنِّيْ تُبْتُ اِلَيْكَ وَاِنِّيْ مِنَ
الْمُسْلِمِيْنَ ﴿١٥﴾ اُولٰۗىِٕكَ الَّذِيْنَ نَتَقَبَّلُ
عَنْهُمْ اَحْسَنَ مَا عَمِلُوْا وَنَتَجَاوَزُ عَنْ
سَيِّاٰتِهِمْ فِيْٓ اَصْحٰبِ الْجَنَّةِ ۭ وَعْدَ
الصِّدْقِ الَّذِيْ كَانُوْا يُوْعَدُوْنَ ﴿١٦﴾

తకు, నలుబది ఏండ్ల ప్రాయానికి చేరుకున్నప్పుడు ఇలా విన్నవించుకున్నాడు : 'నా ప్రభూ! (నన్ను వినయశీలిగా ఉంచు). నీవు నాపైనా, నా తల్లిదండ్రులపైనా కురిపించిన అనుగ్రహ భాగ్యాలకు గాను నీకు కృతజ్ఞుడనై ఉండేలా, నీ ప్రసన్నతను బడసే సత్కార్యాలు చేసేలా నాకు తోడ్పాటు నందించు. నా కొరకు నా సంతానాన్ని కూడా సజ్జనులుగా తీర్చిదిద్దు. నేను చిత్తశుద్ధితో నీ వైపునకే మరలుతున్నాను. నీ విధేయతకు తలఒగ్గిన వారిలో నేనూ ఒకణ్ణి.'
16. ఇలాంటి వారి సదాచరణలనే మేము సమ్మతించి ఆమోదిస్తాము. వారి తప్పులను ఉపేక్షిస్తాము. వారు స్వర్గవాసులలో ఉంటారు. ఇది వారికి చేయబడిన నిజమయిన వాగ్దానం.

---

ఒక తల్లి – ఒక తండ్రి ద్వారా మానవ సంతతి ఉనికిలోకి వస్తుంది. తల్లిదండ్రులే మనిషిని పెంచి పెద్దవాణ్ణి చేస్తారు. ఇది ఒక విధంగా మనిషి శిక్షణకు ఉద్దేశించిన ప్రాకృతిక వ్యవస్థ. మనిషిలో హక్కులు– బాధ్యతల స్పృహ కలిగించటానికి, తనకు ఉపకారం చేసిన వారి పట్ల ఉపకార భావంతో మెలగాలన్న సద్భావనను సృజించటానికి ఈ రకమయిన ఏర్పాటు చేయటం జరిగింది. ఇది మనిషిలో ఒకే సమయంలో రెండు రకాల భావాలను సృజిస్తుంది. ఒకటి: సాటి మానవుల హక్కులను గుర్తించి, వాటిని నెరవేర్చటం. రెండు: తనకు ఉనికి నిచ్చి, ఉత్తమ జీవిగా మలచిన సృష్టికర్త హక్కులను నెరవేర్చటం.

ఎవరయితే ప్రకృతి అధ్యాపకుని నుండి పాఠం నేర్చుకుంటారో, మరెవరయితే తమ తల్లిదండ్రులు మొదలుకుని ఎల్లరి హక్కులను నెరవేర్చాలన్న విషయాన్ని గ్రహిస్తారో –అలాంటివారే పరలోకంలో దేవుని శాశ్వత కరుణానుగ్రహాలకు హక్కుదారులుగా ఖరారవుతారు.

وَالَّذِيْ قَالَ لِوَالِدَيْهِ اُفٍّ لَّكُمَآ
اَتَعِدٰنِنِيْٓ اَنْ اُخْرَجَ وَقَدْ خَلَتِ

17. మరెవడయితే తన తల్లిదండ్రులతో, 'నేను మీతో విసుగెత్తి పోయాను. నేను మళ్లీ (గోరీ నుండి) లేపబడతానని మీరు

الْقُرُونُ مِن قَبْلِي وَهُمَا يَسْتَغِيثَانِ
اللَّهَ وَيْلَكَ آمِنْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ
فَيَقُولُ مَا هَٰذَا إِلَّا أَسَاطِيرُ
الْأَوَّلِينَ ﴿١٧﴾ أُولَٰئِكَ الَّذِينَ حَقَّ
عَلَيْهِمُ الْقَوْلُ فِي أُمَمٍ قَدْ خَلَتْ مِن
قَبْلِهِم مِّنَ الْجِنِّ وَالْإِنسِ إِنَّهُمْ
كَانُوا خَاسِرِينَ ﴿١٨﴾

నన్ను అదేపనిగా భయపెడతారా? వాస్తవానికి నాకు పూర్వం ఎన్నో సముదాయాలు గతించాయి' అని అంటాడో (అతని పెడసరి ధోరణికి సమాధానంగా) వారిరువురూ అల్లాహ్‌కు నివేదించుకుంటూ; 'నీ పాడుగానూ! నువ్వు విశ్వసించరా! అల్లాహ్ వాగ్దానం సత్యమయిందిరా!' అంటారు. దానికతను, 'అంతా వట్టిదే. ఇవన్నీ పూర్వీకుల కట్టుకథలు' అంటాడు. 18. ఇలాంటి వారిపై (శిక్షా) వాక్కు రూఢీ అయింది. వీరికి పూర్వం గడచిన జిన్నుల, మానవ వర్గాల్లోనే వీరూ చేరిపోతారు. నిశ్చయంగా వీరు నష్టంలో పడిపోయినవారే.

---

తల్లిదండ్రుల యెడల విధేయతా భావంతో మెలిగే సంతానం – సాధారణంగా దేవుని యెడల కూడా విధేయతాభావం కలిగి ఉంటుంది. దీనికి భిన్నంగా అవిధేయులైన పిల్లలు యుక్తవయస్సుకు చేరుకునేసరికి తల్లిదండ్రుల మాటను ఎదిరిస్తారు. ఎన్నో కష్టాలకు ఓర్చుకుంటూ తమను ప్రయోజకుల్ని చేసిన కన్నవారినే మరచిపోతారు.

ఈ ప్రపంచంలో తల్లిదండ్రులను మించిన శ్రేయోభిలాషులు ఎవరూ ఉండరు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే ఏ సలహా అయినా నిస్వార్థమైనదై ఉంటుంది. అందుకే మనిషి సజ్జనులైన తన తల్లిదండ్రుల సలహాలను గౌరవించాలి. సజ్జనులైన తన మాతాపితల సలహాను ఖాతరు చేయనివాడు తన ఈ వైఖరి ద్వారా కఠినాత్ముడనని, కర్కశుడనని నిరూపించుకుంటున్నాడన్నమాట! ఇలాంటి వారే అందరికన్నా ఎక్కువగా నష్టపోయేవారు.

وَلِكُلٍّ دَرَجَاتٌ مِّمَّا عَمِلُوا وَ
لِيُوَفِّيَهُمْ أَعْمَالَهُمْ وَهُمْ
لَا يُظْلَمُونَ ﴿١٩﴾ وَيَوْمَ يُعْرَضُ الَّذِينَ
كَفَرُوا عَلَى النَّارِ أَذْهَبْتُمْ طَيِّبَاتِكُمْ فِي

19. ప్రతి ఒక్కరికీ వారి ఆచరణలను బట్టి తరగతులుంటాయి – వారి ఆచరణలకు తగ్గ ప్రతిఫలం అల్లాహ్ వొసగటానికే (ఈ తరగతులు). వారికి ఎలాంటి అన్యాయం జరగదు. 20. సత్యతిరస్కారులు నరకాగ్ని ముందుకు తేబడినపుడు (వారితో ఇలా అనబడుతుంది), మీరు మీ

మంచి వస్తువులను ప్రాపంచిక జీవితం లోనే పొందారు. వాటిని అక్కడే అనుభ వించారు. కాబట్టి ఈ రోజు మీకు పరాభవంతో కూడిన శిక్ష విధించబడు తుంది. ఎందుకంటే మీరు ప్రపంచంలో అకారణంగా అహంకారం చూపేవారు. ఇంకా ఎందుకంటే మీరు అవిధేయు లుగా ప్రవర్తించేవారు.

حَيَاتِكُمُ الدُّنْيَا وَاسْتَمْتَعْتُمْ بِهَا ۚ
فَالْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُونِ بِمَا
كُنْتُمْ تَسْتَكْبِرُونَ فِي الْأَرْضِ بِغَيْرِ
الْحَقِّ وَبِمَا كُنْتُمْ تَفْسُقُونَ ﴿٢٠﴾ ع

---

ఒక వ్యక్తి ముందు సత్యం వచ్చినప్పుడు అతను ప్రాపంచిక స్వలాభం దృష్ట్యా దానిని స్వీకరించడు. దీని భావమేమిటంటే, అతను పరలోకానికి ప్రతిగా ప్రపంచానికి ప్రాముఖ్యం ఇచ్చాడు. అతను పరలోక వస్తువుల కన్నా ప్రాపంచిక వస్తువులను ఇష్టపడ్డాడు.

అదే విధంగా తాను పెద్దవాణ్ణి అనే భావన మనిషిని ఎంతగానో ఆనందాన్ని స్తుంది. తన పెద్దరికాన్ని పణంగాపెట్టి సత్యాన్ని స్వీకరించవలసిన తరుణం ఆసన్నమై నప్పుడు మనిషి గనక తన పెద్దరికం కొరకు ప్రాకులాడితే, అప్పుడు కూడా అతను ప్రాపంచిక వస్తువులకు ప్రాముఖ్యం ఇచ్చినవాడవుతాడు, పరలోకాన్ని లక్ష్యపెట్టని వాడవుతాడు.

ప్రాపంచిక ప్రయోజనాల కోసం పారలౌకిక ప్రయోజనాలను నిర్లక్ష్యం చేసిన ఇలాంటి వారంతా పరలోకంలో అవమానకరమయిన యాతనను చవిచూస్తారు. ఎవరెంతగా చేసుకున్నారో అంతగానే పరలోకంలో ఫలితం పొందుతారు.

21. ఆద్ సోదరుడు (అయిన హూద్)ను జ్ఞప్తికి తెచ్చుకోండి. అతను తన జాతి వారిని ఇసుక దిబ్బల వద్ద భయబోధ చేశాడు. భయబోధ చేసేవారు అతనికి పూర్వం కూడా గతించారు; అతని తరు వాత కూడా వచ్చారు.(అతనిలా బోధిం చాడు):'అల్లాహ్‌ను తప్ప మీరు వేరిత రులను ఆరాధించకండి. ఒక మహా గడ్డు దినమున మీపై విరుచుకుపడే శిక్ష గురించి నేను భయపడుతున్నాను.' 22. దానికి వారిలా అన్నారు: 'ఏమిటి, మా ఆరాధ్య దైవాల నుండి మమ్మల్ని దూరం

وَاذْكُرْ أَخَا عَادٍ ۗ إِذْ أَنْذَرَ قَوْمَهُ
بِالْأَحْقَافِ وَقَدْ خَلَتِ النُّذُرُ مِنْ
بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهِ أَلَّا تَعْبُدُوا
إِلَّا اللَّهَ ۗ إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ
يَوْمٍ عَظِيمٍ ﴿٢١﴾ قَالُوا أَجِئْتَنَا لِتَأْفِكَنَا
عَنْ آلِهَتِنَا ۚ فَأْتِنَا بِمَا تَعِدُنَا إِنْ كُنْتَ

مِنَ الصّٰدِقِيْنَ ﴿۲۲﴾ قَالَ اِنَّمَا الْعِلْمُ
عِنْدَ اللّٰهِ ۖ وَاُبَلِّغُكُمْ مَّاۤ اُرْسِلْتُ بِهٖ
وَلٰكِنِّيْۤ اَرٰىكُمْ قَوْمًا تَجْهَلُوْنَ ﴿۲۳﴾

చేయడానికేనా నువ్వు వచ్చింది? ఒకవేళ నీవు చెప్పేదే నిజమయితే, నీవు వాగ్దానం చేస్తున్నదానిని మాపైకి తీసుకురా?' 23. అతనిలా అన్నాడు: 'దాని జ్ఞానం మాత్రం అల్లాహ్ వద్దనే ఉంది. నాకిచ్చి పంప బడిన సందేశాన్ని మాత్రమే నేను మీకు అందజేస్తున్నాను. కాని మీరు మాత్రం నాకు మరీ మూర్ఖజనంలా కనిపిస్తు న్నారు.'

---

ఆద్ జాతివారు దక్షిణ అరేబియాలో నివసించేవారు. ఆ ప్రాంతాన్ని ఇప్పుడు 'అల్ రిబఅల్ ఖాలీ' అంటున్నారు. ఈ జాతి అప్పట్లో ఎంతగానో ప్రగతి సాధిం చింది.కాని వారి ప్రగతీవికాసాలు వారిని అలసత్వానికి, తలబిరుసుతనానికి లోను చేశాయి. అప్పుడు అల్లాహ్ ఆ జాతిలో నుండే హూద్ అనే వ్యక్తిని ప్రవక్తగా చేసి వారి వద్దకు పంపాడు. దైవప్రవక్త హూద్ తన జాతివారికి భయబోధ చేశారు. కాని వారు దిద్దుబాటుకు సిద్ధం కాలేదు. వారు తమ ప్రవక్త పట్ల మూర్ఖంగా ప్రవర్తించారు. ఎట్టకేలకు వారు దైవాగ్రహానికి లోనయ్యారు. సస్యశ్యామలమైన వారి ప్రదేశమంతా కటిక ఎడారి ప్రదేశంగా మారిపోయింది.

فَلَمَّا رَاَوْهُ عَارِضًا مُّسْتَقْبِلَ
اَوْدِيَتِهِمْ ۙ قَالُوْا هٰذَا عَارِضٌ
مُّمْطِرُنَا ۚ بَلْ هُوَ مَا اسْتَعْجَلْتُمْ بِهٖ ۚ
رِيْحٌ فِيْهَا عَذَابٌ اَلِيْمٌ ﴿۲۴﴾ تُدَمِّرُ كُلَّ
شَيْءٍۢ بِاَمْرِ رَبِّهَا فَاَصْبَحُوْا لَا يُرٰۤى اِلَّا
مَسٰكِنُهُمْ ۚ كَذٰلِكَ نَجْزِي الْقَوْمَ
الْمُجْرِمِيْنَ ﴿۲۵﴾

24. ఆ విపత్తు కారుమేఘం రూపంలో తమ లోయవైపు రావటం చూసి వారు 'ఇది మాపై కురవటానికి వస్తున్న మబ్బుతునక' అన్నారు. కానే కాదు. వాస్తవానికి అది మీరు తొందరపెట్టిన ప్రమాద సంకేతం! అదొక పెనుగాలి. అందులో వ్యధాభరితమయిన శిక్ష అంతర్లీనమై ఉంది. 25. అది తన ప్రభువు అనుజ్ఞతో ప్రతి దానిని పెకలించి వేస్తుంది. తరువాత జరిగిందేమిటంటే; వారి ఇండ్లు తప్ప అక్కడేమీ కానరాలేదు. అపరాధ జనులకు మేము జరిపే శాస్తి ఇలాగే ఉంటుంది.

---

విపత్కరమైన మేఘాన్ని ఆద్ జాతివారు వర్షపు మేఘంగా తలపోశారు. ఆ శిక్షా మేఘం వారి బస్తీలపై విరుచుకుపడి శిథిలాలుగా మార్చివేసే వరకూ వారు

దాని వాస్తవికతను తెలుసుకోలేకపోయారు. మనిషి ఎంత పెద్ద దుర్మార్గుడంటే, వాడు ఒక్క క్షణం ముందు వరకూ సత్యాన్ని ఒప్పుకోడు. ఒప్పుకోవలసిన గడియ దాటిపోయిన మీదటే అతను సత్యాన్ని ఒప్పుకుంటాడు.

وَلَقَدْ مَكَّنّٰهُمْ فِيْمَآ اِنْ مَّكَّنّٰكُمْ فِيْهِ وَ
جَعَلْنَا لَهُمْ سَمْعًا وَّ اَبْصَارًا وَّ اَفْئِدَةً ۖ
فَمَآ اَغْنٰى عَنْهُمْ سَمْعُهُمْ وَلَآ اَبْصَارُهُمْ
وَ لَآ اَفْئِدَتُهُمْ مِّنْ شَيْءٍ اِذْ كَانُوْا
يَجْحَدُوْنَ ۙ بِاٰيٰتِ اللّٰهِ وَحَاقَ بِهِمْ مَّا
كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۟ وَ لَقَدْ
اَهْلَكْنَا مَا حَوْلَكُمْ مِّنَ الْقُرٰى وَصَرَّفْنَا
الْاٰيٰتِ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۟ فَلَوْ
لَا نَصَرَهُمُ الَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِ
اللّٰهِ قُرْبَانًا اٰلِهَةً ۖ بَلْ ضَلُّوْا عَنْهُمْ ۚ وَ
ذٰلِكَ اِفْكُهُمْ وَمَا كَانُوْا يَفْتَرُوْنَ ۟

26. పలు విషయాలలో మేము మీకు ఇవ్వని శక్తిని వారికి ఇచ్చాము. మేము వారికి చెవులిచ్చాము, కళ్ళిచ్చాము. హృదయాలిచ్చాము. కాని వారు దైవ సూచనలను తిరస్కరించిన కారణంగా వారి చెవులు, కళ్లు, వారి హృదయాలు వారికేవిధంగానూ ఉపయోగ పడలేదు. చివరకు వారు పరిహసించినదే వారిని ముట్టడించింది. 27. మేము మీ చుట్టుప్రక్కల ఉన్న పురములను కూడా ధ్వంసం చేశాము. వారు తమ ధోరణిని మానుకుంటారేమోనని మేము మాటిమాటికీ మా సూచనలను చూపించాము. 28. దైవ సామీప్యం పొందే ఉద్దేశంతో వారు అల్లాహ్‌ను వదలి ఆశ్రయించిన వారి ఆరాధ్య దైవాలు వారికి ఎందుకు సహాయపడలేదు? పైగా వారంతా వీళ్ళ నుండి అదృశ్యమైపోయారు. నిజానికి అదంతా వారి అసత్యం! వారి అభూత కల్పన!!

---

ఖురైషు సర్దారులకు లభించిన ప్రాపంచిక ప్రాభవం వారిని తలబిరుసులుగా మార్చింది. మీ పొరుగు వారైన ఆద్‌జాతి వారిని చూసైనా గుణపాఠం గ్రహించండి, సాంస్కృతికంగా వారు మీకన్నా ఎక్కువ అభివృద్ధినే సాధించారు. అయినప్పటికీ దైవశిక్ష విరుచుకుపడినప్పుడు వారి వైభవమంతా సర్వనాశనమైపోయిందని కురైషులకు జ్ఞాపకం చేయటం జరిగింది.

మనిషి ఎంతగా ఎగిరెగిరి పడినా అతను దేవుని గొప్పతనం ముందు చిన్నవాడే. ఈ ప్రాపంచిక వ్యవస్థలో సయితం మనిషి పదేపదే మరో మనిషి ఎదుట చిన్నవాడుగా మసలు కోవలసిన పరిస్థితి వస్తుంటుంది. ఈ రకమయిన సంఘటనలన్నీ దైవనిదర్శనాలే. మనిషి గనక ఈ నిదర్శనాల ద్వారా గుణపాఠం

నేర్చుకున్నట్లయితే అంతమ దినాన 'చిన్నవాడు'గా చేయబడే ముందే ఎలా ఒదిగి ఉండాలో తెలిసివస్తుంది.

మనిషి ముందు వివిధ సంఘటనలు దైవనిదర్శనాలుగా తారసపడు తుంటాయి. కాని అతను వాటిపట్ల గుడ్డివాడుగా, చెవిటివాడుగా ప్రవర్తిస్తాడు. అతను వాటి ద్వారా పాఠం గ్రహించటానికి సిద్ధమవడు.

29. (ప్రవక్తా!) మేము జిన్నుల సమూహం ఒకదానిని నీ వైపు తీసుకు వచ్చినపుడు, వారు ఖుర్ఆన్ వినసాగారు. వారు అతనిని సమీపించినపుడు, 'నిశ్శ బ్దంగా ఉండండి' అన్నారు. ఖుర్ఆన్ పఠనం పూర్తయిన తరువాత వారు, భయబోధ చేసేవారుగా తమ జాతివారి వద్దకు తిరిగి వెళ్ళారు. 30. వారిలా అన్నారు : 'మా జాతి వారలారా! మూసా తరువాత అవతరింప జేయబడిన ఒక గ్రంథాన్ని మేము విన్నాము. అది తనకు పూర్వం ఉన్న గ్రంథాలన్నింటినీ సత్యమని ధ్రువీకరిస్తోంది. అది సత్యం వైపునకు, రుజుమార్గం వైపునకు దారి చూపుతోంది. 31.ఓ మా జాతివారలారా! అల్లాహ్ వైపునకు పిలిచేవాని సందేశాన్ని స్వీకరిం చండి. అతనిని విశ్వసించండి. అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు. వ్యధాభరిత మయిన యాతన నుండి మిమ్మల్ని కాపాడుతాడు. 32. అల్లాహ్ వైపు పిలిచే వాని పిలుపుకు స్పందించనివాడు భువిలో ఆయన అదుపాజ్ఞల నుండి తప్పించుకుపోలేడు. అల్లాహ్ తప్ప అతనికి సాయం చేసేవాడు కూడా ఎవడూ ఉండడు. ఇలాంటివారే స్పష్ట మయిన అపమార్గానికి లోనై ఉన్నారు.'

وَ اِذْ صَرَفْنَآ اِلَيْكَ نَفَرًا مِّنَ الْجِنِّ
يَسْتَمِعُوْنَ الْقُرْاٰنَ ۚ فَلَمَّا حَضَرُوْهُ
قَالُوْٓا اَنْصِتُوْا ۚ فَلَمَّا قُضِيَ وَلَّوْا اِلٰى
قَوْمِهِمْ مُّنْذِرِيْنَ ﴿٢٩﴾ قَالُوْا يٰقَوْمَنَآ اِنَّا
سَمِعْنَا كِتٰبًا اُنْزِلَ مِنْۢ بَعْدِ مُوْسٰى
مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ يَهْدِيْٓ اِلَى
الْحَقِّ وَ اِلٰى طَرِيْقٍ مُّسْتَقِيْمٍ ﴿٣٠﴾
يٰقَوْمَنَآ اَجِيْبُوْا دَاعِيَ اللّٰهِ وَاٰمِنُوْا بِهٖ
يَغْفِرْ لَكُمْ مِّنْ ذُنُوْبِكُمْ وَيُجِرْكُمْ مِّنْ
عَذَابٍ اَلِيْمٍ ﴿٣١﴾ وَمَنْ لَّا يُجِبْ دَاعِيَ
اللّٰهِ فَلَيْسَ بِمُعْجِزٍ فِي الْاَرْضِ وَلَيْسَ
لَهٗ مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءُ ۚ اُولٰٓئِكَ فِيْ
ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٣٢﴾

దైవదౌత్యం లభించిన 10వ ఏట అంతిమ దైవప్రవక్త (సఅసం) గారి పరిస్థితులు మక్కాలో మరీ విషమించాయి. ఆ సమయంలో ఆయన (స) మక్కా నుండి తాయఫ్ నగరానికి పయనమయ్యారు. బహుశా తాయెఫ్ జనులయినా తన సందేశాన్ని స్వాగతిస్తారేమోనని ఆశించారాయన. కాని అక్కడి జనులు కూడా ఆయన పట్ల చాలా అవమానకరంగా ప్రవర్తించారు. తిరుగు ప్రయాణంలో ఆయన (స) రాత్రిపూట నఖ్లా అనేచోట విడిది చేశారు. అక్కడ ఆయన (స) నమాజులో ఖుర్ఆన్ పారాయణం చేస్తుండగా జిన్నుల సమూహం ఒకటి ఆ పారాయణాన్ని విని, అప్పటి కప్పుడే దానిని విశ్వసించింది. ఒక వర్గం ఖుర్ఆన్‌ను త్రోసిపుచ్చుతున్న సమయంలోనే మరో వర్గం ఖుర్ఆన్‌ను స్వీకరించింది. కేవలం స్వీకరించటమేకాదు, దాని ప్రచారానికి కూడా సిద్ధమయింది.

దైవసందేశహరుని మాటను త్రోసిపుచ్చటమంటే ఒక విధంగా దైవప్రణాళికను త్రోసిపుచ్చటమే. అయితే దైవప్రణాళికను త్రోసి పుచ్చటం మనిషి తరం కాదు. ఇలాంటి దుస్సాహసానికి ఒడిగట్టిన వారు స్వయంగా కాలగర్భంలో కలసిపోయారు. దైవప్రణాళిక మాత్రం అమలు జరిగి తీరుతుంది.

أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ الَّذِي خَلَقَ
السَّمَاوَاتِ وَالْأَرْضَ وَلَمْ يَعْيَ بِخَلْقِهِنَّ
بِقَادِرٍ عَلَىٰ أَنْ يُحْيِيَ الْمَوْتَىٰ ۚ بَلَىٰ إِنَّهُ
عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٣٣﴾ وَيَوْمَ يُعْرَضُ
الَّذِينَ كَفَرُوا عَلَى النَّارِ ۖ أَلَيْسَ
هَٰذَا بِالْحَقِّ ۖ قَالُوا بَلَىٰ وَرَبِّنَا ۚ قَالَ
فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ
تَكْفُرُونَ ﴿٣٤﴾

33.ఏమిటి, వారు గమనించటం లేదా? భూమ్యాకాశాలను సృష్టించిన దేవుడు, వాటిని సృష్టించటంలో ఏమాత్రం అలసిపోనివాడు, మృతులను తిరిగి బ్రతికించగలడన్న విషయాన్ని వారు గ్రహించటంలేదా? ఎందుకు బ్రతికించ లేడు? ఆయన ప్రతిదీ చేయగల సమ ర్థుడు. 34.ఈ సత్యతిరస్కారులు నరకాగ్ని ముందుకు తీసుకురాబడిన రోజున (వారితో ఇలా అనబడుతుంది): 'ఏమిటి, ఇది సత్యం కాదా?' దానికి వారు, 'ఎందుకు కాదు? మా ప్రభువు తోడుగా! (ఇది సత్యమే)' అనంటారు. సెలవీయబడుతుంది: 'మరయితే మీ తిరస్కార వైఖరికి బదులుగా శిక్షను చవి చూడండి.'

---

భూమ్యాకాశాల వంటి బ్రహ్మాండమయిన జగతి ఉనికిలోకి రావటం, కోట్లాది సంవత్సరాలుగా అదెంతో పటిష్టవంతంగా, క్రమబద్ధంగా పనిచేయటం – ఇదంతా

నిరూపించేదేమిటంటే ఈ జగతిని నిర్మించినవాడు గొప్ప శక్తులకు అధిపతి. ఇంత గొప్ప సామ్రాజ్యాన్ని ఉనికిలోకి తేవటానికి ఆయన ఏమీ ప్రయాస పడలేదు. సృష్టి ప్రక్రియ గనక ఆయన్ని అలసటకు గురిచేస్తే సృష్టించిన తరువాత ఆయన దీనిని సక్రమంగా నడుపలేడు.

ఇంత బ్రహ్మాండమైన విశ్వాన్ని నిర్మించి, దానిని అద్భుతమైన రీతిలో నిర్వహిస్తున్న దైవానికి మానవ జాతిని మళ్లీ సృష్టించటం, వారి నుండి లెక్క తీసుకోవటం ఏమంత కష్టమైన పని కాదు.

ప్రస్తుత ప్రపంచంలో యదార్థం మనిషి ముందుకు వస్తుంది గాని అతను దాన్ని నమ్మడు. ఎందుకంటే ఈ ప్రపంచంలో యదార్థాన్ని నిరాకరించినందుకు పర్యవసానం తక్షణం ముందుకు రాదు. పరలోకంలోనే ఈ తిరస్కార ఘోర పరిణామం ప్రతి మనిషి ఎదుట ఉంటుంది.ఆ క్షణంలో అతను ఎంతో గంభీర వదనుడై ఉంటాడు. అతను యదార్థాన్ని తక్షణం అంగీకరిస్తాడు. కాని ఇహలోకంలో అదే యదార్థాన్ని సుతరామూ అంగీకరించేవాడు కాదు.

فَاصْبِرْ كَمَا صَبَرَ أُولُوا الْعَزْمِ مِنَ
الرُّسُلِ وَلَا تَسْتَعْجِلْ لَهُمْ ۚ كَأَنَّهُمْ
يَوْمَ يَرَوْنَ مَا يُوعَدُونَ لَمْ يَلْبَثُوا
إِلَّا سَاعَةً مِّن نَّهَارٍ ۚ بَلَاغٌ ۚ فَهَلْ
يُهْلَكُ إِلَّا الْقَوْمُ الْفَاسِقُونَ ﴿٣٥﴾

35. కనుక (ఓ ప్రవక్తా!) స్థిర సంకల్పులైన ప్రవక్తలు ఓర్పు వహించినట్లే నీవు కూడా ఓర్పు వహించు. వారి విషయంలో తొందరపెట్టకు.వారికి వాగ్దానం చేయబడుతున్న దానిని వారు ప్రత్యక్షంగా చూసుకున్నప్పుడు, వారు దినములో ఒక గడియ కాలం కన్నా ఎక్కువగా (ప్రపంచంలో) ఉండలేదని భావిస్తారు. ఈ సందేశాన్ని అందజేయటం నీ కర్తవ్యం. అవిధేయతకు ఒడిగట్టే జనమే అంతమవుతుంది.

---

సత్యసందేశాన్ని అందజేసేవారు సదా సహనమనే నేలపై గట్టిగా నిలబడవలసి ఉంటుంది. ఆహూతుని తరఫు నుండి ఎదురయ్యే బాధలను ఏకపక్షంగా దిగమ్రింగటమే సిసలయిన సహనం. అతను సంబోధితుని మంకుతనాన్ని, తిరస్కార వైఖరిని పెద్ద మనసుతో సహిస్తూ ఉండాలి. ఎట్టి పరిస్థితిలోనూ సందేశ ప్రదాత ఆహూతుని యెడల శ్రేయోభిలాషి అయి ఉండాలి. ఆహూతుని తరఫున ఎన్ని అవాంఛనీయాలెదురైనాసరే! ఈ విధంగా సహనభావం ప్రదర్శించనంత వరకూ ఒక సందేశకునిగా అతని కర్తవ్యం నెరవేరదు, దైవసహాయం కూడా అందదు.

దైవప్రవక్తలంతా – అన్ని కాలాల్లోనూ – ఇలాగే సహనస్థయిర్యాలతో సందేశ

పరిచయ కార్యక్రమం నెరవేర్చారు. రాబోయే కాలంలో కూడా దైవప్రవక్తల వారసులుగా సత్యసందేశాన్ని అందజేయవలసినవారు ఇదే విధంగా పని చేయాల్సి ఉంటుంది.

## 47. ముహమ్మద్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఎవరు సత్యాన్ని తిరస్కరించి, దైవ మార్గం నుండి (ఇతరులను) అడ్డుకున్నారో, వారి కర్మలను దేవుడు నిష్ఫలం గావించాడు. 2. మరెవరు విశ్వసించి, సత్క్రియలాచరించారో, ముహమ్మద్పై అవతరింపజేయబడిన దానిని నమ్మి నడుచుకున్నారో – వారి ప్రభువు తరఫు నుండి ఉన్న సత్యం అదేను – దేవుడు వారి చెడులను వారి నుండి దూరం చేశాడు. వారి పరిస్థితిని చక్కదిద్దాడు. 3. ఇలా ఎందుకంటే; తిరస్కార వైఖరికి ఒడిగట్టిన వారు మిథ్యావాదాన్ని అనుసరించగా, విశ్వసించినవారేమో తమ ప్రభువు నుండి వచ్చిన సత్యాన్ని అనుసరించారు. ఈ విధంగా అల్లాహ్ జనుల కొరకు వారి ఉదాహరణను వివరిస్తున్నాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
اَلَّذِيْنَ كَفَرُوْا وَ صَدُّوْا عَنْ سَبِيْلِ
اللّٰهِ اَضَلَّ اَعْمَالَهُمْ ۝١ وَ الَّذِيْنَ
اٰمَنُوْا وَ عَمِلُوا الصّٰلِحٰتِ وَ اٰمَنُوْا بِمَا
نُزِّلَ عَلٰى مُحَمَّدٍ وَّ هُوَ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ۙ
كَفَّرَ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَ اَصْلَحَ بَالَهُمْ ۝٢
ذٰلِكَ بِاَنَّ الَّذِيْنَ كَفَرُوا اتَّبَعُوا
الْبَاطِلَ وَ اَنَّ الَّذِيْنَ اٰمَنُوا اتَّبَعُوا
الْحَقَّ مِنْ رَّبِّهِمْ ؕ كَذٰلِكَ يَضْرِبُ اللّٰهُ
لِلنَّاسِ اَمْثَالَهُمْ ۝٣

---

ప్రాచీన అరేబియాలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను తిరస్కరించి, ఆయన విరోధులుగా వ్యవహరించినవారి కర్మలన్నీ వృధా అయిపోయాయి. వేరే మాటల్లో దీని భావమేమిటంటే, వారు మనస్ఫూర్తిగా ధర్మావలంబీకులుగా నిరూపించుకోలేదు. అందువల్ల వారు ఆనవాయితీగా వస్తున్న ధర్మం పేరిట చేసుకున్న సత్కర్మలు కూడా పనికిరాకుండా పోయాయి.

ప్రాచీన అరబ్బులు తమను తాము ఇబ్రాహీమ్, ఇస్మాయిల్ علیہما السّلام (అలైహిముస్సలాం)ల అనుచర వర్గంగా చెప్పుకునేవారు. కాబా గృహ నిర్వహణను

పర్యవేక్షించే గౌరవం వారికి దక్కింది. ఏదో ఒక రూపంలో నమాజ్, రోజా, హజ్జ్ ఆచారాలు వారి మధ్యన ఉండేవి. హాజీలకు సేవలు చేయటం, బంధువుల హక్కు ఇవ్వటం, అతిథులకు మర్యాద చేయటం కూడా వారి దృష్టిలో ప్రధానాంశాలే. ఈ పనులన్నీ వారు చేసేవారుగాని వాటిని ధర్మం (దీన్)లో అంతర్భాగంగా భావించి మాత్రం చేసేవారు కారు. ఈ పనులను వారు కేవలం అనాదిగా వస్తున్న ఆచారంగా మాత్రమే భావించేవారు.

అయితే తమ కాలపు ప్రవక్తను తెలుసుకోవటానికి వారు తమ చైతన్యానికి పదును పెట్టవలసిన ఆవశ్యకత ఉండింది. ముహమ్మద్ (సఅసం) వెంట అప్పట్లో ప్రాచీన ఆచారసంప్రదాయాల వైభవం లేదు. అందువల్ల సత్యాన్ని నిశిత దృష్టితో చూసి, తన గీటురాయిపై పరికించినవాడే ఆ ప్రవక్తను సత్యవంతునిగా తెలుసుకో గలడు. తమ సమకాలీన ప్రవక్త (స)ను తిరస్కరించగానే వారు అవలంబించేది సాంప్రదాయిక మత ధర్మం మాత్రమేనని, అది అంతఃచేతనం ద్వారా గ్రహించిన మత ధర్మం కాదని తేలిపోయింది.

దీనికి భిన్నంగా ఎవరయితే సమకాలీన ప్రవక్తను విశ్వసించారో వారు హృదయపూర్వకంగా ధర్మావలంబనకు సిద్ధంగా ఉన్నామని నిరూపించుకున్నారు. అందువల్ల వారు దైవసన్నిధిలో ఆమోదించబడిన వారుగా, బహుమానానికి అర్హులుగా ఖరారయ్యారు. తరతరాల చరిత్ర చాటిచెప్పే దేమిటంటే మాజీ వైభవాన్ని చూసి విశ్వసించేవారు వర్తమానపు పరీక్షలో ఉత్తీర్ణులవరు (పరీక్ష తప్పుతారు). ఇతరుల దృష్టితో చూసేవారు తమ దృష్టితో చూడటంలో సదా విఫలురవుతారు.

4. కనుక సత్య తిరస్కారులను (కదన రంగంలో) మార్కొన్నప్పుడు వారి మెడలపై వ్రేటువెయ్యండి. కడకు వారిని పూర్తిగా ఓడించిన పిదప (ఖైదీలుగా) గట్టిగా నిర్బంధించండి. ఆ తరువాత ఉపకార భావంతో వారిని విడిచిపెట్టినా లేక పరి హారం పుచ్చుకుని విడుదల చేసినా (అది మీ ఇష్టం). యుద్ధం చేసేవారు తమ ఆయుధాలను పడవేసేదాకా (పోరు ఆగ కూడదు. దైవాజ్ఞమాత్రం) ఇదే. అల్లాహ్ గనక కోరితే స్వయంగా ఆయనే ప్రతీ కారం తీర్చుకునేవాడు. కాని ఆయన మీలో

فَإِذَا لَقِيتُمُ الَّذِينَ كَفَرُوا فَضَرْبَ
الرِّقَابِ ۖ حَتَّىٰ إِذَا أَثْخَنتُمُوهُمْ فَشُدُّوا
الْوَثَاقَ ۙ فَإِمَّا مَنًّا بَعْدُ وَإِمَّا فِدَاءً
حَتَّىٰ تَضَعَ الْحَرْبُ أَوْزَارَهَا ۚ ذَٰلِكَ ۖ مع
وَلَوْ يَشَاءُ اللَّهُ لَانتَصَرَ مِنْهُمْ وَلَٰكِن
لِّيَبْلُوَ بَعْضَكُم بِبَعْضٍ ۗ وَالَّذِينَ
قُتِلُوا فِي سَبِيلِ اللَّهِ فَلَن يُضِلَّ
أَعْمَالَهُمْ ۝ سَيَهْدِيهِمْ وَيُصْلِحُ

عند المتقدمين ١٢

بَالَهُمْ ۝ وَيُدْخِلُهُمُ الْجَنَّةَ عَرَّفَهَا لَهُمْ ۝

కొందరిని మరి కొందరి ద్వారా పరీక్షించేందుకే ఇదంతా. అల్లాహ్ మార్గంలో చంపబడిన వారి కర్మలను ఆయన ఎట్టి పరిస్థితిలోనూ వృధా కానివ్వడు. 5. ఆయన వారికి మార్గదర్శకత్వం వహిస్తాడు, వారి స్థితిగతులను తీర్చిదిద్దుతాడు. 6. తాను వారికి పరిచయం చేసివున్న స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు.

---

ఇక్కడ సత్య తిరస్కారులంటే భావం సత్యాన్ని ఆధారాలతో సహా అందజేసిన పిమ్మట కూడా విశ్వసించనివారు. పైగా వారు దైవప్రవక్త (సఅసం)కు వ్యతిరేకంగా కయ్యానికి కాలుదువ్వారు. ఆ విధంగా దైవప్రవక్త (స) ప్రతిఘటన చేయటం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని సృష్టించారు. అలాంటివారి గురించే ఈ విధంగా ఆజ్ఞాపించబడింది: మీరు వారిని మార్మోన్నప్పుడు వారితో పోరాడండి. వారి మెడలు వంచండి. ఇక మీదట వారు సత్యసందేశమార్గంలో అవరోధాలు సృష్టించకుండా చర్య గైకొనండి!

పూర్వం దైవశాసనం ఎలా ఉండేదంటే ప్రవక్తలను తిరస్కరించిన జాతులు సందేశకార్యం ముగిసిన పిమ్మట అంతమొందించబడేవి. కాని అంతిమ దైవప్రవక్త (సఅసం) విషయంలో దేవుడు వేరొకటి తలిచాడు. ఆయన (స) ద్వారా, ఆయన ప్రియసహచరుల ద్వారా షిర్క్ (బహుదైవారాధన) యుగానికి చరమగీతం పాడి, తౌహీద్ (ఏకేశ్వరోపాసన) పునాదిపై ఓ వినూత్న చరిత్రను సృష్టించాలని ఆ పరమ ప్రభువు కోరుకున్నాడు. అలాంటి చరిత్ర సృష్టించే మగధీరుల ఎంపిక క్లిష్టపరిస్థితుల ద్వారానే జరుగుతుంది మరి. అందుకే వ్యతిరేకులు మొదలెట్టిన యుద్ధంలో దైవప్రవక్త (స) సహచరులను రంగప్రవేశం చేయించి, ఈ లక్ష్యాన్ని సాధించటం జరిగింది.

స్వర్గం ఒక విశ్వాసి కొరకు బాగా సుపరిచితమైన వస్తువు. అతను దాని గురించి ప్రవక్త ద్వారా వినటమే గాకుండా, తనకున్న వాస్తవజ్ఞానం ద్వారా కూడా దాని గురించి అంచనావేస్తాడు. అగోచరంగా ఉన్న స్వర్గాన్ని పొందాలన్న ఆరాటమే మనిషిలో త్యాగభావానికి సిద్ధం చేస్తుంది. ఈ ఆరాటమే గనక లేనట్లయితే ప్రస్తుత ప్రపంచంలో ఏ మనిషీ త్యాగాలకు సిద్ధమవడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن تَنصُرُوا اللَّهَ يَنصُرْكُمْ وَيُثَبِّتْ أَقْدَامَكُمْ ۝ وَ

7. ఓ విశ్వాసులారా! మీరు గనక అల్లాహ్‌కు సహాయం చేస్తే అల్లాహ్ మీకు సహాయం చేస్తాడు. మీ పాదాలకు నిలకడను ప్రసాదిస్తాడు. 8. మరె

الَّذِينَ كَفَرُوا فَتَعْسًا لَّهُمْ وَأَضَلَّ
أَعْمَالَهُمْ ﴿٨﴾ ذَٰلِكَ بِأَنَّهُمْ كَرِهُوا مَا
أَنزَلَ اللَّهُ فَأَحْبَطَ أَعْمَالَهُمْ ﴿٩﴾ أَفَلَمْ
يَسِيرُوا فِي الْأَرْضِ فَيَنظُرُوا كَيْفَ
كَانَ عَاقِبَةُ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ دَمَّرَ
اللَّهُ عَلَيْهِمْ ۖ وَلِلْكَافِرِينَ أَمْثَالُهَا ﴿١٠﴾
ذَٰلِكَ بِأَنَّ اللَّهَ مَوْلَى الَّذِينَ آمَنُوا
وَأَنَّ الْكَافِرِينَ لَا مَوْلَىٰ لَهُمْ ﴿١١﴾ ع

వరయితే తిరస్కార వైఖరిని అవలంబిం
చారో, వారికి వినాశం తథ్యం. (దేవుడు)
వారి కర్మలను వృధా గావిస్తాడు. 9.
ఇలా ఎందుకంటే, అల్లాహ్ అవతరింప
జేసిన దానిని వారు సహించలేక
పోయారు. అందుకే అల్లాహ్ వారి కర్మ
లను నిష్ఫలం చేసేశాడు. 10. ఏమిటి,
వారు తమకు పూర్వం గడచిన వారి
పరిణామాన్ని వీక్షించటానికి భువిలో
సంచరించలేదా? అల్లాహ్ వారిని తుక్కు
తుక్కు చేసేశాడు. సత్యతిరస్కారుల
ముందు ఇలాంటి వారి దృష్టాంతాలే
రావలసి ఉంది. 11. ఇలా ఎందుకంటే,
అల్లాహ్ విశ్వాసుల రక్షకుడుగా ఉన్నాడు.
అవిశ్వాసులకు రక్షకుడుగా ఎవడూ లేడు.

---

సంఘటనలను ప్రస్ఫుటం చేసేవాడు దేవుడే. కాని ఆయన ఈ సంఘటనలను కారకాల నేపథ్యంలో బహిర్గతం చేస్తుంటాడు. ధార్మిక వ్యవహారం కూడా యింతే. అసత్యం మెడలు విరిగిపోవాలి, సత్యం ఈ ప్రపంచంలో ప్రాబల్యం వహించాలన్నదే అల్లాహ్ అభిమతం. అయితే ఈ సంఘటనను తెరమీదికి తీసుకురావటానికి అల్లాహ్‌కు కొంతమంది త్యాగధనుల అవసరం ఉంటుంది. వారి ద్వారానే ఈ దైవిక కార్యం నెరవేరుతుంది. ఇక్కడ దీనినే దైవసహాయం అని అనటం జరిగింది.

ఏదేని మానవ వర్గం దైవసహాయం కొరకు పూనుకున్నప్పుడు అది అవిశ్వాసులను అవిశ్వాసులుగా రూఢీ చేస్తుంది. దైవానికి తోడ్పడే వ్యక్తులు ఎంతో చిత్తశుద్ధితో, శ్రేయోభిలాషాభావంతో జనులను దేవుని వైపునకు ఆహ్వానిస్తారు. వారు సత్యవిరుద్ధమయిన ప్రతి వైఖరి నుండి తప్పించుకుంటూ సత్యధర్మానికి సాక్ష్యమిస్తారు. వారు సత్యాన్ని సత్యంగా నిరూపించటానికి శాయశక్తులా కృషి చేస్తారు. ఈ విధంగా వారు సత్యతిరస్కారులకు ప్రతిగా తమ సందేశ బాధ్యతను నెరవేర్చి పరలోకంలో దేవుని తీర్పుకు కావలసిన ఆధారాలను సమర్పిస్తారు.

మిథ్యావాదులు అవశ్యంగా ఓటమి పొందుతారు. సత్యకాముకులు అవశ్యంగా ప్రాబల్యం వహిస్తారు. కాకపోతే సత్యకాముకులు దైవసంప్రదాయం ప్రకారం దైవసహాయం పొందటానికి అవసరమయిన కీలక పాత్రను పోషించవలసి ఉంటుంది.

12. నిశ్చయంగా అల్లాహ్ విశ్వసించి, సత్కార్యాలు చేసేవారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేస్తాడు. ఇక సత్యతిరస్కారుల విషయా నికి వస్తే, వారు ప్రాపంచిక భోగభాగ్యా లను జుర్రుకోవటంలోనే లీనమయ్యారు. పశువుల మాదిరిగా మెక్కుతున్నారు. నరకాగ్నే వారి నివాసం అవుతుంది. 13. (ఓ ముహమ్మద్!) నిన్ను వెళ్ళగొట్టిన ఈ నగరం కన్నా బలోపేతమయిన ఎన్నో నగరాలుండేవి. మేము వాటిని అంత మొందించాము. అప్పుడు వారికి సహాయపడేవాడు ఎవడూ లేక పోయాడు.

إِنَّ اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ ۖ وَ الَّذِيْنَ كَفَرُوْا
يَتَمَتَّعُوْنَ وَ يَأْكُلُوْنَ كَمَا تَأْكُلُ
الْاَنْعَامُ وَالنَّارُ مَثْوًى لَّهُمْ ⑫ وَكَاَيِّنْ
مِّنْ قَرْيَةٍ هِيَ اَشَدُّ قُوَّةً مِّنْ قَرْيَتِكَ
الَّتِيْٓ اَخْرَجَتْكَ ۚ اَهْلَكْنٰهُمْ فَلَا
نَاصِرَ لَهُمْ ⑬

---

అరేబియాలో మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను తిరస్కరించిన వారికి ఆయన(స) చెప్పిన భవిష్యవాణి ఇది: ఈనాడు మీరు హాయిగా తింటూ త్రాగుతూ ఉన్నంత మాత్రాన మీరు సర్వస్వతంత్రులని అనుకోకండి. మీరు పూర్తిగా దేవుని నియంత్రణలో ఉన్నారు. మీరు గనక మీ తిరస్కార ధోరణిపై మొండికేస్తే దైవశాసనాను సారం మీరు అంతమొందించబడతారు.

మహాప్రవక్త(స) చెప్పినట్లే జరిగింది. ఏకేశ్వరోపాసకులు ప్రాబల్యం వహిం చారు. బహుదైవోపాసకులు మట్టికరిచారు.

14. ఏమిటి, తన ప్రభువు తరఫున స్పష్ట మయిన నిదర్శనంపై ఉన్న వ్యక్తి, ఎవడి దుష్కర్మలు అతనికి అందమైనవిగా చేయబడ్డాయో, ఎవరు తమ ఆకాంక్ష లను అనుసరిస్తున్నారో వారిలాంటి వాడు కాగలడా? 15. ధర్మనిష్ఠాపరులకు వాగ్దానం చేయబడిన స్వర్గం ఉపమానం ఇది: అందులో ప్రవహించే నీటి కాలు వలు ఉంటాయి. ఆ నీటిలో ఎలాంటి మార్పు రాదు. పాల కాలువలు ఉంటాయి. వాటి రుచిలో మార్పు

اَفَمَنْ كَانَ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّهٖ كَمَنْ
زُيِّنَ لَهٗ سُوْٓءُ عَمَلِهٖ وَاتَّبَعُوْٓا
اَهْوَآءَهُمْ ⑭ مَثَلُ الْجَنَّةِ الَّتِيْ وُعِدَ
الْمُتَّقُوْنَ ۖ فِيْهَآ اَنْهٰرٌ مِّنْ مَّآءٍ غَيْرِ
اٰسِنٍ ۚ وَاَنْهٰرٌ مِّنْ لَّبَنٍ لَّمْ يَتَغَيَّرْ
طَعْمُهٗ ۚ وَ اَنْهٰرٌ مِّنْ خَمْرٍ لَّذَّةٍ

لِّلشّٰرِبِيْنَ ۚ وَ اَنْهٰرٌ مِّنْ عَسَلٍ
مُّصَفًّى ؕ وَ لَهُمْ فِيْهَا مِنْ كُلِّ الثَّمَرٰتِ وَ
مَغْفِرَةٌ مِّنْ رَّبِّهِمْ ؕ كَمَنْ هُوَ خَالِدٌ فِي
النَّارِ وَ سُقُوْا مَآءً حَمِيْمًا فَقَطَّعَ اَمْعَآءَ
هُمْ ﴿۱۵﴾

ఉండదు. మధువు ప్రవహించే కాలువ లుంటాయి. అది త్రాగే వారికి మృదు మధురంగా, కమ్మగా ఉంటుంది. స్వచ్ఛ మయిన తేనె కాలువలుంటాయి. వారి కొరకు అక్కడ అన్నిరకాల పండ్లు ఉంటాయి. వారి ప్రభువు తరఫున క్షమా భిక్ష ఉంటుంది. (చెప్పండి! స్వర్గసుఖాలు పొందే) వీరు సతతం నరకాగ్నిలో ఉండే వారితో, త్రాగేందుకు మరిగే నీరు ఇవ్వ బడేవారితో, తత్కారణంగా ప్రేగులు ముక్కలు ముక్కలు అయ్యేవారితో సమా నులు కాగలరా?

---

ఆధారం (నిదర్శనం)పై నిలిచి ఉన్నవాడు తన జీవితాన్ని యదార్థం అనే పునాదిపై నిర్మించుకున్నట్లే. దీనికి భిన్నంగా తన కోర్కెలపై నిలిచి ఉన్నవాడు యదార్థం నుండి విముఖుడవుతున్నాడు. అతను దేవుని ప్రపంచంలో దైవాభీష్టానికి విరుద్ధంగా తన లోకాన్ని నిర్మించుకోగోరుతున్నాడు.

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో ఇరువర్గాల వారు పైకి సమాన అవకాశాలు పొందుతున్నట్లు కనిపిస్తారు. కాని పరలోకపు వాస్తవిక జగతిలో కేవలం మొదటి వర్గం మాత్రమే దేవుని శాశ్వత వరాలకు నోచుకుంటుంది. రెండవ వర్గం సదా పరాభవానికి, వైఫల్యానికి లోనవుతుంది.

وَ مِنْهُمْ مَّنْ يَّسْتَمِعُ اِلَيْكَ ۚ حَتّٰۤى اِذَا
خَرَجُوْا مِنْ عِنْدِكَ قَالُوْا لِلَّذِيْنَ اُوْتُوا
الْعِلْمَ مَاذَا قَالَ اٰنِفًا ۫ اُولٰٓئِكَ الَّذِيْنَ
طَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ وَ اتَّبَعُوْۤا
اَهْوَآءَهُمْ ﴿۱۶﴾ وَ الَّذِيْنَ اهْتَدَوْا
زَادَهُمْ هُدًى وَّ اٰتٰىهُمْ تَقْوٰىهُمْ ﴿۱۷﴾

16. వారిలో కొందరు నీ వైపు చెవియొగ్గి వినేవారు కూడా ఉన్నారు. కడకు వారు నీ వద్ద నుండి నిష్క్రమించిన తరువాత, జ్ఞాన మొసగబడిన వారితో, 'ఇందాక అతను చెప్పిందేమిటి!' అని ఆరా తీస్తారు. ఇలాంటి వారి హృదయాల మీదనే అల్లాహ్ సీలు వేశాడు. వారు కేవలం తమ కోర్కెల వెనుక పరుగెత్తుతూ ఉంటారు. 17. ఎవరయితే సన్మార్గాన్ని అవలంబిస్తారో, అల్లాహ్ వారి సన్మా ర్గంలో మరింత వృద్ధిని ప్రసాదిస్తాడు. వారికి భక్తిపరాయణతను ప్రసాదిస్తాడు.

కపట విశ్వాసి లక్షణాల్లో ఒకటేమంటే అతను సంస్కారవంతుల సమావేశాల్లో కూర్చున్నప్పుడు ఎంతో వినయశీలునిగా కానవస్తాడు. కాని అతని ఆలోచనలు ఎక్కడో ఉంటాయి. అతను సమావేశంలో కూర్చుని కూడా అక్కడి విషయాలను వినలేడు. అందుకే అతను సమావేశ స్థలి నుండి బయటికి వచ్చినప్పుడు, "ఇందాక గురువు గారు చెప్పిందేమిటి?" అని విద్వాంసులను ఆరా తీస్తాడు.

వారు కోర్కెలకు బానిసలయ్యారు. వారు ఆధారాన్ని అనుసరించే బదులు తమ కోర్కెల వెనుక పరుగెత్తుతారు. తత్కారణంగా వారిలోని భావాలు భావనలు క్రమేణా మందగిస్తాయి. వారి బుద్ధి ఉన్నత వాస్తవాలను గ్రహించగలిగే స్థితిలో ఉండదు.

దీనికి భిన్నంగా వాస్తవాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు, నిజమయిన ఆధారం ముందు తలవంచేవారు, తమ ఈ ఆచరణ ద్వారా తమ మనోమయ భావాలకు పదును పెడుతుంటారు. ఇలాంటివారి వాస్తవిక జ్ఞానం దినదినం ప్రవర్ధమానం అవుతుంటుంది.

18. మరయితే వీరు ప్రళయ ఘడియ తమపై అకస్మాత్తుగా రావాలని ఎదురు చూస్తున్నారా? వాస్తవానికి దాని చిహ్నాలు ఇప్పటికే పొడసూపాయి. అది వచ్చిపడినపుడు, ఉపదేశం గ్రహించే అవకాశం వారికెక్కడుంటుంది? 19. కనుక తెలుసుకో! అల్లాహ్ తప్ప మరో దైవం లేనేలేడు. నీ పొరపాట్ల మన్నింపుకై వేడుకుంటూ ఉండు. విశ్వాసులయిన పురుషుల, విశ్వాసులైన స్త్రీల క్షమాపణ కొరకు కూడా ప్రార్థించు. మీ కదలికలను గురించి, మీరు బస చేయటం గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.

فَهَلْ يَنْظُرُوْنَ اِلَّا السَّاعَةَ اَنْ
تَاْتِيَهُمْ بَغْتَةً ۚ فَقَدْ جَآءَ اَشْرَاطُهَا ۚ
فَاَنّٰى لَهُمْ اِذَا جَآءَتْهُمْ ذِكْرٰىهُمْ ﴿۱۸﴾
فَاعْلَمْ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَاسْتَغْفِرْ
لِذَنْۢبِكَ وَلِلْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ ۗ
وَاللّٰهُ يَعْلَمُ مُتَقَلَّبَكُمْ وَمَثْوٰىكُمْ ﴿۱۹﴾

---

భూకంపం రానున్నదని ముందుగా తెలియపరచబడిన తరువాత కూడా అప్రమత్తం కాని వ్యక్తి గురించి ఏమనాలి? అతను భూకంపం కొరకు నిరీక్షిస్తున్నాడనే కదా దాని అర్థం! ఎందుకంటే గడిచే ఒక్కో క్షణం అతన్ని భూకంపానికి దగ్గర చేస్తూ పోతోంది. అలాగే ప్రళయ హెచ్చరికపై మనిషి జాగ్రత్తపడడు. కాని ప్రళయం అతని నెత్తి మీద విరుచుకుపడినప్పుడు దానిని ఒప్పుకుంటాడు. కాని ఆ ఒప్పుకోలు

వల్ల అతనికి కలిగే ప్రయోజనం ఏమిటి? విపత్కర స్థితి రాక ముందే జరిగిన ఒప్పుకోలే సిసలయిన ఒప్పుకోలు. ఆపద వచ్చిపడిన మీదట జరిగిన ఒప్పులుకు విలువ ఉండదు.

'క్షమాపణ' వాస్తవానికి మనిషిలోని అశక్తతకు, అణకువకు ప్రతిరూపం. ప్రళయదినం నాటి భీకర దృశ్యాలపై దృఢ నమ్మకం కలిగి ఉండి, దైవశక్తిని తలచు కున్నప్పుడు మనిషిలో జనించే భీతి మూలంగా అనుక్షణం అతని నోట పవిత్ర వచనాలు వెలువడుతుంటాయి. ఈ వచనాలే దైవస్మరణ, వేడుకోలు, మన్నింపు అనబడతాయి.

20. విశ్వసించినవారు, '(ధర్మయుద్ధానికి సంబంధించిన) సూరా ఏదయినా ఎందుకు అవతరించలేదు?' అని అడుగు తున్నారు. అయితే ఒక స్పష్టమయిన సూరా అవతరించినపుడు, అందులో యుద్ధ ప్రస్తావన కూడా ఉన్నప్పుడు, హృదయాలలో రోగం ఉన్నవారు మృత్యువు ఆవహించినవాని మాదిరిగా నీ వైపు చూడటం నీవు గమనిస్తావు. అలాంటివారికి మూడుతుంది. 21. ఆజ్ఞను శిరసావహించాలి. మంచి మాటను పలకాలి. (యుద్ధానికి సంబంధించిన) తుది నిర్ణయం గైకొన్నప్పుడు, వారు అల్లాహ్ పక్షాన సత్యవంతులుగా నిలిస్తే, అది వారికే శ్రేయోదాయకం అయ్యేది. 22. ఒకవేళ మీరు (ఆజ్ఞా పాలన నుండి) మరలిపోతే, మీరు భువిలో అరాచకాన్ని సృష్టించటం, బంధుత్వ సంబంధాలను త్రెంచటం తప్ప మరో మంచిని మీ నుండి ఆశించటానికి ఆస్కారముండదు. 23. ఇలాంటివారినే అల్లాహ్ తన కారుణ్యం నుండి దూరంగా విసరివేశాడు. వారిని చెవిటివారిగా చేశాడు. వారి కళ్ళకు అంధత్వాన్ని ఇచ్చాడు.

وَيَقُولُ الَّذِينَ آمَنُوا لَوْلَا نُزِّلَتْ
سُورَةٌ ۖ فَإِذَا أُنزِلَتْ سُورَةٌ مُّحْكَمَةٌ وَ
ذُكِرَ فِيهَا الْقِتَالُ ۙ رَأَيْتَ الَّذِينَ فِي
قُلُوبِهِم مَّرَضٌ يَنظُرُونَ إِلَيْكَ نَظَرَ
الْمَغْشِيِّ عَلَيْهِ مِنَ الْمَوْتِ ۖ فَأَوْلَىٰ
لَهُمْ ﴿٢٠﴾ طَاعَةٌ وَقَوْلٌ مَّعْرُوفٌ ۚ فَإِذَا
عَزَمَ الْأَمْرُ فَلَوْ صَدَقُوا اللَّهَ لَكَانَ
خَيْرًا لَّهُمْ ﴿٢١﴾ فَهَلْ عَسَيْتُمْ إِن تَوَلَّيْتُمْ
أَن تُفْسِدُوا فِي الْأَرْضِ وَتُقَطِّعُوا
أَرْحَامَكُمْ ﴿٢٢﴾ أُولَٰئِكَ الَّذِينَ لَعَنَهُمُ
اللَّهُ فَأَصَمَّهُمْ وَأَعْمَىٰ أَبْصَارَهُمْ ﴿٢٣﴾

కపట విశ్వాసి (మునాఫిక్) ఆనవాలు ఏమిటంటే, అతను మాటల్లో అందరి కన్నా ముందుంటాడు, చేతల్లో మాత్రం అందరికన్నా వెనుక ఉంటాడు. ధర్మయుద్ధానికి ముందు అతను యుద్ధం గురించి అదే పనిగా కోతలు కోస్తాడు. తీరా యుద్ధం వచ్చినప్పుడు దానినుండి పారిపోతాడు.

నిజమయిన విశ్వాసి విధానమేమిటంటే, అతను ఎల్లవేళలా ఆదేశాన్ని వినటానికి, శిరసావహించటానికి సిద్ధంగా ఉంటాడు. ఏదయినా కఠిన చర్య గైకొనాలని నిర్ణయించినప్పుడు, తాను దైవంతో చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తానని క్రియాత్మకంగా రుజువు చేసుకుంటాడు.

కపటుల జిహాద్ (ధర్మయుద్ధం) నుండి తప్పించుకునేందుకు పైకి శాంతి కాముకుల్లా మాట్లాడతారు. కాని క్రియాత్మకంగా వారి పరిస్థితి మరో విధంగా ఉంటుంది. అవకాశం దొరికినప్పుడల్లా వారు అరాచకాన్ని, అశాంతిని సృష్టిస్తుంటారు. ఆఖరికి ముస్లింలతో ఉన్న బంధుత్వ సంబంధాలను సయితం ఖాతరు చేయకుండా శత్రువుకు తోడ్పడతారు. ఇలాంటివారు దేవుని దృష్టిలో ధూత్కరించబడినవారు. వారు కళ్ళుండి కూడా చూడనివారు. చెవులుండి కూడా వారు ఏమీ వినలేనివారు.

24. ఏమిటి, వీరు ఖుర్‌ఆన్‌పై చింతన చేయరా? లేక వారి హృదయా లపై తాళాలు పడి ఉన్నాయా? 25. ఎవర యితే తమపై మార్గదర్శకత్వం తేటతెల్ల మయిన తరువాత వెన్నుచూపి తిరిగి పోయారో, వారిని షైతాన్ మభ్య పెట్టాడు. (అల్లాహ్) వారికి విడుపు ఇచ్చాడు. 26. ఇలాంటి స్థితికి కారణ మేమిటంటే; వీరు దేవుడు అవతరింప జేసిన దానిని సహించలేని వారితో ఇలా అన్నారు : 'మేము కొన్ని విషయాలలో మీరు చెప్పినట్లుగా మసలుకుంటాము.' వారి లోగుట్టు వ్యవహారమంతా దైవానికి ఎరుకే. 27. దైవదూతలు వారి ఆత్మలను స్వాధీనం చేసుకుంటూ ఎడా పెడా వారి చెంపలపై, వారి వీపులపై వాయిస్తున్నప్పుడు వారి పరిస్థితి ఎలా ఉంటుంది? 28. ఈ స్థితికి కారణమే

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ أَمْ عَلَىٰ قُلُوبٍ
أَقْفَالُهَا ﴿٢٤﴾ إِنَّ الَّذِينَ ارْتَدُّوا عَلَىٰ
أَدْبَارِهِم مِّن بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ
الْهُدَى ۙ الشَّيْطَانُ سَوَّلَ لَهُمْ ۖ وَأَمْلَىٰ
لَهُمْ ﴿٢٥﴾ ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لِلَّذِينَ
كَرِهُوا مَا نَزَّلَ اللَّهُ سَنُطِيعُكُمْ فِي بَعْضِ
الْأَمْرِ ۖ وَاللَّهُ يَعْلَمُ إِسْرَارَهُمْ ﴿٢٦﴾
فَكَيْفَ إِذَا تَوَفَّتْهُمُ الْمَلَائِكَةُ يَضْرِبُونَ
وُجُوهَهُمْ وَأَدْبَارَهُمْ ﴿٢٧﴾ ذَٰلِكَ بِأَنَّهُمُ
اتَّبَعُوا مَا أَسْخَطَ اللَّهَ وَكَرِهُوا

మిటంటే, వారు అల్లాహ్‌ను ఆగ్రహో దగ్రుణ్ణి చేసే పంథాను అవలంబించారు. ఆయన ప్రసన్నతను వారు అభిలషించ లేదు. అందుకే అల్లాహ్ వారి కర్మలను వృధా గావించాడు.

رِضْوَانَهٗ فَاَحْبَطَ اَعْمَالَهُمْ ۝٢٨ ع

ఖుర్‌ఆన్ హితబోధతో కూడిన గ్రంథం. కాని ఏదైనా ఒక విషయం నుండి హితవు గ్రహించాలంటే మనిషిలో ఆ హితోపదేశం పట్ల సంకల్ప నిరతి ఉండాలి. ఏదయినా తప్పుడు భావన మనిషిలో జొరబడి హితోపదేశం విషయంలో అతనిని బాధ్యతా రహితుణ్ణి చేస్తే అతనెన్నటికీ హితబోధ గ్రహించలేడు. ఎంత ఉత్తమ రీతిలో ఉపదేశించినాసరే.

ధర్మానికి సంబంధించిన ఏదయినా ఆదేశం ముందుకు వస్తే, దాని ప్రకారం మనిషి తన కోర్కెల్ని, స్వలాభాల్ని త్యాగం చేయవలసి ఉంటే, అట్టి పరిస్థితిలో షైతాన్ మనిషికి అబద్ధపు సంజాయిషీలు చెప్పమని ప్రేరేపిస్తాడు. ఈ ప్రపంచంలో పరీక్షా గడువు కారణంగా మనిషికి కుంటిసాకులు చెప్పే అవకాశం ఎలాగూ ఉంటుంది. కాని ఇదంతా కొన్నాళ్ళ వరకే. మరణ సమయం రాగానే పరిస్థితి అంతా తారుమారవుతుంది.

ఇక్కడ కాపట్యం(నిఫాఖ్) కొరకు ధర్మభ్రష్టత (ఇర్తెదాద్) అనేపదం ప్రయో గించబడింది. కాని మదీనాకు చెందిన ఆ కపటులకు ధర్మభ్రష్టతా శిక్ష విధించ బడలేదు. దీనినిబట్టి అవగతమయ్యేదేమిటంటే తాను ధర్మభ్రష్టతకు పాల్పడ్డానని బాహాటంగా ప్రకటించిన వ్యక్తిని మాత్రమే షరీయతు పరంగా శిక్ష విధించబడుతుంది.

29. హృదయాలలో రోగం ఉన్నవారు, తమ (అంతర్యాలలో ఉన్న) కుళ్లును అల్లాహ్ బయటపెట్టడని అనుకుంటు న్నారా? 30. మేము గనక తలచుకుంటే వాళ్ళందరినీ నీకు చూపి ఉండేవారం. అయినా నీవు వారి చిహ్నాలను బట్టి వారిని పసిగట్టగలవు. వారి సంభాషణా సరళినిబట్టి వారిని తెలుసుకోగలవు. మీ ఆచరణలను అల్లాహ్ బాగా ఎరుగు.

اَمْ حَسِبَ الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ
اَنْ لَّنْ يُّخْرِجَ اللّٰهُ اَضْغَانَهُمْ ۝٢٩ وَلَوْ
نَشَآءُ لَاَرَيْنٰكَهُمْ فَلَعَرَفْتَهُمْ بِسِيْمٰهُمْ ؕ
وَلَتَعْرِفَنَّهُمْ فِيْ لَحْنِ الْقَوْلِ ؕ وَاللّٰهُ
يَعْلَمُ اَعْمَالَكُمْ ۝٣٠

కపటులలో ఉన్న రోగం ఏమిటంటే, వారి అంతర్యాలలో అసూయ, అక్కసు తిష్ఠ వేసినాయి. చిత్తశుద్ధిగల ముస్లిం సోదరుల పట్ల కపటులలో తిష్ఠవేసిన ఈ అసూయకు కారణమేమిటి? దీనికి ప్రధాన కారణమేమిటంటే ఇస్లాం అభివృద్ధికి

సంబంధించిన ఘనత అంతా నిస్వార్ధపరులైన ముస్లింల ఖాతాలో చేరేది. ఇది కపట విశ్వాసులకు జీర్ణమయ్యేది కాదు. ఇతరులను గొప్పవారుగా చూపించే సత్కార్యాల్లో తాము చెమటోడ్చాల్సిన అవసరమేమిటి? అన్నది వారి ఆలోచన.

కపటులు తమ బాహ్య వైఖరిలో తమ లోపలి అంతర్గత స్థితిని దాచి పెట్టే వారు. అయితే నిశిత దృష్టితో వ్యవహారాన్ని వీక్షించేవారికి వారి కాపట్యం కనిపించక పోదు. కపటుల కృత్రిమ మాటలు, ఆర్ద్రత ఏ మాత్రం లేని వారి వైఖరిని చూసిన వారికి, ఇస్లాం మరియు ముస్లింలతో వారికి గల అనుబంధం ఏపాటిదో అర్ధమైపోతుంది.

31. మేము మిమ్మల్ని అవశ్యంగా పరి కిస్తాము – తద్వారా మీలో ధర్మయుద్ధం చేసేవారెవరో, సహన స్థయిర్యాలు చూపే వారు ఎవరో తెలుసుకోవాలని! మీ స్థితి గతులను పరీక్షించాలని! 32. నిశ్చ యంగా ఎవరయితే తిరస్కార వైఖరికి ఒడిగట్టారో, దైవమార్గం నుండి నిరోధిం చారో, మార్గదర్శకత్వం తమకు సృష్ట మయిన తరువాత కూడా దైవప్రవక్తలను వ్యతిరేకించారో, వారు అల్లాహ్‌కు ఎంత మాత్రం నష్టం కలిగించలేరు. అల్లాహ్ వారి కర్మలను నిష్ఫలం గావిస్తాడు.

وَ لَنَبۡلُوَنَّكُمۡ حَتّٰى نَعۡلَمَ الۡمُجٰهِدِيۡنَ
مِنۡكُمۡ وَالصّٰبِرِيۡنَ ۙ وَ نَبۡلُوَا۟
اَخۡبَارَكُمۡ ﴿۳۱﴾ اِنَّ الَّذِيۡنَ كَفَرُوۡا
وَصَدُّوۡا عَنۡ سَبِيۡلِ اللّٰهِ وَ شَآقُّوا
الرَّسُوۡلَ مِنۡۢ بَعۡدِ مَا تَبَيَّنَ لَهُمُ الۡهُدٰى ۙ
لَنۡ يَّضُرُّوا اللّٰهَ شَيۡـًٔا ؕ وَسَيُحۡبِطُ
اَعۡمَالَهُمۡ ﴿۳۲﴾

---

మనిషి విశ్వాసం (ఈమాన్) పై స్థిరంగా నిలబడినప్పుడు అతనికి వివిధ రకాల పరిస్థితులు ఎదురవుతాయి. ఆ పరిస్థితులు అతని పాలిట పరీక్షగా పరిణ మిస్తాయి. అతను త్యాగాలు చేసి మరీ విశ్వాసి(మోమిన్)గా నిరూపించుకోవాలని పరిస్థితులు సవాళ్ళు విసురుతాయి. ప్రాపంచిక ప్రయోజనాలను వీడి, ప్రజలు పెట్టే బాధలను ఓర్పుతో సహించి, అవసరమైతే ప్రాణాలను సయితం పణంగా పెట్టి నీ విశ్వాసాన్ని నిరూపించుకో అని పరిస్థితులు కోరుతాయి.

ఒక విశ్వాసిని ఈ రకంగా పరీక్షించాలంటే, విశ్వాసులు కాని వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వాలి. విశ్వాసులకు వ్యతిరేకంగా ఇష్టానుసారం ప్రవర్తిం చేలా వారికి విడుపు ఇవ్వాలి. ఈ ఆగడాల ద్వారా ఒక వైపు వ్యతిరేకులు అపరాధు లుగా నిరూపించుకుంటే, మరో వైపున విశ్వాసులు ప్రతికూల పరిస్థితులలో కూడా తాము ఎలా నికార్సుగా నెగ్గుకు వస్తామో నిరూపించుకుంటారు. ఇలా నెగ్గుకు వచ్చినందుకు తాము పరలోకంలో దేవుని పురస్కారానికి అర్హులమని కూడా రుజువు చేసుకుంటారు.

33. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు విధే
యత చూపండి. ప్రవక్తకు విధేయులై
ఉండండి. మీ కర్మలను వ్యర్థం చేసుకో
కండి. 34. నిశ్చయంగా తిరస్కార
వైఖరికి పాల్పడి, దైవమార్గం నుండి
(జనులను) అడ్డుకుని, తిరస్కార స్థితిలోనే
మరణించినవారిని అల్లాహ్ సుతరామూ
క్షమించడు. 35. కనుక మీరు ధైర్యం
వీడకండి. (అవసరం లేకపోయినప్పటికీ)
సంధికోసం విజ్ఞప్తి చేయకండి. అంతిమ
విజయం మీదే అవుతుంది. అల్లాహ్
మీకు తోడుగా ఉన్నాడు. ఆయన మీ
కర్మలలో ఎన్నటికీ కోత విధించడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا أَطِيعُوا ٱللَّهَ
وَأَطِيعُوا ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا
أَعْمَٰلَكُمْ ﴿٣٣﴾ إِنَّ ٱلَّذِينَ كَفَرُوا
وَصَدُّوا عَن سَبِيلِ ٱللَّهِ ثُمَّ مَاتُوا
وَهُمْ كُفَّارٌ فَلَن يَغْفِرَ ٱللَّهُ لَهُمْ ﴿٣٤﴾ فَلَا
تَهِنُوا وَتَدْعُوٓا إِلَى ٱلسَّلْمِ وَأَنتُمُ
ٱلْأَعْلَوْنَ وَٱللَّهُ مَعَكُمْ وَلَن يَتِرَكُمْ
أَعْمَٰلَكُمْ ﴿٣٥﴾

---

ఒక కథనం ప్రకారం, మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) కాలంలో కొంత మంది ముస్లింలు لا اله الا الله లా ఇలాహ ఇల్లల్లాహ్‌ను అంగీకరిస్తే తమకు ఎలాంటి హాని కలగదని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఈ ఆయత్(33) అవతరించింది. ఈ ఆయతు ద్వారా బోధించబడిన ముఖ్య విషయమేమిటంటే మనిషి కేవలం విశ్వసిస్తే సరిపోదు, విశ్వాస ప్రకటనతోపాటు విధేయత కూడా అవశ్యమే. అతను కేవలం సానుకూలంగా ఉన్న విషయాలను అవలంబిస్తే సరిపోదు, తన కోర్కెలకు విరుద్ధంగా ఉన్న ఆదేశాలను కూడా పాలించాలి. తన మనోవాంఛలను అణగార్చుకునేలా ఉండే ఆజ్ఞలను కూడా శిరసావహించాలి. అతను ఈ విధంగా గనక చేయకపోతే అతని కర్మలు అతనికెలాంటి ప్రయోజనం చేకూర్చవు.

బలహీన ముస్లింల పరిస్థితి ఎలా ఉంటుందంటే; వారు సత్యాన్ని సమర్థిస్తారు గాని కీలక సమయంలో పెద్దల ఆగ్రహం నుండి తప్పించుకోవాలని కోరుకుంటారు. సత్యాన్ని సమర్థించినందుకు సమాజంలోని పెద్దలు కన్నెర్ర చేస్తున్నారని తెలిసినప్పుడు వారు అటువైపు గోడదూకుతారు. ఆ పెద్దలు సత్యతిరస్కారులయినాసరే, సత్యాన్ని నిరోధించేవారని తెలిసినాసరే గుడ్డిగా వారి కొమ్ముకాస్తారు.

సత్యాన్ని తిరస్కరించి, సత్యానికి వ్యతిరేకంగా ధ్వజమెత్తినవారు ఎన్నటికీ దైవకారుణ్యానికి నోచుకోరు. అలాంటి తిరస్కారులకు మద్దతు ఇచ్చినవారు మాత్రం సత్ఫలితం ఎలా పొందుతారు?

ఇస్లాంలో యుద్ధమూ ఉంది, సంధి కూడా ఉంది. అయితే కేవలం రెచ్చగొట్టే విషయాల ప్రాతిపదికపై జరిగే యుద్ధం ఇస్లాం దృష్టిలో అసలు యుద్ధమే కాదు.

అలాగే పిరికితనంతో చేసుకునే సంధి కూడా ఇస్లామీయ సంధి కాదు. ఈ రెండు విషయాలను కూడా దృష్టిలో పెట్టుకుని, ఎలాంటి భావోద్రేకాలకు లోనవకుండా దైవ ప్రసన్నత కొరకు చేసుకునే సంధి మాత్రమే ఇస్లాం దృష్టిలో సరైనది. ఇలాంటి సంధి మాత్రమే భవిష్యత్తులో విజయ ద్వారాలను తెరుస్తుంది.

إِنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ ۚ وَإِنْ
تُؤْمِنُوْا وَتَتَّقُوْا يُؤْتِكُمْ أُجُوْرَكُمْ وَ
لَا يَسْـَٔلْكُمْ أَمْوَالَكُمْ ﴿٣٦﴾ إِنْ يَّسْـَٔلْكُمُوْهَا
فَيُحْفِكُمْ تَبْخَلُوْا وَيُخْرِجْ أَضْغَانَكُمْ ﴿٣٧﴾
هٰٓأَنْتُمْ هٰٓؤُلَآءِ تُدْعَوْنَ لِتُنْفِقُوْا فِيْ
سَبِيْلِ اللّٰهِ ۚ فَمِنْكُمْ مَّنْ يَّبْخَلُ ۚ وَمَنْ
يَّبْخَلْ فَإِنَّمَا يَبْخَلُ عَنْ نَّفْسِهٖ ۚ وَاللّٰهُ
الْغَنِيُّ وَأَنْتُمُ الْفُقَرَآءُ ۚ وَإِنْ تَتَوَلَّوْا
يَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ ۙ ثُمَّ لَا يَكُوْنُوْٓا
أَمْثَالَكُمْ ﴿٣٨﴾ ع

36. ప్రాపంచిక జీవితమైతే ఓ క్రీడ, వినోద వస్తువు మాత్రమే. మీరు గనక విశ్వసించి, నిష్ఠతో జీవించినట్లయితే అల్లాహ్ మీకు మీ ప్రతిఫలాన్ని వొసగు తాడు. ఆయన మీ నుండి మీ సొమ్ము లను అడగడు. 37. ఒకవేళ ఆయన మీ నుండి మీ ధనాన్ని అడిగితే, ఆఖరి వరకూ అడుగుతూనే ఉంటే, మీరు పిసి నారులుగా ప్రవర్తించవచ్చు, అప్పుడు అల్లాహ్ మీలోని లోభత్వాన్ని (కల్మ షాన్ని) బట్టబయలు చేయవచ్చు. 38. ఇదిగో! దైవమార్గంలో ఖర్చుచేయండి అని మీకు పిలుపు ఇవ్వబడినపుడు, మీలోని కొందరు పిసినారులుగా ప్రవర్తి స్తున్నారు. పిసినారిగా వ్యవహరించే వాడు తన స్వయం పట్లనే పిసినారి అవు తాడు. అల్లాహ్ అవసరం లేనివాడు. అవసరం ఉన్నవారు మీరే. ఒకవేళ మీరు విముఖులైపోతే అల్లాహ్ మీ స్థానంలో మరో జాతిని తీసుకువస్తాడు. వారు మీ వంటి వారై ఉండరు.

---

విశ్వాస మార్గంలో ప్రధాన అడ్డంకిగా నిలిచేది ప్రాపంచిక స్వలాభాలు, ప్రాపంచిక వైభవాలే. పరలోకంలో తనను సఫలీకృతునిగా నిలిపేదేదో మనిషికి తెలుసు. కాని క్షణిక ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆలోచన అతన్ని పెడదారి పట్టిస్తుంది. వాస్తవానికి అల్లాహ్ తన దాసుల పాలిట అపార కరుణామయుడు. మనిషి శక్తికి మించిన దానిని ఆయన మనిషి నుండి కోరి, అతని బలహీనతను బయట పెట్టడు.

ఇస్లాం దైవధర్మం. అయితే దాని ప్రాచుర్యం, పరివ్యాప్తి దాని రక్షణ మొదలగు పనులన్నీ మానవ వర్గం ద్వారా నెరవేరాలన్నది దైవేచ్ఛ. ఈ కార్యం కోసం ఎంపిక చేయబడిన మానవ సముదాయమే ముస్లింలు. ముస్లింలు గనక ఈ కార్యాన్ని సక్రమంగా నెరవేర్చినట్లయితే, వారు దేవుని దృష్టిలో విలువైన వారవుతారు. కాని వారు గనక ఈ కర్తవ్యాన్ని నెరవేర్చటంలో విఫలమైతే, అల్లాహ్ వేరితర జాతులకు విశ్వాస(ఈమాన్) సద్బుద్ధిని ప్రసాదించి, వారి చేత ధర్మరక్షణ పని చేయించుకుంటాడు.

## 48. అల్ ఫత్హ్

(విజయం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ప్రవక్తా!) నిజంగానే మేము నీకు స్పష్టమయిన విజయాన్ని ప్రసాదించాము –2. అల్లాహ్ నీ భూత భవిష్యత్కాలాల పొరపాట్లను క్షమించాలని, నీపై తన అనుగ్రహాన్ని పూర్తి చేయాలని, నీకు రుజుమార్గం చూపాలనీని. 3. ఇంకా, అల్లాహ్ నీకు గొప్ప సహాయం అందించాలని.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

اِنَّا فَتَحۡنَا لَكَ فَتۡحًا مُّبِيۡنًا ۙ (١)
لِّيَغۡفِرَ لَكَ اللّٰهُ مَا تَقَدَّمَ مِنۡ ذَنۡۢبِكَ وَ
مَا تَاَخَّرَ وَيُتِمَّ نِعۡمَتَهٗ عَلَيۡكَ وَ
يَهۡدِيَكَ صِرَاطًا مُّسۡتَقِيۡمًا ۙ (٢) وَّ
يَنۡصُرَكَ اللّٰهُ نَصۡرًا عَزِيۡزًا (٣)

అది హిజ్రీ శకం 6వ సంవత్సరం. దైవప్రవక్త (సఅసం) తన సహచరుల సమేతంగా ఉమ్రహ్ చేసే నిమిత్తం మదీనా నుండి మక్కాకు పయనమయ్యారు. ఆయన మక్కా పొలిమేరల్లో ఉన్న హుదైబియాకు చేరుకోగానే మక్కాలో ప్రవేశించ కుండా అక్కడి బహుదైవారాధకులు నిలువరించారు. ఎట్టి పరిస్థితిలోనూ ముస్లింలను మక్కా నగరంలోకి రానివ్వబోమని తెగేసి చెప్పారు. సుదీర్ఘ చర్చల అనంతరం ఉభయపక్షాల మధ్య ఒక ఒడంబడిక జరిగింది.

ఈ ఒడంబడిక ఏకపక్షంగా ముష్రిక్కుల డిమాండ్లకు తలఒగ్గి చేసుకున్నట్లుగా పైకి అగుపిస్తుంది. ప్రవక్త సహచరులు దీనిని అవమానకరంగా భావించి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాని హుదైబియా నుండి తిరోన్ముఖులై – ఇంకా మదీనాకు చేరుకోక ముందే ఈ ఆయతు అవతరించింది – **"మేము నీకు స్పష్టమయిన విజయాన్ని ప్రసాదించామ"**ని. దీనికి ప్రధాన కారణమేమంటే రానున్న పదేండ్ల వరకు ముస్లింలకు– ముష్రిక్కులకు మధ్య యుద్ధం జరగరాదని ఖరారయింది. నిర్యుద్ధ సంధి జరిగిందంటే సందేశ పరిచయ కార్యక్రమానికి ద్వారం తెరచుకున్నట్లే. హిజ్రత్ జరిగినప్పటి నుండి నిరంతరం యుద్ధమేఘాలు క్రమ్ముకుని ఉండటం చేత

సందేశ ప్రధానమైన కార్యక్రమం కుంటుపడింది. కాని ఇప్పుడు విర్యుద్ధ సంధి మూలంగా ఉభయ వర్గాల మధ్య అభిప్రాయ మార్పిడికి, భావ ప్రవకటనా స్వాతంత్ర్యానికి మార్గం సుగమం అయింది.

ఆ విధంగా హుదైబియా ఒప్పందం పోటీ దిశనే మార్చివేసింది. ఒడంబడికకు పూర్వం ఇరువర్గాల వారు కదన రంగంలో ఆధిపత్యం కోసం పోరు సాగించేవారు. ఇప్పుడు పోటీ సైద్ధాంతిక క్షేత్రానికి బదిలీ అయింది. సైద్ధాంతిక పోరాటంలో బహుదైవోపాసన ఏకేశ్వరోపాసన ముందు ఏ విధంగానూ నిలదొక్కుకోజాలదు. ఈ 'రుజుమార్గమే' ఏకేశ్వరోపాసనా ధ్వజ వాహకులకు స్పష్టమయిన విజయం అందించింది.

4. ఆయనే విశ్వాసుల హృదయాలలో నిబ్బరాన్ని అవతరింపజేశాడు. తద్వారా వారి విశ్వాసంలో మరింత విశ్వాస సమృద్ధి జరగాలని. గగన భువనాలలోని సైన్యాలన్నీ అల్లాహ్‌వే. అల్లాహ్ జ్ఞాన సాగరుడు, వివేక సంపన్నుడు. 5. అల్లాహ్ విశ్వసించిన పురుషులను, విశ్వసించిన స్త్రీలను క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేసేందుకు, వారందులో శాశ్వతంగా ఉండేటందుకు, వారి చెడుగులను వారి నుండి దూరం చేసేందుకు (ఈ విధంగా జరిగింది). అల్లాహ్ సన్నిధిలో ఇదే ఘన విజయం. 6. అల్లాహ్ గురించి చెడు తలంపు గల కపటులైన పురుషులను, కపటులైన స్త్రీలను, బహుదైవారాధకు లైన పురుషులను, బహుదైవారాధకులైన స్త్రీలను అల్లాహ్ శిక్షించటానికి (కూడా ఈ విధంగా చేశాడు). దుర్దశ వారి మీదే పడుతుంది. అల్లాహ్ వారిపై ఆగ్రహిం చాడు. ఆయన వారిని శపించాడు. వారి కోసం ఆయన నరకాన్ని సిద్ధం చేసి ఉంచాడు. అదెంతో చెడ్డ గమ్య స్థానం.

هُوَ الَّذِيْٓ اَنْزَلَ السَّكِيْنَةَ فِيْ قُلُوْبِ
الْمُؤْمِنِيْنَ لِيَزْدَادُوْٓا اِيْمَانًا مَّعَ
اِيْمَانِهِمْ ؕ وَ لِلّٰهِ جُنُوْدُ السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ؕ وَ كَانَ اللّٰهُ عَلِيْمًا
حَكِيْمًا ﴿4﴾ لِّيُدْخِلَ الْمُؤْمِنِيْنَ وَ
الْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَ يُكَفِّرَ عَنْهُمْ
سَيِّاٰتِهِمْ ؕ وَكَانَ ذٰلِكَ عِنْدَ اللّٰهِ فَوْزًا
عَظِيْمًا ﴿5﴾ وَّ يُعَذِّبَ الْمُنٰفِقِيْنَ
وَالْمُنٰفِقٰتِ وَالْمُشْرِكِيْنَ وَ الْمُشْرِكٰتِ
الظَّآنِّيْنَ بِاللّٰهِ ظَنَّ السَّوْءِ ؕ عَلَيْهِمْ
دَآئِرَةُ السَّوْءِ ۚ وَغَضِبَ اللّٰهُ عَلَيْهِمْ
وَ لَعَنَهُمْ وَ اَعَدَّ لَهُمْ جَهَنَّمَ ؕ وَسَآءَتْ
مَصِيْرًا ﴿6﴾ وَلِلّٰهِ جُنُوْدُ السَّمٰوٰتِ

وَالْأَرْضِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ۝

7. భూమ్యాకాశాలలోని సేనా వాహిని అంతా అల్లాహ్‌కే చెందుతుంది. అల్లాహ్ మహాశక్తిశాలి, వివేచనాశీలి.

ఇక్కడ 'నిబ్బరం' లేక 'నిమ్మళం' అంటే అర్థం ఎదుటివారు రెచ్చగొట్టినప్పటికీ రెచ్చిపోకుండా సంయమనం పాటించటం. హుదైబియా ఒప్పందానికి ముందు ఇస్లాం వ్యతిరేకులు రకరకాలుగా ముస్లింలను రెచ్చగొట్టి, వారు అనుచితమైన చర్యలకు ఒడిగట్టేలా చేయాలని చూశారు. అదే గనక జరిగితే ముస్లింలపై దాడి జరపటానికి తగు కారణం తమకు లభిస్తుందని ఎత్తుగడ వేశారు. అయితే ముస్లింలు ప్రతి కవ్వింపు చర్యను ఉత్తమ రీతిలో సహిస్తూ మౌనం వహించారు. ఆఖరి క్షణం వరకూ వారు ఎవరి జోలికీ పోకుండా ఆగ్రహావేశాలను దిగమ్రింగారు.

దేవుడే గనక తలచుకుంటే ప్రత్యక్షంగా మిథ్యావాదుల మెడలు వంచగలడు. సత్యానికి స్పష్టమయిన విజయం చేకూర్చగలడు. మరలాంటప్పుడు దేవుడు ముస్లింలను 'హుదైబియా ఒప్పందం' లాంటి దయనీయస్థితికి ఎందుకు లోను చేసినట్టు? విశ్వాసులలోని విశ్వాసాన్ని (ఈమాన్‌ను) సమృద్ధి పరచేందుకే ఈ పరిస్థితులు! మనిషి తనలోని ప్రతీకారేచ్ఛను అణచుకుని, తలబిరుసులైన జనాలతో సంధికి అంగీకరించాడంటే సత్యసందేశం వాంఛించే నైజానికి అతను తల ఒగ్గాడన్నమాట! దైవాభీష్టాన్ని అమలుపరిచేందుకు తన మనోభీష్టాన్ని తొక్కి పెట్టాడన్న మాట!! ఆ విధ:గా అతను తన విశ్వాసాన్ని అధికం చేసుకున్నాడు. ఏ ఉపాయం ద్వారా కూడా తనకు అబ్బలేని దైవిక భావనలను అతను పుణికిపుచ్చుకున్నాడు. ఈ రకమయిన 'కర్మ'వల్ల చేకూరే ప్రయోజనం ఏమిటంటే, దీని ఆధారంగా స్వర్గవాసులు, నరక వాసులు వేరు పరచబడతారు.

إِنَّا أَرْسَلْنَاكَ شَاهِدًا وَمُبَشِّرًا وَنَذِيرًا ۝ لِّتُؤْمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَتُعَزِّرُوهُ وَتُوَقِّرُوهُ ۚ وَتُسَبِّحُوهُ بُكْرَةً وَأَصِيلًا ۝ إِنَّ الَّذِينَ يُبَايِعُونَكَ إِنَّمَا يُبَايِعُونَ اللَّهَ يَدُ اللَّهِ فَوْقَ أَيْدِيهِمْ ۚ فَمَن نَّكَثَ فَإِنَّمَا يَنكُثُ عَلَىٰ نَفْسِهِ ۖ وَمَنْ أَوْفَىٰ بِمَا عَاهَدَ عَلَيْهُ

8. (ప్రవక్తా!) నిశ్చయంగా మేము నిన్ను సాక్షిగా, శుభవార్తను వినిపించేవానిగా, భయబోధ చేసేవానిగా చేసి పంపాము.
9. మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించాలని, మీరతనికి (ప్రవక్తకు) సహాయకులుగా ఉండాలని, అతనిని ఆదరించాలని, ఇంకా మీరు ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొని యాడాలనీని. 10. (ఓ ముహమ్మద్!) ఎవరయితే (నీ చేతిలో చెయ్యేసి) విధే యతా ప్రమాణం చేస్తున్నారో వారు నిజా నికి అల్లాహ్‌తో ప్రమాణం చేస్తున్నారు.

అల్లాహ్ చేయి వారి చేతుల మీద ఉంది. ఇక ఎవరయినా ఈ ప్రమాణాన్ని భంగ పరిస్తే, భంగపరచిన నష్టానికి అతడే బాధ్యుడవుతాడు. మరెవరయితే అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తాడో అతనికి అల్లాహ్ గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాడు.

اللّٰهَ فَسَيُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ⑩ ع

---

షాహ్ వలియుల్లాహ్ గారు 'సాక్షి' (షాహిద్) అనే పదాన్ని 'సత్య ప్రకటన చేసేవాడు' అన్న భావంలో తీసుకున్నారు. ఈ పదానికి సరైన భావం కూడా ఇదే. సత్యాన్ని స్పష్టంగా చాటి చెప్పటమే దైవప్రవక్త చేసే అసలైన పని. మరణానంతరం ఉన్న శాశ్వత జీవితంలో ఎలాంటి వారికి దైవ కానుకలు లభిస్తాయో, ఎలాంటి వారికి శిక్ష విధించబడుతుందో ప్రవక్త ప్రజలకు చాలా స్పష్టంగా తెలియపరుస్తాడు.

ఇలాంటి ఒక సత్యసాక్షి నిలబడటం అతని సంబోధితుల పాలిట అతి పెద్ద పరీక్షే. వారు ఒక మానవ మాత్రుని ధ్వనిలో దైవవాణి వినవలసి వస్తుంది. కంటికి కానవచ్చే ఒక మామూలు మనిషిని దైవ ప్రతినిధి రూపంలో చూడాల్సి వస్తుంది. సాటి మానవుని చేతిలో చెయ్యేసి తన చేతిని దేవుని చేతిలో వేశానని ఊహించుకోవలసి వస్తుంది. ఈ రకమయిన అత్యున్నత జ్ఞానాని (మారిఫత్) కి ప్రతి రూపంగా నిరూపించుకున్న వారికి దైవసన్నిధిలో గొప్ప ప్రతిఫలం ఉంటుంది. మరెవరయితే ఈ పరీక్షలో విఫలురయ్యారో వారికి కఠిన శిక్ష తథ్యం.

11. వెనుక ఉండిపోయిన పల్లెటూరి వాళ్ళు ఇప్పుడు వచ్చి, 'మా ఆస్తిపాస్తులు, ఆలుపిల్లలు మమ్మల్ని తెమలకుండా చేశాయి. కాబట్టి తమరు మా మన్నింపుకై ప్రార్థించండి' అని ప్రాధేయపడ తారు. వారు తమ హృదయాలలో లేని మాటలను నోటితో పలుకుతున్నారు. నీవు వారితో చెప్పు: 'ఒకవేళ అల్లాహ్ మీకేదన్నా నష్టంగానీ, లాభంగానీ కలి గించదలిస్తే ఆయన సమక్షంలో అడ్డుకునే అధికారం ఎవరికుంది? పైగా అల్లాహ్ మీరు చేసే పనులన్నింటినీ కనిపెట్టుకుని ఉన్నాడు. 12. పైగా మీరు, దైవప్రవక్తకు

سَيَقُوْلُ لَكَ الْمُخَلَّفُوْنَ مِنَ
الْاَعْرَابِ شَغَلَتْنَآ اَمْوَالُنَا وَاَهْلُوْنَا
فَاسْتَغْفِرْ لَنَا ۚ يَقُوْلُوْنَ بِاَلْسِنَتِهِمْ مَّا
لَيْسَ فِيْ قُلُوْبِهِمْ ۭ قُلْ فَمَنْ يَّمْلِكُ لَكُمْ
مِّنَ اللّٰهِ شَيْـًٔا اِنْ اَرَادَ بِكُمْ ضَرًّا اَوْ
اَرَادَ بِكُمْ نَفْعًا ۭ بَلْ كَانَ اللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرًا ⑪ بَلْ ظَنَنْتُمْ اَنْ لَّنْ
يَّنْقَلِبَ الرَّسُوْلُ وَالْمُؤْمِنُوْنَ اِلٰٓى

గానీ, విశ్వాసులకు గానీ తమ ఇండ్లకు తిరిగివచ్చే యోగం లేదని ఊహాగానాలు చేయసాగారు. ఈ ఆలోచన మీ ఆంతర్యాలను అలరించసాగింది. మొత్తానికి మీ కాకిలెక్కలు మహా చెడ్డవి. ఏది ఏమయినా మీరు మాత్రం నాశనమయ్యే జనులే'. 13. మరెవడయితే అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించడో, అలాంటి అవిశ్వాసుల కొరకు మేము మండే అగ్నిని సిద్ధం చేసి ఉంచాము. 14. భూమ్యాకాశాల సార్వభౌమత్వం అల్లాహ్‌దే. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు.

أَهْلِيهِمْ أَبَدًا وَزُيِّنَ ذَٰلِكَ فِي قُلُوبِكُمْ وَ
ظَنَنتُمْ ظَنَّ السَّوْءِ وَكُنتُمْ قَوْمًا
بُورًا ﴿١٢﴾ وَمَن لَّمْ يُؤْمِن بِاللَّهِ وَ
رَسُولِهِ فَإِنَّا أَعْتَدْنَا لِلْكَافِرِينَ
سَعِيرًا ﴿١٣﴾ وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ
وَالْأَرْضِ يَغْفِرُ لِمَن يَشَاءُ وَ
يُعَذِّبُ مَن يَشَاءُ وَكَانَ اللَّهُ
غَفُورًا رَّحِيمًا ﴿١٤﴾

---

ఉమ్రహ్ నిమిత్తం తాను మక్కాకు పయనమవుతున్నట్లు మహా ప్రవక్త ముహమ్మద్ (సఅసం) మదీనాలో కలగన్నారు. తదనుగుణంగానే ఆయన (స) తన సహచరులను వెంటబెట్టుకుని మక్కావైపు సాగిపోయారు. కాని అప్పట్లో పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉన్నాయి. ఖురైషులతో ముఖాముఖి అయిన పక్షంలో పెద్ద ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. అలాగే హుదైబియా చేరుకున్న ముస్లింలపై ఖురైషులు రాళ్ల వర్షం కురిపించారు. ముస్లింలను కవ్వించి కదనరంగానికి ఈడ్చేందుకు రకరకాలుగా ప్రయత్నించారు. అయితే ఆ సమయంలో ముస్లింలు ఓపికలో అందెవేసిన చేయిగా నిరూపించుకుని యుద్ధస్థితి ఏర్పడకుండా జాగ్రత్త వహించారు.

మదీనా చుట్టు ప్రక్కల– పల్లెటూళ్ళలో – నివసించే బలహీన విశ్వాసులు ప్రాణభయంతోనే ఈ ప్రయాణంలో పాల్గొనలేదు. కాని ముస్లింలు సురక్షితంగా మదీనాకు తిరిగి రావటంతో వారు ప్రవక్త వద్దకు వచ్చి తమ విశ్వాసపాత్రతను చాటుకోసాగారు. ప్రవక్త సమక్షంలో క్షమాపణ కోరుకోసాగారు. ఎందుకంటే వారు బలమైన కారణమేదీ లేకుండా కుంటి సాకులు చూపారు. దైవసన్నిధిలో నిజమయిన కారణం స్వీకారయోగ్యమవుతుంది. కుంటి సాకు స్వీకార యోగ్యమవదు.

ఈ ప్రయాణంలో వారు ప్రవక్త వెంట రాకపోవటానికి ప్రధాన కారణం వారి విశ్వాస బలహీనతే. అడుగడుగునా ప్రమాదాలు పొంచివున్న ఈ ప్రయాణంలో పాల్గొనకుండా ఉంటేనే తాము సురక్షితంగా ఉంటామని వారు ఊహించారు.

లాభనష్టాలు దైవాధీనమై ఉన్నాయన్న విషయాన్ని వారు తెలుసుకోలేదు. దేవుడే గనక కాపాడదలచకపోతే ఎవరి రక్షణోపాయాలు కూడా ఎలాంటి ప్రయోజనం చేకూర్చవు. ఇలాంటి వారికి ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వినాశం తప్పదు.

سَيَقُولُ الْمُخَلَّفُونَ إِذَا انْطَلَقْتُمْ إِلَىٰ
مَغَانِمَ لِتَأْخُذُوهَا ذَرُونَا نَتَّبِعْكُمْ ۚ
يُرِيدُونَ أَنْ يُبَدِّلُوا كَلَامَ اللَّهِ ۚ قُلْ
لَنْ تَتَّبِعُونَا كَذَٰلِكُمْ قَالَ اللَّهُ مِنْ
قَبْلُ ۚ فَسَيَقُولُونَ بَلْ تَحْسُدُونَنَا ۚ
بَلْ كَانُوا لَا يَفْقَهُونَ إِلَّا قَلِيلًا ۝

15. మీరు యుద్ధప్రాప్తిని తీసుకోవటానికి వెళుతున్నప్పుడు వెనుక ఉండిపోయిన వారు వచ్చి, 'మమ్మల్ని కూడా మీతో రానివ్వండి' అంటారు. వారు దైవవాక్కునే మార్చివేయదలుస్తున్నారు. (ప్రవక్తా!) వారికి చెప్పేయ్ : 'మీరు మాతో రాలేరు. అల్లాహ్ ఈ విషయం ముందుగానే సెల విచ్చాడు.' దానికి వారు, 'అదేమీ కాదు. మీకు మాపై అసూయ' అంటారు. అసలు విషయమేమిటంటే, వారిలో విషయావ గాహన చాలా తక్కువ.

హుదైబియా ఒప్పందానికి పూర్వం యూదులు ముస్లింల పట్ల బద్ధ విరోధు లుగా వ్యవహరించేవారు. ఎందుకంటే ఈ ఒడంబడికకు పూర్వం ఖురైషులు యూదు లకు తోడ్పడేవారు. హుదైబియాలో జరిగిన నిర్యుద్ధ సంధి మూలంగా భవిష్యత్తులో ఖురైషులు యూదులకు సహాయం చేయలేదు. అందువల్ల అరేబియాలో యూదులు ఏకాకి అయ్యారు. ఈ సంధి కారణంగా ఖైబర్, తైమా, ఫదక్‌లలో నివసించే యూదుల ఆత్మవిశ్వాసం నీరుగారిపోయింది. ఒప్పందం జరిగిన మూడు మాసాల తరువాత మహాప్రవక్త (స) ఖైబర్‌ను ముట్టడించినప్పుడు తీవ్ర ప్రతిఘటన చేయకుండానే యూదులు లొంగిపోయారు. వారి భూములు, ఆస్తిపాస్తులన్నీ ముస్లింల వశ మయ్యాయి.

బలహీన విశ్వాసులు హుదైబియా ప్రయాణ సందర్భంగా ముస్లింల వెంట రాలేదు. అయితే ఖైబర్‌పై దండయాత్ర అనేసరికి సై అన్నారు. ఎందుకంటే ఈ గెలుపు తర్వాత ఆకర్షణీయమైన యుద్ధప్రాప్తి దక్కుతుందని వారికి తెలుసు. అయితే వారిని వెంటబెట్టుకోరాదని నిర్ణయించటం జరిగింది. రిస్కు తీసుకున్న వారికే లాభం లభించాలన్నది దైవశాసనం. మనిషి రిస్కు లేకుండానే లాభాలు గడించాలను కుంటున్నాడంటే, అతను దైవశాసనాన్ని మార్చివేయాలనుకుంటున్నాడన్నమాట! అయితే ఈ ప్రపంచంలో దైవశాసనాన్ని మార్చటం ఎవరి తరం కాదు.

قُلْ لِلْمُخَلَّفِينَ مِنَ الْأَعْرَابِ

16. వెనుక ఉండిపోయిన పల్లెటూరి వారితో ఇలా అను: 'త్వరలోనే మీకు

పరాక్రమశాలురైన జనులతో పోరా
డేందుకు పిలుపు వస్తుంది. మీరు వారితో
పోరాడటమో లేదా వారు ఇస్లాం స్వీక
రించటమో జరుగుతుంది. (అప్పుడు)
మీరు గనక ఆజ్ఞాపాలన చేశారంటే,
అల్లాహ్ మీకు మంచి ప్రతిఫలం
ఇస్తాడు. ఒకవేళ మీరు లోగడ విముఖు
లైనట్లే విముఖత చూపితే, ఆయన
మిమ్మల్ని వ్యధాభరితమయిన శిక్షకు
గురిచేస్తాడు. 17.(యుద్ధం విషయంలో)
గుడ్డివారుగానీ, కుంటివారుగానీ, రోగ
గ్రస్తులుగానీ నిందార్హులు కారు. ఎవడు
అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత
చూపుతాడో అతనిని అల్లాహ్ దిగువ
కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో
ప్రవేశింపజేస్తాడు. మరెవడు వెనుతిరిగి
పోతాడో అతనిని వ్యధాభరితమయిన
శిక్షకు లోనుచేస్తాడు.

سَتُدْعَوْنَ إِلَىٰ قَوْمٍ أُولِي بَأْسٍ شَدِيدٍ
تُقَاتِلُونَهُمْ أَوْ يُسْلِمُونَ ۖ فَإِن تُطِيعُوا
يُؤْتِكُمُ اللَّهُ أَجْرًا حَسَنًا ۖ وَإِن
تَتَوَلَّوْا كَمَا تَوَلَّيْتُم مِّن قَبْلُ
يُعَذِّبْكُمْ عَذَابًا أَلِيمًا ⑯ لَّيْسَ عَلَى
الْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى الْأَعْرَجِ حَرَجٌ
وَلَا عَلَى الْمَرِيضِ حَرَجٌ ۗ وَمَن يُطِعِ اللَّهَ
وَرَسُولَهُ يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِن
تَحْتِهَا الْأَنْهَارُ ۖ وَمَن يَتَوَلَّ يُعَذِّبْهُ
عَذَابًا أَلِيمًا ⑰ ع

---

హుదైబియా ఒడంబడిక (హి.శ. 6వ సంవత్సరం) సందర్భంగా వెనుకంజ వేసిన వారు, దాని ఫలితంగా లభించే యుద్ధ ప్రాప్తికి ఎలాగూ నోచుకోలేకపోయారు. అయితే వారి కొరకు ద్వారం ఇప్పటికీ మూసుకోలేదు.ఎందుకంటే సత్యధర్మ ఉన్నతికై మరెన్నో కీలక యుద్ధాలు జరగనున్నాయి.మీరు గనక ఈ కీలక సందర్భాలలో మీ త్యాగ నిరతిని నిరూపించుకున్నట్లయితే మీరు తిరిగి దైవకారుణ్యానికి అర్హులవుతారని చెప్పబడింది.

ఈ రకమయిన పరీక్ష మనిషిని నికార్సయిన విశ్వాసిగానయినా మారుస్తుంది. లేదా కపట విశ్వాసిగానయినా తేల్చుతుంది. గత్యంతరం లేని పరిస్థితిలో యుద్ధంలో పాల్గొనలేకపోయిన వారు మాత్రమే దీని నుండి మినహాయించబడతారు. అకారణంగా బాధ్యత నుండి పలాయనం చిత్తగించినవారు క్షంతవ్యులు కారు.

18. విశ్వాసులు వృక్షం క్రింద నీతో విధే
యతా ప్రమాణం చేస్తూ ఉన్నప్పుడు
అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు.
వారి హృదయాలలో ఉన్న దానిని

لَّقَدْ رَضِيَ اللَّهُ عَنِ الْمُؤْمِنِينَ إِذْ
يُبَايِعُونَكَ تَحْتَ الشَّجَرَةِ فَعَلِمَ مَا فِي

قُلُوْبِهِمْ فَاَنْزَلَ السَّكِيْنَةَ عَلَيْهِمْ وَ
اَثَابَهُمْ فَتْحًا قَرِيْبًا ۝١٨ وَ مَغَانِمَ
كَثِيْرَةً يَّاْخُذُوْنَهَا ۗ وَكَانَ اللّٰهُ عَزِيْزًا
حَكِيْمًا ۝١٩ وَعَدَكُمُ اللّٰهُ مَغَانِمَ كَثِيْرَةً
تَاْخُذُوْنَهَا فَعَجَّلَ لَكُمْ هٰذِهٖ وَ كَفَّ
اَيْدِيَ النَّاسِ عَنْكُمْ ۚ وَلِتَكُوْنَ اٰيَةً
لِّلْمُؤْمِنِيْنَ وَ يَهْدِيَكُمْ صِرَاطًا
مُّسْتَقِيْمًا ۝٢٠ وَّ اُخْرٰى لَمْ تَقْدِرُوْا
عَلَيْهَا قَدْ اَحَاطَ اللّٰهُ بِهَا ۗ وَكَانَ اللّٰهُ
عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ۝٢١

అల్లాహ్ తెలుసుకున్నాడు. అందువల్ల వారిపై ప్రశాంత స్థితిని (నెమ్మదిని) అవత రింపజేశాడు. బహుమానంగా వారికి సమీపంలోనే (లభించే) విజ యాన్ని అనుగ్రహించాడు. 19. ఇంకా ఎన్నో విజయధనాలను కూడా వారు పొందుతారు. అల్లాహ్ శక్తిమంతుడు, వివేకవంతుడు. 20. ఇంకా అల్లాహ్ ఎన్నో విజయ సొత్తులను గురించి మీకు వాగ్దానం చేశాడు. వాటిని మీరు గ్రహి స్తారు. దీనిని మాత్రం ఆయన మీకు వెంటనే అనుగ్రహించాడు. జనుల చేతు లను మీ నుండి ఆపాడు – విశ్వాసులకు ఇదొక సూచనగా ఉండాలని! ఆయన మిమ్మల్ని రుజుమార్గంపై నడిపించా లని!! 21. ఇంకా మీ కైవసం కాని మరో విజయాన్ని కూడా! అల్లాహ్ మాత్రం దానిని దిగ్బంధం చేసి ఉంచాడు. అల్లాహ్ ఏదయినాసరే చేయ గల సమర్థుడు.

---

హుదైబియా ప్రయాణ సందర్భంగా – ఒక దశలో – ప్రవక్త గారి రాయ బారిగా మక్కా నాయకులను సంప్రతించటానికి వెళ్ళిన హజ్రత్ ఉస్మాన్ (రజి)ను ఖురైషులు హతమార్చారన్న వదంతులు వ్యాపించాయి. అది తీవ్ర పరిణామానికి దారితీసే సందర్భం. ఆ క్షణంలో దైవప్రవక్త (సఅసం) ఒక తుమ్మచెట్టు క్రింద కూర్చుని 1400 మంది సహచరుల చేత బైఅత్ (ప్రతిజ్ఞ) చేయించారు. ప్రాణాలకైనా తెగిస్తాముగాని శత్రువుకు వెన్నుచూపబోమన్నది ఆ ప్రతిజ్ఞ సారాంశం. ఇస్లాం చరిత్రలో ఇది 'బైతె రిజ్వాన్'గా ప్రసిద్ధి చెందింది.

ఈ శపథం చేయించబడిన స్థానం మదీనా నగరానికి 250 మైళ్ళ దూరాన, మక్కాకు కేవలం 12 మైళ్ళ సమీపంలో ఉంది. ముస్లింలు బయలుదేరింది ఉమ్రహ్ చేయడానికి. అందువల్ల వారి దగ్గర కేవలం ప్రయాణ సామగ్రి మాత్రమే ఉంది. కాగా; ఖురైషులు సర్వవిధాలా సాయుధులై ఉన్నారు. అలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి శత్రువుతో పోరాడుతామని ముస్లింలు దైవప్రవక్త చేతిలో

చెయ్యేసి ప్రమాణం చేశారంటే, అది కేవలం వారి చిత్తశుద్ధి మాత్రమే.

"వారి హృదయాలలో ఉన్న దానిని అల్లాహ్ తెలుసుకున్నాడు. అందువల్ల వారిపై ప్రశాంత స్థితిని (నెమ్మదిని) అవతరింపజేశాడు" – అంటే ఏకపక్షంగా మక్కా అవిశ్వాసులు విధిస్తూపోయిన షరతులకు తల ఒగ్గుతూ సంధిపై సంతకాలు చేసినందుకు ముస్లింలకు కలిగిన మనోవేదన అన్నమాట. అయినప్పటికీ వారు ఈ దైవాజ్ఞను సహనంతో శిరసావహించారు. తత్ఫలితంగా కేవలం కొన్ని నెలల తర్వాతే దాని ప్రయోజనాలు వ్యక్తమవసాగాయి. ఈ ఒప్పందం వల్ల కలిగిన మొట్టమొదటి ప్రయోజనం ఏమిటంటే ఖురైషులు యూదులకు స్నేహహస్తం అందించలేకపోయారు. అందువల్ల యూదులను లొంగదీసుకునే అవకాశం ముస్లింలకు లభించింది. ముస్లింలకు– ఖురైషులకు మధ్య నిర్యుద్ధ సంధి కుదరటం వల్ల ప్రశాంత వాతావరణం నెలకొని, అది ఇస్లాం పరివ్యాప్తికి దోహదపడింది. యుద్ధ రంగం ద్వారా జయించలేని కురైషులను సందేశమార్గం ద్వారా జయించే అవకాశం లభించింది.

وَلَوْ قَاتَلَكُمُ الَّذِينَ كَفَرُوا لَوَلَّوُا
الْأَدْبَارَ ثُمَّ لَا يَجِدُونَ وَلِيًّا وَ
لَا نَصِيرًا ﴿٢٢﴾ سُنَّةَ اللَّهِ الَّتِي قَدْ خَلَتْ
مِن قَبْلُ ۖ وَلَن تَجِدَ لِسُنَّةِ اللَّهِ
تَبْدِيلًا ﴿٢٣﴾ وَهُوَ الَّذِي كَفَّ أَيْدِيَهُمْ
عَنكُمْ وَأَيْدِيَكُمْ عَنْهُم بِبَطْنِ مَكَّةَ مِن
بَعْدِ أَنْ أَظْفَرَكُمْ عَلَيْهِمْ ۚ وَكَانَ اللَّهُ
بِمَا تَعْمَلُونَ بَصِيرًا ﴿٢٤﴾

22. ఈ సత్యతిరస్కారులు ఒకవేళ మీపై కయ్యానికి కాలుదువ్వినప్పటికీ వెన్ను చూపి పారిపోయేవారు. తరువాత వారు ఏ రక్షకుణ్ణీ, ఏ సహాయకుణ్ణీ పొందలేక పోయేవారు. 23. ఇది అనాదిగా వస్తూ ఉన్న దైవ సంప్రదాయం. దైవ సంప్రదాయంలో నీవు ఎలాంటి మార్పునూ కనుగొనలేవు. 24. మక్కా లోయలో సత్య తిరస్కారులపై మీకు ఆధిపత్యం వొసగిన పిమ్మట వారి చేతులు మీపైనా, మీ చేతులు వారిపైనా లేవకుండా కట్టి పడేసినవాడు ఆయనే. మీ నిర్వాకాన్నంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు.

---

ప్రవక్త పిలుపును అందుకున్న తొలి ప్రజలు గనక దైవసందేశాన్ని త్రోసిపుచ్చినట్లయితే, వారిని అంతమొందించటం దైవశాసనం. హుదైబియా ఒప్పందం సందర్భంగా కురైషుల తిరస్కార వైఖరి చాలా స్పష్టంగా ముందుకొచ్చేసింది. అలాంటి పరిస్థితిలో గనక యుద్ధం జరిగితే ముస్లింలకు సహాయకులుగా దైవదూతలు దిగివస్తారు. వారు ముస్లింల పక్షాన యుద్ధం చేసి శత్రువులను సంహరించేవారు.

అయితే శత్రువులను సంహరించటం దైవాభిమతం కానేకాదు. వారిలో ఉన్న అసాధారణమైన శక్తిసామర్థ్యాలను ఇస్లాం ధ్యేయం కొరకు సద్వినియోగం

చేసుకోవాలన్నదే దైవాభీష్టం. అందుకే దేవుడు తన ప్రవక్తను నిర్యుద్ధ సంధి వైపునకు మార్గదర్శనం చేశాడు.

25. తిరస్కార వైఖరికి ఒడిగట్టినవారు, మిమ్మల్ని మస్జిదె హరామ్ నుండి ఆపినవారు, ఖుర్బానీ పశువులను వాటి స్థలాలకు చేరకుండా అడ్డు తగిలిన వారు వారే. ఒకవేళ వారిలో (మక్కాలో) అనేక మంది విశ్వసించిన పురుషులు, విశ్వసించిన స్త్రీలు లేకుంటే, మీకు తెలియని స్థితిలో మీరు వారిని నలిపివేస్తారన్న అనుమానమే గనక లేకుంటే, వారి మూలంగా నీపై అపవాదు వచ్చేందుకు ఆస్కారం లేకపోతే (మేము యుద్ధం చేసేందుకు అనుమతిని ఇచ్చి ఉండే వారం). అయితే అల్లాహ్ తాను కోరిన వారిని తన కారుణ్యంలో ప్రవేశింప జేస్తాడు (అందుకే పరిస్థితిని యుద్ధం వరకూ రానివ్వలేదు). ఒకవేళ వారు (మక్కాలో నివసిస్తున్న ముస్లింలు) వేరై పోయి ఉంటే, అక్కడ ఉన్న తిరస్కారులను మేము కఠినాతి కఠినంగా శిక్షించి ఉండేవారం.

هُمُ الَّذِينَ كَفَرُوا وَصَدُّوكُمْ عَنِ
الْمَسْجِدِ الْحَرَامِ وَالْهَدْيَ مَعْكُوفًا أَنْ
يَبْلُغَ مَحِلَّهُ ۚ وَلَوْلَا رِجَالٌ مُّؤْمِنُونَ
وَنِسَاءٌ مُّؤْمِنَاتٌ لَّمْ تَعْلَمُوهُمْ أَنْ
تَطَئُوهُمْ فَتُصِيبَكُمْ مِّنْهُمْ مَّعَرَّةٌ بِغَيْرِ
عِلْمٍ ۚ لِيُدْخِلَ اللَّهُ فِي رَحْمَتِهِ مَنْ
يَشَاءُ ۚ لَوْ تَزَيَّلُوا لَعَذَّبْنَا الَّذِينَ
كَفَرُوا مِنْهُمْ عَذَابًا أَلِيمًا ﴿٢٥﴾

---

కురైష్ సర్దారులు దైవప్రవక్తకు వ్యతిరేకంగా తమ శత్రుత్వ కార్యకలాపాల మూలంగా తమను తాము శిక్షార్హులుగా చేసుకున్నారు. వారిపై సైనిక చర్య జరపటం వినా మార్గాంతరం లేని పరిస్థితిని చేజేతులా సృష్టించుకున్నారు. అయితే ఒక గొప్ప పరమార్థం దృష్ట్యా వారితో యుద్ధం చేసే బదులు సంధి చేసుకోవటం జరిగింది. ఇంతకీ ఆ పరమార్థం ఏమిటంటే; ఆ సమయంలో కురైషులలోని చాలా మంది షిర్క్ పట్ల పశ్చాత్తాపం చెంది ఏకేశ్వరోపాసనను విశ్వసించి ఉన్నారు. పలు కారణాల దృష్ట్యా మరి కొంతమంది హృదయాలలో ఇస్లాం జొరబడినప్పటికీ ఇంకా వారు విశ్వాసప్రకటన చేయలేదు. అందుకే అల్లాహ్ ఇరు వర్గాల మధ్య యుద్ధం జరగనివ్వ లేదు. వారు విశ్వసించి ఈ ప్రపంచంలో ఇస్లాం కొరకు సేవలు అందించాలనీ, పరలోకంలో వారు దైవకానుకలకు అర్హులు కావాలని దేవుడు అభిలషించాడు.

దేవుని దృష్టిలో ఇతరత్రా ప్రయోజనాలన్నింటికన్నా సందశ ప్రధానమైన ప్రయోజనమే మిన్న.

26. సత్యతిరస్కారులు తమ హృదయాలలో అహంభావాన్ని పెంచుకున్నప్పుడు – అందునా వారు అజ్ఞానపు కుహనా ప్రతిష్ఠకు పోయినపుడు – అల్లాహ్ తన ప్రవక్తపై, విశ్వాసులపై తన తరఫున నిమ్మళాన్ని అవతరింపజేశాడు. అల్లాహ్ వారిని భక్తి వాక్యానికి (నైతిక నియమానికి) కట్టుబడి ఉండేలా చేశాడు. వారు దానికి హక్కుదారులు, యోగ్యులు కూడాను. అల్లాహ్ ప్రతిదీ క్షుణ్ణంగా తెలిసినవాడు.

إِذْ جَعَلَ الَّذِينَ كَفَرُوا فِي قُلُوبِهِمُ
الْحَمِيَّةَ حَمِيَّةَ الْجَاهِلِيَّةِ فَأَنزَلَ اللَّهُ
سَكِينَتَهُ عَلَىٰ رَسُولِهِ وَعَلَى
الْمُؤْمِنِينَ وَأَلْزَمَهُمْ كَلِمَةَ التَّقْوَىٰ
وَكَانُوا أَحَقَّ بِهَا وَأَهْلَهَا ۚ وَكَانَ اللَّهُ
بِكُلِّ شَيْءٍ عَلِيمًا ﴿٢٦﴾ ع

---

అంతర్యంలో దైవభీతి, దైవభక్తి జనించిన వ్యక్తిలో దేవుడు తప్ప మరే ఇతర వస్తువుకూ ప్రాధాన్యత ఉండదు. అతను ఒక్క నిజ దైవానికే ఎక్కువ ప్రాధాన్యత యివ్వటం మొదలెడతాడు. హుదైబియా సందర్భం కూడా అటువంటిదే. ఆ సమయంలో ప్రవక్త ప్రియ సహచరులు పరీక్షించబడ్డారు. ఆ పరీక్షలో వారు ఉత్తీర్ణులయ్యారు. ఆ సందర్భంలో అవతలిపక్షం వారి తరఫున అజ్ఞానంతో కూడిన చేష్టలు జరిగాయి. జాతీయ దురభిమానం ప్రదర్శించబడింది. కాని ప్రవక్త సహచరులు ఈ కవ్వింపులన్నింటినీ దేవుని పద్దులో వేసేశారు.వారిలోని ధర్మ నిష్ఠాగుణం వారిని ఆ కఠిన పరీక్షలో నెగ్గుకు వచ్చేలా చేసింది. పదేపదే వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ వారు రెచ్చిపోకుండా ఓర్పుతో, నేర్పుతో వ్యవహరించారు.

27. నిశ్చయంగా అల్లాహ్ తన ప్రవక్తకు సత్యమైన స్వప్నాన్ని చూపాడు. (అది పరిస్థితులకు అనుగుణంగా ఉంది). అల్లాహ్ తలిస్తే మీరు మస్జిదె హరామ్‌లోకి సురక్షితంగా చేరుకుంటారు. శిరోముండనం చేయించుకుంటారు, జుత్తు కత్తిరించుకుంటారు. మీకెలాంటి భయం ఉండదు. మీకు తెలియనిది ఆయనకు తెలుసు. దానికి ముందే ఆయన మీకు ఓ విజయాన్ని అందించాడు.

لَقَدْ صَدَقَ اللَّهُ رَسُولَهُ الرُّؤْيَا
بِالْحَقِّ ۖ لَتَدْخُلُنَّ الْمَسْجِدَ الْحَرَامَ
إِن شَاءَ اللَّهُ آمِنِينَ مُحَلِّقِينَ
رُءُوسَكُمْ وَمُقَصِّرِينَ لَا تَخَافُونَ ۖ
فَعَلِمَ مَا لَمْ تَعْلَمُوا فَجَعَلَ مِن دُونِ
ذَٰلِكَ فَتْحًا قَرِيبًا ﴿٢٧﴾

---

తాను కన్న కల ఆధారంగానే దైవప్రవక్త (సఅసం) హుదైబియా ప్రయాణానికి సిద్ధమయ్యారు. మక్కాకు వెళ్ళి 'ఉమ్రహ్' చేస్తున్నట్లుగా ఆయన కలలో చూశారు. ఆ కలను దేవుని శుభవార్తగా భావించి పయనమయ్యారు. అయితే ఖురైషులు హుదైబియాలోనే నిలువరించి, ఉమ్రహ్ చేసుకోకుండానే మదీనాకు తిరిగి వెళ్ళే పరిస్థితిని సృష్టించారు. అప్పుడు కొంతమందికి, ప్రవక్త కన్న కల నిజం కాదా!? అన్న సందేహం కలిగింది. అయితే అదొక శంక మాత్రమే. ఎందుకంటే ఏ సంవత్సరం ఉమ్రహ్ చేస్తారనేది ఆ కలలో స్పష్టంగా చూపించబడలేదు. అందుకే ఒడంబడిక ననుసరించి, వచ్చే ఏడాది (అంటే హిజ్రీ 7వ సంవత్సరం) జీఖఅద నెలలో ఈ ఉమ్రహ్ ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో చేయబడింది. ఈ ఉమ్రహ్ ఇస్లామీయ చరిత్రలో 'ఉమ్రతుల్ ఖజా' గా పిలువబడింది.

ఓ గొప్ప పరమార్థం రీత్యానే ఆ ఏడాది ఉమ్రహ్ వాయిదా వేయబడింది. పదేండ్లపాటు ఖురైషులతో యుద్ధం జరగకూడదన్నదే దాని పరమార్థం. ఈ నిర్యుద్ధ సంధి మూలంగా దైవసందేశాన్ని ప్రచారం చేసుకునేందుకు ముస్లింలకు చాలినంత సమయం దొరికింది. ఇది ఖుద్దుగా ఒక విజయమే. దీని కారణంగానే షిర్క్ ధ్వజ వాహకులపై అంతిమ విజయం సాధించే ద్వారం తెరుచుకుంది.

28. అల్లాహ్‌యే తన ప్రవక్తకు మార్గ దర్శకత్వాన్ని, సత్యధర్మాన్ని ఇచ్చి పంపాడు – దానికి ఇతర మత ధర్మాల న్నింటిపై ఆధిక్యతను వొసగాలని! సాక్షిగా అల్లాహ్‌యే చాలు.

هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى
وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ
كُلِّهٖ ۭ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ۝۲۸

---

అంతిమ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) రెండు విధాలుగా కీలక మయిన ప్రవక్త. ఒకటి : ఆయన దైవప్రవక్త. రెండు : ఆయన అంతిమ దైవప్రవక్త. ఆయన తరువాత వేరొక ప్రవక్త ఎవరూ రారు. మొదటి స్థాయి రీత్యా దైవప్రవక్తలందరూ చేసిన పనే ఆయన కూడా చేశారు – అంటే దేవుని ఏకత్వ ప్రకటన. పరలోకం గురించి హెచ్చరించటం, శుభవార్త వినిపించటం.

రెండవస్థాయి విభిన్నమైనది,. దీని ప్రకారం ఆయన(స) ద్వారా కొన్ని ప్రత్యేక చారిత్రక పరిస్థితులను సృష్టించవలసిన ఆవశ్యకత ఉంది. ఆ పరిస్థితులు దైవగ్రంథాన్ని, దైవప్రవక్త సంప్రదాయాన్ని (సున్నత్‌ను) రక్షించగలిగేవిగా ఉండాలి. అంటే మరో ప్రవక్తను పంపి మానవ మార్గదర్శకత్వం చేయాల్సిన అగత్యం ఏర్పడకుండా చూడాలి. అలా జరగాలంటే ముహమ్మద్ ప్రవక్త (స) కేవలం సందేశ ప్రకటన చేసి వెళ్ళిపోతే సరిపోదు. ఆయన పిలుపు ఓ 'విప్లవ' స్థాయిలో ప్రతి ధ్వనించాలి. తద్వారా మిథ్యా వాదాలు, కాల్పనిక సిద్ధాంతాల ప్రభంజనం బాగా క్షీణించి సత్యధర్మం ప్రాబల్యం వహించే స్థాయికి చేరుకోవాలి.

مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ۚ وَالَّذِيْنَ مَعَهٗۤ
اَشِدَّآءُ عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ
تَرٰىهُمْ رُكَّعًا سُجَّدًا يَّبْتَغُوْنَ فَضْلًا مِّنَ
اللّٰهِ وَرِضْوَانًا ۫ سِيْمَاهُمْ فِيْ وُجُوْهِهِمْ
مِّنْ اَثَرِ السُّجُوْدِ ۚ ذٰلِكَ مَثَلُهُمْ فِي
التَّوْرٰىةِ ۛۖ وَمَثَلُهُمْ فِي الْاِنْجِيْلِ ۛۚ
كَزَرْعٍ اَخْرَجَ شَطْـَٔهٗ فَاٰزَرَهٗ فَاسْتَغْلَظَ
فَاسْتَوٰى عَلٰى سُوْقِهٖ يُعْجِبُ الزُّرَّاعَ
لِيَغِيْظَ بِهِمُ الْكُفَّارَ ۚ وَعَدَ اللّٰهُ
الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
مِنْهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ﴿٢٩﴾

29. ముహమ్మద్ దైవ సందేశహరుడు. ఆయన వెంట ఉన్నవారు సత్యతిరస్కారులకు కొరుకుడు పడనివారు. ఒండొకరి పట్ల మాత్రం మృదు మనస్కులు. వారు దైవసన్నిధిలో వినమ్రులై వంగటాన్ని, సాష్టాంగపడటాన్ని నీవు చూస్తావు. వారు దైవానుగ్రహాన్ని అన్వేషిస్తూ ఉంటారు. దైవప్రసన్నత కొరకు తహతహలాడుతూ ఉంటారు. వారి సాష్టాంగ ప్రణామాల (సజ్దాల) ప్రభావం వారి ముఖారవిందాలపై తొణికిసలాడుతూ ఉంటుంది. వారి ఈ ఉపమానం తౌరాతులోనూ ఉంది. ఇంజీలులో వారు ఒక పంట పొలంతో పోల్చబడ్డారు. అది తన మొలకను మొలకెత్తించింది. తరువాత దానిని దృఢతరం చేసింది. ఆ తరువాత అది లావెక్కింది. దరిమిలా అది తన కాండంపై స్థిరంగా నిలబడింది. అది రైతులను అలరిస్తుంది – వారి ద్వారా సత్యతిరస్కారులను ఉడికించాలని! అయితే వారిలో విశ్వసించి, మంచిపనులు చేసిన వారికి క్షమాపణను, గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేశాడు.

---

ఇస్లాం ప్రవక్త(సఅసం) ఓ గొప్ప చారిత్రక పాత్రను పోషించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. అదే ఖుర్ఆన్‌లో 'సత్యధర్మ ఆధిక్యత' (ఇజ్‌హారె దీన్)గా పిలువబడింది. ఈ చారిత్రక పాత్ర కోసం ఆయన(స)కు 'మానవ నవనీతం' అనబడే ఓ సమూహం కావలసి ఉండింది. ఈ మానవ నవనీతం హజ్రత్ ఇస్మాయీల్‌ను అరేబియాలో వసింపజేసి రెండున్నర వేల ఏండ్ల సుదీర్ఘ ప్రక్రియ అనంతరం తయారుచేయబడింది. ఇస్మాయీల్ సంతతికి చెందిన ఈ మానవ వర్గం మనుజ జాతి చరిత్రలో ఓ శ్రేష్ఠమైన వర్గం అన్నది వాస్తవం. ప్రొఫెసర్ మార్గోలీత్ మాటల్లోనే చెప్పాలంటే, అరేబియాకు చెందిన ఈ జాతి హీరోల జాతి (A Nation of Heroes) గా రూపొందింది. దేవుని దృష్టిలో ఈ వర్గానికి గల ప్రాముఖ్యం ఎంత గొప్పదంటే,

వారి గురించి ఆయన తన ప్రవక్తలకు ముందుగానే భవిష్యవాణి ఇచ్చాడు. అందుకే తౌరాతు గ్రంథంలో వారి వ్యక్తిగత విశిష్ఠత పొందుపరచబడింది. ఇంజీలు గ్రంథంలో వారి సామూహిక విశేషాలు పేర్కొనబడ్డాయి.

వారు సత్య తిరస్కారుల పాలిట కఠినులని, విశ్వసించిన జనుల యెడల మృదు స్వభావులని చెప్పబడింది. అంటే ప్రజలతో వారి వ్యవహార సరళి సిద్ధాంత ప్రాతిపదికపై ఉంటుందిగాని కేవలం కోర్కెల, భావోద్రేకాల ఆధారంగా ఉండదు. వారు దైవ సన్నిధిలో వినయంగా వంగేవారు, దైవారాధన చేసే వారై ఉంటారు. దేవుని వైపునకు మరలే విషయంలో వారెంతో ముందు ఉంటారు. దాని గుర్తులు వారి ముఖార విందాలపై ఉట్టిపడుతుంటాయి. ప్రక్షిపాలకు లోనైన ప్రస్తుత తౌరాతులో ప్రవక్త సహచరుల ఈ లక్షణాలు వివరంగా లేకపోవచ్చు. అయితే ద్వితీయోపదేశ కాండం (33:2)లో ఈ ప్రస్తావన ఇప్పటికీ ఉంది.

అయితే ఇంజీలు భవిష్యవాణి నేటికీ మార్కు (అధ్యాయం–4), మత్తయి (అధ్యాయం–13)లో ఉంది. ఈ వాక్యంలో ఉపమాన భాషలో ఏమనబడిందంటే ఇస్లాం సందేశం ఒక మొక్క మాదిరిగా మక్కా నుండి మొదలవుతుంది. ఆ తర్వాత అది అంతై ఇంతై ఓ మహావృక్షమవుతుంది. సత్యప్రేమికులు దానిని చూసి సంతోషిస్తారు. మిథ్యా వాదులు అక్కసుకు, అసూయకు లోనవుతారు. అయినా వారు దానినేమీ చేయలేకపోతారు.

# 49. అల్ హుజురాత్
## (నివాస గదులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

1. ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను మించిపోకండి. అల్లాహ్‌కు భయపడండి. నిశ్చయంగా అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసిన వాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُقَدِّمُوا بَيْنَ
يَدَيِ اللَّهِ وَرَسُولِهِ ۖ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ
اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ①

---

దైవప్రవక్త(స) అభిప్రాయం ముందు తమ అభిప్రాయాన్ని హెచ్చుస్వరంతో ప్రకటించటం నిషిద్ధం (హరామ్). దైవప్రవక్త(స) జీవిత కాలంలో ఎవరయినా – సమావేశాలు, సంప్రతింపులలో అవసరానికి మించి మాట్లాడటం, ఆయన (స) అభిప్రాయం కన్నా తన అభిప్రాయం ముఖ్యమని భావించటం దీని క్రిందికి వస్తుంది. ఆయన తదనంతర కాలంలో ఎవరయినా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స)

మార్గదర్శక సూచనలను కాదని తన అభిప్రాయమే పాటించదగినదని అంటే ఇది కూడా ఉల్లంఘన క్రిందికే వస్తుంది.

ఈ రకమయిన అజాగ్రత్తకు, నిర్లక్ష్యానికి ప్రధాన కారణం దేవుడు తనను కనిపెట్టుకుని ఉన్నాడనే విషయాన్ని మనిషి మరచిపోవటమే. తన నోటి నుండి వెలువడిన ఒక మాట సాటి మనుషులకు చేరుకోక ముందే అది అల్లాహ్ వరకు చేరుకుంటుందన్న సత్యాన్ని మనిషి గ్రహించినట్లయితే అతని నోటికి తాళం పడుతుంది. అతను చెప్పటం కన్నా వినటానికి ప్రాధాన్యత యిస్తాడు.

2. ఓ విశ్వసించిన వారలారా! మీరు మీ కంఠ స్వరాలను ప్రవక్త కంఠ స్వరంకన్నా హెచ్చుగా ఉంచకండి. మీరు పరస్పరం ఒండొకరిని కేకవేసి పిలిచేవిధంగా అతనిని పిలవకండి. తత్కారణంగా మీ కర్మలన్నీ వ్యర్థమై పోవచ్చు. ఆ విషయం మీకు తెలీకనూపోవచ్చు. 3. ఎవరు దైవప్రవక్త సమక్షంలో తమ కంఠస్వరాలను తగ్గించి-సంస్కారవంతుల్లా, మాట్లాడతారో అలాంటివారి హృదయాలను అల్లాహ్ భక్తిపరాయణత కొరకు పరికించుకున్నాడు. వారికి క్షమాపణ ఉంది, గొప్ప ప్రతిఫలం కూడా. 4. (ప్రవక్తా!) ఎవరయితే నీ నివాస గదుల నుండి నిన్ను బిగ్గరగా పిలుస్తున్నారో వారిలో అనేకులు విజ్ఞత లేనివారే. 5. నీవు స్వయంగా వారివద్దకు వెడలి వచ్చే వరకూ వారు సంయమనం పాటించి ఉంటే, అది వారికే మేలు కలిగించేది. అల్లాహ్ క్షమాశీలుడు, దయాకరుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَرْفَعُوا
أَصْوَاتَكُمْ فَوْقَ صَوْتِ النَّبِيِّ وَلَا
تَجْهَرُوا لَهُ بِالْقَوْلِ كَجَهْرِ بَعْضِكُمْ
لِبَعْضٍ أَنْ تَحْبَطَ أَعْمَالُكُمْ وَأَنْتُمْ لَا
تَشْعُرُونَ ② إِنَّ الَّذِينَ يَغُضُّونَ
أَصْوَاتَهُمْ عِنْدَ رَسُولِ اللَّهِ أُولَٰئِكَ
الَّذِينَ امْتَحَنَ اللَّهُ قُلُوبَهُمْ لِلتَّقْوَىٰ ۚ
لَهُمْ مَغْفِرَةٌ وَأَجْرٌ عَظِيمٌ ③ إِنَّ
الَّذِينَ يُنَادُونَكَ مِنْ وَرَاءِ الْحُجُرَاتِ
أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ④ وَلَوْ أَنَّهُمْ
صَبَرُوا حَتَّىٰ تَخْرُجَ إِلَيْهِمْ لَكَانَ خَيْرًا
لَهُمْ ۚ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ⑤

---

మదీనా చుట్టు ప్రక్కల పల్లెటూళ్ళలో నివసించే అరబ్బు తెగలవారు మొరటోళ్ళు.ఎదుటివారిని ఎలా పలకరించాలో కూడా వారికి తెలీదు. వారి సర్దారులు దైవప్రవక్త (స) సమావేశాలకు వచ్చినప్పుడు, ఆయన్ని పిలిచేటప్పుడు 'ఓ దైవప్రవక్తా (స)!' అనే బదులు 'ఓ ముహమ్మద్!' అనేవారు. వారి మాటల్లో వినయం, అణకువ లేశమయినా ఉట్టిపడేది కాదు. పైగా వారి మాటల్లో కాఠిన్యం, అహంకారభావం

తొంగిచూసేది. ఈ ధోరణి నుండి వారించటం జరిగింది. దైవప్రవక్త ఈ ప్రపంచంలో దేవుని ప్రతినిధి లేక రాయబారి వంటివాడు. అతని ముందు సంస్కార హీనంగా మాట్లాడితే దేవుని సమక్షంలో అలా మాట్లాడినట్లే. తత్ఫలితంగా మనిషి చేసుకున్న సత్కర్మలన్నీ వ్యర్థమైపోయే ప్రమాదం ఉంది.

దైవప్రవక్త (సఅసం) పరమ పదించిన తరువాత ఆయన(స) తెచ్చిన మార్గదర్శకత్వం ఆయన స్థానంలో ప్రత్యామ్నాయంగా ఉంటుంది. దైవప్రవక్త (స) జీవిత కాలంలో ఆయన సమక్షంలో విధేయత కనబరచటం ఎటువంటిదో ఆ తర్వాత ఆయన విధానానికి, ఆయన ఉపదేశాలకు విధేయత చూపటం కూడా అటువంటిదే.

దైవభీతి మనిషిని సంస్కారవంతునిగా మలుస్తుంది. మనిషిలో గనక నిజంగా భక్తిభయము ఉన్నట్లయితే అతని స్వభావంలో సభ్యత, సంస్కారం, వినయ వినమ్రతలు ఉట్టిపడుతుంటాయి. ఇతరులు చెబితేనే గాని తెలియని ఎన్నో మంచిబుద్ధులు అతనికి వాటంతట అవే అబ్బుతాయి.

6. విశ్వసించిన ఓ ప్రజలారా! ఎవడయినా దుర్వర్తనుడు మీ వద్దకు ఏదయినా సమాచారం తీసుకువస్తే, దానికి సంబంధించిన నిజానిజాలను ముందుగా నిర్ధారించుకోండి. అన్యధా మీరు తెలియని స్థితిలో ఏ వర్గాని కయినా హాని కలిగించి, తరువాత మీ వల్ల జరిగిపోయిన దానిపై బాధపడే పరిస్థితి రావచ్చు. 7.మీ మధ్యన దైవ ప్రవక్త ఉన్నాడనే విషయాన్ని బాగా తెలుసుకోండి. ఎన్నో విషయాలలో అతను మీరు చెప్పినట్లుగా వింటే, మీరే ఇబ్బందుల్లో పడిపోతారు. కాని అల్లాహ్ మీలో విశ్వాసం పట్ల ప్రేమాభిమానాన్ని జనింపజేశాడు. దాంతో మీ మనో జగత్తును ముస్తాబు చేశాడు. సత్య తిరస్కారాన్ని, దుర్వర్తనను, అవిధేయతను మీరు అసహ్యించుకునేలా చేశాడు. ఇలాంటివారే సన్మార్గగాములు. 8. దైవ కృపవల్ల! దైవానుగ్రహం వల్ల!! అల్లాహ్ మహాజ్ఞాని. మహావివేకి.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِنْ جَآءَكُمْ فَاسِقٌۢ
بِنَبَاٍ فَتَبَيَّنُوْۤا اَنْ تُصِيْبُوْا قَوْمًۢا
بِجَهَالَةٍ فَتُصْبِحُوْا عَلٰى مَا فَعَلْتُمْ
نٰدِمِيْنَ ۝٦ وَاعْلَمُوْۤا اَنَّ فِيْكُمْ رَسُوْلَ
اللّٰهِ ؕ لَوْ يُطِيْعُكُمْ فِيْ كَثِيْرٍ مِّنَ الْاَمْرِ
لَعَنِتُّمْ وَ لٰكِنَّ اللّٰهَ حَبَّبَ اِلَيْكُمُ
الْاِيْمَانَ وَ زَيَّنَهٗ فِيْ قُلُوْبِكُمْ وَ كَرَّهَ
اِلَيْكُمُ الْكُفْرَ وَ الْفُسُوْقَ وَ الْعِصْيَانَ ؕ
اُولٰٓئِكَ هُمُ الرّٰشِدُوْنَ ۝٧ فَضْلًا مِّنَ
اللّٰهِ وَ نِعْمَةً ؕ وَ اللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝٨

ఎవరయినా ఒక వ్యక్తి వేరొకరి గురించి నిందార్హమైన విషయం చెబితే దాని నిజానిజాలను నిర్ధారించుకోకుండా గుడ్డిగా నమ్మేయటం ఈమాన్‌కు విరుద్ధం. వినేవాడు ఆ విషయంలోని వాస్తవికత గురించి వాకబు చేయాలి. ఆ తర్వాతే నిష్పక్షపాతంగా ఒక అభిప్రాయానికి రావాలి.

సాధారణంగా జరిగేదేమిటంటే ఒకరి గురించి సంచలనాత్మకమైన సమాచారం విన్నప్పుడు ప్రజలు వెనుకా ముందూ చూడకుండానే అతనికి వ్యతిరేకంగా చర్య గైకొనాలని అంటారు. ఇది బాధ్యతా రహితమైన విషయం.

సన్మార్గాన్ని అవలంబించే వారిలో విలక్షణమైన స్వభావం పుడుతుంది. ఇతరులపై ఆరోపణలకు దిగటాన్ని వారు ఏవగించుకుంటారు. నిరాధారమైన మాటలు చెప్పటం కన్నా మౌనంగా ఉండటాన్ని వారు ఇష్టపడతారు. వారి ఈ సత్ప్రవర్తనకు ప్రధాన కారణం వారు దైవకారుణ్యంలో భాగం పొందటమే. వారి మనోక్షేత్రాల్లో విశ్వాసం (ఈమాన్) అనే బీజం గట్టిగా నాటుకుంది. దాని ప్రభావమే వారి జీవితాల్లో నిత్యం ద్యోతకమవుతుంది.

وَ إِنْ طَآئِفَتٰنِ مِنَ الْمُؤْمِنِيْنَ
اقْتَتَلُوْا فَاَصْلِحُوْا بَيْنَهُمَا ۚ فَاِنْۢ بَغَتْ
اِحْدٰىهُمَا عَلَى الْاُخْرٰى فَقَاتِلُوا الَّتِىْ
تَبْغِىْ حَتّٰى تَفِىْٓءَ اِلٰٓى اَمْرِ اللّٰهِ ۚ فَاِنْ
فَآءَتْ فَاَصْلِحُوْا بَيْنَهُمَا بِالْعَدْلِ
وَاَقْسِطُوْا ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ
الْمُقْسِطِيْنَ ۝٩ اِنَّمَا الْمُؤْمِنُوْنَ اِخْوَةٌ
فَاَصْلِحُوْا بَيْنَ اَخَوَيْكُمْ وَاتَّقُوا اللّٰهَ
ع لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝١٠

9. ఒకవేళ ముస్లింలలోని రెండు వర్గాలు పరస్పరం పోరాడుకుంటే వారి మధ్య రాజీ కుదర్చండి. తరువాత వారిలోని ఒక వర్గం వారు మరోవర్గం వారిపై దౌర్జన్యం చేస్తే, దౌర్జన్యం చేసేవారు దైవాజ్ఞ వైపు మరలివచ్చేవరకూ వారితో పోరాడండి. మరి వారు గనక మరలివస్తే, వారి మధ్య న్యాయబద్ధంగా సంధి చేయండి. న్యాయం చేయండి. నిశ్చయంగా అల్లాహ్ న్యాయం చేసేవారిని ఇష్టపడ తాడు. 10. విశ్వాసులంతా అన్నదమ్ములు. కాబట్టి మీ అన్నదమ్ముల మధ్య సర్దు బాటుకు ప్రయత్నించండి. అల్లాహ్‌కు భయపడండి – తద్వారా మీరు కరుణించ బడవచ్చు.

---

ముస్లింలు పరస్పరం ఎలా ఉండాలి? ఒక్క ముక్కలో దీనికి సమాధానం చెప్పాలంటే వారు పరస్పరం అన్నదమ్ముల్లా ఉండాలి. ధార్మిక సంబంధం రక్త సంబంధం కన్నా తక్కువేమీ కావు. ఒకవేళ ఇద్దరు ముస్లింల మధ్య తగాదా వచ్చి, వారు పోట్లాడుకుంటూ ఉంటే మిగిలిన ముస్లింలు చూసీచూడనట్లుగా మెలగరాదు.

వారి మధ్యగల సోదరబంధాన్ని ఆధారంగా చేసుకుని సర్దుబాటుకై కృషి చేయాలి.

ఇద్దరు ముస్లింలు ఒండొకరితో పోట్లాడుతున్నప్పుడు మిగిలిన వారు కనీసం తటస్థంగానయినా ఉండాలి లేదా నిష్పక్షపాతంగా రాజీనయినా కుదర్చాలి. అంతేగాని వర్గదురభిమానంతోనో, కుటుంబ దురభిమానంతోనో తమ వారికి సహాయం చేస్తూ, పరాయి వారితో పోట్లాడరాదు. 'తప్పయినా ఒప్పయినా నా వర్గం వారు' అనే సూత్రం ప్రమాదకరం. దానికి బదులు న్యాయం చేయాలి. న్యాయం కొరకు గట్టిగా నిలబడాలి.

దైవానికి భయపడే వ్యక్తి ఎన్నడూ ఇద్దరు వ్యక్తులు పోట్లాడుకుంటూ ఉంటే చూసి ఆనందించడు. పైగా అతను ఈ దృశ్యాన్ని చూసి బాధతో తల్లడిల్లిపోతాడు. వారిద్దరి మధ్య ఎలాగయినా రాజీ కుదర్చాలని అతని మనసు ఆరాటపడుతుంది. ఇలాంటి వారికి దైవంపై గల విశ్వాసమే దేవుని కరుణానుగ్రహాల ద్వారాలు తెరచుకోడానికి కారణమవుతుంది.

11. ఓ విశ్వాసులారా! పురుషులు తోటి పురుషులను ఎగతాళి చేయకూడదు. ఎందుకంటే వారు వీరికన్నా ఉత్తములై ఉండవచ్చు. స్త్రీలు తోటి స్త్రీలను ఎగతాళి చేయకూడదు. బహుశా వారు వీరికన్నా మంచివారై ఉండవచ్చు. ఒకరింకొకరిని ఎత్తిపొడుచుకోకండి. ఒండొకరిని చెడ్డ బిరుదులతో పిలుచుకోకండి. విశ్వసించిన మీదట పాపిష్టిపేరు తగిలించటం చాలా చెడ్డ విషయం. ఈ ధోరణిని మానుకోనివారే అసలు దుర్మార్గులు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا يَسْخَرْ قَوْمٌ مِنْ
قَوْمٍ عَسَىٰ أَنْ يَكُونُوا خَيْرًا مِنْهُمْ وَ
لَا نِسَاءٌ مِنْ نِسَاءٍ عَسَىٰ أَنْ يَكُنَّ خَيْرًا
مِنْهُنَّ ۖ وَ لَا تَلْمِزُوا أَنْفُسَكُمْ وَ
لَا تَنَابَزُوا بِالْأَلْقَابِ ۖ بِئْسَ الِاسْمُ
الْفُسُوقُ بَعْدَ الْإِيمَانِ ۚ وَمَنْ لَمْ يَتُبْ
فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿١١﴾

---

ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే తాను గొప్పవాణ్ణి కావాలన్న భావన అంతర్లీనమై ఉంటుంది. అందుకే ఒక వ్యక్తికి మరొకరిలోని గోరంత లోపం ఏదయినా దొరికితే దానిని కొండంతగా చూపించి తనను గొప్పవానిగా ఎదుటివాణ్ణి అల్పునిగా చిత్రీకరించుకునేందుకు ప్రయత్నిస్తాడు. అతను ఇతరులను ఎగతాళి చేస్తాడు. ఇతరులలోని తప్పులెన్నుతాడు. ఇతరులను చెడు పేర్లతో పిలుస్తాడు. ఆ విధంగా తాను ఇతరులకన్నా గొప్పవాడిననే ఆనందానుభూతిని పొందుతాడు.

అయితే మంచీ చెడులకు ప్రమాణ నికషం మనిషి తనంతటతానుగా నిర్ధారించే వస్తువు కాదు. దేవుని దృష్టిలో ఉత్తముడయినవాడే అసలు ఉత్తముడు. దేవుని దృష్టిలో దుష్టుడయినవాడే నిజానికి చెడ్డవాడు. ఈ భావనే గనక మనిషిలో

జనించినట్లయితే తాను గొప్పవాడినన్న ఆలోచన అతనిలో అంతరించిపోతుంది. ఇతరులను వేళాకోళం చేయటం, ఇతరులను ఎత్తిపొడవటం, ఇతరుల లోపాలను ఎత్తిచూపటం, ఇతరులను చెడ్డపేర్లతో స్మరించటం– ఇవన్నీ అతనికి అర్థరహితం అనిపిస్తాయి. ఎందుకంటే మనిషి నిజమైన అంతస్తులు, గౌరవాదరణలు దైవసన్నిధి లోనే నిర్ధారించబడతాయని అతనికి తెలుసు. తాను ఈ రోజు ఒక వ్యక్తిని అల్పునిగా భావిస్తే, ఆ వ్యక్తే రేపు పరలోకంలో దైవసన్నిధిలో ఆదరణీయుడుగా ఖరారయితే, అప్పుడు తన గంతేకాను? ఈ ఆలోచన అతని విచ్చలవిడితనంపై ఆంక్షలు విధిస్తుంది.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اجْتَنِبُوا كَثِيرًا مِّنَ الظَّنِّ إِنَّ بَعْضَ الظَّنِّ إِثْمٌ ۖ وَلَا تَجَسَّسُوا وَلَا يَغْتَب بَّعْضُكُم بَعْضًا ۚ أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ ۚ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ تَوَّابٌ رَّحِيمٌ ﴿١٢﴾

12. విశ్వసించిన వారలారా! ఎన్నో అనుమానాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే కొన్ని అనుమానాలు పాపాల క్రిందికి వస్తాయి. ఒండొకరి కూపీలు లాగకండి. మీలో ఎవరూ మరొకరి వీపు వెనుక చాడీలు చెప్పకండి. మీలో ఎవరయినాసరే మృతి చెందిన మీ సోదరుని మాంసం తినటానికి ఇష్టపడ తారా? దీనిని మీరు స్వయంగా ఏవ గించుకుంటున్నారు. అల్లాహ్‌కు భయ పడండి. నిశ్చయంగా అల్లాహ్ మన్నించే వాడు, కనికరించేవాడు.

---

ఒక వ్యక్తి మరో వ్యక్తి పట్ల అపార్థం పెంచుకుంటే, అతనిలోని ప్రతి విషయం తప్పుగానే కనిపిస్తుంది. అతని గురించి ఈ వ్యక్తి ఆలోచనలు నకారాత్మక దిశలోనే సాగుతాయి. అతనిలోని మంచికన్నా లోపాలనే ఎంచుతుంటాడు. అతనిలోని తప్పు లను భూతద్దంలో చూపించి నలుగురిలో నవ్వులపాలు చేయటం ఇష్టకరమయిన వ్యాపకంగా తోస్తుంది.

చాలావరకు సామాజిక రుగ్మతలకు, చెడుగులకు మూలం దురనుమానమే. అందుకే ఈ విషయంలో మనిషి సదా అప్రమత్తంగా ఉండాలి. అతను దురనుమానాన్ని తన మదిలో జొరబడనివ్వకూడదు.

మీకు ఎవరిపట్లనయినా దురనుమానం ఏర్పడితే మీరతనిని కలుసుకుని ప్రత్యక్షంగా మాట్లాడవచ్చు. అంతేగాని అతని పరోక్షంలో అతని గురించి చెడుగా చెప్పుకోరాదు. ఇది నైతికంగా చాలా చెడ్డ చేష్ట. ఎప్పుడయినా– క్షణికావేశంలో మనిషివల్ల ఇలాంటి పొరపాటు జరిగితే జరగవచ్చు. కాని అతను గనక దైవభీతి కలవాడైతే తన తప్పును సమర్థించుకోవటానికి మొండిగా వ్యవహరించడు. అతనిలోని

దైవభీతి, పాపభీతి వెంటనే అతని తప్పును ఎత్తిచూపిస్తుంది. అతని మనస్సాక్షి అతన్ని కుదిపివేస్తుంది అంతే. అతను తన వైఖరిని మానుకుని దేవుని వైపు పశ్చాత్తాప భావంతో మరలివస్తాడు.

13. మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు, ఒకే స్త్రీ ద్వారా పుట్టించాము. మీ పరస్పర పరిచయాలు, గుర్తింపుల నిమిత్తం మిమ్మల్ని వర్గాలుగా, తెగలుగా విభజించాము. నిశ్చయంగా మీలో దైవభీతిగలవాడే దైవ సన్నిధిలో అందరికన్నా ఆదరణీయుడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, కనిపెట్టుకుని ఉన్నవాడు.

يٰۤاَيُّهَا النَّاسُ اِنَّا خَلَقْنٰكُمْ مِّنْ ذَكَرٍ
وَّاُنْثٰى وَجَعَلْنٰكُمْ شُعُوْبًا وَّقَبَآىِٕلَ
لِتَعَارَفُوْا ؕ اِنَّ اَكْرَمَكُمْ عِنْدَ اللّٰهِ
اَتْقٰىكُمْ ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌ خَبِيْرٌ ﴿۱۳﴾

---

మానవుల మధ్య రకరకాల వ్యత్యాసాలుంటాయి. కొందరు తెల్లవారుగా ఉంటే, కొందరు నల్లవారుగా ఉంటారు. ఒకరు ఒక జాతికి చెందిన వారైతే, మరొకరు మరో జాతివారై ఉంటారు. భౌగోళిక వ్యత్యాసాలు కూడా ఉంటాయి. ఈ వ్యత్యాసాలన్నీ పరస్పర పరిచయం కొరకేగాని విచక్షణ కొరకు కాదు. ఈ రకమయిన వ్యత్యాసాల ఆధారంగా కొందరు విచక్షణ పాటిస్తూ ఉంటారు.సాధారణంగా చెడుగుకు మూలం ఇదే. దీని మూలంగా ఎన్నటికీ అంతమవని జాతి వివక్ష, వర్గ దురభిమానం పుట్టుకు వస్తుంది.

పుట్టుక రీత్యా మానవులంతా ఒక్కటే. ఒకవేళ వారిలో విచక్షణకు, విశిష్ఠతకు ప్రాతిపదిక ఏదన్నా కాగలిగితే ఎవడు అల్లాహ్‌కు భయపడుతున్నాడు? ఎవడు అల్లాహ్‌కు భయపడటం లేదు? అన్నదే కావాలి. ఈ నిజ జ్ఞానం కూడా అల్లాహ్‌కే ఉంది. వేరొకరికి లేదు.

14. 'మేము విశ్వసించాము' అని పల్లెటూరి వాళ్ళు అంటున్నారు. వారికి చెప్పు: మీరింకా విశ్వసించలేదు. అయితే 'ఆత్మసమర్పణ చేసుకున్నాం' అని మాత్రం అనండి. విశ్వాసం మీ మనోభూమిలో ఇంకా నాటుకోలేదు. మీరు గనక దైవానికి, ఆయన ప్రవక్త విధేయతకు తల ఒగ్గితే, దేవుడు మీ కర్మల (ప్రతిఫలం)లో ఏ లోటూ రానివ్వడు.

قَالَتِ الْاَعْرَابُ اٰمَنَّا ؕ قُلْ لَّمْ تُؤْمِنُوْا
وَلٰكِنْ قُوْلُوْۤا اَسْلَمْنَا وَلَمَّا يَدْخُلِ
الْاِيْمَانُ فِىْ قُلُوْبِكُمْ ؕ وَاِنْ تُطِيْعُوا اللّٰهَ
وَرَسُوْلَهٗ لَا يَلِتْكُمْ مِّنْ اَعْمَالِكُمْ
شَيْـًٔا ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۴﴾ اِنَّمَا

الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَ
رَسُولِهِ ثُمَّ لَمْ يَرْتَابُوا وَجَاهَدُوا
بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ فِي سَبِيلِ اللَّهِ ۚ
أُولَٰئِكَ هُمُ الصَّادِقُونَ ⑮

నిశ్చయంగా అల్లాహ్ క్షమాగుణం కల వాడు, కరుణామయుడు. 15. నిజానికి అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను (చిత్త శుద్ధితో) విశ్వసించి, ఆ తరువాత ఎలాంటి సంశయానికి లోనవకుండా, అల్లాహ్ మార్గంలో తమ ధన ప్రాణా లతో పోరాడేవారే సిసలైన విశ్వాసులు. ఇలాంటి వారే సచ్ఛీలురు.

---

మదీనా చుట్టుప్రక్కల ప్రాంతాలలో అనేక చిన్నచిన్న తెగలుండేవి. వీరంతా హిజ్రత్ అనంతరం ఇస్లాంలో ప్రవేశించారు. అయితే వీరి ఇస్లాం స్వీకరణ ఏదో లోతైన భావ విప్లవం వల్ల జరిగింది కాదు. అల్లాహ్ దృష్టిలో ఇస్లాంను విశ్వసించటమంటే; ఇస్లాంను ఒక యదార్థంగా పొందాలి. అది మనిషి హృదయాంతరాళాల్లో చొచ్చుకు పోవాలి. ఈ విధంగా దైవధర్మాన్ని స్వీకరించినవారు ఎన్నటికీ అంతరించని నమ్మకాన్ని పొందినట్లే. ఇలాంటివారు తాము నమ్మిన ధర్మం కోసం ఎంతటి త్యాగానికయినా సిద్ధమవుతారు.

మనిషి ఏదయినా మంచి పని చేసినప్పుడు దాని గురించి సాటి వారికి చెప్పుకోవాలనుకుంటాడు. వాస్తవానికి ఈ రకమయిన అభివ్యక్తి అతని కర్మను వ్యర్థం చేస్తుంది. దైవం కొరకు చేసేదే సత్కర్మ (మంచి పని). అల్లాహ్‌కు ప్రతిదీ తెలుసు. అలాంటప్పుడు దానిని నలుగురి ముందూ చాటుకోవాల్సిన అవసరమేముంది?

قُلْ أَتُعَلِّمُونَ اللَّهَ بِدِينِكُمْ ۚ وَاللَّهُ
يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ
وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ⑯ يَمُنُّونَ
عَلَيْكَ أَنْ أَسْلَمُوا ۖ قُل لَّا تَمُنُّوا عَلَيَّ
إِسْلَامَكُم ۖ بَلِ اللَّهُ يَمُنُّ عَلَيْكُمْ أَنْ
هَدَاكُمْ لِلْإِيمَانِ إِن كُنتُمْ
صَادِقِينَ ⑰ إِنَّ اللَّهَ يَعْلَمُ غَيْبَ

16. వారికి ఇలా చెప్పు : 'ఏమిటి, మీ ధార్మికతను గురించి మీరు అల్లాహ్‌కే తెలియపరచాలనుకుంటున్నారా? నిజానికి భూమ్యాకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ ప్రతి దానిని గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు. 17. వాళ్ళు ఇస్లాం స్వీకరించి నీకేదో ఉపకారం చేసినట్లుగా భావిస్తున్నారు. వారికి చెప్పు : 'మీ ఇస్లాం ఉపకారాన్ని నాపై పెట్టకండి. వాస్తవానికి విశ్వాసమార్గం చూపి అల్లాహ్‌యే మీకు ఉపకారం చేశాడు. మీరు సచ్ఛీలురే అయితే (ఈ

యదార్థాన్ని మీరు తెలుసుకోవాలి).' 18. నిశ్చయంగా భూమ్యాకాశాలలో దాగి వున్న విషయాలన్నీ అల్లాహ్‌కు తెలుసు. మీరు చేసేదంతా ఆయన చూస్తూనే ఉన్నాడు.

السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَاللّٰهُ بَصِيْرٌۢ بِمَا
تَعْمَلُوْنَ ۝۱۸

---

ఎవరయినా ఒక వ్యక్తి ఇస్లాంలో ప్రవేశించినా లేదా అతని వల్ల ఏదయినా ఇస్లామీయ కార్యం జరిగినా అది కేవలం దేవుని తోడ్పాటుతోనే జరిగిందని అతను భావించాలి. విశ్వాసమైనా, సదాచరణ అయినా అంతా దేవుడిచ్చిన సద్బుద్ధిపైనే ఆధారపడి ఉంది. కాబట్టి ఎవరికి, ఎప్పుడు ఏ సదాచారణ చేసే సద్బుద్ధి లభించినా అతను దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

దానికి బదులు అతను తన తోటి మతావలంబీకులపై ఉపకారం చాటుకుంటే అది అతని అల్పబుద్ధికి తార్కాణమవుతుంది. ఈ సత్కార్యాన్ని తాను దైవం కొరకు కాకుండా జనులకు చూపటానికి చేస్తున్నాడన్న మాట! దైవానికి ప్రతిదీ తెలుసు. ఎవరయితే దైవ ప్రీతి కొరకు ఆచరిస్తున్నాడో అతను తన కర్మ గురించి చెప్పుకోక పోయినా సరే దేవుడు గమనిస్తూ ఉన్నాడని గ్రహించాలి.

## 50. ఖాఫ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఖాఫ్. ఘనమయిన ఖుర్ఆన్ సాక్షిగా! 2. వారి వద్దకు స్వయంగా వారిలో నుండే భయబోధ చేసేవాడొకడు రావటం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. అందుకే సత్యతిరస్కారులు, 'ఇది కడు విచిత్రంగా ఉందే! 3. ఏమిటి, మేము మరణించి, మట్టైపోయిన తరువాత, మళ్లీ తిరిగి (బ్రతికి) రావటం బహుదూరపు విషయంగా ఉందే!' అన్నారు. 4. భూమి లోపలి నుండి వారిని ఎంతగా తగ్గిస్తుందో (హరిస్తుందో) మాకు తెలుసు. మా వద్ద ఉన్న

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

قٓ ۚ وَالْقُرْاٰنِ الْمَجِيْدِ ۝۱ بَلْ عَجِبُوْٓا
اَنْ جَآءَهُمْ مُّنْذِرٌ مِّنْهُمْ فَقَالَ
الْكٰفِرُوْنَ هٰذَا شَيْءٌ عَجِيْبٌ ۝۲ ءَاِذَا
مِتْنَا وَكُنَّا تُرَابًا ۚ ذٰلِكَ رَجْعٌۢ
بَعِيْدٌ ۝۳ قَدْ عَلِمْنَا مَا تَنْقُصُ
الْاَرْضُ مِنْهُمْ ۚ وَعِنْدَنَا كِتٰبٌ

గ్రంథంలో అంతా భద్రపరచబడి ఉంది.
5. అసలు విషయం ఏమిటంటే, వారు తమ వద్దకు సత్యం వచ్చినపుడు దానిని అసత్యమంటూ త్రోసిపుచ్చారు. పైగా వారు అయోమయంలో పడి ఉన్నారు.

حَفِيظٌ ﴿٤﴾ بَلْ كَذَّبُوا بِالْحَقِّ لَمَّا
جَاءَهُمْ فَهُمْ فِي أَمْرٍ مَرِيجٍ ﴿٥﴾

---

ప్రవక్తల చరిత్ర చాటి చెప్పేదేమిటంటే, వారి సమకాలికులైన ప్రజలు వారిని ప్రవక్తలుగా నమ్మటానికి సిద్ధమవరు. కాని ఒక సుదీర్ఘ కాలం గడచిన పిమ్మట భావితరాల వారు చాలా సులభంగా వారిని ప్రవక్తలుగా నమ్మి ఆదరిస్తారు.

ఎందుకిలా? ఎందుకంటే దైవప్రవక్త తన సమకాలికులకు తమవంటి ఒక మానవ మాత్రునిగా కనిపిస్తాడు. నిన్నటిదాకా తమ మధ్యనే, తమతో సమానంగా ఉన్న ఒక వ్యక్తి, అకస్మాత్తుగా ప్రవక్తగా మారి తమకు హితోపదేశం చేసే స్థాయికి ఎలా ఎదిగాడు? అన్నది వారికి మింగుడు పడదు. అయితే తరువాతి కాలపు ప్రజలు ఈ ప్రవక్తను సులువుగా ఎందుకు అంగీకరిస్తారంటే ఈ ప్రవక్త వెనుక ఓ ఘనమయిన చరిత్ర ఉంటుంది. అతని మహిమలు చరిత్ర ప్రసిద్ధిగాంచి ఉంటాయి. అందుకే భావితరాల వారికి ఈ ప్రవక్త 'తమ కంటే ఘనుడు'గా కానవస్తాడు. అందుకే అతని ప్రవక్త స్థాయిని ఒప్పుకోవటంలో వారికి సందేహం ఉండదు. ప్రారంభకాలపు ప్రజల ముందు ప్రవక్త ఒక వివాదాస్పద వ్యక్తిగా ఉంటాడు. తరువాతి వారి ముందు తిరుగులేని సత్యంగా ఉంటాడు. తొలికాలపు ప్రజలు తమకు – ప్రవక్తకు మధ్య అంతరాన్ని పూరించటానికి సుదీర్ఘ ప్రయాణం చేయవలసి ఉంటుంది. తదుపరి జనులకు ఈ ఇబ్బంది ఏమీ ఉండదు.

ప్రవక్త దైవదౌత్యంపై సందేహపడే వారి దృష్టిలో ప్రవక్త చెప్పే ప్రతి మాట సందేహాస్పదం అయిపోతుంది. అయితే ఈ విషయాలు జనులకు తగు కారణం కాలేవు. ప్రవక్తను నమ్మని వారు గనక అతను అందజేసిన గ్రంథంలోని అద్వితీయమైన సాహితీ ఔన్నత్యంపై గనక ఆలోచిస్తే, వారు ఈ సందేశాన్ని మోసుకువచ్చిన ప్రవక్తను విధిగా విశ్వసిస్తారు.

6. ఏమిటి, వారు తమపైన ఉన్న ఆకాశాన్ని చూడలేదా, ఏ విధంగా మేము దానిని నిర్మించి, అలంకరించామో? అందులో ఎలాంటి రంధ్రం కూడా లేదు.
7. మేము భూమిని విస్తరింపజేసి, అందులో పర్వతాలను ప్రతిష్ఠించాము. ఇంకా అందులో అన్నిరకాల అందాలు

أَفَلَمْ يَنْظُرُوا إِلَى السَّمَاءِ فَوْقَهُمْ كَيْفَ
بَنَيْنَاهَا وَزَيَّنَّاهَا وَمَا لَهَا مِنْ فُرُوجٍ ﴿٦﴾
وَالْأَرْضَ مَدَدْنَاهَا وَأَلْقَيْنَا فِيهَا
رَوَاسِيَ وَأَنْبَتْنَا فِيهَا مِنْ كُلِّ زَوْجٍ

بَهِيجٍ ۙ تَبْصِرَةً وَذِكْرَىٰ لِكُلِّ عَبْدٍ
مُّنِيبٍ ۝٨ وَنَزَّلْنَا مِنَ السَّمَاءِ مَاءً
مُّبَارَكًا فَأَنبَتْنَا بِهِ جَنَّاتٍ وَحَبَّ
الْحَصِيدِ ۝٩ وَالنَّخْلَ بَاسِقَاتٍ لَّهَا طَلْعٌ
نَّضِيدٌ ۝١٠ رِّزْقًا لِّلْعِبَادِ ۖ وَأَحْيَيْنَا بِهِ
بَلْدَةً مَّيْتًا ۚ كَذَٰلِكَ الْخُرُوجُ ۝١١

చిందే వస్తువులను ఉత్పన్నం చేశాము – 8 –రుజువర్తనుడయ్యే ప్రతి దాసునికి ఇవి గుణపాఠంగా, జ్ఞాపికగా ఉన్నాయి. 9. మరి మేము ఆకాశం నుండి శుభ వంతమైన నీటిని కురిపించాము. తద్వారా మేము తోటలను, కోతకు వచ్చే ఆహార ధాన్యాలను మొలిపించాము. 10. ఎత్తయిన ఖర్జూర చెట్లను కూడా. వాటి పండ్ల గుత్తులు ఒకదానిపై ఒకటి పేరుకుని ఉంటాయి. 11. దాసులకు జీవనోపాధిగా! వీటన్నింటి ద్వారా మేము మృతభూమికి జీవకళను ప్రసా దించాము. ఇదే విధంగా (గోరీల నుండి) బయటికి రావలసి ఉన్నది.

---

ఈ జగతి పరమార్థం, దీని సృష్టిలోని యుక్తి, ఇందులో ఎలాంటి లోపం లేకుండా ఉండటం, ఇది మానవ అవసరాలకు అనుగుణంగా ఉండటం – ఈ విషయాలన్నీ వివేచన గల ప్రతి వ్యక్తినీ ఆలోచింపజేస్తాయి. ఈ విశ్వ వ్యవస్థపై గంభీరంగా ఆలోచించిన వ్యక్తి ఎవరయినాసరే అతను సృష్టితాలలో సృష్టికర్తను పొందుతాడు. అతను ప్రపంచంలోనే పరలోక దృశ్యాన్ని వీక్షిస్తాడు. ఎందుకంటే పరలోకం వాస్తవానికి ఇహలోకం యొక్క అంతిమ పరిణామమే.

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَأَصْحَابُ
الرَّسِّ وَثَمُودُ ۝١٢ وَعَادٌ وَفِرْعَوْنُ وَ
إِخْوَانُ لُوطٍ ۝١٣ وَأَصْحَابُ الْأَيْكَةِ وَ
قَوْمُ تُبَّعٍ ۚ كُلٌّ كَذَّبَ الرُّسُلَ فَحَقَّ
وَعِيدِ ۝١٤ أَفَعَيِينَا بِالْخَلْقِ الْأَوَّلِ ۚ
بَلْ هُمْ فِي لَبْسٍ مِّنْ خَلْقٍ جَدِيدٍ ۝١٥

12. వీరికి పూర్వం నూహ్ జాతివారు, రస్ జనులు, సమూదు వారు కూడా సత్యాన్ని త్రోసిపుచ్చారు. 13. ఆద్, ఫిరౌన్ వారు, లూత్ జాతి సోదరులు, 14. అయ్‌కా వారు, తుబ్బా జాతివారు కూడా ప్రవక్తలను ధిక్కరించినవారే. అందువల్ల వారిపై నా ముందస్తు హెచ్చరిక నిజమయింది. 15. ఏమిటి, మేము తొలి సృష్టికే అలసిపోయామా? అసలు విషయం ఏమిటంటే వీరు వినూత్న సృష్టి (మలిసారి సృష్టి) పట్ల సందేహంలో పడి ఉన్నారు.

ఖుర్ఆన్ సమర్పించిన చారిత్రక స్వరూపం ప్రకారం ఈ ప్రపంచంలో దైవ ప్రవక్తలను త్రోసిపుచ్చిన మానవజాతులు – నిరంతరం– అంతమొందించబడ్డాయి. ఆ విధంగా అంతమొందించబడిన అనేక జాతులలో మచ్చుకు కొన్ని జాతుల పేర్లు ఈ వాక్యాలలో ప్రస్తావించబడ్డాయి. జాతుల ఈ వినాశం వాస్తవానికి పరలోకంలో ఒక భాగం. సత్యతిరస్కారుల కొరకు వ్రాసిపెట్టబడిన శిక్షలో కొంత భాగం ఇహలోకం లోనే చూపించబడుతుంది.

ప్రపంచం యొక్క మొదటి సృష్టి రెండవ సృష్టి సంభావనను ధ్రువపరుస్తుంది. మనిషి గనక చిత్తశుద్ధి కలవాడయితే పరలోకాన్ని నమ్మటానికి మరే యితర ఆధారం అవసరం లేదు.

وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ وَنَعْلَمُ مَا
تُوَسْوِسُ بِهِ نَفْسُهُ ۖ وَنَحْنُ أَقْرَبُ
إِلَيْهِ مِنْ حَبْلِ الْوَرِيدِ ﴿١٦﴾ إِذْ يَتَلَقَّى
الْمُتَلَقِّيَانِ عَنِ الْيَمِينِ وَعَنِ الشِّمَالِ
قَعِيدٌ ﴿١٧﴾ مَا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ
رَقِيبٌ عَتِيدٌ ﴿١٨﴾

16. మేము మనిషిని సృష్టించాము. అతని ఆంతర్యంలో రేకెత్తే ఆలోచనలను కూడా మేమెరుగుదుము. మేమతని కంఠనాళం కన్నా అతనికి దగ్గరలో
ఉన్నాము. 17. అప్పుడు తీసుకునే వారిద్దరు తీసుకుంటూ ఉంటారు. వారిలో ఒకరు కుడివైపున, మరొకరు ఎడమ వైపున కూర్చుని ఉంటారు.
18. అతని నోట మాట వెలువడక ముందే, అతని దగ్గరలో ఉన్న చురుకైన పర్యవేక్షకుడు నమోదు చేసుకునేందుకు కాచుకుని ఉంటాడు.

---

ఈ ప్రపంచ అధ్యయనం వల్ల విదితమయ్యే దేమిటంటే ఇక్కడ రికార్డింగ్ చేసే (భద్రపరిచే) అద్భుతమయిన ఏర్పాటు ఉంది. మానవుని ఆలోచన అతని మస్తిష్క తెరపై శాశ్వతంగా చిత్రీకరించబడుతోంది. మనిషి చెప్పే ప్రతి మాట గాలి తరంగాల రూపంలో – శాశ్వతంగా– మిగిలి ఉంటుంది. మనిషి చేసే పని ఉష్ణ తరంగాల ద్వారా బాహ్య జగతిలో సురక్షితమైపోతుంది. దానిని ఎప్పుడయినాసరే పునరావృతం చేయవచ్చు. ఇవన్నీ నేడు మనకు తెలిసిన వాస్తవాలు. మనిషి ఉద్దేశం, అతని మాటలు, అతని చేతలు – అన్నీ సృష్టికర్త జ్ఞాన పరిధిలో ఉన్నాయని మనిషికి సంబంధించిన ప్రతిదీ దైవదూతల రిజిష్టరులో నమోదవుతుందని ఖుర్ఆన్ ఇచ్చే సమాచారం ఈ వాస్తవాలకు బలం చేకూరుస్తోంది.

وَجَاءَتْ سَكْرَةُ الْمَوْتِ بِالْحَقِّ ۖ ذَٰلِكَ

19. మరణ అపస్మారక స్థితి సత్యసమేతంగా వచ్చేసింది. (మానవుడా!) దేని

నుండి నీవు పారిపోయేవాడివో అదే ఇది. 20. శంఖం ఊదబడుతుంది. ఇదే హెచ్చరిక చేయబడిన దినం. 21. ప్రతి వ్యక్తీ ఒక తోలేవాడితో, ఒక సాక్ష్యమిచ్చే వానితో సహా వస్తాడు. 22. నువ్వు దీని పట్ల అశ్రద్ధ వహించావు. కనుక మేము నీ మీద పడి ఉన్న ముసుగును తొలగించాము. ఈ రోజు నీ చూపు చాలా వాడిగా ఉంది. 23. 'ఇదిగో! నా దగ్గర ఉండేది (కర్మల పత్రం) సిద్ధంగా ఉంది' అని తోటి దైవదూత అంటాడు. 24. 'కృతఘ్నుడు, విరోధి అయిన ప్రతి ఒక్కణ్ణీ నరకాగ్నికి ఆహుతి చేయండి. 25. వాడు మంచి నుండి ఆపేవాడు, హద్దుమీరే వాడు, అనుమానం రేకెత్తించే వాడు. 26. వాడు అల్లాహ్‌తో పాటు వేరితర ఆరాధ్య దేవుళ్ళను కూడా చేసుకున్నాడు. కాబట్టి వాణ్ణి కఠిన యాతనలో పడవెయ్యండి.' 27. అతని సహవాసి (షైతాన్) అంటాడు: 'మా ప్రభూ! నేనతన్ని తలబిరుసుగా మార్చలేదు. తనంతటతానే మార్గం మరిచాడు. మార్గం మరచి బహుదూరం వెళ్ళిపోయాడు.' 28. సెలవీయబడుతుంది : 'నా సమక్షంలో గొడవపడకండి. నేను మిమ్మల్ని ముందుగానే శిక్ష గురించి హెచ్చరిక చేశాను. 29. నా దగ్గర మాట మార్చబడదు. నేను నా దాసులకు అన్యాయం చేసేవాడను కాను.'

مَا كُنْتَ مِنْهُ تَحِيْدُ ﴿١٩﴾ وَ نُفِخَ فِي
الصُّوْرِ ۭ ذٰلِكَ يَوْمُ الْوَعِيْدِ ﴿٢٠﴾ وَ
جَآءَتْ كُلُّ نَفْسٍ مَّعَهَا سَآئِقٌ وَّ
شَهِيْدٌ ﴿٢١﴾ لَقَدْ كُنْتَ فِيْ غَفْلَةٍ مِّنْ
هٰذَا فَكَشَفْنَا عَنْكَ غِطَآءَكَ فَبَصَرُكَ
الْيَوْمَ حَدِيْدٌ ﴿٢٢﴾ وَ
قَالَ قَرِيْنُهٗ هٰذَا مَا لَدَيَّ عَتِيْدٌ ﴿٢٣﴾
اَلْقِيَا فِيْ جَهَنَّمَ كُلَّ كَفَّارٍ عَنِيْدٍ ﴿٢٤﴾
مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ مُّرِيْبِ ﴿٢٥﴾ الَّذِيْ
جَعَلَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَاَلْقِيٰهُ فِي
الْعَذَابِ الشَّدِيْدِ ﴿٢٦﴾ قَالَ قَرِيْنُهٗ رَبَّنَا
مَآ اَطْغَيْتُهٗ وَ لٰكِنْ كَانَ فِيْ ضَلٰلٍ
بَعِيْدٍ ﴿٢٧﴾ قَالَ لَا تَخْتَصِمُوْا لَدَيَّ وَقَدْ
قَدَّمْتُ اِلَيْكُمْ بِالْوَعِيْدِ ﴿٢٨﴾ مَا
يُبَدَّلُ الْقَوْلُ لَدَيَّ وَمَآ اَنَا بِظَلَّامٍ
لِّلْعَبِيْدِ ﴿٢٩﴾

---

ఈ సూక్తులలో మరణం, ప్రళయ దృశ్యం హృద్యంగా చిత్రీకరించబడింది. ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో తమను మితిమీరిన స్వేచ్ఛా జీవులుగా తలపోసి,

చెలరేగిపోయిన పొగరుబోతులు ఎలాంటి అవమానకరమయిన పరిస్థితిని ఎదు
ర్కొంటారో చెప్పబడింది. మనసున్న ప్రతి మనిషినీ కుదిపివేసే దృశ్యమది!

30. 'నీవు నిండిపోయావా?' అని మేము నరకాన్ని అడిగిననాడు, 'ఏం, ఇంకా ఏమన్నా ఉందా?' అని అది అంటుంది. 31. స్వర్గం భక్తిపరుల సమీపంలోకి తీసుకు రాబడుతుంది. అది ఏమంత దూరాన ఉండదు. 32. మీకు వాగ్దానం చేయ బడేది ఇదే. మాటిమాటికీ (దేవుని వైపునకు) మరలి, నియమాలను గుర్తుంచుకునే ప్రతి ఒక్కరికీ, 33. చూడకుండానే కరుణామయునికి భయపడే, రుజువర్తన చెందే నిష్కల్మష మైన హృదయంతో వచ్చిన ప్రతి ఒక్కరి కోసం ఇది ప్రత్యేకించబడింది. 34. నిక్షేపంగా ఇందులో ప్రవేశించండి. కల కాలం నిలిచే దినమిది. 35. అక్కడ వారికోసం వారు కోరినదల్లా ఉంటుంది. మావద్ద ఇంకా ఎంతో ఉంది.

يَوْمَ نَقُولُ لِجَهَنَّمَ هَلِ امْتَلَأْتِ
وَتَقُولُ هَلْ مِن مَّزِيدٍ ﴿٣٠﴾ وَأُزْلِفَتِ
الْجَنَّةُ لِلْمُتَّقِينَ غَيْرَ بَعِيدٍ ﴿٣١﴾ هَٰذَا مَا
تُوعَدُونَ لِكُلِّ أَوَّابٍ حَفِيظٍ ﴿٣٢﴾ مَّنْ
خَشِيَ الرَّحْمَٰنَ بِالْغَيْبِ وَجَاءَ بِقَلْبٍ
مُّنِيبٍ ﴿٣٣﴾ ادْخُلُوهَا بِسَلَامٍ ۖ ذَٰلِكَ
يَوْمُ الْخُلُودِ ﴿٣٤﴾ لَهُم مَّا يَشَاءُونَ
فِيهَا وَلَدَيْنَا مَزِيدٌ ﴿٣٥﴾

---

దేవుని శాశ్వతమయిన స్వర్గలోకానికి యోగ్యులెవరు? వారెవరంటే వారు ఇహలోకంలో దైవశిక్షకు భయపడేవారు. చూడకుండానే (దైవానికి) భయపడినవారే ఆ రోజు భయాందోళనల నుండి, దుఃఖావేదన నుండి సురక్షితంగా ఉంటారు. దైవభీతి ఎటువంటిదంటే, అది మనిషిలో స్వర్గలోక సుగుణాలను సృజిస్తుంది. అల్లాహ్‌కు భయపడని వారిలో నరక లక్షణాలు చోటుచేసుకుంటాయి.

36. మేము వీరికి పూర్వం ఎన్నో జాతులను తుదముట్టించాము. వారు వీరి కన్నా ఎక్కువ బలవంతులు. వారు దేశ దేశాలు సంచరించారు. కాని వారికి ఎక్కడయినా నిలువ నీడ లభించిందా? 37. మనసున్న వానికి లేదా శ్రద్ధగా విని మరలేవానికి ఇందులో హితబోధ ఉంది.

وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ هُمْ أَشَدُّ
مِنْهُم بَطْشًا فَنَقَّبُوا فِي الْبِلَادِ هَلْ
مِن مَّحِيصٍ ﴿٣٦﴾ إِنَّ فِي ذَٰلِكَ لَذِكْرَىٰ
لِمَن كَانَ لَهُ قَلْبٌ أَوْ أَلْقَى السَّمْعَ وَهُوَ
شَهِيدٌ ﴿٣٧﴾

---

జాతులు ప్రభవిస్తాయి. ఉత్థానానికి చేరుకుంటాయి. కాని అవి తమ దురాగతాల ఫలితంగా దేవునిచే పట్టుబడినప్పుడు, ప్రపంచంలో వారు పారిపోయి

తలదాచుకునే చోటెక్కడా లభించదు. ఈ చారిత్రక ఘటనలలో గొప్పగుణపాఠం ఉంది. అయితే ఆలోచించే సామర్థ్యం ఉన్నవాడు లేదా సంఘటనల లోని నిశ్శబ్ద సందేశాన్ని గ్రహించేవాడు మాత్రమే గుణపాఠం గ్రహించగలడు.

وَلَقَدْ خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا
بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ۖۗ وَّمَا مَسَّنَا مِنْ
لُّغُوْبٍ ۝ فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ
وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ
الشَّمْسِ وَقَبْلَ الْغُرُوْبِ ۝ وَمِنَ
الَّيْلِ فَسَبِّحْهُ وَاَدْبَارَ السُّجُوْدِ ۝

38. మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యన ఉన్నవాటిని కేవలం ఆరు దినాలలో సృష్టించాము. కాని మాకు ఎంతమాత్రం అలసట కలగలేదు. 39.
కనుక (ఓ ప్రవక్తా!) వారు చెప్పే మాటలపై సహనం వహించు. నీ ప్రభువు పవిత్రతను కొనియాడు. ఆయన్ని స్తుతించు – సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికి ముందు కూడా.
40. రాత్రివేళల్లో కూడా ఆయన పవిత్రతను శ్లాఘించు. సజ్దాల (నమాజుల) తరువాత కూడా.

---

భూమ్యాకాశాలను ఆరు దినాలలో–మరో మాటలో చెప్పాలంటే ఆరు యుగాలలో– సృష్టించటం చాటి చెప్పేదేమిటంటే దైవవిధానం అంచెలవారీ విధానం. దేవుడు అత్యంత శక్తిమంతుడై ఉండి కూడా సంఘటనలను సుదీర్ఘకాలంలో ఉనికిలోకి తెస్తున్నప్పుడు మనిషి కూడా తొందరపడకూడదు. అతను సంయమనంతో కూడిన ప్రక్రియ ద్వారా ఫలితాన్ని చేరుకునేందుకు ప్రయత్నించాలి.

సందేశ కార్యం ఆద్యంతం సహనంతో, నిగ్రహంతో కూడుకున్నదే. ఈ మార్గంలో మానవుని వల్ల ఎదురయ్యే చేదు సంఘటనలను ఓపికతో సహించవలసి ఉంటుంది. ఫలితం కనుచూపు మేరలో కానరాకపోయినప్పటికీ గుండె నిబ్బరంతో ముందుకు సాగిపోవలసి ఉంటుంది. ఉదయం సాయంత్రం దైవధ్యానం ద్వారా నెమ్మదిని పొందేవాడే ఈ కష్టతరమయిన మార్గంపై స్థిరంగా ఉండగలుగుతాడు. మనుషుల నుండి కాకుండా దేవుని నుండి పొందేవాడే, అన్నింటినీ కోల్పోయి కూడా పోగొట్టుకున్నాననే భావనను రానీయకుండా ఉండేవాడే ఈ మార్గంలోని తీపి ఫలాలను ఆస్వాదించగలుగుతాడు.

"మాకు ఎంతమాత్రం అలసట ఉండదు" – ఇదొక అనుబంధ వాక్యం. ప్రస్తుతం ప్రక్షిప్తాలకు లోనైన బైబిల్‌లో, దేవుడు ఆరు దినాలలో భూమ్యాకాశాలను సృష్టించి ఏడవ దినాన విశ్రాంతి తీసుకున్నాడని ఉంది. ఈ వాక్యం దీనికి సవరణగానూ, ఖండించేదిగానూ ఉంది. అలసిపోయినవాడే విశ్రాంతి తీసుకుంటాడు. దేవునికి అలసట అనేదే ఉండదు. కాబట్టి ఆయనకు విశ్రాంతి అవసరం కూడా లేదు.

وَاسْتَمِعْ يَوْمَ يُنَادِ الْمُنَادِ مِنْ مَّكَانٍ
قَرِيبٍ ﴿٤١﴾ يَوْمَ يَسْمَعُونَ الصَّيْحَةَ
بِالْحَقِّ ۚ ذٰلِكَ يَوْمُ الْخُرُوجِ ﴿٤٢﴾ إِنَّا
نَحْنُ نُحْيٖ وَنُمِيتُ وَإِلَيْنَا الْمَصِيرُ ﴿٤٣﴾
يَوْمَ تَشَقَّقُ الْأَرْضُ عَنْهُمْ سِرَاعًا ۚ
ذٰلِكَ حَشْرٌ عَلَيْنَا يَسِيرٌ ﴿٤٤﴾

41. జాగ్రత్తగా విను! ఏ రోజున పిలిచే వాడు చాలా దగ్గరి నుండి పిలుస్తాడో, 42. ఏ రోజున జనులు అవశ్యంగా ఒక భయంకరమయిన కేకను వింటారో, అది (గోరీల నుండి) బయల్పడే రోజై ఉంటుంది. 43. నిశ్చయంగా మేమే బ్రతికించే వారము. మేమే చంపే వారము. అందరూ మరలవలసింది మా వైపునకే. 44. ఆ రోజు భూమి వారి కోసం బ్రద్దలైపోతుంది. అప్పుడు వారు లేచి పరుగులు తీస్తారు. ఈ పాటి సమీ కరణ మాకు చాలా తేలిక.

---

ప్రళయం తేదీ నిర్ధారితమై లేదు. ఏ క్షణంలోనయినా దైవాజ్ఞ అవుతుంది. ఇస్రాఫీల్ అకస్మాత్తుగా శంఖం ఊది ప్రళయం రాకను తెలియపరుస్తారు.

దేవుని విషయంలో అలసత్వానికి లోనైనవారు ప్రళయం చాలా దూరాన ఉందని తలపోస్తున్నారు. అయితే నిజమయిన విశ్వాసి మాత్రం అనుక్షణం అప్రమత్తుడై ఉంటాడు. ఎప్పుడు శంఖం ఊదబడుతుందో, ఎప్పుడు ప్రళయ ఘడియ వస్తుందోనని భీతిల్లుతూ ఉంటాడు. శంఖం ఊదబడినప్పుడు భూమ్యాకాశాల రూపురేఖలే మారి పోతాయి. మానవులంతా ఓ నవలోకంలో సమీకరించబడతారు. వారంతా తమ ఆచరణలననుసరించి శాశ్వత ఫలితం పొందుతారు.

نَحْنُ أَعْلَمُ بِمَا يَقُولُونَ وَمَا أَنْتَ
عَلَيْهِمْ بِجَبَّارٍ ۖ فَذَكِّرْ بِالْقُرْآنِ مَنْ
يَخَافُ وَعِيدِ ﴿٤٥﴾ ع

45. వారు చెప్పేదేమిటో మాకు తెలుసు. నీవు వారిపై బలవంతం చేసేవాడవు కావు. నా హెచ్చరికకు భయపడే వానికి మాత్రమే నువ్వు ఖుర్ఆన్ ద్వారా బోధ పరుస్తూ ఉండు.

---

విషయాన్ని చేరవేయటం వరకే నీ పని. ప్రజలను మార్చటం నీ పనికాదని ఖుర్ఆన్‌లో పదేపదే దైవప్రవక్త (సఅసం) నుద్దేశించి చెప్పబడింది. మరో వైపు ఖుర్ఆన్‌లో, దేవుడు నీ ద్వారా సత్యధర్మానికి మిగతా ధర్మాలన్నింటిపై ఆధిక్యతను చేకూర్చుతాడని కూడా సెలవీయబడింది.

ఈ రెండు విషయాలు ప్రవక్త (సఅసం) వారి రెండు విభిన్న స్థాయిలకు తార్కాణం. ఆయన ఒక విధంగా 'దైవప్రవక్త ', మరో విధంగా 'అంతిమ దైవప్రవక్త'.

దైవప్రవక్త అయినందున ఆయన (స) మిగతా ప్రవక్తలంతా చేసిన పనినే చేయాల్సి ఉంది. అంటే సత్యాన్ని ప్రజల వరకూ పూర్తిగా చేరవేయటం. అయితే 'అంతిమ ప్రవక్త' రూపంలో ఆయన ద్వారా దేవుడు మరో విషయాన్ని కూడా కోరుకున్నాడు. అదేమంటే– ఆయన (స) ద్వారా దేవుని మార్గదర్శకత్వాన్ని శాశ్వత ప్రాతిపదికపై సురక్షితం గావించే పరిస్థితులను ఈ ప్రపంచంలో సృష్టించాలి. ఆ తర్వాత మళ్లీ ప్రవక్తలను పంపవలసిన అగత్యం ఏర్పడకూడదు. కాబట్టి ఆయన(స) ద్వారా ఓ సైద్ధాంతిక విప్లవం రావాలి. ఆ వెల్లువలో షిర్క్ తుడిచిపెట్టుకు పోవాలి. ఇస్లాం ఒక తిరుగులేని ధర్మంగా స్థాపించబడాలి. తద్వారా దైవమార్గదర్శకత్వం శాశ్వతంగా సురక్షితం కావాలి.

## 51. అజ్ జారియాత్
(దుమ్మురేపే గాలులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. దుమ్ము రేపే గాలుల సాక్షిగా! 2. తరువాత అవి (వర్షపు నీటి) బరువును ఎత్తుకుంటాయి. 3. తరువాత అవి నెమ్మదిగా – మలయ మారుతంలా – కదులుతాయి. 4. తరువాత అవి (దైవాజ్ఞానుసారం) వ్యవహార పంపిణీ జరుపుతాయి. 5. నిశ్చయంగా మీకు చేయబడే వాగ్దానం సత్యం. 6. నిశ్చయంగా తీర్పు జరగవలసి ఉంది. 7. మార్గాలు గల గగనం సాక్షిగా! 8. నిశ్చయంగా మీరొక భేదాభిప్రాయంలో పడివున్నారు. 9. మళ్ళించబడిన వాడే దాని నుండి మరలిపోతాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝
وَالذّٰرِيٰتِ ذَرْوًا ۝ فَالْحٰمِلٰتِ
وِقْرًا ۝ فَالْجٰرِيٰتِ يُسْرًا ۝
فَالْمُقَسِّمٰتِ اَمْرًا ۝ اِنَّمَا تُوْعَدُوْنَ
لَصَادِقٌ ۝ وَّاِنَّ الدِّيْنَ لَوَاقِعٌ ۝
وَالسَّمَآءِ ذَاتِ الْحُبُكِ ۝ اِنَّكُمْ لَفِيْ
قَوْلٍ مُّخْتَلِفٍ ۝ يُّؤْفَكُ عَنْهُ مَنْ
اُفِكَ ۝

---

ఇక్కడ వర్షం కురిసే ప్రక్రియ అంతా చిత్రీకరించబడింది. ముందు వేగంగా గాలులు లేస్తాయి. వివిధ దశలను అధిగమించి అవి మేఘాలను నడిపిస్తాయి. ఆ తరువాత అవి ఏదేని ఒక వర్గంపై కారుణ్య వర్షం కురిపిస్తే, మరొక వర్గంపై వరదల రూపంలో బీభత్సం సృష్టిస్తాయి.

ఈ సంఘటన ద్వారా అవగతమయ్యేదేమిటంటే ఈ ప్రపంచంలో విభజన లేక పంపకానికి సంబంధించిన దైవశాసనం ఒకటి ఉంది. ఇక్కడ ఒకరికి ఎక్కువ

లభిస్తే, ఇంకొకరికి తక్కువ లభిస్తుంది. ఒకరికి ఇవ్వబడితే ఒకరి నుండి లాక్కో బడుతుంది. మరణానంతరం రానున్న నవలోకంలో మనిషి పట్ల ఏ విధమైన వ్యవహారం జరుగుతుందోనన్న దానికి ఇది సంకేతం. అక్కడ విభజనకు సంబంధించిన ఈ సూత్రం సంపూర్ణ స్వరూపంలో ప్రవేశపెట్టబడుతుంది. ప్రతి ఒక్కరికీ– న్యాయ బద్ధంగా లభించవలసినదే లభిస్తుంది. ఎవరికయినా వారికి తగనిది మాత్రం దొరకదు.

ఆకాశంలో అసంఖ్యాకమయిన నక్షత్రాలుంటాయి. అవన్నీ తమ తమ కక్ష్యలో తిరుగాడుతున్నాయి. వాటన్నింటి రూపచిత్రాన్ని తయారు చేసే పద్ధతి అబ్బురపరిచే విధంగా ఉంటుంది. ఇలాంటి అద్భుతమయిన వ్యవస్థ తనలో ఒక అర్థవంతమైన, లోతైన భావాన్ని అంతర్లీనం చేసుకుని ఉంది. తమ బుద్ధి జ్ఞానాలను ఉపయోగించిన వారు దీని ద్వారా పాఠం నేర్చుకుంటారు. బుద్ధిని ఉపయోగించని వారి కొరకు ఇదొక అర్థరహితమయిన నాటకంగా తోస్తుంది.

قُتِلَ الْخَرّٰصُوْنَ ۙ﴿۱۰﴾ الَّذِيْنَ هُمْ فِيْ
غَمْرَةٍ سَاهُوْنَ ۙ﴿۱۱﴾ يَسْـَٔلُوْنَ اَيَّانَ يَوْمُ
الدِّيْنِ ؕ﴿۱۲﴾ يَوْمَ هُمْ عَلَى النَّارِ
يُفْتَنُوْنَ ﴿۱۳﴾ ذُوْقُوْا فِتْنَتَكُمْ ؕ هٰذَا
الَّذِيْ كُنْتُمْ بِهٖ تَسْتَعْجِلُوْنَ ﴿۱۴﴾ اِنَّ
الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ۙ﴿۱۵﴾
اٰخِذِيْنَ مَاۤ اٰتٰىهُمْ رَبُّهُمْ ؕ اِنَّهُمْ كَانُوْا
قَبْلَ ذٰلِكَ مُحْسِنِيْنَ ؕ﴿۱۶﴾ كَانُوْا قَلِيْلًا
مِّنَ الَّيْلِ مَا يَهْجَعُوْنَ ﴿۱۷﴾
وَبِالْاَسْحَارِ هُمْ يَسْتَغْفِرُوْنَ ﴿۱۸﴾ وَفِيْۤ
اَمْوَالِهِمْ حَقٌّ لِّلسَّآئِلِ وَالْمَحْرُوْمِ ﴿۱۹﴾

10. అంచనాల ఆధారంగా గాలి మేడలు కట్టేవారు నాశనమవుదురు గాక! 11. వారు అలసత్వంలో పడి, మరుపునకు లోనయ్యారు. 12. ఇంతకీ ఆ తీర్పు దినం ఎప్పుడు? అని వారు అడుగుతున్నారు. 13. అది వారు అగ్నిపై కాల్చబడే రోజై ఉంటుంది. 14. 'మీ వెకిలి చేష్టల రుచిచూడండి. మీరు దేని కొరకు తొందరపెట్టేవారో అదే ఇది' (అని వారితో అనబడుతుంది). 15. నిశ్చయంగా భయభక్తులు కలవారు ఉద్యాన వనాలలో, చెలమల మధ్యన ఉంటారు. 16. వారి ప్రభువు వారికి ఇచ్చిన దానిని పుచ్చుకుంటూ ఉంటారు. అంతకు మునుపు వారు సదాచార సంపన్నులుగా ఉండేవారు. 17. వారు రాత్రివేళల్లో చాలా తక్కువగా నిద్రించేవారు. 18. తొలిజాము వేళల్లో వారు క్షమాపణకై ప్రార్థిస్తూ ఉండేవారు. 19. వారి సంపదల్లో అడిగేవారికి, అడగని వారికి (అభిమానధనులకు) కూడా హక్కు (భాగం) ఉండేది.

ఏదయినా ఒక విషయాన్ని అర్థం చేసుకోవటానికి అన్నిటికన్నా ముఖ్యమయిన షరతు చిత్తశుద్ధి. ఒకానొక విషయంలో చిత్తశుద్ధి, నిజాయితీ లేనివారు ఆధారాలను, నిదర్శనాలను పట్టించుకోరు. అందువల్ల వారు దానిని అర్థం చేసుకోనూలేరు. అలాంటివారిని ఒప్పించటం ఎవరివల్లా కాదు. వారి తప్పుడు వైఖరి వారి మెడకు చుట్టుకున్నప్పుడు, బయటపడలేని ఊబిలో చిక్కుకున్నప్పుడు మాత్రమే వారు ఒప్పుకుంటారు.

చిత్తశుద్ధి కల వారి వ్యవహారం దీనికి భిన్నంగా ఉంటుంది. వారి చిత్తశుద్ధి వారిని జాగరూకుల్ని చేస్తుంది. తలబిరుసుతనం వారి నుండి దూరమవుతుంది. వారిలోని భీతిభావన వారిని రాత్రిపూట కూడా పూర్తిగా నిద్రపోనివ్వదు. వారి వేళలు దైవధ్యానంలో గడుస్తుంటాయి. వారు తమ సంపదను తమ కష్టార్జితంగా కాకుండా, దానిని దైవకానుకగా తలపోస్తారు. అందుకే వారు ఆ సంపదలోని నిర్ణీతభాగాన్ని ఇతరుల హక్కుగా భావించి దానిని చెల్లిస్తారు.

20. నమ్మేవారికి భువిలో పలు సూచనలు ఉన్నాయి. 21. ఖుద్దుగా మీలోనే ఉన్నాయి – ఏమిటి, మీరు గమనించటం లేదా? 22. ఆకాశంలో మీ జీవనోపాధి ఉంది. దాంతోపాటు మీకు వాగ్దానం చేయబడేది కూడా ఉంది. 23. కనుక భూమ్యాకాశాల ప్రభువు సాక్షిగా! అది తథ్యం. మీరు పరస్పరం మాట్లాడుకుంటున్నట్లే (సత్యమది).

وَفِي الْأَرْضِ آيَاتٌ لِّلْمُوقِنِينَ ﴿٢٠﴾ وَفِي
أَنفُسِكُمْ ۚ أَفَلَا تُبْصِرُونَ ﴿٢١﴾ وَفِي
السَّمَاءِ رِزْقُكُمْ وَمَا تُوعَدُونَ ﴿٢٢﴾ فَوَ
رَبِّ السَّمَاءِ وَالْأَرْضِ إِنَّهُ لَحَقٌّ مِّثْلَ
مَا أَنَّكُمْ تَنطِقُونَ ﴿٢٣﴾ ع

---

అల్లాహ్ ఈ ప్రపంచాన్ని ఎంతో ఉపయుక్తంగా నిర్మించాడు. అదెంత శ్రేయోదాయకంగా ఉందంటే మనకు తెలిసిన ఈ లోకం రానున్న తెలియని లోకానికి చిహ్నంగా ఉంది. భువిలో విస్తరించివున్న భౌతిక నిజాలు, మనిషిలో దాగివున్న భావాలు భావనలు – రెండూను పరోక్షంగా సూచించే దేమిటంటే; మరణానంతర జీవితంలో ఎన్నో విషయాలు మనిషి ముందుకు రానున్నాయి. వాటిలో మాట్లాడటం అనేది కూడా ఒకటి.

హదీసు ప్రకారం పరలోకంలో ఎవరికి ఏది లభించినా అది మనిషి చేసుకున్న కర్మల ఫలమే. అతని కర్మలు అతని వైపునకు మరల్చబడతాయి. (انماھی اعمالکم ترد علیکم) అంటే ఒక విధంగా పరలోకం ఈ ప్రపంచం యొక్క ద్విత్వం (Double). మనిషి మాట్లాడటమనేది కూడా అందులో ఒక భాగమే. మనిషి మాటల్ని గనక టేప్ రికార్డర్‌లో భద్రపరిచి, ఆ టేప్ రికార్డర్‌ను ప్లే చేస్తే

అతను మాట్లాడినదంతా యధాతథంగా రిపీట్ అవుతుంది– అంటే టేప్ రికార్డర్ ధ్వని మనిషి అసలు ధ్వనికి డూప్లికేట్ వంటిది. పరలోకంలో విస్తృత స్థాయిలో జరిగే రికార్డింగ్ ఏర్పాట్లకు ఈ టేప్ రికార్డర్ ధ్వని ఒక మచ్చుతునక మాత్రమే.

"మీ సంభాషణ మాదిరిగానే అది తథ్యం" – అంటే మీరు చెప్పిన మాటలు రిపీట్ అవుతున్నప్పుడు మీ ఉనికి మాత్రం ఎందుకు రిపీట్ అవదు? మనిషి అస్థిత్వం లోని ఒకానొక అంశం పూర్తిగా యిక్కడ పునరావృతం అవుతున్నది. అలాగే మనిషి అస్థిత్వం పూర్తిగా – మరో లోకంలో – పునరావృతం కాగలదని ఊహించవచ్చు.

هَلْ أَتٰىكَ حَدِيثُ ضَيْفِ إِبْرٰهِيمَ
الْمُكْرَمِينَ ﴿٢٤﴾ إِذْ دَخَلُوا عَلَيْهِ فَقَالُوا
سَلٰمًا ۖ قَالَ سَلٰمٌ ۚ قَوْمٌ مُّنْكَرُونَ ﴿٢٥﴾
فَرَاغَ إِلٰٓى أَهْلِهِ فَجَآءَ بِعِجْلٍ
سَمِينٍ ﴿٢٦﴾ فَقَرَّبَهُ إِلَيْهِمْ قَالَ أَلَا
تَأْكُلُونَ ﴿٢٧﴾ فَأَوْجَسَ مِنْهُمْ خِيفَةً ۖ
قَالُوا لَا تَخَفْ ۖ وَبَشَّرُوهُ بِغُلٰمٍ
عَلِيمٍ ﴿٢٨﴾ فَأَقْبَلَتِ امْرَأَتُهُ فِي صَرَّةٍ
فَصَكَّتْ وَجْهَهَا وَقَالَتْ عَجُوزٌ
عَقِيمٌ ﴿٢٩﴾ قَالُوا كَذٰلِكِ ۙ قَالَ رَبُّكِ ۖ
إِنَّهُ هُوَ الْحَكِيمُ الْعَلِيمُ ﴿٣٠﴾

24. ఏమిటి, నీకు ఇబ్రాహీమ్ గౌరవ అతిథుల విషయంగాని చేరిందా? 25. వారతని వద్దకు వచ్చినపుడు, వారికి సలామ్ చేశారు. అతను కూడా వారికి ప్రతి సలామ్ చేశాడు – వీళ్ళు అపరిచిత వ్యక్తుల్లా ఉన్నారే (అని మనసులో అనుకున్నాడు). 26. వెంటనే అతను తన ఇంటివైపు వెళ్ళి వేయించిన ఆవు దూడను తెచ్చాడు. 27. దానిని వారి ముందు సమర్పించి 'మీరు తినరేమిటి?' అన్నాడు. 28. తరువాత లోలోపలే భయపడ్డాడు. 'భయపడవద్దు' అంటూ వారు అభయ మిచ్చారు. తరువాత అతనికి జ్ఞాన సంపన్నుడైన అబ్బాయి కలుగుతాడని శుభవార్త వినిపించారు. 29. అప్పుడతని భార్య అరుస్తూ, నొసటిపై చేత్తో బాదు కుంటూ వచ్చి, 'అవ్వ! నేనొక ముసలి దానిని. దానికి తోడు గొడ్రాలిని కూడా (నాకిప్పుడు సంతానమేమిటి)?' అంది. 30. దానికి వారు, 'ఇలాగే జరుగు తుంది. నీ ప్రభువు ఈ విధంగా సెల విచ్చాడు. నిశ్చయంగా ఆయన వివేక వంతుడు, జ్ఞానధనుడు' అని చెప్పారు.

24–30 ఈ సూక్తులలో ఇబ్రాహీమ్‌కు వృద్ధాప్యంలో సంతానం కలుగుతుందని శుభవార్త అందించటానికి ఏతెంచిన దైవదూతల దృశ్యం చిత్రీకరించబడింది. హజ్రత్ ఇబ్రాహీం ప్రాచీన ఇరాక్‌లో జన్మించారు. ఆయన సుదీర్ఘకాలం వరకు తన జాతి ప్రజలను దేవుని ఏకత్వం, పరలోకం వైపు పిలిచారు. కాని ఆయన భార్య, ఆయన భ్రాతృజుడు (లూత్) తప్ప వేరెవరూ ఆయన సందేశాన్ని స్వీకరించలేదు. కడకు ఆయన వృద్ధాప్యానికి చేరుకున్నారు.

ఇప్పుడు ఆయన సందేశ ప్రధానమైన కార్యం ముందుకు సాగాలంటే ఒకే ఒక్క మార్గం! ఆయనకు సంతానం ప్రాప్తించాలి. ఆయన ఆ సంతతికి మంచి శిక్షణ యివ్వాలి. తండ్రీ కొడుకుల మధ్య రక్తసంబంధం ఉంటుంది. కొడుకు తన తండ్రితో ఎట్టి పరిస్థితిలోనూ అనుబంధం కలిగి ఉండేలా ఆ రక్త సంబంధం దోహదపడుతుంది.

అల్లాహ్ హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం)కు వృద్ధాప్యంలో ఇద్దరు కుమారులను ప్రసాదించాడు. వారిలో ఒకరు హజ్రత్ ఇస్‌హాఖ్ (అలైహిస్సలాం). ఈయన ద్వారా ఇస్రాయీల్ సంతతిలో ఏకేశ్వరోపాసనా సందేశం వ్యాపించింది. రెండవవారు హజ్రత్ ఇస్మాయీల్ (అలైహిస్సలాం). ఈయన ద్వారా అరేబియా ఎడారిలో ఓ ప్రత్యేక మానవ వర్గం తయారు చేయబడింది. అంతిమ దైవప్రవక్త (సఅసం)కు అండగా ఉండి, ఆయన (స) సందేశ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయాలన్నదే దాని ప్రధాన ధ్యేయం.

◆ 31. 'ఓ దైవదూతలారా! ఇంతకీ మీరు వచ్చిన పనేమిటి?' అని ఇబ్రాహీమ్ అడగ్గా, 32. వారిలా చెప్పారు : 'మేము ఒక అపరాధ మూక (లూత్ జాతి) వైపు పంపబడ్డాము. 33 – వారిపై కాల్చబడిన మట్టిరాళ్లను కురిపించటానికి. 34. హద్దుమీరిపోయిన వారి కోసం నీ ప్రభువు వద్ద అచ్చు వేయబడిన రాళ్ళు అవి.' 35. మరి అక్కడ ఉన్న విశ్వాసులందరినీ మేము బయటికి తీశాము. 36. కాని మాకక్కడ ఒక్క గానొక్క ముస్లిం ఇల్లు మాత్రమే కనిపించింది. 37. వ్యధాభరితమయిన శిక్షకు భయపడేవారికి మేము ఇందులో ఒక సూచనను వదిలాము.

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٣١﴾
قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمٍ
مُجْرِمِينَ ﴿٣٢﴾ لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً
مِنْ طِينٍ ﴿٣٣﴾ مُسَوَّمَةً عِنْدَ رَبِّكَ
لِلْمُسْرِفِينَ ﴿٣٤﴾ فَأَخْرَجْنَا مَنْ كَانَ فِيهَا
مِنَ الْمُؤْمِنِينَ ﴿٣٥﴾ فَمَا وَجَدْنَا فِيهَا
غَيْرَ بَيْتٍ مِنَ الْمُسْلِمِينَ ﴿٣٦﴾ وَتَرَكْنَا
فِيهَا آيَةً لِلَّذِينَ يَخَافُونَ الْعَذَابَ
الْأَلِيمَ ﴿٣٧﴾

హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) ఆ సమయంలో పాలస్తీనాలో ఉన్నారు. దానికి సమీపంలోనే మృత సముద్రం వద్ద సదూమ్, అమూరహ్ అనే జనావాసా లుండేవి. లూత్ జాతి వారి బస్తీలవి. హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) చాలా కాలం ధర్మప్రచారం చేసిన తరువాత కూడా ఆ జనాలలో మార్పు రాలేదు. అందువల్ల దైవాజ్ఞానుసారం హజ్రత్ లూత్, ఆయన సహచరులు ఆ బస్తీని విడిచి పెట్టారు. దైవదూతలు కంకర రాళ్ళు, తుఫాను, భూకంపం ద్వారా ఆ బస్తీవాసులందరినీ అంతమొందించారు.

లూత్ జాతి వారు నాలుగు వేల ఏండ్ల క్రితమే అంతమయ్యారు. కాని నాశనమైన వారి ఊళ్ళు (మృత సముద్రం దక్షిణ ప్రాంతం) నేటికీ ప్రజలకు గుణపాఠ సూచనగా మిగిలి ఉన్నాయి.

38. మూసా వృత్తాంతంలో కూడా సూచన ఉంది. మేమతనికి ఒక స్పష్ట మయిన ప్రమాణాన్ని ఇచ్చి ఫిరౌన్ వద్దకు పంపినపుడు, 39. అతను తన మంది మార్బలంతో సహా విముఖుడయ్యాడు. పైగా 'ఇతనొక మాంత్రికుడో లేదా పిచ్చివాడో అయి ఉంటాడ'ని అన్నాడు. 40. అందుకే మేము అతనినీ, అతని సైన్యాన్ని పట్టుకున్నాము. తరువాత వాళ్ళను సముద్రంలో విసిరివేశాము. ఈ పరిణామానికి స్వయంగా అతనే బాధ్యుడు (నిందార్హుడు). 41. ఆద్ (జాతి)లో కూడా ఒక సూచన ఉంది. అప్పుడు మేము వారిపై నిష్ఫలమయిన గాలిని పంపాము. 42. ఆ గాలి దేనిపై వీచినా దానిని తుత్తునియలు చేయకుండా వదల్లేదు. 43. సమూదు వారిలో కూడా (గుణపాఠ) సూచన ఉంది. 'కొన్నాళ్ళ పాటు సుఖాలు జుర్రుకోండి' అని వారితో అనబడినపుడు, 44. వారు తమ ప్రభువు ఆజ్ఞను ఎంతమాత్రం ఖాతరు చేయలేదు. అందువల్ల వారిని ఒక భయంకర

وَفِي مُوسَىٰ إِذْ أَرْسَلْنَاهُ إِلَىٰ فِرْعَوْنَ
بِسُلْطَانٍ مُبِينٍ ﴿٣٨﴾ فَتَوَلَّىٰ بِرُكْنِهِ وَقَالَ
سَاحِرٌ أَوْ مَجْنُونٌ ﴿٣٩﴾ فَأَخَذْنَاهُ وَجُنُودَهُ
فَنَبَذْنَاهُمْ فِي الْيَمِّ وَهُوَ مُلِيمٌ ﴿٤٠﴾ وَفِي
عَادٍ إِذْ أَرْسَلْنَا عَلَيْهِمُ الرِّيحَ
الْعَقِيمَ ﴿٤١﴾ مَا تَذَرُ مِنْ شَيْءٍ أَتَتْ
عَلَيْهِ إِلَّا جَعَلَتْهُ كَالرَّمِيمِ ﴿٤٢﴾ وَفِي
ثَمُودَ إِذْ قِيلَ لَهُمْ تَمَتَّعُوا حَتَّىٰ حِينٍ ﴿٤٣﴾
فَعَتَوْا عَنْ أَمْرِ رَبِّهِمْ فَأَخَذَتْهُمُ
الصَّاعِقَةُ وَهُمْ يَنْظُرُونَ ﴿٤٤﴾ فَمَا
اسْتَطَاعُوا مِنْ قِيَامٍ وَمَا كَانُوا
مُنْتَصِرِينَ ﴿٤٥﴾ وَقَوْمَ نُوحٍ مِنْ قَبْلُ
إِنَّهُمْ كَانُوا قَوْمًا فَاسِقِينَ ﴿٤٦﴾ ع

మయిన ప్రేలుడు అమాంతం కబళిం చింది. దానిని వారు కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయారు. 45. ఆ దెబ్బకు వారు లేచి నిలబడలేకపోయారు. తమ్ము తాము కాపాడుకోనూ లేకపోయారు. 46. అంతకు ముందు నూహ్ జాతి వ్యవహారమూ ఇంతే. ఎందుకంటే వారు కూడా అవిధేయజనంగా ఉండేవారు.

---

ఈజిప్టు చక్రవర్తి ఫిరౌన్ హజ్రత్ మూసా (అ) మహిమలను మంత్రజాలంగా ఖరారు చేశాడు. ఆయన్ని ఒక సత్యవాదిగా రూఢీ చేస్తున్న ఆయన దృఢ నమ్మకాన్ని ఫిరౌన్ ఉన్మాదంగా చిత్రీకరించాడు. ఆధారాలను సమర్పించినప్పటికీ సత్యాన్ని స్వీకరించని వారి ధోరణి ఎప్పుడూ ఇలాగే ఉంటుంది.

సత్యానికి విరుద్ధంగా ఈ రకమయిన పొగరును ప్రదర్శించేవారు ఎన్నటికీ దేవుని పట్టు నుండి తప్పించుకోలేరు. ఈ కారణంగానే ఫిరౌన్ అంతమొందించబడ్డాడు. ఆద్ జాతివారు, సమూద్ జాతివారు, నూహ్ జాతివారు కూడా ఈ కారణంగానే తుదముట్టించబడ్డారు. ఇలాంటి వారి కొరకు దేవుని ప్రపంచంలో కొద్దిపాటి లాభం మాత్రమే ఉంటుంది. అది కూడా పరీక్షించే నిమిత్తం ఓ పరిమిత గడువు వరకు లబ్ధి చేకూర్చబడుతుందంతే.

47. మేము ఆకాశాన్ని మా శక్తితో నిర్మించాము. మేము విస్తృతి నొసగే వారము. 48. మేము భూమిని (పరుపుగా) పరచాము. మేము ఎంత చక్కగా పరుస్తామో! 49. ఇంకా మేము వస్తువులన్నింటినీ జంటలుగా సృష్టించాము–తద్వారా మీరు సానుకూలంగా స్పందిస్తారని! 50. కనుక అల్లాహ్ వైపు పరుగులు తీయండి. నేను ఆయన తరఫున స్పష్టంగా సావధాన పరచే వాడను. 51. అల్లాహ్‌తో పాటు మరో ఆరాధ్యదైవాన్ని చేర్చకండి. నేను ఆయన తరఫున స్పష్టంగా భయబోధ చేసే వాడను.

وَالسَّمَاءَ بَنَيْنٰهَا بِاَيْىدٍ وَّ اِنَّا
لَمُوْسِعُوْنَ ﴿٤٧﴾ وَالْاَرْضَ فَرَشْنٰهَا
فَنِعْمَ الْمٰهِدُوْنَ ﴿٤٨﴾ وَ مِنْ كُلِّ شَيْءٍ
خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿٤٩﴾
فَفِرُّوْٓا اِلَى اللّٰهِ ؕ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ
مُّبِيْنٌ ﴿٥٠﴾ وَ لَا تَجْعَلُوْا مَعَ اللّٰهِ اِلٰهًا
اٰخَرَ ؕ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ مُّبِيْنٌ ﴿٥١﴾

"మేము ఆకాశానికి విస్తృతి నొసగేవారము." మనకు తెలిసిన భౌతిక శాసనం ప్రకారం ఈ జగతి మొదట్లో గోళాకారంలో కుంచించుకుని ఉండేది. అందులోని భాగాలన్నీ లోపలికే సంకోచించి ఉండేవి. అలాంటప్పుడు అది బయటికి వ్యాకోచించట మనేది బయటి నుండి ఒకరి ప్రమేయం లేకుండా జరగదు. ఆ బయటి ప్రమేయాన్ని అంగీకరించిన మీదట దైవాన్ని అంగీకరించటం అనివార్యమవుతుంది.

మన ఈ ప్రాపంచిక వ్యవస్థ అత్యంత అర్ధవంతమైన వ్యవస్థ. దీనిని బట్టి నిరూపితమయ్యేదేమిటంటే ఈ ప్రపంచం ఒక అత్యున్నతమైన లక్ష్యంతో సృష్టించ బడింది. కాని మానవుడు ఈ ప్రపంచాన్ని అరాచకంతో, సంక్షోభంతో నింపేయటం మనం చూస్తున్నాము. అర్ధవంతమయిన విశ్వంలో అర్ధరహితమయిన ఈ సంఘటన అసంబద్ధమైనది. పరిస్థితుల ఈ స్వరూపం వాంఛించేదేమిటంటే అన్ని రకాల చెడుగుల నుండి, అరాచకాల నుండి పవిత్రంగా ఉండే ఓ నవలోకం నెలకొనాలి.

ఈ ప్రపంచంలోని మరో విషయం కూడా ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తోంది. అదేమిటంటే ఇక్కడి వస్తువులన్నీ జంటలుగా ఉన్నాయి. ఒక పదార్థంలో విలోమ అనులోమ రేణువులు, వృక్షాలలో ఆడ మగలు, మానవులలో స్త్రీ పురుషులు! దీనిని బట్టి జగతి స్వభావం ఎటువంటిదో తెలుస్తూనే ఉంది. ఇక్కడ వస్తువులలోని లోటును వాటి జంట (జత) ద్వారా పూరించే శాసనం ఉంది. పరలోక ఆవశ్యకతను రూఢీ చేసే అంశాలలో ఇదొకటి. పరలోకం ఇహలోకానికి జంట లాంటిది. దాని కలయిక ద్వారా మన ఈ ప్రపంచం పరిపూర్ణతను సంతరించుకుంటుంది.

52. ఇదేవిధంగా వీరి పూర్వీకులు కూడా తమ వద్దకు ఏ ప్రవక్త వచ్చినా, 'ఇతను మాంత్రికుడో, పిచ్చివాడో అయి ఉంటా డ'ని అనేవారు. 53. ఏమిటి, వారు ఇదే విషయాన్ని ఒకరికొకరు తాకీదు చేస్తూ వస్తున్నారా? అది కాదు, అసలు వారంతా తలబిరుసులే. 54. కనుక నీవు అలాంటి వారిని పట్టించుకోకు. ఈ విషయంలో నీవు నిందార్హుడవు కావు. 55. కాకపోతే ఉప దేశాన్ని మాత్రం కొనసాగించు. ఎందు కంటే ఉపదేశం విశ్వాసులకు లాభదాయకం కాగలదు.

كَذٰلِكَ مَآ اَتَى الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ مِّنْ
رَّسُوْلٍ اِلَّا قَالُوْا سَاحِرٌ اَوْ
مَجْنُوْنٌ ﴿٥٢﴾ اَتَوَاصَوْا بِهٖ ۚ بَلْ هُمْ قَوْمٌ
طَاغُوْنَ ﴿٥٣﴾ فَتَوَلَّ عَنْهُمْ فَمَآ اَنْتَ
بِمَلُوْمٍ ﴿٥٤﴾ وَّذَكِّرْ فَاِنَّ الذِّكْرٰى تَنْفَعُ
الْمُؤْمِنِيْنَ ﴿٥٥﴾

---

చిత్తశుద్ధి కల వ్యక్తి ఏదేని విషయంలో ఆధారాలు, రుజువులు చూపమని కోరినప్పుడు ఆ ఆధారాలు సమర్పించగానే ఆ విషయాన్ని నిజాయితీగా ఒప్పు కుంటాడు. కాని తలబిరుసుతనం కలవారికి ఎన్ని ఆధారాలు సమర్పించినా సంతృప్తి

కలగదు. వారు ఆ ఆధారాన్ని త్రోసిపుచ్చేందుకు సరికొత్త షరతులు విధిస్తారు. తిరుగులేని ఆధారాలు సమర్పించినప్పుడు దానిని జాల విద్య అని చెప్పి కొట్టిపారేస్తారు.

జాతి పెద్దలుగా చెలామణీ అయ్యేవారి ధోరణి ఇంచుమించు ఇలాగే ఉంటుంది. వేరొకరి నోట వెలువడే సత్యాన్ని అంగీకరిస్తే అది తలవంపు అవుతుందని భావిస్తారు. ఇలాంటివారు సత్యసందేశాన్ని అంగీకరించకపోయినంత మాత్రాన సందేశ ప్రదాత నిరాశ చెందనవసరం లేదు.

وَ مَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا
لِيَعْبُدُوْنِ ﴿٥٦﴾ مَآ أُرِيْدُ مِنْهُمْ مِّنْ
رِّزْقٍ وَّمَآ أُرِيْدُ أَنْ يُّطْعِمُوْنِ ﴿٥٧﴾ إِنَّ
اللّٰهَ هُوَ الرَّزَّاقُ ذُو الْقُوَّةِ الْمَتِيْنُ ﴿٥٨﴾
فَإِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا ذَنُوْبًا مِّثْلَ ذَنُوْبِ
أَصْحٰبِهِمْ فَلَا يَسْتَعْجِلُوْنِ ﴿٥٩﴾ فَوَيْلٌ
لِّلَّذِيْنَ كَفَرُوْا مِنْ يَّوْمِهِمُ الَّذِيْ
يُوْعَدُوْنَ ﴿٦٠﴾

56. నేను జిన్నును, మనిషిని సృష్టించినది కేవలం నన్ను ఆరాధించటానికే. 57. నేను వారి నుండి జీవనోపాధిని కోరటం లేదు. వారు నాకు అన్నం పెట్టాలని కూడా నేను అభిలషించటం లేదు. 58. నిశ్చయంగా అల్లాహ్‌యే ఉపాధి ప్రదాత. మహా బలశాలి. మహా ఘటికుడు. 59. ఇకపోతే ఈ దుర్మార్గులు; వారి సహవాసుల పాపం పండినట్లే వారి పాపం కూడా పండింది. కాబట్టి వారు (శిక్ష కోసం) ఆత్రం చేయకూడదు. 60. కాబట్టి తిరస్కారులకు వాగ్దానం చేయబడుతున్న దినం వల్ల వారికి వినాశం తథ్యం.

---

దైవం ఏదయినా సరే చేయగల శక్తి, అధికారం కలవాడు. అయినప్పటికీ ఆయన తన సువిశాల సామ్రాజ్యంలో వివిధ రకాల ఏర్పాట్లు చేసే బాధ్యతను తన దూతలకు అప్పగించాడు. కాని మనుషుల వ్యవహారం దీనికి భిన్నం. వారు సృష్టించబడినది దేవుని వ్యక్తిగత అవసరాన్ని తీర్చడానికో లేక సామూహిక వ్యవహారాలను చూడటానికో కాదు. వారు పుట్టించబడినది కేవలం దైవారాధన కోసమే. మనిషి తనను తాను దేవుని ఎదుట ఆత్మ సమర్పణ చేసుకోవటమే దైవారాధన, దైవదాస్యం.

ఈ ఆరాధనా సారమే వాస్తవిక జ్ఞానం (మారిఫత్). అందుకే ఇబ్నె అబ్బాస్ ఈ దాస్యభావాన్ని **الاليعرفون** నిజజ్ఞానం, ఎరుక అన్న అర్థంలోనే తీసుకున్నారు (తఫ్సీర్ ఇబ్నె కసీర్). అంటే మనిషి తన నిజ దైవాన్ని కనుగొనాలని ఆశించబడుతోంది. అతను కానరాని దైవాన్ని తెలుసుకోవాలి. ఈ నిజజ్ఞానం వల్ల మనిషి జీవితంలో వచ్చే పరివర్తనే ఆరాధన లేక దాస్యం అనబడుతుంది.

నీటిలో బొక్కెన నిండగానే మునిగిపోతుంది. అలాగే మనిషి ఆచరణా వ్యవధి పూర్తవగానే అతన్ని మృత్యువు కబళిస్తుంది. బొక్కెన నిండక ముందే తనను సంస్కరించు కున్నవాడు రక్షించబడ్డాడు. కడదాకా అలసత్వంతో పడి ఉన్నవాడు నాశనమయ్యాడు.

దుర్మార్గులు పట్టుబడనంత మాత్రాన వారు వదలి వేయబడ్డారని అనుకోరాదు. తొందరగా పట్టుకుని నిలదీయటం దైవవిధానం కాదు. అందుకే వారు బతికి పోతున్నారు.

## 52. అత్ తూర్
### (తూరు పర్వతం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. తూరు (సినాయ్ కొండ) సాక్షిగా! 2.
లిఖించబడిన గ్రంథం సాక్షిగా! 3. అది
విశాలమైన పుటలలో ఉంది. 4. నిత్యం
కళకళలాడుతూ ఉండే ఆరాధనాలయం
(బైతుల్ మామూర్) సాక్షిగా! 5. ఎత్త
యిన కప్పు సాక్షిగా! 6. ఉప్పొంగే
సముద్రం సాక్షిగా! 7. నిశ్చయంగా నీ
ప్రభువు శిక్ష రానున్నది. 8. దానిని తొల
గించటం ఎవరి తరం కాదు. 9. ఏ
రోజున ఆకాశం జలదరిస్తుందో, 10.
పర్వతాలు నడవటం మొదలెడతాయో,
11. ఆ రోజు సత్యాన్ని ధిక్కరించిన
వారికి మూడినట్లే. 12. వారు ఆడుతూ
పాడుతూ అపసవ్యమైన మాటలు
కల్పించుకుంటున్నారు. 13. ఆ రోజు
వారు నరకాగ్ని వైపునకు త్రోయబడ
తారు. 14. 'మీరు అసత్యమని త్రోసి
పుచ్చిన అగ్ని ఇదే. 15. ఇది మంత్ర
జాలమా? లేక ఇది మీ (కళ్ళ)కు కన
బడటం లేదా? 16. ఇక దీనికి ఆహుతి
అవండి. మీరిప్పుడు ఓర్పు వహించినా,

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
وَالطُّوْرِ ۙ﴿۱﴾ وَكِتٰبٍ مَّسْطُوْرٍ ۙ﴿۲﴾ فِیْ
رَقٍّ مَّنْشُوْرٍ ۙ﴿۳﴾ وَّالْبَيْتِ الْمَعْمُوْرِ ۙ﴿۴﴾
وَالسَّقْفِ الْمَرْفُوْعِ ۙ﴿۵﴾ وَالْبَحْرِ
الْمَسْجُوْرِ ۙ﴿۶﴾ اِنَّ عَذَابَ رَبِّكَ
لَوَاقِعٌ ۙ﴿۷﴾ مَّا لَهٗ مِنْ دَافِعٍ ۙ﴿۸﴾ يَّوْمَ
تَمُوْرُ السَّمَآءُ مَوْرًا ۙ﴿۹﴾ وَّتَسِيْرُ الْجِبَالُ
سَيْرًا ؕ﴿۱۰﴾ فَوَيْلٌ يَّوْمَئِذٍ
لِّلْمُكَذِّبِيْنَ ۙ﴿۱۱﴾ الَّذِيْنَ هُمْ فِیْ خَوْضٍ
يَّلْعَبُوْنَ ۘ﴿۱۲﴾ يَوْمَ يُدَعُّوْنَ اِلٰى نَارِ
جَهَنَّمَ دَعًّا ؕ﴿۱۳﴾ هٰذِهِ النَّارُ الَّتِىْ كُنْتُمْ بِهَا
تُكَذِّبُوْنَ ﴿۱۴﴾ اَفَسِحْرٌ هٰذَآ اَمْ اَنْتُمْ لَا
تُبْصِرُوْنَ ۚ﴿۱۵﴾ اِصْلَوْهَا فَاصْبِرُوْٓا اَوْ لَا

تَصْبِرُوْا ۚ سَوَآءٌ عَلَيْكُمْ ۗ اِنَّمَا
تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿١٦﴾

ఓర్పు వహించకపోయినా మీకు ఒక్కటే. మీరు చేసుకున్న దాని ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతోంది' (అని వారితో అనబడు తుంది).

---

మూసా (అలైహిస్సలాం)కు ప్రపక్త పదవి ప్రసాదించబడిన పర్వతం తూరు పర్వతం. లిఖించబడిన గ్రంథం అంటే తౌరాతు అని భావం. బైతె మామూర్ అంటే భూమి, సఖఫె మర్ఫూ అంటే ఆకాశం, బహరె మస్జూద్ అంటే పోట్టెత్తిన సముద్రం అని అర్థం. దేవుడు నిలదీసి అడిగే రోజు తప్పక రానున్నదని ఈ వస్తువులన్నీ సాక్ష్య మిస్తున్నాయి. అల్లాహ్ ఈ విషయాన్నే తన ప్రవక్తల ద్వారా విశదీకరిస్తున్నాడు. పురాతన ఆకాశ గ్రంథాలలోనూ ఈ విషయమే నమోదై ఉంది. భూమ్యాకాశాలు సయితం తమ నిశ్శబ్ద శబ్దాలలో దీనిని ప్రకటిస్తున్నాయి. సముద్ర కెరటాలు ప్రతి వినేవాడికి ఈ గాథను వినిపిస్తున్నాయి.

మనిషి తాను చేసుకున్న దానిని అనుభవించక తప్పదు. ఈ విషయం నేడు ముందస్తు సమాచారం రూపంలో తెలియపరచబడుతోంది. ముందస్తు సమాచారం తెలుసుకుని జాగ్రత్త పడనివారిపై వ్యధాభరితమయిన శిక్ష వచ్చిపడుతుంది. వారు దాని నుండి పారిపోవాలనుకుంటారు. కాని ఎక్కడికీ పోలేరు.

اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّ نَعِيْمٍ ﴿١٧﴾
فٰكِهِيْنَ بِمَآ اٰتٰىهُمْ رَبُّهُمْ ۚ وَوَقٰىهُمْ رَبُّهُمْ
عَذَابَ الْجَحِيْمِ ﴿١٨﴾ كُلُوْا وَ اشْرَبُوْا
هَنِيْٓـًٔا بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿١٩﴾ مُتَّكِـِٕيْنَ
عَلٰى سُرُرٍ مَّصْفُوْفَةٍ ۚ وَزَوَّجْنٰهُمْ بِحُوْرٍ
عِيْنٍ ﴿٢٠﴾

17. నిశ్చయంగా దైవభీతిపరులు ఉద్యానవనాలలో, సుఖసౌఖ్యాలలో ఉంటారు. 18. తమ ప్రభువు తమకు ప్రసాదించిన వస్తువులపట్ల వారు ఆనందంతో పరవశించి పోతుంటారు. వారి ప్రభువు వారిని నరకయాతన నుండి రక్షించాడు. 19. 'మీరు చేసుకున్న సత్కర్మలకు బదులుగా హాయిగా తినండి, త్రాగండి'(అని వారితో అనబడు తుంది). 20. అక్కడ వారు వరుసగా పరచబడిన ఆసనాల మీద దిండ్లకు ఆనుకుని (దర్జాగా) కూర్చుని ఉంటారు. పెద్ద పెద్ద కన్నులు గల స్వర్గకన్యలతో మేము వారి వివాహం జరిపిస్తాము.

---

మనిషి పాల్పడే అపరాధాలలోకెల్లా పెద్దది సత్య తిరస్కారం. దీని నుండే ఇతర నేరాలన్నీ పుట్టుకొస్తాయి. అలాగే మనిషి చేసే అతి పెద్ద సత్కార్యం సత్య

స్వీకారం. అతని మిగతా సత్కార్యాలన్నింటికీ మూల సరోవరం ఇదే.

సత్యాన్ని ఒప్పుకోవటం వల్ల మనిషి పెత్తనానికి గండిపడుతుంది. ఏ మనిషీ దీనికి అంత సులభంగా అంగీకరించడు. దైవభీతి కారణంగా నిజాయితీని పుణికి పుచ్చుకున్నవారే ఇందుకు అంగీకరిస్తారు. ఈ అతిపెద్ద సత్కార్యం చేసినట్లు నిరూపించుకున్నవారే శాశ్వతమైన స్వర్గవనాలలో నివసించటానికి అర్హులు. వారి కొరకు స్వర్గ ద్వారాలు తెరువబడతాయి.

21. విశ్వసించిన వారి సంతానం కూడా వారి మార్గాన విశ్వాసంతో నడిస్తే, మేము వారి సంతతిని కూడా వారితో పాటు కలుపుతాము. మరయితే వారి కర్మల నుండి దేనినీ తగ్గించము. ప్రతి మనిషీ తాను సంపాదించుకున్న దానిలో చిక్కుబడి (తాకట్టుగా) ఉన్నాడు. 22. వారు మెచ్చిన పండ్లు ఫలాలను, మాంసాహారాన్ని మేము వారికి ఇస్తూ ఉంటాము. 23. వారక్కడ ఒండొకరి నుండి మధు పాత్రలను అందుకుంటూ ఉంటారు. వాటి సేవనం వాగుడుకుగానీ, పాప కార్యానికి దారి తీయదు. 24. వారి సేవలో కుర్రాళ్ళు పరుగులు తీస్తూ ఉంటారు – వారు భద్రంగా ఉంచబడిన ముత్యాల మాదిరిగా ఉంటారు. 25. వారు ఎదురెదురుగా కూర్చుని కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఉంటారు. 26. వారిలా చెప్పుకుంటారు: 'ఇదివరకు మనం మన ఇంటివారలలో భయపడుతూ ఉండేవాళ్ళం. 27. అందుకే అల్లాహ్ మనల్ని కటాక్షించాడు. మనల్ని నరకంలోని తీవ్రమయిన సెగ నుండి రక్షించాడు. 28. మనం ఇంతకు ముందు ఆయన్నే మొరపెట్టుకునేవారం. నిశ్చ

وَالَّذِينَ آمَنُوا وَاتَّبَعَتْهُمْ ذُرِّيَّتُهُمْ
بِإِيمَانٍ أَلْحَقْنَا بِهِمْ ذُرِّيَّتَهُمْ وَمَا
أَلَتْنَاهُمْ مِنْ عَمَلِهِمْ مِنْ شَيْءٍ كُلُّ
امْرِئٍ بِمَا كَسَبَ رَهِينٌ ﴿٢١﴾ وَ
أَمْدَدْنَاهُمْ بِفَاكِهَةٍ وَلَحْمٍ مِمَّا
يَشْتَهُونَ ﴿٢٢﴾ يَتَنَازَعُونَ فِيهَا كَأْسًا لَا
لَغْوٌ فِيهَا وَلَا تَأْثِيمٌ ﴿٢٣﴾ وَيَطُوفُ
عَلَيْهِمْ غِلْمَانٌ لَهُمْ كَأَنَّهُمْ لُؤْلُؤٌ
مَكْنُونٌ ﴿٢٤﴾ وَأَقْبَلَ بَعْضُهُمْ عَلَى بَعْضٍ
يَتَسَاءَلُونَ ﴿٢٥﴾ قَالُوا إِنَّا كُنَّا قَبْلُ فِي
أَهْلِنَا مُشْفِقِينَ ﴿٢٦﴾ فَمَنَّ اللَّهُ عَلَيْنَا وَ
وَقَانَا عَذَابَ السَّمُومِ ﴿٢٧﴾ إِنَّا كُنَّا مِنْ
قَبْلُ نَدْعُوهُ إِنَّهُ هُوَ الْبَرُّ الرَّحِيمُ ﴿٢٨﴾ ع

యంగా ఆయన సద్వ్యవహారం చేసే
వాడు, దయాకరుడు.'

---

పరలోకంలో ఎవరి కర్మలకు వారే బాధ్యులు. అక్కడ ఒకరి పాపం మరొకరి నెత్తిన వేయబడదు. విశ్వాసం మరియు సదాచరణ లేకుండా ఏ వ్యక్తీ స్వర్గానికి పోలేడు. అయితే స్వర్గవాసుల యెడల ఒక ప్రత్యేక వ్యవహారం చేయబడుతుంది. అదేమంటే తల్లిదండ్రులు గనక స్వర్గంలోని ఉన్నత తరగతులలో ఉండి, వారి పిల్లలు క్రింది తరగతులలో ఉంటే అప్పుడు పిల్లలను కూడా వారి తల్లిదండ్రులతో చేర్చటం జరుగుతుంది. దాంతో వారు మరింతగా సంతోషిస్తారు.

తన ఆలుబిడ్డల మధ్యన హాయిగా ఉంటూ కూడా దైవభీతితో నిలువెల్లా కంపించే వాడే, కేవలం దైవానికి భయపడినవాడే, కేవలం దైవంపై ఆశ కలిగి ఉన్నవాడే స్వర్గంలోని కోమలమైన వాతావరణంలో వసింపజేయబడటానికి అర్హుడు.

29. కనుక (ఓ ప్రవక్తా!) నీవు బోధ పరుస్తూ ఉండు. నీ ప్రభువు అనుగ్రహం వల్ల నీవు జ్యోతిష్యుడవూ కావు, పిచ్చి వాడవూ కావు. 30. ఏమిటి, ఇతనొక కవిపుంగవుడనీ, ఇతనిపై వచ్చే చెడ్డ కాలం కొరకు తాము నిరీక్షిస్తున్నామని వారంటున్నారా? 31. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'మీరూ నిరీక్షించండి. నేను కూడా మీతోపాటే నిరీక్షిస్తున్నాను.' 32. ఏమిటి, వారి బుద్ధులు వారికి ఆజ్ఞాపించేది ఇదేనా? లేక అసలు ఈ జనమే తలబిరుసు జనమా? 33.'ఇతను స్వయంగా ఈ ఖుర్‌ఆన్‌ని కల్పించుకున్నాడ'ని వారంటున్నారా? అసలు విశ్వసించాలన్న ఉద్దేశమే వారికి లేదు. 34. వారు తమ వాదనలో సత్యవంతులే అయితే దీనివంటి ఒక విషయాన్నయినా తెమ్మను.

فَذَكِّرْ فَمَآ أَنتَ بِنِعْمَتِ رَبِّكَ بِكَاهِنٍ
وَلَا مَجْنُونٍ ۝٢٩ أَمْ يَقُولُونَ شَاعِرٌ
نَّتَرَبَّصُ بِهِۦ رَيْبَ ٱلْمَنُونِ ۝٣٠ قُلْ
تَرَبَّصُوا۟ فَإِنِّى مَعَكُم مِّنَ
ٱلْمُتَرَبِّصِينَ ۝٣١ أَمْ تَأْمُرُهُمْ أَحْلَٰمُهُم
بِهَٰذَآ ۚ أَمْ هُمْ قَوْمٌ طَاغُونَ ۝٣٢ أَمْ
يَقُولُونَ تَقَوَّلَهُۥ ۚ بَل لَّا يُؤْمِنُونَ ۝٣٣
فَلْيَأْتُوا۟ بِحَدِيثٍ مِّثْلِهِۦٓ إِن كَانُوا۟
صَٰدِقِينَ ۝٣٤

---

మనిషికి ఆధారాలతో సహా సందేశం అందజేసినప్పటికీ, దానిని అంగీకరించని వాడు సందేశ ప్రదాతలోని వ్యక్తిగత లోపాలెన్నడం మొదలెడతాడు. అతను సందేశాన్ని

కాకుండా సందేశహరుణ్ణి లక్ష్యంగా పెట్టుకుంటాడు. ఈ కారణంగానే మక్కాలోని తిరస్కారులు అంతిమ దైవసందేశహరుణ్ణి కవి పుంగవుడనీ, ఉన్మాది అనీ తూల నాడారు. వారు ఆయన (స) సందేశాన్ని సహేతుకంగా ఎదుర్కోలేకపోయారు. అందుకే ఆయన వ్యక్తిత్వాన్ని సందేహాస్పదం చేసే మాటలనసాగారు.

అయితే ప్రవక్త ఏం చెప్పినా దేవుని నుండి గ్రహించిన దానినే చెబుతాడు. దేవుని నుండి గ్రహించి చెప్పిన మాటే వేరు. అదెంత వైవిధ్య భరితంగా, సుస్పష్టంగా ఉంటుందంటే అలాంటి వాక్కును సమర్పించటం ఎవరికీ సాధ్యం కాదు. అతని వాక్కు దివ్యవాక్కు అనడానికి గల ప్రబల తార్కాణాలలో ఇదొకటి. అది సాధారణ భావంలో మానవ వాక్యం కాదు.

35. ఏమిటి, వారు ఏ సృష్టికర్తా లేకుండానే పుట్టారా? లేక వారు స్వయం గానే సృష్టికర్తలా? 36. ఏమిటి, భూమ్యా కాశాలను వారే సృష్టించారా? లేదు. వారు నమ్మే రకం కాదు. 37. ఏమిటి, వారి దగ్గర నీ ప్రభువు నిధినిక్షేపాలు ఉన్నాయా? వాళ్ళుగాని ఆ ఖజానాలకు కాపలాదారులుగా ఉన్నారా? 38. ఏమిటి, వాళ్ళ దగ్గర నిచ్చెన ఉందా? దాని ద్వారా వారు పైకి ఎక్కి అక్కడి విష యాలు విని వస్తున్నారా? అలా వినే వాడు ఎవడయినా ఉంటే ఆ మేరకు స్పష్టమయిన ప్రమాణం తీసుకురావాలి. 39. ఏమిటి, దేవుని కొరకైతే కూతు ళ్ళును, మీకేమో కొడుకులా?

أَمْ خُلِقُوا مِنْ غَيْرِ شَيْءٍ أَمْ هُمُ
الْخَالِقُونَ ﴿٣٥﴾ أَمْ خَلَقُوا السَّمَاوَاتِ وَ
الْأَرْضَ ۚ بَل لَّا يُوقِنُونَ ﴿٣٦﴾ أَمْ
عِندَهُمْ خَزَائِنُ رَبِّكَ أَمْ هُمُ
الْمُصَيْطِرُونَ ﴿٣٧﴾ أَمْ لَهُمْ سُلَّمٌ
يَسْتَمِعُونَ فِيهِ ۖ فَلْيَأْتِ مُسْتَمِعُهُم
بِسُلْطَانٍ مُّبِينٍ ﴿٣٨﴾ أَمْ لَهُ الْبَنَاتُ وَلَكُمُ
الْبَنُونَ ﴿٣٩﴾

---

దేవుని తరఫు నుండి ప్రకటించబడిన నిజాలన్నీ ఎంతో సమంజసమైనవి, సహేతుకమైనవి. మనిషి గనక కాస్తంత నిశిత దృష్టితో గమనిస్తే అతనికి అంతా సులభంగా అర్థమవుతుంది. అయినప్పటికీ జనులు ఎందుకు తిరస్కార వైఖరిని అవలంబిస్తున్నారో? దీనికి ముఖ్యకారణం పరలోకం విషయంలో జనుల విశ్వాస రాహిత్యమే. పరలోకంలో తాము నిలదీయబడతామని, తమ నుండి లెక్క తీసుకో బడుతుందన్న నమ్మకం ప్రజలకు లేదు. కర్మలకు శిక్షాబహుమానాలుంటాయనే దృఢ నమ్మకం మనిషికి ఉంటే విషయం అతనికి సులభంగానే అర్థమయ్యేది. అతని వ్యవహార సరళి కూడా మారేది.

أَمْ تَسْأَلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ
مُّثْقَلُونَ ﴿٤٠﴾ أَمْ عِندَهُمُ الْغَيْبُ فَهُمْ
يَكْتُبُونَ ﴿٤١﴾ أَمْ يُرِيدُونَ كَيْدًا ۖ
فَالَّذِينَ كَفَرُوا هُمُ الْمَكِيدُونَ ﴿٤٢﴾ أَمْ
لَهُمْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ ۚ سُبْحَانَ اللَّهِ عَمَّا
يُشْرِكُونَ ﴿٤٣﴾

40. (ఓ ప్రవక్తా!) నీవుగాని వారి నుండి ఏదన్నా ప్రతిఫలం అడుగుతున్నావా? ఆ రుణభారం క్రింద వారు అణగారి పోతున్నారనడానికి!? 41. ఏమిటి, వారి వద్ద అగోచర విషయం ఏదన్నా ఉందా? వారుగాని దాన్ని వ్రాస్తున్నారా? 42. పోనీ,వారేదన్నా వల వేయదలుస్తు న్నారా? ఒకవేళ అలాంటిదేమన్నా ఉంటే సత్యతిరస్కారులే ఆ వలలో పడిపోతారు. 43. ఏమిటి, అల్లాహ్ కాకుండా వారికి వేరితర దైవం ఉన్నాడా? వారు కల్పించే భాగస్వామ్యా నికి అల్లాహ్ అతీతుడు, పరిశుద్ధుడు.

---

40–43 సంబోధితుల వర్గం సదా పదార్థ పూజకులోనై ఉంటుంది. అలాంటి పరిస్థితిలో సందేశ ప్రదాత వారి నుండి ఏదన్నా భౌతిక వస్తువు ఆశిస్తున్నాడని తెలిస్తే వారు వెంటనే తోక తొక్కిన త్రాచుపాములా లేస్తారు. సందేశ ప్రదాతపై దుమ్మెతి పోస్తారు. అందుకే సందేశ హరుడు ఎన్నటికీ వారి నుండి ప్రాపంచిక ప్రతిఫలం కోరడు. అతను తనకు – ఆహూతులకు మధ్య సదా నిస్వార్థ వాతావరణం నెలకొని ఉండేలా చూస్తాడు. దానికోసం సందేశ ప్రదాత ఎన్ని కష్టాలనయినా ఎదుర్కొంటాడుగాని ఆహూతుల నుండి ప్రాపంచిక లాభాలను మాత్రం ఆశించడు.

సందేశ ప్రదాత ఈ విధంగా క్రియాత్మకంగా తన చిత్తశుద్ధిని, నిస్వార్థ సేవా పరాయణతను నిరూపించుకున్నప్పుడు దైవసహాయానికి పాత్రుడుగా నిలుస్తాడు. అప్పుడు తిరస్కారులు పన్నిన ప్రతి పథకం వారికి వ్యతిరేకంగానే పరిణమిస్తుంది. అతను ఎట్టి పరిస్థితిలోనూ సందేశహరుణ్ణి ఓడించలేరు.

وَإِن يَرَوْا كِسْفًا مِّنَ السَّمَاءِ سَاقِطًا
يَقُولُوا سَحَابٌ مَّرْكُومٌ ﴿٤٤﴾ فَذَرْهُمْ
حَتَّىٰ يُلَاقُوا يَوْمَهُمُ الَّذِي فِيهِ
يُصْعَقُونَ ﴿٤٥﴾ يَوْمَ لَا يُغْنِي عَنْهُمْ

44. ఒకవేళ వారు ఆకాశం నుండి ఏదయినా తునక విరుచుకు పడటం చూసినా, 'అది ఒకదానిపై ఒకటిగా పేరుకున్న మబ్బుతునక మాత్రమే' అనంటారు. 45. కనుక వారు స్పృహ కోల్పోయే రోజును ఎదుర్కొనేవరకూ వారిని వారి మానాన వదలిపెట్టు. 46. ఆ రోజు వారి ఎత్తుగడలు వారికి

كَيْدُهُمْ شَيْـًٔا وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿٤٦﴾ وَ
اِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا عَذَابًا دُوْنَ ذٰلِكَ وَ
لٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٤٧﴾

ఏ విధంగానూ ఉపయోగపడవు. వారికి ఏ సహాయం కూడా అందదు. 47. ఈ దుర్మార్గులకు ఇదిగాకుండా మరో శిక్ష కూడా ఉంది. కాని వారిలో చాలామందికి తెలియదు.

---

ప్రాచీన అరబ్బులు మరీ ఇంత మూర్ఖంగా ఎందుకు ప్రవర్తించినట్లు? దానికి ముఖ్య కారణం వారికి దైవంపైనగానీ, దైవిక శక్తుల పైనగాని నమ్మకం లేక కాదు. అసలు విషయం ఏమిటంటే, వారికి ప్రవక్త దైవదౌత్యంపై అనుమానం ఉండేది. తమ వంటి ఒక సాధారణ మనిషిని తిరస్కరించటం దేవుని దృష్టిలో అపరాధం అవుతుందని వారు అనుకోలేదు. ఆ తిరస్కారానికి శాస్తిగా తాము తమపై కష్టాల కొండ విరుచుకుపడుతుందంటే వారికి నమ్మశక్యం కాలేదు.

ఇస్లాం ప్రవక్త(స) వ్యక్తిత్వం సమకాలికుల దృష్టిలో ఒక వివాదాస్పద వ్యక్తిత్వంగా ఉండేది. ఆ వ్యక్తిత్వం నేడు ప్రపంచ జనుల దృష్టిలో తిరుగులేనిది. కాని అప్పటి ప్రజల దృష్టిలో ఆయనకు నేడున్నంతటి అత్యున్నత స్థాయి లేదు. ఇదే అసలు మనిషికి పరీక్ష. అతను అపార్థాల కారుచీకట్లను చీల్చి వాస్తవాన్ని చూడాలి. అతను పైకి వివాదాస్పదంగా కానవస్తున్న వ్యక్తిత్వాన్ని సత్యమని నిరూపితమైన వ్యక్తిత్వంగా చూడాలి.

وَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ فَاِنَّكَ بِاَعْيُنِنَا وَ
سَبِّحْ بِحَمْدِ رَبِّكَ حِيْنَ تَقُوْمُ ﴿٤٨﴾ وَ
مِنَ الَّيْلِ فَسَبِّحْهُ وَاِدْبَارَ النُّجُوْمِ ﴿٤٩﴾ ع

48. కనుక నీవు ఓర్పుతో నీ ప్రభువు ఆదేశం కొరకు నిరీక్షించు. నిశ్చయంగా నీవు మా దృష్టిలోనే ఉన్నావు. నీవు లేచినపుడు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు, ఆయన్ని స్తుతించు. 49. రాత్రివేళల్లో కూడా ఆయన పవిత్రతను శ్లాఘించు. నక్షత్రాలు వెనుతిరిగే సమయంలో కూడా.

---

"నీ ప్రభువు తీర్పు వచ్చే వరకూ ఓర్పు వహించు" – దీని భావం ఏమిటంటే సంబోధితుల తరఫు నుండి ఎదురయ్యే కష్టాలను, బాధలను భరిస్తూనే నీ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ ముందుకు సాగిపో. మిగతా విషయాలన్నీ దైవానికి వదలిపెట్టు. నీ సహనం ఆఖరి అంచుకు చేరినప్పుడు దేవుడు జోక్యం చేసుకుని సత్యాసత్యాలను ప్రస్ఫుటం చేస్తాడు.

ఈలోగా దైవసందేశ ప్రదాత పూర్తిగా దేవుని సంరక్షణలో ఉంటాడు. అందుకే అతను నిత్యం దేవుని వైపునకే మరలుతూ ఉండాలి. తనకు అండగా దేవుడున్నాడని నమ్ముతూ కొండంత ధైర్యంతో ముందుకు సాగిపోవాలి.

# 53. అన్ నజ్మ్
(నక్షత్రం)

**అపార కరుణామయుడు, అమిత
కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అస్తమించినప్పటి నక్షత్రం సాక్షిగా!
2. మీ సహచరుడు (ముహమ్మద్) దారి
తప్పనూ లేదు, అపమార్గానికి లోను
కానూ లేదు. 3. అతను తన మనసు
కోరినట్లుగా కూడా మాట్లాడడు. 4.
అతనేం చెప్పినా అది అతనికి పంపబడే
వహీ (దివ్యవాణి) అయి ఉంటుంది. 5.
అది అత్యంత శక్తిమంతుడు (అయిన
దైవదూత) నేర్పినది. 6. అతడు శక్తి,
యుక్తి కలవాడు. అతను (కర్తవ్యాన్ని
ఉపదేశించేందుకు) నిలబడ్డాడు. 7.
అతడు ఎత్తయిన ఆకాశపుటంచుపై
ఉన్నాడు. 8.తరువాత సమీపించ
సాగాడు ... మరింత క్రిందికి వచ్చాడు.
9. రెండు ధనుస్సులంత దూరాన లేక
అంతకన్నా దగ్గరగా ఉండిపోయాడు.
10. తరువాత అల్లాహ్ తన దాసునికి
వహీ చేయవలసినది వహీ చేశాడు.
11. దైవప్రవక్త మనసు అతను తిలకిం
చిన దానిని అబద్ధమంటూ కొట్టివేయ
లేదు. 12. అలాంటప్పుడు మీరు అతడు
తిలకించిన దానిపై అతనితో వాదులాడు
తారా? 13. అతను మరోసారి కూడా
అతనిని (దైవదూత జిబ్రీల్‌ని) దిగు
తుండగా చూసి ఉన్నాడు. 14. సిద్రతుల్
ముస్తహా (రేగు వృక్షం) వద్ద! 15. అక్కడే
జన్నతుల్ మావా (హాయిగా విశ్రమించే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالنَّجْمِ اِذَا هَوٰى ﴿۱﴾ مَا ضَلَّ صَاحِبُكُمْ
وَمَا غَوٰى ﴿۲﴾ وَمَا يَنْطِقُ عَنِ
الْهَوٰى ﴿۳﴾ اِنْ هُوَ اِلَّا وَحْيٌ يُّوْحٰى ﴿۴﴾
عَلَّمَهٗ شَدِيْدُ الْقُوٰى ﴿۵﴾ ذُوْ مِرَّةٍ
فَاسْتَوٰى ﴿۶﴾ وَهُوَ بِالْاُفُقِ الْاَعْلٰى ﴿۷﴾
ثُمَّ دَنَا فَتَدَلّٰى ﴿۸﴾ فَكَانَ قَابَ قَوْسَيْنِ
اَوْ اَدْنٰى ﴿۹﴾ فَاَوْحٰى اِلٰى عَبْدِهٖ مَا
اَوْحٰى ﴿۱۰﴾ مَا كَذَبَ الْفُؤَادُ مَا
رَاٰى ﴿۱۱﴾ اَفَتُمٰرُوْنَهٗ عَلٰى مَا يَرٰى ﴿۱۲﴾
وَلَقَدْ رَاٰهُ نَزْلَةً اُخْرٰى ﴿۱۳﴾ عِنْدَ
سِدْرَةِ الْمُنْتَهٰى ﴿۱۴﴾ عِنْدَهَا جَنَّةُ
الْمَاْوٰى ﴿۱۵﴾ اِذْ يَغْشَى السِّدْرَةَ مَا
يَغْشٰى ﴿۱۶﴾ مَا زَاغَ الْبَصَرُ وَمَا طَغٰى ﴿۱۷﴾
لَقَدْ رَاٰى مِنْ اٰيٰتِ رَبِّهِ الْكُبْرٰى ﴿۱۸﴾

ఉద్యానవనం) ఉంది. 16. అప్పుడు ఆ
వృక్షంపై ఆవరించేది ఏదో ఆవరిస్తూ
ఉంది. 17.(వీక్షకుని) దృష్టి చెదరి
పోనూ లేదు, అవధి మీరనూ లేదు.
18. అతను తన ప్రభువు యొక్క గొప్ప
సూచనలను తదేకంగా తిలకించాడు.

---

నక్షత్రాలు అస్తమించటమనేది ఒక సంకేతప్రాయమయిన పదం. దీనిద్వారా నక్షత్రాల పరిభ్రమణకు సంబంధించిన పటిష్టమయిన వ్యవస్థ గురించి చూచాయగా ప్రస్తావించటం జరిగింది. వహీ (దివ్యావిష్కృతి) మరియు ప్రవక్త పదవి రూపంలో దేవుడు నెలకొల్పిన ఆధ్యాత్మిక వ్యవస్థ ఎంతో పవిత్రమైనదనడానికి కూడా ఇది సంకేతమే.

దైవప్రవక్తకు దైవదూత రూపంలో, వహీ రూపంలో ఎదురయిన అనుభవం వాస్తవిక అనుభవం. దీని నిజ నిర్ధారణకు ఖుర్ఆన్ ప్రకటనే చాలు. దివ్య ఖుర్ఆన్‌లోని మహిమాన్వితమయిన వాక్కు ఖుర్ఆన్‌ను దైవగ్రంథమనటానికి తార్కాణంగా ఉంది. ఏ గ్రంథం దైవగ్రంథమని రూఢీ అవుతుందో, దానిలోని ప్రతి వివరణ ప్రమాణ బద్ధమైనదిగా స్వీకరించబడుతుంది.

19. ఏమిటి, మీరు లాత్ ఉజ్జాలను
గురించి (ఎన్నడయినా) ఆలోచించారా?
20. మరొకటి, మూడవది అయిన
మనాతును గురించి (కూడా యోచిం
చారా? చెప్పండి! అవి నిజంగా దైవా
లేనా?) 21. ఏమిటి, మీ కోసమేమో
కొడుకులూను, దేవుని కోసమేమో
కూతుళ్ళా? 22. ఇది మరీ దారుణ
మయిన పంపకం (కదూ)! 23. ఇవన్నీ
మీరూ, మీ తాతముత్తాతలు పెట్టుకున్న
వట్టి పేర్లు తప్ప మరేమీ కావు. అల్లాహ్
వాటికి అనుకూలంగా ఏ ఆధారాన్నీ
అవతరింపజేయలేదు. వీళ్ళు కేవలం
అనుమానాలను, మనోభిరామాన్ని
అనుసరిస్తున్నారు. వాస్తవానికి వారి
వద్దకు వారి ప్రభువు తరఫు నుండి

أَفَرَءَيْتُمُ اللّٰتَ وَالْعُزّٰى ﴿١٩﴾ وَمَنٰوةَ
الثَّالِثَةَ الْأُخْرٰى ﴿٢٠﴾ أَلَكُمُ الذَّكَرُ وَلَهُ
الْأُنْثٰى ﴿٢١﴾ تِلْكَ إِذًا قِسْمَةٌ ضِيْزٰى ﴿٢٢﴾
إِنْ هِيَ إِلَّآ أَسْمَآءٌ سَمَّيْتُمُوْهَآ أَنْتُمْ وَ
اٰبَآؤُكُمْ مَّآ أَنْزَلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطٰنٍ
إِنْ يَّتَّبِعُوْنَ إِلَّا الظَّنَّ وَمَا تَهْوَى
الْأَنْفُسُ وَلَقَدْ جَآءَهُمْ مِّنْ رَّبِّهِمُ
الْهُدٰى ﴿٢٣﴾ أَمْ لِلْإِنْسَانِ مَا تَمَنّٰى ﴿٢٤﴾
فَلِلّٰهِ الْاٰخِرَةُ وَالْأُوْلٰى ﴿٢٥﴾

మార్గదర్శకత్వం వచ్చేసింది. 24. ఏమిటి,
మనిషికి అతను కోరుకున్నదల్లా ప్రాప్త
మవుతుందా? 25. వాస్తవానికి ఇహ
పరాలు దైవాధీనమై ఉన్నాయి.

---

లాత్, ఉజ్జా, మనాతులు ప్రాచీన అరబ్బుల ఆరాధ్య దేవతలు. 'లాత్' తాయఫ్ పట్టణంలో ఉండేది. 'ఉజ్జా' మక్కా సమీపంలోని నఖ్‌లాలో ఉండేది. 'మనాత్' విగ్రహం మదీనా సమీపంలోని ఖుదైద్‌లో ఉండేది. ఈ ముగ్గురూ అరబ్బుల నమ్మకం ప్రకారం దేవుని కుమార్తెలు. వారేమో ఈ విగ్రహాలను పూజించేవారు. ఈ రకమయిన నమ్మకం ముమ్మాటికీ నిరాధారమయినది, కాల్పనిక మయినది. అది తనకు తానే ఖండిస్తుంది. ఈ బహుదైవారాధకుల పరిస్థితి ఎలా ఉందంటే వారు స్వయంగా తమ కోసం ఆడపిల్లలను ఇష్టపడరు. పైగా ఆడపిల్లపుడితే అది తమకు అవమానకరంగా భావించేవారు. కాస్త ఆలోచించండి! కుమారులు, కుమార్తెలకు కూడా సృష్టికర్తగా ఉన్న అల్లాహ్‌కు మీరు కుమార్తెలను ఆపాదిస్తారా? అని ప్రశ్నించటం జరిగింది.

"ఏమిటి, మనిషి కోరినదల్లా అతనికి లభిస్తుందా?" ఈ వాక్యానికి వ్యాఖ్యా నంగా షాహ్ అబ్దుల్ ఖాదిర్ దహెల్వీ ఇలా అంటారు : "విగ్రహాన్ని పూజించటం వల్ల ఏం లభిస్తుంది? ఏం లభించినా అల్లాహ్ ప్రసాదించినదే లభిస్తుంది."

26. ఆకాశాలలో ఎందరో దైవదూత
లున్నారు. కాని వారి సిఫారసు ఏమాత్రం
ఉపయోగపడదు – తరువాత అల్లాహ్
తాను కోరిన వారి విషయంలో సిఫారసు
వినటానికి అనుమతిస్తేనే తప్ప! 27.
నిశ్చయంగా పరలోకాన్ని నమ్మనివారు
దైవదూతలకు స్త్రీల పేర్లు పెడతారు. 28.
నిజానికి వారి దగ్గర దీనికి సంబంధిం
చిన విషయజ్ఞానం ఏదీ లేదు. వారు
కేవలం అనుమానాన్ని అనుసరిస్తున్నారు.
అనుమానాలు సత్యం ముందు ఏ
విధంగానూ ఉపకరించవు (నిలువలేవు).
29. కనుక (ఓ ప్రవక్తా!) మా ఉపదేశం
పట్ల విముఖుడై, కేవలం ఐహిక జీవితం
తప్ప మరేదీ అభిలషించని వ్యక్తి నుండి

وَكَمْ مِّنْ مَّلَكٍ فِي السَّمٰوٰتِ لَا تُغْنِيْ
شَفَاعَتُهُمْ شَيْـًٔا اِلَّا مِنْۢ بَعْدِ اَنْ يَّاْذَنَ
اللّٰهُ لِمَنْ يَّشَآءُ وَيَرْضٰى ۝٢٦ اِنَّ
الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ
لَيُسَمُّوْنَ الْمَلٰٓئِكَةَ تَسْمِيَةَ
الْاُنْثٰى ۝٢٧ وَمَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ ؕ اِنْ
يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ ۚ وَاِنَّ الظَّنَّ لَا
يُغْنِيْ مِنَ الْحَقِّ شَيْـًٔا ۝٢٨ فَاَعْرِضْ عَنْ
مَّنْ تَوَلّٰى ۙ عَنْ ذِكْرِنَا وَلَمْ يُرِدْ اِلَّا

الْحَيٰوةَ الدُّنْيَا ۝٢٩ ذٰلِكَ مَبْلَغُهُمْ مِّنَ
الْعِلْمِ ۭ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ
عَنْ سَبِيْلِهٖ ۙ وَهُوَ اَعْلَمُ بِمَنِ اهْتَدٰى ۝٣٠

నీవు దృష్టిని మరల్చుకో. 30. వారి విషయావగాహన అంతవరకే. తన మార్గం నుండి వైదొలగిన వాడెవడో నీ ప్రభువుకు బాగా తెలుసు. సన్మార్గాన ఉన్నదెవరో కూడా ఆయనకు బాగా తెలుసు.

---

విగ్రహాలను చేసి వాటిని పూజించటం, దైవదూతలను దేవుని కూతుళ్ళుగా నమ్మి కొలవటం, సిఫారసుల ఆధారంగా స్వర్గం లభిస్తుందని విశ్వసించటం– ఇవన్నీ కాల్పనిక విశ్వాసాలు,మిథ్యా భావాలు. భయము భక్తి లేని వారిలోనే ఇలాంటి మూఢ నమ్మకాలు జనిస్తాయి. దైవభీతి వ్యర్థమయిన విషయాలకు వ్రేటు వంటిది. దైవభీతి లేని వ్యక్తి బుర్ర వ్యర్థ విషయాల ఫ్యాక్టరీగా మారిపోతుంది.

దైవభీతి లేని వారితో వాదించి ప్రయోజనం ఏమీ లేదు. ఇలాంటి వారు ఆధారాలకు, విషయంలోని ఔచిత్యానికి ఎలాంటి ప్రాముఖ్యం ఇవ్వరు. అందుకే వారు సత్య విషయాన్ని అంగీకరించరు. వారిని ఎదుర్కొనే ఉపాయం ఒక్కటే. అదేమిటంటే వారినసలు పట్టించుకోకూడదు. అయితే అల్లాహ్ ప్రతి వ్యక్తిలోని అంతర్గత స్థితిని ఎరుగు. ఆయన దానికనుగుణంగానే వ్యక్తులతో వ్యవహరిస్తాడు.

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۙ
لِيَجْزِيَ الَّذِيْنَ اَسَاۗءُوْا بِمَا عَمِلُوْا
وَيَجْزِيَ الَّذِيْنَ اَحْسَنُوْا بِالْحُسْنٰى ۝٣١
اَلَّذِيْنَ يَجْتَنِبُوْنَ كَبٰۗىِٕرَ الْاِثْمِ
وَالْفَوَاحِشَ اِلَّا اللَّمَمَ ۭ اِنَّ رَبَّكَ
وَاسِعُ الْمَغْفِرَةِ ۭ هُوَ اَعْلَمُ بِكُمْ اِذْ
اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَاِذْ اَنْتُمْ
اَجِنَّةٌ فِيْ بُطُوْنِ اُمَّهٰتِكُمْ ۚ فَلَا تُزَكُّوْٓا
اَنْفُسَكُمْ ۭ هُوَ اَعْلَمُ بِمَنِ اتَّقٰى ۝٣٢

31. భూమ్యాకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెందుతుంది – దుష్కర్మలు చేసిన వారికి వారి కర్మలకు తగ్గ ప్రతి ఫలం ఇవ్వటానికి! సత్క్రియలాచరించిన వారికి సత్ఫలితం ఇవ్వటానికి!! 32. ఎవరు చిన్న చిన్న పొరపొచ్చాలు మినహా పెద్ద పాపాల నుండి, నీతి బాహ్యమైన చేష్టల నుండి తమ్ము తాము కాపాడు కుంటారో (వారు వారి ప్రభువు క్షమా భిక్షకు అర్హులు). నిశ్చయంగా నీ ప్రభువు క్షమాపణ బహు విస్తృతమైనది. ఆయన మిమ్మల్ని మట్టి నుండి సృష్టించినప్పటి మీ స్థితిని ఎరిగినవాడు. మీరు మీ మాతృ గర్భాలలో – గర్భస్థ శిశువుగా – ఉన్న ప్పటి పరిస్థితిని గురించి కూడా ఆయన బాగా ఎరిగినవాడే. కనుక మిమ్మల్ని

మీరు మహా పవిత్రులుగా భావించు కోకండి. దైవభీతి పరాయణులెవరో ఆయనకు బాగా తెలుసు.

---

తనను సృష్టించిన సృష్టికర్త, తన పాలకుడు అయిన దేవుడు అత్యంత శక్తిమంతుడని ఈ జగతి పటిష్టవంతమైన తన వ్యవస్థ ద్వారా చాటి చెబుతోంది. ఆయన ఏదో ఒకనాడు మనిషిని పట్టుకుని నిలదీస్తాడని కూడా ఈ విషయం చెప్పకనే చెబుతోంది. ఆయన మనిషిని పట్టుకున్న నాడు ఆయన పట్టు నుండి రక్షించటం ఎవరి తరమూ కాదు.

మానవుడు మానవ సహజమైన దౌర్బల్యాలతోనే పుట్టించబడ్డాడు. అందువల్ల అతని నుండి దైవదూతల మాదిరి పవిత్రతను ఆశించకూడదు. చేయాల్సిందేమిటో, చేయకూడనిదేమిటో అల్లాహ్ మనిషికి ఎరుకపరిచాడు. అందుకే మనిషి వల్ల క్షణికావేశంలో జరిగే పొరపాట్లపై దేవుడు నిలదీయడు. కాకపోతే మనిషి తన తప్పును గ్రహించి సిగ్గుపడాలి. తన ప్రభువును క్షమాపణకై వేడుకోవాలి.

33. అది సరేగాని (దైవమార్గం నుండి) తిరిగిపోయినవాణ్ణి నీవు చూశావా? 34. వాడు (దైవమార్గంలో) ఏదో కాస్త ఇచ్చి, (ఇవ్వటం) ఆపేశాడు. 35. వాడి వద్ద రహస్యజ్ఞానం ఉందా? దానిని వాడు వీక్షిస్తున్నాడా? 36. ఏమిటి, మూసా గ్రంథ ప్రతుల్లో ఉన్న విషయ సమాచారం అతనికి చేరలేదా? 37. మాట నిలుపుకున్న ఇబ్రాహీమ్ విశేషాలు (చేరలేదా?) 38. బరువును మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడన్న సంగతి వాడికి తెలియదా? 39. మరో విషయం ఏమిటంటే ప్రతి మనిషికీ తాను దేనికోసం కృషిచేస్తాడో, అదే అతనికి లభిస్తుంది. 40. ఇంకా ఏమిటంటే, అతని కృషి (ఫలితం) అనతికాలంలోనే చూపబడుతుంది. 41. తరువాత అతనికి పూర్తి ప్రతిఫలం ప్రసాదించబడుతుంది. 42. ఇంకా – అందరూ చేరుకోవలసింది నీ ప్రభువు వద్దకే.

أَفَرَءَيْتَ ٱلَّذِى تَوَلَّىٰ ۝٣٣ وَأَعْطَىٰ
قَلِيلًا وَأَكْدَىٰٓ ۝٣٤ أَعِندَهُۥ عِلْمُ ٱلْغَيْبِ
فَهُوَ يَرَىٰٓ ۝٣٥ أَمْ لَمْ يُنَبَّأْ بِمَا فِى صُحُفِ
مُوسَىٰ ۝٣٦ وَإِبْرَٰهِيمَ ٱلَّذِى وَفَّىٰٓ ۝٣٧
أَلَّا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۝٣٨ وَأَن
لَّيْسَ لِلْإِنسَٰنِ إِلَّا مَا سَعَىٰ ۝٣٩ وَأَنَّ
سَعْيَهُۥ سَوْفَ يُرَىٰ ۝٤٠ ثُمَّ يُجْزَىٰهُ
ٱلْجَزَآءَ ٱلْأَوْفَىٰ ۝٤١ وَأَنَّ إِلَىٰ رَبِّكَ
ٱلْمُنتَهَىٰ ۝٤٢

చాలా మంది పరిస్థితి ఎలా ఉంటుందంటే వారు ఏదో కాస్తంత సత్యం వైపు మొగ్గు చూపుతారు. ఆ తరువాత వారిపై స్వార్థప్రయోజనాలు ఆధిపత్యం వహిస్తాయి. దాంతో వారు మళ్లీ తమ వెనుకటి స్థితి వైపు తిరిగిపోతారు. ఇలాంటి వారు తమ తప్పుడు వైఖరిని సమర్థించుకోవటానికి విషయానికి నానార్థాలు తీస్తారు. సరికొత్త విశ్వాసాలను సృష్టించుకుంటారు. అయితే వారి ఈ చేష్ట వారి నేరాన్నే పెంచుతుంది. ఎందుకంటే వారు తప్పు చేసింది గాక, దానిపై మొండి కేస్తున్నారు.

ప్రవక్తల ద్వారా అల్లాహ్ విశదీకరించిన యదార్థం ప్రకారం ప్రతి మనిషీ తన కర్మకు ప్రతిఫలం పొందవలసి ఉంది. ఏ వ్యక్తీ తన కర్మల పర్యవసానం నుండి తప్పించుకోలేడు. ఎవడూ ఎవడినీ దుష్పరిణామం నుండి ఆపలేడు. ప్రవక్తల ద్వారా చేయబడిన ఈ హెచ్చరికకు జాగ్రత్తపడనివాడే ఈ లోకంలో అతి పెద్ద మూర్ఖుడు.

43. నిశ్చయంగా ఆయనే నవ్విస్తున్నాడు, ఆయనే ఏడిపిస్తున్నాడు. 44. ఆయనే చంపుతున్నాడు, ఆయనే బ్రతికిస్తున్నాడు. 45. ఆయనే రెండు రకాలను – ఆడ మగ జంటలను – సృష్టించాడు. 46. స్ఖలించబడినప్పటి ఒక్కగానొక్క వీర్య బిందువుతో. 47. మలిసారి (బ్రతికించి) లేపే బాధ్యత కూడా ఆయనదే. 48. ఆయనే సంపదను ప్రసాదించాడు, సుసంపన్నుల్ని చేశాడు. 49. షీరా (అనే నక్షత్రమునకు) ప్రభువు కూడా ఆయనే.

وَأَنَّهُ هُوَ أَضْحَكَ وَأَبْكَىٰ ﴿٤٣﴾ وَأَنَّهُ هُوَ
أَمَاتَ وَأَحْيَا ﴿٤٤﴾ وَأَنَّهُ خَلَقَ
الزَّوْجَيْنِ الذَّكَرَ وَالْأُنثَىٰ ﴿٤٥﴾ مِن
نُّطْفَةٍ إِذَا تُمْنَىٰ ﴿٤٦﴾ وَأَنَّ عَلَيْهِ النَّشْأَةَ
الْأُخْرَىٰ ﴿٤٧﴾ وَأَنَّهُ هُوَ أَغْنَىٰ وَ
أَقْنَىٰ ﴿٤٨﴾ وَأَنَّهُ هُوَ رَبُّ الشِّعْرَىٰ ﴿٤٩﴾

---

ప్రపంచంలోని ప్రతి సంఘటన దాని మాతృకతో ముడిపడి ఉంది. దేవుడు తప్ప వేరెవరూ వాటికి ఉనికిని ప్రసాదించలేరు. సుఖదుఃఖాలు, జీవన్మరణాలు, సృష్టివ్యవస్థ, కలిమిలేములు– అన్నీ అత్యంత శక్తిమంతుని లీలలే. ప్రాచీన మానవుడు నక్షత్రాలను జీవన ప్రదాతలుగా భావించేవాడు. ఆధునిక యుగంలో ప్రకృతి శాసనాన్ని జీవన కారకంగా భావించటం జరుగుతోంది. కాని వాస్తవమేమిటంటే ఈ కారకాలపై మరో అతిపెద్ద కారకం ఉంది – అదే సర్వలోక ప్రభువు నిర్వహణ. అలాంటప్పుడు ఆ శక్తిమంతుణ్ణి తప్ప వేరొకరిని శ్రద్ధాభక్తుల కేంద్రబిందువుగా చేసుకోవటం మనిషికి ఎంత మాత్రం తగదు.

50. తొలి ఆద్ వారిని అంతమొందించి నది కూడా ఆయనే. 51. సమూద్

وَأَنَّهُ أَهْلَكَ عَادًا الْأُولَىٰ ﴿٥٠﴾ وَثَمُودَا

فَمَآ اَبْقٰى ﴿۵۱﴾ وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ
اِنَّهُمْ كَانُوْا هُمْ اَظْلَمَ وَاَطْغٰى ﴿۵۲﴾
وَالْمُؤْتَفِكَةَ اَهْوٰى ﴿۵۳﴾ فَغَشّٰىهَا مَا
غَشّٰى ﴿۵۴﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكَ
تَتَمَارٰى ﴿۵۵﴾

వారిని కూడా. తరువాత ఎవరినీ మిగిల్చి ఉంచలేదు. 52. అంతకు ముందు నూహ్ జాతివారిని కూడా. నిశ్చయంగా వారు దుర్మార్గులు, తలబిరుసులు. 53. తలక్రిందులైన బస్తీలను కూడా ఆయనే విసిరివేశాడు. 54. వారిని ఆక్రమించు కునేదేదో ఆక్రమించింది. 55. మరైతే నీవు నీ ప్రభువు యొక్క ఏ ఏ చిత్రవిచిత్రాలను త్రోసిపుచ్చగలవు?

---

ఒక జాతి క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ ఇతర జాతులను మించి పోతుంది. ఆ జాతిపై ఆధిపత్యం వహించటం అసంభవమని అనిపిస్తుంది. కాని ఆ తరువాత సంభవించే కొన్ని పరిణామాలు దాని వినాశానికి చరమగీతం పాడుతాయి. లేదా ఆ జాతి పతనాల లోయల్లో నెట్టి వేయబడి చరిత్రలో జరిగిన కథగా మిగిలిపోతుంది. ఈ సంఘటన చాటి చెప్పేదేమిటంటే జాతుల భవితవ్యానికి విధాతగా పనిచేస్తున్న గొప్పవాడొకడున్నాడు. అందరికీ తేటతెల్లమయిన ఈ చారిత్రక సంఘటనల తర్వాత కూడా మనిషి గుణపాఠం నేర్చుకోకపోతే, మరి దేని ద్వారా అతనికి జ్ఞానోదయం అవుతుంది?

هٰذَا نَذِيْرٌ مِّنَ النُّذُرِ الْاُوْلٰى ﴿۵۶﴾
اَزِفَتِ الْاٰزِفَةُ ﴿۵۷﴾ لَيْسَ لَهَا مِنْ دُوْنِ
اللّٰهِ كَاشِفَةٌ ﴿۵۸﴾ اَفَمِنْ هٰذَا الْحَدِيْثِ
تَعْجَبُوْنَ ﴿۵۹﴾ وَتَضْحَكُوْنَ وَلَا تَبْكُوْنَ ﴿۶۰﴾
وَاَنْتُمْ سٰمِدُوْنَ ﴿۶۱﴾ فَاسْجُدُوْا لِلّٰهِ
وَاعْبُدُوْا ﴿۶۲﴾ ۩ السجدة

56. పూర్వం భయబోధ చేసినవారి వలెనే ఇతను కూడా ఒక భయబోధ చేసే వాడే. 57. దగ్గర పడేది దగ్గర పడింది. 58. అల్లాహ్ తప్ప దానిని తొలగించ గల వాడెవడూ లేడు. 59. ఏమిటి, దీనిపై మీకు ఆశ్చర్యం కలుగుతోందా? 60. ఏమిటి, మీరు నవ్వుతున్నారా? మీకు ఏడుపు రావటం లేదా? 61. పైగా మీరు మితిమీరిన నిర్లక్ష్యం ప్రదర్శిస్తారా? 62. అల్లాహ్ సమక్షంలో ప్రణమిల్లండి, ఆయన్నే ఆరాధించండి.

---

దివ్యఖుర్ఆన్లో వివరించబడిన ప్రవక్తల చరిత్ర ద్వారా విదితమయ్యేదేమిటో తెలుసా!? సత్య తిరస్కారానికీ– దాని దుష్పరిణామానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. చేతివ్రేళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలం లాంటిదే ఇది కూడా. మనిషిలోనే గనక నిశిత దృష్టి ఉంటే సత్య తిరస్కార దుష్ఫలితం తన వైపు కదలి రావటం గమ

నించగలడు. అతను గనక బుద్ధిమంతుడై ఉంటే తలబిరుసుతనం మానుకుని విధేయతా వైఖరిని అవలంబిస్తాడు. కాని మనిషి అజాగ్రత్తలో పడిపోయాడు. తన కళ్ల ముందున్న ప్రమాదాన్ని కూడా చూడలేకపోతున్నాడు!

## 54. అల్ ఖమర్
### (చంద్రుడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ప్రళయ ఘడియ సమీపించింది. చంద్రుడు చీలిపోయాడు. 2. వారు మహిమను చూసినప్పటికీ విముఖతే చూపుతారు. 'ఇది అనాదిగా వస్తూవున్న మాయాజాలమే కదా!' అంటారు. 3. వీళ్లు సత్యాన్ని కాదన్నారు. తమ మనో వాంఛల వెనకే నడిచారు. ప్రతి వ్యవహారానికీ ఒక సమయం నిర్ధారితమై ఉంది. 4. వారివద్దకు గుణపాఠంతో కూడిన పలు సమాచారాలు చేరాయి. 5. వివేకంతో నిండినది కూడా అందినది. కాని హెచ్చరికలు వారికి ప్రయోజనం చేకూర్చలేదు. 6. కనుక నీవు వారి నుండి దృష్టి మరల్చుకో. పిలిచేవాడొకడు భరించనలవి కాని విషయం వైపు పిలిచిననాడు, 7. వారు కళ్లు వాల్చుకుని, సమాధుల నుండి చెల్లాచెదరైన మిడతల దండు మాదిరిగా బయలుదేరివస్తారు. 8 – పిలిచేవాని వైపు పరుగులు తీస్తూ! అప్పుడు సత్య తిరస్కారులు, 'ఇది చాలా గడ్డుదినం' అంటారు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
اِقۡتَرَبَتِ السَّاعَةُ وَانۡشَقَّ الۡقَمَرُ ﴿۱﴾ وَ
اِنۡ يَّرَوۡا اٰيَةً يُّعۡرِضُوۡا وَيَقُوۡلُوۡا سِحۡرٌ
مُّسۡتَمِرٌّ ﴿۲﴾ وَ كَذَّبُوۡا وَاتَّبَعُوۡۤا
اَهۡوَآءَهُمۡ وَكُلُّ اَمۡرٍ مُّسۡتَقِرٌّ ﴿۳﴾ وَلَقَدۡ
جَآءَهُمۡ مِّنَ الۡاَنۡۢبَآءِ مَا فِيۡهِ
مُزۡدَجَرٌ ﴿۴﴾ حِكۡمَةٌۢ بَالِغَةٌ فَمَا تُغۡنِ
النُّذُرُ ﴿۵﴾ فَتَوَلَّ عَنۡهُمۡ يَوۡمَ يَدۡعُ
الدَّاعِ اِلٰى شَىۡءٍ نُّكُرٍ ﴿۶﴾ خُشَّعًا
اَبۡصَارُهُمۡ يَخۡرُجُوۡنَ مِنَ الۡاَجۡدَاثِ
كَاَنَّهُمۡ جَرَادٌ مُّنۡتَشِرٌ ﴿۷﴾ مُّهۡطِعِيۡنَ اِلَى
الدَّاعِ يَقُوۡلُ الۡكٰفِرُوۡنَ هٰذَا يَوۡمٌ
عَسِرٌ ﴿۸﴾

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు బహిర్గతం చేసే ఎన్నో విషయాలు, సంఘటనలు ముందస్తుగా ప్రళయ సూచనలుగా ఉంటాయి. ఇలాంటి ఒక సంఘటనే మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) కాలంలో– హిజ్రత్‌కు పూర్వం– ఎదురయింది. అప్పుడు

చంద్రుడు రెండుగా చీలిపోవటం జరిగింది. ఆ సమయంలో మహాప్రవక్త (స) జనులనుద్దేశించి, చూడండి! చంద్రుడు చీలిపోయినట్లే ఈ ప్రపంచం కూడా పూర్తిగా చీలిపోతుంది. ఆ తర్వాత మరో ప్రపంచం నిర్మించబడుతుందని చెప్పారు.

ఇలాంటి సంఘటనలు ఖచ్చితంగా గుణపాఠమే. అయితే మనిషి తన బుద్ధీ వివేకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆలోచించినప్పుడే ఇలాంటి సంఘటనల ద్వారా పాఠం నేర్చుకోగలడు. మనోవాంఛలకు బానిసలైపోయిన వారు ఇలాంటి వాటిని చూసినప్పుడు, ఇదంతా 'కనికట్టు' అంటారు. వారు ప్రపంచంలోని సంఘటనలను తమ మనోవాంఛల కనుగుణంగా గ్రహించి, వాటికి తమవైన భాష్యాలు చెబుతారు. ఇలాంటి వారి ముందు ఎంత గొప్ప ఆధారం ఉన్నా అర్ధ రహితమే. ప్రళయ గర్జన వినిపించినప్పుడే వారు స్పృహలోకి వస్తారు.

9. వీరికి పూర్వం నూహ్ జాతి వారు కూడా సత్యాన్ని అసత్యంగా చిత్రీకరించారు. వారు మా భక్తుణ్ణి (ప్రవక్తను) అసత్యవాదిగా ముద్రవేయటంతో పాటు, అతన్ని పిచ్చోడన్నారు. అతన్ని విదిలించారు. 10. అందువల్ల అతను తన ప్రభువును ఇలా ప్రార్థించాడు: '(ప్రభూ!) నేను ఓడిపోయాను. నాకు సహాయం చెయ్యి (వారిపై ప్రతీకారం తీర్చుకో).' 11. అప్పుడు మేము ఆకాశ ద్వారాలను తెరచి కుండపోతగా వర్షం కురిపించాము. 12. భూమి నుండి ఊటలు పెల్లుబికి ప్రవహించేలా చేశాము. కాగల కార్యాన్ని నెరవేర్చటానికి ఆ నీళ్ళన్నీ ఏకమైనాయి. 13. మేమతనిని (నూహ్‌ను) పలకలు, మేకులు గల దానిపై (ఓడపై) ఎక్కించుకున్నాము. 14. అది మా కనుల ముందరే పయనించసాగింది. విలువ ఇవ్వబడని వ్యక్తి తరఫున మేము తీర్చుకున్న ప్రతీకారమది! 15. దానిని మేము ఒక సూచనగా వదలిపెట్టాము. మరి

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ فَكَذَّبُوا
عَبْدَنَا وَقَالُوا مَجْنُونٌ وَازْدُجِرَ ﴿٩﴾
فَدَعَا رَبَّهُ أَنِّي مَغْلُوبٌ فَانْتَصِرْ ﴿١٠﴾
فَفَتَحْنَا أَبْوَابَ السَّمَاءِ بِمَاءٍ
مُنْهَمِرٍ ﴿١١﴾ وَفَجَّرْنَا الْأَرْضَ عُيُونًا
فَالْتَقَى الْمَاءُ عَلَىٰ أَمْرٍ قَدْ قُدِرَ ﴿١٢﴾
وَحَمَلْنَاهُ عَلَىٰ ذَاتِ أَلْوَاحٍ وَدُسُرٍ ﴿١٣﴾
تَجْرِي بِأَعْيُنِنَا جَزَاءً لِمَنْ كَانَ
كُفِرَ ﴿١٤﴾ وَلَقَدْ تَرَكْنَاهَا آيَةً فَهَلْ مِنْ
مُدَّكِرٍ ﴿١٥﴾ فَكَيْفَ كَانَ عَذَابِي
وَنُذُرِ ﴿١٦﴾ وَلَقَدْ يَسَّرْنَا الْقُرْآنَ لِلذِّكْرِ
فَهَلْ مِنْ مُدَّكِرٍ ﴿١٧﴾

చింతన చేసేవాడెవడయినా ఉన్నాడా? 16. మరి ఎలా ఉంది మా శిక్ష, మా హెచ్చరిక? 17. మేము ఖుర్ఆన్‌ను హిత బోధ నిమిత్తం సులభతరం చేశాము. మరయితే హితబోధను గ్రహించేవాడెవ డయినా ఉన్నాడా?

---

హజ్రత్ నూహ్(అలైహిస్సలాం) జాతి పెద్దలు తమ కుహనా ప్రతిష్ఠల కోసం ప్రాకులాడారు. వారు నూహ్‌ను అంగీకరించటానికి ససేమిరా అన్నారు. అందువల్ల వారిపై చాలా తీవ్రమైన వరద రూపంలో శిక్ష వచ్చింది. ఊళ్లకు ఊళ్ళే ఆ వరదలో కొట్టుకుపోయాయి. అయితే దైవాజ్ఞానుసారం హజ్రత్ నూహ్(అ) తన అనుయాయులు కొద్ది మందిని వెంటబెట్టుకుని ఓడలో పయనమయ్యారు. ఆ ఓడ అరారాత్ పర్వతంపై వెళ్ళి ఆగింది.

అరారాత్ టర్కీలో ఉంది. అక్కడి పర్వతాలలోకెల్లా ఎత్తయిన పర్వత శిఖరమది. ఆ పర్వత శిఖరం ఎత్తు 16,856 అడుగులు. తాము అరారాత్ పర్వతం మంచు శిఖరంపై నుండి ఎగురుతూ, ఒక ఓడ మంచులో చిక్కుకున్నట్లు గమనించామని కొంతమంది విమాన చోదకులు చెప్పారు కూడా. ఒకవేళ అదేగనక నిజమైతే 19వ శతాబ్ది చివర్లో ఫిరౌన్ మృతదేహం లభ్యమై, దైవసూచన (యూనుస్-92) అయినట్లే, ఈ ఓడ కూడా కనుగొనబడవచ్చు. అది కూడా జనులకు దైవసూచనగా పరిణమించవచ్చు.

18. ఆద్ (జాతి) వారు కూడా సత్యాన్ని త్రోసిపుచ్చారు. మరయితే నా శిక్ష, నా భయబోధ ఎలా ఉండినవో చూశారుగా! 19. మేము వారిపై ఒకానొక దుర్దినాన నిరాఘాటంగా వీచే ప్రచండమయిన గాలిని పంపాము. 20. అది ఆ జనులను కూకటి వ్రేళ్ళతో పెకలించబడిన ఖర్జూర బోదెల మాదిరిగా ఎత్తిపడవేయ సాగింది. 21. మరి ఎలా ఉండింది మా దెబ్బ! మా హెచ్చరిక? 22. మేము ఖుర్ఆన్‌ను హితబోధ నిమిత్తం సులభతరం చేశాము. మరయితే హితబోధను గ్రహించే వాడెవడయినా ఉన్నాడా?

كَذَّبَتْ عَادٌ فَكَيْفَ كَانَ عَذَابِي وَ
نُذُرِ ﴿١٨﴾ إِنَّا أَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا
صَرْصَرًا فِي يَوْمِ نَحْسٍ مُسْتَمِرٍّ ﴿١٩﴾ تَنزِعُ
النَّاسَ كَأَنَّهُمْ أَعْجَازُ نَخْلٍ مُنقَعِرٍ ﴿٢٠﴾
فَكَيْفَ كَانَ عَذَابِي وَنُذُرِ ﴿٢١﴾ وَلَقَدْ
يَسَّرْنَا الْقُرْآنَ لِلذِّكْرِ فَهَلْ مِن مُدَّكِرٍ ﴿٢٢﴾ ع

ఆద్ జాతివారు దైవశిక్షకు పాత్రులైనప్పుడు, దేవుడు వారిపై భీకరమయిన గాలి వానను పంపించాడు. ఆ దెబ్బకు వారు నేలపై నిలదొక్కుకోలేకపోయారు. ఆ పెనుగాలి వారిని ఎత్తి అమాంతం పడవేయసాగింది. వారు చెట్టుకొకరు పుట్టకొకరుగా నలుదిశలా విసరివేయబడ్డారు. మరి కొందరిపై వారి ఇండ్ల కప్పులు కూలిపడ్డాయి. మనిషి నిస్సహాయుడనటానికి ఈ పెనుతుఫాను ఒక నిదర్శనంగా నిలిచింది. దైవానికి ప్రతిగా మనిషికి ఎలాంటి అధికారం గానీ, శక్తి గానీ లేదు.

23. సమూదు జాతివారు మా హెచ్చరి
కలనే అసత్యంగా కొట్టివేశారు. 24.
వారిలా అన్నారు: 'ఏమిటి, మేము
మాలోని ఒక్కగానొక్క వ్యక్తి చెప్పినట్లుగా
నడుచుకోవాలా? అలాగైతే మేము
తప్పుదారిపట్టి, పిచ్చిలో పడిపోయినట్లే.
25. ఏమిటి, మేమింతమందిమి
ఉండగా, ఇతనొక్కడిపైనే ఉపదేశం అవత
రించిందా? లేదు, అతనొక బడాయిని
చాటుకునే అసత్యవాది.' 26. అసత్య
వాది ఎవరో, బడాయి చాటుకునేదెవరో
రేపటి రోజున వారికే తెలిసివస్తుంది.
27. వాళ్ళను పరీక్షించేందుకు మేము
ఒక ఆడ ఒంటెను పంపించబోతు
న్నాము. కాబట్టి నీవు వాళ్ళ వ్యవహా
రంలో నిరీక్షించు. సంయమనం
పాటించు. 28. వాళ్ళ మధ్య నీళ్ళ పంపిణీ
జరిగిందని, వారు తమ వంతుల
ప్రకారం నీళ్ళ కోసం రావాలని వారికి
తెలియపర్చు. 29. తరువాత వాళ్ళు తమ
సహచరుణ్ణి పిలిచారు. వాడు ఆ ఒంటెపై
దాడిచేసి, దానిని నరికేశాడు. 30. మరి
నా శిక్ష, నా హెచ్చరిక ఎలా ఉండిందో
చూశారుగా! 31. మేము వారిపై ఒకే
ఒక్క గర్జన (అరుపు)ను వదిలాము.
దాంతో వారు కంచె వేసేవాడు తొక్కిన

كَذَّبَتْ ثَمُودُ بِالنُّذُرِ ﴿٢٣﴾ فَقَالُوٓا
أَبَشَرًا مِّنَّا وَاحِدًا نَّتَّبِعُهُۥٓ إِنَّآ إِذًا لَّفِى
ضَلَٰلٍ وَسُعُرٍ ﴿٢٤﴾ أَءُلْقِىَ الذِّكْرُ عَلَيْهِ
مِنۢ بَيْنِنَا بَلْ هُوَ كَذَّابٌ أَشِرٌ ﴿٢٥﴾
سَيَعْلَمُونَ غَدًا مَّنِ الْكَذَّابُ
الْأَشِرُ ﴿٢٦﴾ إِنَّا مُرْسِلُوا النَّاقَةِ فِتْنَةً
لَّهُمْ فَارْتَقِبْهُمْ وَاصْطَبِرْ ﴿٢٧﴾ وَنَبِّئْهُمْ أَنَّ
الْمَآءَ قِسْمَةٌۢ بَيْنَهُمْ كُلُّ شِرْبٍ
مُّحْتَضَرٌ ﴿٢٨﴾ فَنَادَوْا صَاحِبَهُمْ فَتَعَاطَىٰ
فَعَقَرَ ﴿٢٩﴾ فَكَيْفَ كَانَ عَذَابِى وَنُذُرِ ﴿٣٠﴾
إِنَّآ أَرْسَلْنَا عَلَيْهِمْ صَيْحَةً وَٰحِدَةً
فَكَانُوا كَهَشِيمِ الْمُحْتَظِرِ ﴿٣١﴾ وَلَقَدْ يَسَّرْنَا
الْقُرْءَانَ لِلذِّكْرِ فَهَلْ مِن مُّدَّكِرٍ ﴿٣٢﴾

గడ్డి మాదిరిగా తుక్కుతుక్కై పోయారు. 32. మేము ఖుర్ఆన్‌ను హితబోధ నిమిత్తం సులభం చేశాము. మరయితే హితబోధను గ్రహించేవాడెవడయినా ఉన్నాడా?

---

దైవప్రవక్త సదా ఒక మానవ మాత్రుని రూపంలోనే వస్తాడు. అందుకే మనిషి అతన్ని తెలుసుకోవటంలో తటపటాయిస్తాడు. అలాగే దేవుని ఒంటె కూడా పైకి ఒంటె రూపంలోనే ఉంది. అందుకే సమూద్ జనులు ఆ ఆడ ఒంటెను పసిగట్ట లేకపోయారు. దానిని నిర్దాక్షిణ్యంగా చంపేశారు. ప్రస్తుత ప్రపంచంలో ఇదే పరీక్ష. ఇక్కడ మనిషి ఒక సామాన్య మానవునిలో దైవప్రతినిధిని తిలకించవలసి ఉంటుంది. పైకి ఒక ఒంటెగా కనిపించే దానిలో దేవుని ఒంటెను తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పరీక్ష తప్పిన వారు ఎన్నటికీ సన్మార్గాన్ని పొందలేరు.

ఖుర్ఆన్ లోతైన అర్థంగల గ్రంథం అన్నది నిజం. అయితే దాని బోధనా శైలిలో ఎంతో స్పష్టత (Clarity)ఉంది. ఈ స్పష్టత కారణంగా ఖుర్ఆన్‌ను అర్థం చేసు కోవటం ప్రతి మనిషికీ చాల సులువు– అతను ఒక సామాన్యుడైనా, విద్యాధికుడైనా సరే!

33. లూత్ జాతి కూడా తమకు భయ బోధ చేసేవారిని త్రోసిపుచ్చింది. 34. మేము వారిపై రాళ్ళు కురిపించే గాలిని పంపాము. లూత్ ఇంటివారు మాత్రమే దాని నుండి సురక్షితంగా బయటపడ్డారు. వారిని మేము తొలిజాము వేళ కాపా డాము. 35.మా ప్రత్యేక అనుగ్రహంతో! కృతజ్ఞతా భావం కలిగి ఉండేవానికి మేము వొసగే ప్రతిఫలం ఇలాగే ఉంటుంది. 36. మా పట్టు గురించి వారికి లూత్ ముందే హెచ్చరించాడు. కాని వారు హెచ్చరికలనే వివాదా స్పదంగా మార్చేశారు. 37. వారు అతని అతిథులనే అతన్నుండి లాక్కునే దుస్సాహ సానికి పాల్పడ్డారు. అందువల్ల మేము వారి కళ్లు పోగొట్టాము. 'ఇక నా శిక్షను,

كَذَّبَتْ قَوْمُ لُوطٍ بِالنُّذُرِ ﴿٣٣﴾ إِنَّا
أَرْسَلْنَا عَلَيْهِمْ حَاصِبًا إِلَّا آلَ لُوطٍ ۖ
نَّجَّيْنٰهُم بِسَحَرٍ ﴿٣٤﴾ نِّعْمَةً مِّنْ عِندِنَا ۚ
كَذٰلِكَ نَجْزِي مَنْ شَكَرَ ﴿٣٥﴾ وَلَقَدْ
أَنذَرَهُم بَطْشَتَنَا فَتَمَارَوْا
بِالنُّذُرِ ﴿٣٦﴾ وَلَقَدْ رَاوَدُوهُ عَن ضَيْفِهِ
فَطَمَسْنَا أَعْيُنَهُمْ فَذُوقُوا عَذَابِي وَ
نُذُرِ ﴿٣٧﴾ وَلَقَدْ صَبَّحَهُم بُكْرَةً عَذَابٌ
مُّسْتَقِرٌّ ﴿٣٨﴾ فَذُوقُوا عَذَابِي وَنُذُرِ ﴿٣٩﴾

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْآنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ
مُدَّكِرٍ ﴿٤٠﴾ ع

నా హెచ్చరికను రుచి చూడండి' (అని వారితో అనబడింది). 38. తెల తెలవారు తుండగా ఖరారైన శిక్షవాళ్ళపై విరుచుకు పడింది. 39. 'ఇక రుచి చూడండి నా శిక్షను, నా హెచ్చరికలను.' 40. మేము ఖుర్ఆన్‌ను హితబోధ నిమిత్తం సులభం చేశాము. మరయితే హితబోధను గ్రహించేవాడెవడయినా ఉన్నాడా?

---

దైవప్రవక్త హజ్రత్ లూత్ (అలైహిస్సలాం) సందేశ కార్యానికి నడుంబిగించి నప్పుడు కొద్దిమంది మాత్రమే ఆయన పిలుపును అంగీకరించారు. వారు సత్యాన్ని గొప్ప విషయంగా అంగీకరించి, దాని ముందు తమను తాము చిన్నవారుగా ఒప్పుకున్నారు. కాని చాలా మంది ఈ ఒప్పుకోలుకు సిద్ధపడలేదు. వారు ఆధారాలు, నిదర్శనాలను నమ్మేబదులు వాటికి పెడర్థాలు తీయసాగారు. సత్యసందేశానికి ప్రతిగా ఈ విధమయిన వైఖరి మహాపరాధం. అందువల్ల ఈ సత్యతిరస్కారులు పట్టుకోబడ్డారు. ఈ లోకంలో సత్యాన్ని తృణీకరించే వారికి వినాశం ఉందని, సత్యాన్ని నమ్మేవారికి మోక్షం ఉందని అనటానికి ఇదొక మచ్చుతునక.

وَلَقَدْ جَاءَ آلَ فِرْعَوْنَ النُّذُرُ ﴿٤١﴾
كَذَّبُوا بِآيَاتِنَا كُلِّهَا فَأَخَذْنَاهُمْ أَخْذَ
عَزِيزٍ مُقْتَدِرٍ ﴿٤٢﴾

41. హెచ్చరించేవారు ఫిరౌన్ వద్దకు కూడా చేరుకున్నారు. 42. కాని వారు మా సూచనలన్నింటినీ బూటకమంటూ కొట్టివేశారు. అందువల్ల మేము వాళ్ళను శక్తిమంతుడు, సర్వసత్తాధికారి మాదిరిగా పట్టుకున్నాము.

---

ఫిరౌన్ తన కాలంలో అత్యంత శక్తిమంతుడయిన చక్రవర్తిగా వర్ధిల్లాడు. అయితే సత్యాన్ని త్రోసిపుచ్చిన మీదట అల్లాహ్ దృష్టిలో అతనికెలాంటి విలువ లేకుండా పోయింది. ఆ తర్వాత అతను ఒక అశక్తుడయిన మనిషి మాదిరిగా అంత మొందించబడ్డాడు. ఈ ప్రపంచంలో సత్యం కొరకు నిలబడేవాడే శక్తిమంతుడు. సత్యానికి వ్యతిరేకంగా కాలుదువ్విన వాడు శక్తిహీనుడు, నిస్సహాయుడు.

أَكُفَّارُكُمْ خَيْرٌ مِنْ أُولَٰئِكُمْ أَمْ لَكُمْ
بَرَاءَةٌ فِي الزُّبُرِ ﴿٤٣﴾ أَمْ يَقُولُونَ نَحْنُ

43. ఏమిటి, మీలోని సత్యతిరస్కారులు వాళ్ళకన్నా ఘనాపాటి అనుకుంటు న్నారా? లేక మీ కోసం ఆకాశ గ్రంథాలలో ఏదయినా (క్షమాపణ, వెసులు

బాటు) వ్రాయబడి ఉందా? 44. ఏమిటి, తమది గెలుపొందే వర్గం అన్న మితి మీరిన ధీమా వారికుందా? 45. (తెలుసుకోండి!) త్వరలోనే ఈ వర్గం పరా జయంపాలు కానున్నది. అది వెన్ను చూపి పారిపోతుంది. 46. వారికి వాగ్దానం చేయబడిన అసలు సమయ మైతే ప్రళయమే. ప్రళయం మహా కఠిన మైనది, మహా చేదైనది. 47. నిశ్చ యంగా అపరాధ జనులు మార్గ విహీనతలో, మతిమాలిన స్థితిలో పడి ఉన్నారు. 48. ఆ రోజు వారు తమ ముఖాల మీద నరకాగ్నిలోనికి ఈడ్వ బడతారు. 'నరకాగ్ని రుచిని చూడండి.'

جَمِيْعٌ مُّنْتَصِرٌ ﴿٤٤﴾ سَيُهْزَمُ الْجَمْعُ وَ
يُوَلُّوْنَ الدُّبُرَ ﴿٤٥﴾ بَلِ السَّاعَةُ
مَوْعِدُهُمْ وَالسَّاعَةُ اَدْهٰى وَ اَمَرُّ ﴿٤٦﴾
اِنَّ الْمُجْرِمِيْنَ فِيْ ضَلٰلٍ وَّ سُعُرٍ ﴿٤٧﴾
يَوْمَ يُسْحَبُوْنَ فِى النَّارِ عَلٰى وُجُوْهِهِمْ
ذُوْقُوْا مَسَّ سَقَرَ ﴿٤٨﴾

---

అంతిమ దైవప్రవక్త (సఅసం)ను తిరస్కరిస్తున్న వారికి ఈ సూక్తులలో హితబోధ ఉంది. ఎందుకంటే పూర్వం ప్రవక్తలను తిరస్కరించిన వారి పర్యవసానం ఏమయిందో స్పష్టంగా చెప్పబడింది. ఈ సూత్రం అన్ని జాతులకూ వర్తిస్తుంది. స్పష్టమయిన సూచనలు ఉన్నప్పటికీ ప్రతి జాతి తాను సురక్షితంగా ఉన్నానని, దైవశిక్ష తనకు వర్తించదని అనుకుంటుంది. ప్రతి జాతివారు వెనుకటి జాతులు చేసిన తప్పిదాన్నే చేసి దైవాగ్రహానికి పాత్రులవుతారు.

49. మేము ప్రతి వస్తువును ఒక లెక్క ప్రకారం సృష్టించాము. 50. మా ఆజ్ఞ ఒక్కటి చాలు. (ఏ పనయినా సరే) రెప్ప పాటు సమయంలో జరిగిపోతుంది. 51. మీ వెంట ఉండే వారినెందరినో మేము తుదముట్టించాము. మరి దీని గురించి ఆలోచించేవాడెవడయినా ఉన్నాడా? 52. వారు చేసుకున్నదంతా వారి కర్మల చిట్టాలలో నమోదై ఉంది. 53. ప్రతి చిన్న పెద్ద విషయం లిఖించ బడి ఉంది. 54. నిశ్చయంగా దైవభీతి

اِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنٰهُ بِقَدَرٍ ﴿٤٩﴾ وَ مَآ
اَمْرُنَآ اِلَّا وَاحِدَةٌ كَلَمْحٍ بِالْبَصَرِ ﴿٥٠﴾ وَ
لَقَدْ اَهْلَكْنَآ اَشْيَاعَكُمْ فَهَلْ مِنْ
مُّدَّكِرٍ ﴿٥١﴾ وَكُلُّ شَيْءٍ فَعَلُوْهُ فِى
الزُّبُرِ ﴿٥٢﴾ وَ كُلُّ صَغِيْرٍ وَّ كَبِيْرٍ
مُّسْتَطَرٌ ﴿٥٣﴾ اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّ

పరాయణులు స్వర్గవనాల సెలయేరుల మధ్యన ఉంటారు. 55. వారు తిరుగు లేని సార్వభౌమాధికారి వద్ద సిసలయిన – నిజమయిన – స్థానంలో కూర్చుని ఉంటారు.

نَهَرٍ ۝٥٤ فِيْ مَقْعَدِ صِدْقٍ عِنْدَ مَلِيْكٍ
مُّقْتَدِرٍ ۝٥٥

---

ప్రపంచంలోని ప్రతి వస్తువుకూ ఓ నిర్ధారిత నియమం ఉంది. మానవుని విషయంలో కూడా ఈ నియమమే ఉంది. మనిషికి ఒక నిర్ధారిత నియమాన్ననుసరించి ఈ ప్రపంచంలో ఆచరించే అవకాశం కల్పించబడింది. నిర్ధారిత నియమం ప్రకారమే అతనిని కర్మ స్థలం నుండి ఫలితం పొందే స్థలానికి చేర్చటం జరుగుతుంది. ప్రస్తుత ప్రపంచంలో ప్రస్ఫుటమైవున్న సృష్టికర్త శక్తి దేనికి సంకేతం? సమయం వచ్చినప్పుడు జరగవలసింది జరిగితీరుతుందని ఇది చెప్పకనే చెబుతోంది. ప్రతి మనిషి పట్ల అతని కర్మలను బట్టే వ్యవహారం చేయబడుతుంది. ఈ ప్రపంచంలో ఉన్న రికార్డింగ్ సిస్టమ్ దీనికొక నిదర్శనం వంటిది. సంఘటనలపై చిత్తశుద్ధితో యోచన చేసే వ్యక్తి మాత్రమే ఈ విషయాలను అర్థం చేసుకోగలుగుతాడు.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంది. అందువల్ల ఇక్కడ మనిషి అసత్యమనే ఆసనంపై కూర్చొని కూడా ఓ వెలుగు వెలిగిపోయే అవకాశం ఉంటుంది. అతను అబద్ధమనే భూమికపై గౌరవం పొందగలడు. కాని పరలోకంలో అలా జరగనేరదు. సత్యమనే ఆసనంపై కూర్చొన్న వారు మాత్రమే పరలోకంలో సాఫల్యం పొందగలుగుతారు. సత్యమనే పీఠాన్ని తప్ప వేరొక పీఠమెక్కిన వారు అక్కడ ఏ ప్రయోజనమూ పొందలేరని పరలోకంలో స్పష్టమైపోతుంది.

## 55. అర్ రహ్మాన్
### (అపార కరుణామయుడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అపార కరుణామయుడు (అయిన అల్లాహ్) 2. ఖుర్ఆన్ బోధించాడు. 3. ఆయనే మనిషిని సృష్టించాడు. 4. అతనికి మాట్లాడటం నేర్పాడు. 5. సూర్య చంద్రులకు ఒక లెక్క (నియమం) నిర్ధారితమై ఉంది. 6. నక్షత్రాలు, వృక్షాలు కూడా సాష్టాంగపడుతున్నాయి. 7. ఆయనే ఆకాశాన్ని బాగా పైకెత్తాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝
اَلرَّحْمٰنُ ۝١ عَلَّمَ الْقُرْاٰنَ ۝٢ خَلَقَ
الْاِنْسَانَ ۝٣ عَلَّمَهُ الْبَيَانَ ۝٤
اَلشَّمْسُ وَالْقَمَرُ بِحُسْبَانٍ ۝٥ وَّالنَّجْمُ
وَالشَّجَرُ يَسْجُدٰنِ ۝٦ وَالسَّمَآءَ

ఇంకా ఆయనే త్రాసును ఏర్పరచాడు. 8. మీరు తూకంలో వైపరీత్యానికి (అన్యాయానికి) పాల్పడకుండా ఉండా లని! 9. న్యాయసమ్మతంగా తూచి ఇవ్వండి. తూకంలో తగ్గించకండి.

رَفَعَهَا وَوَضَعَ الْمِيزَانَ ۝٧ أَلَّا تَطْغَوْا
فِي الْمِيزَانِ ۝٨ وَأَقِيمُوا الْوَزْنَ
بِالْقِسْطِ وَلَا تُخْسِرُوا الْمِيزَانَ ۝٩

---

అల్లాహ్ మనిషిని చేశాడు. అతనికి మాట్లాడే విశిష్టమయిన శక్తినిచ్చాడు. మనకు తెలిసిన విశ్వంలో ఎవరికీ ఈ శక్తి ఇవ్వబడలేదు. తరువాత మనిషి నుండి ఏ న్యాయబద్ధమైన వైఖరిని దేవుడు వాంఛిస్తున్నాడో దానికి సంబంధించిన ఓ క్రియాత్మక నమూనాను కూడా విశ్వప్రభువు ఈ లోకంలో నెలకొల్పాడు. మానవుని పరిసర ప్రపంచంలో సరిగ్గా అటువంటి సమత్వం, సమతూకమే నెలకొని ఉన్నది. దేవుడు మనిషి నుండి కూడా ఇలాంటి సమతూకాన్నే కోరుకుంటున్నాడు. దివ్యఖుర్ఆన్ లోనూ ఈ న్యాయం(అద్ల్) గురించి పేర్కొనటం జరిగింది. కాబట్టి దైవదాసులు తమ మాటల్లోనూ, చేతల్లోనూ ఆచితూచి వ్యవహరించాలి. అంటే తాము చెప్పే ప్రతి మాట న్యాయం, సమతూకం అనే త్రాసులో తూగుతుందో లేదో చూసుకోవాలి. తాము చేసే ప్రతి పని సమతూకంతో ఉందో లేదో పరిశీలించుకోవాలి. అతను పుచ్చుకునే విషయంలోగానీ, ఇచ్చే విషయంలోగానీ అన్యాయానికి, మోసానికి పాల్పడ కూడదు.

10. ఆయన తన సృష్టిరాశుల కోసం భూమిని పరచి ఉంచాడు. 11. అందులో పండ్లు ఫలాలున్నాయి. ఖర్జూరాలు న్నాయి. అవి పొరలలో చుట్టబడి ఉన్నాయి. 12. ఊక గల ఆహార ధాన్యాలూ ఉన్నాయి, సువాసనను గుబాళించే పువ్వులూ ఉన్నాయి. 13. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను కాదనగలరు? 14. ఆయన మనిషిని పెంకు మాదిరిగా మ్రోగే ఎండిన గార మట్టితో సృష్టించాడు. 15. ఇంకా ఆయన జిన్నులను అగ్ని జ్వాలతో సృష్టించాడు. 16. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను కాదనగలరు? 17. రెండు తూర్పులకు,

وَالْأَرْضَ وَضَعَهَا لِلْأَنَامِ ۝١٠ فِيهَا
فَاكِهَةٌ وَالنَّخْلُ ذَاتُ الْأَكْمَامِ ۝١١
وَالْحَبُّ ذُو الْعَصْفِ وَالرَّيْحَانُ ۝١٢
فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝١٣ خَلَقَ
الْإِنسَانَ مِن صَلْصَالٍ كَالْفَخَّارِ ۝١٤ وَ
خَلَقَ الْجَانَّ مِن مَّارِجٍ مِّن نَّارٍ ۝١٥
فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝١٦ رَبُّ
الْمَشْرِقَيْنِ وَرَبُّ الْمَغْرِبَيْنِ ۝١٧ فَبِأَيِّ

రెండు పడమరలకు అధిపతి ఆయనే.
18. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ
ఏ అద్భుతాలను కాదనగలరు? 19.
రెండు సాగర జలాలను కలిసి ప్రవహిం
చేలా వదలినవాడు ఆయనే. 20.
రెండింటి మధ్య ఒక అడ్డుతెర ఉంది.
దానిని అవి అతిక్రమించవు. 21. మరి
మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతా
లను కాదనగలరు? 22. ఆ రెండింటి
నుండి ముత్యాలు,పగడాలు బయల్పడు
తున్నాయి. 23. మరి మీరు మీ ప్రభువు
తరఫున ఉన్న ఏ ఏ అనుగ్రహాలను
కాదనగలరు? 24. సముద్రంలో ఎత్త
యిన పర్వతాల్లా నిలిచి ఉన్న ఓడలు
కూడా ఆయనవే. 25. మరి మీరు మీ
ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను నిరాక
రించగలరు?

آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝١٨ مَرَجَ
الْبَحْرَيْنِ يَلْتَقِيَانِ ۝١٩ بَيْنَهُمَا بَرْزَخٌ لَّا
يَبْغِيَانِ ۝٢٠ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا
تُكَذِّبَانِ ۝٢١ يَخْرُجُ مِنْهُمَا اللُّؤْلُؤُ
وَالْمَرْجَانُ ۝٢٢ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا
تُكَذِّبَانِ ۝٢٣ وَلَهُ الْجَوَارِ الْمُنشَآتُ فِي
الْبَحْرِ كَالْأَعْلَامِ ۝٢٤ فَبِأَيِّ آلَاءِ
رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٢٥ ع

ఈ జగతిలోని అత్యధిక భాగం నక్షత్రాలతో కూడుకున్నది. అవి నిలువెల్లా అగ్ని గోళాలే. జిన్నాతులు ఈ అగ్నితోనే చేయబడ్డారు. అయితే అల్లాహ్ మనిషిని 'మట్టి'తో చేశాడు. ఈ సువిశాల విశ్వంలో ఇది ఎంతో విశిష్ఠమైన, అరుదైన విషయం.

'భూమి' ఈ విశ్వంలో అనుపమమైనది. ఇక్కడ ప్రతి వస్తువు, ప్రతి కారకం ఎంతో సముచితమైన, సరైన నిష్పత్తిలో సమకూర్చబడింది. అందువల్లనే ఇక్కడ మానవ మనుగడకు, సంస్కృతీ నాగరికతల వికాసానికి మంచి అవకాశాలు సమకూరాయి. భూమండలంలోని తూర్పు–పడమరలు కూడా ఈ ఏర్పాట్లలో భాగమే. చలికాలంలో సూర్యోదయం–సూర్యాస్తమయ స్థలాలు వేరుగా ఉంటాయి. ఎండా కాలంలో వేరుగా ఉంటాయి. ఆ విధంగా తూర్పు పడమరలు ఒకటి కాకుండా అనేకం అవుతాయి. ఈ రుతువుల వ్యత్యాసం భూమి అక్షాంశ సంబంధమైన మొగ్గు వల్ల ఏర్పడుతుంది. ఈ 'మొగ్గటం' అనేది జగతిలోని ఓ విశిష్ఠ విషయం. దీని మూలంగా అసంఖ్యాకమయిన నాగరికతా ప్రయోజనాలు మానవునికి ప్రాప్తిస్తాయి.

దేవుని ఈ అనుగ్రహానికి మానవుడు ఏ విధంగా కూడా కృతజ్ఞతలు చెల్లించలేడు.

كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ۝٢٦ وَيَبْقَىٰ وَجْهُ
رَبِّكَ ذُو الْجَلَالِ وَالْإِكْرَامِ ۝٢٧ فَبِأَيِّ
آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٢٨ يَسْأَلُهُ مَنْ فِي
السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ كُلَّ يَوْمٍ هُوَ فِي
شَأْنٍ ۝٢٩ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٣٠

26. నేలపై ఉన్న ప్రతి ఒక్కరూ నశించే వారే. 27. ఎప్పటికీ మిగిలి ఉండేది ఘనత వహించిన, ఉదాత్తమయిన నీ ప్రభువు అస్తిత్వం మాత్రమే. 28. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అద్భుతాలను త్రోసిరాజనగలరు? 29. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయన్నే అర్థిస్తున్నాయి. అనుదినం ఆయన ఓ వినూత్న ప్రణాళికా వైభవంతో వెలుగొందుతున్నాడు. 30. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను కాదనగలరు?

---

ప్రపంచంలోని ప్రతి వస్తువూ నశించేదేనని అధ్యయనం వల్ల మనకు సుబోధకం అవుతోంది. వస్తువులు నిరంతరం నశిస్తూ ఉన్నప్పటికీ అవి నిరంతరం మనకు అందుబాటులో ఉండటాన్ని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే వాటిని సృష్టించేవాడు అనశ్వరుడు. ఆయన చేసే ఏర్పాట్లు అనంతమైనవి. ఆయనే గనక అనశ్వరుడు కానట్లయితే వస్తువులు అసలు ఉండేవే కావు.

విశ్వ అధ్యయనం ద్వారా తెలిసే మరో విషయం ఏమిటంటే విశ్వంలోని ఏ వస్తువులోనూ సృష్టించే గుణం (శక్తి) లేదు. ఈ యదార్థం ఎంత స్పష్టమైనదంటే చిత్తశుద్ధిగల ఏ వ్యక్తీ దీనిని కాదనలేడు.

ఈ లోకంలో దేవుని నిదర్శనాలు, సూచనలు అసంఖ్యాకం. సంకల్పశుద్ధి గల మనిషి వాటిని కాదనలేడు. కాని మానవుడు మహా అన్యాయపరుడు. అతను నిదర్శనాల మధ్య ఊపిరి పీలుస్తూ కూడా నిదర్శనాలను కాదంటాడు.

سَنَفْرُغُ لَكُمْ أَيُّهَ الثَّقَلَانِ ۝٣١ فَبِأَيِّ
آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝٣٢ يَا مَعْشَرَ الْجِنِّ
وَالْإِنْسِ إِنِ اسْتَطَعْتُمْ أَنْ تَنْفُذُوا
مِنْ أَقْطَارِ السَّمَاوَاتِ وَالْأَرْضِ

31. పెద్ద సమూహాలుగా ఉన్న ఓ ఇరు వర్గీయులారా! మేము త్వరలోనే తీరిక చేసుకుని మీ సంగతి చూసుకుంటాము. 32. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అద్భుతాలను నిరాకరించ గలరు? 33. ఓ జిన్నుల, మానవుల వర్గానికి చెందిన వారలారా! మీకంత శక్తి ఉంటే, భూమ్యాకాశాల సరిహద్దులు

فَانْفُذُوْا ۭ لَا تَنْفُذُوْنَ اِلَّا بِسُلْطٰنٍ ۚ﴿۳۳﴾
فَبِاَيِّ اٰلَاۗءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿۳۴﴾ يُرْسَلُ
عَلَيْكُمَا شُوَاظٌ مِّنْ نَّارٍ ڏ وَّنُحَاسٌ فَلَا
تَنْتَصِرٰنِ ﴿۳۵﴾ فَبِاَيِّ اٰلَاۗءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿۳۶﴾

దాటి పారిపోగలిగితేపోండి. (మా తరఫున) సాధికారికత లేకుండా మీరెన్న టికీ పోలేరు. 34. మరి మీరు మీ ప్రభువు తరఫున గల ఏ ఏ అద్భుతాలను కాదంటారు? 35. మీపై అగ్నిజ్వాలలు, పొగ వదలబడతాయి. మీరు వాటిని ప్రతిఘటించలేరు. 36. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను నిరాకరిస్తారు?

---

ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం. పరీక్షా గడువు ముగియనంత వరకూ ప్రతి వ్యక్తికీ విచ్చలవిడిగా ప్రవర్తించే స్వేచ్ఛ ఉంటుంది. అయితే సంపూర్ణ స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ ఏ జిన్నుగానీ, ఏ మనిషిగానీ జగతి హద్దులను దాటి అవతలికి పోలేడు. మానవుడు సర్వవిధాలా దేవుని కట్టడిలో ఉన్నాడని ఈ విషయం రుజువు చేస్తోంది. పరీక్షా గడువు ముగియగానే ఆయన మనిషిని అమాంతం పట్టుకున్నప్పుడు ఎవడూ తనను తాను ఆయన పట్టు నుండి కాపాడుకోలేడు.

فَاِذَا انْشَقَّتِ السَّمَاۗءُ فَكَانَتْ وَرْدَةً
كَالدِّهَانِ ﴿۳۷﴾ فَبِاَيِّ اٰلَاۗءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿۳۸﴾ فَيَوْمَىِٕذٍ لَّا يُسْــَٔلُ عَنْ
ذَنْۢبِهٖٓ اِنْسٌ وَّلَا جَاۗنٌّ ﴿۳۹﴾ فَبِاَيِّ اٰلَاۗءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿۴۰﴾ يُعْرَفُ الْمُجْرِمُوْنَ
بِسِيْمٰهُمْ فَيُؤْخَذُ بِالنَّوَاصِيْ وَ
الْاَقْدَامِ ﴿۴۱﴾ فَبِاَيِّ اٰلَاۗءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿۴۲﴾ هٰذِهٖ جَهَنَّمُ الَّتِيْ يُكَذِّبُ
بِهَا الْمُجْرِمُوْنَ ﴿۴۳﴾ يَطُوْفُوْنَ بَيْنَهَا وَبَيْنَ
حَمِيْمٍ اٰنٍ ﴿۴۴﴾ فَبِاَيِّ اٰلَاۗءِ رَبِّكُمَا

37. ఆకాశం చీలిపోయి, చర్మం మాదిరిగా ఎర్రగా తయారయినపుడు ... 38. మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ అద్భుతాలను కాదంటారు? 39. ఆ రోజు ఏ మానవుణ్ణిగానీ, ఏ జిన్నునుగానీ అతని పాపాల గురించి ప్రశ్నించవలసిన అవసరమే ఉండదు. 40. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అద్భుతాలను నిరాకరిస్తారు? 41. అపరాధులు తమ ఆనవాళ్ళను బట్టి ఇట్టే గుర్తించబడతారు. తరువాత వారి లలాటకురులు, కాళ్ళు పట్టి ఈడ్వటం జరుగుతుంది. 42. మరి మీరు మీ ప్రభువు యొక్క ఏ ఏ శక్తి సామర్థ్యాలను కాదంటారు? 43. అపరాధులు అబద్ధమంటూ త్రోసిపుచ్చిన నరకం ఇదే. 44. వారు దానికీ - సలసల కాగే నీటికి మధ్య తిరుగాడుతూ

ఉంటారు. 45. మరి మీరు మీ ప్రభువు తరఫున జరిగే ఏ ఏ లీలలను త్రోసి రాజంటారు?

تُكَذِّبٰنِ ﴿٤٥﴾ ع

---

సత్య తిరస్కారానికీ, తలబిరుసుతనానికి ప్రధాన కారణం సదా ఒక్కటే. అదే మూర్ఖత్వం! హఠం!! ప్రళయదినపు భయంకరమయిన దృశ్యం ముందుకు వచ్చినప్పుడు అపరాధులు తమ తల బిరుసుతనాన్ని మరచిపోతారు. ప్రస్తుత ప్రపంచంలో వారు ఏ సత్యాన్ని– ఆధారాలు చూపినప్పటికీ– త్రోసిపుచ్చేవారో దానిని వారు ప్రళయ దినాన మారు మాట్లాడకుండా అంగీకరిస్తారు. కాని అప్పుడు అంగీకరించటం వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం కలగదు. అల్లాహ్ శక్తి సామర్థ్యాలను అగోచర స్థితిలో విశ్వసించాలి, గోచర స్థితిలో కాదు.

46. తన ప్రభువు సమక్షంలో నిలబడ వలసి ఉందని భయపడుతూ ఉండే వానికి రెండు తోటలున్నాయి. 47. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అనుగ్రహాలను నిరాకరిస్తారు? 48. ఆ రెండు (తోటలు కూడా) శాఖోపశాఖ లుగా విస్తరించినవి. 49. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అద్భుత సౌకర్యాలను కాదంటారు? 50. ఆ రెండు తోటలలోనూ రెండు సెలయేరులు పారుతూ ఉంటాయి. 51. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అను గ్రహ భాగ్యాలను నిరాకరిస్తారు? 52. ఆ రెండు తోటలలోనూ ప్రతి పండు రెండు రకాలుగా ఉంటుంది. 53. మరి మీరు మీ ప్రభువు వరప్రసాదాలలో దేనిని కాదనగలరు? 54. వారు పట్టు వస్త్రపు అస్తరుగల పరుపులపై దిండ్లకు ఆనుకుని కూర్చుని ఉంటారు. ఆ తోటల పండ్లు క్రిందికి వాలి వారికి అందు బాటులో ఉంటాయి 55. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ అనుగ్రహ

وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهٖ جَنَّتٰنِ ﴿٤٦﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٧﴾ ذَوَاتَآ
اَفْنَانٍ ﴿٤٨﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٤٩﴾ فِيْهِمَا عَيْنٰنِ تَجْرِيٰنِ ﴿٥٠﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥١﴾ فِيْهِمَا
مِنْ كُلِّ فَاكِهَةٍ زَوْجٰنِ ﴿٥٢﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٣﴾ مُتَّكِـِٕيْنَ عَلٰى فُرُشٍۭ
بَطَآئِنُهَا مِنْ اِسْتَبْرَقٍ ؕ وَجَنَا
الْجَنَّتَيْنِ دَانٍ ﴿٥٤﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٥٥﴾ فِيْهِنَّ قٰصِرٰتُ الطَّرْفِ ۙ
لَمْ يَطْمِثْهُنَّ اِنْسٌ قَبْلَهُمْ وَلَا جَآنٌّ ﴿٥٦﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٧﴾
كَاَنَّهُنَّ الْيَاقُوْتُ وَالْمَرْجَانُ ﴿٥٨﴾

భాగ్యాలను నిరాకరిస్తారు? 56. ఆ తోటలలో (బిడియం వల్ల) కనులు క్రిందికి వాలి ఉండే స్వర్గకన్యలుంటారు. వీరికి ముందు ఆ స్వర్గ కన్నలను ఏ మానవుడుగానీ, ఏ జిన్నుగానీ తాకి ఉండడు. 57. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ బహుమానాలను కాదంటారు? 58. వారు (స్వర్గ కన్యలు) కెంపులు, పగడాల వలే ఉంటారు. 59. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ కానుకలను కాదంటారు? 60. మంచితనానికి బదులు మంచితనం తప్ప మరేం కాగలదు? 61. మరి మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ ఉప కారాలను కాదంటారు?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٩﴾ هَلْ
جَزَآءُ الْاِحْسَانِ اِلَّا الْاِحْسَانُ ﴿٦٠﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦١﴾

---

విశాల ప్రాతిపదికన జరిగిన పంపకం రీత్యా స్వర్గంలో రెండు అంతస్తులు ఉంటాయి. ఈ సూక్తులలో ప్రస్తావనకు వచ్చిన రెండు తోటలు ఉన్నతశ్రేణికి చెందిన స్వర్గానివి. ఈ స్వర్గంలో అత్యుత్తమ శ్రేణికి చెందిన వరప్రసాదాలు ఉంటాయి. ప్రాపంచిక జీవితంలో నిత్యం దైవభీతితో,ఆత్మపరిశీలనా భావంతో జీవిస్తూ, అత్యుత్తమ రీతిలో దేవునితో సంబంధం ఏర్పరచుకున్న సజ్జనులకు ఈ గొప్పవరాలు లభిస్తాయి.

62. ఇవిగాక మరో రెండు తోటలు కూడా ఉన్నాయి. 63. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ మహోపకారాలను నిరాకరిస్తారు? 64. అవి రెండూను దట్టంగా, ముదురు ఆకుపచ్చగా ఉంటాయి. 65. మరి మీరు మీ ప్రభువు కురిపించిన ఏ ఏ అనుగ్రహాలను కాదంటారు? 66. వాటిలో పొంగి పరవళ్ళు తొక్కే రెండు సెలయేరులు ఉంటాయి. 67. మరి మీరు మీ ప్రభువు చేసిన ఏ ఏ ఉపకారాలను నిరాకరిస్తారు? 68. వాటిలో రకరకాల పండ్లు, ఖర్జూరాలు,

وَمِنْ دُوْنِهِمَا جَنَّتٰنِ ﴿٦٢﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٣﴾ مُدْهَآمَّتٰنِ ﴿٦٤﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٥﴾ فِيْهِمَا
عَيْنٰنِ نَضَّاخَتٰنِ ﴿٦٦﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٦٧﴾ فِيْهِمَا فَاكِهَةٌ وَّنَخْلٌ وَّ
رُمَّانٌ ﴿٦٨﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٦٩﴾ فِيْهِنَّ خَيْرٰتٌ حِسَانٌ ﴿٧٠﴾

దానిమ్మకాయలు ఉంటాయి. 69. మరి
మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ
వరప్రసాదాలను త్రోసిపుచ్చగలరు? 70.
వాటిలో శీలవతులు, సౌందర్యవతులైన
స్వర్గ కన్యలుంటారు. 71. మరి మీరు మీ
ప్రభువు ప్రసాదించిన ఏ ఏ కానుకలను
కాదనగలరు? 72. గుడారాలలో బస
చేసిన సుందరాంగులు ... 73. మరి
మీరు మీ ప్రభువు తరఫున ఉన్న ఏ ఏ
మహదానుగ్రహాలను నిరాకరిస్తారు?
74. వీరికి పూర్వం ఆ సుందరీమణు
లను ఏ మనిషిగానీ, ఏ జిన్నుగానీ
ముట్టుకుని ఉండడు. 75. మరి మీరు
మీ ప్రభువు ప్రదానం చేసిన ఏ ఏ బహు
మతులను నిరాకరించగలరు? 76. వారు
పచ్చని పరుపులపై, నాణ్యమైన తివాచీ
లపై దిండ్లకు ఆనుకుని దర్జాగా ఆసీను
లవుతారు. 77. మరి మీరు మీ ప్రభువు
ఏర్పాటు చేసిన ఏ ఏ సుఖసౌఖ్యాలను
కాదనగలరు? 78. ఘనాఘనుడు,
పరమ ఉదాత్తుడు అయిన నీ ప్రభువు
నామం ఎంతో శుభప్రదమైనది.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٦٩﴾ حُوْرٌ
مَّقْصُوْرٰتٌ فِى الْخِيَامِ ﴿٧٢﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٧٣﴾ لَمْ يَطْمِثْهُنَّ اِنْسٌ
قَبْلَهُمْ وَلَا جَآنٌّ ﴿٧٤﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٧٥﴾ مُتَّكِـِٕيْنَ عَلٰى رَفْرَفٍ
خُضْرٍ وَّعَبْقَرِيٍّ حِسَانٍ ﴿٧٦﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٧٧﴾ تَبٰرَكَ اسْمُ رَبِّكَ
ذِى الْجَلٰلِ وَالْاِكْرَامِ ﴿٧٨﴾

---

ఈ సూక్తులలో మరో స్వర్గవనపు ప్రస్తావన ఉంది. ఇది కూడా ప్రథమ శ్రేణి స్వర్గం మాదిరిగా రెండు తోటలు గలదై ఉంటుంది. ఈ స్వర్గం సర్వసాధారణ భక్తిపరులది. ప్రస్తుత ప్రపంచ అనుగ్రహభాగ్యాలతో పోల్చుకున్నప్పుడు ఈ స్వర్గంలోని అనుగ్రహభాగ్యాలు కూడా మన అంచనాలకు అందనంత ఎక్కువగా ఉంటాయి. అయితే మొదటి దానితో పోల్చుకున్నప్పుడు ఇది ద్వితీయశ్రేణికి చెందినది. ఈ స్వర్గవనాలు ఆ సృష్టికర్త వైభవానికి, ఘనత్వానికి శోభాయమానంగా ఉంటాయి. ఆ వైభవం,ఆ గుణగణాల దర్పం నేటి ప్రపంచంలో సయితం నలుదిశలా కాన వస్తాయి. చర్మచక్షువులతో పాటు అంతఃచక్షువులున్న వారు నేటికీ వాటిని వీక్షించ గలుగుతారు.

# 56. అల్ వాఖిఅహ్
## (అనివార్య సంఘటన)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اِذَا وَقَعَتِ الۡوَاقِعَةُ ۙ﴿۱﴾ لَيۡسَ
لِوَقۡعَتِهَا كَاذِبَةٌ ۘ﴿۲﴾ خَافِضَةٌ
رَّافِعَةٌ ۙ﴿۳﴾ اِذَا رُجَّتِ الۡاَرۡضُ
رَجًّا ۙ﴿۴﴾ وَّبُسَّتِ الۡجِبَالُ بَسًّا ۙ﴿۵﴾
فَكَانَتۡ هَبَآءً مُّنۡۢبَثًّا ۙ﴿۶﴾ وَّكُنۡتُمۡ اَزۡوَاجًا
ثَلٰثَةً ؕ﴿۷﴾

1. అనివార్యమైన సంఘటన సంభవించినపుడు, 2. అది సంభవించటంలో అసత్యానికి (నిరాకరణకు) ఆస్కారమే లేదు. 3. అది (కొందరిని) అట్టడుగుకు చేర్చేది, (కొందరిని) అత్యున్నతికి ఎత్తేది అయి ఉంటుంది. 4. భూమి తీవ్రంగా కుదిపివేయబడినపుడు, 5. పర్వతాలు పగిలి తునాతునకలైపోయినపుడు, 6. తరువాత అవి దుమ్ము ధూళిగా చెల్లా చెదురైపోయినపుడు, 7. మీరు మూడు వర్గాలుగా ఏర్పడతారు.

---

ప్రస్తుత ప్రపంచంలో మనిషి తన ఇష్టానుసారం చేసుకునే స్వేచ్ఛ ఉన్నట్లుగా చూస్తున్నాడు. అందువల్ల పరలోకంలో నిలదీయబడతానన్న విషయం అతని బుర్రకెక్కదు. కాని ఆ సమయం వచ్చినప్పుడు వ్యవహారం తిరగబడుతుంది. పైనున్న వారు క్రిందికి దిగజార్చబడతారు. అట్టడుగున ఉన్నవారు అత్యున్నత స్థితిలో ఉన్నట్లు కనిపిస్తారు. ఆ సమయంలో మనుషులు తమతమ కర్మలనుబట్టి మూడు వర్గాలుగా విభజించబడతారు. అస్సాబిఖూన్ (ముందంజవేసినవారు), అస్హాబుల్ యమీన్ (కుడి పక్షంవారు), అస్హాబుష్షిమాల్ (ఎడమ పక్షంవారు).

فَاَصۡحٰبُ الۡمَيۡمَنَةِ ۙ مَاۤ اَصۡحٰبُ
الۡمَيۡمَنَةِ ؕ﴿۸﴾ وَ اَصۡحٰبُ الۡمَشۡـَٔمَةِ ۙ مَاۤ
اَصۡحٰبُ الۡمَشۡـَٔمَةِ ؕ﴿۹﴾ وَالسّٰبِقُوۡنَ
السّٰبِقُوۡنَ ۚ﴿۱۰﴾ اُولٰٓـئِكَ الۡمُقَرَّبُوۡنَ ۚ﴿۱۱﴾ فِىۡ
جَنّٰتِ النَّعِيۡمِ ﴿۱۲﴾ ثُلَّةٌ مِّنَ الۡاَوَّلِيۡنَ ۙ﴿۱۳﴾

8. వారిలో కుడిపక్షం వారు; కుడిపక్షం వారి సౌభాగ్యం గురించి ఏమని (ఎలా) చెప్పేది!? 9. మరి ఎడమపక్షం వారు; ఎడమ పక్షం వారి దుస్థితి గురించి ఏమని చెప్పేది!? 10. ఇక ముందంజ వేసిన వారంటారా!? వారు ఎంతయినా ముందు వరుసలో ఉండేవారే. 11. వారు (దైవ) సామీప్యానికి నోచుకున్నవారు. 12. వారు సుఖసౌఖ్యాలతో కూడిన స్వర్గ

وَقَلِيلٌ مِّنَ الْآخِرِينَ ﴿١٤﴾ عَلَىٰ سُرُرٍ
مَّوْضُونَةٍ ﴿١٥﴾ مُّتَّكِئِينَ عَلَيْهَا
مُتَقَابِلِينَ ﴿١٦﴾ يَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ
مُّخَلَّدُونَ ﴿١٧﴾ بِأَكْوَابٍ وَأَبَارِيقَ وَ
كَأْسٍ مِّن مَّعِينٍ ﴿١٨﴾ لَّا يُصَدَّعُونَ عَنْهَا
وَلَا يُنزِفُونَ ﴿١٩﴾ وَفَاكِهَةٍ مِّمَّا
يَتَخَيَّرُونَ ﴿٢٠﴾ وَلَحْمِ طَيْرٍ مِّمَّا
يَشْتَهُونَ ﴿٢١﴾ وَحُورٌ عِينٌ ﴿٢٢﴾ كَأَمْثَالِ
اللُّؤْلُؤِ الْمَكْنُونِ ﴿٢٣﴾ جَزَاءً بِمَا كَانُوا
يَعْمَلُونَ ﴿٢٤﴾ لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا
وَلَا تَأْثِيمًا ﴿٢٥﴾ إِلَّا قِيلًا سَلَامًا سَلَامًا ﴿٢٦﴾

వనాలలో ఉంటారు. 13. వారిలో
చాలామంది తొలి కాలానికి చెందిన
వారై ఉంటారు. 14. కొద్దిమంది మాత్రం
తరువాతివారై ఉంటారు. 15. వారు
బంగారు జలతారుతో నేయబడిన
ఆసనాలపై 16. దిండ్లకు ఆనుకుని -
ఎదురెదురుగా - ఆసీనులై ఉంటారు.
17. వారి సేవలో ఎల్లకాలం బాలురు
గానే ఉండే బాలసేవకులు ఉంటారు.
18. వారు పాత్రలు, కూజాలు, గ్లాసు
లలో స్వచ్ఛమయిన మధువు నింపు
కుని ఉంటారు. 19. ఆ మధుపానం
వల్ల తలనొప్పి రావటం గానీ, బుద్ధి
తికమక పడటంగానీ జరగదు. 20.
అక్కడ వారికోసం వారు కోరుకున్న పండ్లు
ఫలాలు ఉంటాయి. 21. వారికి ఇష్ట
మయిన పిట్టల మాంసం సమర్పించ
బడుతుంది. 22. (వారి కొరకు) పెద్ద
పెద్ద కన్నులు గల సుందరీమణులు
ఉంటారు. 23. వారు సురక్షితంగా
ఉంచబడిన ముత్యాల మాదిరిగా
ఉంటారు. 24. వారు చేసుకున్న సత్కర్మ
లకు ప్రతిఫలంగా! 25. అక్కడ వారు
పనికిమాలిన మాటలుగానీ, పాప
విషయాలుగానీ వినరు. 26. ఎటు
చూసినా శాంతియుతమయిన పలుకులే
ప్రతిధ్వనిస్తూ ఉంటాయి.

---

**అస్సాబిఖూన్** అంటే సత్యం ముందుకు రాగానే వెంటనే స్వీకరించినవారు; ఏమాత్రం తాత్సారం చేయకుండా తమను తాము సత్యానికి అంకితం చేసుకున్నవారు అని భావం. అమ్మ హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కథనం ప్రకారం మహనీయ ముహమ్మద్ (సఅసం), "ప్రళయదినాన అందరికన్నా ముందు అల్లాహ్ నీడలో చోటు పొందే వారెవరో మీకు తెలుసా?" అని అడిగారు. దానికి ప్రియ సహచరులు,

'అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు' అని బదులిచ్చారు. అప్పుడాయన (స) ఇలా తెలిపారు: "వారెవరంటే, వారి ముందుకు సత్యం రాగానే దానిని వారు స్వీకరించినవారై ఉంటారు. హక్కు ఇవ్వమని అడిగినప్పుడు దానిని వారు ఇచ్చి ఉంటారు. వారు తమ స్వయం కొరకు నిర్ణయించుకున్నదే ఇతరుల కొరకు కూడా నిర్ణయించుకున్నవారై ఉంటారు."

(الذین اذا اعطوا الحق قبلوہ واذا سئلوہ بذلہ وحکموا للناس کحکمھم لانفسھم، تفسیر ابن کثیر، الجزء الرابع، صفحہ 283)

సందేశం అందిన తొలికాలంలో ఇస్లాం స్వీకరించటంలో ముందడుగు వేసిన వారికి ఇస్లాం ఒక పరిశోధన వంటిది. కనుగొనటం వంటిది. ఆ తరువాత వారి సంతతివారు దానిని వారసత్వం రూపంలో పొందుతారు. ఒక వస్తువును కనుగొన టానికి– వారసత్వంలో పొందటానికి ఎంత వ్యత్యాసం ఉంటుందో తొలివర్గానికి తరువాత వర్గానికి మధ్య కూడా అంతే వ్యత్యాసం ఉంటుంది. తరువాతి వర్గం సహజంగానే అధిక సంఖ్యలో ఉంటుంది. తొలివర్గం తక్కువ సంఖ్యలో ఉంటుంది. పరలోకంలో ద్వితీయ వర్గానికి సాధారణ బహుమానాలు లభిస్తే, ప్రథమ వర్గానికి విశిష్ఠ బహుమానాలు లభిస్తాయి.

27. ఇక కుడిపక్షంవారు; కుడిపక్షం వారు ఎటువంటి సౌభాగ్య వంతులు! 28. వారు ముళ్లులేని రేగు వృక్షాల మధ్యన ఉంటారు. 29. ఒకదానిపై ఒకటిగా పేరుకున్న అరటిగెలలు, 30. విస్తరించిన నీడలు, 31. జలప్రవాహాలు, 32. పుష్కలమైన పండ్లు ఫలాల మధ్యన వారు హాయిగా ఉంటారు. 33. అవి ఎన్నటికీ తరగనివి, ఆంక్షలు నిషేధాజ్ఞలు లేనివి. 34. (వారికోసం) ఎత్తయిన పరుపులు ఉంటాయి. 35. మేము వారిని (వారి భార్యలను) విశిష్ఠ రీతిలో ప్రభవింప జేశాము. 36. వారిని కన్యలుగానే ఉంచాము. 37. వారు (తమ భర్తలకు) మనసైనవారై, వారికి సమవయస్కులై ఉంటారు. 38. ఇవన్నీ కుడిపక్షం వారికి. 39. వీరు తొలికాలం వారిలో కూడా హెచ్చు సంఖ్యలో ఉంటారు. 40. తరు

وَاَصْحٰبُ الْيَمِيْنِ ۙ مَآ اَصْحٰبُ
الْيَمِيْنِ ﴿٢٧﴾ فِيْ سِدْرٍ مَّخْضُوْدٍ ﴿٢٨﴾ وَّ
طَلْحٍ مَّنْضُوْدٍ ﴿٢٩﴾ وَّظِلٍّ مَّمْدُوْدٍ ﴿٣٠﴾ وَّ
مَآءٍ مَّسْكُوْبٍ ﴿٣١﴾ وَّفَاكِهَةٍ كَثِيْرَةٍ ﴿٣٢﴾
لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ﴿٣٣﴾ وَّفُرُشٍ
مَّرْفُوْعَةٍ ﴿٣٤﴾ اِنَّآ اَنْشَاْنٰهُنَّ اِنْشَآءً ﴿٣٥﴾
فَجَعَلْنٰهُنَّ اَبْكَارًا ﴿٣٦﴾ عُرُبًا اَتْرَابًا ﴿٣٧﴾
لِّاَصْحٰبِ الْيَمِيْنِ ﴿٣٨﴾ ثُلَّةٌ مِّنَ
الْاَوَّلِيْنَ ﴿٣٩﴾ وَثُلَّةٌ مِّنَ الْاٰخِرِيْنَ ﴿٤٠﴾

వాతి వారిలో నుండి కూడా భారీ సంఖ్య
లోనే ఉంటారు.

---

అస్‌హాబుల్ యమీన్ (కుడి పక్షంవారు) అంటే సాధారణ స్వర్గవాసులు. విశ్వాసాలు, గుణగణాల రీత్యా సజ్జనులనబడే వారంతా ఈ కేటగిరీలో ఉంటారు. వారు విశ్వాసం (ఈమాన్) దృష్ట్యా అత్యున్నత శ్రేణికి చెందినవారు కాకపోయినప్పటికీ దైవం మరియు దైవప్రవక్త విషయంలో చిత్తశుద్ధి కలవారే. వారు తమ జీవితంలో న్యాయానికి, ధర్మానికి కట్టుబడినవారై ఉంటారు. ఈ కేటగిరీలో తొలికాలం నుండి జనులు హెచ్చు సంఖ్యలో ఉంటారు. తరువాతి కాలం నుండి కూడా ఎక్కువ సంఖ్య లోనే ఉంటారు.

41. ఇకపోతే ఎడమ పక్షంవారు; ఎడమ
పక్షంవారి దురవస్థ గురించి ఏమని
చెప్పేది!? 42. వారు అగ్నిలో
మాడుతూ, మరిగే నీటిలో ఉడుకుతూ
ఉంటారు. 43. నల్లని పొగల నీడలో
క్రుగ్గుతూ ఉంటారు. 44. అది చల్ల
దనాన్ని గానీ, ఉల్లాసాన్నిగానీ ఇవ్వదు.
45. అంతకుముందు వారంతా భోగ
భాగ్యాలను జుర్రుకున్నవారే. 46. పైగా
వారు పెద్ద పాపాల కోసం మొండిపట్టు
పట్టేవారు. 47. వారీవిధంగా అనేవారు:
'ఏమిటి, మేము మరణించి, మట్టై, ఎము
కలుగా మారిన తరువాత కూడా మళ్లీ
లేపబడతామా? 48. మా పూర్వీకుల
యిన మా తాతముత్తాతలు కూడా లేప
బడతారా?' 49. వారికి చెప్పు:
'ముందటివారు, వెనుకటివారు, 50.
అందరూ ఒక నిర్ధారిత దినపు నిర్ణీత
సమయాన సమావేశపరచబడతారు.
51. తరువాత మీరంతా ఓ మార్గభ్రష్టు
లారా! సత్యాన్ని త్రోసిపుచ్చిన వారలారా!
52. జెముడు వృక్షాన్ని తింటారు. 53.
దాంతోనే మీ కడుపు నింపుకుంటారు.
54. ఆపైన మరిగే నీరు త్రాగుతారు 55

وَاَصۡحٰبُ الشِّمَالِ ۙ مَاۤ اَصۡحٰبُ
الشِّمَالِ ؕ﴿۴۱﴾ فِىۡ سَمُوۡمٍ وَّحَمِيۡمٍ ۙ﴿۴۲﴾ وَّظِلٍّ
مِّنۡ يَّحۡمُوۡمٍ ۙ﴿۴۳﴾ لَّا بَارِدٍ وَّلَا كَرِيۡمٍ ﴿۴۴﴾
اِنَّهُمۡ كَانُوۡا قَبۡلَ ذٰلِكَ مُتۡرَفِيۡنَ ۚ﴿۴۵﴾ وَ
كَانُوۡا يُصِرُّوۡنَ عَلَى الۡحِنۡثِ
الۡعَظِيۡمِ ۚ﴿۴۶﴾ وَ كَانُوۡا يَقُوۡلُوۡنَ ۙ
اَئِذَا مِتۡنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا
لَمَبۡعُوۡثُوۡنَ ۙ﴿۴۷﴾ اَوَ اٰبَآؤُنَا
الۡاَوَّلُوۡنَ ﴿۴۸﴾ قُلۡ اِنَّ الۡاَوَّلِيۡنَ وَ
الۡاٰخِرِيۡنَ ۙ﴿۴۹﴾ لَمَجۡمُوۡعُوۡنَ ۙ اِلٰى
مِيۡقَاتِ يَوۡمٍ مَّعۡلُوۡمٍ ﴿۵۰﴾ ثُمَّ اِنَّكُمۡ اَيُّهَا
الضَّآلُّوۡنَ الۡمُكَذِّبُوۡنَ ۙ﴿۵۱﴾ لَاٰكِلُوۡنَ مِنۡ
شَجَرٍ مِّنۡ زَقُّوۡمٍ ۙ﴿۵۲﴾ فَمَالِـُٔوۡنَ مِنۡهَا
الۡبُطُوۡنَ ۚ﴿۵۳﴾ فَشٰرِبُوۡنَ عَلَيۡهِ مِنَ

الْحَمِيمِ ﴿٥٤﴾ فَشَٰرِبُونَ شُرْبَ الْهِيمِ ﴿٥٥﴾
هَٰذَا نُزُلُهُمْ يَوْمَ الدِّينِ ﴿٥٦﴾

– దప్పికగొన్న ఒంటెలు త్రాగినట్లే. 56. ఇదీ తీర్పుదినాన వారికి లభించే ఆతిథ్యం!

---

**అస్‌హాబుష్షిమాల్** (ఎడమ పక్షంవారు) అంటే నరకయాతన విధించబడు తుందని నిర్ణయించబడినవారు. ప్రపంచంలో ప్రాప్తమైన భోగభాగ్యాలు వారిని మోసపుచ్చాయి. వారు అల్లాహ్‌ను గాక ఇతర వస్తువులను తమ శ్రద్ధాసక్తులకు నిలయంగా చేసుకున్నారు. ప్రపంచంలో ఒక మనిషి వల్ల జరిగే మహాపరాధం యిదే. వారు పరలోకాన్ని బొత్తిగా విస్మరించారు. ఎన్నటికీ అది రాదని భావించారు. ఇలాంటి వారు తీర్పుదినాన శిక్షార్హులుగా ఖరారవటం ఖాయం.

نَحْنُ خَلَقْنَٰكُمْ فَلَوْلَا تُصَدِّقُونَ ﴿٥٧﴾
أَفَرَءَيْتُم مَّا تُمْنُونَ ﴿٥٨﴾ ءَأَنتُمْ
تَخْلُقُونَهُۥٓ أَمْ نَحْنُ الْخَٰلِقُونَ ﴿٥٩﴾ نَحْنُ
قَدَّرْنَا بَيْنَكُمُ الْمَوْتَ وَمَا نَحْنُ
بِمَسْبُوقِينَ ﴿٦٠﴾ عَلَىٰٓ أَن نُّبَدِّلَ
أَمْثَٰلَكُمْ وَنُنشِئَكُمْ فِى مَا لَا تَعْلَمُونَ ﴿٦١﴾
وَلَقَدْ عَلِمْتُمُ النَّشْأَةَ الْأُولَىٰ فَلَوْ
لَا تَذَكَّرُونَ ﴿٦٢﴾ أَفَرَءَيْتُم مَّا
تَحْرُثُونَ ﴿٦٣﴾ ءَأَنتُمْ تَزْرَعُونَهُۥٓ أَمْ
نَحْنُ الزَّٰرِعُونَ ﴿٦٤﴾ لَوْ نَشَآءُ لَجَعَلْنَٰهُ
حُطَٰمًا فَظَلْتُمْ تَفَكَّهُونَ ﴿٦٥﴾ إِنَّا
لَمُغْرَمُونَ ﴿٦٦﴾ بَلْ نَحْنُ مَحْرُومُونَ ﴿٦٧﴾
أَفَرَءَيْتُمُ الْمَآءَ الَّذِى تَشْرَبُونَ ﴿٦٨﴾
ءَأَنتُمْ أَنزَلْتُمُوهُ مِنَ الْمُزْنِ أَمْ نَحْنُ

57. మిమ్మల్ని పుట్టించిన వారం మేమే కదా! మరలాంటప్పుడు మీరీ సత్యాన్ని ఎందుకు ధ్రువపరచరు? 58. అదిసరే, మీరు స్ఖలించే రేతస్సును గురించి ఎన్నడయినా ఆలోచించారా? 59. దాంతో సృష్టిప్రక్రియను మొదలెట్టేది మీరా? లేక మేము సృష్టిస్తున్నామా? 60. మేము మీ మధ్యన చావును విధించాము. ఈ వ్యవహారంలో మేము అశక్తులం కాము. 61. పైగా మీ స్థానంలో మీ వంటివారిని సృష్టించి, మీరెరుగని ఆకృతిలో మిమ్మల్ని ప్రభవింపజేయటం కూడా అసంభవం ఏమీ కాదు. 62. మొదటి పుట్టుక గురించి మీకెలాగూ తెలిసిందే. మరి దానిద్వారా గుణపాఠం ఎందుకు నేర్చుకోరు? 63.మీరు నాటే వస్తువు (విత్తనం) గురించి మీరెన్నడయినా ఆలోచించారా? 64. దానిని మీరు పండిస్తున్నారా లేక దానిని పండించేది మేమా? 65. మేము గనక తలచుకుంటే దానిని తొక్కిన గడ్డి మాదిరిగా చేసివేయగలం. తరువాత మీరు మాటలతో పొద్దుపుచ్చాల్సిందే.

الْمُنْزِلُونَ ﴿٦٩﴾ لَوْ نَشَاءُ جَعَلْنَاهُ أُجَاجًا
فَلَوْلَا تَشْكُرُونَ ﴿٧٠﴾ أَفَرَأَيْتُمُ النَّارَ
الَّتِي تُورُونَ ﴿٧١﴾ أَأَنْتُمْ أَنْشَأْتُمْ
شَجَرَتَهَا أَمْ نَحْنُ الْمُنْشِئُونَ ﴿٧٢﴾ نَحْنُ
جَعَلْنَاهَا تَذْكِرَةً وَمَتَاعًا لِلْمُقْوِينَ ﴿٧٣﴾
فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيمِ ﴿٧٤﴾

66. 'మేము అప్పుల్లో కూరుకుపోయాం.
67. అసలు మా తలరాతే ఇలా ఉంది'
అంటారు. 68. మీరు త్రాగే ఆ నీరు
గురించి మీరెప్పుడయినా ఆలోచిం
చారా? 69. దానిని మేఘ మాలికల
నుండి మీరు కురిపిస్తున్నారా? లేక
దానిని కురిపించేది మేమా? 70. మేము
గనక తలచుకుంటే దానిని కటిక ఉప్పు
(నీరు)గా మార్చివేయగలం. మరలాం
టప్పుడు మీరు కృతజ్ఞులుగా ఎందుకు
మసలుకోరు? 71. మీరు మండించే
అగ్గిని గురించి మీరేనాడయినా ఆలోచిం
చారా? 72. దాని చెట్టును మీరు
పుట్టించారా? లేక దానిని పుట్టించినది
మేమా? 73. మేము దీనిని గుణపాఠ
సూచనగానూ, ప్రయాణీకులకు ఉప
యోగపడే వస్తువుగానూ చేశాము. 74.
కనుక (ఓ ప్రవక్తా!) నీవు మహోన్నతు
డగు నీ ప్రభువు నామ పవిత్రతను
కొనియాడు.

---

మాతృ గర్భం నుండి మనిషి జన్మించటం, భూమి నుండి పంటలు పండటం, వర్షం ద్వారా నీరు లభ్యమవటం, కట్టెల ద్వారా అగ్ని లభ్యమవటం – ఇవన్నీ ప్రత్యక్షంగా దైవ ప్రసాదితాలే. వీటిని పొందిన మానవుడు దైవానికి కృతజ్ఞత అర్పించాలి. వాటిని దైవకానుకలుగా భావించాలే తప్ప తన కృషి ఫలితమని భావించరాదు.

ఈ విషయంలో ఆలోచించే వారికి ఎన్నో సూచనలున్నాయి. వీటిలో ఈ జీవితంతోపాటు మరో జీవితం ఉందన్న ధ్రువీకరణ ఉంది. వీటిని ప్రసాదించినవాడు తిరిగి వీటిని తీసేసుకోగలడన్న సంకేతం కూడా ఉంది. నీరు కూడా ఒక దృష్టాంతమే. జల ఒనరులలో 98 శాతం సముద్రరూపంలో ఉంది. సముద్ర జలంలో అత్యధిక భాగం ఉప్పు అయి ఉంటుంది. దైవ మహిమ ఏమిటో తెలుసా!? సముద్రంలోని నీటి ఆవిరి పైకి ఎగిసినప్పుడు కేవలం నీరు మాత్రమే పైకి వెళ్ళి ఉప్పు క్రింద ఉండిపోతుంది. వాస్తవానికి ఉప్పును తొలగించే వర్షపు ప్రక్రియ (Desalination)

ఒక బ్రహ్మాండమైన విశ్వజనీన ప్రక్రియ. ఈ ప్రకృతి ఏర్పాటే గనక లేకుంటే సముద్రపు నీరు మాదిరిగానే నీరంతా ఉప్పు నీరుగా ఉండిపోయేది. పర్వతాలపై పేరుకున్న మంచుగానీ, నదీ నదాలలో పరవళ్లు తొక్కే నీరుగాని– ఉప్పుగా, చేదుగా ఉండేది. భూగర్భంలో నీటి ఒనరులు ఉన్నప్పటికీ మానవాళికి తియ్యని నీరు సాధించటం గగనమై పోయేది. మనిషి గనక ఈ ఒక్క విషయాన్ని గంభీరంగా ఆలోచిస్తే చాలు, అతని ఆంతర్యం దైవస్తోత్రంతో, కృతజ్ఞతా భావంతో నిండిపోతుంది.

فَلَآ أُقْسِمُ بِمَوٰقِعِ النُّجُومِ ﴿٧٥﴾ وَإِنَّهُ
لَقَسَمٌ لَّوْ تَعْلَمُونَ عَظِيمٌ ﴿٧٦﴾ إِنَّهُ
لَقُرْءَانٌ كَرِيمٌ ﴿٧٧﴾ فِى كِتَٰبٍ مَّكْنُونٍ ﴿٧٨﴾
لَّا يَمَسُّهُۥٓ إِلَّا الْمُطَهَّرُونَ ﴿٧٩﴾ تَنزِيلٌ
مِّن رَّبِّ الْعَٰلَمِينَ ﴿٨٠﴾ أَفَبِهَٰذَا الْحَدِيثِ
أَنتُم مُّدْهِنُونَ ﴿٨١﴾ وَتَجْعَلُونَ
رِزْقَكُمْ أَنَّكُمْ تُكَذِّبُونَ ﴿٨٢﴾

75. అదికాదు, నేను నక్షత్రాలు అస్తమించటంపై ప్రమాణం చేస్తున్నాను. 76. మీరు గనక తెలుసుకోగలిగితే ఇది చాలా గొప్ప ప్రమాణం. 77. నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ మహిమాన్వితమైనది. 78. అదొక సురక్షితమయిన గ్రంథంలో ఉంది. 79. పరిశుద్ధులుగా ఉన్నవారు మాత్రమే దానిని ముట్టుకుంటారు. 80. ఇది సకల లోకాల ప్రభువు తరఫున అవతరింపజేయబడినది. 81. మరైతే మీరు ఈ మహత్పూర్వకమయిన విషయం పట్ల బద్ధకం వహిస్తున్నారా? 82. మీరు దీనిని నిరాకరించటమే మీ జీవనోపాధిగా చేసుకున్నారా?

---

ఇక్కడ నక్షత్రాలు అస్తమించే స్థానం అంటే బహుశా నక్షత్రాల కక్ష్య (Orbits) కావచ్చు. విశ్వమండలంలో అసంఖ్యాకమయిన పెద్దపెద్ద నక్షత్రాలున్నాయి. అవి అత్యంత పకడ్బందీగా తమ తమ కక్ష్యల్లో పరిభ్రమిస్తున్నాయి.

ఈ సంఘటన దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. ఈ అంతరిక్ష వ్యవస్థపై యోచన చేసిన వ్యక్తి దీనిని సృష్టించిన సృష్టికర్త మన అంచనాలకు అందనంత మహోన్నతుడన్న విషయాన్ని తెలుసుకుంటాడు. అటువంటి సృష్టికర్త తరఫు నుండి వచ్చిన గ్రంథం కూడా నిశ్చయంగా ఉన్నతమయినదై ఉండాలి. నిస్సందేహంగా ఖుర్ఆన్ అటువంటి మహోన్నత గ్రంథమే.

దివ్యఖుర్ఆన్ 'లౌహె మహ్ఫూజ్' లో సురక్షితంగా ఉన్నట్లే అది దైవదూతల ద్వారా ప్రవక్త వరకూ చేరింది. నేటికీ అది అలాగే సురక్షితంగా ఉంది. ప్రాచీన కాలపు ఏ గ్రంథం కూడా ఈ మాదిరిగా, సంపూర్ణంగా సురక్షితంగా లేదు. ఈ

ఒక్క విషయం చాలు, అది మహోన్నత గ్రంథం అనటానికి! అటువంటి గ్రంథం ద్వారా కూడా మార్గదర్శనం పొందని వ్యక్తి అభాగ్యం గురించి ఏమని చెప్పేది!?

83. కాకపోతే ఏమిటి? (గుండెలోని)
ప్రాణం గొంతుదాకా వచ్చేసినపుడు, 84.
ఆ సమయంలో మీరు చూస్తూ ఉంటారు.
85. అప్పుడు మేము మీకన్నా ఆ (మర
ణించే) వ్యక్తికి సమీపంలో ఉంటాము.
కాని మీరు చూడలేరు. 86. మీరే గనక
ఒకరి ఆదేశానికి తలఒగ్గి ఉండక
పోతే... 87.మీరు ఆ (పోయే) ప్రాణాన్ని
తిరిగి రప్పించుకోరెందుకు? మీరు సత్య
వంతులే అయితే(ఈ పనిచేసి చూపండి).
88. ఒకవేళ ఆ వ్యక్తి సామీప్యం పొందిన
వాడై ఉంటే 89. అతని కోసం సుఖ
సౌఖ్యాలు, ఉత్తమ జీవనోపాధి, అను
గ్రహంతో నిండిన తోట ఉంటుంది. 90.
ఒకవేళ అతను కుడిపక్షంలోని వాడై
ఉంటే 91. 'నీకు శాంతి కలుగుగాక!
నీవు కుడిపక్షంలోని వాడవు' (అని అన
బడుతుంది).92. ఒకవేళ అతను సత్యాన్ని
ఖండించి, మార్గభ్రష్టుల్లో చేరి ఉన్న
వాడైతే, 93. మరిగే నీటితో అతనికి
అతిథి సత్కారం చేయబడుతుంది. 94.
అతను నరకానికి ఆహుతి కావలసి
ఉంటుంది. 95. నిశ్చయంగా ఇది
తిరుగులేని సత్యం. 96. కనుక నీవు
మహోన్నతుడగు నీ ప్రభువు నామ
పవిత్రతను కొనియాడు.

فَلَوْلَآ اِذَا بَلَغَتِ الْحُلْقُوْمَ ﴿٨٣﴾ وَاَنْتُمْ
حِيْنَئِذٍ تَنْظُرُوْنَ ﴿٨٤﴾ وَنَحْنُ اَقْرَبُ
اِلَيْهِ مِنْكُمْ وَلٰكِنْ لَّا تُبْصِرُوْنَ ﴿٨٥﴾ فَلَوْ
لَآ اِنْ كُنْتُمْ غَيْرَ مَدِيْنِيْنَ ﴿٨٦﴾
تَرْجِعُوْنَهَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٨٧﴾ فَاَمَّآ
اِنْ كَانَ مِنَ الْمُقَرَّبِيْنَ ﴿٨٨﴾ فَرَوْحٌ وَّ
رَيْحَانٌ ۙ وَّجَنَّتُ نَعِيْمٍ ﴿٨٩﴾ وَاَمَّآ اِنْ
كَانَ مِنْ اَصْحٰبِ الْيَمِيْنِ ﴿٩٠﴾ فَسَلٰمٌ لَّكَ
مِنْ اَصْحٰبِ الْيَمِيْنِ ﴿٩١﴾ وَاَمَّآ اِنْ كَانَ
مِنَ الْمُكَذِّبِيْنَ الضَّآلِّيْنَ ﴿٩٢﴾ فَنُزُلٌ
مِّنْ حَمِيْمٍ ﴿٩٣﴾ وَّتَصْلِيَةُ جَحِيْمٍ ﴿٩٤﴾ اِنَّ
هٰذَا لَهُوَ حَقُّ الْيَقِيْنِ ﴿٩٥﴾ فَسَبِّحْ بِاسْمِ
رَبِّكَ الْعَظِيْمِ ﴿٩٦﴾ ع

---

దైవశక్తి ముందు మనిషి నిస్సహాయుడు, అశక్తుడు అనటానికి తిరుగులేని రుజువు మరణం. ప్రతి మనిషీ ఒక నిర్ధారిత సమయంలో మృత్యువు ఒడిలోకి జారుకుంటాడు. అతన్ని మరణదూత నుండి రక్షించేవాడెవడూ లేడు. అలాంటప్పుడు

మనిషి అన్నిటికన్నా ఎక్కువగా మరణానంతరం ఎదుర్కోబోయే సమస్యను గురించి ఆలోచించాలి. మరణానికి పూర్వం ఉన్న జీవితంలో ఎవరయితే స్వర్గానికి చేర్చే కర్మలు చేసుకున్నారో వారికి మరణానంతర జీవితంలో స్వర్గం లభిస్తుంది. దీనికి భిన్నంగా ఎవరయితే ప్రపంచంలో దేవుని నుండి దూరంగా ఉన్నారో, వారు పరలోకంలో కూడా దైవకారుణ్యానికి దూరంగా ఉంచబడతారు. వారి ఆతిథ్యం కొరకు అక్కడ మరిగే (వేడి) నీళ్ళు ఉంటాయి. వారు నివసించటానికీ అక్కడ అగ్ని లోకం ఉంటుంది.

# 57. అల్ హదీద్

## (ఇనుము)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భువన గగనాలలో ఉన్న ప్రతిదీ
అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ
ఉన్నది. ఆయన గొప్ప శక్తిమంతుడు,
వివేకవంతుడు. 2. భూమ్యాకాశాల
సార్వభౌమత్వం ఆయనదే. ఆయనే
బ్రతికిస్తున్నాడు, ఆయనే చంపుతున్నాడు.
ఆయన ఏదయినాసరే చేయగల
సమర్థుడు. 3. ఆయనే తొలివాడు, తుది
వాడు. ఆయనే బాహ్యం, నిగూఢం.
ఆయన ప్రతిదీ తెలిసినవాడు. 4.
ఆయనే భూమ్యాకాశాలను కేవలం ఆరు
రోజులలో సృష్టించాడు. తరువాత
ఆయన సింహాసనాన్ని అధిష్టించాడు.
భూమి లోపలికి పోయేదీ, దానినుండి
వెలికి వచ్చేది, ఆకాశం నుండి దిగేది,
దానిలోనికి ఎగబ్రాకేది – అంతా ఆయ
నకు తెలుసు. మీరెక్కడ ఉన్నాసరే ఆయన
మీతోనే ఉంటాడు. మీరు చేసేదంతా
అల్లాహ్ చూస్తున్నాడు. 5. భూమ్యా
కాశాల సార్వభౌమత్వం ఆయనదే.
సమస్త వ్యవహారాలు అల్లాహ్ వైపునకే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَ
هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ① لَهٗ مُلْكُ
السَّمٰوٰتِ وَ الْاَرْضِ ۚ يُحْيٖ
وَيُمِيْتُ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ②
هُوَ الْاَوَّلُ وَالْاٰخِرُ وَالظَّاهِرُ وَ
الْبَاطِنُ ۚ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ③ هُوَ
الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَ الْاَرْضَ فِيْ
سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۗ
يَعْلَمُ مَا يَلِجُ فِي الْاَرْضِ وَمَا يَخْرُجُ
مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَآءِ وَمَا يَعْرُجُ
فِيْهَا ۗ وَهُوَ مَعَكُمْ اَيْنَ مَا كُنْتُمْ ۗ وَ
اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ④ لَهٗ مُلْكُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَاِلَى اللّٰهِ

మరల్చబడతాయి. 6. ఆయనే రాత్రిని పగటిలోనికి జొప్పిస్తున్నాడు, పగటిని రాత్రి లోనికి జొప్పిస్తున్నాడు. ఆయన అంతర్యాల్లోని గుట్టును కూడా ఎరిగిన వాడు.

تُرْجَعُ الْأُمُورُ ۝٥ يُولِجُ اللَّيْلَ فِي
النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ ۚ وَهُوَ
عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ۝٦

---

ఈ జగతి నిశ్శబ్ద భాషలో తన సృష్టికర్త గుణగణాల గురించి ఇచ్చే సమాచారమే దివ్యఖుర్ఆన్‌లో వాక్యాల రూపంలో విశదీకరించబడింది. ఇక్కడ ఒక వస్తువు ప్రస్ఫుటమైనప్పుడు అది క్రియాత్మక భాషలో చెబుతుంది– తనను ప్రస్ఫుటం చేసినవాడున్నాడని. ఆ వస్తువు అంతమైనప్పుడు కూడా తనను అంత మొందించిన వాడొకడున్నాడని క్రియాత్మకంగా చాటి చెబుతుంది. యదార్థానికి ఈ జగతి దేవుని క్రియాత్మక కీర్తన అయితే ఖుర్ఆన్ దేవుని వాక్యాల స్తుతిగీతిక.

7. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించండి. ఆయన మీకు ధర్మకర్తగా చేసిన సొమ్ములో నుండి ఖర్చుపెట్టండి. మీలో విశ్వసించి, దానరూపేణా ఖర్చుపెట్టిన వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది. 8. అసలు మీకేమయింది? మీరు అల్లాహ్‌ను విశ్వసించరేమిటి? మీ ప్రభువును విశ్వసించండి అంటూ దైవప్రవక్త ఖుద్దుగా మీకు పిలుపు ఇస్తున్నాడు. మీరు విశ్వాసులే అయితే ఆయన మీనుండి వాగ్దానం కూడా తీసుకున్నాడు. 9. ఆయనే తన దాసునిపై స్పష్టమయిన సూచనలను అవతరింపజేస్తున్నాడు – మిమ్మల్ని కటిక చీకట్ల నుండి వెలికితీసి కాంతి రేఖల వైపు తీసుకురావాలని! నిశ్చయంగా అల్లాహ్ మీ యెడల మృదుస్వభావి, దయాశీలుడు. 10. అసలు మీకేమయింది? మీరు దైవమార్గంలో ఎందుకు ఖర్చు చేయరు? యదార్థానికి భూమ్యాకాశాలన్నీ చివరకు దైవమార్గంలోనే పోతాయి. మీలో ఎవరు విజయానంతరం పోరా

آمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَأَنفِقُوا مِمَّا
جَعَلَكُم مُّسْتَخْلَفِينَ فِيهِ ۖ فَالَّذِينَ
آمَنُوا مِنكُمْ وَأَنفَقُوا لَهُمْ أَجْرٌ كَبِيرٌ ۝٧
وَمَا لَكُمْ لَا تُؤْمِنُونَ بِاللَّهِ ۙ وَالرَّسُولُ
يَدْعُوكُمْ لِتُؤْمِنُوا بِرَبِّكُمْ وَقَدْ أَخَذَ
مِيثَاقَكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ۝٨ هُوَ
الَّذِي يُنَزِّلُ عَلَىٰ عَبْدِهِ آيَاتٍ بَيِّنَاتٍ
لِّيُخْرِجَكُم مِّنَ الظُّلُمَاتِ إِلَى النُّورِ ۚ
وَإِنَّ اللَّهَ بِكُمْ لَرَءُوفٌ رَّحِيمٌ ۝٩ وَمَا
لَكُمْ أَلَّا تُنفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلِلَّهِ
مِيرَاثُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ لَا
يَسْتَوِي مِنكُم مَّنْ أَنفَقَ مِن قَبْلِ

డారో, ఖర్చుపెట్టారో వారు విజయానికి పూర్వం ఖర్చుపెట్టిన వారితో, పోరాడిన వారితో సమానులు కాలేరు. విజయానికి పూర్వం పోరాడిన, ఖర్చుపెట్టినవారి అంతస్తే గొప్పది. అయితే అల్లాహ్ మాత్రం అందరికీ మేలు చేస్తానని వాగ్దానం చేశాడు. మీరు చేసేదంతా అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉంది.

الْفَتْحِ وَقٰتَلَ ۭ اُولٰۗىِٕكَ اَعْظَمُ دَرَجَةً
مِّنَ الَّذِيْنَ اَنْفَقُوْا مِنْۢ بَعْدُ وَقٰتَلُوْا ۭ
وَكُلًّا وَّعَدَ اللّٰهُ الْحُسْنٰى ۭ وَاللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرٌ ⑩ ع

---

ఇస్లాం సందేశం ఆవిర్భవించినప్పుడు, అది తొలి దశలో 'స్పష్టమయిన ఆధారాల'పై నిలబడి ఉంటుంది. రెండవ దశలో 'విజయం' లభిస్తుంది. ప్రథమ దశలో కేవలం ఆధారాలు, నిదర్శనాల స్థాయిలో ఒక వస్తువు కొరకు త్యాగం చేయటానికి ముందుకు వచ్చే అభిమాన ధనులుంటారు. కాని తరువాత ఇస్లాంకు 'విజయం' వరించినప్పుడు ప్రతి వ్యక్తీ దాని ఔన్నత్యాన్ని చూసుకుంటాడు. ప్రతి ఒక్కడూ దాని కొరకు తన ధన ప్రాణాలను అర్పించటానికి సిద్ధమవుతాడు.

తొలి కాలంలో ఇస్లాం కొరకు ఖర్చు చేసేవాడు ఏకపక్షంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. కాగా; తదుపరి కాలంలో మనిషి ఎంత ఖర్చు పెట్టినా, దానికంటే ఎక్కువే వివిధ రూపాల్లో దాని బహుమానం ఈ ప్రపంచంలోనే పొందుతాడు. ఈ కారణంగానే ఇరువురి స్థాయి అల్లాహ్ దృష్టిలో సమానం కాజాలదు.

11. అల్లాహ్‌కు అత్యుత్తమ రుణం ఇచ్చేవాడెవడు? – దానిని ఆయన ఎన్నో రెట్లు పెంచి అతనికి ఇవ్వటానికి! అతని కొరకు గౌరవప్రదమైన ప్రతిఫలం ఉంటుంది. 12. ఆ రోజు నీవు విశ్వాసులయిన పురుషులను, విశ్వాసులయిన స్త్రీలను చూస్తావు! వారి వెలుగు వారికి ముందు, వారికి కుడి వైపు ప్రసరిస్తూ ఉంటుంది – 'ఈ రోజు మీకు దిగువన కాలువలు ప్రవహించే స్వర్గవనాల శుభవార్త ఇవ్వబడుతోంది. ఇందులో మీరు కలకాలం ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం!' 13. ఆ రోజు కపటులైన స్త్రీ పురుషులు విశ్వాసులతో 'కాస్త మాకూ అవకాశం కల్పించండి! మేము కూడా

مَنْ ذَا الَّذِيْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا
فَيُضٰعِفَهٗ لَهٗ وَلَهٗٓ اَجْرٌ كَرِيْمٌ ⑪ يَوْمَ
تَرَى الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ يَسْعٰى
نُوْرُهُمْ بَيْنَ اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ
بُشْرٰىكُمُ الْيَوْمَ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ۭ ذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ⑫ يَوْمَ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَ
الْمُنٰفِقٰتُ لِلَّذِيْنَ اٰمَنُوا انْظُرُوْنَا

نَقْتَبِسْ مِنْ نُّوْرِكُمْ ۚ قِيْلَ ارْجِعُوْا
وَرَآءَكُمْ فَالْتَمِسُوْا نُوْرًا ۗ فَضُرِبَ
بَيْنَهُمْ بِسُوْرٍ لَّهٗ بَابٌ ۗ بَاطِنُهٗ فِيْهِ
الرَّحْمَةُ وَظَاهِرُهٗ مِنْ قِبَلِهِ
الْعَذَابُ ﴿١٣﴾ يُنَادُوْنَهُمْ اَلَمْ نَكُنْ
مَّعَكُمْ ۗ قَالُوْا بَلٰى وَلٰكِنَّكُمْ فَتَنْتُمْ
اَنْفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ وَغَرَّتْكُمُ
الْاَمَانِيُّ حَتّٰى جَآءَ اَمْرُ اللّٰهِ وَغَرَّكُمْ
بِاللّٰهِ الْغَرُوْرُ ﴿١٤﴾ فَالْيَوْمَ لَا يُؤْخَذُ
مِنْكُمْ فِدْيَةٌ وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ۗ
مَاْوٰىكُمُ النَّارُ ۗ هِيَ مَوْلٰىكُمْ ۗ وَبِئْسَ
الْمَصِيْرُ ﴿١٥﴾

మీ వెలుగు ద్వారా లాభం పొందుతాము' అనంటారు. 'మీరు వెనక్కి తిరిగి వెళ్ళండి. వెలుతురును అక్కడే వెతుక్కోండి' అని వారితో అనబడుతుంది. తరువాత వారి మధ్యన ఒక గోడ నిలబెట్టబడుతుంది. అందులో ఒక ద్వారం ఉంటుంది. ఆ ద్వారం లోపల కారుణ్యముండగా, వెలుపల యాతన ఉంటుంది.
14. వారు వీరినుద్దేశ్యించి కేకలేస్తారు: 'ఏమిటి, మేము మీతోనే ఉండలేదా?' దానికి సమాధానంగా వీరు ఇలా అంటారు: 'మీరు మాతో ఉన్న విషయం నిజమే. కాని మిమ్మల్ని మీరు వంచించుకున్నారు. (మాపై ఆపదలు రావాలని) ఎదురు చూశారు. సంశయంలో పడి ఊగిస లాడారు. మీ బూటకపు ఆశలే మిమ్మల్ని మోసగించాయి. కడకు అల్లాహ్ తీర్పు రానే వచ్చింది. ఆ మహా మోసగాడు (షైతాన్) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసగించాడు.'
15. కాబట్టి ఈ రోజు మీ నుండిగానీ, తిరస్కారానికి ఒడిగట్టిన వారి నుండి గానీ ఎలాంటి నష్టపరిహారం స్వీకరించబడదు. నరకాగ్నే మీ నివాసం. అదే ఇక మీ నేస్తం. అది ఎంతో చెడ్డ గమ్యస్థానం.

---

సత్యధర్మమైన ఇస్లాం సమాజంలో అపరిచితంగా ఉన్నప్పుడు ఇస్లాం వైపునకు ముందడుగు వేయటం అంటే ఏరికోరి కష్టాన్ని కొని తెచ్చుకోవటమే. ఎందుకంటే ఆ సమయంలో ఇస్లాం వాస్తవికతపై అపార్థాల మబ్బులు ఆవరించి ఉంటాయి. ఆ సమయంలో ఇస్లాం కొరకు ఖర్చు పెట్టడమంటే నమ్మకం లేని వారికి రుణం ఇవ్వటమే. సందేహాలు, సంశయాలు నలువైపుల నుండీ జన బాహుళ్యాన్ని చుట్టుముట్టి ఉంటాయి. దేవుని వాగ్దానాలకు ప్రతిగా ప్రజలకు తమ కళ్ల ముందున్న ప్రయోజనాలే నిశ్చయమనిపిస్తుంటాయి. అలాంటి సమయంలో తమ ధన ప్రాణాలను ఇస్లాం కొరకు అర్పించటమంటే ఆషామాషీ వ్యవహారం కాదు. దాని కొరకు వజ్ర సంకల్పం

ఉండాలి. త్యాగభావన ఉండాలి. విజ్ఞత, వివేచన, దూరదృష్టి కలవాడు మాత్రమే అలాంటి పరిస్థితిలో ధైర్యంతో ముందడుగు వేస్తాడు.

ప్రపంచంలో ఈ దూరదృష్టిని నిరూపించుకున్న వారి దూరదృష్టి ప్రళయదినాన వారి కొరకు వెలుగుగా రూపొందుతుంది. ఆ వెలుగులో వారు తమ పయనంలోని కీలక మలుపులను దాటి ముందుకు పోగలరు. ప్రపంచంలో వారికి మార్గదర్శకత్వం వహించిన వారి మనోనేత్రం పరలోకంలో కూడా దైవసహాయంతో వారికి మార్గదర్శిని అవుతుంది.

16. ఏమిటి, విశ్వసించిన వారి హృదయాలు దైవోపదేశం ముందు, ఆయన అవతరింపజేసిన సత్యం ముందు మెత్తబడి, వినమ్రతతో వంగే సమయం ఇంకా ఆసన్నం కాలేదా? వీరు తమకు పూర్వం గ్రంథం వొసగబడిన వారి మాదిరిగా కారాదు సుమా! వారిపై ఒక సుదీర్ఘ కాలం గడిచేసరికి వారి హృదయాలు కఠినమైపోయాయి. వారిలో చాలామంది అవిధేయులే.
17. తెలుసుకోండి! నిశ్చయంగా అల్లాహ్యే భూమి మృతి చెందిన మీదట దానికి జీవం పోస్తున్నాడు. మేము మా సూచనలను మీకు సుబోధకం చేస్తున్నాము – మీరు అర్థం చేసుకోవాలని!

أَلَمْ يَأْنِ لِلَّذِينَ آمَنُوا أَنْ تَخْشَعَ
قُلُوبُهُمْ لِذِكْرِ اللَّهِ وَمَا نَزَلَ مِنَ
الْحَقِّ وَلَا يَكُونُوا كَالَّذِينَ أُوتُوا
الْكِتَابَ مِنْ قَبْلُ فَطَالَ عَلَيْهِمُ الْأَمَدُ
فَقَسَتْ قُلُوبُهُمْ وَكَثِيرٌ مِنْهُمْ
فَاسِقُونَ ﴿١٦﴾ اعْلَمُوا أَنَّ اللَّهَ يُحْيِي
الْأَرْضَ بَعْدَ مَوْتِهَا قَدْ بَيَّنَّا لَكُمُ
الْآيَاتِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٧﴾

---

ఈ సూక్తులు అవతరించే నాటికి ఇస్లాం ఒక భౌతిక శక్తిగా రూపొందలేదు. అయినప్పటికీ ఆధారాలు, హెచ్చరికల శక్తి అప్పటికే ఇస్లాంను వెన్నంటి ఉండేది. అలాంటి సమయంలో ఆధారాల శక్తిని ఊహించలేని వానికి హెచ్చరికలు మేల్కొల్ప లేవు. అతను తన క్రియాత్మక వైఖరి ద్వారా భావదారిద్ర్యానికి గురై ఉన్నానని నిరూపించుకుంటున్నాడు. నేల నీటిని పీల్చుకున్న తర్వాత అందులో నవజీవనం, నూతనోత్తేజం వస్తుంది. మరలాంటప్పుడు మనిషి స్పష్టమయిన ఆధారాలను విని కూడా మేల్కొనకపోతే అదెంత విచిత్రమో ఆలోచించండి!

18. నిశ్చయంగా దానధర్మాలు చేసే పురుషులు, దానధర్మాలు చేసే స్త్రీలు,

إِنَّ الْمُصَّدِّقِينَ وَالْمُصَّدِّقَاتِ وَأَقْرَضُوا

అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవారు – అది వారి కొరకు పెంచబడుతుంది. వారి కొరకు గౌరవప్రదమైన ప్రతిఫలం ఉంటుంది. 19.మరెవరయితే అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను నమ్మి నడుచుకుంటారో, అలాంటివారే తమ ప్రభువు సన్నిధిలో సచ్చీలురు, సత్యసాక్షులు. వారి కొరకు వారి ప్రతిఫలంతో పాటు, వారి జ్యోతి ఉంటుంది. మరెవరయితే తిరస్కార వైఖరికి ఒడిగట్టి, మా సూచనలను అసత్య మంటూ త్రోసిపుచ్చారో – అలాంటివారే నరకవాసులు.

اللّٰهَ قَرْضًا حَسَنًا يُّضٰعَفُ لَهُمْ وَ لَهُمْ
اَجْرٌ كَرِيْمٌ ﴿١٨﴾ وَالَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَ
رُسُلِهٖۤ اُولٰٓئِكَ هُمُ الصِّدِّيْقُوْنَ ۖ وَ
الشُّهَدَآءُ عِنْدَ رَبِّهِمْ ؕ لَهُمْ اَجْرُهُمْ
وَنُوْرُهُمْ ؕ وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا
بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَحِيْمِ ﴿١٩﴾ ع ١٨

---

దైవప్రసన్నత కోసం ఇతరులకు ధనం ఇవ్వటం, ధర్మోన్నతి కొరకు ఖర్చు పెట్టడం చాలా గొప్ప కార్యం. ఈ విధంగా ఖర్చు పెట్టిన స్త్రీ పురుషులు తమ విశ్వాసాన్ని (ఈమాన్‌ను) రుజువు చేసుకున్నారు. మరో విధంగా చెప్పాలంటే, వారు సత్యానికి విరుద్ధంగా సందేహాలు ఆవరించి ఉన్నప్పుడు సత్యాన్ని తిలకించారు. అందుకే వారి ఈ ఆచరణ పరలోకంలో వారి కొరకు జ్యోతిగా మారుతుంది. వారు దైవ నిదర్శనాలను విశ్వసించిన వారుగా ఖరారవుతారు. వారికి దేవునిసాక్షి అన్న హోదా ఇవ్వబడుతుంది. అంటే పరలోక న్యాయస్థానంలో ప్రజల స్థితిగతులను వివరించేవాడన్నమాట!

20. తెలుసుకోండి! ఈ ప్రాపంచిక జీవితం ఓ ఆట, ఓ తమాషా, అలంకారం, పరస్పరం గర్వపడటం, సిరి సంపదలలో, సంతానం విషయంలో ఒండొకరిని మించిపోవాలనే పేరాశ మాత్రమే. దీని ఉపమానం వర్షపు నీరు వంటిది. దాంతో మొలకెత్తిన పంట రైతులను ఆహ్లాదపరుస్తుంది. తరువాత అది ఎండిపోతుంది. ఆ తరువాత అది నీకు పసుపుపచ్చగా కానవస్తుంది. దరిమిలా అది పొట్టు పొట్టుగా అయిపోతుంది. పరలోకంలో కఠిన శిక్ష

اِعْلَمُوْٓا اَنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ
وَّ زِيْنَةٌ وَّتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِى
الْاَمْوَالِ وَالْاَوْلَادِ ؕ كَمَثَلِ غَيْثٍ
اَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهٗ ثُمَّ يَهِيْجُ فَتَرٰىهُ
مُصْفَرًّا ثُمَّ يَكُوْنُ حُطٰمًا ؕ وَ فِى
الْاٰخِرَةِ عَذَابٌ شَدِيْدٌ ۙ وَّمَغْفِرَةٌ

مِّنَ اللّٰهِ وَ رِضْوَانٌ ؕ وَ مَا الْحَيٰوةُ
الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ ﴿۲۰﴾ سَابِقُوْٓا
اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ وَ جَنَّةٍ عَرْضُهَا
كَعَرْضِ السَّمَآءِ وَ الْاَرْضِ ۙ اُعِدَّتْ
لِلَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَ رُسُلِهٖ ؕ ذٰلِكَ
فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَ اللّٰهُ
ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿۲۱﴾

ఉంటుంది. అల్లాహ్ తరఫున క్షమాపణ, ఆయన ప్రసన్నత కూడా ఉంటుంది. ఈ ప్రాపంచిక జీవితం మోసపుచ్చే సామగ్రి తప్ప మరేమీ కాదు. 21. మీ ప్రభువు క్షమాపణ వైపునకు పరుగెత్తండి – ఇంకా ఆ స్వర్గం వైపునకు! దాని వెడల్పు భూమ్యాకాశాలంత విశాలమైనది. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించిన వారి కొరకు అది సిద్ధం చేయబడింది. ఇది అల్లాహ్ అనుగ్రహం. దీనిని ఆయన తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు.

---

ప్రపంచంలో అల్లాహ్ పరలోకపు ఉదాహరణలను నెలకొల్పాడు. వాటిలో ఒకటి పంట పొలం. పొలం నీటిని గ్రహించి మొక్కలను మొలకెత్తించినప్పుడు కొన్ని రోజులపాటు పచ్చగా కళకళ లాడుతుంది. కాని చాలా తొందరగానే వేడి గాలులు వీస్తాయి. పచ్చదనమంతా అంతమైపోతుంది. ఆ తరువాత దానిని కోసి తొక్కుగా చేయటం జరుగుతుంది.

ప్రాపంచిక ప్రాభవం కూడా ఇంతే. అది మూన్నాళ్ళ ముచ్చటే. మనిషి ప్రాపంచిక వైభవాన్ని చూసి మోసపోతాడు. అదే సర్వస్వం అనుకుంటాడు. కాని ఆ తర్వాత అతను దేవుని వైపునకు మరల్చబడినప్పుడు, ప్రాపంచిక ప్రాభవానికి ఎలాంటి విలువలేదన్న సత్యాన్ని తెలుసుకుంటాడు.

مَآ اَصَابَ مِنْ مُّصِيْبَةٍ فِى الْاَرْضِ وَ لَا
فِيْٓ اَنْفُسِكُمْ اِلَّا فِيْ كِتٰبٍ مِّنْ قَبْلِ اَنْ
نَّبْرَاَهَا ؕ اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿۲۲﴾
لِّكَيْلَا تَاْسَوْا عَلٰى مَا فَاتَكُمْ وَ لَا تَفْرَحُوْا
بِمَآ اٰتٰىكُمْ ؕ وَ اللّٰهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ

22. ఏ విపత్తు అయినాసరే – అది భువిలో వచ్చినదయినా, మీ ప్రాణాల మీదికి వచ్చినదయినా, మేము దానిని సృష్టించక ముందే – అదొక గ్రంథంలో వ్రాయబడి ఉంది. నిశ్చయంగా ఇది అల్లాహ్‌కు చాలా తేలిక. 23. పోగొట్టుకున్న దానిపై మీరు దుఃఖించకుండా ఉండాలని, ఆయన మీకు ప్రసాదించిన దానిపై మీరు గర్వంతో ఉబ్బిపోకుండా ఉండాలని (మీకు ఇదంతా అవగతం

فَخُورٍ ﴿٢٣﴾ الَّذِينَ يَبْخَلُونَ وَ
يَأْمُرُونَ النَّاسَ بِالْبُخْلِ ۗ وَمَنْ
يَتَوَلَّ فَإِنَّ اللَّهَ هُوَ الْغَنِيُّ الْحَمِيدُ ﴿٢٤﴾

చేయబడింది). అల్లాహ్ మిడిసిపడే వాడినిగానీ, డాంబికాలు చెప్పుకునే వాడినిగానీ ఎంతమాత్రం ఇష్టపడడు.
24. వారి నైజం ఎటువంటిదంటే, వారు స్వయంగా పరమ పీనాసులుగా ప్రవర్తిం చినది గాక ఇతరులకు కూడా పిసినారి తనం గురించి పురికొల్పుతారు. మరెవ డయినా వైముఖ్య ధోరణిని ప్రదర్శిస్తే, అల్లాహ్ నిరపేక్షాపరుడు, స్తవనీయుడు.

---

ప్రపంచంలో ఏదయినా ప్రాప్తించినా, ఏదయినా వస్తువు లాక్కోబడినా – ఇవి రెండూ పరీక్షించే నిమిత్తమే. ఏ వ్యక్తి తన పరీక్షా పత్రాన్ని ఏ రూపంలో ఇవ్వాలో దేవుడు ముందుగానే నిర్ధారించాడు. మనిషి చూడవలసింది తనకు ఏం లభించింది? తన నుండి ఏం లాక్కోబడిందనేది కాదు, తాను ఏ సందర్భంలో ఎలా స్పందించాడో అతను చూసుకోవాలి. సరైన, సకారాత్మకమయిన స్పందన ఏమిటంటే, మనిషి తానేదయినా పోగొట్టుకున్నప్పుడు మనోవేదనకు గురికాకూడదు. తనకేమైనా ప్రాప్తించినప్పుడు మిడిసిపడరాదు, గర్వాహంకారం ప్రదర్శించకూడదు.

لَقَدْ أَرْسَلْنَا رُسُلَنَا بِالْبَيِّنٰتِ
وَأَنْزَلْنَا مَعَهُمُ الْكِتٰبَ وَالْمِيزَانَ
لِيَقُومَ النَّاسُ بِالْقِسْطِ ۚ وَأَنْزَلْنَا
الْحَدِيدَ فِيهِ بَأْسٌ شَدِيدٌ وَّمَنَافِعُ
لِلنَّاسِ وَلِيَعْلَمَ اللَّهُ مَنْ يَّنْصُرُهُ وَ
رُسُلَهُ بِالْغَيْبِ ۚ إِنَّ اللَّهَ قَوِيٌّ عَزِيزٌ ﴿٢٥﴾ ع

25. యదార్థానికి మేము మా ప్రవక్త లను నిదర్శనాలతో సహా పంపించాము. వారితోపాటు గ్రంథాన్ని, త్రాసును కూడా అవతరింపజేశాము– ప్రజలు న్యాయంపై స్థిరంగా ఉండాలని! ఇంకా మేము ఇను మును అవతరింపజేశాము. అందులో చాలా శక్తి ఉంది. ప్రజల కొరకు ప్రయో జనాలు కూడా ఉన్నాయి. చూడకుండానే తనకు, తన ప్రవక్తలకు తోడ్పడే వారెవరో తెలుసు కోవాలని అల్లాహ్ ఇదంతా చేశాడు. అల్లాహ్ మహా బలవంతుడు, ఆధిక్యత కలవాడు.

ధర్మం (దీన్)లో రెండు విషయాలు వాంఛనీయమైనవి. ఒకటి : ధర్మావలంబన. రెండు : ధర్మానికి సమర్థన. త్రాసు ఒక విధంగా ధర్మావలంబనకు ప్రతిరూపం వంటిది. త్రాసులో ఏ వస్తువు హెచ్చుతగ్గుల్లో ఉన్నా వెంటనే తెలిసిపోతుంది. అలాగే దైవగ్రంథం కూడా సత్యం, న్యాయం అనే త్రాసు. కనుక ప్రజలు తమ

కర్మలను, దైవ గ్రంథమనే ప్రమాణనికషంపై పరికించి, తమ కర్మలు సమంజసంగా ఉన్నాయో లేదో చూసుకుంటూ ఉండాలి.

అలాగే ఇనుము ధర్మసమర్థనకు సంకేతప్రాయం వంటిది. ధార్మికంగా మనిషికి ఏ వ్యవహారం ఎదురయినా అతను ఉక్కు మనిషి మాదిరిగా స్థిరత్వాన్ని ప్రదర్శించాలి. మొక్కవోని సాహసం చూపాలి. తద్వారా ధర్మాన్ని రక్షించాలి.

26. ఇంకా మేము నూహ్‌ను, ఇబ్రాహీమును పంపాము. వారి సంతతిలో ప్రవక్తాపదవిని, గ్రంథాన్ని ఉంచాము. వారిలో కొందరు సన్మార్గంపై ఉండగా, చాలామంది అవిధేయులుగా ఉన్నారు.
27. వారి అడుగుజాడల లోనే మేము మా ప్రవక్తలను పంపుతూ పోయాము. వారి వెనుకే మర్యమ్ కుమారుడగు ఈసాను కూడా పంపాము. మేమతనికి ఇంజీలును ప్రసాదించాము. అతనిని అనుసరించిన వారి హృదయాలలో మేము వాత్సల్యాన్ని, దయార్ద్రతను పొందుపరిచాము. సన్యాసత్వాన్ని వారంతట వారే మొదలెట్టారు. మేమైతే దానిని వారిపై వ్రాసిపెట్టలేదు. అయితే వారు దైవప్రసన్నతను బడసే ఉద్దేశంతో సన్యాసత్వాన్ని అవలంబించారు. కాని దానికి ఖచ్చితంగా కట్టుబడి ఉండలేక పోయారు. తరువాత వారిలో విశ్వసించిన వారికి మేము వారి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. అయితే వారిలో అత్యధికులు మాత్రం అవిధేయులే.

وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا وَّ اِبْرٰهِيْمَ وَ
جَعَلْنَا فِيْ ذُرِّيَّتِهِمَا النُّبُوَّةَ وَالْكِتٰبَ
فَمِنْهُمْ مُّهْتَدٍ ۚ وَ كَثِيْرٌ مِّنْهُمْ
فٰسِقُوْنَ ۝٢٦ ثُمَّ قَفَّيْنَا عَلٰٓى اٰثَارِهِمْ
بِرُسُلِنَا وَ قَفَّيْنَا بِعِيْسَى ابْنِ مَرْيَمَ
وَاٰتَيْنٰهُ الْاِنْجِيْلَ ۙ وَ جَعَلْنَا فِيْ قُلُوْبِ
الَّذِيْنَ اتَّبَعُوْهُ رَاْفَةً وَّ رَحْمَةً ؕ وَ
رَهْبَانِيَّةَ ۨ ابْتَدَعُوْهَا مَا كَتَبْنٰهَا
عَلَيْهِمْ اِلَّا ابْتِغَآءَ رِضْوَانِ اللّٰهِ فَمَا
رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۚ فَاٰتَيْنَا الَّذِيْنَ
اٰمَنُوْا مِنْهُمْ اَجْرَهُمْ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ
فٰسِقُوْنَ ۝٢٧

అల్లాహ్ తరఫునుండి ఎంతమంది ప్రవక్తలు వచ్చినా వారంతా ప్రబోధించిన ధర్మం ఒక్కటే, కాని ఆ తర్వాతి కాలంలో ప్రజలు ప్రవక్త పేరుతో ధర్మంలో అతిశయిల్లారు. కొత్త పుంతలు తొక్కారు. దానికొక ఉదాహరణ దైవప్రవక్త హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు –అలైహిస్సలాం) అనుయాయులు. హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) దైవసందేశాన్ని మాత్రమే అందజేశారు. ఆయన దైవదౌత్య బాధ్యతల్లో యుద్ధాలు లేవు. కేవలం సందేశ ప్రధానమైన కార్యంపై, నైతికతపై ఆయన దృష్టిని కేంద్రీ

కరించారు. సందేశ ప్రధానమైన గుణాలు ఆసాంతం దయార్ద్రతపై, మృదుత్వంపై ఆధారపడి ఉంటాయి. అందుకే ప్రజల యెడల మృదు స్వభావులుగా వ్యవహరించాలని, దయాదాక్షిణ్యాలు కనబరచాలని, ఆయన తన అనుచరులకు ప్రబోధించారు. కాని ఏసుక్రీస్తు (అలైహిస్సలాం) తరువాత అనుయాయులు ఈ పరమార్థాన్ని సరిగ్గా ఆకళింపు చేసుకోలేకపోయారు. వారి ఈ స్వభావం వారిని సన్యాసత్వం వైపునకు లాక్కుపోయింది. సందేశ గుణం పెంపొందించటానికి వారికి ఐహిక అనాసక్తత గురించి ఉపదేశిస్తే, వారేమో ఈ విషయంలో అతివాదానికి పోయి ఏకంగా భవ బంధాలనే త్రెంచుకున్నారు. సంసార జంఝూటాలను త్యజించి సన్యాసత్వాన్ని అవలంబించారు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَاٰمِنُوْا
بِرَسُوْلِهٖ يُؤْتِكُمْ كِفْلَيْنِ مِنْ رَّحْمَتِهٖ
وَيَجْعَلْ لَّكُمْ نُوْرًا تَمْشُوْنَ بِهٖ
وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝۲۸
لِّئَلَّا يَعْلَمَ اَهْلُ الْكِتٰبِ اَلَّا يَقْدِرُوْنَ
عَلٰي شَيْءٍ مِّنْ فَضْلِ اللّٰهِ وَاَنَّ الْفَضْلَ
بِيَدِ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ
ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝۲۹ ع

28. విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి. ఆయన ప్రవక్తను విశ్వసించండి. అల్లాహ్ మీకు తన కారుణ్యం నుండి రెండు భాగాలను ప్రసాదిస్తాడు. మీకు జ్యోతిని అనుగ్రహిస్తాడు. దాని వెలుగులో మీరు ముందుకు నడుస్తారు. ఆయన మిమ్మల్ని క్షమిస్తాడు. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు. 29. – దైవానుగ్రహంలోని ఏ వస్తువుపై కూడా తమకు ఎలాంటి అధికారం లేదని, అనుగ్రహమంతా అల్లాహ్ చేతిలోనే ఉందని, ఆయన తాను కోరిన వారికి దానిని ఇస్తాడని గ్రంథం కల ప్రజలు తెలుసుకోవాలని (ఈ ఉపదేశం చేయబడింది). అల్లాహ్ మహదానుగ్రహం కలవాడు.

---

ఇక్కడ 'ఓ విశ్వాసులారా' అంటే హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు)ను విశ్వసించేవారని అర్థం చేసుకోవాలి. వెనుకటి ప్రవక్తను విశ్వసించినవారు, ఇప్పుడు అంతిమ దైవప్రవక్త (సఅసం) సత్యతను కనుగొని విశ్వసించినట్లయితే వారికి రెండింతల పుణ్యఫలం ఉంటుంది. అలాగే వంశపరంగా ముస్లింలుగా ఉన్నవారు ఇస్లాంను క్షుణ్ణంగా శోధించి, తమలో ధార్మిక చైతన్యాన్ని నింపుకోవాలి. వారు నికార్సయిన విశ్వాసులుగా, దైవ విధేయులుగా రాణించాలి. ఇలా చేసినట్లయితే వారు రెట్టింపు ప్రతిఫలానికి అర్హులవుతారు.

# 58. అల్ ముజాదలహ్
## (వాదన)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝

قَدۡ سَمِعَ اللّٰهُ قَوۡلَ الَّتِىۡ تُجَادِلُكَ فِىۡ
زَوۡجِهَا وَتَشۡتَكِىۡۤ اِلَى اللّٰهِ ۖ وَاللّٰهُ يَسۡمَعُ
تَحَاوُرَكُمَا ؕ اِنَّ اللّٰهَ سَمِيۡعٌ ۢ بَصِيۡرٌ ۝١

◆ 1. (ప్రవక్తా!) తన భర్త విషయంలో నీతో వాదించి, అల్లాహ్‌కు ఫిర్యాదు చేసుకున్న ఆ ఇల్లాలి మాటను అల్లాహ్ విన్నాడు. అల్లాహ్ మీరిద్దరి ప్రశ్నోత్తరాలను కూడా విన్నాడు. నిశ్చయంగా అల్లాహ్ వినేవాడు, చూసేవాడు.

---

ఇస్లాంకు పూర్వం అరేబియాలో ఉన్న దురాచారాలలో ఒకటేమంటే; ఎవరయినా తన భార్యతో, **انت علی کظهر امی** (నీవు నా తల్లి వీపు లాంటిదానవు) అని అంటే చాలు, ఆ ఇల్లాలు అతని కొరకు శాశ్వతంగా హరామ్ (నిషిద్ధం) అయిపోయేది. దీనినే 'జిహార్' అనేవారు. మదీనాలోని ఔస్ బిన్ సామిత్ అనే ఒక ముస్లిం తన అర్ధాంగి ఖౌలా బిన్తె సాలబా నుద్దేశించి ఒకసారి ఈ విధంగా చెప్పారు. అప్పుడా ఇల్లాలు లబోదిబోమంటూ దైవప్రవక్త (సఅసం) వద్దకు వచ్చి జరిగినదంతా చెప్పుకుంది. ఆయన (సఅసం) అక్కడి ప్రాచీన సంప్రదాయాన్ననుసరించి, 'బహుశా నీవు నీ భర్త కొరకు హరామ్ (నిషిద్ధం) అయిపోయావేమో!' అన్నారు. అదే గనక నిజమైతే నా సంసారం, నా పిల్లలు నాశనమైనట్లేనని విలపించిందా అబల. ఆమె తన ప్రభువుకు మొరపెట్టుకుంది. అప్పుడు ఈ సూక్తులు అవతరించాయి. 'జిహార్' విషయంలో ఇస్లాం ఆజ్ఞ ఏమిటో ఇక్కడ చాలా స్పష్టంగా వివరించబడింది.

اَلَّذِيۡنَ يُظٰهِرُوۡنَ مِنۡكُمۡ مِّنۡ نِّسَآٮِٕهِمۡ
مَّا هُنَّ اُمَّهٰتِهِمۡ ؕ اِنۡ اُمَّهٰتُهُمۡ اِلَّا الّٰٓـىِٔۡ
وَلَدۡنَهُمۡ ؕ وَاِنَّهُمۡ لَيَقُوۡلُوۡنَ مُنۡكَرًا
مِّنَ الۡقَوۡلِ وَزُوۡرًا ؕ وَاِنَّ اللّٰهَ لَعَفُوٌّ

2. మీలో ఎవరయినాసరే మీ భార్యలను ఉద్దేశించి, 'నీవు నా తల్లిలాంటి దానివి' అని చెప్పినంత మాత్రాన వారు వారికి తల్లులు కాలేరు. వారిని కన్నవారు మాత్రమే వారి తల్లులు. ముమ్మాటికీ వీళ్లు ఒక అనుచితమయిన మాటను, అబద్ధాన్ని పలుకుతున్నారు. కాగా;

అల్లాహ్ మన్నింపుల వైఖరిని అవలంబించేవాడు, క్షమించేవాడూను. 3. ఎవరయితే తమ భార్యల ముందు నోరుజారి (జిహార్ ప్రయోగించి), తరువాత తాము చెప్పిన మాటను ఉపసంహరించదలచుకుంటారో, వారు ఒకరినొకరు తాకక ముందే ఒకరి మెడను విడిపించవలసి ఉంటుంది (అంటే, ఒక బానిసకు స్వేచ్ఛను ప్రసాదించవలసి ఉంటుంది). దీనిద్వారా మీకు బోధపరచబడుతోంది. మీరు చేసేదంతా అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉంది. 4. (బానిసకు స్వేచ్ఛనొసగే) స్థోమతలేని వ్యక్తి తన ఇల్లాలితో సమాగమం జరపక ముందే నిరాఘాటంగా రెండు నెలల పాటు ఉపవాసం పాటించాలి. ఇదీ చేయలేని వాడైతే అరవైమంది నిరుపేదలకు అన్నం పెట్టవలసి ఉంటుంది. మీరు అల్లాహ్ యెడల, ఆయన ప్రవక్త యెడల దృఢ విశ్వాసం కలవారని నిరూపించుకోవటానికే ఇది. ఇవి అల్లాహ్ నిర్ధారించిన హద్దులు. తిరస్కారులకు వ్యధాభరితమయిన శిక్ష తథ్యం.

غَفُورٌ ۝٢ وَالَّذِينَ يُظٰهِرُونَ مِن
نِّسَآئِهِمْ ثُمَّ يَعُودُونَ لِمَا قَالُوا
فَتَحْرِيرُ رَقَبَةٍ مِّن قَبْلِ أَن يَتَمَآسَّا ۚ
ذٰلِكُمْ تُوعَظُونَ بِهِ ۚ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ
خَبِيرٌ ۝٣ فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ
شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ مِن قَبْلِ أَن
يَتَمَآسَّا ۖ فَمَن لَّمْ يَسْتَطِعْ فَإِطْعَامُ
سِتِّينَ مِسْكِينًا ۚ ذٰلِكَ لِتُؤْمِنُوا بِاللَّهِ
وَرَسُولِهِ ۚ وَتِلْكَ حُدُودُ اللَّهِ ۗ وَ
لِلْكَافِرِينَ عَذَابٌ أَلِيمٌ ۝٤

---

ఇస్లాంలో పరిస్థితికి– వాస్తవానికి మధ్య వ్యత్యాసం పాటించబడింది. ఈ కారణంగానే ఇస్లాం ఈ ప్రాచీన సంప్రదాయాన్ని అంగీకరించలేదు. కన్న తల్లి కాని ఒక స్త్రీని 'నీవు నా తల్లిలాంటి దానవు' అని నోరు పారేసుకున్నంత మాత్రాన ఆమె తల్లి అయిపోదు. ఇలాంటి చేష్ట అపసవ్యమయిన చేష్ట. ఎవరయినా ఈ వెకిలి చేష్టకు పాల్పడినంత మాత్రాన ప్రకృతి శాసనాలు మారిపోవు.

ఎవరయినా తాను కట్టుకున్న ఇల్లాలిపై 'జిహార్' వాక్బాణం ప్రయోగించినంత మాత్రాన ఆమెకు విడాకులిచ్చినట్లు కాదని ఖుర్ఆన్ బోధించింది. అయితే (ఆవేశంలో) ఇలా చెప్పిన వ్యక్తి తొలుత కఫ్ఫారా (పాప పరిహారం) చెల్లించి, ఆ తరువాతే తన

ఇల్లాలితో రతిక్రీడలో పాల్గొనవలసి ఉంటుంది. తప్పు చేసిన పిదప మనిషి నష్ట పరిహారం చెల్లించినప్పుడే అతనికి ఆ తప్పు సదా గుర్తుంటుంది. తద్వారానే అతను నియమబద్ధమైన జీవితానికి అలవాటుపడతాడు. అశ్రద్ధకు, అలసత్వానికి దూరంగా ఉంటాడు.

5. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను వ్యతిరేకించేవారు వారి పూర్వీకులు అవమానితులైనట్లే అవమానితులవుతారు. మేము చాలా స్పష్టమయిన సూచనలను అవతరింపజేశాము. సత్యతిరస్కారులకు అవమానకరమైన యాతన ఖాయం. 6. అల్లాహ్ వారందరినీ తిరిగి లేపిన రోజున, వారు చేసుకున్న వాటిని వారికి తెలియపరుస్తాడు. అల్లాహ్ అంతా లెక్కించి ఉంచాడు. వారు మాత్రం దానిని మరచిపోయి ఉంటారు. అల్లాహ్ అన్నింటికీ సాక్షిగా ఉన్నాడు.

إِنَّ الَّذِينَ يُحَادُّونَ اللَّهَ وَرَسُولَهُ
كُبِتُوا كَمَا كُبِتَ الَّذِينَ مِنْ قَبْلِهِمْ وَ
قَدْ أَنْزَلْنَا آيَاتٍ بَيِّنَاتٍ ۚ وَلِلْكَافِرِينَ
عَذَابٌ مُهِينٌ ۝ يَوْمَ يَبْعَثُهُمُ اللَّهُ
جَمِيعًا فَيُنَبِّئُهُمْ بِمَا عَمِلُوا ۚ أَحْصَاهُ
اللَّهُ وَنَسُوهُ ۚ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ
شَهِيدٌ ۝ ع

సత్యాన్ని వ్యతిరేకించటమంటే దైవాన్ని వ్యతిరేకించటమే. దైవాన్ని వ్యతిరేకించటమంటే మనిషి ఏరికోరి తన కష్టాన్ని కొని తెచ్చుకోవటమే. దేవుని నుండి మనిషి ఏ వస్తువునయినా దాచటం గానీ, దేవుని పట్టునుండి తప్పించుకోవటంగానీ సాధ్యం కాదు.

7. భూమ్యాకాశాలలో ఉన్న ప్రతి వస్తువు గురించి అల్లాహ్‌కు తెలుసు అన్న దానిని నీవు గమనించటం లేదా? నాలుగవ వాడుగా అల్లాహ్ లేకుండా ఏ ముగ్గురి మధ్యన కూడా రహస్య సమాలోచనలు జరగవు. ఆరవవాడుగా ఆయన లేకుండా ఏ అయిదుగురి మధ్యన కూడా రహస్య మంతనాలు సాగవు. అంతకన్నా తక్కువమంది ఉన్నా, ఎక్కువమంది ఉన్నా – వారెక్కడ ఉన్నా సరే – ఆయన వారితో ఉంటాడు. వారి నిర్వాకమంతా ప్రళయదినాన ఆయన

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَ
مَا فِي الْأَرْضِ ۖ مَا يَكُونُ مِنْ نَجْوَىٰ
ثَلَاثَةٍ إِلَّا هُوَ رَابِعُهُمْ وَلَا خَمْسَةٍ إِلَّا
هُوَ سَادِسُهُمْ وَلَا أَدْنَىٰ مِنْ ذَٰلِكَ وَلَا
أَكْثَرَ إِلَّا هُوَ مَعَهُمْ أَيْنَ مَا كَانُوا ۖ ثُمَّ
يُنَبِّئُهُمْ بِمَا عَمِلُوا يَوْمَ الْقِيَامَةِ ۚ إِنَّ
اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝ أَلَمْ تَرَ إِلَى

వారికి తెలియపరుస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు. 8. రహస్య మంతనాల నుండి వారించబడిన వారిని నీవు చూడలేదా? అయినాసరే వారు వారించబడిన వాటినే చేస్తున్నారు. వారు పాపం, అత్యాచారం, దైవప్రవక్త పట్ల అవిధేయతకు సంబంధించిన రహస్య మంతనాలే సాగిస్తున్నారు. వారు నీ వద్దకు వచ్చినపుడు, అల్లాహ్ నీకు సలామ్ చేయని రీతిలో నీకు సలామ్ చేస్తారు. పైపెచ్చు, 'మేము పలికే ఈ మాటలకు గాను అల్లాహ్ మమ్మల్ని శిక్షించడేమి?' అని తమ మనసులోనే చెప్పుకుంటారు. వారికి నరకమే చాలు. వారు దానికి ఆహుతి అవుతారు, అది మహా చెడ్డ గమ్యస్థానం.

الَّذِيْنَ نُهُوْا عَنِ النَّجْوٰى ثُمَّ يَعُوْدُوْنَ
لِمَا نُهُوْا عَنْهُ وَ يَتَنٰجَوْنَ بِالْاِثْمِ وَ
الْعُدْوَانِ وَمَعْصِيَتِ الرَّسُوْلِ ۫ وَ اِذَا
جَآءُوْكَ حَيَّوْكَ بِمَا لَمْ يُحَيِّكَ بِهِ اللّٰهُ ۙ
وَيَقُوْلُوْنَ فِيْۤ اَنْفُسِهِمْ لَوْ لَا يُعَذِّبُنَا
اللّٰهُ بِمَا نَقُوْلُ ؕ حَسْبُهُمْ جَهَنَّمُ ۚ
يَصْلَوْنَهَا ۚ فَبِئْسَ الْمَصِيْرُ ⑨

---

విశ్వవ్యవస్థ ఎంతో పకడ్బందీగా సాగుతూ అనుక్షణం తాను ఒకానొక ఉన్నత శక్తిమంతుని పర్యవేక్షణలో ఉన్నానని సాక్ష్యమిస్తోంది. మనిషి కూడా నిరంతరం తన సృష్టికర్త అదుపు అజమాయిషీలో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితిలో ఎవరయినా సత్యానికి వ్యతిరేకంగా రహస్య కార్యకలాపాలు సాగించారంటే ఖుర్ఆన్‌లో గ్రంథస్థమై ఉన్న ప్రబోధనలను వారు చదవలేదనుకోవాలి లేదా వారు ఈ విశ్వవ్యవస్థపై యోచన చేయటం లేదనుకోవాలి.

కొంతమంది యూదులు, కపటులు దైవప్రవక్త (సఅసం) వద్దకు వచ్చినప్పుడు **'అస్సలాము అలైకుమ్'** السلام عليكم (మీపై శాంతి కురియుగాక) అని అనేబదులు **'అస్సాము అలైకుమ్'** السّام عليكم (మీకు చావు మూడుగాక) అని చెప్పేవారు. నామ మాత్రపు మనుషుల లేక స్థూలదృష్టిగల వ్యక్తుల పద్ధతి ఇలాగే ఉంటుంది. ఇలాంటి కుత్సిత బుద్ధిగలవారు సత్పురుషులను కించపరచి మనసులో ఆనందిస్తారు. తాము తమ సంకుచిత బుద్ధితో ఆ మహనీయుణ్ణి అవమానపరుస్తున్న క్షణంలో కూడా విశ్వంలో సర్వవ్యాప్తమై ఉన్న దివ్యనేత్రం ఆ సజ్జన వ్యక్తి గొప్పతనాన్ని మెచ్చుకోలుగా తిలకిస్తూ ఉంటుందన్న సత్యాన్ని వారు మరచిపోతారు.

9. ఓ విశ్వాసులారా! మీరు సమాలోచన జరిపినపుడు పాపం, అత్యాచారం,

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا تَنَاجَيْتُمْ فَلَا

దైవప్రవక్త యెడల అవిధేయత గురిం
చిన సమాలోచన జరపకండి. సత్కార్యం,
దైవభీతికి సంబంధించిన సమాలోచన
మాత్రమే జరపండి. అల్లాహ్‌కు భయ
పడండి. ఆయన వద్దకే మీరు సమీక
రించబడతారు. 10. నిజానికి ఇలాంటి
రహస్య మంతనాలు షైతాన్ ప్రేరేపితమై
ఉంటాయి. విశ్వసించిన వారిని మన
స్తాపానికి లోను చేయాలన్నదే వాడి
ఉద్దేశ్యమై ఉంటుంది. అయితే దైవాజ్ఞ
కానంత వరకూ వాడు వారికి ఎలాంటి
మనస్తాపం కలిగించలేడు. విశ్వసించిన
వారు సదా అల్లాహ్‌నే నమ్ముకోవాలి.

تَتَنَاجَوْا بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ
الرَّسُولِ وَتَنَاجَوْا بِالْبِرِّ وَالتَّقْوَىٰ ۖ وَ
اتَّقُوا اللَّهَ الَّذِي إِلَيْهِ تُحْشَرُونَ ﴿٩﴾
إِنَّمَا النَّجْوَىٰ مِنَ الشَّيْطَانِ لِيَحْزُنَ
الَّذِينَ آمَنُوا وَلَيْسَ بِضَارِّهِمْ شَيْئًا
إِلَّا بِإِذْنِ اللَّهِ ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿١٠﴾

---

సాధారణ పరిస్థితులలో రహస్య సమాలోచన జరపటం అవాంఛనీయమైన చేష్ట. అయితే ఎప్పుడయినా సత్కార్యం కొరకు, సద్భావనతో సమాలోచన జరపాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. ఈ సందర్భంగా సంకల్పం ప్రధానం. సత్సంకల్పంతో రహస్య సమాలోచన జరపటంలో తప్పులేదు. దుష్ట సంకల్పంతో రహస్య సమాలోచన జరపటం మాత్రం అధర్మం (నిషిద్ధం).

11. విశ్వసించిన ఓ ప్రజలారా! సమా
వేశాలలో ఎడంగా కూర్చోమని మీతో
అన్నప్పుడు మీరు ఎడంగా కూర్చోండి.
అల్లాహ్ మీకు విస్తృతిని కల్పిస్తాడు.
లేవమని మీతో అన్నప్పుడు వెంటనే లేచి
నిలబడండి. మీలో విశ్వసించిన వారి,
జ్ఞానమొసగబడిన వారి అంతస్తులను
అల్లాహ్ పెంచుతాడు. మీరు చేసేదంతా
అల్లాహ్‌కు తెలుసు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا قِيلَ لَكُمْ
تَفَسَّحُوا فِي الْمَجَالِسِ فَافْسَحُوا يَفْسَحِ
اللَّهُ لَكُمْ ۖ وَإِذَا قِيلَ انْشُزُوا فَانْشُزُوا
يَرْفَعِ اللَّهُ الَّذِينَ آمَنُوا مِنْكُمْ
وَالَّذِينَ أُوتُوا الْعِلْمَ دَرَجَاتٍ ۚ وَ
اللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١١﴾

---

సమావేశ మర్యాదల ననుసరించి ఒక్కోసారి ఒక వ్యక్తిని వెనక్కి జరిపి మరో వ్యక్తిని ముందుకు పంపటం జరుగుతుంది. అలాగే ఒక్కోసారి 'ఇక మీకు సెలవు ఇవ్వబడుతోంది. మీరు దయచేయవచ్చు' అని అనబడుతుంది. ఈ విషయాలను పరువు ప్రతిష్ఠలకు సవాలుగా భావించటం కూడా సంస్కారం కాదు. ఎవరయితే ఈ విషయాలపై రభస చేయకుండా సభ్యతగా వ్యవహరిస్తాడో అతనే నైతికంగా ఉత్తముడు.

12. ఓ విశ్వాసులారా! మీరు దైవ ప్రవక్తను ఏకాంతంలో సంప్రతించదలచినపుడు మీ రహస్య సంప్రతింపులకు ముందు ఏదయినా దానం చేయండి. ఇదే మీ కొరకు శ్రేయస్కరమైనది. పరిశుద్ధమైనది. ఒకవేళ మీ వద్ద ఆ స్థోమత లేకుంటే అల్లాహ్ క్షమించేవాడు, దయచూపేవాడు. 13. ఏమిటి, మీ రహస్య సంప్రతింపులకు ముందు దానం చేయాలనేసరికి మీరు భయపడిపోయారా? మీరు అలా చేయలేకపోయినపుడు, అల్లాహ్ మిమ్మల్ని మన్నించాడు. కాబట్టి నమాజులను (మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ) స్థాపించండి. జకాత్‌ను చెల్లించండి. దైవానికి, దైవ ప్రవక్తకు విధేయులై ఉండండి. మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا نَٰجَيْتُمُ
ٱلرَّسُولَ فَقَدِّمُوا۟ بَيْنَ يَدَىْ نَجْوَىٰكُمْ
صَدَقَةً ۚ ذَٰلِكَ خَيْرٌ لَّكُمْ وَأَطْهَرُ ۚ
فَإِن لَّمْ تَجِدُوا۟ فَإِنَّ ٱللَّهَ غَفُورٌ
رَّحِيمٌ ﴿١٢﴾ ءَأَشْفَقْتُمْ أَن تُقَدِّمُوا۟
بَيْنَ يَدَىْ نَجْوَىٰكُمْ صَدَقَٰتٍ ۚ فَإِذْ لَمْ
تَفْعَلُوا۟ وَتَابَ ٱللَّهُ عَلَيْكُمْ فَأَقِيمُوا۟
ٱلصَّلَوٰةَ وَءَاتُوا۟ ٱلزَّكَوٰةَ وَأَطِيعُوا۟ ٱللَّهَ وَ
رَسُولَهُۥ ۚ وَٱللَّهُ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴿١٣﴾

సదాశయంతో దైవప్రవక్త (సఅసం)ను సంప్రతించదలచిన వారే ఆయన్ని కలుసుకోవాలని దేవుడు ఆశించాడు.అనవసరమైన మాటలతో కాలయాపన చేసేవారు దైవప్రవక్త (స)తో సమావేశం కారాదన్నది దేవుని అభిమతం. అందుకే దైవప్రవక్త (స)ను కలుసుకోదలచినవారు అల్లాహ్ మార్గంలో ఎంతో కొంత దానం ఇవ్వాలన్న నియమం విధించబడింది. ఒకవేళ ఆ స్థోమత లేనివారు మరేదయినా సత్కార్యం చేయాలని కూడా సూచించబడింది.

ఈ ఆజ్ఞ అసలు దైవప్రవక్త (స) నేపథ్యంలో వచ్చినప్పటికీ, ప్రవక్త తదనంతరం ముస్లిం సమాజ నాయకుల విషయంలో పరిస్థితుల స్వరూపాన్ని బట్టి వర్తిస్తూ ఉంటుంది.

14. ఏమిటి, దైవాగ్రహానికి పాత్రులయిన వారితో స్నేహం చేసే వారిని నీవు చూడలేదా? వారు మీలోనూ లేరు. వారిలోనూ లేరు. వారు తెలిసీ అసత్య ప్రమాణాలు చేస్తున్నారు. 15. అల్లాహ్ వారి కోసం కఠిన శిక్షను సిద్ధం చేసి

أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ تَوَلَّوْا۟ قَوْمًا غَضِبَ
ٱللَّهُ عَلَيْهِم مَّا هُم مِّنكُمْ وَلَا مِنْهُمْ
وَيَحْلِفُونَ عَلَى ٱلْكَذِبِ وَهُمْ
يَعْلَمُونَ ﴿١٤﴾ أَعَدَّ ٱللَّهُ لَهُمْ عَذَابًا

شَدِيدًا ۚ إِنَّهُمْ سَاءَ مَا كَانُوا
يَعْمَلُونَ ﴿١٥﴾ اتَّخَذُوا أَيْمَانَهُمْ جُنَّةً
فَصَدُّوا عَنْ سَبِيلِ اللَّهِ فَلَهُمْ عَذَابٌ
مُهِينٌ ﴿١٦﴾

ఉంచాడు. నిశ్చయంగా వారు చేసేవి చెడ్డ పనులే. 16. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకున్నారు. దానికి తోడు దైవమార్గం నుండి (జనులను) ఆపుతున్నారు. వారికి అవమానకరమయిన శిక్ష తథ్యం.

---

మదీనాలోని మునాఫిక్‌లు (కపట విశ్వాసులు) ఇస్లాం సమూహంలో అంతర్భాగంగా ఉన్నారు. మరొకవైపు ముస్లింలతో కలిసి ఉంటూనే మరో వైపు యూదులతో చెట్టాపట్టాలేసుకుని తిరిగేవారు. వారితో లోపాయికారిగా వ్యవహారాలు జరిపేవారు. ఈ కారణంగా వారు సత్యాన్ని చిత్తశుద్ధితో అవలంబించలేకపోయేవారు. నిత్యం రెండు నాల్కల ధోరణితో మాట్లాడేవారు. ఇలాంటి వారు పైకి అందరితో కలసి ఉన్నట్లు కనిపించినా వాస్తవానికి వారు తమ స్వలాభాలకు మాత్రమే విశ్వాస పాత్రులుగా ఉండేవారు. వారు పదేపదే ప్రమాణాలు చేసి తమ సత్యప్రీతిని వ్యక్త పరిచినప్పటికీ వారు సత్యకాముకులు కారు. వారిదంతా ద్వంద్వ స్వభావం.

لَنْ تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَا أَوْلَادُهُمْ
مِنَ اللَّهِ شَيْئًا ۚ أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ
هُمْ فِيهَا خَالِدُونَ ﴿١٧﴾ يَوْمَ يَبْعَثُهُمُ اللَّهُ
جَمِيعًا فَيَحْلِفُونَ لَهُ كَمَا يَحْلِفُونَ لَكُمْ
وَيَحْسَبُونَ أَنَّهُمْ عَلَىٰ شَيْءٍ ۚ أَلَا
إِنَّهُمْ هُمُ الْكَاذِبُونَ ﴿١٨﴾ اسْتَحْوَذَ
عَلَيْهِمُ الشَّيْطَانُ فَأَنْسَاهُمْ ذِكْرَ اللَّهِ ۚ
أُولَٰئِكَ حِزْبُ الشَّيْطَانِ ۚ أَلَا إِنَّ حِزْبَ
الشَّيْطَانِ هُمُ الْخَاسِرُونَ ﴿١٩﴾ إِنَّ الَّذِينَ
يُحَادُّونَ اللَّهَ وَرَسُولَهُ أُولَٰئِكَ فِي

17. వారి సిరిసంపదలుగానీ, వారి సంతానం గానీ వారికేవిధంగానూ అల్లాహ్‌కు వ్యతిరేకంగా పనికిరావు. వారు నరకవాసులు. వారందులో శాశ్వతంగా ఉంటారు. 18. అల్లాహ్ వారందరినీ తిరిగి లేపిన రోజున, వారు మీ ఎదుట ప్రమాణాలు చేసినట్లే ఆయన ఎదుట కూడా ప్రమాణాలు చేస్తారు. తమకూ ఒక ప్రమాణబద్ధత ఉందని వారు అనుకుంటున్నారు. బాగా వినండి! వారు వట్టి అబద్ధాలకోరులు. 19. షైతాన్ వారిని పూర్తిగా తన అదుపులో తీసేసుకున్నాడు. తరువాత వారిని దైవధ్యానం విషయంలో మరుపునకు లోను చేశాడు. ఇలాంటి వారంతా షైతాన్ పక్షానికి చెందినవారు. వినండి! నిశ్చయంగా షైతాన్ పక్షం నష్టపోతుంది. 20. ఎవరు అల్లాహ్ యెడల, ఆయన

సందేశహరుని యెడల వైర వైఖరిని అవలంబిస్తారో – అలాంటివారే అధమ శ్రేణికి చెందినవారు. 21. 'నేనూ, నా ప్రవక్తలు మాత్రమే ప్రాబల్యం వహిస్తాము' అని అల్లాహ్ వ్రాసిపెట్టాడు. నిశ్చయంగా అల్లాహ్ మహాబలశాలి, శక్తిశాలి.

الْأَذَلِّينَ ﴿٢٠﴾ كَتَبَ اللَّهُ لَأَغْلِبَنَّ أَنَا وَ
رُسُلِي ۚ إِنَّ اللَّهَ قَوِيٌّ عَزِيزٌ ﴿٢١﴾

---

స్వార్ధపరుడు సత్యసందేశం పట్ల వ్యతిరేకతను తెలిపినప్పుడు, తనను తాను బెడద నుండి కాపాడుకున్నానని అనుకుంటాడు. కాని వాడి దిమ్మ తిరిగిపోయే రోజు వస్తుంది. పరలోకంలో తాను నమ్ముకున్న వారంతా తన నుండి నిష్క్రమించటం చూసి వాడు భయాందోళనలకు లోనవుతాడు.

కపటి తన స్ట్రాటజీని సరైనదిగా నిరూపించుకునేందుకు పెద్దపెద్ద మాటలు చెబుతాడు. ఆఖరికి ఒట్టేసి మరీ తన చిత్తశుద్ధిని ప్రకటిస్తాడు. ఇదంతా చేసిన మీదట 'తనకూ ఒక భూమిక' ఉందని భావిస్తాడు. కాని ప్రళయ విస్ఫోటనం యదార్థాలను బట్టబయలు చేసినప్పుడు అతనికి జ్ఞానోదయం అవుతుంది. వేటిని చూసుకుని తాను నిర్దోషినని భావించేవాడో అవి షైతాన్ ప్రేరేపించిన వట్టి మాటలని అతనికి తెలిసివస్తుంది.

22. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించేవారు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విరోధులతో మైత్రి సంబంధాలు పెట్టుకున్నట్లు నీవు ఎక్కడా చూడవు – ఒకవేళ ఆ విరోధులు తమ తండ్రులైనా సరే, తమ కొడుకులయినా సరే, తమ సోదరులయినాసరే, తమ కుటుంబ సభ్యులైనాసరే – ఇలాంటి వారి హృదయాలలోనే అల్లాహ్ విశ్వాసాన్ని వ్రాసిపెట్టాడు. ఇంకా వారికి తన అండదండలను ప్రసాదించాడు. ఇంకా, వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశం కల్పిస్తాడు. వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్

لَا تَجِدُ قَوْمًا يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ
الْآخِرِ يُوَادُّونَ مَنْ حَادَّ اللَّهَ وَ
رَسُولَهُ وَ لَوْ كَانُوا آبَاءَهُمْ أَوْ
أَبْنَاءَهُمْ أَوْ إِخْوَانَهُمْ أَوْ عَشِيرَتَهُمْ ۚ
أُولَٰئِكَ كَتَبَ فِي قُلُوبِهِمُ الْإِيمَانَ وَ
أَيَّدَهُمْ بِرُوحٍ مِنْهُ ۖ وَيُدْخِلُهُمْ جَنَّاتٍ
تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ
فِيهَا ۚ رَضِيَ اللَّهُ عَنْهُمْ وَ رَضُوا

عَنْهُ ۚ أُولَٰئِكَ حِزْبُ اللَّهِ ۚ أَلَا إِنَّ
حِزْبَ اللَّهِ هُمُ الْمُفْلِحُونَ ﴿٢٢﴾ ع

యెడల సంతుష్టులయ్యారు – ఇలాంటి వారే అల్లాహ్ పక్షంవారు. వినండి! అల్లాహ్ పక్షంవారే సాఫల్యం పొందు తారు.

---

ఈ ప్రపంచంలో అంతిమ విజయం అల్లాహ్ పక్షానిదే. అల్లాహ్ పార్టీ (హిజ్బుల్లాహ్) వారంటే ఎవరు? వారి హృదయాలలో విశ్వాసం (ఈమాన్) అతి పెద్ద వాస్తవంగా నాటుకుని ఉంటుంది. అల్లాహ్‌తో వారి సంబంధం చాలా దృఢంగా ఉంటుంది. అల్లాహ్ వద్ద నుండి వారికి ఆత్మబలం లభిస్తూ ఉంటుంది. వారు ఎవరితో స్నేహం చేసినా దైవిక వాస్తవాల ఆధారంగానే స్నేహం చేస్తారు. దైవం కొరకే ఎవరితోనయినా శత్రుత్వం వహిస్తారు. సత్యాన్ని అవలంబించేవారికే వారు సన్నిహితులుగా ఉంటారు. సత్యవిరోధులకు వారు ఆమడ దూరాన ఉంటారు. ఆ విరోధులు వారి తండ్రులు, కుమారులు, సమీప బంధువులయినాసరే వారిని దగ్గరకు రానీయరు.

## 59. అల్ హష్ర్
### (బహిష్కరణ)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

سَبَّحَ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي
الْأَرْضِ ۖ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿١﴾ هُوَ
الَّذِي أَخْرَجَ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ
الْكِتَابِ مِنْ دِيَارِهِمْ لِأَوَّلِ الْحَشْرِ ۚ مَا
ظَنَنْتُمْ أَنْ يَخْرُجُوا ۖ وَظَنُّوا أَنَّهُمْ
مَانِعَتُهُمْ حُصُونُهُمْ مِنَ اللَّهِ فَأَتَاهُمُ اللَّهُ
مِنْ حَيْثُ لَمْ يَحْتَسِبُوا ۖ وَقَذَفَ فِي
قُلُوبِهِمُ الرُّعْبَ ۚ يُخْرِبُونَ بُيُوتَهُمْ

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నీ అల్లాహ్ పవిత్రతను కొనియాడుతున్నై. ఆయన గొప్ప శక్తిమంతుడు, మహా వివేకవంతుడు. 2. ఆయనే గ్రంథ వహులలోని సత్యతిరస్కారులను వారి ఇండ్ల నుండి తొలి ప్రయత్నంలోనే తీసి వేయించాడు. వారు వెళ్ళిపోతారని మీరు ఊహించనయినా లేదు. పటిష్టమైన తమ కోటలు తమను అల్లాహ్ (పట్టు) నుండి కాపాడుతాయని వారనుకున్నారు. మరయితే అల్లాహ్ వారు ఊహించ నయినా లేని చోటు నుండి వారిని ముట్టడించాడు. వారి గుండెల్లో దడ పుట్టించాడు. అందువల్ల వారు తమ ఇండ్లను తమ చేతులారా ధ్వంసం చేయ

بِاَيْدِيْهِمْ وَ اَيْدِي الْمُؤْمِنِيْنَ ۗ
فَاعْتَبِرُوْا يٰٓاُولِي الْاَبْصَارِ ﴿٢﴾

సాగారు. విశ్వాసుల చేతుల మీదుగా కూడా. కనుక తమ చర్మచక్షువులతో వీక్షించే వారలారా! గుణపాఠం నేర్చు కోండి.

---

తూర్పు మదీనాలో బనూ నజీర్ అనే యూదు తెగ వారు నివసించేవారు. వారికీ – దైవప్రవక్త (సఅసం)కు మధ్య నిర్యుద్ధ సంధి జరిగింది. కాని బనూ నజీర్ తెగవారు పదేపదే ఒప్పందాన్ని ఉల్లంఘించేవారు.ఎట్టకేలకు హి.శ. 4వ సంవత్సరంలో ముస్లింలు వారిని మదీనాను వీడిపోయేలా చేశారు. ఆ తరువాత వారు ఖైబర్, తదితర ప్రాంతాలలో స్థిరపడ్డారు. కాని వారి విచ్ఛిన్నకర కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. చివరకు ద్వితీయ ఖలీఫా హజ్రత్ ఉమర్ ఫారూఖ్(రజి) పరిపాలనా కాలంలో యూదులు అరేబియా ద్వీపాన్ని వీడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత వారు సిరియాలో స్థిరపడ్డారు.

"అల్లాహ్ వారు ఊహించనయినా లేని చోటు నుండి వారిని ముట్టడించాడు"– అంటే అల్లాహ్ వారి గుండెల్లో భయోత్పాతం సృష్టించాడు. వారు బయటి నుండి సహాయం లభించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నారు. కాని ముస్లిం సేనలు నలువైపుల నుండీ వారిని దిగ్బంధం చేయటంతో వారి రణతంత్రమంతా నీరుగారి పోయింది. తీవ్రమయిన భయాందోళనతో వారు ప్రతిఘటించటం మానుకున్నారు.

وَلَوْلَآ اَنْ كَتَبَ اللّٰهُ عَلَيْهِمُ الْجَلَاۗءَ
لَعَذَّبَهُمْ فِي الدُّنْيَا ۭ وَلَهُمْ فِي الْاٰخِرَةِ
عَذَابُ النَّارِ ﴿٣﴾ ذٰلِكَ بِاَنَّهُمْ شَاۗقُّوا
اللّٰهَ وَرَسُوْلَهٗ ۚ وَمَنْ يُّشَاۗقِّ اللّٰهَ فَاِنَّ
اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿٤﴾ مَا قَطَعْتُمْ مِّنْ
لِّيْنَةٍ اَوْ تَرَكْتُمُوْهَا قَاۗىِٕمَةً عَلٰٓي اُصُوْلِهَا
فَبِاِذْنِ اللّٰهِ وَلِيُخْزِيَ الْفٰسِقِيْنَ ﴿٥﴾

3. ఒకవేళ అల్లాహ్ వారి నొసట దేశ బహిష్కరణను వ్రాసిపెట్టి ఉండకపోతే, ప్రపంచంలోనే వారిని శిక్షించి ఉండే వాడు. పరలోకంలో వారికి నరకాగ్ని యాతన ఎలాగూ ఉంటుంది. 4. ఇలా ఎందుకంటే, వారు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు వ్యతిరేకంగా వ్యవహరించారు. ఎవడు అల్లాహ్‌ను వ్యతిరేకించినా అల్లాహ్ అతనిని కఠినంగా దండిస్తాడు. 5. (విశ్వాసులారా!) మీరు ఏ ఖర్జూర చెట్లను నరికివేసినా, మరే ఖర్జూర చెట్లను వాటి వ్రేళ్లపై నిలబడి ఉండేలా వదలి పెట్టినా – అదంతా దైవాజ్ఞతోనే జరి గింది. అవిధేయులను పరాభవం పాల్జే యటానికి ఇది అనివార్యమయింది.

దైవశాసనం ప్రకారమే యూదులకు శిక్ష విధించబడింది. దైవప్రవక్తకు విరోధులుగా ధ్వజమెత్తిన వారికి విధించబడే శిక్ష అది. బనూ నజీర్‌ను ముట్టడించి నప్పుడు, వారి తోటలలోని కొన్ని చెట్లు రణ నీతిలో భాగంగా నరకబడ్డాయి. ఇది కూడా ప్రత్యక్షంగా దైవాజ్ఞానుసారమే జరిగింది. అయితే ఇది సాధారణ నియమం కాదు. అదొక అసాధారణ పరిస్థితి.

وَمَآ اَفَآءَ اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ مِنْهُمْ فَمَآ
اَوْجَفْتُمْ عَلَيْهِ مِنْ خَيْلٍ وَّلَا رِكَابٍ
وَّلٰكِنَّ اللّٰهَ يُسَلِّطُ رُسُلَهٗ عَلٰى مَنْ
يَّشَآءُ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٦
مَآ اَفَآءَ اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ مِنْ اَهْلِ
الْقُرٰى فَلِلّٰهِ وَلِلرَّسُوْلِ وَلِذِى الْقُرْبٰى
وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ وَابْنِ السَّبِيْلِ ۙ
كَيْ لَا يَكُوْنَ دُوْلَةً ۢ بَيْنَ الْاَغْنِيَآءِ
مِنْكُمْ ۗ وَمَآ اٰتٰىكُمُ الرَّسُوْلُ فَخُذُوْهُ ۗ
وَمَا نَهٰىكُمْ عَنْهُ فَانْتَهُوْا ۚ وَاتَّقُوا
اللّٰهَ ۗ اِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝٧
لِلْفُقَرَآءِ الْمُهٰجِرِيْنَ الَّذِيْنَ اُخْرِجُوْا
مِنْ دِيَارِهِمْ وَاَمْوَالِهِمْ يَبْتَغُوْنَ فَضْلًا
مِّنَ اللّٰهِ وَرِضْوَانًا وَّيَنْصُرُوْنَ اللّٰهَ وَ
رَسُوْلَهٗ ۗ اُولٰٓئِكَ هُمُ الصّٰدِقُوْنَ ۝٨

6. అల్లాహ్ వారి నుండి ఏ సొమ్ముల నయితే తన ప్రవక్త వైపు మళ్లించాడో వాటిపై మీరు మీ గుర్రాలనుగానీ, ఒంటెలను గానీ పరుగెత్తించలేదు. అయితే అల్లాహ్ తన ప్రవక్తలకు తాను కోరిన వారిపై ప్రాబల్యాన్ని వొసగు తాడు. అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. 7. అల్లాహ్ పురజనుల నుండి తన ప్రవక్త వైపు మళ్లించిన (ఫయ్) సొమ్ము అల్లాహ్‌కు, ప్రవక్తకు, బంధువు లకు, అనాథలకు, నిరుపేదలకు, బాట సారులకు చెందుతుంది – అది మీ ధనిక వర్గాల మధ్యనే పరిభ్రమిస్తూ ఉండ రాదన్న ఉద్దేశంతో ఇలా నిర్ణయించటం జరిగింది. ప్రవక్త మీకు ఇచ్చిన దానిని పుచ్చుకోండి. ఆయన దేనినుండైనా మిమ్మల్ని వారిస్తే, మీరు దాని నుండి ఆగిపోండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. అల్లాహ్ కఠినంగా శిక్షించ గలవాడు. 8. (మరీ ముఖ్యంగా ఈ ఫయ్ సొమ్ము) తమ ఇల్లూ వాకిలి నుండి, తమ ఆస్తిపాస్తుల నుండి వెళ్ళ గొట్టబడిన నిరుపేద ముహాజిర్లకు చెందాలి. వారు దైవానుగ్రహాన్ని, ఆయన ప్రసన్నతను కోరుకుంటున్నారు. ఇంకా వారు దైవానికి, దైవప్రవక్తకు తోడ్పడు తున్నారు. ఇలాంటివారే సత్యసంధులు.

యుద్ధానంతరం విజేతలకు లభించిన శత్రువుల సొమ్ములను యుద్ధప్రాప్తి లేక విజయ సొత్తు (మాలె గనీమత్) అంటారు. యుద్ధం జరగకుండానే కైవసమయిన సొమ్మును 'ఫై' అంటారు. యుద్ధప్రాప్తి (మాలె గనీమత్)లో ఐదవ భాగం తీసిన మీదట మిగిలిన ధనమంతా సైనికుల మధ్య పంచబడుతుంది. 'ఫై సొమ్ము అంతా ఇస్లామీయ ప్రభుత్వ సొత్తుగా ఉంటుంది. అది ప్రజా సంక్షేమం కొరకు ఖర్చు పెట్టబడుతుంది.

ఇస్లాం ధన వికేంద్రీకరణను కోరుకుంటుంది. ఒకానొక వర్గం చేతిలో సంపద కేంద్రీకృతమై ఉండటాన్ని ఇస్లాం ఇష్టపడదు. పైగా అది అన్ని వర్గాల మధ్య రొటేట్ అవుతూ ఉండాలి. ఇస్లాంలో ఆర్థిక నియంత్రణ లేదు. అలా అని ధనం సమాజంలోని కొందరు వ్యక్తుల లేక కొన్ని వర్గాల గుప్పెట్లో ఉండటం కూడా ఆర్థిక వ్యవస్థకు శ్రేయస్కరం కాదు. అది చేతులు మారుతూ ఉండాలి.

وَالَّذِينَ تَبَوَّءُو الدَّارَ وَالْإِيمَانَ مِن
قَبْلِهِمْ يُحِبُّونَ مَنْ هَاجَرَ إِلَيْهِمْ وَلَا
يَجِدُونَ فِي صُدُورِهِمْ حَاجَةً مِّمَّا
أُوتُوا وَيُؤْثِرُونَ عَلَىٰ أَنفُسِهِمْ وَلَوْ
كَانَ بِهِمْ خَصَاصَةٌ ۚ وَمَن يُوقَ شُحَّ
نَفْسِهِ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٩﴾ وَ
الَّذِينَ جَاءُو مِن بَعْدِهِمْ يَقُولُونَ
رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ
سَبَقُونَا بِالْإِيمَانِ وَلَا تَجْعَلْ فِي
قُلُوبِنَا غِلًّا لِّلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ
رَءُوفٌ رَّحِيمٌ ﴿١٠﴾ ع

9. మరెవరయితే ముందు నుండే మదీనాలో స్థిరనివాసం ఏర్పరచుకుని విశ్వాసాన్ని పటిష్టవంతం చేసుకున్నారో (వారు సయితం ఔదార్యానికి హక్కుదారులే. వారెలాంటి వారంటే) వారు వలసపోయి తమ వద్దకు వచ్చిన వారిని ప్రేమిస్తారు. ముహాజిర్లకు (వలస వచ్చిన వారికి) ఏమిచ్చినా, వారు తమ ఆంతర్యాలలో సంకోచానికి తావివ్వరు. మరో వైపు తాము పస్తు ఉన్నప్పటికీ తమపై ముహాజిర్లకే ప్రాధాన్యత ఇస్తారు. ఎవడు తన ఆత్మ లోభత్వం (పేరాశ) నుండి రక్షించబడ్డాడో – అలాంటివారే సాఫల్యం పొందేవారలు. 10. వారి తరువాత వచ్చినవారు సయితం (సద్వ్యవహారానికి అర్హులే). వారిలా ప్రార్థిస్తూ ఉంటారు : 'మా ప్రభూ! మమ్ము క్షమించు. మాకన్నా ముందు విశ్వసించిన మా సోదరులను కూడా (క్షమించు). మా హృదయాలలో విశ్వసించిన వారి యెడల ఎలాంటి అక్కసునూ ఉంచకు. మా ప్రభూ! నిశ్చ

యంగా నీవు వాత్సల్యం కలవాడవు, కృపాశీలుడవు.'

---

హిజ్రత్ చేసి (తమ ఇల్లూ వాకిలిని వదలి) మదీనా వచ్చిన ముహాజిర్లు స్థానిక మదీనా వాసులకు (అన్సారులకు) ఒకింత భారమే. అయినప్పటికీ అన్సార్లు హృదయపూర్వకంగా ముహాజిర్లను స్వాగతించారు. దైవప్రవక్త (స) వద్దకు విజయ ధనం వచ్చినప్పుడు ఆయన (స) తన వాటాను ముహాజిర్ల మధ్యన పంచి పెట్టారు. అయినప్పటికీ అన్సార్ సోదరుల ఆంతర్యాలలో రవంత సంకోచం కూడా కలగలేదు. ఆ తరువాత కూడా వారు పెద్ద మనసుతో ముహాజిర్ల కొరకు ప్రార్థించారు. ఈ ఔదార్యమే, ఈ విశాల దృక్పథమే ఏ వర్గాన్నయినా చరిత్ర సృష్టించే వర్గంగా మలుస్తుంది.

11. (ఓ ప్రవక్తా!) కాపట్యానికి లోనైన వారిని నీవు చూడలేదా? వారు గ్రంథ వహులలోని తిరస్కార సోదరులతో ఇలా అంటారు: 'ఒకవేళ మీరు గాని దేశం నుండి వెళ్ళగొట్టబడినట్లయితే మేము కూడా మీతోపాటే వచ్చేస్తాము. మీ విషయంలో మేము ఎవరి మాటా వినము. ఒకవేళ మీతో యుద్ధమే గనక జరిగితే మేము మీకు అండగా నిలుస్తాము.' అయితే వారు వట్టి అబద్ధాల కోరులని అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు. 12. ఒకవేళ వారు వెళ్ళగొట్టబడితే, వీళ్లు (కపటులు) వారి వెంట వెళ్ళటానికి ససేమిరా అంటారు. ఒకవేళ వారితో యుద్ధం జరిగితే వీళ్లు వారికి ఎంత మాత్రం సహాయం చేయరు. ఒకవేళ సాయం చేసినా (సరైన సమయంలో) వెన్నుచూపి పారిపోతారు. తరువాత వారికి ఎక్కడా సాయం లభించదు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ نَافَقُوا يَقُولُونَ
لِإِخْوَانِهِمُ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ
الْكِتَابِ لَئِنْ أُخْرِجْتُمْ لَنَخْرُجَنَّ مَعَكُمْ
وَلَا نُطِيعُ فِيكُمْ أَحَدًا أَبَدًا وَإِنْ
قُوتِلْتُمْ لَنَنْصُرَنَّكُمْ وَاللَّهُ يَشْهَدُ
إِنَّهُمْ لَكَاذِبُونَ ⑪ لَئِنْ أُخْرِجُوا لَا
يَخْرُجُونَ مَعَهُمْ وَلَئِنْ قُوتِلُوا لَا
يَنْصُرُونَهُمْ وَلَئِنْ نَصَرُوهُمْ لَيُوَلُّنَّ
الْأَدْبَارَ ثُمَّ لَا يُنْصَرُونَ ⑫

---

దైవప్రవక్త (సఅసం) బనూ నజీర్ తెగ వారిని దేశ బహిష్కార శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించినప్పుడు కపటులు (మునాఫిక్‌లు) వారికి మద్దతుగా ముందుకు వచ్చారు. 'మీరు మీ బస్తీలలోనే ఉండండి. మేము అన్ని విధాలుగా మీకు అండగా ఉంటాం'

అని బనూ నజీర్ యూదులకు హామీ ఇచ్చారు. కాని కపటుల ఈ మాటల్లో నిజా యితీ ఎంతమాత్రం లేదు. కేవలం యూదులను ముస్లింలపై ఉసిగొలిపే ఉద్దేశంతోనే వారలా అన్నారు. ముస్లింలు బనూ నజీర్ తెగవారిని దిగ్బంధం చేసినప్పుడు కపటులలో ఏ ఒక్కడూ ముందుకు వచ్చి అడ్డుకోలేదు. స్వార్థపరులు, అవకాశవాదులు సదా చేసేది ఇదే.

13. అల్లాహ్‌కన్నా అధికంగా మీరంటేనే వారి ఆంతర్యాలలో భయాందోళన గూడు కట్టుకుంది. ఇలా ఎందుకంటే వారు బొత్తిగా విషయావగాహన లేనివారు. 14. వారంతా ఏకమయినా సరే మీతో యుద్ధం చేయలేరు. కాకపోతే పటిష్ఠమైన కోటలున్న నగరాలలోనో, లేదా గోడల మాటునో ఉండి దాడి చేస్తారు. వారి మధ్య ఉన్న వైషమ్యం చాలా తీవ్రమైనది. వారంతా సంఘటితంగా ఉన్నారని నీవు అనుకుంటున్నావు. వాస్తవానికి వారి హృదయాలు వేర్వేరుగా ఉన్నాయి. వారి ఈ పరిస్థితికి కారణం వారు వివేచన లోపించిన జనులు.

لَأَنتُمْ أَشَدُّ رَهْبَةً فِي صُدُورِهِم مِّنَ اللَّهِ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ⑬ لَا يُقَاتِلُونَكُمْ جَمِيعًا إِلَّا فِي قُرًى مُّحَصَّنَةٍ أَوْ مِن وَرَاءِ جُدُرٍ ۚ بَأْسُهُم بَيْنَهُمْ شَدِيدٌ ۚ تَحْسَبُهُمْ جَمِيعًا وَقُلُوبُهُمْ شَتَّىٰ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُونَ ⑭

---

దేవుని శక్తి పైకి కనబడదు. కాని మానవ శక్తి కంటికి కానవస్తుంది. ఈ కారణంగా బాహ్యార్థగ్రాహులు అల్లాహ్‌కు భయపడరు గాని మనుషుల్లో ఎవరన్నా పరాక్రమశాలిగా కనిపిస్తే మాత్రం వారికి భయపడిపోతారు. దేవుని యెడల వారి నిర్లక్ష్యం ప్రపంచం విషయంలో కూడా వారిని అజాగ్రత్తకు లోను చేస్తుంది.

నకారాత్మక ఉద్దేశ్యాలతో సంఘటితం చేసిన వారిని అట్టేకాలం ఒకే త్రాటిపై ఉంచటం సాధ్యం కాదు. ఎందుకంటే దీర్ఘకాలిక ఐకమత్యం కొరకు సకారాత్మక వేదిక అవసరం. వీళ్ళ వద్ద లేనిది అదే.

15. వీళ్ళ పరిస్థితి చూస్తే కొన్నాళ్ళ క్రితమే తమ స్వయంకృతాపరాధాల రుచి చూసిన వారిలా ఉంది. వారికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది. 16. షైతాన్‌ను పోలినది వారి పరిస్థితి. వాడు మనిషితో 'సత్యాన్ని తిరస్కరించు'

كَمَثَلِ الَّذِينَ مِن قَبْلِهِمْ قَرِيبًا ۖ ذَاقُوا وَبَالَ أَمْرِهِمْ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ⑮ كَمَثَلِ الشَّيْطَانِ إِذْ قَالَ لِلْإِنسَانِ اكْفُرْ

فَلَمَّا كَفَرَ قَالَ اِنِّیْ بَرِیْٓءٌ مِّنْكَ اِنِّیْٓ
اَخَافُ اللّٰهَ رَبَّ الْعٰلَمِیْنَ ﴿۱۶﴾ فَكَانَ
عَاقِبَتَهُمَآ اَنَّهُمَا فِی النَّارِ خَالِدَیْنِ
فِیْهَا ؕ وَذٰلِكَ جَزٰٓؤُا الظّٰلِمِیْنَ ﴿۱۷﴾

అంటాడు. తీరా అతను తిరస్కార వైఖరిని అవలంబించిన మీదట,'నీతో నాకెలాంటి సంబంధం లేదు. నేను సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు భయపడు తున్నాన'ంటూ తప్పించుకుంటాడు. 17. పరిణామ స్వరూపం ఒక్కటే. వారి రువురూ నరకాగ్నికి ఆహుతి అయ్యారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. దుర్మార్గులకు తగిన శాస్తి ఇదే.

---

మదీనాలోని కపటులు బనూనజీర్ (యూదుల)ను ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టారు. వారు గతం నుండి గుణపాఠం నేర్చుకోలేదు. షైతాన్‌ను తమ సలహాదారుగా చేసుకున్న వారి పరిస్థితి ఎల్లప్పుడూ ఇంతే. వారు సంఘటనల ద్వారా హితబోధ గ్రహించరు. మొదట్లో వారు అత్యుత్సాహంతో జనులను విచ్ఛిన్నం కొరకు పురికొల్పుతారు. తీరా దాని భయంకర పరిణామాలు పొడసూపినప్పుడు కల్లబొల్లి కబుర్లు చెప్పి బాధ్యత నుండి తప్పుకుంటారు. అయితే ఈ రకంగా జనులను మోసపుచ్చేవారు అల్లాహ్ పట్టు నుండి మాత్రం తప్పించుకోలేరు సుమా!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ
وَلْتَنْظُرْ نَفْسٌ مَّا قَدَّمَتْ لِغَدٍ ۚ
وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا
تَعْمَلُوْنَ ﴿۱۸﴾ وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ نَسُوا
اللّٰهَ فَاَنْسٰهُمْ اَنْفُسَهُمْ ؕ اُولٰٓئِكَ هُمُ
الْفٰسِقُوْنَ ﴿۱۹﴾ لَا يَسْتَوِيْٓ اَصْحٰبُ النَّارِ
وَاَصْحٰبُ الْجَنَّةِ ؕ اَصْحٰبُ الْجَنَّةِ هُمُ
الْفَآئِزُوْنَ ﴿۲۰﴾

18. విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి. ప్రతి వ్యక్తీ, తాను రేపటి కొరకు ఏం పంపుకున్నాడో చూసుకోవాలి. అల్లాహ్‌కు భయపడండి. నిశ్చయంగా మీరు చేసేదంతా అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉంది. 19. మీరు అల్లాహ్‌ను మరచిపోయిన వారివలే అయిపోకండి. తత్కారణంగా అల్లాహ్ వారిని తమ్ము తాము మరచిపోయేటట్లు చేశాడు – అలాంటివారే అసలు అవిధే యులు. 20. నరకవాసులు – స్వర్గ వాసులు సమానులు కాలేరు. స్వర్గ వాసులు మాత్రమే వాస్తవానికి సాఫల్యం పొందినవారు.

---

మానవ జీవితాన్ని 'నేడు'–'రేపు' కు మధ్య విభజించటం జరిగింది. ప్రస్తుత ప్రపంచం మానవుని నేడు. పరలోకం అతని రేపు. మానవుడు ప్రస్తుత ప్రపంచంలో

ఏం చేసినా దాని అనివార్య పరిణామాన్ని రానున్న సుదీర్ఘ జీవితంలో అనుభవించ వలసి ఉంటుంది.

ఇదే అసలు వాస్తవికత. ఈ వాస్తవికతకు మరో పేరే ఇస్లాం. ఈ యదార్థాన్ని సదా దృష్టియందుంచుకోవటంలోనే మనిషి సాఫల్యం దాగి ఉంది. ఈ యదార్థాన్ని విస్మరించిన వాని జీవితం వ్యర్థమైపోతుంది. ముస్లింలు ఈ వాస్తవంపై నిలబడినప్పుడే వారికి దీని లబ్ధి చేకూరుతుంది. ముస్లింలు గనక పరధ్యానంలో పడిపోతే, పర ధ్యానంలో పడిన యూదులకు పట్టిన గతే వారికీ పడుతుంది.

21. ఒకవేళ మేము ఈ ఖుర్ఆన్‌ను ఏ
పర్వతం పైననో అవతరింపజేస్తే, అది
దైవభీతితో అణగారిపోవటం, బ్రద్దలై
పోవటం నీవు గమనిస్తావు – బహుశా
జనులు ఆలోచిస్తారేమోనని మేము ఈ
ఉపమానాలను వారికి విశదీకరిస్తు
న్నాము. 22. ఆయనే అల్లాహ్ – ఆయన
తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేడు.
ఆయన నిగూఢమయిన, బహిర్గతమయిన
విషయాలన్నింటినీ ఎరిగినవాడు.
ఆయన అపార కరుణామయుడు,
పరమ కృపాశీలుడు. 23. ఆయనే
అల్లాహ్ – ఆయన తప్ప మరో ఆరాధ్య
దైవం లేడు. రాజాధిరాజు, దోషాలన్నింటి
నుండి పరిశుద్ధుడు, నిలువెల్లా శాంతికి
ప్రతిరూపం, అభయం (భద్రత) ఇచ్చు
వాడు, రక్షకుడు, గొప్ప శక్తిమంతుడు,
పరాక్రమశాలి, అత్యున్నతుడు – ప్రజలు
కల్పించే భాగస్వామ్యాలకు (షిర్క్‌కు)
అల్లాహ్ అతీతుడు, పరమపవిత్రుడు.
24. ఆయనే అల్లాహ్ – సృష్టికర్త, ఉనికి
లోనికి తెచ్చేవాడు, రూపకర్త; అత్యుత్తమ
పేర్లన్నీ ఆయనకే చెందుతాయి. భూమ్యా
కాశాలలో ఉన్న ప్రతిదీ ఆయన పవిత్ర
తను కొనియాడుతూ ఉంది. ఆయన
శక్తిశాలి, మహావివేకి.

لَوْ اَنْزَلْنَا هٰذَا الْقُرْاٰنَ عَلٰى جَبَلٍ
لَّرَاَيْتَهٗ خَاشِعًا مُّتَصَدِّعًا مِّنْ خَشْيَةِ
اللّٰهِ ؕ وَتِلْكَ الْاَمْثَالُ نَضْرِبُهَا لِلنَّاسِ
لَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ﴿٢١﴾ هُوَ اللّٰهُ الَّذِىْ
لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ عٰلِمُ الْغَيْبِ وَ
الشَّهَادَةِ ۚ هُوَ الرَّحْمٰنُ الرَّحِيْمُ ﴿٢٢﴾ هُوَ
اللّٰهُ الَّذِىْ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ اَلْمَلِكُ
الْقُدُّوْسُ السَّلٰمُ الْمُؤْمِنُ الْمُهَيْمِنُ
الْعَزِيْزُ الْجَبَّارُ الْمُتَكَبِّرُ ؕ سُبْحٰنَ اللّٰهِ
عَمَّا يُشْرِكُوْنَ ﴿٢٣﴾ هُوَ اللّٰهُ الْخَالِقُ
الْبَارِئُ الْمُصَوِّرُ لَهُ الْاَسْمَآءُ
الْحُسْنٰى ؕ يُسَبِّحُ لَهٗ مَا فِى السَّمٰوٰتِ
وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٢٤﴾ ع

మానవుడు పూర్తిగా స్వేచ్ఛాజీవి కాడన్న గొప్ప యదార్థాన్ని ఖుర్ఆన్ ప్రకటిస్తోంది. పైగా అతను తన కర్మలన్నింటికీ దేవుని సమక్షంలో సమాధానం ఇచ్చుకోవలసి ఉంది. ఆ దేవుడు మహాశక్తిమంతుడు. ఆయన ప్రతి ఒక్కరి కర్మలను స్వయంగా గమనిస్తున్నాడు. ఈ సమాచారం ఎంత సంక్లిష్టమైనదంటే దీనికి పర్వతాలు సయితం కంపిస్తాయి. కాని ఈ మానవుడు అలసత్వంలో, అజాగ్రత్తలో ముదిరి పోయాడు. ఇంత భయంకరమయిన సమాచారం తెలుసుకుని కూడా అతను ఆందోళనకు గురికావటం లేదు.

ఈ సూక్తులలో వివరించబడిన అల్లాహ్ నామాలు ఒకవైపు అల్లాహ్ గుణ విశేషాలను తెలుపటంతోపాటు, మరోవైపు మానవులను సృష్టించి వారిని పర్య వేక్షిస్తున్న అల్లాహ్ ఎంత గొప్పవాడో చాటి చెబుతున్నాయి. ఒకవేళ మానవునికే గనక ఈ చింతన ఉంటే, అతను అల్లాహ్‌ను స్తుతించటంలో, ఆయన పవిత్రతను కొనియాడటంలో నిలువెల్లా లీనమైపోతాడు.

ఈ జగతి తన సృష్టి స్వరూపం దృష్ట్యా దేవుని గుణగణాలకు దర్పణం వంటిది. అది స్వయంగా స్తోత్రం చేయటంలో లీనమై మానవునికి కూడా స్తుతిసోత్రాల పాఠం చెబుతోంది.

# 60. అల్ ముమ్తహినహ్
## (పరీక్షించబడిన స్త్రీ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

1.ఓ విశ్వాసులారా! నాకూ, మీకూ శత్రువులైన వారిని మీ మిత్రులుగా చేసుకోకండి. మీరేమో వారితో స్నేహ సంబంధాలు ఏర్పరచుకోవాలన్న ఆకాంక్షను అభివ్యక్తం చేస్తున్నారు. కాని వారేమో మీ వద్దకు వచ్చిన సత్యాన్ని తిరస్కరించారు. మీరు మీ ప్రభువు అల్లాహ్‌ను విశ్వసించారనే నెపంతో వారు ప్రవక్తను, మిమ్మల్నీ మీ స్వస్థలం నుండి వెళ్ళగొట్టారు. మీరు నా మార్గంలో పోరాడేందుకు, నా ప్రసన్నతను చూరగొనేందుకు బయలుదేరిన వారే అయితే, మీరు లోపాయికారిగా వారికి మైత్రీ

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا تَتَّخِذُوۡا
عَدُوِّىۡ وَعَدُوَّكُمۡ اَوۡلِيَآءَ تُلۡقُوۡنَ
اِلَيۡهِمۡ بِالۡمَوَدَّةِ وَقَدۡ كَفَرُوۡا بِمَا
جَآءَكُمۡ مِّنَ الۡحَـقِّ ۚ يُخۡرِجُوۡنَ
الرَّسُوۡلَ وَاِيَّاكُمۡ اَنۡ تُؤۡمِنُوۡا بِاللّٰهِ
رَبِّكُمۡ ؕ اِنۡ كُنۡتُمۡ خَرَجۡتُمۡ جِهَادًا فِىۡ
سَبِيۡلِىۡ وَابۡتِغَآءَ مَرۡضَاتِىۡ ۖ تُسِرُّوۡنَ

اِلَيْهِمْ بِالْمَوَدَّةِ ۖ وَاَنَا اَعْلَمُ بِمَآ
اَخْفَيْتُمْ وَمَآ اَعْلَنْتُمْ ۖ وَمَنْ يَّفْعَلْهُ
مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ السَّبِيْلِ ① اِنْ
يَّثْقَفُوْكُمْ يَكُوْنُوْا لَكُمْ اَعْدَآءً وَّ
يَبْسُطُوْٓا اِلَيْكُمْ اَيْدِيَهُمْ وَاَلْسِنَتَهُمْ
بِالسُّوْٓءِ وَوَدُّوْا لَوْ تَكْفُرُوْنَ ② لَنْ
تَنْفَعَكُمْ اَرْحَامُكُمْ وَلَآ اَوْلَادُكُمْ ۚ
يَوْمَ الْقِيٰمَةِ ۚ يَفْصِلُ بَيْنَكُمْ ۖ وَاللّٰهُ
بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ③

సందేశాలు పంపిస్తారా!? మీరు దాచేదీ, వెల్లడించేది – అంతా నాకు తెలుసు. మీలో ఈ లోపాయికారి వ్యవహారం చేసినవాడు రాచబాట నుండి తప్పిపోయి నట్లే. 2. ఒకవేళ వారు మీపై అదుపు సాధించినట్లయితే వారు మీకు శత్రువులై పోతారు. మీపై చేయి చేసుకుంటారు. నోరు పారేసుకుంటారు. ఎలాగయినా సరే మీరు సత్యాన్ని తిరస్కరించాలని కోరుకుంటారు. 3. మీ బంధువులుగానీ, మీ పిల్లలుగానీ ప్రళయదినాన మీకేవిధం గానూ పనికిరారు. ఆయన మీ మధ్య తీర్పు చేస్తాడు. మీరు చేసేదంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు.

---

దైవప్రవక్త (సఅసం) మక్కా వారిపై సైనిక చర్య గైకొనాలని నిర్ణయించు కున్నప్పుడు ఎంతో రహస్యంగా, పకడ్బందీగా వ్యూహ రచన చేశారు. అప్పుడు బద్ర్ యుద్ధంలో పాల్గొన్న ఒక సహచరుడు హాతిబ్ బిన్ అబీబల్తా ఈ వ్యూహం గురించి ఒక లేఖ వ్రాసి రహస్యంగా దానిని మక్కా వారి వైపు పంపించారు. తాను ఈ సమా చారం ఇచ్చినందుకు మక్కాలోని ముష్రిక్కులు సంతోషించి, మక్కాలో నివసిస్తున్న తన కుటుంబీకుల జోలికి పోకుండా ఉంటారని ఆయన ఆశించారు. అయితే వహీ (దివ్యవాణి) ద్వారా ఈ విషయం దైవప్రవక్త (స)కు తెలిసిపోయింది. ఆ ఉత్తరాన్ని తీసుకు వెళుతున్న స్త్రీని మార్గమధ్యంలోనే పట్టుకోవటం జరిగింది. ఈ రకమయిన చేష్ట ముమ్మాటికీ విశ్వాస ఘాతుకమే.

ఇస్లాం – ఇస్లామేతర శిబిరాలు వేర్వేరైనప్పుడు ముస్లింలు ఇస్లామేతర శిబిరం పట్ల ఎలాంటి శ్రద్ధాసక్తులు కలిగి ఉండకూడదు. సాధ్యమైనంతవరకు వారికి దూరంగానే ఉండాలి. ఇస్లామేతర శిబిరంలో ఉన్నవారు రక్త సంబంధీకులైనాసరే జాగ్రత్త పడటం మంచిది. ఎందుకంటే సత్యావలంబీకులు వేరు. సత్యాన్ని నిరాకరించే వారు వేరు. సత్యప్రేమికులు సత్యవిరోధులతో స్నేహబంధం ఏర్పరచుకోవటం విరుద్ధాంశం.

قَدْ كَانَتْ لَكُمْ اُسْوَةٌ حَسَنَةٌ فِيْٓ اِبْرٰهِيْمَ
وَالَّذِيْنَ مَعَهٗ ۚ اِذْ قَالُوْا لِقَوْمِهِمْ اِنَّا

4. మీకు ఇబ్రాహీములోనూ, అతని సహచరులలోనూ ఉత్తమ ఆదర్శం ఉంది. అప్పుడు వారు తమ జాతివారితో ఇలా

అన్నారు : 'మాకు మీతోనూ, అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే వాటితోనూ ఎట్టి సంబంధం లేదు. మేము మిమ్మల్ని తిరస్క రిస్తున్నాం. మీరు ఒక్కడయిన అల్లాహ్‌ను విశ్వసించనంత వరకూ మాకూ – మీకూ మధ్య శాశ్వతంగా విరోధం, వైమనస్యం ఏర్పడినట్లే. అయితే ఇబ్రా హీమ్ తన తండ్రితో, '(నాన్నా!) నేను నీ క్షమాపణ కోసం ప్రార్థిస్తాను. అంతకు మించి నేను నీ విషయమై దైవసమక్షంలో ఎలాంటి అధికారం కలిగిలేను' అని చెప్పినమాట (మాత్రం పరిగణనలోకి రాదు). 'మా ప్రభూ! మేము నిన్నే నమ్ముకున్నాము. నీ వైపునకే రుజువర్తను లవుతున్నాము. మేము చేరుకోవలసింది కూడా నీ సన్నిధికే. 5. మా ప్రభూ! మమ్మల్ని అవిశ్వాసుల చేత పరీక్షించకు. ప్రభూ! మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు.' 6. నిశ్చయంగా మీకు వారి (జీవనశైలి) లో మంచి ఆదర్శం ఉంది– ముఖ్యంగా అల్లాహ్‌తో సమావేశమవటాన్ని, అంతిమదినాన్ని ఆశించేవానికి! మరెవ డయినా విముఖుడైపోతే అల్లాహ్ అక్కరలేనివాడు, స్వతహాగా ప్రశంస నీయుడు. 7. అల్లాహ్ మీకూ–మీరు శత్రుత్వం వహించిన వారికీ మధ్య స్నేహబంధం ఏర్పరిచే అవకాశమూ లేకపోలేదు. అల్లాహ్ ఏదయినాసరే చేయగలడు. అల్లాహ్ క్షమాగుణం కల వాడు, దయాసాగరుడు.

بُرَءٰٓؤُا مِنْكُمْ وَمِمَّا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ ۫ كَفَرْنَا بِكُمْ وَبَدَا بَيْنَنَا وَبَيْنَكُمُ
الْعَدَاوَةُ وَالْبَغْضَآءُ اَبَدًا حَتّٰى
تُؤْمِنُوْا بِاللّٰهِ وَحْدَهٗٓ اِلَّا قَوْلَ اِبْرٰهِيْمَ
لِاَبِيْهِ لَاَسْتَغْفِرَنَّ لَكَ وَمَآ اَمْلِكُ
لَكَ مِنَ اللّٰهِ مِنْ شَيْءٍ ۭ رَبَّنَا عَلَيْكَ
تَوَكَّلْنَا وَاِلَيْكَ اَنَبْنَا وَاِلَيْكَ
الْمَصِيْرُ ۝٤ رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً
لِّلَّذِيْنَ كَفَرُوْا وَاغْفِرْ لَنَا رَبَّنَا ۚ اِنَّكَ
اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٥ لَقَدْ كَانَ لَكُمْ
فِيْهِمْ اُسْوَةٌ حَسَنَةٌ لِّمَنْ كَانَ يَرْجُوا
اللّٰهَ وَالْيَوْمَ الْاٰخِرَ ۭ وَمَنْ يَّتَوَلَّ فَاِنَّ
ع اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ۝٦ عَسَى اللّٰهُ
اَنْ يَّجْعَلَ بَيْنَكُمْ وَبَيْنَ الَّذِيْنَ
عَادَيْتُمْ مِّنْهُمْ مَّوَدَّةً ۭ وَاللّٰهُ قَدِيْرٌ ۭ
وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝٧

దైవప్రవక్త హ॥జ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం) మొదట్లో శ్రేయోభిలాషా భావంతో తన కుటుంబీకులను దేవుని ఏకత్వం వైపు ఆహ్వానించాడు. సర్వవిధాలా బోధపరచినప్పటికీ వారు తిరస్కార వైఖరిని మానుకోకపోవటంతో ఆయన తెగ త్రెంపులు చేసుకున్నారు. అయితే అది గడ్డు దశ. ఎందుకంటే తెగత్రెంపుల ప్రకటన చేయటమంటే తిరస్కారులనుండి కష్టాలు కడగండ్లను ఆహ్వానించటమే! ఆధారాలు నిదర్శనాల రంగంలో ఓడిపోయిన వారు బలప్రయోగానికి దిగుతారు. అందుకే హ॥జ్రత్ ఇబ్రాహీమ్ ఆ సందర్భంగా దుఆ చేసినప్పుడు ప్రత్యేకంగా ఇలా పలికారు– 'ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గుల చేత పరీక్షించకు.'

لَا يَنْهٰىكُمُ اللّٰهُ عَنِ الَّذِيْنَ لَمْ
يُقَاتِلُوْكُمْ فِي الدِّيْنِ وَلَمْ يُخْرِجُوْكُمْ
مِّنْ دِيَارِكُمْ اَنْ تَبَرُّوْهُمْ وَتُقْسِطُوْٓا
اِلَيْهِمْ ۭ اِنَّ اللّٰهَ يُحِبُّ
الْمُقْسِطِيْنَ ۝ اِنَّمَا يَنْهٰىكُمُ اللّٰهُ عَنِ
الَّذِيْنَ قٰتَلُوْكُمْ فِي الدِّيْنِ وَاَخْرَجُوْكُمْ
مِّنْ دِيَارِكُمْ وَظٰهَرُوْا عَلٰٓي اِخْرَاجِكُمْ
اَنْ تَوَلَّوْهُمْ ۚ وَمَنْ يَّتَوَلَّهُمْ فَاُولٰۗىِٕكَ
هُمُ الظّٰلِمُوْنَ ۝

8. ధర్మం విషయంలో మీతో యుద్ధం చేయకుండా, మిమ్మల్ని మీ నివాస గృహాల నుండి వెళ్ళగొట్టకుండా ఉన్న వారితో మీరు సద్వ్యవహారం చేయటాన్ని, వారి పట్ల న్యాయసమ్మతంగా ప్రవర్తించటాన్ని అల్లాహ్ వారించడు. నిస్సందేహంగా అల్లాహ్ న్యాయశీలురను ప్రేమిస్తాడు. 9. ధర్మావలంబన విషయంలో మీపై కయ్యానికి కాలుదువ్వి, మిమ్మల్ని మీ నివాస గృహాల నుండి వెళ్ళగొట్టిన వారితో, మిమ్మల్ని బహిష్కరించటంలో ఇతరులకు తోడ్పడిన వారితో స్నేహం చేయటాన్ని మాత్రమే అల్లాహ్ వారిస్తున్నాడు. ఎవరు వారితో స్నేహం చేస్తారో వారే దుర్మార్గులు.

---

న్యాయం, సద్వ్యవహారం ప్రతి ఒక్కరితోనూ చేయవచ్చు. అవతలి వ్యక్తి శత్రువు అయినాసరే, కాకపోయినాసరే. కాని స్నేహం మాత్రం ప్రతి ఒక్కరితో చేయటం సమంజసం కాదు. అల్లాహ్‌కు స్నేహితులైన వారితో మాత్రమే స్నేహబంధం ఏర్పరచుకోవాలి. లేదా వారు కనీసం అల్లాహ్‌కు శత్రువులై ఉండకూడదు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا جَاۗءَكُمُ
الْمُؤْمِنٰتُ مُهٰجِرٰتٍ فَامْتَحِنُوْهُنَّ ۭ اَللّٰهُ
اَعْلَمُ بِاِيْمَانِهِنَّ ۚ فَاِنْ عَلِمْتُمُوْهُنَّ

10. విశ్వసించిన వారలారా! ముస్లిం స్త్రీలు హి॥జ్రత్ చేసి (వలసపోయి) మీ వద్దకు వచ్చినపుడు, మీరు వారిని బాగా పరీక్షించండి. అసలు వారి విశ్వాసం గురించి అల్లాహ్‌కే బాగా తెలుసు. వారు

مُؤْمِنٰتٍ فَلَا تَرْجِعُوْهُنَّ اِلَى الْكُفَّارِ ؕ
لَا هُنَّ حِلٌّ لَّهُمْ وَلَا هُمْ يَحِلُّوْنَ لَهُنَّ ؕ
وَاٰتُوْهُمْ مَّاۤ اَنْفَقُوْا ؕ وَلَا جُنَاحَ
عَلَيْكُمْ اَنْ تَنْكِحُوْهُنَّ اِذَاۤ اٰتَيْتُمُوْهُنَّ
اُجُوْرَهُنَّ ؕ وَلَا تُمْسِكُوْا بِعِصَمِ
الْكَوَافِرِ وَسْـَٔلُوْا مَاۤ اَنْفَقْتُمْ وَلْيَسْـَٔلُوْا
مَاۤ اَنْفَقُوْا ؕ ذٰلِكُمْ حُكْمُ اللّٰهِ ؕ يَحْكُمُ
بَيْنَكُمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝١٠ وَاِنْ
فَاتَكُمْ شَيْءٌ مِّنْ اَزْوَاجِكُمْ اِلَى الْكُفَّارِ
فَعَاقَبْتُمْ فَاٰتُوا الَّذِيْنَ ذَهَبَتْ
اَزْوَاجُهُمْ مِّثْلَ مَاۤ اَنْفَقُوْا ؕ وَاتَّقُوا
اللّٰهَ الَّذِيْۤ اَنْتُمْ بِهٖ مُؤْمِنُوْنَ ۝١١

విశ్వసించిన మహిళలని నిర్ధారణ అయిన మీదట వారిని అవిశ్వాసుల వద్దకు తిరిగి పంపకండి. ఈ మహిళలు వారికి గాని, వారు ఈ మహిళలకుగానీ ధర్మ సమ్మతం కారు. సత్య తిరస్కారులైన వారి భర్తలు వారిపై ఖర్చుపెట్టి ఉన్న సొమ్మును వారికి చెల్లించండి. ఆ తరువాత మీరు ఈ మహిళలకు మహర్ సొమ్మును చెల్లించి, వారిని నికాహ్ చేసుకోవటం ఏమాత్రం ఆక్షేపణీయం కాదు. మీరు సయితం సత్యతిరస్కారులైన మహిళలను మీ వివాహబంధంలో ఆపి ఉంచకండి. వారిపై మీరు వెచ్చించిన సొమ్మును అడిగి తీసేసుకోండి. అటు సత్యతిరస్కారులు కూడా, తాము వెచ్చించిన దానిని మీ నుండి అడిగి తీసేసుకోవాలి. ఇది అల్లాహ్ ఆదేశం (తీర్పు). దీనిని ఆయన మీ మధ్య విధించాడు. అల్లాహ్ జ్ఞాన ధనుడు, వివేక సంపన్నుడు. 11. ఒకవేళ మీ భార్యల మహర్‌లో నుండి ఎంతో కొంత సొమ్ము తిరస్కారుల వద్దనే ఉండి పోతే, తరువాత మీ వంతు వచ్చినపుడు, ఎవరి స్త్రీలు వెళ్ళిపోయారో వారికి (యుద్ధ ప్రాప్తి నుండి) వారు వెచ్చించి ఉన్న సొమ్మును చెల్లించండి. మీరు విశ్వసించిన అల్లాహ్ యెడల భయ భక్తులు కలిగి ఉండండి.

---

ఇక్కడ హుదైబియా ఒడంబడిక తర్వాత ఉత్పన్నమయిన పరిస్థితుల వెలుగులో కొన్ని శాసనాలు, నియమ నిబంధనలు వివరించబడ్డాయి. ఇస్లామీయ ప్రభుత్వానికి – ఇస్లామేతర ప్రభుత్వానికి మధ్య తలెత్తిన వివాదాలను ఈ చట్టాల ద్వారా పరిష్కరించుకోవలసి ఉంటుంది.

12. ఓ ప్రవక్తా! విశ్వసించిన మహిళలు నీ వద్దకు ప్రతిజ్ఞ (బైఅత్) చేయటానికి వచ్చి, ఈ షరతులకు కట్టుబడి ఉంటామని అంగీకరిస్తే వారిచేత ప్రతిజ్ఞ (బైఅత్) చేయించు. అవేమంటే – అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించబోము (షిర్క్‌కు పాల్పడము) – దొంగతనం చేయము. – వ్యభిచారానికి పాల్పడము. – సంతాన హత్యకు పాల్పడము. – మా కాళ్ళు చేతుల మధ్య నుండి ఎలాంటి అపనిందను కల్పించి తీసుకురాము. – సత్కార్యాలలో నీకు అవిధేయత చూపము. (ప్రవక్తా!) వారి క్షమాపణ కొరకు అల్లాహ్‌ను ప్రార్థించు. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు.

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ إِذَا جَآءَكَ ٱلْمُؤْمِنَٰتُ يُبَايِعْنَكَ عَلَىٰٓ أَن لَّا يُشْرِكْنَ بِٱللَّهِ شَيْـًٔا وَلَا يَسْرِقْنَ وَلَا يَزْنِينَ وَلَا يَقْتُلْنَ أَوْلَٰدَهُنَّ وَلَا يَأْتِينَ بِبُهْتَٰنٍ يَفْتَرِينَهُۥ بَيْنَ أَيْدِيهِنَّ وَأَرْجُلِهِنَّ وَلَا يَعْصِينَكَ فِى مَعْرُوفٍ فَبَايِعْهُنَّ وَٱسْتَغْفِرْ لَهُنَّ ٱللَّهَ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٢﴾

ఈ సూక్తిలో సూచించబడిన షరతులను అంగీకరించిన మీదటే ఏ స్త్రీ అయినా ఇస్లాంలో ప్రవేశించగలదని చెప్పబడింది. వాటిలో రెండు షరతులు కీలకమైనవి. ఒకటి : షిర్క్‌కు ఒడిగట్టకుండా ఉండటం. రెండవది : దైవప్రవక్తకు అవిధేయత చూపకుండా ఉండటం. మిగిలిన షరతులన్నీ వాటంతట అవే ఇందులోకి వచ్చేస్తాయి.

13. ఓ విశ్వాసులారా! దైవాగ్రహానికి పాత్రులయిన వారిని మీ స్నేహితులుగా చేసుకోకండి. గోరీలలో పడి ఉన్న సత్య తిరస్కారులు నిరాశ చెందినట్లే, వారు కూడా పరలోకం పట్ల ఆశ వదులుకున్నారు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَتَوَلَّوْا۟ قَوْمًا غَضِبَ ٱللَّهُ عَلَيْهِمْ قَدْ يَئِسُوا۟ مِنَ ٱلْءَاخِرَةِ كَمَا يَئِسَ ٱلْكُفَّارُ مِنْ أَصْحَٰبِ ٱلْقُبُورِ ﴿١٣﴾

దైవగ్రంథాన్ని నమ్మే యూదులయినా, దానిని నమ్మని అవిశ్వాసులయినా పరలోకం రీత్యా ఒకే కోవకు చెందినవారు. బాహాటంగా అవిశ్వాస ప్రకటన చేసిన వారు ఏ వ్యక్తి అయినా సమాధి నుండి తిరిగి లేస్తాడంటే నమ్మరు. యూదుల మాదిరిగా విశ్వసించి, ఆ తర్వాత అజాగ్రత్తకు, మరుపునకు లోనైన వారి పరిస్థితి కూడా యింతే. వీరు పరలోకాన్ని సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ, వీరి ఆచరణాత్మక జీవితం అవిశ్వాసుల జీవితం కన్నా ఏమాత్రం భిన్నంగా లేదు.

# 61. అస్ సఫ్
## (బారులు తీరటం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భూమ్యాకాశాలలో ఉన్న ప్రతి వస్తువూ అల్లాహ్ మహిమను, పవిత్రతను కొనియాడుతూ ఉంది. ఆయన మహా శక్తిమంతుడు, వివేక సంపన్నుడు. 2. విశ్వాసులారా! మీరు చేయని దానిని గురించి ఎందుకు చెప్పుకుంటారు. 3. చేయని దానిని గురించి మీరు డాంబి కాలు చెప్పుకోవటం అల్లాహ్ దృష్టిలో ఎంతో అయిష్టకరమయిన విషయం. 4. అల్లాహ్ మాత్రం తన మార్గంలో సీసం పోసి నిర్మించబడిన గోడవలే కలసి కట్టుగా – బారులు తీరి పోరాడే వారిని ఇష్టపడతాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ①
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِمَ تَقُوْلُوْنَ مَا لَا
تَفْعَلُوْنَ ② كَبُرَ مَقْتًا عِنْدَ اللّٰهِ اَنْ
تَقُوْلُوْا مَا لَا تَفْعَلُوْنَ ③ اِنَّ اللّٰهَ
يُحِبُّ الَّذِيْنَ يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِهٖ صَفًّا
كَاَنَّهُمْ بُنْيَانٌ مَّرْصُوْصٌ ④

---

ఒక్క మనిషి తప్ప మిగతా ప్రపంచంలో ఎక్కడా, ఎటువంటి వైరుధ్యం వ్యాఘాతం కనబడదు. ఈ ప్రపంచంలో కొయ్య ఎప్పటికీ కొయ్యగానే ఉంటుంది. ఇనుముగానో రాయిగానో కనబడే వస్తువు నిజంగా ఇనుము లేక రాయి అని అనుభవపూర్వకంగా తేలుతుంది. కాబట్టి మనిషి కూడా అలాగే ఉండాలి. అతని మాటలకు – చేతలకు మధ్య సామ్యం, సమరసం ఉండాలి. తాను చెప్పిన మాటకు కట్టుబడేందుకు భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడినాసరే అతను మాటపై స్థిరంగా ఉండాలి.

5. మూసా తన జాతి వారినుద్దేశించి ఈ విధంగా చెప్పినప్పటి విషయం (చిరస్మరణీయం): 'నా జాతి జనులారా! నేను మీ వద్దకు అల్లాహ్ తరపు నుండి పంపబడిన ప్రవక్తనన్న విషయం తెలిసివుండి కూడా మీరు నన్నెందుకిలా వేధిస్తున్నారు?' కాని వారు వంకర తిరిగి (మరలి) పోవటం

وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ لِمَ
تُؤْذُوْنَنِيْ وَقَدْ تَّعْلَمُوْنَ اَنِّيْ رَسُوْلُ
اللّٰهِ اِلَيْكُمْ ۚ فَلَمَّا زَاغُوْا اَزَاغَ اللّٰهُ
قُلُوْبَهُمْ ۚ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ

الْفٰسِقِيْنَ ⑤

వల్ల అల్లాహ్ కూడా వారి హృదయా లను వంకరగానే ఉంచేశాడు. అవిధేయ జనులకు అల్లాహ్ మార్గదర్శకత్వం వహించడు.

---

హజ్రత్ మూసా(అలైహిస్సలాం) ఇస్రాయీల్ సంతతిలో దైవప్రవక్తగా ప్రభవించారు. ఆ సమయంలో ఇస్రాయీల్ సంతతి అధోగతిలో ఉంది. చెప్పిన దానిని చేసే, ఆడిన మాటను నిలుపుకునే నైతిక గుణం వారిలో లేదు. అందుకే వారు మూసా(అ) చేతిలో చెయ్యేసి విశ్వాస ప్రకటన చేస్తూనే తద్భిన్నంగా ప్రవర్తించే వారు. వాగ్దాన భంగానికి పాల్పడేవారు. అవిధేయత కనబరచేవారు. కడకు వారు దైవప్రవక్త మూసా (అ) పట్ల దుర్వ్యవహారాన్ని కూడా తమ కొరకు ధర్మసమ్మతం చేసుకున్నారు. మూసాపై రకరకాల అబద్ధపు ఆరోపణలు చేసేవారు. బైబిల్‌లో దీనికి సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా ఉన్నాయి.

వాగ్దానం చేసిన మీదట దానిని నిలుపుకోకపోవటం మనిషిని సత్యానికి మరింత దూరం చేస్తుంది.

وَ اِذْ قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ يٰبَنِيْٓ
اِسْرَآءِيْلَ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ
مُّصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَ
مُبَشِّرًۢا بِرَسُوْلٍ يَّاْتِيْ مِنْۢ بَعْدِي اسْمُهٗٓ
اَحْمَدُ ۗ فَلَمَّا جَآءَهُمْ بِالْبَيِّنٰتِ قَالُوْا
هٰذَا سِحْرٌ مُّبِيْنٌ ⑥ وَمَنْ اَظْلَمُ مِمَّنِ
افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ وَهُوَ يُدْعٰٓى
اِلَى الْاِسْلَامِ ۗ وَ اللّٰهُ لَا يَهْدِي
الْقَوْمَ الظّٰلِمِيْنَ ⑦ يُرِيْدُوْنَ
لِيُطْفِـُٔوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَاللّٰهُ

6. మర్యమ్ కుమారుడగు ఈసా చెప్పిన విషయం (కూడా జ్ఞాపకం చేసుకోండి) : 'ఓ ఇస్రాయీల్ సంతతి వారలారా! నిశ్చయంగా నేను అల్లాహ్ తరఫున మీ వద్దకు పంపబడిన ప్రవక్తను. నాకు పూర్వం ఉన్న తౌరాతును సత్యమని ధ్రువ పరచేవాడను. నా తరువాత రాబోయే ప్రవక్తను గురించి శుభవార్త ఇచ్చేవాడను. అతని పేరు అహ్మద్ అయి ఉంటుంది.' మరి ఆ ప్రవక్త వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలను తీసుకుని వచ్చినపుడు, 'ఇది పచ్చి మంత్రజాలమే' అని వారన్నారు. 7. తనకు ఇస్లాం వైపు పిలుపు అందుతున్నప్పటికీ అల్లాహ్‌కు అబద్ధాలను ఆపాదించేవానికంటే పెద్ద దుర్మార్గుడు ఎవడుంటాడు? అల్లాహ్ దుర్మార్గ జనులకు మార్గదర్శనం చేయడు. 8. వారు అల్లాహ్ జ్యోతిని తమ నోటితో

ఊది ఆర్పివేయాలనుకుంటున్నారు. వాస్తవానికి అల్లాహ్ తన జ్యోతిని పరిపూర్ణం చేసిగాని వదలడు – సత్య తిరస్కారులకు అది ఎంతగా సహించ రానిదయినాసరే! 9. ఆయనే తన ప్రవక్తను మార్గదర్శకత్వంతో, సత్య ధర్మంతో సహా పంపాడు – దానిని ఇతర మతధర్మాలన్నింటిపై ఆధిక్యం వహిం చేలా చేయటానికి! బహుదైవారాధకులు దీనిని జీర్ణించుకోలేకపోయినాసరే!

مُتِمُّ نُورِهِ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ ⑧ هُوَ
الَّذِي أَرْسَلَ رَسُولَهُ بِالْهُدَىٰ وَ
دِينِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّينِ كُلِّهِ وَ
لَوْ كَرِهَ الْمُشْرِكُونَ ⑨

---

హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు– అలైహిస్సలాం) దైవప్రవక్త అనటానికి ఆయన చూపిన గొప్ప మహిమలే నిదర్శనాలు. కాని యూదులు ఆ మహిమలను 'మంత్రజాల మహిమ' గా భావించి, తేలిగ్గా తీసుకున్నారు. అలాగే ప్రాచీన ఆకాశ గ్రంథాలలో అంతిమ దైవప్రవక్త (స) గురించి కూడా చాలా స్పష్టంగా భవిష్యవాణి చెప్పబడింది. కాని తీరా ఆ ప్రవక్త వచ్చేసినప్పుడు యూదులు, క్రైస్తవులు కూడా ఆయన్ని తిరస్కరించారు. మానవుడు ఎంతటి అన్యాయపరుడంటే, అతను స్పష్టమయిన యదార్థాలను కూడా అంగీకరించడు.

ఆ సూక్తిలో ప్రస్తావించబడిన 'ఆధిక్యత' అంటే 'సైద్ధాంతిక ఆధిక్యత' అని భావం. అంటే దైవానికి, మతానికి సంబంధించి ప్రపంచంలో ఉన్న బహుదైవోపాసనా విశ్వాసాలపై ఏకేశ్వరోపాసనా విశ్వాసం సైద్ధాంతికంగా ప్రాబల్యం వహిస్తుంది. మిగిలిన విశ్వాసాలు, నమ్మకాలన్నీ సైద్ధాంతికంగా సదా ఓటమి పాలవుతాయి. ఖుర్ఆన్‌లో ఈ భవిష్యవాణి హి.శ. 3వ సంవత్సరంలోనే అవతరించింది. అప్పటికి పరిస్థితులు ఇస్లాంకు చాలా వ్యతిరేకంగా ఉన్నాయి. కాని ఆ తర్వాత ఈ విషయం అక్షర సత్యమయింది.

10. ఓ విశ్వాసులారా! మిమ్మల్ని బాధా కరమయిన యాతన నుండి కాపాడే వ్యాపారమేదో నేను మీకు తెలుపనా? 11. మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించండి. అల్లాహ్ మార్గంలో మీ ధన ప్రాణాలొడ్డి పోరాడండి. మీరు గనక తెలుసుకుంటే ఇదే మీకు శ్రేయస్కర మైనది. 12. అల్లాహ్ మీ పాపాలను

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا هَلْ أَدُلُّكُمْ عَلَىٰ
تِجَارَةٍ تُنجِيكُم مِّنْ عَذَابٍ أَلِيمٍ ⑩
تُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ وَتُجَاهِدُونَ
فِي سَبِيلِ اللَّهِ بِأَمْوَالِكُمْ وَأَنفُسِكُمْ ۚ
ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ⑪

يَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَ يُدْخِلْكُمْ جَنّٰتٍ
تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ وَ مَسٰكِنَ
طَيِّبَةً فِىْ جَنّٰتِ عَدْنٍ ؕ ذٰلِكَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿۱۲﴾ وَ اُخْرٰى تُحِبُّوْنَهَا ؕ نَصْرٌ
مِّنَ اللّٰهِ وَ فَتْحٌ قَرِيْبٌ ؕ وَ بَشِّرِ
الْمُؤْمِنِيْنَ ﴿۱۳﴾

క్షమిస్తాడు. క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో మిమ్మల్ని ప్రవేశింప జేస్తాడు. శాశ్వతంగా ఉండే ఉద్యాన వనాలలో బహుచక్కని నివాసాలను సమ కూరుస్తాడు. ఇదే గొప్ప సాఫల్యం. 13. మీరు ఆకాంక్షించే మరో వస్తువు కూడా! అదే అల్లాహ్ సహాయం! శీఘ్ర విజయం! (ప్రవక్తా! దీని గురించి) విశ్వాసులకు శుభవార్త వినిపించు.

---

వ్యాపారంలో మనిషి ముందు ఇస్తాడు. ఆ తర్వాతే అది అతనికి తిరిగి ప్రాప్తమవుతుంది. ధార్మిక కృషిలో కూడా మనిషి తన శక్తియుక్తులను, తన సొమ్మును ఇవ్వవలసి ఉంటుంది. ఈ రకంగా ఇది కూడా ఒక వర్తకమే. అయితే ప్రాపంచిక వర్తక లాభాలు కేవలం ప్రపంచంలోనే లభిస్తాయి. ధార్మిక వ్యాపార లాభాలు ఎన్నో రెట్లు అధికంగా ప్రపంచంలోనూ, పరలోకంలోనూ ప్రాప్తిస్తాయి. మరి ఈ 'వ్యాపారం' ద్వారా 'ప్రాబల్యం' (ఆధిపత్య) మార్గం కూడా తెరచుకుంటుంది. ప్రస్తుత ప్రపంచంలో ఏ మానవ సముదాయమైనా సగౌరవంగా జీవితం గడపటానికి ఇదెంతో అవసరం.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْۤا اَنْصَارَ
اللّٰهِ كَمَا قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ
لِلْحَوَارِيّٖنَ مَنْ اَنْصَارِىْۤ اِلَى اللّٰهِ ؕ
قَالَ الْحَوَارِيُّوْنَ نَحْنُ اَنْصَارُ اللّٰهِ
فَاٰمَنَتْ طَّآئِفَةٌ مِّنْۢ بَنِىْۤ اِسْرَآءِيْلَ وَ
كَفَرَتْ طَّآئِفَةٌ ۚ فَاَيَّدْنَا الَّذِيْنَ اٰمَنُوْا
عَلٰى عَدُوِّهِمْ فَاَصْبَحُوْا ظٰهِرِيْنَ ﴿۱۴﴾ ع

14. విశ్వసించిన ప్రజలారా! మీరు అల్లాహ్‌కు సహాయకులు అవండి. మర్యమ్ కుమారుడగు ఈసా తన సహచరులతో, 'దైవమార్గంలో నాకు సహాయపడేవారెవరు?' అని అడిగినపుడు, 'అల్లాహ్‌కు సహాయకులుగా మేము న్నాము' అని చెప్పినట్లుగా! అప్పుడు ఇస్రాయీల్ సంతతి వారిలో కొందరు విశ్వసించగా, మరికొందరు తిరస్క రించారు. అప్పుడు మేము విశ్వసించిన వారికి–వారి శత్రువులకు వ్యతిరేకంగా తోడ్పడ్డాము. అందువల్ల వారే ఆధిక్యత వహించారు.

---

యూదులలో అత్యధికులు ఈసా(ఏసుక్రీస్తు) సందేశాన్ని త్రోసిపుచ్చగా, కొద్దిమంది (హవారీలు) మాత్రమే చిత్తశుద్ధితో, అంకిత భావంతో ఆయన వెంట

వచ్చారు. ఆయన దైవదౌత్య కార్యాన్ని ముందుకు నడిపించారు. ఈ గుప్పెడు మందే అల్లాహ్ దృష్టిలో 'విశ్వాసులు'గా ఖరారయ్యారు. మిగిలిన యూదులంతా– వారు వెనుకటి ప్రవక్తలను నమ్మేవారైనప్పటికీ అవిశ్వాసులుగా ఖరారయ్యారు.

ఏసుక్రీస్తు తరువాత రోము చక్రవర్తి ద్వితీయ కానిస్టాంట్‌నోపుల్ (క్రీ.శ. 272–337) క్రైస్తవ మతం స్వీకరించాడు. అతని సామ్రాజ్యం సిరియా, పాలస్తీనా ప్రాంతాల వరకు విస్తరించింది. ఆ తర్వాత రోమనులు తండోపతండాలుగా క్రైస్తవ మతం పుచ్చుకున్నారు. అందువల్ల యూదులు క్రైస్తవుల చేతుల్లో పాలితులుగా ఉండాల్సి వచ్చింది. ప్రస్తుత ఇస్రాయీల్ రాజ్యభాగమంతా ఆనాడు క్రైస్తవుల ఏలుబడిలో ఉండేది.

## 62. అల్ జుముఅహ్
(సమావేశ దినం, శుక్రవారం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ రాజాధిరాజు, పరిశుద్ధుడు, శక్తిమంతుడు, వివేకవంతుడు అయిన వాని పవిత్రతను శ్లాఘిస్తున్నాయి. 2. ఆయనే నిరక్షరాస్యులలో నుండి ఒక ప్రవక్తను – స్వయంగా వారిలో నుండే – ప్రభవింపజేశాడు. అతను వారికి ఆయన సూక్తులను (ఆయతులను) చదివి వినిపిస్తున్నాడు, వారిని పరిశుద్ధపరుస్తున్నాడు, వారికి గ్రంథాన్నీ, వివేకాన్ని బోధపరుస్తున్నాడు. అంతకు ముందైతే వారు స్పష్టమయిన అపమార్గానికి లోనై ఉండేవారు. 3. ఇంకా వారితో వచ్చి చేరని ఇతరులకు కూడా (మార్గబోధన చేయడానికి)! ఆయన మహాశక్తిశాలి, వివేచనాశీలి. 4. ఇది అల్లాహ్ అనుగ్రహం. దీనిని ఆయన తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. అల్లాహ్ మహదానుగ్రహం కలవాడు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝
يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَ مَا فِي
الْاَرْضِ الْمَلِكِ الْقُدُّوْسِ الْعَزِيْزِ
الْحَكِيْمِ ۝١ هُوَ الَّذِيْ بَعَثَ فِي
الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ
اٰيٰتِهٖ وَ يُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ
وَالْحِكْمَةَ ۗ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ
ضَلٰلٍ مُّبِيْنٍ ۝٢ وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا
يَلْحَقُوْا بِهِمْ ۗ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝٣
ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۗ وَ
اللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝٤

మానవ మార్గదర్శకత్వం కొరకు దైవప్రవక్తలను పంపటంలోని ప్రధాన ఉద్దేశం ఈ సూక్తులలో వివరించబడింది. అంతిమ దైవప్రవక్త (సఅసం) గానీ, ఇతర ప్రవక్తలుగానీ రెండు పనులు ప్రధానంగా చేశారు. ఒకటి : దైవవాణిని ప్రజలకు అందజేయటం. రెండవది : ప్రజా చైతన్యాన్ని మేల్కొలిపి వారు దైవిక విషయాలను అర్థం చేసుకునేలా తీర్చి దిద్దటం; వాస్తవిక జీవితంతో వారిని అనుసంధానం చేయటం. ఇవి రెండూ ముఖ్యమైన పనులే. సందేశప్రధానమైన కార్యక్రమంలో ఎల్లకాలం వీటిని చేయవలసి ఉంటుంది.అంటే ఖుర్ఆన్ ప్రబోధనలను తెలియపరచటంతోపాటు, ప్రజల ఆంతర్యాలను పరిశుద్ధపరచాలి. మానసికంగా వారిని కర్తవ్యోన్ముఖుల్ని చేయాలి.

5. తౌరాతు గ్రంథ బాధ్యత మోపబడినప్పటికీ, తగురీతిలో ఆ బాధ్యతా భారాన్ని మోయని వారి ఉపమానం, పుస్తకాల బరువు మోసే గాడిద వంటిది. అల్లాహ్ వచనాలను అసత్యాలంటూ త్రోసిపుచ్చిన జనుల ఉపమానం కూడా ఎంత చెడ్డది!? దుర్మార్గులైన జనులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. 6. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'ఓ యూదులారా! ఇతర జనులకన్నా మీరే దైవానికి ప్రీతిపాత్రులు అన్న ధీమా మీకుంటే మీరు చావును కోరుకోండి. మీరు సత్యసంధులే అయితే (ఈ సవాలును స్వీకరించండి).' 7.తమ చేతులు ముందుగానే చేసి పంపుకున్న ఘోరకృత్యాల కారణంగా వారెన్నటికీ చావును కోరుకోరు. దుర్వర్తనుల గురించి అల్లాహ్‌కు ఎరుకే. 8. వారికి చెప్పు : 'ఏ చావు నుండి మీరు పారిపోతున్నారో అది మిమ్మల్ని కబళించటం తథ్యం. తరువాత మీరు వ్యక్త – అవ్యక్త విషయాలు తెలిసిన వాని వైపునకు తీసుకుపోబడతారు.అప్పుడు ఆయన మీరు చేసినదంతా మీకు ఎరుకపరుస్తాడు.

مَثَلُ الَّذِيْنَ حُمِّلُوا التَّوْرٰىةَ ثُمَّ لَمْ
يَحْمِلُوْهَا كَمَثَلِ الْحِمَارِ يَحْمِلُ
اَسْفَارًا ؕ بِئْسَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ
كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ ؕ وَاللّٰهُ لَا يَهْدِى
الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝٥ قُلْ يٰۤاَيُّهَا
الَّذِيْنَ هَادُوْۤا اِنْ زَعَمْتُمْ اَنَّكُمْ
اَوْلِيَآءُ لِلّٰهِ مِنْ دُوْنِ النَّاسِ فَتَمَنَّوُا
الْمَوْتَ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝٦ وَ
لَا يَتَمَنَّوْنَهٗۤ اَبَدًاۢ بِمَا قَدَّمَتْ
اَيْدِيْهِمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ۝٧
قُلْ اِنَّ الْمَوْتَ الَّذِىْ تَفِرُّوْنَ مِنْهُ
فَاِنَّهٗ مُلٰقِيْكُمْ ثُمَّ تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ
الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ۝٨ ع

ఏ జాతి వారికయినా దైవగ్రంథం ప్రసాదించబడిందంటే, వారు దాని ప్రబోధనలను తమ మనోక్షేత్రంలో ప్రవేశింపజేసుకుని, తదనుగుణంగా తమ జీవితాలను సంస్కరించుకుంటారనే ఉద్దేశంతోనే. ఈ భావంలో ఆకాశ గ్రంథాన్ని గ్రహించని వారి ఉపమానం పుస్తకాలను మోసే గాడిద వంటిది. దాని వీపు మీద విజ్ఞానం పంచిపెట్టే విలువైన గ్రంథాలు ఉంటాయి. కాని అవేమిటో ఆ గాడిదకు తెలియదు.

యూదులు క్రియాత్మకంగా దైవధర్మాన్ని విడిచిపెట్టినప్పటికీ వారు తమ మత ధర్మాన్ని జాతికి గర్వకారణంగా పరిగణించేవారు. ఇలాంటి 'గర్వం'లో ఏమాత్రం పస ఉండదు. ఈ రకమయిన గర్వం ప్రదర్శించేవారు మత ధర్మం కోసం త్యాగం చేయరు. అయితే మృత్యువు కబళించినప్పుడు మాత్రం వారు వాస్తవ జగతిలోకి వస్తారు. తాము ఏ గర్వాన్ని ఆధారంగా చేసుకుని జీవించేవారో అది పరలోకంలో తమకు పరాభవం, అవమానం తప్ప మరేమీ మిగిల్చలేదని తెలుసుకుంటారు.

9. ఓ విశ్వాసులారా! శుక్రవారం నాటి నమాజ్ కొరకు పిలువబడినపుడు అల్లాహ్ స్మరణ వైపునకు త్వరపడండి. క్రయవిక్రయాలను విడిచిపెట్టండి. మీరు గనక తెలుసుకుంటే ఇదే మీ కొరకు మేలైనది. 10. మరి నమాజు చేయటం పూర్తయ్యాక భువిలో విస్తరిల్లండి. దైవానుగ్రహాన్ని అన్వేషించండి. అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తూ ఉండండి. తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు. 11. (వాళ్ళ పరిస్థితి ఎలా ఉందంటే) ఏదయినా వర్తకాన్ని, లేదా వినోద వస్తువును చూసినపుడు, వారు నిన్ను నిలబడి ఉన్న స్థితిలోనే వదలి వెళ్ళిపోతున్నారు. వారికి చెప్పు: 'అల్లాహ్ వద్ద ఏదైతే ఉందో, అది వినోదవస్తువు కన్నా, వర్తకం కన్నా మేలైనది. అల్లాహ్ శ్రేష్ఠమైన ఉపాధిప్రదాత.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا نُوْدِيَ لِلصَّلٰوةِ
مِنْ يَّوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا اِلٰى ذِكْرِ اللّٰهِ
وَذَرُوا الْبَيْعَ ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ
كُنْتُمْ تَعْلَمُوْنَ ۝٩ فَاِذَا قُضِيَتِ الصَّلٰوةُ
فَانْتَشِرُوْا فِى الْاَرْضِ وَابْتَغُوْا مِنْ
فَضْلِ اللّٰهِ وَاذْكُرُوا اللّٰهَ كَثِيْرًا لَّعَلَّكُمْ
تُفْلِحُوْنَ ۝١٠ وَاِذَا رَاَوْا تِجَارَةً
اَوْ لَهْوَا انْفَضُّوْۤا اِلَيْهَا وَتَرَكُوْكَ
قَآئِمًا ؕ قُلْ مَا عِنْدَ اللّٰهِ خَيْرٌ مِّنَ اللَّهْوِ وَ
مِنَ التِّجَارَةِ ؕ وَاللّٰهُ خَيْرُ الرّٰزِقِيْنَ ۝١١ ع

---

ప్రపంచంలో మనిషి ఒకే సమయంలో రెండు కోర్కెలకు మధ్య ఉంటాడు. ఒకటి : జీవనోపాధి. రెండు: ధార్మికత. ఈ రెండింటిలో ప్రతి ఒక్కటీ అవసరమే.

ప్రతిదీ ముఖ్యమే. కాకపోతే ఆ రెండింటి పంపకం సమంజసంగా జరగాలి. ఆర్థిక కార్యకలాపాలు ధార్మిక వాంఛలకు లోబడి ఉండాలి. ధర్మసమ్మతమయిన హద్దులలో ఉంటూ జీవనోపాధికై కృషి చేసే అనుమతి మనిషికి సదా ఉంటుంది. అయితే తనకు చేకూరిన ఆర్థిక విజయాలను మనిషి దైవానుగ్రహంగా తలపోయాలి. దైవానుగ్రహాన్ని అన్వేషించే సమయంలో కూడా దైవధ్యానాన్ని మరచిపోకూడదు. ముఖ్యమైన ధార్మిక కార్యం కొరకు ఎప్పుడు పిలుపు వచ్చినా అతను అన్నింటినీ విడిచి ధర్మకార్యం వైపు రావటానికి సిద్ధంగా ఉండాలి.

మదీనాలో ఒకసారి కొంతమంది సహచరులు శుక్రవారం ప్రార్థన సమయంలో లేచి బజారు వైపు వెళ్ళిపోయారు. అప్పుడు ఈ సూక్తులు అవతరించాయి. ఈ ఆజ్ఞ ప్రత్యక్షంగా శుక్రవారం నమాజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఇవ్వబడినప్పటికీ పరోక్షంగా ధార్మిక కార్యకలాపాలన్నింటికీ వర్తిస్తుంది. ధార్మిక లక్ష్యాల నేపథ్యంలో ఎప్పుడు ముస్లింలను ఒక చోట సమావేశపరిచినా, వారు తమ నాయకుని అనుమతి లేకుండా లేచి వెళ్ళకూడదు. ఇది సభ్యత కాదు. పైగా ఇది దౌర్భాగ్యానికి ఆనవాలు.

## 63. అల్ మునాఫిఖూన్
(వంచనాశిల్ప నిష్ణాతులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ఓ ప్రవక్తా!) నయవంచకులు నీ దగ్గరకు వచ్చినపుడు, 'నిశ్చయంగా మీరు దైవ సందేశహరులేనని మేము సాక్ష్యమిస్తున్నామండీ' అనంటారు. నిజంగా నీవు ఆయన సందేశహరుడవే అన్న సంగతి అల్లాహ్‌కు తెలుసు. ఈ వంచకులు అబద్ధాగ్రేసరులని కూడా అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు. 2. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకున్నారు. ఆపైన వారు దైవమార్గం నుండి (జనులను) ఆపుతున్నారు. ముమ్మాటికీ వారు చేసే పని చాలా చెడ్డది. 3. ఇలా ఎందుకంటే; తొలుత వారు విశ్వసించి, తరువాత తిరస్కరించారు. దరిమిలా వారి హృదయాలపై సీలు వేయబడింది. ఇక వారికి ఏమీ బోధపడదు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
اِذَا جَآءَكَ الۡمُنٰفِقُوۡنَ قَالُوۡا نَشۡهَدُ
اِنَّكَ لَرَسُوۡلُ اللّٰهِ ۘ وَاللّٰهُ يَعۡلَمُ اِنَّكَ
لَرَسُوۡلُهٗ ؕ وَاللّٰهُ يَشۡهَدُ اِنَّ الۡمُنٰفِقِيۡنَ
لَكٰذِبُوۡنَ ۚ ﴿۱﴾ اِتَّخَذُوۡۤا اَيۡمَانَهُمۡ جُنَّةً
فَصَدُّوۡا عَنۡ سَبِيۡلِ اللّٰهِ ؕ اِنَّهُمۡ سَآءَ
مَا كَانُوۡا يَعۡمَلُوۡنَ ﴿۲﴾ ذٰلِكَ بِاَنَّهُمۡ
اٰمَنُوۡا ثُمَّ كَفَرُوۡا فَطُبِعَ عَلٰى قُلُوۡبِهِمۡ
فَهُمۡ لَا يَفۡقَهُوۡنَ ﴿۳﴾

మనిషి క్రియాశూన్యమయిన మాటలు అదే పనిగా చెప్పాడంటే, మాటిమాటికీ ఒట్టేసి మరీ చెప్పాడంటే అది అతనిలోని కాపట్యానికి, ఆత్మవంచనకు గుర్తు. చిత్తశుద్ధిగల మనిషి దైవభీతితో అణగిమణగి ఉంటాడు. అతను నోటితో తక్కువ మాట్లాడతాడు. మాట్లాడినా మనస్ఫూర్తిగా మాట్లాడతాడు. కపట విశ్వాసి తన వాణిని ఎదుటివారికి వినిపించాలనే తాపత్రయంలో ఉంటాడు. తద్భిన్నంగా చిత్త శుద్ధిగల వ్యక్తి తన గోడును దైవానికి వినిపించుకుంటాడు.

ఒక వ్యక్తి విశ్వసించినప్పుడు గంభీర వదనంతో ఒక వాగ్దానం చేస్తాడు. ఆ తరువాత జీవితంలోని వివిధ మలుపులలో, అవసరం ఏర్పడినప్పుడు ఎవరయితే దానికి అనుగుణంగా అమలు పరుస్తాడో అతను ఆ వాగ్దానానికి కట్టుబడ్డాడు. మరెవరయితే తన అంతరాత్మ ప్రబోధాన్ని లెక్క చేయకుండా వాగ్దానానికి విరుద్ధంగా ప్రవర్తించాడో అతను క్రమక్రమంగా తన విశ్వాస ప్రకటన విషయంలో తన మనోభావాన్ని తొక్కిపెట్టేశాడు. తత్కారణంగా అతనిలో స్తబ్ధత ఆవరించింది. హృద యంపై సీలు వేయబడటం అంటే ఇదే.

4. చూడబోతే నీకు వారి శరీరాకృతులు అబ్బురపరుస్తాయి. వారు మాట్లాడసాగితే నీవు వారి మాటల్ని వింటూ ఉండి పోతావు. ఒకరకంగా వారు (గోడకు) ఆనించబడిన కొయ్యల మాదిరిగా ఉన్నారు. ఏ అరుపు వినవచ్చినా దానిని వారు తమపై విరుచుకుపడిన విపత్తుగానే భావిస్తూ ఉంటారు. ఇలాంటివారే అంత ర్గత శత్రువులు. వారిపట్ల జాగ్రత్తగా ఉండు. అల్లాహ్ వారిని నాశనం చెయ్యి! వారెటు మళ్లించబడుతున్నారు? 5. 'రండి, దైవప్రవక్త మీ మన్నింపు కొరకు ప్రార్థిస్తాడు' అని వారితో అన్నప్పుడు, వారు తమ తల తిప్పుకుంటారు. వారు గర్వాతిశయంతో తిరిగిపోవటం నీవు చూస్తావు. 6. (ప్రవక్తా!) నీవు వారి క్షమా పణ కొరకు ప్రార్థించినా, ప్రార్థించక పోయినా ఒక్కటే. అల్లాహ్ ఎట్టిపరిస్థితి లోనూ వారిని క్షమించదు. నిశ్చయంగా

وَ إِذَا رَأَيْتَهُمْ تُعْجِبُكَ أَجْسَامُهُمْ ۖ وَ
إِنْ يَقُولُوا تَسْمَعْ لِقَوْلِهِمْ ۖ كَأَنَّهُمْ
خُشُبٌ مُسَنَّدَةٌ ۖ يَحْسَبُونَ كُلَّ
صَيْحَةٍ عَلَيْهِمْ ۚ هُمُ الْعَدُوُّ
فَاحْذَرْهُمْ ۚ قَاتَلَهُمُ اللَّهُ ۖ أَنَّىٰ
يُؤْفَكُونَ ﴿٤﴾ وَ إِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا
يَسْتَغْفِرْ لَكُمْ رَسُولُ اللَّهِ لَوَّوْا
رُءُوسَهُمْ وَ رَأَيْتَهُمْ يَصُدُّونَ وَهُمْ
مُسْتَكْبِرُونَ ﴿٥﴾ سَوَاءٌ عَلَيْهِمْ
أَسْتَغْفَرْتَ لَهُمْ أَمْ لَمْ تَسْتَغْفِرْ لَهُمْ ۚ
لَنْ يَغْفِرَ اللَّهُ لَهُمْ ۚ إِنَّ اللَّهَ لَا يَهْدِي
الْقَوْمَ الْفَاسِقِينَ ﴿٦﴾

అల్లాహ్ అవిధేయ మూకకు మార్గ
దర్శకత్వం వహించడు.

---

కపట విశ్వాసి అవకాశవాదం ద్వారా తన స్వలాభాలను కాపాడుకుంటూ ఉంటాడు. సత్యాసత్యాల వాదనతో అతనికి పని లేదు. అందుకే ప్రతి ఒక్కరితో చెట్టాపట్టాలేసుకుంటూ తిరుగుతాడు. అతని జీవితంలో దుఃఖం ఉండదు. చింతా రహితమయిన ఈ వాతావరణం అతని శరీరాన్ని లావెక్కిస్తుంది. అతడు ప్రజల స్వభావాన్ని, నాడిని పసిగట్టి మరీ మాట్లాడుతూ ఉంటాడు. అందుకే అతని మాటలను అందరూ ఆసక్తితో వింటూ ఉంటారు. పైకి ఎంతో అందంగా, పచ్చగా కళకళలాడు తున్నట్లు కనిపించే ఈ వృక్షాలు ఎండిపోయిన దుంగల వంటివే. వాటిలో జీవం ఉండదు. వారు లోపలి నుండి వట్టి పిరికి పందలు. వారి దృష్టిలో వారి ప్రాపంచిక ప్రయోజనం వారి ధార్మిక ప్రయోజనం కన్నా ఎంతో ఎక్కువ. ఇలాంటి వారు కల్లబొల్లి మాటలు చెప్పటం వరకే. వాస్తవానికి వారు దైవమార్గదర్శకత్వానికి దూరమై ఉంటారు.

هُمُ الَّذِيْنَ يَقُوْلُوْنَ لَا تُنْفِقُوْا عَلٰى مَنْ
عِنْدَ رَسُوْلِ اللّٰهِ حَتّٰى يَنْفَضُّوْا ؕ وَلِلّٰهِ
خَزَآئِنُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلٰكِنَّ
الْمُنٰفِقِيْنَ لَا يَفْقَهُوْنَ ۝ يَقُوْلُوْنَ لَئِنْ
رَّجَعْنَآ اِلَى الْمَدِيْنَةِ لَيُخْرِجَنَّ الْاَعَزُّ
مِنْهَا الْاَذَلَّ ؕ وَلِلّٰهِ الْعِزَّةُ وَلِرَسُوْلِهٖ
وَلِلْمُؤْمِنِيْنَ وَلٰكِنَّ الْمُنٰفِقِيْنَ لَا
يَعْلَمُوْنَ ۝

7. 'దైవప్రవక్త వద్ద ఉండే వారిపై మీరేమీ ఖర్చుచేయకండి. దాంతో వారంతట వారే చెల్లాచెదురైపోతారు' అని చెప్పేది కూడా వారే. భూమ్యాకాశాలలో ఉన్న నిధులన్నీ అల్లాహ్‌కు చెందినవే. కాని వంచనా శిల్ప నిష్ణాతులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవటం లేదు. 8. 'మనం మదీనాకు చేరుకోగానే గౌరవనీయుడు అక్కణ్ణుంచి అధముణ్ణి వెళ్లగొడతాడు' అని కూడా ఈ నయవంచకులు అంటున్నారు. వాస్తవానికి గౌరవం అనేది అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు, విశ్వాసులకు చెందుతుంది. కాని ఈ కపటాగ్రేసరులు తెలుసుకోవటం లేదు.

---

పూర్వం అరేబియాలో రెండు రకాల ముస్లింలుండేవారు. ఒకరు ముహాజిర్లు, రెండవవారు అన్సార్లు. మక్కా నుండి తమ ఇల్లూ వాకిలిని, ఆస్తిపాస్తులను వదులుకుని మదీనాకు వలస వచ్చినవారు ముహాజిర్లు. వారికి అండగా నిలిచిన వారు స్థానిక ముస్లింలు (అన్సార్లు). ఈ కారణంగా ప్రాపంచిక వ్యామోహం కలవారికి ముహాజిర్లు అధములుగా కనిపించేవారు. అదే సమయంలో అన్సార్లు వారి కంటికి గౌరవ

నీయులుగా కానవచ్చేవారు. ఆఖరికి ఒకానొక సందర్భంలో కపట నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై 'ఈ ముహాజిర్ల చరిత్ర ఎవరికి తెలియదనీ!? మనం గనక వీళ్ళను మదీనా నుండి వెళ్ళగొడితే ప్రపంచంలో వీళ్ళకు ఎక్కడా నిలువ నీడ లభించదు' అని చెప్పేశాడు కూడా.

ఈ ప్రపంచంలో ఉన్నదంతా అల్లాహ్‌దే నన్న యదార్థం తెలియని అల్పబుద్ధి కలవాడే ఇలాంటి మాటలంటాడు. దేవుడు తాను కోరిన వారికి గౌరవం ఇస్తాడు. తాను కోరిన వారి నుండి దానిని లాక్కుంటాడు.

9. విశ్వాసులారా! మీ సిరిసంపదలు, మీ సంతానం మిమ్మల్ని అల్లాహ్ స్మరణ విషయంలో మరుపునకు లోనుచేయ రాదు సుమా! ఎవరు అలా చేస్తారో వారే నష్టపోయిన వారవుతారు. 10. మీలో ఎవరికయినా మృత్యువు దాపురించి, 'నాకు మరికొంత గడువు ఎందుకు ఇవ్వలేదు? ఇస్తే, నేను దానధర్మాలు చేసి, సజ్జనులలో చేరేవాణ్ణి కదా!' అని చెప్పే స్థితి ఏర్పడక ముందే మేము మీకు ప్రసాదించిన జీవనోపాధిలో నుండి ఖర్చు చేయండి. 11. అల్లాహ్ ఏ ప్రాణికి కూడా దాని నిర్ధారిత సమయం (మృత్యువు) ఆసన్నమైనపుడు, దానికి ఎంతమాత్రం గడువు ఇవ్వడు. మీరు చేసేదంతా అల్లాహ్ జ్ఞానపరిధిలోనే ఉంది.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُلْهِكُمْ
اَمْوَالُكُمْ وَلَآ اَوْلَادُكُمْ عَنْ ذِكْرِ اللّٰهِ ۚ
وَ مَنْ يَّفْعَلْ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ
الْخٰسِرُوْنَ ۝٩ وَ اَنْفِقُوْا مِنْ مَّا
رَزَقْنٰكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ اَحَدَكُمُ
الْمَوْتُ فَيَقُوْلَ رَبِّ لَوْلَآ اَخَّرْتَنِيْٓ اِلٰٓى
اَجَلٍ قَرِيْبٍ ۙ فَاَصَّدَّقَ وَ اَكُنْ مِّنَ
الصّٰلِحِيْنَ ۝١٠ وَلَنْ يُّؤَخِّرَ اللّٰهُ نَفْسًا
اِذَا جَآءَ اَجَلُهَا ۭ وَاللّٰهُ خَبِيْرٌۢ بِمَا
تَعْمَلُوْنَ ۝١١ ع

---

ప్రతి మనిషికీ అన్నిటికన్నా పెద్ద సమస్య పరలోక సమస్యే. కాని ఆస్తిపాస్తులు, ఆలుబిడ్డలు మనిషిని ఈ అతిపెద్ద సమస్య పట్లనే అశ్రద్ధకు, మరుపునకు లోను చేస్తాయి. ఈ సిరిసంపదలు, సంతానం జీవన లక్ష్యం కాదని, అవి కేవలం సాధనాలు మాత్రమేనని మనిషి గ్రహించాలి. మనిషి వాటిని దైవమార్గంలో వెచ్చిస్తాడన్న ఉద్దేశం తోనే అవి ఎవరికయినా ఇవ్వబడతాయి. వాటి ద్వారా మనిషి తన పరలోక భవిష్యత్తును ఉజ్వలం చేసుకుంటాడని ఆశించబడుతుంది. కాని మూర్ఖుడయిన మనిషి వాటిని సిసలయిన ధ్యేయంగా తలపోస్తాడు. ఇలాంటి వారు అంతిమ పరిణామానికి చేరుకున్నప్పుడు సిగ్గుతో, బాధతో కుమిలిపోవటం తప్ప ఏమీ మిగులదు.

# 64. అత్ తగాబున్

(జయాపజయాలు)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بسم الله الرحمن الرحيم ○

1. ఆకాశాలలో ఉన్న ప్రతిదీ, భూమిలో
ఉన్న ప్రతిదీ అల్లాహ్ పవిత్రతను కొని
యాడుతూ ఉంది. సార్వభౌమాధికారం
ఆయనదే. ప్రశంస, పొగడ్త ఆయనకే
శోభాయమానం. ఆయన సర్వం చేయ
గల సమర్థుడు. 2. ఆయనే మిమ్మల్ని
సృష్టించినవాడు. మరి మీలో కొందరు
అవిశ్వాసులుగా ఉంటే, మరికొందరు
విశ్వాసులుగా ఉన్నారు. మీరు చేసేదంతా
అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. 3. ఆయన
భూమ్యాకాశాలను సత్యబద్ధంగా (సమ
తూకంతో) సృష్టించాడు. ఆయనే మీ
రూపకల్పన చేశాడు. మీకు అత్యుత్తమ
మయిన రూపం ఇచ్చాడు. ఆఖరికి మరలి
పోవలసినది ఆయన వైపునకే. 4.
భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ
ఆయనకు తెలుసు. మీరు దాచేదీ, వ్యక్త
పరచేదీ ఆయనకు తెలుసు. అల్లాహ్
గుండెల్లోని గుట్టును సయితం ఎరిగిన
వాడు.

يسبح لله ما في السموت و ما في
الارض له الملك وله الحمد و
هو على كل شيء قدير ① هو الذي
خلقكم فمنكم كافر ومنكم مؤمن و
الله بما تعملون بصير ② خلق
السموت والارض بالحق وصوركم
فاحسن صوركم و اليه المصير ③
يعلم ما في السموت والارض ويعلم
ما تسرون وما تعلنون والله عليم
بذات الصدور ④

"ఈ జగతి అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంది" అంటే అర్థం అల్లాహ్ ఏ వాస్తవాన్ని ఖుర్ఆన్‌లో విప్పాడో, దానిని ఈ విశ్వం సత్యమని ధ్రువీకరిస్తోంది. స్తోత్ర సమేతంగా అది దీనిని సమర్థిస్తోంది. అయినప్పటికీ జనులు ఈ సత్యాన్ని నమ్మటం లేదు. మరి వారు దేని కొరకు నిరీక్షిస్తున్నట్లు? విశ్వసార్వభౌముడు స్వయంగా తన తీర్పు వినిపించే క్షణం కొరకు వారు ఎదురు చూస్తున్నారా?

5. ఏమిటి, లోగడ తిరస్కార వైఖరికి ఒడి
గట్టి, తరువాత తమ స్వయంకృతాల

الم ياتكم نبؤا الذين كفروا من

دుష్పరిణామాన్ని చవిచూసిన వారి సమాచారం మీకు చేరలేదా? వారికి బాధాకరమయిన యాతన ఉంటుంది. 6. ఇలా ఎందుకంటే; వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనాలతో సహా వచ్చినపుడు, 'ఏమిటి, మనుషులు కూడా మాకు మార్గదర్శకత్వం వహించే వారైపోయారా!?' అంటూ వారు (అవహేళనగా) మాట్లాడారు. ఆ విధంగా వారు తిరస్కరించి, వెనుతిరిగిపోయారు. అల్లాహ్ కూడా వారిని పట్టించుకోవటం మానేశాడు. అల్లాహ్ అక్కరలేనివాడు, స్తవనీయుడు.

قَبْلُ فَذَاقُوْا وَبَالَ اَمْرِهِمْ وَلَهُمْ
عَذَابٌ اَلِيْمٌ ۝٥ ذٰلِكَ بِاَنَّهٗ كَانَتْ
تَّاْتِيْهِمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَقَالُوْٓا اَبَشَرٌ
يَّهْدُوْنَنَا فَكَفَرُوْا وَتَوَلَّوْا وَّاسْتَغْنَى
اللّٰهُ ۭ وَاللّٰهُ غَنِيٌّ حَمِيْدٌ ۝٦

---

ప్రాచీన కాలంలో దైవప్రవక్తల ద్వారా రూపొందిన చరిత్ర మానవాళికి శాశ్వతంగా ఆదర్శప్రాయం, గుణపాఠ సూచన. ఉదాహరణకు : ఆద్, సమూద్, మద్యన్, లూత్ తదితర జాతుల వద్దకు వచ్చిన ప్రవక్తల చరిత్ర. ఈ ప్రవక్తల వద్ద తమ సత్యతను చాటుకునే మానవాతీత శక్తులేమీ లేవు. కేవలం ఆధారాలు, నిదర్శనాలు మాత్రమే ఉండేవి. ఆధారాలను నిరాకరించిన కారణంగా ఆ జాతులు దైవాగ్రహానికి పాత్రులుగా నిలిచాయి. దీనినిబట్టి విదితమయ్యేదేమిటంటే మానవుడు ఆధారాల ప్రాతిపదికపై సత్యాన్ని పసిగట్టాలి. ఇదే మనిషికి ఈ లోకంలో అసలు పరీక్ష. ఆధారాల ప్రాతిపదికపై సత్యాన్ని తెలుసుకోవటంలో విఫలమైన వ్యక్తి శాశ్వతంగా సత్యానికి దూరమైపోతాడు.

7. తాము (మరణానంతరం) తిరిగి లేపబడేది ఉండదని సత్య తిరస్కారులు కరాకండీగా చెప్పారు. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'ఎందుకు లేపబడరు? నా ప్రభువు తోడు! మీరు తప్పకుండా లేపబడతారు. ఆ తరువాత మీరు చేసుకున్నదంతా మీకు తెలియపరచబడుతుంది. ఇది అల్లాహ్‌కు చాలా సులభం.' 8. కనుక మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, మేము అవతరింపజేసిన జ్యోతి

زَعَمَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ لَّنْ يُّبْعَثُوْا ۭ
قُلْ بَلٰى وَرَبِّيْ لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا
عَمِلْتُمْ ۭ وَذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ۝٧
فَاٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَالنُّوْرِ الَّذِيْٓ
اَنْزَلْنَا ۭ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ۝٨
يَوْمَ يَجْمَعُكُمْ لِيَوْمِ الْجَمْعِ ذٰلِكَ يَوْمُ

(ఖుర్ఆన్)ని విశ్వసించండి. మీరు చేసే దంతా అల్లాహ్ కనిపెట్టుకునే ఉన్నాడు. 9. ఏ రోజున ఆయన మిమ్మల్నందరినీ సమావేశ మయ్యే దినాన సమావేశపరు స్తాడో, అది జయాపజయాల దినమై ఉంటుంది. ఎవరయితే అల్లాహ్‌ను విశ్వసించి సదాచరణ చేసి ఉంటాడో, అల్లాహ్ అతని పాపాలను అతని నుండి దూరం చేస్తాడు. అతనిని క్రింద కాలు వలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవే శింపజేస్తాడు. అందులో వారు కలకాలం ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం. 10. మరెవరయితే తిరస్కార వైఖరికి ఒడిగట్టి, మా సూచనలను అసత్యాలంటూ కొట్టి వేశారో–ఇలాంటివారే నరకాగ్నివాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. అది మహాచెడ్డ గమ్యస్థానం.

التَّغَابُنِ ۗ وَمَنْ يُؤْمِنْ بِاللَّهِ وَيَعْمَلْ صَالِحًا يُكَفِّرْ عَنْهُ سَيِّئَاتِهِ وَيُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۚ ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ۝ وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ خَالِدِينَ فِيهَا ۖ وَبِئْسَ الْمَصِيرُ ۝

ప్రజలు ఈ ప్రపంచాన్ని జయాపజయాల (తగాబున్) స్థలమని అనుకుంటు న్నారు. ఏ వ్యక్తికయినా ఇక్కడ విజయం వరిస్తే సంబరపడి పోతాడు. ఈ ప్రపంచంలో అపజయానికి లోనైన వ్యక్తి జనుల దృష్టిలో అల్పుని క్రింద జమ కట్టబడతాడు. కాని వాస్తవానికి ఈ ప్రపంచంలోని గెలుపోటములకు ఎలాంటి విలువ లేదు.

జయాపజయాల అసలు స్థలం పరలోకం. పరలోకంలో పరాజయంపాలైన వాడే అసలు పరాజితుడు. పరలోకంలో విజయం పొందిన వాడే అసలు విజేత. అక్కడి జయాపజయాల ప్రయాణం కూడా భిన్నమైనది. ప్రపంచంలోని జయాప జయాలు బాహ్య కారకాలపై ఆధారభూతమై ఉంటాయి. కాగా; పరలోకంలోని జయాపజయాలు నీతి నియమంపై న్యాయం ధర్మంపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ వ్యవహారమంతా తిరగబడిందే! అంటూ చాలా మంది ఆశ్చర్యపోతారు. ఏ ప్రాప్తిని జనులు ప్రాప్తంగా భావించేవారో అది ప్రాప్తంకానేకాదని, అది కేవలం అభాగ్యమని జనులు తెలుసుకుంటారు. ఆనాటి పరాజయమే అసలు పరాజయం. ఆనాటి విజయమే సిసలైన విజయం.

11. ఏ ఆపద వచ్చినా దైవాజ్ఞతోనే వస్తుంది. అల్లాహ్‌ను విశ్వసించిన వ్యక్తి హృదయానికి అల్లాహ్ మార్గదర్శనం

مَا أَصَابَ مِنْ مُصِيبَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۗ وَمَنْ يُؤْمِنْ بِاللَّهِ يَهْدِ قَلْبَهُ ۚ وَاللَّهُ

చేస్తాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు. 12. మీరు అల్లాహ్‌కు విధేయత చూపండి, ప్రవక్తకు విధేయత చూపండి. ఆ తరువాత మీరుగాని తిరిగిపోయా రంటే, మా ప్రవక్తపై ఉన్న బాధ్యతల్లా సందేశాన్ని స్పష్టంగా చేరవేయటం వరకే (అని తెలుసుకోండి). 13. అల్లాహ్ – ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. విశ్వసించిన వారు అల్లాహ్‌నే నమ్ము కోవాలి.

بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١١﴾ وَ أَطِيعُوا اللَّهَ
وَأَطِيعُوا الرَّسُولَ ۚ فَإِنْ تَوَلَّيْتُمْ فَإِنَّمَا
عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ﴿١٢﴾ اللَّهُ لَا
إِلَٰهَ إِلَّا هُوَ ۚ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿١٣﴾

---

ఏ ఆపద అయినా దానంతట అదే రాదు. ప్రతి ఆపద దేవుని తరఫు నుండి వస్తుంది. అదైనా ఎందుకు వస్తుంది? దాని ద్వారా దేవుడు మనిషికి జ్ఞానోదయం కలిగించదలుస్తాడు. ఆపద మనిషి హృదయాన్ని కరిగిస్తుంది. మెత్తబరుస్తుంది. అతనిలో నిద్రాణమై ఉన్న భావాలు భావనలు జాగృతమవుతాయి. ఆపద రూపంలో ఎదురయ్యే కుదుపులు మనిషి మనోమస్తిష్కాలకు పదును పెడతాయి. మనిషి గనక తనను నకారాత్మక భావాల నుండి రక్షించుకోగలిగితే ప్రపంచంలో ఎదురయ్యే ఈ కష్టాలు కడగండ్లే అతన్ని మహనీయుణ్ణి చేస్తాయి.

14. ఓ విశ్వాసులారా! మీ ఆలుబిడ్డలలో కొందరు మీ శత్రువులు. కాబట్టి వారి పట్ల అప్రమత్తంగా ఉండండి. ఒకవేళ మీరు వారిని మన్నిస్తే, ఉపేక్షిస్తే, క్షమించి వేస్తే, నిశ్చయంగా అల్లాహ్ క్షమించే వాడు, కృపాశీలుడు. 15. మీ సిరిసంప దలు, మీ సంతానం మీ పాలిట పరీక్షా వస్తువులు. అల్లాహ్ వద్ద గొప్ప ప్రతి ఫలం ఉంది. 16. కాబట్టి మీరు సాధ్య మైనంత వరకు అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. వినండి. విధేయులై ఉండండి. (దైవ మార్గంలో) ఖర్చు పెట్టండి. ఇదే మీ కొరకు మేలైనది. ఎవడయితే ఆత్మ లోభత్వం (పేరాశ) నుండి రక్షించబడ్డాడో – అలాంటివారే సాఫల్యాన్ని ఆస్వాదించే

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّ مِنْ أَزْوَاجِكُمْ
وَأَوْلَادِكُمْ عَدُوًّا لَكُمْ فَاحْذَرُوهُمْ ۚ وَ
إِنْ تَعْفُوا وَتَصْفَحُوا وَتَغْفِرُوا فَإِنَّ اللَّهَ
غَفُورٌ رَحِيمٌ ﴿١٤﴾ إِنَّمَا أَمْوَالُكُمْ
وَأَوْلَادُكُمْ فِتْنَةٌ ۚ وَاللَّهُ عِنْدَهُ أَجْرٌ
عَظِيمٌ ﴿١٥﴾ فَاتَّقُوا اللَّهَ مَا اسْتَطَعْتُمْ وَ
اسْمَعُوا وَأَطِيعُوا وَأَنْفِقُوا خَيْرًا
لِأَنْفُسِكُمْ ۗ وَمَنْ يُوقَ شُحَّ نَفْسِهِ
فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٦﴾ إِنْ تُقْرِضُوا

వారు. 17. మీరు గనక అల్లాహ్‌కు మంచి రుణం ఇస్తే, ఆయన దానిని మీ కొరకు ఎన్నో రెట్లు పెంచి ఇస్తాడు. మిమ్మల్ని క్షమిస్తాడు. అల్లాహ్ (తన దాసుల కృషిని) గుర్తించి, విలువ ఇచ్చే వాడు, సహనశీలుడు. 18. అగోచర గోచర విషయాలను ఎరిగినవాడు, శక్తి మంతుడు, వివేకవంతుడు.

اللّٰهَ قَرْضًا حَسَنًا يُّضٰعِفْهُ لَكُمْ وَ
يَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ شَكُوْرٌ حَلِيْمٌ ۝ عٰلِمُ
الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝

---

మనిషి అన్నిటికన్నా అధికంగా తన సంతానం పట్ల శ్రద్ధాసక్తులు కలిగి ఉంటాడు. మనిషి ప్రతి రెండవ వ్యవహారంలో నీతి నియమం గురించి మాట్లాడతాడు. కాని తన సంతానం దగ్గరకొచ్చేసరికి నీతి నియమం మరచిపోతాడు. అందుకే హదీసులో చెప్పబడింది- సంతానం మనిషిని పిరికివాడుగా, పీనాసిగా మార్చి వేస్తుందని. (الولدمجبنةمبخلة) అలాగే వేరొక హదీసులో సెలవీయబడింది: ప్రళయ దినాన ఒక వ్యక్తి హాజరు పరచబడతాడు. ఇతని ఆలుబిడ్డలు ఇతని సత్కార్యాలను భక్షిస్తారని అనబడుతుంది. (يوتى برجل يوم القيامة فيقال اكل عياله حسناته)

మానవుడు తన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దైవమార్గంలో ఖర్చు చేయడు. అతనే గనక దైవమార్గంలో ఖర్చుపెడితే దేవుడు వివిధ రూపాల్లో అంతకన్నా ఎక్కువే అతని వైపునకు మరల్చుతాడు.

## 65. అత్ తలాఖ్
(విడాకులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఓ ప్రవక్తా! మీలో ఎవరయినాసరే తమ భార్యలకు విడాకు ఇస్తున్నప్పుడు, వారి గడువు (ఇద్దత్) ఆధారంగా విడాకు ఇవ్వండి. గడువు (రుతువు)ను లెక్కిస్తూ ఉండండి. మీ ప్రభువైన అల్లాహ్‌కు భయపడండి. వారిని (గడువు కాలంలో) వారి ఇండ్ల నుండి వెళ్ళగొట్టకండి. వారు కూడా (ఆ ఇద్దత్ కాలంలో) వెళ్ళి పోకూడదు-ఒకవేళ వారేదయినా సిగ్గు

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

يٰٓاَيُّهَا النَّبِيُّ اِذَا طَلَّقْتُمُ النِّسَاۗءَ
فَطَلِّقُوْهُنَّ لِعِدَّتِهِنَّ وَاَحْصُوا
الْعِدَّةَ ۚ وَاتَّقُوا اللّٰهَ رَبَّكُمْ ۚ لَا
تُخْرِجُوْهُنَّ مِنْ بُيُوْتِهِنَّ وَلَا يَخْرُجْنَ
اِلَّآ اَنْ يَّاْتِيْنَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۭ

మాలిన పనికి బాహాటంగా పాల్పడితే తప్పు! ఇవి అల్లాహ్ విధించిన హద్దులు. ఎవరయితే అల్లాహ్ నిర్ధారించిన హద్దులను అతిక్రమిస్తాడో అతడు తన ఆత్మకే అన్యాయం చేసుకున్నవాడవుతాడు. నీకు తెలియదు – బహుశా ఈ విడాకు తరువాత దేవుడు ఏదన్నా కొత్త స్థితిని సృష్టిస్తాడేమో! 2. తరువాత వారు తమ గడువుకు చేరుకున్నప్పుడు వారిని ఉత్తమ రీతిలో మీ దాంపత్య బంధంలోనయినా ఉంచుకోండి లేదంటే ఉత్తమ రీతిలో వారిని విడిచిపెట్టడమయినా చేయండి.(ఇందు నిమిత్తం) మీలోని ఇద్దరు న్యాయశీలురైన పురుషులను సాక్షులుగా పెట్టుకోండి. అల్లాహ్ కొరకు ఖచ్చితంగా సాక్ష్యం ఇవ్వండి. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించే ప్రతి వ్యక్తికీ ఇందుమూలముగా ఉపదేశించబడుతోంది. ఎవడు అల్లాహ్‌కు భయపడతాడో, అల్లాహ్ అతనికి (ఈ సమస్యను అధిగమించే) మార్గం తెరుస్తాడు. 3. అతను ఊహించనయినా లేని వైపు నుండి అతనికి జీవనోపాధిని ఇస్తాడు. అల్లాహ్‌పై భారం మోపినవానికి అల్లాహ్‌యే చాలు. నిశ్చయంగా అల్లాహ్ తన కార్యాన్ని నెరవేరుస్తాడు. అల్లాహ్ ప్రతి దానికి ఒక లెక్కను నిర్ధారించాడు.

وَتِلْكَ حُدُوْدُ اللّٰهِ ۭ وَ مَنْ يَّتَعَدَّ
حُدُوْدَ اللّٰهِ فَقَدْ ظَلَمَ نَفْسَهٗ ۭ لَا
تَدْرِيْ لَعَلَّ اللّٰهَ يُحْدِثُ بَعْدَ ذٰلِكَ
اَمْرًا ① فَاِذَا بَلَغْنَ اَجَلَهُنَّ
فَاَمْسِكُوْهُنَّ بِمَعْرُوْفٍ اَوْ فَارِقُوْهُنَّ
بِمَعْرُوْفٍ وَّ اَشْهِدُوْا ذَوَيْ عَدْلٍ
مِّنْكُمْ وَاَقِيْمُوا الشَّهَادَةَ لِلّٰهِ ۭ ذٰلِكُمْ
يُوْعَظُ بِهٖ مَنْ كَانَ يُؤْمِنُ بِاللّٰهِ وَ
الْيَوْمِ الْاٰخِرِ ڛ وَمَنْ يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ
لَّهٗ مَخْرَجًا ② وَّيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا
يَحْتَسِبُ ۭ وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَهُوَ
حَسْبُهٗ ۭ اِنَّ اللّٰهَ بَالِغُ اَمْرِهٖ ۭ قَدْ
جَعَلَ اللّٰهُ لِكُلِّ شَيْءٍ قَدْرًا ③

---

ఇస్లాంలో కొన్ని ప్రత్యేక పరిమితులకు కట్టుబడి విడాకులకు అనుమతి ఇవ్వటం జరిగింది. ఒక నిర్ధారిత గడువు పూర్తయ్యాకే అది నెరవేరుతుంది. ఈ విధంగా విడాకుల ప్రక్రియను కొన్ని ఆంక్షలకు కట్టుబడి అమలు పరచవలసి ఉంటుంది. దీని ప్రకారం దంపతులు ఆఖరి క్షణం వరకూ పరస్పరం రాజీపడేందుకు అవకాశం ఉంటుంది. ఆ విధంగా విడాకుల వ్యవహారం కుటుంబానికి గానీ,

సమాజానికిగానీ తలనొప్పిగా మారకుండా జాగ్రత్త వహించబడింది. దేవుడు సూచించిన ఆంక్షలకు కట్టుబడుతూ, దైవానికి భయపడుతూ అమలుపరచే విడాకులే ఇస్లామీయ విడాకులు.

وَالّٰٓـِٔىْ يَئِسْنَ مِنَ الْمَحِيْضِ مِنْ نِّسَآئِكُمْ
اِنِ ارْتَبْتُمْ فَعِدَّتُهُنَّ ثَلٰثَةُ اَشْهُرٍ وَّ
الّٰٓـِٔىْ لَمْ يَحِضْنَ ۚ وَاُولَاتُ الْاَحْمَالِ
اَجَلُهُنَّ اَنْ يَّضَعْنَ حَمْلَهُنَّ ۚ وَمَنْ
يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ لَّهٗ مِنْ اَمْرِهٖ
يُسْرًا ④ ذٰلِكَ اَمْرُ اللّٰهِ اَنْزَلَهٗٓ
اِلَيْكُمْ ۚ وَمَنْ يَّتَّقِ اللّٰهَ يُكَفِّرْ عَنْهُ
سَيِّاٰتِهٖ وَيُعْظِمْ لَهٗٓ اَجْرًا ⑤

4. మీ స్త్రీలలో ముట్టుపై ఆశ వదులుకున్న వారి గురించి మీకేదైనా అనుమానం ఉంటే, అలాంటివారి గడువు (ఇద్దత్) కాలం మూడు మాసాలు. రజస్వల కాని వారి గడువు కూడా అంతే. ఇక గర్భవతుల గడువు వారి ప్రసవం అయ్యేవరకూ ఉంటుంది. ఎవడు అల్లాహ్‌కు భయపడుతూ ఉంటాడో, అతనికి అల్లాహ్ అతని కార్యకలాపాలలో సౌలభ్యాన్ని కల్పిస్తూ ఉంటాడు. 5. ఇది అల్లాహ్ ఆజ్ఞ. దీనిని ఆయన మీ వైపునకు అవతరింపజేశాడు. ఎవడు దైవభీతి కలిగి ఉంటాడో, దేవుడు అతని పాపాలను అతని నుండి దూరం చేస్తాడు. అతనికి గొప్ప పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు.

---

ఇస్లామీయ షరీఅత్ విడాకుల విషయంలోనూ, ఇతర వ్యవహారాలలోనూ మనిషికి నియమ నిబంధనలు విధించింది. ఈ నియమ నిబంధనలు మనిషి విచ్చలవిడితనానికి ఒకింత అవరోధంగా కనిపిస్తాయి. కాని వాస్తవికత రీత్యా ఇవి అతని పాలిట వరం. ఈ నియమ నిబంధనల మూలంగా మనిషి ఎన్నో అవసరమయిన నష్టాలను వారించగలుగుతాడు. అదీగాక ఈ ప్రపంచం నిర్మించబడిన తీరు ఎలాంటిదంటే ఇక్కడ ఒకరికి జరిగే నష్టం ఏదో ఒక రూపంలో పూరించబడుతుంది. అయితే ప్రకృతి విధించిన హద్దులను మీరకుండా ఉండే వానికే ఈ లోటు భర్తీ చేయబడుతుంది.

اَسْكِنُوْهُنَّ مِنْ حَيْثُ سَكَنْتُمْ مِّنْ
وُّجْدِكُمْ وَلَا تُضَآرُّوْهُنَّ لِتُضَيِّقُوْا
عَلَيْهِنَّ ۚ وَاِنْ كُنَّ اُولَاتِ حَمْلٍ

6. మీరు (విడాకు పొందిన) ఆ స్త్రీలకు మీ స్థోమతను బట్టి, మీరున్న చోటే వసతి సౌకర్యం కల్పించండి. వారిని ఇబ్బందుల పాల్జేసేందుకు వారిపై దాష్టీకానికి ఒడిగట్టకండి. ఒకవేళ వారు గర్భవతులై

فَأَنفِقُوا عَلَيْهِنَّ حَتَّىٰ يَضَعْنَ
حَمْلَهُنَّ ۚ فَإِنْ أَرْضَعْنَ لَكُمْ فَآتُوهُنَّ
أُجُورَهُنَّ ۖ وَأْتَمِرُوا بَيْنَكُم
بِمَعْرُوفٍ ۖ وَإِن تَعَاسَرْتُمْ فَسَتُرْضِعُ
لَهُ أُخْرَىٰ ﴿٦﴾ لِيُنفِقْ ذُو سَعَةٍ مِّن
سَعَتِهِ ۖ وَمَن قُدِرَ عَلَيْهِ رِزْقُهُ
فَلْيُنفِقْ مِمَّا آتَاهُ اللَّهُ ۚ لَا يُكَلِّفُ اللَّهُ
نَفْسًا إِلَّا مَا آتَاهَا ۚ سَيَجْعَلُ اللَّهُ بَعْدَ
عُسْرٍ يُسْرًا ﴿٧﴾ ع

ఉంటే, వారికి ప్రసవం అయ్యేవరకూ వారి పోషణా ఖర్చులు ఇవ్వండి. ఒకవేళ వారు – మీ కోరికను మన్నించి – మీ బిడ్డలకు పాలు త్రాగిస్తున్నట్లయితే వారికి వారి వేతనం ఇవ్వండి. మీరు పరస్పరం మంచిని ప్రబోధించుకోనూవచ్చు. ఒకవేళ (శిశువుకు పాలు త్రాగించే విషయంలో) మీరు మొండిగా వ్యవహరిస్తే, అతని కోరికపై మరొకామె (బిడ్డకు) పాలు పడుతుంది. 7. స్థితిమంతుడు తన స్తోమతకు తగ్గట్టుగా ఖర్చుపెట్టాలి. తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తి దేవుడు తనకు ఇచ్చిన దానినిబట్టి ఖర్చుచేయాలి. అల్లాహ్ ఏ వ్యక్తిపైన కూడా అతనికి ప్రసాదించిన దానికంటే ఎక్కువ భారం మోపడు. అల్లాహ్ లేమి తరువాత త్వరలోనే కలిమిని ప్రసాదించవచ్చు.

---

మనిషి తన ప్రత్యర్థి పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించాలన్నది ఇస్లాం ప్రబోధన. అతను ఎంతో ఓపికతో ప్రత్యర్థి తరఫున ఎదురయ్యే అవాంఛనీయాలను సహించాలి. బాధను దిగమ్రింగుతూనే ఇతరుల హక్కులను చెల్లించాలి. మనిషి ఈ విధంగా ప్రవర్తించాడంటే, అతను కేవలం ఎదుటి వారి పట్ల మాత్రమే మంచిగా ప్రవర్తించలేదు, తన స్వయం పట్ల కూడా మంచిగానే వ్యవహరించాడు. ఆ విధంగా అతను తనలో వాస్తవిక దృక్పథాన్ని, యదార్థ ప్రియత్వాన్ని పెంపొందించుకున్నాడు. యదార్థ ప్రియత్వ గుణమే ఈ లోకంలో విజయానికి కీలకమెట్టు.

وَكَأَيِّن مِّن قَرْيَةٍ عَتَتْ عَنْ أَمْرِ رَبِّهَا
وَرُسُلِهِ فَحَاسَبْنَاهَا حِسَابًا شَدِيدًا
وَعَذَّبْنَاهَا عَذَابًا نُّكْرًا ﴿٨﴾ فَذَاقَتْ وَ
بَالَ أَمْرِهَا وَكَانَ عَاقِبَةُ أَمْرِهَا
خُسْرًا ﴿٩﴾ أَعَدَّ اللَّهُ لَهُمْ عَذَابًا

8. ఎన్నో బస్తీలవారు తమ ప్రభువు ఆదేశం పట్ల, ఆయన ప్రవక్తల పట్ల తిరుగుబాటు వైఖరిని అవలంబించారు. తత్కారణంగా మేము వారి నుండి కఠినంగా లెక్క తీసుకున్నాము. ప్రాణం తోడేసే విధంగా శిక్షించాము. 9. మొత్తానికి వారు తమ చేష్టల దుష్ఫలితాన్ని చవి చూశారు. చివరకు వారు ఘోరంగా నష్టపోయారు. 10. అల్లాహ్ వారి కోసం

కఠిన శిక్షను సిద్ధంచేసి ఉంచాడు. కనుక విశ్వసించిన ఓ బుద్ధిమంతులారా! అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ మీ వైపునకు ఒక హితోపదేశాన్ని అవతరింప జేశాడు. 11. ఒక ప్రవక్త మీకు దేవుని స్పష్టమయిన సూక్తులను చదివి వినిపిస్తు న్నాడు – తద్వారా విశ్వసించి, సత్కా ర్యాలు చేసిన వారిని అంధకారం నుండి వెలికితీసి కాంతి వైపునకు తీసుకురావా లని! ఎవడు అల్లాహ్‌ను విశ్వసించి, సత్క్రియలాచరిస్తాడో, అతనిని అల్లాహ్ క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనా లలో ప్రవేశింపజేస్తాడు. వారందులో శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారికి ఎంతోమంచి ఉపాధిని ప్రసాదించాడు.

شَدِيدًا ۙ فَاتَّقُوا اللّٰهَ يٰٓاُولِي الْاَلْبَابِ
ع الَّذِيْنَ اٰمَنُوْا ۚ قَدْ اَنْزَلَ اللّٰهُ اِلَيْكُمْ
ذِكْرًا ⑩ رَّسُوْلًا يَّتْلُوْا عَلَيْكُمْ اٰيٰتِ
اللّٰهِ مُبَيِّنٰتٍ لِّيُخْرِجَ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ مِنَ الظُّلُمٰتِ اِلَى
النُّوْرِ ۚ وَ مَنْ يُّؤْمِنْ بِاللّٰهِ وَ يَعْمَلْ
صَالِحًا يُّدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۚ قَدْ
اَحْسَنَ اللّٰهُ لَهٗ رِزْقًا ⑪

---

తద్వారా విశ్వాసులను అంధకారం నుండి వెలికితీసి, కాంతి వైపునకు తీసుకు రావాలని– కుటుంబ చట్టాల నేపథ్యంలో చెప్పబడిన మాట యిది. ప్రాచీన కాలంలో ప్రపంచమంతటా మూఢనమ్మకాలు రాజ్యమేలేవి. రకరకాల మూఢ నమ్మకాలు స్త్రీ–పురుషుల సంబంధాలను అసహజమైన పునాదులపై నిలిపి ఉంచేవి. దివ్యఖుర్ఆన్ ఈ మూఢాచారాలను అంతమొందించి, మళ్లీ స్త్రీ పురుషుల సంబంధాలను సహజ ప్రాతిపదికపై నెలకొల్పింది. ఈ అత్యుత్తమయిన ఏర్పాటు తర్వాత కూడా ఎవరయినా సంస్కరణా మార్గాన్ని అవలంబించకపోతే దేవుని ప్రపంచంలో వారికి నష్టం తప్ప మరొకటి లభించదు.

"బుద్ధిమంతులారా! అల్లాహ్‌కు భయపడండి"–ఈ వాక్యం ద్వారా విదిత మయ్యేదేమిటంటే దైవభక్తికి, దైవభీతికి మూలసరోవరం బుద్ధి. మనిషి తన బుద్ధీ వివేకాలను ఉపయోగించి మాత్రమే సాత్వికునిగా, ధర్మపరాయణునిగా రాణించ గలడు.

12. అల్లాహ్‌యే సప్తాకాశాలను, వాటి మాదిరిగానే భూమిని కూడా సృష్టిం చాడు. వాటి మధ్య ఆయన ఆజ్ఞ అవత రిస్తూ ఉంటుంది – అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడనీ, అల్లాహ్ తన

اَللّٰهُ الَّذِيْ خَلَقَ سَبْعَ سَمٰوٰتٍ وَّ مِنَ
الْاَرْضِ مِثْلَهُنَّ ؕ يَتَنَزَّلُ الْاَمْرُ
بَيْنَهُنَّ لِتَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ
قَدِيْرٌ ۙ وَّ اَنَّ اللّٰهَ قَدْ اَحَاطَ بِكُلِّ شَيْءٍ

జ్ఞానంతో ప్రతి వస్తువునూ పరివేష్టించి ఉన్నాడని మీరు తెలుసుకోవాలని!

عِلْمًا ١٢ ع ١٨

"వ మినల్ అర్జి మిస్‌లహున్న" (ومن الارض مثلهن) అంటే అర్ధం సప్త భూభాగాలు అనుకుంటే ఇంతవరకు వాటిని ఎవరూ కనుగొనలేకపోయారు. మానవునికి తెలిసినంత వరకు ప్రస్తుత భూమండలం సమస్త జగతిలో ఒక ప్రత్యేక భాగం మాత్రమే. కాబట్టి ఈ సూక్తికి సరైన భావమేమిటో దైవానికే ఎరుక.

"అల్లాహ్ ప్రతి వస్తువునూ పరివేష్ఠించి ఉన్నాడని మీరు తెలుసుకోవాలని" దీనినిబట్టి బోధపడేదేమంటే మనిషికి జ్ఞానోదయం "علم" అవ్వాలని దేవుడు వాంఛిస్తున్నాడు. అంటే అతను తన సృష్టికర్తను తెలుసుకోవాలి. బ్రహ్మాండమైన ఈ విశ్వ కర్మాగారం ద్వారా అతనికి ఈ విషయం బోధపరచబడింది. దీని ద్వారా అతను దేవుని అనంతమయిన శక్తిని తెలుసుకోవాలి.

# 66. అత్ తహ్రీమ్

(నిషిద్ధం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఓ ప్రవక్తా! అల్లాహ్ నీ కొరకు ధర్మ సమ్మతం (హలాల్) గావించిన వస్తువు ను నీవెందుకు నిషిద్ధం (హరామ్) చేసు కున్నావు. నీ సతీమణుల సంతోషం కోసమా? అల్లాహ్ క్షమించేవాడు, కనిక రించేవాడు. 2. (అనాలోచితమైన) మీ ప్రమాణాలను మీరు వెనక్కి తీసుకోవ టాన్ని అల్లాహ్ విధిగా ఖరారు చేశాడు. అల్లాహ్‌యే మీ సంరక్షకుడు, ఆయన మహాజ్ఞాని, మహా వివేకి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا النَّبِيُّ لِمَ تُحَرِّمُ مَآ اَحَلَّ اللّٰهُ لَكَ ۚ تَبْتَغِيْ مَرْضَاتَ اَزْوَاجِكَ ۗ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ١ قَدْ فَرَضَ اللّٰهُ لَكُمْ تَحِلَّةَ اَيْمَانِكُمْ ۚ وَاللّٰهُ مَوْلٰىكُمْ ۚ وَهُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ٢

సతీమణులు సృష్టించుకున్న కొన్ని అంతర్గత సమస్యల కారణంగా దైవప్రవక్త (సఅసం) ఇక మీదట తాను తేనె సేవించబోనని తన ఇంట్లో ఒట్టేసుకున్నారు. కాని ప్రవక్త ఆచరణ అతని అనుచర సమాజానికి ఆదర్శప్రాయం అవుతుంది. అందుకే ఆయన (సఅసం) షరీఅత్ పద్ధతి ప్రకారం పరిహారం (కప్ఫారా) ఇచ్చి తన ప్రమాణాన్ని ఉపసంహరించుకోవలసిందిగా అల్లాహ్ ఆజ్ఞాపించాడు. ఎందుకంటే ప్రవక్త గనక ఈ ప్రమాణాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రవక్త అనుచరులు తేనె సేవించకపోవటం దైవభీతికి ప్రమాణంగా భావించే అవకాశం ఉంటుంది.

3. ప్రవక్త తన భార్యలలో ఒకామెకు ఒక విషయం రహస్యంగా చెప్పినప్పుడు, ఆమె ఆ విషయాన్ని మరొకామెకు చెప్పింది. అల్లాహ్ ఆ విషయాన్ని తన ప్రవక్తకు తెలియపరచగా, ప్రవక్త ఆ విషయాన్ని (మొదటి) ఆమెకు కొంత చెప్పి, మరి కొంత దాటవేశాడు. ప్రవక్త ఈ విషయాన్ని ఆమెతో చెప్పినపుడు, 'ఇంతకీ ఈ సమాచారాన్ని తమరికి ఎవరు చేరవేశారు?' అని ఆమె అడిగింది. 'అన్నీ తెలిసినవాడు, సమస్తాన్నీ కనిపెట్టుకుని ఉన్నవాడు నాకీ సంగతి తెలియపరిచాడు' అని ప్రవక్త అన్నాడు. 4. (ప్రవక్త ప్రాణసఖులారా!) మీరిరువురూ పశ్చాత్తాపభావంతో అల్లాహ్ వైపునకు మరలితే (అది మీకే మేలు. ఎందుకంటే) మీ హృదయాలు ప్రక్కకు వంగిపోయాయి. ఒకవేళ మీరిద్దరూ ప్రవక్తకు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే అల్లాహ్ తన ప్రవక్తకు అండగా ఉన్నాడు. జిబ్రీల్‌తో పాటు సద్వర్తనులైన విశ్వాసులు అతనికి ఆదరువుగా ఉంటారు. దైవదూతలు కూడా అతని పక్షాన నిలుస్తారు సుమా! 5. ఒకవేళ ప్రవక్త మీ అందరికీ విడాకులిస్తే, అతని ప్రభువు అతనికి – మీకు బదులుగా – మీకన్నా మంచి భార్యలను ప్రసాదిస్తాడు. వారంతా ముస్లింలు, విశ్వసించినవారు, వినయశీలురు, పశ్చాత్తాప పడేవారు, దైవారాధన చేసేవారు, ఉపవాసాలు పాటించేవారు అయి ఉంటారు. వారు వితంతువులు, కన్యలూ అయి ఉంటారు.

وَ اِذْ اَسَرَّ النَّبِيُّ اِلٰى بَعْضِ اَزْوَاجِهٖ
حَدِيْثًا ۚ فَلَمَّا نَبَّاَتْ بِهٖ وَ اَظْهَرَهُ اللّٰهُ
عَلَيْهِ عَرَّفَ بَعْضَهٗ وَ اَعْرَضَ عَنْۢ
بَعْضٍ ۚ فَلَمَّا نَبَّاَهَا بِهٖ قَالَتْ مَنْ اَنْۢبَاَكَ
هٰذَا ؕ قَالَ نَبَّاَنِيَ الْعَلِيْمُ الْخَبِيْرُ ۝٣
اِنْ تَتُوْبَآ اِلَى اللّٰهِ فَقَدْ صَغَتْ
قُلُوْبُكُمَا ۚ وَ اِنْ تَظٰهَرَا عَلَيْهِ فَاِنَّ اللّٰهَ
هُوَ مَوْلٰىهُ وَ جِبْرِيْلُ وَ صَالِحُ
الْمُؤْمِنِيْنَ ۚ وَ الْمَلٰٓئِكَةُ بَعْدَ ذٰلِكَ
ظَهِيْرٌ ۝٤ عَسٰى رَبُّهٗۤ اِنْ طَلَّقَكُنَّ اَنْ
يُّبْدِلَهٗۤ اَزْوَاجًا خَيْرًا مِّنْكُنَّ مُسْلِمٰتٍ
مُّؤْمِنٰتٍ قٰنِتٰتٍ تٰٓئِبٰتٍ عٰبِدٰتٍ سٰٓئِحٰتٍ
ثَيِّبٰتٍ وَّ اَبْكَارًا ۝٥

ఈ వ్యవహారంలో దైవప్రవక్త (స) సతీమణులలో కొందరు ఆయన ఇంట్లో చిక్కు సమస్యలు సృష్టించటం దైవానికి నచ్చలేదు. అందుకే వారిని ఉద్దేశించి హెచ్చరించే ధోరణిలో మాట్లాడటం జరిగింది. దీనిని బట్టి జీవన వ్యవహారాలలో స్త్రీల ప్రాముఖ్యం ఎటువంటిదో అవగతం అవుతోంది. యదార్ధమేమంటే భార్యలు గనక నిజభావంలో తమ భర్తల సహధర్మచారిణులుగా వ్యవహరిస్తే వారికి 'బెటర్ హాఫ్' కాగలుగుతారు. ఒకవేళ వారు సరైన సహధర్మచారిణులుగా మసలుకోకపోతే లక్ష్య బద్ధంగా జీవించే మనిషి ప్రణాళికను మట్టిలో కలిపేస్తారు.

6. ఓ విశ్వాసులారా! మిమ్మల్నీ, మీ కుటుంబసభ్యులను – మనుషులు, రాళ్ళు ఇంధనంగా మారే నరకాగ్ని నుండి కాపాడుకోండి. దానిపై బలిష్టులు, కర్కశులు అయిన దైవదూతలు నియమితులై ఉన్నారు. అల్లాహ్ వారికి దేని గురించి ఆజ్ఞాపించినా దానిని జవదాటరు. పైగా వారు తమకు లభించిన ఆజ్ఞలను యధాతథంగా అమలుపరుస్తారు. 7. తిరస్కార వైఖరికి ఒడిగట్టిన వారలారా! ఈ రోజు మీరు సాకులు చెప్పకండి. చేసుకున్న కర్మల ఫలాన్నే మీరు పొందుతున్నారు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا قُوا أَنفُسَكُمْ
وَأَهْلِيكُمْ نَارًا وَقُودُهَا النَّاسُ
وَالْحِجَارَةُ عَلَيْهَا مَلَائِكَةٌ غِلَاظٌ
شِدَادٌ لَّا يَعْصُونَ اللَّهَ مَا أَمَرَهُمْ
وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ ⑥ يَا أَيُّهَا
الَّذِينَ كَفَرُوا لَا تَعْتَذِرُوا الْيَوْمَ
إِنَّمَا تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ⑦ ع

ప్రస్తుత ప్రపంచంలో సాధారణంగా జరిగేదేమిటంటే మనిషి ఒక వస్తువును సత్యమనుకుంటాడు. కాని ఆలుబిడ్డల పట్ల గల అనుబంధం అతన్ని సత్యాన్ని వీడేలా, ఆలుబిడ్డలు కోరిందల్లా చేసేలా వివశుణ్ణి చేస్తుంది. ఇదే అతని అతిపెద్ద అలసత్వం. మానవుడు ఈ రోజు ఏ భార్యాబిడ్డల అనుచితమైన కోర్కెల్ని తీర్చటానికి హద్దు మీరిపోతున్నాడో, ఆ పిల్లలే తన ఈ వైఖరి మూలంగా నరక భటులకు అప్పగించబడతారు. ఆ నరక భటులు మర మనిషి (Robot) మాదిరిగా నిర్దయులై ఉంటారు. వారు ఎవరి పట్ల కూడా ఎలాంటి సడలింపుల వైఖరిని అవలంబించరు.

8. ఓ విశ్వాసులారా! దైవసమక్షంలో సిసలయిన పశ్చాత్తాపం చెందండి. మీ ప్రభువు మీ పాపాలను క్షమించవచ్చు. క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో మీకు ప్రవేశం కల్పించవచ్చు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا تُوبُوا إِلَى اللَّهِ
تَوْبَةً نَّصُوحًا عَسَىٰ رَبُّكُمْ أَن يُكَفِّرَ
عَنكُمْ سَيِّئَاتِكُمْ وَيُدْخِلَكُمْ جَنَّاتٍ تَجْرِي

مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ ۙ يَوْمَ لَا يُخْزِي اللّٰهُ
النَّبِيَّ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ ۚ نُوْرُهُمْ
يَسْعٰى بَيْنَ اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ
يَقُوْلُوْنَ رَبَّنَآ اَتْمِمْ لَنَا نُوْرَنَا وَ
اغْفِرْ لَنَا ۚ اِنَّكَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ⑧

ఆనాడు అల్లాహ్ ప్రవక్తనూ, అతని వెంట ఉన్న విశ్వాసులను పరాభవానికి లోను చేయడు. వారి వెలుగు వారి ముందు, వారి కుడి వైపున విరజిమ్ముతూ ఉంటుంది. వారిలా అంటూ ఉంటారు :'మా ప్రభూ! మా వెలుగును మా కొరకు పరిపూర్ణం గావించు. మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా నీకు ప్రతి దానిపై అధికారం ఉంది.'

---

ఈ ప్రపంచంలో మనిషి పరీక్షా స్థితిలో ఉంచబడ్డాడు. అందువల్ల మనిషి వల్ల తప్పులు కూడా జరుగుతాయి.ఆ వెలితిని భర్తీ చేయటానికే పశ్చాత్తాపం, క్షమాపణ (తౌబా). అంటే మనిషి పశ్చాత్తాప భావంతో అల్లాహ్ వైపునకు మరలాలి. మనిషి సిగ్గుతో కుమిలిపోవటమే అసలు పశ్చాత్తాపం. మనిషికి గనక తన వల్ల తప్పు జరిగిపోయిందన్న బాధ కలిగితే అతను లోలోపలే కుమిలిపోతాడు. ఇక మీదట అలాంటి తప్పు చేయబోనని కృత నిశ్చయం చేసుకుంటాడు. అందుకే సిగ్గుతో కుంచించుకుపోవటమే పశ్చాత్తాపం అని హదీసులో అనబడింది. (الندم توبة) ఒక సహాబి ఇలా అన్నారు : మనిషి తప్పు నుండి మరలి రావటమే , ఆ తరువాత ఆ చేష్టకు ఒడిగట్టకుండా ఉండటమే నిజమైన పశ్చాత్తాపం. (يتوب ثم لا يعود)

సిసలయిన పశ్చాత్తాపమే (తౌబతన్నసూహ) కావలసింది. కేవలం లెంప లేసుకోవటం వల్ల పశ్చాత్తాపం నెరవేరదు. ఒక వ్యక్తి తప్పు చేసిన మీదట నోటితో అదే పనిగా 'తౌబా తౌబా' అనటాన్ని హజ్రత్ అలీ (రజి) గమనించి, 'ఇది అబద్ధీకుల పశ్చాత్తాపం' (توبة الكذابين) అన్నారు. నిజమైన పశ్చాత్తాపం పరలోక జ్యోతి. బూటకపు పశ్చాత్తాపం, పరలోకపు అంధకారం.

يٰٓاَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ
وَاغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ
وَبِئْسَ الْمَصِيْرُ ⑨ ضَرَبَ اللّٰهُ مَثَلًا
لِّلَّذِيْنَ كَفَرُوا امْرَاَتَ نُوْحٍ وَّ
امْرَاَتَ لُوْطٍ ۚ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ

9. ఓ ప్రవక్తా! సత్య తిరస్కారులతో, కపటులతో పోరాటం సాగించు. వారి పట్ల కఠినంగా వ్యవహరించు. వారి నివాసం నరకమే. అది చాలా చెడ్డ స్థలం.
10. అల్లాహ్ సత్యతిరస్కారుల కొరకు నూహ్, లూత్ భార్యల ఉపమానం ఇస్తున్నాడు. వారిద్దరూ మా దాసులలోని ఇద్దరు సత్పురుషుల వివాహబంధంలో

مِنْ عِبَادِنَا صَالِحَيْنِ فَخَانَتٰهُمَا فَلَمْ
يُغْنِيَا عَنْهُمَا مِنَ اللّٰهِ شَيْـًٔا وَّقِيْلَ
ادْخُلَا النَّارَ مَعَ الدّٰخِلِيْنَ ⑩

ఉండేవారు. తరువాత వారిద్దరూ తమ భర్తల యెడల నమ్మకద్రోహానికి పాల్పడ్డారు. అందువల్ల వారిద్దరూ అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారికి (తమ భార్యలకు) ఏ విధంగానూ ఉపయోగపడలేక పోయారు. 'నరకాగ్నికి ఆహుతి అయ్యే వారితో పాటే మీరు కూడా ఆహుతి అవ్వండి' అని వారితో అనబడింది.

---

**"కపటులతో పోరాడు"** అంటే కపటుల పట్ల కఠినంగా వ్యవహరించు. వారి నుండి గట్టిగా లెక్క తీసుకో అని భావం. ఇదొక శాశ్వత ఆజ్ఞ. సమాజంలోని పెద్దలు, ప్రముఖులు వ్యక్తులను పర్యవేక్షిస్తూ ఉండాలి. ఏ ముస్లిం అయినా తప్పుడు వైఖరిని అవలంబిస్తున్నట్లు అనిపిస్తే అతనిని వారించాలి.

దైవసన్నిధిలో పనికి వచ్చేది మనిషి చేసుకున్న సత్కర్మలే. మహనీయుల, పుణ్య పురుషులతో గల రక్త సంబంధంగానీ, ఆధ్యాత్మిక అనుబంధంగానీ అక్కడ పనికి రావు. హజ్రత్ నూహ్, హజ్రత్ లూత్ దైవప్రవక్తలు. కాని వారి భార్యలు సత్య విరోధులను సమర్థించేవారు. తత్ఫలితంగా వారు ప్రవక్తల భార్యలైనప్పటికీ నరకాగ్నికి పాత్రులుగా ఖరారయ్యారు.

وَضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ اٰمَنُوا
امْرَاَتَ فِرْعَوْنَ ۘ اِذْ قَالَتْ رَبِّ ابْنِ
لِيْ عِنْدَكَ بَيْتًا فِي الْجَنَّةِ وَنَجِّنِيْ مِنْ
فِرْعَوْنَ وَعَمَلِهٖ وَنَجِّنِيْ مِنَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ⑪ وَمَرْيَمَ ابْنَتَ عِمْرٰنَ
الَّتِيْٓ اَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيْهِ مِنْ
رُّوْحِنَا وَصَدَّقَتْ بِكَلِمٰتِ رَبِّهَا وَكُتُبِهٖ
وَكَانَتْ مِنَ الْقٰنِتِيْنَ ⑫

11. ఇంకా – అల్లాహ్ విశ్వాసులకు ఫిరౌన్ భార్య ఉదాహరణ ఇస్తున్నాడు. అప్పుడామె ఇలా ప్రార్థించింది : 'నా ప్రభూ! నా కోసం నీ వద్ద – స్వర్గంలో – ఒక ఇల్లు నిర్మించు. నన్ను ఫిరౌన్ బారి నుండి, అతని చేష్టల నుండి కాపాడు. ఈ దుర్మార్గ జనుల నుండి నాకు విముక్తిని ప్రసాదించు.' 12. ఇమ్రాన్ పుత్రిక యగు మర్యమ్ (ఉదాహరణ కూడా). ఆమె తన శీల కుసుమాన్ని కాపాడుకుంది. మరి మేము ఆమెలో మా తరఫు నుండి ఒక ఆత్మను ఊదాము. ఆమె తన ప్రభువు వాక్కులను, ఆయన గ్రంథాలను సత్యమని ధ్రువపరచింది. ఆమె దైవ విధేయతా భావం గల మహిళామణి.

ఫిరౌన్ ఒక సత్యతిరస్కారి. దుర్వర్తనుడు. అయితే అతని భార్య ఆసియా బిన్తె మజాహిమ్ మాత్రం విశ్వాసురాలు, పుణ్య స్త్రీ. భార్య రుజువర్తనురాలుగా ప్రవర్తించినప్పుడు భర్త తప్పుడు వైఖరి ఆమెకు ఎలాంటి నష్టం కలిగించలేకపోయింది. భర్త నరకాగ్నికి ఆహుతి అవగా, భార్యకు స్వర్గవనాలలో చోటు దొరికింది.

**'అహ్'సనత్ ఫర్'జహా'** احصنت فرجها అంటే ఆమె (మర్'యమ్) తన శీలాన్ని కాపాడుకుంది. బాల్యం నుండి యవ్వనం వరకు ఆమె నిష్కళంకంగా ఉంది. అందుకే అల్లాహ్ ఆమెను మహిమాన్వితమైన ప్రవక్త పుట్టుకకై ఎంపిక చేసుకున్నాడు. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం దైవదూత జిబ్రయీల్ ఆమె చొక్కాలో ఊదారు. దాంతో ఆమె గర్భవతి అయ్యారు. తరువాత హ'జ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు – అలైహిస్సలాం) జన్మించారు.

## 67. అల్ ముల్క్
(సార్వభౌమాధికారం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

◆ 1. విశ్వ సార్వభౌమత్వం హస్తగతమై ఉన్న ఆయన ఎంతో శుభకరుడు. ఆయన ప్రతిదానిపై సంపూర్ణాధికారం కలవాడు. 2. మీలో సదాచరణ చేసేవారెవరో పరీక్షించటానికి ఆయన జీవన్మరణాలను సృష్టించాడు. ఆయన మహాశక్తి శాలి, క్షమాశీలి. 3. ఆయన ఒకదానిపై ఒకటిగా సప్తాకాశాలను సృష్టించాడు. నీవు కరుణామయుని సృష్టిప్రక్రియలో ఎలాంటి అవరోధాన్ని కానలేవు. మరోసారి నీ దృష్టిని సారించు. నీకేదయినా అంతరాయం (అడ్డంకి) కానవస్తోందా? 4. మళ్లీ మళ్లీ నీ దృష్టిని సారించు. నీ దృష్టి అలసిసొలసి విఫలమై నీ వైపునకే తిరిగివస్తుంది.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
تَبٰرَكَ الَّذِىۡ بِيَدِهِ الۡمُلۡكُ وَهُوَ عَلٰى
كُلِّ شَىۡءٍ قَدِيۡرُ ۙ﴿۱﴾ الَّذِىۡ خَلَقَ الۡمَوۡتَ
وَالۡحَيٰوةَ لِيَبۡلُوَكُمۡ اَيُّكُمۡ اَحۡسَنُ
عَمَلًا ؕ وَهُوَ الۡعَزِيۡزُ الۡغَفُوۡرُ ۙ﴿۲﴾ الَّذِىۡ
خَلَقَ سَبۡعَ سَمٰوٰتٍ طِبَاقًا ؕ مَا تَرٰى فِىۡ
خَلۡقِ الرَّحۡمٰنِ مِنۡ تَفٰوُتٍ ؕ فَارۡجِعِ
الۡبَصَرَ ۙ هَلۡ تَرٰى مِنۡ فُطُوۡرٍ ﴿۳﴾ ثُمَّ
ارۡجِعِ الۡبَصَرَ كَرَّتَيۡنِ يَنۡقَلِبۡ اِلَيۡكَ
الۡبَصَرُ خَاسِئًا وَّهُوَ حَسِيۡرٌ ﴿۴﴾

---

ఎవరయినా ఈ ప్రపంచాన్ని అధ్యయనం చేసినప్పుడు ఇక్కడ అతనికి ఒక వైరుధ్యం కనిపిస్తుంది. ఒక్క మానవుడు మినహా మిగతా జగతి పరిపూర్ణంగా, పటిష్టంగా ఉంది. అందులో ఎక్కడా ఎలాంటి లోపం కానరాదు. దీనికి భిన్నంగా

మానవ జీవితంలో అరాచకం, అన్యాయం కనిపిస్తుంది. దీనికి కారణం మానవుడే. మానవుడు ఈ ప్రపంచంలో పరీక్షా స్థితిలో ఉన్నాడు. పరీక్ష అవశ్యంగా క్రియాత్మక స్వాతంత్ర్యం కోరుకుంటుంది. ఈ క్రియా స్వాతంత్ర్యమే మనిషికి ఈ లోకంలో అరాచకం సృష్టించే అవకాశం కల్పించింది.

మానవ స్వేచ్ఛే మానవ అరాచకానికి ప్రతిరూపంగా ఉంది. ఈ పరిస్థితే గనక లేకుంటే జనారణ్యం నుండి మానవ నవనీతాన్ని ఎంపిక చేయటం సాధ్యమయ్యేది కాదు. స్వేచ్ఛ పొందిన పిమ్మట కూడా అన్యాయానికి, విధ్వంసానికి పాల్పడకుండా ఉండే సాత్వికులెవరో దేవుడు చూడదలిచాడు.

5. మేము క్రింది ఆకాశాన్ని దీపాలతో అలంకరించాము. ఇంకా మేము వాటిని భూత పిశాచాలను తరిమికొట్టేవిగా చేశాము. వాటి కొరకు మండే నరకాగ్ని శిక్షను సిద్ధం చేసి ఉంచాము. 6. తమ ప్రభువు యెడల తిరస్కార వైఖరిని అవలంబించిన వారి కొరకు నరక యాతన ఉంది. అది చాలా చెడ్డ గమ్య స్థానం. 7. వారు అందులో పడవేయ బడినపుడు, భయంకరమయిన దాని గర్జనను వింటారు. అది ఆవేశంతో ఉప్పొంగిపోతున్నట్లు ఉంటుంది. 8. ఆగ్రహంతో బద్దలైపోతుందేమో! అని పిస్తుంది. అందులోనికి ఏ సమూహాన్నయినా పడవేసినప్పుడల్లా, నరక పాలకులు వారిని ఉద్దేశించి, 'మీ వద్దకు భయబోధ చేసేవాడు రాలేదా?' అని అడుగుతారు. 9. దానికి వారిలా అంటారు: 'అవును. భయబోధ చేసే వాడు వచ్చాడు. కాని మేమే అతనిని అసత్యవాదిగా చిత్రీకరించాము. అల్లాహ్ దేనినీ అవతరింప జేయలేదని, మీరే పెద్ద అపమార్గానికి లోనై ఉన్నారని చెప్పేశాము.' 10. ఇంకా ఇలా

وَلَقَدْ زَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِمَصَابِيْحَ وَ
جَعَلْنٰهَا رُجُوْمًا لِّلشَّيٰطِيْنِ وَ اَعْتَدْنَا
لَهُمْ عَذَابَ السَّعِيْرِ ۝٥ وَ لِلَّذِيْنَ
كَفَرُوْا بِرَبِّهِمْ عَذَابُ جَهَنَّمَ ؕ وَ بِئْسَ
الْمَصِيْرُ ۝٦ اِذَآ اُلْقُوْا فِيْهَا سَمِعُوْا لَهَا
شَهِيْقًا وَّ هِيَ تَفُوْرُ ۝٧ تَكَادُ تَمَيَّزُ مِنَ
الْغَيْظِ ؕ كُلَّمَآ اُلْقِيَ فِيْهَا فَوْجٌ سَاَلَهُمْ
خَزَنَتُهَآ اَلَمْ يَاْتِكُمْ نَذِيْرٌ ۝٨ قَالُوْا بَلٰى
قَدْ جَآءَنَا نَذِيْرٌ ۙ۬ فَكَذَّبْنَا وَ قُلْنَا مَا
نَزَّلَ اللّٰهُ مِنْ شَيْءٍ ۖۚ اِنْ اَنْتُمْ اِلَّا فِيْ
ضَلٰلٍ كَبِيْرٍ ۝٩ وَقَالُوْا لَوْ كُنَّا نَسْمَعُ اَوْ
نَعْقِلُ مَا كُنَّا فِيْٓ اَصْحٰبِ السَّعِيْرِ ۝١٠
فَاعْتَرَفُوْا بِذَنْۢبِهِمْ ۚ فَسُحْقًا لِّاَصْحٰبِ
السَّعِيْرِ ۝١١

చెబుతారు: 'మేము వినేవారమో లేదా అర్థం చేసుకునేవారమో అయివుంటే నరకవాసుల్లో చేరాల్సిన ఖర్మ పట్టేది కాదు.'11. మొత్తానికి వారు తమ పాపాన్ని అంగీకరిస్తారు. కనుక నరక వాసులు (దైవకారుణ్యానికి) దూరమవు గాక!

---

ఖుర్ఆన్‌లో ఎన్నోచోట్ల నరక దృశ్యం చిత్రీకరించబడింది. ఈ నరకం నేడు మనిషి కంటికి కానరాని విషయం అన్నది నిజమే. కాని అది పరోక్షంగా ఈ విశ్వంలో సంకేతప్రాయంగా కానవస్తూనే ఉంటుంది. యదార్థమేమంటే పరలోకంలో దుర్మార్గులను నిలదీసి, శిక్ష విధించకుండా ఉండే మాటైతే అసలీ ఇహలోక జీవితానికి అర్థమే లేదు.

إِنَّ الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ
لَهُم مَّغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ﴿١٢﴾ وَأَسِرُّوا
قَوْلَكُمْ أَوِ اجْهَرُوا بِهِ ۖ إِنَّهُ عَلِيمٌ
بِذَاتِ الصُّدُورِ ﴿١٣﴾ أَلَا يَعْلَمُ مَنْ
خَلَقَ وَهُوَ اللَّطِيفُ الْخَبِيرُ ﴿١٤﴾

12. ఎవరయితే తమ ప్రభువును చూడక పోయినప్పటికీ, ఆయనకు భయపడతారో వారి కొరకు క్షమాపణతో పాటు, గొప్ప ప్రతిఫలం ఉంది. 13. మీరు మీ మాటను చాలా మెల్లగా చెప్పినా, లేదా బిగ్గరగా చెప్పినా, నిశ్చయంగా ఆయన ఆంతర్యాలలోని విషయాన్ని సయితం ఎరిగిన వాడు. 14. ఏమిటి, సృష్టించిన వానికే తెలియకుండా ఉంటుందా? ఆయన సూక్ష్మద్రష్ట. ప్రతిదానినీ పసిగట్ట గలవాడు.

---

పరలోక శిక్షను ఈ ప్రపంచంలో ప్రత్యక్షంగా చూడలేకపోవటం కూడా దైవప్రణాళికకు అనుగుణంగానే ఉంది. ఎందుకంటే చూడకుండానే తమ ప్రభువు ఔన్నత్యాన్ని విశ్వసించే, చూడకుండానే ఆయనకు విధేయత చూపే మనుషులను దేవుడు ఎంపిక చేయవలసి ఉంది. అలా చేయాలంటే పరలోక పర్యవసానాన్ని నేరుగా కళ్లముందు పెట్టకూడదు. మనిషి ఏం చేసినా తన స్వేచ్ఛా సంకల్పంతోనే చేయాలి, బలవంతంగా ఆజ్ఞను శిరసావహించటం నిజమైన విధేయత అనిపించుకోదు.

هُوَ الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ ذَلُولًا
فَامْشُوا فِي مَنَاكِبِهَا وَكُلُوا مِن رِّزْقِهِ ۖ

15. భూమిని మీ కొరకు లోబడి ఉండేలా చేసినవాడు ఆయనే. కనుక మీరు దాని మార్గాలపై నడవండి.

وَ إِلَيْهِ النُّشُوْرُ ۝١٥ ءَأَمِنْتُمْ مَّنْ فِي
السَّمَآءِ أَنْ يَّخْسِفَ بِكُمُ الْأَرْضَ فَإِذَا
هِيَ تَمُوْرُ ۝١٦ أَمْ أَمِنْتُمْ مَّنْ فِي السَّمَآءِ
أَنْ يُّرْسِلَ عَلَيْكُمْ حَاصِبًا ؕ فَسَتَعْلَمُوْنَ
كَيْفَ نَذِيْرِ ۝١٧ وَلَقَدْ كَذَّبَ الَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ فَكَيْفَ كَانَ نَكِيْرِ ۝١٨

ఆయన ప్రసాదించిన ఉపాధిని తినండి. (మీరంతా) ఆయన వద్దకే లేచి వెళ్ళవలసి ఉన్నది. 16. ఏమిటి, నింగినున్నవాడు మిమ్మల్ని నేలలో అణగద్రొక్కటం గురించి, అది అకస్మాత్తుగా ప్రకంపించటం గురించి మీరు నిర్భయంగా ఉన్నారా? 17. లేక నింగినున్న వాడు మీపై రాళ్లవాన కురిపించే గాలిని పంపటం పట్ల మీరు నిర్భయంగా ఉన్నారా? అలాగైతే నా హెచ్చరిక ఎటువంటిదో మీకు త్వరలోనే తెలిసి వస్తుంది. 18. నిజానికి వీరి పూర్వీకులు కూడా సత్యాన్ని త్రోసిపుచ్చారు. మరి ఎలా పడింది నా దెబ్బ?

---

భూమిపై ప్రతి వస్తువు ఎంతో పొందికగా, సమతూకంతో ఉంది. ఈ సంతులనమే భూమిపై మానవ మనుగడకు దోహదకారి అయింది. ఈ సమతూకంలో ఏకాస్త తేడా వచ్చినా మానవ జీవితం ధ్వంసమైపోతుంది. మనకు ప్రాప్తించిన ఈ సమతూకపు ప్రపంచానికి గాను మనం దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. సమతూకం దెబ్బ తినటం వల్ల సంభవించబోయే దుష్పరిణామాల గురించి అల్లాహ్ శరణు వేడుకుంటూ ఉండాలి. అల్లాహ్ మానవుని నుండి కోరేది యిదే.

أَوَلَمْ يَرَوْا إِلَى الطَّيْرِ فَوْقَهُمْ صٰٓفّٰتٍ وَّ
يَقْبِضْنَ ؕ مَا يُمْسِكُهُنَّ إِلَّا الرَّحْمٰنُ ؕ
إِنَّهٗ بِكُلِّ شَيْءٍۭ بَصِيْرٌ ۝١٩ أَمَّنْ هٰذَا
الَّذِيْ هُوَ جُنْدٌ لَّكُمْ يَنْصُرُكُمْ مِّنْ دُوْنِ
الرَّحْمٰنِ ؕ إِنِ الْكٰفِرُوْنَ إِلَّا فِيْ
غُرُوْرٍ ۝٢٠ أَمَّنْ هٰذَا الَّذِيْ يَرْزُقُكُمْ
إِنْ أَمْسَكَ رِزْقَهٗ ۚ بَلْ لَّجُّوْا فِيْ عُتُوٍّ

19. ఏమిటి, తమపైన ఎగిరే పక్షులు ఏ విధంగా రెక్కల్ని చాపుతాయో, మరే విధంగా ముడుచుకుంటాయో వారు చూడటం లేదా? కరుణామయుడు (అయిన అల్లాహ్) తప్ప వాటిని ఆ స్థితిలో ఎవరూ నిలిపి ఉంచలేదు. నిశ్చయంగా ఆయన ప్రతి దానినీ గమనిస్తూనే ఉన్నాడు. 20. చెప్పండి! కరుణామయునికి ప్రతిగా మీకు సహాయపడ గల సేనావాహిని ఏది? సత్య తిరస్కారులు మాత్రం మోసంలో పడి ఉన్నారు. 21. ఒకవేళ అల్లాహ్ తన ఉపాధిని

وَنُفُوْرٍ ۝٢١

నిలిపివేస్తే, మీకు జీవనోపాధిని ఇచ్చే వాడెవడు? అయినాసరే వీరు తలబిరుసు తనంపై, దాటవేత వైఖరిపై మొండి కేశారు.

---

పక్షులు గాల్లో ఎగరటం, నేల నుండి జీవనోపాధి (మొక్కలు) ఉత్పన్నమవటం, ఇలాంటివే ఇంకా ఎన్నో సంఘటనలు అబ్బురపరిచేవి. ఈ విషయాలపై మనిషి గనక గంభీరంగా ఆలోచిస్తే అతను దైవిక భావనలతో తాదాత్మ్యం చెందుతాడు. కాని మనిషి అలసత్వానికి లోనయ్యాడు. నలువైపులా విస్తరించివున్న దేవుని కరుణానుగ్రహాల మధ్యన ఉంటూ కూడా అణకువను, వినమ్రతను అలవరచుకోలేదు. పైగా అతను ఎగిరెగిరి పడుతున్నాడు.

أَفَمَنْ يَّمْشِيْ مُكِبًّا عَلٰى وَجْهِهٖٓ أَهْدٰٓى
أَمَّنْ يَّمْشِيْ سَوِيًّا عَلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ۝٢٢ قُلْ هُوَ الَّذِيْٓ أَنْشَأَكُمْ
وَجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْأَبْصَارَ وَ
الْأَفْـِٕدَةَ ۭ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ۝٢٣ قُلْ
هُوَ الَّذِيْ ذَرَأَكُمْ فِي الْأَرْضِ وَإِلَيْهِ
تُحْشَرُوْنَ ۝٢٤

22. 'చెప్పండి! తన ముఖం మీద (పడుతూ లేస్తూ) నడిచేవాడు ఎక్కువగా సన్మార్గం పొందుతాడా? లేక తిన్నగా రుజుమార్గంపై నడిచేవాడా?' 23. వారికి చెప్పు: 'మిమ్మల్ని సృష్టించినవాడు ఆయనే. మీకోసం చెవులు, కళ్లు, హృదయాలు చేసినవాడు ఆయనే. కాని మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది చాలా తక్కువ.' 24. ఇలా చెప్పు: 'ఆయనే మిమ్మల్ని భూమిలో విస్తరింపజేశాడు. మీరంతా ఆయన వైపునకే సమీకరించ బడతారు.'

---

మనిషికి వినే, కనే , ఆలోచించే శక్తులు ప్రసాదించబడ్డాయి. కాని ఒక మనిషి తాను విన్నదానినే గుడ్డిగా అనుసరిస్తున్నాడు. తాను చూసిన దానినే – దాని బాహ్యస్వరూపం దృష్ట్యా– నమ్మేస్తున్నాడు. తన మనసుకు తోచిన విధంగా ఆచరిస్తున్నాడు. ఇలాంటి మనిషి పశువు మాదిరిగా తలవంచుకుని ఒకే దిశలో సాగిపోతున్నాడు!

రెండవ వ్యక్తి విన్న దాని గురించి వాకబు చేస్తున్నాడు. పరిశోధన జరుపు తున్నాడు. కళ్లారా చూసిన విషయం లోతుపాతుల్లోకి వెళ్ళేందుకు యత్నిస్తున్నాడు. తన వ్యక్తిగత అభిప్రాయాన్ని ప్రక్కన పెట్టి సత్యాన్ని కనుగొంటున్నాడు– ఈ రెండవ మనిషి విధానమే సరైనది. ఎందుకంటే ఇతను తిన్నగా నిలబడి తిన్నని దారిగుండా సాగిపోతున్నాడు – కనే, వినే, అర్థం చేసుకునే శక్తులు మనిషికి ప్రసాదించ

బడటంలోని ప్రధాన ఉద్దేశం యిదే. అతను సత్యాన్ని శోధించి సాధించాలి. గుడ్డి వాని మాదిరిగా, మూర్ఖుని లాగా ప్రవర్తించకూడదు.

25. 'మీరు చెప్పేదే నిజమయితే ఆ వాగ్దానం ఎప్పుడు నెరవేరుతుంది?' అని వారు అడుగుతున్నారు. 26. వారికి చెప్పు: 'ఈ జ్ఞానం అల్లాహ్ వద్దనే ఉంది. సావధానపరచటం వరకే నా బాధ్యత.' 27. అది సమీపంలో ఉండగా వారు దానిని చూసినపుడు, తిరస్కారుల ముఖాలు వికృతంగా మారిపోతాయి. అప్పుడు వారితో, 'మీరు (మాటిమాటికీ) అడుగుతూ ఉండేది ఇదే' అని అనబడు తుంది. 28. ఇలా అడుగు : 'చూడండి! ఒకవేళ అల్లాహ్ నన్నూ, నావెంట ఉన్న వారిని అంతమొందించినా లేక మాపై దయదలచినా సత్య తిరస్కారులను వ్యధాభరితమైన శిక్ష నుండి ఎవడు రక్షిస్తాడు?' 29. ఇలా అను : 'ఆయన అపార కరుణామయుడు. మేము ఆయన్నే విశ్వసించాము. ఆయనపైనే భారం మోపాము. స్పష్టమయిన అప మార్గానికి లోనై ఉన్నవారెవరో మీకు శీఘ్రంగానే తెలుస్తుంది.' 30. ఈ విధంగా అడుగు : 'చూడండి! మీరు త్రాగే ఈ నీరు భూమిలో దిగిపోతే, మీ కోసం స్వచ్ఛమయిన నీటిని తెచ్చేదెవరు?'

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِنْ كُنْتُمْ
صَادِقِينَ ﴿٢٥﴾ قُلْ إِنَّمَا الْعِلْمُ عِنْدَ اللَّهِ
وَإِنَّمَا أَنَا نَذِيرٌ مُبِينٌ ﴿٢٦﴾ فَلَمَّا رَأَوْهُ
زُلْفَةً سِيئَتْ وُجُوهُ الَّذِينَ كَفَرُوا
وَقِيلَ هَٰذَا الَّذِي كُنْتُمْ بِهِ
تَدَّعُونَ ﴿٢٧﴾ قُلْ أَرَأَيْتُمْ إِنْ أَهْلَكَنِيَ
اللَّهُ وَمَنْ مَعِيَ أَوْ رَحِمَنَا فَمَنْ يُجِيرُ
الْكَافِرِينَ مِنْ عَذَابٍ أَلِيمٍ ﴿٢٨﴾ قُلْ هُوَ
الرَّحْمَٰنُ آمَنَّا بِهِ وَعَلَيْهِ تَوَكَّلْنَا
فَسَتَعْلَمُونَ مَنْ هُوَ فِي ضَلَالٍ مُبِينٍ ﴿٢٩﴾
قُلْ أَرَأَيْتُمْ إِنْ أَصْبَحَ مَاؤُكُمْ غَوْرًا
فَمَنْ يَأْتِيكُمْ بِمَاءٍ مَعِينٍ ﴿٣٠﴾ ع

---

సంబోధితుడు (ఆహూతుడు) ఆధారాలను, రుజువులను అంగీకరించనప్పుడు సందేశ ప్రదాత 'నమ్మకం' అనే వాక్కును పలికి అతని అంతరాత్మను కుదుపుతాడు. ఈ వచనాలు కూడా ఒక విధంగా విశ్వాస (నమ్మక) వచనాలు. మనిషిలో ఏకాస్త ఇంగిత జ్ఞానం ఉన్నా ఈ చివరి వాక్యాలు అతని మనస్సాక్షిని కుదిపివేస్తాయి. అతని నిద్రాహారాలను హరిస్తాయి. అయితే అంతరాత్మను చంపుకున్న వ్యక్తి ముందు ఎన్ని విధాలుగా విషయాన్ని బోధపరచినా ప్రయోజనం ఉండదు. అతన్ని నీరు

దొరకని అగమ్య గోచరమయిన ఎడారిలో వదలిపెట్టినప్పుడే నీటి విలువను అంగీకరిస్తాడు.

## 68. అల్ ఖలమ్
(కలము)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**
1. నూన్ – కలము సాక్షిగా! వారం
దరూ వ్రాసేది సాక్షిగా! 2. (ప్రవక్తా!) నీ
ప్రభువు అనుగ్రహం వల్ల నీవు పిచ్చి
వాడవు కావు. 3. నిశ్చయంగా నీ కొరకు
అనంతమయిన ప్రతిఫలం ఉంది. 4.
నిశ్చయంగా నీవు గుణగణాల దృష్ట్యా
అత్యున్నత స్థానంలో ఉన్నావు. 5.
త్వరలోనే నీవు చూస్తావు. వారూ చూసు
కుంటారు. 6. మతి చలించినది ఎవరికో!?
7. తన మార్గం నుండి తప్పిపోయిన
వారెవరో నీ ప్రభువుకు బాగా తెలుసు.
సన్మార్గాన ఉన్నదెవరో కూడా ఆయనకు
తెలుసు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
نٓ وَالْقَلَمِ وَمَا يَسْطُرُوْنَ ﴿۱﴾ مَآ اَنْتَ
بِنِعْمَةِ رَبِّكَ بِمَجْنُوْنٍ ﴿۲﴾ وَاِنَّ لَكَ
لَاَجْرًا غَيْرَ مَمْنُوْنٍ ﴿۳﴾ وَاِنَّكَ لَعَلٰى
خُلُقٍ عَظِيْمٍ ﴿۴﴾ فَسَتُبْصِرُ وَيُبْصِرُوْنَ ﴿۵﴾
بِاَيِّكُمُ الْمَفْتُوْنُ ﴿۶﴾ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ
بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ وَهُوَ اَعْلَمُ
بِالْمُهْتَدِيْنَ ﴿۷﴾

---

ఉత్తమ గుణం అంటే ఏమిటి? మనిషి ఇతరుల వైఖరిని గురించి ఆలోచించ కుండా తన తరఫున సద్వ్యవహారం చేయటం! ఎదుటివారు చెడుగా ప్రవర్తిస్తే తానూ చెడుగానే ప్రవర్తిస్తానని, ఎదుటివారు మంచిగా మెలిగితే తానూ మంచిగానే మెలగుతానని భావించకుండా –ఎట్టి పరిస్థితిలోనూ మంచిగా మెలగటమే ఉత్తమ గుణం. ఒకవేళ ఎదుటి వారు చెడుగా వ్యవహరించినా సరే తాను మాత్రం ఉత్తమ రీతిలోనే స్పందించాలి. దైవప్రవక్త (సఅసం) కూడా ఇలాగే వ్యవహరించేవారు. ఆయన జీవితం ఒక సూత్ర ప్రాయమైన జీవితమనటానికి ఇదొక మచ్చుతునక. ఆయన వ్యక్తిత్వం పరిస్థితుల ప్రభావం వల్ల జనించిన వ్యక్తిత్వం కాదు; ఉత్తమ నియమాలతో కూడుకున్న వ్యక్తిత్వమది. తానొక దైవప్రవక్తనని ఆ సుగుణాలు చెప్పకనే చెబుతుండేవి.

**'వల్ ఖలమి వమా యస్తురూన్ '** (والقلم ومايطرون) అంటే చారిత్రక రికార్డు. చరిత్ర రూపంలో మానవ జ్ఞాపకాల రికార్డు ఏదైతే జమ అయివుందో దానికంటే విలక్షణమైనది ఖుర్ఆన్. ఖుర్ఆన్‌ను అందజేసిన వ్యక్తిత్వం కూడా విలక్షణమైనదే.

ఖుర్ఆన్ దైవగ్రంథమనీ, ముహమ్మద్ (సఅసం) దైవప్రవక్త అనీ ఈ విలక్షణత ఎలుగెత్తి చాటుతోంది.

فَلَا تُطِعِ الْمُكَذِّبِينَ ﴿٨﴾ وَدُّوا
لَوْ تُدْهِنُ فَيُدْهِنُونَ ﴿٩﴾ وَلَا تُطِعْ كُلَّ
حَلَّافٍ مَّهِينٍ ﴿١٠﴾ هَمَّازٍ مَّشَّاءٍ
بِنَمِيمٍ ﴿١١﴾ مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ أَثِيمٍ ﴿١٢﴾
عُتُلٍّ بَعْدَ ذَٰلِكَ زَنِيمٍ ﴿١٣﴾ أَن كَانَ ذَا
مَالٍ وَبَنِينَ ﴿١٤﴾ إِذَا تُتْلَىٰ عَلَيْهِ آيَاتُنَا
قَالَ أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿١٥﴾ سَنَسِمُهُ
عَلَى الْخُرْطُومِ ﴿١٦﴾

8. కనుక నీవు సత్యాన్ని కాదన్న వారి మాట వినకు. 9. నీవు మెతక వైఖరిని అవలంబిస్తే వారు కూడా మెతకవైఖరిని అవలంబించాలని కోరుకుంటున్నారు. 10. నీవు చీటికి మాటికి ఒట్టేసుకునే తుచ్ఛుని మాట వినకు. 11. ఎత్తి పొడుస్తూ మాట్లాడటం, చాడీలు చెబుతూ తిరగటం వాడికి అలవాటు. 12. వాడు మంచి పనులను అడ్డుకుంటూ ఉంటాడు. బరితెగించే పాపాత్ముడు వాడు. 13. అసలే కఠినాత్ముడు, దానికి తోడు హీన వంశస్థుడు. 14. ఇంతకీ వాడి ఈ దుర్వర్తనకు కారణం వాడికి సిరిసంపదలు, పుత్ర సంతానం ఎక్కువగా ఉండటమే. 15. వాడి ముందు మా వాక్యాలను చదివి వినిపించినపుడు, 'ఇవి పూర్వీకుల నిరాధారమైన కథలు' అని కొట్టివేస్తాడు. 16. త్వరలోనే మేము వాడి ముక్కుపై వాత వేస్తాము.

---

"సత్యాన్ని కాదన్న వారి మాట వినకు" అంటే అర్థం సత్యాన్ని త్రోసిపుచ్చేవారు వారి మాటను విననవసరం లేదు. ఒక వైపున సత్యధర్మ ధ్వజవాహకుడున్నాడు. అతను ఒక 'ఆధారం'పై నిలబడి ఉన్నాడు. అతని మాటలకు – చేతలకు మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు. మరో వైపున అతని వ్యతిరేకులున్నారు. వారి దగ్గర అసత్యాలు, నీచ ప్రవృత్తి తప్ప మరొకటి లేదు. సత్యసందేశ ప్రదాత నిత్యం సత్యాన్నే నమ్ము కుంటాడు. కాగా; అతని వ్యతిరేకులు తమ భౌతిక స్థాయినే నమ్ముకుంటారు. సత్య సందేశకుడు నియమబద్ధుడై ఉంటాడు. దీనికి ప్రతిగా సత్యవిరోధులలో ఎలాంటి నీతీ నియమం ఉండదు.వాళ్ళు ఒకసారి ఒక మాటంటే, మరోసారి మరో మాటంటారు. ఈ ఒక్క వ్యత్యాసమే చాలు –ఎవరు సత్యంపై ఉన్నారో, ఎవరు అసత్యంపై ఉన్నారో చెప్పటానికి.

17. మేము తోటవారిని పరీక్షించినట్లే వీళ్లను (మక్కా వారిని) కూడా పరీక్షించాము. అప్పుడు వారు, తెల్లవారేసరికి తోట పండ్లు కోసేసుకుంటామని ఒట్టేసుకున్నారు. 18. ఏమీ మిగిల్చి ఉంచము (అని ధీమాతో) అన్నారు. 19. అందువల్ల వారు నిద్రిస్తుండగానే నీ ప్రభువు తరఫున ఆ తోటపై తిరిగిపోయేది (తెగులు) ఏదో తిరిగిపోయింది. 20. తెల్లవారే సరికి ఆ తోట కోతకోసినదిగా అయిపోయింది. 21. తెలతెల వారుతుండగా వారు ఒండొకరిని కేకవేసి పిలువసాగారు ... 22. 'పండ్లు కోయాలనుకుంటే పెందలాడే పొలానికి చేరుకోండి' అని. 23. వారు బయల్దేరారు ... పరస్పరం మెల్లగా చెప్పుకుంటున్నారు ... 24. 'ఈ రోజు ఏ బీదాబిక్కీ మీ తోటలో జొరబడకుండా జాగ్రత్తపడండి.' 25. ఆ విధంగా వారు 'ఎట్టి పరిస్థితిలోనూ ఇవ్వబోము' అనే ధీమాతో వెళ్ళారు. 26. కాని ఆ తోటను చూడగానే, 'ఖచ్చితంగా మనం దారి తప్పాం' అన్నారు. 27. (కాస్త తేరుకున్న మీదట) 'లేదు, మన అదృష్టమే మనల్ని వంచించింది' అని చెప్పుకున్నారు. 28. వారందరిలోకి ఉత్తముడయిన వాడు ఇలా అన్నాడు : 'మీరు దేవుని పవిత్రతను కొనియాడరెందుకు అని నేను మీతో అన్నానా? లేదా?' 29. అప్పుడు వారంతా, 'మన ప్రభువు పరమ పవిత్రుడు. వాస్తవానికి మనమే దుర్మార్గులం' అని ఒప్పుకున్నారు. 30. తరువాత వారు పరస్పరం నిందించు

إِنَّا بَلَوْنٰهُمْ كَمَا بَلَوْنَآ أَصْحٰبَ الْجَنَّةِ
إِذْ أَقْسَمُوا لَيَصْرِمُنَّهَا مُصْبِحِينَ ﴿١٧﴾ وَ
لَا يَسْتَثْنُونَ ﴿١٨﴾ فَطَافَ عَلَيْهَا طَآئِفٌ
مِّنْ رَّبِّكَ وَهُمْ نَآئِمُونَ ﴿١٩﴾ فَأَصْبَحَتْ
كَالصَّرِيمِ ﴿٢٠﴾ فَتَنَادَوْا مُصْبِحِينَ ﴿٢١﴾
أَنِ اغْدُوا عَلٰى حَرْثِكُمْ إِنْ كُنْتُمْ
صٰرِمِينَ ﴿٢٢﴾ فَانْطَلَقُوا وَ هُمْ
يَتَخَافَتُونَ ﴿٢٣﴾ أَنْ لَّا يَدْخُلَنَّهَا الْيَوْمَ
عَلَيْكُمْ مِّسْكِينٌ ﴿٢٤﴾ وَّ غَدَوْا عَلٰى حَرْدٍ
قٰدِرِينَ ﴿٢٥﴾ فَلَمَّا رَاَوْهَا قَالُوٓا إِنَّا
لَضَآلُّونَ ﴿٢٦﴾ بَلْ نَحْنُ مَحْرُومُونَ ﴿٢٧﴾
قَالَ أَوْسَطُهُمْ أَلَمْ أَقُلْ لَّكُمْ لَوْ لَا
تُسَبِّحُونَ ﴿٢٨﴾ قَالُوا سُبْحٰنَ رَبِّنَآ إِنَّا
كُنَّا ظٰلِمِينَ ﴿٢٩﴾ فَأَقْبَلَ بَعْضُهُمْ عَلٰى
بَعْضٍ يَّتَلَاوَمُونَ ﴿٣٠﴾ قَالُوا يٰوَيْلَنَآ إِنَّا
كُنَّا طٰغِينَ ﴿٣١﴾ عَسٰى رَبُّنَآ أَنْ يُّبْدِلَنَا
خَيْرًا مِّنْهَآ إِنَّآ إِلٰى رَبِّنَا رٰغِبُونَ ﴿٣٢﴾

كَذٰلِكَ الْعَذَابُ ۚ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَكْبَرُ ۘ
لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ۝٣٣ ع

కోసాగారు. 31. 'అయ్యో మా పాడు గాను! నిజంగా మనం బరితెగించి పోయాం. 32. బహుశా మన ప్రభువు మనకు దీనికి బదులుగా దీనికన్నా మంచి తోటను ప్రసాదించవచ్చు. కాబట్టి మనం ఆయన వైపునకే పశ్చాత్తాపభావంతో మరలుదాం' అని చెప్పుకున్నారు. 33. (చూశారా!) ఇలా వచ్చిపడుతుంది విపత్తు! పరలోక శిక్ష ఇంతకన్నా పెద్దది. వీరు ఈ విషయాన్ని తెలుసుకుంటే ఎంత బాగుండేది!

---

ఈ ప్రపంచంలో మనిషి సముపార్జించుకున్నది పైకి ఒక పంట పొలం మాదిరిగా లేదా అతని స్వయం కృషిగా కనిపిస్తుంది. కాని వాస్తవానికి అదంతా దైవప్రసాదితం. దీనిని దైవానుగ్రహంగా భావించి, అందులో నుండి అవసరార్థులయిన దైవదాసుల హక్కును ఇచ్చే వ్యక్తి సంపాదనలో దేవుడు శుభం ప్రసాదిస్తాడు. మరెవరయితే తన సంపదను కేవలం తన ప్రతిభగా భావించి, సాటి మనుషుల హక్కును ఇవ్వటానికి నిరాకరిస్తాడో అతని సంపాదన అతనికి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చదు. ఇది దేవుని తిరుగులేని శాసనం. ఒక్కోసారి అది ఒకరి విషయంలో ప్రపంచంలో కూడా ప్రస్ఫుటం అవుతుంది. పరలోకంలోనయితే అది అవశ్యంగా– అందరికోసం వ్యక్తమవుతుంది.

اِنَّ لِلْمُتَّقِيْنَ عِنْدَ رَبِّهِمْ جَنّٰتِ
النَّعِيْمِ ۝٣٤ اَفَنَجْعَلُ الْمُسْلِمِيْنَ
كَالْمُجْرِمِيْنَ ۝٣٥ مَا لَكُمْ ۟ كَيْفَ
تَحْكُمُوْنَ ۝٣٦ اَمْ لَكُمْ كِتٰبٌ فِيْهِ
تَدْرُسُوْنَ ۝٣٧ اِنَّ لَكُمْ فِيْهِ لَمَا
تَخَيَّرُوْنَ ۝٣٨ اَمْ لَكُمْ اَيْمَانٌ عَلَيْنَا
بٰلِغَةٌ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۙ اِنَّ لَكُمْ لَمَا

34. నిశ్చయంగా భయభక్తులు కల వారికి వారి ప్రభువు వద్ద సుఖసౌఖ్యాలతో కూడిన స్వర్గవనాలున్నాయి. 35. ఏమిటి, మేము విధేయతా భావం గలవారిని అపరాధుల సరసన నిలబెడతామా? 36. ఏమయింది మీకు? ఎలాంటి నిర్ణయాలు గైకొంటున్నారు మీరు? 37. మీ దగ్గర ఏదయినా గ్రంథం ఉందా? అందులో మీరు (ఇలాంటి విషయాలు) చదువుతున్నారా? 38. అందులో మీ కోసం మీరు కోరుకున్నదే లభిస్తుందని ఉందా? 39. పోనీ, మీరు

تَحۡكُمُوۡنَ ۝٣٩ سَلۡهُمۡ اَيُّهُمۡ بِذٰلِكَ
زَعِيۡمٌ ۝٤٠ اَمۡ لَهُمۡ شُرَكَآءُ ۚ فَلۡيَاۡتُوۡا
بِشُرَكَآٮِٕهِمۡ اِنۡ كَانُوۡا صٰدِقِيۡنَ ۝٤١

నిశ్చయించుకున్నదల్లా మీకు లభించే విధంగా ప్రళయదినం వరకూ ఉండే ప్రమాణాలను మా నుండి తీసుకున్నారా? 40. వారిలో ఎవరు దీనికి బాధ్యులుగా ఉంటారో వారిని అడుగు. 41. పోనీ, వారి భాగస్వాములు ఎవరయినా ఉన్నారా? ఒకవేళ ఉన్నట్లయితే ఆ భాగస్వాములను వారు తీసుకు రావాలి. వారు చెప్పేదే నిజమయితే ఈ పని చేసి చూపాలి.

---

దైవానికి భయపడని వ్యక్తి కేవలం తన కళ్లముందున్న వస్తువులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తాడు. దీనికి భిన్నంగా దైవానికి భయపడే వ్యక్తి యదార్థం ముందు తల ఒగ్గుతాడు. ఇవి రెండు వేర్వేరు క్యారెక్టర్లు. ఈ రెండింటి పరిణామం ఎట్టి పరిస్థితిలోనూ ఒకటి కాజాలదు.

يَوۡمَ يُكۡشَفُ عَنۡ سَاقٍ وَّيُدۡعَوۡنَ اِلَى
السُّجُوۡدِ فَلَا يَسۡتَطِيۡعُوۡنَ ۝٤٢ خَاشِعَةً
اَبۡصَارُهُمۡ تَرۡهَقُهُمۡ ذِلَّةٌ ؕ وَقَدۡ كَانُوۡا
يُدۡعَوۡنَ اِلَى السُّجُوۡدِ وَهُمۡ سٰلِمُوۡنَ ۝٤٣
فَذَرۡنِىۡ وَمَنۡ يُّكَذِّبُ بِهٰذَا الۡحَدِيۡثِ ؕ
سَنَسۡتَدۡرِجُهُمۡ مِّنۡ حَيۡثُ لَا
يَعۡلَمُوۡنَ ۝٤٤ وَاُمۡلِىۡ لَهُمۡ ؕ اِنَّ كَيۡدِىۡ
مَتِيۡنٌ ۝٤٥

42. ఏ రోజున యదార్థంపై నుండి ముసుగు తొలగించబడుతుందో, అప్పుడు జనులు సాష్టాంగప్రణామం (సజ్దా) కొరకు పిలువబడతారు. కాని వారు సజ్దా చేయలేకపోతారు. 43. వారి చూపులు క్రిందికి వంగి ఉంటాయి. అవమానం వారిని ఆవరించి ఉంటుంది. వాస్తవానికి వారు ఒకప్పుడు సురక్షితంగా, క్షేమంగా ఉన్నప్పుడు సజ్దా కొరకు పిలువబడేవారు (కాని వారు ఆ పిలు పును లక్ష్యపెట్టలేదు). 44. కనుక నన్నూ – ఈ వాక్కును అసత్యంగా చిత్రీకరించే వారిని వదలిపెట్టండి. మేము వారిని క్రమక్రమంగా – వారికి తెలియని వైపు నుండి – రప్పిస్తున్నాము. 45. నేను వారికి కొంత వ్యవధి ఇస్తున్నాను. నిశ్చయంగా నా వ్యూహం చాలా పకడ్బందీగా ఉంటుంది.

తీర్పు దినాన దేవుడు ప్రత్యక్షంగా ముందుకు వచ్చినప్పుడు విశ్వాసులంతా తమ ప్రభువు సమక్షంలో 'సజ్దా' చేస్తారు. వెనుకటి జీవితంలో వారు ఎలా సాష్టాంగ ప్రణామం చేసేవారో అలాగే సజ్దా చేస్తారు. అయితే దేవుడు తేజరిల్లినప్పుడు సజ్దా చేయాలన్న సద్బుద్ధి సిసలయిన విశ్వాసులకే ప్రాప్తిస్తుంది. ఈ ప్రపంచంలో బూటకపు సజ్దాలు చేసేవారికి అక్కడ సద్బుద్ధి ప్రాప్తమవదు. వారి నడుములు వంగవు. సజ్దా కొరకు వారు వంగాలనుకుంటారు. కాని వంగలేకపోతారు. దేవుడు స్వయంగా ప్రత్యక్షమై నిజమైన విశ్వాసుల సాష్టాంగ ప్రణామాన్ని స్వీకరించటం వారికి లభించిన అపూర్వ గౌరవం! అదే సమయంలో బూటకపు విశ్వాస ప్రకటన చేసేవారికి ఆ ఆ సమయం అవమానకరం అవుతుంది. వారి పరిస్థితి కడు విచిత్రం. వారి కళ్ళెదుటే వారి సృష్టికర్త తేజరిల్లాడు. కాని వారు ఆయన సమక్షంలో తమ దాస్యాన్ని చాటిచెప్పే స్థితిలో లేరు!

46. (ప్రవక్తా!) నీవుగాని వారి నుండి ఏదన్నా ప్రతిఫలం అడుగుతున్నావా? ఆ రుణభారం క్రింద వారు నలిగిపోతు న్నారా? 47. పోనీ, వారి దగ్గర రహస్య విషయం ఉందా? దానిని వారు లిఖిస్తు న్నారా? 48. కనుక నీ ప్రభువు తీర్పు వచ్చేవరకూ ఓర్పు వహించు. చేపవాని మాదిరిగా అవకు. అతను (తన ప్రభు వును) మొరపెట్టుకున్నప్పుడు, దుఃఖంలో మునిగి ఉన్నాడు. 49. అతని ప్రభువు కనికరమే గనక అతనికి తోడై ఉండక పోతే, అతడు నిందితుడై ఉన్న స్థితిలో కటిక మైదానంలో విసరివేయబడేవాడు. 50. మరయితే అతని ప్రభువు అతన్ని కటాక్షించాడు. అతనిని సత్పురుషులలో చేర్చుకున్నాడు. 51. ఈ సత్యతిరస్కారులు హితోపదేశాన్ని విన్నప్పుడు, తమ తీక్షణ వీక్షణాలతో నిన్ను జారించి పడవేసినట్లే నిన్ను (ఎగాదిగా) చూస్తారు. 'ఇతను ఖచ్చితంగా పిచ్చివాడే' అనంటారు. 52. అయితే వాస్తవానికి అది(ఖుర్ఆన్) లోక వాసుల పాలిట ఒకఉపదేశంగా ఉన్నది.

أَمْ تَسْـَٔلُهُمْ أَجْرًا فَهُم مِّن مَّغْرَمٍ
مُّثْقَلُونَ ﴿٤٦﴾ أَمْ عِندَهُمُ الْغَيْبُ فَهُمْ
يَكْتُبُونَ ﴿٤٧﴾ فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا
تَكُن كَصَاحِبِ الْحُوتِ إِذْ نَادَىٰ وَهُوَ
مَكْظُومٌ ﴿٤٨﴾ لَّوْلَا أَن تَدَارَكَهُ نِعْمَةٌ مِّن
رَّبِّهِ لَنُبِذَ بِالْعَرَاءِ وَهُوَ مَذْمُومٌ ﴿٤٩﴾
فَاجْتَبَاهُ رَبُّهُ فَجَعَلَهُ مِنَ
الصَّالِحِينَ ﴿٥٠﴾ وَإِن يَكَادُ الَّذِينَ
كَفَرُوا لَيُزْلِقُونَكَ بِأَبْصَارِهِمْ لَمَّا
سَمِعُوا الذِّكْرَ وَيَقُولُونَ إِنَّهُ
لَمَجْنُونٌ ﴿٥١﴾ وَمَا هُوَ إِلَّا ذِكْرٌ
لِّلْعَالَمِينَ ﴿٥٢﴾

సందేశ ప్రదాతకి – సంబోధితునికి మధ్య గల సంబంధం సున్నితమైనది. సందేశ ప్రదాత ఏకపక్షంగా తనను తాను ఒక గుణ నిధిగా నిరూపించుకోవలసి ఉంటుంది. సంబోధితుడు అనుచితంగా మాట్లాడినా, సందేశ ప్రదాతను వేళాకోళం చేసినా, సందేశ ప్రదాతపై ఆరోపణాస్త్రాలు సంధించినా– అతనేం చేసినా సరే – సందేశ ప్రదాత మాత్రం ప్రతిచర్యకు (ఎదురు దాడికి) దిగకూడదు. సందేశ ప్రదాత విజయ రహస్యం రెండు వస్తువులలో దాగి ఉంది. (1) సంబోధితుని అనుచిత వైఖరిపై ఓపిక పట్టడం. (2) సంబోధితుని నుండి ఎలాంటి ప్రాపంచిక ప్రయోజనాన్ని ఆశించకుండా ఉండటం.

## 69. అల్ హాఖ్ఖహ్
(అనివార్యమయినది)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అనివార్యమైనది. 2. ఏమిటా అనివార్యమైనది? 3. ఆ అనివార్యమైన దాని గురించి నువ్వేమనుకున్నావు? 4. సమూద్, ఆద్ జాతుల వారు దడ పుట్టించే ఆ విపత్తును అసత్యమంటూ త్రోసిపుచ్చారు. 5. సమూదు వారు ఒక భయంకరమయిన అరుపు ద్వారా అంత మొందించబడ్డారు. 6. ఇక ఆద్ వారు ఒక ప్రచండమైన పెనుగాలి ద్వారా తుద ముట్టించబడ్డారు. 7. దానిని అల్లాహ్ వారిపై నిరంతరం ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్ళ వరకూ విధించాడు. వారక్కడ నేలకొరిగిన ఖర్జూర బోదెల వలే పడి ఉండటం నీవు చూస్తావు. 8. మరైతే వారిలో ఎవడయినా మిగిలి ఉన్నట్లు నీకు కనిపిస్తున్నాడా? 9. ఫిర్ఔన్ అయినా, అతని పూర్వీకులయినా, తలక్రిందులుగా చేయబడిన జనావాసాలయినా–వారంతా పాపాలకు పాల్పడిన వారే. 10. వారు తమ ప్రభువు యొక్క

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
اَلۡحَآقَّةُ ۙ﴿۱﴾ مَا الۡحَآقَّةُ ۚ﴿۲﴾ وَ مَاۤ
اَدۡرٰٮكَ مَا الۡحَآقَّةُ ؕ﴿۳﴾ كَذَّبَتۡ ثَمُوۡدُ وَ
عَادٌۢ بِالۡقَارِعَةِ ﴿۴﴾ فَاَمَّا ثَمُوۡدُ فَاُهۡلِكُوۡا
بِالطَّاغِيَةِ ﴿۵﴾ وَ اَمَّا عَادٌ فَاُهۡلِكُوۡا بِرِيۡحٍ
صَرۡصَرٍ عَاتِيَةٍ ۙ﴿۶﴾ سَخَّرَهَا عَلَيۡهِمۡ سَبۡعَ
لَيَالٍ وَّ ثَمٰنِيَةَ اَيَّامٍ ۙ حُسُوۡمًا ۙ فَتَرَى
الۡقَوۡمَ فِيۡهَا صَرۡعٰى ۙ كَاَنَّهُمۡ اَعۡجَازُ
نَخۡلٍ خَاوِيَةٍ ۚ﴿۷﴾ فَهَلۡ تَرٰى لَهُمۡ مِّنۡ
بَاقِيَةٍ ﴿۸﴾ وَ جَآءَ فِرۡعَوۡنُ وَ مَنۡ قَبۡلَهٗ
وَالۡمُؤۡتَفِكٰتُ بِالۡخَاطِئَةِ ۚ﴿۹﴾ فَعَصَوۡا
رَسُوۡلَ رَبِّهِمۡ فَاَخَذَهُمۡ اَخۡذَةً

ప్రవక్తలను ఎదిరించారు. అందువల్ల అల్లాహ్ వారిని కఠినంగా పట్టుకున్నాడు. 11. జలప్రవాహం ఉధృతమైనపుడు మేము మిమ్మల్ని ఓడలో ఎక్కించాము. 12.దానిని మీకు ఒక జ్ఞాపికగా చేయాలని! జ్ఞాపకముంచుకునే చెవులు జ్ఞాపకం ఉంచుకోవాలనీని!!

رَّابِيَةً ﴿١٠﴾ إِنَّا لَمَّا طَغَا الْمَآءُ حَمَلْنٰكُمْ فِي
الْجَارِيَةِ ﴿١١﴾ لِنَجْعَلَهَا لَكُمْ تَذْكِرَةً
وَّتَعِيَهَآ أُذُنٌ وَّاعِيَةٌ ﴿١٢﴾

---

కొంతమంది పబ్లిగ్గా పరలోకాన్ని తిరస్కరిస్తారు. మరికొంత మందైతే నోటితో పరలోకాన్ని నిరాకరించరుగాని మనసులో పొద్దస్తమానం ప్రపంచం గురించే ఆలోచిస్తుంటారు. అందుకే బాహాటంగా తిరస్కరించే వారిలోనూ – వీరి జీవితాల్లోనూ ఎలాంటి వ్యత్యాసం కనబడదు. ఈ ఇరువర్గాల వారు కూడా వాస్తవికత రీత్యా ఒక్కటే. ఇరువురూ దేవుని దృష్టిలో పరలోక తిరస్కారులే. ఒక వర్గం నోటితో తిరస్కరిస్తుండగా, మరో వర్గం క్రియాత్మకంగా తిరస్కరిస్తూ ఉంది.

ఇలాంటి వారంతా దైవశాసనం ప్రకారం వినాశానికి గురయ్యేవారే. ప్రవక్తల కాలంలో ఈ వినాశం ఈ ప్రపంచంలోనే ముందుకు వచ్చేసింది. తరువాతి వారి కోసం అది పరలోకంలో ముందుకు వస్తుంది.

13. మరెప్పుడయితే ఒకేసారి శంఖం పూరించబడుతుందో 14. మరెప్పుడయితే భూమి, పర్వతాలు లేపి ఒకే దెబ్బకు తుత్తునియలుగా చేసివేయబడతాయో, 15. ఆ రోజు నిజంగా జరగవలసినది జరిగిపోతుంది. 16. అప్పుడు ఆకాశం బద్దలై పోతుంది. ఆ రోజు అది పూర్తిగా పట్టు సడలిపోతుంది. 17. దైవదూతలు దాని అంచులపై ఉంటారు. నీ ప్రభువు అర్షను (పాలనాపీఠాన్ని) ఆ రోజు ఎనమండుగురు దైవదూతలు తమపై ఎత్తుకుని ఉంటారు. 18. ఆ రోజు మీరు హాజరుపరచబడతారు. మీ విషయమేదీ గోప్యంగా ఉండదు.

فَإِذَا نُفِخَ فِي الصُّوْرِ نَفْخَةٌ وَّاحِدَةٌ ﴿١٣﴾
وَّحُمِلَتِ الْأَرْضُ وَالْجِبَالُ فَدُكَّتَا
دَكَّةً وَّاحِدَةً ﴿١٤﴾ فَيَوْمَئِذٍ وَّقَعَتِ
الْوَاقِعَةُ ﴿١٥﴾ وَانْشَقَّتِ السَّمَآءُ فَهِيَ
يَوْمَئِذٍ وَّاهِيَةٌ ﴿١٦﴾ وَّالْمَلَكُ عَلٰٓى
أَرْجَآئِهَا ۚ وَيَحْمِلُ عَرْشَ رَبِّكَ
فَوْقَهُمْ يَوْمَئِذٍ ثَمٰنِيَةٌ ﴿١٧﴾ يَوْمَئِذٍ
تُعْرَضُوْنَ لَا تَخْفٰى مِنْكُمْ خَافِيَةٌ ﴿١٨﴾

---

ప్రస్తుత ప్రపంచం పరీక్ష పరమార్థం ప్రకారం నిర్మించబడింది. పరీక్షా వ్యవధి ముగియగానే ఈ ప్రపంచాన్ని ధ్వంసం చేసి నవలోకం నిర్మించబడుతుంది.

అది కొంగ్రొత్త అవసరాల కనుగుణంగా రూపుదిద్దబడుతుంది. దేవుని ప్రతాపం నేడు పరోక్షంగా మాత్రమే ప్రస్ఫుటమవుతున్నది. కాని ఆ రోజు దేవుని తేజస్సు, ఆయన ప్రతాపం, రౌద్రం ప్రత్యక్షంగా ముందుకు వస్తుంది.

19. ఏ వ్యక్తి కర్మల పత్రం అతని కుడి
చేతికి ఇవ్వబడుతుందో, అతనిలా
అంటాడు: 'ఇదిగో, నా కర్మల పత్రాన్ని
చదవండి. 20. నా లెక్క నాకు లభిస్తుం
దని నేననుకునేవాణ్ణి.' 21. మరి అతను
తన మనసు మెచ్చిన భోగభాగ్యాలలో
ఉంటాడు. 22. ఎత్తయిన స్వర్గవనంలో!
23. దాని పండ్లు క్రిందికి వంగి –
అందుబాటులో ఉంటాయి. 24. 'గడ
చిన రోజులలో మీరు చేసుకున్న కర్మలకు
బదులుగా హాయిగా తినండి, త్రాగండి'
(అని వారితో అనబడుతుంది). 25. ఏ
వ్యక్తి కర్మల పత్రం అతని ఎడమ చేతికి
ఇవ్వబడుతుందో అతనంటాడు :
"అయ్యో! నా కర్మల పత్రం నాకు ఇవ్వ
బడకుండా ఉంటే ఎంత బాగుండేది! 26.
నా లెక్క ఏమిటో నాకు తెలియకుండా
ఉంటే ఎంత బాగుండేది! 27. ఆ
మరణమే ఏదో ఒకటి తేల్చివేసి ఉంటే
బాగుండేదే! 28. నా సంపద నాకు
పనికి రాకుండా పోయింది. 29. నా అధి
కారం అంతమైపోయింది.' 30. 'వాణ్ణి
పట్టుకోండి.వాడికి కంఠపాశం వెయ్యండి.
31. తరువాత వాణ్ణి నరకానికి ఆహుతి
చేయండి. 32. దరిమిలా వాణ్ణి డెబ్బయి
చేతుల పొడవైన సంకెళ్ళతో బిగించి
కట్టండి. 33. ఈ వ్యక్తి మహోన్నతుడైన
అల్లాహ్‌ను విశ్వసించే వాడూ కాదు. 34.
నిరుపేదలకు అన్నం పెట్టమని (కనీసం)

فَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَيَقُولُ
هَآؤُمُ ٱقْرَءُوا۟ كِتَٰبِيَهْ ﴿١٩﴾ إِنِّى ظَنَنتُ
أَنِّى مُلَٰقٍ حِسَابِيَهْ ﴿٢٠﴾ فَهُوَ فِى عِيشَةٍ
رَّاضِيَةٍ ﴿٢١﴾ فِى جَنَّةٍ عَالِيَةٍ ﴿٢٢﴾ قُطُوفُهَا
دَانِيَةٌ ﴿٢٣﴾ كُلُوا۟ وَٱشْرَبُوا۟ هَنِيٓـًٔا بِمَآ
أَسْلَفْتُمْ فِى ٱلْأَيَّامِ ٱلْخَالِيَةِ ﴿٢٤﴾ وَأَمَّا
مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِشِمَالِهِۦ فَيَقُولُ
يَٰلَيْتَنِى لَمْ أُوتَ كِتَٰبِيَهْ ﴿٢٥﴾ وَلَمْ أَدْرِ
مَا حِسَابِيَهْ ﴿٢٦﴾ يَٰلَيْتَهَا كَانَتِ
ٱلْقَاضِيَةَ ﴿٢٧﴾ مَآ أَغْنَىٰ عَنِّى
مَالِيَهْ ﴿٢٨﴾ هَلَكَ عَنِّى سُلْطَٰنِيَهْ ﴿٢٩﴾
خُذُوهُ فَغُلُّوهُ ﴿٣٠﴾ ثُمَّ ٱلْجَحِيمَ صَلُّوهُ ﴿٣١﴾
ثُمَّ فِى سِلْسِلَةٍ ذَرْعُهَا سَبْعُونَ ذِرَاعًا
فَٱسْلُكُوهُ ﴿٣٢﴾ إِنَّهُۥ كَانَ لَا يُؤْمِنُ بِٱللَّهِ
ٱلْعَظِيمِ ﴿٣٣﴾ وَلَا يَحُضُّ عَلَىٰ طَعَامِ
ٱلْمِسْكِينِ ﴿٣٤﴾ فَلَيْسَ لَهُ ٱلْيَوْمَ هَٰهُنَا

ప్రోత్సహించే వాడు కూడా కాదు. 35. కనుక ఈ రోజు అతనిని ఓదార్చే ఆత్మీయుడు ఎవడూ లేడు. 36. గాయాల కడుగు తప్ప అతనికి వేరొక ఆహారం లేదు. 37. దానిని పాపాత్ములు తప్ప ఎవరూ తినరు.'

حَمِيْمٌ ﴿٣٥﴾ وَّ لَا طَعَامٌ اِلَّا مِنْ
غِسْلِيْنٍ ﴿٣٦﴾ لَّا يَاْكُلُهٗۤ اِلَّا الْخَاطِـُٔوْنَ ﴿٣٧﴾

---

ఈ ప్రపంచంలో దైవానికి భయపడుతూ జీవితం గడిపిన వ్యక్తికే పరలోకంలో సాఫల్యం సిద్ధిస్తుంది. ఈ ప్రపంచంలో నిర్భయుడై చెలరేగిపోయేవాడు, సాటి మానవుల హక్కులను కొల్లగొట్టేవాడు పరలోకంలో కఠిన యాతనను చవిచూడటం తథ్యం.

38. కనుక నేను మీరు చూడగలిగే వాటిపై ప్రమాణం చేస్తున్నాను. 39. మీరు చూడలేని వాటిపై కూడా. 40. నిశ్చయంగా ఇది గౌరవనీయుడయిన సందేశవాహకుడు తెచ్చిన వాక్కు. 41. అది ఏ కవిపుంగవుడో పలికిన పలుకు కాదు. కాని మీరు విశ్వసించేది బహు తక్కువ. 42. ఇది ఏ జ్యోతిష్కుని పలుకు కూడా కాదు. అయితే మీరు చింతన చేసేది బహు స్వల్పం. 43. ఇది లోకేశ్వరుని తరఫున అవతరింపజేయబడినది. 44. ఒకవేళ అతను (ప్రవక్త) తన తరఫున ఏమన్నా కల్పించుకుని మాకు ఆపాదించి ఉంటే, 45.మేమతని కుడి చేతిని పట్టుకుని ఉండేవారం. 46. తరువాత మేమతని ప్రాణ నాళాన్ని కోసివేసేవాళ్ళం. 47. అప్పుడు మీలో ఎవరూ మమ్మల్ని ఈ చర్య నుండి ఆపగలిగే వాడు కాదు. 48. నిశ్చయంగా ఇది భయభక్తులు కలవారికి హితోపదేశం. 49. మీలో కొందరు దీనిని (ఖుర్ఆన్ను) అసత్యమంటూ త్రోసిపుచ్చేవారున్నారన్న

فَلَاۤ اُقْسِمُ بِمَا تُبْصِرُوْنَ ﴿٣٨﴾ وَ مَا لَا
تُبْصِرُوْنَ ﴿٣٩﴾ اِنَّهٗ لَقَوْلُ رَسُوْلٍ
كَرِيْمٍ ﴿٤٠﴾ وَّمَا هُوَ بِقَوْلِ شَاعِرٍ ؕ قَلِيْلًا
مَّا تُؤْمِنُوْنَ ﴿٤١﴾ وَ لَا بِقَوْلِ كَاهِنٍ ؕ
قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ﴿٤٢﴾ تَنْزِيْلٌ مِّنْ
رَّبِّ الْعٰلَمِيْنَ ﴿٤٣﴾ وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا
بَعْضَ الْاَقَاوِيْلِ ﴿٤٤﴾ لَاَخَذْنَا مِنْهُ
بِالْيَمِيْنِ ﴿٤٥﴾ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ
الْوَتِيْنَ ﴿٤٦﴾ فَمَا مِنْكُمْ مِّنْ اَحَدٍ عَنْهُ
حٰجِزِيْنَ ﴿٤٧﴾ وَ اِنَّهٗ لَتَذْكِرَةٌ
لِّلْمُتَّقِيْنَ ﴿٤٨﴾ وَاِنَّا لَنَعْلَمُ اَنَّ مِنْكُمْ
مُّكَذِّبِيْنَ ﴿٤٩﴾ وَ اِنَّهٗ لَحَسْرَةٌ عَلَى

సంగతి మాకు తెలుసు. 50. అది సత్యతిరస్కారులకు బాధాకరం అవుతుంది. 51. ఇది తిరుగులేని సత్యం. 52. కనుక నీవు మహోన్నతుడగు నీ ప్రభువు నామ పవిత్రతను కొనియాడు.

الْكٰفِرِيْنَ ۝٥٠ وَاِنَّهٗ لَحَقُّ الْيَقِيْنِ ۝٥١
فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ ۝٥٢

---

దేన్నయితే మీరు చూడగలుగుతున్నారో, దేన్ని చూడలేకపోతున్నారో– అదంతా ఈ వాక్కుయందలి సత్యతకు సాక్షిగా ఉంది. దీని భావమేమిటంటే ఖుర్ఆన్ అవతరించే రోజుల్లో ఏఏ విషయాలు మానవుని అందుబాటులోకి వచ్చాయో, మరే విషయాలు తరువాతి కాలంలో అందుబాటులోకి రానున్నాయో, అవన్నీ ఈ వాక్కులోని వాస్తవికతను నిజమని ధ్రువీకరిస్తున్నాయి. అయినప్పటికీ దీనిని విశ్వసించనివారు సత్యాసత్యాల విషయంలో తాము చిత్తశుద్ధి కలిగి లేమని నిరూపించుకుంటున్నారన్నమాట!

## 70. అల్ మఆరిజ్
(ఉన్నత సోపానాలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అడిగేవాడొకడు తప్పనిసరిగా వచ్చి పడే విపత్తును గురించే అడిగాడు – 2. సత్యతిరస్కారుల కొరకు. దానిని ఎవరూ తొలగించలేడు. 3. అది ఉన్నత సోపానాలకు అధిపతి అయిన అల్లాహ్ తరఫు నుండి ఉంటుంది. 4. యాభైవేల ఏండ్లకు సమానమయిన ఒక రోజున దైవదూతలు, జిబ్రీల్ ఆయన వైపునకు అధిరోహిస్తారు. 5. కనుక (ఓ ప్రవక్తా!) నీవు సంయమనం పాటించు. అత్యుత్తమ సంయమనం! 6. వారు దానిని దూరాన ఉన్నట్టు చూస్తున్నారు. 7. మా దృష్టిలో అది చాలా దగ్గరగా ఉంది. 8. ఆ రోజు ఆకాశం నూనె గసి మాదిరిగా అయిపోతుంది. 9. పర్వతాలు ఏకిన దూది

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
سَاَلَ سَآئِلٌۢ بِعَذَابٍ وَّاقِعٍ ۝١
لِّلْكٰفِرِيْنَ لَيْسَ لَهٗ دَافِعٌ ۝٢ مِّنَ اللّٰهِ
ذِي الْمَعَارِجِ ۝٣ تَعْرُجُ الْمَلٰٓئِكَةُ
وَالرُّوْحُ اِلَيْهِ فِيْ يَوْمٍ كَانَ مِقْدَارُهٗ
خَمْسِيْنَ اَلْفَ سَنَةٍ ۝٤ فَاصْبِرْ
صَبْرًا جَمِيْلًا ۝٥ اِنَّهُمْ يَرَوْنَهٗ
بَعِيْدًا ۝٦ وَّنَرٰىهُ قَرِيْبًا ۝٧ يَوْمَ
تَكُوْنُ السَّمَآءُ كَالْمُهْلِ ۝٨ وَتَكُوْنُ
الْجِبَالُ كَالْعِهْنِ ۝٩ وَلَا يَسْـَٔلُ حَمِيْمٌ

حَمِيمًا ۝١٠ يُبَصَّرُونَهُمْ ۚ يَوَدُّ الْمُجْرِمُ لَوْ
يَفْتَدِي مِنْ عَذَابِ يَوْمِئِذٍ بِبَنِيهِ ۝١١
وَصَاحِبَتِهِ وَأَخِيهِ ۝١٢ وَفَصِيلَتِهِ الَّتِي
تُؤْوِيهِ ۝١٣ وَمَنْ فِي الْأَرْضِ جَمِيعًا
ثُمَّ يُنْجِيهِ ۝١٤

పింజాల్లా తయారవుతాయి. 10. ఏ మిత్రుడూ తోటి మిత్రుని బాగోగులను పట్టించుకోడు. 11. నిజానికి వారు వారికి చూపించబడతారు. ఆ రోజు అపరాధి శిక్ష నుండి తప్పించుకునేందుకు పరిహారంగా తన కన్నకొడుకులను, 12. తన భార్యను, తన సహోదరుణ్ణి, 13. తనకు నీడ కల్పిస్తూ ఉండిన తన కుటుంబాన్నీ, 14. సమస్త భూలోక వాసులను ఇచ్చేసి, తాను మాత్రం బయటపడాలనుకుంటాడు.

---

ప్రళయ దృశ్యాలను ఈ ప్రపంచంలో కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరించటం సాధ్యం కాదు. అయితే దివ్యఖుర్ఆన్ అనేకచోట్ల ఆ దృశ్యాలను చూచాయగా ప్రస్తావించింది లేదా ఉపమానంగా వివరించింది. మనిషిలో పరలోక చింతనను రగుల్గొల్పటమే దీని ప్రధాన ఉద్దేశం. ప్రళయం వచ్చినప్పుడు పరిస్థితి ఎంత భయానకంగా ఉంటుందంటే మనిషి తన రక్త సంబంధీకులను సయితం మరచిపోతాడు. నేడు ప్రపంచంలో ఎంతో ముఖ్యమైనవిగా భావించే స్వలాభాలను ఆనాడు ఏ మాత్రం లక్ష్యపెట్టడు.

كَلَّا ۖ إِنَّهَا لَظَىٰ ۝١٥ نَزَّاعَةً لِلشَّوَىٰ ۝١٦
تَدْعُو مَنْ أَدْبَرَ وَتَوَلَّىٰ ۝١٧ وَجَمَعَ
فَأَوْعَىٰ ۝١٨ إِنَّ الْإِنْسَانَ خُلِقَ هَلُوعًا ۝١٩
إِذَا مَسَّهُ الشَّرُّ جَزُوعًا ۝٢٠ وَإِذَا مَسَّهُ
الْخَيْرُ مَنُوعًا ۝٢١ إِلَّا الْمُصَلِّينَ ۝٢٢
الَّذِينَ هُمْ عَلَىٰ صَلَاتِهِمْ دَائِمُونَ ۝٢٣
وَالَّذِينَ فِي أَمْوَالِهِمْ حَقٌّ مَعْلُومٌ ۝٢٤

15. అది జరగని పని. అదైతే మండే అగ్నిజ్వాల అయి ఉంటుంది. 16. అది చర్మాన్ని వలచివేస్తుంది. 17. అది (సత్యంపట్ల) వెన్నుచూపిన, మరలిపోయిన ప్రతి ఒక్కడినీ ఎలుగెత్తి పిలుస్తుంది. 18. ధనాన్ని కూడబెట్టిన వాణ్ణి, భద్రంగా దాచిపెట్టినవాణ్ణి కూడా (కేకేసి పిలుస్తుంది). 19. నిశ్చయంగా మానవుడు ధైర్యం లోపించినవాడుగా పుట్టించబడ్డాడు. 20. కాస్తంత కష్టం కలగగానే కంగారు పడిపోతాడు. 21. కష్టాల నుండి గట్టెక్కి కలిమిని ఆస్వాదించగానే పరమపీనాసిగా మారిపోతాడు. 22. అయితే నమాజు చేసేవారు మాత్రం (ఈ

అవగుణం నుండి సురక్షితంగా ఉంటారు). 23. వారు తమ నమాజు వ్యవస్థపై నిలకడగా ఉంటారు. 24. వారి సొమ్ములలో హక్కు నిర్ధారించబడి ఉంటుంది. 25 అడిగే అగత్యపరులకు, (స్వాభిమానం వల్ల నోరుతెరచి) అడగని అభాగ్య జీవులకు కూడా. 26. వారు తీర్పుదినంపై దృఢ నమ్మకం కలిగి ఉంటారు. 27. వారు తమ ప్రభువు శిక్షకు భయపడేవారై ఉంటారు. 28. నిశ్చయంగా వారి ప్రభువు శిక్ష నిర్భయంగా ఉండదగినది కాదు. 29. వారు తమ మర్మస్థానాలను కాపాడుకునేవారై ఉంటారు. 30. అయితే తమ భార్యల విషయంలో, ధర్మబద్ధంగా తమ స్వాధీనంలోనికి వచ్చిన బానిస స్త్రీల విషయంలో (కాపాడుకోకపోయినప్పటికీ) వారు నిందార్హులు కారు. 31. మరే వ్యక్తి అయినా దీనికి మించి కూడా ఏదన్నా ఆశిస్తే – అలాంటివారే హద్దుమీరిన వారవుతారు. 32. వారు తమ అప్పగింతలను నెరవేర్చేవారు, తమ వాగ్దానాలను నిలుపుకునేవారై ఉంటారు. 33. తమ సాక్ష్యాలపై స్థిరంగా ఉంటారు. 34. ఇంకా వారు తమ నమాజులను పరిరక్షించుకుంటారు. 35. ఇలాంటివారే స్వర్గవనాలలో సగౌరవంగా ఉంటారు.

لِّلسَّآئِلِ وَ الْمَحْرُوْمِ ۝٢٥ وَالَّذِيْنَ
يُصَدِّقُوْنَ بِيَوْمِ الدِّيْنِ ۝٢٦ وَالَّذِيْنَ
هُمْ مِّنْ عَذَابِ رَبِّهِمْ مُّشْفِقُوْنَ ۝٢٧ اِنَّ
عَذَابَ رَبِّهِمْ غَيْرُ مَاْمُوْنٍ ۝٢٨ وَالَّذِيْنَ
هُمْ لِفُرُوْجِهِمْ حٰفِظُوْنَ ۝٢٩ اِلَّا عَلٰٓى
اَزْوَاجِهِمْ اَوْ مَا مَلَكَتْ اَيْمَانُهُمْ فَاِنَّهُمْ
غَيْرُ مَلُوْمِيْنَ ۝٣٠ فَمَنِ ابْتَغٰى وَرَآءَ
ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْعٰدُوْنَ ۝٣١ وَ
الَّذِيْنَ هُمْ لِاَمٰنٰتِهِمْ وَ عَهْدِهِمْ
رٰعُوْنَ ۝٣٢ وَالَّذِيْنَ هُمْ بِشَهٰدٰتِهِمْ
قَآئِمُوْنَ ۝٣٣ وَالَّذِيْنَ هُمْ عَلٰى صَلَاتِهِمْ
يُحَافِظُوْنَ ۝٣٤ اُولٰٓئِكَ فِيْ جَنّٰتٍ
مُّكْرَمُوْنَ ۝٣٥ ع

---

ఈ సూక్తులలో క్లుప్తంగా రెండు రకాల మనుషుల లక్షణాలు విశదీకరించబడ్డాయి. వారిలో ఒక వర్గం వారు స్వర్గంలో ప్రవేశించే అర్హత కలవారు. మరొక వర్గం వారు ప్రళయదినాన నరకాగ్నిలోనికి నెట్టివేయబడేవారు.

36. ఈ సత్య తిరస్కారులకు ఏమైపోయింది? వారు ఎందుకలా నీ వైపు

فَمَالِ الَّذِيْنَ كَفَرُوْا قِبَلَكَ

مُهْطِعِينَ (٣٦) عَنِ الْيَمِينِ وَعَنِ
الشِّمَالِ عِزِينَ (٣٧) أَيَطْمَعُ كُلُّ امْرِئٍ
مِنْهُمْ أَنْ يُدْخَلَ جَنَّةَ نَعِيمٍ (٣٨) كَلَّا
إِنَّا خَلَقْنَاهُمْ مِمَّا يَعْلَمُونَ (٣٩)

ఎగబడివస్తున్నారు? 37. కుడివైపు నుండీ, ఎడమ వైపు నుండీ, గుంపులు గుంపులుగా!? 38. ఏమిటి, వారిలోని ప్రతి ఒక్కడూ సుఖసౌఖ్యాలుగల తోటలో ప్రవేశింపజేయబడతానని ఆశపడు తున్నాడా? 39. అది అసంభవం. మేము వారిని దేంతో పుట్టించామో స్వయంగా వారికీ తెలుసు.

---

అసత్యంపై నిలిచి ఉన్నవారు తమ ముందు సత్య సందేశం వినిపించినప్పుడు తమ పెత్తనం చేజారిపోయినట్లుగా భావిస్తారు. అందుకే వారు అలాంటి సందేశాన్ని చిత్తుచేయటానికి దానిపై విరుచుకుపడతారు. వారి అనుచిత వైఖరి వారిని నిరంతరం నరకం వైపు తీసుకుపోతూ ఉంటుంది. కాని వారు మాత్రం ఎంతో వేగంగా స్వర్గం వైపు దూసుకుపోతున్నట్లుగా భ్రమపడుతూ ఉంటారు.

فَلَا أُقْسِمُ بِرَبِّ الْمَشَارِقِ وَالْمَغَارِبِ إِنَّا
لَقَادِرُونَ (٤٠) عَلَىٰ أَنْ نُبَدِّلَ خَيْرًا
مِنْهُمْ وَمَا نَحْنُ بِمَسْبُوقِينَ (٤١)
فَذَرْهُمْ يَخُوضُوا وَيَلْعَبُوا حَتَّىٰ يُلَاقُوا
يَوْمَهُمُ الَّذِي يُوعَدُونَ (٤٢) يَوْمَ
يَخْرُجُونَ مِنَ الْأَجْدَاثِ سِرَاعًا
كَأَنَّهُمْ إِلَىٰ نُصُبٍ يُوفِضُونَ (٤٣) خَاشِعَةً
أَبْصَارُهُمْ تَرْهَقُهُمْ ذِلَّةٌ ذَٰلِكَ
الْيَوْمُ الَّذِي كَانُوا يُوعَدُونَ (٤٤) ع

40. కనుక అది కాదు – నేను తూర్పుల, పడమరల ప్రభువుపై ప్రమాణం చేస్తు న్నాను. మాకు ఆ శక్తి ఉంది. 41. మేము వారికి బదులుగా వారి స్థానంలో వారి కన్నా మెరుగైన వారిని తీసుకురాగలం. అది మా వల్ల కాని పనేం కాదు. 42. కనుక నీవు వారికి వాగ్దానం చేయబడు తున్న దినాన్ని వారు ఎదుర్కొనే వరకూ వారిని వ్యర్థ విషయాల్లో, ఆటల్లో పడి ఉండేలా వదలిపెట్టు. 43. ఆ రోజు వారు గోరీల నుండి లేచి, ఒక లక్ష్యాన్ని ఛేదించటానికి పరుగెత్తుతున్న వారిలా పరుగులు తీస్తారు. 44. వారి చూపులు క్రిందికి వాలి ఉంటాయి. పరాభవం వారిని క్రమ్ముకుని ఉంటుంది. ఇదే వారికి వాగ్దానం చేయబడిన దినం.

---

భూమిపై మాటిమాటికీ తూర్పు పడమర స్థానాలు మారుతుండటానికి ప్రధాన కారణం భూమిలో ఉన్న కక్ష్య పరమైన ఒంపు (Axial Tilt). దీని కారణంగా భూమండలంపై వివిధ రుతువులు ఏర్పడతాయి. సూర్యునితో గల సంబంధం దృష్ట్యా భూమిలో

ఈ మొగ్గే స్వభావం లేకుంటే భూమి మానవునికి ఉపయుక్తంగా ఉండేది కాదు. ఈ మొగ్గే గుణం భూమిని మానవుని పాలిట ఎంతో ఉపయోగకరంగా చేసింది.

ఏ ప్రపంచంలోనయితే తక్కువ మేలైన దానిని ఎక్కువ మేలైనదిగా మలిచే ఉపమాన ముందో అందులో ఇటువంటివే ఇంకితర సంఘటనలను ఉనికిలోనికి తీసుకురావటం అసంభవం, ఆశ్చర్యకరం ఎంతమాత్రం కాదు. స్పష్టమయిన ఈ నిదర్శనాలను సమర్పించిన మీదట కూడా ఎవరయినా గుణపాఠం గ్రహించలేదంటే వారిలో చిత్తశుద్ధి లేదన్నమాట! చిత్తశుద్ధి లోపించినవారు గత్యంతరం లేని స్థితిలో మాత్రమే గుణపాఠం గ్రహిస్తారు.

# 71. నూహ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. మేము నూహ్‌ను అతని జాతి వైపునకు పంపుతూ, 'నీ జాతి ప్రజలపై వ్యధాభరితమయిన శిక్ష వచ్చిపడక ముందే నీవు వారికి భయబోధ చెయ్యి' అని సూచించాము. 2. అతనిలా ఉపదేశించాడు : 'నా జాతి ప్రజలారా! నేను మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరించేవాడను. 3. మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనకు భయపడండి. నాకు విధేయత చూపండి. 4. అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు. ఒక నిర్ణీతకాలం వరకు మిమ్మల్ని మిగిల్చి ఉంచుతాడు. నిశ్చయంగా అల్లాహ్ నిర్ధారించిన సమయం వచ్చేసిందంటే, అది తొలగించబడటం అంటూ ఉండదు. దీనిని మీరు తెలుసుకుంటే ఎంత బాగుండేది!?'

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
اِنَّاۤ اَرۡسَلۡنَا نُوۡحًا اِلٰى قَوۡمِهٖۤ اَنۡ
اَنۡذِرۡ قَوۡمَكَ مِنۡ قَبۡلِ اَنۡ يَّاۡتِيَهُمۡ
عَذَابٌ اَلِيۡمٌ ① قَالَ يٰقَوۡمِ اِنِّىۡ لَـكُمۡ
نَذِيۡرٌ مُّبِيۡنٌ ② اَنِ اعۡبُدُوا اللّٰهَ
وَاتَّقُوۡهُ وَاَطِيۡعُوۡنِ ③ يَغۡفِرۡ لَـكُمۡ مِّنۡ
ذُنُوۡبِكُمۡ وَيُؤَخِّرۡكُمۡ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ؕ
اِنَّ اَجَلَ اللّٰهِ اِذَا جَآءَ لَا يُؤَخَّرُ ۘ لَوۡ
كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ④

---

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) బహుశా హజ్రత్ ఆదం (అలైహిస్సలాం) తరువాత వచ్చిన తొలి ప్రవక్త. ఆ సమయంలో దారి తప్పిన మానవాళికి ఆయన ఇచ్చిన సందేశాన్ని మూడు ముక్కల్లో చెప్పాలంటే– 1) దైవారాధన చేయండి.

2) భయభక్తులను అలవరుచుకోండి. 3) దైవప్రవక్తకు విధేయత చూపండి. మరికాస్త వివరంగా చెప్పాలంటే దైవేతరుల దాస్యాన్ని మానుకుని ఒక్కడైన అల్లాహ్‌ను సేవించాలి. ఈ ప్రపంచంలో అల్లాహ్‌కు భయపడుతూ జీవితం గడపాలి. ప్రతి విషయంలోనూ దైవప్రవక్తను ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన అడుగుజాడలలో నడవాలి. అన్ని కాలాల్లోనూ దైవప్రవక్తలంతా ఇచ్చిన సందేశం ఇదే. ఖుర్‌ఆన్ సందేశం కూడా యిదే.

5. నూహ్ ఈ విధంగా విజ్ఞప్తి చేసుకున్నాడు : 'నా ప్రభూ! నేను నా జాతి వారికి అహోరాత్రులు పిలుపు ఇచ్చాను. 6. కాని నా పిలుపు వారి పలాయనవాదాన్నే పెంచింది. 7. నీవు క్షమించేందుకు నేను వారికి ఎప్పుడు ఆహ్వానించినా, వారు తమ చెవులలో వ్రేళ్లు దూర్చుకున్నారు. తమపైన గుడ్డలు కప్పుకున్నారు. మంకుతనం చూపారు. గర్వాతిశయంతో విర్రవీగారు. 8. తరువాత నేను వారిని బాహాటంగా పిలుపు ఇచ్చాను. 9. ఆపైన వారిని బహిరంగంగా బోధపరచాను. రహస్యంగా కూడా నచ్చజెప్పాను.' 10. (ప్రభూ!) నేను వారికి ఇలా బోధించాను: "క్షమాభిక్షకై మీ ప్రభువును ప్రార్థించండి. నిశ్చయంగా ఆయన గొప్ప క్షమాశీలి. 11. ఆయన మీపై ఆకాశం నుండి పుష్కలంగా వర్షం కురిపిస్తాడు. 12. మీ ఆస్తిపాస్తులలో, మీ పుత్ర సంతతిలో అభివృద్ధిని ప్రసాదిస్తాడు. మీకోసం తోటలను ఉత్పన్నం చేస్తాడు. మీ కొరకు కాలువలను ప్రవహింపజేస్తాడు. 13. అసలు మీకేమయిపోయింది? మీరు దైవ మహత్తు పట్ల ఆశావహ దృక్పథం ఎందుకు కలిగి ఉండరు? 14. యదా

قَالَ رَبِّ اِنِّىْ دَعَوْتُ قَوْمِىْ لَيْلًا وَّ
نَهَارًا ۙ﴿۵﴾ فَلَمْ يَزِدْهُمْ دُعَآءِىْۤ اِلَّا
فِرَارًا ﴿۶﴾ وَ اِنِّىْ كُلَّمَا دَعَوْتُهُمْ لِتَغْفِرَ
لَهُمْ جَعَلُوْۤا اَصَابِعَهُمْ فِىْۤ اٰذَانِهِمْ وَ
اسْتَغْشَوْا ثِيَابَهُمْ وَاَصَرُّوْا وَاسْتَكْبَرُوا
اسْتِكْبَارًا ۚ﴿۷﴾ ثُمَّ اِنِّىْ دَعَوْتُهُمْ
جِهَارًا ۙ﴿۸﴾ ثُمَّ اِنِّىْۤ اَعْلَنْتُ لَهُمْ وَ
اَسْرَرْتُ لَهُمْ اِسْرَارًا ۙ﴿۹﴾ فَقُلْتُ
اسْتَغْفِرُوْا رَبَّكُمْ ؕ اِنَّهٗ كَانَ
غَفَّارًا ۙ﴿۱۰﴾ يُّرْسِلِ السَّمَآءَ عَلَيْكُمْ
مِّدْرَارًا ۙ﴿۱۱﴾ وَّيُمْدِدْكُمْ بِاَمْوَالٍ وَّ
بَنِيْنَ وَيَجْعَلْ لَّكُمْ جَنّٰتٍ وَّيَجْعَلْ لَّكُمْ
اَنْهٰرًا ؕ﴿۱۲﴾ مَا لَكُمْ لَا تَرْجُوْنَ لِلّٰهِ
وَقَارًا ۚ﴿۱۳﴾ وَقَدْ خَلَقَكُمْ اَطْوَارًا ﴿۱۴﴾

اَلَمْ تَرَوْا كَيْفَ خَلَقَ اللّٰهُ سَبْعَ سَمٰوٰتٍ
طِبَاقًا ۝١٥ وَّ جَعَلَ الْقَمَرَ فِيْهِنَّ نُوْرًا وَّ
جَعَلَ الشَّمْسَ سِرَاجًا ۝١٦ وَ اللّٰهُ
اَنْۢبَتَكُمْ مِّنَ الْاَرْضِ نَبَاتًا ۝١٧ ثُمَّ
يُعِيْدُكُمْ فِيْهَا وَ يُخْرِجُكُمْ اِخْرَاجًا ۝١٨
وَ اللّٰهُ جَعَلَ لَكُمُ الْاَرْضَ بِسَاطًا ۝١٩
لِّتَسْلُكُوْا مِنْهَا سُبُلًا فِجَاجًا ۝٢٠ ع

ర్థానికి ఆయనే మిమ్మల్ని అంచెలవారీగా సృష్టించాడు. 15. అల్లాహ్ ఏ విధంగా సప్తాకాశాలను – ఒకదానిపై ఒకటిగా – సృష్టించాడో మీరు చూడటం లేదా? 16. ఇంకా వాటిలో చంద్రుణ్ణి కాంతి మంతంగా, సూర్యుణ్ణి దేదీప్యమానమైన దీపంగా చేశాడు. 17. ఇంకా – అల్లాహ్ మిమ్మల్ని నేల నుండి విశిష్ఠమయిన రీతిలో (మొక్కల వలె) మొలిపించాడు. 18. మళ్లీ ఆయన మిమ్మల్ని అందు లోనికే చేర్చుతాడు. మళ్లీ అందులో నుండే మిమ్మల్ని వెలికి తీస్తాడు. 19. అల్లాహ్‌యే భూమిని మీకొరకు సుగమం చేశాడు. 20. మీరు అందలి విశాల మార్గాలలో నడవాలని!”

---

హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) గారి ప్రసంగాన్ని చూస్తే ఆయన సందేశ సరళి కూడా ఖుర్‌ఆన్ బోధనాశైలికి ప్రతిబింబంగా ఉందని అర్థమవుతుంది. హజ్రత్ నూహ్ విశ్వంలోని సంఘటనలను ఉదాహరిస్తూ తాను చెప్పదలచిన విషయం చెప్పారు. ఆయన తన జాతి వారిని సామూహికంగానూ సంబోధించారు. వ్యక్తిగతంగా కూడా నచ్చజెప్పారు. ప్రజల జీవితాలను సంస్కరించటానికి ఆయన సర్వశక్తులూ ఒడ్డారు. సుదీర్ఘకాలం జాతి సంస్కరణ కొరకు వెచ్చించారు. అయినా ఆ జాతివారు ఆయన మాటను నమ్మి నడుచుకోవటానికి సిద్ధమవలేదు.

**مالكم لا تجون لله وقارا** అనే వాక్యానికి వ్యాఖ్యానంగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా అంటారు: **لا تعظمون الله حق عظمته** “మీరు అల్లాహ్ ఔన్నత్యాన్ని అంగీకరించవలసిన విధంగా అంగీకరించటం లేదు.” దీనిని బట్టి అవగతమయ్యే దేమిటంటే హజ్రత్ నూహ్ జాతివారు అల్లాహ్ అస్థిత్వాన్ని అంగీకరించేవారు. కాని ఒక మనిషిపై దేవుని ఔన్నత్య భావన ఏ విధంగా ఆవరించి ఉండాలో ఆ విధంగా వారిపై ఆవరించి ఉండేది కాదు. మనిషి దైవభావనతో, దైవభీతితో, దైవ భక్తితో నిలువెల్లా కంపించాలి. ఇదే దైవదాస్యానికి సిసలయిన ప్రమాణం. దైవ భావనతో ఆపాదమస్తకం తాదాత్మ్యం చెందేవాడే దైవదాసుడు. ఈ భావన లేనివాడు అసలు దైవదాసుడే కాడు.

قَالَ نُوحٌ رَّبِّ إِنَّهُمْ عَصَوْنِي وَاتَّبَعُوا
مَن لَّمْ يَزِدْهُ مَالُهُ وَوَلَدُهُ إِلَّا
خَسَارًا ﴿٢١﴾ وَمَكَرُوا مَكْرًا كُبَّارًا ﴿٢٢﴾ وَ
قَالُوا لَا تَذَرُنَّ آلِهَتَكُمْ وَلَا تَذَرُنَّ
وَدًّا وَلَا سُوَاعًا وَلَا يَغُوثَ وَيَعُوقَ وَ
نَسْرًا ﴿٢٣﴾ وَقَدْ أَضَلُّوا كَثِيرًا ۚ وَلَا
تَزِدِ الظَّالِمِينَ إِلَّا ضَلَالًا ﴿٢٤﴾ مِّمَّا
خَطِيئَاتِهِمْ أُغْرِقُوا فَأُدْخِلُوا نَارًا ۚ فَلَمْ
يَجِدُوا لَهُم مِّن دُونِ اللَّهِ أَنصَارًا ﴿٢٥﴾

21. నూహ్ ఇలా నివేదించుకున్నాడు :
'నా ప్రభూ! వీళ్లు నా మాట వినలేదు.
ఎవరి సిరిసంతానాదులు వారి నష్టాన్ని
మాత్రమే అధికం చేశాయో అలాంటి
వారినే వీళ్లు అనుసరించారు. 22. వీళ్లు
చాలా పెద్ద కుట్రలు పన్నారు. 23.
వీళ్లు ఇలా చెప్పుకున్నారు : "మీరు మీ
ఆరాధ్య దేవతలను ఎంతమాత్రం
వదలిపెట్టకండి. వద్ను, సువాను గానీ,
యగూస్, యవూఖ్, నస్ర్‌ను గానీ ఎట్టి
పరిస్థితిలోనూ విడిచిపెట్టకండి." 24.
(ప్రభూ!) వీళ్లు చాలామందిని అప
మార్గం పట్టించారు. కనుక నీవు కూడా
వీరి అపమార్గాన్ని మరింత అధికం
చెయ్యి.' 25. కడకు వారు తమ పాపాల
కారణంగానే ముంచివేయబడ్డారు.
తరువాత నరకాగ్నిలో ప్రవేశింపజేయ
బడ్డారు. వారు అల్లాహ్ పట్టునుండి
తమను కాపాడే ఏ సహాయకుణ్ణీ పొంద
లేకపోయారు.

---

దైవప్రవక్త నూహ్ (అలైహి) సందేశాన్ని జనులు ఎందుకు తిరస్కరించినట్టు? జనులకు నూహ్ చెప్పే మాటలకన్నా ప్రాపంచికంగా పెద్దరికం స్థాయిని సంతరించు కున్న వారి మాటలే ముఖ్యమైనవనిపించాయి. సమకాలీన పెద్దలు తమ పెద్దరికపు అహంకారంతో సత్యసందేశాన్ని త్రోసిపుచ్చారు. సమాజంలోని సామాన్యులు కూడా ఈ పెద్దోళ్ళ అడుగుజాడలలోనే నడుచుకున్నారు.

హజ్రత్ నూహ్ (అలైహి) వ్యతిరేకులు ఆయనకు విరుద్ధంగా పెద్దపెద్ద కుట్రలు పన్నారు. వాటిలో ఒకటి, నూహ్ తమ పెద్దల (వద్ద్, సుఆ, యగూస్, యవూఖ్, నస్ర్)కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని చెప్పి ప్రజలను రెచ్చగొట్టడం. ఈ ఐదుగురూ పూర్వకాలపు సత్పురుషులు. తరువాతి కాలంలో వారు ప్రజల దృష్టిలో పవిత్రులైపోయారు.ఆఖరికి ప్రజలు వారి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించటం మొదలెట్టారు.అందుచేత ఈ ఐదుగురు పుణ్యపురుషుల ఆసరాతో నూహ్‌కు వ్యతిరేకంగా ప్రజలను పురికొల్పటం చాలా సులభం. కనుక వారు అదే పని చేశారు.

26. నూహ్ ఇలా ప్రార్థించాడు : 'నా ప్రభూ! నీవు ఈ తిరస్కారులలో ఏ ఒక్కడినీ భూమండలంపై నివసించేలా వదలకు. 27. నీవు గనక వీళ్లను విడిచి పెట్టావంటే, వీళ్లు నీ దాసులను మార్గ భ్రష్టుల్ని చేసేస్తారు. వీళ్ల సంతతిలో పుట్టే వాడెవడయినా సరే వాడు పాపాత్ముడు, కరడుగట్టిన తిరస్కారి అయి ఉంటాడు. 28. నా ప్రభూ! నన్ను క్షమించు. నా తల్లి దండ్రులను, నా ఇంట్లో విశ్వాసి అయి ప్రవేశించిన వారిని క్షమించు. విశ్వ సించిన సమస్త పురుషులను, విశ్వసించిన సమస్త స్త్రీలను క్షమించు. దుర్మార్గులకు వినాశం తప్ప మరెందులోనూ వృద్ధి నొసగకు.'

وَقَالَ نُوحٌ رَّبِّ لَا تَذَرْ عَلَى الْأَرْضِ
مِنَ الْكَافِرِينَ دَيَّارًا ﴿٢٦﴾ إِنَّكَ إِن
تَذَرْهُمْ يُضِلُّوا عِبَادَكَ وَلَا يَلِدُوا
إِلَّا فَاجِرًا كَفَّارًا ﴿٢٧﴾ رَّبِّ اغْفِرْ لِي
وَلِوَالِدَيَّ وَلِمَن دَخَلَ بَيْتِيَ مُؤْمِنًا
وَلِلْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ وَلَا تَزِدِ
الظَّالِمِينَ إِلَّا تَبَارًا ﴿٢٨﴾

---

హ'జ్రత్ నూహ్ (అలైహిస్సలాం) చేసిన ప్రార్థననుబట్టి, ఆయన కాలంలో ప్రజలు మార్గవిహీనత, మార్గభ్రష్టతల ఆఖరి అంచులకు చేరుకున్నారని అర్థమవు తోంది. ఆ కాలంలో పుట్టిన పిల్లవాడు సయితం మార్గభ్రష్టతా కాలుష్యం నుండి తనను కాపాడుకోలేని నికృష్ణ పరిస్థితి ఏర్పడింది. సమాజం ఇంతటి దురవస్థలో ఉన్నప్పుడు పెను తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యం ద్వారా ఆ ప్రజాసమూహాన్ని తుదముట్టించటం తప్ప మార్గాంతరం లేకపోయింది.

## 72. అల్ జిన్న్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ప్రవక్తా!) వారికి చెప్పు : 'నాకు దివ్యవాణి (వహీ) ద్వారా తెలియపరచ బడింది – జిన్నుల సమూహం ఒకటి ఖుర్ఆన్ విన్నది. వారు తమ వర్గం వారితో ఇలా అన్నారు : "మేమొక అమోఘమయిన ఖుర్ఆన్‌ను విన్నాము.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

قُلْ أُوحِيَ إِلَيَّ أَنَّهُ اسْتَمَعَ نَفَرٌ مِّنَ
الْجِنِّ فَقَالُوا إِنَّا سَمِعْنَا قُرْآنًا
عَجَبًا ﴿١﴾ يَهْدِي إِلَى الرُّشْدِ فَآمَنَّا

2. అది సన్మార్గం వైపునకు దర్శకత్వం వహిస్తోంది. అందువల్ల మేము దానిని విశ్వసించాము. ఇక నుండి మేము మా ప్రభువుకు భాగస్వామిగా ఎవరినీ చేర్చము. 3. మరో విషయమేమిటంటే, మా ప్రభువు వైభవం అత్యున్నతమైనది. ఆయన ఎవరినీ ఇల్లాలిగా గానీ, కొడుకుగా గానీ చేసుకోలేదు. 4. ఇంకా ఏమిటంటే; మనలోని మూర్ఖుడు అల్లాహ్ గురించి సత్యవిరుద్ధమయిన మాటలు చెప్పేవాడు. 5. మనుషులు గానీ, జిన్నులుగానీ దేవుని విషయంలో అబద్ధాలు కల్పించి చెప్పరని మనం భావిస్తూ ఉండేవాళ్ళం. 6. ఇంకో విషయం ఏమిటంటే; మనుషులలోని కొందరు జిన్నుల్లోని కొందరి శరణు వేడుతూ ఉండేవారు. దీని మూలంగా కూడా జిన్నుల గర్వం మరింత అధిక మయింది. 7. అల్లాహ్ ఎవరినీ తిరిగి లేపడని మీరు అనుకున్నట్లే, వాళ్ళూ (మనుషులు కూడా) అనుకునేవారు.

بِهٖ ۖ وَلَنْ نُّشْرِكَ بِرَبِّنَآ اَحَدًا ﴿۲﴾ وَّ
اَنَّهٗ تَعٰلٰى جَدُّ رَبِّنَا مَا اتَّخَذَ صَاحِبَةً وَّ
لَا وَلَدًا ﴿۳﴾ وَّاَنَّهٗ كَانَ يَقُوْلُ سَفِيْهُنَا
عَلَى اللّٰهِ شَطَطًا ﴿۴﴾ وَّاَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ
تَقُوْلَ الْاِنْسُ وَالْجِنُّ عَلَى اللّٰهِ
كَذِبًا ﴿۵﴾ وَّاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ
يَعُوْذُوْنَ بِرِجَالٍ مِّنَ الْجِنِّ فَزَادُوْهُمْ
رَهَقًا ﴿۶﴾ وَّاَنَّهُمْ ظَنُّوْا كَمَا ظَنَنْتُمْ اَنْ
لَّنْ يَّبْعَثَ اللّٰهُ اَحَدًا ﴿۷﴾

---

ఇక్కడ మనుషులతోపాటు మరో రకమయిన జీవులు కూడా నివసిస్తున్నారు. వారినే జిన్నులు లేక జిన్నాతులు అంటారు. మనిషి వారిని చూడలేడు. దివ్యఖుర్ఆన్‌లో ఒకటి కన్నా ఎక్కువ చోట్లే జిన్నుల ప్రస్తావన వచ్చింది. జిన్న్ సూరాలోని సూక్తులను బట్టి అవగతమయ్యేదేమిటంటే; మనుషుల మాదిరిగానే జిన్నులలో కూడా మార్గ భ్రష్టులు, సన్మార్గగాములనే రెండు రకాలవారుంటారు. మనుషులలోని మూర్ఖ నాయ కులు ప్రజా బాహుళ్యాన్ని పెడదారి పట్టించినట్లే జిన్నులలో కూడా మూర్ఖ నాయకు లుంటారు. వారు తమ మోసపూరిత మాటలతో వారిని దారి తప్పిస్తూ ఉంటారు.

8. మేము ఆకాశంలోని పరిస్థితుల స్వరూపాన్ని వీక్షించ బోయినపుడు అది గట్టి బందోబస్తుతో, అగ్ని జ్వాలలతో నిండి ఉండటం పసిగట్టాము. 9. మేము

وَّاَنَّا لَمَسْنَا السَّمَآءَ فَوَجَدْنٰهَا مُلِئَتْ
حَرَسًا شَدِيْدًا وَّشُهُبًا ﴿۸﴾ وَّاَنَّا كُنَّا

అక్కడ కొన్ని ప్రదేశాలలో రహస్య విషయాలు వినటానికి మాటేసి కూర్చునే వాళ్ళం. కాని ఇప్పుడెవరయినా అలాంటి ప్రయత్నం చేస్తే, అతని కోసం ఒక అగ్ని జ్వాల సిద్ధంగా ఉంటోంది. 10. ఇంతకీ ఈ భూలోకవాసుల కోసం ఏదయినా కీడు తలపెట్టబడిందో లేక వారి ప్రభువు వారికేదన్నా మేలు చేయగోర్తున్నాడో మాకు అంతుబట్టడం లేదు. 11. ఇంకా ఏమిటంటే; మనలో కొందరు మంచి వారుండగా మరికొందరు మరోవిధంగా ఉన్నారు. మన విధానాలు విభిన్నంగా ఉన్నాయి. 12. భూలోకంలో మనం అల్లాహ్‌ను ఓడించలేమన్న సంగతి మనకు ఏనాడో విదితమైపోయింది. (ఊర్ధ్వలోకాలలో) ఎక్కడికయినా పారిపోయి ఆయన్ని అశక్తుణ్ణి చేయలేమన్న విషయం కూడా నిర్ధారణ అయిపోయింది. 13. మార్గబోధనతో కూడుకున్న విషయాన్ని (ఖుర్ఆన్‌ను) వినగానే మేము దానిని విశ్వసించాము. కనుక ఎవడయితే తన ప్రభువును విశ్వసిస్తాడో అతనికెలాంటి హెచ్చుతగ్గులు జరిగే భయం ఉండదు. 14. మరో విషయమేమిటంటే; మనలో కొందరు విధేయతా భావం గల వారైతే, మరికొందరు మార్గవిహీనులుగా ఉన్నారు. ఎవరు విధేయతా వైఖరిని అవలంబించారో, వారు శ్రేయస్కర మార్గాన్ని కనుగొన్నారు. 15. మరెవరు మార్గవిహీనులుగా ఉన్నారో, వారు నరకానికి ఇంధనం అవుతారు."

نَقْعُدُ مِنْهَا مَقَاعِدَ لِلسَّمْعِ ؕ فَمَنْ
يَّسْتَمِعِ الْاٰنَ يَجِدْ لَهٗ شِهَابًا رَّصَدًا ۙ﴿۹﴾
وَّ اَنَّا لَا نَدْرِيْٓ اَشَرٌّ اُرِيْدَ بِمَنْ فِي
الْاَرْضِ اَمْ اَرَادَ بِهِمْ رَبُّهُمْ
رَشَدًا ۙ﴿۱۰﴾ وَّ اَنَّا مِنَّا الصّٰلِحُوْنَ وَ مِنَّا
دُوْنَ ذٰلِكَ ؕ كُنَّا طَرَآئِقَ قِدَدًا ۙ﴿۱۱﴾ وَّ
اَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ نُّعْجِزَ اللّٰهَ فِي الْاَرْضِ
وَلَنْ نُّعْجِزَهٗ هَرَبًا ۙ﴿۱۲﴾ وَّ اَنَّا لَمَّا سَمِعْنَا
الْهُدٰۤى اٰمَنَّا بِهٖ ؕ فَمَنْ يُّؤْمِنْ بِرَبِّهٖ فَلَا
يَخَافُ بَخْسًا وَّ لَا رَهَقًا ۙ﴿۱۳﴾ وَّ اَنَّا مِنَّا
الْمُسْلِمُوْنَ وَمِنَّا الْقٰسِطُوْنَ ؕ فَمَنْ اَسْلَمَ
فَاُولٰٓئِكَ تَحَرَّوْا رَشَدًا ﴿۱۴﴾ وَ اَمَّا
الْقٰسِطُوْنَ فَكَانُوْا لِجَهَنَّمَ حَطَبًا ۙ﴿۱۵﴾

దివ్య ఖుర్ఆన్‌ను విన్న జిన్నులు వెంటనే ఖుర్ఆన్‌ను విశ్వసించటమేగాకుండా దాని ప్రచారకులుగా మారిపోయారు. దీనిని బట్టి బోధపడేదేమిటంటే సత్యవాక్కు శుభాత్మల చెవిన పడినప్పుడు ఏక కాలంలో అది రెండు ప్రభావాలను చూపుతుంది. 1) ఆ సత్యాన్ని హృదయపూర్వకంగా విశ్వసించటం. 2) దానిని సర్వవ్యాప్తం చేయ డానికి పూనుకోవటం.

16. ఇంకా నాకు దివ్యవాణి (వహీ) ద్వారా తెలుపబడినదేమంటే; ఈ జనులు గనక సన్మార్గంపై స్థిరంగా ఉంటే, మేము వారికి పుష్కలంగా నీరు సమకూరుస్తాము. 17.తద్వారా వారిని పరీక్షించాలని! తన ప్రభువు స్మరణ విషయంలో విముఖుడయిన వ్యక్తిని అల్లాహ్ కఠిన శిక్షకు గురిచేస్తాడు. 18. మరో విషయం ఏమిటంటే; మస్జిదులు అల్లాహ్ కొరకే. కాబట్టి మీరు (వాటిలో) అల్లాహ్‌తో పాటు వేరితరులను పిలవకండి. 19. అల్లాహ్ దాసుడు (ముహమ్మద్) ఆయన్ని పిలవటానికి నిలబడినపుడు, జనులు అతనిపై విరుచుకుపడటానికి సిద్ధమయ్యారు. 20. (ఓ ముహమ్మద్!) వారికి చెప్పు : 'నేను కేవలం నా ప్రభువును మాత్రమే పిలుస్తాను (ప్రార్థిస్తాను). ఆయనకు భాగస్వామిగా వేరెవరినీ చేర్చను.' 21. ఇంకా ఇలా చెప్పు : 'మీకు కీడు గానీ, మేలుగానీ కలిగించే అధికారం నాకు లేదు.' 22. ఇలా అను : 'అల్లాహ్ బారి నుండి నన్నెవరూ కాపాడలేరు. ఆయన తప్ప వేరొకరి ఆశ్రయం కూడా నాకు లేదు. 23. అయితే అల్లాహ్ ఆదేశాన్ని గ్రహించి, ఆయన సందేశాలను అందజేయటం వరకే నా బాధ్యత.' ఇక ఎవడయినా

وَّ اَنْ لَّوِ اسْتَقَامُوْا عَلَى الطَّرِيْقَةِ
لَاَسْقَيْنٰهُمْ مَّآءً غَدَقًا ﴿۱۶﴾ لِّنَفْتِنَهُمْ
فِيْهِ ؕ وَمَنْ يُّعْرِضْ عَنْ ذِكْرِ رَبِّهٖ
يَسْلُكْهُ عَذَابًا صَعَدًا ﴿۱۷﴾ وَّاَنَّ الْمَسٰجِدَ
لِلّٰهِ فَلَا تَدْعُوْا مَعَ اللّٰهِ اَحَدًا ﴿۱۸﴾ وَّاَنَّهٗ
لَمَّا قَامَ عَبْدُ اللّٰهِ يَدْعُوْهُ كَادُوْا
يَكُوْنُوْنَ عَلَيْهِ لِبَدًا ﴿۱۹﴾ قُلْ اِنَّمَآ
اَدْعُوْا رَبِّيْ وَلَآ اُشْرِكُ بِهٖٓ اَحَدًا ﴿۲۰﴾
قُلْ اِنِّيْ لَآ اَمْلِكُ لَكُمْ ضَرًّا وَّ لَا
رَشَدًا ﴿۲۱﴾ قُلْ اِنِّيْ لَنْ يُّجِيْرَنِيْ مِنَ
اللّٰهِ اَحَدٌ ۙ وَّلَنْ اَجِدَ مِنْ دُوْنِهٖ
مُلْتَحَدًا ﴿۲۲﴾ اِلَّا بَلٰغًا مِّنَ اللّٰهِ
وَرِسٰلٰتِهٖ ؕ وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ
فَاِنَّ لَهٗ نَارَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَآ
اَبَدًا ﴿۲۳﴾

అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను ఎదిరిస్తే
అతని కొరకు నరకాగ్ని ఉంది. అందులో
వారు శాశ్వతంగా ఉంటారు.

---

ఈ ప్రాపంచిక వ్యవస్థ పరీక్షా పరమార్థాన్ని అనుసరించి నిర్మించబడింది. అందుకే ఇక్కడ సత్యమనేది సందేశాన్ని చేరవేయటం వరకే ముందుకు తీసుకు రాబడుతుంది. పరీక్షించే ఉద్దేశ్యమే గనక లేకుంటే, అగోచర పరదాయే గనక తొలగించబడితే– దైవదూతలు మొదలుకుని జిన్నాతులలోని సద్వర్తనుల వరకు అందరూ దేవుని దైవత్వాన్ని అంగీకరించటాన్ని ప్రజలు తిలకించేవారు. సమస్త జగతి ఈ సత్యాన్ని ధ్రువీకరించటాన్ని కూడా కానగలిగే వారు.

24. కడకు వారికి వాగ్దానం చేయబడిన
దానిని వారు చూసుకున్నప్పుడు, ఎవరి
సహాయకులు బలహీనులో, ఎవరు అల్ప
సంఖ్యాకులో వారికి తెలిసివస్తుంది. 25.
వారితో అను: 'మీకు వాగ్దానం చేయబడు
తున్నది సమీపంలోనే ఉందో లేక నా
ప్రభువు దాని వ్యవధిని సుదీర్ఘంగా నిర్ధా
రించాడో నాకైతే తెలియదు.' 26. అగో
చర జ్ఞాని మాత్రం ఆయనే. తన అగోచర
విషయాన్ని ఆయన ఎవరికీ తెలుపడు –
27 – తాను ప్రత్యేకంగా ఇష్టపడిన తన
సందేశహరునికి తప్ప! మరి ఆ సందేశ
హరునికి ముందు, వెనుకా ఆయన తన
రక్షకులను నియమిస్తాడు. 28 – వారు
తమ ప్రభువు సందేశాలను (హెచ్చు
తగ్గులు లేకుండా) అందజేస్తున్నారన్న
విషయాన్ని ఆయన తెలుసుకోవటానికి!
ఇంకా ఆయన వారి పరిసరాలన్నింటినీ
పరివేష్ఠించి ఉన్నాడు. ఇంకా ప్రతి దానినీ
లెక్కించి పెట్టాడు.

حَتّٰۤى اِذَا رَاَوْا مَا يُوْعَدُوْنَ
فَسَيَعْلَمُوْنَ مَنْ اَضْعَفُ نَاصِرًا وَّ اَقَلُّ
عَدَدًا ﴿۲۴﴾ قُلْ اِنْ اَدْرِيْۤ اَقَرِيْبٌ مَّا
تُوْعَدُوْنَ اَمْ يَجْعَلُ لَهٗ رَبِّيْۤ
اَمَدًا ﴿۲۵﴾ عٰلِمُ الْغَيْبِ فَلَا يُظْهِرُ عَلٰى
غَيْبِهٖۤ اَحَدًا ﴿۲۶﴾ اِلَّا مَنِ ارْتَضٰى مِنْ
رَّسُوْلٍ فَاِنَّهٗ يَسْلُكُ مِنْۢ بَيْنِ يَدَيْهِ وَ
مِنْ خَلْفِهٖ رَصَدًا ﴿۲۷﴾ لِّيَعْلَمَ اَنْ قَدْ
اَبْلَغُوْا رِسٰلٰتِ رَبِّهِمْ وَ اَحَاطَ بِمَا
لَدَيْهِمْ وَ اَحْصٰى كُلَّ شَيْءٍ عَدَدًا ﴿۲۸﴾

---

సత్యసందేశాన్ని అందించే వ్యక్తి పైకి ఒక సామాన్య మానవుడే అయి ఉంటాడు. అందువల్ల ఈ సందేశం తమకు వ్యతిరేకంగా పరిణమిస్తుందని భావించిన వారు అతనిపై అమాంతం విరుచుకుపడతారు. సత్యసందేశ హరునికి వ్యతిరేకంగా

చర్య గైకొనటమంటే దైవానికి వ్యతిరేకంగా చర్య గైకొనటమేనన్న సంగతిని వారు మరచిపోతారు. దైవానికి వ్యతిరేకంగా చర్య గైకొని విజయం సాధించేవాడెవడు?

# 73. అల్ ముజ్జమ్మిల్

(కప్పుకొన్నవాడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. కంబళి కప్పుకున్నవాడా! 2. రాత్రి వేళ (నమాజులో) నిలబడు. కాని కొంత భాగం. 3. రాత్రిలో సగభాగం లేదా అంతకంటే కొంచెం తక్కువ చేసుకో. 4. లేదా అంతకన్నా కొంచెం ఎక్కువ చేసుకో. ఖుర్‌ఆన్‌ను బాగా ఆగి ఆగి – నింపాదిగా పఠించు. 5. మేము నీపై ఒక బరువైన వాక్కును (సందేశ బాధ్యతా భారాన్ని) వేయనున్నాము.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
يٰۤاَيُّهَا الۡمُزَّمِّلُ ① قُمِ الَّيۡلَ اِلَّا
قَلِيۡلًا ② نِّصۡفَهٗۤ اَوِ انْقُصۡ مِنۡهُ
قَلِيۡلًا ③ اَوۡ زِدۡ عَلَيۡهِ وَرَتِّلِ الۡقُرۡاٰنَ
تَرۡتِيۡلًا ④ اِنَّا سَنُلۡقِىۡ عَلَيۡكَ قَوۡلًا
ثَقِيۡلًا ⑤

"బాగా ఆగి ఆగి పఠించు" అంటే ఖుర్‌ఆన్ భావాన్ని ఆస్వాదిస్తూ పఠించు అని అర్థం. ఈ విధంగా చేసినప్పుడు ఖుర్‌ఆన్ పఠించే వ్యక్తికి– ఖుర్‌ఆన్‌కు మధ్య ద్వైపాక్షిక ప్రక్రియ మొదలవుతుంది. ఖుర్‌ఆన్ అతని పాలిట దైవిక ఉపన్యాసమవు తుంది. అతని హృదయం ప్రతి వచనంపై స్పందిస్తూపోతుంది. ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ గొప్పతనం గురించి ప్రస్తావించబడినప్పుడు పఠిత ఆ గొప్పదనం ముందు నిలువెల్లా కరిగిపోతాడు. ఖుర్‌ఆన్‌లో దేవుని ఉపకారాలు ప్రస్తావించబడినప్పుడు పఠించే వ్యక్తి వాటిని తలచుకుని తాదాత్మ్యం చెందుతాడు. అతని హృదయం దేవుని యెడల కృతజ్ఞతా భావంతో నిండిపోతుంది. ఖుర్‌ఆన్‌లో దేవుని నిలదీత గురించి ప్రస్తావన వచ్చినప్పుడు తాను ఆ ఆజ్ఞను శిరసావహించి తన ప్రభువుకు విధేయత చూపే దాసుడిగా రాణించాలన్న పట్టుదల పఠితలో పెంపొందుతుంది.

"బరువైన వాక్కు" అంటే ప్రజలకు హెచ్చరిక చేయటం. తరువాతి సూరాలో ఇది రానున్నది (قم فانذر، المدثر ۲). నిశ్చయంగా ఈ పని కష్టతరమైనదే. దీనికొరకు సందేశ ప్రదాత స్వచ్ఛమయిన సత్యంపై నిలబడవలసి ఉంటుంది. తన వెంట ఎవరూ రాకపోయినా, తాను ఒంటరి వానిగా పోరాడవలసి వచ్చినాసరే, తాను జనుల బాధలను భరించవలసి వచ్చినాసరే సందేశ ప్రదాత వెనుకంజ వేయకూడదు. తనకూ – సంబోధితులకు మధ్య ఆఖరి క్షణం వరకూ సంబంధం తెగకుండా జాగ్రత్తపడాలి. అందు నిమిత్తం సందేశ ప్రదాత ఎంతో ఓర్పుతో, నేర్పుతో

వ్యవహరించవలసి ఉంటుంది. అజ్ఞానులతో వాదనకు దిగకుండా – పారదర్శకంగా మసలుకోవలసి ఉంటుంది.

6. నిశ్చయంగా రాత్రివేళ లేవటం మనో వాంఛలకు కళ్ళెం వేయటానికి దోహద కారి అవుతుంది. మాట సూటిగా – స్థిరంగా – వెలువడుతుంది. 7. నిశ్చ యంగా నీకు పగటివేళ ఎన్నో పను లుంటాయి. 8. మరి నీ ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉండు. అన్నింటి నుండీ వేరై, ఆయన వైపునకే మరలు. 9. ఆయనే తూర్పు–పడమరలకు ప్రభువు. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. కాబట్టి ఆయన్నే నీ కార్యసాధకునిగా చేసుకో. 10. జనులు చెప్పుకునే అవా కులు చెవాకులపై నిగ్రహం పాటించు. హుందాగా అలాంటివారి నుండి వేరై పో. 11. సత్యాన్ని ధిక్కరించే శ్రీమంతుల వ్యవహారాన్ని నాకు వదిలేయ్. వారికి మరి కాస్త విడుపు ఇవ్వు. 12. నిశ్చ యంగా మా వద్ద బేడీలు ఉన్నాయి. నరకం ఉంది. 13. గొంతులో ఇరుక్కు పోయే ఆహారం ఉంది. బాధాకరమయిన యాతన ఉంది. 14. ఆ రోజు భూమి, పర్వతాలు చలిస్తాయి. పర్వతాలు జారి పోయే ఇసుక తిన్నెల్లా అయిపోతాయి.

إِنَّ نَاشِئَةَ الَّيْلِ هِيَ أَشَدُّ وَطْأً وَّ
أَقْوَمُ قِيلًا ﴿٦﴾ إِنَّ لَكَ فِي النَّهَارِ
سَبْحًا طَوِيلًا ﴿٧﴾ وَاذْكُرِ اسْمَ رَبِّكَ وَ
تَبَتَّلْ إِلَيْهِ تَبْتِيلًا ﴿٨﴾ رَبُّ الْمَشْرِقِ وَ
الْمَغْرِبِ لَا إِلَٰهَ إِلَّا هُوَ فَاتَّخِذْهُ
وَكِيلًا ﴿٩﴾ وَاصْبِرْ عَلَىٰ مَا يَقُولُونَ
وَاهْجُرْهُمْ هَجْرًا جَمِيلًا ﴿١٠﴾ وَ ذَرْنِي
وَالْمُكَذِّبِينَ أُولِي النَّعْمَةِ وَمَهِّلْهُمْ
قَلِيلًا ﴿١١﴾ إِنَّ لَدَيْنَا أَنْكَالًا
وَّجَحِيمًا ﴿١٢﴾ وَّطَعَامًا ذَا غُصَّةٍ وَّعَذَابًا
أَلِيمًا ﴿١٣﴾ يَوْمَ تَرْجُفُ الْأَرْضُ
وَالْجِبَالُ وَ كَانَتِ الْجِبَالُ كَثِيبًا
مَّهِيلًا ﴿١٤﴾

---

స్వచ్ఛమయిన సత్యాన్ని తీసుకుని ప్రజా బాహుళ్యంలోకి వెళ్ళటం ఆషామాషీ వ్యవహారం కాదు. అదెంతో జటిలమయిన కార్యం. అలాంటి వ్యక్తి ఆ సమాజంలో ఒక అనామక వ్యక్తిగా ఉండిపోతాడు. అలాంటి సమయంలో సందేశ ప్రదాత తన కార్యసాధకుడు, సంరక్షకుడైన దైవాన్ని ఆశ్రయించక తప్పదు. అతను మనసులో ఆ దైవాన్ని తలచుకోవటమేగాక, రాత్రివేళల్లో ఆయన సన్నిధిలో నిలబడతాడు. రాత్రివేళ ప్రశాంతమైన వేళ. పూర్తి ఏకాగ్రతతో దేవుని వైపునకు మరలి విన్నపాలు చేసుకునేందుకు అనువైన సమయమది. సత్యసందేశ మార్గంలో సందేశ ప్రదాత అసలు ఆయుధం ఇదే.

సిసలయిన సందేశ ప్రదాత లక్షణమేమిటంటే ఆహూతుని తరఫునుండి ఏదన్నా బాధ ఎదురయినప్పుడు అతను ఆహూతునితో గొడవపడకుండా దేవునితో సంబంధం ఏర్పరచుకుంటాడు. అతను సాధ్యమైనంతవరకు– ఆఖరి క్షణం వరకూ– ప్రతిక్రియ భావాల నుండి తనను కాపాడుకుంటాడు.

15. మేము ఫిరౌన్ వైపు ప్రవక్తను
పంపినట్లే, మీ వైపునకు ఒక ప్రవక్తను
– మీపై సాక్షిగా చేసి పంపాము. 16.
కాని ఫిరౌన్ ప్రవక్త పిలుపును అంగీ
కరించకపోవటం వల్ల మేమతన్ని పట్టు
కుని చాలా కఠినంగా శిక్షించాము. 17.
ఒకవేళ మీరు తిరస్కారానికి ఒడిగట్టి
నట్లయితే, పసివాళ్ళను సయితం ముసలి
వారుగా మార్చివేసే ఆనాటి శిక్ష నుండి
ఎలా తప్పించుకుంటారు? 18.
అప్పుడు ఆకాశం బ్రద్దలైపోతుంది.
నిశ్చయంగా ఆయన వాగ్దానం నెరవేరు
తుంది. 19. ఇది ఒక ఉపదేశం. ఇక
కోరినవాడు తన ప్రభువు వైపునకు
పోయే మార్గాన్ని అవలంబించవచ్చు.

إِنَّا أَرْسَلْنَا إِلَيْكُمْ رَسُولًا شَاهِدًا
عَلَيْكُمْ كَمَا أَرْسَلْنَا إِلَىٰ فِرْعَوْنَ
رَسُولًا ﴿١٥﴾ فَعَصَىٰ فِرْعَوْنُ الرَّسُولَ
فَأَخَذْنَاهُ أَخْذًا وَبِيلًا ﴿١٦﴾ فَكَيْفَ
تَتَّقُونَ إِن كَفَرْتُمْ يَوْمًا يَجْعَلُ
الْوِلْدَانَ شِيبًا ﴿١٧﴾ السَّمَاءُ مُنفَطِرٌ
بِهِ ۚ كَانَ وَعْدُهُ مَفْعُولًا ﴿١٨﴾ إِنَّ هَٰذِهِ
تَذْكِرَةٌ ۖ فَمَن شَاءَ اتَّخَذَ إِلَىٰ رَبِّهِ
سَبِيلًا ﴿١٩﴾ ع

దైవప్రవక్త ఏతెంచాడంటే సత్యాసత్యాలకు మధ్య నిర్ణయం జరగవలసి ఉంటుంది. ఈ నిర్ణయమే లోగడ మూసా (అ)కి– ఫిరౌన్‌కి మధ్యన జరిగింది. ఇదే తీర్పు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స)కి – ఖురైషులకు మధ్యన జరిగింది. ఎవరయితే ప్రపంచంలో దైవసందేశహరుని ముందు వంగరో వారు పరలోకంలో దేవుని శిక్ష ముందు వంగవలసిన ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారన్నమాట!

20. (ఓ ముహమ్మద్!) నీవు మూడింట
రెండొంతుల రాత్రి, ఒక్కోసారి సగం
రాత్రి, ఒక్కోసారి మూడింట ఒక వంతు
రాత్రి (దైవారాధనలో) నిలబడతావన్న
విషయం నీ ప్రభువుకు తెలుసు. నీ వెంట
ఉన్న వారిలో కూడా కొంతమంది ఇలా
చేస్తున్నారని ఆయనకు తెలుసు. రేయిం
బవళ్ళను మదించేవాడు అల్లాహ్

إِنَّ رَبَّكَ يَعْلَمُ أَنَّكَ تَقُومُ أَدْنَىٰ مِن
ثُلُثَيِ اللَّيْلِ وَنِصْفَهُ وَثُلُثَهُ وَطَائِفَةٌ
مِّنَ الَّذِينَ مَعَكَ ۚ وَاللَّهُ يُقَدِّرُ اللَّيْلَ
وَالنَّهَارَ ۚ عَلِمَ أَن لَّن تُحْصُوهُ
فَتَابَ عَلَيْكُمْ فَاقْرَءُوا مَا تَيَسَّرَ مِنَ

الْقُرْاٰنِ ؕ عَلِمَ اَنْ سَيَكُوْنُ مِنْكُمْ
مَّرْضٰى ۙ وَ اٰخَرُوْنَ يَضْرِبُوْنَ فِي
الْاَرْضِ يَبْتَغُوْنَ مِنْ فَضْلِ اللّٰهِ ۙ
وَاٰخَرُوْنَ يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ ۖ
فَاقْرَءُوْا مَا تَيَسَّرَ مِنْهُ ۙ وَ اَقِيْمُوا
الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَ اَقْرِضُوا اللّٰهَ
قَرْضًا حَسَنًا ؕ وَمَا تُقَدِّمُوْا لِاَنْفُسِكُمْ
مِّنْ خَيْرٍ تَجِدُوْهُ عِنْدَ اللّٰهِ هُوَ خَيْرًا وَّ
اَعْظَمَ اَجْرًا ؕ وَاسْتَغْفِرُوا اللّٰهَ ؕ اِنَّ
اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٠﴾ ع

మాత్రమే. మీరు దీనిని (ఎల్లకాలం) నిర్వర్తించలేరని ఆయన తెలుసుకున్నాడు. అందువల్ల ఆయన మీపై జాలిచూపాడు. ఇక మీరు ఖుర్ఆన్‌లో నుండి సులువుగా పఠించగలిగినంతగా పఠించండి. మీలో ఎందరో రోగగ్రస్తులుంటారని, మరెందరో దైవానుగ్రహాన్ని అన్వేషిస్తూ భువిలో ప్రయాణం చేస్తుంటారని, ఇంకా ఎందరో దైవమార్గంలో ధర్మయుద్ధం చేస్తుంటారని ఆయన గ్రహించాడు. కనుక మీరు అందులో నుండి సులువుగా పఠించ గలిగినంతగా పఠించండి. నమాజును (మాత్రం) స్థాపించండి. జకాత్‌ను చెల్లించండి. అల్లాహ్‌కు మంచి రుణం ఇస్తూ ఉండండి. మీరు మీ స్వయం కోసం ఏ మంచిని ముందుకు పంపుకున్నా, దానిని అల్లాహ్ వద్ద పొందుతారు. అదే శ్రేష్ఠమైనది. ప్రతిఫలం దృష్ట్యా చాలా గొప్పది. క్షమాపణకై అల్లాహ్‌ను అర్థిస్తూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు.

---

ధర్మం (దీన్)లోని విధులు (ఫరాయెజ్) సామాన్య మానవుల శక్తి స్తోమతలను దృష్టిలో పెట్టుకుని నిర్ధారించబడ్డాయి. అయితే ఈ విధులు కేవలం అనివార్యమైన హద్దులను మాత్రమే సూచిస్తున్నాయి. ఈ హద్దులకు ఆవల కూడా 'నవాఫిల్' అనే అదనపు ఆచరణలున్నాయి. ఉదాహరణకు : ఐదు పూటల నమాజు తర్వాత తహజ్జుద్ నమాజ్, జకాత్ తర్వాత దైవమార్గంలో ఇంకా ఖర్చుపెట్టడం మొదలగునవి. ఇవి మనిషి సంకల్పాన్ని, ఆత్మ విశ్వాసాన్ని బట్టి ఉంటాయి. పరలోకంలో మనిషి ఏ మేరకు బహుమానానికి పాత్రుడవుతాడో ఇవి నిర్ధారిస్తాయి.

# 74. అల్ ముద్దస్సిర్
(శాలువ కప్పుకున్నవాడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1.శాలువ కప్పుకున్నవాడా! 2. లే. లేచి భయబోధ చెయ్యి. 3. నీ ప్రభువు ఘనతను చాటి చెప్పు. 4. నీ దుస్తులను పరిశుభ్రంగా ఉంచుకో. 5. మురికి, మాలిన్యాన్ని విడనాడు. 6. ఉపకారం చేసి ఎక్కువ ప్రతిఫలాన్ని ఆశించకు. 7. నీ ప్రభువు ప్రసన్నత నిమిత్తం సహనం వహించు.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
يٰۤاَيُّهَا الْمُدَّثِّرُ ۝١ قُمْ فَاَنْذِرْ ۝٢ وَ
رَبَّكَ فَكَبِّرْ ۝٣ وَثِيَابَكَ فَطَهِّرْ ۝٤
وَالرُّجْزَ فَاهْجُرْ ۝٥ وَ لَا تَمْنُنْ
تَسْتَكْثِرُ ۝٦ وَلِرَبِّكَ فَاصْبِرْ ۝٧

---

ఈ ప్రపంచంలో ప్రవక్తలు చేసే అతి ముఖ్యమయిన పని హెచ్చరించటం. అంటే పరలోకంలో ఎదురయ్యే దుష్పరిణామం గురించి ప్రజా బాహుళ్యాన్ని సావధానపరచటం అన్నమాట. అల్లాహ్ గొప్పతనాన్ని ఆస్వాదించిన శుభాత్మ మాత్రమే ఈ మహాకార్యాన్ని నిర్వర్తించగలదు. సద్గుణ సంపన్నుడు, చెడులకు దూరంగా ఉండగలిగే వ్యక్తి మాత్రమే ఈ పవిత్ర కార్యం చేయగలడు. ఎదుటి వారి నుండి ప్రతిఫలాన్ని అపేక్షించకుండా మేలు చేసే స్వభావం గలవాడు, ఎదుటివారి వేధింపులను చిరునగవుతో సహించి ఉపకారం చేసే శ్రేయోభిలాషి మాత్రమే ఈ రంగంలో నెగ్గుకు రాగలడు.

8. మరెప్పుడయితే శంఖం ఊదబడుతుందో, 9. ఆ రోజు చాలా గడ్డురోజై ఉంటుంది. 10. అది తిరస్కారుల పాలిట సులువైనదై ఉండదు. 11. వదలండి నన్నూ, నేను ఒంటరిగా పుట్టించిన ఆ వ్యక్తిని! 12. వాడికి బోలెడంత ధనం ఇచ్చాను. 13. నిత్యం అతని సేవలో హాజరై ఉండే కొడుకులనిచ్చాను. 14. అన్ని రకాల సాధన సంపత్తులను అతనికి సమకూర్చిపెట్టాను. 15. అయినాసరే నేను వాడికి ఇంకా ఇంకా ఇవ్వాలని

فَاِذَا نُقِرَ فِى النَّاقُوْرِ ۝٨ فَذٰلِكَ يَوْمَئِذٍ
يَّوْمٌ عَسِيْرٌ ۝٩ عَلَى الْكٰفِرِيْنَ غَيْرُ
يَسِيْرٍ ۝١٠ ذَرْنِىْ وَمَنْ خَلَقْتُ وَحِيْدًا ۝١١
وَّجَعَلْتُ لَهٗ مَالًا مَّمْدُوْدًا ۝١٢ وَّ بَنِيْنَ
شُهُوْدًا ۝١٣ وَّمَهَّدْتُّ لَهٗ تَمْهِيْدًا ۝١٤ ثُمَّ
يَطْمَعُ اَنْ اَزِيْدَ ۝١٥ كَلَّا ؕ اِنَّهٗ كَانَ

لِاٰيٰتِنَا عَنِيْدًا ۝١٦ سَاُرْهِقُهٗ صَعُوْدًا ۝١٧

అత్యాశకు పోతున్నాడు. 16. ఎన్నటికీ కాదు ... వాడు మా సూక్తుల పట్ల వైర వైఖరిని అవలంబిస్తున్నాడు. 17. త్వర లోనే నేను వాడ్ని ఓ కఠినమయిన ఎత్తుకు ఎక్కిస్తాను.

---

తన వద్ద సిరిసంపదలతో పాటు, వందిమాగధులు కూడా ఉన్నారని మిడిసిపడే వాడే కుహనా ప్రతిష్ఠలకు పోతాడు. ప్రస్తుత ప్రపంచంలో తాను సిరిసంపదలతో తులతూగుతున్నట్లే పరలోకంలో కూడా తాను స్వాగత సత్కారాలను అందుకోగలనని వాడు కలలు కంటాడు. కాని ప్రళయం రాగానే వ్యవహారం ఒక్కసారిగా తిరగబడు తుంది. ప్రపంచంలో అతని జైత్రయాత్ర నల్లేరుపై నడకలా సాగిపోయేది. కాని పరలోకంలో అతను దాటిపోలేని గుండాల్లో చిక్కుకుని ఉంటాడు.

اِنَّهٗ فَكَّرَ وَ قَدَّرَ ۝١٨ فَقُتِلَ كَيْفَ
قَدَّرَ ۝١٩ ثُمَّ قُتِلَ كَيْفَ قَدَّرَ ۝٢٠ ثُمَّ
نَظَرَ ۝٢١ ثُمَّ عَبَسَ وَبَسَرَ ۝٢٢ ثُمَّ اَدْبَرَ
وَاسْتَكْبَرَ ۝٢٣ فَقَالَ اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ
يُّؤْثَرُ ۝٢٤ اِنْ هٰذَآ اِلَّا قَوْلُ الْبَشَرِ ۝٢٥

18. వాడు ఆలోచించాడు. ఆపైన ఒక వ్యూహరచన చేశాడు. 19. వాడు నాశన మవ్వ! ఎటువంటి వ్యూహాన్ని రచించాడు వాడు!? 20. మరి వాడు నాశనమవ్వ! ఎలాంటి వ్యూహ రచన చేశాడు కదా వాడు!? 21. తరువాత వాడు కొరకొరా చూశాడు. 22. ఆ తరువాత నుదురు చిట్లించాడు. మూతి ముడుచుకున్నాడు. 23. పిమ్మట వెనుతిరిగాడు. అహం కారం ప్రదర్శించాడు. 24. ఇలా అన్నాడు : 'ఇది ప్రాచీన కాలం నుండీ వస్తున్న మంత్రజాలం తప్ప మరొకటి కాదు. 25. ఇది కేవలం ఒక మానవ మాత్రుని వాక్కు మాత్రమే.'

---

సత్యాన్ని స్వీకరించే విషయంలో కలిగే అతిపెద్ద అవరోధం 'గర్వాహంకారం'. సమాజంలో పెత్తందార్లుగా చెలామణీ అయ్యేవారు సత్యాన్ని ఎందుకు అంగీ కరించరంటే, దానిని గనక శిరసావహిస్తే వారి బడాయి (పెత్తనం) కాస్తా అంతరించి పోతుంది. తమ ఈ తిరస్కారాన్ని కప్పిపుచ్చుకోవటానికి వారు సందేశ ప్రదాత మాటల్లో లోపం ఎత్తిచూపుతారు. ఆ లోపాన్ని సాకుగా చూపి సందేశ ప్రదాత స్థాయినే దిగజార్చాలనుకుంటారు.

26. నేను శీఘ్రంగానే వాణ్ణి నరకాగ్నికి ఆహుతి చేస్తాను. 27. ఆ నరకాగ్ని గురించి నువ్వేమనుకున్నావు? 28. అది మిగిలి ఉండనివ్వదు, (సజీవంగా) వదలదు. 29. అది (మనిషి) చర్మాన్ని కాల్చివేస్తుంది. 30. దానిపై పందొమ్మిది మంది దైవదూతలు నియుక్తులై ఉన్నారు. 31. మేము నరక భటులుగా దైవదూతలను మాత్రమే నియమించాము. మేము వారి సంఖ్యను కేవలం సత్యతిరస్కారులను పరీక్షించటానికే పెట్టాము – తద్వారా గ్రంథం వొసగ బడిన వారు నమ్మకం పొందాలని! విశ్వాసులు తమ విశ్వాసాన్ని వృద్ధి చేసుకోవాలని! గ్రంథవహులు, విశ్వసించినవారు సందిగ్ధానికి లోను కారాదని! హృదయాలలో రోగం ఉన్నవారు, సత్యతిరస్కారులు, 'ఇంతకీ దీనిద్వారా (ఈ సంఖ్య ద్వారా) దేవుడు చెప్పదలచిందేమిటి?' అని అనాలని(మేము ఈ విధంగా చేశాము). ఈ విధంగా అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టతకు లోనుచేస్తాడు. తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు. నీ ప్రభువు సేనావాహిని గురించి స్వయంగా ఆయనకే తెలుసు. ఇది కేవలం ప్రజల బోధనార్థం మాత్రమే.

سَاُصْلِيْهِ سَقَرَ ﴿٢٦﴾ وَمَآ اَدْرٰىكَ مَا
سَقَرُ ﴿٢٧﴾ لَا تُبْقِيْ وَلَا تَذَرُ ﴿٢٨﴾ لَوَّاحَةٌ
لِّلْبَشَرِ ﴿٢٩﴾ عَلَيْهَا تِسْعَةَ عَشَرَ ﴿٣٠﴾ وَمَا
جَعَلْنَآ اَصْحٰبَ النَّارِ اِلَّا مَلٰٓئِكَةً ۪ وَّمَا
جَعَلْنَا عِدَّتَهُمْ اِلَّا فِتْنَةً لِّلَّذِيْنَ
كَفَرُوْا ۙ لِيَسْتَيْقِنَ الَّذِيْنَ اُوْتُوا
الْكِتٰبَ وَيَزْدَادَ الَّذِيْنَ اٰمَنُوْٓا اِيْمَانًا وَّ
لَا يَرْتَابَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
وَالْمُؤْمِنُوْنَ ۙ وَلِيَقُوْلَ الَّذِيْنَ فِيْ
قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْكٰفِرُوْنَ مَاذَآ
اَرَادَ اللّٰهُ بِهٰذَا مَثَلًا ۭ كَذٰلِكَ يُضِلُّ
اللّٰهُ مَنْ يَّشَآءُ وَيَهْدِيْ مَنْ يَّشَآءُ ۭ
وَمَا يَعْلَمُ جُنُوْدَ رَبِّكَ اِلَّا هُوَ ۭ وَمَا
هِيَ اِلَّا ذِكْرٰى لِلْبَشَرِ ﴿٣١﴾ ع ١٥

---

నరకం గురించి ఖుర్ఆన్‌లో వివరించబడినదంతా అగోచర జగతికి సంబంధించినదే. నరకంపై 19 మంది దైవదూతలు నియుక్తులై ఉంటారనేది కూడా ఈ రకమయిన వస్తువే ( పరీక్షే). మనిషి గనక సందేహాలలోకి వెళ్ళదలిస్తే అతని సందేహాలు పెరుగుతూనే పోతాయి. కాని అతను గనక విశ్వాసమార్గాన్ని అవలంబిస్తే, మనిషిలో పరలోక భీతి జనిస్తుంది.

كَلَّا وَالْقَمَرِ ﴿٣٢﴾ وَاللَّيْلِ إِذْ أَدْبَرَ ﴿٣٣﴾
وَالصُّبْحِ إِذَا أَسْفَرَ ﴿٣٤﴾ إِنَّهَا لَإِحْدَى
الْكُبَرِ ﴿٣٥﴾ نَذِيرًا لِّلْبَشَرِ ﴿٣٦﴾ لِمَن شَاءَ
مِنكُمْ أَن يَتَقَدَّمَ أَوْ يَتَأَخَّرَ ﴿٣٧﴾ كُلُّ
نَفْسٍ بِمَا كَسَبَتْ رَهِينَةٌ ﴿٣٨﴾ إِلَّا
أَصْحَابَ الْيَمِينِ ﴿٣٩﴾ فِي جَنَّاتٍ
يَتَسَاءَلُونَ ﴿٤٠﴾ عَنِ الْمُجْرِمِينَ ﴿٤١﴾ مَا
سَلَكَكُمْ فِي سَقَرَ ﴿٤٢﴾ قَالُوا لَمْ نَكُ مِنَ
الْمُصَلِّينَ ﴿٤٣﴾ وَلَمْ نَكُ نُطْعِمُ
الْمِسْكِينَ ﴿٤٤﴾ وَكُنَّا نَخُوضُ مَعَ
الْخَائِضِينَ ﴿٤٥﴾ وَكُنَّا نُكَذِّبُ بِيَوْمِ
الدِّينِ ﴿٤٦﴾ حَتَّىٰ أَتَانَا الْيَقِينُ ﴿٤٧﴾ فَمَا
تَنفَعُهُمْ شَفَاعَةُ الشَّافِعِينَ ﴿٤٨﴾

32. ఎన్నటికీ కాదు ... చంద్రుని
సాక్షిగా! 33. వెనుతిరిగి పోతున్నప్పటి
రాత్రి సాక్షిగా! 34. ప్రకాశమానమై
నప్పటి ఉదయం సాక్షిగా! 35. నిశ్చ
యంగా నరకం (అగ్ని) మహా ఘోరమై
నది. 36. మనిషి పాలిట భయంకరమై
నది. 37. మీలో ముందంజ వేయదల
చిన, వెనుక ఉండిపోదలచిన ప్రతి
ఒక్కరికీ! 38. ప్రతి వ్యక్తీ తాను సము
పార్జించిన దానికి బదులుగా కుదువ
ఉన్నాడు. 39. కుడిపక్షం వారు తప్ప!
40. వారు స్వర్గవనాలలో ఉంటారు.
ఇలా అడుగుతారు. 41. అపరాధులనుద్దే
శించి! 42.'మిమ్మల్ని ఏ విషయం నర
కానికి గొనిపోయింది?' 43. వారిలా
అంటారు: 'మేము నమాజ్ చేసేవారం
కాము. 44.నిరుపేదలకు అన్నం తిని
పించేవారం కూడా కాము. 45. పైగా
మేము అనవసరంగా వాదించే వారితో
చేరి వాదులాడే వారము. 46. తీర్పు
దినాన్ని అసత్యమని త్రోసిపుచ్చేవారం.
47. కడకు ఆ నిశ్చయమైనది (మృత్యువు)
మీపై రానే వచ్చింది.' 48. కాబట్టి సిఫా
రసు చేసేవారి సిఫారసు వారికి ఏవిధం
గానూ ఉపయోగపడలేదు.

---

ఈ ప్రపంచంలో భ్రమించే వ్యవస్థ ఉంది. ఈ కారణంగా చంద్రుని తేదీలు మారుతూ ఉంటాయి. భూభాగంపై వంతులవారీగా రేయింబవళ్ళు వస్తూ ఉంటాయి. ఈ పరివర్తన, ఈ భ్రమణం దేనికి సంకేతమంటే ఇక్కడ అనుదినం మార్పులు సంభవిస్తున్నట్లే ప్రస్తుత యుగం మారి పరలోక యుగం వస్తుంది. ఈ పరలోక వ్యవస్థపై యోచన చేసేవారు 'రాత్రి' రాకముందే తమ 'పగటి'ని చక్కదిద్దుకోవాలనుకుంటారు. వారు నరకానికి గొనిపోయే కర్మల నుండి పారిపోతారు. వారు స్వర్గానికి చేర్చే కర్మలను అవలంబిస్తారు.

49. మరయితే వారికేమయింది? వారెందుకు హితబోధపట్ల విముఖులవు తున్నారు? – 50 – బెదిరిపోయిన అడవి గాడిదల మాదిరిగా! 51. సింహాన్ని చూసి పారిపోతున్నట్లుగా! 52. పైగా వారిలోని ప్రతి ఒక్కడూ తనకు తెరచి వున్న సందేశపత్రాలు ఇవ్వబడాలని కాంక్షిస్తున్నాడు. 53. అది కాదు ... వారసలు పరలోకానికి భయపడటం లేదు. 54. ఎన్నటికీ కాదు ... ఇదైతే ఒక ఉపదేశం. 55. కనుక కోరినవాడు దీనిద్వారా హితబోధను గ్రహించవచ్చు. 56. అయితే అల్లాహ్ తలచనంత వరకూ వారు దాన్నుండి హితబోధను పొంద లేరు. ఆయన మాత్రమే భయపడదగిన వాడు. ఆయన మాత్రమే క్షమించగల వాడు.

فَمَا لَهُمْ عَنِ التَّذْكِرَةِ مُعْرِضِينَ ﴿٤٩﴾
كَأَنَّهُمْ حُمُرٌ مُّسْتَنفِرَةٌ ﴿٥٠﴾ فَرَّتْ مِن
قَسْوَرَةٍ ﴿٥١﴾ بَلْ يُرِيدُ كُلُّ امْرِئٍ مِّنْهُمْ
أَن يُؤْتَىٰ صُحُفًا مُّنَشَّرَةً ﴿٥٢﴾ كَلَّا ۖ بَل لَّا
يَخَافُونَ الْآخِرَةَ ﴿٥٣﴾ كَلَّا إِنَّهُ
تَذْكِرَةٌ ﴿٥٤﴾ فَمَن شَاءَ ذَكَرَهُ ﴿٥٥﴾ وَمَا
يَذْكُرُونَ إِلَّا أَن يَشَاءَ اللَّهُ ۚ هُوَ
أَهْلُ التَّقْوَىٰ وَأَهْلُ الْمَغْفِرَةِ ﴿٥٦﴾

ఉపదేశం ఎంత ప్రభావ పూరితంగా, ప్రామాణికంగా ఉన్నా సరే దానిని వినేవారిలో చిత్తశుద్ధి ఉంటేనే అది లాభదాయకమవుతుంది. వినేవాడిలోనే గనక చిత్తశుద్ధి లోపిస్తే, అది అతని మనోక్షేత్రంలో నాటుకోదు. చిత్తశుద్ధిగల మనిషి హృదయాంతరాళాల్లో ప్రకంపనం పుట్టించే సత్య ఆధారం చిత్తశుద్ధిలేని వాడికి ఏమాత్రం లాభం చేకూర్చదు. పైగా అది అతనిని అనవసరమయిన తర్జన భర్జనలో పడి ఉండేలా చేస్తుంది.

## 75. అల్ ఖియామహ్

(ప్రళయం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. లేదు ... నేను ప్రళయదినంపై ప్రమాణం చేస్తున్నాను. 2. లేదు ... నేను ఆత్మనింద చేసుకునే ప్రాణిపై ప్రమాణం చేస్తున్నాను. 3. ఏమిటి, మేము తన ఎముకలను కూర్చలేమని

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
لَا أُقْسِمُ بِيَوْمِ الْقِيَامَةِ ﴿١﴾ وَلَا أُقْسِمُ
بِالنَّفْسِ اللَّوَّامَةِ ﴿٢﴾ أَيَحْسَبُ

మానవుడు భావిస్తున్నాడా? 4. ఎందుకు కూర్చలేము? మేమతని వ్రేళ్ల కొనలను సయితం సవరించగలము. 5. పైగా మానవుడైతే తన (మనస్సాక్షి) ముందరే దౌష్ట్యానికి పాల్పడాలనుకుంటున్నాడు. 6. ఇంతకీ ఆ ప్రళయదినం ఎప్పుడొస్తుంది? అని ప్రశ్నిస్తున్నాడు. 7. కళ్లు కళవళపడి నప్పుడు.. 8. చంద్రుడు కాంతిహీనమై పోయినప్పుడు ... 9. సూర్యుడు చంద్రుడు సమీకరించబడినపుడు ... 10. ఆ రోజు మనిషి 'నేనెక్కడికి పారిపోను?' అనంటాడు. 11. ఎన్నటికీ కాదు... ఎక్కడా ఆశ్రయం లభించదు. 12. ఆనాడు నీ ప్రభువు వద్ద మాత్రమే ఆశ్రయం ఉంటుంది. 13. ఆ రోజు మనిషి, తానేం ముందుకు పంపు కున్నాడో, ఏం వెనుక వదలివచ్చాడో తెలుపబడుతుంది. 14. పైగా మనిషికి తానేమిటో తనకు బాగా తెలుసు. 15. తానెన్ని సంజాయిషీలు ఇచ్చుకున్నప్పటికీ.

الْإِنسَانُ أَلَّن نَّجْمَعَ عِظَامَهُ ﴿٣﴾ بَلَىٰ
قَادِرِينَ عَلَىٰ أَن نُّسَوِّيَ بَنَانَهُ ﴿٤﴾ بَلْ
يُرِيدُ الْإِنسَانُ لِيَفْجُرَ أَمَامَهُ ﴿٥﴾ يَسْأَلُ
أَيَّانَ يَوْمُ الْقِيَامَةِ ﴿٦﴾ فَإِذَا بَرِقَ
الْبَصَرُ ﴿٧﴾ وَخَسَفَ الْقَمَرُ ﴿٨﴾ وَجُمِعَ
الشَّمْسُ وَالْقَمَرُ ﴿٩﴾ يَقُولُ الْإِنسَانُ
يَوْمَئِذٍ أَيْنَ الْمَفَرُّ ﴿١٠﴾ كَلَّا لَا وَزَرَ ﴿١١﴾
إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ الْمُسْتَقَرُّ ﴿١٢﴾ يُنَبَّأُ
الْإِنسَانُ يَوْمَئِذٍ بِمَا قَدَّمَ وَأَخَّرَ ﴿١٣﴾
بَلِ الْإِنسَانُ عَلَىٰ نَفْسِهِ بَصِيرَةٌ ﴿١٤﴾ وَ
لَوْ أَلْقَىٰ مَعَاذِيرَهُ ﴿١٥﴾

---

మనిషిలో జన్మతః మంచీ చెడుల మధ్య విచక్షణ పాటించే జ్ఞానముంది. చెడుకు పాల్పడిన వాడిని దండించాలని, మంచి చేసినవానికి బహుమానం లభించాలని అతను తన నైజం ప్రకారమే కోరుకుంటాడు. ఈ అంతః చైతన్యాన్నే ఖుర్ఆన్‌లో **'నఫ్సె లవ్వామా'**గా పేర్కొనటం జరిగింది. పరలోక అవస్థ సత్యం అనటానికి ఈ నఫ్సె లవ్వామా (మథనపడే మనసు) ఒక సాక్ష్యమే. ఈ అంతఃసాక్ష్యం తరువాత కూడా ఎవడయినా అది కోరేవాటిని నెరవేర్చకపోతే అతను ఒక విధంగా తన మనస్సాక్షినే నిరాకరిస్తున్నాడు! ఆత్మ ద్రోహానికి పాల్పడుతున్నాడు!!!

16. (ప్రవక్తా!) నీవు దీనిని తొందరగా నేర్చుకునే తపనతో, దీనిని పఠించే టప్పుడు నీ నాలుకను వేగంగా త్రిప్పకు. 17. దీనిని కూర్చే, వినిపించే బాధ్యత మాది. 18. కనుక మేము దీనిని

لَا تُحَرِّكْ بِهِ لِسَانَكَ لِتَعْجَلَ بِهِ ﴿١٦﴾ إِنَّ
عَلَيْنَا جَمْعَهُ وَقُرْآنَهُ ﴿١٧﴾ فَإِذَا قَرَأْنَاهُ
فَاتَّبِعْ قُرْآنَهُ ﴿١٨﴾ ثُمَّ إِنَّ عَلَيْنَا

బَيَانَهُ ۝١٩

వినిపించినపుడు నీవు శ్రద్ధగా అనుసరించు. 19. తరువాత దీనిని విశదపరిచే బాధ్యత మాది.

---

మహనీయ ముహమ్మద్ (సఅసం)పై దైవవాణి (వహీ) అవతరించినప్పుడు ఆయన దానిని గ్రహించటానికి వేగిరపడేవారు. అలా చేయరాదని ఆయన (స)కు ఉపదేశించబడింది. దివ్య ఖుర్ఆన్‌లోని ఏభాగం ఇప్పటికే అవతరించిందో దానిపైనే మనసును బాగా లగ్నం చెయ్యి, మరే తతిమ్మా భాగం ఇంకా అవతరించవలసి ఉన్నదో దాని గురించి చింతించకు అని హితబోధ చేయటం జరిగింది. దీనిని బట్టి బోధపడేదేమిటంటే, మనిషి ఖుర్ఆన్‌లోని ఏఏ భాగాలపై అమలుపరచవలసి ఉన్నదో దానిపట్ల అశ్రద్ధ, అలసత్వం తగదు. మరే భాగాల బాధ్యత తనపై లేదో దానిని గురించి ఆదుర్దా చెందవలసిన అవసరం లేదు. అది 'తొందరపాటు'గా భావించబడుతుంది. ఇది ఖుర్ఆన్ తత్వానికి, యుక్తికి విరుద్ధాంశం.

كَلَّا بَلْ تُحِبُّونَ الْعَاجِلَةَ ۝٢٠
وَتَذَرُونَ الْآخِرَةَ ۝٢١ وُجُوهٌ يَوْمَئِذٍ
نَاضِرَةٌ ۝٢٢ إِلَىٰ رَبِّهَا نَاظِرَةٌ ۝٢٣ وَ
وُجُوهٌ يَوْمَئِذٍ بَاسِرَةٌ ۝٢٤ تَظُنُّ أَنْ
يُفْعَلَ بِهَا فَاقِرَةٌ ۝٢٥ كَلَّا إِذَا بَلَغَتِ
التَّرَاقِيَ ۝٢٦ وَقِيلَ مَنْ ۜ رَاقٍ ۝٢٧ وَ
ظَنَّ أَنَّهُ الْفِرَاقُ ۝٢٨ وَالْتَفَّتِ السَّاقُ
بِالسَّاقِ ۝٢٩ إِلَىٰ رَبِّكَ يَوْمَئِذٍ
الْمَسَاقُ ۝٣٠ ع

20. అది కాదు – మీరు తొందరగా లభ్య మయ్యే వాటిపై మోజుపడుతున్నారు. 21. ఆలస్యంగా లభించే దానిని వదలి పెడుతున్నారు. 22. కొన్ని ముఖాలు ఆ రోజు కళకళ లాడుతూ ఉంటాయి. 23. తమ ప్రభువును తదేకంగా తిలకిస్తూ ఉంటాయి. 24. మరికొన్ని ముఖాలు ఆ రోజు ఉదాసీనంగా ఉంటాయి. 25. తమ పట్ల నడ్డి విరిచే వ్యవహారం జరగనున్నదని అనుమానిస్తూ ఉంటాయి. 26. అది కాదు ... (గుండెలోని) ప్రాణం గొంతువరకూ వచ్చేసినపుడు, 27. 'ఎవడు.. .... !? .... మంత్రించి ఊదేవాడు?' అని అనబడినపుడు, 28. ఇది వేరుపడిపోయే సమయం అని అతననుకుంటాడు. 29. అప్పుడు ఒక పిక్క మరో పిక్కతో కలసిపోతుంది. 30. అది నీ ప్రభువు వైపునకు ప్రస్థానం చేసే రోజై ఉంటుంది.

---

పరలోకం పట్ల మనిషి అనాసక్తతకు, అశ్రద్ధకు కారణం ఎల్లప్పుడూ ఒక్కటే– తొందరగా లభించే వస్తువులపట్ల మక్కువ. మనిషి చేసుకున్న పనికి ఫలితం వీలైనంత తొందరగా జుర్రుకోవాలనుకుంటాడు. కాగా; మనిషి చేసిన కర్మకు పరలోక ప్రతిఫలం ఆలస్యంగానే లభిస్తుంది. అందుకే మనిషికి పరలోకం అంటే పట్టదు. ప్రాపంచిక ఫలితం వెంటనే లభిస్తున్నట్లు అగుపిస్తుంది. అందుకే మనిషి దాని వైపునకు ఎగబడ తాడు. ప్రతి మనిషినీ మృత్యువు కబళించి, అతను చేసుకున్న వాటన్నింటినీ నిరర్థకం చేసేస్తుంది. ఇదంతా మనుషులు చూస్తూనే ఉంటారు. కాని ఎవడూ దీని నుండి గుణపాఠం గ్రహించడు. ఎట్టకేలకు అతనికి మరణ ఘడియ వచ్చేస్తుంది. గుణపాఠం నేర్చుకునే గడువు, అవకాశం అతని నుండి లాక్కోబడుతుంది.

31. మరి వాడు సత్యాన్ని ధ్రువపరచనూ లేదు, నమాజు చేయనూ లేదు. 32. పైగా సత్యాన్ని కాదన్నాడు. దాని నుండి మరలిపోయాడు. 33. ఆపైన నిక్కుతూ తన ఇంటివారి వైపు వెళ్ళిపోయాడు. 34. శోచనీయం! నీ ధోరణి కడు శోచ నీయం!! 35. విచారకరం! నీ వైఖరి మిక్కిలి విచారకరం!! 36. ఏమిటి, తాను ఇట్టే విడిచిపెట్టబడతానని మనిషి ఊహిస్తున్నాడా? 37. ఏమిటి, (ఒక ప్పుడు) అతను స్ఖలించబడిన ఒక వీర్య బిందువుగా ఉండలేదా? 38. తరువాత అతను (మాతృగర్భంలో జలగ మాది రిగా (వ్రేలాడే) నెత్తుటి గడ్డ అయ్యాడు. దరిమిలా అల్లాహ్ అతని నిర్మాణ ప్రక్రియను మొదలెట్టాడు. ఆపైన అతని అవయవాలను తీర్చిదిద్దాడు. 39. అటు పిమ్మట స్త్రీ – పురుషులనే రెండు రకా లను చేశాడు. 40. ఇదంతా చేసినవాడు మృతులను తిరిగి బ్రతికించలేదా?

فَلَا صَدَّقَ وَلَا صَلّٰى ﴿٣١﴾ وَلٰكِنْ كَذَّبَ وَ
تَوَلّٰى ﴿٣٢﴾ ثُمَّ ذَهَبَ اِلٰٓى اَهْلِهٖ
يَتَمَطّٰى ﴿٣٣﴾ اَوْلٰى لَكَ فَاَوْلٰى ﴿٣٤﴾ ثُمَّ اَوْلٰى
لَكَ فَاَوْلٰى ﴿٣٥﴾ اَيَحْسَبُ الْاِنْسَانُ اَنْ
يُّتْرَكَ سُدًى ﴿٣٦﴾ اَلَمْ يَكُ نُطْفَةً مِّنْ
مَّنِيٍّ يُّمْنٰى ﴿٣٧﴾ ثُمَّ كَانَ عَلَقَةً فَخَلَقَ
فَسَوّٰى ﴿٣٨﴾ فَجَعَلَ مِنْهُ الزَّوْجَيْنِ
الذَّكَرَ وَالْاُنْثٰى ﴿٣٩﴾ اَلَيْسَ ذٰلِكَ
بِقٰدِرٍ عَلٰٓى اَنْ يُّحْيِۦَ الْمَوْتٰى ﴿٤٠﴾ ع ١٨

---

మానవుడు తొలుత తన తల్లి కడుపులో ఒక బొట్టు మాదిరిగా ప్రవేశిస్తాడు. ఆ తరువాత పెరిగి జలగలా రూపాంతరం చెందుతాడు. అటు పిమ్మట పరిణామ ప్రక్రియ ముందుకు సాగుతుంది. అతని శరీరావయవాలు రూపుదిద్దుకుంటాయి.

ఆపైన పురుషునిగానో, స్త్రీగానో రూపొంది బయటికొస్తాడు. ఆశ్చర్యకరమయిన ఈ ప్రక్రియ అంతా మానవ ప్రయత్నంతో నిమిత్తం లేకుండానే సాగుతుంది. అబ్బురపరిచే ఈ వ్యవస్థను అనుదినం ప్రపంచంలో కట్టుదిట్టంగా అమలు పరిచేవాడు ఈ ప్రాపంచిక వ్యవస్థ తరువాత మరో ప్రపంచాన్ని ఉనికిలోనికి తేలేడా? యదార్థమేమంటే సత్యాన్ని అంగీకరించే విషయంలో మనిషికి సదా అడ్డుపడేది అతనిలోని అహంకారమే. ఆధారాలు, రుజువులు లేక కాదు, ఉంటాయి. కాని మనిషి తనలోని స్వీకృత స్వభావాన్ని అణచివేస్తూ ఉంటాడు.

## 76. అద్ దహ్ర్
(కాలం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
هَلْ اَتٰى عَلَى الْاِنْسَانِ حِيْنٌ مِّنَ الدَّهْرِ
لَمْ يَكُنْ شَيْـًٔا مَّذْكُوْرًا ۝ اِنَّا خَلَقْنَا
الْاِنْسَانَ مِنْ نُّطْفَةٍ اَمْشَاجٍ ۖ نَّبْتَلِيْهِ
فَجَعَلْنٰهُ سَمِيْعًۢا بَصِيْرًا ۝ اِنَّا هَدَيْنٰهُ
السَّبِيْلَ اِمَّا شَاكِرًا وَّاِمَّا كَفُوْرًا ۝

1. ఏమిటి, ఈ అనంత కాలగమనంలో మానవుడు ప్రస్తావించదగిన వస్తువుగా లేని సమయం ఒకటి గడవలేదా? 2. మేము మనిషిని ఓ మిశ్రమ (ద్వివర్ణ) బిందువుతో పుట్టించాము. మేమతనిని త్రిప్పుతూ ఉండేవారము. తరువాత అతనిని మేము వినేవాడుగా, చూసే వాడుగా చేశాము. 3. మేమతనికి మార్గ దర్శకత్వం వహించాము. ఇక వాడు కృతజ్ఞుడుగానయినా మెలగవచ్చు లేదా కృతఘ్నుడు అయినా కావచ్చు (మేమతని స్వేచ్ఛపై ఆంక్ష విధించలేదు).

---

దివ్యఖుర్ఆన్ క్రీ.శ. 7వ శతాబ్దిలో అవతరించింది. ఆ కాలంలో మానవుడు మాతృగర్భంలో ఒక మిశ్రమ బిందువు ద్వారా రూపుదిద్దుకుంటాడన్న విషయం ఎవరికీ తెలియదు. మానవుని (మరియు జంతువు) సృష్టి ప్రక్రియ రెండు బిందువుల మిశ్రమంతో మొదలవుతుందన్న సంగతిని మనిషి 20వ శతాబ్దిలో మాత్రమే తెలుసుకున్నాడు. వాటిలో ఒకటి: స్త్రీ అండం, బీజకణం (Ovum), రెండవది : పురుషుని రేతస్సు (Sperm). ఈ రెండు సూక్ష్మకణాలు పరస్పరం అనుసంధానం చెందినప్పుడు మాతృగర్భంలో ఓ అద్భుత ప్రక్రియ మొదలవుతుంది. కడకు అది మానవాకారం సంతరించుకుంటుంది. వెయ్యిన్నరేండ్ల క్రితమే ఖుర్ఆన్‌లో 'మిశ్రమ

బిందువు' అనే పదం వచ్చింది. ఖుర్ఆన్ దైవగ్రంథం అనటానికి గల రుజువులలో ఇదీ ఒకటి.

ఖుర్ఆన్‌లో ఈ రకమయిన ఉపమానాలెన్నో ఉన్నాయి. అనుపమమైన ఈ దృష్టాంతాలు ఖుర్ఆన్ దైవగ్రంథమని చాటి చెబుతున్నాయి.

4. మేము సత్య తిరస్కారుల కోసం సంకెళ్ళను, కంఠపాశాలను, మండే అగ్నిని సిద్ధంగా ఉంచాము. 5. సజ్జనులు మాత్రం కర్పూరం కలుపబడిన మధుపాత్రల నుండి సేవిస్తారు. 6. అదొక చెలమ. దాని నుండి దైవదాసులు మధువు సేవిస్తారు. దాని నుండి పాయలు తీసుకుపోతారు. 7. వారు (ఆ సజ్జనులు) మొక్కుబడులు చెల్లించుకునే వారై ఉంటారు. ఏ రోజు కాఠిన్యం సర్వసామాన్యమై ఉంటుందో దానికి వారు భయపడుతూ ఉంటారు. 8. ఆయన యెడల గల ప్రేమకొద్దీ వారు అగత్యపరులకు, అనాథలకు, ఖైదీలకు అన్నం పెడతారు. 9. (వారిలా అంటారు) 'దైవ ప్రీతిని కోరి మేము మీకు తినిపిస్తున్నాము. మేము మీ నుండి ప్రతిఫలాన్ని గానీ, మీ ధన్యవాదాలను గానీ ఆశించటం లేదు. 10. మా ప్రభువు తరఫు నుండి ఎదురయ్యే కఠినమయిన, భీకరమయిన దినం గురించి భీతిల్లుతున్నాము.' 11. అందుచేత అల్లాహ్ వారిని ఆ దినపు కాఠిన్యం నుండి రక్షించాడు. వారికి ఉల్లాసాన్నీ, సంతోషాన్ని ప్రసాదించాడు. 12. వారు వహించిన ఓర్పుకు బదులుగా వారికి స్వర్గాన్ని, పట్టు వస్త్రాలను ప్రసాదించాడు. 13. వారందులో ఆసనాలపై దిండ్లకు ఆను

إِنَّآ أَعْتَدْنَا لِلْكَٰفِرِينَ سَلَٰسِلَا۟ وَأَغْلَٰلًا
وَسَعِيرًا ﴿٤﴾ إِنَّ ٱلْأَبْرَارَ يَشْرَبُونَ
مِن كَأْسٍ كَانَ مِزَاجُهَا كَافُورًا ﴿٥﴾
عَيْنًا يَشْرَبُ بِهَا عِبَادُ ٱللَّهِ يُفَجِّرُونَهَا
تَفْجِيرًا ﴿٦﴾ يُوفُونَ بِٱلنَّذْرِ
وَيَخَافُونَ يَوْمًا كَانَ شَرُّهُۥ
مُسْتَطِيرًا ﴿٧﴾ وَيُطْعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ
حُبِّهِۦ مِسْكِينًا وَيَتِيمًا وَأَسِيرًا ﴿٨﴾ إِنَّمَا
نُطْعِمُكُمْ لِوَجْهِ ٱللَّهِ لَا نُرِيدُ مِنكُمْ
جَزَآءً وَلَا شُكُورًا ﴿٩﴾ إِنَّا نَخَافُ مِن
رَّبِّنَا يَوْمًا عَبُوسًا قَمْطَرِيرًا ﴿١٠﴾ فَوَقَىٰهُمُ
ٱللَّهُ شَرَّ ذَٰلِكَ ٱلْيَوْمِ وَلَقَّىٰهُمْ نَضْرَةً
وَسُرُورًا ﴿١١﴾ وَجَزَىٰهُم بِمَا صَبَرُوا۟ جَنَّةً
وَحَرِيرًا ﴿١٢﴾ مُّتَّكِـِٔينَ فِيهَا عَلَى
ٱلْأَرَآئِكِ ۖ لَا يَرَوْنَ فِيهَا شَمْسًا وَلَا

కుని ఆసీనులై ఉంటారు. వారికక్కడ తీవ్రమయిన వేడిగాని, తీవ్రమయిన చలిగానీ ఉండదు. 14. స్వర్గం నీడలు వారిపై పడుతూ ఉంటాయి. స్వర్గంలోని పండ్లు వారికి అందుబాటులో ఉంటాయి. 15. వారి సేవలో వెండి కూజాలు, స్వచ్ఛమయిన గాజు గ్లాసులు సమర్పించ బడుతూ ఉంటాయి. 16. ఆ గ్లాసులు సయితం వెండివి అయి ఉంటాయి. వాటిని నింపేవారు కూడా చక్కగా – తగువిధంగా–నింపి ఉంటారు.

زَمْهَرِيرًا ﴿١٣﴾ وَدَانِيَةً عَلَيْهِمْ ظِلَالُهَا
وَذُلِّلَتْ قُطُوفُهَا تَذْلِيلًا ﴿١٤﴾ وَيُطَافُ
عَلَيْهِم بِآنِيَةٍ مِّن فِضَّةٍ وَأَكْوَابٍ كَانَتْ
قَوَارِيرَا ﴿١٥﴾ قَوَارِيرَا مِن فِضَّةٍ
قَدَّرُوهَا تَقْدِيرًا ﴿١٦﴾

---

ప్రపంచంలో మనిషి స్వేచ్ఛా జీవిగా పుట్టించబడ్డాడు. ఆ తర్వాత అతనికి మార్గం చూపబడింది. కృతజ్ఞతా మార్గం, కృతఘ్నుతా మార్గం రెండూ చూపించ బడ్డాయి. ఇక ఆ రెండు మార్గాలలో దేనిని ఎన్నుకోవాలనేది ఆ మనిషి పైనే ఆధార పడి ఉంది. కృతఘ్నుతా మార్గాన్ని ఎన్నుకున్న వానికి పరలోకంలో నరక యాతన ఉంటుంది. కృతజ్ఞతా మార్గాన్ని అవలంబించిన వాని కొరకు స్వర్గంలోని వరాలు ఉంటాయి.

17. అక్కడ వారికి మరో విశిష్ఠమయిన మధువు కూడా త్రాపబడుతుంది. అందులో సొంటి కలుపబడి ఉంటుంది. 18. అది స్వర్గంలో 'సల్‌సబీల్' అనబడే ఒక ప్రత్యేక ప్రవాహం. 19. వారి దగ్గర నిత్యం బాలురుగానే ఉండే కుర్రాళ్ళు తిరుగాడుతూ ఉంటారు. నువ్వు వారిని చూస్తే వెదజల్లబడిన ముత్యాలా! అను కుంటావు. 20. నీవు ఎటువైపు దృష్టిని సారించినా గొప్ప అనుగ్రహ భాగ్యాలు, గొప్ప సామ్రాజ్య వైభవాలే కానవస్తుం టాయి. 21. వారి ఒంటిపై పలుచని, ఆకుపచ్చని పట్టువస్త్రాలు ఉంటాయి. ఖరీదయిన జరీ అంచుగల దుస్తులు కూడా. వారికి వెండితో చేయబడిన

وَيُسْقَوْنَ فِيهَا كَأْسًا كَانَ مِزَاجُهَا
زَنجَبِيلًا ﴿١٧﴾ عَيْنًا فِيهَا تُسَمَّىٰ
سَلْسَبِيلًا ﴿١٨﴾ وَيَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ
مُّخَلَّدُونَ إِذَا رَأَيْتَهُمْ حَسِبْتَهُمْ
لُؤْلُؤًا مَّنثُورًا ﴿١٩﴾ وَإِذَا رَأَيْتَ ثَمَّ
رَأَيْتَ نَعِيمًا وَمُلْكًا كَبِيرًا ﴿٢٠﴾ عَالِيَهُمْ
ثِيَابُ سُندُسٍ خُضْرٌ وَإِسْتَبْرَقٌ
وَحُلُّوا أَسَاوِرَ مِن فِضَّةٍ وَسَقَاهُمْ

ముంజేతి మురుగులు తొడిగించబడ
తాయి. వారి ప్రభువు వారికి పరిశుద్ధ
మయిన మధువును త్రాగిస్తాడు. 22.
'నిశ్చయంగా ఇది మీ కృషి ఫలితం. మీ
కృషి స్వీకరించబడింది.'

رَبُّهُمْ شَرَابًا طَهُورًا ﴿٢١﴾ إِنَّ هَٰذَا كَانَ
لَكُمْ جَزَاءً وَكَانَ سَعْيُكُم مَّشْكُورًا ﴿٢٢﴾

---

ఇది స్వర్గంలోని ఉన్నత శ్రేణి. విశ్వాస (ఈమాన్) మార్గంలో ఎంత కాలితే అంతే కుందనంలా, మేలిమి బంగారంలా మెరిసిపోయిన వారు ఈ ఉన్నత స్థానాలలో ఉంటారు. ఈ స్వర్గంలో నివసించే వారికి రాచమర్యాదలు జరుగుతాయి.

23. (ప్రవక్తా!) మేము నీపై ఖుర్ఆన్ను
అంచెలవారీగా – కొద్ది కొద్దిగా –
అవతరింపజేశాము. 24. కనుక నీవు నీ
ప్రభువు ఆదేశానుసారం ఓర్పు వహించు.
వారిలో ఏ పాపాత్ముని, మరే కృతఘ్నుని
మాట కూడా వినకు. 25. నీ ప్రభువు
నామాన్ని ఉదయం, సాయంత్రం స్మరిస్తూ
ఉండు. 26. రాత్రివేళ కూడా ఆయన
సన్నిధిలో సాష్టాంగపడుతూ ఉండు.
రాత్రి సుదీర్ఘ సమయం ఆయన పవిత్ర
తను కొనియాడు. 27. వీళ్ళు తొందరగా
లభించే వస్తువు (ప్రపంచం)ను కోరు
కుంటున్నారు. తమ వెనుక ఒక బరువైన
దినాన్ని వదలిపెడుతున్నారు. 28. మరి
చూడబోతే వారిని సృష్టించినది, వారి
శరీర చట్రాన్ని సంగఠితపరచినది మేమే.
మరి మేము కోరుకున్నప్పుడు వీరి వంటి
వారినే వీరి స్థానంలో తీసుకురాగలము.
29. ఇదొక ఉపదేశం. కాబట్టి కోరిన
వ్యక్తి తన ప్రభువు వైపునకు పోయే
మార్గాన్ని అవలంబించవచ్చు. 30.
అల్లాహ్ కోరినది తప్ప మీరు కోరలేరు.
నిశ్చయంగా అల్లాహ్ సర్వం తెలిసిన

إِنَّا نَحْنُ نَزَّلْنَا عَلَيْكَ الْقُرْآنَ
تَنزِيلًا ﴿٢٣﴾ فَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ وَلَا تُطِعْ
مِنْهُمْ آثِمًا أَوْ كَفُورًا ﴿٢٤﴾ وَاذْكُرِ اسْمَ
رَبِّكَ بُكْرَةً وَأَصِيلًا ﴿٢٥﴾ وَمِنَ اللَّيْلِ
فَاسْجُدْ لَهُ وَسَبِّحْهُ لَيْلًا طَوِيلًا ﴿٢٦﴾
إِنَّ هَٰؤُلَاءِ يُحِبُّونَ الْعَاجِلَةَ وَ
يَذَرُونَ وَرَاءَهُمْ يَوْمًا ثَقِيلًا ﴿٢٧﴾
نَحْنُ خَلَقْنَاهُمْ وَشَدَدْنَا أَسْرَهُمْ ۚ وَ
إِذَا شِئْنَا بَدَّلْنَا أَمْثَالَهُمْ تَبْدِيلًا ﴿٢٨﴾
إِنَّ هَٰذِهِ تَذْكِرَةٌ ۖ فَمَن شَاءَ اتَّخَذَ
إِلَىٰ رَبِّهِ سَبِيلًا ﴿٢٩﴾ وَمَا تَشَاءُونَ إِلَّا
أَن يَشَاءَ اللَّهُ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا
حَكِيمًا ﴿٣٠﴾ يُدْخِلُ مَن يَشَاءُ فِي

رَحْمَتِهٖ ۭ وَالظّٰلِمِيْنَ اَعَدَّ لَهُمْ عَذَابًا
اَلِيْمًا ۝ ع

వాడు, వివేకవంతుడు. 31. ఆయన తాను కోరిన వారిని తన కారుణ్యంలో చేర్చుకుంటాడు. దుర్మార్గుల కొరకు ఆయన వ్యధాభరితమయిన శిక్షను సిద్ధం చేసి ఉంచాడు.

---

సత్యసందేశాన్ని స్వీకరించకపోవటానికి ముఖ్య కారణాలు రెండుంటాయి. 1) మనిషి ముందు ప్రాపంచిక స్వలాభాలుంటాయి. అవి తనకు దక్కకుండా పోతాయేమోనన్న భయంచేత అతను సత్యం వైపు రాకపోవచ్చు. 2) మనిషి అహంభావి అయి ఉంటాడు. వేరొకరి గొప్పతనాన్ని అంగీకరించటానికి అతనిలోని అహంభావం అవరోధంగా మారవచ్చు. ఈ రెండు రకాల వారు కూడా సత్యసందేశ మార్గంలో రకరకాల అవరోధాలు సృష్టిస్తారు. అయితే ఇలాంటి వాటికి వెరవకుండా కృత నిశ్చయంతో ముందుకు సాగిపోవాలని సత్యసందేశహరునికి ఆజ్ఞాపించబడింది.

## 77. అల్ ముర్సలాత్

(వదలబడిన గాలులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝
وَالْمُرْسَلٰتِ عُرْفًا ۝ فَالْعٰصِفٰتِ
عَصْفًا ۝ وَّالنّٰشِرٰتِ نَشْرًا ۝
فَالْفٰرِقٰتِ فَرْقًا ۝ فَالْمُلْقِيٰتِ ذِكْرًا ۝
عُذْرًا اَوْ نُذْرًا ۝ اِنَّمَا تُوْعَدُوْنَ
لَوَاقِعٌ ۝

1. ఆహ్లాదపరిచే విధంగా వదలబడిన గాలుల సాక్షిగా! 2. తరువాత అవి తుఫాను వేగంతో వీస్తాయి. 3. మేఘాలను పైకి లేపి వ్యాపింపజేస్తాయి. 4. తరువాత వ్యవహారాన్ని వేరుపరుస్తాయి. 5. ఆపైన (దైవ) ధ్యానం రగుల్గొల్పుతాయి. 6. విమోచనగా లేదా హెచ్చరికగా! 7. దేని గురించి మీతో వాగ్దానం చేయబడుతున్నదో అది అవశ్యంగా నెరవేరుతుంది.

---

సముద్రంలోని ఆవిరి పైకి ఎగిసి గాల్లో కలిసిపోతుంది. తరువాత అది మేఘాలుగా రూపొందుతుంది. ఆ మేఘాలను గాలులు ఒకవైపు నుండి మరో వైపునకు తీసుకుపోతుంటాయి. అవి ఒక ప్రాంతంలో వర్షాలు కురిపించి సస్యశ్యామలంగా మారిస్తే, మరో ప్రాంతాన్ని బంజరు భూమిగా వదిలేస్తుంటాయి. దీనిని బట్టి విదితమయ్యేదేమిటంటే ఈ ప్రాపంచిక వ్యవస్థ ఒండొకరి మధ్య వ్యత్యాసం

చూపే సూత్రంపై నెలకొని ఉంది. ప్రస్తుత ప్రపంచంలో ఈ సూత్రం పాక్షికంగా మాత్రమే వ్యక్తమవుతోంది. కాని పరలోకంలో ఈ సూత్రం సంపూర్ణ స్వరూపంలో వెల్లడవుతుంది.

గాలుల ఈ తీరు మనిషి పాలిట 'జ్ఞాపిక' వంటివి. అవి కొందరి పాలిట కారుణ్యంగా రూపుదాలిస్తే, మరి కొందరి పాలిట హానికరంగా పరిణమిస్తాయి. ప్రస్తుత ప్రపంచంలో రెండు భిన్న రకాల మనుషులున్నప్పుడు వారి కొరకు దేవుని తీర్పు కూడా రెండు వేర్వేరు రూపాల్లో వెలువడుతుందన్న వాస్తవానికి ఇది సంకేతం.

8. నక్షత్రాలు కాంతిహీనమై పోయినప్పుడు ... 9. ఆకాశం బద్దలై పోయినపుడు ... 10. పర్వతాలు తుత్తునియలుగా చేసివేయబడినప్పుడు 11. ప్రవక్తలు నిర్ధారిత వేళపై సమావేశపరచబడినపుడు . 12. ఇక ఏ రోజు కొరకు ఆలస్యం? 13. నిర్ణయాత్మకమైన దినం కొరకు! 14. ఆ నిర్ణయాత్మక దినం గురించి నువ్వేమనుకున్నావు? 15. సత్యాన్ని త్రోసిపుచ్చిన వారికి ఆ రోజు మూడుతుంది. 16. ఏమిటి, మేము పూర్వీకులను అంతమొందించలేదా? 17. తరువాతి వారిని మేము వారి వెనుకే పంపిస్తున్నాము. 18. మేము అపరాధుల పట్ల ఇలాగే చేస్తాము. 19. సత్యాన్ని నిరాకరించే వారికి ఆ రోజు మూడటం ఖాయం.

فَإِذَا النُّجُومُ طُمِسَتْ ﴿٨﴾ وَإِذَا السَّمَاءُ
فُرِجَتْ ﴿٩﴾ وَإِذَا الْجِبَالُ نُسِفَتْ ﴿١٠﴾ وَ
إِذَا الرُّسُلُ أُقِّتَتْ ﴿١١﴾ لِأَيِّ يَوْمٍ
أُجِّلَتْ ﴿١٢﴾ لِيَوْمِ الْفَصْلِ ﴿١٣﴾ وَمَا
أَدْرٰىكَ مَا يَوْمُ الْفَصْلِ ﴿١٤﴾ وَيْلٌ
يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ﴿١٥﴾ أَلَمْ نُهْلِكِ
الْأَوَّلِيْنَ ﴿١٦﴾ ثُمَّ نُتْبِعُهُمُ الْأٰخِرِيْنَ ﴿١٧﴾
كَذٰلِكَ نَفْعَلُ بِالْمُجْرِمِيْنَ ﴿١٨﴾ وَيْلٌ
يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ﴿١٩﴾

---

ప్రళయం వచ్చినప్పుడు ఈ ప్రపంచ వ్యవస్థ తల్లక్రిందులై పోతుంది. ప్రస్తుత ప్రపంచంలో తమను తాము శక్తిమంతులుగా ఊహించుకునేవారు, తమ బలాన్ని చూసుకుని సత్యసందేశాన్ని ఉపేక్షించేవారు ఆ రోజు తాము అందరికన్నా అశక్తులమని, నిస్సహాయులమని తెలుసుకుంటారు.

20. ఏమిటి, మేము మిమ్మల్ని అల్పమయిన ఒక నీటి బిందువుతో పుట్టించలేదా? 21. తరువాత దానిని ఒక సురక్షితమైన చోట ఉంచాము. 22. ఒక

أَلَمْ نَخْلُقْكُّمْ مِّنْ مَّاءٍ مَّهِيْنٍ ﴿٢٠﴾
فَجَعَلْنٰهُ فِيْ قَرَارٍ مَّكِيْنٍ ﴿٢١﴾ إِلٰى قَدَرٍ

مَعْلُومٍ ﴿٢٢﴾ فَقَدَرْنَا فَنِعْمَ
الْقَادِرُونَ ﴿٢٣﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٢٤﴾ أَلَمْ نَجْعَلِ الْأَرْضَ
كِفَاتًا ﴿٢٥﴾ أَحْيَاءً وَأَمْوَاتًا ﴿٢٦﴾ وَجَعَلْنَا
فِيهَا رَوَاسِيَ شَامِخَاتٍ وَأَسْقَيْنَاكُم مَّاءً
فُرَاتًا ﴿٢٧﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٢٨﴾

నిర్ణీత కాలం వరకు. 23. తరువాత దానికొక లెక్క నిర్ధారించాము. మేము ఎంత ఖచ్చితంగా లెక్కవేస్తామో! 24. సత్యాన్ని తృణీకరించేవారికి ఆ రోజు తిప్పలు తప్పవు. 25. ఏమిటి, మేము భూమిని ఇమిడ్చుకునేదిగా చేయలేదా? 26. బ్రతికి ఉన్న వారిని, మృతులను కూడా! 27. మేము అందులో ఎత్తయిన పర్వతాలను ప్రతిష్ఠించాము. మీకు తియ్యని నీరు త్రాపాము. 28. సత్యాన్ని త్రోసిపుచ్చిన వారికి ఆ రోజు వినాశం తథ్యం.

---

ప్రస్తుత ప్రాపంచిక వ్యవస్థ ఏ విధంగా నిర్మించబడిందంటే, దానిపై నిజాయితీగా యోచించేవాడు దాని అద్దంలో పరలోకాన్ని చూడగలడు. అయినప్పటికీ సత్యాన్ని త్రోసి పుచ్చేవారికన్నా పెద్ద అపరాధులెవరుంటారు?

انطَلِقُوا إِلَىٰ مَا كُنتُم بِهِ تُكَذِّبُونَ ﴿٢٩﴾
انطَلِقُوا إِلَىٰ ظِلٍّ ذِي ثَلَاثِ شُعَبٍ ﴿٣٠﴾
لَّا ظَلِيلٍ وَلَا يُغْنِي مِنَ اللَّهَبِ ﴿٣١﴾ إِنَّهَا
تَرْمِي بِشَرَرٍ كَالْقَصْرِ ﴿٣٢﴾ كَأَنَّهُ جِمَالَتٌ
صُفْرٌ ﴿٣٣﴾ وَيْلٌ يَوْمَئِذٍ لِّلْمُكَذِّبِينَ ﴿٣٤﴾
هَٰذَا يَوْمُ لَا يَنطِقُونَ ﴿٣٥﴾ وَلَا يُؤْذَنُ
لَهُمْ فَيَعْتَذِرُونَ ﴿٣٦﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٣٧﴾ هَٰذَا يَوْمُ الْفَصْلِ
جَمَعْنَاكُمْ وَالْأَوَّلِينَ ﴿٣٨﴾ فَإِن كَانَ لَكُمْ

29. (వారితో ఇలా అనబడుతుంది) 'మీరు నిరాకరించిన దాని వైపునకే పదండి. 30. మూడు పాయలుగా చీలిన ఆ నీడ వైపునకు! 31. అది నీడనూ ఇవ్వదు, వేడి నుండి కూడా రక్షించదు. 32. అది మిద్దెల మాదిరి నిప్పు రవ్వలను కురిపిస్తుంది. 33. అవి పసుపు పచ్చని ఒంటెల వలే ఉంటాయి. 34. సత్యాన్ని కొట్టివేసిన వారికి ఆ రోజు ముప్పు తప్పదు. 35. ఆ రోజు జనులు నోరు విప్పి మాట్లాడలేరు. 36. సంజాయిషీ ఇచ్చుకునే అనుమతి కూడా వారికి ఉండదు. 37. సత్యాన్ని ధిక్కరించిన వారికి ఆ రోజు మూడుతుంది. 38. ఇది నిర్ణయాత్మకమయిన దినం. మేము మిమ్మల్నీ, మీ పూర్వీకుల్నీ (తీర్పు

కోసమే) ప్రోగు చేశాము. 39. మీ వద్ద ఏదయినా తంత్రం ఉంటే దానిని నాపై ప్రయోగించి చూడండి! 40. సత్యాన్ని నిరాకరించిన వారికి ఆ రోజు మూడు తుంది.

كَيْدٌ فَكِيدُونِ ﴿٣٩﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٤٠﴾

---

పరలోకంలో భయంకరమయిన సన్నివేశాలు ముందుకు వచ్చినప్పుడు మనిషి వాటి ముందు తన నిస్సహాయ స్థితి ఎటువంటిదో చూసుకుంటాడు. ఆ సమయంలో వారి నోరు పెగలదు.ప్రపంచంలో వారు మాటల మాంత్రికుల్లా ఉండేవారు. తమ వాక్చాతుర్యంతో జనులను మంత్రముగ్ధుల్ని చేసేవారు. కాని ఆనాడు బిక్క మొహం వేసుకుని దిక్కులు చూస్తుండిపోతారు.

41. నిశ్చయంగా భయభక్తులు కలవారు నీడలలో, చెలమలలో ఉంటారు. 42. వారు ఇష్టపడే పండ్లు ఫలాల మధ్యన! 43. 'హాయిగా తినండి, త్రాగండి – మీరు చేసుకున్న (మంచి) పనులకు ప్రతిఫలంగా! 44. మేము సదాచార సంపన్నులకు ఇలాగే ప్రతిఫలం ఇస్తాము.' (అని వారితో అనబడు తుంది). 45. సత్యాన్ని త్రోసిపుచ్చేవారికి ఆ రోజు మూడుతుంది. 46. కొన్నాళ్ళ పాటు తినండి, భోగభాగ్యాలను జుర్రు కోండి. మీరు ముమ్మాటికీ అపరాధులే. 47. ఆ రోజు సత్యాన్ని త్రోసిపుచ్చిన వారికి మూడుతుంది. 48. '(దైవ సన్నిధిలో) తలవంచండి' అని వారితో అన్నప్పుడు వారు తలవంచరు. 49. ఆ రోజు సత్యాన్ని తృణీకరించిన వారికి మూడుతుంది. 50. ఇక దీని తరువాత వారు విశ్వసించటానికి ఏముందనీ?

إِنَّ الْمُتَّقِينَ فِي ظِلَالٍ وَعُيُونٍ ﴿٤١﴾ وَ
فَوَاكِهَ مِمَّا يَشْتَهُونَ ﴿٤٢﴾ كُلُوا وَاشْرَبُوا
هَنِيئًا بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٤٣﴾ إِنَّا كَذَٰلِكَ
نَجْزِي الْمُحْسِنِينَ ﴿٤٤﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٤٥﴾ كُلُوا وَتَمَتَّعُوا قَلِيلًا
إِنَّكُم مُّجْرِمُونَ ﴿٤٦﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٤٧﴾ وَإِذَا قِيلَ لَهُمُ ارْكَعُوا
لَا يَرْكَعُونَ ﴿٤٨﴾ وَيْلٌ يَوْمَئِذٍ
لِّلْمُكَذِّبِينَ ﴿٤٩﴾ فَبِأَيِّ حَدِيثٍ بَعْدَهُ
يُؤْمِنُونَ ﴿٥٠﴾

---

ప్రస్తుత ప్రపంచంలో దేవుని వరాలన్నీ తాత్కాలికంగా – పరీక్షించే నిమిత్తం ఉంచబడ్డాయి. అయితే పరలోకంలో దేవుని వరాలు, దైవానుగ్రహాలు శాశ్వత ప్రాతిపదికపై పరిపూర్ణ రూపంలో బహిర్గతం అవుతాయి. నేటి వరాలలో ప్రతి

ఒక్కరూ తమ వాటాను పొందుతున్నారు. కాని పరలోకంలో అలా జరగదు. స్వేచ్ఛ ఉండి కూడా దైవాజ్ఞల ముందు తల ఒగ్గిన వారే అక్కడి అనుగ్రహ భాగ్యాలను పొందగలుగుతారు. ఎవరయితే ప్రబోధనను విని తలవంచారో వారికే స్వర్గలోక భాగ్యాలు! ఎవరయితే వినాశాన్ని వీక్షించిన మీదట తల వంచారో వారికి నరకమే గతి!

## 78. అన్ నబా
(మహావార్త)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

◆ 1. వారు దేని గురించి ప్రశ్నించుకుంటున్నారు? 2. ఆ మహావార్తను గురించేనా? 3. దాని గురించేనా వారు భిన్నాభిప్రాయానికి లోనయ్యారు? 4. ఎన్నటికీ కాదు ... త్వరలోనే వారు తెలుసుకుంటారు. 5. మరెన్నటికీ కాదు ... అతి త్వరలోనే వారు తెలుసుకుంటారు. 6. ఏమిటి, మేము భూమిని పరుపుగా పరచలేదా? 7. పర్వతాలను మేకులు మాదిరిగా (పాతిపెట్టలేదా)? 8. ఇంకా మేము మిమ్మల్ని జంటలుగా సృష్టించాము. 9. ఇంకా మేము నిద్రను మీ బడలిక తీర్చేదిగా చేశాము. 10. ఇంకా మేము రాత్రిని ఆచ్ఛాదనగా చేశాము. 11.మేము పగటిని సంపాదనా సమయంగా చేశాము. 12. ఇంకా మేము మీపైన పటిష్టమయిన ఏడు ఆకాశాలను నిర్మించాము. 13. ఇంకా మేమందులో ఉజ్వలమయిన ఒక దీపాన్ని ఉంచాము. 14. నీటితో నిండిన మేఘాల ద్వారా కుండపోతగా వర్షం కురిపించాము. 15 – తద్వారా మేము

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
عَمَّ يَتَسَآءَلُوۡنَ ۚ ﴿۱﴾ عَنِ النَّبَاِ
الۡعَظِيۡمِ ۙ ﴿۲﴾ الَّذِىۡ هُمۡ فِيۡهِ
مُخۡتَلِفُوۡنَ ؕ ﴿۳﴾ كَلَّا سَيَعۡلَمُوۡنَ ۙ ﴿۴﴾ ثُمَّ
كَلَّا سَيَعۡلَمُوۡنَ ﴿۵﴾ اَلَمۡ نَجۡعَلِ
الۡاَرۡضَ مِهٰدًا ۙ ﴿۶﴾ وَّالۡجِبَالَ
اَوۡتَادًا ۙ ﴿۷﴾ وَّخَلَقۡنٰكُمۡ اَزۡوَاجًا ۙ ﴿۸﴾ وَّ
جَعَلۡنَا نَوۡمَكُمۡ سُبَاتًا ۙ ﴿۹﴾ وَّجَعَلۡنَا الَّيۡلَ
لِبَاسًا ۙ ﴿۱۰﴾ وَّجَعَلۡنَا النَّهَارَ مَعَاشًا ۖ ﴿۱۱﴾ وَّ
بَنَيۡنَا فَوۡقَكُمۡ سَبۡعًا شِدَادًا ۙ ﴿۱۲﴾ وَّجَعَلۡنَا
سِرَاجًا وَّهَّاجًا ۖ ﴿۱۳﴾ وَّ اَنۡزَلۡنَا مِنَ
الۡمُعۡصِرٰتِ مَآءً ثَجَّاجًا ۙ ﴿۱۴﴾ لِّنُخۡرِجَ بِهٖ
حَبًّا وَّنَبَاتًا ۙ ﴿۱۵﴾ وَّجَنّٰتٍ اَلۡفَافًا ؕ ﴿۱۶﴾ اِنَّ

يَوْمَ الْفَصْلِ كَانَ مِيْقَاتًا ﴿17﴾

ఆహారధాన్యాలను, పచ్చిక బయళ్ళను
వెలికితీయాలని. 16. దట్టమయిన తోట
లను (ఉత్పన్నం చేయాలని). 17. నిశ్చ
యంగా నిర్ణయాత్మక దినం ఒకానొక
సమయాన నిర్ధారితమై ఉంది.

---

అరబ్బు ప్రజలు పరలోక తిరస్కారులు కారు. అయితే పరలోకానికి సంబంధించి ఖుర్ఆన్ వివరించిన తీరును మాత్రమే వారు తిరస్కరించేవారు. అంటే 'ముహమ్మద్'ను ప్రవక్తగా విశ్వసించకపోతే పరలోకంలో తాము పరాభవానికి లోనవుతామన్న విషయం వారికి మింగుడు పడేది కాదు.

ప్రస్తుత ప్రపంచంలోని ఎన్నో సంఘటనలు పరలోక (అంతిమ)దినం వైపు సంజ్ఞ చేస్తున్నాయి. మనం నివసించే ప్రపంచం వాంఛించేది కూడా అదే. ఈ కోణం నుంచి ఆలోచించినప్పుడు ఈ బ్రహ్మాండమయిన ఆరంభానికి ఒక బ్రహ్మాండమయిన ముగింపు ఉండాలన్న దానిని అంగీకరించక తప్పదు. ఈ ప్రపంచం ఎలాంటి పరిణామం లేకుండా, ఇట్టే అంతమయ్యేది కాదు.

يَوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ فَتَأْتُوْنَ
اَفْوَاجًا ﴿18﴾ وَّفُتِحَتِ السَّمَآءُ فَكَانَتْ
اَبْوَابًا ﴿19﴾ وَّسُيِّرَتِ الْجِبَالُ فَكَانَتْ
سَرَابًا ﴿20﴾ اِنَّ جَهَنَّمَ كَانَتْ مِرْصَادًا ﴿21﴾
لِّلطّٰغِيْنَ مَاٰبًا ﴿22﴾ لّٰبِثِيْنَ فِيْهَآ
اَحْقَابًا ﴿23﴾ لَا يَذُوْقُوْنَ فِيْهَا بَرْدًا وَّلَا
شَرَابًا ﴿24﴾ اِلَّا حَمِيْمًا وَّغَسَّاقًا ﴿25﴾
جَزَآءً وِّفَاقًا ﴿26﴾ اِنَّهُمْ كَانُوْا لَا
يَرْجُوْنَ حِسَابًا ﴿27﴾ وَّكَذَّبُوْا بِاٰيٰتِنَا
كِذَّابًا ﴿28﴾ وَكُلَّ شَيْءٍ اَحْصَيْنٰهُ

18. ఆ రోజు శంఖం ఊదబడుతుంది.
అప్పుడు మీరు గుంపులు గుంపులుగా
తరలివస్తారు. 19. ఆకాశం తెరచివేయ
బడుతుంది. అందులో ఎన్నో ద్వారాలు
ఏర్పడతాయి. 20. పర్వతాలు నడిపింప
బడతాయి. కడకు అవి ఎండమావుల్లా
తయారవుతాయి. 21. నిశ్చయంగా
నరకం మాటేసి ఉంది. 22. అది తల
బిరుసుల నివాసం. 23. వారందులో
యుగాల తరబడి మ్రగ్గుతూ ఉంటారు.
24. వారందులో చల్లదనాన్ని గానీ,
పానీయాన్ని గానీ ఆస్వాదించరు. 25.
అయితే మరిగే నీరు, చీము నెత్తురు
మాత్రం సమర్పించబడుతుంది. 26. అది
వారి ఆచరణకు తగిన ప్రతిఫలం!
27. వారు (తమ) లెక్కను గురించి
అసలు పట్టించుకునేవారే కాదు. 28.
వారు మా సూచనలను అసత్యాలుగా

చిత్రీకరించి, వ్రాసిపుచ్చారు. 29. మేము
ప్రతి దానిని లెక్కించి భద్రపరిచాము.
30. కనుక రుచిచూడండి. మేము మీ
శిక్షను పెంచుతూనే ఉంటాము.

كِتٰبًا ﴿٢٩﴾ فَذُوْقُوْا فَلَنْ نَّزِيْدَكُمْ اِلَّا
عَذَابًا ﴿٣٠﴾ ع

---

ప్రపంచంలో తలబిరుసుతనం మనిషికి ఎంతగానో రుచిస్తుంది. ఎందుకంటే అది అతని అహంభావానికి ఉపశమనం కలిగిస్తుంది. కాని మానవుని తలబిరుసు తనం పరలోకంలో దాని నిజస్వరూపంలో బహిర్గతమైనప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. ఏ వస్తువు ద్వారా మనిషి ప్రాపంచిక జీవితంలో ఆనందాన్ని, రుచిని ఆస్వాదించాడో అది అప్పుడు ఒక భయంకరమయిన శిక్షగా పరిణమిస్తుంది.

31. నిశ్చయంగా భయభక్తులు కలవారు
సాఫల్యం పొందుతారు. 32. వారి
కొరకు ఉద్యానవనాలు, ద్రాక్షపండ్లు
ఉంటాయి. 33. ఒకే వయస్సుగల నవ
యువతులుంటారు. 34. పూర్తిగా నిండి
వొలుకుతున్న మద్యం గ్లాసులుంటాయి.
35. అక్కడ వారు ఎలాంటి వ్యర్థ
ప్రేలాపనలుగానీ, అబద్ధాలుగాని
వినరు. 36. అది వారి సదాచరణను
బట్టి నీ ప్రభువు ప్రసాదించే ప్రతిఫలమై
ఉంటుంది. 37. భూమ్యాకాశాలకు,
వాటి మధ్యనున్న సమస్తానికి ప్రభువు
అయిన కరుణామయుని తరఫున!
ఆయనతో సంభాషించే సాహసం
ఎవరూ చేయలేరు. 38. ఏ రోజున ఆత్మ
(జిబ్రీల్) మరియు దైవదూతలు వరుస
తీరి నిలబడి ఉంటారో, అప్పుడు కరుణా
మయుని ఆనతి పొందినవారు తప్ప
ఎవరూ నోరెత్తి మాట్లాడలేరు. ఆ
మాట్లాడేవారయినా ఎంతో సమం
జసంగా మాత్రమే మాట్లాడగలరు. 39.
ఆ రోజు (నెలకొనటం) ఒక సత్యం.
కనుక కోరినవాడు తన ప్రభువు వద్ద

اِنَّ لِلْمُتَّقِيْنَ مَفَازًا ﴿٣١﴾ حَدَآئِقَ وَ
اَعْنَابًا ﴿٣٢﴾ وَّ كَوَاعِبَ اَتْرَابًا ﴿٣٣﴾ وَّ
كَاْسًا دِهَاقًا ﴿٣٤﴾ لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا
وَّلَا كِذّٰبًا ﴿٣٥﴾ جَزَآءً مِّنْ رَّبِّكَ عَطَآءً
حِسَابًا ﴿٣٦﴾ رَّبِّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَ
مَا بَيْنَهُمَا الرَّحْمٰنِ لَا يَمْلِكُوْنَ مِنْهُ
خِطَابًا ﴿٣٧﴾ يَوْمَ يَقُوْمُ الرُّوْحُ وَالْمَلٰٓئِكَةُ
صَفًّا لَا يَتَكَلَّمُوْنَ اِلَّا مَنْ اَذِنَ لَهُ
الرَّحْمٰنُ وَقَالَ صَوَابًا ﴿٣٨﴾ ذٰلِكَ الْيَوْمُ
الْحَقُّ فَمَنْ شَآءَ اتَّخَذَ اِلٰى رَبِّهٖ
مَاٰبًا ﴿٣٩﴾ اِنَّآ اَنْذَرْنٰكُمْ عَذَابًا قَرِيْبًا
يَّوْمَ يَنْظُرُ الْمَرْءُ مَا قَدَّمَتْ يَدٰهُ وَ

మంచి స్థానం కోసం యత్నించవచ్చు. 40. మేము మిమ్మల్ని సమీపంలోనే ఉన్న శిక్షను గురించి సావధానపరిచాము. ఆ రోజు ప్రతి మనిషీ తన చేతులు ముందుకు పంపుకున్న దానిని ప్రత్యక్షంగా చూసుకుంటాడు. అప్పుడు సత్య తిరస్కారి, 'అయ్యో! నేను మట్టినయినా అయి ఉంటే బాగుండేదే!' అనంటాడు.

يَقُوْلُ الْكٰفِرُ يٰلَيْتَنِيْ كُنْتُ تُرٰبًا ۝٤٠ ع

---

స్వర్గ వాతావరణం వ్యర్థ విషయాలకు, అబద్ధాలకు అతీతంగా – పవిత్రంగా ఉంటుంది. కాబట్టి అలాంటి పవిత్ర వాతావరణంలో నివసించేందుకు యోగ్యులమని ఈ ప్రపంచంలో క్రియాత్మకంగా నిరూపించుకున్నవారే స్వర్గంలో ప్రవేశింపజేయబడతారు. అంటే వారు అబద్ధాలకు, వ్యర్థ విషయాలకు, అపసవ్యమయిన పోకడలకు దూరంగా ఉంటూ జీవితం గడపాలన్నమాట.

## 79. అన్ నాజియాత్

(పెకలించేవి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

బِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. కూకటివ్రేళ్లతో పెకలించే గాలుల సాక్షిగా! 2. మలయమారుతంలా వీచే పవనాల సాక్షిగా! 3. తేలియాడే మేఘ మాలికల సాక్షిగా! 4. రివ్వున ముందుకు దూసుకుపోయే వారి సాక్షిగా! 5. (తమ ప్రభువు ఆజ్ఞానుసారం) వ్యవహారాలను నిర్వహించే వారి సాక్షిగా! 6. ఆ రోజు కుదిపివేసేది కుదిపివేస్తుంది. 7. దాని వెంబడే మరో ప్రకంపన వస్తుంది. 8. ఆనాడు ఎన్నో గుండెలు దడదడ లాడుతుంటాయి. 9. వారి చూపులు క్రిందికి వంగి ఉంటాయి. 10. వారిలా అడుగుతున్నారు : 'ఏమిటి, మేము మళ్లీ మొదటి స్థితికే మరల్చబడతామా? 11. మా ఎముకలు కృశించిపోయిన తరువాత

وَالنّٰزِعٰتِ غَرْقًا ۝١ وَّالنّٰشِطٰتِ
نَشْطًا ۝٢ وَّالسّٰبِحٰتِ سَبْحًا ۝٣
فَالسّٰبِقٰتِ سَبْقًا ۝٤ فَالْمُدَبِّرٰتِ اَمْرًا ۝٥
يَوْمَ تَرْجُفُ الرَّاجِفَةُ ۝٦ تَتْبَعُهَا
الرَّادِفَةُ ۝٧ قُلُوْبٌ يَّوْمَىِٕذٍ وَّاجِفَةٌ ۝٨
اَبْصَارُهَا خَاشِعَةٌ ۝٩ يَقُوْلُوْنَ ءَاِنَّا
لَمَرْدُوْدُوْنَ فِي الْحَافِرَةِ ۝١٠ ءَاِذَا كُنَّا

عِظَامًا نَّخِرَةً ﴿١١﴾ قَالُوا تِلْكَ إِذًا كَرَّةٌ
خَاسِرَةٌ ﴿١٢﴾ فَإِنَّمَا هِيَ زَجْرَةٌ
وَاحِدَةٌ ﴿١٣﴾ فَإِذَا هُم بِالسَّاهِرَةِ ﴿١٤﴾

కూడానా!?' 12. 'అలాగయితే ఈ మళ్ళింపు చాలా నష్టకరమయినదే' అంటారు. 13. అదైతే ఒకే ఒక ప్రేలుడు అయి ఉంటుంది. 14. అప్పుడు అకస్మాత్తుగా వారంతా ఒక మైదానంలో ప్రోగై ఉంటారు.

---

ఏటేటా లోకంలో కనిపించే దృశ్యమిది. నలువైపులా స్తబ్ధత ఆవరించి ఉంటుంది. ఆ తర్వాత గాలులు వేగంగా వీస్తాయి. అవి మేఘాలను లేపి నలు దిశలా వ్యాపింపజేస్తాయి. తరువాత వర్షం కురుస్తుంది. అప్పటి వరకూ బంజరు భూమిగా కనిపించే చోట పచ్చగా కళకళలాడే కొత్త ప్రపంచం కనిపిస్తుంది. ప్రకృతి యొక్క ఈ సంఘటన పరలోక సంభావనను చాటి చెబుతోంది. కటిక నేలలో నుంచి మొక్కలు మొలకెత్తటం ఎలా సంభవమో ప్రస్తుత ప్రపంచం నుండి పరలోకం వెలికి రావటం కూడా అలాగే సంభవమని ఇది సోదాహరణంగా చాటి చెబుతోంది.

هَلْ أَتَاكَ حَدِيثُ مُوسَىٰ ﴿١٥﴾ إِذْ
نَادَاهُ رَبُّهُ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ﴿١٦﴾
اذْهَبْ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿١٧﴾ فَقُلْ
هَل لَّكَ إِلَىٰ أَن تَزَكَّىٰ ﴿١٨﴾ وَأَهْدِيَكَ
إِلَىٰ رَبِّكَ فَتَخْشَىٰ ﴿١٩﴾ فَأَرَاهُ الْآيَةَ
الْكُبْرَىٰ ﴿٢٠﴾ فَكَذَّبَ وَعَصَىٰ ﴿٢١﴾ ثُمَّ
أَدْبَرَ يَسْعَىٰ ﴿٢٢﴾ فَحَشَرَ فَنَادَىٰ ﴿٢٣﴾ فَقَالَ
أَنَا رَبُّكُمُ الْأَعْلَىٰ ﴿٢٤﴾ فَأَخَذَهُ اللَّهُ نَكَالَ
الْآخِرَةِ وَالْأُولَىٰ ﴿٢٥﴾ إِنَّ فِي ذَٰلِكَ
لَعِبْرَةً لِّمَن يَخْشَىٰ ﴿٢٦﴾

15. ఏమిటి, మూసా వృత్తాంతం గాని నీకు అందిందా? 16. అప్పుడ తని ప్రభువు అతనిని తువా పవిత్ర లోయలో పిలిచి, 17 'నీవు ఫిరౌన్ వద్దకు వెళ్ళు. వాడు మరీ పొగరు బోతుగా ప్రవర్తిస్తున్నాడు. 18. అతనికి చెప్పు : 'ఏమి, నీవు స్వీయసంస్కరణకు సంసిద్ధంగా ఉన్నావా? 19. నీవు దైవ భీతిపరునిగా మసలుకోగలందులకు నేను నీకు మార్గబోధన చేయనా!?' 20. తరువాత మూసా అతనికి గొప్ప నిదర్శనం చూపాడు. 21. అయినప్పటికీ అతను (ఫిరౌన్) దానిని అసత్యమంటూ ఖండించాడు. విశ్వసించేందుకు నిరాకరించాడు. 22. ఆ తరువాత వెను తిరిగి, తన ప్రయత్నాలను ముమ్మరం చేశాడు. 23. బహిరంగ సభను ఏర్పాటు చేసి, ఎలుగెత్తి ప్రకటించాడు. 24. 'నేనే మీ సర్వోన్నత ప్రభువును' అన్నాడు. 25. అందువల్ల అల్లాహ్ అతనిని ఇహ

పరాల శిక్షకై పట్టుకున్నాడు. 26. నిశ్చయంగా ఇందులో దైవానికి భయ పడే ప్రతి వ్యక్తికీ గుణపాఠం ఉంది.

---

యదార్థాన్ని త్రోసిపుచ్చిన వారెవరయినాసరే వారు దాని శిక్షను చవి చూడటం ఖాయమని ఫిరౌన్, తదితర తిరస్కారుల జీవితాలు రుజువు చేస్తున్నాయి. మనిషి గుణపాఠం కొరకు ఈ చారిత్రక దృష్టాంతాలు చాలు. అయితే భవిష్యత్తు గురించి భయపడే వ్యక్తికి మాత్రమే ఈ సంఘటనలు గుణపాఠం కాగలవు. ఏదేని ఒక కర్మను దాని పర్యవసానం దృష్టితో వీక్షించేవాడే భవితవ్యం గురించి జాగ్రత్తపడతాడు.

ءَاَنْتُمْ اَشَدُّ خَلْقًا اَمِ السَّمَآءُ ۚ
بَنٰهَا ﴿٢٧﴾ رَفَعَ سَمْكَهَا فَسَوّٰىهَا ﴿٢٨﴾ وَ
اَغْطَشَ لَيْلَهَا وَاَخْرَجَ ضُحٰىهَا ﴿٢٩﴾ وَ
الْاَرْضَ بَعْدَ ذٰلِكَ دَحٰىهَا ﴿٣٠﴾ اَخْرَجَ
مِنْهَا مَآءَهَا وَ مَرْعٰىهَا ﴿٣١﴾ وَالْجِبَالَ
اَرْسٰىهَا ﴿٣٢﴾ مَتَاعًا لَّكُمْ وَ
لِاَنْعَامِكُمْ ﴿٣٣﴾

27. ఏమిటి మిమ్మల్ని సృష్టించటం కష్టతరమైన పనా? లేక ఆకాశాన్నా? అల్లాహ్‌యే దానిని నిర్మించాడు. 28. దాని కప్పును అత్యున్నతం చేశాడు. ఆపైన దానిని తీర్చిదిద్దాడు. 29. దాని రాత్రిని చీకటిగా చేశాడు. దాని పగటిని ప్రస్ఫుటం చేశాడు. 30. ఆ తరువాత భూమిని సుగమం (నివాసయోగ్యంగా) చేశాడు. 31. దాని నుండి దాని నీటిని, పచ్చికను వెలికి తీశాడు. 32. (భూమిలో) పర్వతాలను నెలకొల్పాడు. 33. జీవన సామగ్రిగా – మీకోసం, మీ పశువుల కోసం!

---

విశ్వం రూపంలో మన ముందున్న సంఘటన ఎంత గొప్పదంటే దాని ముందు ప్రతి రెండవ సంఘటన వెలవెల బోతుంది. జగతిలో ఇంత పెద్ద సంఘటన సాధ్యమైనప్పుడు దానికన్నా చిన్న సంఘటన ఉనికిలోకి రావటం ఎందుకు సాధ్య పడదు? ఇట్టి పరిస్థితిలో మానవుడు మళ్లీ ప్రభవించవలసి ఉందనే ఖుర్‌ఆన్ సమాచారాన్ని అర్థమయ్యేలా చేయటానికి ముందు నుంచే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు జరిగి ఉన్నాయి.

فَاِذَا جَآءَتِ الطَّآمَّةُ الْكُبْرٰى ﴿٣٤﴾ يَوْمَ
يَتَذَكَّرُ الْاِنْسَانُ مَا سَعٰى ﴿٣٥﴾ وَ
بُرِّزَتِ الْجَحِيْمُ لِمَنْ يَّرٰى ﴿٣٦﴾ فَاَمَّا مَنْ

34. మరెప్పుడయితే ఆ మహా విపత్కర సంఘటన సంభవిస్తుందో, 35. ఆ రోజు మానవుడు తాను చేసుకున్నదంతా జ్ఞప్తికి తెచ్చుకుంటాడు. 36. చూసేవాని ముందు నరకం ప్రత్యక్షపరచబడుతుంది. 37. ఎవడు తలబిరుసుగా ప్రవర్తించి

ఉంటాడో, 38. ప్రాపంచిక జీవితానికే ప్రాధాన్యత ఇచ్చి ఉంటాడో, 39. అతని నివాసస్థలం నరకం అవుతుంది. 40. మరెవరయితే తన ప్రభువు సమక్షంలో నిలబడ వలసి ఉందన్న తలంపుతో భయపడుతూ, తన మనసును (దుష్ట) కాంక్షల నుండి ఆపుకున్నాడో, 41. అతని నివాసం స్వర్గం అవుతుంది. 42. (ప్రవక్తా!) వారు నిన్ను ప్రళయం గురించి, 'ఇంతకీ అది ఎప్పుడు సంభవిస్తుంది?' అని ప్రశ్నిస్తున్నారు. 43. ఆ ప్రస్తావనతో నీకేం పని? 44. ఈ వ్యవహారం నీ ప్రభువు అధీనంలో ఉంది. 45. భయపడేవానిని సావధానపరచటం వరకే నీ పని. 46. వారు దానిని చూసుకున్ననాడు, తాము ప్రపంచంలో ఓ సంధ్యా సమయం లేక ఓ ప్రభాత సమయం కన్నా ఎక్కువసేపు గడపలేదని భావిస్తారు.

طَغٰى ﴿٣٧﴾ وَاٰثَرَ الْحَيٰوةَ الدُّنْيَا ﴿٣٨﴾ فَاِنَّ
الْجَحِيْمَ هِيَ الْمَاْوٰى ﴿٣٩﴾ وَاَمَّا مَنْ خَافَ
مَقَامَ رَبِّهٖ وَ نَهَى النَّفْسَ عَنِ
الْهَوٰى ﴿٤٠﴾ فَاِنَّ الْجَنَّةَ هِيَ الْمَاْوٰى ﴿٤١﴾
يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ
مُرْسٰىهَا ﴿٤٢﴾ فِيْمَ اَنْتَ مِنْ ذِكْرٰىهَا ﴿٤٣﴾
اِلٰى رَبِّكَ مُنْتَهٰىهَا ﴿٤٤﴾ اِنَّمَآ اَنْتَ
مُنْذِرُ مَنْ يَّخْشٰىهَا ﴿٤٥﴾ كَاَنَّهُمْ يَوْمَ
يَرَوْنَهَا لَمْ يَلْبَثُوْٓا اِلَّا عَشِيَّةً
اَوْ ضُحٰىهَا ﴿٤٦﴾

---

మానవుడు రెండు వస్తువుల నడుమ ఉన్నాడు. ఒకటి : అతని కళ్ళ ముందున్న ప్రస్తుత ప్రపంచం. రెండు : కంటికి కానరాని పరలోక ప్రపంచం. అలాంటప్పుడు ప్రస్తుత ప్రపంచం కన్నా పరలోకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడా లేదా అన్నదే మనిషికి సిసలయిన పరీక్ష. అయితే తమ మనోవాంఛలపై అదుపు సాధించిన వారే ఈ పరీక్షలో నెగ్గుకు వస్తారు.

## 80. అబస
### (చిరాకు ప్రదర్శించేవాడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. (ప్రవక్త) చిరాకు ప్రదర్శించాడు. ముఖం త్రిప్పుకున్నాడు. 2. తన దగ్గరకు ఒక అంధుడు వచ్చినందుకు. 3. నీకేం

عَبَسَ وَ تَوَلّٰٓى ﴿١﴾ اَنْ جَآءَهُ

الْأَعْمَىٰ ﴿٢﴾ وَمَا يُدْرِيكَ لَعَلَّهُ
يَزَّكَّىٰ ﴿٣﴾ أَوْ يَذَّكَّرُ فَتَنفَعَهُ
الذِّكْرَىٰ ﴿٤﴾ أَمَّا مَنِ اسْتَغْنَىٰ ﴿٥﴾
فَأَنتَ لَهُ تَصَدَّىٰ ﴿٦﴾ وَمَا عَلَيْكَ أَلَّا
يَزَّكَّىٰ ﴿٧﴾ وَأَمَّا مَن جَاءَكَ يَسْعَىٰ ﴿٨﴾
وَهُوَ يَخْشَىٰ ﴿٩﴾ فَأَنتَ عَنْهُ تَلَهَّىٰ ﴿١٠﴾
كَلَّا إِنَّهَا تَذْكِرَةٌ ﴿١١﴾ فَمَن شَاءَ ذَكَرَهُ ﴿١٢﴾
فِي صُحُفٍ مُّكَرَّمَةٍ ﴿١٣﴾ مَّرْفُوعَةٍ
مُّطَهَّرَةٍ ﴿١٤﴾ بِأَيْدِي سَفَرَةٍ ﴿١٥﴾
كِرَامٍ بَرَرَةٍ ﴿١٦﴾

తెలుసు, అతను దిద్దుబాటును అవలంబిస్తాడని!? 4. లేదా హితబోధను వింటాడని? హితబోధ అతనికి లాభదాయకం కాగలదని? 5. ఏ వ్యక్తి (ఉపదేశం పట్ల) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడో, 6. అతని గురించి నీవు ఎంతగానో మధనపడుతున్నావు. 7. అతను గనక దారికి రాక పోతే నీపై ఎలాంటి బాధ్యతా (నింద) లేదు. 8. మరే వ్యక్తి నీ దగ్గరకు (సందేహ నివృత్తి కోసం) పరుగులు తీస్తూ వస్తున్నాడో, 9. దైవభీతి కూడా కలిగి ఉన్నాడో, 10. అతని పట్లనేమో నీవు అనాసక్తత కనబరుస్తున్నావు. 11. ఎన్నటికీ కాదు ... నిశ్చయంగా ఇది (ఈ ఖుర్ఆన్) ఒక ఉపదేశం. 12. కనుక కోరినవారు (దీని ద్వారా) ఉపదేశం గ్రహించవచ్చు. 13. ఇది గౌరవప్రద మయిన పత్రాలలో ఉంది. 14. అత్యున్నతమైనది. పవిత్రమైనది. 15. లేఖకుల (దైవదూతల) చేతులలో ఉంది. 16. వారు గౌరవనీయులు, పుణ్యాత్ములు.

---

ప్రవక్త మహనీయులు (సఅసం) ఒకసారి మక్కాలో ఖురైషు నాయకులతో సందేశ ప్రధానమైన చర్చ జరుపుతుండగా అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ అనే ఒక అంధ సహచరులు అకస్మాత్తుగా అక్కడికి వచ్చారు. "దైవప్రవక్తా! దేవుడు తమరికి ఉపదేశించిన దానిలోనుండి ఎంతో కొంత నాకు నేర్పండి" يارسول الله علمنى مما علمك الله అని ఆ సహచరుడు విన్నవించుకున్నారు. ఆ సమయంలో ఒక అంధసహచరుడు అకస్మాత్తుగా రావటం దైవప్రవక్త (సఅసం)కు నచ్చలేదు. ఆయన అసహనానికి లోనయ్యారు. దానిపై ఈ సూక్తులు అవతరించాయి. ఈ వాక్యాలు పైకి దైవప్రవక్త (స)ను ఉద్దేశించినవిగా కనిపించినా, వాస్తవానికి ధర్మం పట్ల విముఖతను ప్రదర్శించే పెద్దలకు దేవుని దృష్టిలో ఎలాంటి విలువలేదని చెప్పబడింది. దైవానికి భయపడే శుభాత్మలనే దేవుడు ఆదరిస్తాడని, అలాంటి దైవ భీతిపరులు అంధులైనాసరే వారే దైవసన్నిధిలో ఆదరణీయులని చెప్పబడింది.

قُتِلَ الْاِنْسَانُ مَاۤ اَكْفَرَهٗ ﴿١٧﴾ مِنْ اَيِّ
شَيْءٍ خَلَقَهٗ ﴿١٨﴾ مِنْ نُّطْفَةٍ ؕ خَلَقَهٗ
فَقَدَّرَهٗ ﴿١٩﴾ ثُمَّ السَّبِيْلَ يَسَّرَهٗ ﴿٢٠﴾ ثُمَّ
اَمَاتَهٗ فَاَقْبَرَهٗ ﴿٢١﴾ ثُمَّ اِذَا شَآءَ
اَنْشَرَهٗ ﴿٢٢﴾ كَلَّا لَمَّا يَقْضِ مَاۤ اَمَرَهٗ ﴿٢٣﴾
فَلْيَنْظُرِ الْاِنْسَانُ اِلٰى طَعَامِهٖۤ ﴿٢٤﴾ اَنَّا
صَبَبْنَا الْمَآءَ صَبًّا ﴿٢٥﴾ ثُمَّ شَقَقْنَا
الْاَرْضَ شَقًّا ﴿٢٦﴾ فَاَنْۢبَتْنَا فِيْهَا حَبًّا ﴿٢٧﴾
وَّعِنَبًا وَّقَضْبًا ﴿٢٨﴾ وَّزَيْتُوْنًا وَّنَخْلًا ﴿٢٩﴾ وَّ
حَدَآئِقَ غُلْبًا ﴿٣٠﴾ وَّفَاكِهَةً وَّاَبًّا ﴿٣١﴾
مَّتَاعًا لَّكُمْ وَلِاَنْعَامِكُمْ ﴿٣٢﴾

17. మనిషి పాడుగాను! ఎటువంటి కృతఘ్నుడు వాడు!? 18.అల్లాహ్ వాణ్ణి దేంతో పుట్టించాడు? 19. ఒక్కగానొక్క (వీర్య) బిందువుతోనే కదా వాణ్ణి పుట్టించాడు! ఆ తరువాత అతని విధి విధానాన్ని నిర్ధారించాడు. 20. పిమ్మట అతని కొరకు మార్గాన్ని సులభతరం గావించాడు. 21. ఆపైన అతనికి మరణమిచ్చాడు. దరిమిలా అతన్ని సమాధిలోనికి చేర్చాడు. 22. ఇక తాను తలచినప్పుడు అతన్ని మళ్లీ బ్రతికిస్తాడు. 23. కానేకాదు ... దేవుడు అతనికి జారీచేసిన ఆజ్ఞలను అతను అమలుపరచనే లేదు. 24. కనుక మనిషి తాను తినే ఆహారాన్ని ఓసారి చూసుకోవాలి. 25. మేమే (వర్షపు) నీటిని బాగా కురిపించాము. 26. తరువాత మేము నేలను అమోఘంగా చీల్చాము. 27. అందులో ఆహారధాన్యాలను పండించాము. 28. ద్రాక్ష పండ్లను, కూరగాయలను, 29. ఆలివ్ (జైతూన్), ఖర్జూరాలను, 30. దట్టమయిన తోటలను, 31. పండ్లు ఫలాలను, పచ్చిక బయళ్లను ఉత్పన్నం చేశాము. 32. మీకు, మీ పశువులకు – జీవన సామగ్రిగా!

---

దేవుడు మనిషి నుండి కృతజ్ఞతా భావాన్ని ఆశిస్తున్నాడు. కృతజ్ఞతా భావమే అసలు దాస్యభావానికి సోపానం. మనిషి గనక తన పుట్టుక తీరును గురించి ఆలోచిస్తే, తన పరిసరాలలో వున్న దైవికమయిన ఏర్పాట్లపై యోచన చేస్తే ఖచ్చితంగా అతనిలో తన ప్రభువు పట్ల కృతజ్ఞతాభావం పొంగిపొర్లుతుంది. ఈ కృతజ్ఞతా భావానికి, ఉపకార భావానికి లోబడి మనిషిలో జనించే స్పందనా గుణమే దైవదాస్యం.

فَإِذَا جَاءَتِ الصَّاخَّةُ ﴿٣٣﴾ يَوْمَ يَفِرُّ
الْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِ وَأَبِيهِ ﴿٣٥﴾
وَصَاحِبَتِهِ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ امْرِئٍ
مِنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾ وُجُوهٌ
يَوْمَئِذٍ مُسْفِرَةٌ ﴿٣٨﴾ ضَاحِكَةٌ
مُسْتَبْشِرَةٌ ﴿٣٩﴾ وَوُجُوهٌ يَوْمَئِذٍ عَلَيْهَا
غَبَرَةٌ ﴿٤٠﴾ تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾ أُولَٰئِكَ هُمُ
الْكَفَرَةُ الْفَجَرَةُ ﴿٤٢﴾ ع

33. గూబ గుయ్యిమనిపించే గావుకేక వినవచ్చినపుడు, 34. ఆ రోజు మనిషి పారిపోతాడు – తన సోదరుడి నుండి, 35. తన కన్నతల్లి నుండి,తన కన్న తండ్రి నుండి, 36. తన అర్థాంగి నుండి, తన కన్నకొడుకుల నుండి. 37. ఆ రోజు ప్రతి ఒక్కరూ ఎవరి గొడవ వారిదే అన్నట్టు ఉంటారు. వేరొకరిని పట్టించుకునే అవకాశమే వారికి చిక్కదు. 38. కొన్ని ముఖాలు ఆ రోజు దేదీప్యమానంగా వెలిగిపోతూ ఉంటాయి. 39. నవ్వుతూ, సంతోషంతో పరవశించిపోతూ ఉంటాయి. 40. మరికొన్ని ముఖాలు ఆనాడు దుమ్ముకొట్టుకుని (విచారంగా) ఉంటాయి. 41. వారిపై చీకటి అలుము కుని ఉంటుంది. 42. ఇలాంటివారే సత్య తిరస్కారులు, కరడుగట్టిన పాపాత్ములు.

---

సత్యాన్ని అంగీకరించక పోవటం, దానికి వ్యతిరేకంగా తల బిరుసుతనం చూపటమే అన్నిటికన్నా పెద్ద నేరం. ఇలాంటి వారు పరలోకంలో ఏమాత్రం విలువలేని వారుగా మిగిలిపోతారు. సత్యాన్ని ఒప్పుకుని, దాని ముందు ఆత్మసమర్పణ చేసుకున్న వారు పరలోకంలో విలువగలవారుగా నిలుస్తారు. పరలోకంలోని గౌరవా దరణలు, శ్రేయోసాఫల్యాలు కేవలం ఇలాంటి వారి వాటాలోనే వస్తాయి.

## 81. అత్ తక్వీర్
(చుట్టి వేయబడటం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
إِذَا الشَّمْسُ كُوِّرَتْ ﴿١﴾ وَإِذَا النُّجُومُ
انْكَدَرَتْ ﴿٢﴾ وَإِذَا الْجِبَالُ سُيِّرَتْ ﴿٣﴾ وَ

1. సూర్యుడు చుట్టివేయబడినప్పుడు, 2. నక్షత్రాలు కాంతిహీనమై పోయినప్పుడు, 3. పర్వతాలు నడిపించబడినప్పుడు, 4. పది మాసాల సూడి ఒంటెలు దిక్కు తోచని విధంగా తిరుగాడుతున్నప్పుడు,

5. అడవి జంతువులన్నీ ఒకచోట గుమి
గూడినప్పుడు, 6.సముద్రాలు రగుల్గొల్ప
బడి నపుడు, 7. ఒక్కోరకమయిన జనులు
ఒకచోట సమీకరించబడినపుడు, 8.
సజీవంగా పాతిపెట్టబడిన చిన్నారి
బాలికను ఉద్దేశించి, 9. 'తాను ఏ పాపం
చేసిందని హతమార్చ బడినట్టు?' అని
ప్రశ్నించబడినప్పుడు, 10. కర్మల
పత్రాలు తెరువబడినప్పుడు, 11.
ఆకాశం తెరుచుకున్నప్పుడు, 12. నరకం
రగిలించబడినప్పుడు, 13. స్వర్గం
సమీపంలోకి తీసుకురాబడినప్పుడు, ...
14 ... అప్పుడు ప్రతి వ్యక్తీ తాను తన
వెంట తెచ్చుకున్నదేమిటో తెలుసు
కుంటాడు.

إِذَا الْعِشَارُ عُطِّلَتْ ﴿٤﴾ وَإِذَا الْوُحُوشُ
حُشِرَتْ ﴿٥﴾ وَإِذَا الْبِحَارُ سُجِّرَتْ ﴿٦﴾
وَإِذَا النُّفُوسُ زُوِّجَتْ ﴿٧﴾ وَإِذَا
الْمَوْءُودَةُ سُئِلَتْ ﴿٨﴾ بِأَيِّ ذَنْبٍ
قُتِلَتْ ﴿٩﴾ وَإِذَا الصُّحُفُ نُشِرَتْ ﴿١٠﴾ وَإِذَا
السَّمَاءُ كُشِطَتْ ﴿١١﴾ وَإِذَا الْجَحِيمُ
سُعِّرَتْ ﴿١٢﴾ وَإِذَا الْجَنَّةُ أُزْلِفَتْ ﴿١٣﴾
عَلِمَتْ نَفْسٌ مَا أَحْضَرَتْ ﴿١٤﴾

---

ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ప్రళయ దృశ్యం చిత్రీకరించబడింది. ప్రళయం వచ్చినప్పుడు ఈ ప్రపంచమంతా అతలాకుతలమైపోతుంది. ఆ సమయంలో మనిషి దిక్కుతోచని స్థితిలో ఉంటాడు. ఆ రోజు సదాచరణ తప్ప మిగిలినవన్నీ తమ బరువు కోల్పోతాయి. ఆనాడు బాధితునికి తనపై దౌర్జన్యం చేసిన వానిపై ప్రతీకారం చేసే హక్కు ఉంటుంది.

15. కనుక అది కాదు– నేను ప్రమాణం
చేస్తున్నాను వెనక్కి జరిగే నక్షత్రాలపై,
16. నడిచే, అదృశ్యమయ్యే గ్రహాలపై,
17. నిష్క్రమిస్తున్నప్పటి రాత్రిపై, 18.
ఆగమనం చేస్తున్నప్పటి ఉదయంపై,
19. నిశ్చయంగా ఇది గౌరవనీయు
డయిన సందేశవాహకుడు తెచ్చిన
వాక్కు. 20. అతను మహాబలశాలి.
సింహాసనాధీశుని సన్నిధిలో ఉన్నత
స్థానం కలవాడు. 21. అతని మాటకు
విలువ ఉంది. అతను విశ్వసనీయుడు.
22. మీ ఈ సహవాసి (ముహమ్మద్)
పిచ్చివాడు కాడు. 23. అతను ఆ

فَلَا أُقْسِمُ بِالْخُنَّسِ ﴿١٥﴾ الْجَوَارِ
الْكُنَّسِ ﴿١٦﴾ وَاللَّيْلِ إِذَا عَسْعَسَ ﴿١٧﴾
وَالصُّبْحِ إِذَا تَنَفَّسَ ﴿١٨﴾ إِنَّهُ لَقَوْلُ
رَسُولٍ كَرِيمٍ ﴿١٩﴾ ذِي قُوَّةٍ عِنْدَ ذِي
الْعَرْشِ مَكِينٍ ﴿٢٠﴾ مُطَاعٍ ثَمَّ
أَمِينٍ ﴿٢١﴾ وَمَا صَاحِبُكُمْ بِمَجْنُونٍ ﴿٢٢﴾ وَ
لَقَدْ رَآهُ بِالْأُفُقِ الْمُبِينِ ﴿٢٣﴾ وَمَا هُوَ

عَلَى الْغَيْبِ بِضَنِينٍ ﴿٢٤﴾ وَمَا هُوَ بِقَوْلِ
شَيْطٰنٍ رَّجِيمٍ ﴿٢٥﴾ فَاَيْنَ تَذْهَبُوْنَ ﴿٢٦﴾
اِنْ هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ﴿٢٧﴾ لِمَنْ
شَآءَ مِنْكُمْ اَنْ يَّسْتَقِيْمَ ﴿٢٨﴾ وَ مَا
تَشَآءُوْنَ اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ رَبُّ
الْعٰلَمِيْنَ ﴿٢٩﴾

దూతను స్పష్టమయిన ఆకాశపు టంచుపై చూశాడు. 24. అతను గుప్త విషయాల పట్ల అత్యాశ గలవాడు కాడు. 25. అది శాపగ్రస్తుడైన షైతాన్ వాక్కు ఎంత మాత్రం కాదు. 26. మరైతే మీరు ఎటుపోతున్నారు? 27. ఇది (ఈ ఖుర్‌ఆన్) లోకవాసులందరికీ హితోప దేశం. 28.మీలో సరైన పంథాలో నడవ దలచిన వానికోసం! 29. లోకేశ్వరుడ యిన అల్లాహ్ తలచుకోనంత వరకూ మీరేమీ తలంచలేరు.

---

భూమండలంపై రేయింబవళ్ళు రావటమైనా, నక్షత్రాలు తమ స్థానం నుండి చలిస్తున్నట్లు మనిషికి అనిపించినా – ఇదంతా భూభ్రమణం కారణంగా జరుగుతోంది. ఈ రకంగా చూసినప్పుడు, ఈ వాక్యాల భావమేమంటే భూమి తన కక్ష్యలో తిరిగే వ్యవస్థ ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అనీ, ఖుర్‌ఆన్ దైవగ్రంథమనీ, అది దైవదూత ద్వారా ప్రవక్త (స)పై అవతరించిందని సాక్ష్యమిస్తోంది.

భూమి తన కక్ష్యలో పరిభ్రమించటం అనేది ఈ జగతిలో అత్యంత అరుదైన, బ్రహ్మాండమైన సంఘటన. ఈ సంఘటన ఒక విధంగా 'మోడల్' వంటిది. దివ్యవాణి (వహీ) విషయాన్ని అవగాహన చేసుకోవటంలో అది మనకు సహాయకారి అవుతుంది. ఓసారి ఊహించుకోండి – భూమి తన కక్ష్యలో తిరుగుతూ అనంతమయిన అంతరిక్షంలో సూర్యునిచుట్టూ ప్రదక్షిణ చేస్తుందంటే దానిని రిమోట్ కంట్రోలర్ వంటి పరికరంతో కంట్రోల్ చేసే వ్యవస్థ ఒకటి ఉందన్నమాట! దైవదూత ద్వారా ఒక మనిషికి– దైవానికి మధ్య సంబంధం ఏర్పడటం కూడా ఈ రకమయిన సంఘటనే. మొదటి సంఘటన ఉపమానం రూపంలో రెండవ దానిని అర్థం చేసుకోవటంలో దోహదకారి అవుతుంది.

## 82. అల్ ఇన్‌ఫితార్
(చీలిపోవటం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا السَّمَآءُ انْفَطَرَتْ ﴿١﴾ وَ اِذَا

1. ఆకాశం చీలిపోయినప్పుడు, 2. నక్షత్రాలు చెల్లాచెదురైపోయినప్పుడు,

3. సముద్రాలు పొంగి పరవళ్లు తొక్కి నప్పుడు, 4. గోరీలు తెరువబడినప్పుడు ... 5. అప్పుడు ప్రతి వ్యక్తీ తాను ముందుకు పంపుకున్నదేమిటో, వెనుక వదలిపెట్టినదేమిటో తెలుసుకుంటాడు. 6. ఓ మానవుడా! ఉదాత్తుడయిన నీ ప్రభువు విషయంలో ఏ వస్తువు నిన్ను మోసంలో పడవేసింది? 7. చూడబోతే నిన్ను పుట్టించినవాడు, నిలువెల్లా నిన్ను తీర్చిదిద్దినవాడు, తగు రీతిలో నిన్ను పొందికగా మలచినవాడు ఆయనే కదయ్యా! 8. ఇంకా ఆయన తాను కోరిన రూపంలో మీ రూపకల్పన చేశాడు. 9. ఎన్నటికీ కాదు ... మీరు తీర్పుదినాన్నే అసత్యమంటూ త్రోసిపుచ్చు తున్నారు. 10. వాస్తవానికి మీపై పర్య వేక్షకులు నియమించబడి ఉన్నారు. 11. గౌరవనీయులయిన లేఖకులు. 12. మీరు చేసేదంతా వారికి తెలుసు. 13. నిశ్చయంగా సదాచార సంపన్నులు సుఖ సౌఖ్యాలలో ఉంటారు. 14. నిశ్చ యంగా పాపాత్ములు నరకంలో ఉంటారు. 15. తీర్పు దినాన వారందులో పడవేయబడతారు. 16. వారు దాని నుండి ఎంతమాత్రం వేరు కాలేరు. 17. తీర్పుదినం గురించి నీకేం తెలుసు? 18. మరి ఆ తీర్పుదినం గురించి నువ్వే మనుకున్నావు? 19. ఆ రోజు ఏ ప్రాణీ మరో ప్రాణికి ఏ విధంగానూ ఉప యుక్తం కాజాలదు. ఆనాటి వ్యవహార మంతా దైవాధీనమై ఉంటుంది.

الْكَوَاكِبُ انْتَثَرَتْ ﴿٢﴾ وَإِذَا الْبِحَارُ
فُجِّرَتْ ﴿٣﴾ وَإِذَا الْقُبُورُ بُعْثِرَتْ ﴿٤﴾
عَلِمَتْ نَفْسٌ مَّا قَدَّمَتْ وَأَخَّرَتْ ﴿٥﴾
يَا أَيُّهَا الْإِنسَانُ مَا غَرَّكَ بِرَبِّكَ
الْكَرِيمِ ﴿٦﴾ الَّذِي خَلَقَكَ فَسَوَّاكَ
فَعَدَلَكَ ﴿٧﴾ فِي أَيِّ صُورَةٍ مَّا شَاءَ
رَكَّبَكَ ﴿٨﴾ كَلَّا بَلْ تُكَذِّبُونَ
بِالدِّينِ ﴿٩﴾ وَإِنَّ عَلَيْكُمْ
لَحَافِظِينَ ﴿١٠﴾ كِرَامًا كَاتِبِينَ ﴿١١﴾
يَعْلَمُونَ مَا تَفْعَلُونَ ﴿١٢﴾ إِنَّ الْأَبْرَارَ
لَفِي نَعِيمٍ ﴿١٣﴾ وَإِنَّ الْفُجَّارَ لَفِي
جَحِيمٍ ﴿١٤﴾ يَصْلَوْنَهَا يَوْمَ الدِّينِ ﴿١٥﴾
وَمَا هُمْ عَنْهَا بِغَائِبِينَ ﴿١٦﴾ وَمَا
أَدْرَاكَ مَا يَوْمُ الدِّينِ ﴿١٧﴾ ثُمَّ مَا
أَدْرَاكَ مَا يَوْمُ الدِّينِ ﴿١٨﴾ يَوْمَ لَا
تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْئًا ۖ وَالْأَمْرُ
يَوْمَئِذٍ لِّلَّهِ ﴿١٩﴾ ع

ఎట్టకేలకు తీర్పుదినం అనేది ఒక రోజు రానున్నదని, అప్పుడు మానవు లందరినీ ఒకచోట సమీకరించి వారి కర్మల ప్రకారం బహుమానం ఇవ్వటమో, శిక్ష విధించటమో జరుగుతుందని ఖుర్ఆన్‌లో తెలియజేయబడింది. ఈ సమాచారం ప్రస్తుత ప్రపంచం పరిస్థితిననుసరించే ఉంది. మానవుని పుట్టుక పరమార్థం కూడా ఇదే. తదనుగుణంగానే మానవుని వాక్కర్మల రికార్డింగ్ ఈ ప్రపంచంలో జరుగు తోంది. (వాక్కర్మల రికార్డింగ్‌కు సంబంధించిన వివరాలు మీ ఈ మిత్రుని పుస్తకం 'మజ్‌హబ్ ఔర్ జదీద్ ఛాలెంజ్" లో చూడవచ్చు.)

## 83. అత్ తత్ఫీఫ్

(కొలతలు, తూనికలలో తగ్గించి ఇచ్చేవారు.)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. కొలతలు, తూనికలలో తగ్గించి ఇచ్చే వారికి మూడుతుంది. 2. వారు జనుల నుండి కొలిచి తీసుకునేటప్పుడేమో పూర్తిగా తీసుకుంటారు. 3. అయితే వారికి కొలిచిగానీ, తూచిగానీ ఇచ్చే టప్పుడు మాత్రం తగ్గించి ఇస్తారు. 4. ఏమిటి, తాము తిరిగి లేపబడనున్నా మన్న ఆలోచన వారికి తట్టడం లేదా? 5. ఒక మహాదినం కొరకు!? 6. ఆ రోజు జనులంతా సకల లోకాల ప్రభువు సమక్షంలో నిలబడి ఉంటారు. 7. ఎంత మాత్రం కాదు ... నిశ్చయంగా పాపా త్ముల కర్మల చిట్టా సిజ్జీన్‌లో ఉంటుంది. 8. సిజ్జీన్ గురించి నువ్వేమనుకున్నావు? 9. అదొక లిఖితపూర్వకమయిన రికార్డు (కార్యాలయం). 10. సత్యాన్ని త్రోసి పుచ్చిన వారికి ఆ రోజు మూడుతుంది. 11. వారు తీర్పుదినాన్ని అసత్యమంటూ త్రోసిపుచ్చుతున్నారు. 12. బరితెగించిన పాపాత్ముడు మాత్రమే దానిని త్రోసి

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

وَيۡلٌ لِّلۡمُطَفِّفِيۡنَۙ ﴿١﴾ الَّذِيۡنَ اِذَا
اكۡتَالُوۡا عَلَى النَّاسِ يَسۡتَوۡفُوۡنَ ﴿٢﴾ وَاِذَا
كَالُوۡهُمۡ اَوْ وَّزَنُوۡهُمۡ يُخۡسِرُوۡنَ ﴿٣﴾ اَلَا
يَظُنُّ اُولٰٓٮِٕكَ اَنَّهُمۡ مَّبۡعُوۡثُوۡنَ ﴿٤﴾
لِيَوۡمٍ عَظِيۡمٍ ﴿٥﴾ يَّوۡمَ يَقُوۡمُ النَّاسُ
لِرَبِّ الۡعٰلَمِيۡنَ ﴿٦﴾ كَلَّاۤ اِنَّ كِتٰبَ
الۡفُجَّارِ لَفِىۡ سِجِّيۡنٍ ﴿٧﴾ وَمَاۤ اَدۡرٰٮكَ
مَا سِجِّيۡنٌ ﴿٨﴾ كِتٰبٌ مَّرۡقُوۡمٌ ﴿٩﴾ وَيۡلٌ
يَّوۡمَٮِٕذٍ لِّلۡمُكَذِّبِيۡنَ ﴿١٠﴾ الَّذِيۡنَ
يُكَذِّبُوۡنَ بِيَوۡمِ الدِّيۡنِ ﴿١١﴾ وَمَا
يُكَذِّبُ بِهٖۤ اِلَّا كُلُّ مُعۡتَدٍ اَثِيۡمٍ ﴿١٢﴾ اِذَا

تُتْلٰى عَلَيْهِ اٰيٰتُنَا قَالَ اَسَاطِيْرُ
الْاَوَّلِيْنَ ۝١٣ كَلَّا بَلْ ۜ رَانَ عَلٰى
قُلُوْبِهِمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝١٤ كَلَّآ
اِنَّهُمْ عَنْ رَّبِّهِمْ يَوْمَئِذٍ
لَّمَحْجُوْبُوْنَ ۝١٥ ثُمَّ اِنَّهُمْ لَصَالُوا
الْجَحِيْمِ ۝١٦ ثُمَّ يُقَالُ هٰذَا الَّذِيْ كُنْتُمْ
بِهٖ تُكَذِّبُوْنَ ۝١٧

పుచ్చుతాడు. 13. వాడికి మా వచనాలను వినిపించినపుడు, 'ఇవి పూర్వీకుల కట్టుకథలే' అంటాడు. 14. ఎన్నటికీ కాదు ... అసలు విషయం ఏమిటంటే వారి హృదయాలపై వారి స్వయం కృతాల తుప్పు పేరుకుపోయింది. 15. కానేకాదు ... పైగా ఆ రోజు వారు తమ ప్రభువు దర్శనభాగ్యానికి నోచుకోని విధంగా – చాటున – ఉంచబడతారు. 16. తరువాత వారు నరకానికి ఆహుతి అవుతారు. 17. 'మీరు అసత్యంగా చిత్రీకరించినది ఇదే' అని వారితో అనబడుతుంది.

---

ప్రతి మనిషీ ఇతరుల నుండి తన హక్కును పూర్తిగా రాబట్టాలనుకుంటాడు. అయితే ఉత్తమ మానవీయ గుణం ఏమిటంటే ఇతరులకు కూడా వారి హక్కును పూర్తిగా ఇవ్వాలి. మనిషి తన కోసం ఇష్టపడేదే ఇతరుల కోసం కూడా ఇష్టపడాలి. తాము పుచ్చుకునేటప్పుడు పూర్తిగా పుచ్చుకుని, ఇతరులకు ఇచ్చే సమయంలో మాత్రం తగ్గించి ఇచ్చేవారు పరలోకంలో నాశనమవుతారు.

తన కొరకు పూర్తిగా వస్తువును వసూలు చేసుకునే వానికి ఎల్లరి హక్కుల గురించి కూడా తప్పక తెలిసి ఉంటుంది. అలాంటప్పుడు అతను ఇతరులకు ఇచ్చే సమయంలో తగ్గించి ఇచ్చాడంటే, ఉద్దేశ్యపూర్వకంగా ఇతరుల హక్కును కొల్లగొట్టాడన్న మాట! పదేపదే ఈ మోసానికి పాల్పడిన వాడిలో ఇతరుల హక్కుల గురించిన భావనే చచ్చిపోతుంది. అతని హృదయంపై అతని దురాగతాల తుప్పు పేరుకు పోతుంది.

كَلَّآ اِنَّ كِتٰبَ الْاَبْرَارِ لَفِيْ عِلِّيِّيْنَ ۝١٨
وَمَآ اَدْرٰىكَ مَا عِلِّيُّوْنَ ۝١٩ كِتٰبٌ
مَّرْقُوْمٌ ۝٢٠ يَّشْهَدُهُ الْمُقَرَّبُوْنَ ۝٢١ اِنَّ
الْاَبْرَارَ لَفِيْ نَعِيْمٍ ۝٢٢ عَلَى الْاَرَآئِكِ
يَنْظُرُوْنَ ۝٢٣ تَعْرِفُ فِيْ وُجُوْهِهِمْ نَضْرَةَ

18. ఎంతమాత్రం కాదు, నిశ్చయంగా సజ్జనుల కర్మల పత్రం 'ఇల్లియ్యీన్' లో ఉంటుంది. 19. 'ఇల్లియ్యీన్' గురించి నువ్వేమనుకున్నావు? 20. అదొక వ్రాతపూర్వకమయిన రిజిస్టరు (కార్యాలయం). 21. అది సన్నిహితులయిన దైవదూతల పర్యవేక్షణలో ఉంటుంది. 22. నిశ్చయంగా సద్వర్తనులు సుఖ సంతోషాలలో ఉంటారు. 23. వారు

النَّعِيمِ ﴿٢٤﴾ يُسْقَوْنَ مِن رَّحِيقٍ
مَّخْتُومٍ ﴿٢٥﴾ خِتَامُهُ مِسْكٌ ۚ وَفِي ذَٰلِكَ
فَلْيَتَنَافَسِ الْمُتَنَافِسُونَ ﴿٢٦﴾ وَمِزَاجُهُ
مِن تَسْنِيمٍ ﴿٢٧﴾ عَيْنًا يَشْرَبُ بِهَا
الْمُقَرَّبُونَ ﴿٢٨﴾ إِنَّ الَّذِينَ أَجْرَمُوا
كَانُوا مِنَ الَّذِينَ آمَنُوا يَضْحَكُونَ ﴿٢٩﴾
وَإِذَا مَرُّوا بِهِمْ يَتَغَامَزُونَ ﴿٣٠﴾ وَإِذَا
انقَلَبُوا إِلَىٰ أَهْلِهِمُ انقَلَبُوا
فَكِهِينَ ﴿٣١﴾ وَإِذَا رَأَوْهُمْ قَالُوا إِنَّ
هَٰؤُلَاءِ لَضَالُّونَ ﴿٣٢﴾ وَمَا أُرْسِلُوا
عَلَيْهِمْ حَافِظِينَ ﴿٣٣﴾ فَالْيَوْمَ الَّذِينَ
آمَنُوا مِنَ الْكُفَّارِ يَضْحَكُونَ ﴿٣٤﴾ عَلَى
الْأَرَائِكِ يَنظُرُونَ ﴿٣٥﴾ هَلْ ثُوِّبَ
الْكُفَّارُ مَا كَانُوا يَفْعَلُونَ ﴿٣٦﴾

ఆసనాలపై దర్జాగా ఆసీనులై పరిసరా
లను వీక్షిస్తూ ఉంటారు. 24.వారి
ముఖార విందాలపై నీవు సుఖసౌఖ్యాల
తాజా దనాన్ని గమనిస్తావు. 25. వారికి
త్రాగటానికి ముఖబంధిత మధుకలశం
సమర్పించబడుతుంది. 26. దానిపై
వేయబడిన ముద్ర (సీలు) కూడా 'ముష్క్'
(కస్తూరి) సువాసనను గుబాళిస్తూ
ఉంటుంది. అది ఎటువంటి వస్తువంటే
దానిని పొందటానికి పోటీపడేవారు
పోటీపడవచ్చు. 27. ఆ మధువులో
'తస్నీం' జలం మిశ్రమం చేయబడి
ఉంటుంది. 28. అదొక విశిష్టమయిన
సరోవరం. దైవసామీప్యం పొందిన
భక్తులు దాని నుండి సేవిస్తారు. 29.
అపరాధ జనులు విశ్వాసుల స్థితిపై నవ్వి
పోయేవారు. 30. వారు (విశ్వాసులు)
తమ సమీపం నుండి సాగిపోతున్న
ప్పుడు, కన్నుగీటి పరస్పరం వెకిలి సైగలు
చేసుకునేవారు. 31. వారు తమ వారి
వద్దకు మరలినప్పుడు కూడా వేళా కోళం
చేస్తూ మరలేవారు. 32. వారు విశ్వాసు
లను చూసినప్పుడు, 'వీళ్లు దారి తప్పిన
వారు' అంటూ ఎద్దేవా చేసేవారు. 33.
నిజానికి వారు వారిపై (విశ్వాసులపై)
రక్షకభటులుగా చేసి పంపబడ లేదు.
34. కనుక ఈ రోజు విశ్వాసులు సత్య
తిరస్కారుల స్థితిపై నవ్వుతారు. 35.
వారు పరుపులపై కూర్చుని (అక్కడ
జరగేదంతా) తిలకిస్తూ ఉంటారు. 36.
సత్యతిరస్కారులకు వారు చేసుకున్న దాని
పూర్తి ప్రతిఫలం లభించింది కదా!

ప్రస్తుత ప్రపంచంలో చాలా మంది ఇతరుల హక్కులను న్యాయంగా ఇచ్చే విషయంలో తీవ్రమయిన ఆకాంక్ష కలిగి ఉండరు. ఎంతసేపటికీ ఇతరుల నుండి తమ హక్కును జుర్రుకోవాలన్న తపన ఒక్కటే వారిలో ఉంటుంది. ఇలాంటి వారు పరలోకంలో దైవానుగ్రహాలకు దూరమైపోతారు. బుద్ధిమంతుల లక్షణం ఏమిటంటే వారు తమకన్నా ఇతరుల హక్కును న్యాయసమ్మతంగా చెల్లించాలని ఆరాటపడతారు. ఇలాంటివారే పరలోకంలో పూర్తిగా దేవుని వరప్రసాదాలకు అర్హులుగా ఖరారవుతారు.

పరలోకం కోసం తన ప్రాపంచిక స్వలాభాలను విస్మరించిన వ్యక్తి పదార్థ పూజారుల దృష్టిలో అల్పుడుగా కనిపిస్తాడు. కాని పరలోకంలో ప్రవేశించినప్పుడు తేటతెల్లమవుతుంది. ప్రపంచంలో అల్పుల క్రింద జమకట్టబడిన వారే బుద్ధిమంతులని!

## 84. అల్ ఇన్‌షిఖాఖ్

(చిట్లటం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఆకాశం చిట్లినప్పుడు, 2. అది తన ప్రభువు ఆజ్ఞను శిరసావహిస్తుంది. దానికి అదే తగినది. 3. భూమి సాగదీయబడినప్పుడు, 4. అది తన లోపలి వస్తువులను బయటపడేసి, ఖాళీ అయిపోతుంది. 5. అది తన ప్రభువు ఆజ్ఞను శిరసావహిస్తుంది. అదే దానికి తగినది. 6. ఓ మానవుడా! నీవు నిరంతర సాధన చేస్తూనే నీ ప్రభువు వైపునకు సాగిపోతున్నావు. కడకు ప్రయాసకు ఓర్చుకుంటూనే ఆయన్ని కలుసుకోబోతున్నావు. 7. కనుక ఎవరి కర్మల పత్రం అతని కుడిచేతికి ఇవ్వబడుతుందో, 8. అతని నుండి సులభమైన లెక్క తీసుకోబడుతుంది. 9. అతను తన పరివారం వైపు సంతోషంతో వస్తాడు. 10. మరెవరి

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
اِذَا السَّمَآءُ انْشَقَّتْ ﴿۱﴾ وَ اَذِنَتْ
لِرَبِّهَا وَ حُقَّتْ ﴿۲﴾ وَاِذَا الْاَرْضُ
مُدَّتْ ﴿۳﴾ وَاَلْقَتْ مَا فِيْهَا وَتَخَلَّتْ ﴿۴﴾
وَ اَذِنَتْ لِرَبِّهَا وَ حُقَّتْ ﴿۵﴾ يٰۤاَيُّهَا
الْاِنْسَانُ اِنَّكَ كَادِحٌ اِلٰى رَبِّكَ كَدْحًا
فَمُلٰقِيْهِ ﴿۶﴾ فَاَمَّا مَنْ اُوْتِيَ كِتٰبَهٗ
بِيَمِيْنِهٖ ﴿۷﴾ فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا
يَّسِيْرًا ﴿۸﴾ وَّ يَنْقَلِبُ اِلٰۤى اَهْلِهٖ
مَسْرُوْرًا ﴿۹﴾ وَ اَمَّا مَنْ اُوْتِيَ كِتٰبَهٗ

కర్మల పత్రం అతని వీపు వెనుక నుండి ఇవ్వబడుతుందో, 11. అతను చావు కోసం అరుస్తాడు. 12. నరకానికి ఆహుతి చేయబడతాడు. 13. ఒకప్పుడు అతను తన వారి మధ్యన ఆనందడోలికల్లో తేలియాడేవాడు. 14. తానెన్నటికీ (దేవుని వద్దకు) మరల్చబడనని భావించేవాడు. 15. అదెట్లా? అతని ప్రభువు అతన్ని గమనిస్తూనే ఉండేవాడు. 16. అది కాదు. నేను సంధ్యారుణిమపై ప్రమాణం చేస్తున్నాను. 17. ఇంకా రాత్రిపై, అది తనలో ఇమిడ్చుకునే వాటిపై, 18. పూర్ణ పరిణతి చెందినప్పటి చంద్రునిపై ప్రమాణం చేస్తున్నాను. 19. మీరు అవశ్యంగా ఒక అవస్థ నుండి మరో అవస్థకు చేరుకోవలసి ఉంటుంది. 20. మరయితే వారికేమయింది? వారెందుకు విశ్వసించటంలేదు? 21. వారి సమక్షంలో ఖుర్‌ఆన్ పారాయణం చేయబడినపుడు, వారెందుకు దేవుని ముందు తలవంచరు? 22. పైగా ఈ సత్యతిరస్కారులు ధిక్కార వైఖరిని అవలంబిస్తున్నారు. 23. వారు కూడబెట్టేదంతా అల్లాహ్‌కు తెలుసు. 24. కనుక వారికి ఒక వ్యధాభరితమయిన శిక్ష గురించి శుభవార్త వినిపించు. 25. అయితే ఎవరు విశ్వసించి, సత్క్రియలాచరిస్తారో, వారికి ఎన్నటికీ అంతంకాని ప్రతిఫలం ఉంది.

وَرَآءَ ظَهْرِهٖ ﴿۱۰﴾ فَسَوْفَ يَدْعُوْا
ثُبُوْرًا ﴿۱۱﴾ وَّيَصْلٰى سَعِيْرًا ﴿۱۲﴾ اِنَّهٗ كَانَ فِيْٓ
اَهْلِهٖ مَسْرُوْرًا ﴿۱۳﴾ اِنَّهٗ ظَنَّ اَنْ لَّنْ
يَّحُوْرَ ﴿۱۴﴾ بَلٰٓى ۚ اِنَّ رَبَّهٗ كَانَ بِهٖ
بَصِيْرًا ﴿۱۵﴾ فَلَآ اُقْسِمُ بِالشَّفَقِ ﴿۱۶﴾
وَالَّيْلِ وَمَا وَسَقَ ﴿۱۷﴾ وَالْقَمَرِ اِذَا
اتَّسَقَ ﴿۱۸﴾ لَتَرْكَبُنَّ طَبَقًا عَنْ طَبَقٍ ﴿۱۹﴾
فَمَا لَهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿۲۰﴾ وَاِذَا قُرِئَ
عَلَيْهِمُ الْقُرْاٰنُ لَا يَسْجُدُوْنَ ﴿۲۱﴾ بَلِ
الَّذِيْنَ كَفَرُوْا يُكَذِّبُوْنَ ﴿۲۲﴾ وَاللّٰهُ
اَعْلَمُ بِمَا يُوْعُوْنَ ﴿۲۳﴾ فَبَشِّرْهُمْ
بِعَذَابٍ اَلِيْمٍ ﴿۲۴﴾ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا
وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ اَجْرٌ غَيْرُ
مَمْنُوْنٍ ﴿۲۵﴾

ప్రళయం గురించి ఇక్కడ చెప్పబడినదంతా మనకు తెలియని లోకానికి సంబంధించిన సమాచారంగా పరిగణించబడుతోంది. అయితే సమాచారాన్ని సత్యమని ధ్రువీకరించే సాక్ష్యాలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు : 1) ప్రస్తుత ప్రపంచం. దీనికి భిన్నమయిన మరో ప్రపంచం ఉనికిలోకి రాగలదన్న విషయానికి ఈ ప్రపంచం చాలు. 2) ఖుర్ఆన్ దైవగ్రంథం అని రుజువు చేసే ఎన్నో అసాధారణమయిన కోణాలు అందులో ఉన్నాయి. (వివరాలకు 'అజ్మతె ఖుర్ఆన్' అనే ఉర్దూ గ్రంథం చదవగలరు).

స్పష్టమయిన ఈ ఆధారాల తర్వాత కూడా ఎవరయితే పరలోకాన్ని విశ్వసించరో, పరలోకం పట్ల నిర్లక్ష్యంతో కూడిన జీవితం గడుపుతారో వారు శిక్షార్హమైన అపరాధానికి ఒడిగడుతున్నారు.

## 85. అల్ బురూజ్
(నక్షత్ర గ్రహరాశి)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. బురుజులు గల ఆకాశం సాక్షిగా! 2.
వాగ్దానం చేయబడిన దినం సాక్షిగా! 3.
చూసేవాని సాక్షిగా! చూడబడిన దాని
సాక్షిగా! 4. కందకం వాళ్ళు నాశన
మయ్యారు. 5. అందులో ఇంధనం
రగిలించబడిన అగ్ని ఉండేది. 6.
అప్పుడు వారు ఆ కందకం వద్ద కూర్చుని
ఉన్నారు. 7. తాము విశ్వాసుల పట్ల
జరుగుతున్న అమానుష కాండను (వేడు
కగా) తిలకించేవారు. 8. విశ్వాసులతో
వారి శత్రుత్వానికి ప్రధాన కారణం;
వారు శక్తిమంతుడు, స్తోత్రనీయుడయిన
అల్లాహ్‌ను విశ్వసించటం తప్ప మరొ
కటి కాదు. 9. భూమ్యాకాశాల సార్వ
భౌమత్వం ఆయనదే. అల్లాహ్ ప్రతి
దానికీ సాక్షిగా ఉన్నాడు. 10. ఎవ

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
وَالسَّمَآءِ ذَاتِ الۡبُرُوۡجِۙ ۝١ وَالۡيَوۡمِ
الۡمَوۡعُوۡدِۙ ۝٢ وَشَاهِدٍ وَّمَشۡهُوۡدٍؕ ۝٣
قُتِلَ اَصۡحٰبُ الۡاُخۡدُوۡدِۙ ۝٤ النَّارِ
ذَاتِ الۡوَقُوۡدِۙ ۝٥ اِذۡ هُمۡ عَلَيۡهَا قُعُوۡدٌۙ ۝٦
وَّهُمۡ عَلٰى مَا يَفۡعَلُوۡنَ بِالۡمُؤۡمِنِيۡنَ
شُهُوۡدٌؕ ۝٧ وَمَا نَقَمُوۡا مِنۡهُمۡ اِلَّاۤ اَنۡ
يُّؤۡمِنُوۡا بِاللّٰهِ الۡعَزِيۡزِ الۡحَمِيۡدِۙ ۝٨
الَّذِىۡ لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ وَ
الۡاَرۡضِؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ

شَهِيْدٌ ۝٩ اِنَّ الَّذِيْنَ فَتَنُوا
الْمُؤْمِنِيْنَ وَ الْمُؤْمِنٰتِ ثُمَّ لَمْ
يَتُوْبُوْا فَلَهُمْ عَذَابُ جَهَنَّمَ وَ لَهُمْ
عَذَابُ الْحَرِيْقِ ۝١٠ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا
وَ عَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۬ؕ ذٰلِكَ الْفَوْزُ
الْكَبِيْرُ ۝١١ اِنَّ بَطْشَ رَبِّكَ
لَشَدِيْدٌ ۝١٢ اِنَّهٗ هُوَ يُبْدِئُ وَ يُعِيْدُ ۝١٣
وَ هُوَ الْغَفُوْرُ الْوَدُوْدُ ۝١٤ ذُو الْعَرْشِ
الْمَجِيْدُ ۝١٥ فَعَّالٌ لِّمَا يُرِيْدُ ۝١٦ هَلْ
اَتٰىكَ حَدِيْثُ الْجُنُوْدِ ۝١٧ فِرْعَوْنَ
وَ ثَمُوْدَ ۝١٨ بَلِ الَّذِيْنَ كَفَرُوْا فِيْ
تَكْذِيْبٍ ۝١٩ وَّ اللّٰهُ مِنْ وَّرَآىِٕهِمْ
مُّحِيْطٌ ۝٢٠ بَلْ هُوَ قُرْاٰنٌ مَّجِيْدٌ ۝٢١ فِيْ
لَوْحٍ مَّحْفُوْظٍ ۝٢٢

రయితే విశ్వసించిన పురుషులను, విశ్వసించిన స్త్రీలను వేధించారో, తరువాత పశ్చాత్తాప పడలేదో –అలాంటి వారికి నరక యాతన ఉంటుంది. దహించేశిక్ష కూడా ఉంటుంది. 11.నిశ్చ యంగా! విశ్వసించి, సత్కార్యాలు చేసినవారికి క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలు ఉన్నాయి. ఇదే గొప్ప సాఫల్యం. 12. నిశ్చయంగా నీ ప్రభువు పట్టు మాగట్టిది. 13. నిశ్చ యంగా ఆయనే ఆరంభిస్తాడు, ఆయనే పునరావృతం చేస్తాడు. 14. ఆయన క్షమాసాగరుడు, ప్రేమమయుడు. 15. మహత్పూర్వకమయిన పాలనా పీఠానికి అధిపతి. 16. కోరిన దానిని చేసితీరే వాడు. 17.ఏమిటి, నీకు ఆ సైనిక పటాలాల సమాచారంగాని అందిందా? 18. ఫిరౌన్, సమూద్ వారి సమా చారం!? 19. కాని ఈ సత్యతిరస్కారులు మాత్రం తమ తమ ధిక్కార వైఖరిపైనే మొండికేశారు. 20. అల్లాహ్ మాత్రం వారిని అన్ని వైపుల నుండీ దిగ్బంధం చేసి ఉన్నాడు. 21. యదార్థానికి అదైతే మహత్తుగల ఖుర్ఆన్. 22. అది సురక్షిత మయిన ఫలకంపై లిఖించబడి ఉంది.

---

అంతిమ తీర్పు వెలువడే దినం ఒకటి రావాలని విశ్వవ్యవస్థ కాంక్షిస్తోంది. ఈ దినపు సమాచారాన్నే ప్రవక్తలు, మహనీయులు ఇస్తూ వచ్చారు. అయినప్పటికీ సత్యాన్ని ఒప్పుకోనివారు, సత్యసందేశ ప్రదాతలకు శత్రువులుగా మారినవారు ముమ్మాటికీ తల బిరుసులే. వారు ఈ లోకంలో అరాచకం సృష్టించారు. దాని దుష్పరిణామం నుండి వారు తప్పించుకోలేరు. కాగా; అన్ని రకాల బాధల్ని, హింసల్ని

భరిస్తూ కూడా సత్యపిలుపుపై 'హాజరయ్యాము' అంటూ సమాధానం పలికినవారు కరుణామయుడైన అల్లాహ్ వద్ద గొప్ప బహుమానం పొందుతారు.

ఆకాశ గ్రంథాలలో అత్యంత సురక్షితమైన గ్రంథం దివ్యఖుర్ఆన్. ఖుర్ఆన్‌కు దేవుని ప్రత్యేక సహాయం, రక్షణ లభించిందనటానికి ఇది ప్రబల తార్కాణం. ప్రళయం వరకూ దాని ఈ విశిష్ఠతను ఎవరూ త్రోసిపుచ్చలేరు.

## 86. అత్ తారిఖ్
(రాత్రివేళ ప్రస్ఫుటమయ్యేది)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఆకాశం సాక్షిగా! రాత్రివేళ ప్రస్ఫుట
మయ్యే దాని సాక్షిగా! 2. రాత్రివేళ
ప్రస్ఫుటమయ్యే దాని గురించి నువ్వే
మనుకున్నావు? 3. అది మెరిసే నక్షత్రం!
4. తనపై ఒక పర్యవేక్షకుడంటూ
లేకుండా ఏ ప్రాణీ లేదు. 5. కాబట్టి
మనిషి, తాను దేంతో పుట్టించబడ్డాడో
కాస్త చూసుకోవాలి. 6. అతను ఉరకలు
వేసే నీటితో పుట్టించబడ్డాడు. 7. అది
వెన్నుముక, రొమ్ము ఎముకల మధ్య
నుండి వెలువడుతుంది. 8. నిశ్చయంగా
ఆయన అతనిని మళ్లీ సృష్టించగలవాడు.
9. ఆ రోజు దాగివున్న విషయాలన్నీ
పరికించబడతాయి. 10. అప్పుడు మనిషి
దగ్గర ఏ బలమూ ఉండదు, ఏ సహాయ
కుడూ ఉండడు. 11. పరిభ్రమించే
ఆకాశం సాక్షిగా! 12. మొలిపించే
భూమి సాక్షిగా! 13. నిశ్చయంగా ఇది
నిర్ణయాత్మకమయిన వాక్కు. 14. ఇదేదో
ఆషామాషీ విషయం కాదు. 15. వారు
తమ ఎత్తుగడలలో నిమగ్నులై ఉన్నారు.
16. నా ఎత్తులు నేను వేసుకుంటు

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
وَالسَّمَآءِ وَالطَّارِقِ ﴿۱﴾ وَمَاۤ اَدۡرٰىكَ
مَا الطَّارِقُ ﴿۲﴾ النَّجۡمُ الثَّاقِبُ ﴿۳﴾ اِنۡ
كُلُّ نَفۡسٍ لَّمَّا عَلَيۡهَا حَافِظٌ ﴿۴﴾ فَلۡيَنۡظُرِ
الۡاِنۡسَانُ مِمَّ خُلِقَ ﴿۵﴾ خُلِقَ مِنۡ مَّآءٍ
دَافِقٍ ﴿۶﴾ يَّخۡرُجُ مِنۡۢ بَيۡنِ الصُّلۡبِ وَ
التَّرَآئِبِ ﴿۷﴾ اِنَّهٗ عَلٰى رَجۡعِهٖ
لَقَادِرٌ ﴿۸﴾ يَوۡمَ تُبۡلَى السَّرَآئِرُ ﴿۹﴾
فَمَا لَهٗ مِنۡ قُوَّةٍ وَّلَا نَاصِرٍ ﴿۱۰﴾ وَالسَّمَآءِ
ذَاتِ الرَّجۡعِ ﴿۱۱﴾ وَالۡاَرۡضِ ذَاتِ
الصَّدۡعِ ﴿۱۲﴾ اِنَّهٗ لَقَوۡلٌ فَصۡلٌ ﴿۱۳﴾ وَّمَا
هُوَ بِالۡهَزۡلِ ﴿۱۴﴾ اِنَّهُمۡ يَكِيۡدُوۡنَ
كَيۡدًا ﴿۱۵﴾ وَّاَكِيۡدُ كَيۡدًا ﴿۱۶﴾ فَمَهِّلِ
الۡكٰفِرِيۡنَ اَمۡهِلۡهُمۡ رُوَيۡدًا ﴿۱۷﴾

న్నాను. 17. కనుక (ఓ ముహమ్మద్!) ఈ సత్యతిరస్కారులకు కాస్త విడుపు ఇవ్వు. కొంతకాలం పాటు వారిని వారి మానాన విడిచిపెట్టు.

---

మానవునిపైన నక్షత్రం ప్రకాశించటం ఉపమానపు భాషలో గుర్తు చేసేదేమిటంటే చూసేవాడొకడు అతన్ని చూస్తున్నాడు. ఆ చూసేవాడు అతని కర్మల్ని నమోదు చేసుకుంటున్నాడు. ఆయన మరణానంతరం మనిషిని తిరిగి లేపుతాడు. అతను చేసిన కర్మలన్నింటి లెక్క తీసుకుంటాడు. ఆ లెక్కల ఘడియ మనిషికి– అతనికివ్వబడిన పరీక్షా గడువుకి మధ్య అంతరంగా మాత్రమే ఉంది. పరీక్షా వ్యవధి ముగియగానే అతనికి ఈనాడు బహుదూరంగా కనిపిస్తున్న ఆ పర్యవసానం కళ్ళెదుటే ఉంటుంది.

## 87. అల్ ఆలా
### (సర్వోన్నతుడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. సర్వోన్నతుడు అయిన నీ ప్రభువు నామ పరిశుద్ధతను కీర్తించు. 2. ఆయనే (సమస్తాన్నీ) సృష్టించాడు. తరువాత (వాటిని) తీర్చిదిద్దాడు. 3. ఆయనే (వాటి లెక్కను) నిర్ధారించాడు. తరువాత మార్గబోధన చేశాడు. 4. ఆయనే పచ్చికను మొలిపించాడు. 5. తరువాత దానిని నల్లని చెత్తాచెదారంగా చేసేశాడు. 6. (ప్రవక్తా!) మేము నిన్ను చదివిస్తాము. తరువాత నీవు దానిని మరువజాలవు. 7. – అల్లాహ్ తలచినది మాత్రం మరువగలవు. నిశ్చయంగా బహిర్గతమై ఉన్నదానినీ, గుప్తంగా ఉన్నదానినీ ఆయన ఎరిగినవాడు. 8. మేము నిన్ను సులభమైన మార్గం వైపు తీసుకునిపోతాము. 9. కాబట్టి నీవు ఉప

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

سَبِّحِ اسْمَ رَبِّكَ الْاَعْلَى ۙ﴿۱﴾ الَّذِىْ
خَلَقَ فَسَوّٰى ﴿۲﴾ وَالَّذِىْ قَدَّرَ
فَهَدٰى ﴿۳﴾ وَالَّذِىْٓ اَخْرَجَ الْمَرْعٰى ﴿۴﴾
فَجَعَلَهٗ غُثَآءً اَحْوٰى ﴿۵﴾ سَنُقْرِئُكَ فَلَا
تَنْسٰٓى ۙ﴿۶﴾ اِلَّا مَا شَآءَ اللّٰهُ ؕ اِنَّهٗ يَعْلَمُ
الْجَهْرَ وَمَا يَخْفٰى ﴿۷﴾ وَنُيَسِّرُكَ
لِلْيُسْرٰى ﴿۸﴾ فَذَكِّرْ اِنْ نَّفَعَتِ
الذِّكْرٰى ﴿۹﴾ سَيَذَّكَّرُ مَنْ يَّخْشٰى ۙ﴿۱۰﴾
وَيَتَجَنَّبُهَا الْاَشْقَى ۙ﴿۱۱﴾ الَّذِىْ يَصْلَى

النَّارَ الْكُبْرٰى ﴿۱۲﴾ ثُمَّ لَا يَمُوْتُ فِيْهَا وَلَا
يَحْيٰى ﴿۱۳﴾ قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى ﴿۱۴﴾ وَ
ذَكَرَ اسْمَ رَبِّهٖ فَصَلّٰى ﴿۱۵﴾ بَلْ تُؤْثِرُوْنَ
الْحَيٰوةَ الدُّنْيَا ﴿۱۶﴾ وَ الْاٰخِرَةُ خَيْرٌ وَّ
اَبْقٰى ﴿۱۷﴾ اِنَّ هٰذَا لَفِى الصُّحُفِ
الْاُوْلٰى ﴿۱۸﴾ صُحُفِ اِبْرٰهِيْمَ وَمُوْسٰى ﴿۱۹﴾

దేశం లాభదాయకమనుకుంటే ఉపదేశిస్తూ ఉండు. 10. భయము (భక్తి) ఉన్నవాడు తప్పక ఉపదేశాన్ని గ్రహిస్తాడు. 11. దౌర్భాగ్యుడు మాత్రమే దాని పట్ల అలక్ష్యంగా వ్యవహరిస్తాడు. 12. వాడు మహాతీవ్రమయిన అగ్నికి ఆహుతి అవుతాడు. 13. వాడందులో చావడు, బ్రతకడు. 14. తనను పరిశుద్ధపరచుకున్న వ్యక్తి సాఫల్యం పొందాడు. 15. అతను తన ప్రభువు నామాన్ని స్మరించాడు, నమాజు చేశాడు. 16. కాని మీరు మాత్రం ఈ ప్రాపంచిక జీవితానికే పెద్దపీట వేస్తున్నారు. 17. నిజానికి పరలోకం ఎంతో మేలైనది, ఎప్పటికీ మిగిలి ఉండేది. 18. ఈ విషయమే పూర్వప్రతులలోనూ ఉంది. 19. ఇబ్రాహీమ్, మూసాల మూలప్రతులలో!

---

మానవ సృష్టి, విశ్వసృష్టి ఓ పటిష్టమయిన ప్రణాళికననుసరించి జరిగింది. ఈ ప్రణాళిక వాంఛించేదేమిటంటే ఈ సృష్టి వెనుక ఓ లక్ష్యం ఉంది. ఈ లక్ష్యమే వహీ (దైవవాణి) ద్వారా మానవునికి విపులీకరించటం జరిగింది. అయితే తనలో ఆలోచించే, విషయాన్ని అర్థం చేసుకునే గుణం ఉన్నవాడే ఈ వహీ (దివ్యవాణి) ద్వారా హితబోధను గ్రహిస్తాడు. ఇలాంటివారు దేవుని శాశ్వత అనుగ్రహ భాగ్యాలలో ప్రవేశింపబడతారు. మరెవరి తల బిరుసుతనం వారి హితోపదేశానికి అడ్డంకిగా తయారవుతుందో, అలాంటివారికి శాశ్వతమైన నరకయాతనే గతి.

## 88. అల్ ఘాషియహ్
(అలుముకునే ఆపద)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

هَلْ اَتٰىكَ حَدِيْثُ الْغَاشِيَةِ ﴿۱﴾
وُجُوْهٌ يَّوْمَئِذٍ خَاشِعَةٌ ﴿۲﴾ عَامِلَةٌ

1. ఏమిటి, అలుముకునే ఆపద గురించిన సమాచారం నీకు చేరిందా? 2. కొన్ని ముఖాలు ఆ రోజు అవమాన

భారంతో కృంగిపోయి ఉంటాయి. 3. శ్రమించి అలసిపోయి ఉంటాయి. 4. వారు దహించివేసే అగ్నిలో పడతారు. 5. సలసల కాగే చెలమ నుండి వారికి త్రాగు నీరు ఇవ్వబడుతుంది. 6. వారికి తినటానికి ముళ్ల వృక్షం తప్ప మరో ఆహారం ఉండదు. 7. అది లావెక్కించదు, వారి ఆకలినీ తీర్చదు. 8.కొన్ని ముఖాలు ఆ రోజు ఉల్లాసభరితంగా ఉంటాయి. 9. తమ సముపార్జనపై సంతోషపడు తుంటాయి. 10. ఉన్నతమయిన (స్వర్గ) వనంలో! 11.అందులో వారు అపసవ్య మయిన మాటలేమీ వినరు. 12. అందులో గలగల పారే సెలయేరు లుంటాయి. 13. ఎత్తయిన ఆసనాలు వేయబడి ఉంటాయి. 14.వారి ముందు తీర్చిదిద్దినట్లుగా మధుపాత్రలు ఉంటాయి. 15. మరెంతో చక్కగా వేయబడిన పరుపులు. 16. అన్ని వైపులా పరచబడిన తివాచీలు ఉంటాయి. 17. ఏమిటి, ఒంటెలు ఎలా సృష్టించబడ్డాయో వారు గమనించటం లేదా? 18. ఆకాశం ఎలా పైకి ఎత్తబడిందో వారు వీక్షించటం లేదా? 19. పర్వతాలు ఎలా నిలబెట్ట బడ్డాయో వారు చూడటం లేదా? 20. భూమి ఎలా పరచబడిందో వారు గమ నించటం లేదా? 21. కనుక (ఓ ప్రవక్తా!) నీవు మాత్రం బోధపరుస్తూ ఉండు. నీవు బోధపరచే వాడవు మాత్రమే. 22. నీవు వారిపై కాపలా దారు కావు. 23. కాని ఎవడయితే విముఖుడై, తిరస్కారానికి పాల్పడతాడో,

نَّاصِبَةٌ ۙ تَصْلٰى نَارًا حَامِيَةً ۙ
تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ؕ لَيْسَ لَهُمْ
طَعَامٌ اِلَّا مِنْ ضَرِيْعٍ ۙ لَّا يُسْمِنُ وَلَا
يُغْنِىْ مِنْ جُوْعٍ ؕ وُجُوْهٌ يَّوْمَئِذٍ
نَّاعِمَةٌ ۙ لِّسَعْيِهَا رَاضِيَةٌ ۙ فِىْ جَنَّةٍ
عَالِيَةٍ ۙ لَّا تَسْمَعُ فِيْهَا لَاغِيَةً ؕ
فِيْهَا عَيْنٌ جَارِيَةٌ ۘ فِيْهَا سُرُرٌ
مَّرْفُوْعَةٌ ۙ وَّاَكْوَابٌ مَّوْضُوْعَةٌ ۙ وَّ
نَمَارِقُ مَصْفُوْفَةٌ ۙ وَّ زَرَابِىُّ
مَبْثُوْثَةٌ ؕ اَفَلَا يَنْظُرُوْنَ اِلَى الْاِبِلِ
كَيْفَ خُلِقَتْ ۗ وَاِلَى السَّمَآءِ كَيْفَ
رُفِعَتْ ۗ وَاِلَى الْجِبَالِ كَيْفَ
نُصِبَتْ ۗ وَاِلَى الْاَرْضِ كَيْفَ
سُطِحَتْ ۗ فَذَكِّرْ ۗ اِنَّمَآ اَنْتَ
مُذَكِّرٌ ؕ لَسْتَ عَلَيْهِمْ بِمُصَيْطِرٍ ۙ
اِلَّا مَنْ تَوَلّٰى وَكَفَرَ ۙ فَيُعَذِّبُهُ اللّٰهُ
الْعَذَابَ الْاَكْبَرَ ؕ اِنَّ اِلَيْنَآ
اِيَابَهُمْ ۙ ثُمَّ اِنَّ عَلَيْنَا حِسَابَهُمْ

24. అతనికి అల్లాహ్ చాలా పెద్ద శిక్ష విధిస్తాడు. 25.వారు మరలి రావలసి నది మాత్రం మా వైపునకే. 26. వారి నుండి లెక్క తీసుకునే బాధ్యత కూడా మాదే.

---

ఒంటెలాంటి విచిత్ర జంతువు తనకు విధేయత చూపుతూ, విశ్వాసపాత్రతతో ఉండటం మనిషి చూస్తున్నాడు. ఆకాశం సకల ఔన్నత్యాలు కలిగి ఉండి కూడా మనిషికి ఉపయుక్తంగా ఉంది. ఈ భూమి మన కృషి ఏమీ లేకుండానే మనకు అత్యంత సానుకూలంగా, నివాసయోగ్యంగా ఉంది. ఈ సంఘటనలు ఆలోచించే వానికి దైవాన్ని, పరలోకాన్ని జ్ఞప్తికి తెస్తున్నాయి. ఎవరయితే ఈ ప్రాపంచిక వ్యవస్థ ద్వారా హితబోధను గ్రహిస్తారో, వారు దేవుని శాశ్వత అనుగ్రహాలకు పాత్రులవుతారు. మరెవరయితే పరధ్యానంలో పడి ఉన్నారో, నిర్లక్ష్యంగా ప్రవర్తించారో, వారు ఈ అనుగ్రహభాగ్యాలకు యోగ్యులం కామని నిరూపించుకుంటున్నారన్నమాట!

## 89. అల్ ఫజ్ర్
(ఉషోదయం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఉషోదయం సాక్షిగా! 2. పది రాత్రుల సాక్షిగా! 3. సరి బేసీల సాక్షిగా! 4. గడచిపోతున్నప్పటి రాత్రి సాక్షిగా! 5. ఏమి, విజ్ఞులయిన వారికి ఇవి చాలి నన్ని ప్రమాణాలు కావా? 6. నీ ప్రభువు ఆద్ వారిపట్ల ఎలా వ్యవహరించాడో నీవు చూడలేదా? 7. స్తంభాల వారైన ఇరము పట్ల? 8. అలాంటి వారు రాజ్యాలలో అసలెక్కడా సృష్టించబడ లేదు. 9. లోయలలో పెద్ద పెద్ద బండ రాళ్ళను చెక్కిన సమూద్ వారి పట్ల (జరి గిన వ్యవహారమేమిటో నీవు గమనించ లేదా)? 10. మేకులవాడైన ఫిరౌన్ పట్ల (జరిగిందేమిటి)? 11. వారంతా రాజ్యా

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝
وَالۡفَجۡرِ ۝١ وَلَيَالٍ عَشۡرٍ ۝٢ وَّالشَّفۡعِ
وَالۡوَتۡرِ ۝٣ وَالَّيۡلِ اِذَا يَسۡرِ ۝٤ هَلۡ فِىۡ
ذٰلِكَ قَسَمٌ لِّذِىۡ حِجۡرٍ ۝٥ اَلَمۡ تَرَ كَيۡفَ
فَعَلَ رَبُّكَ بِعَادٍ ۝٦ اِرَمَ ذَاتِ
الۡعِمَادِ ۝٧ الَّتِىۡ لَمۡ يُخۡلَقۡ مِثۡلُهَا فِى
الۡبِلَادِ ۝٨ وَثَمُوۡدَ الَّذِيۡنَ جَابُوا
الصَّخۡرَ بِالۡوَادِ ۝٩ وَفِرۡعَوۡنَ ذِى
الۡاَوۡتَادِ ۝١٠ الَّذِيۡنَ طَغَوۡا فِى الۡبِلَادِ ۝١١

లలో చెలరేగి పోయినవాళ్ళే. 12.
వాటిలో వారు తీవ్ర విధ్వంసం సృష్టిం
చారు. 13. అందువల్ల నీ ప్రభువు
వారిపై శిక్షా కొరడాను ఝుళిపించాడు.
14. నిశ్చయంగా నీ ప్రభువు మాటేసి
ఉన్నాడు. 15. మనిషి నైజం ఎటువంటి
దంటే, అతని ప్రభువు అతనిని పరీక్షించ
టానికి అతనికి గౌరవాన్ని, సుఖసౌఖ్యా
లను ప్రసాదించినపుడు, 'నా ప్రభువు
నన్ను ఘనంగా సత్కరించాడు' అని
(సగర్వంగా) చెప్పుకుంటాడు. 16.
అతనిని (మరోవిధంగా) పరీక్షించటానికి
అతని జీవనోపాధిని తగ్గించినపుడు, 'నా
ప్రభువే నన్ను పరాభవానికి లోనుచేశాడు'
అని (నిష్ఠూరంగా) అంటాడు. 17.
ఎంతమాత్రం కాదు ...మీరసలు
అనాథను ఆదరించరు. 18. మీరు
నిరుపేదకు అన్నం పెట్టమని కనీసం
ఒండొకరిని పురికొల్పుకోరు. 19. పైగా
మీరు వారసత్వ సొమ్మునంతా ప్రోగుచేసి
స్వాహా చేస్తారు. 20. పైగా మీరు ధనాన్ని
పిచ్చిగా ప్రేమిస్తున్నారు. 21. ఎంత
మాత్రం కాదు ... భూమి దంచి తుత్తు
నియలుగా చేయబడినప్పుడు, 22.
వరుస తీరి ఉన్న దైవదూతలతో సహా నీ
ప్రభువు ఏతెంచినపుడు, 23. ఆ రోజు
నరకం (దగ్గరకు) తీసుకురాబడుతుంది.
ఆ రోజు మనిషికి వాస్తవం అర్థమవు
తుంది. కాని అప్పుడు అర్థం అయి ఉప
యోగం ఏమిటి? 24. అతనిలా
అంటాడు: 'అయ్యో! నేను నా జీవిత
కాలంలో ఏదన్నా ముందుకు పంపుకుని

فَأَكْثَرُوا فِيهَا الْفَسَادَ ﴿١٢﴾ فَصَبَّ عَلَيْهِمْ
رَبُّكَ سَوْطَ عَذَابٍ ﴿١٣﴾ إِنَّ رَبَّكَ
لَبِالْمِرْصَادِ ﴿١٤﴾ فَأَمَّا الْإِنْسَانُ إِذَا مَا
ابْتَلَاهُ رَبُّهُ فَأَكْرَمَهُ وَنَعَّمَهُ فَيَقُولُ
رَبِّي أَكْرَمَنِ ﴿١٥﴾ وَأَمَّا إِذَا مَا ابْتَلَاهُ
فَقَدَرَ عَلَيْهِ رِزْقَهُ فَيَقُولُ رَبِّي
أَهَانَنِ ﴿١٦﴾ كَلَّا بَلْ لَا تُكْرِمُونَ
الْيَتِيمَ ﴿١٧﴾ وَلَا تَحَاضُّونَ عَلَىٰ طَعَامِ
الْمِسْكِينِ ﴿١٨﴾ وَتَأْكُلُونَ التُّرَاثَ أَكْلًا
لَمًّا ﴿١٩﴾ وَتُحِبُّونَ الْمَالَ حُبًّا جَمًّا ﴿٢٠﴾
كَلَّا إِذَا دُكَّتِ الْأَرْضُ دَكًّا دَكًّا ﴿٢١﴾ وَ
جَاءَ رَبُّكَ وَالْمَلَكُ صَفًّا صَفًّا ﴿٢٢﴾
وَجِيءَ يَوْمَئِذٍ بِجَهَنَّمَ يَوْمَئِذٍ
يَتَذَكَّرُ الْإِنْسَانُ وَأَنَّىٰ لَهُ
الذِّكْرَىٰ ﴿٢٣﴾ يَقُولُ يَا لَيْتَنِي قَدَّمْتُ
لِحَيَاتِي ﴿٢٤﴾ فَيَوْمَئِذٍ لَا يُعَذِّبُ عَذَابَهُ
أَحَدٌ ﴿٢٥﴾ وَلَا يُوثِقُ وَثَاقَهُ أَحَدٌ ﴿٢٦﴾
يَا أَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ﴿٢٧﴾ ارْجِعِي

ఉంటే ఎంత బాగుండేది!?' 25. ఆ రోజు అల్లాహ్ శిక్షించినట్లుగా శిక్షించే వాడెవడూ ఉండడు. 26. ఆయన బంధించినట్లుగా బంధించేవాడెవడూ ఉండడు. 27. 'నెమ్మదించిన ఓ మనసా! 28. నీ ప్రభువు వైపునకు పద. నీవు ఆయన యెడల సంతోషించావు. ఆయన నీ పట్ల ప్రసన్నుడయ్యాడు. 29. నా దాసులలో చేరిపో. 30. నా స్వర్గంలో ప్రవేశించు.'

إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ﴿٢٨﴾ فَادْخُلِي
فِي عِبَادِي ﴿٢٩﴾ وَادْخُلِي جَنَّتِي ﴿٣٠﴾ ع

---

ఇహలోకంలో మనిషికి రెండు రకాల స్థితిగతులు ఎదురవుతాయి. ఒక్కోసారి పొందటం, ఒక్కోసారి పోగొట్టుకోవటం (కోల్పోవటం). ఈ రెండు పరిస్థితులు కూడా పరీక్షించే నిమిత్తమే. మనిషి ఏ స్థితిలో ఎలా స్పందిస్తాడో దేవుడు పరికిస్తున్నాడు. తనకు ప్రాప్తించినప్పుడు మిడిసిపడుతూ, గర్వాహంకారం ప్రదర్శిస్తూ, తన దగ్గర ఉన్నది లాక్కోబడినప్పుడు అసంతృప్తితో నిందలు నిష్ఠూరాలకు దిగే వ్యక్తి పరీక్షలో ఘోరంగా విఫలుడయ్యాడు.

మరో వ్యక్తి పరిస్థితి దానికి భిన్నంగా ఉంటుంది. తనకేదయినా ప్రాప్తించినప్పుడు దైవసన్నిధిలో కృతజ్ఞతాభావంతో ప్రణమిల్లుతాడు.తన దగ్గర ఉన్న భాగ్యాలను లాక్కున్నప్పుడు దైవ సన్నిధిలో సాష్టాంగపడి తన అశక్తతను, నిస్సహాయస్థితిని అంగీకరిస్తాడు. ఈ రెండవ రకం మనిషినే **'నఫ్సుల్ ముత్మయిన్న'** (సంతృప్తి చెందిన మనసు)గా అభివర్ణించటం జరిగింది.

జగతిలోని దైవ నిదర్శనాలను నిరంతరం నిశిత దృష్టితో వీక్షించి, వాటిపై చింతన చేసే వ్యక్తి మనసు మాత్రమే నెమ్మదిస్తుంది. అతను చారిత్రక సంఘటనల నుండి గుణపాఠం నేర్చుకుంటూ ఉంటాడు. అతడు తన స్వప్రయోజనాలకు– సత్యానికి మధ్య వ్యాఘాతం ఏర్పడినప్పుడు స్వప్రయోజనాలను ప్రక్కనబెట్టి సత్యాన్ని స్వీకరిస్తాడు. ఒకసారి సత్యాన్ని స్వీకరించిన మీదట ఎన్నటికీ దానిని విడనాడడు– దానికోసం తనను ఎంతగా అణగార్చుకోవలసి వచ్చినా సరే! తన జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురయినాసరే! 'నఫ్సుల్ ముత్మయిన్న' స్థాయికి ఎదగాలంటే ఈ మార్గంలో నికార్సుగా నెగ్గుకు రావలసిందే.

# 90. అల్ బలద్
(పురము)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. లేదు...నేను ఈ పురముపై ప్రమాణం చేస్తున్నాను. 2. (ప్రవక్తా!) నీవు ఈ పురములో నివసిస్తున్నావు. 3. తండ్రి మీద ఒట్టు. అతని సంతానం మీద ఒట్టు. 4. మేము మనిషిని కష్టపడేవాడు గానే పుట్టించాము. 5. ఏమిటి, తనపై ఎవరి నియంత్రణా లేదని అతను తల పోస్తున్నాడా? 6. 'నేనెంతో ధనాన్ని ధార బోశాన'ని అతనంటున్నాడు. 7. ఏమిటి, తనను ఎవరూ చూడటం లేదని అతనను కుంటున్నాడా? 8. మేమతనికి రెండు కళ్ళను ఇవ్వలేదా? 9. ఒక నాలుకను, రెండు పెదవులను (ప్రసాదించలేదా?) 10. ఇంకా మేమతనికి రెండు మార్గాలను చూపించాము. 11. కాని అతను కఠిన మయిన కొండను ఎక్కలేదు. 12. కఠిన మయిన కొండ గురించి నువ్వేమను కున్నావు? 13. మెడను విడిపించటం (ఒక బానిసకు బానిసత్వం నుండి స్వేచ్ఛను ప్రసాదించటం)! 14. లేదా ఆకలిగొన్ననాడు అన్నంపెట్టడం -15. సమీప బంధువు అయిన అనాథకు. 16. లేదా మట్టి కొట్టుకుని ఉన్న అగత్యపరు నికి! 17.ఆ తరువాత అతను విశ్వసించిన వాడై, పరస్పరం సహనబోధ, కనికరం గురించి తాకీదు చేసుకునే వారిలో చేరిన వాడై ఉండాలి. 18. ఇలాంటివారే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لَآ اُقْسِمُ بِهٰذَا الْبَلَدِ ﴿۱﴾ وَاَنْتَ حِلٌّۢ
بِهٰذَا الْبَلَدِ ﴿۲﴾ وَوَالِدٍ وَّمَا وَلَدَ ﴿۳﴾
لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ فِيْ كَبَدٍ ﴿۴﴾
اَيَحْسَبُ اَنْ لَّنْ يَّقْدِرَ عَلَيْهِ اَحَدٌ ﴿۵﴾
يَقُوْلُ اَهْلَكْتُ مَالًا لُّبَدًا ﴿۶﴾ اَيَحْسَبُ
اَنْ لَّمْ يَرَهٗۤ اَحَدٌ ﴿۷﴾ اَلَمْ نَجْعَلْ لَّهٗ
عَيْنَيْنِ ﴿۸﴾ وَلِسَانًا وَّشَفَتَيْنِ ﴿۹﴾ وَ
هَدَيْنٰهُ النَّجْدَيْنِ ﴿۱۰﴾ فَلَا اقْتَحَمَ
الْعَقَبَةَ ﴿۱۱﴾ وَمَاۤ اَدْرٰىكَ مَا الْعَقَبَةُ ﴿۱۲﴾
فَكُّ رَقَبَةٍ ﴿۱۳﴾ اَوْ اِطْعٰمٌ فِيْ يَوْمٍ ذِيْ
مَسْغَبَةٍ ﴿۱۴﴾ يَّتِيْمًا ذَا مَقْرَبَةٍ ﴿۱۵﴾ اَوْ
مِسْكِيْنًا ذَا مَتْرَبَةٍ ﴿۱۶﴾ ثُمَّ كَانَ مِنَ
الَّذِيْنَ اٰمَنُوْا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَ
تَوَاصَوْا بِالْمَرْحَمَةِ ﴿۱۷﴾ اُولٰٓئِكَ اَصْحٰبُ
الْمَيْمَنَةِ ﴿۱۸﴾ وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِنَا هُمْ

اَصْحٰبُ الْمَشْـَٔمَةِ ﴿١٩﴾ عَلَيْهِمْ نَارٌ
مُّؤْصَدَةٌ ﴿٢٠﴾

సౌభాగ్యవంతులు. 19. ఇకపోతే మా సూచనలను త్రోసిపుచ్చినవారు; వారే దౌర్భాగ్యులు. 20. వారిపై అగ్ని (అన్ని వైపుల నుండీ) క్రమ్ముకుని ఉంటుంది.

---

మనిషి ఎట్టి పరిస్థితిలోనూ తనను కష్టాల నుండి విముక్తుణ్ణి చేసుకోలేడు. దీనిని బట్టి విదితమయ్యేదేమిటంటే మానవుడు ఒకానొక శక్తిమంతుని నియంత్రణలో ఉన్నాడు. అదే విధంగా మానవుని కళ్లు చెప్పేదేమిటంటే అతనిపైన ఓ నిఘా ఉంది. అనుక్షణం అది అతనిని కనిపెట్టుకుని ఉంది. అలాగే మానవుని మాట్లాడేశక్తి సూచించేదేమిటంటే అతనికి మాట్లాడటం నేర్పిన ఒకానొక శక్తి మంతుడున్నాడు. ఆయనే అతనికి మార్గ నిర్దేశం చేశాడు. నిజభావంలో మానవుడు గనక తన్ను తాను తెలుసుకోగలిగితే, అతను నిశ్చయంగా దైవాన్ని కూడా తెలుసుకుంటాడు.

దేవుడు మనిషికి రెండు రకాల గుట్టలపైకి ఎక్కే ఆజ్ఞ ఇచ్చాడు. ఒకటి : సాటి మానవుని యెడల న్యాయబద్ధమైన వ్యవహరణ; అవసరానికి సాటి మనుషులను ఆదుకోవటం. రెండు: అల్లాహ్‌పై విశ్వాసం. ఈ విశ్వాసం గనక మానవ మనో భూమిలో గట్టిగా నాటుకుంటే, అది కేవలం అతని వ్యక్తిగతానికి పరిమితం అవదు. పైగా అది విస్తరిస్తుంది. మనిషి తాను ఏ సత్యామృతాన్ని ఆస్వాదించాడో ఆ మధురిమను నలుగురికీ పంచి పెడతాడు.

## 91. అష్ షమ్స్
(సూర్యుడు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالشَّمْسِ وَضُحٰهَا ﴿١﴾ وَالْقَمَرِ اِذَا
تَلٰهَا ﴿٢﴾ وَالنَّهَارِ اِذَا جَلّٰهَا ﴿٣﴾ وَ
الَّيْلِ اِذَا يَغْشٰهَا ﴿٤﴾ وَالسَّمَآءِ وَمَا
بَنٰهَا ﴿٥﴾ وَالْاَرْضِ وَمَا طَحٰهَا ﴿٦﴾ وَ
نَفْسٍ وَّمَا سَوّٰهَا ﴿٧﴾ فَاَلْهَمَهَا فُجُوْرَهَا

1. సూర్యుని సాక్షిగా! పొద్దెక్కుతున్నప్పటి ఎండసాక్షిగా! 2. సూర్యుణ్ణి వెంబడిస్తున్నప్పటి చంద్రుని సాక్షిగా! 3. దేదీప్యమానం చేసినప్పటి పగటి సాక్షిగా! 4. దానిని ఆవరించినప్పటి రాత్రి సాక్షిగా! 5. ఆకాశం సాక్షిగా! దాని అపురూప నిర్మాణం సాక్షిగా! 6. భూమి సాక్షిగా! దానిని విస్తరింపజేసిన వాని సాక్షిగా! 7. ఆత్మ సాక్షిగా! దానిని సంస్కరించిన వాని సాక్షిగా! 8. మరి ఆయనే దానికి

وَتَقْوٰىهَا ۝٨ قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ۝٩
وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا ۝١٠ كَذَّبَتْ
ثَمُوْدُ بِطَغْوٰىهَآ ۝١١ اِذِ انْۢبَعَثَ
اَشْقٰىهَا ۝١٢ فَقَالَ لَهُمْ رَسُوْلُ اللّٰهِ
نَاقَةَ اللّٰهِ وَسُقْيٰهَا ۝١٣ فَكَذَّبُوْهُ
فَعَقَرُوْهَا ۝ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُمْ
بِذَنْۢبِهِمْ فَسَوّٰىهَا ۝١٤ وَلَا يَخَافُ عُقْبٰهَا ۝١٥ ع

చెడును పరికించే విచక్షణా జ్ఞానాన్ని, దానినుండి తనను కాపాడుకునే అంతః ప్రేరణనూ నూరిపోశాడు. 9. దానిని (తన ఆత్మను) పరిశుద్ధపరచుకున్నవాడు సాఫల్యం పొందాడు. 10. దానిని కలుషితం చేసినవాడు విఫలుడయ్యాడు. 11. సమూద్ (జాతి) వారు తమ తల బిరుసు తనంవల్ల సత్యాన్ని నిరాక రించారు. 12. వారిలోని ఒక పరమ దౌర్భాగ్యుడు దురుద్దేశంతో నిలబడి నప్పుడు, 13. దైవప్రవక్త (సాలిహ్), 'ఇది దేవుని సూచనగా ఉన్న ఆడ ఒంటె. కాబట్టి దాని వంతు నీరు విషయంలో జాగ్రత్త!' అన్నాడు. 14. కాని వారు అతని మాటను త్రోసి రాజని, ఆ ఆడ ఒంటెను చంపేశారు. అందువల్ల, వారి ప్రభువు–వారి దురాగతాల మూలంగా– వారిపై విపత్తును పంపి వారందరినీ తుదముట్టించాడు. 15. పరిణామ స్వరూపం గురించి ఆయన ఎంతమాత్రం భయపడడు.

---

మానవ మార్గదర్శకత్వం కొరకు అల్లాహ్ ముక్కోణపు ఏర్పాటు చేశాడు. ఒకవైపు విశ్వమండలం ఏ విధంగా నిర్మించబడిందంటే అది దైవేచ్ఛను అనునిత్యం క్రియాత్మకంగా చాటి చెబుతోంది. మరోవైపు మానవునిలో మంచీ చెడులను తెలుసుకునే అంతఃచైతన్యం పొందు పరచబడింది. ఇంకోవైపు ప్రవక్తల ద్వారా సత్యాసత్యాలను, న్యాయాన్యాయాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధపరచటం జరిగింది. ఆ తరువాత కూడా ఎవరయినా సన్మార్గానికి రాకపోతే వారు ఖచ్చితంగా అన్యాయపరులే.

హజ్రత్ సాలెహ్ (అలైహిస్సలాం) గారి ఆడ ఒంటె దేవుని సూచన. ఒక విధంగా చెప్పాలంటే అది హక్కుదారుని హక్కు ఇవ్వండి, ఆ హక్కు దారుడు బల హీనుడు, అగత్యపరుడైనంత మాత్రాన అతన్ని విస్మరించకండి అన్న దానికి సంకేతం! పైకి అది 'ఒంటె' మాత్రమే. కాని అది జనుల స్వభావాన్ని పరికించడానికి నియుక్తమైన దైవసూచన అయి ఉండవచ్చు!

# 92. అల్ లైల్
(రాత్రి)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అలుముకున్నప్పటి రాత్రి సాక్షిగా! 2.
ప్రకాశమానమైనప్పటి పగటి సాక్షిగా!
3. ఆయన సృష్టించిన ఆడ-మగల
సాక్షిగా! 4. (ఓ మానవుడా!) నీ కృషి
వైవిధ్యంతో కూడుకున్నది. 5. కనుక
ఎవడయితే (దైవమార్గంలో) ఇచ్చాడో,
భయభక్తులను పుణికిపుచ్చుకున్నాడో, 6.
మంచిని నిజమని ధ్రువపరిచాడో, 7.
అతనికి మేము సులభమార్గాన సాగి
పోయేలా సౌలభ్యాలను సమకూర్చు
తాము. 8. మరెవడయితే పిసినారిగా
ప్రవర్తించాడో, నిర్లక్ష్య ధోరణిని కనబరి
చాడో, 9. మంచిని తృణీకరించాడో,
10. అతనికి మేము కఠిన మార్గాన
పోయేలా అవకాశాలు కల్పిస్తాము.
11. గోతిలో పడినప్పుడు అతని ధనం
అతనికి ఏ విధంగానూ ఉపయోగ
పడదు. 12. నిశ్చయంగా మార్గదర్శ
కత్వం వహించే బాధ్యత మాది. 13.
నిశ్చయంగా ఇహపరాలు మా స్వాధీనం
లోనే ఉన్నాయి. 14. నేను మాత్రం
మిమ్మల్ని జ్వలించే అగ్ని గురించి హెచ్చ
రించాను. 15. పరమ దౌర్భాగ్యుడు
మాత్రమే అందులో పడతాడు. 16.
వాడు సత్యాన్ని అబద్ధీకరించి, దాని
నుండి మరలిపోయాడు. 17. దైవభీతి
పరుణ్ణి మాత్రం దాని నుండి సురక్షితంగా

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
وَالَّيۡلِ اِذَا يَغۡشٰى ۙ‏ ١ وَالنَّهَارِ اِذَا
تَجَلّٰى ۙ‏ ٢ وَمَا خَلَقَ الذَّكَرَ
وَالۡاُنۡثٰٓى ۙ‏ ٣ اِنَّ سَعۡيَكُمۡ لَشَتّٰى ؕ‏ ٤
فَاَمَّا مَنۡ اَعۡطٰى وَاتَّقٰى ۙ‏ ٥ وَصَدَّقَ
بِالۡحُسۡنٰى ۙ‏ ٦ فَسَنُيَسِّرُهٗ لِلۡيُسۡرٰى ؕ‏ ٧ وَ
اَمَّا مَنۡۢ بَخِلَ وَاسۡتَغۡنٰى ۙ‏ ٨ وَكَذَّبَ
بِالۡحُسۡنٰى ۙ‏ ٩ فَسَنُيَسِّرُهٗ لِلۡعُسۡرٰى ؕ‏ ١٠ وَ
مَا يُغۡنِىۡ عَنۡهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰى ؕ‏ ١١ اِنَّ
عَلَيۡنَا لَلۡهُدٰى ۖ‏ ١٢ وَاِنَّ لَـنَا لَـلۡاٰخِرَةَ
وَالۡاُوۡلٰى ١٣ فَاَنۡذَرۡتُكُمۡ نَارًا
تَلَظّٰى ۚ‏ ١٤ لَا يَصۡلٰٮهَاۤ اِلَّا الۡاَشۡقَى ۙ‏ ١٥
الَّذِىۡ كَذَّبَ وَتَوَلّٰى ؕ‏ ١٦ وَسَيُجَنَّبُهَا
الۡاَتۡقَى ۙ‏ ١٧ الَّذِىۡ يُؤۡتِىۡ مَالَهٗ
يَتَزَكّٰى ۚ‏ ١٨ وَمَا لِاَحَدٍ عِنۡدَهٗ مِنۡ نِّعۡمَةٍ

తُجْزٰىٓ ﴿١٩﴾ اِلَّا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِ
الْاَعْلٰى ﴿٢٠﴾ وَلَسَوْفَ يَرْضٰى ﴿٢١﴾ ع

ఉంచటం జరుగుతుంది. 18. పరిశుద్ధ తను అవలంబించేందుకు అతను తన ధనాన్ని (దైవమార్గంలో) ఇస్తాడు. 19. వేరొకరు చేసిన ఉపకారానికి రుణం తీర్చుకునేందుకు గాకుండా, 20. సర్వోన్నతుడైన అల్లాహ్ మెప్పు పొందటానికి మాత్రమే అతను ఇస్తాడు. 21. త్వరలోనే అతను సంతోషిస్తాడు.

---

ప్రపంచంలోని వస్తువులన్నీ జంటలుగా ఉన్నాయి. ఆడ–మగ, పగలు–రేయి, విలోమ–అనులోమ రేణువులు, అనుకూల విషయం–ప్రతికూల విషయం మొదలగునవి. ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువు తన జంటతో కలిసి తన లక్ష్యాన్ని నెరవేర్చుకుంటుంది. ఈ విశ్వంలో లక్ష్యబద్ధత ఉందనే దానికి ఇది ప్రబల నిదర్శనం. ఇలాంటి లక్ష్యబద్ధమైన జగతిలో మంచీ–చెడుల పర్యవసానం ఒకే విధంగా ఉండటమనేది అసంభవం. తన సృష్టికర్త గురించి విశ్వమండలం చేసుకునే పరిచయం ఈ విషయంతో సమరసం చెందదు.

మానవులతో దైవానికి గల సంబంధం కేవలం శాసించే వాడుగా మాత్రమే లేదు. పైగా ఆయన సహాయకుడు, సంరక్షకుడు కూడా. ఆయన తన వైపునకు వచ్చే దాసుల కొరకు మార్గం సుగమం చేస్తాడు. దీనికి భిన్నంగా ఎవరయితే విచ్ఛిన్నకారులుగా వ్యవహరిస్తారో వారిని వారి మానాన వదిలేస్తాడు.

## 93. అజ్ జుహా
(పగటి వెలుతురు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
وَالضُّحٰى ﴿١﴾ وَالَّيْلِ اِذَا سَجٰى ﴿٢﴾ مَا
وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلٰى ﴿٣﴾ وَلَلْاٰخِرَةُ
خَيْرٌ لَّكَ مِنَ الْاُوْلٰى ﴿٤﴾ وَلَسَوْفَ
يُعْطِيْكَ رَبُّكَ فَتَرْضٰى ﴿٥﴾ اَلَمْ يَجِدْكَ

1. పగటి వెలుతురు సాక్షిగా! 2. దట్టంగా అలుముకున్నప్పటి రాత్రి సాక్షిగా! 3. (ఓ ముహమ్మద్!) నీ ప్రభువు నిన్ను విడువనూ లేదు, నీపట్ల విసుగు చెందనూ లేదు. 4. నిశ్చయంగా పరలోకం నీ కొరకు ఇహలోకం కన్నా మేలైనది. 5. త్వరలోనే నీ ప్రభువు నీకు (అమితంగా) ప్రసాదిస్తాడు. దాంతో నీవు

సంతోషిస్తావు. 6. ఏమిటి, అల్లాహ్ నిన్ను అనాథగా కనుగొనలేదా? మరి ఆయన నీకు ఆశ్రయం ఇచ్చాడు. 7. ఆయన నిన్ను మార్గాన్వేషకునిగా కనిపెట్టి, నీకు మార్గం చూపాడు. 8. నీవు పేదవానిగా ఉండటం చూసి, నీకు కలిమిని ప్రసాదించాడు. 9. కనుక నీవు అనాథ యెడల కఠినంగా ప్రవర్తించకు. 10. యాచించేవానిని కసురుకోకు. 11. నీ ప్రభువు అనుగ్రహాన్ని ప్రస్తుతిస్తూ ఉండు.

يَتِيمًا فَآوَىٰ ﴿٦﴾ وَوَجَدَكَ ضَالًّا
فَهَدَىٰ ﴿٧﴾ وَوَجَدَكَ عَائِلًا
فَأَغْنَىٰ ﴿٨﴾ فَأَمَّا الْيَتِيمَ فَلَا تَقْهَرْ ﴿٩﴾ وَ
أَمَّا السَّائِلَ فَلَا تَنْهَرْ ﴿١٠﴾ وَأَمَّا بِنِعْمَةِ
رَبِّكَ فَحَدِّثْ ﴿١١﴾ ع ١١ ١٨

---

ఈ ప్రాపంచిక వ్యవస్థ నిర్మించబడిన తీరు అమోఘం. ఇక్కడ పగటితోపాటు రాత్రి కూడా వస్తుంది. రేయింబవళ్ళ కలయికతోనే ఇక్కడి వ్యవస్థ పరిపూర్ణతను సంతరించుకుంటుంది. అలాగే మానవుని ఎదుగుదల కోసం కష్టసుఖాలు ఎదురవటం అవసరం. ఈ ప్రపంచంలో ఒక దాసునిలో దాగి ఉన్న తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు జాగృతమవ్వాలంటే అతను కష్టాలకు ఎదురీదాలి. అతని భవిష్యత్తు అతని వర్తమానం కన్నా ఉజ్వలంగా ఉండగలందులకే అతని మార్గంలో అవరోధాలు కల్పించబడతాయి.

అంతిమ దైవప్రవక్త (సఅసం) అనాథగా జన్మించారు. తరువాత అల్లాహ్ ఆయనకు అత్యుత్తమ సంరక్షకుణ్ణి సమకూర్చాడు. ఆయన(స) సత్యాన్వేషణలో నిమగ్నులై ఉండగా అల్లాహ్ ఆయన కోసం సత్య ద్వారం తెరిచాడు. ఆయన(స) ఒక పేదవానిగా ఉండగా, అల్లాహ్ ఆయన(స) ధర్మపత్ని (ఖదీజా) ద్వారా ఆయనకు కలిమిని ప్రసాదించాడు. ఇదొక చారిత్రక దృష్టాంతం. అల్లాహ్ ఏ విధంగా తన దాసులకు తోడ్పడతాడో ఇది చెబుతోంది.

మనిషి దైవ సహాయానికి నోచుకునేందుకు గాను అతను బలహీనులకు, అగత్యపరులకు సహాయపడాలి. అతని మాటల్లో దేవుని పట్ల కృతజ్ఞతా భావం ఉట్టిపడుతుండాలి. తద్వారా అల్లాహ్ అతనిపై తన వరాలను పరిపూర్తి గావిస్తాడు.

## 94. ఇన్ షరాహ్

(ఊరట, ఉపశమనం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ప్రవక్తా!) ఏమిటి, వేము నీ ఆంతర్యాన్ని నీ కొరకు విప్పలేదా? 2. నీ మీద ఉన్న ఆ బరువును కూడా దించి

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

أَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ﴿١﴾ وَوَضَعْنَا

వేశాము. 3. అది నీ వీపును కృంగ దీసేది. 4. ఇంకా మేము నీ కీర్తిని (నలు దిశలా మార్మోగే విధంగా) ఉన్నతం చేశాము. 5. కనుక నిశ్చయంగా కష్టంతో పాటే సుఖం కూడా ఉంది. 6. నిశ్చయంగా బాధతోపాటే సౌఖ్యం కూడా ఉంది. 7. కాబట్టి నీకు తీరిక లభించగానే ఆధ్యాత్మిక అభ్యాసం చెయ్యి. 8. నీ ప్రభువు వైపునకే దృష్టిని కేంద్రీకరించు.

عَنكَ وِزْرَكَ ۝٢ الَّذِي أَنقَضَ
ظَهْرَكَ ۝٣ وَرَفَعْنَا لَكَ ذِكْرَكَ ۝٤
فَإِنَّ مَعَ الْعُسْرِ يُسْرًا ۝٥ إِنَّ مَعَ الْعُسْرِ
يُسْرًا ۝٦ فَإِذَا فَرَغْتَ فَانصَبْ ۝٧ وَ
إِلَىٰ رَبِّكَ فَارْغَب ۝٨

---

దైవప్రవక్త (సఅసం) సత్యం కొరకు తహతహలాడుతూ ఉండేవారు. అల్లాహ్ ఆయనకు యదార్థజ్ఞానం ప్రసాదించి ఆయన అన్వేషణను వాస్తవజ్ఞానం (మారిఫత్) గా చేసేశాడు. యదార్థాలను తెలుసుకునేందుకు ఆయన ఆంతర్యాన్ని విప్పారజేశాడు. తరువాత ఆయన(స) మక్కాలో ఏకేశ్వరోపాసనా సందేశాన్ని ప్రచారం చేయసాగినప్పుడు ఎన్నో వ్యతిరేకతలను ఎదుర్కోవలసి వచ్చింది. అయితే ఆ వ్యతిరేకుల ద్వారానే రాజ్యమంతటా ఆయన గురించి ప్రచారం జరిగింది.

ప్రస్తుత ప్రపంచం కొరకు దైవశాసనమిదే. ఇక్కడ మొదట్లో మనిషి కష్టాలకు ఎదురీత సాగించవలసి ఉంటుంది. కాని అతను గనక స్థిరచిత్తంతో, సంయమనంతో ముందడుగు వేసినట్లయితే ఈ కష్టాలే అతని సుఖసౌఖ్యాలకు మెట్టుగా ఉపయోగపడతాయి. అందుకే మనిషి నిత్యం దేవుని వైపు చూడాలి. అతను తన శక్తియుక్తులకు తగ్గట్టుగా తన ప్రయత్నాలను చేస్తూ ఉండాలి.

## 95. అత్ తీన్
(అంజూరం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. అత్తిపండు సాక్షిగా! ఆలివ్ సాక్షిగా! 2. సినాయ్ కొండ సాక్షిగా! 3. సురక్షితమైన ఈ నగరం (మక్కా) సాక్షిగా! 4. వాస్తవానికి మేము మనిషిని అత్యుత్తమమయిన ఆకృతిలో సృష్టించాము. 5. తరువాత అతనిని (అతని స్వయం కృతాపరాధాల కారణంగా) అట్టడుగు స్థానా

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
وَالتِّينِ وَالزَّيْتُونِ ۝١ وَ
طُورِ سِينِينَ ۝٢ وَهَٰذَا الْبَلَدِ
الْأَمِينِ ۝٣ لَقَدْ خَلَقْنَا الْإِنسَانَ فِي
أَحْسَنِ تَقْوِيمٍ ۝٤ ثُمَّ رَدَدْنَاهُ أَسْفَلَ

سٰفِلِيْنَ ۙ﴿٥﴾ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ فَلَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ؕ﴿٦﴾
فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّيْنِ ؕ﴿٧﴾ اَلَيْسَ
اللّٰهُ بِاَحْكَمِ الْحٰكِمِيْنَ ﴿٨﴾ ع

నికి చేర్చాము. 6. అయితే ఎవరు విశ్వ 0సించి, సత్క్రియలాచరించారో, వారికి ఎన్నటికీ అంతంకాని ప్రతిఫలం ఉంది. 7.మరయితే ఇప్పుడు నీవు ఏ కారణంగా తీర్పుదినాన్ని తృణీకరిస్తున్నావు? 8. ఏమిటి, అల్లాహ్ అందరికంటే గొప్ప న్యాయాధీశుడు కాడా?

---

తీన్, జైతూన్ అనేవి రెండు పర్వతాల పేర్లు. వాటి సమీపంలోనే బైతుల్ మఖ్దిస్ ఉంది. అదే హ్రజత్ మసీహ్ (ఏసుక్రీస్తు–అలైహిస్సలాం) కార్యక్షేత్రం. సినాయ్ కొండ (తూరె సీనీన్) దైవప్రవక్త హ్రజత్ మూసా (అలైహిస్సలాం) పై దివ్యవాణి అవతరించిన స్థలం. సురక్షితమైన నగరం అంటే పవిత్ర మక్కా నగరం. ఇక్కడే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) జన్మించారు.

అల్లాహ్ మానవుణ్ణి అత్యుత్తమమైన శక్తిసామర్థ్యాలతో పుట్టించాడు. ఈ శక్తిసామర్థ్యాలు మనిషికి ఎందుకు ఇవ్వబడినట్లు? దైవప్రవక్తల ద్వారా చాటబడిన సత్యాన్ని పసిగట్టి తదనుగుణంగా అతడు తన జీవితాన్ని మలచుకునేందుకు. ఈ విధంగా చేసిన వారు గౌరవోన్నతులను పొందుతారు. దీనికి భిన్నంగా ఎవరయితే దైవప్రసాదిత శక్తియుక్తులను దైవేచ్ఛకనుగుణంగా ఉపయోగించరో, వారి నుండి వారి శక్తిసామర్థ్యాలు లాక్కోబడతాయి. ఆ విధంగా పరిపూర్ణ పరాభవం తప్ప వారికేమీ మిగులదు– ప్రవక్తల ప్రభవనంగానీ,.. ప్రవక్తల ద్వారా ప్రస్ఫుటమైన ఫలితాలు గానీ ఈ సత్యానికి సాక్షీభూతంగా ఉన్నాయి.

## 96. అల్ అలఖ్

(నెత్తుటి గడ్డ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِيْ خَلَقَ ۚ﴿١﴾
خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ۚ﴿٢﴾ اِقْرَاْ وَ
رَبُّكَ الْاَكْرَمُ ۙ﴿٣﴾ الَّذِيْ عَلَّمَ
بِالْقَلَمِ ۙ﴿٤﴾ عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ؕ﴿٥﴾

1.చదువు, సృష్టించిన నీ ప్రభువు పేరుతో. 2. మనిషిని ఆయన నెత్తుటి గడ్డతో సృష్టించాడు. 3. చదువు! నీ ప్రభువు పరమ ఉదాత్తుడు. 4. ఆయన కలము మూలముగా జ్ఞానబోధ చేశాడు. 5. మనిషి ఎరుగని ఎన్నో విషయాలను అతనికి తెలియపరిచాడు. 6. ఎంతమాత్రం కాదు ... మానవుడు

كلا ان الانسان ليطغى ۝٦ ان راه
استغنى ۝٧ ان الى ربك الرجعى ۝٨
ارءيت الذي ينهى ۝٩ عبدا اذا
صلى ۝١٠ ارءيت ان كان على
الهدى ۝١١ او امر بالتقوى ۝١٢
ارءيت ان كذب وتولى ۝١٣ الم
يعلم بان الله يرى ۝١٤ كلا لئن لم
ينته لنسفعا بالناصية ۝١٥ ناصية
كاذبة خاطئة ۝١٦ فليدع ناديه ۝١٧
سندع الزبانية ۝١٨ كلا لا تطعه و
اسجد واقترب ۝١٩

మహా తలబిరుసుగా తయారయ్యాడు. 7. ఎందుకంటే, అతను తన్ను తాను నిరపేక్షాపరునిగా భావించుకుంటు న్నాడు. 8. నిజానికి మరలిపోవలసింది నీ ప్రభువు వైపునకే. 9. వారిస్తున్న ఆ వ్యక్తిని నీవు చూశావా? 10 – నమాజు చేస్తున్న ఒక భక్తుణ్ణి? 11. చూడు! ఒక వేళ అతను సన్మార్గాన ఉంటే, 12 లేదా అతను భక్తిపరాయణత గురించి బోధ పరిచేవాడై ఉంటే అతని గురించి నీ ఉద్దేశమేమిటి? 13.చూడు! ఒకవేళ అతను సత్యాన్ని త్రోసిపుచ్చేవాడై, విము ఖత చూపేవాడై ఉంటే అతని గురించి నీ అభిప్రాయమేమిటి? 14. ఏమిటి, అల్లాహ్ తనను చూస్తున్నాడన్న విషయం అతనికి తెలియదా? 15. ఎంతమాత్రం కాదు –అతను గనక (తన దుష్ట వైఖరిని) మానుకోకపోతే, మేమతని ముంగురులు పట్టి ఈడుస్తాము. 16. అంటే అసత్యా నికి, అపరాధానికి ప్రబల తార్కాణంగా ఉన్న అతని నుదుటి జుత్తును. 17. అతను తన మద్దత్తుదారులను పిలుచుకో దలిస్తే పిలుచుకోమను. 18. మేము కూడా నరక భటులను పిలుస్తాము. 19. ఎంతమాత్రం కాదు ..నీవు అతని మాట వినకు. (నీ ప్రభువుకు) సాష్టాంగ ప్రణామం చేసి, ఆయన సామీప్యం పొందు.

---

ఈ సూరాలో మొదటి ఐదు సూక్తులు ఇస్లాం ప్రవక్త (స)పై అవతరించిన మొట్టమొదటి ఖుర్ఆన్ సూక్తులు. అల్లాహ్ మానవుణ్ణి సాధారణ భౌతిక పదార్థాలతో సృష్టించాడు. తరువాత అతనికి చదివే, ఆలోచించే, అర్థం చేసుకునే విశిష్ఠమైన శక్తులను ప్రసాదించాడు. పిమ్మట మనిషికి కలమును ఉపయోగించి తన పరిజ్ఞానాన్ని

పెంచుకునే, భద్రపరచుకునే తెలివితేటలు వొసగబడ్డాయి. చదవ గలిగే శక్తి మనిషిని పాఠకునిగా మలిస్తే, కలము అతనికి విద్యా విషయికంగా మరింత దోహదకారి అవుతుంది. అతను కలము ద్వారా కాగితంపై నమోదు చేసిన తన జ్ఞానసంపదను విస్తృత ప్రాతిపదికపై ఇతరుల వరకూ చేరవేయగలుగుతాడు.

సత్యానికి వ్యతిరేకంగా పెడసరి వైఖరిని అవలంబించి, సత్యాన్ని అవలంబించే వారి మార్గాన అడుగడుగునా అడ్డంకులు సృష్టించేవారి పర్యవసానం చాలా తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సత్యసందేశ ప్రదాత దైవారాధన ద్వారా దేవుని శరణు వేడుకోవాలి. అతను జనుల నుండి పోగొట్టుకున్న దానిని దేవుని వద్ద పొందాలి. జనులకు దూరమైన అతను దైవానికి చేరువ కావాలి.

## 97. అల్ ఖద్ర్
### (మహత్పూర్వకమైనది)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) మహత్పూర్వకమయిన రాత్రి యందు అవతరింపజేశాము. 2. మహత్పూర్వక మయిన రాత్రి గురించి నువ్వేమను కున్నావు. 3. మహత్పూర్వకమయిన ఆ రాత్రి వెయ్యి నెలలకన్నా శ్రేష్ఠమైనది. 4. దైవదూతలూను, ఆత్మ (జిబ్రీల్) ఆ రాత్రివేళ తమ ప్రభువు అనుమతితో, సమస్త వ్యవహారాలకు సంబంధించిన ఆయన ఉత్తర్వులను తీసుకుని వస్తారు. 5. అది ఆద్యంతం శాంతితో కూడు కున్నది – ఉషోదయం వరకూ.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةِ الْقَدْرِ ① وَمَآ
اَدْرٰىكَ مَا لَيْلَةُ الْقَدْرِ ② لَيْلَةُ
الْقَدْرِ خَيْرٌ مِّنْ اَلْفِ شَهْرٍ ③ تَنَزَّلُ
الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ فِيْهَا بِاِذْنِ رَبِّهِمْ
مِنْ كُلِّ اَمْرٍ ④ سَلٰمٌ هِيَ حَتّٰى مَطْلَعِ
الْفَجْرِ ⑤

---

ఏడాదిలోని ఒక రాత్రి (రమజాన్ మాసం చివరి దశకంలోని ఒక రాత్రి) అల్లాహ్ సన్నిధిలో నిర్ణయాత్మకమైన రాత్రిగా ఉంది. ప్రపంచ ఏర్పాట్లకు సంబంధించి ఆ ఏడాదిలో నిర్ధారించబడిన విషయాల అమలుకై ఆ రాత్రి దైవదూతలు అవత రిస్తారు. అటువంటి ఒక శ్రేష్ఠమైన రాత్రి యందే దివ్యఖుర్ఆన్ అవతరణ మొదల యింది.

ఆ రాత్రి భూమండలంపై దైవదూతలు అత్యధిక సంఖ్యలో ఉన్నారనిపిస్తుంది. తద్వారా భూమండలంపై ఓ విశిష్ఠమయిన ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుంది.

ముందునుంచే ఆధ్యాత్మికతకు, ధార్మిక చైతన్యానికి ఆలవాలంగా ఉన్న అంతర్యాలు ఆ అనిర్వచీయమైన పవిత్ర వాతావరణానికి పులకిస్తాయి. తాదాత్మ్యం చెందుతాయి. వారి ధార్మిక ఆచరణ యొక్క విలువ- వేరితర సందర్భాల కన్నా ఎన్నో రెట్లు పెరిగిపోతుంది.

## 98. అల్ బయ్యినహ్
### (స్పష్టమయిన సాక్ష్యాధారం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. గ్రంథం కల ప్రజలలో, బహుదైవా రాధకులలో ఎవరయితే తిరస్కార వైఖరిని అవలంబించారో, వారు తమ వద్దకు స్పష్టమయిన సాక్ష్యాధారం రానంత వరకూ తమ తిరస్కార ధోరణిని మాను కోనివారుగా ఉండేవారు. 2. అంటే, దేవుని తరపు నుండి ఒక ప్రవక్త తమకు పవిత్రమయిన గ్రంథ పత్రాలను చదివి వినిపించాలి, 3. అందులో స్థిరమయిన, సహేతుకమయిన అంశాలు ఉండాలి (అనేది వారి అభిమతమై ఉండేది). 4. కాని గ్రంథం వొసగబడిన ప్రజలు తమ వద్దకు స్పష్టమయిన సాక్ష్యాధారం వచ్చిన మీదటే విభేదించుకున్నారు (అదీ విచిత్రం, విశేషం!). 5. నిజానికి వారికి అల్లాహ్‌నే ఆరాధించాలని, చిత్తశుద్ధితో ధర్మాన్ని ఆయనకే అంకితం చేసుకోవా లని, ఏకోన్ముఖులై ఉండాలని, నమా జును స్థాపించాలని, జకాత్‌ను ఇవ్వాలని మాత్రమే ఆదేశించబడింది. ఇదే స్థిరమయిన – సరయిన – జీవన ధర్మం. 6. నిశ్చయంగా గ్రంథం కల ప్రజ లలో, బహుదైవోపాసకులలో సత్య తిర స్కారానికి ఒడిగట్టినవారు నరకాగ్నిలో పడతారు. వారు కలకాలం అందులోనే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
لَمْ يَكُنِ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ
الْكِتٰبِ وَ الْمُشْرِكِيْنَ مُنْفَكِّيْنَ حَتّٰى
تَاْتِيَهُمُ الْبَيِّنَةُ ﴿۱﴾ رَسُوْلٌ مِّنَ اللّٰهِ
يَتْلُوْا صُحُفًا مُّطَهَّرَةً ﴿۲﴾ فِيْهَا كُتُبٌ
قَيِّمَةٌ ﴿۳﴾ وَ مَا تَفَرَّقَ الَّذِيْنَ اُوْتُوا
الْكِتٰبَ اِلَّا مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُمُ
الْبَيِّنَةُ ﴿۴﴾ وَمَاۤ اُمِرُوْۤا اِلَّا لِيَعْبُدُوا
اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ حُنَفَآءَ وَ
يُقِيْمُوا الصَّلٰوةَ وَيُؤْتُوا الزَّكٰوةَ وَذٰلِكَ
دِيْنُ الْقَيِّمَةِ ﴿۵﴾ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا
مِنْ اَهْلِ الْكِتٰبِ وَالْمُشْرِكِيْنَ فِيْ نَارِ
جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ؕ اُولٰٓئِكَ هُمْ شَرُّ
الْبَرِيَّةِ ﴿۶﴾ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا

మాడుతూ ఉంటారు. వారు జీవరాశు
లలోకెల్లా అత్యంత చెడ్డవారు. 7.
మరెవరయితే విశ్వసించారో, మంచి
పనులు చేశారో – వారు జీవరాశు
లలోకెల్లా శ్రేష్ఠులు. 8. వారికి ప్రతి
ఫలంగా వారి ప్రభువు వద్ద శాశ్వత
మయిన స్వర్గవనాలు ఉన్నాయి. వాటి
దిగువన కాలువలు ప్రవహిస్తూ
ఉంటాయి. వాటిలో వారు ఎల్లకాలం
– శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారి
పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్
యెడల సంతుష్టులయ్యారు. తన
ప్రభువుకు భయపడేవానికి మాత్రమే ఇది
ప్రత్యేకం!

الصّٰلِحٰتِ ۙ اُولٰٓئِكَ هُمْ خَيْرُ
الْبَرِيَّةِ ۝٧ جَزَآؤُهُمْ عِنْدَ رَبِّهِمْ
جَنّٰتُ عَدْنٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۗ رَضِيَ اللّٰهُ عَنْهُمْ
وَرَضُوْا عَنْهُ ۗ ذٰلِكَ لِمَنْ خَشِيَ رَبَّهٗ ۝٨

---

అరేబియాలోని ముష్రిక్కులు, గ్రంథం కల ప్రజలు మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) గారి నుద్దేశించి, “మీరేదయినా మహిమను చూపండి. లేదా దివి నుండి భువికి దైవదూతయినా కనీసం దిగి వచ్చి మాతో మాట్లాడాలి. అప్పుడు మేము మీ దైవదౌత్యాన్ని విశ్వసిస్తాము” అని అనేవారు. కాని ఈ రకమయిన డిమాండ్లు చేసే వారు సదా బాధ్యతారహితులై ఉంటారు. వెనుకటి ప్రజలు కూడా ఈ రకమయిన కోర్కెలు కోరి ఉన్నారు. వారి కోరిక తీర్చబడిన తరువాత కూడా వారు విశ్వసించలేదు.

దేవుని స్థిరమైన ధర్మం (దీన్) ఏమిటంటే, మనిషి ఒక్కడైన అల్లాహ్‌ను బేష రతుగా ఆరాధించాలి. అతను హృదయపూర్వకంగా అల్లాహ్‌ను అభిమానించేవాడై ఉండాలి. అతను నమాజును స్థాపించాలి. జకాత్ ఇస్తూ ఉండాలి. దేవుని తరఫు నుండి వచ్చిన అసలైన ధర్మం (దీన్) ఇదే. ఈ స్థిరమయిన ధర్మాన్ని అవలంబించే వారే సజ్జనులు. సజావైన ఈ ధర్మాన్ని త్రోసిపుచ్చిన వారే లోకంలో అందరికన్నా చెడ్డవారు.

## 99. అజ్ జిల్‌జాల్

(భూకంపం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. భూమి తీవ్రమయిన ప్రకంపనతో
కంపింపజేయబడినప్పుడు, 2. ఇంకా
భూమి తనలోని బరువునంతా బయట

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا زُلْزِلَتِ الْاَرْضُ زِلْزَالَهَا ۝١ وَ

پడ

పడవేసినపుడు, 3.'దీనికేమయి పోయిందీ!?' అని మనిషి అంటాడు. 4. ఆనాడు భూమి తన స్థితిగతులన్నింటినీ ఏకరువు పెడుతుంది. 5. ఎందుకంటే, నీ ప్రభువు దానికి ఆ విధంగా ఆజ్ఞాపించి ఉంటాడు మరి. 6. ఆ రోజు మనుషులు – వారి కర్మలు వారికి చూపబడటానికి – వేర్వేరు బృందాలుగా బయలు దేర్తారు. 7. కనుక ఎవడు రవంత సత్కార్యం చేసివున్నా, అతను దానిని చూసుకుంటాడు. 8. మరెవడు రవంత దుష్కార్యం చేసివున్నా, దానిని అతను చూసుకుంటాడు.

أخرجت الأرض أثقالها ۝٢ وقال
الإنسان ما لها ۝٣ يومئذ تحدث
أخبارها ۝٤ بأن ربك أوحى لها ۝٥
يومئذ يصدر الناس أشتاتا ليروا
أعمالهم ۝٦ فمن يعمل مثقال
ذرة خيرا يره ۝٧ ومن يعمل
مثقال ذرة شرا يره ۝٨

---

పరీక్షా వ్యవధి ముగిసిందనటానికి ప్రకటనగా ప్రళయ భూకంపం వస్తుంది. అంటే పరీక్షా పరమార్థం దృష్ట్యా మనిషికి ఇవ్వబడిన స్వేచ్ఛా స్వాతంత్ర్యం లాక్కోబడిందని అర్థం. ఈనాడు దేవుని ప్రపంచం పైకి మౌనంగా కనిపిస్తోంది. కాని పరిస్థితులు మారినప్పుడు ఇక్కడ ప్రతిదీ చెప్పటం మొదలెడుతుంది. నిర్జీవమయిన వస్తువులకు కూడా "మాట్లాడే" శక్తి ఉంటుందని ఆధునిక యుగపు ఆవిష్కరణలు రుజువు చేశాయి. స్టూడియోలో జరిగినదంతా అవి యథాతథంగా రిపీట్ చేస్తాయి. అదే విధంగా ప్రస్తుత ప్రపంచం దేవుని ఓ అతి పెద్ద స్టూడియో. ఈ స్టూడియోలో మనిషి చెప్పేది, చేసేది– అంతా అనుక్షణం భద్రపరచబడుతుంది. సమయం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరి కథను అది యథాతథంగా పునరావృతం చేస్తుంది. అందులో ఏ ఒక్క విషయాన్నీ అది చిన్నదిగానీ, పెద్దదిగానీ అది వదలిపెట్టదు.

## 100. అల్ ఆదియాత్

(ప్రచండ వేగంతో పరుగెత్తే అశ్వాలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بسم الله الرحمن الرحيم ۝

1. రొప్పుతూ వేగంగా పరుగెత్తే గుర్రాల సాక్షిగా! 2. తమ డెక్కల రాపిడితో నిప్పులు చెరిగే వాటి సాక్షిగా! 3. తెలతెల వారుతుండగా ఆకస్మిక దాడి జరిపేవాటి

والعديت ضبحا ۝١ فالموريت
قدحا ۝٢ فالمغيرت صبحا ۝٣

فَأَثَرْنَ بِهِ نَقْعًا ﴿٤﴾ فَوَسَطْنَ بِهِ
جَمْعًا ﴿٥﴾ إِنَّ الْإِنسَانَ لِرَبِّهِ لَكَنُودٌ ﴿٦﴾
وَإِنَّهُ عَلَىٰ ذَٰلِكَ لَشَهِيدٌ ﴿٧﴾ وَإِنَّهُ
لِحُبِّ الْخَيْرِ لَشَدِيدٌ ﴿٨﴾ أَفَلَا يَعْلَمُ إِذَا
بُعْثِرَ مَا فِي الْقُبُورِ ﴿٩﴾ وَحُصِّلَ مَا فِي
الصُّدُورِ ﴿١٠﴾ إِنَّ رَبَّهُم بِهِمْ يَوْمَئِذٍ
لَّخَبِيرٌ ﴿١١﴾ ع

సాక్షిగా! 4. ఆ సమయంలో అవి దుమ్ము రేపుతూ, 5. సైనిక సమూహాల్లో చొచ్చుకుపోతాయి. 6. నిశ్చయంగా మానవుడు తన ప్రభువు మేళ్ళను మరచినవాడు. 7. దీనికి స్వయంగా తనే సాక్షిగా ఉన్నాడు. 8. అతను ధన వ్యామోహంలో బాగా ముదిరిపోయాడు. 9. సమాధులలో ఉన్న వాటిని బయటికి తీసే సమయం గురించి అతనికి తెలియదా? 10. ఆంతర్యాల్లోని లోగుట్టు రట్టు చేయబడుతుందన్న సంగతి తెలీదా? 11. నిశ్చయంగా ఆ రోజు వారి ప్రభువుకు వారందరి గురించి అంతా తెలిసి ఉంటుంది.

---

గుర్రం ఎంతో విశ్వాసపాత్రత గల జంతువు. అది తన యజమాని కోసం ఆఖరి క్షణం వరకూ ప్రాణాలొడ్డుతుంది. ఆఖరికి యుద్ధ రంగంలో సయితం అది తన యజమానిని వదలదు. ఇది ఒక విధంగా సంకేతప్రాయమైన ఉపమానం. మనిషి తన నిజ యజమాని యెడల ఎలా మసలుకోవాలో అది చెబుతోంది. ఒక గుర్రం తన యజమాని పట్ల ఎలా విశ్వాసపాత్రతతో మసలుకుంటుందో అలాగే మానవుడు కూడా తన ప్రభువు యెడల విశ్వాసపాత్రుడై ఉండాలి. కాని క్రియాత్మకంగా అలా జరగటం లేదు.

ఈ ప్రపంచంలో జంతువు తన యజమాని యెడల కృతజ్ఞతాపూర్వకంగా వ్యవహరిస్తోంది. ఈ మానవుడే తన ప్రభువుకు కృతజ్ఞుడుగా లేడు. ఇక్కడ జంతువు తన యజమాని హక్కును గుర్తించి గౌరవిస్తుంది. కాని మానవుడు తన ప్రభువు హక్కును గుర్తించడు. ఇక్కడ జంతువు తన యజమానికి విధేయత చూపటంలో రేయింబవళ్ళు నిమగ్నమై ఉంది. కాని మానవుడు తన ప్రభువుకు విధేయత చూపటంలో అలసత్వం కనబరుస్తున్నాడు.

మానవుడు తనకు విశ్వాసపాత్రత చూపే జంతువుకే విలువ ఇస్తాడు. మరలాంటప్పుడు దైవసన్నిధిలో దేవుని విశ్వాసపాత్రుడైన మానవుడే ఆదరణకు నోచుకుంటాడన్న యదార్థాన్ని అతను ఎందుకు తెలుసుకోవటం లేదు? కాని అసలు విషయం ఏమిటంటే ధన వ్యామోహం అతనిని గుడ్డివానిగా చేసేసింది.

# 101. అల్ ఖారిఅహ్
## (కలకలం రేపేది)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. కలకలం రేపేది 2. ఏమిటా కలకలం రేపేది? 3. ఆ కలకలం రేపేదాని గురించి నీకేం తెలుసు? 4. ఆ రోజు మనుషులు దీపపు పురుగుల మాదిరిగా చెల్లాచెదురు అయిపోతారు. 5. పర్వతాలు ఏకిన రంగురంగుల దూది పింజాల్లా అయిపోతాయి. 6. ఎవరి (సదాచరణల) త్రాసు పళ్ళెం బరువుగా ఉంటుందో, 7. అతను మనసు మెచ్చిన సుఖవిలాసాలలో ఉంటాడు. 8. మరెవరి త్రాసుపళ్ళెం తేలికగా ఉంటుందో, 9. అతని నివాస స్థలం లోతైన గొయ్యి అయి ఉంటుంది. 10. అదేమిటో నీకేమైనా తెలుసా? 11. అది మండే అగ్ని గుండం.

اَلْقَارِعَةُ ۙ﴿۱﴾ مَا الْقَارِعَةُ ۚ﴿۲﴾ وَمَآ
اَدْرٰىكَ مَا الْقَارِعَةُ ؕ﴿۳﴾ يَوْمَ يَكُوْنُ
النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوْثِ ۙ﴿۴﴾
وَتَكُوْنُ الْجِبَالُ كَالْعِهْنِ الْمَنْفُوْشِ ؕ﴿۵﴾
فَاَمَّا مَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ ۙ﴿۶﴾ فَهُوَ فِيْ
عِيْشَةٍ رَّاضِيَةٍ ؕ﴿۷﴾ وَاَمَّا مَنْ خَفَّتْ
مَوَازِيْنُهٗ ۙ﴿۸﴾ فَاُمُّهٗ هَاوِيَةٌ ؕ﴿۹﴾ وَمَآ
اَدْرٰىكَ مَا هِيَهْ ؕ﴿۱۰﴾ نَارٌ حَامِيَةٌ ﴿۱۱﴾ ع

---

ప్రళయ భూకంపం ప్రతి దానినీ తుత్తునియల్ని చేసేస్తుంది. ప్రజల స్థిరత్వమంతా అతలాకుతలమైపోతుంది. ఆ తరువాత ఓ నవలోకం నెలకొంటుంది. అక్కడ 'సత్యం' మాత్రమే బరువు కలిగి ఉంటుంది. మిగిలిన వస్తువులన్నీ తమ బరువును కోల్పోతాయి. ప్రస్తుత ప్రపంచంలో మనుషుల ఇష్టాలు ప్రాధాన్యత కలిగి ఉంటాయి. కాని ఆ నవలోకంలో మనుషుల భవితవ్యాన్ని వస్తువుల బరువు తేలుస్తుంది. పరలోకం దేవుని లోకం. అక్కడ దేవుని ఇష్ట ప్రకారం ఒక వస్తువు బరువు గలది గాను, మరో వస్తువు ఏమాత్రం బరువు లేనిదిగాను ఉంటుంది.

ప్రపంచంలో కర్మల బరువు బాహ్య స్వరూపాన్ని బట్టి ఉంటుంది. కాని పరలోకంలో కర్మల బరువు వాటి అంతర్గత యదార్థాన్ని బట్టి ఉంటుంది. ఏ వ్యక్తికి ఆచరణలో ఎంత చిత్తశుద్ధి ఉంటుందో అది అంతే బరువును సంతరించుకుంటుంది. చిత్తశుద్ధి లేని ఆచరణ పరలోకంలో బరువు కోల్పోతుంది. ప్రస్తుత ప్రపంచంలో జనుల కంటికి అది ఎంత గొప్ప సత్కార్యంగా కానవచ్చినాసరే– చిత్తశుద్ధి లోపించిన కారణంగా అది పరలోకంలో భార రహితమైపోతుంది.

# 102. అత్ తకాసుర్
(అత్యాశ)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఇంకా ఇంకా ఆర్జించాలన్న అత్యాశ మిమ్మల్ని పరధ్యానంలో పడవేసింది. 2. కడకు మీరు (ఈ పేరాశతోనే) సమాధు ల్లోనికి చేరుకుంటారు. 3. ఎంతమాత్రం కాదు ... శీఘ్రంగానే మీరు తెలుసు కుంటారు. 4. మరి ఎంతమాత్రం కాదు ... చాలా తొందరగానే మీరు తెలుసు కుంటారు. 5.కానే కాదు ... మీరు గనక ఖచ్చితమైన జ్ఞానంతో తెలుసుకుని ఉంటే (ఈ ఆశల ఆరాటంలో పడి ఉండేవారు కారు). 6. మీరు తప్పకుండా నరకాగ్నిని చూస్తారు. 7. మరి మీరు దానిని నిశ్చిత నేత్రంతో వీక్షిస్తారు. 8.మరి ఆ రోజు మిమ్మల్ని ఈ ఐహిక సుఖాల గురించి ప్రశ్నించటం జరుగుతుంది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
أَلْهٰكُمُ التَّكَاثُرُ ۝١ حَتّٰى زُرْتُمُ
الْمَقَابِرَ ۝٢ كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ۝٣ ثُمَّ
كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ۝٤ كَلَّا لَوْ تَعْلَمُوْنَ
عِلْمَ الْيَقِيْنِ ۝٥ لَتَرَوُنَّ الْجَحِيْمَ ۝٦
ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ الْيَقِيْنِ ۝٧ ثُمَّ
لَتُسْأَلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيْمِ ۝٨

---

మనిషి వీలైనంత అధికంగా సంపాదించాలని ఆశిస్తాడు. వీలైనంత ఎక్కువ సాధన సంపత్తుల్ని తన వద్ద ప్రోగు చేసుకోవాలని కోరుకుంటాడు. ఈ ఆరాటంలోనే అతను సమాధికి చేరుకుంటాడు. అరె! ప్రోగు చేయవలసింది ఒకటైతే, తాను వేరొకటి ప్రోగు చేశానే! అన్న సంగతి అతనికి అప్పుడుగాని అర్థమవదు.

ప్రాపంచిక వస్తువులను పెంచుకున్న కొలదీ మనిషి బాధ్యతలు పెరుగుతాయి. ఇతరులకంటే అతను ఎక్కువగా ప్రశ్నించబడతాడు. మనిషి తన మూర్ఖత్వం కొద్దీ తనను గొప్పవాడుగా ఊహించుకుంటాడు. కాని నిలదీసి అడిగిననాడు ఈ ఎక్కువ సాధన సంపత్తులే తనకు గుదిబండగా మారాయన్న వాస్తవాన్ని గ్రహిస్తాడు.

# 103. అల్ అస్ర్
## (కాలగమనం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
وَالۡعَصۡرِۙ‏ ﴿۱﴾ اِنَّ الۡاِنۡسَانَ لَفِىۡ خُسۡرٍۙ‏ ﴿۲﴾
اِلَّا الَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَ
تَوَاصَوۡا بِالۡحَقِّ ۙ وَتَوَاصَوۡا بِالصَّبۡرِ ﴿۳﴾

1. కాలం సాక్షిగా! 2. నిశ్చయంగా మానవుడు నష్టంలో ఉన్నాడు. 3. అయితే విశ్వసించి మంచిపనులు చేసిన వారు, ఒండొకరికి సత్యోపదేశం చేసుకున్నవారు, పరస్పరం ఓర్పు గురించి ఉపదేశించుకున్నవారు మాత్రం ఈ నష్టం నుండి సురక్షితంగా ఉంటారు.

---

మనిషి అనుక్షణం మృత్యువు కుహరం వైపు సాగిపోతున్నాడు. దీని భావమేమిటంటే మానవుడు గనక తనకు ఇవ్వబడిన జీవన వ్యవధిని సద్వినియోగం చేసుకోకపోయినట్లయితే అతని వాటా క్రింద వచ్చేది వినాశమే. సాఫల్యం కొరకు మనిషి స్వయంగా సాధన చేయవలసి ఉంటుంది. వైఫల్యం కొరకు అసలేమీ చేయనవసరం లేదు. వైఫల్యం దానంతటదే అతన్ని వెంబడిస్తూ వస్తుంది.

ఒక మహనీయుడు ఇలా తెలిపారు: సూరతుల్ అస్ర్ సారాంశాన్ని నేను ఐసు అమ్మేవాని ద్వారా తెలుసుకున్నాను. ఆ వ్యక్తి మార్కెట్‌లో నిలబడి, 'ప్రజలారా! పెట్టుబడి కరిగిపోతున్న ఈ వర్తకునిపై కాస్త దయదలచండి! ప్రజలారా! పెట్టుబడి కరిగిపోతున్న ఈ వర్తకుణ్ణి కనికరించండి' అంటూ గగ్గోలు చెందుతున్నాడు. ఆ పిలుపును విని నేను నా మనసులోనే అనుకున్నాను– క్షణం క్షణం మంచుగడ్డ కరుగుతున్నట్లే మానవునికి ఇవ్వబడిన జీవిత గడువు కూడా వేగంగా గడిచిపోతుంది. ఈ గడువు గనక వృథాగానో లేక దుష్కార్యాలలోనో గడచిపోతే మనిషికి ఇది అతి పెద్ద నష్టమేకదా! (తఫ్సీరె కబీర్ – ఇమామ్ రాజీ)

ఈ ప్రపంచంలో మూడు విషయాలను ఖచ్చితంగా పాటించే వాడే ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవాడవుతాడు. 1) విశ్వాసం (ఈమాన్). అంటే యదార్థాన్ని తెలుసుకుని, దానిని అంగీకరించటం. (2) సదాచరణ. అంటే చేయవలసిన దానినే చేయటం, చేయకూడని దానిని విడనాడటం. (3) సత్యం, సహనం గురించి ఉపదేశించుకోవటం– అంటే యదార్థాల లోతుల్లోకి వెళ్ళటం. తాను ఆస్వాదించిన, సత్యామృతాన్ని ఇతరులకు కూడా పంచి పెట్టడం.

# 104. అల్ హుమజహ్
## (పరోక్షంగా నిందించేవాడు)

**అపార కరుణామయుడు, అమిత**
**కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఎదుటివారిని ఎత్తిపొడిచే, తప్పులెన్నే
ప్రతివాడికీ వినాశం తథ్యం. 2. వాడు
ధనాన్ని పోగుచేసి, మాటిమాటికీ లెక్క
పెడుతూ ఉంటాడు. 3. తన ధనం ఎల్ల
ప్పుడూ తన వెంటే ఉంటుందని వాడు
భావిస్తున్నాడు. 4. అసంభవం! వాడు
తొక్కివేసే దానిలో విసరివేయబడతాడు.
5. తొక్కివేసే దాని గురించి నువ్వేమను
కున్నావు? 6. అది అల్లాహ్‌చే రగుల్గొల్ప
బడిన అగ్ని. 7.అది హృదయాల వరకూ
చొచ్చుకుపోతుంది. 8. అది వారిపై –
అన్ని వైపుల నుండీ – మూసివేయ బడు
తుంది. 9. పొడవాటి (అగ్ని) స్తంభాల
మధ్యన!

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةِ ۙ﴿١﴾ الَّذِيْ
جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ۙ﴿٢﴾ يَحْسَبُ اَنَّ
مَالَهٗٓ اَخْلَدَهٗ ۚ﴿٣﴾ كَلَّا لَيُنْۢبَذَنَّ فِي
الْحُطَمَةِ ۖ﴿٤﴾ وَمَآ اَدْرٰىكَ مَا
الْحُطَمَةُ ۗ﴿٥﴾ نَارُ اللّٰهِ الْمُوْقَدَةُ ۙ﴿٦﴾
الَّتِيْ تَطَّلِعُ عَلَى الْاَفْـِٕدَةِ ۗ﴿٧﴾ اِنَّهَا
عَلَيْهِمْ مُّؤْصَدَةٌ ۙ﴿٨﴾ فِيْ عَمَدٍ مُّمَدَّدَةٍ ﴿٩﴾

---

ఒకరితో విభేదించినప్పుడు మనిషి ఆధారాలు, నిదర్శనాల ద్వారా అతని వాదనను ఖండించవచ్చు. అంతేగాని అతనిపై నిందాస్త్రాలు సంధించటం, అతనికి లోపాలు అంటగట్టడం సరైనది కాదు. అతని ప్రతిష్ఠను మంట గలపటం ఎంత మాత్రం సమంజసం కాదు. విభేదించటం సమ్మతమే. కాని తప్పులెన్నటం సమ్మతం కాదు.

సాధారణంగా జనులు తమ ప్రాపంచిక స్థాయిని, పరువును కాపాడుకునే యత్నంలోనే ఇలాంటి కుప్పి గంతులు వేస్తారు. ఇతరులపై నిరాధారమయిన ఆరో పణలు చేస్తే తమకేమీ కాదని వారనుకుంటారు. కాని ఇది వట్టి మూర్ఖత్వం. వాస్త వానికి ఇలా చేయటం అగ్ని గుండంలో దూకటం వంటిదే. అది ఎటువంటి అగడ్త అంటే దాని నుండి బయటపడే మార్గమేదీ ఉండదు.

# 105. అల్ ఫీల్
## (ఏనుగు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఏనుగుల వారిపట్ల నీ ప్రభువు ఎలా వ్యవహరించాడో నీవు చూడలేదా? 2. ఏమిటి, ఆయన వారి కుతంత్రాన్ని భగ్నం చేయలేదా? 3. ఆయన వారికి వ్యతిరేకంగా పక్షుల సమూహాలను పంపించాడు. 4. అవి వారిపై కంకరరాళ్ళను కురిపించి తరమసాగాయి. 5. ఎట్టకేలకు ఆయన వారిని (పశువులు) తిని తొక్కి వేసిన గడ్డి మాదిరిగా చేసేశాడు.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○
اَلَمۡ تَرَ كَيۡفَ فَعَلَ رَبُّكَ بِاَصۡحٰبِ
الۡفِيۡلِ ؕ﴿۱﴾ اَلَمۡ يَجۡعَلۡ كَيۡدَهُمۡ فِىۡ
تَضۡلِيۡلٍ ۙ﴿۲﴾ وَّاَرۡسَلَ عَلَيۡهِمۡ طَيۡرًا
اَبَابِيۡلَ ۙ﴿۳﴾ تَرۡمِيۡهِمۡ بِحِجَارَةٍ مِّنۡ
سِجِّيۡلٍ ۙ﴿۴﴾ فَجَعَلَهُمۡ كَعَصۡفٍ مَّاۡكُوۡلٍ ﴿۵﴾ ع

---

క్రీ.శ. 6వ శతాబ్దిలో దక్షిణ అరేబియాను పాలించిన నీగ్రో పరిపాలకుడు అబ్రహా. అతను మక్కాలోని కాబా గృహాన్ని నేలమట్టం చేసి, దానికి గల మత వైభవాన్ని అంతం చేయాలన్న పిచ్చి ఆలోచనతో క్రీ.శ. 570లో మక్కాపై దండెత్తి వచ్చాడు. అతని వెంట 60 వేల మంది సైనికులు ఉన్నారు. సుమారు ఒక డజను ఏనుగులు కూడా ఉన్నాయి. ఈ కారణంగానే వాళ్ళు 'ఏనుగుల వాళ్లు'గా పిలువబడ్డారు. వారు మక్కాను సమీపించినప్పుడు ఏనుగులు ముందుకు పోవటానికి మొరాయించాయి. దానికితోడు గగనం నుండి పిట్టల గుంపు వచ్చింది. వాటి ముక్కుల్లో, పంజాల్లో కంకర రాళ్లు ఉన్నాయి. అవి ఆ కంకర రాళ్లను అబ్రహా సైన్యంపై కురిపించటంతో ఆ సైనికులు చిత్ర విచిత్రమైన రోగాల వాతన పడ్డారు. అంతేకాదు, వారంతా భయాందోళనకు గురై తోకముడిచారు. కాని అబ్రహాతో సహా అనేకమంది దారిలోనే చనిపోయారు.

అంతిమ దైవప్రవక్త (స) జన్మించిన సంవత్సరంలోనే ఈ సంఘటన జరిగింది. ముహమ్మద్ ప్రవక్త (స)కు అల్లాహ్ తరఫు నుండి ప్రసాదించబడిన 'ఆధిక్యత'కు సంకేతంగా జరిగిన అద్భుతమిది. ఆయన (స)తోగాని, ఆయన అందజేసిన సత్య ధర్మంతోగానీ ఘర్షణ పడే వారికి మిగిలేది పరాభవం మాత్రమేనని ఇది సంకేత ప్రాయంగా చెబుతోంది.

## 106. ఖురైష్
(ఖురైష్ వర్గం వారు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

لِاِيْلٰفِ قُرَيْشٍ ۝ اٖلٰفِهِمْ رِحْلَةَ
الشِّتَآءِ وَالصَّيْفِ ۝ فَلْيَعْبُدُوْا رَبَّ
هٰذَا الْبَيْتِ ۝ الَّذِيْٓ اَطْعَمَهُمْ مِّنْ
جُوْعٍ ڏ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ۝

1. ఖురైషులు అలవాటు పడినందువల్ల, 2. చలికాలపు, వేసవి కాలపు ప్రయాణాలకు అలవాటు పడినందువల్ల, 3. వారు ఈ (పవిత్ర కాబా)గృహ ప్రభువునే ఆరాధించాలి. 4. ఆయనే వారికి ఆకలి గొన్నప్పుడు అన్నం పెట్టాడు. భయాందోళనలు ఉన్నప్పుడు శాంతిభద్రతలను కల్పించాడు.

---

ఖురైషుల ప్రధాన వృత్తి వర్తకం. వేసవి కాలంలో వారి వాణిజ్య బృందాలు సిరియా, పాలస్తీనాల వైపు వెళ్ళేవి. చలికాలంలో వారు యమన్ తదితర దక్షిణ ప్రాంతాలకు వెళ్ళేవారు. వారి ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మ వంటిది ఈ వ్యాపారం. ప్రాచీన కాలంలో వర్తక బిడారులను దోచుకోవటం సర్వసాధారణంగా ఉండేది. కాని ఖురైషు వాణిజ్య బృందాలకు ఈ బెడద ఉండేది కాదు. దీనికి ముఖ్య కారణం వారు పవిత్ర కాబా గృహ సేవకులుగా ఆదరించబడటమే. ప్రజల హృదయాలలో పవిత్ర కాబా గృహం పట్ల భక్తీ ప్రపత్తులున్నందువల్ల ఆ పవిత్ర గృహ సేవకులైన ఖురైషులను కూడా వారు గౌరవించేవారు. అందువల్ల ఖురైషుల వర్తక సామగ్రి జోలికి పోయేవారు కాదు.

ఆ విషయమే ఇక్కడ నొక్కి వక్కాణించబడింది. ఖురైషు ప్రజలారా! మీరు బైతుల్లాహ్ పేరు చెప్పుకుని ప్రాపంచికంగా నైతే లబ్ధి పొందుతున్నారు. కాని బైతుల్లాహ్‌తో గల అనుబంధం వల్ల మీపై మోపబడిన బాధ్యతలను మీరు నెరవేర్చటం లేదు. మీరు చేసిన మేలును మరిచేవారుగా ప్రవర్తిస్తున్నారు. వాస్తవానికి మీకు భౌతిక ప్రయోజనాలను చేకూర్చే దైవాన్నే కదా మీరు ఆరాధించాల్సింది!?

## 107. అల్ మావూన్
(చిన్నచిన్న వస్తువులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

اَرَءَيْتَ الَّذِيْ يُكَذِّبُ بِالدِّيْنِ ۝

1. ఏమిటి, తీర్పుదినాన్ని అసత్యమంటూ త్రోసిపుచ్చే వ్యక్తిని నీవు చూడలేదా?

فَذٰلِكَ الَّذِیْ یَدُعُّ الْیَتِیْمَ ۝٢ وَلَا
یَحُضُّ عَلٰی طَعَامِ الْمِسْكِیْنِ ۝٣ فَوَیْلٌ
لِّلْمُصَلِّیْنَ ۝٤ الَّذِیْنَ هُمْ عَنْ صَلَاتِهِمْ
سَاهُوْنَ ۝٥ الَّذِیْنَ هُمْ یُرَآءُوْنَ ۝٦
وَیَمْنَعُوْنَ الْمَاعُوْنَ ۝٧

2. అనాథను బయటికి గెంటివేసే కఠినాత్ముడు వాడు! 3. నిరుపేదకు అన్నం పెట్టమని కనీసం ప్రోత్సహించనివాడు! 4. ఆ నమాజీలకు వినాశం ఖాయం. 5. (ఎందుకంటే) వారు తమ నమాజుల పట్ల మరుపునకు (అశ్రద్ధకు) లోనయ్యారు. 6. (చేసినా) కేవలం పరులకు చూపటానికే చేస్తారు. 7. నిత్యావసరాలకు సంబంధించిన అతి చిన్న వస్తువులను కూడా (సాటి జనులకు) ఇవ్వరు.

---

పరలోకంలో నిలదీయబడతాననే భావన మనిషిని సదాచరణవైపు ప్రేరేపిస్తుంది. ఈ నిలదీత భావన లేని మనిషిలో మేలు అన్నదే ఉండదు. అతను దైవారాధన పట్ల అశ్రద్ధ వహిస్తాడు. బలహీనునికి మోసం చేయడానికి కూడా వెనుకాడడు. అతను బీదల, అవసరార్థుల హక్కు ఇవ్వడు. ఆఖరికి అతి సామాన్యమైన వస్తువులను కూడా ప్రజలకు ఇవ్వడు. ఒక అగ్గిపుల్ల, సూది లాంటి అతి చిన్న వస్తువులను సయితం ఇవ్వడు. ఒకరి గురించి ఒక మంచిమాట కూడా పలకడు.

## 108. అల్ కౌసర్
(శుభాల సరస్సు)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ ۝
اِنَّآ اَعْطَیْنٰكَ الْكَوْثَرَ ۝١ فَصَلِّ
لِرَبِّكَ وَانْحَرْ ۝٢ اِنَّ شَانِئَكَ هُوَ
الْاَبْتَرُ ۝٣

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ఓ ముహమ్మద్!) మేము నీకు కౌసర్ (శుభాల సరస్సు)ను ప్రసాదించాము. 2. కనుక నీ ప్రభువు (ప్రీతి) కోసమే నమాజు చెయ్యి; ఖుర్బానీ ఇవ్వు. 3. ముమ్మాటికీ నీ శత్రువే నామరూపాల్లేకుండా పోతాడు.

---

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) స్వచ్ఛమయిన సత్య సందేశం అందజేసేందుకు నడుం బిగించారు. ఈ రకమయిన కార్యం ప్రస్తుత ప్రపంచంలో చాలా క్లిష్టతరమైన కార్యమే. ఈ కారణంగా ఆయన (స) ఈ సందేశ పరిచయ మార్గంలో తన సర్వస్వాన్నీ పోగొట్టుకోవలసి వచ్చింది. ఆయన (స) తన జాతి ప్రజల ఆదరాభిమానాలకు దూరమయ్యారు. ఆయన ఆర్థిక ఒనరులన్నీ ధ్వంసమయ్యాయి. ఆయన

పిల్లల భవిష్యత్తు మసకబారింది. కొద్దిమంది తప్ప ఆయనకు బాసటగా ఎవరూ నిలవలేదు. సరిగ్గా అటువంటి గడ్డుకాలంలో అల్లాహ్ తరఫు నుండి సమాచారం అందజేయబడింది. మేము నీకు 'కౌసర్' (అపారమైన శుభాలు, మేళ్లు) ప్రసాదించామని! అంటే అన్ని రకాల విజయ మార్గాలు తెరిచామని దీని భావం. ఖుర్ఆన్‌లోని ఈ భవిష్యవాణి తరువాతి సంవత్సరాలలో అక్షర సత్యమైంది.

ఈ వాగ్దానమే ఇస్లాం ప్రవక్త అనుయాయులకూ– అంచెలవారీగా వర్తిస్తుంది. వారి కొరకు కూడా అపారమైన మేళ్లు ఉన్నాయి. కాకపోతే వారు ఈ స్వచ్ఛమయిన ధర్మానికి సిసలయిన ప్రతినిధులుగా మారాలి. అంతిమ దైవప్రవక్త (సఅసం), ఆయన ప్రియసహచరుల అడుగుజాడలలో వారు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలి. ఈ అసంఖ్యాక శుభాల (ఖైరె కసీర్) సంబంధం ఇహలోకం నుండి పరలోకం వరకూ ఉంది. అది ఎన్నటికీ తరగనిది.

## 109. అల్ కాఫిరూన్
### (సత్య తిరస్కారులు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. (ప్రవక్తా!)వారికి చెప్పు. 'ఓ సత్య తిరస్కారులారా! 2. మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించను. 3. నేను ఆరాధిస్తున్న వానిని మీరు ఆరాధించరు. 4. మీరు పూజిస్తున్న వాటిని నేను పూజించేవాడను కాను. 5. నేను ఆరాధించే వానిని మీరెలాగూ ఆరాధించరు. 6. మీ ధర్మం మీకు. నా ధర్మం నాకు.'

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○
قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ ① لَآ اَعْبُدُ مَا
تَعْبُدُوْنَ ② وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ
اَعْبُدُ ③ وَلَآ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ④
وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ⑤ لَكُمْ
دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ⑥ ع

ఈ సూరా ప్రవక్త (స) వారి హిజ్రత్‌కు పూర్వం మక్కాలో అవతరించింది. దైవప్రవక్త(స) గా నియుక్తులైనప్పటి నుండి చాలా కాలం వరకు ఆయన 'ఓ నా జాతి ప్రజలారా!' అని సంబోధించేవారు. కాని విషయం స్పష్టంగా బోధపరచిన మీదట కూడా వారు విశ్వసించకపోవటంతో 'అయ్యుహల్ కాఫిరూన్' (తిరస్కారులారా!) అనే వాక్యంతో మక్కావారిని సంబోధించారు. ఈ దశలో ఆయన (స) ఇలా సంబోధించారంటే, వారితో తెగత్రెంపులు చేసుకోవటానికి సిద్ధమయ్యారన్నమాట!

'మీ ధర్మం మీకు, నా ధర్మం నాకు' – ఇలా చెప్పినంత మాత్రాన ఇతరుల మత ధర్మం నిజమయినదని ధ్రువీకరించినట్లు కాదు. తాము నమ్మిన సత్యధర్మంపై స్థిరంగా ఉన్నామన్న దానికి ఇది సంకేతం. మరో వైపు అది ప్రత్యర్థులకు హెచ్చరిక

కూడా. ఓ సత్యతిరస్కారులారా! మీరు మంకుతనంలో చివరి అంచుల వరకూ వెళ్ళిపోయారు. అక్కడి నుండి ఇక ఏ వ్యక్తీ వెనక్కి మరలిరాదు అన్న భావన కూడా ఇందులో అంతర్లీనమై ఉంది.

## 110. అల్ నస్ర్
### (సహాయం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. (ఓ ముహమ్మద్!) దైవసహాయం అందినప్పుడు, విజయం వరించినప్పుడు, 2. ప్రజలు తండోపతండాలుగా వచ్చి దైవధర్మంలో చేరటాన్ని నీవు తిలకించినప్పుడు, 3. నీవు నీ ప్రభువును స్తుతించటంతో పాటు, ఆయన పవిత్రతను కొనియాడు. క్షమాపణ కొరకు ఆయన్ని ప్రార్థించు. నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు.

اِذَا جَآءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ① وَرَاَيْتَ
النَّاسَ يَدْخُلُوْنَ فِيْ دِيْنِ اللّٰهِ اَفْوَاجًا ②
فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۚ اِنَّهٗ
كَانَ تَوَّابًا ③

---

'విజయం' అనే దైవసహాయం నిత్యం సందేశ పరిచయ మార్గం నుండే వస్తుంది. ప్రజలు తండోపతండాలుగా దైవధర్మంలో ప్రవేశించటమే దేవుని అతి పెద్ద సహాయం. ఈ మార్గం ద్వారానే ధర్మావలంబీకులు విజయ తీరాలకు చేరుకుంటారు. మహనీయ ముహమ్మద్(సఅసం) గారి చివరి కాలంలో (హి.శ. 9-10) ప్రజలు భారీ ఎత్తున వచ్చి ఇస్లాం ధర్మంలో చేరారు. తద్వారా విజయ ద్వారాలు తెరచుకున్నాయి.

ఒక విశ్వాసి విజయం అతనిలో అణకువను, వినమ్రతను పెంపొందిస్తుంది. అతను మంచి పని చేసి కూడా క్షమాపణకై దైవాన్ని వేడుకుంటాడు. అతను తన ప్రయత్నాల వల్ల లభించిన విజయాన్ని కూడా దేవుని ఖాతాలోనే జమ చేస్తాడు.

## 111. అల్ లహబ్

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. అబూ లహబ్ చేతులు విరగ! వాడు నాశనమవ్వ! 2. వాడి ధనమూ వాడికి

تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ① مَآ

పనికి రాలేదు. వాడు సంపాదించినది కూడా వాడికి ఉపయోగపడలేదు. 3. శీఘ్రంగానే వాడు జ్వలించే అగ్నికి ఆహుతి అవుతాడు. 4. కట్టెలు మోస్తూ తిరిగే వాడి భార్యకూ అదే గతి పడు తుంది. 5. ఆవిడ మెడలో పేనబడిన త్రాడు ఉంటుంది.

اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ۝٢
سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ۝٣
وَّامْرَاَتُهٗ ۚ حَمَّالَةَ الْحَطَبِ ۝٤ فِيْ
جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ۝٥ ع

'అబూ లహబ్' అనేది ఒక రకంగా ఒక వ్యక్తి పేరైతే, మరో రకంగా అదొక క్యారెక్టర్. సత్యసందేశ వ్యతిరేకతలో నీచాతి నీచమయిన స్థాయికి దిగజారిన చరిత్ర అబూలహద్‌ది. ఆ క్యారెక్టర్ ద్వారా దైవప్రవక్త (సఅసం)కు ఎదురయినటువంటి చేదు అనుభవాలే ఆయన అనుచర సమాజంలోని ఇతర సభ్యులకు కూడా ఎదుర వవచ్చు. అయితే సందేశ ప్రదాత, ధర్మబోధకుడు నిజభావంలో దైవంకోసం కార్య రంగంలో దిగిన వాడైతే అతనికి దైవసహాయం తప్పక అందుతుంది. అబూలహబ్ వంటి కుత్సితుల కుట్రలు అల్లాహ్ సహాయంతో నిర్వీర్యమైపోతాయి. అవి ఎన్ని సాధన సంపత్తులతో కూడుకున్నవైనాసరే ఎందుకూ పనికి రాకుండా పోతాయి. వాడు తన విద్వేషాగ్నిలో తానే మాడి మసైపోతాడు. వాడు దైవసందేశ ప్రదాతను దుష్పరిణామానికి లోను చేయాలనుకున్నాడు. కాని వాడే స్వయంగా తాను త్రవ్వుకున్న గోతిలో పడతాడు.

## 112. అల్ ఇఖ్లాస్
(దేవుని ఏకత్వం)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. వారికి చెప్పు: 'ఆ అల్లాహ్ ఒక్కడే (అద్వితీయుడు). 2. అల్లాహ్ నిరపేక్షా పరుడు. 3. ఆయనకు సంతానం లేదు. ఆయన కూడా ఎవరికీ సంతానం కాదు. 4. ఆయనకు సరిసమానుడు ఎవడూ లేడు.'

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۝١ اَللّٰهُ الصَّمَدُ ۝٢ لَمْ
يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ۝٣ وَلَمْ يَكُنْ لَّهٗ
كُفُوًا اَحَدٌ ۝٤ ع

ఈ సూరా దేవుని ఏకత్వాన్ని చాటి చెప్పే సూరా. ఇందులో దైవభావనను అన్ని రకాల కాలుష్యాల నుండి, మిశ్రమాల నుండి వేరుచేసి సమర్పించటం జరిగింది. దేవుళ్ళు అనేకులు కారు, దేవుడు ఒక్కడే. ఒక్కడంటే ఒక్కడే. అందరూ ఆయనపై ఆధారపడినవారే. ఆయన ఎవరిపైనా ఆధారపడి లేడు. ఆయనకు ఎవరి అవసరమూ

లేదు. ఆయన స్వతహాగా ప్రతిదానిపై అదుపు, అధికారం కలవాడు. మానవుల మాదిరిగా ఆయన ఎవరికీ సంతానం కాడు. ఆయనకు కూడా సంతానం లేదు. మానవ సహజమైన ఇలాంటి దౌర్బల్యాలకు ఆయన అతీతుడు, పవిత్రుడు. ఆయన అద్వితీయుడు. ఆయనను పోలినవారు గానీ, ఆయనకు సరిసమానులుగానీ ఎవరూ లేరు.

## 113. అల్ ఫలఖ్
(తొలి పొద్దు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఇలా చెప్పు: 'నేను ప్రాతఃకాల ప్రభువు శరణు వేడుకుంటున్నాను. 2.ఆయన సృష్టించిన ప్రతి వస్తువు కీడు నుండి! 3. అలుముకున్నప్పటి దట్టమయిన చీకటి రాత్రి కీడు నుండి! 4. ముడులలో మంత్రించి ఊదే వారి కీడు నుండి! 5. అసూయచెందేవాడు అసూయ చెంది నప్పటి కీడు నుండి!'

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
قُلۡ اَعُوۡذُ بِرَبِّ الۡفَلَقِ ۙ﴿۱﴾ مِنۡ شَرِّ مَا
خَلَقَ ۙ﴿۲﴾ وَ مِنۡ شَرِّ غَاسِقٍ اِذَا
وَقَبَ ۙ﴿۳﴾ وَ مِنۡ شَرِّ النَّفّٰثٰتِ فِى
الۡعُقَدِ ۙ﴿۴﴾ وَمِنۡ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ﴿۵﴾

---

రాత్రి దట్టమయిన చీకట్లను చీల్చి వాటి నుండి ఉదయ కిరణాలను వెలికి తీసేవాడు అల్లాహ్‌యే. అటువంటి దేవునికి కష్టాలు కడగండ్ల కారు మేఘాలను మానవుని నుండి తొలగించి అతనికి సుఖసౌఖ్యాల వెలుగులోకి తీసుకు రావటం కష్టమేమీ కాదు.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా పరమార్థంతో నిర్మించబడింది. అందుకే ఇక్కడ మంచితోపాటు చెడు కూడా ఉంటుంది. మేలుతో పాటు కీడు కూడా ఉంటుంది. ఈ కీడు నుండి తనను రక్షించుకునేందుకు అతను అనుసరించాల్సిన ఉపాయం ఒక్కటే – మనిషి నిత్యం దాని బారి నుండి దేవుని శరణు వేడుకుంటూ ఉండాలి. ఈ కీడు అనేక రకాలుగా ఉంటుంది. ఉదాహరణకు : దుష్టశక్తులు రాత్రి చీకటిలో పాల్పడే దౌష్ట్యం. చేతబడి చేసేవారు ఎక్కువగా ముడులలో ఊది చేతబడి చేస్తుంటారు. అలాగే మరి కొందరు మంచి స్థితిలో ఉన్న వారిని చూసి అసూయ చెందుతుంటారు. విశ్వాసి (మోమిన్) ఇలాంటి వారందరి కీడు నుండి అల్లాహ్ శరణు వేడుకోవాలి. నిశ్చయంగా అల్లాహ్‌యే అన్ని రకాల చెడుల నుండి, హానికరమయిన విషయాల నుండి మనిషిని కాపాడతాడు. ఆయన అపార శక్తిమంతుడు.

# 114. అన్ నాస్
(ప్రజలు)

**అపార కరుణామయుడు, అమిత కృపాసాగరుడు అయిన అల్లాహ్ పేరుతో**

1. ఇలా అను : 'నేను ప్రజల ప్రభువు (అయిన అల్లాహ్) శరణు వేడుతున్నాను. 2. ప్రజల చక్రవర్తి, 3. ప్రజల ఆరాధ్య దైవం (అయిన అల్లాహ్ శరణు వేడు తున్నాను). 4. శంకలు రేకెత్తించి, అదృశ్య మయ్యేవాడి కీడు నుండి, 5. వాడు జనుల ఆంతర్యాలలో శంకలు రేకెత్తిస్తూ ఉంటాడు. 6. అలాంటివాడు జిన్నులలో నుండీ ఉండవచ్చు, మనుషులలో నుండీ ఉండవచ్చు!'

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
قُلۡ اَعُوۡذُ بِرَبِّ النَّاسِ ۙ ١ مَلِكِ
النَّاسِ ۙ ٢ اِلٰهِ النَّاسِ ۙ ٣ مِنۡ شَرِّ
الۡوَسۡوَاسِ ۙ الۡخَنَّاسِ ۙ ٤ الَّذِىۡ
يُوَسۡوِسُ فِىۡ صُدُوۡرِ النَّاسِ ۙ ٥ مِنَ
الۡجِنَّةِ وَالنَّاسِ ٦

---

మానవుడు అశక్తుడు. అతనికి ఖచ్చితంగా రక్షణ, అభయం అవసరం. ఈ రక్షణ, శరణు అతనికి ఒక్కడైన దేవుడు తప్ప వేరెవరూ ఇవ్వలేరు. దేవుడే మానవు లందరి ప్రభువు, ఆయనే అందరి చక్రవర్తి. ఆయనే జనుల ఆరాధ్య దైవం. మరలాంటప్పుడు కీడుకు, ఉపద్రవానికి వ్యతిరేకంగా ప్రజలను ఆదుకునేవాడెవడు?

అన్నిటికన్నా పెద్ద ఉపద్రవం షైతాన్. కాబట్టి మనిషి షైతాన్ కీడు నుండి దేవుని శరణు కోరుకుంటూ ఉండాలి. వాడు అందరికన్నా ఎక్కువ ప్రమాదకరమైన వాడు. ఎందుకంటే వాడు తన నిజస్వరూపాన్ని బయటపెట్టడు. మోసపూరితమయిన ఉపాయాలతో మనిషిని బోల్తా కొట్టిస్తూ ఉంటాడు. కనుక నిత్యం అప్రమత్తంగా ఉండేవాడు, దేవుడిచ్చిన సద్బుద్ధితో సత్యాసత్యాల మధ్య వీచక్షణను పాటించేవాడే షైతాన్ మాయాజాలం నుండి సురక్షితంగా ఉండగలుగుతాడు. ఏది ఉచితమో, ఏది అనుచితమో అతను బేరీజు వేసుకుంటూ ఉండాలి. ఈ శంకలు రేకెత్తించేవారు సుప్రసిద్ధ షైతానులు మాత్రమే కారు. మానవుల్లో కూడా అలాంటి షైతానులు ఉంటారు. వారు కృత్రిమ రూపంలో వచ్చి, మోసపూరితమయిన మాటలతో మనిషి బుర్ర చెడగొట్టి అతన్ని పెడదారి పట్టిస్తూ ఉంటారు.

عن ابی ذر قال اتیت رسول اللہ صلی اللہ علیہ وسلم وھو فی المسجد فجلست فقال یا اباذر ھل صلیت قلت لا۔ قال قم فصل۔ قال فقمت فصلیت ثم جلست۔ فقال یا ابا ذر تعوذ باللہ من شر شیاطین الانس والجن۔ قال فقلت یا رسول اللہ وللانس شیاطین۔ قال نعم۔ (تفسیر ابن کثیر، الجزء الرابع، صفحہ 575)

హజ్రత్ అబూజర్ (రజి) కథనం: నేను దైవప్రవక్త (సఅసం) వద్దకు వచ్చాను. ఆ సమయంలో ఆయన (స) మస్జిద్‌లో ఉన్నారు. నేను కూర్చున్నాను. ఆయన (స) నన్ను ఉద్దేశ్యించి, "అబూజర్! నీవు నమాజ్ చేశావా?" అని అడిగారు. నేను 'లేద'న్నాను. "అయితే వెళ్ళి నమాజ్ చేసిరా" అని ఆయన పురమాయించారు. నేను వెళ్ళి, నమాజ్‌చేసి వచ్చి కూర్చున్నాను. ఆయన (స) ఇలా ఉపదేశించారు: "అబూజర్! జిన్నులు, మానవులు, షైతానుల కీడు నుండి అల్లాహ్ శరణు వేడుకో". దానికి నేను, 'ఓ దైవప్రవక్తా (స)! మనుషుల్లో కూడా షైతానులుంటారా?' అని అడగ్గా, "అవును" అని ఆయన (సఅసం) చెప్పారు.

ఉపద్రవాల నుండి, పరీక్షల నుండి దేవుని శరణు వేడటం ద్విపాక్షిక ఆచరణ. ఒక వైపున అది దైవ కటాక్షాన్ని తనలో లీనం చేసుకుంటుంది. మరోవైపు ఉపద్రవాల పట్ల మనిషి సదా అప్రమత్తంగా ఉండేలా చేస్తుంది.

'ఖుర్‌ఆన్ ఉపదేశం' (తజ్‌కీరుల్ ఖుర్‌ఆన్)లో ఖుర్‌ఆన్ మౌలిక అంశాలను, దాని అసలు ఉద్దేశాన్ని ముఖ్యాంశంగా తీసుకోవటం జరిగింది. ఉదాహరణకు: దేవుని వాస్తవిక జ్ఞానం, దైవసామీప్యం, దైవనామస్మరణ, పరలోక చింతన, ఇస్లామీయ సందేశం, నిర్మాణాత్మక ఆలోచన, శాంతి, ఆధ్యాత్మికత మొదలగునవి. దీంతోపాటే 'ఖుర్‌ఆన్ ఉపదేశం'లో ఖుర్‌ఆన్ సందేశ ప్రధానమైన, హితబోధ ప్రధానమైన కోణాలను అధునాతన శైలిలో ప్రస్ఫుటం చేయటం జరిగింది. ఆలోచన, అనుశీలన ద్వారా జగతిలో సర్వవ్యాప్తమై ఉన్న సూచనల ద్వారా ఎలా గుణపాఠం పొందాలో కూడా విశదపరచటం జరిగింది. ఈ విధంగా 'ఖుర్‌ఆన్ ఉపదేశం' ఖుర్‌ఆన్ విద్యార్థికి, ఈ ఉద్గ్రంథాన్ని అర్థం చేసుకోవటంలో తాళం చెవిలా ఉపయోగపడుతుంది. ఈ వ్యాఖ్యానం (తఫ్సీర్) అటు సామాన్యులకు, ఇటు ప్రముఖులకు కూడా సమానంగా లాభదాయకం కాగలదు.

Goodword Books